7963

శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు

ప్రథమ సంపుటము

పునర్ముద్రణ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పక్షాన
ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి ప్రచురణ

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి
కళాభవనము, సైఫాబాదు, హైదరాబాదు.

Reprint of 1936 edition
Copies - 5000
January 1979

© Government of Andhra Pradesh.

Price Rs. 15-00

Paper used for the Printing of this book was made available by the Govt. of India at concessional rate.

Published by
Andhra Pradesh Sahitya Akademi
on behalf of the Government of
Andhra Pradesh.

Printed at
SHIVAJI PRESS
Secunderabad

తొలి పలుకు

శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు పునర్ముద్రణ చేయవలెనని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము నిశ్చయించి యీ బాధ్యతను ఆంధ్ర ప్రదేశ సాహిత్య అకాడమీకి అప్పగించినది. మొత్తము ఎనిమిది సంపుటాలలో నాల్గు సంపుటాల పునర్ముద్రణ కార్యము ఇప్పటివరకు పూర్తియైనది. ఈ నాలుగు సంపుటాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పక్షాన, ఆంధ్రప్రదేశ సాహిత్య అకాడమీ, ఆంధ్రమహాజనులకు ఈనాడు (28-1-1979) అర్పిస్తున్నందుకు మిక్కిలి సంతోషిస్తున్నాను. కడమ నాలుగు సంపుటాలు కూడ ఈ సంవత్సరాంతములోగా అచ్చు కాగలవు.

శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు మొదటి నాలుగు సంపుటాలు స్వర్గీయులైన శ్రీ రావువేంకటకుమార మహీపతి సూర్యారావు బహద్దరుగారి అండదండలతో, సంపూర్ణ ఆర్థిక సహకారముతో, స్వర్గీయ జయంతి రామయ్య పంతులుగారి పర్యవేక్షణలో, సిద్ధమై కాకినాడ ఆంధ్ర సాహిత్య పరిషత్తు పక్షాన ప్రకటితమైనవి. తర్వాత 5, 6, 7 సంపుటాలు 1957 సంవత్సరములో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాయముతో ముద్రితమైనవి. ఏడవ సంపుటము అనుబంధము మాత్రము ముద్రణకాకుండగా, 1965 సంవత్సరములో ఆంధ్రప్రదేశ సాహిత్య అకాడమీ రూ. 5,000/ ఆర్థిక సహాయము గావించి దీని ముద్రణకు తోడ్పడినది. ఈ అనుబంధ సంపుటము 1974 సంవత్సరము హైదరాబాదు నగరములో, ఆంధ్రప్రదేశ సాహిత్య అకాడమీ వేదికపైన ఆవిష్కృతమైనది. ఆ సందర్భములో అకాడమీ అధ్యక్షులు డా. బెజవాడ గోపాలరెడ్డి గారు, శ్రీ సూర్యరాయాంధ్రనిఘంటువు అన్ని సంపుటాలు మరొక పర్యాయము నిర్దుష్టంగా ప్రకటించవలసి యున్నదని భావించి ఆపని నిర్వహించవలసినదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమును కోరినారు. అప్పటి ముఖ్యమంత్రి శ్రీ. జె. వెంగళరావు గారు ఈ కోరికను అంగీకరించి అందుకు కావలసిన ఏర్పాట్లు చేయగలనని వాగ్దానము చేసినారు.

ముఖ్యమంత్రిగారి వాగ్దానాన్ని అనుసరించి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఈ విషయాన్ని పరిశీలించవలెనని, ప్రభుత్వ పురావస్తు శాఖ డైరెక్టర్, డా. రమేశన్ గారి అధ్యక్షతన డా.బి. రామరాజు, ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగు శాఖాధ్యక్షులు, శ్రీ దేవులపల్లి రామానుజరావు, కార్యదర్శి, ఆంధ్ర ప్రదేశ సాహిత్య అకాడమీ, శ్రీ.ఎన్. వెంకటస్వామి, డైరెక్టర్, తెలుగు అకాడమీ, డా.పి.యస్.అర్. అప్పారావు, అప్పుడు ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ, గార్లతో కూడిన ఒక సంఘాన్ని నియమించినది. ఈ నంఘము సమావేశమై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పక్షాన శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు అచ్చుకావలెననీ, అచ్చుపర్యవేక్షణ ఆంధ్రప్రదేశ సాహిత్య అకాడమీకి అప్పగించవలెననీ, తొలిముద్రణములోని అచ్చుతప్పులను సవరించవలెనని, ఇందుకు కావలసిన పూర్తిడబ్బును ప్రభుత్వము యీయవలెనని సిఫారసు చేయగా ఈ సిఫారసును ఆంధ్రప్రదేశ ప్రభుత్వము అంగీకరించినది. తత్ఫలితంగా ఈ సంపుటాల పునర్ముద్రణ కార్యక్రమము ఆంధ్రప్రదేశ సాహిత్య అకాడమీ చేపట్టినది. ఈ నిఘంటువులలోని అను

బంధాలను గ్రంథభాగములో చేర్చవలెనని కూడ పై సంఘము నిర్ణయించినది. ఈ నిర్ణయానుసారము ఆయా సంపుటాలలోని అచ్చుతప్పులను సవరించి అనుబంధభాగాన్ని గ్రంథములో చేర్చే బాధ్యత మొదటి నాలుగు సంపుటాలమట్టుకు శ్రీయుతులు ఎన్. సి. యస్. పార్థసారథి. బి. వి. శ్రీనివాసాచార్యులు, చీమకుర్తి శేషగిరిరావు, ఎన్. ఎస్. సుందరేశ్వరరావు గార్లకు అప్పగించనైనది. మిగిలిన నాలుగు సంపుటాలు అనగా, 5, 6, 7, 8 సంపుటాలను సవరించే బాధ్యత డా. నిడదవోలు వేంకటరావు గారు, అకాడమీ కోరికపైన నిర్వహించినారు. వీరందరికి అకాడమీ పక్షాన కృతజ్ఞతలు.

ఈ సంపుటము అచ్చుపని శివాజీ ప్రెస్స్, సికిందరాబాదు వారికి అప్పగించి, ముద్రణ పర్యవేక్షకులుగా శ్రీ ఎన్. సి. యస్. పార్థసారథి, శ్రీ ఎన్. ఎస్. సుందరేశ్వరరావు గార్లను నియమించనైనది. వీరందరికి అకాడమీ పక్షాన కృతజ్ఞతలు.

ఈ బాధ్యతను అంధ్రప్రదేశ సాహిత్య అకాడమీకి అప్పగించి కావలసిన డబ్బును పూర్తిగా మంజూరుచేసి, సగము డబ్బును ఇప్పటి వరకు విడుదల చేసి, సాహిత్య అకాడమీ పట్ల విశ్వాసము ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమునకు అకాడమీ పక్షాన ధన్యవాదాలు.

ఈ సంపుటాల ముద్రణకు కావలసిన కాగితము కేంద్రప్రభుత్వము, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము ద్వారా సరసమైన ధరకు అకాడమీకి ఇచ్చినది. ఇందుకు వారికి కూడ అనేక ధన్యవాదాలు.

హైదరాబాదు
28-1-79

దేవులపల్లి రామానుజరావు
కార్యదర్శి
ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి

శ్రీ

సూర్యరాయాంధ్ర నిఘంటువు

ప్రథమ సంపుటము

అ - ఔ

పండిత సాహాయ్యమున

జయంతి రామయ్య పంతులు బి. ఏ., బి. ఎల్.

గారిచే రచింపఁబడి

కాకినాడ

ఆంధ్ర సాహిత్య పరిషత్తు

వారిచేఁ బ్రకటింపఁబడినది.

*

వాణీ ముద్రాక్షరశాల
బెజవాడ

1936

All Rights Reserved.

ప్రథమ ముద్రణము - ముఖపత్రము.

మహారాజా రావు వేంకట కుమార మహీపతి
సూర్యారావు బహద్దరు C. B. E. గారు

శ్రీ

సూర్యరాయాంధ్రనిఘంటువు

పీఠిక.

సంస్కృతమునందుఁబోలె నాంధ్రమందును బూర్వలాక్షణికకృతము లగు నిఘంటువులు కొన్ని గలవు. నాకుఁ దెలిసినంతవఱ కా గ్రంథములపేళ్లీక్రింద నుదాహరించుచున్నాఁడను.

1. కస్తూరిరంగకవికృతసాంబనిఘంటువు.
2. పైఁడిపాటి లక్ష్మణకవిప్రణీతాంధ్రరత్నాకరము
3. పైఁడిపాటి కవిలక్ష్మణప్రణీతాంధ్రనామసంగ్రహము.
4. అడిదము సూరకవిప్రణీతాంధ్రనామశేషము.
5. గణపవరపు వేంకటకవిప్రణీతవేంకటేశాంధ్రము.
6. ఆకవియే రచించిన అకారాదిదేశీయాంధ్రనిఘంటువు.
7. శ్రీరాజా త్యాడి పూసపాటి వీరపరాజు రచించిన యాంధ్రపదాకరము.
8. ప్రెగడపువారి కందములు.
9. చౌడప్ప సీసములు.
10. నుదురుపాటి వేంకటకవిప్రణీతాంధ్రభాషార్ణవము.

వీనిలో నెల్ల నాంధ్రభాషార్ణవ ముత్తమ మయినది ఇది సంస్కృతములోని యమరకోశమురీతిని గూర్పబడినది. చాలవఱకు సమగ్రమయిన దని చెప్పవచ్చును. ఈ నిఘంటువు లన్నియుఁ బద్యాత్మకములు. కొన్ని కొన్ని శబ్దములకుఁ గల నానార్థము లిందుఁ జూపఁబడి యున్నను మొత్తముమీఁద నీగ్రంథములన్నియుఁ బర్యాయపదమాలికలే యని చెప్పవచ్చును. ఇవి వేదమువలెఁ గంఠపాఠముగా వల్లించినవారికే యుపకరించును. కావ్యములు చదువునప్పు డే దయిన నొకశబ్దము యొక్క యర్థమునుగూర్చి సందేహము చప్పునఁ దీర్చుకొనుట కీ నిఘంటువు లనుకూలింపవు. అక్షరక్రమముగాఁ గూర్పఁబడిన నిఘంటువులే యిందున కుపయోగించును. సంస్కృతభాషయందుఁ గేశవనిఘంటువులో నాద్యక్షరనియమమును, విశ్వనిఘంటువులో నంత్యాక్షరనియమమును, మేదిని నిఘంటువులో నాద్యంతాక్షరనియమమును గలవు. కాని పదగతసర్వాక్షరక్రమనియమ మాంగ్ల నిఘంటువులనుండి గ్రహింపఁబడినది.

తెలుఁగులో మొట్టమొదట నిట్టి యక్షరక్రమనిఘంటువు కూర్చినయాతఁడు ఏ. డి. కాంబెలు (Mr. A. D. Campbell) అను నాంగ్లపండితుఁడు. ఈయన రాజకీయోద్యోగము (Indian Civil Service) నందుండియు నాంధ్రభాష శ్రద్ధతో నభ్యసించి కొంత పాండిత్యము సంపాదించుకొనెను. ఆయన రచించిన నిఘంటువులోఁ దెనుఁగుపదములును వానికి సరియైన యాంగ్లార్థములును జూపఁబడినవి. ఈనిఘంటువు తెనుఁగు చదువుకొను పాశ్చాత్యులకే ముఖ్యముగా నుపకరించును. వారికొఱకే యీకోశము కూర్పఁబడినది. ఈ నిఘంటువు సంగ్రహరూపముగా నున్నది. ఇందులోఁ జేరనిశబ్దము లనేకము లున్నవి. చేరినశబ్దములకైన నున్నయర్థము లన్నియు వివరింపఁబడలేదు. పిదపఁ గొంతకాలమునకు సి. పి. బ్రౌను (Mr. C. P. Brown) మహాశయుఁడు కూర్చిన పెద్దనిఘంటువునందీ లోపములు చాలవఱకుఁ దొలగింపఁ బడినవి. కాంబెలుగారివలెనే బ్రౌనుగారును రాజకీయోద్యోగము (Indian Civil Service లో నుండి యనేక పండితుల నాకర్షించి యాంధ్రవాఙ్మయమునందు మంచి ప్రవేశము సంపాదించుకొనిరి. తెనుఁగుపదములకాంగ్లార్థములు గలది యొక్కటియు నాంగ్లపదములకుఁ దెనుఁగర్థములు గలది యొక్కటియు రెండునిఘంటువు లీయన కూర్చెను. కాంబెలునిఘంటువులో లేని యనేక పదములీనిఘంటువునందుఁ గలవు. శబ్దార్థముల స్పష్టపఱచులోకోక్తులును బూర్వకవిప్రయుక్తములు నచ్చటచ్చట నుదాహరింపఁబడినవి. ఈ నిఘంటువుకూడ నాంగ్లేయభాషాపరిచయము గల వారికే యుపకరించునదిగా నున్నది, సమగ్రమును గాదు ఆంధ్రజనసామాన్యమునకుపకరించునట్టియుఁ బండితాదరపాత్రమగునట్టియు నిఘంటువు గూర్పవలయు నని పరవస్తు చిన్నయసూరిగారును, బహుజనపల్లి సీతారామాచార్యులుగారును బ్రయత్నించిరి. సూరిగారి ప్రయత్నము తుదముట్టలేదు. ఆయన పదములపట్టికమాత్రము సిద్ధముచేసిరి, అర్థనిర్ణయమునకుఁ గావలసిన పూర్వకవిప్రయుక్తవాక్యములఁ గొన్నిటి నెత్తి వ్రాసిరి, కాని పెక్కుశబ్దముల కర్థనిర్ణయము చేయలేదు, చేసినపని యయినను సమగ్రముగా లేదు. సీతారామాచార్యులుగారు శబ్దరత్నాకరమను నిఘంటువును గూర్చిరి. ఇందు శబ్దములరూపనిర్ణయమును శాస్త్రసమ్మతముగా నొనర్చిరి. అచ్చటచ్చట గ్రంథములనుండి ప్రమాణవాక్యములుదాహరించిరి. పూర్వ నిఘంటువులకంటె నిది బహువిధముల మేలయిన దనుటకు సందేహములేదు. ఇదికూడ సమగ్రము కాదనియు భాషలోనున్న శబ్దముల రూపములు నర్థభేదములును సప్రమాణముగాఁ దెలుపునట్టిబృహన్నిఘంటువావశ్యకమనియుఁ గీర్తిశేషులగు కందుకూరి వీరేశలింగముపంతులుగారు మొదలగు విద్వత్కవు లనేకులు తలంచుచుండిరి. అట్టి నిఘంటువును రచింపించి ప్రకటించుట యాంధ్రసాహిత్యపరిషత్తు ముఖ్యోద్దేశములలో నొకటి. పరిషన్ముఖ్య ప్రతిష్ఠాపకులును, మాతృభాషాభిమాన్యగ్రేసరులును, మహోదారులును, శ్రీపీఠికాపురాధీశ్వరులును నగు మహారాజా శ్రీ రావు వేంకటకుమారమహీపతి

సూర్యారావు బహదరుగారు నిఘంటునిర్మాణమునకుఁ గావలసినధనమంతయుఁ దామె యిచ్చెద మని ప్రతిజ్ఞ చేసి పరిషత్తు నీఘనకార్యము నిర్వహించుటకు సమర్థ మయినదానినిగా నొనర్చిరి. ఈమహోపకారమునకు బరిషత్కృతజ్ఞతను సూచించుటకై నిఘంటువునకు “శ్రీసూర్యరాయాంధ్ర నిఘంటు” వను నామకరణము చేసితిమి.

నేఁటి కజాదిశబ్దము లన్నియుఁ గల ప్రథమసంపుటము పూర్తియయినది. మిగిలిన గ్రంథ మంతయు శీఘ్రముగాఁ బూర్తి యగునట్లు సర్వేశ్వరుఁ డనుగ్రహించుఁ గాక. గ్రంథ నిర్మాణములో మే మవలంబించినపద్ధతి నించుక వివరించెద.

గ్రంథనిర్మాణపద్ధతి.

ఆంధ్రభాషలోని పదములు తత్సమములు, అచ్ఛికములు, అన్యదేశ్యములు నని మూఁడువిధములుగా విభాగింపవచ్చును. ఆచ్ఛికములు వైకృతములు దేశ్యములు నని రెండు విధములు గ్రామ్యము అను విభాగ మొక్కటి కలదు గాని గ్రామ్యశబ్దములు లక్షణవిరుద్ధములై బహువిధములుగా నుండుటచే వాని నీగ్రంథమునఁ జేర్పలేదు.

తత్సమములు:- ఆంధ్రప్రత్యయాదులు చేర్పఁబడినసంస్కృతశబ్దములు తత్సమములనఁబడును. తత్సమశబ్దనిర్మాణవిధాన మాంధ్రవ్యాకరణములందు నిర్ణయింపఁబడి యున్నది. ఈనియమము ననుసరించి సంస్కృతశబ్దముల బహుళముగాఁ దెనుఁగులోనికిఁ దెచ్చుకొనవచ్చును తత్సమపదములు పరిశీలనపూర్వకముగా సంస్కృత నిఘంటువుల నుండి గ్రహింపఁబడినవి. సంశయము గలిగినప్పుడు కావ్యాదిమూలగ్రంథములఁబట్టియు వ్యాకరణశాస్త్రమునుబట్టియు శబ్దస్వరూపార్థనిర్ణయము చేయఁబడినది. శబ్దముల కుండు నానార్థములు చూపఁబడినవి. ప్రయోగవిశేషము లున్నప్పుడుమాత్రము గ్రంథములనుండి ప్రమాణవాక్యము లుదాహరింపఁబడినవి. తెలుఁగులోఁ బృథక్ప్రయోగార్హములు గాకున్నను సమానములలో నుపయోగింపఁబడును గనుక ఉపసర్గశత్రంతాదిశబ్దములుగూడ నిందు గ్రహింపఁబడినవి. ఈ నిఘంటువునం దున్న సంస్కృతపదజాలము శబ్దరత్నాకరము నందున్నదానికంటెఁ బెక్కుమడుఁగు లధికము. ఈవిషయములో నీ నిఘంటువు సంస్కృత విద్యార్థులకుఁగూడ మిక్కిలి యుపకరించు నని నిస్సంశయముగాఁ జెప్పవచ్చును.

“ఆంధ్రవాఙ్మయమునం దీవఱలోఁ బ్రయోగింపఁబడియున్న సంస్కృతశబ్దములను మాత్రమే నిఘంటువులోఁ జూపవలయును గాని యితర సంస్కృతశబ్దములఁ జూపరా”దని కొందఱ యభిప్రాయము. ఈ యభిప్రాయము ననుసరించినచో నాంధ్రవాఙ్మయమందుఁ గల సంస్కృతశబ్దములనన్నింటిని పరిశోధించి యెత్తివ్రాయవలయును. అనేక శబ్దములు సమాసములలో నిమిడియున్నవి. ఒక్క యుదాహరణము చూడుఁడు.

అటఁ జని కాంచె భూమిసురుఁ డంబర చుంబి శిరస్సరజ్ఝరీ
పటలముహుర్ముహుర్లుఠదభంగతరంగమృదంగనిస్వన
స్ఫుటనటనానురూపపరిఫుల్లకలాపకలాపిజాలమున్
గటకచరత్కరేణుకరకంపితసాలము శీతశైలమున్. మనుచ. 2. 3.

ఈ పద్యమందలి దీర్ఘసమాసములో నిరువదిశబ్దము లున్నవి వానిలోఁ జిట్ట చివరది మాత్రమే విభక్తిప్రత్యయముతోఁగూడి తత్సమశబ్దముగా నున్నది. తక్కిన శబ్దముల యర్థము కూడఁ బాఠకుడు తెలిసికొనవలసిన వాఁడే కదా! కావున నీ శబ్దముల నన్నింటిని దత్సమరూపములతో వేఱువేఱుగా నిఘంటువులోఁ జూపవలసి యుండును. ఈ ప్రకారము చేసినచో శబ్దరత్నాకరమునం దున్న శబ్దములకంటె నధిక శబ్దము లనేకములు దొరకు ననుటకు సందేహము లేదు. మఱియు, సంస్కృత శబ్దము లేవియో కొన్ని తప్పఁ దక్కినవి యథేచ్ఛముగాఁ దెనుఁగులో వాడవచ్చును. వానిని దత్సమములుగా మార్చుట కాంధ్రవ్యాకరణములలో సూత్రము లేర్పడి యున్నవి. కావునఁ బూర్వకవులు ప్రయోగించియుండని శబ్దముల భావికవులు ప్రయోగింపవచ్చును. మఱియు నిఘంటువు పాఠకులకు మాత్రమే గాక గ్రంథరచనము చేయువారికిఁగూడ నుపయోగించు నట్టిదిగా నుండవలయును. గ్రంథరచనము చేయువారు సంశయము గలిగినప్పు డెల్ల నిఘంటువులఁ జూచుచుండుట యనుభవ సిద్ధము. ఈ హేతువు లన్నింటినిబట్టి పెక్కు సంస్కృతశబ్దము లీ నిఘంటువులోఁ జేర్పఁ బడినవి. కిట్టెలుమహాశయసంకలితకర్ణాటాంగ్లేయనిఘంటువునందుఁగూడ నీపద్ధతియే యనుసరింపఁబడినది. సంస్కృతశబ్దములకు 'ఇంచు'గాగమము చేర్చినచోఁ దత్సమక్రియ లగుననుసామాన్యశాస్త్రము కలదు గాని పూర్వకవిప్రయుక్తములనుమాత్రమే గ్రహించుట యాచారమై యున్నది. మేము నీయాచార మవలంబించి యచ్చతెనుఁగు శబ్దములకువలెనే తత్సమక్రియలకును దఱచుగాఁ బూర్వకవి ప్రయోగాదివివరణము లిచ్చినారము.

ఉకారాంతసంస్కృతపదములు రెండురూపములును గల మహద్వాచక విశేష్యము లైనపుడు 'డు' వర్ణాంత 'వు' వర్ణాంతరూపములు రెండును నీయఁబడినవి. ఉదా: అమృతాంశువు(ఁడు). విశేషణములైనపుడు మూఁడులింగములకు నుపయోగించు 'వు' వర్ణాంత రూపముకూడ నుండునని యెఱుంగునది. ఉదా: అతప్తతనువు.

'అన' అనునది యంతమునఁ గల 'ఆర్దనము' మున్నగు తత్సమవిశేషణశబ్దముల స్త్రీలింగరూపములు కర్తృకరణాద్యర్థభేదము ననుసరించి ఆకారాంతములుగాను ఈకారాంతములుగాను గూడ నుండును. కాని ప్రయోగప్రాచుర్యమునుబట్టియు నిఘంటువులను బట్టియుఁ బెక్కుపట్ల నొకరూపముమాత్రమే చూపఁబడినది. (చూ. అంకనము, అనురంజనము.)

అచ్చతెలుఁగులు :— వైకృతములు దేశ్యములు నని యచ్చతెలుఁగు శబ్దములు రెండు విధములు. ఆంగ్లేయభాషలోనికి లాటిను (Latin) భాషాపదములు ఫ్రెంచి (French) భాషాద్వారమున వచ్చి చేరినట్లు తద్భవశబ్దములలో ననేకములు సంస్కృతమునుండి ప్రాకృతభాషాద్వారమున వచ్చి తెలుగులోఁ జేరినవి. ప్రాకృతము మాతృభాషగాఁగల యాంధ్రవంశ్యాదిరాజులు కొందఱు ప్రాచీనకాలమందుఁ దెలుఁగుదేశము నాక్రమించి పాలించినట్లు శిలాశాసనములవలనఁ దెలియుచున్నది. ఆకాలమందే తద్భవశబ్దము లనేకములు పుట్టియుండును. ఇటీవల నాంధ్రకవులు కొన్నితద్భవములను గల్పించియుందురు. కాని వీని సంఖ్య యధికముగా నుండ దని తోఁచుచున్నది. సంస్కృతశబ్దము లనేకములు తొలుతఁ గొన్నిమార్పులఁ జెంది ప్రాకృతము లనుపేరు కలిగినది. రూపమం దీశబ్దములు దేశ్యశబ్దనిర్విశేషములుగా నుండును.

దేశ్యవైకృతవిభాగము శబ్దరత్నాకరమందుఁ జేయఁబడినది. కాని పెక్కు తావులం దీనిర్ణయము తప్పిపోయిన దని పండితులయభిప్రాయము. ప్రాకృతాంధ్రభాషలకుఁగల సంబంధము చక్కఁగాఁ దెలుపు గ్రంథము లిప్పుడంతగా లేవు. ఈసంబంధమింకను విమర్శనపూర్వకముగా నిర్ణీతము కావలసియున్నది వర్తమానకాలమం దీవిభాగముచేయుట సాహసముగా నుండునను భీతిచేత మానివేయుటయైనది. కాని పెక్కు శబ్దములకు సంస్కృతప్రాకృతములందును దమిళకర్ణాటాది ద్రావిడ భాషలందును గల సజాతీయపదములను సాధ్యమయినంతవఱకుఁ జూపియున్నారము. ఈసామగ్రినిబట్టి మూలశబ్దము లేవియో జన్యశబ్దము లేవియో పండితులు నిర్ణయింతురుగాక.

తెలుఁగుశబ్దముల రూపములు నర్థములు నిర్ణయించుటకుఁ గొంతవఱకు వ్యావహారిక భాషయుఁ జాలవఱకు వాఙ్మయమును నాధారములు. ఇందునకై వాఙ్మయమంతయుఁ గ్రొత్తగాఁజదివి యర్థసహితముగా నొక్కొక్కశబ్ద మొక్కొక్క కాగితపుముక్కమీఁద నెత్తివ్రాసి పిదప నీముక్కల నన్నింటిఁ గలిపి యక్షరక్రమముగా విభజనముచేసి యర్థాదులను రెండుమూఁడుతడవలు పరిశీలించి నిర్ణయించుటయైనది. ఈవిషయములో మేము చేసిన పరిశీలనము కొందఱ కతిమాత్ర మని తోఁ [illegible] దోఁపవచ్చును అయినను సాధ్యమయినంతవఱకుఁ బ్రమాదములు లేకుండఁ జేయవలయు నను నూహతో నీవిషయములో నధికశ్రమము పడవలసివచ్చినది. ఈశ్రమమునకుఁ దగినఫలము లభించిన దని మాయాశయము. నిఘంటువును సహృదయభావముతో విమర్శించువిద్వాంసుల కది గోచరింపకమానదను నమ్మకమును గలదు.

శబ్దస్వరూపనిర్ణయము :- శబ్దస్వరూపముల నిర్ణయించుటకుఁ గొంతవఱకు లోకవ్యవహారమును జాలవఱకుఁ బద్యగ్రంథములును నాధారములు. శబ్దస్వరూపము మార్చి

నచో ఛందోభంగ మగునట్టి ప్రయోగము లిందునకుఁ బరమప్రమాణములు. అట్టి ప్రమాణములు దొరకనప్పుడు శిష్టప్రయోగబాహుళ్యమునుబట్టి రూపములను నిర్ణయించుట యైనది. ఈసందర్భమున గ్రంథముల యచ్చుప్రతులుమాత్రమే గాక సందేహములు కలిగినప్పుడు తాటియాకుప్రాఁతప్రతులుకూడఁ బరిశీలింపఁబడినవి.

అర్థనిర్ణయము :- ఒక్కశబ్దమున కొక్కటే యర్థమున్నచో నది నిర్ణయించుట సులభము. అట్లుగాక బహ్వర్థములుగల శబ్దములనేకములు కన్పట్టుచున్నవి. ఈయర్థములలోనొకటి మూలార్థము. తక్కినవి యామూలార్థము కాలక్రమమున మాఱఁగా నేర్పడినవి. ఈ సంప్రదాయము సర్వభాషలయందును గలదు. ఏయేయర్థ మెప్పుడెప్పుడేరీతిగా నేర్పడినదో నిర్ణయించుటకుఁ దగినసాధనసామగ్రి మాకు దొరకలేదు. నన్నయభట్టారకునినాఁటికే యీమార్పు లనేకములు కలిగినట్లు కనుపట్టు చున్నది. అర్థముల ఛాయాభేదములు సువ్యక్తము లైనప్పుడు వానిని వేఱువేఱర్థములుగాఁ జూపుట యైనది. ఛాయాభేదములు స్వల్పము లయినప్పుడు వాని నేకార్థముగానే చూపి భేదమును (-) ఈగుర్తుచేతఁ జూపుట యైనది. ఉదా:- ఆడు. అ. క్రి. 8. సంచరించు, తిరుగు; విహరించు - ఇచట సంచరించు, తిరుగు నను రెండుశబ్దములును సమానార్థకములు. సంశయవిచ్ఛేదమునకై యొకయర్థమునే రెండుపర్యాయపదములచేఁ జూపుటయైనది. ఈపదములు కేవలపర్యాయపదములే కాని వీని కర్థభేదము లేదని సూచించుటకై వీని రెంటికి నడుమ కామా (,) గుర్తుంపఁబడినది ఈ శబ్దమునకే 'విహరించు' నను నర్థముకూడఁ జూపఁబడినది. ఈయర్థమునకును సంచరించు శబ్దార్థమునకును నీషద్భేదము కలదు గాని యది ప్రత్యేకార్థముగాఁ జూపవలసినంతటిది కాదు. ఈషద్భేదము కలదని సూచించుటకై ఈపదమునకును బూర్వపదమునకును నడుమ 'సెమికోలను' (;) గుర్తుంపఁబడినది. ఈనియమమే యితరస్థలములందుఁగూడఁ బాటింపఁబడినది. అనఁగా, 'కామా'చే విభజింపఁబడినపదములు సమానార్థకములనియు. 'సెమికోలను'చే విభజింపఁబడినపదముల కీషదర్థభేదము కలదనియు నూహించునది. అర్థనిర్ణయమునందే యింకొక్కవిశేషముకూడఁ గలదు. అన్న యనుశబ్దమునకు 'తండ్రి' యనునది ప్రథమార్థముగాఁ జూపఁబడినది ఈయర్థమునందే (క) కన్నవాఁడు. (చ) వాత్సల్యమును దెలుపును. (ట) పురుషనామముల కనుప్రయుక్తము అని మూఁడవాంతరభేదములు సూచింపఁబడినవి. ఈ మూఁడర్థములకును దండ్రియను భావము సమానమే. కాని రెండవమూఁడవయర్థములలో నది గూఢముగానున్నది. ఇట్టివివేచనము సందర్భానుసారముగా నితరస్థలములందుఁగూడఁ జూడనగు. (చ) (ట) సంజ్ఞలుగల యర్థములకుఁ గేవల పర్యాయపదము లిచ్చుట యనుకూలపడకుండుటచే నాయర్థములను వాక్యమూలమునను సమష్టిపదములమూలమునను సూచించుటయైనది. ఈ పద్ధతి యచ్చటచ్చట నితరస్థలములందునుగూడఁ గనుపట్టును.

ఉదాహరణములు :- అర్థముల కుదాహరణము లిచ్చుపద్ధతి యాంగ్లేయనిఘంటువుల నుండి గ్రహింపఁబడినది. ఉదాహరణములవలని ప్రయోజనములు రెండు. అర్థసిద్ధి యెట్లయినదియుఁ దెలుపుట యొకటి. ఆయాయర్థములలో నాయాశబ్దముల నెట్లు ప్రయోగింపవలయునో తెలుపుట యొకటి. అర్థము తెలిసినంతమాత్రమున నౌచిత్యభంగము కాకుండ శబ్దములను బ్రయోగించుట తెలియదు, గ్రంథపరిచయమువలనఁ దెలియును. అట్టిపరిచయము లేనివారలకు నిఘంటువులలో నుదాహరణము లావశ్యకములు. పద్యములుగాని పద్య భాగములు గాని యుదాహరింపకుండ గ్రంథముల నామములును ఆశ్వాసములయొక్కయుఁ బద్యములయొక్కయు సంఖ్యలును మాత్ర మిచ్చినఁ జాలు నని కొందఱయభిప్రాయము. కిట్టెలు కర్ణాటాంగ్లేయ నిఘంటువు మొదలగు కొన్నినిఘంటువులలో నీపద్ధతి యవలంబింపఁ బడినది. కాని యందఱకు నన్ని గ్రంథములు లభింపవు కావున నీపద్ధతి కొలఁదిమందికి మాత్రమే యుపకరించును. ప్రమాణవాక్యముల నుదాహరించుటయే ప్రసిద్ధాంగ్లేయ నిఘంటుసంప్రదాయము. ఇది బ్రౌణ్యమునందును శబ్దరత్నాకరమందును ననుసరింపఁబడినది. కాని యా నిఘంటువులలో నిచ్చిన యుదాహరణములు మిక్కిలి కొంచెముగా నున్నవి.

సాధారణముగా నొకయర్థమున కొకయుదాహరణము చాలును కాని కొన్నితావులం దర్థాతరస్ఫూర్తిని దొలగించుటకై ప్రయోంగాంతరము లావశ్యకములు కొన్నియుదాహరణములు శబ్దస్వరూపమును నిర్ణయించుటకే యధికముగా నుపకరించును. కొన్ని యర్థస్ఫూర్తికి మాత్రమే యుపకరించును. ప్రయోగౌచిత్యమును సూచించుటకుఁ గూడ నుదాహరణబాహుళ్యము కావలసియున్నది. ఈకారణములచేతఁ గొన్నితావులందుఁ బ్రమాణవాక్యములను విపులముగా నుదాహరింపవలసివచ్చినది స్థూలదృష్టితోఁ జూచినవారి కిది యతిమాత్రమని తోఁపవచ్చును.

అర్థస్ఫూర్తికిఁ గావలసినంతవాక్య ముదాహరింపవలయునుగదా! ఒకప్పుడు చిన్నవాక్యమువలననే యర్థస్ఫూర్తియగును. ఒకప్పుడు పద్య మంతయు నుదాహరించినఁ గాని యర్థస్ఫూర్తిగాదు. అంగడి శబ్దమునకు "అగసాలె మున్నగువారుపనిచేయుచోటు" అను నర్థమునకు మత్తేభవృత్తపద్య ముదాహరింపఁబడినది. అంగడి శబ్ద మీపద్యముచిట్టచివర నున్నది. కాని యర్థస్ఫూర్తి కలుగఁజేయుమాటలు పద్యమం దచ్చటచ్చటఁ గలవు కావునఁ బద్యమంతయు నుదాహరింపవలసివచ్చినది కొన్నిచోటులఁ బ్రధానపద్యమునకుఁ బూర్వమందుఁగాని పరమందుఁగాని యున్న పద్యములుగాని పద్యభాగములుగాని యుదాహరింపవలసివచ్చినది. కొన్నితావుల ననేకపద్యములు చదివినఁగాని యర్థస్ఫూర్తికాదు. ఆ పద్యములన్నియు నుదాహరించుటకు వీలులేక వానివలనఁ దెలిసికొనఁదగిన విషయము సంగ్రహవాక్య

రూపముగా నుదాహృతప్రధానపద్యమునకు ముందుఁ జేర్పఁబడినది పాల్కురికి సో థుని కవిత్వమం దిట్టియపతారికవాక్యములు పెక్కు తావులయం దావశ్యకములగును

ఇచ్చినప్రయోగములలోఁ బాఠాంతరములున్నపట్లఁ బ్రశస్తతమము లని తోఁచిన ములే గ్రహింపఁబడినవి. అచ్చతెనుఁగు శబ్దములకుఁబోలెఁ దత్సమక్రియాపదములక దెలుఁగులోమాత్రము కాననగు నర్థవిశేషములుగలతత్సమవిశేష్యవిశేషణశబ్దములకును బ్రమ వాక్యము లుదాహరింపఁబడినవి. కొన్ని యెడల భిన్నపదములకూడికచే వేఱుశబ్ద లేర్పడుటయు వాని కవయవార్థముకంటె భిన్నమయినయర్థ మేర్పడుటయుఁ గలదు. సమష్టిపదములను బ్రధానపదముల యడుగున నిచ్చి వానియర్థము సప్రమాణముగఁ జ తిమి. వీలునుబట్టి యన్నియో కొన్నియో జన్యశబ్దములనుగూడఁ బ్రధానశబ్దములయడు నుదాహరించి వాని యర్థాదు లక్షరక్రమమున నాయాశబ్దములు వచ్చినపుడు చూపితి ఉదాహరణవాక్యములు గ్రంథములనుండిమాత్రమే గాక సందర్భోచితముగా నచ్చటచ్చ లోకవ్యవహారమునుండియుఁ బ్రాచీనశిలాశాసనములనుండియు గ్రహింపబడినవి. ఉదాహ వాక్యములం దెచ్చటనయిన లక్షణవిరుద్ధప్రయోగము లుండవచ్చును. అట్టివాక్యము లే విషయములకై యుదాహరించబడినవో ఆయా విషయములందుమాత్రమే ప్రమాణములు గ్రహింపవలయును.

రూపమం దభిన్నములయ్యు నర్థమందుఁగాని వ్యుత్పత్తియందుఁగాని సంబంధమేమిఁ లేని శబ్దములు కొన్ని గలవు. వానిని వేఱువేఱుశబ్దములుగా గ్రహించి వానిమీఁద 1, మొదలగు నాంగ్లసంఖ్యారూపచిహ్నము లుంచఁబడినవి. (చూ. అంట, అందు. అప్పన

(=) ఈసమచిహ్నము సమష్టిపదాదుల కిచ్చునర్థములముందఱను సమానార్థక పదమ మధ్యమునను నక్కడక్కడ రూపాంతరములనడుమను నుపయోగింపఁబడినది.

సమానార్థకపదములలోఁ బ్రధానముగా గ్రహింపఁబడిన పదమున కర్థము లంకెల నీయఁబడినవి. తక్కువానియర్థములు తఱచు కుండలీకృతములై యుండును, చూ.ఉబ్బరిం ఉబ్బు.) ఇట్టి పదములలో నేదానిక్రిందనైనను బ్రయోగాదర్శనముచేఁ దక్కువానికిఁగల కొ యర్థము లీయబడకపోయినను ఆయర్థము లుండవచ్చునని భావించుకొనవలయును. (చ అకరు, ఆకరువు.). వ్యుత్పత్త్యర్థమును వివరణాదులను దెలుపువాక్యమునకు వెనుక ముందును దీర్ఘరేఖలు(- -) ఉంపఁబడినవి.

పూర్వకవిప్రయోగము నాధారముచేసికొని కొన్ని మాఱుమూలపదములును నర్థ లును బూర్వనిఘంటుకర్తలు గ్రహించినారు. వా రుదాహరించిన ప్రమాణవాక్యములక బాఠాంతరములు కొన్ని చోటలఁ గనుపట్టుచున్నందున నిందాపదములను నర్థములను ద్య చుటయైనది శబ్దరత్నాకరమందలి 'అంక, అనుము = ఒప్పు' మొదలగునవి యట్టిత్యక్తము

లోనివి. కొన్నిశబ్దములు ప్రమాణరహితముగాఁ బూర్వనిఘంటువులలో గ్రహింపఁబడినవి వానికిఁ దగిన యాధారము మాకు దొరకకపోయినను నెక్కడనైన వాడుకలో నుండుట కని పట్టి నిఘంటుకర్త లాపదములను గ్రహించియుందు రను నమ్మకముతో నాశబ్దములను మేమును గ్రహించి వానికిఁ బ్రమాణముగా నాయా నిఘంటునామములను జూపినారము ఇట్టి శబ్దము లీనిఘంటువునం దచ్చటచ్చటఁ గాననగు (చూ. అల్లితెమ్మెర. ప్రౌ. అవుటము. వి ని)

'అంగమచ్చము, అంతరదామర' ఇత్యాదిపదములు ప్రామాణికగ్రంథములందుఁ బ్రయోగింపఁబడియుండుటచే వానిని మేమును గ్రహించినారము గ్రామ్యపదములను బరిహరించితిమి యుక్తము లని తోఁచిన కొన్ని యన్యదేశ్యములను గ్రహించినారము (చూ. ఆనకట్ట, ఈఁదు)

అర్థము స్పష్టముగాఁ దెలియుటకై వివరణములోఁ జెప్పఁబడ్డ శబ్దరత్నాకరమునందు వలె విసంధు లుపయోగింపఁబడినవి

పీఠికాపురము
24-[illegible]-1936.

జయంతి రామయ్య.

సంకేతములు.	వివరణము.
అ.	అకారాంతము - ఇట్లే:- ఆ, ఈ, చ్, జ్, మొదలగునవి తత్తదంతములుగా గ్రహించునది.
అ. ఆ; ఈ. అ.	పుంలింగవిశేషణమయినపుడు అకారాంతము. స్త్రీలింగవిశేషణ మయినపుడు ఆకారాంతము లేక ఈకారాంతము. నపుంసకలింగ విశేషణమయినపుడు అకారాంతము. స్త్రీలింగములలో విశేషము లున్నపుడు అవి సూచింపఁబడినవి. చివర యచ్చులను బట్టి యవి తత్తదంతములుగా గ్రహించునది. ఉదా;- (1) అంకకుఁడు. విణ. (అ. కికా. అ.) ఇట స్త్రీలింగరూపము ఆకారాంతమగు "అంకికా. (2) అంతర్ధాత. విణ. (ఋ. త్రీ. ఋ.) ఇట స్త్రీలింగరూపము ఈకారాంతమగు 'అంతర్ధాత్రీ. (3) అంకి. విణ. (న్. నీ. న్). ఇట స్త్రీలింగరూపము ఈకారాంతమగు 'అంకినీ'. (4) అపటువు విణ. (ఉ. ఉ, ట్వీ. ఉ) ఇట ఉకారాంతమగు 'అపటువు'ను ఈకారాంతమగు 'అపట్వీ' యును స్త్రీలింగరూపములు. (5) అనామము. విణ. (న్, న్, మ్నీ, అ. న్). ఇట నకారాంతమగు 'అనామ' యును ఈకారాంతమగు 'అనామ్నీ'యును ఆకారాంతమగు 'అనామా' యును స్త్రీలింగరూపములుగా నెఱుంగునది.
అ. క్రి.	అకర్మకక్రియ.
అనౌ.	అనౌపవిభక్తికము.
అప.	అపదము. (ఆగమము మొదలగునవి.)
అలం.	అలంకారశాస్త్రము.
అవ్య.	అవ్యయము.
ఆమ్రే.	ఆమ్రేడితము.
ఉదా.	ఉదాహరణము
ఉప.	ఉపపదము. (చూ. అసి - తెలుఁగు)
ఉభ.	ఉభయము. (సంస్కృతమును తెనుఁగును.)
ఏ.	ఏకవచనాంతము.
ఔ.	ఔపవిభక్తికము.
క.	కన్నడము.
కు.	కుయిభాష.
క్రి.	క్రియ.
క్రి. విణ.	క్రియావిశేషణము.
క్షేత్రగ.	క్షేత్రగణితము.
గణిత.	గణితశాస్త్రము.
చూ.	చూడుఁడు.
ఛంద.	ఛందశ్శాస్త్రము.
జ్యోతి.	జ్యోతిశ్శాస్త్రము.
త.	తమిళము.

సంకేతములు.	వివరణము.
తంత్ర.	తంత్రశాస్త్రము.
తర్క.	తర్కశాస్త్రము.
తు.	తులుభాష.
ద్రు.	ద్రుతాంతము.
ద్వి.	ద్వివచనాంతము. (తెనుఁగున బహువచనాంతములో అంతర్భూతము.)
ధర్మ.	ధర్మశాస్త్రము.
న.	నపుంసకలింగము.
నాటక.	నాటకపరిభాష.
నాట్య.	నాట్యశాస్త్రము.
పా.	పాళీభాష.
పీఠి.	పీఠిక.
పుం.	పుంలింగము.
పుం. న.	పుంనపుంసకలింగము
పుం. స్త్రీ.	పుంస్త్రీలింగము.
ప్ర.	ప్రత్యయము.
ప్రా.	ప్రాకృతము.
బ.	బహువచనాంతము.
బీజగ.	బీజగణితము.
మంత్ర.	మంత్రశాస్త్రము
మ.	మళయాళము.
మహా.	మహారాష్ట్రము.
మి.	మిశ్రము – సంస్కృతపదము సంస్కృతేతరపదముతోఁ గాని తెలుఁగుకృత్ప్రత్యయముతోఁ గాని తెలుఁగుతద్ధితప్రత్యయముతోఁ గాని కలిసినపదము.
మొ.	మొదలైనవి.
యోగ.	యోగశాస్త్రము.
రూ.	రూపాంతరము.
వా.	వాడుక.
వి.	విశేష్యము.
విణ.	విశేషణము.
వేదాంత.	వేదాంతశాస్త్రము.
వైద్య.	వైద్యశాస్త్రము.
వ్యతి.	వ్యతిరేకార్థకపదము.
వ్యవ.	వ్యవహారము.
వ్యాక.	వ్యాకరణశాస్త్రము.
శత్ర.	శత్రంతము (దీనికి తెనుఁగున వ్యస్తప్రయోగము లేదు.)

సంజ్ఞావివరణపట్టిక.

సంకేతములు.	వివరణము.
శ. సం.	శకసంవత్సరములు.
శ్లో.	శ్లోకము.
స.	సర్వనామము.
సం.	సంస్కృతము.
సంగీ.	సంగీతశాస్త్రము
స. క్రి.	సకర్మకక్రియ.
సా.	సామెత.
స్త్రీ.	స్త్రీలింగము.
హిం.	హిందూస్థానీభాష.
√	(మూలచిహ్నము) ఇది జనకపదములకు ముందుపయోగింపఁబడును.
=	(సామ్యచిహ్నము) ఇదిరూపమందుఁ గాని యర్థమందుగాని సామ్యముగల పదముల నడుమ నుపయోగింపఁబడును.
వృ. వి.	చెట్లు లత మొదలగువానిగుర్తు.

(తక్కినవి స్పష్టము.)

సంఖ్య.	గ్రంథసంకేతములు	గ్రంథనామములు.	గ్రంథములయందలి ఆశ్వాసాదుల సంఖ్య.	గ్రంథకర్తలనామములు.
1	అచలా.	అచలాత్మజాపరిణయము.	ఆ. 3.	వేంకటాచార్యకవి.
2	అచ్చ. భా.	అచ్చ తెలుఁగు భారవి.	ఆ. 5.	శ్రీరామకవి
3	అచ్చ. రా.	అచ్చ తెనుఁగు రామాయణము. బాల. బాలకాండము. అయో. అయోధ్యాకాండము. అర. అరణ్యకాండము. కిష్కి. కిష్కింధాకాండము సుం. సుందరకాండము. యు. యుద్ధకాండము.	కాం. 6.	కూచిమంచితిమ్మకవి.
4	అధ్యా.	అధ్యాత్మరామాయము. (బాలకాండాదులుఆఱునుఉత్తర కాండమును కలిసి ఏడు కాండములు.) ఉ. ఉత్తరకాండము	కాం. 7.	కోటమరాజు నాగయామాత్యుఁడు.
5	అని.	అనిరుద్ధచరిత్రము.	ఆ. 5.	కనుపర్తి అబ్బయామాత్యుడు.
6	అప్ప	అప్పకవీయము. (లక్షణగ్రంథము.)	ఆ. 5.	కాకునూరి అప్పకవి.
7	అ. మ. క.	అష్టమహిషీకల్యాణము (ద్విపద)		తిరువేంగళనాథుఁడు.
8	అహ	అహల్యాసంక్రందనము.	ఆ. 3.	సముఖము వేంకటకృష్ణప్పనాయకుఁడు.
9	ఆం. చం.	ఆంధ్రచంద్రాలోకము.		అడిదము సూరకవి.
10	ఆం. భా.	ఆంధ్రభాషార్ణవము(నిఘంటువు)	కాం. 3.	నుదురుపాటి వేంకనార్యుఁడు.
11	ఆం. శే	ఆంధ్రనామశేషము. (నిఘంటువు)		అడిదము సూరకవి.
12	ఆం. సం.	ఆంధ్రనామసంగ్రహము. (నిఘంటువు) దేవ. దేవవర్గు. మాన. మానవవర్గు. స్థా. స్థావరవర్గు. తి. తిర్యగ్వర్గు. నా. నానార్థవర్గు.	వర్గులు. 5.	పైఁడిపాటి లక్ష్మణకవి.
13	ఆము.	ఆముక్తమాల్యద.	ఆ. 5.	శ్రీకృష్ణదేవరాయలు.
14	ఇందు.	ఇందుమతీపరిణయము.	ఆ. 6.	కుమారధూర్జటి.
15	ఇందు. రా.	ఇందుమతీపరిణయము.	ఆ. 4.	తెనాలిరామభద్రకవి.
16	ఉ. రా.	ఉత్తరరామాయణము.	ఆ. 8.	కంకంటి పాపరాజు.

సంఖ్య.	గ్రంథసంకేతములు.	గ్రంథనామములు	గ్రంథములయందలి ఆశ్వాసాదుల సంఖ్య.	గ్రంథకర్తలనామములు
17	ఉ. హరి.	ఉత్తరహరివంశము.	ఆ. 5.	నాచన సోమనాథుఁడు.
18	ఉ. హరిశ్చ.	ఉత్తరహరిశ్చంద్రోపాఖ్యానము.	ఆ. 4	తెక్కల్లపాటి లింగన.
19	కకు.	కకుత్స్థవిజయము.	ఆ. 5.	మల్లె అనంతభూపాలుఁడు.
20	కలు. శ.	కలువాయిశతకము.		డబ్బీరు సరసు.
21	కవిక	కవికర్ణరసాయనము.	ఆ. 6.	సంకుసాల నృసింహకవి.
22	కవిచౌ. శ.	కవిచౌడప్పశతకము.		కవిచౌడప్ప
23	కవిజ.	కవిజనరంజనము.	ఆ. 3.	అడిదము సూరకవి.
24	కవిజనా	కవిజనాశ్రయము (లక్షణగ్రంథము) సంజ్ఞా. సంజ్ఞాధికారము. వృత్తా. వృత్తాధికారము. జాతి. జాత్యధికారము. దోషా. దోషాధికారము.	అధికారములు. 4.	వేములవాడ భీమకవి.
25	కవిరా.	కవిరాజమనోరంజనము	ఆ. 5.	కనుపర్తి అబ్బయామాత్యుఁడు.
26	కవిస.	కవిసర్పగారుడము (లక్షణగ్రంథము.	ఆ. 2.	కాచన బసవన్న.
27	కళా.	కళాపూర్ణోదయము.	ఆ. 8.	పింగళి సూరన్న.
28	కార్తిక.	కార్తికమాహాత్మ్యము.		కుందుర్తి వేంకటాచలపతి
29	కావ్యా.	కావ్యాలంకారచూడామణి. (లక్షణగ్రంథము)	ఉల్లాసములు. 9.	విన్నకోట పెద్దన్న.
30	కాశీ.	కాశీఖండము.	ఆ. 7.	శ్రీనాథుఁడు.
31	కాళ.	కాళహస్తిమాహాత్మ్యము.	ఆ. 4.	ధూర్జటి.
32	కాళ. శ.	కాళహస్తీశ్వరశతకము.		ధూర్జటి.
33	కిరా.	కిరాతార్జునీయము.	ఆ. 5.	గోపాలుని సింగయ.
34	కుచేల.	కుచేలోపాఖ్యానము.	ఆ. 3.	గట్టుప్రభువు.
35	కువల	కువలయాశ్వచరిత్రము.	ఆ. 5.	సవరము చిననారాయణకవి.
36	కు. సం.	కుమారసంభవము.	ఆ. 12.	నన్నెచోడుఁడు.
37	కృ. క.	కృష్ణకర్ణామృతము.	ఆ. 3.	వెలఁగపూడి వెంగన.
38	కృ. శకుం.	శకుంతలాపరిణయము.	ఆ. 3.	కృష్ణకవి.
39	కృష్ణ.	కృష్ణరాయవిజయము.	ఆ. 4.	కుమార ధూర్జటి.
40	కృష్ణ శ.	కృష్ణశతకము.		నృసింహకవి.
41	కృష్ణా.	కృష్ణాభ్యుదయము.	ఆ. 6	గోంతేటి సూరన్న.
42	కేయూర.	కేయూరబాహుచరిత్రము.	ఆ. 4.	మంచన.
43	క్రీడా.	క్రీడాభిరామము.	ఆ. 1.	వల్లభ రాయకవి.

సంఖ్య	గ్రంథసంకేతములు	గ్రంథనామములు	గ్రంథములయందలి ఆశ్వాసాదుల సంఖ్య.	గ్రంథకర్తలనామములు
44	గంధ	గంధవహము	ఆ 1.	మంచళ్ల వాసుదేవకవి.
45	ఘటికా.	ఘటికాచలమాహాత్మ్యము.	ఆ. 8.	తెనాలి రామకృష్ణుడు.
46	చంద్ర.	చంద్రభానుచరిత్రము.	ఆ. 5.	తరిగొప్పుల మల్లన్న.
47	చంద్ర వి.	చంద్రరేఖావిలాపము.	ఆ. 3.	కూచిమంచి జగ్గకవి.
48	చంద్రా	చంద్రాంగదచరిత్రము	ఆ. 6.	పైడిమఱ్ఱి వేంకటపతి
49	చంద్రి.	చంద్రికాపరిణయము	ఆ. 6.	శ్రీసురభి మాధవరాయ ప్రభువు
50	చం. రా.	చంపూ రామాయణము.	ఆ 8.	ఋగ్వేదికవి వేంకటాచలపతి.
51	చమ.	చమత్కారమంజరి.	ఆ. 3.	సింహాద్రి వేంకటాచార్యుడు.
52	చిత్రభా	చిత్రభారతము.	ఆ. 8.	చరిగొండ ధర్మన్న.
53	చి. ని.	చిన్నయసూరినిఘంటువు. (వ్రాతది)		పరవస్తు చిన్నయసూరి.
54	చెన్న.	చెన్నబసవపురాణము.	ఆ. 5.	అత్తనూరి పాపకవి.
55	జాహ్నవీ.	జాహ్నవీమాహాత్మ్యము.	ఆ. 4.	ఏనుగు లక్ష్మణకవి
56	జై. భా.	జైమినిభారతము. (అశ్వమేధపర్వము)	ఆ. 8.	పిల్లలమఱ్ఱి పినవీరభద్రుడు.
57	తపతీ.	తపతీసంవరణోపాఖ్యానము.	ఆ. 5.	అద్దంకి గంగాధరకవి.
58	దశకు.	దశకుమారచరిత్రము.	ఆ. 12.	కేతన.
59	ద. శా.	దక్షిణహిందూస్థానశాసనము.	సంపుటములు. 6.	
60	దశా.	దశావతారచరిత్రము.	ఆ. 10.	ధరణిదేవుల రామయామాత్యుడు.
61	దా. శ.	దాశరథిశతకము.		కంచెర్ల గోపన్న.
62	దిలీప	దిలీపచరిత్రము.	ఆ. 4.	కొటికలపూడి వేంకటకృష్ణ కవి.
63	ద్వా.	(సింహాసన)ద్వాత్రింశిక.	ఆ. 12.	కొఱవి గోపరాజు.
64	ద్వి కో. భాగ	ద్విపదభాగవతము.	స్కం. 12.	కోనేఱునాథుడు.
65	ద్వి. తి. సా.	ద్విపదసారంగచరిత్రము.	ఆ. 2.	కూచిమంచి తిమ్మకవి.
66	ద్వి. నల.	ద్విపదనలచరిత్రము.	భా, 5.	చక్రపురి రాఘవాచార్యులు.
67	ద్వి పరమ.	ద్విపదపరమయోగివిలాసము.	ఆ. 8.	తాళ్లపాక తిరువేంగళనాథుడు.
68	ద్వి. భార.	ద్విపదభారతము. (విరాటపర్వము-వ్రాతప్రతి.)	ఆ. 5	తిమ్మన.
69	ద్వి శ. సా.	ద్విపదసారంగధరచరిత్రము.	ఆ. 8.	బాణాలశంభుదాసుడు.

గ్రంథాలయము
3-621
3-6

సంఖ్య.	గ్రంథసంకేతములు.	గ్రంథనామములు.	గ్రంథములయందలి ఆశ్వాసాదుల సంఖ్య.	గ్రంథకర్తలనామములు
70	ద్వి. భాగ	ద్విపదభాగవతము. (దశమస్కంధము	స్కం. 1.	మడికి సింగన్న.
71	ద్వి. హరిశ్చ	ద్విపదహరిశ్చంద్ర చరిత్రము.	భా. 2.	గౌరన.
72	ధనా.	ధనాభిరామము. (వ్రాతప్రతి)	ఆ 8	సూరన.
73	ధర్మ.	ధర్మఖండము.	ఆ. 9.	ఈదులపల్లి భవానీశంకరుఁడు
74	నరస.	నరసభూపాలీయము (లక్షణగ్రంథము.)	ఆ. 5.	మూర్తికవి.
75	నవ. (నాథ.)	నవనాథచరిత్రము. (ద్విపద— (వ్రాతప్రతి)	భా. 5	గౌరన
76	నా. పంచ.	పంచతంత్రము.	ఆ. 5.	నారాయణకవి.
77	నార.	నారసింహపురాణము. (ఉత్తర భాగము)	ఆ. 5.	హరిభట్టు.
78	నిరం.	నిరంకుశోపాఖ్యానము.	ఆ. 4.	కందుకూరి రుద్రయ.
79	నిర్వ.	నిర్వచనోత్తర రామాయణము.	ఆ. 10.	తిక్కన సోమయాజి.
80	నీతి.	నీతిసీసపద్యశతకము.		తాళ్ళపాక తిమ్మయ.
81	నీలా.	నీలాసుందరీపరిణయము.	ఆ. 8.	కూచిమంచి తిమ్మకవి
82	నృసిం.	నృసింహపురాణము.	ఆ. 5.	ఎఱ్ఱాప్రెగ్గడ.
83	నైష.	శృంగారనైషధము.	ఆ. 8.	శ్రీనాథుఁడు.
84	పండితా.	పండితారాధ్యచరిత్రము (ద్విపద) దీక్షా. దీక్షాప్రకరణము. పురా. పురాతనప్రకరణము. వాద. వాదప్రకరణము. మహిమ. మహిమప్రకరణము. పర్వ. పర్వతప్రకరణము.	ప్రకరణములు. 6.	పాలకురికి సోమనాథుఁడు.
85	పద్మ.	పద్మపురాణము (ఉత్తరఖండము)	ఆ. 11.	మడికి సింగన్న.
86	పరమ.	పరమయోగివిలాసము.	ఆ. 5.	తిమ్మనృపాలుఁడు.
87	పాంచా	పాంచాలీపరిణయము.	ఆ. 5.	కాకమాని మూర్తికవి.
88	పాండు.	పాండురంగమాహాత్మ్యము.	ఆ 5.	తెనాలి రామకృష్ణుఁడు
89	పారి.	పారిజాతాపహరణము.	ఆ. 5.	నంది తిమ్మన
90	పార్వ.	పార్వతీపరిణయము.	ఆ. 6.	కోట శ్రీ రాయ రఘునాథ తొండమాన్ మహీపాలుఁడు.
91	పి. శకుం.	శకుంతలాపరిణయము.	ఆ. 4.	పిల్లలమఱ్ఱి పినవీరభద్రుఁడు.
92	పె. శకుం.	శకుంతలాపరిణయము.	ఆ. 8.	పెద్దాడ నాగరాజు.

సంఖ్య.	గ్రంథసంకేతములు.	గ్రంథనామములు	గ్రంథములయందలి ఆశ్వాసాదుల సంఖ్య	గ్రంథకర్తలనామములు
93	ప్రబంధ.	ప్రబంధరాజ వేంకటేశ్వరవిజయ విలాసము	ఆ. 1.	గణపవరపు వేంకటకవి.
94	ప్రబోధ.	ప్రబోధచంద్రోదయము.	ఆ. 5.	నందిమల్లయ, ఘంటసింగయ.
95	ప్రభా.	ప్రభావతీప్రద్యుమ్నము.	ఆ. 5.	పింగళిసూరన.
96	ప్రభు. (లిం)	ప్రభులింగలీల. (ద్విపద.)	ఆ. 5. (ఒకొక్క ఆశ్వాసమునకుఅయిదైదుగతులుగలవు.	పిడుపర్తి సోమయ.
97	బస. పు	బసవపురాణము (ద్విపద)	ఆ. 7.	పాలకురికి సోమన.
98	బహు.	బహులాశ్వచరిత్రము.	ఆ. 5.	దామరల వేంగళనాయకుఁడు.
99	బిల్హ.	బిల్హణీయము.	ఆ. 3.	పండిపెద్ది కృష్ణస్వామి.
100	బ్రహ్మో.	బ్రహ్మోత్తరఖండము.	ఆ. 5.	శ్రీధరమల్లె వేంకటరామకవి.
101	బ్రౌ.	బ్రౌణ్యనిఘంటువు.		బ్రౌనుదొర.
102	భర్తృ.	భర్తృహరిసుభాషితము నీతి. నీతిశతకము. శృం. శృంగారశతకము. వై. వైరాగ్యశతకము.	శతకములు 3.	ఏనుఁగు లక్ష్మణకవి.
103	భల్లా.	భల్లాణచరిత్రము.	ఆ. 5.	హాలేశ్వరుఁడు.
104	భాగ.	భాగవతము	స్కం. 12.	బమ్మెరపోతరాజు.
105	భాను.	భానుమతీపరిణయము.	ఆ. 4.	రెంటూరి రంగరాజు.
106	భార.	భారతము. ఆది. ఆదిపర్వము. ఆ. 8. సభా. సభాపర్వము. ఆ. 2. అర. అరణ్యపర్వము. ఆ. 7. విరా. విరాటపర్వము ఆ. 8. ఉద్యో. ఉద్యోగపర్వము. ఆ. 4 భీష్మ. భీష్మపర్వము. ఆ. 5. ద్రో. ద్రోణపర్వము. ఆ. 5. కర్ణ. కర్ణపర్వము. ఆ. 2. శల్య. శల్యపర్వము. ఆ. 2. సౌ. సౌప్తిక పర్వము. ఆ. 2. స్త్రీ. స్త్రీపర్వము. ఆ. 2. శాం. శాంతిపర్వము. ఆ 6.	పర్వములు 18	కవిత్రయము. (నన్నయ, తిక్కన, ఎఱ్ఱాప్రెగ్గడ.)

సంఖ్య.	గ్రంథసంకేతములు.	గ్రంథనామములు.	గ్రంథముల యందలి ఆశ్వాసాదుల సంఖ్య.	గ్రంథకర్తలనామములు.
		అను. అనుశాసనికపర్వము. ఆ. 5. అశ్వ. అశ్వమేధికపర్వము. ఆ.4. ఆశ్ర. ఆశ్రమవాసపర్వము. ఆ.2. మౌ. మౌసలపర్వము. ఆ. 1. మహా. మహాప్రస్థానికపర్వము. ఆ. 1. స్వ. స్వర్గారోహణపర్వము ఆ.1.		
107	భా. రా.	భాస్కర రామాయణము. (అచ్చ. తెనుఁగు రామాయణము కడ నున్నట్లుదీనికి కాండము తెలియుఁగునది.)	కాం. 6.	భాస్కరుఁడులోనగువారు.
108	భా. శ	భాస్కరశతకము.		మారద వెంకయ్య.
109	భీమ.	భీమేశ్వరపురాణము	ఆ 6.	శ్రీనాథుఁడు.
110	భేష.	భేషజకల్పము	ఆ. 4.	బహుపాద వేంకటాచార్యుఁడు.
111	భోజ. రా	భోజరాజీయము.	ఆ. 7.	అనంతామాత్యుఁడు.
112	భోజసుతా.	భోజసుతాపరిణయము.	ఆ. 5.	కోటీశ్వరకవి.
113	మనుచ.	మనుచరిత్రము.	ఆ. 6.	అల్లసాని పెద్దన.
114	మల్ల.	మల్లభూపాలీయము. (భర్తృహరికడనున్నట్లే దీనికి శతకము తెలియుఁగునది.	శతకములు:	ఎలకూచి బాలసరస్వతి.
115	మల్లుపు.	మల్లుపురాణము. (దేవమల్ల చరిత్రము—వ్రాఁతప్రతి.)	ఆ. 4.	నుదురుపాటివేంకనార్యుఁడు.
116	మల్హ.	మల్హణచరిత్ర.	ఆ. 4.	ఎడపాటి ఎఱ్ఱన.
117	మార్క.	మార్కండేయపురాణము.	ఆ. 8.	మారన.
118	ముకుంద.	ముకుందవిలాసము.	ఆ. 3.	కాణాదిపెద్దన.
119	మృ. వి.	మృత్యుంజయవిలాసము.	ఆ. 3.	గోఁగులపాటికూర్మదాసుఁడు.
120	మై.	మైరావణచరిత్రము.	ఆ. 3.	మాడయకవి
121	మొ. రా.	మొల్ల రామాయణము. (అచ్చ తెనుఁగు రామాయణము కడనున్నట్లు దీనికి కాండము తెలియుంగునది.)	కాం. 6.	మొల్ల.
122	యయా	యయాతిచరిత్రము.	ఆ. 5.	పొన్నిగంటి తెలగనార్యుఁడు.
123	రంగా.	రంగారాయచరిత్రము.	ఆ. 3.	దిట్టకవి నారాయణకవి.
124	రం. రా.	రంగనాథరామాయణము(ద్విపద)	కాం. 6.	రంగనాథుఁడు.

సంఖ్య.	గ్రంథసంకేతములు.	గ్రంథనామములు.	గ్రంథములయందలి ఆశ్వాసాదుల సంఖ్య.	గ్రంథకర్తలనామములు.
		(అచ్చుతెనుఁగురామాయణము కడనున్నట్లు దీనికి కాండము లెఱుంగునది.)		
125	రం. రా ఉ.	రంగనాథరామాయణము. ఉత్తర కాండము-(ద్విపద.)	కాం. 1.	కాచభూపతి, విట్ఠలరాజు.
126	రఘు	రఘువంశము	ఆ. 10.	అవుదూరి కిచ్చయ్య.
127	రఘునా.	రఘునాథాభ్యుదయము (వ్రాంత		విజయరాఘవకవి.
128	రత్న.	రత్నపరీక్ష. (ప్రతి.		భైరవకవి.
129	రస	రసమంజరి. (లక్షణగ్రంథము.)	గుచ్ఛములు 3	సురతాని కోదండపతి.
130	రసా.	రసాభరణము. (లక్షణగ్రంథము)	ఆ. 4.	అనంతామాత్యుఁడు.
131	రసిక.	రసికజనమనోభిరామము	ఆ. 7.	కూచిమంచి తిమ్మకవి.
132	రాఘవ.	రాఘవపాండవీయము	ఆ. 4.	పింగళి సూరన్న.
133	రాజగో.	రాజగోపాలవిలాసము.	ఆ 5.	కాళయ.
134	రాజ. చ.	రాజశేఖరచరిత్రము.	ఆ. 3.	మాదయగారి మల్లన్న.
135	రాజ వి రాజశేఖరవిలాసము.	రాజశేఖరవిలాసము.	ఆ. 8.	కూచిమంచి తిమ్మకవి.
136	రాధికా	రాధికాసాంత్వనము.	ఆ. 4.	ముద్దుపళని.
137	రామ	రామరాజీయము.	ఆ. 1.	వెంకయ్య
138	రామలిం.	రామలింగేశ్వరశతకము.		అడిదము సూరన్న.
139	రామా.	రామాభ్యుదయము.	ఆ. 8.	అయ్యలరాజు రామభద్రుఁడు.
140	రామే	రామేశ్వరమాహాత్మ్యము	ఆ. 5.	ఏనుఁగు లక్ష్మణకవి.
141	రా వి.	రాజవాహనవిజయము.	ఆ. 5.	కాకమాని మూర్తికవి.
142	రుక్మాం.	రుక్మాంగదచరిత్రము.	ఆ. 5.	ప్రౌఢకవి మల్లన్న.
143	రుక్మి	రుక్మిణీపరిణయము.	ఆ. 5.	కూచిమంచి తిమ్మకవి.
144	ల. వి.	లక్ష్మీవిలాసము	ఆ. 5	రాయసము వేంకటపతి.
145	వరాహ.	వరాహపురాణము	ఆ. 12.	నందిమల్లయ్య,ఘంటసింగన్న
146	వసు.	వసుచరిత్రము.	ఆ. 6.	రామరాజభూషణుఁడు.
147	వా. రా.	వాసిష్ఠరామాయణము.	ఆ. 5.	మడికి సింగన.
148	వాల్మీ.	వాల్మీకిచరిత్రము.	ఆ 8.	రఘునాథభూపాలుఁడు.
149	విక్ర.	విక్రమార్కచరిత్రము.	ఆ. 8.	జక్కన.
150	విజ. వి	విజయవిలాసము.	ఆ. 3.	చేమకూర వేంకటకవి.
151	విజ్ఞా.	విజ్ఞానేశ్వరీయము.	కాం. 3.	కేతన.
152	వి. నం.	విజయనందనవిలాసము.	ఆ. 3.	మంగళగిరి ఆనందకవి.
153	వి. పు.	విష్ణుపురాణము.	ఆ. 8.	వెన్నెలకంటిసూరన.

సంఖ్య.	గ్రంథసంకేతములు.	గ్రంథనామములు.	గ్రంథముల యందలి ఆశ్వాసాదుల సంఖ్య.	గ్రంథకర్తలనామములు.
154	విప్ర.	విప్రనారాయణచరిత్రము,	ఆ. 5.	చెదలవాడమల్లయ్య
155	వీథి.	వీథినాటకము.		శ్రీనాథుఁడు.
156	వీర.	వీరభద్రవిజయము.	ఆ. 4	బమ్మెర పోతన్న
157	వేంక.	వేంకటేశాంధ్రము (నిఘంటువు)	వర్గులు 5.	గణపవరపు వేంకటకవి
158	వేం. పంచ	పంచతంత్రము	ఆ. 5.	వేంకటనాథుఁడు.
159	వేం. మా.	వేంకటాచలమాహాత్మ్యము.	ఆ. 6.	తరిగొండ వెంకమ్మ.
160	వేణు. (వేణు గో. శ.)	వేణుగోపాలశతకము.		
161	వేమన.	వేమనశతకము.	భాగ. [illegible].	వేమనయోగి.
162	వై జ.	వైజయంతీవిలాసము,	ఆ. 4.	సారంగు తమ్మయ్య.
163	శ. ర.	శబ్దరత్నాకరము, (నిఘంటువు)		బహుజనపల్లి సీతారామాచార్యులు.
164	శశాం.	శశాంకవిజయము.	ఆ. 5.	శేషము వేంకటపతి
165	శా. ప. మ.	శాసనపద్యమంజరి		
166	శివధ.	శివధర్మోత్తరము,	ఆ. 8.	మల్లారెడ్డికవి
167	శివర.	శివరహస్యఖండము.	ఆ. 10.	కోడూరి వేంకటాచలకవి,
168	శివరా.	శివరాత్రిమాహాత్మ్యము.	ఆ. 4.	శ్రీనాథుఁడు.
169	శివ. సా.	శివతత్వసారము.		మల్లికార్జునపండితారాధ్యుఁడు.
170	శుక.	శుకసప్తతి.	ఆ. 4,	కదిరీపతినాయకుఁడు.
171	శుక. చ.	శుకచరిత్రము.	ఆ. 5.	పరశురామపంతుల రామమూర్తికవి.
172	శేష	శేషధర్మము.	ఆ. 5.	తామరపల్లి తిమ్మయ.
173	శ్రీరం.	శ్రీరంగమహత్త్వము.	ఆ. 5.	భైరవకవి.
174	శ్రీరం. మా.	శ్రీరంగమాహాత్మ్యము.	ఆ. 10.	కట్టా వరదరాజేంద్రుఁడు.
175	ష. చ.	షట్చక్రవర్తిచరిత్రము.	ఆ. 8.	మల్లారెడ్డికవి,
176	షోడ.	షోడశకుమారచరిత్రము.	ఆ. 8.	వెన్నెలకంటి అన్నయ
177	సమీర.	సమీరకుమారవిజయము.	ఆ. 7.	పుష్పగిరి తిమ్మన.
178	సాం. ని.	సాంబనిఘంటువు.	వర్గలు. 5.	కస్తూరి రంగకవి.
179	సాంబో.	సాంబోపాఖ్యానము	ఆ. 5.	రంగప్పరాజు.
180	సానందో.	సానందోపాఖ్యానము.	ఆ. 5.	శివరామకవి.
181	సారంగ.	సారంగధరచరిత్రము.	ఆ. 3.	చేమకూర వేంకటకవి.
182	సిం. నార.	సింహాద్రినారసింహశతకము.		గోఁగులపాటికూర్మదాసుఁడు.
183	సీతారా.	సీతారామాంజనేయసంవాదము.	ఆ. 3.	పరశురామపంతుల గురులింగమూర్తి.

సంఖ్య.	గ్రంథసంకేతములు.	గ్రంథనామములు	గ్రంథములయందలి ఆశ్వాసాదుల సంఖ్య.	గ్రంథకర్తల నామములు
184	సీతావి.	సీతావిజయము. (శతకంఠ రామాయణము.)	ఆ. 4.	మర్దనకవి.
185	సీమం.	సీమంతినీకల్యాణము	ఆ. 5.	పెనుమళ్ల సోమమంత్రి.
186	సుద.	సుదక్షిణాపరిణయము.	ఆ. 5.	తెనాలి అన్నయ్య.
187	సుదంతా.	సుదంతాపరిణయము. (వ్రాఁత ప్రతి.)	ఆ. 4.	అఘోరకవి.
188	సురా.	సురాభాండేశ్వరము.	ఆ. 1.	గట్టుప్రభువు.
189	సు. శ.	సుమతిశతకము,		బద్దెనకవి.
190	సేతు.	సేతుఖండము.	ఆ. 6.	వక్కలంక వీరభద్రకవి.
191	హంస.	హంసవింశతి	ఆ. 5.	అయ్యలరాజు నారాయణామాత్యుఁడు.
192	హ. స.	హరిశ్చంద్రనలోపాఖ్యానము.	ఆ. 5.	రామరాజభూషణుఁడు.
193	హర.	హరవిలాసము.	ఆ. 7.	శ్రీనాథుఁడు.
194	హరి.	హరివంశము.		ఎఱ్ఱాప్రెగ్గడ.
		పూ - పూర్వభాగము.	ఆ. 9.	
		ఉ - ఉత్తరభాగము.	ఆ. 10.	
195	హరిశ్చ.	హరిశ్చంద్రోపాఖ్యానము.	ఆ. 5.	శంకరకవి.
196	హ. వరాహ.	వరాహపురాణము.	ఆ. 5.	హరిభట్టు.

(కడమవి స్పష్టము.)

సంఖ్య.	గ్రంథసంకేతములు	గ్రంథనామములు.	గ్రంథము లందలి సర్గాదుల సంఖ్య.	గ్రంథకర్తలనామములు.
1	అ. ని.	అప్తునిసంస్కృతాంగ్లనిఘంటువు		వామనశివరామాప్తుఁడు.
2	ఉ. చ.	ఉత్తరరామచరితము.	అంకములు 7	భవభూతి.
3	కల్ప.	శబ్దకల్పద్రుమము.(నిఘంటువు)		సర్. రాజారాధాకాంతదేవ బహదరు.
4	కాదం.	కాదంబరీకావ్యము.	భాగములు 2	బాణకవియుఁదత్పుత్రుఁడును.
5	కావ్యాద.	కావ్యాదర్శము.	పరిచ్ఛేదములు 3.	దండికవి.
6	కే. ని.	నానార్థార్ణవసంక్షేపనిఘంటువు	కాండములు 6.	కేశవమిశ్రుఁడు.
7	గీత.	భగవద్గీత.	అధ్యాయములు 18	వ్యాసమహర్షి.
8	గీతగో.	గీతగోవిందము.	సర్గములు 12	జయదేవుఁడు.
9	త్రి. ని.	త్రికాండశేషము.(నిఘంటువు)	కాండములు 3	పురుషోత్తముఁడు.
10	పరా.	పరాశరస్మృతి	కాండములు 2	పరాశరమహర్షి.
11	భట్టి.	భట్టికావ్యము.	సర్గములు 22.	భట్టి.
12	భామినీ.	భామినీవిలాసము.	ఉల్లాసములు 4.	జగన్నాథపండితరాయలు.
13	మను.	మనుస్మృతి	అధ్యాయములు. 12.	మనువు.
14	మహా.	మహావీరచరిత్రము	అంకములు 7.	భవభూతి.
15	మాలతీ.	మాలతీమాధవము.	అంకములు 10.	భవభూతి.
16	మాళవి.	మాళవికాగ్నిమిత్రము.	అంకములు 5	కాళిదాసుఁడు
17	ముద్రా.	ముద్రారాక్షసము	అంకములు 7	విశాఖదత్తుఁడు.
18	మురా.	అనర్ఘరాఘవము.	అంకములు 7.	మురారి.
19	మృచ్ఛ.	మృచ్ఛకటికము.	అంకములు 10	శూద్రకుఁడు
20	మే. ని.	మేదినినిఘంటువు.		మేదినికరుఁడు.
21	మేఘ.	మేఘదూతము.	భాగములు 2	కాళిదాసుఁడు.
22	యాజ్ఞ.	యాజ్ఞవల్క్యస్మృతి. ఆచా. ఆచారకాండము. ప్రా. ప్రాయశ్చిత్తకాండము. వ్యవ. వ్యవహారకాండము.	కాండములు 3	యాజ్ఞవల్క్యమహర్షి.
23	రం. ని	లఘుశబ్దార్థసర్వస్వనిఘంటువు.		మహామహోపాధ్యాయ పరవస్తు వేంకటరంగాచార్యులు
24	రత్నా.	రత్నావళి.	అంకములు 4	శ్రీహర్షదేవుఁడు.

సంఖ్య.	గ్రంథసంకేతములు.	గ్రంథనామములు	గ్రంథములయందలి సర్గాదుల సంఖ్య.	గ్రంథకర్తలనామములు
25	రస.	రసగంగాధరము.		జగన్నాథపండితరాయలు.
26	రా. ని.	రాజనిఘంటువు.	వర్గములు 21	నరహరిపండితుఁడు.
27	వాచ.	వాచస్పత్యనిఘంటువు.		తారానాథతర్కవాచస్పతి.
28	విక్రమో.	విక్రమోర్వశీయము.	అంకములు 5	కాళిదాసుడు
29	వి. ని.	విశ్వనిఘంటువు.		మహేశ్వరసూరి.
30	విల్యమ్సు.	విల్యమ్సు సంస్కృతాంగ్ల నిఘంటువు.		సర్. మోనియర్ విల్యమ్సు.
31	వేణీ	వేణీసంహారము.	అంకములు 6	భట్టనారాయణుఁడు.
32	వై. ని	వైజయంతీనిఘంటువు.	కాండములు 8.	యాదవప్రకాశుఁడు.
33	శాకు.	అభిజ్ఞానశాకుంతలము.	అంకములు 7	కాళిదాసుఁడు.
34	శా. ని	శాశ్వతనిఘంటువు.		శాశ్వతుఁడు
35	శిశు.	శిశుపాలవధము.	సర్గములు 20	మాఘకవి
36	సం. కిరా.	కిరాతార్జునీయము.	సర్గములు 18.	భారవి.
37	సం. కు.సం.	కుమారసంభవము.	సర్గములు 17.	కాళిదాసుఁడు
38	సం.చం.రా	చంపూరామాయణము.	కాండములు 6.	భోజరాజు, లక్ష్మణసూరి.
39	సం. దశకు.	దశకుమారచరిత్రము.		దండికవి.
40	సం. నైష	నైషధీయచరితము	సర్గములు 22.	శ్రీహర్షకవి
41	సం. పం.చ.	పంచతంత్రము	తంత్రములు 5.	విష్ణుశర్మ
42	సం. ప్రబోధ	ప్రబోధచంద్రోదయము.	అంకములు 6.	కృష్ణమిశ్రకవి.
43	సం. భర్తృ.	భర్తృహరిసుభాషితము.	శతకములు 3	భర్తృహరి
44	సం. భాగ	భాగవతము.	స్కంధములు 12.	వ్యాసమహర్షి.
45	సం. భార.	భారతము.	పర్వములు 18	వ్యాసమహర్షి.
46	సం. రఘు.	రఘువంశము.	సర్గములు 16.	కాళిదాసుఁడు.
47	సం. రామా	రామాయణము.	కాండములు 8	వాల్మీకిమహర్షి.
48	సా. ద.	సాహిత్యదర్పణము.	పరిచ్ఛేదములు 10.	విశ్వనాథకవిరాజు
49	హలా. ని.	అభిధానరత్నమాలానిఘంటువు.	కాండములు 5	హలాయుధుఁడు.
50	హితో.	హితోపదేశము.	భాగములు 4.	నారాయణపండితుఁడు.
51	హేమ. ని.	అనేకార్థసంగ్రహము. (నిఘంటువు)	కాండములు 7	హేమచంద్రుఁడు.

శ్రీ

సూర్యరాయాంధ్ర నిఘంటువు

అ

అ ఉభ. వర్ణమాలాక్రమమునందు మొదటి వర్ణము.

అ[1]. 1. వ్యతిరేకార్థక ప్రత్యయము పరమగునపుడు ధాతువుల తుదియకారమునకు ఆదేశముగా వచ్చునది.

ఉదా: చేయఁడు, చేయరు, చేయము. మొ.

2. యుష్మదస్మద్విశేషణంబుల తుది ఉకారమునకు క్రమముగా "వు, రు, ను, ము" వర్ణంబులు పరమగునపుడు వచ్చెడి యాదేశము.

ఉదా: నీవు ధన్యుఁడవు. మీరు ధన్యులరు, నేను ధన్యుఁడను మేము ధన్యులము.

చ. ధరణికిఁ బ్రసూతులై ... భార. ఆది. 5. 21.

3. సంబోధన ప్రథమావిభక్త్యేకవచన ప్రత్యయము పరి ఉకారమున కాదేశముగా వచ్చును.

ఉదా: ఓరాముఁడ, ఓగురుఁడ.

4. సమాసపూర్వపదముగా నున్న నఞర్థకమగు "న" అనుదానికి కొన్నిచోట్ల వచ్చెడి యాదేశము.

ఉదా: అకృత్యుఁడు, అనన్య.

5. ఔపవిభక్తికములు తృతీయాసప్తములకు ఆదేశముగా వచ్చును.

ఉదా: కాలన్, ఇంటన్, మింటన్, అఱుతన్.

6. ఔపవిభక్తికంబగు 'టి' వర్ణము పరమగునపుడు కొన్ని పదముల ఉకారమున కాదేశముగా వచ్చును.

ఉదా: క్రిందటికి, మీఁదటికి, ముందటికి, మాపటికి, అప్పటికి.

7. ఉద్దేశాద్యర్థకమగు నువర్ణకము పరమగునపుడు క్రియాంతపు ఉకారమునకు ఆదేశముగావచ్చును.

(క) ఉద్దేశార్థకము

క. ...కుమారుని నిలుపఁగా సత్యవతీ దేవి వచ
నమున సంతతి, గాంచెను వ్యాసుఁడు...
భార. ఆది. 5. 8.

(చ) భావార్థకము

తే. [illegible] యుండఁ జన దెల్లప్రొద్దుఁ
దే[illegible] శాంతియు [illegible]
క్షమము డు [illegible], నగుట దోష
ము [illegible] సఫలములు. భార. అర. 1.217

(ట) అనంతరార్థకము

సీ. ... అతఁడు మాణిభద్రుని ధనదభృత్యు,
నియతిఁ దలఁప సన్నిధిసేసె నయ్యతుఁడు
... భార. శా. 5. 347.

(త) హేత్వర్థకము.

సీ. ... దుర్యోధనుండు దుష్పా[illegible]మెత్తి.
ఆ. దుర్ణయమున శకుని కర్ణదుశ్శాసనుల్, గఱ
పఁ బాండవులకు నఱయ చేయఁ, గడఁగె...
భార. ఆది. 3. 12.

(ప) శాపార్థకము.

ఉ. పైగొని వచ్చెదేల నినుఁ బాము గఱవ జలి
గాలి! ప్రార్థనల్, గైకొనవేల చంద్ర!
నినుగా మడువన్ ... కవిక. 3. 127.

(ఇట్లే మఱికొన్నివర్ణ నాదేశముగా వచ్చును.)

అ[2] ప్ర. విశేష్యరూపములు సిద్ధించుటకై కొన్ని ధాతువులపై వచ్చునది.

ఉదా: గిఱ, తునియ.

అ³ అవ్య. 1. అవధారణార్థకము.

సీ. కామించి యున్నఁ దత్కామ రాగంబున
యతిరేకమునఁ జేసి యాతఁడంబ. గీ. తనకు
శుక్లపాతంబైన ... భాగ. ఆది. 5. 595

చ. ...కులప్రయుక్తమగుచున్న సనాతనధర్మ
మిత్తెఱంగ దహనకర్మ మొల్ల మదిగా
నిదిగామును నిశ్చయించి ... భార. విరా.
1. 179.

2. స్వయముగా అనునర్థమును - పరాపేక్ష లేమిని తెల్పును.

ఉ. ఇమ్ముగ సర్వధర్మములు నీవ యెఱుంగుదు
... కళా. 4. 126.

3. బొత్తిగ, ఎంతమాత్రము. అనెడి యర్థమును తెల్పును.

చ. ...పెక్కుభంగుల బుధకొల్వ నెవ్వరును
గొత్తల నేయ యేమి సెప్పుదుర్. భార.
ద్రో. 2. 59.

(ఈయర్థమున క్రియల వ్యతిరేకార్థకరూపములకే యనుప్రయుక్తమగును.)

4. మధ్యమపురుష "ము, డు"లకు ప్రార్థనార్థమందు వికల్పముగా ననుప్రయుక్తమగును.

క. కనుఁగొండ యితని ధైర్యము, పెనుఁగొం
డగు... పాండు. 1. 58.

5. ఆక్షేపగర్భిత ప్రశ్నమును తెలుపును.

ఉ. అంతట మూర్ఛఁ దేఱి పులియా యెలుఁగా
యెనుపోత సింగమా, కాంతుము ... కకు.
4. 106.

6. ప్రశ్నార్థకము (ఇది స్వరభేదముచేత ప్రశ్నించిన విషయము యొక్క వ్యతిరేక నిశ్చయమును - కాక్వర్థమును - తెలుపును.)

ఉ. ...నా, యాస నిరాకరింపఁ దగవా మగ
వాఁడవు కావ యర్జునా. హర. 7. 129.

7. ఒకానొకప్పుడు అర్థవిశేషము లేకయే యుపయోగింపఁబడును

చ. అది సభయే ప్రియం బెసఁగ నార్యులు ని
ల్వ యేని యార్యులే, మదిఁ దలంపఁగ
వారలు సముచిత ధర్మము వల్కరేని ...
... భార. ఉద్యో. 2. 70.

8. ఏకాక్షరములు కాని మధ్యమపురుష క్రియలకు విభక్తి లోపించి 'రా' పరమం దున్నప్పుడు వచ్చునది.

శ్లో. మధ్యమస్థే క్రియార్థేతు నిత్యమత్వమిహే
ష్యతే, నైకవర్ణస్య తు తథా రయోగస్య
తథాగతేః. అథర్వణకారికావళి. క్రియా 28.

ఉదా : మానరా, చేయరా, పోరా, లేరా

మ. ...ఆలకింపర యేరా యధరామృతం
బొసఁగినఁ మన్నింపరా ... సారంగ.
2. 179.

ఉ. ఏలర యాచలంబుడిగి యేలర ... మనుచ
3. 93.

అ సం. వి. అ. పుం. 1. బ్రహ్మ. 2. శివుఁడు 3. విష్ణువు. 4. వాయువు. (తెనుఁగున వ్యస్త ప్రయోగము లేదు.)

అవ్య. సమాసమున వచ్చెడి 'నఞ్' యొక్క లుప్త శేషరూపము. ఇది అజాదిపదములు పరమగునపుడు 'అన్' అగును. (ఉదా : అనారోగ్యము మొ.)

1. సదృశము, పోలికగలది

ఉదా : అబ్రాహ్మణుఁడు - బ్రాహ్మణునివంటి వాఁడు, బ్రాహ్మణ చిహ్నములు కొన్ని కలిగియు బ్రాహ్మణుఁడు కాని ద్విజుఁడు.

2. అభావము, లేమి.

ఉదా : అజ్ఞానము - జ్ఞానము లేమి.

3. భిన్నము, వేఱైనది.

ఉదా : అపటము - పటముకంటె వేఱైనది.

4. అల్పము.

ఉదా : అనుదర - అల్పమైన ఉదరము కలది.

5. అప్రశస్తము, తగనిది, కూడనిది.

ఉదా : అకాలము = తగనికాలము
అకార్యము = కూడనిపని.

6. విరుద్ధము.

ఉదా: అధర్మము = ధర్మమునకు విరుద్ధమైనది.

అ ఆ లు. వి. బ. 1. 'అ, ఆ' అను రెండక్షరములు.

క. అఆలై ఔలకు మఱి, ఇఈలు ఋకారసహిత
మెఏలకునొ, ఉ ఊ ల్తమలో నొడఁబడి,
ఒ ఓలకు వళ్ళగు న్నయొన్నతచరితా. కవి
జనా. సంజ్ఞా. 63.

2. అచ్చులు.

(వ్యవ) నాకు అఆలు వచ్చినవి. అంకాలు చెప్పుకొనుచున్నాను.

అంకకరణము సం. వి. అ. న. అంకము చేయుట - 1. గుఱుతుపెట్టుట. 2. అపరాధియని తెలియుటకు గుఱుతుగా వాఁత వేయుట.

అంకకాఁడు వి. విశే. (క. అంకకార.)

బ. అంకకాఱు, అంకకాండ్రు.

1. మొనగాఁడు, ముఖ్యుఁడు; శూరుఁడు.

ద్వి. ... పండిత మల్లికార్జున ప్రభువు, హరుని
భక్తులయాజ్ఞ శిరమునఁ దాల్చి, గండికెక్కి
నయంకకాఁడును బోలె, నెడ విడివడ్డ మత్త
భంబువోలె ... పండి. వార. 176 పొ.

గీ. ఎలసి యేప్రొద్దుఁ గనువాని నీసు మఱఁడు,
కలహమున కంకకాఁడయి కాలుద్రవ్వ.
ఆము. 5. 64.

2. చలపాది, మాత్సర్యశీలుఁడు.

ఆ. ప్రతిన వలదు వైరిపట్టున నృపతికి, దండు
వెడలఁ దీసికొనుటఁ దీరఁ, గాక యుండి
యుండి కాలాంతమున నౌఁ, గార్యకాఁడో
యంకకాఁడో నృపుఁడు. ఆము. 4. 26.

3. కళంకము గలవాఁడు.

మ. ... ప్రాణంబుదాయలు గాఁడ్పులే శశి
యంకకాఁడు వీఁక మయ్యయ్యో గరగ్రాహి
యు, బ్బలవద్ద్వేషులలోన నెట్లు విహరింపన్
వచ్చు నాంబోఁటికిన్. వి. న. 2. 122.

చ. హిమకరుఁ డంకకాఁడు మధువెప్పుడు జాతి
విరోధి ... కవిక. 3. 98.

ఇట "అంకకాఁడు" అనఁగా ఒకపక్షమున "కళంకము కలవాఁడు" అనియు, ఒకపక్షమున "చలపాది" యనియు నర్థము.

అంకచండాలము సం. వి. అ. పుం. రోఁత.

ఉ. ఆఁకటఁ జచ్చిపోవఁడఁటె యంగడి లేదె యు
పచారముల్ గృపాళుఁ, జేలఁ బ్రవాసిగాఁడె
తన కెక్కుడనైనఁ బరుండ రాదె యీ,
నేలయె కాని నిల్వఁ బెఱనేల మనోజ్ఞము
గాదె యంకచండాలము గాదె యిట్లునికి నా
యది రెడ్డినిఁజూచి యిట్లనున్. వేం. పంచ.
4. 60. (ఈ శబ్దము తెనుఁగుననే కలదు.)

అంకణము వి. (సం. అంగణం, అంగనం. ప్రా. అంగణం. త. అంగణం. క. అంకణ.)

1. ముంగిలి, చత్వరము. 2. ఇంటిలో రెండు దూలములకుఁగాని రెండు స్తంభములకుఁగాని నడిమిప్రదేశము.

(వ్యవ) ఇది నాలుగు అంకణముల యిల్లు.

వ. అంతరాళికమును ఆముందరను తొమ్మిది
అంకణాలరంగమంటపమును ఆముందరను
భోగమంటపమైన మూఁడు అంకణాల భద్ర
మున్ను కట్టించి...దశా. 4.789.

అంకతంత్రము సం. వి. అ. న. అంకశాస్త్రము గణితశాస్త్రము.

అంకతలము సం. వి. అ. న. అంక ప్రదేశము.

మ. నను నీయంకతలంబునన్ నిదురింపనానం
జేయవే వేఁడెదన్. విక్ర. 3. 94.

అంకతి సం. వి. ఇ. పుం. 1. గాలి. 2. అగ్ని. 3. బ్రహ్మ. 4. ఆహితాగ్నియగు బ్రాహ్మణుఁడు.

అంకధారణ సం. వి. ఆ. స్త్రీ. (ము) అ. న. చిహ్నములఁ దాల్చుట; తప్తముద్ర మొదలగు వైష్ణవాది చిహ్నములను దాల్చుట.

అంకన సం. వి. ఆ స్త్రీ. (ము) అ. న. 1. గుఱుతు. చిహ్నము. 2. గుఱుతు పెట్టుట. 3. స్తోత్రము.

ద్వి. చిత్రంబు వెండియుఁజెప్పనే లనుచు, నఖిల
భక్తానీక మంకనల్ సేయ, సుఖలీల మల్లి
కార్జున విభుండంతఁ, బరితృప్తిగాఁ గణ
పర్వంబు జేసి. పండి. మహి. 294 పొ.

ద్వి. తవిలి జంగమజిహ్వా తప్పకయుండ, శివుసంక
నములు వ్రాసినపుస్తకంబు...పండి. దీక్షా.
66. పొ. (ఈ యర్థము సంస్కృత గ్రంథములందుఁ గానరాదు. ఆంధ్రమున శైవకవి సంప్రదాయమునఁ గలదు. చూ. అంకము 23, అర్థము).

-ము- విశే. (అ. ఈ. అ.) ముద్రలు వేయుటకు సాధనమైనది.

అంకనీయము సం - అంక్యము. విశే.

అంకపరివర్తనము సం. వి. అ. న. 1. ఒత్తగిల్లుట. 2. అంకముమీఁదదొర్లుట, 3. ఆలింగనము.

అంకపరివర్తి సం. విశే. (స్, నీ. స్.) ఆలింగనము చేసికొనువాఁడు.

వ. భర్త్రంకపరివర్తినీ భవ. మాళవి. 3.

అంకపాలి సం. వి. ఇ. ఈ. స్త్రీ. 1. - ఒడిలో నుంచుకొని పాలించునది - దాది. ఉపమాత. 2. ఆలింగనము, కౌఁగిలి.

శ్లో. తావద్గాఢం వితర సకృదప్యంకపాలీం ప్రసీద. మాలతీ. 8. 2.

3. వక్షము, ఱొమ్ము. 4. వేదికయనుగంధద్రవ్యము.

అంకపాళి సం. వి. ఇ. ఈ. స్త్రీ. 1, ఒడి; తొడ.

గీ. అంకపాళినటద్దుకూలాంచలములు. మనుచ. 1. 12.

2, అంకపాలి, ఆలింగనము, కౌఁగిలి.

క. కురువిందవసింపఁగ నీ, కుఱువీఁ దృఢాంకపాళిఁ గోరినదానన్. విజ. వి. 1. 80.

గీ. ... మృగిరాయె వహించు నక్షిద్వయంబు, భాసురంబుగఁ దనయంకపాళిలోన. మించు క్రొమ్మించు నుపమించు మెంతయగుచు. మనుచ. 6. 96.

అంకపూరణము సం. వి. అ. న. 1, అంకమును పూరించుట. 2. అంకెలను గుణించుట.

అంకపొంకములు - అంకాపొంకములు. (బ్రౌ.)

అంకబంధము సం. వి. అ. పుం. — అంకము యొక్క బంధము — 1. వీరాసనము, రెడ్డిగము. 2. పురుషుని మొండెమువలె గుఱుతు ఏర్పడునట్లుగా వ్రాఁతవేయుట.

అంకము సం. వి. అ, పుం. 1. ఒడి. 2. తొడ.

ఆ. కొడుకుఁ గూఁతు నెత్తికొని నలుండు, హర్షపులకితంబు లయిన నిజాంకంబు, లందువారి నునిచి యాదరమున. భా. ఆర. 2. 198.

సీ. దక్షిణపాదం బదక్షిణాంకమున నదక్షిణపాదంబు దక్షిణాంకమున నిడి యిరుగేలు వెనుకగా విడ్వడ ... యునికి పద్మాసనమనఁగ నొప్పు. కళా. 5. 152.

3. వక్షము, 4. చిహ్నము గుఱుతు, 5. కళంకము, మచ్చ. 6. అంకె. 7. తొమ్మిదియను సంఖ్య. 8. నాటకమున నొక భాగము. 9. దశరూపకములలో నొకటి. 10. సమీపము దగ్గఱ; పార్శ్వము. 11. వంకరయయిన పనిముట్టు, 12. భూషణము. 13. యుద్ధము చిత్రయుద్ధము, వినోదమునకై చేయు యుద్ధము 14. చోటు. 15. కటిప్రదేశము. 16, రేఖ. 17. వంపు. 18. దేహము. 19. పర్వతము, 20. పాపము, 21. తప్పు. 22. తప్పు తెలుపుట; ఆక్షేపము.

ఉ. ...సభాస్థలి బ్రౌఢులట్లు నిశ్శంకఁ జరించుచున్ సుకవిసంఘములుల్కల మెచ్చ కూఁతకే, యంకము సేయవచ్చు ... మైరా. 1. 13.

23. స్తోత్రము. (చూ. అంకన. 3.)

సీ. శీల నీశ్వరు నంకమాలికల్ వాడుచో. గీతభేదంబులం రీతు లెఱిఁగె. కు. సం. 3. 281.

సీ. వీణాంక మాలికాగానరవము. కు. సం. 11. 620.

ఈతుది రెండర్థములు సంస్కృతగ్రంథములలోఁ గనఁబడవు. నన్నెచోడుని కవిత్వమున సంస్కృతసమాసముల నడుమఁ గొన్నిచోట్ల దేశ్యపదములు కనఁబడుటచే నిది దేశ్యమని నను అనవచ్చును. చూ. అంచు. 6.

అంకముఖము సం. వి. అ. న. - అంకముఖ సూచనగంది - (నాటక) విచ్ఛిన్నమగు నుత్తరాంక కథాభాగమును సూచించు పూర్వాంకాంత భాగము.

అంకమ్మ వి. (త. అంగమ్మాళ్) ఒకానొక గ్రామదేవత,

జ. అంకమ్మసివాలు.

అంకమ్మ సివాలు వి. బ. (√ అంకమ్మ) అంకమ్మదేవత పూనినవాని చేష్టలు.

అంకలోపము సం. వి. అ. పుం 1. అంకము యొక్క లోపము.

2. ఒక యంకెనుండి మఱియొక అంకెను తీసివేయుట, వ్యవకలనము.

అంకవన్నియ (న్నె)-అంకెవన్నియ. వి. (క. అంగవడి, అంకోణి, త. అంగపడి, అంగవడి) రికాబు, గుఱ్ఱము నెక్కుటకు ప్రక్క నమర్చిన మెట్టు,

సీ. అరుదార మగరాల యంకవన్నియలు రత్నవిచిత్రమగు ఖలీనంబు మెఱయ. ఇందు. 2. 54.

గీ. ...హయము డిగ్గెఁ బ్రద్యుమ్నుఁ డంక
వన్నె, యొకటి సాహిణి యవ్వల నూఁది
పట్టె. ప్రభా. 2. 58.

"అశ్వపార్శ్వపాదపీఠి జూపు" అని ఆం. భా. 2. 200.

అంకవిద్య సం. వి. అ. స్త్రీ. గణితశాస్త్రము.

అంకాపొంకములు - అంకపొంకములు. వి. బ.

1. కోపము.

క. కింకరులచేత నంతటఁ, [illegible] కకు వేగ నద
నాదినటఁ విని యంకా, పొంకాలు నంకో
నంగ [illegible] సహింపఁ సమర్థుఁడగు దశ
ముఖుఁడుఁగా. రామా. 7. 49.

2. పరోక్షము.

సీ. బెడిదపు శృంగారశిథిలత్వమునకు నంకా
పొంకములు ... [illegible]. 1. (శ. ర.)

విశే. తీక్ష్ణము, తీవ్రము.

(వ్యావ) బిడ్డకు జ్వరము అంకాపొంకాలుగా వచ్చినది.

అంకాలమ్మ - అంకమ్మ.

అంకావతారము సం. వి. అ. పుం. — అంకము యొక్క దిగుట యని — (నాటక) విష్కంభాదు లక్కఱలేకుండనే అవిచ్ఛిన్నమగు నుత్తరాంకకథను సూచించు పూర్వాంకాంతకథాభాగము (విచ్ఛిన్నమగు నుత్తరాంక కథాభాగమును సూచించునది "అంకముఖము" అనబడును.)

అంకాస్యము సం. - అంకముఖము.

అంకి సం. విశే. (న్. నీ. న్.) అంకముకలది.
వి. న్. పుం. న. ఒడిలోఁ బెట్టుకొని వాయించు మృదంగాది వాద్యము.

అంకించు అ క్రి. ఒప్పు, ప్రకాశించు.

(వెన్నెల వర్ణనము) వ. ...అఖిల భువనమాలిన్యంబులఁ దొలఁగింపుచుఁ బంకజ భవాండ మండపము సున్నకుచేసిన పొంకంబున నంకించుచు ... విజృంభించు సమయంబున... వసు, 4. 23.

స. క్రి. 1. తాల్చు, పూను, వహించు.

గీ. కినిసి కైదువు కేల నంకించి రక్కసుండు
గాళ్ళను రెక్కలుఁ జెండివైచె. అచ్చ.రా.
అర. 75.

ద్వి. జగములో ధర్మమేజయ మనుమాట, తగుఁ
గరాయని కొంత ధైర్యమంకించి. ద్వి. శ.
సా. 1, 47 పా. 16 ప.

2. పట్టుకొను.

శా. ...చెక్కు నొక్కకడు బల్మిం గుబ్బపా
లిండ్లన్ నంకించున్ గౌఁగిట శయ్యకుం
దిగిచి చొక్కించున్ గళంపై ఖగన్. శృం.
శకుం. 3. 47.

3. భావించు.

సీ. అంకించి నాలోన నఖిలప్రపంచంబు శ్రీవిష్ణు
మయమని చెలఁగువాని. భాగ. 7. 160.

4. కలిగించు.

సీ. అల సుప్ర[illegible]సమును జూపి
మోహ మంకించుచుండు మును[illegible]కె న. శుక.చ
1. 81.

5. త్రిప్పు, ఆడించు.

సీ. కురులు గ్రక్కున నంటి నెరసిన నెమ్ముగ, ముద్దు
మొగ మంకించి చూ పలుపలుకుచు. సిద్ధా. 8. 38.

సీ. కపులని భాతిని వాలంబు లంకించి యాలం
బునకు నసియాడువారు. సీతా వి. 2. 39.

వ. ... హాల బలంబున కుద్దమించి మించిన
పరాక్రమంబున చక్రశరశూలముద్గరముస
లాది సాధనంబు లంకించుచు నవ్వీరుని జుట్టు
ముట్టిన ... జై. భా, 2. 31.

6. స్తుతించు.

ద్వి. శివభక్తితత్త్వగోష్ఠిప్రసంగమున నవిలి
నూతన పురాతన భక్తమహిమ, లంకించు
చును నిజాపాంగపంక్తిస్రకు, కంకణంబులు
రాలఁగరుణ గన్‌జూచి. పండి. దీక్షా. 3 పా.

క. ...దీనపరాధీన దేవదేవ మహేశా.

వ. అని మఱియును సముచిత సంభాషణంబుల
నంకించుచున్న యప్పరమ వైష్ణవి సత్త్వంబు
ను,...భాగ. 8.134. (చూ.అంకము.23.)

7. ఉగ్గడించు.

వ. ...బిరుదు లంకించి తమ్మునుపలాలించు పరి
పాలకుల సంస్తవంబునకుం జెవి దార్చె ననఁ
గర్ణకిసలయంబులు వ్రేలంబడి ... ఉండు
జాగిలంబులను. మనుచ. 4. 27.

3. అపహరించు.

క. సంకెలల బడ్డవారే, యంకింతురు నీదు రాజ్యమర్థము నసువుల్. కృష్ణా. 2. (శ. ర.)

అంకిణి వి. మల్లబంధ విశేషము.

సీ. ముడిఁగి గడ్డము క్రింద ముడ్డి యానించి యంకిణిగొట్టి సీసానఁగినిసినిలువ. ప్రబంధ. 89.

అంకితము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఎంచఁబడినది. 2. గుఱుతిడఁబడినది. 3. రాజాదుల నామములచే చిహ్నితమైనది, కృతియీయఁబడినది. (గ్రంథము)

అంకితవ్యము సం. - అంక్యము.

అంకిని సం. వి. ఈ. స్త్రీ. 1. చిహ్నముల సముదాయము. 2. వాఁతలు మున్నగు గుఱుతులు గల స్త్రీ.

అంకియ - అంకె. (శ. ర.)

అంకియము - అంకెము. (శ. ర.)

అంకిలి¹ వి. 1. తాలుమూలమందలి కీలు, దౌడకీలు. (వా. అంకిళ్లు.)

గీ. పెక్కు యంకిలి చంకిలి ప్రక్క డొక్క, మూఁపు వీఁపునుఁ గాళ్లేలు ముక్కుఁ జెక్కుఁ, గన్ను వెన్ననకుండఁ జీకాకు పఱిచె, సుడుసుడులుగట్టి యగ్గుండ్లసోన వాన. రంగా. 3. 90.

(వ్యవ) ఈమాట అప్పుడేల చెప్పవైతివి? నీ కంకిళ్లు పడిపోయినవా?

2. మర్మము, కీలకము.

ఉ. అంకి తెఱింగి యాసఁసుఁడంత వివాహవిధిజ్ఞుఁడైన మీ,నాంకుఁ డొనర్చినాఁ డిది శుభైకముహూర్తము రమ్మటంచుఁ బ, ర్యంకముమీఁద నచ్చెలిఁ గరగ్రహణం బొనరించె. విజ. వి. 1. 105.

ఆ. అంకి తెఱిఁగి మాటలాడ నేర్చినపుడు, పిన్న పెద్దతనము తెన్న నేల, పిన్నచేతి దివ్వె పెద్దగా వెలుఁగదా, విశ్వదాభిరామ. వేమన. 1. 121.

అంకిలి² వి. 1. నిరోధము, అడ్డగింత; అడ్డు.

గీ. ... చరించె, మహిధరము సేయు నంకిలి మానుటయును, వనజవనబాంధవుని తేరివారువములు. కాశీ. 3. 11. జాహ్నవీ. 2. 137.

2. క్షోభము, కలఁత.

క. అనుచరులలోని భూసురు, లనుసయపచనములఁ దేర్ప నతఁ డంకిలిదే. అనమదితో నస్త్రులు మఱియును గ్రమ్మం గరతలమున నొత్తుచుఁ జూచున్. భాగ. మౌ. 1. 164.

చ. అరయఁగ నెల్లలోకములు నంకిలి నొందక మహార్ణవంబులో, నొంగి నిరాగ్రహమైనధ రనుద్ధతిఁగొమ్మున నెత్తినట్టి యా, కిటిపతి... భాగ. 6. 304.

3. ఆపద.

క. ఇంకని జలములు గలిగిన, యింకొక్కయుగాధసరసి నిడినం జాలున్, సంకోచింపక మము నీ, యంకిలిఁ బాపుటకు నీవ యర్హుఁడ వెందున్. నా. పంచ. 1. 222.

4. భంగము, నాశము.

సీ. పంకిలిబ్బిదొంగలా వంకిలి నొందించి కొంగవాలున గట్లగొంగ గెలిచె. అచ్చ. రా. యు. 474.

జ. అంకిలిపడు, అంకిలిపాటు, అంకిలిపెట్టు.

అంకిలిప(వ)డు అ. క్రి. (√ అంకిలి²) 1. ఆఁగిపోవు, అడ్డిపోవు.

క. సంకల్పభంగ మగునని, శంకింపకు మానవులవశమె దైవికమై, యంకిలిపడియెడు పనులకు, సంకటపడు టదియు నొక విచారమె చెపుమా. భోజరా. 6. 376.

2. నాశము నొందు.

చ. ... నా ప్రభుత్వపుం బలుకుల బిడ్డ నెక్కుడని పంచితి వాసవుఁ డేమిపన్నెనం, కిలివడకున్నె యంశుమతికిం దను వేగతిఁ జక్కఁ జెప్పినన్. కకు. 4. 161.

అంకిలిపాటు వి. (√ అంకిలి²) 1. అడ్డపాటు 2. భంగము, నాశము.

ఉ. ధర్మువు దప్పి తాపసమతంబున కంకిలిపాటొనర్పఁ గ్రో,ధోర్మిమహాత్ములై తపసులు. హరి. పూ. 1. 61.

అంకిలిపె(వె)ట్టు సం. క్రి. (√ అంకిలి²). 1. బంధించు; నిరోధించు, అడ్డగించు.

ఉ. ...నిశాటు లాగ్రహంము పుట్టఁగ రావణు
తోడఁ జెప్ప వాఁ, డాయతశక్తి నన్ను నిటు
నంకిలివెట్టిన నప్డు రామభూ, నాయకు
నాజ్ఞ గైకొనిన నాపని చెల్లక గాలివోవదే.
భా. రా. సుం. 71.

2. బాధించు.

ద్వి. కపటనాటకుఁడైన కౌశికుఁడంత్రఁ, గృప
మాలి మునిం నంకిలివెట్ట ... ద్వి. హరిశ్చ.
పూ. 1950.

అంకు¹ అ. క్రి. దొరకు, లభించు.
(వ్యవ) వాని కది అంకలేదు. అంకినంత తపాలంకు తీసికొని పోయెను.

అంకు² వి. అంకిలి. దాడకీలు.
ఆం. భా. 2. 143.

అంకుటము సం. వి. అ. పుం. తాళపుఁజెవి; బిగించె కోల.

అంకుడు వి. ఒకానొక చెట్టు.

అంకురకము సం. వి. అ. పుం. పశుపక్ష్యాదుల మునికిపట్టు.

అంకురము సం. వి. అ. పుం. న. 1. మొలక, మోసు 2. ముకుళము మొగ్గ. 3. నీరు. 4. నెత్తురు. 5. వెండ్రుక.

అంకురార్పణము సం. వి. అ. న. 1. మొలకలెత్తుటకై విత్తులు చల్లుట; శుభకార్యములందు అంకురోత్పత్తికొఱకు పాలికలందు నవధాన్యములు చల్లుట. 2. ప్రారంభము, మొదలు.

క. ఇది వేళగాదు చొరఁబడి, వెదకఁగ నని
యున్న యతని వెరపు త్రిలోకాభ్యుదయాం
కురార్పణంబీ కదలిక యాడేర్తు నన్న గతి
ఁ విగ్రుంకెన్. రామా. 6. 106.

చ. ... చెల్వపుఁ గ్రొవ్వు పెంపునన్, బొద
లెడు రంభకున్ సవతిపోరు గణించుట కంకు
రార్పణం, బిది యిటు కొంతచేసితి ...
కళా. 2. 3.

అంకురించు-అంకూరించు. సం. అ. క్రి.

1. మొలకెత్తు, మొలచు.

సీ. చెమట తొల్కరి వానచే నంకురించు కంద
ళముల భంగి లేసగవు మొనయ. వరాహ.
4. 162.

2. పుట్టు, కలుగు.

ఉ. వేడుక లంకురింపఁ బృథివీవరు కౌఁగిలి
మందుసోఁకి సి, గ్గూడని బాడిన న్నగు ...
వేం. పంచ. 4. 403.

అంకురితము సం. విశే. (అ. ఆ. అ.) మొలకయెత్తినది.

అంకురిల్లు (లు) సం. అ. క్రి. అంకురించు, మొలకెత్తు; పుట్టు, కలుగు.

క. అని దెలిపినమార్గంబున, ననయమువినయము మనమున నంకురింపఁగన్. భేష. 3.23.

అంకులు వి. బ. ఆభరణవిశేషము.

ద్వి. ఆలోన గోపిక లందెలు గూడి, ...అంకులు
గంజులు నడ్డముంగరలు, ...తోరంబులాది,
యగు సొమ్ము లిడి. ద్వి. సిం. భాగ. 1.8.పా.

అంకుశగ్రహుఁడు సం.వి అ.పుం.—అంకుశమును పట్టుకొనువాఁడు - మావటివాఁడు.

అంకుశదుర్ధరము సం. విశే. (అ.ఆ. అ.)అంకుశమునకు లొంగనిది. (ఏనుఁగు)

అంకుశము సం. వి. అ. పుం న. 1. ఏనుఁగు కుంభస్థలమును బొడిచెడి యాయుధము.
2. అంకుశమువలె నివారించునది-ప్రతిబంధము.
ఉదా : నిరంకుశుఁడు.

అంకుశముద్ర సం. వి. అ. స్త్రీ. వ్రేళ్ల చేత నంకుశాకారముగా పట్టెడి యొక ముద్ర.

అంకుశి సం. విశే. (న్. నీ. న్.) అంకుశము కలవాఁడు.

అంకుశితము సం. విశే. (అ. ఆ. అ.) అంకుశప్రయోగము కలది (ఏనుఁగు).

అంకుసము వి. (సం. అంకుశః, క. అంకుస.) అంకుశము. ఆం. భా. 2. 195.

అంకుసముమాద్రి వి. అంకుశాకారముగల నక్షత్రము మూలానక్షత్రము. (శ. ర.)

అంకూరము సం. - అంకురము.

అంకూరించు సం. - అంకురించు.

(పుట్టు, కలుగు)
(చక్రవాకయుగము, సీ. మొగడలబిగి వీడు
తొగల సంకూరించు క్రొత్తనెత్తావి మూర్కొ
నుచు నులుకు. కవిక. 4. 71.

అంకె - అంకియ. వి. (సం. అంకః, క. తు. అంకె.)

1. సంఖ్యను తెలుపు రేఖ
ఉదా : 1, 2, 3 మొ.

2. సామీప్యము, చేరువ; వశము, అధీనత.

ఉ. అంగన నమ్మరాదు తనయంకెకు రాని మహా
బలాఢ్యు వేఖ రంగుల మాయలొడ్డి చెఱుపం
దలపెట్టు ... భాస్క. శత. 2.

జ. అంకెగొను.

అంకెగొను స. క్రి. (√ అంకె) ఆక్రమించు, క్రమ్ము.

గీ. ...మబ్బు, లదర పుత్త్రప్రీతి రవిమధ్య
మంకెగొనఁగఁ, బిక్కు వడక చరించు నం
దొక్క కరటి. రా. వి. 3. 49.

అంకెన వి. ఒకానొక ఫలవృక్షము.

సీ. వెలగపండులు పుల్లవెలఁగపండులు మోపి
పండ్లు నంకెనపండ్లు బలుసుపండ్లు. కాశీ.
3. 69.

అంకెము - అంకియము. వి. 1. రికాబు, గుఱ్ఱము నెక్కుటకు ప్రక్క నమర్చిన మెట్టు.

ఆ. బ్రహ్మ గుఱ్ఱ మాయె భవుఁడు పల్లకి
బోయె, నాది విష్ణు వెన్న నంకె మాయె,
నందు మీఁదివాఁడు ఆఁడుదో మగవాఁడో,
విశ్వదాభిరామ వినుర వేమ. వేమ. 2. 267

2. ఎద్దు మొదలగు వానిపై వేయు బరువులో సగము. (రెండంకెములు ఒకగోనె)

(వ్యవ) గోనె కంకెములు తఱిఁగినవి-సగము తఱిఁగినది.

3. అంకెముధాన్యము పట్టెడి సంచి.

అంకెవన్నియ (న్నె) - అంకవన్నియ.

సీ. గోమేదకంబులఁ గొమరొందు కళ్లెంబు
వజ్రాల మేలంకెవన్నియలును. ఉ. రా.
7. 397.

(అశ్వవర్ణనము.) మ. ఇలఁ బాదద్వయి రాయ
నళ్కాసఁగు నెందేఁ బాఱుచో నంకెవన్నెలు
రెండై లఘిమం దకీర్తి యిడు మున్నె
యెక్కుచో...ఆము. 2. 29.

ఈపదమునకు సజాతీయములగు ద్రావిడ కర్ణాటక పదములంబట్టి 'అంక' అనుటయే యుక్తమనఁ దగినను కొన్ని ప్రతులలో 'ఎ' కార సహితముగా నుండుటచేతను దీనికి 'అంకెము' పర్యాయపదముగా నుండుటచేతను రెండు రూపములును గ్రహింపఁబడినవి.

అంకోటము సం. - అంకోలము.

అంకోలము సం. వి. అ. పుం. ఊడుగు. (వృ. వి.)

అంకోలసారము సం. వి. అ. పుం. ఊడుగుచెట్టు నుండి తీయు నొకవిధమగు విషము.

అంక్యము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఎంచదఁగినది. 2. గుఱుతిడఁ దగినది. 3. వాంతవేయఁదగినది. వి. అ. పుం. కరికకాయవలె నుండెడి యొకానొక మృదంగము.

అంగ వి. (√ అగలు? క. అగల. అ గల - విడిపడి యుండుట) 1. వేగముగాఁ బోవుటకై కాళ్లు చాచి వేయుట.

ఉ. యగ్రా ... మహీవలయము గడఁకమీఱు
నొకయంగఁ గొనువేగ మెనయు గలిత తేజ.
కువల. 2. 16.

2. పూర్తిగాచాఁచియుంచిన రెండడుగులకును నడిమి ప్రదేశము; దాని పరిమాణము.

(వ్యవ.) నాలుగంగలు వేసి దొంగను వాఁడు పట్టుకొనెను.

అంగకము సం. వి. అ. న. 1. అవయవము. 2. దేహము.

అంగకర్మము సం. వి. న్. న. 1. అంగమునకు పరిమళ ద్రవ్యములు అలఁదుట, నలుఁగు పెట్టుట, 2. ప్రధానకర్మమునకు అవయవమగు క్రియ.

అంగగ్రహము సం. వి. అ. పుం. మూర్ఛాదులందు శరీరమునఁ గలుగు కంపము.

అంగజము సం. విశే. (అ. ఆ. అ.) 1. శరీరమందు పుట్టినది. 2. శరీరము వలన పుట్టినది. వి. అ. న. 1. నెత్తురు. 2. వెండ్రుక. పుం. 1. కైపు మదము. 2. రోగము.

అంగజాలలు వి. బ. (సం. అంగజాలము = శరీరకవచము) - అంగరక్షకులు - 1. సావిడల్లులు, అంతఃపురపుఁ గావలివారు.

వ. ఆనిర్ఘోషంబు విని గుండియలవిసి బెండువడి యంగజాలలు గాలుకాలం బెనఁచికొని చాఁపకట్టువడం గూలిన...కాశీ. 6.227, సారంగ. 2. 270.

2. రాజభటులు.

గీ. గజముఖుని నేను ప్రార్థింతు ప్రజములోనఁ
బాలకును నేతి కుడుములుం బ్రాల కిచటి,
గొల్లలకుఁ జెప్పి నన్నుఁ దోడ్కొనిచనంగ,
నంగజాలుం ననుపు ధరాధినాథ. పి శకు.
2. 10,

దీనికి ఏకవచన ప్రయోగము కనఁబడలేదు.

అంగజుఁడు సం. వి. అ. పుం. 1. కుమారుఁడు.
2. మన్మథుఁడు.

అంగజ్వరము సం. వి. అ. పుం. రాజయక్ష్మము,
క్షయరోగము.

అంగడి వి. (సం. అంగణం. క. తు. అంగడి. త.
అంగాడి.)

1. ఆపణము, దుకాణము.

చ. కొనుఁడు పదార్థజాతములు గోరినవాని
నయిత్తుమత్తఱింగునఁ బచరింతు రంగ
డులఁ గోమటు లప్పురి సిద్ధరత్నముల్.
భా. ఆది. 8. 78.

2. అంగడివీథి ; వీథి.

సీ. మలయజ మృగమదావిలసలిలంబుల నిమ్ము
గాం నార్ద్రీకృతమ్ములయిన, గీ. యంగణంబుల
నొప్పెఁ గర్పూర రంగవల్లులు ... భార.
ఆది. 6. 148.

3. అగసాలె మున్నగువారు పనిచేయుచోటు.

మ. ప్రతిసూర్యాం డనుకమ్మటంబు మఘపద్మా
బ్జాసమన్మార్కులు రో, హిత మన్నేరిటి యూఁ
దుఁ గ్రోవిచపలోపేతాంతరాంభోదసం, తతి
యన్మచ్చుల సంచికావి రను నిర్ధాటీకముల్
గన్పడన్, జతసౌన్నారి బెడంగునన్దనర
వర్షావేళ విన్నంగడిన్. చంద్రా. 4, 17.

4. కొలువుకూటము, రచ్చ, సభ; న్యాయసభ.

క. పవనజుగద యును నీగాండివమును నెటవో
యె నంగడికిఁ దాంచాలిం, దివిచికొనివచ్చు
నెడఁ బరిభవ మెఱుఁగవె చీర మేల పలు
కుదు తోడ్తోన్. భార. ఉద్యో. 4. 199.

ఉ. అంగవిహీనునైన వికలాంగునినైనఁ బ్రసిద్ధ
రోగదు, ష్టాంగునినైనఁ జూచి చెడనా
డుట యొప్పనివానిఁ జూచి సౌ, మ్యాంగుఁ
డంగడు వీని కెనయన్యులు లేరని గేలి
గొట్టుత,ప్పంగడి మూఁడురూకలును నష్టగ
దమగు వానిపైఁ బడున్. విజ్ఞా. ప్రా. 42

సా. 1. అంగడిలోని బెల్లపుముక్క ఆలయము
లోని దేవునికి నైవేద్యము. 2. అంగడిలో
నన్నియు నున్నవి, అల్లునినోట శనియున్నది.
చూ. అంగడికెక్కు, అంగడివెట్టు.

అంగడికెక్కు అ. క్రి. (√ అంగడి) వీథికెక్కు.
బయలుపడు- ప్రకటమగు.

ఉ. మానిని చేతిఘూర్ణ నభిమానము వోలె సఖీ
జనంబుచే, నాఱడి గప్పిన న్వులపు లంగడ
కెక్కక కోరనప్పుడే, కూరిమిపల్లఘుం గని
కోర్కి ఫలించి సుఖించు నిప్పుడయల్, భాగ్య
నిష్ఠఁ బూని తొలుబాముల నోముల నేమి
నోఁచిరో. [illegible] 82.

అంగడివెట్టు స. క్రి. (√ అంగడి) వీథిఁ
బెట్టు, బయలుపఱుచు.

చ. తలఁపున నెంత మోహపరితాపము గల్గిన
దాఁచుకొందురో, యలయిక లేక యీకరణి
నంగడివెట్టుదురో...కువల. 3. 43.

అంగణము సం—అంగనము.

(ప్రదేశము)

వ. అప్పుడు బహిరంగణమున. భార. ఆది.
5. 206.

అంగతి సం. వి. ఇ. పుం. 1. వాహనము. 2. అగ్ని.
3. బ్రహ్మ. 4. అగ్నిహోత్రి.

అంగద వి. (త. అంగదం = పనుఁగుయొక్క ఆహా
రము. తు. అంగ్ — అత్యాశ.)

1. ఆబ, తిండిమీఁదియత్యాశ ; ఆఁకలి.

చ. అలుగునె యుక్కుగుండు కడునంగద మ్రిం
గిన నూఁచి చూచినన్, విలుగునె మేరు
భూధరము. భా. రా. అర. 2. 121.

ఉ. అంగద సంకవర్తి హరిణాభ్యవహార విలోల
బుద్ధియై, మ్రింగు విధుంతుదుం డనెడు
మేటి భుజంగమ పీలశాంకు ... నైష.
8. 173.

2. ఉత్సాహము, కుతూహల

క. గదగొని పోరికి మది నం,గదగొని చను
దెంచువానిఁ గని ధనపతి బి,ట్టదరిపడ నేసె
దాఁపుఁ, దుదఁబడఁగ ధాత్రి దనుజు
లుల్లల నుడుకన్. కు. సం. 12. 306,
నైష. 3. 24.

3. కోపము.

చ ... ఇటు లడంభృత సంగరమైనచోటన, యయ్యనిమిషనాథుఁ బట్టుకొని యంగదపృత్తుఁడు ప్రమింగె ... భార. ఉద్యో. 1. 1.

శ్లో. తతో జగ్రాహ దేవేంద్రం, పుత్రోపి కృతక్రతుమ్, అపాస్పృత్యాక్షిప స్వక్త్రే, శక్రం కోపసమన్వితః. సం. భార. ఉద్యో. 9. 60.

4. దుఃఖము, మనోవ్యథ.

ఉ. చెంగిని తాంత్రికలిత్రి ఘునిప్రము డెందము సందుఁ గుందె పే, రంగదఁ బర్ణశాల కలయ గను ముంగిటఁ జగటస్తనున్. రామా. 6. 221.

క. కావున నొడయని సంగరం, గావింపకతలఁచు కొన్న కష్టంబెల్లన్, తపిం గొనసాగింపుము. అచ్చ. రా. అయో. 55.

6. ఉపద్రవము, విపత్తు.

(అంబోతులవలని యుపద్రవమును ప్రజలు రాజుతోఁ జెప్పుకొనుట.) క. ఓరాయఁడ యీ యంగడి, కోరువతే కిటకు వచ్చె నూళ్లన్నియు మే, మూరక దబ్బఱలాడఁగ, నేము నుంబార్లకయిన నీయాన సుమీ. నీలా. 3. 58.

అంగద సం. వి. ఆ. స్త్రీ. దక్షిణదిక్కునందలి ఆఁడేనుఁగు.

అంగదట్టము మి. వి. (క. అంగదట్ట.)—శరీరము కప్పు ముదుగుబట్ట — పావడ. గాగ.
సీ. తత నితంబాభోగ ధవళాంశుకము లోని యంగదట్టపుఁ గావిరంగువలన. మనుచ. 2. 27.
'యోషాంతరీయము' అని ఆం. భా. 2. 158.

అంగదనిర్యూహము సం. వి. అ. పుం. భుజకీర్తి యందు చూడాకారముగ నుండు అగ్రభాగము.

అంగదము సం. వి అ. న. కేయూరము, భుజకీర్తి.

అంగదుఁడు సం. వి. అ. పుం. 1. వాలికొడుకు 2. లక్ష్మణుని కొడుకు. 3. ధృతరాష్ట్రుని పుత్రులలో నొకఁడు.

అంగద్వీపము సం. వి. అ. పుం. ఉపద్వీపము లాఱింటిలో నొకటి.

అంగన సం వి. ఆ. స్త్రీ. 1. ప్రశస్తమైన యవయవములు కలది — అందమైన యాఁడుది. 2. ఆఁడుది. 3. కన్యారాశి. 4. ఉత్తరదిక్కునందలి యాఁడేనుఁగు.

అంగనము సం. వి. అ. న. 1. ముంగిలి, ఇంటిముందుచోటు ; చోటు, ప్రదేశము. 2. వాహనము. 3. పోవుట, నడచుట.

అంగనాప్రియము సం. విశే. (అ. ఆ. అ.) స్త్రీలకిష్టమయినది. వి. అ. పుం. అశోకము (వృ.వి.) (దీని పువ్వులచేత స్త్రీలలంకరించుకొనఁ బ్రియపడుదురు.)

అంగన్యాసము సం. వి. అ. పుం. విహితమగు మంత్రభాగములను హృదయాది స్థానముల యందు ఉంచునట్లు సూచించుటకై ఆయా స్థానములు స్పృశించుట.

అంగపంచకము సం. వి. అ. న. (రాజనీతి) ఉపాయము, సహాయులు, దేశకాలవిభజనము, ఆపదకుఁ బ్రతిక్రియ, కార్యసిద్ధి — అను నైదంగములు.

అంగపాలిక సం. వి. ఆ. స్త్రీ—అంగపాళి.

అంగపాళి(లి) సం. వి. ఇ. ఈ. స్త్రీ. ఆలింగనము, కౌఁగిలి.

అంగప్రత్యంగము సం. వి. అ. న. సర్వావయవసమూహము.

అంగప్రదక్షిణము సం. వి. అ. న. దేవాలయాదుల చుట్టును దొరలుచు చేయు ప్రదక్షిణము. (బ్రౌ.)

అంగప్రాయశ్చిత్తము సం. వి. అ. న. 1. ఆశౌచనివృత్తికైన కర్మము. 2. పంచసూనాజన్యపాపక్షయకర మగు దానరూప ప్రాయశ్చిత్తము.

అంగవిల్ల(ళ్ల) మి. వి. ఆఁడుపిల్లల మొలనుగట్టెడు బిళ్ళ. (శ. ర.)

అంగభంగము సం. వి. అ. పుం. 1. పక్షవాత రోగము, తిమ్మిరివాయువు. 2. ఒడలు విఱుచుకొనుట. 3. శరీరనాశము.

అంగభవుఁడు సం. వి. అ. పుం.—అంగభువు.

అంగభువు సం. విణ. (ఉ. ఉ. ఉ.) శరీరము నుండికాని మనస్సునుండికాని పుట్టినది. వి. ఉ. పుం. 1. కొడుకు. 2. మన్మథుఁడు.

అంగమచ్చము మి. వి. ఒడలి గుఱుతు, జాడ; అడియాలము, ఆనవాలు.

క. చనుచో వెదకుచు మార్గం,బున దైత్యుని
యంగమచ్చములు గన్గొని యంతనె
పువ్వుఁబోఁడి జాడలు,గని వింటిమి పులుఁగు
చెప్పఁగా నొకచోటన్. రామా. 5. 266.

శా...చిక్కె నిదిగో నీయంగమచ్చంబు నా, చే
నీలోననె రాజురాపలెఁ గదా చెక్కింతు నీ
కీలుకీల్ ... సారంగ. 2. 187.

అంగమర్దకుఁడు సం. విణ. (ఆ. ర్దికా. అ.) వి. అ. పుం.—అంగమర్దుఁడు.

అంగమర్దనము సం. వి. అ. న.—అంగమర్దము.

అంగమర్దము సం. వి. అ. పుం. ఒడలుపట్టుట.

అంగమర్ది సం. విణ. (న్. నీ. న్.) వి. న్. పుం. —అంగమర్దుఁడు.

అంగమర్దుఁడు సం. విణ. (అ. ఆ. అ.) ఒడలు పట్టువాఁడు. వి. అ. పుం, ఒడలుపట్టు సేవకుఁడు.

అంగమర్షము సం. వి. అ. పుం. కీళ్లనొప్పులు గలుగు వాతరోగవిశేషము.

అంగము వి. (క. అంగ.) రీతి, విధము.

ఉ. అంగము జాళువా పసిఁడియంగము క్రొన్నెల
వంక నెన్నొసల్. విజ. వి. 1. 40.

అంగము సం. వి. అ. న. 1. దేహము 2. అవయవము. 3. భాగము.

ఉదా: చతురంగములు.

4. సహకారిగ్రంథాదికము.

ఉదా: వేదాంగములు.

5. ఉపాయము. 6. అప్రధాన విషయము. 7. (వ్యా.) ప్రత్యయమునకు పూర్వముండున్న శబ్దభాగవిశేషము. 8. ఆఱనెడు సంఖ్య. 9. (నాటక) ముఖము మొదలగు పంచసంధుల యొక్క అంతర్భాగము. 10. (జ్యోతి) లగ్నము. 11. మనస్సు. పుం. దేశవిశేషము.

గీ. అంగమున కెవ్వని చమూ తురంగకోటి,
ధాటికాఘాతధూళి వారాంరాశిపట్టు. వసు.
1. 73.

అంగమొల వి. వస్త్రహీనమైన మొల. (శ. ర.)

అంగమొలవేల్పు వి. దిగంబరుఁడు శివుఁడు. (శ. ర.)

అంగరంగభోగములు సం. వి. అ. పుం. బ. అంగమునకు (—దేవతలయొక్క విగ్రహమునకును) రంగమునకును (—ఆలయమునకును) చేయు భోగములు. అమీన్ బాదాశాస. శ. 1398.

అంగరంగవైభవములు సం. వి. అ. న. బ.—అంగరంగభోగములు.

వ... వీరేశ్వరుని ... అంగరంగ వైభవాలకు పాలును చేసి. ద. శా. 4. 703.

అంగరకా వి. (సం. అంగరక్షా. హిం. అంగరఖా) —అంగములను రక్షించునది—అంగి.

అంగరక్తము సం. విణ. (అ. ఆ. అ.) ఎఱ్ఱని అవయవములు కలది. వి. అ. పుం. న. గుడారోచన (వృ. వి.)

అంగరక్ష సం. వి. ఆ. స్త్రీ. 1. శరీరరక్షణము. (ఇది ఈ క్రింది శాసనమున 'శరీరరక్షకుఁడు' అను నర్థమునఁ గన్పట్టుచున్నది)

వ. శ. సం. 1200. స్వస్తిశ్రీమన్మహామండలేశ్వర కాకతియ్యరుద్రదేవమహారాజులఅంగరక్ష బొల్లాయినికిం బుణ్యముగాను అప్పారాయండు కొండముట్రను ఇచ్చినవరిచేను. గుంటూరుజిల్లా, ఈపూరుశాసనము.

2. శిశువుల శరీరరక్షణార్థము చేయు క్రియ; అందులకై కట్టిన ఱేకు. (వా)

అంగరక్షకుఁడు సం. విణ. (అ. క్షికా. అ.) ప్రభువు దేహమును గాపాడుటకై యతనితోడ నుండువాఁడు. వి. అ. పుం. బంటు.

అంగరక్షణి సం. వి. ఈ. స్త్రీ. ఉక్కుచీరా, ఇనుపకవచము.

అంగరక్షుఁడు సం. విణ. (అ. ఆ. అ.) రాజాదుల శరీరమును రక్షించువాఁడు; కావలివాఁడు.

సీ. రమణఁ గైసేయు సైరంధ్రు లియ్యింతులు
నీకంగరక్షకులో నీలవేణి. ఇందు. రా. 4. 14. పొ.

అంగరపూవియ వి. (సం. అంగారపోళికా) నిప్పు లప్పై కాల్చి చేయు ఒకవిధమగు పిండివంట.

వ. దోసియలు సేవియలు నగరపూవియలు
సారెసెత్తులు జొత్తులు చక్కిలంబులు...
కాశీ. 7. 185.

అంగరాగము సం. వి. అ. పుం. 1. మేనికిఁ బూయు చందనాది ద్రవ్యము, లేపము. 2. చందనాదులు మేనికిఁ బూయుట. 3. అవయవముల యొఱపు. 4. మేని యొఱపు.

అంగరుహము సం. విణ. (అ. ఆ. అ.) శరీరమున మొలచునది. వి. అ. న. 1. రోమము, వెండ్రుక. 2. పక్షుల యీఁక.

అంగరేకు వి. (తు. అంగరేకె.) చొక్కా.

సీ. పటక పంట్రంబు లంగరేకులవారు ...
షోడ. 3. ఆ. (శ. ర.)

అంగరొల్లె వి. ఒకవిధమగు పిండివంట.

వ. గారెలు బూరెలు మోదుండ లంగరొల్లెలు
...గుంటప్పిడు లాటగంగల భక్ష్యంబులు.
హంస. 1. 105.

వ. మోదుండలు మనోహరంబులు గారెలు
బూరెలు మండెంగ లంగరొల్లెలు మణుఁ
గుఁబువ్వులు పేణీ లొబ్బట్లు పయఃపుట్లు
...మొదలగు భక్ష్యంబులు ప్రబం. ర. 121.

అంగలార్చు అ. క్రి. (క. అంగలార్చు, అంగలాచు. త. అంగలాయ్) భయాదులచేత అరచు; దుఃఖించు.

శా. అనంతంబుగ నీవు మాధుకరభిక్షాన్నంబు
భక్షింపఁగా, లేకున్నం గడు నంగలార్చెదవు
మేలే! లెస్స! శాంతుడవే! నీకంటెన్ మతి
హీనులే కటకటా! నీవారముష్టింపచుల్,
శాకాహారులుఁ గందభోజులు శిలోంఛప్రక్ర
ముల్ దాపసుల్. కాశీ. 7. 162.

చ. ... ఆ, కెళవుల నాఁడు హాలభుజగిం గని
గోండ్రఁడని యంగలార్చుచున్. ఆము. 3. 19,
సారంగ. 2. 60. హంస. 4. 229.

జ. అంగలార్పు.

అంగలార్పు వి. (√అంగలార్చు. క. అంగలాపు. త. అంగలాయ్పు.) అంగలార్చుట.

సీ. ఆలానముల నాందోళావలిఁ గాననిహాస్తికుల
యంగలార్పు కతన. రంగా. 3. 256,
'మనోవ్యథ'అని ఆం. భా, 1. 157. 'విపత్తు'
అని ఆం. స. మాన 59.

అంగలేపము సం. వి. అ. పుం. 1. మేనికి చందనాది ద్రవ్యమును పూయుట. 2. మేనికిఁ బూయు చందనాది ద్రవ్యము.

అంగవము సం. వి. అ. న. ఎండుటచే లోపలికి ముడుఁచుకొనునది, ఎండినపండు, వానము.

అంగవస్త్రము సం. వి. అ. న. కొల్లాయిగుడ్డ, చిన్నబట్ట. (ఈ యర్థము తెనుఁగుననే కలదు.)

అంగవించు అ. క్రి. (క. అంగవిసు — 1. చేరు. 2. సంబంధము కలుగఁజేసికొను). 1. దగ్గఱకు వచ్చు, చేరువయగు.

ఆ. మదము గదురఁ జేసి మదిమోహ మెక్కించి,
చూపుఁ దీఁగె లందుఁ జుట్టుకొల్పి, యెట్టి
మునులనైన నెట్టన చెడఁ జూతు, రంగవించి
రేని యబ్జముఖులు.

ఆ. బుద్ధిమంతులైన పురుషుల కంగనా,జనులఁ
జేరి యునికి చనదుగాన, నీసరోజవదన
లిట్లు నన్ గదియక, యుండ నింటి కరుగు
టొప్పు ననుచు. పద్మ. 3. 128, 129.

2. ఉంకించు, యత్నించు.

గీ. నింగి నేలయుఁ దాటింప నంగవించు పగిది
నేతెంచెఁ గ్రోధంబు గగనవీథి. నైష.
7. 46. 'అంగలించు' అని అపముద్రితము.

3. తెగించు, సాహసించు.

ఉ. మోవఁ దరంబుగాని ధనముం బెనుమోపుగ
వాఁ డమర్చ యే, త్రోవయుఁగాని పేఁడవిఁ
దూటి హుటాహుటి నొక్కరుండు లోఁ,

జావున కంగవించి వెలుచన్ జనుచుండఁగ ... పాండు. 3. 51.

స. క్రి. మించు ; జయించు.

సీ. ఈక్షణజితపద్మ నితని నేక్రమమున విమల పద్మము లంగవింపఁ జాలు. నైష. 5.145.

అంగవికలుఁడు సం. విణ. (అ. ఆ. అ.) అస్వాభావికమైన యవయవములు కలవాఁడు; అవయవములు ఎక్కువగాఁ గాని తక్కువగాఁ గాని కలవాఁడు.

అంగవికృతి సం. వి. ఇ. స్త్రీ. 1 అంగవికారము. 2. అపస్మారరోగము.

అంగవిక్షేపము సం. వి. అ. పుం. అంగచాలనరూపమైన నృత్యభేదము.

అంగవిద్య సం. వి. ఆ. స్త్రీ. 1. వేదాంగమగు వ్యాకరణాదిశాస్త్రము. 2. అవయవచేష్టల చేత సూచితములగు శుభాశుభములను దెలిపెడు విద్య.

అంగవిధి సం. వి. ఇ. పుం. ప్రధానవిధిచే విహితమయిన కర్మమునకు అంగకర్మమును దెలుపు విధి.

అంగవైకృతము సం. వి. అ. న. 1. హృదయభావమును తెలుపునట్టి ముఖాద్యవయవచేష్ట. 2. అంగవికారము.

అంగవైగుణ్యము సం. వి. అ. న. ప్రధానకర్మమునకు అంగములగు ద్రవ్యాదులయొక్క వ్యత్యాసము.

అంగసంగము సం. వి. అ. పుం. శరీరములు కలయిక ; సంభోగము.

అంగసంస్కరణము సం. వి. అ. న.—అంగసంస్కారము.

అంగసంస్కర్త సం. విణ. (ఋ. త్రీ. ఋ.)- అంగసంస్కారుఁడు.

అంగసంస్కారకుఁడు సం. విణ. (అ. ఇకా. అ.) —అంగసంస్కారుఁడు.

అంగసంస్కారము సం. వి. అ. పుం. 1. దేహపరిశుద్ధికై చేయుస్నానము 2. నలుఁగు పెట్టుట; చందనాదులు పూయుట.

అంగసంస్కారుఁడు సం విణ (అ. ఈ. అ.) అంగసంస్కారమును చేయువాఁడు; దేహమును అలంకరించువాఁడు.

అంగసంస్కృతి సం. వి. ఇ. స్త్రీ. - అంగసంస్కారము.

అంగసంస్క్రియ సం. వి. ఆ. స్త్రీ. - అంగసంస్కారము.

అంగసంహతి సం. వి. ఇ. స్త్రీ. 1. అవయవములొండొంటికి పొందికగా నమరి గుత్తమైయున్న మేనికూర్పు 2. అవయవసముదాయము.

అంగహారము సం—అంగవిక్షేపము.

అంగహారి సం. వి. ఇ. పుం. 1.—అంగవిక్షేపము 2. నృత్తరంగము.

అంగహీనుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. అంగవికలుఁడు, అవయవలోపము కలవాఁడు. 2. ఉండవలసిన ప్రమాణమునకుఁ దక్కువగా నుండు హస్తపాదాద్యవయవములు గలవాఁడు. వి అ. పుం అనంగుఁడు, మన్మథుఁడు.

అంగాంగిభావము సం. వి. అ. పుం. అంగమునకును అంగికిని గల సంబంధము, గౌణముఖ్యభావము, ఉపకార్యోపకారకభావము.

అంగారకమణి సం. వి. ఇ. పుం. అంగారకగ్రహమునకు ప్రియమగు మణి - పగడము.

అంగారకము సం. వి. అ. పుం. న. 1. ఇంగాలము, బొగ్గు. 2. మంగళవారము. 3. గుంటకలగర, భృంగరాజము (వృ. వి.) 1. అగ్నికణము, మిడుఁగుఱు 2. ఒక టెనుసు మందునూనె.

అంగారకవారము సం. వి. అ. పుం. మంగళవారము.

అంగారకారి సం. విణ. (న్. ణీ. న్.) బొగ్గులను జేయువాడు. వి. ఇ. పుం. (జ్యోతి) అంగారకునకు శత్రువు—బుధుఁడు.

అంగారకితము సం విణ. (అ. ఆ. అ.) బొగ్గుగాఁ జేయఁబడినది.

అంగారకుఁడు సం. వి. అ. పుం. 1. ఒకానొక గ్రహము, కుజుఁడు. 2. వాయుపురాణమందు చెప్పఁబడిన యేకాదశరుద్రులలో నొకఁడు.

అంగారకుష్ఠకము సం. వి. అ. పుం. హితావళి అనెడి యోషధి.

అంగారధాని సం. వి. ఈ. స్త్రీ. కుంపటి (దీని యందు బొగ్గులు ఉంచఁబడును)

అంగారధానిక సం. వి. ఆ. స్త్రీ.—అంగారధాని.

అంగారపరిపాచితము సం. వి. అ. న. కఱ్ఱకు గ్రుచ్చి బొగ్గు నిప్పులమీఁద చక్కఁగాఁ గాల్చిన మాంసాదికము.

అంగారపర్ణుఁడు సం. వి. అ. పుం. చిత్రరథుఁడను గంధర్వుఁడు.

అంగారపాత్రి సం. వి. ఈ. స్త్రీ. కుంపటి.

అంగారపుష్పము సం. వి. అ. పుం.—నిప్పువలె ఎఱ్ఱగానుండు పుష్పములుగలది - ఇంగుది, గార (వృ. వి.)

అంగారమంజరి సం. వి. ఈ. స్త్రీ. ఎఱ్ఱకానుగు (వృ. వి.)

అంగారమంజి సం—అంగారమంజరి.

అంగారము సం. విణ. (అ. ఆ. అ.) ఎఱ్ఱనిది. వి. అ. పుం. న. 1. నిప్పాఱిన బొగ్గు. 2. కాలుచున్న బొగ్గు. 3. హితావళి యను నోషధి. న. ఎఱుపు, రక్తవర్ణము.

అంగారవల్లరి సం. వి. ఈ. స్త్రీ. నిప్పువలె ఎఱ్ఱగానుండు పూవుగుత్తులుగల కానుగు (వృ. వి.)

అంగారవల్లి సం. వి. ఈ. స్త్రీ.—నిప్పువలె ఎఱ్ఱగానుండు పువ్వులుగల వల్లి 1. ఎఱ్ఱగురువెంద (వృ. వి.) 2. బాఱంగి (వృ. వి.)

అంగారవేణువు సం. వి. ఉ. పుం. నిప్పు వన్నెగల యొకజాతి వెదురు (వృ. వి.)

అంగారశకటి సం. వి. ఇ. ఈ. స్త్రీ. కుంపటి.

అంగారావక్షయణము సం. వి. అ. న. నిప్పు ఆర్పుటకు ఉపయోగించు సాధనము.

అంగారావక్షేపణము సం వి. అ. న. బొగ్గులను త్రోసివేయుట కుపయోగించు సాధనము.

అంగారి సం. వి. ఈ. స్త్రీ. కుంపటి.

అంగారిక సం. వి. ఆ. స్త్రీ. 1. కుంపటి 2. చెఱకుగడ. 3. మోదుగుమొగ్గ.

అంగారిణి సం. వి. ఈ. స్త్రీ. 1. కుంపటి 2. (జ్యోతి) సూర్యుఁడు అప్పుడే విడిచి పెట్టిన దిక్కు.

అంగారిత సం. వి. అ. స్త్రీ. 1. కుంపటి. 2. మొగ్గ.

అంగారితము సం. విణ—అంగారకితము. వి. అ. పుం. న. మోదుగు మొగ్గ.

అంగారీయము సం. విణ. (అ. ఆ. అ.) బొగ్గులు చేయుట కుపయోగపడునది. (కట్టె, మొ.)

అంగారుఁడు సం. వి. అ. పుం. 1. అంగారక గ్రహము. 2. మాంధాతతోఁ బోరిన యొక రాజు,

అంగార్య సం. వి. ఆ. స్త్రీ. బొగ్గులకుప్ప.

అంగి —అంగీ. (సం. అంగికా. క. తు. త. అంగి.) మీఁగాళ్ల దాఁక వ్రేలాడుచొక్కా.

సీ. తన యుగ్రసమగ్రతనువిగ్రహమునకు నింగి
దట్టపు నీలియంగిగాఁగ. నిమీ. 1. 74.

"కూర్పాసము" అని ఆం. భా. 2. 156.

అంగి సం. విణ. (న్. నీ. న్.) 1. అవయవములు గలది. 2. దేహము గలది 3. ముఖ్యమైనది. ప్రధానము.

అంగిక సం. వి. ఆ. స్త్రీ. 1. అంగరకా; చొక్కా. 2. ఱవిక.

అంగిటిగుంట వి. (√అంగిలి) గళగర్తము వాపిక. కుత్తుక మొదట నుండుగుంట.

క. తొంటిపడ గుంటుపడిన, బంటుతనము
గుంటుపడక పరుషధ్వనితో, మింటికి నిమ్ముగ
నంగిటి, గుంటదనుక నోరు దెఱచికొని
యున్ముఖుఁడై. రామా. 8. [illegible].

అంగిటిముల్లు (వి. √అంగిలి). క. అంగుళముళ్, అంగుళీయముళ్.) 1. ఉపజిహ్వక, కొండ నాలుక,

ద్వి. చెన్నుగాఁ బసుపార్చి చేయుమజ్జనము,
కన్నులుఁ జెవులును గాఁడగ నూఁదు,
నంగిటిముల్లొత్తు నందంద వ్రేల. బస. పు.
3. 840.

2. ఉపజిహ్వికారోగము, గళాంకురము, కొండనాలుకయందుఁ బుట్టు రోగము.

ద్వి. పొంగెడుఁ గడుపు ముప్పునను బొప్పనికి; నంగిటిముల్లయ్యె నని నరు లనఁగ. నడలుచుఁ గడు శోకజలధిఁ దేలుచును. బస. పు. 3. 368.

3. గంటిమున్నగునవిసోఁకకుండ బిడ్డలమొలకుఁ గట్టు త్రిశూలాకారమగు నాభరణ విశేషము. (వా.)

అంగిరస సం. వి. స్. పుం. ప్రభవాది సంవత్సరములలో నొకటి.

శ్లో. అంగిరోఽబ్దేఽఖిలాలోకా భూపాస్సర్వేః కలహోత్సుకాః (అంగిరస. వా.)

అంగిరసుఁడు సం. వి. స్. పుం—అంగిరుఁడు

అంగిరుఁడు సం. వి. అ. స్. పుం. బ్రహ్మమానసపుత్త్రులలో నొకఁడు.

అంగిలి వి. ఔ. (క. అంగుళ.) అంతర్గళము, లోకుత్తుక, కొండనాలుక యుండు చోటు.

సీ. తనవక్త్రబిలము సొచ్చినమహాతిమితిమింగి తద్గిలంబు లంగిటను వెడలె. శా. 1. 169.

క. ఆపిసినినక్క చాపము, కోనంగిట నిఱికి నరముఁ గొఱికిన సంధసము, జేపారి మిడిసి ముక్కుని, రూపణ మొనరించి నక్క రోఁజుచుఁ గూలెన్. వే. పంచ. 2. 109.

ఉ. అంగిటిగుంట, అంగిటిముల్లు.

అంగీ —అంగి.

సీ. తొడిగిన నెఱచల్వ యడరునంగీజోడు జీరాడునడికట్టు చెఱఁగుకొనలు. హంస. 2. 29.

సీ. తనుకాంతి గనిపింపఁ దనరునంగీజోడు పలిపెంపుసాలువపల్లెవాటు. శుక. 2, 4[illegible]6.

అంగీకరణము సం. వి. అ. న—అంగీకారము.

అంగీకరణీయము సం—అంగీకార్యము.

అంగీకరించు సం. అ. క్రి. స. క్రి. ఒప్పుకొను, సమ్మతించు.

(వ్యవ) మీరు చెప్పినదానికి నే నంగీకరించితిని. మీరు చెప్పిన దెల్లను నే నంగీకరించితిని.

స. క్రి. స్వీకరించు.

క. ...ద్రోణుఁడు దా[illegible]న్. వ. ధర్మపత్నిగ నంగీకరించె. మార్క. 1. 45.

అంగీకర్త సం. విశే. (ఋ. ర్త్రీ. ఋ.) అంగీకరించువాఁడు.

అంగీకర్తవ్యము సం—అంగీకార్యము.

అంగీకారకుఁడు సం. విశే. (అ. రికా. అ.) అంగీకరించువాఁడు.

అంగీకారము సం. వి. అ. పుం. 1. సమ్మతి, ఒప్పుకొనుట. 2. పుచ్చుకొనుట, స్వీకారము

అంగీకార్యము సం. విశే. (అ. ఆ. అ.) అంగీకరింపఁదగినది.

అంగీకుర్వత్ సం. (శతృ.) అంగీకరించుచున్న.

అంగీకుర్వాణము సం. విశే. (అ. ఆ. అ.) అంగీకరించుచున్నది.

అంగీకృతము సం. విశే. (అ. ఆ. అ.) అంగీకరింపఁబడినది.

అంగీకృతి సం. వి. ఇ. స్త్రీ—అంగీకారము.

అంగీక్రియమాణము సం. విశే. (అ. ఆ. అ.) అంగీకరింపఁబడుచున్నది.

అంగీయము సం. విశే. (అ. ఆ. అ.) 1. దేహసంబంధమైనది. 2. అంగదేశసంబంధమైనది.

అంగు వి. (క. అంగ) అంగము 1. విధము, రీతి.

మ. సూత్రధారుని తీర్చిన బొమ్మలండించుచు ఫలాహారిదారం బుడ్లు గొఱుకుచు...కృష్ణ భుజంగంబునంగున బుసలుం బో విడుచుచు ...చంద్రా. 6. 9[illegible].

ఉ. ... మాయెకిమీనితోడనే, యంగున మాటలాడితి ధరాధిపుఁ డేమని పల్కెఁ దెల్పు ...వసి. 5. 76.

2. అందము.

క. అంగుతొడవుఁ బూఁతల, నంగుగగై సేసి యందు నాడెడుతమిచేఁ, బొంగారెడువేడ్కతో, సింగారపుదోఁట కరిగెఁ జెలువలుఁ దానున్. యయా. [illegible]. 52.

అంగుటము - ఉంగుటము. వి. (సం. అంగుష్ఠః ప్రా. అంగుట్ఠో. క. తు. అంగుట, ఉంగుట.) అంగుష్ఠము, బొటనవ్రేలు.

చ. ... వారిధుల్ పుడిసిలింతునె మందర
మంగుటంబునన్, జిలుముదునే... భా. రా.
అర. 2. 104.

'అంగుష్ఠ విశేషము' అని ఆం. భా. 2. 139.

అంగుడుదుడిపి – అంగుడుదుడుపు. విశే. కొండెములు చెప్పువాఁడు, చాడీగొట్టు. (శ. ర. బ్రౌ)

అంగుడుదుడుపు – అంగుడుదుడిపి. (బ్రౌ)

అంగురి సం. – అంగుళి.

అంగుళ(ల)ము సం. వి. అ. పుం. 1. వ్రేలు. 2. బొటనవ్రేలు. పుం. న. ఎనిమిది యవోదరముల ప్రమాణము, అంగుళ ప్రమాణము.

అంగుళి(లి). సం. వి. ఇ. ఈ. స్త్రీ. 1. వ్రేలు. 2. తొండముచివర 3. అంగుళ ప్రమాణము. 4. గజకర్ణిక (వృ. వి.)

అంగుళితోరణము సం. వి. అ. న. చందనాదులచేత నొసట అర్ధచంద్రాకారముగాఁ బెట్టిన తిలకము.

అంగుళిత్రము సం. వి. అ. న. అంగుళికవచము, అత్తము, గోధ. (వింటినారి దెబ్బ మున్నగునవి తగులకుండ ఉడుముతోలుతోఁ గుట్టి వేలికిఁ దొడుగుకొను కవచము.)

అంగుళిత్రాణము సం. – అంగుళిత్రము.

అంగుళిముద్ర సం. వి. ఆ. స్త్రీ. ముద్దుటుంగరము.

అంగుళిముద్రిక సం.– అంగుళిముద్ర

అంగుళిమోటనము సం. వి. అ. న. చిటిక.

అంగుళిషంగ సం. వి. ఆ. స్త్రీ.–వ్రేలికి అంటుకొను పసనుగలది–జావ.

అంగుళిషంగము సం. వి. అ. పుం. అంగుళి స్పర్శము, వ్రేలితాఁకుడు.

అంగుళిసంజ్ఞ సం. వి. ఆ. స్త్రీ. వ్రేలితోఁ జేయు సైగ.

అంగుళిసందేశము సం. వి. అ. పుం. చిటికెలు వేసికాని నెటికలు విఱిచి కాని వ్రేళ్ళతో సైగలు చేయుట.

అంగుళిస్ఫోటనము సం. వి. అ. న. చిటిక; నెటిక.

అంగుళీ(లీ)యకము సం.– అంగుళీయము.

అంగుళీ(లీ)యము సం. వి. అ. న. ఊర్మిక, ఉంగరము.

అంగుష్ఠమాత్రము సం. విశే. (అ. ఆ. ఈ. అ.) బొటనవ్రేలికొలఁది గలది.

అంగుష్ఠము సం. వి. అ. పుం. 1. బొటనవ్రేలు. 2. బొటనవ్రేలి పరిమాణము.

అంగుష్ఠ్యము సం. వి. అ. పుం. బొటనవ్రేలి గోరు.

అంగూషము సం. వి. అ. పుం. 1. ముంగి. 2. బాణము.

అంగ్యము సం– అంగిరసము.

అంఘస్సు సం. వి. స. న. పాపము, అంహస్సు.

శ్లో. ... విదధతు ఘృణయః శీఘ్రమంఘో
విఘాతమ్. సూర్యశతకము. 6.

అంఘ్రి సం. వి. ఇ. పుం. 1. కాలు. 2. వేరు. 3. పద్యచరణము. (వృత్తరత్నాకరము. 1. 14.)

అంఘ్రిపము సం. వి. అ. పుం. పాదపము; చెట్టు.

అంఘ్రిపర్ణి సం. వి. ఈ. స్త్రీ. అంఘ్రిపర్ణిక, కోలపొన్న (వృ. వి.)

అంఘ్రిపర్ణిక సం. వి. ఆ. స్త్రీ. – అంఘ్రిపర్ణి.

అంఘ్రివల్లి సం.– అంఘ్రిపర్ణి.

అంఘ్రిస్కంధము సం. వి. అ. పుం. చీలమండ.

అంచె వి. (సం. హంసః, త. అంజం, తు. అంస.) హంస.

జ. అంచగఱుంపాన్పు, అంచగుఱ్ఱపుఱేఁడు, అంచతత్తడి చెలియ, అంచపదము, అంచయాన, అంచ (పు) రౌతు.

అంచె² వి. (క. అంచె.) పార్శ్వము, ప్రక్క; సమీపము.

మానిని ... సురల్ ప్రణతాస్యయటంచు,
చంచలరా నిగమావళి వందిచయంబయి
మ్రోల నుతుల్ సలుపన్, శ్రీరం. మా.
3. 70.

సీ. అంచ నేతెంచు రాయంచజాడ నవల్చుకళు
కుటందెల వళావళులతోడ. ఇందు 3. 27.
ఆ. భా. 3. 21.

అంచేగఱులపాన్పు వి. (√అంచే¹) హంసతూలికాతల్పము.

అంచేగుఱ్ఱపుజోదు వి. (√అంచే¹) హంసవాహనుఁడు, బ్రహ్మ. అచ్చ. రా. యు. 501.

అంచత్ సం. (శత్ర.) 1. పూజించుచున్న. 2. పోవుచున్న. 3. ఒప్పుచున్న, ప్రకాశించుచున్న.

శా. ...మండిదీవ్యత్తుండలాంచన్ముఖా, ఆము. 1. 86. (ఇట్లే. ప్రాంచత్, సమంచత్. మొ.)

అంచేతత్తడిచెలియ వి. (√అంచే¹)-హంసవాహనుని భార్య-సరస్వతి.

అంచతి సం. వి. ఇ. పుం. 1. గాలి. 2. అగ్ని.

అంచేన వి. (√అంచించు) ఊహ; పరిమితి నూహించుట, ఉజ్జాయింపు. (అంచనా-వా.)

ఉ. ఇంత బెడంగు లోకమున నెవ్వరి కున్నది
యంబ తా నిజా,త్యంతనిసర్గ ఫణీసుహిమ
నంచన వ్రాసెనో యేమొ కాక ... ప్రభా.
1. 14.

సీ. నాతి యొయ్యారి సావధానముగ నెత్తు, లంచ
నలు చూడఁగను గత్తరించువారు. చమ.
1. 102.

(వ్యవ.) ఆచేను అయిదు గరిసెల ధాన్య మగునని అంచన కట్టినారు,
ఇట్లే—అంచనచూచు అంచనచేయు, అంచనవేయు.

అంచేనదాఁడు వి. (√అంచించు) అంచనవేయువాఁడు, పరిమితి నూహించు వాఁడు. (శ. ర.)

అంచపదము వి. (√అంచే¹) 1. హంసయొక్క పాదము. 2. పంక్తిలో లోపించిన యక్షరములు వేఱొకచో వ్రాసినపుడు అట్లు వ్రాయుటను సూచించుటకై యుంచిన హంసపాదాకారమగు గుర్తు.

క. వెలఁదికటి పేర నిల నొక, పులినము దిగఁ
బడియె సింధు పులినపుఁబంక్తిన్, నలువ
యది వడఁగఁ గాదే, తెలియుట కంచ దంచ
పదము దిరముగ నిలిపెఁ, ఆము. 5. 28.
(ఇదియే 1. 2. అర్థముల కుదాహరణము)

అంచేయాన మి. వి. (√అంచే¹) హంసయాన, హంసనడకవంటి నడక గల స్త్రీ; స్త్రీ.

మ. పంచబాణుని సాయకంబుల బాధకోర్వఁగఁ
జాలకే, నంచయాన వహించువేళ ...రుక్మాం.
4. 14.

అంచేరవ(రౌ)తు వి. (√అంచే¹)—హంసనెక్కువాఁడు—బ్రహ్మ.

అంచేల —అంచే²,

ద్వి. జాగువాగి యయ్యంచలఁ దాల్చి శుకుఁడు.
విష్ణుమాయావిలాసము. 4. (శ. ర.)

క. పంచినవల యొత్తి తన, యంచల నిలు
చున్న కన్నె నక్కయపలోఁ, గించి...ఉ. రా.
1. 188.

గీ. కొంకుమరాయంచ యంచల మెరిసె ననఁ
గఁ, గులుకునడ యంచముయ్యె...ప్రబంధ.
290.

గీ. అల్లనల్లన పతి నడయాడెనేని, కలికిపలు
కులు వాగ్గంటి పలికెనేని, యంచలంచల
వచ్చు రాయంచ నడుపు, కూడనేతెంచుఁ
గీరంపుఁగొమ్మమగువ. రాజ. చ. 2. 177.

అంచేలము—అచ్చలము. వి. చలము.

ద్వి. పంచేంద్రా మెత్తుక పశులు దివిక, నంచ
లంబున నేఁగి యందుండి పలికె. నల. 3.
1008. (ప్రయోగాంతరము కనఁబడలేదు)

అంచలము సం. వి. అ. న. 1. కొన, చివర.
ఉదా: దృగంచలము.
1. చేలాంచలము, బట్టకొంగు.
శ్లో. వస్త్రప్రాంతే మతోంచలః. హలా. ని.

అంచించు అ. క్రి. అంచనచేయు, ఊహించు.

సీ. కంకణంబులు మ్రోయఁగా దుగంబేత్రిచా
వంచించుఁ బందెముల్ వైచువారు, వానిఁ
బందెము వైచి యేసారె యని సారె నం
చి చితగ సారెలాడువారు. చమ. 1. 102.
జ. అంచన, అంచనదాఁడు.

అంచితము సం. విణ. (అ. ఆ. అ.) 1. వంకరయైనది.

శ్లో. స్వసితాంచితమూర్ధజా. సం. భార.
(అంచిత మూర్ధజములు – నెఱికురులు, వంకరగానున్నకురులు)

1. వంపఁబడినది.

శ్లో. అంచితసవ్యజానుః సం. రఘు. 18. 51.

3. పూజింపఁబడినది. 4. సుందరము, ఒప్పిదమయినది.

శ్లో. ఉభావలంచక్రతు రంచితాభ్యాం, తపోవనావృత్తిపథం గతాభ్యాం సం. రఘు. 2. 18.

అంచియ – అంచె.

అంచు¹ (న్చు) – అనుచు. సం. క్రి. పోవునట్లు చేయు, పంపించు, పుచ్చు.

చ. ...పైఁ బడిన తమ్ముల నంతకు బ్రోలి కన్చి ... భా. ద్రో. 1. 344.

ఉ. ... రాజు ని, న్న చెర నేఁడు దండిఁడ కంచతిరోషకషాయితాతుఁడై. ఉ. రా. 4. 67.

అంచు² (న్చు) స. క్రి. (√పనుచు²) ఆజ్ఞాపించు.

చం. ... ఇన్నదిఁ గ్రుంకి యుంగఱున్, బుపులిఁకఁగోసి తెండు శివపుంజ కటించు దశాస్యుఁ డంచినన్.

ఉ. స్వామి హాసా దటంచు శుకసారణ ముఖ్యసమస్తసైనిక, గ్రామణులు ... సుమాపచయం బొనరించిరి ...ఉ. రా. 3. 199, 200.

అంచిపుచ్చు – అనుమతించి పంపు.

చ. అనపుడు నక్కిరీటి దగ నయ్యదువంశ వరేణ్యుతోడ ని,ట్లను నటులేనిఁ బోవలయు హాస్తిపురంబున కిత్తెఱంగు సె,ప్పిన నిను ధర్మనందనుఁడు ప్రీతిగ నందుఁ గన్చిపుచ్చున, య్యనుమతి గల్గునట్లు దగ నాడెద నవ్విభుపాల నచ్యుతా. భార. అశ్వ. 3. 4.

అంచు³ స. క్రి. (√అణఁచు) అణఁగజేయు, త్రొక్కు; బాధించు.

చ. కనుకనిఁ దొల్లి దాని దెసఁ గన్నులఁ జూచిన వాని నేయునాం, మనసిజుఁ డంచుఁ గోయిలలు మట్టు నలుల్ నవయించుఁ దెమ్మెరల్, గనుకని నిన్ను నిప్పుడిది గన్నులఁ జూచిన దాని నేసె నా, మనసిజుఁ డంచెఁ గోయిలలు మట్టె నలుల్ నవయించెఁ దెమ్మెరల్. కు. సం. 8. 153.

(ప్రయోగాంతరము కనఁబడలేదు.)

అంచు⁴. వి. (సం. అంచలః. క. అంచు)

1. అగ్రము, కొన.

మ. యవసం బంచుల నాడఁగా నెగసె వాత్యాశిన్ రజశ్చక్రముల్. ఆము. 2. 48.

ఉదా; బిందెయంచు, గిన్నెయంచు, కత్తియంచు.

2. బట్టచెఱఁగు, చీరచెఱఁగు. 3. (బట్ట) కమ్మి.

సీ. రాయంచ యంచుఁ జీరకు జోకయగుఁ గాక పచ్చియేనికతోలు పచ్చడంబు. హర. 4. 28.

4. పార్శ్వము, ప్రక్క, ఓర. 5. అరము, బండికంటియాకు.

వ. పండ్రెండంచులు నాఱుగమ్ములును మూఁడు దొలులుంగలిగి సంవత్సరాత్మకంబయియేకచక్రంబయిన సూర్యుని రథము. భాగ. 5. 2.81. వ. యస్యైకం చక్రం ద్వాదశారం షణ్ణేమి త్రినాభి. సం. భాగ. 5. 21. 11.

6. విధము.

క. అంచు మరుత్తుని కథ విని, పించిన మునితోడ జననభీరువులకు నే, యంచున నివాపములు సి, ద్ధించు సనుచు నడుగ నయ్యుధిష్ఠిరుతోడన్. జై. భా. 3. 26.

జ. అంచుకమ్మలు. అంచుముట్టు. అంచులవాఁడు.

అంచుకమ్మలు వి. బ. (√అంచు⁴) చెవులకు పెట్టుకొను ఒకవిధమగు నగ.

సీ. లక్కాకు లివియేల చొక్కంపు టంచుకమ్మలు ధరించు మటంచు నలుకఁ గాంచు. శుక. 2. 456.

అంచుకయించుక అవ్య. కొంచెము, ఇంచుక.

ఉ. ఆడదుగాని మాట లోకయంచుకయించుక వీను లొగ్గి నా, యాడినమాట లెల్ల విను. పి. శకుం. 2. 159.

అంచేముట్టు అ. క్రి. (√అంచే⁴) తుదముట్టు, సమాప్తమగు.

సీ...తమి యంచుముట్టునంతనె బలారి.గీ.వచ్చు నఁట విందునకు నిందు వనిత నడుగ. వసు. 4.124.(తమియంచుముట్టు నంతనె-రాత్రి కడవఁగానే.)

అంచేలవాఁడు వి. (√అంచే⁴) చిత్తరువు వ్రాయువాఁడు.

గీ. చెలఁగు నంచులవాఁ డనఁ జిత్రకారి. ఆం. భా. 2. 282.

అంచె వి. (క. అంచె. త. అంజల్.)

1. దూరప్రయాణముచేయు జనులునుబండ్లును మార్గమున అక్కడక్కడ నిలిచెడు ఘట్టము ; అట్టి ఘట్టమునకును ఘట్టమునకును నడుమనుండు దూరము,

(వ్యావ.) వాఁడు అంచెగుఱ్ఱములమీఁద వెళ్ళినాఁడు—కొంతదూర మొక గుఱ్ఱము మీఁదను మఱికొంతదూరము వేఱొక గుఱ్ఱము మీఁదను వెళ్ళినాఁడు.

జాబు లంచెల మీఁద వచ్చినవి - కొంత దూరమొకని చేతను మఱికొంత దూరము మఱియొకనిచేతను తీసికొని రాఁబడినవి.

2. వరుస, బారు ; గుంపు.

సీ. అనిలంబు లేడును నంచెలంచెలు గట్టి యాకాశవీథి నందంద నడవ. కాశీ. 1. 182.

ఉ. అంచెలుగట్టి కాలితొడుసై చననీవుగదమ్మ ప్రోది రా,యంచలు ... మనుచ. 5. 61. అంచె లంచెలన్ - అక్కడక్కడ.

వ. ఇట్లాఖేటఖేలనంబున వివిధమృగవిహాగవధం బాచరించి యంచెలంచెలం బంచతా పతిత చమరసృమరకిరిహరిణ రురుమహిషపృషదంశ గోధికా శశ పిశిత ఖండంబు లొండొండ యుద్వేత్తుగా నాకుఁ బొత్తరలన్ గట్టియు ...మనుచ. 4. 60.

వ. ...గ్రక్కున గిఱుక్కున మళ్లి కంకణాంగద ఝణఝణత్కారంబు లుల్లసిల్ల నగ్గలంబగు సిగ్గు తమకంబు లిగ్గులాడ నంచెలంచెల నించించుక తిరిగితిరిగి చూచుచు...ఉ. హరిశ్చ. 3. 87.

అంజె వి. 1. అడుగు, పాదము.

దండకము ... గుజ్జురూపూని మూఁడంజల న్ముజ్జగంబు ల్కరం బబ్బురం బొప్ప నాఁకట్టి ... నీలా. 2. 41.

2. అడుగుదూరము.

సీ. అట రెండు మూఁడంజ లరుగునప్పుడకాళ్లఁ బంకజాక్షికిఁ దొట్రుపాటు గదిరె. మనుచ. 3. 91.

3. —అంగ.

సీ. పదియైదునంజల పరువెత్తి చనలేక దగదొట్టి పెదవులు దడుపుచువాఁగు. పి. శకుం. 3.105.

5. సమీపము,

గీ. కెలన దాపంజ దగ్గఱ క్రేవ పొంత,యంచ యొద్దన నికటాఖ్య యగు మహేశ. ఆం. భా. 3. 21.

జ. అంజగొను. అంజమెడపట్టు.

అంజెగొను స. క్రి. (√ అంజె) ఆకర్షించు.

ఆ. కన్నియల మొగంబు గిన్నియలను గల్లు, లంజెకాండ్ర డెంద మంజగొనియె. అచ్చ. భా. 3. 45. పా.

అంజన సం. వి. ఆ. స్త్రీ. 1. ఉత్తరపుదిక్కునందలి యాఁడేనుఁగు. 2. హనుమంతుని తల్లి. 3. (అలం) వ్యంజనయను శబ్దవృత్తి. చూ. అంజనము.

అంజనకాఁడు మి. వి, (త. అంజనక్కారన్.) అంజనమువేసి చోరనిక్షేపాదులఁ గనిపట్టువాఁడు. (గ్రా.)

అంజనకి సం. వి. ఈ. స్త్రీ. ఒకానొక మందు మూలిక.

అంజనకేశి సం. వి. ఈ. స్త్రీ. హట్టవిలాసిని (వృ. వి.) (ఇది వెండ్రుకలకు మిక్కిలి నలుపు కలిగించును.)

అంజనగిరి సం. వి. ఇ. పుం. ఒకానొక పర్వతము.

అంజననామిక సం. వి. అ. స్త్రీ. కనుఱెప్పమీఁది కాయ.

అంజనము సం. వి. అ. పుం. 1. ఒక జాతి బల్లి. 2. తిందుకము, తుమికి (వృ. వి.) 3. ఒకానొక పర్వతము. 4. పశ్చిమదిగ్గజము. న. 1. పూయుట, చమురుట. 2. మైపూత. 3. ప్రకటించుట, విశదపఱచుట. 4. కాటుక 5. మాలిన్యము. 6. రసాంజనము. 7. సౌవీరము. 8. వ్రాతకుపయోగించు సిరా. 9. రాత్రి. 10. (అలం.) వ్యంజన యను శబ్దవృత్తి. (ఇది వాచ్యలక్ష్యార్థములకంటె అన్యమగు వ్యంగ్యార్థమును బోధించును.)

అంజనశలాక సం. వి. ఆ. స్త్రీ. కంటికి కాటుక నుంచుకొనుటకైన సలాక (కడ్డీ)

అంజనాద్రి సం. వి. ఇ. పుం. నల్లని యొకకొండ.

అంజనాధిక సం, వి. ఆ. స్త్రీ. – కాటుకకంటె ఎక్కువ నలుపైనది-ఒక జాతి బల్లి.

అంజనావతి సం. వి. ఈ. స్త్రీ. ఈశాన్యదిక్కున దలి యాఁడేనుఁగు.

అంజని సం. వి. ఈ. స్త్రీ. 1. చందన కుంకుమాదులచే అలంకరించుకొను స్త్రీ. 2. కటుక రోహిణి (వృ. వి.) 3. కాలాంజని (వృ. వి.)

అంజనిక సం. వి. అ. స్త్రీ. 1. ఒక జాతి బల్లి. 2. చుంచు. 3. సుప్రతీకమను దిగ్గజము యొక్క భార్య.

అంజమెడపట్టు వి. (√ అంజే) మల్లబంధవిశేషము, ముప్పదిరెండు విన్నాణములలో నొకటి. పం. భా. 2. 209.

అంజలి సం. వి. అ. పుం. 1. చేమోడుపు. 2. దోసిలి. 3. కుడుప మను పరిమాణము 4. అభినయహస్త విశేషము. (బొటనవ్రేలు వంచి చూపుడు వ్రేలి మొదటఁ గూర్చి తక్కిన వ్రేళ్లు చాఁచిన రెండు చేతులను గూర్చి పట్టినది.) ఇది ద్విగు సమాసమున ద్వి. త్రి. శబ్దములకు పరమగునపుడు అకారాంతముకూడ నగును.

ఉదా: ద్వ్యంజలము ద్వ్యంజలి. మొ.

అంజలిక సం. వి ఆ స్త్రీ. పిల్లెలుక.

అంజలికారిక సం. వి. ఆ. స్త్రీ. 1. చేతులు మోడ్చుకొనియున్న మట్టిబొమ్మ. 2. లజ్జాలువు అను ఓషధి, సోఁకుడుముడుఁగు (వృ. వి.)

అంజలిగుంజలి అవ్య. క్షోభపడునట్లు, చీకాకు పడునట్లు; బాధకలుగునట్లు.

ద్వి. తుండంబు చేపట్టి త్రోచి రాఁ దిగిచి, యంజలిగుంజలి యల్లార్చి వేర్చి, భంజించుచును ... ఉ. హ. 4. 97.

అంజలిపుటము సం. వి. అ. పుం. న. దొప్పవలె పట్టినదోసిలి.

అంజసము సం. విశే. (అ. ఆ. అ.) వక్రము కానిది, సరళము, ఋజువైనది.

అంజస్సు సం. వి. స్. న. 1. వేగము. 2. బలిమి. 3. ఆర్జవము, సరళత.

అంజి వి. బాలికా క్రీడావిశేషము.

క. పరతేనియలో సొగటా లరుగగు జూదంబు నెత్తపుచ్చనగల్లన్, [illegible]మగు నోమనగుంటలు, సవసమొయి నాడుచున్న సతులం గనియెన్. భోజరా. 5. 76.

అంజి సం. వి. ఇ. ఈ. స్త్రీ. 1. మంగళము 2. పేషణయంత్రము. (తిరుగలి, రుబ్బుఱోలు మొ.) ఇ. పుం. 1. మగగుజి. 2. నాగకేసరము (వృ. వి.)

అంజిక వి. (√ అంజే. క. తు. అంజిక. త. అ. [illegible]. తు. అస్కి, అభి. భయము.

ద్వి. ...ఇనతనూజుని మంత్రినే వాయుసుతుఁడ, నాంజనేయుఁడ భీతుకాంక్షని నిటకు, సంజీ మించకుండుము యని వచ్చితిని. (ఇట 'అంజ' అపముద్రితము.) రం. రా. కిష్కి. 200. ప్ర. 1. సం., ఆం. భా. 1. 1[illegible].

అంజిష్ఠుఁడు సం. వి. అ. పుం. సూర్యుఁడు.

అంజిష్ణుఁడు(వు) సం. వి. ఉ. పుం. సూర్యుఁడు.

అంజీరము సం. వి. అ. పుం. అంజూరపుచెట్టు. న. అంజూరపుపండు.

అంజు అ. క్రి. (క. తె. అంజు. తు. అంజుని.) భయపడు, జంకు; వెనుదీయు; సందేహించు.

ద్వి. పట్టినఁదల దెగఁగొట్టుదు నిఁక, న జంగమునే
శరణాగతపత్రంపు జరం బిదయె మంభక్తుల
బిరుదము. బస. పు. 5. 65.

ఉ. ఆ జని బాలుఁ జేసియును, గోపకులీయ
మంటి రాజకు జని యింతన్, గుబ్బ మును
డీకొలిపెను, గుజరిపాలకుఁడు గోపికు జరు
షించెన్. భాగ. 10. పూ. 1117.

5. అంటించు.

అంటు¹ వి. (√అను) అనుట.

చ. ఒకరుని బట్టి పిలిచి నిన్ లోఁబడియుం ద్రెక్కొను
మంటు నీవు మున్, శకునికి మంచియుఁజూచి ము
నం సిసి తెలఁ బ్రయోగింబు భూ,గ్య
ప్రతి సముద్ర యుద్ధటు లైనది... భార.
శల్య. 2. 115.

అవ్య—అఁట.

గీ. దానిపంట నీవు మేము సి ధాతల పంట,
గాంచవచ్చెఁ బెద్దకుంటుని గోయు టం,
శ ఘుఁడంట ఎ ఁకొడుకు...పరి. 4.
65, రామా. 2. 5.

అంటు² వి. (√ అంటు) 1. అడి, ముట్టు. 2. పుట్టుడాకు, ఆకులతోఁ గుట్టిన భోజన పాత్రము. 3. వృశ్చికప్పు, చట్టుపట్టు. ... భా. 2. 57. 4. గుంపు. చూ. అంటలుగట్టు.

అంటఁగట్టు స. క్రి. (√ అంటు) 1. ఒడియు నట్టుకట్టు, గట్టిగాఁగట్టు.

క. ఉపవనజ నతిఘనలతి, కంపాంశుపలుల నం
టఁగట్టించి మహా, కోటముసగంగపడువు
నఁ, బ్రదీపించె సుయోధను డుంటతం
రుండై. భార. ఆది. 5. 171.

2. చేర్చు, కూర్చు.

(వ్యవ) వడ్డి మూలధనముతో నంటఁగట్టి మొత్తమునకుఁ బత్రము వ్రాయించిరి. దీనితోనంటఁగట్టిన పద్దులు.

3. బలవంతముగాఁ గూర్చు; మోసమునఁ గూర్చు.

(వ్యవ) చిన్నపిల్లకు ముసలివాని నంటఁగట్టినారు. ఆ వెట్టిపిల్లను వాని కంటఁగట్టినారు. చెల్లనినాణెము నాకంటఁగట్టినారు. వాఁడు పండనిపాఁము నాకంటఁగట్టినాఁడు.

4. అణఁచు.

సీ. పరుణుని శౌర్యబు వలీతిపాలుగఁ జేసి
యసిలునియుద్ధతి నంటఁగట్టి భా. రా.
యు. 1331.

అంటనిది విశే. (√ అంటు) అంటరానిది, ముట్టుది.

"..... పతితిని నంటనిదాని నగ్నఁ జూడను నన
దు... భార. అను. 4. 115.

శ్లో. ఉదక్యాసర్కనే తద్వన్నగ్నస్యాచమన
స్మృతమ్. సం. భా. అను. 161. 118.

అంటనివేల్పు — అంటరానివేల్పు.
ఆ. భా. 1. 47.

అంటరానివేల్పు వి. (√ అంటు) అగ్ని. అచ్చ. రా. సుం. 169.

(ఇట్టే అంటరానిజేజే, అంటరానిదేవర. మొ.)

అంటలుగట్టు అ. క్రి. (√ అంట²) 1. అడగా పరవుడు

క. అంటలు గట్టుచు నొకటియు, గెంటక తల
బోడిగాఁగఁ గేశము లూడఁగ, మింటికినెగ
సెడి విప్పై, నొంటక చను సైన్యపులికేయు
నుగ్రతఁ గూడెన్. వరాహ. 12. 14.

సీ. కలయంగ నంటలుగట్టి మూఁపున వ్రేలు
సిడుద పెన్నెలులు పెంజడలుగాఁగ. అచ్చ.
రా. సుం. 28.

2. గుంపుగా కూడు.

ఉ. అంటలుగట్టి చేలకును సాంద్రదును బిడ్డలుఁ
గూరఁ గోయఁ బోఁ, గంటకముల్ పదాగ్ర
ములఁ గాఁడఁగ దూసిన నొప్పిఁ గూయి
డన్. ఆము. 3. 33.

అంటసిలు(ల్లు) అ. క్రి. (√ అంటు) అంటు, తాఁకు.

క. నేలకు నల్లఁగ పోడువునఁ, గ్రాలుచు
మును మెఱయు గురుని రథచక్రము లం
క్యాలంబున సమరజయశ్రీలోపము
దెలియ నంటసిలఁ బడియె నృపా. భార.
ద్రో. 5. 317.

(అంటసిలఁబడియె — నేలఁగూలఁబడియె.)

శ్లో. తస్య పూర్వం రథః పృథ్వ్యాశ్చతురంగుల ముచ్ఛ్రితః, బభూవైవం చ తేనోక్తే తస్య వాహాః స్పృశన్మహీమ్. సం. భార. ద్రో. 191. 55.

వ. ... అరదంబుల నరదంబులతో నంటసిల నడుచుచుఁ దురగంబులఁ దురగంబులతోఁ దుత్తుమురుగా దూఁటుచు. ఉ. హరి. 4. 261.

శా. శీలం గాలును గేలు నంటసిల బల్మిం బట్టి పీడించి ముం గాలం ద్రుమ్ముచు గాఢముష్టిఁ బొడువన్ ... పద్మ. 9. 324.

అంటి – అనఁటి. వి. అరఁటి, కదళి (వృ. వి.) ఆం. భా. 2. 58, రుక్మాం. 1. 6.

అంటించు స. క్రి. (√ అంటు) అంటఁజేయు, తగిలించు.

మ. అనిశం గాలినతూలము ల్చెవులలో నంటించినట్లైన...సారంగ. 2. 99.

(వ్యవ) వాఁడు కొంప అంటించినాఁడు. (= ఇంటికి నిప్పుపెట్టినాఁడు.) వాఁడు వెళ్లుచు వెళ్లుచు అంటించినాఁడు. (= విరోధములు కలిగించినాఁడు.) ఆసమయమున వాఁడు తగిన మాట అంటించినాఁడు. జాబు అంటించి పంపుము. వానిని మాకు అంటించి వెళ్లినాఁడు.

అంటింత - అంట్రింత.

(వ్యవ) ఆపిల్ల యెదుగుఁ బొదుఁగు లేక అంటింతకాయలాగున అలాగుననే యున్నది.

అంటిన వి. (√ అంటు.) 1. (బట్టులకంటుకొను) అంట్రింతగడ్డ 2. సంబంధము. (శ. ర.)

(వ్యవ) వానికిని దానికిని కొంచెము అంటిన యున్నట్లున్నది.

అంటు స. క్రి. (క. తు. అంటు) 1. స్పృశించు, తాఁకు, ముట్టుకొను.

ఉ. ఏ నొకపాపభావమును నెద్దఁ దలంపక యుండునట్లుగా, నానతివైర నీయడుగు లంటఁగ నోపుదు...భార. ఆర. 2. 214.

క. ఏకాంతనైనఁ బురుషుం, డేకాంతమునందుఁ జేరెనేనియు నతనిన్, లోకాపవాదమంటదె, చీకాకుగ ధైర్యమెడలఁ జేయఁడె మరుఁడున్. సారంగ. 2. 26.

2. తగులుకొను, విడువకుండు.

వ. పూర్వజన్మంబున జేసిన పుణ్యపాపంబులు వెంబడి నీజీవుల నంటియుండి సుఖదుఃఖంబు లనుభవింపఁజేయు ... కుచేల 1. 58.

3. (యుద్ధమున) కవియు, తాఁకు.

చం. అడఁగిన చండ్రనిప్పు నికటాంజనముం దెగటార్చి పేర్చి కం, అడవి దహించుమాడ్కిలవుఁ డంటిన సేనలఁ బెక్కు భంగులన్, బొడవడఁగించి మండి బలుమూఁకల వెంపరలాడుచుండె ... జై. భా. 6. 177.

4. రతియందుఁ గూడు.

మ. తను నంటన్ సతు లొంటఁ గోరు మునిబృందంబున్...ఆము. 6. 62.

ఉ. నన్నంటఁగ జెల్లునే జనకు నంటిన పిమ్మట నంటవైన నీ, యంటున నంటు గామి నెటు లంటును గెంటక మేనఁ బ్రాణముల్. సారంగ. 2. 94.

5. ఆశ్రయించు.

సీ. అవివేకియగు రాజు నంటిన ప్రజలందు నెట్టవారును మతిహీను లగుదురు ... నా. పంచ. 1. 138.

6. అవలంబించు.

సీ. ఎంత కాలము గిరుల్ సతతాభ్యున్నతి నల హంసపద్ధతి నంటియుండు. వసు. 1, 85. (యోగిమార్గ మవలంబించు అని ఒక యర్థము)

7. పట్టుకొను.

ఉ. ... మృణాళాంకురం శంక నంటెడుగజాస్యునిఁ గొల్తు ... మనుచ. 1. 4.

ఉ. పద్మముఖి వేణి కరంబున నంటి నిల్పి నీ, కంటికి నింపుగా నెనదు గైకొన కేఁగెదు చౌకచేసి...దశా. 7, 129.

8. కూడు, కలియు.

గీ. శిష్యు, లంటి చనుదేర నచ్చోటి కరుగుదెంచి. కువల. 2. 76.

వెంటనంటు–వెంబడించు, అనుసరించు.

ఉ. ...ప్రమథావలి యుబ్బుచు వెంటనంటఁగా, గిబ్బవయాళి తేజి దుమికించుచు వచ్చె మహేశుఁ డత్తఱిన్. దశా. 2. 69.

మ. శతపత్రేక్షణ వెంటనంటిన వసు క్ష్మాపాలకా లోకముల్ ... వసు. 3. 75.

ఉ. పాఱె నమ్మృగము జాగిలముల్ వెస వెంట నంటఁగన్. శుక. 1. 179.

9. పొందు, చెందు.

క. అంటిన మాత్రన హరిచే, ఘంటాకర్ణుండు మెఱసె గంధర్వపదం, బంటినగతి సిద్ధపదం, బంటినగతి దివ్యతేజ మంటిన కతనన్. ఉ. హరి. 2. 153.

10. (నూనె మొదలగునవి) రాచు.

సీ. కమనీయగతిఁ బలోత్తమనేర్పుఁ గాంక నూని యయంట నెవ్వారు నేర్తురు. వసు 5. 74.

ఉ. కూరికి నూనెలంటి కలగూరలకై పొల మెల్లఁ జుట్టి ...శుక. 2. 363.

అ.క్రి. 1. ప్రాప్తించు, అబ్బు.

సీ. ... అతని కంట, దయ్యె వేదాదివిద్యల యం దొకటియుఁ, బరమయత్నంబుతో నెన్ని పాట్లుపడిన. కళా. 6. 79.

2. అత్తు, కూడు, కలియు.

సీ. తఱిగె నెవ్వాఁడు ఖడ్గధారాంచలంబున నగ్గి నాలుక లేదు నంటఁబట్టి. కాశీ. 3. 32.

సీ. కొంగవాల్ నఱుకు లంగుళులఁ బట్టుక జబ్బ లంటఁ గుట్టెడ వెజ్జు నరయువారు. ఆము. 6. 85.

3. లగ్నమగు, తగులుకొను.

సీ. అళిక భాగంబున నంటిన కురులతోఁ గరఁగిన యంగరాగములతోడ. విక్ర 5.61.

సీ. ఆకురాలుపు గండ్ల నానెడు నాస నింతడు గూఁది బంకంటి యంగలార్చు. ఆము. 5. 117.

4. నాటుకొను.

ఉ. ఆ రమణీ లలామ మది నంటిన కోపభరంబు నిల్వఁగా, నేరక ...పారి. 1. 134.

చ. వనజదళాయతాక్షి మగవాఁడు పరాంగన పొందుఁ గోరువాఁ,డని వినవేమొ యట్టి చవు లంటినచో మఱి చౌక సేయఁడే, నిను ...శుక. 1.435.

5. అంటుకొనియుండు, నిలుచు.

ఉ.... న,న్నంటఁగఁ జెల్లునే జనకు నంటిన పిమ్మట నంటివై ననీ. యంటున నంటుగామి నెటులంటును గంటక మేనఁ బ్రాణముల్. సారంగ 2. 94.

6. కలుగు, పుట్టు.

చ. భవదనుజాత్మజన్ వసున్నృపాలుఁడు గైకొను నెల్లి నేఁట నయ్యవని వరప్రసాదమున నంటదు వో భవదీయ జాతికిం, బవిభయ మంచు ... వసు. 4. 4, హంస 1. 187.

7. దీని తుమున్నంతమునకు ఇతర ధాతువులను ప్రయుక్తమగునపుడు 'మొదలంట, నిండ, గట్టిగా, బిగ్గరగా' మొదలగు నర్థములు ఊహించునది.

సీ. పొద హత్తుకొని సమున్మద వృత్తిఁ జను హత్తి కొమ్ములంటఁ బెకల్చి కొట్టెనొకఁడు. శుక. 1. 174.

గీ. చటులతూర్య వ్రజము నంటఁ బఱచె ... వసు. 5. 69.

శా. కాలంటన్ ద్రొక్కి (—కాలిబలము కొలఁదిని త్రొక్కి.) వరాహ. 11. 111.

ఉ. మంటయుఁ బోని శాత్రవసమాజము నించుకయేని శంక లే,కంటఁగఁ దాఁకి వెండితెగటార్చె మహాద్భుతశక్తిశాలి ... భార. విరా. 3. 228.

వ. పెక్కండ్రతోడం బెనంగుపుత్త్రునిం గనుం గొని యర్జునుం డంట నార్చి యడరి యందఱ కన్ని రూపులై నొప్పించి ... భార. భీష్మ. 2. 182.

(వ్యవ.) వాఁడు చేను అంటఁ గోసినాఁడు. వానిని తేలు అంటఁగుట్టినది. ఆచేను అంట లేదు. (-మొలవలేదు). అంటరానివాఁడు (—అస్పృశ్యుఁడు). మొదలంటఁ గోసినాఁడు. చెట్టు చివరంటఁ బూచినది. ఆ పుస్తకము కడంటఁ జదివినాఁడు. కుఱ్ఱవానితో కడకంట వెళ్లి రమ్ము. ప్రాణములు కడంటినవి. అతఁడు అంటకుండ ముట్టకుండ ఉన్నాఁడు.

విశ. 1. అంటుకలది.

ఉదా:- అంటుపట్టె. అంటుగిన్నె. అంటుచేయి.

2. అంటుకొనునది.

ఉదా: అంటురోగము. అంటుపేను.

వి. 1. స్పర్శము, తాఁకు.

గీ. జంటముకాల్చి ఱెక్కడాలంటు చేత, మఱి నమోనలినము లుండు బలుకొలంకులు. ప్రబంధ. 155.

2. కూడిక.

సీ. గమనించుతఱి మందగమన శృంగారాప్తి నంటు వాయుచు వెంట వెంట నెయిదు. శుక. 1. 201.

3. విటవిటసంబంధము.

వ. ... చాటూక్తి వాచాటులగు జారవనితలు తమకు మ్రొక్కం దాదు మ్రొక్క కొక్కంచుక యోరమోమిడి వారయిరుపక్కియల నొదిఁగి తొంటియంటుఁ దలంచి తలవాంచిన ...**ఆము.** 4. 55.

4. అతుకు.

సీ. ఇది శిలావృత్తాంత మింద్రనందన నీవు తటుకునఁ జని కుంతలమునందు, నంటుము విడివడు నశ్వమేధ హయంబు నతియును శాపమోక్షంబు గాంచు, ననిన నమ్మునికి సాష్టాంగంబుగా మ్రొక్కి యమరేంద్ర నందనుఁడట్ల చేయ, శిలతోడ నంటు వాసె హయంబు ... జై. భా. 4. 103.

5. (తలవెంట్రుకలు మొదలగువాని) చిక్కు.

క. రమణునికడ కనుప మనో, రమకున్ మజ్జనము దీర్చి రవరివకచపింఛమునకుఁ గాలాగురుధూపము వెట్టి జవాది నంటు వాపి నిపుణతఁ. మనుచ. 6. 4.

6. (క.) తాఁకరాని దానిని తాఁకుటవలనఁ గలిగిన యపరిశుద్ధత, మైల; మలిన పదార్థము.

ఉ. అంటిరివేమొ పుష్పవతియా లతకూన సఖైననంటు న, న్నంటకు ముగ్గదాఁక నని యవ్వలి కేఁగిన ... ఉ. రా. 6. 57.

(వ్యవ) గిన్నెకు అంటు వదలలేదు. (అంటు- అంటుకొన్నమసి మొ.)

(చ.) బ. అంట్లు—వంటచేత అపరిశుద్ధమైన పాత్రలు.

ఉదా : ఇంకను అంట్లు తోమలేదు.

7. ఆర్తవము, ముట్టు.

(వ్యవ) ఆమెకు అంట్లుడిగినవి.

8. ఒక చెట్టుకొమ్మను వంచి భూమిలో పాఁతుట వలనఁ బుట్టిన మొక్క; ఒక చిన్న మొక్కను పెద్దచెట్టు రెపటను అంటఁ గట్టఁగా బయలుదేఱిన మొక్క.

ఉదా : చేమంతి అంటు, మామిడియంటు, దబ్బ అంటు మొ.

మ. అల మాకందము కు... దింపఁగను నియ్యాలు ట్పోక్కచో పేయుఁగా నల ... గకిఁ బ్రపుట్ట బిడపతెఱ ...విప్ర. [illegible]. 69.

9. తమ్మంటు. (అంట్లు—అంటు, తమ్మంటు.)

10. మిత్రుఁడు, నెయ్యుఁడు.

ఆం. భా. [illegible]. 186.

11. (బ.) అంటుపేలు.

గీ. ఎలయు సీతాఫలములతోడ నీళ్లు గ్రుక్క. యంటు సొంటులు పరికించి యంట్లఁ బొడిచె. పాం. ము. 5. 30.

జ. అంట², అంటఁగట్టు, అంటసెడు, అంటసి వేల్పు, అంటరాని వేల్పు, అంటసిలు, అంటించు, అంటిస, అంటుకత్తియ. అంటుకాఁడు, అంటుకొను, అంటుజోడు, అంటుపడు, అంటుపేను, అంటుపోఁగులు, అంటుమెడ, అంటుఱాయి.

అంటుకత్తియ (త్తె) వి. (√ అంటు) విటకత్తె.

అంటుకాఁడు వి. (√ అంటు) విటుఁడు.

క. వలపు గలయంటుగానికిఁ, బిలుపే దేవేంద్ర పదవి ప్రియురాలు దనుఁ, బిలిచె నను వార్తవిన్నను, నిలిచినచో నిలువ నేర్చునే నిముసంబున్. వైజ. 4. 34.

అంటుకొను స. క్రి. (√ అంటు) — అంటు. (తాఁకు) — స్వార్థమందు కొను—

గీ. అడుసు లోపలఁ దాటిపండదిమినట్లు, లడుముదునె కాని పాతాళ మంటుకొనఁగ. కాశీ. 1. 114.

(ఆశ్రయించు, పట్టుకొను.)

ఉ. ... వృత్రాంతక దానవశ్వాసం బిదా తపస్థితినున్న దేవ మాం,ధాతము ... కల్ మెసవె నస్థుల నంటుక జీవము టమా, కి తయుం దోంపగన్న దివిజేశ్వరుం జేతయు సంతసంబునన్. ఉశా. 4. 25.

అ. క్రి. (లగ్నమగు. తగులుకొను)

ఉ. భక్తియున్ భయము గౌరవముం ... య బు సం... లో, నంటుకొనగ... హం. ?. 89

(అతుకుకొను)

గీ. ఒకటి దగంగోసి వే ఱొయు నొంటి గోసి, మును గోసిన యెడ యంటుకొనుచు నుండు. విక్ర. ?. 46.

(వ్యవ) ఇల్లంటుకొన్నది. (= ఇంటికి నిప్పు అంటుకొన్నది) పొయ్యి అంటుకోలేదు. పుడుకు అంటుకోలేదు. బట్ట అంటుకొన్నది.

అంటుకొలుపు స. క్రి. (√అంటుకొను) అంటుకొనఁజేయు, కూర్చు.

సీ. కొండదిపూసల నంటుకొలిపిన ముద్రలు తల దుప్పి చీణంబుల పొదియును. ... పంచ. 1. 598.

అంటుజోడు వి. (√అంటు) తమ్మట్లజత.

అంటుపడు అ. క్రి. (√అంటు) అపరిశుద్ధమగు, మైలపడు.

వ. వాఁడు వినక యాయువతిం బట్టుకొనియె నంత నది చూచి నీవు నన్నంటినాఁడన నంటుపడితివి సచేలస్నానం బొనర్చి యింటి కరుగుము. వేం. మా. 4. 80.

అంటుపేను వి. (√ అంటు) తల నంటుకొని యుండు చిన్న పేను.

అంటుపోఁగులు వి. బ. (√అంటు) చెవులకు పెట్టుకొను ఒక విధమగు పోఁగులు.

అంటుప్పు – అట్టుప్పు. ఆం. భా. 2. 249.

అంటుమెడ వి. (√అంటు) ఇఱుకుమెడ, పొట్టి మెడ.

అంటుఱాయి వి. (√అంటు) అయస్కాంతము, సూదంటుఱాయి.

ద్వి. ఇనుమంటుఱాతికి నెగసిన భంగి, సన యింబు నామది హరిఁగూర్చి కదలు. ద్వి. కో. భాగ. 7. (శ. ర.)

అంటెలు వి. బ. దొంతరవళులు, ముడుతలు.

సీ. అలరు దొంతరవళులపై రంటెలసఁగ. ఆం. భా. ?.?9.

అంట్రింత – అంటింత వి. తృణవిశేషము. ఒట్టెలకు అంటుకొను ఒకవిధమగు గడ్డి.

గీ. తొప్ప దంట్రింత సాలువ యుప్పుగడ్డి, మి కముల్లాచిమొదయము బైటితునగ, మొద లుగాంబూ... ... వెలు. ప్రబంధ. 201.

అండ వి. దే. క. అడు. తు. అండ్‌ – ... త. అడై.) 1. వెనుక

సీ. అంద్రిదిమ్మ ... కిష్కి... వగసియున్నతో డు మొనరన్న చుండుము మేము నీయం దనే ... యుపాంగ్ర బోసిక యుక్కడుంచి, నిను దోడ్ఁ జేయుదు మని... అచ్చ. రా. కిష్కి. 39.

2. పార్శ్వము, ప్రక్క; సమీపము.

క. ఘోరన్యగ్రోధయై, యాలోన వినీపుణుండు నంటకు రాఁగా... ఉ. రా. 8. 246.

ఉ. అండనుయాన కూర్మవిభునండన యొక్కతి వానినీదఁ గూడ్చంత వినిఁచి పిటుకొను చుండెడునంతట... శుక. 1. 208.

3. ఆశ్రయము, ఆధారము, ప్రాపు.

చ... కావని సైంధవుఁ ... పునాఁడు నాం, సుపవిరోధి భద్రగతి నండయి వచ్చినఁగాదె భూపరం. భాగ. 1. 568.

4. మట్టిముద్ద; పెళ్ల.

(వ్యవ) పట్టముంకు గోడ నుండి అండలు ఊడి పడిపోవుచున్నవి.

రూ. అండగొట్టు. అండగొను. అండగోఁడ.

అండకటాహము సం. వి. అ. పుం. న. బ్రహ్మాండగోళము.

అండకము సం. వి. అ. పుం. ముష్కము, వృషణము. న. చి

తెలుగు విశ్వవిద్యాలయ గ్రంథాలయము

అండకోటరపుష్పి సం. ... స్త్రీ. నీలబుహ్నా (వృ.వి.)

అండకోశము సం. వి. అ. పుం. ముష్కము, వృషణము.

అండగొట్టు అ. క్రి. (√అండ) వెనుదీయు; మసలు, ఆలస్యముచేయు.

వ... ఘనవాహం బుపట్టపవోత్తనిపించుచాయం బున వెలచి యండగొట్టుచు నిలుచుండుట యు...హం. 1. 175.

అండగొను స. క్రి. (√అండ. త. అణ్డై కొళ్ళ్.) 1. అండచేసికొను, ఆశ్రయించు.

చ... భీష్ముభుజాబలము లోకములకు నెంతె నెక్కుడీ, యని నొంపభంగి నండగొని తప్పరాజాపున నిలుచున్న వాఁడు...భారి. ఉద్యో. 4. 20

అ. క్రి. వెనుదీయు.

గీ. ఇన్నిరోజులచాటున హీనవృత్తి వచనుని న్నేమిచెప్ప నా కుచితవృత్తి; నిన్ను రాజ్య ము కృష్ణుఁడు బుచ్చికొనఁగఁ, బెంచి నీ వండగొనియెంట నిలచి యిచటి. మారు. 1. 182.

వ...మానిసి తేఁడున్, అండిపాయందుగాయఁ డు, నండగొనఁ పోరిచుండు [illegible] మొ నలెఁ. అహ్చ. ౧౦. యు. 33.

అండగోడ వి. (√అండ) గోడకు ఆధారాగా కట్టిన గోడ. (బ్రౌ.)

అండజ సం. వి. ఆ. స్త్రీ. కస్తూరి.

అండజము సం. విణ. (అ.ఆ.అ.) గ్రుడ్డువలనఁ బుట్టినది. వి. అ. పుం. 1. పక్షి. 2. చేఁప. 3. పాము. 4. బల్లి.

అండప్రసువు సం. విణ. (ఈ. ఈ. ఉ.) 1. అండజము, గ్రుడ్డునుండి పుట్టునది. 2. గ్రుడ్లను పెట్టునది.

అండము సం. వి. అ. పుం. న. 1. వృషణము. 2. గ్రుడ్డు. 3. కస్తూరిపుట్టుతిత్తి. 4. వీర్యము, శుక్లము.

అండా వి. (క. హండా. త. అండా.) పెద్దగుండిగ, గాబు; కటాహము, గంగాళము. (శ. ర.)

అండాకర్షణము సం. వి. అ. న. అండములు తీసివేయుట.

అండాలువు సం. వి. ఉ. పుం. గ్రుడ్లతోఁ గూడిన చేఁప.

అండి(డీ) వి. (క. అండె, హండె.) గుండిగ మొ. లోహపాత్రవిశేషము. (శ. ర.)

అండియ(డె) వి. (క. తు. అండె) చిమ్మనగ్రోవి, నీళ్లు మున్నగునవి చిమ్ముడుగొట్టము.

గీ. కువలయంబున బుట్టుటకొమ్ము నాఁగ, నండె యనఁగ పసులింబు లాడునట్టి, కొమ్ము రనకుఁ జెల్లు...దేశ్య. (శ.ర.) 'ఒకవిధమైనచిమ్మనగ్రోవి' అని ఆం. భా. 2. 178.

అండియ(డె)ము వి. (క. అండిగె.) అంకెము. ఆం. భా. 2. 266.

అండీరుఁడు సం. వి. అ. పుం. పుష్టముగా ఎదిగిన మనుష్యుఁడు, బలవంతుఁడు.

అండు — అందుపు — అనుధాతువుయొక్క తద్ధర్మార్థక మధ్యమపురుషైకవచనరూపము.

క. దండము కాషాయంబును, ముండితయుఁగ మండలువును మోఁతు మొసఁగ వెట్టుండేని ...భాగ. శాం. 6. 178.

బ. వ. అండుము (డు) = అందుము.

క. మగవానికంటె మునుపుగ, మగువ కెడలుఁ బ్రాయ మండ్రు మానవపతీ...కళా. 4. 47.

గీ. సత్క్రియాచారవిధికళాసరణి యండ్రు... నైష. 4. 5.

డ్రు—అందును. అనుధాతువు యొక్క తద్ధర్మార్థ కోత్తమపురుషైకవచనరూపము.

బ. వ. అండుము—అందుము.

అంత. వ. (సం. తావత్, క. అనితు, అనిత్తు. త. అన్నైత్తు.) దీని పూర్వభాగమగు 'అ' కారము సర్వనామమగు 'అ' యొక్క ప్రాఁ స్వరూపము. ఉత్తరభాగమగు 'ంత' పరిమాణ వాచకమగు నొకానొకశబ్దము యొక్క లుప్తశేషము కావచ్చును. ఈలాగుననే 'ఇంత' లోనగు పదముల స్వరూపములని యూహించునది. 'అంత' తొలుత పరిమాణవాచకమయి యుండి పిదప దేశ వాచకమును కాలవాచకమును గూడ నయినది. వృత్తియందు తచ్ఛబ్దార్థము విడిచి కేవలపరిమాణాదివాచక మయినది. కొన్ని చోట్ల కేవలతచ్ఛబ్దార్థకమే యయినది. క్రమముగా భిన్నార్థములు తెలుపునదియైనది.

వి. అవ్య. 1. ఆపరిమాణము గలది, ఆప్రాటది ఆరీతిది,అట్టిది- కొన్నిపట్ల ఉత్కృష్టమును దెలుపును - (పరిమాణము పూర్వము నిర్దేశింపఁబడినప్పుడు నిర్దిష్టపరిమాణమును దెలుపును. అట్టినిర్దేశము లేనిచోట మనస్సులో ఉద్దేశింపఁబడినట్టి పరిమాణమును తెలుపును. ఈయర్థములందు బహువచనాంత రూపములును వానియామ్రేడితరూపములు నుగూడఁ గలవు.)

క. నీ వెలుఁగకుండఁ గర్వము,తో విజయుం డా సుభద్రం దోడ్కొని బలిమిం, బోవఁగ నంత సమర్థుఁడె... భా. ఆది. 8. 207.

ఉ. ...నన్నుఁ బనయంతటమానిసిఁ జేసి యుండు... భా. భీష్మ. 1. 167.

క. సంతోషామృతసుఖిత, స్వాంతుండగునేని నట్టివాఁడు గృహంబునఁ, గాంతారదేశమును నొక్కంతగ నిశ్చింత వృత్తి నశోఘుఁ గుఱ. భా. శాం. 5. 337.

క. విను పృథివియును సరస్వతి, యును గోవు ను దానవిధికి నొక్కంతలుగా, విని యుండుడు... భా. అను. 2. 411.

సీ. ఇట్లు పలెక్కుడునంతహృదయసాహసమున దాక్షిణ్యము లవంబుఁ బనకు లేమి. రాఘవ. 3. 23. (రామాయణార్థమున)

గీ. అలరఁ జేసితి నిషధరాజంతవాని. నైష.2. 92, భాగ. 8. 622.

సీ. ... విధిమోహమునసైన విరసభావ, మావహిల్లినఁ బుట్టె నంతలుపనులు... భా. ఆశ్ర. 1.34.

ఉ....అట్లంతలురాజులెల్ల సమయం గని... భా. శల్య. 1.352.

గీ. ఎదిరిఁ దమ్మును నెఱిఁగిరి యేని వారు,అంత లంతలు నేయుదురయ్య నాఁడు. భా. ఉద్యో. 4.73.

క. చెలిమియు సంభాషణమును, బలిమి వివాహంబుఁ ద్రోపుఁ బాడియుఁ దమయం, తల వారితోన తగు నధి, కులహీనులతోడ నైనఁ గొఱగా దధిపా. భా. ఉద్యో. 2.46.

ఉదా: గోరంత, కాసంత, కొండంత. మొ.

2. రెట్టి, మడుఁగు.

వ....జంబూద్వీపవిష్కంభంబుకొలఁది యెను బదినేలునాలునూఱుయోజనంబులు దీనిరెం డింతలు దొడంగి లవణేక్షుసురాఘృత దధిక్షీర శుద్ధజలములు బులయినమహార్ణవం బుల విష్కంభంబులు... భా. భీష్మ. 1.27.

3. (క. అనితుమ్. అనిత్తుమ్. త. అనైత్తుమ్.) సర్వము, ఎల్ల.

క. అంత వినుచ్చెరుఁ డభిమత, మంతయు నీకు కూరుచుటయును...మనుచ. 3.124.

(వ్యవ) అంతకును నీవే యున్నావు. అంతటికిని దేవుఁడే యున్నాఁడు.

4. కొన్ని సర్వనామములతోఁ గూడి సమాసముగా (= ఇతః ప్రమాణముగాని, ఇతః సాహాయ్యముగాని లేదు) అను నర్థ మిచ్చును. (ఈయర్థమున 'అంతట, అంతన్' అను రూపములతోనే యుండును.)

గీ. గళితశృంఖలులయ్యు నకాలనిద్ర, గనుఁగ సంద్రగాలఁ దమయంతఁ గనలుపయ్యె, దారుణాధోరణ ప్రయత్నమునఁగాని, నముచిమథనునిపీఁ శుండాలఘటలు. పారి. 4.67.

(వ్యవ) ఈ వ్యవహారము మీయంతట మీరు తెచ్చి పెట్టుకొనినారు. ఇది నాయంతట నేనే వ్రాసినాను.

5. తచ్ఛబ్దార్థకము. (ఈయర్థమున ప్రథమేతరములగు కొన్ని విభక్తులయందే ప్రయోగములు కనఁబడుచున్నవి.

క....వివేకశూన్యులఁ,కడ నుండెడునంతకంటెఁ గష్టము గలదే. భా. ఆది. 2. 149.

ఆ. జలము పృథివికంటె జలముకంటెను దేజ, మంతకంటె వాయువు...భా. శాంతి.4. 196.

క....ఇంక నుద్ధురుండగుమద్రేశుఁ గూల్పు మంతతోడఁ దెగు గురుసుతిపసి జయంబు గొనుము కడంకన్ భా. శల్య. 1. 94.

అంతమీఁదట—తదనంతరము. దశా. 1. 108.

క్రి. (క. అందు, అత్తు, త. అన్ఱు = అప్పుడు) అప్పుడు, ఆసమయము. (ప్రత్యయరహితప్రథమావిభక్తియై కేవల కాలవాచకమగును.)

చ.... నా, యెలుంగ [illegible] తనుఁడు [illegible] లతాంగిఁ జూచియు, నలుఁగ.. భార. ఆది 7. [illegible].

క. కాం [illegible] సేయు [illegible], కాంతముగ గో [illegible] గర్జ [illegible], ఘో [illegible] గసుఁగొ [illegible] మా [illegible] ముగా [illegible] బుద్ధిన్. భా. [illegible]. 1. [illegible].

గీ. [illegible] తపా [illegible] ముము [illegible] పచ్చు... [illegible] ము. 4. [illegible].

వ.... [illegible] లో, [illegible] డు [illegible] ము. 12[illegible].

[illegible] కిమ్మగున [illegible] సు [illegible] ష్ఠు [illegible] తె సు [illegible] ప్ప [illegible] తె, [illegible] కిమ్మగుడును గలుచుచు... భా. [illegible]. 6. 11[illegible].

గీ. నీకు నాలాపుతో డప్పుడు తేయు [illegible], వల యు నీతగున [illegible] గ [illegible] నాయుగ బులు [illegible]... భా. ఉద్యో. 2.2[illegible], భా. [illegible]. [illegible]1, భా. [illegible]. [illegible] 229.

వ... విప్రవైద్యాని నొద్దఁ బెట్టుకొని పరీక్షితుం డు డున [illegible] తక్షకుఁడు విప్రవచన ప్రచోదితుఁడయి పరీక్షితునొద్దకు నెవ్విధ బున బోవ నగునో యని చింతించుచు [illegible]. భా. [illegible]. [illegible]. [illegible]. (ఈఅన్వయము [illegible] సంస్కృతమున 'సతిసప్తమి' అన్వయము వం టిది.)

చ.... వెన్నెల బిల్లని కాసిన [illegible] లో, [illegible] న... [illegible] డు. [illegible]. [illegible]12. (వెన్నెలబిల్లనికాసినమాత్రముననే అని భావము.)

అవ్య. ప్రదు. (రూ. [illegible]న్) 1. [illegible] కాలము [illegible], అన [illegible] ము.

వ. ...[illegible] ట్మయస్థాన [illegible] బునకు [illegible] యె [illegible] ని [illegible]. [illegible]. పూ. 7. 2[illegible]7.

సీ. తొలుదొల్త నయ్యోధుఁ [illegible] గతి చారి యగుచు [illegible] తోఁచె నావె నుక [illegible] రూపాళ్వాళి [illegible] చక్రాకృతిని బహిర్వాసి [illegible] తోఁచె, నంతట ననతిస్ఫుటా భయభంబుగా నెనసి యేకాంగవేష్టనత తోఁచె. ప్రభా. [illegible].

[illegible]. వెంటనే. (ఈయర్థమున హేత్వర్థముగూడ సూచింపబడును.)

ఉ....[illegible] ము సేయఁగ వచ్చితిఁ బుత్రజన్మమై, నంతన యేను [illegible] యఁ గృతార్థ [illegible] బో [illegible] న్మునీశ్వరా. భా. సభా. 1. 140, [illegible]. [illegible]. 8. 16.

వ...దీసి ఘనవాహము సోఁకిన [illegible] న్నలై, చను గి [illegible] లైన... [illegible]. 1. 197.

[illegible]. అం [illegible], అప్పుడు. (ఈయర్థమున [illegible] ఇది '[illegible], అంటె' అనువానిలో దేనితో నైనఁ గూడి 'కొంచెముదూరముగా' యున్న [illegible] అర్థము లిచ్చును. చూ. అంత.)

[illegible]. నెలఁతి [illegible] ముల్ల యో [illegible] గ్రక్కు [illegible] చూసి [illegible] ను [illegible]. భా. విరా. [illegible]. 195.

గీ. ఏను బ్రహ్మయు [illegible] యును [illegible] నంత, ను డువాఁడము [illegible] యోగ [illegible]. [illegible]. 6. 40, భాగ. 10 పూ. 1[illegible]21.

(వ్యావ) అం [illegible] డు గో [illegible] లు కొం [illegible] లు చేసి చెప్పినాఁడు. [illegible] వాఁడు తాను, నా [illegible] వాఁడను నేను. (—ఎవరి గొప్ప [illegible] నము వారిది.) [illegible] గాఁ [illegible] ప్పినప్పుడు నేను విన [illegible]. [illegible] లోఁ బుట్టె [illegible] లో మం [illegible] యమైనది. (— శీఘ్రముగాఁ బోయినది.) నేను [illegible] డ్ల వారి [illegible] కి వెళ్లినాను, అంతేకాని (—వెళ్లుటమాత్రమేకాని.) భోజనముచేయ లేదు. అ [illegible] కు [illegible] గినబో [illegible].(—ఎవరికి [illegible] గినది వారికి.) ఎవరయ [illegible] వారు పోయిరి. వారి [illegible] అంత [illegible] తోసిరి. వాఁడు నన్నంతగా (—ఎక్కువగా) పీడింపలేదు. ఆదేశములో వనస [illegible] గా (—ఎక్కువగా) లేవు.

జ. అంతంత, అంతదనుక, అంతదాఁక, అంత పట్టు, అంతియు, అందనుక, అందుఱు, అం దాఁక.

అంతఃకరణము నం. వి. అ. న-లోపలి యింద్రియము-మనస్సు.

అంతఃకుటిలము సం. విణ. (అ.ఆ.అ.) లోపల కుటిలత్వము గలది. వి. అ. పుం. శంఖము

అంతఃకృమి సం. విణ. (ఇ.) లోపల పురుగులు గలది. వి.ఇ.పుం. 1. మేడిపండు. 2. కడుపులో క్రిములు పుట్టురోగము.

అంతఃక్రిమి. సం—అంతఃకృమి.

అంతఃపదవి సం.వి.ఈ.స్త్రీ.1. లోపలిమార్గము. 2. (యోగ) సుషుమ్నామధ్యమార్గము.

అంతఃపశుపు సం. వి. ఉ. పుం-పశువులు గ్రామములో నుండుకాలము - సూర్యాస్తమయము మొదలు సూర్యోదయమువఱకు నుండు కాలము.

అంతఃపాతి సం. విణ. (న్. నీ. న్.) లోపలఁ జేరినది.

అంతఃపురము సం. వి. అ. న. 1. రాణివాసపు స్త్రీలుండు చోటు, అవరోధము. 2. అందుఁ గల స్త్రీజనము.

అంతఃపురి సం. వి. ఈ. స్త్రీ—అంతఃపురము.

అంతఃపురికుఁడు సం. వి. అ. పుం. అంతఃపురమును గాచు కంచుకి, వె.

అంతఃప్రకృతి సం. వి. ఇ. స్త్రీ. 1. రాజునకు దగ్గఱ నుండు ప్రకృతివర్గమగు అమాత్యవర్గము. 2. లోపలిస్వభావము.

అంతఃప్రజ్ఞుఁడు సం. విణ. (అ. ఆ. అ.) ఆత్మస్వరూపము తెలిసికొనినవాఁడు, తన్నుఁదాఁ నెఱిఁగినవాఁడు.

అంతంత (**అంతసంత**) అవ్య. ద్రు. (√అంత) 'అంతట' అనుదాని యామ్రేడిత రూపము. 1. అక్కడక్కడ, కొంచెము దూరముగా; కొంచెము దూరముగా నుండు.

ఆ. వచ్చి కొలువు సొచ్చి వెచ్చరికిండు నంతంత నిలువఁ బనిచి... భా. విరా. 1. 246

క...కురుబలముఖ్యు లంతనంత, గ్గఱి తనంతఁ జూడఁగ, నుఱక నదీసుతుఁడుదారసన్నాహ ఫలగిన్. భా. భీష్మ. 2. 223, కు. ...

2. కాలక్రమమున.

గీ. ఇంతియును నంతనంతనె నెదిగి పొంగలు, నిబ్బరపుగబ్బిగుబ్బలయుబ్బు పెనఁగ. వసు. 2. 85, నైష. 3. 117.

అంతంతకు—అంతకంతకు.

గీ. అలుకయు నంతంత కెక్కఁగ నంగదుండు. వివశుఁడై గొంగొండని కొక్క వ్రేటువ్రేసి, యని తలంచుచు... పారి. ఉ. 2. 69.

అంతకంతకు అవ్య. ద్రు. (√అంత-'అంతకున్' అనుదాని యామ్రేడితరూపము.) క్రమక్రమముగా. భా. శా. 4. 353.

(వ్యాప) నదులు పుట్టినచోట సన్నముగా నుండి యంతకంతకు వెడల్పగును.

అంతకము సం. వి. అ. పుం. 1. ఎల్ల, మేర. 2. (గణిత) అంకము, మొత్తము, వెరసి.

గీ. ... గట్టుగా ... గవేసు వ్రాసి యంతకము లేసి కులవర్గు లెంచుకట్టు, దీర్చ.. వా. సు. 4. 59.

అంతకరము సం. విణ. (అ. ఈ. అ.) అంతము చేయునది.

అంతకాలము సం. వి. అ. పుం. 1. తుదకాలము. 2. మరణకాలము.

అంతకుఁడు సం. విణ. (అ. తికా. అ.) నాశము చేయువాఁడు. వి. అ. పుం. యముఁడు.

అంతగమనము సం. వి. అ. న. 1. తుదముట్టుట, 2. నెఱవేర్చుట. 3. చావు, నాశము.

అంతగుఁడు సం. విణ. (అ ఆ.అ.)- అంతమును పొందినవాఁడు- పారగుఁడు, (విద్య, మొ. వాని) తుదఁ బొందినవాఁడు.

అంతదనుక = అంతదాఁక, అంతను, అందాఁక. అవ్య. ద్రు. (√అంత) అంతవఱకు, అంతపర్యంతము.

అంతదాఁక = అంతదనుఁ.

గీ....అంతఁడు వచ్చు, నంతదాఁక. భా. భీష్మ 1. 163.

అంతపాలుఁడు సం. వి. అ. పుం. రాష్ట్రముయొక్క ప్రాంతమును పాలించువాఁడు.

అంతము సం. విణ. అ. పుం. న. (అంత్యము). 1. కడపటిది. 2. తక్కువైనది, నికృష్టము. 3. దగ్గఱిది. 4. చక్కనిది, రమ్యము. వి. అ. పుం. 1. తుద, చివర: కడపటిభాగము. 2. ఎల్ల, మేర. 3. సామీప్యము. 4. సమాప్తి.

5. నాశము 6. మరణము. 7. నిర్ణయము, సిద్ధాంతము.

శ్లో. ఉభయోరపి దృష్టోంత స్త్వనయో స్తత్త్వదర్శిభిః. గీత. 2. 16.

8. స్వభావము. 9. స్వరూపము. 10. మొత్తము. 11. లోపలిభాగము.

'యుష్మదీయం చ జలాంతే గృహం' సం. పంచ. 4.

అంతర్ సం. అవ్య. 1. మధ్యమున; లోపల. 2. క్రింద. (తెలుఁగున ఇది సమాసపూర్వపదముగానే యుండును. ఉత్తరపదములోని మొదటియక్షరమును బట్టి రేఫము సంధివశమున మాఱుచుండును.)

ఉదా : అంతర్గతము, అంతఃకలహము. మొ.

అంతరంగము సం. విశే. (అ. ఆ. అ.) 1. లోపలిది, అంతర్భూతము. 2. అత్యంతప్రియము, మిక్కిలి యిష్టమైనది. 3. ముఖ్యమైనది, సాక్షాదుపకారకమైనది.

ఉదా : బ్రహ్మసాక్షాత్కారమునకు శ్రవణమనననిధిధ్యానములు అంతరంగసాధనములు. (ఇట అంతరంగసాధనము లనఁగా బ్రహ్మసాక్షాత్కారమునకు మఱియొకసాధనమ పేక్షింపక తమంతటనే యుపకరించునవి అని తాత్పర్యము.) వి. అ. న. 1. హృదయము మనస్సు. 2. (వ్యాక) పరనిత్యబహిరంగములకు బాధకమైన నైమిత్తికకార్యభేదము; దానిని బోధించుశాస్త్రము.

అంతరగ్ని సం. వి. అ. పుం. - లోపలియగ్ని - జఠరాగ్ని.

అంతరజ్ఞుఁడు సం. విశే. (అ. ఆ. అ.) తారతమ్యము నెఱిఁగినవాఁడు. 2. లోపల నున్నదానిని ఎఱిఁగినవాఁడు, పరేంగితము తెలిసినవాఁడు.

అంతరదము సం. విశే. (అ. ఆ. అ.) 1. హృదయమును చీల్చునది. 2. హృదయము నిచ్చునది.

అంతరదామర మి. వి. (త. అంతరదామరై. అంతరము + తామర) జలవల్లి, ఒకజాతినాఁచు.

చ. అలరుఁ బురంబునం దొగల నంతరదామరఁ ద్రాఁచిఁ గప్పపు, న్వలపులు మీఱ...పురాతనతీర్థకుండముల్. ఆము. 1.71, ఆం. భా. 1. 165.

అంతరదిశ సం. వి. అ. స్త్రీ. విదిక్కు, మూలదిక్కు.

అంతరపల్లటి(టీ) మి. వి. నడుమ పల్లటులు గొట్టుపావురము. ఆం. భా. 2. 89.

గీ... జింకదాఁటుపగిది బంతి యొగయుదారి... అంతరపల్లటివరుస బిరుదు, పాత్రవలెనాడఁ గలచిత్రపత్రమునకు. ప్రబం. 181, సాం. ని. శిర్య. 79.

అంతరప్రభవుఁడు సం. విశే. అ. పుం. సంకీర్ణజాతివాఁడు.

అంతరము సం. విశే. (అ. ఆ. అ) 1. లోపలిది. 2. తనది, ఆత్మీయము. 3. సాటియైనది. 4. వేఱైనది, అన్యము. (ఈయర్థమున సమాసోత్తరపదముగానే యుండును. ఉదా: గ్రామాంతరము, దేశాంతరము. మొ.) 5. వెలుపలిది. వి. అ. న. 1. లోపలిభాగము, 2. రంధ్రము. 3. మనస్సు, హృదయము. 4. (దేశకాలములందలి) వ్యవధానము, అవకాశము. 5. నడిమిచోటు. (ఉదా : భుజాంతరము) 6. అవధి, మేర. 7. సమయము. 8. భేదము, తారతమ్యము. (ఉదా, హస్తిమశకాంతరము. మొ.) 9. పరోక్షత దగ్గఱలేమి. 10. తరము. (ఉదా: పురుషాంతరము.) 11. కష్టదశ. 12. పరిధానము, కట్టుబట్ట. 13. అదృశ్యమగుట, అంతర్ధానము. 14. తాదర్థ్యమును (ఒకదానికొఱకగుటను) తెలుపును.

శ్లో. అవైమి కార్యాంతరమానుషస్య. సం. రఘు. 16. 82.

15. వెలుపల. 16. (గణిత) శేషము. పుం. పరమాత్మ.

అంతరా సం. అవ్య. మధ్యమున, నడుమను. (దీనికి తెనుఁగున వ్యస్తప్రయోగము లేదు. చూ. అంతరాభవదేహము).

అంతరాకాశము సం. వి. అ. పుం. హృదయమందున్న యాకాశము; బ్రహ్మము.

అంతరాత్మ(ము) సం. వి. న్. పుం. 1. మనస్సు, హృదయము. 2. జీవాత్మ. 3. పరమాత్మ.

అంతరాపత్య సం. వి. ఆ. స్త్రీ - లోపల శిశువు గలది-గర్భిణి, చూలాలు.

అంతరాభవదేహము సం. వి. అ. పుం. మరణమునకును తర్వాతిజన్మమునకును నడిమి యవస్థయం దున్నప్రాణి.

అంతరాభవసత్త్వము సం. వి. అ. న = అంతరాభవదేహము.

అంతరాయము సం. వి. అ. పుం. 1. విఘ్నము, అడ్డు. 2. నడుమనడుమను వచ్చురాబడి. ద. శాస. 4. సం. 1268.

అంతరారాముఁడు సం· విశే. (అ.అ.అ.) పరమాత్మయందు క్రీడించువాఁడు, బ్రహ్మానంద మనుభవించువాఁడు.

అంతరా(ల)ళదిక్కు సం. వి. ఆ. స్త్రీ. విదిక్కు. మూలదిక్కు.

అంతరా(ల)ళము సం. వి. అ. న. 1. (దేశ కాలముల) నడిమిభాగము. 2. సంకీర్ణజాతి.

అంతరించు సం. అ. క్రి. 1. చచ్చు.

గీ. స్నానమర్దనవేళల మేనిచర్మ, మదరువాఁ
డైదునెలలకు నంతరించు. జై. భా. 8.98.

2. చెడు, భ్రష్టమగు.

తరల....కన్యకావ్రత మంతరించిన నెట్లు మ,
జ్జనకునింటికిఁబోవ నేర్తు. భార.ఆది.3.40

స. క్రి. కడచు, అతిక్రమించు,

ఉ....అశ్వమే ధీయహాయంబు మారుతగతిఁ
బహుదేశము లంతరించుచుఁ. జై.భా.5. 105. (ఇది శ. ర, ముద్రిత, పాఠము. ప్రయోగాంతరములేదు. 'దేశములఁ దరించుచుఁ' అని యున్నను సరిపోవును.)

అంతరింద్రియము సం. వి. అ. న. - లోపలియింద్రియము-మనస్సు.

అంతరి(రీ)క్షము సం. వి. అ. న. 1. ఆకాశము. 2. అభ్రకము.

అంతరి(రీ)క్ష్యము సం. విశే. (అ. అ. అ.) ఆకాశమందుండునది.

అంతరితము సం. విశే· (అ. అ. అ.) 1. నడుమఁ జొచ్చినది, అంతర్గతము. 2. మఱుఁగుపఱుపఁబడినది, కప్పఁబడినది. 3. నశించినది, అంతరించినది· 4. వ్యవధాపితము, ఎడము కలుగఁ జేయఁబడినది. 5. తక్కువపఱుపఁబడినది, తిరస్కరింపఁబడినది. 6. తొలఁగింపఁ బడినది, పోఁగొట్టఁబడినది. 7. (గణిత) శేషము.

అంతరీపము సం. వి. అ. పుం. నీటినడిమిదిబ్బ, ద్వీపము.

అంతరీయము సం. వి. అ. న. పరిధానము, కట్టుబట్ట.

అంతరువు వి. (సం. అంతరమ్.) 1. కొంచెము దూరము, కొంతయెడము.

క...పాన్పుపయి నొఱఁగి యావల ధరణీశ్వరుఁ
డును నీవల నొకయం,తరువునఁ జిత్రాంగి
చెలులుఁ దా నుండఁగఁ. సారంగ. 3.45.

2. తారతమ్యము.

చ....పెద్ద పిన్న యం,తరువు లెఱింగి మాట
జవదాఁటక...విజ. వి. 1. 26.

అంతర్గడువు సం.విశే. (తె.) నిష్ప్రయోజనము, పనికిమాలినది.

అంతర్గతము సం. విశే. (అ. అ. అ.) 1. నడుమఁ జొచ్చినది. 2. లోపలఁ జేరినది, లోపల నున్నది. 3. దాఁపఁబడినది. 4. మఱవఁబడినది. 5. నశించినది.

అంతర్గర్భము సం· విశే. (అ. అ. అ.) చూలు గలది, కడుపుతోనున్నది.

అంతర్గామి సం. విశే (న్. ని. న్.) అంతర్గతమగునది.

అంతర్గిరము సం.అవ్య. అ. న. పర్వతములోపల.

అంతర్గిరి సం. అవ్య. ఇ. న—అంతర్గిరము.

అంతర్గుదవలయము సం. వి. అ. పుం. (వైద్య) మలమూత్రవిసర్జన నాళములను మూయు మాంసచక్రము.

అంతర్గృహము సం. వి. అ. న. కాశియందలి యొకపుణ్యతీర్థము.అవ్య.అ.న.ఇంటిలోపల.

అంతర్ఘణము సం. వి. అ. పుం. న. 1. ప్రాకారమునకు లోపలను ఇంటికి ముందఱను ఉండు తెఱప ప్రదేశము.

శ్లో. తస్మిన్నన్తర్ఘణే పశ్యన్ ప్రఘాణే సాధన
ద్మనః. భట్టి. 7. 62.

2. బాహ్లీకదేశమందలి గ్రామవిశేషము. (ఈయర్థమున 'అంతర్ఘనము' అనియుఁగలదు.)

అంతర్జ్యోతి సం. వి. స్, న. లోపలితేజస్సు, బ్రహ్మతేజస్సు.

అంతర్జ్వలనము సం. విణ. (అ. ఆ. అ.) లోపల మంట కలది. వి. అ. న. 1. కడుపులోనిమంట. 2. మనస్తాపము. 3. జఠరాగ్ని.

అంతర్దధత్ సం. (క్రి.) 1. లోపల ధరించుచున్న. 2. అంతర్ధానమగుచున్న, మఱుఁగుపడుచున్న.

అంతర్దధనము సం. వి. అ. న. పదార్థములను మద్యముగాఁ జేయువస్తువు.

అంతర్దధానము సం. విణ. (అ. ఆ. అ.) 1. లోపల ధరించుచున్నది. 2. అంతర్ధానమగుచున్నది.

అంతర్దశ సం. వి. ఆ. స్త్రీ. (జ్యోతి) ఒక గ్రహముయొక్క మహాదశనడుమ వచ్చుగ్రహముల దశ.

అంతర్దశాహము సం. అవ్య. అ. న. పదిదినముల యవకాశమున, పదిదినముల మధ్యమున.

అంతర్దృష్టి సం. వి. ఇ. స్త్రీ. లోనిచూపు; దివ్యదృష్టి.

అంతర్ద్వారము సం. వి. అ. న. రహస్యద్వారము, ప్రకోష్ఠద్వారము.

అంతర్ధ సం. వి. అ. స్త్రీ. 1. తిరోధానము, మఱుఁగు. 2. ముసుఁగు, కప్పు.

అంతర్ధాత సం. విణ. (ఋ. త్రి. ఋ) = అంతర్ధాయకుఁడు.

అంతర్ధానము సం. వి. అ. న. మఱుఁగుపాటు, మాయమగుట.

అంతర్ధానముచేయు అ. క్రి. మఱుఁగుపడు, మాయమగు.

వ. అమ్మహాముని యంతర్ధానంబు సేయఁదాను మరలి వచ్చి... భార. ద్రోణ. 5. 418.

అంతర్ధాపనీయము సం = అంతర్ధాపయితవ్యము.

అంతర్ధాపయితవ్యము సం. విణ. (అ. ఆ. అ.) అంతర్ధానము పొందింపఁదగినది.

అంతర్ధాపితము సం. విణ. (అ. ఆ. అ.) అంతర్ధానము పొందింపఁబడినది,

అంతర్ధాప్యము సం. = అంతర్ధాపయితవ్యము.

అంతర్ధాయకుఁడు సం. విణ. (అ. ఋా. అ.) 1. అంతర్ధానమగువాఁడు, మాయమగువాఁడు. 2. అంతర్ధానముపొందించు వాఁడు మాయముచేయువాఁడు.

అంతర్ధి సం. వి. ఇ. పుం. 1. మఱుఁగు 2. ఆచ్ఛాదనము. 3. అంతర్ధానము.

అంతర్నగరము సం. వి. అ. న-లోపలినగరము-అంతఃపురము.

శ్లో. దశాననాంతర్నగరం దదర్శ. సం. రామా.

అవ్య. అ. న. నగరమధ్యమున.

అంతర్బాష్పము సం. విణ. (అ. ఆ. అ.) లోపలనే అడఁపఁబడినబాష్పములుకలది. వి. అ. న. వెలికి రాకుండ అడఁపఁబడినకన్నీరు.

అంతర్భవము సం. విణ. (అ. ఆ. అ.) లోపలిది. లోపల నున్నది.

అంతర్భవించు సం. అ. క్రి. (లోన) చొచ్చు.

వ. పినాకి..దివ్యభవనాంతరస్థంబైన జ్యోతిర్లింగంబునం దంతర్భవించె. కాశీ. 6. 158.

అంతర్భావన సం. వి. ఆ. స్త్రీ. 1. అంతర్భావము. 2. (బాహ్యచేష్టాదులవలన వ్యక్తముకాని) లోపలియాలోచన.

అంతర్భావము సం. వి. అ. పుం. 1. సముదాయమునడుమఁ జేరి యుండుట. లోపల ఇమిడి యుండుట. 2. మఱుఁగుపడుట. కనఁబడక పోవుట. 3. నైసర్గికభావము, స్వాభావికస్థితి.

అంతర్భావితము సం. విణ. (అ. ఆ. అ.) 1. లోపల భావింపఁబడినది. 2. నడుమఁ జొనుపఁబడినది, లోపల నుంపఁబడినది.

అంతర్భూతము సం. విణ. (అ. ఆ. అ.) 1. లోపల నున్నది. 2. లోపల అడఁగినది 3. నడుమ నున్నది.

అంతర్భూమి సం. వి. ఇ. స్త్రీ - అంతర్గతభూమి-భూమిలోపలిభాగము.

అంతర్భేదము సం. వి. అ. పుం. 1. లోపలిభేదము. 2. లోపలికలహము.

అంతర్మనుఁడు సం. విణ. (స్.) దుఃఖాదులచే బాహ్యవ్యాపారమున మనస్సులేనివాఁడు- 1. దుఃఖము నొందినమనస్సు గలవాఁడు, విమనుఁడు, వ్యాకులచిత్తుఁడు. 2. ధ్యానమందు మగ్నుఁడైనవాఁడు.

అంతర్మాతృక సం. వి. ఆ. స్త్రీ. (తంత్ర) దేహములోని యాఱుపద్మములందు న్యాసము చేయఁబడు అకారాదివర్ణసమూహము.

అంతర్ముఖము సం. విశే. (అ. ఆ. ఈ. అ. చూ. అభిముఖుఁడు) 1. లోపలిప్రక్క ముఖము కలది. 2. బాహ్యవిషయములను విడిచి పరమాత్మయందుఁ బ్రవేశించినది (చిత్తాదికము). వి.అ.న. (వైద్య) వ్రణస్రావణశస్త్రభేదము

అంతర్మృతము సం.విశే. (అ. ఆ. అ.) కడుపులోనే మరణించినది (శిశువు).

అంతర్యము సం. విశే. (అ. ఆ. అ.) 1. లోపలిది 2. నడిమిది.

అంతర్యాగము సం. వి. అ. పుం. 1. మానసికయజ్ఞము. 2. మానసికపూజ.

అంతర్యామము సం. వి. అ. పుం. శ్వాసమును లోపల నిరోధించుట, ఊపిరి బిగఁబట్టుట.

అంతర్యామి సం. వి. న. పుం. 1. (లోపలఁజొచ్చి యింద్రియములను గాని జీవుని గాని తమతమ కర్మములందు మెలఁగఁజేయు) పరమాత్మ. 2. వాయువు. 3. జీవాత్మ.

అంతర్యోగము సం. వి. అ. పుం. సమాధి.

అంతర్లంబము సం. విశే. (అ. ఆ. అ.) (క్షేత్రగ) లఘుకోణములుగలది. వి. అ. పుం. లఘుకోణములుగల త్రిభుజము.

అంతర్లాప సం. వి. ఆ. స్త్రీ. ప్రశ్నోత్తరములు లోపలనే గూఢముగా నుండునట్టిపద్యము. (అట్టిసమస్య అని కొందఱు)

ఆ. చెప్పినాఁడ రెండు చిత్రోత్తరములిందు,
నలినజయంతిరామయార్యవరుని, సువచన
మున నేదడవిలోఁ జరించు నెద్దీశ్వరునికిఁ
బ్రియముచెక్కుడవఁగ. (అల్లమరాజు
సుబ్రహ్మణ్యకవి చాటువు.)

క. ఎద్దీశ్వరవాహన మనఁగ సరసపద్మత
మగుచుమా·అం.చం. 133. (ఇదియుత్తరాలంకారమున కుదాహరణము.)

అంతర్లాపిక సం.—అంతర్లాప

అంతర్వంశము సం. వి. అ. పుం. అంతఃపురము.

అంతర్వంశికుఁడు సం. వి. అ. పుం. అంతఃపురమునందుఁ గావలికై యేర్పఱుపఁబడినవాఁడు (కుబ్జవామనాది.)

అంతర్వణము సం. అవ్య. అ. న. అడవిలోపల.

అంతర్వత్ని సం. వి. ఈ. స్త్రీ-లోపల (శిశువు) కలది-గర్భిణి, చూలాలు.

అంతర్వమి సం. వి. ఇ. పుం. అజీర్ణరోగము.

అంతర్వర్తి సం. విశే. (న. నీ. న.) లోపల నుండునది.

అంతర్వాణి సం. విశే. (ఇ.)-లోపల విద్యకలవాఁడు-శాస్త్రముల నెఱిఁగినవాఁడు, పండితుఁడు.

అంతర్వేగము సం. వి. అ. పుం. 1. అంతర్గతజ్వరము. 2. మనస్తాపము.

అంతర్వేది సం. వి. ఇ. ఈ. స్త్రీ. 1. గంగాయమునలమధ్యముననున్న దేశము. (ఇదియార్యుల ముఖ్యవాసక్షేత్రము. ఇదియే బ్రహ్మావర్తమనియు శశస్థలి యనియుఁ జెప్పఁబడును.) 2. గోదావరీశాఖ యగువసిష్ఠనదీతీరమందలి పుణ్యక్షేత్రము. అవ్య.ఇ.న. వేదిమధ్యభాగమున.

అంతర్వేశము సం. వి. అ. పుం. అంతఃపురము.

అంతర్వేశికుఁడు సం. వి. అ. పుం. అంతఃపురపుకావలివాఁడు. (కంచుకి, మొ.)

అంతర్వేశ్మము సం. వి. న. న. అంతఃపురము.

అంతర్వేశ్మికుఁడు సం.—అంతర్వేశికుఁడు.

అంతర్హానము సం. వి. అ. పుం. లోపలినవ్వు.

అంతర్హితము సం. విశే. (అ.ఆ.అ.) 1. మఱుఁగుపడినది. 2. అంతర్ధానమైనది, మాయమైనది. 3. దాఁపఁబడినది, కప్పఁబడినది.

అంతలపొంతలవాఁడు వి. పరంపరాసంబంధి, దూరపుఁజుట్టము. ఆం. భా. 2, 113.

అంతవంతము సం. విశే. (త. తీ. త.) అంతము కలది, నశించునది.

అంతపట్టు విశే. (అంత+పట్టు) 1. ఆపరిమాణము కలది, ఆకొలఁదిది.

సీ. ...కురురాజుఁ జెలుపన తిరిగితి నిఖిలరాజులఁ దదనీకములను. ఆ. నామ మడఁచి తెల్ల భూములుఁ బాడయ్యె, నంతవట్టుఫలము నను భవింపు,మే పడంగ నిన్ను శాపానలజ్వాల, దగ్ధమూర్తిఁ జేయుదాన వినుము. భార. స్త్రీ. 2. 159.

2. అంతయు. ఎల్ల. (ఈయర్థమున సముచ్చయ సహిత మగును.)

గీ. నేలనాలుగుచెఱఁగులనృపులు నీకు, నధికనమ్రులై తమసొమ్ము లంతవట్టు. నిచ్చి బ్రతికిరి ...హరి. పూ. 9. 157.

అంతవట్టువారు వ. (అంతవట్టు+వారు) ఎల్లరు, అందఱు.

ఆ. మీరు సాహితంబు గోరుదురేని శిఖండి మున్నుగాఁగఁగడఁగి యంత,వట్టువారు నొక్కపెట్ట గాఁ బైఁబడి, యేయుఁ డింకఁ దడవు సేయవలదు. భార. భీష్మ. 2. 367.

అంతవాసి సం. విశే. (న్. నీ. న్.) 1. దగ్గఱ నుండువాఁడు. 2. పొలిమేర యొద్దనుండువాఁడు. వి. న్. పుం. 1. శిష్యుడు. 2. చండాలుఁడు.

అంతశ్శయ్య సం. వి. ఆ. స్త్రీ - కడపటిపడుక - 1. మరణము. 2. (మరణకాలమందలి) భూశయ్య. 3. శ్మశానము. 4. పాడె, శవవాహనము. 5. చితి.

అంతశ్శల్యము సం. విశే. (అ. ఆ. అ.) లోపల శల్యముకలది. వి. అ. న. లోపల నుండు శల్యము (బాణము, మొ.)

అంతస్తాపము సం. విశే. (అ. ఆ. అ.) లోపల తాపముకలది. వి. అ. పుం. లోపలితాపము.

అంతస్తు వి. (సం. అంతస్థం. క. అంతస్తు. తు. అంతస్తె = 1. రహస్యము, 2. మేడపై భాగము.) 1. కక్ష్య, తొట్టికట్టు.

ద్వి. అంతఃపురము వాసి యల్లన నివలి, యంతస్తునకు వచ్చునంతటిలోన. విష్ణుమాయావిలాసము. ఉ. 4. ఆ. (శ. ర.)

2. మేడపై భాగము, నిలువు.

ఉదా: ఏడంతస్తులమేడ.

అంతస్థము సం. విశే. (అ. ఆ. అ.) 1. లోపల నుండునది. 2. నడుమ నుండునది. వి. అ. పుం. (వ్యాక.) య,ర,ల,వ అనువర్ణములకు పేరు.

అంతస్సంజ్ఞము సం. విశే. (అ. ఆ. అ.) లోపల చైతన్యము గలది, గూఢమైన సుఖాద్యనుభవము గలది. (చెట్టు, మొ.)

అంతస్సత్త్వ సం. వి. ఆ. స్త్రీ. 1. గర్భిణి, చూలాలు. 2. నల్లజీడిగింజ.

అంతస్సత్త్వము సం. విశే. (అ. ఆ. అ.) లోపల శక్తిగలది. వి. అ. న. లోపలిబలము.

అంతస్సలిలము సం. విశే. (అ. ఆ. అ.) 1. లోపల నీరుగలది. 2. భూమియడుగునఁ బ్రవహించునది (నది).

అంతస్సారము సం. విశే. (అ. ఆ. అ.) లోపల సారము గలది. వి. అ. పుం. లోపల నుండు సారము.

అంతావశాయి సం. వి. న్. పుం. గ్రామాంతమున నుండువాఁడు- చండాలుఁడు.

అంతావసాయి సం. వి. న్. పుం. 1. నఖకేశాంతములను ఛేదించువాఁడు- మంగలి. 2. తన పొట్టకై జంతువులను చంపువాఁడు-చండాలుఁడు.

అంతిక సం. వి. ఆ. స్త్రీ. 1. (నాటక) అక్క. 2. ప్రొయ్యి. 3. సాతల మనెడియోషధి, సంబరేను (వృ. వి.)

అంతికము సం. విశే. (అ. ఆ. అ.) 1. సమీపము, దగ్గఱది. 2. తుదవఱకు సాగునది, పర్యంతవ్యాపకము.

ఉదా: బ్రాహ్మణునిదండము కొలఁతయందు కేశాంతికము, వైశ్యునిదండము నాసాంతికము. వి. అ. న. 1. సమీపదేశము. 2. సమీపకాలము.

అంతికలు వి. బ. గడ్డితడకలు. (గ్రా.)

అంతిపురము = అంతిపురి. (సం. అంతఃపురమ్. ప్రా. అంతెఉర - పా. అంతెపురం. క. అంతపుర.) 1. అంతఃపురము, రాణివాసము, రాజస్త్రీలుండుచోటు.

ఉ. అంతిపురంబులోనఁ గలయంగన లెల్లను వెమ్మనంబులన్, సంతస మందఁగాఁ బసులఁ జయ్యనఁ దెచ్చెద నంచుఁ బూని... భార. విరా 4. 53.

2. అంతఃపురజనము, రాణివాసము.

క. అంతిపురము చుట్టలికం, బెంతయుఁ గీడు ...భటునకున్. భార. విరా. 1. 131.

అంతిపురి—అంతిపురము (సం. అంతఃపురీ)

గీ. రథము డిగి వెంట సతిసుతుల్ రాఁగ నంతి, పురిఁ బ్రవేశించె నప్పు డప్పుడమి తేఁడు. ఉ. హరిశ్చ. 1. 39.

అంతిమము సం. విణ. (అ. ఆ. అ.) 1. దగ్గఱది, సమీపము. 2. కడపటిది, చరమము.

అంతియ - అంతె. న. 1. ఆపాటిదే, అంతమాత్రమే; మాత్రమే.

వ. ఇట్లు పదునొకండువేల యోజనంబులతనర్పును నంతియ పాఁతునుం గలమంథరనగంబు.. భార. ఆది. 2. 11.

చ. అనుపమదివ్యమూర్తియును నంతియ కాదు భవాష్టమూర్తులం,దును వరమూర్తి... కు. సం. 1.6.

2. అంతగా; ఆవిధముగా, అట్లు.

వ. ధర్మరాజును దమ్ముఁడు సేసినమహాసంరంభంబునకుఁ జతురంభోధిపర్యంతమహీ రాజ్యంబప్పుడు తనకుసంప్రాప్తంబై నంతియ సంతోసిల్లి ...(సంప్రాప్తంబై నంతియ—సంప్రాప్తమైనట్లు) భార. అర. 4.91, కు. సం. 5.508.

అంతు వి. (సం. అంతః. ప్రా. అంతో. క. అంతు = 1. మొత్తము 2. తుద.) 1. చివర, తుద, పర్యవసానము.

(వ్యవ) బుద్ధిమంతుఁడు ప్రారంభించినకార్యము అంతు చూడక విడువఁడు.

2. (గణిత) మొత్తము, వెరసి.

అంతె - అంతియ.

(మాత్రమే.)

గీ. అట్టికన్నులు లేవను టంతె కాక, యుత్తముఁడు కాఁడె... భార. ఆది. 5. 11.

అంతేవాసి సం.—అంతవాసి.

అంత్య సం. వి. అ. స్త్రీ. 1. కడజాతి స్త్రీ. 2. ముస్త, తుంగ (వృ.వి.)

అంత్యఋణ(ర్ణ)ము సం. వి. అ. న. దేవర్షిపితృఋణములలో కడపటిఋణము - పితృఋణము.

(ఇది పుత్రోత్పాదనముచే తీఱును.)

అంత్యకర్మము సం. వి. న్. న. – అంత్యక్రియ.

అంత్యక్రియ సం. వి. అ. స్త్రీ. మృతునకుఁ జేయు దేహసంస్కారము, ఉత్తరక్రియ.

అంత్యజుఁడు సం. వి. అ. పుం. 1. శూద్రుఁడు. 2. చండాలుఁడు, మాల. 3. రజకాదు లేడ్వురయం దొకఁడు.

శ్లో. రజకశ్చర్మకారశ్చ, నటో వరుడ ఏవచ, కైవర్తమేదభిల్లాశ్చ సప్తైతే చాన్త్యజాస్స్మృతాః. (అత్రిసంహిత.)

అంత్యభము సం. వి. అ. న. 1. తుదినక్షత్రము-రేవతి. 2. తుదిరాశి-మీనము.

అంత్యము సం విణ. (అ. ఆ. అ.) 1. కడపటిది. 2. దగ్గఱది. 3. తరువాత నుండువది.

ఉదా: అష్టమాంత్యము—తొమ్మిదవది.

4. అధమము, నీచము. వి. అ. పుం. 1. తుంగ, ముస్త. (వృ.వి.)2. (తర్క) నిత్యద్రవ్యవృత్తి ధర్మవిశేషము. న. పరార్ధ మనుసంఖ్యలో నూఱవవంతు.

అంత్యయోని సం. వి—అంత్యజుఁడు.

అంత్యానుప్రాసము సం. వి. అ. పుం. పాదాంతవర్ణముగాని పదాంతవర్ణముగాని మరల మరల వచ్చుశబ్దాలంకారభేదము.

అంత్యావసాయి సం. వి. న్. పుం. 1. చండాలునికి నిషాదస్త్రీయందుఁ బుట్టినవాఁడు. 2. చండాలాదులు ఏడ్వురయం దొకఁడు.

శ్లో. చండాలశ్శ్వపచః క్షత్తా, సూతో వైదేహక స్తథా, మాగధాయోగవౌ చైవ, సప్తైతేఽన్త్యావసాయినః.(అంగిరస్స్మృతి)

అంత్యావసాయిని సం. వి. ఈ. స్త్రీ. చండాలునికి నిషాదస్త్రీయందుఁ బుట్టినస్త్రీ.

అంత్యాహుతి సం. వి. ఇ. స్త్రీ. ఆహితాగ్నికి చేయు.ఉత్తరక్రియ.

అంత్యుఁడు సం. వి. అ. పుం. 1. చండాలుఁడు మాలవాఁడు. 2. మ్లేచ్ఛుఁడు.

అంత్యేష్టి సం.-అంత్యాహుతి.

అంత్రంధమి సం. వి. ఇ. స్త్రీ. కడుపుబ్బునట్టి అజీర్ణరోగవిశేషము.

అంత్రకూజనము సం. వి. అ. న. - అంత్రకూజము.

అంత్రకూజము సం. వి. అ. పుం. ప్రేగులలో గుబ్బుగబ్బు మనుధ్వని.

అంత్రమాంసము సం. వి. అ. న. ప్రేగులసంబంధమైనపక్వమాంసభేదము.

అంత్రము సం. వి. అ. న. ఆంత్రము, ప్రేగు.

అంత్రవృద్ధి సం. వి. ఇ. స్త్రీ. ఒబ్బుబీజము.

అంత్రాదము సం. వి. అ. పుం.-ప్రేగులను తినునది-ప్రేగులయందలిపురుగు.

అంత్రి సం. వి. ఈ. స్త్రీ. ఒకానొకయోషధి. (ఇది కడుపునొప్పి తొలఁగించును.)

అందంద అవ్య. (అందు + అందు + అ) 1.అచ్చటచ్చట. అక్కడక్కడ.

సీ. అనిలంబు లేదును నంచెలంచెలుగట్టి యాకా
శవీథి నందంద నడువ. కాశీ. 1. 182.

2. అప్పటికప్పుడే, ఆసమయముననే. వెంటనే.

గీ. ఈఁగ వాలిన నందందయెలుఁగులొసఁగు,వ
ట్టినకినలమంచంబులాడిగాఁగ. మనుచ. 6.3.

3. మఱిమఱి,తఱచుగా, మాటిమాటికి.

మాలిని. అని విభుఁడెద నుంచుఁ హార మందంద
గాంచుఁ...వసు. 4. 98.

4. మిగుల, మిక్కిలి.

వ.... వేరాఁకలి పేర్చు కార్చిచ్చుమంటఁ బోలెఁ జె
చ్చు పెచ్చెరిగి యందంద కడుపు మండింప...
కాశీ. 4. 118.

అందకత్తె(త్తియ) విశే. √అందము. (క. అందగాత్తి,అందగాతి. త. అందక్కారి.) సౌందర్యవతి, అందము గలది (స్త్రీ).

అందగాఁడు విశే. √అందము. (క. అందగాఱ. త. అందక్కారన్. తు. అందగారె.) అందము గలవాఁడు, సౌందర్యవంతుఁడు.

గీ. అందములకెల్ల నెల్లయానందగాని. చంద్రా.
2. 186.

అందగించు అ. క్రి. (√అందము) రమ్యమగు ఒప్పు.

సీ. స్తనము లుత్తుంగభద్రనుబోల దలిర్పంచుచారు
నివ్వరికృతి నందగించు. హంస. 5. 20.

స. క్రి. 1. ఎంచు.

సీ. భద్రేభగమన నీప్రమదాశ్రుకణజాల మర్ఘ్య
తోయమ్ముగా నవధరింతుఁ, గలికి చికటగిం
టిగరువంపుతేఁటూడ్కు లలరులపోనగా నం
దగింతు. కృ. శకుం. 2. 69.

2. ఏర్పఱుచు, నిర్మించు, రచించు.

సీ. జడ వేగ వదలించి ముడిపూలు విదిలించి య
ళుకుఁ గిల్గంటు నందగించి. రాధికా.3.56.

(ఈరెండర్థములందు ప్రయోగాంతరము కానరాదు.)

అందగింపు వి. √అందగించు (తె. అందగిప్పు.) ఒప్పు. సొగసు.

సీ....వనితతోఁ బలికెడు మాడుచో మాటలో
నందగింపు. కువల. 5. 5.

సీ. వినరకుమున్ని తాళవృంతపుత్రి నదల్చి యంద
ఱ నవ్వించునందగింపు. దశా. 3. 141.

అందచందము విశే. (√అందము.) అందమయినది, మనోహరము.

గీ...అందచందమగుచు,నొవరు సుచైత్రోత్సవం
బు నేత్రోత్సవముగ. దశా. 2. 227.

అందదుకు విశే. (√అదుకు) అతుకులు కలది.

మ...ముఁ రాతసాం, గనచే నందదుకై నయ
మ్యొడలు ప్రక్కల వ్రాపెదఁ గ్రమ్మటుఁ.
హరి. ఉ. 1. 15.

క. కుందనపుఁగాహళంబులు, పొందెలిమెఱుఁ
నెన్ని బిరుదములు పలికెడు దప్పందదుకు
లమరు నాలిక, నిందీవరనయనవాలు బిర
వమ్మాడుఁ. వరాహ. 11. 44.

అందమక—అంతదనుక.

మ...సీమవోవల్లభుఁడా, గని పెండ్లాడుదు గాని యందమకఁ జిక్కంబట్టుమీ ధైర్యమున్. చంద్రా. 5. 37.

అందపడు అ. క్రి. √అందము. (క. అందంబడె. త. అందప్పుడు) అందగించు; ఒప్పు.

గీ. కుందనము గూర్ప నర్హమై యందపడి, పృథులరత్నంబు వెండిలోఁ బెట్టె నేని, రత్నమున కేమి కొఱయగు..., నా.పంచ.1.181.

అందము వి. (సం. అంతః = రమ్యము. క. తు. అంద. త. అందం.) 1. సౌందర్యము, చక్కఁదనము.

సీ. కాళ్లయొప్పిద మాఁడ్వుఁగట్ట ముజ్జ్యలము సేయంగ సంకుల బాహు లంద మెడల. భార. విరా. 1. 228.

2. అందము తెచ్చునది-అలంకారము.

మ...కృతజ్ఞతయువాత్సల్యంబుసద్భావమున్, సరసీజాసనవాహనాన్వయవతంసా హంస నీ కందముల్. నైష. 2. 102.

3. విధము, రీతి.

క. ఈతమ్ము లిరువురును దన,చేతులయందమునఁ బనులు సేయఁగ...వి. పు. పీఠి. 1. 76.

విశ. 1. చక్కనిది. ఒప్పునది.

మ...విజ్ఞానదీపాంకురా,కృతినందం బగునందకం బఘలతాశ్రేణిచ్ఛిదం జేయుతన్. ఆము.1.6.

2. యోగ్యము; యుక్తము, తగినది.

క. అరయఁగల సాక్షిఁ గోరక,తెలవవడక యందమని మది న్నమ్మి సుతుం, బరుసని పాటులఁ బఱచితి...సారంగ. 8. 227.

మ. తనమిత్రత్వము లోకబాంధవత యందంబౌనె తాపార్తిఁజెంద నొనర్చె భ్భువనాళి... ఇందు. 4. 34.

(వ్యవ) వాఁడు అన్ని అందాల(= అన్ని విషయములలోను) చెడినాఁడు. వాఁడు అందము చందములేని వేషము వేసికొన్నాఁడు.

జ. అందకత్తె, అందగాఁడు, అందగించు, అందగింపు, అందచందము, అందపడు.

అందము సం. వి. అ. పుం. కట్టుట, బంధించుట.

అందఱు — అందొఱు. స. అ. అంతశబ్దమునకు మహన్మహత్వార్థకరూపము. 1. అంతస్సంఖ్యగలవారు. (ఈయర్థమున ఇది 'ఎందఱు' అను దానిని అపేక్షించును.)

ఉదా: మీ రెందఱు వచ్చెదరో మే మందఱము వచ్చెదము.

2. ఎల్ల వారు. (ఈయర్థమునందు ప్రాయికముగా సముచ్చయార్థకసహితమయి యుండును.)

వ....అందఱుం గ్రమంబునం దేఱిరి ...భార. కల్య. 1. 10

క. అనుటయు నాతం డందఱ,కును మొలవునఁ జెప్ప...భార. కల్య. 1. 12

క. దనుజుఁ బరిమార్చి యందఱి,కిని దానవబాధఁదీర్చి కృతకృత్యుండై ...పి. కకుం. 8. 144

అందల వి. మితి, మేర.

(ఈపదము మందలపదముతో కలిసియే కన్పడుచున్నది.)

క. అందలమందల లేకిపు, డందలమంద లయి యున్న వయ్యో మేకంబుల్. సారంగ1,67.

అందలము వి. (సం. ఆందోళః. ప్రా. అందోళో.. క. అందళ, అందణ.) 1. పల్లకి.

ఆ. సమ్మదంబుగాఁగ సప్తర్షిగణము నా యందలంబు మోవ నరుగుదెంతు. భార. ఉద్యో. 1. 179.

2. ప్రక్కలను కప్పులేక కుర్చీవలె నుండువాహనము.

సీ. పొందుగా నందలంబులు పల్లకీలు దడత నాయితము సేయుఁడై భటులును. కళా. 8. 29.

(వ్యవ) వాఁ డందలమెక్కి నంత ఆనంద మొందినాఁడు. అందఱును అందల మెక్కిన మోయువా రెవరు.

సా:-ఆదివార మందలము, సోమవారము సోలె.

3. అ. బాలక్రీడావిశేషము.

సీ. కోలక్రోఁతులు బిళ్లగోళ్లు దూరవుగోల లందలంబులు మఱి కుందికాళ్లు. గీ. ఆదిగా

శైశవక్రీడలాడి రచట, రామకృష్ణులు గోపదారకులఁగూడి. వి. పు. 7. 202.

అందలి (చూ. అందుల. 3.) విశే. అందున్న.

ఉదా: అందలివారు, లోకమందలివారు, నాయందలి కరుణ.

వ...గంధమాదనమందలి కొలనికిఁజని...భార. ఆది. 1. 38.

అందాఁక = అంతదనుక

సీ. అహిలోకతల మంటునందాఁక నూరక పడి నయల్లా మేను ప్రభువతంస.మనుచ.5.24.

అందించు స. క్రి. (√అందు^{1}) అందునట్లుచేయు, పొందించు, లభింపఁజేయు.

సీ. నిలువనీయఁగరాదు నెలఁతనందిందును దిరుగఁ గైదండ నందింపరాదె. ఇందు.2.5.

శా...వా,శ్యామోదంబునవెల్లి గొల్పి ప్రమదం బందించె నయ్యందఱన్. హరి. ఉ. 4.186.

క...అఘసం, హారమగువా క్ప్రతిభ నాకు నందింపఁగదే. వి. పు. 2. 73.

అందిక వి. (√అందు^{1}) 1. చేరువ, సమీపము.

సీ. నీలంపుటిరుసుటందిక నమర్పఁ దలిర్చు కెంపు రాములుపుఁడెక్కైంబుతోడ.కృ.శకుం.1.55.

2. అవలంబనము, ఊఁత.

ఉ. పూవులతావులందనరి పొందిక కందికలియ్యకయ్యలం, దీవల నావలం బెనఁగి యింపు రహింప సతుల్ పతుల్ ...పీవఁ దొడంగె కమ్మతెమ్మెరల్. కృ. శకుం. 3. 55.

విశే. చేరికగా నున్నది, చేరువ నున్నది.

చ...అందఱును గ్రద్దనజాహ్నవిదాఁటనిల్చిరో, య్యన మిథిలాపురంబునకు నందిక యామునిపల్లె నానిశిన్. అధ్యా. బాల. 19. పొ.

అందిందాఁవు వి. (√అందు^{1}) అందుపాటులో నున్నవానిని చేయి చాఁచి కొట్టుదెబ్బ.

ఉ. ...అ,వ్వీరవరుల్ ...వేశెమువాఱుచు నింత నంతనుం, జేరుచు నందిదాఁపులను జిమ్ముక టార్ల టఱ పాఱఁదట్టుచున్. కళా. 8. 99.

అందిచ్చు స.క్రి. (√అందు^{1})అందించు,పొందించు, చేర్చు; ఇచ్చు.

క. నమ్ముము కైదువుమోపగు,జమ్మివెనం బ్రాఁకి విడిచి చాపము నా కం,దిమ్మనుడుఁ జేయువది లే,కమ్ముగ్ధుం డమ్మహీజమలనత నెక్కెన్. భార. విరా. 4. 112.

క...వానిం, గాలుని కందిచ్చె రౌద్రఘనవాయుగతిన్. ఉ. హరి. 1. 148.

ద్వి. తొంబది యేఁడులు తొడిఁ దొడిఁ జనియె, సాంబుఁడు నాయుష్ట మందియ్యఁ డింక. పండితా. వాద. 201 పొ.

శా....పిశాచి నీదుకఱకు ట్లందీ నదప్రాలశాం, శారాంతర్నృకపాలకుం దవిగళన్నైర్మరేయముం గ్రోలెదన్. ఆము. 6. 25.

అందిపొందినవాఁడు (√అందు^{1}) – అంతలపొంతలవాఁడు. ఆం. భా. 2. 112.

అందియ – అందె. వి. (సం. అందుకః. క. అందుగ, అందుగె. అందిగె.) నూపురము, స్త్రీలకాలినగ; బిరుదుగా కాలికిఁ దొడుగుకొను నగ.

ఉ....ఇం, పై నఖలీనముం బిరుదుటందియ గజ్జలపేరుఁ బూన్చి దా, సానిపటానిఁ దెచ్చె మహిజానికి రాతెఱగంటి జేనికిన్. రా. వి. 2. 46.

అందియిచ్చు – అందిచ్చు.

గీ. ప్రీతిఁ జేర్వేరఁ బిలిచి చేసేత సోమ, మమ్మహాయోగి యందియీ నెమ్మిఁ బాన, మాచరించి...భార. అశ్వ. 1. 108.

ఉ. గోపిక లందియీఁబసిఁడికోర నుదారసుగంధిశీధు వి,చ్ఛాఃరిపూర్తిగాఁ గొని...హరి. ఉ. 2. 81.

క. అందు నమదినము సంయమి, నందను లేతెంచి వేఁడినం దరువులమీఁదం దిరుగుచు నుండి నమి,త్సందోహము లందియిచ్చు శాఖామృగముల్. వరాహ. 4. 91.

అందు^{1}. అవ్య. ప్ర. (మొదట ఇది కళగా నుండి 'ఆ చోటు' అనునర్థ మిచ్చి యుండును. పిదప దానికి సప్తమ్యర్థకద్వితీయావిభక్తి ప్రత్యయమగు 'ను' చేర్పఁగా 'అందును' అయి 'ఆ చోటను' అనునర్థ మిచ్చి,

క్రమముగా అధికరణ ప్రత్యయవిశిష్టతచ్ఛబ్దార్థకమయి 'దానిలో, వానిలో, వారిలో, దానియందు' మొదలగు అర్థములు తెలిపి, తర్వాత కేవలసప్తమీ విభక్తి ప్రత్యయముగా మాఱి యుండును. ఈ యర్థములందే భట్టారకుని ప్రయోగములు కానవచ్చు చున్నవి. తర్వాతి కవుల ప్రయోగములలో కళ్లై కొన్ని ఇతర విభక్తులతోఁ గలిసి కేవలతచ్ఛబ్దార్థకమైనది.)

1. ఆచోటను; చోటను.

క. అనఘులు పరహితచరితులు, జనసంభావ్యులును బుణ్యచరితులు నగు నం,దనులను బడయుదు రెవ్వరు, దనరఁగ వారిందు నందు ధన్యులు గారే. మార్క. 5. 265.
(అందు = పరమున)

ఉ. ...జనపదంబులు పుణ్యనదీనదంబులుం, జూచితి నందునందుఁ గలచోద్యములంగనుఁ గొంటి. మనుచ. 1. 70.

ఆ. ఇట్టిదైన మనకు నిందుండఁగా నేల, యరిగిముంద రున్నయంద యుండి. భార. ఆది. 6.153.

2. వానిలో, వారిలో, వారియందు, దానియందు.

గీ. అంగములలోన మేలుత్తమాంగ మందు, నుత్తమంబులు గన్నుల...భార. ఆది. 5.11.

సీ...ఇరువురయందు భోగేచ్ఛ సలిపి, యందపత్యంబు వడయుదు నని తలంచి. భార. సభా.1.185. (అందు-ఆయిరువురయందు)

వ. స్త్రీలను గోబ్రాహ్మణులఁ గూడు వెట్టువారిని విశ్వసించినవారిని వధియించుట మహాపాతకం బని పెద్దలు సెప్పుదు రట్టియందు గోవిందుండు స్త్రీవధయును గోవధయును జేసె. భార. సభా. 2. 42.

క. విను సుమతి విషయముల నం, దునికి గలిగె నేనిఁ బొందఁ డుదకంబులఁ బొం,దని బిసరుహపత్త్రము చాడ్పున నది విజ్ఞాన ఫలము భూపవరేణ్యా. భార. శాం.5.527.
(అందు = వానియందు)

సీ...అతని పుత్త్రు.గీ.లలఘుభుజులు వత్సుఁడు భార్గవాహ్వయుండు, నందు వత్సుఁడు పితృభక్తి నతిశయిల్లి. హరి. పూ. 3. 88.
(అందు = వారిలో)

(ఇది కొన్నిచోట్ల క్రియాజన్య విశేషణపూర్వకముగా నుండును.)

క. దొరకొననిదానిఁ గోరక, దొరకొనినందును మమత్వతుష్టహృదయతం, బొరయక విగతస్పృహులగు, పురుషులు శుచి శీల తీర్థములువారలకుఁ. భార. అను. 4. 244.

(దొరకొనినందు = లభించినదానియందు)

క. వినఁ జూడంబడునం దెల్లను సమతం బరముఁగనుచు...భార.శాంతి. 6.285.(చూడంబడునందు = చూడఁబడుదానియందు)

3. (అధికరణమునందు వచ్చు) సప్తమీవిభక్తి ప్రత్యయము. అధికరణ మనఁగా ఆధారమైనకారకము. ఆధారము మూఁడు విధములు. (క) అభివ్యాపకము = అంతటను నిండి యుండుటను తెలుపునది. (చ) వైషయికము = గుఱించి అనునర్థము తెలుపునది. (ట) ఔపశ్లేషికము = ఒద్ద, దగ్గఱ మొ. అర్థములను తెలుపునది.

(అభివ్యాపకము.) ఉదా: బ్రహ్మము ప్రపం మందున్నది. తిలలయందుఁ దైలముకలదు
(వైషయికము) ఉదా: సుఖమందిచ్ఛకలదు

ఆ. అధికదుష్టచిత్తుఁడై యర్థతృష్ణతో, మిత్ర బంధుసుతకళత్రమాత్య, సహజ పితృధ ములు చౌర్యంబు గావించు,నతని యంద విష్ణుఁ డలిగి యుండు. వి. పు. 4. 125.

ఉ. నారకయాతనాంబుధికి నావ నిబద్ధకవా గోపుర,ద్వారమునందుఁ గుంచిక భవ జంబునకుఁ ఫలంబు...పుత్రునిం బడయ గోరుట యొప్పదె యెట్టివారికిఁ. కవిక 1. 42.

(ఔపశ్లేషికము) క ... ఇట్టి సభ నామావలోకేశ్వరులం ,దే నెన్నఁడుఁ జూచి వి యు నెఱుఁగ ధరిత్రిఁ, భార. సభా. 1.5

(మానవలోకేశ్వరులందుఁ = భూపతులసభల
లో - ఇట నిర్ధారణార్థమున సప్తమి)

చ. కొనకొని మర్త్యలోకమునకుం జని సమ్మని
నాథ యిందు నా, యునికియు రాజసూయ
మఖమున్నతిఁ జేసినధర్మజు లింద్రునం, దుని
కియు... భార. సభా. 1. 88.

సీ. కడఁగి యత్యుత్తమక్షత్రియ చరితంబు
నందువర్తిల్లుదు నంటి... భార.సభా. 1.188.

గీ. ... తదుత్సవమున, కిందు మీయందుఁ గల
వస్తు వెద్దియైన, నమ్మహీనాథుసామ్రాజ్య
మతిశయిల్ల. భార. సభా. 1. 238.

చ. తలవరులార రంగపతిధామమునందునఁ బై
డిగిన్నె మ్రుచ్చిలిన దురాత్ము లీదురిత
చిత్తులునంబులు... విప్ర. 5.24.(అందున =
అందు).

4. తృతీయార్థమును తెలుపును.

స్వాగ. ఆగిరీంద్రసుత హర్షముతో శై,వాగ
మోదితవిధాయతితోను, స్వాగతాభిమత
వాక్యములం దర్ఘ్యాగతోచిత సపర్యలఁ
దన్పెఁ. కు. సం. 7.836.

శా....వరాంగములు సోఁకుఁ బుష్కరాగ్రం
బునం, సాటోపం బొనరించు. కు. సం.
1. 100.

గీ. ముప్పురము గూడ నీశిలీముఖమునందుఁ,
దెగితిమి... భా.రా. అయో. 181.

సీ. ఇది శిలావృత్తాంత మింద్రనందన నీవు తటు
కునఁ జని కరతలమునందు,నంటుము విడివడు
నశ్వమేధహయంబు. జై.భా. 4.103.

5. 'వలన' అనునర్థము నిచ్చును.

ఆ. ఆహిరణ్యకశిపునందు నీమామిడి,క్రిందిసోమ
రెట్లు పొందియెత్తెఁ, బులికి మేఁక మఱక
పుట్టినట్ల య్యె... నార. 2. 59.

సీ...నరేంద్ర,... మనువర్యునీయందుఁబడయు
వెన్నిక... వచ్చితి ననురాగవతి నైన నను
వరించి, పడయుము నాయం దపత్యంబు.
మనుచ. 6.93.

6. తచ్ఛబ్దార్థకము. (అది, అవి, వాఁడు, వారు,
ఆమె, మొదలగువానిని తెల్పును.) ఇది
సర్వనామమువలె విభక్తిప్రత్యయములనుచెందు
టయు, ఇతర పదములతో సమసించుటయుఁ
గూడఁ గలదు.

క. అని భీష్ముఁడు వెండియు నిట్లను నాపన్ని
రువురును ధరాధిపయోగ్యత్వ నిరూఢు
లెల్ల కర్ణుంబున కారనుఁ డందులోన
ముఖ్యుం డరయఁ. భార. అను. 2. 255.

సీ. శిలక్రేవఁ గల దొక్కబిల మందులో రెండు
సాధనతామ్రశాసనము లుండు. దశకు.3.23.

ఉ. స్కందపురాణసంహితకు ఖండము లేఁబది
యందులోన నా, నందవనానుభావకథనంబు
న శ్రోతకు వక్తకుఁ శుభా,నందపరంపరా
వహము... కాశీఖండము. కాశీ. 1.8.

క. అందునఁ గనలి హయంబులఁ, గ్రందుగఁ
దఱిమియును... రామా. 7.284.

సీ. వేణి యొక్కందుకై విటమోహమున నూ
లుతాగాలు వైచు కప్రంపుబరణి. బహు.
5.129.

సీ. అందు కచ్చెరు వూన...చంద్రా. 3.6.

గీ. జలధి మథియింపుఁ డందునఁ గలుగు నమృ
తము...దశా. 2.85.

గీ. వసుధ వాసంతవేళ యెవ్వారికైన, నంగ
జోద్రేక మొనరించు నందుమీఁదఁ, గోమ
రుఁద్రాయంబు చెలువును గూర్మి గలుగు,
దితికి రతివాంఛ యరుదె తద్విలసనమున.
దశా 3.16.

క...అందుకతమునఁ...జై. భా. 8. 119.

జ. అందంద, అందలి, అందుల.

అందు². స. క్రి. (క. అందు.) 1. పొందు.

ఆ. ...మృగాకులోగ్రవనంబుల, కరుగ నేల
యిడుమ లంద నేల. భార. ఆర. 2.71.

సీ....వీరు లొక్క, మొగమయి తాఁకిన వెగ
డందకుండునే మన సేవ...భార. ఉద్యో. 4.
257.

2. అందుకొను; చేరు.

గీ. తెంధమును వాక్కు నెవ్వని నందలేవు.
కాశీ 2.4.

3. అంటు, తాఁకు.

ఉ....ఆశనం, బందినయట్టిమ్రోఁత విని. భార. సౌ. 1. 5.

4. కను, (సంతానముగా) పడయు.

గీ. జలజనయనునందు రుక్మిణీజాంబవతుల, యందుఁబ్రద్యుమ్నసాంబుల నందినట్లు. నరస. 1.44.

5. గ్రహించు, పుచ్చుకొను, పట్టుకొను.

గీ. గ్రాస మాచ్ఛాదనంబు దక్కంగ నెవ్వఁ, డర్థి నెయ్యది యిచ్చిన నందకేక, వారభోజి యగుచు...భార. అశ్వ. 2. 172.

గీ.అందునది భూతిఁ దొలుత నీయనుఁగుభార్య, యందుకొనువాఁడ వీవు ననంతరమున. హర. 2.60.

మ....విల్లందినఁ. జై. భా. 2. 90.

అ. క్రి. దొరకు, చిక్కు.

చ. అవునవు నందినఁ సిగయు నందకయుండినఁ గాళ్లఁ బట్టుకొం,దువు హరిణాంక...విజ.వి. 3. 51.

ఉ. అందని మ్రానిపండులకు నఱ్ఱులు సాఁచుటె ...భా. రా. సుం.192.

గీ....ఈపరిపాటి గారవమున, నాదరించుజనంబుల కందు ముక్తి. భార. శాం. 5. 549.

(వ్యవ) నాకు ఏఱు అందలేదు. (నన్నుమించిన లోఁతు కలిగియున్నది - అనిభావము.) జుట్టు ముడికిఅందలేదు. (= చాలలేదు, సరిపోలేదు. చదువులోవానికి వీఁడు అందఁడు. (= చాలఁడు. తక్కువవాఁడు-అనిభావము.) ఉత్తరము నేఁడే అందినది.(= చేరినది.) అందని పొందని మాటలు (= సందర్భములేని మాటలు.)

జ. అందించు అందిక, అందిచాఁపు, అందిచ్చు, అందిపొందినవాఁడు,అందియిచ్చు అందుకొను, అందుకోలు, అందుపాటు, అందుబడి.

అందు(దూ)కము సం. వి. అ. పుం = అందువు.సం.

అందు(ది)కొను స. క్రి. (√అందు¹) 1. ప్రతిగ్రహించు: పుచ్చుకొను.

సీ. పచ్చిక్కతోల్ కట్టెచుక్కాలు మెట్లందికొనఁ దావ యూరెల్ల గుత్తవట్టు. ఆము. 6.69.

క...కా,మిత బందుకొనఁ మురమథనుని నియమించెఁ. భాగ. 10. ఉ. 770.

శా. అట్టేశా కని భూతి నందుకొని శైవాచార సంపన్నుఁడు...హర. 2. 3.

(వ్యవ) ఆమె వాయన మందుకొన్నది. రాజు కృతి నందుకొనెను.

2. పట్టుకొను.

వ. విచిత్ర వేగంబునఁ గలభాషిణికొప్పుఁ బట్టి పట్టింబు జళిపించి వ్రేయ నెత్తుటయు నెత్తినచెయి తత్క్షణంబ యందుకొని మృగేంద్ర వాహన...కళా. 3. 120.

గీ. వీడియం బందుకొని యొక్క యూడిగంపు, బుడుత తనవెంట నడువ నప్పువ్వుఁబోఁడి. శుక. 1. 65.

3. స్పృశించు, అంటు.

క. ఉదితజ్యాఘోషంబులు,చదలందుకొనంగ.. జై. భా. 6. 172.

4 కలియు, కూడు.

చ....చెపుమ ముద్దియ యేగతి నట్లు రంభరూ,పుమ ధరియింప నేర్చితివి పొందుగ నెమ్మెయి నందుకొంటివా,యనఘుని వట్లు గూడఁగఁ జిరాభిమతం బిది నీకు నావుడుఁ.కళా.4.3.

5. (ఒకకొంతచేసి విడిచినపని) కొనసాగింపఁబూను, కైకొను.

ఆ. వీరమూర్ఛ నున్న, తండ్రికయ్య మపుడు తా నందికొని సుతు,మారుఁ డట్టహాసఘోరభంగి. కళా. 2. 145.

(వ్యవ) ఆయనపాట అయినది ఈయన అందుకొన్నాఁడు. దానిజగడ మయినది ఇఁక ఇది అందుకొన్నది. సాధరు గందుకొనుము చూతము. నీవుముందు వెళ్లుము ఒకనిమిషములో నే నందుకొందును. తండ్రికత్తి యుడుగునప్పటికి కొడు కందుకొన్నాఁడు.

అందు(ది)కోలు వి. (√అందు¹)అందుకొనుట.

విశే. అందుకొనునంతచేరికలో నున్నది, సమీపము.

సీ. ...పవనస్ఫురితకొమ్మ లెక్కయాడంగ దిగంత
బాలికలకు నందుకోలు. ద్వా. 5. 53.

అందుగు(వు) వి. (క. అందుగు.) సల్లకి (వృ.వి.)
(ఇది ఏనుఁగులకు మిక్కిలి ప్రియము.)

సీ. తొండముల్ సాఁచి యందుగుఁజిగుళ్ళకు
నిక్కుకరుల దంతచ్ఛాయ గడలుకొనఁగ.
మనుచ. 2. 7.

అందుపాటు వి. (√అందు²) సామీప్యము, చేరిక.
(వ్యవ) ఆపొలము వ్యవసాయమునకు అందుపాటులో లేదు.

విశే. సమీపము.

ద్వి...రథము, నందుపాటుగఁ దోలు మనుచుఁ
దోలించి, కడియఁబోవుటయు... ద్వి.హరిశ్చ.
పూ. 696.

అందుబడి విశే. (√అందు²) అందుట కనుకూలముగా నున్నది, సమీపమం దున్నది; సులభము.

గీ. అవని నాబాలగోపాల మగుసమస్త జీవులకు
నందుబడియైనదేవభూజ, మయ్యె నేదైవ
మట్టిమహానుభావు, నాదినృసింహదేవుని
నాశ్రయించి. భోజరా. 1. 79.

(వ్యవ) పొలము వ్యవసాయమునకు అందుబడిగా లేదు(= సమీపముగా లేదు.)

వి. అందిక, చేరిక, సామీప్యము.

(వ్యవ) ఊరికి మాపొలము అందుబడిలో నున్నది.

అందుల = అంధు¹.

(అచోటు.)

క....అరుగు మంబురుహానన యెందుండి వచ్చి
తందులకు వడిగా. భార. ఆది. 4.76.

చ....ఇత్తెఱంగు సెప్పిన నిను ధర్మనంద
నుఁడు ప్రీతిగ నందుల కన్పిపుచ్చు. భార.
అశ్వ. 3. 4.

(అది, అవి.)

గీ. ఎన్నరానట్టిచలిపను లెన్నియేనిఁ, జేయ మే
అందులను లేక సేగిఁ బొందు, చున్నకన్నియ
మెల్లన మఘ్నందనుమఁ, బొరలి యిట్లని పలి
కె...నీలా. 3. 33.

వ....చదువ దొరఁకొనినవరునకుఁ గాలంబు నా
లంబు విఘ్నంబు లఖిలోద్యమఘ్నంబులందు
లగు సామగ్రి గిటగిటవ...ఆము. 1. 78.

(= అందలి—అందున్న, అందుఁగల.)

వ. అందుల లాభస(గా)లు పాళ్ల వెరవున నడువు
కొనువారు. ద. శా. 970.

(ఇటీవలికవులును లాక్షణికులును ఈయర్థమందు 'అందలి'అనురూపము గ్రహించినారు. ముద్రిత భారతప్రతులుకొన్నిటియందును ఆరూపమే కనఁబడుచున్నది. కాని పూర్వ శాసనములందు 'అందుల'అనురూపము మాత్రము కాన్పించుటచే భట్టారకుని కాలమం దారూపమే యున్నట్లు తోఁచుచున్నది.)

(సప్తమీవిభక్తిప్రత్యయము.)

వ. ...నీయందుల మాకు నొండుకార్యంబుగలు
గుటం జేసి నీయిచ్చునర్ఘ్యంబుగొననొల్లము.
భార. సభా. 1. 184.

అందువు సం. వి. ఉ. దే. స్త్రీ. 1. సంకెల, గొలుసు. 2. ఏనుఁగుకాలికిఁ గట్టెడుగొలుసు. 3. అందియ, నూపురము.

అందె = అందియ. మనుచ. 6. 31.

అందెబందెలు వి. బ. నిర్బంధము, చిక్కు, జంజాటము.

(వ్యవ) వాఁడు అందెబందెలు లేకుండఁగఁ దిరుగుచున్నాఁడు (= స్వేచ్ఛగా తిరుగుచున్నాఁడు.

అందొఱు—అందఱు.

క...అపారబలంబుల్, మెఱయునెడ భీమునకు
నం, దొఱుఁ గీడ్పడఁ దొడఁగి రుద్ధతులు రాజ
సుతుల్. భార. ఆది. 5. 164, భార. ఆది.
7. 252, భార.అర.1.267.

గీ....యువరాజు తగినరీతి, దొరల భృత్యుల
సఖుల నందొఱను బనిచి. సారంగ. 2. 144,
ప్రబంధ. 658.

అందోళనము సం. వి. అ. న. ఊఁగుట, ఊఁగాడుట,

అంధంకరణము సం. విశే. (అ. ఉ. అ.) అంధుని జేయునది.

అంధంభవిష్ణువు సం.విణ.(ఉ.) గ్రుడ్డియగునది.

అంధంభావుకము సం. విణ. (అ. ఆ. అ.) – అంధంభవిష్ణువు.

అంధకరిపువు(ఁడు) సం. వి. ఉ. పుం–అంధకాసురుని శత్రువు–శివుఁడు.

అంధకారము సం. వి. అ. పుం. న. – అంధునిగాఁ జేయునది· చీఁకటి.

అంధకారి సం. విణ. (ఇ· ఈ. ఇ–అంధ+కారి) అంధునిగాఁ జేయునది. వి. అ. పుం. (అంధక+అరి)–అంధకుని శత్రువు–శివుఁడు.

అంధకుఁడు సం· విణ. (అ.ఇకా.అ.) గ్రుడ్డివాఁడు. వి. అ. పుం. 1. కశ్యపునకు దితియందుఁ బుట్టిన యొకానొక రాక్షసుఁడు. 2. ఒకానొకయాదవుఁడు. (ఇతఁడు యుధాజిత్తుపుత్త్రుఁడు. క్రోష్టునకుఁ బౌత్త్రుఁడు. అంధక వంశమునకు మూలపురుషుఁడు.) 3. బృహస్పతి యన్నయగునట్టి ఉతథ్యునకు మమతయందుఁ బుట్టిన ముని.

అంధకూపము సం. వి. అ. పుం. 1. గడ్డి మొదలగువానిచే పయిని కప్పువడిననూయి. పాడునూయి. 2. ఒకానొకనరకము.

అంధతమసము సం. వి. అ. న. కటికచీఁకటి, గాఢాంధకారము.

అంధతామసము సం – అంధతమసము.

అంధతామిస్రము సం. వి. అ. పుం. న. 1. కటిక చీఁకటి. 2. ఒకానొకనరకము. 3. (వేదాంత) దేహము నశింపఁగా నేను నశింతు ననెడిజ్ఞానము.

అంధపూతన సం. వి. ఆ. స్త్రీ. ఒకబాలగ్రహము.

అంధము సం. విణ. (అ.ఆ.అ.) 1. గ్రుడ్డిది. 2. అంధుని జేయునది.

ఉదా: అంధతమసము. అంధకూపము.

వి. అ. న. 1. చీఁకటి. 2. అజ్ఞానము, అవిద్య· (ఇది యథార్థజ్ఞానమును గప్పిపుచ్చును.) 3. జలము. 4. (జ్యోతి) నష్టద్రవ్యలాభాలాభములను తెలుపునట్టిరాశి.

అంధమూష సం. వి. ఆ. స్త్రీ. మీఁద కప్పును ప్రక్కరంధ్రమును గల చిన్నమూస.

అంధమూషిక సం.వి.ఆ.స్త్రీ. దేవతాళము(వృ.వి.) (దీనిని సేవించుటచేత చూపు చక్కఁగా నుండునని వైద్యశాస్త్రము.)

అంధస్సు సం. వి. స్. న. అన్నము.

అంధాతమసము సం. – అంధతమసము.

అంధాహి సం. వి. ఇ. పుం. 1. విషములేనిపాము. 2. కుచిక యనెడియొకజాతి చేఁప.

అంధిక సం. వి. ఆ. స్త్రీ. 1. రాత్రి. 2. జూదము. (దీని చేత మనుష్యుఁడు వివేకశూన్యుఁ డగును) 3. ఒకయాట, దాఁగిలిమూఁతలాట. 4. ఒకవిధమగుకంటిరోగము. 5. సర్షపి, ఆవమొక్క (దీనిని మిక్కిలి సేవింపఁగా చూపునశించు నని వైద్యశాస్త్ర ప్రసిద్ధి.)

అంధుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. గ్రుడ్డివాఁడు 2. వివేకము లేనివాఁడు.

ఉదా: కామాంధుఁడు. గర్వాంధుఁడు.

వి. అ. పుం. బాహ్యదృష్టి లేనిసన్న్యాసి.

అంధులము సం. వి. అ. పుం. శిరీషము, దిరిసెనమ (వృ. వి.) (దీని పూవుచూడఁగానే విరహులకు అంధత్వము కలుగును.)

అంధువు సం. వి. ఉ. పుం. కూపము, నూయి.

అంధ్రకోసలము సం. వి. అ. పుం. దేశవిశేషమ

వ. ఇవ్విధంబునఁ బనుపంబడి యంధ్రకోసలదే
యులగు నమ్మల్లు లిద్దఱు నమ్మహావీరు
మార్కొనం గడంగి రందులోనఁ జాణ
రుండు. హరి. పూ. 9.101.

అంధ్రము సం. వి. అ. పుం. దేశవిశేషము.

అంధ్రుఁడు సం. వి. అ. పుం. ఒకానొక సంకీర్ణజవాఁడు. మను. 10. 36,48.

అంపకట్టె వి. (√అమ్ము') బాణము.

క. అఱచేతివ్రాలు గను న, త్తఱిఁ బడె ని
యంపకట్టె దానికి నిలువం, బిలుబిల్లు
జాలువడెం, దెలిపియుఁ గనలేమి సా
దిరుగుడువడియెఁ. ఆము. 6.74.

అంపకము వి. √అంపు (క. అంపక.) 1. పంపు

వ. బంధుమిత్రులకు నపారంబులైన కానుక
కట్నంబు లిచ్చి యుచితసత్కారంబుల న
కంబుఁ జేసి...మ్ను. వి. 3. 69.

అంపకయ్యము వి. (√అమ్ము¹) బాణయుద్ధము.

అంపకాఁడు వి. √అమ్ము¹ (క. అంబుగాఱ. త. అంబుగారె.) – అంబులు గలవాఁడు – విలుకాఁడు; విలువిద్యయందు నేర్పరి.

ఆ. లక్ష్యసిద్ధిదాఁక లావున శర మూఁగి, కాఁడ నిఱుచునంపకాఁడు వోలె. ఆము. 4.246.

(ఇట 'వింటివాఁడు' అని పాఠాంతరము కలదు.)

అంపకోల వి. (√అమ్ము¹) బాణము.

గీ. నీగట్టిహృదయసంపుటముఁ దాఁకి, కుంఠితములయ్యె మరునంపకోలలెల్ల. నైష. 8.139.

అంపగఱి వి. (√అమ్ము¹) బాణమునకు గట్టుపక్షి ఱెక్క.

అంపతప్పు వి. (√అమ్ము¹) బాణము తగులకుండఁగ తప్పించుకొనుశక్తి.

గీ. ఇన్నినాళ్లకు నాచేతియేటు దప్పె, నౌర యీజడదారుల కంపతప్పు, గలదు గాఁబో లుననుచును గలఁకుచుఱుకుఁ, జూపు లదరంగ నటువారిఁ జుట్టువాఱి. వాల్మీ. 2. 95.

అంపదొన వి. (√అమ్ము¹) అంబులపొది. రా.వి. 2. 46.

అంపపొది = అంబులపొది. వి. (అమ్ము¹) తూణీరము, బాణము లుంచుపొది.

ఆ. అంపపొదుల నిగుడునంశువితానంబు, దీప్రమరకతముల దీధితులుగఁ, దాలిమియును బెంపుఁ దనకు నైజములుగ, విజయరోహణాద్రి వెడలి వెలిఁగె. భార. భీష్మ. 1. 106.

అంపపోకడ వి. (అమ్ము¹) 1. బాణముపోవుట. 2. బాణవ్యయము.

సీ. అంపపోకడ చేయునాహవం బెటికిఁ బ్రతిన పట్టుము నిల్పి బంట వైన. జై. భా. 5.32.

అంపముల్కి(ల్కి) వి. (√అమ్ము¹) బాణపుటలుఁగు.

సీ. లీలాబ్జ మంపముల్కియు నై చెలంగు నేయసము నై శివునకు నొసలికన్ను. చం. రా. 3.23.

అంపఱ వి. (√అమ్ము¹) 1. బాణపరంపర, బాణసమూహము.

క...నృపపుంగవునం, బఱ కోర్వక ఫల్గుణునిరవి, వెఱచి...భార. ఆది. 4. 202.

క. గురుసుతు బెడిదపుటంపఱ నరనారాయణులు నొచ్చినన్ ...భార. భీష్మ. 2. 305, అం. భా. 2. 213.

2. బాణము.

శా....మారుఁడు పూవుటంపఱగముల్ తెంపొప్పఁ బైగుప్పఁగన్. ఇందు. 2. 184.

సీ....లకోరి యంపఱ నారస మమ్ము...శరాఖ్యలు మించు. సాం. ని. మా. 45.

అంపవెల్లి వి. (√అమ్ము¹) బాణప్రవాహము; బాణసమూహము.

వ....వాలంపవెల్లిం బెల్లుగాఁ బఱపిన...పి. శకుం. 3. 133.

అంపాచారము వి. (సం. అంబ్వాసారః అంభ ఆసారః?) ధారాపాతము.

క. సంపాదితశంపావళిఁ, బెంపారినమేఘచయము పృథివియు నభముం, గంపింపఁగ బెట్టుఱుముచు, నంపాచారంపువాన లప్పుడు గురిసెన్. వి. పు. 7. 68. (దీనికి ప్రయోగాంతరము మృగ్యము.)

ద్వి. వలి పిరిగాలితో వలి మీఱి మీఱి, బలువిడి వానయంపాచారమైన, యలజడిచేత... ద్వి. పరమ 4. 291. పా.

అంపించు స. క్రి. (√అంపు–స్వార్థమందు ఇంచు) పంపు.

మ....న న్నంపింపుఁ డంచత్కృపన్. ఉ. రా. 7. 50.

అంపించుకొను స. క్రి. (√అంపు) అంపునట్లు చేసికొను; వెళ్లుటకు సెలవు పుచ్చుకొను.

వ....నేను నిలింపవైరిచేత నంపించుకొని వచ్చునెడ...దశా. 2. 113.

ఆ. మనకుమారుఁ జూచి జననాథ యంపించు, కొనుమనంగ నతఁడు మునికి నెఱఁగి, దీవనలు వరించి తా వేడ్కతో వచ్చి, యరద మెక్కె...కళా. 3. 189.

అంపియ – అంపె.

అంపు స. క్రి. (త. అనుప్పు.) = అంచు¹.

క. అంపఁ దగువారిఁ గసరుచు, నంపి నగరు
సొచ్చి వెలఁదు లారతు లీఁగా,నింపఁ
గళాభిహితులఁ, బంపించితి వారి నన్నిశా
మధ్యమునఁ. మనుచ. 5. 23.

వి. అమ్మవారి నంపునపుడు చేయు ఉత్సవ విశేషము.

గీ. పండు వనఁగ,నుత్సవము తద్విశేషంబు
లొప్పఁ దేవ, తంతు సాకము నంపు జాతర
కొలు పన ఆం. భా. 1. 143.

చూ. అంపకము, అంపింపు, అంపించుకొను, అంపుదోడు.

అంపుదోడు విశే. √అంపు. (త. అనుప్పుత్తుణై.) ప్రయాణమందలితోడు,యాత్రాసహాయుఁడు. (శర,బ్రౌ.)

వాఁడు అంపుదోళ్లకు (=యాత్రాసహాయకృత్యములకు) బిడ్డకాన్పులకుఁ దిరుగుచున్నాఁడు = అన్నిపనులకు తోడు అగుచున్నాఁడు. (బ్రౌ.)

అంపె - అంపియ. వి. పటచ్చరము, పాఁత, చింపిగుడ్డ. (బహువచనముననే ప్రయోగము కనఁబడుచున్నది.)

ఉ. అంపెలు గట్టిచేత నొకయష్టి ధరింపుచు...
ప్రార్థనా, లంపటుఁ డయ్యు మేనికి బలం
బొడఁగూడమిఁ గుందువిప్రునిఁ. ద్వా. 10. 71. (ప్రయోగాంతరము మృగ్యము.)

అంబ సం. వి. అ. స్త్రీ. 1. అమ్మ, తల్లి. (ఇది ప్రేమతోఁ గాని గౌరవముతోఁ గాని స్త్రీని సంబోధించుటయందుఁ గూడ ఉపయుక్తము.) 2. దుర్గ. 3. చేఁదుసొర (వృ. వి.). 4. పులిచింత (వృ. వి.). 5. అంబాళము, అడవిమామిడి (వృ. వి.) 6. కాశిరాజుకూఁతురు. (ఈమె భీష్మునిచే నిరాకరింపఁబడి వానిని జయించుటకు తపస్సుచేసి జన్మాంతరమున శిఖండియై పుట్టి పగ తీర్చుకొనెను.)

అంబకము సం.వి.అ.న. 1. కన్ను. 2. బాణము.

అంబకళము వి. (త. అంబకళ.) 1. అంబలి. [illegible]

ద్వి. వసుధలో నీయుంటిరసరసాయనము, లతని
నగరఁ గాంచునంబకళంబు, ప్రతివచ్చువే
యెన్ని తంగులనైన. బస. పు. 5. 265.

2. అంబలివలె కాఁచినరుచ్యమగుపదార్థము.

వ... పానకంబులతోడఁ దిమ్మనంబులతోడ దధిపిండఖండంబులతోడ మీఁగడలతోడ మజ్జిగలతోడ నూరుఁగాయలతోడనంబకళంబులతోడరసావళులతోడం గూడ. కాశీ. 7. 135.

అంబటిచేయు వి. (√అంబలి)అంబలి త్రాగుచెయ్యి-కుడిచెయ్యి. (దీనికి పశ్చిమాంధ్రముననే వాడుక.)

అంబటిదొరిగాఁడు వి. పక్షివిశేషము.

సీ... కాకి యంబటిదొరిగాఁడు మూఁగ.హంస. 3.12. (శ. ర.) 'అంబటికారిగాఁడు' అని ముద్రితము.

అంబటిప్రొద్దు వి. (√అంబలి) అంబలిత్రాగువేళ-మధ్యాహ్నకాలము.

అంబరదము సం. వి. అ. వ. అంబరములను ఇచ్చునది-దూది.

అంబరమణి సం. వి. ఇ. పుం. సూర్యుఁడు.

అంబరము సం. వి. అ. న. 1. ఆకాశము 2. శూన్యము, సున్న. 3. వస్త్రము, 4. కుంకుముపువ్వు. 5. అభ్రకము. 6. అంబరు అనెడిగంధద్రవ్యము. 7. దూది, 8. ద్యూతాదివ్యసనము.

అంబరాంతము సం. వి. అ. పుం. 1. చెఱఁగు, బట్టకొంగు. 2. దిక్చక్రము, చుట్టును భూమియు ఆకాశము కలిసినట్లు అగపడు ప్రదేశము.

అంబరీషము సం. వి. అ. న. 1. వేఁపుడుచట్టి, మంగలము. 2. యుద్ధము. 3. పశ్చాత్తాపము. 4. నరకవిశేషము. పుం. 1. పిల్లజంతువు. 2. ఆమ్రాతకము, అంబాళము. (వృ. వి.)

అంబరీషుఁడు సం. వి. అ. పుం. 1. విష్ణువు. 2. శివుఁడు. 3. సూర్యుఁడు. 4. బాలకుఁడు. 5. సూర్యవంశ్యుఁ డైనయొక రాజర్షి.

అంబరు వి. (సం. అంబరం. క. అంబర.) ఒక విధమగుపరిమళద్రవ్యము.

గీ. వాఁడు శ్రీగంధ మగరు కేసరి కదంబ,మంబరు పునుఁగు జవ్వాది హరిణమదము, బుక్కయత్తరు...హంస.5.140.('అత్తరు' అని అపముద్రితము.)

అంబలి వి. కొ. (క. త. అంబలి-బ.అంబళులు, అంబళ్లు.)

1. పిండితోఁ గొంచెము పలుచగా కాఁచినపదార్థము.

సీ. అట్టలెత్తినప్రాఁతమెట్టులు కడుగుటంబటి చాటికలతోడి పరువకాళ్లు. వేం. పంచ. 1,588.

2. అంబలివలె పలుచగా కాఁచిన పదార్థము.

చ. తెలినులివెచ్చయోగిరముఁ దియ్యనిచేరులుఁ దిమ్మనంబులున్, బలుచనియంబళుల్ చెఱకుపా లెడనీళ్లు రసావళుల్. ఆము. 1. 81.

సా:- అంబటియేళు వచ్చినది అత్తగారా! అనఁగా కొలబుఱ్ఱ నాచేతిలోనే యున్నది కోడలా! అన్నదఁట. అంబలిత్రాగువారికిమీసాలొత్తువాఁడొకఁడా?

జ. అంబటిచేయి, అంబటిప్రొద్దు.

అంబష్ఠ సం. వి. అ. స్త్రీ. 1. యూథిక, అడవిమొల్ల (వృ.వి.) 2. పులిచింత (వృ. వి.) 3. చిఱుబొద్ది, పాఠ (వృ. వి.) 4. సరస్వతితీఁగ. 5. అడవిమామిడి (వృ. వి.)

అంబష్ఠకి సం. వి. ఈ. స్త్రీ. చిఱుబొద్ది, పాఠ (వృ. వి.)

అంబష్ఠము సం. వి. అ. పుం. 1. ఒకానొకదేశము. 2. బరు సడ్డసరము. (వృ. వి.)

అంబష్ఠి సం. వి. ఈ. స్త్రీ. అంబష్ఠునిభార్య.

అంబష్ఠుఁడు సం. వి. అ. పుం. 1. బ్రాహ్మణునకు వైశ్యకన్యయందుఁబుట్టినవాఁడు. (వీని వృత్తి చికిత్స) 2. మావటివాఁడు.

అంబస్తు వి.అ. అజ్ఞుడు. తెలివిలేనివాఁడు.

సీ... జ్ఞుఁడు దగు దమ్ముఁ డంబస్తనంగను... ఆం. భా. 3. 12 (ప్రాఁతప్రతి పా)

అంబారము–అంబారు. వి. (క. అంబార. త. అంబారం.) ధాన్యరాశి.

అంబారి వి. (క. త. అంబారి. తు. అంబరి అంబారి.) ఏనుఁగుమీఁదఁ గూర్చుండుటకై కట్టెడు పీఠము, చౌడోలు.

అంబారీ – అంబారి.

శా. శ్రీరంజిల్లుకడానిపైఁడిజలతారిమాహురీ కెంపుటం,బారియేనుఁగు నెక్కి...రంగా. 1.161.

అంబారు–అంబారము.

అంబారుపిడుఁజు వి. (క. అంబారుణ్ణి.) పశువుల నంటిపట్టిరక్తము పీల్చుపురుగు, కోణుజు.

అంబాలిక. సం.వి.అ.స్త్రీ. 1. తల్లి, అమ్మ 2. కాశిరాజుచిన్న కూఁతురు. (విచిత్రవీర్యుని భార్య, పాండురాజుతల్లి) 3.అంబష్ఠ,మాచిక (వృ.వి.)

అంబాళము. వి. (సం. అమ్రాతకః. ప్రా. అంబాతకో. క. అంబాడె.) ఆమ్రాతకము, కపీతనము (వృ. వి.)

ద్వి. కొరవులు నెరవులు గురివిందపొదలు, నరుదుగాఁ బొదలినయంబాళములును. రం.రా. ఉ. 116. పొ. 15. పం.

సా:- నోరు అంబాళపుపండు చేయి బలుసుముల్లు = తియ్యనిమాటలేకాని పెట్టుటకు చేయిరాదు.

అంబిక, సం.వి.అ.స్త్రీ. 1. అమ్మ, అంబ. 2. మేనమామభార్య, మేనత్త. 3. పార్వతి. 4. కాశిరాజు నడిమికూఁతురు. (విచిత్ర వీర్యుని పెద్దభార్య, ధృతరాష్ట్రుని తల్లి) 5. కటుకరోహిణి (వృ. వి.)

అంబు–అమ్ము' (సం. అంబకః, క.త.తు. అంబు.) బాణము.

చ. బిసవల్లిసముద్భవసౌకుమార్యకం,దళముల కంబుజల్ బుజలు...చమ. 1.25. (శ.ర.)

జ. అంబులపొద.

అంబుకంటకము. సం. వి. అ. పుం. నీటిలో కంటకమువలె నుండునది-మొసలి.

అంబుకిరాతము సం. వి. అ. పుం. మొసలి.

అంబుకీశము సం వి. అ. పుం. శింశుమారము, ఒకానొకజలజంతువు.

అంబుకూర్మము సం. – అంబుకీశము.

అంబుకేశరము సం. వి. అ. పుం. ఛోలంగము, మాదీఫలము (వృ. వి.)

అంబుక్రియ సం. వి. ఆ. స్త్రీ. జలతర్పణము.

అంబుఘనము సం. వి. అ. పుం. వడగల్లు, కరక.

అంబుచత్వరము సం. వి. అ. న. తటాకము చెఱువు.

అంబుచరము సం. విశే. (అ. ఈ. అ.) నీట చరించునది (చేఁప, మొ.).

అంబుచామరము సం. వి. అ. న. శైవాలము, నాఁచు (వృ. వి.)

అంబుజన్మము సం. వి. న్. న. పద్మము. పుం. 1. సారసము, బెగ్గురుపక్షి. 2. అగ్ని, నిప్పు. 3. శంఖము.

అంబుజన్ముఁడు సం. వి. న్. పుం. 1. చంద్రుఁడు. 2. అగ్ని.

అంబుజము సం. విశే. (అ.ఆ.అ.) నీటఁబుట్టునది. వి. అ. పుం. 1. హారతికర్పూరము. 2. సారసపక్షి. 3. శంఖము. 4. నిచులము (వృ. వి.) న. 1. పద్మము. 2. వజ్రాయుధము.

అంబుజాసన సం. వి. ఆ. స్త్రీ. పద్మము గద్దెగాఁ గలది - లక్ష్మి.

అంబుజాసనుఁడు సం. వి. అ. పుం. పద్మము గద్దెగాఁ గలవాఁడు-బ్రహ్మ.

అంబుజుఁడు సం. వి. అ. పుం.—అంబుజన్ముఁడు.

అంబుతస్కరుఁడు సం. వి. అ. పుం. నీటిని కిరణములచే అపహరించువాఁడు-సూర్యుఁడు.

అంబుతాలము సం. వి. అ. పుం. నీటియందు ఉండునది-నాఁచు (వృ.వి.)

అంబుదము సం. విశే. (అ. ఆ. అ.) నీటి నిచ్చునది. వి. అ. పుం. మేఘము.

అంబుధరము సం. వి. అ. పుం. నీటిని ధరించునది-మేఘము 2. ముస్తకము, తుంగ (వృ.వి.) 3. అభ్రకము.

అంబుధి సం. వి. ఇ. పుం. 1. సముద్రము. 2. (గణిత) నాలుగు.

అంబుధిస్రవవ సం. వి. ఆ. స్త్రీ. ఘృతకుమారి, ఒక జాతి కలబంద (వృ.వి.)

అంబునిధి సం. — అంబుధి.

అంబుపత్ర సం. వి. ఆ. స్త్రీ. ఉచ్చట, వట్రువముస్తె (వృ.వి.)

అంబుపము సం. విశే. (అ.ఆ.అ.) జలమును త్రాగునది. వి. అ. పుం. 1. సముద్రము. 2. చక్రమర్దనము, తగిరస (వృ.వి.)

అంబుపాతము సం. వి. అ. పుం. 1. సెలయేటి ప్రవాహము. 2. కొండనుండి సెలయేఱు ధారలుగా క్రింద పడుట. 3. సెలయేఱు పడుచోటు.

అంబుపుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. జలమ్ములకు రాజు. 2. నీరు త్రాగువాఁడు. వి. అ. పుం. వరుణుఁడు.

అంబుప్రసాదనము సం. వి. అ. న. - అంబుప్రసాదము.

అంబుప్రసాదము సం. వి. అ. పుం. నీటిని నిర్మలముగాఁ జేయునది-చిల్ల కతకము. ఇందుగుకాయ.

అంబుభృత్తు సం. వి. త్. పుం. 1. మేఘము. 2. అభ్రకము. 3. ముస్తె (వృ. వి.) 4. సముద్రము.

అంబుముక్కు సం. వి. చ్. పుం. నీటిని విడుచునది-మేఘము.

అంబుముచము సం. - అంబుముక్కు.

అంబురాశి సం. వి. ఇ పుం. జలరాశి, సముద్రము.

అంబురుహ సం. వి. ఆ. స్త్రీ. మెట్టతామర(వృ.వి.)

అంబురుహము సం. - అంభోరుహము.

అంబురుహిణి సం. వి. ఈ. స్త్రీ. తామరతీఁగ.

అంబులపొది — అంపపొది (√అంబు.)

అంబువాచి సం. వి. ఈ. స్త్రీ. ఆషాఢకృష్ణపక్షదశమి మొదలు త్రయోదశివఱకును భూమికిఁ గలపేరు. (ఈకాలమున భూమి ఋతుమతి యనియు అశుచి యనియుఁ బ్రతీతిని బట్టి సేద్యము జరుపఁబడదు.)

అంబువాసి సం. - అంబువాసిని.

అంబువాసిని సం. వి. ఈ. స్త్రీ. కలిగొట్టు, పాటల (వృ.వి.)

అంబువాహము సం.విశే. (అ. ఆ. అ.) నీరు మోయునది. వి.అ.పుం. 1. మేఘము. 2. చెఱువు. 3. తృణవిశేషము (వృ. వి.)

అంబువాహి సం. విశే. (న్. ఈ. న్.) నీళ్లు మోయువాఁడు. వి. న్. పుం. 1. మేఘము. 2. ముస్త (వృ.వి.)

అంబువాహిని సం. వి. ఈ. స్త్రీ. 1. కట్టుచేఁద, కొయ్యబొక్కెన. 2. ఎత్తుడునీరుపోయుటకై తొలిచి కాలువ మొదట నుంచెడుకాటిపట్టె లోనగునది, దోనె. 3. నీళ్లు మోయుస్త్రీ.

అంబువిప్రవ సం. వి. ఆ. స్త్రీ. ఘృతకుమారి, ఒకజాతి కలబంద (వృ.వి.)

అంబువు సం. వి. ఉ. న. 1. ఉదకము, నీరు. 2. (జ్యోతి) లగ్నమునకు నాలుగవస్థానము. 3. (ఛంద) ఒకానొక వృత్తము.

అంబువేతసము సం. వి. అ. పుం. నీటి ప్రబ్బలి (వృ.వి.)

అంబుసర్పిణి సం. వి. ఈ, స్త్రీ. జలగ.

అంబుసేచని సం. వి. ఈ. స్త్రీ. ఓడనుండి నీళ్లెత్తి పోయుబొక్కెన.

అంబూకృతము సం. విశే. (అ. ఆ. అ.) 1. నిష్ఠీవముతోఁగూడినది. (మాట,ధ్వని.) 2. నీరుగాఁ జేయఁబడినది. వి. అ. న. నిష్ఠీవముతోఁగూడిన మాట; నిష్ఠీవముతోఁగూడినధ్వని.

అంబే వి. (సం. అంభా. క. అంబే, అంబ్యా. తు. అంబ, అంబా, అంబో.) ఇది గోజాతిఅఱపు యొక్క అనుకరణశబ్దము.

క. ఉల్లములు గలఁగి మొదవుల, వెల్లువ లన్నియును లేచి విచ్చలవిడితోఁ, జెల్లాచెదరై పాఱెను, బెల్లుగ నంబే యటంచు బెబ్బులి గాలిన్. భాగ. 3. 36.

అంబేడ విశే. దిట్టతనము లేనివాఁడు, పిఱికి; అసమర్థుఁడు.

ఉ. వేదులు వల్కిన న్నదర వ్రేయఁగఁ జూచెద విందు నంతయుం, బేదలు లేరు నీవుగడుఁ బెద్ద తెకాల్ వచరించి యూర [illegible]. సారంగ. 3. 56.

సీ. పరిదీక్షితులయియుండ్లకరుగువేళల నైక నిక్కి- వీనులజక్కి వెక్కరాదు. గీ. పగలు రేలును జాలం ద్ర్యథటు లోనర్చు, దుడుకుతే వేల్పు మన్నీనికొడుకుఁగుఱ్ఱ, కక్కటకక్కట పూని కక్యంబె వజ్రధరుని కిటువంటి యంబేడ దొరతనంబు. చం. రా. 2. 25.

అంబ్లము సం. విశే. (అ. ఆ. అ.) అమ్లము, పుల్లనిది. వి. అ. పుం. పులుసు.

అంభస్సారము సం. వి. అ. న. 1. ముత్యము. 2. నీటిసారము.

అంభస్సు సం. వి, స్. న. 1. నీరు. 2. కురువేరు. (వృ.వి.) 3. (జ్యోతి) లగ్నమునకు నాలుగవ స్థానము. 4. (యోగ) నవవిధతుష్టులయందుఁ బ్రకృతి యనుఆధ్యాత్మికతుష్టి.

అంభా సం. వి. ఆ. స్త్రీ. గోవులయఱపునకు అనుకరణశబ్దము.

వ. తమకంబులం దమతమయంత నంభారవంబులు సేయుచు...భాగ. 10. పూ. 1196.

అంభోజజని సం. వి ఇ. పుం. బ్రహ్మ.

అంభోజజన్ముఁడు సం. వి. న్. పుం. బ్రహ్మ.

అంభోజము సం. విశే. (అ. ఆ. అ.) నీటఁ బుట్టినది. వి. అ. న. తామరపువ్వు,పద్మము. పుం. సారసపక్షి, బెగ్గురు.

అంభోజయోని సం. వి. ఇ. పుం. బ్రహ్మ.

అంభోజిని సం. వి. ఈ. స్త్రీ. 1. తామరతీఁగ. 2. పద్మసమూహము. 3. తామరకొలను.

శ్లో.అంభోజిన్యాశ్శిరసరసంకాసరి వాచ్ఛమంథః, కైకేయ్యాస్సాన్వహృదయ మదయం మంథరా నిర్మమంథ. సం. చం. రా.అయో.9.

అంభోజుఁడు సం. విశే. (అ. ఆ. అ.) నీటఁబుట్టినవాఁడు. వి.అ.పుం. 1. చంద్రుఁడు. 2. అగ్ని.

అంభోదము సం. విశే. (అ. ఆ. అ.) నీట నిచ్చునది. వి.అ.పుం. 1. మేఘము. 2. ముస్త (వృ.వి.)

అంభోధరము సం. వి. అ. పుం. 1. నీటిని ధరించునది-మేఘము. 2. ముస్త (వృ.వి.)

అంభోధి సం. వి. అ. పుం. సముద్రము.

అంభోధివల్లభము సం. వి. అ. పుం. ప్రవాళము, పగడము.

అంభోనిధి సం. వి. ఇ. పుం. సముద్రము.

అంభోరాశి సం. వి. ఇ. పుం. - నీటిప్రోవు - సముద్రము.

అంభోరుహము సం. వి. అ. న. తామరపువ్వు. పుం. సారసపక్షి, బెగ్గురు.

అంశకము సం. వి. అ. పుం. భాగము. న. సౌర దినము.

అంశకుఁడు సం. వి. అ. పుం. దాయాదుఁడు, జ్ఞాతి.

అంశనము సం. వి. అ. న. విభజనము, పంపకము.

అంశభాక్కు సం. విణ. (క్.) భాగస్వామి.

అంశము సం. వి.అ. పుం. భాగము, పాలు, వంతు.

అంశయిత. సం.విణ. (ఋ. త్రీ. ఋ.) పంచిపెట్టువాఁడు.

అంశలుఁడు సం. విణ. (అ. ఆ. అ.) భాగస్వామి, భాగాధికారి.

అంశసవర్ణనము సం. వి. అ. న. (గణిత) భిన్నాంశములను (హారములను) సమాంశములుగాఁ జేయుట.

అంశస్వరము సం. వి. అ. పుం. (సంగీత) ముఖ్య స్వరము.

అంశహరుఁడు సం. విణ. (అ. ఆ. అ.) భాగము పుచ్చుకొనువాఁడు.

అంశహారి సం. విణ. (న్. నీ. న్.) భాగము పంచుకొనువాఁడు.

అంశి సం. విణ. (న్. నీ. న్.) భాగము కలవాఁడు; దాయభాగము గలవాఁడు.

అంశిక సం. వి. ఆ. స్త్రీ. దాయాధికారముగలస్త్రీ.

అంశుకము సం. వి. అ. న. 1. వస్త్రము; సన్నని వస్త్రము. 2. మృదుకాంతి. 3. ఆకువత్తి (వృ. వి.)

అంశుధరుఁడు సం. వి. అ. పుం. - కిరణములుధరించువాఁడు-సూర్యుఁడు.

అంశుపట్టము సం. వి. అ. న. సన్నని పట్టుబట్ట.

అంశుపతి సం. వి. ఇ. పుం. సూర్యుఁడు.

అంశుభృత్తు సం. వి. త్. పుం. సూర్యుఁడు.

అంశుమంతము సం. విణ. (త్. మతీ. త్.) 1. ప్రకాశము గలది. 2. మొన గలది. వి. త్. పుం. [illegible] పర్వతము.

(1 - 4)

అంశుమంతుఁడు సం. వి. త్. పుం. 1. సూర్యుఁడు. 2. ఒకానొకరాజు. (ఇతఁడు సగరుని మనుమఁడు, దిలీపునితండ్రి)

అంశుమతి సం. వి. ఈ. స్త్రీ. 1. సాలపర్ణి, ముయ్యాకుపొన్న (వృ.వి.) 2. యమునానది.

అంశుమత్ఫల సం. వి. ఆ. స్త్రీ. కదళి, అరఁటి. (వృ.వి.)

అంశుమాలి సం. వి. న్. పుం. సూర్యుఁడు.

అంశులుఁడు సం. విణ. (అ. ఆ. అ.) అంశువును గ్రహించువాఁడు. వి. అ. పుం. చాణక్యముని.

అంశువు సం. వి. ఉ. పుం. 1. కిరణము. 2. కాంతి, ప్రభ. 3. కొన, మొన. 4. అణువు, సూక్ష్మాంశము. 5. దారము.

అంశుహస్తుఁడు సం. వి. అ. పుం.-హస్తములవంటి కిరణములు గలవాఁడు-సూర్యుఁడు.

అంశ్యము సం. విణ. (అ. ఆ. అ.) విభాగమునకు తగినది, పంచుకొనఁ దగినది.

అంసకూటము సం. వి. అ. పుం. కకుదము, ఎద్దు మూఁపురము.

అంసత్రము సం. వి. అ. న. భుజకవచము.

అంసభారము సం. వి. అ. పుం. 1 - బుజముబరువు-కావడి. 2-మూఁపుమీఁదిబరువు-కాఁడి.

అంసభారి సం. విణ. (న్. నీ. న్.) 1. బుజమున బరువు మోయువాఁడు. 2. మూఁపున కాఁడి కొలయునది.

అంసభారికుఁడు సం. విణ. (అ. ఈ. అ.) - అంసభారి.

అంసము సం. వి. అ. పుం. మూఁపు, భుజశిరము.

అంసలుఁడు సం. విణ. (అ. ఆ. అ.)-మంచిమూఁపు గలవాఁడు-బలవంతుఁడు.

అంసేభారము సం - అంసభారము.

అంస్యము సం. విణ. (అ. ఆ. అ.) అంసమున నుండునది.

అంహతి సం. వి. ఇ. ఈ. స్త్రీ. దానము, ఈవి.

అంహస్సు సం. వి. స్. న. పాపము.

అకట [illegible] అవ్య. √ అను (దీనిస్థానమున భట్టారకకవిత్వమునందు 'అక్టో, [illegible]' అను

రూపములే కనఁబడుచున్నవి. దీనికి అవి మూల రూపము లయినచో ఇందు బిందు వుండదు. తరువాతికవిత్వములందు 'అంట' అనురూపము కనఁబడుటచే బిందుసహితముగా ఇందు గ్రహింపఁబడినది. 'అనుట, అంట, అఁట' అని రూపావతారము.) 1. వృత్తాంతకథనాదులను దెలుపును. (క) వృత్తాంతకథనము.

ఆ. మనయశోద చిన్నిమగవానిఁగనె నఁట,
చూచివత్త మమ్మ సుదతులార. భాగ. 10. పూ. 184.

(చ) ఉత్కర్షము.

గీ. దాత వఁట నీవు మేము సంధాతల మఁట,
గారవపుఁ బెండ్లికూఁతురు గౌరి యంట. హర. 4. 65.

(ట) ఆక్షేపము.

క. తునియలు తొమ్మిది యఁట పదు,నెనమండ్రఁట మోచువా రనేకపకిటికూ,ర్మన గాహు లేటిలావరు, లని తావకబాహు వొకఁడ యవని భరించెన్. ఆము. 1. 35.

(త) ఆశ్చర్యము.

గీ. అతనుఁడఁటబోదు పూమొగ్గ యఁట శరంబు, చించినదియఁట తద్ధైర్యకంచుకంబు, నలుని దమయంతితోఁగూర్పఁదలఁచియున్న, ధాత మదియెత్తికో లుదిఁదాఁక కున్నె. నైష. 1. 80.

ఎట్టు, ఏమి, ఎన్ని, ఎవఁడు, ఏది మున్నగు శబ్దములకు అనుప్రయుక్తమై అయినను అనునర్థము ఇచ్చును.

మ. నిరవద్యస్థిరభక్తితోడ ననుఁ గానీ శంభుఁ గానీ రమే,శ్వరుఁ గానీ గుఱియించి యెవ్వరఁట యీసారస్తవంబుల్ జపిం,తురు వారందఱ కేమ మువ్వారము సంతుష్టిం బ్రసాదింతు మిం, పరుదార స్ధనధాన్యపౌత్రపశురక్షాయుస్సుఖారోగ్యముల్. కాశీ. 2. 9.

ద్వి...ఏమఁట వరంబులు వేఁడు మనిన. రం. రా. ఉ. 28. పా.10. పం.

(వ్యవ) ఎవ్వఁడఁట రానీ నే నిక్కడనుండి కదలను. ఎవ్వడఁట కానీ నేను వానిని లక్ష్యపెట్టను.

3. అర్థవిశేషము లేకయే కొన్నిచోట్ల ప్రయోగింపఁబడును.

క...పలుకు బంగారఁటవే. విజ. వి. 2.183.

(వ్యవ) మొన్న వచ్చినవాఁడవు నీవఁటరా!

అక – అక్క.

సీ. ఆయక లంక నున్నది...రాఘవ. ౪. 38.

అకట – అకటకట, అకటకటా, అకటా, అక్కట, అక్కటకట, అక్కటకటా, అక్కటక్కట, అక్కటక్కటా, అక్కటా, కట, కటకట, కట కటా, కటా, కట్ట, కట్టా **అవ్య.** (సం. అః కష్టమ్, అఃకష్టకష్టమ్. **క.** అకట, అకటా, అక్కట, అక్కటా, అకటకట, అకటకటా, అక్కటకట, అక్కటకటా, కట, కటకటా, **త.** అక్కడి.)

1. అయ్యో. (సంతాపమును దెలుపును.)
2. అహహా. (ఆశ్చర్యమును దెలుపును.)

చ. అకట యజాతశత్రుఁడనునప్పలు కిప్పుడు నిక్కమయ్యె వా,నికిఁ గురునాథ యిట్టులత నిం దెగఁజూచుట కోరి కాజిఁ బ,ట్టికొనుట గోరి తివ్విధము దెప్పర మెంతయు...భార. ద్రోణ. 1. 109.

అకటకట (టా) – అకట.

అకటవికటము – అకటావికటము. విణ. (**క.** అకట వికట, అగడవిగడ, **త.** అకడవికడం.) వ్యత్యస్తము, తాఱుమాఱు, అడ్డదిడ్డము.

గీ. కణఁగి వడ్లును బెరుఁగును గలుపుభంగి, నకట వికటంబు లగుప్రశ్న లడిగె నదియు. వా. రా. 2. 132.

అకటా – అకట. విక్ర. 5. 147.

అకటావికటము – అకటవికటము.

క. అకటా మరుఁ డిపు డుల్లం, బకటావికటముగఁ జేసి యడలూన్చెను...రసిక. 3.79.

అకము సం. వి. అ. పుం. న. 1. దుఃఖము. 2. పాపము.

అకర. సం. వి. ఆ. స్త్రీ. ఉసిరిక (వృ.వి.)

అకరణము సం. విణ. (అ. ఆ. అ.) 1. అకృత్రిమము, స్వాభావికము. 2. ఇంద్రియములు లేనిది వి. అ. న. పనిచేయమి.

అకరణి సం. వి. ఇ. స్త్రీ. అకరణము, చేయకపోవుట.(ఇది తిట్టునపుడే యుపయోగింపఁబడును) శ్లో. 'తస్యాకరణిరేవాస్తు.' అని వాచస్పతి.

అకరు—అకరువు. (కింజల్కము, కేసరము)

సీ...పొదిగొన్నయకరులు సెదరకుండ గీ. మున్న కొనివచ్చి గణికాసమూహితోడ, గిరిజ పూజించెఁ బసిఁడితామరల వరద. కు.సం. 3.351.

సీ. ఆంధ్రభూభువనమధ్యము పుండరీకంబు... ...అకరులు చారుదివ్యస్థలములు. భీమ. 3.50.

అకరువు—అకరు. వి. 1. (పద్మము మున్నగువాని లోని) కర్ణిక, దుద్దు.

సీ. ఆకాశమండలం బనునల్లకలువకు నకరు వాద్యుండు లోలార్కమూర్తి. కాశీ. 1. 2.

2. కేసరము, కింజల్కము, ఆం. భా. 1.165.

అకర్ణము సం. విణ. (అ. ఆ. అ.) చెవులు లేనిది. వి. అ. పుం. చతుశ్శ్రవము, పాము.

అకర్తనుఁడు సం.విణ. (అ. ఆ. అ.) 1 కర్తింపని వాఁడు. 2. పొట్టివాఁడు, మఱుగుజ్జు.

అకర్మకము సం. విణ. (స్.) 1. పని లేనిది.2. కర్మాధికారము లేనిది, భ్రష్టము. 3. (వ్యాక) కర్మపదములేని క్రియ,అకర్మకము. వి. స్. న. 1. పనిలేమి. 2, విహితకర్మములు లేకుండుట. 3. దుష్కార్యము, పాపకార్యము.

అకల్క సం. వి. ఆ. స్త్రీ - మాలిన్యము లేనిది-వెన్నెల,

అకల్యము సం. విణ. (అ. ఆ. అ.) 1. అస్వస్థము, రోగముగలది.2. సత్యమయినది.

అకస్మాత్తు సం. అవ్య. ఉన్నట్టుండి, తటాలున.

అకాండపాతము సం. వి. అ. పుం. ఆకస్మికముగా సంభవించుట.

అకాండము సం. విణ. (అ. ఆ. అ.) 1. సమయోచితము కానిది. 2. ఉన్నట్టుండి కలిగినది, ఆకస్మికము. 3. కాండములేనిది.

అకామము సం. విణ. (అ. ఆ. అ.) 1. కోరిక లేనిది. 2. వలపు లేనిది, మన్మథవికారము లేనిది. 3. బుద్ధిపూర్వకముగానిది.

అకాయుఁడు సం. విణ. (అ. ఆ. అ.) శరీరము లేనివాఁడు. వి. అ. పుం. 1. రాహువు. 2. పరమాత్మ. 3. అనంగుఁడు, మన్మథుఁడు.

అకారణము సం. విణ. (అ. ఆ. అ.) కారణము లేనిది, తనంతటనే కలిగినది. వి. అ. న. కారణములేమి. క్రి. విణ. కారణము లేక, వ్యర్థముగా.

ఉ... అకారణంబ మది నెవ్వగ లేటికిఁ బట్టు కొల్పెఁగన్. భార. ఉద్యో. 2. 240.

అకారతుగా క్రి. విణ. ద్రు. (సం. అకారణాత్. త. అకారత్.) అకారణముగా, హేతువు లేకుండఁగ. (శ.ర.)

(వ్యాప) వాఁడు నన్ను అకారతుగా తిట్టినాఁడు.

అకార్యకరణము సం. వి. అ. న. 1. చేయఁదగని పని చేయుట, నిషిద్ధకార్యము చేయుట. 2. చేయఁదగినపని చేయకుండుట.

అకార్యకారి సం. విణ. (న్. ణీ, న్.) 1. చెడు పని చేయువాఁడు. 2. విహితకృత్యము మానువాఁడు. 3. కార్యకారికానిది, పని చేయనిది.

అకార్యము సం. విణ, (అ. ఆ. అ.) చేయఁదగనిది, అయుక్తము. వి. అ. న, చెడ్డపని, నిషిద్ధకార్యము.

అకాలము సం. విణ. (అ. ఆ. అ.) 1. కాలములేనిది. 2. నలుపు కానిది, తెల్లనిది. వి. అ. పుం. అయుక్తకాలము, అనర్థకాలము.

ఉదా: అకాలమృత్యువు. అకాలభోజనము.

అకాలసహము సం. విణ. (అ. ఆ. అ.) 1. కాలవిలంబము సహింపనిది. 2. చిరకాలము (ముట్టడి మొదలగువానికి) ఆఁగ లేనిది. (దుర్గము, మొ.)

అకించనత సం. వి. ఆ. స్త్రీ. 1. దారిద్ర్యము. 2. సర్వద్రవ్యమును పరిత్యజించుట. (ఇది సన్న్యాసమునకు అంగమగు యమవిశేషము.)

అకించనిమ(మము) సం. వి. న్. పుం. అకించనత, దారిద్ర్యము.

అకించనుఁడు సం, విణ. (అ. ఆ. అ.) - కొంచెమైనను లేనివాఁడు-నిఱుపేద.

అకించిజ్ఞుఁడు సం. విణ. (అ. ఆ. అ.) కొంచెమైనను తెలియనివాఁడు, జ్ఞానశూన్యుఁడు.

అకించిత్కరము సం. విణ. (అ. ఈ. అ.) - కొంచెమైనను చేయనిది-పనికిమాలినది.

అకీర్తి సం. విణ. (ఇ) కీర్తి లేనివాఁడు. వి. ఇ. స్త్రీ. అపకీర్తి.

అకుంఠము సం. విణ. (అ. ఆ. అ.) 1. మొక్కవోనిది, వాఁడియైనది. 2. అడ్డులేనిది, ప్రతిబంధము లేనిది. 3. స్థిరము.

అకుంఠితము సం. విణ. (అ. ఆ. అ.) 1. మొక్కవోనిది, వాఁడియయినది. 2. ప్రతిబంధము లేనిది, అడ్డు లేనిది. 3. చెడఁగొట్టఁబడనిది.

అకుతోభయుఁడు సం. విణ. (అ. ఆ. అ.) - దేని వలనను భయము లేనివాఁడు-నిర్భయుఁడు.

అకుప్యము సం. వి. అ. న. - కుప్యముకానిది-1. బంగారు. 2. వెండి.

అకూపారము సం. విణ. (అ. ఆ. అ.) మేర లేనిది. వి. అ. పుం. 1. సముద్రము. 2. ఆదికూర్మము.

అకూపారుఁడు సం. వి. అ. పుం. సూర్యుఁడు.

అకూపారము సం—అకూపారము.

అకృతబుద్ధి సం. విణ. (ఇ.)—శిక్షితము కానిబుద్ధి కలవాఁడు—మూర్ఖుఁడు. వి. ఇ. స్త్రీ. అశిక్షితమగుబుద్ధి.

అకృతము సం. విణ. (అ. ఆ. అ.) 1. చేయఁబడనిది. 2. తప్పుగాఁ జేయఁబడినది. 3. సిద్ధము చేయఁబడనిది, ఆయితము కానిది (అన్నము, మొ.) 4. సృజింపఁ బడనిది. 5. అశిక్షితము. (ఉదా: అకృతాస్త్రుఁడు, మొ.) వి. అ. న. 1. చేయకుండుట. 2. చేయఁబడని కార్యము.

అకృతాత్ముఁడు సం. విణ. (న్. న్. అ. న్.) 1. అశిక్షితబుద్ధికలవాఁడు, మూర్ఖుఁడు. 2. బ్రహ్మానుసంధానము లేనివాఁడు.

అకృతాస్త్రుఁడు సం. విణ. (అ. ఆ. అ.)—అస్త్రము లభ్యసింపని వాఁడు — విలువిద్యయందు అరితేఱనివాఁడు.

క....అకృతాస్త్రుఁడ బాలుఁడ. భార. విరా. 4. 53.

అకృత్యము సం. విణ. (అ. ఆ. అ.) చేయరానిది. వి. అ. న. తగనిపని, నిషిద్ధకార్యము.

అకృష్టపచ్యము సం. విణ. (అ. ఆ. అ.) దున్నని భూమియందు పండునది, దున్నకయే పండునది (నివ్వరి, మొ.)

అకృష్టము సం. విణ. (అ. ఆ. అ.) 1. దున్నఁబడనిది. 2. లాగఁబడనిది.

అకృష్టరోహి సం. విణ. (న్. ఈ. న్.)—అకృష్టపచ్యము.

అకృష్టకర్ముఁడు సం. విణ. (న్.న్.అ.న్.) పుణ్యకర్ముఁడు, మంచిపనులు చేయువాఁడు.

అకేశుఁడు సం. విణ. (అ. ఆ. అ.) వెండ్రుకలు లేనివాఁడు.

అకోటము సం. వి. అ. పుం. పోఁకచెట్టు.

అక్క—అక. వి. (సం. అక్కా—అమ్మ. అర్కా—జ్యేష్ఠభగిని. ప్రా. క. అక్క. త. అక్కాళ్.)

1. స్త్రీ.

సీ. వండలేనక్కకు వగపులు బలుమెండు తేనేర
నన్నకుఁ దిండి మెండు. వేము. 17.

(వ్యావ) వంటలక్క.

2. పూజ్యస్త్రీ.

వ. అంతఃపురదాసి యాదాసీన్య గర్భంబైన వైదర్భితలం పెఱింగి వేఱొక్క దెస చూపి యక్క యిటు గనుంగొనుము. నైష. 5. 127.

3. స్త్రీల పేర్లకు 'అమ్మ' అనుదానివలె చేర్పఁబడునది.

ఉదా: సీతక్క, రామక్క.

4. అప్ప, పెద్దతోఁబుట్టువు.

గీ. అపుడు కుంభకుఁ డెదురుగా నరుగుదెంచి,
యక్కకును బావకును మ్రొక్కి... నీలా. 3. 53.

5. వంటలక్క, వంటకత్తె. చూ. అక్కలవాడ.

6. బ. వ. దేవతాత్వమునుబొందిశుభకార్యారంభములయందుఁ గొందఱచేఁ బూజింపఁబడు పూజ్యస్త్రీలు. (వారు ఆఱుగురును అక్కచెల్లెండ్రులయి సుగుణములచే దేవతాత్వమును పొందిరని ప్రసిద్ధి.)

అవ్య. ఔరా. (ఆశ్చర్యమును దెలుపును.)

గీ. మెల్లనె కళావతీసతి మేలుకాంచి, ప్రక్క
వేఱొక మగఁడున్న బాగుఁ దెలిసి, యక్క
యిది యేమి చోద్యమో యనుచు మిట్టి,
పడి కళావికయై యొండుకడకుఁ జేరె. శుక.
1. 223.

జ. **అక్కలవాడ**, అక్కవాడ.

అక్క సం. వి. ఆ. స్త్రీ. తల్లి.

అక్కజపడు అ. క్రి. (√అక్కజము) ఆశ్చర్యపడు, వింతపడు.

చ. గజపతి వచ్చె నంచు నొకగంధగజంబు
గుఱించి యొక్కఁ డక్కజపడి పల్కినన్
...నైష. 5. 133.

అక్కజము విశే. (సం. అత్యయః. ప్రా. అక్ఖఓ, పా. అక్ఖయో. క. అక్కజ.) 1. అధికము, హెచ్చైనది.

క. చక్కనగు మనిన రక్కసుఁ, డక్కజముగఁ
జెఱఁగి యియ్యెయగు నిప్పుడునీ,యుక్కును
బీరముఁ జూచెదఁ, జిక్కన నిలు మనుచుఁ
గడువిజృంభించి వడిన్. భార. ఆది. 6.203.

సీ...సహస్రోత్తమబ్రాహ్మణకృత మైనబ్రహ్మాంథ
ము, నెక్కి బ్రాహ్మణులకు నక్కజం బగునవ
మానము నేసినదాన నాకు. భార. ఆర.
4.119.

2. శక్తికి మీఱినది, అశక్యము.

సీ....ఘోరబృంహితబృహద్ఘోషణముల, నివి
ఘనబృందంబు లివి గజయూథంబు లని
విచారింపంగ నక్కజంబు, లై లలితోత్తుంగ
శైలకుంజంబులఁ ద్రిమ్మరుజలధరద్విరద
తతుల. భార. ఆర. 3. 556.

మ...ఆతన్వంగి వేమాఱుమం, బ్రజలెల్లఁగావిను
తింప విందుమొదలం బణీంద్ర యూహింప
న,క్కజ మీ విప్పుడు సంస్తుతింప నది సాక్షా
త్కారముం బొందెడుఁగా. నైష. 2. 29.

3. ఆశ్చర్యకరము.

సీ...ఒక్కవనిత, కతమున నడురేయి గంధర్వు
లతిరహస్యప్రకారంబునఁ జంపి రదియు,
నక్కజంబాయుధవ్యవహార మేమియు లేదు
...భార. విరా. 3. 88.

౪. ఆశ్చర్యము.

గీ...మృగేంద్ర, పోతకంబులు నాలక్రేపులును
గదుపుఁ, గట్టుకొని కూడిమాడ నక్కజముఁ
జెందె. పి. శకుం. 2. 49.

జ. అక్కజపడు.

అక్కజాఁడు విశే. (చూ. అక్కజము) అధికుఁడు; బలాధికుఁడు.

సీ....నాగాయుతసత్త్వు జరాసంధు నెక్కటి
యోర్చినయక్కజుండు. భార. ఆర.1.102.

క. పరివిలయవేళ మేరువుఁ, బరిమార్చుటఁజేసి
మేరుపాతనుఁ డనఁగాఁ, బరఁగినగణనాయ
కుఁ డొకఁ, డరు దెవ్వరికైనఁ బొగడ
నక్కజుఁడు శివా. శివ సా. 349.

అక్కట—అకట.

జ: అక్కటపడు.

అక్కటకట—అకట.

అక్కటకటా—అకట. నైష. 1. 108.

అక్కటక్కట(టా)—అకట.

అక్కటపడు అ. క్రి. (√అక్కట) సంతాపపడు.

ద్వి. అక్కటపడి తండ్రి యాత్మజుఁ జూచి,
మిక్కుటంబుగఁ దొలిమేనిదుష్కర్మ, ఫల
మిది మఱియొంటఁ బాయ దేభంగి, మల
హరుసద్భక్తమహిమన కాని. పండితా. దీక్ష.
35 పా.

అక్కటా—అకట. నైష. 2. 123.

అక్కటిక వి. కనికరము, దయ.

చ. ...న, న్నిట్టలమైనయక్కటిక నీవర కార్తుల
కిచ్చి తక్కితిఁగా. మార్క. 2. 127.

సీ. ఆదివరాహంబవై యారసాతలగత నైన
నన్ను నక్కటికతోడ, నుద్ధరించితివి. ...
భాగ. 4. 486.

జ. అక్కటికించు.

అక్కటికము—అక్కటిక.

ఉ. ...ఈ దురాత్మకుం, డక్కటికంబు లేక సతి
నంతలు వేసిననుం గృపారతిం,దక్కకతండ్రి
పాలడిగెధర్మజుఁడు...భార. శల్య.2.321.

సీ. అనపరాధులము మాయందు నక్కటికంబు పాటింపుమయ్య కృపీటజన్మ. నైష. 7. 90.

అక్కటికించు అ. క్రి. (√అక్కటిక) కరుణించు, జాలిపడు.

ఉ. నీజనని...అడల నక్కటికింప విదేమి పుత్త్రికా. శ్రీరం. మా. 10. 73.

అక్కడ వి. (అ + కడ : అక్కడనుండి, అక్కడకు. మొ. వృత్తియందు ఔపవిభక్తికమగును. ఉదా : అక్కడివారు, అక్కడిది. మొ.) 1. ఆచోటు. 2. ఆవైపు.

అక్కర వి. (క. అక్కరే.) ఆంధ్రభాషలోని జాతి పద్యవిశేషము. (ఇది మధ్యాక్కర, మహాక్కర, మధురాక్కర, అంతరాక్కర, అల్పాక్కర అని యయిదువిధములు. అక్కరశబ్దము సంజ్ఞావాచకముగాన సంస్కృత పదముతో సమసించినది.)

క. ...మహామధ్యా, మధురాంతరాల్పపూర్వ, గ్రథితాక్కర లైదు దనరు గ్రంథములందున్. అప్ప. 4. 279.

అక్కరము వి. (సం. అక్షరం, ప్రా. అక్ఖరం, అక్ఖరో. క. అక్కర. త. అక్కరం.)

1. అచ్చరము, అకారాదివర్ణము, వ్రాయి.
2. అక్కర.

మధ్యా. కర మొప్పు నిప్పాట నాఱుగణములు మధ్యాక్కరంబు. కవిజనా. జాతి. 26.

అక్కఱ వి. (క. అక్కఱ, అక్కఱు, అక్కఱె— 1. లోపము. 2. ప్రేమ. త. అక్కఱై.)

1. కొఱఁత, లోటు.

క. ఱెక్కలకొనలం గలిగిన, యిక్కాంచన మాసపడియెదే నృప నీకే, యక్కఱ దీనం దీఱెడు,నక్కట నీహారతేజ మబ్ధికిఁబోలెన్. నైష. 1. 108.

2. ఇబ్బంది, కష్టము.

గీ. నీమహత్త్వంబు మునివర్ణనీయ మట్లు, గాన దివిజుల కైనయక్కఱ దొలంగఁ,జేయుము. హరి. పూ. 4. 124.

ద్వి. కావున నిప్పు డక్కఱ వాపికొనఁగ, నేవిధంబున వెర వేమియుఁ గాన, మెడపక వను విక్రయించి చెల్లింపు,కడఁబడుఁ గొంతైనఁ గాళికుఋణము. ద్వి. హరిశ్చ. ఉ. 208.

క. రక్కసులఁ దునిమి దాసుల, యక్కఱ దీఱుచు జనార్దనాహ్వయమూర్తిన్. ఘటికా 1. 103.

3. ఆవశ్యకకార్యము, కావలసినపని ; ఆవశ్యకత, అవసరము.

గీ. చాల నక్కఱ యొదవినవేళ వచ్చి, పుచ్చుకొని యొదనుంచు నీవిచ్చువిత్త,ము.హరిశ్చ. 1. 205.

4. అపేక్ష, కోరిక.

గీ. మఱియుఁ గోరినవారియక్కఱలు తీర్చి. ఆము. 3. 53.

మ. ...నిన్ గ్రుచ్చి య,క్కఱ దీఱం బోరి నక్కునం గరము వీఁకం జేర్ప నీకిమ్మెయిన్, వఱదం ద్రోవఁగఁజేసెనే యకట దైవం బెందుఁ బొత్తున్ సుతా. భార. అర. 7. 342.

5. పూజ్యులయందలి అనురాగము.

(సారంగధరుఁడు కాళ్ళుచేతులువచ్చి యింటికి రాఁగా నతనిం జూచి తల్లిదండ్రులనుమాట.)

సీ. మానేరమి మనంబులో నుంప కిటు వచ్చి తక్కఱ గలయట్టి యనుఁగుఁబట్టి. సారంగ. 3. 264.

ఉ. ఇక్కరణిన్ సుహృజ్జనము లెంతయుఁగన్నులఁ గప్పుకొంచుఁ బే, రక్కఱఁ బూజసేయ...సారంగ. 3. 265.

6. స్నేహము, చెలిమి.

క. కాయమునకుఁ బ్రాణములకు, నేయక్కఱ యట్టిచెలిమి యానరునకుఁ బ,ద్మాయతలోచనునకు నే,నేయనువున మొఱఁగి యతనికిది యొఱఁగింతున్. చిత్ర భా. 5. 182.

(వ్యవ) ఆపండు నాకక్కఱలేదు. అక్కఱకు మాలినపని. వాఁడు అక్కఱకురాఁడు. అప్పు అక్కఱకు వచ్చునా! నీయక్కఱ తీఱినది.

జ. అక్కఱకత్తె. అక్కఱకాఁడు. అక్కఱగండఁడు. అక్కఱపడు. అక్కఱపాటు.

అక్కఱకత్తె విశే. (√అక్కఱ) అక్కఱ గలది. (స్త్రీ.)

అక్కఱకాఁడు వి. √అక్కఱ (త. అక్కఱైక్కారన్.) అక్కఱకలవాఁడు.

అక్కఱగండఁడు వి. (√అక్కఱ) అక్కఱ దీర్చువాఁడు.

ద్వి. ...సెట్టికొడుకులు దన్ను,వారిక నడుజాము వచ్చివేఁడినను, గోరినధనములు కొండు కొండనుచు, నక్కఱగండఁడై యప్పటప్పటికి, వెక్కసంబున నూర్వేలు నప్పిచ్చి. ద్వి.హరిశ్చ. ఉ. 477.

అక్కఱపడు అ. క్రి. √అక్కఱ. (త. అక్కఱైప్పడు.) ఆశపడు, కక్కుఱితిపడు.

చ...ని, న్నుఱవుగ నేను వేఁడుకొనయుక్తుఁడఁగాక మొఱంగి నన్ను న,క్కఱపడ నీవు వేఁడుటిది గర్జమె నిర్జితదైత్య చెప్పుమా. భార. ఆర. 7. 366.

క. కూటికి నక్కఱపడి యీ,లాటేశ్వరువీట లోపలన్ ...భి,క్షాటనమొనర్తు. దశకు.4.6.

2. ఇబ్బందిపడు, కష్టపడు.

చ. తెఱచిననోరతో నొదవు తీవ్రపు మృత్యువుకోఱ యీఁతగం, నఱుముటగాదె మాధవునకప్రియ మిట్లొనరించు టింద్రుఁడుం,బఱిపఱిగాక పోఁగలఁడె బాహుమదంబున వాసుదేవు న,క్కఱపడఁజేసి రిట్టివిధిఁ గానరుగాక దురాత్ము లేమియున్. హరి. ఉ. 8. 7.

అక్కఱపాటు వి. √అక్కఱ (త. అక్కఱైప్పాడు.)

1. లోపము, కొఱఁత.

(వేను) క. మఱియుఁ బ్రమాదాదులఁ జే,చెఱఁగక పైపాటుకు లేక యెక్కటి శయ్యం, గఱచుకొని తనకు నేయ,క్కఱపాటును లేక కొంతకాలము గడపెన్. వేం. పంచ. 1. 415.

2. ఇబ్బంది, కష్టము.

ఉ. అక్కఱపాటు వచ్చుసమయంబునఁ జుట్టము లొక్క రొక్కరిన్, మక్కువ నుద్ధరించుటలు మైత్రికిఁ జూడఁగ యుక్తమేసుమీ. భా. శత. 3.

అక్కలకర వి. (సం. ఆకారకరభః. సాల. ని., ప్రా. అక్కారా. మరా. అక్కలకరా. హిం. అకరకరా. త. అక్కల, అక్కలకరే. త. అక్కిరాకరం, అక్కిరాకారం.) మూలికా విశేషము.

సీ. అన్నభేదియు వస యక్కలకర పంచలవణచవ్యములు కోశము మణిసిల. హంస. 2.227.

(వ్యావ) అక్కలకఱ్ఱ.

అక్కలవాడ వి. (√అక్క) వంటలక్కలుండువీథి.

గీ. అంత మధ్యాహ్నసమయ మౌనపుడుగాని, వేడుకై యుండ దక్కలవాడ సొరఁగ. క్రీడా. 114.

అక్కలి వి. తరంగము, అల.

క. తగులువడి యపుడు వడిసెడి, గగనమణిరథంబు దోఁగలువడి నిలిచెన్, బొగరుమొగకడలియక్కలిఁ, దగిలి నిలువఁబడిన ఘనవిత్తియుంబోలెన్. కాశీ. 1.183, 2.98.

అక్కలు అ. క్రి. ముడుఁగు.

ఉ. ప్రక్కలు వంచు వంచి మునిపండ్లును బండ్లను రాచు రాచిఱొ,మ్మక్కలఁజేయుఁ జేసి తల యల్లనఁ గాళుల సందు సందిలో,చక్కికి నొక్కు నొక్కి యిరుచంబడ గుమ్మడిమూట గట్టి వీఁ,పెక్కి దువాళిచేసి చలి యిక్కడ నక్కడఁ బెట్టు వేకువన్. క్రీడా. 46.

జ. అక్కళించు.

అక్కళించు స. క్రి. √అక్కలు. (క. అక్కుళిసు, అక్కళిసు.) - పొట్ట, ఱొమ్ము - ముడుఁగఁ జేయు, తగ్గించు.

సీ. ఐణేయమైన యొడ్డాణంబులవణిచే నక్కళించిన పొట్ట మక్కళించి. మనుచ. 1.59.

(వ్యావ) ఏదీ నీపొట్ట అక్కళింపుము చూచెదను.

అక్కవాడ—అక్కలవాడ.

గీ. దర్పపోటులఁ దిని తేనితఱుల మైత్రి,నంటి పిత్తశేషము భుజించి యదియు నెడల, నక్కవాడల నఱకూళ్లు మెక్కి...ఆము. 6.69.

గీ. వార్చి వచ్చెద నటుపోయి వనరుహాక్షి, యెచ్చటికి వార్వఁబోయెద రెఱుఁగఁ జెప్పుఁ, డక్కవాడకు మేము బ్రాహ్మణుల మగుట. క్రీడా. 189.

అక్కసము వి. (క. అక్కస–ప్రేమ) 1. దయ, కనికరము.

సీ. ...అక్కటికం బన నక్కస మన, నిబ్బరిక మనఁ గనికరం బనంగను గారుణ్యసంజ్ఞలై మీఱుచుండు. ఆం భా. 1. 131.

2. ఆగ్రహము, కోపము.

గీ. ...అక్కస మెసంగి రావణుఁడు...

క. పడవాళ్లఁ బిలిచి...దురమున కేఁగుదేరవలె నని...భేరి వ్రేయఁగాఁ జేయుటయున్. అచ్చ. రా. యు. 200, 201.

అక్కసి విశే. (√అక్కసు) అక్కసు గలవాఁడు. (శ. ర.)

అక్కసు–అక్కస్సు. వి. ఆగ్రహము, కోపము. (శ. ర.)

జ. అక్కసి, అక్కసుకాఁడు.

అక్కసుకాఁడు *విశే. అక్కసు కలవాఁడు, ఆగ్రహము కలవాఁడు (శ. ర.)*

అక్కస్సు–అక్కసు. (వ్యవ.)

అక్కి వి. చర్మరోగవిశేషము. (బ్రౌ.)

అక్కిబిక్కిదండ వి. బాలక్రీడావిశేషము. హంస. 3. 146.

అక్కిలి–అంకిలి². వి. కలఁత; విచారము.

ఉ. ఒక్కటి మున్ను వచ్చుటయు నున్నవి రామికి బెగ్గడిల్లుదు,న్మక్కువ మన్కిపట్టునకు మాపున నన్నియు వచ్చెనేని నే,నక్కిలి తేఱి తక్కళల మారయ నుండుదు రేయి. మార్క. 8. 66.

జ. అక్కిలిపడు.

అక్కిలిపడు అ. క్రి. (√అక్కిలి) 1. కలఁతపడు.

ద్వి. అక్కిలిపడి ఱెప్పలల్ల మోడ్చుచును. బస. పు. 7. 691.

2. పోవు, చెడు.

ద్వి. గ్రక్కునఁ బఱతెంచి కాళ్లపైఁ బడిన, నక్కిలిపడునె నీయయగారితనము. పండితా. పురా. 101 పొ.

అక్కు వి. 1. ఱొమ్ము, వక్షము.

సీ. చెలువంపుఁ జలువరాపెజ్జఁ బండినవాని నక్కున సిరి నిడి చొక్కువాని. అచ్చ. రా. బాల. 62.

2. గుండె.

క. ...మౌనిపృథుహుంకార, మ్మక్కు పగులఁ జేయఁగ...దశా. 2. 38.

ద్వి. అక్కుమాలినభంగి నగ్రహారంబు, సక్కన మీకెట్లు సనఁజొర వచ్చు. బస. పు. 7. 181. (అక్కుమాలినభంగి – గుండెలు లేనట్లు; నిర్భయముగా.)

జ. అక్కుగొట్టు, అక్కుముల్లు.

అక్కుగొట్టు వి. (√అక్కు – చూ. కొట్టు). హృదయశల్యము.

సీ. అమరాదులకు వెల్ల నక్కుగొట్టైనకుజంభు భయంకరుఁ జంపి. ...మార్క. 7. 279. (మనస్సునకు బాధ కలిగించువాఁడు అని భావము.)

అక్కుపక్షి *వి. బక్కవానికి ఉపమానముగా గ్రహింపఁబడు నొకానొకపక్షి ?*

ఉదా: వాఁడు అక్కుపక్షివలె ఉన్నాఁడు.

అక్కుముల్లు వి. (√అక్కు–చూ. ముల్లు.) హృదయకంటకము, మనస్సునకుఁ గలుగు బాధ.

ద్వి ...వింశతిభుజుని..., నిఖిలబంధులతోడ నెట్టన చంపి, నఖిలలోకములకు నక్కుముల్లణఁగ. రం. రా. ఉ. 107 పొ 9 పం.

అక్కుళ్లు వి. బ. (క. తు. అక్కి–బియ్యము. త. అక్కమ్–ధాన్యము.) ఒక విధమగు వరి ధాన్యము. (వీనిలోని భేదములు – సన్నక్కుళ్లు, తూర్పక్కుళ్లు. మొ.)

అక్తము సం. విశే. (అ. ఆ. అ.) 1. పూయఁబడినది. (ఉదా: శోణితాక్తము, ఘృతాక్తము, తైలాక్తము. మొ.) 2. వ్యక్తము, స్పష్టమైనది. 3. వన్నె పెట్టఁబడినది. 4. వ్యాప్తము. 5. గతము. 6. పరిచ్ఛిన్నము, పరిమితము.

అక్త్రము సం. వి. అ. న. కవచము. (వాచ.)

అక్రమము సం. విశే. (అ. ఆ. అ.) 1. క్రమము లేనిది. 2. పాదములు లేనిది. వి. అ. పుం. 1. క్రమముతప్పుట, గడబిడి. 2. గమనము లేమి. 3. ఔచిత్యము లేమి, మర్యాద మీఱుట.

అక్రాంత సం. వి. ఆ. స్త్రీ. వాఁకుడు (వ్య. వి.)

అక్రియ సం. వి. ఆ. స్త్రీ. 1. పనిలేకుండుట. 2. ముఖ్యకృత్యములు మానుట.

అక్రియుఁడు సం. విశ. (అ. ఆ. అ.) 1. పని చేయనివాఁడు, సోమరి. 2. ముఖ్యకృత్యములు లేనివాఁడు. 3. విహితాచారములు అనుష్ఠింపనివాఁడు.

అక్రూరుఁడు సం. విశ. (అ. ఆ. అ.) క్రూరుఁడు కానివాఁడు, సౌమ్యుఁడు. వి. అ. పుం. శ్రీకృష్ణుని చుట్టమగు నొకానొక యాదవుఁడు.

అక్రోధనుఁడు సం. విశ. (అ. ఆ. అ.) కోపములేనివాఁడు.

క. ...అక్రోధనుఁడు కరం బధికుఁ డింద్రుడు
తత్త్వవిధిజ్ఞుల్. భార. ఆది. 3. 146.

వి. అ. పుం. అయుతాయువుపుత్త్రుఁ డగునొక రాజు.

అక్లిక సం. వి. ఆ. స్త్రీ. నీలిమొక్క.

అక్లిన్నవర్త్మము సం. వి. న్. న. ఒకానొక నేత్రరోగము.

అక్లిష్టము సం. విశ. (అ. ఆ. అ.) 1. అలయిక చెందనిది. 2. చెడనిది. 3. అశ్రమముగా సాధింపఁబడినది. 4. సుబోధము, క్లిష్టముకానిది (పదము, అన్వయము.)

అక్షకము సం. వి. అ. పుం. తినిశము, నెమ్మి (వృ.వి.)

అక్షకూటము సం. వి. అ. పుం. కంటిపాప, కనీనిక.

అక్షగ్లహము సం. వి. అ. పుం. జూదము.

అక్షజము సం. వి. అ. న, 1. ప్రత్యక్షజ్ఞానము. 2. వజ్రాయుధము. 3. వజ్రము.

అక్షణము సం. విశ. (అ. ఆ. అ.) 1. కాలోచితము కానిది. 2. తెలివి లేనిది.

అక్షత సం. వి. ఆ. స్త్రీ. కర్కటశృంగి యను ఓషధి.

అక్షతత్త్వము సం. వి. అ. న. ద్యూతకళ.

అక్షతము సం. విశ. (అ. ఆ. అ.) 1. నొప్పింపఁబడనిది, గాయపడనిది. 2. విఱువఁబడనిది. 3. పగులఁగొట్టఁబడనిది. 4. దంపఁబడనిది.

వి. అ. పుం. 1. బియ్యము 2. యవధాన్యము.
న. 1. ధాన్యము. 2. క్షయములేమి; శుభస్థితి.

అక్షతయోని సం. వి. ఇ. స్త్రీ. సంభోగ మెఱుఁగని స్త్రీ.

అక్షత(ము)లు (ఇది చరిత్రాదులలోనిది.) సం. వి. అ. పుం. బ. సేసఁబ్రాలు, అక్షింతలు.
వసు. 1. 152. మనుచ. 5. 95.

అక్షతుఁడు సం. వి. అ. పుం. 1. శివుఁడు. 2. నపుంసకుఁడు.

అక్షదర్శకుఁడు సం. వి. అ. పుం. 1. న్యాయవిచారణకర్త. 2. జూదమందలిన్యాయాన్యాయములను పరిష్కరించువాఁడు.

అక్షదృక్కు (దృశుఁడు). సం. వి. శ్. పుం— అక్షదర్శకుఁడు.

అక్షదేవి సం. వి. న్. పుం. జూదరి.

అక్షద్యువు సం. వి. ఉ. పుం. జూదరి.

అక్షద్యూతము సం. వి. అ. న. జూదము.

అక్షద్యూతికము సం. వి. అ. న. జూదమునందలి జగడము.

అక్షద్రుగ్ధుఁడు సం. విశ. (అ. ఆ. అ.) జూదమున మోసపోయినవాఁడు, జూదమున ఓడినవాఁడు.

అక్షధరము సం. వి. అ. పుం. 1. శాఖోట మను ముండ్లచెట్టు. 2. చక్రము.

అక్షధరుఁడు సం. విశ. (అ. ఆ. అ.) అక్షము ధరించువాఁడు. వి. అ. పుం. విష్ణువు.

అక్షధూర్తిలము సం. వి. అ. పుం. బండియెద్దు.

అక్షధూర్తుఁడు సం. విశ. (అ. ఆ. అ.) జూదరి.

అక్షపటలము సం. వి. అ. పుం. 1. న్యాయసభ. 2. వ్యవహారపత్రములుంచుకొట్టు. 3. అక్షిపటల మనునేత్రరోగము. కంటిపొర.

అక్షపటలుఁడు సం. వి. అ. పుం, న్యాయాధికారి.

అక్షపాదుఁడు సం. వి. అ. పుం-పాదమున కన్ను గలవాఁడు-గౌతముఁడు. (ఇతఁడు న్యాయశాస్త్రకర్త.)

అక్షపీడ సం. వి. ఆ. స్త్రీ. 1. ఇంద్రియములకుఁ గలుగుబాధ. 2. యవతిక్త అనుతీఁగ.

అక్షమ సం. వి. అ. స్త్రీ. 1. ఓర్వలేమి, ఈర్ష్య. 2. ఓర్పులేమి.

అక్షమదము సం. వి. అ. పుం. 1. ద్యూతవ్యసనము. 2. ఇంద్రియములమత్తత.

అక్షమము సం. విణ. (అ. ఆ. అ.) 1. శక్తిలేనిది, అశక్తము. 2. ఓర్పులేనిది.

అక్షమాల సం. వి. ఆ. స్త్రీ. 1-అకారము మొదలు క్షకారము వఱకుఁ గలవర్ణములమాలిక; ఆ వర్ణములకు మాఱుగా స్ఫటికములు. మొ. గ్రుచ్చినమాల-తావళము. 2. అరుంధతి.

అక్షము సం. వి. అ. పుం. 1. ఇరుసు. 2. జ్యోతిశ్చక్రముయొక్క అక్షదండము. 3. బండి, రథము. 4. బండిచక్రము. 5. తుషము, ఊఁక. 6. తులాదండము. త్రాసుగడ. 7. (జ్యోతి) దక్షిణోత్తరధ్రువమధ్యప్రదేశము. 8. పాచిక, సారె. 9. రుద్రాక్షము (వృ.వి.) 10. పదునాఱుమాషములయెత్తు, కర్షము. 11. విభీతకము, తాండ్ర (వృ.వి.) (దీనివిత్తులు పాచికలుగా ఉపయోగింతురు.) 12. ఇంద్రాక్షము (వృ వి.). 13. సర్పము 14. జూదము. 15. వ్యవహారము; అభియోగము, వ్యాజ్యము. 16. కణఁతక్రింది భాగము. న. 1. ఇంద్రియము. 2. సౌవర్చలమనెడియుప్పు. 3. మైలుతుత్తము.

అక్షయ సం. వి. ఆ. స్త్రీ. అక్షయపుణ్యమును గలిగించునొకతిథి.

అక్షయతృతీయ సం. వి. ఆ. స్త్రీ. వైశాఖశుక్లతృతీయ.

అక్షయము సం. విణ. (అ. ఆ. అ.) 1. క్షయములేనిది, తఱుఁగనిది; నశింపనిది. 2. ఇల్లు లేనిది. వి. అ. పుం. పరమాత్మ.

అక్షయ్యనవమి సం. వి. ఈ. స్త్రీ. ఆశ్వయుజశుక్లనవమి.

అక్షయ్యము సం. విణ. (అ. ఆ. అ.) క్షయింపఁజేయుటకు శక్యము గానిది.

అక్షయ్యోదకము సం. వి. అ. న. శ్రాద్ధమున పిండదానమునకుఁ బిదప తేనెయును నువ్వులును గలిపి యిచ్చెడుజలము.

అక్షరచణుఁడు సం. విణ. (అ. ఆ. అ.) అక్షరముల వ్రాఁతయందు నేర్పరి, వ్రాఁతకాఁడు.

అక్షరచుంచువు సం. విణ. (ఉ.)—అక్షరచణుఁడు.

అక్షరచ్ఛందస్సు(దము) సం. వి. స్. న. అక్షరగణములచే నేర్పడువృత్తములఁగూర్చి చెప్పెడి ఛందస్సు.

అక్షరచ్యుతకము సం. వి. అ. న. పదములో నొక యక్షరమును తీసివేయుటచే మిగిలినదానికి మఱియొక యర్థము స్ఫురింపఁజేయుచిత్రకవిత్వభేదము. (కరేణుశబ్దమందలి 'క' తీసివేయఁగా శేషించిన 'రేణు' శబ్దమువలన 'పరాగ' మను నర్థము స్ఫురించుచున్నది.

అక్షరజనని సం. వి. ఈ. స్త్రీ-అక్షరములను పుట్టించునది-లేఖిని. (క) గంటము. (చ) కలము.

అక్షరజీవకుఁడు సం. విణ. (అ. ఎకా. అ.) వ్రాఁతవృత్తివలన జీవించువాఁడు.

అక్షరజీవి సం. విణ. (న్. నీ. న్.)—అక్షరజీవకుఁడు.

అక్షరజీవికుఁడు సం—అక్షరజీవకుఁడు.

అక్షరతూలిక సం. వి. ఆ. స్త్రీ-చిత్తరువు వ్రాయుటకు తూలికవలెనే అక్షరములు వ్రాయుటకుపయోగించునది-లేఖిని, కలము.

అక్షరన్యాసము సం. వి. అ. పుం. 1. లిపి. 2. వ్రాయుట. 3. వ్రాయఁబడినపత్రిక. 4. వర్ణసముదాయము. 5. తంత్రశాస్త్రప్రకారము అక్షరము లుచ్చరించుచు హృదయాదిస్థానములు స్పృశించుట.

అక్షరభూమిక సం. వి. ఆ. స్త్రీ. వ్రాయుట కుపయోగించుపలక.

అక్షరము సం. విణ. (అ. ఆ. అ.) 1. నశింపనిది. (జీవాత్మ, పరమాత్మ.) 2. స్థిరమైనది, మాఱనిది. వి. అ. పుం. ఖడ్గము. న. 1. అకారాదివర్ణము. 2. ఓంకారము. 3. పరబ్రహ్మము. 4. తపస్సు. 5. యజ్ఞము. 6. జలము, 7. ఆకాశము. 8. మోక్షము. 9. ఒకకాలమానము. (కాష్ఠలో అయిదవపాలు)

అక్షరముఖుఁడు సం. విణ, (అ. ఆ, ఈ. అ. మా, అభిముఖుఁడు.) 1. అక్షరాస్యుఁడు, అక్షరములు వచ్చినవాఁడు. 2. శాస్త్రములు వచ్చినవాఁడు.

అక్షరముష్టిక సం. వి. ఆ. స్త్రీ. వ్రేళ్లసంజ్ఞలచేత మాటాడుట.

అక్షరవిన్యాసము సం—అక్షరన్యాసము.

అక్షరార్థము సం. వి. అ. పుం. శబ్దార్థము. (వ్యతి. తాత్పర్యార్థము)

అక్షరాస్యుఁడు సం. విశే. (అ. ఆ. అ.) — అక్షరముఖుఁడు.

అక్షరి సం. వి. ఈ. స్త్రీ. వర్షాకాలము.

అక్షర్యము సం. విశే. (అ. ఆ. అ.) 1. అక్షరముల నుండి పుట్టునది. 2. అక్షరములయందుండునది.

అక్షవతి సం. వి. ఈ. స్త్రీ. జూదము, పాచికలాట.

అక్షవాటము సం. వి. అ పుం. జూద మాడుచోటు. 2. నెత్తపలక. 3. జెట్లు పట్లుపట్టుచోటు, మల్లభూమి.

అక్షవాముఁడు సం. వి. అ. పుం. జూదమున అన్యాయముగా ప్రవర్తించువాఁడు.

అక్షవిద్య సం. వి. అ. స్త్రీ. ద్యూతకళ.

అక్షవృత్తము సం. విశే. (అ. ఆ. అ.) 1. జూదమున ఆసక్తికలది. 2. జూదమున జరిగినది.

అక్షశౌండుఁడు సం. విశే. (అ. ఆ. అ.) జూదమందు నేర్పరి.

అక్షసూత్రము సం. వి. అ. న. జపమాల.

అక్షహృదయము సం. వి. అ. న. 1. ద్యూతరహస్యము, జూదమందలిగుట్టు. 2. అధిక సంఖ్యాకములగు వస్తువులనైనను లెక్కింపకయే చూచిన మాత్రమున మొత్తము చెప్పఁగలశక్తి నిచ్చువిద్య.

క. ఇది యక్షహృదయ మనఁగా, విదితం బగు
విద్య ...భార. అర. 2. 175.

అక్షాంతి సం.వి.ఇ.స్త్రీ. 1. ఓర్వలేనితనము, ఈర్ష్య. 2. ఓర్పులేమి.

అక్షారలవణము సం. వి. అ. న. 1—చవుటిమట్టిచే కలుగు కృత్రిమపుటుప్పు కానిది-స్వభావసిద్ధమైన యుప్పు. (సైంధవలవణము, మొ.) 2. ఆవుపాలు, ఆవునెయ్యి, బియ్యము, మొ. కొన్ని పదార్థములవర్గము. (గోక్షీరం గోఘృతం చైవ ధాన్యముద్గా స్తిలా యవాః, సాముద్ర సైంధవం చైవ అక్షార లవణం స్మృతం.)

అక్షావపనము సం. వి. అ. న. నెత్తపలక, పాచికలాడెడుపలక.

అక్షావాపుఁడు సం. వి. అ. పుం-పాచికలు వేయువాఁడు — జూదరి.

అక్షి సం. వి. ఇ. న. 1. కన్ను. (అవ్యయీభావములోను బహువ్రీహిలోను ఉత్తరపదమైనప్పుడు అకారాంత మగును. ఉదా : సమక్షము. జలజాక్షుఁడు-స్త్రీ లింగమున 'జలజాక్షి'.) 2. రెండనుసంఖ్య.

అక్షింతలు వి. బ. (సం. అక్షతాః. 'అక్షతలు' అనుపదమునుండి వచ్చిన రూపము.) పూజించునప్పుడును ఆశీర్వదించునప్పుడును ఉపయోగించు బియ్యము; బొట్టుగా నుపయోగించు బియ్యము; తిలకమున కుపయోగించు కుంకుము, మొ. ద్రవ్యము.

మ. పరదేశంబు విభుండు చన్న పిదపన్
బ్రాణేశురాకన్ నిరంతరమున్ గోరుచు
మేను మాసి చెవుల స్సక్కాకులున్ జేతు
లన్, సౌరిదిం గాంజులు నల్లపూస లయుతన్
జూపట్టుచుండంగ సుందరి యక్షింతల
బొట్టును బసుపు మోదం బొప్పఁ దాల్పం
దగున్. రుక్మాం. 4.89.

అక్షికంపము సం. వి. అ. పుం. ఱెప్పపాటు.

అక్షికము సం. వి. అ. పుం. రంజనద్రుమము (వృ.వి.)

అక్షికూటకము సం. వి. అ. న. నేత్రగోళము, కనుగ్రుడ్డు.

అక్షిగతుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. కంటిలో మెరమెరలాడువాఁడు-ద్వేషింపఁదగినవాఁడు. 2. కంటిని పొందినవాఁడు — గోచరుఁడు, కనఁబడువాఁడు.

అక్షిగోళము సం. వి. అ. పుం. కనుగ్రుడ్డు.

అక్షిజాహము సం. వి. అ. పుం. నేత్రమూలము, కంటికొలికి.

అక్షిపటలము సం. వి. అ. న. కంటిపొర.

అక్షిభేషజము సం. వి. అ. న. 1. కాటుక, కంటిమందు. 2. ఎఱ్ఱలొద్దుగు, పట్టికాలోధ్రము (వృ.వి.) (ఇది నేత్రరోగములకు మందు)

అక్షిభ్రువము సం. వి. అ. న. కన్నులును కనుబొమ్మలును. (సమాహారద్వంద్వము.)

అక్షివికూణితము సం. వి. అ. న. — లజ్జాదులచే కొంచెము సంకుచితమైన కంటిచూపు–కడగంటిచూపు,కటాక్షదృష్టి, క్రేఁగంటిచూపు.

అక్షీకము సం. అక్షికము.

అక్షీబము సం. విశే. (అ. ఆ. అ.) మత్తులేనిది, మత్తిల్లనిది. వి.అ.పుం. శోభాంజనము, మునగ (వృ.వి.) న. సముద్రలవణము.

అక్షీవము సం—అక్షీబము.

అక్షుఁడు సం. వి. అ. పుం. 1. గరుడుఁడు. 2. రావణుని కొడుకులలోనొకఁడు. 3. ఆత్మ. 4. ఆత్మజ్ఞాని.

అక్షేత్రము సం. విశే. (అ. ఆ .అ.) చేలు లేనిది. వి. అ. న. 1. పండనిపొలము, ఊషరక్షేత్రము. 2. (క్షేత్రగ) అనుపపన్న క్షేత్రము.

శ్లో. ధృష్టోద్దిష్ట మృజుభుజం క్షేత్రం యత్రైక
బాహుత స్స్వల్పా,తదితరభుజయుతి రథ
వా తుల్యా జ్ఞేయం తదక్షేత్రం (లీలావతి.
క్షేత్రవ్యవహారము.)

అక్షోటము సం. వి. అ. పుం. కొండగోఁగు (వృ.వి.)

అక్షోడము సం- అక్షోటము.

అక్షోభము సం. విశే. (అ. ఆ. అ.) కలఁత లేనిది. వి. అ. పుం. 1, ఏనుఁగును కట్టు కంబము, ఆలానము. 2. కలఁతలేమి.

అక్షోహిణి సం—అక్షౌహిణి.

క. బాహుబలఘనుఁడు భీముఁడు, సాహసర
సికాత్ముఁడయిన సాత్యకియు మహో,
గ్రాహవభూమి సహస్రాక్షౌహిణు లట్ల
గుట మీరు చూడరె యెందుఁ. భార.
ఉద్యో. 1. 286.

(దీనికి ప్రయోగము క్వాచిత్కముగా నున్నది.)

అక్షౌహిణి సం. వి. ఈ. స్త్రీ. సేనావిశేషము. (21870 రథములును, అన్నియే గజములును, 65610 అశ్వములును, 109350 పదాతులును గలిగినసేన.)

అఖండద్వాదశి. సం. వి. ఈ. స్త్రీ. మార్గశీర్ష శుక్లపక్షద్వాదశి.

అఖండము సం. విశే. (అ. ఆ. అ.) సంపూర్ణము, నిండైనది.

అఖండితము సం. విశే. (అ. ఆ. అ., 1. విఘటింపఁబడనిది. 2. అవిచ్ఛిన్నమైనది, ఎడతెగనిది. 3. అకుంఠితము; తక్కువ పఱుపఁబడనిది. (పౌరుషము, మొ.) 4. ఖండింపఁబడనిది. (వాదము, మొ.)

అఖట్టము సం. వి. అ. పుం. ప్రియాలము, మోరటి (వృ.వి.)

అఖర్వము సం. విశే. (అ. ఆ. అ.) 1. పొట్టిది గానిది. 2. అల్పము కానిది, అధికము.

అఖాతము సం. విశే. (అ. ఆ. అ.) త్రవ్వఁబడనిది. వి. అ. న. మనుష్యులచేత త్రవ్వఁబడని సముద్రాదికము, దేవఖాతము.

అఖిలము సం. విశే. (అ. ఆ. అ.) 1. సమస్తము. 2. దున్నఁబడినది. (నేల)

అఖ్యాతి^{1} సం. వి. ఇ. స్త్రీ. అపకీర్తి.

అఖ్యాతి^{2} భ్రమవిషయమున మీమాంస మతము (ఈమతమున 'ఇదం రజతం' అను భ్రమస్థలమున ఇదంపదార్థ మగుశుక్తికి ప్రత్యక్షము రజతమునకు స్మృతి అని జ్ఞానద్వయమును ఈ జ్ఞానద్వయమునకు భేదాగ్రహమును అటులే తద్విషయములకు భేదాగ్రహమును అంగీకరింపఁబడినవి. మఱియును రజతార్థికి ఇదంపదార్థమందు ప్రవృత్తి ఇదంపదార్థరజతములకు భేదాగ్రహము ఇదంపదార్థ ప్రత్యక్షము రజతస్మృతి అనుకారణ త్రయమువలన కలుగును అని సమర్థింపఁబడినది)

అగంత్రపాటు వి. ఒకానొక మొక్క (గ్రా.)

అగచరము సం. వి. అ. పుం. చెట్టుఁ ద్రిమ్మరి, కోఁతి.

అగచాటు వి. ఆపద. కష్టము

గీ...అగచాటు బా మనఁ బరఁగుఁ గష్ట
ము...ఆం. భా. 1. 150.

అగచాటులు(ట్లు) వి. (క. అగచాట్లు,అగచాటులు. అగచు–నొక్కు) కష్టములు, ఆపదలు, కడగండ్లు.

ఉ. ఓయగజాత ! యేమిటి కయో యగచాటులు చెందుకార్యముల్. పార్వ. 4. 154.

వ. దైవమా ! ఇటువంటియగచాట్లు పగవారికైనన్ దగవుసుమీ యని కన్నీరు నించువారును... ఉ. రా. 6.348.

జ. అగచాట్లపోతు, అగచాట్లమారి.

అగచాట్లపోతు. విశే. (√అగచాట్లు)-కష్టములు కలిగించుస్వభావము కలవాఁడు-దుష్టుడు.

సీ.... మొప్పె గోపు పోలెవాఁ డగచాట్లపోతు దుర్మార్గుండు...హంస. 5. 113.

అగచాట్లమారి—అగచాట్లపోతు.

'కష్టాత్ముఁడు' అని ఆం. భా. 3. 14.

అగజము సం. విశే. (అ. ఆ. అ.) 1. పర్వతమునుండి పుట్టినది. 2. పర్వతమందు పుట్టినది. 3. చెట్టునుండి పుట్టినది. వి. అ. న. సిలాజిత్తు.

అగజాత సం. వి. ఆ. స్త్రీ. 1. పార్వతి. 2. గిరిక. (వసురాజు భార్య)

అగడత— అగడ్త, అగడిత. వి. (సం. ఆఖాతః. ప్రా. ఆహోడ,ఆహోత. క. అగడ, అగడు, అగడత, అగడ్తె. అగడు– త్రవ్వు. త. అగళి. తు. అగర్, అగళ్.) 1. పరిఖ, కందకము.

వ. అగడతం బడి మునింగి దరిఁజేరి... రా. వి. 5. 32.

2. బురదగుంట.

క. నక్కలు బొక్కలు వెదకును,నక్కఱతోనూరఁబంది యగడత వెదకున్.సూరనచాటువు.

అగడాడు అ. క్రి. (√అగడు) ప్రేలు, వదరు. (విరహిణి చేసెడియుపాలంభము.)

చ. అల జలజారి వైరి యగడాడెడుచిల్కయనన్ బజాతి బల్,తులువ చకోర... చంద్రా. 4. 183.

అగడిత—అగడత.
(పరిఖ, కందకము)

ద్వి. వడిఁ జొచ్చి యట్టళ్ల వడిఁ గూలఁదన్ని, యడరి కోటలఁ ప్రాఁకి యగడిత లూడ్చి. రం. రా. యు. 281. పొ. 31. పం.

అగడు—అవడు. వి. (క. అగడు—కొంటెతనము, నీచత్వము. త. అగడు—దౌష్ట్యము.) నింద, అవ్వ.

సీ. దానికే ల్వసులక్ష్మిఁ బూనఁజేయనిట్టు తమ్ములఁ బంకాప్తిఁ దార్చునగడు. వసు. 1. 107.

విశే. 1. హీనము, నీచము, నింద్యము.

ఆ...అగడుమనికిఁ దలఁచి. ప్రబంధ. 743.

2. బెదరినది, చెదరినది.

లయగ్రా... కా,శ్మీరకృత సేతువులదారిఁ జను చో నచటఁ గూరుకలహంస లగడై రొదలు సేయన్. వసు. 2.22, ఉ. హరిశ్చ. 3.67.

జ. అగడాడు, అగడుఁగాకి, అగడుచేయు, అగడుపడు, అగడుపఱుచు.

అగడుఁగాకి విశే. (√అగడు)అల్లరి చేయువాఁడు.

గీ,...ఆగడీలు మహాధూర్తు లగడుఁగాకు,లుద్ధతులు గొంట్లు పలుగాకులు...గయ్యాళు లగుచు...హరి. 5. 10.

అగడుచేయు స. క్రి. (√అగడు) 1. నిందించు.

వ...వేదంబు ప్రమాణంబు గాదనియును నాగమంబుల నగడుసేసియు ధర్మంబులమర్మంబు లుచ్చిపోనాడియు. నైష. 7. 88.

2. రట్టుచేయు, అల్లరిచేయు.

సీ. అపకీర్తి వచ్చిన నడఁపక యింటివాఁ డగడు చేయుట దోస మనెడువారు. శుక. 4. 46.

గీ. ఏ లగడుసేసెదరె ముద్దరాలి ననుచుఁ బలికె రుక్మిణి...విజ. వి. 3. 28.

3. చిన్నపుచ్చు, తక్కువపఱచు.

చ. చెలియలలోన నన్నగడుసేసెదవే రఘురామ యంచుఁ జెం,గలువ వధూటి భర్తయెదఁ గ్రమ్మఁగ వైచిన...ఉ. రా. 6. 104.
(చీఁకటి వర్ణనము.)

సీ. ఋభుగణ ప్రభుమణిఘృణుల మల్లసమాడి హాళికటీపటలీల నగడుచేసి. పె. శకుం. 2. 182.

అగడుపడు(డ్పడు) అ. క్రి. (√అగడు) 1. నింద

గీ. గుట్టు నానయు విడనాడి కొంగుపఱచి, యగడువడి పడిచి పడసినట్టిపసిఁడి, కటకటా యే మిటికి నెక్కె గడనవంక, నేమి గంటిని దొడుసు నా కేల యనుచు. విప్ర. 2. 17.

2. క్షోభపడు, కలఁత నొందు.

క. బెగడ వల దనుచు బెట్టిద,మగునెవ్వగ నగడు పడుచు నాఁడుపడుచు తే,పగవారికి వల దన నా,పగవారికి నేల యొసఁగెఁ బద్మజుఁ డనుచున్. వసు. 6. 62.

చ. గడితపు ఱెక్క గాడ్పుల జగంబు లగడ్పడి తాఱుమాఱుగా ..అచ్చ. రా.యు. 162.

అగడుపఱచు స. క్రి. (√అగడుపడు)—అగడు చేయు.

(నలఁగఁజేయు, పీడించు.)

సీ. అంటినఁ గందుపూవంటినీనునుమేను మగువ యేదుర్జాతి యగడుపఱచె. ఉ.రా. 4. 227.

అగడ్త—అగడత.

(పరిఖ, కందకము)

సా: అగడ్తలోఁబడ్డ పిల్లికి అదే వైకుంఠము. గచ్చకాయలకుఁ గొన్నగుల్లము అగడ్త దాఁటునా?

అగణ్యము సం. విణ. (అ. ఆ. అ.) 1. లెక్కింప శక్యము గానిది; అమితము. 2. ఎన్నఁ దగనిది, లెక్కసేయఁ దగనిది.

అగతి సం. విణ. (ఇ.)—అగతికము. వి. ఇ. స్త్రీ. -గతిలేమి-1. ఉపాయములేమి. 2. దిక్కులేమి, ఆధారములేమి. 3. గమనములేమి.

అగతికము సం. విణ. (అ. ఆ. అ.) గతిలేనిది- 1. దిక్కుమాలినది ఆధారములేనిది. 2. ఉపాయాంతరము లేనియప్పుడు చేయఁదగినది

శ్లో...దండస్త్వగతికా గతిః. యాజ్ఞ.1.346.

3. గమనములేనిది.

అగత్యము విణ. (సం. అగతికమ్ ప్రా. అగతిఅం. త.తు. అగత్యత. అగత్తియం.) ఆవశ్యకము, అనివార్యము, తప్పనిది.

ఉదా: నే నగత్యమైనపనిమీఁద వెళ్లినాను.

నేను అగత్యముగా వెళ్లవలసివచ్చినది.

వి. ఆవశ్యకత.

ఉదా: ఆనష్టము పెట్టుకొనుటకు నా కగత్యము లేదు.

(ఇది వాడుకభాషలోనే కాన్పించుచున్నది.)

అగదంకారుఁడు సం. వి. అ. పుం - ఆరోగ్యవంతునిగాఁ జేయువాఁడు – వైద్యుఁడు.

అగదము సం. విణ. (అ. ఆ. అ.) 1. తెవులు లేనిది; ఆరోగ్యము కలది .2. భాషింపనిది, పలుకనిది. వి. అ. పుం. 1. మందు,ఔషధము. 2. ఆరోగ్యము. 3. ఆయుర్వేదమున విషాదులవిఱుగుడును దెలుపు భావము.

అగప వి. (క. అగపె. అగె–త్రవ్వు. త. అగప్పై.)

1. పెద్దతెడ్డు, అబక, కొయ్యగరిఁటె.

చ...నారికడవుంబొఱియల్ దవిలించి వండన, య్యగపల ముంచి పెట్టుఁ గలమాన్నము... ఆము. 1. 80. ఆం. భా. 2. 244.

అగపడు అ. క్రి. √అగ్గము. (త. అగప్పడు.) 1. వశమగు, లోఁబడు, చిక్కు.

క. శోకశ్రమతృష్ణలకున్, నీకలిమియ మూలమగుట నీ కగపడువాఁ,డేకర్తవ్యము గానం, డోకామమ నిన్నుఁ దొఱఁగి యుండెద సుఖనై. భార. శాం. 3. 73.

ఆ...అతఁడు సకల,భూతకోటివలనఁబొందఁడు భయమురా,గాదిదుఃఖములకు నగపడండు. భార. అశ్వ. 1. 210.

2. లభించు, దొరకు, ప్రాప్తించు, సిద్ధించు.

క. తగు సంతసింపఁ గుజనుల, కగపడనివిశిష్టగతికి నస్మద్దివ్యా,శుగములచేఁ బోఁగనుటకు....భార. ద్రో. 1. 237.

క. అనవుడు ననిమిషపతి యే, యనువున నీశాంతి నీకు నగపడియె మహా,జనపూజ్య చెప్పవే ...భార. శాం. 4. 382.

3. తెలియు, ఎఱుకపడు.

(జారపొందు) సీ. బంధుల కగపడ్డఁ బాయునన్వయ మనుకలఁక మైఁ జెమటలు గ్రమ్మదేర. భార. విరా. 2.70.

ద్వి. తగువారిఁబనిచి యాతని నడిగింపు, మగపడుఁ దద్విధం బంతయు నపుడు. ద్వి. తి. సా. 2.27 పొ.

4. గోచరమగు, కనఁబడు.

సీ. కరశాఖనాసికాగ్రమ్ముపై నిడి చూడ గ్రహతారకలు రెండుగా నగపడె. భాగ. 10.పూ. 1299.

5 సంభవించు, కలుగు

క...మగువా బెగడంగనేల మాయన్నకు జేఁటగపడియె నేని జేజేల్, ముగురును గడ తేని గోరములపాల్గారే. అచ్చ.రా.అర.47.

అగపాటు వి. (√అగపడు) అగపడుట.

(వశపడుట, లొంగుట. చిక్కుట.)

వ. అధర్మంబైన నూరుభంగంబు సేయుమని కృష్ణానుమతి జిష్ణుండు వనిచె నాకు నొండు మెయి నెట్లునుం బగతునగపాటు లేక తక్కెనేనవ్విధం బాచరింతు. భాగ. శల్య. 2. 273.

క. నిగిడి కడు నలసి యట నొక, మృగయూథముఁ జొరఁగఁబోవు మెయిఁ దోడనె వెం, దగిలి యగపాటు గని యొఱ, పగువెరవున నిల్చి రాముఁ డయ్యేణంబున్. భా. రా. అర. 2. 58.

(ఎఱుకపడుట, తెలియుట)

క. మనశస్త్రాస్త్రంబులు దక్కినయవి యొక భంగి వీటికిని గాండివముం, గొనిపోయితిమేని సుయోధనునకు నగపాటు నిశ్చితం బూహింపన్. భార. విరా. 1. 158.

ద్వి. అగపాటు లేకుండ నడవికిఁ దీసి, పగవారు చంపిరో పసిబాలు గోల. ద్వి. శ. సా. 2. 92 పా. 9 పం.

అగమము సం. విణ. (అ. ఆ. అ.) నడువ లేనిది.
వి. అ. పుం. చెట్టు.

సీ...అగమకోటికిఁ బల్లవాభివృద్ధి.వసు.3.134.

(పై రెండిటి కిదియే ఉదాహరణము)

అగము సం. విణ. (అ ఆ. అ.) నడువలేనిది, పోవలేనిది. వి. అ. పుం. 1. వృక్షము. 2. కొండ 3. పాము 4. సప్తసంఖ్య.

అగమ్యము సం. విణ. (అ. ఆ. అ.) 1. నడువఁ దగనిది, పోవఁదగనిది (మార్గము మొ.) 2. పొందఁ దగనిది, చేర రానిది (పర్వతాది.) 3. సంగమింపఁ గూడనిది. (పంకశ్రాది. ఉదా: అగమ్యాగమన దోషము.) 4. తెలియరానిది, గ్రహింపరానిది. (అర్థము, మొ.)

అగరి సం. వి. ఈ. స్త్రీ. 1. విషమును హరించు వస్తువు. 2. దేవతాళము (వృ.వి.). (ఇది మూషికవిషమును హరించును.)

అగరు—అగురు, అగలు^{2}, వి. (సం. అగరు, అగురు, ప్రా. అగరు, అగలు. పా. అగరు. క. అగళు, అగుళు, అగిలు. త. అగల్. మ. అగెల్, అగెల.) ఒకజాతిచెట్టు; అగరు కఱ్ఱనుండి తీసినపరిమళద్రవ్యము.

గీ. పంటకట్టెలకై తెచ్చి వాము లిడిన, యగరు మ్రాఁకులపై నిండ నాఱఁబెట్టు, కప్పురంపుటనంటులు గలిగి మెఱయు, నెఱుకుబల్లియలొకకొన్ని యెసఁగుఁగాంచి యయా. 1. 47. ఆం. భా. 3. 162.

అగరువు సం. వి. ఉ. న. అగలు, చందనవిశేషము.

అగలము వి. (క. అగల. అగల్—విశాలమగు. తు. అగెల. త. అగల్వు, అగులున్, అగల్.) వైశాల్యము వెడలుపు.

క. అప్పర్వతంబుయామ్యాగ, కుప్పునఁ బురి కామరూప కోటులయిరవౌ, ముప్పది నలువది రెండును, నప్పురికిని యోజనంబు లగలముఁ జాఁపున్. వరాహ. 10, 142.

అగలించు—అగల్చు.

(భేదించు)

ఉ...నామనసుపాఁ తగలించి వెలార్చినట్టియా, మాటలు మూఁడు నుంకువగ మానవ నాయక నీకు దక్కితిన్. విక్ర 8. 104

(పెల్లగించు)

ఉ...నామనసుపాఁ తగలించి...విక్ర 8. 104

అగలు^{1}—అగులు. అ. క్రి. (క. త. అగలు.) 1. పగులు, భేదిల్లు,

గీ...అతనిమకుట, మతఁడు ఘనతోమరంబున నగలఁ జేయ. భార. ద్రోణ. 1. 353.

లయగ్రా. ...కోటతుదల న్నెగడుకొమ్మల్, మిన్నగల రాయ...మనుచ. 5. 80.

గీ. మాటిమాటికిఁ గ్రేఁగంట మర్మ మగలఁ, గలయఁ దిలకించునొక మచ్చెకంటిఁ గంటి. చంద్రా. 4. 99.

2. క్షీణమగు, చెడు.

చ. వినివినవంతలోనఁ దనవీనులు వ్రయ్యఁగ మేను దుర్విషం, బునఁ బరివీతమైన క్రియఁ బొల్పగలన్... భా. రా. యు. 1387.

క. అని శ్రీపతి యానతియి,చ్చిన మందల విడిచె నతని సిద్ధవిభుఁడు వాఁ,డుమ గులగులలై లావగ, లినమై విదిలించుకొనుచు లేచెఁ గిదుకుచున్.. పాండు. 4. 297.

3. దుఃఖించు.

ద్వి. అగలక మునినాథునప్పన కొక్క, తెగ సేయవలయునోదేవి యొకైన. ద్వి.హరిశ్చ. ఉ. 16.

ద్వి. వగపు లన్నియుఁ బాయ వర మిచ్చె దైవ, మగల నేటికిఁ బావ నని తలపోసి. ద్వి. హరిశ్చ. ఉ. 2374.

జ. అగల్చు. అగలించు.

అగలు²—అగరు. వి. 1. పరిమళ ద్రవ్యము.

గీ. అగలు గంధర్వయక్షోరగాదులకుఁ బ్రి,యంబు ధూపదానమునెడ నధిపవర్య. భార. అను. 4. 12.

2. బొట్టుపెట్టుకొనుటకై నూకలు మున్నగునవి మాడ్చి పరిమళద్రవ్యములను జేర్చి చేయు పదార్థము. (వా. అగులు.)

అగలుసత్తు వి. (త. అగిల్సత్తు.) గంధద్రవ్య విశేషము.

అగలుసొంటి వి. పాత,చిలుబొద్ది. (వ్య.వి.)

అగల్చు(లుచు) స. క్రి. (√అగలు¹)

1. భేదించు, పగులఁగొట్టు.

మ. నిరతిన్ భూమి నగల్చుచోటను మహానిర్ఘాతసంకాశని,ష్ఠురభూరిధ్వని మ్రోయ... భా. రా. బాల. 414.

మ. ...ఇ,ర్వదిబాణంబుల బొమ్మగల్చి...... ఉ.రా. 4. 302.

2. ఉన్మూలించు, పెల్లగించు, పెఱుకు.

సీ. ప్రేవులు గండలు పెఱికి పేటాడి యంగద గొని మెదళు లగల్చికొనుచు. భార. స్త్రీ. 2. 9.

అగవుతగవులు వి. బ. తగవులు, ఆఁడుబిడ్డమున్నగువారికి ఇచ్చు బహుమాన విశేషములు.

గీ. అట్టిద కదా వధూటుల కల్లుఁ డనుచు,నగవు తగవు లటంచు నెయ్యంబు లంచు, నంపకము లంచు మఱికొన్నియైనఁ గలవు. ...కువల. 3. 65.

గీ. అల్లుఁ డని యాఁడుబిడ్డని యగవుతగవు, లంపకము శుభశోభన మని యిచెల్ల. సంతసము చేయుఁ గన్యకాజనములకును. దశా. 9. 77.

అగసాలి—అగసాలె.

ద్వి. ఇచ్చుచో నెఱిఁగి కల్లచ్చులనూకి, యచ్చుల న్గొఱగొనునగసాలి యతఁడ. బస.పు.4.67.

గీ. ఊరఁ గల్గినయగసాలివారి నెల్ల, నింటి యొద్దకు నొండొరు నెఱుఁగకుండ, రేయిఁ బిలిపించి...వైజ. 4. 72. ఆం. భా.2.284.

అగసాలె వి. (క. అగసాల, అగసాలె. త. అక్కసాలై - బంగారుపనివానిదుకాణము.) స్వర్ణకారుఁడు, బంగారుపనివాఁడు.

వ. ...అవ్వీటిమేటిసాలె యగసాలె పటుసాలె వానె వైజాతి సాఁతు లేతులకొమిరెలు... ఆము. 4. 35.

అగస్తి సం. వి. ఇ. పుం. 1. అగస్త్యుఁడు. 2. ఆఋషి పేరినక్షత్రము. 3. అగిసె (వ్య.వి.) స్త్రీ. అగస్త్యునివంశమునఁబుట్టినస్త్రీ.

అగస్త్యము సం. వి. అ. పుం. అగిసె (వ్య.వి.)

అగస్త్యుఁడు సం. వి. అ. పుం. 1. అగస్తి, ఒకానొకఋషి. 2. శివుఁడు.

అగస్త్యోదయము సం. వి. అ. పుం. అగస్త్యనక్షత్రముయొక్క ఉదయము. (ఇది భాద్రపదమాసాంతమున వగును,అప్పుడు జలములు తేఱును.)

అగాదు వి. (పిరంగి, మొ. వానిని ప్రేల్చుట వలనఁ బుట్టు) ధ్వని.

(వ్యవ) పిరంగి ప్రేల్చినపుడు పెద్ద అగాదు అయినది.

అగాదుచేయు స. క్రి. (పిరంగి. మొ. వానిని) ప్రేల్చు.

చ. ...గొప్పపిరంగిని జాయమందులోఁ, గొఱ
లెడువిన్నమానికపుగుండు ఘటించి యగా
దుచేసినన్. రసిక. 4. 95.

అగాధము సం. విశ. (అ. ఆ. అ.) 1. మిక్కిలి లోఁతుగలది, అతిగంభీరము. 2. తెలియరానిది, దురవగాహము. వి. అ. పుం. న. లోఁతయిన బిలము.

అగారము సం. వి. అ. న. ఇల్లు.

అగిని—అగ్ని.

క. అగినిగణంబున కిరుదెస, సగణముతోఁగూర్చి
చెప్ప. ...కవిజనా. సం. 50.

ద్వి. దిగనిలభానువార్ధిపులు నశ్వినులు, నగిని
యింద్రుఁ డుపేంద్రుఁ డమిత్రవరులు. ద్వి.
సిం. భాగ. 2. (శ. ర.)

అగిసియ(సె) — అవిసియ. వి. (సం. అగస్త్యః. అగస్తిః) అతసి, అవిసె (వృ. వి.)

క. అగిసెవిరుల్ కరువలిచే, నెగయన్. ...
యయా. 4. 11.

జ. అగిసెయాకుబొట్టు.

అగిసెయాకుబొట్టు వి. (√అగిసె) అవిసెయాకు వంటి యాకారముగలబొట్టు.

గీ. చుక్కబొట్టగిసెయాకు, బొట్టు పూర్ణచంద్ర
తిలకంబు...ఒకటిగాదని యొకటి యా
యువిద దాల్చె. ప్రభా. 4. 137.

అగు(వు) — దే. అ. క్రి. (క. అగు,ఆగు. త. ఆ. ఆగు. తు. కు. ఆ.—కాక, కానిమున్నగు విశేష రూపము లాయాపట్ల చూచునది.) 1. కలుగు.

(క) సంభవించు, ఒనగూడు.

ఉ. ...పుత్త్రజన్మమై, నంతన యేను మీదయఁ
గృతార్థతఁ బొందుదు సన్మునీశ్వరా. భార.
సభా. 1. 140.

ఆ. మనకుఁ బాండురాజతనయ వర్గమునకుఁ,
గయ్య మయ్యె...భార. భీష్మ. 1. 75.

(చ) పుట్టు.

సీ. వెలకుఁ జూపవు పొన్నవిరి యంత గోప్య
మాయది యరంటులలోన నయ్యెఁజుమ్ము.
కవిరా. 1. 81.

గీ. వినఁగ వేడుక యయ్యె నవిస్తరముగ. పారి.
1. 36.

(ట) ప్రాప్తించు, ప్రాప్తమగు.

క. కర మిష్టము సేసితి మా, కరిసూదన దీన నీకు
నగు సత్ఫలముల్. భార. ఆది. 1. 119.

ఆ. విను మసత్యలోభమున సిరియగునె...భార.
ఉద్యో. 3. 338.

ఉ. భాసురలీల నయ్యె నిలపై మధుమాసము.
...కవిక. 4. 2.

గీ....అహిశయాను, నర్చనము సేయుటకు వేళ
యయ్యె ననుచు, నతిరయంబున సహ్యకన్య
కకు నరిగి. విప్ర. 5. 2.

2. ప్రవర్తిల్లు, జరుగు.

సీ. ...సన్మునికృప జనకునింటను వివాహ,
మగుటకు మున్ను... రాఘవ. 2. 32.

3. గతించు, కడచు.

శా. ...మన్మథవిహారక్లేశవిభ్రాంతిచేఁ, బాయం
బాయెను. ...కాళ. శ. 14.

చ. కను దెఱవఁడు చంటికి మొగం బటుచేర్పఁడు
నేడ్వఁ డెప్పుడున్, దినములు చాల నయ్యె
ను. పరమ. 2. 133.

4. సిద్ధించు, నెఱవేఱు.

ఉ...కావనిసట్ల యుండి యవుఁ గార్యములు
...భార. ఉద్యో. 3. 73.

సీ. పడుచుదూడలచేతఁ బని యానె...కువల.
2. 26.

5. తగు, యుక్తమగు, అర్హమగు.

ఉ. కాదన కిట్టిపాటియపకారముఁ దశుకుఁ దేక
విప్రసం, బోధనఁ జేసి చేసె...భార. ఆది.
1. 124.

క. దానన, యలవడు నీయడుగుప్రశ్నకగునుత్త
రముల్. భాగ. 10. ఉ. 1286.

6. సమర్థమగు, చాలియుండు.

క....కర్ణునకు రథంబు గడప నీ, వగు దని కోరిన
కౌరవ, జగతీశ్వరుప్రార్థనంబు సలుపఁగ
వలయున్. భార. ఉద్యో. 1. 111.

క. భూనాయక దుందుభియను, వానికళేబరము
నెత్తవాలి యొకం డా, నే నొకఁడ నగుదుఁ

దక్కెన, వానికి నాఁడొక్క వెత్తవచ్చునె జగతిన్. భా. రా. కిష్కిం. 94.

7. ధాతువుల తుమున్నర్థకరూపముల కను ప్రయుక్తమై విధ్యర్థమును-అనఁగా 'వలయు' అనునర్థమును-దెలుపును.

క. తాన సుతుఁడగుట తెలియం, గానగు... భార. శాం. 5. 505.

క. ...వివాదమొకటి తీర్పనగుననన్, మీవాదము తీర్చెదరు స, భావరులు... జై. భా. 8.206.

8. పరిణమించు, మాఱు.

క. ఉత్తమగుణములు నీచున, కెత్తెఱఁగునఁ గలుగ నేర్చు నెయ్యెడలన్ దా, నెత్తిచ్చి కరఁగిపోసిన, నిత్తడి బంగారమౌనె యిలలో సుమతీ. సు. శ. 14. (బంగారమౌనె-బంగారముగా మాఱునా ?)

9. శక్యమగు, అలవియగు.

క. ...అద్దేవి పవిత్ర పతివ్రత, గావున నశుచులకుఁ గానఁ గాదనవద్యా. భార. ఆది. 1. 96.

ఉ. ...నీవు నా పొంతకు వచ్చి తింక నెటు వోనగు నం చొకదొడ్డనారసం, బెంతయు బెట్టిదంపువడి నేయుడు... భార. ద్రోణ. 2. 99.

చ. చెలఁగెడురోగ మౌషధముచే విషముం దగు మంత్రయుక్తి ని, మ్ములఁ దగఁ జక్కఁ జేయ నగు మూర్ఖునిమూర్ఖత మాన్ప వచ్చునే. భర్తృ. మూర్ఖ. 11.

10. అనుకూలమగు.

క. అరివర్గవ్యతికరమున కగుదుగు వీరిన్, సరిఁ దన కొడుకులు మెలఁగిన, తెరువున మెలఁగింపవలదె ధృతరాష్ట్రునకున్. భార. ఉద్యో. 1. 359.

క. బలమును బుద్ధియుఁ జేవయు, నలఘుమతీ యుల్లసిల్లు నగుకాలమునన్, బొలియుం గాలవిపర్యయ, కలనంబున బుధుల కుబ్బుఁ గలఁకయుఁ గలవే. భార. మౌ. 221.

చ. ఎడరున నైనచుట్టమున కెవ్వరుసాటి జగత్త్రయంబునన్. కవిక. 4. 37.

11. ఏకమగు, కలియు.

మ. ...విజయుండు నేను నయి సంగ్రామంబులో నేకకాలమునఁ దా ధృతరాష్ట్రజాధముల నెల్లం జంపి... భార. అర. 1. 394.

తరువోజ... ఈశానుఁ డేఁ దనయింటికిఁ జన్న, నవమాన్యుఁ జేసె నాయల్లురు నేను, నైతన్నుఁ జేయుదు నాగమబాహ్య. ...కు. సం. 2. 141.

12. యథార్థమగు, నిజమగు.

వ. కృష్ణసారథికంబగుజిష్ణురథం బప్రతిహత మనోరథంబగుట యెఱుంగవలవదె యనుటయు నమ్మహీపతి యతని కిట్లనియె. క. అది యగునైనను నను బెంపొదవఁగఁ గాచికొని యిచట నుండుట కంటెన్ ... భార. ద్రోణ. 3. 296.

13. సిద్ధమగు.

(వర్షాకాలవర్ణనము)

సీ...మగువ నే నేన్నాళ్లు నుండియుఁ గుడువఁ గూడొదవకునికి. గీ. వేఁడి యగుదాఁక నోరువ...పాండు. 4. 153.

సీ. ...కల్గదు కూండు దానఁ గలిగె, నేని కూరగుట మందు...ఆము. 4. 127.

14. తోఁచు, మనస్సునకు స్ఫురించు.

ఉ. ...మూర్ఛలు నంత నింతిపై, కొన్నటులైన లేచు వగఁగుందుచు భూపతి సాత్త్వికాప్తిచే ...కవిరా. 5. 266.

15. కలదియగు, కలిగియుండు.

క. ...శంభుం, గని సతి నివ్వెఱఁగై నిల్చెను వడఁకుచు...కు సం. 7. 896.

క. ...ప్రతిసైన్యముదెస మొగమయ్యెఁ బటుగుణధ్వని సెలఁగన్. భార. ద్రోణ. 5.112.

మ. ఘుసిమీఱన్ సురధాణి నిండుకొలువై ... హర. పీఠి. 22.

గీ. ఆలు మగఁడును నొకకుత్తుకైనఁ గాక. యిట్టి ధర్మంబు మిన్నక యెట్లు కలుగు. హర. 2. 60.

16. అధీనమగు, పాలగు. (ఈయర్థమందిది షష్ఠీవిభక్తితోనే యన్వయించును.)

ఉ. ...నిందకునైతి నేమనన్. భా. రా. యు. 970.

సీ. గాదెలధాన్య మెల్కలకయ్యెగుత్తకై యెన సినగ్రామంబులెల్ల నెండె. శుక. 2. 360.

17. సంబంధించు.

క. దేహము తాఁగానని నిజ,మూహింపఁగ వేర్చునట్టి యుత్తమునకుఁ ద,ద్దేహమున కయినబాంధవ,దేహంబులు మిథ్యలనుచుఁ దెలియంబడవే. కవిరా. 1. 152.

ఉ. ...ఎందుకుఁ గాక రెంటిమ,ధ్యంబునఁ బాఱెడిన్ ...ప్రభా. 2. 71.

(వ్యవ) అయినవానికి ఆకులలోను, కానివానికి కంచములోను పెట్టినట్లు.

18. ఉండు.

ఉ. ...ఒడ్డు గలంగఁగఁ జేసి భీష్ముఁ డే,దిక్కునఁ దానయై దిశలు దీటుకొనన్ శతకోటి నింప ...భార. భీష్మ. 2. 30.

శా. ...ఏ,చాయం జూచినఁ దానయై మెలఁగుచున్. పారి. 1. 40.

19. వ్యతిరేకార్థకరూపములపై అర్థములేకయే అనుప్రయుక్తమగును. అట్టిచో దీనికి ప్రాయికముగా భూతకాలిక ప్రయోగములే కలవు. కాని కొన్నిచోట్ల తద్ధర్మార్థక ప్రయోగములుకూడఁ గనఁబడుచున్నవి.

(క) భూతకాలికమునకు.

గీ. ...విప్రులవలనఁ బుట్ట,రైరె సత్క్షత్రియ ప్రభులవనిఁ గాన. భార. ఆది. 6. 59.

సీ. ...తడయకేల, బోధింపవైతని భూసుర ప్రవరుండు...భార. ఆది. 2. 158.

గీ. అకట గురుదక్షిణ యొసంగనయితి నంచు. ఆము. 3. 53.

(చ) తద్ధర్మార్థకమునకు.

చ. అన విని ధర్మరాజసుతుఁ డాతని కిట్లను నాదుతమ్ములం,గనుఁగొను నంతకున్ సుఖముగాఁ గొనవయ్యెద నిత్తెఱంగు...భార. మహా. 70.

చ. అకట యదేమి యో యెఱుఁగనయ్యెద... పారి. 1. 73.

20. సమాప్తమగు, ముగియు, పూర్ణమగు.

(వ్యవ) గ్రంథరచనము అయినది. భోజనము అయినది. పురాణముచెప్పుట అయినది.

21. వ్యయమగు.

(వ్యవ) పెండ్లికి నాలుగు వేలయినవి.

22. వివాహపర్యాయముల కనుప్రయుక్తమై 'చేసికొను' అనునర్థ మిచ్చును.

వ. ...ఇది నాకుఁ దొల్లి వరియింపఁబడినభార్య పదంపడి భృగుండు పెండ్లియయ్యె...భార. ఆది. 1. 130.

ఇట్లే వివాహమగు, పరిణయమగు, కల్యాణమగు. మొ. ఈ యర్థమందే వ్యస్తముగా ప్రయోగ మొకటి కనఁబడుచున్నది.

ఉ. ...ప మును దాల్చినమాల్యమిచ్చిన,పిన్నది సంగమం బయినపెండిలి సెప్పుము. ఆము. 1. 14.

23. కొన్నిపట్ల అభేదమును దెలుపును.

క. దురమునఁ గుపితుఁ డగుని న్నెదుర్కొన నాకొ,క్కరునకు శక్యమె...భార. ద్రోణ. 3. 73.

క. దేహము తాఁ గా నని...కవిరా. 1. 152.

విశే. సంఖ్యావాచకములపై పూరణార్థమున వచ్చు 'అవ' ఆగమమునకు పూర్వరూపము. దీనికి 'అవు' అనురూపమును గలదు. ప్రాచీన శాసనములందు 'అవ'కు మాఱుగా 'అగు, అవు'అను రూపములే కనఁబడుచున్నవి, దీనికిఁ గవిత్రయ ప్రయోగములును కొన్ని ప్రతులందుఁ గలవు. తర్వాతికవుల గ్రంథములలో 'అవ' అనియే కలదు. చూ. అవ.

వ. శకవర్షంబు 1070 అగునేంటి విషుసంక్రాంతి నిమిత్తమున. ద. శా. 4. 678.

వ. ముప్పినాయకుణ్డు భీమేశ్వరమహాదేవరకు బో (లునలువు) రుంబూణ్టగా నాలువునడపు ముత్సకాబ్రహ్మని వసమునం బెట్టినకులోత్తుంగ గద్యలు. 10. ద. శా. 4. 1051.

గీ. వీఁడు పుట్టినపదియగునాఁడు పెలుచఁ,బడియె నాచేతనుండి...భార. ఆది. 6. 281.

సీ. ఇది పదుమూఁడగు నేఁడు మా కజ్ఞాతవాసంబు సలుపంగవలయు నిందు. భార. విరా. 1. 47.

క. ...ఆధర్మమునందు నాలుగగునంశము ని,ర్బాధముగఁ బొందు...హరి. ఉ. 5. 57.

అవ్య. ద్రు. 1. అంగీకారమును దెలుపును - సరే: సరేకాని.

చ. అగునగు మేలుమేలు మనుజాధిపుఁడున్ మహీయేలు మాటలన్, మగఁటిమి యిమ్మెయిన్ నెఱపినం జెడుఁ బాండుతనూజకోటియున్. భార. ద్రోణ. 5. 99. (ఇటఆక్షేప సూచకము.)

మ. అవు కావా యమృతంబు ముందు మన దైత్యశ్రేణికిం బంతునో, దివిజుల్ గుయ్యోడ కుండముందొసఁగి యందే కొంత తర్వాత దా,నవ దైత్యాసుర రాక్షసావళులకున్ వడ్డింతునో...దశా. 2. 354.

2. సత్యమే, అట్లే.

చ. అవునవు నందినన్ సిగయు నందకయుండినఁ గాళ్లు పట్టుకొం,దువు హరిణాంక వేలకొలఁదుల్ గద నీనడకల్ దలంపఁగన్. విజ. వి. 3. 51.

3. (ప్రశంసను దెలుపును.) చూ. ఔ.

అగు (వు) ఁబొమ్ము – సరే. (అంగీకారమును దెలుపును.

క. అని చెప్పిన విని యగుఁబొ,మ్మని కైకొని ధర్మతనయుఁడు...భార. విరా. 1. 114. (చూ. అగులెమ్ము.)

అగు(వు)లెమ్ము. అగు(వు)లెండు. అగు(వు)లే- సరే. (ఇది వ్యతిరేకలక్షణచే అసమ్మతిని దెలుపును.)

శా. నా కీజీవిత మిచ్చినాఁడ వవులే నన్నందఱున్ నవ్వఁగా...దశా. 5. 6.

(చూ. ఔలెమ్ము, ఔలెండు.)

ఖ. అగుగాములు, అగుదెంచు, మొ.

అగు(వు)ఁగదే–ఔఁగదే. **అవ్య.** (అగును+కదే) ఔర. (ప్రశంసావాచకము.)

సీ. అవుఁగదే లావణ్యమవుఁగదే మాధుర్యమవుఁగదే సతి నవయౌవనంబు. భాగ. 8. 305.

అగు(వు)ఁగా–ఔఁగా. **అవ్య.** (√అగు). 1. అది యుక్తమే. 2. సరేకాని. (వెనుకటివిషయమందనాదరము సూచించి ప్రకరణాంతరమునఁ బ్రవేశపెట్టునపు డుపయుక్తము.)

మ. అవుఁగా మీ రిటమున్న గన్గొననిచాయల్ లేవుగా నాఁటనుం,డి విశేషంబులు గొన్ని మిమ్ము నడుగన్ వేడ్కయ్యెడున్ నాకు... విజ. వి. 2. 162.

3. ప్రశంసాద్యోతకము.

చ. అని తెలుపన్ మహీశుఁ డవుఁగా యని మెచ్చి...కువల. 2. 69.

అగు(వు)ఁగాక–ఔఁగాక (చూ) **అవ్య.** (√అగు) సరియే, మంచిదే. (అంగీకారమును దెలుపును.)

అగు(వు)ఁగాదను – ఔఁగాదను. **అ.** క్రి. స. క్రి. (అగు-వు-ను+కాదు+అను) 1. ఇది యుక్తము ఇది అయుక్తము అని యాలోచించు; ఆలోచించు. (చూ. ఔఁగాదను.)

చ. కరుణ యొకింత లేక యవుఁగాదనునట్టి తలంపు లేక భూ,సురుఁ డనుశంక లేకయిటు సూతుని వేఁ దెగఁజూతునే సురా,పరిణత దుర్మదాంధ్యమునఁ బాపముఁ జేసితి ... మార్క. 1. 138.

2. విమర్శించు.

చ. సువిభవభూతిఁ జేర్చుహరిసొం పవుఁగాదను శ్రీమదాత్మవై,భవము....రాఘవ. 3.18. (ఇట ఉపమావాచకము)

అగు(వు)గాములు – ఔగాములు. (చూ) **వి. ఖ-** అగుటయుఁగాకపోవుటయును. 1. సత్యాసత్యములు. 2. సుఖదుఃఖములు.

క. ...అనయము నగు నలువకైన నవుగాము లొగిఁ. యయా. 3. 83.

1. యుక్తాయుక్తములు, మంచిచెడ్డలు.

అగుణము సం. విణ. (అ. ఆ. అ.) 1. గుణరహితము. (బ్రహ్మము) 2. సుగుణములు లేనిది. **వి. అ. పుం.** దోషము, తప్పు.

అగుణవాది సం. విణ. (న్. సీ. న్.) తప్పులు పట్టువాఁడు.

అగుదెంచు–అగు.

(గతించు, కడచు.)

మధ్యా. ఏనేఁడు లగుదెంచె నర్జునుం డేఁగి
యింత కేతెంచు... భార. అర. 4. 3.

చ. తడ వగుదెంచె జమ్మికిఁ బ్రదక్షిణవృత్తిగఁ
దేరు వోవని,మ్ము...భార. విరా. 4.171.

(కలదియగు)

ఉ. అంత సరోరుహాప్తుఁడుదయంబగుదెంచె ...
నిర్వ. 6. 87.

అగు(వు)నఁటే – ఔనఁటే. అవ్య. (అగు - వు - ను + అట + ఏ) ఔనే.

అగు(వు)నగు(వు)ఁగదే – ఔనౌఁగదే. అవ్య. ఔఁగదే. (ప్రశంసావాచకము)

అగు(వు)నె(నే) – ఔనె. అవ్య. (√అగు) నీచ మిత్రస్త్రీసంబోధనంబున నుపయుక్తము.

అగు(వు)ర(రా)–ఔర, ఔరా. (అగు-వు-ను+ర.) అవ్య. 1. ప్రశంసను దెలుపును. (ఆమ్రేడిత మందు 'అగురగుర)

క. అగురగుర ...రామా. 7. 39.

2. ఆశ్చర్యమును దెలుపును.

అగురు–అవురు, ఔరు. వి. పీఁణము. అవురుగడ్డి.

అగురువు సం. విశే. (ఉ. ఉ. ద్వి. ఉ.) 1. తేలిక యైనది. 2. చిన్నది. వి. ఉ. పుం. 1. (ఛంద) లఘువు. (వ్యతి. గురువు.) 2. గురువు కాని వాఁడు. న. 1. అగలు. చందనవిశేషము. 2. ఇరుగుడు, శింశుప (వృ. వి.)

అగుర్వు విశే. (క. అగుర్వు.) అధికము; శ్రేష్ఠము.

చ. అరుణపరాగ మంబరమునందుఁగడల్కొనఁ
బుష్పవృష్టి పైఁ,గురసెఁ బురారిమూర్తికి
నగుర్వుగ...కు. సం. 12. 972.

ఉ. అక్కజమై మహార్థనివహంబు సదుక్తులు
మెచ్చఁ జూచినన్, గ్రుక్కడమైనసత్కృతి
యగు ర్వగుఁగా కిలఁ జీకు లావుకం, ద్రొ
క్కన యట్లు నోరకాలఁదుల్ పురకాల్వఁగ
నందులోన నొక్కొక్కఁడు సక్కనైనఁ
గృతియుం గృతి యందురె వాని మెత్తురే.
కు. సం. 1. 38.

అగులు అ. క్రి.–అగలు'.
(పగులు)

వ....సారథులం జంపియు సైంధవంబుల దంపి
యు శిరంబుల నొగిలించియు సీసకంబు లగి
లించియు ఛత్రంబుల నుఱుమాడియు ....
భాగ. 6. 370.

అగువు సం. విశే. (ఉ.) గోవులు లేనివాఁడు. (చూ. గోవు.) వి. ఉ. పుం. 1. రాహువు. 2. చీఁకటి.

అగూఢగంధము సం. విశే. (అ. ఆ. అ.) దాఁప రానిపరిమళము గలది. వి. అ. న. ఇంగువ.

అగోచరము సం. వి. అ. పుం. గోచరముకానిది, మనస్సునకును ఇంద్రియములకును విషయము కానిది. (మనస్సుచేతను ఇంద్రియములచేతను గ్రహింప రానిది)

అగౌక(స)ము సం. విశే. (స్.) అగము నివాసముగాఁ గలది. వి. స్. పుం. 1. శరభమృగము. 2. సింహము. 3. పక్షి.

అగ్గడి వి. (సం. అగ్రమ్. హిం. అగాడీ.) ముందఱి అగ్రభాగము.

సీ. దర్పకజైత్రయాత్రావార్తఁ జైత్రుఁడగ్గడిఁ
జాటుతలిరుజేగంట యనఁగ ...అ. అంతఁ
దోఁచె...,తుహినరోచి...కకు. 3. 102,

అగ్గపడు – అగపడు.

అగ్గపాటు వి. (√అగ్గపడు. త. అగప్పడుదల్.) అగ్గపడుట.

అగ్గము విశే. 1. అధీనము, వశమయినది.

క. నరసుతున కగ్గమయ్యెం, గురుధరణీవల్లభుం
డకుంఠితగతి మీ,రరుగుం డేయుం డడ్డము,
చొరుఁడు...భార. ద్రోణ. 2. 21.

క. హరిచేతి కగ్గమై చెచ్చెరఁ గూలక యసుర
యింతనే పోర్చె...హరి. పూ. 8. 49.

చ. తరుణి ననన్యకాంత నతిదారుణ పుష్పశిలీ
ముఖవ్యథా, పరవివశాంగి నంగభవుబారికి
నగ్గముసేసి క్రూరుఁడై. మనుచ. 3. 10.

2. అందుపాటుగా నున్నది,సమీపించినది.

సీ. హైహయుండు సుమిత్రుఁ డనురాజు వేఁట
వోయినచోటఁ దనచేత నేటువడిన, మృగ
మమ్ముతోఁ గాఱఁ దగిలె వెన్వెంటన యది

యును నొకమరి యగ్గమయ్యె, నొకమరి దవ్వయ్యె నొకమరి దృష్టి కగోచరం బయ్యెను...భార. శాంతి. 3. 151.

3. గోచరమైనది, కనఁబడినది.

ఉ. ఇమ్మెయి నిప్పు డగ్గమయి యెప్పటియట్టుల డాఁగురించి నీ, విమ్ములఁ బాఱిపోవ కొక యించుక నిల్చితివేని నీదుకం, ఠమ్మవికుంఠి తాస్త్ర వికటప్రహతిం దునుమాడువాఁడ ...హరి. ఉ. 2. 29.

సీ. ఇది దుశ్చరిత్ర నా నెవ్వతె చరియించు నట్టి బ్రాహ్మణి మీకు నగ్గమైనఁ, గని...భోజరా. 3. 117.

జ. అగపడు, అగపాటు, అగ్గపడు, అగ్గపాటు.

అగ్గలము విశ. (త. అక్కళిప్పు. క. అగ్గళము, అగ్గళె.) అధికము, ఎక్కువది.

గీ. ...ఆత్మగతకు నగ్గలంబు, ధర్మగతయ యుత్తమధార్మికులకు. భార. ఆది. 6.217.

క. విలువిద్య నొరులు నీక,గ్గలముగ లేకుండ నిన్నుఁగఅపుడు నని...భార.ఆది .5.239.

గీ. ...దైవ మగ్గలంబు, పౌరుషముకంటె... భార. ద్రోణ. 1.80. కు. సం. 4. 400.

చ. అనితల నిట్టులగ్గలములాడినయట్టులుగాదు నేఁతచౌ, ప్పనయము వ్రేఁగు...హరి. ఉ. 1. 114. (అగ్గలములు—పెద్దమాటలు)

క. పగ్గములు వదలి వేగిర. మగ్గలముగ రథము గడపునాకంసుఁడు. భాగ. 10. పూ. 22.

క్రి. విశ. మిగుల, అధికముగా.

గీ. ...కౌశికుం డుదితమహిముఁ, డానరేంద్ర నందనుచేఁత కాత్మలోన, నగ్గలము మెచ్చి వర మిత్తు నడుగు మనిన. హరి. పూ.2.46.

వి. ఆధిక్యము, అతిశయము.

సీ. కుంతీమహాదేవి కోడండ్ర లోపల నగ్గలంబునఁ గొనియాడఁ బరఁగి. భార. విరా. 2.216.

వ. వలమురి మురువులఁ జలమరితనంబున జయింప నగ్గలంబు గలగళంబులు. ప్రబంధ. 40.

జ. అగ్గలించు, అగ్గలిక, అగ్గలికము.

అగ్గలించు అ. క్రి. √అగ్గలము. (క. అగ్గలించు) 1. అతిశయించు, ఎక్కువగు, వ్యాపించు, విజృంభించు.

ఆ. ...అధికబలస, మగ్రసార యోగమహిమయు నంతంత, కగ్గలించు వ్రతము అగ్గలింప. భార. శాం. 5. 580.

గీ. ...ఇట్టితిమిర, మెఱుఁగ మెన్నఁడు నా జనులెల్ల బెగ్గ,లించునట్లుగఁ గడు నగ్గలించెఁ దమము. నిర్వ. 6. 89.

2. ఉత్సహించు, పూను.

(కీచకుఁడు)చ ...మదిఁగోర్కులు పేర్చిన నప్పళించు నె,ట్టన తెగ నగ్గలించు...భార. విరా. 2.31.

అగ్గలిక—అగ్గలికము. వి. √అగ్గలము. (క. అగ్గళికె. త. అక్కళిప్పు.) 1. ఆధిక్యము, పెంపు. అతిశయము.

ఉ. అచ్చెరువైనవిక్రమమునగ్గలిక౯ సమరంబు గోరి యీ, వచ్చుచున్నవాఁడు బలవద్రిపు భీషణబాహుఁడై నవి, వ్యచ్ఛుఁడు...భార. విరా. 4. 181.

2. ఉత్సాహము, పూనిక; విజృంభణము.

ఆ. అనిన నట్లకాక యని సర్వసేనాధి, పత్య భార పట్టబంధమునకు, నియ్యకొనియె భీష్ముఁ డయ్యగ్గలికఁ గొని, యాడె విభుఁడు ప్రముదితాత్ముఁ డగుచు. భార. ఉద్యో. 4. 155.

గీ. అధిపతియు నస్త్రగురుఁడుఁ బేరగ్గలికలఁ. దఱుమఁ జతురంగములు పేర్చి యుఱక వారి, మొనలతోఁ దాఁకి. ...భార. ద్రోణ. 5. 133.

అగ్గలికము-అగ్గలిక.

(విజృంభణము.)

ద్వి. అగ్గదాధరువెన్క నవ్యదర్పములు, నగ్గలికము చెడి యరుదెంచుచుండ. బస. పు. 6. 763.

సీ. అర్చినఁ బేర్చినయగ్గలికంబున నాసూత నందనుఁ డతనిమూతుఁ, జంపి కేతువుఁ ద్రుంచి...భార. కర్ణ. 2. 191.

అగ్గి—అగిని. వి. (సం. అగ్నిః. ప్రా. అగ్గి, అగ్గీ. క. తు. అగ్గి. త. అంగి, అగ్గి.) నిప్పు.
భార. భీష్మ. 2. 163.
జ. అగ్గికంటి, అగ్గికోల, అగ్గిచూలి. అగ్గితత్తడి అగ్గితూపు, అగ్గిములికి.

అగ్గించు స. క్రి. (సం. అర్ఘః–పూజ. ప్రా. అగ్ఘ.) స్తుతించు. పొగడు, కొనియాడు.
ఆ. అరులగుణము లైన నగ్గింతు రెప్పుడు, గలయఁ జెంచినపుడు కలిగినంబు, మెఱయుదురు మహాత్ములు...భార. విరా. 4. 223.
జ. అగ్గింపు.

అగ్గింపు వి. (√అగ్గించు) స్తుతి, పొగడ్త. ఆం. భా. 1. 114.

అగ్గికంటి వి. (√అగ్గి) అగ్నినేత్రుఁడు. వేఁడికంటి, శివుఁడు.

అగ్గికోల వి. (√అగ్గి) ఆగ్నేయాస్త్రము. అచ్చ. భా. 5. 86.

అగ్గిచూలి వి. (√అగ్గి)–అగ్నినుండి పుట్టినవాఁడు. 1. కుమారస్వామి. 2. జలము, నీరు.

అగ్గితత్తడి వి. (√అగ్గి.) – అగ్నిదేవుని గుఱ్ఱము. అగ్నివాహనము – పొట్టేలు.

అగ్గితూపు వి. (√అగ్గి) ఆగ్నేయాస్త్రము. అగ్గికోల. రామా. 8. 210.

అగ్గిములికి వి. (√అగ్గి) ఆగ్నేయాస్త్రము, అగ్గితూపు. అచ్చ. రా. యు. 318.

అగ్గువ విశ. (క. అగ్గ–చౌక తు. అగ్గ.) వెలతక్కువ యయినది, చౌక.
గీ. చాటఁగాఁ బంచె నతఁడు రాక్షసుల కెల్లఁ, గ్రోఁతిమాంస మగ్గువ యయ్యెఁ గొనుఁడటంచు. రామా 8. 25

అగ్గువు వి. (సం. అర్ఘః) మూల్యము, వెల.
క. వెలవెల రాజొక యగ్గువు,నిలిపిన నాయగ్గువునవ నిచ్చల నమ్మ,న్వలయుం దారొక యగ్గువు, నిలుపుట వణిజులకుఁ దప్పునిక్కం బరయన్. విజ్ఞా. ప్రా. 73.

అగ్గెడ వి. (ఆ+గెడ)–అక్కడ.
ఉ. దిగ్గియ నంచ దూఁడు కొని తీంవనేతువు వంక మీఁదుగా, నగ్గెడ పుల్ల కేసరమునందు వసింపఁగ...ఆము. 5. 122.

అగ్నాయి సం. వి. ఈ. స్త్రీ. స్వాహా, అగ్నిభార్య.

అగ్ని సం. వి. ఇ. పుం. 1. నిప్పు. 2. గార్హపత్యము దక్షిణాగ్ని ఆహవనీయము అను మూఁడువిధములగు శ్రౌతాగ్ని; గృహ్యాగ్ని. 3. అగ్న్యధిష్ఠానదేవత. 4. దిక్పాలకులలో నొకఁడు. 5. జఠరాగ్ని. 6. పిత్తము. 7. బంగారు. 7. మూఁడు (సంఖ్య). 9. చిత్రమూలము. (వృ.వి.) 10. నల్లజీడి (వృ.వి.) 11. నిమ్మ. (వృ.వి.)

అగ్నికణము సం. వి. అ. పుం. విస్ఫులింగము, నిప్పుక.

అగ్నికము సం. వి. అ. పుం. ఆరుద్రపురుగు.

అగ్నికర్మము సం. వి. న్. న. 1. హోమము. 2. వాఁతవేయుట. 3. అగ్నిచేయుపని (కాల్చుట)

అగ్నికార్యము సం. వి. అ. న. – అగ్నికర్మము.

అగ్నికుండము సం. వి. అ. న. అగ్నినిల్పుగుండము.

అగ్నికుక్కుటము సం. వి. అ. పుం. కొఱకచ్చు; నిప్పుతొంట.

అగ్నికుమారము సం. వి. అ. పుం. ఔషధ విశేషము.

అగ్నికుమారుఁడు సం. వి. అ. పుం. కుమారస్వామి, కార్తికేయుఁడు.

అగ్నికేతువు సం. వి. ఉ. పుం. పొగ. ధూమము.

అగ్నికోణము సం. వి. అ. పుం. ఆగ్నేయదిక్కు.

అగ్నిక్రియ సం. వి. ఆ. స్త్రీ. 1. దహనకర్మాది. 2. వాఁతవేయుట.

అగ్నిక్రీడ సం. వి. ఆ. స్త్రీ. 1. బాణసంచు. 2. దీపోత్సవము.

అగ్నిగర్భ సం. వి. ఆ. స్త్రీ. 1. జమ్మి, శమి (వృ. వి.) 2. భూమి. 3. జ్యోతిష్మతి, మానేరు, ఎక్కుడుతీఁగ.

అగ్నిగర్భము సం. విశే. (అ. ఆ. అ.) లోపల అగ్ని కలది. వి. అ. పుం. అగ్నిజారవృక్షము. 2. సూర్యకాంతమణి. 3. అరణి.

అగ్నిగృహము సం. వి. అ. న. అగ్నిహోత్రశాల.

అగ్నిఘృతము సం. వి. అ. న. జఠరాగ్నిని హెచ్చించుటకై నేతితోఁ జేయఁబడు నొకానొక యౌషధము.

అగ్నిచయనము సం. వి. అ. న—అగ్నిచయము.

అగ్నిచయము సం. వి. అ. పుం. 1. అగ్న్యాధానము, అగ్నిని మంత్రపూర్వకముగా నిలుపుట. 2. అగ్నిహోత్ర మంత్రము. 3. నిప్పుల కుప్ప.

అగ్నిచిత్తు సం. వి. త్. పుం. మంత్ర పూర్వకముగా అగ్నిని స్థాపించుకొన్నవాఁడు - అగ్నిహోత్రి, ఆహితాగ్ని.

అగ్నిచిత్య సం. వి. ఆ. స్త్రీ. అగ్న్యాధానము.

అగ్నిజము సం. విశే. (అ. ఆ. అ.) అగ్నినుండి పుట్టినది. వి. అ. పుం. అగ్నిజారవృక్షము న. 1. బంగారు. 2. నీరు.

అగ్నిజాతము సం—అగ్నిజము.

అగ్నిజిహ్వ సం. వి. ఆ. స్త్రీ. 1. అగ్నిజ్వాల; అగ్నియొక్క నాల్క. (ఇవియేడు-కరాలీ ధూమినీ శ్వేతా లోహితా నీలలోహితా, సువర్ణా పద్మరాగాచ జిహ్వాస్సప్తవిభావసోః.) 2. లాంగలికీ వృక్షము.

అగ్నిజిహ్వుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. తీక్ష్ణమైన వాక్కులు గలవాఁడు, పరుషవాక్కులు గలవాఁడు. 2. అగ్నియే జిహ్వగాఁ గలవాఁడు (వరాహమూర్తి.)

అగ్నిజుఁడు సం. వి. అ. పుం. 1. కుమారస్వామి. 2. విష్ణువు.

అగ్నిజ్వాల సం. వి. ఆ. స్త్రీ. 1. నిప్పుమంట 2. ధాతకి, ఆరె (వృ.వి.)

అగ్నిదగ్ధుఁడు సం. విశే. (అ. ఆ. అ) 1. అగ్నిచేఁ గాల్పఁబడినవాఁడు. 2. చితిమీఁదఁ గాల్పఁబడినవాఁడు. వి. బ. బ్రతికియున్నప్పుడు నిత్యాగ్నిహోత్రముచేసి పిమ్మట ఆయగ్నిచేతనే దహనసంస్కారము నందినవారు – పితృదేవతలలో నొక తెగవారు.

అగ్నిదమని సం. వి. ఈ. స్త్రీ. వాఁకుడు (వృ.వి.)

అగ్నిదము సం. విశే. (అ. ఆ. అ.) 1. అగ్నిని ఇచ్చునది. 2. ఆఁకలి పుట్టించునది, జఠరాగ్నిదీపనము కలిగించునది.

అగ్నిదాత సం. వి. ఋ. పుం. అగ్ని పెట్టువాఁడు-యథాశాస్త్రముగా దహనకర్మము చేయువాఁడు.

అగ్నిదాయకుఁడు సం. విశే. (అ. ఇకా. అ.) – అగ్నిదుఁడు.

అగ్నిదీపనము సం. విశే. (అ. ఆ. అ.) ఆఁకలిపెంచునది, జఠరాగ్నిని హెచ్చించునది. వి. అ. న. ఆఁకలి హెచ్చించుట.

అగ్నిదీప్త సం. వి. ఆ. స్త్రీ. జ్యోతిష్మతి, మానేరుతీఁగ.

అగ్నిదీప్త సం. వి. ఇ. స్త్రీ. 1. అగ్నియొక్క ప్రకాశము. 1. చులుకుగా ఆఁకలివేయుట.

అగ్నిదుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. నిప్పుఇచ్చువాఁడు. 2 ఇల్లు మొ. కాల్చువాఁడు. (వీఁడు ఆఱుగు రాతతాయులలో నొకఁడు.)

అగ్నిదూషితము సం. విశే. (అ. ఆ. అ.) వాఁత వేయఁబడినది.

అగ్నిదేవ సం. వి. అ. స్త్రీ. కృత్తికానక్షత్రము.

అగ్నినిర్యానము సం. వి. అ. పుం. అగ్నిజారవృక్షము.

అగ్నిపరిక్రియ సం. వి. ఆ. స్త్రీ. హోమరూపమైన అగ్నిపరిచర్య.

అగ్నిపరీక్ష సం. వి. ఆ. స్త్రీ. అగ్నిదివ్యము, అగ్నిచే దోషాదోషములను పరీక్షించుట.

అగ్నిపర్వతము సం. వి. అ. పుం. నిప్పుకొండ.

అగ్నిపురాణము సం. వి. అ. న. వ్యాసుఁడు రచించిన 18 మహాపురాణములలో నొకటి.

అగ్నిప్రతిష్ఠ సం. వి. ఆ. స్త్రీ. గృహ్యాగ్నిని (వివాహాగ్నిని) నిల్పుట.

అగ్నిప్రస్కందనము సం. వి. అ. న. అగ్నిహోమకార్యములను మానుట.

అగ్నిప్రస్తరము సం. వి. అ. పుం. చెకుముకిఱాయి.

అగ్నిబాహువు సం.వి.ఉ.పుం. 1. పొగ. 2. ప్రథమ మనువుయొక్క పుత్త్రుఁడు. 3. ప్రియవ్రతునకు కామ్యయందుఁ బుట్టినవాఁడు.

అగ్నిబీజము సం. వి. అ. న. 1. బంగారు. 2. రేఫాక్షరము.

అగ్నిభము (సం. వి. అ. న. 1. బంగారు. 2. కృత్తికా నక్షత్రము.

అగ్నిభువు సం. వి. ఊ. పుం. కుమారస్వామి.

అగ్నిమంథనము సం. వి. అ. న. – అగ్నిమంథము.

అగ్నిమంథము సం. వి. అ. పుం. 1. రాపిడివలన నిప్పును పుట్టించుట. 2. నెల్లి, శ్రీపర్ణము (వృ. వి.)

అగ్నిమణి సం. వి. ఇ. పుం. సూర్యకాంతము.

అగ్నిమథుఁడు సం. వి. ఈ. పుం. నిప్పుకొఱకు అరణి మథించువాఁడు.

అగ్నిమాంద్యము సం. వి. అ. న. ఆఁకలి తగ్గుట.

అగ్నిమిత్త్రుఁడు సం. వి. అ. పుం. న. – అగ్నికి మిత్త్రము - వాయువు. పుం. ఒకానొక రాజు.

అగ్నిముఖము సం. వి. అ. పుం. 1. చిత్రమూలము (వృ.వి.) 2. జీడి. (వృ.వి.) 3. బలకరమైన యొక యౌషధ చూర్ణము. 4. నల్లి. న. అగ్ని సాధ్యమగు కర్మములకు పూర్వమందు చేయు అంగకర్మ సముదాయము.

వ. ... మహామునులు ... అగ్నిముఖంబు సేసి వేల్వం దొడంగిన ...భార. ఆది. 2. 210.

సీ. ...అగ్నిముఖము సేసి వేల్వ...భార. ఆది. 7. 167.

అగ్నిముఖి సం. వి. ఈ. స్త్రీ. 1. నల్లజీడి.(వృ.వి.) 2. లాంగలికి (వృ.వి.)

అగ్నిముఖుఁడు సం. వి. అ. పుం. 1. దేవత, వేలుపు. 2. అగ్నిహోత్రి. 3. బ్రాహ్మణుఁడు.

అగ్నిరజము(స్సు) సం. వి. స. పుం. ఆరుద్రపురుగు. న. బంగారు.

అగ్నిరుహ సం. వి. ఆ. స్త్రీ. మాంసాదని (వృ.వి.)

అగ్నిరేతస్సు సం. వి. స. న. – అగ్నివీర్యము - బంగారు.

అగ్నిరోహిణి సం. వి. ఈ. స్త్రీ. నొప్పితోను మంటతోను గూడిన చంకలోనికురుపు.

అగ్నివల్లభము సం. వి. అ. పుం. 1. సాలము. మద్ది (వృ.వి.) 2. మద్దిజిగురు.

అగ్నివాహనము సం. వి. అ. న. 1. గొఱ్ఱె. 2. మేఁక.

అగ్నివాహము సం. వి. అ. పుం. 1. మేఁక. 2. గొఱ్ఱె. 3. పొగ.

అగ్నివీర్యము సం. వి. అ. న. బంగారము.

అగ్నిశాల సం. వి. ఆ. స్త్రీ. 1. అగ్నిహోత్రములుంచు గృహము; అగ్నిహోత్ర ముంచెడు స్థానము.

అగ్నిశాలము సం. వి. అ. న–అగ్నిశాల.

అగ్నిశిఖ సం. వి. ఆ. స్త్రీ. 1. మంట, జ్వాల. 2. లాంగలికి (వృ.వి.)

అగ్నిశిఖము సం. విశే. (అ. ఆ. అ.) నిప్పువంటి కొనలు గలది. వి. అ. పుం. 1. దీపము. 2. బాణము. 3. అగ్నిబాణము. 4. కుంకుమపువ్వు. 5. కుసుంభవృక్షము. 6. జాంగలి, దూలగొండి (వృ.వి,) న. 1. పసుపు. 2. బంగారు.

అగ్నిశేఖరము సం. వి. అ. పుం. 1. కుసుంభవృక్షము. 2. కుంకుమవృక్షము. 3. లాంగలికి (వృ.వి.) న. బంగారు.

అగ్నిష్టోమము సం. వి. అ. పుం. 1. వసంతకాలమందుఁ జేయఁబడు నొక యాగము. (ఇది జ్యోతిష్టోమ సంస్థలలో మొదటిది) 2. అగ్నిష్టోమవిధానమును దెల్పుకల్పము.

అగ్నిష్ఠము సం. విశే. (అ. ఆ. అ.) అగ్నియందుఁగాని దానిసమీపమునఁగాని యుండునది. వి.అ. న. ఇనుపవేఁపుడుచట్టి; ఇనుపపెనము.

అగ్నిష్వాత్తులు సం. వి. అ. పుం. బ. ఒక తెగపితృదేవతలు.

అగ్నిసంభవము సం. విశే. (అ. ఆ. అ.) అగ్ని నుండి పుట్టినది. వి. అ. పుం. అరణ్యకుసుంభవృక్షము.

అగ్నిసంస్కారము సం. వి. అ. పుం. 1. అగ్నిని సంస్కరించుట. 2. అగ్నిచేత సంస్కరించుట. 3. చితిమీఁద పెట్టి దహనము చేయుట.

అగ్నిసఖుఁడు సం. వి. అ. పుం. వాయువు.

అగ్నిసాక్షి సం. విణ. (న్. ఈ. న్.) — అగ్నిసాక్షికము.

అగ్నిసాక్షికము సం. విణ. (అ. ఆ. అ) అగ్నిసాక్షిగాఁ గలది, అగ్నియెదుట జరిగినది.

అగ్నిసాదము సం. వి. అ. పుం. అజీర్ణవ్యాధి.

అగ్నిసారము సం. వి. అ. న. రసాంజనము, ఒక విధమైన కంటిమందు.

అగ్నిసూత్రము సం. వి. అ. న. ఉపనయనమునందు బ్రాహ్మణుఁడు ధరించుముంజదర్భమొలత్రాడు, మౌంజీమేఖల.

అగ్నిస్తంభనము సం—అగ్నిస్తంభము.

అగ్నిస్తంభము సం. వి. అ. పుం. 1. అగ్నియొక్క దహనశక్తి నాఁపుట; దాని కుపయోగించు మంత్రము. 2. అగ్నిస్తంభనౌషధము.

అగ్నిస్తోకము సం—అగ్నికణము.

అగ్నిహోత్రము సం. వి. అ. పుం. 1. హవిస్సు. 2. అగ్ని.

శ్లో. హవిర్వహ్నీచాగ్నిహోత్రం. (త్రి. ని.)
న. హోమము.

గీ. సూర్యతేజంబు గైకొన్నశుచికిఁ జంద్ర,
కాంతియు నొసంగుభంగి దుగ్ధముల నగ్ని,
హోత్రమొనరించి వేసంజ హోమశాల,
నేకతంబున నున్న ప్రాణేశుఁ గాంచి. దశా.
3.27.

అగ్నిహోత్రి సం. వి. న్. పుం. అగ్నిహోత్రమును చేయువాఁడు.

అగ్నీయము సం. విణ. (అ. ఆ. అ.) అగ్నిసమీపమున నున్నది; అగ్నిసంబంధమైనది.

అగ్నీషోమీయము సం. విణ. (అ. ఆ. అ.) అగ్నియు సోముఁడును దేవతలుగాఁ గలది. (యాగము, మొ.)

అగ్న్యాధానము సం. వి. అ. న. అగ్నిని నిలుపుట.

అగ్న్యాధేయుఁడు సం. వి. అ. పుం. ఆహితాగ్ని, అగ్నిహోత్రి.

అగ్న్యాహితుఁడు సం. వి. అ. పుం. ఆహితాగ్ని.

అగ్న్యుత్పాతము సం. వి. అ. పుం. ఉల్కాపాతము, ధూమకేతువు (తోఁకచుక్క) మొ.

అగ్న్యుద్ధరణము సం. వి. అ. న. 1. అరణినుండి నిప్పును బుట్టించుట. 2. అగ్నిహోత్రమును జేయుటకు ముందు బూడిద తొలఁగించి అగ్నిని పైకిఁదీయుట.

అగ్న్యుద్ధారము సం. వి. అ. పుం. అగ్న్యుద్ధరణము.

అగ్న్యుపస్థానము సం. వి. అ. న. 1. అగ్న్యుపాసనము. 2. అగ్న్యుపాసనమంత్రము.

అగ్రకేశము సం. వి. అ. పుం. కేశాగ్రము. బ. వ. ముంగురులు.

అగ్రగణ్యుడు సం. విణ. (అ. ఆ. అ.) మొదటివాఁడుగా నెన్నఁదగినవాఁడు, ముఖ్యుఁడు.

అగ్రగామి సం. వి. న్. పుం. — అగ్రగుఁడు.

అగ్రగుఁడు సం. వి. అ. పుం. ముందు నడచువాఁడు; మొనగాఁడు.

అగ్రజ సం. వి. ఆ. స్త్రీ. అక్క, జ్యేష్ఠభగిని.

అగ్రజంఘ సం. వి. ఆ. స్త్రీ. పిక్కయొక్క ముందు భాగము.

అగ్రజన్ముఁడు సం. వి. న్. పుం. 1. అన్న. 2. బ్రాహ్మణుఁడు. 3. బ్రహ్మ.

అగ్రజాతుఁడు సం. — అగ్రజుఁడు.

అగ్రజుఁడు సం. విణ. (అ. ఆ. అ., మొదట పుట్టినవాఁడు. వి. అ. పుం. 1. అన్న. 2. బ్రాహ్మణుఁడు.

అగ్రణి సం. విణ. (ఈ. ఈ. ఇ.) ముఖ్యుఁడు, శ్రేష్ఠుఁడు.

అగ్రతస్సరుఁడు సం. విణ. (అ. ఈ. అ.) ముందు నడచువాఁడు మొదటివాఁడు.

అగ్రనిరూపణము సం. వి. అ. న. భవిష్యత్తు చెప్పుట.

అగ్రవర్ణి సం. వి. ఈ. స్త్రీ. ఆజలోమము (వృ.వి.)

అగ్రపాణి సం. వి. ఈ. పుం. — అగ్రహస్తము.

అగ్రపాతి సం. విణ. (న్. నీ. న్.) ముందు సంభవించునది.

అగ్రపాదము సం. వి. అ. పుం. పాదముయొక్క ముందుభాగము, పాదాగ్రము.

అగ్రపూజ సం. వి. ఆ. స్త్రీ. మొదట చేయఁబడు పూజ, ప్రథమసత్కారము.

అగ్రబీజము సం. వి. అ. పుం. ముంతమామిడ, జీడిమామిడి (వృ. వి.)

అగ్రభుక్కు(జుఁడు) సం. విణ. (క్) 1. మొదట తినువాఁడు. 2. ఔదరికుఁడు, తిండిపోతు.

అగ్రభువు సం. వి. ఊ. పుం. 1. అన్న. 2. బ్రాహ్మణుఁడు. స్త్రీ. అక్క.

అగ్రమాంసము సం. వి. అ. న. 1. హృదయమునందు పద్మాకారముగాఁ నున్న మాంసవిశేషము. 2. ఒకానొకరోగము. (ఇందు కారిజము పొంగును.)

అగ్రము సం. విణ. (అ. ఆ. అ.) 1. ప్రథమము, మొదటిది. (ఉదా: అగ్రమహిషి.) 2. ప్రధానము, ముఖ్యము. 3. మిక్కుటము, అధికము. వి. అ. న. 1. కొన, చివర. 2. పై భాగము. 3. పురోభాగము, ముందు. 4. ఆలంబనము ఆశ్రయము. (ఉదా: ఏకాగ్రచిత్తుఁడు.) 5. మొదలు. 6. సమూహము. 7. హెచ్చు, పైచిల్లర. (ఉదా; సాగ్రంత్రిసహస్రమ్. రామా.) 8. నాలుగుకబళముల భిక్ష. 9. పల మనెడు పరిమాణము. 10. ప్రాంతప్రదేశము.

అగ్రయానము సం. విణ. (అ. ఆ. అ.) ముందు నడచునది. వి. అ. న. 1. ముందునడక. 2. ముందుండుసేన, ఎలగోలు సేన.

అగ్రయాయి సం. విణ. (న్. నీ. న్.) 1. ముందు పోవువాఁడు, అగ్రగామి. 2. మొదటివాఁడు, శ్రేష్ఠుఁడు.

అగ్రయోధి సం. వి. న్. పుం. ముఖ్యవీరుఁడు.

అగ్రలోహిత సం. వి. ఆ. స్త్రీ. చిల్లి. చిట్టికూర (వృ. వి.)

అగ్రసంధాని సం. వి. ఈ. స్త్రీ. యమపంజిక, ప్రాణివర్గము యొక్క పూర్వకర్మానుసారముఁ గలుగు శుభాశుభములను దెలుపునట్టి యముని కవిలె, యమపట్టిక.

అగ్రసంధ్య సం. వి. ఆ. స్త్రీ. ప్రాతస్సంధ్య, తొలిసంజె.

అగ్రసరుఁడు సం. విణ. (అ. ఈ. అ.) – అగ్రయాయి.

అగ్రహస్తము సం. వి. అ. పుం. 1. చేతి చివరభాగము. 2. తుండాగ్రము.

అగ్రహాయణము సం. వి. అ. పుం. మార్గశీర్షమాసము.

అగ్రహాయణేష్టి సం. వి. ఇ. స్త్రీ. నవసస్యేష్టి, ఆగ్రయణము.

అగ్రహారము సం. వి. అ. పుం. 1. పోషణముకై రాజు బ్రాహ్మణుల కిచ్చుభూమి. 2. బ్రాహ్మణనివాసమునకై నిర్మింపఁబడిన గ్రామభేదము.

అగ్రాంశువు సం. వి. ఉ. పుం. తేజఃకేంద్రము, కిరణములు పుట్టుచోటు.

అగ్రాక్షి సం. వి. ఇ. న. క్రేఁగన్ను, అపాంగము.

అగ్రానీకము సం. వి. అ. న. ముంగలిసేన.

అగ్రామ్యము సం. విణ. (అ. ఆ. అ.) 1. గ్రామ్యము కానిది, నగరమందలిది. 2. అపభ్రంశము కానిది, శాస్త్రసమ్మతము (పదము. మొ.) 3. వన్యము (మృగాది)

అగ్రాహ్యము సం. విణ. (అ. ఆ. అ.) – గ్రహింపఁదగనిది. 1. పుచ్చుకొనఁ దగనిది. 2. తెలిసికొనఁ దగనిది. 3. అంగీకరింపఁ దగనిది. 4. నమ్మఁదగనిది. 5. పరిగణింపఁ దగనిది, లెక్కసేయఁ దగనిది.

అగ్రిముఁడు సం విణ. (అ. ఆ. అ.) 1. మొదటివాఁడు, ముందటివాఁడు. 2. శ్రేష్ఠుఁడు, ఉత్తముఁడు; ప్రధానుఁడు. 3. పెద్దవాఁడు. వి. అ. పుం. అన్న.

అగ్రియుఁడు సం. – అగ్రిముఁడు.

అగ్రీయుఁడు సం. – అగ్రిముఁడు.

అగ్రేదిధిషువు సం. వి. ఉ. పుం. మారుమనువుదానిని పెండ్లాడినద్విజుఁడు. స్త్రీ. అక్కకు ముందు పెండ్లాడినచెల్లెలు.

అగ్రేవణము సం. అవ్య. అ. న. (అగ్రే+వనము) వనాగ్రము, అడవిచివరను.

శ్లో. అగ్రేవణం వరమానే ప్రతీచ్యాం చంద్ర
మండలే. గ [illegible]

అగ్రేసరుఁడు సం. – అగ్ర[illegible]

అగ్ర్యుఁడు సం. – అగ్రియుఁడు

ఉస్మానియా విశ్వవిద్యాలయ
గ్రంథాలయము
23621
వరుస సంఖ్య.....................

అఘటమానము సం. విణ. (అ. ఆ. అ.) ఘటిల్లనిది, సంభవింపనిది.

క. మానవునకు నెఱుఁగు టఘటమానముగాదే.
భార. అర. 1. 331.

అఘభోజి సం. విణ. (న్. నీ. న్.) దేవపిత్రతిథులకు పెట్టక తాను తినువాఁడు.

అఘమర్షణము సం. వి. అ. న. పాపమునశించుటకై జపించునట్టి మంత్రము. (ఇది ఋగ్వేదమున 190. వ. సూక్తము. జలములందుండి మూఁడుమాఱులు దీనిని జపింపఁగా గురుతల్పగమనాది మహాపాతకములు గూడ నశించును.)

అఘము సం. వి. అ. న. 1. పాపము. 2. ద్యూతాది వ్యసనము. 3. ఆశౌచము. 4. దుఃఖము.

అఘశంసి సం. విణ (న్. నీ. న్.) ఇతరులదోషములు ప్రకటించువాఁడు.

అఘాయువు సం. విణ. (న్.) పాపకార్యమునకై వినియోగపడెడి యాయువు గలవాఁడు, ఎల్లప్పుడును పాపము చేయువాఁడు.

అఘాహము సం. వి. అ. పుం. ఆశౌచదినము.

అఘోరప్రమాణము సం. వి. అ. న. అతిఘోరమైనఒట్టు, పెద్దఒట్టు.

అఘోరము సం. విణ. (అ. ఆ. అ.) 1. భయంకరము కానిది. 2. దేనికంటె ఘోరము లేదో అది - అతిభయంకరము, వి. అ. పుం. రుద్రుని మూర్తిభేదము. న. శివుని అయిదుముఖములలో నొకటి.

అఘోరుఁడు సం. వి. అ. పుం. 1. రుద్రుఁడు. 2. రుద్రునిదుర్గను ఇరువురను అర్చించువాఁడు.

అఘోషము సం. విణ (అ. ఆ. అ.) ధ్వని లేనిది. వి. అ. పుం. (వ్యాక) వర్ణోత్పత్తికైనబాహ్యప్రయత్నభేదము; ఆప్రయత్నముతోఁ గూడిన వర్ణము. (క. ఖ. చ. ఛ, మొ.)

అఘ్న్య సం. వి. ఆ. స్త్రీ. —చంపఁ దగనిది—ఆవు.

అఘ్న్యుడు సం. వి. అ. పుం. చంపనివాఁడు—సృష్టికర, బ్రహ్మ.

అఘ్రేయము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఆఘ్రాణింపఁ దగనిది. 2. ఆఘ్రాణింప శక్యము కానిది. వి. అ. న. మద్యము. కల్లు.

అచేటు—అచ్చోటు.

క. ఆనిశితాస్త్రం బెయ్యది, యో నాకుం దెలియ
దది మహోగ్రత నాటం,గా నొచ్చి పడితినర
దము,పై నప్పుడు సూతుఁ డచటు వాపె రథం
బున్. భార. ఉద్యో. 4. 328.

చ. ...అట్లు గాన నా,కచటు నివాస మయ్యె
విను మన్యతలంబులు దానిఁ బోలునే.
భార. అను. 4. 438.

సీ. అమ్ముని మెలఁగినయచట నెల్లను దాను
వర్తింప నొక దువ్వవైరమెత్తి. భార.
శాం. 3. 92.

క. ...విప్రుండొకఁడు ప్రసంగవశమునం,జది
వెను నొగి నీపద్యము, లది యెఱుఁగఁగ
వలయు నచటికరిగెద భట్టీ. విక్ర. 2. 45.

గీ. అచటివృత్తాంత మంతయు నరసిపోయి.
పారి. 1. 68.

అచతురము సం. విణ. (అ. ఈ. అ.) 1. నాలుగు లేనిది. 2. నేర్పరికానిది,

అచరము సం. విణ. (అ. ఆ. అ.) కదలనిది, స్థావరము.

అచే(చ్చే)లించు (√అచ్చేలము) అ. క్రి. ఆగ్రహించు.

ద్వి. సచివానుమతి శూద్రసమితిఁదే నంప, నచ
లించి యమకింకరాకృతి మెఱయు, తలవ
రుల్ గంవాలదంతపాశములు. నవ. 5.
260 పొ. 22 పం.

అచల సం. వి. ఆ. స్త్రీ. భూమి.

అచలకీల సం. వి. ఆ. స్త్రీ. భూమి.

అచలజ సం. వి. ఆ. స్త్రీ. పర్వతపుత్రి), పార్వతి.

అచలత్విట్టు సం. విణ.(ష్.) స్థిరమైనకాంతిగలది. వి. ష్. పుం. కోకిలము. స్త్రీ. స్థిరమైనకాంతి.

అచలము సం. విణ. (అ. ఆ అ.) చలింపనిది, స్థిరము, శాశ్వతము. వి. అ. పుం. 1. కొండ. 2. ఏడు అనుసంఖ్య. 3. మేకు న. బ్రహ్మము,

అచలుఁడు సం. వి. అ. పుం. 1. శివుఁడు,స్థాణువు, 2. ఆత్మ.

అచాపలము సం. విణ. (అ. ఆ. అ.) చాపల్యము లేనిది, స్థిరము. వి. అ. న. స్థైర్యము.

అచాపల్యము సం. – అచాపలము.

అచింతనీయము సం. – అచింత్యము.

అచింతితము సం. విణ. (అ. ఆ. అ.) 1. తలఁపఁబడనిది, అనుకొనఁబడనిది. 2. ధ్యానింపఁబడనిది.

అచింత్యము సం. విణ. (అ. ఆ. అ.) చింతింపరానిది.

అచిత్తి సం. వి. ఇ. స్త్రీ. తెలివిలేమి, అజ్ఞానము.

అచిరద్యుతి సం. వి. ఇ. స్త్రీ. – క్షణికకాంతికలది- మెఱపు, విద్యుత్తు.

అచిరప్రభ సం. వి. ఆ. స్త్రీ. – అచిరద్యుతి.

అచిరము సం విణ. (అ. ఆ. అ.) 1. అల్పకాలముండునది, క్షణికము. 2. అల్పము.దీర్ఘము కానిది. (కాలము.) 3. కొలఁదికాలము క్రిందటిది, క్రొత్తది, ఇటీవలిది. వి. అ. న. అల్పకాలము.

అచేతనము సం. విణ. (అ. ఆ. అ.) చైతన్యము (సుఖదుఃఖానుభవము) లేనిది, జడము.

అచేతస్కము సం. విణ. (అ. ఆ. అ.) మనస్సులేనిది, జడము.

అచేష్టుఁడు సం. విణ. (అ. ఆ. అ.) నిశ్చేష్టుఁడు, వ్యాపారరహితుఁడు.

అచౌటు–అచ్చోటు.

గీ. ఈనెలవును బృందారకాధీన మిదియ,మనకు రావలసినచో టనిన నతం డ,నహ్యదుర్గంధ ఘోరదర్శనత నచౌటు, చిత్తమతిదుఃఖితంబుగఁ జేయుటయును. భార. స్వ. 19.

అచ్చౌటు–అచ్చోటు.

అ. అది పవిత్రదేశ మచ్చౌటు సూచుచుఁ,గడచి చనఁగ...భార. అను. 2. 5.

సీ. ...దేవతాసమ్మునీంద్ర, హర్షంబుగావించు నట్టివారచ్చౌటి కరుగుదు రేనొల్ల నచ్చౌటనియె. భార. అను. 4. 67.

వ. హరివాసరోపవాసం బచ్చౌటఁ గావింప. ... అను. 1, 11.

చ. ...అచ్చౌటినందనపాలురు...పారి. 4. 55.

అచ్చైతబొట్టు వి. (క. అచ్చుతె–అక్షతలు) అక్షతలతోఁ బెట్టుకొనుబొట్టు.

ఉ....ఫాలాంచలసీమ లేఁబసుపుటచ్చైతబొట్టుఁ జెవాకు గాజులున్. పి. శకుం. 4. 78.

అచ్చైనగండ్లు వి. బ. (√అచ్చైనలు.) 1. బాలికాక్రీడావిశేషము.

క. ...గచ్చకాయలు,నచ్చనగండ్లాడుసరివయస్యలతోడన్. పాంచా. 1. 57.

2. గిరియకములు,అచ్చనగండ్లాడెడు చిన్నచిన్న ఱాలు.

ఉ. ...మధులోలభృంగముల్,వారక సారెకున్ నెగసి వ్రాలుచునొప్పెఁ దదంబుదేవతల్, నేరుపుతోడ నాడు హరినీలపుటచ్చనగండ్లకైవడిన్. కళా. 6. 220.

అచ్చైనగాయలు - అచ్చైనగండ్లు.
(బాలికా క్రీడావిశేషము)

సీ కరకంకణధ్వనుల్ ఘలుఘల్లు రని యింపుగావింప నచ్చనగాయ లాడు. రుక్మి. 1. 86.

అచ్చైనగుండ్లు–అచ్చైనగండ్లు.
(అచ్చనగండ్లాడెడు చిన్నచిన్నఱాలు)

సీ. అచ్చికన్నియ యాడునచ్చనగుండ్లు నాఁగొండ లేవార్ధిలో నుండు నొకట. రామా. 5. 121.

అచ్చైనలు వి. బ. (వృత్తియందేకవచనాంతమగును. చూ. అచ్చనగాయలు, అచ్చనగండ్లు.)

1. బాలికాక్రీడావిశేషము. 2. నృత్యము.

ద్వి. చెచ్చెర సుతుప్రాణమిచ్చిన నేఁడె, యచ్చనలాడెద నభవ మీ కనక...పండితా. 160పా.

క. హెచ్చినశోకము మదిలో,నచ్చన లాడంగ ననియె నమ్మునితోడన్. జై. భా. 1. 55.

జ. అచ్చనగండ్లు, అచ్చనగాయలు, అచ్చనగుండ్లు.

అచ్చైము విణ–దీనికి వృత్తియం దంత్యవర్ణలోపము వికల్పముగ నగును-(సం.ప్రా. అచ్ఛం, త. అచ్చం. క. తు. అచ్చ.)

1. స్వచ్ఛము, నిర్మలము.

సీ....ఒండువిధంబులఁ బడయంగ రానియెక్కుడుపదంబు. గీ. లచ్చమైనతపంబున వచ్చుఁ బడయ. భార. అశ్వ. 2.208.

సీ. అచ్చవెన్నెలచాయ నవఘళింపఁగఁ జాలు నిద్దంపువెలిపట్టునెఱికఁ గట్టి. నైష. 6.22.

2. కేవలము, మిశ్రముగానిది, శుద్ధము.

సీ. అచ్చతెల్పునఁ గడు నభిరామ మగునొక్కయశ్వంబుఁ గాంచితిమి...భార. అను. 1. 193.

క. అచ్చమగుభోగమోక్షము,లచ్చోటం దొరకుఁ గరతలామలకముగన్. భీమ. 3.19.

మ....ఈవిపుడు గూర్పం బూనునీయచ్చపుం, దెనుఁగుంగబ్బము...నీలా. 1.16.

అచ్చతెలుఁగు – శుద్ధాంధ్రము.

(వ్యవ) నా కాపుస్తకము అచ్చముగా ఇచ్చినాఁడు. (అచ్చముగా – సర్వస్వామ్యములతోను.)

3. తెల్లనిది.

(రాజముత్యాలవేరమునుజూచి ఆటవికులు అనినమాట.)సీ....ఈయచ్చగురిజవే రెండుఁ గలిగె. యయా. 1.120.

అచ్చెర వి. (సం. అప్సరాః. ప్రా. అచ్ఛరా, క. అచ్చరె.) అప్సరస్త్రీ దేవవేశ్య.

మ....అయ్యచ్చరఁ జూచి చేరఁజని పల్కెన్వాఁడు విభ్రాంతుఁడై. మనుచ. 3.38.

జ. అచ్చరనది.

అచ్చెరనది వి. (√అచ్చెర) ఆకాశగంగ, సురనది.

క....చిచ్చఱకనుదేవర పై, నచ్చరనదిఁ దాల్చు చెలువ మచ్చుపడంగా. దశా. 2.17.

అచ్చెరము వి. (సం. అక్షరమ్. ప్రా. అక్ఖరం. క. అచ్చర. త. అచ్చరం.) అక్షరము, వర్ణము. వైజ. 2.95.

అచ్చెరువడు అ. క్రి. (√అచ్చెరువు) విస్మయమందు, ఆశ్చర్యపడు.

చ. ...క్రౌంచు నొకయించుక పెంపునగెల్చె వేల్పుల,చ్చరువడి పిచ్చలింప భుజశక్తియు షణ్ముఖునుగ్రశక్తియున్.కు.సం. 10.486.

అచ్చెరువు–అచ్చెరువు. వి. (సం. ఆశ్చర్యమ్. క. అచ్చరి. అచ్చరియ.) ఆశ్చర్యము.

చ....వీరహృ, త్సరసిరుహంబులోలి నవతంస విభూతిగఁ దాల్చి చాల న,చ్చరువు పిశాచకాంతలు పిశాచములందవిలించి రొప్పులన్. కు. సం. 11. 768.

జ. అచ్చరువడు.

అచ్చెలము వి. చలము, పట్టుదల.

క. బలహీనులైనవారలు, బలవంతుల నొడుచునపుడు బహుమాయల న,చ్చలమునఁ జేయుట యెందును,గలయదియ జయంబ కాదె కర్తవ్యమిలన్. భార. సభా. 2.170.

జ. అచ(చ్చ)లించు.

అచ్చాళి(ళు) విణ. (క. అచ్చాళు–దృఢుఁడు.) జంజాటములేనివాఁడు, సంసారపుపీఁకులాట లేనివాఁడు.

ద్వి. చారుశీలాముఖ్యజలజలోచనలఁ, జేరి శాబంధులఁ జెలుల నీక్షణమె పగఱకుఁజొర రాకబహుదుర్గమార్గ, మగుకోహాళమహర్షి యాశ్రమస్థలిని, జేరిచి మనము నిశ్చింతనే తెంచి, యారూఢబలయుక్తినచ్చాళిగాఁగ, ననికి సన్నద్ధులమై యుందు మవల. పతివ్రతామాహాత్మ్యము. (వ్రా.)

అచ్చిక–అచ్చికము¹. వి. (క. అచ్చిగ, అచ్చగ–కలఁత) 1. కలవరము, శోకము.

ఉ. నిచ్చలు నమ్మహామణి...దా,నెచ్చటనుండె నచ్చటికి నేయుపసర్గము నేభయంబు నే, యచ్చికయున్ జనింపక సముచితసుస్థితి నిచ్చు నిచ్చలున్. హరి. పూ. 3.174.

2. కొఱఁత, లోపము.

ఉ. అక్కట నీ కొకందులకు నచ్చిక లేక మెలంగ విష్ణుదా, సెక్కడిభర్తగాఁగ సృజియించెనజుండు...హంస. 1.89.

అచ్చికబుచ్చిక వి. (క. అచ్చికెమెచ్చికె.) 1. కలుపుగోలుతనము, మైత్రి.

ఉ. అక్కఱఁజూడ వేటి కలయచ్చికబుచ్చికనే యునంచలన్...విజ. వి. 3.80.

వ. సారంబు లగువన్యాహారంబులు దెచ్చి యిచ్చుచు నచ్చికబుచ్చిక లడరఁ గొంత కాలంబు గడపి... వేం. పంచ. 2.68.

2. కలుపుగోలుమాట; బెల్లింపుమాట.

ద్వి. అచ్చుగాఁదీర్తుమీయప్పని కొన్ని,యచ్చిక బుచ్చికలాడి...ద్వి. హరిశ్చ. ఉ. 636.

(ఈయర్థమున బహువచనమునందే ప్రయోగము కనఁబడుచున్నది.)

అచ్చికము¹—అచ్చిక.

(కొఱఁత, లోపము.)

ఛ. అదె ఘృతతండుల ప్రకర మల్లవె చీరలు భూషణాదిసం,పద లవె రాజురాక కులుపాయొనగూర్చినయట్లు సిరిఁ జెలఁగఁ, ముదితల కేమి యచ్చికము...కళా. 6.133.

అచ్చికము²—అచ్చము.

(ప్రసన్నము, తేఱినది.)

ఆం. భా. 1.158.

అచ్చికలుబుచ్చికలు వి. బ.—అచ్చికబుచ్చిక. (కలుపుగోలుతనము.) చంద్రా. 3.45.

అచ్చివచ్చు అ. క్రి. (√అచ్చు⁴) అనుకూలమగు, క్షేమకారియగు.

(వ్యవ) నా కాయిల్లు అచ్చివచ్చినది. ఆ గ్రామము నాకచ్చిరాలేదు.

అచ్చు¹ వి. (క. అచ్చు. హచ్చు-చేర్చు. త. అచ్చు. తు. అచ్చి.) 1. నాణెము కాగితము మున్నగువాని పై అక్షరములు బొమ్మలు మొ. వానిని ఒత్తుసాధనము, ముద్ర.

చ. సరసమృదూక్తులున్ . . తలో,దరమది గాఢమై తగిలె దర్పకుఁ డచ్చుననొత్తి నట్లయై...భాగ. 10. ఉ. 330.

2. చెంబు మొదలగునవి పోఁతపోయుటకును, ఇటుక మొదలగునవి తీయుటకును కూర్చిన మొదటియాకృతి, కరువు.

సీ. నెత్తమ్మిరేకుల మెత్తఁదనము దెచ్చి యచ్చునఁ బెట్టినట్లందమొంది. భార. విరా. 2.52.

3. ఆదర్శము, ప్రథమదృష్టాంతము.

ఆ. మగలఁ గోరి తొల్లి మగువలు తపములు, చేసినవసి రనివచిట్ట లెందుఁ,గలవె దీనికచ్చు నిలిపితి నీవ నీ,వలన సతులపురులు వారి నెఁగాక. కు. సం. 7. 867.

4. చిహ్నము, గుఱుతు.

సీ. అమరారి తనవేరియచ్చులు వెట్టించి సురధేనుసమితిఁ గీలరముసేసె. కు. సం. 4. 367.

ద్వి. మొగములయం దచ్చు లొత్తి...బస. పు. 6. 599.

గీ. దానిఁ జతురంశములు చేసి దానధర్మ,ములకు నొకపాలు గైకొని మూఁడుపాళ్ళు, వెచ్చమునకును రానీక యచ్చువొడిచి, డాఁపవలయు విభుండు భండారమునను. పి. శకుం. 4. 175.

5. ముద్రవేసిన తూనికఱాయి, మొ.

క. అచ్చులుఁ ద్రాసులుఁ దూములుఁ, బొచ్చెంబుగఁ జేసి కపటమున నమ్మెడియా, ముచ్చువణిజులు...విజ్ఞా. ప్రా. 65.

6. విధము, పద్ధతి.

ఉ...నీ,మెచ్చునకై తవాఁడ నను మీపదభక్తులలోనఁ గూర్చి యీ,యచ్చున నానతిచ్చు భవదాదరణం బిది కోటిసేయదే. భోజరా. 7. 15.

7. ప్రతిబింబము, ప్రతిరూపము.

కవిరాజ...విశారదు లాదిసంస్కృతులై, యనఘ సుదుస్తరమైన భవంబున కచ్చుగునీయితిహాసము బో,ధన మహానీయ విధంబునఁ జెప్పిరి...భార. స్త్రీ. 1. 51. ఆం. భా. 3. 302.

8. అచ్చునఁ బోసి తీసినవస్తువు.

ఉదా: బెల్లపుటచ్చు.

(వ్యవ) అచ్చుపోసి విడిచినయాఁబోతు.

జ. అచ్చుకట్టు, అచ్చుకుప్ప. అచ్చుకూటము, అచ్చుబెద్దు, అచ్చొత్తు.

అచ్చు² వి. (సం. ప్రా. అచ్ఛం.) పరిశుద్ధి, నైర్మల్యము.

క. అచ్చుగలకులమువారై, విచ్చలవిడిఁ దేలువారు వేశ్యల నోలిన్, సచ్చరితులై నఁగవ

యుదు రిచ్చ మెయిన్ సుఖపరాత్ము లిమ్మహిలోనన్. విజ్ఞా. ప్రా. 114.

విశే. 1. శుద్ధము, దోషము లేనిది.

క. మ్రుచ్చును బట్టినమాత్రనఁ, జెచ్చెర దండింప కతనిచేఁ దెలిగొని వాఁ, డచ్చైన విడుపు నిక్కపు, మ్రుచ్చైనం దగినదండము గొనవలయున్. విజ్ఞా. ప్రా. 91.

గీ. చూడవచ్చిన నచ్చు మ్రుచ్చో యెఱుంగ, కాదరా దేల యీపాప మనెడువారు. శుక. 4. 46.

2. స్పష్టము.

శా. ...ఈదిక్కు చిర్నవ్వుతో, నీమో మచ్చుగఁ జూపవే తెఱవవే నేత్రాబ్జముల్ ··· హరి. పూ. 7. 38.

3. యథార్థము, సరియైనది.

ఉ. అచ్చుగ మున్ను నే సలిపినట్టులె సల్పితివి ...ఉ. రా. 2. 316. (అచ్చుగ—సరిగా)

రగడ. అచ్చుగ నినుఁ దెలియవు తొలిచదువులు. ఉ. రా. 3. 92.

4. తగినది, ఉచితము.

క. వచ్చినమునిసంఘములకు, విచ్చలవిడి నర్ఘ్యపాద్యవిధు లొనరింపన్, మెచ్చుగుకనకాసనముల, నచ్చుగఁ గూర్చుండి వనరుహాక్షుని తోడన్. భాగ. 11.13.(అచ్చుగ—ఒప్పుగా, యథార్థముగా.)

సీ. పరిపరియచ్చులు పడకుండ యూడితి ... హంస. 2. 11.

జ. అచ్చుపడు, అచ్చుపొలుచు, అచ్చుపాటు.

అచ్చు^{3} వి. (సం. అక్షః. క. అచ్చు.) 1. పాచిక.

సీ. మేటిజూదరి యన వాఁటమైతివుటమై నాడుచుండుదు నే నహర్నిశములు, దృష్టి యేమఱక సందియు జాగరంబును దిగయును గరయునాఁ దేటపడిన, యచ్చులలోన నే యచ్చైనఁ గైకొని మాటలోడినయట్లు వేటు గలుగ. ద్వా. 10. 88.

2. సాలెవాఁడుపయోగించు నేఁతపనిముట్టు.

3. ఇరుసుమ్రాను. (గ్రా.)

జ. అచ్చుకట్టువాఁడు.

అచ్చు^{4} అ. క్రి. 1. అప్పుపడు, ఋణపడు.

క. ఇచ్చితి నప్పుగ మును ధన, మచ్చినయాసొమ్ము దీర్పకయ్యో చనఁగా. వచ్చునె యది నీచేతికి, వచ్చిన విహరింతు నిచ్చ వచ్చిన భంగిన్. శేష. 3. 221.

ద్వి. ఇచ్చి నాచేఁ గొన నీశుండు నోపఁ, డచ్చి నాయెదుర బ్రహ్మకుఁ బోవరాదు. ద్వి. హరిశ్చ. ఉ. 728.

2. పూచిపడు, పూఁటపడు.

గీ. ...క్రోధభైరవుండు, కాశికాపట్టనం బైదుక్రోశములును, నవహితుండై యతండు చేటచ్చి కాచు. కాశీ. 5. 125.

స. క్రి. (దండుగు పన్ను అప్పు మొదలగునవి) విధిగా చెల్లించు.

క. ప్రీతిఁ గులశ్రేష్ఠునికై, నాతతముగ లేని బ్రహ్మహత్యాదిమహా, పాతకము పెట్టి తిట్టిన, యాతం డేనూటనాలు గచ్చుఁ బణంబుల్. విజ్ఞా. ప్రా. 48.

వ. ఆలవెల్లియందు భూమి విలిచికొని యాలవెల్లి వారు కృషి సేసి యరి యచ్చి నడపం గలవారుగాం బహిండి యిచ్చి యిరువండ్రు బ్రహ్మణులకు నాచంద్రార్కమునకు సత్ర(ము) నిల్పిరి. ద. శా, 4. 1281.

వ. అఖండవతిన్ లోహదండుదివియ ఒట్టి బోలు సలువుంపూంటను కెలరప్రోత బోయని వశమునం బెట్టినమోదాలు 50 త్రిభువనాంకుశమాన (నేయి) అచ్చుంగలాండు. ద. శా. 4. 1163.

జ. అచ్చుకొను, అచ్చుదల, అచ్చివచ్చు, అప్పు అప్పుసప్పులు.

అచ్చు సం. వి. చ్. పుం. స్వరము, ప్రాణాక్షరము. (అకారాదికము.)

అచ్చుకట్టు స. క్రి. (√అచ్చు^{1}) 1. (పొలము) మడిమడిగాఁ జేయు.

గీ. అది మఱియు మెత్తగాదున్ని యచ్చుకట్టి, విత్తనాల్ చల్లి యలరుఁదీవియలయంట్లు, నాటి కారిషరజము సాంద్రముగఁ జల్లి, విసువ కేతానవెత్తుఁ గావేరినీరు. వైజ. 1.85.

2. పర్వఱచు, విభజించు.

వ. ...దీవు తేర్పఱచి భువనంబు లచ్చుకట్టి భువనాధిపతుల నిర్ణయించి ...హరి. ఉ. 9. 158.

క. ...ఆగమ, ఘట్టమునకు నడవ యచ్చుకట్టిన మునిరాట్పట్టాభిషిక్తు ...పాండు. 1.11.

ఉ. వేదము నచ్చుకట్టి శ్రుతివీథులతత్త్వముఁ బట్టిచూచి...నృసింహ. పీఠి. 1. 8.

అచ్చుకట్టువాఁడు వి. (అచ్చు^{3}) బట్టలనేఁత కుపయోగించుఅచ్చులు కట్టువాఁడు. (ఈజాతి వారు సామాన్యముగా కంటివైద్యము చేయుచుందురు.

అచ్చుకుప్ప విశ. (√అచ్చు^{1}) ధనవంతుఁడు. ఆం. భా. 3. 3.

అచ్చుకూటము వి. (అచ్చు^{1}) ముద్రాక్షరశాల.

అచ్చుకొను అ. క్రి. (√అచ్చు^{4}) పూచిపడు.

(వ్యవ) నూఱురూపాయలిచ్చుటకు వాఁ డచ్చుకొన్నాఁడు.

అచ్చుటెద్దు వి. (√అచ్చు^{1}) అచ్చుపోసి స్వేచ్ఛగా తిరుగ విడిచినవృషభము, ఆఁబోతు. (శ.ర.)

అచ్చుదల వి. (√అచ్చు^{4}) 1. అంగీకారము, ఒప్పుదల.

ఉ. అచ్చపునీలవర్ణదృషదావళి నల్లనికల్వలేకడుం,బచ్చనిరాలు బిల్వనవపత్రములే యరుణాశ్మభంగముల్, విచ్చిన యెఱ్ఱదామరలె విశ్వపతీ విరసోపలంబులై, ట్లచ్చుదలయ్యె నీకు నవియందునె గంధమృదుత్వశైత్యముల్. కాశ. 2.120.(అచ్చుదలయ్యె-అంగీకృతమయ్యె అనిభావము)

2. అచ్చుట, అప్పుపడుట. 3. అచ్చివచ్చుట.

అచ్చుపడు అ. క్రి. √అచ్చు^{2}. విశ. (ద. అచ్చుప్పుడు) 1. స్పష్టపడు, తెల్లమగు; బయలుపడు.

గీ. వలయుకొలఁది నెలుం గెత్తి వర్ణసమితి, యచ్చుపడఁగ నశ్వత్థామ సచ్చెననియె. భార. ద్రోణ. 5.315.

సీ. కాంచనస్తంభముల్ గవుసెనల్ పుచ్చి రింపారుశిల్పము లెల్ల నచ్చుపడఁగ. హరి. ఉ. 3.159.

ఉ. ఔరు నిశాట దొంగతనమచ్చుపడెఁగా నెఱదొంగ వౌదు...భాగ. 10. పూ. 1184.

2. అబ్బు, అలవడు, సిద్ధించు.

ఉ. ఆకమనీయశైశవమునప్పటినుండియు వారధర్మవి,ద్యాకుశలత్వ మాత్మజుల కచ్చుపడన్వలె నంచు...కాశ. 4.13.

క. తలఁపఁగఁగయ్యపు వెరవును,నలవును, నీ కచ్చుపడుట యచ్చెరువు...విక్ర. 6.98.

3. తగియుండు, ఉచితమగు; సార్థకమగు.

గీ. మలసి అంకెలు వైచుచు మాఱుకొనిన వృషభములభంగి నక్కురువృషభు లిట్లు, సమదగతిఁ జేరునెడఁ జూచి రమరు లర్థి, ననిమిషత్వంబు దమ కపు డచ్చుపడఁగ. భార. విరా. 5. 165.

4. పర్వడు. 5. (√అచ్చు^{1}) ముద్రితమగు.

(వ్యవ) నీపుస్తక మచ్చుపడినదా?

అచ్చుపఱు(ఱ)చు స. క్రి. (√అచ్చుపడు)

1. నియమించు, నియోగించు.

క. ఇచ్చట నొకకయ్యంబునఁ,జచ్చెమదీయాగ్రజన్మసారథి తగువాఁ,డెచ్చోటలేమి నాతం, డచ్చుపఱుపఁడయ్యె నీక్రియకు నొండొక. నిన్. భార. విరా. 4. 28.

2. ప్రాప్తింపఁ జేయు, కలిగించు.

క. విచ్చలవిడి నింద్రియముల,వెచ్చటికైనను జనంగ నిచ్చిన నరకం, బచ్చుపఱచు... భార. అను. 5. 234.

3. పర్వఱుచు.

సీ. కొమరారునఁటికంబములసోయగ మెల్లఁ దెచ్చి యూరులు గాఁగ నచ్చుపఱచి. పద్మ. 2. 9.

అచ్చుపాటు వి. (√అచ్చుపడు.) అచ్చుపడుట. (స్పష్టత)

ఆ. అనఘవశముగాదు మనసు గోడంద్ర మీఁవ దినెఁ జుట్టములను సదనములకుఁ,బుచ్చుమనియెఁ బలుకులచ్చుపా టడఁచుగ,ద్గదికదైన్యమెసఁగ విదురుతోడ. భార. శల్య. 1. 11.

అచ్చెరియము - అచ్చెరువు. వి. (సం. ఆశ్చర్యమ్. ప్రా. అచ్ఛేరం. క. అచ్చరి,అచ్చర్య,అచ్చరియ.) ఆశ్చర్యము, అద్భుతము. విణ. ఆశ్చర్యకరము,

ఉ. ...కాయము లేదఁట నీకు లోకముల్, కొంచెతనంబునన్ గెలిచికో లిది యచ్చెరి యంబు మన్మథా. కృ. శకుం. 2. 179.

అచ్చెరువ(ప)డు-అచ్చెరువుపడు. అ. క్రి. (√అచ్చెరువు) ఆశ్చర్యపడు.

గీ. ...తజ్జ్ఞులమనము లచ్చెరువడఁగ. నిర. 10. 156.

క. ఇచ్చటిబంధులు నీవును, నచ్చెరువడి వినుచు నుండ... భార. ఉద్యో. 3. 11.

అచ్చెరువా(పా)టు-అచ్చెరువుపాటు. వి. (√అచ్చెరువడు) ఆశ్చర్యము.

ఉ. ...ఆసభ యపూర్వమనఃప్రమదంబుతోడఁ బే యచ్చెరువాటు నొందె ... భార. శాం. 8. 446.

అచ్చెరువు(ర్వు) – అచ్చెరియము, అచ్చేరువు. వి. ఆశ్చర్యము.

చ. ...చూపులు అచ్చెరు వంది చూడఁగన్... ఉ. రా. 4. 329.

విణ. ఆశ్చర్యకరము.

మ. ...భాషావిశేషంబు లచ్చెరువై వచ్చునరేటి యన్ననికి... భీమ. 1. 72.

సీ. అచ్చఁ లోకచాయ పొచ్చుకోపుల మెచ్చు లచ్చెర్వు గాఁగ నాట్యములు సలుప. అహ. 1. 102.

జ. అచ్చెరువ(ప)డు, అచ్చెరువా(పా)టు, అచ్చెరువుపడు. అచ్చెరువుపాటు.

అచ్చెరువుపడు–అచ్చెరువడు.

అచ్చెరువుపాటు - అచ్చెరువాటు. (√అచ్చెరువుపడు.)

ల. ...శల్యకుంభజకురురాజు లచ్చెరువుపాటు భయంబును బొందఁ జేయుమీ, భార. భీష్మ. 2. 88.

అచ్చోటు–అచ్చోటు.

క. ... కొడు కేచఁ గక్కటిఁ బడియున్నాడో యచ్చొటు నూపెడువారు లేరె చూచెద వానిన్. భార. ద్రోణ. 2. 251.

మ. ... అచ్చొటనుం దోఁచి గ్రసింపఁబోలుఁ గలశీసూనుండు... ఆము 4. 145.

అచ్చొత్తు స. క్రి. (√అచ్చు¹) 1. చిహ్నితము చేయు, గుఱుతు గలదానిఁగాఁ జేయు.

ద్వి. నీకు దీనినిఁబంప నేమమే చెపుమ,యాకాంత దీనిన యచ్చొత్తినదియె. బస. పు. 5. 31.

(దీనిన యచ్చొత్తినదియె-తనకుఁ గావలసిన దిదియేయని ఆనవాలు పెట్టినదా?)

2. ముద్రించు.

గీ. ...ఆత్మమూర్తి,యుబలతలఁపున నచ్చొత్తి నట్లు సేసె. పారి. ఉ. 7. 83. (ఆత్మమూర్తి–ఆత్మమూర్తిని.)

అచ్చో అవ్య. ద్రు. (√అచ్చోటు) 1. ఆస్థలమున, ఆప్రదేశమున.

శా. ...అచ్చో నిల్వ కచ్చెల్వ తద్ద్యూభృన్నేత్రఖల వెంటఁ గానలంబడన్ దుఃఖాబ్ధినిర్మగ్నయై. వసుచ. 3. 3.

2. ఆకాలమున, ఆసమయమున.

మ. మనుజాళిప్రభు నేయఁగాఁ దెగియె రంభాస్తంభము బోలి త,త్తను వచ్చో నతనోదయంబయిన చందం బొప్పఁ గక్తౌఘము, ల్వనధిం దేలె. ... విశా. 1. 301.

అచ్చోటు వి. జౌ. (ఆ+చోటు–ఆచోటు. అచ్చోటు. దీనిసప్తమ్యంతమగు 'అచ్చోటస్' అనుదానిలో 'ట' వర్ణము లోపించి 'అచ్చోస్' అను రూపము సిద్ధించినది. 'అచ్చోటు' అనుదానిలోని 'ఓ' కారము హ్రస్వమై 'అచ్చొటు' అనియు అందలి 'ఒ' కారస్థానమున 'అ' కారము రాఁగా 'అచ్చటు' అనియు పైవానిరెంటిలోను ద్విత్వము పోయి 'అచోటు, అచటు' అనియు రూపములు సిద్ధించినవి. 'ఆ+చోటు' అనుదానిలో 'చో' అనునది లోపించి తచ్ఛబ్దార్థకమగు 'ఆ' కారమునకు హ్రస్వమును, ముందువర్ణమునకు ద్విత్వమును రాఁగా 'అట్టు' అనురూపము సిద్ధించి అందు టకారద్విత్వము లోపించి 'అటు' అయినట్లును అవి ప్రకారార్థమున

'లు' తోఁగలసి 'అట్టులు, అటులు' అనురూపములు గూడ పొందినట్లును దోఁచుచున్నది. 'ఆచోటు, ఆవైపు' అనునర్థ మిచ్చు 'అట్టు' అనునది క్రమముగా 'అప్రకారము' అను నర్థమును తెలిపినది. ఇతరపదములతో సమసించునపుడు దాని తుది ఉకారమునకు ఇకారము ఆదేశముగా వచ్చును. పైవాని కుదాహరణములు యథాప్రయోగముగాఁ గ్రహించునది. ఇట్లే 'ఇచ్చోటు' మొదలగువానిరూపావతారము గ్రహించునది.) అస్థలము, అప్రదేశము.

క. అచ్చోటఁ గడలిరాయని, నచ్చుగ వీక్షించి
కౌతుకాయత్తమతిన్, మెచ్చుకొని చేసి
సరిగె...శుక. 1. 106.

జ. అచటు, అచోటు, అచటు, అచ్చోటు, అచ్చో.

అచ్ఛభల్లము సం. వి. అ. పుం. ఎలుఁగుగొడ్డు

అచ్ఛము సం. విశే. (అ. ఆ. అ.) స్వచ్ఛము, నిర్మలమైనది. వి అ. పుం. 1, ఎలుఁగుగొడ్డు. 2. పటికపు ఱాయి, స్ఫటికము,

అచ్ఛావాకుఁడు సం. వి. అ. పుం. సోమయాగమునందు శంసనకర్తయై హోతకు సహకారిగా నుండు ఋత్విజుఁడు.

అచ్ఛిద్రము సం. విశే. (అ. ఆ. అ.) 1. రంధ్రము లేనిది. 2. లోపము లేనిది.

అచ్ఛిన్నపత్త్రము సం. వి. అ. పుం. శాఖోటకము (వృ.వి.)

అచ్ఛిన్నము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఛేదింపఁబడనిది. 2. నివారింపఁబడనిది, తొలగింపఁబడనిది. (ఉదా: అచ్ఛిన్నసంశయము,) 3. ఎడతెగనిది, సంతతము.

అచ్ఛేద్యము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఛేదింప శక్యము గానిది. 2. ఛేదింపఁ దగనిది.

అచ్యుతము సం. విశే. (అ. ఆ, అ.) 1. జాఱనిది, పడనిది. 2. నాశము లేనిది, స్థిరమైనది. 3. భ్రష్టము కానిది. 4. కాఱనిది.

అచ్యుతవాసము సం. వి. అ. పుం. అశ్వత్థము, రావి (వృ.వి.)

అచ్యుతుఁడు సం. వి. అ. పుం. విష్ణువు.

అజ సం. వి. ఆ. స్త్రీ. 1. (సాంఖ్య) ప్రకృతి. 2. ఆఁడుమేక.

అజంభము సం. విశే. (అ. ఆ. అ.) పండ్లు లేనిది, దంతములు లేనిది. వి. అ. పుం. కప్ప.

అజంభుఁడు సం. వి. అ. పుం సూర్యుఁడు. (దక్షాధ్వరధ్వంసకాలమున వీరభద్రుఁ డితనిపండ్లూడఁ గొట్టినాఁడు - అని పురాణము.)

అజక సం. వి. ఆ. స్త్రీ. కంటిజబ్బులలో నొకటి.

అజకర్ణము సం. వి. అ. పుం. 1. వేఁగిస (వృ.వి.) 2. మద్ది, సాలము. (వృ.వి.) 3. మిరియము, మరీచము (వృ.వి.)

అజకవము సం.—అజగవము. అ. పుం. వాయింట. (వృ.వి.)

అజకాజాతము సం. వి. అ. పుం.—అజక.

అజకావము సం. — అజగవము. అ. పుం. శివుని యెద్దు.

అజగంధ సం. వి. ఆ. స్త్రీ. వాయింట (వృ.వి.)

అజగంధిక సం. వి. ఆ. స్త్రీ. వాయింట (వృ.వి.)

అజగంధిని సం. వి. ఈ. స్త్రీ. అజశృంగి, జుట్టుపుచెట్టు.

అజగరము సం. వి. అ. పుం.-మేఁకలను మ్రింగునది - కొండచిలువ, పెనుఁబాము.

అజగరి సం. వి. ఈ. స్త్రీ. ఒకానొక యోషధి.

అజగల్లిక సం. వి. ఆ. స్త్రీ. శిశువులకు వచ్చునొకానొక రోగము.

అజగవము సం. వి. అ. న. శివునివిల్లు, పినాకము.

అజగుఁడు సం. వి. అ. పుం. 1. విష్ణువు. 2. అగ్ని.

అజజీవికుఁడు సం.—అజజీవుఁడు.

అజజీవుఁడు సం. వి. అ. పుం. మేఁకలవలన బ్రతుకువాఁడు.

అజట సం. వి. ఆ. స్త్రీ. 1, భూమ్యామలకి, నేలయుసిరిక (వృ.వి.) 2. కపికచ్ఛువు. దూలగొండి (వృ.వి.) 3. ఎలుకచెవి. మూషికపర్ణి. (వృ.వి.)

అజత సం. వి. ఆ. స్త్రీ. 1. నేలయుసిరిక (వృ.వి.) 2. దూలగొండి (వృ.వి.)

అజథ్య సం. వి. ఆ. స్త్రీ. 1. అడవిమొల్ల (వృ.వి.) 2. మేఁకలమంద.

అజన్మము సం. విశే. (న్. న్, అ. న్.) జన్మము లేనిది. వి. న్. పుం. జన్మములేమి, మోక్షము.

అజన్యము సం. విశే. (అ. ఆ. అ.) 1. పుట్టనిది. 2. పుట్టింపఁ దగనిది. 3. జనులకు హితము కానిది. వి. అ. న. అశుభసూచక మయిన భూకంపము తోఁకచుక్క మొదలగునుత్పాతము.

అజప సం. వి. ఆ. స్త్రీ. ఉచ్ఛ్వాసనిశ్వాసములచేతనే అక్షరములను పుట్టించు- అనఁగాఁబలికించు- నట్టిమంత్రము. (ఇదియే 'హంసః' అనుమంత్రము. చూ. కాశీ. 5. 244.)

అజపథము సం. వి. అ. పుం.- అజవీథి.

అజపాదము సం. వి. అ. పుం. పూర్వాభాద్రపదానక్షత్రము.

అజపాదుఁడు సం. వి. అ. పుం. ఏకాదశరుద్రులలో నొకఁడు.

అజపుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. కుపాఠకుఁడు, మంత్రములు క్రమముగాఁ జదువనివాఁడు. 2. అవైదిక గ్రంథములను చదువువాఁడు. 3. మేఁకల కాపరి.

అజభక్షము సం. వి. అ. పుం. వర్వరి వాయింట. (వృ.వి.)

అజమారము సం. వి. అ. పుం. అజమీరు అను దేశము.

అజమారుఁడు సం. వి. అ. పుం— మేఁకలఁ జంపువాఁడు-కటికివాఁడు.

అజమీఢము సం—అజమారము.

అజము సం. విశే. (అ. ఆ. అ.) పుట్టుక లేనిది. వి. అ. పుం. 1. మేఁకపోతు. 2. గొఱ్ఱెపోతు. 3. మేషరాశి. 4. ఒకదినుసుధాన్యము. 5. మాక్షిక ధాతువు.

అజముఖుఁడు సం. వి. అ. పుం—గొఱ్ఱెతల తలగా నమర్పఁబడినవాఁడు-దక్షప్రజాపతి.

అజమోద సం. వి. ఆ. స్త్రీ. 1. ఓమము (వృ.వి,) 2. బూరుగుబంక.

అజమోదిక సం—అజమోద.

అజయ సం. వి. ఆ. స్త్రీ. 1. గంజాయి, భంగి. (వృ.వి.) 2. దుర్గాదేవి చెలికత్తెలలోనొకతె. 3. మాయ.

అజయము సం. వి. అ. పుం. అపజయము, ఓటమి.

అజయుఁడు సం. విశే. (అ. ఆ. అ.) గెలుపు లేనివాఁడు, జయములేనివాఁడు. వి. అ. పుం. 1. అజవాహనుఁడు, అగ్ని. 2. విష్ణువు. 3. ఒకానొక సంస్కృతనిఘంటుకర్త.

అజయ్యము సం. విశే. (అ. ఆ. అ.) జయింప శక్యముగానిది.

అజర సం. వి. ఆ. స్త్రీ. 1. కలబంద (వృ.వి.) 2. బల్లి.

అజరము సం. విశే. (అ. ఆ. అ.) 1. ముదిమి లేనిది. 2. క్షీణింపనిది. వి. అ. న. పరమాత్మ. పుం. బొద్ది, వృద్ధదారకము (వృ.వి.)

అజరుఁడు సం. వి. అ. పుం-ముదిమి లేనివాఁడు- దేవత, వేలుపు.

అజర్యము సం. విశే. (అ. ఆ. అ.) క్షీణింపనిది, తఱుఁగనిది. (మైత్రీవాచకమునకు విశేషణమైనప్పుడే యీరూపము సిద్ధించును. ఇతరస్థలములందు ఋకారాంతమగు 'అజరిత' అగును.)

అజలంబనము సం. వి. అ. న. నీలాంజనము, సౌవీరాంజనము. (సుర్మా.)

అజలోమము సం. వి. న్. పుం. 1. దూలగొండి, శూకశింబి (వృ.వి.) 2. మేఁకవెండ్రుక.

అజవీథి సం. వి. ఇ. ఈ. స్త్రీ. 1. మేఁకలత్రోవ. 2. ఆకాశమునందలి ఛాయాపథ విశేషము. (ఇది మొదలుకొని అగస్త్యస్థానమువఱకు పితృయానపథము.)

అజశృంగి సం. వి. ఈ. స్త్రీ. జుట్టుపుమొక్క.

అజస్రము సం. విశే. (అ. ఆ. అ.) ఎడతెగనిది. క్రి. విశే. అ. న. ఎల్లప్పుడు, అనవరతము.

అజహ సం. వి. ఆ. స్త్రీ. దూలగొండి (వృ.వి.)

అజహత్ సం. శతృ. విడువకున్న.

అజహత్స్వార్థ సం. వి. ఆ. స్త్రీ. (అలం) ఒకవిధమైనలక్షణ. ఉపాదానలక్షణ. (ఇది స్వార్థమును విడువకయె అర్థాంతరమును దెలుపును. 'కా

వళ్లు వెళ్లుచున్నవి' అనునప్పుడు కావళ్లుఅను పదము కావళ్లనే కాక లక్షణచే కావళ్లుమోయు వారిని గూడఁదెలుపును. ఇట్లే 'గొడుగులు వెళ్లుచున్నవి' మొ.)

అజహల్లింగము సం. వి. అ. పుం. నియతలింగమైన విశేషణము. (విశేష్యము మఱియొక లింగము గలిగియుండఁగా దానికి విశేషణమయ్యుఁ దనలింగమును విడువకుండు విశేషణ శబ్దము. ఉదా: దరిద్రుఁడు దానపాత్రము, సాక్షియే ప్రమాణము.)

అజాంత్రి సం. వి. ఈ. స్త్రీ. నీలవుహ్న (వృ.వి.)

అజాగరము సం. విశే. (అ. ఆ. అ.) మెలఁకువ లేనిది. వి. అ. పుం. దేనికంటె జాగరము కలిగించునది లేదో అది, బొత్తిగా నిద్రపట్టనీయనిది- గుంటగలిజేరు, గుంటగలగర, భృంగరాజము, (వృ.వి.)

అజాగళ(ల)స్తనము సం. వి. అ. పుం. మేఁక మెడచన్ను. (దానివలె నిరర్థకమగుదానిని దెలుపుట కుపయోగించును.)

అజాగ్రత్త సం. వి. ఆ. స్త్రీ. జాగరూకతలేమి, మెలఁకువలేమి.

అజాజి సం. వి. ఈ. ఇ. స్త్రీ. 1. తెల్లజీలకఱ్ఱ (వృ.వి.) 2. కాకిమేడి (వృ.వి.)

అజాజీవుఁడు సం—అజజీవుఁడు.

అజాతకకుత్తు సం. వి. ద్. పుం. బాగుగా మూఁపురము పెరుఁగనిగిత్త, లేఁతగిత్త.

అజాతము సం. వి. (అ. ఆ. అ.) పుట్టనిది.

అజాతవ్యంజనుఁడు సం. విశే. (అ.ఆ.అ.)స్ఫుటము గాని యౌవనచిహ్నములు గలవాఁడు.

అజాతవ్యవహారుఁడు సం. విశే. (అ. ఆ. అ.)వ్యవహారము చేయఁదగినవయసు రానివాఁడు.

అజాతశత్రువు(త్రుఁడు) సం. వి. ఉ. పుం. యుధిష్ఠిరుఁడు.

అజాదని సం. వి. ఈ. స్త్రీ. దురాలభ, తీఁటకసింద (వృ. వి.)

అజాని సం. వి. ఇ. పుం. భార్యలేని పురుషుఁడు.

అజాపత్వము సం. వి. అ. న. దగ్గు మొదలగువానిని బోఁగొట్టుటకు మేఁకనేయి మున్నగువానితోఁ జేసినమందు.

అజారము—హజారము వి. (క. అజార, హజార.) 1. ఆస్థానమండపము, కొలువుకూటము. 2. మొగసాల.

సీ. రాజవర్గ పరాకజారమున దొరలు, గాచి
నారని హెగ్గడికత్తె తెలుప. కువల. 2. 3.

అజావికము సం. వి. అ. న. మేఁకలయొక్కయు గొఱ్ఱెలయొక్కయు సముదాయము.

అజితము సం. విశే. (చూ. అజితుఁడు.) వి. అ. న. 1. విషమును హరించునొకమందు. 2. విషము గల యెలుక.

అజితుఁడు సం. విశే. (అ. ఆ. అ.) గెలువఁబడనివాఁడు. వి. అ. పుం. 1. విష్ణువు, 2. శివుఁడు. 3. బుద్ధుఁడు.

అజినపత్త్ర సం. వి. ఆ. స్త్రీ-చర్మమువంటి ఱెక్కలు గలది - గబ్బిలము.

అజినఫల సం. వి. ఆ. స్త్రీ - తిత్తివలె నుండుపండ్లు గలది - ఒకానొకఓషధి.

అజినము సం. వి. అ. న. లేడి మున్నగువాని చర్మము.

అజినయోని సం వి. ఇ. పుం. లేడి, హరిణము.

అజినవాసి సం. విశే. (న్. నీ. న్.) అజినమును ధరించువాఁడు.

అజిరము సం. వి. అ. న. 1. ముంగిలి. 2. విషయము. 3. శరీరము. 4. గాలి. 5. కప్ప.

అజిరీయము సం. విశే. (అ. ఆ. అ.) అజిరమునకు సంబంధించినది.

అజిహ్మగము సం. విశే. (అ. ఆ. అ.) తిన్నగా-వక్రము గాకుండఁగ - పోవునది వి. అ. పుం. బాణము.

అజిహ్మము సం. విశే. (అ. ఆ. అ.) 1. కుటిలము కానిది, ఋజువైనది, 2. సరళమైనది, నిష్కపటము, న్యాయ్యమైనది.

అజిహ్వము సం. విశే. (అ. ఆ. అ.) జిహ్వ లేనిది. వి. అ. పుం. కప్ప. (ఇది అగ్నికి నపరాధము చేసి యతని శాపమున నాలుకఁబోఁగొట్టుకొన్నదని పురాణప్రసిద్ధి.

అజీకవము సం. వి. అ. న. శివునివిల్లు, పినాకము.

అజీగవము సం,—అజగవము.

అజీగావము సం.—అజగవము.

అజీర్ణము సం. విణ. (అ. ఆ. అ.) జీర్ణము కానిది, అఱుగనిది. వి. అ. న. అన్నాదికము అఱుగనట్టి వ్యాధి.

అజీర్ణి సం. విణ, (పు. స్త్రీ. న.) అజీర్ణరోగముకల వాఁడు. వి. ఇ. స్త్రీ. అజీర్ణరోగము.

అజీవనము సం. విణ. (అ. ఆ. అ.) 1. జీవనము-ప్రాణము-లేనిది. 2. జీవనాధారము లేనిది వి. అ. న. బ్రతుకులేమి, మరణము.

అజీవని సం. వి. ఇ. స్త్రీ. మరణము. (ఇది శపించునప్పుడే ప్రయోగింపఁబడును. ఉదా: అజీవనిస్తే శఠ భూయాత్—శఠా! నీకు మరణము కలుగుఁగాక.)

అజీవము సం. విణ. (అ. ఆ. అ,) జీవము లేనిది. వి. అ. పుం. మరణము.

అజుఁడు సం. వి. అ. పుం. 1. భగవంతుఁడు. 2. బ్రహ్మ. 3. విష్ణువు. 4. శివుఁడు. 5. చంద్రుఁడు. 6. కాముఁడు. 7. జీవుఁడు, 8. దశరథుని తండ్రి. 9. ఒకానొక ఋషి.

అజేయము సం. విణ. (అ. ఆ. అ.) గెలువఁదగనిది. వి. అ. న. (వైద్య) విషహరమగు ఘృత విశేషము.

అజైకపాత్తు సం. వి. ద్. పుం. 1. ఏకాదశరుద్రులలో నొకఁడు. 2. పూర్వాభాద్రపదానక్షత్రము.

అజైడకము సం. వి. అ. న. (అజ+ఏడక)—అజావికము.

అజ్జ1 = పంజ్జె. వి (తు. అజె.) 1. అడుగు, పాదము.

క. ...చాగ మొసఁగెడిచో మునుఁ, డజ్జల
ముజ్జగములుగొని, యుజ్జెఁగొంగఁ గ్రింది
కనితివిగదా. అచ్చ. రా. బాల. 155.

2. అడుగుజాడ.

ద్వి. మోచియును మోవకునికిఁ, ద్రొక్కిన
యజ్జలుదోఁపకుండుటయు. పండితా. పర్వ.
241పా.

3. అడుగుపరిమితిగల ప్రదేశము.

ఉ. ...నాలు గయిదజ్జలు వెంటనె యేఁగు
దెంచి...చంద్ర. 2.91.

జ. అజవాలు.

అజ్జ2 వి. (సం. అద్య ప్రా. అజ్జ. క. అజ్జ = సమయము. హిం. ఆజ్.) సమయము, అదను.

గీ. అజ్జపాటించి మది వెఱ యుజ్జగించి,
నియమము మెఱయ నప్పాంచాలరాజ
సుతుఁడు, గదిసి యెగసి కుంభస్థలి గదఁ
బగుల్పఁ, గొండ గూలిన ట్లక్కరి గూలె
నధిప. భార. శల్య. 1.320.

ఉ. ...మీ,నజ్జను జేరి యజ్జగని భక్తియొన
ర్చుచు విద్య నేర్చి...శశాం. 2.43. (ప్రా.
పాఠము- 'ఒజ్జగని.' అని అపముద్రి.)
ఆం. శే. 4.

విణ. 1. అనుకూలము, తగినది.

క. అని పలికె నగియు మొదలుగ, వెనుతీయక
యజ్జయైనవేళల నెల్లన్, జనుదెంచువాని
గతి నవ్వనితామణి తనివితేక వర్తిలఁ
దొడఁగెన్, శుక. 3, 498.

2. ఒప్పు, బాగు.

అజ్జగాఁ దిలకంబు హావణించి నుదుట.
(బ్రౌ.)

అజ్జెవాలు వి. (√అజ్జె1) - పాదములే ఆయుధముగాఁ గలది - చరణాయుధము, కోడి.

ఉ. ...వేఁ జరుగు మంచును వెన్నెలచేనికేఁపడన్,
జాఱు ననంగఁ గూఁత లిడఁజాగెఁదుటాంపు
టజ్జవాల్గముల్. అచ్చ. రా. అయో. 38.

అజ్జుక సం. వి. అ. స్త్రీ. వేశ్య. (దీనికి నాటకమందుఁ దప్పఁ దక్కినచోఁ బ్రయోగము లేదు.)

అజ్ఝట సం. వి. ఆ. స్త్రీ. నేలయుసిరిక (వృ.వి.)

అజ్ఝము వి. (సం అధ్యాయః. ప్రా. అజ్ఝాయ.) కొన్ని పనసలు గల వేదభాగము.

ఉ. ...ఈ, యజ్ఝములోన నాపనస యన్న...
పాంచా. 4. 25.

అజ్ఝరె—అజ్ఝరే, అజ్ఝారె, అజ్ఝారే. అవ్య. ప్రశంసార్థకము, బళిరే,

మ. ...ఔరౌ వక్షోజముల్, వదనం బజ్ఝరె
యంచు...మల్ల. శృం. 18.

ఉ. అజ్ఝపలోచనల్ పలుకునప్పుడు విప్రులు
హోమవేళ మీ,రొజ్ఝలు రండు తెండు సమి
దుత్కరమీయవధాని | బహ్వృ యీ,యజ

ములోన నాపనస యన్న వసిష్ఠులు మీరు శ్రౌతము, దజ్ఝరె యంచుఁ బలుకొని యందఱు వేల్చుచు ద్రవ్యదక్షిణల్. పంచా. 4. 25.

('అజ్జరె' అని శ. ర.)

అజ్ఝరే—అజ్జరె.

అజ్ఝారె—అజ్ఝరె.

శా. ...అ,య్యారే చగ్గవ సైకపుఁగపునుతీ యజ్ఝారె...ఇందు. 5. 114.

అజ్ఝారే—అజ్ఝరె.

శా. ...అవ విలాసంబుల,జ్ఝారె జవ్వన మద్దిరా వగలు మజ్ఝారె తనూవిభ్రమ బు...శశాం. 3. 23.

అజ్ఝలము సం. వి. అ. న. 1. పలక, కేడెము. 2. నిప్పున్న బొగ్గు.

అజ్ఞాతచర్య సం. వి. ఆ. స్త్రీ. 1. తెలియఁబడని ప్రవర్తనము. 2. అజ్ఞాతవాసము.

శ్లో. పాంసాస్సంప్రతి పాండవా ఇవ వనాదజ్ఞాతచర్యాంగతాః. మృచ్ఛ. 5. 6.

అజ్ఞాతము సం. విణ. (అ. ఆ. అ.) తెలియఁబడనిది. **ఉదా**: అజ్ఞాతభుక్తము — తెలియకుండఁ దినఁబడినది.

అజ్ఞాతవాసము సం. వి. అ. పుం. ఒరులకుఁ దెలియకుండ వర్తించుట.

అజ్ఞానము సం. విణ. (అ. ఆ. అ.) తెలివి లేనిది, బుద్ధిలేనిది. వి. అ. న. 1. తెలియమి ఎఱుక లేమి. 2. (వేదాంత) జ్ఞానవిరోధియగు భావరూపపదార్థము, అవిద్య, మాయ.

అజ్ఞాని సం. విణ. (న్. నీ. న్.) జ్ఞానములేనివాఁడు.

అజ్ఞుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. తెలియనివాఁడు, ఎఱుఁగనివాఁడు, మూర్ఖుఁడు. 2. కొంచె మెఱిఁగినవాఁడు, అల్పజ్ఞుఁడు.

అట వి. ప. 1. అక్కడ, అచ్చోటు.

క. అంత నట నక్కుమారుం, డెంతయుఁ గరుణమ్ము దోఁప నేడ్చుచు నుండన్. నిర్వ. 2.58.

చ. ...హోమదీక్ష గైకొనఁ జనె నింద్రజిత్తటకు గొబ్బునలక్ష్మణుఁ బంపుము...దశా. 7.141.

సీ. అటసాగ జమ్మిత్రలోయఁబడి వేగ దహించె... ప్రతాపాగ్ని. ఆము. 1. 56. (అటన్ - అచ్చటనుండి.)

2. ఆ కాలము, ఆసమయము.

గీ. ఆడురాచాయిఁడును బాలె నటకుమునుపు. మనుచ. 6.51.

3. తచ్ఛబ్దార్థకము. చూ. అటమున్ను, మొ.

ద్వి. ఇటు సేయుమన్నవాఁడు సకులాధిశుఁ, డట నాసహోదరుం డగు రాజ్యకర్త, యట మీఁద నీకోర్కెయడపడ నేల, కటకటా కైకేయి కడు ముగ్ధవైతి. రం. రా. అయో. 97.పా. 5. పం. (అటమీఁదన్ - తదుపరి, దానిమీఁద.)

4. కొన్నిపట్ల అర్థవిశేషము లేకయే ప్రయోగింపఁబడును.

సీ. వినవయ్య నహుషుఁడన్ జనపతి నేను మీ పూర్వజులకు నటపూర్వజుండ. భార. అర. 4.119.

సీ. శిరమున సురసింధుశీకరావళికంటె నట మున్న యెగసె శీతాంశురుచులు. కు. సం. 7.888.

అవ్య. క్రమ. 1. ఆవల, ఆప్రదేశముతరువాత.

సీ. హిమాచలమును నావల హేమకూటంబును నట నిషధంబు నొప్పు. భార. భీష్మ. 1.21.

2. పిమ్మట, అనంతరము.

క. దేవవ్రతుండు గిర్వా, ణావాసంబునకుఁ జనినయటఁ గురునికరం, బేవాని నడిగి తెలియునొ, కో విశ్రుతధర్మసంప్రయోగవిధంబుల్. భార. స్త్రీ. 2.117.

చ. ...అనిఁ బేర్చువాఁడ నట భూవర దైవము నేర్చు నావుడున్, భార. ద్రోణ. 4.292.

జ. అటమున్ను, అటమొన్న.

అట సం. వి. ఆ. స్త్రీ. 1. భిక్షలోసగువానికొఱకు తిరుగుట, పర్యటనము. 2. త్రిమ్మరితనము, పృథాభ్రమణము.

అటకలి వి. జిడ్డుపోవుటకై రుద్దుకొనెడి పదార్థము.

చ....చందనం, బటకలిఁ బ్రామె నొక్కకుటి లాలక యుంబరరాజుపట్టికిన్. ప్రబంధ. 572.
యయా. 4.89.

అటతాళము సం. వి. అ. పుం. (సంగీత) తాళభేదము,

అటనము సం. వి. అ. న. త్రిమ్మరుట, తిరుగుట.

అటని సం.వి.ఇ.ఈ.స్త్రీ. వింటికొప్పు, గనయము.

అటమట-అటమటము.

(మోసము, వంచన, మాయ)

క. కటకట గురువులతోనే, గుటగుటలా నేను
గోరుకోరిక వితగా, నటునిటుప్రొద్దులు
పుచ్చుచు, నటమటఁ బెఱగాయసుద్దులాడెద
వౌరా. శశాం. 3.78.

(దుఃఖము, బాధ.)

క....అయ్యో, రక్కసులచేత మడిసెనె, యక్కట
తనుఁగన్న తల్లి యటమట గుడువన్.
యయా. 3.124.

(అపలాపము)

గీ. అటమట యనంగ నపలాప మలరుచుండు.
ఆం. భా. 1,116.

అటమటకత్తె విశే. (√అటమటము) మోసకత్తె, వంచకురాలు. ద్వి. శ. సా. 3. 103 పా.

అటమటకాఁడు-అటమటీఁడు.

అటమటము—అటమట వి. (క. అటమట, అటమటె—మోసము. త. అడవైముడవై. తు. అటమట.) 1. వంచన, మోసము, మాయ.

వ....కుటిలాత్మ యటమటమ్మున విద్య
గొనుటయుం గాక. మనుచ. 5.19.

2. దుఃఖము, బాధ. 3. అపలాపము, మోసపు మాట. విశే. 1. అసత్యము.

క. ఇటు చూచినఁ జెలిపైఁద, ప్పటు చూచిన
సుతుని నేర మవుఁగాదనఁగా, నెటువలె
వచ్చునొ మీఁదట, నటమటమో లేక నిజమొ
యది యెఱుఁగముగా. సారంగ. 2. 253.

2. వ్యర్థము,

చ. అటమటమయ్యె నాథజనమంతయు భూవర
నేఁడు సూడుమా, యిటువలె గారవించు
జగదీశుఁడు కృష్ణుఁడు లేనిపిమ్మటం, బటుతర
దేహలోభమునఁ బ్రాణము లున్నవి వెంటఁ
బోక... భాగ. 1. 373.

క. ఇటువలె వెదకియుఁ దమ త్రి,ప్పట గురువిం
హితులమంత్రపరనం బెటు ల,ట్లటమటమై
పోఁజొచ్చిన, గటకటపడి యొక్కొకపుడు
కపు లడియాసన్ రామా. 6.65.

3. క్షుబ్ధము, కలఁత నొందినది.

క. చటులోగ్ర ప్రళయంబున, నటమటమై
యున్నయప్పు డంభోరాశిన్, వటపత్రము
నందా హరి, యెటువలె వర్తింపుచుండు
నెఱిఁగింపుమయా. వేం. మా. 6. 241.

4. భగ్నము, చెడిపోయినది.

క. ఇటువలెఁ బెక్కుతెఱంగుల, నట వనటఁ
దొలంగి రాక యారటపడఁగాఁ, దటుకున
నిటు రా జెఱిఁగిన, నటమట మగుఁ గార్య
మనుచు నాళీజనముల్. సారంగ. 3. 105.

జ. అటమటకత్తె, అటమటకాఁడు, అటమటించు.
అటమటీఁడు.

అటమటించు అ. క్రి. (√అటమటము. క. అటమటిసు.) బాధపడు.

గీ. తావు గాసంతె చాలుఁ గాంతారమైనఁ,
జాలుఁ గొలువిందుఁ జొన్ప నామాలుడు
గును, చనుట మేలిఁకఁ బనికిరా దనిరిబంటు,
లరిది సీతున దండులో నటమటించి. రా.
వి. 2. 70.

స. క్రి. 1. వంచించు, మోసపుచ్చు.

గీ. యతి ననుచు వేషభాషల నటమటించి,
పొంచి తఱివేచి కన్నియఁ గొంచు నరిగె.
విజ. వి. 3. 161.

2. అపహరించు.

సీ. అప్పు లిచ్చినచోట నటమటించిరి డాఁచి
కొనినపత్రంబులు చినిఁగిపోయె, శుక. 2. 360.

అటమటీఁడు — అటమటకాఁడు. విశే. (√అటమటము. త. అడామడియన్.) వంచకుఁడు, మోసగాఁడు.

ఆ. వాదులానితోడ వాట్లీనితోడను, బూతు
తోడఁ దిండిపోతుతోడ, నటమటీనితోడ నడ

యరితోడను, వెలకు నెత్తమాడ వెరవుగాదు.
ఉ. హరి. 3. 112.

సీ. శితికంఠునకును నెచ్చెలికాఁడు కాఁడొకో
యటమటీఁడై నయీయక్షభర్త. కాశీ. 7. 60.

అటము సం. విణ. (అ. ఆ. అ.) త్రిమ్మరునది, తిరుగునది.

అటమున్న అవ్య. (√అట) తత్పూర్వము, అంతకు ముందు.

సీ. ...విచిత్రుఁడనఁగ, దైత్యేంద్రుఁ డటమున్న
తత్కుమారద్వయసఖుఁడైనవాఁడు వాస
వునితోడఁ, బోటాడి గెలిపించెఁ బూర్వ
గీర్వాణుల...ఉ. హరి. 4. 220.

అటమొన్న వి. (√అట) మొన్నటికి పూర్వపు దినము; మొన్నటికి సన్నిహితభూతకాలము.

సీ. అటమొన్న పుణ్యంబునకు స్వర్గ మిచ్చితా
నడవుల కేఁగెఁగాక...దశా. 2. 418.

(అటమొన్న :- అచిరకాలము క్రిందట అని భావము.)

అటరుషము సం. వి. అ. పుం. అడ్డసరము (వృ.వి.)

అటరూషము సం.—అటరుషము.

అటవి సం. వి. ఇ. ఈ. స్త్రీ. అడవి, అరణ్యము.

అటాట్య సం. — అట.

అటిక—అట్టిక¹. వి. మూతివెడల్పుగల చిన్నకుండ, దాక; కుండ.

క. అంతటఁ బసిండియటికల, దొంతులు గావించి
...రాజ. చ. 2. 128.

అటికమామిడి వి. ఒకానొకయోషధి.

సీ. మామెనయను నేలమామెన యటికమామిడి
దూలగోవెల మేఁకమేయు. గీ. నాకునల్లేరు
...హంస. 4. 10.

అటు—అట్టు², (చూ. అచ్చోటు.) 1. ఆవైపుగా.

క. జనపతి యటు చనక నిలిచి సంతాపమునన్.
ఆము. 2. 77.

చ. ...అసియాడుతేఁగవును నిట్టటుఁ దొట్రిలు
పద్ద్వయంబు...ఉ. రా. 6. 65.

క. కన్నియ కమండలూదక, మున్నది నీ వటు
దొలంగకుండఁగ దండం, దిన్నఁదనంబున
నుండుము. విప్ర. 3. 78.

2. ఆప్రకారముగా.

క. మాయాశబలుండై యటు, సేయకపోరామి
భూతసృష్టి యొనర్చుఁ. భార. శాం. 5. 163.

గీ. అక్కటా దైవ మటు సేయదయ్యెఁ గాక.
నైష. 2. 123.

3. అర్థవిశేషము లేకయే అనుధాతువునకుఁ బూర్వమం దుపయోగింపఁబడును.

గీ. ప్రార్థనము చేకొను మటంచుఁ బలికె
జముఁడు. నైష. 3. 74.

వి. తచ్ఛబ్దార్థకము. చూ. అటువంటి, అటువలె.

అటావలియెల్లుండి = ఆవలియెల్లుండికి తరువాతి దినము, నేటికి తరువాత నాల్గవదినము.

అటుగనుక = (అటు అగును గనుక) అందుచేత, కాఁబట్టి. కిరా. 1. 73.

అటుగావున—(అటు అగును గావున) అందుచేత, కాఁబట్టి, కావున. భార. శాం. 3. 453.

జ. అటుండు, అటుపెట్టు, అటుమొన్న, అటులు (ట్లు), అటువంటి, అటువలె, అట్టు², అట్టులు.

అటుండు అ. క్రి. (√అటు.) అలాగున నుండు (అనాదరమును సూచించును.

క. రాతిరి పగళ్లు దృఢసే, వాతాత్పర్యమున
నున్నవారలటుండన్, నీతోడ మాటలాడుం,
బాతివ్రత్యమునఁ గాదె భాంతి కృపతోన్.
కళా. 4. 130.

అటుక - అట్టుక, అట్టుగ (వ). వి. (సం. అట్టః) వస్తువు లుంచుట కింటిలోపల గోడలమీద అడ్డముగా కొయ్యలు లోనగువానిచే నేర్పఱచిన మంచె. హంస. 3. 94. శుక. 2. 188.

అటుకులు—అడుకులు.

సీ. తనకుచేలత్వ మట యథార్థంబుగాఁగఁ, జింపి
దోవతికొంగునఁ జేరెఁడంత, ముడిచి తెచ్చిన
యటుకులు పిడికెఁ డంటి, మమతఁ గృష్ణుఁడు
మెసవెడిసమయమందు. దశా. 8. 426.

సీ. ...అటుకులడుకులు నా నగుఁ బృథుకం
బులు...ఆం. భా. 2. 253.

అటుపె(వె)ట్టు స. క్రి. (√అటు) - ఆలాగున నుంచు-విసర్జించు; నిరాకరించు.

సీ. కరిచర్మ మటువెట్టి కటిసీమఁ బసిఁడికమ్మలఁ
బోల్చు తెలిపట్టువలువగట్టి. జాహ్నవీ. 1. 131.

గీ. పాలవంటికులంబు గాడ్పుఅచి యుటికె,
మగని నటువెట్టి రెండవమగని వెంట. పాండు. 3.81.

అటుమొన్న—*అటమొన్న (√అటు). (మొన్నటికి సన్నిహితభూతకాలము)*

సీ. అటుమొన్న భార్గవజటికి శౌనకమౌని కొక
వాదు మైనొంటకుఁడఁ జేసె కువల. 2.80.

(అటుమొన్న :- అచిరకాలము క్రిందట అని భావము.)

అటులు(ట్లు) - అట్టులు అవ్య. (√అటు. చూ. అచ్చోటు.) 1. ఆప్రకారము.

చ...ఎట్లు సెప్పె నటులు ధర్మమసడువు ...
భార. విరా. 1. 252.

అ. అనిన నట్లు గాక యని సర్వసేనాధిపత్య
భార పట్టబంధమునకు, నియ్యకొనియె
భీష్ముఁడు... భార. ఉద్యో. 4. 155.

2. దీనికి వృత్తియందు తచ్ఛబ్దార్థముపోయి ప్రకారార్థము మాత్రము నిలుచును.

చ. ప్రమదము మూర్తిమైనటులు రాగము
రూపువహించినట్లు...నిర్వ. 8. 71.

క. నాయట్లు వడినయంగన, లేయెడలం గలరె
...భార. శాం. 1. 103.

ఉ. యామవతీ కళత్రుఁ డుదయంబయినట్లుగ.
నైష. 1. 20.

3. దీనిపై 'కైవడి,పోలె' మున్నగునవి అర్థ విశేషము లేకయే అనుప్రయుక్తమగును.

గీ...ఉచ్చారణదతుచేత, నభిహితంబగు శబ్దం
బునట్లపోలె...భార. ఆది, 3. 127.

('అట్లఁ' అనియు కొన్నిచోట్లఁ గనఁబడుచున్నది.)

చ....ఏఁగెదఁ గాన కేను మీ పనిచినయట్లనే
భరతుఁ బట్టముగట్టు సవిత్రి ధాత్రికిన్.
భా, రా. అయో. 39.

క. అనిన నది యెంత గలదట్లన సేసెద నంచుఁ
జని యటం దా నొకనాఁడును బెట్టుకొని
మెలంగని, యనువైన సుమంతుపావలది
లాగించెన్. సాంగ. 3. 135.

అటువంటి *విశే.* (√అటు) తాదృశము, అట్టి.

చ...అటువంటి నీపురాతనము గు దివ్యమూర్తి
విదితంబుగఁ జూపితివి...వి. పు 7. 371.

అటువలె *అవ్య. క్రి.* (√అటు) 1. అట్లు, ఆవిధముగా.

చ. అటువలె నటుగాఁడు పనినంత...శశాం.
4. 78.

2- ఇవార్థకము— వలె, రీతిగ.

క....మహాశ్వేత్యం బుత్కటమై గడియ కుడు
కునీ, అటువలె పెంచ్చిపలి ...... సాంగ.
3. 128.

అటె—అట్టె అవ్య. (చూ. అట్లు.)

(వృత్తాంతకథనమునకు)

క....తా, నేకశతసుతులఁ బడయఁగ, నాకన్య
కపాము పడి పెనటె వారువేతఁ. భా.
ఆది. 5. 9.

(ఉత్కృష్టమునకు)

చ. అనఘ నీవు చెప్పుదటె సత్యము దండ్రికి
నెగ్గు నట్టె నా, యనుజుఁడు నేఁ యేలునటె
...భా. రా. అయో. 39.

(ఆక్షేపమునకు)

ఉ మాలఁడు సోమయాజి యటె మాలకు రాజటె
యాగజిందు చం, డాలముఖంబునం గుడుప
నల్వునఁ బాఁటులు వత్తురట్టె ...భా. రా.
బాల. 601.

(ఆశ్చర్యమునకు)

క. పెడయొఱగఁ జేతికైదువు,వడ నిను నీ
వెఱుఁగకున్న భంగి గనియుఁ గ,న్పడి
యూఁకుండునటె చె, ప్పడుకొలదియె
వానికరుణ పెంపు కుమారా. భార. విరా.
5. 216.

(ఆక్షేపమునకు)

మ...విక్రమాధ్యులలో నేనును వాసుదేవుఁడ
నతఁడుస్ వాసుదేవుండటే. ఉ.హరి.3.12

అట్టు¹ వి. (క. అట్టె. త. అట్టెయూడల్.) కబంధము, మొండెము.

గీ. కామఁ జూసినకమలంబుకరణిఁ బోలుచు,
కర్ణుతల యిలఁబడియు నుదీర్ణకాంతి, నొప్పు
నట్టియుఁ జూచి శల్యుండు సిడము, ద్రెస్సి
మోడైన యరదంబు ద్రిప్పె నధిప. భార.
కర్ణ. 3. 371.

అట్టు² వి. 1. చెప్పులకు క్రిందిభాగమున నుండు తోలిముక్క. 2. ఒకదాని కొకటియంటుకొని దళసరిగా ఏర్పడినకాగితము, మొ.

(వ్యవ) పుస్తకము మీఁదిఅట్ట దట్టముగా లేదు.
వానిజుట్టు అట్టకట్టుకొనిపోయినది.

3. అట్టియ. (మూఁక, గుంపు.)

వ. ...ఆ రాజులలోఁ బరస్పర మనోవైరం
బులు పుట్టించిన నాఁడండు రెండట్టలై.
మ. తమలోఁ బోరుచు...ద్వా. 6. 89,90.

(రెండట్టలై – రెండు పక్షములుగా ఏర్పడి.)

జ. అట్టకట్టు.

అట్టకట్టు అ. క్రి. (√అట్టు²) అట్టగా ఏర్పడు.

గీ. జిగి దలిర్చిన క్రొమ్మావిచిగురుఁబలుపు, పెట్టు
పెట్టినచందాన నట్టకట్టె...పి. శకుం. 3. 176.

(వ్యవ) కుఱుపులు అట్టకట్టినవి.

అట్టకము సం. వి. అ. పుం. 1, మేడమీఁదిగది. 2. నగరు.

అట్టచెమ్మ వి. (అట్ట–సం. అష్ట = ఎనిమిది + చెమ్మ–సం. చతుః - నాలుగు) నాలుగుగవ్వలతో ఆడెడు ఒకానొకయాట. (పందెము వేసెడి నాలుగు గవ్వలును బోరగిలఁబడినచో ఎనిమిదిగాను వెలికిలఁబడినచో నాలుగుగాను ఈ యాటలో లెక్కపెట్టుదురు.)

అట్టట్టహాసము సం. వి. అ. పుం. మిక్కిలి పెద్దనవ్వు.

శ్లో. అట్టట్టహాస మశివం శివదూతీ చకార
హ. (వాచ.)

అట్టడి వి. (సం. అట్టః. ప్రా. అట్టో. క. అట్టళె. తు. అట్టళు.) బురుజుపై యిలు.

సీ. కోట సింగారించి క్రొత్తళంబుల నెల్ల నట్టళ్లు
పన్నించి...ఉ. హరి. 2. 92.
శా. ప్రాకారంబు లగడ్త లట్టడులు యంత్ర
వ్రాతముల్ ...భా. రా. యు. 15.

అట్టనము సం. వి. అ. న. 1. చక్రాకారఫలకాస్త్రము. 2. అనాదరము, పాటింపమి.

అట్టము సం. విశ. (అ.ఆ.అ.) ఎండినది, శుష్కము. వి. అ. పుం. 1. మేడ మున్నగువానిమీఁదిగది. 2. వధ, హింస. 3. అతిశయము. న. అన్నము, వంటకము.

అట్టహసితము సం. వి. అ. న. – అట్టహాసము.

అట్టహాసకము సం. వి. అ. పుం. మొల్ల, కుందము (వృ. వి.).

అట్టహాసము సం. వి. అ. పుం. పెద్దనవ్వు.

అట్టహాసి సం. విశ. (స. సీ. స.) పెద్దనవ్వు నవ్వువాఁడు. వి. స. పుం. శివుఁడు.

అట్టహాస్యము సం. వి. అ. న. – అట్టహాసము.

అట్టాలకము సం. – అట్టాలము.

అట్టాలము సం. వి. అ. పుం ప్రాసాదము మున్నగువానిమీఁదిగది.

అట్టాలిక సం. వి. ఆ. స్త్రీ. ప్రాసాదము, ఉన్నతమైన నగరు.

అట్టాలికాకారుఁడు సం. వి. అ. పుం. 1. నగళ్లను కట్టెడికాసెవాఁడు, తాపిపనివాఁడు. 2. కులట యగు శూద్రస్త్రీకి చిత్రకారునివలనఁ బుట్టినవాఁడు.

అట్టి విశ. (అట్టు² + ఇ.) 1. తచ్ఛబ్దార్థకము.

గీ. భట్టహర్షుఁడు ప్రౌఢవాక్ప్రాభవమున, నెద్ది
రచియించె బుధలోకహితముపొంగె, నట్టి
నైషధ సత్కావ్య మాంధ్రభాష, ననఘ
యొనరింపు నాపేర నంకితముగ. నైష.
1. 16.

2. తాదృశము; సదృశము.

ఉదా: అర్జునుఁడు మహావీరుఁడు, అట్టివాఁ
డింకొకఁడు లేఁడు,

సీ. ఉడుగక యొలుపంగఁబడియు మున్నపనీత
మైన తద్వస్త్రంబు నట్టివలువ, లలితాంగి
జఘనమండలమునఁ బాయక యొప్పుచున్న
...భార. సభా. 2. 23.
గీ. ...వారిజముల యట్టికనుదోయి గలయతం,
డర్జునుండు. భా. ఆశ్ర. 2. 40.

2. క్రియాజన్యవిశేషణములకు ఒకానొకప్పుడు అర్థవిశేషము లేకయే అనుప్రయుక్తమగును.

సీ, ...అయినట్టిదాన...భార. శాం. 5. 8.

అట్టిఁడు విశే. (అట్టి+వాఁడు- బ. అట్టిరు-బహువచనమున మహతీవాచకముగూడ నగును.) తాదృశుఁడు, అటువంటివాఁడు; సదృశుఁడు.

చ. ...అట్టిరు తక్కుఁగల్గు భూరమణులు...
భార. శల్య. 1. 44.

చ. ...లతాలలనల్ మృదులానిలాప వర్జిత
కుసుమాక్షతావళులు... సేసలు వెట్టినయట్టిరైరి... భార. ఆది. 4. 17.

క. విమల తపోవిభవంబునఁ, గమలజునట్టిండ
విగతకల్మషుఁ డాస్తీక మహాముని... భార. ఆది. 2. 219.

అట్టిక¹—అటిక.

గీ. అంగనలు వడ్డనకుఁ దెచ్చునట్టిపసిఁడి, యట్టి
కలు లాగిశాకముల్ పెట్టె... బహు. 4. 20.
పాండు. 4. 176.

అట్టిక² వి. (సం. అట్టాలికా.) అల్పహర్మ్యము, చిన్నమేడ. ఆం. భా. 2. 17.

అట్టిటు – అట్టిట్టు. అవ్య. (√అట్టు²) 1. ఆవైపు ఈవైపు.

గీ. అట్టిటు దొలంగిపోనీక చుట్టుముట్టి, వేఁట
లాడిరి మృగయులు వేడ్క లరల. ఇందు. 2. 62.

2. ఆలాగున ఈలాగున, ఏదో యొకవిధముగా (సరిగాఁ గాకుండ), వ్యత్యస్తముగా.

సీ. అట్టిటుతొడిగినయంఘ్రులరత్నంపు సమ్మాళి
గలు సారె జాఱుచుండ. కళా. 2. 17.

(ఇట్లే అటిటు, అటిట్టు.)

అట్టిటుసేయు స. క్రి. (√అట్టిట్టు) క్షోభపెట్టు, కలఁతనొందించు. కళా. 1. 25.

అట్టిట్టగు అ. క్రి. (అట్టు+ఇట్టు+అగు) కలఁతనొందు, క్షుబ్ధమగు.

క. ...అయ్యనిమిషలోచనకు హృదయమట్టి
ట్టయ్యెన్. నిరం. 4. 41.

అట్టిట్టు—అట్టట్టు.

(ఆవైపు ఈవైపు)

గీ. ఇవ్వ లవ్వల దైత్యు లట్టిట్టు ద్రోయ.
దశా. 2. 101.

అట్టిట్టు(టు)పడు అ. క్రి. (√అట్టిట్టు) 1. వ్యత్యస్తమగు, తాఱుమాఱగు.

(ఆదివరాహవర్ణనము.)

గీ. ముట్టెతాఁకున దిక్కులట్టిట్టుపడఁగ. పద్మ. 7. 22.

2. క్షోభపడు, కలఁగు,

చ. ...ఆమనుజేశుఁడు మంగలంబునం, బెటిలిన
వేలగింజవలె మిక్కిలి పుత్త్రవియోగబాధ
నట్టిటుపడి ధారుణీస్థలిపయిం బడి...
సారంగ. 3. 223.

అట్టియ*—*అట్టు*³. *వి.* *(క. అట్టి–కూడు) గుంపు.

క. అట్టియెడఁ జెలిమికత్తియ, లట్టియలుగఁ
గూడి చేడియం గని యనిరి... నీలా. 2. 86.

అట్టు¹ వి. (క, అట్టు. అడు-వండు.) భక్ష్యవిశేషము.

గీ. పొలిచె మాపటిపండువెన్నెల చకోరి, పోత
వితతికిఁ జాఁపట్టు వోసినట్టు. ఆము. 2. 60.

(వ్యవ) అట్టుమాఁడునట్టు కొట్టినాఁడు. అట్టుపుట్టు ఆనవాళ్లు. ఊరంతయు అట్టుడికినట్టుడుకుచున్నది. అట్లతద్దె. అట్టు పిట్టు ఆసాది వానిది అవ్వఅట్టు గంగనమ్మది.

అట్టు²—అటు, అటులు, అట్టులు, అట్లు. అవ్య. (చూ. అచ్చోటు.)

1. ఆప్రకారముగా, ఆవిధముగా.

2. ప్రకారము, విధము; ప్రకారముగా, విధముగా.

క. అట్టియుపాయము నీకుం, దట్టిన నృపుపొందు
మాట దలఁపుము లేదా, గట్టిగ నీమగఁడెఱిఁ
గిన, యట్టయిన౯ సిగ్గుపాటు లాఁగదె
చెలియా. హంస. 2. 127.

గీ. చంద్రగుప్తుండు గావించె సరసగోష్ఠి, వట్టి
మ్రాఁకులఁ జిగుళులు పుట్టునట్టు. విక్ర.
1. 112.

3 – అటు. (ఆవైపు)

ఉ. పట్టన మెల్ల దేవిగుడిభామిని యారసి తోడి
తెచ్చువో, కట్టెదుర౯ నృపాలుఁ గని
క్రమ్మఱ నా కెఱిఁగింప వచ్చువో, యిట్టును
నట్టునుం దిరిగి యొందును గావక తానె
వచ్చువో. విక్ర. 6. 122.

అట్టుక—అటుక.

గీ. సెట్టి యరుదెంచెవానిఁ జోకొట్టి నిన్నుఁ,బనుతునందాఁక నట్టుకపై వసింపు. శుక. 3. 215. హంస. 4. 44.

అట్టుగ(వ)—అటుక.

మ. పగలెల్ల న్వెలి నిల్చి రాతి రరుదౌఢంగిన్ స్వగేహంబు న,ట్టుగమీఁదన్ వసియించి భార్య పయిదృష్టుల్ నిల్పి యుండంగ... కేయూర. 3. 239.

ఉ. ఒక్కనిఁ దోడితెచ్చి మఱియొక్కని నట్టువ మీఁద దాఁచి యిం,కొక్కనితో రమింతు...ద్వా. 11. 43.

అట్టుప్పు వి. (అట్టు+ఉప్పు) ఒకదినుసుఉప్పు, వంట ఉప్పు.

అట్టులు—అటులు (√అట్టు^{2}) కొన్నిపట్లదీనిపైని 'కైవడి, పోలె' మొదలగునవి అర్థవిశేషము లేకయే ప్రయుక్తమగును.

ఆ. అతని మేను కుంతియట్టులకైవడి, యరయ ...భార. శాం. 1. 12.

క. ...అది తేనియట్టులపోలెన్. భార. శాం. 4. 185.

అట్టె—అఁట. (క. అట్టె)

(వృత్తాంతకథనమునకు)

ఉ. వీఁ డొకమంత్రసిద్ధుఁ డగువిప్రుఁ డసాధ్య బలున్ బకాసురున్, నేఁ డనిఁ జంపెనట్టె యితనిం జని చూతము...భార. ఆది. 6. 306.

(ఆక్షేపమునకు)

ఉ. ఇమ్ముదివెట్టి వీనిఁ బరమేశ్వరుఁగాఁ గొని యాడె ధర్మత,త్త్వమ్ములు పాండవేయులును దానును గాని యెఱుంగరట్టె ... భార. సభా. 2. 39.

(ఉత్కర్షమునకు)

చ. జననివి నీవు వేఁడుదటె సత్యము దండ్రి నెక్కునట్టె నా,యనుజుఁడు నేల యేలునటె ...భా. రా. అయో. 39.

(ఆశ్చర్యమునకు)

ఉ. అట్టి మహోగ్రకోపదహనాంబకుఁడట్టె... ...దయాగుణంబు దాఁ,బుట్టిమనోజు నిచ్చ నటె...కు. సం. 5. 576.

(ప్రశ్నమునకు)

క. అడవులు నేఱులు నవి నీ,పడసినయవియట్టె ...భార. ఆది. 7. 40.

అట్టె^{1}- అట్టె, అవ్య. (అట్టు^{1}+ఎ) 1. ఆప్రకారముగానే; తదేకదృష్టిగా, అదేపనిగా.

సీ. వీథి నేఁగెడుప్రౌఢవిటుఁడు పాడెడువింత యేలపదాలట్టె యాలకించు. శుక. 2. 172.

2. వెంటనే, శీఘ్రముగా,

గీ. సుదతి వడ్డించునపుడు పయ్యెద యొకింత, తొలఁగ గుబ్బలుసూచునబ్బలియుఁ బల్క,రింప లేఁడయ్యెఁ దాఁ బల్కరింపఁ దెలిసి, యట్టె పయ్యెద గప్పునో యనుభయమున. దశా, 2. 362.

అట్టెడ వి. 1. అడుసు మున్నగునవి యెత్తుట కుపయోగించుతట్ట. (శ.ర.) 2. కళ్లములో ఎగురఁబోసినధాన్యమును జల్లించుజల్లెడ. (శ.ర.) 3, కాయధాన్యములందలి మట్టిగడ్డలు మొదలగువానిని వెలువరించుటకు గోఁగుకట్టెలు మొదలగువానితోఁ గట్టినమోపు. (శ. ర.) 4. వంతెన (శ.ర.) 5. ఆఢక పరిమాణధాన్యము పట్టెడుగోనె. ఆం. భా. 2. 166.

అట్టెపెట్టు—అట్టెపెట్టు.

(విడుచు.)

ద్వి. తన్ను మోచినచోటఁ దగ వట్టెపెట్టి,మిన్న కసురిఁగిన మెత్తురే జనులు. ద్వి. హరిశ్చ. ఉ. 2478.

అట్టె—అట్టె^{2}. (అట్టు^{2}+ఏ) 1. ఉన్నది ఉన్నట్టుగానే, వెంటనే, శీఘ్రముగా.

క. ఈమెఱుఁగుగండగత్తెర, చేమిడిదల యిచ్చు సాహసికుఁడు శిరం బ,ట్టె మగుడఁగ నదుకుకొనం,గామని చంపుఁదనుఁ జంపఁగడఁగిన వానిన్. కళా. 3. 109.

2. అధికము; అధికముగా.

(వ్యవ) అట్టేసేపు ఉండకుము. కార మట్టేతినఁ గూడదు.

అట్టెపెట్టు స. క్రి. (అట్టు² + ఏ + పెట్టు) 1. అధికముగా పెట్టు.

(వ్యవ) పిల్లవానికి అన్నము అట్టెపెట్టకుము అజీర్ణము చేయును.

2. మిగులుచు; దిగవిడుచు; విడుచు.

(వ్యవ) కొన్నిపద్దు రేపటికట్టెపెట్టుకొనుము. వడ్డించినభక్ష్యము లన్నియు అట్టే పెట్టిపోయినాఁడు. ఆసంగతి అట్టెపెట్టి నీవు వచ్చిన పనియేమో చెప్పుము.

అట్ఠము (ప్రాకృతసమము) వి. (సం. అష్టకం ప్రా. అట్ఠఅ.) ఎనిమిదిపన్నములు గలవేదభాగము. ఉదా: వాఁడు మూఁడుఅట్ఠాలసంహిత వల్లించినాఁడు. ఆం. భా. 1. 111.

అట్య సం—అట.

అడ¹ వి. (క. అడె. త. అడై—అంటుకొను.) అట్ట, ముద్ద.

(వ్యవ) చింతపండుఅడ. తల అడలుకట్టినది.

జ. అడగొను.

అడ² వి. (క. అడు, అడకె. చూ. అడకత్తెర. మొ.) పోఁక.

జ. అడకత్తెర, అడకొత్తు అడగొంటు.

అడఁకువ—అణఁకువ. వి. √అడఁగు. (క. అణకువె. త. అడక్కం.) 1. వంగుట.

వ....ఉత్తరీయంబులు వట్టి తివియ నీడిగిలంబడుచుం దనులతలయడంకువలం దఱుఁగని పడంకులం దనుఁదాన ముడి సడలునిద్దంపు వలువలు...వసు. 4, 23.

2. నమ్రత, అణఁగి యుండుట, గర్వము లేక యుండుట. భార. ఉద్యో. 2. 35.

అడఁగఁగట్టు స. క్రి. (√అడఁగు) తగ్గించు.

చ. ... చెఱఁగుమాసిన దోసమువచ్చునంచు న, గ్గలికలఁ దల్లికూ డడఁగఁగట్టె...శుక. 2. 154.

అడఁగఁద్రొక్కు స. క్రి. (√అడఁగు) 1. అడఁగునట్లు త్రొక్కు. దశా. 2. 159.

2. నిర్జించు, ఓడించు.

క. అల్పములకేమి కృతసం, కల్పుల మైయడఁగఁ ద్రొక్కఁగల మోతేమో, పాల్పడి రిమ్మను మాయల, కల్పాంతము నాఁటియేడు గాడ్పుల నిటరుఁగా. రామా. 7. 70.

అడఁగారు అ. క్రి. (అడఁగు + ఆరు) ఉపశమిల్లు. అడఁగు.

అడఁగించు—అడఁచు. (క. అడగిసు, అణగిసు.) (నశింపఁజేయు, పోఁగొట్టు)

ఉ. ... భీష్మ మహోగ్రమెట్లు డంగించెనొకో శిఖండి యను కృత్రిమవాయువు దాఁకి దైవమా. భార. భీష్మ. 1. 52.

(ఉక్కడఁగించు, గీటడఁచు, పొడవడఁగించు, గండడఁచు, మొదలగునవి శబ్దపల్లవములుగా గ్రహించునది.)

అడఁగిమడఁగి అవ్య. (అడఁగి + మడఁగి) వినయముగలిగి, వినయముతో.

వ....వ్రీడావశంబున నడఁగిమడఁగి యథాపూర్వస్థితిఁ బ్రవర్తిల్లుచుండె...కళా. 4. 93.

అడఁగు—అణఁగు. అ. క్రి. (క. అడగు, అడంగు, అణగు, అణంగు. త. అడంగు.) 1. దిగఁబడు, క్రుంగు.

సీ. సాకతంబునఁ గాదె చక్రాయుధుఁ డడంపఁ బాతాళబిలములో బలి యడంగె. కాశీ. 2. 107.

చ. జలనిధులైన మెట్టలగు శైలములైన నడంగు నవ్వియ, త్తలమయినం దలంబయగు .. హరి. పూ. 1. 117.

2. నమ్రమగు; లొంగు, లోఁబడు.

సీ. పగతు రకంపనుపై నెత్తివచ్చి కయ్యము నేసి యాతని నడఁగఁబట్టి, కొనుటయుఁజూచి ...భార. ద్రోణ. 2. 154.

క. కొండల మెండును మారెటి, పండులసోయగము జక్కవలకూడికపూఁ, జెండులపసయును బంగరు, కుండల మెఱుఁగు న్వెలంది గుబ్బల కడఁగుఁగా. నీలా. 2. 24.

3. ఇముడు; అంతర్గతమగు, అంతర్భూతమగు.

మధ్యా. ప్రోవై నభస్సంబు వాయఁ ద్రోచి యబ్బూదిలో నడఁగి, యేవురుగొడుకుల తోడ నందొక్కయింతి యుద్యగ్ర, పావక దగ్ధయై యున్నఁ జూచి. భా. ఆది.6.165.

ఆ. జతుసదనము లెల్లఁ గాంతిపద బులో, నడఁగు క్రియ నహిత సమయమందు సకల, ధర్మములు నడఁగు... భార. శాం. 5. 115.

మధుకర. అరుగఁగ బిడికిట నడఁగెడునడుముల్ హస్తిసమానపృథుయానములున్. శి శా.1.18.

చ. క్షితి హలకృష్టిఁ బుట్టి యడఁగెన్ క్షితి యందున సీత యనుచు...ఆము. 4.28.

4. దాఁగు, మఱుఁగుపడు.

ఆ. నీచదశకు వచ్చి నిషధాచలంబున, కరిగి సురవరేణ్యుఁ డడఁగియుండె. భా. ఉద్యో. 1. 142.

క....టి, వా తమము వెలుఁగుఁ గని గొంది నడఁగినభంగిన్. మనుచ. 2. 56.

5. నిరుద్ధమగు.

గీ. పుచ్చికొనఁడు ము డటఁడై యుపర్యోకయున్న, వలుక పోషమియుఁ బోడువను నడువఁ దొడఁగఁ, బట్టఁ దాన్ప్లిక్షికునిచేత నడఁగ కున్నె, పాణియంపిరెడు వాకిలి బంధుముగ. భా. శాం. 5. 319.

సీ. భానుఁడు హోమముల్ ప్రభ దప్పి యున్నవి ముదిత ముఖజ్యోత్స్న యొడవకునికిఁ, బ్రియ నెమ్మిఁ బడముఁ బెట్టకయున్న నోళ్లడఁగియున్నవి యేల హంసకమ్ము, లనుచు ...భా. రా. కిష్కి. 57.

6, అంతర్ధానమగు, మాయమగు, అదృశ్యమగు.

క. మునినాథ చెప్పఁ జిట్టలు, మనయనిరుద్ధుండు నిన్న మగువలు గొలువఁ, దనయింటరాత్రి నెమ్మది, ననికిఁ గలిగెఁ బిదప నున్నయునికిన యడఁగెన్. ఉ. హరి. 6. 5.

గీ. వివిధసంకల్ప కల్పనావేశమునను, కన్నె క్రొక్కారు మెఱుఁగుదీఁగయును బోలెఁ, బోలిచియప్పుడ యడఁగుపూఁబోఁడిమూర్తి, నక్కుమారుండు నలుదిక్కులందుఁ గాంచు. నైష. 3. 88.

7 నశించు; చెడు.

సీ. అగులఁ డంగిరి యుధిష్ఠిరుఁ డాదియగుభవద్భ్రాతలు నీపరిపాలనమున, నుల్లసిల్లిరి.... భా. శల్య. 1. 368.

గీ. తానవంబుగ దొంగఁ జేయువాని మంత్ర, మునకు వెగమె లోఁజేయఁ జనదు వాఁడు, క్రొత్తమన్నన రహి నమఁగులకుఁ జెప్ప, నయిన నది చెడు మఱివాఁడు నడఁగుఁ గాన. ఆము. 4. 260.

('రూపడఁగు' మొదలగునవి శబ్దపల్లవములుగా గ్రహించునది.

జ. అడఁకువ, అడఁగఁగట్టు, అడఁగఁద్రొక్కు. అడఁగారు, అడఁగించు, అడఁగిమడఁగి, అడఁచు.

అడఁచు – అడఁగించు. అణఁగించు, అణఁచు. స. క్రి. √అడఁగు. (త. అడచు, అణచు. క. అడక్కు.) 1. క్రుంగఁజేయు. దిగఁబడఁజేయు. కాశీ. 2. 107.

2. లొంగఁదీయు, నమ్రము చేయు.

గీ. సాంబు నడఁచినదాఁక వ్రతంబు పట్టి, జలజసంభవతనయుఁడు చలపకారి, ద్వారవతి కేఁగుదెంచె... కాశీ. 6.9.

3. తుఱుము, (కొప్పులో) ఉంచు.

సీ. నుడి గొన్న చిగురాకుజొంపంబు గెంపారఁ దల మీఁద మల్లికాదామ మడఁచి. ఉ.హరి. 5. 56.

5. కప్పిపుచ్చు, దాఁచు.

క. ...దినకరసుతునిన్, భావమునఁ దలఁపు మేనా, దేవసమునిపుట్టు వడఁచితిం గపట మునన్. భా. ఆశ్ర. 1. 152.

గీ. చెప్పనోరాఁడ దేమని చెప్పువాఁడ, నెఱిఁగి నర్థంబు చెప్పక యెట్లడఁతు, కాశీ. 4.35.

6. ప్రతిహతము చేయు, ఆఁపు.

శా. సోఁక న్వచ్చుశిలీముఖంబుల నడంచున్ ... వసు. 5. 100.

7. నశింపఁజేయు, పోఁగొట్టు.

గీ. అది ప్రసిద్ధము విను తృష్ణ యడఁచి కర్మ, వృత్తివిడిచి నిరాలంబచిత్తుఁడైన, యాతఁడో

సుఖ దోషదుఃఖాకరంబు, లగుధనంబులు
గోరెడునతఁడో చెపుమ. భార. శాం. 1.
140.

గీ. వింధ్యగిరిగర్వసంరంభవిభవ మడఁప. కాశీ.
2. 105.

గీ. దండగల్గిన బుద్ధిమంతుండు దనకు, బలిమి
కలిమియుఁ గొనసాగ వలసెనేని, శత్రువు
ఋణంబుఁ జిచ్చు నెచ్చరికతోడఁ, గడమ
వెట్టక కడముట్ట నడఁపవలయు. ప్రబోధ.
5. 4.

అడకత్తెర—అడకొత్తు. వి. √అడ^{2}. (క. అడగత్తి, అడగత్రి. తు. అడ్డకత్తెరి, ఇడకత్తిరి, ఇడకత్తి.) పోఁకలు కత్తిరించుకత్తెర. (ఇది వాడుకలోని పదము.)

అడకము విశ. (క. అడక, అడకు—నొక్కు, అడఁచు త. అడక్కం.) అంతర్భూతము, లోపల ఇమిడియున్నది.

ద్వి. నానామరేంద్రబృందముమాయ లెల్ల, వారి
మాయలోపల నడకముల్...విష్ణు. పూ.
1. (శ. ర.)

అడకించు—అణకించు. స. క్రి. (క. అణకిసు.) 1. అపహసించు, పరియాచకముచేయు.

క. ముసురుకొను జరభరంబున, నసురుసురై
యున్న మమ్ము నడకించితి వి,ట్లుసురుమనఁ
బట్టువడు మొక, యసురకు నీ వనుచుఁ బలికె
నాగ్రహ మెసఁగన్. మనుచ. 4. 84.

చ. పలికిన నట్ల యున్నదియె పత్రికలో నడ
కించెదో ననున్, జెలి యిటు చూపుమా
యనుచుఁ జేరఁగఁ బోవుచుఁ జేయి సాఁచె
నా, యలినిభవేణి తత్సఖియు నట్టిటు
పాఱుచు దేవునాన యేఁ, గలయది యంత
యుం జదువఁగా విను చూచెదు కాని
నావుదున్. ప్రభా. 3. 135.

ఉ. గుబ్బలిఱేనిఁ దాలిమి నగు న్నిజభూరి
విభూతిసంపదన్, గిబ్బవయాళితోడు నడ
కించు...రామా. 1. 84.

2. మోసపుచ్చు, వంచించు,

ఆ. అసురవరుల నెల్ల నడకించి సురలను, దడవు
సేయవలదు ద్రావుఁ డనుచు, వచ్చుకొలఁది
నమృతవారి విభాగించెఁ, దరుణి దివిజు లెల్లఁ
దనిసి పొగడ. భాగ. 8. 318.

అడకు స. క్రి. (క. అడకు, అడగు—నొక్కిపెట్టు, దొంతరగా నుంచు. త. అడక్కు—దాఁచు.) దాఁచు, గుప్తముగాఁ బెట్టు.

ద్వి. పరికింప నందొక్క పడిగంబు క్రింద, విడియ
లతో రెండువేలమాడలను, నడకి యమ్మకు
శరణార్థి సేయుచును. బస. పు. 5. 275.

ద్వి. పడిగంబు క్రిందట బసవఁడు మున్న, యడ
కినమాడలవిడియలు గాంచి. బస. పు. 5. 290.

అడకొత్తు వి, (√అడ^{2}. క. అడకొత్తు.)
పోఁకకత్తిరించుకత్తెర.

ఉ. ...వీఁడె దవిలెం బథికుం డడకొత్తులోని
పోఁ,కట్టుల నంచు, ...సారంగ, 2. 167.

ఉ. ఓర్వదు బంధుజాల మడకొత్తున నొత్తును
మామగారు...శశాం. 3. 67.

(క, అడకె+ఒత్తు?)

అడగొంటు వి. (అడ^{2}+గొంటు) మొద్దుపోఁకచెక్క.

క. గడెతడవు వేసటలచే, సుడివడ కటు తనదు
ప్రాఁతసుద్దులు విన్నన్, వడి నిచ్చు నొక్క
పుచ్చిన, యడగొంటుం బడుక క్రింది
యాకులు రెండున్. శుక. 3. 22.

అడగొను అ. క్రి. (√అడ^{1} త. అడైగొళ్.) అట్టకట్టు, ముద్దకట్టు. (శ. ర.)

అడగోలుగొను స. క్రి. (√అడ^{1} + కోలు + కొలు = సర్వము కొల్లగొను) అపహరించు.

ఉ. ...అవె శంకరార్ధదేహం బడగోలుగొన్న
సతియద్భుతరూపవిలాసగేయముల్. హరి.
ఉ. 6. 16.

సీ. ఇల్లడసొమ్ము నడగోలుగొని త్రోచు నతని
గతికి ..., చనుదాన శార్దూలగణవరేణ్య.
భోజరా. 6. 14.

అడజడి—అలజేడి. వి. (త. అడసడి.) దుఃఖము.
జ. అడజేడిపెట్టు.

అడజడిపెట్టు స. క్రి. (√అడజేడి) దుఃఖపెట్టు.

చ. ...నీవు మృదుభాషిణి వక్కట యింత
కోర్చిన, న్నడజడిపెట్టుమాట యిటులాడఁగఁ
గూడునె యీయవాచ్యము, లివ్విడువు
లతాంగి...మార్క. 1. 199.

అడప వి. (√అడపము) తాంబూలకరండవాహి. (తాంబూలము చుట్టి యిచ్చుసేవకుఁడు, సేవకురాలు.)

చ. కలికివరాటరాజడప గప్పురవీడెము పెట్టె నవ్వుచు, న్నలునడపంబువానికిఫణాధరవల్లిదళాంతరంబునన్, బలితపుఁదేలు మైనమునఁ బన్ని యతండది చూచి భీతిఁ ద, మ్ముల మిల వైచిన న్నగిరి మూఁగినరాజకుమారు లందఱున్. నైష. 6. 141. (చి. ని. శ. ర.)

'అడప' అని కొన్ని పాఠములును 'అపుడు' అని కొన్ని పాఠములును గలవు. దీనికి ముందటి వచనము చివర 'అప్పుడు'అని అన్ని ప్రతులలోను ఉండుటచే చి. ని. శ. ర. లు 'అడప' అనుపాఠము గ్రహించియుందురు. కాని 'అపుడు' అనుపాఠమే మూలానుసారముగా నున్నది. శ్లో:- దమార్పితాంతర్ముఖవాసనిర్మితం. సం. నైష. 16. 110. ఇట దముఁడు — కలికివరాటరాజు. ఆపక్షమున పూర్వపువచనమందలి 'అప్పుడు' అనునది తీసివేయవలయును.

అడపకత్తె(త్తియ) వి. (√అడపము. క. అడపగాత్తి. త. అడప్పక్కారి.) తాంబూలకరండము పట్టుకొనెడియాఁడుది, తాంబూలమిచ్చుస్త్రీ.

గీ. కప్పురపుఁదావి చిలుకుబాగాలొసంగ, నడపకత్తెలు తెలనాకుమడుపు లొసఁగ. వైజ. 1. 113.

అడపకాఁడు వి. (√అడపము. క. అడపగాఱ త. అడప్పక్కారన్.) వక్కలాకు లుండుతిత్తిగాని బరిణిగాని పట్టుకొనువాఁడు, తాంబూలమిచ్చు సేవకుఁడు.

అడపట్టె—అడ్డపట్టె వి. పొలములో విత్తనములు చల్లి మిట్టపల్లములు సమ మగుటకై ఎడ్లచే లాగించెడు మ్రాను, దిండు.

అడపడు అ. క్రి. సంశయపడు.

ద్వి. ఇటు సేయు మన్నవాఁ డినకులాధీశుఁ,డట నాసహోదరుం డగు రాజ్యకర్త, యట మీఁద నీకోర్కి యడపడ నేల, కటకటా కైకేయి కడు ముగ్ధ వైతి. రం. రా. అయో. 97 పా.

అడపది వి. (√అడపము) —అడపకత్తె.

సీ. పెచ్చువాసనవక్క లిచ్చి చుట్టినయాకు మడుపు లీఁ దివిరెడునడపదాని. ఉ. రా. 4, 223.

అడపము—హడపము. వి. (క. అడప, హడప. త. అడైప్పై,అడైప్పై) అడై - తములపాకు+పై - తిత్తి.)

1. వక్కలాకులుంచుతిత్తి, బరిణి, మొదలగునది.

గీ. మెలఁత యడపముఁ దేఁ జరన్మొరువనఁగ... భోగినీసంగతికి రాజు వోవుచుండి. ఆము. 2. 75.

2. రాజాదులకు తాంబూల మందించు భృత్యుఁడు, అడపమువాఁడు. (ఈయర్థమున ప్రాచీన శాసనములయందే ప్రయోగము కనఁబడుచున్నది.)

'శ్రీమతు మాంచయనాయనింగారికింబుణ్యము గాను వారిఅడపము పోచూలెంక్కంగారు కారెంపూండిని శ్రీసూరేశ్వర దేవరగుడికి... సున్నము వెట్టించెను. 1229. శ. సం. కారెంపూడిశాసనము.

3. మంగలతిత్తి. శ.ర. (ఈయర్థము క. త. తు. భాషలలోఁగూడఁ గలదు.

జ. అడప, అడపకత్తె, అడపకాఁడు, అడపది. అడపమువాఁడు.

అడపమువాఁడు — అడపకాఁడు. (√అడపము.) నైష. 6. 141.

అడపు—హడపు. వి. (ఇది ప్రాచీనశాసనములందు మాత్రమే కనఁబడుచున్నది.)

1. ఉపదర్శనము, కనుపెట్టిచూచుట.

'నెఱియబోలబాదని యడపున కన్నబోలనూంకనివసమున విడ్చినఇనుపఎడ్లు ఏంభది. 50. ద. శా. 5సం. 1020.

2. వరుస, వంతు.

'...శకసం 1164 లో...నూంక్కనబోయుని కొడుక్క చోడపనాయకుండు శ్రీమదు (దా) క్షారామభీమేశ్వర మహాదేవరకుం బెట్టిన యఖండవత్తిఁ లోహదండుదివి యొక్కండు మొదలియడపున నారిబోలకామండును రెండవు

నడపున కాటబోలనూఁకండును...కా బెరసి మానెండునెఱఆచంద్రార్క్క ముంబోయంగల వారు...ద. శా. 4. సం. 1367.

ఈ క్రిందిదిపై రెండర్థములకునుదాహరణము. 'శకవర్ష 1070 గునే(ణ్టి) శ్రీకులోత్తుంగ చోడదేవర విజయరాజ్యసంవత్సర (1)6శ్రాహి దిన 28 సొ శ్రీభీమేశ్వరమహాదేవరకు రెణ్డవు నడపున కాటబోలమా (వె) అడపున కొమ్మ బోలకొమ్మయ తమతల్లి తణ్డ్రులకు దర్మ్మార్త్తముగాం బెట్టిన అఖణ్డవర్త్తిలోహాదణ్డు దివియ గణ్టికి బోలునలువురుం బూణ్టగా... ద. శా. 10. 44.

అడపొడ వి. రూపు; జాడ.

చ.తొడిఁబడఁ బాటి పైకుటికి ధూర్జటికంటి కడిందిమంటలో, నడపొడ గానరాక తెగ టాటియుఁ గాలినయట్టిమ్రోడుకై, వడి రతి లోచనాంబువులవాన నిగిర్చితె పాంథ బాధకై, మడియ కనంగ ...మనుచ. 3.46.

చ....జనాధిపుల్ దనకుఁగన్యల నిచ్చెదమంచు నెందఱే, బడిబడిఁజెప్పిపంప నది పాటిగఁ బట్టక వారియీసుచే,నడపొడ లేక పోయె నఁట....కళా. 7. 44.

అడబాల వి.(క.అడబళ. అడ = వంట. బళ, ప్రత్యయము-వాఁడు) వంటవాఁడు.

సీ. పోనీక కపటియై భూపాలగృహమున నడ బాల తనమున నర్థిఁగొలిచి,యుండ వసిష్ఠున కుర్వీశుఁ డొక్కనాఁ డన్నంబు సేయంగ నతనిఁ బనుప. భాగ. 9. 237.

క. రాజు నగరియడబాలలు, రాజీవముకడుపు వ్రచ్చి రాజనిభాస్యన్, రాజశిశువుఁ గని చెప్పిరి, రాజీవదళాక్షియైనసతికి నరేంద్రా. భాగ. 10. ఉ. 7.

అడరించు– అడరుచే(ర్చు). స. క్రి. (√అడరు. క. అడరిసు, అడర్చు. త. అడర్.)

1. ప్రయోగించు.

సీ కోపంబు గదిరి ప్రాగ్జ్యోతిషపతి చతుర్దశతో మరము లింద్రతనయుమీఁద,నడరించుటయు నవి పొడిసేసి...భార. ద్రోణ. 1. 353.

క, ...హరునిమీఁద జలజాతుఁడు స,మ్మోహన శిలీముఖం బ,వ్యాహతజయశాలి యగుచు నడరించె నృపా. భాగ. 10. ఉ. 411.

2. ప్రవర్తిల్లఁజేయు, నడపు,

ఆ. అన్నియింద్రియముల నడరింప మగుడఁజే, యంగ మనసు సాలు...భార. అను. 5.251.

3. వశపఱచు, ఒప్పగించు,

క. చిరకాల తపమునైనను, హరియింపఁగ నోపుఁ జిత్తమని పెద్దలున,మ్మరు జారులకున్ జారిణి, కరణిని నడరించుమనసు కామాదులకున్. భాగ. 5. 1. 86.

(జారిణి తనభర్తను హానిచేయుటకై జారులకు ఒప్పగించునట్లు మనస్సు యోగిని కామాదులకు ఒప్పగించును-అని భావము. చూ. సం. భాగ. 5. 6. 3, 4. వ్యా.)

4. వ్యాపింపఁజేయు.

సీ. అరవిరినెత్తావి నడరించు నున్నిద్రవిట పీటి సౌరభవితతి వొదల. భార. ఉద్యో. 2.112.

5. వర్ధిల్లఁజేయు.

మ. ...భార్గవభుజాభూరిప్రతాపాఖ్యచి, త్రతరాగ్నిన్ హరిచాపచారుశరసంధానంబుచే నార్చి యం,చిత దివ్యాంబుద మూర్తి రాముఁ డడరించెన్ రాజవంశంబులన్. హ. న. అవ. 23.

6. కలిగించు.

సీ. గగనభాగం బెల్లఁగప్పి క్రాలుచు బెగడడరించె నుగ్రంపుఁ బడగపఱపు. భార. విరా. 4. 180.

క. పరసముఁ జెప్పఁ బూనిన, నారస మాలించువారి కడరింపనియా,నీరసపుఁ గావ్యశవముల,దూరమునన పరిహరింపుదురు నీతిజ్ఞుల్. కవిక. పీఠ. 1. 12.

7. చేయు.

క. తడవాయె భూప్రదక్షిణ, మడరింపఁగఁ బోయి యామహామహుఁడు వదం, పడి పుణ్యస్థలముల నె,న్నఁడు మీరందందు నరుగ నరుఁ గానరుగా. విజ. వి. 2. 165.

అడరు అ. క్రి. (క. అడరు. త. అడర్.) 1. ప్రజ్వలించు.

ఆ. కర్ణునగవు లోకగర్హితుండగు దుస్ససేను చెయిదికంటె శిఖయపోలె, నడరి నామనంబు నతి దారుణక్రియ, నేర్చుచున్న యది... భార. అర. 1. 139.

2. అతిశయించు.

సీ. ఆదట నుపకరణావలి వెడవెడ యాదరించుట రాగమడరఁదొడరి. భార. విరా. 2. 208.

3. ప్రసరించు, వ్యాపించు, పర్వు.

సీ. పదతలంబులకెంపు పరఁగినతలము కుంకుమలిప్తమైనచందమువహింప, నంగంబునునుఁగాంతి యడరినగోడలు వేదులు మణిమయవిధమునొంద. భార. విరా. 1. 308.

4. కడఁగు, పూను; సిద్ధపడు.

క. మీ రాఁకలిపెల్లున నాహారంబుగ శవముఁగొనుట కడరితి రిట్లేలా రం డిచ్చెద మీకాహారంబులు వలసినట్టివి... భార. అను. 3. 212.

శా. ...వాహద్విషద్వాహోత్తంసము నెక్కిపోరి కడరెన్వైవస్వతుం డుద్ధతిన్. పారి. 4. 79.

5. (యుద్ధమున) కవియు.

వ. రాధేయుండును. క. తఱిమి పయి నడరుటయు విలు, విఱుగంగా నేసె నరుఁడు విక్రమలీలన్. భార. విరా. 5. 100.

6. తిరుగు; సంచరించు.

వ. వావిలి యిందుగు మొదలగుతరుల వఱలు పొదలరొదలఁ బొదలురకముగల మెకములడరుజాడ లరసి తత్తదుచితస్థలంబులఁ దెరలెత్తించి వలలు హత్తించు... ఇందు 2. 60.

7. కలుగు, పుట్టు.

క. కడు లజ్జయు దైన్యంబును,నడరి ముసుఁగువడఁగ నాకు నాత్మగతమునం, బుడమి వివరంబులేదే, యడఁగెద నన్నట్టిదయ్యె నప్పుడు కర్ణా. భార. అర. 6. 14.

క. అనుటయు భగభగ మండెడు, కనుఁగవతో నొడల నడరు కంపముతో ... మునిపతి యుండెన్. ఉ. హరి. 4. 89.

8. ఒప్పు, శోభిల్లు.

చ. అడరఁగ ధర్మనందనుఁ డహర్పతిచేత వరంబు వేడ్కతోఁ బడసి మహీసురోత్తముల భవ్యులఁ బల్వుర నిర్వహించె ... భార. అర. 1. 44.

గీ. ...ఆసుదర్శనం బనఁగ నింగిఁ బ్రతిసూర్యబింబ మడరె. ఆము. 4. 108.

9. కలఁగు, క్షోభపడు.

క. వీరోత్సాహమున భేరి వేయించుటయున్.

చ. చెదరె గిరు ద్దివం బడరె శ్రీపతి దిగ్గన నిద్రమేల్కొనెన్. శశాం. 5. 12, 13.

గీ. ...దశకంఠుఁ డేఁగి మధునిపట్టనముమీఁద విడసె నప్పౌరు లడరి. ఉ. రా. 4. 133.

గీ. అట్లువచ్చు నాగదఁ గని యచటియోధు, లలికి తమతమ మీఁదన యడరుననియుఁ, దలఁచి యొదిఁగిరి రారాజుఁ దలఁపరైరి, ప్రాణభయ మెట్టివారి గీడ్వఱుపకున్నె... భార. భీష్మ. 3. 58.

స. క్రి. అలముకొను, ఆవరించు.

క. గురివెంద వేము నడరిన, పరుసున నవ్వికట వర్మపాల్పడి చెన్నుం బొరయక మెలఁతుక యెప్పుడు, విసాంతఃకరణ యగుచు వేదనఁ బొందున్. దశకు. 7. 43.

వి. ఆధిక్యము, అతిశయము, విజృంభణము; ఒప్పు.

గీ. అరయఁ దీవంచవార్వంపుటగ్గిపట్లు, నడుమ నడరొందునాడెంపుఁ బుడమిఱేఁడు, తెల్లఁ గదలింపలేని యువ్విల్లు దునిమె,నిప్పు డితని మగతనం బెన్నఁదరమె. అచ్చ. రా. బాల. 184.

క. గోనములసంద్రమ యుత్తెఱఁ,గునఁజాలుపు తేగ్గఱేఁడు గోదయొదవని పెం,పున నడరొందుచు నొకనాఁ,డెనమిఱిన వేడ్క నుల్లమిగు రొత్తంగన్. అచ్చ. రా. అయో. 3.

2. (–ఎదరు) క్షోభము, కలఁత; ముప్పు; ఆపద; దైన్యము.

గీ. ముప్పునకు నోమదయ్యెనె ముగ్ధ యీ
యశోద నందగోపున కుగ్రశోకజలధి,
యీఁదఁ గోలఁది గాదయ్యెనె యిట్టిదైన,
యదరు వెట్టెనె పెన్నిధి యనుఁగుబిడ్డ.
హరి. పూ. 7. 42.

గీ. కేలికందుక మెత్తినలీలఁ గొండ,యెత్తి
గోవులయదరు నీ విట్లుడుపుట,వలన మందర
ధర నీదు వైష్ణవంపుఁ,దేజ మఖిలలోకము
లకుఁ దేటపడియె. హరి. పూ. 7. 203.

గీ. రమణతో నాదిదానులరాసి కెక్కి, దీనజన
ములయడ రెల్లఁ దీర్చుచున్న, యనఘ
చారిత్రు...శా. ప. మ. 11. 1.

3. (=ఎడరు) సమయము, అదను.

వ. ఇట్లుప్రతిగ్రహంబున భిక్షాటనంబు సేయుచు మహోక్షలాంఛనుఁడు వాంఛానుకూల ప్రకారంబునం జోరరత వ్యాపారపారాయణుండై మగలఁ గన్ను మొఱంగి సంధ్యా సమయంబుల ననుష్ఠానార్థంబు పురుషులు సమిత్కుశఫలాహరణార్థం బెందేనిం జనిన యదరు వేచి...సంభోగంబు లభిలషించు నారంభోరువుల మనంబు లెఱింగి...హర. 5. 54.

జ. అడరించు, అడరుచు(ర్చు), అడరుపడు, అడరుదెంచు.

అడరుచు(ర్చు)—అడరించు. (√అడరు.) (ప్రయోగించు)

ఉ. వెండియు నాగ్రహంబున సువేగునిమధ్యము
ద్రెవ్వనొక్కబల్కాండ మడర్చె...జై.
భా. 7. 10.

అడరుదెంచు (అడరు+తెంచు - స్వార్థమున.) అ. క్రి - అడరు. (అతిశయించు)

ఆ రెండు దరులు ముంచి యొండొండ వెల్లువ,
యగ్గలింప నురువు లడరుదేర. మార్క.
5. 280.

అడరుపడు అ. క్రి. (√అడరు. వి.) విజృంభించు.

వ. అడిదంబులు పొడిపొడియై పుడమిన్ బడినఁ జిడిముడివడి వడి నడరుపడి మగుడన్ గచాకచిన్ బెనంగురక్కసులు...ఉ.రా.4.291.

అడలడి వి. (√అడలు) అలజడి, శోకము, దుఃఖము.

క. అడలడిఁ బడఁగా మమ్మును, విడిచితి గురు
వైన శోకవేదనయే మిం,కుడిపికొనునప్ప
టికిఁ దో,డ్పడు నీదగు సద్గుణములు బంధులు
వోలెన్. భార. అర. 1. 99.

శ్లో. త్యక్తా వయం తు భవతా దుఃఖశోకపరా
యణాః, భవిష్యామ శ్చిరం రాజ వృవద్గుణ
శతై ర్హృతాః. సం. భార. అర. 11. 18.

క. కరువునఁ బూరితమై లో,హరసము లోఁ
గాలునట్టు లంగజశోకో,ద్ధరశిఖ రతితను
విమ్ముగఁ గరఁగియుఁ బోడవఱక లోనఁ
గాలుచు నుండెన్. వ. ఇట్లెడయుడుగని
యడ లడింబడి. కు. సం. 1. 578, 579.

అడలిపోవు అ. క్రి. (√అడలు.) అడలు, భయపడు.

(వ్యవ) ఆమాటవిని వాఁడుఅడలిపోయినాఁడు.

అడలు అ. క్రి. (క. అడలు, అటిలు)

1. శోకించు, మనసునఁ గుందు.

క. కొడుకులదెస నెవ్వగఁ జే,డ్పడి వందురి
యున్న యానృపాలు నడుగులం,బడి భీష్ము
పాటు సెప్పుచు, నడలి కరుణనాద మెసఁగ
నాక్రందించెన్. భార. భీష్మ. 1. 45.

సీ. అడలి రాజ్యము దక్కి యడవికిఁ జనిన
బేలందురుగాక మేలంద్రె జనులు. భార.
శాం. 1. 49.

సీ. అహితసామంతుల నడలించి తఖలయాదవ
వంశమునకు నుత్సవ మొనర్చి,తి... హరి.
పూ. 9. 178.

2. రోదనము చేయు, ఏడ్చు; విలపించు.

గీ. నాకునా యున్ని పాట్లంచు నాకులమతి,
నడలెఁ గన్నుల బొటబొట నశ్రులొలుక.
కళా. 3. 241.

సీ. తనయులు రా కేల తడసిరి పతివియోగము
కాక పుత్రశోకంబు నకట, సిద్ధించె నను
సృజించి విరోధులకు బారిగొఱియలఁ జేసె
నొకో విధాత, యని విలాపింప నూరార్చి
యేటికిఁ గ్రేపుఁ బాసి గొడ్డొఱలెడుపగిది
నడలె, దు....జై. భా, 6, 265.

3. భయపడు, బెదరు.

గీ. ఉసురులూడాడ విసవిస విసరి ముసరి,
దోసఁగు లెసఁగించుసుర గాడ్పుతుటుము
దాడి, కడలి తద్దయు గడగడ వడఁకుదాని,
వేల్పురాకన్నెఁ గాంచిరి వెలఁదు లపుడు.
రసిక. 4. 47.

4. చలించు, అదురు.

గీ. హారహారా యని పల్కిరి యభ్ర మడల.
కాశీ. 7. 36.

5. కాంతిహీనమగు.

గీ. ...ఆశంభులింగమూర్తి, భీమవరవహ్నిపుర
ములఁ బ్రేల్చునపుడు, నగ్ని సెగ దాఁక
కేమియు నడలకుండె. భీమ. 4. 145.

శ్లో. శోభాసంపద్విరహితం న బభూవ మనాగపి.
సం. భీమ. 19వ. అధ్యాయము.

సీ. దగరతేఁటులకప్పుపగఱనీటులఁ గప్పువలుఁద
పెన్నెఱికొప్పు వదలె నేల, మెఱపునక్కులఁ
జిక్కుపఱపుచెక్కుల నిక్కులలఁతినిద్దపుఁ
జెక్కు లడలె నేల. చంద్ర. 4. 58.

వి. (శ. అడలు.) 1. శోకము.

క. వెడవెడ యప్పలుకులు చెవి, నిడి కొండొక
సేపు చింత యొసకంబునఁ బా,ల్పడి యూర
కుండి చిత్తం, బడలువఁ జిక్కువడ నిట్టు
లను నర్జునుతోన్. భార. శాం. 1. 56.

2. కష్టము, బాధ.

(రావణుఁడు నరకబాధల ననుభవించువారిని మొదటఁ జూచి స్వర్గసుఖముల ననుభవించువారిని పిమ్మటఁ జూచెను.) ఆ. చూచి నేమ మొదటఁ
జూచినవారి క,య్యడలొనర్చువీరి నధికసౌఖ్య,
యుక్తి మెలఁగఁ జేసె నోహో జముఁడు పక్ష,
పాతి యనుచుఁ బలికి పంక్తిముఖుఁడు. ఉ. రా.
3. 327.

3. భయము, బెదరు.

(వ్యవ) నాపేరు చెప్పినవానికి అడలు. ఆమాట వినినప్పటినుండియు వానికి అడలుపుట్టినది.

జ. అడలడి, అడలించు, అడలిపోపు, అడలుకొను.

అడలుకొను-అడలు. క్రి. (√అడలు.)
(శోకించు)

గీ. అత్తఱిం గెల్ల నాలించి యపుడు చాల్పు,
టందములదొర దద్దయు నడలుకొనుచు.
అచ్చ. రా. అయో. 87.

గీ. అపుడు రాచూలి దద్దయు నడలుకొనుచు,
నప్పలుఁగువంగడపుదొర కగ్గిపనులు, తొలి
మినుకుజాడ నొనరిచి...అచ్చ. రా. అర.
116.

అడవి వి. (సం. అటవీ. ప్రా. అడవీ. క. తు. త. అడవి.) అరణ్యము, వనము.

అడవిఁ గాసినవెన్నెల:-ఉపయోగము లేనిదాని కుపమానముగా చెప్పఁబడును. రసిక. 5. 98.

ఇట్లే: అడవికోనల నెమిళ్లాడినట్లు. కలు. 4. 37.
అడవియుసిరికకాయ సముద్రపుటుప్పు కలసినట్లు:- దగ్గఱసంబంధము లేనివారు కలయుట కుపమానముగా గ్రహింపఁబడును.

ఆ. అడవియామలకము సంబుధి లవణంబుఁ,
గూడినట్లు...కుచేల. 2. 78.

జ. అడవికంద, అడవికాఁకర, అడవికిక్కస. మొ.

అడవికంద వి. సర్పనాళము (వృ.వి.)

అడవికాఁకర వి. వనకారవేల్లము (వృ.వి.)

అడవికిక్కస వి. దేవనాళము (వృ.వి.)

అడవికుక్క వి. అరణ్యశునకము.

అడవికోడి వి. వనకుక్కుటము.

అడవిగీము వి. - అడవి యిల్లుగాఁ గలవాఁడు - వానరుఁడు.

గీ. అని యొనర్పఁగఁ దొడఁగిన నడవిగీము,
బంట్లుబ్రమాఁకులు పడుకులు పట్టుకొనుచు.
అచ్చ. రా. యు. 206.

అడవిగెనసు. వి. పిండాంశుకము (వృ.వి.)

అడవిచెఱకు వి. కాంతారము (వృ.వి.)

అడవిచేమ వి. శకుటము (వృ.వి.)

అడవితి(ది)రుగుడు వి. (అడవి+తిరుగుడు) వనచరుఁడు, వానరుఁడు, క్రోఁతి. (బ. అడవితిరుగుడులు, అడవితిరుగుళులు, అడవితిరుగుళ్లు.

క. అని పలుక నంగదాదులు, వెనుకొన హను
మంతుఁ డపుడు విభుఁ డంపినయ,ప్పనిఁ
బూని యడవితిరుగుడు, మొన గొలువఁగ

దక్షిణాభిముఖుఁడై చనియెఁ. రామా. 6. 60.

క. ఏఁగి పురద్వారము విట్టాఁగి నిలిచి తన్నుఁ
జూడ నడవితిరుగుడుల్, మూఁగికొని గగన
మట్టిటు, గాఁగ లయాంబుదములీల గర్జిం
చుటయుఁ. ఉ. రా. 3. 269.

అడవితొగరి వి. తువరిక (వృ.వి.)

అడవితొలసి వి. తువకము (వృ.వి.)

అడవిత్రిమ్మరి వి. - అడవిలోఁదిరుగునది - వనచరము, మర్కటము, క్రోఁతి.

సీ. అడవిత్రిమ్మరి ఱేఁడ తడ వేల కిష్కింధ కరిగి
మీయన్నతో దుర మొనర్పు. అచ్చ. రా.
కిష్కిం. 39.

అడవిదున్న వి. వనమహిషము.

అడవిదోమ వి. దంశి.

అడవినట్టు వి. (అడవి + నట్టు) వనౌకసము, క్రోఁతి.

చ. నటికిన సోలి యయ్యడవినట్టుజగా మొన
గాండ్రమిన్న యుక్కఱక యొకింత సేపు
నకుఁ గ్రమ్మఱఁ దెప్పటి...అచ్చ. రా.
సుం. 115.

అడవినువ్వులు వి. బ. జర్తిలము.

అడవినెలవరి వి. వనవాసి, ముని. ఆం. భా. 2. 178.

అడవిపంది వి. వనసూకరము.

అడవిపిల్లి వి. ఒకజాతిపిల్లి.

అడవిపెసలు వి. బ. వనముద్గములు.

అడవిప్రత్తి వి. భారద్వాజి (వృ.వి.)

అడవిబచ్చలి వి. వనోపోదక (వృ.వి.)

అడవిబీర వి. కోశఫల (వృ.వి.)

అడవిమన్కిపట్టు వి. వనవాసి, ముని

గీ. అనినఁ దద్దయుఁ బొంగి యయ్యడవిమన్కి-
పట్టుబల్దిట్ట యమ్మేటిపచ్చవారు, వపువజీరు
కొలంపుఁ గల్వలయనుంగుఁ, గాంచి నునుఁ
దియ్యపల్కులు గదురఁ బలికె. అచ్చ. రా.
బాల. 94.

అడవిమల్లె వి. ఆస్ఫోట (వృ. వి.)

అడవిమామిడి వి. ప్రియాలము (వృ. వి.)

అడవిమామెన వి. శారిబాభేదము (వృ. వి.)

అడవిమునగ వి. వనశిగ్రువు (వృ. వి.)

అడవిమేఁక వి. ఇడిక్కము, వనచ్ఛాగము.

అడవిమొల్ల వి. యూథిక (వృ.వి.)

అడవియీఁగ వి. దంశము.

అడవియులవలు వి. బ. వనకుళుత్థములు.

అడవిసదాప వి. శాలేయము (వృ. వి.)

అడసాల వి. (సం. అట్టశాలా. క. అడిగెసాలె. అడిగె-వంట.) మహానసము, వంటయిల్లు. (శ. ర.)

అడావ(వు)డి వి. (క. అడావడి, అడావుడి, అడాడి హిం. హాడబడీ.) 1. సంభ్రమము, వేగిరపాటు, తొందర. 2. అల్లరి, గడబడ. (శ.ర.వా.)

అడి[1] వి. (సం. ఆధిః) కుదువ, తనఖా. (దీనికి వ్యస్త ప్రయోగము కనఁబడలేదు. చూ. అడిపెట్టు.)

అడి[2] విణ. (దీనికి వ్యస్తముగా ప్రయోగము లేదు. చూ. అడికుడుపు. మొ.) 1. వట్టిది కేవలము, 2. అల్పము.

ఉదా: అడికునుకు, అడిమేఁత, మొ.

క. కడలిదొంగ కూర్మియల్లుని, యడుగులఁ బడి
విడువఁ జాల కన్నరిపాలుం, డడిచెమట
ముజ్జగంబులు, గడిగినపాదములు కడిగెఁ
గన్నీటిజడిన్. బహు. 3, 18.

('నరపతియున్, దడిచెమట' అని ముద్రితము.)

ఇ. అడికుడుపు, అడిబండ, అడిబీరము, అడియాస. అడిసిగ్గు.

అడికుడుపు వి. (√అడి²) వట్టిభుక్తము, లిఖితాదులులేని యనుభవము.

క. ఎడవడకుండం గుడిచిన, కుడుపుప్రమాణంబు
గాదు కొన్నతెఱుంగున్, బడసినతెఱుఁగును
దెలుపని, యడికుడుపునఁ బాడి గెలువ
దళినవదండీ. విజ్ఞా. వ్యవ. 49.

అడిగండ్లు వి. బ. (తె. అడి + కండ్లు. వి. అడి- అడుగుభాగము) ధాన్యాదులు చెరుగునప్పుడు అడుగునకుఁ జేరుఱాలు.

ఆ. అలయఁజేసి మలఁచి యడిగండ్లు మలిగండ్లు,
తిరిపె మిడెడుకటికి దేజరిల్ల, నెలమి

మన్నుదినెడు నెట్టులై పుట్టును, విశ్వ... వేమన. 3. 34.

అడిగము వి. (క. అడ్లిగె, హడ్లిగె.) ఒకవిధమైన గంప. హంస. 5. 97.

అడిగఱ్ఱ వి. (త. అడి- అడుగు.) పావ, పాదుక.

ద్వి. హారగణంబుల కెల్ల నడిగఱ్ఱ నన్ను, గురు మహేశ్వర యేల కొనియాడె దనుడు. ప్రభు. 118 పొ. 4 పం.

అడిగొట్టు విశ. (అడి² + గొట్టు) కుత్సితుఁడు, తులువ.

గీ. కఱటి యడిగొట్టు పలువ... మొండి, కట్టె నాఁగను గుణనాఖ్యగాఁ జెలంగు. ఆం. భా. 3. 7.

అడిచిపడు అ. క్రి. (√అడుచే) 1. త్వరపడు, తొందరపడు.

జ. జడనిధిచందంబున ని,మ్మడు వొప్పఁగనిప్పు డేమి మాఁడెను నిమ్మైత్ర,నడిచిపడ రిత్త నెవ్వగ,లుడుగుఁడు... భార. శాం. 3.189. (ప్రాఁప్రతతి) భార. విరా. 2. 261.

2. ఎగిరిపడు, మిట్టిపడు, మిడిసిపడు.

అ. తిండిపోత నీకు ఖండన చేటికిఁ, గడపఁజేరి మనసు కాంక్షదీఱ,నోపు కొలఁది త్రిమ్మరి యూరక నీ వింటి,కదనయుఁడు మింకనడిచి పడక. భార. ద్రోణ. 4. 239, 5. 108.

3. కోపపడు.

ఆ. ఆయశోద వచ్చి యాబండిలో నిండి,యుండి నట్టి కుంభభాండతతుల, పాలు నెయ్యి నేలపాలైనఁ జిడిముడి,పడుచుఁబడుచుమీఁద నడిచి పడుచు. వి. పు. 7. 119.

అడిచిపాటు వి. (√అడిచిపడు) అడిచిపడుట. (తొట్రుపాటు, సంభ్రమము.)

సీ. అడఁగంగఁ బొదివిన నడిచిపాటించుకయును లేక వీఁక నొండొరుల నడరి. గీ. యడఁగఁ బొదువుచు... భార. విరా. 2. 347.

(విజృంభణము)

సీ. కృష్ణుఁ దోడుగఁ గొని కిడ్వడి వీరలువచ్చినఁ జెప్పితి వధవిధంబు, సమర ముపేక్షించి శాంతిమైనుండెద నడిచిపాటేటికి ... భార. భీష్మ 3. 396.

అడితి వి. (త. అడుత్తి-లాభము.) 1. ఒకవర్తకుఁడు మఱియొకఁ డంపెడుసరకుల నమ్మి మరలవానికి సరకులు గొని పంపుటకై వాని యొద్ద నూటికింత యని పుచ్చుకొనెడుతఱుఁగు. (శ. ర.)

2. అమ్ముటకై కట్టలుంచుచోటు. (వా.)

జ. అడిసాటం.

అడిదపుమెకము వి. (√అడిదము) ఖడ్గమృగము.

సీ. ఎక్కుడుమెకపుసూళ్లి గుదల గ్రుడ్డుకాను పులుఁ బిల్లులు నడిదపుమెకములు. అచ్చ. రా. అర. 4.

అడిదము వి. ఖడ్గము, కత్తి.

సీ. అడిదంబు సేకొని యరదంబుడిగి కృపాచార్యరథ్యంబులఁ జంపి... భార. కర్ణ. 3.185.

అడిపెట్టు స. క్రి. (√అడి¹.) ఆధిపెట్టు, తనఖాపెట్టు.

సీ. క్షేత్రంబు లడిపెట్టి చేసితి నప్పులు ... శేష. 3. 261.

అడిబండ విశ. (√అడి²) వట్టిబండ, మూర్ఖుఁడు.

సీ. ఆకతాయ బికారి యడిబండ గుండఁడు మొండికట్టెగులాము మొప్పె గోపు. హంస. 5. 113.

అడిబీరము వి. (√అడి²) వట్టిపౌరుషము, మిథ్యాపౌరుషము.

క. తొడరెడుకొలఁదియె వానికి, వడముడిభుజవిక్రమంబు వారల మన మెప్పుడు వినమొ కర్ణువినమో, యడిబీరపుఁదులువ గెలుచు నటె పాండవులన్. భార. ద్రోణ 4. 184.

అడియ-అడియఁడు. విశ. (క. త. అడి-అడుగు, పాదము. క. అడియ. త. అడియవన్. అడియాన్.) పాదసేవకుఁడు, దాసుఁడు.

చ. ...నీవు నా, యొడయుఁడ నేను నీయడియను...శ్రీరం. మా. 2. 67.

అడియఁడు-అడియ.

క, తిరువాముడి పఠియించుచు, హరిభక్తులఁ గన్న భక్తినడియఁడ ననుచున్, శిరములు వంచుచు...విప్ర. 2. 31.

ద్వి. హారగణంబుల కెల్ల నడియఁడ...ప్రభు. 4. 118 పొ. 4 పం.

అడియరి విశే. (త. అడి-పాదము) 1. పాదసేవకుఁడు, కింకరుఁడు.

సీ. అడియరితనమున నప్పాండవుల నాశ్రయింపఁగఁ జాలను...సం. భార. సౌ. 1. 7.

శ్లో. ప్రేష్యభూతః...భార. సౌ. 1. 12.

2. లుబ్ధుఁడు.

ఆ. దీన నేమి తప్పు కానకు నేఁగిన, యతఁడు సమయవృత్తి నాక్రమించి, తండ్రిపాలు మాకుఁదగు నంచు నడియరి,తనము సేసి రాక తప్పుగాక. భార. ఉద్యో. 1. 250.

క. యాగార్థ మడిగినర్థము, యాగమునకుఁ బెట్టవలయు నడియరియై తా, భోగార్థముగా దాఁచిన, యాగమబాహ్యుండు కాకియై జన్మించున్. విజ్ఞా. ఆచా. 87.

అడియాలము వి. (క. అడయాళ. త. అడైయాళం.) 1. ఆనవాలు, గుఱుతు; (రాజధ్వజాదుల) చిహ్నము.

క. కురుపాండవసైన్యంబుల, దొర లడియాలముల యొప్పుతో మెఱయు సము,ద్ధురవీర ధ్వజములఁ బోలి, చిర...భార. భీష్మ. 1. 246.

2. చిహ్నములతోఁ గూడిన రాజధ్వజాదికము.

క. అరులఁ జనఁ దోలి యార్తుల, నరుదారం గాచి హాతులయడియాలములన్, బిరుదంబులఁ గైకొనున, న్నరపతివిజయంబు కీర్తనము చేయఁదగున్. కావ్యా. 3.157.

3. రుజువు, ప్రమాణము.

ఆ. నమ్మఁదగదు మొదల నమ్మి తా రాత్మకా,ర్యమున కొరులఁబనిచి యందువారి,లఱయ నేసి రేని యడియాల మెఱుఁగక, వేగపడుట యెల్ల వెఱ్ఱితనము. కేయూర. 3. 184.

అడియాస వి. (అడి^{2} + ఆస) వట్టియాస, వ్యర్థమైన యాశ.

చ. విను మటుగాక బల్లిదపు వేసడముల్ వలతేని నిత్తుఁ గై,కొనుము కడంగి వామ్యములఁ గోరక పొమ్మడియాస లేటికిన్. భార. అర. 4. 349.

ఉ....చెప్పెడువారలబుద్ధి నాఁడ ము,న్నింపఁడ యింక నేలయగు నీ వడియాసల వచ్చిరిత్త గా,రింపక మానుము...భార. ఉద్యో. 1. 314.

అడిసాటా వి. (√అడితి) తఱుగుబేరము, రుసుము పుచ్చుకొని చేయువ్యవహారము. (శ. ర.)

అడిసిగ్గు వి. (√అడి^{2}) నునుసిగ్గు, కొంచెముసిగ్గు.

క. అడిసిగ్గులు తమకంబులు, నుడివోవఁగఁ గేళి కడఁక లొదవఁగ. ...రతిక్రీడసలిపి రతి వయుఁ బతియున్. మార్క. 8. 195.

అడుకు స. క్రి. (క. అడుకు. త. అడుక్కు.) దొంతిగా నిడు. వి. (క. అడక.) దొంతి. (శ.ర.)

అడుకులు—అటుకులు. వి. బ. చిపిటములు, పృథుకములు. (నానఁబోసి వేఁచి కొట్టినవడ్లు)

క. అడుకులు దిన్నట్లగునే, కడుపునఁ గుట్టెత్తినపుడు...భార. ద్రోణ. 4. 89.

అడుగంటు అ. క్రి. (అడుగు^{1} + అంటు) అడుగునకుఁ బోవు; క్షీణించు.

(వ్యవ) నూతిలో నీరడుగంటినది. వాని తెలివితేట లడుగంటినవి. కూర అడుగంటినది(—మాడినది.)

అడుగంట్లు వి. బ. (√అడుగు^{1}) అడుగంటినపదార్థములు; హీనమైనపదార్థములు.

ఉ. లేకి నిధివ్రజంబు లవలేశము కాంచన భూధరంబు ర,త్నాకరరత్నరాసు లడుగంట్లు మరున్మణి కామధుక్సురా, నోకహముల్ క్రయోచితవినూతనవస్తువు లిట్టి వట్టివన్, వాకుల కందరాని పురవైశ్యులసంపద లెన్ని చూపుచోన్. కవిక. 1. 11. (శ. ర. పా.) 'అడిగంట్లు' అని అపముద్రితము.

అడుగడుగుపొదలికదండ వి. (√అడుగు^{1}) మల్లవిద్యయందలి దండలలో భేదము. ప్రబంధ. 78. చూ. దండ,

అడుగిడు—అడుగుపెట్టు (√అడుగు^{1}). (ప్రవేశించు, చొచ్చు)

క. ఆ,హాలిక గ్రామంబున నతఁ, డలరుం బరు లెవ్వరైన నడుగిడకుండన్. శుక. 2. 439.

అడుగు^{1}—అడ్గు^{1}, అడుపు^{1}. వి. (క. త. తు. అడి.)

1. పాదము.

గీ. సంతసంబున వచ్చి యాసంయమీంద్రు, నడుగులకు నెఱఁగుడును. పారి. 2. 22.

2. పద్యపాదము.

క. ...అదియె నాల్గడు,గులకడఁ బ్రాసముల మొదలఁ గూర్పఁగ వలయున్. అప్ప. 3. 389.

3. అడుగుదూరము; అడుగుపరిమాణము.

గీ. అలరుఁబోఁడికి నొకయడుగు గామ డయ్యె. ఉ. రా. 2. 137. (వ్యవ) ఒకఅడుగుగుడ్డ.

4. అధోభాగము, క్రిందిప్రదేశము; మూలము;

సీ. అడవిలో నొకమట్టి యడుగునలాఁగలఁ బలితుండు నానొక్క యెలుక యుండ. భార. శాం. 3. 203.

అ. అఖిలధీవరజన మడుగుగానఁగ లేని, మడుఁగు లోన...దశా. 1. 144.

చూ. అడుగుమాలిపోవు.

5. అధోలోకము, పాతాళము.

(రాక్షసులు రావణునితోఁ బలికినమాట)

గీ. మిగులఁ గోపించి తన్నినభృగుమహర్షి, యడుగు పట్టినవేల్పురాయుడికి వెఱచి, యడుగుపట్టిన దైత్యులయాపదబ్ధి, కధిప యుష్మత్ప్రతాపమౌర్వాగ్ని యయ్యె. ఉ. రా. 2. 217.

విశే. క్రిందిది, తక్కువది.

ఆ. తమ్ములయ్యె ననుచుఁదమ్ములఁగని కొమ్మ, యడుగులకును జిగురు లడుగులయ్యె. అని. 1. 88.

అడుగడుగున (అడుగునన్ + అడుగునన్) — మాటిమాటికి.

(వ్యవ) అడుగడుగున నతనికేవో ఆటంకములు వచ్చుచునే యున్నవి.

అడుగడుగునకు. (అడుగునకున్ + అడుగునకున్) = మాటిమాటికి.

సీ. అడుగడ్గునకు మాధవానుచింతనసుధామాధుర్యమున మేను మఱచువాని. భాగ. 7. 160.

అడుగులకుమడుఁగు లొత్తు — గౌరవార్హులు క్రింద నడువకుండఁగ ముందుముందు బట్టలు పఱచు; అధికగౌరవము చేయు.

జ. అడుగంటు, అడుగంట్లు, అడుగడుగుపాదలికదండ, అడుగిడు, అడుగుచూపరి, అడుగుదప్పు, అడుగుదాఁటు, అడుగుదీయు, అడుగుదోదుమి, అడుగుపట్టు, అడుగుపడు, అడుగుపఱచు, అడుగుపుట్టువు, అడుగుపెట్టు, అడుగుమానిసి, అడుగుమాలిపోవు.

అడుగు^{2}—అడ్గు^{2}, అడుపు^{2}. స. క్రి. 1. ప్రశ్న చేయు, పృచ్ఛించు.

క. నీయడిగినయర్థాభిప్రాయములకు నుత్తరంబు...భార. ఆర. 4. 125.

(వ్యవ) అడుగువానికిఁ జెప్పువాఁడు లోకువ.

2. వాంఛించు, అభిలషించు.

గీ. చనునె యిమ్మాటలాడ సజ్జనులకాఁడుఁ, బుట్టువులతోడ నీవును బుట్టినాఁడ, వట్లు గాకయు హీనవంశాభిజాత,నైన పతిపత్ని నగు నన్ను నడుగఁదగునె. భార. విరా. 2. 50.

3. యాచించు, వేఁడు.

క. అడుగకయు విప్రవరులకు, నడరఁగ నద్దేశమున గృహస్థులు భక్తిం,గుడువఁగఁ బెట్టుదురు...భార. ఆది. 7. 30.

4. అనుమతింపఁ జేయు, ఒప్పించు.

ఆ. ఒకనిపొలములోన నొకఁడు ధర్మార్థంబు, కొలను బావి నుయ్యి గ్రొచ్చుచోట, నడిగి చేయవలయు నొడయునిచేనికి,హానికల్గునేని నాఁగఁదగును. విజ్ఞా. వ్యవ. 149.

జ. అడుగుకొను.

అడుగుకొను స. క్రి. (√అడుగు^{2})

1. బిచ్చమెత్తు. 2 బతిమాలు, ప్రార్థించు.

అడుగుచూపరి వి. (√అడుగు^{1}) — పాదమందు కన్నుకలవాఁడు- అక్షపాదుఁడు, గౌతముఁడు,

గీ. అడుగుచూపరిజడదారియొడయనింటి,కోడ...దశా. 5. 26.

అడుగుదప్పు అ. క్రి. (√అడుగు^{1}) అడుగుమాత్రము తప్పు. (దీనికి వ్యతిరేకమునను వ్యతిరే

కార్థక ధాతుయోగమందును మాత్రమే ప్రయోగముకలదు.)

క. పతిమాట కడుగుదప్పక, సతులకు ననుకూల బుద్ధిఁ జరియింపఁ దగుఁ. రుక్మా. 4. 79.

(అడుగుదప్పక—అడుగుమాత్రమైనను తప్పక, ఇంచుకైనను ప్రతికూలముగా ప్రవర్తింపక.) (వ్యవ) ఆమెభర్తమాటకు అడుగుదప్పియెఱుఁగదు.

అడుగుదాఁటు స. క్రి. అ. క్రి. (√అడుగు¹) అడుగుమాత్రమునుమీఱు, కొంచెమునుమీఱు. (దీనికి వ్యతిరేకార్థమునను వ్యతిరేకార్థకధాతు యోగమునను మాత్రమే ప్రయోగములు కనఁబడుచున్నవి.)

ఆ. స్నేహముమునను దను వశీకృతుఁ గావింప, నడుగుదాఁటఁడయ్యె నతనిమాట. సేతు. 2. 67. పా.

(అడుగుదాఁటఁడు—ఇంచుకైనను మీఱఁడు.)

(వ్యవ) ఆమె భర్తమాటకు అడుగుదాఁటి యెఱుఁగదు.)

అడుగుదీయు అ. క్రి. (√అడుగు¹) 1. అడుగు కదలుచు, అడుగుఎత్తు.

(వ్యవ) వాఁడు అడుగుదీసి అడుగు పెట్టలేకున్నాఁడు.

2. వెనుదీయు. (ఈయర్థమున వ్యతిరేకముననే ప్రయోగముకలదు.)

ద్వి. కడఁగి సింహము మీఁదఁ గవిసిననయిన, నడుగుదీయక గుండె లవియ మోఁదుదుము. ద్వి. హరిశ్చ, పూ. 572.

అడుగుదోదుమి వి. (అడుగుఁ దోదుమి)—అడుగే ఆయుధముగాఁ గలది—చరణాయుధము, కోడి. చం. రా. 2. 8.

అడుగు(వ)పట్టు అ. క్రి. (అడుగు¹+పట్టు) అడుగునుపొందు, క్రిందికిఁ బోవు.

చ. ...పయఃపయోధి నిర్భంగతిఁ ద్రచ్చుచో నడుగువట్టినతద్గిరి యెత్తనేఘులీ, పరివృత మూర్తివై ...పారి. 3. 29.

2. క్షీణించు,

ఆ. వెల్లివిరిసెఁ బెంటివిద్యలు మగవిద్య,లడుగు పట్టెఁ గ్రిందువడిరి బుధులు, హీనజాతి పురుషు లెచ్చిరి. వేం. పంచ. 2. 182.

3. కాళ్లఁబట్టుకొను; నమ్రమగు.

చ. శివుఁ డిటు రమ్మటంచు దయ చేసినచోఁ దలకెక్కి తుగ్రవై,భవమునఁ జూచుచో నడుగువట్టితి వేమనవచ్చు నీగుణం, బవునవు నందినన్ సిగయు నందకయున్నను గాళ్లఁ బట్టుకొం,దువు హరిణాంక వేలకొలఁదుల్ గద నీ నడకల్ దలంపగన్ విజ. వి. 3. 51.

అడుగుప(వ)డు అ. క్రి. (√అడుగు¹) క్రిందికి బోవు, అడుగంటు. (శరత్కాలవర్ణనము).

వ. ...నారి వండఱియె...అన లడుగువడియె నెఱి నిసుక దిబ్బచూపె. కాశీ. 3. 23.

అడుగుపఱచు స. క్రి. (√అడుగుపడు) క్రిందిదిగాఁ జేయు, తక్కువచేయు.

క. అలిఁ గొప్పెక్కించితి మధు,పుల శుకుల నడుగుపఱచితి పుష్పాస్త్రా) మా,లలకును మంచంబులుబాఁ,పలకును బీఁట లనుమాట బళి నిజమయ్యెన్. చంద్రా. 5. 91.

అడుగుపుట్టువు వి. (√అడుగు¹) పాదజుఁడు, శూద్రుఁడు.

క. ...బలితపుఁగలుములఁ, బొలుతురు నెఱి నచటియడుగు పుట్టువు పెద్దల్. అచ్చ. రా. బాల. 42.

అడుగుపె(వె)ట్టు—అడుగిడు, అ. క్రి. 1. పాదము పెట్టు; నడచు.

సీ. అడుగువెట్టదు నవ్యహరిచందన లతాంత సరణిపైఁగాని యీ యరుణచరణ. వసు. 3. 58.

(దానకన్య)

సీ. అల బలీంద్రునిచేత నడుగువెట్టఁగనేర్చి ధారాధరముచేత నీరువోసి. నరస. 1. 116.

2. ప్రవేశించు, చొచ్చు.

సీ. ఆడుగుపెట్టఁగ నేరఁ డపయశం బగుత్రోవఁ జనఁగ నేరం డాప్తజనము విడిచి. పి. శకుం. 1. 95.

(వ్యవ) వాఁ డడుగు పెట్టినచోట నెల్ల ధ్వంసమేయగుచున్నది. కోడ లడుగుపెట్టినవేళ మంచిదే.

3 కదలు.

గీ. అర్థమిప్పించి యవ్వలనడుగు వెట్టు. శుక. 3. 40.

అడుగుమానిసి వి. (√అడుగు¹ అడియ). పాదసేవకుఁడు,

చ. యదుకులనాథ యిప్పుడితఁ డాగ్రహవృత్తి నొనర్చు నిగ్రహం,బిదియు ననుగ్రహంబ యగు నింద్రియరాజికి బంటు సేయు శ్రీ,మదము నణంచి నీయడుగుమానిసిగా ననుఁ జేసెఁగాన...పాండు. 4. 304.

అడుగుమాలిపోవు అ. క్రి. (√అడుగు¹) మొదలంట నశించు.

గీ. అనుజతనుజులుఁ జెలులు వియ్యములు నడుగు, మాలిపోదురు నీకుఁగా మనుజనాథ. భార. ఉద్యో. 3. 341.

అడుచు స. క్రి. (త. అడి,) మోఁదు, కొట్టు, తాడనముచేయు.

చ. అడిచినఁ దిట్టినన్ మఱి మహాపరుషంబులు పల్కి యల్కతో...భార. ఆది. 1. 138.

క. ఏయుఁడు పొడువుం డడువుఁడు, వ్రేయుఁ డనుచు వారు జాహ్నవీతనయుఁ గడున్, డాయుడు...భార. భీష్మ. 3. 409.

(ఇది 'వెడలు, పోవు' ధాతువులకు అవ్యవహితముగాఁ గాని వ్యవహితముగాఁ గాని అనుప్రయుక్త మగునపుడు ప్రేరణార్థమును సూచించును.)

క. గురుతల్పగు భ్రూణహమున్, నరేంద్రవిద్వేషి బ్రాహ్మణఘ్నునిఁ జెలుచన్, ధరణి వెడల నడుపవలయు, శరీరనిగ్రహము సేయఁ జనదెయ్యెడలన్. భార. శాం. 2. 176.

క. ...ఆలుం, గొడుకులు నాయర్థ మెల్లఁ గొని వెడలఁగ నన్నడిచిన ... మార్క. 6. 14.

2. కొట్టిచంపు; చంపు.

చ. ...కుక్కయందు దాని నడిచి తెచ్చి వండి తిను నీచపుమాలనియందుఁ దుల్యదర్శనులు దదంతరాత్ముని నిరంజనునిం గనునట్టి పండితుల్. భార. శాం. 5. 109.

3. పొడుచు.

ఆ. హరియుఁ గావ్యనేత్ర మటఁ గుశాగ్రంబున, నడువ నేకనేత్రుఁ డయ్యె నతఁడు. భాగ. 8. 609.

జ. అడిచిపడు: అడిచిపాటు, అడుపు. ఆటు.

అడుజో—అణుజో. వి. ఒకజాతిదేగ. (శ. ర.)

అడుప వి. పశువుల పాదమునఁబుట్టు రోగవిశేషము.

సీ. పశుపాదరోగంబు పరుఁగు నడుప యన... ఆం. భా. 2. 125.

అడుపు వి. (√అడుచు. త. అడిప్పు.) దెబ్బ, కొట్టు.

(వ్యవ) ఆకోపమున వానిని ఒక అడుపు అడిచినాఁడు.

అడువు¹—అడుగు¹. (శ. ర.)

అడువు²—అడుగు².

(ప్రశ్నించు)

గీ. అనుచు మన్యువేగంబున నడువ ... హ. న. 5. 13.

(నలకథయందు 'అడుగఁగా' అనియు హరిశ్చంద్ర కథయందు 'కొట్టఁగా' అనియు, అర్థములు.)

అడుసు వి. (క. అడుసు.) పంకము, బురద. ఆం. సం. స్థా. 22.

సా: అడుసుత్రొక్కనేల కాళ్లుకడుగనేల.

అడుసు కన్నులు — అడుసువలె అంటుకొను కన్నులు.

అడ్గు¹- అడుగు¹.

అడ్గు²—అడుగు².

సీ. పను లడ్గరాఁడ జంభారి శాసనమున కనలుండు రాఁడ...కు. సం. 10. 555,

అర్ధ¹ వి. (సం. అర్ధం. క. తు. అడ్డ,) 1. కుంచములో సగము. 2. గుంటక మొదలగువాని కమర్చిన దిండువంటికొయ్య. 3. పల్లకీబొంగు చివర తగిల్చెడి అలంకారవిశేషము.

ఉదా: అడ్డలపాలకి.

జ: అడ్డపచ్చ, అడ్డుగ.

అడ్డ^{2} *విశ.* వృత్తియందు 'అడ్డము'లోని 'ము' వర్ణము లోపింపఁగా నిలిచినరూపము.

ఉదా: అడ్డపాప, అడ్డబొట్టు. మొ.

జ. అడ్డంచు, అడ్డకట్ట, అడ్డకట్టు, అడ్డకత్తి, అడ్డకమ్మ, అడ్డకమ్మి, అడ్డకొడమ, అడ్డగడియ, అడ్డగఱ్ఱ, అడ్డగాలు, అడ్డగించు, అడ్డగింపు, అడ్డగొడ్డము, అడ్డగోలుగా, అడ్డచాఁపు, అడ్డదిడ్డము, అడ్డపట్టు, అడ్డపట్టె, అడ్డపడు, అడ్డపాటు, అడ్డపాప, అడ్డపెట్టు అడ్డబాస, అడ్డబొట్టు, అడ్డమాను, అడ్డలాఁగు, అడ్డవాటు, అడ్డవాతియమ్ము అడ్డపేడెము, అడ్డసారె, అడ్డసాళ్లు, అడ్డాదిడ్డము, అడ్డాదిడ్డి, అడ్డాయుధము.

అడ్డ^{3} న. (జూదమందు) నాలుగు అనుసంఖ్య.

సీ....తిగవంచ చౌకమ్ముతీవంచ యడ్డ,యనఁగఁ జతుష్కాఖ్య యగును ... గీ. అరయ నీరీతి ద్యూతసంఖ్యలు చెలంగు. ఆం. భా. 2. 306.

అడ్డ^{4} వి. ఒకానొకతీఁగ.

ఉదా: అడ్డాకులవిస్తరి.

అడ్డంకి వి. (√అడ్డు) నిరోధము, ఆటంకము.

క. రాదాయెఁ జూచితే యను,రాదా యడ్డంకిఁ బట్టి రా దను నిర్మ,ర్యాదలు సీమంతిను లను, హాదైవమ ప్రొద్దువోయెనని తల యూఁచుఁ. వేం. పంచ. 4. 248.

అడంచు వి. (√అడ్డ^{2}) బట్టకు అడ్డముగాఁ వేయు అంచు, అడ్డకమ్మి.

అడ్డకట్ట వి. (√అడ్డ^{2}) కాలువలు మొదలగువానికి అడ్డముగాఁ కట్టుగట్టు.

అడ్డకట్టు స. క్రి. (అడ్డ^{2}+కట్టు. క. అడ్డకట్టు. త. అడ్డిగట్టు.) నిరోధించు:, ఆఁపు, వారించు.

ఉ. ...కొండలకాలువ లడ్డకట్టుదుర్, నీరికి... హరి, ఉ. 9. 57.

గీ. హరి ప్రయోగించె మహేశ్వరాస్త్ర మప్పు, డతఁడు రౌద్రాస్త్రమునఁ దోవ యడ్డకట్టె. ఉ. హరి. 4. 289.

ఆ. ...వింధ్యశిఖరి యపుడు, పెరిఁగె నిఖిల *భువన భీకరమై దిక్కు,లడ్డకట్టె...* నేతు. *3. 85. పా.*

వి. అడ్డముగాఁ గట్టెడుకట్టు.

సీ. అలకముల్ మాటి యాదలఁ బాగఁ జుట్టిపై నడ్డకట్టు రుమాలుగుడ్డ కట్టి. వైజ. 2. 57.

అడ్డకత్తి వి. (√అడ్డ^{2}) ఆయుధవిశేషము, పట్టిసము, మొహదా. ఆం. భా. 2. 215.

అడ్డకమ్మ (√అడ్డ^{2}) ఒకవిధమగు నాసాభూషణము. చెన్న. 2. 207.

అడ్డకమ్మి వి. (అడ్డ^{2} + కమ్మి) 1. అడ్డముగా వేయుకఱ్ఱ. 2. నాస,ద్వారముపై కమ్మి. 3. చీర మొదలగువానికి అడ్డముగా వేయుఅంచు.

అడ్డకొడమ వి. (√అడ్డ^{2}) చేఁపలఁ బట్టెడి యొకానొక సాధనము.

గీ. కొడమ తిఱ్ఱడ్డకొడమ ద్రొబ్బుడుపటంబు, చాఁపయొత్తెలగూడయు...హంస. 4.184.

అడ్డగడియ వి. (√అడ్డ^{2}) తలుపునకు అడ్డముగా వేయు గడియ.

అడ్డగఱ్ఱ వి. (√అడ్డ^{2}) 1. తలుపుమొదలగువానికి అడ్డముగా వేయుకఱ్ఱ. 2. విఘ్నము, అడ్డు.

విశ. విఘ్నకరము, అడ్డు కలిగించునది.

క. నీయడ్డగఱ్ఱమాటల,కీయెడఁ బనిలేదు నిల్వు మెప్పటివలెనే. రుక్మాం. 5. 90.

బ, సుఖరోగవిశేషము.

గీ. బిడ్డరో నీకు మును పుండునడ్డగఱలు,పెక్కు మాఱులు తగిలిన సుక్క కీవె, మార్చుకొంటివి...చంద్ర. వి. 2. 60.

అడ్డగాడిద వి. భ్రష్టుఁడు, పనికిమాలినవాఁడు అను నర్థమును సూచించుట కుపమానముగా తేఁబడు పదము.

(వ్యవ) వాఁడు అడ్డగాడిద లాగున తిరుగుచున్నాఁడు.

అడ్డగాలు వి. (√అడ్డ^{2}) 1. అడ్డుగాపెట్టినకాలు. 2. అడ్డముగా తిరిగినకాలు.

అడ్డగాలువేయు—నిరోధము కల్పించు,విఘ్నము చేయు.

క. తలగలిగినఁ గుల్లాయులు,గల వేవగనైనసీవు
గలిగినఁ దాన్నృక్కలఁవము లెన్నియైనన్,
గలిగెదుఁ బోకుమని యడ్డగాత్వేయంగన్.
సారంగ. 2. 16.

అడ్డగించు స. క్రి. (√అడ్డ^{2} క. అడ్డగిసు, అడ్డయిసు.)
1. నిరోధించు, అడ్డు. ఆం. భా. 8. 120.
2. అడ్డుగా నుంచు.
గీ. అపుడు చెవిదండఁ జేరి కేలడ్డగించి, మంత
నంబున ... తలారి. వానివెత లాటిపోవ
భూవరున కనియె. సారంగ. 3. 159.

అడ్డగింపు వి. (√అడ్డగించు) నిరోధము, అరికట్టుట.
సీ. అడ్డగింపులకు లోనైరి మరుత్తులు ... ఉ.
రా. 1. 285.

అడ్డగోడ్డము వి. (√అడ్డ^{2}) వక్రోక్తి, అడ్డుమాట.
ద్వి. అడ్డగోడ్డంబులు నొడ్డారములును. పండితా.
పురా. 117. పా.

అడ్డగోలుగా క్రి. విశే. ద్రు. (√అడ్డ^{2}) అడ్డుగా, ప్రసక్తిలేకుండ.
గీ. ...ఇది యేమి కలకలం బలుకు నినుచు,
ననుదురా జడ్డగోలుగా నగ్గడీని, వెగ్గలంబుగ
మ్రోయించు వెలమతేని, యనుపమంబైన
నౌబత్తు నినదమనఁగ. రంగా. 2. 206.

అడ్డచాఁపు వి. (√అడ్డ^{2}) అడ్డదూలము. (గ్రా)

అడ్డదిడ్డము — అడ్డాదిడ్డము, అడ్డాదిడ్డి. విశే. (√అడ్డ^{2}) అక్రమమైనది, తిన్నగా లేనిది.
(వ్యవ) వాఁడు అడ్డదిడ్డముగా మాటలాడును. అడ్డదిడ్డపుఁబనులు.

అడ్డనము సం. వి. అ. న. వేత్రాదికృతమగు ఒక విధమైనడాలు. (వై. ని.)
సీ. కవదొనల్ విండ్లును గత్తలంబులు కుంత
ములు గరవాలముల్ పలక లీఁటె, లడ్డన
ములు. కు. సం. 12. 784.

అడ్డపచ్చె వి. (√అడ్డ^{1}) సగము పచ్చరంగు.
వ. సుకుమారశుకచ్ఛదచ్ఛటాదాయాదంబులై
యడ్డపచ్చఁ గొనునవియును...ఐన ప్రాసఁ
గుంజేలును. కాశీ. 7. 26.

అడ్డపట్టు వి. (√అడ్డ^{2}) శిశువులను పట్టుకొనుటకై చేతులడ్డముగాపెట్టి పట్టినపట్టు.
ద్వి. ...నీసుతుఁడు, అడ్డపట్టులపాప యవునచే.
ద్వి. శ. సా. 2. 307. పం.

అడ్డపట్టె(ట్టియ) వి. (√అడ్డ^{2}) 1. అడ్డముగా నుండుపట్టె. 2. వరిమడి మొదలగునవి చదును చేసెడిపలక. (గ్రా)

అడ్డుపడు అ. క్రి. (√అడ్డ^{2}) 1. నిరోధకమగు, అడ్డమువచ్చు.
ఆ. అప్పు డగ్గనుండు దప్పక చూచి యీ,బలము
పసులకడ్డపడక యుండ, నెడపొరంగవలయు.
భార. విరా. 4. 267. భార. శాం. 3. 297.
2. నిరోధకముగాఁ బడు.
గీ. తనదు ప్రాణేశ్వరుని పదద్వయముమీఁద,
వేగతా నడ్డపడియైన వేఁడుకొనెదఁ,గాక
యని...సారంగ. 4. 74.
3. (శత్రువులు ఆపదలు మొదలగు వానినుండి తప్పింప) అడ్డుగా వచ్చు.
వ. నొచ్చియు నీడంబోక చెలులకుం జుట్టంబు
లకు నడ్డపడువారును మార్గలంబునం జేరి
చుట్టంబని తప్పింపక నొప్పించువారును...
భార. భీష్మ. 1. 267. భా. రా. అర. 2. 115.
(వ్యవ) ఈ వ్యవహారములో వాఁడు అడ్డపడి యిరువురకు సంధిచేసినాఁడు. వాఁడు గోదావరికి విడిచేతులతో అడ్డపడినాఁడు.

అడ్డపాటు వి. (√అడ్డపడు) 1. నిరోధము; ప్రతిబంధము, అడ్డు.
మ. అదె నాబిడ్డలఁ బట్టి దొంగలు మహాహంకా
రులై కొంచు న్మన్మడులైపోయెద రడ్డ
పాటునకు సామర్థ్యంబునన్ హీనుఁడై,
కదలం డీమగపంద... భాగ. 9. 405. హరి.
ఉ. 8. 207.
2. కప్పు, మఱుఁగు ఆం. భా. 1. 76.

అడ్డపాప వి. (√అడ్డ^{2}) 1. చేతులలో నుంచుకొనఁదగిన శిశువు, స్తనపాయి, అడ్డాలలో నుంపఁదగిన వయసు గలబిడ్డ.
ఉ. ...నోరిలోపలఁ, వ్రేలిడినప్పుడుం గఱవ
నేరఁడు నీసుతుఁ డడ్డపాప గాఁ,దే లలి
తాంగి...సారంగ. 3. 58.

2. దూరదృష్టిలేని వానికన్నులలోని పాప. (శ. ర.)

అడ్డపుఁబట్టి వి. (అడ్డము+పట్టి) అడ్డపాప, స్తనపాయి.

ఆ. అట్లు సంతసిల్లి యడ్డంపుఁబట్టిగా, నధిక
తేజుఁడైన యక్కుమారు, నక్కునందుఁ
జేర్చి యక్కొమ్మయొప్పె...పరమ. 1.136

అడ్డపెట్టు స. క్రి. (√అడ్డ². త. అడ్డిపుడుత్తు.) నిరోధించు, ఆఁపు.

గీ. అడ్డపెట్టెదఁ గాక తీవ్రాంశురథము. కాశీ. 1. 116.

వి. నిరోధము, అడ్డగింపు.

వ....అడ్డపెట్టు లేక విహరించుటకు....ప్రభా. 1. 121.

అడ్డబాస వి. (√అడ్డ²) స్త్రీలుముక్కునఁ బెట్టుకొను అలంకారవిశేషము.

అడ్డబొట్టు వి. (అడ్డ²) అడ్డముగాఁ బెట్టుబొట్టు, తిర్యక్పుండ్రము. (వ్యతి. నిలువుబొట్టు)

అడ్డమాను వి. (√అడ్డ²) తలుపునకు అడ్డముగా వేయుకఱ్ఱ, అడ్డగడియ.

అడ్డము వి. (క. అడ్డ. త. తు. అడ్డి.)

1 ఆటంకము, నిరోధము.

చ. అలిగిన భీమఫల్గునుల కడ్డము లేమి యెఱుం
గుదు...భార. ఉద్యో. 3. 201.

2. వెడలుపు, అడ్డకొలత.

సీ. అడ్డంబు నిడుపు నాఁ బడ్డలగతి మనువిల్లు
డొంకలనుండి క్రేళ్లుదాఁటు. మనుచ. 2. 7.

3. చాటు, మఱుఁగు.

గీ. అడ్డి యడ్డము మూయిక ప్పడ్డపాటు,
మఱుఁగుచాటోల మోలిమి మాటుమూఁత,
యనఁగ వ్యవధానమౌ...ఆం. భా. 1. 76.

4. తాకట్టు.

ఉదా: కంచె అడ్డముగాపెట్టి వందరూపాయలు తెచ్చుకొన్నాఁడు.

బ. అడ్డాలు—పిల్లలనుంచుకొనుటకై అడ్డముగా పట్టుచేతులు.

(వ్యవ) పిల్లను అడ్డాలలోఁ బెట్టుకొని తల్లి పాలిచ్చుచున్నది.

సా: అడ్డాలనాఁడే బిడ్డలుగాని గడ్డాలనాఁడు బిడ్డలా ?

విశ. 1. విరోధకము, అడ్డగించునది.

క. ...నీ వలిగిన నడ్డమె పురహరాజకేశవు
లయిన౯. భార. ఆది. 4. 184.

క. సాహసమున మద్బాహుగ, దాహతి దుర్యో
ధనాదు లగురిపులఁ జగ, ద్ద్రోహులఁ జంపుదు
నత్యు, గ్రాహవమున హరిహరాదు లడ్డం
బైన౯. భార. సభా. 2. 295.

2. నడుమనుండునది.

మ. అనికిం దారిచి తోడు తెచ్చుకొని మిమ్మడ్డం
బుగా నొడ్డుచు౯, దనమై సోఁకకయుం
డఁగాఁ దిరిగెదు౯ దవ్వైవజరాసంధుఁ డిట్ల
నిమిత్తంబు నశింప నేమిటికి...హరి. ఉ.
1. 111.

సీ. అని పల్కి నిశ్శంక నాసీత తృణమడ్డముగఁ
బెట్టుకొని పంక్తిముఖుని కనియె. భా. రా.
అర. 2. 201.

3. అడ్డుగవచ్చునది.

సీ. కన్నుదోయికి నన్యకాంత లడ్డంబైన మాత్ర
భావముఁ జేసి మరలువాఁడు. ('గోచర
మైన' అని తాత్పర్యము) భాగ. 7. 115.

సీ. అర్కమండలి కభ్రమడ్డమైనంతనె యెర
మాని మోము బిట్టెత్తి చూచి. ఆము. 4. 181.

4. విరుద్ధము, వ్యతిరిక్తమైనది, ప్రతికూలము.

క. ఐనను నొకపలు కడ్డము, గా నొడివెద దాని
లెస్సగా విని యది మే, లైనను జేసెదు గాదే,
న్మానెద వేర్పడఁగ వినుము మనుజాధీశా.
భార. శల్య. 1. 43. ఆం. భా. 3. 25.

5. అడ్డముగావచ్చినది, ప్రాప్తించినది, తటస్థించినది.

(వ్యవ) అడ్డమైనగడ్డి తినుచున్నాఁడు—యుక్తాయుక్తవిచారణ లేక తటస్థించినదెల్ల తినుచున్నాఁడు.

శ్లే: వాఁడు అడ్డమైనవారితోనుగలిసి తినుచున్నాడు. వాఁడు అడ్డమైనమాటలు నన్నాడుచున్నాఁడు. అడ్డమైనతిట్లు తినుచున్నాఁడు. ఏదో ఒకటిఆఁకటికడ్డమైనది అంతే

చాలును. నాలుగు వంకాయముక్కలు అడ్డము వేసి పులుసు కాఁచినారు.

క్రి. విణ. అడ్డముగా, అడ్డుగా.

ఉదా: అడ్డమాడు. అడ్డముగదల్చు, అడ్డము చెప్పు, అడ్డముచొచ్చు. మొ.

గీ....ఆతనిమాటకు నడ్డమాడ, వెఱచి... భార. విరా. 4. 38.

శా. మో మడ్డంబుగదల్చి...హరి. 2. 57.

క. మీ రడ్డముసెప్పక యీ, గౌరవము మదిప్సి తంబుగా సిద్ధింపం, గోరుఁడని పలికి...హరి. ఉ. 10. 249.

సీ. అతఁడు నొచ్చినతఱి నడ్డంబునొచ్చెద మని వచ్చువారు లేరై రె యచట. భార. భీష్మ. 1. 58.

సీ. అడ్డంబుదిరిగి తలాహతిఁ బడి రొండి హస్తం బులిడి యంగలార్చుకపుల. ఆము. 6. 18.

వ....అడ్డంబుపఱతెంచి...రాఘవ. 3. 92.

అడ్డముపెట్టు– 1. వినిమయముచేయు.

ఉదా: ఆతఁడు పిల్లనుఅడ్డముపెట్టి పిల్లవానికి పెండ్లి చేసినాఁడు.

2. తాకట్టుగా నుంచు.

ఉదా: ఈవస్తువుఅడ్డముపెట్టి పదిరూపాయలు తీసికొనిరమ్ము.

అడ్డముల్ వడు – అడ్డపడు, నిరోధకముగా పడు.

మ. హరిఁ బోనీకుఁడు నిల్పరే యనుచు నేఁ డర్చింతమా వేల్పులఁ, హరిపాదంబుల కడ్డముల్ వడుదమా హాదైవమాయంచు... భాగ. 10. పూ. 1219.

అడ్డమువట్టు– అడ్డముగాపట్టు.

సీ. పాండ్యుఁ డడ్డమువట్టుపానడ మఱుఁగున లాట భూభర్తకాళాంజి పూన. దశా. 1.98.

జ. అడ్డపుఁబట్టి.

అడ్డముదిగటము – అక్రమముగా, ఒక పద్ధతి లేకుండఁగా.

సీ. అరచట్ట దొడిగి మైనడ్డంబుదిగటంబు వలి పెదుప్పటి వల్లెవాటు వేసి, వైజ. 2. 47.

క. గడగడ నొడలు వడంకఁగ, దడ దడ దడ మంచు గుండె తల్లడమందన్, బడి బడి నడ్డ ముదిగటము పడి పడి మ్రొక్కుచును పాహి పాహి యనఁగన్ విశా. 2. 218.

అడ్డలాఁగు వి. (√అడ్డ^{2}) నాట్యగతివిశేషము.

సీ. దిరిదిరిఁజక్రంబు దిరుగుచందంబున లగువు గన్పడ నడ్డలాఁగు లెత్తి. ప్రబంధ. 109.

అడ్డవాటు వి. (√అడ్డ^{2}) 1. అడ్డముగాఁ గొట్టిన దెబ్బ.

(వ్యవ) వాఁడు అడ్డవాటుగాఁ గొట్టినాఁడు.

2. విఘ్నము, అడ్డు.

(వ్యవ) నీవేలదానికి అడ్డవాటు వేసెదవు. (శ.ర.)

అడ్డవాతియమ్ము వి. (అడ్డ+వాయి+అమ్ము.) ఒకవిధమైన బాణము. (శ. ర.)

అడ్డవేడెము వి. (అడ్డ^{2}) అశ్వధారా విశేషము, రేచితము, పామునడకవంటి గుఱ్ఱపునడక.

ఉ....అహాయంత్ర మెక్కినఁ, గక్కన మేమి లేకఁ వగాలును జోడన యడ్డవేడెము, ల్దుక్కు దువాళి జంగనడలుం గనిపించుచుఁ బోయిపోయి. సారంగ. 1. 82.

అడ్డసరము వి. (సం. అటరూషః. ప్రా. అడరూస, క. అడ్డసర.) ఒకానొకయోషధి.

అడ్డసారె వి. (అడ్డ^{2}) సారె, పాచిక.

సీ. సారెయంచన నడ్డసారె యంచనఁగనుసొగట మంచనఁగను దగును శారి.ఆం. భా.2.305.

అడ్డసొళ్లు వి. బ. (అడ్డ^{2}) అడ్డసారెలు.

క. మాయలు జూదముతోడన, పోయెంగాకింక నిచటఁ బోసఁగునె యది మత్సాయకము లడ్డసొళ్లే, నీయాచవి లేదు పొమ్ము నిలువక మామా. భార. ద్రోణ. 1. 362.

ఆ. శకుని చేతియడ్డసొళ్లులు. భార. ద్రోణ. 5. 29.

అడ్డాదిడ్డము–అడ్డదిడ్డము.

(వ్యవ) వాఁడు అడ్డాదిడ్డముగా మాట లాడుచున్నాఁడు.

అడ్డాదిడ్డి–అడ్డదిడ్డము. విణ. (క. తు. అడ్డాదిడ్డి. త. అట్టాదుట్టి.) 1. అక్రమము, అనర్థము. (మాట. మొ.)

సీ. వినయంబుతోఁ జేరిపని యేమి యనువాఁడె
యరయకడ్డాదిడ్డులనుపసాగె. కువల. 2. 24.

(వ్యవ) వాఁడు అడ్డాదిడ్డి మాటలాడుచున్నాఁడు.

2. వంకరయైనది.

సీ. తులసిపూసలు బోడితలయు నడ్డాదిడ్డి పట్టె
నామములు సంభ్రమము నొప్ప. శుక. 2. 548.

అడ్డాయుధము వి. (√అడ్డ¹ క. అడ్డాయుధ, అడాయుధ.) చివర వంపు గలిగినఖడ్గము.

ద్వి. హరమహత్త్వం బనునడ్డాయుధమున. బస. పు. 5. 719.

అడ్డి—అడ్డము. వి. (క. త. తు. అడ్డి.)-(శ.ర.)
జ. అడ్డిపడు.

అడ్డిగ వి. (క. అడ్డిగె. త. అడ్డిగై.)

1. రెండు గురివెందగింజల యెత్తు, అరచిన్నము.

2. స్త్రీలకంఠాభరణమునందు గ్రుచ్చుటకై బంగారుతోఁ జేసినపూసవంటిచిన్నవస్తువు. (ఇది ఒడ్డాణమందుఁ గూడ గ్రుచ్చెదరు.)

సీ. కటిబద్ధకనకాంశుకంబుపై మణులయడ్డిగల
యొడ్డాణంబుజిగి దలిర్ప. ఉ. రా. 8. 296.

3. ఒకవిధమగు కంఠాభరణము.

అడ్డిపడు—అడ్డపడు. (శ. ర.)

అడ్డు స. క్రి. అడ్డగించు, నిరోధించు.

(వ్యవ) వాఁడు వెళ్లుచున్నవానిని అడ్డినాఁడు.

అ. క్రి. ఆఁగు, నిలిచిపోవు.

ఉదా: పెండ్లికొడుకు రాకపోవుటచేత పెండ్లి అడ్డినది.

వి. విశే. క్రి. విణ—అడ్డము.

(వ్యవ) కంచె అడ్డుపెట్టి కావలసినసొమ్ము తెచ్చుకో. నీప్రాణాలకు నాప్రాణాలు అడ్డు.

అడ్డుగాళ్లువైచు—అడ్డగాలు వేయు, నిరోధము కల్పించు, విఘ్నముచేయు.

క. ఒకనికిఁ దెలియుఁగ వేఱొక, నికిఁ దెలియక
యుండుఁ గార్యనిర్ణయ మితఁడే, టికివడ్డు
గాళ్లువైచెనొ, యకటా యిది యెల్లఁ
దెలియ నడుగఁగ వలయుఁ. శుక. 3. 388.

అడ్డుచొచ్చు—అడ్డుగాచొచ్చు.

సీ. ...పౌర నేత్రముల కడ్డుచొరక మున్న.
కాశీ. 3. 84.

అడ్డుదాఁకు — అడ్డుగాతాఁకు, అడ్డుగావచ్చు. రసిక. 4. 10.

జ. అడ్డంకి. అడ్డుకొను, అడ్డుపడు, అడ్డుపాటు.

అడ్డుకొను స. క్రి—అడ్డు.

సీ. చల్లలమ్మఁగఁ బోవుగొల్లకొమ్మలనడ్డుకొని
సిగ్గులెడలించి...నీలా. 1. 76.

అ. క్రి. ఆఁగిపోవు, నిలుచు. (స్వార్థమున 'కొను')

ఉదా: పనివాండ్రు రాకపోవుటచేత పని ఆడ్డుకొన్నది.

అడ్డుగ వి. (అడ్డ¹) రూకలో సగము.

సీ;...పణార్ధసంజ్ఞ. గీ యొప్పు నడ్డుగ యనఁ
గఁ బాదోనపణము, పఱలు ముప్పాతిక
యనంగఁబణము రూక, యనఁగఁ బెన్నొందు
...ఆం. భా. 2. 272.

ఉ. అంగట మూఁడురూకలును నడ్డుగ దండుగు
వానిపైఁబడుఁ. విజ్ఞా. ప్రా. 42.

అడ్డుపడు—అడ్డపడు (√అడ్డు)

అడ్డుపాటు వి. (√అడ్డుపడు) ఆటంకము.

ఆ...వాతాయన, పథమునందు నడ్డుపాటులేక,
తగిలి గృహాగృహంబు తప్పక ప్రత్యూష,
మారుతంబు వీచె...భోజరా. 2. 115.

అఱియు స. క్రి. (క. అఱి. త. అఱ్ఱి.) భగ్నము చేయు, పగులఁగొట్టు. (ఈశబ్దమిప్పుడు వాడుకలో లేదు. అడ్డుగీఁతలేని శకటరేఫమువలెనున్న ఈపదమధ్యాక్షరము తమిళపదము చివరియక్షరమువలె ఉచ్చరింపవలెను.)

మధ్యా. అఱియఁ బైవారల వెల్వరించిన నశ్వ
మేధంబు, ఫల ముపేక్షించిన లింగ మఱిసిన
పాపంబు దమకు, శా. ప. మ. 2.

అణఁకువ (√అణఁగు)—అడఁకువ.

(ఇమిడిక)

క. ప్రణవస్వరూపియైతగ, నణఁకువగఁ దదక్ష
రమ్ము లన్నియు నుండం, గణుతించి యంబ
కలముని, గణముమ యని యపుడు నామ
కరణముచేసెఁ. పార్వ. 2. 12.

అణఁగారు (√అణఁగు)—అడఁగారు.

అణఁగు—అడఁగు.

(నశించు)

క. మణికర్ణిక మణికర్ణిక, మణికర్ణిక యనుచు నుడువుమనుజుల కెల్లన్, గణనాతీతపు దోషము, లణఁగి శతక్రతుఫలంబు లగు నని తలఁచెన్. హంస. 1. 165.

జ. అఅఁకువ, అణఁగారు, అణఁచు.

అణఁచే—అడఁచే. (√అణఁగు క. అణచు, అణంగు.)

అణక వి. మెడమీఁద నున్నకాఁడి మొదలగువానిని మెడక్రిందికి తెచ్చుకొనుట.

సీ. వెగ డొంది యవితేరినొగలఁ గట్టినయట్టి వాహంబు లణకలు వైచుకొనియె. విక్ర. 4. 50.

అణకము వి. (క. అణక.) పరిహాసము, నవ్వులాట.

ద్వి. అక్కట యక్రూరుఁ డనువాఁడు మనకుఁ, దెక్కలివలె నిటఁ దేరెలదెచ్చె, నక్రూరుఁడగు వీని జనులెల్లఁ గూడి, యక్రూరుఁడని పేరు టణకంబు గాదె. ద్వి. భాగ. 2. 45 పా.

జ. అణకించు.

అణకము సం. విణ. (అ. ఆ. అ.) అల్పము, నీచము. వి. అ. పుం. ఒకజాతిపక్షి.

అణకించే (√అణకము)—అడకించే.

(పరియాచకము చేయు)

ద్వి. గణుతింప నట్టేల కటకటా భక్తు, నణకించి పలికిన నదియె హితంబు. పండితా. పురా. 194. పా.

గీ. కలఁ పమ్ముల నణకించుగళరవమ్ము. సారంగ. 2. 98. (ఇట ఔపమ్యద్యోతకము)

అణపీనము సం—అణవ్యము.

అణవ్యము సం. విణ. (అ. ఆ. అ.) చిఱుపెస్లు మొదలగునవి పండునది (పొలము)

అణా హిం. వి. రూపాయలో పదునాఱవవంతు; రూపాయలో పదునాఱవవంతువిలువ గల నాణెము, (వా)

అణి సం. వి. ఇ. పుం, ఇ, ఈ. స్త్రీ. 1. ఇరుసుతుది చీల. 2. సూదిమొన. 3. ఎల్ల. 4. ఇంటియందు మృగాదులను వధించుట కైనయొకమూల,

అణిమ(ము) సం. వి. న్. పుం. 1. అణుస్వభావము, అల్పత్వము. 2. అష్టైశ్వర్యములలో నొకటి. (ఈయైశ్వర్యమువలన మిక్కిలిసూక్ష్మాకార మొంది సర్వత్రపోవుకుట శక్తిగలుగును.)

అణి(ణీ)మాండవ్యుఁడు సం. వి. అ. పుం. కొఱుత వేయఁబడిన యొకానొకఋషి.

అణిష్ఠము సం. విణ. (అ. ఆ. అ.) సూక్ష్మతమము, మిక్కిలి చిన్నది.

అణీయము సం. విణ. (స్. యసీ. స్.) సూక్ష్మతరము, మిక్కిలి చిన్నది.

అణుకము సం. విణ. (అ. ఆ. అ.) 1. మిక్కిలి చిన్నది, అతిసూక్ష్మము. 2. నేర్పరి, నిపుణము. వి. అ. పుం. చిఱువడ్లు.

అణుజు—అడుజు.

చ. ...చేనణుజుల్గల వేగ వేఁటరుల్. చంద్ర. 2. 23.

గీ. సాళువము గిద్ద లగుడు వేసడము కురుజు, జాజు జంకద్దె జాలియ వైలయణుజు, నోరణంబును నాదిగాఁ బేరుపడిన, వేఁట దేగల గిలికొన విడిచి కడిమి. హరిశ్చ. 2. 22.

అణుజు వి 2 ఈఁకలు రాల్చినపక్షి

గీ. గూఁటిగువ్వను నణుజు జనఁ గురుజు జనంగ, నీఁక రాల్చినపక్షి యా నిందుమౌళి ఆం. భా. 2. 98.

అణుతైలము సం. వి. అ. న. ఒకానొకమందునూనె.

అణుమాత్రము సం. విణ. (అ. ఆ, ఈ. అ.) సూక్ష్మపరిమాణము గలది.

అణురేణువు సం. వి. ఉ. పుం. స్త్రీ. ధూళినలుసు.

అణురేవతి సం. వి. ఈ. స్త్రీ. దంతి (వృ. వి.)

అణువాదము సం. వి. అ. పుం. పరమాణువులు జగత్కారణములనియు నిత్యములనియు చెప్పెడి తార్కికవాదము.

అణువీక్షణము సం. వి. అ. న. 1. సూక్ష్మాంశములను బరిశీలించుట. 2. సూక్ష్మదర్శని. (యంత్రము)

అణువు సం. విశే. (ఉ.ఉ. వ్వీ.ఉ.) అత్యల్పము, మిక్కిలి చిన్నది. వి. అ. పుం. 1. నలుసు. 2. అతి సూక్ష్మకాలము, ఒక ముహూర్తమందు (48నిమిషములలో) 55675000 వంతు. 3. అవాలు మొదలగు చిన్న కాయధాన్యములు. 4. శివుఁడు. న. మాత్రయందు (లఘ్వక్షర కాలములో) నాలవపాలు.

అణువ్రీహి సం. వి. ఇ. పుం. చిఱువడ్లు.

అతంద్రితుఁడు సం—అతంద్రుఁడు.

అతంద్రుఁడు సం. విశే (అ. ఆ. అ.) 1. నిద్ర లేనివాఁడు. 2. అలసుఁడు కానివాఁడు.

అతఁడు—ఆతఁడు.

క. ప్రతికూలుండై, ఋతువిఫలత్వము సేసిన,
నతనికి మఱి భ్రూణహత్యయగు నండ్రు
బుధుల్. భార. ఆది. 3.188.

అతకడచు *స. క్రి. 1. అతకరించు, దాఁటు.*

క. అతిగర్వోదాసీనత, గతభయుండై శివశివో
పకరణ ద్రవ్య, వ్రతతులు గాల్గొందన్నిన,
నతకడచినద్రోహి రౌరవాగ్నులఁ గాలున్.
శివ. సా. 294.

2 నిరాకరించు. నిర్లక్ష్యము చేయు.

క. వేదములు ప్రమాణములుగ, నాదిన
యొప్పఁబడియు వాని నతకడచి భవ, త్పాద
నుతి విడిచి చెడియెను, బాగటి దక్షుండు
వీరభద్రుని చేతన్. శివ. సా. 201.

అతకరించు స. క్రి. (సం. అధఃకరించు)-క్రిందు పఱుచు- 1. మించు.

సీ. అంబుధినాదంబు నతకరించుచుఁ బర్వె నధ
మునఁ బాంచజన్యస్వనంబు. నృసిం. 1.75,

2. అలక్ష్యము చేయు; నిరాకరించు.

సీ ఆచార్యులరు మిమ్ము నతకరించుట దోస
మైనను నొకమాట యాఁడ పలసె. నృసిం.
4.97.

సీ. ఆయువు సత్వర మైశ్వర్య మతిశీఘ్ర మని
కాంచె తమతండ్రి నతకరించి, మాతాత
సాధుసమ్మతుఁడు ప్రహ్లాదుండు నీపాదకమ
లంబు నియతిఁ జేరె, భాగ. 8.648.

3. ఓడుచు.

సీ. లవణపాథోధివేలావేష్టితం బైనయల్లొనే
రెడు దీవి నతకరించి, యిక్షురసాబ్ధిపరిశాం
చలం బైన ప్లక్షాంఘ్రిపద్వీపపరిధిఁ గడచి.
కాశీ. 5.181.

అతకుఁడు సం. వి. అ. పుం. త్రిమ్మరిఁడు, తెరువరి, పథికుఁడు.

అతగాఁడు—ఆతగాఁడు. (వా)

అతగుఁడు విశే, (సం. హతకః) హీనుఁడు, దుర్బలుఁడు, అల్పుఁడు.

క. అతగులచే ద్రుపదుఁ డనవహితుఁడై
పట్టువడ నతహీనుఁ డె. భార. ఆది.
6.68.

ద్వి. నలి మూఁడు గన్నులు గల త్రినేత్రు
నకు, నల రెండుగన్నుఁ యతగులు సరియె.
బస. పు. 6.842.

అతలము *సం. విశే. (అ. ఆ. అ.) ఒడ్డులేనిది; ఒడుదొడుకైనది, ఒఱకము. వి. అ. పుం. 1.* పర్వతముయొక్క ఉచ్చస్థానము, భృగువు. 2. భూమియొక్క క్రిందిభాగము.

అతద్గుణము సం. వి. అ. పుం. (అలం) ఒక యర్థాలంకారము. (హేతువున్నను నొకదాని గుణమును మఱియొకటి పొందకుండుట యందు వర్ణింపఁబడును).

ఉదా:చ.భవద్యశ బుచేఁ,దెలుపగునిందులాంఛ
సము... గాని త్వదుక్తలరిపుదుర్యశోరుచి
వితానము తెల్పయియుండ దెన్నఁడున్.
నరస. 5.122.

అతనువు సం. విశే. (ఉ.) 1. శరీరము లేనివాఁడు. 2. కృశింపనివాఁడు, చిక్కనివాఁడు. 3. అహీనుఁడు, అధికుఁడు. వి. ఉ. పుం. మన్మథుఁడు.

అతప్తతనువు సం. విశే. (ఉ.) 1, తప్తముద్రచే చిహ్నితము కానిదేహము గలవాఁడు. 2. వ్రతాదులచేత దేహమును స్రుక్కింపనివాఁడు.

అతప్తము సం. విశే. (అ. ఆ. అ.) 1. కాల్పఁబడనిది. 2. తపింపఁజేయఁబడనిది.

అతర్కము సం. వి. అ. పుం. 1 యుక్తిలేమి, హేతువులేమి. 2. కుతర్కము.

అతర్కితము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఊహింపఁబడనిది 2. ఆకస్మికము.

అతర్కితోపనతము సం. విశే. (అ. ఆ. అ.) ఆకస్మికముగాఁ బ్రాప్తించినది.

అతర్క్యము సం. విశే. (అ. ఆ. అ.) ఊహింపశక్యము కానిది, తలఁప శక్యము కానిది.

అతలకుతలము విశే. (క. అతలకుతల, అత్తలకొత్తల. త. అతలకుతలం.) తాఱుమాఱైనది, వ్యత్యస్తము; క్షోభపడినది.

క. అకరుణతో మీరు బుభుక్షుకులై భూలోక
మతలకుతలముగాఁ జేయక పోయి వసింపుఁ
డు తప్పక యిచ్చితి నతల వితల పాతాళం
బుల్. వరాహ. 6.76.

వ. దెసచెడి కలగుండుపడి హాల్లకల్లోలమై
యతలకుతలమై యట్టిట్టై యుఱ్ఱూఁతలూఁగి.
ప్రబంధ. 788.

అతలము సం. వి. అ. న. (భూమిక్రిందనున్న) సప్తపాతాళలోకములలో మొదటిది. (అతల, వితల, సుతల, తలాతల, మహాతల, రసాతల, పాతాళము లని యివి యేడు)

అతలస్పర్శము సం. విశే. (అ. ఆ. అ.) మిక్కిలి లోఁతయినది, అతిగంభీరము.

అతలస్పృక్కు (స్పృశము) సం. విశే. (శ) అతలస్పర్శము

అతసము సం. వి. అ. పుం. 1. గాలి. 2. ఆత్మ. 3. జనపనారగుడ్డ.

అతసి సం. వి. ఈ. స్త్రీ. 1. నూనెయగసె (వృ.వి.) 2. జనపమొక్క.

అతి సం. అవ్య. 1. విశేషణములకు పూర్వమున నుండునపుడు 'అత్యంతము, ఎక్కువగా' అను నర్థమును దెలుపును. (ఉదా: అతికృశుఁడు, అతిదుష్టుఁడు. మొ.)

2. విశేష్యములకుఁ బూర్వముననుండి 'అధికము, ఎక్కువ' అను అర్థమును తెలుపును. (ఉదా: అత్యాదరము, అత్యాశ. మొ.)

3. ప్రాదిసమాసమున 'అతిక్రాంతము, అతిక్రమించినది' అనునర్థము తెలుపును. (ఉదా: అతిమర్త్యము–మర్త్యుని నతిక్రమించినది. అతీంద్రియము–ఇంద్రియములను దాఁటినది.)

అతికందకము సం. వి. అ. పుం. హస్తికందము. (వృ. వి.)

అతికథ సం. వి. ఆ. స్త్రీ. 1. మితిమీఱిన వర్ణనము. 2. అధిక ప్రసంగము, వ్యర్థభాషణము.

అతికథము సం. విశే. (అ. ఆ. అ.) 1. అధికముగా వర్ణింపఁబడినది, నమ్మఁదగనిది. 2. కథనుండి దాఁటిపోయినది–నశించిపోయినది.

అతికర్షణము సం. విశే. (అ. ఆ. అ.) మిక్కిలి రాపిడి గలిగించునది, మిక్కిలి ఒత్తుడు కలిగించునది. వి. అ. న. 1. అతిపరిశ్రమము, ఎక్కువకృషి. 2. మిక్కిలి రాపిడి. మిక్కిలిపీడ.

అతికాయుఁడు సం. విశే. (అ. ఆ. అ.) అసాధారణమైన శరీరము గలవాఁడు, పెద్దదేహము కలవాఁడు. వి. అ. పుం. రావణునికొడుకు. (ఇతఁడు లక్ష్మణునిచే హతుఁ డయ్యెను.)

అతికృచ్ఛ్రము సం. విశే. (అ. ఆ. అ.) మిగుల కష్టమైనది. వి. అ. పుం. న. 1. మిక్కుటమైన కష్టము. 2. ప్రాయశ్చిత్తరూపముగా పండ్రెండు రాత్రులాచరింప వలసిన యొక వ్రతము.

అతికృతము సం. విశే. (అ. ఆ. అ.) మితిమీఱి చేయఁబడినది.

అతికృతి సం. వి. ఇ. స్త్రీ. మితిమీఱి చేయుట.

అతికేశ(స)రము సం. వి. అ. పుం. పెక్కుకింజల్కములు కలది– కుబ్జకము, గొజ్జఁగ (వృ.వి.)

అతిక్రమణము సం. వి అ న–అతిక్రమము.

అతిక్రమణీయము సం. విశే. (అ. ఆ. అ.) అతిక్రమింపఁదగినది.

అతిక్రమము సం. వి. అ. పుం. 1. (మేర, మర్యాద ఆజ్ఞ మున్నగువానిని) ఉల్లంఘించుట, దాఁటుట 2. కడచుట, గతించుట.

ఉదా: కాలాతిక్రమము, వేళాతిక్రమము మొ.

3. మీఱుట; అడఁచుట.

ఉదా: స్వభావో దురతిక్రమః.

4. సరకుసేయమి, అనాదరము సేయుట.

అతిక్రమించు సం. అ. క్రి. జరిగిపోవు, గతించు.

వ. సర్వభూతభయావహం బగుచుం గాలం బతిక్రమించుచుండ. భార. శాం. 5.380.

స. క్రి. 1. కడచు, దాఁటు.

చ...వివిధశైలములు న్నదులు న్మహావనం, బులును నతిక్రమించి మార్క. 1.189.

2. సరకుసేయకుండు, అనాదరము చేయు.

వ. అని పలుకుచున్న భీష్మభీముల నతిక్రమించి శిశుపాలుఁడు జనార్దనున కభిముఖుండయి యిట్లనియె. భార. సభా. 2. 62.

3. మించు, మీఱు.

అతిక్రమిత సం. విణ. (ఋ. త్రీ. ఋ.) అతిక్రమించువాఁడు.

అతిక్రమితవ్యము సం—అతిక్రమణీయము.

అతిక్రమ్యమాణము సం. విణ. (అ. ఆ. అ.) అతిక్రమింపఁబడుచున్నది.

అతిక్రమ్యము సం—అతిక్రమణీయము.

అతిక్రాంతము సం. విణ. (అ ఆ అ.) 1. అతిక్రమించినది. 2. అతిక్రమింపఁబడినది.

అతిక్రాంతి సం. వి. ఇ. స్త్రీ—అతిక్రమము.

అతిక్రామకుఁడు సం. విణ. (అ. మా. అ.) అతిక్రమించువాఁడు.

అతిక్రామత్ సం. శత్ర. అతిక్రమించుచున్న.

అతిక్రామి సం. విణ. (న్. నీ, న్.) అతిక్రమించువాఁడు.

అతిక్రామ్యత్ సం—అతిక్రామత్.

అతిక్రూరము సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి క్రూరము. వి. అ. పుం. (జ్యోతి) వక్రగతి గల క్రూరగ్రహము (శని, అంగారకుఁడు.)

అతిక్షిప్తము సం. విణ. (అ. ఆ. అ.) దూరముగా చిమ్మఁబడినది. వి. అ. న. (నరము మొదలగు వాని) బెణఁకు, ఎముకలు తమ స్థానమునుండి తొలఁగుట.

అతిగండము సం. విణ. (అ. ఆ. అ.) 1. పెద్దచెంప గలది. 2. గండమునతిక్రమించినది. వి.అ.పుం. 1. (జ్యోతి) ఒకయోగము. 2. పెద్దగండస్థలము.

అతిగంధము సం. విణ. (అ. ఆ. అ.) ఎక్కువ వాసన గలది. వి. అ. పుం. 1. గంధకము 2. సంపెంగ, చంపకము (వృ.వి.) 3. భూతతృణము, నిమ్మగడ్డి. 4. ముద్గరము, ఒకజాతి మల్లె (వృ.వి.)

అతిగము సం. విణ. (అ. ఆ. అ.) మీఱిపోవునది, అతిక్రమించునది.

శ్లో. సంఖ్యాతిగాస్సంపదః. సం.భర్తృ.3.132.

అతిగవుఁడు సం. విణ. (అ. ఈ. అ.) 1. గోవు నతిక్రమించినవాఁడు. 2. బుద్ధి లేకపోవుట యందు గోవు నతిక్రమించినవాఁడు-మూర్ఖుఁడు. 3. వాక్కులకగోచరుఁడు, పరమాత్మ.

అతిగహనము సం. విణ. (అ. ఆ. అ.) 1. మిక్కిలి లోఁతుగలది. 2. చొరరానిది, దుర్భేదము.

అతిగహ్వరము సం—అతిగహనము.

అతిగుహ సం. వి. ఆ. స్త్రీ. పృశ్నిపర్ణి, కోలపొన్న (వృ.వి.)

అతిగ్రహణము సం. వి. అ న—అతిగ్రహము.

అతిగ్రహము సం. విణ. (అ. ఆ. అ.) 1. గ్రహింపశక్యము కానిది, దుర్బోధము 2. విస్తారముగా గ్రహించునది. 3. విషయములను గ్రహించునది (ఇంద్రియాది). వి. అ. పుం. 1. ఇంద్రియము (జ్ఞానేంద్రియము, కర్మేంద్రియము). 2. యథార్థజ్ఞానము, సరిగా గ్రహించుట.

అతిఘము సం. వి. అ. పుం—మిక్కిలిహింసించునది-1. ఆయుధము. 2. కోపము.

అతిచర సం. వి. ఆ. స్త్రీ. 1. తామరతీఁగ. 2. మెట్టతామ తీఁగ 3 చాచరి, అతిష్మ.

అతిచారము సం. వి. అ. పుం. 1. అతిక్రమించి చరించుట; మేరమీఱి ప్రవర్తించుట. 2. (జ్యోతి) గ్రహము సామాన్యవిహిత కాలము కంటె ముందుగ మఱియొక రాశికిఁ బోవుట.

అతిచారి సం. విణ. (న్. నీ. న్.) అతిక్రమించి చరించువాఁడు.

అతిచ్ఛత్ర సం. వి. ఆ. స్త్రీ. 1. కుక్కగొడుగు (వృ.వి.). 2. సోఁపు (వృ.వి.) 3. సదాప (వృ.వి.)

అతిచ్ఛత్రక సం—అతిచ్ఛత్ర.

అతిచ్ఛత్రము సం. వి అ. పుం. 1. కుక్కగొడుగు (వృ.వి.) 2. సోపు 3. జలతృణభేదము. 4 గ్రుడ్డికామంచి, గొడుగుగడ్డి.

అతిజాగరము సం. విశ (అ. ఆ. అ.) ఎల్లప్పుడును మేలుకొని యుండునది. వి. అ. పుం. నల్లకొంగ.

అతిజాతుఁడు సం విశ. (అ. ఆ. అ.) తండ్రికంటె నెక్కుడైనవాఁడు. (వ్యతి - అపజాతుఁడు.)

అతితారము (సం. విశ. అ. ఆ. అ.) పెద్దధ్వనిగలది. వి. అ. పుం. 1. పెద్దధ్వని. 2. ముత్యములు మొదలగు వానిని శుద్ధిచేయుట.

అతితీక్ష్ణము సం. విశ—అతితీవ్రము. వి. అ పుం శోభాంజనము, మునగ (వృ.వి.)

అతితీవ్రము సం. విశ. (అ. ఆ అ.) 1. మిక్కిలి పదను గలది, వాఁడియయినది. 2. మిక్కిలి కారము గలది.

అతిథి సం. వి. ఇ. పుం. 1—తిథ్యాదినిమిత్తము లేకుండ క్షుత్పిపాసానివారణార్థము వచ్చినవాఁడు-భోజనసమయమున వచ్చినవాఁడు, ఆగంతుకుఁడు.

శ్లో. తిథిపర్వోత్సవాస్సర్వే త్యక్తాయేన మహాత్మనా, సోఽతిథి స్సర్వభూతానాం శేషాన భ్యాగతాన్ విదుః.-మన్వాదియుగాది ప్రభృతిషు తిథివిశేషేషు ద్రవ్యలాభముద్దిశ్య యే అభ్యాగచ్ఛంతి తేఽభ్యాగతాః, తాదృశం తిథి విశేష మనపేక్ష్య యదాకదాచిత్ క్షుత్తృష్ణాది పరిపీడ యోపగతోఽతిథిః. పరా. 1. అ. 42.

శ్లో. వ్యాఖ్య.

సీ. అన్నింట నగ మతిథ్యభ్యాగతార్థంబు భాజ
నంబుల నించి పాయఁబెట్ట. కాశీ. 7.178.

మ. అతిథిం గాలసమాగతున్ ఘనబుభుక్షార్తుం
బథిశ్రాంతు నాతతమార్గోత్థితధూళిధూసరి
తగాత్ర స్వేదబిందూత్కరా, న్వితు నజ్ఞాత
కులాభిధానుఁ గని యవ్విప్రు న్మహాత్ముం
బ్రజాపతిఁగా నాత్మఁ దలంచుచున్
సుముఖుఁడై భక్తిన్ బ్రియత్నంబునన్.
మార్కం. 3.158.

2. ఉగ్రకోపము. 3. కుశునికొడుకు, రాముని మనుమఁడు.

అతిథిక్రియ సం వి. ఆ స్త్రీ. అతిథులకుపచారము చేయుట, అతిథులను సత్కరించుట.

అతిథిదేవుఁడు సం. విశ. (అ. ఆ. అ.) అతిథిని దేవునివలె భావించువాఁడు.

అతిథిధర్మము సం. వి. అ. పుం. 1. అతిథిభాగము 2. ఆతిథ్యము, అతిథిసత్కారము.

అతిథిపతి సం. వి. ఇ. పుం. ఆతిథ్యము చేయువాఁడు, అతిథి నాదరించువాఁడు.

అతిథిపూజ సం.—అతిథిక్రియ.

అతిథిసత్కారము సం. వి. ఇ. పుం.—అతిథిక్రియ.

అతిథిసత్క్రియ సం.—అతిథిక్రియ.

అతిథిసేవ సం.- అతిథిక్రియ.

అతిదీప్యము సం. వి. అ. పుం. ఎఱ్ఱచిత్రమూలము, రక్తచిత్రకము (వృ.వి.).

అతిదేశము సం. వి. ఇ. పుం. ఒకదాని ధర్మమును వేఱొకదానియం దారోపించుట.

అతిధన్వుఁడు సం. వి. న్. పుం. మిక్కిలి గొప్ప విలుకాఁడు.

అతిధృతి సం. వి. ఇ. స్త్రీ. 1. పాదమునకు పందొమ్మిది యక్షరములు గల ఒకానొకఛందస్సు. 2. అత్యంతమైన ధైర్యము.

అతినిద్రుఁడు సం. విశ. (అ. ఆ. అ.) 1. మిక్కిలి నిద్రపోవువాఁడు. 2. నిద్రలేనివాఁడు.

అతినువు సం. వి. ఉ. న. ఓడనుండ దిగుమతియైన వస్తువు.

అతిపతనము సం. వి. అ. న. అతిక్రమము. అతిక్రమించుట.

అతిపత్తి సం. వి. ఇ. స్త్రీ. 1. కడచిపోవుట. (ఉదా: కాలాతిపత్తి) 2. జరుగకుండుట. ఉదా: క్రియాతిపత్తి)

అతిపత్త్రము సం. వి. అ. పుం. టేఁకు, హస్తికందము (వృ.వి.)

అతిపథము సం. విశే. (అ. ఆ. అ.) మార్గము నతిక్రమించినది.

అతిపన్నము సం. విశే. (అ. ఆ. అ.) అతిక్రాంతము, కడచిపోయినది. (శ్రాద్ధాది)

అతిపరిచయము సం. వి. అ. పుం. మితిమీరిన చనవు. శ్లో. అతిపరిచయా దవజ్ఞా, సంతతగమనా దనాదరో భవతి, మలయే భిల్లపురంధ్రీ, చందన తరుకాష్ఠ మింధనం కురుతే. (చాటువు).

అతిపరోక్షము సం. విశే. (అ. ఆ. అ) చూపునకు మిక్కిలి దవ్వయినది, కనుఁగొన రానిది.

అతిపాతకము సం. వి. అ. న. మిక్కిలి ఘోరమైన పాపము, మాతృగమనాదిపాతకము.

అతిపాతము సం. వి. అ. పుం. 1. కాలాతిక్రమణము. 2. ఉల్లంఘించుట. అతిక్రమించుట. 3. సంభవించుట. (ఉదా: దుఃఖాతిపాతము).

అతిపాతి సం.విశే. (న్. నీ. న్.) అతిక్రమించునది,

అతిపాత్యము సం. విశే. (అ. ఆ. అ.) 1. అతిక్రమింపఁ దగినది. 2. కాలాంతరమునకు ఆఁపఁ దగినది. (కామ మనతిపాత్యం ధర్మకార్యం దేవస్య. శాకుం. 5.)

అతిప్రవృద్ధుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. మిగులఁ బెరిఁగినవాఁడు. 2. గర్వశీలుఁడు, పొగరుఁబోతు.

అతిప్రశ్నము సం. వి. అ. పుం. మర్యాదమీఱిన ప్రశ్నము, తగినయుత్తరము చెప్పినను మఱిమఱి యడుగుట.

అతిప్రసంగము సం. వి. అ. పుం 1. అత్యంతాసక్తి. 2. ప్రసంగము నతిక్రమించి మఱియొకదానితో సంబంధించుట. (లక్ష్యమందు లక్షణసంబంధము ప్రసంగము. అలక్ష్యమందు లక్షణసంబంధము అతిప్రసంగము.) 3. మిక్కిలి యెడతెగనికూడిక, అవిచ్ఛేదసంగము. సం. కిరా. 8. 88.
4. మిక్కిలి మాటాడుట.

అతిప్రసక్తి సం. వి. ఇ. స్త్రీ. అతిప్రసంగము.

అతిబల సం. వి. ఆ. స్త్రీ. 1. ముత్తవపులగము (వృ.వి.). 1. ఒకానొకవిద్య. (దీనిని విశ్వామిత్రుఁడు రామున కుపదేశించెను. 8. దక్షుని కూఁతులలో నొకతె.

అతిభారగము సం. వి. అ. పుం. కంచరగాడిద, వేసడము.

అతిభారము సం. వి. అ. పుం. 1. ఎక్కువబరువు. 2. అతిశయము, ఆధిక్యము.

అతిభూమి సం. విశే. (ఇ) భూమిని (1. స్థానమును 2. మర్యాదను) అతిక్రమించిన వాఁడు. వి. ఇ. స్త్రీ. 1. అతిమర్యాద, పరమావధి, కడపటిమేర, 2. మర్యాదాతిక్రమము, మేర తప్పుట. 3. ఔన్నత్యము. 4. ఆధిక్యము, అతిశయము. 5. అతీతస్థానము, అందనిచోటు.
సీ స్వామియై నిగమాతిభూమియై. వసు. 4. 36.

అతిభోజనము సం. వి. అ. న. మితిమీఱి తినుట, తిండిపోతుతనము.

అతిమంగల్యము సం. వి. అ. పుం. బిల్వవృక్షము, మారేడు (వృ.వి.).

అతిమర్త్యము సం. విశే. (అ. ఆ. అ.) మనుష్యశక్తికి మించినది, దివ్యమైనది

అతిమర్యాదము సం. విశే. (అ. ఆ. అ.) హద్దు మీఱినది.

అతిమాంసము సం. విశే. (అ. ఆ. అ.) ఎక్కువ మాంసముగలది (జంఘ, అధరోష్ఠము, మొ.)

అతిమాత్రము సం. విశే. (అ. ఆ. అ.) కొలఁదికి మించినది, అధికము.

అతిమానము సం. విశే. (అ. ఆ. అ.) కొలఁదికి మీఱినది. వి. అ. పుం. దురభిమానము,గర్వము.

అతిమానుషము సం.—అతిమర్త్యము.

అతిమాయుఁడు సం. విశే. (అ.ఆ.అ.) 1. మాయను దాఁటినవాఁడు, ముక్తుఁడు. 2. మిక్కిలి మాయ కలవాఁడు.

అతిమారుతము సం. విశే. (అ. ఆ. అ.) మిక్కిలి గాలిగలది. వి. అ. పుం. పెద్దగాలి, తుపాను;

అతిమిత్రము సం. వి. అ. న. 1. అత్యంత స్నేహితుఁడు. (రూ. అతిమిత్రుఁడు) 2. (జ్యోతి) పరమమిత్రతార.

అతిముక్తకము సం. వి. అ. పుం. 1. తిందుకము, తుమ్మికి, నల్లచేవమ్రాను (వృ.వి.). 2. శాల వృక్షము. 3. పూలగురివెందతీఁగ.

అతిముక్తము సం. విణ. (అ. ఆ. అ.) 1. విషయసంగమునుండి బొత్తిగా వీడినది. 2. పూర్తిగా మోక్షమును పొందినది. వి. అ. పుం 1. మాధవీలత, పువ్వుల గురివెందతీఁగ. 2. తినాసము, నెమ్మి (వృ.వి.).

అతిమృత్యువు సం. విణ. (ఉ.) మృత్యువును జయించినవాఁడు. వి. ఉ. పుం. మోక్షము.

అతిమోద సం. వి. ఆ. స్త్రీ. నవమల్లికాలత.

అతిరక్తము సం. విణ. (అ. ఆ. అ.) 1. మిక్కిలి యెఱ్ఱనిది. 2. మిక్కిలి ప్రేమ గలది. వి. అ. న. ఒకానొక మౌక్తికమణిదోషము.

సీ. అతిరక్త మనుదోషమది విద్రుమచ్ఛాయ
ధూమ్రాంకమనునది ధూమకాంతి. రత్న. 48.

అతిరథుఁడు సం. వి. అ. పుం. అనేక రథికులతో ఒంటరిగ పోరఁగలయోధుఁడు, ఉత్తమరథికుఁడు. —అర్ధరథ రథ (సమరథ) మహారథుల కంటె పైవాఁడు.

అతిరభసము సం. వి. అ. పుం. 1. అతివేగము. 2. తొందర, ముందువెనుకలు చూడమి.

శ్లో. అతిరభసకృతానాం కర్మణా మావిపత్తేః.
సం. భర్తృ. 2. 99.

అతిరస సం. వి. ఆ స్త్రీ. 1. క్లీతనకము తీఁగ, అతి మధురము (వృ.వి.). 2. చాఁగ, మూర్వ (వృ.వి.). 3. రాస్న, సన్నరాస్టము (వృ.వి.).

అతిరసము సం. వి. అ. పుం. భక్ష్యవిశేషము.

సీ. అలివేణి నీచేతి యతిరసరుచి రసజ్ఞానంద
మయ్యె నేమనఁగవచ్చు. అని. 1. 106.

అతిరాజు సం. వి. న్. పుం. గొప్పరాజు, పూజ్యుఁడగురాజు.

అతిరాజుఁడు సం. విణ. (అ. ఈ. అ.) రాజు నతిక్రమించినవాఁడు.

అతిరాత్రము సం. వి. అ. పుం. జ్యోతిష్టోమమందలి - ఒకభాగమగుయజ్ఞము.

అతిరిక్తము సం. విణ (అ. ఆ. అ.) 1. అతిశయించినది, హెచ్చినది. 2. మితి మీఱినది, మీఁదు మిక్కిలియైనది. 3. వేఱయినది, వ్యతిరిక్తము 4. గొప్పది, శ్రేష్ఠము. 5. మిక్కిలిరిక్తమైనది, వట్టిది.

అతిరేకము సం. వి. అ. పుం. 1. హెచ్చు, అతిశయము. 2. శ్రేష్ఠత. 3. వలసినదానికంటె ఎక్కువ, పయిపెచ్చు. 4. వేఱుపాటు, భేదము.

అతిరోమశ సం. వి. ఆ. స్త్రీ. నీలబుహ్నా (వృ.వి.) (ఆకుకూర)

అతిరోమశము సం. విణ. (అ. ఆ. అ.) దట్టమైన రోమములుగలది. వి. అ. పుం. 1. అడవిమేఁక. 2. పెద్దకోఁతి.

అతివ వి. స్త్రీ. ఆఁడుది; భార్య. ఆం. భా. 2.104.

చ. అతివ యపాయముం బొరయునప్పుడు
గావకతక్కనేని యాపతి పతియే...భార.
విరా. 3. 41

అతివక్తి సం. విణ. (ఋ. త్రీ. ఋ.) మాటలమారి. వదరుఁబోతు.

అతివర్ణాశ్రమి సం. వి. న్. పుం. వర్ణాశ్రమాతీతుఁడగు జ్ఞాని.

అతివర్తనము సం. వి. అ. న. 1. క్షమింపఁదగిన నేరము. 2. నేరముచేసినను కొన్ని సందర్భములందు ధర్మశాస్త్రప్రకారము శిక్షవిధింపకుండుట. 3. మితి మీఱి ప్రవర్తించుట.

అతివర్తి సం. విణ. (న్. నీ. న్.) అతిక్రమించువాఁడు.

అతివర్తించు సం. స. క్రి. దాఁటు, అతిక్రమించు.

క. సుత విను శబ్దబ్రహ్మము, నతివర్తించి భువన
త్రయమునను యోగాన్వితుఁ డగుముని
గను నజు శాశ్వతు నచలుఁ బురాణతము
నజరుఁ బరమాత్ముఁ. భార. శాం. 5.123.

అతివర్తులము సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి గుండ్రనిది. వి.అ.పుం.గుండ్రనికాయధాన్యము (సెనగలు, బటానిగింజలు, మొ.)

అతివస వి. (సం. అతివిషా. ప్రా. అతివిసా. క. అతివిస. అతిబజే. త. అదివిడయం.) ఒకానొక మూలిక.

అతివాతము సం. వి. అ. పుం. 1. అతిమారుతము. 2. (వైద్య) వాతప్రకోపము.

అతివాదము సం. విణ. (అ. ఆ. అ.) వాదము నతిక్రమించినది. వి. అ. పుం. 1. అధికవాదము, అనావశ్యకవాదము. 2. పరుషవాక్యము,

నిందావాక్యము. 3. అతిశయోక్తి, మితి మీఱి చెప్పుట.

అతివాది సం. విణ. (న్. నీ. న్.) 1. అతిసంభాషణము చేయువాఁడు, తనమాట నిలఁబెట్టుకొనుటకు బండవాదము చేయువాఁడు.

అతివాసము సం. వి. అ. పుం. శ్రాద్ధదినమునకు పూర్వదినమందు చేయుఉపవాసము.

అతివాహకుఁడు సం. వి. అ. పుం. అర్చిరాద్యభిమానియగునొక దేవత. (ఇతఁడు ఈశ్వరనియుక్తుఁడై జీవుని అర్చిరాదిమార్గమునఁ గొనిపోవును.

అతివాహనము సం. వి. అ. న. 1. (కాలము) కడపుట. జరపుట. 2. ఎక్కువబరువు మోయుట. 3, పంపుట. 4. తప్పించుకొనుట. (కథమస్యాతివాహనం భవిష్యతి. సం. పంచ.)

అతివాహము సం. వి. అ. పుం. 1. ఒకస్థానమునుండి మఱియొకస్థానమునకుఁ దీసికొనిపోవుట. 2. ఐహికభోగసాధనమగు అదృష్టముక్షీణింపఁగా సూక్ష్మశరీరముతో నున్నజీవుని దేహాంతరాదులను బొందించుటకై కొనిపోవుట.

అతివాహికుఁడు సం. విణ. (అ. ఆ. అ.) అతివాహమును చేయువాఁడు.

అతివాహితము సం. విణ. (అ. ఆ. అ.) జరుపఁబడినది, కడపఁబడినది. (కాలము) వి. అ. న. సూక్ష్మశరీరము.

అతివికటము సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి భయంకరము. వి. అ. పుం. దుష్టగజము,

అతివిష సం. వి. ఆ. స్త్రీ. అతివస (వృ.వి.) ఓషధి.

అతివిషము సం. విణ. (అ. ఆ. అ.) 1. మిక్కిలి విషముగలది. 2. విషమును విఱిచివేయునది.

అతివృష్టి సం. వి. ఇ. స్త్రీ. మిక్కుటమైనవాన. (ఇది దేశోపద్రవకరములైనయీతిబాధలాటిలో నొకటి)

అతివేలము సం. విణ. (అ. ఆ. అ.) 1. చెలియలికట్టను మీఱినది; మేర మీఱినది, అతిశయించినది. 2. వేళ దాఁటినది.

అతివ్యాప్తి సం. వి. ఇ. స్త్రీ. 1. మితి మీఱి వ్యాపించుట. 2. (తర్క) ఒకలక్షణదోషము, అలక్ష్యమందు లక్షణప్రవృత్తి-గోవునకు శృంగిత్వము (కొమ్ములుండుట) లక్షణమను నెడల ఆశృంగిత్వము మహిషాదులందు నుండుటచే దానియందు అతివ్యాప్తిదోషము గలదు.

అతిశయనము సం. వి. అ. న. 1. మీఱుట, అతిరేకము, అతిశయము. 2. మితి మీఱి పరుండుట.

అతిశయము సం. విణ. (అ. ఆ. అ.) ఎక్కువైనది. అధికము.

వ. అతిశయనియశాలినా. కాదంబరి.

వి. అ. పుం. ఆధిక్యము, ఎక్కువ.

అతిశయించు సం. అ. క్రి. హెచ్చు అగ్గలించు ఉ. రా. 1. 270,

స. క్రి. మించు, మీఱు.

(వ్యవ) ఈరాజు యశస్సున పూర్వుల నతిశయించి యున్నాఁడు.

అతిశయితము సం. విణ. (అ. ఆ. అ. 1. మీఱఁబడినది, అతిక్రాంతము.

శ్లో. అతిశయిత సురాసురప్రభావం. సం ఉ. రా. 5. 4.

2. మీఱినది, మిక్కిలియైనది.

అతిశయిల్లు(లు) సం. అ. క్రి. మించు, హెచ్చు, అగ్గలించు. మార్క. 1. 142.

సీ. అమ్మౌనికరుణచే హరిభక్తి తీర్థయాత్రాది పుణ్యంబుల నతిశయిలుట. కళా. 5. 184.

అతిశయోక్తి సం. వి. ఇ. స్త్రీ 1. కొలఁదికిమీఱిన వర్ణనము. 2. ఒకయర్థాలంకారము.

అతిశాయనము సం. వి. అ. న. ఆధిక్యము.

అతిశాయి సం. విణ. (న్. నీ. న్.) మీఱునది, అతిశయించునది.

అతిశ్వము సం. విణ. (అ. ఆ. అ.) 1.(బలములో) కుక్క నతిక్రమించినది (అడవిపంది. మొ.). 2. (నీచత్వమున) కుక్కను మించినది, కుక్కకంటె హీనమైనది.

అతిశ్వావము సం. వి. న్. పుం. మంచికుక్క.

అతిసంధానము సం. వి. అ. న. మోసపుచ్చుట, మోసము.

శ్లో. పరాతిసంధానమధీయతే యైర్విద్యేతి. శాకుం. 5. 25.

అతిసర్గము సం. విణ. (అ. ఆ. అ.) 1. నిత్యము. 2. ముక్తము. వి. అ. పుం. 1. దానము, ఈవి. 2. ఇచ్చవచ్చినట్లు చేయుటకు అనుజ్ఞ. (కామచారానుజ్ఞ.

అతిసర్జనము సం. వి. అ. న. 1. ఇచ్చుట, ఈవి, దానము. 2. హింస. వధ.

అతిసౌమ్య సం. వి. ఆ. స్త్రీ. మధుయష్టి, అతిమధురము (వృ.వి.).

అతిసారకి సం. విణ. (స. జీ. స.) అతిసారరోగము గలవాఁడు.

అతిసారఘ్ని సం. వి. ఈ. స్త్రీ. బల (వృ.వి.)

అతిసారము సం. వి. అ. పుం. విరేచనములు మిక్కుటముగా నగురోగవిశేషము.

అతిసారి సం. విణ. (స. జీ. స.) అతిసారరోగము కలవాఁడు,

అతిసౌరభము సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి పరిమళముగలది. వి.అ.న. ఎక్కువపరిమళము.

అతిసౌహిత్యము సం. వి. అ. పుం. ఎక్కువగా తినుట, తెగఁదినుట. మను. 4. 62.

అతిస్నేహము సం. వి. అ. పుం. మిక్కిలిప్రేమ. వ. అతిస్నేహః పాపశంకీ. శాకుం. 4.

అతిస్పర్శుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. దానహీనుఁడు, పిసినిగొట్టు. 2. అధముఁడు.

అతిహసితము సం. వి. అ. న. శరీరకంపముతోఁ గూడిననవ్వు.(ఇదిషడ్విధహాసములలోను అధమమైనది.)

అతీంద్రియము సం. విణ. (అ. ఆ. అ.) ఇంద్రియములకు గోచరింపనిది, అప్రత్యక్షము. వి.అ.న. (సాంఖ్య) ప్రధానము, గుణత్రయసామ్యావస్థారూపమైన ప్రకృతి.

అతీంద్రియుఁడు సం. వి. అ. పుం. (సాంఖ్య) పురుషుఁడు, ఆత్మ.

అతీతము సం. విణ. (అ. ఆ. అ.) 1. అతిక్రమింపఁబడినది. 2. అతిక్రమించినది. 3. మృతము, చచ్చినది. మను. 5. 71.

అతీరేకము సం–అతిరేకము.

అతీవ సం. అవ్య. (అతి+ఇవ) మిక్కిలి, మిగుల. (తెనుఁగున సమాసపూర్వపదముగానే యుండును.)

చ. ఇనకులతేజ వింటివె యతీవభుజక్రమవిక్రమక్రియా, ఘను లగుపోటుబంటులకు ఉ. హరి. 5. 28.

అతీసారము సం–అతిసారము.

అతుకడము వి. (√అతుకు) అతుకుట.

క. ప్రతిపద్యంబుఁ జమత్కృతిఁ, బ్రతిపదమును ప్రౌఢి మివులఁబెంపగినకృతి సత్కృతి గాక పల్లిమాటల, యతుకడపుందడిక సభల కష్టంబగునే. ప్రబంధ. 21. (అతకడపుందడిక. అపముద్రి).

అతుకు–అదుకు. అ. క్రి. (క. అతుకు,అదుకు,అడకు) (అంటుకొను, కూడు, అత్తు).

(వ్యవ) చెంబునకు మట్టు బాగుగా అతుకుకొనలేదు.

(పొసఁగు, సరిపడు)

(వ్యవ) మగనికిని పెండ్లామునకును అతుకలేదు. ఆమాట అతుకలేదు. (సా) గతికినచో అతుకదు.

స. క్రి. (సంధించు, లగ్నముచేయు.)

క. తుందిలదనుజకబంధము,నందొక గజమస్తకంబు నతికి. దశా. 2. 436.

(వ్యవ) కంచరి జారికి కొమ్ముగట్టిగా నతుకలేదు.

వి. (అతుకుట; మాసిక; అతికినతావు.) ఆం. భా. 2. 158.

(వ్యవ) అతుకుసరిగాలేదు. అతుకులబొంత. అతుకుల బ్రతుకు. అతుకులోనుండి నీళ్లు కాఱుచున్నవి.

జ. అతుకడము, అతుకుబడి.

అతుకుబడి వి (√అతుకు) అమరకము, పొలము రయితులకు అమర్చుట.

(వ్యవ) భూములఅతుకుబడి అయినది.

అతులము సం విణ. (అ. ఆ. అ.) సాటిలేనిది. వి. అ. న. బొట్టుగు, తిలకము (వృ.వి.)

అతులితము సం. విణ. (అ. ఆ. అ.) సరిపోల్పఁబడనిది; సాటి లేనిది.

అతుల్యము సం. విణ. (అ. ఆ. అ.) సరిలేనిది.

అతుషారము సం. విణ. (అ. ఆ. అ.) చల్లనిది కానిది, వేఁడిది.

అతృణాదము సం. విణ. (అ. ఆ. అ.) గడ్డి తిననిది. వి. అ. పుం. గడ్డి తినలేనిదూడ, క్రొత్తగాఁ బుట్టినదూడ.

అత్త వి. (సం. ప్రా. అత్తా—1. తల్లి. 2. అక్క. క. తు. అత్తె. త. అత్తై.)

1. శ్వశ్రువు - పెనిమిటితల్లి; భార్యతల్లి.
2. తండ్రిసోదరి, మేనత్త. 3. మేనమామభార్య.
4. వేశ్యామాత, లంజెతల్లి.

సీ. ...కత్తిగొంటులయినయత్తగంతు. కు. సం. 8. 185. (అత్తగంతు—వేశ్యామాతలసముదాయము.)

అత్తవారిల్లు. కాశీ. 7. 100.

అత్తిల్లు—అత్తవారిల్లు. క్ర. శకుం. 3. 99.

అత్త సం. విణ. (ఋ. త్రీ. ఋ.) తినువాఁడు, భక్షకుఁడు. వి. ఆ. స్త్రీ. 1. తల్లి. 2. అప్ప. 3. స్త్రీయొక్క అత్తగారు.

అత్తకోడలియాట వి. (√అత్త) బాలికాక్రీడావిశేషము.

సీ. అత్తకోడలియాట యాలు మగలయాట తాటిచెట్లాట... దశా. 8. 81.

అత్తడి—అత్తళి. వి. బడబాఋతువు, ఆఁడుగుఱ్ఱమునకుఁ గలిగినది.

సీ. బడబాఋతుసమాఖ్య యడరునత్తడి యన ...ఆం. భా. 2. 197.

అత్తపత్తి వి. లజ్జాలువు సోఁకుడుముడుఁగు (వృ. వి.)

అత్తమిల్లు(లు) అ. క్రి. 1. ఒఱగు, వ్రాలు.

సీ. ప్రాలేయకిరణబింబంబు వెల్వెలఁబాఱి యస్తాచలంబుపైనత్తమిల్ల. కాశీ. 1. 122.

సీ. ఇలఁ బుట్టువడుతొండములు మించు పూర్వాంగ మెత్తరంబై పిఱుం దత్తమిల్ల. మనుచ. 5. 98.

2. అంటియుండు: ఉండు.

చ. ఘనంబున నత్తమిల్లున, తొలకరిమించు మించు నలతొయ్యలి. చం. రా. 3. 130.

3. శయనించు, పరుండు.

క. అత్తదయామతిఁ దనకడ, నత్తమిలక నిద్రవోవ దహరహమందున్. రాజ. చ. 2. 34. అచ్చ. రా. బాల. 182.

4. మూర్ఛపోవు.

క. అత్తెఱఁగున సైదోడని, నత్తమిలిగినఁ జూచి రాముఁ డలుక నిగుడఁగా. అచ్చ. రా. యు. 219.

అత్తము వి. 1. అరఁటిగెలలో నొకభాగము, కాయలగుత్తి, పెడ. (ఉదా; ఇది ఆఱత్తముల గెల, అందులో పై అత్తము పండినది.

2. గుంపు, సమూహము.

సీ. అత్తమ్ము దిమ్ము, గుబురు గుమురు గుంపు గుమిపిండు మొత్తము... గీ. తుటుము మొల్లము...వర్గము తగు... ఆం. భా. 2. 100.

అత్తరము—ఆత్రము. వి. (సం. ఆతురం. త. అత్తిరం.) త్వర, వేగము.

గీ. మానశాలిని శాలీనతానత మగు, నాననాంభోజ మెత్తుమీ యత్తరమున. నైష. *5. 117.*

అత్తరు—అత్తరువు.

ద్వి. అత్తరుగబ్బును నలవేముతీపు, మెత్తని రాయియు మేదినిఁ గలవె. (చాటువు.)

అత్తరువు—అత్తరు. వి. (క. తు. అత్తరు అత్తర్. త. అత్తర్.) తైలరూపముగా నుండు పరిమళద్రవ్యసారము. రసిక. 5. 145.

అత్తళ(ల)ము వి. ప్రాసము, ఈఁటె: బల్లెము.

క. పెనుఁగడఁత దొడ్డయత్తళమున వైచిన నతఁడు మూర్ఛ మునిఁగి...భార. శల్య. 1. 581.

శ్లో. ప్రాసేన సహదేవస్య శిరసి ప్రాహరద్భృశమ్. సం. భార. శల్య. 27. 6.

ఉ. ...ఈఁటెల డొంకెనలం గటార్లబల్గత్తుల నత్తలంబులను...కళా. 8. 57.

అత్తళి—అత్తడి.

జ. అత్తళువు.

అత్తళువు విణ. (√అత్తళి) ఎదపోయినది. (ఆఁడు గుఱ్ఱము.)

గీ. అనుచు విప్రుండు తమకించి యంటుకొనియె,
సమ్మతించియ యుండె నాచంద్రవదన,
తూఁకలాశ్వంబు వనరేఁపఁ దొచ్చినప్పుడను
మతింప దెయత్తళువైన బడబ. శివరా. 3. 69. వరాహ. 5. 97.

అత్తవ్యము సం. విణ. (అ. ఆ. అ.) తినఁదగినది.

అత్తి వి. (క. త. అత్తి. తు. అత్రి.) మేడి, బొడ్డ చెట్టు. దశా. 6. 51.

అత్తిపూచినట్లు-ఇది అసంభవవిషయమును దెలుపును. (అత్తిచెట్లు పువ్వులు లేకయే కాయలు కాచును. ప్రౌ.)

అత్తి సం. వి. ఇ. స్త్రీ. (నాటక) 1. అక్క. 2. తల్లి. 3. స్త్రీయొక్క అత్తగారు.

అత్తిక సం. వి. ఆ. స్త్రీ. (నాటక) 1. అక్క. (ఇదినాటకేతరములందుకూడకనిపించుచున్నది.)

గీ. అత్తికాభర్తతో నవ్వుసల్పసఁణి. పాండు. 3. 46.

2. తల్లి. 3. స్త్రీయొక్క అత్తగారు.

అత్తికాఁడు విణ. (√అత్తు-క. పత్తిగ, పత్తిగాఱ.) సన్నిధానవర్తి, దగ్గఱ నుండువాఁడు.

గీ. ఊడిగపుటత్తికాఁ డొక్కఁడొఱగుఁ జేర,
విభునిచెవిలోన నేమేమొ విన్నవింప. కువల. 2. 87.

అత్తు-హత్తు. అ. క్రి. (క. హత్తు, పత్తు. త. అత్తు.)
1. కలియు.

క, ఉత్తమ మగుద్రవ్యంబును, విత్తంబును నగ్రజునికి వింశాంశంబున్, బొత్తుననిచ్చి సహోదరు, లత్తి సమాంశంబుగొనుట యర్హంబెందున్. విజ్ఞా. వ్యవ. 126,

లయగ్రా ... ఒండొరుల నెత్తికొని మాంసం, బత్తితిమటన్, భార. స్త్రీ. 2. 8,

2. తగులువడు; అనుకూలమగు.

చ. మలసి ఋణానుబంధమహిమన్ హృదయేశ్వరుఁ డత్తవత్తమా, మలతలగాకయుండఁ బతిమానురు కాంతలు. వేం. పంచ. 4. 379.

3. అంటుకొను

క. హార లేవనెత్తి యుర్విఁ, నుఁ మత్తిన యిసుము దుడిచి. బహు. 3. 20;

స. క్రి. 1. కూడు, పొందు.

ఆ. మత్తగిల్లు సత్తుగిత్తతత్తడి నెక్కి, మిత్తి మొత్తి సత్తి నత్తి బత్తిఁ, బత్తిరడిన ముత్తి బుత్తులు రెండును, నొత్తి గుత్తగట్టుచుండు గాఁడ. నీలా. 1. 118.

2. అద్దుకొను, ఒత్తుకొను.

సీ. కఁ మెన్నఁ డిదిగదా యనుచుఁ గన్నులఁ గదియఁగఁ బారిజాతంబు నత్తియత్తి. రా. వి. 1. 37.

ఐ. అత్తికాఁడు, అత్తుగడ, అత్తెసరు.

అత్తుగడ వి. (√అత్తు) చేరుగడ.

క. దుత్తూరప్రసవముగతి, నత్తుగడన్ హేమనాళ మలరించి కడున్, జిత్తులు దర్భలు నమరిచి, యత్తఱిబెడిదముగ జ్వాల లల్లాడుతటిన్. శ్రీరం. మా. 8. 28.

అత్తెము వి. (సం. హస్తత్రాణమ్) హస్తకవచము, డేగకాలిగోళ్లు గ్రుచ్చుకొనకుండ చేతికిఁ గట్టుకొను చర్మము.

గీ. మేలిడేగ, తెగలఁదగ నేర్పరించి యత్తెముల నుంచి, కదలె నృపువెంబడిన యూడిగములగములు. ఉ. రా. 7. 403.

అత్తెసరు వి. (√అత్తు) గంజి వార్చకుండఁగ అన్నములో ఇగిరిపోవుటకు సరిపడునట్లు బియ్యముతో పెట్టినఎసరు.

(వ్యవ) పచ్చిపులుసు అత్తెసరు మెతుకులతోఁ గాలము గడపుచున్నాను. వానిరాబడి వాని వ్యయమునకు అత్తెసరు పదనుగా సరిపడును (హెచ్చుతగ్గులు లేక సరిగా నుండుననుట.) వానిదంతయు అత్తెసరు పదను (వానిమనసు సున్నితమయినదనుట).

అత్యంకుశము సం. విణ. (అ. ఆ. అ.) అంకుశమునకు లొంగనిది. (ఏనుఁగు)

అత్యంతగతుఁడు సం. విణ. (అ. ఆ. అ.) ఎప్పటికిని రాకుండఁ బోయినవాఁడు, పునరాగమనము లేనివాఁడు.

అత్యంతగామి సం. విణ. (న్. నీ. న్.)-అత్యంతగుఁడు.

అత్యంతగుఁడు సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలిగా నడచువాఁడు, వడిగా నడచువాఁడు.

అత్యంతనివృత్తి సం. వి. ఇ. స్త్రీ. పూర్తిగాఁ బోవుట, పూర్తిగా నశించుట.

అత్యంతము సం. విణ. (అ. ఆ. అ.) 1. అధికము. 2. పూర్ణము. (ఉదా: అత్యంతనివృత్తి, మొ.) 3. తుదలేనిది, శాశ్వతము.

క్రి విణ. 1. మిక్కిలిగా, పెల్లు. 2. ఎల్లప్పుడు, ఎప్పటికిని.

శ్లో. అత్యంత మాత్మసదృశేక్షణ వల్లభాభి,
రాహో నివత్స్యతి సమం హరిణాంగనాభిః.
శాకుం. 1. 24.

అత్యంతవాసి సం. వి. న్. పుం. గురువుకడనే యెప్పుడును నిలిచియుండు శిష్యుఁడు.

అత్యంతసంయోగము సం. వి. అ. పుం. ఎడతెగని కూడిక, సంతతసంబంధము.

అత్యంతసుకుమారము సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి కోమలమయినది. వి. అ. పుం. 1. కంగుని, కొఱ్ఱ (వృ.వి.).

అత్యంతాభావము సం. వి. అ పుం. త్రికాలములందును లేకుండుట, నిత్యాభావము.

అత్యంతీనము సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి నడచునది, మిక్కిలి వడిగా పోవునది.

అత్యగ్ని సం. విణ. (ఇ.) అగ్నిని అతిక్రమించినది. వి. ఇ. పుం. జబ్బుచేఁగలుగు మిక్కుటమైన యాఁకలి.

అత్యగ్నిష్టోమము సం. వి. అ. పుం. అగ్నిష్టోమానంతరమున చేయఁబడు యాగము.

అత్యమ్ల సం. వి. ఆ. స్త్రీ. వనబీజపూరము, ఒకజాతి అడవిదబ్బ (వృ.వి.).

అత్యమ్లపర్ణి సం. వి. ఈ. స్త్రీ.--అత్యమ్ల.

అత్యమ్లము సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి పుల్లనిది. వి. అ. పుం. చింతచెట్టు.

అత్యయము సం. వి. అ. పుం. 1. అతిక్రమించుట. 2. లేకపోవుట. 3. ముగియుట. 4. నాశనము, చేటు; అపాయము. 5. దోషము. 6. దుఃఖము, బాధ. 7. శిక్ష, దండము.

అత్యయి సం. విణ. (న్. నీ. న్.) మీఱునది, మించునది, అతిక్రమించునది.

అత్యర్థము సం. విణ. (అ. ఆ. అ.) మిక్కుటమైనది, అత్యధికము. క్రి. విణ. మిక్కిలిగా, మితిమీఱి.

అత్యహ్నము సం. విణ. (అ. ఆ. అ.) ఒకదినమును మించినది.

అత్యాకారము సం. వి. అ. పుం. 1. తిరస్కారము, నింద. 2. స్థూలశరీరము.

అత్యాచారము సం. విణ. (అ. ఆ. అ.) విహితాచారములను విడిచినది. వి. అ. పుం. అనుచితములైనవానిని అనుష్ఠించుట. మతవిరుద్ధముగా నడచుట. 2, మిక్కుటమైన యాచారము. 3. అతిక్రమణము, ఉల్లంఘనము.

అత్యాధానము సం వి. అ. న. 1. పైనుంచుట, 2. అతిక్రమణము. 3. శ్రౌతాగ్నిహోత్రమును విడుచుట.

అత్యాయము సం. విణ. (అ. ఆ. అ.) అతిక్రమించునది. వి. అ. పుం. 1. అతిక్రమము. 2. ఆధిక్యము. 3. గొప్పలాభము.

అత్యారూఢము సం. విణ. (అ. ఆ. అ.) 1. మిక్కిలి పయికెక్కినది. 2. మిక్కుటముగాఁ బెరిఁగినది. వి. అ. న.—అత్యారూఢి. సం. రఘు. 10 .42.

అత్యారూఢి సం. వి. ఇ. స్త్రీ. 1. మిక్కిలి పయికెక్కుట; ఉన్నతస్థితి, 2. మిక్కిలి ప్రసిద్ధి.

అత్యాలము సం. వి. అ. పుం. ఎఱ్ఱచిత్రమూలము (వృ.వి.).

అత్యాశ సం. వి. ఆ. స్త్రీ. పేరాస, తీరనియాశ.

అత్యాహితము సం. వి. అ. న. 1. మహాభయము. 2. సాహసకృత్యము, చావునకు తెగించిచేయు కార్యము.

అత్యుక్తి సం. వి. ఇ. స్త్రీ. 1. కొలఁదికిమీఱినవర్ణనము, అతిశయముగాఁ జెప్పుట. 2 యర్థాలంకారము.

అత్యుగ్రము సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి తీవ్రమైనది. వి. ఆ. న. ఇంగువ.

అత్యుపధుఁడు సం. విణ. (అ. అ. అ.) నిష్కపటుఁడు, నమ్మఁదగినవాఁడు.

అత్యూహ సం. వి. ఆ. స్త్రీ. నీలిక (వ్య.వి.).

అత్యూహము సం. విణ. (అ. ఆ. అ.) ఊహము నతిక్రమించినది. వి. అ. పుం. 1. చక్కఁగా ఆలోచించుట, వివేచనము. 2. దాత్యూహము, కూకురుగుండె. 3. గజమేధ్రము. (వై.వి.)

అత్రత్యము సం. విణ. (అ. ఆ. అ.) ఇక్కడనున్నది.

అత్రి సం. వి. ఇ. పుం. సప్తర్షులలో నొకఋషి.

అథర్వణుఁడు సం. వి. అ. పుం. 1. శివుఁడు. 2. ఒకానొక ఆంధ్ర వ్యాకరణకర్త. (ఈయనను అథర్వణాచార్యులందురు.)

అథర్వము సం. వి. న్. పుం. న. అ. పుం. వేదములలో నొకటి, నాల్గవవేదము.

అథర్వుఁడు సం. వి. న్. పుం. 1. అగ్నిషోములనారాధించు ఋత్విజుఁడు. 2. బ్రాహ్మణుఁడు. 3. ఒకానొకముని. (ఇతఁడు బ్రహ్మకు ఒకానొక కల్పమున జ్యేష్ఠపుత్రుఁడు. ఇతనిచేత తొలుత పఠింపఁబడుటవలన ఆ వేదమునకు అథర్వమనుపేరు కలిగినది. ఈ యర్థమున. అ. పుం. గూడ అని వాచస్పత్యము) 4. శివుఁడు. 5. వసిష్ఠుఁడు.

అథవా సం. అవ్య. అట్లు గాకున్న, పక్షాంతరమున.

క. తిథి యని చేసిన నథవా, విధవానందనుల
శూలుల వృషలీపతులన్, బధిరుల నవైష్ణవుల
స,న్యధనాపహరులను గానియర్హులఁ జెప్పన్.
వై. భా 4.93. పరాహ. 2.156.

అదంతము సం. విణ. (అ. ఆ. అ.) 1. దంతములు లేనిది 2. దంతములు రానిది. (శిశువు) వి. అ. పుం. జలగ.

అదంత్యము సం. విణ. (అ. ఆ. అ.) 1. దంత్యము కానిది. (వర్ణము) 2. దంతములకు బాధాకరమైనది.

అదక వి. (√అదుకు?) ప్రాఁతచెప్పు.

సీ. పాదరక్షాభిధఁ బరఁగును జెప్పన...అది
జీర్ణమై,నపుడు పల్కంబడు నడక యనఁగ.

అదక్షిణము సం. విణ. (అ. ఆ. అ.) 1. కుడిది కానిది, ఎడమది. 2. దక్షిణలేనిది. (యాగము, మొ.) 3. నేర్పులేనిది. 4. అనుకూలముకానిది.

అదక్షిణ్యుడు సం. విణ. (అ. ఆ. అ.) దక్షిణపుచ్చుకొనుటకు తగనివాఁడు, అదక్షిణీయుఁడు.

అదటు వి. (క. అదటు. త. అదట్టు–తర్జనము)

1. బలము.

గీ. అచిల చాలనచణమైన యదటుగలిగె,నసుర
శాపంబు ననుఁజెందు నవసరమున. మనుచ
5. 24. (మదము. అని. శ. ర.

2. గర్వము.

వ. అని గర్వించి పలికినకాశరాత్రిం జూచి కనలి
రాత్రించరేశ్వరుండు.

సీ. అట్టహాసము చేసి యారా ప్రతాపోక్తు
లాఁడుదానికి నింత యదటు వలదు. కాశీ.
6. 220, 221.

3. ఉద్రేకము. అతిశయము.

సీ. అంతకంతకు మించువింతమగంటిమి యద
టున సింగంపుఁగొదమలనఁగ. రాఘవ.2.3.

4. భయమువలనఁ గలిగినకంపము, అదరు.

(వ్యవ) అతనివికృతాకారము చూచి భయపడితిని అప్పటియదటు ఇప్పటికిని పోలేదు.

అదత్ సం. (శత్ర.) తినుచున్న.

అదత్త సం. వి. ఆ. స్త్రీ.–వివాహార్థమియ్యఁబడనిది–పెండ్లికానిపడుచు.

అదత్తము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఈయఁబడనిది. 2. అన్యాయముగా నీయఁబడినది. వి. అ. న. ఈయఁబడనిదానితో సాటియైన యీవి, చెల్లనియీవి.

అదనము విణ (సం. అతను. వి. అదనం.) పెద్దది, స్థూలము; అధికము.

ఆ. కలదు లేదటంచుఁ బలుకంగ నొవ్వని,యట్టి
నడుముసతికినదనమయ్యె. జాహ్నవి.1.86.

క. అదిగాక బాహువిక్రమ, మదనం బితనికి
మహాత్ముఁ డని తోఁచుచు నున్నది. ఉ.
రా. 5. 50.

అదనము సం. వి. అ. న. తినుట.

అదనీయము సం. విణ. (అ. ఆ. అ.) తినఁదగినది.

అదను-పదను. వి. దే. అనా. (√పదను) 1. యుక్త సమయము, తఱి.

సీ. అడరి పోరాటకు నదనైనచో నొప్పు వాలి
వోవఁ బోవుట వోలునొక్కొ. భా. భీష్మ. 1. 154.

క. ...పెద్దలయ్యె యదనునఁ జూపుదురు
నిగ్రహానుగ్రహముల్. భీమ. 2. 11.

(వ్యవ) సస్యములు వేయుట కిది యదను.

2. సమయము వేళ.

మ ...ఈ, యదనం గూఁగలు చల్లనాఁగవె
మహాత్మా యోగిచూడామణీ హర. 2. 131.

3 విధము.

క. ఉదయోపాద్రి విసింహము, మద మాతంగ
నస్త్రశైల మత్తద్విపము ,బొదువ గమకించి
దుమికిన, యదనున దినకరుఁడు పశ్చిమా
శకుఁ జేరెన్. హంస. 1. 140.

విణ (క. హదను.) అర్హము, తగునది.

క. మదనా నీదాడికి మే, మదనా మదనాంగ
యాన నయితురె రా. వి. 4 59.
(లక్ష్యము. వి. ని.) అదనుగ-ఒప్పుగా(బ్రౌ)

చ. చదువునఁ బ్రజ్ఞ దానను సజ్జత...దానిచే,
నదనుగ నీలు సంపదలు...గల్గు. శశాం.
2. 35.

అదవు (హిం అదబ్.) భయము.

(వ్యవ) బిడ్డల నదవులోనుపవలెను. (మిశ్ర. బ్రౌ.)

అదభ్రము సం. విణ. (అ ఆ. అ.) కొంచెముకానిది. అధికమైనది.

అదయము సం. విణ. (అ. ఆ. అ.) 1. దయలేనిది; క్రూరము. 2. గాఢము.

శ్లో. ...ఇచ్ఛామి చైనమదయం పరిరబ్ధు
మంగైః. విక్రమో. 5. 29.

అదరంట క్రి. విణ క్రు. (√అదరు. వి.)-మర్మస్థాన మంటునట్లు-గాఢముగా, తీవ్రముగా.

ద్వి. అంగదుఁ డాదైత్యు నదరంటవ్రేయఁ,
బొంగిరక్తము వాత బొడబొడ వెడలి. రం.
రా. కిష్కిం. 229. పొ. 26. పం.

మ. ...గుఱిచేసి యేసె నదరంటం గాఁడి
మైసోలఁగన్. నీలా. 3. 13.

ద్వి. ఆలోన నడఁగినయ మ్మహాభుజగ, మాలోహి
హితాస్యుని నదరంటఁగఱచె. ద్వి. హరిశ్చ.
ఉ. 1816.

అదరవైచు స. క్రి. (√అదరు. క్రి.) జడిపించు, బెదరఁగొట్టు.

గీ. మరియు నెన్నిరెం బిసిబిసిమాట లమరఁ,
బ్రియముచెప్పియుసదరవైచియుహితాను,
వృత్తిఁదెలిపియు నొకకొంత మెత్తఁబడఁగఁ,
జేసి కేల్పట్టి తిగిచెనా చెలువఁగదల. ప్రభా.
5; 27.

అదరవ్రేయు స. క్రి. (√అదరు. క్రి.) భయపెట్టు. అడలఁగొట్టు.

ఉ. వేదురువల్కిన న్నదర వ్రేయఁగఁ జూచెద
వుండు నంతయుం, బేదలు తేరు...సారంగ.
3. 56.

అదరించు స. క్రి. (√అదరు. క్రి.) గద్దించు, అదలించు.

సీ. అదరంచ నల్వంక బెదరు నేపలతోడ నదిగె
విష్వక్సేనుఁ డదటుమాని. శశా. 4. 101.

అదరిపడు అ. క్రి. (√అదరు. క్రి.) 1. మిట్టిపడు, ఎగిరిపడు.

క. అనవుడు రోషారుణలో,చనుఁడై గౌరముఖ
మౌనిసత్తముఁడు విరో,చను జూచి బొమలు
నటియింప నిజతమ చెదరి నదరిపడి యిట్లని
యెన్, వరాహ. 5. 14.

2. ఉలికిపడు, అకస్మాత్తుగా భయకంపితుఁడగు.

గీ. చని యధిశ్రయణిని వహ్ని సంగ్రహించి,
యింటినడికొప్పు తగిలించి యెఱుఁగనట్లు,
ముంగిటికిఁబోయి రొదగాఁగ మొఱలుపెట్ట,
నదరిపడి లేచి గృహదాహ మనుచు బెదరి.
శుక. 3. 104.

అదరిపాటు వి. (√అదరిపడు) అదరి పడుట, ఆకస్మికత్వము.

(ఇదితృతీయావిభక్త్యర్థక 'న' ప్రత్యయముతోఁ గూడి 'అకస్మాత్తుగా, ఏమఱుపాటుగా' అను నర్థమునిచ్చును.)

గీ. పాపకర్ముండు కాంతారపథమునందు నదరిపాటున నొంటిబ్రాహ్మణుల మొత్తి, యపహరించిన విత్తము. శివరా. 3. 116.

క్రి. విణ. అకస్మాత్తుగా, డబ్బాటుగా.

గీ, అదరిపా టెవ్వఁడీక్షించు నాకసమున, పాటకపుఁ గృష్ణపింగళుం డైనపురుషు. కాశీ. 5. 258.

అదరు—అదురు. అ. క్రి (క. అదరు, అదురు అద్రు. త. అదిర్. తు. అదరు.) 1. చలించు, కదలు. వడఁకు.

సీ. పతి యెఱింగినఁ దనప్రాణంబుపై వచ్చునను భయంబున నుల్లమదరుచుండ. భా. విరా. 2. 71.

వ. కోపావేశంబునఁ బెదవులదర. కాశీ. 4. 110.

చ. మాట తొట్రుపా టెనయుఁగఁ జేరెలుం గదర నిట్లని పల్కె భయార్తమూర్తియై. వా. రా. 1. 77.

2. భయపడు.

ద్వి. అదరకు భూదేవి యాత్మలో నీవు, చెదరి చలింపకు శేషాహి నీవు. రం. రా. బాల. 65 పే. 28 పం.

అదరక బెదరక—భయపడక.

ద్వి. అదరక బెదరక యాత్మలోఁ దాల్మి, వదలక పగవక వనజాప్తకులజుఁడు. ద్వి. హరిశ్చ. పూ. 1177.

వి, 1. భయము: జంకు.

సీ. అజశిరోదళనుఁ డన్నదరు లేదేనియుఁ గాలారి యనునోటకండలేక ...అ. పంచెనల్లె యుగ్రుపై నిన్ను ... దివిజవిభుఁడు. కు. సం. 4. 417.

క, ...బెట్టిదుసేఁడఁ గాని వైవకు. మగ రొండెదు వానిమీఁద నని వీడ్కొనియెన్. ఉ. రా. 3. 284.

2. మర్మస్థానము. (చూ. అదరంట.)

జ. అదరంట, అదరవైచు; అదరవ్రేయు, అదరించు, అదరిపడు, అదరిపాటు, అదరుగడ, అదరుగుండె, అదరుఁగ్రోవి. అదరులు, అదరువేటు. అదరువ్రేఁత.

అదరుఁగ్రోవి—అదురుఁగ్రోవి. వి. (√అదరు. వి.) తుపాకి.

చ. ...అదరుఁగ్రోవులు గాల్పఁగ బిట్టు మందు చిందెడిపొగ నా నజాండమున నిండె నఖండతమఃప్రకాండముల్. రా. వి. 4. 41.

అదరుగడ—అదరిపాటు. (√అదరు) కువల. 2. 78.

అదరుగుండె—అదురుగుండె. (√అదరు)

అదరులు వి. బ. (√అదరు) మిణుఁగుఱులు, నిప్పుకణములు. (వృత్తియందు 'లు'వర్ణము లోపించును. అదరుటగ్గి. మొ.)

క. చిచ్చఱకన్నదరు లెగయ, విచ్చినఁ గసిలత్వమొందె విబుధప్రకరం, బచ్చెరువందుచుఁ గన్గొన, నచ్చెరువ సొంపు భేయు లమలచరిత్రా. భాం. అను. 3. 22.

సీ. అదరుటగ్నులకోటులు. హరి. ఉ. 8, 280.

అదరువేటు—అదురువేటు. వి (√అదరు. త. అదిర్వేట్టు.) 1. ప్రేలెడు బాణసంచు.

గీ. అదరువేటుల రొదలు బ్రహ్మాండ మగల. గశా. 7. 93.

2. టపాకాయ మున్నగునవి ప్రేలుట.

అదరువ్రేఁత—అదురువ్రేఁత. వి. (√అదరు) అదరునట్లు కొట్టుదెబ్బ.

వ. పరిహాసగర్భంబుగాఁ బలుకుచు రజారోపభూషితంబులైన యాయోషారత్నంబు చేతి యదరువ్రేఁతలు తమకు నూతనోత్సవంబు లగుచుఁ గౌతుకం బొనరించుచుండ ... ప్రభా. 5. 67

అదర్శనము సం. విణ (అ. ఆ. అ.) 1. కన్నులు లేనిది. 2. దృష్టిగోచరము కానిది. వి. అ. న. 1. చూడకుండుట; ఉపేక్ష. 2. కనఁబడకుండుట.

అదలించు—అదలుచు. స క్రి. (√అదలు. క. అదలిసు) 1. కదలించు, తొలఁగించు. 2. తర్జించు, భర్త్సించు. బెదరించు. జడిపించు, గద్దించు.

సీ. అదలించి రొప్పంగ నాలమందలు గాపు గంధగజేంద్రసంఘములుగాని. భాగ. 10. పూ. 1541.

సీ. పొదలమాటున నుండి యదలించుచును రొప్పి కదియంగఁ జూచిన బెదరి తొలఁగు. విక్ర. 2. 135,

సీ. అర్చుచుఁ బేర్వాడి యదలింపుచుఁ గడు నెఱపుచు బుజములు సఱచుకొనుచు. అచ్చ. రా. యు. 195.

క, తగ విశ్వేశ్వరుచే సిరి, నెగడిన సత్కవులు దానిపుణతఁ గర్ణున్, నగుదురు కల్పమహీజముఁ, దెగడుదు రదలింతు రమరధేనువు నైనన్. కావ్యా. 4. 48. (ఇట 'తిరస్కరింతురు' అని తాత్పర్యము)

వ. రుక్మియనువాఁడు హరికోలంది యెఱుఁగక సారథి నదలించి రథంబుగూడఁ దోలించి. భాగ. 10. పూ. 1763.

అదలింపు వి. (√అదలించే) అదలించుట.

చ. ...ఒక్కవరాహ మేఁగెఁ జే,వకలిమినప్పుడా యెఱుకువాండ్రదలింపుల కేమి నడ్డు సే,యక తనయిచ్చగాం. సారంగ. 1. 94.

అదలిక వి. (√అదలు) 1. అదలుట. 2. భయము; ఆజ్ఞ.

చ. కదళిక యిచ్చటం దడవుగా నిలువం బని లేదు పొమ్ము వే, కదళికలాపకుంతలలకంతు శరవ్యథ మాన మెల్లగ్ర, క్కదలి కలంగ కుండఁ దమకాంతునిఁదెచ్చెద మన్న మాఱులే,కదలికఁ బెట్టుదున్ శుకపికాదుల నింక నటంచు వేడుకన్. వరాహ. 4. 42. చూ. 42.

అదలు అ. క్రి. (క. అదలు) కదలు; తొలఁగు.

క. అదలదు ప్రాణము లదలినఁ, గదలదు సర్వాంగకములు గదలుచు నుండన్, వదలదు బిగువులు వదలినఁ, గదితే దీతృష్ణ దీనిఁ ద్రుంపఁగ నలయున్. భాగ. 9. 576.

క. ఒడువెడుకృతిపైఁ గల నొంబ,గదలక యెందాఁక నిష్టమగు నందాఁకన్, మృదుమధురరచన సవిశాం,కుదుఁడై సాగించునతఁడు రాచికుఁ డెడున్. కావ్యా. 5. ఉల్లా. 84.

జ. అదలించు. ఆదలింపు. అదలిక, అదలుచు(ల్చు). అదలుపు(ల్పు).

అదలుచే(ల్చు) – అదలించే. (√అదలు) (గద్దించు)

క. అదలిచి ద్రోణుఁడు భీష్ముఁడు, మదమున నిలు నిలు మనంగ మఱియును మొగక,ట్టద సేన భీమసేనుఁడు, గదిసి పిఱుఁద నంటనార్చెఁ గౌరవనాథా. భార. భీష్మ. 2. 113.

క. బవరము కీడని యెఱుఁగుదు, నవినీతుండైన కొడుకు నదలిచి యుడుపం, దివిరియు నోరాడమి దై,వవశం బప్పనికి మనకు వగపిం కేలా. భార. ఉద్యో. 4. 183.

వ. ఆచార్యుండు గోపావేశంబును బటువిక్రమంబును నావేశింప నీసైనికుల నిలునిలు మని యదల్చి తూణీరంబు బిగియించి భార. ద్రోణ. 1. 198.

అదలుపు(ల్పు) వి. (√అదలుచే) 1. కదలించుట.

సీ. సవలయధ్వని గాఁగ సారె వేయునదల్పు యతినైన గుండె జల్లనఁగ లప... పాత్రము లెత్తమాడు. ఆము. 1. 59.

2. అగ్గసము, బెదరింపు.

సీ. నిలునిలుమీ దైత్యనిను ద్రవత్తునని పేర్చునదలుపు బ్రహ్మండము ద్రువఁజేయ. భార. ఆది. 2. 118.

సీ. దాసత్వ మొందియు నదల్పుఁ దిట్టుల నాటుఁ బడుచుండు నట్టి నీచు,లు... భార. అను. 5. 107.

అదప విశే. (సం. అధవః – అనాథః) నాథుఁడు లేనిది. దిక్కుమాలినది.

వ. ...కంసుండు గదనంబున మదంబు లడంచిన వదనంబులు వంచికొని సదనంబులు విడిచి యదవలై యదువులు పదువులు. భాగ. 10. పూ. 56.

జ. అదవెట్టు.

అదవద వి. (క. అదవదె.) 1. కలఁత, క్షోభము, వ్యాకులత: చింత, దుఃఖము.

ద్వి. వెదకి కానక తోడిపేయలు పగల,నదవదఁ బొందుచు నంత నత్యగ్ర. మృగములు మెసఁగి చంపినవి కాఁదలఁచి. నవ. 2.157. పొ. 10. పం.

క. మాయట్టిమంత్రులుండఁగ, నీయదవద యేల నీకు నిప్పుడె మమ్ముం, బాయక పంపుము యుద్ధము, చేయుదు మెడపకయ నీదు చిత్తము రాఁగన్. సీతా. వి. 3. 80.

2. వేగిరపాటు, తొందర.

(గౌతమరూపము ధరించిన యింద్రునితో అహల్యయన్న మాటలు)

చ. ఇదె తెలవాఱవచ్చెఁగదవే యిది సంధ్యకు వేళగాదె స,మ్మదమున నిత్యకర్మవిధిమానక దీర్పుదు రాత్రివేళ మీ,మది సరిపోవురీతి నను మన్ననసేసెద రింతెగాకయీ యదవద మేర గాదని మృగాక్షి గృహాంతరసీమ కేఁగఁగా. దశా. పూ. 128.

విశే. 1. క్షుబ్ధము, కలఁత చెందినది.

క. ఇదియేమోయని యెదవడి, యదవదయై గుండెభగ్గుమనితల్లడపాటొదవఁగబలుకుల దీనత, గదురఁగ నది యేమి దెల్పఁగద రయ్యె యనన్. సారంగ. 2. 269.

2. చెదరినది, తాఱుమాఱైనది.

వ. వాహినులు చిక్కుపడి చిందఱవందలై ... యనువుదప్పి యదవదలై యంతంత నిల్చి ...పోయినపోకలై పోయినన్. ఉ. హరి. 1. 148.

3. శ్రమపడినది, కష్టపడినది.

చ. ఉదరమునన్ భరించి ప్రసవోద్భవవేదనఁ బొంది పిమ్మటన్, ముదిముదియైనపీతఁ బడి మూత్రమునం బడి లజ్జ వండుగా, నదవద యైనతల్లికిఁ బ్రియంబొసుతుండు వృథాభిమానదు,ర్మదుఁడగు తండ్రికిం బ్రియుఁడొ మానసవీథిఁ దలంచి చూడుమా. హర. 2. 68.

జ. అదవదపడు.

అదవదపడు అ. క్రి. (√అదవద) విచారపడు, కలఁతనొందు, వ్యాకులమగు.

క. పదపద రాఘవ నిలునిలు,మదవదపడవలదు దశరథాధిప నీకున్, మొదమొదవఁ దెత్తు మఖరిపు, మదవదనుంవథ యొనర్చి మగుడన్ సుతులన్. రామా. 4. 19.

అదవెట్టు అ. క్రి. (అదవ + పెట్టు—అనాథననియను) మొఱపెట్టు, ఆక్రోశించు.

వ. అని యిట్లు ధరణీసురుం డదవెట్ట భాగవత శోకంబునకు భువనభర్తయు భయంపడి··· ఆము. 6. 112.

అదస్ సం. స. (స.) ఈ. (దీనికి తెనుఁగున వ్యస్త ప్రయోగము లేదు)

చ. ...అదఃకరవాడిధార – వీనియొక్క కరవారపు ధార. నైష. 5. 126,

మ. అదఃఖడ్గాహి—వీనియొక్క ఖడ్గాహి. నైష. 5. 157.

అదఃపురము—ఈపురము.

అదసీయము సం. విశే. (అ. ఆ. అ.) వీని (వీరి) సంబంధమైనది. వీని (దీని) సంబంధమైనది. శివరా. 2. 57.

అదళ సం. వి. ఆ. స్త్రీ. ఘృతకుమారి, కలుబంద (వృ. వి.)

అదళము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఆకులులేనిది. 2. విభాగములు లేనిది. వి. అ. పుం. హిజ్జలము, ఎఱ్ఱగన్నేరు (వృ. వి.)

అదాటుగా అవ్య. క్రి. (సం. హఠాత్. త. అడాత్తు.) అకస్మాత్తుగా.

మ. ఇల యద్వేషు యదాటుగా నయిన నెంతే వాణి ప్రత్యక్షమౌ. చం. రా. 8. 2.

అదాయికము సం. విశే. (అ. ఆ. అ.) దాయాదులు లేనిది (ధనాది)

అదాయుఁడు సం. విశే. (అ. ఆ. అ.) దాయమునకు అర్హుఁడు కానివాఁడు. (పతితుఁ డగుజ్ఞాతిమొ.)

అది—అద్ది స. (ఆ + ది—ఆది, అద్ది, అది అనిరూపావతారము. 'ఆది' అనునది ప్రస్తుతము భాషలో లేదు. క. అదు, అద్దు. త, అదు. తు. అవు.) 'ఆ' అనుదానికి మహత్త్వార్థమందును (తిర్యగ్జడములను దెలుపునపుడును) ప్రథమైకవచనమున వచ్చురూపము. ప్రథమాబహువచనమున స్త్రీవాచకమగునపుడు 'వారు' అనియు, తిర్యగ్జడవాచక మగునపుడు 'అవి' అనియు రూపము

లుండును. ద్వితీయాదివిభక్తులలో నేకవచనమున **రెండిటికిని 'దాని'** అనురూపముండును. **ద్వితీయాదిబహువచనము**లందు స్త్రీవాచనమునకు **'వారి' అనియు, తిర్యగ్జడవాచకము**లకు 'వాని' **అనియు రూపము లుండును.**

1. **తచ్ఛబ్దార్థ**కము. (*దూరముగానుండి గోచరమగునట్టిదానిని గాని పూర్వము నిర్దేశింపఁబడినదానిని గాని తెలుపును*)

ఇది వాడుకలో నీచత్వమిత్రత్వములందే ప్రయోగింతురు. గ్రంథములయందీ భేదము లేదు.

ఉ. దాని సుభద్రఁగా నెఱిఁగి తత్క్షణజాతమనోజ
సంచలత్స్వాంతుఁడై నయవిజయు మానుగఁ
జూచి.... భార. ఆది. 8. 179.

సీ. ...ధృతరాష్ట్రునియాశ్రమంబు, నెఱిఁగిన
వారి దెయదె యంచుఁ బేర్కొని చూపి...
భార. ఆశ్ర. 2. 31.

వ.... శకుంతలయు... వలయు ననిన నమ్మహా
ముని కరుణించి దానికోరినవరం బిచ్చి.
భార. ఆది. 4. 62.

2. సంబంధార్థమున పదముల కనుప్రయుక్త మగును.

వ. **అవ్వా** నీ వెవ్వరిదానవు. భార. అర. 2. 98.
(స్వస్వామిభావసంబంధము)

క. ...ఎక్కడిదానవు.... భార. ఆది. 4. 75.
(ఆధారాధేయభావసంబంధము.)

ఉదా: నల్లది, కుంటిది. (ధర్మధర్మిభావసంబంధము.)

ఉదా: గొల్లది, కాఁపుది. (జన్యజనకభావసంబంధము.)

3. క్రియలపై వచ్చి విధ్యర్థమును దెలుపును.

క. ఇచ్చునది ధనము పాత్రునకు. (ఇచ్చునది—
ఈయవలయును) భార. ఆది. 3. 204.

4. (క) క్రియాజన్యవిశేషణములమీఁద వచ్చి భావార్థమును దెలుపును.

క. అహితుల నెల్లవిధంబుల, విహితులఁగాఁ
జేయునది వివేకము. భార. సభా. 2. 271.

సీ. ...నీ రేమి పనికి నెచటి, కరిగెద రని పతి
నడిగె భవాని యాతఁడు దక్షుచేయున
ధ్వరమునందుఁ, గీ. దమహావిర్భాగములు
గొనుదాని కనిన. భార. శాం. 5. 437.

చ. నను భవదీయదాసుని మనంబున నెయ్యపుఁ
గిన్కఁ బూనితాఁచినయది నాకు మన్ననయ
...(*తాఁచినయది—తాఁచుట*) *పారి. 1. 228.*

(*చ*) క్రియాజన్యవిశేషణములకువిభక్తి వివక్షించునపుడు అనుప్రయుక్త మగును.

వ. ఆర్ద్రంబును శుష్కంబును గానిదాన నముచి
దానవుండు దెగు. దశా. 2. 433.

గీ. విటుల కెకిమీని వీనిఁ గావింపనేని, యుగ్మలీ
నీకు దాసినై యుండుదాన. విప్ర. 2. 84.

వ... అనేకశోభనపరంపరలం దెలుపుచున్నయది
...ఆము. 1. 18.

5. పాదపూరణముగా నుపయోగింపఁబడును.

క. పాండవులవిభవ మదియా, ఖండలువిభవంబు
కంటెఁ గడు మిక్కిలియై. భార. నభా. 2.

క. ...మనఃప్రీతిద మగుచు నాదిపర్వం, బది
వినఁగా నొప్పు భారతాఖ్యంబగుచున్. భార.
ఆది. 1. 35.

6. కొన్నిపట్ల మహద్వాచకముగాఁ గూడ నుపయుక్తమై కన్పట్టుచున్నది. (చూ. ఇది.)

సీ. అది యెవ్వరని ప్రతీహారు లెవ్వరినన్నఁ
దన్నుఁగాఁ దలఁచి చిత్తమునునులుకు...
నైష. 3. 84.

అదియటులుండె—అది యాలాగుననుండనిమ్ము.

సీ. ...నావిభవంబు గానంగరాదు, గుప్తమై
యున్నదిగుహాయందు నానకిచ్చపుట్టి నప్పుడ
పొలిచితోఁచు, నదియటులుండె నీ వధికుండ
వల్పుల యెదుర బిజ్జులు వల్కఁగేటి పెంపు,
పొమ్ము... భార. శాం. 4. 392.

అదియిదియేల — అతిప్రసంగమేల, పలుమాటలేల.

ద్వి. అదియిదియేల నీవావధూమణికి, నొదుఁ
గుచుఁ దాసివై యుండఁగ వలయు. రం.
దా. అయో. 90. పా. 4. పం.

జ. అదిగాక, అదిగాన, అదిగావున, అదిగొ, అదిగో, అదె, అదేమొ, అదేమొకాని.

అదిగాక అవ్య. (√అది) మఱియు, అంతేకాక.

క. ఇదియెల్లను నదికారికి, విదితంబుగఁదెలుపఁ దగునె వెసఁ దెలుపనిచోఁ, దుదనేరమి మనదెస నగుఁనదిగా కిసొమ్ము నరువుమందు రిటంచున్. విప్ర. 5. 7. (ఇట్లే అదియుఁ గాక, అదియునుగాక, అదియునుంగాక. భా. ఉద్యో. 3. 16.)

అదిగాన—అదిగావున. (√అది)

ద్వి. ఆనుం క్తీవా రిప్పుడాడుచున్నార,లదిగాన గొలను పంచాప్సరం బయ్యె. రం. రా. అర. 150 పా. 19 పం.

అదిగావున అవ్య. (√అది) అందువలన, ఆకారణముచేత. (చూ. కాన, కావున.)

క. అదిగావునఁ గార్యార్థము, మదనగురుని కడకు నిపుడు మన మూఁక పో, విదితము గాదు...కుచేల. 1. 112.

అదిగొ—అదిగో. (√అది)

గీ. అమ్మ నీమాట మీఱరాదనుచు నదిగొ,నిలిపి వచ్చితి నొకనిందునీటుకాని. శుక. 3.301.

అదిగో—అదిగొ. అవ్య. ఇది కళగాను ద్రుతప్రకృతికముగాను గూడ కనఁబడుచున్నది. చూ. ఇదిగో. (క. అదుగో: అదో. త. అదో.) దూరవస్తువును చూపునపు డుపయుక్తమగును.

క. ఈకుధరేంద్రము లోకా, లోకపుబల్గోడదట్టిలో నికటాద్రుల్, మేకులుగా మెఱయుచు నది,గో కానఁగఁబడియెఁ దెల్లగొల్లెనభంగిన్. వరాహ. 7. 84.

ఉ. అచ్చెడుగుల్ ...వచ్చి రదిగోనని పౌరులు దల్లడిల్లఁగన్. ఉ. రా. 3. 18.

మ. అదిగో చూచితె బ్రహ్మచారివలె దైత్యారాతి యేతెంచె దశా. 5. 83.

అదితి సం. వి. ఇ. స్త్రీ. 1. కశ్యపునిభార్య. (దేవతలకు తల్లి) 2. పునర్వసునక్షత్రము.

అదితిజుఁడు సం. వి. అ. పుం. ఆదితేయుఁడు, వేలుపు.

అదిరి—అద్దిర. (అది+ర)

క. అదిచదివి కొంత సేపా,మదవతి నివ్వెఱఁగుకతనమ్రాన్పడి మఱియుం, జదివికొని యదిరి తారా, మదిరేక్షణ కింతభోగముకావనెనే. కువల. 5. 42.

అదిరయ్య (అదిర+అయ్య)=అద్దిర.

శా. నాభాగ్యం బదిరయ్య యీయతివయందం బిందు భావించి నా,కేభంగిం గవయంగఁ గల్గునని యూహింపన్....కువల. 3. 51

అదిరా—అద్దిర. (అది+రా)

క. అదిగని యూర్వశి నవ్వుచు, నదిరా మది తాయివంటి దనియెడుపలుకుం, జేదరె నుపమాన మొక్కటి, వెదకవలయు వీని మదికి విశ్వములోనన్. వాల్మీ. 3. 135.

అదిరిపడు అ. క్రి. (√అదురు. త. అదిర్ పడు.) ఉలికిపడు,

గీ. అదిరిపడి మేలుకని. హరి, ఉ. 7. 64.

అదిరిపాటు—అదరిపాటు. క్రి. విశ. (దబ్బాటుగా)

గీ, అప్రభావంబు గాదెన న్నదిరిపాటు, కాశి వెడలంగఁ ద్రోచె నిష్కారణంబ. కాశీ. 2. 157.

అదీనుఁడు సం. విశ. (అ. ఆ. అ) 1. దుఃఖము లేనివాఁడు, ఉల్లాసముగలవాఁడు, 2. ధీరుఁడు. 3. దరిద్రుఁడు కానివాఁడు.

అదుఃఖనవమి సం. వి. ఈ. స్త్రీ. భాద్రపదశుక్ల నవమి. (దీనియందు స్త్రీలు భావిసంవత్సర దుఃఖము తొలఁగుటకై దేవిని అరాధింతురు)

అదుకు—అతుకు. అ. క్రి. అంటుకొను,కూడు,అత్తు.

సీ. నిమ్మలు... తేరుమామిళ్లును నేరేళ్లుఁ గడుఁ జెల్వమై పండి వానిపై నదికియుండు. కు. సం. 6. 930.

క. తఱిగినతలలును నదుకును, వాఱి గోసిన నాలుకలను మసలక వచ్చుం, గఱకంఠుని భక్తులకని. యెఱుఁగరె సద్యఃప్రతాపు లీశ్వరభక్తుల్, శివ. సా. 187.

చ. అది గని సైనికుల్ గడు భయంబునఁ జేరి మహావలంబుతో, నదికినరీతి నున్న సవనాశ్వము...జై. భా. 4. 77.

స. క్రి. సంధించు, కలుపు, లగ్నముచేయు.

గీ. అమృతజంబాలమున సంధు లదికియదికి,
వేయు నక్షత్రముల నొక్క విధము వానిఁ,
జేర్చి విధి చందురునిఁగా నొనర్చెనేని, లలన!
నీమోము సరి సకళంకుఁ డితఁడు. వైష.
8. 189.

క. ఇది నీకోరినఫలమని, సుదతికి ననిరుద్ధుఁ
దెలుప చూపి యిటులనున్, మదినొచ్చి
నీకుఁ గూరిమి, యదికి నవలరాజుచుట్ట
మవునో కాఁడో. ఉ. హరి. 5. 191.

సీ. ప్రకృతార్థభావంబు పాదుకో నదుకుచు
నుపపత్తి యొందు నెతూర్జితముగ. ప్రభా.
2. 3.

వి. అతుకు; అదుకుకొనినతావు.

మ ...రవిదీప్తిం గ్రుంగి పాతాళగ,హ్వరముం
దూఱినవాని నీయదకుఁ ద్రాళ్లా తెచ్చు.
ఆము. 2. 66. కళా. 6. 52.

జ. అందదుకు, అదుకుకొను.

అదుకుకొను అ. క్రి. (√అదుకు – స్వార్థమున కొను) అదుకు.

ద్వి. మొదలికి నతికిన నదికికొత్తరులు. బస.
పు. 3. 1007. పం.

అదుబిదుకు వి. భయము.

ద్వి. ...గడిదొంగలై కూరి, నదనముల్ సొరఁ
బాఱి సవరేయి నాలఁ, బిదికి వెండియు
నదుబిదుకింత లేక, ...వ్రేలు వ్రేతలుఁజూడ
వెన్నలు, నేయి, పాలు గోపాలురపాలు
గావింప. అ. మ. క. 1. 33 పా. 1 పం.

అదుము స. క్రి. (క. అదుము, అదము.) 1, నొక్కు; దగ్గఱగా నొక్కు.

ఆ. ఎత్తికొని చనంగ నిమ్మగునట్లుగా, మెదలు
చున్న వ్రయ్య లదిమి రెంటి, భార. సభా.
1. 147:

క. ...అయ్యస్త్రంబున్, జలజాతుఁడు గని
పంచాం,గుళమాత్రము రథముధరణిఁగ్రుంగ
నదుముడున్. భార. కర్ణ. 3. 319.

2. నొంగఁదీయు, నిర్జించు.

సీ. ...పరమండలంబుల ధరణిపతుల, నదిమి
కప్పంబుల ముదముతోఁ గొనుచును బలిమి
నీయని భూమివలయపతుల, నుక్కడఁగించుచు. భార. ఆది. 1. 7.

3. పోఁగొట్టు, నశింపఁజేయు.

క. భూపాల భవజ్జనకుని, చూ పందఱమానస
ముల శోకము నదుమున్. భార. ఆశ్ర.
2. 18.

జ. అదుముడు.

అదుముడు వి. (√అదుము) అదుముట; పీడనము.
ఆం. భా 1. 150.

అదురు–అదరు.

(భయపడు)

క. ఆదురుదురే పగదాయకుఁ- జెదురుదురే
ధైర్యమెడలి జీవితవాంఛన్, ముదురుదురే
మూలల నరి, కెదురుదురేకాక శూరులెచ్చో
నైనన్. చంద్రా. *6. 96.*

జ. అదిరిపడు, అదిరిపాటు, అదురుగడ, అదుర్చు, అదురుఁగ్రోవి, ఆదురుఁద్రిక్క, అదురువేటు, అద్రుచు.

అదురుఁగ్రోవి–అదరుఁగ్రోవి. (√అదురు)

అదురుఁద్రిక్క వి. (√అదురు) పశురోగవిశేషము.
భార. విరా. 1. 286.

ఆ. నరిడిపుప్పుకప్పనావురు గడుపూఁద, యదురుఁ
ద్రిక్క యనఁగ నడరి మఱియుఁ, దెవులు
లెన్నియేని దవిలి యెంతయుమహో,గ్రంబు
లయ్యెఁ బశుగణంబునందు. హరి. పూ.
6. 45. (శ.ర.) 'అదరుఁద్రిక్క' ముద్రి.

అదురుగడు వి. (√అదురు)–అదరిపాటు.

క. ...మంచిముహూర్తం, బిది యని భార్గవ
నందను, లదురుగడఁ వచ్చి తెలుప నద్దశ
ముఖుఁడుఁ. ఉ. రా. 2. 257.

చ. అది మటుమాయలాఁడి యని యంటివిగా
యొకనాఁడు రానివాఁ, డదురుగడం దదీయ
నిలయంబున కేటికివచ్చె... సారంగ. 3.70,
3. 40.

అదురుగుండె వి. (√అదురు)–అదరుగుండె. (క. అదరుకుండిగె,) అదరువట్టిగుండెకాయ; పిఱికితనము.

ఆ, పేర్మి వదురుగుండె పిక్కచెదరు లేక, యుం
డవచ్చుఁ బేద యులుకు దక్కి, రమణ
గోఁచిపాత రాయఁడు దొంగల, మిండఁ
డనెడిమాటమేలు దెలిసి. కుచేల. 3. 47.

విణ. పిఱికివాఁడు.

(వ్యవ) వాఁడు వట్టిఅదురుగుండె. (గ్రా)

అదురుచే(ర్చు) – అద్రుచే (√అదురు) **అ. క్రి.** చలించు. వడఁకు.

మ. ధరణీచక్రముదిర్దరం దిరిగె మార్తాండుండు
గుంఠీభవ,త్కిరణుండయ్యెదిశావితానము
వడంకెఁ మిన్నదిర్చెఁ... భార. ద్రోణ.
5. 377.

అదురువేటు (√అదురు)–అదరువేటు.

అదువ విణ. (**సం.** అధ్రువమ్,) స్థిరము కానిది.

సీ....లాఁగలఁ గ్రుస్సి యదువకాఁపురి ముందు
నాఖుతతుల. ఆము. 6. 13.

వి. అద్దె. (**చూ.** అదువకాఁపు.)

అదువకాఁపు వి. (√అదువ) సిస్తునకు భూమి సేద్యము చేయురయితు, అద్దెకాఁపు.

ఆం, భా. 3. 29.

అదూరము సం. విణ. (అ. ఆ. అ.) దూరము కానిది, దగ్గఱది. .**వి. అ. న.** సామీప్యము.

అదూషితము సం. విణ. (అ. ఆ. అ.) 1. చెఱుపఁబడనిది. 2.కళంకములేనిది. 3.నిందింపఁబడనిది.

అదృక్కు(కుఁడు) సం. విణ. (శ్.) గ్రుడ్డివాఁడు.

అదృశ్యకరణము సం. వి. అ. న. కనఁబడకుండఁజేయుట. (ఇది ఇంద్రజాలక్రియలలో నొకటి)

అదృశ్యము సం. విణ. (అ. ఆ. అ.) 1. కనఁబడనిది. చూడశక్యము గానిది. 2. చూడఁదగనిది.

అదృష్టకర్ముండు సం. విణ, (న్. న్, ఆ. న్.) ఆచరణము ఎఱుఁగనివాఁడు, అనుభవము లేనివాఁడు.

శ్లో. కర్మస్వదృష్టకర్మా యః, శాస్త్రజ్ఞోఽపి
విముహ్యాతి. హితో. 3. 54.

అదృష్టచరము సం. విణ. (అ. ఆ. అ.) – అదృష్టపూర్వము.

అదృష్టపురుషము సం. వి. అ. పుం. ఇరువదివిధములగుసంధులలో నొకటి. (ఇందు మధ్యస్థుఁడు లేకయే రెండుతెగలవారునుసంధి చేసికొందురు)

అదృష్టపూర్వము సం. విణ. (అ.ఆ.అ.) పూర్వము చూడఁబడనిది.

అదృష్టఫలము సం. విణ. (అ. ఆ. అ.) తేలనిపర్యవసానము గలది. **వి. అ. న.** రాబోవుకర్మఫలము.

అదృష్టము సం. విణ. (అ. ఆ. అ.) 1. చూడఁబడనిది. 2. ఎఱుఁగఁబడనిది. **వి. అ. న.** 1. కర్మజన్యములై సుఖదుఃఖహేతువు లగుధర్మాధర్మములు-వీనిని మీమాంసకులు 'అపూర్వ' మందురు. 2. అగ్నిజలాదులవలని కీడు.

అదృష్టి సం. విణ. (ఇ.) చూపులేనిది, గ్రుడ్డిది. **వి. ఇ. స్త్రీ.** 1. రూషముచే క్రూరమైనచూపు. 2. చెడుదృష్టి, కనుఁబాటు. 3. కనఁబడకుండుట, దృష్టిలేమి.

అదె(దే) = అదిగో (√అది)

గీ. పోయెనదె వాఁడు రారె రారే యటంచుఁ,
బాఱి వారునుదానును బట్టుకొనుడు. ఆము.
6. 23.

అదేమొ(మో) అవ్య. (√అది) ఎందుచేతనో, ఏకారణముననో.

ఉ. ఇప్పు డదేమొ నాదుదురదృష్టమునం బరి
భావ మొందినా,ను...దశా. 2. 93.

అదేమొ(మో)కాని–అదేమొ. (√అది)

సీ...పలికి నే వచ్చుటఁ దెలుపుఁడనుచు, మంత్రుల
కెఱిఁగింప మంచిదె యనుట గా కెవ్వరుఁ
దెల్పరదేమొకాని. దశా. 2. 97.

అదేయము సం. విణ. (అ. ఆ. అ.) ఈయఁ దగనిది.

అదేశము సం. వి. అ. పుం. 1. తగనిచోటు. 2. దుష్టదేశము.

అదేశస్థుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. దుర్దేశమందున్నవాఁడు.2. స్వదేశమందు లేనివాఁడు.

అదోహము సం. వి. అ. పుం. 1. పాలు పితుకఁదగనికాలము. 2. పాలు పిదుక కుండుట.

అద్ద వి. (**సం.** అర్ధం. **ప్రా.** అద్ధం. **క.** అద్ద. **త.** అద్దం.) 1. నగము. (ఈయర్థమున వ్యస్త

ప్రయోగము లేదు) ఉదా: అర్ధరూపాయ.

2. అరసోల.

సీ. తనరారు సోల యంచనఁగ నికుంచాఖ్య
యర్ధ యంచనఁగఁ దదర్థ మొప్పు. ఆం. భా. 2. 270.

3. గోడ పరికుప్ప మొదలగువాని అడుగు భాగము, మట్టు.

జ. అద్దగోడ, అద్దమరాతిరి, అద్దమరెయి, అద్దమరే, అద్దమరేయి.

అద్దకము వి. (√అద్దు. క. అద్దక, అద్దికె.) బట్టలు మొదలగువానికి రంగు వేయుట.

అద్దగోడ వి. (√అద్ద) వంట చేయుస్థలమునకును భోజనము చేయుస్థలమునకును నడుమఁ బెట్టిన సిగముగోడ.

అద్దమరాతిరి వి. (√అద్ద. సం. అర్ధరాత్రః) నడురేయి.

చ...అద్దమరాతిరి కాడ బిచ్చముం, గొనునెప
మూని...చెన్న. 2. 30.

అద్దమరేయి—అద్దమరేయి. (√అద్ద)

గీ. అవనిసుర భామినియుఁ బోలె నద్దమరెయి,
స్వప్నమున వచ్చి...కుచేల. 1. 6.

అద్దమరే వి. (√అద్ద)—అద్దమరేయి. ఆము. 6.11.

అద్దమరేయి (√అద్ద)—అద్దమరాతిరి.

ఉ. అద్దమరేయిదాఁకఁ దొల మూరసి...పాండు. 3. 71.

అద్దము వి. (సం. అదర్శః. ప్రా. అద్దాఇ. త. అద్దం)

1. గాజుబిల్ల,

ఉదా: అద్దాలతలుపు, అద్దాలమేడ.

2. ముఖము మున్నగునవి ప్రతిఫలింపఁ జేయుటకై గాజులోహముమున్నగువానితోఁ జేసిన వస్తువు, దర్పణము. ఉ. హరి. 5. 157,

అద్ది—అది. ధ స్త్రీ. వై. 16, 41.

అద్దికము విజ. (సం, అధ్యక్షః. క. అద్దిక.) కనుపెట్టి చూచువాఁడు, అధ్యక్షుఁడు.

గీ....తాటోటుచేసి, యటమటింపకయుండఁబై
యద్దిః ముగ, నేవఁ దిరుగాడువిశ్వాసులెపుడు
మాకు, జాగిలంబులు సుమ్ము మాసామికాన.
సాంగ. 1. 73.

అద్దిర (అద్ది+ర)—అదిర, అదిరా, అద్దిరమ్మ, అద్దిరయ్య. అద్దిరా. అవ్య. ప్రశంసాదులతోఁ గూడిన ఆశ్చర్యమును దెలుపును.

ఉ. ఔర విలోచనాంబుజము లద్దిర ముద్దుల
నెమ్మొగంబు...శుక. 1. 278.

అద్దిరపాటు వి. ఏమఱిపాటు. ఆకస్మికత్వము.

చ. అని తలపోయ వానిపొలు పద్దిరపాటునఁ
జూచి విస్మయం, బనుపమలీలఁ దొట్టిన
భయంబును జిల్లర సేయ...శుక. 3. 585.

ఉ...ఒయార మొల్కఁగా, నావనజాతు లున్న
యెడ కద్దిరపాటున వచ్చి నిల్చినన్. కువల.
3. 57.

అద్దిరమ్మ—అద్దిర.

(భయముతోఁగూడినఆశ్చర్యమునుదెలుపును.)

గీ. అద్దిరమ్మ యనుచు నామైత్రి మూర్ఛిల్ల.
ప్రబోధ. 3. 78.

అద్దిరయ్య—అద్దిర.

(భయమునకు)

క...చూచి వనేచరు లేచినవెఱఁ, దవిలినమతి
నద్దిరయ్య దయ్యం బనుచున్. మనుచ. 4.
102.

అద్దిరా—అద్దిర. (అద్ది+రా)

(కోపమునకు)

సీ. అద్దిరా నీకుఁ గ్రొవ్వఱుగదేఁ జూతుగా కని
తల సూపక యడఁగువారు. భార. విరా.
3. 36.

(ప్రశంసకు)

సీ. అద్దిరా యెలనాఁగముద్దు రాజిలు మొగం
బిందునందుఁ గళంక మొందఁజేయు. ఇందు.
2. 188.

అద్దు స. క్రి (క. అద్దు — 1. రంగువేయు. 2. ముంచు.) 1 తాఁకించు, తగిలించు; అదుము.

చ. ...తత్పరిభుక్తముక్తమాల్యనికర మహీ
యుగ్మమున నద్దుచు నించుకసేపు రంజిలెన్.
ప్రభా. 5. 146.

ఆ....తమశిరంబు లల్లనల్ల. నద్దుచును దదీయ
మగుపాదయుగళి వ్రాసిచిరి... కళా. 1.
50. చంద్రా. 2. 105.

2. (రంగు) పట్టించు.

చ. అలక నిజీబులోఁ గుసుమ మద్దినపావడ దోఁప ...మనుచ. 6. 31.

3. ముంచు.

ద్వి. నిద్దముగా నీట నద్దుము పాల, నద్దుము మా కింక నన్యథా లేదు. బస. పు. 5. 161.

జ. అద్దకము, అద్దుకొను.

అద్దుకొను స. క్రి. (√అద్దు) తాఁకించు; అదుము.

గీ...భక్తిఁ జేరి, యతనిపదములు కన్నుల నద్దుకొనుచు. పరమ. 2. 222.

అద్దె(ద్దియ) వి. 1. బాడిగ, ఇల్లు బండి మున్నగు వానికై నియమితకాలమున కిచ్చు సొమ్ము.

సీ. ప్రేమ నెదురొక్కలు పెండ్లివారలకిచ్చి తెవులైనవారి కద్దెలకు నొసఁగి. హంస. 5. 10.

అద్ధా సం. అవ్య. సత్యము, యథార్థము (ఇది తెనుఁగున వ్యస్తముగా నుండదు)

శా. అద్ధావాగ్విబుధ మ్మహోవచనకవ్యాహార మహోవచస్సిద్ధమ్ము ... గెల్పుటుత్సవము నందెయ్యన్నథ మ్మంతయున్ ఆము. 4. 6.

అద్ధాపురుషుఁడు సం. వి. అ. పుం. సరియైన మనుష్యుఁడు, నిజముగా మనుష్యుఁడని చెప్పఁదగినవాఁడు.

అద్భుతము సం. విణ. (అ. ఆ. అ.) వింతయైనది, ఆశ్చర్యకరము. వి. అ. పుం. న. ఆశ్చర్యము. పుం. నవరసములలో నొకటి.

అద్భుతసారము సం. వి. అ. పుం. ఖదిరసారము, కవిరి.

అద్మరుఁడు సం. విణ. (అ. ఆ. అ.) మిక్కుటముగాఁ దినువాఁడు, తిండిపోతు.

అద్య సం. అవ్య. 1. ఈదినమందు. 2. ఈదినము, ఈకాలము. (దీనికి తెనుఁగున వ్యస్తప్రయోగము లేదు.)

అద్యతనము సం. విణ. (అ. ఈ. అ.) నేఁటిది; ఈకాలపుది. వి. అ. పుం. (వ్యాక) కడచిన రాత్రియొక్క అంత్యయామము మొదలుకొని రాఁబోవు రాత్రియొక్క ప్రథమయామము తుదవఱకు నుండుకాలము. (నిన్నటి యర్థరాత్రము మొదలు నేఁటియర్థరాత్రమువఱకు నుండుకాలము అని కొందఱు)

అద్యప్రభృతి సం. విణ. (ఇ.) నేఁడు మొదలుగాఁ గలది. క్రి. విణ. నేఁడు మొదలుకొని.

అధ్యమానము సం. విణ. (అ. ఆ. అ.) తినఁబడుచున్నది.

అద్యశ్వీనము సం. విణ. (అ. ఆ. అ.) 1. ప్రసవించుటకు సిద్ధముగా నున్నది, ఆసన్నప్రసవము. 2. నేఁడో రేపో సంభవించునది, ఆసన్నము.

అద్యావధి సం. విణ. (ఇ.) నేఁడు అవధిగాఁగలది. క్రి.విణ. 1. నేఁటివఱకు. 2. నేఁడు మొదలుకొని

అద్రి సం. వి. ఇ. పుం. 1. కొండ. 2. రాయి. 3. చెట్టు. 4. సూర్యుఁడు. 5. మానవిశేషము. 6. ఏడు అనుసంఖ్య.

అద్రికర్ణి సం. వి. ఈ. స్త్రీ. గిరికర్ణి, దింటెన (వృ. వి.)

అద్రికాకము సం. వి. అ. పుం. ఒకజాతికాకి, కొండకాకి.

అద్రికీల సం. వి. ఆ. స్త్రీ. భూమి.

అద్రికుక్షి సం. వి. ఇ. స్త్రీ. కొండగుహ.

అద్రిజ సం. వి. ఆ. స్త్రీ. 1. సింహాపిప్పలి (వృ.వి.) 2. పార్వతి.

అద్రిజము సం. విణ. (అ. ఆ. అ.) పర్వతమునఁ బుట్టినది. వి. అ. న. 1. సిలాజిత్తు. 2. గైరికాదిధాతువు.

అద్రిజాతము సం. విణ. (అ. ఆ. అ.) పర్వతమునఁ బుట్టినది. వి. అ. పుం. 1. కార్చిచ్చు. 2. హంస. 3. రూపము. 4. పరమాత్మ.

అద్రిద్రోణి సం. వి. ఇ, ఈ. స్త్రీ. 1. కొండకనుమ. 2. కొండవాఁగు.

అద్రిభి(త్తు)దుఁడు సం. వి. ద్. పుం. ఇంద్రుఁడు.

అద్రిభువు సం. విణ. (ఊ. ఊ. ఉ.) 1. పర్వతమందుఁబుట్టినది. 2. పర్వతమువలనఁ బుట్టినది. వి. ఊ. స్త్రీ. 1. గిరికర్ణి (వృ.వి.) 2. పార్వతి.

అద్రిసారము సం. వి. అ. పుం. అశ్మసారము, ఇనుము.

అద్రుచు అ. క్రి. (√అదురు) – అదరుచు(ర్చు) (ఇందలి అకారము లఘువు)

ఆ. కురిసెఁ బుష్పవృష్టి సురదుందుభిధ్వనుల్.
సెలఁగె సకల భువనవలయ మద్రువ. భార.
ఆది. 5. 124.

గీ. వాయువేగంబులైనతద్వాహనములు,
భీష్ముతేరెత్తికొని పాఱెఁ బృథివి యద్రువ.
భార. భీష్మ. 2. 82. భార. సభా. 1.211.
నైష. 7. 86.

అద్వయము సం. వి. అ. న. అద్వైతము.

అద్వయవాది సం. వి. న్. పుం. 1. సమస్తమును చిత్స్వరూపముదానికంటె రెండవది లేదని వాదించువాఁడు, అద్వైతి. 2. బుద్ధుఁడు.

అద్వయానందము సం—అద్వైతానందము.

అద్వయుఁడు సం. వి. అ. పుం. బుద్ధుడు. (హే మ. ని)

అద్వారము సం. విశ. (అ. ఆ అ.) 1—ద్వారము లేనిది—దుర్గమము, ప్రవేశింప శక్యము కానిది. 2. ఉపాయశూన్యము వి. అ. న. ద్వారవ్యతిరిక్తప్రదేశము. మను. 4. 78.

అద్వితీయము సం. విశ. (అ. ఆ. అ.) 1. రెండవది లేనిది. 2. సాటిలేనిది. 3. తోడు లేనిది. ఒంటరి. 4. ఒక్కటి, ఏకము.

అద్వైతము సం. విశ. (అ. ఆ. అ.) 1. రెండు విధములు కానిది. ఒక్కరూపైనది. 2. భేదము లేనిది. వి. అ. న. 1. రెండుకామి, ఏకత్వము, అభేదము; జీవబ్రహ్మైక్యము. 2. బ్రహ్మము. 3. ఐక్యమును బోధించుమతము.

అద్వైతవాది సం—అద్వయవాది. 1.

అద్వైతానందము సం. వి. అ. పుం. జీవబ్రహ్మైక్యానుభవమువలనఁ గలుగుఆనందము.

అద్వైతి సం. వి. న్. పుం. జీవేశ్వరైక్యమును బోధించుమతమువాఁడు.

అధఃకరణము సం. వి. అ. పుం. క్రిందుపఱుచుట; తక్కువపఱుచుట.

అధఃకరించు సం. స. క్రి. క్రిందుగాఁ జేయు, క్రిందుపఱచు; అవమానపఱుచు.

గీ. వినుము నీ చెప్పినట్టుల నరినొరులఁ, ధఃక
రించుట లోకహితంబు గాదు. భార. కర్ణ.
8.25. వరాహ 10.82.

అధఃకారము సం. వి. అ. పుం. క్రిందువఱుచుట, తక్కువపఱుచుట.

అధఃకృతము సం.—అధరితము.

అధఃక్రియ సం. వి. ఆ. స్త్రీ—అధఃకరణము.

అధఃఖననము సం. వి. అ. న. క్రింద త్రవ్వుట.

అధఃపాతము సం. వి. అ. పుం. అధోగతి.

అధఃపుష్పి సం. వి. ఈ. స్త్రీ. 1. అవాక్పుష్పి, సదాప (వృ.వి.). 2. గోజిహ్వా, బెండ (వృ.వి.).

అధనుఁడు సం. విశ. (అ. ఆ. అ.) ధనము లేనివాఁడు, దరిద్రుఁడు.

అధమభృతకుఁడు సం.—అధమభృతుఁడు.

అధమభృతుఁడు సం. వి. అ. పుం. నీచసేవకుఁడు. (భృత్యులు మూఁడువిధములు: ఆయుధీయుఁడు ఉత్తమభృతుఁడు. కృషీవలుఁడు మధ్యమభృతుఁడు. భారవాహి అధమభృతుడు.)

అధమము సం. విశ. (అ. ఆ. అ.) తక్కువైనది, నీచము.

అధమర్ణి సం. విశ (న్. నీ. న్.) అధమర్ణుఁడు.

అధమర్ణికుఁడు సం.—అధమర్ణుఁడు.

అధమర్ణుఁడు సం. విశ. (అ. ఆ. అ.) అప్పు పుచ్చుకొనువాఁడు. (వ్యతి—ఉత్తమర్ణుఁడు.)

అధమాంగము సం. వి. అ. న. పాదము (వ్యతి - ఉత్తమాంగము.)

అధమార్ధము సం. వి. అ. న. దేహమునందు బొడ్డునకుఁ గ్రిందిభాగము.

అధరకము సం. వి. అ. న. కుచములయందు చేయుచుంబనము.

సీ. చెవుల నిమిత్తంబు చెక్కుల స్ఫుటితంబు...
చనుదోయి నధరకంబు. హంస. 5. 148.

అధరకాయము సం. వి. అ. పుం. దేహముయొక్క క్రిందిభాగము.

అధరపానము సం. వి. అ. న. పెదవి క్రోలుట, మోవి యానుట.

అధరమధువు సం. వి. ఉ. న. అధరామృతము.

అధరము సం. విశ. (అ. ఆ. అ.) 1. క్రిందిది. 2. హీనము, నీచము. వి. అ. పుం. క్రిందిపెదవి; పెదవి.

అధరామృతము సం. వి. అ. న. మోవితేనె.

అధరితము సం. విణ. (అ. ఆ. అ.) 1. క్రిందుపఱుపఁబడినది. 2. తక్కువపఱుపఁబడినది,

అధరీకృతము సం.—అధభూతము.

అధరీభూతము సం. విణ. (అ. ఆ. అ.) తక్కువపడినది, కీడ్పడినది.

అధరోత్తరము సం. విణ. (అ.ఆ.అ.) వ్యత్యస్తము, తాఱుమాఱైనది. విణ. అ. న. (రూ. అధరోత్తరములు.) 1. క్రిందిదియు మీఁదిదియును. 2. తక్కువదియు ఎక్కువదియును.

అధరోష్ఠము సం. వి. అ. పుం. క్రింది పెదవి.

అధర్మము సం. విణ. (న్. న్. అ, న్.) ధర్మము లేనిది. వి. అ. పుం. 1. విరుద్ధధర్మము, పాపము. 2. ధర్మవిరుద్ధమగుకార్యము. (హిం, మొ.)

అధర్మి సం. విణ. (న్. ణీ. న్.) ధర్మము లేనిది, దుష్టము.

అధర్మ్యము సం. విణ. (అ. ఆ. అ.) ధర్మమునుండి తొలఁగినది, అన్యాయము: దుష్టము.

అధవ సం. వి. ఆ. స్త్రీ. విధవ, భర్తలేనిస్త్రీ.

అధశ్చరుఁడు సం. విణ. (అ. ఈ. అ.) క్రింద తిరుగువాఁడు. వి. అ. పుం. దొంగ.

అధశ్శయుఁడు సం.—అధశ్శయ్యుఁడు.

అధశ్శయ్య సం. వి. ఆ. స్త్రీ. 1. నేల పరుండుట. మను. 2. 108. 2. క్రింద వేసినపక్క.

అధశ్శయ్యుఁడు సం. విణ. (అ. ఆ. అ.) నేలను పరుండువాఁడు.

అధశ్శిర(స్సు)ము సం. విణ. (స్.) అధోముఖముగా నున్నది. వి. స్. న. నరకభేదము.

అధస్ సం. అవ్య. (దిగ్దేశకాలములందు) 1. క్రిందు. 2. క్రిందినుండి. 3. క్రింద. (దీనికి తెనుఁగున వ్యస్త ప్రయోగము లేదు.

ఉదా: అధఃపతితము, అధోగామి, అధోముఖము. అధోంశుకము, అధఃఖననము, అధస్స్థితుఁడు మొ.

అధస్తనము సం. విణ. (అ. ఈ. అ.) 1. క్రింద నున్నది. 2. పూర్వపుది

అధస్పదము సం. వి. అ. న. 1. అఱికాలు. 2. కాలిక్రిందిచోటు.

అధామార్గవము సం. వి. అ. పుం. అపామార్గము, ఉత్తరేను (వృ. వి.)

అధి సం. అవ్య. తెనుఁగున వృత్తియందుండి తఱచుగా నీ క్రిందియర్థములనిచ్చును. 1. అధికము.

ఉదా: అధిరాజు. అధిభోజనము (—అధికభోజనము.)

2, అధిరూఢము.

ఉదా: అధిజ్యము, అధిరథుఁడు.

3. కొన్నిచోట్ల నిరర్థకముగానే యుండును

ఉదా: అధిజననము — జననము. అధివాసము- వాసము, నివాసము,

అధికమాసము సం. వి. అ. పుం. మలమాసము, సూర్యసంక్రమణము లేని చాంద్రమాసము,

అధికము సం, విణ. (అ. ఆ. అ.) ఎక్కువది, పెద్దది, గొప్పది: అదనము. వి. అ. పుం. (అలం) ఆధారాధేయములకు అనురూప్యము లేమిని దెలుపునట్టియొక అర్థాలంకారము.

లక్ష్యము: చతుర్దశభువనములను గర్భమందుఁ దాల్చిన శ్రీమహావిష్ణువు సముద్రపై నొకమూల శయనించినాఁడు.

అధికరణభోజకుఁడు సం. వి. అ. పుం. న్యాయాధికారి, ధర్మాధికారి.

అధికరణమండపము సం. వి. అ. పుం. న. న్యాయవిచారస్థలము, కచ్చేరిచావడి.

అధికరణము సం. వి. అ. న. 1. అధికారమునందు నియోగించుట. 2, అధికారము. 3. (వ్యాక) సప్తమీకారకము, కర్తృకర్మద్వారమున క్రియాశ్రయం బగు కారకము. 4. ఆధారము, ఆశ్రయము. 5. (మీమాంస) విచారణీయవిషయము సందేహము పూర్వపక్షము ఉత్తరము నిర్ణయము అను అయిదింటితోఁ గూడిన గ్రంథభాగము. 6. న్యాయవిచారణస్థలము.

అధికరణి సం. విణ. (న్. నీ. న్,) అధికారి.

అధికరణికుఁడు సం. వి. అ. పుం. 1. న్యాయవిచారణకర్త. 2. రాజకీయోద్యోగస్థుఁడు.

అధికరించు సం. న. క్రి. 1. నేర్చు, అభ్యసించు.

సీ. అధికరించితి వస్మదాచార్యకంబునఁ జతురంబు లగుదివ్యసాధనములు. హరి, 7.144.

2. ప్రధానముగాఁ జేసికొను.

వ. మత్స్యపురాణంబులోన గాయత్రి నధికరించి ధర్మవిస్తరంబును వృత్రాసురవధంబును నెందుఁ జెప్పంబడు నదియ భాగవతం బని బలుకుటంజేసి యీపురాణంబు శ్రీమహాభాగవతం బన నొప్పుచుండు. భాగ. 1.35.

3. వహించు, పూను.

వ. వరుణుండు ప్రత్యగ్దిశానుశాసియై నిలిచెఁ గుబేరుం డుత్తరహరిత్పాలనం బధికరించె. హరి. ఉ. 10. 267.

4. అధిష్ఠించి అధికారిగా నుండి నడపు.

సీ. కార్యవర్గంబును గారణసంఘంబు నధికరించి చరించు నాత్మతత్త్వ. మధ్యాత్మ మనఁబడు. భాగ. 1. 56.

అధికర్మకరుఁడు సం. విణ. (అ. ఈ. అ.) 1. సేవకుఁడు. 2. పనివాండ్రపై యధికారి. (మేస్త్రి)

అధికర్మము సం. వి న్. న. 1. గొప్పకార్యము. 2. అధికారము.

అధికర్మికుఁడు సం. వి. అ. పుం. అంగళ్ళనుండి వర్తకులవలన సుంకములు మొదలగునవి పుచ్చుకొనుటకు నియుక్తుఁడైనవాఁడు, ఘట్టాధ్యక్షుఁడు, సుంకరి.

అధికర్ముఁడు సం. వి. న్. పుం. పరిపాలనకర్త, అధికారి.

అధికాంగము సం. విణ. (అ. ఆ. ఈ. అ.) ప్రమాణములోఁ గాని సంఖ్యలోఁ గాని అధికమైన యవయవములు గలది. వి. అ. న. యోధులు కవచము గట్టిగానుండుటకై కట్టెడి నడికట్టు.

అధికాధికము సం. విణ. (అ. ఆ. అ.) అత్యధికము.

అధికామము సం. విణ. (అ. ఆ. అ.) ఎక్కువ వాంఛగలది. వి. అ. పుం. తీవ్రవాంఛ.

అధికారము సం. వి. అ. పుం. 1. అధ్యక్షత, పై యధికారిగానుండి చూచుట. 2. ఉపక్రమము. (వై.ని.) 3. పరిపాలనము. దొరతనము. 4. స్వామ్యము. 5, కర్మాచరణాదులకు అర్హత. 6. ఆశ్రయము, స్థానము.

ప. మహాత్ములు పురుషాధికారం జ్యోతిః. మాళవి. 1, 7. గణనము, లెక్కించుట.

శ్లో. సంసత్సు జాతే పురుషాధికారే,న పూరణీతం సముపైతి సంఖ్యా. సం. కిరా. 3.50.

8. (వ్యాక) వాక్యాంతరోపకారక మగుశబ్దవిశేషము; ఉత్తరసూత్రములతోఁ గలసి అన్వయించు ప్రధానసూత్రము.

అధికారస్థుఁడు సం. విణ. (అ. ఆ. అ.) ఉద్యోగస్థుఁడు.

అధికారి సం. విణ. (న్. ఈ. న్.) అధికారము గలవాఁడు,

అధికృతి సం. వి. ఇ. స్త్రీ. అధికారము.

అధికృతుఁడు సం. విణ. (అ. ఆ. అ.) అధికారమునం దేర్పఱుపఁబడినవాఁడు.

అధికృత్యము సం. వి. అ. న. అధికర్మము.

అధిక్రమణము సం. వి. అ. న.—అధిక్రమము.

అధిక్రమము సం. వి. అ. పుం. 1. ఎక్కుట. 2. పైఁబడుట, దండెత్తుట.

అధిక్రియ సం. వి. ఆ. స్త్రీ. అధికారము.

అధిక్షిప్తము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఉంపఁబడినది, స్థాపితము. 2. నిందితము, తిరస్కృతము. 3. బెదరింపఁబడినది. 4. ప్రేరితము. 5. త్రోసివేయఁబడినది, చిమ్మఁబడినది.

అధిక్షేపము సం. వి. అ. పుం. 1. దూఱుట, నిందించుట. 2. త్రోసిపుచ్చుట. 3. తిరస్కరించుట. 4. స్థాపనము. 5. పురకొలుపుట, ప్రేరణము.

అధిక్షేపించు సం. స. క్రి. 1. ధిక్కరించు; తృణీకరించు.

వ. వేఁటపంతంబు దప్పి మమ్ము నధిక్షేపించితి వీతప్పునకుఁ దపసివి గాన నిన్ను శిక్షింపను. హర. 7. 61.

2. పాఱఁదోలు.

వ. గంధర్వుల బంధించి గుహ్యకుల సంహరించి యక్షుల నధిక్షేపించి ఖేచరుల గీటడంచి. హర. 3. 9.

3. ఆక్షేపించు.

వ. దుర్మదంబున ద్రోణాచార్యుల నధిక్షేపింపవచ్చునంతియకాక...దుర్జయుండగునర్జుననకుఁ బలసూపవచ్చునే. భార. విరా. 4. 195.

అ. క్రి. దోషమారోపించు, నేరముమోపు.

వ. అందఱుఁగూడి యొక్కట నచ్చేడియమీఁద నధిక్షేపించి. హరి. పూ. 5. 227.

అధిగంత సం. విశే. (ఋ. త్రీ. ఋ.) పొందువాఁడు.

అధిగంతవ్యము సం. — అధిగమ్యము.

అధిగతము సం. విశే. (అ. ఆ. అ.) పొందఁబడినది, సంపాదింపఁబడినది. 2. చదువఁబడినది, చక్కఁగా నేర్చుకొనఁబడినది; తెలిసికొనఁబడినది.

అధిగమనము సం. వి. అ. న.—అధిగమము.

అధిగమనీయము సం.—అధిగమ్యము.

అధిగమము సం. వి. అ. పుం. 1. పొందుట, పడయుట. 2. చదువుట. నేర్చుట. 3. తెలిసికొనుట. 4. ధనప్రాప్తి, లాభము. 5. ఒప్పుకొనుట, స్వీకారము.

అధిగమించు సం. స. క్రి. 1. పొందు.

గీ. ...పార్థివేంద్రు నధిగమించి. వసు. 1.44.

2. ధరించు, తాల్చు.

గీ. అట్లుకాంకని మునివేషమధిగమించి. రామా. 7. 26. 2.

3. చదువు.

వ. సువ్రతుండనై వేదంబు లధిగమించి నిఖిల విద్య లభ్యసించి. మార్క. 5. 266.

4. తెలిసికొను.

సీ. గంధంబు ఘ్రాణంబ కాని తక్కినయాఱు నధిగమింపఁగ నోపవు. భార. అశ్వ. 2. 29.

అ. క్రి. 1. ప్రవర్తించు.

గీ. అవని ససహాయశూంత నధిగమించు... విరుద వరాహమూర్తి. వసు. 1. 68.

2. చొచ్చు, ప్రవేశించు.

సీ. ...అచ్యుతుం డఖిలభూతములందు నధిగమించి, భువనప్రపంచంబుఁ బుట్టింప మదిఁగోరి...పద్మ. 6. 16.

అధిగమ్యము సం. విశే. (అ. ఆ. అ.) పొందఁదగినది. 2. తెలిసికొనఁదగినది.

అధిగామి సం. విశే. (న్. నీ. న్.) 1. పొందువాఁడు. 2. తెలిసికొనువాఁడు.

అధిగుణము సం. విశే. (అ. ఆ. అ.) 1. గొప్పగుణములు గలది. 2. ఎక్కుపెట్టఁబడినది(విల్లు). వి. అ. పుం. గొప్పగుణము.

అధిజిహ్వ సం. వి. ఆ. స్త్రీ. 1. చిఱునాలుక, కొండనాలుక. 2. నాలుకయందుఁగాని కొండనాలుకయందుఁగాని కలిగెడువాఁపు. (రోగవిశేషము).

అధిజిహ్వము సం. వి. అ. పుం. — ఒకటికంటె అధికమగుజిహ్వాలు కలది - సర్పము, ద్విజిహ్వము.

అధిజిహ్విక సం. — అధిజిహ్వ.

అధిజ్యము సం. విశే. (అ. ఆ. అ.) మోపెట్టినది, ఎక్కిడినది. (విల్లు)

అధిత్యక సం. వి. ఆ. స్త్రీ. కొండమీఁదినేల, నెత్తము.

అధిదంతము సం. వి. అ. పుం. పంటిమీఁద మొలచిన పల్లు. (దంతరోగవిశేషము.)

అధిదేవత సం. వి. ఆ. స్త్రీ. 1. అధిష్ఠించియుండు దేవత, అభిమానిదేవత. 2. దేవుఁడు, సర్వాధిపతియగు పరమేశ్వరుఁడు,

అధిదేవనము సం. వి. అ. న. 1. నెత్తపలక, జూదమాడుపలక. 2. జూదమాడుచోటు.

అధిదేవుఁడు సం. వి. అ. పుం. అధిదేవత.

అధిదైవతము సం. వి. అ. న. — అధిదేవత.

అధిదైవము సం.—అధిదైవతము.

అధినాథు(ధు)ఁడు సం. వి. అ. పుం. సర్వాధికారి.

అధిపతి సం. విశే. (ఇ. ఇ, త్రీ. ఇ.) అధిపుఁడు, ప్రభువు. వి. ఇ. పుం. తలలోని యొకభాగము. (ఇట గాయము తగిలినతోడనే మరణము కలుగునని సుశ్రుతము).

అధిపుఁడు సం. వి. అ. పుం. ఏలిక, రాజు.

అధిపురుషుఁడు సం. వి. అ. పుం. పరమేశ్వరుఁడు,

అధిప్రజుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. పెక్కుబిడ్డలు గలవాఁడు, 2. పెక్కుప్రజలు కలఁవాఁడు. (రాజు)

అధిభువు సం. విశే. (ఊ. ఊ. ఉ.) అధిపతి, నాయకుఁడు.

అధిభూతము సం. వి. అ. న. — భూతములందెల్ల వర్తించుచుండునది—పరమాత్మ.

అధిమంథనము సం. వి. అ. న. 1. నిప్పునకై కఱ్ఱ తరుచుట. నిప్పునకై మథించుకఱ్ఱ. (అరణి, మొ.)

అధిమంథము సం. వి. అ. పుం. 1. తీవ్రమైన నేత్రరోగవిశేషము. 2. అధిమంథనము.

అధిమంథితుఁడు సం. విణ. (అ. ఆ. అ.) అధిమంథమను నేత్రరోగముకలవాఁడు.

అధిమాంసకము సం. వి. అ. పుం. ఇగుళ్ళ వెనుక పుట్టినపుండు. దంతరోగవిశేషము.

అధిమాంసము సం. వి. అ. పుం. కంటితెల్లగ్రుడ్డునందు కండ పెరుఁగు నేత్రరోగవిశేషము.

అధిమాత్రము సం. విణ. (అ. ఆ. అ.) అధికప్రమాణము కలది.

అధిమాసము సం—అధికమాసము.

అధియోగము సం. వి. అ. పుం. (జ్యోతి) ప్రయాణాదులకు శుభకరమైన యోగము.

అధియోధుఁడు సం. వి. అ. పుం. మేటిజోదు.

అధిరథుఁడు సం. విణ. (అ. ఆ. అ.) రథముమీఁద నున్నవాఁడు. వి. అ. పుం. 1. సారథి. 2. కర్ణుని పెంపుడుతండ్రి యగు సూతుఁడు.

అధిరాజు సం. వి. అ. పుం. సమ్రాట్టు, చక్రవర్తి.

అధిరాజ్యము సం. వి. అ. న. గొప్పరాజ్యము: రాజ్యము.

అధిరాట్టు(టు) సం. విణ. (ట్.) అధికశోభాయుక్తుఁడు. వి. ట్. పుం—అధిరాజు.

అధిరూఢము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఎక్కినది. 2. పెరిఁగినది. 3. హెచ్చినది.

అధిరోపణము సం. వి. అ. న. ఎక్కించుట; ఎత్తుట.

అధిరోహణము సం. వి. అ. న. 1. ఎక్కుట. 2. ఎక్కించుట; ఎత్తుట.

అధిరోహణి సం. వి. ఈ. స్త్రీ. నిచ్చెన; మెట్లవరుస.

అధిరోహము సం. వి. అ. పుం. ఎక్కుట.

అధిరోహి సం. విణ. (న్. నీ. న్.) ఎక్కువాఁడు.

అధిరోహించు సం. స. క్రి. ఆరోహించు, ఎక్కు.

వ. ఉత్తుంగతరదివ్యయానల లామంబు... అధిరోహించి. ఉ. రా. 7. 205.

అధిరోహుఁడు సం. విణ. (అ. ఆ. అ.) ఎక్కువాఁడు; గజాదులపయి నెక్కువాఁడు. (మావటివాఁడు. మొ.)

శ్లో... శాయయతి... గజపతిమధిరోహః. శిశు. 11. 8.

అధివసించు(సియించు) సం. అ. క్రి. నివసించు; కూర్చుండు.

వ. సహోదరియైనమహోదధికన్యకచందంబునఁ గెందమ్మి నధివసించెనో యన శోణమణిభాజనంబుల నున్నవారణి. వరాహ. 4. 155.

గీ. అచట నొకరెండుదివసంబు లధివసించి, కదలి చేరెను... రంగా. 2. 131.

క.... హేమమయాసనముల నధివసియింపఁగ, వరాహ. 10. 4.

2. ఉండు.

సీ. భ్రూవల్లరీయుగ్మమునకు మధ్యంబున నానందవనతీర్థ మధివసించు కాశీ, 2. 117.

అధివాసనము సం. వి. అ. న. గంధమాల్యాది సంపర్కముచే పరిమళింపఁ జేయుట. 2. దేవతాప్రతిష్ఠ, యజ్ఞారంభమునకుఁ బూర్వము చేయు దేవతావాహనపూజాదికము,

అధివాసము సం. వి. అ. పుం. 1. ఉనికిపట్టు, నివాసము. 2. అడిగిన దిచ్చువఱకుఁ గదలనని భోజనము చేయకుండ చలపట్టి కూర్చుండుట. 3. యజ్ఞము నారంభించుటకు ముందటిదినమునఁ జేయు దేవతాస్థాపనాదికర్మము. 4. గంధమాల్యాదులు ధరించుట. 5. పరిమళము.

అధివాసి సం. విణ. (న్. నీ. న్.) 1. నివసించువాఁడు. 2. పరిమళింపఁ జేయువాఁడు.

అధివాసించు సం. స. క్రి. పరిమళింపఁ జేయు.

వ. నిశ్వాసధారాసారంబుల వాసాగారం బధివాసించు నెడనెడ. నైష. 7. 187.

అధివాసితము సం. విణ. (అ. ఆ. అ.) పరిమళింపఁ జేయఁబడినది.

అధివాసుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. కాఁపురముండువాఁడు. 2. ఇరుగుపొరుగువాఁడు.

అధివాహనము సం. వి. అ. న. 1. కొనిపోవుట. 2. మీఁది కెత్తుట.

అధివిన్న సం. వి. ఆ. స్త్రీ. తాను బ్రతికియుండఁగా మఱియొకదానిని పెండ్లాడినమగఁడుస్త్రీ.

అధివేత్త సం. వి. ఋ. పుం. భార్య యుండఁగా మఱియొకదానిని పెండ్లాడినపురుషుఁడు.

అధివేదనము సం. వి. అ. న.—అధివేదము.

అధివేదము సం. వి. అ. పుం. భార్యయుండఁగా మరలఁ బెండ్లాడుట.

అధిశయితము సం. విణ. (అ. ఆ. అ.) పరుండినది.

అధిశ్రవణము సం. వి. అ. న. పాచనము వండించుట.

అధిశ్రయణము సం. వి. అ. న. ప్రొయ్యిమీఁదఁ బెట్టుట; ప్రొయ్యిమీఁదఁ బెట్టి వండుట.

అధిశ్రయణి సం. వి. ఈ. స్త్రీ. ప్రొయ్యి.

అధిశ్రయము సం. వి. అ. పుం. 1. ఆశ్రయము. 2. ప్రొయ్యిమీఁదఁ బెట్టి వండుట.

అధిషవణము సం. వి. అ. న. 1. సోమరసము పిడిచి తీయుటకై తోలు మున్నగువానితోఁ జేయఁబడిన పనిముట్టు. 2. సోమరసము పిడుచుట, అభిషవము.

అధిష్ఠాత సం. విణ. (ఋ. త్రి. ఋ.) 1 అధ్యక్షుఁడు; నియామకుఁడు. 2. అధిదేవత.

అధిష్ఠానము సం. వి. అ. న. 1. దగ్గఱ నుండుట. 2. వసించుట. 3. ఉనికిపట్టు, వాసస్థానము. 4. ఆధారము, ఆశ్రయము. 5. చక్రము, బండికన్ను. 6. ప్రాభవము, అధికారము; పలుబడి. 7. ఒకానొక పట్టనము.

అధిష్ఠించు సం. స. క్రి. ఆశ్రయించు, ఉనికిపట్టుగాఁ జేసికొను.

వ. అప్పరమధామంబు నే నధిష్ఠించి...పాం. డు. 2. 80.

అధిష్ఠితము సం. విణ. (అ. ఆ. అ.) 1. నివాసముగాఁ జేసికొన్నది, ఆశ్రయించినది. 2. ఆశ్రయింపఁబడినది, నివాసముగాఁ జేసికొనఁబడినది. 3. నియంత్రితము, నడపఁబడినది. 4. ఎక్కఁబడినది.

అధీకారము సం.—అధికారము.

అధీతము సం. విణ. (అ. ఆ. అ.) 1. చదువఁబడినది. 2. జ్ఞప్తియం దుంచుకొనఁబడినది.

అధీతి సం. విణ. (న్. సి. న్.) చక్కఁగాఁ జదివినవాఁడు. వి. ఇ. స్త్రీ. 1. అధ్యయనము, చదువుట. 2. జ్ఞప్తిలోనుంచుకొనుట.

అధీనము సం. విణ. (అ. ఆ. అ.) లోఁబడినది, వశమైనది.

అధీమంథము సం.—అధిమంథము.

అధీయమానము సం. విణ. (అ. ఆ. అ.) చదువఁబడుచున్నది.

అధీయానుఁడు సం. వి. అ. పుం. చదువుకొనుచున్నవాఁడు, విద్యార్థి.

అధీర సం. వి. ఆ. స్త్రీ. 1. మెఱపుఁదీగ. 2. శృంగార నాయికాభేదము. (రోషమునఁ బరుషవాక్యములాడి భర్తను ఖేదపెట్టునది మధ్యాధీర. తర్జనతాడనములచే భర్తను పీడించునది ప్రౌఢాధీర.)

అధీరము సం. విణ. (అ. ఆ. అ.) 1. పిఱికిదైనది; కలవరపడునది. 2. నిలుకడ లేనిది; చంచలము, కదలునది. 3. మూఢము.

అధీశుఁడు సం. వి. అ. పుం. ప్రభువు.

అధీశ్వరుఁడు సం.—అధీశుఁడు.

అధిష్టము సం. వి. అ. పుం. సత్కారపూర్వకముగా ఇష్టకార్యమందుఁ బ్రవర్తింపఁ జేయుట.

అధీష్టుఁడు సం. విణ. (అ. ఆ. అ.) సత్కారపూర్వకముగా ఇష్టకార్యమందుని యోగింపఁబడినవాఁడు.

అధునాతనము సం. విణ. (అ. ఈ. అ.) ఇప్పటిది. ఆధునికము,

అధురము సం. విణ. (అ. ఆ. అ.) భారములేనిది. (శకటము. మొ.)

అధృతి సం. విణ. (ఇ.) ధృతి లేనివాఁడు. వి. ఇ. స్త్రీ. 1. అధైర్యము. 2. ఇంద్రియనిగ్రహములేమి. 3. సౌఖ్యములేమి. 4. సంతోషములేమి.

అధృష్టుఁడు సం. విణ. (అ. ఆ. అ.) పెంకెతనములేనివాఁడు, అడఁకువ గలవాఁడు.

అధృష్యుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. ఎదిరింపరానివాఁడు, తలపడ రానివాఁడు; డాయరానివాఁడు. (వ్యతి: అభిగమ్యుఁడు) 2. సిగ్గరి 3. అప్రగల్భుఁడు.

అధైర్యము సం. విశే. (అ. ఆ. అ.) ధైర్యము లేనిది. వి. అ. న. ధైర్యములేమి, మనస్సు కుదురులేమి, దిట్టతనములేమి.

అధోంశుకము సం. వి. అ. న. క్రిందివస్త్రము, కట్టుబట్ట.

అధోక్షజుఁడు సం. వి. అ. పుం.—జితేంద్రియులకుఁ బ్రత్యక్షమగువాఁడు—విష్ణువు.

అధోగంత సం. వి. ఋ. పుం. మూషికము, ఎలుక.

అధోగతి సం. వి. ఇ. స్త్రీ. 1. క్రిందఁబడుట. 2. కీడ్పాటు, తక్కువస్థితి. 3. నరకమునుబొందుట.

అధోగమనము సం. వి. అ. న. — అధోగతి.

అధోగతుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. క్రిందికిఁ బోయినవాఁడు. 2. తక్కువస్థితికిఁ బోయిన వాఁడు.

అధోఘంట సం. వి. ఆ. స్త్రీ. — క్రిందినుండియు గంటల వంటి కాయలు — అపామార్గము, ఉత్తరేను (వృ.వి.)

అధోజానువు సం. వి. ఉ. న. మోఁకాలి క్రింది భాగము.

అధోజిహ్వక సం. వి. ఆ. స్త్రీ. కొండనాలుక.

అధోదిక్కు సం. వి. క్. స్త్రీ. 1. క్రిందిదిక్కు. 2. దక్షిణదిక్కు.

అధోదృష్టి సం. విశే. (ఇ.) క్రిందిచూపుగలవాఁడు; యోగాభ్యాస సమయమున నాసికాగ్రము చూచువాఁడు. వి. ఇ. స్త్రీ. క్రిందిచూపు.

అధోభక్తము సం. వి. అ. న. భోజనము చేసినపిదప త్రాగెడినీరు, మందు, మొ.

అధోభాగము పుం. వి. అ. పుం. క్రిందిభాగము.

అధోభువనము సం. వి. అ. న. పాతాళలోకము.

అధోముఖము సం. విశే. (అ. ఆ, ఈ. అ. — చూ. అభిముఖము.) 1. ముఖము వంచినది. 2. తల క్రిందైనది, వ్యత్యస్తము. వి. అ. న. 1. (జ్యోతి) మూలాది నక్షత్రగణము. 2. ఒకానొక నరకము. 3. వంగినమోము. 4. (మంత్ర) ముద్రావిశేషము.

అధోముఖి సం. వి. ఈ. స్త్రీ. గోజిహ్వా, బెండ (వృ.వి.)

అధోయంత్రము సం. వి. అ. న. సారాయిబట్టి.

అధోరక్తపిత్తము సం. వి. అ. న. మలమూత్రద్వారములనుండి రక్తము పడురోగవిశేషము.

అధోలంబము సం. వి. అ. పుం. 1. సీసకసూత్రము, సీసముగుండు కట్టినత్రాడు. (ఇది నీటిలోఁతు కొలుచుటకును గోడమున్నగునవి వెనుకకు ముందునకు ఒఱగకుండ నిట్టనిలువుగానున్నవో లేవో చూచుటకును ఉపయోగించును.) 2. (క్షేత్ర) నిలువుగీటు, లంబరేఖ. 3. పాతాళము.

అధోవాయువు సం. వి. ఉ. పుం. అపానవాయువు.

అధ్యండ సం. వి. ఆ. స్త్రీ. 1. అజశృంగి, జుట్టుపుచెట్టు. 2. భూమ్యామలకి, నేలయుసిరిక (వృ. వి.)

అధ్యక్షము సం. వి. అ. న. ప్రత్యక్షజ్ఞానము. పుం. పాలచెట్టు, క్షీరిక (వృ.వి.)

అధ్యక్షించు సం. .అ. క్రి. ఆధిపత్యము నెఱపు, ఏలికగా నుండు.

> వ. ఏడవదిక్కున నిరవధిక నిధిసమూహోదయన క్షత్రవిభుండు యక్షవిభుం డధ్యక్షించు. వరాహ. 10.114.

స. క్రి. ఏలు.

> శా. దాక్షారామచళుక్య భీమవరగంధర్వాప్సరోభామినీ, వక్షోజద్వయగంధసారఘుసృణద్వైరాజ్యభారంబు న, ధ్యక్షించుఁ గవిసార్వభౌమ! భవదీయ ప్రౌఢసాహిత్యముల్. కాశీ. 1.14,

అధ్యక్షుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. ఇంద్రియములకు గోచరించువాఁడు. 2. పనులు కనిపెట్టి చూచువాఁడు. వి. అ. పుం. అధిష్ఠాత, నియంత.

అధ్యగ్నికృతము సం. వి. అ. న. వివాహకాలమునందు అగ్నిసన్నిధిని స్త్రీకి యీయఁబడు ధనము.

అధ్యగ్న్యుపాగతము సం = అధ్యగ్నికృతము.

అధ్యయనము సం. వి. అ. న. 1. చదువుట. 2. గురుముఖమున వేదమును జదువుట. (ద్విజులకు విహితములైనకర్మములలో నొకటి)

అధ్యయనించు సం. స. క్రి. అధ్యయనము చేయు, చదువు.

సీ. భ్రమరనాదము పేరఁ గొనుచుఁ దధ్యయ
నించుతఱి రాలి నెరసినత్రప్పలనఁగ.

చంద్రా. 4.36.

అధ్యయనీయము సం.—అధ్యేతవ్యము.

అధ్యయము సం. వి. అ. పుం. స్మరణము.

అధ్యర్ధము సం. విణ. (అ. ఆ. అ.) సగపాలెక్కువగా నున్నది. (ఉదా: అధ్యర్ధయోజనశతం—150 యోజనములు)

అధ్యర్బుదము సం. వి. అ. న. కంతి.

అధ్యవసానము సం. వి. అ. న. 1. పూనిక, ప్రయత్నము; ఉత్సాహము. 2. (అలం.) ప్రకృతాప్రకృతములయొక్క అభేదనిశ్చయము.

అధ్యవసాయము సం. వి. అ. న. 1. నిశ్చయము. 2. పూనిక. 3. (అలం) అధ్యవసానము.

అధ్యవసాయి సం. విణ. (న్. నీ. న్.) 1. పూనిక గలవాఁడు, 2. నిశ్చయము గలవాఁడు.

అధ్యశనము సం.వి.అ.న. మిక్కుటముగా తినుట; తిన్నది యఱుగకమునుపే మరలఁ దినుట.

అధ్యస్తము సం. విణ. (అ. ఆ. అ.) 1. పైనిఁ బెట్టఁబడినది. 2. (తప్పుగా) ఆరోపింపఁబడినది. (ముత్తెపుచిప్పను వెండిగాఁ దలఁచినపుడు శుక్తియందు రజతము అధ్యస్తము)

అధ్యస్థి సం. వి. ఇ. న. ఎముకపైఁ బెరిఁగిన యెముక.

అధ్యాఖ్యానము సం.—అభ్యాఖ్యానము.

అధ్యాత్మజ్ఞానము సం. వి. అ. న. ఆత్మస్వరూప జ్ఞానము.

అధ్యాత్మదృక్కు (కుఁడు) సం.విణ.(క్) బ్రహ్మసాక్షాత్కారమును బడసినవాఁడు.

అధ్యాత్మము సం. అవ్య. అ. న. అత్మస్వభావము.

అధ్యాత్మయోగము సం. వి. అ. పుం. మనస్సును బాహ్యవిషయములనుండి మరలించి ఆత్మయందు సమాహితము చేయుట.

అధ్యాత్మరామాయణము సం.వి.అ.న. ఒకానొక రామాయణము. (ఇది పరమాత్మకును జీవునకును గలసంబంధము రామకథారూపమునఁ దెలుపును!)

అధ్యాత్మవిదుఁడు సం. విణ. (ద్.)—అధ్యాత్మదృక్కు.

అధ్యాత్మవిద్య సం.వి.ఆ.స్త్రీ. 1. బ్రహ్మజ్ఞానము. 2. బ్రహ్మజ్ఞానమును బోధించుశాస్త్రము.

అధ్యాపకుఁడు సం. విణ. (అ. పికా. అ.) చదువు చెప్పువాఁడు; వేదమును జెప్పువాఁడు (గురువు)

అధ్యాపనము సం. వి. అ. న. వేదమును నేర్పుట (ఇది బ్రాహ్మణునిషట్కర్మములలో నొకటి); చదువు చెప్పుట.

అధ్యాపయిత సం. విణ. (ఋ. త్రీ. ఋ.) చదువు చెప్పువాఁడు, ఉపాధ్యాయుఁడు; వేదాధ్యయనము చేయించువాఁడు. (గురువు)

అధ్యాపితుఁడు సం. విణ. (అ. ఆ. అ.) చదివింపఁబడినవాఁడు, పాఠితుఁడు.

అధ్యాప్యము సం. విణ. (అ. ఆ. అ.) చదివింపఁదగినది.

అధ్యాయము సం. వి. అ. పుం. 1. అధ్యయనము, చదువుట. 2. వేదాదిపఠనార్హకాలము. (వ్యతి: అనధ్యాయము) 3. వేదపాఠము. (ఉదా:స్వాధ్యాయోఽధ్యేతవ్యః) 4. గ్రంథభాగము.

అధ్యాయి సం. విణ. (న్. నీ. న్.) చదువువాఁడు.

అధ్యారూఢము సం. వి. (అ. ఆ. అ.) 1. ఎక్కినది. 2. ఎక్కఁబడినది; ఆక్రమింపఁబడినది.

అధ్యారోపణము సం. వి. అ. న. 1. ఎక్కించుట. 2. విత్తులు చల్లుట.

అధ్యారోపము సం. వి. అ. పుం. 1. (వేదాంత) అధ్యాసము. మిథ్యాజ్ఞానము. 2. ఎక్కించుట.

అధ్యారోపితము సం. విణ. (అ. ఆ. అ.) 1. అధ్యస్తము, ఆరోపింపఁబడినది. 2. ఎక్కింపఁబడినది. 3. మొలవేయఁబడినది.

అధ్యావాపము సం. వి. అ. పుం. 1. విత్తులుచల్లుట. 2. విత్తులు చల్లినపొలము.

అధ్యావా(వ)హనికము సం. వి. అ. న. కూఁతు నత్తవారింటికిఁ బంపునపుడు తండ్రి యిచ్చు ధనము, సారె.

శ్లో. యత్పునర్లభతే నారీ నీయమానా, తుపైతృకాత్, అధ్యావాహనికం నామ తత్స్త్రీధనముదాహృతం. మను. 9.194. వ్యాఖ్య.

అధ్యాసనము సం. వి. అ. న. 1. కూర్చుండుట. 2. పీఠము, కూర్చుండెడిచోటు. 3. ఆక్రమణము, పైఁబడుట.

అధ్యాసము సం. వి. అ. పుం. 6. ఆరోపము, తప్పుగాఁ దెలియుట, మిథ్యాజ్ఞానము, ఒకటిని మఱియొక్కటిగాఁ దలఁచుట. 2. పైని ఉంచుట.

అధ్యాసించు సం. అ. క్రి. కూరుచుండు.

వ. పటకుటికామండపమధ్యంబున నధ్యాసించి. పాండు. 5. 192.

అధ్యాహరణము సం. వి. అ. న.—అధ్యాహారము.

అధ్యాహారము సం. వి. అ. పుం. 1. ఆకాంక్షితమైన పదములను దెచ్చుకొనుట. 2. ఊహము, తర్కము.

సీ. ప్రతిబింబమో కాని రజనివల్లభున కధ్యాహారమో కాని యమృతరుచికి కాశీ. 4. 191.

(ఇట 'ప్రతిబింబము, సాటి' అని భావము.)

అధ్యుషితము సం. విశే. (అ. ఆ. అ.) అధిష్ఠింపఁబడినది, నివాసముగాఁ జేసికొనఁబడినది.

అధ్యుష్ట్రము సం. వి. అ. పుం. ఒంటెలు లాగు బండి.

అధ్యూఢ సం. వి. ఆ. స్త్రీ.—అధివిన్న.

అధ్యూఢము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఎత్తఁబడినది. 2. మిక్కిలియైనది. ఎక్కుడు. 3. సమృద్ధము.

అధ్యూఢుఁడు సం. వి. అ. పుం. శివుఁడు.

అధ్యూధ్ని సం. వి. ఈ. స్త్రీ. పొద్దపొదుఁగు గల యావు.

అధ్యేత సం. విశే. (ఋ. త్రి. ఋ.) చదువువాఁడు, విద్యార్థి.

అధ్యేతవ్యము సం. విశే. (అ. ఆ. అ.) అధ్యయనము చేయఁదగనది, చదువఁదగినది.

అధ్యేయము సం.—అధ్యేతవ్యము.

అధ్యేషణ సం. వి. ఆ. స్త్రీ. 1. తన కిష్టమగు కార్యముల యందు సత్కారపూర్వకముగా గుర్వాదులను ప్రవర్తింపఁజేయుట. 2. అధిక ప్రార్థన.

అధ్యేషణము సం. వి. అ న.—అధ్యేషణ.

అధ్రువము సం విశే. (అ. ఆ. అ.) 1. అస్థిరము, చంచలము. 2. అనిశ్చితము, సందిగ్ధము. వి. అ. న. అనిశ్చయము, సందేహము.

అధ్రుషము సం. వి. అ. పుం. జ్వరముతోఁ గూడిన యొకవిధమైన ఉబ్బురోగము, శోథ రోగ విశేషము.

అధ్వగ సం. వి. ఆ. స్త్రీ. ఆకాశగంగ.

అధ్వగభోగ్యము సం. వి. అ. పుం. ఆమ్రాతకము, అంబాళపుచెట్టు.

అధ్వగము సం. వి. అ. పుం. 1. ఒంటె. 2, కంచర గాడిద.

అధ్వగుఁడు సం. విశే. (అ. ఆ. అ.) బాటసారి, తెరువరి, వి. అ. పుం. సూర్యుఁడు.

అధ్వజ సం. వి. ఆ. స్త్రీ. స్వర్ణపుష్పి (స్వ.వి.).

అధ్వనీనుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. ప్రయాణము చేయుటకు సమర్థుఁడు. వేగముగా పయనము చేయువాఁడు. 2. తెరువరి, పథికుఁడు.

అధ్వన్యుఁడు సం.—అధ్వనీనుఁడు.

అధ్వపతి సం. విశే. (ఇ.) మార్గపాలకుఁడు, వి. ఇ. పుం. సూర్యుఁడు.

అధ్వము సం. వి. న్. పుం. (సమాసమున ఉపసర్గముపూర్వపదము గానున్నపుడు అకారాంతముగా మాఱును. ఉదా: ప్రాధ్వము, అత్యధ్వము. మొ.) 1, త్రోవ, పథము. 2. దూరము. 3. పయనము. 4, వేదశాఖ. 5. కాలము, 6. ఆకాశము. 7. సంస్థానము, మకాము, ప్రయాణమునందు నిలిచెడు స్థలము. 8. ఉపాయము, సాధనము.

అధ్వరకల్ప సం. వి. ఆ. స్త్రీ. కామ్యేష్టి, యాగ విశేషము.

అధ్వరథము సం. వి. అ. పుం. ప్రయాణమున కుపయోగించుబండి.

అధ్వరథుఁడు సం. వి. అ. పుం. ప్రయాణమందు నిపుణుఁడగుదూత.

అధ్వరమీమాంస సం. వి. ఆ. స్త్రీ. పూర్వమీమాంస.

అధ్వరము సం. విశే. (అ. ఆ. అ.) 1. హింసారహితము. 2. సావధానము. వి. అ. పుం. యజ్ఞము; సోమయాగము. పుం.న. ఆకాశము.

అధ్వరుఁడు సం. వి. అ. పుం. అష్టవసువులలో రెండవవసువు.

అధ్వర్యుఁడు(వు) సం. వి. ఉ. పుం. యజుర్వేదతంత్రమును నడుపు ఋత్విజుఁడు.

అధ్వశల్యము సం. వి. అ. పుం.–కాళ్లకును బట్టలకును అంటుకొని మార్గస్థులను శల్యమువలె బాధించునది-అపామార్గము, ఉత్తరేను(వృ.వి.)

అధ్వాంతము సం. వి. అ. న. కనుచీఁకటి, సంజచీఁకటి.

అధ్వాంతశాత్రవము సం. వి. అ. పుం. శ్యోనాకవృక్షము, దుండిగము (వృ.వి.).

అధ్వాతి సం. వి. ఇ. పుం. తెరువరి, బాటసారి.

అధ్వాధిపుఁడు సం. వి. అ. పుం. బాటలపై యధికారి.

అధ్వాయనము సం. వి. అ. న. పయనము.

అన¹–అన్న¹ వి. 1. అగ్రజుఁడు. (ఈయర్థము వృత్తియందే కనఁబడుచున్నది.)

క. అనుజుఁ డొకఁడు వెంగలియై, నను దప్పెడుఁ
గాని పెద్దనకుఁ గార్యజ్ఞా, ననిరూఢి లేక
తక్కిన, ననుజన్ములు సిక్కువడుదు రవనీ
నాథా. భార. అను. 4. 133.

2. పురుషనామముల కనుప్రయుక్తము.

ఉదా: కొమ్మన. పోతన. భీమన.

3. ప్రార్థనార్థమున క్రియలకనుప్రయుక్తము. (ఇది దీర్ఘాంతముగానే ప్రయోగములందు కనఁబడుచున్నది.)

క....బావా, శ్రీవిశ్రుతకృష్ణుపనుపు సెల్లింప
వనా. భార. మౌ. 1. 123.

క. కరుణావరుణాలయునిన్, దరుణామృత
కిరణ ధరుని దర్శింపవనా. భీమ. 3. 145.

అన²–నన. వి. చిగురు, పల్లవము.

చూ. అనలుఁగొనలుఁబాఱు.

అన³ (**అనఁగ, అనఁగా**) –నా, నాఁగ, నాఁగా. అవ్య. క్రి. అనుధాతువుయొక్క తుమున్నాద్యర్థకరూపము. 1. అనుటకు, అనఁగా, మొ. (వ్యవ) అనఁగూడని మాటలు వాఁడట్లన నేనిట్లంటిని.

2. ఉత్ప్రేక్షావాచకముగాను ఉత్ప్రేక్షావాచకమునకు అనుప్రయుక్తముగాను ఉపయోగింపఁబడును.

మ....వారికాం, తలు తద్వీథుల వత్తు రచ్చిగురు
బాణారౌతుతేజీ లనన్. శకాం. 2. 30.

ఉ...బాస్వదసితోత్పలవర్ణుఁడు సేంద్ర చాప
శం, పారుచిమేఘమో యనఁగఁ బాండవ
మధ్యముఁ డొప్పె...భార. అది. 6. 16.

3. ఇది కొన్నిచోట్ల ఉపమావాచకముగాఁగూడ కనఁబడుచున్నది.

(వస్తుప్రతివస్తూపమ కుదాహరణము.)

క. అవనిఁ బరిష్కృతమయ్యెన్, రవివంశం బోబ
శౌరి నృసింహునిచే, దివిచందనతరుభూషితమై,
నవనవగతిఁ బొల్చునందనవనం బనఁగన్.
నృస. 5. 27.

అనఁగాననఁగా :- కథచెప్పునపుడు మొదటనుపయుక్తము.

క. విను మనఁగాననఁగా నిల, ఘనమణివర
మనెడు పుర ముగలదొకటి...హంస. 2. 180.

అనంగక్రీడ సం. వి. ఆ. స్త్రీ. 1. మన్మథక్రీడ. 2. ఒక మాత్రావృత్తము. (దీనికి పాదములు రెండు. మొదటిదానియందు 16 గురువులును రెండవదానియందు 32 లఘువులునుఉండును.)

అనంగత్రయోదశి సం. వి. ఈ. స్త్రీ. చైత్ర శుక్లత్రయోదశి. (ఆనాఁడు అనంగవ్రతము చేయుదురు.)

అనంగము సం. విశే. (అ. ఆ. అ.) అంగములేనిది, వి. అ. న. 1. ఆకాశము. 2. మనస్సు.

అనంగలేఖము సం. వి. అ. పుం. మదనలేఖ, వలపుఁగమ్మ.

అనంగవ్రతము సం. వి. అ. న. చైత్రశుక్లత్రయోదశినాఁడు మన్మథుని గూర్చి చేయువ్రత విశేషము.

అనంగుఁడు సం. వి. అ. పుం. మన్మథుఁడు.

అనంజనము సం. విశే. (అ. ఆ. అ.) 1. కాటుకలేనిది. 2. దోషములేనిది, 3. సంబంధములేనిది.

వి. అ. న. 1. ఆకాశము, 2. నిరంజనము, పరబ్రహ్మము.

అనంత నం. వి. అ. స్త్రీ. 1. భూమి. 2. ఒకటి అనుసంఖ్య. 3. పార్వతి. 4. శారిబ, మామెన (వృ.వి.). 5. ఎద్దునాలుకచెట్టు. 6, గఱిక (వృ.వి.). 7. ఉసిరిక (వృ.వి.). 8. తిప్పతీఁగ. 9. నెల్లిచెట్టు. 10. జీలకఱ్ఱ. 11. నీరుపిప్పలి (వృ.వి.). 12. తీఁటకసింద (వృ.వి.). 13. కరక (వృ.వి.). 14. అగ్నిశిఖ, తరిగోఱ్ఱ (వృ. వి.). 15. శ్యామలత. వ్రేంకణము (వృ.వి.) 16. పిప్పలి (వృ.వి.).

అనంతచతుర్దశి నం. వి. ఈ. స్త్రీ. భాద్రపదశుక్ల చతుర్దశి. (ఆనాఁడు అనంతునిఁ బూజింతురు.)

అనంతము నం. విశే. (అ. ఆ. అ.) 1. తుదలేనిది. సమాప్తి లేనిది. 2. మేర లేనిది. 3. నాశము లేనిది, శాశ్వతము, నిత్యము. వి. అ పుం. 1. విష్ణునిశంఖము. 2. మేఘము. 3. అభ్రకము. 4. సిందువారము, వావిలి (వృ.వి.). 5. శ్రవణ నక్షత్రము. 6. అనంతచతుర్దశియందు కుడిచేతఁ గట్టుకొను పదునాలుగుముళ్ల తోరము. న. 1. ఆకాశము. 2. మోక్షము. 3. పరబ్రహ్మము.

అనంతముడులు మి. వి. బ. అనంతునిగంట్లు, కర్ణభూషావిశేషము, నాగుపోఁగులు.

సీ. కడవన్నియ యనంతముడులడాల్ లంబకర్ణ
ద్వయిఁ బలుమాఱు నాట్యమాడ. ఇందు. 5.7.

అనంతమూలము నం. వి. అ. పుం. శారిబ, శామెన (వృ.వి.)

అనంతరజ నం. వి. ఆ. స్త్రీ. 1. పురుషునకు తన యనంతరవర్ణపుభార్యయందుఁ గలిగినకూఁతురు, 2. అక్క. 3. చెల్లెలు,

అనంతరజుఁడు నం. వి. అ. పుం. 1. పురుషునకు తన యనంతవర్ణపుభార్యవలనఁ గలిగినకుమారుఁడు. 2. అన్న. 3. తమ్ముఁడు.

అనంతరము నం. విశే. (అ. ఆ. అ.) 1. లోపలి భాగము లేనిది. మధ్యభాగము లేనిది. 2, ఎడ లేనిది, వ్యవధానము లేనిది. 3, వెంబడిది, అవ్యవహితోత్తరము. 4. అవ్యవహితపూర్వము. (ఉదా: అనంతరోదీరితలక్ష్మభాజౌ పాదౌ-వృత్తరత్నాకరము. 3. 'అనంతరోక్తో దోషః' = పూర్వము చెప్పినదోషము. సూత్రభాష్యము,) 5. పొరుగైనది. చేరికైనది. 6. తరువాతి జాతిది. 'పుత్త్రాయేనంతరస్త్రీజాః' మను. 10.14. క్రి. విశే. పిమ్మట. వి. అ. న. సామీప్యము. అనంతరంవిహితే చాస్యాసనే, కాదం.

అనంతరాయము నం. విశే. (అ. ఆ. అ.) అడ్డు లేనిది, నిర్విఘ్నము.

అనంతరీయము నం. విశే. (అ. ఆ. అ.) తరువాతి వానికి సంబంధించినది.

అనంతవాతము నం. వి. అ. పుం. శిరోరోగవిశేషము.

అనంతవిజయము నం. విశే. (అ. ఆ. అ.) అంతము లేనిజయము కలది. వి. అ. పుం. యుధిష్ఠిరుని శంఖము.

అనంతవ్రతము నం. వి. అ. న. అనంతచతుర్దశి నాఁడు చేయువ్రతవిశేషము.

అనంతశయనము నం. వి. అ. న. అంతము లేని పడుక, చావు. 2. తిరువాన్కూరునందలియొక విష్ణుక్షేత్రము.

అనంతుఁడు నం. వి. అ. పుం. 1. విష్ణువు. 2. శేషుఁడు. 3. వాసుకి.

అనంతునిగంట్లు వి. బ. అనంతముడులు, కర్ణభూషావిశేషము, నాగుపోఁగులు.

చ.... పెనంగ నెల్లువముఁ ద్రెంచి యనంతుని
గంట్లకూనపుం,జెవులుగ... దోఁపునొల్చిపో౯.
ఆము. 6. 81,

అనంశము నం. విశే. (అ. ఆ. అ.) 1. దాయభాగము లేనిది; దాయభాగార్హము కానిది. 2. విభాగము లేనిది. (ఆకాశము, పరబ్రహ్మము.)

అనంశుమత్ఫల నం. వి. ఆ. స్త్రీ. అరఁటి (వృ.వి.)

అనఁగిపెనఁగు అ. క్రి. (అనఁగి + పెనఁగు - అనఁగునకు విడిగా ప్రయోగములేదు.) కలియు, కూడికొను.

గీ. అనఁగిపెనఁగి నాఁడెల్ల నిచ్ఛానురూపవృత్తి
వర్తిల్లుచుండిరి.... భార. ఆశ్ర. 2. 126.

గీ. జలకణంబులుఁ జెమటలుఁ జెలిమిసేయ, నళిరవంబులుఁ బలుకులు ననఁగి పెనఁగ. వరాహ. 4. 66.

ద్వి. ననిచినవరునితో నాతి యనంగి పెనఁగినట్లీశుతో ననఁగి పెనంగి. పండితా. దీక్షా. 61.

అనఁటి—అంటి, అరఁటి. వి. కదళి (వృ.వి.)

సీ....అనఁటిపండ్లుం బూరియలు ఘృతంబు. నాదిగాఁగ...హర. 6. 55.

మ. బలుకప్రంపుటనంటికప్పురపుఁ దిప్పల్. వసు. 1. 139.

అనక—నాక. **అవ్య.** (అనుధాతువుయొక్క వ్యతిరేక క్త్వార్థకరూపము. చూ. అను.)

(మాత్రమేకాక అనుతాత్పర్య మిచ్చును.)

చ, ...నీదుపంపునఁ, బనివిని తీవగుం పనక పాండురసైకతనిర్ఝరీతటం, బనక దరీపుటం బనక యన్నియు నారసి...వసు. 2. 28.

ఉ.అందును వారువీరనక యందఱు ధర్మధురీణులైనవారు....కళా. 1. 21.

(లక్ష్యముసేయక అనుభావమును తెలుపును.)

గీ. పండువెన్నెల యనక యాంపయి విధూప, లాంబు లనక యాత్రోవ రత్నాంకురార్చు. లనక యామీఁద నారెకు లనక చనిరి, తరుణు లొకకొంద అవియెల్ల నరసి కొనుచు. వసు. 4, 66.

అనకము నం—అణకము.

అనక్షరము నం. విశ. (అ. ఆ. అ.) 1. అక్షరములు రానిది, చదువు లేనిది 2. ఉచ్చరింప రానది, అవాచ్యము. 3. అక్షరశూన్యము, మాటలు లేనిది, సైగలతోకూడినది,

(ఉదా: అనక్షరంప్రపచ్చ.అనక్షరగం—అనక్షరగా, సైగలతో. కాదం.)

అనక్షి నం. వి. ఇ. న. మందదృష్టి గలకన్ను.

అనగారుఁడు నం. విశ. (అ. ఆ. అ.) ఇల్లులేనివాఁడు. వి. అ. పుం. పరివ్రాజకుఁడు,సన్న్యాసి.

అనగ్నిదగ్ధుఁడు నం. విశ. (అ. ఆ. అ.) దహన సంస్కారము లేనివాఁడు. వి. అ. పుం. బ. ఒకతెగ పితృదేవతలు.

అనఘము నం. విశ. (అ. ఆ. అ.) 1. పాపము లేనిది. 2. దోషము లేనిది. 3. విపత్తు లేనిది. (శ్లో. కచ్చిన్మృగీణా మనఘా ప్రసూతిః. సం. రఘు. 5. 7.) 4. దుఃఖము లేనిది. 5. నిర్మలము. వి. అ. పుం. తెల్లఆవ (వ్య.వి,).

అనడుహి నం. వి. ఈ. స్త్రీ. ఆవు.

అనడ్వాహము నం. వి. హ. పుం. 1. బండి లాగునది—ఎద్దు. 2. వృషభరాశి.

అనడ్వాహి నం. — అనడుహి.

అనద—**విశ.** (నం. అనాథ, అనాథః.)

1. నాథుఁడు లేనిది; దిక్కు లేనిది, దిక్కు లేనివాఁడు.

ఆ. వీరపత్నినయ్యు వీరసహోదరి,నయ్యు నీకుఁజూడ ననదవోలె, నున్నదాన...భార. ఆర. 6. 184.

గీ. అకట మిన్నులు పడ్డచో ననదవోలె. దిక్కుమాలినప్రేశనై తీఱవలసె. కాశీ, 3. 125.

2. నాథుఁడు కానివాఁడు—అశక్తుఁడు, దుర్బలుఁడు; అల్పుఁడు.

ఆ. పలువు రొకని కోడి పాఱుట బల్లిదు,లనద చేతఁ జెడుటయును ఘటించు. భార. ఉద్యో. 3. 17.

సీ. ...భూవరులు మేర, దప్పి లోకములోని ధాన్యముల్ గొన నధర్మం బంతకంతకుఁ బ్రబ్బ నధికు, లనదలఁ జెఱుపంగ...భార, శాం. 3. 280.

జ. అనదతనము.

అనదతనము వి. (√అనద) 1. అనద యగుట. 2. హైన్యము; దైన్యము.

క. అనదతనంబును బెడిదపుఁ, దనమును లేకుండఁ బరఁగి దరి రొము త్రెడునే,యును బోలె నొత్తవలయును, మనుజేంద్రుఁడు మార్తురం గ్రమంబున నధిపా, భార. శాం. 3. 24.

ఆ. అతఁడు పూజనీయుఁడగు నే నెఱుంగుదు, నైన ధనము లీగి వనదతనము,వచ్చుఁ జెచ్చుపెరిఁగి వైరులు గర్వింతు, రేల పగ యడంగునిట్టులైన. భార. ఉద్యో. 3, 164.

అనద్యతనము సం. విణ. (అ. ఈ. అ.) నేఁటిది కానిది. వి. అ. పుం. అద్యతనము కానికాలము. (చూ. అద్యతనము. వి.)

అనద్యము సం. వి. అ. పుం. తెల్ల ఆవ (వృ.వి,).

అనధికారము సం. వి. అ. పుం. అధికారములేమి.

అనధికారి సం. విణ. (న్. ఈ. న్.) అధికారి కాని వాఁడు.

అనధిగతము సం. విణ. (అ. ఆ. అ.) అధిగతము కానిది. (1. పొందఁబడనిది. 2. చదువఁబడనిది.)

అనధీనుఁడు సం. విణ. (అ. ఆ. అ.) ఇతరుల వశమున లేనివాఁడు, స్వతంత్రుఁడు.

అనధ్యయనము సం. వి. అ. న.—అనధ్యాయము.

అనధ్యాయము సం. వి. అ. పుం. అధ్యయనమునకు నిషిద్ధమైనకాలము; ఆటవిడుపు దినము. 2. అధ్యయనములేమి.

అననము సం. వి. అ, న. శ్వాసము విడుచుట.

అననుభాషణము సం. వి. అ. న. 1. చెప్పినది మఱలఁ జెప్పకుండుట, (వాదాదులయందు) అనువదింపక పోవుట. 2. మాఱుమాటాడకుండ ఒప్పుకొనుట.

అనన్యగతి సం. విణ. (ఇ.) గత్యంతరము లేనిది. వి. ఇ. స్త్రీ. మఱియొకదారిలేమి, సాధనాంతరము లేమి.

అనన్యగతికము సం. విణ. (అ. ఆ. అ.) వేఱుగతి లేనిది, వేఱుదిక్కు లేనిది.

అనన్యగురువు సం. విణ. (ఉ.) తనకంటె గొప్పది గాని బరువైనది గాని లేనిది. (మిక్కిలి గొప్పది. 2, మిక్కిలి బరువైనది.)

అనన్యచింతుఁడు సం. విణ. (అ. ఆ. అ.) మఱియొకచింత లేనివాఁడు, తదేకధాన్యము గలవాఁడు.

అనన్యచిత్తుఁడు సం. విణ. (అ ఆ. అ.) ఏకాగ్రమైనమనసు గలవాఁడు.

అనన్యజుఁడు సం. వి. అ. పుం — అనన్యునకు (విష్ణునకు) పుట్టినవాఁడు — మన్మథుఁడు.

అనన్యత సం. వి. ఆ. స్త్రీ. వేఱుకామి, ఒక్కటియే యగుట, తాదాత్మ్యము.

అవన్యత్వము సం. వి. అ. న—అనన్యత.

అనన్యదృష్టి సం. విణ. (ఇ.) ఏకాగ్రమైనదృష్టి గలవాఁడు,ఒకదానియందే దృష్టినిలుపువాఁడు, ఇతరదృష్టి లేనివాఁడు. వి. ఇ. స్త్రీ. ఇతరదృష్టి లేమి, ఏకాగ్రదృష్టి.

అనన్యపరత సం. వి. ఆ. స్త్రీ. ఏకాసక్తి, ఒకదాని యందే ఆసక్తిగలిగి యుండుట, ఇతరాసక్తి లేమి.

అనన్యపరాయణుఁడు సం. విణ. (అ. ఆ. అ.) ఒకదానియందే ఆసక్తిగలవాఁడు, ఇతరాసక్తి లేనివాఁడు.

అనన్యపూర్వ సం. వి. ఆ. స్త్రీ - పూర్వ మెవ్వఁడును భర్తగాలేనిది - పెండ్లికానిస్త్రీ, కన్య.

అనన్యపూర్వుఁడు సం. వి. అ. పుం-ఇంతకుపూర్వము భార్యలేనివాఁడు - పెండ్లి కానివాఁడు.

అనన్యము సం. విణ. (అ. ఆ. అ.) 1. వేఱుకానిది. 2. ఏకము, మఱియొకటి లేనిది. 3. మఱియొక విషయము లేనిది, ఏకాగ్రమైనది.

అనన్యవిషయము సం. విణ. (అ. ఆ. అ.) మఱియొకటి విషయముగా లేనిది, ఇతరులకు చెందనిది. వి. అ. పుం. అభిన్నవిషయము, ఏకవిషయము.

అనన్యవృత్తి సం. విణ. (ఇ.) 1. వేఱువృత్తి (ఇతర జీవనాధారము) లెనివాఁడు. 2. ఒకవిషయముననే మనస్సు నిల్పినవాఁడు, ఏకాగ్రుఁడు. వి. ఇ. స్త్రీ. ఏకవృత్తి.

అనన్యశాసనుఁడు సం. విణ. (అ. ఆ. అ.) మఱియొకరియాజ్ఞ లేనివాఁడు, స్వతంత్రుఁడు.

అనన్యసదృశుఁడు సం. విణ. (అ. ఈ. అ.) సాటి లేనివాఁడు.

అనన్యసాధారణము సం.—అనన్యసామాన్యము.

అనన్యసామాన్యము సం. విణ. (అ. ఆ. అ.) అసాధారణము, ఇతరులకు లేనిది, విశేషించి ఒకనికి మాత్రమే యున్నది.

అనన్యాదృశము సం, విణ. (అ. ఈ. అ.) మఱియొకదానివంటిది కానిది; నిరుపమానము.

అనన్యాశ్రితుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. ఇతరుల నాశ్రయింపనివాఁడు, స్వతంత్రుఁడు. 2. ఇతరులచే నాశ్రయింపఁబడనివాఁడు.

అనన్వయము సం. విణ. (అ. ఆ. అ.) అన్వయము (పరస్పరసంబంధము) లేనిది. వి. అ. పుం. 1. అన్వయములేమి; అసంగతి. 2. ఒకఅర్థాలంకారము.

అనన్వితము సం. విణ. (అ. ఆ. అ.) 1. సంబంధము లేనిది, అసంబద్ధము. 2. కూడుకొననిది.

అనన్వీతము సం. — అనన్వితము.

అనపకరణము సం. వి. అ. న. 1. అపకారము చేయకపోవుట. 2. (దత్తధనాది) పునర్గ్రహణము, మరల పుచ్చుకొనుట. 3. (ఋణము) తీర్పకుండుట. 4. (వేతనాలు) ఈయకుండుట.

అనపకర్మము వం. వి. న్. న—అనపకరణము.

అనపక్రియ సం. వి. ఆ. స్త్రీ.—అనపకరణము.

అనపత్యుఁడు సం. విణ. (అ. ఆ. అ.) బిడ్డలు లేనివాఁడు.

అనపత్రపుఁడు సం. విణ. (అ. ఆ. అ.) సిగ్గుమాలినవాఁడు.

అనపభ్రంశము సం. వి. అ. పుం, అపశబ్దము కానిది, సుశబ్దము.

అనపము సం. విణ. (అ. అ. అ.) స్వల్పజలము కలది. (నీటిగుంట, మొ.)

అనపరాధము సం. విణ. (అ. ఆ. అ.) తప్పులేనిది. వి. అ, పుం. తప్పులేమి.

అనపరాధి సం. విణ. (న్. నీ. న్.) తప్పు చేయనివాఁడు.

అనపసరుఁడు సం. విణ. (అ. ఆ, అ.) - అపసరము లేనివాఁడు - న్యాయ్యమైన ప్రతిగ్రహాక్రయాదులవలనఁగాక అన్యథా భూమ్యాదుల నాక్రమించుకొనువాఁడు. (చూ. అపసరము. 2.)

అనపాయము వం. విణ. (అ. ఆ. అ.) 1. ఎడఁబాటు లేనిది.2. నాశము లేనిది; క్షీణముకానిది. వి. అ. పుం. నాశములేమి; క్షీణతలేమి.

అనపాయి సం. విణ. (న్. నీ. న్.) 1. ఎడఁబాయనిది, వీడనిది. 2. క్షీణతలేనిది; నాశములేనిది.

అనపేక్ష సం. వి. ఆ. స్త్రీ. అపేక్షలేమి.

అనపేక్షము సం. విణ. (న్. నీ. న్.) అపేక్షింపనివాఁడు.

అనపేతము సం. విణ. (అ. ఆ. అ.) 1. కడచిపోవనిది. 2 తొలఁగనిది, వీడనిది.

అనఫ సం. వి. ఆ. స్త్రీ. (జ్యోతి)ఒకజాతకయోగము. (చంద్రునకు ద్వాదశస్థానమున సూర్యవ్యతిరిక్తమైనగ్రహ ముండుట.)

అనభిజ్ఞుఁడు సం. విణ. (అ.ఆ.అ.) జ్ఞానశూన్యుఁడు, ఎఱుఁగనివాఁడు.

అనభిలాషము సం. విణ. (అ. ఆ. అ.) కోరికలేనిది. వి. అ. పుం. కోరికలేమి, వాంఛలేమి.

అనముఁడు సం. వి. అ. పుం—నమస్కరించినప్పుడు మరల నమస్కరింపక ఆశీర్వదించువాఁడు - బ్రాహ్మణుఁడు. (త్రి.ని.)

అనయము అవ్య. ద్రు. 1. అత్యంతము, మిక్కిలి.

చ. అనయము నొచ్చుచున్న యవి యంగము
లెల్లను వేగ వచ్చుట,న్నరము వశంబు గాదు
జననాయక ప్రొద్దును బోయె... భారా.
ఉద్యో. 2. 15.

చ. అనయము నెల్లయర్థులకు నన్నరపాలకుఁ
డిచ్చు నిచ్చలున్. విక్ర. 2. 18. అచ్చ.
రా. బాల. 118.

2. సతతము, ఎల్లప్పుడును.

సీ. వేళనాటికలందు విహరించు వలరాజు నన
యంబుఁ జెఱకువిల్లును ధరించి. భీమ.2.54.

3. మాటిమాటికి, మఱిమఱి.

సీ. అది యేమి యెఱిఁగింపు మని యాలతాంగి
తన్ననయంబు నడుగ నిట్లనియె నతఁడు.
కళా. 3. 46, 5. 61.

4. కేవలము,

క. అని చెప్పి బాదరాయణి,మనుజేంద్రునివలను
సూచి మఱి యిట్లనియెన్,విను యొకనాఁడీ
యుద్ధవుఁ, డనయము నైదేండ్ల బాలుఁ
డయియున్నతఱిన్. భాగ. 3. 78.

5. ఇంకను, **మఱియు,**

క. **అనయము** నాయకసుగుణము,లనేకములు గలవు వాని నతివిస్తరభీ,తి నిరూపింపఁగ లేనిఁక, ననుపమదాతృస్వరూప మభినుతి యింతుఁ. నరస. 1. 120.

అనయము సం. విణ. (అ. ఆ. అ.) 1. నయము లేనిది, నీతిలేనిది. 2. అయము లేనిది, అదృష్టము లేనిది, దురదృష్టవంతము. వి. అ. పుం. 1. నీతిలేమి, పాడిదప్పుట. 2. దుర్మార్గము. చెడునడవడి. 3. ఇడుమ, విపత్తి. 4. ఒకవిధమైనపాచికలాట. 5. అయములేమి, దురదృష్టము. 6. ద్యూతపానాదివ్యసనము.

అనరు వి. సంకటము, కష్టము.

గీ. శరనిధులమాఘ్యములుదీఱెమరునకిట్టి,యనరునజయింతుమనికదా...ఆము. 5. 111.

(శ. ర. వేదమువారిపాఠములు. 'అదరు' పాఠాంతరము)

అనర్గల(ళ)ము సం. విణ. (అ. ఆ. అ.) అడ్డులేనిది.

అనర్ఘము సం. విణ. (అ. ఆ. అ.) అమూల్యము, అధికమగువెల గలది.

అనర్ఘ్యము సం. విణ. (అ. ఆ. అ.) 1-దేనికంటె పూజ్యము లేదో అది - మిక్కిలిపూజ్యము. 2. అనర్ఘ్యము. సం. కు. సం. 1. 57.

అనర్థకము సం. విణ. (అ. ఆ. అ,) 1, వ్యర్థమైనది. నిరర్థకము. 2. పరస్పరాన్వయము లేనిది, అసంబద్ధము (వాక్యము.)

అనర్థకరుఁడు సం. విణ. (అ. ఈ. అ.) 1. ఉపయోగము లేనిపనులు చేయువాఁడు. 2. కీడుచేయువాఁడు.

అనర్థకారి సం. విణ. (న్. ఈ. న్.)—అనర్థకరుఁడు.

అనర్థము సం. విణ. (అ. ఆ. అ.) పనికిమాలినది, వ్యర్థమైనది. 2. అర్థము లేనిది (శబ్దాది) 3. ధనము లేనిది, పేద. వి. అ. పుం. 1. కీడు, హాని. 2. ప్రయోజనములేమ. 3. నిర్ధనత. పేదఱికము. 4. (పదాదులకు) అర్థము లేకుండుట.

అనర్హము సం. విణ. (అ. ఆ. అ.) అర్హముకానిది, తగనిది.

అనల సం. వి. అ. పుం. (జ్యోతి) ప్రభవాదిసంవత్సరములలో ఏఁబదియవసంవత్సరము.

శ్లో. ప్రమాద్యథానందమతః పరంయత్‌స్యాద్రాక్షసంచానల సంజ్ఞితంచ. చూ. వాచ. గురువర్షశబ్దము, (దీనికి 'నళ' అనియు వ్యవహారము కలదు.)

అనలదీపనము సం. విణ. (అ. ఆ. అ.) 1. అగ్నిని జ్వలింపఁ జేయునది. 2. ఆఁకలి పుట్టించునది.

అనలప్రభ సం. వి. ఆ. స్త్రీ. జ్యోతిష్మతి. మానేరుతీఁగ.

అనలము సం. వి. అ. పుం. 1. అగ్ని. 2. జఠరాగ్ని. 3. పిత్తము, 4. చిత్రమూలము (వృ.వి.). 5. నల్లజీడి (వృ.వి.). 6. అగ్నిబీజ మగు రేఫాక్షరము. 7. మూఁడు అను సంఖ్య. 8. కృత్తికానక్షత్రము.

అనలుగొనలుఁబాఱు అ. క్రి. (అనలును+కొనలును+పాఱు.) ననుచు, చిగుర్చు; వర్ధిల్లు.

క. అనలుంగొనలుంబాఱుచు, మనమున నా కోర్కితీఁగె...కళా. 6. 212.

గీ. అదిమొదలు సృష్టి వర్ధిల్లె ననలుఁగొనలుఁ బాఱి బ్రహ్మకు మిక్కిలి నూఱటయ్యె. వరాహ. 11. 24.

అనల్పము సం. విణ. (అ. ఆ. అ.) తక్కువకానిది. అధికము.

అనవకాశము సం. విణ. (అ. ఆ. అ.) ఎడము లేనిది, తెఱపినది. వి. అ. పుం. అవకాశము లేమి.

అనవగ్రహము సం. విణ. (అ. ఆ. అ.) 1. దుర్నివారము, అడ్డులేనిది. 2. అనావృష్టి లేనిది, వఱపు లేనిది. (కాలము, దేశము.)

అనవచ్ఛిన్నము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఎడతెగనిది. 2.అమేయము,కొలువశక్యముకానిది. 'దిక్కాలాద్యనవచ్ఛిన్న...'సం.భర్తృ. 1. 1.

అనవద్యము సం. విణ, (అ. ఆ. అ.) నింద్యము కానిది.

అనవధానత సం. వి. ఆ. స్త్రీ. అవధానములేమి, ప్రమాదము.

అనవధానత్వము సం. వి. అ. న—అనవధానత.

అనవధానము సం. విణ. (అ. ఆ. అ.) ఏకాగ్రత లేనిది, ప్రమాదము కలది. వి. అ. న. ప్రమాదము, ఏమఱుట.

అనవధి సం. విణ. (ఇ.) అవధి లేనిది, మేర లేనిది.

అనవరతము సం. విణ. (అ. ఆ. అ.) నిరంతరము, ఎడతెగనిది. క్రి. విణ. ఎడతెగకుండ, ఎల్లప్పుడు.

అనవరార్ధ్యము సం. విణ. (అ. ఆ. అ.) - అవరార్ధ్యముకానిది-శ్రేష్ఠము, గొప్పది, ముఖ్యము,

అనవలంబనము సం. వి. అ. న—అనవలంబము,

అనవలంబము సం. విణ. (అ. ఆ. అ.) 1. నిరాధారము, ఊఁత లేనిది. 2. స్వతంత్రము. వి. అ. పుం-ఇతరునియాధారములేమి-1. స్వాతంత్ర్యము. 2. ఆధారములేమి.

అనవసరము సం. విణ. (అ. ఆ. అ.) 1. సమయోచితము కానిది. 2. ఆవశ్యకము కానిది. (ఈయర్థము తెనుఁగుఁలోఁగలదు.) వి. అ. పుం. అనుచితకాలము.

అనవస్కరము సం. విణ. (అ. ఆ. అ.) తొలఁగింపఁబడిన మాలిన్యము గలది, శోధితము.

అనవస్థ సం. వి. ఆ. స్త్రీ. 1. నిలుకడలేమి. 2. ఏర్పాటులేమి. 3. కుదురులేనినడవడి- స్వైరవర్తనము. 4. ఒకానొకతర్కదోషము. (ఉపపాద్యోపపాదకములకు తెంపు లేకపోవుట.)

అనవస్థము సం. విణ. (అ. ఆ. అ.) నిలకడ లేనిది, స్థిరము కానిది.

అనవస్థానము సం. విణ. (అ. ఆ. అ.) నిలుకడ లేనిది, చంచలము, అస్థిరము. వి. అ. పుం. వాయువు. న. 1. నిలుకడలేమి. 2. విచ్చలవిడియైన నడవడి.

అనవస్థితము సం. విణ. (అ. ఆ. అ.) 1. నిలకడ లేనిది, చంచలము. 2. మాఱునది. 3. వ్యభిచారి. (నారీర్హత్వాఽనవస్థితాః. మను. 11. 139.

అనవస్థితి సం. వి. ఇ. స్త్రీ—అనవస్థ.

అనవుడు—నావుడు. అవ్య. ద్రు, (అనుధాతువుయొక ఆనంతర్యార్థకరూపము) అనుడు, అనినపిమ్మట.

చ. అనవుడు నల్ల నవ్వి మనుజాధిపుఁ డిట్లను... ఆము. 4. 58.

అనశనము సం. విణ. (అ. ఆ. అ.) ఆహారము లేనిది. వి. అ. న. ఉపవాసము, పస్తు.

అనశ్వరము సం. విణ. (అ. ఆ. అ.) నశింపనిది, శాశ్వతమైనది.

అనసూయ సం. వి. ఆ. స్త్రీ. 1. ఈర్ష్యలేమి. 2. అత్రిమహామునిభార్య. (ఈమె పాతివ్రత్యమునకు ప్రసిద్ధికెక్కినది.)

అనసూయుఁడు సం. విణ. (అ. ఆ. అ.) అసూయ లేనివాఁడు.

అనసూయువు సం. విణ. (ఉ.) - అనసూయుఁడు.

అనస్సు సం. వి. స్. న. బండి.

అనాకారము సం. విణ. (అ. ఆ. అ.) 1. రూపము లేనిది (పరమాత్మ). 2. కురూపి. వి. అ. పుం. 1. రూపములేమి. 2. కురూపము.

అనాకారి సం. విణ. (న్. ని న్.) 1. ఆకారము లేనివాఁడు. 2. కురూపి.

అనాకులము సం. విణ. (అ. ఆ. అ.) వ్యాకులము కానిది, కలఁత లేనిది; చెదరనిది, స్థిరము.

అనాక్రాంత సం. వి. ఆ. స్త్రీ. కంటకారిక, వాఁకుడు (వృ.వి.)

అనాక్రాంతము సం. విణ. (అ. ఆ. అ.) ఆక్రమింపఁబడనిది.

అనాగతము సం. విణ. (అ. ఆ. అ.) 1. రానిది. 2. రాఁబోవునది, భావి. 3. పొందఁబడనిది. వి. అ. న. భవిష్యత్కాలము.

అనాగతవిధాత సం. విణ. (ఋ. త్రీ. ఋ.) రాఁగల యనిష్టములకు ముందుగా ప్రతికారము చేసికొనువాఁడు.

అనాగతావేక్షణము సం. వి. అ. న. రాఁబోవుదానిని కనిపెట్టుట, దూరదృష్టి,

అనాగతి సం. వి. ఇ. స్త్రీ. 1. రాకుండుట. 2. ప్రాప్తింపకుండుట.

అనాగమము సం. విణ. (అ. ఆ. అ.) 1. రానిది. 2. స్వత్వహేతువులైన క్రయప్రతిగ్రహాద్యాధారములు లేక చిరకాలమునుండి అనుభవ

ములో నుండునది. వి. అ. పుం. 1. రాకపోవుట. 2. ప్రాప్తింపమి.

అనాగమోపభోగము సం. వి. అ. పుం. క్రయప్రతిగ్రహాదికము లేకుండ సొత్తులనుభవించుట.

అనాగసుఁడు(గుఁడు) సం. విణ. (స్.) 1.పాపము లేనివాఁడు. 2. అపరాధము లేనివాఁడు.

అనాచారము సం. విణ. (అ. ఆ. అ,) ఆచారము లేనిది; యుక్తప్రవర్తనము లేనిది. వి. అ. పుం. ఆచారములేమి; అయుక్తప్రవర్తనము. (విహితములను అనుష్ఠింపకుండుట నిషిద్ధములను అనుష్ఠించుట - అని అనాచారము రెండు విధములు.)

అనాతపము సం. విణ. (అ. ఆ. అ.) ఎండ లేనిది, వి. అ. పుం. ఎండలేమి; నీడ.

అనాతురుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. పీడితుఁడు కానివాఁడు. 2. వేగిరపడనివాఁడు.

'పరాధీనదర్శనా...మాలవికా భవానపి సూనో పరిచరో గృధ్రఇవామిషలోలుపో భీరుకశ్చ తస్మాదనాతురో భూత్వా కార్యసిద్ధిం ప్రార్థయమానో మేరోచనే.' మాలవి. 2. 56. పా.

అనాత్మజ్ఞుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. తన్నుఁదా నెఱుఁగనివాఁడు. 2.పరమాత్మస్వరూపము తెలియని వాఁడు.

అనాత్మము సం. విణ. (స్. ఆ, న్. న్.) 1. ఆత్మ లేనిది. 2. ఆధ్యాత్మికము కానిది, దేహసంబంధమయినది. 3. మనోనిగ్రహము లేనిది. వి. న్. పుం. ఆత్మకానివస్తువు, ఆత్మకంటె వేఱైన పదార్థము (శరీరాదికము)

అనాత్మవంతుఁడు సం. విణ. (త్. వతీ. త్.) ఇంద్రియములను వశపఱచుకొననివాఁడు.

అనాత్మవేది సం. విణ. (న్. నీ. న్.) - అనాత్మజ్ఞుఁడు.

అనాథ(ధ)ము సం. విణ, (అ. ఆ. అ.) నాథుఁడు లేనిది, దిక్కులేనిది.

అనాదరణము సం. విణ. (అ. ఆ. అ.) ఆదరణము లేనిది. వి, అ. న. ఆదరములేమి.

అనాదరము సం. విణ, (అ. ఆ. అ.) ఆదరము లేనిది. వి. అ. పుం- ఆదరములేమి- (క) అవమానము, తిరస్కారము. (చ.) అశ్రద్ధ, అవగణన.

శ్లో. అనాదరోపాత్తధృతైకసాయకం. సం. కిరా. 14. 36.

అనాది సం. విణ.(ఇ.) ఆదిలేనిది, మొదలు లేనిది.

అనాదినిధనుఁడు సం. విణ. (అ. ఆ. అ.) జననమరణములు లేనివాఁడు.

అనాదిమధ్యాంతము సం. విణ. (అ. ఆ. అ.) మొదలుమధ్యమును తుదియు లేనిది,శాశ్వతము.

అనాదీనవము సం. విణ. (అ. ఆ. అ.)- అదీనవము లేనిది - తప్పిదము లేనిది, దోషములేనిది.

శ్లో. యద్వాసుదేవే నాదీన మనాదీనవమీరితం. శిశు. 2. 22.

అనాదృతము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఆదరము చేయఁబడనిది. 2. ఆదరము లేనిది. ఆదరింపనిది; లెక్కసేయనిది.

శ్లో. అనాదృతస్యామరసాయకేష్వపి. సం. కిరా. 14. 10.

వి. అ. న. అగౌరవము, తిరస్కారము.

అనాదేయము సం. విణ. (అ. ఆ. అ,) స్వీకరింపరానిది.

అనాద్యంతము సం. విణ. (అ. ఆ. అ.) మొదలును తుదయును లేనిది, శాశ్వతము.

అనాద్యము సం. విణ. (అ. ఆ. అ.) 1. అనాది. 2. అభక్ష్యము, తినఁగూడనిది.

అనాధారము సం. విణ. (అ. ఆ. అ.) ఆధారము లేనిది.

అనాధి సం. విణ. (ఇ.) 1. మనోవ్యాధి లేనివాఁడు, మనస్తాపము లేనివాడు. 2. కాకట్టు లేనిది. వి. ఇ. పుం. 1. మనోవ్యథలేమి. 2. కాకట్టులేమి.

అనాప్త సం.విణ. (ఋ, స్త్రీ. ఋ.) పొందనివాఁడు.

అనాప్తుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. ఆప్తుఁడు కానివాఁడు, 2. ఆప్తుఁడులేనివాఁడు.

అనామకము సం. విణ. (అ. మికా. అ.) వి. అ. న.- అనామము.

అనామధేయుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. పేరు లేనివాఁడు. 2. ప్రసిద్ధిలేనివాఁడు.

అనామము సం. విణ. (న్, న్, మీ, ఆ. న్.) 1. పేరులేనిది. 2. ప్రసిద్ధిలేనిది. వి. న్. పుం. అధికమాసము. న. అర్శోరోగము, మూలవ్యాధి.

అనామయము సం. విణ. (అ. ఆ. అ.) రోగము లేనిది. వి. అ. న. ఆరోగ్యము.

అనామిక సం. వి. ఆ. స్త్రీ–పేరులేనిది – ఉంగరపు వ్రేలు. (దీనితో శివుఁడు బ్రహ్మశిరస్సును ఛేదించెను. కావున అపవిత్ర మగు ఈవ్రేలు వైదిక కర్మములయందు ఉచ్చరింపరాని నామము కలదగుటచే అవామిక యయ్యె. కడమవ్రేళ్లకు అంగుష్ఠాదినామము లున్నట్లు దీని కేనామము లేకపోవుటచే అసామిక యయ్యెననికొందఱు.)

అనామిషము సం. విణ. (అ. ఆ. అ.) ఆమిషము లేనిది. వి. అ. పుం. న. ఆమిషభిన్నపదార్థము. (చూ. ఆమిషము.)

అనాయకము సం. విణ. (అ. యితా. అ.) నాయకుఁడు లేనిది; అరాజకము.

అనాయత్తము సం. విణ. (అ. ఆ. అ.) ఒకరికి లోను గానిది, స్వతంత్రము.

అనాయాసము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఆయాసయలేనిది. 2. సులువైనది. వి. అ. పుం. ఆయాసములేమి.

అనాయుష్యము సం. విణ. (అ. ఆ. అ.) దీర్ఘాయువునకు భంగకరమైనది. (అతిభోజనాది)

అనారంభము సం. విణ. (అ. ఆ. అ.) ప్రారంభము లేనిది. వి. అ. పుం. ప్రారంభములేమి.

అనారతము సం. విణ. (అ. ఆ. అ.) ఎడతెగనిది. నిరంతరము. క్రి. విణ. ఎడతెగకుండ; ఎల్లప్పుడు.

అనారోగ్యకరము సం. విణ. (అ. ఈ. అ.) రోగమును గలిగించునది.

అనారోగ్యము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఆరోగ్యము లేనిది. 2. దేనివలన ఆరోగ్యము కలుగదో అది—అనారోగ్యకరము. (అతిభోజనాది) వి. అ. న. రోగము.

అనార్జవము సం. విణ. (అ. ఆ. అ.) కుటిలమైనది; కపటమైనది. వి. అ. న. 1. కుటిలత; కాపట్యము. 2. రోగము.

అనార్తవ సం. వి. ఆ. స్త్రీ. రజస్వల కానిపడుచు.

అనార్తవము సం. విణ. (అ. ఈ. అ.) 1. అకాలమునఁ గలుగునది (పుష్పాదికము). 2. ఋతునియమము లేక సర్వకాలములందు నుండునది.

సీ. అనలాక్షుఘనజటావనవాటి కెవ్వాఁడువనె
వెట్టునవార్తవంపుఁబువ్వు. అము. 1. 19.

అనార్యకము సం. వి. అ. న. అగరువు (వృ.వి.)

అనార్యజము సం. విణ. (అ. ఆ. అ.) నీచవంశమునఁ బుట్టినది. వి. అ. న – మ్లేచ్ఛదేశమునఁ బుట్టినది – అగరువు (వృ.వి.)

అనార్యతిక్తము సం. వి. అ. పుం. నేలవేము (వృ.వి.)

అనార్యుఁడు సం. విణ. (అ. ఆ. అ.) ఆర్యుఁడు కానివాఁడు.

అనార్షము సం. విణ. (అ. ఈ. అ.) ఆర్షము కానిది – 1. వేదమందు లేనిది. 2. ఋషిచే కనిపట్టఁబడనిది.

అనాలంబము సం. విణ. (అ. ఆ. అ.) ఆలంబము లేనిది, ఊఁత లేనిది. వి. అ. పుం. ఆలంబము లేమి, ప్రాపులేమి.

అనాలంబి సం. వి. ఈ. స్త్రీ. శివునివీణ.

అనాలాపము సం. విణ. (అ. ఆ. అ.) మాటలాడకుండునది. వి. అ. పుం. మాటలాడకుండుట.

అనాలోచితము సం. విణ. (అ. ఆ. అ.) ఆలోచింపఁబడనిది.

అనావర్తి సం. విణ. (న్. నీ. న్.) తిరిగి రానిది, మరల రానిది.

శ్లో: అనావర్తికాలః...సం. భర్తృ. 3. 115.

అనావర్షము సం. వి. అ. పుం. న. అనావృష్టి.

గీ. ధరణిపై నెన్నిబిందువుల్ దొరఁగె నన్ని,
వర్షములుగల్గునిందనావర్షభయము. భార.
విరా. 5. 261.

అనావిద్ధము సం. విణ. (అ. ఆ. అ.) 1. తొలవేయఁబడనిది, రంధ్రము చేయఁబడనిది. (అనావిద్ధం రత్నం. శాకుం. 2, 10.) 2. బాధింపఁబడనిది.

అనావిలము సం. విశే. (అ. ఆ. అ.) కలుషము గానిది, స్వచ్ఛము. (జలము, మనస్సు. మొ.)

అనావృత్తి సం. వి. ఇ. స్త్రీ. 1. మరల రాకుండుట. 2, పునరావృత్తిలేమి, ముక్తి,

అనావృష్టి సం. వి. ఇ. స్త్రీ. వానలు లేకపోవుట. వఱపు. (ఇది ఈతిబాధలలో నొకటి.)

అనాశకము సం. విశే. (అ. ఆ. అ) 1-మంచి అశనము లేనిది-యథేష్టభోగము లేనిది. 2. అనశ్వరము, నాశములేనిది. 3, నశింపఁ జేయనిది. వి. అ. న. (చావునకై చేసెడు) అనశనము, ఉపవాసము. యాజ్ఞ. 3. 154.

అనాశము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఆశలేనిది. 2. నాశము లేనిది. 3. తిండిలేనిది.

అనాశ్రమి సం. వి. న్. పుం. బ్రహ్మచర్యాద్యాశ్రమములలో నొకటియు లేనివాఁడు.

అనాశ్రవుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. చెప్పిన మాట విననివాఁడు, 2. ప్రతిజ్ఞ లేనివాఁడు.

అనాశ్రితము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఆశ్రయింపనిది. 2. ఆశ్రయింపఁబడనిది.

అనాశ్వాంసుఁడు సం. విశే. (స్. ఉషీ. స్. ఇది విద్వచ్ఛబ్దమువంటిది.) భుజింపనివాఁడు; అనుభవింపనివాఁడు.

అనాస వి. (క. అనాస, అనాస్. త. అన్నాసి.) ఒకానొకపండ్ల మొక్క, మొగలిపనస (వృ.వి,)

అనాసాదితము సం. విశే. (అ. ఆ. అ.) పొందఁబడనిది, ప్రాప్తము కానిది.

అనాస్థ సం. వి. ఆ. స్త్రీ. అనాదరము. ఉపేక్ష.

అనాస్థుఁడు సం. విశే. (అ. ఆ. అ.) ఆస్థ లేనివాడు, ఆసక్తిలేనివాఁడు.

అనాస్వాదము సం. విశే. (అ. ఆ. అ.) చవిలేనిది, రుచిలేనిది. వి. అ. పుం. రుచిలేమి,

అనాస్వాదితము సం. విశే. (అ. ఆ. అ.) రుచి చూడఁబడనిది.

అనాహతము సం. విశే. (అ. ఆ. అ.) 1. కొట్టఁబడనిది. 2, ఉత్తరింపఁబడనిది. (క్రొత్తవస్త్రము.) 3, (గణిత) గుణింపఁబడనిది. వి. అ. పుం. న. 1. హృదయమందు సుషుమ్న నడుమనున్న ద్వాదశ దళపద్మము. (ఇది దేహమందలి షట్చక్రములలో నొకటి.)

2. తాల్వాద్యవయవస్పర్శము లేకుండనుత్పన్నమగుధ్వని, మధ్యమావాగ్వృత్తి.

అనాహము సం. వి. అ. పుం. — మలాశయమును వదులు చేయునది-గ్రహణీరోగము.

అనాహారము సం. విశే. (అ. ఆ. అ.) భోజనము లేనిది. వి. అ. పుం. వస్తు, ఉపవాసము,

అనాహారి సం. విశే. (న్. నీ. న్.) ఆహారము లేనివాఁడు. పస్తుండువాఁడు.

అనాహార్యము సం. విశే. (అ. ఆ. అ.) 1. స్వాభావికము, అకృత్రిమము, 2. అభక్ష్యము.

అనాహూతుఁడు సం. విశే. (అ. ఆ. అ.) పిలువఁబడనివాఁడు.

అని[1] వి. యుద్ధము, కలహము.

క. నీ వని సేయ బలాఢ్యుఁడ, వీవిశ్వంబునను
నీకు నెదురెవ్వరు లేరు...హరి. 7. 146.

2. (క. త. అణి.) సేన.

క. తెమ్మెఱ నీ కెం తెమ్మెఱ, గమ్మనివిలుకాని
దొరవు గమ్మని నెలఁబై గమ్మని యలిపికం
బుకనిక,రమ్మనిగా నిలిపి ముందరగ వచ్చి
తివా. విజ. వి. 3. 48.

(ప్రయోగాంతరము మృగ్యము.)

అని[2]—అన్ని.

సీ. వినుము ఋగ్వేదాదివేదముల్ నాలుగుఁ
గల్పాదులైన యంగంబు లాఱు, వేసి
విద్యలు పదివేర్చు పురాణంబు లనియును
నొకవిద్య యధిప ధర్మ, విదులు సెప్పెడు
శాస్త్రవితతియంతయు నొకవిద్య...భార.
శాం. 3. 119.

అని[3] అవ్య. అనుధాతువుయొక్క క్త్వార్థకరూపము.

1. చెప్పి, పలికి, భావించి. మొ.

2. ఇత్యర్థకము. ఇది తనకు పూర్వమందుండునది శబ్దస్వరూపమని గాని ప్రాతిపదికార్థమని గాని వాక్యార్థమనిగాని తెలుపుచు దానిని క్రియతో నన్వయింపఁ జేయును. తదంతర్గతములగు మఱికొన్ని అర్థములను గూడ తెలుపును.

(ఠ) శబ్దస్వరూపము.

ఉ. అమ్మని యాఁప నోపకపు డల్లన తెప్పలు విచ్చుఁ గ్రమ్మఱన్, గ్రమ్మఱఁ గృష్ణ కృష్ణ యని గ్రక్కున మోడ్చు...కళా. 3. 19.

శా...ఔ, నౌ మేల్మేలని యార్యయల్గ...వసు. 1. 5. భార. ఉద్యో. 3. 87, 88.

(డ) ప్రాతిపదికార్థము.

క. బాణుఁ డని బుధులు మురజి,ద్బాణుం డని విమతభూమిపాలురు సుమనో, బాణుఁడని సతులుఁ దలఁపుచు, రేఖాంకసమాను నోబళేంద్రు నృసింహున్. నరస. 5. 61.

(ఢ) వాక్యార్థము.

వ. తమవార లెదిరివార లని నిరూపింప నశక్యం బగుటయు...భార. ద్రోణ, 1. 213.

(త) కారణమును దెలుపును.

ఆ. తల్లి వనిచె నని యధర్మువు సేయంగ, నగునె ...భార. ఆది. 2. 34.

(థ) ఉద్దేశమును తెలుపును.

క. మునులార నన్ను విధియే,మని మునుపుట్టించె నట్టు లయ్యెడుఁగా కీ,వినఁ జవి గానిపలుకు లకుఁ,బని గలదే యుడుగుఁ డింక బహుభాషణముల్. భార. ఉద్యో. 3. 325.

సీ. ...భూసురులకు, నఖిల భూములఁ గల యర్థంబు లెల్లను దవకని యేమియునుపకిచ్చె. భార. శాం. 1. 237.

(దీనిస్థానమున 'అంచు' అనియుఁ గలదు.)

ఉ. అంబిక కంచుఁ దెచ్చిన మహామణిసంఘము ప్రోకపోసి...కాశీ. 6. 167.

3. వాక్యాలంకారము.

వ. ఒక్కనాఁ డాత్మగతంబున నిట్లని వితర్కించితి...కాశీ, 1. 6.

అనిక్షువు సం. వి. ఉ. పుం. నిజమైనచెఱకు గాక దానివలె మధురరసము గల ఒకజాతి ఱెల్లు, నల్లచెఱకు (వృ.వి.)

అనిగీర్ణము సం. విణ. (అ. ఆ. అ.) 1. మ్రింగఁబడనిది. 2. దాఁపఁబడనిది, వ్యక్తీకరింపఁబడినది.

అనిచ్ఛ సం. వి. ఆ. స్త్రీ. ఇచ్ఛలేమి, ఉపేక్ష.

అనిచ్ఛుకుఁడు సం. విణ. (అ. ఛ్పకా. అ.) – అనిచ్ఛుఁడు.

అనిచ్ఛుఁడు సం. విణ. (అ. ఆ అ.) ఇచ్ఛలేనివాఁడు, ఇష్టపడనివాఁడు.

అనిచ్ఛువు(ఁడు) సం. విణ. (ఉ.) అనిచ్ఛుఁడు. ఇచ్ఛగింపనివాఁడు.

అనితము సం. విణ. (అ. ఆ. అ.) 1 అప్రాప్తము, పొందఁబడనిది. 2. పొందనిది.

శ్లో. ...ఇష్టసమాగమనిర్వృతిం, వనితయోఽనితయా...సం. రఘు. 9. 38.

అనిత్యము సం. విణ. (అ. ఆ. అ.) 1. శాశ్వతము కానిది, నశ్వరము. 2. నిలుకడలేనిది, చంచలము, అస్థిరము. 3. నిశ్చితముకానిది, సంశయాస్పదము. 4. తాత్కాలికము, అప్పటికుండునది.

అనిదంపూర్వము సం. విణ. (అ. ఆ. అ.) ఇంతకు మునుపు లేనిది, అపూర్వము; అబ్బురము.

మ. వనితానేత్ర చకోరచంద్రిక యశోవల్లీ వసంతోదయం, బనిదంపూర్వకథా సుధాబ్ధి భుజగర్వాదిత్యపూర్వాచలం, బు.. సీయాకారము...నరస. 6. 49.

అనిద్ర సం. వి. ఆ. స్త్రీ. నిద్రలేమి; జాగరూకత.

అనిద్రము సం. విణ. (అ. ఆ. అ.) 1. నిద్రలేనిది. 2. జాగరూకతకలది. 3. నిర్నిద్రము, వికసించినది.

అనిపిం(న్పిం)చు¹ స. క్రి. (√అను) అనునట్లు చేయు.

(అని భావింపఁజేయు).

గీ. ప్రథమసంగకేళియప్పటికిసుంత, ముగ్ధయనిపించి పిదప నమ్మోహనాంగి, జాతివారాంబుజేక్షణల్ సైతమింత, నేరరనిపించెఁ గలయిక యారజముల. శుక. 4. 26.

(అని పలుకునట్లుచేయు)

గీ. అదియందును నాచేత నది వరముగఁ, దనకు నిచ్చితి ననిపించుకొనుట యిపుడు, హృదయమున నిల్పి యాపలు కింతచేసె, ననుచుఁ దార్కాణసేసె రెండును నిజంబ. కళా. 4. 208.

మ. అలరుందూపుల మన్నెవాని మగవాఁ
డన్పించుఁ డశాక్రాంత...శుక. 4. 15.

అనిపిం(న్పిం)చు² స. క్రి (√అనుచు. అనుపు) పంపునట్లు చేయు (అనిపించు¹, అనిపించు² లకు ఇదే యుదాహరణము)

గీ. ఉరుగుణాద్భుత జనకదుతోదయమహిమాతి
శయము సాధించి పుణ్యజనకాంత, సుగుణ
యనిపించుకొనిన భాసురవురమణిఁ, జూపు
తగులువహించె నుత్సుకతనతఁడు. రాఘవ. 2. 44.

అనిభృతము సం. విశే. (అ. ఆ. అ.) 1. రహస్యము కానిది, దాఁపఁబడనిది. 2. చంచలమైనది. 3. దిట్టమైనది, అడఁకువలేనిది.

అనిమకము సం. వి. అ. పుం. 1. కప్ప. 2. కోకిల. 3. తుమ్మెద 4. పద్మకేసరము. 5. ఇప్పచెట్టు.

అనిమిత్తము సం. విశే. (అ. ఆ. అ.) కారణములేనిది. వి. అ. న. 1. కారణములేమి. 2. అపశకునము

అనిమిషము సం. విశే. (అ. ఆ, అ.) 1. ఱెప్పపాటు లేనిది. 2. జాగరూకము. 3. తెఱచినది, వికసించినది (కన్ను, పువ్వు, మొ.) వి. అ. పుం. చేఁప.

అనిమిషీయము సం. విశే. (అ. ఆ. అ.) దేవతాసంబంధమైనది.

అనిమిషుఁడు సం. వి. అ. పుం. దేవత.

అనిమేషము సం—అనిమిషము.

అనిమేషీయము సం- అనిమిషీయము.

అనిమేషుఁడు సం—అనిమిషుఁడు.

అనియతము సం. విశే. (అ. ఆ. అ.) 1. కట్టుపడనిది. 2. ఏర్పాటు లేనిది. 3 నిలుకడ లేనిది. 4. అనిశ్చితము.

అనియమము సం. విశే. (అ. ఆ, అ.) 1. నియమములేనిది. 2. క్రమములేనిది. 3. నిశ్చయములేనిది. వి. అ. పుం. 1. కట్టులేమి. 2. ఏర్పాటులేమి. 3. క్రమములేమి. 4. అనిశ్చయము, సందేహము.

అనిరుక్తము సం. విశే. (అ. ఆ. అ.) 1. స్పష్టముగా ఉచ్చరింపఁబడనిది. 2. స్పష్టముగాఁ దెలుపఁబడనిది.

అనిరుద్ధపథము సం. విశే. (అ. ఆ. అ.) అడ్డులేని త్రోవగలది. వి. అ. న. ఆకాశము. పుం. అడ్డులేని త్రోవ.

అనిరుద్ధుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. అడ్డగింపఁబడనివాఁడు. 2. లొంగనివాఁడు. వి. అ. పుం. 1. వేగులవాఁడు. గూఢచారుఁడు. 2. ప్రద్యుమ్నునికొడుకు 3. విష్ణువు. 4. శివుఁడు.

అనిర్ణయము సం. వి. అ. పుం. నిర్ణయములేమి, అనిశ్చయము.

అనిర్దశము సం. విశే. (అ. ఆ. అ.) జాపాశౌచము గాని మృతాశౌచము గాని పదిదినములు గడవనిది.

అనిర్దశాహము సం — అనిర్దశము.

అనిర్దిష్టము సం. విశే (అ. ఆ. అ.) నిర్దేశింపఁబడనిది, ప్రత్యేకించి తెలుపఁబడనిది.

అనిర్దేశము సం. విశే. (అ. ఆ. అ.) నిర్దేశములేనిది. వి. అ. పుం. నిర్దేశములేమి.

అనిర్దేశ్యము సం. విశే. (అ. ఆ. అ.) నిర్దేశింపశక్యము గానిది.

అనిర్ధారితము సం. విశే. (అ. ఆ. అ.) నిర్ధారణదియఁబడనిది, నిశ్చయింపఁబడనిది.

అనిర్లోడితము సం. విశే. (అ. ఆ. అ.) బాగుగా ఆలోచింపఁబడనిది.

అనిర్వచనీయుడు సం. విశే. (అ. ఆ. అ.) 1. నిర్వచింపశక్యము గానిది. 2. వచింపఁ గూడనిది, అవాచ్యము.

అనిర్వచనీయఖ్యాతి సం. వి. ఆ. స్త్రీ. భ్రమవిషయమున అద్వైతమతము. (అనిర్వచనీయమనఁగా సదసద్విలక్షణము. 'ఇదం రజతం' అను భ్రమస్థలమున రజతము ప్రతీత మగుటవలన అసద్విలక్షణము, ప్రమోత్తరమున బాధింపఁబడుట వలన సద్విలక్షణము. కావున సదసద్విలక్షణమై శుక్తియందు రజతము విశేషణముగా భాసించును.)

అనిర్విణ్ణుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. ఖిన్నుఁడు కానివాఁడు; అసంతుష్టుఁడు కానివాఁడు. 2. విరక్తుఁడు కానివాఁడు.

అనిర్వృతము సం. విణ. (అ. ఆ. అ.) సంతోషము లేనిది, సుఖములేనిది.

అనిర్వృతి సం. వి. ఇ. స్త్రీ. 1. విచారము, దుఃఖము. 2. దారిద్ర్యము.

అనిర్వృత్తము సం. విణ. (అ. ఆ. అ.) నెఱవేఱనిది.

అనిర్వృత్తి సం. వి. ఇ. స్త్రీ. నెఱవేఱమి.

అనిర్వేదము సం. వి. అ. పుం. 1. విరక్తిలేమి. 2. ఖేదములేమి; ధైర్యము.

'అనిర్వేదప్రాప్యాణి శ్రేయాంసి.' విక్రమో. 4. 28. 181 పా.

అనిలఘ్నకము సం. వి. అ. పుం. — వాతరోగములను పోఁగొట్టునది — విభీతకము, తాండ్ర (వృ.వి.).

అనిలఘ్నము సం. విణ. (అ. ఈ. అ.) వాతరోగములను పోఁగొట్టునది.

అనిలము సం. వి. అ. పుం. 1. గాలి. 2 దేహమునందలి వాతధాతువు, 3. నాయుబీజ మగు 'య' అనువర్ణము. 4. వాతరోగము. 5, స్వాతీనక్షత్రము.

అనిలసఖుఁడు సం. వి. అ. పుం. అగ్ని.

అనిలాంతకము సం. వి. అ. పుం.—వాతరోగమును పోఁగొట్టునది—ఇంగుది, గార (వృ.వి.)

అనిలాత్మజుఁడు సం. వి. అ. పుం. — వాయుపుత్త్రుఁడు- 1. భీముఁడు. 2. హనుమంతుఁడు.

అనిలాశనము సం. విణ. (అ. ఆ. అ,) గాలి యాహారముగాఁ గలది. వి. అ. పుం. పాము.

అనిలాశి సం. విణ. (న్. నీ. న్.) వి. న్. పుం.— అనిలాశనము.

అనిలుఁడు సం. వి. అ. పుం. 1. వాయుదేవుఁడు. 2. అష్టవసువులలో నొకఁడు. 3. మరుత్తులలో నొకఁడు.

అనివర్తనము సం. విణ. (అ. ఆ. అ.) తొలఁగిపోనిది, వెనుదీయనిది. వి. అ. న. నివర్తనములేమి.

అనివర్తి సం. విణ. (న్. నీ. న్.) 1. తొలఁగిపోవనివాఁడు, వెనుదీయనివాఁడు. 2. మరల రానిది. 'యౌవనమనివర్తియాతం ను' కావ్యప్రకాశము 10.

అనివారణ సం. వి. ఆ. స్త్రీ.—అనివారణము.

చ. ...అతఁ డమ్మహీశ్వరు మహనీయచాప
మనివారణఁ ద్రుంచిన నొండువిల్లు భీకర
తర శీఘ్రలీలఁ గొని... భార. భీష్మ. 1.255.

అనివారణము సం. విణ. (అ. ఆ. అ.) అడ్డులేనిది. వి. అ. న. నివారణములేమి, అడ్డులేమి.

అనివార్యము సం. విణ. (అ. ఆ. అ.) నివారింపరానిది.

అనిశము సం. విణ. (అ. ఆ. అ.) ఎడతెగనిది, నిరంతరం. క్రి. విణ. సదా, ఎల్లప్పుడు.

అనిషిద్ధము సం. విణ. (అ. ఆ. అ.) నిషేధింపఁబడనిది.

అనిష్టము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఇష్టముకానిది, అప్రియము. 2. యజింపఁబడినిది. (దేవాది) వి. అ. న. 1. సెబ్బర, కీడు. 2. దుఃఖము. 3. పాపము, దోషము.

అనిష్టశంక సం. వి. ఆ. స్త్రీ. కీడువలని భయము, కీడు వచ్చునమభయము,

అనిష్టహేతువు సం. వి. ఉ. పుం. 1. అనర్థకారణము. 2. దుర్నిమిత్తము, దుశ్శకునము.

అనిష్టానుబంధి సం. విణ. (న్. నీ. న్.) అనిష్టములతోఁ గూడినది.

('విషయోపభోగేషు అనిష్టానుబంధిషు యస్సుఖబుద్ధి మారోపయతి.' కాదం.)

అనిష్టాశంసి సం. విణ. (న్. నీ. న్.) అశుభసూచకము.

అనిస్స్రుతము సం. విణ. (అ. ఆ. అ.) వార్పఁబడనిది,

ఉదా: అనిస్స్రుతాన్నం గురు బలపుష్టికరం. వైద్య. (అనిస్స్రుతాన్నము—అత్తెసరన్నము)

అనీకము సం. వి. అ. పుం. న. 1. సేన. 2. సమూహము, గుంపు.

శ్లో: నవాంబుదానీక ముహూర్త లాంఛనే, ధనుషి...సం. రఘు. 3. 53.

3. యుద్ధము.

అనీకస్థము సం. వి. అ. పుం. 1. అంగరక్షివర్గము. 2. యుద్ధ వాద్యము, వీర మర్దళము. 3. చిహ్నము, గుఱుతు.

అనీకస్థుఁడు *సం. వి. అ. పుం. 1.* యోధుఁడు. 2. రాజాంగరక్షకుఁడు. 3. గజశిక్షకుఁడు, మావటివాఁడు.

అనీకిని సం. వి. ఈ. స్త్రీ. 1. సైన్యము, 2. అక్షౌహిణిలో పదియవపాలు, మూఁడు చమువులు. (2187. రథములు, అన్నియే యేనుఁగులు, 6561 గుఱ్ఱములు, 10935 కాల్వురుగలసేన.)

అనీతి సం. విశే. (అ.) 1. నీతిలేనిది, 2. ఈతిబాధలు లేనిది. (దేశము) వి. అ. స్త్రీ. 1. నీతిలేమి. 2. ఈతిబాధలు లేమి.

అనీశుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. పైయధికారి లేనివాఁడు; స్వతంత్రుఁడు. 2. ఏలిక కానివాఁడు. 3. అసమర్థుఁడు. 4. అస్వతంత్రుఁడు. వి. అ. పుం. విష్ణువు.

అనీశ్వరుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. నియంతలేనివాఁడు, స్వతంత్రుఁడు, 2. అసమర్థుఁడు.

శ్లో. శయితా సవిధే ప్యనీశ్వరా, నఫలీకర్తుమహో మనోరథాన్. భామినీ. 2. 182.

3. నాస్తికుఁడు, దేవుఁడు లేఁడనువాఁడు.

4. ఈశ్వరునికంటె వేఱైనవాఁడు.

5. ఈశ్వరసంబంధి కానివాఁడు.

శ్లో. ...దహేత్ ... ధ్యానే నా నీశ్వరాన్ గుణాన్. మను. 6. 72.

అనీహ సం. వి. ఆ. స్త్రీ. 1. కోరికలేమి. 2. ఉత్సాహములేమి, ప్రయత్నములేమి.

అనీహుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. కోరికలేనివాఁడు. 2. యత్నము లేనివాఁడు.

అను స. క్రి. (కొన్నిపట్ల దీనికి పూర్వము ఇత్యర్థకమగు 'అని' అనునది యన్వయముకై యనుసంధించుకొనవలెను. దీని తద్ధర్మార్థక విశేషణరూపమగు 'అను' నకు హల్లు పరమగునపుడు ఉత్వము లోపించుటయుఁ గలదు. 'సనావుడు' మున్నగు విశేషరూపము లాయచోట్ల చూచుకొనునది.) 1. వచించు, ప్రతిః దించు.

(క) పలుకు, చెప్పు.

క. అతివకు సురనదికి నిట్టు లని రవ్వనువుల్ భార. ఆది. 4. 126.

క. ...ఇంక జననాయకుఁ డెప్పరుసున నానతి యిచ్చెను,దొర లేమని రట్లచేయఁ దుదిఁ గార్యమగున్. భార. విరా. 2. 122,

క. వెలయంగ సంస్తుతించుచు, నలఘులు మాకభయ మభయ మని రయ్యనలున్. భార. ఆది. 8. 311. (అనిరి- అని పలికిరి.)

క. సీతాదత్త శిరోమణి, వాతూల తనూజుఁ డానవాలని యొసఁగెన్. రామా. 7. 15.

(అని—అనిచెప్పి.)

(చ) రూపకసంభావనలయందు — అనఁగా ఒక వస్తువును మఱియొక వస్తువుగా నిరూపించునపుడును ఒకవస్తువుయొక్క నామనిర్దేశము చేయునపుడును-ఉపయుక్తమై అభేదమును దెలుపును.

సీ. వదనబాణాసనవ్యక్తముక్తములైనపలుకులన్కడు వాఁడిబాణతతుల. భార. ఆది. 3. 206.

చ. ...వరుణుఁ డన్మనిచే ... భార. ఆది. 4. 156.

క. ...పూర్వార్ధతనుసహితుఁ డరుణుఁ డనం,గానుదయించె సుతుండు...భార. ఆది. 2. 6.

ఉ. ఆలును దాసియున్ సుతుఁడు నన్నవి వాయనిధర్మముల్ మహిన్. భార, ఆది. 3.174.

(ట) ప్రశంసించు.

క. కాలము నే మనవచ్చును, గాలముఁ గాలంబపోలుఁ గాకొంటికి నీ.లీలలు గలవే లెస్సగ ...భార. మహా. 6.

ఆ. మంచిమగఁడు వలయు నంచుఁ గోరుచునుండ,మంచిమగఁడుగలిగె మఘవసుతుఁడు, మనసుభద్రసుకృతమహిమ యేమనవచ్చు,

మనసు భ్రమయెయ్యె ఘనకు నెల్ల. విజ. వి.
3. 88.

(త) నిందించు, ఆక్షేపించు.

ఆ. ఇట్టు లాడఁదగునె యిది నీక పోలు ని, న్నె
మనంగ నేర్తుని త్తెఱంగు, పాడిగాఁగఁ బూని
పలుకంగఁజెవి యొడ్డి, యాదరించువారి
నందుఁ గాక. భార, ఉద్యో. 1. 23.

గీ. నిన్ను నే మన నున్నది నిరభిమాన, గుణత
నినుఁ జేరున న్ననుకొనుట గాక. కళా. 3.
241.

సా: అని యనిపించుకొనుట యత్తగారా నీ
నైజమా?

(ప్ర) వ్యాజముగా చెప్పు, మిషగాచెప్పు.

చ. పలుమఱు నేటినీటి కని జానిసఁ బిల్చెద
నంచు ఱోలురోఁకలి కని కూరగాయ
కొనఁగా వలెనంచు...శుక. 2. 103.

(గ) ప్రశ్నించు, అడుగు; ఉత్తరమిచ్చు.

ఆ. ఇచ్చియాదరించి యెయ్యది నీనామ మెచట
నుండి యిచటి కేటికిప్పు, డేఁగుదెంచినాఁడ
వెఱిఁగింపు మనుటయు, నిట్టులనియె భూసు
రేశ్వరుండు. విక్ర. 1. 108.

(జ) పాడు, గానముచేయు.

సీ. ననుఁ గని పాట నిల్పినతుంబురుని జూచి
యాతాన మీసారి యను మటంచు. కువల.
4. 63, 111.

ఆ. అనఁగ ననఁగ రాగ మతిశయిల్లుచు నుండు
...వేమన. 1. 83.

(డ) అనుకరణశబ్దముల కనుప్రయుక్తమగును.

సీ. చిగురుఁదామరపాకు జివ్వంచుఁ జనుదోయి
మొనలక్రొవ్వేఁడిని ముణుఁగఁజాఱె. నైష.
2. 119.

సీ ...కొంగలు చెలఁగి కొంగొంగురనఁగ. హార.
5. 16.

2. భావించు, పరిగణించు.

(క) తలఁచు, ఎంచు.

ఆ. ఎట్టు మూచిచూచి యిది పాప మనక య,
య్యసురవాతఁ ద్రోతు నదయవృత్తి. భార.
ఆది. 6. 247.

సీ. సభ కేకవస్త్ర రజస్వల యనక నా దలవట్టి
యీడ్చినతప్పు...భార. శాం. 1. 94.

క. పలు కెడలోఁ జే, కొనఁడేని వాఁడు తన
యుం, డనఁబడునే...భార. ఆది 3. 199.

గీ. అమరకార్యం బవిచ్ఛిన్న మగుట దలఁచి,
యంతరంగంబులోన నిట్లనుచునుండె. నైష.
4. 92.

(చ) భ్రమచేభావించు.

క. విను శూన్యస్థానంబున, నునికి యతికిఁగృత్య
మగుట నుర్వీశ్వర ము, క్తునిమానసంబు
శూన్యం, బని చొచ్చితి ముక్తి లేమి నది
తప్పయ్యెన్. భార. శాం. 6. 203.

గీ. చెలులు శిశిరోపచారముల్ సేయుపొంకెఁ,
బ్రోవు లిడ్డమ్మృణాళకర్పూరవితతిఁ, గాంచి
వైదర్భిమదిలోనఁగళవళించె, జాలకాయాత
చంద్రికాజాలమనుచు. నైష. 2. 116.

అను సం. అవ్య. సమాసపూర్వపదముగా నుండి తఱచుగా ఈక్రింది యర్థముల నిచ్చును.

1. ఆశ్రయము.
(అనుజీవి—ఒకరి నాశ్రయించి జీవించువాఁడు.)

2. అనుగతము, ప్రాప్తము.
(అన్వర్థము—పొందిన అర్థము కలది.)

3 సాదృశ్యము, పోలిక.
(అనుగర్జితము—గర్జితమును పోలినది, ప్రతిగర్జితము.)

4. అనంతరము, తరువాత.
(అనుజుఁడు—తరువాతపుట్టినవాఁడు, తమ్ముడు.)

5. అర్హము, తగినది.
(అనుకాలము – కాలమునకు తగినది.)

6. ఆనుపూర్వి, క్రమము,
(అనుజ్యేష్ఠము—జ్యేష్ఠక్రమముగా.)

7. వీప్సార్థము.
(అనుదినము- దినదినము, ప్రతిదినము.)

8. సామీప్యము.
(అనువనము వనసమీపము.)

9. అప్రధానము.
(అనుకల్పము—అముఖ్యవిధి, గౌణవిధి.)

10. ఆయామము, దైర్ఘ్యము.
(అనుగవము—గోవంతపొడుగైనది.)
11. సహార్థము.
(అనుపానము—మందుతోఁ గూడ సేవించునది. తేనె, మొ.)
12. పునరర్థము.
(అనువాదము—మఱల చెప్పుట.)
13. అనుకూల్యము.
(అనువర్తనము—అనుకూలవర్తనము.)
14. కొన్నిచోట్ల నిరర్థకముగానే యుండును.
(అనులేపము—లేపము, పూత.)

అనుగలము వి. ఆశ్రయము, స్థానము.
క...ఉదారుండు లేమి కనుగల మయ్యెన్ దశ. 5. 81.

అనుఁగు విశే. (సం. అనుగః. త. అణుక్కన్ — దగ్గఱవాఁడు.)
1. ప్రియుఁడు, ఇష్టుఁడు.
క. నరుఁ డనుఁగుబంటు గావునఁ, బోరిగొనఁ బోఱ వీవు...భార. ద్రోణ. 5. 26.
చ. అరయ ననుంగుఁజుట్టముక్రియన్ భువి నంతట సల్లిబిల్లివై...కవిరా. 3. 135.
2. ప్రియురాలు; ననుపుకత్తె.
వ. ఏను వఱద యనునప్సరసఁగుబేరుననుంగ... భార. ఆది. 8. 153.
వ. శ్రీకులోత్తుంగచోడదేవఱ అడువులొత్తెడినం గాణ్డికూఁత్తులు ఉయ్యమకూంత్తులు కోన రాజేంద్రచోడయరాజుల అనుంగ్గు పెరియాణ్డి...ద. శా. 1249.
3. ఇంపైనది, మనోజ్ఞము.
సీ. వనవిహంగములయనుఁగుటెలుంగులాహ్వానంబుచేయుఁగైవల్యఖగము. నృసిం. 5. 167.
సీ. వ్రేతలుగరఁగంగ వేడుకఁ బిల్లఁగ్రోవి వెనయఁ జేర్చినదె యీయనుఁగుమోవి. హరి. ఉ. 9. 214. చి. ని. ('ఈయిగురు మోవి' ముద్రి.)
4. సహాయుఁడు.
సీ. ...అనుఁ గనఁగను సహాయాఖ్యదనరు. ఆంభా. 2. 210.

వి. 1. మిత్రుఁడు, ఆప్తుఁడు.
సీ. సతి నేకవస్త్ర రజస్వల యనక నన్ దలపట్టి యీడ్చినతప్పుఁదనదు. గీ. తొడలు చూపిన తప్పును దుష్టకష్ట, తరవచనములఁ బలిచిన తప్పుననుజు, నందు దుర్యోధనునియందు ననుఁగునందుఁ, గాంచి దండించి తిట్టది కల్మషంబె. భార. శాం. 1. 94.
గీ. మాపు హరిమూర్తియైనతామరలయనుఁగు, భూరితేజంబు మాకిచ్చి ప్రోచుఁగాత. వా. రా. 1. 4.
2. ప్రేమ, ప్రీతి.
ద్వి. అనుఁగు రెట్టింపంగ హరిచిత్తుదేవి, తన పట్టఁజేరి యెంతయు బుజ్జగించి. ద్వి. పరమ. 5 ఆ. 538 పొ. 11 పం.
జ. అనుఁగుఁగత్తె, అనుఁగుమొగసాల.

అనుఁగుఁగత్తె(త్తియ) వి. (√అనుఁగు) చెలికత్తె, సఖి.
క. అనుఁగుంగత్తియలు...రసిక. 4. 40.

అనుఁగుమొగసాల వి. (అనుఁగు) రాజమందిర ప్రధానద్వారమునకుఁ జేరి యుండుశాల.
వ. రాజమందిరద్వారంబు ప్రవేశించి కక్ష్యాంతరంబులు గడచి యనుంగుమొగసాలఁ జొచ్చి రథంబుడిగ్గి. భార. ఉద్యో. 3.177.
(ఇది భా. ల. వ్యా. పాఠము. 'ఏనుంగుమొగసాల' ముద్రి.)
క. చనుదెంచి సర్వజనములు, దనుఁ గౌతూహల తరంగతరళతరవిలోల్, చనుదై కనుఁగొనఁగ నగరి, యనుంగుమొగసాలగవనికవతీర్ణుండై. హరి. ఉ. 3. 17.
గీ. సైన్యముల నెల్ల వెలి నుండఁ జాటఁబనిచి, వలయుపడవాళ్ల రాకుమారులను దొరల, నిషధ నాయకుఁ గొలిచి రా నియతిచేసె, ననుఁగు మొగసాలఁ గ్రథకైశికావనిపుఁడు. నైష. 6. 86.

అనుకంప సం. వి. అ. స్త్రీ. కరుణ, కనికరము.

అనుకంపకుఁడు సం. విశే. (అ. పుం. అ.) దయ చూపువాఁడు.

అనుకంపనము సం. వి. అ. న. దయ.

అనుకంపనీయుఁడు సం. విణ. (అ. ఆ. అ.) దయ చూపఁ దగినవాఁడు.

అనుకంపమానుఁడు సం. విణ. (అ. ఆ. అ.) కరుణించుచున్నవాఁడు.

అనుకంపి సం. విణ. (న్. నీ. న్.) దయ చూపువాఁడు.

అనుకంపిత సం. విణ. (ఋ. త్రీ. ఋ.) దయ చూపువాఁడు.

అనుకంపితము సం. విణ. (అ. ఆ. అ.) కరుణింపఁబడినది.

అనుకంపితవ్యుఁడు సం—అనుకంప్యుఁడు.

అనుకంప్యమానుఁడు సం. విణ. (అ. ఆ. అ.) దయతోఁ చూడఁబడుచున్నవాఁడు.

అనుకంప్యుఁడు సం. విణ. (అ. ఆ. అ.) దయ చూపఁదగినవాఁడు. వి. అ. పుం. తపస్వి.

అనుకనీయుఁడు సం. విణ. (స్. యసీ. స్.) కనిష్ఠునికంటె పూర్వుఁడు. (నలుగురు కొడుకులలో మూఁడవవాఁడు అనుకనీయుఁడు.)

అనుకరణము సం. వి. అ. న. 1. అనుకరించుట, ఇతరులు చేసినటులు చేయుట. 2. ధ్వన్యాదులను అనుకరించునపు డుపయోగించు శబ్దము. (పటపట, తళతళ. మొ.)

అనుకరణీయము సం — అనుకార్యము.

అనుకరించు సం. స. క్రి. విడంబించు. (ఒకరుచేసినట్లు చేయు.)

అనుకర్త సం. విణ. (ఋ. త్రీ. ఋ.) అనుకరించువాఁడు (నటుఁడు, మొ.)

అనుకర్తవ్యము సం—అనుకార్యము.

అనుకర్మము సం. వి. న్. న. 1. అనుకరణము. 2. పిమ్మట చేయఁబడుకర్మము.

అనుకర్షము సం. వి. అ. న—అనుకర్షము.

అనుకర్షము సం. వి. అ. పుం. 1. ఆకర్షణము, కూడ నీడ్చుకొని పోవుట. 2 (వ్యాక) పూర్వసూత్రమందలిపదమును పరసూత్రమునందు అనువర్తింపఁ జేయుట. 3. బండిపోలుగట్టు చివర క్రింద ఎత్తుగా నుంచెడు మోపుడుకొయ్య, కోడిపీఁట.

అనుకల్పము సం. వి. అ. పుం. 1. గౌణకల్పము, బదులు, ప్రతినిధి. (ఒకకర్మమునందు ముఖ్యముగా విధింపఁబడినది ప్రథమకల్పము. అది దొరకనిచో దానికి బదులుగా విధింపఁబడినది గౌణకల్పము. ముఖ్యమయిన యవలు దొరకనిచో అనుకల్పముగా బియ్యము గోధుమలు మొదలగునవి విధింపఁబడును.) 2. వేదాంగమగుకల్పమునకు సంబంధించిన గ్రంథము.

అనుకాంక్ష సం. వి. ఆ. స్త్రీ. కోరిక.

అనుకామీనుఁడు సం. విణ. (అ. ఆ. అ.) ఇచ్చ చొప్పున నడచుకొనువాఁడు.

అనుకారము సం. వి. అ పుం — అనుకరణము.

అనుకారి సం. విణ (న్. నీ. న్.) అనుకరించువాఁడు.

అనుకార్యము సం. విణ. (అ. ఆ. అ.) అనుకరింపఁదగినది.

అనుకాలము సం. విణ. (అ. ఆ. అ.) కాలమునకుఁ దగినది

అనుకీర్తనము సం. వి. అ. న. కీర్తనము, కథనము.

అనుకు విణ. కొంచెము పలుచనది.

మ. ...కమ్మని పణ్యాన్నముతోడ బూరెగమితో
మండెంగతండంబుతో, ననుకుంబాసెము
తోడఁ బాండుకలమాహారంబుతో నేతితో
...భీమ. 2. 67. (దీని ఆమ్రేడితరూపము
అన్ననుకు—అనుకు + అనుకు)

చ. అరుణకరోత్తరాభిహతి నన్నను కయ్యెడు
సాంద్రచంద్రికాంతరమునఁ దూలితూలి
...ప్రభాతసమీరణ మంత వీచె...కు. సం.
8. 182.

1. మృదువు, మెత్తనిది.

క. ...త్రిజిహ్వుఁడ, బనవిరి కఠినంబయ్యెనె,
యను కైనమనంబు దైవమా నీ కనుచుఁ
కకు. 5. 85.

అనుకుఁడు సం. విణ. (అ. ఆ. అ.) కాముకుఁడు.

అనుకుర్వత్ సం. శత్ర. అనుకరించుచున్న.

అనుకుర్వాణుఁడు సం. విణ. (అ. ఆ. అ.) అనుకరించుచున్నవాఁడు.

అనుకూల సం. వి. ఆ. స్త్రీ. దంతీవృక్షము.

అనుకూలము సం. విణ. (అ. ఆ. అ.) 1. అనుగుణమైనది, సరిపడునది. 2. సహాయమైనది. 3. హితము, ఇష్టము. (వ్యతి: ప్రతికూలము.)

అనుకూలించు సం. అ. క్రి. అనుకూలమగు. రంగా. 2. 58.

అనుకూలుఁడు సం. విణ. (చూ. అనుకూలము) వి. అ. పుం. (అలం) నాయికలలో ఒకనాయికయందు విశేషానురక్తుఁడై యుండు నాయకుఁడు.

అనుకృతము సం. విణ. (అ. ఆ. అ.) అనుకరింపఁబడినది.

అనుకృతి సం. వి. ఇ. స్త్రీ—అనుకరణము.

అనుకొను స. క్రి. (√అను) తలఁచు, భావించు.

క. ఐన న్నే నటువలెఁ గా, నీ ననుకో రాదు...
దశా. 2. 336.

అనుక్రమణము సం. వి. అ. న. 1. వరుసగాఁ బోవుట. 2. వెంబడించుట.

అనుక్రమణి సం. వి. ఈ. స్త్రీ. విషయసూచిక.

అనుక్రమణిక .సం. వి. ఆ. స్త్రీ. విషయసూచిక.

అనుక్రమము సం. విణ. (అ. ఆ. అ.) క్రమము ననుసరించినది. వి: అ. పుం. 1. యుక్తక్రమము, పరిపాటి. 2. విషయసూచిక.

అనుక్రియమాణము సం. విణ. (అ. ఆ. అ.) అనుకరింపఁబడుచున్నది.

అనుక్రోశము సం. వి. అ పుం. కనికరము, జాలి.

అనుక్రోశుఁడు సం. విణ. (అ. ఆ. అ.) క్రోశము నడచినవాఁడు. (వాచ.)

అనుక్షణము సం. అవ్య. అ. న. ప్రతిక్షణము ఎప్పుడును.

అనుగంత సం. విణ. (ఋ. త్రి. ఋ.) వెంబడించువాఁడు. అనుసరించి పోవువాఁడు.

అనుగతము సం. విణ. (అ. ఆ. అ.) 1. అనుసరింపఁబడినది, వెంబడింపఁబడినది. 2. పశ్చాద్వ్యాప్తము, వెనుకభాగమున కప్పఁబడినది.

శ్లో. ...శివ మివానుగతం గజచర్మణా. సం. కిరా. 5, 2.

3. పొందఁబడినది. 4. వెంబడించినది, అనుసరించినది. 5. సరిపడినది, తగినది, అనుగుణమైనది. 6. అనుకరించినది.

ఉదా: 'భవతి పరితుష్టోస్మి పితర మనుగతో వత్స ఇతి.' మాళవి. 5. 150. పొ.

అనుగతి సం. వి. ఇ. స్త్రీ. అనుసరించుట, వెంబడించుట,

అనుగమనము సం. వి. అ. న—అనుగమము.

అనుగమము సం. వి. అ. పుం. 1. వెంబడించుట, 2. ఆశ్రయణము, సేవ.

శ్లో. కృతేతు దీయతేగత్వా, త్రేతాయా
మాహృతాయవై, ద్వాపరే యాచమా
నాయ కలౌత్వనుగ మాన్వితే. శబ్దకల్పద్రుమము.

3. గ్రహించుట.

అనుగమించు సం. స. క్రి. అనుసరించు, వెంబడించు.

ఆ. తనకుఁ దాన కలఁడు జననంబునప్పుడు,
మరణమునను సుగతి నరకమునను, దల్లి
దండ్రి దక్క నెల్లబంధులుశరీరంబు నను
గమించి క్రమ్మఱుదురు. భార. అను.
4.250.

అనుగర్జితము సం. వి. అ. న. ప్రతిధ్వని, మాఱుమ్రోఁత.

అనుగలము విణ. (సం. అనుకూలం. ప్రా. అనుఉలం, అనుఊలం.) 1. అనుకూలము, ఇష్టము.

క. వినిపించె రాజధర్మన. కనుగల మగు
సఖుఁడననియు సతనిపనుపునఁ. భార.
శాం. 3. 488.

ఆ. రామణీయకంబు రమియించు నిక్కలు,
సొంపుగనులు చైత్రసంపదలకు, ననుగలం
పుటిరవు లనఁగ రమ్యంబులై, యొప్పు
నుపవనంబులప్పురమున. నిర్వ. 1.61.
కాశీ. 6.60.

2. సాటి, సమానము.

క. పై నిగుడు మంచు తువ్వర, వానలచేఁద
డిసి కమలవనలక్ష్మిహారి, ధ్యాననిమీలిత
లోచన, యానల రాధావధూటి యనుగల
మయ్యెన్. పాండు. 4.10.

3. సహాయము, తోడు. ఆం. భా. 2.210.

జ. అనుగలించు.

అనుగలించు అ. క్రి. (√అనుగలము) ప్రియపడు, ఇష్టపడు.

క. చూచివిసర్జితపరిపీ, డాచింతకుఁడై తదీయ
సౌందర్యసరో, వీచికలలోన మునుఁగుచు,
తేచుచు నిజహృదయ మనుగలింపఁగ
మఱియుఁ. వరాహ. 6.51.

అనుగవము నం. విశే. (అ. ఆ. అ.) గోవంత పొడుగైనది. (శకటము)

అనుగవీనుఁడు నం. విశే. (అ. ఆ. అ.) గోవులను కాచువాఁడు.

అనుగామి నం. విశే. (న్. నీ. న్.)- అనుగుఁడు.

అనుగాముకము నం. విశే. (అ. ఆ. అ.) వెంబడించుస్వభావము గలది.

అనుగీతము నం. వి. అ. న. అనుసరించి పాడుట.

అనుగీతి నం. వి. ఇ. స్త్రీ. 1. అనుసరించి పాడుట. 2. ఆర్యావృత్తభేదము.

అనుగుఁడు నం. విశే. (అ. ఆ. అ.) వెంబడించువాఁడు.

అనుగుణము నం. విశే. (అ. ఆ. అ.) 1. సమానగుణము గలది. 2. అనుకూలమైనది, తగినది.

అనుగుప్తము నం. విశే. (అ. ఆ. అ.) 1. దాఁపఁబడినది. 2. రక్షింపఁబడినది.

అనుగృహీతము నం. విశే. (అ. ఆ. అ.) అనుగ్రహింపఁబడినది.

అనుగృహ్ణత్ నం. శత్ర. అనుగ్రహించుచున్న.

అనుగృహ్ణానుఁడు నం. విశే. (అ. ఆ. అ.) అనుగ్రహించుచున్నవాఁడు.

అనుగృహ్యమాణుఁడు నం. విశే. (అ. ఆ. అ.) అనుగ్రహింపఁబడుచున్నవాఁడు.

అనుగ్రహణము నం. వి. అ. న—అనుగ్రహము,

అనుగ్రహణీయము నం. విశే. (అ. ఆ. అ.) అనుగ్రహింపఁదగినది.

అనుగ్రహము నం. వి. అ. పుం. అనుగ్రహించుట, దయచూపుట. (హితసంపాదనాహితనివారణప్రవృత్తి)

అనుగ్రహించు నం న. క్రి. 1. దయతోనిచ్చు, ప్రసాదించు. (దీనికి సందర్భానుసారముగా 'దయతో నుపదేశించు, దయతోఁ గావించు' మొదలగునర్థములు వచ్చును.)

వ. దీనికంటె వినవలయునది గలదె దీనిన సుదృఢంబుగా ననుగ్రహింపవే. భార. శాం. 5.160.

శా. తండ్రీ నాకు ననుగ్రహింపఁగదె వైద్యం బంచు...మనుచ. 5.17.

2. దయతోఁజూచు.

ఉదా: నన్ననుగ్రహింపుము,

వ. అని శాపం బిచ్చి పదంపడి యనుగ్రహించి ...ఒక్క సత్పురుషునిదర్శనంబున దురితంబులఁ బాసి పుణ్యలోకంబులఁ బడయువాఁడవనిన. భా. ఉద్యో. 1.201.

అనుగ్రహీత నం. విశే. (ఋ. త్రీ. ఋ.) అనుగ్రహించువాఁడు.

అనుగ్రహీతవ్యము నం. విశే. (అ. ఆ. అ.) అనుగ్రహింపఁదగినది.

అనుగ్రాసకము నం. వి. అ. పుం. నోరెఁడుకబళము.

అనుగ్రాహకుఁడు నం. విశే. (అ. ఇకా. అ.) అనుగ్రహించువాఁడు.

అనుగ్రాహ్యము నం. విశే. (అ. ఆ. అ.) అనుగ్రహింపఁదగినది.

అనుఘటన నం. వి. ఆ. స్త్రీ—అనుఘటనము.

అనుఘటనము నం. వి. అ. న. సంఘటనము, కూర్చుట.

అనుచరించు నం. న. క్రి. అనుసరించు, వెంబడించు; సాగనంపు.

గీ. ప్రాణబాంధవుఁడైనయప్పక్షిరాజు, నభ్ర
మార్గంబునం దొయ్య ననుచరింపఁ నశ్రు
ధారా ప్రవాహంబ యవధిగాఁగ, దైన్య
మందుచు మరలె వైదర్భిచూడ్కి. నైష.
2. 100.

అనుచరితము నం. విశే. (అ. ఆ. అ.) అనుసరింపఁబడినది. వి. అ. న. ప్రవర్తనము, నడత.

అనుచరుఁడు నం. వి. అ. పుం. 1. సహాయుఁడు. 2. భృత్యుఁడు.

అనుచారకుఁడు నం. విశే. (అ. ఇకా. అ.) సేవకుఁడు.

అనుచింత సం. వి. ఆ. స్త్రీ. 1. తలఁచుట, ధ్యానించుట. 2. జ్ఞప్తికిఁ దెచ్చుకొనుట. 3. ఎడతెగని చింత.

అనుచింతన సం. వి. ఆ. స్త్రీ—అనుచింత.

అనుచింతనము సం. వి. అ. న.—అనుచింతన.

అనుచితము సం. విణ. (అ. ఆ. అ.) 1- ఉచితము కానిది-అయుక్తము, తగనిది. 2. అపరిచితము.

అనుచు — అంచు¹, అనుపు, అన్పు, అంపు. స. క్రి. (√పనుచు¹) 1. పోవునట్లు చేయు, పుచ్చు.

క. అనవిని సత్యవతికిఁ జెప్పిన నాయమ వనుపనంబఁ బెంపుగ వృద్ధాంగనలం దోడుగ నప్పుడ, పనిచి యనిచితిని జనంబు ప్రస్తుతి సేయన్. భార. ఉద్యో. 4. 276.

2. వీడ్కొలుపు (పోవుట కనుమతించు.)

గీ. యక్షగంధర్వసాధ్య విద్యాధరులను, నిజపురంబుల కనిచె నిందీవరాక్షుఁ, డుడుగరలొసంగ విభవంబు గడలుకొనఁగ. మనుచ. 5. 103.

3. సాగనంపు.

చ...దారుకసారథియైన దివ్యకాం, చనరథమెక్కి యాక్షణమ సాత్వతకుంజరుఁ డేఁగె భక్తి నా,తని ననిచెన్ యుధిష్ఠిరుఁడు దమ్ములుఁ దానును పాదచారియై. భార. సభా. 2. 84.

గీ. ఆప్రతీపంబు గంధవాహంబు ననిచి, మరలిపోవుతటాకంబుతరఁగ వోలె. నైష. 7. 6.

అనిచిపుచ్చు—అనుమతించి పంపు. అంచిపుచ్చు భార. శాం. 2. 37.

అనుచ్ఛిష్టము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఉచ్ఛిష్టము కానిది. 2. అనుభవింపఁబడనిది. ('అనుచ్ఛిష్టయౌవనా.' సం. దశకు.)

అనుజ సం. వి. ఆ. స్త్రీ. 1. చెల్లెలు. 2. త్రాయమాణ, కలుకానుగు (వృ. వి.)

అనుజన్ముఁడు సం. వి. న్. పుం. తమ్ముఁడు.

అనుజము సం. వి. అ. న. ప్రపౌండరీకము (వృ. వి.)

అనుజాత సం—అనుజ.

అనుజాతుఁడు సం. విణ. (అ. ఆ. అ.) తర్వాతఁ బుట్టినవాఁడు. వి. అ. పుం. 1. తమ్ముఁడు. 2. గుణములచేత తండ్రిని బోలినపుత్త్రుఁడు. (చూ. అపజాతుఁడు.)

అనుజీవి సం. విణ. (న్. నీ. న్.) ఆశ్రయించి బ్రతుకువాఁడు. వి. న్. పుం. సేవకుఁడు, భృత్యుఁడు.

అనుజీవ్యుఁడు సం. విణ. (అ. ఆ. అ.) సేవింపఁదగినవాఁడు, ఆశ్రయింపఁదగినవాఁడు. (ప్రభువు.)

అనుజుఁడు సం—అనుజాతుఁడు.

అనుజ్ఞ సం. వి. ఆ. స్త్రీ. 1. అనుమతి, ఇయ్యకోలు. 2. సెలవు, అజ్ఞ.

అనుజ్ఞప్తి సం. వి. ఇ. స్త్రీ—అనుజ్ఞాపనము.

అనుజ్ఞాతుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. ఆజ్ఞాపింపఁబడినవాఁడు. 2. అనుమతి యీయఁబడినవాఁడు.

అనుజ్ఞానము సం. వి. అ. న—అనుజ్ఞ.

అనుజ్ఞాపకుఁడు సం. విణ. (అ. ఇకా. అ.) 1. అజ్ఞాపించువాఁడు. 2. అనుమతించువాఁడు, అంగీకార మిచ్చువాఁడు.

అనుజ్ఞాపనము సం. వి. అ. న. 1. ఆజ్ఞాపించుట. 2. అనుమతించుట.

అనుజ్యేష్ఠము సం. అవ్య. అ. న. జ్యేష్ఠానుక్రమముగా.

అనుజ్యేష్ఠుఁడు సం. విణ. (అ. ఆ. అ.) పెద్దవానికి తరువాతివాఁడు, రెండవవాఁడు.

అనుతప్తము సం. విణ. (అ. ఆ. అ.) 1. కాల్పఁబడినది. 2. పశ్చాత్తాప పడినది,

అనుతరము సం. వి. అ. న. ఆతరము, పడవకేవు.

అనుతర్షణము సం. వి. అ. న. 1. మద్యము త్రాగుట. 2. మద్యపానపాత్రము.

అనుతర్షము సం. వి. అ. పుం. 1. దప్పి. 2. కోరిక. 3. మద్యము. 4. మద్యపానమునం దిచ్ఛ. 5. మద్యము త్రాగుట. 6. కల్లు త్రాగెడుగిన్నె.

అనుతాపనము సం. విణ. (అ. ఈ. అ—కరణార్థమున.) 1. పశ్చాత్తాపము కలిగించునది. 2. తాపమును కలిగించునది.

అనుతాపము సం. వి. అ. పుం. 1. తాను చేసినది తప్పనియెఱిఁగి దానిఁగూర్చి పిదప దుఃఖపడుట, పశ్చాత్తాపము. 2. తాపము.

అనుతాపి సం. విణ. (న్. నీ. న్.) 1. పశ్చాత్తాపము గలవాఁడు. 2. తాపము గలవాఁడు.

అనుతాపించు సం. అ. క్రి. తపించు, తాపము నొందు

క. ఈమతము సేయు మనవుడు, నామాటకు
నంగ మెల్ల ననుతాపింపఁగ, మోమున
దైన్యం బొదవఁగ, దామోదరు మొగముఁ
జూచి తగనిట్లంటిన్. పద్మ. 6. 165.

అనుత్కము సం. విణ. (అ. ఆ. అ.) ఉత్కంఠితము కానిది, స్వస్థము.

అనుత్తమము సం. విణ. (అ. ఆ. అ.) 1. దేనికంటె మేలయినది లేదో అది, మిక్కిలి శ్రేష్ఠము, 2. ఉత్తమము కానిది.

అనుత్తర సం. వి. ఆ. స్త్రీ. దక్షిణదిక్కు.

అనుత్తరము సం. విణ. (అ. ఆ. అ.) 1. ముఖ్యము, అత్యంతశ్రేష్ఠము. 2. దేనికి ప్రత్యుత్తరము లేదో అది. (పూర్వపక్షాదికము) 3. ప్రత్యుత్తరము చెప్పనిది. 4. చలింపనిది, స్థిరము. 5. నీచము. 6. దక్షిణదిక్కున నున్నది. వి. అ. న. 1. సరికాని సమాధానము. 2. ఉత్తరము లేకుండుట.

శ్లో: భవ త్యవజ్ఞా చ భవత్యనుత్తరాత్. సం.
నైష. 9. 25. (ఉత్తరం మీయకుండుట
వలన-అని తాత్పర్యము.)

అనుత్సాహము సం. విణ. (అ. ఆ. అ.) ఉత్సాహము లేనిది. వి. అ. పుం. ఉత్సాహములేమి.

అనుత్సేకము సం. వి. అ. పుం వినయము. ('అనుత్సేకః ఖలు విక్రమాలంకారః' విక్రమో. 1.)

అనుదరుఁడు సం. విణ. (అ. ఈ. అ.) సన్నని నడుము కలవాఁడు.

అనుదర్శనము సం. వి. అ. న. 1. పరీక్షించుట, కనుపెట్టి చూచుట. (ఉత్థితశ్చాప్రమత్తశ్చబలానామనుదర్శనే రామా.) 2. కనిపట్టుట, తెలిసికొనుట. (జన్మమృత్యుజరావ్యాధి దుఃఖదోషానుదర్శనం. గీత. 13. 8.)

అనుదాత్తము సం. వి. అ. పుం. నీచైస్స్వరము, ఉదాత్తానుదాత్తస్వరితములలో రెండవది; ఉచ్చారణసాధనము లగుతాల్వాదిస్థానముల యధోభాగమున ఉత్పన్న మగుఅచ్చు.

అనుదారుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. ఉదారుఁడు కానివాఁడు. 2. మిక్కిలి ఉదారుఁడు. 3. భార్యనుఅనుసరించినవాఁడు. 4. అనుసరించిన భార్యకలవాఁడు.

అనుదితము సం. విణ. (అ. ఆ. అ.) 1. చెప్పఁబడనిది, ఉచ్చరింపఁబడనిది. 2, ఉదయింపనిది. వి. అ. పుం. అక్కడక్కడ నక్షత్రములు గల సూర్యోదయపూర్వకాలము.

అనుదినము సం. అవ్య. అ. న. ప్రతిదినము.

అనుదివసము సం. అనుదినము. (అనుదివసం పరిహీయసేంగైః-నానాఁటికిచిక్కుచున్నావు. శాకుం. 3.)

అనుద్యము సం. విణ. (అ. ఆ. అ.) పలుకఁగూడనిది, చెప్పరానిది. (అనుద్యం గురునామ. కౌముది.)

అనుద్యూతము సం. వి. అ. న. పునర్ద్యూతము, మఱల నాడు జూదము.

వ. వారల ననుద్యూతంబునఁ బరాజితులం
గావించి విరళదేశ నిర్వాసితులం జేయుట
కార్యంబనిన విని, భాగ. సభా. 2. 274.

అనుద్రుతము సం. విణ. (అ. ఆ. అ.) వెంబడింపఁబడినది. వి. ఆ. న. (సంగీ) అర్ధద్రుతము, పాతికమాత్ర. (తాళమందలి కాలభేదము.)

అనుధావనము సం. వి. అ. న. 1, వెంటఁ బరుగెత్తుట. 2. పరిశోధనము, తత్త్వాన్వేషణము. 3, పరిశుద్ధిచేయుట.

అనుధ్యాతము సం. విణ.(అ. ఆ. అ.) 1. ధ్యానింపఁబడినది, తలఁపఁబడినది. 2. అనుగ్రహింపఁబడినది.

అనుధ్యానము సం. వి. అ. న. 1. ధ్యానము, తలఁచుట. 2. అనుగ్రహము.

అనుధ్యాన 'మనుగ్రహే' ఉత్పలమాల. ని.

అనుధ్యేయుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. తలఁపఁదగినవాఁడు. 2. అనుగ్రహింపఁదగినవాఁడు. 'అనుదధ్యురనుధ్యేయమ్.' సం. రఘు. 17.36.

అనునయము సం. వి. అ. పుం. 1. సాంత్వనము, ఊఱడించుట. 2. ప్రార్థనము.

శ్లో. రతేర్గృహీతానునయేన కామం ప్రత్యర్పిత
స్వాంగమీ వేశ్వరేణ సం. రఘు. 6. 2

అనునయించు సం. స. క్రి. ఊఱడించు, బతిమాలు.

వ. ఆ శిశుపాలు పిఱుందన చని ధర్మనంద
నుండు వానిం బ్రియవచనంబుల ననునయిం
చుచు నిట్లనియె. భార. సభా. 2. 16.

అనునాదము సం. వి. అ. పుం. 1. ప్రతిధ్వని. 2. ధ్వని.

అనునాది సం. విశే. (న్. నీ. న్,) 1. ప్రతిధ్వనించునది. 2. ధ్వనించునది.

అనునాయకుఁడు సం. విశే. (అ. యా. అ.) అనునయించువాఁడు.

అనునాయిక సం. వి. ఆ. స్త్రీ. నాయిక ననుసరించియుండు చెలికత్తె, దాసి. మొ.

శ్లో. సఖీ ప్రవ్రజితా దాసీ ప్రేష్యా ధాత్రే
యికా తథా, అన్యాశ్చ శిల్పకారిణ్యోవిజ్ఞే
యాహ్యనునాయికాః. (వాచ.)

అనునాసికము సం. విశే. (అ. ఈ. అ.) ముక్కుతో నుచ్చరింపఁబడునది. (వర్ణము).

అనునీతి సం. వి. ఇ. స్త్రీ.—అనునయము.

అనునీతుఁడు సం. విశే. (అ. ఆ. అ.) అనునయింపఁబడినవాఁడు.

అనుపఠితము సం. విశే. (అ. ఆ. అ.) గురువు చెప్పినదాని ననుసరించి మరలఁ జెప్పఁబడినది.

అనుపతనము సం. వి. అ. న. 1. ఒకటి వెనుక నొకటిగాఁ బడుట. 2. ఒకటివెనుక నొకటిగా వ్రాలుట. 3, వ్రాలుట. 4. వెంబడించుట. 5, (గణిత) త్రైరాశికము.

అనుపథము సం. విశే. (అ. ఆ. అ.) మార్గము ననుసరించినది. వి. అ. పుం. అనుకూలమైన మార్గము. అవ్య. అ. న, మార్గానుసారముగా.

అనుపదము సం. విశే. (అ. ఆ. అ.) అడుగుల ననుసరించునది. 2. మాటమాటను అనుసరించునది. (వ్యాఖ్యానము. మొ.) వి. అ. న. 1. సంగీతమున చరణచరణము పిమ్మటను తిరుగఁ దిరుగఁ బాడెడి గీతభాగము, (పల్లవి) 1, కంఠము నందు చేయుచుంబనము.

సీ. చిత్తజు గృహమున నుత్తర స్ఫుటితంబు
పొక్కిట సంపుటంబుమ శిరోధి, నమపదం
బూరుల నన్వితం బననొప్పు దశ చుంబన
ములు దత్తత్స్థలముల. హంస. 5, 148.

అవ్య. అ. న. 1. పాదము పొడుగునను, పాదప్రమాణముగా. 2. అడుగుల వెంబడివే, తోడుతో. 3. అడుగడుగునకు. 4. మాట మాటకు. ప్రతిపదనమునకు.

అనుపది సం. విశే. (న్. నీ. న్.) 1. వెంటఁ బోవువాఁడు. 2. వెదకువాఁడు. శిశు. 9. 70.

అనుపదికము సం. విశే. (అ. ఆ. అ.) వెంబడించునది, వెంటఁ బోవునది.

అనుపదీన సం. వి. ఆ. స్త్రీ. కాలికి సరిపడిన పాదరక్ష.

అనుపపత్తి సం. వి. ఇ. స్త్రీ. — ఉపపత్తిలేమి - 1. పొసఁగుపాటులేమి, సరిపడకుండుట. 2. యుక్తిలేమి. 3. సిద్ధింపమి, నెఱవేఱమి.

అనుపపన్నము సం. విశే. (అ. ఆ. అ.) 1. అసంగతము, పొసఁగనిది. 2. అయుక్తము. 3. యుక్తియుక్తము కానిది.

అనుపమ సం. వి. ఆ. స్త్రీ. నైరృత దిక్కునందలి యాఁడేనుఁగు.

అనుపమము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఉపమానము లేనిది, సాటి లేనిది. 2. మేలైనది, శ్రేష్ఠము.

అనుపమితము సం. విశే. (అ. ఆ. అ.) — పోల్పఁబడనిది - సాటిలేనిది.

అనుపమేయము సం. విశే. (అ. ఆ. అ.) — పోల్పరానిది - సాటిలేనిది.

అనుపయుక్తము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఉపయోగింపఁబడనిది. 2. ఉపయోగము లేనిది, పనికిమాలినది. 3. యుక్తము కానిది, తగనిది.

అనుపయోగము సం. విశే. (అ. ఆ. అ.) ఉపయోగము లేనిది. వి. అ. పుం. ఉపయోగము లేమి.

అనుపరి వి. (√అనుపు) సుంకరి, సుంకము పుచ్చుకొను అధికారి.

అనుపలంభము సం. వి. అ. పుం.—అనుపలబ్ధి.

అనుపలబ్ధము సం. విణ. (అ. ఆ. అ.) 1. పొందఁబడనిది. 2. గ్రహింపఁబడనిది, తెలిసికొనఁబడనిది.

అనుపలబ్ధి సం. వి. ఇ. స్త్రీ. 1. పొందుటలేమి. 2. గ్రహింపమి, తెలిసికొనమి.

అనుపల్లవము సం. వి. అ. పుం గీతావయవము. (పల్లవము వెంబడిని పాడఁబడునది. చూ. పల్లవము. దీనికి ప్రాచీనగీత గ్రంథములందు ప్రయోగము కనఁబడదు. అనుపల్లవి అని వ్యవహారము.)

అనుపవీతుఁడు సం. విణ. (అ. ఆ. అ.)--ఉపవీతము లేనివాఁడు—ఉపనయనము కానివాఁడు.

అనుపసంహారి సం. వి. న్. పుం. (తర్క) ఒక హేత్వాభాసము. (ఇది అనైకాంతికములలో నొకటి. దీనికి అన్వయమందును వ్యతిరేకమందును దృష్టాంతము లేకుండుటవలన నిది దుష్టము.)

అనుపాఖ్యము సం. విణ. (అ. ఆ. అ.) ప్రత్యక్షము కానిది, అనుమేయము.

అనుపాతకము సం. వి. అ. న. మహాపాతకసదృశమగుచౌర్యము వధము మొదలగుపాపము. (అనుపాతకములు 35 అని విష్ణుస్మృతి.-30అని మనుస్మృతి.)

అనుపాతము సం. వి. అ. పుం.—అనుపతనము.

అనుపాతి సం. విణ, (న్. నీ. న్.) 1. వెంబడించునది, 2. అనుసరించునది.

అనుపానము సం. వి. అ. న. మందుతోఁగాని మందు వెంబడిని గాని పుచ్చుకొనెడి వస్తువు.

అనుపాలనము సం. వి. అ. న. పోషించుట, రక్షణము.

అనుపు(న్పు)—అనుచు.

(పుచ్చు)

చ. ...కంజముఖి యనుమాన మున్న ని, ప్డనుపుము దవ్వుగాఁ జెలుల వచ్చుటసత్క్రియ తెల్లఁజెప్పెదన్. కళా. 2, 156.

గీ. నాకు నాయంతవార నన్పంగఁ గల్గె. కాశీ. 6. 66.

(వీడ్కొలుపు.)

గీ. అతని దీవించి నీవు పొమ్మచటి కేము.నరుగు దెంచెద మని ప్రీతి ననుప నరిగి. భార. ఉద్యో. 3, 146.

(సాగనంపు)

చ. అని గమనోన్ముఖుం డయి మురాంతకుఁ డా ద్రుపదుండు ధర్మనందనుఁడు వృకోదరాదులగు తమ్ములు మత్స్యమహీవిభుండుఁ ద, న్ననుప...నిజపట్టనంబునకు, బోయె... భార. ఉద్యో. 1. 47. నైష. 7. 4.

వి. 1. అనుచుట, అనుపుట.

2. ప్రయాణము చేయువారితోకూడఁ బంపుతోడు; కావలి.

సీ. తస్కరబాధ నొందకయుండ నెడరైనయటవీ స్థలంబున ననుపుఁ బెట్టు. కాశీ. 4. 61.

3. పథికులు చెల్లించుసుంకము.

సీ. ...కాలరి నాఁగ ననుపు నాఁగ, నధిగంతృ భాగధేయము చెలంగును. ఆం.భా. 2.192.

గీ, తెలవ లిటు నీరువోయుపందిరియ చేరి, యవలఁ గోలగాఁక పిచ్చుకుంటై యనంగుఁ, డనుపుఁ గొనఁజొచ్చెఁ గల్లగుట్టమర వారి, కధ్వగులు లాఁచి యుడువిడియములపేర. ఆము. 2. 58.

అనుపురుషుఁడు సం. వి. అ. పుం.—అనుచరుఁడు.

అనుపుష్పము సం. వి. అ. పుం. ఱెల్లు (వృ.వి.).

అనుపూర్వము సం. విణ. (అ. ఆ. అ.)—ముందటిదానికి తగినపరమాణము కలది — ఆఁదోఁకగా నున్నది.

శ్లో; వృత్తానుపూర్వేచ నచాతిదీర్ఘే. సం. కు. సం. 1. 31,

అనుపేతుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. (ధనాదులతో) కూడుకొనని వాఁడు. 2. అనుపనీతుఁడు, వడుగు కానివాఁడు.

అనుప్రయోగము సం. వి. అ. పుం. తరువాతప్రయోగించుట.

అనుప్రవచనము సం. వి. అ. న. గురుముఖమున నుచ్చరింపఁబడినదానిని మరలఁ జెప్పుట.

అనుప్రవేశము సం. వి. అ. పుం. 1. అనుసరించుట, ఒకని మనస్సునకుఁ దగినట్లు నడచుకొనుట. 2. చొచ్చుట.

అనుప్రశ్నము సం. వి. అ. పుం. ఉపాధ్యాయుఁడు చెప్పినదాని ననుసరించి యడిగినప్రశ్న.

అనుప్రాప్తము సం. విణ. (అ. ఆ. అ.) 1. పొందినది, 2. పొందఁబడినది.

అనుప్రాప్తి సం. వి. ఇ. స్త్రీ. పొందుట.

అనుప్రాసము సం. వి. అ. పుం. శబ్దాలంకారభేదము.

సీ. ముక్కంటిదరహాసమున కనుప్రాసంబు...
గీ...మంత్రియన్నయదేవయ్యమహిత
యశము భీమ. 1; 58. (ఇట 'ప్రతిబింబము, సాటి' అని భావము)

అనుప్లవుండు సం. — అనుచరుఁడు.

అనుబంధకము సం. విణ. (అ. ఆ. అ.) సంబంధించినది.

అనుబంధనము సం. వి. అ. న — అనుబంధము.

అనుబంధము సం. వి. అ. పుం. 1. కట్టు, బంధము. 2. సంబంధము. 3, సంసారబంధము. 4. అనుసరించుట. 5. ఎడతెగకుండుట. 6. పరంపర, వరుస. 7. శుభాశుభకర్మఫలము. 8. ప్రధానము ననుసరించి యుండెడియప్రధానవిషయము. 9. గ్రంథాదియందు నిర్ణయింపఁదగు విషయప్రయోజనాధికారి సంబంధ చతుష్టయము. 10. దోషము, దోషప్రకటనము 11. (వ్యాక) సంస్కృతమున ఇత్సంజ్ఞకము; తెలుఁగున ధాతువునకుఁ జేర్పఁబడెడి 'ఉన్న, కల, పడు.'

అనుబంధి సం. విణ. (న్. నీ. న్.)—అనుబంధము గలది. -1. సంబంధించునది. 2. అనుసరించునది. 3. ఎడతెగనిది. వి. ఈ. స్త్రీ. 1. దప్పి. 2. ఎక్కిలి.

అనుబంధించు సం. అ. క్రి. ఎడతెగకకలుగు, అనుస్యూతమగు.

వ. మేలు లనుబంధించు మేలులట్లకీళ్లును ననుస్యూతంబులై తొడరు నాకర్ణింపుము. భార. శాం. 4. 71.

అనుబంధుఁడు సం. విణ. (అ. ఆ. అ.) తల్లి తండ్రి గురువు లోనగు పెద్దలననుసరించి నడచువాఁడు.

అనుబద్ధము సం. విణ. (అ. ఆ. అ.) 1. కట్టఁబడినది. 2. సంబంధించినది. 3. ఎడతెగనిది. 4. లగ్నమైనది. తగిలియున్నది.

అనుబలము సం. వి. అ. న. సేనవెనుక సహాయముగా పోవుసేన.

అనుబోధనము సం. వి. అ. న. జ్ఞప్తికిఁ దెచ్చుట.

అనుబోధము సం. వి. అ. పుం. 1. పూర్వమలఁదుకొన్న చందనాదులకు పరిమళముపోఁగా పరిమళమునకై మరలఁబూసికొనుట, ప్రబోధనము. 2. పశ్చాద్బోధము, స్మృతి.

అనుభవము సం. వి. అ. పుం. 1. స్మృతిభిన్న జ్ఞానము, ప్రత్యక్షాదిజ్ఞానము. 2. (సుఖదుఃఖాదులను) పొందుట.

అనుభవి సం. విణ. (న్. నీ. న్.) అనుభవముకలవాఁడు.

అనుభవించు సం. స. క్రి. (సుఖదుఃఖములు)పొందు. భార. ఆది. 3. 193. మార్క. 1.185.

అనుభావకము సం. విణ. (అ. విశా. అ.) తెలుపునది, గ్రహింపఁ జేయునది, సూచించునది.

అనుభావనము సం. వి. అ. న. ముఖవికాసాది చిహ్నములచేత మనస్సునందలి భావమును సూచించుట.

అనుభావము సం. వి. అ. పుం. 1. ప్రభావము, తేజస్సు. 2. అధికారము. 3. భావమునుదెలిపెడి ముఖవికాసాది.

అనుభావి సం. విణ. (న్. నీ. న్.) 1. అనుభవము గలవాఁడు; అనుభవించువాఁడు. 2. ముఖవికాసాదులచేత భావమును సూచించువాఁడు.

అనుభావ్యము సం. విణ (అ. ఆ. అ.) అనుభవింపఁదగినది.

అనుభాష సం. వి. ఆ. స్త్రీ. అనువాదము.

సీ....నలువశుద్ధాంతంబున కనుభాష...గీ...
మంత్రియన్నయదేవయ్య మహితయశము

భీమ. 1.58. (ఇట 'ప్రతిబింబము, సాటి' అనిభావము.)

అనుభాషణము సం. వి. అ. న. 1. సహభాషణము, ముచ్చటించుట. 2. అనువదించుట, మరలఁ జెప్పుట.

అనుభాషిత సం. విణ. (ఋ. త్రి. ఋ.) ఉత్తరము చెప్పువాఁడు.

అనుభుక్తము సం. విణ. (అ. ఆ. అ.) అనుభవింపఁబడినది.

అనుభుక్తి సం. వి. ఇ. స్త్రీ. అనుభవము

అనుభూతము సం. విణ. (అ. ఆ. అ.) అనుభవింపఁబడినది.

అనుభూతి సం వి. ఇ. స్త్రీ. 1. అనుభవము. 2. (తర్క.) ప్రత్యక్షాదిప్రమాణజన్యజ్ఞానము.

అనుభోగము సం. వి. అ. పుం. 1. అనుభవము. 2. చేసినకొలువునకై యిచ్చెడుమాన్యక్షేత్రము, (ఈనాము.)

అనుభోగించు సం. స. క్రి. అనుభవించు.

క. తనవునకు నాత్మవేఱఁట,యనుభోగించునఁట
పిదప నాముష్మికమున్. ప్రబోధ. 2. 31.

అనుభ్రాత సం. వి. ఋ. పుం. అనుజుఁడు,తమ్ముఁడు.

అనుమ సం. వి. ఆ. స్త్రీ. (తర్క.) 1. అనుమితి 2. అనుమానము. సం. నైష. 11. 12.

అనుమంత సం. విణ. (ఋ. త్రి. ఋ.) సమ్మతించువాఁడు.

అనుమంత్రణము సం. వి. అ. న. యాగాదులందు మంత్రోచ్చారణపూర్వక మగునొకసంస్కారవిశేషము.

అనుమఁడు వి. (సం. హనుమాన్. ప్రా. హనుమా. క. తు. అనుమంత. త. అనుమాన్.) హనుమంతుఁడు.

క. వినుమనుమఁడ వినుమనుమఁడ, వనఁదనరివ
నీకునెందు నడ్డముగలదే, యని కౌఁగిట
నిడుకొని దీవెన లెన్నేనియు నొసంగి
వీడ్కొలు పుటయున్. అచ్చ. రా. యు
406,

అనుమతము సం. విణ. (అ. ఆ. అ.) 1. సమ్మతింపఁబడినది, ఒప్పుకొనఁబడినది. 2. ప్రియము, ఇంపయినది. వి. అ. న. 1. అనుజ్ఞ. 2. అనుమోదము, సమ్మతి,

అనుమతి సం. వి. ఇ. స్త్రీ. 1. అంగీకారము,సమ్మతి. 2. ఒక్కకళ తక్కువైనచంద్రుఁడుగలపున్నమ.

అనుమతించు సం. అ. క్రి. 1. ఒడఁబడు. సమ్మతించు.

సీ. నిటలాక్షుధనువుఁ ద్రుంచుటకుఁ గౌశికుఁ
డెట్టు లనుమతించె నటంచు నమరు లనఁగ
ఉ. రా. 1. 88.

స. క్రి. సెలవిచ్చి పంపు.

చ. ...ఏనుభవదీయ సమాగతిఁ జేసిధర్మసం,
స్థిత మతినైతి నన్ననుమతింపు గుణాకర
పోయివచ్చెదన్. వ. అని వానికిం బ్రదక్షి
ణంబు సేసి వీడ్కొనిచని కౌశికుండు. భా.
అర. 5. 144, 145.

అనుమతిపత్త్రము సం. వి. అ. న. ఒడంబడిక పత్త్రము.

అనుమతుఁడు సం. వి. అ. పుం. ప్రియుఁడు,వలపుకాఁడు.

శ్లో,...పరరేభిరే ఘనమతో నమతో నుమతాన్
ప్రియాః. శిశు. 6. 65.

అనుమననము సం. వి. అ. న. 1, అనుచింతనము, మననము చేయుట. 2, సమ్మతి.

అనుమరణము సం. వి. అ. న. 1. సహమరణము. సహగమనము. 2. మరణించినభర్తయొక్క దేహము దొరకనప్పుడు అతనిపాదుకాదులను గొని భార్య వేఱుచితి నెక్కి దేహమును విడుచుట. (ఇదిభర్తకు దేశాంతరమరణము కలిగినపుడు చేయునది. దీనికి క్షత్రియాదిస్త్రీలకే యధికారము, విప్రస్త్రీకిలేదు.)

అనుమాత్ర సం. విణ. (ఋ. త్రి. ఋ.) అనుమితి చేయువాఁడు.

అనుమానము సం. వి. అ. న. అనుమితికి సాధనము. ప్రత్యక్షానుమానోపమానశాబ్దములనెడి ప్రమాణములలో నొకటి. 2, ఊహించుట, ఊహ. 3. ఒక అర్థాలంకారము. 4. సందేహము, సంశయము.

మ. అనుమానాకులతం బదంబు మృదుశయ్యాం
గూర్పఁగా లేక...కవిక. 4. 167.

క. జననీవధంబు చేసిన, ననుమానమె నరక
మగుట...భార. శాం. 5, 267,

(ఈఅర్థము ఆంధ్రగ్రంథములందే కనఁబడుచున్నది, తెలుఁగుపదమని ఆం. శే. 32.)

అనుమానపడు మి. అ. క్రి. అనుమానము నొందు, అనుకొను, ఊహచేయు.

ద్వి. ననుఁ జూడ రావని నాలోన నేను, నమ
మానపడఁగ నేఁ డనుకూల మాయె ద్వి.
శసా. 1 472. పం.

అనుమానించు సం, అ. క్రి. సంశయించు, సందేహపడు

మ.అనుమానింపక యానుభాంధసులు మాయా
కల్పనావంచనం,బున వైశ్వానరునిఁ హరిం
చిరి...కాశీ. 5. 311.

క. ...ఆతం,డనుమానింపఁ డఖిలక్రియలుం
బోఁద్రోచున్...భార. శాం. 6, 328.

స. క్రి. 1. ఊహించు.

గీ. పద్మముఖితోడ నెవ్వరేఁ బారిజాత. పుష్ప
వృత్తాంత మెఱిఁగింపఁ బోలునొక్కొ.

క. అని యనుమానించుచు నొ,య్యనఁ గోప
గృహంబు సేరి యాసాత్రాజి,త్తనయ
ముసుంగిడి యుండఁగ, ననువు మెఱయఁ
జొచ్చి మాయ యచ్చుపడంగన్. పారి.
1. 106. 107.

2. అనుమాన ప్రమాణముచే తెలిసికొను.

మ. ...మన మానందముఁ బొందె నిట్లగుడు
సన్మానించి యే నత్తఱిన్, గనుదో యల్లన
విచ్చి మేదినియు నాకాశంబునుం జూచితిన్
దశకు. 9. 5.

('అన్మానించు' అనుసంశ్లిష్టరూపము 'అనుమానము' తెనుఁగనుటకు సాధనము చూ. అనుమానము.)

అనుమాపకము సం. విశే. (అ. విశే. అ.) ఊహ కలిగించునది, అనుమితికి హేతువైనది.

అనుమానము సం. వి. అ. పుం. తరువాతినెల, ఆవలినెల. అవ్య. అ. వ. ప్రతిమాసము.

అనుమితి సం. వి. ఇ. స్త్రీ. 1. (తర్క.) అనుమాన ప్రమాణమువలనఁ గలిగినజ్ఞానము, పరామర్శ జన్యజ్ఞానము. 2. ఊహ.

అనుమిత్స సం. వి. అ. స్త్రీ. అనుమితి చేయ నిచ్ఛ, ఊహింపనిచ్ఛ.

అనుము(న్మ) వి. సస్యవిశేషము.

(వృత్తియందు 'ప' వర్ణము ఆదేశముగా వచ్చును.)

ఉదా: అనుపగింజ, అనుపచేను, మొ.

బ. నిష్పావములు, ధాన్యవిశేషము.

చ. ...ఇ,ట్లను నివె పొట్టికందులును నన్ములు
నున్నవి. ...భోజరా. 6. 242.

అనుమృతుఁడు సం. విశే. (అ. ఆ, అ.) చచ్చినవానివెంట (శోకాదులచే) చచ్చినవాఁడు.

అనుమేయము సం. విశే. (అ. ఆ. అ.) అనుమతి చేయఁదగినది; ఊహింపఁ దగినది.

అనుమోదనము సం. వి. అ. న. 1. సమ్మతి. ఒప్పుదల. 2. సంతోషించుట. 3 సంతోషపెట్టుట.

అనుమోదము సం. వి. అ. పుం. 1. సంతోషము. 2. సమ్మతి, అంగీకారము.

అనుమోదించు సం. అ. క్రి. సంతోషించు.

క. ...విప్రవరుఁడు మునిజనములు పూ,జనము
నొనరింప ఖేచరు,లనుమోదింప విహరించె
నప్రతిహతుఁడై. భార. శాం. 5. 361.

స. క్రి. సమ్మతించు, అంగీకరించు.

క. ఏవాఁ డెమ్మెయిఁ జెప్పిన, నావసుధా
ధిపుఁడు దాని ననుమోదించున్, భావము
సంతోషశ్రీ, భావితమగుచుండఁ గురు
నృపాలప్రవరా. భార. శాం. 4. 341.

అనుమోదిల్లు సం. అ. క్రి. హర్షించు, సంతోషించు.

క. అనినన్ మీజననియు నే ననుమోదిల్లితిమి
మీకు నాశుభవార్తల్, వినిపింపవచ్చితి...
ముకుంద. 3. 180.

అనుయాజము సం. వి. అ. పుం. యాగాంగ మగు కర్మవిశేషము.

అనుయాత సం. విశే. (ఋ. క్రి. ఋ.) అనుసరించి పోవువాఁడు.

అనుయాత్ర సం. వి. ఆ. స్త్రీ. వెంటఁ బోవుట.

అనుయాత్రము సం. విణ. (అ. ఆ. అ.) వెంటఁ బోవునది. వి. అ. పుం, పరిజనము, పరివారము.

అనుయాత్రికుఁడు సం. విణ. (అ. ఆ. అ.) అనుచరుఁడు.

అనుయానము సం. వి. అ. న. వెంటఁ బోవుట.

అనుయాయి సం. విణ. (న్. నీ. న్.) 1, వెంటఁ బోవువాఁడు. 2. అనుసరించువాఁడు. 3. ఆశ్రితుఁడు.

అనుయుక్తుఁడు సం.విణ. (అ. ఆ. అ.) 1. ప్రశ్నింపఁబడినవాఁడు. 2. భృతకాధ్యేత, డబ్బిచ్చి చదువుకొనువాఁడు,

అనుయోక్త సం. విణ. (ఋ. త్రీ. ఋ.) 1, ప్రశ్నమడుగువాఁడు - ప్రాశ్నికుఁడు. 2 అధ్యాపకుఁడు: భృతకాధ్యాపకుఁడు.

అనుయోగము సం. వి. అ. పుం. 1. ప్రశ్నము. 2. ప్రయత్నము, 'అనుయోగం వినా తైలం తిలానాం నోపజాయతే.' సం. పంచ. 2. 147.

అనుయోగి సం. విణ. (న్. నీ. న్.) 1. కూర్చునది. 2. సంబంధించునది. 3. ప్రశ్నించువాఁడు.

అనుయోజనము సం. వి. అ. న.—అనుయోగము.

అనుయోజ్యము సం. విణ. (అ. ఆ. అ.) ప్రశ్నింపఁదగినది.

అనుయోజ్యుఁడు సం. వి. అ. పుం. సేవకుఁడు,

అనురంజకుఁడు సం.విణ. (అ.ఇకా.అ.) 1. సంతోషపఱచువాఁడు. 2. రంగులు వేయువాఁడు.

అనురంజనము సం. విణ. (అ. ఆ. అ.) 1. సంతోషపెట్టునది. 2. రంగులు వేయునది. వి. అ. న. 1. సంతోషపెట్టుట. 2. రంగులు వేయుట.

అనురంజితము సం. విణ. (అ. ఆ. అ.) అనురక్తముగాఁ జేయఁబడినది.

అనురక్తము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఎఱ్ఱనిది. 2. రంగుగలది. 3. అనురాగము గలది.

అనురక్తి సం. వి. ఇ. స్త్రీ.—అనురాగము.

అనురణనము సం. వి. అ. న. 1. గంటలు మొదలగువాని ధ్వనివెంబడి నెడతెగక వినఁబడుచుండు ప్రతిధ్వని. 2. (అలం) ధ్వనిభేదము.

అనురతి సం. వి. ఇ. స్త్రీ. అనురాగము.

అనురథ్య సం. వి. ఆ. స్త్రీ. పెద్దబాటకు ప్రక్కనున్న త్రోవ.

అనురసము సం. వి. అ. పుం. 1. ప్రతిధ్వని. 2. (అలం) కావ్యమునందలి యప్రధానరసము. 3. ఒకరుచి ననుసరించినరుచి, అప్రధానరుచి.

అనురసితము సం. విణ. (అ. ఆ. అ.) శబ్దించినది; మాఱుమ్రోఁగినది. వి. అ. న. ప్రతిధ్వని.

అనురాగము సం. వి. అ. పుం. ప్రేమ.

అనురాగి సం. విణ. (న్. నీ. న్.) అనురాగము గలవాఁడు.

అనురాగించు సం. అ. క్రి. ప్రేమచూపు, అనురాగము చూపు.

వ. అట్టియెడ రెండుబలంబులవారును బాండవులు తొల్లి పడినపాట్లు సెప్పుకొని వగచుచు వారు సంధికై చేసినయత్నాలు వాక్రుచ్చి మెచ్చుచు నప్పుడు గురుజనంబులయెడఁ బాటించినవినయంబు వర్ణించియనురాగించుచుండిరని చెప్పిన. భార. భీష్మ. 1. 170.

అనురాగిల్లు(లు) సం. అ. క్రి, 1. అనురక్తినొందు, ప్రేమగలిగి యుండు.

సీ. సంపూర్ణయౌవను సర్వలక్షణయుక్తుఁ గని
యనురాగిల్లి కమలనిలయ. భార. అర. 5. 221.

2. సంతోషించు.

క. అని పలుకుచెంచుపలుకుల, కనురాగిలి వేఁట
తేప యని పురఁ జాటం, బనిచె...చంద్రా. 2. 67. కు. సం. 2. 276.

3. ఎఱ్ఱవాఱు, ఎఱ్ఱనగు,

క. తనరాగంబునఁ ద్రిజగము, ననురాగిల్లెనొ
జగంబుననురాగముతో, ననురాగిల్లెనొ
తా మఱి, యన జగములతోన చంద్రుఁ
డనురాగిల్లెన్. కు. సం. 8. 109.

అనురాధ సం. వి. ఆ. స్త్రీ.—రాధ (విశాఖ) తరువాత వచ్చునది—ఇరువదియేడునక్షత్రములలో పదునేడవది. (అ. పుం. బ. అనికొందఱు.)

అనురూపము సం. విణ. (అ. ఆ. అ.) 1. అనుగుణము, తగినది. 2. సాటియయినది, ఈడయినది.

అనురోదనము సం. వి. అ. న. — ఏడ్చువానితో నేడ్చుట — సమదుఃఖత్వము,

అనురోధకుఁడు సం. విణ. (అ. ధికా. అ.) — అనురోధి.

అనురోధనము సం. వి. అ. న. - అనురోధము.

అనురోధము సం. వి. అ. పుం. అనుసరించుట.

అనురోధి సం. విణ. (న్. నీ. న్.) అనుసరించువాఁడు.

అనులాపము సం. వి. అ. పుం. ముహుర్భాషణము, మాటిమాటికి పలుకుట.

అనులీనము సం. విణ. (అ. ఆ. అ.) 1. దాఁగినది. 2. అంటి యుండినది.

అనులేపకుఁడు సం. విణ. (అ. వికా. అ.) చందనాదులు పూయువాఁడు.

అనులేపనము సం. వి. అ. న—అనులేపము.

అనులేపము సం. వి. అ. పుం. 1. చందనాదుల పూఁత. 2. పూసికొనెడిచందనాదికము,

అనులేపి సం. విణ. (న్. నీ. న్,)—అనులేపకుఁడు.

అనులోమ సం. వి. ఆ. స్త్రీ. పెనిమిటికంటె తక్కువజాతి భార్య.

అనులోమజుఁడు సం, విణ. (అ. ఆ. అ.) పెనిమిటికంటె తక్కువ జాతికళత్రమందుఁ బుట్టినవాఁడు.

అనులోమము సం. విణ. (అ. ఆ. అ.) 1. క్రమము ననుసరించి యున్నది. (వ్యతి. విలోమము. ప్రతిలోమము) 2. అనుకూలమైనది.

అనువందు అ. క్రి. (√అనువు¹) ఒప్పు.

క. కనువిందై యొకపురవర,మనువందుఁ భువి మదేభహయభటరథం, జనమై...శుక. 1. 418.

అనువక్త సం. విణ. (ఋ. త్రీ. ఋ.) 1. అనుసరించి చెప్పువాఁడు. 2. (వేదాదికము) సంతచెప్పుకొనెడువాఁడు.

అనువచనము సం. వి. అ. న. 1. చెప్పినది మరలఁ జెప్పుట. 2. యజ్ఞమున ప్రైషము ననుసరించి మంత్రములు పఠించుట.

అనువచించు సం. స. క్రి. మరలఁజెప్పు.

సీ. మఱవక నే నన్నమాట యెచ్చరికించి యడిగితిఁ గాన నీకనువచింతు. శ్రీరం.మా. 4.4.

అనువత్సరము సం. వి. అ. పుం. 1. సంవత్సరము. 2. (పంచవర్షమానమున) ఐదేండ్లలోని నాలుగవయేఁడు. బార్హస్పత్యమానమందు అఱుపదిసంవత్సరములలో పండ్రెండేండ్ల పరిమితి గల యైదవభాగము.

అనువదించు సం. స. క్రి. 1. అనువాదముచేయు. 2. ఉపన్యసించు, ప్రసంగించు.

సీ....ఘనతర్కశాస్త్రంబు లనువదింప. రంగా. 2. 4.

అనువయించు సం, స. క్రి. నేయు.

వ. అందు సితాసితతంతుసంతానపటంబు ననువయించుచున్నవారి నిద్దఱ స్త్రీలను. భార. ఆది. 1. 108.

అనువరి విణ. (√అనువు¹) ఉపాయశాలి, నేర్పరి.

చ...మఱుమాట లాడ నయకోవిదుఁ డెవ్వఁడు ధీరుఁ డెవ్వఁడిం,దనువరి యెవ్వఁడంచు నచలాకృతులై నెఱి నూఁకుండఁగన్. భార. ఉద్యో. 3. 285.

అనువర్ణించు సం. స. క్రి. క్రమముగా వర్ణించు.

క. అమ్మహితాంశములు దెలియ ననువర్ణింతున్. భార. భీష్మ 1.24.

అనువర్తనము సం. వి. అ. న. 1. వెంబడించుట. 2. అనుసరించి నడచుకొనుట. 3. (వ్యాక) పూర్వసూత్రమునుండిపదము అన్వయార్థము పరసూత్రమునకు వచ్చుట.

అనువర్తి సం. విణ. (న్. నీ. న్.) అనువర్తించువాఁడు.

అనువర్తించు సం. స. క్రి. అనుసరించు; వెంబడించు.

క. ఎఱుఁగవె యజాతశత్రుని, నెఱియును ధర్మంబు సత్యనిష్ఠయు మిము నె,త్తెఱఁగున ననువర్తించెనొ, యెఱుఁగవె తగుచేవగలుగు టెఱుఁగవె యధిపా. భార. ఉద్యో. 3. 278.

(ఇట 'విధేయతతో ప్రవర్తించు' అని భావము.)

వ. మార్తాండు ననువర్తించుఛాయాదేవియుం బోలె. నైష. 2. 46.

అనువశుఁడు సం. విణ. (అ. ఆ. అ.) లోఁబడినవాఁడు, అధీనుఁడు.

అనువహము సం. వి. అ. పుం. అగ్నియొక్కయేడు జిహ్వాలయందొకదానిపేరు,

అనువాకము సం. వి. అ. పుం. 1. మరలఁ జెప్పుట. అర్ఘ్యము, కొన్నిపనసలు గలవేదభాగము.

అనువాచనము సం. వి. అ. న. అధ్వర్యుని ప్రైషము చొప్పున హోత ఋక్కులను పఠించుట.

అనువాదకము సం. విణ. (ఆ. దెకా. అ.) 1. అనువదించునది. 2. సదృశము, సమానము.

అనువాదము సం. వి. అ. పుం. 1. ఒకరు చెప్పినదానిని మరలఁ జెప్పుట. 2. భాషాంతరీకరణము.

అనువాది సం. విణ. (న్. నీ. న్.) — అనువాదకము.

(సదృశము, సమానము.)

శ్లో. తదనువాదిగుణః కుసుమోద్గమః. సం. రఘు. 9. 33.

అనువాద్యము సం. విణ. (అ. ఆ. అ.) అనువదింపఁదగినది.

అనువారము సం. అవ్య. అ. న, మాటిమాటికి.

అనువారు అ. క్రి. (√అనువు¹ + అరు) ఒప్పు.

ద్వి. ఘనుఁడ చిత్తంబునఁ గలమనోరథము,లను
వారఁ సిద్ధించె నధికభాగ్యమున. రం. రా.
ఉ, 25. పొ.

అనువాసన సం. వి. అ. స్త్రీ. 1. అనుగత మగు గంధము. అనుసరించి వచ్చినపరిమళము.

మ...చందనకాలాగరుసల్లకీతరులయుద్యద్ధూ
మధూపానువా,సననొప్పెన్ సురభీకృతంబు
లగుచున్ సంక్రీడమానామృతా, శనవిద్యా
ధరసద్విమానవితతుల్ ...భార. ఆది. 8.
262.

2. అనువాసనము, పరిమళింపఁజేయుట.

అనువాసనము సం. వి. అ. న — అనువాసము. పుం. న. 1. చిమ్మనగ్రోవి. 2. ఒకవిధమగు వస్తికర్మము. 3. వస్తికర్మమందు ఎక్కించు తైలాదికము.

అనువాసము సం. వి. అ. పుం. పరిమళింపఁజేయుట, అంచులను పరిమళద్రవ్యములో ముంచి వస్త్రమునకు పరిమళము గలిగించుట.

అనువాసరము సం. అవ్య. అ. న. ప్రతిదినము.

చ. ...మధుగర్భము నాఁ జను మేడి దానిపై,
మను ననువాసరంబు బహుమానుఁడు...
వేం. పంచ. 4. 69.

అనువాసితము సం. విణ. (అ. ఆ. అ.) 1. ధూపాదులచే పరిమళింపఁ జేయఁబడినది. 2. గుదద్వారమున లోనికి ఎక్కింపఁబడినది. (మందు, మొ.) 3. వస్తికర్మముచేత చికిత్స చేయఁబడినది.

అనువిత్తి సం. అ, ఇ. స్త్రీ. 1. తెలిసికొనుట. 2. పొందుట.

అనువిద్ధము సం. విణ. (అ. ఆ. అ.) 1. గ్రువ్వఁబడినది; తొలివేయఁబడినది. 2, క్రమఁబడినది. ఆవరింపఁబడినది. 3. సంబంధించినది, కూడినది. 4. చెక్కఁబడినది, ఖచితము.

అనువిధానము సం. వి. అ. న. ఉత్తరువుప్రకారము చేయుట.

అనువిధాయి సం. విణ. (న్, నీ. న్.) 1. ఉత్తరువు ప్రకారము చేయువాఁడు. 2. పోలినది.

శ్లో: నిజవధూశ్వసితానువిధాయిని. శిశు. 6. 23.

అనువు¹ వి. (క. అను, అనువు) 1. పద్ధతి, విధము, రీతి.

గీ. అనఘ యింద్రియముల విషయములమీఁద,
నిగుడనీక మనంబుతో మగుడఁ దిగిచి,
యాత్మఁ గూర్చుట సాంఖ్యులయనువు...
భాగ. శాం. 5. 97.

సీ. ...పురూరవునిమాడ్కి సగరులాగునఁ గార్త
వీర్యునియనువున గయునట్లు...శుక. 1. 10.

2. ఉపాయము, నేర్పు.

క. తనవున విఱిగినయలుఁగుల, ననువునఁ
బుచ్చంగ వచ్చు నతినిష్ఠురతన్, మనమున
నాటినమాటలు,విను మెన్ని యుపాయము
లను వెడలునె యధిపా. భార. ఉద్యో. 2.
62. మార్క. 8. 318.

3. అనుకూల్యము.

క. కక్కుఱితికాఁడు కార్యము, చక్కటియెఱుఁగండు సంధ్యాజామున నతనిన్, బొక్కపడ నీవు కోఱల, నొక్కిన నది తెలియ మన కనువు దప్పుఁ జుమీ. నా. పంచ. 1. 320.

4. పాటవము, సామర్థ్యము.

గీ. దారుణాస్త్రజాలాంశుల వైరిసైన్య, తాప మొనరించి యానూతతనయతరణి, పార్థ దుస్తరకాలవైభవము గడవ, ననువులేమి నవ్విధమున నస్తమించె. భార. కర్ణ. 3. 366.

ఆ. సీఁపు వంగె బొమలు వ్రేలఁబడియెఁ గన్నులనువుదప్పెఁ గదలె దంతంబులు. భోజరా. 6. 169.

5. అవకాశము, వీలు.

వ. కలభాషిణికంఠంబునకుఁ దనకంఠంబు నడ్డంబుసేర్చి వ్రేటున కనువీక దాని నిరుగేలం బొదుగఁబట్టుకొని... కళా. 3. 120.

6. ఒప్పు, బాగు.

చ. ...నీ, వనువున రాజసూయము రయంబునఁ జేయుము... శశాం. 5. 131.

విశే. 1. అనుకూలము, వీలైనది.

క. అనుమాటలు విని సంక్రందనుఁ డిట్లనియె దైవంబుకతంబున నాకు నొకచందంబనువై యున్న యది దీని నొఁగాదనుఁడా. భార. విరా. 1. 86.

ఆ. అనువు గానిచోట నధికుల మనరాదు. వేమన. 1. 23,

2. వశమైనది, అధీనము.

గీ. ఆయుపాయముల్ మూఁటికి ననువు గాని, యట్టి పగతునియెడ భేదమాచరింప వలయు ...భా. శాం. 2. 416.

3. యుక్తము, తగినది.

క. విను చదువు చెప్పినతఁడుం, దనతండ్రియు నొక్కరూప తలఁపఁగ నది గావున నీవు నాకు, జెల్లెల, వను వగునా యిట్టిమాట లాడఁగ నీకున్. యయా. 3. 155.

జ. అనువగు, అనువరి, అనువారు, అనువుకాఁడు, అనువుకొను, అనువుకొల్పు, అనువుచేయు, అనువుపడు, అనువుపఱచు, అనువొందు, అనువొప్పు.

అ. క్రి. (√అనువు) పొందుపడు, అనుకూలమగు,

సీ. మెచ్చులు వచ్చిన మిగుల నానందించు మనముల తలఁపోత కనువుకొనుచు నిర్వ. 8.76.

అనువు² విశే. (సం. అణుః) సూక్ష్మము, సన్ననిది.

చ. అను వగుకౌనుదీఁగె లసియాడఁ బయోధరముల్ వణంకఁగా...భీమ. 5. 103.

అనువుకాఁడు విశే. (√అనువు¹) నేర్పరి, ఉపాయశాలి.

సీ. అనువుకాఁడయి తనయక్కఱదీఱిన నచటికే చనుఁ గదా యనుమిటారి. కువల. 5. 10.

అనువుకొల్పు స. క్రి. (√అనువు¹) పొందుపఱుచు.

గీ. ఈయలంకారముల కెల్ల నిలఁ బ్రధానమైన యుపమయ ముందుగా ననువు కొల్పి, యొకటి కొకటికి భేదముల్ ప్రకటములుగ, సరవి నెఱిఁగింతు లక్ష్మలక్ష్యంబు లెలమి. నరస. 5. 6.

అనువుచేయు స. క్రి. (√అనువు¹) సిద్ధపఱుచు, ఆయిత్తపఱుచు.

క. మొన లొఱపుగఁ దీర్చికొనుఁడు, దనతన వాహనము లాయుధము లెల్లజనంబును ననువు సేసికొనుఁడు...భార. విరా. 4.89.

అనువుపడు అ. క్రి. (√అనువు¹) 1. ఏర్పడు, కలుగు.

క. చనుఁగవ ఘనమో జఘనము, ఘనమో యని నడిమిచక్కిఁ గమిచి విధికరంబునఁ దూఁచె దీనిఁ గాకి, ట్లనువుపడునె వళులపేర నంగుళిరేఖల్. నైష. 5. 16.

సీ. అసురజయలక్ష్మి రాఁ ద్రోవయనువుపడఁగఁ, దాటకాఖీలవక్షః కవాటదళన, మాచరించిన కుంచికయై వెలింగె, రామబాణంబు దోష నిర్వాపణంబు. రామా. 4. 34.

2. అనుకూలపడు, వీలుపడు.

గీ. వెనుకఁ దోడ్కొనిపోవ నా కనువుపడదు, పిల్లలీఁకలువచ్చి వర్ధిల్లుదాఁక. కళా. 2. 160.

3. నెఱవేఱు.

గీ. యత్నమొనరింతు నీకార్యమనువుపడఁగఁ, జనుఁడు మీమీ నివాసదేశముల కర్థి. కాశీ. 2. 100.

4. ఒప్పు.

చ. ...లోకముల్, తనయుదయారుణద్యుతివి
తానము పేరిఁ జోగుణంబుచే, ననువుపడన్
సృజింపఁ గమలాసనుఁ డై ద్విజరాజు రా...
వసు. 5, 16.

అనువుపఱ(ఱు)చు స. క్రి. (√అనువు¹) 1. పొందుపఱచు.

సీ. కస్తూరికామిశ్రగంధసారంబున నలికంబునఁ
ద్రిపుండ్ర మనువుపఱచి. శివరా. 3. 12.

2. కలిగించు.

క, లీలాసంక్రమవేళల, బాలా నీచరణలాక్ష
ప్రథమాద్రిశిలా, జాలములఁ గృతకగైరిక,
బాలాతపశంక ననువుపఱచుంగాతన్. నైష.
5. 49.

3. నెఱవేర్చు,

క. కనుఁగొని నాతలఁచినపని, యనువుపఱిచి
మఱచితైన నలయక వేగంబున వత్తు...
ఉ. హరి. 2. 91.

4. అలవఱుచుకొను.

గీ. ...అష్టాంగయోగంబు ననువుపఱిచి, యంత
నద్వైతభక్తిఁ గృతార్థుఁ డగుచు. భీమ.
5. 161.

5. ఏర్పఱుచు.

సీ. ...ప్రేమతోడ; నెనమదల్ వీరన్న కిరవుగాఁ
బ్రాకారమును భోగరాగంబు లనువుపఱచె.
శా. ప. మం. 101.

అనువృత్తము సం. విణ. (అ. ఆ. అ.) 1. అనుసరించి వర్తించినది. 2. ఆఁదోఁకగా వట్రువయైనది. 3. (వ్యాక) వెనుకసూత్రమునుండి తేఁబడినది. 4. ఎడతెగకుండ ఉంపఁబడినది, ఎడతెగకుండ చూపఁబడినది.

వి. అ. న. అనుసరణము. ఉదా; అంబ అనువృత్త స్త్వయాథగిరథ గృహే ప్రసాదః.
ఉ. చ. 7.

అనువృత్తి సం. వి. ఇ. స్త్రీ. 1. అనువర్తించుట, అనుసరించుట. 2. సేవ. 3, పోలుట. 4; మరల వచ్చుట. (ఉదా ; వర్ణానామనువృత్తిరమ ప్రాసః.) 5. (వ్యాక) ఒకసూత్రము నుండి తర్వాతి సూత్రములోనికి పదము అన్వయార్థము వచ్చుట.

అనువేధము సం. వి. అ. పుం. 1. తొలివేయుట. 2. సంబంధము, కూడిక. 3. క్రమ్ముట, ఆవరించుట.

అనువేల్లితము సం. విణ. (అ. ఆ. అ.) అనుగుణముగా వంపఁబడినది. వి. అ. న. వ్రణాదులకు కట్టుకట్టుట.

అనువేశము సం. వి. అ. పుం. 1. వెంబడినిచొచ్చుట. 2. పెద్దవానికి పెండ్లిగాకుండఁగా చిన్నవాఁడు పెండ్లాడుట.

అనువేశ్యుఁడు సం. విణ. (అ. ఆ. అ.) ప్రక్కయింటివానికి ఆవలి యింటివాఁడు, మను 8. 392.

అనువేళము సం. అవ్య. అ. న. అనుక్షణము, ఎప్పుడును.

అనువొందు అ. క్రి. (√అనువు¹) ఒప్పు.

గీ. అవనిఁ జిరకాల మనువొందు మనుచుఁ
బనిచె, నందనామణిఁ బౌత్రు నానందగరిమ.
పె. శకుం. 3, 191.

అనువొప్పు అ. క్రి. (√అనువు¹) ఒప్పు.

క. తనతలపై వడి బల్లిదుఁ, డనువొప్పఁగఁ
గ్రొత్తముత్తియపుఁదలఁ బ్రాల్వోసిన =
నీలా. 1, 115.

అనువ్యంజనము సం. వి. అ. న. అప్రధాన చిహ్నము.

అనువ్యాధము సం. - అనువేధము,

అనువ్యాహరణము సం. వి. అ. న. అనువాదము, మరలఁ జెప్పుట. 2. సహాకథనము, ఒకదానితోఁ గూడఁ జెప్పుట.

అనువ్యాహారము సం. వి. అ. పుం. — అనువ్యాహరణము.

అనువ్రజనము సం. వి. అ. న. వెంటఁ బోవుట, ఇంటికివచ్చిపోవు స్నేహితులు మొదలగువారిని సాగనంపునవుడు వెంబడించి పోవుట.

అనువ్రజ్య సం. వి. ఆ. స్త్రీ. — అనువ్రజనము,

శ్లో. ఆసనావసథౌశయ్యా మనువ్రజ్యాముపా
సనాం. మను. 8. 107.

అనువ్రతుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. ఒకని కనుకూల మగుపనులు చేయువాఁడు, అనుకూలుఁడు. 2. అనుసరించువాఁడు. 3. ఒకని వ్రతము ననుసరించి చేయు వ్రతముగలవాఁడు.

అనుశతికము సం. విశే. (అ. ఆ. అ.) నూటిచేఁ గొనఁబడినది.

అనుశయము సం. విశే. (అ. ఆ. అ.) హస్తగతము. వి. అ. పుం. 1. పశ్చాత్తాపము, 2. దీర్ఘ ద్వేషము. 3. అత్యంతసంబంధము, అనుబంధము 4. (వేదాంత) అనుభవింపఁగా మిగిలినకర్మము.

అనుశయానుఁడు సం. విశే. (అ. ఆ. అ.) పశ్చాత్తాప పడువాఁడు.

అనుశయి సం. విశే. (న్. నీ. న్.) అనుశయము కలవాఁడు. వి. ఈ. స్త్రీ. పాదరోగభేదము.

అనుశస్త్రము సం. వి. అ. న. శస్త్రమునకుమాఱుగా నుపయోగించుసాధనము.

అనుశాసకుఁడు సం. విశే. (అ. సికా. అ.) అనుశాసించువాఁడు.

అనుశాసనము సం. వి. అ. న. 1. ఆజ్ఞ. 2. ఉపదేశము, 3. నిరూపణము, వ్యుత్పాదనము, కలరూపును దెలుపుట. (ఉదా; నామలింగానుశాసనము.)

అనుశాసి సం. విశే. (న్. నీ. న్.) అనుశాసించువాఁడు.

అనుశాసించు సం. స. క్రి. ఆజ్ఞాపించు.

వ. .. యముఁడు ధర్మజు ననుశాసించుటయు ...భార. ఆది. 1. 28,

అనుశాసిత సం. విశే. (ఋ. స్త్రీ. ఋ.) అనుశాసించువాఁడు.

అనుశిష్టము సం, విశే. (అ. ఆ. అ.) అనుశాసింపఁబడినది.

అనుశిష్టి సం. వి. ఇ. స్త్రీ. 1. ఉపదేశము. 2. ఆజ్ఞ.

అనుశీలనము సం. వి. అ. న. నిరంతర మభ్యసించుచుండుట, ప్రతిక్షణ మాచరించుచుండుట.

అనుశీలితము సం. విశే. (అ. ఆ. అ.) నిరంతరాభ్యస్తము, విడువక యభ్యసింపఁబడినది.

అనుశోకము సం. వి. అ. పుం. 1. పశ్చాత్తాపము. 2. శోకము.

అనుశోచకుండు సం. విశే. (అ. చికా. అ.) 1 పశ్చాత్తాప పడువాఁడు. 2. పశ్చాత్తాపమ గలిగించువాఁడు. 3. దుఃఖించువాఁడు.

అనుశోచనము సం. వి. అ. న. — అనుశోకము.

అనుశోచి సం. విశే. (న్. నీ. న్.) — అనుశోచకుఁడు.

అనుశ్రవము సం. వి. అ. పుం. వైదికసంప్రదాయము; సంప్రదాయము.

అనుశ్రుతము సం. విశే. (అ. ఆ. అ.) 1. వేద సంప్రదాయము ననుసరించి వచ్చినది. 2. వంశ సంప్రదాయము ననుసరించి వచ్చినది, కుల క్రమాగతము. (ఈయర్థము వాడుకలోనిది.)

అనుషంగము సం. వి. అ. పుం. 1. సంబంధము, కలయిక, కూడిక. 2. ఒకచోటనుండు పదమును అన్వయార్థము మఱియొక చోటికితెచ్చుట, ఒక వాక్యమందలి శబ్దమును ఇంకొక వాక్యమున అన్వయముకొఱకు ఆకర్షించుట. 3. ప్రకరణమును బట్టి పదమును అధ్యాహరించుకొనుట. 4. ఒకదాని నుద్దేశించి ప్రవర్తించునపుడు మఱియొకటికూడ సిద్ధించుట, 5. ప్రసంగవశమునఁ జెప్పుట. 6. దయ.

అనుషంగి సం. విశే. (న్. నీ. న్.) సంబంధించినది, కూడినది, కలిసినది.

అనుషక్తము సం. విశే. (అ. ఆ. అ.) 1. మిక్కిలి సంబంధించినది. 2. లగ్నమైనది.

అనుష్టుప్పు సం. వి. ప్. స్త్రీ. 1. పాదమునకు ఎనిమిది వర్ణములుగల శ్లోకము. 2. అట్టి ఛందస్సు. 3. సరస్వతి.

అనుష్ఠాత సం. విశే. (ఋ. త్రీ. ఋ.) అనుష్ఠించువాఁడు.

అనుష్ఠాతవ్యము సం. — అనుష్ఠేయము.

అనుష్ఠానము సం. వి. అ. న. చేయుట, ఆచరణము.

అనుష్ఠాపకము సం. విశే. (అ. వికా. అ.) చేయించునది, ఆచరింపఁ జేయునది.

అనుష్ఠాపనము సం. వి. అ. న. అనుష్ఠింపఁజేయుట, చేయించుట.

అనుష్ఠాయి సం. విశే. (న్. నీ. న్.) అనుష్ఠించువాఁడు.

అనుష్ఠించు సం. స. క్రి. ఆచరించు, చేయు.

క. ...ఎఱిఁగినదానిని, మఱవ కనుష్ఠించునది
సమంజసబుద్ధిన్. భార. ఆది. 3. 203.

అనుష్ఠితము సం. విణ. (అ. ఆ. అ.) అనుష్ఠింపఁబడినది.

అనుష్ఠేయము సం. విణ. (అ. ఆ. అ.) అనుష్ఠింపఁదగినది.

అనుష్ణము సం. విణ. (అ. ఆ. అ.) 1. వేఁడిలేనిది, చల్లనిది. 2. చుఱుకులేనిది, సోమరి. వి. అ. పుం. చల్లనిస్పర్శము. న. నల్లకలువ.

అనుష్ణవల్లిక సం. వి. ఆ. స్త్రీ. నల్లగఱిక (వృ.వి.)

అనుసంతతి సం. వి. ఇ. స్త్రీ. ఎడతెగనివరుస, అవిచ్ఛిన్న పరంపర.

అనుసంధానము సం. వి. అ. న. 1. చింతనము. 2. అన్వేషణము, పరిశీలనము. 3. కూర్పుట. 4, (భక్తిగ్రంథముల) పఠనము.

శా. ...దివ్యప్రబంధానుసంధానధ్యానము...
ఆము. 1. 84.

అనుసంధాయకుఁడు సం. విణ. (అ. యికా. అ.) అనుసంధించువాఁడు, అనుసంధానము చేయువాఁడు.

అనుసంధాయి సం. విణ. (న్. నీ. న్.)—అనుసంధాయకుఁడు.

అనుసంధించు సం. స. క్రి. 1. కూర్చు. 2. చింతించు, మననము చేయు, ధ్యానించు.

క. ...నిత్యము నీయధ్యాత్మము ననుసంధింపు
పాసెదవు దురితములన్. భార. అశ్వ. 2. 223.

వ. నీవు నందలి తాత్పర్యం బనుసంధించి
శాంతినొందుమని చెప్పెఁ గుంతీతనయుండు
...భార. శాం. 4. 20.

3. (భక్తిగ్రంథములు) పఠించు.

అనుసంహితము సం. విణ. (అ. ఆ. అ.) అనుసంధింపఁబడినది.

అనుసరణము సం. వి. అ. న. 1. వెంబడించుట. 2. ఒకదానిప్రకారము చేయుట. 3. పోలుట. 4. ఉపరోధము, అడ్డు.

శ్లో. ఇందోర్దైన్యం త్వదనుసరణ క్లిష్టకాంతేర్బి
భర్తి. మేఘ. 2. 21. (అనుసరణేన—ఉపరోధేన—అని మల్లినాథవ్యాఖ్య.)

అనుసరించు సం. స. క్రి. వెంబడించు, అనువర్తించు.

క. క్షితిపతి ప్రభూతరాగాన్వితుఁడై తన
ననుసరింప విపరీతమతిన్, బ్రతికూలయగుచు
నపమానితుఁగాఁ బతిఁ జేయు నతివ నీచ
చరిత్రయై. మార్క. 5. 128.

అనుసరుఁడు సం. వి. అ. పుం. — అనుసరించువాఁడు—1. సహచరుఁడు. మిత్రుఁడు. 2. అనుచరుఁడు, సేవకుఁడు.

అనుసామము సం. విణ. (అ. ఆ అ.) సామోపాయము ననుసరించినది.

అనుసాయము సం. అవ్య. అ. వ. ప్రతిసాయంకాలము.

అనుసారకుఁడు సం. విణ. (అ. రికా. అ.) అనుసరించువాఁడు.

అనుసారణి సం. వి. ఈ. స్త్రీ. రెండవసారణి, వీణకు ప్రక్కనుండు మూఁడుతంత్రులలో నొకటి. (దీనిని 'ప్రక్కసారణి' అనియు అందురు.)

అనుసారము సం. వి. అ. పుం—అనుసరణము.

అనుసారి సం. విణ (న్. నీ. న్.) — అనుసారకుఁడు.

అనుసార్యకము సం. వి. అ. న. పరిమళద్రవ్యము (చందనము, అగరు, మొ.)

అనుసు వి. చేతిపట్టె పిల్లకిబొంగు మొదలగువానికి చివర వేసెడులోహపుకట్టు, పొన్ను. ఆం. భా. 2. 202.

గీ. తళుకుఁబుత్తడియనుసు బెత్తంబుకట్టెఁ, బట్టి
సేనాధిపతి బరాబరులు సేయ. చంద్రా.
1. 69.

(పల్లకీవర్ణనము.)

సీ. అపరంజిమొసలివాయనుసులశింసుతోఁగను
పులు తొమ్మిది గలుగుకొమ్ము, నలమూర్య
పుటము పొన్నాలెంపు సరిగమేల్ కుట్టు
పనుల హెచ్చుపట్టుకుచ్చు. రా. వి. 2. 48.

అనుసూచకము సం. విణ. (అ. చికా. అ.) సూచించునది.

అనుసూచనము సం. వి. అ. న. సూచించుట.

అనుసృతి సం. వి. ఇ. స్త్రీ. 1—అనుసరణము. 2. అంకుటాలు.

అనుసృష్టి సం. వి. ఇ స్త్రీ. 1. క్రమముగా సృజించుట. 2. ప్రత్యుత్పన్నమతి యగుస్త్రీ, సమయస్ఫూర్తిగలస్త్రీ.

అనుసేవి సం. విణ. (స్. సి. స్.) 1. ఎప్పుడును సేవించువాఁడు. 2. ఎప్పుడును ఆచరించువాఁడు.

అనుస్తరణి సం. వి. ఈ. స్త్రీ. ప్రేతయొక్క ఉత్తరగతులకై చంపఁబడుగోవు.

అనుస్మరణము సం. వి. అ. న. 1. జ్ఞప్తికిఁ దెచ్చుకొనుట 2. చింతనము, ధ్యానము. 3. మాటిమాటికి ధ్యానించుట.

అనుస్మరించు సం. స. క్రి ధ్యానించు.

గీ. అని జపించి సర్వావస్థలందు నను వి, శిష్టభక్తి
ననుస్మరించినయతండు, సకలపాపంబులను
బాసి శాంతినొంది, యవ్యయానందపదమున
నతిశయిల్లు. భాగ. శాం. 4. 249.

అనుస్మృతి సం వి. ఇ. స్త్రీ—అనుస్మరణము.

అనుస్యూతము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఒక్కటిగాఁ గుట్టఁబడినది. 2. వరుసగాఁ గూర్పఁబడినది. 3. ఎడతెగనిది.

అనుస్వానము సం. వి. అ. పుం. 1. అనుసరించి ధ్వని చేయుట, 2. ప్రతిధ్వని.

అనుస్వారము సం. వి. అ. పుం. బిందువు, సున్న.

అనుహరణము సం. వి. అ. న. అనుకారము, పోలిక.

అనుహారము సం. వి. అ. పుం—అనుహరణము.

అనుహార్యము సం. విణ. (అ. ఆ. అ.) అనుకరింపఁదగినది.

అనూకము సం. వి. అ. పుం. 1. వెన్నెముక. 2. పూర్వజన్మము. న. 1. వంశము. 2. శీలము, స్వభావము.

అనూక్తము సం. విణ. (అ. ఆ. అ.) మరలఁ జెప్పఁబడినది. వి. అ. న 1. అనువాదము. 2. వేదాధ్యయనము.

అనూచానుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. వినయము గలవాఁడు. 2. గురుముఖమున సాంగవేదాధ్యయనము చేసినవాఁడు.

అనూఢుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. వహింపఁబడనివాఁడు. 2. పెండ్లి కానివాఁడు.

అనూదితము సం. విణ. (అ. ఆ. అ.) అనువదింపఁబడినది.

అనూద్యము సం. విణ. (అ. ఆ. అ.) అనువదింపఁదగినది.

అనూనము సం. విణ. (అ. ఆ. అ.) 1. తక్కువగానిది. 2. నిండైనది, పూర్ణము.

అనూనయించు సం. స. క్రి. (ఇందలి యడాగమము విచార్యము,)-అనూనునిగాఁ జేయు-గౌరవించు, పూజించు.

ఉ. ...గద్యపద్యసంభారయుతంబుగా నొక
ప్రబంధ మొనర్పు మదంకితంబుగాఁ.

వ. అని యనూనయింపుచు ... జనఘోటీపరం
పరాదిసత్కారంబులఁ బ్రియంబుఁ గొలు
పుటయు...రంగా. 1. 15, 16.

చ. అనిచతురాననుండు సదయాత్ముఁడై తను
నాదరించి పల్కిన విని యావిధూముఁడు
నకల్మిషు ధాత ననూనయించి వేఁచని తన
యిల్లుచేర తగఁ జర్చ యొనర్చు... సేతు,
1. 41.

అనూపజము సం. విణ. (అ. ఆ. అ.) జలసమృద్ధిగల నేలయందుఁబుట్టినది. వి.అ. పుం. అల్లము (వృ.వి.)

అనూపము సం విణ. (అ. ఆ. అ.) జలసమృద్ధిగలది (నేల) వి. అ. పుం. న. 1. జలసమృద్ధిగలదేశము. 2. ఒకానొకదేశము. 3. (నదీపర్వతముల) పార్శ్వము. 4 ఎనుఁబోతు. 5. కప్ప. 6. ఏనుఁగు. 7. ఒకజాతికౌఁజుపిట్ట. 8. చెమ్మనేల.

అనూప్యము సం. విణ. (అ. ఆ. అ.) అనూపమందుండునది.

అనూరాధ సం—అనురాధ.

అనూరుఁడు సం. విణ. (అ.) తొడలు లేనివాఁడు. వి. అ. పుం. అరుణుఁడు. (ఇతఁడు గరుత్మంతుని యన్న, సూర్యునిసారథి.)

అనృజువు సం. విణ. (ఉ.) 1. వంకరైనది. 2, కుటిలుఁడు.

అనృణి సం. విశే. (న్. సి. న్.)–అనృణుఁడు.

అనృణుఁడు సం. విశే. (అ. ఆ. అ.) అప్పులేని వాఁడు; అప్పుతీర్చుకొన్నవాఁడు.

అనృతకుఁడు సం. విశే. (అ. ఇకా. అ.) కల్లలాడు వాఁడు.

అనృతము సం. విశే. (అ. ఆ. అ.) అసత్యమైనది, కల్ల, వి. అ. న. 1. అసత్యము, కల్ల. 2.కృషి, సేద్యము.

అనృతవాది సం. విశే. (న్. సి. న్.) అసత్యమాడు వాఁడు.

అనృతి సం. విశే. (న్. సి. న్.) కల్లలాడువాఁడు.

అనృతువు సం. వి. ఉ. పుం. 1 తగనిఋతువు. 2. తగనికాలము.

అనేకకాలము సం. వి. అ. పుం. బహుకాలము, వ...అనేకకాలంబు తపంబుసేసె...భార. ఆది. 1. 120.

ద్వి. పసిబిడ్డనాఁడు నీపాదపద్మముల, నెసఁగు వ్రాఁతలు చూచి యెఱిఁగినవారు, ఎన్నిక మీఱ ననేకకాలంబు, చెన్నొంద మను నని చెప్పిరికాని. నవ.2. ఆ. 99. పా. 4. పం.

అనేకగోత్రుఁడు సం. వి. అ. పుం. ఒకగోత్రమునుండి మఱొకగోత్రమువానిచే స్వీకరింపఁబడిన పుత్త్రుఁడు.

అనేకచరము సం. విశే. (అ. ఈ. అ.) మందలో నుండునది,విడిగా నుండనిది (జంతువు.)

అనేకజము సం. వి. అ. పుం. ద్విజము, పక్షి.

అనేకపము సం. వి. అ. పుం. ద్విపము, ఏనుఁగు.

అనేకము సం. విశే. (అ. ఆ. అ.) ఒక్కటి గానిది, పెక్కు.

అనేకముఖము సం. విశే. (అ. ఈ. ఆ. అ - చూ, అభిముఖము.) 1. పెక్కుముఖములు గలది. 2. చెల్లాచెదరైనది.

అనేకలోచనుఁడు సం. వి. అ. పుం. 1. సహస్రాక్షుఁడు, ఇంద్రుఁడు. 2. పరమేశ్వరుఁడు, విరాట్టు.

అనేకవర్ణము సం. వి. అ. పుం. (బీజగ) ఒకటికంటె ఎక్కువగా నుండు అజ్ఞాతసంఖ్యలు గల రాశి.

అనేకవర్ణసమీకరణము సం. వి. అ. న. (బీజగ) అనేకాజ్ఞాత సంఖ్యలుగల రాసులను జ్ఞాత సంఖ్యలుగలవానితో సమముగాఁ జేయుట.

అనేకశఫము సం. విశే. (అ. ఆ. అ.) చీలినడెక్కలు గలది. (ఆవు, మొ.)

అనేకాంతము సం. విశే. (అ. ఆ. అ.) 1. నియమము లేనిది. 2. అనిశ్చితఫలకము, సందిగ్ధమైనఫలము గలది. 3. అనైకాంతికము.

అనేకాంతవాదము సం. వి. అ. పుం. స్యాద్వాదము, జైనమతము. (దైవము ఉన్నదనికాని లేదని కాని నిశ్చితముగాఁ జెప్పనిమతము)

అనేకార్థము సం. విశే. (అ. ఆ. అ.) 1. పెక్కు అర్థములు గలది. (పదము) 2. పెక్కువిషయములు గలది.

అనేకాశ్రయము సం. విశే. (అ. ఆ. అ.) పెక్కింటి నాశ్రయించునది.

అనేడమూకుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1, చెవుడును మూఁగతనమును గలవాఁడు, చెవిటి మూఁగ. 2. శఠుఁడు, మోసగాఁడు.

అనేడుఁడు సం. విశే. (అ. ఆ. అ.) జడుఁడు. మందబుద్ధి.

అనేహస్సు సం. వి. స్. పుం. సమయము, కాలము.

అనైకాంతికము సం. విశే. (అ. ఈ. అ.) 1. నిశ్చితము కానిది. 2. (తర్క) హేత్వాభాసములయిదింటిలో నొకటి. (ఇదియే సవ్యభిచారమనఁబడును.)

అనైక్యము సం. వి. అ. న. 1. బహుత్వము. 2. ఐకమత్యములేమి.

అనైతిహ్యము సం. విశే. (అ. ఆ. అ.) పరంపరాశ్రవణ మనెడు ఐతిహ్యప్రమాణము లేనిది. వి. అ. న. ఐతిహ్యప్రమాణములేమి.

అనోంకృతము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఓంకారోచ్చారణ రహితముగాఁ జేయఁబడినది. (అధ్యయనాది) 2. అంగీకరింపఁబడనిది.

అనోకహము సం. వి. అ. పుం.–బండినడకకు అడ్డు వచ్చునది–వృక్షము.

అనౌచితి సం. వి. ఈ. స్త్రీ. అనర్హత.

అనౌచిత్యము సం. వి. అ. న.–అనౌచితి.

అనౌద్ధత్యము సం. వి. అ. న. గర్వములేమి, అడఁకువ.

అన్న¹ వి. (సం. జనకః, ప్రా. జణ్ణఓ. క. మ. అణ్ణ. త. అణ్ణన్. తు. ఆణ్ణె.) 1. తండ్రి.

(క) కన్నవాఁడు. (ఈయర్థము 'నాయన, నాన్న' అనుచోట్లఁదక్క ఇతరస్థలములందు వ్యవహారమున లేదు.

గీ. తల్లి బోధించుఁ దత్పరత్వంబు గలిగి, యన్న
మీయన్న చెప్పిన యట్లు చేయు, ధూర్త
సంగతి విడువ సాధువులతోడఁ, బరిచయము
సేయుమని పుత్త్రుఁ బ్రతిదినంబు. కాశీ. 4. 88.

(చ) వాత్సల్యమును దెలుపును.

సీ. కద్రువ కొడుకులకడ కేఁగి యేను మి మ్ముందఱ
వేఁడెద నన్నలార. భార. ఆది. 2. 84.

(ట) పురుషనామములకు అనుప్రయుక్తము. ఉదా; రామన్న.

2. అగ్రజుఁడు, జ్యేష్ఠసోదరుఁడు.

ఉ. ...మీ,యన్నను నన్నుఁ జూడుము భయం
పడకుండుమ యంచు.... భార. ఆది. 6.202.

3. అవ్య. పురుషుల నుద్దేశించిన ప్రార్థనమందు క్రియల కనుప్రయుక్తము.

ఉ. వెన్నుఁడు ప్రీతిఁ జెప్పినసవిస్తరవాక్ప్రచ
యంబు ద్రోవఁబో,వన్న ...భార. ఉద్యో. 3. 348.

అన్న² (అనిన) అవ్య. ద్రు. (√అను.)

1. అనినప్పటికి. 2. అనినయెడల.

(కొన్నిచోట్ల సందర్భానుసారముగా అర్థములు గ్రహించునది.)

చ. ...మహాత్మ మాకు గురుఁడన్నను ధర్మ
విధోపదేష్ట య,న్నను బరదైవమన్నను మనః
ప్రియకార్యకలాప కర్త య,న్నను విను నీవ
నీదు వచనంబున కడ్డము పల్కువాఁడనే
భార. ఆశ్ర. 1. 47.

(గురుఁడన్నన్–గురుఁడు ఎవరు అన్నయెడల. ఇట్లే ఇతరస్థలములం దూహించునది.)

ద్వి. వాఁ డన్నఁ గులగిరుల్ వడవడ వడఁకు.
రం. రా. బాల. 66 పు. 29 పం.

(వాఁడన్నన్–వానిపేరు చెప్పినయెడల.)

అన్నకిట్టము సం. – అన్నమలము.

అన్నకూటము సం. వి. అ. పుం. అన్నరాశి.

అన్నగంధి సం. వి. ఇ. పుం. 1. గ్రహణీరోగము. 2. నీళ్లవిరేచనము.

అన్నగలు వి. అన్నగారు, వేత్రహస్తుఁడు, కంచుకి.

సీ. ఇరువంక నుడిగపువిరిఁబోండ్లు రా నన్నగలు
ముందు సందడిఁ గడలకొత్త...దశా. 6.34.

అన్నగారు వి. (క. అన్నగన్ – పేడి.) వేత్రహస్తుఁడు, కంచుకి.

వ. మహాకాంతుండు...పారిపోవ నుత్సహించి
రాణువవారి కెఱింగింపనన్నగారి నింబంప...

దరువు. ఆమాపటివేళ నన్నగారు వచ్చె,
వేమఱు బెత్తంబు విసరుచు నపుడు. ...అని
రాణువదొరల నాకర్షించి హర్షంబుతో
వర్షధరుండు మరలెనఁట...రఘునా. 15పు.

వ. ...విన్నవింప నన్నగరియన్నగార్లు వచ్చి
రఁట...మన్నారుదాసనాటకము. 57 పు.

అన్నజలము సం. వి. అ. న. అన్నోదకములు.

అన్నట్టు అవ్య. (√అను) మఱచిన విషయము స్మృతికి వచ్చినట్టు సూచించును. (ఉదా: అన్నట్టు వానిపని యేమయినది?)

అన్నదాత సం. విశే. (ఋ. త్రి. ఋ.) అన్నము పెట్టువాఁడు.

అన్నదాసుఁడు సం. వి. అ. పుం. అన్నమాత్రమునకుఁ గొలుచు సేవకుఁడు.

అన్నదుఁడు సం. విశే (అ. అ. అ.) అన్నము పెట్టువాఁడు.

అన్నదోషము సం. వి. అ. పుం. 1. నిషిద్ధమగు అన్నము తినుటవలని పాపము. 2. అన్నమందలి దోషము. 3. అన్నము తినుటవలనఁ గలుగు వాతప్రకోపాదిదోషము.

అన్నద్వేషము సం. వి. అ పుం. అన్నమం దిష్టము లేమి.

అన్నన్న – అన్నన్నా. అవ్య. ప్రశంసాదులను దెలుపును.

(ప్రశంసకు)

క. అన్నన్న మొగము వెన్నుని, యన్నన్న
జయించు....విజ. వి. 1. 88.

(సంతాపమునకు)

క. కన్నుల బాష్పము లురలఁగ, నన్నరవరుఁ జేరనరిగియతిదైన్యముతో, నన్నన్న యాఁకలయ్యెడి, నన్నము నాకిపుడు పెట్టు మని యడుగుటయున్. మార్క. 1, 203.

అన్నన్నా—అన్నన్న.

(ప్రశంసకు)

శా. ...నేఁ, డన్నన్నా నలకూబరుండె ప్రబలుం డంచున్ సుధాంధుల్ నుతుల్, పన్నన్ సాగిరి కారలం బడినబాలల్ వొందిరానందమున్. ఉ. రా. 4. 239.

అన్నపాకము సం. వి. అ. పుం. 1. అన్నమును వండుట. 2. అన్నము జఠరాగ్నియందు బక్వమగుట.

అన్నపూర్ణ సం. వి. ఆ. స్త్రీ. అన్నపూర్ణాదేవి, కాశీవిశ్వేశ్వరునిపత్ని, పార్వతి.

అన్నప్రదుఁడు సం. విశే. (అ. ఆ. అ.) అన్నము పెట్టువాఁడు.

అన్నప్రాశనము సం. వి. అ. న. బిడ్డలకు మొట్టమొదట అన్నముతినిపించెడియొకసంస్కారము. (ఇది 16 సంస్కారములలో నొకటి.)

అన్నభక్తుఁడు సం—అన్నదాసుఁడు.

అన్నమయకోశము సం. వి. అ. పుం. పంచకోశములలో మొదటిది, స్థూలశరీరము.

అన్నమయము సం. విశే. (అ. ఈ. అ.) 1. అన్నవికారమైనది, అన్నముచే నేర్పడినది. 1. అన్నముచే నిండినది. (యజ్ఞాది) వి. అ. పుం. అన్నమయకోశము.

అన్నమలము సం. వి. అ. న. 1. పురీషము. 2. మద్యము, సుర.

అన్నము సం. విశే. (అ. ఆ. అ.) తినఁబడినది. వి. అ. న. 1. వంటకము, కూఁడు. 2. ఆహారపదార్థము.

అన్నరసము సం. వి. అ. పుం. 1. జఠరాగ్నివలన పరిపాకమునొందినయన్నముయొక్క సారము. 2. ఆహారపదార్థములసారము. 3. అన్నముయొక్కరుచి.

అన్నవత్తి వి. (త. అన్నపూర్తి. అన్నమ్+ఊర్తి—హంస+వాహనము.) హంసవాహనము.

సీ. అది సుధాకరబింబమా కాదు మడికాసువన్నె వేలుపుటన్నవత్తి గాని. వేం. పంచ. 4. 238.

(మడికాసువన్నె వేలుపు-సరస్వతి.)

అన్నసాధకుఁడు సం. వి. అ. పుం. అన్నము సిద్ధము చేయువాఁడు, వంటవాఁడు.

వ. అశ్వత్థామ రహస్యంబున నన్నసాధకుంబిలిచి యెన్నండును నరునకు నంధకారంబునఁ గుడువం బెట్టకుమీయని పంచిన. భా. ఆది. 5. 227.

అన్నా అవ్య. ఆశ్చర్యసంతాపాదులను దెలుపును.

ఉదా: అన్నా! వాఁ డెంతవాఁ డయ్యెను!

అన్నా! ఎంతపని జరిగినది!

అన్నాది సం. విశే. (న్. సీ. న్.) అన్నము తినువాఁడు,

అన్నాదుఁడు సం. విశే. (అ. ఈ. అ.) 1. అన్నము తినువాఁడు. 2. జఠరదీప్తిగలవాఁడు, మంచి యాఁకలి కలవాఁడు.

అన్ని — **అని**^{2} న. బ. (అంతశబ్దముయొక్క అమహదర్థకబహువచనరూపము. ఇది ప్రథమావిభక్తియందు తఱచుగా సముచ్చయార్థక మగు 'ఉన్'తోఁ గలిసి యుండును.)

1. తావన్మాత్రసంఖ్యగలవి, అంతసంఖ్యగలవి. (వ్యవ)భక్తుఁ డెన్నికోరెనో అన్నియు నిచ్చెను.

2. సర్వము, సమస్తము.

క. దురితము లనేకములుగల, వరయఁగ లోకమున వానియన్నిటికంటెన్. భార. అను. 4. 43.

అన్ను అ. క్రి. అన్నుకొను, మత్తిల్లు, పరవశమగు.

చ. అలరులమందహాసమున నన్నినషట్పదమంజుగీతి...అభిరామమయ్యె సహకారలతాంగి మధుప్రసంగతిన్. కు. సం. 4. 458, 6. 702, 2. 163.

వి. 1. పారవశ్యము, ఒడలెఱుఁగమి.

ఉ. ఎన్నఁడు నిట్టిసాహసము లింక నొనర్పకుమయ్య దుర్జనుం, డన్నవసాహసక్రియల యందుఁ గడంగి వశించుఁ గావునన్, భార. అర. 5, 434. మమచ. 8. 117.

2. (త. అణై.) శోభ, ఒప్పు.

గీ. చెలఁగుకన్నులుఁజన్నులుఁ జిన్నిమొగము,
కలువఱేకులచెన్ను జక్కవలయన్ను, నిండు
చందురుచందంబు నెఱయ గెలిచి, మాని
నీత్వంబుగైకొన్నమకరిఁ గాంచె. భా. రా.
యు. 1660.

ద్వి. చెన్నును నన్నును చెలువును నలువు,మున్నతి
సన్నతి యొప్పును మెప్పు. పండితా. దీక్షా.
60 పా.

3. (త. అణ్ణు. త. అణంగు.) మదవతి; స్త్రీ,
ఆఁడుది.

క. అన్నులతిన్నని నవ్వులఁ, బ్రన్నినముఖచంద్ర
రుచులు పర్వఁగఁ దమపైఁ, వెన్నెలఁ బయ
నము నడచిన,చెన్నున సుఖలీలనమం సేనలు
నడచెన్. కు. సం. 11. 596.

గీ. నిన్ను వడ్డించు మందుమె యన్ను మిన్న
హార. 6. 113.

వి. 4. కన్య.

ఉ. అన్ను తలంచు రూపము హితాళి తలంచుఁ
గులంబు తల్లి దా,నెన్ను సువస్తుపుల్ వరుల
నేర్పుతఱిన్ ...వక్కలంక వీరభద్రకవి కృత
కుమారసంభవము కవులచరిత్ర 3.398 పా.

శ్లో. కన్యా వరయతే రూపం మాతా విత్తం
పితా శ్రుతం, బాంధవాః కులమిచ్ఛంతి...

జ. అన్నుకొను. అన్నుకొలుపు.

అన్నుకొను అ. క్రి. (√అన్ను) మత్తిల్లు. పార
వశ్యము నొందు.

సీ. లక్ష్మీకటాక్షలీలా సీధుమదమున మనము
లోపల నన్ను కొననివాఁడు. కాశీ, 4.203.

అన్నుకొలుపు స. క్రి. (√అన్ను) మత్తిలఁ జేయు,
పారవశ్యము నొందించు.

ఉ. సిబ్బితివేరు పోఁదుడిచి సీధుమదం బపు డన్ను
కొల్పుచున్, బ్రబ్బఁగ మాట లఱుఁవిభా
గము చాలక యేమొయేమొ త,బ్బిబ్బులు
గాఁగ వెల్వడియె...కళా. 6. 128.

అనువ విశే. 1. అల్పము, సన్నము.

సీ. అన్నువకౌఁదీఁగయందంబు మది నిల్పు
జఘన చక్రంబుపైఁ జలుపు దృష్టి. భార.
ఆది. 8. 88.

ఉ. అన్నువ యైనకౌను గుణలాలకపంక్తియు
...ద్వా. 1. 203.

2. హీనుఁడు; దుర్బలుఁడు.

ఆ. మన్ను ఱేఁడ కొంద అన్నువనంజుడు,దిండి
బంట్లఁ బోరఁ జెండినాఁడ,నంచు నిక్కిదిపు
డోకించుక నాలావె. ఉఁగనేర వెట్టివెంగలి
వాకో. అచ్చ. రా. యు. 495.

3. కొంచెము, తక్కువ; కొఱఁతవడినది.

వ. సర్వవర్ణంబులకుం గామక్రోధవశంబున
నవజ్ఞలు సేయక భక్ష్యాన్నపానాదులు
గడపవలసిన వెల్ల నన్నువలు గాకుండఁ
బెట్టుఁడు...భా. రా. బాల. 104.

సీ. కన్నెగేదఁగిరేకు లన్నువగాఁ గొనల్
గానిపింప నిడినకీల్గంటుకొప్పు. కళా. 3.204.

4. చిన్నది.

ఉ. కొండొకవాలమున్ కుఱుచకొమ్ములునన్ను
వలైనవీనులున్. విక్ర. 3. 75

5. మనోహరము.

ఉ. ఆయురుమంజిముత్తియపు టన్నువ వోరణ
గండ్లయంద మా, చాయలకెంపుటోవరుల
చందము...సారంగ. 2. 62.

వి. అన్ను, స్త్రీ.

చ. అలరుచు వీణెమీటుతనయన్నువచన్నులు
వీణెకాయలం, గలయఁగఁ జూచి గుబ్బలని
గానరసంబునఁ జాలఁ జొక్కి...శివ.ధ1.4.

(అన్నువ—భార్య.)

అన్నువు— అన్ను. వి.

(శోభ; మెఱుఁగు)

(చంద్రోదయవర్ణనము.)

సీ. నలువచెందొవల ఱేకులకు నన్నువువెట్టఁ
గోరకావించినగుళిక యనఁగ. భార. ద్రోణ.
5. 275.

(స్త్రీ)

ఉ. అన్నువులార నావలపు నంగడిఁ బెట్టకురమ్మ
... ప్రదీపచరిత్రము 4 ఆ. కవులచరిత్ర 3.
483 పా.

అన్నెకాఁడు విశే. (√అన్నెము^{1}) అన్యాయకారి.
'అన్నెకాఁడయి వాఁడు నావల పెల్ల నారు
దూఱు సేసెనే. క్షేత్రయ.' (శ.ర.)

అన్నెము¹ న. (సం. అన్యత్.) ఇతరము, వేఱగునది.
సీ. తన్ను శివునికంటనన్నెంబు గాకుండనెఱిఁగి
తలఁకుండు డిదియెముక్తి. కు. సం. 6.79.

అన్నెము² వి. (సం. అన్యాయః. క. అన్నేయ.) పాపము.
సీ. ఎవ్వరిమన మెవ్వఁడెఱుఁగు నన్నెముపున్నె
మును దేవుఁడె యెఱుఁగు ననెడివారు.
సారంగ. 3. 82. శుక. 2. 110.
జ. అన్నెకాఁడు.

అన్య సం. వి. ఆ. స్త్రీ. (అలం) పరకీయ. (నాయికలు 'స్వీయ, సామాన్య, అన్య' అని మూఁడువిధములు, అందు అన్య అవివాహిత గాని మఱొకనిభార్యగాని యగును.)

అన్యకారుక సం. వి. ఆ. స్త్రీ. మలములోనిపురుగు.

అన్యచిత్తుఁడు సం. విణ. (అ. ఆ. అ.) మఱియొక దానియందు మనస్సుగలవాఁడు.

అన్యతమము సం. విణ. (అ. ఆ. అ.) పెక్కింటిలో నొక్కటి.

అన్యతరము సం. విణ (అ. ఆ. అ.) రెంటిలో నొకటి.

అన్యత్ర సం. అవ్య. 1. ఇతరస్థలమున. 2. ఇతర సమయమున. 3. ఇతరవిషయమున. (దీనికి తెనుఁగున వ్యస్తప్రయోగములు కనఁబడవు.

అన్యథా సం. అవ్య. మఱియొకవిధముగా. (దీనికి తెనుఁగున వ్యస్తప్రయోగములు కనఁబడవు.)

అన్యథాకరించు సం. వ. క్రి. చేయవలసినట్లుచేయక భిన్నముగాఁజేయు, మీఱు, అతిక్రమించు.
ఆ. గురులలోనఁ బరమగురువు తల్లియ యట్టి,
తల్లి వచనమును విధాతృకృతము, నన్యథా
కరింప నలవియే యనిన... భార. ఆది.7.259.

అన్యథాకారము సం. వి. అ. పుం. వేఱువిధముగాఁ జేయుట.

అన్యథాఖ్యాతి సం. వి. ఇ. స్త్రీ. భ్రమవిషయమున తార్కిక మతము. (ఈ మతమున 'ఇదం రజతం' అను భ్రమస్థలమున ఇదం పదార్థమగు శుక్తియందు రజతము తాదాత్మ్య సంబంధముచే-రజతత్వము సమవాయ సంబంధముచే-విశేషణమై భాసించును.)

అన్యథాత్వము సం. వి. అ. న. వేఱొకరీతి, భిన్నప్రకారము.
ఆ. ధర్మములకు సుజ్ఞదద్వేదులగుమహాత్ములు
దగఁగఁ జెప్పుదురు నరేంద్ర, వినుము కాల
పాకమున నది యన్యథాత్వంబు గలిగి
యపిశగత్వమొందు. భార. అను. 5. 407.

అన్యథాభావము సం. వి అ. పుం — అన్యథాత్వము.

అన్యథావాది సం. విణ. (న్ సీ. న్.) భిన్నముగాఁ జెప్పువాఁడు.

అన్యథాసిద్ధము సం. విణ. (అ. ఆ. అ.) (తర్క) అన్యథాసిద్ధిదోషమున కాశ్రయమయినది. వ్యవహితకారణమైనది, అప్రధానకారణమైనది. (కుండకు దండత్వము మన్ను తెచ్చినగాడిద మున్నగునవి అన్యథాసిద్ధకారణములు.)

అన్యథాసిద్ధి సం. వి. ఇ. స్త్రీ. 1. ప్రకారాంతరమున సిద్ధించుట, 2. (తర్క) కారణత్వమునకు ప్రతిబంధకముగా నుండుదోషము.

అన్యథాస్తోత్రము సం. వి. అ న. నిందాప్రధానమగుస్తుతి, ఎగతాళి.

అన్యదర్థము సం. విణ. (అ. ఆ. అ.) మఱియొక యర్థము గలది. వి. అ. పుం. మఱియొక యర్థము.

అన్యదాశ సం. వి. ఆ. స్త్రీ. 1. మఱియొక దానియందలి కోరిక. 2. మఱియొకయాశ. (షష్ఠీతృతీయాంతములతోడి సమాసములందు 'అన్యాశ' యని యుండును.)

అన్యదాశీస్సు సం. వి. స్. స్త్రీ. అన్యమగు నాశీర్వాదము (షష్ఠీతృతీయాంతములతోడి సమాసములయందు 'అన్యాశీస్సు' అని యుండును.)

అన్యదాస్థ సం. వి. ఆ. స్త్రీ. 1. మఱియొకదాని విషయమున ఆసక్తి, 2. మఱియొక యాసక్తి. (షష్ఠీతృతీయాంతములతోడ సమాసములయందు 'అన్యాస్థ' అని యుండును.)

అన్యదీయము సం. విణ. (అ. ఆ. అ.) అన్యసంబంధమైనది, అన్యునిది.

అన్యదుత్సుకుఁడు సం. విణ. (అ. ఆ. అ.) మఱియొకదానియందు వేడుకగలవాఁడు. (షష్ఠీ

తృతీయాంతములతోడి సమాసములయందు 'అన్యోత్సుకుఁడు' అని యుండును.)

అన్యద్రాగము సం. వి. అ. పుం. మఱియొకదాని యందలి రాగము (షష్ఠీతృతీయాంతములతోడి సమాసములయందు 'అన్యరాగము' అని యుండును.)

అన్యనాభి సం. విశే. (ఇ.) భిన్నకుటుంబమువాఁడు. (వ్యతి. సనాభి)

అన్యపరము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఇతరమైనదానియం దాసక్తిగలది. 2. మఱియొకదానిని దెలుపునది.

అన్యపుష్టము సం. విశే. (అ. ఆ. అ.) ఇతరునిచేఁ బోషింపఁబడినది. వి. అ. పుం-తల్లి కంటె వేఱగు దానిచే అనఁగా కాకిచే పెంపఁబడినది-కోయిల, కోకిలము.

అన్యపూర్వ సం. వి. ఆ. స్త్రీ. ఒక పురుషునకు వాగాదులచే దత్తయై మఱియొక పురుషునకు వివాహము చేయఁబడినస్త్రీ.

అన్యభృతము సం — అన్యపుష్టము.

అన్యభృత్తు సం. వి. త్. పుం-అన్యమును అనఁగా కోకిలను పెంచునది- కాకి.

అన్యమాతృజుఁడు సం. వి. అ. పుం. సవతితల్లి కొడుకు.

అన్యము సం. విశే. (అ. ఆ. అ.) 1. భిన్నము, ఇతరము; మఱియొకటి. 2. అసాధారణము, సర్వసామాన్యము కానిది.

శ్లో:...అన్యాజగద్ధితమయీ మనసః ప్రవృత్తిః.
భామినీ. 1, 69.

అన్యవాది సం. విశే. (న్.నీ.న్.) 1.అభియోగమునందు తాను మొదట చేసినప్రతిజ్ఞకుభిన్నముగా వాదించువాఁడు. 2. ప్రతివాది.

అన్యవాపము సం. వి. అ. పుం-తనగ్రుడ్లను మఱియొకపిట్టగూఁటిలోఁ బెట్టునది-కోకిలము.

అన్యాదృక్కు సం. విశే. (శ్.)- అన్యాదృశము.

అన్యాదృక్షము సం. విశే. (అ. ఆ. అ.) — అన్యాదృశము.

అన్యాదృశము సం. విశే. (అ. ఈ. అ.) మఱియొకటితో సరియైనది, మఱియొకదాని వంటిది; అపూర్వము, క్రొత్తది.

'యాత్రాప్రతినివృత్త మన్యాదృశం భవంత మవధారయామి' మాళవి. 1.

'అన్యాదృశీ రచనా కస్యాపి వలీముఖస్య.' మహా. 6.

అన్యాయము సం. విశే. (అ. ఆ. అ.) న్యాయములేనిది, వి. అ. పుం. 1. న్యాయములేమి. 2. దోషము, కళంకము.

మ. అకటా నిక్కము నీవు నాపతివిగా వన్యుండ
వీరూపుమై, నకలంకం బగుమచ్చరిత్రమున
కన్యాయంబు గావించి తింతకు శంకింపక
...హరి. పూ. 9, 73.

అన్యాయ్యము సం. విశే. (అ. ఆ. అ.) న్యాయ్యము కానిది, న్యాయముతప్పినది.

అన్యార్థము సం. విశే. (అ. ఆ. అ.) 1. వేఱైన యర్థముగలది. 2.వేఱైనప్రయోజనముగలది. వి. అ. పుం. ఇతరమైనఅర్థము.

అన్యూనము సం. విశే. (అ. ఆ. అ.) తక్కువ కానిది.

అన్యూనాధికము సం. విశే. (అ. ఆ. అ.) తక్కువయు ఎక్కువయు కానిది.

అన్యోఢ సం. వి. ఆ. స్త్రీ. ఇతరునిభార్య.

అన్యోదర్య సం. వి. ఆ. స్త్రీ. సవతితల్లి కూఁతురు. (వ్యతి - సోదర్య.)

అన్యోదర్యుఁడు సం. వి. అ. పుం. సవతితల్లి కొడుకు. (వ్యతి - సోదర్యుఁడు,)

అన్యోన్యము సం. విశే. (అ. ఆ. అ.) - తెనుఁగున వ్యస్తముగా నుండునపుడు అన్నిలింగములయందును సర్వవిభక్తివచనములయందును 'అన్యోన్యము' అనురూపముతోనే యుండి పనులపరస్పర వినిమయమును దెలుపును.—పరస్పరము, ఇతరేతరము. వి. అ. పుం. ఒక యర్థాలంకారము.(రెండును ఒక కార్యమునే పరస్పరము చేసికొనుటను దెలుపును.)

ఉదా: రాత్రిచేతఁ జంద్రుఁడును జంద్రునిచేత రాత్రియును శోభిల్లును.

అన్యోన్యాధ్యానము సం. వి. అ. పుం. ఒండొంటియందు ఒండొంటితాదాత్మ్యమును ధర్మములను ఆరోపించుట. (శరీరాదులందు ఆత్మ

ధ్యాసమును ఆత్మయందు శరీరాద్యధ్యాసమును అన్యోన్యాధ్యాస మనఁబడును.

అన్యోన్యాభావము సం. వి. అ. పుం. (తర్క) అభావములలో నొకటి. (ఉదా: ఘట మెప్పుడును పటముకాదు, పట మెప్పుడును ఘటము కాదు.)

అన్యోన్యాశ్రయము సం. విణ. (అ. ఆ అ.) పరస్పరసాపేక్షము, ఒండొంటిని ఆశ్రయించి యుండునది. వి. అ. పుం. వాక్యార్థ దోష విశేషము. (రెండువిషయములు ఒండొంటిపై ఆధారపడియుండుట.)

అన్వక్కు సం. విణ. (చ్. అనూచీ. చ్.) వెంబడించువాఁడు.

అన్వక్షము సం. విణ. (అ. ఆ. అ.) 1. ప్రత్యక్షము. 2. వెంబడించునది. అవ్య. అ. న. తోడ్తో, వెనువెంట.

అన్వయము సం. వి. అ. పుం. 1. వెంబడించుట. 2. కూడిక, సంబంధము. 3. పదములకుఁ గాని పదార్థములకుఁ గాని పరస్పరము గల సంబంధము. 4. కులము. వంశము: సంతతి. 5. (తర్క) వ్యాప్తి విశేషము, హేతువునకును సాధ్యమునకును గల నియతసంబంధము.

అన్వయి సం. విణ. (న్. నీ. న్.) అన్వయము గలది.

అన్వయించు సం. అ. క్రి. తోఁచు, కనఁబడు,

సీ. ఎడఁదెల్పియుండు నెయ్యేదియేని యది
కూడ నదికినచందాన నన్వయింప. పి.
శకుం. 1. 118.

2. తెలియఁబడిన పదార్థ సంబంధము గలది యగు.

ఉదా: ఆశ్లోకము ఇప్పు డన్వయించినది.

3. సంబంధించు.

ఉదా: వాఁ డాడినయెత్తిపొడుపుమాటలు నా కన్వయించుచున్నవి.

స. క్రి. 1. పొందికపఱచు. (శ.ర.) 2. తెలియఁబడిన పదార్థ సంబంధముగలదిగాఁ జేయు.

ఉదా: వాఁ డీపద్యమును బాగుగా నన్వయించినాఁడు.

అన్వర్థము సం. విణ. (అ. ఆ. అ.) పొసఁగిన యర్థము కలది, సార్థకము.

సీ. ఇతనివైరులు వనప్రతతిలోఁ గాఁపుండ
నన్వర్థమై ధాత్రి యవనియయ్యె. వసు.
1. 68.

అన్వర్థసంజ్ఞ సం. వి. ఆ. స్త్రీ. సార్థకమైనపేరు.

అన్వవసర్గము సం. వి. అ. పుం. కామచారానుజ్ఞ, విచ్చలవిడిగా నడచుకొన నిచ్చుట.

అన్వవాయము సం. వి. అ. పుం. వంశము.

అన్వవేక్ష సం. వి. ఆ. స్త్రీ. ఆలోచన.

అన్వహము సం. అవ్య. అ. న. ప్రతిదినము.

అన్వాచయము సం. వి. అ. పుం. ఒక ముఖ్యకార్యము చెప్పినపిదప అముఖ్యకార్యమును గూడఁ జెప్పుట.

(భో! భిక్షామట గా చానయ-ఓయీ! బిచ్చమునకుఁ బొమ్ము గోవును దెమ్ము. అనుచోట భిక్షయేముఖ్యము. లభించినచో గోవును దెమ్ము- అని అముఖ్యముగూడ నిర్దేశింపఁబడినది.)

అన్వాచితము సం. విణ. (అ. ఆ. అ.) – ప్రధానకార్యముతోఁగూడ నప్రధానముగాఁ జెప్పఁబడినది–అముఖ్యము, గౌణము.

అన్వాదేశము సం. వి. అ. పుం. పూర్వము చెప్పినదానినే (పదమునో వస్తువునో) వేఱుకార్యము విధించుటకై మరలఁ జెప్పుట, అనుకథనము.

(వీఁడు వ్యాకరణము చదివెను వీనికి న్యాయమును గఱపుము–అనుచోట పూర్వోక్తుఁ డగు వానినే న్యాయమునుగఱపుటయను కార్యాంతరమునకై మరలఁ జెప్పుట అన్వాదేశము.)

(బుధునివర్ణనము)

సీ. వినిమయంబోకాని విధువ కన్వాదేశమో
కాని యత్రినేత్రోద్భవునకు. కాశీ. 4. 191.

(ఇట 'ప్రతిబింబము, సాటి' అని భావము.

అన్వాధి పుం. వి. ఇ. పుం. 1. తనయొద్ద నుంచినవస్తువును హక్కు గలవాని కిమ్మని మఱియొకని కిచ్చుట; అట్లిచ్చినవస్తువు. 2. ఎడతెగని మనోవ్యథ.

అన్వాధేయకము వం. – అన్వాధేయము.

అన్వాధేయము సం. వి. అ. న. వివాహమైనపిమ్మట భర్తృకులమునుండియో పితృకులమునుండియో మాతృకులమునుండియో పొందెడు ధనము, స్త్రీధనము.

అన్వారోహణము సం. వి. అ. న. భార్య మృతభర్తతోఁగూడఁగాని పిదపఁగాని **చితినెక్కుట**, సహగమనము.

అన్వాసనము సం. వి. అ. న. 1. కొలువు, సేవ. 2. వెనుక కూర్చుండుట. 3. కారుశాల, కమ్మరి మొదలగువారు పనిచేయు చోటు. 4. వస్తికర్మభేదము, అనువాసనవస్తి. 5. అనుతాపము, పశ్చాత్తాపము.

అన్వాసీనుఁడు సం. విణ. (అ. ఆ. అ.) ఒకనివెనుకనుగాని ప్రక్కనుగాని కూర్చున్నవాఁడు.

అన్వాహార్యకము సం. - అన్వాహార్యము.

అన్వాహార్యము సం. వి. అ. న. 1. నాందీముఖశ్రాద్ధము. 2. ప్రతిమాసమును అమావాస్యయందు పితృదేవతలఁగూర్చి చేయుశ్రాద్ధము. 3. ఇష్టిదక్షిణ.

అన్వాహితము సం. విణ. (అ. ఆ. అ.) హక్కుగలవానికిమ్మని మఱియొకనియొద్ద ఉంపఁబడినది. (చూ. అన్వాధి. 1.)

అన్వితము సం. విణ (అ. ఆ. అ.) 1. సహితము, కూడుకొన్నది. 2. అన్వయము (పదాదుల పరస్పర సంబంధము) గలది, అన్వయించినది. వి. అ. న. ఊరువులయందు చేయుచుంబనము.

సీ. శిరోధి, ననుపదం బూరుల నన్వితం బన
నొప్పు దశ చుంబనములుఁ దత్తత్‌స్థలముల.
హంస. 5. 148.

అన్వితాభిధానవాదము సం. వి. అ. పుం. 'వాక్యమునందలి పదములు ఒండొంటితో నన్వయించి వాక్యతాత్పర్యమును దెలిపినతర్వాత తమతమ ప్రత్యేకార్థమును దెలుపును' అను ప్రభాకరుల వాదము. (వ్యతి-అభిహితాన్వయవాదము.)

అన్విష్టము సం. విణ. (అ. ఆ. అ.) వెదకఁబడినది.

అన్వీక్ష సం. వి. ఆ. స్త్రీ. 1. ప్రత్యక్షాగమములచేత దృష్టమైన విషయమును మరల నాలోచించుట; ఆలోచన. 2. వెదకుట.

అన్వీక్షణము సం. వి. అ. న. – అన్వీక్ష.

అన్వీతము సం. – అన్వితము.

అన్వీపము సం. విణ. (అ. ఆ. అ.) అనుకూలము. (వ్యతి–ప్రతీపము.)

అన్వేషకుఁడు సం. విణ. (అ. ఇకా. అ.) వెదకువాఁడు.

అన్వేషణ సం. వి. ఆ. స్త్రీ. వెదకుట.

'దేవి! తస్యైవ భూర్జ పత్రస్య అన్వేషణా వర్తతే.' విక్రమో. 2. 87 పొ.

అన్వేషణము సం. వి. అ. న. వెదకుట.

అన్వేషనీయము సం.–అన్వేష్టవ్యము.

అన్వేషమాణము సం. విణ. (అ. ఆ. అ.) వెదకుచున్నది.

అన్వేషము సం. వి. అ. పుం. వెదకుట.

అన్వేషి సం. విణ. (న్. జి. న్.) వెదకువాఁడు

అన్వేషించు సం. స. క్రి. వెదకు.

క. ఒకవిప్రునిసతి నెవ్వఁడొ, యొకరుఁడు గొని
చనిన దానినొగి నన్వేషించుచు కుతూహలమున
మునినాయక వచ్చితి నివ్వనమున కది
యట్లుండెన్. మార్క. 5. 151.

అన్వేషితము సం–అన్విష్టము.

అన్వేషితవ్యము సం-అన్వేష్టవ్యము.

అన్వేష్ట సం. విణ. (ఋ. స్త్రీ. ఋ.) వెదకువాఁడు,

అన్వేష్టవ్యము సం. విణ. (అ. ఆ. అ.) వెదకఁదగినది.

అన్వేష్యమాణము సం. విణ. (అ. ఆ. అ.) వెదకఁబడుచున్నది.

అన్వేష్యము సం–అన్వేష్టవ్యము.

అప సం. అవ్య–సమాసపూర్వపదముగా నుండి యీ క్రిందియర్థముల నిచ్చును.

1. విపరీతము.

ఉదా: అపకీర్తి–విపరీతకీర్తి, దుష్కీర్తి.

2. అపగతము.

ఉదా: అపక్రమము–క్రమము తప్పినది.

3. అపకృష్టము, చెడ్డది.

ఉదా: అపకర్మము–చెడ్డపని.

4. కొన్నిచోట్ల నిరర్థకముగానే యుండును.

ఉదా : అపవిద్ధము–విద్ధము.
(ఇంకను సంస్కృతమున విశేషప్రయోగములు గలవు.)

అప–అప్పు. (చూ. అప్పు.)

అపండితుఁడు సం. విశే. (అ. ఆ. అ.) పండితుఁడు కానివాఁడు, జ్ఞానము లేనివాఁడు.

అపకరణము సం. వి. అ. న. 1. అక్రమముగాఁ జేయుట. 2. అపకారము చేయుట.

అపకర్త సం. విశే. (ఋ. త్రీ. ఋ.) అపకారము చేయువాఁడు.

అపకర్మము సం. విశే. (న్. అ. న్. న్.) దుష్టాచరణము గలది. చెడ్డకార్యము గలది. వి. న్. న. 1. అపాకరణము (ఋణము) తీర్చుట. 2. చెడ్డకార్యము.

అపకర్షణము సం. విశే. (అ. ర్షికా. అ.) తొలఁగించునది. 2. తగ్గించునది. 3. అవమానపఱుచునది.

అపకర్షణము సం. వి. అ. న. 1, తొలఁగించుట. 2. తగ్గించుట. 3. అవమానపఱుచుట.

అపకర్షము సం. వి. అ. పుం. 1. తగ్గుట. 2. అవమానము. 3. (శ్రాద్ధాదికమును) విహితకాలమునకు ముందుగాఁ జేయుట. 4. (వ్యాకరణాదులందు) పరసూత్రమందలి పదమును అన్వయముకొఱకు పూర్వసూత్రమున గ్రహించుట. 5. ఆకర్షణము, లాగుట.

అపకర్షించు సం. స. క్రి. తొలఁగించు, పోఁగొట్టు.
వ. కృష్ణుఁడు...సలిలగతం బయినకలుషంబును శరత్కాలంబు నివారించుచందంబున నాత్మగతం బయిన మాలిన్యంబు నపకర్షించు. భాగ. 2. 218.

అపకారకుఁడు సం. విశే. (అ. రికా. అ.)–అపకర్త.

అపకారము సం. వి. అ. పుం. 1, అపకృతి, కీడు. 2. ద్రోహము. 3. చెడ్డపని.

అపకారి సం. విశే. (న్. నీ. న్.) అపకారము చేయువాఁడు.

అపకీర్తి సం. వి. ఇ. స్త్రీ–కీర్తికి విపరీతమైనది–దుర్యశము.

అపకృతము సం. విశే. (అ. ఆ. అ.) అపకారము చేయఁబడినది, అపకారము పొందినది. వి. అ. న. అపకారము.

అపకృతి సం. వి. ఇ. స్త్రీ. 1. అపకారము, కీడు. 2. చెడ్డపని.

అపకృత్య సం. వి. ఆ. స్త్రీ–అపకృతి.

అపకృత్యము సం. వి. అ. న–అపకృతి.

అపకృష్టము సం. విశే. (అ ఆ అ.) 1. తొలఁగింపఁబడినది, 2. ఆకర్షింపఁబడినది. 3. అధమము, నీచము, (వ్యతి. ఉత్కృష్టము,) 4. పరసూత్రమునుండి అన్వయముకొఱకు పూర్వసూత్రమున గ్రహింపఁబడినది.

అపకృష్టి సం. వి. ఇ. స్త్రీ–అపకర్షము.

అపక్తి సం. వి. ఇ. స్త్రీ. పరిపక్వముకామి.

అపక్రమణము సం. వి. అ. న.–అపక్రమము.

అపక్రమము సం. విశే. (అ. ఆ. అ.) క్రమము లేనిది, అక్రమము. వి. అ. పుం. యుద్ధాదులనుండి వెనుకకుఁ బోవుట.

అపక్రమి సం. విశే. (న్. నీ. న్.) అపక్రమము కలది,

అపక్రమించు సం. అ. క్రి. (యుద్ధాదులనుండి) వెనుకకుఁ బోవు.

అపక్రియ సం. వి. ఆ. స్త్రీ–అపకృతి.

అపక్రోశనము సం. వి. అ. న. నిందించుట, తిట్టుట.

అపక్రోశము సం. వి. అ. పుం.–అపక్రోశనము.

అపక్వము సం. విశే. (అ. ఆ. అ.) 1. పండనిది. 2. ఉడుకనిది. 3. పరిపాకదశకు రానిది, పరిణతము కానిది. 4. జీర్ణము కానిది.

అపక్షయము సం. వి. అ. పుం. తఱుఁగుట, తగ్గుట.

అపక్షీణము సం. విశే. (అ. ఆ. అ,) క్షీణించినది, తఱిఁగినది.

అపక్షేపణము సం. వి. అ. న.–అపక్షేపము.

అపక్షేపము సం. వి. అ. పుం. 1. త్రోయుట, పడఁద్రోయుట 2. క్రిందవైచుట.

అపఖ్యాతి సం. వి. ఇ. స్త్రీ. అపకీర్తి.

అపగండుఁడు సం. వి. అ. పుం. బాలుఁడు.

అపగతము సం. విశే. (అ. ఆ. అ.) పోయినది.

అపగతి సం. వి. ఇ. స్త్రీ. 1. పోవుట. 2. దుర్గతి, దురవస్థ.

అపగమము సం. వి. అ. పుం. 1.గమనము, పోవుట. 2. అపసరణము, తొలఁగుట.

అపగుణము సం. విశే. (అ. ఆ. అ.) గుణములు లేనిది.

అపఘనము సం. విశే. (అ. ఆ. అ.) మబ్బు లేనిది. వి. అ. పుం. శరీరావయవము (పాణియు పాదమును అని కొందఱు.)

అపఘాతకుఁడు సం. విశే. (అ. తికా. అ.) 1. కొట్టువాఁడు. 2. నశింపఁజేయువాఁడు; చంపువాఁడు.

అపఘాతము సం. వి. అ. పుం. 1. కొట్టుట. 2. దుర్మరణము.

అపఘాతి సం. విశే. (న్. నీ. న్.) 1. కొట్టువాఁడు. 2. నశింపఁజేయువాఁడు;చంపువాఁడు.

అపచయము సం. వి. అ. పుం. 1. తగ్గుట. 2. పుష్పాదులు కోయుట.

అపచయించు సం. స. క్రి. (పుష్పాదులు) కోయు.

తే. విరహతాప ప్రశాంతికై విబుధపతికి, నార్ద్ర పర్యంకనిధికిఁగా నపచయింపఁ, బనుల లేములు వాపంగఁ జాలుపడిన, యమరతరువుల కొదవెఁ బుష్పములలేమి. నైష. 4. 26.

అపచరించు సం. స. క్రి-అపచారము నొందించు-అవమానించు.

క. అన్యులోపచారకలనం,బునఁబుట్టినపాతకంబు వోవుం దా నె,వ్వని నపచరించెఁ దగ నా, తనిఁ బ్రీతుంజేయ ధర్మతత్త్వప్రవణా. భార. శాం. 1. 310.

అపచరితము సం. వి. అ. న. దుశ్చేష్ట,అకార్యము.

అపచాయితుఁడు సం. విశే. (అ. ఆ. అ.) అపచితుఁడు, పూజింపఁబడనివాఁడు.

అపచారము సం. వి. అ. పుం. 1. పోవుట. 2. పెద్దలయెడ చేయుతప్పు, అపరాధము. 3. తప్పిదము చేయుట. 4. అపకారము. 5. అపథ్యము; అపథ్య పదార్థము.

శ్లో. కృతాపచారోఽపి పరైరనావిష్కృతవిక్రియః,అసాధ్యః కురుతే కోపం ప్రాప్తే కాలే గదోయథా. శిశు. 2. 84. (నాల్గవయర్థమునకును నిదియే ఉదాహరణము.

6. లోపము.

శ్లో. మహోధ్వరేవిధ్యపచారదోషః, సం, కిరా. 16.48.

అపచారి సం. విశే. (న్. నీ. న్.) అపచారము చేయువాఁడు.

అపచి సం. వి. ఈ. స్త్రీ. గ్రంథిరూప మయినకంఠ రోగవిశేషము. (ఉపచి యని కొందఱు)

అపచితము సం. విశే. (అ. ఆ. అ.) 1. పూజింపఁబడినది. 2. కృశించినది, చిక్కినది. 3. హీనము, తఱిఁగినది. వి. అ. న. 1. పూజించుట, 2. క్షీణత్వము, తఱుఁగుట.

అపచితి సం. వి. ఇ. స్త్రీ. 1. హాని. 2, క్షీణించుట. 3. వ్యయము, 4. ప్రాయశ్చిత్తము. 5. పూజ.

అపచ్ఛాయ సం. వి. ఆ. స్త్రీ. 1. అశుభమైననీడ. 2. పిశాచము.

అపచ్ఛాయము సం. విశే. (అ. ఆ. అ.) 1. నీడ లేనిది. 2. కాంతి లేనిది. 3. అశుభమైననీడ గలది.

అపచ్యుతము సం. విశే. (అ. ఆ. అ.) 1. జాఱినది. 2. నశించినది, పోయినది. 3. కాఱినది.

అపజయము సం. వి. అ. పుం. పరాజయము.

అపజాతుఁడు సం. వి. అ. పుం. గుణహీనుఁ డగు కొడుకు; గుణములందు తల్లిదండ్రులకంటె తక్కువ యగుపుత్రుఁడు.

శ్లో. మాతృతుల్యగుణో జాతస్త్వనుజాతః పితుస్సమః, అతిజాతోఽధికస్తస్మాదపజాతోఽధమాధమః.

అపటి సం. వి. ఈ. స్త్రీ. తెర.

అపటీక్షేపము సం. వి. అ. పుం. తెరను త్రోసివేయుట. (నాటకాదులందు తెర తీసి పాత్రను ప్రవేశపెట్టుటకు మాఱు ఆపాత్ర తొందరతో స్వయముగా తెర తొలఁగించుకొని రంగమునకు వచ్చినట్లు చెప్పునప్పుడు 'అపటీక్షేపముతోఁ బ్రవేశించి'అని యందురు.)

అపటువు సం. విశే. (ఉ. ఉ, ట్వీ. ఉ.) 1. నేర్పరి కానివాఁడు. 2. వ్యాధితుఁడు, తెవులుగొంటు.

అపతంత్రకము సం. వి. అ. పుం. (వైద్య) వాత రోగభేదము.

అపతర్పణము సం. విశే. (అ. ఆ. అ.) తృప్తి లేనిది. వి. అ. న. 1. (రోగాదులందలి) ఉపవాసము, లంకణము. 2. తృప్తిలేమి.

అపతీర్థము సం. వి. అ. న. చెడ్డతీర్థము.

అపతోక సం. వి. ఆ. స్త్రీ. ఈచుకపోయినయావు.

అపత్త్రము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఆకులు లేనిది. 2. ఱెక్కలు లేనిది. వి. అ. పుం. 1. వెదురుమొలక (వృ.వి.). 2. అంకురము, మొలక.

అపత్నీకుఁడు సం. విశే. (అ. ఆ. అ.) పత్ని లేనివాఁడు.

అపత్యపథకము సం. వి. అ. పుం. యోని, ఆఁడుగుఱి.

అపత్యము సం. వి. అ. న. సంతానము. (కొడుకుగాని కూఁతురుగాని – పౌత్రాదులుకూడ అపత్యమేయని కొందఱు.)

అపత్యశత్రువు సం. వి. ఉ. ఈ. ఆఁడుఎండ్రి (పిల్ల దీనిపొట్ట వ్రచ్చికొని పుట్టుటచే దీనికి మరణము కలుగుట ప్రసిద్ధము) పుం. 1. ఎండ్రి. కర్కటము. 2. సర్పము, (ఇది తన సంతతిని నశింపఁజేయును.)

అపత్రప సం. వి. ఆ. స్త్రీ. పరులవలనఁగలిగినసిగ్గు, సిగ్గు.

అపత్రపము సం. విశే. (అ. ఆ. అ.) సిగ్గు లేనిది.

అపత్రపిష్ణువు సం. విశే. (ఉ.) లజ్జాస్వభావము గలవాఁడు, సిగ్గరి.

అపత్రస్తుఁడు సం. విశే. (అ. ఆ. అ.) భయపడినవాఁడు.

అపథము సం. విశే. (అ. ఆ. అ.) మంచిమార్గము లేనిది (గ్రామాదికము) వి. అ. న. న్. పుం. 1. తప్పుత్రోవ. 2. నీతిబాహ్యమార్గము.

అపథ్యము సం. విశే. (అ. ఆ. అ.) హితముకానిది.

అపదము సం. విశే. (అ. ఆ. అ.) 1. కాలులేనిది. 2. స్థానము లేనిది. వి. అ. పుం. (పాము మొదలగు) ప్రాఁకెడిజంతువు. న. 1. యుక్తముకాని చోటు; తప్పుచోటు. 2. నీచస్థలము. 3. (వ్యాక)-పదము కానిది-ప్రత్యయాదికము.

అపదాంతరము సం. విశే. (అ. ఆ. అ.) అవ్యవహితము, సంసక్తము.

అపదానము సం. వి. అ. న. 1. పరిశుద్ధి గావించు కర్మము. 2. జరిగిన ప్రశస్తకర్మము, చక్కఁగా నిర్వర్తింపఁబడినకార్యము; విడచినపని. 3. ఖండనము.

అపదిశము సం. అవ్య. అ. న. రెండుదిక్కులమధ్య భాగమునందు, అయిమూలయందు.

అపదిష్టము సం. విశే. (అ. ఆ. అ.) చెప్పఁబడినది.

అపదూఱు మి. వి. (క. అపదూఱు, అవదూఱు. త. అవదూఱు.) అపనింద, దోషములేనివానియందు ఆరోపించిననింద.

అపదేశము సం. వి. అ. పుం. 1. ఉపదేశము, చెప్పుట. 2. నెపము, మిష, 3. కారణము. 4. హీనస్థానము.

అపదేశి సం. విశే. (న్. నీ. న్.) మాయకాఁడు.

అపదేశ్యము సం. విశే. (అ. ఆ. అ.) 1. హీనస్థానమందు కలుగునది. 2. నెప మిడి చెప్పఁదగినది. 3, చెప్పఁదగినది.

అపద్రవ్యము సం. వి. ఆ. న. చెడ్డవస్తువు.

అపద్వారము సం. వి. అ. న. అప్రధానద్వారము.

అపధూపము సం. విశే. (అ. ఆ. అ.) పొగ లేనిది.

అపధ్యానము సం. వి. అ. న. కీడు తలఁచుట, అనిష్టచింతనము.

అపధ్వంసజుఁడు సం. విశే. (అ. ఆ. అ.) హీనజాతిపురుషునివలన ఉచ్చజాతిస్త్రీయందుఁబుట్టినవాఁడు.

అపధ్వంసము సం. వి. అ. పుం. 1. నాశము. 2. హీనత్వము, నీచస్థితి.

అపధ్వంసి సం. విశే. (న్. నీ. న్.) నాశము చేయువాఁడు.

అపధ్వస్తము సం. విశే. (అ. ఆ. అ.) 1. నిందితము, తిరస్కరింపఁబడినది. 2. విడువఁబడినది. 3. అపచూర్ణితము, నలఁగఁగొట్టఁబడినది. 4. నాశము చేయఁబడినది.

అపనమ్మిక మి. వి. (క. అపనంబికె, అపనంబికై. త. అపనంబిక్కై.) 1. విశ్వాసము లేకుండుట. ద్వి. వీని బాహుని జూచివిను మని పలికె, నీరీతి నపనమ్మికేల నామీఁద. ద్వి. హరిశ్చ. ఉ. 1524.

2. అనుమానము (వస్తువు లేనిచోట ఆవస్తువు కలదేమో అనుభావము.)

క. సొమ్మొకచో నుండఁగ నప,నమ్మిక యొక
చోట నుండు నరులకు నెపుడు, న్నెమ్మదిఁ
బరికించి వివే,కమ్మునఁ దెలియంగ వలయుఁ
గల్లయు నిజముఁ. హరిశ్చ. 5. 186.

అపనయనము నం. విణ. (అ. ఆ. అ.) కన్నులు లేనిది. వి. అ. న. 1. దూరీకరణము, తొలఁగించుట.

ఉదా: శ్రమాపనయనము, ఋణాపనయనము. మొ.

2. (రోగములకుఁ జేయు) ప్రతీకారము, చికిత్స, 3. అపకారసాధనము.

అపనయము నం. విణ. (అ. ఆ. అ.) నీతి లేనిది. వి. అ. పుం. 1. తొలఁగించుట. 2. దుర్నీతి. 3. అపకారము.

అపనయించు నం. స. క్రి. తొలఁగించు, తీసివేయు.

గీ. కంక, ణాదిమణిభూషణోత్కర మపన
యించి, యొప్పు వోలివోయి దీనత నుండె
...మార్క. 1. 168.

2. నివారించు, పోఁగొట్టు. 3. మాను, విడుచు.

ఆ. నీదారిద్ర్య,మపనయింతుఁ జింతనపనయింపు.
భార. శాం. 3. 482. (ఇది 2. 3. అర్థములకు ఉదాహరణము.)

అపనసము నం. విణ. (అ. ఆ. అ.) ముక్కు లేనిది.

అపనామము నం. విణ. (న్. న్, మ్నీ, ఆ. న్.) చెడ్డ పేరు గలది. వి. న్. న, చెడ్డపేరు.

అపనింద నం. వి. ఆ. స్త్రీ. అపదూఱు.

అపనీతము నం. విణ. (అ. ఆ. అ.) దూరీకృతము, తొలఁగింపఁబడినది. వి. అ. న. చెడ్డనడత, దుష్ప్రవర్తనము.

అపనుత్తి నం. వి. ఇ. స్త్రీ. తొలఁగించుట; పోఁగొట్టుట.

అపనుదము నం. విణ. (అ. ఆ. అ.) ఇది శోకశబ్ద పూర్వకముగానే యుండి మొత్తముమీఁద 'సుఖాహరణము—సుఖము కలిగించునది' అనునర్థము నిచ్చును.

ఉదా: శోకాపనుదః పుత్త్రో జాతః.

కాని కర్మమునకు శేషత్వవివక్షయందు ఇతరపద పూర్వకముగాఁ గూడనుండి 'తొలఁగించునది, పోఁగొట్టునది' అనునర్థము నిచ్చును.

చ. జయజయ కిల్బిషాపనుద.ఉ. హరి. 6. 19.

అపనెపము మి. వి. అపనింద.

ద్వి. అటుపోయినంతలో నపనెపమౌను. ద్వి. శ.
సా. 1. ఆ. 19. పా. 16. పం.

అపనేయము నం. విణ. (అ. ఆ. అ.) తొలఁగింపఁ దగినది; పోఁగొట్టఁ దగినది.

అపనోదనము నం. విణ. (అ. ఆ. అ.) తొలఁగించునది; పోఁగొట్టునది. వి. అ. న. తొలఁగించుట; పోఁగొట్టుట.

అపనోది నం. విణ. (న్. నీ. న్.) తొలఁగించునది.

అపనోదము నం. వి. అ. పుం—అపనుత్తి.

అపపాఠము నం. వి. అ. పుం. తప్పుపాఠము.

అపపాడి మి. వి. అన్యాయము.

ఆ. అవనిపతులు పలువు రపపాడి నొక్కనిఁ,
దన్నుఁ బొదివికొనినఁ దరల కెదిరి.
మార్క. 8.113. (శ. ర. పా.)

అపపాత్రితుఁడు నం. విణ. (అ. ఆ. అ.) గొప్ప పాపముచేత జాతిభ్రష్టుఁడై బంధువులపాత్రములందు భోజనాదులు చేయరానివాఁడు; వెలిపెట్టఁబడినవాఁడు.

అపపాత్రుఁడు నం. విణ. (అ. ఆ. అ.) బహిష్కృతపాత్రుఁడు. (చండాలాది - వీరు భోజనము చేసినపాత్రములు అపకృష్టములు. అవి యితరులు భుజించుటకు అనర్హములు.)

అపప్రజాత నం వి ఆ స్త్రీ. గర్భస్రావము గలిగిన యాఁడుది.

అపప్రథ నం. వి. ఆ. స్త్రీ. అపకీర్తి.

అపప్రయోగము నం. వి. అ. పుం. తప్పు ప్రయోగము.

అపభయము నం. విణ. (అ. ఆ. అ.) భయము లేనిది.

అపభాషణము నం. వి. అ. న. 1. నిందించుట, 2. చెడ్డమాట.

అపభ్రంశము నం. వి. అ. పుం. 1. పడుట, జాఱుట. 2. అపశబ్దము. 3. (కావ్యములందు)

ఆభీరాదులు మాటాడుతక్కువరకమగు ప్రాకృత భాష. 4. (శాస్త్రములందు) సంస్కృతముకంటె వేఱయినభాష.

శ్లో. ఆభీరాదిగిరః కావ్యే ష్వపభ్రంశ ఇతి
స్మృతాః, శాస్త్రేషు సంస్కృతాదన్య,
దపభ్రంశతయోదితం. కావ్యాద. 1.36.

అపభ్రష్టము సం. విణ. (అ. ఆ. అ.) 1. జాఱినది. 2. పాడైనది, చెడినది. (భాషాది)

అపమండలము సం. వి. అ. న. (జ్యోతి) క్రాంతివృత్తము.

అపమర్దము సం. వి. అ. పుం. 1. ఒరపిడి. ఒత్తుడు, విమర్దనము. 2. బాధ, నొగులు.

అపమానము సం. వి. అ. పుం. అవమానము.

అపమాని సం. విణ. (న్. సీ. న్.) అపమానించువాఁడు.

అపమార్గము సం. వి. అ. పుం. 1. తప్పుత్రోవ. 2. ప్రక్కత్రోవ. 3. అంగపరిమార్జనము, ఒడలు రాచుట

శ్లో. అమృతద్రవై ర్విదధ దబ్జదృశా మప
మార్గమోషధిపతి స్స్మ కరైః శిశు. 9.36.

అపమార్జనము సం. వి. అ. న. శుద్ధిచేయుట (కడుగుట, తుడిచివైచుట, మొ.)

అపముఖము సం. విణ. (అ. ఆ. ఈ. అ. చూ. అభిముఖము) పెడమొగము కలది. వి. అ. న. పెడమొగము.

అపమృత్యువు సం. వి. ఉ. పుం. స్త్రీ. ఆకస్మికమైన చావు. చూ. మృత్యువు.

అపయశము సం. విణ. (స్.) కీర్తి లేనిది. వి. స్. న. అపకీర్తి.

అపయానము సం. వి. అ. న. పాఱిపోవుట.

అపర సం. వి. ఆ. స్త్రీ. 1. పశ్చిమదిశ. 2. (వేదాంత) బ్రహ్మవిద్యేతరవిద్య. (వ్యతి. పర.) 3. జరాయువు, మావి.

అపరంజి వి. (క. త. అపరంజి.) బంగారము; మేలిమిబంగారము.

సీ. తనశౌర్యశిఖిశిఖాతతికి జాంబూనదభూధరం
బపరంజిపూదె గాఁగ. వసు. 1.116,

క. ఎలుకలరాచతేజినెఱయెక్కుడుగాఁ దప
రంజిపైఁడిని గ్గులు గలమేని పెన్వడుగు.
రాజ. చ. 1.5.

అపరకర్మము సం. వి న్. న. – అపరక్రియ. (దీనికి 'అపరము' అనియు వాడుక.)

అపరక్తము సం. విణ. (అ. ఆ. అ.) 1. నెత్తురులేనిది, పాలిపోయినది. 2. అనురాగము లేనిది. 3. ఎఱుపు పోయినది.

అపరక్రియ సం. వి. ఆ. స్త్రీ. ఉత్తరక్రియ, చచ్చినవాని గుఱించి చేయుకర్మము.

అపరతి సం. వి. ఇ. స్త్రీ. విరామము, ఉడుగుట.

అపరపక్షము సం. వి అ. పుం 1. కృష్ణపక్షము. 2. ప్రతివాదిపక్షము.

అపరభాగము సం. వి. అ పుం. 1. పృష్ఠభాగము, వెనుకభాగము. 2. ఉత్తరభాగము, తరువాతిభాగము.

అపరము సం. విణ. (అ ఆ. అ.) 1 – దేనికంటె మేలైనది లేదో అది–అనుత్తమము, సర్వోత్కృష్టము. 2. నికృష్టము, తక్కువైనది. 3, ఇతరము, వేఱైనది. 4. (దేశకాలములందు) కడపటిది.

ఉదా: అపరాహ్ణము – పగటి మూఁడుభాగములలోను కడపటిది. అపరమద్రము – మద్రదేశముయొక్క కడపటి భాగము (వ్యతి. పూర్వము) 5. (దేశకాలములందు) దగ్గఱది.

పాటలీపుత్రాత్ ప్రయాగ మపేక్ష్య కాశీ అపరా–పాటలీపుత్రమునకు ప్రయాగము కంటె కాశి దగ్గఱది. (తర్కసంగ్రహము. నృసింహ వ్యాఖ్య.)

6. పడమటిది. (ఉదా : అపరదిక్కు).

7. (తర్క) న్యూనవృత్తి, అల్పదేశవృత్తి. (మనుష్యత్వ బ్రాహ్మణత్వములలో మనుష్యత్వము అధిక దేశవర్తి. బ్రాహ్మణత్వము న్యూనదేశవర్తి)

వి. అ. పుం. ఏనుఁగు వెనుకపాదము. న. ఏనుఁగు శరీరముయొక్క వెనుకటి భాగము.

అపరరాత్రము సం. వి. అ. పుం. రాత్రి కడపటి భాగము.

అపరలోకము సం. వి. అ. పుం. పరలోకము.

అపరస్పరము సం. విణ. (అ. ఆ. అ.) క్రియాసాతత్యము కలది, ఎడతెగనిది, అవిచ్ఛిన్నము.

సీ. అపరస్పరంబులై యాకాశవీథికిఁ గొన్ని
భాస్కరకరాంకురము లెగసె. నైష. 8.5,

అవ్య. అ. న. ఎడతెగకుండ.

శ్లో. నిర్దిష్టం కర్మసాతత్యే, సుధీభిరపరస్పరం.
అని భాగురి.

ఉదా: సార్థాః అపరస్పరం గచ్ఛంతి.

అపరహైమనము సం. విణ. (అ. ఈ. అ.) హేమంతముయొక్క కడపట పుట్టినది.

అపరాంగము సం. వి. అ. న. (అలం) గుణీభూతవ్యంగ్యమను అష్టవిధమధ్యమ కావ్యములలో నొకటి,

అపరాంతము సం. వి. అ. పుం. పడమటిదిక్కుయొక్క చివర నున్న దేశవిశేషము

అపరాగము సం. వి. అ. పుం. అప్రీతి; ద్వేషము

అపరాగ్ని సం. వి. ఇ. పుం. 1. కడపటియగ్ని, అంత్యేష్టికర్మమునకు (అనఁగా దహనమునకు) ఉపయోగించుఅగ్ని. 2. బ. గార్హపత్యదక్షిణాగ్నులు. (ఈయర్థమున సంస్కృతమందు ద్వివచనాంతముగానే యుండును.)

అపరాజిత సం. వి. ఆ. స్త్రీ. 1. (విజయదశమి నాఁడు కొలువఁదగు) దుర్గ. 2. తక్కిలి (వృ.వి.) 3. విష్ణుక్రాంత (వృ.వి.) 4. సోమిదము (వృ.వి.) 5. గటిక (వృ.వి.) 6. నల్లవావిలి (వృ.వి.) 7. శంఖిని, కట్లతీఁగ 8. వేఁగిస (వృ.వి.) 9. తాయెతుగాకట్టు ఒకానొకయోషధి (వృ.వి.) శాకుం. 7.

10. ఒకమంత్రవిద్య. విక్రమో. 2.

11. ఈశానదిక్కు. 12. యోగినీభేదము.

అపరాజితుఁడు సం. విణ. (అ. ఆ. అ.) గెలువఁబడనివాఁడు. వి. అ. పుం. 1. విష్ణువు. 2. శివుఁడు.

అపరాతిరి వి.వి. అర్ధరాత్రము, నడురేయి (శ.ర.)

అపరాద్ధము సం. విణ. (అ. ఆ. అ.) 1. తప్పు చేసినది. 2. గుఱితప్పినది. (ఉదా: అపరాద్ధపృషత్కుఁడు—గుఱితప్పినబాణముగలవాఁడు.)

3. అతిక్రమించినది.

ఉదా: అపరాద్ధాఽభిషేకవేళోపాధ్యాయస్య.
విక్రమో. 2.

వి. అ. న. అపరాధము.

అపరాధము సం. వి. అ. పుం. తప్పు, నేరము.

అపరాధి సం. విణ. (న్. నీ. న్.) అపరాధము గలవాఁడు.

అపరాలు సం. వి. బ. కందులు పెసలు మున్నగు పైరధాన్యములు. (వరిపంటకు తరువాత పండునవి.)

అపరాహ్ణకము సం. విణ. (అ. హ్ణికా. అ.) అపరాహ్ణమందు పుట్టినది.

అపరాహ్ణతనము సం. విణ. (అ. ఈ. అ.) అపరాహ్ణమందయినది, అపరాహ్ణమందలిది.

అపరాహ్ణము సం. వి. అ. పుం. న. దినశేషభాగము; పగటియొక్క చివరిభాగము. (పగటిని రెండు భాగములుగా విభజించినపుడు రెండవభాగము, మూఁడుగా విభజించినపుడు మూఁడవభాగము. ఐదుగా విభజించినపుడు అయిదవభాగము రాక్షసవేళయై కర్మానర్హమగును కనుక నాలుగవభాగము.)

అపరాహ్ణేతనము సం—అపరాహ్ణతనము.

అపరిగ్రహము సం. వి. అ. పుం. 1. ప్రతిగ్రహము లేమి, స్వీకరింపమి. 2. పాతంజలోక్తమగు నొకానొకయమము. (దేహయాత్రకు వలయుదానికంటె నెక్కువగా భోగసాధనములకు ధనాదులను గయికొనకుండుట.)

అపరిగ్రహుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. ఏదియు స్వీకరింపనివాఁడు. 2. భార్యలేనివాఁడు. వి. అ. పుం. పరివ్రాజకుఁడు. (దేహయాత్రకు వలయుకౌపీనాదులకంటె నెక్కువ సంగ్రహింపనివాఁడు.)

అపరిచ్ఛదుఁడు సం. విణ. (అ. ఆ. అ.)-అప్రశస్తమయినవస్త్రములు కలవాఁడు - దరిద్రుఁడు. మను. 8. 40క.

అపరిమితము సం. విశే. (అ. ఆ. అ.) పరిమితము కానిది, మితి లేనిది.

అపరిమేయము సం. విశే. (అ. ఆ. అ.) పరిమితి తెలుప శక్యము కానిది.

అపరిహరణీయము సం. విశే. (అ. ఆ. అ.) 1. పరిహరింప శక్యముకానిది. 2. పరిహరింప యోగ్యము కానిది.

అపరిహార్యము సం—అపరిహరణీయము.

అపరుట్టు సం. విశే. (ష్.) కోపము లేనివాఁడు.

అపరూపము సం. విశే. (అ. ఆ అ.) వికృత రూపము గలది. వి. అ. న. వికృతరూపము.

అపరోక్షము సం. విశే. (అ. ఆ. అ.) ప్రత్యక్షము.

అపరోక్షానుభూతి సం. వి. ఇ. స్త్రీ. ప్రత్యక్షానుభవము.

అపరోపము సం. వి. అ. పుం. (రాజ్యాదులనుండి) భ్రంశము, చ్యుతి.

శ్లో. శ్రుత్వా స్వామ్యపరోపరౌద్రవిషమా
నాఘాతతూర్యస్వనా,న్న ధ్వస్తం...మదీ
యం మనః. ముద్రా. 2. 21.

అపర్ణ సం. వి. ఆ. స్త్రీ - తపస్సు చేయునపుడు ఆకులుకూడ తిననిది - పార్వతి, దుర్గ.

అపర్యాప్తము సం. విశే. (అ. ఆ. అ.) 1. అసంపూర్ణము, చాలనిది. 2. (స్వకార్యమునకు) అసమర్థము. 3. అపరిచ్ఛిన్నము, మేర లేనిది.

అపర్యాప్తి సం. విశే. (ఇ.) మేర లేనిది. వి, ఇ. స్త్రీ. 1. చాలమి. 2. సామర్థ్యములేమి. 3. అపరిచ్ఛేదము, కొలఁదిలేమి.

అపర్యాయము సం. విశే. (అ. ఆ. అ.) క్రమము లేనిది వి. అ. పుం. క్రమములేమి.

అపర్యుషితము సం. విశే. (అ. ఆ. అ) – పర్యుషితము కానిది - నిలువయుండనిది; క్రొత్తది. (అన్నము పువ్వు, మొ.)

'అపర్యుషితప్రతిజ్ఞే మారుతౌ' వేణీ. 6. 169.
(అపర్యుషితప్రతిజ్ఞే – నిర్వహింపఁబడిన ప్రతిజ్ఞ గలవాఁడగు.)

అపర్వదండము సం. వి. అ. పుం. 1. రామతృణమనెడియొక ఱెల్లు (వృ.వి.) (దీనికి తక్కిన ఱెల్లులకుఁబోలె కనుపులుండవు) 2. ఒకదినుసు చెఱకు (వృ.వి.)

అపలపనము సం. వి. అ. న.—అపలాపము.

అపలపించు సం. న. క్రి. కప్పిపుచ్చు. మఱుఁగుపఱుచు.

సీ. ఘనసారబహుళచందన విలేపనమున నా
పాండుభావంబు నపలపించు. నైష. 1.84.

అపలము సం. విశే. (అ. ఆ. అ.) మాంసములేనిది. వి. అ. న. కీలము, మేకు.

అపలాపము సం. వి. అ. పుం. 1. మఱుఁగుపఱిచి చెప్పుట, కప్పిపుచ్చి చెప్పుట; మఱుఁగుమాట, మోసపుఁబలుకు. 2. ఆచ్ఛాదనము, కప్పుట.

శ్లో. స దివం సముచిచ్ఛదచ్ఛరౌఘైః,కృతతి
గ్మద్యుతిమండలాపలాపైః. శిశు. 20. 28.

3. ప్రేమము. (మే. ని.)

అపలాపి సం. విశే. (న్. నీ. న్.) అపలాపము చేయువాఁడు, మఱుఁగుపఱుచువాఁడు.

అపలాపించు సం. న. క్రి—అపలపించు.

క. నెల్లూర తూముకాలువ,హాల్లకములకమ్మఁ
దావి నపలాపించుఁ,సల్లలితలీలఁ దిప్పయ,
వల్లభరాయ ప్రధానవాగ్డంబరముల్.
క్రీడా. 29.

(అవమానించు, తక్కువపఱుచు)

మ. విపరీతస్థితి నొంది ఘోరవిపినోర్వీవాసులై
నిత్యదుః,ఖపరాధీనతఁ దూలిరంచు మనలన్
గర్వాంధితస్వాంతుడై,యపలాపింపఁగవచ్చి
దుర్ణయపరుండా ధార్తరాష్ట్రుండు దో,
షపరీతాంతుఁడు తత్ఫలంబు గుడిచెన్
సత్యంబు సామాత్యుఁడై భార.అర.5.406.

అపలాషి సం. విశే. (న్. నీ. న్.) ధనాదులందు అనుచిత తృష్ణాశీలుఁడు.

అపలాషిక సం. వి. ఆ. స్త్రీ. 1. అధికతృష్ణ,అత్యాశ. 2. పిపాస, డప్పి. ('అపలాషిక'అని వై. ని.)

అపలాషుకుఁడు సం. విశే. (అ. ఆ. అ.)—అపలాషి.

అపవచనము సం. వి. ఆ. న. 1. దుర్భాషణము లాడుట. 2. దుర్భాష.

అపవనము సం. వి. అ. న. — కృత్రిమవనము-ఉపవనము, తోఁట.

అపవరకము సం. వి. అ. పుం. గర్భాగారము, లోపలిగది.

అపవర్గము సం. వి. అ. పుం, 1. (కార్యముయొక్క) సమాప్తి. 2. సిద్ధించుట, నెఱవేఱుట. 3. మోక్షము. 4 దానము, ఈవి. 5. విడుచుట. విసర్జించుట.

అపవర్జనము సం. వి. అ. న. 1. విడుచుట. 2. (ప్రతిజ్ఞను) నెఱవేర్చుట. 3. (ఋణాదికమును) తీర్చుట. 4. దానము, ఈవి. 5. మోక్షము.

అపవర్జితము సం. విణ. (అ. ఆ. అ.) 1. విడువఁబడినది. 2. ఈయఁబడినది. 3. నెఱవేర్పఁబడినది.

అపవర్తనము సం. వి. అ. న. 1. ఒకవిధముగా నున్నది మఱొకవిధముగా నగుట, మాఱుట. 2. ఒకవిధముగా నున్నదానిని మఱొకవిధముగా చేయుట, మార్చుట. 3. అపహరించుట. 4. (గణిత) సంఖ్యావిశేషము- రెండుసంఖ్యలలో పెద్దసంఖ్యను చిన్నసంఖ్యచేభాగించి వచ్చిన శేషముచే అల్పసంఖ్యను భాగింపవలెను. అట్లు చేయఁగా వచ్చినశేషముచేత చివరివిభాజక సంఖ్యను భాగింపవలెను. ఇట్లుచేయుచు పోఁగా ఏసంఖ్యచేత భాగించినపుడు శేషము ఉండదో ఆసంఖ్యయు, అట్టిసంఖ్యచే మూలసంఖ్యల రెంటిని విభజించుటయును, గూడ 'అపవర్తనము' అనఁబడును.

ఉదా; 221, 195 ఈరెండుసంఖ్యలకు అపవర్తనము 13. ఈ13 చేపై రెండు సంఖ్యలను (221, 195) విభజించుటగూడ అపవర్తనము అనఁబడును.

అపవర్తము సం. వి. అ. పుం.—అపవర్తనము.

అపవాదకము సం. విణ. (అ. ఇకా. అ.) 1. నిరసించునది; సామాన్యవిధిని త్రోసివేయునది. (విశేషవిధి) 2. నిందించునది. 3, అపకీర్తికరము.

అపవాదము సం. వి. అ. పుం. 1. నిందించుట. 2. అపకీర్తి, 3. కల్లలాడుట. 4. చెడ్డవాదము. 5. విశేషవిధి (ఇది సామాన్యవిధిని బాధించును. 'మా హింస్యాత్సర్వాభూతాని — ఏజంతువును హింసింపరాదు' అనుహింసానిషేధవిధి సామాన్యశాస్త్రము 'వాయవ్యం శ్వేతమాలభేత — వాయుదేవతాక మగు శ్వేతపశువును హింసింపవలయును' అనునది విశేషశాస్త్రము. ఇది 'వాయవ్యపశువునుదక్క మిగిలిన పశువులను చంపఁగూడదు' అని సామాన్యశాస్త్రమునకు అర్థమును కల్పించును.) 6. నమ్మకము, విశ్వాసము. 7. ప్రేమ. 8. ఆజ్ఞ, 9. కుత్సితమైన వాద్యధ్వని (శిశు. 6. 9.) 10. వాదఖండనము.

అపవాది సం. విణ. (న్. నీ. న్.) 1. వాదఖండనము చేయువాఁడు. 2. నిందించువాఁడు.

అపవారకము సం. వి. అ. పుం. 1, కప్పు, ఆచ్ఛాదనము. 2. తెర, జవనిక. 3. పాషాణము, ఱాయి.

అపవారణము సం. విణ. (అ. ఆ. అ.) ఆచ్ఛాదించునది, కప్పునది. వి. అ. న. అంతర్ధానము, మఱుఁగుపడుట.

అపవారితము సం. విణ. (అ. ఆ. అ.) 1. కప్పఁబడినది. 2. (నాటక) రహస్యముగాఁ జెప్పఁబడినది. (మాట.)

అపవాహనము సం. వి. అ. న. — అపవాహము.

అపవాహము సం. వి. అ. పుం. 1. ఒకచోటనుండి మఱియొకచోటికిఁ జేర్చుట. 2. (గణిత) భిన్నాంకములయొక్క వ్యవకలనము.

అపవిఘ్నము సం. విణ. (అ. ఆ. అ.) నిర్విఘ్నము, విఘ్నములేనిది.

అపవిత్రము సం. విణ. (అ. ఆ. అ.) పవిత్రము కానిది.

అపవిద్ధము సం. విణ. (అ. ఆ. అ.) 1. విడువఁబడినది, త్యక్తము. 2. నిరాకరింపఁబడినది,

అపవిద్ధుఁడు సం. వి. అ. పుం. తలిదండ్రులు విడువఁగా మఱొకరిచే పుత్రుఁడుగాఁ జేకొనఁబడినవాఁడు. (వీఁడు ద్వాదశపుత్త్రులలోనొకఁడు)

అపవిద్య సం. వి. ఆ. స్త్రీ. (వేదాంత) అవిద్య, అజ్ఞానము,

అపవృత్తము సం. విణ. (అ. ఆ. అ.) 1, మరలినది. 2. తలక్రిందైనది. 3. ముగిసినది, సమాప్తము. వి. అ. న. క్రాంతివృత్తము, సూర్యగమనమార్గము.

అపవృత్తి సం. వి. ఇ. స్త్రీ. సమాప్తి.

అపవేధము సం. వి. అ. పుం. (మణులు మొదలగు వానికి) తప్పుగా బెజ్జము వేయుట.

అపవోఢ సం. విణ. (ఋ. త్రీ. ఋ.) ఒకచోటనుండి మఱొకచోటికి తీసికొనిపోవువాఁడు.

అపవ్యయమానుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. దుర్వ్యయము చేయువాఁడు. 2. ఋణము పుచ్చుకొని లేదనువాఁడు.

అపవ్యయము సం. విణ. (అ. ఆ. అ.) 1. క్షయము లేనిది. 2. వ్యయము లేనిది. వి. అ. పుం. దుర్వ్యయము.

అపవ్రతుఁడు సం. విణ. (అ. ఆ. అ.) నియమము తప్పినవాఁడు.

అపశంకుఁడు సం. విణ. (అ. ఆ. అ.) శంక లేని వాఁడు.

అపశకునము సం. వి. అ. న. దుశ్శకునము.

అపశదుఁడు సం. విణ. (అ. ఆ. అ.) నీచుఁడు.

అపశబ్దము సం. వి. అ, పుం. వ్యాకరణశుద్ధము కానిమాట, అసాధుశబ్దము.

అపశ్చిమము సం. విణ. (అ. ఆ. అ.) 1. దేనికంటె పశ్చిమము (కడపటిది) లేదో యది, కట్టకడపటిది. 2. మొదటిది, శ్రేష్ఠము, 3. అంతము లేనిది, అపరిమితము.

అపశ్రీకుఁడు సం. విణ. (అ. ఆ. అ.) శ్రీ లేనివాఁడు.

అపశ్లిష్టము సం. విణ. (అ. ఆ. అ.) 1. శ్లేష లేనిది (కావ్యాది) 2. కూడిక లేనిది.

అపష్ఠము సం. వి. అ. న. అంకుశపు మొన.

అపష్ఠురము సం. విణ. (అ. ఆ. అ.) ప్రతికూలము, విపరీతము.

అపష్ఠువు సం. విణ. (ఉ) 1. ప్రతికూలము, విరుద్ధము. 2. ఎడమవైపునన్నది. వి. ఉ. పుం. కాలము.

అపసదుఁడు సం. విణ. (అ. ఆ. అ.) నీచుఁడు. వి. అ. పుం. బ్రాహ్మణునకు క్రింది మూఁడు వర్ణముల స్త్రీలయందును క్షత్త్రియునకు క్రింది రెండువర్ణముల స్త్రీలయందును వైశ్యునకు శూద్రస్త్రీయందును గలిగినపుత్రుఁడు. మను. 10. 10.

అపసరణము సం. వి. అ. న. తొలఁగుట.

అపసరము సం. వి. అ. పుం. 1. తొలఁగుట. 2. ఒకనిసొత్తు మఱొకనికి చెందుటకు యుక్తి సాధనమగుప్రతిగ్రహక్రయాదికము.

అపసరిల్లు సం. అ. క్రి. తొలఁగు. (శ. ర.)

అపసర్జనము సం. వి. అ. న. 1. వదలిపెట్టుట. 2. దానము. 3. వధము.

అపసర్పణము సం. వి. అ. న. 1. మఱఁగిపోవుట. 2. గూఢచారుఁడై విశేషములు కనిపట్టుట.

అపసర్పము సం. వి. అ. పుం. — అపసర్పణము.

అపసర్పుఁడు సం. వి. అ. పుం. అక్కడక్కడ తిరిగి సమాచారము తెలిసికొనివచ్చి రాజునకుఁ జెప్పువాఁడు, గూఢచారుఁడు,

అపసవ్యము సం. విణ. (అ. ఈ. అ.) 1. దక్షిణము, కుడివైపున నున్నది. 2. ప్రతికూలము. విపరీతము. 3. కుడిబుజముమీఁదనుండి యెడమచేతి క్రిందికి ధరింపఁబడినది. (ఉన్నిదము — మొ. వ్యతి; సవ్యము.)

అపసారణ సం. వి. ఆ. స్త్రీ.—అపసారణము.

అపసారణము సం. వి. అ. న. 1. తొలఁగించుట. 2. బహిష్కరించుట.

అపసారము సం. వి. అ. పుం. 1. తొలఁగించుట. 2. బహిష్కరించుట. 6. పాఱిపోవుట.

శ్లో. సనిగడ చరణత్వా త్సావశేషాపసారః.
మృచ్ఛ. 2. 3.

4. నిర్గమనమార్గము, వెలికి పోవుత్రోవ.

అపసారితుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. తొలఁగింపఁబడినవాఁడు. 2. తఱుమఁబడినవాఁడు.

అపసిద్ధాంతము సం. వి. అ. పుం. విరుద్ధసిద్ధాంతము. తప్పుసిద్ధాంతము.

అపసృతము సం. విణ. (అ. ఆ. అ.) 1. తొలఁగినది. 2. ఏయఁబడినది. (బాణము)

'అపసృత మివ శస్త్రం' మహా. 2.

అపస్కరము సం. వి. అ. పుం. న. రథావయవము. (చక్రము తప్పఁ దక్కిననొగ కాఁడి మొదలగు రథావయవము—అని కొందఱు)

అపస్కిరణము సం. వి. అ. న. (ఆహారార్థము గాని ఆశ్రయార్థము గాని హర్షాదులచేఁ గాని

కోడి మున్నగుపక్షులును కుక్క ఎద్దు మున్నగు చతుష్పాత్తులును) నేలకొక్కరించుట, దువ్వుట.

అపస్నాతుఁడు సం. విశే. (అ. ఆ. అ.) జ్ఞాతి మొదలగువారు మృతినొందుటవలన స్నానము చేసినవాఁడు. (పుత్రాదులచే స్నానసంస్కారము చేయింపఁబడిన మృతుఁడు - అని సుబోధినీకారుఁడు.)

అపస్నానము సం. వి. అ. న. 1. చచ్చిపోయిన జ్ఞాతి మొదలగువారికై చేయుస్నానము. 2. మృతునికిఁ జేయించు స్నానసంస్కారము. 3. స్నానముచేయఁగా మిగిలినజలము.

శ్లో. ఉద్వర్తనమపస్నానం నాధితిష్ఠేత్తుకామతః.
మను. 4. 132.

అపస్మారము సం. వి. అ. పుం. మోహదుఃఖాదులచేఁ గలిగెడియావేశము, స్మృతిదప్పుట, ఒడలెఱుఁగమి. 2. రోగవిశేషము. (క్రిందపడిపోవుట పండ్లుకొఱుకుట నురుఁగులు గ్రక్కుట కాళ్లును చేతులును కొట్టుకొనుట మున్నగునవి దీనిలక్షణములు)

అపస్మారి సం. విశే. (న్. ఈ. న్.) అపస్మారరోగము కలవాఁడు.

అపస్మృతి సం. విశే. (ఇ.) స్మృతి దప్పినవాఁడు. వి. ఇ. స్త్రీ.—అపస్మారము.

అపస్వరము సం. వి. అ. పుం. తప్పుస్వరము.

అపహతము సం. విశే. (అ. ఆ. అ.) పోఁగొట్టఁబడినది; నశింపఁజేయఁబడినది.

అపహతి సం. వి. ఇ. స్త్రీ. పోఁగొట్టుట, నాశనము.

అపహరణము సం. వి. అ. న 1. బలవంతముగాఁ దీసికొనిపోవుట 2. దొంగిలించుట.

అపహము సం. విశే. (అ. ఆ. అ - సమాసోత్తరపదముగానే యుండును) తొలఁగించునది, పోఁగొట్టునది, నాశము చేయునది.

ఉదా: క్లేశాపహము, తమోఽపహము.

అపహరించు సం. స. క్రి. 1. దొంగిలించు.

వ. దుగ్ధంబు లపహరించినవాఁడు కొక్కెర
యగు. మార్క. 2. 118.

2. పోఁగొట్టు.

గీ. తిరిసియేనియు నన్నంబుఁ దెచ్చి శిథిలు, లైన
విప్రులయాఁకలి యపహరించు. భార. అను.
4. 272.

3. క్షయింపఁజేయు, తగ్గించు.

క. మేలివి గీడివి యని భూపాలక యేఁ జెప్పి
నట్టి పనులెఱుఁగుము నీ వోలినయాయువుఁ
బెనుపం, జాలు ననియునపహరింప శక్తము
లనియున్. భార. అను. 4.95.

4. బలాత్కారముగాఁ దీసికొనిపోవు.

అపహర్త సం. విశే. (ఋ. త్రీ. ఋ.) అపహరించువాఁడు.

అపహసత్ సం. (శతృ.) అపహసించుచున్న.

అపహసనము సం. వి—అపహసితము.

అపహసనీయము సం. — అపహసితవ్యము.

అపహసించు సం. అ. క్రి. 1. వికృతముగానవ్వు. 2. అకారణముగా నవ్వు. స. క్రి. గేలిసేయు, పరిహసించు.

గీ. ఆదురాత్ముండు శ్రోత్రియు నపహసించు.
నైష. 7. 180.

అపహసిత సం. విశే. (ఋ. త్రీ. ఋ.) అపహసించువాఁడు.

అపహసితము సం. విశే. (అ. ఆ. అ.) గేలిసేయఁబడినది. వి. అ. న. 1. అకారణపునవ్వు. 2. వెకలినవ్వు. 3. గేలిసేయుట, ఎగతాళి.

అపహసితవ్యము సం. విశే. (అ. ఆ. అ.) అపహసింపఁ దగినది.

అపహస్తము సం. వి. అ పుం, గళహస్తము, గెంటుటకై మెడమీఁద పెట్టినచేయి. 2. అపహస్తము, కరపృష్ఠభాగము, పెడచేయి. మీఁజేయి.

శ్లో. సారథిం చాస్య దయిత మపహస్తేన జఘ్ని
వాన్. సం. భార. ఆది. 137. 45. సం.
భార. వన, 12.88. (అపహస్తేన - హస్త
పృష్ఠేన—అని వ్యాఖ్య.)

అపహస్తితుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. మెడమీఁద చేయి వేసి గెంటఁబడినవాఁడు. 2. నిరసింపఁబడినవాఁడు, త్రోసివేయఁబడినవాఁడు. మాలతీ. 9. 19.

అపహానము సం. వి. అ. న. విడుచుట.

అపహారకుఁడు సం. విశే. (అ. రికా. అ) 1. దొంగిలించువాఁడు. 2. తొలఁగించువాఁడు. 3. దాఁచువాఁడు (ఆత్మాపహారకుఁడు—తనకులాదులను మఱుఁగుపఱుచువాఁడు) 4. మఱొకచోటికి లాగుకొని పోవువాఁడు, 'జాలాపహారకాః పక్షిణః' (హితో. 1.) 5. నశింపఁజేయువాఁడు.

అపహారము సం. వి. అ. పుం. 1. దొంగిలించుట. 2, తొలఁగించుట. 3. కొనిపోవుట; బలాత్కారముగా తీసికొనిపోవుట, 4. దాఁచుట. 'కథమాత్మాపహారం కరోమి' (శాకుం. 1.) 5. తగ్గుదల, అపచయము. 6. హాని.

అపహారి సం. విశే. (న్. ఈ న్.)—అపహారకుఁడు.

అపహాసకుఁడు సం. విశే. (అ. సికా. అ.) అపహసించువాఁడు.

అపహాసము సం. వి. అ. పుం.—అపహసితము,

అపహాస్యమానుఁడు సం. విశే. (అ. ఆ. అ.) అపహసింపఁబడుచున్నవాఁడు.

అపహాస్యము సం. విశే. (అ. ఆ. అ.) అపహసితవ్యము. వి—అపహసితము.

అపహృతము సం. విశే. (అ. ఆ. అ.) 1, దొంగిలింపఁబడినది. 2. బలాత్కారముగాఁ దీసికొనిపోఁబడినది. 3. తొలఁగింపఁబడినది.

శ్లో. పశ్చాత్పుత్రైరపహృతభరః. విక్రమో. 3. 1.

అపహృతి సం. వి. ఇ. స్త్రీ—అపహరణము.

అపహ్నవము సం. వి. అ. పుం. 1. కప్పిపుచ్చుట. 2. మఱుఁగుమాట. అపలాపము. 3. ఒక అర్థాలంకారము. 4. ప్రేమము, స్నేహము.

అపహ్నవించు సం. స. క్రి. 1. మఱుఁగుపఱుచు. 2. భగ్నముచేయు, పాడుచేయు.

వ. తపోధను లగువారలతపంబులను నీరూపంబున పహ్నవించినదానవు. ఈచక్కఁదనం బేమితపంబున సంపాదించితివి... భాగ. 5. 1, 40.

శ్లో. రూపం తపోధన తపశ్చరతాం తపోఘ్నం, హ్యేతన్ను కేన తపసా భవతోపలబ్ధం. సం. భాగ. 5. 2. 15.

అపహ్నుతము సం. విశే. (అ. ఆ. అ.) అపహ్నవింపఁబడినది.

అపహ్నుతి సం. వి. ఇ. స్త్రీ. — అపహ్నవము.

అపహ్రాసము సం. వి. అ. పుం క్షీణించుట తగ్గుట.

అపాంక్తుఁడు సం. విశే. (అ. ఆ. అ.) పంక్తిభోజనమునకు అనర్హుఁడు, వెలివేయఁబడినవాఁడు.

అపాంక్తేయుఁడు సం—అపాంక్తుఁడు.

అపాంక్త్యుఁడు సం—అపాంక్తుఁడు.

అపాంగదృష్టి సం. వి. ఇ. స్త్రీ. కడకంటిచూపు, ఓరచూపు.

అపాంగము సం. విశే. (అ. ఆ. ఈ. అ.) 1. అంగహీనము. 2. వికలమైనఅవయవములు గలది. వి. అ. పుం. 1. కడకన్ను, నేత్రాంతము. 2. నొసటను బెట్టుకొనెడిబొట్టు. 3. ఉత్తరేను (వ్య.వి.)

అపాంపతి సం. వి. ఇ. పుం. 1. సముద్రుఁడు. 2. వరుణుఁడు.

అపాకము సం. విశే. (అ. ఆ. అ.) 1; పక్వముకానిది. 2. జీర్ణముకానిది, వి. అ. పుం. 1. అజీర్ణము, 2. పరిపక్వముకామి.

అపాకరణము సం. వి. అ. న. 1. తొలఁగించుట. 2. నిరాకరించుట. 3. (ఋణాదికము)తీర్చుట.

అపాకరించు సం. స. క్రి. 1, తొలఁగించు.

వ. దుర్వివేకం బపాకరించుటకు. చం. రా. 3. 98.

2. (ఋణము) తీర్చు.

అపాకరిష్ణువు సం. విశే. (ఉ.) 1. తొలఁగించుశీలముగలవాఁడు. 2. నిరాకరించునది, మించునది.

శ్లో, వర్ణస్సవర్ణిమపాకరిష్ణుః. సం. భట్రి కృం. 5.

అపాకర్మము సం. వి. న్. న. 1. తొలఁగించుట. 2. (ఋణము) తీర్చుట.

అపాకశాకము సం. వి. అ. పుం న. అల్లము.

అపాకృతము సం. విశే. (అ. ఆ. అ.) 1. తొలఁగింపఁబడినది, నివారింపఁబడినది. 2. తీర్పఁబడినది. (ఋణాది) 3. దూరీకృతము, త్యజింపఁబడినది.

'యత్స్వయమభియోగదుఃఖై రపాకృతంతదేవ రాజ్యం సుఖయతి' ముద్రా. 1.

అపాకృతి నం. వి. ఇ. స్త్రీ. 1–అపాకరణము. 2. కోపాదివికారము.

శ్లో. నిశమ్య సిద్ధిం ద్విషతానుపాకృతీస్తతస్త తస్త్యావినియంతు మక్షమా. సం. కిరా. 1. 27.

అపాక్కు నం. విశే. (చ్. వి. చ్.) దక్షిణపుది. (వై. ని.)

అపాక్రియ నం. వి. అ. స్త్రీ–అపాకర్మము.

అపాచి నం. వి. ఈ. స్త్రీ. దక్షిణదిక్కు.

అపాచీనము నం. విశే. (అ. ఆ. అ.) 1. దక్షిణపుది. 2. విపర్యస్తము. (శా. ని.)

అపాచ్యము నం. విశే. (అ. ఆ. అ.) దక్షిణపుదిక్కుది.

అపాటవము నం. విశే. (అ. ఆ. అ.) 1. నేర్పులేనిది. 2. శక్తిలేనిది. వి. అ. న. 1. శక్తిలేమి. 2. రోగము. 3. నేర్పులేమి.

అపాత్రము నం. వి. అ. న. 1. దుష్పాత్రము. 2, అనర్హుఁడు. (రూ. అపాత్రుఁడు) 3. అనర్హము.

అపాత్రీకరణము నం. వి. అ. న – బ్రాహ్మణుని అపాత్రునిగాఁ జేయునది – నిందితప్రతిగ్రహాది దోషము.

శ్లో. నిందితేభ్యోధనాదానం, వాణిజ్యం శూద్రసేవనం, అపాత్రీకరణం జ్ఞేయమసత్యస్యచ భాషణం. మను. 11. 67.

అపాదానము నం. వి. అ. న. 1. తొలఁగించుట. 2, (వ్యాక) పంచమీవిభక్తికారకము, ఎందుండి పాయునో యది. (పండు చెట్టునుండి పడుచున్నది-అనుచోట చెట్టు అపాదానము)

అపాధ్వము నం. వి. అ. న. అపమార్గము, చెడ్డత్రోవ.

అపానద్వారము నం. వి. అ. న. గుదస్థానము.

అపాననము నం. వి. అ. న. 1. ఊపిరిపీల్చుట. 2. మూత్రపురీషాదులను విడుచుట.

అపానము నం. వి. అ. పుం. 1. మూత్రాదులను క్రిందుగాఁ ద్రోసివేయునట్టి యొకానొక వాయువు (ఇది ప్రాణాదిపంచవాయువులలో నొకటి. ఇదిగుదస్థానమందుండును.) న. 1. గుదస్థానము. 2, వృషణము. (వై. ని.)

అపామార్గము నం. వి. అ. పుం. ఉత్తరేను (వృ.వి.)

అపామార్జనము నం. వి. అ. న. 1. శుద్ధిచేయుట, 2. రోగము అశుభము మున్నగువానిని తొలఁగించుట.

అపాయము నం. వి. అ. పుం. 1. పోవుట. 2, విశ్లేషము, వేఱుపాటు; 3. నాశము. 4. చెఱువు, కీడు.

అపారము నం. విశే. (అ. ఆ. అ.) 1. ఆవలి దరి లేనిది; మితి లేనిది. 2. దాఁటుటకు శక్యము కానిది; జయింప శక్యముకానిది.

శ్లో. రావణశ్చమహాశత్రు రపారః ప్రతిభాతిమే. రామా.

వి అ. న. ఈవలిదరి, అవారము.

అపార్థకము నం. విశే. (అర్థి. తా. అ.)–అపార్థము.

అపార్థము నం. విశే. (అ. ఆ. అ.) 1, అర్థము లేనిది. 2. వ్యర్థము. వి. అ. పుం. 1. తప్పైన యర్థము. 2. వాక్యదోషవిశేషము,

అపాలంకము నం. వి. అ. పుం. ఱేలచెట్టు.

అపావరణము నం. వి. అ. న–అపావృతి.

అపావర్తనము నం. వి. అ. న. 1. మరలుట. 2. దొర్లుట. 3. తొలఁగించుట.

అపావృతము నం. విశే. (అ. ఆ. అ.) 1. తెఱవఁబడివది. బయలుపెట్టఁబడినది. 2. కప్పఁబడినది, మూయఁబడినది. 3. విచ్చలవిడియైనది, స్వతంత్రము.

అపావృతి నం. వి. ఇ. స్త్రీ. 1. తెఱచుట, బయలుపెట్టుట. 2, కప్పుట, మూయుట.

అపావృత్తము నం. విశే. (అ. ఆ. అ.) నివృత్తము, మరలినది. వి. అ. పుం. (అశ్వాదులు) నేలపైని పొరలాడుట.

అపావృత్తి నం. వి. ఇ. స్త్రీ–అపావర్తనము.

అపాశ్రయము నం. విశే. (అ. ఆ. అ.) ఆశ్రయము లేవిది; ప్రాపు లేనిది. వి. అ. పుం. నీచాశ్రయము.

అపాసనము నం. వి. అ. న. 1. త్రోసివేయుట, 2. చంపుట.

అపాసితము సం. విణ. (అ. ఆ. అ.) 1. త్రోసి వేయఁబడినది. 2. చంపఁబడినది.

అపాసువు సం. విణ. (ఉ.) ప్రాణములు పోయినవాఁడు.

అపాస్తము సం. విణ. (అ. ఆ. అ.) 1. చిమ్మఁబడినది. 2. నిరసింపఁబడినది, తొలగింపఁబడినది. 3. మరలింపఁబడినది.

అపి సం. అవ్య. (ఇది తెనుఁగున సమాస పూర్వపదముగానే యుండును, ప్రత్యేకార్థము లేదు సంస్కృతమున దీనికి గర్హాసంభావనాసందేహాద్యర్థములు కలవు. కొన్ని యెడల వికల్పముగ అకార లోపము కన్పడుచున్నది)

ఉదా :- అపినద్ధము, పినద్ధము, అపిహితము. పిహితము.

అపితృకుఁడు సం. విణ. (అ. ఆ. అ.) తండ్రిలేనివాఁడు.

అపిధానము (రూ. పిధానము) సం. వి. అ. న. 1. కప్పుట. 2. తిరోధానము. మఱుఁగుపడుట. 3. మూఁత.

అపినద్ధము (రూ. పినద్ధము) సం. విణ. (అ. ఆ. అ.) 1. కట్టఁబడినది, ధరింపఁబడినది. (వస్త్రము-మొ.) 2. తొడుగఁబడినది (కవచము-మొ.)

అపిహితము (రూ. పిహితము) సం. విణ. (అ.ఆ.అ.) కప్పఁబడినది, మూయఁబడినది.

అపుంస్క సం. వి. ఆ. స్త్రీ. మగఁడు లేనియాఁడుది.

అపుడు(ప్డు)—అప్పుడు.

క. మగతనమునాఁడు మీరు, న్మగువతనమున
పుడు వీరు నాయం దుదయం, బగుటను
దోడం బుట్టువు, లగుదురు ధర పంచి కుడువుఁ
డందఱు ననుడుఁ. భార. అను. 1. 292.

సీ....ఒకయప్డు. భార. అను. 3. 21.

అపుణ్యము సం. విణ. (అ. ఆ. అ.) పుణ్యము లేనిది. వి. అ. న. పాపము.

అపునర్భవము సం. వి. అ. పుం. 1. మోక్షము. 2. మోక్షమునకు హేతువైన తత్త్వజ్ఞానము. 3. (రోగాదులు) మరలఁ బుట్టకుండుట.

అపురూపము విణ. (సం. వేద. అపరూపమ్. క. అపురూపు.) అపూర్వము, వింతయైనది.

ఉ. వీణియ ముట్టుటల్ మిగుల వింతలు పెంపుడు
చిల్క తోడతో, రాణ దలిర్పఁ బల్కుట కరం
బపురూపము. కళా. 6. 217.

ఉ. ముత్తియముల్ ప్రవాళదళముల్ గన నా
కృతిఁ గూడినట్టులై, క్రొత్తగ నౌర వీని
యపురూపపురూ పిది యంచు విస్మయో,
దాత్తమనస్కులై సకలతైర్థికులుం గొని
యాడ...పాండు. 5. 285.

అపుష్టము సం. విణ. (అ. ఆ. అ.) 1. పోషింపఁబడనిది. 2. సన్ననిది. వి. అ. పుం. ప్రకృతార్థమును పోషింపకుండుట యనెడియర్థదోషము.

అపుష్పము సం. విణ. (అ. ఆ. అ.) పువ్వులు లేనిది, పువ్వులు పూచుస్వభావము లేనిది. వి. అ. పుం. ఉదుంబరము, అత్తి (వృ.వి.)

అపూపము సం. వి. అ. పుం. 1. పిష్టకృతభక్ష్యము, పిండివంట. 2. అప్పము. (ఆం.భా. 2. 254.) 3. పురోడాశము.

అపూపీయము సం. విణ. (అ. ఆ. అ.) అపూపమునకుపయోగించునది (పిండి)

అపూప్యము సం—అపూపీయము.

అపూరణి సం. వి. ఈ. స్త్రీ. బూరుగ (వృ.వి.)

అపూర్వము సం. విణ. (అ. ఆ. అ.) 1. పూర్వము కలుగనిది, క్రొత్తది. 2. అపురూపము, వింతయైనది. 3. మొదటిదికానిది. వి. అ. న. విహితనిషిద్ధక్రియవలనఁబుట్టినదై కాలాంతరమునఁగలుగఁ గలసుఖదుఃఖములకు హేతువగు పుణ్యమును పాపమును.

సీ. ఫలియించుఁ గ్రియయ నా'ఫలమత' ఇత్యాది
సర్వేశుఁ గొననియపూర్వవాది... గెలిచె.
ఆము. 3. 8.

అపూర్వవాదము సం. వి. అ. పుం. 1—చేసినకర్మములవలన పుణ్యపాపరూప మగుఅపూర్వము కలుగు నని చెప్పునది—పూర్వమీమాంస. 2. క్రొత్త వాదము.

అపూర్వవిధి సం. వి. ఇ. పుం. ఇతర ప్రమాణము వలన ప్రాప్తముకాని విషయమును విధించు వాక్యము.

అపూర్వీయము సం. విణ. (అ. ఆ. అ.) అపూర్వసంబంధమైనది.

అపేక్ష సం. వి. ఆ. స్త్రీ. 1. కాంక్ష, కోరిక. 2. అనుసరణము. 'దండం శక్త్యపేక్షం' యాజ్ఞ. 2.36. 3. దృష్టి; ఆలోచన.

శ్లో. నక్షుద్రోఽపి ప్రథమ సుకృతాపేక్షయా
సంశ్రయాయ, ప్రాప్తే మిత్రే భవతి
విముఖః... మేఘ. 1. 17.

అపేక్షణము సం. వి. అ. న.- అపేక్ష.

అపేక్షణీయము సం. — అపేక్ష్యము.

అపేక్షి సం. విశ. (న్. జీ. న్.) అపేక్షించువాఁడు.

అపేక్షించు సం. స. క్రి. కాంక్షించు, కోరు. హరి. 3. 56.

అపేక్షితము సం. విశ. (అ. ఆ. అ.) అపేక్షింపఁబడినది వి. అ. న.—అపేక్ష.

అపేక్షితవ్యము సం.—అపేక్ష్యము.

అపేక్ష్యము సం. విశ. (అ. ఆ, అ.) అపేక్షింపఁదగినది.

అపేతము సం. విశ. (అ. ఆ. అ.) 4, తొలఁగినది. 2. పోయినది.

అపేతరాక్షసి సం. వి. ఈ. స్త్రీ. తులసి (వృ. వి.). (ఇది రాక్షసునివంటిపాపమును తొలఁగించును)

అపేయము సం. విశ. (అ. ఆ. అ) 1. త్రాగఁదగనిది, త్రాగఁగూడనిది. 2. త్రాగశక్యము కానిది.

అపోగండుఁడు సం. విశ. (అ. ఆ. అ.) 1. మిక్కిలి పిఱికి, అతిభీరువు. 2. వికలాంగుఁడు, 3. ముడుతలు పడినశరీరము కలవాఁడు. 4. శిశువు. 5. అయిదేండ్లు మించనివాఁడు (పదియాఱేండ్లు మీఱినవాఁడు—అని కొందఱు)

అపోఢము సం. విశ. (అ, ఆ. అ.) 1. తీసికొనిపోఁబడినది. 2. నిరసింపఁబడినది. 3. విడువఁబడినది.

అపోదిక సం. వి. ఆ. స్త్రీ. ఉపోదకి, బచ్చలి (వృ.వి.)

అపోసానము—ఆపోసనము. వి. (సం. ఆపోశానమ్. శ. ఆపోచన.) ఆపోశనము, భోజనాదియందును భోజనాంతమందును పుడిసిట జలము పోసికొని మంత్రపూర్వకముగాఁ బుచ్చుకొనుట; అట్లు పుచ్చుకొనుజలము.

క. కానీ యీదివసంబున. నే నిన్నటియట్లకాక
యేమనఁగ నపోసానంబులు వడ్డించిరి,
మానవతీజనులు లీల మహిదివిజులకున్.
భీమ. 2. 186.

అపోహనము సం. వి. అ. న.—అపోహము.

అపోహనీయము సం. — అపోహ్యము.

అపోహపడు అ. క్రి. (అపోహము+పడు) భ్రమపడు. భ్రాంతినొందు.

(వ్యవ) నే నేదియో అపకారము చేసితినని వాఁడు అపోహపడినాఁడు.

అపోహపుచ్చు - అపోహముపుచ్చు.

అపోహము సం వి. అ. పుం. 1. తొలఁగించుట. 2. త్యాగము, విడుచుట. 3. అతద్వ్యావృత్తి, ప్రతిపాదింపఁదగినవిషయమును ఇది యిట్టిది అని తెలుపక దానికంటె భిన్నముగుదాని నెల్ల అదికాదని నిషేధించుట. 4. ఎదిరివారి తర్కమును నిరసించుటకుఁ జేయువిపరీతతర్కము. 5. విరుద్ధమైనఊహ, తప్పుటూహ. భ్రమము.

అపోహముపుచ్చు స. క్రి. 1. అపోహముకలవానినిగాఁ జేయు, భ్రమింపఁజేయు. 2. పోఁగొట్టు; చెడఁగొట్టు.

చ. ఎలపొం వానిమేను నవయించియు రాగ
రసంబునిండుఁగుండలో యనువీఁగుఁజన్నుల
బెడంగెడలించియు మారుపువ్వుఁదూపుల
నగులోలదృగ్రుచు లపోహము పుచ్చియు
భోగవృద్ధి నిష్ఫలముగఁ జేసి యుండెడి
తపంబున నయ్యెడి దేమి సెప్పుమా. కు.
సం. 7. 87౨.

అపోహితము సం. విశ. (అ. ఆ. అ.) పోఁగొట్టఁబడినది.

శ్లో. ...న చ సామర్థ్యమపోహితం క్వచిత్,
సం. కిరా. 2. 27,

అపోహితవ్యము సం. — అపోహ్యము.

అపోహ్యము సం. విశ. (అ. ఆ. అ.) తొలఁగింపఁదగినది.

అపౌరుషము సం. విశ. (అ. ఆ. అ.) పౌరుషము లేనిది, పిఱికిది. వి. అ. న. 1. పిఱికితనము. 2, అమానుషశక్తి, దివ్యశక్తి.

అపౌరుషేయము సం. విశ. (అ. ఈ. అ.) పురుషకృతము కానిది.

అప్చరము సం. విశ. (అ. ఈ. అ.) జలచరము, నీటియందుఁ దిరుగునది.

అప్ప వి. (ఆయప మొదలగుచోట్ల నామాంతములయందును దీనిద్విత్వము లోపించుటయుఁ గలదు—ఉదా: సూరపరాజు. నన్నపార్యుఁడు. మనుచ. 1. 8.)

1. తల్లి, అమ్మ.

(క) వాత్సల్యమును దెలుపును.

ఉ. ఏటికిఁ గుందెదమ్మ మా, యప్పవుగా... వసు. 4. 53.

(చ) స్త్రీవాచకములకుఁ జేర్పఁబడును.

ఉదా: సుబ్బప్ప.

2. జ్యేష్ఠసోదరి, అక్క (ఈయర్థముననే భారత ప్రయోగములు కలవు)

క. అప్పయుఁ బరిజనములుఁ దనుఁ, దప్పక కనుఁగొనుచు నుండఁ దగవేది కరం,బొప్పని తమకము చిత్తముఁ, గప్పికొనుట నుత్తలంబు గదురఁగ నచ్చోన్. భార. విరా. 2. 36.

3. (క. అప్ప. త. అప్పన్.) తండ్రి.

(క) జనకుఁడు.

క. అప్పా జగములు మూఁడును, విప్పారెడు కడిమి గెలిచి వెలసిననీ వీ,చొప్పున నొక కోఁతికినై, తప్పక పలుమఱుఁ గలంగఁ దగవే చెపుమా. అచ్చ. రా. సు. 127.

(చ) పూజ్యతను దెలుపును.

క. అప్పా ననుఁబ్రోవు వెంకటప్పా కృష్ణా. కృష్ణశ. 85.

(ట) ఆదరమును దెలుపును.

సీ. అప్ప రా రమ్మని యాదరింపఁగ నేర్చు మెప్పు రాజిలఁగ నమిత్త్రమైన. ఇందు. 1, 127.

(త) పురుషనామాంతములకుఁ జేర్పఁబడును.

ఉదా: వెంకటప్ప, రంగప్ప.

అవ్య. (ఆమ్రేడితరూపము అప్పప్ప) ఆశ్చర్య ప్రశంసాదులను దెలుపును.

(ఆశ్చర్యము.)

ఉ. ముప్పదిమూఁడుకోటులసుమూర్తులవేల్పుల నేలువజ్రి య,ప్పప్ప యవార్య శౌర్య కరుణాదుల పట్టున వించుకేనియున్, జెప్పని వాఁడెయట్టినయశీలి... వేం. పంచ 3.340. కవిక. 2. 78.

(ప్రశంస)

ఉ. అప్పరమేశ్వరుండె యిటు లానతియిచ్చిన నెంతభాగ్య మ,ప్పప్ప భవత్ప్రభావ విభవాఢ్యత యేమని సన్నుతింపఁగన్. సారంగ. 1. 31.

అప్పఁడు వి. తండ్రి.

క. అప్పప్ప చూడవలదా, యప్పనికో పెల పటీర హైమజలంబుల్, గప్పురము పునుఁగుమృగ మద, మెప్పట్టునఁ దావి గుప్ప భృగువార మునన్. రా. వి. 1. 38.

(ఇట దేవునే తండ్రిగా భావించినాఁడు.)

అప్పగించు—ఒప్పించు, ఒప్పగించు. (సం. అర్పించు. ప్రా. అప్పెయి.) స. క్రి. 1. వశమున నుంచు; వశముచేయు, అధీనపఱుచు.

ఆ. నీవు చతురమతివి నీకు నిక్కన్నియ, నప్పగింప నేలయైన నాఁడు, హృదయమతులు దీనియెడఁ గడు నార్ద్రమై,యుండుఁ గాన చెప్పకుండరాదు భార. విరా. 1. 240.

సీ. ...మిమ్ము నెల్లభంగులఁ దన, పరిపాలనంబునఁ బరమసుఖులఁ,గా నొనర్చువాఁడుగా నప్పగించిన, వాఁడ... భార. ఆశ్ర. 1.98.

గీ. అవ్వధూమణి యిది యకార్యం బటంచు, నెంచకిల్లగ్నికై యప్పగించి. శుక ...3.814.

2. చదివినపాఠములను కంఠస్థము చేసికొని గురువులయెదుట మరలఁ జదివి వినిపించు.

ఉదా: పాఠము తిన్నగా అప్పగించినాఁడు.

(వ్యవ) నక్షత్రకునిలాగున వీనిని నాకు బాగుగా అప్పగించినావు. (తగిలించినావు—అనిభావము)

జ. అప్పగింత.

అప్పగింత వి. (√అప్పగించు) అప్పగించుట, ఒప్పగింత.

అప్పచి—అప్పచ్చి.

అప్పచికొండ—అప్పచ్చుల రాశివలె మిక్కిలి ప్రియమయినది.

ఉ, ...ఈ,యప్పచికొండ పుట్టె సకియా యిఁక నోడకు మన్న...కళు. 8. 144.

బ. (అప్పచేలు) బాలక్రీడావిశేషము.

ఉ. అప్పచు లాడుచున్ నగవు లాడుచు...
చంద్రా. 2. 6,

అప్పచ్చి – అప్పచి. వి. (క. త. అప్పచ్చి.) 1. అప్పము. (ఆం. భా. 2. 254.) 2. భక్ష్యము

అప్పటము విశ. (క. అప్పట. త. అప్పటమ్.) స్వచ్ఛమైనది, మిశ్రమకానిది. (గ్రా.)

అప్పడము వి. – అప్పళము. (సం. పర్పటః. ప్రా. అప్పడ. క. అప్పళ, అప్పడ. త. అప్పళం.) భక్ష్యవిశేషము. ఉ. రా. 6. 122.

అప్పతి సం. వి. ఇ. పుం. 1. వరుణుఁడు. 2. సముద్రుఁడు.

అప్పన¹–అప్పనము. వి. 1. ఇచ్చుట. (చూ. అప్పనచేయు) 2. కానుక.

క. ధనములజాలెలు రతనపుఁ, బని తగునొక
వరుసపొమ్ముఁ బనిచిన గణనా,థున కీవచ్చుఁ
గదా యవి, యని కోమటికొమిరె వాని
యప్పనఁ గొనుచున్. శుక. 2. 216,

ద్వి. ఏదిక్కువారితో నించుక పలుక, నాదిక్కు-
వారెల్ల నతిసంభ్రమమున, నయ్య ప్రసాద
మౌనని మోదమందఁ, జయ్యన నప్పనల్
సంఘటింపంగ, హరుఁడెట్లు పలికిన నట్ల
యౌననుచు. ద్వి. ప్రభు. 2. 18 పా. 23 పం.

జ. అప్పనచేయు.

అప్పన² వి. (సం. ఆజ్ఞాపనం. క. తు. అప్పణె. త. అప్పణై.) ఆజ్ఞ; అనుమతి.

క. అప్పుడు రమ్మని మురహరుఁ, డప్పనయిడఁ
గూరుచుండి హరిహస్తాబ్జం, బప్పార్థివుఁ
డౌదల నిడి. బహు. 3. 28.

అప్పనచే(సే)యు స. క్రి. (√అప్పన¹) ఇచ్చు; అప్పగించు, అధీనముచేయు.

ఉ. ...మా, యమ్మ భవాని సంయమికులాగ్రణి
కూరిమిబిడ్డ నిచ్చి రా,పొమ్మన వచ్చితిన్
శిఖరిపుత్రిక సేవకురాల నాదు గే,హమ్మున
మన్న యప్పుడుచు నప్పనచేసెద నంచుఁ
బల్కినన్. రాజ. చ. 2. 95,

ఉ. పాపనిఁ బట్టరమ్మ యని బాధల కోర్వక
తెచ్చి తెచ్చి తన్,గోపిక లయ్యశోదకును
గుప్పున నప్పనసేయఁజేయ నా,గోపియు.
హరి. పూ. 5. 200.

క. తనవెనుక భీతిఁ బొందిన, జనునిన్ రక్షింప
లేకశాత్రవునకు న,ప్పన సేసినయధమాధము,
గనియలుగాఁ గోయలేదు కరపత్త్రములన్.
రుక్మా. 2. 44.

అప్పనము–అప్పన¹. వి. (సం. అర్పణమ్, క. అప్పన.) 1. అప్పగింత, ఒప్పనము. 2. కరము, పన్ను.

ఆ. మనుజభక్షుఁ డిదియ తనకు నప్పనముగా,
నొరులవలనిబాధ నొందకుండ, దీనిఁగాచు
చుండు నీనాఁటిరాజును, దలఁపఁ డసుర
సోర్వ బలిమిలేమి. భార. ఆది. 6. 266,

గీ. ...అప్పనంబు, పలుకుబడి దప్పికొనియెడు
పతియు గోవు, ముక్కుఁగుట్టెడువాఁడుఁ
దన్ముష్కఘాతి, యగునతఁడు నధోగతి
కరుగువారు. భార. అను. 2. 62.

3. కానుక.

గీ. ఇలసమస్తంబు నేలు రాజులరు మీర,లధిపయే
మరి యప్పన మచ్చి భృత్య,మాత్రవర్తించు
పెద్దకోమటులము, మార్క. 7. 207.

గీ. రాజ నీచేతఁ జేయింతు రాజసూయ, మప్పు
డమరులు నీకిత్తు రప్పనములు. శశాం.
5. 119.

జ. అప్పనముగొను, అప్పనముచేయు.

అప్పనముగొను స. క్రి. (√అప్పనము) పన్నుగాఁ బుచ్చుకొను.

సీ. ...రాజు లన్యోన్యవైరములు దక్కి ...
ఆఱవపా లప్పనముగొని ప్రజల మనిచి.
హరి. పూ. 5. 6,

అప్పనముచేయు స. క్రి. (√అప్పనము) అధీనముచేయు, వశపఱచు.

ద్వి. ...అవ్వనజాక్షి నపుడు, బెడిదంపు బావురుఁ
బిల్లివాతికిని, దొడిఁబడ రాచిల్కఁ ద్రోయు
చందమునఁ,దగ నప్పనముసేసి.ద్వి.హరిశ్చ.
ఉ. 2437.

అప్పము వి. (సం. అపూపః. త. అప్పం.) గుడాపూపము, బెల్లము పిండియుఁ గలిపి చేసిన గుండ్రని భక్ష్యము. ఉ. రా. 6. 122.

అప్ప(ల)ళము¹ –అప్పడము.

చ. వలపులు గ్రమ్మఁగాఁ బొగచి వండినకారపుఁ గాయగూర లప్పళములు. ఉ. రా. 5.288.

వ. డాకినులవెంబడిం బడినయేనుఁగడుగు లేనుఁగడుగుగారెలు నప్పలంబు లప్పలంబులును ...సదామోదకంబులుగా మెసవు బ్రహ్మరాక్షసులును. చంద్రా. 6. 93.

2. బాలక్రీడావిశేషము.

సీ. చిడుగుడుప్పలపోటి చెండుగట్టినబోదియల్లియుప్పనఁబట్టె లప్పళాలు. కాళ. 3. 43.

ద్వి. బంతు లాలంకి యప్పళములు పాలి;గంతులుద్దులు గ్రచ్చకాయలాటలును. అ. మ. క. 1. 50 పా. 26 పం.

అప్పళము² అవ్య. బిరాన, శీఘ్రముగా. ఆం. భా. 3. 71.

అప్పళించు స. క్రి. (సం. ఆస్ఫాల్. ప్రా. అప్ఫాల. క. అప్పళిసు.) 1. ఆస్ఫాలనముచేయు, చఱచు, తట్టు.

గీ. అగ్గలించి నాయెదుర బాహప్పళించి, కడఁగఁ జాలెదు మల్లులఁ గాన నేఁడు. భార. విరా. 2. 7.

ఉ. ఆనరనాయకాగ్రణి హాయం బనురాగము నందునట్లుగా, నానన మల్ల దువ్వి వినయం బునఁ గంధర నప్పళించి. చిత్రభా. 5. 23.

2. కొట్టు.

దండ. చాణూరుజానూరువుల్ నూఱుమాఱుల్వడింద్రిప్పి నీ వప్పళింప న్భయభ్రాంతుఁడై పాఱ. పారి. 3. 38. రా. వి. 3. 65.

3. పట్టుకొను; అదిమి పట్టుకొను.

ఉ. కొన్నిటిపొట్టలు వ్రచ్చు లీలమైఁ, గొన్నిటి నప్పళించుకొని కోలెముకల్ నులుమాడు నిట్టుల,య్యన్నిటి నయుడిలూకము రయం బెసఁగన్ వధియించె భూవరా. భార. సౌ. 1. 18.

వ. పుత్రగాత్రంబు నఖర దంష్ట్రాంకురంబుల నప్పళించుచు. జై. భా. 7. 211.

గీ. అతివ యీగతి నుపరతి నలసిసొలసి, యప్పళించుక వ్రాలె నాయకునియెదను. దశా. 7. 158.

4. తాఁకు, స్పృశించు.

సీ. ... నాథు,లప్పళించి సముద్ధతాంచిత స్తనభరంబులు గౌఁగిలించి. హరి. పూ. 8.38.

5. ఆక్రమించు, క్రమ్ము.

సీ. కహాకహా యనియెడుకంఠనిర్గతమైనచప్పుడు బ్రహ్మాండ మప్పళింప. భా. రా. అర. 1.14.

సీ. అఱకాల బ్రహ్మాండమప్పళించినయట్టి చిన్ని వేల్పులరాజుఁగన్నతండ్రి. భీమ. 1. 44.

6. మూయు, కప్పు.

వ. ...మెఱుంగుఁజూపులఁ దొంగలిఱెప్పలనప్పళించుచు. ఉ. రా. 2. 201.

7. అలఁదు, రాచు; అద్దు.

సీ. ...దేహమునఁ గుంకుమరసం బప్పళించి. వేం. పంచ. 4. 391.

గీ. అప్పళింపు మందారిక యడుగులందుఁ, జల్లఁగాఁ బుండరీకకింజల్కధూళి. నైష. 2. 141. 1. 92.

8. తుడుచు.

గీ. చెంత నందఱ నిడుకొని చేరెఁదేసి, కన్నులను గ్రమ్ముకన్నీరు కరతలమున, నప్పళించుచు గాద్గద్యమడఁచి...ఉ. రా. 6. 207.

అ. క్రి. ఉత్సహించు; తమకించు.

ఆ. అనుచుఁ జూచుఁజేరు నమ్ముగ్ధపలుకులు, వినఁగ గోరుఁగేలు దనదు కేలఁ, గీలుకొలుపఁ దలఁచుఁ గీచకాధముఁడు · ని, జానురక్తి దెలుప నప్పళించు. భార. విరా. 2. 45.

గీ. వానిఁ గలలోనఁ గాననివసజముఖియు, వాని మార్పునఁ జేర్కొనిమానవతియు,వానిఁగా నాత్మ భావించి వరునిఁ గవయ,నప్పళింపని సతియు లేదయ్యె నచట. నైష. 1. 60.

జ. అప్పళింత.

అప్పళింత వి. (√అప్పళించు) అప్పళించుట. (చఱపునకు)

ఉ. కించుఁదనంబు లేక వలకేల నొకించుక యప్పళింత కావించినఁ బండ్లు వీడు. రామా. 7. 168.

అప్పనము అవ్య. నిచ్చలు, సతతము.

చ. పసిరిక పామువంటి దని పల్కుదు రీయలి

వేణివేణిన,ప్పసమును నిండుఁగుండలయి
భాసిలు నీలలితాంగిగుబ్బలు, శుక. 1. 335.

గీ వేయు నేటికి తరిమల వెండికొండ, తావి
గుబ్బలి కడగట్టుతావులందు, నప్పసం బుప్ప
తిల్లుచు మెప్పుఁగన్న, యట్టికొరవంజు తెల్ల
మాసుట్టలయ్య. ప్రబంధ. 1. 160. రా.
వి. 4. 119. ఆం. భా. 1. 66.

అప్పసము² వి. చిన్నకాలువ. (శ.ర.)

అప్పా అవ్య. – అప్ప.
(ప్రశంసకు.)

శా. ...చొక్కింపఁగా, నప్పా యప్పురిఁ జెప్ప
నొప్పుదురు రూపాజీవికా రత్నముల్. రా.
వి. 1. 58.

అప్పిత్తము సం. వి. అ. న.–నీటికి పిత్తమువంటిది, నీటిని శోషింపఁజేయునది–అగ్ని.

అప్పు సం. వి. స్. స్త్రీ. (సంస్కృతమున నిత్యబహువచనాంతము.) జలము, నీరు.

సీ అప్పుపాలై నశుభ్రాబ్జంబురుచి యెంత.
నగస. 1. 67.

క. అప్పులఁ బడి యొకచేడియ, తెప్పునఁదేలంగ
లేక...రసిక. 4. 76.

అప్పు వి. (√అచ్చు. త. అప్పు.) ఋణము.

ఆ. ...కురురాజు మన్నన, యప్పుదీర్పఁ బ్రాణ
మాసపడక. భార. కర్ణ. 2. 21.

అప్పుసప్పులు–అప్పులు.

ఉ. లేవడిమీఁద జానిసలు లేనికతంబున నూర
కుండినం, బోవమి నప్పుసప్పులకుఁ బోవుట
వేఱుగఁ దోఁచె నేమొకో. శుక. 2. 375.

అప్పుఁబుట్టువు వి. (√అప్పు. సం.) అబ్జము, పద్మము.

సీ. ముదితగుబ్బలు నీరుమోపరుల గణింపవప్పుఁ
బుట్టువుఁ గాచు నతివకేలు. హ. న. 4. 48.

అప్పుడు – అపుడు, అప్డు. వి. కా. ఏ. (త. అప్పొళుదు, అప్పోదు.) – దీని రూపాంతరములగు 'అపుడు, అప్డు' అనునవి ఇతరవిభక్తులతోఁ గూడియుండవు – ఆ కాలము, ఆ సమయము. (సమానోత్తరపదమగునపుడు కేవలకాలవాచకమగును.)

క. ...అప్పటిఁ గోలెను. భార. ఆది. 6. 192.

సీ....అప్పటికంటెను, కు. సం. 11. 702.

సీ. మదహస్తిఁగని గిత్తబెదరి చిల్లరగోనెఁబడ
వైచి కదలునప్పంటిగోడు. రా. వి. 2. 69.

క. ఎప్పటికెయ్యది ప్రస్తుత,మప్పటి కామాట
లాడి...సు శ. 18.

క. ..., కయ్యమునప్పుడు ... భార. భీష్మ.
1. 165.

వ. అర్ధరాత్రంబునప్పుడు. భార. ఆది. 7. 114.

చ. ...అ,ప్పటఁ గనువిచ్చునప్డు. కాశీ. 3. 99.

(వ్యవ)అప్పుడు కాచిననెయ్యి–సద్యోఘృతము. వాఁడు రానప్పుడు నే నేమి చేయుదును.వాఁడు నామాట విననప్పుడు నే నేమి చేయుదును. అప్పటికప్పుడు వచ్చినాఁడు. అప్పు డప్పుడు వచ్చుచున్నాఁడు. అప్పుడే వచ్చితి వేమిరా?

అప్పులవాఁడు వి. ఉత్తమర్ణుఁడు, అప్పిచ్చినవాఁడు. ఆం. భా. 2. 229.

అప్యయము సం. వి. అ. పుం. లయము, నాశము.

అప్రకాండము సం. విశే. (అ. ఆ. అ.) స్కంధము లేనిది. వి. అ. పుం. తుప్పు, చిన్నపొద.

అప్రకాశము సం. విశే. (అ. ఆ. అ.) 1. ప్రకాశము లేనిది, కాంతి లేనిది. 2. రహస్యమైనది. వి. అ. పుం. 1. ప్రకాశములేమి. 2. దాఁచుట, గోపనము. 3. స్పష్టము గాకుండుట.

అప్రకృతము సం. విశే. (అ. ఆ. అ.) ప్రస్తుతవిషయమునకు సంబంధింపనిది. వి అ.న. (అలం) ఉపమానవస్తువు (వ్యతి. ప్రకృతము – ఉపమేయము.)

అప్రకృతి సం. వి. ఇ. పుం. 1. (ప్రకృతిభిన్నుఁడైన) పురుషుఁడు. 2. స్వభావసిద్ధము కానిగుణము. 3. (వ్యాక) ప్రత్యయాది.

అప్రగల్భుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. ప్రతిభావంతుఁడు కానివాఁడు. 2. అదృష్టుఁడు, గడుసరి కానివాఁడు.

అప్రగుణము సం. విశే. (అ. ఆ. అ.) ఆకులము, కలఁగినది.

అప్రజసుఁడు సం. – అప్రజుఁడు.

అప్రజాత సం. వి. ఆ. స్త్రీ. గొడ్రాలు.

అప్రజుఁడు సం. విశే. (స.) ప్రజ లేనివాఁడు. (ప్రజ—1. సంతానము. 2. జనము.)

అప్రతర్క్యము సం. విశే. (అ. ఆ. అ.) ఊహింప శక్యము కానిది.

అప్రతి సం. అవ్య. సాటి కానిది, సరి రానిది.

గీ. అతివ నీకనుబొమల కప్రతి యటంచు,
నెట్టి ధర్మంబుపై నాన యిడఁగ వచ్చు.
సారంగ. 2. 204. (ఇట్టి సమాసములు క్వాచిత్కములు.)

అప్రతికర్మము సం. విశే. (స. అ. స. స.) 1. ప్రతిక్రియ లేనిది. 2. సాటి లేనిపనులు చేయునది.

అప్రతికారము సం. విశే. (అ. ఆ. అ.) ప్రతిక్రియ లేనిది, వి. అ. పుం. మాఱుసేయమి.

అప్రతిక్రియ సం. వి. ఆ. స్త్రీ. మాఱుసేయమి, ప్రతికారములేమి.

అప్రతిద్వంద్వుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. ఎదిరి లేనివాఁడు, శత్రువు లేనివాఁడు. 2. సాటి లేనివాఁడు.

అప్రతిపక్షుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. శత్రువు లేనివాఁడు. 2. సాటి లేనివాఁడు.

అప్రతిభటుఁడు సం. విశే. (అ. ఆ. అ.) ఎదురు లేనివాఁడు (యోధుఁడు)

అప్రతిమము సం. విశే. (అ. ఆ. అ.) సాటి లేనిది.

అప్రతిరథుఁడు సం. విశే. (అ. ఆ. అ.) ఎదిర లేనివాఁడు.

అప్రతిరవము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఆక్షేప వచనము లేనిది, వివాదము లేనిది. 2. ప్రతిధ్వని లేనిది.

అప్రతిరూపకథ సం. వి. ఆ. స్త్రీ. 1. ప్రత్యుత్తరము లేనిమాట. 2. సాటి లేనికథ.

అప్రతిరూపము సం. విశే. (అ. ఆ. అ.) సాటి లేనిది.

అప్రతివీర్యుఁడు సం. విశే. (అ. ఆ. అ.) సాటి లేని పౌరుషము గలవాఁడు.

అప్రతిశాసనము సం. విశే. (అ. ఆ. అ.) రెండవవాని యాజ్ఞ లేనిది, ఒకరాజువశముననే ఉన్నది. (రాష్ట్రము.)

అప్రతిష్ఠ సం. వి. ఆ. స్త్రీ. 1. కుదురులేమి, స్థైర్యము లేమి. 2. అగౌరవము.

అప్రతిష్ఠము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఆధారము లేనిది. 2. నిలుకడ లేనిది. 3. నిష్ఫలము. 4. గౌరవము లేనిది. 5. మాహాత్మ్యము లేనిది. వి. అ. పుం. ఒక నరకము. న. బ్రహ్మము.

అప్రతిహతము సం. విశే. (అ. ఆ. అ.) అడ్డులేనిది,

అప్రతీకారము సం — అప్రతికారము.

అప్రత్యక్షము సం. విశే. (అ. ఆ. అ.) ఇంద్రియ గోచరముకానిది.

అప్రదక్షిణము సం. విశే. (అ. ఆ. అ.) కుడి ప్రక్కనుండి ఎడమ ప్రక్కకు తిరిగినది. వి. అ. న. కుడిప్రక్కనుండి ఎడమప్రక్కగాఁ దిరిగి వచ్చుట.

అప్రధానము సం. వి. అ. న. (ప్రధానశబ్దము మిత్రాదులలోనిది.) 1. అముఖ్యము, గౌణము 2. ఉత్కృష్టము కానిది, తక్కువది.

అప్రధృష్యము సం. విశే. (అ. ఆ. అ.) ఎదుర్కొన రానిది, గెలువ రానిది.

అప్రమ సం. వి. ఆ. స్త్రీ. అయథార్థజ్ఞానము, భ్రాంతి.

అప్రమత్తుఁడు సం. విశే. (అ. ఆ. అ.) సావధానుఁడు, ప్రమాదము లేనివాఁడు.

అప్రమాణము సం. విశే. (అ. ఆ. అ.) 1. ప్రత్యక్షాదిప్రమాణము లేనిది. 2. మేర లేనిది.

అప్రమితము సం. విశే. (అ. ఆ. అ.) 1. అపరిమితము. 2. ప్రత్యక్షాది ప్రమాణములచేత సిద్ధింపనిది.

అప్రమేయము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఇంత యని మితి యేర్పఱుప శక్యము కానిది. 2. ఇది యిట్టి దని నిశ్చయింప శక్యము కానిది, సరిగాఁ దెలిసికొన శక్యము కానిది.

అప్రయత్నము సం. విశే. (అ. ఆ. అ.) ప్రయత్నము లేనిది. వి. అ. పుం. ప్రయత్నములేమి.

అప్రయుక్తము సం. విశే. (అ. ఆ. అ.) ప్రయోగింపఁబడనిది. వి. అ. పుం. (అలం) పదదోష విశేషము.

అప్రయోజకుఁడు నం. విశే. (అ. జిశా. అ.) కార్య నిర్వాహకుఁడు కానివాఁడు, పనికిమాలిన వాఁడు. (ఈయర్థము తెనుఁగుననే కలదు)

అప్రయోజనము నం. విశే. (అ. ఆ. అ.) ప్రయోజనము లేనిది. వి. అ. న. ప్రయోజనములేమి.

అప్రవృత్తి నం. వి. ఇ. స్త్రీ ప్రవృత్తిలేమి.

అప్రశస్తము నం. విశే. (అ. ఆ. అ.) 1. శ్రేష్ఠము కానిది. 2. దుష్టము. 3. నిందితము.

అప్రసన్నము నం. విశే. (అ. ఆ. అ.) 1. సంతోషింపనిది. 2. కలుషము, స్వచ్ఛము కానిది.

అప్రసాదము నం. విశే. (అ. ఆ. అ.) 1. (అలం) ప్రసాదగుణము లేనిది. (కావ్యము) 2. సఁతుష్టి లేనిది. 3. అనుగ్రహము లేనిది. వి. అ. పుం. 1. అనుగ్రహములేమి. 2. సంతోషములేమి.

అప్రసిద్ధము నం. విశే. (అ. ఆ. అ.) ప్రసిద్ధము కానిది,

అప్రసిద్ధి నం వి. ఇ. స్త్రీ· ప్రసిద్ధిలేమి.

అప్రస్తుతప్రశంస నం. వి. అ. స్త్రీ. 1. ఒకయర్థాలంకారము. (దీనియందు అప్రకృతవిషయవర్ణనమువలన తత్సదృశ మగు ప్రకృతవిషయము స్ఫురించును.) 2. ప్రస్తుత విషయమునకు సంబంధింపని సంభాషణము.

అప్రస్తుతము నం. విశే. (అ. ఆ. అ.) 1. ప్రకృత విషయమునకుఁ గాని ప్రకృత కాలమునకుఁ గాని సంబంధింపనిది, అసంగతము. 2. స్తుతింపఁబడనిది. 3. మొదలు పెట్టఁబడనిది.

అప్రహతము నం. విశే. (అ. ఆ. అ.) 1. దున్ననిది. (నేల) 2. కొట్టఁబడనిది. 3. ఉతుకఁబడనిది, క్రొత్తది· (బట్ట)

అప్రాకృతము నం. విశే. (అ. ఆ. అ.) 1. ప్రకృతి (మాయ) వలనఁగలుగనిది· (ఈశ్వరలీలాదికము) 2. స్వాభావికము కానిది. 3. అసామాన్యమైనది. 4. గ్రామ్యము కానిది, నాగరకము,

అప్రాప్తకాలము నం. విశే. (అ. ఆ. అ.) 1. సమయోచితము కానిది. 2. యుక్తకాలము రానిది.

అప్రాప్తము నం. విశే. (అ. ఆ. అ.) 1. పొందఁబడనిది. 2. రానిది, అనాగతము 3. ప్రమాణాంతరము చేత సిద్ధింపనిది.

అప్రాప్తవ్యవహారుఁడు నం. విశే. (అ. ఆ. అ.) వ్యవహారయోగ్యమగువయసు రానివాఁడు.

అప్రాప్తి నం. వి. ఇ. స్త్రీ 1. లాభాభావము, పొందుటలేమి. 2. ప్రమాణాంతరమువలన సిద్ధింపమి. 3. అసంభవము. 4. అనుపపత్తి, పొసఁగమి·

అప్రామాణికము నం. విశే. (అ. ఈ. అ.) 1. ప్రమాణము లేనిది. 2. ప్రమాణము కానిది.

అప్రామాణ్యము నం. విశే. (అ. ఆ. అ.) ప్రామాణ్యము లేనిది. వి. అ. న. ప్రామాణ్యములేమి.

అప్రియంవదుఁడు నం, విశే. (అ. ఆ. అ.) పరుష వాక్యములు పలుకువాఁడు.

అప్రియము నం. విశే. (అ. ఆ. అ.) అనిష్టము వి. అ. న. 1. అనిష్టకార్యము. 2. అనిష్ట వచనము.

అప్రియవాది నం. విశే. (న్. నీ. న్.) – అప్రియంపదుఁడు.

అప్రియుఁడు నం. విశే. (అ. ఆ. అ.) ఇష్టుఁడు కానివాఁడు. వి. అ. పుం. శత్రువు.

అప్సరము నం. విశే. (అ. ఆ. అ.) నీటియందుఁ దిరుగునది. వి. అ. పుం. జలజంతువు.

అప్సరస నం. వి. స్. స్త్రీ. స్వర్గవేశ్య, అచ్చర. కాశీ. 3. 199.

అప్సరస్సులు నం. వి. స్. స్త్రీ. బ. అప్సరస్త్రీలు.
గీ. నారి నీకన్నఁ జక్కనివారె యప్స, రస్సు
లారయ. దశా. 2, 322. అచలా 2.4.

అఫల నం. వి. ఆ. స్త్రీ. 1. ఒకజాతికలబంద (వృ. వి.) 2. నేలయుసిరిక (వృ.వి,)

అఫలము నం. విశే. (అ. ఆ. అ.) 1. ఫలములేనిది, పంట లేనిది, గొడ్డుది. 2. వ్యర్థము, ప్రయోజనము లేనిది. 3. వృషణములు లేనిది; అండములు తీసివేయఁబడినది. వి. అ. పుం. 1. ఝాబుకము, సన్ననియాకులు గలపక్కెచెట్టు. 2. మేషము, పొట్టేలు.

అబందర విశే. (నం. అబంధురః: శ. అబందరే.) కాఱుమాలైనది; చెడినది.

(వ్యవ) వాని వ్యవహార మంతయు అబందరంగా నున్నది.

అబంధకము నం. విశే. (అ. ధికా. అ.) 1, బంధింపనిది. 2. బంధించువాఁడు లేనిది. 3. కాకట్టు లేనిది. (విడిఋణము)

అబంధనము నం, విశే. (అ. ఆ. అ.) అడ్డులేనిది. వి. అ. న. బంధనములేమి.

అబక వి—అగప.

1. మహాతండుపు, పెద్దతెడ్డు. ఆం.భా. 1.224.

2. అభ్రి, కొయ్యగుద్దలి. ఆం. భా. 1. 157.

అబద్ధము నం. విశే. (అ. ఆ. అ.) 1. బద్ధము కానిది, స్వతంత్రము. 2. అసంగతము, పరస్పరవిరుద్ధము. (వాక్యము)

ఉదా. శ్లో:—యావజ్జీవమహం మౌనీ బ్రహ్మచారీతు మే పితా, మాతా తు మమ వంధ్యాసీదపుత్త్రశ్చపితామహః — నేను యావజ్జీవము మౌనిని. నాతండ్రి బ్రహ్మచారి. నాతల్లి గొడ్రాలు. నాపితామహుఁడు కొడుకులు లేనివాఁడు.

3. నిష్ప్రయోజనము.

వ, నాకు నిది యెంతదొడ్డుమంచిదానంబలె బోధించి శ్రద్ధపని యెల్ల నబద్ధంబుచేసెదనని సంతంబులు పలుకుచున్న మిథ్యాదృష్టి. ప్రబోధ. 2. 78.

వి. అ. న. అసత్యవాక్యము.

ఉ. మాలనిచేతనైన విను మానిని దానము లోలిఁ గొందు దు,శ్శీలతచే దురన్నము భుజింతు నబద్ధము లాడుచుందు. జాహ్నవీ. 4. 116.

క. వృథా,బద్ధము లఱచెడి జైనుని, సిద్ధాంతము వీడుకోలు చేయు మటన్నః. ప్రబోధ. 3. 50.

అబద్ధముఖుఁడు నం. విశే. (అ. అ, ఈ. అ.) నోటికి వచ్చినట్లు మాటలాడువాఁడు, ముఖరుఁడు.

అబల నం. వి. ఆ. స్త్రీ. ఆఁడుది.

అబలము సం. విశే. (అ. ఆ. అ.) బలము లేనిది. వి. అ. పుం. వరుణము. ఉలిమిరి (వృ.వి.) న. బలము లేమి.

అబాధము నం. విశే. (అ. ఆ. అ.) 1. బాధ లేనిది. 2, అడ్డులేనిది. వి. అ. పుం. 1. బాధలేమి. 2. అడ్డులేమి.

అబాసి విశే. (√అబాసు) దుష్టుఁడు, నీచుఁడు.

సీ. ...అబాసి, కడుఁబ్రేత నడపీన్గు గలపడింపు. హంస. 5. 118. (అభాసి. ముద్రి.)

అబాసు వి. (క. అబాస. అబాసు.)

దౌష్ట్యము, అల్లరి.

(అబాసొనరించు—అల్లరిచేయు.)

క. భూసురులందఱుఁ దన్ను న,బాసొనరించుటయు సిగ్గువడి వనవాసా, యాసమున కోర్చి మౌనిని, వాసం బగునొక్కపుణ్యవనమునకుఁ దగః. సేతు. 4. 133 పొ.

అబాహ్యుఁడు నం. విశే. (అ. ఆ. అ.) 1. లోపలివాఁడు. 2. పరిచయము గలవాఁడు.

'గీతనృత్యవాద్యాదిష్వబాహ్యః' సం. దశకు.

అబింధనము నం. వి. అ. పుం. బడబాగ్ని.

అబిసీ వి-అబిసీనియాదేశస్థుఁడు-రాతు.

సీ. ఇది గాడ్పుబాబాల నెక్కి క్రొవ్విరితావి యబిసీల్ దువాళించునట్టిబయలు. చంద్రా. 4. 102. చంద్ర. వి. 2. 54.

అబీజము నం. విశే. (అ. ఆ. అ.) 1. బీజశూన్యము, విత్తులేనిది (ఫలాది) 2 కారణము లేనిది. 3. మొలవనిది (గింజ)

అబీజుఁడు నం. విశే. (అ. ఆ. అ.) ఉత్పాదన శక్తి లేనివాఁడు.

అబుద్ధిపూర్వకము నం. విశే. (అ. ర్వితా. అ.) — అబుద్ధిపూర్వము.

అబుద్ధిపూర్వము సం. విశే. (అ. ఆ. అ.) అజ్ఞానకృతము, తెలియక చేసినది.

అబోధనీయము నం — అబోధ్యము.

అబోధము నం. విశే. (అ. ఆ. అ.) తెలివి లేనిది. వి. అ. పుం. అజ్ఞానము, తెలివిలేమి.

అబోధ్యము నం. విశే. (అ. ఆ. అ.) 1. తెలిసికొన శక్యము కానిది. 2. మేలుకొలుప శక్యము గానిది.

అబ్జజుఁడు నం. వి. అ. పుం. తమ్మిచూలి, బ్రహ్మ.

అబ్జబాంధవుఁడు సం. వి. అ. పుం. సూర్యుఁడు.

అబ్జభోగము సం. వి. అ. పుం. 1. తామరదుంప. 2. పెద్దగవ్వ.

అబ్జము సం. విశే. (అ. ఆ. అ.) నీటఁబుట్టినది. వి. అ. పుం. 1. హారతికర్పూరము. 2. నిచులము, నీటి ప్రబ్బలి (వృ.వి.) పుం. న. శంఖము. న. 1. పద్మము. 2. నూఱుకోట్లు. 3. ఉప్పు.

అబ్జయోని సం. వి. ఇ. పుం. బ్రహ్మ, పద్మభవుఁడు.

అబ్జారి సం. వి. ఇ. పుం. చంద్రుఁడు, చందమామ.

అబ్జిని సం. వి. ఈ. స్త్రీ. 1. తామరసమూహము. 2. తామరతీఁగ. 3. తామరకొలను. (చూ. అంభోజిని.)

అబ్జుఁడు సం. వి. అ. పుం. 1. చంద్రుఁడు. 2. ధన్వంతరి.

అబ్దము సం. విశే. (అ. ఆ. అ.) జలము నిచ్చునది. వి. అ. పుం. 1, మేఘము 2. సంవత్సరము 3, తుంగముస్త (వృ.వి.) 4. ఒకానొకకొండ, వర్ష పర్వతము.

అబ్దసారము సం. వి. అ. పుం. ఘనసారము, పచ్చకర్పూరము.

అబ్ధి సం. వి. ఇ. పుం. 1. సముద్రము. 2. సరస్సు 3. (గణిత) నాలవసంఖ్య.

అబ్ధికఫము సం. వి. అ. పుం. సముద్రపునురుఁగు.

అబ్ధిజ సం. వి. ఆ స్త్రీ. సముద్రమునుండి పుట్టినది- 1. సుర, మద్యము 2. లక్ష్మీదేవి.

అబ్ధిజము సం. విశే. (అ. ఆ. అ.) సముద్రమునఁ బుట్టినది, వి. అ. పుం. శంఖము.

అబ్ధిజుఁడు సం. వి. అ. పుం. 1. చంద్రుఁడు. 2. ధన్వంతరి. బ. అశ్వినీసుతులు, దేవవైద్యులు. (ఈయర్థమున సంస్కృతమున ద్వివచనాంతము)

అబ్ధినగరి సం. వి. ఈ. స్త్రీ. ద్వారకాపురము.

అబ్ధినవనీతకుఁడు సం. వి. అ. పుం. కడలివెన్న, చంద్రుఁడు.

అబ్ధిఫేనము సం—అబ్ధికఫము.

అబ్ధిమండూకి సం. వి. ఈ. స్త్రీ. ముత్తెపుఁజిప్ప.

అబ్ధిమేఖల సం. వి. ఆ. స్త్రీ. భూమి.

అబ్ధిశయనుఁడు సం. వి. అ. పుం. విష్ణువు.

అబ్ధిసారము సం. వి. అ. పుం. రత్నము.

అబ్బ వి. (సం అంబః.క.అబ.) 1. జనకుఁడు,తండ్రి.
సీ. అబ్బ మే లోర్వలేనట్టివాఁడై వను మోహంబు గలతల్లి మూఁగదైన. గీ. నరునిభేదంబు వర్ణింపఁదరము గాదు. వేణుగో. శ. 12.
2. పూజ్యతను దెలుపును.
క. దబ్బఅలుగఁ జూడకు మో, యబ్బా... నీలా. 2.55.
అవ్య. (రూ. అబ్బా) ప్రశంసాదులను దెలుపును.

(ప్రశంస.)

ఉదా: అబ్బా! యెంతవాఁడవైతివి.

(ఆశ్చర్యము.)

అబ్బ ! అంతజంతువును నే నెప్పుడును చూడలేదు.

(సంతాపము)

అబ్బా! ఈయెండలు సహించుట యెట్లు ?
దీని ఆమ్రేడితము అబ్బబ్బ.
1. విసుగును దెలుపును.
సీ. అబ్బబ్బ పదగదె గబ్బియంచు నదల్చు తరలాక్షిఁ గ్రొవ్విరిదండఁ గొట్టి. రసిక. 5.160.
2. ఆశ్చర్యము దెలుపును.
క. అబ్బబ్బ యిదేమి శౌర్య మని వా రాడన్. పార్వ. 2.17.5
3. సంతాపమును దెలుపును.
ఉ....అబ్బబ్బ నితాంత కంతువిశిఖాగ్ని శిఖాపరితాప మాఱునే. రసిక. 3.59.
జ. అబ్బఁడు అబ్బాయి, అబ్బి.

అబ్బఁడు — అబ్బ వి. తండ్రి.
క....రేఖల వలరా, యబ్బఁడు... శ్రీపాదతేనియబ్బఁడుధాత్రిన్. బహు: 1. 20.

అబ్బకాఁడు విశే. అభాగ్యుఁడు, అదృష్టహీనుఁడు.
క. అని చిందరేఁగియట్ల,చ్చెనఁటిధరానురుఁడు చెంతఁ జేపడిననిధిన్, మునిగాలఁదన్ని చనుగతి, ఘనజఘనం బాసి యబ్బకాఁడయి పోయెన్. వేం. పంచ. 4.262, (చి.ని. పాఠము.)

అబ్బగించు అ. క్రి. తాళు, సహించు, ఓర్చు.

వ. తదీయాతిహేతిప్రహతి కబ్బగింపక వెన్నిచ్చి .. కు. సం. 12.841, 10.563.

(ఈపద మీ గ్రంథమందే వ్యతిరేకక్త్వార్థకము గానే కనిపించుచున్నది.)

అబ్బరము విశే. (సం. అపారం.) అపారము, అమితము.

చ. ...వింట గొనయంబు దవిల్చి మెఱుంగుటమ్ము లబ్బరముగఁ బూన్చి యయ్యతి యబంటులనిద్ధపుమేను లెల్ల వావిరి నలియంగ నేసి... అచ్చ. రా. యు. 189.

అబ్బాటు వి. (క. హంబె, హంబె–ఊష్మము) కాఁక ఉక్క.

వ. ఇంపారుకలంపంబు లబ్బాటునన్ బేటులెత్తియుండొండలయ్యె త్తడిం బోడిపోడిద్దయ్యె... మనుచ. 5.71.

అబ్బాయి వి. √అబ్బ. (త. అప్పాయి.) పిల్లవాఁడు.

అబ్బాలాడు అ. క్రి. తడఁబడు. సంభ్రమించు. (శ. ర.)

అబ్బి వి. √అబ్బ (త. అప్పి)

1. బాలకుఁడు. అబ్బాయి.

2. హీనపురుష సామాన్యవాచకము.

(వ్యవ) ఆ వంకాయలబ్బిని పిలువుము.

అబ్బు అ. క్రి. (సం. అప్) 1. దొరకు, లభించు.

గీ. ...తనకుఁ దా నబ్బినట్టి, కాసు పదివేలు నిష్కముల్ గాఁ దలంచి. భాగ. 10. ఉ. 965.

(సా) చదు వబ్బును గాని సిరి యబ్బదు.

2. సిద్ధించు.

ఆ. అకట దినములోన నా సైంధవునిఁ జంప, నబ్బకున్న నతని కగ్ని సొరఁగ వలయు, నాతఁ డనృతవాది గాఁ డిక్కార్యమెట్టు లగునొ మనకు నేది గతియొ. భార. ద్రోణ. 2.343. భార. అను. 3. 223.

గీ. అతని భజియింప మనకోర్కు లబ్బుటరుదె. ఉ. రా. 2. 159.

3. వశమగు, చిక్కు.

క. ...మోసంబు గాక ధర్మజుఁ డట్లబ్బినఁ బోనిచ్చుట రాధాతనయునకున్ బుద్ధి యగునె... భార. కర్ణ. 8. 8.

గీ. ఎవ్వఁ డవ్విష్ణుఁ డతఁడు నా కిచట నబ్బెఁ, బగయడంగింపఁ గను పెట్టి భాగ్యఫలమొ. హరి. పూ. 4. 162.

4. అలవడు, అభ్యస్తమగు, పట్టువడు.

(వ్యవ) వానికి చదువు అబ్బలేదు.

అబ్బురపడు అ. క్రి. (√అబ్బురము) ఆశ్చర్యపడు. యయా. 2. 18.

అబ్బురపాటు వి. (√అబ్బురపడు) అబ్బురపడుట; ఆశ్చర్యము.

ఉ. అబ్బురపాటుతోడ నరుణాంబుజముల్ విరిసింప... వసుచ. 2. 23.

అబ్బురము—అబ్రము. విశే. (సం. అపూర్వమ్.)

1. అరుదు, దుష్కరము.

సీ. ...ఎట్టి గిరిపానములయంటఁబుట్టిన బహిరంబహిరంగాతిశయ బంధమును గలిగి, వ్రేలుటం యబ్బురము గాన పగపు గలదు, చిత్తమున నాకు నో మహాసిద్ధపుర్య. కళా. 5. 189.

2. ఆశ్చర్యకరము, వింతయైనది. (చూ. అబ్రము.)

వి. ఆశ్చర్యము; ఆశ్చర్యకరమగు కార్యము, మొ

గీ. చూచి యాచెల్వ చెల్వంబు లోచనముల, కబ్బురంబును గాంతయు నుబ్బొనర్ప. ఉ. రా. 3. 104.

గీ. నెలంత నీ కేతలోదరి నేర్పుమీఱ, నబ్బెసము చేసె నిటువంటియబ్బురంబు. సీమం. 3. 188.

జ. అబ్బురపడు, అబ్బురపాటు.

అబ్బెంద వి. వృక్షవిశేషము. యయా. 4.25, 5.48.

అబ్బెగాలు వి. శిశువులు ప్రాఁకు నప్పుడు వంపుగాఁ బెట్టినకాలు.

గీ. అబ్బెగాలిడి యొకపాణి నవని నూఁది, యన్యకరమున నవనీత మవధరించి, బాల్యమునఁ గ్రీడ సల్పు గోపాలకృష్ణు. దశా. 8. 185.

అబ్బెసము వి. (సం. అభ్యాసః) అలవాటు.

గీ. మౌనమును శౌచమును యంత్రమంత్ర
ములును, గావు కారణములు యోగకలనము
నకు, నిశ్చయంబును నభియోగనిశ్చలతయుఁ,
గడఁకయును నబ్బెసముఁ గాని కలశజన్మ.
కాశీ. 5. 232.

గీ. నెంతఁ నీ కేతలోదరి నేర్పుమీఱ, నబ్బెసము
చేసె నిటువంటియబ్బురంబు. సీమం. 3. 188.

అబ్భక్షము సం. విశ. (అ. ఆ. అ.) జలము ఆహారముగాఁగలది. వి. అ. పుం. సర్పభేదము.

అబ్రపడు-అబ్బురపడు. (√అబ్రము.)

చ. హాహాహూహు లిద్దఱుం గదిసి యాహవకేళి
యొనర్చ రుద్ధతిన్, సురనికాయము లబ్రపడి
చూడఁగ...అని. 4. 56.

అబ్రము వి. విశ.-అబ్బురము.
(ఆశ్చర్యకరము.)

సీ. ఏమేటియడుగుఁగెందామరం బల్గాఁపురిపుశే
ర్లతేని కబ్రంపుఁదెప్ప. అచ్చ. రా. బాల. 11.

క. ...అహహ నాక, స్వామికి నబ్రమగు ప్రోలు
వసుమతిఁగలిగెన్. ప్రభా. 1. 56. సని.
4. 47. కవిరా. 1. 81.

జ. అబ్రపడు.

అబ్రహ్మణ్యము సం. విశ. (అ. ఆ. అ.) బ్రాహ్మణునకుఁ దగనిది. (హింసాది) వి. అ. న. చంపఁ బలదని పెట్టుమొఱ్ఱ; మొఱ్ఱ.

మ. ...బలభిన్ముఖ్యులు పాహి పాహి యని
యబ్రహ్మణ్యముం బెట్టఁగా...దశా. 2. 399.

శా. ఖామా యేఁ దపమాచరింతు విధి కబ్రహ్మ
ణ్యమున్ బెట్టుచున్. మనుచ. 3. 102.

అబ్రాశి సం. వి. ఇ. పుం. నీటిప్రోగు, సముద్రము.

అబ్రాహ్మణుఁడు సం. వి. అ. పుం. 1. అప్రశస్త బ్రాహ్మణుఁడు. 2. బ్రాహ్మణసదృశుఁడు. (క్షత్రియుఁడుగాని వైశ్యుఁడుగాని) 3. శూద్రాది.

అభంగము సం. విశ. (అ. ఆ. అ.) భంగములేనిది.

అభంగశ్లేషము సం. వి. అ. పుం. శ్లేషాలంకార భేదము. (వ్యతి-సభంగశ్లేషము.) సా. ద. 10. 12.

అభంగురము సం. విశ. (అ. ఆ. అ.) నశింపనిది; స్థిరమైనది.

అభయ సం. వి. ఆ. స్త్రీ. 1. కరక (వృ. వి.) 2. దుర్గామూర్తిభేదము.

అభయడిండిమము సం. వి. అ. పుం. భయములేదని సేనలను ప్రోత్సాహపెట్టుటకై యుద్ధమున వాయించుఢక్కాదివాద్యము.

అభయదక్షిణ సం. వి. ఆ. స్త్రీ. 1. భయమునుండి కాచెద నని మాటయిచ్చుట, రక్షణ ప్రతిజ్ఞ చేయుట. 2. భయమునుండి రక్షింపఁబడినవాఁడు రక్షించినవాని కిచ్చుదక్షిణ.

అభయదానము సం. వి. అ. న. అభయమిచ్చుట. భయము లేదని మాటయిచ్చుట.

అభయదాయి సం. విశ. (న్. నీ. న్.)-అభయప్రదుఁడు.

అభయదుఁడు సం.-అభయప్రదుఁడు.

అభయపత్త్రము సం. వి. అ. న. భయమునుండి కాచెదనని వ్రాసియిచ్చినపత్త్రము.

అభయప్రదానము సం.-అభయదానము.

అభయప్రదుఁడు సం. విశ. (అ. ఆ. అ.) అభయమిచ్చువాఁడు.

అభయము సం. విశ. (అ. ఆ. అ.) భయములేనిది. వి. అ. న. 1. పరమాత్మము. 2. పరమాత్మజ్ఞానము. 3. భయములేమి, భయనివృత్తి. 4. రక్షణము. 5. వట్టివేరు (వృ.వి.). 6. అభయహస్తము. పుం. (జ్యోతి) ప్రయాణాదుల కనుకూలమగునొక యోగము.

అభయముద్ర సం. వి. ఆ. స్త్రీ.-అభయహస్తము.

అభయవచనము సం. వి. అ. న. రక్షింతునని చేసిన ప్రతిజ్ఞ.

అభయహస్తము సం. వి. అ. పుం. భయము లేదని సూచించుటకు అఱచేతివ్రేళ్లను నిలువుగఁబట్టి ముందటికి చాఁచినచేయి. (ఇది తంత్ర శాస్త్రప్రసిద్ధము - తఱచుగా దేవతావిగ్రహముల యందుఁ గానఁబడును.)

అభర్తృక సం. వి. ఆ. స్త్రీ.-భర్త లేనిది. 1. వితంతువు 2. పెండ్లికానిస్త్రీ.

అభవము సం. వి. అ. పుం. 1. పుట్టుకలేమి. 2. సంహారము, వినాశము; ప్రళయము.

శ్లో. భవాయసర్వభూతానాం, మభవాయచరక్ష
సాం. రామా. (మత్తఃప్రభవాభవౌ.) గీతా.

3. మోక్షము.

అభవుఁడు సం. విశే. (అ. ఆ. అ.) పుట్టుకలేనివాఁడు. వి. అ. పుం. ఈశ్వరుఁడు.

అభవ్యము సం. విశే. (అ. ఆ. అ.) 1. అమంగళమైనది. 2. దుర్దృష్టసూచకము 3. దైవనిర్ణీతము కానిది. 4. అనుచితము. వి. అ. న. అమంగళము.

అభాగ్యము సం. విశే. (అ. ఆ. అ.) భాగ్యములేనిది. వి. అ. న. భాగ్యములేమి.

అభావము సం. విశే. (అ. ఆ. అ.) 1. అనురాగము లేనిది. 2. లేనిది. వి. అ. పుం. 1. లేమి. 2. నాశము.

అభావసంపత్తి సం. వి. ఇ. స్త్రీ. అధ్యాసము, లేని ధర్మమును ఆరోపించుట.

అభాషణము సం. వి. అ. న. మాటాడకుండుట, మౌనము.

అభి సం. అవ్య. ఇది సమాసపూర్వపదముగా నుండి తఱచుగాఁ నీక్రిందియర్థములను దెలుపును.

1. ఎదురు.

ఉదా: అభిముఖము, అభియానము.

2. సామీప్యము.

ఉదా: అభ్యాగతము—సమీపముగా వచ్చినది.

3. అంతటను.

ఉదా: అభిచరించు—అంతటనుదిరుగు.

4. అత్యంతము.

ఉదా: అభిరుచి—ఎక్కువప్రీతి.

5. కొన్నిచోట్ల నిరర్థకముగానే యుండును.

ఉదా: అభ్యనుజ్ఞ - అనుజ్ఞ.
అభినందనము—వందనము.

అభికంపనము సం. వి. అ. న. వణఁకుట.

అభికాంక్ష సం. వి. ఆ. స్త్రీ. అభిలాషము.

అభికాంక్షి సం. విశే. (న్. నీ. న్.) కోరువాఁడు.

అభికామము సం. విశే. (అ. ఆ. అ.) ప్రేమించునది. వి. అ. పుం. 1. ప్రేమ. 2. కోరిక.

అభికుఁడు సం. విశే. (అ. ఆ. అ.) వలపుగలవాఁడు, కాముకుఁడు.

అభిక్రందము సం. వి. అ. పుం. కూఁత, అఱపు.

అభిక్రమణము సం. వి. అ. న.—అభిక్రమము.

అభిక్రమము సం. వి. అ. పుం. 1. ఆరంభము. 2. ఎక్కుట. 3. తలపడుట, ఎదుర్కొనుట. 4. యుద్ధము.

అభిక్రాంతి సం. వి. ఇ. స్త్రీ. - అభిక్రమము.

అభిక్రోశకుఁడు సం. విశే. (అ. ఇకా. అ.) 1. నిందించువాఁడు. 2. అఱచువాఁడు. 3. మొఱపెట్టువాఁడు.

అభిక్రోశము సం. వి. అ. పుం. 1. అఱచుట. 2. మొఱపెట్టుట. 3. నిందించుట.

అభిఖ్య సం. వి. ఆ. స్త్రీ. 1. ప్రకాశము 2. చెప్పుట. 3. నామము 4. కీర్తి.

అభిఖ్యాతము సం. విశే. (అ. ఆ. అ.) 1. చెప్పఁబడినది. 2. ప్రసిద్ధమైనది.

అభిఖ్యానము సం. వి. అ. న. 1. చెప్పుట. 2. కీర్తి, ప్రసిద్ధి.

అభిగంత సం. విశే. (ఋ. త్రీ. ఋ.) 1. ఎదురుగాఁబోవువాఁడు. 2. సమీపించువాఁడు. 3. పొందువాఁడు. 4. భోగించువాఁడు.

అభిగతము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఎదుర్కొనఁబడినది. 2. సమీపింపఁబడినది. 3. భోగింపఁబడినది. 4. పొందఁబడినది.

అభిగమనము సం. వి. అ. న. 1. సమీపించుట. 2. ఎదురుగాఁబోవుట. 3. పొందుట. 4. సంభోగము. (ఉదా: పరదారాభిగమనము.)

అభిగమము సం. వి. అ. పుం. - అభిగమనము.

అభిగమించు సం. స. క్రి. ఎదుర్కొను. (ప్రత్యుత్థానముచేయు.)

క. యజమానులు ఋత్విజులును, యజనసమేతు
లయి యున్నయనిమిషులుఁ బ్రమోదజ
డాత్ములగుచు నవ్విశ్వజగద్విభు నభిగమించి
సముదితభక్తిన్.

గీ. అర్ఘ్యమిచ్చి ప్రాంజలులై ...హరి. పూ.
4. 190, 191.

అభిగమ్యము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఎదురుగాఁ బోఁదగినది. 2. సమీపింపఁదగినది. 3. పొందఁదగినది. 4. భోగింపఁ దగినది.

అభిగర్జనము సం. వి. అ. న. గర్జించుట.

అభిగర్జితము సం.—అభిగర్జనము.

అభిగామి సం. విణ. (న్. నీ. న్.) 1. ఎదురుగాఁ బోవువాఁడు. 2. సమీపించువాఁడు. 3. పొందువాఁడు. 4. సంభోగించువాఁడు.

అభిగాముకుఁడు సం. విణ. (అ. ఆ. అ.)—అభిగామి.

అభిగీతము సం. విణ. (అ. ఆ. అ.) 1. పాడఁబడినది. 2. స్తుతింపఁబడినది.

అభిగుప్తి సం. వి. ఇ. స్త్రీ. రక్షణము.

అభిగోప్త సం. విణ. (ఋ. త్రీ. ఋ.) రక్షకుఁడు.

అభిగ్రహణము సం. వి. అ న.—అభిగ్రహము.

అభిగ్రహము సం. వి. అ. పుం. 1. చూచుచుండఁగా దొంగిలించుట; దొంగలు దారికొట్టుట. 2. అభియోగము, వ్యాజ్యము. 3. యుద్ధము. 4. గౌరవము.

అభిఘరించు సం. స. క్రి. సంస్కారార్థము (నేయి) కొంచెముగావేయు.

సీ. ప్రక్షాళితంబైన పసిఁడిచట్టువమున నన్నంబు
నునిచి నెయ్యభిఘరించి. కాశీ. 7. 141.

అభిఘర్షణము సం. వి. అ. న. 1. రాపిడి. 2. నూఱుట.

అభిఘాతకుఁడు సం. విణ. (అ. తికా. అ.) 1. కొట్టువాఁడు. 2. నాశనముచేయువాఁడు. వి. అ. పుం. శత్రువు.

అభిఘాతము సం. వి. అ. పుం. 1. దెబ్బ. 2. కొట్టుట. 3. సమూలనాశనము.

అభిఘాతి సం. విణ. (న్. నీ. న్.) 1. కొట్టువాఁడు. 2. బాధించువాఁడు. వి. అ. పుం. శత్రువు.

అభిఘారణము సం. వి. అ. న. సంస్కారార్థము హవ్యాదులమీఁద నేయి మొదలగువానిని కొంచెముగా వేయుట.

అభిఘారము సం. వి. అ. పుం. 1. సంస్కారార్థము హవ్యాదులమీఁద నేయి మొదలగువానిని కొంచెముగా నేయుట. 2. అభిఘరించెడు నేయి మొదలగునది.

అభిఘ్రాణము సం. వి. అ. న. మూర్కొనుట, ఆఘ్రాణించుట.

అభిచరణము సం. వి. అ. న. 1. శత్రుహింసార్థము చేయుకర్మము. (శ్యేనయాగాదికము.) 2. పిశాచములను వదలించుటకు చేయుక్రియ.

అభిచరించు సం. అ. క్రి. అంతటను దిరుగు, పరిభ్రమించు.

గీ. కోకిలాలాపములు విని కొమ్మ దన్నుఁ, బిలి
చెనో యని యాలించుఁ బ్రేమతోడ మన్మథా
తురుఁడగుచున్న మత్తవృత్తి, నతఁడు వనవాటి
కలయ దు నభిచరించు. వి. పు. 6. 91.

అభిచరుఁడు సం. విణ. (అ. ఈ. అ.) 1. సహాయుఁడు. అనుచరుఁడు. 2. అంతటను దిరుగువాఁడు.

అభిచారకుఁడు సం. విణ. (అ. రికా. అ.) అభిచారము చేయువాఁడు.

అభిచారజ్వరము సం. వి. అ. పుం. మంత్రాది ప్రయోగమువలనఁ గలుగుజ్వరము.

అభిచారము సం. వి. అ. పుం.—అభిచరణము

అభిచారి సం. విణ. (న్. ణీ. న్.)—అభిచారకుఁడు.

అభిజనము సం. వి. అ. పుం. 1. కులము, వంశము. 2. తనపూర్వులువసించినస్థానము, జన్మభూమి. 3. [illegible] ము. 4. కులాగతమైనపెక్కములో నగుబిరుదు,

అభిజనవంతుఁడు సం. విణ. (త్. వతీ. త్.) గొప్పవంశమువాఁడు.

అభిజనుఁడు సం. విణ. (అ. ఆ. అ.) ప్రవీణుఁడు. నేర్పరి. (వై. ని.)

అభిజాతము సం. విణ. (చూ. అభిజాతుఁడు) మనోహరము, మధురము.

'ప్రజల్పితాయామభిజాతవాచి'. సం. కు. సం. 1. 45.

వి. అ. న. గొప్పపుట్టుక.

అభిజాతి సం. వి. ఇ. స్త్రీ. గొప్ప కులమునందు పుట్టుక.

అభిజాతుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. పుట్టినవాఁడు. 2. గొప్పవంశమునఁ బుట్టినవాఁడు. 3. పండితుఁడు. 4. న్యాయవంతుఁడు. 5. శ్రేష్ఠుఁడు.

అభిజిత్తు సం. విణ. (త్.) 1. గెలుచునది, జయించునది. 2. అభిజిన్నక్షత్రమునఁ బుట్టినవాఁడు. వి. త్. పుం. 1. విష్ణువు. 2. (జ్యోతి.) (క.) ఒకానొక నక్షత్రము. (ఉత్తరాషాఢా చతుర్థ పాదమును శ్రవణప్రథమపాదమును కలిసినది- ఉత్తరాషాఢతుదిని పదియేనుగడియలును శ్రవణము మొదట నాలుగుగడియలును గలసినది-అని కొందఱు) (చ) సూర్యుఁ డున్న రాశికినాలుగవ లగ్నము. (ట) - అభిజిన్ముహూర్తము.

అభిజిన్ముహూర్తము సం. వి. అ. పుం. సూర్యోదయము మొదలు ఎనిమిదవముహూర్తము, పగలు పదునాలుగుగడియలు దాఁటినతరువాత రెండుగడియలకాలము.

అభిజ్ఞ సం. వి. ఆ. స్త్రీ. 1. స్మరణము. 2. ప్రత్యభిజ్ఞ, గుఱుతుపట్టుట.

అభిజ్ఞాతము సం. విణ. (అ. ఆ. అ.) 1. గుఱుతుపట్టఁబడినది. 2. తెలిసికొనఁబడినది.

అభిజ్ఞానము సం. వి. అ. న. 1. చిహ్నము, గుఱుతు. 2, ప్రత్యభిజ్ఞానము, గుఱుతుపట్టుట; జ్ఞప్తికిఁ దెచ్చుకొనుట. 3. జ్ఞానము.

అభిజ్ఞాపకము సం. విణ. (అ. ఆ. అ.) 1. తెలుపునది. 2. జ్ఞప్తికిఁ దెచ్చునది.

అభిజ్ఞుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. తెలిసినవాఁడు. 2. నిపుణుఁడు. 3. పండితుఁడు.

అభిడీనము సం. వి. అ. పుం. ఎదురుగా ఎగురుట.

అభితప్తము సం. విణ. (అ. ఆ. అ.) 1. కాల్పఁబడినది. 2. కాఁగునట్లు చేయఁబడినది. 3. తాపము నొందినది

అభితర్పణము సం. వి. అ. న. తృప్తిపఱుచుట, ఆపోవుట.

అభితాడనము సం. వి. అ. న. 1. కొట్టుట 2. చఱచుట.

అభితాపము సం. వి. అ. పుం. 1. మిక్కిలివేఁడిమి. 2. సంతాపము, దుఃఖము.

అభిదర్శనము సం. వి. అ. న. చూచుట.

అభిదర్శించు సం. స. క్రి. చూచు. (శ. ర.)

అభిద్రవణము సం. వి. అ. న-అభిద్రవము.

అభిద్రవము సం. వి. అ. పుం. 1. (శత్రువుల)పైఁబడుట; ఆక్రమణము. 2. పరుగెత్తుట.

అభిద్రుతము సం. విణ. (అ. ఆ. అ.) ఆక్రమింపఁబడినది.

అభిద్రోహము సం. వి. అ. పుం. 1. ఆక్రోశము, నింద. 2. అపకారము. 3. కీడు తలఁచుట.

అభిధ సం. వి. ఆ. స్త్రీ. 1. పేరు. 2. సంకేతితార్థమును స్ఫురింపఁ జేయుశబ్దశక్తి. (అభిధ లక్షణ వ్యంజన అని శబ్దశక్తులు మూఁడు.)

అభిధర్షణము సం. వి. అ. న. 1. నలఁగుడుపెట్టుట, పీడించుట. 2. ఆస్ఫాలనము చేయుట, చఱచుట. 3. భూతాదులావేశించుట దయ్యము సోఁకుట.

అభిధర్షణుఁడు సం. వి. అ. పుం రాక్షసుఁడు.

అభిధాంతరము సం. వి. అ. న. మాఱుపేరు, నామాంతరము.

(బుధునివర్ణనము)

సీ. అభిధాంతర మొకాని యంపించవైరికి ...
కాశీ. 4 191.

సీ...అమృతాంబునిధి కభిధాంతరంబు గీ...
మంత్రియన్నయ దేవయ్య మహితయశము
భీమ. 1. 53. (ఇట 'ప్రతిబింబము, సాటి' అని భావము)

అభిధానము సం. వి. అ. న. కథనము, చెప్పుట. 2. నామము, పేరు. 3. కోశము, (శబ్దార్థములను దెల్పు) నిఘంటువు.

అభిధాయకము సం. విణ. (అ. యకా. అ.) 1. వాచకము, చెప్పునది. (శబ్దము.) 2. పలుకునది, చెప్పునది, (మనుష్యాది)

అభిధాయి సం. విణ. (న్. నీ. న్.) – అభిధాయకము.

అభిధావకుఁడు సం. విణ. (అ. వికా. అ.) పైఁబడువాఁడు, మీఁదికి వచ్చువాఁడు.

అభిధావనము సం. వి. అ. న. ఆక్రమణము, పైఁబడుట.

అభిధేయము సం. విణ. (అ. ఆ. అ.) చెప్పఁ దగినది, పేర్కొనఁ దగినది. వి. అ. న. 1. శబ్దార్థము. 2. గ్రంథప్రతిపాద్య మగువిషయము.

సం. వి. అ. స్త్రీ. 1. పరద్రవ్యాపేక్ష. 2. కోరిక. 3. చింతనము, తలపోయుట.

అభిధ్యాసము సం. వి. అ. న—అభిధ్య.

అభినందనము సం. వి. అ. న—అభినందము,

అభినందనీయము సం. విణ. (అ. ఆ. అ.) అభినందింపఁ దగినది.

అభినందనుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. సంతోషపెట్టువాఁడు. 2. ప్రోత్సాహపఱుచువాఁడు. 3. పొగడువాఁడు.

అభినందము సం. విణ. (అ. అ. అ.) 1. సంతోషపెట్టునది. 2. ప్రోత్సాహపఱుచునది. 3. ప్రశంసించునది, పొగడునది. వి. అ. పుం. 1. సంతోషము. 2. పొగడుట. 3. ప్రోత్సాహపఱుచుట.

అభినంది సం. విణ. (న్. నీ. న్.) 1. సంతోషించువాఁడు. 2. సంతోషపెట్టువాఁడు.

అభినందించు సం. అ. క్రి. సంతోషించు.

వ. పాకశాసనుండతని వివేకపాకంబున కచ్చెరువొంది యభినందించి యతని కిట్లనియె. భార. శాం. 4. 448.

స. క్రి. 1. ప్రశంసించు, శ్రేష్ఠమనిచెప్పు.

క. కొందఱు కర్మకరణ మభినందింతురు వారలకు జననమరణములందొందక పోరాదు ... భార. శాం. 5. 126.

2. సంతోషపెట్టు.

వ. అతని నుచితాశీర్వాదంబుల నభినందించె. మార్క. 3. 278.

అభినందితము సం. విణ. (అ. ఆ. అ.) అభినందింపఁబడినది.

అభినంద్యము సం—అభినందనీయము.

అభినమ్రము సం. విణ. (అ. ఆ. అ.) 1. మిక్కిలి వంగినది. 2. మిక్కిలివిధేయమైనది.

అభినయము సం. వి. అ. పుం. 1. హృద్గతములైన భావములను సూచించు శరీరచేష్టావిశేషము. 2. కథానాయికాదులను వేషభాషాదులచేత అనుకరించు. (ఇది ఆహార్యము వాచికము ఆంగికము సాత్వికము-అనిచతుర్విధము.)

అభినయించు సం. స. క్రి. (అంగవిక్షేపాదులచే) సూచించు, ప్రకటించు. వరాహ. 6. 34.

అభినవము సం. విణ. (అ. ఆ అ.) క్రొత్తది. వి. అ. పుం. ముఖస్తుతి.

అభినవాయము సం. వి. అ. పుం. క్రొత్తరాబడి. ది. శా. 4. స. 1268. (చూ. ఆయము.)

అభినవించు సం. అ. క్రి. క్రొత్తగాఁ గలుగు; కలుగు.

చ. అలఁతుల నిల్పు హస్తములు హస్తవిలాసముతోఁ బెనంగఁ జూడ్కులు దెలిచూడ్కు-లందెలమిఁ గూడి రమింప మనంబు తన్మనో, బలమున నుల్లసిల్లి నిజభావము భావవిశేష సంపదల్, వెలయ రసంబులం దభినవించె రసంబులు సాంగికంబుగాన్. కు. సం. 9. 237.

అభినవోద్భిదము సం. వి. అ. పుం. అంకురము, మొలక.

అభినహనము సం. వి. అ. న. దృఢబంధనము. గట్టికట్టు.

అభిని వి. (సం. అహిఫేనమ్, అఫేనమ్. త. అపినీ. హిం. అఫీమ్.) నల్లమందు.

సీ. అభిని యంచనఁగ నిర్యాస మొప్పు. ఆం. భా. 2. 304.

అభినిధనము సం విణ. (అ. ఆ. అ.) చచ్చుటకు సిద్ధముగా నున్నది.

అభినియుక్తుఁడు సం. విణ. (అ. ఆ. అ.) కార్యమందు పట్టుదలకలవాఁడు.

అభినియోగము సం. వి. అ. పుం. అభినివేశము, పట్టుదల.

వ. వత్స కార్యాభినియోగ ఏవాస్మాన్ వ్యాకులయతి. ముద్రా. 1. 20 పా.

అభినిర్మించు సం. స. క్రి. నిర్మాణము చేయు, రచించు.

క. పంచమవేదం బభినిర్మించినముని ... భీమ. 3. 75.

అభినిర్ముక్తుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. విడువఁబడినవాఁడు. 2. ఎవఁడు నిద్రించుచుండఁగా సూర్యుఁ డస్తమించునో అట్టివాఁడు.

అభినిర్యాణము సం. వి. అ. న. 1. బయలుదేఱుట, ప్రయాణము. 2. దండెత్తుట.

అభినిర్వృత్తము సం. విణ. (అ.ఆ.అ.) నెఱవేఱినది, నిష్పన్నము.

అభినిర్వృత్తి సం. వి. ఇ. స్త్రీ. నెఱవేఱుట.

అభినివిష్టము సం. విణ. (అ. ఆ. అ.) 1. అభినివేశముగలది, పట్టుదలగలది. 2. ప్రవిష్టము.
శ్లో: గురుభిరభినివిష్టం (గచ్ఛ) లోకపాలానుభావైః. సం. రఘు. 2. 75.
వి. అ. న. పట్టుదల.

అభినివేశము సం. వి. అ. పుం. 1. అవశ్యము చేయవలయుననెడు పట్టుదల. 2. అభిలాషము. 'ప్రియంవదా — తదుత్క్రమస్యా అభిలాషో అభినందితుం.
అనసూయా — తథా యథా భణసి.
ప్రియంవదా-(ప్రకాశం) సఖ దిష్ట్యా అనురూప స్తేఽభినివేశః.' శాకుం. 3. 14 పం.

అభినివేశి సం. విణ. (న్. నీ. న్.) అభినివేశము గలవాఁడు.

అభినిష్పత్తి సం. వి. ఇ. స్త్రీ. 1. నెఱవేఱుట. 2. ఉత్పత్తి, పుట్టుక.

అభినిష్పన్నము సం. విణ. (అ. ఆ. అ.) 1. సిద్ధించినది, నెఱవేఱినది. 2. పుట్టినది.

అభినీతము సం. విణ. (అ.ఆ.అ.) 1. న్యాయముతోఁ గూడినది, యోగ్యము. 2. సంస్కరింపఁబడినది, చక్కఁజేయఁబడినది. 3. అభినయింపఁబడినది. 4. ఎదురుగాఁ దేఁబడినది. 5. క్రోధము గలది. 'అభినీతస్న్యాయయుక్తేస్యాద్దమర్షవతి సంస్కృతే' (వై. ని)

అభినీతి సం. వి. ఇ. స్త్రీ. 1. ప్రియవాక్యాదులతోఁ గూడినయుక్తి. 2. న్యాయము. 3. ఎదురుగాఁ దెచ్చుట. 4. అభినయము.

అభినుతము సం. విణ. (అ. ఆ. అ.) స్తుతింపఁబడినది.

అభినుతి సం. వి. ఇ. స్త్రీ. స్తుతి, పొగడ్త.

అభినుతించె—అభినుతియించు. సం.స.క్రి. స్తుతించు.
గీ. ...ఉదయాద్రికూ ధామనిభమై వెలింగెడు దానిఁ గాంచి, మ్రొక్కి ఋగ్వేదమంత్రసముత్కరమున, నభినుతింపంగ నంత నయ్యండ మనఘ. మార్క. 7. 104.

అభినుతియించు సం. స. క్రి. స్తుతించు, పొగడు.
క. నీసత్త్వ మెఱుంగవుగా, కీసకలములోనఁ జూడ నేవేల్పులు నీతోసరియని బహువిధముల, నాసర్వేశ్వరుఁడు నన్ను నభినుతియింపన్. వరాహ. 10. 86.

అభినేత సం. విణ. (ఋ. త్రీ. ఋ.) అభినయించువాఁడు.

అభినేతవ్యము సం. విణ. (అ. ఆ. అ.) 1. అభినయింపఁదగినది, (దేహచేష్టాదులచేత) అనుకరింపఁ దగినది. 2. ఎదురుగాఁ దేఁ దగినది.

అభినేయము సం.—అభినేతవ్యము.

అభిన్నము సం. విణ. (అ. ఆ. అ.) 1. వేఱుకానిది, ఏకరూపము గలది. 2. విఱువఁబడనిది; పగులఁగొట్టఁబడనిది; చీల్పఁబడనిది. 3. భిన్నము కానిది, పూర్ణము (అంకె.) 4. అసంభిన్నము, అసంగతము, కలియనిది.
శ్లో: రవికిరణ సహిష్ణు స్వేదలేశైరభిన్నం. అపచిత మపి గాత్రం...శాకుం. 2. 4.

అభిపతనము సం. వి. అ. న. 1. మార్కొనుట, మైఁబడుట. 2. ఎదురుగాఁ బోవుట. 3. సమీపించుట.

అభిపత్తి సం. వి. ఇ. స్త్రీ. 1. ఎదురుగాఁ బోవుట. 2. సమీపించుట. 3. నిష్పత్తి సిద్ధి.

అభిపన్నుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. ఎదురుగాఁ బోయినవాఁడు. 2. సమీపించినవాఁడు. 3. ఆపద నొందినవాఁడు. 4. అంగీకరింపఁబడినవాఁడు. 5. తప్పు చేసినవాఁడు. 6. శత్రువుచే ఆక్రమింపఁబడినవాఁడు. 7. శరణు చొచ్చినవాఁడు. 8. దాక్షిణ్యము గలవాఁడు. 9. పొందినవాఁడు.
శ్లో: త్వామనన్యమాకారమభిప్రపన్నః. సం.కిరా. 3. 46.

అభిప్రవర్తనము సం. వి. అ. న. 1. అంతటను ప్రవర్తించుట, 2. (చెమట) పైకి వచ్చుట, స్రవించుట.

అభిప్రవృత్తము సం. విణ. (అ. ఆ. అ.) 1. అంతటను వ్యాపించినది. 2. (కార్యమునందు) ప్రవర్తించినది. 3. జరిగినది.

అభిప్రాయము సం. విణ. (అ. ఆ. అ.) పొందినది, చెందినది. (పాణిని. 1: ౩. 7౨.)
వి. అ. పుం. 1. తలఁపు, ఉద్దేశము. ౨. భావము, తాత్పర్యము. ౩. అభిలాషము.

అభిప్రీతి సం. వి. ఇ. స్త్రీ. 1. సంతోషము, ౨. కోరిక.

అభిప్రేతము సం. విణ. (అ. ఆ. అ.) 1. కోరఁబడినది. ౨. ఉద్దేశింపఁబడినది, తలఁపఁబడినది. 3. ప్రియమైనది. 4. అంగీకృతము, సమ్మతము.

అభిప్లవము సం. వి. అ. పుం. 1. అంతటను వెల్లివిరియుట. ౨. ఉపద్రవము.

అభిప్లుతము సం. విణ. (అ. ఆ. అ.) 1. అంతటను వ్యాపించినది. ౨. అంతటను తడుపఁబడినది. ౩. తిరస్కరింపఁబడినది, అభిభూతము. (శం. ని.)

అభిభవనము సం. వి. అ. న—అభిభవము.

అభిభవము సం. వి. అ. పుం 1. పరాజయము. ౨. తిరస్కారము. ౩. ఆక్రమించుట.

అభిభవించు సం. స. క్రి. పరిభవించు, అవమానించు.

గీ. వాఁడు వరగర్వమునఁ జేసి వాఁడి మిగిలి,
యమరపతిఁ దొట్టి వేల్పుల నభిభవించు.
భార. అర. 4. 401.

గీ. ...పాదముష్టి, యష్టివాక్చిత్తముల గోపు
నభిభవింపకుండవలయు... భార. అను.
౩. 91.

అభిభావకుఁడు సం. విణ. (అ. వికా. అ.) — అభిభావి.

అభిభావనము సం. వి. అ. న. 1. పరాభవింపఁ జేయుట. అవమానింపఁ జేయుట. 2. ఓడింపఁ జేయుట, గెలిపించుట.

అభిభావి సం. విణ. (న్. నీ. న్.) 1. అవమానపఱచువాఁడు. ౨. ఓడించువాఁడు.

అభిభావుకుఁడు సం. విణ. (అ. ఆ. అ.) — అభిభావకుఁడు.

అభిభాషణము సం. వి. అ. న. మాటలాడుట, సంభాషణము.

అభిభాషి సం. విణ. (న్. ణీ. న్.) మాటాడువాఁడు.

అభిభాషించు సం. అ. క్రి. మాటలాడు.

మ. ...వేఱొక్కవిన్నాణితో, నభిభాషింతురు
దుర్మతుల్ జలరుహాస్యల్...మల్ల. శృం.
50.

అభిభూతి సం. వి. ఇ. స్త్రీ. 1. పరాభవము, అవమానము. 2, ఓడించుట. ౩. ఆక్రమించుట.

అభిభూతుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. ఓడింపఁబడినవాఁడు. 2. అవమానింపఁబడినవాఁడు. ౩. ఆక్రాంతుఁడు.

అభిమంత సం. విణ. (ఋ. త్రీ. ఋ.) అభిమాని.

అభిమంత్రకుఁడు సం. విణ. (అ. త్రికా. అ.) అభిమంత్రించువాఁడు.

అభిమంత్రణము సం. వి. అ. న—అభిమంత్రము.

అభిమంత్రణీయము సం—అభిమంత్ర్యము.

అభిమంత్రము సం. వి. అ. పుం. 1. పిలుపు. ౨. మంత్రించుట. ౩. మంత్రమును పఠించుచు చేయువీక్షణాది సంస్కారము.

అభిమంత్రయిత సం. విణ. (ఋ. త్రీ. ఋ.) —అభిమంత్రకుఁడు.

అభిమంత్రించు సం. స. క్రి. 1. పిలుచు.

క. మంత్రపరీక్షార్థం బభిమంత్రించితిఁ గాని
దేవ మదనక్రీడా, తంత్రంబుఁగోరి చీరను,
మంత్రించినతప్పు సైఁచి మఱలు దినేశా.
భాగ. 9. 718.

౨. మంత్రముచే సంస్కరించు.

వ. దానిం బుచ్చుకొని యభిమంత్రించి చండకౌశికుండు బృహద్రథున కిచ్చి యీఫలంబు వలన నీ కొక్కపుత్రుం డుద్భవిల్లు నని చెప్పిన. భార. సభా. 1. 143,

అభిమంత్రితము సం. విణ. (అ. ఆ. అ.) అభిమంత్రింపఁబడినది.

అభిమంత్రితవ్యము సం—అభిమంత్ర్యము.

అభిమంత్ర్యము సం. విణ. (అ. ఆ. అ.) అభిమంత్రింపఁదగినది.

అభిమతము సం. విణ. (అ. ఆ. అ.) 1. సమ్మతము, ఒప్పుకొనఁబడినది. ౨. ఆదరింపఁబడినది. 3. అభీష్టము, ప్రియమైనది. 4. కోరఁబడినది. వి. అ, న. 1. మమకారము. 2. కోరిక. 3. సమ్మతి.

అభిమతి సం. వి. ఇ. స్త్రీ. 1. అభిమానము, మమకారము. 2, ఆదరము. 3. సమ్మతి. 4. అభిలాషము.

అభిమతుఁడు సం. వి. అ. పుం. వల్లభుఁడు, ప్రియుఁడు. శిశు. 10. 9.

అభిమనస్కుఁడు సం. విశే. (అ. ఆ అ.) - కార్యమునకు - అభిముఖమైనమనస్సు కలవాఁడు.

అభిమన్యుఁడు సం. వి. ఉ. పుం. అర్జునునకు సుభద్రయందుఁ బుట్టినకొడుకు.

అభిమరము సం. వి. అ. పుం. 1, యుద్ధము . చంపుట. 3. స్వపక్షమువలనిభయము.

అభిమరుఁడు సం. వి. అ. పుం. ధనాశచేఁ బ్రాణములను లెక్కింపక పులి యేనుఁగు మొదలగు వానితోఁ బోరఁ బూనినవాఁడు.

అభిమర్దనము సం. విశే. (అ. ఈ. అ.) 1. రాయిడిపెట్టునది, మర్దనము చేయునది. 2. బాధపెట్టునది. వి. అ. న. 1. రాయిడి, మర్దనము. 2. బాధ.

అభిమర్దము సం. విశే. (అ. ఆ. అ.) మర్దించునది. వి. అ. పుం. 1, నిష్పీడనము, రాయిడి. 2. యుద్ధము.

అభిమర్శకుఁడు సం. విశే, (అ, ఈ. అ.) 1. తాఁకువాఁడు. 2. (పరస్త్రీని) అంటువాఁడు. చెఱచువాఁడు.

అభిమర్శనము సం. వి. అ. న—అభిమర్శము.

అభిమర్శము సం. వి. అ. పుం. 1, స్పర్శము, తాఁకుట. 2. (పరస్త్రీని) అంటుట, చెఱచుట. (ఉదా: పరదారాభిమర్శము.)

అభిమర్శించు సం. స. క్రి. 1. తాఁకు. 2. పొందు.

క. క్లేశంబును సౌఖ్యంబును, నాఱువునను గుంభ
జన్ముఁ డభిమర్శించెన్, గాశీవిరహము
దక్షిణ, కాశీసంగమము వరుసఁ గలిగిన
కతనన్. కాశీ. 3. 26.

అభిమాదము సం. వి. అ. పుం. మత్తు.

అభిమానకత్తె మి. విశే. (అభిమానము+కత్తె) అభిమానము గలయాఁడుది, మానిని.

ద్వి. అభిమానకత్తెదానగుట...బస. పు. 5.53.

అభిమానము సం. వి. అ. పుం. 1. ధనవంశకులాదులవలనఁ గలుగుదర్పము, గర్వము. 2. ప్రేమము. 3. ఆత్మగౌరవము.

శ్లో. సదాభిమానైకధనాహి మానినః. శిశు. 1. 67.

4. జ్ఞానము. (కే. ని. వై. ని.) 5. మానము. స్త్రీలకు ప్రియునియెడఁగలుగు కోపవిశేషము- 6. పగ తీర్చుకొనుట. వైరనిర్యాతనము. సం. కిరా. 2. 19. 7. హింస.

అభిమాని సం. విశే. (న్. నీ. న్.) అభిమానము గలవాఁడు.

అభిమానించు సం. స. క్రి. అభిమానముతోఁ జూచు, తనదియనుకొను.

మ. అభిమానింపఁగ మీర లేడ్వురుఁ బ్రతిష్ఠాసంభవ
కాలంబున, దభిషేకించిన తిగ్మభానుఁడును
నేకాగ్రక్రియన్ మించువాఁడు... భీమ.
4. 207.

క. తను నభిమానించినయది, మనమగుటన్ బుద్ధి
వలన మఱిదోఁచినవెల్లను మిథ్యగా నెఱిఁ
గిన, ననఘా దేహాభిమాన మంతయు నడఁ
గున్. సమీ. 4. 107.

అభిమానితము సం. విశే. (అ. ఆ. అ.) అభిమానము గలది. వి. అ. న. సంభోగము, సురతము.

అభిమాయుఁడు సం. విశే. (అ. ఆ. అ.)—అవిద్యను పొందినవాఁడు – ఇతికర్తవ్యతామూఢుఁడు, కర్తవ్యాంశము ఎఱుఁగనివాఁడు.

అభిముఖుఁడు సం. విశే. (అ. ఆ, ఈ. అ—ముఖము స్వాంగము కానప్పుడు స్త్రీలింగ మాకారాంతమే యగును. ఉదా: అభిముఖాశాలా.) 1. ఎదురుమొగమైనవాఁడు, సమ్ముఖుఁడు. 2. సిద్ధముగా నున్నవాఁడు. 3. అనుకూలుఁడు. (వ్యతి - విముఖుఁడు,)

అభిమృష్టము సం. విశే. (అ. ఆ. అ.) 1. తాఁకఁబడినది. 2. తుడువఁబడినది, శుద్ధి చేయఁబడినది.

అభియాత సం. విశే. (ఋ. త్రీ. ఋ.) 1. ఎదురుగాఁ బోవువాఁడు. 2. యుద్ధమున ఎదుర్కొనువాఁడు. (శత్రువు)

అభియాతి సం. వి. ఇ. పుం. శత్రువు. స్త్రీ. ఎదుర్కొనుట.

అభియానము సం. వి. అ. న. 1, ఎదురుగాఁ బోవుట. 2. మార్కొనుట.

అభియాయి సం. విశే. (న్. నీ. న్.)—అభియాత.

అభియుక్తుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. ఆసక్తుఁడు. 2. పండితుఁడు. 3. ఆప్తుఁడు. 4. ఎదుర్కొనఁబడినవాఁడు. 5. శత్రువుచే నిరోధింపఁబడినవాఁడు. 6. ప్రతివాది. 7. నియుక్తుఁడు, ప్రేరుపింపఁబడినవాఁడు. 8. కూడినవాఁడు.

అభియోక్త సం. విశే. (ఋ. త్రీ. ఋ.) 1. ఎదిరించువాఁడు. 2. నేరము మోపువాఁడు, వ్యాజ్యము తెచ్చువాఁడు (వాది)

అభియోక్తవ్యుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. నిషేధింపఁదగినవాఁడు. 2. నేరము మోపఁదగినవాఁడు (ప్రతివాది.) 3. కూర్పఁదగినవాఁడు. 4. ఎదుర్కొనఁదగినవాఁడు.

అభియోగము సం. వి. అ. పుం. 1. పూనిక, ఉత్సాహము. 2. ఆసక్తి. 3. పాండిత్యము. 4. పట్టుదల. 5. వ్యాజ్యము 6. శత్రువు నెదురించుట. 7. నిరోధము, ముట్టడి. 8. శపథము.

అభియోగి సం. విశే. (న్. నీ. న్.) 1. పూనికగలవాఁడు. 2. ఎదిరించువాఁడు, 3. ముట్టడించు వాఁడు 4. వ్యాజ్యము తెచ్చువాఁడు. (వాది) 5. కూర్చువాఁడు,

అభియోగించు సం. స. క్రి. (పగచే) చెప్పు.

మ. అభియాతుల్ మొదలీమతంబునకు మాయా
వాదు లాద్రియదు, వ్యర్థభవాం బిది మేరు
వంతయిన మాయ ణమిథ్య లేదంద్రు పెల్లభి
యోగింపుదు రన్యదుష్కృతము గోరం
తైనఁ గొండంతగా... వైజ. 4. 99.

అభియోజనము సం. వి. అ. న. 1. కట్టినదానిని మరల బిగించి కట్టుట, 2. ఎదిరించుట, 3. వ్యాజ్యముతెచ్చుట.

అభియోజ్యుఁడు సం.—అభియోక్తవ్యుఁడు.

అభిరక్ష సం. వి. ఆ. స్త్రీ. పూర్ణముగా రక్షించుట.

అభిరక్షకుఁడు సం. విశే. (అ. ఇకా. అ.) పూర్ణముగా రక్షించువాఁడు

అభిరక్షణము సం. వి. అ. న.—అభిరక్ష.

అభిరక్షిత సం. విశే. (ఋ. త్రీ. ఋ.) పూర్ణముగా రక్షించువాఁడు.

అభిరక్షితుఁడు సం. విశే. (అ. ఆ. అ.) పూర్ణముగా రక్షింపఁబడినవాఁడు

అభిరతి సం. వి. ఇ. స్త్రీ. ఆసక్తి.

అభిరతుఁడు సం. విశే. (అ. ఆ. అ.) అత్యంతాసక్తుఁడు.

అభిరాట్టు (టు) సం. విశే. (ట్,) మిక్కిలి ప్రకాశించువాఁడు. వి. ట్. పుం. అధీశ్వరుఁడు సమ్రాట్టు.

అభిరాద్ధుఁడు సం. విశే. (అ. ఆ. అ.) ఆరాధింపఁబడినవాఁడు.

అభిరామము సం. విశే. (అ. ఆ. అ.) ప్రియము, మనోహరము, ఇంపయినది

అభిరుచి సం. వి. ఇ. స్త్రీ. 1. అత్యంతమైన రుచి; రుచి. 2. అత్యంతాసక్తి, ప్రీతి. 3. కాంతి.

అభిరుచితుఁడు సం. విశే. (అ. ఆ. అ.) మిక్కిలి యిష్టుఁడు. వి. అ. పుం. ప్రియుఁడు, వల్లభుఁడు.

అభిరుచిరము సం. విశే. (అ. ఆ. అ.) మనోహరమైనది, ఇంపైనది.

అభిరుతము సం. వి. అ. న. ధ్వని, పక్షి మొదలగువానికూఁత.

అభిరూపము సం. విశే. (అ. ఆ. అ.) 1. అనురూపము, తగినది. 2. మనోహరము, ఇపయినది.

అభిరూపుఁడు సం. విశే. (చూ. అభిరూపము.) వి. అ. పుం. 1. చంద్రుఁడు. 2. శివుఁడు. 3. విష్ణువు. 4. మన్మథుఁడు. 5. పండితుఁడు.

అభిలంఘనము సం. వి. అ. న. 1. దాఁటుట. 2. (శత్రువుల)పైఁ బడుట. 3. అతిక్రమించుట, మీఱుట,

అభిలక్షితము సం. విశే. (అ. ఆ అ.) 1. చూడఁబడినది. 2. ఆలోచింపఁబడినది. 3. చిహ్నితము, గుఱుతులుగలది.

అభిలషణము సం. వి. అ. న. కోరిక, ఇచ్ఛ.

అభిలషణీయము సం. – అభిలషితవ్యము.

అభిలషత్ సం. శత్రు. కోరుచున్న.

అభిలషమాణము సం. విణ. (అ. ఆ. అ.) కోరుచున్నది.

అభిలషించు సం. స. క్రి. వాంఛించు, కోరు.

గీ. ...ఎట్లు ముక్తి యభిలషించెదు...మార్క. 6. 323.

అభిలషిత సం. విణ. (ఋ. త్రీ. ఋ.) — అభిలాషకుఁడు.

అభిలషితము సం. విణ. (అ. ఆ. అ.) కోరఁబడినది. వి. అ. న. కోరిక.

అభిలషితవ్యము సం. విణ. (అ. ఆ. అ.) కోరఁదగినది.

అభిలష్యత్ సం. శత్ర. కోరుచున్న.

అభిలష్యమాణము సం. విణ. (అ. ఆ. అ.) 1. కోరుచున్నది. 2. కోరఁబడుచున్నది.

అభిలాపము సం. వి. అ. పుం. 1. కథనము, చెప్పుట. 2. మాట.

అభిలావము సం. వి. అ. న. కోయుట.

అభిలాష(ము) సం. వి. అ. పుం. కోరిక.

అభిలాషకుఁడు సం. విణ. (అ. షికా. అ.) అభిలషించువాఁడు, కోరువాఁడు.

అభిలాషి సం. విణ. (న్. ణీ. న్.) అభిలషించువాఁడు.

అభిలాషుకుఁడు సం. విణ. (అ. ఆ. అ)—అభిలాషకుఁడు.

అభిలాష్యము సం. — అభిలషితవ్యము.

అభిలీనము సం. విణ. (అ. ఆ. అ.) 1. అణఁగియున్నది. 2. వ్యాప్తము.

శ్లో. తదీయమానీలముఖం స్తనద్వయం, తిరశ్చ
కార భ్రమరాభిలీనయోః, సుజాతయోః
పంకజకోశయోశ్శ్రియం...సం. రఘు. 3.8.

అభిలూత సం. వి. ఆ. స్త్రీ. ఒకవిధమైన సాలెపురుగు.

అభివందనము సం. వి. అ. న. ప్రణామము, నమస్కారము.

అభివర్ణనము సం. వి. అ. న. 1. పొగడుట. 2. వివరించుట.

అభివర్ణనీయము సం.—అభివర్ణ్యము.

అభివర్ణించు సం. స. క్రి. 1. వివరించు, తెలుపు.

వ. మధ్యమాధమోత్తమః విత్వ బుతాంతమ్ము
బులు నభివర్ణించి...వరాహ. 1. 17.

క. అనఘా యతుఁముతెలుఁగు నభివర్ణింతున్.
భార. శాం. 6. 57.

2. స్తుతించు.

క. ...అగ్రాహ్యాకారుఁడయి వెలఁగుచుండియు
[illegible] నప్పద్మనాభు నభివర్ణింతున్. భార.
శాం. 4. 227.

అభివర్ణితము సం. విణ. (అ. ఆ. అ.) 1. పొగడఁబడినది. 2. వివరింపఁబడినది.

అభివర్ణ్యము సం. విణ. (అ. ఆ. అ.) 1. పొగడఁదగినది. 2. వివరింపఁదగినది.

అభివర్తనము సం. వి. అ. న. 1. ఎదురుగా వచ్చుట. 2 ఎదిరించుట, మార్కొనుట.

అభివర్తి సం. విణ. (న్. నీ. న్.) 1. మార్కొనువాఁడు. 2. ఎదురుగా వచ్చువాఁడు.

అభివర్షణము సం. వి. అ. న. 1. కురియుట. 2. తడుపుట.

అభివర్షి సం. విణ. (న్. ణీ. న్.) 1. వర్షించునది. 2. తడుపునది.

అభివర్షించు సం. అ. క్రి. వానకురియు.

మ....ప్రావృడ్వారిదం బెల్లచో,నభివర్షింపఁగఁ
జాతకంబునకు నాల్గైదంబుబిందుల్ గదా,
లభియించున్...మల్ల. నీతి. 90.

స. క్రి. కురియు.

అభివాదకుఁడు సం. విణ. (అ. దికా. అ.) మ్రొక్కువాఁడు.

అభివాదనము సం. వి. అ. న. — అభివాదము.

అభివాదనీయుఁడు సం. — అభివాద్యుఁడు.

అభివాదము సం. వి. అ. పుం. తనగోత్రనామములు చెప్పి పాదములకు నమస్కరించుట.

అభివాదయిత సం. విణ. (ఋ. త్రీ. ఋ.)—అభివాది.

అభివాది సం. విణ. (న్. నీ. న్.) నమస్కరించువాఁడు.

అభివాద్యుఁడు సం. విణ. (అ. ఆ. అ,) నమస్కరింపఁదగినవాఁడు.

అభివిఖ్యాతము సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి ప్రసిద్ధమైనది.

అభివిధి సం. వి. ఇ. పుం. అభివ్యాప్తి, అవధిగాఁ జెప్పబడిన విషయము ప్రధానవిషయములో నంతర్గత మగుట. (వ్యతి. మర్యాద-చూ. ఆ.)

అభివినీతుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. మంచి నడవడిగలవాఁడు. 2. శిక్షితుఁడు, బోధింపఁబడినవాఁడు.

అభివినుతించు సం. స. క్రి. పొగడు.

క. ...సమస్తేశ్వరి యైనయోగనిద్రను, హరి బోధార్థముగ నిట్టు లభివినుతించెన్. మార్క. 6. 27.

అభివిశ్రుతుఁడు సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి ప్రసిద్ధుఁడు.

అభివీక్షణము సం. వి. అ. న. 1. చూచుట. 2. చూపు.

అభివీక్షించు సం. స. క్రి. చూచు.

వ. ...ఒక్క వణిక్కన్య ననన్యసామాన్యరూపాభిశోభిత యవుదాని నభివీక్షించి తదాసక్తచిత్తుండై ...మార్క. 7. 205.

అభివృద్ధి సం. వి. ఇ. స్త్రీ. పెంపు, పెరుఁగుట.

అభివృష్టము సం. విణ. (అ. ఆ. అ.) 1. వర్షింపఁబడినది. 2. తడుపఁబడినది.

శ్లో. స్థలీ నవాంభఃపృషతాభివృష్టా. సం. రఘు. 7. 69.

3. వర్షించినది.

అభివేష్టించు సం. స. క్రి. చుట్టుకొను.

వ. జరాసంధుండు సవ్యమండలభ్రమణంబుల నభివేష్టించిన ముష్టికాంతకుం డవ్వెరవు గణియింపక దక్షిణభ్రమణమండలంబులఁ జుట్టుకొని తిరుగ నిరువురకైదువులు నొండొంటిఁ దాఁకి...హరి. ఉ. 2. 61.

అభివ్యంజనము సం. వి. అ. న. ప్రకటించుట.

అభివ్యక్తము సం. విణ. (అ. ఆ. అ.) స్పష్టము, తెల్లము.

అభివ్యక్తి సం. వి. ఇ. స్త్రీ. 1. బయలుపడుట; స్ఫుటమగుట. 2. ప్రతిబింబము.

శా. (శ్రీభూపుత్రి) వివాహవేళ నిజమంజీరాగ్రరత్నస్థలీ, లాభివ్యక్త వరాంఘ్రిరేణుభవకన్యాలీల యందు న్మదిఁ, దా భావింప... వసు. 1. 1.

అభివ్యాపకము సం. విణ. (అ. విశే. అ.) 1. అంతటను వ్యాపించునది. 2. (వ్యాక) ఆధారభేదము (ఔపశ్లేషికము వైషయికము అభివ్యాపకము అని ఆధారములు మూఁడు.)

అభివ్యాపి సం. విణ. (న్. నీ. న్.) అంతటను వ్యాపించునది.

అభివ్యాపించు సం. స. క్రి. వ్యాపించు; ఆక్రమించు.

వ. ...బ్రహ్మాండం బంతయు నద్దేవి తాన యభివ్యాపించియుండు. మార్క. 6. 247.

వ. ఇంద్రానుజుండవై త్రివిక్రమంబులఁ ద్రిజగంబుల నభివ్యాపించిన విశ్వరూపధరుండవు... భార. అర. 1. 127. (శ్లో. శిశుర్భూత్వా దివం ఖం చ పృథివీం చ పరంతప, త్రిభిర్విక్రమణైః కృష్ణ క్రాంతవానసి. సం. భార. అర. 12. 27.)

అభివ్యాప్తి సం. వి. ఇ. స్త్రీ. అంతటను వ్యాపించుట.

అభివ్యాప్యము సం. విణ. (అ. ఆ. అ.) అంతటను వ్యాపింపఁదగినది.

అభివ్యాహరణము సం. వి. అ. న. 1. చెప్పుట. 2. ఉచ్చరించుట. 3. మాట.

అభివ్యాహారము సం—అభివ్యాహరణము.

అభివ్యాహారి సం. విణ. (న్. నీ. న్.) 1. చెప్పునది. 2. ఉచ్చరించునది.

అభిశంక సం. వి. ఆ. స్త్రీ. 1. సంశయము. 2. భ్రమము. 3. భయము.

అభిశంకితము సం. విణ. (అ. ఆ. అ.) 1. సందిగ్ధము. 2. భ్రాంతము. 3. భయపడినది.

అభిశంసకుఁడు సం. విణ. (అ. విశే. అ.) 1. దూషించువాఁడు. 2. నేరము మోపువాఁడు.

అభిశంసనము సం. వి. అ. న. 1. దూషించుట. 2. నేరము మోపుట.

అభిశంసి సం. విణ. (న్. సీ. న్.)—అభిశంసకుఁడు.

అభిశపనము సం. వి. అ. న—అభిశాపము.

అభిశస్తము సం. వి. అ. న—అభిశస్తి.

అభిశస్తి సం. వి. ఇ. స్త్రీ. 1. దూఱుట, అపవాదము. 2. యాచన.

అభిశస్తుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. లేనినింద మోపఁబడినవాఁడు. 2. పీడింపఁబడినవాఁడు.

అభిశాపము సం. వి. అ. పుం. 1. శాపము, తిట్టు. 2. లేని నేరము మోపుట.

అభిశీతము సం. విణ. (అ. ఆ. అ.) శీతస్పర్శము గలది. చల్లనిది.

అభిశీనము సం. విణ. (అ. ఆ. అ.) పేరినది, గడ్డకట్టినది.

అభిశోకము సం. వి. అ. పుం. మిక్కుటమైన దుఃఖము.

అభిశోచనము సం. విణ. (అ. ఆ. అ.) దుఃఖింపఁజేయునది. వి. అ. న. మిక్కుటమైనశోకము.

అభిశోచము సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి దుఃఖము కలిగించునది.

అభిశ్యానము సం—అభిశీనము.

అభిశ్రవణము సం. వి. అ. న. శ్రాద్ధభోక్తలు భుజించునప్పుడు చేయువేదమంత్రపఠనము.

అభిషంగము సం. వి. అ. పుం. 1. ఆసక్తి. 2. పరాభవము, అవమానము. 3, తిట్టు. 4. శపథము, ఒట్టు. 5. దుఃఖము. 6. భూతాద్యావేశము. 7. లేనినింద మోపుట. 8. సంసర్గము.

అభిషంజనము సం. వి. అ. న—అభిషంగము.

అభిషవణము సం. వి. అ. న—అభిషవము.

అభిషవణి సం. వి. ఈ. స్త్రీ సోమరసము తీయుటకుపయోగించుసాధనము.

అభిషవము సం. వి. అ. పుం. 1. (సోమరసము మొదలగునవి) పిండుట. 2. సారాయి మొదలగు వానిని చేయుట. 3, యజ్ఞాంగస్నానము. 4. స్నానము. 5. సోమరసముత్రాగుట. 6. యజ్ఞము.

న. 1. కల్లుతేట. 2. పులికడుగు.

అభిషావకుఁడు సం. వి. అ. పుం. సోమరసము తీయుఋత్విక్కు.

అభిషిక్తుఁడు సం. విణ. (అ. ఆ అ.) 1. తడుపఁబడినవాఁడు. 2. స్నానము చేయింపఁబడినవాఁడు. 3. స్నానము చేసినవాఁడు. 4. పట్టాభిషేకము చేయఁబడినవాఁడు.

అభిషుతము సం. విణ. (అ. ఆ. అ.) పిండఁబడినది, నిష్పీడితము, (సోమాది) వి. అ. న. పులికడుగు.

అభిషేకము సం. వి. అ. పుం. 1. తడుపుట. 2. స్నానము చేయించుట. (ఉదా: రుద్రాభిషేకము, తైలాభిషేకము) 3. పట్టాభిషేకము, రాజులకు పట్టము గట్టునప్పుడు చేయించుస్నానము. 4. స్నానము, 5. స్నానార్థమగుజలము.

అభిషేకించు సం. స. క్రి. 1. స్నానము చేయించు.

క. సన్నిటిగంధజలమున, నన్నయతల్లి ప్రధానుఁ
డభిషేకింపన్, కన్నపపుక్కిటినీటను, గన్న
యరోచకము వాయఁ గఱకంఠునకున్.
భీమ. పీఠ. 52.

2. పట్టాభిషిక్తునిచేయు.

ప. నాగేంద్రత్వమునకు వాసుకి నభిషేకించిరి.
భార. శల్య. 2. 159.

అభిషేక్త సం. విణ. (ఋ. త్రీ. ఋ.) అభిషేకము చేయువాఁడు.

అభిషేచనము సం. వి. అ. న.—అభిషేకము.

అభిషేచనీయుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. అభిషేకమునకుఁ దగినవాఁడు. 2. పట్టాభిషేకమునకుఁ దగినవాఁడు.

అభిషేచ్యుఁడు సం, —అభిషేచనీయుఁడు.

అభిషేణనము సం వి. అ. న. యుద్ధార్థము శత్రువునకెదురుగా సేనతోఁ బోవుట.

అభిష్టవము సం. వి. అ. పుం. స్తోత్రము.

అభిష్టుతము సం. విణ. (అ. ఆ. అ.) స్తుతింపఁబడినది.

అభిష్యందనగరము సం. వి. అ. న. శాఖానగరము, పేఁట.

అభిష్యం(స్యం)ది సం. విణ. (న్. సీ. న్. మా. అభిస్యందము.) కాఱునది, స్రవించునది.

అభిష్వంగము సం. వి. అ. పుం. 1. అభిరుచి, ఆశ్యాసక్తి. 2. ఆత్మభిన్న మగుదేహాదులయందుఁ గలిగెడియహం బుద్ధి. 3. మిక్కిలికలయిక.

అభిసంచారి సం. విశ. (న్. ఈ. న్.) 1. తిమ్మరుువాఁడు. 2. చంచలుఁడు.

అభిసంతాపము సం. వి. అ. పుం. 1. అభిశాపము తిట్టుట. 2. మిక్కుటమగుబాధ. 3. యుద్ధము.

అభిసంధ సం. వి. ఆ. స్త్రీ—అభిసంధి.

అభిసంధకుఁడు సం. విశ. (అ. ధికా అ.) - అభిసంధుఁడు.

అభిసంధానము సం. వి. అ. న—అభిసంధి.

అభిసంధాయము సం. వి. అ. పుం. అభిసంధి.

అభిసంధి సం. వి. ఇ. పుం. 1. ప్రతిజ్ఞ. 2. ఉద్దేశము; అభిప్రాయము. 3. ఒడంబడిక, సంధి. 4. వంచనము. 5. కూడిక.

అభిసంధుఁడు సం. విశ. (అ. ఆ. అ.) 1. పరగుణమును స్తైన్యమును తెలిసికొనువాఁడు, నిందించువాఁడు 2. వంచకుఁడు, మోసగాఁడు.

అభిసంపన్నము సం. విశ. (అ. ఆ అ.) సంసిద్ధము, పూర్తిగా నెఱవేఱినది.

అభిసంపాతము సం. వి. అ. పుం. 1. పడుట. 2. ఒకనది మఱియొకనదిలోఁ బడుట, నదులకలయిక. 3. యుద్ధము.

అభిసంశ్రయము సం. వి. అ. పుం. ఆశ్రయము, ప్రాపు.

అభిసంహితము సం. విశ. (అ. ఆ. అ.) 1. ఉద్దేశింపఁబడినది. 2. కూర్పఁబడినది.

అభిసరణము సం. వి. అ. న. నాయకుఁడు నాయికకొఱకుఁ గాని నాయిక నాయకునికొఱకుఁ గాని సంకేతస్థానమునకుఁ బోవుట.

అభిసరించు సం. స. క్రి. (నాయిక నాయకునిగాని నాయకుఁడు నాయికనుగాని సంకేతస్థలమునఁ గూడుటకై) అనుగమించు, వెంబడించు

గీ. రేయి నిజనాథు నభిసరించిపోయి, తెల్లవాఱఁగ మఱల నేతెంచి చేరఁగఁ, బలుచఁ జీఁకటుల యందుఁ దలఁగిపోవఁ, దెల్లమిగఁ గానఁగానయ్యె నెల్లదిశలు. కవిక. 4.182.
(ఇట 'పోయి' అనునది ఘటకక్రియ.)

అభిసరుఁడు సం. వి. అ. పుం. 1. అనుచరుఁడు, సేవకుఁడు. 2. సహాయుఁడు, సహచరుఁడు.

అభిసర్గము సం. వి. అ. పుం. సృష్టి.

అభిసర్జనము సం. వి. అ. న. 1. దానము. 2. చంపుట.

అభిసర్త సం. విశ. (ఋ. త్రీ. ఋ.)—అభిసారి.

అభిసాంత్వనము సం. వి. అ. న. బతిమాలుట.

అభిసాంత్వము సం. వి. అ. పుం. బతిమాలుట.

అభిసారణము సం. వి. అ. న. నాయకుఁడు నాయికను గాని నాయిక నాయకుని గాని సంకేతస్థానమునకు రప్పించుకొనుట.

అభిసారము సం. వి. అ. పుం. 1. నాయకుఁడు నాయికను గాని నాయిక నాయకుని గాని ఉద్దేశించి సంకేతస్థానమునకుఁ బోవుట. 2. నాయికానాయకుల సంకేతస్థానము.

శ్లో: త్వరితముపైతి న కథమభిసారం, హరిరితి వదతి సఖీమనువారం. గీతగో. 6. 5.

3. యుద్ధము. 4. ముట్టడి.

శ్లో: శ్లోఽభిసారః ఘోషస్వనః. సం, రామా.

5. సాహాయ్యము. 6. శక్తి.

అభిసారి సం. విశ. (న్. ఈ. న్.) 1. అభిసరించువాఁడు. 2. అనుచరుఁడు. 3. ఎదురుగాఁబోవువాఁడు. 4. ఎదుర్కొనువాఁడు.

అభిసారిక సం. వి. ఆ. స్త్రీ. 1. ప్రియుని గూర్చి సంకేతస్థానమునకుఁబోవునాయిక. 2. ప్రియుని సంకేతస్థానమునకు రప్పించుకొను నాయిక.

అభిసారిణి సం. వి. ఈ. స్త్రీ—అభిసారిక.

అభిసారుఁడు సం. వి. అ. పుం. 1. అనుచరుఁడు. 2. సహచరుఁడు.

అభిస్ఫురితము సం. విశ. (అ. ఆ అ.) పూర్తిగా వికసించినది. (పువ్వు, మొ.)

అభిస్యం(ష్యం)దము సం. వి. అ. పుం. (అప్రాణివాచకము కర్త యగునపుడు రెండురూపములు నుండును. తక్కినపట్ల "అభిస్యందము" అను సకారయుక్తరూపము మాత్రమే యుండును.) 1. కాఱుట, స్రవించుట. 2. కన్నులనుండి నీరు మున్నగునవి కాఱురోగవిశేషము. 3. జాఱుట. 4 అతిరేకము, ఎక్కువగా నుండుట.

అభిహతము సం. విణ. (అ. ఆ. అ.) 1. కొట్టఁబడినది. 2. (గణిత) గుణింపఁబడినది. 3. బాధింపఁబడినది. (ఉదా: శోకాభిహతము.)

అభిహతి సం. వి. ఇ. స్త్రీ. 1. దెబ్బ. 2. బాధించుట. 3. (గణిత) గుణించుట.

అభిహరణము సం. వి. అ. న. 1. దగ్గఱకు తీసికొని వచ్చుట. 2. దొంగిలించుట. 3. అరణము, వివాహకాలమున కన్యకిచ్చు ద్రవ్యము.

అభిహరము సం. వి. అ. పుం. తీసికొనిపోవుట, దొంగిలించుట.

అభిహర్త సం. విణ. (ఋ. ర్త్రీ. ఋ.) బలవంతముగా పట్టుకొని పోవువాఁడు

అభిహవము సం. వి. అ. పుం. 1. పిలుపు, 2. హోమము

అభిహారము సం. వి. అ. పుం. 1. మారొగ్గనుట, పైఁబడుట. 2. దొంగిలించుట. 3. [illegible]. 4. ఆయుత్తపడుట, సన్నాహము.

అభిహాసము సం. వి. అ. పుం. పరిహాసము.

అభిహితాన్వయవాదము సం. వి. అ. పుం. వాక్యమునందలి పదములు తమతమ ప్రత్యేకార్థములను తెలిపిన పిమ్మట వాని సమన్వయము వాక్యార్థమును దెలుపును–అను భాట్టుల వాదము. (వ్యతి- అన్వితాభిధానవాదము.)

అభిహితి సం. వి. ఇ. స్త్రీ. చెప్పుట.

అభిహూతి సం. వి. ఇ. స్త్రీ. పిలుపు.

అభీకుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. ఉత్సుకుఁడు. తమకపడువాఁడు. 2. కాముకుఁడు. 3. భయము లేనివాఁడు. 4. భయంకరుఁడు, క్రూరుఁడు. వి. అ. పుం. 1 ప్రియుఁడు, భర్త. 2. కవి 3. ఒడయఁడు, ప్రభువు.

అభీక్ష్ణము సం. విణ. (అ. ఆ. అ.) 1. మాటిమాటికి అగునది, సారెసారెకు సంభవించునది, 2. ఎడతెగనిది, సతతము 3. అతిశయితము, అధికము. క్రి. విణ 1 మాటిమాటికి, ఎడతెగకుండ ఎప్పుడును. 2. మిక్కిలి

అభీఘాతము సం- అభిఘాతము

అభీతి సం. విణ. (ఇ.) భయము లేనివాఁడు. వి. ఇ. స్త్రీ. భయములేమి.

అభీప్సితము సం. విణ. (అ. ఆ. అ.) అభీష్టము, కోరఁబడినది. వి. అ. న. కోరిక.

అభీప్సు సం. విణ. (ఉ.) కోరువాఁడు.

అభీరపల్లి సం. వి. ఇ. ఈ. స్త్రీ. గొల్లపల్లె.

అభీరుఁడు సం. వి. అ. పుం. ఆలకాపరి, గొల్ల.

అభీరు(లు)కుఁడు సం. విణ. (అ. ఆ. అ.) అభీరువు, భయము లేనివాఁడు.

అభీరుపత్త్రి. సం. వి. ఈ. స్త్రీ. శతావరి, పిల్లపీఁచర (వృ. వి.)

అభీరువు సం. విణ. (ఉ.) భయము లేనివాఁడు. వి. ఉ. స్త్రీ పిల్లపీఁచర, శతావరి (వృ. వి.) న. యుద్ధస్థానము.

అభీషు(శు)వు సం. వి. ఉ. పుం. 1. అశ్వాదుల పగ్గము, 2. కళ్లెపుత్రాడు. 3. కిరణము. (తెలుఁగులో ఒకచోట 'అభిషువు' అని హ్రస్వరూపము కలదు కాని అది చింత్యము.)

మ. అగళద్దుర్భర తీక్ష్ణ భాస్వదభిషువ్యాఘ్రఘోర
పానతృష [illegible] శ్రమగమ స్ఫురిత [illegible]. ...ఉష్ణా
గమమయ్యెఁ దొల్లి [illegible]
[illegible]. వే. పంచ. 3. 68.

అభీష్ట సం. వి. ఆ. స్త్రీ. 1. ప్రియురాలు. 2. తాంబూలపల్లి (వృ.వి.).

అభీష్టము సం. విణ. (అ. ఆ. అ.) 1. కోరఁబడినది. 2. ఇష్టమైనది. వి. అ. న. 1. ఇష్టవస్తువు. 2. కోరిక.

అభుక్తమూలము సం. వి. అ. న. (జ్యోతి) జ్యేష్ఠకడపటి యొకగడియయును మూల మొదటి యొకగడియయును గలసినకాలము. (జ్యేష్ఠకడపటి రెండుగడియలును మూల మొదటి రెండు గడియలును గలిసిన కాలము అని కొందఱు.)

అభుగ్నము సం. విణ. (అ. ఆ. అ.) 1. వంకర కానిది, సక్కనైనది. 2. ఆరోగ్యము గలది.

అభూతతద్భావము సం. వి. అ. పుం. ఒకపదార్థము ఈవఱకు లేనిరూపమును పొందుట. (పుత్త్రీకృతము–పుత్త్రుఁడు కానిది పుత్త్రుఁడుగాఁ జేయఁబడినది. మొదట లేనిపుత్త్రత్వము పిమ్మట వచ్చినది. కనుక ఇట అభూతతద్భావము కలదు.)

అభూతపూర్వము సం. విశే. అ. ఆ. అ.) ఈవఱకు లేనిది, అపురూపము.

అభూతము సం. విశే. (అ. ఆ. అ.) 1. గతింపనిది. 2. లేనిది. 3. కల్లయైనది.

అభూతాహరణము సం. వి. అ. న. ప్రస్తుతమునకు ఉపయోగపడునట్లు నెపముపెట్టి చెప్పుమాట (ఇది నాటకమున గర్భసంధ్యంగములలో నొకటి-ధర్మరాజు ఏనుఁగుచావు నెపముగాఁ గొని అశ్వత్థామ చచ్చెనని ద్రోణునితో జెప్పిన మాట యిట్టిది.)

అభూతి సం. వి. అ. స్త్రీ. 1. అభావము. 2. దారిద్ర్యము.

అభూమము సం. విశే. (న్. న్, మ్మి, అ. న్.) అధికము కానిది, స్వల్పము

అభూమి సం. వి. ఇ. ఈ. స్త్రీ. 1. అనాశ్రయము, అవిషయము (అభూదభూమిః ప్రతిపక్షజన్మనాం, భియాం. సు. శిశు, 1 42.) 2. అప్రశస్తభూమి 3. భూమికానిపదార్థము.

అభేదము సం. విశే. (అ. ఆ. అ.) భేదము లేనిది. వి. అ. పుం. ఏకీభావము, భేదములేమి.

అభేద్యము సం. విశే. (అ. ఆ. అ.) భేదింపశక్యము గానిది. వి. అ. న. వజ్రము.

అభోజనము సం. వి. ఇ. న. పస్తు, ఉపవాసము.

అభౌతికము సం. విశే. (అ. ఈ. అ.) స్థూలభూతములచేఁ గలుగనిది.

అభ్యంగము సం. వి. అ. పుం. తలంటు; ఒడలికి నూనె మొదలగునవి రాచుట.

అభ్యంజనము సం. వి. అ. న. 1. అభ్యంగము, తలంటు. 2. చమురు. 3. కంటికి కాటుక పెట్టుట. 4. కాటుక.

అభ్యంజనీయము సం. విశే. (అ. ఆ. అ.) 1. అలందుటకుఁ దగినది (చందనాదికము) 2. రాచుటకుఁ దగినది. (తైలఘృతాదికము)

అభ్యంతరము సం. విశే. (అ. ఆ. అ.) 1, లోపలిది. (వ్యతి: బాహ్యము) 2. అభిజ్ఞము, తెలిసినది. 'భర్తుఃసంగీతేఽభ్యంతరేస్వః' మాళవి. 5. 140; 3. ఆంతరంగికము, దగ్గఱి సంబంధము గలది. వి. అ. న. 1. రెంటినడిమిచోటు. 2. నడిమికాలము. 3. అంతఃకరణము. 4. అడ్డు, ఆటంకము.
(ఈయర్థమున తెనుఁగులోనే వాడుక.)

అభ్యంతరారాముఁడు సం. విశే. (అ. ఆ. అ.) ఆత్మారాముఁడు, యోగి.

అభ్యంతరీకరణము సం. వి. అ. న. 1. నడుమనుండునట్లు చేయుట. 2. విద్యాదులందుఁ బ్రవేశపెట్టుట. 3. దగ్గఱిసంబంధిగాఁ జేయుట.

అభ్యక్తము సం. విశే. (అ. ఆ. అ.) 1. తైలాదులచే) అంటఁబడినది, అభ్యంజనము చేయఁబడినది. 2. (చందనాదులచే) పూయఁబడినది.

అభ్యగ్రము సం. విశే. (అ. ఆ. అ.) 1. దగ్గఱిది. 2. క్రొత్తది, నూత్నము. వి. అ. న. 1. సమీపదేశము. 2. సమీపకాలము,

అభ్యధికము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఎక్కువయైనది, హెచ్చు. 2. మిక్కిలి మేలైనది.

అభ్యనుజ్ఞ సం. వి. ఆ. స్త్రీ. 1. అనుమతి, అంగీకారము. 2. ఆజ్ఞ, ఉత్తరువు

అభ్యనుజ్ఞాతము సం. విశే. (అ. ఆ. అ.) 1. అంగీకరింపఁబడినది, అనుమతింపఁబడినది. 2. ఆజ్ఞాపింపఁబడినది, నియోగింపఁబడినది.

అభ్యనుజ్ఞానము సం. వి. అ. న. 1. అనుమతి, అంగీకారము. 2. ఆజ్ఞ, నియోగము.
('భరద్వాజాభ్యనుజ్ఞానాచ్చిత్రకూటస్య దర్శనం' సం. రామా.)

అభ్యమనము సం. వి. అ. న. 1. రోగము. 2. అపథ్యసేవనము.

అభ్యమితుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. రోగి, తెవులుగొంటు. 2. బాధితుఁడు, పీడింపఁ బడినవాఁడు.

అభ్యమిత్రము సం. (క్రి. విశే. అ. న. శత్రువునకెదురుగా, శత్రువునకు అభిముఖముగా.

అభ్యమిత్రీణుఁడు సం. విశే. (అ. ఆ. అ.) శత్రువును శౌర్యముతో మార్కొనువాఁడు.

అభ్యమిత్రీయుఁడు సం.—అభ్యమిత్రీణుఁడు.

అభ్యమిత్ర్యుఁడు సం.—అభ్యమిత్రీణుఁడు.

అభ్యర్చ సం. వి. ఆ. స్త్రీ. - అభ్యర్చనము.

అభ్యర్చన సం. వి. ఆ. స్త్రీ. - అభ్యర్చనము.

అభ్యర్చనము సం. వి. అ. న. పూజించుట; పూజ.

అభ్యర్చించు సం. స. క్రి. పూజించు.

వ. ...మార్తాండుఁడు రోషంబున మండుచు మామయింటికిం జనిన సతండు నతని నభ్యర్చించి సాంత్వనవచనంబులననునయించి యిట్లనియె. మార్క. 7. 11

అభ్యర్చితుఁడు సం. విణ. (అ. ఆ. అ.) పూజింపఁబడినవాఁడు

అభ్యర్చ్యుఁడు సం. విణ. (అ. ఆ. అ.) పూజింపఁదగినవాఁడు.

అభ్యర్ణము సం. విణ. (అ. ఆ. అ.)—దేశకాలములందు—సమీపమున నున్నది. వి. అ. న. 1. సమీపదేశము. 2. సమీపకాలము.

అభ్యర్థన సం. వి. ఆ. స్త్రీ. ప్రార్థనము.

అభ్యర్థనము సం. వి. అ. న. ప్రార్థనము.

అభ్యర్థనీయుఁడు సం. - అభ్యర్థ్యుఁడు.

అభ్యర్థి సం. విణ. (న్. నీ. న్.) యాచించువాఁడు; కోరువాఁడు.

అభ్యర్థించు సం. స. క్రి. యాచించు, మార్క. 4. 154.

అభ్యర్థితుఁడు సం. విణ. (అ. ఆ. అ.) యాచింపఁబడినవాఁడు; కోరఁబడినవాఁడు.

అభ్యర్థ్యుఁడు సం. విణ. (అ. ఆ. అ.) యాచింపఁదగినవాఁడు; కోరఁదగినవాఁడు.

అభ్యర్దనము సం. వి. అ. న. మిక్కిలి నొప్పించుట, బాధపెట్టుట.

అభ్యర్దితుఁడు సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి బాధింపఁబడినవాఁడు.

అభ్యర్హణ సం. వి. ఆ. స్త్రీ. పూజ, సమ్మానము.

అభ్యర్హణము సం. వి. అ. న. — అభ్యర్హణ.

అభ్యర్హణీయుఁడు సం. విణ. (అ. ఆ. అ.) పూజింపఁదగినవాఁడు.

అభ్యర్హితుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. పూజితుఁడు. 2. అర్హుఁడు, తగినవాఁడు.

అభ్యవకర్షణము సం. వి. అ. న. నాటిన ముల్లు శల్యములోనగువానినూడఁదీయుట, నిర్హారము. (పైరునకు విఘాతకమైన గాదము మొదలయిన వానిఁ దీయుట, కలుపు దీయుట—అని కొందఱు.)

అభ్యవస్కందనము సం. వి. అ. న. — అభ్యవస్కందము.

అభ్యవస్కందము సం. వి. అ. పుం. శత్రువులను ముట్టడించుట. (ప్రహారాదులచే శత్రువులను బలహీనులనుగాఁ జేయుట—అని అమర సుధ.)

అభ్యవహరణము సం. వి. అ. న. తినుట, భోజనము.

అభ్యవహారము సం. వి. అ. పుం. 1, భుజించుట 2. భోజనపదార్థము

అభ్యవహరించు సం. స. క్రి. భక్షించు, **తిను.**

మ. ... శ్వేక మభ్యవహరించెఁ గపాలి ... నైష. 6. 99.

అభ్యవహార్యము సం. విణ. (అ. ఆ. అ.) తినఁదగినది, వి. అ. న. ఆహారము.

అభ్యవహృతము సం. విణ. (అ. ఆ. అ.) తినఁబడినది.

అభ్యసనము సం. వి. అ. న. అభ్యసించుట.

అభ్యసనీయము సం. విణ. (అ. ఆ. అ.) అభ్యసింపఁదగినది, నేర్చుకొనఁదగినది.

అభ్యసించు సం. స. క్రి. 1. నేర్చు. కఱచు; అలవాటు చేసికొను.

సీ. కోరి భిక్షాశివై గురుప్రీతి బ్రహ్మచర్యముఁ
దాల్చి వేదంబు నభ్యసింపు. మార్క. 2. 23.

గీ. అదియుం మొదలంబున నరుగుదెంచి, ప్రోఢ
రాయంచ నయమునఁ బోవు నవ్విధంబు
దగనభ్యసించు చందమునఁ దోఁప, చనఁగ
నుత్తర నక్షత్రశాలఁ బోరిగె. భార. విరా. 4. 26.

అభ్యసూయ సం. వి. ఆ. స్త్రీ. గుణములయందుఁ గూడ దోషారోపణముచేయుట, అసహనము.

అభ్యసూయకుఁడు సం. విణ. (అ. యికా. అ.) అసూయ గలవాఁడు, మంచిగుణములందుఁ గూడ దోష మారోపించువాఁడు.

అభ్యస్తము సం. విణ. (అ. ఆ. అ.) అభ్యసింపఁబడినది.

అభ్యాంతుఁడు సం. – అభ్యమితుఁడు.

అభ్యాకర్షము సం. వి. అ. పుం. మల్లులు పోరాటమున దండకొట్టుకొనుట. మల్ల చఱచుట.

అభ్యాకాంక్షితము సం. విణ. (అ. ఆ అ.) కోరఁబడినది. వి. అ. న. 1. అసత్యపువ్యాజ్యము, మిథ్యాభియోగము. 2. కోరిక.

అభ్యాఖ్యాతుఁడు సం. విణ. (అ. ఆ. అ.) లేనితప్పు మోపఁబడినవాఁడు.

అభ్యాఖ్యానము సం. వి. అ. న. మిథ్యాభియోగము, అసత్యపువ్యాజ్యము.

అభ్యాగతుఁడు సం. విణ. (అ. ఆ. అ.) వచ్చినవాఁడు. వి. అ. పుం. తిథి పర్వము ఉత్సవము మొదలగు సందర్భములందు ద్రవ్యాపేక్షతో వచ్చినవాఁడు. (చూ. అతిథి.)

క. జనవరుఁడు పురాణములం, దనఘా యభ్యాగతస్స్వయం విష్ణువు నా, వినఁబడు... జై. భా. 7. 208.

(కాని, కవులు 'అతిథి, అభ్యాగతుఁడు' అను రెండుపదములను అభేదముగా వాడినారు.)

క. ఈ విధమున నభ్యాగత, సేవాపరితంత్ర సకల జీవనుఁడై భూ,దేవ కుమారకుఁ డుండంగా ... మనుచ. 1. 58. (చూ. 1-57 పద్యము.)

అభ్యాగమనము సం. వి. అ. న. 1. ఎదురుగా వచ్చుట. 2. వచ్చుట.

అభ్యాగమము సం. వి. అ. పుం. 1. వచ్చుట. 2. ఎదురుగా వచ్చుట. 3. సామీప్యము. 4. ఎదుర్కొనుట, మార్కొనుట. 5. పగ, విరోధము. 6. యుద్ధము. 7. చంపుట.

అభ్యాగారికుఁడు సం. విణ. (అ. ఆ. అ.) కుటుంబభరణమునకై పాటుపడువాఁడు.

అభ్యాఘాతము సం. వి. అ. పుం. 1. కొట్టుట. 2. చంపుట.

అభ్యాఘాతి సం. విణ. (న్. నీ. న్.) కొట్టువాఁడు, హింసాశీలుఁడు.

అభ్యాత్తము సం. విణ. (అ. ఆ. అ.) గ్రహింపఁబడినది, పొందఁబడినది.

అభ్యాదానము సం. వి. అ. న. 1. పుచ్చుకొనుట, 2. ప్రారంభము.

అభ్యామర్దనము సం. వి. అ. న.–అభ్యామర్దము.

అభ్యామర్దము సం. వి. అ. పుం. యుద్ధము.

అభ్యావృత్తి సం. – ఆవృత్తి.

అభ్యాశము సం. విణ. (అ. ఆ. అ.) సమీపమునన్నది. వి. అ. పుం. 1. సమీపదేశము. 2. సమీపకాలము.

అభ్యాసము సం. విణ. (అ. ఆ. అ.) అభ్యాశము, దాపైనది. వి. అ. పుం. 1. ఆవృత్తి. (మరల మరల చెప్పుట చేయుట, మొ.) 2. అలవాటు, వాడుక. 3. సాధన. (ఉదా: యోగాభ్యాసము, శస్త్రాభ్యాసము, మొ.) 4 = అభ్యాశము. 5. (వ్యాక) ద్విరుక్తమగు ధాతువుయొక్క మొదటి భాగము. 6. (గణిత) గుణించుట,

అభ్యాసాదనము సం. వి. అ. న. 1. శస్త్రాదులచే శత్రువును నిర్బలునిగాఁ జేయుట. 2. శత్రువును మార్కొనుట. 3. ముట్టడి.

అభ్యాసి సం. విణ. (న్. నీ. న్.) అభ్యసించువాఁడు; అభ్యాసముగలవాఁడు,

అభ్యాసించే సం. వ. క్రి. – అభ్యసించే.

సీ. బహు దేశభాష లభ్యాసింప వాంఛించు శల్యతంత్రముమీఁదఁ జాఁపు మనసు. శివరా. 3. 111.

అభ్యాహతము సం. విణ (అ. ఆ. అ.) 1. కొట్టఁబడినది. 2. అడ్డగింపఁబడినది. 3. పీడింపఁబడినది.

శ్లో. అభ్యాహతం కీర్తివిపర్యయేణ.(హృదయం) సం. రఘు. 14. 33.

అభ్యాహననము సం. వి. అ. న. 1. కొట్టుట. 2. అడ్డగింత.

అభ్యాహారము సం. వి. అ. పుం. 1. సమక్షమునకుఁ దీసికొని వచ్చుట. 2. దొంగిలించుట.

అభ్యాహార్యము సం. విణ. (అ. ఆ. అ.) 1. దొంగిలింపఁదగినది. 3. తీసికొని రాఁదగినది.

అభ్యుక్షణము సం. వి. అ. న. 1. అధోముఖమైన హస్తముతో జలాదులను చల్లుట.

శ్లో: ఉత్తానేనైవ హస్తేన ప్రోక్షణం పరికీర్తితం,
న్యంచతాభ్యుక్షణం ప్రోక్తం తిరశ్చావోక్షణం స్మృతమ్.

2. తడుపుట, సేచనము సం. రఘు. 16. 57.

అభ్యుక్షితము సం. విణ. (అ. ఆ. అ.) అభ్యుక్షణము చేయఁబడినది. (యజ్ఞపాత్రాది.)

అభ్యుచ్చయము సం. వి. అ. పుం. సంఘము, వృద్ధి.

అభ్యుచ్ఛ్రయము సం. వి. అ. పుం. 1. ఉన్నతి. 2. అభివృద్ధి.

అభ్యుచ్ఛ్రితము సం. విణ. (అ.ఆ.అ.) 1 ఉన్నతము, ఎత్తైనది. 2. అభివృద్ధి నొందినది.

అభ్యుత్థానము సం. వి. అ. న. 1. లేచుట. 2. ఆదరముచేఁ గాని గౌరవముచేఁ గాని లేచుట. 3. ప్రత్యుద్గమనము, గౌరవముచే లేచియెదురు వచ్చుట. 4. పూనిక, ఉద్యమము 5. పుట్టుట. 6. బయలుదేలుట. 7. పెరుఁగుట, అభివృద్ధి నొందుట. 8. గౌరవము. (వై. ని.)

అభ్యుత్థాయి సం. విణ. (న్. నీ. న్.) అభ్యుత్థానము చేయువాఁడు.

అభ్యుత్థితము సం. విణ. (అ. ఆ. అ.) 1. లేచినది. 2. లేచి యెదురుగా వచ్చినది. 3. పెంపొందినది, ఉన్నతస్థితికి వచ్చినది.

అభ్యుత్పతనము సం. వి. అ. న. మీఁదికిదుముకుట, పైఁబడుట.

అభ్యుదయము సం. వి. అ. పుం. 1. (సూర్యాదుల) ఉదయము. 2. సంభవము, కలుగుట. 3. శుభము, మంగళము. 4. వృద్ధి. 5. అభీష్టకార్యముల సిద్ధి, ఇష్టప్రాప్తి. 6. ఉత్సవము.

అభ్యుదయి సం. విణ. (న్. నీ. న్.) 1. ఉదయించునది. 2. అభ్యుదయము కలది.

అభ్యుదయించు సం. అ. క్రి. ఉదయించు, కలుగు, పుట్టు. స. క్రి. (అభ్యుదయ మొందునట్లు చేయు) ఉదయింపఁజేయు, కలిగించు, పుట్టించు.

సీ. అధరారుణద్యుతి నభ్యుదయింపవే పొలఁతి
నీయాననాంభోజ మలర, దరహాసచంద్రి
కాస్ఫూర్తిఁ బూరింపవే రమణి నీనయనోత్ప
లములు సొలయ. కు. సం 5. 614.

అభ్యుదితుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. ఉదయించినవాఁడు. 2. అభివృద్ధినొందినవాఁడు. 3. సూర్యుఁ డుదయించెడువేళ నిద్రించువాఁడు.

అభ్యుద్గతి సం. వి. ఇ. స్త్రీ—అభ్యుద్గమము

అభ్యుద్గతుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. గౌరవముచే లేచి యెదురువచ్చినవాఁడు. 2. ఉన్నతస్థితికి వచ్చినవాఁడు.

అభ్యుద్గమనము సం. వి. అ. న—అభ్యుద్గమము.

అభ్యుద్గమము సం. వి. అ. పుం. 1. అభ్యుత్థానము, గౌరవాదులచే లేచి యెదురువచ్చుట. 2. పుట్టుట, కలుగుట.

అభ్యుద్ధరించు సం. స. క్రి. 1. పెల్లగించు. (శ. ర.) 2. పైకిఁదీయు; ఉన్నతస్థితికిఁ దెచ్చు.

గీ. పుట్టలోనలిపాము నభ్యుద్ధరించు, వశ్యమం
త్రము పామువాఁడ పోలె, భర్తనభ్యు
ద్ధరించుఁ బాపంబువలన, నగ్నినుఱికినయట్టి
పద్మాయతాక్షి. కాశీ. 3.87.

అభ్యుద్ధృతము సం. విణ. (అ. ఆ. అ.) 1. పైకెత్తఁబడినది. 2. పైకిఁ దీయఁబడినది.

అభ్యుద్యతము సం. విణ. (అ. ఆ. అ.) 1. పయికెత్తఁబడినది. 2. ఉద్యుక్తము, సిద్ధముగానున్నది. 3. అయాచితముగా తేఁబడినది.

శ్లో. ఏధోదకంమూలఫలమన్న మభ్యుద్యతంచ
యత్, సర్వతః ప్రతిగృహ్ణీయాన్మధ్వథా
భయదక్షిణాం. మను. 4.247.

అభ్యున్నతము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఎత్తైనది. 2. గొప్పది.

అభ్యున్నతి సం. వి. ఇ. స్త్రీ. 1. మిక్కిలిపొడుగు. 2. అభివృద్ధి, ఉన్నతస్థితి.

అభ్యుపగతము సం. విణ. (అ. ఆ. అ.) 1. స్వీకృతము, కైకొనఁబడినది. 2. అంగీకరింపఁబడినది, 3. సమీపించినది. 4. పొందఁబడినది.

అభ్యుపగమము *సం. వి. అ. పుం. 1.* సమీపించుట. 2. స్వీకారము, కైకొనుట. 4. అంగీకారము. 4. పొందుట.

అభ్యుపగమించు సం. స. క్రి. 1. అంగీకరించు, ఇయ్యకొను (శ.ర.) 2. అధిగమించు; పరిశీలించు.

సీ. కఠవల్లిఁ జింతించుఁ గఠము సంశోధించుఁ
బ్రాణోపనిషదభిప్రాయ మరయుఁ, బరి
పాటి ముండకోపనిషత్తుఁ దాపనీయోపని
షత్తు నభ్యుపగమించు. కాశీ. 2. 151.

అభ్యుపపత్తి సం. వి. ఇ. స్త్రీ. 1. అనుగ్రహము 2. సాంత్వనము, ఊఱడింపు. 3. రక్షణము. (మను. 8, 349.) 4. అంగీకారము.

అభ్యుపపన్నము సం. విణ. (అ. ఆ. అ.) అనుగ్రహింపఁబడినది.

అభ్యుపస్థితము సం. విణ. (అ. ఆ. అ.) 1. సంభవించినది. 2. పొందఁబడినది. 3. పొందినది. 4. సమీపమున నున్నది, చేరినది.

అభ్యుపాయము సం. వి. అ. పుం. 1. అంగీకారము, సమ్మతి. 2. ఉపాయము.

అభ్యుషము సం. వి. అ. పుం, పోళి, గుగ్గిళ్లు.

అభ్యుషితుఁడు సం. విణ. (అ. ఆ. అ.) దగ్గఱనున్నవాఁడు.

అభ్యుషీయము సం—అభ్యుష్యము.

అభ్యుష్యము సం. విణ. (అ. ఆ. అ.) రొట్టెమున్నగువానికి పనికివచ్చునది. (పిండి, మొ.)

అభ్యూఢము సం. విణ. (అ. ఆ. అ.) 1. దగ్గఱకుఁ దీసికొని రాఁబడినది. 2, మోయఁబడినది.

అభ్యూషము సం—అభ్యుషము.

అభ్యూష్యము సం.- అభ్యుష్యము.

అభ్యూహము సం. వి. అ. పుం. తర్కము, ఊహ.

అభ్యోషము సం- అభ్యుషము.

అభ్యోషీయము సం—అభ్యుష్యము.

అభ్యోష్యము సం—అభ్యుష్యము.

అభ్రంకషము సం. విణ. (అ. ఆ. అ.) ఆకాశము నొరయునది, మిక్కిలి ఎత్తయినది.

అభ్రంలిహము *సం. విణ. (అ. ఆ. అ.)* ఆకాశమును స్పృశించునది, మిక్కిలి ఎత్తయినది.

అభ్రకము సం. వి. అ. పుం. న. గిరిజము, బేగడ. (ఇది వైద్యమున కుపయోగించుధాతువులలో నొకటి.)

అభ్రపథము సం. వి. అ. పుం. 1. ఆకాశము. 2. ఆకాశమార్గము.

అభ్రపిశాచము సం. వి. అ. పుం. రాహువు.

అభ్రపుష్పము సం. వి. అ. పుం. వేతసము, ప్రబ్బలి (వృ.వి.) న. 1. నీరు 2. ఆకాశపుష్పము.(ఇది అసంభవవిషయమును దెలుపును.)

అభ్రమాంసి సం. వి. ఈ. స్త్రీ. జటామాంసి (వృ.వి.)

అభ్రమాతంగము సం. వి. అ. పుం-ఆకాశమునందు సంచరించు ఏనుఁగు — ఐరావతము.

అభ్రము సం. వి. అ న. 1. మేఘము. 2 ఆకాశము. 3. అభ్రకము. 4. బంగారు. 5. హారతికర్పూరము. 6. తుంగముస్త (వృ.వి.) 7. (గణిత) సున్న. 8. ఒకవిధమైనఱెల్లు (వృ.వి.)

అభ్రమువల్లభము సం. వి. అ. పుం. ఐరావతము.

అభ్రమువు సం. వి. ఉ. స్త్రీ. తూర్పుదిక్కునందుండెడి ఆఁడేనుగు. (ఇది ఐరావతమునకు భార్య.)

అభ్రి సం. వి. ఇ. ఈ. స్త్రీ. 1. ఓడలోని ప్రాఁకుడు గోఁకివేయుట కుపయోగించుకొయ్యగుద్దలి. 2. కుద్దాలము, గుద్దలి.

అభ్రితము సం. విణ. (అ. ఆ. అ.) మబ్బుక్రమ్మినది, మబ్బుగలది.

అభ్రియము సం. విణ. (అ. ఆ. అ.) మేఘమునందుఁ గలిగినది.

అభ్రేషము సం. వి. అ. పుం. ఉచితధర్మములనుండి తొలఁగకుండుట, న్యాయము, పాడి.

అమ—అమ్మ, (దీనికి ప్రాయికముగాఁ బృత్తియ దే ప్రయోగములు కలవు.)

(స్త్రీ)

క....ఈయమతోడ...భాగ. విరా. 2. 100.
క...ఏమె యోసమ, మల్లడిగొని పెనఁగెదవుడు
మాతో...రసిక. 5. 161.

(స్త్రీనామాంతములందుఁ జేర్పఁబడును.)

క. గౌరమ సుగుణావళి బా, గౌరమ...పళా. 1. 24.

(కొన్ని పురుషనామముల తుదను 'అయి'కు మాఱుగాఁ జేర్పఁబడును.)

ఉ. అనరసింగభూపతి ... కాంచె ... భానునిభ తేజునిఁ గృష్ణమరాజు నున్నతిన్ పళం. 1. 74.

అమ సం. వి. ఆ స్త్రీ. 1. అమావాస్య. 2. చంద్రుని పదియాఱవకళ.

అమంగల(ళ)ము సం. విణ (అ. ఆ. అ.) మంగళము కానిది, అశుభమైనది. వి. అ. పుం. ఆముదపు చెట్టు. న. అశుభము, కీడు.

అమంగల్య(ళ్య)ము సం. విణ—అమంగళము.

అమండము సం. విణ. (అ. ఆ. అ.) మండము లేనిది. (చూ. మండము) వి. అ. పుం. ఆముదపుచెట్టు.

అమంత్రకము సం. విణ. (అ. త్రికా. అ.) — అమంత్రము.

అమంత్రము సం. విణ. (అ. ఆ. అ.) మంత్రము లేనిది.

అమందము సం. విణ. (అ. ఆ. అ.) మందము కానిది.

అమడ వి. (సం, యమళం. క. అమన్.) జంట.

అమడకాయ—జంటగా నున్న కాయ.

అమడయమరు మొగ్గ. చంద్రా. 6. 12.

అమడలు—కవలు.

గీ. సమ్యగభ్యస్తవిద్య విజ్ఞాన మింద్రి, యమళయ
మును గాంచునటువలె నమడలైన, సుతుల
లక్ష్మణశత్రుఘ్నశుభకరాఖ్య, ధానులను గాంచె
మగధభూధవకుమారి. రఘు. 6. 42.

అమతము సం. విణ. (అ. ఆ. అ.) 1. సమ్మతము కానిది. 2. ఎఱుఁగఁబడనిది. వి. అ. పుం. 1. మృత్యువు. 2. కాలము. 3. రోగము. 4. రేణువు.

అమతి సం. విణ. (ఇ) 1. దుష్టుఁడు. 2. జ్ఞానహీనుఁడు, వి. ఇ. పుం. 1. కాలము. 2; చంద్రుఁడు. స్త్రీ. 1. అజ్ఞానము. తెలియమి. 2. చెడ్డబుద్ధి. 3. మరణము.

అమతిపూర్వము సం. విణ. (అ. ఆ. అ.) బుద్ధిపూర్వకము గానిది, ఉద్దేశపూర్వకము గానిది.

అమత్రము సం. వి. అ న. పాత్రము భాజనము.

అమదు—అముదుపడి.

ఆ. అచ్యుతసంగకు మేలియమదునకును, దేవ
భోగముగను దేవరకాచంద్రతారకముగఁ
జెఱుఁపునూఱునిచ్చె. చెన్నుపల్లి శాసనము.
1078.

అమనస్కయోగము సం. వి. అ. పుం. బ్రహ్మధ్యానముచే మనస్సు లయింపఁ జేయు యోగభేదము.

అమనస్కుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. కార్యమునకుఁ జాలినట్టిమనస్సు (వివేకాదికము) లేనివాఁడు. (బాలుఁడు, మొ.) 2. అన్యమనస్కుఁడు, మఱియొక విషయమునందు మనస్సుగలవాఁడు. 3. స్నేహశూన్యుఁడు. 4. మనోవ్యాపారశూన్యుఁడు. (యోగి) 5. మనస్సు లేనివాఁడు. (పరమాత్మ.)

అమని సం. వి. ఇ. స్త్రీ. 1. మార్గము. 2. గమనము. 3. పశువంక్షణము, పశువుయొక్కగజ్జ (వై. వి.) 4. దారుజలపాత్రము, కొయ్యతోఁ జేసిన జలపాత్రము. (వై. ని.)

అమనుష్యము సం. విణ. (అ. ఆ. అ.) మనుష్యులు లేనిది (స్థానము.)

అమనుష్యుఁడు సం. వి. అ. పుం. 1. జాతిమాత్రమనుష్యుఁడు. (జాతిచే మనుష్యుఁడైనను మనుష్యధర్మములు లేనివాఁడు.) 2. మనుష్యుఁడు కానివాఁడు. (రక్షఃపిశాచాది.)

అమముఁడు సం. విణ. (అ. ఆ. అ.) నిర్మముఁడు, మమకారము లేనివాఁడు.

అమయు అ. క్రి. ఉపయుక్తమగు.

వ. ...రథులకుతూహలంబునకు యోగ్యంబు
లగు యుగ్యంబు లమరి సమరసమయంబున
కమయం దగుకణయ...భిండివాల ప్రముఖ
ప్రహరణంబులు నిండ...ఉ. హరి. 4. 218,

అమర సం. వి. ఆ. స్త్రీ. 1. అమరావతి. (ఇంద్రుని నగరము.) 2. నాభినాళము. 3. జరాయువు.

మావి. (గర్భస్థశిశువు దీనిచేఁగప్పఁబడి జఠరాగ్ని వలన అపాయము నొందకుండును.) 4. స్థూణ, ఇంటికంబము. 5. తిప్పతీఁగ. 6. వృశ్చికాళి, తేలుకొండి (వృ. వి.). 7. గఱిక (వృ. వి.). 8. ఘృతకుమారి, ఒకజాతి కలబంద (వృ.వి.) 9. జెముడు (వృ.వి.) 10. మఱ్ఱి (వృ.వి.). (నఱుకఁబడినను మఱలమఱల మొలచుచుఁ జావు నొందకుండుటచే వీనికిట్టిపేరు.)

అమరకము వి. (√అమరు – చూ. అమరము.) 1. అమరుట. 2. అమర్చుట. 3. భూమిని అమర్చుట, పంపుఱచుకొనినసిస్తునకు భూమిని వ్యవసాయము చేయువాని కిచ్చుట.

అమరకోశము సం. వి. అ. పుం. అమరసింహుఁడు రచించిననిఘంటువు, నామలింగానుశాసనము.

అమరగాఁడు వి. (√అమరము. త. అమరక్కారన్.) అమరము ననుభవించి రాజసేవచేయుభటుఁడు; యుద్ధభటుఁడు.

సీ. అడ్డెలు విడివేల్పు లమరగాండ్రసురేంద్రు
కార్యకర్తలబందుగట్టికొనఁగ. కువల. 3.9.

అమరగురువు(ఁడు) సం. వి. ఉ. పుం. బృహస్పతి.

అమరజము సం. వి. అ. పుం. ఒకజాతి చండ్ర (వృ. వి.).

అమరతటిని సం. వి. ఈ. స్త్రీ. గంగ.

అమరతరువు సం. వి. ఉ. పుం. 1. దేవతావృక్షము. కల్పవృక్షము. (ఇది కోరికలనిచ్చునని ప్రసిద్ధి.) 2. దేవదారువృక్షము.

అమరదారువు సం. వి. ఉ. పుం. దేవదారువృక్షము.

అమరద్విజుఁడు సం. వి. అ. పుం. దేవలకుఁడు, పూజారి.

అమరనాయఁకరము వి. (√అమరము) అమరనాయఁకుని అధికారము. (బ్రౌ.)

అమరనాయఁకుఁడు వి. (√అమరము) అమరపు గ్రామముల నేలుదొర. (బ్రౌ.)

అమరపురము సం. వి. అ. న. స్వర్గము.

అమరపుష్పము సం. వి. అ. పుం. 1. కేతకి, మొగలి (వృ.వి.). 2. మామిడి (వృ. వి.). 3. కల్పవృక్షము. 4. ఱెల్లుగడ్డి.

అమరపుష్పి సం. వి. ఈ. స్త్రీ. అవాక్పుష్పి, సదాప (వృ.వి).

అమరప్రభువు(ఁడు) సం. వి. ఉ. పుం. 1. ఇంద్రుఁడు. 2. విష్ణువు.

అమరము వి. (√అమరు. త. అమరం – చూ. అమరకము.) ఆవశ్యక మయినప్పుడు కొంత దండును తీసికొని రావలయు ననునిబంధనము మీఁద చిన్న రాజులకు ఈయఁబడుభూమి.

గీ. భటులు వెయ్యింటి కెన్న నిర్వదియు నాల్గు,
వేలుగా లక్షయిర్వదివేల ప్రజకుఁ, జెల్లు
నల్వదిలక్షలు జీతమనఘ, యమర మేలెడి
దొరల కిక్రమమె సుమ్మి. కృష్ణ. 2, 73.

జ. అమరగాఁడు, అమరనాయఁకరము, అమరనాయఁకుఁడు.

అమరము సం. విశే. (అ. ఆ. అ.) చావు లేనిది. వి. అ. పుం. 1. పాదరసము. 2. ఎముకలప్రోగు. (ఇది భూమియందు బహుకాల ముండినను జీర్ణింపదు.) 3. జెముడు (వృ.వి.). (ఇది నఱికినను మఱలమఱల మొలచుచుండును గాని నశింపదు.) 4. బంగారు. 5. ముప్పదిమూఁడు అనుసంఖ్య (ఇది దేవతలసంఖ్య.) 6. ఒకవిధమగు దేవదారువృక్షము.

అమరరత్నము సం. వి. అ. న. 1. చింతామణి. 2. పటికపుఱాయి.

అమరలోకము సం. వి. అ. పుం. స్వర్గము.

అమరశిలాగంధకము సం. వి. అ. పుం. ఒక విధమైనగంధకము.

అమరసరిత్తు సం. వి. త్. స్త్రీ. గంగ.

అమరసింహుఁడు సం. వి. అ. పుం. అమరకోశకర్త. (నవరత్నము లని ప్రసిద్ధికెక్కిన విక్రమార్కునియాస్థానపండితులలో నొకఁడు.)

అమరాపగ సం. వి. ఆ. స్త్రీ. గంగానది

అమరాలయము సం. వి. అ. పుం స్వర్గము.

అమరావతి సం. వి. ఈ. స్త్రీ. 1. ఇంద్రనగరము. స్వర్గము. 2. ఒకానొకపట్టనము.

అమరి సం. వి. ఇ. స్త్రీ. దేవతాస్త్రీ.

క. ...అమరీ, మండలి వీచోపు లిడఁగ, నుడికమంగొనుచు నుండె నుజ్జ్వలభంగిన్. భాగ. విరా. 4.241.

అమరించే-అమరుచే స. క్రి. (√అమరు.)

1. కావించు, చేయు.

క. ... నృపుఁ డెంతేఁ, గూరిమి తనుజునకు శాస్త్రారూఢిన్ నామకరణ మమరించు మదిన్. ఇందు. 2. 12. (చూ. 2. 18.)

2. రచించు, ఏర్పఱుచు, పెట్టు.

గీ. అరవిరులకొప్పు అమరించి యాచించి. హంస. 5.311.

ఉ. ...దుకాణముల బహిర్వేదిని భద్రకారుఁ డమరించుచు... హంస. 2.205.

3. నియోగించు, నియమించు.

ఆ. అధమవృత్తి కధికు నమరించుపలి తిట్టు, గుడుచుఁ గాదె... వే. పంచ. 1.172.

అమరిక వి. (√అమరు.) 1. ఒప్పు, అందము.

సీ. సొమ్ముల యమరికల్ సొరిది సిరితిలంచి కలవాని సుతుఁ డింత కన్ను వేయ. హంచా. 4. 15.

2. కుదిరిక, అనుకూల్యము.

గీ. అమరికకు మెచ్చి కెమ్మోవి యాన సిచ్చు. శశాం. 3. 112. (చూ. 3. 110.)

అమరు అ. క్రి. (క. అమరు. త. అమర్.) 1. ఒప్పు.

మ. ...మహాభాంతపారిజాత మమరున్ ధాత్రీసురప్రార్థ్యమై. భాగ. ఆది. 1. 65.

గీ. వేఁడి వెలుఁగెండఁ గ్రాఁగిన విన్నుమేన, నెక్కొను చెమటబొట్లు నాఁ జుక్కలమరె. పారి. 2. 36.

2. కలుగు.

గీ. అతనుతాపజ్వరంబు మై నమరియుండ. నైష. 2. 110.

3. లభించు. అబ్బు.

గీ. నెలఁతతోఁ గూడి క్రీడింపఁ గలిగెనేని, యతనుసామ్రాజ్యమంతయు నమరినట్లు. బిల్హ. 2. 84.

4. సిద్ధించు, నెఱవేఱు.

క. అమరులు వినఁగా మన మా, యమరేంద్రుని సమ్ముఖమున నసుమాటలు నేఁ, డమరఁక పోయెఁగదా యని, యమరసతుల్ మంతనంబులాడుచు క్రీడన్. ఘటికా. 2. 118.

క. ...నిక్కముగ నిపు డెల్లకోర్కులు, నమరెం గరం మిమ్ముఁ జూచినంతనె మాకున్. అచ్చ. రా. బాల. 180.

5. సిద్ధమగు.

సీ. ...సంభారముల నెల్ల సంఘటించి, యజ్ఞాచరణమున కమరి యున్నాఁడ నీ వుపదేష్ట నంబు సేయుటకున్ మ్ము. భాగ. అశ్వ. 1.40.

వ. సమరంబునకు నమరుండు డనునవసరంబున ...ఉ. హరి. 6. 147.

క. ...పటు యమరియున్న డటన్నన్. బహు. 4. 4.

6. సరిపడు, తగు.

సీ. ...వేదికాస్థలి మణికనత్కృతయై ముప్పదాఱుయోజనముల దైర్ఘ్యము సంతకమరు విస్తారంబుఁ గలుగంగ నొనరించి క్రతువు సేసి. భార. శా. 1. 240.

7. కుదురు, అనుకూలమగు.

క. అమరుదు నీపొందు పృథా, గ్రభమఁ బెట్టకుభోక్త వీవు భత్యమ నేను... వే. పంచ. 2. 49.

(వ్యవ) ఇంటిలో భోజన మమరినట్లు పొరుగింటిలో నమరదు.

8. ఏర్పడు, పొసఁగు. (చూ. అమర్చు.)

ట. అమరికము, అమరము, అమరించు, అమరిక, అమరుచు.

అమరుఁడు సం. విశే. (అ. లు అ.) చావులేనివాఁడు.

శ్లో. అజరామరవ త్ప్రాజ్ఞో విద్యామర్థం చ సాధయేత్. హితో.

వి. అ. పుం. 1. దేవత. 2. అమరసింహుఁడు. (అమరకోశకర్త.)

అమరుచే(ర్చు) – అమరించే. స. క్రి. (√అమరు) అమరఁజేయు.

(కూర్చు, సంఘటిల్లఁజేయు)

ఉ. ...ఇంక నే, నన్యనృపాలపుత్త్రికల నాత్మఁ దలంప శుభస్య శీఘ్ర మన్, మాన్యవచః క్రమంబున నమర్పుము తద్రమణీలలామమున్. ఇందు. 2. 179

(కావించు, చేయు.)

ఉ. తూర్పరుణంబు గాఁదొడఁగె దుష్టనిశాచర వేళయయ్యెడున్, మార్పుము కాలయాపన మమర్పక యప్పిశితాశిఁ బట్టి ప్రాణ, లార్పఁగ నేల నావుడు. భా. ఆది. 6. 212.

వ. ...ఆక్షత్త్రియులతో వైరం బమర్చుకొని తన్నిమిత్తంబున దేహంబులు విడిచితిమి. భా. ఆది. 7. 140.

(తాల్చు, ధరించు.)

సీ. పయ్యెరమాఱుగాఁ జాఱుటాకు నమర్చి చాఁదునఁ దిలకంబు సంతరించి. పాం. 5. 57.

సీ. పసుపుబొట్టిడ యేల నొసట విభూతిరేఖ యమర్చి కొమ్మ చుఁ గటగించు. శుక. 2. 456.

(ఏర్పఱుచు)

వ. ...అప్పర్వతంబు దెచ్చి సముద్రంబులో వైచి దానిక్రింద నాధారంబుగాఁ గూర్మరాజు నియమించి యోక్త్రంబుగా వాసుకి నమర్చి...భా. ఆది. 2. 11.

గీ. చూడు మాచార్య నీదుశిష్యుండు ద్రుపద, సుతుఁ డమర్చినయది పాండుసుతుల సేన, పెంపుబలువును గలిగి యొప్పినది. ...భా. భీష్మ. 1. 173.

గీ. విసము లాదట నందఱుఁ బెటికి రొంపి, వోవ నీటఁ దెమల్చి మోపుగ నమర్చి...భా. అను. 3. 223.

(సిద్ధపఱుచు)

(వ్యవ) అమర్చినదానిలో అత్తగారు వ్రేలు పెట్టినది.

(అమరకము చేయు, సిస్తుకట్టి భూములను సేద్యమున కిచ్చు.)

(వ్యవ) రైతునకు భూమి అమర్చినాఁడు.

అమరువు(డు) సం. వి. ఉ. పుం. అమరుశతకమును రచించిన యొకకవి.

శ్లో. కవిరమరః కవిరమరుః...(చాటువు)

అమర్త్యుఁడు సం. విణ. (అ. ఆ. అ.) చావు లేనివాఁడు. వి. అ. పుం. వేల్పు.

అమర్యాద సం. వి. ఆ. స్త్రీ. 1. మర్యాదలేమి, అగౌరవము. 2. మేరలేమి.

అమర్యాదము సం. విణ. (అ. ఆ. అ.) 1. మేర లేనిది. 2. సమ్మానము లేనిది.

అమర్షణుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. ఓర్వని వాఁడు, సహనము లేనివాఁడు. 2. కినుక గల వాఁడు, క్రోధనుఁడు.

అమర్షము సం. విణ. (అ. ఆ. అ.) ఓర్వనిది, సహింపనిది. వి. అ. పుం. 1. అసహనము, ఓర్వలేనితనము. 2. కోపము.

అమర్షహాసము సం. వి. అ. పుం మనస్సున కోపము నుంచుకొని పైకి నవ్విననవ్వు.

అమర్షి సం. విణ (న్. ఈ. న్.)—అమర్షణుఁడు.

అమర్షితుఁడు సం—అమర్షణుఁడు.

అమల సం. వి. ఆ. స్త్రీ. 1, లక్ష్మి. 2. నేలయుసిరిక (వృ.వి.) 3. సంబరేను, సాతల (వృ.వి.) 4. బొడ్డుకాఁడ, నాభినాళము.

అమలము సం. విణ (అ. ఆ. అ.) 1. నిర్మలము. 2. దోషము లేనిది. 3. తెల్లనిది. వి. అ. న. అభ్రకము, బేగడ.

అమవస- అమాస. వి. (సం. అమావస్యా. అమావాస్యా. క. అమవాసె, అమాసె. త. అమావాసి) అమావాస్య.

క. అమవస గావున నేఁడ, క్కమలజుఁ గొలువఁగ మహర్షిగణములు పితృసంఘములును బోదురు...భా. ఆది. 5. 66.

క. అమవస నమవసఁ బితృయజ్ఞముఁ దగఁ బ్రదానసహితముగా భక్తి మెయిఁ జేయునతఁడు...భా. అను. 5. 159.

అమాంసము సం. విణ. (అ. ఆ. అ.) 1. మాంసము లేనిది. 2. దుర్బలము, కృశము.

అమాత్యుఁడు సం. వి. అ పుం. మంత్రి.

అమాతృకుఁడు సం. విణ. (అ. ఆ. అ.) తల్లి లేనివాఁడు.

అమాతృభోగీణుఁడు సం. విణ. (అ. ఆ. అ.) తల్లి యొక్క సుఖమునకు అనుకూలింపనివాఁడు. తల్లిని సుఖపెట్టనివాఁడు.

అమాత్రము సం. విణ. (అ. ఆ. అ.) ఇంతంతన రానిది, కొలఁది లేనిది.

అమానవము సం—అమానుషము.

అమానవి సం—అమానుషి.

అమానవుఁడు సం—అమానుషుఁడు.

అమానస్యము సం. వి. అ. న. దుఃఖము, అమనస్యము.

అమానుషము సం. విణ. (అ. ఈ. అ.)—మనుష్యసంబంధము కానిది—1. మనుష్యశక్తికి మించినది. 2. మనుష్యధర్మములు లేనిది, క్రూరము. (అ. ఆ. అ.) మనుష్యులు లేనిది, నిర్జనము. వి. అ. పుం—మనుష్యభిన్నమైనది—పశుపక్ష్యాదికము. మను 9. [illegible]4.

అమానుషి సం. వి. ఈ. స్త్రీ—మనుష్యజాతి గాని స్త్రీ—రాక్షసి, మొ.

అమానుషుఁడు సం. వి. అ. పుం—మనుష్యభిన్నుఁడు రాక్షసాది.

అమామంస్య సం—అమావస్య.

శ్లో... దర్శోఽమావాస్యమావసీ, అమావస్యా
వ్యమావాస్యా, వ్యమామంస్యా వ్యమామసీ. (వై. స.)

అమామ(మా)సి సం—అమావసి.

అమాయము సం. విణ. (అ. ఆ. అ.) 1. కపటము లేనిది. 2. పరిమితి లేనిది. వి. అ. న. బ్రహ్మము.

అమాయి సం. విణ. (న్. ని. న్.)—అమాయికుఁడు.

అమాయికుఁడు సం. విణ. (అ. ఆ. అ.) మాయ లేనివాఁడు.

అమార్గము సం. విణ. (అ. ఆ. అ.) మార్గము లేనిది. (అడవి, మొ.) వి. అ. పుం. చెడ్డమార్గము.

అమావ(వా)సి సం. వి. ఈ. స్త్రీ—అమావస్య.

అమావ(వా)స్య సం. వి. ఆ. స్త్రీ—కూడియున్న చంద్రసూర్యులు గలది—కృష్ణపక్షమున కడపటి దినము, అమవస.

అమావాస్యకము సం—అమావాస్యము.

అమావాస్యము సం. విణ. (అ. ఆ. అ.) అమావాస్యయందు పుట్టినది.

అమాస—అమవస.

గీ. మగువ నెఱికొప్పుఁ గొప్పు నమాస యనుచు,
బోఁటి లేనెమ్మోము గన్గొనఁ బున్న మనుచు,
భ్రమసి... శా. 361. పా. 4.

అమితము సం. విణ. (అ. ఆ. అ. మితి లేనిది, కొలఁది లేనిది.

అమిత్రుఁడు సం. వి. అ. పుం. శత్రువు.

అమిషము సం. విణ. (అ. ఆ. అ.) 1. నెపము లేనిది, నిష్కపటమైనది. వి. అ. న. 1. భోగ్యవస్తువు. 2. ఆమిషము మాంసము. 3. కపటములేమి, మిషలేమి.

అముక్తము సం. విణ. (అ. ఆ. అ.) 1. విడువఁబడనిది. 2. ముక్తినొందనిది. వి. అ. న. విసరివేయక చేతఁ బట్టుకొనియే ప్రయోగించు కత్తి సురియ మొదలగు ఆయుధము.

అముక్తహస్తుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1—పిడికిటిపట్టు వదలనివాఁడు—వ్యయము చేయనివాఁడు, లోభి. 2. మితముగా వ్యయము చేయువాఁడు. మను. 5. 150.

అముక్తి సం. వి. ఇ. స్త్రీ. 1. విడుపులేమి, నిర్బంధము. 2. స్వేచ్ఛలేమి.

అముత్ర సం. అవ్య. (తెనుఁగున దీని స్వతంత్రప్రయోగము లేదు—వ్యుత్. ఇపం.) పరలోకమందు.
ఉదా: ఇహాముత్రఫలభోగవిరాగము

అముదుపడి వి. (సం. అమృతము. త. అముదు—అన్నము)—అమృతపడి.

అముదుపడి నైవేద్యము—దేవాలయములో ప్రతిదినము సమర్పించు అన్ననైవేద్యము. ద. శా. 4. 1288.

అమూదృక్కు సం. విణ. (క్.) ఇట్టివాఁడు.

అమూదృక్షుఁడు సం విణ. (అ. ఆ. అ.) ఇట్టివాఁడు.

అమూదృశుఁడు సం. విణ. (అ. ఈ. అ.) ఇట్టివాఁడు.

అమూర్తము సం. విణ. (అ. ఆ. అ.) రూపము లేనిది. వి. అ. న. (తర్క.) భూజల తేజోవాయు మనస్సులకంటె భిన్నమగుపదార్థము.

అమూల సం. వి. ఆ స్త్రీ. అగ్నిశిఖ. తరిగొట్టు (వృ.వి.)

అమూలకము సం విణ. (అ. లకా. అ.) — అమూలము.

అమూలము సం. విణ. (అ. ఆ. అ.) 1. వేరులేనిది. 2. ఆధారము లేనిది; ప్రమాణము లేనిది; కారణము లేనిది.

అమూల్యము సం. విణ. (అ. ఆ. అ.) 1. వెల లేనిది. 2. మిక్కిలి వెలగలది,

అమృణాళము సం. వి. అ. న. వట్టివేరు, వీరణమూలము.

అమృత సం. వి. ఆ. స్త్రీ. 1. సుర, మద్యము. 2. ఉసిరిక (వృ.వి.) 3. కరక (వృ.వి.) 4. తిప్పతీఁగ. 5. పిప్పలి (వృ.వి.) 6. తులసి (వృ.వి.) 7. పెద్దపాఁపర (వృ.వి.) 8. జ్యోతిష్మతి, మానేరుతీఁగ. 9. గోరక్షదుగ్ధ (వృ.వి.) 10. అతివస (వృ.వి.) 11. గరిక (వృ.వి.) 12. దేహమందలియొకనాడి. 13. సూర్యకిరణభేదము. (ఆకిరణము అమృతము - జలము - నిచ్చును. అది వర్ష హేతువు. సూర్యకిరణములలో అట్టివి నాలుగువందలు కలవు.)

అమృతకలశము సం. వి. అ. పుం. న. అమృతముతో నిండినకలశము. న. భక్ష్యవిశేషము.
వ. ...సుకియ లమృతకలశమ్ములు నౌఁగులు ...హంస. 1. 105.

అమృతకిరణుఁడు సం. వి. అ. పుం. చంద్రుఁడు.

అమృతజట సం. వి. ఆ. స్త్రీ. జటామాంసి (వృ.వి.)

అమృతతరంగిణి సం. వి. ఈ. స్త్రీ. వెన్నెల.

అమృతపడి మి. వి. (అమృతము + పడి.) నిత్యము దేవునకు నివేదింపఁబడుఅన్నము, నైవేద్యము. ద. శా. 4. 800.

అమృతపుఁడు సం. విణ. (అ. ఆ. అ.) అమృతము త్రాగువాఁడు. వి. అ. పుం. దేవుఁడు, వేల్పు.

అమృతఫల సం. వి. ఆ స్త్రీ. 1. ఉసిరిక (వృ.వి.) 2. ద్రాక్ష (వృ.వి.)

అమృతఫలము సం. వి. అ. పుం. 1. పొట్ల, పటోలిక (వృ.వి.) 2. పారావతవృక్షము, కోఁతితుమికి (వృ.వి.) న. రుచిఫలము, (ఈఫలము ముద్గలదేశమందుండును.)

అమృతభల్లాతకి సం. వి. ఈ. స్త్రీ. (వైద్య) నల్లజీడిగింజలతోఁ జేయునొకఘృతము.

అమృతమయము సం. విణ. (అ. ఈ. అ.) 1. అమృతవికారమైనది, 2. అమృతముతో నిండినది.

అమృతము సం. విణ. (అ. ఆ. అ.) 1. మృతము కానిది, జీవించియున్నది. 2. మృతి లేనిది; శాశ్వతము. 3. చావు లేకుండఁ జేయునది. 4. ఇంపయినది. వి అ. పుం. 1. అడవిపెసర (వృ.వి.) 2. నేలతాటిగడ్డ. న. 1. చావులేమి. 2. మోక్షము. 3. సుధ. (వ్యతి. విషము.) 4. సోమరసము. 5. యజ్ఞశేషము. 6. అయాచితజీవనము. (వ్యతి. మృతము.) 7. నీరు. 8. నెయ్యి. 9. పాలు. 10. ఆహారము, అన్నము. 11. స్వాదుపదార్థము. 12. బంగారు. 13. పాదరసము. 14, విషము. 15. వత్సనాభము, ఒకవిషౌషధి (వృ.వి.) 16. విషహరి, విషమునకు విఱుగుడుమందు. 17. బ్రహ్మము. 18. (జ్యోతి) ఒకానొకవారనక్షత్రయోగము; ఒకానొకతిథి వారయోగము.

అమృతరస సం. వి. ఆ. స్త్రీ. 1. నల్లద్రాక్ష (వృ.వి.) 2. ఒకవిధమైన భక్ష్యము.

అమృతరసము సం. వి. అ. పుం. 1. అమృతము. 2. అమృతసారము. 3. పరమాత్మ.

అమృతలత సం. వి. ఆ. స్త్రీ. తిప్పతీఁగ.

అమృతవల్లి సం. వి. ఇ. ఈ. స్త్రీ. తిప్పతీఁగ,

అమృతసంయావము సం. వి. అ. న. భక్ష్యభేదము.

అమృతసారజము సం. వి. అ. పుం. బెల్లము.

అమృతసూతి సం. వి. ఇ. పుం. చంద్రుఁడు.

అమృతస్రవ సం. వి. ఆ. స్త్రీ. రుదంతి యనుతీఁగ.

అమృతాంధసుఁడు(ధుఁడు) సం. వి. స్. పుం. – అమృతము ఆహారముగాఁగలవాఁడు – వేలుపు.

అమృతాంశువు(ఁడు) సం. వి. ఉ. పుం. – అమృతమయమైన కిరణములు గలవాఁడు – చంద్రుఁడు.

అమృతాశనుఁడు సం. వి. అ. పుం. – అమృతాంధసుఁడు.

అమృతాశి సం. వి. స్. పుం. – అమృతాంధసుఁడు.

అమృతాశుఁడు సం. వి. అ. పుం. వేల్పు.

అమృతాశ్మము సం. వి. అ. పుం. సజీవమయిన ప్రస్తరఖండభేదము, ఒకవిధమగు చిన్నఱాయి (వాచ).

అమృతుఁడు సం. వి. అ. పుం. 1. చావులేనివాఁడు – వేలుపు, దేవత. 2. ధన్వంతరి.

అమృతేశయుఁడు సం. వి. అ. పుం. – నీటిపై శయనించువాఁడు – విష్ణువు.

అమృతోత్పన్నము సం. వి. అ. న. ఖర్పరీతుత్థము.

అమృతోద్భవము సం. వి. అ. న. ఖర్పరీతుత్థము. పుం. బిల్వము, మారేడు (వృ.వి.)

అమేధసుఁడు(ధుఁడు) సం. విశే. (స్) మేధ లేనివాఁడు, మూర్ఖుఁడు.

అమేధ్యము సం. విశే. (అ. ఆ. అ.) అపరిశుద్ధమైనది. వి. అ. న. పురీషము.

అమేయము సం. విశే. (అ. ఆ. అ.) అపరిచ్ఛేద్యము, మితిలేనిది.

అమోఘ సం. వి. ఆ. స్త్రీ. 1. పాటల, కలిగొట్టు (వృ.వి.), 2. కరక (వృ.వి.). 3. వాయువిడంగము (వృ.వి.). 4. పొట్లతీఁగ.

అమోఘము సం. విశే. (అ. ఆ. అ.) వ్యర్థము కానిది, సఫలమైనది.

అమ్మ – అమ. వి. (సం. అంబా. ప్రా. అమ్మా) 1. జనని, (క) తల్లి. భాగ. 1. 10.

(త) పూజ్యతను దెలుపును.

(చెలికత్తె సత్యభామతో ననినమాట.)

క. అమ్మా యేమని చెప్పుదు... పారి. 1. 75.

(ట) వాత్సల్యమును దెలుపును.

గీ. మ్రొక్కినను లేవనెత్తి యమ్ముద్దుకూఁతు,
నక్కునను జేర్చి యోయమ్మ యగ్రవర్ణుఁ,
బెట్టుపట్టియు చెందంబుఁ బెట్టఁదగునె శుకా. 6. 85.

2. స్త్రీనామములతుదను కొన్ని పురుషనామములతుదను జేర్పఁబడును.

ఉదా: సీతమ్మ, వెంకమ్మ, క్రిష్ణమ్మ పంతులు, మొ.

అవ్య. 1. స్త్రీనుద్దేశించిన ప్రార్థనార్థకక్రియలకును 'రది, కదవు'లకును అనుప్రయుక్తము

ఆ. మనయశోద చిన్నిమగవానిఁ గనెనఁట,
చూచి వత్తమమ్మ సుదతులారా. భాగ. 10. పూ. 184, 1742.

2. ఆశ్చర్యప్రశంసాసంతాపాదులను దెలుపును.
(ప్రశంసకు)

గీ. అమ్మ యీరాజు ప్రతిగాన మమ్మ యెచట. విజ. వి. 2. 78.

జ. అమ్మకచెల్ల. అమ్మక్క, అమ్మక్కలు, అమ్మగారు, అమ్మచెల్ల, అమ్మచెల్లగా, అమ్మడుగులు, అమ్మతల్లి, అమ్మనేచెల్ల(గా), అమ్మమ్మ, అమ్మయ్య, అమ్మయ్యో, అమ్మరో, అమ్మరో, అమ్మలక్కలు, అమ్మవారు, అమ్మాయి.

అమ్మకచెల్ల – అమ్మచెల్ల. (√అమ్మ.)

ఉ. అమ్మకచెల్ల యెవ్వఁడో నిశాటుఁడు భిక్షుకవేషమూని మోహమ్మునవచ్చెఁ గాదన సమర్థులు లేరట నేమి సేయుదున్. దశా. 7. 59.

ఉ. అమ్మకచెల్ల సాహసుఁడయ ముమ్మకచెల్లఁడు వీనికెయ్యెడన్. విజ. వి. 1. 70.

అమ్మకము అమ్ముడు. (√అమ్ము².)

అమ్మక్క అవ్య. (√అమ్మ) ఆశ్చర్యప్రశంసాసంతాపాదులను దెలుపును.

ఉ. ...నవపంచశరుం గని భోజకన్యయమ్మక్క యనంగఁ జాలువిభవాతిశయంబున విల్లు వీఁగుచున్. చంద్రి. 1. 86.

ఉ. ...అ, మ్మక్క యదేమనంగ సిపు డుందు శశాంకము తల్పలేదు... విజ. వి. 1. 41.

ద్వి. ...గుందంపుఁ, గొమ్మలో యనఁ బెండ్లికూఁతులొప్పారి, రమ్మక్కయని సతులక్కజంబంద. రం. రా. బాల. 75 పొ. 12 పం.

అమ్మక్కరో(రో)—అమ్మక్క.
(ఆశ్చర్యము)

క. ఎమ్మెలు దాముందరనా, యమ్మక్కరో... రుక్మా. 5. 88.

అమ్మక్కలు—అమ్మలక్కలు. వి. బ. (√అమ్మ) స్త్రీలు (ఇది ప్రాయికముగా ఆక్షేపమును సూచించును.)

ఉ. నిక్కఁగఁ జూడు చిత్రమిది నెమ్మది వేడుక
నోలలాడు న,మ్మక్కలగుట్టు బట్టబయలై
గనిపింపఁగ శౌరి పొన్నపై,నెక్కి రమించు
చున్న...సారంగ. 2. 80.

అమ్మగారు వి. (√అమ్మ.) 1. తల్లిగారు. 2. స్త్రీదేవత.

గీ. గ్రామదేవత యగునమ్మగారి గుడికి, దిన
దినంబును జని... శుక. 3. 358.

(దేవతాపర్యాయము 'అమ్మవారు' నియు, జననీపర్యాయము 'అమ్మగారు' నియు వాడుక.)

అమ్మచెల్ల అవ్య. (√అమ్మ) ఆశ్చర్యసంతాపాదులను దెలుపును.

చ. కలయనివింతవాఁ డెదురుగా నడతేరఁగ
డాసి యువ్విళుల్, బెళుకుచు నమ్మచెల్ల తరుణీ
చెఱఁగించుక నోఁకె దానికిం, దలఁపున నేమి
సేయునొకొ దా యని... శుక. 2. 104.

(కైక దశరథునితో ననినమాటలు.)

చ. ...అమ్మచెల్లయా, శ్రుతము నిరాకరించు
టకుఁ జూచెద వేమనవచ్చు నింక నీ, శ్రుతము
వివేకపాకమును సూనృతమున్ మనువంశ
వల్లభా. చం. రా. 4. 25.

అమ్మచెల్లగా అవ్య. (అమ్మ + చెల్ల + కా) – అమ్మచెల్ల.

చ. కనుఁగొని మౌనికాంతలు కకావికలౌమది
నమ్మచెల్లగా యనుచు...కువల. 2. 30.
ఇ. రా. 4. 205.

అమ్మడుగులు వి. బ. (అమ్మ + అడుగులు—ఇవి పోలేరమ్మయొక్క అడుగులని భావింపఁబడును.) బంగారుతో పాదములవలె చేసి దారమునఁ గూర్చి స్త్రీలు కంఠమున గట్టుకొను భూషణము.

క. కమ్మలుఁ గడెములు గాజులు, నమ్మడుగులుఁ
జుక్కబొట్టు నమరంగ రతితం,త్రమ్ములఁ
బసగలిగి ప్రమోదమ్ము పతికిఁ జేయు శూద్ర
తరుణి ధరిత్రిన్. సా. 4. 87.

అమ్మతల్లి వి. (అమ్మ + తల్లి.) అమ్మవారు, గ్రామదేవత.

అమ్మనములు(అమ్మనలు) వి. బ. బాలికలు గచ్చకాయలు మున్నగునవి యెగుర వేయుచు నాడెడియాట. దశా. 8. 81. చంద్ర. 4. 6.

అమ్మనేఁజెల్ల(గా) – అమ్మచెల్ల. (√అమ్మ)
(ఆక్షేపమునకు.)

గీ. ఇట్టి మీవారినడతలు గట్టిపెట్టి, యమ్మనేఁ
జెల్లన్యాయంబు లాడెదౌర. శశాం. 2. 81.

(పరిహాసమునకు)

గీ. అబలలము మూఁడుమాటల కాఱు తప్పు,
లమ్మనేఁ జెల్లగా పరిహాసకంబు, చేసెదివిట్టి
పనులు మాచేత నౌనె. దశా. 2. 320.

అమ్మమ్మ వి. (√అమ్మ) తల్లితల్లి, మాతామహి. అవ్య. (అమ్మయొక్క యామ్రేడితము) ప్రశంసాశ్చర్యసంతాపాదులను దెలుపును.

సీ. అమ్మమ్మ యనునాఁడె యారాం గరిమచే
నమ్మమ్మ యనిపించె నఖిలజనుల. ఘటికా.
1. 45.

అమ్మయము సం. విణ. (అ. ఈ. అ.) జలమయము.

అమ్మయ్య అవ్య. (√అమ్మ) 1. సంతాపమును దెలుపును. కవిరా. 3. 82.

2. కష్టము గడచుటను సూచించును.

ఉదా: అమ్మయ్య! ఈవ్యవహారం మిప్పటికి తేలినది.

అమ్మయ్యో అవ్య. (√అమ్మ.) ఆశ్చర్యభయాదులను దెలుపును.

ఉదా: అమ్మయ్యో! అదేమి రూపే?

అమ్మరో(రో) అవ్య. (అమ్మ + రో.) ఆశ్చర్యప్రశంసాదులను దెలుపును.

ఉ. ...ధర్మకర్మరుం,డమ్మరో ధర్మరాజుఁ గొని
యాడఁగఁ జెల్లదె యెల్లదేశముల్.
పాంచా. 5. 76.

అమ్మలక్కలు—అమ్మలక్కలు. (√ అమ్మ)

సీ. బొడ్డు గోయరె యేమి పురుటింటిలోఁ జొచ్చి మన పతివ్రత బిడ్డఁ గనియె నిప్పు.
గీ. డనుచుఁ గేరడములు నింటియమ్మలక్కలాడికొన... శుక. 4.35.

అమ్మవారు వి. (√అమ్మ) 1. స్త్రీదేవత; గ్రామదేవత. (చూ. అమ్మగారు.) 2. పూజ్యస్త్రీ.

గీ....ఇది యయ్యవారిసంసేవ వేళ, నమ్మవారుగ్గడించిరో యనుచు నడిగె. కళా. 5.46.

అమ్మాయి వి. (√అమ్మ) బాలిక, చిన్నపిల్ల.

అమ్మి వి. (సం. వేద. అంబిః—తల్లి.) 1. అమ్మాయి. 2. నీచజాతిస్త్రీవాచకము.

అమ్మిక వి. (సం. అంబికా.) పార్వతి.

ఉ....చండి యమ్మిక దుర్గ, యనఁగ నీనెంత యందురు నభవ. ఆం. భా. 1.40.

అమ్ము¹—అంబు వి. (ప్రవృత్తియందు తలంచుగా 'అంప' అగును.) బాణము.

సీ. నాగపాశంబున బడి నిన్నుఁ గట్టినవారి నొక్కమ్మునఁ గూలనేసె. భా. రా. సు. 441. ప్రభా. 2.64.

జ. అంపకట్టె, అంపసయ్యము, అంపకాఁడు, అంపకోల, అంపగఱి, అంపతప్పు, అంపదొన, అంపపొది, అంపపోకడ, అంపములికి, అంపఱ, అంపవెల్లి, అమ్మువేటునేల.

అమ్ము² స. క్రి. విక్రయించు.

గీ. విడుతు రావుల సంఘుఁ వేలు గన్న. నమ్ముదురు కులకాంతల నంగదేశ, జనితు లగువారు... భా. కర్ణ. 2.111.

అ. క్రి. అమ్ముఁబడు.

మ. కురిసెన్ వానలు సస్యవృద్ధి గలిగెన్ గొల్చెక్కుడై యమ్మె ..వి. పు. 6.325.

జ. అమ్మకము, అమ్ముడగు, అమ్ముడు, అమ్ముడుకొణిగెలు, అమ్ముడుపడు, అమ్ముడుపెట్టు, అమ్ముడుపోవు.

అమ్ముడగు అ. క్రి. (√అమ్ముడు) అమ్ముఁబడు, విక్రీతమగు.

ఉదా: తెచ్చినధాన్య మంతయు అమ్ముడైనది.

అమ్ముడు—అమ్మకము వి. (√అమ్ము²) అమ్ముట. విక్రయము. (చూ. అమ్ముడగు, అమ్ముడుపడు, అమ్ముడుపెట్టు. మొ.)

అమ్ముడుకొణిగెలు వి. బ. (√అమ్ముడు) ధాన్యవిశేషము.

సీ. తుమ్మిపూరాజనాలమ్ముడుకొణిగెలు జీనువముక్కులు చిలుకముక్కులు...హంస. 4.128.

అమ్ముడుపడు అ. క్రి. (√అమ్ముడు.) 1. అమ్ముడగు. 2. (అమ్ముఁబడినట్లు) అధీనమగు, వశమగు.

సీ. హాళిఁ దెత్తువే నీకు నమ్ముడుపడి యుండ.. ప. సం. 6.674.

అమ్ముడుపెట్టు స. క్రి. (√అమ్ముడు) విక్రయించు, అమ్ము.

ఉ. మ్రుచ్చిలియైన జీవధనముల్ దెగ నమ్ముడు వెట్టియైనను, బెచ్చుగ నింత గొంచి తమ పేదటికంబు [illegible]ముల్, దెచ్చి యనుంగువేశ్యలకుఁ దీర్తురు పండుగదండుగల్ విటుల్. వై. జ. [illegible].

అమ్ముడుపోవు అ. క్రి. (√అమ్ముడు) 1. విక్రయమగు అమ్ముడగు.

ఉ. ఎంత పెనంగినన్ గృహిణి యిప్పటి కమ్ముడుపోదు నా కుపాయాంతర మేమియుం బొడమదు...హరిశ్చ. 4.1[illegible]4.

2. (అమ్ముఁబడినట్లు) అధీనమగు, వశమగు.

చ. అగుదగునీతపమ్మునకు నమ్ముడువోయితి నేలుకొమ్మ నీ, పరవుడ నంచు కూలి... హం. 4.36.

అమ్మువేటునేల వి. (√అమ్ము¹) బాణము పోయి పడునంతదూరము గలభూమి.

వ. అమ్మువేటు నేలకంటెను దూరంబుగాఁ జని...మాత్ర పురీషోత్సర్జనంబులు సేయ వలయు. వి. పు. 4.190.

అమ్లకము సం. వి. అ. పుం. గజనిమ్మ (వృ. వి.)

అమ్లకాండము సం. వి. అ. న. లవణతృణము. (వృ. వి.)

అమ్లకేశరము సం. వి. అ. పుం. బీజపూరము, మాదీఫలము (వృ. వి.)

అమ్లగోరసము సం. వి. అ. న. పులిమజ్జిగ.

అమ్లచుక్రిక సం. వి. ఆ. స్త్రీ. ఒకజాతి పులిచింత (వృ. వి.)

అమ్లచూడ సం. వి. ఆ. స్త్రీ. సం- అమ్లచుక్రిక.

అమ్లనాయకము సం. వి. అ. పుం. అమ్లవేతసము, పుల్లప్రబ్బలి (వృ. వి.)

అమ్లనింబకము సం. వి. అ. పుం. నిమ్మ (వృ. వి.)

అమ్లపంచకము సం. వి. అ. న. అమ్లఫలపంచకము ఐదుపుల్లనిపండ్లు.

శ్లో. కోలం చ దాడిమం చైవ వృక్షామ్లం చుక్రికాం తథా, అమ్లవేతసమిత్యేతదమ్లప చ ఫలం స్మృతం.- రేఁగు, దానిమ్మ, చింత, పులిచింత, పుల్లప్రబ్బలి-ఈయైదును అమ్లపంచకము.

(జంబీరం నాగరంగం చ తథామ్లం వేతసం పునః, తిన్త్రిడీకం బీజపూరమమ్లపఞ్చఫలం స్మృతమ్-నిమ్మ, నారింజ, పుల్లప్రబ్బలి, చింత మాదీఫలము-ఈయైదును అమ్లపంచకమని కొందఱు.)

అమ్లపత్త్రము సం. వి. అ. పుం - పుల్లనియాకులు గలది - అశ్మంతకము (వృ. వి.)

అమ్లపత్త్రి సం. వి. ఈ. స్త్రీ. 1. పలాశీలత. 2. క్షుద్రామ్లిక యను మొక్క.

అమ్లపిత్తము సం. వి. అ. న. తిన్నపదార్థమును పులియఁజేయుపిత్తరోగ విశేషము.

అమ్లపూరము సం. వి. అ. న. చింత (వృ. వి.)

అమ్లఫలము సం. వి. అ. పుం. చింత (వృ. వి.) న. చింతపండు.

అమ్లభేదనము సం. వి. అ. పుం. పుల్లప్రబ్బలి (వృ. వి.)

అమ్లము సం. విశ. (అ. ఆ. అ.) పుల్లనిది. వి. అ. పుం. 1. షడ్రసములలో నొకటి యగుపులుసు. 2. పులిచింత (వృ. వి.) 3. దబ్బ (వృ. వి.) న. 1. పాతికపాలు నీళ్లు చేర్చినమజ్జిగ. తక్రము. 2. పులిపెరుఁగు.

అమ్లమేహము సం. వి. అ. పుం. ఒకవిధమైన మూత్రరోగము.

అమ్లలోణి సం. వి. ఈ. స్త్రీ. పులిచింత (వృ. వి.)

అమ్లవాస్తూకము సం. వి. అ. పుం. చుక్రము, పుల్లప్రబ్బలి (వృ. వి.)

అమ్లవృక్షము సం. వి. అ. పుం. చింత (వృ. వి.)

అమ్లవేతసము సం. వి. అ. పుం. పుల్లప్రబ్బలి (వృ. వి.)

అమ్లశాకము సం. వి. అ. న. చింతపండు.

అమ్లసారము సం. వి. అ. పుం. 1. పుల్లప్రబ్బలి (వృ. వి.) 2. నిమ్మ (వృ. వి.) 3. హింతాళము, గిఱకతాడు (వృ. వి.) న. పులికడుగు.

అమ్లాంకుశము సం. వి. అ. పుం. అమ్లవేతసము, పుల్లప్రబ్బలి (వృ. వి.)

అమ్లానము సం. విశ. (అ. ఆ. అ.) 2. వాడనిది. (పూవు, మొ.) 2. తేటయైనది. (ముఖము, మొ.) 3. మాయనిది. వి. అ. పుం. 1. పెద్దరేకులు గలచేమంతి (వృ. వి.) 2. పెద్దగోరంట (వృ. వి.) న. తామరపువ్వు.

అమ్లాని సం. విశ. (న్. సీ. న్.) వాడనిది. వి. ఈ. స్త్రీ. 1. వాడమి. 2, తేటఁదనము.

అమ్లి సం. వి. ఈ. స్త్రీ. పులిచింత (వృ. వి.)

అమ్లిక సం. వి. ఆ. స్త్రీ. 1. పులిత్రేఁపు. 2. చింత (వృ. వి.) 3. పులిచింత (వృ. వి.) 4. పలాశీలత. 5. పుల్లనిరసము.

అమ్లిమ(ము) సం. వి. న్. పుం. పుల్లఁదనము.

అమ్లోద్గారము సం. వి. అ. న. పులిత్రేనుపు.

అయ-అయ్య. వి. 1. పురుషనామములకు అనుప్రయుక్తము.

ఉ. ...భీమయదేవుఁడు... భీమ. 1. 1.

2. పూజ్యతను తెలుపును.

చ. ...ఇది యేలయా వగందలంచు... ప. మ. 3. 172.

అయంత్రితము సం. విశ. (అ. ఆ. అ.) 1. నిర్బంధము లేనిది, కట్టఁబడనిది. 2. ఇచ్చవచ్చినట్లు ప్రవర్తించునది.

అయగాండ్రు-అయ్యగాండ్రు. వి. బ. పూజ్యపురుషులు.

క. ఏపాటిపనిఁడిగిన్నియు, కో పాపంబని యొకింత
కొంకక యెంతే, నీ పెదపెదయయగారును,
బాపురె యిటువంటిపాట్లఁ బఱచెదఁ నినుఁ.
పరమ. 3. 284.

అయగారికఅలచీర వి. పురుషులు కట్టుకొనెడు నొకవిధమగు చాఱలు గలవస్త్రము.

సీ. మొలకు సగంబును దలకు సగంబుగాఁ గట్టిన
యయగారికఅలచీర, పై నల్లకమ్మ్రంపచ్చ
డమ్మును...శుక. 2. 412.

అయగారు - అయ్యగారు. వి గురువు.

సీ. అరయ వేల్పుల కెల్ల నయగారనంగ దగు
నుడుగు తేనికిఁ గుంభికొడుకుఁ గుఱ్ఱ.
యయా. 3. 181.

2. పూజ్యపురుషుఁడు.

వ. కయ్యపుటొగిగొలుపుటయగారిపంపు విను జాణ
...ప్రబంధ. 216.

అయత్నము సం. విశే. (అ. ఆ. అ.) ప్రయత్నము లేనిది. వి. అ. పుం. యత్నములేమి.

అయత్నలభ్యము సం. విశే. (అ. ఆ. అ.) ప్రయత్నము లేకుండ (సులభముగాఁ) పొందఁదగినది.

అయథాతథము సం. విశే. (అ. ఆ. అ.) - యథాతథము కానిది - 1. ఉండవలసినట్లుండనిది, తగనిది. 2. వ్యర్థమైనది, పనికిమాలినది.

అయథార్థము సం. విశే. (అ. ఆ. అ.) - యథార్థము కానిది - 1. అన్వర్థము కానిది, అర్థము ననుసరించి లేనిది. 2. అసత్యము. (ఉదా: అయథార్థానుభవము.)

అయనము సం. వి. అ. న. 1. గతి, పోవుట. 2. త్రోవ. 3. ప్రదేశము. 4. ఆశ్రయము, స్థానము. 5. సైన్యవ్యూహమునఁ బ్రవేశించుద్వారము. 6. (జ్యోతి) సూర్యుఁడు దక్షిణోత్తరదిశలకుఁ బోవుట 7. (జ్యోతి) సూర్యుని యొక్క దక్షిణోత్తర దిగ్గమనములకు పట్టుకాలము, అర్ధసంవత్సరము. (ఉత్తరాయణము, దక్షిణాయనము.) 8. మోక్షము.

అయము సం. వి. అ. పుం. 1. శుభావహమగువిధి, శుభకర్మము. 2. మంగళము, శుభము.

అయవారు - అయ్యవారు.
(ఆచార్యుఁడు)

మ. అయవారై చరియింప వచ్చుఁ దనపాదాం
భోజతీర్థంబులన్, దయతోఁ గొమ్మనవచ్చు
...కాశీ. 4. 73.

అయశము(స్సు) సం. వి. స్. న. అపకీర్తి.

అయశ్శంకువు సం. వి. ఉ. పుం. 1. ఇనుపబల్లెము, ఈఁటె 2. ఇనుపమేకు.

అయశ్శూలము సం. వి. అ. న. ఇనుపబల్లెము.

అయస్కంసము సం. వి. అ. పుం. న. ఇనుప[illegible]న పాత్రము.

అయస్కాండము సం. వి అ. పుం. 1. ఇనుపబాణము. 2. ఇనుపదండము.

అయస్కాంతము సం. వి. అ. పుం - ఇనుమున కిష్టమైనది, ఇనుము నాకర్షించునది - చుంబకము సూదంటురాయి.

అయస్కారుఁడు సం. వి. అ. పుం. ఇనుపపనిచేయువాఁడు, కమ్మరి.

అయస్కుంభము సం. వి. అ. పుం. ఇనుపకుండ ఇనుపకాఁగు, మొ.

అయస్కృతి సం. వి. ఇ. స్త్రీ. (వైద్య) కుష్ఠనివారణమునకై చేయుచికిత్సాభేదము.

అయస్థూణ సం. వి. ఆ. స్త్రీ. ఇనుపస్తంభము.

అయస్పాత్రము సం. వి. అ. న - అయస్కుంభము.

అయస్సు సం. వి. స్. న. 1. ఇనుము. 2. ఉక్కు.

అయాచితము సం. విశే. (అ. ఆ. అ.) అడుగకయే ప్రాప్తించినది. వి. అ. న - అయాచితవృత్తి.

అయాచితవృత్తి సం. వి. ఇ. స్త్రీ. అడుగకయే వచ్చినదానితో జీవించునది.

అయాచితవ్రతము సం. వి. అ. న - అయాచితవృత్తి.

అయాజ్యయాజనము సం - అయాజ్యసంయాజ్యము.

అయాజ్యసంయాజ్యము సం. వి. అ. న. యజ్ఞము చేయుటకు ప్రాప్తతలేనివానిచేత యజ్ఞము చేయించుట.

అయాజ్యుఁడు సం. విశే. (అ. ఆ. అ.) - యజ్ఞమెవనిచేతఁ జేయింపరాదో వాఁడు - యజ్ఞముచేయఁదగనివాఁడు.

అయాథాతథ్యము సం. వి. అ. న. ఉండవలసినట్లు లేకుండుట.

అయాథార్థ్యము సం—అయాథాతథ్యము.

అయానయము సం. వి. అ. న. 1. (సమాహారద్వంద్వము) మంచిచెడ్డలు, ఎగ్గులగ్గులు, మేలుకీళ్లు. 2. పాచికపలకమీఁది పంటగడి.

అయానయీనము సం. వి. అ. పుం. పంటగడిలోనికి తీసికొని పోఁదగినపాచిక.

అయారె — అయ్యారే అవ్య. ఆశ్చర్యప్రశంసాదులను దెల్పును.

ఉ. ఆ మునిమనోహరునొయారి సుయారెనుదిం పొ రెన్నగుఁ. ఇందు. 2. 109.

మ. ...యాయుజాక్షభవన ప్రాగ్వాశ మధ్యంబునఁ, బరిచేఁ జేయఁ గయారె వీటను సర్వథాస్వావాసపట్టాంగముల్. కాశీ. [illegible]

అయారే—అయ్యారే. శశా. 4. 67.

అయి— అవ్య. అగుధాతువుయొక్క భూతార్థకాసమాపకక్రియారూపము, క్త్వార్థకము.

ఉదా: జలము నిర్మలమయి యున్నది.

అయితి — ఐతి. అయితు. విశే. 1. ఉచితము. 2. శక్యము, సాధ్యము. (ఉదా: ఆపని నాకు అయితికాదు.)

అయిద—ఐద.

అయిదు—ఐదు.

ఉదా: అయిదునది, అయిదుగురు, అయిదిటి, అయిదంటి.

జ. అయిదుకైదువులజంత అయిదుగురు, అయిదుపదిగావించు, అయిదుపదిసేయు, అయిదుమోములవేల్పు.

అయిదుకైదువులజంత — ఐదుకైదువులజంత. వి. —పంచబాణుఁడు—మన్మథుఁడు.

అయిదుగురు వి. (అయిదునకు మహన్మహత్యర్థకరూపము) అయిదుమంది.

అయిదుదాయులు—ఐదుదాయులు.

అయిదుపదిగావించు — ఐదుపదిగావించు స. క్రి. —ఖండించి ఐదుపదియగునట్లు చేయు. ముక్కలుచేయు, ఖండించు. అ. క్రి—అయిదుపదిసేయు.

అయిదుపదిసేయు—ఐదుపదిసేయు.

అయిదుమోములవేల్పు —ఐదుమోములవేల్పు. వి. —పంచవదనుఁడు—శివుఁడు.

అయిదువ—ఐదువ. వి. (క. అయిదె — సువాసిని. అద్దు — కూడియుండు.) పతివత్ని, సువాసిని, పుణ్యస్త్రీ.

చ. అత్తఱి నయిదువ లాంతు, లెత్తుచు ధవళములువాడ... బిల్హ. 3. 207.

ముత్తయిదువ — (క. ముత్తు—ముదుసలి అయిదువ—సువాసిని.) వృద్ధసువాసిని. ఆం. భా. 3. 107.

జ: అయిదువతనము, అయిదువత్రాడు, అయిదువరాలు.

అయిదువతనము— ఐదువతనము (√అయిదువ) సౌమంగల్యము, సువాసినీత్వము.

అయిదువత్రాడు—ఐదువత్రాడు (√అయిదువ)

అయిదువరాలు — ఐదువరాలు (√అయిదువ)

అయిన — ఐన. విశే. అగుధాతువుయొక్క భూతార్థకవిశేషణము.

అయినయింటివాఁడు — పెద్దవంశము లోనివాఁడు.

సా: అయినవారికి ఆకులలోను కానివారికి కంచాలలోను.

అవ్య. క్రి. అగుధాతువుయొక్క చేదర్థకరూపము. (వికల్పము గాని పక్షాంతరము గాని తెలుపును.)

(గృధ్రజంబుకోపాఖ్యానములోనిది)

క. దయమాలి పోవ నేటికిఁ, బ్రయత్నమునఁ
బోదువ దైవబలమున మీకుం, బ్రియ మెసఁగ
బ్రదుకు బ్రదుకం, డయినను మఱి పోవరాదె
యని చెప్పుటయుఁ. భా. అను. 3. 73.

(ఇట పక్షాంతరము.)

అయినిల్లు—ఐనిల్లు.

అయిపు—ఐపు.

(గుఱుతు, ఆనవాలు, జాడ.)

ద్వి. బీద నొక్కని నూరు పేరు లేకుండఁ, జెయి
గాళ్లు గోసి కుత్సితముగ మీకు, నయిపుఁ
గన్నులఁజూపి యాకాశవాణి, చెప్పెనంచును

మాయఁ జేసితి గాని, యెప్పరిమాటకు నుర్వీతలేంద్ర. ద్వి. శ. సా. 3. 103 పా. 8 పం.

(వ్యవ) వాఁడు అయిపు లేకుండ వెళ్లినాఁడు.

అయిపోవు–ఐపోవు. అ. క్రి. (√అగు) సమగ్రముగా అగు. (చూ. పోవు.)

చ. అడలున రాజధర్మములయందు జనించెనసూయ నీకుని,ప్పుడు మును నిష్ప్రభులుఁ వయిపోవఁగఁగన్నఁ గుణంబువారు ని,ప్పుడ మిన్నృపాలురుఁ బ్రదికిపోదురు ... భార. శాం. 1. 63.

(వ్యవ) బియ్యము అయిపోయినవి. పనులు అయిపోయినవి.

అయిమూల – ఐమూల.

అయిర – ఐర. వి. నేత్రరోగవిశేషము. కంటిలో పెరుఁగు ఎఱ్ఱని దుర్మాంసపిండము. అవిరి.

ద్వి. మయిలకన్నును మసిమసగొనుకన్ను, నయిరకన్నును బాయక దగెడుకన్ను. పండితా. మహి. 273 పా.

అయిరకొను – ఐరకొను.

అయిరగట్టు–ఐరగట్టు.

అయిరేని–ఐరేని.

అయిలారము–ఐలారము.

అయివచ్చు–ఐవచ్చు అ. క్రి. అచ్చివచ్చు.

ఉదా: ఈ యిల్లు మాకు అయివచ్చినదికనుక విడువము.

అయుక్కు సం. విణ. (జ్) విషమము, బేసిది. (వ్యతి. యుక్కు.)

అయుక్ఛదము సం. వి. అ. పుం. ఏడాకులయరఁటి (వృ.వి.)

అయుక్తము సం. విణ (అ. ఆ. అ.) 1. కూర్పఁబడనిది, చేర్పఁబడనిది. 2. అనవహితము, పరాకుపడినది. 3. అనుచితము, తగనిది, 4. యుక్తిలేనిది.

అయుక్తి సం. విణ. (ఇ) 1. యుక్తిలేనిది. 2. సంబంధము లేనిది. 3. అర్హతలేనిది వి. ఇ. స్త్రీ. 1. ఎడఁబాటు. 2. పొసఁగుపాటులేమి. 3. అనర్హత్వము.

అయుగనేత్రుఁడు సం. వి. అ. పుం. విషమనేత్రుఁడు, బేసికంటి, శివుఁడు.

అయుగము సం. విణ. (అ. ఆ. అ.) 1. జతలేనిది. ఒంటిది. 2. విషమసంఖ్యగలది, బేసి. 3. కాఁడిలేనిది. (రథాది)

అయుగల(శ)ము సం. విణ (అ. ఆ. అ.) 1. జతలేనిది, ఒంటిది. 2. బేసిది.

అయుగశరుఁడు సం. వి. అ. పుం. పంచబాణుఁడు, మన్మథుఁడు.

అయుగసప్తి సం. వి. ఇ. పుం – బేసిగుఱ్ఱములుగలవాఁడు–సప్తాశ్వుఁడు, సూర్యుఁడు.

అయుగార్చి సం. వి. స్. పుం. సప్తార్చి, అగ్ని.

అయుగ్బాణుఁడు సం. వి. అ. పుం. మన్మథుఁడు.

అయుగ్మచ్ఛదము సం. వి. అ. పుం. సప్తపర్ణము, ఏడాకులయరఁటి (వృ.వి.)

అయుగ్మనేత్రుఁడు సం–అయుగనేత్రుఁడు.

అయుగ్మబాణుఁడు సం –అయుగశరుఁడు.

అయుగ్మము సం – అయుగము.

శ్లో. యుగ్మాసు పుత్రా జాయంతే స్త్రియో యుగ్మాసు రాత్రిషు, తస్మా ద్యుగ్మాసు పుత్రార్థీ సంవిశే దార్తవే స్త్రియమ్. మను. 3. 48.

అయుగ్మవాహుఁడు సం. వి. అ. పుం – బేసి (7) గుఱ్ఱములు గలవాఁడు – సూర్యుఁడు.

అయుగ్మసప్తి సం. వి. ఇ. పుం–అయుగ్మవాహుఁడు.

అయుతము సం. విణ. (అ. ఆ. అ.) సంబంధము లేనిది. (అ. న.) పదివేలసంఖ్యగలది, వి. అ. న. పదివేలు.

అయుతసిద్ధము సం. విణ. (అ. ఆ. అ.) (తర్క) ఏరెండింటిలో నొకటి రెండవదాని నాశ్రయించియే యుండునో ఆరెండును అయుతసిద్ధములు. (అవయవావయవులు, జాతివ్యక్తులు, గుణగుణులు, క్రియాక్రియావంతములు, నిత్యద్రవ్యవిశేషములు.)

అయో–అయ్యో. (అ్రమే. అయయో.)

క. మీఁదట వియోగసాగర, మీఁదంగలవాలతాంగి యే మెఱుఁగ వయో. విజ. వి. 2. 102.

అయోగము సం. విణ. (అ. ఆ. అ.) సంబంధము లేనిది, కూడిక లేనిది. వి. అ. పుం. 1. కూడిక లేమి. 2. పొసఁగమి, అసంభవము. 3. (జ్యోతి) తిథి వారాదులయొక్క దుష్టయోగము. 4. గట్టిపూనిక. 5. ఇనుపసుత్తె; సమ్మెట. 6. (వమనముచే నుపశమింపఁ దగు) రోగవిశేషము.

అయోగవి సం. వి. ఈ. స్త్రీ. 1. శూద్రునకు వైశ్యస్త్రీయందుఁ బుట్టినస్త్రీ. 2. అయోగవుని భార్య.

అయోగవుఁడు సం. వి. అ. పుం. శూద్రునకు వైశ్యస్త్రీయందుఁ బుట్టినవాఁడు (వీనివృత్తివడ్రము)

అయోగుఁడు సం. వి. అ. పుం. భార్యావియోగము నొందినవాఁడు-విధురుఁడు.

అయోగ్యము సం. విణ. (అ. ఆ. అ.) అసహ్యము, తగనిది,

అయోగ్రము సం. వి. అ. న - ఇనుపకట్టు గాని పొన్ను గాని వేసినది - రోఁకలి.

అయోఘనము సం. వి. అ. పుం. ఇనుపసుత్తె; సమ్మెట

అయోధ్య సం. వి. ఆ. స్త్రీ. కోసలదేశమునకు రాజధాని. (ఇది సరయూతీరమందున్నది - దీనికి సాకేత మని నామాంతరము.)

అయోనిజ సం. వి. ఆ. స్త్రీ. సీత.

అయోనిజుఁడు సం. విణ. (అ. ఆ. అ.) యోనినుండి పుట్టనివాఁడు. వి. అ. పుం. 1. శివుఁడు. 2. విష్ణువు.

అయోమయము సం. విణ. (అ. ఈ. అ.) ఇనుముతో చేయఁబడినది, అయోవికారము.

అయోమలము సం. వి. అ. న. ఇనుపత్రుప్పు.

అయోముఖము సం. విణ. (అ. ఆ, ఈ. అ-చూ. అభిముఖుఁడు.) 1. ఇనుపముఖము గలది. 2. ఇనుపముక్కు గలది. 3. ఇనుపమొన గలది. వి. అ. పుం. బాణము.

అయోహృదయుఁడు సం. విణ. (అ. ఆ. అ) ఇనుపగుండెగలవాఁడు, కఠినహృదయుఁడు.

అయౌగికము సం. విణ. (అ. ఈ. అ.) వ్యుత్పత్తి లేనిది, రూఢము. (పదము.)

అయ్య వి. (సం. ఆర్యః. ప్రా. అయ్యఓ. అజ్జ. పా. అయ్యో. త. ఐయన్.) 1. తండ్రి, జనకుఁడు.

క. మాయయ్యకుఁ బాయక పని, చేయుచు... భార. ఆది. 3. 137.

ఉ. అన్నయుఁ దమ్ములుం దమకు నయ్యసగంబిలవేఁడి కానకిట్లున్నను వారి మాఱొ్కనుట కోర్చితి నేనొకబ్రాహ్మణుండనే. భార. ద్రో. 5. 32.

2. పూజ్యపురుషుఁడు.

శా. ఆమానాధికుతోడ నిట్లనియె నయ్యావృద్ధనేనీవచః, ప్రామాణ్యంబులు విశ్వసింప... హర. 2. 57.

3, పురుషవాచకము-వాఁడు.

మ. ...నేనును బోయి మ్రోల నిలువంగన్నయ్య కాపట్య మెంచఁడె విన్నయ్యలు విశ్వసింపుదురె...ఉ. రా. 1. 185.

తరల. అలరువిల్తునిమేనమామగునయ్య కాకొదగల్గునే. యయా. 4. 40.

4. వాత్సల్యమును దెలుపును.

వ. ...ఆరాజర్షి ముఖ్యుండు పుత్త్రునిం జూచి యయ్యా యిట్లేల వనంబులో మసలితి... భార. అర. 7. 270.

ఉ. అయ్యలఁగంటి మంచుఁ బులకాంకురముల్ వెలయంగఁ గుఱ్ఱలం, బయ్యెన డాసి యెత్తుకొని సంతస మందుచుఁ గౌఁగిలించి... భాగ. 10. పూ. 525.

5. పురుషనామాంతమందుఁ జేర్పఁబడును.

ఉదా: రామయ్య.

అవ్య. 1. పురుషు నుద్దేశించిన ప్రార్థనమందు క్రియలపైనను ప్రయుక్తమగును.

గీ. నెయ్యమొనరంగ నెఱిఁగింపుమయ్య మాకు. భార. ఆది. 3. 224.

ద్వి. పసిఁడిగేదఁగిరేకుపస మించుమేని, కుసుమకోమల నిత్తుఁ గొనరయ్య మీరు. ద్వి. హరిశ్చ. ఉ. 392.

2. ప్రశ్నార్థమును దెలుపును.

ఆ. ...ఆఁకొని ముసిండి దినినఁ గ్రొవ్వులావుఁ, గలుగునయ్య ... భార. ఉద్యో. 3. 323. (ఇటకాక్వర్థకము.)

అయ్యంగారు వి. 1. అయ్యగారు, పూజ్యపురుషుఁడు

ఉదా: తిమ్మనయ్యంగారు.

2. దక్షిణదేశమున కొందఱు వైష్ణవుల నామంబులకు సముప్రయుక్తము.

ఉదా: భాష్యమయ్యంగారు.

అయ్యగాండ్రు- అయగాండ్రు.

ఆ. ఆఁడువారిఁ గన్న నర్థంబుఁ బోడగన్న,
సారమైనరుచులచవులుగన్న, నయ్యగాండ్ర
కైన నాశలు పుట్టవా, విశ్వదాభిరామ...
వేమన. 1. 22.

అయ్యగారు - అయగారు.

అయ్యజియ్యలువెట్టు అ. క్రి. అయ్య! జియ్య! యను. (ఇది వినయమును సూచించును.)

సీ. శరణాగతారాతి ధరణీరమణు లయ్య
జియ్యలు వెట్టుచు సేవ సలుప. సారంగ.
1. 62.

అయ్యది—ఆయది.

అయ్యయి—అయ్యై. (చూ. ఆ².)
భార. అను. 2. 394.

అయ్యరే(రె)—అయ్యారే.
చంద్రికా. 2. 97.

అయ్యవారు—అయవారు, అయగారు. వి.

1. ఉపాధ్యాయుఁడు; ఆచార్యుఁడు.

గీ. నన్ను బిఁగీలు పెట్టించునాఁడె యయ్య,
వారు నిద్రింపఁగాఁ జూచి చేరి యచటఁ,
జింతబ్రేలొక్కమ్మ వంచుక సిగను గట్టి,విడిచి
యుటికిటి నయగారు మిడికి కూయ. హంస.
3. 144.

2. పూజ్యపురుషుఁడు.

ఉ. దండము వెట్టి నేమమెకదా యని మేపరి
యయ్యవారి కెందుం డిపు డెందుఁబోయె
దరో...ఉ. రా. 3. 239.

(అనిమేపరియయ్యవారు – కలహాశనముని, నారదముని)

అయ్యా - అయ్యై. (చూ. ఆ².)

అయ్యాయి - అయ్యై. (చూ. ఆ².)

అయ్యారె – అయ్యారే. కిరా. 2. 115,

అయ్యారే - అయ్యారె, అయ్యరే, అయారె, అయారే.

అవ్య. ఆశ్చర్యప్రశంసాదులను దెలుపును.

క. అయ్యారే చెలువెక్కుడ, నయ్యారే గెలవఁ
జాలు నంగజునారిన్, వెయ్యాఱులలో సరి
తేఁ యయ్యా రుచిరాంగరుచుల నయ్యంగ
నకున్. విజ. వి. 1. 38.

అయ్యు(అయియు)—ఐయు. అవ్య. క్రి. (√అగు)

1. అయినప్పటికి.

క. అనఘా యీయజ్ఞము విధి, సనాథ బుత్త్విక్
ప్రయోగ సంపూర్ణం బయ్యును గడచన
నేఁడు నడు,మునయుడుఁ గను భూసురోత్తమ
నిమిత్తమునన్. భా. ఆది 2. 303.

క. ...మృతసంజీ,వనిలేమిఁజేసి యమసాదన
మున కరుగుదురు వీ రయ్యదరిపతు లయ్యున్.
భా. ఆది. 3, 104.

2. అయి. (ఈ యర్థమున సముచ్చయము నిరర్థకము.)

క. మనపక్షంబునవా రిద్దనుజులచే నిహతు
లయ్యుఁ దగ మృతసంజీ,వనిలేమిఁజేసి
యమసాదనమున కరుగుదురు ... భార.
ఆది 3. 104.

సీ. చక్రధరుం డయ్యు జలరుహనాభుండు
గాండీవధరుఁ డయ్యుఁ బాండవుండు,నుండి
గవ్వనమున నుభయపార్శ్వంబుల...భార.
అది. 8. 261.

అయ్యె-(ఆయె). క్రి అగుధాతువు యొక్క భూతకాలిక ప్రథమపురుషైకవచనము.

అయ్యె(డి)డు క్రి. అగుధాతువుయొక్క తద్ధర్మార్థక ప్రథమపురుషైకవచనము.

విశే. ఎ(డి)డు ప్రత్యయముతోఁ గూడిన తద్ధర్మార్థక విశేషణరూపము.

అయ్యై న. (√ఆ².) ఆయా.

క. అయ్యైకర్మంబుల దెస, నెయ్యం బలరారి...
భార. అను 3. 306.

గీ. ...అయ్యైప్రయోజనములు, దానెకావించు
...దశా. 4, 166.

అయ్యొ - అయ్యో.

అయ్యో-అయో, అయ్యొ. (ఆ౹మే-అయ్యయ్యో.) అవ్య. సంతాపమును దెలుపుమ. మనుచ. 3.36,

అర—అ. (1. 2. అర్థములు.)

(సగము)

యయా. 3.34.

(కొంచెము.)

క. అర మోడ్చినకన్నులు సుస్థిరమగు నాసనము...హరి. ఉ. 5.213.

సీ ...అర మేసి...కు.సం. 4.469.

(పెట్టెలోనగువానిలోపలిగది.)

సీ....అరల పేటికవోలెఁ బరిమళముల, నెలవులై ...మనుచ. 6.8.

జ. అరకన్ను, అరగొను, అరగౌను, అరచట్టు, అరచావు, అరపలము, అరమెయిజోటివాఁడు, అరవిరి.

అరంగమము సం. విణ. (అ. ఆ. అ.) వేగముగాఁబోవునది. (బాణము, మొ.)

అరఁగు—అరుఁగు వి. (క. అరగు. త. అరుగు. తు. అరు—అంచు.) తిన్నె, వేదిక.

ఉ. వింగడమైనయొక్క వనవీథిఁ గనుంగొనె నీడసున్నపున్, రంగుటరంగు పచ్చలయ రంగయిపోన్...ఆము. 5.4. ఉ.రా. 6.24.

అరఁటి- అంటి, అనఁటి. వి. అనఁటి, కదళి (వృ. వి.)

సీ. బడలి పై నొఱగు నజ్జాళి నాతికిఁ గప్పు రవుఁ దివ్వ లొప్పునరంట్లు చూపు. ఉ.రా. 6.55.

అరఁటాకు- అరఁటియాకు.

క....లేఁ, జిగురరఁటాకులు పెట్టిరి... భీమ. 3.128.

అరక వి. పరు, దున్నుటకై ఎడ్లను కట్టి సిద్ధము చేసిన నాఁగలి.

జ. అరకాఁడు.

అరకన్ను—అఱకన్ను. వి. (అర) సగము మూసిన కన్ను.

సీ. తనరూపునకుఁ దోడు దలముదప్పినగర్వమర కంటఁ జూడఁ డేనరిగినపుడు. కాశీ. 7.70.

(అర్థదృష్టితోనైనఁ జూడలేదు. అనాదరణ సూచకము.)

అరకాఁడు వి. (అరక) సేద్యకాఁడు, కర్షకుఁడు.

సీ. అగ్రహారముల మాన్యక్షేత్రములఁ బండు గరిసెలకొలు చరకాండ్రు నింప. చంద్ర. 2. 115.

అరగడము విణ. ముసలి, వృద్ధు.

సీ. అరగడం బనఁగను నలరువృద్ధాభిధ... ఆం. భా. 2. 119.

అరగలి వి. జంకు, సందేహము,

చ. నరునకుఁ బూని పల్కుతి వినం జవిమాలిన యట్టిపల్కు లే,నరగలి లేక బెట్టడగినప్పుడు సూడుము నన్ను నాతనిఁజ. భార. కర్ణ. 2. 28.

అరగలిగొను అ. క్రి. (√అరగలి) అరవాయిగొను, వెనుదీయు; జంకు, సందేహించు.

ద్వి. అరుదైనవస్తువు గురుదెంచి వేఁడ, నరగలిగొన కిత్తు రట్లు భక్తులును. బస. పు 4. 613 పం, 2. 47పం. 7. 684 పం.

అరగూఁడు వి. (√అర) గోడయందేర్పఱచిన గూఁడు. (౹బౌ.)

అరగొను అ. క్రి. (√అర) వెనుదీయు, సందేహించు.

క. అరగొనక శైలకన్యక, హరు మనమునఁ గోరి...కు. సం. 6. 806.

చ. కర మభిలాషులై బహుముఖంబులఁగూర్చిన బెద్ద గాదు దా,నరగొన కిచ్చినం దఱుఁగదు ...కు. సం. 8. 167.

అరగౌను వి. (√అర) సన్ననినడుము.

గీ. అతివ దిరుగుఁ బ్రదక్షిణ బళవుగుడికిఁ, గుచభరంబున నరగౌను గూనిగిలఁగ. శివరా. 2. 3.

అరఘట్టఘటి సం. వి. ఈ. స్త్రీ. గిలకమీఁద నీళ్లు తోఁడు చేఁద, బొక్కెన.

అరఘట్టము సం. వి. అ. పుం. 1. నూతినుండి నీళ్లుతోఁడెడు సాధనము. (గిలక, మొ.) 2. పెద్దనూయి.

అరచేట్ట-అఱచేట్ట. (√అఱ).

సీ. హురుముంజిముత్యాలయరచట్టపై గొప్ప
పతకంపు హారముల్ పరిఢవిల్ల. విజ. వి. పీఠి. 36.

అరచా(పా)వు వి. (√అఱ) - సగముచచ్చుట - మూర్ఛ.

చ....అతఁడు నిమఱిం,దికి నరచా వొనర్చె
ఘనతీవ్రపసముజ్జ్వలమార్గణంబులఁ. భార. ద్రో. 5. 178.

అరడ¹ వి. పలు దాఁటు సాధనములలో నొకటి.

గీ. ఈఁదుకొయ్యలు తెప్పలు నీఁదుకాయ,లరడ
లరికోళ్లు పడవలు తరులు. హంస. 4. 182.

అరడ² వి. (క. పరళు.) పూస, బొగడ.

గీ....పక్క,లు శంధులు గుల్ఫము లరడలు
ప్రపదములు, కూర్చములు ... హంస. 4. 191.

అరడా వి. (క. హిం. ఉ. అరడా.) 1. కత్తిసాముల మూలికట్టు.

సీ. కోశాంతకోశాదిగుప్తిభూషలు కుప్పె యన
నరడా యన నగుఁ గ్రమముగ. ఆం. భా. 2. 215.

2. మంచముయొక్క అలంకార విశేషము.

సీ. అపరంజిబంగారుటరడాలు...భాను, 4.87.

3. పెండ్లిపల్లకిబొంగుకొనకు వేసెడిఅడ్డ.(బ్రౌ.)

అరణము వి. (సం. హరణమ్.) వివాహకాలమందు వధూవరులకు ఇచ్చుధనాదికము, యౌతకాదికము.

సీ....వాసుదేవుఁ, డనుజకు నరణమీ నర్థితోఁ
జనుదెంచె...భార. ఆది. 8. 215.

ఆ. దర్పయుక్తులైనదశలక్షదాశార్హ, వరుల
నరణ మిచ్చె వామనుండు. భార. ఆది. 8. 221.

క. ఇది నాకు నుంకు విచ్చుట, యిది మొద
లుగ నన్ను నరణ మిచ్చితి ద్రిజగ, ద్విదిత
ముగ నీశ్వరున కని,ముద మొదవ శిలో
చ్చయోత్తముఁడు నిశ్చితుఁడై. కు. సం. 7.972.

అరణి సం. వి. ఇ. పుం. ఇ. ఈ. స్త్రీ. త్రచ్చినిప్పు పుట్టించెడుకొయ్య ఇ. పుం. అగ్నిమంథము, నెల్లి (న్యా.వి.)

అర(ణీ)ణిసుతుఁడు సం. వి. అ. పుం. 1. శుకుఁడు. (వ్యాసుఁడు ఘృతాచి యనునప్సరసను జూచినపుడు స్ఖలితమైన రేతస్సు ఒకయరణి పైఁ బడఁగా దానినుండి శుకుఁడు పుట్టెనని పురాణప్రసిద్ధి.) 2. అగ్ని.

అరణ్యకము సం. వి. అ. న-అరణ్యము.

అరణ్యచంద్రిక సం. వి. ఆ. స్త్రీ. అడవిని కాసిన వెన్నెల (ఇది అడవియందు కాసిన వెన్నెలవలె నిరుపయోగమైనదానిని దెలుపుటకుఁ గూడ నుపయుక్తము.)

అరణ్యచరము సం. విణ. (అ. ఈ. అ.) అడవిలోఁ దిరుగునది, వన్యము.

అరణ్యజము సం. విణ. (అ. ఆ. అ.) అడవిలోఁ బుట్టునది, వన్యము.

అరణ్యజీవము సం. విణ. (అ. ఆ. అ.) అరణ్యమందు జీవించునది.

అరణ్యధర్మము సం. వి. అ. పుం. 1. వానప్రస్థధర్మము. 2. అడవివాండ్రధర్మము.

అరణ్యము సం. వి. అ. న. పుం. వనము, అడవి. పుం. ఏఁకుమ్రాను.

అరణ్యరుదితము సం. వి. అ. న. అడవిలోనియేడ్పు. దానివలె నిష్ఫలమైనది.

అరణ్యరోదనము సం-అరణ్యరుదితము.

అరణ్యవాయసము సం. వి. అ. పుం. అడవికాకి, మాలకాకి.

అరణ్యవాసము సం. వి. అ. పుం. అరణ్యమందు ఉనికి.

అరణ్యవాసి సం. విణ. (న్. నీ న్.) అరణ్యమందు నివసించువాఁడు. వి. న్. పుం. 1. ఆటవికుఁడు. 2. వానప్రస్థుఁడు.

అరణ్యవాసిని సం. వి. ఈ. స్త్రీ. అత్యమ్లపర్ణిలత.

అరణ్యవిలపితము సం - అరణ్యరుదితము.

అరణ్యవిలాపము సం. వి. అ. పుం - అరణ్యరుదితము.

అరణ్యశ్వానము సం. వి. న్. పుం. తోఁడేలు, వృకము.

అరణ్యషష్ఠి సం. వి. *ఈ*. స్త్రీ. జ్యేష్ఠశుక్లపక్షషష్ఠి. (ఆరణ్యక గౌరివ్రతము చేయుతిథి.)

అరణ్యాని సం. వి. ఈ. స్త్రీ. మహారణ్యము, పెద్దయడవి.

అరణ్యేచరము సం- అరణ్యచరము.

అరణ్యేతిలకము సం. వి. అ. పుం. 1. అడవినువ్వు (వృ.వి.) 2. *బ*. అడవినువ్వులు (వీనియందు నూనె యుండదు. ఈపదము ఆశాభంగకరమగుదానికి ఉపమానముగాఁ గూడ నుపయుక్తము)

అరతము సం. విశే. (అ. ఆ. అ.) 1. అనురాగములేనిది. 2. విరతము, విరమించినది. 3. అసంతుష్టము.

అరతి సం. విశే. (ఇ.) 1. అనురక్తి లేనివాఁడు, విరక్తుఁడు. 2. సంతోషము లేనివాఁడు. వి. ఇ. స్త్రీ. 1. విషయములయందు ఇష్టములేమి (ఇది మన్మథావస్థలలో నొకటి.) 2. రతిలేమి. 3. అనురక్తిలేమి, 4. మనస్సుకుదురులేమి, ఇష్టవస్తువును బొందమి వలన మనస్సునకుఁ గలుగువ్యాకులత్వము. 5. సంతోషములేమి. 6. బాధ. (సం. కిరా. 10. 49.) 7. అరుచిని గలిగించు పిత్తరోగము. పుం. క్రోధము,

అరత్ని సం. వి. ఇ. పుం. 1. మోఁచేయి మొదలు చిటికెనవ్రేలిచివరవఱకు నుండుకొలత. వ్రేలు చాఁచినమూర. 2. మోఁచేయి.

అరదండలు వి. *బ*. రెండుచేతులకుఁ దగిలించెడు సంకెలలు. (శ.ర.- అరదండాలు అనివాడుక)

అరదము వి. (సం. రథః. త. ఇరదము.) రథము, తేరు.

క. శరములు శరాసనము న, య్యరదముపై
డిగ్గవిడిచి యతిరభసమునన్, ధరణికి లం
ఘించి...భార. విరా. 4. 72.

అరదేశి వి. (క. అరదేశి – యాత్రికుఁడు.) యాత్రికుఁడు. ('అరదేశిపరదేశి' అనువాడుకలోనే కలదు.)

అరపలము వి. (√అర) పలములో సగము.
ఆం. భా. 2. 269.

అరబి(బీ) వి. ఒకానొకభాష, అరేబియా దేశీయుల భాష.

గీ. అరబి పారసి గుజరాతి...యయా. 1. 47.

మ. అరబీభాష తురుష్కభాష...భీమ. 1. 72.

అరబ్బీ వి. అరేబియా దేశమందలి గుఱ్ఱము.

మ. బిరుదు ల్దిద్దిననిద్దమౌనొకయరబ్బీ నెక్కి...
రంగా. 2. 210.

అరమర – అఱమర.

(శంక, జంకు, సందేహము.)

చ. సురవరుపార నాప్రతిన చూడుఁడు నేఁ
డుడుగుండు సాధ్వసం, బరమర లేక ...
రామా. 3. 71.

అరమరము – అఱమర.

(శంక, సందేహము.)

ఉ. నా మది నమ్మకున్నది విదర్భనరేంద్ర
తనూజ నిన్ను సుత్రాముఁడ వంచు నీయర
మరంబునఁబో మన సీదు నీకు ... నైష.
8. 75.

అరమరిక – అఱమర.

(భేదము)

ద్వి. వాలిసుగ్రీవుల వరుసతోఁ గాంచి, చాలంగ
వారిచే సత్కృతుల్ వడసి, యరమరికయు
లేక నందఱలోన, నిరవొంద సుగ్రీవు
నిష్టుఁడై యుండె. రం. రా. ఉ. 97 పా.
28 పం.

అరము సం. విశే. (అ. ఆ. అ.) వడిగలది, త్వరితము. వి. అ. పుం. 1. బండికంటియాకు. 2. కోణము.

అరమెయిజోటివాఁడు వి. (√అర) అర్ధనారీశ్వరుఁడు, శివుఁడు.

సీ. కప్పుకుత్తుకవాఁడు గాలిమేఁతరియందెజోటి
వాఁ డరమెయిజోటివాఁడు. అచ్చ. రా.
బాల. 13.

అరయిక వి. (√అరయు - క. అరయ్కె. త. ఆరాయ్గై.) అరయుట. నైష. 1. 50.

అరయు–ఆరయు. వ. *క్రి*. (*క*. ఆరయు. *త*. ఆరాయ్.) 1. వెదకు, అన్వేషించు.

ఆ. అరిగి యచట వాని నరసికానక రథంబునఁ
గలయఁ దిరిగి శార్ఙ్గిఁ గాంచి. భార. శాం.
6. 488.

2. ఆలోచించు, పరిశీలించు, పరిశోధించు.

క. అరయంగా శబ్దంబును, బరంబు నన రెండు
జూవె బ్రహ్మములు... భార. శాం. 5. 71.

క. తురగంబులఁ జూచువిధం, బరయంగ నితఁ
డశ్వవిద్యయందు నిపుణతా,స్ఫురణము గల
వాఁడగు... భార. విరా. 1. 259.

3. కనుపెట్టు, జాగ్రత్తతో చూచు.

ఆ. అకట తండ్రి సచ్చినంతనుండియు మము,
నరసి ప్రోచినట్టియనుఁగుఁదాతఁ, జంపమదిఁ
దలంచు తెంపు జూచితె రాజ,ధర్మమింత
క్రూరకర్మ మగునె. భార. భీష్మ. 3. 288.

గీ. అరసి రక్షింపనేరక యనుఁగుఁగొడుకు,
భ్రష్టుఁ జేసితి నేమి చెప్పఁగఁ గలదు. కాశీ.
4. 107.

6. చూచు, వీక్షించు.

వ. ఇవ్విధంబున సమ్మువ్వురచేతను బ్రజాక్ష
యంబగు చుండం గురుపతి భారద్వాజునాజి
యరసిపోవ వచ్చి... భార. ద్రో. 4. 110.

గీ. శిశిరశిఖరిస్థలంబు వీక్షించికొనుచుఁ, జంప
కారణ్య మరయుచు... వసు. 2. 94.

5. కనిపట్టు, తెలిసికొను.

గీ. అచటివృత్తాంత మంతయు నరసిపోయి, వేలు
వేలన సఖులు దేవేరులకును, విన్నవించిన
వారును జిన్నవోయి. పారి. 3. 68.

వ. సింహగర్జితంబులంబోని యెలుంగుల శోణ
పుర ప్రాసాదరంధ్రంబులం బరఁగించిన
నమ్మహాధ్వని విని బాణుం డవ్విధం బర
యించి సర్వసైన్యంబుల సన్నద్ధంబు
గావించె నంత. హరి. ఉ. 8. 76.

6. రక్షించు, పోషించు, పాలించు.

ఆ. కొడుకుఁబోలె నరయ గురుఁబోలెఁ గొలు
వంగ, నగ్నిఁబోలె నిష్ఠ నర్చితుఁడుగఁ,
జేయవలయు విప్రు... భార. అను. 1.160.

శ్లో. పుత్త్రవచ్చైవ తే రక్ష్యా ఉపాస్యా గురు
వచ్చతే, అగ్నివచ్చోపచార్యా వై బ్రాహ్మ
ణాః కురుసత్తమ. అని మూలము.

ఆ. అధిప వినుము భూమి యరయు తెఱఁగు.
భార. శాం. 2.384.

7. పరీక్షించు.

చ. మన మరయం దలంచి యొక మార్గము
పన్నితో నవ్వుటంపలకో... పారి 1.116.

ద్వి. విన్నమాటల మాకు విశ్వాస మొదవ
దన్నరేంద్రుని సత్య మరసినఁ గాని. ద్వి.
హరిశ్చ. పూ. 342.

8. ప్రతీక్షించు, నిరీక్షించు.

సీ....అర్కునియుత్తరాయణము వచ్చు. గీ.
టరసికొనియుండి నాకడ కరుగుదెమ్ము.
భార. అను. 5.442.

గీ. వైశ్వదేవాదివిధుల సర్వమును దీర్చి,
యరయు చున్నాఁడు నాథ రాత్రి యతిథిరాక.
కాశీ. 7.166.

9. అరయిక.

అరరము సం. వి. అ. న. పుం. 1. కవాటము,
తలుపు. 2. వంశకోశము, వెదురు మొలక
చుట్టు నుండుపొర. 3. ఆచ్ఛాదనము, కప్పు
పుం. ఆరె, చెప్పులు కుట్టుసూది.

అరరి సం. వి. ఇ. పుం. కవాటము, తలుపు.

అరరె—అరరే.

(ప్రశంసను దెలుపును.)

గీ. ఔర యేడకేంద్ర యరరె తగ. క్రీడా. 232.

అరరే—అరరె. అవ్య. (సం. అరరే.)

1. ఆశ్చర్యమును దెలుపును. కువల. 3.13.

2. ప్రశంసను దెలుపును.

మ. అరరే శౌరి బలీ ధ్రువుం డహహా భద్రా
శ్వుండు...వరాహ. 8.93.

3. హీనసంబోధనమును దెలుపును.

ఉ....మాల్యవంతుఁ డీ, రీతి ముకుందునొంచి
యరరే నిలుమంచు...ఉ.రా. 2.103,

అరలు అ. క్రి. (క. అరలు, అరులు.) వ్యాపించు,
ప్రాఁకు.

చ. మఱిమఱి నుందరం బయినమల్లి యతీవల
నల్లిబిల్లియై, యరలి తమాలజాలమున
నల్లిసపూఁబొదరిండ్ల......గంధ. 1.65.
(ప్రయోగాంతరము మృగ్యము.)

అరవ–అఱవ³. వి. ద్రావిడుఁడు, అఱవ దేశము వాఁడు.

సీ. ఆరెలు గన్నడీ లఱవలు దెలుఁగులు దన
బిరుదాదియం దగిలి కొలువ. ద్వా. 1.[illegible].

అరవత–అఱవత వి. అఱవదేశపుస్త్రీ.

అరవము–అఱవము వి. (త. అఱవమ్.) అఱవ భాష.

అరవరయుగు అ. క్రి. (√అఱవఱలు) క్రోధాదులచే క్షుబ్ధుఁడగు, కలఁత నొందు

క. పొరు గెక్కి పగలు దెచ్చిన, నఱవఱలై
మాఱు సేయ కతిశాంతుండై, తిరిగినమానవుఁ డుత్తముఁ, డరయంగా విష్ణుభక్తుఁ
డతఁడే ధాత్రిన్. శేష. 4. 40.

అరవరలు–అఱవఱలు.

క. విరహాగ్ని వలన దేహము, లఱవఱలై ...
వి.పు. 7.[illegible].

క. పరుసైనయెండమెండున, నఱవఱలై పోయి
లేక యలజడి పడఁగా, సుడిగాలి యేఁచెఁ
బ్రజలం, గఱవుకుఁ దోడావపంట గలిగిన
కంటిన్. కువల. 1. 101.

(ఇది కొన్నిచోట్ల ఏకవచనాంతముగాఁ గూడ కన్పడుచున్నది. చూ. అరవరయుగు)

అరవాయి వి. వెనుదీయుట, జంకు, శంక.

క. ఈయన ననుఁగని వారిణ, నేయండితఁ డగ్గ
మైనఁ జిచ్చులపిడుగై, పోయి పయిఁబడుదు
నీ వరవాయించుక లేక పఱపవలయు రథం
బున్. భార. విరా. 5. 14. (ప్రాంతప్రతి)

గీ. ఇవ్విధంబున గురుసుతుఁ డేపు మిగిలి, చనఁగఁ
గృపుఁడును గృతవర్మయును దలిర్చి,
[illegible] నతనితో నడచిరి గాని వారు, వలన
నించుకయును నరవాయి లేదు. భార. సౌ.
1. 139.

జ. అరవాయిగొను.

అరవాయిగొను అ. క్రి. (√అరవాయి.) 1. వెనుదీయు, జంకు.

క. కురుసైన్యము నిస్సారం, బరయఁగ మన
బలము లెల్ల నతిదృఢము నీ వరవాయి
గొనక నడపుము, ధరణీశ్వర సేనమొగము
దైవము నీకున్. భార. ఉద్యో. 4. 111.

సీ. ...సాత్యకి యలఁతులఁ బోయెడువాఁడె
వృష్ణికుమారవరు లనేకు, లట్టియోధులు
పోరి నరవాయి గొందురే... భార. ఉద్యో.
1. 268. హరి ఉ. 9. 168. భా. రా.యు.
1949.

2 శంకనొందు, సందేహించు.

క. తరుణి యిది యన్నపూర్ణా, పరమేశ్వరిగాని
యితరభామిని గాదం, చరవాయిగొనక
మెసఁగిరి, పరమమునీశ్వరులు పంచభక్ష్యా
న్నంబుల్. భీమ. 2. 140.

వ. చుట్టం బని యరవాయిగొనుట కర్జంబు
గాదు కృతవర్మను సమయింపుము. భార.
కర్ణ. 8. 122.

అరవిందము సం. వి. అ. న. పద్మము.

అరవిందసదుఁడు సం. వి. ద్. పుం. కమలాసనుఁడు, బ్రహ్మ.

అరవిందాక్షుఁడు సం. విశే. (అ. ఈ. అ.) తామరవంటి కన్నులుగలవాఁడు. వి. అ. పుం. విష్ణువు.

అరవిందిని సం. వి. ఈ. స్త్రీ. 1. తామరతీఁగ. 2. తామరగుంపు. 3. తామరలుగల చోటు, కొలను.

అరవిరి విశే. (√అర) సగము వికసించినది.

సీ. చదలుగేదంగితూర్పుతుదకొమ్మ నరవిరియై
కానిపించుపూరేకు లనఁగ. పారి. 2. 36.

సీ. అరవిరి విరిమొగ్గశరములకిం పగుచిగురుల్లె
గల తెల్ల చెఱకువిల్లు. ఘటికా. 2. 25.

వి. (క. అరెబిరి. త. అరై విరి.) సగము వికసించినపువ్వు.

సీ. అరవిరినెత్తావి నడరించు నున్నిద్రవిటపీటి
సౌరభవితతి వొదల. భార. ఉద్యో. 2. 112.

అరసము సం. విశే. (అ. అ. అ.) – రసములేనిది – 1. రుచిలేనిది, చప్పనిది. 2. ద్రవము లేనిది. 3. ఇంపుకానిది. 4. దుర్బలము. 5. శృంగారాదిరసము లేనిది. (కావ్యాది.) 6. రసము గ్రహింపనిది.

ఉదా: అరసుఁడు–రసజ్ఞుఁడు కానివాఁడు.

(శ్లో. అరసపురుషానాదభరైః. సం. నైష. 20. 152.) వి. అ. పుం. రసములేమి.

అరసికుఁడు సం. విణ. (అ. ఆ. అ.) రసజ్ఞుఁడు కానివాఁడు, రసగ్రహణము లేనివాఁడు.

అరసు—అరుసు. వి. (సం. రాజా, క. అరస, అరసు. త. అరైచన్.) రాజు, ప్రభువు. (తెలుఁగు నామాంతములయందే కనఁబడుచున్నది.)

ఉదా: **తిమ్మరసు**, అప్పరసు.

అరళము సం. వి. అ. న. (శ. ర.) అర్గళము. తలుపు.

వ....అరళంబులు వివశంబులైన.. భాగ. 10. పూ. 143.

అరళు(లు)వు సం. వి. ఉ. పుం. దుండిగము (వృ. వి.)

అరాజకము సం. విణ (అ. ఆ. అ.) రాజులేనిది (దేశము)

అరాతి సం. వి ఇ. పుం. 1. శత్రువు. 2 (జ్యోతి) లగ్నమునకు ఆఱవస్థానము.

అరాబా హిం. వి. ఫిరంగిబండి.

క. ఆబొబ్బిలగడపై తెఱఁ, గాబురుజులపై నెసంగు నాగ్నేయకళా, డీబడి యోమయమైన యరాబానొంపెన్న నెన్న రా దెవ్వరికిన్. రంగా. 2. 27.

అరాబు హిం. వి. ఫిరంగును పెట్టునట్టికోటబురుజు, **ఉపసాలము**.

సీ. వెలుపటిమంటితిత్తులఁ గూర్చినయరాబు కొలఁకమర్చినపచ్చి గోడగుంపు. కువల. 3. 18.

సీ. ఉపసాలాఖ్య యగు నరాబు... ఆం. భా. 2. 12. రా. వి. 5. 24.

అరాళ(ల)ము సం. విణ. (అ. ఆ. అ.) కుటిలము, వంకరైనది. వి. అ. పుం. 1. మదపుటేనుఁగు. 2. సర్జరసము, మద్దిజిగురు. 3. అభినయహస్త విశేషము. (బొటనవ్రేలిని వంచి చూపుడు వ్రేలిమొదటఁ గూర్చి చూపుడువ్రేలిని వంచి తక్కినవ్రేళ్లను జక్కఁగాఁ జాఁచి పట్టినది.)

అరి[1] వి. (క. త. అరి.) 1. కప్పము, పన్ను.

క. అరి యనివిప్రులచేతను, ధరణీశులు రూకయును మొదలుగాఁ గొన రెవ్వరును ... భార. ఆది. 6. 68.

క. నరసుతు లర్యోదికుల, సరిగిమహీపతుల చేత నరిగొని ధనముల్, దెరలఁగఁ దెచ్చిన మార్గము. భార. సభా. 1. 228.

2. మర్యాద, హద్దు.

ద్వి. పరమబాంధవుఁడైన పాండుసోదరుని, నరి మీఱి యేము సైచనక దూఱితిమి. ద్వి. పము, 3. 156 పా. 10. పం.

జ. అరిగాఁ(పు).

అరి[2] వి. అల్లెత్రాడు, నారి, మౌర్వి.

సీ. హారటాకి లసదపాంగాలోకనము నూలు కొలుపుడు నమ్మరిఁ గొలిపె మరుఁడు. కు. సం. 5. 615.

గీ. అరిబలంబుపై నొక్క టవ్యాస్త్ర మేయఁ, దలఁచి యరఁబోసి తిగిచి యుదగ్రవృత్తిఁ, గవిసి... భార. భీష్మ. 3. 386.

అరిపోసి వి. (అరి²+పోసి) మౌర్వీమధ్యతంతు బంధము, నారినడుమ బాణము సంధించుటకై దారములతో నేర్పఱచినభాగము.

గీ. అల్లెయరి నారి గొనయము మఱి చనగఁ వెలయు, మౌర్వి తన రాఁగుచుండుఁ దన్మధ్యతంతుబంధ మరిపోసియనఁగఁ గుఱ్ఱి యనఁగ ఆం. భా. 2.211.

జ. అరివోయు.

అరి[3] ప్ర. మతుబర్థమున (కలది కలవాఁడు అను నర్థమున) వచ్చును.

ఉదా: పెరవరి, కల్లరి, నేర్పరి.

అరి సం. వి. ఇ. పుం. 1. శత్రువు. 2. ఆఱు అను సంఖ్య. 3. విట్ఖదిరము, తుమ్మ (వృ.వి.) 4. (జ్యోతి) లగ్నాది షష్ఠస్థానము. న్. న – ఆరములు కలది—1. చక్రము. 2. చక్రాయుధము. పుం. చక్రవాకపక్షి.

అరిందముఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. శత్రువుల నణఁచువాఁడు. 2. కామాద్యరిషడ్వర్గ

మును గెలుచువాఁడు. వి. అ. పుం. 1. శివుఁడు. 2. ఒకానొకఋషి.

అరికట్టు స. క్రి. (తె. అరి-దారులమొగ.) 1. (దారులు) కట్టు, అడ్డగించు; నిరోధించు.

సీ. తెరువుల నరుగంగ నరికట్టి చంపె నాబాల వృద్ధంబుగా బహుజనముల. నిర్వ. 3. 78.

క. ఈనియమం బీడేఱుట, కై నిశ్శంకతను ద్రోవ లరికట్టి ప్రజం, బోనీక దోఁచియును ... పరమ. 4. 200.

గీ. కాని యెవ్వారికైన విజ్ఞానయోగ, గతిని దేహేంద్రియము లరికట్టి మనము, నాఁగి యంతర్ముఖముఁ జేసి యనవరతము, నిశ్చల సమాధి నిష్ఠచే నిలుప రాదు. సీతారా. 3. 135.

2. చుట్టుకొను, పరివేష్టించు.

సీ. ఆకుశద్వీపంబు నరికట్టుకొనియుండు నెనిమిదిలక్షలఘనఘృతాబ్ధి. భాగ. 5. 2. 65.

క. ...మఱియుఁ గొందఱు పురుషుల్.

చ. వడి నరికట్టుకొన్న జనవల్లభుఁ డంబుదపంక్తి చేతిలోఁ, బడినహిమాంశుమండలముభంగిఁ దిరోహితుఁ డయ్యె...వరాహ. 9.12,13.

వి. 1. అడ్డు; నిరోధము, నిర్బంధము.

చ. అని దనుజేంద్రుఁ డేసెడిశరావళికిన్ హనుమంతువాల మొ, య్యన నరికట్టు చేసి ... సీతావి. 4. 128.

సీ. ఓదంబు లేనిచో నొగి మావటీనిచే గజరాజములు నరికట్టువడునె. సీతారా. 1. 114.

2. దుప్పటి మెలిపెట్టి రెండుభుజములయందును జందెపువాటుగా వైచికట్టినకట్టు, వేఁటకట్టు. ఆం. భా. 3. 31.

అరిగ-అరిగె, హరిగ. వి. (క. అరిగె, పరిగె, హరిగె.) 1. డాలు, ఖేటకము. పలక,

క. అందములు విడిచి రక్కసు, లరిగలుఁ బట్టెములుఁ గొనుచు నాకసమునకున్, బోరిఁ బోరి నెగయుచుఁ గల్పాం,చిర కాటుకప్రోవు వంటిచీఁకటి నంతన్. కాళ. 2. 58.

సీ. విరహులపై దండు వెడలంగఁ దమకించు నసమాయుధుని కెంపుటరిగ యనఁగ...గీ. ఇందుఁడుదయించె లోచనానందుఁ డగుచు. విక్ర. 6. 67.

2. ఎండ మొదలగువాని కడ్డుగా పట్టుకేడెము వంటి సాధనవిశేషము.

క. గుడి వెడలి వైష్ణవులు గను, పడకుండఁగఁ జెలుల నరిగ పట్టు మటంచున్, బడఁతి తన యింటి కడకున్, వడిఁ జని... శుక. 3. 74.

వ. ...ఇరుగెలంకుల నకలంక ముకురముఖులు పట్టుహొంబట్టుజిగిగచ్చుటరిగలనిగనిగలతో. ఉ. రా. 5. 248.

అరిగాఁపు వి. (√అరి¹) పన్నుచెల్లించు రైతు; కప్పము చెల్లించువాఁడు.

ఉ. క్ష్మాతలనాథు లెల్లనరిగాఁపులమాడ్కిన తీరువెట్ట...ద. శా. 737.

సీ. పరువడి దక్షిణపశ్చిమోత్తరపూర్వ దేశస్థులయిన మహీశు లెల్ల. గీ. నీక యరిగాఁపులై రిప్డు...భాం. ఆ. 5. 345.

సీ. నావాడపతిశకంధరసింధురాధ్యక్షు లరిగాఁపులెవ్వానిఖరతరాసికి...మనుచ. 1.11.

అరిగాపు వి. (త. అరి. చూ. అరికట్టు.) పైవారు రాకుండఁ బెట్టినకావలి.

ద్వి. వదలక బంగారువంటినాయిల్టి, నదటు దూలఁగ నేసి యరిగాపుతోఁట, మరగి చొచ్చిన యట్లు మత్తపోవనము, సురుఁగక చొచ్చి...ద్వి. హరిశ్చ. పూ. 1196.

అరిగాళ్లు వి. బ. ద్వారపుగుజ్జుపుపీఁటలకు వెనుకటి భాగమున ఉంచెడు కమ్ములు (శ. ర.)

అరిగించు స. క్రి. (√అరుగు) అరుగఁజేయు.

క. అస్మద్వంశజుల నాక మరిగింపు తగన్. భా. రా. బాల. 444.

అరిగె-అరిగ.

గీ. కడలపొఁజులరొద లిరుగడలఁ జెలఁగ, దొంల నందఱమన్ననల్ దొంలననిచ్చి, వడి నిగుడఁ దేజిఁగొల్వుచావడిని డిగ్గి, యరిగె నత్తఱి మహిభర్త యరిగె లెత్త. సారంగ. 2.190.

అరిగొను-అరిపడు. అ. క్రి. (త. అరి - దారుల మొగ) అడ్డపడు, అడ్డముతగులు.

ద్వి. అలకు బెబ్బులి యరిగొన్నయట్లు. (వీర చరిత్రము. శ. ర.)

అరిగోలు వి. నదిని దాఁటించుసాధనములలో నొకటి.

గీ. ఈఁదుకొయ్యలు తెప్పలు నీఁదుకాయ,లరడ
లరిగోళ్లు పడవలు తరులు పుట్లు. హంస. 4. 182.

ద్వి. అరిగోలు పట్టుక యాపగ దాఁటు, పురు
షుని విధమున...ద్వి. ప్రభు. 80 పొ. 6 పం.

సీ. అది చంద్రమండలంబా కాదు చదలేటఁదేలు
దంతపుటరిగోలు గాని. వేం. పంచ. 4. 288.

అరిణె వి. ఎత్తుడునీరు పోయుటకై తొలిచి కాలువ మొదట నుంచెడుకాటిమ్రాను మొదలగునది. (బ్రౌ—'అగిణ' అని శ. ర.)

అరితి—అర్తి. వి. ప్రేమ, కూరిమి.

సీ...అరితి. గీ. బాళిప్రేముడి మచ్చిక మక్కువ
యనఁ, బ్రేమ దోఁచును. ఆం. భా. 1. 136.

జ. అరితికాఁడు.

అరితికాఁడు విణ. (√అరితి) ప్రియుఁడు.

గీ. అరితికాఁడైనపూవిల్తు నట్టెకొట్టి, కల్ల
వెల్లిగఁ జేసె నాకాఁపురంబు. పార్వ. 2 117.

అరిత్రగాధము సం. విణ. (అ. ఆ. అ.) తెడ్డునకు తగులునంత మెరక గలది; లోఁతు లేనిది. (జలము.)

అరిత్రము సం. వి. అ. న. 1. ఓడతెడ్డు. 2. చుక్కాని.

అరిదళము—హరిదళము. వి. (సం. హరితాళం.) పసుపుపచ్చనిధాతువిశేషము. ఆం. భా. 2. 280.

అరిది విణ. (క. అరిదు, అరుదు. త. అరిదు.)

1. అసాధారణము, అపూర్వము, అపురూపమయినది.

చ. అరిదితపోవిభూతి నమరారులబాధలు నొంద
కుండఁగా, సురగుల నెల్లఁ గాచిన... భార. ఆది. 1. 105.

క. అరిదివిలుకానియుజ్జ్వల, శర మొక్కని
నొంచుఁ దప్పి చనినం జను... భార. ఉద్యో. 2. 36.

సీ. ...అరిదికూఁతురు త్రిలోకైకసుందర ...
హరి. ఉ. 7. 162.

2. ఆశ్చర్యకరము, వింతయైనది.

క. వినయజ్ఞుఁడు ధార్మికుఁ డితఁ, డన బరఁగిన
నీవు నిట్టులగుట యరిది యి,ప్పనికి నిమిత్తం
బేమో, యనఘా కలుగంగఁ జాలు నాత్మఁ
దలంపఁగ. హరి. పూ. 1. 182.

3. అశక్యము; దుష్కరము; దుర్లభము దుస్సహము.

(అశక్యము)

క. పరమార్థప్రతిభఁ దమోహరు నచ్యుతు
భీష్ముఁ డెఱిఁగిన ట్లెఱుఁగఁగఁ నీ,కరిది శిశు
పాల పెద్దల, చరితం బల్పులకు నెఱుఁగ
శక్యమె యెందుఁగ. భార. సభా. 2. 19.

క. మును మమ్ముఁబోఁగడి పదపడి, యనివారల
దెలుప నరిది యని పొత్తుగఁ జెప్పినమాటలు
నేనొడఁబడ... భార. ఉద్యో. 1. 322.

(దుష్కరము.)

ఆ. దానికంటు నరిది దలపోయు నజ్ఞాత,వాస
ముజ్జ్వలాంగభాసమాను, లైనమీకు ...
భార. ఉద్యో. 1. 106. (చూ. 105 పద్యము.)

(దుర్లభము)

క. తోడు దొన లేని యప్పటి, క్రీడికొలఁది యట్టి
దధిపకినియక విను మేఁ,దోడై రానెదురుట
గదుఁ, గీడు వలవ దుడుగ వయ్య గెలు
పరిది సుమీ. భార. ఉద్యో. 3. 340.

(దుస్సహము)

చ. అరిది నికృంతనాఖ్యనిరయం బది యందుఁ
గులాలచక్రముల్, దిరుగుచునుండు వాని
పయిఁ, దెచ్చి యఘాత్ములఁ బెట్టి... మార్క.
2. 27. (శ. ర-'అరుదు' అని ముద్రి)

అరిపడు అ. క్రి. (త. అర-దారులమొగ) అడ్డపడు, అడ్డమువచ్చు.

చ. ...తద్భుజనాంతరాయత,త్వరమతి మాకు
నిప్పుడరిపడ్డదురాత్ముల నేఁడు గంటిరే.
భాగ. 8. 523.

క. త్రోవకు నరిపడి దస్యులు, పోవకు మని ...
పద్మ. 10. 300.

అరిమర్దము సం. వి. అ. పుం. 1. శత్రువులను పీడించుట. 2. కాసమర్దము, కసింద (వృ. వి.)

అరిమి(ర్మి)—అర్మిలి. వి. (క. అరుమె.) ప్రేమ.

గీ. గాలికిని బూచుగేదఁగికరిణి నన్నుఁగాన్పు
లుడిగియు మాయమ్మగర్భమయ్యె, నతి
శయంబునఁ బుట్టిన దనుచుఁ గాదె, యరిమి
పెరిమలఁ బెంచె నోయతివలారా. పార్వ.
4. 117.

సీ. యతిరాజుఁదలఁచి యతిగోత్రంబుల నశ్రు
పూరము నించు నర్మిమిగిలి. కాశీ. 2. 149.

అరిమేదకము సం. వి. అ. పుం. మలమందుఁ బెరుఁగునొకపురుగు.

అరిమేదము సం. వి. అ. పుం. విట్ఖదిరము, వెలితుమ్మ (వృ.వి.)

అరివోయు స. క్రి. (√అరి²) సజ్యముచేయు, ఎక్కుపెట్టు.

ఉ. ...ఇక్కడఁ దవిల్లరివోసినప్రోడ కేను మే,
లాఁగ నొసంగుదున్....అచ్చ. రా. బాల.
172.

అరిపము సం. వి. అ. పుం. గుదస్థానమున నుండు మాంసమునఁ బుట్టునొకరోగము. న. అవిచ్ఛిన్నముగా వర్షించుట.

అరిష్ట సం. వి. ఆ. స్త్రీ. 1. కటుకరోహిణి (వృ.వి.) 2. కశ్యపునిపత్ని, దక్షునికూఁతురు.

అరిష్టకము సం. వి. అ. పుం. కుంకుడుచెట్టు.

అరిష్టతాతి సం. విశ. (త్రి.) సుఖకరుఁడు, క్షేమంకరుఁడు, మేలు చేయువాఁడు.

అరిష్టము సం. విశ. (అ. ఆ. అ.) 1. హింసింపఁబడనిది. 2. నిరుపద్రవము, క్షేమము గలది. వి. అ. పుం. 1. రాపులుఁగు, కంకము. 2. కాకి. 3. వెల్లుల్లి (వృ.వి.) 4. వేఁపచెట్టు. 5. కుంకుడు (వృ.వి.) 6. అనిష్టస్థానగత మగు సూర్యాది గ్రహము. న. 1. కీడు, అశుభము. 2. మరణచిహ్నము, 3. శుభము. 4. పురుటిల్లు. 5. మజ్జిగ. 6. మద్యము. 7. భూకంపము మొదలగుఅనిష్టసూచక మగునుత్పాతము. 8. రాగి, తామ్రలోహము.

అరిసె వి. (సం. అర్శః, అరిషః. క. అరసె.) అర్శోరోగము, మూలవ్యాధి.

క. నల్లేరురసముతోడం, బెల్లం గల్కంబు పిండి
చిటబెల్లంబున్, బెల్లించి యావునేతన్,
దెల్లం బైనట్లు దినినఁ దీఱున్నరిసెల్.
చికిత్స (చి.ని.)

అరుంతుదము సం. విశ. (అ. ఆ. అ.) మర్మస్థానమును పీడించునది, ఎక్కువదుఃఖమును గలిగించునది.

అరుంధతి సం. వి. ఈ. స్త్రీ 1. వసిష్ఠునిభార్య. 2. ఒకానొకనక్షత్రము. 3. దక్షునికూఁతురు.

అరుఁగు—అరఁగు.

చ బిసబిసఁ బోక రెయ్యెయ్య నడపింపుఁడరుంగు
మెఱుంగు మెట్టికల్, మసలిక నెక్కుఁ డెచ్చ
రికమచ్చిక నిల్పుఁడు భద్రపీఠికన్. పాంచా.
4. 21.

అరుకలి వి. (క. అఱుగులి—వేఁటకాఁడు.) పందెగాఁడు.

క. తానఁట యరుకలి యనుచును, మానక
పోరించు నధికమాత్సర్యమునన్. దశకు.
9. 32.

అరుగు అ. క్రి. 1. చను, పోవు.

వ. .. జననీసహితంబు దక్షిణపాంచాలంబున
కరుగువారు...భార. ఆది. 7. 158.

2. కడచు, గతించు.

క. ధనదానములను బ్రియభో, జనదానములను
విశిష్టసద్ద్విజతతులం, దనుపుచు నుండఁగ
దత్పురమున షణ్మాసములు భరతముఖ్యుల
కరిగెన్. భార. ఆది. 6. 158.

వ....దినంబులు గడచె వారంబు లరిగెఁ బక్షం
బులు సనియె...హరి. 7. 11.

3. నశించు.

మ. ...తీవ్రాటోపవద్వాహినీ, శరవేగంబున
నాత్మమూలబలము ల్జాఱన్ దళాడంబరం,
బరుగం గొమ్మలు వోవ...వసు. 1. 45.

జ: అరిగించు, అరుగుదెంచు, అరుదెంచు

అరుగుదెంచు—అరుదెంచు అ. క్రి. (√అరుగు) 1. వచ్చు.

గీ. ...జగత్ప్రాణుఁ డొడలు, మనుపఁ దెలు
పంగ నొడయండు సనుట మగుడ,నరుగు

దెంచుట వింతగా దతని కెందు. భార. ద్రో. 2. 176.

గీ. శంకరుండు కిరాతవేషంబు దాల్చి,యగజ
చెంచెతయై తోడ నరుగుదేరఁ, బాడి నోం
కార దివ్యచాపము ధరించి,వచ్చెవిష్వచ్చు
వఁ తపోవనముకడకు. హరి. 7. 41.

2. అరుగు, వెళ్లు. (ఇటస్వార్థమున 'తెంచు')

సీ. విను సామి నీతండ్రి పనుపున నీమామ యగు
కుంభకునియింటి కరుగుదెంచి, యతని నేమం
బెల్ల నారసి మీ నేమ మెలమితో నతనికిఁ
దెలియఁ జెప్పి.... వచ్చునెడను ... నీలా. 2. 12.

అరుచి సం. వి. ఇ. స్త్రీ. 1. ఇష్టములేమి, రోఁత. 2. నోటికి ఇతవు కాకుండుట. 3. కాంతిలేమి.

అరుజు వి. మత్స్యవిశేషము, శాలము.

సీ. ...అరుజు నిల్లెషుఁజేఁప యాకు జెల్ల. హంస. 4.187.

అరుణ సం. వి. ఆ. స్త్రీ. 1. అతివస (వృ.వి.) 2. మంజిష్ఠ (వృ.వి.) 3. తెల్లతెగడ (వృ.వి.) 4. నల్లతెగడ (వృ.వి.) 5. పెద్దపాఁప, ఇంద్ర వారుణి (వృ.వి.) 6. శారిబ, మామెన (వృ.వి.) 7. గురివెంద (వృ.వి.) 8. ముండతిక్త (వృ.వి.)

అరుణబభ్రువు సం. విణ. (ఉ) ఎఱుపు పసుపు గలిసిన వర్ణము గలది.

అరుణము సం. విణ. (అ, ఆ. అ.) 1. ఇంచుక ఎఱ్ఱనిది; ఎఱ్ఱనిది. 2. కపిలవర్ణము గలది, నలుపు కలిసిన యెఱుపు గలది. వి. అ. పుం. 1. ఇంచుక ఎఱుపు; ఎఱుపు. 2. కపిలవర్ణము. నలుపు కలిసిన యెఱుపు. 3. సంధ్యారాగము 4. ఒకవిధ మగుకుష్ఠవ్యాధి. (ఇందెఱ్ఱనిపొడలు గలిగి చర్మమునకు స్పర్శశక్తి పోవును.) 5. పొన్న (వృ.వి.) 6. జిల్లేడు. (వృ.వి.) న. 1. బంగారము. 2. కుంకుమము. 3. సిందూరము. 4. రాగి. 5. రక్తము, నెత్తురు.

క. వీరుండు క్షత్త్రియులందన,దారుణపరశువున
జామదగ్న్యుఁడు రౌద్రా,కారుఁడు వధి
యించి తదీ,యారుణమున నేను మడువు
లాపాదించెన్. భార. ఆ. 2.260.

అరుణలోచనము సం. విణ. (అ. ఆ. అ.) ఎఱ్ఱని కన్నులు గలది. వి. అ. పుం. పావురము.

అరుణసారథి సం. వి. ఇ. పుం. - అరుణుఁడు సారథిగాఁ గలవాఁడు - సూర్యుఁడు.

అరుణాత్మజ సం. వి. ఆ. స్త్రీ. 1. యమున 2. తపతి.

అరుణాత్మజుఁడు సం. వి. అ. పుం. 1. జటాయువు. 2. శని. 3. సావర్ణిమనువు. 4. కర్ణుఁడు 5. సుగ్రీవుఁడు. 6. యముఁడు. 7. (ద్వి) అశ్వినీకుమారులు, దేవవైద్యులు.

అరుణానుజుఁడు సం. వి. అ. పుం. గరుడుఁడు.

అరుణార్చి సం. వి. స్. పుం. ఎఱ్ఱనికాంతి గలవాఁడు - సూర్యుఁడు.

అరుణితము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఎఱ్ఱగాఁ జేయఁబడినది. 2. ఎఱుపు కలది.

అరుణిమ(మము) సం. వి. న్. పుం. ఎఱుపు.

అరుణుఁడు సం. వి. అ. పుం. 1. అనూరుఁడు, సూర్యసారథి. 2. సూర్యుఁడు.

అరుణోదయము సం. వి. అ. పుం. సూర్యోదయమునకుఁ బూర్వము నాలుగుగడియల కాలము. (చతస్రో ఘటికాః ప్రాత రరుణోదయ ఉచ్యతే.)

అరుణోదయసప్తమి సం. వి. ఈ. స్త్రీ. మాఘశుక్ల సప్తమి, రథసప్తమి.

అరుణోపలము సం. వి. అ. పుం. పద్మరాగము, కెంపు.

అరుదారు అ. క్రి. (√అరుగు) అరుదగు, అపురూప మగు.

సీ. అరుదారు మేలుకట్లాయితవై చూడ
నొప్పారి తను పరుచప్పరములు. భార. ఉద్యో. 1.92.

అరుదు వి. ఆశ్చర్యము.

ద్వి. అన విని దశకంఠుఁ డావాక్యములకు, మన
మున నరుదంది మఱియు నిట్లనియె. రం. రా. ఉ. 102 పు. 18 పం.

వి. ఆభరణవిశేషము.

ద్వి. ...గంది, తొలిమాడ లరుదులు తోరంబు లాది,యగు సొమ్ములిడి ... ద్వి. భాగ. 1.8. పా.

విశే — అరిది.

(ఆశ్చర్యకరము, వింత)

క. ...శాశ్వతుఁడగున,ప్పురుషుఁడు రవియంద వెలుఁగు, నరుదంతటికంటెఁ గలదె యగ్రిమ వర్ణా. భా. శాం. 6. 602.

చ. అరు దగునీతపమ్మునకు నమ్ముదువో యిటి నేలుకొమ్ము...హర. 4. 36.

ఉ. ...ఈయరుదులు వినఁబడియె(= ఈవింత మాటలు విన నయ్యెను.) భా.రా.యు.61.

క...అరుదుం జూపెద (= అద్భుతకృత్యమును చూపెదను.) భా.రా.యు. 96.

(అపురూపము, అపూర్వము.)

రగడ. అరు దైన శంఖచక్రాదిపరికరములును. పం.మ. 1. 38.

(అశక్యము)

సీ. చిత్రగుప్తునకైనఁ జింతింప నరు దైనగణిత విద్యాప్రౌఢి ఘనత కెక్క. విక్ర. 1. 50.

(దుష్కరము)

క.... వాయుతనయుఁడు లోకో,త్తరుఁ డాతఁడు దక్కఁగ న, య్యరుదుం బని చేసి రాఁగ నన్యులవశమే. భా. రా. సుం. 545.

(దుస్సహము)

మ. అరుదుంగీలలు గ్రమ్మ నాశ్రమముపై నాగ్నేయబాణావళుల్, పరఁగింప... భా. రా. బాల. 563.

(దుర్లభము)

చ. ఒకగుణ మున్నచోట మఱియొక్కగుణం బరుదెన్ని చూడఁగా...దశా. 2. 256.

జ. అరుదారు, అరుదుపడు.

అరుదుపడు అ. క్రి. (√అరుదు) ఆశ్చర్యపడు.

గీ. బెదరు లేకిట్లు మిక్కిలి గదియవచ్చి,యున్న తనదిట్టతనమున కువిద లెల్ల, నరుదుపడఁ గృష్ణుఁ జూచి...ప్రభా. 2. 16.

అరుదెంచు—అరుగుదెంచు (√అరుగు.)

(వచ్చు)

క. సమయం బరుదెంచెఁ దొంటిచందము గలదే. భార. విరా. 4. 193.

(పోవు)

క. చంచలలోచన యెం దరు,దెంచెనొ నను గానలేక...రసిక.6.44. జై. భా. 4.122.

అరులు(ర్లు) వి. (క. అరులు, అర్లు. త. అరుళ్.) వాత్సల్యము, ప్రేమ.

ఉత్సా:...ఇక్కుమారుమీఁద నా, యుల్లమునకు నరులు...మిగిలియున్నయది...దశకు. 12. 6.

సీ. అర్మిలి యంచన నరులు నా నర్లన వాత్సల్య సంజ్ఞలై పరఁగుచుండు. ఆం. భా.1. 137.

అరులుమరులు,అర్లుమర్లు (క. అరుళుమరుళు, అరులుమరులు.)—ముదిమిచే మనసునకుఁ గలుగు తబ్బిబ్బు,అమితప్రేమ,వెఱ్ఱిప్రేమ.

అరువరి విశే. (√అరువు) అప్పు పుచ్చుకొనినవాఁడు, అధమర్ణుఁడు.

సీ. అప్పులవాఁ డన నగు నుత్తమర్ణాఖ్య యధమర్ణుఁడు చెలంగు నరువరి యన. ఆం. భా. 2. 229.

అరువు స. క్రి. అచ్చు, (పన్ను దండుగ మొదలగునవి) ఇచ్చు; విధిగానిచ్చు.

క. కావఁ గొనిపోయి యేమఱి,గోవుం దాఁ జెఱిచెనేని గొల్లఁడు పతికిన్, గోవుల వెల యరువందగు, భూవరునకుఁ గొంత దండువును బెట్టఁదగున్. విజ్ఞా. ప్రా. 11.

క. ఇదియెల్లను నధికారికి,విదితంబుగఁ దెలుపఁ దగును వెసఁ దెలుపనిచోఁ, దుద నేరమి మనదెస నగు,నదిగాకీసొమ్ము నరువు మందు రటంచున్. విప్ర. 5. 7.

వ. ...శ్రీభీమేశ్వరమహాదేవరకు ఎక్కలి గణపతిదేవనికొడుకు మురారిగణపయ దనకు ఆయుష్కామ్యార్థముగాం బెట్టినఅఖండ్డ వర్తిలోహద(ం)డ్డుదీపం ఒక్కంటికి మూండవు అడవుకా మెటోయనివూంట్టను నూంక్కటోలమారనివసమునం బెట్టి నపసులు 10దింటికిదిన మొక్కంటికి త్రిభువనాంకుృశ మానెండునెయి అరువం గలవాండు. ద.శా. 4. 1200. హరి. ఉ. 6. 99.

వి. వెల తర్వాత ఇచ్చెడుపద్ధతిని చేసెడు ధాన్యాది ఋణము.

(వ్యవ) అతఁడు నాల్గువీసెలబెల్లము అరువు తెచ్చెను. వాని కాయూరిలో అరువు పుట్టదు. ఇది అరువుబేరమా రొక్కపుబేరమా?

అరుష్కము సం. వి. అ. పుం. నల్లజీడి (వృ.వి.)

అరుష్కరము సం. విణ. (అ. ఈ. అ.) గాయపఱుచునది. .వి. అ. పుం. నల్లజీడి (వృ.వి.)

అరుష్కృతము సం. విణ. (అ. ఆ. అ.) గాయపఱుపఁబడినది, పుండుచేయఁబడినది.

అరుసము వి. (సం. హర్షః. ప్రా. హరిసో.) సంతోషము.

చ. అరుసముఁ జెంది పచ్చిరఁట యందఱు ముందటిలీల గుంపులై. ఉ. రా. 2 6.

అరుసు—అరిసు.

గీ. అనుచుఁ జెల్వపుఁజెంగల్వయరిదికిరుసు, దురుసుమాస్టీని బదరి యయ్యరుసుపట్టి, గురుసుమద్యోతనుని దూటి గరుసు మీటి, పేరెములు వాఱెడునురుతుర్కమారు వనియె. కువల. 4. 31.

క. ఆపందలు సాల్వకోన మరుసున కెనయే. అప్ప. 3. 29.

అరుస్సు సం. వి. స్. పుం. ఎఱ్ఱచంద్ర (వృ.వి.) న. 1. మర్మము, ఆయువుపట్టు. 2. వ్రణము. 3. గాయము.

అరుహ సం. వి. ఆ. స్త్రీ. నేలయుసిరిక (వృ.వి.)

అరూషుఁడు సం. వి. అ. పుం. సూర్యుఁడు.

అరోకము సం. విణ. (అ. ఆ. అ) 1. ఛిద్రములేనిది, కన్నములులేనిది. 2. దీప్తిలేనిది.

అరోచకము సం. విణ. (అ. ఈ. అ.) 1. ప్రకాశింపనిది, వెలుఁగనిది. 2. అరుచి కలిగించునది, పవకలిగించునది. వి. అ. పుం అన్నము ఇతవు కాకుండుట, ఒకరోగము;

అరోచకి సం. విణ. (న్. ఈ. న్.) అరోచకము కలవాఁడు, అన్నాదులుసయింపనివాఁడు.

అర్కకాంత సం. వి. ఆ. స్త్రీ. - సూర్యునిభార్య - 1. సంజ్ఞాదేవి. 2. ఛాయాదేవి. 3. పొద్దుతిరుగుడు (వృ.వి.)

అర్కటి—అఱకడ.

(స్కంధము, మూఁపు)

ద్వి. జనకుఁ డర్కటిఁ బెట్టుకొని యొకనాఁడు, చని సరోవరతీరమునబాలు నునిచి. బస.పు. 6. 114.

అర్కతనయ సం. వి. ఆ. స్త్రీ. 1. యమున. 2. తపతి.

అర్కతనయుఁడు సం. వి. అ. పుం. 1. కర్ణుఁడు. 2. యముఁడు. 3. వైవస్వతమనువు. 4. సావర్ణిమనువు. 5. శని. 6. సుగ్రీవుఁడు. (ద్వి) అశ్వినీకుమారులు. దేవవైద్యులు.

అర్కపర్ణము సం. వి. అ. పుం. జిల్లేడు (వృ.వి.)

అర్కపుష్పిక సం. వి. ఆ. స్త్రీ. కుటుంబిని, కొలపాల (వృ.వి.)

అర్కప్రియ సం. వి. ఆ. స్త్రీ. 1. సూర్యునిభార్య. (సంజ్ఞ, ఛాయ.) 2. జప, దాసనము (వృ.వి.)

అర్కబంధువు సం. వి. ఉ. పుం. గౌతమముని, బుద్ధుఁడు.

అర్కభక్త సం. — అర్కకాంత.

అర్కభము సం. వి. అ. న. 1. సూర్యుఁడు ప్రవేశించునక్షత్రము. 2. సింహరాశి. 3. ఉత్తరఫల్గునీనక్షత్రము

అర్కము సం. వి. అ. పుం. 1. జిల్లేడు. (వృ.వి.) 2. స్ఫటికము. 3. రాగి. 4. పండ్రెండు అను సంఖ్య.

అర్కమూల సం. వి. ఆ. స్త్రీ. — అర్కమూలము (వృ.వి.)

అర్కమూలము సం. వి. అ. పుం. నాగదమని, ఈశ్వరి (వృ. వి.) (దీనివేరు పాములకు దుస్సహము.)

అర్కవల్లభము సం. వి. అ. పుం. బంధూకము, మంకెన (వృ.వి.)

అర్కవాసరము సం. వి. అ. పుం. ఆదివారము.

అర్కవివాహము సం. వి. అ. పుం. జిల్లేడుచెట్టును కన్యకగాఁ గొని పెండ్లియాడుట. (ఇది మూఁడవభార్యను బెండ్లియాడుటకు మునుపు విహితము. 'చతుర్థాదివివాహార్థం తృతీయేఽర్కం సముద్వహేత్, ఆదిత్యదివసే వాపి

హస్తర్క్షే వా శనైశ్చరే, శుభే దినే వా పూర్వాహ్ణే కుర్యాదర్కవివాహకమ్.' కశ్యప సంహిత. దీనిచేత మూఁడవభార్య నాలుగవది యగును.)

అర్కవేధము సం. వి. అ. పుం. తాళీసపత్రి (వృ.వి.)

అర్కవ్రతము సం. వి. అ. పుం. 1. మాఘశుక్ల సప్తమి మొదలగు దినములందు సూర్య ప్రీత్యర్థమై చేయు ఒకానొక వ్రతము. 2. సూర్యుఁడు మెల్ల మెల్లఁగా జలమును గ్రహించునట్లు రాజు ప్రజలకు నొప్పి కలుగకుండ పన్ను పుచ్చుకొన వలయును అనునియమము.

అర్కహిత సం—అర్కకాంత.

అర్కాహ్వము సం. వి. అ. పుం. జిల్లేడు (వృ.వి.)

అర్కుఁడు సం. వి. అ. పుం. 1. సూర్యుఁడు. 2. అన్న. 3. ఇంద్రుఁడు.

అర్కేందుసంగమము సం. వి. అ. పుం. అమావాస్య.

అర్కోపలము సం. వి. అ. పుం. సూర్యకాంతమణి.

అర్గ(ల)ళ సం. వి. ఆ. స్త్రీ—అర్గళము.

అర్గ(ల)ళము సం. వి. అ. న. 1. తలుపుగడియ. 2. ప్రతిరోధము, అడ్డంకి. పుం. న. కల్లోలము, పెద్దతరఁగము.

అర్గ(లి)ళి సం వి. ఈ. స్త్రీ. చిన్నగడియ.

అర్గ(లి)ళిక సం. వి. ఆ. స్త్రీ—అర్గళి.

అర్గ(లి)ళితము సం. విశే. (అ. ఆ. అ.) గడియవేయఁబడినది. (తలుపు, మొ.)

అర్గ(ళీ)ళీయము సం. విశే (అ. ఆ. అ.) గడియకు సంబంధించినది. (కట్టె, మొ.)

అర్గ(ల్య)ళ్యము సం—అర్గళీయము.

అర్ఘము(ఘువు) సం వి. అ. పుం. 1. వెల.

చ. అవని యరాజకం బయినయప్పుడ భూప్రజలందు సంవ్యథ, ధర్మములుఁ దొలంగు దేవముని ముఖ్యులు వాయుదురోలి వృష్టి తే, దవు మఱి యర్ఘపుల్ దఱుఁగు నందురు... భార. శాం. 4. 248.

ఉ. అర్ఘులోలిఁ బెరిఁగె నవనీశు లెల్లనీ, యనుజ వీర్యవిజితులయి త్వదీయ, శాసనస్థులైరి... భార. సభా. 1. 271.

2. పూజావిధి.

అర్ఘసంఖ్యానము సం. వి. అ. న. వెలలపట్టీ.

అర్ఘసంస్థాపనము సం. వి. అ. న. వెల నిర్ణయించుట.

అర్ఘ్యము సం. విశే. (అ. ఆ. అ.) 1. పూజనీయము, పూజకుఁ దగినది. 2. పూజకొఱకైనది. (జలాదికము.)

అష్టార్ఘ్యములు: పెరుఁగు. తేనె, నెయ్యి, అక్షతలు గఱిక నువ్వులు, దర్భ, పుష్పము. (ఉదకము, పాలు, కుశాగ్రములు, పెరుఁగు, నేయి, అక్షతలు, యవలు, తెల్లావలు అని కొందఱు.)

3. మిక్కిలి వెలగలది.

అర్చ సం. వి. ఆ. స్త్రీ. 1. పూజ. 2. పూజించుటకైన ప్రతిమ.

అర్చకుఁడు సం విశే. (అ. ర్చికా. అ.) పూజించువాఁడు.

అర్చన సం. వి. ఆ. స్త్రీ—అర్చనము.

అర్చనము సం. వి. అ. న. పూజించుట, పూజ.

అర్చనీయుఁడు సం. విశే. (అ. ఆ. అ.) పూజింపఁదగినవాఁడు.

అర్చి(ర్చిస్సు) సం. వి. స్. న. స్త్రీ. 1. అగ్నిజ్వాల. 2. కిరణము. 3. కాంతి, దీప్తి.

అర్చించు సం. న. క్రి. పూజించు. మార్క. 6. 124.

అర్చితుఁడు సం. విశే. (అ. ఆ. అ.) పూజింపఁబడినవాఁడు.

అర్చిష్మంతుఁడు సం. విశే. (త్. ష్మతీ. త్.) కాంతిగలవాఁడు. వి. త్. పుం. 1. అగ్ని. 2. సూర్యుఁడు. 3. విష్ణువు.

అర్చిష్మతి సం. వి. ఈ. స్త్రీ. అగ్నిదేవునిపట్టణము.

అర్చ్యుఁడు సం — అర్చనీయుఁడు.

అర్జకము సం. వి. అ. పుం. 1. సితపర్ణాసము, తెల్లగగ్గెర (వృ.వి.) 2. తులసి (వృ.వి.) ('భూతులసి' అని రం. ని.)

అర్జకుఁడు సం. విశే. (అ. ఇకా. అ.) సంపాదించువాఁడు.

అర్జనము సం. వి. అ. న. సంపాదనము.

అర్జుక సం. వి. ఆ. స్త్రీ. (నాట్యపరిభాషయందు) వేశ్య.

అర్జునము సం. విశే. (అ. ఈ. అ.) తెల్లనిది. వి. అ. పుం. 1. తెలుపు. 2. నెమిలి. 3. ఒకవిధమైన చర్మవ్యాధి. 4. ఏఱుమద్ది, తెల్లమద్ది (వృ.వి.) 5. కరవీరము, గన్నేరు (వృ.వి.) న. 1. వెండి. 2. బంగారము. 3. కంటిరోగము. 4. గడ్డి (వృ.వి.)

అర్జుని సం. వి. ఈ. స్త్రీ. 1. ఆవు. 2. ఒకజాతి పాము. 3. ఉష, రాత్రి. (వై.ని.) 4. బాహుదా నది. 5. కుంటెనకత్తె, కుట్టిని.

అర్జునుఁడు సం. వి. అ. పుం. 1. పాండవులలో మూఁడవవాఁడు. 2. కార్తవీర్యార్జునుఁడు. 3. తల్లికొకఁడేకొడుకైనవాఁడు, తోఁబుట్టువులులేనివాఁడు.

అర్జునోపమము సం. వి. అ. పుం. టేఁకుమ్రాను (వృ.వి.)

అర్ణము సం. వి. అ. పుం. వర్ణము, అక్షరము. శ్లో. పంచార్ణో మనురీరితః. (తంత్ర.)

అర్ణవము సం. వి. అ. పుం—నీరుకలది—సముద్రము.

అర్ణస్సు(ము) సం. వి. స్. న. జలము, నీరు.

అర్ణోదము సం. విశే. (అ. ఆ. అ.) నీటి నిచ్చునది. వి. అ. పుం. 1. మేఘము. 2. తుంగ (వృ.వి.)

అర్ణోరాశి సం. వి. ఇ. పుం. జలరాశి, సముద్రము,

అర్తనము సం. వి. అ. న. 1. నింద. 2. రోఁత, జుగుప్స.

అర్తి సం. వి. ఇ. స్త్రీ. 1. ఆర్తి, బాధ. 2. వింటికొప్పు.

అర్థకరము సం. విశే. (అ. ఈ. అ.) 1. ధనమును కలిగించునది. 2. ఉపయోగకరము, లాభకరము.

అర్థగౌరవము సం. వి. అ. న. అర్థగాంభీర్యము, అర్థ మెక్కువగా నుండుట.

అర్థదూషణము సం. వి. అ. న. 1. ధనమునుపాడుచేయుట. (ఇది సప్తవ్యసనములలో నొకటి.) శ్లో. పానంస్త్రీమృగయా ద్యూతమర్థదూషణమేవచ, వాగ్దండయోశ్చ పారుష్యం వ్యసనాని మహీభుజామ్. హితో. విగ్ర. 115.
2. క్రోధజము లగుఅష్టవ్యసనములలో నొకటి,
(క) ధన మపహరించుట.
(చ) ఈయఁ దగిన సొమ్ము నీయకుండుట. మను. 7. 48.

అర్థదోషము సం. వి. అ. పుం. అర్థమందలిదోషము. (కావ్యదోషములలో నొకవిధమగుదోషము. అర్థదోషములు పదునెనిమిది.

అర్థన సం. వి. ఆ. స్త్రీ. ప్రార్థనము, యాచన.

అర్థనము సం. వి. అ. న—అర్థన.

అర్థనీయము సం. విశే. (అ. ఆ. అ.) ప్రార్థింపఁదగినది.

అర్థపతి సం. వి. ఇ. పుం. 1. రాజు. 2. కుబేరుఁడు.

అర్థపరుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. ధనాశగలవాఁడు. 2. పిసినిగొట్టు.

అర్థప్రకృతి సం. వి. ఇ. స్త్రీ. (నాటక) ప్రబంధప్రతిపాద్యమగుకథయొక్క ప్రయోజనసిద్ధికి హేతువు. (బీజము, బిందువు, పతాక, ప్రకరి, కార్యము అని అర్థప్రకృతులైదు.)

అర్థప్రయోగము సం. వి. అ. పుం. 1. కుసీదము, వడ్డివ్యాపారము. 2. రాజకార్యమును నడపుట.

అర్థము సం. వి. అ. పుం. 1. శబ్దార్థము. (ఇది వాచ్యము లక్ష్యము వ్యంగ్యము అని మూఁడు విధములు.) 2. వస్తువు. 3. ఇంద్రియములచే గ్రహింపఁదగిన విషయము. (శబ్దము స్పర్శము రూపము రసము గంధము.) 4. నిమిత్తము, కారణము. 5. కార్యము, ప్రయోజనము. 6. ధనము. 7. నాలుగు పురుషార్థములలో ధనసంపాదనరూప మగు నొకపురుషార్థము. 8. నివృత్తి. (ఉదా: మశకార్థో ధూమః.) 9. యాచన 10. ప్రకారము. 11. న్యాయము. 12. రాజ్యపరిపాలనాతంత్రము. (స్వరాష్ట్రచింతన పరరాష్ట్రచింతన మొదలగునది.) 13. వ్యవహారము.

అర్థవంతము సం. విశే. (త్. వతీ. త్.) 1. ధనముగలది. 2. శబ్దార్థము గలది. 3. సార్థక మయినది, అన్వర్థమైనది. 4. సఫలమైనది.

అర్థవాదము సం. వి. అ. పుం. 1. వేదభాగ విశేషము. (విధినిషేధవాక్యములను బలపఱచి బోధించుటకై నిందారూపముగాఁ గాని స్తుతిరూపముగాఁ గాని చేసెడువివరణము- పురాకల్పము ఇతిహాసము మొదలగునవిగూడ అర్థవాదములే.)

2. స్తుతి గాని నింద గాని ప్రయోజనముగాఁ గల లౌకిక వాక్యము.

దుర్ముఖః—ఉపస్తువంతి దేవం పౌరజానపదా విస్మారితా వయం మహారాజ దశరథస్య రామభద్రేణేతి.

రామః—అర్థవాద ఏషః. (ఉ. చ. 1. 40 పొ.)

అర్థవిదుఁడు సం. విశే. (డ.) 1. కార్యజ్ఞుఁడు, కార్య మెఱిగినవాఁడు. 2. అర్థము తెలిసిన వాఁడు.

అర్థవిద్య సం. వి. అ. స్త్రీ. లోకవ్యవహారజ్ఞానమును కలిగించువిద్య, నీతిశాస్త్రము.

అర్థశాస్త్రము సం. వి. అ. న. దండనీతి, రాజనీతి శాస్త్రము.

అర్థశౌచము సం. వి. అ. న. ధనవిషయ మగుపరిశుద్ధి, న్యాయముగా ధనమును సంపాదించుట.

అర్థసంగ్రహము సం. వి. అ. పుం. ధనము కూడఁబెట్టుట, ధనసంపాదనము.

అర్థాంతరన్యాసము సం. వి. అ. పుం. ఒకయర్థాలంకారము, (ఒకవిషయమును మొదట చెప్పి దానిని సమర్థించుటకు మఱియొకవిషయమును చెప్పుట.)

ఉదా: 1. గుణవంత మగువస్తువుయొక్క సంసర్గమున నీచవస్తువు కూడ గౌరవింపఁబడును. పువ్వులసంబంధమువలన నారయును శిరమున ధరింపఁబడుచున్నది గదా!

2. హనుమంతుఁడు సముద్రమును దాఁటెను. మహాత్ములకు దుష్కర మెద్దియు లేదుగదా!

అర్థాపత్తి సం. వి. ఇ. స్త్రీ — చెప్పఁబడనియర్థము సిద్ధింపఁజేయునది-1 (మీమాంస) ప్రమాణములలో నొకటి.

ఉదా: దేవదత్తుఁడు బలిసి యున్నాఁడు పగట భుజింపఁడు- అనుచో భోజనము లేనియెడల బలియుట సంభవింపదు గావున అతఁడురాత్రి భుజించుచున్నాఁడు అనునర్థము సిద్ధించుచున్నది.

2. (అలం) ఒకానొక అర్థాలంకారము.

ఉదా: ఓవనితా! నీముఖము చంద్రునే జయించినప్పుడు పద్మములమాట వేఱె చెప్పవలెనా?

అర్థాలంకారము సం. వి. అ. పుం. అర్థము ననుసరించి వచ్చినయలంకారము. (వ్యతి. శబ్దాలంకారము.)

అర్థి సం. విశే. (న్. సీ. న్.) 1. యాచకుఁడు, కోరువాఁడు. 2. వాది. (వ్యతి. ప్రతివాది) 3. సేవకుఁడు.

(ఈక్రిందియర్థములు తెలుఁగుననే కలవు)

విశే. 1. ఇష్టము, ప్రియము.

ద్వి. ఏరాగి మాసకలేశున కర్థి,యారాగ వీణ తానలరి ధ్వనింప. బస. పు. 3. 920 పం. (ప్రాఁతప్రతి. 'ఏరాగమున' అని క్రొత్త ప్రతి.)

వి. 1. ప్రీతి, స్నేహము.

సీ....నరుఁడు, గవలుమ్రొక్కినఁ గర మర్థిఁ దిగిచి నీ వాలింగనంబు సేయంగ...భార. ఉద్యో. 3. 358.

సీ. తనమేనయత్తవందనుఁ డపుత్త్రికుఁ డైన యాకుంతిభోజున కర్థితోడఁ, గూఁతుఁగా నిచ్చినఁ గోమలి.. భార.ఆది. 5. 17.

2. కోరిక.

గీ. అర్థిఁ గణ్వమహామునియాశ్రమంబు, నందు గాంధర్వవిధివివాహమునఁ గరము, నెమ్మిఁ జేసితి దీనిఁ బాణిగ్రహణము. భార. ఆది. 4. 106.

క. విహరింప మానవాకృతి, సహితంబుగ మహికి నర్థిఁ జనుదెంచినప,ద్మహితుఁడొ హిమకరుఁడొ ... భార. విరా. 1. 215, 218.

అర్థిసేయు — కోరు.

సీ....తపము సేయ,నర్థిసేయకు మొం డేమి యైనఁ జేయు. కు. సం. 7. 371.

3. అసక్తి.

సీ. సఖులయి వేదముల్ సదివి ధనుర్వేద మగ్ని
వేశులతోడ నర్థిఁ గఱచి. భార. ఆది. 7. 5.

గీ. అనఘ ధర్మార్థకామంబులందు నొకట, నర్థిఁ
దగిలినమానవుం డధముఁ డొకటి, మాని
వర్తించు నాతఁడు మధ్యముండు, నడపు
నన్నింటి నుత్తమనాయకుండు. భాం. శాం.
3. 461.

4. భక్తి.

ద్వి...ఆక్కడ కేఁగి యత్యర్థి దొల్కాడ, వలసిన
యంతగుగ్గిలము నాకిందు నిలిపెదఁ జక్కఁగా
నిటలాక్షుననుడు. బస. పు. 4. 887 పం.

సీ. ...ఉగ్రశ్రవసుం డనుకథకవర్యు, నర్థిఁ
బూజించి మహాభారతాఖ్యాన మఖిలంబు
వరుసతో నతనివలన, విని ... హరి. పూ.
1. 43.

అర్థించు సం. స. క్రి. కోరు, అభిలషించు; వేఁడు.
గీ. ...కృతిప, తిత్వ మర్థించి వచ్చితిఁ దిక్కశర్మ.
భార. విరా. 1. 18.

అర్థికుఁడు సం. వి. అ. పుం. రాజాదులను మేలుకొలుపుట భోజనాద్యవసరములను దెలుపుట. మొదలగువానియందు నియుక్తుఁ డగుస్తుతిపాఠకుఁడు.

అర్థితము సం. విణ. (అ. ఆ. అ.) యాచింపఁబడినది, వేఁడఁబడినది. వి. అ. న. కోరిక.

అర్థిసాత్కృతము సం. విణ. (అ. ఆ. అ.) యాచకాధీనము చేయఁబడినది.

అర్థోపక్షేపకము సం. వి. అ. పుం. ఒకానొక నాటకాంగము. (విష్కంభము ప్రవేశకము చూళిక అంకావతారము అంకముఖము అనియది అయిదువిధములు.)

అర్థ్యము సం. విణ. (అ. ఆ. అ.) 1, వేఁడఁదగినది. 2. అర్థమునుండి తొలఁగనిది.
(క) ప్రయోజనముతోఁ గూడినది.
(చ) సార్థకమైనది, అర్థయుక్తమైనది. (శబ్దాది)
(ట) ధనము గలది.
(త) న్యాయముతోఁ గూడినది.
(ప) పాండిత్యము గలది, జ్ఞానము గలది.
(అర్థ్యుఁడు—పండితుఁడు.)
వి. అ. న. సిలాజిత్తు.

అర్దన సం. వి. ఆ. స్త్రీ—అర్దనము. వి.

అర్దనము సం. విణ. (అ. ఆ. అ.) నొప్పించునది, పీడించునది; వధించునది. వి. అ. న. 1. బాధించుట. 2. బాధ. 3. హింస, వధ. 4. పోవుట. 5. వేఁడుట, యాచన.

అర్దితము సం. విణ. (అ. ఆ. అ.) 1. పీడింపఁబడినది. 2. హింసింపఁబడినది. 3. యాచింపఁబడినది. వి. అ. న. ముఖముయొక్కయు కంఠముయొక్కయు ఒకపార్శ్వమునకుఁగలుగు వాతరోగవిశేషము.

అర్ధగంగ సం. వి. ఆ. స్త్రీ. కావేరినది. (ఇట్లే అర్ధజాహ్నవి, మొ.)

అర్ధగుచ్ఛము సం. వి. అ. పుం. ఇరువదినాలుగుపేటలుగలహారము. (పదియాఱు పేటలుగలహారము అని కొందఱు)

అర్ధగోళము సం, వి. అ. పుం. గోళములో సగము.

అర్ధచంద్ర సం. వి. ఆ. స్త్రీ. నల్లతెగడ (వృ.వి.).

అర్ధచంద్రకము సం. వి. అ. పుం. నెమిలిపురిలో అర్ధచంద్రాకారముగా నుండుచిహ్నము.

అర్ధచంద్రము సం. వి. అ. పుం.—అర్ధచంద్రాకారము గలది—1. క్షురప్రము, అర్ధచంద్రముఖముగల బాణము. 2. నఖక్షతము. 3. మెడపట్టి త్రోయుటకమర్చిన అర్ధచంద్రాకారపుచేయి, గళహస్తము. 4. అభినయహస్తవిశేషము. (చూపుడువ్రేలు మొదలయిన నాలుగువ్రేళ్లనొకప్రక్కసరిగాఁజేర్చిబొటనవ్రేలినెడముగాఁజాఁచి పట్టినది)

అర్ధచంద్రుఁడు సం. వి. అ. పుం. అరచందురుఁడు.

అర్ధచోలకము సం. వి. అ. న. చిన్నరవిక.

అర్ధజరతి సం. వి. ఈ. స్త్రీ. సగము ముదుసలియు సగము పడుచుదియునగుస్త్రీ (శ్లథస్తనియు కృష్ణకేశియు నగుస్త్రీ యిట్టిదే.)

అర్ధతిక్తము సం. వి. అ. పుం. నేపాలనింబము(వృ.వి.) (ఒకజాతినేలవేము అని రం. ని.)

అర్ధతూరము సం. వి. అ. పుం. యుద్ధారంభమందు వాయించు వాద్యవిశేషము.

అర్ధధారము సం. వి. అ. పుం. ఒంటివాయిగలకత్తి. (ఇది సుశ్రుతమునఁ జెప్పఁబడిన యిరువదిశస్త్ర సాధనములలో నొకటి.)

అర్ధనారాచము సం. వి. అ. పుం. అర్ధచంద్ర బాణము.

అర్ధనారీశ్వరుఁడు సం. వి. అ. పుం. – సగము స్త్రీయును సగము పురుషుఁడును అయిన వాఁడు–శివుఁడు.

అర్ధనావము సం. వి. అ. న. సగముపడవ,పడవలో సగము.

అర్ధపులాయితము సం. వి. అ. న. ఒకవిధమైన యశ్వగతి.

అర్ధభ్రమము(మకము) సం. వి. అ. పుం. చిత్ర కవిత్వవిశేషము.

అర్ధమాణవము(వకము) సం.వి.అ.పుం. పండ్రెండు పేటలహారము.

అర్ధము సం. విణ. (అ. ఆ. అ.) అసంపూర్ణము, ఖండము. (ఉదా: అర్ధజరతి, అర్ధరథుఁడు.) వి. అ. పుం. భాగము, తునక. న. అర,సగము.

అర్ధరథుఁడు సం. వి. అ. పుం. రథునికంటె (సమరథునకంటె) తక్కువయోధ, (అతిరథమహారథ రథులకంటె తక్కువవాఁడు.)

అర్ధరాత్రము సం. వి. అ. పుం నడిరేయి.

అర్ధరాత్రార్ధదివసము సం. వి. అ. పుం. రేయును పగలును సమానముగా నుండు కాలము, విషువము.

అర్ధర్చము సం. వి. అ. పుం. న. ఋక్కులో సగము.

అర్ధవైనాశికుఁడు సం. వి. అ. పుం. అసంపూర్ణ బౌద్ధుఁడు, బౌద్ధమతమున కొంతభాగ మంగీకరించినవాఁడు. (వైశేషికులు సర్వము క్షణికమనెడు వైనాశికునివలె పరిణామభేదముచేత దేహాదులు వినాశ మొందుటను స్వీకరించి ఆత్మను మాత్రము స్థాయిగా గ్రహించిరిగాన వీరు అర్ధవైనాశికు లని వేదాంతులుచెప్పెదరు. వేదాంతులు వైనాశికులవలె సర్వపదార్థములు చిద్రూపజ్ఞానమాత్రాత్మకములును నశ్వరములును అని స్వీకరించిరి. కాని చిత్తునకు స్థాయిత్వము నంగీకరించుటచే వైనాశికులకంటె విలక్షణు లైరి కాన వీరు అర్ధవైనాశికులని వైశేషికులు చెప్పెదరు.)

అర్ధవ్యాసము సం. వి. అ. పుం. (క్షేత్రగ) – వ్యాసములో సగము – వలయమధ్యమునుండి కైవారమువఱకు సరళముగా గీసినగీఁత.

అర్ధసీరి సం. వి. న్. పుం. 1. పంటలో పాలుగల వాఁడు–పాలికాఁపు. 2. ఒకానొక సంకరజాతి వాఁడు.

అర్ధహారము సం. వి. అ. పుం. – దేవచ్ఛందములో సగము – ఏఁబదినాలుగు పేటలు గలహారము. (అఱువదినాల్గు పేటలు గలహారము అని కొందఱు)

అర్ధాయము సం. వి. అ. పుం. (చూ. ఆయము.)

అర్ధాసనము సం. వి. అ. న. సింహాసనములో సగము భాగము, పీఠమున సగముభాగము.

అర్ధి సం. విణ. (న్. నీ. న్.) సగపాలుగలవాఁడు.

అర్ధికము సం. విణ. (అ. ఈ. అ.) 1, అర్ధరూప్యమునకుఁ గొనఁబడినది. 2. (అ. ఆ. అ.)
(క) అర్ధరూప్యము వడ్డిగాఁ గలది (అప్పు)
(చ) అర్ధరూప్యము పన్నుగాఁ గలది (భూమి)
(ట) అర్ధరూప్యము సుంకముగాఁగలది(సరకు)
(త) అర్ధరూప్యము లంచముగాఁ గలది (కార్యము)

అర్ధేందువు సం. వి. ఉ. పుం. 1. అర్ధచంద్రుఁడు. 2. నఖక్షతము. 3, అర్ధచంద్రాకార ముఖము గల బాణము. 4. గళహస్తముద్ర, మెడపట్టి త్రోయుటకమర్చినచేయి. 5. గతిచేష్టావిశేషము.

అర్ధోదయము సం. వి. అ. పుం. 1. సూర్యునియొక్క కాని చంద్రునియొక్కకాని మండలము సగముదయించుట. 2. తిథి నక్షత్రాది యోగవిశేషము, ఒకానొకపర్వము. (పుష్యమాసమునఁ గానిమాఘమాసమునఁగానిఅమావాస్యతిథియు ఆదివారమును శ్రవణనక్షత్రమును వ్యతీపాత యోగమును కలసిన యోగము. ఇట్టి యోగము తటస్థించినకాలము మహాపుణ్య కాలముగా నెంచఁబడును)

అర్ధోదయాసనము సం. వి. అ. న. యోగమందలి ఒకానొక ఆసనము.

శ్లో. అర్ధోదయాసనం నాథసర్వాంగం ఫణియో
జయేత్, కేవలం హస్తయుగళం భువ్యవష్ట
భ్యతిష్ఠతి. (రుద్రయామళము.)

అర్పణము సం. వి. అ. న. 1. పొందించుట. (పెట్టుట ఉంచుట, మొ.) 2. ఇచ్చుట, దానము, అర్పణచేయు–(అర్పణము+చేయు) ఇచ్చు. భీమ. 5. 30.

అర్పణీయము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఉంపఁదగినది. 2. ఈయఁదగినది.

అర్పించు సం. స. క్రి. ఇచ్చు, అప్పనచేయు.

మ. ... అక్కోమలి కొప్పుఁ దేఁటితెగకున్
గుందంబు లర్పించుపో,ల్కి రఘుగ్రామణి
క్రొత్తముత్తియపుఁ బ్రాల్నించెన్ వివా
హంబునన్. ఉ. రా. 1. 89.

అర్పితము సం. విణ. (అ. ఆ. అ.) 1. అర్పింపఁబడినది, ఈయఁబడినది. 2. ఉంపఁబడినది.

అర్పిసము సం. వి. అ. పుం. హృదయమందలి మాంసము, అగ్రమాంసము.

అర్ప్యము సం. – అర్పణీయము.

అర్బుదము సం. వి. అ. పుం. న. 1. కంతి, రోగవిశేషము. (మాంసార్బుదము రక్తార్బుదము మొదలగునవి దీనిభేదములు) 2. పదికోట్లు. (సంఖ్య) 3. పర్వతవిశేషము. విణ. అ. పుం. న. 1. పదికోట్ల సంఖ్యగలది, 2, కఠినము.

అర్భకము సం. వి. అ. పుం. 1. మృగాదుల పిల్ల, కూన. 2. గర్భమునందలి శిశువు,

అర్భకుఁడు సం. విణ. (అ. ఋకా. అ.) 1. మూర్ఖుఁడు, జడుఁడు. 2. కృశుఁడు, చిక్కినవాఁడు. వి. అ. పుం. పిన్నవాఁడు, శిశువు.

అర్భుఁడు సం. వి. అ. పుం. బాలకుఁడు.

అర్మణము సం. వి. అ. న. ద్రోణము, మానవిశేషము.

అర్మము సం. వి. అ. న్. న. 1. ఒకానొక నేత్రరోగము. 2. రెప్పనడిమివెండ్రుక.

అర్మిలి వి. – అరిమి.

1. ప్రేమము, ప్రీతి.

ఉ. ధర్మసుతుండు పెంచె ననుఁ దాన తురంగమ
శాస్త్రశిక్షకుం, గర్మఠుఁ జేసి యాత్మ
తురగంబుల కెల్లను నన్ను యుక్తుఁగా,
నర్మిలి నిల్పి యీగియుఁ బ్రియంబును
నాయెడ నాఁడు నాఁటికిం, బేర్మివహించు
చుండ నడపెం దనతమ్ములలోని వానిఁగాన్.
భా. విరా. 1. 267.

2. అపేక్ష, కోరిక.

చ. ...ఇఁ, పులుదులకింపుచుండు భుజమూలరు
చుల్ జిలుఁగుంబయంటలోఁ, గులుకుమిటారి
గబ్బిచనుగుబ్బలుఁ జూచుటఁ గాని క్రీడి
క,ర్మిలి మఱిలేదు భోజనముమీఁది యపేక్ష
యొకించుకేనియుం. విజ. వి. 2. 158.
(శ. ర–'చూచుటెకాని' ముద్రి)

3. మిత్రము, సహాయుఁడు.

వ. దిక్కుంజరంబుల దిక్కై కూర్మంబునకు
నర్మిలియై క్రీడాక్రోడంబునకుఁ దోడై ...
కాశీ. 1. 100. (ఇట నర్మిలి అనియు పదచ్ఛేదము చేయవచ్చును)

అర్య సం. వి. ఆ. స్త్రీ. 1. స్వామిని, ఒడయురాలు. 2. వైశ్యజాతిస్త్రీ, కోమటిది.

అర్యమము సం. వి. న్. పుం. 1. ఉత్తర ఫల్గుని నక్షత్రము. 2. జిల్లేడు (వృ.వి.)

అర్యముఁడు సం. వి. న్. పుం. 1. ద్వాదశాదిత్యులలోనొకఁడు; సూర్యుఁడు. 2. పితృదేవతలలోనొకఁడు.

అర్యాణి సం. వి. ఈ. స్త్రీ–అర్య.

అర్యి సం వి. ఈ. స్త్రీ. 1. అర్యునిపత్ని. 2. అర్యుని కూఁతురు.

అర్యుఁడు సం. వి. అ. పుం. 1. స్వామి, యజమానుఁడు. 2. వైశ్యుఁడు, కోమటి.

అర్వణము సం. వి. అ. న. (జ్యోతి) సేవింపఁబోవు రాజమంత్ర్యాదులవలనఁ గలుగులాభనష్టములను దెలుపుగణనక్రియావిశేషము. (ఉదా; గ్రామార్వణము, మొ.)

సీ. మ్రొక్కి నాకైహికాముష్మిక సౌఖ్య
ప్రదాయి మంత్రముఁ గృపచేయవలయు,
నని పల్క దేశికుండును వర్వణము చూచి
కార్తికశుక్లపక్షమున ద్వాదశీదినంబునను
ప్రసిద్ధలగ్నంబున...వరాహ. 12. 46.

అర్వతి సం. వి. ఈ. స్త్రీ. 1, ఆఁడుగుఱ్ఱము. 2. కుంటెనకత్తె.

అర్వది – అఱువది. భా. కర్ణ. 2. 256.

అర్వము సం. విశ. (న్. తీ. న్.) 1. గమనశీలము, పోవునది. 2. అధమము, గర్హ్యము. వి. న్. పుం. 1. గుఱ్ఱము. 2. గోకర్ణప్రమాణము, చాఁపఁబడినబొటనవ్రేలియొక్కయు ఉంగరపు వ్రేలియొక్కయు నడిమికొలత, జుత్త.

అర్వాక్కు సం. విశ. (చ్. ర్వాచి. చ్.) 1. కాలమున తర్వాతిది, ఇటీవలిది, నవీనము. (ఉదా; అర్వాక్కాలము – ఈవలికాలము. వ్యతి : పూర్వము (ప్రాక్కు) 2, దేశమున ఈవలిది. (ఉదా : అర్వాక్కూలము – ఈవలియొడ్డు.) 3. క్రిందిది. (వ్యతి. ఊర్ధ్వము.)
ఉదా : అర్వాక్స్రోతసుఁడు–ఊర్ధ్వరేతస్కుఁడు కానివాఁడు, అధోరేతస్కుఁడు.

అర్వాచీనము సం. విశ. (అ. ఆ. అ.) 1. ఈవలది. (తీరము, మొ.) 2. ఇటీవలిది, నవీనము. (వ్యతి: ప్రాచీనము.) 1. క్రిందిది (వ్యతి : ఊర్ధ్వము.)

అర్శము(స్సు) సం. వి. స్. న. మూలవ్యాధి.
సీ. ...అర్శంబు మొలక యంచనఁగ వెలయు.
అం. భా. 2. 128.

అర్శసుఁడు సం. విశ. (అ. ఆ. అ.) మూలవ్యాధి గలవాఁడు.

అర్శోఘ్నము సం. వి. అ. పుం – మూలవ్యాధిని పోఁగొట్టునది– 1. సూరణము కంద (వృ.వి.) 2. నల్లజీడి (వృ.వి.) న. తక్రము, పాతిక పాలు నీళ్లుకలిపి చేసిన మజ్జిగ.

అర్శోఘ్ని సం. వి. ఈ. స్త్రీ. 1. నేలతాడు (వృ.వి.) 2. నల్లజీడి (వృ.వి.)

అర్శోహితము సం. వి. అ. పుం – మూలవ్యాధిని కుదుర్చునది – నల్లజీడి (వృ.వి.)

అర్హ సం. వి. ఆ. స్త్రీ. పూజ.

అర్హంతుఁడు సం. వి. అ. పుం. బుద్ధదేవుఁడు.

అర్హణ సం. వి. ఆ. స్త్రీ. పూజ.

అర్హణము సం. వి. అ. న. పూజించుట, పూజ.

అర్హణీయుఁడు సం. విశ. (అ. ఆ. అ.) పూజింపఁదగినవాఁడు.

అర్హత్ సం. శతృ 1. పూజించుచున్న. 2 పూజ్యుఁడగు.

అర్హత సం. వి. ఆ. స్త్రీ. యోగ్యత.

అర్హము సం. విశ. (అ. ఆ. అ.) 1. పూజార్హము. 2. యోగ్యము, తగినది. వి. అ. పుం. వెల, విలువ.
శ్లో: మహార్హశయ్యాపరివర్తనచ్యుతైః. సం. కు. సం. 5. 12.

అర్హితుఁడు సం. విశ. (అ. ఆ. అ.) పూజితుఁడు.

అర్హ్యము సం. విశ. (అ. ఆ. అ.) 1. యోగ్యము, తగినది. 2. పూజ్యము, పూజింపఁదగినది.

అఱ వి. (సం. అర్ధమ్. క. అర్. త. అరై.) 1. సగము, అర్ధము; కొంచెము.
క. నిన్నయఱ నచ్చిపోయితి, పున్నయఱయు
నేఁడు దీర్చి యుడిపెద నీ గర్వోన్నతి ...
భార. ఉద్యో. 4. 341.

2. (త. అఱై.) గది, చిన్నది; పెట్టెగూఁడు మున్నగువానిలోనిగది.
గీ. అతివ బంగారునఱలోని కరిగి మిగులఁ,
బెరుఁగుసిబ్బితిచే గడెఁ బెట్టుకొనియె.
యయా. 5. 34.

చ. మిడుఁగుఱుఁబుర్వువెన్ను తగుమృత్తిక
పాదున నంటఁజేసి యొక్కడ నఱలోన
నిడ్డ నదియుమ్ములఁ గ్రాలెడుదీపరేఖగా...
కేయూర. 3. 270.

3. కొఱఁత, న్యూనత్వము.
సీ. అఱ లేనివెఱదీప్తి మెఱుఁగెక్కి సరిమింటఁ
జరియించుసంపూర్ణచంద్రుకంబె. భా. రా.
అర 1. 135.

ద్వి. వెఱవక సుగ్రీవ వేగపొమ్మనిన, నఱ లేని
కడఁకతోనప్పుడుపొంగి. రం. రా. కిష్కిం.
208 పా. 7 పం. భాగ. 10 ఉ. 685.

4. ఖేదము.
క...మీతండ్రికి నే, నఱ లేనిసఖుఁడ నెమ్మెయి,
మఱతునె యారాజునుతుల మాన్యుల
మిమ్ముఁగ. భా. రా. అర. 1. 105.

5. కపటము, వంచన.

చ. ...కోమలిజన్మఫలంబు మీకుఁ దోఁ, చిన తెఱఁ
గంతయుం దెలియఁజెప్పఁడు వీరికి వీరు
సమ్మతిం,చినయట్లైన లెస్స యఱచేసిన
దోషము వచ్చు నావుడుఁ. భోజరా, 4.58.

6. శంక, సందేహము.

ద్వి. పన్నుగా నా చేయుపనులపై నిన్ను,మన్నించి
నిలిపెద మది నఱ లేక. ద్వి. హరిశ్చ. ఉ. 1606.

7. కీడు, ద్రోహము.

ఆ. దుర్ణయమున శకునికర్ణదుశ్శాసనుల్,
గఱపఁ బాండవులకు నఱయచేయఁ,గడఁగెఁ
బాండవులును గడు ధార్మికులు గానఁ,
బోరయరైరి వారదురితవిధుల. భార. ఆది. 8. 12.

క. ఒకఁడు సుశర్మాఖ్యుఁడు ఘాతుకుఁడు
గలఁడు కల్లుఁద్రాగుఁ దునుము ధరామ,
ర్త్యకులుల నఱదలఁచుం గురు,నకుఁ గన
కము దొంగిలుం దినము నజపుత్రా. పాండు. 5. 78.

8. చినుఁగు.

ద్వి. అఱలదోవతి మొలవంటఁగా బిగిచి,కుఱు
చగా శిఖ ముడిగొని యోడు గఱచి. రం. రా. అయో. 108పొ. 3 పం. (శ. ర-
'అఱచిదోవతి' అని ముద్రి)

విశే. సగము; కొంచెము.

సీ. అఱచందురుని...హరి. ఉ. 7, 74.

క్రి. విశే. కొంచెముగా.

గీ. వసుధ రాయుచు మోమఱ వాంచి వాంచి. కృ. శకుం. 3. 5.

జ: అఱకన్ను, అఱకాలు, అఱకూడు, అఱక్రొన్నెలతూపు, అఱగోర, అఱగౌను, అరచట్ట, అఱచావు, అఱచూడ్కి, అఱచేయి, అఱచేయు, అఱజాతి, అఱపది, అఱపీనుఁగు, అఱపొఱడు, అఱమర,అఱమాట, అఱమీటుమొన, అఱమెయిజోటివాఁడు, అఱవిరి, అఱసంజ.

అఱక వి, మూఁపు,స్కంధము.

క. నీ వేల వచ్చితిచటికి,నేవాఁడవు మోపు
టఱక నేపారెదునీ, లావరిపులుఁ గెక్కడి
యది, యీవారిజనయన యెవ్వ రేంవ్రడఁ
జెపుమా. హరి. ఉ. 4. 140.

అఱకట - అఱకడ.

(మూఁపు)

క. చఱినుండి తొలఁగ నుఱికెదు, నెఱిసింగపుఁ
గొదమవోలె నిబ్బరముగఁ గ్రేళ్లుఱికెం
దొలఁగం బగతుని, యఱకటనుండి భువిమీఁది
కబ్బలియుండున్ హరి. పూ. 7. 105.

ద్వి. కొడుకుఁ దా నఱకట నిడుకొని వచ్చి. బస. పు. 6. 140 పం.

అఱకటము – అఱకడ.

(మూఁపు)

క. ఘనవిక్రముఁడు ప్రలంబుం, డనుదైత్యుఁడు
గోపరూపమై బలభద్రుం, దనయఱకటమున
నిడుకొని, చనియెన్ గగనమున గోప
సంఘము బెదరన్. పద్మ. 9. 186.

అఱకడ—అఱకట,అఱకటము,అఱకడము,అఱ్కట.

వి. 1. స్కంధము, మూఁడు.

సీ. ఎఱిఁగి చెచ్చెరఁ దల్లి నఱకడ నిడి ధర్మసుత
విజయులఁ దన వితతబాహు,యమళంబు
నెక్కించి... భార. ఆది. 6. 160.

(శ్లో: స్కంధమారోప్య జననీం యమావంకేన
వీర్యవాన్, పార్థౌ గృహీత్వా పాణిభ్యాం
భ్రాతరౌ సుమహాబలః. సం. భార. ఆది. 160. 27.)

క. తఱి యగునంతకు రిపుఁ దన,యఱకడఁ
బెట్టుకొని...భార. ఆది. 6. 114.

2. పొదిగిలి.

క. అఱిముఱి నప్పొట్లము దను,గిఱికొని కొలు
వంగ నరిగి కెరలెడుబత్తిన్, ముఱియుచు
వడుగుల కెఱఁగిన,నఱకడఁ బెట్టుకొని రాముఁ
డాతని కనియెన్. అచ్చ. రా. కిష్కిం. 72.

అఱకదము - అఱకడ.

(మూఁపు)

గీ. అహితసేనలు రా నతం డడ్డగించి,యాహ
వము చేయుచుండ హయంబు సేన,గొఱియ

వలెఁ బెట్టుకొనివత్తు నఱకడమునఁ,దడవు సేయకధర్మనందనునికడకు. జై. భా. 1.101. (పొదిగిలి)

ద్వి. అఱకడంబునఁ గాంత ననువుగా నునిచి, యొఱవాయఁ బెఱికి మహోగ్రంబుగాఁగ, ద్వి. హరిశ్చ. పూ. 1853.

అఱకన్ను — అరకన్ను. వి. (√అఱ) సగము మూసినకన్ను; కొంచెము మూసినకన్ను.

అరకన్నిడు — అఱకన్నుపెట్టు. వేం. పంచ. 3. 310.

అఱకన్నుపెట్టు — (పారవశ్యాదులచే) సగము కన్నుమూయు.

వ. అన్నన నఱగన్నువెట్టి...చంద్రా. 2. 84.

అఱకము వి. అజీర్ణవ్యాధి. ఆం. భా. 2. 128.

అఱకాలు—అరకాలు. వి. (√అఱ) పాదతలము, పాదముక్రిందిభాగము.

క. నాయంగంబుల నెల్లన్, బాయసమతిభక్తిఁ బూసి పాదతలమునన్, బూయవు గావునఁ గలుగు న,పాయం బఱకాల నీకు నవిలంఘ్యంబై. భార. అను. 5. 377.

క. ... మలయోద్ధూతరజం బఱకాళులఁ, జేతుల నొరయుదురు...కు. సం. 5. 688.

అఱకూడు వి. (√అఱ) 1. అర్ధాశనము, కడుపు నిండనిభోజనము.

గీ. అక్కవాడల నఱకూళ్లు మెక్కి ... ఆము. 6. 69.

2. పూఁటకూడు, (చి. ని.)

అఱక్రొన్నెలతూపు - అరక్రొన్నెల తూపు. వి. (√అఱ) అర్ధచంద్ర బాణము. అచ్చ. రా. యు. 544,

అఱగొడ్డము – అఱగొడ్డెము.

క. బిడ్డలు వెఱతురె నీ కఱ,గొడ్డంబులు సేయక ...భాగ. 8. 467.

అఱగొడ్డెతనము వి. (√అఱగొడ్డెము) ధార్ష్ట్యము, దుండగము.

ద్వి. అద్దిరా భక్తునియఱగొడ్డెతనము, విద్దెలాడెడుఁగాక విందుమే తొల్లి. బస.పు.5.105పం.

అఱగొడ్డెము — అఱగొడ్డము. వి. దుండగము, దౌష్ట్యము.

క. ఎఱిఁగి యెఱిఁగి నీముందర, నఱగొడ్డెము చేసిపోయి రదిగైకొన నీ,తెఱఁగయిన హంసడిభకులు, కొఱవిం దల బఱికికొన్న కొఱడులు గారే. ఉ. హరి. 4. 106.

అఱగొఱ వి. √అఱ (త. అఱైకుఱై—న్యూనత.)

1. కపటము.

చ. ...సుఖంబునదక్షవాటికన్, దుఱఁగలిగొన్న సమ్మదముతో గమనింపుము భీమనాయకుం, డఱగొఱ లేనివేల్పు నిఖిలాభ్యుదయంబులు నీకు నయ్యెడున్. భీమ. 2. 155.

2. భేదము.

క. ...తానుం బతియున్, మనమున నఱగొఱ తెఱుఁగక, యనితరసులభైకసుఖము లందుదురు...పారి. 5. 62.

అఱచేట్ట- అరచేట్ట. వి. (√అఱ) చిన్నచొక్కా, మొలవఱకు వచ్చుచొక్కా.

సీ. అఱచట్ట దొడిగి మైనడ్డంబు దిగటంబు వలిపదుప్పటి పల్లెవాటువేసి. వై జ. 2. 47.

ద్వి. హరువైన పైఠిణీ యఱచట్ట తొడిగి. రఘునా. 7 పా. 9 పం.

అఱచు—అర్చు. అ. క్రి. (క. అఱచు, అఱుచు. త. అఱై. కు. ఆర్.)

1. (జంతువులు, మొ.) ధ్వనిచేయు: కేకవేయు, బొబ్బవెట్టు.

ఉ. ...ఆ వఱచినట్లు...భార. ఆది. 6. 168.

క. ...కప్పలు, గఱరవరట్కురరవరరగట్టని యఱచెన్. హర. 2. 17.

క. ఆఁకొని యఱచెడిఁ బ్రేవులు. భోజరా. 4. 212.

(వ్యవ) నేనుఎంతఅఱచినను తలుపులుతీసినావు కావు.

2, మొఱపెట్టు.

ఆ. జీవితార్థులైనజీవుల సుఖసుప్తులైనవారిఁ జంపె నఱవ నఱవ. భార. ఆర. 2. 112.

వ ...రక్షింపుం డని యఱచువారును...దశా. 2. 440.

3. విలపించు, ఏడ్చు.

క. వెఱి దప్పం బడి పెల్లుగ,నొఱలెడి నఱివాఱి
కరులయులి నభిమన్యుం,డఱిముఱిఁబడుటకు
వగ మదిఁ,బఱిగొన నిలపెలుచ నఱచుభంగిఁ
జెలంగున్. భార. ద్రో. 2. 132.

స. క్రి. 1. బిగ్గరగాఁ బిలుచు; బిగ్గరగాఁ జదువు.

సీ. అర్థంబు తెలియక యఱచెద రవధాను
లూరక వేదాలునోరికొలఁది. ప్రబోధ. 2.7.

2. ప్రేలు, వదరు, వాఁగు.

క. నను సుప్రసాదదృష్టిం,గనుగొను మేనిపుడు
గొన్ని కాఱు లఱచితిన్, మనుజేంద్ర వానిఁ
బెడచెవు,లను బెట్టుము వేఱుగాఁ దలంపక
దయతోన్. భార. కర్ణ. 3. 93.

జ. అఱవు.

అఱమోడ్కి వి. (√అఱ) అర్ధవీక్షణము.
ఆము. 5. 7.

అఱచేయి వి. (√అఱ) హస్తతలము, చేతిక్రింది భాగము,

అఱచేతఁ బ్రాణములు పెట్టికొనుట—ప్రాణములు విడువ సిద్ధముగా నుండుట.

క. పిఱుఁదం గురుధరణీపతి, నఱచేతం బ్రాణ
ములు ఘనారాతిబలం, బుఱని తెగువ
ముందటఁ బె, న్గొఱలుట చిత్తమునఁ బెట్టి
కొని విహరించెన్. భార. స్త్రీ. 2.87.

అఱచేతిలోనికి వచ్చు—సులభమగు, వశమగు.

ఆ. అఖిలతీర్థఫలము నఱచేతిలోనికి, వచ్చు సంశ
యింప వలదు నీకు. భోజరా. 6.375.

అఱచేతికిఁ దెచ్చుట—వశము చేయుట.

క. సకలభువనములు నఱచే,తికిఁ దేరం జాలు
నట్టి ధీమంతుఁడు దే,వకికొడుకు గలఁడు...
భార. ఉద్యో. 2.182.

అఱచేత నుంచుకొను—అఱచేతఁ బెట్టుకొను,లాలనముసేయు. శుక. 3.137.

అఱచేతిది, అఱచేతిలోనిది—అఱచేతిలో నున్న దానివలె వశమైనది.

క. ఇనశశిపావక భూమిగ,గనజలపవనాదివస్తు
గతు లెల్లను గా,లునియఱచేతి వనిన...
భార. అను. 1.28.

అఱచేతఁ బండ్లువచ్చుట:- అసంభవమైనకార్యమును దెలుపును.

క. అఱవు లుడిగి పోపో నీ, యఱచేతం బండ్లు
వచ్చినప్పుడు మమ్ముం,గఱచెదవుగాని...
కళా. 3.218. నిం. 3.32.

అఱచే(సే)యు స. క్రి. (√అఱ)వంచనచేయు, మోసపుచ్చు.

ఉ. ...పాండవుల్, నేపడి రేని చంప నఱసేయక
చెప్పెద సవ్యసాచిపైఁ,గోపము పెద్ద వాఁడు
సమకూరిన బిట్టఱఁ జంపుదుం జుమీ. భార.
ఉద్యో. 4.68.

('న వైత్వ య్యనృతం వదే'అని మూలము).

2. మఱుఁగుపఱుచు, దాఁచు.

గీ. నీవు మారాజుపైఁ గూర్మినిలుపు గలిగి,
చిత్తమఱసేయ కున్నట్లు చెప్పి తిపుడు.
నైష. 2.86.

అఱజాతి విశ. (√అఱ)హీనకులుఁడు;హీనుఁడు; దుష్టుఁడు.

ద్వి. కల్లరి పతితుఁడు ఖలుఁడు దుర్జనుఁడు,
ప్రల్లదుఁ డఱజాతి భక్తిహీనుండు....
మందునకైన నూరిలో లేఁడు. బస. పు.
1.578 పం.

క. తఱుచంటి తన్ను నెదిరిని, నెఱుఁగడు దన
కొలఁది పుడుక లేఱఁడు మొండిఁ.,డఱ
జాతి...ఎక్కడ నిట్టి ప్రేలుగొండులుగలరే.
కు. సం. 7.880.

క. అఱజాతిజంతు విచ్చట, వెఱపించుచు నుండ
వలదు విపినంబునకుఁ, దఱుముఁడు...
నా. పంచ. 2.189.

క. అఱజాతివి నిన్ను నేమి యననేర్తు మశా.
హరి. పూ 5,239.

అఱప వి. కొన్నచేలు మొదలగువానిని గాచునపుడు కూర్చుండుటకై యెత్తుగాఁ గట్టినమంచె.

ద్వి. మఱి యేల వేయును నెఱయఁ బండించి,
యఱపడిగ్గినయట్లు యయ్యెనుర్వీశ. బస.పు.
7.310.

అఱపది స. (√అఱ) పదిట సగము, అయిదు.
(యశోవర్ణనము)

సీ. వెన్నుని యన్నన్న వేల్పులదొరవాలు నఱపది మోముల నలరుసామి. రామ. 2.13.

అఱపినుఁగు వి. (√అఱ) 1. ప్రాణావశిష్టమైన ప్రాణి.

వ....పదంపడి యఱపినుఁగు లొఱలుటయును దానవగణంబు కలకలంబును డిందువడియె... భార. సౌ. 1.201.

2. మూర్ఛితమైనప్రాణి.

ఉ ...విల్, ద్రుంచి తురంగవక్త్రములఁ దూపులు నించి యలంచి మేను నొ, ప్పించినఁ దేరితోడ నఱపినుఁగు నీడిచి కొంచుఁ బాఱె...భార. ద్రో. 2.74.

అఱపు వి. (√అఱచే) అఱచుట.

క. అఱపు లుడిగి పోపో నీ, యఱచేతం బడ్డు వచ్చినప్పుడు మమ్మున్, గఱచెదవుగాని... కళా. 3.218.

అఱపేద విశే. (త. అఱ-అత్యంతము) మిక్కిలి దరిద్రము.

ఉ. కన్నులు చేఁలం గొలువఁగాఁదగుఁ గొ నఱపేద...అహ. 1.83.

(ఇట 'మిక్కిలికృశము'అని తాత్పర్యము.)

అఱపొఱడు వి. (√అఱ) సగముగూను.

క. అఱపొఱడు కుఱుచచేతులు. భార. అర. 2.184.

సీ. కందుఁబండ్లు బరికెగడ్డంబులును నఱపొఱడులు నంటురూపులును...ఆ...గలుగు నెఱుకుముసిఁడిఁ గనిర సతులు. కు. సం. 6.694.

అఱమఱ—అఱమఱ, అరమరము, అరమరిక, వి. (క. అఱెమఱె-అఱె—సందేహము. మఱె-దాఁపఱికము, గుట్టు.)

1. వ్యాజము, కాపట్యము.

ద్వి. తెఱఁగొప్ప నెవరికిఁదెలుపక భక్తి, నఱమర లేక మమ్మనవరతంబుఁ, గొలిచిన... నవ. 4.141 పొ.19 పం.

2. మర్మము, గుట్టు.

క. మఱియు నొకమాటయెవ్వరు, నెఱుఁగని యది దశరథునకు నే కాంతమునం, దఱమఱ లేక దృఢంబుగ, నెఱుకపడఁ జెప్ప వింటి నే నొకరుండన్. నిర్వ. 9.57.

3. భేదము.

క. ఓయమ్మ యిట్టు లఱమఱ,సేయంగా నేల నీవుచెప్పిన చెయ్వుల్, ద్రోయంగా నేర్తుమె యిఁక, నీయానతిఁ గడవఁబోము నీయాన సుమీ. అచ్చ. రా. అయో. 60.

4. సందేహము; శంక, జంకు.

చ. అఱమఱ మాని తద్విభుఁడు నాబలభద్రునిఁ బట్టఁ బంచినన్. దశకు. 10. 126.

గీ. అఱమఱలు దీఱ లాలించి యామతించి, కలికి తొలికూటమి విభుండు తులకరించె. కృ. శకుం. 3. 50.

అఱమాట వి. (√అఱ) వక్రోక్తి, వంకరమాట.

సీ. దప్పి కిమ్మన మది దప్పినదా యనుఁ జెంబు దెమ్మనినఁ గుచంబె యనును.

గీ. అంచు నిట్టేపురేఁగి యమ్మించుఁబోఁడి, యతని మాటల కఱమాట లాడికొనుచు. హంస. 5. 70, 71.

అఱమీటుమొన వి. (√అఱ) మల్లవిద్యయందలి పదిరెండుమొనలలో నొకటి. హంస. 1. 206.

అఱవ^1 వి. (త. అఱవై-దుష్టత్వము). పెంకెయావు.

సీ. అరవలపైనను నలవున నెరవున ముట్టె యంటఁగఁబట్టి కట్టి విడువ. భార. విరా. 1. 101.

('అట్టిలఅని' పాఠాంతరము). చూ. అఱవ^2.

అఱవ^2 వి. (త. అఱవ.) సన్యాసి, భిక్షుకుఁడు.

ఆ. పఱవఁబొమ్మటంట బరువశే నాకు నీ, యఱవఁదోఁక గోసి యఱవఁజేతు. వైజ. 8. 97.

(ఇట 'పెంకెయావు'అని ధ్వని కలదు.)

అఱవ^3—అరవ. వి. ద్రావిడుఁడు, అఱవదేశము వాఁడు. ఆం. భా. 2. 103. అప్ప. 2. 197.

అఱవడు వి. సస్యవిశేషము.

క. అఱవడు గంటెతవిందియ లఱువదిదినములకుఁ బండు వని బ్రదుకాసన్, దఱచుగ

నేశాలెత్తఁగఁ,బఱిపఱియైయవియుమల్లెపడి చెడిపోయెన్. కాళ. 3. 152.

అఱవత వి. (అఱవ+త.) అఱవస్త్రీ.

గీ. బండెకత్తెలు సురితప్రపంచవేసఁ,గఁచియఱవత లసమాస్త్రఖడ్గలతలు. కాశీ. 3. 109.

అఱవము వి. (క. అరవవు. త. అరువ, అఱవ.) ద్రావిడభాష.

అఱవఱలు — అరవరలు. విశే. బ. (క. బఱవర — మిక్కిలి శుష్కమైనది.)

1. శుష్కించినది, క్షీణించినది. (చూ. అరపరలు.)

2. భగ్నమయినది; ధ్వస్తమైనది.

క. అఱవఱలైనరథంబులు, నెఱి దప్పఁగఁబడిన యశ్వనికరంబులుఁ బెఱ,దఱుచుగఁ గూలిన కరులు, న్గిఱికొనియెన్ సమరమేదినీతల మెల్లన్. భార. భీష్మ. 2. 136.

గీ. అకట బాలకుఁడిప్పుడేమయ్యెనొక్కొ,బండి యఱవఱలై యిట్లు పడ్డదేమి, మూఁడెనో యంచు...హరి.పూ. 5. 180.

సీ. ...కావించుదక్షయాగమున శివుని,మఱచిన నయ్యజ్ఞ మఱవఱలై పోదె... భార. అను. 5. 388.

వి. బ. ఖండములు, తునుకలు.

గీ. అఱవఱలు చిద్రుపలన ఖండాహ్వయములు. ఆం. శే. 55. అప్ప. 2. 197.

అఱవఱసేయు స. క్రి. (√అఱవఱలు) భగ్నముచేయు; ధ్వంసముచేయు.

సీ. అరిగి దక్షాధ్వరం బఱవఱసేయఁగ భద్రతేజుని వీరభద్రుఁ బనిచె. హరి. ఉ. 6. 14.

అఱసంజె వి. (√అఱ) అర్ధసంధ్య.

క. అఱసంజవేళఁ జుక్కలు, దఱితఱిఁ బొడ మూసె...పద్మ. 3. 23.

అఱిమి వి. కుత్తుకలో పుట్టెడి యొకానొకరోగము.

ద్వి. అఱిమియో శోపయో యంగిటిముల్లో, యెఱుఁగను మందు మ్రూఁకేమియు ననుచు. బస. పు. 3. 365.

జ. అఱిమికొను.

అఱిమించు స. క్రి. (√ అఱుము) అఱుమఁజేయు. (ఎగుర్కొనఁజేయు, ప్రతిఘటింపఁజేయు)

క. అఱిమించి చొచ్చినిల్లటు, చెఱిచితి విఁకఁ బుట్టినిల్లు చెఱచెద ననియే, పఱతెంచితి... జై. భా. 4. 69.

అఱిమికొను అ. క్రి. (√అఱిమి) అఱిమిరోగము కలది యగు.

సీ. చివురెల్లఁగసినొత్తి తొవరాకు గుత్తుక డెక్కొని కోయిలవెక్కుచుండు...తనిపండ్ల దినమెల్లఁ ద్రావి సాధికమై చిల్కలెల్లఁ గట్టఱిమికొనఁగ. కు. సం. 5. 641.

అఱిముఱి క్రి. విశే. ద్రు. 1. శీఘ్రముగా, వేగముగా; వెంటనే, తోడ్తో.

చ. ...యుధిష్ఠిరుం, డఱిముఱిఁ బంపె సారథిఁ దదశ్వములన్ వర బాణపాణియై. భార. విరా. 3. 215.

క. అఱజాతిజంతు విచ్చట, వెఱపించుచు నుండ వలదు విపినంబునకున్, దఱుముఁ డని ముదల వెట్టిన, నఱిముఱి ననుచరులు వెడల నడచిరి నన్నున్. నా. పంచ. 2. 189.

చ. ...ముం,దఱ నిఁక నాకుభక్తుఁడని నందను బాధలఁబెట్టినప్పుడే,నఱిముఱి దైత్యవల్లభుని నంతకుఁ జేర్చెద...దశా. 4. 125.

2. అనాలోచితముగా.

చ. అఱిముఱిరుద్రు నెంత చెడనాడెదు సోమము ద్రాగియున్కిమై, యెఱుఁగక బిత్తిదో... కు. సం. 2. 171.

ద్వి. కఱపెడి దేమి యక్కమలాప్తకులుని,తెఱఁగెఱుంగక పూని దేవేంద్రుతోడ, నఱిముఱి వేమించ నాడంగనేమి. ద్వి. హరిశ్చ. పూ. 857.

3. తబ్బిబ్బుగా, తాఱుమాఱుగా, ఉచ్చావచముగా.

క. విఱిగి భవత్సుతనివహం, బఱిముఱిఁగనుకనిఁ జనఁగ ననిలసుతుం డే, త్తెఱ నెగచి వగచె వారం,దఱుఁ దనచే జచ్చుఁ టపుడు తప్పుటకుఁ గడున్. భార. భీష్మ. 2. 390.

ద్వి. విఱిగి ముందట నున్నవింటి తువ్వలును, నఱిముఱిఁ బడియున్న యస్త్రశస్త్రములు. రం. రా. అర. 189 పొ. 21 పం.

4. అత్యంతము, మిక్కిలి.

క. దానికి నవ్వుచు వేగంబె నొకభల్లంబుదొడిగి యేసితి సాంద్ర, జ్యానాదభరితరోదసి,యైన తదీయోగ్రచాప మఱిముఱిఁ దునియన్. భాం. ఉద్యో. 4. 317.

5. ఇంచుకేనియు, బొత్తిగా.

(ఈయర్థమున వ్యతిరేక క్రియలతోనే సంబంధించి యుండును.)

చ. ...తొయ్యలి యుయ్యెలలూఁగుమానసం, బఱిముఱి నిల్వనోప కతిబాధల వేదనఁ బొందె నయ్యెడన్. సురా. 90.

6. తఱచుగా, దట్టముగా.

చ. ఉఱుముచు నెల్లెడం బిడుగు లుగ్రగతిం బడ ఘోరమూర్తియై, యఱిముఱిఁ గప్పుదెంచు విలయాభ్రముచాడ్పున...భాం.ద్రో. 1.89.

చ. ...చక్రి చెమర్ప రాలె మై,నఱిముఱిఘర్మబిందువులు నమ్మణులున్...ఆము. 6. 132.

7. నిశ్చయముగా, నిజముగా.

క. నెఱవగుసంపద గలిగిన,నెఱి దానం గడువఁ గట్టనేరనిమనుజుం,డఱిముఱిఁ జేనికిఁగట్టిన, వెఱబొమ్మయె కాఁడె యెన్నివిధములఁ జూడన్. విక్ర. 2. 179.

చ. అఱిమి రమాకుమారుఁ డపు డగ్రతలంబున వచ్చి నిల్చిన,ట్లఱిముఱిఁ దోఁచినన్ గువలయాక్షి వడంకి...వసు. 3. 179.

విణ. అత్యంతము, మిక్కిలి.

చ. ...వసిష్ఠముఖ్యు లగుమిక్కిలిశాంతులరీతిఁ జూచితో, యఱిముఱి వజ్రకుంఠవుగదాయవిదారణకారణాయుధా. దశా. 2. 30.

అఱిముఱితనము వి. క్షోభము, కలవరము.

ద్వి. నునువుగాకున్న వాసనకుఁ దేకున్న, మఱి కదా శివునకు మాకు నంకంబు,నఱిముఱితన మిప్పు డదియేల యనుచు. బస. పు. 4. 372.

(ఇది చందనము కొనుటకు ధనములేక తనశరీరమును మాఱి గంధముగా నర్పింపఁ దలఁచిన భక్తుని వచనము.)

అఱిమెనకుండలు—ఐరేనికుండలు. (గ్రా)

అఱిసె(సియ) వి. (సం. అతిరసః) ఒకవిధమగు పిండివంట, భక్ష్యవిశేషము.

అఱు¹—అఱు. అ. క్రి. (క. త. అఱు.) నశించు, క్షీణించు. భార. అది. 2. 13.

క. బలవంతులబలమఱఁగా...భార.ఆది.7.176.

చ. చిఱునగ వొప్ప గాండివము సెచ్చెర సజ్యము సేసి సేనలు,క్కఱ...భార. విరా. 5. 143.

క. కరువునఁ బూరితమై లో,హరసము లోఁ గాలునట్టు లంగజశోకో,ద్ధురశిఖ రతితను విమ్ముగఁ, గరఁగియుఁ బొడ వఱక లోనఁ గాలుచునుండెన్. కు. సం. 5.578. భా. రా. అర. 2. 144, హర. 7. 88.

మ. పరకార్యంబు లొనర్పఁగాఁ దమపనుల్ పాటిల్లు నొర్వన్ ఖలో,త్తరులా మూర్ఖుల పెంపఱున్ బరుచరిత్రల్ మెచ్చనాత్మీయమౌ, చరితం బెన్నిక కెక్కు...మల్ల. నీతి. 60.

ఉ. ...వా,రెట్టఱిపోవనిమ్మనుచు నించుకయేనియుఁ దాల్మిలేకయే, నెట్టు భుజించువాఁడ ధవలేక్షణ యొక్కఁడ నీగృహంబునన్. కాశీ. 7. 180. సమీర. 3. 281.

అఱు² (చూ. అఱ్ఱు.)

అఱుఁదెవులు వి. (√అఱుగు.) క్షయరోగము.

సీ. ...కుష్ఠము గలతనువునాతఁ, డఱుఁదెవుల్ గొన్నాతఁ డఖిలవస్తువులును నమ్మెడునతఁడు ...పంక్తిదూషకులంద్రు పౌరవేంద్ర. భాం. అను. 3. 175.

అఱుకువ వి. (√అఱుగు) అఱకము, అజీర్ణవ్యాధి.

సీ. ...అఱుకు వఱక మఱ్ఱె మన నజీర్ణియగు. ఆం. భా. 2. 128.

విణ. పరిపక్వము కానిది: పరిణతము కానిది.

సీ. అఱుకువయొఱుకతో...ఉ. హరి. 4. 50.

అఱుక్రమ్ము అ. క్రి. (√అఱు²) చుట్టును క్రమ్ము; క్రమ్ము.

ద్వి. పఱచు నెత్తురుకేర్లు బహుమాంసములును, నఱుక్రమ్ము భూతంబులై రణం బొప్పు. రం. రా. సుం. 265 పొ. 4 పం. కవిక. 4.180.

అఱుగమి వి. (√అఱుగు) అఱుగక పోవుట; అజీర్ణవ్యాధి.

సీ. ఒకతఱి మునివర్యులొక్కటఁ బెక్కండ్రు
శ్రాద్ధముల్ సేయ భోజ్యములు పెక్కు,
లనుభవించుటఁ దమ కఱుగమి పుట్టుట...
భార. అను. 3.196.

సీ. అఱుగమి పుట్టి యింద్రాదిదేవతలకు
నెన్నఁడు వంటకం బింపుగాదు. వరాహ.
12.61.

అఱుగు(వు) అ.క్రి. (క. అరగు, అరుగు. త. అఱు.)
1. క్షీణించు, తఱుఁగు, కృశించు.

గీ. సమదుఁడగు భీమసేనుచేఁ జచ్చిచచ్చి, బల
ములఱుగ...భార. ద్రో. 4.220.

క. నెఱగొండలు గువ్వలచే, నఱుగునె యీ
మంటిదిబ్బ యటు నాచేతం, దఱుఁగునె...
భోజ రా. 3.79.

2. (తినినపదార్థము) జీర్ణమగు.

సీ....దరిద్రపుజనంబు, లాఁకటం దిని రాలు
నఱిగించుకొందురు...భార. శాం. 1.216.

ఉ. డక్కెను రాజ్యమంచు నకటా యిటు
దమ్ముని భాగ మీక నీ, వెక్కటి మ్రింగఁ
జూచె దదియెట్లఱుగున్...భార. ఉద్యో.
2.52.

జ: అఱుఁదెవులు, అఱుకువ, అఱుగమి,
అఱుగుఁ దెవులు, అఱుగుడు, అఱుగువడు,
అఱువుఁ దెవులు, అఱువుడు.

అఱుగుఁదెవులు—అఱువుఁదెవులు. వి. (√అఱుగు)
అఱుఁదెవులు, క్షయరోగము.

అఱుగుడు అఱువుడు. విశే. (√అఱుగు) అఱిగి
పోయినది; జీర్ణమయినది.

సీ. కుడికరంబున నఱుగుడు వేణుదండఁబు
గూని వీఁపునఁ జింపిగొడుగుఁదడక. శై.
భా. 9.167.

వి. అఱిగిపోవుట. సాంబో. 2.19.

బ. తునుకలు, ముక్కలు. (చూ. అఱువుసు.)

అఱుగువడు అ. క్రి. (√అఱుగు) క్షీణించు. చెడు.

క. వఱువాత లేచి నీవగు, కొఱగాములఁ
జక్కఁద్రోచికొనఁబోయె దినం, బఱుగు
వడియె నీపను, లఱజాతివి నిమ్ము నేమి
యన నేర్తు సుతా. హరి. పూ. 5.289.

అఱుపు స. క్రి. (√అఱుగు). 1. అఱిగించు,
జీర్ణముచేయు.
ఉదా; తిన్నతిండి అఱుపుకొనలేకపోయినాఁడు.
2. ఇముడుచు, దక్కించు.
ఉదా : అఱుపరానికడి-ఇముడుచుకొనశక్యము
గానిముద్ద. మ్రింగరానిముద్ద.
(వ్యవ) దొంకినసొమ్ము అఱుపుకొనలేక పోయి
నాఁడు.

అ.క్రి. 1. ఇముడు, లొంగు, అడఁగు.
ఉదా : నాచేతికి ఆ పెద్దరాయి అఱుపదు.
2. దక్కు.
(వ్యవ) ఆసొమ్ము నాకు అఱుపనిచ్చుటలేదు.

అఱుము(ర్ము) స క్రి. 1. ఎదుర్కొను.

ద్వి. తివిరి రాక్షసనేనఁ దెరలించి పఱప, నఱిమి
కొందఱు చచ్చి రాహవక్షోణి. రం. రా.
ఉ. 77 పా. 12 పం.

2. ఒత్తుడుచేయు, బాధించు.

సీ. కఱకుమ బేదల నఱుముటయును బెఱ
కెఱవల పైఁజూడ్కి పఱపుటయును. అచ్చ.
రా. బాల. 45.

3. ఆక్రమించుకొను, వశపఱచుకొను.

సీ. ఒజ్జకుఁగైతవ మొనరించు నతఁడు తదంగ
నాజనముల నఱిమినతఁడు, శునకంబు
గర్దభంబు నగుదురు...మార్క. 2.118.

అ క్రి. 1. ప్రతిఘటించు, మార్కొను.

చ. ... అమరాపగాతనయుతోడిరణంబునకున్
దిశాధినాథులు నఱుమఁగఁ జాలరు...
భార. భీష్మ. 2.9.

క....ఓడకుఁ డోడకుఁ, డనుచున్ గోడవిభుఁ
డనికి నఱిమెనె యనుచున్ కళా. 8.50.

2. సాహసించు, తెగించు.

గీ. పిఱికికండ యొకింత లే కఱిమి వేడ్కఁ,
జొచ్చుఱుకఁ బోవు వికచరాజీవనేత్ర,కు...
కాశీ. 2.86.

3. విజృంభించు, అతిశయించు.

చ. అఱిమి రమాకుమారుఁ డపు డగ్ర
తలంబున వచ్చి నిల్చిన, ట్లఱిముఱిఁ
దోఁచినన్ గువలయాక్షి వడంకి కడంక
దూలి...వసు. 3.179.

సీ. గ్రామముల్ ధనధాన్య కటకంబులై
యుండు నఱిమి ధేనువులు చన్నవిసి పిండు,
కృ. శకుం. 1.18.

వి. ఎదుర్కొనుట, ప్రతిఘటనము.

క. ఉఱక నరుఁడట్లు మైమఱు, వఱువుళ్లుగఁ
జేసిలీల నంగము లెల్లం,బఱియలుగఁజేయ
నాతం,డఱు మెడలక మఱియు నేసె నధి
కరయమునన్. భార. భీష్మ. 2.306.

ఉ. ఏటుల బ్రొగ్గువారిఁ గని యించుక కొంకక
యర్మ్మపెంపునన్, బోటులవాతఁ బోవు
భటపుంగవులన్ మది మెచ్చుచున్....
భార. విరా. 3.163.

అఱువంద్రు స. (అఱువదికి మహాన్మహాత్మ్యార్థక రూపము.) అఱువదిమంది.

అఱువది అర్వది స. ఔ. (ఆఱు+పదులు-త. అఱుపత్తు. క. అఱువదు.) ఆఱుపదులు.
భార. శా. 5. 46. కాశీ. 5.266.

అఱువుఁదెవులు – అఱుగుఁదెవులు.

ఉ. ఏను హితంబు సెప్పనిటు లేచి దురాచరణం
బు లిమ్మొయిన్, మానవు రోగి చేఁడయిన
మందఱువుందెవు లంటుఁదాఁకినన్, గాని
యెఱుంగఁడు....నిర్వ. 4.65.

అఱువుడు – అఱుగుడు. విశే. (√అఱువు) అఱిగిపోయినది; జీర్ణమయినది.

క. అఱువుడుగావిముసుంగును, విఱిగినదండం
బుఁదునిసి వ్రేలెఁడుగోఁచిం, బఱియయిన
కమండలువును...ఉ. హరి 4.79.

వి. అఱిగిపోవుట.

వి. ఖండములు, తునుకలు.

క. చిఱునగవుతోడ మైమఱు, వఱువుళ్లుగఁ జేసి
యతని యంగము దోఁగం, బఱపె రుధి
రంబు...భార. కర్ణ. 3.300.

క. ద్రోణుఁడు కోపించి తను, త్రాణం బఱు
వుళ్లు సేసి...భార. భీష్మ. 2.233.

క. ఏసి నిశాతశరంబులఁ, గౌసల్యాతనయు
నొంచి కవచం బఱుపుళ్, సేసి...భార.
రా. యు. 548.

అఱువై – అఱువది. (చూ. ఇరువై.)

మ. అఱచేయింబలె మేఘపుష్కర మహా
హార్యాంతరాళంబునం, దఱువై యోజన
ముల్ వెడల్పును శతాయామంబునుం
గల్గి...వరాహ. 10.137.

అఱ్ఱు¹ – నఱ్ఱు. వి. ప్రయాసమునఁ బిడుకఁ దగిన యావు, కరట.

సీ. అఱ్ఱలనైనను నమ్మైన వెఁపున ముట్టె
యంటఁగఁబట్టి కట్టి విడువ. భార. విరా.
1.101. (చి. ని పా.)

ద్వి. ఉఱ్ఱిడి కాళ్గట్టి యొనరంగఁ బిదికి,
యఱ్ఱు పాలిచ్చె నేఁడని తెచ్చువారు. ద్వి.
భాగ. 10. (చి. ని)

అఱ్ఱు² – అఱ,

(సగము) చూ. అఱ్ఱాఁకలి.

(గది)

ద్వి. వలిగప్పురంపు ధూపవాసనల్ గదురు,
కొను కెంపుటఱ్ఱులోఁ గ్రొన్ననపాను,
పునసుంచి యందు నేర్పున వ్రాసినట్టి,
ద్వి. శి. సా. 1.15 పా.

ఆ. పరమయోగినొమ్మపదిలమ్ముగా నపాయమ్ము
జెందకుండునట్లు డాఁచి, మగుడనీయఁ
గలిగె మాటదక్కెనటంచుఁ, దడయకేఁగి
యఱ్ఱుతలుపుదీసి. హరి భక్త. 1. (చి. ని.)

(కీడు, హాని)

సీ. తపనసూనుఁడు తారిఁ దా నాక్రమింపఁడె
యన్నప్రాణములకు నఱ్ఱుఁదలఁచి. ప్రబోధ.
1. 50.

జః అఱ్ఱాకలి.

అఱ్ఱము వి. ముండ్లమోపు. (శ. ర.)

అఱ్ఱాఁక వి. (√అఱ్ఱాఁగు.) 1. ఒత్తుడు, బాధ.

ఉ. ...ప్రసూనబాణుఁ డఱ్ఱాఁకలఁబెట్టఁ
దానరవనామెత బాలికకై విటావళిన్.
కళా. 1. 16.

క. ఆఁకలి గాదో భక్తిం, దేఁకువ గలవాఁడఁ
గానో తినవేల కృపన్, సాఁకఁగదే నన్నిపు
డఱ్ఱాఁకలఁజెట్టక పలాశనాసక్తుఁడవై.
కాశ. 3. 89.

2. అంతరాయము, అడ్డు, ఆటంకము.

క. ఆఁకొని యఱచెడిఁ బ్రేవులు, నేఁకటవోవముల
వలయు నీమాంసము న,ఱ్ఱాఁకయిడి యువ్వి
ధంబునఁ, దేఁకువ చెడి పల్కఁ దగునె ధేనువ
నాతోన్. భోజరా. 4. 212.

3. దాఁపఱికము, మఱుఁగు.

శా. ఊఁకోఁ జెప్పఁగ నెంతయేని తడవౌనో విప్ర
శార్దూల నీ, వాఁకొన్నాఁడవు భోజనోత్తర
మునం దాస్థానమై యుండి య,ఱ్ఱాఁకం
బెట్టక చెప్పెదన్ సకలవృత్తాంతంబునుం
దేటగా, వీఁకన్ వేళ యతిక్రమించెఁగుడునన్
విచ్చేయుమా క్రమ్మఱన్. కాశీ. 7. 173.

అఱ్ఱాఁకలి వి. (అఱ్ఱు²—అఱ+ఆఁకలి) — సగమాఁకలి—ఆఁకలి పూర్తిగా తీఱమి.

క. అవనీసురులకు నన్నం, బవనీశా పెట్టు నెవ్వఁ
డఱ్ఱాఁకలి గా, నవనిపయి నతఁడు పద్మో,
ద్భవుఁడై నను బోలియుఁ జుమ్ము తత్క్షణ
మాత్రన్. భోజరా. 6. 173, 161, 163.

అఱ్ఱాఁగు—అఱ్ఱాఁచే. స. క్రి. (√అఱ్ఱు.)

1. కంఠము పట్టుకొను.

శా. హాహాహా యని వేగ లేచి శమనుం డఱ్ఱాఁగి
తన్ ద్రోయఁగా... దశా. 5. 22.

2. బాధించు, పీడించు.

(యశము—కర్త)

మ. బలభిన్నాగము చెంపఁగొట్టి గిరిజాప్రాణేశు
నఱ్ఱాఁగి... (చాటువు.)

(సీసపాదములందు వేర్కొనఁబడిన చంద్రుని ఈశానుని, ఐరావతమును, హిమవంతుని పరుసగా.)

గీ. అక్కఁ బఱచియు నఱ్ఱాఁగి చెక్కలడఁచి,
కలఁచి నీరుగఁ జేసి నల్గడలయందుఁ గడిమి
నెఱయుఁ జెలఁగుచుఁ గలయ మెలఁగి,
యుబ్బుఁ జిన్న వేంకటపతి గబ్బియసము.
రామ. 3 51.

(రెండర్థములకును ఇవి యుదాహరణము లగును.)

అఱ్ఱాఁచే—అఱ్ఱాఁగు.

(బాధించు.)

గీ. శబరకాంతాకుచాగ్రసంసక్తగైరి, కాంకసం
బులు జనుల నఱ్ఱాఁచు నచట. చంద్ర. 5.50.

అఱ్ఱాడు అ. క్రి. (√అఱ్ఱు) 1. సమీపమునఁ దిరుగు; ఇటు నటు తిరుగు, చుట్టుచుట్టు తిరుగు.

వ. ద్రౌపది యున్నయెడకుం జని యాసమీపంబున నఱ్ఱాడుచు నమ్మానవతితో నిట్లనియె. ...భాగ. విరా. 2. 42.

గీ. పెట్టుపోఁతలసొగ సాని సెట్టిసాని, యింటికడ
నుండి యఱ్ఱాడుబంటువాఁడు. శుక. 2.208.

వ. ఇత్యాలకులు మనవాలకపు సొమ్ములందు నేమే,నియు నపహరించుటకు నఱ్ఱాడుచున్నవారు. ప్రభా. 1. 107.

2. ఊఁగులాడు, ఆందోళన మొందు.

వ. కటాక్షాంచలం బతనిమూర్తిఁ బాయనుం డాయనుం జాలక యఱ్ఱాడ. నైష. 5.183.

3. తమకించు, తహతహపడు.

సీ. మొలక చన్నులతోడ ముచ్చట కఱ్ఱాడు
చెలువునఁ దడఁబాటు చెవులు వ్రేల. విప్ర.
1. 68.

ద్వి. ఆఁకటఁ జంటి కఱ్ఱాడుచు ముద్దుఁ, గూఁకటి
తూఁగాడ గునియుచు నున్న, సుతు లోహి
తాస్యునిఁ జూచి...ద్వి. హరిశ్చ. ఉ. 705.

అఱ్ఱు వి. దే. (దీనిక్రింది అకారమునకు ఔపవిభక్తికములు పరమగునపుడు నిత్యముగాను ఇతరత్ర వికల్పముగాను లోపమువచ్చును, అచ్చుపరమగునపుడు మాత్రము రాదు. ఉదా: అఱితిన్, అఱితికిన్, అఱుతన్, అఱ్ఱులు, అఱులు, అఱ్ఱెత్తి. మొ,)

2. కంఠము.

ఉ. అందని మ్రానిపండ్లకును నఱ్ఱులు సాఁచెద
నేమి సేయుదున్...దశకు. 3. 131.

వ. ...అపగతప్రాణంబై పడియున్న పాముం దన వింటికొప్పున నెత్తి యమ్మునియఱుతం దగులవైచి... భాగ. ఆది. 2. 167.

సీ. ఇందుబింబముఁ జూచి చెందుప్పుఁగలుసావి
యఱులెత్తినాకఁగ నాసపడిన. కాశీ. 8. 12.

ద్వి. అంతకుం డఱుద్రొక్కి యదిమినయట్టి,
జంతువునైనను సత్కృపఁ గాచు. ద్వి.
హరిశ్చ. పూ. 837.

ద్వి. ఆదట నీరీతి నఱ్ఱొత్తి చంపె...ద్వి.హరిశ్చ. ఉ. 2412.

2. ఉపకంఠము, చేరిక, సమీపము.

క. ...తెల్ల నిగట్ట ఱుత...మనుచ. 4. 16.

గీ. ...ఇయ్యూర్యరియఱుత. శుక. 3. 586.

3. ముందుభాగము.

(రాముఁడు మాయలేడిని వెంబడించుట.)

క. పిఱిఁదికిఁ బో నిచ్చినవి,ల్లఱితికినై యల్లఁ జూఁప నది గనుఁగొని వె,ల్లుఱికి చన... భా. రా. అర. 2. 49.

జ: అఱుక్రమ్ము,అఱ్ఱాఁక,అఱ్ఱాఁగు, అఱ్ఱాఁచు, అఱ్ఱాడు.

అఱ్ఱెము వి. అఱుగకు, అజీర్ణరోగము.

సీ. ...అఱుకు వఱక మఱ్ఱె మన నజీర్ణ...ఆం. భా. 2. 128.

అల^{1} వి. (త. అలై. క. అలె—చలించు.) తరంగము.

సీ. అరల నుయ్యాలలూఁగు చలరెడి హంసలు. ఉ. రా. 7. 283.

అల^{1}—అల్ల^{1} సం. విణ. ప్రసిద్ధిని దెలుపును,

మ. అలవైకుంఠపురంబులో నగరిలో నామూల సౌధంబు దా,పల...భాగ. 8. 95.

2. నిర్దేశమును దెలుపును,

గీ. చోరుఁ డలచంద్రుఁ డద్దంబు సొచ్చినపుడు. నైష. 2. 124.

అల^{2}—అలా. అవ్య. సంబోధనాంత పదములకు అనుప్రయుక్తము.

ఉ. అక్కల కన్యకాత్వ మిటు లాఱడివోవ నకారణంబ నీ,కెక్కడి చూలువచ్చె, నిర్వ. 2. 24.

అలంకరణము సం. వి. అ. న. 1. అలంకరించుట. 2. భూషణము.

అలంకరించు సం. స. క్రి. కై సేయు, సింగారించు.

(క) అలంకారయుక్తము చేయు.

సీ. ఏరాజు నిజకీర్తి నెనిమిదిదిశల నుల్లాసంబు నొంద నలంకరించె. మార్క. పీఠి. 85.

(చ) (అలంకారముగా) పెట్టు.

సీ. తఱుకైన వింతసొమ్ము లలంకరింపరే మించు మైదీఁగెడాల్మిఁగంచునటుల. ఇందు. 6. 119.

అ. క్రి. అలంకారములుపెట్టు.

వ. అయ్యంబుజాక్షికిఁ దద్వయస్యలు కౌతుకాతిశయంబున నెప్పటికంటె మిగుల నలంకరించి...కళా. 4. 104.

అలంకరిష్ణువు సం. విణ. (ఉ.) అలంకరించు స్వభావము కలవాఁడు.

అలంకర్త సం. విణ. (ఋ. త్రి. ఋ.) అలంకరించువాఁడు.

అలంకర్మీణుఁడు సం. విణ. (అ. అ. అ.) పనియందు నేర్పరియైనవాఁడు, కర్మక్షముఁడు.

అలంకారకము సం. విణ. (అ. ఇకా. అ.) అలంకరించునది.

అలంకారము సం. వి. అ. పుం. 1. అలంకరించుట. 2. (హారాది) భూషణము. 3. కావ్యాలంకారము-శబ్దనిష్ఠ మగుఅనుప్రాసాదులు, అర్థనిష్ఠ మగుఉపమాదులు, ఉభయ (శబ్దార్థ) నిష్ఠమగు పునరుక్తవదాభాసాదులు-అని అలంకారములు త్రివిధములు.

అలంకారించు సం. స. క్రి—అలంకరించు.

(అలంకారయుక్తముచేయు.)

ఆ. దేవిరూపమునకు దృష్టి దాఁకెడు నంచు, మాటు సేయుభంగి మణిసువర్ణ, పుష్పవస్త్ర గంధముల నలంకారించి, రెలమితోడ గౌరి నిందుముఖులు. వీర. 8. 162.

అలంకృతి సం. వి. ఇ. స్త్రీ — అలంకారము.

అలంకృతుఁడు సం. విణ. (అ. ఆ. అ.) అలంకరింపఁబడినవాఁడు.

అలంక్రియ సం. వి. ఆ. స్త్రీ — అలంకారము.

అలంగము వి. (త. అలంగం) కోటచుట్టును వేసిన మట్టిదిమ్మ, వప్రము.

సీ. కడుగడిపై నలంగముచుట్టు నెల్లెడ గస్తు గ్రుమ్మరునట్లు గట్టిపఱచి. రంగా. 2. 198. రామా. 6. 246.

సీ. అలంగం బన నలవరి నా వప్ర మగును. ఆం. భా. 2. 12.

అలంగముదిరుగు—చుట్టును దిరుగు; చక్రిర్థముగా తిరుగు (వ్యవ)

అలంఘనము సం. వి. అ. న. 1. దాఁటకుండుట. 2. మేర తప్పకుండుట.

అలంఘనీయము సం. విణ. (అ. ఆ. అ) 1. దాఁటుటకు శక్యము గానిది. 2. దాఁటఁ గూడనిది. 3. అతిక్రమింప శక్యముకానిది. 4. అతిక్రమింపఁ గూడనిది.

అలంఘ్యము సం — అలంఘనీయము.

అలంజరము సం. వి. అ. పుం. 1. మృన్మయపాత్ర (కుండ, మొ.) 2. కాఁగు, మొ,

అలంజుఁడు సం. విణ. (అ. ఆ. అ.) నిరర్థకజన్మము గలవాఁడు.

అలంజురము సం — అలంజరము.

అలంతమము సం. విణ. (అ. ఆ. అ.) 1. మిగుల చాలినది. 2. మిక్కిలి సమర్థము.

అలంపురుషీణుఁడు సం. విణ. (అ. ఆ. అ.) ఇతరునితో పోర సమర్థుఁడు (ప్రతిమల్లుఁడు, మొ.)

అలంబుష సం. వి. ఆ. స్త్రీ. లజ్జాలులత, అత్తపత్తి, సోఁకుడుముడుఁగు (వృ.వి.)

అలంబుషము సం. వి. అ. పుం. వాంతి, క్రక్కుట.

అలంభూష్ణువు సం. విణ. (ఉ.) సమర్థుఁడు.

అలఁగు అ. క్రి. (క. అలుంగు. త అలంగు.) 1. నలఁగు, అలయు, శ్రమపడు. (చూ. అలఁచు.) 2. దుఃఖించు; ఏడ్చు, ఆర్తధ్వనిచేయు.

ఉ. బాలురచాపకర్ణములఁ బడ్డఁగలంగి యలంగి యోరువం,జాలక బాష్పతో యకణజాలము సెక్కుల రాల నేడ్చె... భాగ. 1. 142.

చ. పలలము సాఁకువంబు గొనుభంగి సుచిత్తుఁడు క్రీడిఁ దేరితో,వలమివియత్తలంబుగదియన్ రథసంబున దాఁటి సంగర,స్థలిఁ జదియంగ వైవ నిజసైన్యము కవ్వడి చచ్చెఁ జచ్చె నం,చలఁగ మురారి గ్రక్కునఁ గరాబ్జమునన్ బడకుండఁ బట్టినన్. జై. భా. 7. 177.

3. అలుకు, భయపడు.

సీ. ఆయుధప్రభఁ గాంచి యలఁగుభీరువుఁబూను వాఁడిముమ్మోములవేఁడియలుఁగు. పాండు. 1. 101.

చ. పలికిన నేను నీతలఁపువద్దతి గా కిపు డేమి మీఱి వర్తిలితిఁ దొడింబడన్ నిను వధింపఁగ వచ్చెదనో యటంచు నా,కలఁగుచు రాక మాను మని యానలువెట్టఁగ ... క. భా. 6. 66.

(శ. ర. పాఠము—'అలుగుచు' అనిముద్రి.)

4. జంకు, సంకోచించు.

ద్వి. జలకేళి సలుపునిర్జరసతుల్ శుకుని, కలఁగ కూరకయుండి యటుతరువాత. ద్వి. కో. భాగ. 1. 688. పం.

జ. అలఁచు, అలకువ.

అలఁచు స. క్రి. √అలఁగు. (త. అలసుదల్.) అలఁగఁజేయు.

(బాధించు, శ్రమపెట్టు.)

గీ. అమ్ముకుందుండు గ్రొత్తయై యడలుదనదు. డెంద మలఁపంగఁ జెలియలిమందిరమున, కరిగి పుటపుటఁ బొక్కెడు నాసుభద్రఁ, గాంచి...భార. ద్రో. 2. 321.

సీ. ఘనవృత్త కుచములఁ గని సింహములు నొంచుఁ గరములు గని కురంగంబులలఁచు. భా. రా. అర. 2. 303.

అలఁత వి. (√అలయు—త. అలందై.) 1. అలయిక, శ్రమము.

సీ. ఆఁకలి నీరువట్టలఁత జరారోగములు కాలగుణములు మొదలుగాఁగ, దోషంబు లెవ్వియుఁ దోయజభవులోకమునఁ బ్రభవింపవు. ...హరి. పూ. 2. 17. కువల. 2. 110.

2. దుఃఖము; బాధ.

గీ. తనుజ శోకార్తయైన గాంధారిఁ జూచి, యడలు తనదు చిత్తంబున నతిశయిల్ల, నలఁతఁ దేర్పంగఁ దలఁచి తా నల్లఁ జేరి, యమ్మహాదేవితోడ నిట్లనియెఁ గృపుఁడు. భార. స్త్రీ. 1. 107, ద్రో. 2. 262.

ఆ. అదియ తప్పుచేసి యలరంపగము తేసి, యలఁతఁ బెట్టఁ దొణఁగె వంగభవుఁడు. విక్ర. 1. 147.

అలఁతి విణ. 1. సూక్ష్మము, చిన్నది, కొలఁదిపాటిది.

గీ. ...పెక్కండ్రు రథులదిశలఁ, బొదివి యతని
కరంబునఁ బొలుచుచక్ర; మలఁతితునియలు
గానేసి రాగ్రహమున. భార. ద్రో. 2.116.

ఆ. అనిన సిగ్గుతోడియలఁతిన వ్వొలసిన, చెన్ను
మొగము వింతచెలువు దాల్ప. భార. అను.
5. 277.

ఆ. వేదమయు సహస్రపాదు నలఁతు,లై నవారి
కంటె నలఁతి పెద్దలకును, జాలఁ బెద్ద యగు
దయాళుఁ గొలుతు. భార. శాం. 2. 21.

2. పలుచనిది.

గీ. ...తన్నగరసతుల, నెఱికురులు ముద్దుమో
ములు నిడుదకన్ను, లలఁతిమోవులు బిగి
గుబ్బ లరిదినాభులు. వసు. 1. 107.

సీ. అలఁతిపయ్యెదలోనిహారముల్ చిలుపవెన్నె
లలోని తారకావళులుగాఁగ. దశా. 3. 28.

3. అల్పుఁడు, తక్కువవాఁడు.

మ. ... ఉదగ్రుల్ పండితగ్రామణుల్, మది
నూహింప నలంతులే సురభిమల్లా...మల్ల.
నీతి 11.

4. తరము, శక్యము.

చ. చిరముగ నొల్వు వడ్డనరసింహునికంటెను
బెద్దవే...నీవువిశ్వసం, హరునుఱకెత్తిపోయి
కలహంబున నోర్వఁగ నీయలంతియే. కు.
సం. 4. 432.

(నీయలంతియే—నీకుశక్యమా.)

వి, 1. అల్పమైనయత్నము.

వ, ఇట్లు బ్రాహ్మణ్యం బలఁతులం బడయవచ్చునే,
భార. అను. 1. 97.

మ. అలఁతింబోరు మహారథుల్ ద్రుపదమత్స్యక్షి
తీశులు...భార. ఉద్యో. 4. 261.

2. (క. త. అళవు, అళతె.) పరిమితి; కొలఁది.

గీ. మేర కగ్గలమై పర్వు మెఱుఁగు లెల్ల, వరుస
నలఁతికిఁ దెచ్చిరి వెరవు మెఱసి. కు. సం.
9. 209.

అలఁదు న. క్రి. పూయు, రాచు.

సీ, కలపంబు లభినవగంధంబులుగఁ గూర్చి
తనువున నలఁదుదు ననువు గాఁగ. భార,
విరా. 1. 107.

అలఁదురు అ. క్రి. (త. అలందై, అలందలై—శోభము.) 1. శోభమునొందు, కలఁతనొందు.

లయగ్రాహి...ప్రోషితుల డెందము లలందురఁగ
మందమలయానిల మమందగతి వీచెన్. భార.
ఆది. 5. 189.

క. అనిపనవి వనట నలఁదురి...భార, ద్రో. 1. 93,

2. దుఃఖించు; పడు.

చ. ఇటు దగునయ్య శూరులకు నెల్లను బోకడ
యిట్లు కాదె యే,మిటికి నలందురన్...
భార. ద్రో. 2. 257.

క. ఒకనాఁ డొకవిప్రుని బాలకుఁడు మృతుం
డైన నతఁ డలందురి కాకుత్స్థకులులకుఁ
జెప్ప...పద్మ. 9. 25.

అలక విశ, (హిం. అల్కా, హల్కా.) — దీనికి కర్మధారయమందు నిగాగమము వికల్పముగా వచ్చును — పలుచనిది.

చ. అలకనిజీబులోఁ గుసుమ మద్దినపావడ
దోఁప. మనుచ. 6. 31.

జ. అలకన.

అలక సం. వి. ఆ. స్త్రీ. కుబేరుని పట్టనము.

అలక(ము) సం. వి. అ. పుం. న. (ఇది తఱచుగా బహువచనమునందే కనఁబడుచున్నది.) 1. కుటిల కుంతలము, నెఱివెండ్రుక.

సీ. నిటలాలకము లంట నివుర జుంజుమ్మని ముఖ
సరోజమునిండ ముసరుఁ దేంట్లు. భాగ.
8. 104.

2. కేశము, వెండ్రుక.

చ. అలకలు దువ్వరాదు సరసాన్నములన్
భుజియింపరాదు...సాధ్వియా,నలినదళాయ
తాక్షిని నాథుఁడు చెంగట లేకయుండినన్.
శశాం. 2. 124.

అలకన వి. (√అలక) పలుచఁదనము.

అలకప్రియము సం. వి. అ. పుం. పీతసాలవృక్షము.

అలకి వి. (సం. ఆలుకా.) భాండవిశేషము, ఒక విధమగుకుండ; కుండ.

సీ. అలకులుఁ గాఁగులు నాదిగాఁగల భాండము
లును...భార. అశ్వ. 3, 156.

ద. ...నాలుగే, నలకులదొంతి డించి యవి యన్నియు నుగ్మలి నీతనూజుఁడొప్పులువడ మ్రింగె. హరి. పూ. 5. 221.

సీ. అలకిపుట్టువు. ప్రబంధ. 174.

(అలకిపుట్టువు—ఘటోద్భవుఁడు, అగస్త్యుఁడు.)

అలకువ వి. (√అలఁగు) కొఱఁత, న్యూనత.

చ. అలకువ లేనినిష్ఠలును యజ్ఞసుకర్మము లాచరించి వేల్పులకు సుఖంబులం దగిన పూజ లొనర్చి... మై. 1. 63.

అలక్తకము సం. వి. అ. పుం. లత్తుక.

అలక్తము సం. — అలక్తకము.

అలక్షణము సం. విణ. (అ. ఆ. అ.) 1. నిర్వచనము లేనిది. 2. చిహ్నములు లేనిది. 3. మంచిచిహ్నములు లేనిది. వి. అ. న. 1. దుష్టచిహ్నము. 2. అప్రశస్తమైన నిర్వచనము.

అలక్షితము సం. విణ. (అ. ఆ. అ.) 1. చూడఁబడనిది. 2. గ్రహింపఁబడనిది. 3. చిహ్నితము కానిది.

అలక్ష్మి సం. వి. ఈ. స్త్రీ. దౌర్భాగ్యదేవత, పెద్దమ్మ; దౌర్భాగ్యము.

అలక్ష్యము సం. విణ. (అ. ఆ. అ.) 1. చూడరానిది. 2. తెలిసికొనరానిది. 3. గుఱిలేనిది. 4. లక్ష్యార్థము లేనిది. వి. అ. న. 8. గుఱి కానిది. 2. లక్ష్యార్థము కానిది.

అలక్ష్యముచేయు — లెక్క సేయకుండు, గణింపకుండు.

అలగర్ద సం. వి. ఆ. స్త్రీ. విషముగలయొక పెద్దజలగ.

అలగర్దము సం. వి. అ. పుం. నీరుపాము.

అలగర్ధము సం. — అలగర్దము.

అలజడి వి. 1. ఆపద; బాధ.

ఆ. ఇదియకాని చేయ నెద్దియే ననుచు నిర్బంధ వృత్తిఁదలఁపు పట్టుకొనిన, నట్టివాని కెందు నలజడి వాటిల్లు... భార. ఉద్యో. 3. 805, అర. 7. 881.

క. ఖలుఁడు మునుల యాశ్రమములు, గల యన్నియుఁ జొచ్చి చెఱిచెఁ గ్రతువులు ధర్మస్ఖలనం బొనర్చె సాధుల, యలజడి కిది గుఱుతుకొలఁది యన తే దనఘా. హరి. ఉ. 4. 110.

2. క్లేశము, శ్రమము.

క. నీవలనను భక్తిస్నేహావేశముగలిగి కూరుఁడై యలజడికిం, దా విసువనిసత్కులజుం, గావింపుము సైన్యవిభునిఁగాఁ గురుముఖ్యా. భార. ఆశ్ర. 1. 65.

క. అలజళ్లు దీనివలనం, గలిగెడునో కాని తక్కు గలుగ దరిష్టం,బు... భార. అశ్వ. 4. 155.

జ. అలజడిచేయు, అలజడిపడు, అలజడిపాటు, అలజడిపెట్టు.

అలజడిచేయు స. క్రి. (√అలజడి)—అలజడిపెట్టు.

గీ. నాయమూ మమ్ము నలజడిచేయ మీకు. HK. 2. 210. (గ్రా)

అలజడిపడు అ. క్రి. (√అలజడి) అలజడినొందు.

క. అలజడిపడుచెలులం గని, పలవించుచు ... వరాహ. 4. 84.

అలజడిపాటు వి. (√అలజడిపడు) అలజడిపడుట. భార. అను. 2. 64.

అలజడిపెట్టు స. క్రి. (√అలజడి) అలజడి నొందించు, మొ. రా. బాల. 49.

అలజము సం. వి అ. పుం. కుక్కుభము, గంపవులుఁగు.

అలజి సం. వి. ఇ, ఈ. స్త్రీ. 1. కీళ్లయందుఁగలుగు నొకరోగము. 2. ఒకవిధమైన నేత్రరోగము.

అలతి సం. వి. ఇ. పుం. స్వరసాధనార్థముగా నారంభమున పాడెడి స రి గ మాది, గీతిమాతృక.

వ. ...రంభనాట్యారంభంబున.

చ. అలతులనిల్పహస్తములు హస్తవిలాసముతోఁ జెనంగ... కు. సం. 9. 236, 237.

అలపద్మము సం. వి. అ. పుం. అభినయహస్తవిశేషము. (అయిదువ్రేళ్లను కొనలు గూడకుండునట్లు విల్లువలె వంచి చిటికెనవ్రేలి వెంబడి వ్రేళ్లన్నియు నెడముగా చిమ్ముట.)

అలపు—అలయిక. వి. √అలయు (శ. అలైప్పు.) అలయుట, శ్రమము.

క. నిలయ వ్యాపారంబుల, యలపుల మేనులు చెమర్చి...హర 5. 86. శివరా. 8. 26.

అలబలము వి. కలకలము, సందడి,జనులు, పశులు మొదలగువానిధ్వని.

క. అల బలము లసంఖ్యములై, యలబలములు సేయుచుండ...విజ. వి. 3. 141.

గీ. కమలనాభుండు కక్ష్యాంతరములు గడచి, యలబలము లేనివగ రెల్లనరసి చూచి. పారి. 1. 105.

గీ. అలబలము సేయఁ శుకశారికల నదల్చి. విప్ర. 2. 56.

అలభ్యము సం. విశ. (అ. ఆ. అ.) పొందశక్యము గానిది.

అలమ్ సం. అవ్య. (తెనుఁగున సమాసపూర్వ పదముగానే యుపయుక్తము.) 1, చాలినంతటిది, చాలినది, తగినది.

అలంధనుఁడు- చాలినంతధనము గలవాఁడు.

అలంజీవికము—జీవనాధారమునకు చాలినది.

అలంకుమారి—కుమారికకు సరిపడినది.

2. అధికము; అధికముగా.

అలంధూమము—అధికమగుపొగ.

అలంగామి—అధికముగా నడచువాడు.

3. భూషణము.

ఉదా: అలంకారము.

అలమట వి. (√అలమరు—త. అలమరల్.) 1. దురవస్థ; కష్టము, బాధ.

క. అనవరతసౌఖ్యసంపదఁ, బెనుపొందుచుముండు మీకు శీకరకాంతా,రనివాసాయాసంబుల, ననఘాయిబ్భంగినవయనలమట వొడమెన్. భార. అర. 1. 213, కర్ణ. 1. 34.

సీ. ఒజ్జ శిష్యులఁ దర్జనోక్తులవెజ్జు రోగార్తుల నానావిధౌషధముల, నలమటఁ బొందింతు రవ్విధంబులచేఁత లన్నియు సుకృతంబులై ఫలించు. భార. అను. 5. 144.

గీ. యతివరేణ్య, యలమట సహింపఁ జాలను బోలియ వొక్క, మందు గల్గిన దయ సేయుమా రయమున. సారంగ. 3. 189.

2. దుఃఖము.

క. అని వెక్కివెక్కి యేడ్వఁగ, వనజాననఁ జేరి సఖులు వలదుడుగవకా, నిను వెవ్వతెఁగాఁ దలఁచితి, వనదయునుం బోలె వేల యలమట గుడువన్. ఉ. హరి. 5. 68.

3. శ్రమము, అలసట.

క, ఫలజలదళకుసుమసమి,జ్జ్వలసంబులు మొదలుగాఁగ నలసినయవి ని,చ్చలుఁ దెచ్చియిచ్చుచును మే,నలమట నొందంగనీక యనయముఁ గొలువన్. భా. శా. బాల. 481.

జ. అలమటపడు, అలమటించు.

అలమటపడు అ. క్రి. (√అలమట) అలమటను పొందు.

క. కలఁగున్ వెనుఁబడు మ్రాన్పడుఁ,బలవించును దైత్యుఁజూచి భయపడు మదిలోఁ,గలుషించి దిక్కులేమికి, నలమటపడుఁ బతిఁ దలంచు హాయని యేడ్చున్, పద్మ. 8. 162.

అలమటించు అ. క్రి. (√అలమట) 1. దుఃఖించు; ఏడ్చు.

ఆ. అన్ననిన్నువంటియన్నకుఁదోఁబుట్టి,యాడుబిడ్డపోఁడి మందలేక, సుతులఁ గన్నకడుపు చుట్టనఁ గాలఁగా, నలమటింపవలసె నకట నాకు. వి. పు. 7. 79.

సీ. నానయు నలుకయు లోనఁ బెనంగొన ఖరుఁడు దూషణుఁడు త్రిశిరుఁడు ననఁగఁ, బరఁగు రేద్రిమ్మరి దొరలపాలికిఁ బోయి యత్తెఱంగెఱిఁగించి యలమటింప. అచ్చ. రా. అర. 12.

2. విచారించు, అరయు, పరిశీలించు.

ద్వి. మహిపతిభటులు...ఇంతపని చేసె నెలఁది యటంచు, మనకుఁ దోఁపకపోయె మహిపాలుఁ డేమిఁ, దెలియక సెలవిచ్చెఁ దెగి దాఁపలేక,యలమటింపక తెగవాజ్ఞవెట్టితిమి, యక్కటా యిదియెంత యన్యాయమనుచు. ద్వి. శ. సా. 2. 39 పా. 22 పం.

(ఈయర్థమునఁబ్రయోగాంతరమున్మృగ్యము.)

అలమరు అ. క్రి. (త. అలమరు.) 1. శ్రమపడు, బాధపడు.

ద్వి. నీవు నీసుతుఁడును నీవధూమణియు, నీవిధి నలమరి యేఁగుచుండఁగను. ద్వి. హరిశ్చ. వా. 1796.

క. ప్లవగం బట్లలమరి మేనవశం బగుటయుఁ ద్యజించె నసువుల నుచితవ్యవహారక్రియఁ దెలియని, యవివేకికిఁ జేటు వొందదా యెందైనన్. వేం. పంచ. 1. 130.

2. విలపించు. ఏడ్చు.

(శిశువు) శా. ... ఇ ట్లలమరంగాఁ బట్టఁగా వచ్చునే. వేం. పంచ. 4. 498.

జ. అలమట.

అలము అ. క్రి. (త. అలంబు.) వ్యాపించు, ప్రసరించు.

చ. సులభమొ దుర్లభంబో యని చూడనెఱుంగవు గన్నదానిపై, నలముదు కామమా... భార. శాం. 4. 51.

స. క్రి. 1. ఆక్రమించు. క్రమ్ము.

చ. ...మిన్నలముతదీయ హోమవరణాంచల చంపక శాఖలందుఁ బక్షులు రొదసేయ. ఆము. 1. 74.

2. పరివేష్టించు, ఆవరించు, చుట్టుకొను.

మ. జలజాతాస్యలు సద్వయస్యలు సహస్రంబున్నజస్రంబు దన్నలమన్ దాసి సుదాసి యయ్యెఁ బగవాయన్. భాగ. 9. 587.

3. సందిటఁ బట్టు, కౌఁగిలించు.

చ. కనఁ బదమూనఁ జాడఁ బలుకన్మొగమెత్తుకొన న్మదింపఁజే, య నలమఁ జల్లనూర్చనగ నంటనుజాలవుగాక కాఁకచే,ఘనకుచ పువ్వులివె తిలకంబు నశోకము ప్రేంకణంబు గోఁగును గనకంబు కేసరము ప్రోవియు వావిలి పొన్నమావియున్. వసు. 8. 146. హ. వ. 8. 86.

4. కప్పు.

గీ. ...ఆమించు ముద్దుగుమ్మ, సిగ్గు కడ్డంబుగాఁ బతిచేల మలమి, కొనుచుఁ బలికెను జిన్నెలు కొసరుచూప. హంస. 2. 68.

5. అదుము, ఒత్తు.

సీ. నిండుచందురుచొప్పు నిరసించుచును నొప్పు తెలిమోము మోమున నలమి యలమి.
గీ. మహితరాగరసాంబుధిమగ్నుఁ డగుచుఁ, బద్మలోచనఁ గూడె భూపాలవరుఁడు. పరమ, 2, 42. పాండు. 3. 156.

6. గ్రహించు, పట్టుకొను.

గీ. అంతటను నేని పైఁటకొంగలమి బలిమి. సెజ్జపైఁ దార్చి యలకలచిక్కుఁ దీర్చి, మ్రొక్కుచు నదల్చి నునుపోఁకముడివదల్చి, కరఁగఁజేసిన యటుమీఁదఁ గౌఁగిలించి. కువల. 4. 194.

7. అలఁదు, పూయు.

చ. ఇలఁ గలవస్తుసంతతుల కెల్లను గచ్చిదు మాస్వభావ పాటలరుచి యింకవేఱె యొక డాలిడవచ్చునె లక్కనీట మమ్మలమినదెంత ముగ్ధ యిది యంచుఁ బదాబ్జము లంగుళీముఖంబుల నగువట్లు మించు నఖముల్ మెఱయన్ గొమరారు నింతికిన్. ఆము. 5. 34.

గీ. పూసెఁ బట్టించెఁ జమిరె నాఁ బొలుచు నలమె, ననుట. ఆం. భా. 3. 125.

వి. నేలపై ప్రాఁకుతీఁగ.

చ. వనముల నాకలంబుఁదిని వంతలఁగుందుచు. భా. రా. సుం. 186,

క. అలములు దుంపలు నములుచుఁ, బొలములఁ బడి తిరుగు రాచపురువులపై. అచ్చ రా. సుం. 89.

ద్వి. ఆకులు కాయలు నలము భక్షించి. నల. 1. 140. హంస. 5. 43.

జ. అలముకొను.

అలము నం. వి. అ. న. 1. తేలుకొండి. 2. అరిదళము.

అలముకొను స. క్రి.—అలము.

(ఆక్రమించు)

క. ...సెజ్జపై మేనిడి యశ్రులు గ్రమ్మనున్న యవ్విభుఁ, డలమట గ్రొత్తయయి మనమ నలమికొనంగన్. భార. మౌ. 106.

గీ. ప్రత్యహంబు నవత్వంబు వడయు నెద్ది, యట్టి చింతాజ్వరంబు న న్నలమికొనియె. కాశీ. 1. 111.

(కౌఁగిలించుకొను)

క. అడుగుల కెరఁగినఁ బెండిలి, కొడుకవుగ మ్మనుచు నలమికొని వక్రి ముదం, బడర

నొడలెల్లఁ గన్నులు, గడలుకొనం జూచి యవనికాంతుని బలికెన్. వసు. 5. 57.

(పొందు)

గీ. వెనుక ముందటి సమ్మర్దమునఁ గరంబు, దండనిలి మధ్యమున నున్నధరణి విభుఁడు, యంత్రసిద్ధార్థభావంబు నలమికొనియుఁ, దను నసిద్ధార్థుఁగా నాత్మఁ దలంచుచుండు. నైష. 4. 125.

(ఆచ్ఛాదించు, కప్పు.)

సీ. ఉడికిన ట్లున్నపుప్పొడి మెట్టఁగాఁ బొక్కునడుగుఁదమ్ములు కేల నలముకొనుచు. యయా. 5. 118.

(పైకొను)

రగడ. అలముకొని పెంటిఁ జెంగిలాటములుఁ గూటములుఁ, జలిపె నహిపతిమృగఝాటములుఁ గీటములు. రాఘవ. 2. 6,

అ. క్రి.

(ప్రసరించు, వ్యాపించు.)

ఆ. నారచీరయేని చారుచీనాంబరం, బైనఁ గట్టికొనినయపుడు హృదయ, మొప్పదొప్పు ననక యుండు రూపాదుల, నలమికొనవు చతురాదికములు. భార. శాం. 4. 60.

(అభిముఖమగు)

ఆ. దోషజుష్టమైనదుర్జనచిత్తం బ, నార్యమార్య సేవ కలమికొనక, పవనచలితపింఛలవము చందంబునఁ, జంచలించుచుండు సన్మునీంద్ర. వా. రా. 1. 98.

(ఏకీభవించు, మిళితమగు)

క. అలమికొని యొండొరులప్రో,వుల ప్రాపుల వెలమికలిమిఁ బొంది బహుజ్ఞా,తులు నెమ్మిఁ గూడి తామర,కొలనిక్రియన్ సిరికిఁ బట్టుగుదు రుజ్జ్వలులై. భార. ఉద్యో. 2. 87.

సీ. లలిత మాగధలోక కలకంఠగానంబు కలకంఠిగానంబు నలమికొనియెఁ, దతవాదకసమీరహతకిన్నరీరుతుల్ కిన్నరీరుతులు నేకీభవించె. వసు. 1. 149.

అలమేల్మం(లుమం)గ—అలరుమేలుమంగ.

క. అలమేల్మంగాభిధేందిరాలయవక్షా. ఆము. 1. 87,

గీ. మంగళాకారయలమేలుమంగ నాదు, తలఁపు లీడేర్చి మాయింటనిలుచుఁగాత. ప్రబంధ. 2:

అలయము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఒకచోట నిలుకడ లేనిది, త్రిమ్మరియైనది. 2. నాశము లేనిది. వి. అ. పుం. 1. నాశములేమి. 2. పుట్టుక.

శ్లో. శక్రాదిష్వపిలోకేషు శ్రూయమాణౌ లయాలయౌ. రామా. (వాచ.)

అలయిక—అలపు. వి. (√అలయు) ఆయాసము, శ్రమము.

క. తనయింటికి మధ్యాహ్నం,బున నలయికఁ జెంది దీనముఖుఁడై యేతెం,చినయర్థికిఁ గడపక భో,జన మిడినగృహస్థుఁ డుండు శక్రునిపీటన్. జాహ్నవీ. 8. 51. కళా. 6. 224.

అలయు అ. క్రి. (త. అలై. తు. అలె.) 1. శ్రమపడు, డయ్యు, ఆయాసపడు.

సీ. పలుకదు సఖులతో లలితాంగి మిన్నక యలయుచు నుండుఁ దా ననుదినంబు, భార. అర. 2. 26,

క. వేఁట నలసి యీ చెంచెత, యోటమి వెట్టం గడంగి యున్నట్టియెడన్. హర. 7. 52.

సీ. తులకించుతొలుకారుబలుమించుఁబలుమాఱు నలయించుమేనికాంతులు రహింప. ఉ. రా. 1. 99.

(ఇట ఔపమ్యద్యోతకము. 'మించు'అని తాత్పర్యము.)

2. విసుగు, వేసారు.

చ. అలయకనాఁడునాఁటికి లతాంగి యపూర్వములైన భోజనం,బులు గడుభక్తిఁ బెట్టుచు, భార. ఆది. 8. 188.

మధ్యా. తిలలందుఁ దైలంబు కాష్ఠములయందు దిరముగా నగ్ని, గలుగు చిల్కఁగి యుపాయపూర్వమునఁ గడఁగి తత్సిద్ధి యలయక యుత్సాహవంతుఁడు వడయు. భార. అర 1. 284.

3. తడయు, విలంబముచేయు.

(శ్రీకృష్ణుఁడు కైలాసంబునకుఁ బోవుచుబలరామునితోఁ జెప్పినమాట.)

ఆ. ...హారుని భువనగురుని.

క. కనుఁగొని నాతలఁచినపని, యనువుపఱిచి మఱచిరియైన నలయక వేగం, బునవత్తు వచ్చునంతకు,మనవీ డేమఱక కాచుమత ముచితమగున్. ఉ. హరి. 2. 90, 91.

4. చింతిల్లు, వగచు.

క. వనజాక్షునిమందస్మిత, ఘనకుండలదీప్తిగండకలితాననమున్, వనితలుఁ బురుషులుఁ జూచుచు, ననిమిషభావంబులేమి కలయుదురధిపా, భాగ. 9. 730.

జ. అలఁత, అలపు, అలయిక, అలసట.

అలరారు అ. క్రి. (√అలరు) 1. పుష్పించు.

సీ. సౌరభోల్లాసముల్ జాతి క్రుంగఁగఁ జేరె నలరారుకొదమక్రోవులను నెలను. ఆము. 5. 129.

2 వికాసము నొందు; సంతోషించు.

సీ. మానసం బలరారు మత్స్యకూర్మవరాహనారసింహాద్యవతారకథలు, వినుము ... దశా. 1. 111.

3. ఒప్పు, శోభిల్లు.

ఉ. ఆహారణాక్షి యిడ్డయలరారెడు పువ్వులదండ... నైష. 6. 8.

4. కలుగు.

శా. ... తో,డ్తో మోహం బలరారఁ గన్గొనిరి దైత్యుల్ దంభనారాయణిన్. దశా. 2. 299.

అలరించు—అలరుచు. స. క్రి. (√అలరు)

1. సంతోషపెట్టు.

చ. ...ప్రాఁతవడ్డమా,టలఁ దమనేర్పు చూపి యొకటన్ హృదయం బలరింపలేక. నిర్వ. 1. 6.

2, ఒనర్చు, చేయు; నిర్మించు.

సీ. మదిలోన నెవరి కెయ్యది యిష్ట మది యట్ల యలరించు నుచితజ్ఞుఁ డైనవాఁడు.సారంగ. 3. 83.

సీ. పూని పాఁవజగంబుబొఱియ సొచ్చి వెడందతీనియ యలరించి దానియందు,నగ్గి రవులించి...అచ్చ. రా. యు. 488.

సీ. సుత్తెవాటుల వాయలెత్తినసొమ్మునొం పలరంచె నెవ్వాఁడు సోంబునకును, రా.వి. 1.9.

అలరు అ. క్రి. (త. క, అలర్,) 1. (పుష్పము) విరియు, విచ్చు.

క. ఇమ్మెయిని నధికపరితా,పమ్మునఁ బడుసూతు హృదయపద్మం బలరం, దమ్మికొలంకులు మొగుడ వ,నమ్ములుసోలంగ దివసనాథుఁడు గ్రుంకెన్. భార. విరా. 2. 316.

2. పూచు, పుష్పించు.

సీ. నెత్తుటఁ దోఁగియు నిగిడి పోరెడువీరు లలరిన నడమోదుగులవిధంబు. భార. శల్య. 1.129.

చ. అలరెఁ బ్రియాళువోర్తు ప్రియమౌటవసంతము పొండ. ఆము. 5. 138, వాల్మీ. 3. 110.

3. వికాసమును పొందు, శోభాయుక్తమగు.

క. ...హాలాయుధుండుసముదెంచిన నెమ్మనము దెలివొందె మూఁపులు,దనరె మొగం బలరె నీదు తనయునకధిపా. భార. శల్య. 2. 228.

4. సంతోషించు, ఆనందించు.

సీ. నలనామధేయ మైనతృణంబు వినఁబడ్డ నధిపతి పేర్విన్నయట్ల యలరు. నైష. 1. 74.

సీ. కన్యకాదానాభిగణ్య పుణ్యఫలంబు దనకుఁ జేకుఱెనంచు జనకుఁడలరు. ఉ. రా. 2.119.

5. ఒప్పు.

సీ. త్రొక్కు-తేంట్లకుఁ గాఁక లెక్కింపఁ జెరివిన గంధఫలీపంక్తిఁ గబరులలర. ఆము. 5.143.

ఉ, ...తత్సుతుఁడై యలరె న్యయాతి. పారి, పీఠి. 7.

6. కలుగు, ఉదయించు.

క. అసమభయభక్తు లలరఁగఁ, గుసుమంబులు దోయిలించి కోమలి. హర. 3. 74.

ద్వి. గౌరి వివాహంబు గాకటమున్న, యారవజాండంబు లలరకమున్న. బస. పు. 2. 506 పం.

వి. (క.త.అలర్.)—వికసించునది-1.పుష్పము. (పుష్పాపచయవర్ణనము.)

రగడ. అనుచు నలరులు గోసి రతివ అల్లనడాసి. మనుచ. 3. 84.

గీ. ...అలరు,లమ్ముదురు పుష్పలావిక లప్పు
రమున. ఆము. 2. 19.

2. సంతోషము. (చూ. అలరొందు.)

3. ఒప్పు, శోభ, (చూ. అలరారు, అలరొందు.)

జ. అలరారు, అలరించు, అలరుఁబోఁడి, అలరుఁబోణి, అలరుచు, అలరునూనె, అలరుబంతి, అలరువిలుకాఁడు, అలరువిల్తుఁడు, అలరువిల్దాల్పు, అలరొందు.

అలరుఁబోఁడి – అలరుఁబోణి. వి. (√అలరు. వి. బ. అలరుఁబోఁడులు, అలరుఁబోండ్లు.) పుష్పము వలె మనోజ్ఞురాలగుస్త్రీ; స్త్రీ.

మ. అలరుంబోడి...నీకాంతాస్యముం బోలఁగా,
వలదా యీశశికిన్. నైష. 8.195.

అలరుఁబోణి – అలరుఁబోఁడి. భీమ. 1.4.

అలరుచే(ర్చు)–అలరించే. √అలరు.(క. అలర్చు, అలరిను)

(వికసింపఁజేయు)

చంద్రోపాలంభము.

గీ. మలినతరకీర్తిజాతంబు లిలనలర్చి,ప్రోదిగను
నిన్నుఁదిలకింప...చంద్రి. 4.111.

('కలిగించు' అనిరెండవయర్థము.)

(ప్రకాశింపఁజేయు, ఒప్పునట్లు చేయు)

సీ....ఘనకిరీటము మస్తకము నలర్చ. ఉ. హరి. 1.55.

(సంతోషపెట్టు)

గీ. కలికి రాచిల్కపలుకుఁబల్కులనలర్చి...
కలితవనలక్ష్మిఁ గూడి రాగము వహించె,
మాధవుఁడు...వేం.పంచ. 3.148.

(చేయు)

క. ఆచక్కనిబాలుఁడు వా,క్ప్రాచుర్యముఁ
గాంచు నని శుభగ్రహదృష్టుల్, చూచి
యిలావంతుం డని, యాచతురుఁడు నామ
కరణ మలరిచి యంతన్. విజ.వి. 1.112.

అలరునూనె వి. (√అలరు. వి.)–పువ్వులతోఁ జేసిననూనె – సుగంధము గలనూనె.

మ. అలరున్నూనె తలంటు...దశా. 5. 67.

అలరుబంతి వి. (√అలరు. వి.) పూబంతి. ఘటికా. 2. 188.

అలరుమే(ర్మే)లుమంగ వి. (త. అలరుమేలు మంగై - పుష్పముమీఁదనుండు స్త్రీ) శ్రీ వేంకటేశ్వరస్వామిభార్య, పద్మావతి.

సీ. మహిమ నలర్మేలు మంగ యిల్లాలుగా మును
నోఁచు పుణ్యవాసనముగాక. ప్రబంధ. 881.

అలరువిలుకా(ల్కా)ఁడు వి. (√అలరు.వి.)–పుష్పధన్వుఁడు–మన్మథుఁడు. విక్ర. 1. 133.

అలరువిల్తు(లుతు)ఁడు వి. (√అలరు, వి.)–పుష్పధన్వుఁడు–మన్మథుఁడు.

సీ. అలరువిలుతుపువ్వుటమ్ముపోలె. భార.విరా. 1. 245. యయా. 4, 41.

అలరువిల్(లు)దాల్పు(లుపు) వి. (√అలరు. వి.) మన్మథుఁడు. అ. రా. బాల. 6.

అలరొందు – అలరు. (√అలరు, వి.)

(శోభిల్లు, ఒప్పు.)

సీ. అలరొందు నెచ్చోట నాజ్యనిర్ఝరులతో
బహుసంఖ్య పాయసపర్వతములు. కాశీ. 2, 28, అచ్చ. రా. సుం. 10.

(సంతోషించు)

గీ. ... అత్తోడవు లిడిన, మిగుల నలరొంది.
అచ్చ. రా. సుం. 76.

అలర్కము సం. వి. అ. పుం. మందుచే వెఱ్ఱియెత్తిన కుక్క; వెఱ్ఱికుక్క. 2. తెల్లజిల్లేడు (వృ.వి.). 3. శరభమృగము. 4. ఉచ్చింత (వృ. వి.). 5. ఒకజాతి కీటకము.

శ్లో. అష్టాపదం తీక్ష్ణదంష్ట్రం సూచీభిః పరిసం
వృతం, రోమభిస్సన్నిరుద్ధాంగ మలర్కం
నామనామతః సం. భార.శాం. 3అ. 13శ్లో.

అలవ వి. కంచె; దడి; ఆవరణము.

(వృషభములు.) గీ. గోడలలవలు వెసఁదాఁటుఁ
గ్రీడవోలె, రేలుఁబగళులుఁదిరుగుచుఁ జేలఁ
బంట,లొకఁడు తెఱుంగ మేయు ... హరి, పూ. 6. 123.

సీ. గంధంపుఁగూచముల్ పొందించి కురువేళ్ల
నలవగాఁ గట్టినయట్టమహిమ,పన్ని చెట్టుల

చుట్టు బలువట్టివేళ్లచేఁ గంచెఁ గావించిన గారవంబు. రా. వి. 3. 81.

2. పశువులకు గడ్డి వేయుటకై ఏర్పఱచిన తొట్టి. (వా)

అలవడు అ. క్రి. (అలవు+పడు) 1. అభ్యస్తమగు, అబ్బు.

చ. నృపనయవిద్యకుం దగిన నేర్పలవడ్డది గొంత కొంత...భార. విరా. 1. 197.

సీ. సత్యంబు దాంతియు శౌచంబు శాంతియు నలవడి యెవ్వనియందు వెలయు. భాం. శాం. 2. 151.

2. పరిచిత మగు, చనవు గలిగి యుండు.

(గోపికలు.)చ. అలరులుగోసికోసినవయస్యలఁ బల్మఱుఁ గౌఁగిలించి కో, యిలల యెలుంగులోలిఁ గొనియింపుగఁ జిల్కలతోడ నెమ్మిమై, నలవడి మాటలాడి...హరి. పూ. 8. 35.

3. కలుగు, లభించు.

వ. ...అందు మీరెవ్వ రెక్కడ నేరూపంబున జరియింపం గోరిన నయ్యైరూపంబు లలవడి యెడు. భార. అర. 7. 464,

క. కలదొక యితిహాస మివుడు గైకొని నీకుం, దెలియఁగఁ జెప్పెద దానన, యలవడు నీవడుగు ప్రశ్న కగునుత్తరమున్. భాగ. 10. ఉ. 1286.

4. శక్యమగు, సాధ్యమగు.

చ. ...తారకా,వళి సికతావ్రజంబు హిమవారికణంబులు లెక్కవెట్టఁగా, నలవడుఁ గాని యేను వసుధామరకోటికి దానమిచ్చు గో,వులు గణుతింప ధాతయును నోపఁడు. భాగ. 10. ఉ. 462.

(చివరపాదములో యతితప్పినది.)

5. సిద్ధించు, నెఱవేఱు.

క. ...మనం,బుల జనియించు మనోరథ,మలవడుటయు...భార. కర్ణ. 2. 140.

క. బలజంభప్రముఖమహా,బలశాలుల చేతఁ గాని పని యిట నాచే,నలవడునె. దశా. 2. 164.

6. తగు, అర్హమగు.

క. విను నాకీర్తి జగంబులఁ, గొనుఁగుపడియె నీవు భువనపూజితవృత్తిం, బనుపడితి గావఁ దగు నీ,యనలపదవి నీకు నాకు నలవడదింకన్. భార. అర. 5. 152.

క. నను నెఱుఁగఁడె నానామము,దన కలవడునే తలంపఁ దగదే దీనిన్, వనితాహంతకుఁ బశువిశ,సనకారికి నిట్టిపేరు సదృశమె యరయన్. హరి. ఉ. 6. 141.

7. కూడు, చేరు, కలియు.

క. పురికొనుచుం దెరలుచు నొ, హరిసాహరి నొక్కచోట నలవడు నొకచో, విరియు నొకచోటఁ దిరుగుం,దిరుగక యొకచోట రెండు దెఱఁగులు నొచ్చున్. భాం. భీష్మ. 2.178.

8. ఒప్పు.

క. దడములు గొల్వఁగ ధర్మం, బడరఁగ దశరథుఁడు రాజ్యమలవడఁ జేసెన్. భా. రా. బాల. 755.

ద్వి. హరిచందనము మేన నలవడ నలఁది. ద్వి. హరిశ్చ. పూ. 166.

9. ఉండు.

సీ. త్రిజగంబు మార్పడఁ ద్రిప్పి ముందటియట్ల యలవడఁజేయంగ నతఁడె చాలు. భా. రా. అర. 1. 248.

10. స్వాధీనమగు, వశమగు.

క. వరనాథుఁ గొలిచి యలవడఁ దిరిగితి నాకేమి యనుచు. భార. విరా. 1. 122.

చ. ...లక్ష్మి యెప్డు ద,మ్మలవడఁ జెంద వైశ్యజను లప్పురి నొప్పుదురు...నిర్వ. 1. 56.

జ. అలవరించు, అలవఱుచు, అలవాటు.

అలవరి వి. అలంగము. వప్రము.

సీ. ...అలంగం బన నలవరి యన వప్రము. ఆం. భా. 2. 12.

అలవ(ల్వ)రించు—అలవఱుచు. స. క్రి. (√అలవడు) అలవడఁజేయు.

(అభ్యసించు, నేర్చు.)

సీ. ...శాస్త్రముల నెల్లఁ దగినభంగి. ఆ. నలవరించి...భార. అను. 4. 124.

సీ. తనవర్తనము విన్న మునిజనంబులకైన నలవరించికొనంగ వలయువాఁడు. భార, విరా. 2. 208.

సీ. ప్రేళ్లు గఱవంగ వెర వల్వరించిరో నోరఁ జేతులు గ్రుక్కనొల్లువాఁడ. నిర్వ. 1. 40,

(అభ్యసింపఁ జేయు, నేర్పు.)

సీ. వాద్యనైపుణ మనపద్యశిక్షావిధి నలవరించుచు బృహన్నల యనంగఁ, బరఁగునీతండు శిక్షితుండు...భార. విరా. 5, 333.

(వశపఱచు)

ఆ. ఇంత దలఁచి నేలయెమ్మెయినైనను,గొమ్మ నలవరించి కూర్చుటరుదె. భార. విరా. 2. 80.

(సంపాదించు)

వ. వీరలు దిగ్విజయంబుఁ జేసి యలవరించికొన్న పదం బగుటయు. భార. ఉద్యో. 1. 12.

(శ్లో. యత్తు స్వయం పాండుసుతైర్విజిత్య. సమాహృతం భూమిపతీన్ ప్రపీడ్య. సం. భార. ఉద్యో. 1. 17.)

(సృజించు, నిర్మించు.)

సీ. ...అద్దేవుఁ డుండునట్లు, గావఁ మర్థితోఁ గైకొని తనపేర మధురాపురంబును మధువనంబు. గీ ననఁగ లోకప్రసిద్ధిగా నలవరించె. వి. పు. 2. 88. ఇందు. 2. 201.

(కావించు, చేయు.)

గీ. దేవతాతతి కెల్లను భావశుద్ధి, చెలఁగుచుండ నమోవాక మలవరించి. వాల్మీ. 2. 40.

సీ. ఖడ్గహేలాహాలగరిమచే నహితుల నమృతాశనులు గాఁగ నలవరించు. విక్ర. 2. 73.

(సవరించు, చక్కఁబఱచు.)

సీ. ఒక్కింత సడలినయుత్తంసదామకం బభినవంబుగ మౌళి నలవరించి. హరి. పూ. 5. 9.

వ. అరవీడుకుచ్చెళ్ల నెత్తి చెక్కుచు నొక్కింత జాఱువయ్యంటఁ జక్కం జేర్చుచు నొక్కింత వదలు వేనలి నలవరింపుచుఁ గొండొకచెదరు పాపటఁ గుదురుకొల్పుచు. విజ. వి. 2. 200.

(సిద్ధపఱచు, సమకూర్చు.)

సీ. స్రుక్స్రువోలూఖలజుహూవులు మొదలైన యజ్ఞసంభారంబు లలవరించి. జై. భా. 3. 177.

(పెట్టు, ఉంచు.)

వ. ... దేవకీయశోదాదులకుం దగినకట్టనంబులు పెట్టియల నలవరించి. జై. భా. 3. 87. చం. రా. 6. 9.

(ధరించు, తాల్చు.)

సీ. దక్షిణశ్రవణరంధ్రములఁ గోమలకృష్ణతులసీప్రవాళంబు లలవరించి. కాశీ. 3. 116.

సీ. బలుపాఁపతలచుట్ట లలవరించినవారు లేఁత చందురులఁ దాలిచినవారు. పాండు. 1. 165.

(పూను, వహించు.)

సీ. జపహోమదానసంస్కారపూర్వకముగా నధ్వరవ్రతదీక్ష యలవరించి. జై. భా. 3. 120.

(అలంకరించు, అలంకారయుక్తముగాఁ జేయు.)

గీ. హంసకంబుల నిజపదం బలవరించి. వేం. పంచ. 4. 233.

అలవరులు వి. బ. ధాన్యవిశేషము.

గీ. బిలితొగలరాజనమ్ములు నలవరులును,దెల్లనల్లచెన్నంగులు దీవసరులు,నాది యగుపేరు గలుగు వడ్లతనియింట, నుండు. హంస. 4. 128.

అలవఱచు—అలవరించు.

(నేర్పు)

క. నలనాభాఖ్యాతనూజుఁడ,నలఘుమతీ! బ్రహ్మమిత్రు నాయుర్వేదం, బలవఱుప వలయునాకని,పలుమఱు నే నడిగి త్రోపువడి చలము మెయిన్. మార్క. 5. 41.

(కలిగించు)

చ. కలమవనాళికా కఠిన కంటక కోటులచేతఁ జూడ్కికిం, పలవఱిచె న్ధరిత్రి తుహినాగమవేళ...శివరా. 4. 20.

(కావించు, చేయు.)

క. కలవాణి యిట్లు పలికినఁ,గలఁ గంతయు ప్రీలలేచి కల గన్నగతిన్, దలఁచి చమదెంచి దండం, బలవఱుచుచు విప్రవరుల కనియెన్ ప్రీతిన్. శేష. 1. 148.

(కూర్చు.)

క. అలవఱిచె నృపతికరముల,నలికుంతలయొకతె కంకణాభరణంబుల్. నైష. 6. 57.

(అలవఱిచెన్—ధరింపఁజేసెను.)

క. గళమునఁ గట్టెను హరి మం, గళసూత్రము పులకలతివగాత్రముఁబొదువ, న్వెలఁతయుఁ బతియునుగరముల, నలవఱిచిరి కంకణంబు లన్యోన్యంబున్. ఆము. 6. 134.

(అలవఱిచిరి—కట్టిరి.)

(పూను, వహించు.)

క. ఉరిఁ ద్రెవ్వఁ గొఱికి యిప్పుడ, వెరవారఁగ నీకు నేను విడుగర సేయం, దొరకొనుట నీదు భాగ్యం, బరిత్వము దొఱంగి మైత్రి యలవఱుపు మదిన్. భార. శాం. 3. 205.

అలవాటు విణ. (√అలవడు) 1. అభ్యాసపడినది.

చ. ...పూవిలుకాఁడ విట్టినీ, వెడపక నిష్ఠురత్వమున కెట్లలవాటుగఁ జేసి తక్కటా, పడఁతులమీఁద నేయ రతిపయ్యెదకున్ నను పైన చేతులన్. మనుచ. 3. 48.

2. అభ్యస్తము.

గీ. అనఘ! జాత్యభిమానదేహాభిమాన, లేశములు దాసురాలికి లేవు మాధు, కరము నలవాటె మీవంటిఘనులు దిద్దు, పనులు సేయుటకంటె శుభంబుగలదె. వైజ. 2. 110.

3. సిద్ధము.

సీ. అవనిజ దేవోపహారఫలంబులు చెలువార నలవాటు సేయుచోట, నుపహతిఁ గావింప నొకకాక మేతెంచి, భా. రా. అయో. 164.

వి. అభ్యాసము.

క, అలవాటుకలిమి మారుతి, లలితామితలాఘవమున లంఘించెను...కంధిన్. భాగ.9.275.

అలవాలము సం. వి. అ. న. ఆలవాలము, చెట్టు మొదట నీళ్లునిలుచుటకు జేసినపల్లము. పాగు.

అలవి వి. (క. అళమి. త. అళవై.) 1, కొలఁది, పరిమితి.

క. వెలలి బలరిపుఁడు చలమునఁ, గలహమునకుఁ జొచ్చె వృత్రుఘనబాహుబలం, బలవికి మీఱెను దండ్రి వి, మలతపమునఁ జేసి సురల మనములు దలఁకన్. భార. ఉద్యో. 1.126.

సీ. నగరాజతనయ పన్నగ రాజధరుమ్రోల నిలుచుడు మదనుఁ డేటలవి నిలిచె. కు. సం. 5. 515.

మ. హరిణం బొక్కటి కుక్కుతండముఁ బుళిం దానీకమున్ ద్రోచియు, త్వరఁ గా లూఁదక దాఁట నేటలవికిన్ వాహంబునడ్డంబుమా, శిరసావల్లభుఁ డేసెఖల్లమున...మనుచ. 4. 44.

(ఏటలవి—ఏటునకు అందునంత దూరము.)

2. శక్తి, సామర్థ్యము.

చ, అలవి యెఱుంగనేరక మహాత్ముని లోకము తోడిపాటిగాఁ, దలఁచితి బేలనైతి...భార. భీష్మ. 2. 6.

4. విధము.

సీ. అబ్బురంబుగ నుబ్బుగబ్బి గుబ్బలగుబ్బతిలు హారములు ధారలలవినలర. అచలా. 1.27.

(గుబ్బపలు—ముద్రి.)

విణ. శక్యము, సాధ్యము.

క. బలహీనుఁడైనవానికి, నలవియె మోపెట్టి తివియ నకార్ముకముఁ, గులహీనున కకృతాస్త్రున, కలవియె యాలక్ష్యమేయ నశ్రమశీలన్. భార. ఆది. 7. 282.

చ. అలఁచివి పత్ప్రయోగత మహాత్ములధైర్య మడంపఁ జూతు నీ, యలవియ...కు. సం. 7. 878.

గీ. అబ్జసూతికి నైన శక్యంబు గాదు, పలుకుఁ బూఁబోఁడికైనను నలవి కాదు. నైష. 2. 9.

అలవు వి. (క. త. అళవు.) 1. బలము, శక్తి, సామర్థ్యము.

చ. ...పోటరులైనభర్త లేవురు గల రంటి వారియలవుం జలముం గడకంటి...భార. విరా, 2. 257.

2. ఉపాయము, నేర్పు.

క. గెలుపున మెయి పొదలఁగ సౌ, బల మామఁడు రథము పఱపి పాంచాలబలం, బులుగులపడఁ బలుదెఱఁగుల, యలవుల విహరించె మద్భటాటోపమునన్. భార. కర్ణ. 1. 147.

3. విధము.

గీ....నీయందు బుద్ధివాక్కర్మములను.

క. అలవడఁ జేయుచు వందఱు, బలకొని యులఁ బెట్టఁ బడిన పదవిన్యాసం, బులు

పతనకారణముగా, నలవున సేవించుచును గృహార్థులు నగుదురు. భాగ. 10. ఉత్త. 1206, 1207.

అలవోక విశే. (√అలవి? అలవు? అల్ల + పోక. శ.ర.) 1. మందము, అల్పము.

వ....సోమరిగాలియలవోకపోఁకులం గదలెం గదల వనం గదులు నుపవన...పూగావళీకోమలపలాశద్రోణికల...మనుచ. 3.28.

2. సవిలాసము, ఒయ్యారము గలది.

సీ. అలవోకనడలు మాంద్యమయంబు లగు నైన నంతరంగములు బోధాస్పదములు. పాండు. 5.180.

3. ఆసక్తిశూన్యము, ఆస్థ లేనిది.

వ. అయ్యంబుజాక్షి యత్రిభువనహితపవిత్రమంబున ననాదరంబు దెల్పుచు నలవోకగా దిగీశసందేశం బాకర్ణించి. నైష. 4.9.

సీ....అలవోకగా గుబ్బ లంటుటయును. దశా. 7.70.

ఉ. పూని నిమేషమైన నలవోకగ నీవు ధరాతలేంద్ర! యా, స్థానమునందు నుండి తగఁ జెల్పెడు రాజ్యరమాధిపత్య రే,ఖానయవర్తనంబు కలకాలముఁ బాటులఁ బడ్డ నైన మా,చే నగునే సృగాలములచే నగు నయ్య మృగేంద్రకృత్యముల్. పరమ. 3. 83.

క్రి. విశే. ద్రు. 1. యాదృచ్ఛికముగా; దైవికముగా.

గీ....నారదముని యలవోక నచటి, కరుగుదెంచిన వినతుఁడై. భార. శాం. 6.327.

2. ఆకస్మికముగా, హఠాత్తుగా.

సీ. అలవోకఁ గనుఁగొని యంతరంగము బిట్టు బెదర మాఱుమొగంబు పెట్టువారు. భార. విరా. 3.86.

3. సవిలాసముగా, ఒయ్యారముతో.

సీ. అలవోక ముదిత నన్నరగంటఁ జూచిన నీరేడు జగముల నేలఁ జాలు. విక్ర. 3.48.

4. అవలీలగా, అనాయాసముగా.

ద్వి. ఓరి రావణ నీమదోద్ధతి యెల్ల, వారించి పుచ్చెద వడి నిల్వు మనుచుఁ, గల్పాంతనిర్ఘాతకల్పమై తాఁక, నల్పపీడితముష్టి నలవోకఁ బొడిచె. రం. రా. ఉ. 87. పా. 10. పం.

చ....పంక్తికంధరు నలవోక సందిటను దాల్చియె తూరుపువార్ధిఁ జేరి యం, దురుజపనిష్ఠ లెల్ల నియమోన్నతిఁ దీరిచి. ఉ. రా. 3.286.

5. అశ్రద్ధతో, అజాగ్రత్తతో.

చ....కంటి వనంతు నాద్యు విష్ణుని నలవోకఁ దన్మహిమ సువ్రత నా కెఱిఁగింపు. భార. శాం. 5.406.

అలవోకయునుబలె
అలవోకయునుబోలె
అలవోకవలె
అలవోకవోలె
— అలవోక. క్రి. విశే.

(అవలీలగా. అనాయాసముగా.)

సీ. నీకతంబునఁగాదె కాకోలవిషవహ్ని నలవోకయునుబోలె నార్పఁగలిగె. కాశీ. 6. 96.

క. నరుఁ డఱువది వేలేఁడు లి,తర దైవతదర్శనమునఁ దాఁ గమఫలముం, బొరయు నలవోకవలె శాం,కరి యా క్షేత్రోత్తమంబుఁ గనుఁ గొన్నంతన్. పాండు. 2, 83.

సీ. అలవోకవోలె వాలాగ్ర మొకించుక విదిలించినంత నవ్విహగవిభుఁడు. సమీర. 6. 169.

(సవిలాసముగా)

క. అలవోకయుబలె జేజే, నెలవుపయిం దాడి వెట్ట నీగతి బంట్లన్, బిలిపించి సొంపు పెంపునఁ, జెలఁగుచుఁ బయనంపుఁదముకుఁ జేయించుటయున్. యయా. 2. 65.

(యాదృచ్ఛికముగా, దైవికముగా.)

గీ. ...విప్రకులుఁడు, పుణ్యశివరాత్రి నలవోకవోలెనైన, నురగధరుచెంత జాగరం బుండెఁ గాన. శివరా. 4. 48.

(అశ్రద్ధతో, అనాదరముగా.)

వ. ఇట్లు దుర్వాసుం డాశీర్వాదపూర్వకంబుగా నొసంగిన కుమారపారిజాతమాల్యంబు నహల్యాజారుం డగుసునాసీరుండు దుర్వారగర్వాటోపంబునఁ గన్నుగానక...ఐరావణ

కరటికుంభపీఠంబుపయి వలపోకయుంబోలె
వైచె. హర. 6. 16.

అలస సం. వి. అ. స్త్రీ. హంసపదీలత, అల్లుడుతీఁగ.

అలసందియ(దె)లు వి. బ. (సం. అలసాంద్రః. ప్రా. అలసందో. వి. వి.) పెద్దబొబ్బరలు.

గీ. శ్రాద్ధకర్మంబునందు వర్జ్యములు వినుము.
పెండలంబును దోసపలాండు పుల్లి, యానుగ
మ్మింగు వలసందియలు...మార్క. 3.203.

(అలచందలు అని వ్యవహారము.)

అలసకము సం. విణ. (అ. నిశా. అ.) సోమరి. వి. అ. పుం. అజీర్ణమువలన కలుగుకడుపుబ్బు.

అలసట వి. (√అలయు?) ఆయాసము, అలపు.

అలసపడు అ. క్రి. (అలసము+పడు) మందమగు.

సీ. కటకారవములకుఁ గాళ్లవ్రేళ్లఁ బెనంగు
నంచలచే నడ యలసపడఁగ. దశా. 2. 236.

అలసము సం. వి. అ. పుం. 1. పాదరోగవిశేషము. బురదలోఁ దిరుగుటచే కాలివ్రేళ్ల మధ్యమున పుండ్లుపడుట. 2. ఒకవిధమగు అజీర్ణరోగము. 3. వృక్షవిశేషము. 4. విషమూషికము. విణ. (చూ. అలసుఁడు.)

అలసాంద్రము సం. వి. అ. పుం. అలసందె, పెద్ద బొబ్బర (వృ. వి.).

అలసుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. పాటుపడని వాఁడు, సోమరి. 2. మందుఁడు, చురుకులేని వాఁడు.

అలా — అల^{3}

(డింభకుఁడు వానియన్న యగుహంసుని గానక విలపించుట.)

క. ...సెలవుల,లాలలు దొరుఁగఁగ నన్నలా
యని యొఱలున్. ఉ. హరి. 4. 302.

అలాతము సం. వి. అ. న. ఉల్ముకము, కొఱకచ్చు.

అలాబువు సం. వి. ఉ, ఊ. స్త్రీ. సొఱ, అనుగు (వృ.వి.). ఉ. న. సొఱకాయబుఱ్ఱ.

అలాబూకటము సం. వి. అ. న. అలాబూరజము.

అలారము సం. వి. అ. న. తలుపు.

అలానము సం. వి. అ. పుం. వాలుకమూలమునఁ బుట్టు నొకానొక రోగము.

అలి అవ. వృత్తియందు 'అందు, ఇందు, ఎందు' అను వానిపై వచ్చుఆగమము.

ఉదా: నాయందలిదయ, ఇందలివారు. (చూ. అందుల.

అలి(ళి) సం. వి. న్. ఇ. పుం. 1. తుమ్మెద. 2. తేలు. 3. వృశ్చికరాశి. ఇ, 1. కోయిల. 2. మద్యము. 3. కాకి.

అలింజరము సం. — అలంజరము.

అలి(ళి)ందము సం. వి. అ. పుం. 1. బహిర్ద్వార ప్రకోష్ఠము, తలవాకిట ప్రక్కనుండుగృహము. 2. వాకిటికి వెలుపల నున్న నలుచదరపుచోటు. 3, ఒకానొకదేశము.

అలి(ళి)కము సం. వి. అ. న. లలాటము, నొసలు.

అలికిడి—అలుకుడు.

సీ. అలికిడి మేల్కనుతని ధృష్టద్యుమ్నుఁబట్టిన
క్రియ. భార. సౌ. 1. 168.

సీ. అలికిడి లేకుండఁ దెలిసి యిల్ సొరఁజాలి
వాకిటిగడియ నెవ్వడి సడల్చి. వేం. పంచ.
3. 200.

అలి(ళి)గర్దము సం. వి. అ. పుం. నీరుపాము.

అలిజిహ్వ సం. వి. ఆ. స్త్రీ. కొండనాలుక.

అలిజిహ్వక సం. - అలిజిహ్వ.

అలిదూర్వ సం. వి. ఆ. స్త్రీ. మాలాదూర్వ. చిప్ప కసవు (వృ. వి.).

అలి(ళి)ని సం. వి. ఈ. స్త్రీ. 1. ఆఁడుతుమ్మెద. 2. ఆఁడుతేలు. 3. తుమ్మెదల సముదాయము.

అలిపకము సం. వి. అ. పుం. 1. కోకిల. 2. తుమ్మెద. 3. కుక్క.

అలిపత్త్రిక సం. వి. ఆ. స్త్రీ. వృశ్చికపత్త్రలత, తేలుకొండితీఁగ.

అలిపర్ణి సం. వి. ఈ. స్త్రీ. — అలిపత్త్రిక.

అలిపిరి విణ. అల్పము, దుర్బలము.

ద్వి. చల్లనై మెల్లనై సౌరభశ్రీల,నల్లనల్లన
వీచె నలిపిరి గాలి. ద్వి. భాగ. 2. 24.

అలిప్రియ సం. వి. ఆ. స్త్రీ. పాటల, కలిగొట్టు (వృ. వి.).

అలిప్రియము సం. విణ. (అ. ఆ. అ.) తుమ్మెదకు ప్రియమైనది. వి. అ. పుం. ఎఱ్ఱగలువ.

అలిమకము సం. వి. అ. పుం. 1. కప్ప. 2. కోకిల. 3. తుమ్మెద. 4. ఇప్ప (వృ. వి.). 5. పద్మకేసరము.

అలిమోద సం. వి. ఆ. స్త్రీ. గడికారి, నెల్లి (వృ.వి.).

అలియు–అలయు.

(వ్యవ) వాఁడు పనిచేసి అలిసిపోయినాఁడు.

మధ్యా. వెలయంగ నియ్యొట్టుఅన్ని మలినులై విడిసిన ప్రోల,గలతానపతులును రాజు పట్టంబు గట్టినపతియు, నలియం బయ్యార్వరల వెల్వెఱించిన నశ్వమేధంబు, ఫలఁ బుపేక్షించిన లింగం బఱసినపాపంబు దమకు. శా. ప. మం. 2. 3.

(ఇన్మధ్యరూపమునకు ప్రయోగాంతరము లేదు.)

అలివల్లభము సం. విశే. (అ. ఆ. అ.) తుమ్మెదలకు ప్రియమైనది. వి. అ. పుం. కలిగొట్టు, పాటల (వృ. వి.).

అలీ(ళీ)కము సం. విశే. (అ. ఆ. అ.) 1. అప్రియమైనది. 2. అసత్యమైనది; కృత్రిమము. ('అలీకకోపకాంతేన' కాదంబరి.) వి. అ. న. 1. అసత్యము, 2. అప్రియము, అపకారము. 3. అలికము. నొసలు.

అలీగర్దము సం.– అలిగర్దము.

అలుఁగు^{1}–అలువు. వి. పరీవాహము, చెఱువులోనగు వానిలో ఎక్కువగా నుండునీరు పోవుటకు ఏర్పఱచినదారి; ఆదారిని బోవునీరు.

క. కలిమికిని దగినకొలఁదిని, నెలవుగ వెలివిడువకున్న నిలు పెక్కడిదౌఁ,గలయఁగ నిండిన చెఱువున,కలుఁ గించుక లేకయున్న నాఁగని భంగిన్. ద్వా. 2. 156.

గీ. దుఃఖమనియెడుచెఱువునఁ దొరఁగునలుఁగు, లనఁగఁ గన్నీరు ధారలై యతిశయిల్ల. భా. రా. యు. 2332

వ. కనుఁగవ కొలంకుల నలుఁగులు వెడలిన చందంబున సంతసంబునం గన్నీరుమున్నీరై పఱవ. భాగ. 8 669.

చూ. అలుఁగులువాఱు, అలుఁగులువెడలు.

అలుఁగు^{2} వి. (క,అలగు. అలుగు.)1. బాణాగ్రము, ములికి; పిడిగాక మిగిలిన ఆయుధాంశము.

క. తనువున విఱిగిన యలుఁగుల, ననువునఁ బుచ్చంగవచ్చు నతినిష్ఠురతన్, మనమున నాటినమాటలు, విను మెన్నియుపాయములను వెడలునె యధిపా. భార. ఉద్యో. 2.62.

గీ. అలుఁగుటమ్ములు దాఁకిన నలిగి భద్ర,కుంభి రౌద్రంబు సొంపారఁ గొలిపె నతఁడు. భార. ద్రో. 1. 349.

మ. ప్రతతోర్ధ్వాధరభాగపీఠయుగశిఖాస్వత్సరుస్తంభసం,స్థితిఁ దీండ్రించెడుజాళువామొసలివా దీప్తార్చిగాఁగజ్జలా, న్వితధూమాసితరేఖ పై యలుఁగుగా విజ్ఞానదీపాంకురా, కృతినందం బగునందకం బఖిలశాత్రశ్రేణిచ్ఛిదం జేయుతన్. ఆము. 1. 6.

2. ఖడ్గము, కత్తి.

గీ. పలక పఱియలుగాఁ జేసి యలుఁగు దునిమి, యొడల వాలంపపాది నింప. భార. భీష్మ. 3.28.

3. ఆయుధము.

సీ. ఆయుధప్రభఁ గాంచి యలఁగుభీరువుఁ బూను వాఁడి ముమ్మొముల వేఁడియలుఁగు. పాండు. 1.101.

వ. వజ్రాయుధ చకచకన్ బకపక నవ్వు వజ్రభేదియలుంగు వెలుంగ. మనుచ. 4.115

అలుఁగురాజనములు వి. బ. ధాన్యవిశేషము.

సీ. సాలఁక లలుఁగురాజనములు సంభావులు... గీ.ఆది యగు పేరు గల్గువడ్లు. హంస. 4.128.

అలుఁగులువాఱు అ. క్రి. (√అలుఁగు^{1})–అలుఁగులనుండి ప్రవహించు నీరువలెఁ బ్రవహించు–ప్రవహించు.

ద్వి. ఆనందబాష్పంబు లలుఁగులువాఱ, మేను రోమాంచసంమిళితమై తనర. బస. పు. 1.542.

అలుఁగులు వెడలు అ. క్రి. (√అలుఁగు^{1}) అధికమగు.

క....ఆశేమ విలాసలీల లలుఁగులు వెడలన్. పద్మ. 2.183.

అలుక¹(ల్క) వి. (√అలుగు) 1. కోపము.

చ. అలుకఁ దుషారశైలసుత యవ్వలిమోమయి... హర. 4.34.

ఉ ... ఆబకవైరి గ్రక్కునన్, వాని కడంగఁ బట్టి పడవైచి మహోగ్రత నాక్రమించెఁ బం, చానన మేణముం బొదువున ట్లతఁ డూర్జితశక్తినుద్భటుం, డై నెగసెన్ సమీ రసుతునల్కకుఁ బ్రాఁకిడినట్లు వీఁకతోన్. భార. విరా. 2.340.

అలుకపాన్పు - పెండ్లిలోఁ బెండ్లికొడుకు విలాసముగాఁ గోపించి కూర్చుండుటకు వేయు పాన్పు.

2. వైరము, ద్వేషము.

క. చెలిమి శిలాక్షర మెప్పుడు, నలుక జలాక్షరము సుజను లగువారలకుం, జెలిమి జలాక్షర మెప్పుడు, నలుక శిలాక్షరము కుజను లగువారలకున్. కేయూర. 3.29.

అలుక² విణ. అల్పుఁడు, తేలిక యైనవాఁడు, గౌరవశూన్యుఁడు.

సీ. ...తగిన, పురుషున కెందును నిరతంబు మిక్కిలి తేజంబు కర్మంబు దీని కోప ఘూర్ణిత, రక్తనేత్రుఁడై పరాక్రమమున. భార. సభా. 2.269.

క. అలుకఁదనంబున విప్రున, కలుగంగాఁ దగదు గురుఁడునై యున్నాఁడు. భార. ఉద్యో. 4.312.

బ. అలుకన.

అలుకన విణ. (√అలుక²) తేలికయైనది, పలుచనిది.

సీ. అలుకనై మీఁజేత నంటిన యాక్రొత్త మువ్వనత్తెము సారె ములుగుచుండ. క్రీడా. 226.

అలుకు¹(ల్కు) - అళుకు. అ. క్రి. (క. అళుకు, అళకు. త. అళుక్కు) భయపడు; వెనుదీయు, జంకు.

గీ. ధార్తరాష్ట్రులు సడికి నధర్మమునకు, నలుక రెన్నఁడు విడువు దైన్యంబు. భార. ఉద్యో. 3.35.

క. వెలవెలఁ బాఱుచు వడఁకుచు, నలుకుచుఁ దనమోముఁ జూచునయ్యంగన నప్పులుఁగు కృపఁ జూచి. భార. అను. 1.173.

ఉ. నెయ్యము దప్పనొండొకటి నీచెవి సోఁకెనె నాదుపల్కులం, దెయ్యెడ సంజయా యనికి నిమ్మెయి నల్కెదు నీవు...భార. ఉద్యో. 1.304.

వి. భయము; జంకు, శంక.

ఆ. చంపెఁ జంపె భీము సామజం బనిరొదు, నులిపు గలయఁ జెలఁగఁ గలఁగి రథిప.

వ. తదవసరంబున యుధిష్ఠిరుండు.

క. అలు కొందుమనముతోఁ దన, బలముం బురికొలిపి పొదివి భగదత్తుని నమ్ములఁ గప్పె. ...భార. ద్రో. 317, 318, 319.

జ. అలుకువ¹.

అలుకు²(ల్కు) స. క్రి. 1. (పేఁడమున్నగువానితో నేల లోనగునవి) రాచు, లిప్తముచేయు.

క. అలుకుఁడు మృగమదమున మ్రుగ్గులు వెట్టుఁడు గప్పురమున ... భార. ఉద్యో. 3.152.

చ. కలికి యొకర్తు చేఁ దుడువఁ గస్తురిచేనరుఁ గల్కె నొక్కపై, దలి...యయా. 4.87.

2, చల్లు.

క. ఉమతపమున కెదమెచ్చి త, దమరులు ముత్యములసేస లలినభంగిన్. కు. సం. 6.765.

క. వలవైచి క్రింద ధాన్యం, బలికి నిగూఢబుగాఁగ నవ్వలిపొదలోఁ, దలఁదూఱిచి...నా. పంచ. 2.6. భార. అను. 2.108.

3. (పువ్వులు) చెరువు, గ్రుచ్చు.

తరువోజ...కహ్లారంపుఱేకు, లలకల నలికి. హరి. ఉ. 7.75.

4. ఊఁడుచు, (మొక్కలు) నాటు.

చ. అలఘుజగద్ద్వీప ఘటాంకుశ శాత నఖాంకురాగ్రగలాం, గలముల మున్ను నీ వసురఘస్మరవైరి భుజాంతరాళ జాం, గలమహిఁ జాలువట్టపయిఁ గ్రమ్మెడునెత్తురు నీరువెట్టి యం, దలుకవె కీర్తిపూర్తికలమాంకుర మింద్రదరమాఫలార్థివై. పాండు. 2.59.

వి. అలకుట. విశేషణము,
(వ్యవ) ఇల్లుఅలుకుము మ్రుగ్గును లేకుండనున్నది.
అలుకులు అయినవి, మ్రుగ్గులు తరువాయి.

అలుకుఁజుట్టు-అలుకుగుడ్డ.

అలుకుగుడ్డ-అలుకుఁజుట్టు. వి. (√అలుకు²) అలుకుట కుపయోగించు ప్రాఁతగుడ్డ లోనగునది.

అలుకు(ల్కు)డు-అలికిడి. వి. మనుష్య సంచారాదుల వలనఁ గలుగుధ్వని; చప్పుడు.

సీ. ఒంటిపాటునఁ గౌఁగి లోనఁగుఁ దత్తఱముతో వంతలోపల మల్లు నలుకుడై న.దశా. 8. 225,

చ. ...దర్పకుపంపు బలంబులోని య,ల్కుడు కరణిం జెలంగె శుకకోకిల భృంగతతుల్ వనంబులం, దెడదెడఁ బల్కుఁ గూయ సొగి యింపఁగ మ్రోయఁగఁ దద్విరావముల్. భార. ఉద్యో. 2. 111.

అలుకువ¹-అలుకు¹. వి.
(జంకు, సంకోచము.)

చ. పలికె నరేంద్రుతోఁ గుముదబంధుకులోత్తమహీమభంగి ని,ట్లలుకువ లేక వస్త్రరహితాకృతి నాకడ నిల్వఁ జాడియే. కవిరా. 5. 258.

అలుకువ² వి. (√అలుగు) కోపము, అలుక.

చ. ...కులశీలము గ్రుంగె ముడింగె గౌరవం, బలుకువ తగ్గె దైవ మకటా యెటు దెచ్చెనొ యేమి వచ్చునో. చంద్రా. 4.180. (శ. ర.)

అలుక్సమానము సం. వి. అ. పుం. షష్ఠీలోపము లేనిసమాసము

ఉదా. సరసిజము, నావలని నేరము.

అలుగు(ల్గు)-అలువు. అ. క్రి. 1. కోపపడు.

క. ...నీ వలి,గిన నడ్డమె పురహరాజకేశవు లైనన్. భార. ఆది. 4.184.

క. ... నానుతునకు ము,ల్లోకా యలుగం దగునే, నీకు సుఖం జేయు మీతనిం గృప తోడన్. భార. శాం. 5.474.

మత్త. ఏమి కారణ మయ్య పాముల కేల యల్గితి వీవు. భార. ఆది. 1.158.

2. ద్వేషించు, పగగొను.

సీ. కవితోడ నలిగినఁ గాని పద్యము చెప్పఁ గడుముచ్చుఁ దడవినఁ గన్న పెట్టు. నీతి 21.

చ. కపటము లేక వైభవము గప్పక యొండొరు మీఁద రాజుపై, నపరిమిత ప్రియం బెసఁగ నల్గక యుండు మదంబుఁ బొంది యే, నృపువిషయంబునం బ్రజ వినిర్మలవృత్తతఁ బుత్త్రభంగి నా, నృపు వృపుఁ డంద్రు గా కితరునిం దగువా రెద నియ్యకొందురే. భార. శాం. 2.190.

3. హానిచేయు.

క. తనయునికంటెను నను న,మ్మనుజేంద్రుఁడు గరము నెమ్మి మన్నించు మన,మ్మున నట్టి యగ్రజన్ముని, యనుపమ రాజ్యమున కలుగ నగునే నాకున్. మార్క. 8.23.

గీ. అకట దీని, ప్రాణముల కల్గఁ దలఁచితిఁ బాపబుద్ధి. మనుచ. 5.4.

జ. అలుక, అలుకువ².

అలుగులపడు అ. క్రి. (అలుగులము+పడు) వ్యాకులత నొందు, సంక్షోభము నొందు.

క. అలుగులపడి ఖాండవమునఁ, గలయాశీవిషమహోరగము లెల్ల విషా,గ్నులు గ్రక్కుచు. భార. ఆది. 8. 267.

క. గెలుపున మెయి పొదలఁగ సౌ,బలసూనుఁడు దథము పఱపి పాంచాలబలం, బలుగులపడఁ బలుదెఱఁగుల, యలవుల విహరించె నుద్భటాటోపమునన్. భార. కర్ణ. 1. 147, విరా. 3. 50.

అలుగలము వి. (క. అలుగు. త. అలుక్కు-త్తలై-వికలమగు.) సంక్షోభము, వ్యాకులత, క్లేశము.

చ. అలుగుల మంది యందులమృగావలియున్ విహగంబులున్ భయా,కులగతిఁ బొంది మూఁగలును గుంటులుఁ జీఁకులు నైన యట్టులై. భార. అర. 1.301.

జ. అలుగులపడు.

అలుచ వి.జ. అల్పుఁడు, నీచుఁడు.

క. అలుచైనను బగతుని దెనఁ,దలఁపు గలుగ వలయు. భార. విరా. 3.107.

అలుచ వి. తిరస్కారము.

సీ. అలు చన నెల్లిద మనఁ బొకయనఁ దిరస్కారంబు రాజిలు... ఆం. భా. 1.134.

అలుపము విశే. (సం. అల్పమ్. క. అలుప.) అల్పము, కొంచెము.

సీ. ఈవెండ్రుకలు పట్టి యీడ్చిన యా చేయి దొలుతగాఁ బోరిలో దుస్ససేను,తను వింతలింతలు తునియలై చెదరి రూపఱి యున్నఁ గని యుడు కాఱుఁగాక, యలుపాలఁ బోనుపడునట్టిచిచ్చే యిది. భార. ఉద్యో. 3.117.

(అలుపాలన్ — అలుపములను, అల్పప్రతిక్రియలచేత)

అలుపుఁడు విశే. (సం. అల్పః.) అల్పుఁడు.

ఆ. అనుడు నకులుఁ డిట్టు లను దేవ తమతమ, నేర్పు పనులవెంట నెగడి బ్రదుక, వలయుఁ గాక నగరఁ దలముదప్పిన మెలం,కువల కలుపు లియ్య కొనుట దగునె. భార. విరా. 1.266.

అలువు¹—అలుఁగు¹.

(జలనిర్గమనమార్గము)

గీ. అంతరంగంబు నిండి రెండలువులందు, వెడలు సంతోష పూరంబు విధము దోఁపఁ, గన్నుఁగవ సమ్మదాశ్రులు గడలుకొనుచు. భార. విరా. 5.240, అశ్వ. 3.196.

అలువు²—అలుగు. అ. క్రి.

(కోపించు)

చ. వినుము నరేంద్ర విప్రుఁ డలివేన్ జమదగ్ని సుతుండు శాప మి,చ్చెను... భార. శాం. 1.85.

అలోకము సం. విశే. (అ. అ. అ.) 1. చూడఁబడనిది, 2. నిర్జనము. 3. ఉత్తరలోకములులేనిది, గతులు లేనిది.

అలౌకికము సం. విశే. (అ. ఈ. అ.) 1. ఈలోకమునకు సంబంధింపనిది. 2. అపూర్వమైనది, అసాధారణమైనది. 3. లౌకికభాషలోలేనిది. వైదికము. (పదము, మొ.)

అలౌకికసన్నికర్షము సం. వి. అ. పుం. (తర్క.) లోకసిద్ధముకాని ప్రత్యక్షజ్ఞానమును గలిగించు సంబంధము—ఇది త్రివిధము.

1. ఘటాదిస్వరూపజ్ఞానము కలిగినపిదప ఆయా వస్తుజాతిని బట్టి సకలఘటాది జ్ఞానమును గలిగించునది సామాన్యలక్షణము.

2. చందనము పరిమళము గలదని ఘ్రాణేంద్రియ మూలమున గ్రహించినపిదప చందనము కంటితోఁ జూచినపుడు వెనుకటి యనుభవమునుబట్టి చందనము పరిమళముగలది యనెడి జ్ఞానము కలిగించునది జ్ఞానలక్షణము.

3. యోగశక్తివలన సర్వవస్తు జ్ఞానము కలిగించునది యోగజము.

అల్గోజా వి. (హిం. అల్గోజా.) పిల్లనఁగ్రోవి. (శ. ర.)

అల్పంపచము సం. విశే. (అ. ఆ. అ.) కొంచెము ఉడుకునది. (గిన్నె, మొ.)

అల్పంపచుఁడు సం. వి. అ. పుం. — కొంచెముగా వండుకొనువాఁడు-పిసినిగొట్టు, లోభి.

అల్పకము సం. విశే. (అ. ల్పకా. అ.) అల్పము. వి. అ. పుం. తీఁటకసింద (వృ. ప.).

అల్పకేశి సం. వి. ఈ. స్త్రీ.-చిన్న వెండ్రుకలవంటి ఆకులు గలది-భూతకేశి, జటామాంశి, కారుకొల్లి (వృ. వి.)

అల్పదృష్టి సం. విశే. (ఇ.) 1. దృష్టి తగ్గినవాఁడు. 2. ఉదారదృష్టి లేనివాఁడు. వి. ఇ. స్త్రీ. 1. తక్కువదృష్టి. 2. ఔదార్యములేమి.

అల్పప్రాణము సం. విశే. (అ. ఆ. అ.) 1. తక్కువ బలముగలది. 2. (వ్యాక) ఉచ్చరించుటయందు అల్పప్రాణవాయువ్యాపారముగలది.(వర్ణము) (అంతస్థ్సములు అనునాసికములు క చ ట త ప గజడదబలును అల్పప్రాణములు.

(అలంకారశాస్త్రమున హ్రస్వాచ్చులు కూడ అల్పప్రాణము లే. కావ్యాద. 1.43. వ్యాఖ్య).

అల్పము సం. విశే. (అ. ఆ. అ.) 1. నీచము, క్షుద్రము. 2. కొంచెమైనది, తక్కువది. సూక్ష్మము.

అల్పితము సం. విశే. (అ. ఆ. అ.) తక్కువగాఁ జేయఁబడినది.

అల్పిష్ఠము సం. విశే. (అ. ఆ. అ.) మిక్కిలి తక్కువదైనది.

అల్పీయము సం. విశే. (స్. యసీ, స్.) అల్పతరము.

అల్ల¹—అల².

(నిర్దేశమునకు)

సీ. నీలజీమూతంబు లీల నాక్షేపించు నల్లనై తోఁ
తెంచు నల్లగృహము. భార. ఆది. 6. 211.

అల్లచోట. భార. ఆది. 6. 211.

అల్లయతఁడు. ప్రభా. 2. 39.

అల్లప్పుడు. మనుచ. 3. 28.

అల్లదె. మనుచ. 4. 16.

అల్లంత. బస. పు. 5. 558 పం.

అల్లటు—అవైపు. విప్ర. 4. 3.

(ప్రసిద్ధికి)

ఉ. అమ్మకచెల్ల యల్లచిగురాకుఁగటారి కడింది
జోదు పూ,వమ్ములు...నీలా. 2. 110.

2. అల్లంతన్ కంటి కగపడునంతదూరమున.

ఆ. హరిగదావిహార మల్లంతఁ దోచిన...ఉ.
హరి. 4. 146.

అల్లపట్టు గుహ్యావయవము.

గీ. అంగజవ్యాధిఁ గడుపుల్బినట్టి విటుల,
యాత్మ జలపూరముల తెట్లు వల్లపట్టు.
వైజ. 2. 25.

అల్ల² విశే. (సం. అలసః.) 1. మందము; కొంచెము. (కర్మధారయమందు దీనికి నిగాగమము వికల్పము.)

సీ. అల్లఁదనంబున యనువు మైకొనఁ జూచు
నడపుకాంతికి వింతతోడవు గాఁగ. భార.
విరా. 1. 245.

క. ...అల్లనవ్వునఁ, దనవదనము వింతచెన్ను
దల కొనఁగా. హరి. ఉ. 6. 109.

మ. ...అల్లనినవ్వు. భార. శాం. 3. 391.

2. సౌమ్యము, శాంతము.

క. అల్లనిమాటలనంతయుఁ, దెల్లంబుగఁ జెప్పి
కలపు దెలిపి. దశకు. 11. 66.

క్రి. విశే. ద్రు. మందముగా, మెల్లఁగా; క్రమక్రమముగా.

ఉ. అమ్మఘవంతుఁ డల్ల నగి యంబురుహాసన
సూతి కిట్లనున్. నైష. 3. 28.

గీ. సర్వసంకల్పవర్జనశాలి యగుచుఁ, బరమ
శాంతిచిత్తంబునఁ బట్టుకొల్పు, నతఁడనింధ
నానలమునట్లల్లఁ బొందు, వికృతివర్జిత
మైన నిర్వృతిఁ గృతాత్మ. భార. అశ్వ.
1. 205.

జ. అల్లన, అల్లలనాడు, అల్లలాడు, అల్లల్ల,
అల్లల్లాడు, అల్లాడు.

అల్ల సం. వి. ఆ. స్త్రీ. 1. తల్లి. 2. సర్వవ్యాపిని యగు పరదేవత.

అల్లకల్లోలము—హల్లకల్లోలము. విశే. (త. అల్ల కల్లోల — చలించుతరంగము) తాఱుమాఱు, వ్యత్యస్తము, కలఁతనొందినది, క్షోభమొందినది.

గీ. అనుచు దైతేయ సైన్యంబు లదరి చెదరి,
యల్లకల్లోలమై పాఱె. మైరా. 3. 58.

అల్లట వి. కష్టము, పీడ.

గీ. చోద పల్లట మల్లట చోడుమ బడప
యిడు మగచాటు బా మనఁ బరఁగుఁ
గష్టము. ఆం. భా. 1. 150.

జ. అల్లటపెట్టు.

అల్లటపెట్టు స. క్రి. (√అల్లట) దుఃఖపెట్టు, పీడించు.

ద్వి. అల్లన మూఁడేఁడు లయ్యె నన్నెంత,
యల్లట పెట్టెదోయన్న నే నెఱుఁగ. బస.
పు. 1. 359 పం.

అల్లన వి. (√అల్ల²) మెల్లన. మాంద్యము. (శ.ర.)
క్రి. విశే. ద్రు. మెల్లగా, మందముగా. (ప్రౌ.)

వ. ...అల్లనల్లనం జాగుతఱి...ఆము 4. 35.

చ. ...అనిలజుఁ డోరి రావణుఁడ యల్లన
నేటికి బెట్టు చెప్పెదన్, విను...రామా.
6. 233.

క. చల్లనిదక్షిణమారుత, మల్లన వీతెంచె. భార.
ఆది. 4. 40.

చ. అనవుడు బ్రాహ్మణప్రవరుఁ డల్లన నవ్వుచు నిన్నునారయన్, మనమున వేడ్క పుట్టి. భార. అశ్వ. 2. 95.

చ. అల్లనల్లన...విలాసగతిఁ జనుదెంచి. భా. ఆది. 4. 41.

అల్లనేరెడు–అల్ల నేరెడు, అల్లొనేరెడు; అల్లొనేరేడు, అల్లోనేరెడు. అల్లోనేరేడు. వి. రాజజంబువు (వృ. వి.)

రగడ. అల్లనేరెడువాఁగు జలములనైన యవి యపఁజిలప్పలు. శుక. 1. 183.

సీ. నేరేడు మఱి యల్లనేరేడు పాదిరి తడ గూబతడ చేఁకు. హంస. 4. 11.

అల్లనేరేడు–అల్ల నేరెడు.

అల్లము వి. (క. అల్ల. త. అల్లం.) ఆర్ద్రకము, కారము గల ఒకజాతి దుంప. కాశీ. 7. 185.

అల్లరి వి. (క. త. అల్లరి.) 1. సందడి; గోడవ.

ఉదా: పిల్లలు అల్లరి చేయుచున్నారు.

2. కలహము, జగడము.

3. దుండగము.

ఉదా. వానియల్లరి భరింప శక్యముకాకున్నది.

4. దూఱు, నింద.

ఉదా. వాఁడీవిషయమునఁ జాల నల్లరిపడినాఁడు.

విశే. 1. దుష్టము, చెడ్డది.

ఉదా. అల్లరివాఁడు, అల్లరిపనులు.

2. తాఱుమాఱు, వ్యత్యస్తము.

ఉదా. ఆకాంగితము లన్నియు నల్లరిగా నున్నవి.

అల్లలనాడు–అల్లాడు.

(చలించు)

చ. అనియని యుగ్గడించు ధృతి యల్లలనాడినఁ దల్లడించు. భార. విరా. 2. 81.

ఉ. ...లేచి కుచంబులుం దుఱుము లేనడుమల్లలనాడ. మనుచ. 2. 29.

(సంక్షోభించు)

చ. జలజదళోదరోదకము చాడ్పున నల్లలనాడె లోకముల్. పారి. 5. 83.

(ఇదిపై రెండర్థములకునుగూడ నుదాహరణము)

అల్లలాడు – అల్లాడు.

అల్లల్ల క్రి. విశే. ద్రు. (√అల్ల²) మెల్లమెల్లఁగా, క్రమక్రమముగా.

మ. ... ఆశాతరం, గముల౯ విహ్వాల మైన చిత్తము సమాకర్షించి యల్లల్ల బ్రహ్మమునం జేర్చుట మేలగు౯. మల్ల. వైరా. 89.

అల్లాటము వి. (√అల్లాడు) అల్లాడుట, త్రిప్పుట. (శ. ర.)

అల్లాడు – అల్లలనాడు, అల్లలాడు, అల్లల్లాడు.

అ. క్రి–(√అల్ల²-క. త. అల్లాడు.) చలించు, వడఁకు.

మ. అవనీచక్రము పాదఘాతమున నల్లాడంగ... భార. ఆది. 6. 13.

మ. అనిన౯ గన్నులు జేవురింప నధరం బల్లాడ ...మనుచ. 5. 18.

2. భయాదులచే క్షోభపడు.

మ. ...కై, కొనియో౯ వేడుక జీడికోట యహితక్షోణీశు లల్లాడ. కాశీ. 1. 38.

3. తిరుగు. (చూ. అల్లార్చు.)

జ. అల్లాటము, అల్లార్చు, అల్లార్పు.

అల్లల్లాడు - అల్లాడు.

(చలించు)

క. శైలారణ్యాబ్ధిద్వీపాలంకృత యైన నేల యల్లల్లాడె౯. మార్క. 6. 217.

అల్లారుబెల్లము విశే. మిక్కిలి ప్రియము, మిక్కిలి మనోహరము.

ఆ. ఎల్లబంధువులకు నల్లారుబెల్లమై, యరిది గారవంబు నతిశయిల్ల. కళా. 6. 197. రాజ. చ. 2. 5.

అల్లారుముద్దు విశే. మిక్కిలి ప్రియము, మిక్కిలి యింపైనది.

మ. అనుఁగుంగ్రీడల నెల్లవారలకు నిట్లల్లారుముద్దైన,కూఁతునకు౯. వసు. 3. 82.

గీ. పడుచుఁదనము వేడుక పడుచువాఁడు. ముద్దరాండ్రకు నల్లారుముద్దుగాను. దశా. 9. 81.

అల్లార్చు(రుచే) స. క్రి. (√అల్లాడు) 1. కదలించు, చలింపఁజేయు, ఆడించు.

శా....అల్లార్చుభ్రూవల్లరిన్. నైష. 8. 125.

సీ....లోఁక యల్లార్చుచు...మార్క. 5. 859.

సీ. మందాకినీవీచి మారుతం బల్లార్చె నప్సర
స్త్రీల నీలాలకముల. హర. 7. 135.

2. త్రిప్పు.

సీ. అనుపొంద నందందయల్లార్చు బలుగద శత్రు
దేహంబులు చదిపిచదిపి. హరి. ఉ. 7. 17.

అల్లార్పు(రుపు) వి. (అల్లార్చు) అల్లార్చుట.

శా....వాలంబునల్లార్పుల్ గాడ్పుల రేఁచ...
రామా. 6. 206.

సీ. అనికివేలుపుతేజి నలరుకై జామోరలల్లార్పుచేఁ
జీరు హయకులముల. చంద్రి. 6. 85.

అల్లార్పుఁజూపు వి. దశవిధావలోకనములలో నొకటి.

సీ. పలుచని చూపునఁ బరిపాటిగాఁ జూచు నల్లా
ర్పుఁజూపున నదటు చూచు. కవిరా. 2. 18.

అల్లి[1] వి. (త. అల్లి.) 1. కలువవంటి యొకానొక జలపుష్పము.

ఉదా. అల్లిపువ్వు, అల్లికాఁడ.

2. తెల్లకలువ.

ద్వి. ఒకతెల్లగలువలో నున్న పూఁబోఁడి, సుకు
మారి యగువేల్పుచూలి నీక్షించి...అల్లిలో
నుదయించె నని యెన్ని కుముద, వల్లి
నామంబిడి వారిని ప్రేమ. ద్వి. పరమ. 6.
452 పా. 2 పం. ఆం. భా. 1. 165.

అల్లి[2] వి. ఒకానొకచెట్టు.

అల్లి[3] వి. బాల క్రీడావిశేషము.

సీ. చిడుగు డువ్వలపోటి చెండుగట్టనబోది
యల్లి యుప్పనఁబట్టె లప్పళాలు. కాశీ.
3. 33.

అల్లిక వి. (√అల్లు) 1. అల్లుట. 2. (జడచాప మాటలు మున్నగువాని) కూర్పు.

సీ. జడలయల్లిక లూడ్చి సంపెంగనూనియ శిర
సంటి సీకాయ జిడ్డు దిగిచి. పి. శకుం. 5.
141.

సీ. జల్లిమాటలు వపశబ్దములును జజ్జటల్లికల్
ప్రావ లందదుకుఁబలుకులును.... ప్రబంధ.
పీఠి. 16.

ఆ. అల్లసానివానియల్లిక జిగిబిగి. ముక్కుతిమ్మ
నార్యముద్దుపలుకు. (చాటువు.)

3. నేఁత. ఆం. భా. 2. 296.

అల్లికనాను — అల్లిక గలనాను. శుక. 2. 411.

అల్లికబిల్లిక — అల్లిబిల్లి. వి. పెనఁకువ.

ఉ. మొల్లపుమొల్ల పూఁబోదల మొగ్గల నగ్గల
మైన తీవలం, దల్లనఁ జల్లనై యొలయు
నందపుఁగందపుఁగొండ గాడ్పుచే, నల్లిక
బిల్లికం దనరునామిడి మామిడిక్రింద భూమి
భృ, త్తల్లజుఁ డల్ల జాలరివిధంబునఁ బొంచి
హరించె డెందముల్. కృ. శకుం. 2. 220.

విశే. కలసి మెలసి యుండునది.

ఉ. అంగము లొక్కటై పొదువ నల్లికబిల్లికలై
కరంబు నుప్పొంగుచుఁ బెక్కునాఁడు లొక
పూఁటయె కాఁగ మెలంగుచుంటిమి. రసిక.
6. 107.

అల్లితెమ్మెర వి. మందమారుతము, చల్లగాలి. (త్రా)

అల్లిపట్టు వి. (√అల్లు) క్రీడావిశేషమగు గంజికావడి పట్టునపుడు రెండు చేతుల వ్రేళ్ళను జొనిపి పట్టెడి పట్టు.

మ. శ్రవణశ్రీలు విశాలలోచనయుగచ్ఛద్మాత్మ
పాణిద్వయిన్, నివుడుంజొక్కపు టల్లిపట్ట
మగ నెంతే గంజికాల్వట్ట ...చంద్రా. 4. 112.

అల్లిబిల్లి విశే. (త. అల్లుఫల్లు.) 1. కలసి మెలసి యున్నది.

ద్వి. పెసలుఁ గుంకుము నల్లిబిల్లిగా మెదిచి,
పసిమి తేఱెడు నూనెపస నలంగిడుచు. అ.
మ. క. 1. 24 పా. 21 పం.

గీ....తనకూర్మి చెలువతో నల్లిబిల్లి, యగుచు
నెప్పటియట్ల నెయ్యమున నుండె. పరమ.
3. 274.

చ. ...అనుంగుఁజుట్టముక్రియన్ భువి వంతట
నల్లిబిల్లియై, తిరుగుదు వంచు నిన్ను వలి
తెమ్మెర. కవిరా. 3. 1[illegible]6.

2. సాంద్రము

క. ఫుల్లలవలీ నవైలా, వల్లిమతల్లికలతోడ
వాసంతికలు, దళ్లీల వల్లిబిల్లిగ, నల్లుకొనిన

యొక లతా గృహాంతరసీమఁ. మనుచ. 3. 113.

3. ప్రియమైనది.

గీ. బల్లిదపుచేటియిల్లాండ్ర యల్లిబిల్లి, మేర దప్పక నిలిచిన నీరువెల్లి, నిట్ట నేరేడుదిబ్బకుఁ జుట్టువాఱు. తీరు చెన్నారు మున్నీరు ... కవిరా. 4. 63.

వి. 1. పెనఁకువ. ఆం. భా. 8. 29.

2. బాలక్రీడా విశేషము.

జ. అల్లిబిల్లిగొను.

అల్లిబిల్లిగొను అ. క్రి. (√అల్లిబిల్లి) 1. కలసిమెలసి యుండు.

సీ. బెరుకెఱుంగనిగాఢపరిరంభమున నల్లిబిల్లి గొంచుఁ బెనఁగుపెనఁకువలును. కళా. 3. 37.

2. పెనఁగొను.

శా. ...తీరంబున, న్నావుల్ క్రోవులు నల్లిబిల్లి గొనుకాంతారంబునందు. మనుచ. 2. 22.

అల్లిమత్తు వి. ఒకవిధ మగుకత్తిసాము, పండ్రెండు గాయమానములలో నొకటి.

వ. అల్లిమత్తును నిస్సందు హస్తాభరణంబును పద ఖండనంబును నురిత్రాడును లోబిత్తరియు వెలిబిత్తరియు సర్పాంకుశంబును మొదలుగాఁగల పదిరెండు గాయమానంబులును. ప్రబంధ. 78.

అల్లు స. క్రి. (జడచాఁప మాటలు, మొ) కూర్చు, రచించు.

క. గారవముననిజదేశా,చారముమైనల్లియున్న జడ యగుకబరీ, భారంబు విచ్చి తిరముగ, సైరంధ్రీజాతివేష సముచితభంగిన్. భార. విరా. 1. 290.

ఆ. పెల్లుకల్లలల్లి బొల్లిమాటలఁ జల్లి, మెల్ల మెల్ల నిల్లు గుల్ల సేయు, తల్లి గలుగులంజె నుల్లోలమతిఁ జేరు, పల్లవులకు సౌఖ్యమిల్ల జగతి. చంద్ర. వి. 2. 29.

2. నేయు.

ఆ. పడుగు, పేయువేళఁ బటము లల్లెడువేళఁ, గూడు దినెడువేళఁ గూర్కువేళ, మగనిఁ గన్మొఱంగి మాఱ్మగలను గూడు, నింటి పొరుగుసఖులయిండ్లలోన. హంస. 2, 24.

అ. క్రి. అల్లుకొను, పెనఁగొను.

చ. మఱిమఱి సుందరం బయినమల్లియతీవల నల్లిబిల్లియై, యఁటి తమాల జాలమున నల్లిన పూఁబొదరిండ్ల. గంధ. 65.

జ. అల్లిక, అల్లుకొను. అల్లుడు, అల్లుబచ్చలి.

అల్లుఁగుఱ్ఱ వి. (√అల్లుఁడు)-అల్లుడగు బాలుఁడు- 1. అల్లుఁడు, జామాత.

చ. అంబుధియల్లుఁగుఱ్ఱ మన యచ్చరజాతికి బావ వేల్పు పీతాంబరుఁ డెట్టు లట్ల. కకు. 1. 171.

2. మేనల్లుఁడు, భాగినేయుఁడు.

క. గతి నీవె నాకు మత్సం,తతికిని నీ యల్లుఁగుఱ్ఱ తనయుఁడు పుట్టెన్. భార. అశ్వ. 3. 169.

అల్లుఁడు[1] వి. (బ. అల్లురు, అల్లుండ్రు) కూఁతుమగఁడు, జామాత.

చ. మఱఁది యటంచు బావ యని మామయటంచు నల్లుఁ డంచు నం,దఱకును నన్నివావులిడి. దశా. 2. 366.

గీ. అల్లుతండంబుచే ధన మెల్లఁ గొనుచు. దశకు. 5. 17.

2. మేనల్లుఁడు.

చ. జలరుహవైరి నేఁ డిటులు సాటికి నల్లునిఁ గూడి వచ్చితే. ఇందు. 4. 38.

అల్లుఁడు[2] వి. (బ. అల్లురు, అల్లుండ్రు) కూఁతుమగఁడు, జామాత.

గీ. దతు నల్లుండ్ర మెడల సూత్రములఁ గట్టి. కాశీ. 7. 88.

శా. ...నీయన్న య,ల్లుండ్రన్ బిల్చియు... వీర. 1. 130.

ఉ. ...నీ, యల్లురఁ బాండుపుత్రుల...భార. ఆది. 8. 58.

జ. అల్లుఁగుఱ్ఱ, అల్లుఁడుకొమాళ్లు, అల్లుఁదనము, అల్లువాఁడు, అల్లెము.

అల్లుఁడుకొమాళ్లు వి. బ. – అల్లునితోను కొమారునితోను సమానులగువారు – ప్రభువునకు ప్రేమపాత్రులై అంగరక్షకులుగా నుండువారు. (బ్రౌ)

అల్లుఁదనము వి. (√అల్లుఁడు) అల్లుఁడగుట, జామాతృత్వము.

గీ. అసురపతి యొల్లఁ డాతని యల్లుఁదనము,
పుర మితనియాజ్ఞ లేకెట్లుఁ జొరఁగ రాదు.
ప్రభా. 4. 52.

అల్లుకొను అ. క్రి. (√అల్లు) 1. పెనఁగొను.

క. పుల్లలవలీ నవైలా, వల్లిమతల్లికలతోడ
వాసంతికలు, ద్యల్లీల నల్లిబిల్లిగ, నల్లు
కొనిన యొక లతా గృహాంతరసీమన్.
మనుచ. 3. 113.

2. వ్యాపించు, ప్రసరించు.

మ. మొగ మెల్లన్ వళిపూర్ణమైనయపుడున్
మూర్ధంబునన్ జన్నునా,రగతిం బాండిమ
యల్లుకొన్నపుడు...మల్ల. వై రా. 8.

అల్లుడు వి. (√అల్లు) 1. అల్లిక. (శ. ర.)
2. ఉపఘ్నము, ప్రాఁకు. (చి. ని.)

అల్లుబచ్చలి వి. (√అల్లు) తీఁగబచ్చలి (వృ. వి.) ఆం. భా. 2. 72.

అల్లువాఁడు–అల్లుఁడు. (√అల్లుఁడు)

చ. వలిమలయల్లువాఁడు తలవాఁక ధరించిన
పూవుగుత్తి. పారి. పీఠి. 6.

గీ. అల్లువారికి నెల్ల నీయవగుణంబు, వెన్నతోఁ
బెట్టినది. కాశీ. 7. 50.

అల్లె¹(ల్లియ) వి. వింటినారి, మౌర్వి.

సీ. అర విరివిరి మొగ్గశరముల కిరవగుచిగురల్లె
గల తెల్లచెఱకువిల్లు. ఘటికా. 2. 25.

అల్లె²(ల్లియ) వి. మత్స్యవిశేషము.

ఉ. ...పిత్తడికాసు ముల్గుమీ,వల్లె యు గండె
రొయ్యపర కాదిగఁ జేపలఁబట్టి బెట్టుగన్.
ప్రబంధ. 195.

అల్లెదము వి. మత్స్యవిశేషము.

గీ. అల్లెద మ్ముప్పుచేపయు గొల్లగొందు,
పరిగెరొయ్యాదియగుమీలఁ బట్టు నతఁడు
హంస. 4. 187.

అల్లె(ల్లియ)ము వి. (√అల్లుఁడు) 1. జామాతృత, అల్లుఁడగుట.

గీ. అల్లె మనఁగను జామాతృతాఖ్య. ఆం.భా. 2. 111.

2. మనుగుడుపు. (బ్రౌ)

అల్లోనేరెడు–అల్లనేరెడు.

(జంబువు)

సీ. అల్లోనేరెడు దివియవనీధ్రములలోన నేకొండ
కైశ్వర్య మెక్కుడయ్యె. శివరా. 2. 3.

(నమస్కారము)

గీ. నతియు జోహారు మ్రొక్కు దండంబు మొక్క,
ణంబు చేమోడ్పు జోత ప్రణామ మల్లో,
నేరె డంజలి గొబ్బిళ్లు నిరుపమాన, వందనం
బును జేవిప్పు ప్రణతులిడుదు. కార్తిక. 7.20.

అల్లోనేరేడు–అల్లనేరెడు.

(నమస్కారము.)

గీ. అల్లోనేరేళ్లు నీకు మహానుభావ, మ్రొక్కు
లివె నీకు సూనసమ్యక్కృపాణ. ఇందు. 3.87.

(ఒకవిధమగుపాట)

పాంచా. 4. 24.

అల్లోనేరెడు–అల్లనేరెడు

(ఒకవిధమగుపాట)

శా. అల్లోనేరెడు పాడుచుం జనఁగ రంభాద్యప్స
రోభామినుల్. కకు. 4. 3.

అల్లోనేరేడల్లో వి. నమస్కారము.
ప్రబంధ. 880.

అల్లోనేరేడు–అల్లనేరెడు.

(జంబువు)

కవిక. 4. 123.

(నమస్కారము)

హంస. 4. 218.

(బాలక్రీడావిశేషము)

క. ఎల్ల సుఖంబులఁ జేకొనఁ, జెల్లుట యౌవనము
నంద చిక్కిన మఱి పాటిల్లునె వెన్నెలదిన
ములఁ, నల్లోనేరేళ్లు గాక యావలఁగలవే.
భా. రా. సుం. 180.

(ఒకానొకపాట)

క. పల్లవపాణులు కొందఱు, పల్లెరములఁ
బూని రవలబంగరుగాజుల్, ఘల్లు రన
నుంకుఁ జెరిగిరి, యల్లోనేరే డటంచు
నయ్యిందిరకున్. ప్రబంధ. 571.

(అల్లోనేరేళ్లల్లో అనెడుపల్లవితో పాడుదురు గనుక దీనికీపేరు వచ్చినదని - బ్రౌ.)

అళఁది¹-హాళఁది. వి. (సం. హారిద్రా. ప్రా. హాలిద్దా. క. అళది, హాళది.) పసుపురంగు.

క. ఒకయెడఁ దెలుపొకయెడ నలు,పొకయెడ
నళఁదివగయొఱపు నొకయెడ నెఱుపున్.
బ్రకటింపుచు సకలాశా,నికురుంబంబునకు
మేదినీరజ మెగసెన్. రామా. 7. 278.

ఆం. భా. 1, 108. ఆం. సం. స్థా. 16,

విశే. పసుపురంగు గలది.

జ. అళఁదికాయ.

అళఁది² వి. చెలఁదిపురుగు, పెద్దసాలీఁడు. (చి.ని.)

అళఁదికాయ వి. (√అళఁది¹) పట్టునూలిపురుగు గూఁడు, పసిఁడికాయ. (చి. ని.)

అళకము వి. (సం. అలర్కః) ఒకజాతి కీటకము.

గీ. అళక మనియెడునొక కీట మద్రినేంద్ర, తన
యుక్రీఁదొడఁ దొలిచె సత్వరము గాఁగ.
భార. శాం. 1. 21.

అళది-హాళది. వి. సరళవృక్షము. ఆం. భా. 2.50.

అళుకరి విశే. (√అళుకు) భయశీలుఁడు.

సీ. భయశీలుఁడౌ వెఱపరి యళుకరి...ఆం.
భా. 3. 9.

అళుకు అ. క్రి. (క. అళుకు.)- అలుకు.

ఉ. రా. 7. 54.

వి.—అలుకు¹.

గీ. వ్రాలెనగ్రజుఁ డళు కొంద వసుధ నతఁడు.
హరి. ఉ. 1. 124.

జ. అళుకరి.

అళె(ళియ) వి. (క. అళియ.) అల్లుఁడు, జామాత.

మ...అళెరామరాజు...రామా. 1. 59.

అవ అప. సంఖ్యావాచకములపై పూరణార్థమున వచ్చును. (దీనికి పూర్వరూపములు 'అగు,అవు' చూ. అగు.)

సీ. ఆయంబునందు నాల్గవభాగ మొండె మూఁ
డవభాగ మొండె నందర్థ మొండె, భార.
సభా. 1. 46. మనుచ. 4. 46.

అవ సం. అవ్య. ఇది సమాస పూర్వపదముగానే యుండి తఱచుగా ఈ క్రింది యర్థములు తెలుపును. దీని యాద్యక్షరము వైకల్పికముగా లోపించును.

ఉదా: అవతంసము, వతంసము.

1. అవనతము, వంగినది.

ఉదా: అవాగ్రము – వంగిన అగ్రముకలది.

2. విరుద్ధము, వ్యతిరిక్తము.

ఉదా: అవమానము, అవలక్షణము.

3. అనాదరమును దెలుపును.

ఉదా: అవకర్ణనము. (చూ)

4. కొన్నిచోట్ల నిరర్థకముగానే యుండును.

ఉదా: అవాప్తి = ఆప్తి, అవమర్దనము = మర్దనము, అవమోచనము = మోచనము.

అవంతి సం. వి. ఇ. ఈ. స్త్రీ. ఒకానొక పట్టణము, ఉజ్జయిని. (ఇది మోక్షదాయకములగు సప్తపురములలో నొకటి. 'అయోధ్యా మధురా మాయా కాశీ కాంచీ అవంతికా, పురీ ద్వారవతీ చైవ సప్తైతా మోక్షదాయికాః')

అవంతి(తీ)సోమము సం. వి. అ. న. ధాన్యామ్లము, పులియఁ బెట్టినకడుగు, కలి.

అవంధ్యము సం. విశే. (అ. ఆ. అ.) 1. గొడ్డుపోనిది. 2. సఫలము, అమోఘము.

అవక సం. వి. ఆ. స్త్రీ. నాఁచు.

అవకట సం. వి. ఆ. స్త్రీ. ఆకారగోపనము, అవహిత్థ. (వై. ని.)

అవకటము సం. విశే. (అ. ఆ. అ.) 1. వ్యత్యస్తమైనది; విరుద్ధమైనది. వి. అ. న. ప్రాతికూల్యము, విరోధము.

అవకరము సం. వి. అ. పుం. 1. చీఁపురు మొదలగు వానితో నూడ్చినచెత్త. 2. హీనకృత్యము, నీచకార్యము, చెడ్డపని.

(ఈయర్థము తెనుఁగుననే కలదు.)

గీ. అవకరము లెన్ని యన్నియు నావరించెఁ,
బాపి యగువీని నరకకూపమునఁ ద్రోచి.
శివరా. 4. 67.

అవకర్ణనము సం. వి. అ. న. 1. వినుట. 2. అనాదరముతో వినుట.

అవకర్ణించు. సం. వి. క్రి. 1. విను. 2. అనాదరముతో విను, పెడచెవిని బెట్టు.

వ. అనిన వానివచనం బవకర్ణించి రాజనియుక్తు
లయి చ్యవనకులవిఖ్యాతుం డైనచండ భార్గ
వుండు హోతగాఁ బింగళుం డధ్వర్యుండుగా
...భార. ఆది. 2. 210.

అవకర్తనము సం. వి. అ. న. చించుట; త్రుంచుట.

అవకర్తము సం. వి. అ. పుం. (వస్త్రాదులనుండి ఛేదించిన) తునక, ముక్క.

అవకర్తి సం. విశే. (న్. నీ. న్.) చించువాఁడు; త్రుంచువాఁడు.

అవకర్షణము సం. వి. అ. న. 1. బలిమితో లాగుగుట, మఱియొకచోటికి బలవంతముగాఁ బట్టియీడ్చుట. 2. వెడలించుట, తఱుముట.

అవకర్షము సం. వి. అ. పుం—అవకర్షణము.

అవకలితము సం. విశే. (అ. ఆ. అ.) 1. చూడఁబడినది. 2. తెలియఁబడినది. 3. గ్రహింపఁబడినది, చేకొనఁబడినది.

అవకాశము సం. వి. అ. పుం. (దేశకాలముల) ఎడము, తెఱపి.

అవకీర్ణము సం. విశే. (అ. ఆ. అ.) 1. చల్లఁబడినది, క్షిప్తము; వ్యాప్తము. 2. పొడిచేయఁబడినది, చూర్ణితము. 3. ధ్వస్తము, నాశమునొందినది. వి. అ. న. బ్రహ్మచర్య వ్రతభంగము.

అవకీర్ణి సం. వి. న్. పుం. స్త్రీసంగమాదులచే వ్రతభ్రష్టుడైన బ్రహ్మచారి.

అవకుంచనము సం. వి. అ. న. 1. ముడుఁగుట, ముకుళించుట. 2. వంగుట. 3. ఒకానొక రోగము.

అవకుంఠనము సం—అవగుంఠనము.
(ముసుఁగు)

చ. ఒనర హిమాపకుంఠనము లూడ్చి తెమల్చిన
పత్రభంగముల్, సన ననియాడుచుఁ...
లతికాలతాంగులు...వసు. 1. 127.

అవకుంఠము సం. వి. అ. పుం—అవగుంఠనము.
(మేలుముసుఁగు.)

ఉ. ...పరిలిశ్చంద్ధరా, కాంతపటావకుంఠవృత
కామినిఁ గన్గొనరామి వక్త్రసఁ, క్రాంత
విలాసలక్ష్మిఁ గనుకై వడి గడ్డము పట్టి
యెత్తి...మంగళసూత్రముఁగట్టె నింతికిన్.
వేం. పంచ. 4. 362.

అవకుంఠితము సం—అవగుంఠితము.

అవకుటారము సం—అవకటము.

అవకుట్టితము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఖండింపఁబడినది. 2. (వృశ్చికాదులచే) కుట్టఁబడినది, పొడువఁబడినది.

అవకృష్టము సం. విశే. (అ. ఆ. అ.) 1. పట్టియీడ్వఁబడినది, లాగఁబడినది. 2. తొలఁగింపఁబడినది. 3. అధమము. (వ్యతి. ఉత్కృష్టము) 4. బహిష్కరింపఁ బడినది.

అవకృష్టుడు సం. విశే. (చూ. అవకృష్టము.)
వి. అ. పుం. ఇల్లు తుడుచుట మొదలగుప్రాఁచి పనులు చేయుసేవకుఁడు.

అవకేశి సం. విశే. (న్. నీ. న్.) 1. ఫలింపనిది, గొడ్డువోయినది (చెట్టు). 2. కుఱుచవెంట్రుకలు గలవాఁడు; కొలఁది వెంట్రుకలు గలవాఁడు.

అవక్రందనము సం. వి. అ. న. 1. ఏడ్పు. 2. అఱపు.

అవక్రందము సం. విశే (అ. ఆ. అ.) 1. ఏడ్చునది. 2. అఱచునది. వి. అ. పుం. 1. ఏడ్పు. 2. అఱపు.

అవక్రమము సం. వి. అ. పుం. క్రిందికి దిగుట.

అవక్రయము సం. వి. అ. పుం. 1. వెల. 2. బాడిగ, అద్దె. 3. అద్దెకిచ్చుట. 4. రాజునకు చెల్లించు పన్ను. 5. కూలి; జీతము.

అవక్రాంతి సం. వి. ఇ. స్త్రీ. దిగుట.

అవక్రియ సం. వి. అ. స్త్రీ. విహితక్రియలను ఆచరింపకుండుట.

అవక్రోశము సం. వి. అ. పుం. 1. అపస్వరము. 2. నింద. 3. శాపము, తిట్టు.

అవక్లిన్నపక్వము సం. విణ. (అ. ఆ. అ.) మిగుల మాఁగి నీరుకారునది (పండు, మొ.)

అవక్లిన్నము సం. విణ. (అ. ఆ. అ.) (జలాదులచేత) మిక్కిలి తడిసినది.

అవక్లేదనము సం. వి. అ. న.—అవక్లేదము.

అవక్లేదము సం. వి. అ. పుం. 1. రసికారుట. 2. పండు మిగుల మాఁగి నీరు కారుట.

అవక్వణము సం. వి. అ. పుం. అపస్వరము అపధ్వని.

అవక్వాథము సం. వి. అ. పుం. 1. బాగుగా కాఁగని కషాయము. 2. ఆహారము బాగుగా జీర్ణము కాకుండుట.

అవక్షిప్తము సం. విణ. (అ. ఆ. అ.) 1. క్రిందికి త్రోసివేయఁబడినది; త్రోసివేయఁబడినది. 2. దూఱఁబడినది. 3. ఎగతాళి చేయఁబడినది.

అవక్షుతము సం. విణ. (అ. ఆ. అ.) తుమ్ముపడినది, తుమ్ముచే కలుషితమైనది (పదార్థము)

అవక్షేపణము సం. వి. అ. న. 1. క్రిందికి త్రోయుట; త్రోయుట. 2. నిరసించుట. 3. నిందించుట.

అవక్షేపణి సం. వి. ఈ. స్త్రీ. 1. వాగె, కళ్లెము. 2. బల, ముత్తవపులగము (వ్య. వి.)

అవక్షేపము సం. వి. అ. పుం. 1. త్రోసివేయుట. 2. నిందించుట. 3. ఎగతాళిసేయుట.

అవఖండనము సం. వి. అ. న. 1. భాగించుట, ముక్కలుకొట్టుట. 2. నాశముసేయుట.

అవఖాతము సం. వి. అ. పుం. లోఁతయినగోయి.

అవగండము సం. వి. అ. పుం. మొగముమీఁది బొటిమ, మొటిమ.

అవగడము వి. (క. అవగడ. త. అవగడమ్.)

1. ప్రమాదము, ఏమఱిపాటు.

క. మణిధరనామకుఁ డగువాఁడ, ఫణివరుఁ డవగ
డముకతనఁ బడి యున్నదిలో, గణనాతీత
భయంబునఁ, దృణముంబలె ఝురము వెంటఁ
దేలుచు వచ్చెన్. శుక. 3. 327.

2. అపాయము.

ఆ. అనుచుఁ జిలుక పలుక నాప్రభావతి యిట్టి,
యవగడంబు మాన్పనది యెఱుంగు, నిపుడు
నీ వెఱుంగు దింతయేకాని యీ, తెంపువగలు
మాకుఁ దెలియవనిన. శుక. 2. 298.

విణ. 1. అపాయకరము, హానికరము.

క. మోసము వచ్చుట యరుదే, యీసునఁ
దద్గర్వభాష లిచటి సృగాలాగ్రేసరులు
సైఁతురే విను, మాసమయము సుమ్ము
దొరల కవగడ మరయన్. శుక. 3. 391.

2. అనన్యసాధ్యము, ఇతరుల కశక్యమయినది.

ద్వి. అవు నౌనె నీ వాడినట్టి యీ ప్రతిన,యవ
గడంబగుమాట లవి నీకె చెల్లు. ద్వి. పరమ,
4. 296 పా. 12 పం.

ద్వి. క్రచ్చఱ ద్వీపాంతరంబుననుండి, వచ్చిన
యట్టికువాడ వడ్రంగి, యవగడంబైన యీ
యాలయం బిట్లు,సవరించె నని సవసవగాఁగ
వింటి. ద్వి. పరమ. 7. 523 పా. 8 పం.

3. దుష్టము, చెడ్డది.

సీ. పై చేయఁ గలిగెనే ప్రహ్లాదుని హిరణ్యకశి
పుచే నగువవగడపుఁబనులు. విప్ర. 4. 49.

అవగణన సం. వి. ఆ. స్త్రీ.—అవగణనము.

అవగణనము సం. వి. అ. న. 1. ఉపేక్ష, సరకు సేయమి. 2. నిందించుట. 3. అవమానించుట.

అవగణము సం. విణ. (అ. ఆ. అ.) తోడిగుంపు నుండి వీడినది, ఒంటరియైనది, ఏకాకి.

అవగణించు సం. స. క్రి. అలక్ష్యముసేయు.

వ. ఉత్తరంబునకు మాఱు పలుకక యవగణించి
మరలుట కర్జంబు గాదని యూహించి య
క్కాంతాలలామంబు. కృ. శకుం. 2. 59.

అవగణితుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. సరకు సేయఁబడనివాఁడు. 2. నిరసింపఁబడినవాఁడు. 3. నిందింపఁబడినవాఁడు. 4. పరాభవింపఁబడినవాఁడు.

అవగతము సం. విణ. (అ. ఆ. అ.) తెలియఁబడినది, జ్ఞాతము.

అవగతి సం. వి. ఇ. స్త్రీ. జ్ఞానము, తెలివి.

అవగఘుఁడు సం. విశ. (అ. ఆ. అ.) ప్రాతస్స్నానము చేసినవాఁడు.

అవగదితము సం. విశ. (అ. ఆ. అ.) నిందితము.

అవగమనము సం. వి. అ. న.—అవగమము.

అవగమము సం. వి. అ. పుం. జ్ఞానము, తెలివి

అవగమించు సం. స. క్రి. తెలిసికొను.

సీ. ...పర్యాయగతుల. గీ. నలరు నన్నింట
నర్థంబు నవగమింపఁ,దగు ననేకార్థయుత
ములై తనరు శబ్ద, సంతతుల కర్థసంధాన
చతురు లెల్ల. కావ్యా. 4. ఉల్లా. 67.

అవగల్భుఁడు సం. విశ. (అ. ఆ. అ.) ప్రౌఢుఁడు.

అవగాఢము సం. విశ. (అ. ఆ. అ.) 1. మునిఁగినది; చొరఁబడినది. (మనుష్యాది) 3. నిమ్నము, లోఁతైనది.

శ్లో. అభ్యున్నతా పురస్తాదవగాఢా జఘనగౌ
రవాత్పశ్చాత్. శాకుం. 3. 8.

3. దేనియందు స్నానము చేయబడునో అది (జలాదికము.) 4. తెలిసికొనఁబడినది. (విషయము.) 5, గడ్డకట్టినది. (రక్తాదికము.) 6. దట్టమైనది, నిబిడము; అధికము.

అవగాహనము సం. వి. అ. న.—అవగాహము.

అవగాహము సం. వి. అ. పుం. 1. మునుఁగుట, స్నానము. 2. ప్రవేశము, లోపలఁ జొచ్చుట. 3. గ్రహించుట, తెలిసికొనుట. 4. స్నానము చేయుచోటు. (చెఱువు, మొ.)

అవగాహించు సం. అ. క్రి. మునుఁగు, స్నానము చేయు. స. క్రి. 1. తెలిసికొను.

వ. ధనుర్వేదం బవగాహించి యాయుర్వేదంబు
విచారించి నాట్యవేదంబు గ్రహించి. కాశీ.
3. 79.

2. ప్రవేశించు, చొచ్చు.

వ. ఇవ్విధంబున లోహదండ మహాగహనం
బవగాహించి. వరాహ. 2. 152.

అవగాహ్యము సం. విశ. (అ. ఆ. అ.) 1. స్నానము చేయఁదగినది. (చెఱువు, మొ.) 2. ప్రవేశింపఁదగినది. 3. తెలిసికొనఁదగినది.

అవగీతము సం. విశ. (అ. ఆ. అ.) 1. వికృతముగా పాడఁబడినది. 2. నిందితము. 3. దుష్టము. 4. మాటిమాటికి చూడఁబడినది. 5. చెప్పఁబడినది. వి. అ. న. 1. వికృతముగా పాడుట. 2. నింద. 3. జనాపవాదము.

అవగీర్ణము సం. విశ. (అ. ఆ. అ.) ప్రణుతము, పొగడఁబడినది.

అవగుంఠనము సం. వి. అ. న. 1. మేలుముసుఁగు వేసికొనుట. 2. మేలుముసుఁగు. 3. ఆచ్ఛాదన వస్త్రము, కప్పుబట్ట. 4. కప్పు, ఆచ్ఛాదనము.

అవగుంఠిక సం. వి. అ. స్త్రీ. 1. ముసుఁగు వేసికొనుట; కప్పుకొనుట. 2. ముసుఁగు; కప్పు. 3. తెర.

అవగుంఠితము సం. విశ. (అ. ఆ. అ.) 1. ముసుఁగిడఁబడినది; కప్పఁబడినది. 2. పొడిచేయఁబడినది.

అవగుంఫితము సం. విశ. (అ. ఆ. అ.) కూర్పఁబడినది. అల్లఁబడినది.

అవగుణము సం. వి. అ. పుం. దోషము, తప్పు.

అవగూహనము సం. వి. అ. న. 1. దాఁచుట. మఱుఁగుచేయుట. 2. కౌఁగిలించుట, ఉపగూహనము.

శ్లో. యా మమోద్విజతే నిత్యం. సామామద్యా
వగూహతే. సం. పంచ. 3. 186.

అవగ్రహణము సం. వి. అ. న. 1. అడ్డపాటు. 2. అనాదరము.

అవగ్రహము సం. వి. అ. పుం. 1. వర్షప్రతిబంధము, అనావృష్టి, వఱపు. 2. ప్రతిబంధము, అడ్డపాటు. 3. ఏనుఁగులగుంపు. 4. ఏనుఁగునొసలు. 5. స్వభావము. 6. నిగ్రహము, దండనము.

శ్లో. స్వయం విధాతా సురదైత్యరక్షసా,మను
గ్రహావగ్రహయో ర్యదృచ్ఛయా. శిశు.
1. 71.

7. శాపము. తిట్టు. 8. అంకుశము. 9. (వేద) పదము చెప్పునపుడు అవాంతరపదసంజ్ఞను సూచించుటకై కొంచెము సేపు పదము నాఁపుట.

(అది తఱచు సమాసపూర్వపదమునకే సంభవించును. ఆఁపినపదము కూడ అవగ్రహ మనఁబడును.)

అవగ్రాహము సం.—అవగ్రహము.

అవఘట్టన సం. వి. ఆ. స్త్రీ.- అవఘట్టనము.

అవఘట్టనము సం. వి. అ. న. 1. తుడిచివేయుట. 2. కదల్చుట, చాలనము.

అవఘట్టము సం. వి. అ. పుం. 1. నేలబొఱియ. 2. తిరుగలి, ఘరట్టము. 3. కదల్చుట.

అవఘట్టితము సం. విణ. (అ. ఆ. అ) 1. కదల్పఁబడినది. 2. తుడిచివేయఁబడినది.

అవఘర్షణము సం. వి. అ. న. 1. క్రిందఁ బెట్టి రాచుట. 2. పిండిగా విసరుట. 3. శుద్ధిచేయుట. మాలిన్యము తొలఁగించుట.

అవఘళము — అవుఘళము, ఔఘళము. వి. (మ. అవఘళం.) 1. అతిశయము, పెంపు. (చూ. ఔఘళము.) 2. సామర్థ్యము, శక్తి.

సీ. అపరిహాస్యంబుగా నన్యమతంబులయందు శంక ఘటించు నవఘళంబు. దశా. 1.43.

విణ. 1. హెచ్చైనది, అధికము.

ద్వి. అవఘళంబుగ దండ మల్లార్చి పేర్చి, కవిసి వ్రేసిన మహాకలకలం బెసఁగ. ద్వి. హరిశ్చ. ఉ. 944.

2. అసాధ్యము, శక్యము కానిది.

ద్వి. నిర్మలశివతత్త్వ నిశ్చలజ్ఞాన, మర్మిలిఁ దెలియనా కవఘళం బనిన, నున్న వారల కేడ నున్నది శక్తి. ద్వి. ప్రభు. 2. 16పా. 1 పం.

3. అకృత్యము, చేయరానిది.

ద్వి. వనజాక్షి నిను నాఁడు వనవహ్నిఁ గూల, ననుమతించిననాకు నవఘళం బెద్ది. ద్వి. హరిశ్చ. ఉ. 262.

జ. అవఘళించు, అవఘళుఁడు.

అవఘళించు అ. క్రి. (√అవఘళము — క. అవగడిను.) 1. సరియగు, తుల్యమగు.

సీ. గగనకల్లోలినీ కల్లోలమాలికాహాళీసకములతో నవఘళించి. నైష. 1. 87.

సీ. వారాణసీసంభవం బైనమశకంబు నైరావణముతోడ నవఘళించు. కాశీ. 2. 47.

2. వ్యాపించు, ప్రసరించు.

సీ. కలయంగ నలఁదినకస్తూరి నెత్తావి యష్టదిక్కులయందు నవఘళింప. కాశీ. 1. 45.

సీ. అలజలంబులు ధాత్రి నవఘళింపకమున్నె క్రేళ్లుబ్బు వారియకీర్తిపంక, మాపంకసంకరం బంకురింపకమున్నె పొడము నసత్కీర్తి పుండరీక, మవుర...నరస. 5. 102.

స. క్రి. 1. మీఱు, అతిక్రమించు.

సీ. ఆరకూటచ్ఛాయ నవఘళింపఁగఁ జాలు బడుగు దేహంబున భస్మ మలఁది. మనుచ. 1. 59.

సీ. తరళలోచనముల ధావళ్యంబులు హరిణుల సౌభాగ్య మవఘళింప. జై. భా. 8. 73.

(ఇటఁ జౌపమ్యవాచకము)

2. అడఁచు.

గీ. వివిధశస్త్రాస్త్రములు వైచి రవఘళించె, శుక్రశిష్యుల ద్రోణశిష్యుండు గెలిచె. హర. 7. 164.

అవఘళుఁడు విణ. (√అవఘళము) సమర్థుఁడు, శక్తిమంతుఁడు.

సీ. వేఁడి? పురందరు వేయిమాఱులు దాఁక నాజిలోఁ దఱిమినయవఘళుండు. మై. 3. 141.

అవఘాతము సం. వి. అ. పుం. 1. కొట్టుట, తాడనము. 2. దెబ్బ. 3. దంచుట. 4. చంపుట.

అవఘాతి సం. విణ. (న్. నీ. న్.) 1. కొట్టువాఁడు. 2. దంపువాఁడు. 3. చంపువాఁడు.

అవఘుష్టము సం. విణ. (అ. ఆ. అ.) చాటఁబడినది.

అవఘూర్ణనము సం. వి. అ. న. తిరుగుడు, భ్రమణము.

అవఘూర్ణము సం. వి. అ. పుం—అవఘూర్ణనము.

అవఘోటితము సం. విణ. (అ. ఆ. అ.) చుట్టును కప్పఁబడినది, మఱుఁగుపఱుపఁబడినది.

అవఘోషణ సం. వి. ఆ. స్త్రీ—అవఘోషము.

అవఘోషణము సం. వి. అ. న—అవఘోషము.

అవఘోషము సం. వి. అ. పుం. చాటుట, చాటించుట.

అవఘ్రాణ(త)ము సం. విణ. (అ. ఆ. అ.) ఆఘ్రాణింపఁబడినది, మూర్కొనఁబడినది. వి. అ. న. ఆఘ్రాణించుట, మూర్కొనుట.

అవచక్షుఁడు సం. విణ. (అ. ఆ. అ.) నిందితమగు దానిని చెప్పువాఁడు.

అవచనము సం. విణ. (అ. ఆ. అ.) పలుకకుండునది, మాటాడనిది. వి. అ. న. 1. పలుకకుండుట. 2. నింద.

అవచనీయము సం. విణ. (అ. ఆ. అ) 1. చెప్పఁదగనిది. (అశ్లీలాదికము) 2. నింద్యము కానిది.

అవచయము సం. వి. అ. పుం. (పుష్పఫలాదులను) కోయుట, అపచయము.

అవచాటముగా క్రి. విణ. ద్రు. అకస్మాత్తుగా.

క. ఖరుఁడగుకంసునిపంపున, నరిగి తృణావర్తుఁ
డవని కవచాటముగా, సురకరువలియై బిస
బిస, నరు దరు దన ముసరి విసరి హరిఁ
గొనిపోయెఁ. భాగ. 10. పూ. 264.
(ప్రయోగాంతరములేదు.)

అవచాయము సం. వి. అ. పుం. (చేతి కందెడు పుష్పాదులను) కోయుట.

అవచారణము సం. వి. అ. న. (వైద్య) క్షారపాక విధి, క్షారములు వండునొకానొకపద్ధతి.

అవచితము సం. విణ. (అ. ఆ. అ.) 1. కోయఁబడినది (పుష్పాది) 2. ప్రోగుచేయఁబడినది.

అవచూడ(ల)కము సం. వి. అ. న. చామరము.

అవచూడ(ల)ము సం. వి. అ. పుం. 1. టెక్కెము క్రిందఁగట్టఁ బడినగుడ్డ 2. జెండానుండి అధోముఖముగా వ్రేలాడుకుచ్చు.

అవచూర్ణనము సం. వి. అ. న. 1. (గాయము, మొ. వానిపై) పొడిచల్లుట. 2. ఒకానొక రోగము. 3. నూఱుట, చూర్ణము చేయుట.

అవచూర్ణితము సం. విణ. (అ. ఆ. అ.) చూర్ణము చల్లబడినది (వ్రణాది)

అవచ్ఛదము సం. వి. అ. పుం. కప్పు, ముసుఁగు.

అవచ్ఛాదము సం—అవచ్ఛదము.

అవచ్ఛిన్నము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఛేధింపఁబడినది, త్రుంపఁబడినది. 2. వేఱుపఱుపఁబడినది, విడదీయఁబడినది. 3. (తర్క.) ఉపాధి, మున్నగువానిచేఁ దక్కినవానినుండి విశేషితమైనది; విశేషణాదులచే ప్రత్యేకింపఁబడినది. 4. మితియేర్పఱుపఁ బడివది, పరిమితముగాఁ జేయఁబడినది. (వ్రీహి ద్రోణావచ్ఛిన్నము = వ్రీహి ద్రోణముకొలతచే అవిచ్ఛిన్నమైనది, ద్రోణముచే కొలఁది యిడఁబడినది.)

అవచ్ఛురితము సం.విణ. (అ. ఆ. అ.) మిశ్రితము, కలిసినది. వి. అ. న. పెద్దనవ్వు, అట్టహాసము.

అవచ్ఛేదకము సం. విణ. (అ. దికా. అ.) 1. వేఱుపఱుచునది, ప్రత్యేకించునది. 2. కొలఁది యిడునది, మేర పెట్టునధి. 3. అవధారకము, నిర్ణయించునది. 4. వ్యాపించునది. వి. అ. పుం. 1. విశేషణము, విశేషలక్షణము. 2. ఎల్ల, మేర.

అవచ్ఛేదనము సం. వి. అ. న. 1. వేఱుపఱుచుట, ప్రత్యేకించుట. 2. కొలఁది యిడుట. 3. నిర్ణయించుట. 4. ఖండించుట.

అవచ్ఛేదము సం, వి. అ. పుం. 1. ఛేదనము, త్రుంచుట. 2. మితి యేర్పఱుచుట. 3. హద్దు. 4. వేఱుపాటు. 5. (తర్క) ఉపాధిమొదలగు వానిచే విశేషపఱుచుట. విశేషకరణము. 5. అవధారణము, నిర్ణయించుట. 6, భాగము, అవయవము. 7. విశేషలక్షణము, విశేషణము. 8. వ్యాపించుట, వ్యాప్తి.

అవచ్ఛేద్యము సం. విణ. (అ. ఆ. అ.) 1. వేఱుపఱుపఁ దగినది, ప్రత్యేకింపఁ దగినది. 2. కొలఁది యిడఁదగినది, మేర పెట్టఁ దగినది. 3. నిర్ణయింపఁ దగినది.

అవజయము సం. వి. అ. పుం. జయము, గెలుపు.

శ్లో. యేనేంద్ర లోకావజయాయ దృప్తః
(ప్రతస్థే). సం. రఘు. 6. 62.

అవజితి సం. వి. ఇ. స్త్రీ. విజయము, గెలుపు.

శ్లో...వః,,సుఖసంగినం ప్రతి సుఖావజితిః. సం.
కిరా. 6. 48.

అవజితుఁడు సం. విశే. (అ. ఆ. అ.) గెలువఁబడినవాఁడు, పరాజితుఁడు.

అవజ్ఞ సం. వి. ఆ. స్త్రీ. అవమానము.

అవజ్ఞాతము సం. విశే. (అ. ఆ. అ.) 1. అనాదరింపఁబడినది, తిరస్కరింపఁబడినది. 2. అవమానింపఁబడినది.

అవజ్ఞానము సం. వి. అ. న. 1. అనాదరము, తిరస్కారము. 2. అవమావము.

అవజ్ఞేయము సం. విశే. (అ. ఆ. అ.) 1. అనాదరింపఁదగినది, తిరస్కరింపఁదగినది. 2. అవమానపఱుపఁదగినది.

అవటకచ్ఛపము సం. వి. అ. పుం. గోఁతియలో నున్న తాఁబేలు; (దానివలె) లోకానుభవము లేనివాఁడు.

అవటము సం. వి. అ. పుం. 1. రంధ్రము. 2. గొయ్యి. 3. నూయి. 4. (దేహమునందు) కంఠమూలము, చంక మొదలగు పల్లపుభాగము. 5. పక్షిపిల్ల.

అవటి సం. వి. ఇ. ఈ. స్త్రీ. 1. రంధ్రము. 2. నూయి.

అవటీట సం. వి. ఆ. స్త్రీ. చప్పిడిముక్కు.

అవటీటము సం. వి. అ. న. ముక్కు అణఁగి యుండుట, ముక్కు చప్పిడిగా నుండుట.

అవటీటుఁడు సం. విశే. (అ. ఆ. అ.) చప్పిడిముక్కు గలవాఁడు.

అవటుఁడు సం. విశే. (అ. ఆ. అ.) ఐంద్రజాలికుఁడు; మాయచే జీవించువాఁడు.

అవటుజము సం. వి. అ. పుం. తలకు వెనుకటి భాగమందలి వెండ్రుక. శిశు. 10. 52.

అవటువు సం. వి. ఉ. పుం. ఉ. ఊ. స్త్రీ. 1. నేలలోని గోఁతియ. 2. నూయి. 3. ఒకానొక వృక్షము. 4. దేహమునందలి పల్లపుచోటు (కంఠమూలము, మొ.) 5. పెడతల, తలయొక్క వెనుకటిభాగము; ముచ్చిలిగుంట.

అవఠంత(గ)ము సం. వి. అ. పుం. అంగడివీథి, హట్టస్థానము.

అవడీనము సం. వి. అ. న. పక్షియొక్క అవరోహణగతి, పక్షి క్రిందికి దిగుట.

అవదు—అగడు. విశే.

(నీచము)

ఉ. పాయక ఱొమ్మునం దవదుఁ బాముల మోవను
వారికిం బనుల్, సేయను నేమి కారణము
సెప్పుము నాకుఁ బయోరుహాననా. భార.
ఆది. 2, 48.

అవణు—హావణు. వి. పొందు, ఒప్పిదము.

సీ. ముడిఁ బూలుసుట్టి కెంపులబొట్టు సవరించి
చెవుల ముత్తెపుఁబువ్వు లవణుపఱచి. రా.
వి. 5. 72. (అవణుపఱచు—పొందుపఱచు, అమర్చు.

అవత్ సం. (శతృ.) రక్షించుచున్న.

అవతంసము సం. వి. అ. పుం. న. 1. కర్ణభూషణము, 2. శిరోభూషణము. (ఇది 'పండితావతంసుఁడు' మున్నగు చోట్ల శ్రేష్ఠవాచకముగా నుపయుక్తమగును.)

అవతంసితము సం. విశే. (అ. ఆ. అ.) 1. అవతంసము కలది. 2. అవతంసముగాఁ జేయఁబడినది. (పుష్పాది)

అవతక్షణము సం. వి. అ. న. చెక్కుట.

అవతతము సం. విశే. (అ. ఆ. అ.) వ్యాప్తము.

అవతతి సం. వి. ఇ. స్త్రీ. వ్యాపించుట.

అవతప్తము సం. విశే. (అ. ఆ. అ.) 1. తపింపఁజేయఁబడినది. 2. తపించినది.

అవతమసము సం. వి. అ. న. 1. తక్కువచీఁకటి, కనుచీఁకటి. 2. చీఁకటి.

శ్లో. అవతమసభిదాయై భాస్వతః పృథగ్గతేన.
శిశు. 11. 57. (అవతమసము—తిమిరము.
మల్లి. వ్యా.)

అవతరణము సం. వి. అ. న. 1. (తీరాదులనుండి జలాదులందు) దిగుట. 2. అవతారము, దివ్యజన్మవిశేషము. 3. క్రిందికి దిగుట, వ్రాలుట. 4. దాఁటుట, 5. (నదిమొ, వానియందు దిగుటకై కట్టిన) మెట్టు. 6. రేవు. 7. అవతారిక. 8. భూతాదులు ఆవేశించుట. 9. వస్త్రాంచలము, చెఱఁగు.

అవతరణి సం. వి. ఈ. స్త్రీ. 1. పీఠిక, ఉపోద్ఘాతము. 2. పరిపాటి, అనుక్రమము.

అవతరణిక సం. వి. ఆ స్త్రీ.—అవతరణి.

అవతరము సం. వి. అ. పుం.—అవతరణము.

శ్లో. నిజత్రినేత్రావతరత్వబోధికాం.
సం. నైష. 1. 6. శిశు. 1. 43.

అవతరించు సం. అ. క్రి. 1. దేవతలు మనుష్యాద్యాకారములతో పుట్టు; పుట్టు.
మార్క. 2. 203.
2. దిగు.
వ. ...వాహనంబు నవతరించి కక్ష్యాంతరంబులు గడచి...ఉ. హరి. 1. 53.
(వాహనంబును—వాహనమునుండి)

అవతరిలు(ల్లు)—అవతరించు.
(పుట్టు)
తే. అతఁ డనూచానసంతతి నవతరిలియు.
పాండు. 3. 8.
వ. ...వారలు సప్తర్షులై యవతరిల్లిరి.
మార్క. 5. 104.

అవతల—ఆతల. వి. దే. (అవలి+తల)
(అవతలికి, అవతలివారు, మొ.)
1. తదనంతర ప్రదేశము; ఆవలియొడ్డు.
సీ. ...తనరును బారి మద్దరి యవతల, యాతల యావల యవ్వల యవలన. ఆం భా. 1. 155.
2. తదనంతర కాలము.

అవతాడనము సం. వి. అ. న. కొట్టుట.

అవతారణము సం. వి. అ. న. 1. దింపుట. 2. భూతాదులను ఆవేశింపఁ జేయుట. 3. గ్రంథప్రస్తావన, ఉపోద్ఘాతము.

అవతారము సం. వి. అ. పుం. 1. దిగుట 2. దేవతలు మనుష్యాద్యాకారములతో పుట్టుట. 3. దేవత లవతరించినపుడు తాల్చిన రూపము. 4. ప్రాదుర్భవించుట ('వసంతావతారసమయే' కాదం, 1. 'యౌవనావతారే' కాదం.)
5. దిగుచోటు, రేవు. 6. కోనేఱు, మొ. 7. గ్రంథాదులయవతారిక. 8. (నది, మొ.) దాఁటుట. 9. ప్రవేశము.
'పాషండపథావతారః' సం. దశకు.

అవతారి సం. విశే. (న్. ఈ. న్.) అవతరించువాఁడు.

అవతారించు సం. అ. క్రి.—అవతరించు.
దేవతలు మనుష్యాద్యాకారములతో పుట్టు.)
మ. వివిధాభిఖ్యల నొప్పు బ్రహ్మ మతఁ డుర్విన్ రంగధామాఖ్యమై, యవతారించె దదంఘ్రిమూలములు నీ కౌఁగాక యాధారముల్.
శ్రీరం. మా. 10. 103.

అవతారిక సం. వి. ఆ. స్త్రీ. గ్రంథాదిని రచింపఁబడు ప్రస్తావము, అవతరణిక,

అవతారితము సం. విశే. (అ. ఆ. అ.) దింపఁబడినది.

అవతీర్ణము సం. విశే. (అ. ఆ. అ.) 1. దిగినది. 2. ప్రవేశించినది. 3. అవతరించినది. (దేవతాదికము.) 4. దాఁటి వెళ్లినది. 5. దాఁటఁబడినది.

అవతోక సం. వి. ఆ. స్త్రీ. 1. గర్భస్రావము నొందిన స్త్రీ. 2. ఈచుకపోయినయావు.

అవత్తము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఖండింపఁబడినది. 2. ఈయఁబడినది.

అవత్రస్తము సం. విశే. (అ. ఆ. అ.) భయపడినది.

అవద విశే. (సం. అవద్యం.) నింద్యము; చెడ్డది, దుష్టము. (చూ. అవదగాకి.)

అవదంశము సం. వి. అ. పుం. ఊరుఁగాయ, నంజుకొనెడువస్తువు.

అవదగాకి విశే. (అవద + కాకి.) పలుగాకి, దుష్టుఁడు.
క. ...ఏమ,య్య నరేంద్ర కన్నులారం, గనుఁగొంటివె వీనియవదగాకితనంబుల్. కువల. 2. 77.
వ. అని రోషపరుషవచనంబులం గినియుచు గృహంబునకుం గొనిపోయి యయ్యవదగాకిఅంకుటాలిం గాలం గేలం బొడిచి. వేం. పంచ. 1. 254
చ...అయ్యవదగాకి మునుం గెడలింప కూర్జిత, క్షుర మొకటిచ్చె గాజురోద సూక్ష్మతరార్తగవంబు గప్పఁగఁ. వేం. పంచ. 1. 269.

అవదత్తము సం. విణ. (అ. ఆ. అ.) ఈయఁబడినది.

అవదరణము సం. వి. అ. న. (కులుపు, మొ) పగులుట.

అవదాఘము సం. వి. అ. పుం. 1. వేఁడిమి. 2 నిదాఘము, వేసవి.

అవదాతము సం. విణ. (అ. ఆ. అ.) 1. మనోజ్ఞము, ఇంపయినది. 2. తెల్లనిది. 3. పసుపుపచ్చనిది. 4. దోషరహితము. 5. ఖండింపఁబడినది. వి. అ. పుం. 1. తెల్లన. 2. పసుపుపచ్చన.

అవదానము సం. వి. అ. న. 1. అపదానము, ప్రశస్తమైన పూర్వకృత్యము. 2. శూరకృత్యము. 3. ఖండనము. 4. ఖండము, ముక్క. (హృదయాద్యవదానానాం-శారీరభాష్యము) 5. శుద్ధిచేయుట, 6. వట్టివేరు.

అవదాయము మి. వి. (జూదమందరి) తప్పుడాట. (చి ని.)

సీ. పలుకదు రోషించి పడనిపాసికలతో నవదాయ మైనను నాడుఁగాని ఉ, హరి. 3. 124.

అవదారణము సం. వి. అ న. 1. చీల్చుట. 2. గడ్డపాఱ. 3. గుద్దలి.

అవదారితము సం. విణ. (అ, ఆ. అ.) చీల్పఁబడినది.

అవదాహము సం. వి. అ. న—తాపమును పోఁగొట్టునది-వట్టివేరు. ('అవదాహేష్టకాపథే' అని అమరము. ఇట – 'అవదాహేష్టము + కాపథము' అనికొందఱు.) పుం. 1. వేఁడిమి 2. కాల్చివేయుట.

అవదీర్ణము సం. విణ. (అ. ఆ. అ.) 1. చీల్పఁబడినది, పగులఁగొట్టఁబడినది. 2. కరఁగింపఁబడినది. 3 కలఁత పెట్టఁబడినది. (భయావదీర్ణః. సం. భార.)

అవదోహము సం. వి. అ. పుం. 1, పాలుపితుకుట. 2. పాలు, క్షీరము.

అవద్యము సం. విణ. (అ. ఆ. అ.) 1. నిందింపఁదగినది. 2. అధమము.

అవద్యోతనము సం. వి. అ. న. 1. ప్రకాశించుట. 2. ప్రకాశింపఁజేయుట; స్పష్టపఱుచుట. 3. కాంతి.

అవద్యోతి సం. విణ. (న్. నీ. న్.) 1. ప్రకాశించువాఁడు. 2. ప్రకాశింపఁజేయువాఁడు; స్పష్టపఱుచువాఁడు.

అవధరించు సం. అ. క్రి. సావధానుఁడగు, శ్రద్ధవహించి యుండు.

క. సర్వేశ్వర వినిపించెద. సర్వము విన నవధరింపు. దశా. 2. 81.

స. క్రి. 1 చిత్తగించు, దయతోవిను.

వ. ఏమన నెంతవారి మవధరింపుము. మార్క. 1. 87.

2. తలఁచు.

వ. కన్యకం బితృపరాధీన నగుట దేవర చిత్తంబున నవధరింప వలయు. హర. 4. 87.

3. ధరించు, తాల్చు.

సీ. నవపింఛమయభూష లవధరించి నటించు... మనుచ. 3. 19.

4. ఒనర్చుకొను, చేసికొను.

గీ. అనుదినంబును దలగడు గవధరించు. శుక. 2. 434.

5. (గ్రంథాదులు) రచించు.

గీ. బాలసఖుఁడవు శైవప్రబంధ మొకటి, యవధరింపుము నాపేర నంకితముగ. హర. పీఠి. 12.

అవధాతవ్యము సం. విణ. (అ. ఆ. అ.) శ్రద్ధతో గ్రహింపఁదగినది.

అవధానము సం. వి. అ. న. మనస్సు ఇతరవిషయములనుండి మఱలి యొక విషయముపై నిలిచియుండుట, ఎచ్చరిక, ఏకాగ్రత. (ఉదా: సావధానము, శతావధానము, మొ.)

అవధాని సం. విణ (న్. నీ. న్.) అవధానముకలవాఁడు.

అవధానీయము సం—అవధాతవ్యము.

అవధాయకుఁడు సం. విణ. (అ. యికా. అ.) ఏకవిషయముననే మనస్సు నిలుపువాఁడు.

అవధారకము సం. విణ. (అ. రికా. అ.) నిర్ణయించునది.

అవధారణ సం. వి. ఆ. స్త్రీ—అవధారణము.

అవధారణము సం. వి. అ. న. నిర్ణయము, నిశ్చయించుట.

అవధారణీయము సం. విణ. (అ. ఆ. అ.) 1. అవధారణము చేయుటకు యోగ్యమయినది. 2. అవధారణము చేయుటకు శక్యమయినది.

అవధారము సం. వి. అ. పుం. నిశ్చయము.

అవధారితము సం. విణ. (అ. ఆ. అ.) నిర్ణయింపఁబడినది.

అవధారు అవ్య. (సం. అవధారయ. క. అవధారు.) అవధరింపుము, వినుము. (హెచ్చరించుటను దెలుపును.

సీ. అవధారు దేవ మధ్యాహ్నసంధ్యావేళ దిన
యౌవనంబు దోఁతెంచె నిపుడు. నైష. 8. 91, 8. 120. ఉ. రా. 5. 282.

చ. ..మ్రొక్కులిడి స్వామి పరా కవధారు
దేవ హెచ్చరిక యటంచు... దశా. 1. 233.

అవధార్యము సం.—అవధారణీయము.

అవధి సం. వి. ఇ. పుం. 1. అవధానము, చిత్తైకాగ్రత. 2. (దేశకాలములందు) మేర, హద్దు. (మఱియు పూర్వసీమయందును పరసీమయందును—అనగా 'మొదలుకొని, వఱకు' అను నర్థములందు—వర్తించును.)

శ్లో. గ్రాసావధి విమోక్షాంతం – గ్రాసకాలం
సమారభ్య జపేన్మోక్షావధి ప్రియే.

3. కాలము. 4. బిలము. 5. శ్రమము, కష్టము. (ఈ యర్థము ఆంధ్ర ద్రావిడ కర్ణాటక భాషలయందే కలదు–(చూ. అవధిఁబెట్టు.)

అవధిఁబెట్టు స. క్రి. శ్రమపెట్టు, చిక్కుపెట్టు, ఆయాసపెట్టు.

మ. ...మందంచు మ్రానెల్లఁ దేనవధిం బెట్టిన
సత్యవీవు...ఆము. 5. 74.

అవధిఁబోవు అ. క్రి. 1. కష్టపడు, శ్రమపడు.

ఆ. తండ్రి నీవు నాకు దయతోడ నిచ్చిన, వరము
చిత్తగించి వలయు తెఱఁగు. సమయసము
చితముగ సమకట్టుమయ్య యీ, రాకుమారు
లవధిఁబోక యుండ. భార. విరా. 1. 181.
(భా. ల. వ్యా. పాఠము-అవిధి అనిముద్రితము)

2. నశించు, చచ్చు.

గీ. అకట ప్రద్యుమ్నుఁ డాకంగి నవధిఁబోయె,
నదయుఁడైనవిధాతచే నసురచెయిది, నను
పమాకారుఁ డవికారుఁ డట్టివట్టి, బ్రదికె
నే నింతకును నింతబంటు గాఁడె. హరి.
ఉ. 3. 202.

3. వ్యర్థమగు.

సీ. కలయంగ నడవిలోఁగాచిన వెన్నెలపై
చారుహాసంబు లవధిఁబోవ,... గీ. సిగ్గువో
యిరి యచ్చర చెలువ లెల్ల. నృసిం. 2. 90.

అవధీరణ సం. వి. ఆ. స్త్రీ.—అవధీరణము.

అవధీరణము సం. వి. అ. న. అనాదరము, తిరస్కారము.

అవధీరి సం. విణ. (న్. ఈ. న్.) పాటింపనిది, అనాదరము చూపునది.

అవధీరితము సం. విణ. (అ. ఆ. అ.) తిరస్కరింపఁబడినది, ఆదరింపఁబడనిది.

అవధూకుఁడు సం. విణ. (అ. ఆ. అ.) భార్య లేనివాఁడు.

అవధూతము సం. విణ. (అ. ఆ. అ.) 1. కదల్పఁబడినది. 2. ఎగురఁగొట్టఁబడినది. 3. నశింపఁజేయఁబడినది.

అవధూతుఁడు సం. వి. అ. పుం. కేవల బ్రహ్మనిష్ఠతో వర్ణాశ్రమాదులను విడిచినసన్యాసి. (అవధూత—అనివాడుక.)

అవధూననము సం. వి. అ. న. 1. కదల్పుట; జాడించుట. 2. ఒకవిధమైన చికిత్స. (సుశ్రుతము.)

అవధూపితము సం. విణ. (అ. ఆ. అ.) ధూపద్రవ్యములచే పరిమళింపఁజేయఁబడినది.

అవధూల(శ)నము సం. వి. అ. న. కుఱుపువైరసి యినుకుటకై పొడి చల్లుట.

అవధృతము సం. విణ. (అ. ఆ. అ.) 1. నిశ్చయింపఁబడినది. 2. వినఁబడినది. 3 ధరింపఁబడినది.

అవధేయము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఉంపఁదగినది, స్థాపింపఁదగినది. 2. శ్రద్ధయుంపఁదగినది. 3. తెలిసికొనఁదగినది. వి. అ. న. అవధానము, శ్రద్ధ.

అవధ్యము సం. విణ. (అ. ఆ. అ.) వధింపరానిది.

అవధ్వంసనము సం. వి. అ. పుం. (వ్రణాదులపై) పొడి చల్లుట. 2. వదలిపెట్టుట. 3. నిందనము, దూఱుట. 4. నాశము.

అవధ్వస్తము సం. విశే. (అ. ఆ. అ.) 1. నశించినది. 2. పొడిచల్లఁబడినది (వ్రణాది.), 3. విడువఁబడినది. 4. నిందింపఁబడినది.

అవనతము సం. విశే. (అ. ఆ. అ.) 1. అధోముఖమైనది, వంగినది. 2. అణఁగినది. 3. ప్రణతము, మ్రొక్కినది.

అవనతి సం. వి. ఇ. స్త్రీ. 1. వంగుట, (సూర్యచంద్రాదులు) వ్రాలుట. 2. అడఁకువ. 3. ప్రణామము, మ్రొక్కు.

అవనద్ధము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఖచితము, చెక్కఁబడినది.

శ్లో. ...వలయావనద్ధ, తామ్రాశ్మరశ్మిచ్ఛురితైర్నఖాగ్రైః. శిశు. 3. 7.

2. కూర్పఁబడినది, గ్రువ్వఁబడినది.

శ్లో. స్రగవనద్ధమనోరమపల్లవాః. శిశు, 6. 53.

3. వేష్టితము. చుట్టఁబడినది.

'తాంబూలీలతావనద్ధ పూగఖండ మండితైః.' కాదం.

6. కప్పఁబడినది.

శ్లో. చర్మావనద్ధం (శరీరము). మను. 6. 76.

వి. అ. న. (చర్మముతో మూసిన) మృదంగాది వాద్యము, ఆనద్ధము.

అవనము సం. విశే. (అ. ఆ. అ.) కాపాడునది, రక్షకము. వి. అ. న. 1. రక్షణము, కాపాడుట. 2. తృప్తిపఱచుట. 3. తృప్తి. 4. ఇచ్ఛ, కోరిక.

అవనమ్రము సం.—అవనతము.

అవనయనము సం. వి. అ. న. పడఁద్రోయుట.

అవనయము సం. వి. అ. పుం.—అవనయనము.

అవనాట సం. - అవటీట.

అవనాటము సం- - అవటీటము.

అవనాటుఁడు సం. - అవటీటుఁడు.

అవనామకము సం. విశే. (అ. మికా. అ.) వంచునది; అణఁచునది.

అవనామము సం. వి. అ. పుం. 1, అవనతి, వంగుట. 2. వంగి నమస్కరించుట. 3. వంచుట.

అవనామి సం. విశే. (న్. నీ. న్.) 1. వంగువాఁడు, 2. నమస్కరించువాఁడు.

అవనాయకము సం. విశే. (అ. యికా. అ.) క్రిందఁబడఁద్రోయునది.

అవనాయము మి. వి. అన్యాయము. (చి. ని.)

అవనాయము సం.—అవనయము.

అవనాహము సం. వి. అ. పుం. (చర్మాదులతో) కట్టుట, మూయుట.

అవని సం. వి. ఇ, ఈ. స్త్రీ. భూమి, నేల.

అవనిక్తము సం. విశే. (అ. ఆ. అ.) 1, క్షాళితము కడుగఁబడినది. 2. పరిశుద్ధి చేయఁబడినది.

అవని(నీ)ధరము సం. వి. అ. పుం. పర్వతము.

అవని(నీ)ధ్రము సం. వి. అ. పుం. పర్వతము.

అవని(నీ)పతి సం. వి. ఇ. పుం. రాజు.

అవని(నీ)రుహము సం. వి. హ్, అ. పుం. చెట్టు.

అవనీయము సం. విశే. (అ. ఆ. అ,) రక్షింపఁదగినది.

అవనేజనము సం. వి. అ. న. 1. కడుగుట, ప్రక్షాళనము. 2, శ్రాద్ధమందు పిండదానమునకై కుశలుపఱచి వానిని జలముతో తడుపుటయను సంస్కారము.

అవపతనము సం. వి. అ. న. 1. దిగుట. 2. క్రిందఁబడుట.

అవపన్నము సం. విశే. (అ. ఆ. అ.) 1. (కేశకీటాది) సంపర్కముచే దూషితము (అన్నాది). 2. పడినది. 3. దిగినది, వ్రాలినది.

అవపాటిక సం. వి. అ. స్త్రీ. లింగరోగవిశేషము. (ఇందు పురుషుని గుహ్యాంగము చివర పగులును.)

అవపాడి — అపపాడి.

క. అధికారిచయముఁ దత్త, ద్విధముల నవపాడి
చేసి వివిధధనంబుల్, వృథగతి వాకొక్క
వెరపున, నధిపతికిం జెప్ప కంతకంతకుఁ
జెఱిచెన్. దశకు. 11, 116.

అవపాతనము సం. వి. అ. న. క్రిందఁబడఁద్రోయుట, నేలఁ గూల్చుట.

అవపాతము సం. వి. అ. పుం. 1. క్రిందఁ బడుట, అధఃపతనము. 2. పడఁద్రోయుట, పాతనము. 3. దిగుట, 4. పైఁబడుట. (ఉదా:-శస్త్రావపాతము) 5. పక్షితటాలున వ్రాలుట. 6. పల్లము, గోయి. 7. ఓదము, ఏనుఁగులోనగువానిని బట్టునపుడవి పడుటకై త్రవ్వి మీఁద తేలికైన కఱ్ఱలను కంపలను పలుచగాకప్పియాపైని కొంచెము మట్టి పఱచి నేలమట్టముగాఁ జేసినపల్లము.

అవపాత్రితుఁడు సం.—అపపాత్రితుఁడు

అవపాత్రుఁడు సం. - అపపాత్రుఁడు.

అవపాశితము సం. విశే. (అ. ఆ. అ.) చుట్టును పాశము (త్రాడు) కలదిగాఁ జేయఁబడినది, త్రాటిచేఁ గట్టఁబడినది.

అవపీడన సం. వి. ఆ. స్త్రీ.—అవపీడనము.

అవపీడనము సం. వి. అ. న. 1. నలుపుట. 2. పిండుట. 3. బాధించుట. 4. (వైద్య) తుమ్మును పుట్టించుమందు- నస్యవిశేషము.

అవపీడము సం. వి. అ. పుం. 1. బాగుగానలుపుట. 1. నాసికాచికిత్సాభేదము. 3. తుమ్మును కలిగించుమందు.

అవపూర్ణము సం. విశే. (అ. ఆ. అ.) నిండినది.

అవబంధము సం. వి. అ. పుం. 1. కనుఱెప్పలకుఁ గలుగునొకదెవులు. 2 నలుగడల బంధించుట.

అవబాధ సం. వి. ఆ. స్త్రీ. 1. మిక్కిలిబాధ. 2. ప్రతిబంధము, అడ్డపాటు.

అవబాహుకము సం. వి. అ. పుం. మూఁపునందుఁ గలుగు నొక వాయురోగము.

అవబుద్ధము సం. విశే. (అ. ఆ. అ) 1. తెలియఁబడినది, జాతము. 2. ఎఱిఁగినది; తెలిసినది.

అవబోధకుఁడు సం. విశే. (అ. ధికా. అ.) 1. తెలుపునట్టివాఁడు, బోధించువాఁడు. 2. మేలుకొలుపువాఁడు. వి. అ. పుం. 1. సూర్యుఁడు. 2. రాజులను మేలుకొలుపు స్తుతి పాఠకుఁడు. 2. ఉపాధ్యాయుఁడు, గురువు.

అవబోధనము సం. వి. అ. న. —అవబోధము.

అవబోధము సం. వి. అ. పుం. 1. మేలుకొని యుండుట, జాగరణము. 2. తెలివి, వివేకము. 3. బోధించుట, తెలుపుట. 4. మేలుకొనుట.

అవభంగము సం. వి. అ. పుం. 1. విఱుచుట; చెఱుపుట.

శ్లో. మానావభంగనిపుణం త్వమమోఘశస్త్రం.
విక్రమో. 4. 14.

2. విఱుగుట; చెడుట.

అవభంజనము సం. వి. అ. న. 1. విఱుచుట, చీల్చుట. 2. చెఱుపుట.

అవభాషణము సం. వి. అ. న. 1, మాటాడుట, 2. చెప్పుట, కథనము.

అవభాసకము సం. విశే. (అ. సికా. అ.) 1. వెలిఁగించునది, ప్రకాశకము. 2. తోఁపించునది, స్ఫురింపఁ జేయునది. వి. అ. న. పరమాత్మ.

అవభాసము సం. వి. అ. పుం. 1 జ్ఞానము, తెలివి. 2. ప్రకాశము, వెలుఁగు. 3. సాక్షాత్కారము, ప్రత్యక్షమగుట. 4, మిథ్యాజ్ఞానము, ఒకటి మఱియొక రూపమునఁ దోఁచుట.

అవభాసి సం. విశే. (న్. నీ. న్.) ప్రకాశించువాఁడు.

అవభాసితము సం. విశే. (అ. ఆ. అ.) 1. ప్రకాశింపఁజేయఁబడినది. 2. స్పష్టపఱుపఁబడినది, తెలుపఁబడినది.

అవభుగ్నము సం. విశే. (అ. ఆ. అ.) 1. వంగినది, వంకరయైనది. 2. ముడిఁగినది.

అవభృథము సం. వి. అ. పుం. 1. యజ్ఞముకడపట న్యూనాతిరిక్తదోషపరిహారార్థము చేయు కర్మము. 2. యజ్ఞమున కంగమై దానికడపటఁ జేయఁబడుస్నానము. 3. యజ్ఞసమాప్తియందు యాజకుఁడును యజ్ఞపరికరములును స్నానముచేత నొందుశుద్ధి.

అవభ్రట సం—అవటీట.

అవభ్రటము సం—అవటీటము.

అవభ్రటుఁడు సం—అవటీటుఁడు.

అవమంత సం. విశే. (ఋ. త్రీ. ఋ.) అవమాని.

అవమంతవ్యుఁడు సం. విశే. (అ. ఆ. అ.) అవమానింపఁదగినవాఁడు.

అవమంథము సం. వి. అ. పుం. (వైద్య) లింగరోగభేదము

అవమతము సం. విశే. (అ. ఆ. అ.) అవమానింపఁబడినది, తిరస్కృతము.

అవమతి సం. వి. ఇ. స్త్రీ. అవమానము, తిరస్కారము, అనాదరము.

అవమతించు సం. స. క్రి. అవమానపఱుచు.

గీ....అసురుల నవమతింప, సురల కమృతంబు
నొప్పింప...హర. 6. 98.

అవమము సం. విశే. (అ. ఆ. అ.) 1. అధమము, తక్కువది. 2. మూఁడు తిథులు కలిసినది, తిథిత్రయస్పర్శము కలది (దినము).

అవమర్దనము సం. విశే. (అ. ఆ. అ.) 1. పీడించునది. 2. నలఁగఁగొట్టునది. వి. అ. న. 1. పిసుకుట, ఒత్తుట. (హస్తపాదావమర్దనం. సం. పంచ. 1.) 2. బాధ, పీడ.

అవమర్దము సం. వి. అ. పుం. 1. నలఁగఁగొట్టుట. 2. ఒత్తుడు గలిగించుట. 3. శత్రురాష్ట్రమునకుఁ గలిగించు రాయిడి; రాయిడి. 4. చంపుట. ఉ. చ. 5. 8.

అవమర్యాద సం—అమర్యాద.

అవమర్శము సం. వి. అ. పుం. 1. స్పర్శము. 2. విమర్శము, ఆలోచన. 3. నాటకమున పంచసంధులలో నొకటి.

అవమానన సం. వి. ఆ. స్త్రీ—అవమాననము.

అవమాననము సం. వి. అ. న. అవమానము చేయుట, తిరస్కరించుట.

అవమాననీయుఁడు సం. విశే. (అ. ఆ. అ.) అవమానింపఁ దగినవాఁడు.

అవమానపడు అ. క్రి. (√అవమానము) అవమానము నొందు. (చూ. అవమానపాటు.)

అవమానపాటు వి. (అవమానపడు) అవమానపడుట, భార. ఉద్యో. 4. 257.

అవమానపెట్టు స. క్రి. (అవమానము) అవమానించు.

సీ....సాధ్విఁ బాంచాలి నార్యజనములు గనుఁ
గొన సభలోన నవమానపెట్టినతులువ ...
భార. స్వ. 5.

అవమానము సం. వి. అ. పుం. అగౌరవము, అనాదరము.

అవమాని సం. విశే. (న్. నీ. న్.) అవమానించువాఁడు.

అవమానించు సం. స. క్రి. అవమానపఱుచు.

వ. అగ్రజు నవమానించువాఁడు క్రౌంచయోని
జాతుం డగు...మార్క. 2. 115.

అవమానితము సం. విశే. (అ. ఆ. అ.) అవమానింపఁబడినది.

అవమాన్యుఁడు సం—అవమంతవ్యుఁడు.

అవమార్జనము సం. వి. అ. న. 1. ప్రక్షాళనము, కడుగుట. 2. కడుగుటకైన జలాదికము.

అవమూర్ధుఁడు సం. విశే. (న్. న్, ఆ. ర్ధ్నీ, న్.) -వంగినతల గలవాఁడు-తల వంచుకొనినవాఁడు.

అవమోచనము సం. వి. అ. న. విడుదల, విమోచనము.

అవయము విశే. అనువైనది, ఉచితము.

సీ. శృంగార రాజ్యలక్ష్మికి ...గీ.... పొలఁతు
లొండు, లవయవంబుల కన్నింటి కవయ
మైన, పసదనంబులు నూల్కొల్పి భావ
మెసఁగఁ, జేసిరి ... కు. స. 9. 212.
(ప్రయోగాంతరము మృగ్యము)

అవయవము సం. వి. అ. పుం. 1. అంగము (దేహము యొక్క కరచరణాది). 2. సముదాయము యొక్క ఏకదేశము, మొత్తములోని యొక భాగము. 3. (తర్క) అనుమితికి సాధనమైన పంచవాక్యములలో నొకటి. (అవయవములు-ప్రతిజ్ఞ, హేతువు, ఉదాహరణము, ఉపనయము, నిగమనము-అని అయిదు విధములు,) 4. సాధనము, ఉపకరణము. 5. ఒకానొక తర్కగ్రంథము.

అవయవార్థము సం. వి. అ. పుం. వ్యుత్పత్త్యర్థము.

అవయవి సం. విశే. (న్. నీ. న్.) అవయవములు గలది.

అవర సం. వి. ఆ. స్త్రీ. పశ్చిమదిక్కు.

అవరజ సం. వి. ఆ. స్త్రీ. 1. చెల్లెలు. 2. శూద్రస్త్రీ.

అవరజుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. పిన్నవాఁడు, వెనుకఁ బుట్టినవాఁడు. 2. తక్కువపుట్టుకవాఁడు, తక్కువవాఁడు. వి. అ. పుం. 1. తమ్ముఁడు, అనుజుఁడు. 2. శూద్రుఁడు.

అవరతము సం. విశే. (అ. ఆ. అ.) ఆఁగినది, ఉడిగినది.

అవరతి సం. వి. ఇ. స్త్రీ. 1. విరామము. 2. నివృత్తి.

అవరము సం. విశే. (అ. ఆ. అ) 1. చిన్నది. 2. (దేశమందును కాలమందును) పిమ్మటిది. 3. (సంఖ్యయందుఁగాని పరిమితియందుఁగాని) తక్కువైనది, న్యూనము. 4. అధమము, నీచము. (వ్యతి. ఉత్తమము.) 5. కడపటిది, చరమము. (వ్యతి. ప్రథమము.) 6. పడమటిది. 7. అత్యంత శ్రేష్ఠము, మిక్కిలి మంచిది. వి. అ. న. ఏనుఁగు వెనుక పాదము, అపరము.

అవరవర్ణుఁడు సం. వి. అ. పుం. శూద్రుఁడు.

అవరార్ధ్యము సం. విశే. (అ. ఆ. అ.) న్యూనము, అల్పము.

అవరీణము సం. విశే. (అ. ఆ. అ.) తిరస్కరింపఁబడినది, ధిక్కరింపఁబడినది.

అవరుగ్ణము సం. విశే. (అ. ఆ. అ.) 1. విఱుపఁబడినది. 2. తెవులుగొంటు.

అవరుద్ధము సం. విశే. (అ. ఆ. అ.) 1. అడ్డగింపఁబడినది. 2. చెఱయందుంపఁబడినది. 3. ప్రచ్ఛన్నము, మాఱువేషము వేసికొనినది.

అవరుద్ధి సం వి. ఇ. స్త్రీ. 1. ముట్టడించుట. 2. అడ్డగింత.

అవరూఢము సం. విశే. (అ. ఆ. అ.) 1. దిగినది. 2. పెల్లగింపఁబడినది.

అవరూపము సం. విశే. (అ. ఆ. అ.) రూపు చెడినది.

అవరోచకము సం. వి. అ. పుం. జఠరాగ్ని దీపనములేమి, ఆఁకలిలేమి, అజీర్ణరోగము.

అవరోధకము సం. వి. అ. న. కంచె.

అవరోధకుఁడు సం. విశే. (అ. ధికా. అ.) 1. అడ్డుపెట్టువాఁడు 2. ముట్టడించువాఁడు. వి. అ. పుం. కావలివాఁడు.

అవరోధనము సం. వి. అ. న. 1. అడ్డపెట్టుట, నిరోధము. 2. ప్రతిబంధము, విఘ్నము. 3. ముట్టడించుట. 4. రహస్యస్థలము, అంతఃపురము. 5. అంతఃపురస్త్రీ, రాణి.

అవరోధము సం. వి. అ. పుం. 1. నిరోధము. అడ్డగింత. 2. అంతఃపురము, 3. అంతఃపురస్త్రీజనము. 4. ముట్టడి. 5. చెఱ, బందె.

అవరోధాయనము సం. వి. అ. న. అంతఃపురము.

అవరోధి సం. విశే. (న్. ని. న్.) 1. అడ్డగించువాఁడు. 2. ముట్టడించువాఁడు.

అవరోధించు సం. స. క్రి. 1. నిరోధించు, అడ్డగించు

మ. అవరోధించెను వింధ్యభూధరము బ్రధ్నాధ్వంబు... కాశీ. 1. 118.

2. ముట్టడించు.

వ. ...ధార్తరాష్ట్రు లనేకనృపకుమార సహితులై పాంచాలుపురం బవరోధించిన... భార. ఆది. 6. 69.

మ. అవధా రయ్య దశాననుండు సబలుండై
నేఁడు నాపట్టనం, బవరోధించినవాఁడు
తమ్ముఁడును దోడైనాఁడు ... ఉ. రా. 4. 282.

అవరోధిక సం. వి. ఆ. స్త్రీ. అంతఃపురస్త్రీ.

అవరోధికుఁడు సం. వి. అ. పుం. అంతఃపురపు కావలివాఁడు, కంచుకి.

అవరోపణము సం. వి. అ. న. 1. దింపుట. 2. తగ్గించుట. 3. పెల్లగించుట, ఉత్పాటనము.

అవరోపితము సం. విశే. (అ. ఆ. అ.) 1. పెల్లగింపఁబడినది, ఉత్పాటితము. 2. తగ్గింపఁబడినది.

శ్లో. ఇతరేష్వాగమాద్ధర్మః పాదశ స్త్వవరోపితః,
చౌరికానృతమాయాభిర్ధర్మశ్చాపైతి పాదశః
మను. 1, 82,

3. దింపబడినది.

అవరోహణము సం. వి. అ. న దిగుట, అవతరణము

అవరోహము సం. వి. అ. పుం. దిగుట, అవతరణము; స్వరాదికము దిగుట. 2. చెట్టును అల్లుకొని మొదటనుండి చివరకు ప్రాఁకుతీఁగ. (తిప్పతీఁగ. మొ.) 3. మఱ్ఱిలోనగువాని యూడ. 4. స్వర్గము. (పుణ్యపురుషులు దీనినుండి భోగావసానమున దిగుదురు.)

అవరోహశాఖి సం. వి. న్. పుం. మఱ్ఱి (వృ.వి.),

అవరోహి సం. విశే. (న్. నీ. న్.) దిగునది. వి. న్. పుం. మఱ్ఱి (వృ.వి.).

అవరోహిక సం. వి. ఆ. స్త్రీ. అశ్వగంధ, పెన్నేరు (వృ. వి.).

అవరోహిణి సం. వి. ఈ. స్త్రీ. (జ్యోతి) ఉచ్చ భాగమునుండి భ్రష్టమైన గ్రహముయొక్క దశ.

అవర్ణము సం. విశే. (అ. ఆ. అ.) వర్ణము లేనిది. వి. అ. పుం. 1. అపవాదము, నింద, 2. 'అ' యనెడి అక్షరము.

అవర్తనము సం. విశే. (అ. ఆ. అ.) జీవనాధారము లేనిది. వి. అ. న. 1. జీవనాధారము లేమి. 2. ఉనికిలేమి, అభావము.

అవల—ఆవల. వి.

(దేశమునందు అనంతరము)

గీ. అరిగి రవలకుఁ జతురంతయానధరులు.
నైష. 5. 87.

వి. (కాలమునందు అనంతరము)

క. విని నవ్వుచు రాముఁ డవల వింశతిభుజుఁ
డున్, ధనవిభుఁడును బోరినవిధ, మనఘా
వినవలతు...ఉ. రా. 2. 332.

(వెలుచోటు, ఇతరస్థలము)

క. నవలా నవలావణ్యం, బవల నిఁకేచెలికిఁ
గలదె యభినుతి సేయన్. ఇందు. 5. 111.

విశే. (అవతలిది, అన్యము, ఇతరము)

చ. ...భూమి కొంతవలికి నిచ్చుచుంట. ...
ఆము. 4. 248. (అవలికి-ఆవలివానికి.)

సీ. ఒక్కయంగమె మున్ను చిక్కలో భావించి
యది దృఢం బగుటయు నవలియంగకము
...ఆము. 3. 86.

అవలఁజను—దూరమగు; నశించు.

(గోపోషణమున తపోనిష్ఠ తగ్గినమునివర్ణనము) (గోవునకు) సీ. సడలంగ మెడరజ్జు గడు వడి నిడుతమి నక్షసూత్రావృత్తి యవలఁజనియె. పాండు 5. 238.

అవలంబకుఁడు సం. విశే. (అ. ఇకా. అ.) అవలంబించువాఁడు.

అవలంబనము సం. వి. అ. న. 1. చేపట్టుట. 2. ఊఁత, పట్టు (దండాది.) 3, ఆశ్రయము, ప్రాపు.

అవలంబనీయము సం. - అవలంబితవ్యము.

అవలంబమానము సం. విశే. (అ. ఆ. అ.) అవలంబించుచున్నది.

అవలంబము సం. వి. అ. పుం. 1. వ్రేలుట. 2. ఆశ్రయము, ప్రాపు. 3. పట్టు, ఊఁత (దండాది.). 4. ఆశ్రయణము సాహాయ్యము.

అవలంబి సం. విశే. (న్. నీ. న్.) 1. ఆశ్రయించునది. 2. ఊఁతగొనునది. 3. వ్రేలాడునది. 4. దిగినది. అవతీర్ణము.

అవలంబించు సం. స. క్రి. 1. గ్రహించు, చేపట్టు. (ఉదా: ఆమత మవలంబించిరి.)

2. పూను.

(కామక్రోధాదులు) క. ధైర్యం, బవలంబించిన నరుఁ జేరవు...భార. శాం. 3. 428.

అవలంబిత సం. విశే. (ఋ. త్రీ. ఋ.) అవలంబించువాఁడు.

అవలంబితము సం. విశే. (అ. ఆ. అ.) ఆశ్రయింపఁబడినది. 2. గ్రహింపఁబడినది, చేపట్టఁబడినది. 3. వ్రేలాడునది. 4. దిగినది, అవతీర్ణము.

అవలంబితవ్యము సం. విశే. (అ. ఆ. అ.) అవలంబింపఁ దగినది.

అవలంబిష్యమాణము సం. విశే. (అ. ఆ. అ.) 1. అవలంబింపఁ బోవునది. 2. అవలంబింపఁ బడఁ బోవునది.

అవలంబ్యము సం. — అవలంబితవ్యము.

అవలక్షణము సం. వి. అ. న. దుర్లక్షణము.

అవలక్షము సం. విశే. (అ. ఆ. అ.) వలక్షము. తెల్లనిది. వి. అ. పుం. తెలుపు.

అవలగ్నము సం. విశే. (అ. ఆ. అ.) తగులుకొనినది. వి. అ. పుం. న. నడుము.

అవలిప్తము సం. విశే. (అ. ఆ. అ.) 1. పూయఁబడినది. 2. గర్వించినది.

అవలీఢము సం. విశే. (అ. ఆ. అ.) 1. నాకఁబడినది. 2. తినఁబడినది. 3. వ్యాప్తము. (నవయౌవనావలీఢావయవా. సం. దశకు.) వి. అ. పుం. గుఱ్ఱమున కుండెడు ఒకవిధమగుసుడి.

అవలీల సం. వి. ఆ. స్త్రీ. చులుకన, అనాయాసము.

అవలుంచనము సం. వి. అ. న. 1. ఛేదనము. 2. పెకల్చుట, ఉత్పాటనము. 3. వెండ్రుకలు మొదలగువానిని ముడుపకుండుట, విరియఁబోయుట. 4. తొలఁగించుట.

అవలుంచితము సం. విణ. (అ. ఆ. అ.) 1. పెకల్పఁబడినది, ఊడఁదీయఁబడినది. 2. బంధింపఁబడనిది, ముడుపఁబడనిది (కేశాది). 3. తొలఁగింపఁబడినది.

అవలుంఠనము సం. వి. అ. న. 1. నేలపైఁబడి పొరలాడుట. 2. తస్కరించుట, దోఁచుకొనుట.

అవలుంఠితము సం. విణ. (అ. ఆ. అ.) 1. పొర్లాడినది. 2. అపహరింపఁబడినది.

అవలుంపనము సం. వి. అ. న. మీఁదికి దూఁకుట, తటాలున పైఁబడుట.

అవలేపనము సం. వి. అ. న. 1 పూయుట, రాచుట. 2 కలయిక, సంబంధము. 3. గర్వము, పొగరుఁబోతుఁదనము. 4. చందనాదిలేపనద్రవ్యము.

అవలేపము సం. వి. అ. పుం. 1. లేపనము, పూఁత. 2. గర్వము, పొగరుఁబోతుఁదనము. 3. కలయిక, సంబంధము. 4. క్షేపణము, చిమ్ముట 5. దూషణము.

శ్లో: అవలేపస్తు గర్వే స్యాత్క్షేపణే దూషణేపిచ. (వి. ని.)

అవలేహకుఁడు సం. విణ. (అ. హికా. అ.) నాకువాఁడు.

అవలేహనము సం. వి. అ. న. నాకుట.

అవలేహము సం. వి. అ. పుం. 1. నాకుట. 2. లేహ్యము, నాకఁదగిన యౌషధాదికము.

అవలేహిక సం. వి. ఆ. స్త్రీ. లేహ్యము.

అవలోకకము సం. విణ. (అ. కికా. అ.) చూచునది.

అవలోకనము సం. వి. అ. న. 1. చూచుట. 2. చూపు. 3. కన్ను. 4. అనుసంధానము; విచారణ.

అవలోకము సం. వి. అ. పుం. 1. చూచుట. 2. దృష్టి, చూపు.

అవలోకయిత సం. విణ. (ఋ. త్రీ. ఋ.) 1. చూచువాఁడు. 2. ఆలోచించువాఁడు.

అవలోకి సం. విణ. (న్. నీ. న్.) 1. చూచునది. 2. విచారించునది, పరిశీలించునది.

అవలోకించు సం. స. క్రి. చూచు.

వ. ...పరిజనుల నవలోకించి... మార్క. 3. 22.

అవలోకితము సం. విణ. (అ. ఆ. అ.) 1. చూడఁబడినది, కనుఁగొనఁబడినది. 2. విచారింపఁబడినది, పరిశీలింపఁబడినది. వి. అ. న. దృష్టి, చూపు.

అవలోడనము సం. వి. అ. న. 1. కలియఁబెట్టుట, అడుగంటఁగదల్చుట. 2. విమర్శము, చక్కఁగా విచారించుట.

అవలోపము సం. వి. అ. పుం. 1. ఛేదనము, ఖండనము. 2. నాశనము. 3. (పెదవి మొదలగువానిని) కఱచుట, కొఱుకుట.

శ్లో: యదధయదధరావలోప నృత్యత్కరివల
యస్వనితేన తద్వివవ్రే. శిశు. 7. 45.

అవలోభనము సం. వి. అ. న. భోగములయందిచ్ఛ, విషయవాంఛ.

అవల్గుజము సం. వి. అ. పుం. సోమరాజీలత, కారుగచ్చతీఁగ.

అవవరకము సం.—అపవరకము.

అవశకునము సం. వి. అ. న. దుశ్శకునము.

అవశము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఒకరికి వశమందు లేనిది, ఇతరులకు లొంగనిది, స్వతంత్రము. 2. తనవశమందు లేనిది, పరాధీనము. 3. అనివార్యము, తప్పనిది.

శ్లో. కిమస్య భవతో యథా సుహృద ఏవ
నాశోఽవశః. ముద్రా. 6. 16.

అవశాతనము సం. వి. అ. న. శుష్కింపఁజేయుట, సన్నగిలఁజేయుట.

అవశిష్టము సం. విణ. (అ. ఆ. అ.) మిగిలినది, పరిశిష్టము. వి. అ. న. మిగులు, శేషము.

అవశీనము సం. విణ. (అ. ఆ. అ.) చలి మొదలగువానిచే ముడుఁచుకొనిపోయినది. (శరీరము, మొ.)

అవశీర్షకుఁడు సం. విణ. (అ. ర్షికా. అ.)-అవశీర్షుఁడు.

అవశీర్షుఁడు సం. విణ. (అ. ఆ. అ.) వంగినతల గలవాఁడు, తలవంచుకొన్నవాఁడు.

అవశుష్కము సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి యెండినది.

అవశేషము సం. వి. అ. పుం. మిగులు, శేషము.

అవశేషించు సం. అ. క్రి. మిగులు. (శ. ర.)

అవశేషితము సం. విణ. (అ. ఆ. అ.) మిగుల్పఁబడినది.

అవశోషము సం. వి. అ. పుం. మిక్కిలి శుష్కించుట.

అవశ్య సం. వి. ఆ. స్త్రీ. కుజ్ఝటిక, పొగమంచు.

అవశ్యంభావి సం. విణ. (న్. ఈ. న్.) తప్పక సంభవించునది.

అవశ్యభావ్యము సం. విణ. (అ. ఆ. అ.) అనివార్యముగా కాఁదగినది,

చ. ....ఈ, పొలియు టవశ్యభావ్యమని బుద్ధిఁ
దలంచుట గాననయ్యెడున్. భార. మౌ. 112.

అవశ్యము సం. విణ (అ ఆ. అ.) 1. అడఁపరానిది, దుర్దాంతము. 2. లోఁబడనిది, అనధీనము. 3. అనివార్యము, తప్పనిది, మానఁగూడనిది.

చ. ....అధర్మువునందుఁ జిత్తముం, దగులదు
నాకు నెన్నఁడును ధర్మ మవశ్యము నట్ల
కావునన్. భార. ఆది. 7. 250.

క్రి. విణ. నిశ్చయముగా, తప్పకుండఁగా.

ఉ. వచ్చినవాఁడు ఫల్గునుఁ డవశ్యము గెల్తు
మనంగరాదు. ...భార. విరా. 4. 234.

అవశ్యానము సం. - అపశీనము.

అవశ్యాయము సం. వి. అ. పుం. 1. మంచు. 2. గర్వము అభిమానము.

అవశ్రయణము సం. వి. అ. న. ప్రొయ్యినుండి దింపుట. (వ్యతి. అధిశ్రయణము-ప్రొయ్యి మీఁదఁ బెట్టుట)

అవష్టంభనము సం. వి. అ. న. 1. ఆలంబనము, ఊఁత. 2. ప్రాపు, ఆధారము. 3. మ్రానుపాటు గలిగించుట, నిశ్చేష్టత నొందించుట. 4. నిలుపుట, అడ్డుపెట్టుట. 5. ప్రారంభము, 6. అవలేపనము, పూఁత. (చూ. అవష్టంభము)

అవష్టంభము సం. వి. అ. పుం. 1. ఆలంబనము, ఊఁత. 2. సామీప్యము, అవిదూర్యము. 3. ఆశ్రయము, ప్రాపు 4. గర్వము. 5. ప్రారంభము. 6. నిశ్చేష్టత. 7. బంగారు. 8. అడ్డు. 9. పూఁత, లేపనము. (ఆలంబనావిదూరార్థములయందే షత్వసహితరూపమని వ్యాకరణము. కాని నిఘంటువులయం దితరార్థములు కూడ నీయఁబడినవి.)

అవష్టబ్ధము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఆక్రమింపఁబడినది. 2. అవలంబితము, ఆశ్రయింపఁబడినది, పట్టుకొనఁబడినది. 3. ఆసన్నము, సమీపించినది. 4. ఆఁపఁబడినది. 5 నిశ్చేష్టముగాఁ జేయఁబడినది. (చూ. అవష్టంభము)

అవష్వాణము సం. వి. అ. పుం. చప్పు డగునట్లు తినుట.

అవసండీనము సం. వి. అ. న. పక్షులు క్రిందికి వ్రాలు గతిభేదము.

అవసక్తము సం. విణ. (అ. ఆ. అ.) సంలగ్నము, తగులుకొన్నది. వి. అ. న. తగులు, సంసర్గము.

అవసక్థిక సం. వి. ఆ. స్త్రీ. 1. పర్యంకబంధము, రెడ్డిగము. 2. రెడ్డిగమున కుపయోగించుబట్ట.

అవసడి మి. వి. (త. అవసడి.) దూఱు, నింద.

సీ. అవసడి యాడిక యాఱడి సడి ఱట్టు నగడు
దూఱవ నింద కమరు. సాం.ని. మాన. 51.

అవసన్నము సం. విణ. (అ. ఆ. అ.) 1. నష్టము, పోయినది.

శ్లో. పిత్రోస్సకాశ మవసన్నదృశో ర్నినాయ.
సం. రఘు. 9. 77.

2. సమర్థము కానిది, శక్తి లేనిది. 3. విషాదము నొందినది, విన్ననైనది. 4. సమాప్తము, కడ ముట్టినది.

అవసరదార్లు వి. బ. ధాన్యవిశేషము,

సీ. సాలంక లలుఁగు రాజనములు సంభావు
లవసరదార్లు మోహనపుసరులు. .. గీ. అది
యగు పేరు గలుగువ డ్లతనియింట, నుండు
....హంస. 4. 128.

అవసరము సం. వి. అ. పుం. 1. తఱి, సమయము. 2. ప్రస్తావము, కార్యోచితసమయము. 3. (తర్క) సంగతివిశేషము, సంగతు లాఱిటిలో నొకటి. 4. కురియుట, వర్షణము. 5. మంత్ర

భేదము. (రహస్యాలోచనము? అని విల్యమ్స్.)

6. ఆవశ్యక కార్యము, అక్కఱ.

గీ. హంసవరులార మా కొక్కయవసరంబు,
గలిగి పిలిపించితిమి. ....ప్రభా. 1. 111.

క. ఒంటిఁబడి మృత్యుముఖమున, నంటిన నీకింటి
కరుగునవసరమేమీ. శేష. 2. 25.

7. అవసరములందు అర్పించు నైవేద్యము; నైవేద్యము.

వ. శాడిపరతను ఆరామేశ్వరదేవునికి దధ్యన్నావసరానకు .... నాలుఁగుపుట్లు వెలిచేను ధారవోసి యిచ్చితిమి. ద. శా. 801.

ద్వి. అమ్మమ్మ మాలింగ మాఁకొన్నవాఁడు,
క్రమ్మన వడ్డించు రమ్ము లెమ్మనుచు, సరసర
లింగావసరము సెల్లించి. బస. పు. 5. 278.

(ఈ కడపటి రెండర్థములు తెలుఁగుభాషయందే కనఁబడుచున్నవి.)

అవసరములవారు వి. బ.—సమయము నెఱిఁగించువారు—రాజద్వారపాలకులు.

గీ. ....నృపసూనునగరి, కేఁగి యువరాజునకుఁ
దమ్ము నెఱుకసేయుఁ, డనిన నవసరముల
వారు నపుడె పిలువ. సారంగ. 2. 264.

అవసర్గము సం. వి. అ. పుం. 1. విడిచిపెట్టుట, విసర్జనము. 2. కామచారానుజ్ఞ, ఇచ్ఛచొప్పునఁ జేసికొన నిచ్చుట. 3. స్వాతంత్ర్యము.

అవసర్జనము సం. వి. అ. న. విసర్జనము, విడిచిపెట్టుట.

అవసర్పణము సం. వి. అ. న. క్రిందికిఁ బోవుట.

అవసర్పి సం. విణ. (న్. నీ. న్.) క్రిందికిఁబోవునది.

అవసాదకము సం. విణ. (అ. దికా. అ.) 1. విషాదము కలిగించునది. 2. సత్తువ పోఁగొట్టునది. 3. ముగించునది. 4. నాశము చేయునది.

అవసాదనము సం. వి. అ. న. 1. ఆసక్తిని గలిగించుట. 2. విషాదమును గలిగించుట. 3. ముగించుట. 4. వినాశనము. 5. (వైద్య) ఒకవిధమైన వ్రణచికిత్స, కోఁతమందుచేత వ్రణాదుల దుర్మాంసమును పోఁగొట్టుట. 6. వ్రణాదులకు వేయు కోఁతమందు.

అవసాదము సం. వి. అ. పుం. 1. కృశించుట. 2. నాశము. 3. తుదముట్టుట, ముగియుట. 4. సత్తువలేమి. 5. విషాదము.

అవసాది సం. విణ. (న్. నీ. న్.) అవసాదమును బొందినది.

అవసానము సం. వి. అ. న. 1. చివర. 2. సమాప్తి. 3. హద్దు. 4. చావు. 5. (వ్యాక) విరామము, వర్ణములు లేకపోవుట.

అవసాయకుఁడు సం. విణ. (అ. యికా. అ.) 1. నిశ్చయము చేయువాఁడు. 2. ముగించువాఁడు. 3. నశింపఁ జేయువాఁడు.

అవసాయము సం. వి. అ. పుం. 1. మిగులు, శేషము. 2. నిశ్చయము. 3. నాశము 4. సమాప్తి.

అవసిక్తము సం. విణ. (అ. ఆ. అ.) తడుపఁబడినది.

అవసితము సం, విణ. (అ. ఆ. అ.) 1. సమాప్తము. 2. నూర్పఁబడినది (ధాన్యము.) 3. తెలియఁబడినది. 4. పరిపక్వమైనది. 5. నిశ్చయింపఁబడినది. 6. కూర్పఁబడినది.

అవసుప్తము సం. విణ. (అ. ఆ. అ.) నిద్రించినది.

అవసృష్టము సం. విణ. (అ. ఆ. అ.) 1. దత్తము, ఇయ్యఁబడినది. 2. త్యక్తము, విడువఁబడినది.

అవసేకము సం. వి. అ. పుం. 1. (నీరు మొదలగునవి) చల్లుట. 2. తడుపుట. 3. (వైద్య) నేత్రరోగ భేదము.

అవసేకిమము సం. వి. అ. పుం. ఒకవిధమైన వడియము.

అవసేచనము సం. వి. అ. న. 1. (నీరు, మొదలగునవి) చల్లుట. 2. తడుపుట. 3. (వైద్య) నెత్తురుదీయుట.

అవసేయము సం. విణ. (అ. ఆ. అ.) 1. నిశ్చయింపఁ దగినది. 2. నశింపఁ జేయఁదగినది; ముగింపఁదగినది. 2. తెలిసికొనఁ దగినది.

అవస్కందనము సం. వి. అ. న.- అవస్కందము.

అవస్కందము సం. వి. అ. పుం. 1. ఆక్రమణము, పైఁబడుట. (నిద్రించునపుడు శత్రువులపైఁ బడుట అని వై. ని.) 2. విడియుచోటు, శిబిరము.

అవస్కంది సం. విశే. (న్. వి. న్.) 1. పైఁబడువాఁడు. 2. (స్త్రీని) చెఱచువాఁడు, భంగపఱచువాఁడు.

(గౌతమదారావస్కందినం.మహా.1.120పా.)

అవస్కరకము సం. విశే. (అ. రిశా. అ.) మలమందుఁ బుట్టునది (పురుగు, మొ.).

అవస్కరము సం. వి. అ. పుం. 1. విష్ఠ, మలము. 2. గుహ్యావయవము (మగగుఱి; ఆఁడుగుఱి).

అవస్తరణము సం. వి. అ. న (చాఁప, మొ) పఱచుట.

అవస్తారము సం. వి. అ. పుం. 1. తెర. 2. అస్తరణము (చాఁప, మొ.).

అవస్తువు సం. వి. ఉ. న. నీచపదార్థము.

అవస్థ సం. వి. ఆ. స్త్రీ. 1. స్థితి, ఉనికి. 2. దేహాదులకు కాలముననుసరించి వచ్చినదశ (బాల్యకౌమారాది). 3. దురవస్థ, బాధ. (చూ. అవస్థపడు.)

అవస్థాద్వయము :- సుఖము, దుఃఖము.

అవస్థాత్రయము :- జాగ్రత్, స్వప్న, సుషుప్తులు

(సాంఖ్య) — కార్యములు కారణాత్మకములై సూక్ష్మరూపమున కారణమందుండుట వలన ఉత్పత్తికి మునుపు ప్రాగభావస్థానీయమగు-అనాగతావస్థ, (పిమ్మట కారకవ్యాపారముచేత వ్యక్తమగు) అభివ్యక్త్యవస్థ, (పిమ్మట ధ్వంసనీయమై కారణలయరూపమగు) తిరోభావావస్థ.

అవస్థాచతుష్టయము. (వేదాంత) జాగ్రత్తు, స్వప్నము, సుషుప్తి, మోక్షము.

(వైద్య.) బాలము, కౌమారము, యౌవనము, వార్ధకము. (పంచదశపర్యంతం బాల్యమ్, ఆత్రింశద్వర్షం కౌమారమ్, ఆపంచాశద్వర్షమ్ యౌవనమ్, తత ఊర్ధ్వం వృద్ధత్వమ్.)

అవస్థాపంచకము. (యోగ) అవిద్య, అస్మిత, రాగము, ద్వేషము, అభినివేశము.

అవస్థాషట్కము :- పుట్టుట, ఉండుట, పెరుఁగుట, మాఱుట, క్షీణించుట, నశించుట.) (జాయతేఽస్తి వర్ధతే విపరిణమతేఽపక్షీయతే నశ్యతి. నిరుక్త.)

అవస్థాసప్తకము :- గర్భ, జన్మ, బాల్య, యౌవన, జరా, మరణ, నరకములు.

అవస్థాష్టకము :- కౌమారము, పౌగండము, కైశోరము, యౌవనము, బాల్యము, తారుణ్యము, వృద్ధత్వము, వర్షీయస్త్వము. (కౌమారం పంచమాబ్దాంతం పౌగండం దశమావధి, కైశోర మాపంచదశాత్ యౌవనం తు తతః పరమ్, అషోడశాద్భవే ద్బాలస్తరుణ స్తత ఉచ్యతే, వృద్ధస్తు సప్తతే రూర్ధ్వం వర్షీయాన్ నవతేః పరమ్-స్మృతి.)

అవస్థాదశకము. (అలం). దర్శనము, మనస్సంగము, సంకల్పము, జాగరము, కార్శ్యము, అరతి, అలజ్జ, ఉన్మాదము, మూర్ఛ, మరణము. (జ్వరము, సంతాపము, కలిపి కొందఱు ద్వాదశావస్థ లందురు.)

అవస్థపడు సం. అ. క్రి. (అవస్థ+పడు) దురవస్థ నొందు, బాధపడు.

క. పిడు గడిచినవానిఁ గొఱవి, వడిఁజూడిన గతి నవస్థపడి పోవన్ కై, నడరియొక కాల సర్పము ... నన్నుఁ గఱచెన్ ... దశకు. 2. 111.

అవస్థపెట్టు సం. స. క్రి. (అవస్థ+పెట్టు) దురవస్థ నొందించు, బాధించు.

ఉదా: కనిగాఁడు వాని నేడేండ్లనుండి అవస్థ పెట్టుచున్నాఁడు.

అవస్థానము సం. వి. అ. న. 1. ఉండుట, నివసించుట. 2. ఆఁగుట, నిలిచిపోవుట. 3, స్థితి, అవస్థ.

అవస్థాపనము సం. వి. అ. న. నెలకొల్పుట, స్థాపనము.

అవస్థాపితము సం. విశే. (అ. అ. అ.) నెలకొల్పఁబడినది, స్థాపింపఁబడినది.

అవస్థాప్యము సం. విశే. (అ. అ. అ.) స్థాపింపఁదగినది.

అవస్థాయి సం. విశే. (న్. వి. న్.) నివసించువాఁడు, ఉండువాఁడు.

అవస్థితము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఉన్నది. నిలుకడ గలది. (వ్యతి. అనవస్థితము.)

అవస్థితి సం. వి. ఇ. స్త్రీ. నివాసము, ఉండుట.

అవస్యందనము సం. వి. అ. న. స్రవించుట, కాఱుట.

అవస్రంసనము సం. వి. అ. న. 1. అధఃపతనము, క్రింద పడుట. 2. జాఱుట.

అవస్రంసితము సం. విశే. (అ. ఆ. అ.) 1. చీల్పఁబడినది. 2. పడఁద్రోయఁబడినది.

అవహతము సం. విశే. (అ. ఆ. అ.) 1. కొట్టఁబడినది. 2. దంపఁబడినది.

అవహతి సం. వి. ఇ. స్త్రీ. 1. కొట్టుట. 2. దంచుట.

అవహననము సం. వి. అ. న. 1. కొట్టుట. 2. దంచుట. 3. ఎడమయూపిరితిత్తి, పుప్పుసము.

అవహము సం. విశే. (అ. ఆ. అ.) 1. (నది మొదలగువాని) ప్రవాహము లేనిది (దేశము). 2. మోయనిది. వి. అ. పుం. తృతీయస్కంధమందుండెడి యొక వాయువు.

అవహరణము సం. వి. అ. న. 1. ఒకచోటనుండి మఱియొకచోటికి తీసుకొనిపోవుట. 2. సేనలను యుద్ధస్థానమునుండి శిబిరస్థానమునకుఁ గొనిపోవుట. 3. అపహరించుట.

అవహస్తము సం. వి. అ. పుం. అపహస్తము, హస్తపృష్ఠభాగము, చేతివెనుకభాగము.

చ....భీముఁడును...సారథిం జఱచెఁ దానవ
హస్తమునన్ వసుంధరా, తలమునఁ ద్రెళ్లె
సారథియు...భార. ఆది. 5. 177.

అవహారకుఁడు సం. విశే. (అ. రికా. అ.) 1. మఱియొకచోటికిఁ గొనిపోవువాఁడు. 2. ఆఁపువాఁడు, నివారకుఁడు.

అవహారము సం. వి. అ. పుం. 1. గ్రాహము అను జలజంతువు. 2. శ్రాద్ధమునకై బ్రాహ్మణులను నిమంత్రించుటకుఁ గొనిపోఁదగిన ద్రవ్యము. 3. సేనలను యుద్ధభూమినుండి శిబిరమునకుఁ దీసికొనిపోవుట. 4. జూదము యుద్ధములోనగువానినుండి విశ్రమించుట. 5. (తాకట్టు వస్తువులు మున్నగు వానిని) తిరుగ ఇచ్చుట.

అవహారుఁడు సం. వి. అ. పుం. దొంగ.

అవహార్యుఁడు సం. విశే. (అ. ఆ. అ.) దండుగు విధింపఁదగినవాఁడు, ధనదండనమున కర్హుఁడు.

అవహాలిక సం. వి. ఆ. స్త్రీ. ప్రాచీరము, కంచె; ఆవరణము.

అవహాసము సం. వి. అ. పుం. 1. మందహాసము, చిఱునవ్వు. 2. అపహాసము, ఎగతాళి.

అవహాస్యము సం. విశే. (అ. ఆ. అ.) పరిహసింపఁదగినది, ఎగతాళిచేయఁ దగినది.

అవహితము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఉంపఁబడినది. 2. సావధానముగా నున్నది.

అవహిత్థ సం. వి. ఆ. స్త్రీ. ఆకారగోపనము, మనస్సునందలి శోకాదివికారములు పైకిఁ గనఁబడకుండ దాఁచుట. (ఇది వ్యభిచారిభావములలో నొకటి.)

అవహిత్థము సం. వి. అ. న. — అవహిత్థ పుం. అభినయహస్తవిశేషము.

అవహీనము సం. విశే. (అ. ఆ. అ.) హీనము, త్యక్తము.

అవహృతము సం. విశే. (అ. ఆ. అ.) 1. తీసికొనిపోఁబడినది. 2. అపహరింపఁబడినది. 3. దండుగగాఁ బుచ్చుకొనఁబడినది.

అవహేల సం. వి. ఆ. స్త్రీ. అనాదరము.

అవహేలనము సం. వి. అ. న. అనాదరము.

అవహేలితము సం. విశే. (అ. ఆ. అ.) అవహేలనము చేయఁబడినది, అవమానింపఁబడినది. వి. అ. న. అనాదరము.

అవహ్వరము సం. విశే. (అ. ఆ. అ.) కుటిలము, వంకరైనది.

అవాంచితము సం. విశే. (అ. ఆ. అ.) వంపఁబడినది. శిశు. 13. 56.

అవాంతరదిక్కు సం. వి. ఉ. స్త్రీ. రెండుదిక్కుల నడిమిదిక్కు, మూల, విదిక్కు. (ఆగ్నేయ, నైరృతి, వాయవి, ఐశాని)

అవాంతరము సం. విశే. (అ. ఆ. అ.) నడిమిది, లోపలిది.

ఉదా: అవాంతరదిక్కు, అవాంతరకథ, అవాంతర ప్రసంగము, మొ.

అవాక్కు (అవ+అంచ్) సం. విణ. (చ్.వి.చ్.) 1. క్రిందుగా వ్రాలినది, వంగినది. 2. క్రిందిది. 3. దక్షిణపుది. (వై.ని.) 4. (అ+వాక్) చ్. వాక్కులేనిది, మూఁగ.

అవాక్పుష్పి సం. వి. ఈ. స్త్రీ. సదాప (వృ వి.)

అవాక్శ్రు(ఛ్రు)తి సం. విణ. (ఇ.) పెడమూఁకుడు, చెవిటిమూఁగ.

అవాగ్రము సం. విణ. (అ. ఆ. అ.) వంగినది. ఆనతము.

అవాఙ్మనసగోచరము సం. విణ. (అ. ఆ. అ.) వాక్కునకును మనస్సునకును విషయముకానిది, చెప్పను దలంపను శక్యము కానిది.

అవాచి సం. వి. ఈ. స్త్రీ. దక్షిణదిక్కు. (రం.ని.)

అవాచీనము సం. విణ. (అ. ఆ. అ.) 1. తలక్రిందైనది, వ్యత్యస్తము. 2. క్రిందిది. 3. దక్షిణపుది. (వై. ని.)

అవాచ్యము సం. విణ. (అ. ఆ. అ.) 1. చెప్పశక్యము గానిది. 2. చెప్పుటకు అర్హము గానిది. 3. నిందింపఁ దగనిది. 4. అభిధావృత్తిచే బోధింప శక్యము గానిది. (లాక్షణికాద్యర్థము.) వి. అ. న. నిందావచనము.

అవాపితము సం. విణ. (అ. ఆ. అ.) 1. చల్లఁబడనిది, నాటఁబడినది (సస్యము). 2. ఛేదింపఁబడనిది (కేశాది). 3. పొందింపఁబడినది.

అవాప్తము సం. విణ. (అ. ఆ. అ.) పొందఁబడినది.

అవాప్తవ్యము సం. విణ. (అ. ఆ. అ.) పొందఁదగినది.

అవాప్తి సం. వి. ఇ. స్త్రీ. ప్రాప్తి, పొందుట.

అవాప్యము సం. విణ. (అ. ఆ. అ.) 1. పొందఁదగినది. 2. చల్లఁదగనిది, నాటఁదగినది (సస్యము.) 3. ఛేదింపఁ దగనిది (కేశాది).

అవాయి వి. (హిం. హవాయీ.) ఆకాశబాణము, ఒకవిధమగు బాణసంచు. (వా. అవాయిచువ్వ, అవాయిగొట్టము.)

అవారణ సం. వి. అ. స్త్రీ. అడ్డులేమి, అవారణము.

క. పవధిం బడు మేడిపండ్లవారణ లోలోఁ, దినుచు...వేం. పంచ. 4. 29.

చ. ...పావలు రత్నపాత్రమున్, వఁగమునఁ గాంచె మద్గురుఁ డవారణమైఁ బ్రబలాభిధానుఁడు...విక్ర. 2. 6. వరస. 2. 35.

అవారణము సం. విణ. (అ. ఆ. అ.) అడ్డు లేనిది. వి. అ. న. అడ్డులేమి.

అవారణీయము సం. విణ. (అ. ఆ. అ.) 1. వారింపఁ దగనిది. 2. వారింప శక్యము గానిది.

అవారపారము సం. వి. అ పుం. పారావారము, సముద్రము.

అవారపారీణము సం. విణ. (అ. ఆ. అ.) 1. సముద్రములో పుట్టినది. 2. సముద్రమందున్నది. 3. సముద్రమును బొందునది.

అవారము సం. వి. అ. న. పుం ఏఱు మొదలగు వాని యీవలిగట్టు.

అవారయితవ్యము సం. — అవారణీయము.

అవారి¹ – అవ్వారి¹.

(అడ్డము లేనిది, నిరంకుశము)

క. పనజాకరవారిలో నవారిగ నాడెఁ. వేం. పంచ. 3. 78.

అవారి² – అవ్వారి².

(అధికము, బహుళము)

చ....ఎవ్వారికి నేపదార్థము లవారిగ నిమ్మను నట్ల యిత్తురు...కావ్యా. 241.

సీ. తేటి మాధురిఁగడతేటి పేరివము నవారి సేయు మదీయవారిఁ దేల. వసు. 6. 61. వేం. పంచ. 4. 67.

అవారిక సం. వి. అ. స్త్రీ. దనియము, కొత్తిమిరి (వృ. వి.)

అవారితము సం. విణ. (అ. ఆ. అ.) వారింపఁబడనిది, అడ్డగింపఁబడనిది.

అవారీణుఁడు సం. విణ. (అ. ఆ. అ.) నద్యాదుల యివ్వలిదరికి వచ్చువాఁడు; నద్యాదులను దాఁటి వచ్చువాఁడు.

అవార్యము సం. విణ. (అ. ఆ. అ.) 1. వారింప నలవి కానిది. 2. వారింపఁ దగనిది.

అవావటుఁడు సం. వి. అ. పుం స్త్రీకిసవర్ణుఁడగు ద్వితీయపురుషునివలనఁ బుట్టినకొడుకు. మను. 10. గ. వ్యాఖ్య.

అవాసుఁడు సం. విశే. (స.) దిసమొలవాఁడు, నగ్నుఁడు. వి. స. పుం. జినదేవత.

అవి సం. వి. అ. పుం. 1. గొఱ్ఱె. 2. సూర్యుఁడు. 3. కొండ. 4. గాలి. 5. ప్రభువు. 6. ప్రాకారము. 7. గృహము. 8. కాంతి. 9. మూషికకంబళము, ఒకవిధమగు కంబళి. స్త్రీ. 1. భూమి. 2. ముట్టుది.

అవిందువు సం. వి. ఉ. స్త్రీ. చనిపోవుచున్న సంతానము గలస్త్రీ. (రం. ని.)

అవికటము సం. విశే. (అ. ఆ. అ.) ఉగ్రముకానిది, సౌమ్యము. వి. అ. పుం. గొఱ్ఱెలమంద.

అవికటోరణము సం. వి. అ. పుం. రాజునకుఁ గప్పముగా గొఱ్ఱెలమందనుండి యీఁదగిన గొఱ్ఱె.

అవికము సం. వి. అ. పుం. గొఱ్ఱె, న. వజ్రమణి.

అవిగంధ సం. వి. ఆ. స్త్రీ. అజగంధ, వాయింట (వృ. వి.)

అవిగంధిక సం.—అవిగంధ.

అవిగీతము సం. విశే. (అ. ఆ. అ.) నిందితము కానిది.

అవిగొ — అవిగో.

అవిగో — అవిగొ. అవ్య. దూరముగా నున్నవానిని చూపునపు డుపయుక్తము. (చూ. అదిగో)

ఉ...పుత్త్రునియుత్తమాంగమున్, గూరలు సేయ
వైరి వవిగో నిజపుత్త్రనిసర్గ మోహముల్.
హర. 2. 126.

అవిగ్నము సం. వి. అ. పుం. కరిమర్దకము, కలివె, ఓఁక (వృ. వి.)

అవిఘ్నము సం. విశే. (అ. ఆ. అ.) విఘ్నములేనిది, అటంకము లేనిది. వి. అ. పుం. విఘ్నములేమి, అటంకములేమి.

అవిచారణీయము సం. విశే. (అ. ఆ. అ.) 1. విచారింపఁ దగనిది. 2. విచారింప శక్యము గానిది.

అవిచారము సం. విశే. (అ. ఆ. అ.) మంచిచెడ్డలు ఆలోచింపనిది, వివేచనము లేనిది. వి. అ. పుం. వివేచనము లేమి, ఆలోచన లేమి.

అవిచారి సం. విశే. (న్. ఈ. న్.) ఆలోచింపని వాఁడు.

అవిచారితము సం. విశే. (అ. ఆ. అ.) చక్కఁగా ఆలోచింపఁబడనిది.

అవిచారితరమణీయము సం. విశే. (అ. ఆ. అ.) విచారింపనిచో రమణీయముగా నుండునది, విచారించినయెడల రమణీయముగా నుండనిది.

అవిచ్ఛిన్నము సం. విశే. (అ. ఆ. అ.) 1. తెంపు లేనిది, ఎడతెగనిది. 2. ఛేదింపఁబడనిది.

అవిచ్ఛేదము సం. విశే. (అ. ఆ. అ.) 1. తెంపులేనిది, ఎడతెగనిది, 2. ఛేదము నొందనిది. వి. అ. పుం. ఎడతెగకుండుట.

అవిజ్ఞాత సం. విశే. (ఋ. త్రీ. ఋ.) తెలియనివాఁడు. వి. ఋ. పుం-విజ్ఞాతృ (= జీవ) విలక్షణుఁడు-పరమేశ్వరుఁడు.

అవిజ్ఞాతము సం. విశే. (అ. ఆ. అ.) చక్కఁగాఁ దెలియఁబడనిది, స్పష్టముగా బోధపడనిది.

అవిజ్ఞుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. తెలివి లేనివాఁడు, మూఢుఁడు. 2. నేర్పు లేనివాఁడు.

అవిజ్ఞేయము సం. విశే. (అ. ఆ. అ.) తెలియ శక్యము గానిది.

అవిటి విశే. 1. వికలాంగుఁడు.

మ.అవిటైనన్ జడుఁడైనఁ బంగయినఁ జీకైనన్
మహారోగియై,న...మల్ల. శృం. 58. ఆం. భా. 2. 122.

2. వికలము.

ఉదా: అవిటికాలు, అవిటికుండ, అవిటిచేయి, అవిటిబ్రదుకు.

అవిత సం. విశే. (ఋ. త్రీ. ఋ.) రక్షించువాఁడు.

అవితథము సం. విశే. (అ. ఆ. అ.) 1. అసత్యము కానిది, నిజమైనది. 2. వ్యర్థము కానిది, సఫలము. వి. అ. న. సత్యవచనము.

అవితము సం. విశే. (అ. ఆ. అ.) రక్షింపఁబడినది

అవితవ్యము సం. — అవనీయము.

అవిత్యజము సం. వి. అ. పుం. న. పాదరసము.

అవితక్క సం. వి. ఆ. స్త్రీ. యూథి, పెద్దగోరంట (వృ.వి.)

అవిదూసము సం. వి. అ. న. అవిదుగ్ధము, గొఱ్ఱెపాలు.

అవిద్ధకర్ణి సం. వి. ఈ. స్త్రీ. పాఠ, విసబొద్ది (వృ.వి.)

అవిద్య సం. వి. ఆ. స్త్రీ. – విద్యకు విరోధి – అజ్ఞానము. ('మాయ' అని అద్వైతులు. ఈమాయ చేతనే నిర్విశేష చిన్మాత్రమును సత్యమును అగు బ్రహ్మమునందు మిథ్య యగు జగత్తు తోఁచుచున్నది – 'తత్త్వజ్ఞానములేమి.' అని విశిష్టాద్వైతులు. 'చిత్తు, అచిత్తు, ఈశ్వరుఁడు' అను మూఁడుతత్త్వములకుఁ గల పరస్పర సంబంధమును తెలియమి. దీని చేతనే ఆత్మలు బద్ధావస్థ నొందుచున్నవి – 'క్షణికములను స్థిరములఁగాఁ దలఁచుట' అని బౌద్ధులు – జ్ఞానములేమి, ఎఱుకలేమి, అని నైయాయికులు – జ్ఞానమింకను రాకున్న యవస్థ, జ్ఞానప్రాగభావము, అని సాంఖ్యాదులు.)

అవిధి సం. విశే. (ఇ.) 1. నియమము లేనిది, ఏర్పాటులేనిది. 2. నియమమునకు విరుద్ధము. వి. ఇ. పుం. 1. ఏర్పాటులేమి, నియమము లేమి.

2. కష్టము, శ్రమము. (బ్రా.)

ఈయర్థము ఆంధ్ర ద్రావిడ కర్ణాట భాషలందే కనఁబడుచున్నది.

(వ్యావ) అవిధిపడు – కష్టపడు.

అవిధిపెట్టు – కష్టపెట్టు.

అవిధేయుఁడు సం. విశే. (అ. ఆ. అ.) విధేయుఁడు కానివాఁడు.

అవినయము సం. విశే. (అ. ఆ. అ.) వినయము లేనిది, గర్వము గలది. వి. అ. పుం. 1. అడఁకువలేమి, గర్వము. 2. దుర్నయము, చెడు నడవడి.

అవినాభావము సం. వి. అ. పుం విడువకుండుట, ఎడతెగని సంబంధము.

అవినాభావి సం. విశే. (న్. నీ. న్.) వీడియుండనిది, ఎప్పుడు నెడతెగక కూడియుండునది.

అవినాభూతము సం. విశే. (అ. ఆ. అ.) ఎడతెగని సంబంధము గలది.

అవినీత సం. వి. ఆ. స్త్రీ. కులట, ఱంకుటాలు.

అవినీతుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. చెడునడవడి గలవాఁడు. 2. గర్వము గలవాఁడు, అడఁకువ లేనివాఁడు. 3. శిక్షితుఁడు కానివాఁడు. (విద్యాదులందు) అభ్యాసము చేయింపఁబడనివాఁడు.

అవినుఁడు సం. వి. అ. పుం. అధ్వర్యుఁడు.

అవిభక్తము సం. విశే. (అ. ఆ. అ.) విభక్తము గానిది. (ద్రవ్యము, కుటుంబము, మొ.)

అవిమరీసము సం. వి. అ. న. గొఱ్ఱెపాలు.

అవిముక్తము సం. విశే. (అ. ఆ. అ.) విడువఁబడనిది. వి. అ. న. 1. కాశియందలి యొక క్షేత్రము. 2. కాశి. 3. గడ్డమునకును శిరస్సునకును నడిమి ప్రదేశము.

అవిముక్తేశ్వరుఁడు సం. వి. అ. పుం. కాశీ విశ్వేశ్వరుఁడు.

అవియఁబడు అ. క్రి. (√అవియు – స్వార్థమున 'పడు') బ్రద్దలగు.

సీ. వాలుఁజూపని యెడు వేలుపు తేనిత్తైదువ
చాయగుట్టు గట్టవియఁబడునొ. కాళ. 2.10.

అవియఁబాఱు అ. క్రి. (√అవియు – స్వార్థమున 'పాఱు') పగులు.

సీ. ఒక యింత ఘనముగా నొడ లుబ్బఁజేసెనా
హరిదంతరము లెల్ల నవియఁబాఱు. దశా. 3. 171.

అవియు అ. క్రి. (క. త. అవి.) 1. పగులు, ఛేదిల్లు, బ్రద్దలగు; తెగు.

వ. ఏనూఱేండ్లకుఁ గద్రూగర్భాండంబులు తరతరంబ యవిసిన నందు...వేవురు నాగముఖ్యులు పుట్టిన...భార. ఆది. 2. 4.

క. ...వినత పుత్త్రార్థిని యొకయండంబు విగతధృతి నవియించెన్. భార. ఆది. 2. 5.

సీ. తగిలి నాజీవమునకు నాధారమైన, నీవు సనుఁబెట్టి పోఁ జన్నె భావజన్మ కట్ట యవియుడు నీరులు కట్టువాసి, బయలువడ డించి పోయినభంగి వోలె. కు. సం. 5. 667.

2. విరియు, ఉబుకు, పొంగు.

క. గొడుగునను వింటికొమ్ముల, నిడుమున నరదంబు నందు నెల లవిసి కడున్, వడి నిగిడెడు చాద్పున సవ్వడముడిచెన చమ్ములడరె వసుధాధిశా. భార. ద్రో. 4. 222.

క. ఆతతబలుఁ డగుభీష్ముని, చేతిబలువు ద్రోణు నంపనెల లవియుటయుం, జూతు రటు రందు కృష్ణుని,చేతన సకలంబుఁ జక్కఁ జేసికొనుమండీ. భాం. ఉద్యో 4. 192.

3. చెదరు.

సీ. తొలుమొగుల్తుటుముల దూదియట్ల వియించి ...నీలా. 1, 42.

4. భగ్నమగు.

గీ. ...విజయప్రతిజ్ఞచొ ప్పవియకుండ, నిలిపె ...రాఘవ. 4. 179.

క. మానసమఖిలంబునకుఁ బ్ర,ధానంబు ప్రధానమే ప్రధానము మదికిన్,దాని విడిచి నముఁ గను మది, తానవముం బొంది యంతఁ దానవిసి చెడున్. సీతారా. 2. 135.

5. నొగులు, నొచ్చు, బాధపడు.

గీ. ప్రజలవిసి చన్నఁబిలువ కప్పనులఁగొలుచు, నమ్మియుం డ్లింధనంబున కాయె నవెడు, కలని నక్కైకన యధికారి గల నృపతికి, నేడు దీవులుగొన్న సమృద్ధి లేదు. ఆము. 4, 287.

జ. అవియఁబడు, అవియఁజాలు.

అవియోగవ్రతము సం. వి. అ. న. వైధవ్యము కలుగకుండుటకై మార్గశీర్ష శుక్ల తృతీయ యందు స్త్రీలు గావింపఁ దగు నొక వ్రతము.

అవిరతము సం. విశే. (అ. ఆ. అ.) విరామము లేనిది, ఎడతెగనిది. క్రి. విశే. అ. న. ఎల్లప్పుడు, ఎడతెగకుండునట్లు.

అవిరతి సం. విశే. (ఇ.) విరామము లేనిది, ఎడ తెగనిది. వి. ఇ. స్త్రీ. 1. నివృత్తిలేమి, విషయాదులందు అత్యాసక్తి. 2. విరామములేమి, ఎడతెగమి.

అవిరల(ళ)ము సం. విశే. (అ. ఆ. అ.) పలుచన కానిది, దట్టమైనది.

అవిరలి(ళి)తము సం. విశే. (అ. ఆ అ.) ఎడలేనిదిగాఁ జేయఁబడినది, దగ్గఱగాఁ జేర్పఁబడినది. (అవిరళితకపోలం. ఉ. చ. 1. 27.)

అవిరామము సం. విశే. (అ. ఆ. అ.) ఎడతెగనిది, సంతతము. వి. అ. పుం. ఎడతెగమి, తెంపులేమి.

అవిరి^{1} వి. వీలి (వ్య. వి.). (శ. ర.)

అవిరి^{2}—అయిర.

ఆ. పేరియున్న నేయి పెంకులపొడియును, నవిరి పెరిఁగెనేని నరఁటిపసరు, మూపు కంటిలోన మసలకపెట్టిన, నేనుఁతిథుల కెల్ల మానుఁ బసికి. పశువైద్యశాస్త్రము. 106.

అవిల సం. వి. ఆ. స్త్రీ. ఆఁడుగొఱ్ఱె.

అవిలంబితము సం. విశే. (అ. ఆ. అ.) శీఘ్రము, త్వరితము. క్రి. విశే. అ. న. శీఘ్రముగా, త్వరితముగా.

అవిలక్ష్యము సం. విశే. (అ. ఆ. అ.) 1. వ్యాజము లేనిది, నెపము లేనిది. 2. ఉద్దేశము లేనిది, 3. గుఱి లేనిది. 4. ప్రతీకారము లేనిది.

అవివక్షితము సం. విశే. (అ. ఆ. అ.) చెప్పుట కిచ్చగింపఁ బడనిది, చెప్పుట కుద్దేశింపఁబడనిది.

అవివిక్తము సం. విశే. (అ. ఆ. అ.) 1. వివేచింపఁ బడనిది, చక్కఁగా వాలోచింపఁ బడనిది. 2. వేఱువేఱుగా లేనిది, కలిసియున్నది. 3. రహస్యము కానిది, నిర్జనము కానిది (ప్రదేశము) 4 పవిత్రము కానిది.

అవివేకము సం. విశే. (అ. ఆ. అ.) వివేకము లేనిది. వి. అ. పుం. వివేకములేమి.

అవివేకి సం. విశే. (న్. నీ. న్.) వివేకి కానివాఁడు, వివేకము లేనివాఁడు.

అవివేచకుఁడు సం. విశే. (అ. ఇకా. అ.) కార్యాకార్యజ్ఞానము లేనివాడు.

అవివేచన సం. వి. ఆ. స్త్రీ. — అవివేచనము.

అవివేచనము సం. వి. అ. న. అవివేకము.

అవిశేషము సం. విశే. (అ. ఆ. అ.) భేదము లేనిది, తుల్యము. వి. అ. పుం. 1. భేదమును తెలుపు ధర్మములేమి. 3. అభేదము, ఐక్యము.

బ. (సాంఖ్య)-శాంతత్వ ఘోరత్వ మూఢత్వములను విశేషములులేనివై స్థూలభూతములకు ముఖ్య కారణములైయున్న - సూక్ష్మ భూతములు.

అవిశేషితము సం. విశే. (అ. ఆ. అ.) మఱియొక దానినుండి గుణములచేత (వ్యావర్తింపఁబడనిది) వేఱుసేయఁబడనిది (పదార్థము.).

అవిశ్వాన సం. వి. ఆ. స్త్రీ. ఈఁతకును ఈఁతకును నడుమ మిక్కిలి వ్యవధానము గల ఆవు.

అవిషము సం. విణ. (అ. ఆ. అ.) నిర్విషము, విషము లేనిది. వి. అ. పుం. 1. సముద్రము. 2. స్వర్గము.

అవిషహ్యము సం. విణ. (అ. ఆ. అ.) 1. సహింప శక్యము కానిది. 2. నిశ్చయింప రానిది (హద్దు.)

శ్లో. సీమాయామవిషహ్యాయామ్. మను. 8. 265.

అవిషి సం. వి. ఈ. స్త్రీ. 1. రాత్రి. 2. స్వర్గము. 3. నది.

అవిషుఁడు సం. వి. అ. పుం. రాజు.

అవిసియ(సె)- అగిసియ. వి. అతసి, అగిసె (వృ.వి)

అవిసోఢము సం. వి. అ. న. అవిదుగ్ధము, గొఱ్ఱె పాలు.

అవిస్థలము సం. వి. అ. న. పాండవులు కోరినయైదు గ్రామములలో నొకటి. (దీనికి 'కుశస్థల' మనియు 'ఇంద్రప్రస్థ' మనియుఁ గూడ పేళ్లు)

శ్లో. అవిస్థలం వృకస్థలం మాకన్దీం వారణావతం,
అవసానంచ గోవింద కంచిదేకంచ పంచమం.
సం. భార. ఉద్యో. 31. 19.

అవీచి సం. విణ. (ఇ.) తరంగములు లేనిది. వి. ఇ. పుం. నరకవిశేషము.

అవీర సం. వి. ఆ. స్త్రీ. మగఁడును కొడుకులును లేని స్త్రీ.

అవుఁగు—ఔఁగు వి. (క. అవుగు) పాలతోఁ జేసిన భక్ష్యవిశేషము. ద్వి. ప్రభు. 4. 150 పా. 26 పం.

అవుకాఁపు—ఔకాఁపు.

అవుకు—ఔకు. విణ. శిథిలమైనది; అస్థిరము; దుర్బలము.

ఉదా: వానిది అవుకుబ్రదుకు. అవుకునేల. ఆగోడ అవుకుగా నున్నది. ఆ వ్యవహారము అవుకుగా నున్నది

వి. లోపము; సంశయము.

ఉదా: నా కేమియు అవుకు లేదు.

నీ కేమైనను అవుకున్న యెడలఁ జెప్పుము.

అ. క్రి. జంకు, వెనుదీయు.

ఉదా: ఆ యెద్దు అవికిపోయి బండి లాగకున్నది.

అవుఘళము—అవఘళము.

అవుజు¹—ఔజు¹. వి. (హిం. హౌజు.) జలయంత్ర దీర్ఘిక, కేళాకూళి. (చి. ని.)

అవుజు²—ఔజు². వి. బురద, పంకము. ఆం. భా. 1. 155.

అవుటము వి. గజాకరము, ఏనుఁగులు పుట్టుతావు. (చి. ని.)

అవుడు—ఔడు. వి. (క. అవుడు.)

(పెదవి, అధరము)

ఆ. ...అతఁడు గెంపారెడు, నాననంబుతోడ నవుడుగఱచి. భార. ద్రో. 1. 290.

(దంతము, పల్లు)

ద్వి. ...వాఁడు గోపించి, యవనిపైఁ దనచేతు లందంద చమరి, యవుడులు దీటుచు నధిక దర్పమున. రం. రా. ఉ. 145 పా. 28 పం.

అవుదల — ఔదల. వి. శిరము, తల.

క. అవమానంబులు సేసిన, యవినీతుల దుస్ససేనుఁ డాదిగఁ గలవారి వధించి యడుగు పగతుని, యవుదల నిడి శింతవార లవనిం గిలరే. భార. శల్య. 2. 319.

అవుదు — ఔదు.

అవుబలము—ఔబలము.

అవురు—ఔరు. వి. ఔరుగడ్డి. వీరణము (వృ. వి.).

వ. ...మాపట్టినయవురుఁగంటవేళ్లెల్లంగాలుండు మూషికవ్యాజంబునం దరతరంబ కొఱికిన ...భార. ఆది. 2. 143.

ఆ. అవురు దర్భయౌనె యద్ధిలో ముంచిన. వేమన. 2. 78.

అవురుసవురు — ఔరుసౌరు, అవురుసౌరు. విణ. డస్సినది, క్షీణించినది; నశించినది.

వ. వాహనులు చిక్కువడి చిందఱవందరై మఱి చెడి మల్లామడియై యేపుదెగి యవురుసవురై ...ఉ. హరి. 1.148. కాశీ. 7. 87.

అవురుసవురుపడు — ఔరుసౌరుపడు.

అవురుసౌరు — అవురుసవురు.

ఉ. చట్టులు దప్పిమై నవురుసౌరయి ... కాశీ. 7 180.

అవుల – ఆవల.

వి. (కాలమునందు అనంతరము.)

ఆ. నీమనోరథంబు నెఱవేర్తునేనియు; నవుల
నెట్లు సైఁతు రార్యజనులు. కృ. శకుం. 3. 43.

(దేశమునందు అనంతరము)

సీ....వారియవుల నున్నవారు మిత్రులగుదురు
...భార. ఆశ్ర. 1. 66.

విశే. (అవతలిది; అన్యము, ఇతరము)

ఆ. ఇవుల మూఁటి కవల నవుల యమ్మూఁటికి.
నివలఁ దేజరిల్లు దివిజనగము. భార. భీష్మ. 1. 21.

ఆ. విభుని సకల ధర్మవృత్తి నత్తఱి కృత,
యుగముఁ బోలు ధర్మయుక్తిమాత్ర,లరయ
విభుల కెట్టులయ్యె నయ్యైతఱు, లవుల
యుగము లట్లయగు నృపాల. భార. శాం. 2. 294.

క. ...బ్రాహ్మణ్య మవులజాతులుమూఁటఁ,
జనించినవానికి దొర,కొమనొకొ ... భార. అను. 1. 85.

అవులఁబెట్టు–పరిత్యజించు.

గీ. ...గర్భంబు దాల్చియున్న,యపుడువాచవు
లెల్లను నవులఁబెట్టి, దానికెయ్యవి పథ్య
ముల్ వానిఁగొందు. భార. అను. 4. 361.

అవులజరుపు – అవలఁద్రోయు, విడుచు.

క. ఆసమయంబునఁ బుష్పశ,రాసనుచే వలని
తగవు నవులజరుపుచుం, దా నెజ్జడిగ్గిధైర్య,
వ్యాసంగం బెడలి నృపతి యతివఁ దఱి
యుచుఁ. కేయూర. 4. 20.

అవుసు – ఔను, హౌసు. వి. 1. సొగసు. 2. ఒయ్యారము. (శ. ర.)

అవె అవ్య. స్త్రీసంబోధనాంతపదముల కను ప్రయుక్తము.

రగడ. రాగరాగపరాగ విచ్చిన రంగురంగునఁ
బొల్చె నెక్కనె, రాఁగ రాగతఁ బట్టుకొనఁ
గలరవము రవములు తెరల దక్కనె. చంద్రి
4. 63.

అవేక్ష సం. వి. ఆ. స్త్రీ – అవేక్షణము.

అవేక్షకుఁడు సం. విశే. (అ. శా. అ.) 1. చూచువాఁడు; చక్కఁగా ఆలోచించువాఁడు. 2. (ఆయవ్యయాదులకు) అధ్యక్షుఁడు.

అవేక్షణము సం. వి. అ. న. 1. చూచుట. 2. జాగ్రత్తతోఁజూచుట, కాచుట. 3. చక్కఁగా ఆలోచించుట.

అవేక్షణీయము సం. విశే. (అ. అ. అ.) 2. చూడఁదగినది. 2. ఆలోచింపఁ దగినది.

అవేక్షమాణము సం. విశే. (అ. అ. అ.) చూచుచున్నది.

అవేక్షి సం. విశే. (న్. తి. న్.) 1. చూచువాఁడు. 2. ఆలోచించువాఁడు.

అవేక్షించు సం. స. క్రి. చూచు.

గీ. సురగురుం డాదిగాఁ గలబుధులచేత, వీఁడవే
క్షింపఁబడియెడుఁ బోఁడిగాఁగ. మార్క.
8. 91.

అవేక్షిత సం. విశే. (ఋ. త్రి. ఋ.) – అవేక్షకుఁడు.

అవేక్షితము సం. విశే. (అ. అ. అ.) 1. చూడఁబడినది. 2. ఆలోచింపఁబడినది.

అవేక్షితవ్యము సం – అవేక్షణీయము.

అవేక్ష్యమాణము సం. విశే. (అ. అ. అ.) చూడఁబడుచున్నది.

అవేక్ష్యము సం. విశే. (అ. అ. అ.) 1. చూడఁదగినది. 2. చక్కఁగా ఆలోచింపఁ దగినది.

అవేతము సం. విశే. (అ. అ. అ.) 1. కడచినది. 2. పొందఁబడినది. 3. తెలియఁబడినది. 4. తెలిసినది.

అవేద్యము సం. విశే. (అ. అ. అ.) 1. తెలియరానిది. 2. అలభ్యము, పడయ రానిది. 3. వివాహము చేసికొనఁదగనిది. (మను. 10.24.) వి. అ. పుం. గోవత్సము, దూడ.

అవేల(శ) సం. వి. ఆ. స్త్రీ. 1. అనుచితకాలము. అకాలము. 2. పూగచూర్ణము, వక్కపొడి.

అవేలము సం. విశే. (అ. అ. అ.) 1. హద్దు లేనిది, మితిలేనిది. 2. సమయము లేనిది. వి. అ. పుం. అపలాపము, మఱుఁగుమాట.

అవోక్షణము సం. వి. అ. న. అఱచేతిని అడ్డముగా నుంచి జలాదికము చల్లుట. (అఱచేయి పైకెత్తి చల్లుట ప్రోక్షణము. వంచిచల్లుట అభ్యుక్షణము. చూ. అభ్యుక్షణము.)

అవోషము సం. వి. అ. పుం. తడియుట, ఆర్ద్రత.

అవోషము సం. వి. అ. పుం.. వేఁడియన్నము.

అవ్యంగ సం - అవ్యండ.

అవ్యంజనము సం. విణ. (అ. ఆ. అ.) 1. (స్త్రీపురుషాది) చిహ్నము లేర్పడనిది. 2. స్పష్టము కానిది. 3. మంచిలక్షణములు లేనిది. వి. అ. పుం. (వయసువచ్చియు) కొమ్ములురాని పశువు.

అవ్యండ సం. వి. ఆ. స్త్రీ. 1. దూలగొండి (వృ. వి.) 2. యవధాన్యపుగింజ.

అవ్యక్తము సం. విణ. (అ. ఆ. అ.) స్పష్టముకానిది. వి. అ. న. 1. (సాంఖ్య) - రూపాదులు లేక పోవుటచే చక్షురాదులకు గ్రాహ్యము కానిది- జగత్కారణమగు ప్రధానము, మూలప్రకృతి. 2. అజ్ఞానము. 3. సూక్ష్మశరీరము. 4 సుషుప్త్యవస్థ. 5. నిరాకారబ్రహ్మము, పరబ్రహ్మము. 6. (బీజగ) తెలియఁబడని సంఖ్య.

అవ్యక్తరాగము సం. విణ. (అ. ఆ. అ.) అరుణము, కొంచెము ఎఱ్ఱనిది. వి. అ. పుం. కొంచెము ఎఱుపురంగు.

అవ్యక్తుఁడు సం. వి. అ. పుం. 1. విష్ణువు. 2. శివుఁడు. 3. మన్మథుఁడు. 4. మూఢుఁడు. (వై. ని.)

అవ్యథ సం. వి. ఆ. స్త్రీ. 1. కరక (వృ. వి.) 2. సొంటి. 3. బాధలేమి.

అవ్యథము సం. విణ. (అ. ఆ. అ.) 1. బాధలేనిది. 2. బాధ కలిగింపనిది. వి. అ. పుం – కాళ్లతో నడవనిది, ప్రాకునది-పాము.

అవ్యథి సం. విణ. (న్. నీ. న్.) 1. బాధలేనిది. 2. భయము లేనిది.

అవ్యథిషి సం. వి. ఈ. స్త్రీ. 1. భూమి. 2. రాత్రి.

అవ్యథిషుఁడు సం. వి. అ. పుం 1. సూర్యుఁడు. 2. సముద్రుఁడు.

అవ్యము సం. విణ. (అ. ఆ. అ.) 1. గొఱ్ఱెకు సంబంధించినది. (బొచ్చు, మొ.) 2. రక్షింపఁదగినది.

ఉ. అవ్యుఁడు గాఁడు వీఁడు శిశుహంత దురాత్మకుఁడు...భాగ. 1. 170.

అవ్యయము సం. విణ. (అ. ఆ. అ.) 1. నాశనరహితము, శాశ్వతము. 2. వికారశూన్యము. మార్పులేనిది. 3. వెచ్చము లేనిది, వ్యయము లేనిది. వి. అ. న. పరబ్రహ్మము. పుం. న. (వ్యాక) లింగవిభక్తివచన శూన్యమైనపదము.

అవ్యయీభావము సం. వి. అ. పుం. (వ్యాక) సమాసములలో నొకటి. (ఉదా : మధ్యేమార్గము, యథేచ్ఛము, యథాశక్తి.)

అవ్యయుఁడు సం. వి. అ. పుం. 1. విష్ణువు. 2. శివుఁడు.

అవ్యవస్థ సం. వి. ఆ. స్త్రీ. 1. నియమములేమి. 2. హద్దులేమి.

అవ్యవస్థము సం. విణ. (అ. ఆ. అ.) 1. చంచలము నిలుకడ లేనిది. 2. హద్దులేనిది, మేర లేనిది. 3. నియమము లేనిది, ఏర్పాటు లేనిది.

అవ్యవస్థితము సం. విణ. (అ. ఆ. అ.) 1. నియమము లేనిది. 2. అస్థిరము, చంచలము. (ఉదా: అవ్యవస్థితచిత్తుఁడు, మొ.)

అవ్యవహితము సం. విణ. (అ. ఆ. అ.) ఎడము లేనిది, దగ్గఱది.

అవ్యాకృతము సం. విణ. (అ. ఆ. అ.) నామరూపములచే స్పష్టపఱుపఁబడనిది. వి. అ. న. (వేదాంత) ప్రకటము గాకుండ బీజరూపమున జగత్కారణమైయున్న అజ్ఞానము. 2.(సాంఖ్య) జగత్కారణము, ప్రధానము.

అవ్యాజము సం. విణ. (అ. ఆ. అ.) నెపము లేనిది. కపటము లేనిది. వి. అ. పుం. 1. కపటములేమి, మోసములేమి. 2. అకృత్రిమత్వము, నిసర్గము, స్వభావము.

శ్లో॥ ఇదం కిలావ్యాజమనోహరం వపుః, శాకుం. 1. 17.

అవ్యాప్తి సం. వి. ఇ. స్త్రీ. 1. వ్యాప్తిలేమి, లక్ష్యైకదేశమున లక్షణము ప్రవర్తింపమి, లక్ష్యమందుఁ గొంతభాగమున లక్షణము ప్రవర్తింపమి.

(శిఖాసూత్రములు గలవాఁడు బ్రాహ్మణుఁడు, అను లక్షణము బ్రాహ్మణుఁ డయ్యును శిఖాసూత్రములు లేని సన్న్యాసియందు వర్తింపదు.)

అవ్యాప్యము సం. విణ. (అ. ఆ. అ.) (తర్క) వ్యాప్తి లేనిది. (నిప్పుండుచోట పొగ యుండునను నియమము లేదు. కాలినయినుపగుండునందు నిప్పున్నను పొగ యుండదు, కనుక నిప్పు పొగకు అవ్యాప్యము.)

అవ్యాప్యవృత్తి సం. విణ. (ఇ.) 1. స్వాధికరణమందు సర్వత్ర ఉండనిది. (ఘటాదికము స్వాధికరణమగు గృహమందు అంతట వ్యాపించి యుండదు. కాన ఘటాదికము అవ్యాప్యవృత్తి) 2. స్వాధికరణమందు సర్వదా ఉండనిది. (రాగద్వేషాదికము స్వాధికరణమగు మనస్సునందు ఎల్లప్పుడు ఉండదు, కనుక రాగద్వేషాదికము అవ్యాప్యవృత్తి).

అవ్యాహతము సం. విణ. (అ. ఆ. అ.) 1. అప్రతిరుద్ధము అడ్డగింపఁబడనిది. 2. వ్యాఘాతము లేనిది, నిర్విఘ్నము.

అవ్యుత్పన్నము సం. విణ. (అ. ఆ. అ.) వ్యుత్పత్తి లేనిది, అవయవార్థము లేనిది. (శబ్దము.)

అవ్యుత్పన్నుఁడు సం. విణ. (అ. ఆ. అ.) పండితుఁడు కానివాఁడు, అవివేకి.

అవ్వ వి. (సం. అంబా. క. అవ్వ. త. అవ్వై.)

1. తల్లి, జనని.

క. అవ్వల నెఱుఁగక ముప్పుర, కవ్వల వెలుఁగొందుపరముఁ డర్భకుఁడై ... భాగ. 10. పూ. 294.

క. తల్లిఁగదిసి చిట్టాడుచు, నల్లనఁ జను బువ్వఁబెట్టు మవ్వా యనుచుఁ ... భాగ. 10. పూ. 303. ఆం. భా. 2. 112.

2. తండ్రితల్లి; తల్లితల్లి.

సీ. అవ్వయంచును బ్రేమ నివ్వటిల్లఁగఁ జేరి ముదిపెంపు మనుమఁడు ముద్దుగురియ. దశా. 3. 49.

(ఇది ప్రపితామహి మొ. వారినిగూఁడ దెలుపును.)

క. పువ్వారుఁబోఁడివై సరి, యెవ్వారనభీష్ముఁ గాంచి యుంపొందితి వీ, వవ్వాని యెఱుఁగుదువె మాయవ్వా పోషింపఁ బాడియగు నను నీకుఁ. విజ. వి. 1. 116. కృ. శకుం. 1. 26.

3. పూజ్యస్త్రీ.

ఆ. అవ్వ నీవు వేల్పవగు దని కొందఱు, మొగిన కేలుమొగిచి మ్రొక్కఁ గుంత. భార. అర. 2. 102.

4. వృద్ధస్త్రీ.

ఉ... అవ్వవిధంబున వంగి లేచుచుఁ. వేం. మా. 5. 4.

5. స్త్రీతో మాటాడునప్పుడు అమ్మ శబ్దమువలెఁ గ్రియలమీఁద వచ్చును.

ఆ. బలియు నిట్టిభీము బ్రాహ్మణార్థమ్ముగా, నసురవాతఁ ద్రోతురవ్వ యిట్లు. భార. ఆది. 6. 278.

సా: అవ్వయుఁ గావలెను బువ్వయుఁ గావలెను.

అవ్వయు గుఱ్ఱము నొకటియే అయినవి.

అవ్వల – ఆవల.

వి. (కాలమునందు, అనంతరము.)

క. ఎవ్వరు నేటికి నామెయిఁ, గ్రొవ్వినమాంసంబు గలదు కొను మాఁకలియుఁ, నొవ్వియును దీఱునంతట, నవ్వల నారోగ్యమగు మృగాధిప నీకుఁ. నా. పంచ. 1. 399.

(ఆవైపు)

క. ఎవ్వనితో నెచ్చోటం, జివ్వకుఁ జేసాఁపవలదు చేసాఁచినచో, నివ్వల నవ్వల నెవ్వరు, నవ్వక యుండంగఁబగి సనఁ దీర్పఁదగుఁ. కాశీ. 1. 109. (చి. ని. పా.)

గీ. ఇవ్వ లవ్వల దైత్యులట్టిట్టు ద్రోయ. దశా. 101.

విణ. (అవతలిది)

ఉ. అవ్వలిదిక్కు మోమయి ... నైష. 6. 118.

(ఆవైపుది)

చ. అలుకఁ దుషారశైలసుత యవ్వలిమోమయి... హర. 4. 84.

(అవ్వలిమోమయి = పెడమొగముపెట్టుకొని.)

అవ్వలఁద్రోయు = తిరస్కరించు.

సీ. బెళుకు బెడిసల నవ్వలఁ ద్రోయునన వెఱ్ఱికేఁ
గంటిచూపు లగ్గింప నేల. పె. శకుం. 1.88.

అవ్వలించు స. క్రి. ఉద్యమించు, పూను.

ద్వి. అత్తింత్రిణీతరువు, కోటరవసతిఁ గైకొన
నవ్వలించి ద్వి. పరమ. 2. 162 పా.

మత్తకోకిల. క్రొవ్వి ధూమిని మొండితోఁ దన
కోర్కి తెల్పుడు సేయఁగా, నవ్వలించినఁ
జూచి...దశకు. 10. 89.

అవ్వారి¹ — అవారి¹. విశే. (సం. అవార్యః.) అడ్డు లేనిది, నిరంకుశము.

క్రి. విశే. ప్రు. 1. అనివారితముగా, అడ్డు లేకుండ. 2. నిశ్శంకముగా, జంకు లేకుండ.

క. పాతకులార యనర్ఘం, బై తగునపరంజిగిన్నె
హారియించి కడుం, జాతురి మీరెఱుఁగనిగతి,
నీతెఱఁగునఁ బోయె నందురే యవ్వారిన్.
విప్ర. 5. 14.

అవ్వారి² — అవారి². విశే. (సం. అపారమ్.) అధికము, బహుళము.

సీ. ఇది యధ్వరమునకు నిష్టాన్నపానాదు ల
వ్వారిగా నిచ్చు నద్భుతముగ. విక్ర. 5.
118.

రగడ. వారిజాతీరో కింశుకము లవ్వారి యిచ్చుట
రావె యిల్లి వె. కిరా. 3. 20.

అశకుంభి సం. వి. ఈ. స్త్రీ. జలముమీఁదఁ బుట్టి స్వల్పకాలముననే జల మంతయు వ్యాపించు నట్టి తృణవిశేషము, కుంభిక (వృ. వి.)

అశకునము సం. వి. అ. పుం. న. అపశకునము. దుశ్శకునము. శిశు. 9. 83.

అశక్తము సం. విశే. (అ. ఆ. అ.) సమర్థముకానిది, శక్తి లేనిది.

అశక్తి సం. వి. ఇ. స్త్రీ. సామర్థ్యములేమి, శక్తి లేమి.

అశక్యము సం. విశే. (అ. ఆ. అ.) సాధ్యముకానిది, తరముకానిది.

అశనము సం. వి. అ. న. 1. వ్యాప్తి. 2. భుజించుట. 3. అన్నము.

అశనాయ సం. వి. ఆ. స్త్రీ. ఆఁకలి, బుభుక్ష.

అశనాయితుఁడు సం. విశే. (అ. ఆ. అ.) ఆఁకలి గొన్నవాఁడు.

అశని సం. వి. ఇ. పుం. స్త్రీ. 1. పిడుగు. 2. మెఱుపు, 3. వజ్రాయుధము. 4. (జ్యోతి) ఉల్కావిశేషము.

అశనీయము సం. విశే. (అ. ఆ. అ.) తినఁదగినది.

అశబ్దవాది సం. వి. న్. పుం. సాంఖ్యుఁడు. (అశబ్దము–ప్రధానము–ప్రధానము జగత్కారణ మని సాంఖ్యులమతము.)

అశాశ్వతము సం. విశే. (అ. ఈ. అ.) శాశ్వతము కానిది.

అశిత సం. విశే. (ఋ. త్రీ. ఋ.) తినువాఁడు.

అశితము సం. విశే. (అ. ఆ. అ., తినఁబడినది. వి. అ. న. అశనము.

అశితవ్యము సం. — అశనీయము.

అశిరుఁడు సం. వి. అ. పుం. 1. అగ్ని. 2. రాక్షసుఁడు. 3. వాయువు.

అశిశ్వి సం. వి. ఈ. స్త్రీ. శిశువులు లేని స్త్రీ. గొడ్రాలు.

అశీతి సం. వి. ఇ. స్త్రీ. ఎనుబది.

అశీతికుఁడు సం. విశే. (అ. ఆ. అ.) ఎనుబది పరిమాణము గలవాఁడు. (ఎనుబదియేండ్లవాఁడు, మొ.)

అశీతిభాగము సం. వి. అ. పుం. ఎనుబదియవపాలు.

అశుచి సం. విశే. (ఇ.) 1. పరిశుద్ధిలేనిది, అపవిత్రమైనది. 2. తెల్లనిదికానిది; నల్లనిది వి. ఇ. పుం. నలుపు.

అశుద్ధము సం. విశే. (అ. ఆ. అ.) శుద్ధము కానిది.

అశుభము సం. విశే. (అ. ఆ. అ.) 1. శుభముకానిది, అమంగళము. 2. అశుభమును సూచించునది (శకునాది). 3. పవిత్రము కానిది, దుష్టము. వి. అ. న. 1. అమంగళము, కీడు. 2. పాపము.

అశేషము సం. విశే. (అ. అ. అ.) మిగులు లేనిది, సర్వము. వి. అ. పుం. శేషములేమి, మిగులు లేమి.

అశోక సం. వి. ఆ. స్త్రీ. 1. కటుకరోహిణి (వృ.వి.) 2. చైత్రశుద్ధ షష్ఠి.

అశోకపూర్ణిమ సం. వి. ఆ. స్త్రీ. ఫాల్గునపూర్ణిమ.

అశోకము సం. విశే. (అ. ఆ. అ.) దుఃఖములేనిది. వి. అ. పుం. 1. కంకేళి (వృ.వి). 2. పొగడ

3. శోకాభావము, శోకము లేమి. న. 1. పాదరసము. 2. కంకేళిపువ్వు. (ఇది మన్మథుని పంచబాణములలో నొకటి.)

అశోకరోహిణి సం. వి. ఈ. స్త్రీ. కటుకరోహిణి (వృ. వి.).

అశోకషష్ఠి సం. వి. ఈ. స్త్రీ. చైత్రమాసమందలి షష్ఠి. (1. శుక్లషష్ఠి. 2. బహుళషష్ఠి.)

అశోకారి సం. వి. ఇ. పుం. కదంబము, కడిమి (వృ. వి.).

అశోకాష్టమి సం. వి. ఈ. స్త్రీ. చైత్రశుక్లాష్టమి.

అశోకుఁడు సం. వి. అ. పుం. 1. విష్ణువు. 2. దశరథుని మంత్రులలో నొకఁడు. 3. మౌర్యవంశ్యుఁడగు నొకరాజు, అశోకవర్ధనుఁడు.

అశౌచము సం. వి. అ. న. 1. శుచిత్వములేమి, మాలిన్యము. 2. జాతాశౌచము, పురుడు. 3. మృతాశౌచము, మైల.

అశౌచసంకరము సం. వి. అ. పుం. ఆశౌచమధ్యమున మఱియొక యాశౌచము వచ్చుట.

అశ్నత్ సం. (శత్ర.) తినుచున్న.

అశ్మంతకము సం. వి. అ. న. ప్రొయ్యి. పుం. 1. అమ్లోటకము (వృ.వి.). 2. కోవిదారకము (వృ. వి.). 3. ఒక జాతితృణము (వృ. వి.).

అశ్మంతము సం. వి. అ. న. (అస్వంతమని కొందఱు) 1. ప్రొయ్యి. 2. పొలము, క్షేత్రము. 3. చావు. 4. అశుభము. 5. అవధిలేమి, మేరలేమి.

అశ్మకదలి(ళి) సం. వి. ఈ. స్త్రీ. ఒకజాతి అరఁటి, కాష్ఠకదలి (వృ. వి.).

అశ్మకుట్టకుఁడు సం. విణ. (అ. ట్టికా. అ.) ఱాతితో చూర్ణముచేసికొని యపక్వపదార్థములను తినువాఁడు. (వానప్రస్థుఁడు) వి. అ. పుం. ఱాలను మలచువాఁడు.

అశ్మకుట్టుఁడు సం. విణ. (అ. ఆ. అ.) వి. - అశ్మకుట్టకుఁడు.

అశ్మకేతువు సం. వి. ఉ. పుం. పాషాణభేదివృక్షము, కొండపిండి (వృ. వి.).

అశ్మగర్భజము సం. వి. అ. పుం. న. మరకతమణి, పచ్చ.

అశ్మగర్భము సం. వి. అ. పుం. న. మరకతమణి, పచ్చ.

అశ్మగుడ సం. వి. ఆ. స్త్రీ. - అశ్మగుడము.

అశ్మగుడము సం. వి. అ. పుం. ఱాతితోఁ జేసిన అస్త్రవిశేషము.

అశ్మఘ్నము సం. వి. అ. పుం. పాషాణభేదివృక్షము, కొండపిండి (వృ. వి.).

అశ్మజతువు సం. వి. ఉ. న. సిలాజిత్తు.

అశ్మజము సం. విణ. (అ. ఆ. అ.) ఱాతినుండి పుట్టినది. వి. అ. న. 1. సిలాజిత్తు. 2. ఇనుము.

అశ్మదారణము సం. వి. అ. పుం. ఱాలు చెక్కెడి యులి, టంకము

అశ్మపుష్పము సం. వి. అ. న. శైలేయము, ఒకానొక గంధద్రవ్యము, ఱాపువ్వు.

అశ్మఖాలము సం. వి. అ. న. వస్తువులను చూర్ణము చేయు లోహపాత్రభేదము. (అమాందస్తా)

అశ్మభిత్తు సం. వి. ద్. పుం. పాషాణభేదకవృక్షము, కొండపిండి (వృ. వి.).

అశ్మభేదకము సం. - అశ్మభేదము.

అశ్మభేదము సం. వి. అ. పుం. — అశ్మభిత్తు.

అశ్మము సం. వి. న్. పుం. ఱాయి, శిల.

అశ్మయోని సం. వి. ఇ. పుం. - అశ్మగర్భజము.

అశ్మరి సం. వి. ఈ. స్త్రీ. మూత్రకృచ్ఛ్రరోగము, నీరుకట్టురోగము. (ఈరోగమువలన ఱాలు పుట్టి మూత్రమును బంధించును.)

అశ్మరిఘ్నము సం. వి. అ. పుం. వరుణము, ఉలిమిరి (వృ. వి.).

అశ్మసారము సం. వి. అ. పుం. న. 1. ఇనుము. 2. నీలమణి.

అశ్మార్మము సం. వి. అ. న. - అశ్మరి.

అశ్మీరము సం. వి. అ. పుం. న. - అశ్మరి.

అశ్మోత్థము సం. వి. అ. న. సిలాజిత్తు.

అశ్యమానము సం. విణ. (అ. ఆ. అ.) తినఁబడుచున్నది.

అశ్రద్ధ సం. వి. ఆ. స్త్రీ. 1. అసక్తిలేమి. 2. విశ్వాసము లేమి.

అశ్రపుఁడు సం. - అస్రపుఁడు.

అశ్రమము సం. విణ. (అ. ఆ. అ.) శ్రమలేనిది. వి. అ. పుం. 1. శ్రమలేమి, అనాయాసము. 2. సోమరితనము, పాటుపడమి.

అశ్రము సం. వి. అ. న. 1. కన్నీరు. 2. నెత్తురు. పుం. కోణము. మూల (వై. ని.)

అశ్రవణము సం. విణ. (అ. ఆ. అ.) 1. చెవులు లేనిది. 2. చెవిటిది. వి. అ, పుం. పాము. న. వినకుండుట.

అశ్రాంతము సం. విణ. (అ. ఆ. అ.) 1. బడలనిది. అలయనిది. 2. ఎడతెగనిది, అవిరతము. క్రి. విణ. అ. న. ఎల్లప్పుడు.

అశ్రి సం. వి. ఇ, ఈ. స్త్రీ. (ఇది బహువ్రీహిలో 'చతుర్' శబ్దమునకు పరమైనపుడు అకారాంతముగా నుండును. ఉదా: చతురశ్రము.) 1. కోణము, మూల. 2. (ఖడ్గాదుల) అంచు, వాయి.

అశ్రీకుఁడు సం. విణ. (అ. ఆ. అ.)-శ్రీ లేనివాఁడు. 1. సంపద లేనివాఁడు, దరిద్రుఁడు. 2. కాంతి లేనివాఁడు, శోభ లేనివాఁడు.

అశ్రీలుఁడు సం. - అశ్రీకుఁడు.

అశ్రునాళి సం. వి. ఈ. స్త్రీ. కన్నీటినాళములో పుట్టు పుండు.

అశ్రుపాతము సం. వి. అ. న. 1. కన్నీరుకాఱుట. 2. గుఱ్ఱము మున్నగువానియొక్క మూతికిని చెక్కిలికిని నడిమిప్రదేశము. (రం. ని.)

అశ్రువు సం వి. ఉ. న. కన్నీరు.

అశ్లీకము సం. విణ. (అ. ఆ. అ.) శ్రీని నశింపఁజేయునది.

శ్లో. అశ్లీకమేతత్సాధూనాం. మను. 4. 206.

అశ్లీలము సం. వి. అ. న. 1. ఒకానొక అర్థదోషము. 2. ఒకానొక శబ్దదోషము. 3. అసభ్యవచనము, గ్రామ్యవచనము. (వ్రీడాజుగుప్సామంగళకరముగుమాట.)

అశ్లేష సం. వి. ఆ. స్త్రీ. ఆశ్లేషానక్షత్రము.

అశ్లేషాభుఁడు సం. వి. అ. పుం. కేతువు.

అశ్వ సం. వి. ఆ. స్త్రీ. ఆఁడుగుఱ్ఱము.

అశ్వకంద సం. వి. ఆ. స్త్రీ. అశ్వగంధ, పెన్నేరు (వృ.వి.)

అశ్వకందిక సం. - అశ్వకంద.

అశ్వకము సం. వి. అ. పుం. 1. చెడ్డగుఱ్ఱము. 2. ఎవరిదో తెలియనిగుఱ్ఱము. 3. గుఱ్ఱము. 4. గుఱ్ఱపుబొమ్మ.

అశ్వకర్ణకము సం. - అశ్వకర్ణము.

అశ్వకర్ణము సం. వి. అ. పుం. 1. గుఱ్ఱముయొక్క చెవి. 2. ఇనుమద్ది, నల్లమద్ది (వృ.వి.)

అశ్వకిని సం. వి. ఈ. స్త్రీ. - అశ్వముఖమువంటి ముఖము గలది - అశ్వినీనక్షత్రము.

అశ్వకుటి సం. వి. ఈ. స్త్రీ. లాయము, గుఱ్ఱపుసాల.

అశ్వఖరజము సం. వి, అ. పుం. – గుఱ్ఱమునకును గాడిదకును బుట్టినది - అశ్వతరము, కంచరగాడిద.

అశ్వఖుర సం. వి. ఆ. స్త్రీ. అపరాజిత (వృ. వి.)

అశ్వఖురము సం. వి. అ. పుం. 1. గుఱ్ఱపుడెక్క. 2. ఒకానొక గంధద్రవ్యము.

అశ్వగంధ సం. వి. ఆ. స్త్రీ. పెన్నేరు (వృ. వి.)

అశ్వగోయుగము సం. వి. అ. న. గుఱ్ఱముల జత, జోడుగుఱ్ఱములు.

అశ్వగోష్ఠము సం. వి. అ. న. గుఱ్ఱపుసాల.

అశ్వఘ్నము సం. వి. అ. పుం. కరవీరము, గన్నేరు (వృ. వి.) (ఇది తినుటవలన గుఱ్ఱములు చచ్చును.)

అశ్వతరము సం. వి. అ. పుం. 1. కంచరగాడిద. 2. పాతాళలోకముననుండునొకసర్పశ్రేష్ఠము.

అశ్వతరి సం. వి. ఈ. స్త్రీ. ఆఁడుకంచరగాడిద.

అశ్వతీర్థము సం. వి. అ. న. గంగాతీరమున కన్యాకుబ్జముదగ్గఱ నున్న తీర్థవిశేషము.

అశ్వత్థకము సం. వి. అ. పుం. 1. అశ్వత్థము (వృ.వి.) 2. అశ్వత్థవృక్షములు ఫలించెడి కాలమునఁ దీర్పఁదగిన ఋణము.

అశ్వత్థము సం. వి. అ. పుం. 1. రావి (వృ. వి.) 2. అశ్వినీనక్షత్రము. 3. అశ్వినీనక్షత్ర యుక్త కాలము. 4. ఆశ్వయుజమాస పూర్ణిమ.

అశ్వత్థామ సం. వి. న్. పుం. భారతయుద్ధవీరులలో నొకఁడు, ద్రోణాచార్యునికొడుకు.

అశ్వదంష్ట్ర సం. వి. ఆ. స్త్రీ. పల్లేరు (వృ.వి.)

అశ్వనాయుఁడు సం. వి. అ. పుం. అశ్వపాలకుఁడు, గుఱ్ఱములను కాచువాఁడు.

అశ్వపాలుఁడు సం. వి. అ. పుం. గుఱ్ఱమును గాపాడుట మొదలగుపనులయందు నియుక్తుఁడైన భృత్యుఁడు, గుఱ్ఱపువాఁడు.

అశ్వపుచ్ఛి సం. వి. ఈ. స్త్రీ. మాషపర్ణి. కారుమినుము (వృ. వి.)

అశ్వబంధుఁడు సం. వి. అ. పుం. అశ్వమునుకట్టుట మొదలగుపనులు చేయుభృత్యుఁడు, గుఱ్ఱపువాఁడు.

అశ్వబడబము సం. వి. అ. న. ఆఁడుగుఱ్ఱముల యొక్కయు మగగుఱ్ఱముల యొక్కయు సముదాయము. ద్వి. ఒకమగగుఱ్ఱమును ఒక ఆఁడు గుఱ్ఱమును. బ. మగ గుఱ్ఱములును ఆఁడుగుఱ్ఱములును.

అశ్వమహిషిక సం. వి. ఆ. స్త్రీ. అశ్వమునకును మహిషమునకును గల స్వాభావికవైరము.

అశ్వమారము సం. వి. అ. పుం. కరవీరము, గన్నేరు (వృ. వి.)

అశ్వము సం. వి. అ. పుం. 1. గుఱ్ఱము. 2. ఏడు అనుసంఖ్య.

అశ్వముఖ సం. వి. ఆ. స్త్రీ – అశ్వముఖి.

అశ్వముఖి సం. వి. ఈ. స్త్రీ. కిన్నరస్త్రీ.

అశ్వముఖుఁడు సం. వి. అ. పుం–గుఱ్ఱపుముఖము గలవాఁడు–కిన్నరుఁడు.

అశ్వమేధము సం. వి. అ. పుం. అశ్వమును పశువుగా నేర్పఱచి సార్వభౌముఁడు చేయుయాగవిశేషము.

అశ్వమేధికము సం. వి. అ. న. మహాభారతమందలి పదునాలుగవపర్వము.

శ్లో. తతోఽశ్వమేధికంనామపర్వ ప్రోక్తంచతుర్దశం. సం. భార. ఆది. 2. 339.

అశ్వమేధీయము సం. వి. అ పుం. అశ్వమేధమునకుపయోగించు గుఱ్ఱము, యాయావరము. (త్రి. ని.)

అశ్వయుక్కు సం. విశే. (శ.) 1. గుఱ్ఱములను పూన్చువాఁడు. 2. గుఱ్ఱములను కట్టునది. (రథము) 3. అశ్వినీనక్షత్రమందుఁ బుట్టినవాఁడు. వి. శ. పుం. ఆశ్వయుజమాసము. స్త్రీ. అశ్వినీనక్షత్రము.

అశ్వరోధకము సం. వి. అ. పుం. అశ్వమారము, గన్నేరు (వృ. వి.)

అశ్వవారణము సం. వి. అ. పుం. గవయమృగము, గురుపోతు.

అశ్వవారుఁడు సం. వి. అ. పుం. గుఱ్ఱపురౌతు.

అశ్వవాలము సం. వి. అ. పుం. 1. గుఱ్ఱపుతోఁక. 2. ఱెల్లు, కాశము (వృ. వి.)

అశ్వవాహుఁడు సం. వి. అ. పుం. గుఱ్ఱపురౌఁతు.

అశ్వవిదుఁడు సం. విశే. (ద్.) అశ్వహృదయమను విద్య నెఱిఁగినవాఁడు, అశ్వములను మచ్చికచేయుటయందు నేర్పరి.

అశ్వవృషము సం. వి. అ. పుం. వృషణసహితాశ్వము, విత్తులు తీసివేయనిగుఱ్ఱము

అశ్వశంకువు సం. వి. ఉ. పుం. గుఱ్ఱమును గట్టుకొయ్య.

అశ్వశకృత్తు సం. వి. త్. న, గుఱ్ఱపులద్ది.

అశ్వశాల సం. వి. ఆ. స్త్రీ. మందుర, గుఱ్ఱపుసాల.

అశ్వశాస్త్రము సం. వి. అ. న. అశ్వలక్షణాదికమునుదెల్పుశాస్త్రము.

అశ్వషడ్గవము సం. వి. అ. పుం. ఆఱుగుఱ్ఱముల సముదాయము.

అశ్వసాది సం. వి. న్. పుం. గుఱ్ఱపురౌతు.

శ్లో. ప్రతిప్రపహోరాతుమ మశ్వసాదీ. సం. రఘు. 7. 47.

అశ్వసాదుఁడు సం. వి. అ. పుం. గుఱ్ఱపురౌతు.

అశ్వసృగాలిక సం. వి. ఆ. స్త్రీ. గుఱ్ఱమునకును నక్కకును గలస్వాభావిక వైరము.

అశ్వస్తనికుఁడు సం. విశే. (అ. ఆ. అ.) – అశ్వస్తనుఁడు. మను. 4. 7.

అశ్వస్తనుఁడు సం. విశే. (అ. ఈ. అ.) ఱేపటికిఁ గావలసినపదార్థము జాగ్రత్తపెట్టుకొననివాఁడు. యాజ్ఞ. 1. 128.

అశ్వహృదయము సం. వి. అ. పుం. 1. గుఱ్ఱముయొక్క మనోగతభావము. 2. అశ్వముయొక్క మనోగతభావమును దెలుపువిద్యావిశేషము.

అశ్వాక్షము సం. వి. అ. పుం. దేవసర్షపము (వృ. వి.)

అశ్వారి సం. వి. ఇ. పుం. మహిషము, దున్నపోతు.

అశ్వారోహ సం. వి. ఆ. స్త్రీ. పెన్నేరు (వృ. వి.)

అశ్వారోహి సం. విశే. (న్. ఈ. న్.) - అశ్వారోహుఁడు.

అశ్వారోహుఁడు సం. విశే. (అ. ఈ. అ.) గుఱ్ఱము నెక్కువాఁడు (రౌతు); గుఱ్ఱము నెక్కి యుద్ధము చేయువాఁడు (భటుఁడు).

అశ్వి సం. విశే. (న్. నీ. న్.) గుఱ్ఱములు గల వాఁడు. వి. న్. పుం. ద్వి. (అశ్వులు) అశ్వినీ పుత్త్రులగు దేవవైద్యులు.

అశ్వికము సం. విశే. (అ. ఈ. అ.)-గుఱ్ఱములచేఁ బోవునది-గుఱ్ఱములచే లాగఁబడునది(రథము).

అశ్విని సం. వి. ఈ. స్త్రీ. 1. నక్షత్రవిశేషము. 2. దేవవైద్యులతల్లి, బడబారూపమును దాల్చిన సూర్యపత్ని, సంజ్ఞాదేవి.

అశ్వినీకుమారులు సం. వి. అ. పుం. ద్వి. అశ్వినీ సుతులు, దేవవైద్యులు.

అశ్వీయము సం. విశే. (అ. ఆ. అ.) గుఱ్ఱములకు హితమైనది. వి. అ. న. గుఱ్ఱముల సమూహము.

అశ్వుఁడు సం. వి. అ. పుం. అశ్వజాతిపురుషుఁడు.

అశ్వులు సం. వి. న్. పుం. ద్వి. అశ్వినీకుమారులు, దేవవైద్యులు.

అశ్వోరసము సం. వి. అ. న. మేటిగుఱ్ఱము, గుఱ్ఱములందు ముఖ్యమైనది.

అషడక్షీణము సం. విశే. (అ. ఆ. అ.) - ఆఱు కన్నులకు గోచరింపనిది — మూఁడవవానికిఁ దెలియనిది, ఇరువురకే తెలిసినది. (ఆలోచనము, మొ.)

అషాఢ సం. వి. ఆ. స్త్రీ. 1. పూర్వాషాఢా నక్షత్రము 2. ఉత్తరాషాఢానక్షత్రము.

అష్ట సం. విశే. (న్.) ఎనిమిది. (ఇది తెనుఁగున సమాసపూర్వపదముగనే యుండును. ఉదా:- అష్టపుత్త్రులు, అష్టాపదము, అష్టావింశతి, మొ.)

అష్టక సం. వి. ఆ. స్త్రీ. 1. శ్రాద్ధకాలవిశేషము. (హేమంతశిశిర ఋతువులలో బహుళాష్టమీ తిథులు.); ఆ తిథులయందు చేయుశ్రాద్ధము. 2. అష్టమీతిథి. మను. 4. 114.

అష్టకము సం. విశే. (అ. ష్టికా. అ.) ఎనిమిది పరిమితి గలది. వి. అ. న. 1. ఋగ్వేదమందలి యొకభాగము.

(ఋగ్వేదమున ఎనిమిది అష్టకములు గలవు.) 2. ఎనిమిది. (అంకె.) 3. పాణిని రచించిన యష్టాధ్యాయి. 4. ఎనిమిదింటియొక్క సమూహము. (ఉదా:- గంగాష్టకము, కాలభైరవాష్టకము.)

అష్టకర్ముఁడు సం. వి. న్. పుం.—అష్టగతికుఁడు.

అష్టకష్టములు సం. వి. అ. న. బ. ఎనిమిదికష్టములు:— 1. దేశాంతరము. 2. భార్యావియోగము. 3. ఆపత్కాలమున బంధుదర్శనము. 4. ఉచ్ఛిష్ట భక్షణము. 5. శత్రుస్నేహము. 6. పరాన్న ప్రతీక్షణము. 7. భంగము. 8. దారిద్ర్యము.

అష్టకాంగము సం. వి. అ. పుం. న— ఎనిమిది గళ్లు గలది-నెత్తపలక. న. ఎనిమిది అంగములు గల రాజ్యము.

(స్వామ్యమాత్యసుహృత్కోశ రాష్ట్ర దుర్గబలానిచ । రాజ్యాంగాని ప్రకృతయః పౌరాణాం శ్రేణయోఽపిచ) – స్వామి, అమాత్యుఁడు, సుహృదుఁడు, కోశము, రాష్ట్రము, కోట, సైన్యము, పౌరశ్రేణి-ఇవి రాజ్యాంగములు.

అష్టకి సం. వి. న్. పుం. అష్టక యనుశ్రాద్ధ కర్మమును చేయుపురుషుఁడు.

అష్టకుఁడు సం. వి. అ. పుం. పాణినీయాష్టాధ్యాయి చదువువాఁడు.

అష్టగతికుఁడు సం. వి. అ. పుం— ఎనిమిదిగతివిశేషములు గలవాఁడు- రాజు.

శ్లో. ఆదానేచ విసర్గేచ తథా ప్రైషనిషేధయోః।
పంచమే చార్థవచనే వ్యవహారస్య చేక్షణే।
దండశుద్ధ్యోస్సదారక్తస్తే నాష్టగతికోవృపః.
(ఆ. ని.)

(1. పన్ను పుచ్చుకొనుట. 2. సేవకులకుజీతము మొదలయినవి యిచ్చుట. 3. ప్రత్యక్షకార్యములందుఁ గాని అప్రత్యక్షకార్యములందుఁగాని

మంత్రి మొదలగువారిని నియోగించుట. 4. దృష్టాదృష్టము లగు చెడుకార్యములనుండి మంత్రి మొదలగువారిని నిషేధించుట. 5. సందిగ్ధ కార్యములందు తనయాజ్ఞచేతనే ప్రవర్తింపఁజేయుట. 6. ప్రజల వ్యవహారములు తీర్చుట. 7. ఓడినవారినుండి శాస్త్రోక్తమైన ధనమును గ్రహించుట. 8. జనులు పాపము చేసినపుడు ప్రాయశ్చిత్తము నిర్ణయించుట - అనునెనిమిది పనులయందు ఆసక్తి గలవాఁడు.)

అష్టగవము సం. వి. అ. న. ఎనిమిది గోవులసమూహము.

అష్టతయము సం. విణ. (అ. ఈ. అ.) ఎనిమిది యవయవములు గలది. వి. అ. న. ఎనిమిదింటి సముదాయము.

అష్టత్రికము సం. వి. అ. న. ఇరువది నాలుగు.

అష్టదిక్కులు సం.వి.ద్. స్త్రీ. బ. ఎనిమిదిదిక్కులు. (తూర్పు, అగ్నిమూల, దక్షిణము, నిరృతి మూల, పడమర, వాయువుమూల, ఉత్తరము, ఈశాన్యదిక్కు.)

అష్టద్రవ్యములు సం. వి. అ. పుం. న. బ. యజ్ఞమునకు వలయు నెనిమిది ద్రవ్యములు.

శ్లో. అశ్వత్థోదుంబరప్లక్షన్యగ్రోధసమిధస్తిలాః।
సిద్ధార్థపాయసాజ్యాని ద్రవ్యాణ్యష్టౌ విదుర్బుధాః-(రావి, మేడి, జువ్వి, మఱ్ఱి-వీని సమిధలు-నువ్వులు, ఆవలు, పరమాన్నము, నేయి.)

అష్టధాతువులు సం. వి. అ. పుం. బ. బంగారు, వెండి, రాగి, తగరము, తుత్తినాగము, సీసము, ఇనుము, పాదరసము-అను నెనిమిదిధాతువులు. (స్వర్ణం రూప్యం చ తామ్రం చ రంగం యశదమేవచ, సీసం లోహం రసశ్చేతి ధాతవోఽష్టౌ ప్రకీర్తితాః.)

అష్టపత్రిక సం. వి. అ. స్త్రీ. నాగమల్లె (వృ. వి.)

అష్టపదిక సం. వి. ఈ. స్త్రీ. జయదేవకృతమైన గీతగోవిందములోని గీతవిశేషము.

(ఇందు తఱచు ఎనిమిదిపాదము లుండును.)

అష్టపాత్తు సం. విణ. (ద్. ద్, పది. ద్ - ఇది ఋక్కునకు విశేషణ మగునప్పుడు స్త్రీలింగమున 'అష్టపదా' అగును.) ఎనిమిది పాదములు గలది. వి. ద్. పుం. 1. శరభమృగము. 2. సాలెపురుగు.

అష్టభోగములు సం. వి. అ. పుం. బ. 1. గృహము, శయ్య, వస్త్రం, ఆభరణము, స్త్రీ, పుష్పము, గంధము, తాంబూలము-అను నెనిమిది భోగములు.

2. భూసంబంధమైన యెనిమిదిభోగములు.

వ. నిధి, నిక్షేప, జల, పాషాణ, అక్షీణ(అక్షిణీ, అని కొందఱు) ఆగామి, సిద్ధ, సాధ్యంబు లనియెడి అష్టభోగ తేజస్స్వామ్యాలును అనుభవించుమని...ద. శా. 4. 800.

('నిధి, నిక్షేపము, అక్షీణము, ఆగామి, సంచితము, జలము, తరువు, పాషాణము' అని కిటిల్ కన్నడ నిఘంటువు)

అష్టమంగళము సం. వి. అ. పుం. మొగము, తోఁక, జూలు, ఱొమ్ము, గొరిజలు-ఈ యెనిమిదిమాత్రము తెల్లగానుండు గుఱ్ఱము. న. ఎనిమిదిమంగళవస్తువుల సముదాయము. 'సింహము, ఎద్దు, ఏనుఁగు, కలశము, వ్యజనము (వీవన), వైజయంతి(జెండా), భేరి, దీపము' (అనికొందఱు.) 'బ్రాహ్మణుఁడు, గోవు, అగ్ని, బంగారు, నేయి, ఆదిత్యుఁడు, జలము, రాజు, (అనికొందఱు.)

అష్టమకము సం. విణ. (అ. మికా. అ.) ఎనిమిదవది.

అష్టమకాలికుఁడు సం. విణ. (అ. ఈ. అ.) ఏడు పూఁటలు భోజనము మాని ఎనిమిదవపూఁట భోజనము చేయువాఁడు, మూఁడుదినముల పూఁట ఉపవసించి నాల్గవనాఁటి రాత్రి భుజించువాఁడు (ఒక విధమగు వానప్రస్థుఁడు.)

అష్టమము సం. విణ. (అ. ఈ. అ.) ఎనిమిదవది.

అష్టమానము సం. వి. అ. న - ఎనిమిది ముష్టుల కొలత-ఒకకుడవము, మానిక, కుంచములో నాల్గవవంతు.

అష్టమి సం. వి. ఈ. స్త్రీ. పక్షములో ఎనిమిదవతిథి.

అష్టమిక సం. వి. అ. స్త్రీ. నాలుగుతులముల యెత్తు.

అష్టమూర్తి సం. వి. అ. పుం. శివుఁడు. (అష్టమూర్తులు - పంచభూతములు, సూర్యచంద్రులు, యజ్ఞము చేసిన పురుషుఁడు.)

అష్టరసములు సం. వి. అ. పుం. బ. (అలం) ఎనిమిది రసములు. (శృంగారము, హాస్యము, కరుణము, రౌద్రము, వీరము, భయానకము, బీభత్సము, అద్భుతము. వీనితోఁగూడ శాంతము చేరి తొమ్మిది యని కొందఱు.)

అష్టలోహకము సం. వి. అ. న. ఎనిమిదిలోహముల సముదాయము. (సువర్ణం రజతం తామ్రం సీసకం కాంతికం తథా। వంగం లోహం తీక్ష్ణలోహం లోహాన్యష్టావిమాని తు.)

అష్టవర్గము సం. వి. అ. పుం. (జ్యోతి) 1. పురుషుని శుభాశుభములను సూచించు గ్రహచక్రభేదము.
2. ఎనిమిదిఅక్షరవర్గముల సముదాయము.
(అ. క. చ. ట. త. ప. య. శ. వర్గములు.)

అష్టశోభనములు సం. వి. బ. (క. అష్టశోభ) ఎనిమిది విధములగు నగరాలంకారములు. (నీళ్ళు చల్లుట, మ్రుగ్గులు పెట్టుట, పందిరులు వేయుట, తోరణములుకట్టుట, ధ్వజములెత్తుట, -కొందఱు ఇట నృత్తగీతవాద్యము లందురు- చిత్రములు వేయించుట, ధూపదీపములు పెట్టుట, పూర్ణకుంభము లుంచుట, అనునవి.)

వ. ...పాంచాలపతియును గరం బనురాగంబునఁ బురం బష్టశోభనంబు సేయించి... భార. ఆది. 7. 281.

అష్టాంగధూపము సం. వి. అ. పుం. జ్వరనాశకమగు నొక ధూపము.

'పలంకషా నింబపత్త్రం వచా కుష్ఠం హారీతకీ। సర్షపాః సయవాః సర్పిర్ధూపనం జ్వరనాశనమ్.' (గుగ్గిలము, వేఁపాకు, వస, చెంగల్వకోష్టు, కరకకాయ, ఆవలు, యవలు, నెయ్యి — ఈ యెనిమిది ధూపద్రవ్యములు..)

అష్టాంగము సం. విశే. (అ. అ, ఈ. అ.) ఎనిమిది యంగములు గలది. వి. అ. పుం. 1. ప్రణామవిశేషము.

'జానుభ్యాం చ తథా పద్భ్యాం పాణిభ్యామురసా ధియా, శిరసా వచసా దృష్ట్యా ప్రణామోష్టాంగ ఈరితః.' (మోఁకాళ్లు, పాదములు, చేతులు, ఱొమ్ము, బుద్ధి, తల, మాట, చూపు- వీనిచేఁ జేయు నమస్కారము.)

2. యోగవిశేషము — దీని యంగములు :- 'యమము, నియమము, ఆసనము, ప్రాణాయామము, ప్రత్యాహారము, ధారణ, ధ్యానము, సమాధి.'

3. ఆయుర్వేదము-దీనియంగములు:-'శల్యము, శాలాక్యము, కాయచికిత్స, భూతవిద్య, కౌమారభృత్యము, అగదతంత్రము, రసాయనతంత్రము, వాజీకరణతంత్రము.'

4. సూర్యార్ఘ్యము-దీనియంగములు:- 'నీళ్లు, పాలు, తేనె, పెరుఁగు, కుశాగ్రములు, నెయ్యి, ఎఱ్ఱగన్నేరు, ఎఱ్ఱచందనము.'

5. పూజావిధి. (అర్ఘ్యము)-దీని యంగములు:— 'జలము, పాలు, కుశాగ్రములు, పెరుఁగు, నెయ్యి, బియ్యము, యవలు, తెల్లావలు.'

6. నెత్తపలక, పాచికలాడు పలక. (దీనికి ప్రతి పంక్తియందును ఎనిమిదేసి గళ్లుండును.)

7. న్యాయసభ-దీని యంగములు:— 'చట్టము (విధి), ప్రాడ్వివాకుఁడు (న్యాయ సభాధ్యక్షుఁడు), న్యాయసభ్యుఁడు, కరణము (లేఖకుఁడు), జోస్యుఁడు, బంగారు, నిప్పు, నీళ్లు.'

అష్టాంగహృదయము సం. వి. అ. న. ఒకవైద్యక గ్రంథము.

అష్టాకపాలము సం. విశే. (అ. అ. అ.) ఎనిమిది మట్టిపాత్రములలో సంస్కరింపఁబడినది (పురోడాశాది)

అష్టాగవము సం. విశే. (అ. అ. అ.) ఎనిమిది యెడ్లచే లాగఁబడునది (శకటము.).

అష్టాదశ సం. విశే. (న్.) పదునెనిమిది. (ఇది తెలుఁగున సమాసపూర్వపదముగనే ప్రయుక్తమగును.)

1. అష్టాదశ పురాణములు :- బ్రాహ్మము, పాద్మము, వైష్ణవము, శైవము, భాగవతము, నారదీయము, మార్కండేయము, ఆగ్నేయము, భవిష్యత్తు, బ్రహ్మవైవర్తము, లైంగము, వారాహము, స్కాందము, వామనము, కౌర్మము, మాత్స్యము, గారుడము, బ్రహ్మాండము,

2, అష్టాదశోపపురాణములు :- సనత్కుమారము, నారసింహము, నారదీయము, కౌమా

రము, శివధర్మము, దౌర్వాసము, కాపిలము, మానవము, ఔశనసము, బ్రహ్మాండము, వారుణము, కాశికము, మాహేశ్వరము. శాంబము, సౌరము, ప్రవరము, శ్రీభాగవతము, దేవీభాగవతము.

3. అష్టాదశధాన్యములు:-యవలు, గోధుమలు, వరి, నువ్వులు, కొఱ్ఱలు, ఉలవలు, మినుములు, పెసలు, చిఱుసెనగలు, అనుములు, చామలు, ఆవలు, గవేధుకములు, నివ్వరిధాన్యము, కందులు, సతీనకములు, సెనగలు, చీనధాన్యము.

4. అష్టాదశ విద్యలు:- నాలుగు వేదములు, ఆఱు వేదాంగములు, మీమాంస, న్యాయశాస్త్రము, పురాణము, ధర్మశాస్త్రము, ఆయుర్వేదము, ధనుర్వేదము, నీతిశాస్త్రము, గాంధర్వము.

5. అష్టాదశవివాదస్థానములు:-ఋణముపుచ్చుకొని అనుకొన్నప్రకారముగా ఈయకపోవుట, ఒకనియొద్ద సొమ్ము దాఁచుకొనుట, హక్కులేకుండ అమ్ముట, కొందఱు కలిసి వ్యాపారము చేసికొనుట, దానము చేసినది మరల పుచ్చుకొనుట, కూలి మొదలగునవి యీయకుండుట, చేసికొన్న యేర్పాటును దాఁటుట, క్రయవిక్రయముల యెడల పశ్చాత్తాపముచే మాట తిరిగిపోవుట, యజమానునకును పశుపాలకునకును విరోధము, సరిహద్దులవిషయము, తిట్టుట, కొట్టుట, దొంగతనము, బందిపోటు, స్త్రీలను చెఱపట్టుట, స్త్రీపురుషుల పరస్పర ధర్మముల యేర్పాటు, దాయము పంచుకొనుట. ద్యూతము. (జూదము, కోడిపందెము, గుఱ్ఱపు పందెము మొదలైనవి)

6. అష్టాదశ వర్ణనలు:-పురము, సముద్రము, పర్వతము, ఋతువులు, సూర్యుఁడు, చంద్రుఁడు, జలక్రీడ, ఉద్యానవనము, మధుపానము, రతి. విరహము, వివాహము, పుత్త్రోదయము, నీతి, యాత్ర, యుద్ధము, ద్యూతము, రాజు—వీనివర్ణనలు.

7. అష్టాదశ జాతులు :- బ్రహ్మ, క్షత్రియ, వైశ్య, శూద్ర, వ్యావహారిక, గోరక్షక, శిల్పక, పంచాణ, కుంభకార, తంతువాయ, క్షౌరక, రజక, వస్త్రచ్ఛేదక, చర్మకార, తిలఘాతుక, లుబ్ధక, చండాల, మాతంగజాతులు.

8. అష్టాదశ స్మృతులు :- మనుస్మృతి, దక్షస్మృతి, యమస్మృతి, బృహస్పతి స్మృతి, శంఖలిఖితస్మృతి, పరాశరస్మృతి, యాజ్ఞవల్క్యస్మృతి, విష్ణుస్మృతి, అత్రిస్మృతి, అంగిరస్ స్మృతి, సంవర్తస్మృతి, శాతాతపస్మృతి, ప్రాచేతసస్మృతి, హారితస్మృతి, ఆపస్తంబస్మృతి, గౌతమస్మృతి, ఉశనస్స్మృతి, ఆశ్వలాయనస్మృతి. (సంఖ్యార్థనామ ప్రకాశిక.)

అష్టాదశము సం. విశే. (అ. ఈ. అ.) పదునెనిమిదవది.

అష్టాదిశాబ్దికులు సం. వి. అ. పుం. బ. ఎనమండ్రు పూర్వవైయాకరణులు (ఇంద్రుఁడు, చంద్రుఁడు, కాశకృత్స్నుఁడు, ఆపిశలి, శాకటాయనుఁడు, పాణిని, అమరుఁడు, జైనేంద్రుఁడు)

అష్టాధ్యాయి సం. వి. ఈ. స్త్రీ. పాణిని రచించిన సంస్కృతవ్యాకరణము. (ఇందెనిమిది అధ్యాయములు గలవు.)

అష్టాపదము సం. వి. అ. పుం. 1. ఎనిమిది పాదములు గలది-శరభమృగము. 2. సాలెపురుగు. 3. కైలాసము. పుం. న.-ఎనిమిదిధాతువులందు ప్రతిష్ఠకలది — బంగారము. న. — ప్రతిపంక్తియందును ఎనిమిదేసి గదులుగలది—నెత్తపలక.

అష్టాపది సం. వి. ఈ. స్త్రీ. అడవిమల్లె (వృ.వి.)

అష్టావక్రుఁడు సం. వి. అ. పుం.-ఎనిమిదివంకరలు గల శరీరముతోఁ బుట్టినవాఁడు-ప్రసిద్ధుఁడగు నొకఋషి, ఉద్దాలకుని శిష్యుఁడగు ఏకపాదుని కొడుకు.

అష్టావధానము సం. వి. అ. న. (కవులు, మొ.) ఎనిమిది భిన్నవిషయములం దేకకాలమున హెచ్చరిక కలిగియుండును. (కావ్యపాఠము, కవిత్వము, సమస్యాపూరణము, పురాణము చెప్పుట, లోకవార్తలు ముచ్చటించుట, వ్యస్తాక్షరి, చదరంగమాడుట, పైఁబడినపువ్వులు లెక్కించుట ఇవి భిన్న విషయములు)

అష్టావధానములు వి. బ. అశ్వికులు నేర్వవలసిన పద్ధతులు.

గీ. వాజిగుణమును రాగెయు వాగె భూమి.
మానమును శరశస్త్రసంధానములును,
జోడుపర శస్త్రములరాక సూటివిధము,
ననెడు యష్టావధానము లాత్మ నెఱిఁగి
ప్రబంధ. 184.

అష్టావింశతి నం. వి. ఇ. స్త్రీ. ఇరువదియెనిమిది.

అష్టావింశతితమము నం. విణ. (అ. ఈ. అ.) ఇరువదియెనిమిదవది.

అష్టావింశము నం. విణ. (అ. ఈ. అ.) ఇరువదియెనిమిదవది.

అష్టాశ్రము నం వి. అ. న. (గణిత) ఎనిమిది మూలలు గల ఆకృతి.

అష్ఠిల నం. వి. ఆ. స్త్రీ. 1. వాయువువలన బొడ్డు క్రిందఁ గలిగెడువాఁపు. 2. ఒకవిధమైనమూత్ర రోగము. 3. గుండ్రనిఱాయి.

అష్ఠిలిక నం. వి. ఆ. స్త్రీ. 1. ఒకవిధమైన వ్రణము. 2. గులకఱాయి.

అష్టైశ్వర్యములు నం. వి. అ. న. బ. అణిమ, మహిమ, గరిమ, లఘిమ, ప్రాప్తి, ప్రాకామ్యము, ఈశత్వము, వశిత్వము.

అష్ఠివత్తు నం. వి. త్. పుం. న. మోఁకాలు.

అసంఖ్యము నం. విణ. (అ. ఆ. అ.) సంఖ్య లేనిది, లెక్కింప రానిది.

అసంఖ్యాతము నం. విణ. (అ. ఆ. అ.) ఇన్ని యని లెక్కింప రానిది, బహుసంఖ్య గలది.

అసంఖ్యేయము నం. విణ. (అ. ఆ. అ.) లెక్కింప శక్యము కానిది.

అసంగతము నం. విణ. (అ. ఆ. అ.) 1. కూడనిది, సంబంధము లేనిది. 2. పొసఁగనిది, యుక్తిశూన్యము.

అసంగతి నం. విణ. (ఇ.) 1. కూడిక లేనిది, సంబంధము లేనిది. 2. యుక్తి లేనిది, పొసఁగనిది. వి. ఇ. స్త్రీ. 1. కూడికలేమి, సంబంధములేమి. 2. యుక్తిలేమి, పొసఁగకుండుట. 3. ఒక అర్థాలంకారము, కార్యకారణములకు భిన్న దేశస్థితివర్ణనము.

ఉదా: భూభారమును వహించు వాఁడీరాజు-
వంగుచున్నవి సామంతరాజుల శిరములు.

అసంగము నం. విణ. (అ. ఆ. అ.) 1. సంబంధము లేనిది. 2. అడ్డు లేనిది.

శ్లో. అసఙ్గమద్రిష్వపి సారవత్తయా నమే త్వదన్యేన విసోఢమాయుధమ్, సం-రఘు. 3.63. (అసంగమ్ = అప్రతిబంధమ్. మల్లి. వ్యా.) 3. కూడికలేనిది. వి. అ. పుం. అనుబంధము లేమి.

అసంగి నం. విణ. (న్. సీ. న్.) 1. సంబంధము లేనివాఁడు. 2. భోగాసక్తి లేనివాఁడు.

అసందర్భము నం. విణ. (అ. ఆ. అ.) సందర్భము లేనిది. వి. అ. పుం. సందర్భములేమి.

అసంప్రజ్ఞాతము నం. విణ. (అ. ఆ. అ.) 1. బాగుగాఁ దెలియఁబడనిది. 2. జ్ఞేయజ్ఞానజ్ఞాతృభేదములేనిది, నిర్వికల్పము (సమాధి).

అసంబద్ధప్రలాపము నం. వి. అ. పుం. 1. అసంగతమైనదానిని (ఒకటి కొకటి పొసఁగనిదానిని) చెప్పుట. 2. అప్రస్తుతమైనదానిని (అప్పటికి ప్రస్తావింపఁ దగనిదానిని) చెప్పుట.

అసంబద్ధము నం. విణ. (అ. ఆ. అ.) 1. సంబంధము లేనిది, అసంగతమైనది. 2. పరస్పరాన్వయము లేనిది (వాక్యము).

అసంభవము నం. విణ. (అ. ఆ. అ.) సంభవింపనిది, కలుగనిది. వి. అ. పుం. సంభవములేమి, కలుగమి.

అసంభావనీయము నం — అసంభావ్యము.

అసంభావ్యము నం. విణ. (అ. ఆ. అ.) 1. గ్రహింప శక్యము గానిది. 2. ఊహింప రానిది.

అసంశయము నం. విణ. (అ. ఆ. అ.) సంశయము లేనిది, నిశ్చితము వి. అ. పుం. సంశయములేమి.

అసంహతము నం. విణ. (అ. ఆ. అ.) 1. కూడుకొననిది, కలిసి యుండనిది. 2. పేరుకొననిది, గడ్డకట్టనిది. వి. అ. న. బలములు వేఱువేఱుగాఁ దీర్చిన వ్యూహవిశేషము.

అసంహతుఁడు నం. వి. అ. పుం. (సాంఖ్య) పురుషుఁడు, జీవాత్మ.

అసక్తము నం. విణ. (అ. ఆ. అ.) 1. ఆసక్తిలేనిది, తగులు లేనిది. 2. ఫలాభిలాష లేనిది. 3. అడ్డు లేనిది, నిరంతరము.

శ్లో. ...అసక్తమూధాంసి పయఃక్షరంత్యమూః
...సం. కిరా. 4. 31.

(అసక్తం—అప్రతిబంధం. మల్లి. వ్యా.)

అసడ్డ వి. (సం. అశ్రద్ధా. ప్రా. అసడ్ఢా. క. అసడ్డె. త. అసట్టై.) అశ్రద్ధ, ఉపేక్ష; తిరస్కారము, తృణీకారము.

(ఇంద్రబలిసంవాదము)

ఆ. సరకు సేయ వను చసడ్డమాటలు గొన్ని,
యాడినంత నేమి యయ్యె నింద్ర, నీదు
శక్తి వింతయే దైవవశమున, నెట్టిపాటి
వారు నెట్లుఁ గారె. భార. శాం. 4. 426.

అసతి సం. వి. ఈ. స్త్రీ. కులట, అంకుటాలు.

అసత్ఖ్యాతి సం. వి. ఇ. స్త్రీ. 1. భ్రమ విషయమున శూన్యవాదితము (ఈ మతమున 'ఇదం రజతం' అను భ్రమస్థలమున శశశృంగమువలె నత్యంతాసత్తగు రజతము ఇదం పదార్థమగు శుక్తియందు విశేషణమై భాసించును.) 2. అపకీర్తి.

అసత్తు సం. విణ. (త్. తీ. త్ — శత్రంతమైనను దీనికి తెలుఁగునఁగూడ వ్యస్తప్రయోగము కలదు.)

1. లేనిది, అయథార్థము.

సీ. సత్తుగా దాత్మవిజ్ఞానంబుచే నెందభావమై
బాధింపఁబడుటవలన, నెలమి నసత్తుగా దే
నజ్ఞుఁడ నటంచు నజ్ఞానభూతమై యల
రుచునికి. సీతారా. 2. 21.

2. దుష్టమైనది, చెడ్డది.

అసత్యము సం. విణ. (అ. ఆ. అ.) సత్యముకానిది (వ్యవహారాది). వి. అ. న. బొంకుమాట.

అసదధ్యేతి సం. వి. ఋ. పుం. శాఖారండుఁడు, స్వశాఖను పరిత్యజించి యన్యశాఖను అధ్యయనము చేయువాఁడు.

అసదు విణ. (క. అసిదు.) 1. అల్పము, తక్కువది; దుర్బలము.

గీ. విశిఖనవకంబు నాటించి వెగడుపఱిచి, పేర్చి
యార్చిన సురకోటి పిచ్చలించె, మెచ్చి
భీష్మాదు లెల్ల వివ్వచ్చుఁబోలు, వెక్కుడగుఁ
గాని యసదు గాఁడితఁ డనిరి. భార. భీష్మ. 1. 272.

సీ. అసదుగాలియె వెట్ట యగునేని నింతకుఁ
గమల వనం బెల్లఁ గ్రాఁగకున్నె. రాజ. చ. 3. 111.

(అసదుగాలి—మందమారుతము)

గీ. పాండవులు కౌరవులతోడిపగకు నొల్ల, రఖిల
భూప్రజనాశన మగుటఁజేసి, వార లసదని
తలఁపంగ వలవదు ... భార. ఉద్యో. 1. 234.

ఆ. పాదరోగు లశుచిపదముల దేవాల,యములు
మెట్టుటయును నసదువారిఁ, దప్పులేక
క్రొవ్వి తన్నుటయును దొలు, పుట్టునందుఁ
గలిగినట్టివారు. భార. అను. 5. 102.

2. దీనుఁడు.

గీ. అసదుగాఁ జూడ కీమాట యఘము చెంద,
దసదుగా నిన్ను వేఁడెద యతివరేణ్య,
యలమట సహింపఁజాలను బోలియ నొక్క..,
మందు గల్గిన దయసేయుమా రయమున.
సారంగ. 3. 189.

3. కృశము, సన్ననిది.

సీ. పాలిండ్లు దను వెడ వ్రాలింపఁ జెన్నొందు
నసదుఁగౌఁదీఁగె యల్లాడుచుండ. భార. విరా. 4. 26.

చ. కరమసదైన యానుదతి కాను ... నైష. 3. 196.

అసదృశము సం. విణ. (అ. ఈ. అ.) 1. అసమానము, సాటిలేనిది. 2. తగనిది, అనర్హమైనది. 3. సాటికానిది.

అసద్గ్రహము సం. వి. అ. పుం. బాలాదుల పెంకెపట్టు. 2. దురభిప్రాయము.

అసద్ధేతువు సం. వి. ఉ. పుం. 1. (తర్క) వ్యభిచారాదిదోషయుక్త మగుహేతువు, హేత్వాభాసము. 2. దుష్టకారణము.

అసద్భావము సం. వి. అ. పుం. 1. ఉనికిలేమి. 2. చెడ్డయభిప్రాయము. 3. చెడ్డస్వభావము.

అసనపర్ణి సం. వి. ఈ. స్త్రీ. పోమిదము (వృ.వి.)

అసనము సం. వి. అ. న. 1. త్రోయుట. 2. (బాణాదులను) వేయుట. 3. చిమ్ముట. పుం. పీతసాలము, వేఁగిస (వృ. వి.)

అసని సం. విణ. (ఇ.) 1. త్రోయువాఁడు 2. చిమ్మువాఁడు. 3. (బాణములు) వేయువాఁడు.

అసభ్యము సం. విణ. (అ. ఆ. అ.) సభకుఁ దగనిది, అశ్లీలము (ప్రసంగము, మొ.)
అసభ్యుఁడు - సభకుఁ దగనివాఁడు.

అసమంజసము సం. విణ. (అ. ఆ. అ.) సమంజసము కానిది.

అసమక్షము సం. విణ. (అ. ఆ. అ.) ప్రత్యక్ష విషయము కానిది, ఎదుట లేనిది, పరోక్షమున నున్నది.

అసమగ్రము సం. విణ. (అ. ఆ. అ.) సంపూర్ణము కానిది.

అసమనయనుఁడు సం. వి. అ. పుం. ముక్కంటి, శివుఁడు.

అసమబాణుఁడు సం. వి. అ. పుం. - బేసి (ఐదు) బాణములు గలవాఁడు - మన్మథుఁడు.

అసమము సం. విణ. (అ. ఆ. అ.) 1. తుల్యము కానిది, సాటి కానిది. 2. సరికానిది, బేసి (సంఖ్య.) 3. నిరుపమానము, సాటి లేనిది. 4. ఒడుదొడుకైనది, మిట్టపల్లములు గలది (నేల.)

అసమయము సం. వి. అ. పుం. 1. తగనివేళ. 2. దుష్టకాలము.

అసమర్థము సం. విణ. (అ. ఆ. అ.) 1. అశక్తము, దుర్బలము. 2. అసంగతార్థమైనది, ఉద్దిష్టార్థము దెలుప నశక్తమైనది. (శబ్దము.) వి. అ. న. (అలం) పదదోషములలో నొకటి.

అసమర్థసమాసము సం. వి. అ. పుం. అన్యోన్యము ఆకాంక్షలేని పదములసమాసము, పరస్పరాన్వయము లేని పదముల సమాసము.
ఉదా : 'అసూర్యంపశ్య' అను దానిలోని 'అసూర్య' అనునది అసమర్థసమాసము.

అసమవాయికారణము సం. వి. అ. న. (తర్క.) కారణవిశేషము, సమవాయి కారణమునకు సన్నిహితమగు కారణము. (తంతుసంయోగము పటమునకును తంతురూపము పటరూపమునకును అసమవాయికారణములు.)

అసమవృత్తము సం. వి. అ. న. (ఛంద) నాలుగు పాదములును సమముగా నుండనివృత్తము, విషమవృత్తము.

అసమానము సం. విణ. (అ. ఆ. అ.) 1. సమానము లేనిది, సాటిలేనిది. 2. సమానము కానిది.

అసమీక్ష్యకారి సం. విణ. (న్. నీ. న్.) చక్కఁగా ఆలోచింపక పని చేయువాఁడు.

అసము¹ వి. (సం. యశః.) యశము, కీర్తి.

క. ఎదఁ గుదురగువేడుకఁ బొగడుదుఁ బది
యరదముల దొరకొడుకుతకడునిం, పొదవఁ
గదియించి యసమునఁ, బొదలినబల్లిదునిఁ
బుట్టపుట్టువు తపసిన్. అచ్చ. రా. బాల. 9.

ఆ. కనకరచితరుచిరకల్పావనీరుహా, కుసుమ
మిచ్చెఁ దనకు నసము వెరుగ శా.ప. మ.3.

అసము² వి. (క. అస - బలము.) అహంకారము, గర్వము, దర్పము.

చ. అసమున మీఁ దెఱుఁగక మహోగ్రహావృత్తిఁ
గడంగి చెచ్చెరం, బనులకుఁ గూయిగాఁ జని
యెఁ బాపఁడు కౌరవసేన యెడయొం, టి
సనుట యేడ... భార. విరా. 5. 234.

2. ఉత్సాహము.

క. వసురుచి పితుకఁగఁ బాత్రము, బిసరుహముగఁ
జిత్రరథుఁడు పెయ్యగఁ గొని రిం, పెసఁగఁగ
గానక్షీరం, బసమున గంధర్వవరులు నమ
రాంగనలున్. హరి. పూ. 1. 127.

అసము³ వి. (సం. వశః?) 1. చనవు.

చ.... ఈకుసుమసుగంధి కేవలము గోల సుమీ
యస మీఁ దలంచుమీ.

చ. అనుటయు దండనాథసుతుఁ డానృపకన్యక
నాదరించెఁ ద, జ్జనకుఁడు సమ్మతించె ...
శుక. 1. 335, 336.

2. అవకాశము, వీలు.

చ. తఱిమి వధింప శత్రునకుఁ దా నస మీక ...
వేం. పంచ. 4. 18.

అసమ్మతము సం. విణ. (అ. ఆ. అ.) సమ్మతము కానిది, ఇష్టము కానిది.

అసమ్మతి సం. వి. ఇ. స్త్రీ. అనుమతింపమి, ఇష్టము లేమి.

అసరు వి. (√వసరు) వసరు.

సీ. ...విను మొక్కనాఁ డత్తపస్విప్రవేల్పాటి దర్భ. ఆ. గంటిఁ గూర యసరు గాఁటిన వర్తించె, నతఁడు తపముసిద్ధి కాత్మఁబొంగి. భార. శల్య. 2. 160.

('క్షతేః కిల కరే రాజం స్తస్య శాకరసోఽస్రవత్.'-మూలము. (శ. ర.)

విణ- పసరు గలది- లేఁతది; అల్పము.

సీ. దయచేసి తత్ప్రార్థితము లైన వరముల నొసఁగి యప్పసిగా వుటసరుబుద్ధి. పాండు. 5. 157. ('అసర' అపముద్రి)

అసలారు – ఎసలారు. అ. క్రి. 1. అతిశయిల్లు, అధికమగు.

క. వసియించు నమ్ముదితఁ బ్రియ, మసలారఁగఁ గాంచి వచ్చునప్పుడ. భాం. అను. 2. 6.

ద్వి. అసలార భోగించి యాదట లేక. బస. పు. 5. 262.

2. ఒప్పు.

ద్వి. ...చేతులుం బొసఁగ, బిసములు జక్కవల్ బిగువుచన్నులును నసలారునాభియు నావర్తనంబు. నవ. 1. 18పొ. 24 పం.

అసలు¹ వి. దే. పంకము, బురద.

సీ. దినవారిరాశి మాసనుమౌని గ్రోలంగ నడుగునఁ గనుపట్టునసలనంగ. పారి. 2. 84.

గీ. మేటిజమ్మేటియసటఁ గ్రొమ్మించుమించుఁ, బొదివి మదన ప్రతాపాగ్నిఁ బుటముపెట్టి. వసు. 2. 82.

అసలు² వి. నికరము, సారము (చి. ని. శ. ర.)

అసటఁబెట్టు - బురదలోఁబెట్టు; కీడ్పఱచు.

సీ. మోమోట నలరుతమ్ములతావు లగలింపఁ గనుసన్న మనుఝషకముల నలఁపఁ, జూడ నాసవమైత్రిఁ జొక్కినయళి రేఁప నరకుత్తి కగు సంకులసటఁబెట్టఁ, గైవసంబగు బిసాగ్రముల నున్మూలింప... వేం. పంచ. 4. 180.

జ. అసలుకొను, అసలుకొల్పు, అసలుఁబుట్టువు.

అసలుఁబుట్టువు వి. (√అసలు) – బురదయం
పుట్టినది – పంకజము, పద్మము. అచ్చ. రా
బాల. 4.

అసలుకొను అ. క్రి. (√అసలు) 1. బురదవ
నగు.

సీ. అలఁతి లేఁజెమటచే నసలుకొన్న లలా
కుంకుమంబునఁ జిన్నికురులు మునుఁగ
కాశీ. 1. 3.

క. ఒడల నసలుకొను నెత్తురు, గడిగి రఘూద్వ
హుని సమ్ముఖము చేయుదు ని, వ్వడుగ నని తనరథముపై, నిడుకొని చనియెన్మ
ఖాశ్వ మేఁగెడు దెసకున్. జై. భా. 6. 128.

2. పంకిలమగు, బురద కలది యగు. (చూ. అసలుకొల్పు)

అసలుకొల్పు స. క్రి. (√అసలుకొను) పంకిలము చేయు, బురద కలదిగాఁ జేయు.

సీ. మసిబొట్టు బోనాన నసలుకొల్పినకన్ను కొడుపుచేఁ దాటించు నెడపఁదడప. క్రీడా. 1. 186.

అసలుమసలు అ. క్రి. అసలారు, ఒప్పు.

గీ. భసలకలభకులాస్పృష్టకుసుమవిసర, మసృణ మకరందమయమైన మావిమోక, కిసలయచ్ఛవిపునరుక్తి నసలుమసలు, ఋషుల చెంగావివలువందు నిందువదన. పాండు. 1. 181.

అసవస వి. ఆలస్యము, జాగు.

క. ఏమిట నెగ్గొనరించితిఁ, గాముఁడ నీ కేను నన్నుఁ గానించెద విం, దేమి ప్రయోజన మసవస, లేమిటి కొక మరియ తీర్ప వేలొకొ చెప్పుమా. దశకు. 7. 109.

అసహత్వము సం. వి. అ. న. ఓర్వలేమి.

ఉ. ...జగ, త్పావను ధర్మనందను సభాస్థితుఁ జూచి ముదంబు నెందిరిం, ద్రావరజాది మిత్త్రు లసహత్వముఁ బొందిరి ధార్తరాష్ట్రులున్. భార. సభా. 2. 78.

అసహనము సం. విణ (అ. ఆ. అ.) 1. ఓర్పులేనిది. క్షమ లేనిది. 2. అసూయగలది. వి. అ. న. 1. ఓర్వలేమి, సైఁపమి. 2. అసూయ.

అసహనుఁడు సం. వి. అ. పుం. శత్రువు.

అసహమానుఁడు సం. విశే. (అ. ఆ. అ) ఓర్వనివాఁడు.

అసహము సం. విశే. (అ. ఆ. అ)ఓర్వనిది, సహింపనిది.

అసహాయుఁడు సం. విశే. (అ. ఆ. అ.) తోడు లేనివాఁడు, సహాయులు లేనివాఁడు.

అసహించు సం. అ. క్రి. అసూయపడు.

ద్వి. తద్గురుకరుణానితాంతసంస్థితికిఁ, దనతోఁడి
శిష్యు లెంతయు నసహింప. పండితా. పురా. 109 పా.

అసహిష్ణువు సం. విశే. (ఉ.) ఓర్వనివాఁడు.

అసహ్యపడు మి. అ. క్రి. (√అసహ్యము.)

1. రోఁతపడు.

క. పరులధనమునకు...అసహ్యపడున న్నరుఁడు
దెవులు లేని వేదనం బడు నధిపా. భార. ఉద్యో. 2. 58.

క. అందఱు నచ్చోట నిజ స్యందనములు డిగ్గి
మ్రొక్కి సంయమి మదిలో, నిందులకును
హరి యెక్కడి, సందడిగొనివచ్చెనని యస
హ్యపడంగన్ జై. భా. 8. 136.

2. అసూయపడు.

అసహ్యము సం. విశే. (అ. ఆ అ.) సహింపరానిది.

అసహ్యించు సం. అ. క్రి. అసహ్యపడు.(శ.ర.వా.)

అసాక్షికము సం. విశే. (అ. ఆ. అ.) సాక్షి లేనిది.

అసాక్ష్యము సం. విశే. (అ. ఆ, అ.) సాక్ష్యము లేనిది. వి. అ. న. సాక్ష్యములేమి.

అసాధనీయము సం విశే. (అ. ఆ. అ.) 1. సాధింప శక్యము గానిది, సాధ్యము గానిది (రోగాది.). 2. కారణములచే నిరూపింప రానిది, సమర్థింప రానిది. 3. నెఱవేర్ప రానిది.

అసాధారణము సం. విశే. (అ. ఆ, ఈ. అ.) సాధారణము కానిది, సామాన్యము కానిది. వి. అ. పుం. (తర్క.) హేత్వాభాసములలో నొకటి. (సవ్యభిచార భేదము.)

అసాధువు సం. విశే. (ఉ. ఉ, ధ్వీ. ఉ.) 1. మంచి నడత లేనిది. 2. దుష్టము, చెడ్డది. 3. వ్యాకరణ విరుద్ధ మయినది (శబ్దము.)

అసాధ్యము సం-అసాధనీయము.

అసాధ్వి సం. వి. ఈ. స్త్రీ అసతి, కులట.

అసామాన్యము సం. విశే. (అ. ఆ. అ.) 1. అనుపమము, సాటిలేనిది. 2. సామాన్యముకానిది, విశేషమైనది. వి. అ. న. సామాన్యధర్మములేమి, సాటిలేమి.

అసారము సం. విశే. (అ. ఆ. అ.) 1. చేవ లేనిది. 2. దుర్బలమైనది. 3. మంచిది కానిది. వి. అ. పుం న. ఆముదపుచెట్టు పుం. సారములేమి. న. అగురు చందనము (వృ. వి.)

అసి ఉప. (క. అసి.) అల్పార్థకము. (చూ. అసికోఁత, మొ.)

జ: అసికోఁత, అసియాడు, అసియార్పు, అసివాలు, అసివోవు.

అసి సం. వి. ఇ. పుం. ఖడ్గము, కత్తి. ఇ. ఈ. స్త్రీ. కాశికి దక్షిణమందుండు నొకనది.

అసికము సం. వి. అ. న. గడ్డమునకును క్రింద పెదవికిని నడిమిపట్టు.

అసికోఁత వి. (√అసి) చిన్నకోఁత.

ద్వి. నెట్టన మొలనున్న నెఱికత్తిఁ దిగిచి, కొన్నింటి
ముక్కులు కొన్నింటి చెవులుఁ, గొన్నింటి
చెక్కులుఁ గోఁతలువెట్టి, అసికోఁతలుగఁ
గోయ. ద్వి. హరిశ్చ. పూ. 2040.

అసిక్ని సం. వి. ఈ. స్త్రీ. 1. పడుచుది యగునంతఃపురపరిచారిక. 2. ఒకానొకనది.

అసిగండము సం. వి. అ. పుం చెక్కిలి యుంచుకొను చిన్నతలగడ.

అసిత సం. విశే. (ఋ. త్రి. ఋ.) క్షేపకుఁడు, చిమ్మువాఁడు, వైచువాఁడు. వి. అ. స్త్రీ. 1. నీలిమొక్క. 2. వృద్ధురాలు కాని అంతఃపుర పరిచారిక. 3. యమున.

అసితఫలము సం. వి. అ. పుం. తియ్యకొబ్బెర చెట్టు.

అసితము సం. విశే. (అ. ఆ. అ.)-తెల్లనిది కానిది-నల్లనిది. వి. అ. పుం. నలుపు; నీలవర్ణము.

అసితాంగము సం. వి. అ. పుం. - నల్లని దేహము గలది - ఖడ్గము, కత్తి.

అసితుఁడు సం. వి. అ. పుం. 1. శని. 2. దేవలుఁడనుముని.

అసిదంష్ట్రము సం. వి. అ. పుం - కత్తివంటికోఱలు గలది - మకరము, మొసలి.

అసిద్ధము సం. విణ. (అ. ఆ. అ.) 1. పక్వము కానిది. 2. అయితము గానిది. 3. నెఱవేఱనిది. 4. అనుమతిచేఁ బ్రాప్తము కానిది. వి. అ. పుం. (తర్క) ఆశ్రయాసిద్ధత్వాది దోషములచే దుష్టమగు హేతువు.

అసిద్ధి సం. వి. ఇ. స్త్రీ. 1. అనిష్పత్తి, సిద్ధింపమి. 2. పరిపక్వముకామి, పండమి. 3. (యోగ) సిద్ధిలేమి. 4. (తర్క) ఆశ్రయాసిద్ధి మొదలగు హేతుదోషము.

అసిధార సం. వి. ఆ. స్త్రీ. కత్తివాయి, కత్తియంచు.

అసిధారావ్రతము సం. వి. అ. న. 1 - కత్తివాతిమీఁద శయనించుటవలె దుష్కరమగువ్రతము- ఎలజవ్వనితో యువకుఁడు కలసి మెలసి యుండియు దానితోడ రతిని సలుపకుండుట. 2-అసిధారతో చేసెడు వ్రతము-శయన మధ్యమున ఖడ్గము పెట్టుకొని దంపతులు బ్రహ్మచర్యమును జరుపుట. 3.-అసిధారావ్రతము వంటిది-దుష్కరమగు కార్యము.

అసిధావకుఁడు సం—అసిధావుఁడు.

అసిధావుఁడు సం. వి. అ. పుం. కత్తి సానఁబట్టువాఁడు.

అసిధేనుక సం. వి. ఆ. స్త్రీ. చురకత్తి, చిన్నకత్తి.

అసిధేనువు సం. వి. ఉ. స్త్రీ. అసిపుత్త్రి, చురకత్తి.

అసిపత్త్రము సం. విణ. (అ. ఆ అ.) కత్తివంటి ఆకులు గలది. వి. అ. పుం. చెఱకు (వృ. వి.) న. కత్తియొఱ,

అసిపత్త్రవనము సం. వి. అ. న. నరకవిశేషము. (ఇందలిచెట్ల యాకులు కత్తులవలె నుండును.)

అసిపుచ్ఛము సం. వి. అ. పుం. శింశుమారము, ఒకజాతి మొసలి.

అసిపుత్త్రి సం. వి. ఈ. స్త్రీ. చిన్నకత్తి.

అసిపుత్త్రిక సం. వి. ఆ. స్త్రీ. చిన్నకత్తి.

అసిమి వి. ఒకవిధమగు చిన్నగోనె; సంచి.

ఆ. అసిమిలోని దొకటి యమ్మెడి దొక్కఁ
యనివచందమయ్యెనవనినాథ, భార్యదాఁ
యింకఁ బడఁతులు లేరని, చాటఁ బని
లేర జగతియందు. చెన్న. 4. 85.

సీ. అసిమిలోఁజలువ మాయకయుండ మడ
పెట్టిన చల్లడముదుప్పటీరుమాలు. శు
3. 140.

సీ. నొసలిపైఁ జుక్కలమిసిమినామపు రేఖలఁ
వొంద భుజముపై నసిమిసంచి. హంస.2.2
ఆం. భా. 2. 266.

జ. అసిమిగొల్లెన.

అసిమిగొల్లెన వి. (√అసిమి) గోనెలతో వేసిన చిన్న గుడారము.

గీ. మునుపుగా నేఁగి యసిమిగొల్లెనలు వన్ని,
త్రోవ నెక్కడెక్కడ నేమిగావలసిన, నట్టి
భక్ష్య భోజ్యాదులయమ్మకమునఁ, దనియఁ
జేసిరి వణిజులు తద్బలముల. కళా. 8. 42.

అసిమేదము సం. వి. అ. పుం. విట్ఖదిరము, తుమ్మ (వృ. వి.)

అసియాడు అ. క్రి. (√అసి) 1. కదలు, అల్లలాడు; వడఁకు.

సీ. ముక్కున నసియాడుముదురుశామంతూఁడు
ముత్యాలకల్లెంబుమురువు నెఱప. దశా. 2.
66.

క....కరి,నతరస్థలి నడుగు లిడుచు నడు మసి
యాడఁ. భా. రా. అయో. 148.

2. చలించు, చెదరు.

ఉ. గుట్టసియాడ గబ్బిచనుగుట్టలపైఁ బుల
కాంకురావళుల్, తెట్టువగట్టఁ గోరికలు
దేటలు వెట్టఁగ. విజ. వి. 1. 61.

3. సంచరించు, తిరుగు.

క. పసిగొనుచు మేయవచ్చిన,పసిఁ గొనుచుం
గోలుపులులు బలిసెన్ నృప నీ,యసి యాడు
నేని యచ్చట, నసియాడం దఱచు వెఱచు
నఱచుం బఱచున్. రామా. 2. 18.

అసియార్చు(రుచే) న. క్రి. (√అసియాడు) (అల్లలార్చు)

ఉ. ...వ్రేఁకనిచన్నులు పాలవంకలై, కానసి
యార్చు...కాశీ. 7. 159. హర. 6. 44,

అసిలేరు వి. (సం. ఆశ్లేషా. ప్రా. అసిలేసా.) ఆశ్లేషా నక్షత్రము. (గ్రా.)

అసివాలు వి. (√అసి)—మందగమనము-విహారము, వయాళి.

సీ. ఎవ్వఁడు నలువతే రెక్క యష్టాదశద్వీపాళి నసివాలు దిరిగె లీల. కాశీ. 4. 195.

సీ. ఆపంచగౌడధాత్రీపదం బెవ్వాని కసివాలుగా నేఁగునట్టిబయలు. మనుచ. 1. 11.

అసివోవు అ. క్రి. (√అసి) 1. క్షీణించు, నశించు. (గోహత్య చేసిన గౌతమునితో బ్రాహ్మణు లనెడుమాట)

సీ. మాకుఁ జూడంగ సొమ్మసిలి పడ్డది గాని తెగటాఱఁ జచ్చుట తెలియరాదు, కావున నీపాతకం బసివోవు జాహ్నవిఁ దెచ్చుటకుఁ బ్రయత్నంబు నీవు, చేయుము...వరాహ. 10. 45.

క. అసదృశపాపఫలంబున, నసివోవని బ్రహ్మహత్య లైదు దగిలె నెట్లు సహించువాఁడ ...వరాహ. 8. 25.

2. తప్పిపోవు.

సీ. అసివోవు చెట్లు నాయసి వోవుమెకములఁ జించు నాయమ్మ నాచిలుకుటమ్మ. రామా. 2 24.

సీ. జిఱజిఱఁ ద్రిప్పివైచినకూల మసివోవఁ దొలఁగువేడుక సునందుండు దొలఁగె. దశా. 4. 101. పాంచాలీ. 5. 31.

అసిహేతి సం. వి. ఇ. పుం. ఖడ్గయోధుఁడు, కత్తితో పోట్లాడుబంటు.

అసుఖము సం. విణ. (అ. ఆ. అ.) 1. సుఖము లేనిది. 2. కష్టమైనది.

శ్లో. శ్రేయాంసి లబ్ధు మసుఖాని వినాంతరాయైః. సం. కిరా. 5. 49.

వి. అ. న. దుఃఖము, బాధ.

అసుఖి సం. విణ. (న్. నీ. న్.) సుఖములేనివాఁడు.

అసుధారణము సం. వి. అ. న. జీవనము, బ్రదుకు.

అసుభృత్తు సం. వి. త్. పుం. ప్రాణి, జంతువు.

అసుమంతము సం. విణ. (త్. మతీ. త్.) ప్రాణములు కలది.

అసుర సం. వి. అ. పుం. (ఈరూపము సంస్కృత సమాసాంతమున నుండదు. ఉదా: రావణాసురుఁడు.) అసురుఁడు.

ఆ. ...నన్ను, నెన్నఁడైన నొరుల కిచ్చుచో నసురకు, భోజనమున కిచ్చిపుచ్చుఁ డిపుడ. భార. ఆది. 6. 257.

గీ. ...మహాతపం బొనరించె నీయసుర వీని, కొసఁగెఁ బద్మజుఁ డధికమహోగ్రబలము. భార. శాం. 5. 425.

ఆ. స్త్రీ. 1. రాత్రి. 2. వేశ్య.

అసురము సం. వి. అ. పుం. ఏనుఁగు. (వై. ని.)

అసురస సం. వి. ఆ. స్త్రీ. ఒకజాతితులసి (వృ.వి.)

అసురసంధ్య సం. వి. ఆ. స్త్రీ. సాయంసంధ్య, మలిసంజ.

అసురాచార్యుఁడు సం. వి. అ. పుం. — రాక్షసగురువు — శుక్రాచార్యుఁడు.

అసురాహ్వము సం. వి. అ. న. కంచు.

అసురి సం. వి. ఈ. స్త్రీ. 1. రాక్షసస్త్రీ. 2. వల్లావ (వృ.వి.)

అసురుఁడు సం. వి. అ. పుం. 1. దైత్యుఁడు, దానవుఁడు. 2. సూర్యుఁడు. 3. రాహువు.

అసురుసురు వి. (శ. అసురుసురు.) బడలికయందు విడుచు ఊపిరిధ్వనియనుకరణము.

క. అసురుసు రని సొలయున్ రాజసురేంద్రుఁడు మలయపవను చలి కసరునకున్. కవిరా. 5. 265.

క. ఒసఁగిన నవి గైకొని వెక్కస మగుకన్నీరు దొరుఁగఁ గళవళమున లో, నసురుసు రనుచుం గడితపు, దెసలం బడి కొంతవడికిఁ దెలివిదలిర్పన్. అచ్చ. రా. కిష్కిం. 22.

అసురుసురగు—బడలు, శ్రమనొందు.

క. మునురుకొను జరభరంబున, నసురుసురై యున్న మమ్ము సడకించితివి...మనుచ. 4. 84.

చ. అసురుసురై యలంతినడు మల్లలనాడఁగ ముందుముందుగా, నొసపరి బాగులాడియవుడొక్కకె వచ్చి వృపాలుతోడుతన్. సారంగ. 1. 88.

అసుర్యము సం. విణ. (అ. ఆ. అ.) అసురులకు హితమైనది.

అసువులు సం. వి. ఉ. పుం. బ. ప్రాణములు, ఉసుఱు.

అసుషువు సం. వి. ఉ. స్త్రీ. బాణము.

శ్లో. సపాసిః సాసుషూః సాసో, యేయాయేయా యయాయయః. సం. కిరా. 15. 5.

అసూయ సం. వి. ఆ. స్త్రీ. 1. గుణములందు దోషము నారోపించుట. 2. కోపము.

శ్లో. 'వధూ రసూయాకుటిలం దదర్శ.' సం. రఘు. 6. 82. (అసూయయా- రోషేణ. మల్లి. వ్యా.)

అసూయకుఁడు సం. విణ. (అ. యికా. అ.) అసూయ గలవాఁడు.

అసూయనము సం. వి. అ. న. - అసూయ.

అసూయిత సం. విణ. (ఋ. త్రీ. ఋ.) అసూయ గలవాఁడు.

అసూయువు సం. విణ. (ఉ.) అసూయగలవాఁడు.

అసూర్క్షణము సం. వి. అ. న. అవహేలనము, అనాదరము.

అసూర్యంపశ్యము సం. విణ. (అ. ఆ. అ.)-సూర్యుని జూడనిది - ఎండకన్నెఱుఁగనిది, సూర్యరశ్మి యెఱుఁగనిది. (అంతఃపురస్త్రీజనము, మొ.)

అసృక్కు సం. వి. క్. న. 1. రక్తము, నెత్తురు. 2. అంగారకుఁడు. 3. కుంకుమపూవు.

అసృగ్దరము సం. వి. అ. పుం. స్త్రీలకుఁ గలుగు కుసుమరోగము.

అసృగ్ధర సం. వి. ఆ. స్త్రీ. త్వక్కు, చర్మము.

అసృగ్ధార సం. వి. ఆ. స్త్రీ. 1. రక్తధార. 2. త్వక్కు, తోలు.

అసృగ్వర సం. వి. ఆ. స్త్రీ. త్వక్కు, తోలు.

అసృగ్వహ సం. వి. ఆ. స్త్రీ. రక్తనాళము, నాడి.

అసేచనకము సం. విణ. (అ. నికా. అ.)-అసేచనము.

అసేచనము సం. విణ. (అ. ఆ. అ.) దేనినిజూడఁగా మనస్సు తనివినొందదో యది, అతిసుందరము.

అస్ఖలితుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. చలింపనివాఁడు, స్థిరుఁడు. 2. అప్రమత్తుఁడు, జాగరూకుఁడు. 3. తడఁబడనివాఁడు.

అస్తంగతుఁడు సం. - అస్తగతుఁడు.

అస్తంగమనము సం. - అస్తగమనము.

అస్తంగమము సం. - అస్తగమము.

అస్తగతుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. అస్తమించినవాఁడు. 2. నాశము నొందినవాఁడు.

అస్తగమనము సం. వి. అ. న. 1. (గ్రహములు) అస్తమించుట, కనఁబడకుండుట. 2. మరణించుట, నాశము పొందుట.

అస్తగమము సం. వి. అ. పుం. 1. అస్తమించుట. 2. నాశము నొందుట.

అస్తమతి సం. వి. ఇ. స్త్రీ. శాలపర్ణి, ముయ్యాకుపొన్న (వృ.వి.)

అస్తమనము సం. వి. అ. న. (సూర్యాదులు) అస్తమించుట.

శ్లో....నైవాస్తమనమర్కస్య నోదయస్సర్వదా సతః. (వాచ.)

అస్తమయము సం. వి. అ. పుం. 1. (సూర్యాదులు) అస్తమించుట, గ్రుంకుట, కనఁబడకుండుట. 2. నాశము; హీనదశ. 3. (జ్యోతి) గ్రహములు సూర్యునితోఁ గలిసి యుండుట.

అస్తమానము సం. వి. అ. పుం. ప్రొద్దుగ్రుంకుట.

సీ. అస్తమానముగా దటంచుఁ బాదచ్ఛాయ లొనరించి వ్రేల్లించికొనుచు నుండు. హంస. 3. 155. కిరా. 2. 45.

అస్తమించు సం. అ. క్రి. గ్రుంకు.

క. ఇనుఁ డస్తమించె...మార్క. 2.163.

అస్తమితము సం. విణ. (అ. ఆ. అ.) అస్తమించినది.

అస్తము సం. విణ. (అ. ఆ. అ.) 1. క్షిప్తము, త్రోయఁబడినది. 2. నశించినది. 3. కనఁబడనిది. వి. అ. పుం. 1. (సూర్యాదులు) అస్తమించు కొండ. 2. శుక్రాది గ్రహములకు సూర్యునితోడియోగము. (ఉదా:-శుక్రాస్తము, బుధాస్తము, మొ.) న. 1. లగ్నమునకు సప్తమస్థానము. 2. నాశము. 3. కనఁబడకుండుట, గ్రుంకుట.

అస్తరు వి. (హిం. అస్తరు.) 1. ఒకగుడ్డ కాశ్రయముగా లోప్రక్కను జేర్చుకుట్టెడుగుడ్డ. (శ.ర.)

2. సంధానవసనఖండము. అతుకు. ఆం. భా. 2. 158.

అస్తవ్యస్తము సం. విశ. (అ. ఆ. అ.) కాలు మాలైనది, వ్యత్యస్తము.

క. అస్తమయమునకు మును రిపు, మస్తకముం
దునుమవలయు మన కిది సాలం, దుస్త
రమును నగు నస్తవ్యస్తం బగునేని నాకు
వగవు గదిరెడుం. భార. ద్రో. 2. 303.

అస్తసంఖ్యము సం. విశ. (అ. ఆ. అ.) అసంఖ్యము, లెక్కకు మీఱినది.

శ్లో. ఉజ్ఝిత్సుసంహార ఇవాస్తసంఖ్య,మహ్నాయ
తేజస్విషు జీవితాని. సం. కిరా. 16. 16.

అస్తాచలము సం. వి. అ. పుం. అస్తమయ పర్వతము. (ఇట్లే అస్తాద్రి, మొ.)

అస్తికాయము సం. వి. అ. పుం. (జైనమతము నందు) పదార్థము—ఈ అస్తికాయము లైదు:- జీవుఁడు, పుద్గలము (పరమాణు సంఘాతము), ధర్మము, అధర్మము, ఆకాశము.

అస్తిక్షీరము సం. విశ. (అ. ఆ. అ.) పాలు గలది. (ఆవు, మొ.)

అస్తిత్వము సం. వి. అ. న. ఉనికి, ఉండుట.

అస్తినాస్తిత సం. వి. ఆ. స్త్రీ—అస్తినాస్తిత్వము.

అస్తినాస్తిత్వము సం. వి. అ. న — ఉండుట లేకుండుట — సందిగ్ధమైన యునికి.

అస్తిమంతుఁడు సం. విశ. (త్. మతీ. త్.) కలవాఁడు, ధనవంతుఁడు.

అస్తీకుఁడు సం. వి. అ. పుం. ఒకముని. (జరత్కారునికొడుకు)

అస్తుంకారము సం. విశ. (అ. ఈ. అ.) అస్తు (ఔఁగాక, కానిమ్ము) అని పలుకునది. వి. అ. పుం. అంగీకారము, ఇయ్యకొనుట.

అస్తేయము సం. వి. అ. న. దొంగిలింపమి.

అస్తోకము సం. విశ. (అ. ఆ. అ.) అల్పముకానిది, అధికము.

అస్త్యానము సం. విశ. (అ. ఆ. అ.) పేరుకొననిది, గడ్డకట్టనిది. వి. అ. న. 1. నింద 2. బెదిరించుట.

అస్త్రకంటకము సం. వి. అ. పుం — ముల్లువలె నుండు అస్త్రము — బాణము.

అస్త్రజిత్తు సం. వి. త్. పుం. వృక్షభేదము. (ఇది కత్తిదెబ్బలను మాన్పును.)

అస్త్రజీవి సం. విశ. (న్. నీ. న్.) అస్త్రములవలన జీవించువాఁడు.

అస్త్రజీవుఁడు సం. విశ. (అ. ఆ. అ.)- అస్త్రజీవి.

అస్త్రమార్జకుఁడు సం. విశ. (అ. ర్జికా. అ.)—అస్త్రమార్జుఁడు.

అస్త్రమార్జుఁడు సం. విశ. (అ. ఈ. అ.) ఆయుధములను సానఁబట్టువాఁడు.

అస్త్రము సం. వి. అ. న. 1. ఆయుధము. 2. విల్లు. (కే. ని.)

అస్త్రవిదుఁడు సం. విశ. (ద్.) అస్త్రశాస్త్ర మెఱిఁగినవాఁడు.

అస్త్రవిద్య సం. వి. ఆ. స్త్రీ. అస్త్రప్రయోగోపసంహారములను దెలుపు శాస్త్రము.

అస్త్రాగారము సం. వి. అ. న. ఆయుధశాల.

అస్త్రి సం. విశ. (న్. నీ. న్.) 1. ఆయుధములు గలవాఁడు. 2. విలుకాఁడు.

అస్త్రీకుఁడు సం విశ. (అ. ఆ. అ.) స్త్రీలేనివాఁడు; భార్య లేనివాఁడు

అస్థానము సం. విశ (అ. ఆ. అ.) స్థానము లేనిది. వి. అ. న. తగనిచోటు; తగనిసందర్భము.

అస్థాయి సం. విశ. (న్. నీ. న్.) స్థిరము కానిది, చంచలము.

అస్థి సం. వి. ఇ. న. 1. ఎముక, కీకసము. 2. టెంక; గింజ.

అస్థికృత్తు సం. వి. త్, పుం. ఎముకలోని ద్రవపదార్థము, మజ్జ, మూలగ.

అస్థిజము సం. వి. అ. పుం. 1. మజ్జ, మూలగ. 2. వజ్రాయుధము.

అస్థితుండము సం. వి. అ. పుం. పక్షి. (దీనిముక్కు అస్థివలె కఠినముగా నుండును.)

అస్థితేజము సం. వి. స్. పుం — అస్థికృత్తు.

అస్థిధన్వుఁడు సం. వి. న్. పుం. శివుఁడు.

అస్థిపంజరము సం. వి. అ. పుం—ఎముకలగూఁడు—మాంసాదులు లేక వట్టియెముకలు గలబొంది, కంకాళము.

అస్థిభక్షము సం. వి. అ. పుం. కుక్క.

అస్థిమాలి సం. వి. న్. పుం – ఎముకలమాలలు గలవాఁడు – శివుఁడు.

అస్థియుక్కు సం. వి. క్. పుం – విఱిగినయెముకలను గూర్చునది – నల్లేరు, వజ్రవల్లి (వృ.వి.)

అస్థిరము సం. విణ. (అ. ఆ. అ.) 1. నిలుకడలేనిది, చంచలము. 2. నిశ్చితము కానిది.

అస్థివిగ్రహుఁడు సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి చిక్కినశరీరము గలవాఁడు. వి. అ. పుం. భృంగి, ఒకశివానుచరుఁడు.

అస్థిశృంఖల సం. వి. ఆ. స్త్రీ–విఱిగినయెముకలను మరలఁ గూర్చునది–నల్లేరు, వజ్రవల్లి (వృ.వి.)

అస్థిశేషుఁడు సం. విణ. (అ. ఆ. అ.) – ఎముకలు మాత్రము మిగిలినవాఁడు - మిక్కిలి చిక్కినవాఁడు.

అస్థిసంచయము సం. వి. అ. పుం. 1. శవదహనానంతరము ఎముక లేఱుట. 2 ఎముకలరాశి.

అస్థిసంధి సం. వి. ఇ. పుం. 1. ఎముకయు ఎముకయుఁ గలియుచోటు; కీలు. 2. విఱిగిన ఎముక అతుకుట.

అస్థిసంహారకము సం. వి. అ. పుం. 1. పెద్దజాతి కొంగ, బెగ్గురు. 2. నల్లేరు, వజ్రవల్లి (వృ.వి.)

అస్థిసంహారిక సం – అస్థిశృంఖల.

అస్థిసారము సం. వి. అ. పుం – అస్థికృత్తు.

అస్థిస్నేహము సం. వి. అ. పుం – అస్థికృత్తు.

అస్పర్శనము సం. వి. అ. న. తాఁకకుండుట.

అస్పర్శము సం. విణ. (అ. ఆ. అ.) తాఁకుట లేనిది, తాఁకనిది. వి. అ. పుం. తాఁకుడులేమి.

అస్పృశ్యము సం. విణ. (అ. ఆ. అ.) 1. స్పృశింపరానిది. 2. అపవిత్రమైనది, అశుచియైనది.

అస్పృష్టి సం. వి. ఇ. స్త్రీ. స్పృశింపమి, తాఁకమి.

అస్ఫుటము సం. విణ. (అ. ఆ. అ.) స్ఫుటము కానిది.

అస్మత్ సం. న, (ఇది తెలుఁగున సమాసపూర్వపదముగానే యుపయుక్తము.) మా;మన.(ఉదా:- అస్మదాదులు, అస్మద్గోత్రము.)

అస్మదీయము సం. విణ. (అ. ఆ. అ.) మాది; మనది.

అస్మద్విధుఁడు సం. విణ. (అ. ఆ. అ.) మాబోఁటివాఁడు; మనబోఁటివాఁడు.

అస్మాదృక్కు సం. విణ. (క్) మావంటివాఁడు.

అస్మాదృశుఁడు సం. విణ. (అ. ఈ. అ.)-అస్మద్విధుఁడు.

అస్మార్తము సం. విణ. (అ. ఆ. అ.) మన్వాదిస్మృతిసమ్మతము కానిది.

అస్మిత సం. వి. ఆ. స్త్రీ. అహంత, అహంభావము. కాశీ. 4. 202.

అస్మిత్వము సం. వి. అ. న. – అస్మిత.

అస్యుద్యతుఁడు సం. విణ. (అ. ఆ. అ.) ఉద్యతాసి, కత్తిని పైకెత్తి పట్టుకొన్నవాఁడు.

అస్రఖదిరము సం. వి. అ. పుం. విట్ఖదిరము, తుమ్మ (వృ.వి.).

అస్రజము సం. వి. అ. న. మాంసము, కండ.

అస్రప సం. వి. ఆ. స్త్రీ. 1. జలగ. 2. పిశాచస్త్రీ.

అస్రపత్త్రకము సం. వి. అ. పుం. భిండావృక్షము, బెండ (వృ.వి.)

అస్రపము సం. వి. అ. పుం. మూలనక్షత్రము.

అస్రపిత్తము సం. వి. అ. న. ముక్కు నోరు మొదలగు వానినుండి నెత్తురు కాఱెడియొకరోగము.

అస్రపుఁడు సం. వి. అ. పుం. 1. నెత్తురు త్రాగువాఁడు- రాక్షసుఁడు. 2. కోణమును పాలించువాఁడు–నైరృతుఁడు.

అస్రఫలి సం. వి. ఈ. స్త్రీ. పల్లకి, అందుగు (వృ.వి.)

అస్రబిందుచ్ఛద సం. వి. ఆ. స్త్రీ. – రక్తబిందువులవంటి ఆకులు గలది–లక్ష్మణ, ఒకజాతి దుంపమొక్క.

అస్రమాతృక సం. వి. ఆ. స్త్రీ. దేహమందలి ప్రథమధాతువు, తిన్న యాహారముయొక్క రసరూపపరిణామము. (ఇదియే పిదప రక్తముగా మాఱును.)

అస్రము సం. వి. అ. పుం. 1. మూల, కోణము. 2. తలవెండ్రుక న. 1. కన్నీరు. 2. నెత్తురు.

అస్రరోధిని సం. వి. ఈ. స్త్రీ –నెత్తురును అఁపునది- లజ్జాలులత, నోఁకుడుముడుఁగు (వృ.వి.).

అస్రార్ఘకము సం. విణ. (అ. ఇకా. అ.) నెత్తురు గలిగించునది వి. అ. పుం. తెల్లతులసి (వృ.వి.).

అస్రి సం.—అశ్రి (వాచ).

అస్రువు సం. వి. ఉ. న. కన్నీరు, అశ్రువు.

అస్వకము సం. విణ. (అ. స్వకా. అ.) సొంతము కానిది, అన్యులది,

అస్వకీయము సం. విణ. (అ. ఆ. అ.)—అస్వకము.

అస్వత సం. వి. ఆ. స్త్రీ.—అస్వత్వము.

అస్వతంత్రము సం. విణ. (అ. ఆ. అ.) పరతంత్ర మయినది, పరాధీనము.

అస్వత్వము సం. వి. అ. న. సొంతముకామి, స్వామ్యములేమి.

అస్వప్నుఁడు సం. విణ. (అ. ఆ. అ.) నిద్ర లేని వాఁడు. 2. కలలు రానివాఁడు. వి. అ. పుం. దేవత, వేలుపు.

అస్వము సం. విణ. (అ. ఆ. అ.) 1. సొంతము కానిది. 2. ధనము లేనిది.

అస్వరము సం. విణ. (అ. ఆ. అ.) 1. చెడ్డస్వరము గలది, చెవి కింపు గానిస్వరముగలది. 2. మెల్లని స్వరము గలది. వి. అ. పుం. 1. మందస్వరము, మెల్లనిగొంతు. 2. స్వరముకానిది — ప్రాణి, హల్లు. 3. ఉదాత్తాదిస్వరములు లేని లౌకికోచ్చారణము.

అస్వస్థత సం. వి. ఆ. స్త్రీ. — అస్వాస్థ్యము.

అస్వస్థము సం. విణ. (అ. ఆ. అ.) 1. మనసుకుదురు లేనిది. 2. రోగాదులచే బాధపడునది.

అస్వామికము సం. విణ. (అ. ఆ. అ.) స్వామిలేనిది.

అస్వామ్యము సం. విణ. (అ. ఆ. అ.) స్వామ్యము లేనిది,అధికారములేనిది. వి. అ. న. స్వామ్యము లేమి.

అస్వాస్థ్యము సం. వి. అ. న. 1. మనసు కుదురులేమి. 2. వ్యాధిగ్రస్తత. రోగముతో నుండుట.

అస్వుఁడు సం. విణ. (అ. ఆ. అ.) నిర్ధనుఁడు, బీద.

అహ—అహో. అవ్య. (సం. అహ.) ఆశ్చర్యాది ద్యోతకము.

సీ. అని పల్కి నానృపుం డానందమగ్నుఁడై హరియేడ నే,నేడ యహ యిదేమి. వేం. మా. 5. 69.

అహఃపతి సం. — అహర్పతి.

అహంకరించు సం. అ. క్రి. అహంభావముతో నుండు, గర్వించు.

(శరము.) ఎ. కృపాణంబునం దిలప్రమాణంబుగా నఱికిన దశాంశోనం బయ్యె నహంకరించె ...వరాహ. 9. 22.

అహంకారము సం. వి. అ. పుం. 1. నేను అనెడి యభిమానము, గర్వము. 2. మహత్తత్త్వము వలనఁ బుట్టి పంచతన్మాత్రలకుఁ గారణమైన తత్త్వభేదము. (ఇది యభిమానమునకుఁ గారణము.) 3. క్రోధము.

మ. ...అరితు లు,ద్భటవృత్తిం దనచెంగటన్ నిలువ నాతం డత్యహంకారుఁడై ...విప్ర. 5. 23. (ఈయర్థము తెనుఁగుననే కలదు.)

అహంకారి సం. విణ. (న్. ఈ. న్.) అహంకారము గలవాఁడు.

అహంకారించు సం. అ. క్రి. అహంకారమునొందు, గర్వించు.

ద్వి. కావున మాభక్తగణములనడుమ,నీవహంకారించి నిలువ నెవ్వఁడవు. బస. పు.4.844పం.

అహంకృతి సం. వి. ఇ. స్త్రీ.—అహంకారము.

అహంకృతుఁడు సం. విణ. (అ. ఆ. అ.) అహంకారి, గర్వముగలవాఁడు.

అహంక్రియ సం. వి. ఆ. స్త్రీ. – అహంకారము.

అహంత సం. వి. ఆ. స్త్రీ. - అహంభావము.

అహంత్వము సం. వి. అ. న. - అహంభావము.

అహంపూర్విక సం. — అహమహమిక.

అహంప్రథమిక సం. - అహమహమిక.

అహంబ్రహ్మీభవించు సం. అ. క్రి. 'అహంబ్రహ్మ' అనుకొనువాఁడగు, నేనే బ్రహ్మమని యనుకొను.

వ. అమ్మనంబు...నవద్వారంబు లగుపురంబులు రచియించి యప్పురంబుల నద్వితీయుం డగు నాత్మునిం ద్రుంచివైచిన నతండును దనకు లోనై మఱి క్రింది వర్తివిధంబునఁ దన యందు నిజచేష్టితంబులు చూచుచుండ నీడ తోడంగూడిన దర్పణంబుజాడ నహం బ్రహ్మీభవించి తల్లికిం దగినబిడ్డయై కలిగె

నవ మెలంగుచుండు నట్టి మనంబు పెద్దకొడు
కగునహంకారుండును. ప్రబోధ. 1. 76.

అహంభావము సం. వి. అ. పుం. 1. గర్వము. 2. (వేదాంత) అవిద్య, దేహాత్మభ్రాంతి.

అహంమతి సం. వి. ఇ. స్త్రీ. అవిద్య, అజ్ఞానము

అహంయువు సం. విశే. (ఉ.) 1. గర్వము గలవాఁడు. 2. అభిమానము గలవాఁడు.

అహంవాది సం. విశే. (న్. నీ. న్.) తన్నుఁదానే హెచ్చుగాఁ జెప్పుకొనువాఁడు, అహంకారి, గర్వి.

అహతము సం. విశే. (అ. ఆ. అ.) హతముగానిది. వి. అ. న. క్రొత్తబట్ట.

అహమగ్రిక సం. వి. ఆ. స్త్రీ. నేను ముందు అని ఆధిక్యమునకై కలహించుట.

అహమహమిక సం. వి. ఆ. స్త్రీ. 1. నేను ముందు నేను ముందు అని ఒకరితో నొకరు రోషమునఁ బలుకుట, 2. యుద్ధాదులందుఁ జూపు అహంకారము.

అహమించు సం. అ. క్రి. అహంభావము పూను, గర్వించు.

చ. ...లెక్కఁకున్, మిగిలినసేన నొక్కఁ డహ
మించి వధించుట యెట్లు... జై. భా. 2. 43.

అహమిక సం. వి. ఆ. స్త్రీ. అహంకారము.

సీ. వికటారివీరుల ప్రకటాహమిక మాన్పుచిక
టారి పొదలిక ల్చెన్ను మిగుల శశాం. 2.16.

అహము(స్సు) సం. వి. స్. న. 1. దినము, రేయుంబవలు. 2. పగలు.

అహరహము — ప్రతిదినము, దినదినము.

క మహనీయమధురఝరీసం, గ్రహమునఁ గాలు
వలువఱపి గనిమలుగ రజం,బహరహము
నెఱపి మాకుఁగా, సహకారములయ్యె నచట
సహకారంబుల్. వసు. 1. 188.

క. అత్త దయామతిఁ దనకడ, నత్తమిలక నిద్ర
వోవ దహరహమందున్ రాజ. చ. 2.34.

అహరాది సం. వి. ఇ. పుం. ప్రభాతము, వేకువ.

అహర్దివము సం. అవ్య. అ. న. ప్రతిదినము.

అహర్నాథుఁడు సం. వి. అ. పుం. సూర్యుఁడు.

అహర్నిశము సం. వి. అ. న. పగలును రేయును; ఎల్లప్పుడు. నైష. 2. 115.

అహర్పతి సం. వి. ఇ. పుం. 1. సూర్యుఁడు. 2. శివుఁడు. 3. జిల్లేడు (వ్య. వి.)

అహర్బాంధవుఁడు సం. వి. అ. పుం. సూర్యుఁడు.

అహర్మణి సం. వి. ఇ. పుం. సూర్యుఁడు.

అహర్ముఖము సం. వి. అ. న. వేకువ.

అహల్య సం. వి. ఆ. స్త్రీ. గౌతముని భార్య.

అహల్యము సం. విశే. (అ. ఆ. అ.) దున్నుటకుఁ దగనిది. వి. అ. పుం. ఒకానొక దేశము.

అహల్యాజారుఁడు సం. వి. అ. పుం. ఇంద్రుఁడు.

అహల్యానందనుఁడు సం. వి. అ. పుం. శతానందుఁడు.

అహస్కరుఁడు సం. వి. అ. పుం. సూర్యుఁడు.

అహహ — అహహా, అహహో. అవ్య. (సం. అహహ.) ఆశ్చర్యాధిక్షేప ప్రశంసాదులను దెలుపును.

1. (ఆశ్చర్యమునకు) భీమ. 3. 128.

2. (అధిక్షేపమునకు)

గీ. అహహ సత్రంపుఁగూటికి నమరవరులె, కాని
మే మర్త్యులము కా మెకా యటంచుఁ, బరిహ
సించుచు... దశా. 1. 245, 2. 333.

3. (ప్రశంసకు) నైష. 2. 10.

అహహో — అహహ. (సం. అహహో.)
(ఆక్షేపమునకు) ఉ. రా. 8. 70.
(ప్రశంసకు) నీలా. 1. 108.

అహో — అహ.

(ప్రశంసకు)

చ. ...క్రొమ్మొగ్గులువన్నియఁ గేరును గొప్పు
తీరహో... నీలా. 2. 19.

అహోయను—ఔనను, అంగీకరించు, సమ్మతించు.

క. మనవేరవు పతిమతి రాఁ, గనవేరవు సుదతి
తగవు గాదన్న నహో, యననేర వెంత సెప్పిన,
విన నేఁవు చాలుఁజాలు విడు పోవలయుఁగా.
సారంగ. 2. 121.

అహార్యము సం. విశే. (అ. ఆ. అ.) 1. హరింపఁ దగనిది. 2. హరింప శక్యము గానిది. వి. అ. పుం. కొండ.

అహాహా – అహాహా.

(ప్రశంసకు)

శా. ...చారుతురంగసంఘము లహాహా మన్నె
వారల్ బళీ...కృష్ణ. 3. 76.

అహి నం. వి. ఇ. పుం. 1. పాము. 2. రాహుగ్రహము. 3. (సర్పదేవతాకమగు) ఆశ్లేషానక్షత్రము. 4. సీసము, నాగము. 5. వృత్రాసురుఁడు.

అహింస నం. వి. ఆ. స్త్రీ. హింససేయమి, హింసలేమి.

అహింసకుఁడు నం. విశే. (అ. ఇకా. అ.) హింసింపనివాఁడు.

అహింస్ర నం. వి. ఆ. స్త్రీ. కులికయను ఓషధి.

అహింస్రము నం. విశే. (అ. ఆ. అ.) హింసింపనిది, క్రూరశీలము కానిది.

అహిక నం. వి. ఆ. స్త్రీ. శాల్మలి, బూరుగు(వృ.వి.)

అహికము నం. వి. అ. పుం. ధ్రువనక్షత్రము.

అహికోశము నం. వి. అ. పుం. పాముయొక్క కుబుసము.

అహిచ్ఛత్త్ర నం. వి. ఆ. స్త్రీ. 1. మేషశృంగి (వృ. వి.) 2. శర్కర, పంచదార.

అహిచ్ఛత్త్రకము నం. వి. అ. న. పుట్టకొక్కు. కుక్కగొడుగు (వృ. వి.)

అహిచ్ఛత్త్రము నం. వి. అ. పుం. 1. అర్జునుఁడు జయించి ద్రోణున కిచ్చిన యొక దేశము. 2. ఒకానొక చెట్టువలనఁ బుట్టెడువిషము.

అహిజిహ్వా నం. వి. ఆ. స్త్రీ. నాగజిహ్వాలత.

అహితము నం విశే. (అ. ఆ. అ.) 1. అనిష్టము, ప్రతికూలము, విరుద్ధమైనది. 2. (వైద్య) పథ్యముకానిది. వి. అ. న. చెఱుపు, హాని.

అహితుండికుఁడు నం. వి. అ. పుం. పాములవాఁడు.

అహితుఁడు నం. వి. అ. పుం. శత్రువు.

అహినకులము నం. వి. అ. న. పాములయొక్కయు ముంగిసలయొక్కయు సముదాయము.

అహినకులిక నం. వి. ఆ. స్త్రీ. సర్పమునకును ముంగిసకును గలస్వాభావికవైరము.

అహిపుత్రకము నం. వి. అ. పుం. సర్పాకారమగు నొకరకపు పడవ.

అహిఫేనము నం. వి. అ. న. 1. గరళము. 2– పాముగరళమువలె తీక్ష్ణము – నల్లమందు.

అహిభయద నం. వి. ఆ. స్త్రీ. నేలయుసిరిక(వృ.వి.)

అహిభయము నం. వి. అ. న. 1. పామువలన భయము. 2. రాజునకుఁ బుత్త్రదాయాది స్వపక్షము వలని భయము, (స్వపక్షమువారేడ్వురు :– మూలబలము, మిత్త్రబలము, సమాశ్రితుఁడు, సంబంధజుఁడు, కార్యసముద్భవుఁడు, భృత్యుఁడు. ఉపదాగృహీతుఁడు)

అహిభుక్కు నం. వి. క్. పుం. 1. గరుడుఁడు. 2. నెమిలి. 3. ముంగిస.

అహిభృత్తు నం. వి త్. పుం. శివుఁడు.

అహిమన్యువు నం. విశే. (ఉ.) పాముపగవంటిపగగలవాఁడు. వి. ఉ. పుం. పాముపగ.

అహిమము నం. విశే. (అ. ఆ. అ.) 1. చల్లనిది కానిది. 2. వేఁడిది.

అహిమర్దని నం. వి. ఈ. స్త్రీ. గంధనాకులిలత, సర్పాక్షి (వృ.వి.)

అహిమాంశువు నం. వి. ఉ. పుం. వేఁడివెలుఁగు, సూర్యుఁడు.

అహిమారకము నం. వి. అ పుం. 1. వెలితుమ్మ (వృ. వి.) 2. నెమిలి. 3. ముంగిస.

అహిమారకుఁడు నం. వి. అ. పుం. 1. గరుడుఁడు. 2–వృత్రాసురుని చంపినవాఁడు–ఇంద్రుఁడు.

అహిమేదకము నం – అహిమారకము.

అహిమేదకుఁడు నం – అహిమారకుఁడు.

అహిరిపువు నం. వి. ఉ. పుం. 1. గరుత్మంతుఁడు. 2. ఇంద్రుఁడు. 3. కృష్ణుఁడు. 4. ముంగిస, 5. నెమిలి.

అహిర్బుధ్న్యుఁడు నం. వి. అ. పుం. 1. రుద్రులలో నొకఁడు. 2. శివుఁడు.

అహిలత నం. వి. ఆ. స్త్రీ. 1. నాగవల్లి, తమలపాకుతీఁగ. 2. గంధనాకులిలత, సర్పాక్షి (వృ. వి.)

అహీనము నం. విశే. (అ. ఆ. అ.) 1. తక్కువకానిది, నిండైనది. 2. నీచము కానిది, గొప్పది. 3. సర్పశ్రేష్ఠము. వి. అ. పుం. క్రతువిశేషము.

అహిరణి సం. వి. ఇ. పుం. రెండుతలలపాము.

అహేతుకము సం. విణ. (అ. ఆ. అ.) హేతువు లేనిది, నిర్హేతుకము.

అహేరువు సం. వి. ఉ. పుం. శతమూలి, పిల్లపీఁచర (వృ. వి.)

అహైతుకము సం. విణ. (అ. ఈ. అ.) అకారణముగా వచ్చినది.

అహో సం. అవ్య. ఆశ్చర్యశోకసంబోధనాదులను దెలుపును.

(ఆశ్చర్యమునకు)

శా. ...అహోవచనకవ్యాహారము..., అద్ధిరా గ్రణిగెల్పుటుత్సవమునం దయ్యెన్ సభం బత్తఱిన్. ఆము. 4. 6.

(పరిహాసమునకు)

ఉ. ...పరసాగసగంధులఁ బొంద నంచు నా కొప్పనిబాస నిచ్చితి వహో యిటు లెంతకు నెత్తికొంటి విం, కెప్పటికైన నమ్మఁదగునే ననుఁ జంపఁగఁ జూతు వింతటన్. శుక. 1. 451.

(సంబోధనమునకు)

చ....సుధా, కలశము పోయెఁ బోయెనని కాతరులై మొఱవెట్టఁగా నహో, వలదు భయం బటంచు హరి వంచననేయఁ దలంచె దైత్యులన్. దశా. 2. 293.

అహోపురుషిక సం. వి. అ. స్త్రీ. ఆహోపురుషిక, గర్వముచేఁ దన్ను గొప్పగాసంభావించుకొనుట, బడాయి.

అహోరాత్రము సం. వి. అ. పుం. పగలును రేయును; ఎప్పుడు.

అహ్రీకుఁడు సం. విణ. (అ. ఆ. అ.) సిగ్గులేనివాఁడు.

అహ్వాల సం. వి. ఆ. స్త్రీ. నల్లజీడి (వృ.వి.)

ఆ

ఆ *తెలి*. ఒకానొకయక్షరము.

ఆ^{1} కొన్ని పదాంతములకు సంబోధనమందు విభాషను ఆదేశముగా వచ్చునది.

ఉదా: (రాముఁడ) రాముఁడా, (వనమ) వనమా.

ఆ^{2} స. తచ్ఛబ్దార్థకము.

(దీనికి ఈరూపముతోఁ బ్రత్యేక ప్రయోగము లేదు.)

1. దూరముగా నుండి గోచరమగుచున్న దానిని దెలుపును. (ఉదా: ఆకొండ, ఆయిల్లు.)

2. పూర్వము నిర్దేశింపఁబడినదానిని దెలుపును.

క. ఏకథలయందుఁ బుణ్యశ్లోకుఁడు హరి సెప్పఁబడును సూరిజనముచే, నాకథలు పుణ్యకథలని, యాకర్ణింపుదురు ... భాగ. 8. 21.

3. ప్రసిద్ధిని దెలుపును.

ఉ. ఆనతులై నుతించుచతురాననముఖ్యుల కోర్కెఁ దీర్పఁ బంచానన దివ్యమూర్తికి షడాననుఁడై జనియించి యాసహస్రానన సంస్తవంబులకు వందనిశక్తిధరుండు. విక్ర. 1. 3.

(దీనికి ఆమ్రేడితమున 'ఆయా, ఆయాయి, అయ్యై' ఇత్యాదిరూపములు సిద్ధించును.)

4. విభక్తి వివక్షించునపుడు 'ఉన్న, కల, న' వర్ణకములపై మహత్తునకు రెండువచనము లందును మహతికి బహువచనమందునువచ్చును.

(ఉదా : వండుచున్నాఁడు, వండఁగలాఁడు, వండినాఁడు, వండుచున్నారు.)

జ. అతఁడు, ఆతగాఁడు, అది, ఆకె, ఆతఁడు, ఆతగాఁడు, ఆపె, ఆమె, ఆయక, ఆయన, ఆయప, ఆయమ, వాఁడు.

ఆ^{3} ప్ర. కొన్నిబహువచనాంతశబ్దములపై పుంస్త్వమున మతుబర్థమందు వచ్చును.

(ఉదా: వగలాఁడు, చిన్నెలాఁడు.)

ఆ^{4} అవ్య. 1. ప్రశ్నార్థకము.

క. కనువిడ నీవును బోటరివనియె దానవులఁ జెనసెదా గాని పోటును జూతము...కు. సం. 12. 801.

చ....కిరీటిచే నలుక కాంతక వొందినసోమదత్తనందనుతలఁ ద్రుంపవే మఱచితా యిటో యుదిపోరిపాడియే. భార. మౌ. 44.

క. ధరణీరాజ్యము సాకును, నరవర సౌఖ్యంబు సేయునా. భార. ఆశ్ర. 1. 30. (ఇట కాక్వర్థకము)

2. క్రియాపదములమీఁద వచ్చి 'పని, ఎడల' అనువానియర్థ మిచ్చును.

ఉ. ఆనతి యిచ్చెనా యది శిలాక్షర మెవ్వనినేని మెచ్చెనా, వానిఁ గృతార్థుఁ జేయుఁ బగవాఁడయినన్ శరణంబుఁ జొచ్చెనా, యానరు నేర మెంచక తనంతటివాని నొనర్చు నిచ్చెనా, యెనుఁగుపాఁడి యీడు గలదే రఘునాథనృపాలమౌళికిన్. (ఇచ్చెనా – ఇచ్చిన యెడల) విజ. వి. పీఠి. 54.

వ. తమ్మళవారు తప్పిరా వారిబొమ్మునను ఈశ్వరుని త్రిశూలము విఱుగును. ద. శా. 4. 659.

3. 'అన్నవో' అనునర్థమును దెలుపును.

శా. ఓసర్వేశ్వర దృప్తుఁడై మహిషదైత్యుం డష్టదిక్పాలనే, నానందోహముఁ దోలి నిన్నుఁ దెనక న్సన్నద్ధుఁడై వచ్చె మా, కాసార్థ్యము లేదు వాని గెలువంగా నీవె దిక్కంచు నా, చే సర్వంబును విన్నవించి పనిచె న్జేజొమ్ము తత్ప్రార్థనల్. (మాకా– మాకు అంటివా) వరాహ. 11. 94.

4. 'అయినను' అనునర్థమును దెలుపును.

మ. రకపుంజెయ్యులఁ దా వినోదముగ సారథ్యంబు గావించుక, న్యకపై బెట్టినచూపె కాని యిటు సేవం జూచుటా లేదు సా, యకపంక్తుల్నడచున్ సహస్రములుగా నయ్యార్యరె విచ్చుచే, శికిఁ గన్నుల్ గల వంచు నెంచి రపుడెంతే వీరయోధాగ్రణుల్. విజ. వి. 3. 153.

5. సంప్రార్థనమున మధ్యమపురుష 'ము' వర్ణక 'ఁడు' వర్ణకములకు అనుప్రయుక్తమగును. (ఇది అదాదులలోనిది.)

చ. ...నాకుదు, శ్వధి యొలయంగ నింతయును నే చెడిపోవుట నీవ చూడుమా. హరి. పూ. 1. 128.

6. ప్రశంసార్థకము.

చ. మదగజవైరివంటినడుమా కమలంబులవంటి కన్నులా, యదనశశాంకువంటి మొగమా ముకురంబులవంటి చెక్కులా, మదనునివంటి చక్కఁదనమా మధురాధర! వానియూవు నా, హృదయపటంబునందు లిఖియించిన కైవడిఁ గానవయ్యెడున్. అని. 2. 93.

7. (సం. ఆమ్, అ. ప్రా. అమ. త. ఆమ్,) అంగీకారమును దెలుపును.

(వ్యవ) వాఁడు వచ్చినాఁడా? ఆ! వచ్చినాఁడు.

8. పూర్వస్మృతి, ఆక్షేపము, ఆశ్చర్యము, మొదలగువానిని దెలుపును

(వ్యవ) ఆ! జ్ఞప్తికి వచ్చినది. ఆ! చేసినావులే! ఆ! ఎంతవాఁడయినాఁడు. ఆ! ఆ! ఆఁగు ఆఁగు.

9. ఆక్షేపగర్భిత ప్రశ్నమును దెలుపును.

ఉ. అంతట మూర్ఛఁదేఱి పులియా యెలుఁగా యెనుపోత సింగమా, కాంతుము వీని గర్వము...కకు. 4. 106.

ఆ' – హా (సం. ఆః) పరితాపమును దెలుపు అవ్యయము.

సీ. శ్రీరామశరమున జీలిఁ గూలి మారీచుఁడా సీత హా లక్ష్మణా యటంచు దశా. 7.250.

ఆ సం. అవ్య. (దీనికి తెనుఁగున ప్రత్యేక ప్రయోగము లేదు.) ఇది తఱచుగా నీక్రిందియర్థములను దెలుపును.

1. మర్యాద; అభివిధి.

ఆఫలోదయము – ఫలసిద్ధివఱకు. ఆజన్మశుద్ధులు – జన్మము మొదలుకొని శుద్ధులు. ఆచంద్రతారకము – చంద్రతారకములుండువఱకు. ఆబాలగోపాలము – బాలగోపాలురవఱకు. ఇట్లు, ఆకంఠము, ఆచండాలము, మొ.

2. ఈషదర్థకము. (ఇంచుక.)

ఆపాండురము–ఇంచుక తెలుపు.

3. అంతట.

ఆప్రచ్ఛన్నము–అంతటఁ గప్పఁబడినది. (ఆపూర్ణము – అంతట నిండినది.)

4. మిక్కిలి.

ఆపీనము – మిక్కిలి బలిసినది. (ఆపీతము – మిక్కిలి త్రాగఁబడినది.

5. గమనాద్యర్థక ధాతువులకు ముందు వచ్చి ధాత్వర్థమునకు వ్యతిరేకార్థమును దెలుపును. ఆగమనము – వచ్చుట. (ఆనయనము–రప్పించుట. ఆదానము – పుచ్చుకొనుట. ఆముక్తము – ధరింపఁబడినది.

ఆంకుశికుడు సం. విణ. (అ. ఈ. అ.) అంకుశము ఆయుధముగాఁ గలవాఁడు, మావటీఁడు.

ఆంకీ సం వి. ఈ. స్త్రీ. చర్మవాద్యవిశేషము,

ఆంగకుఁడు సం. విణ. (అ. గికా. అ.) 1. అంగదేశమున నున్నవాఁడు. 2. అంగదేశమునఁ బుట్టినవాఁడు. 3. అంగదేశక్షత్రియులను సేవించువాఁడు. 4. అంగదేశమును సేవించువాఁడు.

ఆంగము సం విణ. (అ. ఈ. అ.) 1. దేహమునకుఁ గాని అవయవమునకుఁ గాని సంబంధించినది. 2. అంగదేశమందుఁ గలిగినది. వి. అ. న. కోమలాంగము.

ఆంగవిద్యుఁడు సం. విణ. (అ. ఈ. అ.) 1. అంగవిద్య నెఱిఁగినవాఁడు. 2. అంగవిద్య చదివినవాఁడు.

ఆంగారము సం. విణ. (అ. ఈ. అ.) అంగారసంబంధమైనది. వి. అ. న. అంగారముల సమూహము, బొగ్గుల ప్రోగు.

ఆంగికము సం. విణ. (అ. ఈ. అ.) అంగనిర్వృత్తము, అవయవములచే జరుపఁబడినది. వి. అ. పుం. 1. అభినయవిశేషము, భ్రూవిక్షేపాదికము. 2. స్త్రీలహావభావాదికము.

ఆంగికుఁడు సం. వి. అ. పుం. మద్దెల వాయించువాఁడు.

ఆంగిరసుఁడు సం. విణ. (అ. ఈ. అ.) అంగిరసునకు సంబంధించినవాఁడు. వి. అ. పుం. అంగిరుని కొడుకు, బృహస్పతి. (ఈయర్థమున. బ. అంగిరులు, ఆంగిరసులు.)

ఆంగుఁడు సం. వి. అ. పుం. అంగదేశపురాజు. (బ. ఆంగులు.)

ఆంగుళి(ళీ)కము సం. విణ (అ. ఈ. అ.) అంగుళియాకృతిగలది, అంగుళివంటిది.

ఆంఛనము సం. వి. అ. న. వంచియో లాగియో కాలు మొదలగువానిని జక్కఁజేయుట,

ఆంజనము సం. విణ. (అ. ఈ. అ.) అంజనమునకు సంబంధించినది. వి. అ. న. 1. కంటికాటుక. 2. సంపూర్ణమైన యభ్యంజనము.

ఆంజనేయుఁడు సం. వి. అ. పుం – అంజనాదేవి కొడుకు–హనుమంతుఁడు.

ఆండము సం. విణ. (అ. ఈ. అ.) అండమునుండి పుట్టినది. (పిట్ట, మొ.)

ఆండారి వి. (త. ఆండార్. క. ఆండారి – ఏలిక, ప్రభువు.) ఇది గౌరవసూచకముగాఁ గొందఱు శివభక్తులనామముల చివరను ప్రయుక్తము. ఇర్వదాండారి. మొ. బస. పు. 4. 965. పం.

ఆంతరజ్ఞుఁడు సం. విణ. (అ. ఆ. అ.) లోపలిమర్మములను దెలిసినవాఁడు.

ఆంతరతమ్యము సం. వి. అ. న. (వ్యాక) అక్షరములకుఁ బరస్పరము బాహ్యప్రయత్నాదులచేఁ గల్గునంత్యంతసాదృశ్యము.

ఆంతరము సం. విణ. (అ. ఈ. అ.) 1. లోపలిది, అభ్యంతరము. 2. గూఢమైనది, పైకిఁగనఁబడనిది.

ఆంతరాగారికము సం. విణ. (అ. ఈ. అ.) అంతఃపురరక్షకునికి ధర్మ్యమైనది. (అంతఃపురరక్షణాదికము.)

ఆంతరాలుఁడు సం. విణ. (అ. ఈ. అ.) జీవుఁడు అణురూపుఁడై శరీరములోనే యుండును అతఁడు విభుఁడు కాఁడు-అని తలఁచువాఁడు. (మాధ్వమతస్థుఁడు.)

ఆంతరి(రీ)క్షము సం. విణ. (అ. ఈ. అ.) 1. ఆకాశమందుఁ బుట్టినది. (ఉత్పాతము, జలము, మొ.) 2. అంతరిక్షసంబంధమైనది.

ఆంతర్గణిక సం. విణ. (అ. ఈ. అ.) గణమునకు నడుమ నున్నది.

ఆంతర్గేహికము సం. విణ. (అ. ఈ. అ.) గేహమునకు నడుమ నున్నది. (ఇశ్లే. ఆంతర్వేశికము, ఆంతర్వేశ్మికము.

ఆంతర్యము సం. వి. అ. న. 1. (వ్యాక) స్థానాదులచే అక్షరములకుఁ గలవఁ స్వరసాదృశ్యము. 2. అంతర్వర్తిత్వము, లోపల మనికి.

ఆంతిక సం. వి. ఆ. స్త్రీ. (నాటక) అంతిక, జ్యేష్ఠ భగిని, అక్క.

ఆంత్రటీక వి. పదునాల్గు విసరులలో నొకటి.

వ. ...ఆంత్రటీక నాట్యము... మొదలైన పదునాల్గు విసరుల...హంస. 1·206.

వ. ...ఆంత్రటీక టీక...మొదలగు పదునాల్గు విసరులు...ప్రబంధ. 78.

ఆంత్రము సం విణ. (అ. ఈ. అ.) ఆంత్రములకు (ప్రేగులకు) సంబంధించినది. వి. అ న. ఆంత్రము, ప్రేగు.

ఆంత్రికము సం. విణ, (అ. ఈ. అ.) 1. ప్రేగులకు సంబంధించినది. 2. ప్రేగులలోనిది.

ఆందోళకము సం విణ. (అ. శా. అ.) 1. ఊఁచునది. 2. వడఁకించునది.

ఆందోళన సం. వి. ఆ. స్త్రీ — ఆందోళనము.

ఆందోళనము సం. వి. అ. న. 1. ఊఁగుట, ఉరియాట. 2. (వింజామర మొదలగువానిని) చలింపఁజేయుట, విసరుట. 3. ఉయ్యెల, డోల.

ఆందోళము సం. వి. అ. పుం. 1. ఊఁగుట, ఉరియాట; మనసు ఊఁగులాడుట, సంశయము.

శా. ....,చాలింపం దగునే ప్రతిజ్ఞ నగరే జ్యా
పాలకుల్ వచ్చెనాం,దోళం బే నిఁక నెట్టి
చందమునఁ దీర్తుం ధర్మసందేహముల్.
దశా. 7. 195.

2. ఉయ్యెల, డోల. 3. అందలము, పల్లకి.

ఆందోళి సం. వి. ఈ. స్త్రీ. (సంగీ) స్త్రీ రాగములలో నొకటి. హంస. 5. 123.

ఆందోళించు సం. అ. క్రి. 1. ఊఁగులాడు, ఉరియాడు.

వ. యమునాతరంగిణీ వేణికలం గ్రేణిసేయు వేణులు పిఱుందుల నాందోళింప...వరాహ. 4. 155.

2. డోలాయమానమగు, తొట్రుపడు.

వ. అని యత్యంతసంతాపంబున నాందోళించుచు ...సారంగ. 2. 156.

క. వనితవతనాభితుంగ, స్తనములఁ గడచి చన
శేవు జనపతిచూడ్కుల్, మనమున నుయ్యో
కొందో, యని యాందోళించువారి కగునే
తెగువల్. కవిక. 2. 38.

ఆందోళిక సం. వి. ఆ. స్త్రీ. ఆందోళము, అందలము.

ఆందోళితము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఊఁపఁబడినది. 2. తొట్రుపడినది.

ఆంధసము సం. విణ. (అ. ఈ. అ.) అన్న సంబంధమైనది. (గంజి, మొ.)

ఆంధసికుఁడు సం. విణ. (అ. ఈ. అ.) వంటలవాఁడు, బానసీఁడు.

ఆంధ్యము సం. వి. అ న. అంధత్వము, గ్రుడ్డితనము.

ఆంధ్రము సం. విణ. (అ. ఈ. అ.) ఆంధ్రదేశమునకు సంబంధించినది. (భాషాదికము) వి. అ. పుం. ఆంధ్రదేశము, తెలుఁగుదేశము.

ఆంధ్రుఁడు సం. వి. అ. పుం. ఆంధ్రదేశపువాఁడు, తెనుఁగువాఁడు. 2. ఆంధ్రదేశపురాజు.

ఆంబికేయుఁడు సం. వి. అ. పుం-అంబికాపుత్త్రుఁడు- 1. ధృతరాష్ట్రుఁడు. 2. పార్వతీనందనుఁడు, కుమారస్వామి.

ఆంబురము వి. (సం. ఆమ్లం. క. అంబర.) ఆమ్లరసము, చేదు.

ఉ. ఆరికకూడు పుచ్చవరు గావులవెన్నయు
దోసగింజసం, బారపుటాంబురంబు తనిమజ్జిగ
...వేం. పంచ. 1. 687.

ఆంభసము సం. విణ. (అ. ఈ. అ.) జలసంబంధమైనది.

ఆంభసికము సం. విణ. (అ. ఈ. అ.) అంభస్సుచేత (నీటిబలముచేత) సంచరించునది. (చేఁప. మొ.)

ఆఁక వి.(√ఆఁగు) 1. నిరోధము, అడ్డు, అడ్డగింత.

గీ. ఆఁక లేక యెవ్వానిజలాశయమున, మందు
వేసవియందును మనుజకోటి, యవభృథ
స్నానపానంబు లాచరించు. భార. అను.
2. 386.

ఉ. తాఁకినఁ జూచి తాఁ దతనిఁ దారసిలంగ
రథంబు దోలి నీ,యాఁకకు నిల్వ దీయరద
మన్న...రామా. 3. 168.

ఉ. ఇంటికి నడ్డ మాఁక యొక యింతయు లేక
చరించువాని...పాండు. 3. 61.

2. చెఱ.

ఆ. భ్రాతయింట నాఁకఁ బడియుండె దేవకీ,
కాంత...భాగ. 10. పూ. 77.

సీ. ఏ నాఁక నున్నప్పు డెవ్వారు చూపెద రింక
నెఱిఁగి యయ్యిందువదన...కాశీ. 6.224.

3. కట్టుపాటు, మర్యాద, నిబంధనము.

సీ. కికురించి రిచ్చిపుచ్చుకొనుచోటుల వార
లాఁకకు లోనుగా కప్పులీక. మనుచ. 3.
129.

4. వేల, చెలియలికట్ట.

ఉ. ఆఁకకు మీఱువారిధి క్రియన్ రిపుసేనల
నాక్రమించితిన్. దశకు. 12. 34.

ఆఁకగొను అ. క్రి. (√ఆఁక) నిరోధ మొందు, ఆఁగు.

గీ. గురునిదర్పంబుచే నాఁకగొనిన ధర్మజాను
సైన్యంబు లెట్లయ్యె సూతతనయ. భార.
ద్రో. 3. 285.

క. కాఁకినఁ బొగడం దగియెదు, వీఁకం బతి
ద్రోణు బాణవృతుఁ జేయ నతం,డాఁక
గొనక యతనిధనువు, వ్రేఁకనిభల్లమునఁ
ద్రుంచి వెస డగ్గఱియెన్. భార, ద్రో.
1. 201.

ఆఁకట్టు స. క్రి. (ఆఁక+కట్టు) 1. అడ్డగించు, నిరోధించు.

గీ. విటుఁడు రో యిచ్చి వేశ్యనిల్పుటయె కాని,
యొరులఁ గోరెడిగుణ మెట్లు నుడుపలేఁడు,
డొల్లు నీరంబు నాఁకట్టఁ జెల్లుఁగాక, డొల్లు
గుణ మది మాన్పంగఁ జెల్లునెట్లు. కవిక.
4. 119.

2. ఆక్రమించు, క్రమ్ము.

దండ. ...గుజ్జురూ పూని మూఁడంజలన్ ముజ్జ
గంబుల్ కరం బబ్బురం బొప్ప నాఁకట్టి
బాగంపుబల్ రక్కసుం గ్రిందికిం ద్రొక్కువా.
నీలా. 2. 41.

ఆఁకట్టుకొను—తన దనిపించుకొను.

(వ్యవ) ముందుగాఁ గొంత సొమ్మిచ్చి అతని
యిల్లు కా వాఁకట్టుకొన్నాఁడు.

ఆఁకతోఁట వి. (√ఆఁగు) పరులు రాకుండ కట్టుపాటు చేసినతోఁట.

సీ. నీవును వాలియు నేఁడును నాఁడుఁ బ్రియం
బునఁ బాటించునాఁకతోఁట,మధువనంబదె.
భార. అర. 7. 9. రం. రా. సుం. 274 పు.
25 పం.

ఆఁకత్రాడు వి. (√ఆఁక)—అడ్డగించుత్రాడు-కవ్వమును దగిలించుటకై రాటను గట్టెడుత్రాడు.

క. తరిగాండ్రలోన నొకఁ డఁట, తరిగడవకుఁ
గుదురు నాఁకత్రా డఁట చేరుల్, దరిగవ్వం
బును దానఁట...భాగ.8.205. భీమ.4.59.

ఆఁకపడు అ. క్రి. (√ఆఁక) నిరుద్ధమగు, ఆటంకము నొందు.

క. ఇలఁ బాతాళమున నభస్స్థలి నంబుధి నాఁక
పడక చరియింపఁగ శక్తులు గలవానర
వీరులు. భా. రా. కిష్కిం. 401.

ఆఁకపె(వె)ట్టు స. క్రి. (√ఆఁక) ఆఁకిడు, అడ్డగించు.

క. ...మంత్రులు దా, రెద్దియును బల్కకుండిరి,
పెద్దతడవు వింజ మాఁకపెట్టినభంగిన్. భా.
రా. యు. 728.

సీ. అడుగైన నడనీక యాఁకపెట్టినసిగ్గుసంపూర్ణ
మదధారసరణిఁ బొదల ... తరళలోచన
గంధసింధురము పగిదిఁ, గొంతసొంపునఁ
దోఁతెంచెఁ గాంతుకడకు. కళా. 4. 10.

ఆఁకయిల్లు వి. (√ఆఁక) చెఱసాల.

సీ. ...ఆఁకయింటికావలివారు మేల్కని చూచి
...భాగ. 10. పూ. 148.

ఆఁకరము వి. (సం. అహంకారః. త. ఆంకారం.)

1. ఆగ్రహము, చలము.

క. వీఁకఁ బఱతెంచి నలుగడఁ, దాఁకినఁ గడు
వడిగ ఘోరతరశరహతి న,మ్మూకలు
విరియఁగ నర్జునుఁ,డాఁకరమున నేసె నుగ్రుఁ
డయి రణభూమిన్. భార. ఆది. 8, 200,
భా. రా. యు. 584.

2. అహము, మదము. ఆం. భా. 1. 188.

ఆఁకలి వి. [illegible]. అవా. ఉత్తు.

ఆ. అలిగి యోడుగఱచి యాఁకటిపెలుచన,
నిలువలేక...భార. ఆది. 6. 201.

చ. ఫలము దళంబుమం దొడిమఁ బాయుట రాలినవానిఁ గొంచు నాఁకలి కెరనేసి గోరసము కార్యమువట్టుల నిర్వహించి... భార. అను. 5. 55.

క. కంటికిఁ గూరుకు రా దాఁ, కంటికిఁ దుది లేదు చిక్కకయె యెట్లుందున్. శుక. 3. 411.

జ. ఆఁకలిగొను, ఆఁకొను, ఆఁకొన్నతనము.

ఆఁకలిగొను అ. క్రి. (√ఆఁకలి) క్షుత్తునొందు, క్షుధితమగు.

గీ. అతిథి యాఁకలిగొని యింటి కరుగుదెంచి. వి. పు. 4. 156.

ఆఁకవిరితోఁట వి. (√ఆఁక) పరులు రాకుండ కట్టుపాటు చేసినపూవులతోఁట. పాండు. 5. 294.

ఆఁకించు స. క్రి. (√ఆఁక) నిరోధించు.

వ. ఇవ్విధంబున ఘోటకంబును నొక్కింతవడి యిట్టట్టు ద్రొక్కించి యాఁకించి కించిదుదంచిత రత్నకంకణ క్రేంకారంబులు గందళింపఁ గంఠం బప్పళింపుచు నిలిపి యప్పుడు... కళా. 5. 112.

ఆఁకిడు స. క్రి. (√ఆఁక) అడ్డుపెట్టు.

క. ఆకొలువువారు గర మచ,లాకృతి నొక పలుకులేక యందఱు వింజం, బాఁకిడినకరణి నవళ ము దాకారితచిత్తవృత్తులై యుండంగన్. భార. ఉద్యో. 3. 255.

గీ. అరణిసంగ్రహ మొనరించి యజునిపట్టి, పెద్ద కొలువుండె ముత్యాలగద్దె యెక్కి, చుట్టు బలసి కూర్చుండిరి సురలు మునులు, వింధ్య మాఁకిడినట్లుండె విశ్వసభయు. కాశీ. 7. 55.

ఆఁకొను అ. క్రి. (√ఆఁకలి) ఆఁకలిగొను, క్షుత్తునొందు.

ఆ. విను మనత్యలోకమున సిరి యగునె యాఁ, కొని ముసిండి దినవఁ గ్రొవ్వులావుఁగలుగునయ్య. భార. ఉద్యో. 3. 333.

శా. అమ్మా మన్ను దినంగ నే శిశువనో యాఁకొంటినో వెఱ్ఱినో... భాగ. 10. పూ. 333.

ఆఁకొన్నతనము వి. (√ఆఁకొను.) ఆఁకొన్నవానితనము, ఆఁకలి.

శా. పెల్లాఁకొన్నతనాన రే వొకఁడనే భిక్షానకు న్వత్తునో, యెల్లన్ శిష్యులఁ గొంచువత్తునొ నిజం బేర్పాటుగాఁ జెప్పుమా. భీమ. 2. 120.

ఆఁగాఁకర వి. అడవికాఁకర (వృ. వి.). (దీని కాయలు పనసపిందెలవలె నుండి కూరకుపయోగించును.)

సీ. నల్లేరు వావిలి మల్లె యాఁగాఁకర, (చిక. చి. ని.)

ఆఁగు స. క్రి. 1. అడ్డగించు, నిరోధించు, ఆటంకపఱుచు, అరికట్టు.

క. దవ్వుల విఱిగినఁ జౌరులు, నవ్వుదుర చె మేలుమేలునను నాఁగకు. భార. విరా. 4. 71.

సీ. పరు లొండుకడ కేఁగఁ బురుషభూమికఁ బూని తెరువాఁగి భంగింపఁ దిపురువారు. వసు. 4. 65.

2. నిలుపు.

సీ. తండోపతండమై గండోపలము లుండు పథమునందుఁ గొలారుబండ్ల నాఁగి. శుక. 1. 182.

3. (పట్టనాదుల) నిరోధించు, ముట్టడివేయు.

ఉ. అడ్డమువచ్చి వేల్పుపురి యాఁగెదుమమ్మిటు లావరించి. ఉ. రా. 2, 221.

2. నిగ్రహించు, అణఁచు.

ఆ. వినుము తన్ను గెలుచుటన వేఱొకండె పం,చేంద్రియములఁ దూలనీక కొలఁది, నాఁగుటయ... భార. శాం. 2. 277.

క. కోపంబు నాఁగి మిక్కిలి, పాపమునకులోఁగి. పాండు. 4. 209.

5. ఆవరించు, ఆక్రమించు.

గీ. అతనిఁ దమసొమ్ముఁ జేసి మున్నాగియున్న, మోహముఖులైన జ్ఞాతుల మూలఁద్రోచి, సంప్రాతానురులైన నిర్జరులకరణి, మది వివేకాది వర్గ మభ్యుదిత మయ్యె. పాండు. 4. 208.

గీ. వాసిదయ్యమ నీవె వెయ్యేసిరైన, తలలుఁ జేతులుఁ గన్ను లజ్జలును గలిగి, యలర లొడితెఁడు మగవాఁడ వగుమనేల, యెల్ల నాఁగుదు వని మిమ్ము లెన్నుఁ గదవె. అచ్చ. రా. యు. 159.

6. ఆసేధించు, రాజాజ్ఞచే నిరోధించు.

క. ఆఁగిన నిలువని యాతం, డాఁగఁ దగని వాని బలిమి నాఁగినయతఁడుఁ....దండ్యుఁ డవనీశులకుఁ. విజ్ఞా. వ్యవ. 14.

7. నిషేధించు.

ఆ. వేదవిహితవిధుల నాదరించుట యూర్ధ్వ. గతికిఁ దెరువు విధులఁ గడచి యొందు;నాఁగఁ బడినవాని లోఁగక చేయుట, యధమగతికి మార్గ మనిరి మునులు. భార. ఆది. 3. 220.

8. నివారించు, పోఁగొట్టు.

ఉ. ప్రాణవిభూపలాలనము ప్రాఁకుడుగొయ్యగ నిల్చి మన్మనం, తాన మొవర్చుప్రోది జర దైన్యము నాఁగ...పాండు. 4. 268.

9. సహించు, భరించు.

సీ....వేలసంఖ్యల దైత్యవిభులు దన్ను. నాక్రమించిన భార మాఁగఁజాలక భూమి గోరూపయై బ్రహ్మఁ జేరఁబోయి. భాగ. 10. పూ. 14.

అ. క్రి. 1. నిలఁబడు, నిలిచిపోవు.

చ....ఇంచుక వాయివిడ్డతా, మఱి మొఱవెట్టి పెట్టి పలుమాఱును వాకిలి దాఁటి యాఁగుచుఁ, మొరయ విపంచి మీటుగతి మ్రోసి యళుల్ వెడలెఁ గొలంకులఁ. మనుచ. 3. 60.

సీ. అట్లు గావున నింద్రియమనంబుల నజస్ర మాత్మభావనచేత నాఁగఁబట్టి సీతారా. 3. 189.

2. సైఁచు, ఓర్చు.

(వ్యవ) వాఁడు దెబ్బల కాఁగలేఁడు. ఎంత బరువునకైనను లొట్టిపిట్ట యాఁగును.

3. ఉడుగు, విరమించు.

(వ్యవ) మఱి మాట లాడక నీ వింతటితో నాఁగుము.

జ. ఆఁక, ఆఁకట్టు, ఆఁకగొను, ఆఁకతోఁట, ఆఁకత్రాడు, ఆఁకపడు, ఆఁకపెట్టు, ఆఁకయిల్లు, ఆఁకవిరితోఁట, ఆఁకించు, ఆఁకిడు, ఆఁచు, ఆఁపు, ఆఁపుచేయు.

ఆఁచికొను స. క్రి — నాఁచికొను.
(అపహరించు)

ఆ. చావు లేనిమందు చక్కఁగ మన కబ్బె, నముచుఁ గడవ నసురు లాఁచికొనిన, వెఱచి సురలు...భాగ. 8. 297.

సీ. పురిలోనఁ జొచ్చి విస్ఫురిత గేహంబులయర్థ సంచయమును నాఁచికొనుఁడు. హరి. ఉ. 6. 156.

ఆఁచు—ఆఁపు స. క్రి. (√ఆఁగు) ఆఁగఁజేయు.
(అణఁచు.)

సీ. అదిత్యుపన యాఁచి హాలహాలంబును లోఁచి హుతవహుగర్వ ముఱ్ఱూఁతలూఁచి. కళా. పి. 76. (ఇట ఔపమ్యవాచకము.)

ఆఁటది వి. (త. ఆట్టి.) స్త్రీ, ఆఁడుది.

క. పటికి నీరాచఱికం, బాఁటది మొఱవెట్టఁ బళువు లాతురపడ...భాగ. 9. 408.

ద్వి. ఆఁటదానికి వశమమ్మ యీమేటి, కోటలు దాఁటి యీగోడలు దాఁటి, తాళంబు లెడలించి తలుపులు దెఱచి, యాదట నీరీతి నఱ్ఱొత్తి చంప...ద్వి. హరిశ్చ. ఉ. 2407.

ఆఁటు అ. క్రి. పర్యాప్తమగు, చాలు.

ఉ. కయ్యపువేడ్క రేఁచుకొని క్రమ్మెడుత మ్మెదిరించి యేమియుఁ, డయ్యక కొంతసేపు పెనుడాకను జేతుల కాఁటి నిల్చువాఁ, డెయ్యెడఁ బోటుబంటునకు నెంతయుఁ గౌతుకకారి గాఁడె ప్రభా. 2. 59,

ఉ. ...నాడెపుఁబాఱుల కీనియాళ్లు నీ, రాఁట నిగాటపుంజెఱువు లారయ నబ్బుర మెంచి చూడ న,మ్మేటియయాతి యేలుపుడమిఁ. యయా. 1. 94.

ఉ. నూఱుక త్రావు నీతఁడు కమంగొనునంతటి లో మనుష్యులఁ, నూఱువురైనఁ గాని తివ వోటికి నాఁట దటంచుఁ గూర్పఁగా, నూరువురైరి నేఁటికి మనుష్యులు నీవును గూడ నింతటఁ, నూఱును నిండె నిందఱ కనుగ్రహ మీశ్వరుఁ డేమి సేయునో. కాళ. 3. 205.

(వ్యవ) వాని కెంతదబ్బైనను ఆఁటదు. నీళ్లాఁటని చేతికి నిధానము లాఁటవు

ఆఁడంగులు వి. బ. (క. ఆడంగి.) స్త్రీలు. (వృత్తియందు ఆఁడంగివాఁడు, ఆఁడంగిమాటలు, ఆఁడంగిపనులు. మొ.)

సీ. దేవ యిప్పుడు కుమారీ విసరంబుచే విఱిగె
నీపోఁ బంచు విన్నవింప, నద్దిరా మదియించి
రాఁడంగు లందఱుఁ జదియఁ గొట్టెద నంచు
గద ధరించి. వరాహా. 11. 103.

ఆఁడది — ఆఁడుది, ఆఁటది. వి. స్త్రీ, ఇంతి.

క. అదె తాటకి యనురక్కసి, గొదగొని యే
తెంచె దీనిఁ గూల్పుము కడు బె, ట్టిద మగు
తూపుల నిది యాఁ, డది యని చూడకుము
మిగుల డాయగ వచ్చెన్. యయా. 3. 8.

వ. శివయోగులు పదుండ్రకు వడ్డించెడు ఆడ్డది యొక్కత్తె. దా. శా. 1288.

ఆఁడి ప్ర. కొన్ని బహువచనాంతములకు స్త్రీత్వమున వచ్చు మత్వర్థక ప్రత్యయము. (ఉదా: వగలాఁడి, కులుకులాఁడి. మొ.)

ఆఁడు వి. (దీనికి వ్యస్తప్రయోగము లేదు.) 1. స్త్రీజాతి. (ఉదా: ఆఁడుది.)

2. స్త్రీ. (ఉదా: ఆఁడుఁగోల, ఆఁడుమొత్తము, మొ.)

జ. ఆఁడుఁగట్టు, ఆఁడుఁగూఁతురు, ఆఁడుఁగూచి, ఆఁడుఁగోల, ఆఁడుఁదనము, ఆఁడుఁదోడు, ఆఁడుఁబడుచు, ఆఁడుఁబాప, ఆఁడుఁబుట్టువు, ఆఁడుగుఱి, ఆఁడుది, ఆఁడుదొంగ, ఆఁడుబిడ్డ, ఆఁడుబీఱ, ఆఁడుమొత్తము, ఆఁడుమొఱ.

ఆఁడుఁగట్టు వి. (√ఆఁడు.) ఆఁడుదానికోకకట్టు.

సీ. కాళ్లయొప్పిద మాఁడుఁగ ట్టనుజ్జ్వలము
చేయంగ...భార. విరా. 1. 228.

ఆఁడుఁగూఁతురు వి (√ఆఁడు) స్త్రీ.

క. పెనిమిటి శివభక్తుఁడు గాఁ, డని యొల్లక
రోసి నిన్ను నడిగినరాత్రిన్, జనఁ బడసెఁ
గాదె శంకర, గొనకొనఁ బుంస్త్వమ్ము
నాఁడుఁగూతురు నీచేన్. శివ. సా. 417.

ఆఁడుఁగూచి వి. (√ఆఁడు) వాఁడిమైనయాఁడుది, గయ్యాళి.

గీ. పాఠకులకొఱ్ఱు నట్టువపాలియదురుఁ, గ్రోవి
భరింతంపుటయగారి గుండెదివులు, బట్టు
వాకట్టు బవనీలపాముకూన, యనఁగ
విఖ్యాతిఁ గాంచు నాయాఁడుఁగూచి. కుక్.
3. 20.

ఆఁడుఁగోల వి. (√ఆఁడు) స్త్రీహత్య; స్త్రీహత్యాపాతకము.

ద్వి. సురవరోరగులకుఁ జొక్కనిమాయ, కర
మర్థి నిను దాను గావలెననుచుఁ, బరితాప
మొందంగఁ బరిహరించినను, ధర నాఁడుఁ
గోల నీకుఁ దగులదా యనుచు. ద్వి. ప్రభు.
2. 31. పా. 26 పం.

ఆఁడుఁదనము వి. (√ఆఁడు) స్త్రీత్వము.

ఉ. ఆఁడుఁదనంబు నిక్కమున కారసి చూచిన
లేదు...భార. విరా. 1. 238.

ఆఁడుఁదోడు వి. (√ఆఁడు) 1. తోడఁ బుట్టినది, సహోదరి; సోదరిమత్త్వము.

ఉ. తోయవె యాఁడుఁదోడునను బుట్టవె ...
మనుచ. 4. 87.

2. స్త్రీసాహాయ్యము.

(వ్యవ) ఆయింటిలో బొత్తిగా ఆఁడుఁదోడు లేదు.

ఆఁడుఁబడుచు వి. (√ఆఁడు) 1. కూఁతురు.

సీ. కొడుకు మన్మథుఁ డాఁడుఁబడుచు భాగీరథి
యిల్లాలు భూకాంత యిల్లుకొండ. రా. వి.
1. 28

2. మగనిసోదరి.

ఆఁడుబాప వి. (√ఆఁడు) ఆఁడుశిశువు.

ఆఁడుఁబుట్టువు వి. (√ఆఁడు) ఆఁడుది.

గీ. చనునె యిమ్మాట లాడ సజ్జనుల కాఁడుఁ,
బుట్టువులతోడ నీవును బుట్టినాఁడ, వు...
భార. విరా. 2. 50. (ఇట అక్కచెల్లెండ్రు-అని భావము)

2, స్త్రీజన్మము.

ద్వి. పుట్టినదే యాఁడుఁబుట్టువు గాని, చెట్టు
గుట్టయి పేమ ఊతిఁ బుట్టనయితి. ద్వి. శ.
పా. 2. 52 పా. 11 పం.

ఆఁడుగుఱి వి. (√ఆఁడు) యోని, స్త్రీల రహస్యావయవము.

ఆఁడుది—ఆఁడది. వి. (√ఆఁడు. త. ఆట్టి.) ఇంతి. స్త్రీ. (బ. ఆఁడువారు, ఆఁడువారలు, ఆఁడువాండ్రు.) 'ఆణ్డువాణ్డ్రిద్దఱకు' దా.శా. 1015.

ఆఁడుదొంగ వి. (√ఆఁడు) దొంగయైన ఆఁడుది. హరిశ్చ. 5. 132.

ఆఁడుబిడ్డ వి. (√ఆఁడు) 1. ఆఁడుశిశువు. 2. కూఁతురు.

సీ. పాలిండ్లు గదలంగఁ బసుపుఁబయ్యెద వీచు వచలాధిపతి కూర్మి యాఁడుబిడ్డ. కాశీ. 2. 63.

3. మగనిసోదరి.

ఆఁడుబీఱ వి. (√ఆఁడు) ఆఁడుజాతిబీఱ (వృ.వి.).

సీ. నెనుటాయి గొలిమిడి నీరుబచ్చలి ప్రబ్బవేరు గన్నే రాఁడుబీఱ...హంస. 4. 10.

ఆఁడుమొత్తము వి. (√ఆఁడు) స్త్రీసమూహము.

సీ. ...ధర్మతనయుండు ధృతరాష్ట్రు వినయ మొప్ప మున్నిడుకొని యాఁడుమొత్తంబుఁ దోడ్కొని...భార. స్త్రీ. 2. 173.

ఆఁడుమొఱ వి. (√ఆఁడు) ఆఁడుదాని మొఱ్ఱ.

క. కావరె యీపుణ్యమునన్, బోవరె యని పలుకు నాఁడుమొఱ వినఁబడియెన్. మనుచ. 4. 66.

ఆఁదోఁక వి. (√ఆవు) ఆవుతోఁక, గోపుచ్ఛము. ఆఁదోఁకగా—ఆవుతోఁకవలె మొదట లావుగాను తరువాత అంతకంతకు సన్నముగాను ఉండు ఆకృతి గలిగి; కలిగియుండునట్లు.

(వ్యావ) ఈబెత్తము ఆఁదోఁకగా నున్నది. అకఱ్ఱ ఆఁదోఁకగా చెక్కినారు.

ఆఁదోఁకపాటు వి (√ఆవు) ఆఁదోఁకగా నుండుట. ఆము. 5. 30.

ఆఁపు—అంచు. స. క్రి. (√ఆఁగు) ఆఁగఁజేయు. (నివారించు, అడ్డగించు.)

వ. ...అధర్మంబు నాఁపనినాఁడు. భార. సభా. 2. 243.

(వశమున నిల్పు. ఉంచుకొను.)

ద్వి. పట్టినవాఁడవో పడయ నంగళ్ల,నాఁపిన వాఁడవో యటుగొన్నిదినము, లేఁపిన వాఁడవో యే నిన్ను వలవ...పఁడితా. పురా. 115 పా.

విణ. ప్రతిబంధకము.

సీ. అరికార్యలీలకు నాఁ పొదురాయిత్రాడను రీతిఁ దోరణం బలవరించి. ఇందు. 5. 19.

వి. 1. నిరోధము, అడ్డగింత.

2. నిలుపుట, ఏర్పాటుగా నుంచుట.

(చూ. ఆఁపువెట్టు, ఆఁపుసేయు, మొ.)

ఆఁపువెట్టు స. క్రి. (√ఆఁపు) ఒకరికని నిలిపిపెట్టు, ప్రత్యేకముగా ఏర్పఱిచి యుంచు.

చ. ...ఏడ నెవ్వ రె,వ్వరు వసియించి యుండి ఁది వారిద కాననభూమిజాతకో,టరముల నాఁపువెట్టెనె యొడంబడి పతుల కుర్వి చెప్పుమా. వేం. పంచ. 3. 111.

ఆఁపుసేయు స. క్రి. (√ఆఁపు) 1. బంధించు.

గీ. పట్టుకొని యాఁపుసేయించె బాణుఁ డతని. అని. 3. 120.

2. నిలువచేయు.

(వ్యావ) ఆ చెట్టుకాయలు కోయకుండ ఆఁపుచేసినాఁడు.

3. ఆటంకపఱచు, నిరోధించు.

(వ్యావ) పన్ను చెల్లింపనందున కుప్పనూర్పు ఆఁపుచేసినారు.

4. నిలుపు.

(వ్యావ) నేను వచ్చువంతవఱకు ఊరిబైట బండి యాఁపుచేయుము.

ఆఁబడ్డ వి. (ఆవు.) పాలు విడిచిన ఆవుపెయ్య.

సీ. అడ్డంబునిడుపుటాఁబడ్డలగతి మనుబిల్లు డొంకలనుండి క్రేళ్లుదాఁట. మనుచ. 2. 7.

ఆఁబసి వి. (√ఆవు) ఆవు.

సీ. బలుదాదు లగుచు బెబ్బులులబిడ్డల నిచ్చ వినువక పెంచు నాఁబసులపదువు. యయా. 3. 49.

ఆఁపెయ్య వి. (√ఆవు) ఆవుపెయ్య.

సీ. ...ఒక్క, యాఁపెయ్య యుఱికి...భార. కర్ణ. 3. 90.

ఆఁపెరుఁగు వి. (√ఆవు) ఆవుపెరుఁగు. చెన్నబ. 3. 73.

ఆఁజేయ—ఆఁజెయ్య.

సీ. ...అందంపుటాఁజేయమందలోపలఁ జొచ్చి
క్రీడించుకలివన్నెకోడె యనఁగ. బహు. 2. 19. (చి.ని.) ఆఁజెయ్య అని (ముద్రి.)

ఆఁబోతు వి. (√ఆవు) అచ్చుటెద్దు, యథేచ్ఛముగాఁ దిరుగుటకై అచ్చువేసి విడిచినయెద్దు; ఎద్దు.

మ. ...ఎద్దు క్రొవ్వి పెలుచ న్నాఁబోతుపై
అంకెవైచిన చందంబున...భాగ. 10. ఉ. 519.

వ. ...ఆఁబోతు పంచితంబు మూర్కొనినను బైగాలి వీచినను గొడ్డువకైనం జాలు నిలుచు...భార. విరా. 1. 286.

శా. ..అంకెవైచె నొకచో నాఁబోతు కాల్ద్రవ్వుచున్. నా. పంచ. 1. 81.

('ఆఁబోతు'అని శాసనములును వాడుకయును- 1407. గు. శా. 659. 1135. చే. శా. 750.)

ఆకంపించు సం. అ. క్రి. మిక్కిలి కంపించు,వణఁకు.

క. ...ఆకంపించె జగత్త్రితయము. ...మార్క. 7. 116.

ఆకతాయ విశే. (సం. ఆతతాయీ.) దుష్టుఁడు, తుంటరి.

సీ. ఆకతాయలు మూఁకలై దేశ మంతయుఁ
జెఱచి పుణ్యస్త్రీలఁ జెఱలుగొనిరి. వి. పు. 2. 124. హంస. 5. 113.

ఆకరము సం. వి. అ. పుం. 1. గని, ఖని, రత్నములు లోనగునవి పుట్టుచోటు. 2. సమూహము.

శ్లో. తతో మందానిలోద్ధూతకమలాకరశోభినా,
గురుం నేత్రసహస్రేణ. సం. కు. సం. 2.29.

3. ఉత్పత్తిస్థానము. 4. స్థానము. 5. వ్యాకరణ మహాభాష్యము.

ఆకరి సం. విశే. (న్. నీ. న్.) గనియందుఁబుట్టినది, ఖనిజము.

శ్లో. దధతమాకరిభిః కరిభిః క్షతైః. సం. కిరా. 5. 7.

ఆకరికుఁడు సం. విశే. (అ. ఈ. అ.) గనులపని చేయించుటకు నియోగింపఁ బడినవాఁడు, గనులపై యధికారి.

ఆకర్ణన సం. వి. ఆ. స్త్రీ. — ఆకర్ణనము.

(1-23)

ఆకర్ణనము సం. వి. అ. న. శ్రవణము, వినికి.

ఆకర్ణనీయము సం. విశే. (అ. ఆ. అ.) వినఁదగినది.

ఆకర్ణయత్ సం. (శతృ) వినుచున్న.

ఆకర్ణయమానము సం. విశే. (అ. ఆ. అ.) వినుచున్నది.

ఆకర్ణయిత సం. విశే. (ఋ. త్రీ. ఋ.) వినువాఁడు.

ఆకర్ణయితవ్యము సం. — ఆకర్ణనీయము.

ఆకర్ణించు సం. స. క్రి. ఆకర్ణనముచేయు, విను. మార్క. 1. 81,

ఆకర్ణితము సం. విశే. (అ. ఆ. అ.) ఆకర్ణింపఁ బడినది.

ఆకర్ణ్యమానము సం. విశే. (అ. ఆ. అ.) వినఁబడుచున్నది.

ఆకర్ణ్యము సం — ఆకర్ణనీయము.

ఆకర్షకము సం. విశే. (అ. ర్షికా. అ.) ఆకర్షించునది. వి. అ. పుం. అయస్కాంతము, సూదంటు రాయి.

ఆకర్షణము సం. విశే. (అ. ఈ. అ.) ఆకర్షించునది. వి. అ. న. 1. ఆకర్షించుట. 2. (తంత్ర) ఆకర్షణసాధనమైనకర్మవిశేషము.

ఆకర్షణి సం. వి. ఈ. స్త్రీ. 1. పువ్వులు పండ్లు మొదలగునవి కోయుటకైనదోఁటి, కొంకి. 2. ముద్రాభేదము.

ఆకర్షము సం. వి. అ. పుం. 1. ఆకర్షించుట, లాగుట. 2. పాచిక. 3. జూద మాడెడుపలక. 4. జూదము. 5. చక్షురాదీంద్రియము. 6. ధనురభ్యాసమునకై సాధనముగాఁ జేయఁబడిన వస్తువు. 7. నికషము, ఒరగల్లు.

ఆకర్షి సం. విశే. (న్. నీ. న్.) ఆకర్షించునది.

ఆకర్షించు సం. స. క్రి. 1. ఆకర్షణముచేయు, లాగు; వశపఱచు.

వ...హృదయంబు నాకర్షించుచాడ్పున. భీమ. 6. 79.

2. రప్పించు.

వ. ...నిజాశ్రమంబునకు వచ్చి యనేక శిల్ప
కల్పనా చాతుర్యుండైన విశ్వకర్మ నాక
ర్షించి యతనితో నిట్లనియె. వి. పు. 5. 155.

ఆకర్షిణి సం. — ఆకర్షణి.

ఆకర్షితము సం. విశే. (అ. ఆ. అ.) లాగింపఁబడినది.

ఆకలన సం. వి. ఆ. స్త్రీ — ఆకలనము.

శా. ...శుభక్రమాకలనచేఁ దద్రత్నముం గప్పు సీ,శాఖామాపతి...వసు. 1. 1. (ఆకలన—చేయించుట)

ఆకలనము సం. వి. అ. న. 1. గ్రహణము, పట్టుకొనుట. 2. అవగాహనము, తెలిసికొనుట. 3. బంధనము, కట్టుట.

శ్లో. సేవ్యోపి సానునయమాకలనాయ యంత్రా, నీతేన...గజేన...శిశు. 5. 42.

4. లెక్కించుట, గణనము. 5. కాంక్ష, కోరిక. 6. సమూహము. 7. కూర్పు. 8. చేయుట; చేయించుట.

ఆకలితము సం. విశే. (అ. ఆ. అ.) 1. అనుసరింపఁబడినది. 2. బంధింపఁబడినది. 3. గ్రహింపఁబడినది, తెలిసికొనఁబడినది. 4. గ్రథితము, కూర్పఁబడినది. 5. పొందఁబడినది.

ఆకల్పము సం. వి. అ. పుం. 1. వస్త్రాద్యలంకరణము, వేషరచనము. 2. భూషణము. 3. కల్పనము, సన్నగడ. అవ్య. అ. న. కల్పపర్యంతము.

ఆకల్యము సం. వి. అ. న. వ్యాధి, తెవులు.

ఆకళించు స. క్రి. (√సం. ఆకల) 1. అవగాహనము చేసికొను, తెలిసికొను.

ఉ. అంతము గాఁగ గౌతమకణాదమతంబులు
భేదవాదిసి,ద్ధాంతము జైమినీయ మురగాధిప శాస్త్రముఁ గాపిలంబు న,త్యంతము
నాకళించి....కళా. 4. 82.

సీ. గ్రహియించె సాంఖ్యయోగములమర్మము
లెల్ల,నాకళించెను బురాణాదికముల. శశాం. 2. 58.

2. కలిగించు, చేయు.

సీ. ఏ దేవదేవునిసాదరాలోకంబు లోకంబులకు
సౌఖ్యమాకళించు. కృ. శకుం. పీఠి. 94.

జ. ఆకళింత, ఆకళింపు.

ఆకళింత వి. (√ఆకలించు) జ్ఞప్తి; అవగాహనము.

(వ్యవ) కొంతసేపటికి ఆవిషయము ఆకళిం తెచ్చుకొంటిని.

ఆకళింపు — ఆకళింత.

(వ్యవ) నాకావిషయము ఆకళింపునకు రాలే

ఆకషకుఁడు సం. విశే. (అ. శకా. అ.) ఒరగమీఁద రాచి బంగారు మున్నగువానివన్నె క్షించుటయందు కుశలుఁడు.

ఆకషము సం. వి. అ. పుం. ఒరగల్లు, బంగారు మున్నగువానివన్నె పరీక్షించుఱాయి.

ఆకషికుఁడు సం. విశే. (అ. ఈ. అ.) — ఆకషః పట్టుకొని తిరుగువాఁడు—ఒరగంటిమీఁద రా బంగారు మున్నగువానివన్నె పరీక్షించువాఁడు.

ఆకసము వి. (సం. ఆకాశః. ప్రా. ఆకాసో.) ఆ శము. మిన్ను.

గీ. ఎసఁగు బెడిదంపుమాట లాకసము ముట్టె
భార. భీష్మ. 1. 183.

ఆకస్మికము సం. విశే. (అ. ఆ. అ.) అకస్మాత్తుగా గలిగినది.

ఆకాంక్ష సం. వి. ఆ. స్త్రీ. 1. కోరిక. 2. అన్వయమునకై యొకపదము మఱియొక పదమును గోరుట—క్రియను బట్టి విశేషణములను దెలి కొనుటకై చేసెడు ప్రశ్నము.

ఆకాంక్షి సం. విశే. (న్. ఈ. న్.) 1. కోరువాఁడు 2. ప్రతీక్షించువాఁడు. ఎదురుచూచువాఁడు.

శ్లో. తంభావాయ ప్రసవసమయాకాంక్షిణీనాం
ప్రజానాం. సం. రఘు. 19. 57.

ఆకాంక్షించు సం. స. క్రి. వాంఛించు, కోరు, అపేక్షించు.

క. నీకొడుకు లొందుసుఖములు, నేకొనరవ్వీర
సుఖమ చిత్తములఁ గరం, బాకాంక్షింతురు.
భార. ఉద్యో. 3. 205.

ఆకాంక్షితము సం. విశే. (అ. ఆ. అ.) కోరఁబడినది.

ఆకాంక్ష్యము సం. విశే. (అ. ఆ. అ) కోరఁదగినది.

ఆకారకరభము సం. వి. అ. పుం. ఓషధివిశేషము, అక్కలకర (వృ.వి.) (శాలిగ్రామ నిఘంటువు)

ఆకారణ సం. వి. ఆ. స్త్రీ. — ఆకారణము.

ఆకారణము సం. వి. అ. న. ఆహ్వానము, పిలుపు.

ఆకారము సం. వి. అ. పుం. 1. రూపము. 2. హృదయమునందలి భావములను వెలికి సూచించు చేష్ట. (బొమముడిపాటు, మొ.) 3. ఇంగితము, హృద్గతభావము. 4. 'ఆ' అనునక్షరము.

ఆకారితము సం. విణ. (అ. ఆ. అ.) 1. పిలువఁబడినది. 2. ఆకారము కలదిగాఁ జేయఁబడినది.

ఆకాలికము సం. విణ. (అ. ఆ. అ.) 1. పుట్టిన వెంటనే నశించునది, వేగనశించునది. (అ.ఈ.అ.) 2. అకాలమునందుఁ బుట్టినది.

ఆకాశకక్ష సం. వి. ఆ. స్త్రీ. దిక్చక్రము, ఆకాశము భూమియు అంటినట్లు చుట్టును కనఁబడు ప్రదేశము.

ఆకాశగంగ సం. వి. ఆ. స్త్రీ మందాకిని, మిన్నేఱు.

ఆకాశచక్రము వి. ఒకవిధమైన బాణసంచు.

వ... వెండియుఁ జక్రబాణంబులు నాకాశచక్రంబులు జంటబాణంబులు... మొదలైన బాణవైఖరులు... హంస. 3. 28.

ఆకాశజనని సం. వి. ఈ. స్త్రీ. ప్రగండి, దుర్గము నడుమ నున్న జనులు వెలుపలివస్తువులు చూచుటకువీలుగా గండ్లు ఏర్పఱచినగోడ.

ఆకాశదీపము సం. వి. అ. పుం. తులారాశియందు రవి యుండఁగా సాయంకాలమున ఎత్తైన చోటఁబెట్టు దీపము, కార్తికదీపము.

శ్లో. తులాయాం తిలతైలేన సాయంసంధ్యా
సమాగమే, ఆకాశదీపం యో దద్యాన్మాస
మేకం నిరన్తరమ్. (వాచ)

ఆకాశబాణము సం. వి. అ. పుం. ఒకానొక బాణసంచు. (దీనిని తారాచువ్వ యందురు.)

క. పంజులును బగలువత్తుల, పుంజములు నాకాశ
బాణములు చేబిరుసుల్, వింజామరకోపుల
చాలుం జెలువు వహించె లోకలోచనము
లకున్. రా. వి. 5. 61.

ఆకాశభాషితము సం. వి. అ. న. 1. (నాటక) రంగమునందుఁ బాత్రాంతర మేదియు లేకున్నను ఉండి యేమో చెప్పఁగా విన్నట్లు నటించి దాని ననువదించుట. 2. ఆకాశమునందుండి అదృశ్యులగు దేవాదులవలనఁ బుట్టినమాట, ఆకాశవాణి.

ఆకాశమాంసి సం. వి. ఈ. స్త్రీ. క్షుద్రజటామాంసి (వృ. వి.)

ఆకాశము సం. వి. అ. పుం. న-సూర్యాది గ్రహములు ప్రకాశించు ప్రదేశము - 1. ఆకసము, మిన్ను. (వైశేషికులతొమ్మిది ద్రవ్యములలో నిది యొక్కటి. దీనిగుణము శబ్దము.) 2. అభ్రకము. 3. బ్రహ్మము. 4. (గణిత) సున్న, శూన్యము.

ఆకాశమూలి సం. వి. ఈ. స్త్రీ. కుంభిక, తీఁగపాఁచి (వృ. వి.)

ఆకాశయానము సం. వి. అ. న. 1. (ఆకాశగమనమునకు సాధనమగు) విమానము. 2. ఆకాశమునఁ బోవుట, ఆకాశగమనము.

ఆకాశరక్షి సం. వి న్. పుం. దుర్గము వెలుపలి యావరణపు గోడమీఁద నుండి కావలికాచు భటుఁడు.

ఆకాశవల్లి సం. వి. ఈ. స్త్రీ. ఒకానొక బదనిక. (వృ వి.)

ఆకాశవాణి సం. వి. ఈ. స్త్రీ. ఆకాశమునుండి పుట్టినట్లు వినఁబడునట్టి యదృశ్యదేవాదులవాక్కు. అశరీరవాక్కు.

ఆకాశసలిలము సం. వి. అ. న. ఆకాశమునుండి పడిననీరు. (మేఘధారలచేఁ బుట్టినది ధారమనియు, చంద్రకరములనుండి కలిగినది కారమనియు, తుషారకృతమైనది తౌషారమనియు, హిమఖండముల వలనఁ గలిగినది హైమమనియు-ఇది నాలుగువిధములు.)

ఆకాశస్ఫటికము సం. వి. అ. పుం. వడగల్లు, వర్షోపలము. కరక.

ఆకాశీయము సం. విణ. (అ. ఆ. అ.) ఆకాశమునకు సంబంధించినది.

ఆకాశ్యము సం — ఆకాశీయము.

ఆకించన్యము సం. వి. అ. న. దారిద్ర్యము, అకించనత్వము.

ఆకిరాలు వి. (క. ఆకె) భార్య ?

వ... కొందఱు బుడిబుడిఁ జని దూపము జాలిఁ బట్టి తెప్పిరిలి తమయాకిరాండ్రఁ జూడఁ గలిగినఁ జాలుఁ గంబము రాయా నీకుఁ

గలపణ్యాగారములు సాగింతుము...ప్రబంధ. 788.

ఆకీర్ణము సం. విణ. (అ. ఆ. అ.) 1. వ్యాప్తము; నిండినది. 2. విక్షిప్తము, చిమ్ముఁబడినది. 3. ఒకటితో నొకటి కలసినది, సంకీర్ణము.

ఆకు వి. (క. ఆకు. త. ఆక.) 1. పర్ణము, పత్త్రము. భార. అర. 2. 174.

2. తములపాకు.

క. ...కర్పూరంబుతోడిబాగా, లీరాదో యాకు మడఁచియీరాదో చెలీ. కళా. 4. 69.

3. గ్రంథపత్త్రము.

క. ఇదియెంత పేర్చెదరు మీ, చదివినయాకునవె కానుఁ జదివినయది మా, సుదతియు ... ప్రభా. 5. 74.

4. అధికారపత్త్రము, ఆజ్ఞాపత్త్రము.

సీ. చావు లేకుండ నాజముచేత నాకుఁ దెచ్చిన వారు గలరె యీసృష్టియందు. భోజరా. 4. 45.

5. ఆయుష్పత్త్రము.

ఉ. కామునిమేను గాలె ... వసంతునియాకు రాలె...హంస. 5. 99. (ఇట 'ఆయువు' అనిభావము. 'పర్ణము' అని రెండవ అర్థము.)

6. జాబు.

సీ....చదువ నీక తా నొడిసి యాయాకుబలిమిఁ బుచ్చుకొనియె...ప్రభా. 4. 45.

7. ఋణాదులను ఇచ్చిపుచ్చుకొనుట మొదలగు వ్యవహారములను దెలుపుపత్త్రము.

క. అప్పిచ్చినతని యాకును, నప్పు మగుడఁబెట్టు నతనియాకును గలచో, నప్పిచ్చి నాకు బొంకగు, నప్పు మగుడఁబెట్టినతనియాకు నిజమగుఁగా...విజ్ఞా. వ్య. కాం. 28.

8. కర్ణపత్త్రము, చెవికమ్మ, చెవ్వాకు, కర్ణభూషావిశేషము.

చ. తిలకము తీర్చుచుఁ గురులు దీటుచు వీనుల మానికంపుటాకులఁ గోరిఁ ద్రిప్పుచుఁ. వృసిం. 2. 86.

9. వ్రాఁతకుపయోగించుతాటాకు.

సీ. ఇందు నీవిపుడు వ్రాలిడు మని యాకు గంటము చేతి కిచ్చె...పరమ. 5. 358.

10. అరము, బండికంటియాకు.

(వ్యవ) ఇది పండ్రెండాకులచక్రము.

11. తలుపుల కమర్చెడియాకు.

(వ్యవ) కిటికీతలుపులయాకులు తెఱచి యుంచినారు.

12. వరి మొదలగువాని నాఱు.

(వ్యవ) వరియాకు ఊడ్చినారు.

13. విస్తరాకు.

(సా) అయినవాండ్రకు ఆకులలోను కాని వాండ్రకు కంచములలోను.

జ. ఆకుఁగూర, ఆకుఁజిఱుత ఆకుఁజిలుక, ఆకుఁజెప్పు, ఆకుఁదేలు, ఆకుఁబచ్చ, ఆకుఁబత్రి, ఆకుఁబాఁచి, ఆకుఁబీఁకె, ఆకుఁబురుగు, ఆకుజెముడు, ఆకుజెల్ల, ఆకుటిక్క, ఆకుటిల్లు, ఆకుపోయు, ఆకుప్ప, ఆకుమడి, ఆకుపదుపు, ఆకుమిడుత, ఆకురాలుకారు, ఆకుతాయి, ఆకుసంపెఁగ, ఆకుసన్నములు.

ఆకుంచనము సం. వి. అ. న. 1 ముడుఁగుట, సంకోచము; ముడుఁచుట. 2. వంగుట; వంచుట.

(ఇది తర్కమునందు ఉత్క్షేపణము, అవక్షేపణము, ఆకుంచనము, ప్రసారణము, గమనము-అను పంచకర్మములలో నొకటి.)

ఆకుంచితము సం. విణ. (అ. ఆ అ.) 1. ముడుఁగఁ జేయఁబడినది, సంకోచితము. 2. ఆభుగ్నము, వంపఁబడినది.

ఆకుఁగూర వి. (√ఆకు) పత్త్రశాకము.

(తోఁటకూర, బచ్చలికూర, మొ.)

ఆకుఁజిఱుత వి. (√ఆకు) ఒకజాతిచిఱుతపులి.

ఆకుఁజిలుక వి. (√ఆకు) తెల్ల బొట్లుగల పెద్ద ఱెక్కలతో నుండుఒకానొకపురుగు.

సీ. ధర రామచిలుకతో సరి యాకుఁజిలుకైనఁ బడఁతిపలుకులసరి పైక మగును. చంద్రా. 4. 105.

ఆకుఁజెప్పు వి. (√ఆకు) ఆకువలె పలుచనియట్ట గలచెప్పు.

ఆకుఁదేలు వి. (√ఆకు) ఆకులమీఁదనుండి తేలువలెఁ గుట్టు ఒకానొక పురుగు.

ఆకుఁబచ్చ వి. (√ఆకు) ఆకువలె పచ్చనైనరంగు, హారితవర్ణము. విణ. ఆకువలె పచ్చనైనరంగు కలది.

ఆకుఁబత్రి వి. (√ఆకు) ఒకానొకఓషధి (వృ. వి.)

ఆకుఁబాఁచి వి. (√ఆకు) ఒకజాతిపాఁచి, కుంభిక (వృ. వి.)

ఆకుఁబీఁకె వి. (√ఆకు) 1. ఊఁదుటకు బూరలకు ఆకులతోఁ జేసి పెట్టెడుపీఁకె. 2. బా. బాలక్రీడావిశేషము. (ఆకులతో బూరలకు పీఁకెలు పెట్టి యూఁది ఆడెడుఆట.)

సీ. ఆకుఁబీఁకెలు... గీ. తాటియాకులచిలుకలు
త్రాళ్లపాము,లకట యగచాట్ల పోతనై
యాడుకొనుచు. హంస. 3. 146.

ఆకుఁబురుగు వి. (√ఆకు) ఆకుమీఁద నుండు ఒక జాతి పచ్చపురుగు.

ఆకుజెముడు వి. (√ఆకు) పత్త్రస్నుహి, ఒకజాతి జెముడు (వృ. వి.)

ఆకుజెల్ల వి. (√ఆకు) మత్స్యవిశేషము. హంస. 4. 187.

ఆకుటిక్క వి. (√ఆకు) పర్ణశాల, ఆకుటిల్లు.

సీ. ఆకుటిక్కలు నాడెమైనమాడువు లయ్యె
మంటిదుంపలు పిండివంట లయ్యె. అచ్చ.
రా. అర. 102.

ఆకుటిల్లు వి. (√ఆకు) పర్ణశాల

సీ. ఆకుటిండ్లను గట్టి యందుండి ప్రీతిమైనమల
మంత్రాదుల నధ్వరంబుఁ, జేయుచుండఁగఁ
జూచి...వేం. మా. 1. 125.

ఆకుపోయు స. క్రి. (√ఆకు) నాఱుకై చల్లు. (వ్యవ) కుంచెఁడువడ్లు ఆకుపోసినారు.

ఆకుప్పు వి. (√ఆకు) ఒకదినుసు ఉప్పు.

ఆకుమడి వి. (√ఆకు) నాఱుపోసినమడి.

ఆకుమడుపు వి. (√ఆకు) వృత్తపర్ణము, తములపాకులచుట్ట.

సీ. పొచ్చువాపవవక్క లిచ్చి చుట్టిన యాకు
మడుపు లీఁ దివిరెడు వడవచాని. ఉ. రా.
4. 428.

ఆకుమిడుత వి. (√ఆకు) ఆకుపచ్చ ఱెక్కలమిడుత.

ఆకురాలుకారు వి. (√ఆకు) చెట్లయాకులు రాలెడి కాలము.

ఆకుఱాయి వి. దే. (√ఆకు) కత్తి లోనగువానిని రాచెడి ఒకానొక పనిముట్టు, పత్త్రపరశువు.

సీ. ఆకుఱాతను రాచునందాన గడుసరి నార
చీంను మేను చీరుకొనఁగ. పార్వ. 4. 21.

ఆకులపడు మి. అ. క్రి. (√ఆకులము) ఆకులమగు, కలఁగు, (చూ. ఆకులపాటు.)

ఆకులపాటు మి. వి. (√ఆకులపడు) వ్యాకులత్వము, కలఁత.

ఉ. ...కా,రాకులపాటు డెందమున నాకులపా
టొదవింపఁ జొచ్చె. దశకు. 3. 98. శకాం.
3. 82.

ఆకులము సం. విణ. (అ. ఆ. అ.) 1. చెదరినది; వ్యాకులము, కలఁగినది.

ఉ. ఆకుల మంది నిర్ఝరచయంబు భయంబునఁ
దల్లడిల్ల ...కు. సం. 12. 342. (ఇట'ఆకుల
త్వము' అను నర్థమునఁ బ్రయోగింపఁ
బడినది.)

2. వ్యాప్తమైనది, నిండినది.

ఉదా: మృగపక్షిగణాకులము వనము.

ఆకులితము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఆకులపడినది. 2. ఆకులపఱుపఁబడినది.

ఆకుల్యము సం. వి. అ. న. 1. ఆకులత్వము, క్షోభము.

క. నీకఅవుల నిక్షురుకుల,మాకుల్యముఁ బొందు
చేమియాశ్చర్యము...భాగ. ఆది. 3. 41.

2. నేలతంగేడు (వృ. వి.). (శ. ర..)

ఆకుసంపెఁగ వి. (√ఆకు) ఆకులవంటి పువ్వులు గల సంపెఁగ (వృ. వి).

ఆకుసన్నములు వి, బ. (√ఆకు) వ్రీహివిశేషము, ఒకజాతివడ్లు.

ఆకూణితము సం. విణ. (అ. ఆ. అ.) ఇంచుక మూయఁబడినది.

ఆకూతము సం. వి. అ. న. ఆశయము,అభిప్రాయము (వై.ని.) 2. అభిప్రాయవ్యంజకచేష్ట. (రం.ని.)

ఆకూతి సం. వి. ఇ. స్త్రీ. - ఆకూతము.

ఆకృతి సం. వి. ఇ. స్త్రీ. 1. ఆకారము, రూపు. 2. జాతి, సామాన్యము. 3. దేహము. 4. హృదయమందలి భావమును దెలుపుచేష్ట. 5. ఒకానొక ఛందస్సు. 6. సాదృశ్యము, పోలిక, రీతి.

చ....ప్రభాతవాయువులు దోఁచుఁ బురిం బరి
చారికాకృతిన్. పాండు. 1. 119.

క. అడవుల బొబ్బలు వెట్టుచు,నడలెడు హరు
లింతికానునాకృతిఁ గనునే. రసిక. 3. 97.

ఆకృతిగణము సం. వి. అ. పుం. (వ్యాక) గణవిశేషము. (ఇందు ఉదాహరింపఁబడిన పదములతో పాటు కార్యసాదృశ్యమునుబట్టి మఱికొన్ని పదములుగూడ గ్రహింపఁబడును.)

ఆకృతిచ్ఛత్ర సం. వి. ఆ. స్త్రీ. ఘోషాతకీలత, నేతిబీఱ (వృ. వి.)

ఆకృష్టము సం. విణ. (అ. ఆ. అ.) ఆకర్షింపఁబడినది.

ఆకృష్టి సం. వి. ఇ. స్త్రీ. ఆకర్షణము.

ఆకె స. వి. (ఆ+అక్క - దీని తుదిఆకారమునకు ఎకార మాదేశమగును. ఇట్లే. ఆపె, ఆమె, మొ.) ఆమె.

క. నాకంటె నకట! యుత్తమ, యాకె యగుట
చెప్పవలయునా... ప్రభా. 5. 181.

ఆకేకరము సం. విణ. (అ. ఆ. అ.) — ఇంచుకకేకరము - కొంచెము ఓరగాఁ జూచునది. (కన్ను, దృష్టి.)

శ్లో. దృష్టిరాకేకరా కించిత్స్ఫుటాపాంగే ప్రసా
రితా. మీలితార్ధపుటాలోకే తారావ్యా
వర్తనోత్తరా. (వాచ)

ఆకొత్తు — అడకొత్తు.

గీ. కంటికాటుక పొడివక్క కావిత్తి,వ్రేలియా
కొత్తుఁ తెంది యవ్వేలవెలంది, తల్లి యేతెంచి
...బహు. 5.118.

ఆక్రందనము సం. వి. అ. న. 1. బిగ్గరగా నేడ్చుట, ఏడ్పు. 2. మొఱ్ఱ. 3. పిలుపు.

ఆక్రందము సం. వి. అ. పుం. 1. పెద్దరోదనము, ఏడ్పు. 2. మొఱ. 3. పిలుపు. 4. యుద్ధమందలి పెద్ద యఱపు, బొబ్బరింత. 5. ధ్వని. 6. భయంకరమగుయుద్ధము. 7. ఏడ్చుచోటు.

ఆక్రంది సం. విణ. (న్. ఈ. న్.) 1. మొఱపెట్టువాఁడు, బిగ్గరగా నేడ్చువాఁడు. 2. అఱచువాఁడు. 3. పిలుచువాఁడు.

ఆక్రందించు సం. అ. క్రి. 1. ఏడ్చు. 2. మొఱపెట్టు. మార్క. 1.158.

ఆక్రందికుఁడు సం. విణ. (అ. ఈ. అ.) - దుఃఖితులగు వారియేడ్పు విని యాచోటికిఁ బరుగునఁ బోవువాఁడు-ఆర్తరక్షకుఁడు.

ఆక్రందితము సం. విణ. (అ. ఆ. అ.) పిలువఁబడినది. వి. అ. న. 1. బిగ్గరగా నేడ్చుట. 2. అఱపు, ఆఱ్పు.

ఆక్రందుఁడు సం. వి. అ. పుం. 1. మిత్త్రుఁడు 2. రక్షకుఁడు. 3. పార్ష్ణిగ్రాహునకు (దండెత్తిపోవురాజు వెనుక దిక్కున నుండు శత్రువునకు) వెనుక నుండురాజు.

ఆక్రమణము సం. వి. అ. న. — ఆక్రమము.

ఆక్రమము సం. వి. అ. పుం. 1 ఆక్రమించుట, క్రమ్ముట. 2. బలిమిచే వశపఱచుకొనుట.

ఆక్రమించు సం. స. క్రి. 1. ఆఱుము.

(క) బలాత్కారముగాఁ బట్టుకొను

ఆ. అసదనైతి నిచట నాలికు య్యాలింపుఁ,
డకట మీరు గలుగ నాక్రమించి, నన్నుఁ
గట్టి సూతనందను లిమ్మెయి, వెఱపు లేక
భంగపఱచువారు. భార. విరా. 3.19.

(చ) బలాత్కారముగా వశపఱుచుకొను; అన్యాయముగా వశపఱుచుకొను.

తే. అప్సరంబులు వడిఁదాన యాక్రమించి
మార్క. 6.71.

సీ. తపవసూనుఁడు తారఁడా నాక్రమింపఁగ
యస్న ప్రాణములకు నఱ్ఱు దలఁచి. ప్రబో
1.50.

2. ఓడించు, జయించు.

చ. ...ఇంక నెవ్వరికిని జన్నె వీని ననవద్య
పరాక్రము నాక్రమింపఁగన్. భార. ఆది
7.205.

3. అతిక్రమించు, ఉల్లంఘించు.

ఆ. దీన నేమి తప్పు గానకు నేఁగిన, యతఁడు
సమయవృత్తి నాక్రమించి, తండ్రిపాలు
మాకుఁ దగు నంచు నడియరి, తనము నేసి
రాక తప్పు గాక. భా. ఉద్యో. 1.250.

ఆక్రాంతము సం విశే. (అ. ఆ. అ.) ఆక్రమింపఁబడినది.

ఆక్రాంతి సం. వి. ఇ. స్త్రీ. — ఆక్రమణము.

ఆక్రామకుఁడు సం. విశే. (అ. ఇకా. అ.) ఆక్రమించువాఁడు.

ఆక్రీడనము సం. వి. అ. న. క్రీడించుట, ఆడుకొనుట.

ఆక్రీడము సం. విశే. (అ. ఆ. అ.) క్రీడించునది, విహరించునది. వి. అ. పుం. ఉద్యానవనము.

ఆక్రీడి సం. విశే. (న్. నీ. న్.) క్రీడించువాఁడు.

ఆక్రుశ్యమానుఁడు సం. విశే. (అ ఆ. అ.) 1. (రక్షణమునకై) బిగ్గరగా పిలువఁబడుచున్నవాఁడు. 2. తిట్టఁబడుచున్నవాఁడు, శపింపఁబడుచున్నవాఁడు.

ఆక్రుష్టము సం. విశే. (అ ఆ. అ.) 1. (రక్షణమునకై) బిగ్గరగాఁ బిలువఁబడినది. 2. నిందింపఁబడినది, తిట్టఁబడినది. వి. అ. న. 1. పరుషభాషణము. 2. పిలుపు, కేక, కూఁత.

ఆక్రుష్టి సం. వి. ఇ. స్త్రీ. 1. (రక్షణమునకు) బిగ్గరగాఁ బిలుచుట; అఱచుట. 2. తిట్టుట, శపించుట.

ఆక్రోశకుఁడు సం. విశే. (అ. ఇకా. అ.) ఆక్రోశించువాఁడు.

ఆక్రోశత్ సం. (శతృ) ఆక్రోశించుచున్న.

ఆక్రోశనము సం. వి. అ. న. — ఆక్రోశము.

ఆక్రోశము సం. వి. అ. పుం. 1. తిట్టు, శాపము. 2. నింద, అపవాదము, సడి. 3. (రక్షణమునకు) బిగ్గరగా అరచుట.

ఆక్రోశి సం. విశే. (న్. నీ. న్.) ఆక్రోశించువాఁడు.

ఆక్రోశించు సం. స. క్రి. 1. తిట్టు, శపించు. 2. నిందించు. 3. (రక్షణమునకై) బిగ్గరగాఁ బిలుచు. 4. గట్టిగాఁ జెప్పు, చాటించు.

క. కాశీక్షేత్రము పంచ, క్రోశము కైవల్య
లక్ష్మికులగృహ మని యా, క్రోశించు
శ్రుతులు వినియును...కాశీ. 2. 118.

అ. క్రి (భయాదులచే) అఱచు, వాపోవు.

శా. ...బెదరెం జమూరుగణ మాక్రోశించెఁ
బంచాస్యముల్. హరి. 6. 46. భార.
విరా. 4. 4.

ఆక్రోష్ట సం. విశే. (ఋ. ష్ట్రీ. ఋ.) ఆక్రోశించువాఁడు.

ఆక్లేదము సం. వి. అ. పుం. తడియుట.

ఆక్షద్యూతికము సం. విశే. (అ. ఈ. అ.) జూదముచేతఁ గలిగినది. (వైరము, మొ.)

ఆక్షపాటికుఁడు సం. వి. అ. పుం. 1. అక్షక్రీడాధ్యక్షుఁడు, జూదము నడపువాఁడు. 2. వ్యవహారాధ్యక్షుఁడు, ప్రాడ్వివాకుఁడు.

ఆక్షపాదము సం. వి. అ. న. గౌతమతర్కము, న్యాయశాస్త్రము.

ఆక్షపాదుఁడు సం. వి. అ. పుం. నైయాయికుఁడు, గౌతమతర్కము చదివినవాఁడు.

ఆక్షారణ సం. వి. ఆ. స్త్రీ — ఆక్షారము.

ఆక్షారణము సం. వి. అ. న — ఆక్షారము.

ఆక్షారము సం. వి. అ. పుం. 1. అమ్మ ఆలి - అని తిట్టుట, బూతులు తిట్టుట. 2. అగమ్యాగమనము చేసితివని పురుషుని అగమ్యగమనము చేసితివని స్త్రీని దూషించుట.

ఆక్షారితుఁడు సం. విశే. (అ. ఆ. అ.) అగమ్యాగమనాదిదోషము చేసినాఁ డని దూఱఁబడినవాఁడు.

ఆక్షికుఁడు సం. విశే. (అ. ఈ. అ.) 1. జూదమాడువాఁడు. 2. జూదమున గెలుచువాఁడు. 3. జూదమున ఓడింపఁబడినవాఁడు.

ఆక్షిప్తము సం. విశే. (అ. ఆ. అ.) 1. త్రోయఁబడినది. 2. కొనిపోఁబడినది, అపహరింపఁబడినది. (విక్రమో. 5. 5.) 3. ఈడ్వఁబడినది, ఆకర్షింపఁబడినది. 4. చెదిరినది, కలతఁపడినది. (ఆక్షిప్తమివమే చేతః. వేణీ. 2.) 5. నిందింపఁబడినది, దూషింపఁబడినది.

ఆక్షీబము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఇంచుక మత్తుగలది. 2. మిక్కిలి మత్తెక్కినది. వి. అ. పుం. శోభాంజనవృక్షము, మునగ (వృ. వి.)

ఆక్షేపకము సం. వి. అ. పుం. ఒకవిధమైన వాతరోగము.

ఆక్షేపకుఁడు సం. విణ. (అ. ఇకా. అ.) ఆక్షేపించువాఁడు. వి.అ.పుం. బోయవాఁడు, వ్యాధుఁడు.

ఆక్షేపణము సం. వి. అ. న — ఆక్షేపము (కడపటి 8. వ అర్థముతక్క.)

ఆక్షేపము సం. వి. అ. పుం. 1. త్రోసివేయుట, చిమ్మివైచుట. 2. లాగుట, ఆకర్షము. 3. భర్త్సనము, అదల్పు. 4. అపవాదము, నింద; తిరస్కారము. 5 అపహరించుట. 6. పూర్వపక్షము, దోషములుఎంచుట. 7. వణఁకురోగము. 8. ఒకానొక అర్థాలంకారము.

ఆక్షేపి సం. విణ. (న్. ణీ. న్.) ఆక్షేపించువాఁడు.

ఆక్షేపించు సం. స. క్రి. 1. తిరస్కరించు, దూఱు.

సీ. నీలజీమూతంబులీల నాక్షేపించి నల్లనై తోఁతెంచు నల్లగృహము. భార. ఆది. 6. 211.

2. అదల్చు, బెదరించు.

శా. చేరఁ బోవఁ బ్రధాను లడ్డమయి యాక్షేపించి యిట్లేఁగఁగా, మేరా నీ వెటఁబోయె దెవ్వఁడవు...ఉ. రా. 3. 230.

3. అడ్డగించు, 4. పూర్వపక్షముచేయు 5. చిమ్ము. 6. ఆకర్షించు, లాగు.

శా. పూర్వాంభోధిజలంబు లన్నియు వడిం బొల్పేదఁగాఁ ద్రాగి తద్గీర్వాణోరునదీజలౌఘముల నాక్షేపింప విన్వీథి క, య్యౌర్వోగ్రాగ్నిరయంబున న్నెగసె నా నత్యంత రాగద్యుతుల్, పర్వెం దూర్పునఁ దోఁచెఁ జంద్రుఁడెదలోఁ గాంతుల్ భయం బందఁగన్ కు.సం 8. 107. (ఇట 'పీల్చు త్రాగు' అని తాత్పర్యము. 'నదీజలౌఘముల నాక్షేపించి విన్వీథి, నయ్యౌర్వోగ్రాగ్ని రయంబున న్నెగసె' అనిముద్రిత పాఠము.)

ఆక్షోటము సం. వి. అ. పుం. — అక్షోటము, కొండగోఁగు (వృ. వి.)

ఆఖండలుఁడు సం. వి. అ. పుం. — పర్వతములను భేదించినవాఁడు — ఇంద్రుడు.

ఆఖనము సం. — ఆఖము.

ఆఖనిక బకము సం — ఆఖనికము.

ఆఖనికము సం. వి. అ. పుం. 1. గుద్దలి. 2. గడ్డపాఱ. 3. పంది. 4. ఎలుక.

ఆఖనికుఁడు సం. వి. అ. పుం. కన్నపుదొంగ.

ఆఖము సం. వి. అ. పుం. 1. గడ్డపాఱ. 2. గుద్దలి.

ఆఖరము సం. — ఆఖము.

ఆఖానము సం — ఆఖము.

ఆఖుకర్ణి సం. వి. ఈ. స్త్రీ. ఎలుకచెవి తీఁగ, ఎలుక జీడి (వృ. వి.)

ఆఖుపర్ణి సం — ఆఖుకర్ణి.

ఆఖుపాషాణము సం. వి. అ. పుం. (వైద్య) పాషాణ భేదము.

ఆఖుభుక్కు సం. వి. జ్. పుం. ఎలుకలను భుజించునది — మార్జాలము, పిల్లి.

ఆఖువాహనుడు సం. వి. అ. పుం. కొక్కురౌతు, గణేశుఁడు.

ఆఖువిషహ సం. వి. ఆ. స్త్రీ. — మూషికవిషమును హరించునది — దేవతాడవృక్షము, డావరడంగి (వృ. వి.)

ఆఖువు సం. వి. ఉ. పుం. 1. ఎలుక 2. పందికొక్కు 3. దొంగ. 4. పంది. 5. దేవతాడవృక్షము.

ఆఖేటకము సం. వి. అ. న. వేఁట.

ఆఖేటము సం. వి. అ. పుం. వేఁట, మృగయ.

ఆఖేటికము సం. వి. అ. పుం. వేఁటకుక్క.

ఆఖోటము సం. వి. అ. పుం. అక్షోటము, కొండగోఁగు (వృ. వి.)

ఆఖ్య సం. వి. ఆ. స్త్రీ. సంజ్ఞ, పేరు.

ఆఖ్యాత సం. విణ. (ఋ. త్రీ. ఋ.) చెప్పువాఁడు.

ఆఖ్యాతము సం. విణ. (అ. ఆ. అ.) చెప్పఁబడినది. వి. అ. న. (వ్యాక) 1. తిఙ్ప్రత్యయము 2. తిఙన్త పదము.

ఆఖ్యాతి సం. వి. ఇ. స్త్రీ. కథనము, చెప్పుట.

ఆఖ్యానకము సం. వి. అ. న. చిన్నకథ.

ఆఖ్యానము సం. వి. అ. న. 1. చెప్పుట, కథనము. 2. పూర్వవృత్తకథనము. 3. ప్రతివచనము, ప్రత్యుత్తరము. 4. భారతము మొదలగు ఆర్ష మహాకావ్యములనడుమ వచ్చెడి కథావిశేషము. క. కథ.

ఆఖ్యాయకుఁడు సం. విణ. (అ. యుకా. అ.) చెప్పువాఁడు, కథకుఁడు. వి. అ. పుం - ఒకరు చెప్పినదానిని మఱొకరికిఁబోయి చెప్పువాఁడు - దూత.

ఆఖ్యాయి సం. విణ. (న్. ని. న్.) చెప్పువాఁడు, కథకుఁడు.

ఆఖ్యాయిక సం. వి. ఆ. స్త్రీ. యథార్థముగా జరిగినకథను జెప్పెడి గద్య గ్రంథ విశేషము. (హర్షచరితాది-ఆఖ్యాయిక, కథ, అని రెండు తెగలుగా గద్యకావ్యములను విభజించి బాణుని హర్షచరితను ఆఖ్యాయిక యనియు తదితరము లగు కాదంబర్యాదులను కథ యనియు ఆలంకారికులు చెప్పుదురు. దండి యీ రెంటికి భేదము పాటింపలేదు.)

ఆఖ్యేయము సం. విణ. (అ. ఆ. అ.) చెప్పఁదగినది, కథనీయము.

ఆగంత సం. విణ. (ఋ. త్రీ. ఋ.) వచ్చువాఁడు. రానున్నవాఁడు

ఆగంతుకము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఆకస్మికముగా వచ్చునది; ఆకస్మికముగా సంభవించునది. 2. కవిరచిత ప్రబంధాదులలో మరియొకరిచే నడుమఁ జొప్పింపఁబడినది, ప్రక్షిప్తము.

ఆగంతుకుఁడు సం. వి. అ. పుం. అతిథి.

ఆగంతువు సం. విణ. (ఉ.) అకస్మాత్తుగా వచ్చునది; అకస్మాత్తుగా సంభవించునది. వి. అ. పుం. అతిథి.

ఆగడకాఁడు విణ. √ఆగడము. (త. ఆగడియక్కారన్. క. ఆగడకాఱ.)—ఆగడీఁడు.

ఆగడపలు వి. బ. మేఘశకలములదొంతులు, మెట్లవలె నేర్పడిన మబ్బుతునుకల వరుసలు.

సీ. పడమర నిరుదెసఁ బ్రతిమార్గములు దోఁచె నంబరంబునఁ బర్వె నాగడపలు. హరి.పూ. 7. 160.

గీ. గగనమార్గంబునందు నాగడప లెగసె,నంబుధరమాలికలు దక్షిణంబు నడచె. హర.2.16.

వ. ...ఆగడపలం గడవనైచి వీచిరేఖలం బోఁద్రోచి కుసుమవారాచు శాఖాకోటిం గలజాలు వాతోపవనంబులఁ బ్రతిఘటించు త్రివళీవిభాగంబులును. పాండు. 5. 179. అం. భా. 1. 73.

(వ్యవ) ఆకాశమున మేఘములు ఆగడపలు తీర్చినవి, నేఁడో రేపో వర్షము కురియును.

ఆగడము వి. (సం. ఆగస్. క. ఆగడ. త. ఆగడియం.) 1. అకార్యము, చెడ్డపని; కొంటెపని.

సీ. వేశ్యయొక్కత దొల్లి విద్వాంసు నొకరుని బ్రముచ్చని తలవరుల్ మోఁదఁ జూచి. గీ. యితఁడు మావాఁడు మీరది యేటికాగడంబు చేసెదరని మోక్షణంబు సేసి. భార. అను. 5. 312.

గీ. అవయవంబులు గదియంగ నదిమి యదిమి, యవల నేమేమొ చేసె నయ్యాగడంబు, లెట్లు చెప్పుదు సిగ్గు నోరెత్తనీదు. అని.2.91.

క. విడిచిన నెప్పటి చని యా, గడములు చేసెదవు నిన్నుఁ గాచుట మాకుం, గడు బ్రేఁగు ...హరి. పూ. 5. 240.

2. దుష్కార్యచిహ్నము, చెడ్డపనులు చేసినట్లు సూచించెడి గుర్తు.

చ. పడుచుఁదనాన వచ్చి నినుఁ బట్టి పెనంగెవటంచు లేనియా, గడములు గొన్ని యంగమునఁ గానఁబడన్ సవరించి యీసుచేఁ, దొడిఁబడఁబోయి ప్రాణవిభుతో నెఱిఁగించి తెగించి వాని నో,పడఁతుక యాజ్ఞ సేయుమని పంచితివి....సారంగ. 3. 48.

3. ధాష్ట్యము.

గీ. తలిరుఁబోఁడుల డెందము ల్దల్లడిల్లఁ, గూఁకలిడుకొంచు నెంతయుఁ గొఱఁత లేక, యాగడంబునఁ బురివిచ్చి యాడె దేమి. నీలా. 3. 27.

4. వంచన, మోసము.

సీ. ...ఈభామిని బభ్రునిభార్య ప్రజలఁ. గీ. గనుమె యిది యని యడిగినఁ గౌరవేంద్ర, యత్తపోధనవర్యు లయ్యాగడమున, కాత్మలందుఁ గ్రోధానల మగ్గలముగ, నెలయ నక్కుమారులతోడ నిట్టు లనిరి. భార. మౌ. 3.

(విప్రలంభ ప్రధర్షితాః. సం. భార. మౌ. 2.7.)

5. అనాదరము, పరిభవము.

ఉ. సాఁగిలి మ్రొక్కి యిట్లనెఁ ద్రిశంకుఁడ నేను వసిష్ఠుఁజేరి స,న్నో గురువర్య నాకమున కున్నతిఁ బంపవె మేనితోడ నా,నాగడమున్ ఘటింపఁ గని యయ్యయొ కౌశికుఁ జెంద నింతకున్, వేగమ పంపఁడే దివికి వేఁడిన యట్టుల నంచుఁ బల్కితిన్. ఉ. హరిశ్చ. 4. 159.

6. అన్యాయము, దుర్నీతి,

క. వేగురు గన రాకుండిన, వేగ మరలివచ్చి తపసి వెన్నెలతోఁ డ,ట్లాగడమున మెలఁగెదు మము, బాగుగఁ బొడగాంచియెదమ బాయని కినుకన్. అచ్చ. రా. బాల. 147.

7. ఉత్పాతము.

గీ. గగనమణి మాసెఁ బగలె ఘూకములు మ్రోసె,నన్న లక్ష్మణ యిది యేమి యాగడంబొ. ఉ. రా. 6. 235.

విణ. 1. వంచకుఁడు.

క. మదువులన బయలుపందిరి, యిది హస్తము బలుసుముంటి కెనయైదనముల్, గడపుచుఁ బొమ్మను నయ్యా,గడవున్నృపుం బాయుఁ జేవగల సైన్యంబుల్. వేం. పంచ. 1. 519.

2. అపరాధి, తప్పు చేసినవాఁడు; దండ్యుఁడు.

క. సాగర సుబుద్ధితోడను, మాగురుపుత్రకునిఁ దెమ్ము మాటాడిన నీ,వాగడ మవుదువు దుస్సహ, వేగరణాఖిల నిశిత విశిఖాగ్నులకున్. భా. గ. 10. పూ. 1416.

జ. ఆగడకాఁడు, ఆగడముచేయు, ఆగడించు, ఆగడీఁడు

ఆగడముచేయు స. క్రి. (√ఆగడము.) 1. రట్టు చేయు, అవ్వపెట్టు.

వ. ...చిక్కితిరి మాచేత నింక మమ్ము నాగడంబు సేయక విడువమని పెదపెద మాటలాడు సమయంబున. చంద్రా. 5. 68.

2. ధిక్కరించు.

వ. ...అగణితముక్తాదామాభిరామంబై ప్రేమాస్పదంబగుచుం గందర్పకరకంబుబిబ్బోకంబు నాగడము సేయు కంధరాధౌరంధర్యంబును ...వార. ఉ. 5. 86.

(ఇట యౌపమ్యవాచకము.)

ఆగడించు స. క్రి. (√ఆగడము) ఆగడముచేయు. (ధిక్కరించు.)

ద్వి. అబ్జదాసయగారి నాగడించితివో. పండితా. మహిమ. 506.

ఆగడీఁడు విణ. (√ఆగడము.) కొంటెవాఁడు, దుండగీఁడు, దుష్టుఁడు. (ఆగడీలు,ఆగడీనికిన్,)

సీ. ఏమని వినియెద విన్నియునాయింటి సేగి సెప్పఁగఁజిట్ట లాగడీఁడు. నీకొడుకేతెంచి ... హరి. పూ. 5. 218.

గీ. ఆగడీలు మహాధూర్తు లగడుఁగాకు,లు... హం. 5. 10. దశకు. 11. 112,

ఆగతము సం. విణ. (అ. ఆ. అ.) 1. వచ్చినది, ఆయాతము. 2. జరిగినది, వృత్తము. 3. ప్రాప్తము, లభించినది. వి. అ. న 1. ఆగమనము, రాక. 2. ప్రాప్తి.

ఆగతి సం. వి. ఇ. స్త్రీ. 1. రాక, ఆగమనము. 2. ప్రాప్తి.

ఆగమనము సం. వి. అ. న. 1. రాక, వచ్చుట. 2. ప్రాప్తి.

ఆగమము సం. వి. అ. పుం. 1. రాక, వచ్చుట. 2. ప్రాప్తి. 3. ఆదాయము, వచ్చుబడి. 4. (భూమ్యాదుల) క్రయ ప్రతిగ్రహాదికము.

శ్లో. ఆగమోఽభ్యధికో భోగాద్వినా పూర్వ క్రమాగతాత్. యాజ్ఞ. 2. 27.

5. శాస్త్రము; శాస్త్రజ్ఞానము. 6. వేదము. 7. శబ్దజన్యబోధమునకు సాధనమగు శబ్దరూపప్రమాణము. (ఇదియే ఆప్తవాక్యము అనఁబడును. ప్రత్యక్షము, అనుమానము, ఉపమానము, శాబ్దము—అను నాలుగు ప్రమాణములలో నిది కడపటిది.) 8. యామళోక్తమగు తంత్రశాస్త్రము, దేవపూజా విధానమును తత్సంబంధివిషయములను దెలుపు పాంచరాత్రాదికము. 9. (వ్యాక) అధికముగా వచ్చెడు వర్ణము. 10, జనప్రవాదము.

శ్లో. అసాక్షికహతే చిహ్నైర్యుక్తిభిశ్చాగమేన చ,ద్రష్టవ్యోవ్యవహారస్తు. యాజ్ఞ. 2.212.

ఆగమాపాయి సం. విణ. (న్. ఇ. న్.) — ఆగమముమ అపాయమును గలది—వచ్చుచుఁ బోవుచు నుండునది,పుట్టుచుఁ జచ్చుచు నుండునది.

ఆగమావర్త సం. వి. ఆ. స్త్రీ. వృశ్చికాలి అను మొక్క.

ఆగమి సం - ఆగామి.

ఆగమించు సం. అ. క్రి. వచ్చు.

సీ. ...వసిష్ఠుఁ డాగమించి సమాచరించుసపర్య లూరీకరించి. కకు. 1.158.

ఆగమితము సం. విశే. (అ. ఈ. అ.) ఆగమము వలనఁ బ్రాప్తించినది.

ఆగరము సం. వి. అ. పుం. అమావాస్య.

ఆగళి(లి)తము సం. విశే. (అ. ఆ. అ.) 1. జారినది. 2. పోయినది.

ఆగవీనుఁడు సం. వి. అ. పుం. గోవులను తోలుకొని పోయి మఱల సాయంకాలమున నప్పగించువఱకు వానిని మేపి కాచుగొల్లవాఁడు.

ఆగస్తి సం. వి. ఈ. స్త్రీ. - అగస్త్యుఁ డుండునది- 2. దక్షిణదిక్కు. 2. అగస్త్యుని స్త్రీసంతతి. (కూఁతురు, మనుమరాలు, మొ.)

ఆగస్త్యము సం. విశే. (అ. స్త్రీ. అ.) 1. అగస్త్యునికి సంబంధించినది. 2. అగిసెచెట్టునకు సంబంధించినది.

ఆగస్త్యుఁడు సం. వి. అ. పుం. (బ. ఆగస్తులు) అగస్త్యసంతతివాఁడు. (కొడుకు, మనుమఁడు, మొ.)

ఆగస్సు సం. వి. స్. న. 1. అపరాధము, తప్పు. 2. పాపము.

ఆగాడి వి. లోపల నిండుగా బియ్యపుగింజ లేని తేలిక వరిధాన్యము.

(వ్యవ) ధాన్య మెగురఁబోయునపుడు ఆగాడి ధాన్యము ప్రక్కగాను నికరమైన ధాన్యము రాశి మీఁదను బడును.

ఆగాధము సం. విశే. (అ. అ. అ.) 1. అగాధము, మిక్కిలి లోఁతయినది. 2. దురధిగమము, పొందశక్యము కానిది.

ఆగామకము సం. విశే. (అ. మిశ్రా. అ.) రాఁబోవుదానిని దెలుపునది.

శ్లో. మతి రాగామికా జ్ఞేయా బుద్ధిస్తత్కాల
దర్శినీ. (వాచ)

ఆగామి సం. విశే. (న్. నీ. న్.) 1. వచ్చునది, రానున్నది. 2. ప్రాప్తించునది, ప్రాప్తింప నున్నది.

ఆగాముకము సం. విశే. (అ. అ. అ.) ఆగమనశీలము, వచ్చునది.

ఆగాయిత్యము వి. కొంచెమును గొప్పగాఁ జేసి కావించెడి యఱపు పద్దు లోనగునది. (ఇది వాడుకలోనిది - ఆగాత్యము, ఆకాత్యము, ఆగాయిత్తు, ఆగాయిత్యము, ఆఘాత్యము, ఓగాత్యము - అని. బ్రౌ)

ఆగారము సం - అగారము.

ఆగుబ్బు వి. విజృంభణము, అతిశయము.

ఉ. అబ్బుర మైనబాల్యమున నద్దిర యంగజుఁ
గన్న తండ్రి యా,గుబ్బున నామదిం గలుగు
గుట్టుఁగలంచె నిఁకేమి సేయుదున్. కృ. క.
1.65.

విశే. 1. అధికము, మిక్కుటము.

క. నిబ్బరపుదప్పి మంటలు, ప్రబ్బిన ధృతి లేక
నేత్ర పదహస్తంబుల్, గొబ్బున వివృతము
లుగ నా,గుబ్బగుచున్నట్టికూఁతఁ గూలెన్
నేలన్. భాగ. 10.పూ. 226.

క. పొగయును మంటలు సదలున, రెగయఁగ
మిడుఁగుఱులు సెదర నేత్రాల నపు డా, దుగ
మొగముల వేల్పాగు,బ్బుగ దరికొని కాల్పఁ
దొడఁగెఁ బ్రోలెల్లెడలన్. అచ్చ. రా. యు.
279.

2. అసంఖ్యాకము.

ఉ. గొబ్బురితిమ్మభూవిభునిఘోరతరాసినిద్రెవ్వి
వైరు లా,గుబ్బుగ నేఁగి వేల్పువెలగు
బ్బెతలం గవగూడి పైఁబడియుం, జుబ్బన
చూఱలాడుటకుఁ జొత్తురు తన్మధురాధ
రామృతంబు ... రామా. 1. 45.

జ. ఆగుబ్బుకొను, ఆగుబ్బులురేఁగు.

ఆగుబ్బుకొను అ. క్రి. (√ఆగుబ్బు) అతిశయించు; వ్యాపించు.

క. కవకవనై పదనూపుర,రవరవ లాగుబ్బు
కొన్న రతిపతిగతులం, జవచివనై విటు
చెవులకు, రవళిన్ రతిసబ్బు రతుల రవరవ
గనిరోన్. భాగ. 6. 100.

గీ. కుంభగతదీపశోభానిగుంభశీలఁ, గుంభకుచ
మేనఁ జూడ్కు లాగుబ్బుకొనఁగఁ, గాంచు
విభుఁడంగ నాప్రసంగంబుకతన, మంత్రివరు
నెట్టకేలకు మఱలి చూచి. వసు. 2. 77.

ఆగుబ్బులురేఁగు అ. క్రి. (√ఆగుబ్బు) మిక్కుటమగు, అతిశయించు.

ఉ....పికాలికుకాలిఅంతు లా,గుబ్బులు రేఁగఁ
బుప్పొడులు గొబ్బున జుబ్బున రాలుచుండఁ
గా. కకు. 3. 94.

ఆగురవము సం. విశే. (అ. ఈ. అ.) అగురువునకు (అగలునకు) సంబంధించినది.

ఆగువు సం. వి. ఈ. స్త్రీ. అంగీకారము.

ఆగ్నీధ్రము సం. వి. అ. న. యజ్ఞవేదికలో ఉత్తరభాగమందుండు స్థానవిశేషము (ఇది ఆగ్నీధ్రుఁడుండుచోటు.)

ఆగ్నీధ్రుఁడు సం. వి. అ. పుం. ఆగ్నీధ్రమునందుండు ఒకానొక ఋత్విజుఁడు.

ఆగ్నేయపురాణము సం. వి. అ. న. అగ్నిపురాణము.

ఆగ్నేయము సం. విశే. (అ. ఈ. అ.) 1. అగ్నికి సంబంధించినది. 2. అగ్నిదేవతాకము వి. అ. పుం. 1. అగ్నిపర్వతము. 2. వివాహములో అరుంధతీదర్శనానంతరము యజుర్వేదులు చేయుకర్మవిశేషము. 3. దర్శపూర్ణమాసేష్టిలోఁ గర్తవ్యమగు యాగవిశేషము. న, 1. కృత్తికానక్షత్రము. 2. బంగారు. 3. నెత్తురు. 4. నెయ్యి 5. అస్త్రవిశేషము, ఆగ్నేయాస్త్రము. 6. భస్మస్నానము. 7. ఉపాకర్మమునకుఁ బిమ్మటను సమావర్తనమునకుఁ బూర్వమును యజుర్వేదులు చేయువ్రతవిశేషము.

ఆగ్నేయుఁడు సం. వి. అ. పుం. కుమారస్వామి.

ఆగ్రభోజనికుఁడు సం. వి. అ. పుం. నియతముగా ముందు భోజనము పెట్టఁబడుబ్రాహ్మణుఁడు.

ఆగ్రయణము సం. వి. అ. న. నవసస్యేష్టి, క్రొత్తసస్యములు దినుటకు ముందు చేయునట్టి యాగము.

ఆగ్రహము సం. వి. అ. పుం. 1. అభినివేశము, చలము, పట్టుదల. 2. ఆక్రమణము. 3. స్వీకారము, గ్రహించుట. 4. అనుగ్రహము, దయ 5. నిగ్రహము. 6. ఆసక్తి. 7. కోపము. (ఈయర్థము తెనుఁగు గ్రంథములందునువాడుకలోను గాన్పించు చున్నది.

ఉ. ఆగ్రహమాత్మలోఁ బొడమునట్లుగఁ దండ్రి
నకారణంబ య, త్యుగ్ర నిశాచర ప్రతతు
లుక్కణఁగించుట చెప్పి...వి. పు. 1. 13.

ఆగ్రహాయణకము సం. వి. అ. న. మార్గశీర్షపూర్ణిమనాఁడు చెల్లింపఁ దగిన ఋణము.

ఆగ్రహాయణము సం. వి. అ. పుం. మార్గశీర్షమాసము.

ఆగ్రహాయణి సం. వి. ఈ. స్త్రీ. మార్గశీర్షపూర్ణిమ.

ఆగ్రహాయణికము సం. వి. అ. పుం. మార్గశీర్షమాసము. న. మార్గశీర్ష పూర్ణిమనాఁడు చెల్లింపఁ దగినఋణము.

ఆగ్రహారికుఁడు సం. విశే. (అ. ఈ. అ.) అగ్రహారమును (బ్రాహ్మణపోషణమునకై యీయఁబడిన గ్రామము) అనుభవించువాఁడు.

ఆగ్రహించు సం. అ. క్రి. 1. కోపించు.

చ....తపోధనసత్తముఁ డాగ్రహించి న,గ్గముఁ
గొని నీవయస్యల వికారమునన్ జనియింపు
వైశ్యవై, వనజదళాక్షి నీవని యవారణ
నమ్ముని శాప మిచ్చినన్. మార్క. 7.245.

2. చలపట్టు.

చ. కనుఁగొని శల్యుఁ డిట్లనియెఁ గర్ణునితో
నిదియేల ధర్మనం,దనుపయి నాగ్రహించెదు.
భార. కర్ణ. 2. 389. (చూ. 2. 388.)

ఆఘట్టకము సం. విశే. (అ. ట్టికా అ.) కదల్చునది. వి. అ. పుం. ఎఱ్ఱయుత్తరేను (వృ. వి.)

ఆఘట్టన సం. వి. ఆ. స్త్రీ. 1. కదల్చుట, ఆడించుట. 2. రాపు, ఒరయిక.

ఆఘట్టనము సం. వి. అ. న — ఆఘట్టన.

ఆఘట్టితము సం. విశే. (అ. అ. అ.) 1. కదల్పఁబడినది. 2. రాపిడిచేయఁబడినది.

ఆఘర్షణము సం. వి. అ. న — ఆఘర్షము.

ఆఘర్షణి సం. వి. ఈ. స్త్రీ. (నగలుమున్నగువానిని రాచి శుభ్రము చేయుట కుపయోగించు)కుంచె.

ఆఘర్షము సం. వి. అ. పుం. ఒరయిక, రాపిడి.

ఆఘాటము సం. వి. అ. పుం. 1. ఉత్తరేను (వృ.వి.) 2. (సంగీత) తాళము, చిఱుత, మొ. 3. ఎల్ల, సీమ.

ఆఘాతనము సం. వి. అ. న. వధస్థానము.

ఆఘాతము సం. వి. అ. పుం. 1. కొట్టుట. 2. దెబ్బ. 3. చంపుట. 4. వధస్థానము, చంపుచోటు.

ఆఘాతించు సం. స. క్రి. వధించు. చంపు.

శా. ....చేపట్టి పల్లార్చుచుఁ, గాఱింపన్ వల దొక్కపూఁపునన యాఘాతించి నాకుఁ మహో, దారం బైనశుభం బొనర్పుఁడు. హరి. పూ. 9. 55.

ఆఘారము సం. వి. అ. పుం. 1. అగ్నిసంస్కారార్థము నేయి పోయుచు చేసెడిహోమ విశేషము. 2. నేయి, ఘృతము.

ఆఘూర్ణనము సం. వి. అ. న. 1. తిరుగుడు, భ్రమణము. 2. చలనము, కదలిక.

ఆఘూర్ణితము సం. విశే. (అ. ఆ. అ.) 1. తిరుగుడు పడినది, భ్రాంతము. 2. చలితము.

ఆఘోషణ సం. వి. ఆ. స్త్రీ — ఆఘోషణము.

ఆఘోషణము సం. వి. అ. న. చాటించుట.

ఆఘోషము సం. వి. అ. పుం. చాటుట.

ఆఘోషించు సం. అ. క్రి. 1. అఱచు.

శా. ఈషాదండము సీరితుండముననిఁ హేరాళమై మూఁక లా,ఘోషింపంగ ... రోషోద్రేకము చూపుచుండె బలభద్రుం డుల్లసద్రౌద్రుఁడై. ఉ. హరి. 6. 67.

2. మ్రోయు.

శా. ఆఘోషించుతదుగ్రశంఖపటహోద్యద్ధ్వానముల్ దిక్తట, వ్యాఘూర్ణంబులుగా ... వై. భా. 6. 208.

ఆఘ్రాణము సం. విశే. (అ. ఆ. అ.) 1. వాసన చూడఁబడినది, మూర్కొనఁబడినది. 2. తృప్తి పొందినది. వి. అ. న. 1. వాసనచూచుట, మూర్కొనుట. 2. తనివి, తృప్తి.

ఆఘ్రాణించు సం. స. క్రి. మూర్కొను, మూచూచు.

క. స్వఘ్రాణానిలసౌరభ, మాఘ్రాణింపఁగ... పాండు. 3. 85.

ఆఘ్రాణీయము సం. విశే. (అ. ఆ. అ.) ఆఘ్రాణింపఁ దగినది.

ఆఘ్రాతము సం — ఆఘ్రాణము. విశే.

ఆఘ్రాతవ్యము సం — ఆఘ్రాణీయము.

ఆఘ్రేయము సం — ఆఘ్రాణీయము.

ఆచక్షువు సం. విశే. (స.) — ఆఖ్యాత.

ఆచమనము సం. వి. అ. న. 1. ఉపస్పర్శము, ఆచమించుట. 2. ఆచమించుటకైన జలము.

ఆచమనీయము సం. విశే. (అ. ఆ. అ.) ఆచమించుటకుఁ దగినది, ఆచమనార్హము.

ఆచమించు సం. స. క్రి. ఆచమనము చేయు.

వ. పూర్వాభిముఖుండయి శుద్ధోదకంబులం బ్రక్షాళిత పాణిపాదవదనుండయి యాచమించి శాష్యానుమతంబున నద్దేవి యొద్దకుం జనిన...భార. ఆది. 1. 97.

ఆచయకుఁడు సం. విశే. (అ. యుకా. అ.) పువ్వులు మొదలగువానిని ప్రోగుచేయుటయందుఁ గుశలుఁడైనవాఁడు.

ఆచరణము సం. వి. అ. న. 1. చేయుట, అనుష్ఠానము. 2. నడవడి, ప్రవర్తనము.

ఆచరణీయము సం. విశే. (అ. ఆ. అ.) ఆచరింపఁ దగినది.

ఆచరించు సం. స. క్రి. చేయు, కావించు.

ఆ. పసలు వట్టువడిన పదపడి నరుఁ డెద్ది,యాచరించెఁ గౌరవాధినాథుఁ, డేమి సేసె ... భార. విరా. 4. 273.

శా. గర్వాంధ్యంబున మత్తపంబునకు విఘ్నం బాచరింపంగ...మార్క. 1. 28.

ఆచరితము సం. విశే. (అ. ఆ. అ.) ఆచరింపఁబడినది, అనుష్ఠింపఁబడినది వి. అ. న. 1. ఆచారము, నడవడి. 2. ఋణమును రాఁబట్టుకొనుటకుఁ గల యుపాయములయిదింటిలో నొకటి, భార్య బిడ్డలు మున్నగువారిని గొట్టియు గుమ్మముమీఁదఁ గూరుచుండియు ఋణము రాఁబట్టుకొను ఉపాయము. (ధర్మము, వ్యవహారము, ఛలము, ఆచరితము, బలము-అని ఋణగ్రహణోపాయము లైదు.)

ఆచరితవ్యము సం — ఆచరణీయము.

ఆచర్యము సం — ఆచరణీయము.

ఆచాంతము సం. విశే. (అ. ఆ. అ.) ఆచమింపఁబడినది (జలాది).

ఆచాంతి సం. వి. ఇ. స్త్రీ. ఆచమనము.

ఆచాంతుఁడు సం. విశే. (అ. ఆ. అ.) ఆచమనము చేసినవాఁడు.

ఆచామకుఁడు సం. విశే. (అ. మికా. అ.) ఆచమించువాఁడు.

ఆచామము సం. వి. అ. పుం. 1. ఆచమనము. 2. గంజి, మాసరము.

ఆచామ్యము సం — ఆచమనీయము.

ఆచారదీపము సం. వి. అ. పుం. రాజులకుఁ గాని అశ్వాదులకుఁ గాని మంగళార్థము నివాళి పట్టెడు దీపము.

ఆచారము సం. వి. అ. పుం. 1. అనుష్ఠానము, ఆచరణము. 2. సంప్రదాయము, గురువులు పెద్దలు మొదలగువారినుండి పరంపరగా వచ్చువాడుక. 3. నడత, ప్రవర్తనము.

ఆచారలాజలు సం. వి. అ. పుం. బ. రాజాదులు ఊరేఁగునప్పుడు మంగళార్థము కన్యకలు వారిపై చల్లెడులాజలు (ఇట్లు లాజలు చల్లుట ఆర్యుల ఆచారము.) సం. రఘు. 2.20. (చూ. లాజలు.)

ఆచారవంతుఁడు సం. విశే. (త్. వతీ. త్.) సదాచారసంపన్నుఁడు.

ఆచారవేది సం. విశే. (న్. నీ. న్.) ఆచారమును తెలిసినవాఁడు. వి. ఇ. ఈ. స్త్రీ-ఆచారమునకు వేదికవంటిది-పుణ్యభూమి, ఆర్యావర్తము.

ఆచారి సం. విశే. (న్. నీ. న్.) ఆచారము గలవాఁడు. వి. ఈ. స్త్రీ. హిలమోచిక, చిలుకతోఁటకూర (వృ. ని.)

ఆచార్య సం. వి. ఆ. స్త్రీ. ధర్మోపదేశకురాలు, ఉపాధ్యాయురాలు.

ఆచార్యకము సం. వి. అ. న. ఉపాధ్యాయత్వము, ఉపదేశము.

క. ...కృపా, చార్యుఁడు మఱిపితృసఖుఁ డా,
చార్యక మొనరించె మాకు శైశవము
కతిఁ. భార. విరా. 5. 9.

వ. ...నీకు నాతనికి నాచార్యకంబు సమప్రకా
రంబు. భార. ద్రో. 2. 296.

ఆచార్యభోగీనము సం. విశే. (అ. ఆ. అ.) ఆచార్యుఁడనుభవించుటకుఁ దగినది (ద్రవ్యాదికము).

ఆచార్యాని సం. వి. ఈ. స్త్రీ. ఆచార్యునిస్త్రీ.

ఆచార్యుఁడు సం. వి. అ. పుం. 1. శిక్షకుఁడు, ఉపాధ్యాయుఁడు. 2. వేదము నధ్యయనము చేయించువాఁడు. 3. మతస్థాపకుఁడు (శంకరాచార్యాది). 4. (యజ్ఞాదులందు కర్మోపదేశకుఁడగు) గురువు. 5. ద్రోణుఁడు.

ఆచితము సం. విశే. (అ. ఆ. అ.) 1. వ్యాప్తము. 2. కూర్పఁబడినది, గ్రథితము. 3. సంగ్రహింపఁబడినది, ప్రోగుసేయఁబడినది. 4. కప్పఁబడినది. వి. అ. పుం. బండెఁడుబరువు న. పదిబారువుల బరువు. (కే. ని.)

ఆచోకి వి. పోఁబడి, జాడ. (చి. ని. శ. ర.)

ఆచూషణము సం. వి. అ. న. 1. (పండ్లరసము, మొ.) నోటితోఁ బీల్చుట. 2. (వైద్య) యంత్రవిశేషముచే దేహమునం దుండు విషాదులను లాగుట; అట్లు లాగుటకుపయోగించు యంత్రవిశేషము.

ఆచ్ఛన్నము సం. విశే. (అ. ఆ. అ.) ఆవృతము, కప్పఁబడినది.

ఆచ్ఛాదకము సం. విశే. (అ. దికా. అ.) ఆచ్ఛాదించునది.

ఆచ్ఛాదనము సం. వి. అ. న. 1. కప్పుట. 2. దోషములను గప్పుట. 3. వస్త్రము.

ఆచ్ఛాదము సం. వి. అ. పుం. 1. కప్పుట. 2. వస్త్రము, బట్ట.

ఆచ్ఛాది సం. విశే. (న్. నీ. న్.) ఆచ్ఛాదించునది.

ఆచ్ఛాదించు సం. స. క్రి. ఆచ్ఛాదనము చేయు. (మఱుఁగుపఱుచు)

వ. ...సాంద్రచంద్రికానికరంబు... సటేశ్వర
సటాచ్ఛటాస్వచ్ఛతర విభాగుకుచ్ఛంబుల
నాచ్ఛాదించి...ఉ. రా. 4. 168.

ఆచ్ఛిన్నము సం. విశే. (అ. ఆ. అ.) 1. పూర్తిగా ఛేదింపఁబడినది. 2. కొంచెముగా ఛేదింపఁబడినది. 3. బలాత్కారముచేఁ గొనిపోఁబడినది.

ఆచ్ఛురితకము సం. వి. అ. న. 1. నఖక్షతవిశేషము. 2. ఆక్షేపణముతోఁ గూడినహాసము. వికృతపు నవ్వు. 3. (సంగీత) నఖవాద్యము.

ఆచ్ఛురితము సం — ఆచ్ఛురితకము.

ఆచ్ఛేదనము సం. వి. అ. న. 1. పూర్తిగా ఛేదించుట. 2. కొంచెము ఛేదించుట. 3. బలాత్కారమునఁ గొనిపోవుట.

ఆచ్ఛేదము సం. వి. అ. పుం — ఆచ్ఛేదనము.

ఆచ్ఛోటనము సం. వి. అ. న. నెటికలు విఱుచుట.

ఆచ్ఛోదనము సం. వి. అ. న. ఆఖేటము. వేఁట.

ఆజకము సం. వి. అ. న. అజసమూహము, మేఁకల మంద.

ఆజగవము సం — అజగవము.

ఆజన్మము సం. అవ్య. అ. న. 1. పుట్టుకనుండి. 2. పుట్టుకపర్యంతము.

ఆజన్మసురభిపత్త్రము సం. వి. అ. న — పుట్టినప్పటి నుండియుఁ బరిమళించు ఆకులు గలది — మరువకము, మరువము (వృ. వి)

ఆజము సం. విశే. (అ. ఈ. అ.) అజసంబంధమైనది. (మాంసాదికము) వి. అ పుం. 1. చిమ్ముట, విసరుట. 2. గమనము.

ఆజవంజవము సం. వి. అ. న. సంసారము.

సీ. ...ఆజవంజవభీతి కథయపాణి ... పరమ
కల్యాణి యాపగాంభస్త్రివేణి. కాశీ. 3 90.

ఆజవము సం — ఆజవంజవము.

ఆజానము సం. వి. అ. న. 1. స్వభావము, ప్రకృతి. 2. దేవలోకము.

ఆజానేయము సం. వి. అ. పుం మేలుజాతి గుఱ్ఱము, ఉత్తమాశ్వము.

ఆజి సం. వి. ఇ. స్త్రీ. 1. యుద్ధము. 2. సమభూమి 3. క్షణకాలము.

ఆజీవనము సం. వి. అ. న — ఆజీవము.

ఆజీవము సం. వి. అ. పుం. 1. జీవనము, బ్రదుకు. 2. బ్రదుకుఁదెరువు, జీవనోపాయము, వృత్తి.

ఆజీవిక సం. వి. ఆ స్త్రీ. జీవిక, జీవనార్థమగు వ్యాపారము.

ఆజీవ్యము సం. విశే. (అ. ఆ. అ.) 1. జీవించుటకు సాధనమైనది, జీవనోపాయము. (వృత్తి, మొ.) 2. జీవికకొఱకు నవలంబింపఁ దగినది. (రాజాదికము) 3. జీవనమునకు ననువైనది (దేశము).

ఆజువు సం. వి. ఉ. స్త్రీ. కూలిలేనిపనిచేయుట, వెట్టిపని చేయుట.

ఆజ్ఞ సం. వి. ఆ. స్త్రీ. 1. ఉత్తరువు, ఆదేశము. 2. దండనము.

క. విజ్ఞాపనం బొనర్చిరి. విజ్ఞానేశ్వరము చూచి
విద్వజ్జనుల, య్యజ్ఞునికగచరణాదుల, కాజ్ఞ
నిశావేళఁ జేయ నర్హం బనుచున్. సారంగ.
3. 21.

శా. ...నీప్రాగల్భ్యగర్వం బడం, గింతుం గన్నుల
కాజ్ఞ చేసి యని పల్కెం బల్కినం దీవ్రతన్.
పరమ. 6, 363.

3. (జ్యోతి) లగ్నమునకుఁ బదియవరాశి, కర్మస్థానము.

4. (యోగ) భ్రూమధ్యమం దుండెడిచక్రవిశేషము.

ఆజ్ఞపడు మి. అ. క్రి. (ఆజ్ఞ + పడు) ఆజ్ఞావశుఁడగు; చిక్కు, తగులువడు.

సీ. తరలాక్షిచూడ్కులఁ దా నాజ్ఞపడి యున్కి
ధర నాజ్ఞ చెల్లించుతగవు మఱచె. కేయూర.
1. 70.

ఆజ్ఞప్తి సం. వి. ఇ. స్త్రీ. ఆజ్ఞ, అనతి.

ఆజ్ఞప్తుఁడు సం విశే. (అ. ఆ. అ.) ఆజ్ఞాపింపఁబడినవాఁడు

ఆజ్ఞయిడు మి. స. క్రి. (ఆజ్ఞ + ఇడు) దండించు.

చ. అటువలెనింతి నాజ్ఞయిడి యామనుజేశుఁడు
మంగలంబునం, బెటిలిన పేలగింజవలె
మిక్కిలి పుత్త్రవియోగబాధ నట్టిటుపడి...
సారంగ. 3. 223.

ఆజ్ఞవాఁడు మి. విశే. (ఆజ్ఞ + వాఁడు) ఆజ్ఞావర్తి, ఆజ్ఞలో నున్నవాఁడు.

గీ. అఖిలదిక్పాలకులును నీయాజ్ఞవారు, నీదుని
శ్వాసపవనంబు నిగమరాశి. భీమ. 4. 72.

ఆజ్ఞ(పె)వెట్టు మి. స. క్రి. (ఆజ్ఞ + పెట్టు.) 1. ఆజ్ఞాపించు, శాసించు.

సీ. ...సప్తమహార్ణవంబులు విన్నంది పెనువెల్లి
విరియకుండ. గీ. నాజ్ఞవెట్టించుఁ బ్రమథ

నాయకులచేత, విశ్వపతి యైనభీమేశ్వరేశ్వరుండు. భీమ. 8. 87.

(వ్యవ) ఉండు మని కాని పొమ్మని కాని నన్ను ఆజ్ఞ పెట్టుటకు నీ వెవఁడవు ?

2. దండించు.

ఆ. పట్టినిట్టు లాజ్ఞ వెట్టఁ గట్టడవేసి, సరగ
లోనికరిగి. సారంగ. ౩. 28. (చూ. 3.22.)

ఆ. మీరు లేనినాఁడు మేదినీజనులకు, బాధ చేసి
నట్టిపాదపముల,నింతయాజ్ఞ వెట్టు టెంతయు
నర్హమె,యైన దీర్ఘకోప మనుచితంబు. వి.
పు. 2. 198.

ఆజ్ఞాచక్రము సం. వి. అ. న. (యోగ) కనుబొమల నడుమనుండు చక్రవిశేషము.

ఆజ్ఞాతము సం. విణ. (అ. ఆ. అ.) చక్కఁగాఁ దెలియఁబడినది.

ఆజ్ఞాపకుఁడు సం. విణ. (అ. విశా. అ.) ఆజ్ఞ సేయువాఁడు.

ఆజ్ఞాపత్త్రము సం. వి. అ. న. ఆజ్ఞను దెలిపెడి పత్త్రము.

ఆజ్ఞాపనము సం. వి. అ. న. ఆజ్ఞచేయుట.

ఆజ్ఞాపించు సం. స. క్రి. ఆజ్ఞ వెట్టు, నియోగించు.

క. ఆపరమేశ్వరి తను నా,జ్ఞాపింపఁగ సామి
మలకు...చనియె. పాండు. 1. 124.

ఆజ్ఞాపితుఁడు సం. విణ. (అ. ఆ. అ.) ఆజ్ఞాపింపఁబడినవాఁడు.

ఆజ్యము సం. వి. అ. న. నెయ్యి, ఘృతము.

ఆట వి. (√ఆడు) 1. క్రీడ.

క. ఆటలకుఁ దన్ను రమ్మని, పాటించి నిశాట
సుతులు భాషించినదో,పాటకులేంద్ర కుమా
రుఁడు, పాటవమున వారిఁ జీర ప్రజ్ఞాన్వి
తుఁడై. భాగ. 7. 209.

2. నృత్యము.

క. నిన్నుఁ గొలువంగ వచ్చితిఁ, గన్నియలకు
నాటగఱపఁగా వోపుదు. భార. విరా. 1.238.

3. విహారము. (చూ. ఆటతోఁట.)

4. మునుఁగుట, స్నానము చేయుట.

ఉ. నిన్నిటు పాలవైచి తగ నిద్దురవోయెదుఁ
బాపఁడంచు నే,మిన్నక నీళ్లనాట యను
మిత్తికి నేటికిఁ బోయితిఁగా. హరి. పూ. 5.
175.

5. నువ్వులు చెఱకు మున్నగువానిని గానుఁగలో వేసి త్రిప్పుట. (చెఱకులాట, మొ.)

చ. ...వరేతుపంక్తి నడుమంత్రపు సంపదచేతఁ
గ్రిందు మీఁ, దెఱుఁగక సాటివత్తు నని
హెచ్చిన నాటకుఁ బెట్టఁ గుందదే. భాను.
2. (శ. ర.)

6 పలుకుట.

క. అని తను నుల్లసమాటకుఁ,గినిసి యునతనూ
జుఁడు...భార. విరా. 5. 182.

ఆ. ...మీకుఁ గానవవాస, మెల్లభంగిఁ గలుగు
నేని యేనుఁ,దగిలి తోన వత్తుఁ దగుమాటగా
నాట, గాదు నాదుహృదయగతియు నిట్ల,
భాగ. ఆశ్ర. 1. 84.

7. నింద, దూఱు.

సీ ఆటలు పసిబిడ్డయాటలై పెంపఱి యొరుల
యాటలఁ బడ నోగితముగ...గీ. ...అసుర
చిత్తంబు గానఁగ నలవిగాక, సిగ్గువోయిరి
యచ్చర చెలువలెల్ల. నృసిం. 2. 90.

(1. 2. అర్థములకుఁ గూడ నిది యుదాహరణ మగును.)

8. గేలి, పరిహాసము. ఆం. భా. 1. 189.

(ఇది కొన్ని శబ్దముల కనుప్రయుక్తమై ప్రాయికముగా క్లీబసమ మగును. ఉదా-కోలాటము, మంత్రాటము, పోరాటము, పోరాట, కొట్లాట, గ్రుద్దులాట, మొ.)

ఆటంకము వి. నిర్బంధము, అడ్డంకి. నిరోధము. (వి. ని. శ. ర. లను బట్టి తెనుఁగుపదముగా గ్రహింపఁబడినది—డా. కిటెల్. తత్సమముగా గ్రహించుటచేతను 'నిరాటంకముగా' అని వాడుకలో నుండుటచేతను 'టకిబంధనే' అను ధాతువునుండి ఆటంకముఅను తత్సమరూపమేర్పఱుప వచ్చును. కాని యిది సంస్కృత నిఘంటువులలోను బ్రయోగములలోను గూడఁ గానిపింపదు.

ఆటకత్తె(త్తియ) వి. √ఆట. (క. ఆటగాత్తి. త. ఆట్టక్కారి.) నటి, నర్తకి.

ఆటకాఁడు వి. √ఆట. (క. ఆటగాఱ. త. ఆట్టక్కారన్.) ఆటయాడువాఁడు, నటుఁడు, నర్తకుఁడు.

ఆ. ఓరి యాటకాఁడ యీరీతి యఱవులా, పొగడుటనఁగ మెచ్చు పుట్టదెందు. ప్రభా. 1. 106.

ఆటకొలను వి. (√ఆట) క్రీడాసరస్సు. చం. రా. 2. 78. పె. శకుం. 1. 51.

ఆటగీము వి. (√ఆట) విహారగృహము.

గీ. తమ్మిపూఁజూలి నాలుగు నెమ్మొగంబు, లాటగీములు గాఁగఁ జెన్నలరునట్టి, పల్కునఁబోఁడి...అచ్చ. రా. బాల. 6.

ఆటగొల్లు వి. (√ఆట) మూఁడుకట్లు గలగొల్లు. (చి. ని. శ. ర.)

ఆటచేడియ వి. (√ఆట) నర్తకి; వేశ్య. నీలా. 1. 40.

ఆటడిగ్గియ వి. (√ఆట) క్రీడాదీర్ఘిక, క్రీడార్థమైన నడబావి,

సీ. దురవగాహాగభీరతరతరంగిణులు నీ కాటడిగ్గియ లయ్యెనా మృగాక్షి. రామా, 5.77.

ఆటతిప్ప వి. (√ఆట) క్రీడార్థ మేర్పఱచిన మెట్ట. కృతకాద్రి.

సీ. ఆటతిప్పలు ద్రవ్వి పాటబందులు గూర్చి కట్టువ లన్నియుఁ గాడుచేసి. అచ్చ. రా. సుం. 95.

ఆటతెఱవ—ఆటచేడియ. పఁమ. 2. 81.

ఆటతోఁట వి. (√ఆట) విహారార్థమైన తోఁట, ఉద్యానము; ప్రమదావనము. రామా. 3. 99

ఆటది వి. (√ఆట) నర్తకి; వేశ్య.

ఉ. ఆటది యన్న మూర్వశి యథార్థముఁ బల్కుదు మింతె కాని మో,మోట లుమాకు సైఁపవు...అహ. 1. 71.

ఆటపట్టు వి. (√ఆట) 1. క్రీడాస్థానము 2. నాట్యస్థానము.

సీ. సరసుల కారామసరణి శ్రీరంగగేహక్రోడ వాసిని కాటపట్టు. వసు. 1. 94.

3. విహారస్థలము.

సీ. సత్యలోకముదాఁక సకలలోకంబులు నాటపట్టులు మాకు నబ్జవదన. నైష. 2. 49.

4. వాసస్థానము.

క. మఱి రామేశ్వరతీర్థము, కలికంబున కాటపట్టు. భీమ. 3. 165.

గీ. గొనములకు నెల్ల నాటపట్టనఁగఁ జాలి. నీలా. 1. 85.

ఆటరి వి. (√ఆట) 1. నర్తకుఁడు. 2. నర్తకి. ఆం. భా. 1. 129.

ఆటరూషము సం. వి. అ. పుం. అటరూషము, వాసకవృక్షము, అడ్డసరము (వృ. వి.)

ఆటవాఁడు—ఆటకాఁడు. ప్రభా. 1. 108.

గీ. అలరి తొలకరిపేరిటియాటవాఁడు, మీటు వాటిల్ల వలరాజు మెచ్చు వడసి, పథికజన మానధనము లపహరీలఁ, గొల్లలాడెను భువనంబు లుల్లసిల్ల. రామా. 6. 18.

ఆటవికము సం. వి. అ. న. సైన్యభేదము, ఆటవికుల సేన. (ఇది షడ్విధసేనలలో నొకటి)

శ్లో. మౌలం భృత్యస్సుహృచ్ఛ్రేణీ, ద్విషదాటవికం బలం. సం. రఘు. 4.26. మల్లి. వ్యా.

ఆటవికుఁడు సం. విణ. (అ. ఈ. అ.) 1. అడవిలో నుండువాఁడు. 2. అడవిలోఁ బుట్టినవాఁడు.

ఆటవిడుపు వి. (√ఆట) అనధ్యయనదినములందు ఆడుకొనుటకై బడిపిల్లలను వదలిపెట్టుట, విశ్రాంతికై సెలవిచ్చుట.

శా. ... ఆటవిడుపై నట్లుండెఁ గూర్మంబు స,మ్యగ్దోర్దండమునన్ ధరాభరము రామక్ష్మావరుండూనినన్. ఉ. రా. 1. 187.

గీ. బొక్కసంబులు పెనుబీగములు భజింప, మడిగములవారలకు నాటవిడుపు గాఁగ, నోలమును మాని మేదినీయువతిజాని, యింతి భావించు నంతఃపురాంతరమున. కువల. 4. 101.

ఆటవెలఁది వి. (√ఆట) 1. నర్తకి; వేశ్య. 2. పద్యభేదము.

ఆటి సం. వి. ఇ. ఈ. స్త్రీ. 1. ఒకజాతిబాతు,ఆడేలు, శరారి. 2. ఒకజాతిచేఁప.

ఆటీముఖము సం. వి. అ. పుం. న.—ఆటిపక్షిముక్కువలె నుండుముఖము గలది—(వైద్య) నెత్తురు వెలికిఁ దీయుట కుపయోగించుశస్త్రవిశేషము,

ఆటీకనము సం. వి. అ. న. 1. గతి, గమనము. 2. లేఁగదూఁడలు దుముకునప్పటి గమనము.

ఆటీకము సం. విణ. (అ. ఆ. అ.) చరించునది.

శా. ... పంపాహేమకూటాశ్రయ, ఖ్యాత
బ్రహ్మము ప్రోచుఁగావుత విరూపాక్షాహ్వ
యం బాకువీ,టితిమ్మప్రభు వేంకటాద్రి
హృదయాటీకంబు లోకంబులన్. రాఘవ. 1. 1.

ఆటు¹ వి. (√ఆడుచు) ఆడుపు, దెబ్బ, ప్రేటు.

సీ. దాసత్వ మొంది యదల్పులఁ దిట్టుల
నాటులఁబడుచుండునట్టి నీచు,లు. ...భార. అను. ౫. 107.

ఉ. ఆటున మూర్ఛపోయినఁ బ్రహస్తుఁ గనుం
గొని యింకఁ దాఁకినన్, గీటడగించు నర్జు
నుఁడు గేవలుఁ డేయని భీతచిత్తులై, మేటి
మగల్ సలంబెడలి మేమెయి మార్కొనలేక
పాటినన్. నిర్వ. 7. 52.

ఆటుఁబోటు–బాధ.

ఆ. అట్లు తివిసిపోయి యాటుఁబోఁటువాఁడళ్ళఁ,
గలయఁ గలిగి డప్పి గదిరి...భార. కర్ణ. 1. 213.

ఆటు² వి. (√పాటు) తగ్గుట.

ఆటుఁబోటునగు — (ఆటును పోటును గలది యగు) విజృంభించు, అతిశయించు.

పంచ. తటాతటాన గుండె పాఱెఁ దల్లడింపు
చుండఁగాఁ, బోటాపోటాన నక్రులాటుఁ
బోటునై దొరంగఁగాన్. ఉ. హరిశ్చ. 2. 123.

ఈక్రింద 'పోటును నాటు నగు' అని కలదు.

గీ. అబ్ధిలేదును జంద్రోదయాస్తకలిత, వేళలం
దును గ్రాఁగినపాలఁబోలె, మీఱి వేయింటి
మీఁద నేనూఱుబ్రేళ్ళ, పొడవుపోటును
నాటునై పొలుపు మిగులు. వి. పు. 3. 86.

(వ్యవ)ఒడలంతయు నాటుఁబోటుఁగానున్నది. (బాధగానున్నది.)

ఆటోపము సం. వి. అ. పుం. 1. వేగిరపాటు, సంభ్రమము. 2. సంరంభము, ఆడంబరము; గర్వము. 3. ఉబుకుట, వ్యాపించుట.

శ్లో. విషం భవతు మా భూద్వా స్ఫటాటోపో
భయంకరః. సం. పంచ. 1. 225.

4. వాతమువలన కడుపునందుఁ గలుగుగబ్బు గుబ్బుమను ధ్వని.

ఆటోపించు సం. అ. క్రి. అతిశయించు, అగ్గలించు.

క....సరసీ, కోటులఁ జల్లనిచోటుల, నాటలఁ
దనువడక విరహ మాటోపింపఁ. వరాహ.
11. 63.

ఆట్రగడములు (డాలు) వి. బ. ఒకజాతివడ్లు. (గ్రా)

ఆట్లఁడు విణ. ఖలుఁడు, ఉలిపికట్టె (గ్రా)

సీ...ఖలుం డొప్పు నాట్లఁ డనంగ నులిపికట్టె,
యనఁగను బాట్లనీ యనఁ జెట్లకొఱవి నా
...ఆం. భా. 3. 13.

ఆడ వి. (ఆ+కడ) అక్కడ.

ద్వి. ఆడ కే మొగముల నరుగుదెంచెదరు, వేడుక
సురలు హవిర్భాగమునకు. రం. రా. బాల.
57 పా. 22 పం.

ఆడాడ - అక్కడక్కడ.

ద్వి...దశరథుం డంత, పాడువాఱినయట్టిపట్ట
నవీథి, నాడాడ నిలుచుచు ... రం. రా.
అయో. 116 పా. 10 పం.

ఆడంబరము సం. వి. అ. పుం. 1. హర్షము. 2. దర్పము, గరువము. 3. డంబము. 4. యుద్ధవాద్య ధ్వని. 5. ఆరంభము. 6. సంరంభము, వేగిరపాటు. 7. ఉఱుము. 8. ఏనుఁగుల ఘీంకారము. 9. కనుఱెప్పవెండ్రుక.

ఆడంబరి సం. విణ. (న్. ఈ. న్.) ఆడంబరము గలవాఁడు.

ఆడి సం — ఆటి.

(ఆడేలు)

క. ఆడిబక సాంపరాయము, వేడుకఁ జెప్పినను
వినిన విఘ్నము లడఁగుఁ. మార్క. 2. 20.

ఆడిక వి. (√ఆడు–త. ఆడికె.) 1. బాస, ప్రతిజ్ఞ.

గీ. అనిన జండాలకన్యక యాఁడువారి, మంచి
తనమును మగవారి మంచితనము, సరియ

కీడని మేలని చర్చ లేల,మనకు మనయాడి
కలు తప్పకునికి చాలు. శివరా. 3. 77.

2. నింద, అపవాదము.

సీ. కువలయంబు దినంబుఁ గూల్చునాడిక బంధు
జీవ మామోదిగాఁ జేయనిపడి.వసు.1.107.

ఆడికపడు అ. క్రి. (√ఆడిక) దూఱుపడు, నిందితుఁ
డగు.

సీ. ...వీరల నేఁడు బ్రదికింపకుండినఁ బ్రజలచే
నాడికపడుదు ననుచు. జై. భా. 8. 114.

ఆడికోలు వి. (√ఆడు) నింద.

క. కుల మెంచ రాడికోళ్లకుఁ, దలఁకరు సడి
వావి వరుస దలఁపరు నీతిన్, దలకొనరు
సత్యమాడరు, కలకంఠులు వారి నమ్మఁగా
నెటు వచ్చున్. హంస. 5. 267.

ఆడిపోసికొను స. క్రి. (√ఆడు) దూఱు, నిందించు.
(గ్రా)

ఆడు అ. క్రి. 1. చలించు, కదలు.

ఉ...మే.యాడక నిద్రవోయె శిశిరానిలముల్
పయి వీచుచుండఁగాన్. భార. ఆది.5.170.

2. (అవయవాదులు స్వకార్యమందు) ప్రవర్తించు.

క. పెఱవారి నెల్లఁ దరమిడి,నఱకుదుఁ బాండు
క్షితీశ నందనులను రూ,పఱ నేయం జేయా
డదు. భార. ఉద్యో. 4. 150.

చ. ...మదిఁ దలఁపన్ వినం దగనిమాటలు
నోరెటు లాడెఁ జెప్పఁగా. సారంగ.2.101.

ఉ....ఇంతకాల మే,నిక్కడ నిట్ల యుండఁగ
నిజేశుఁడు నీవును నన్నుఁ బాపి మీ, రక్కడ
నుండ నెట్లు మనసాడె విభుం డట నన్ దలం
చునా. (మనసాడె - మనసొప్పె.) భా.రా.
సుం. 292.

3. సంచరించు, తిరుగు; విహరించు.

గీ. అడరి కురుసేనపై గ్రద్దలాడఁ జొచ్చెఁ,
బడుచు నున్నవి యుల్కలు...భార. భీష్మ.
3. 355.

సీ. వాహ్యాళిభూమి రేవంతనైషధులట్లు హాయ
రత్నముల నెక్కియాడ నేర్చు...గీ...సంగ
రార్జునుఁ డరియేటి లింగవిభుఁడు. భీమ.
1. 65. నీలా. 1. 2.

4. మునుఁగు, స్నానముచేయు.

ఆ...గంగ నాడవచ్చి నీవు, వలవ దనిన నుడుగు
వారము కాము. భార. ఆది. 7. 41.

గీ. యోగివరులార సందేహ మొకటి మిమ్ముఁ,
నడుగ వచ్చెద ననఁగ మీయంత నేఁగు,దెంచి
నారాడఁబోయినతీర్థ మెదురు,గాఁగ వచ్చిన
కఁణిభాగ్యంబుకతన. వరాహ. 1. 183.

సీ. ...లవణాబ్ధి వెలదు మైచవుడువోఁ దియ్యనీ
రాడఁగఁ జొచ్చినయమృతకరుఁడో. కు.సం.
10.421. (తియ్యనీరు - తియ్యనీటియందు)

మధ్యా...సర్వతీర్థము లాడుచు...భార. ఆది.
8. 118. వరాహ. 1. 2.

సీ. కర్దమం బాడెనో. కు. సం. 8. 97.

సీ. నెలయేటి తెలినీటఁ జిఱుబంతిపసు పాడి.
హర. 5. 37. (పసుపాడి = పసుపుతో —
పసుపురాచికొని-స్నానముచేసి.)

5. క్రీడించు.

ఆ. పడుచులీఁక లూడ్చి పట్టి యాడెడునట్టి,
పులుఁగు చందమయ్యెఁ దలఁప నాయ,వస్థ
...భార. కర్ణ. 1. 34.

6. నర్తించు.

చ....తనకుంచెయుఁ గృష్ణమృగాజినంబునుం,
బలుమఱువీచుచుం గలహబంధుఁడు నారదుఁ
డాడె వేడుకన్. భార. సభా. 2. 31.

మ.అలపర్జన్యుఁడు కేకిపాత్రములగుం బాడించు
చో...ఆము. 4. 92.

7 కాఁడు, గ్రుచ్చుకొను.

రగడ. చుఱుకు మనె వేఱొక్కచోటఁ గంటక
మాడ. మనుచ. 3. 84.

స. క్రి. 1. పలుకు, వంచించు, చెప్పు.

క. విఱుగుట నొచ్చుట మనదెసఁ, దఱచుగ
నాడెదవు పాండుతనయుల బలమే, త్రెఱఁ
దఱుఁగక పెనఁగుట పలు, మఱుఁ జెప్పెద
వకట యేమి మాయయొ తలఁపన్. భార.
భీష్మ. 3. 31.

గీ. వారి వీక్షించి ఖచరులు పోరు లెందుఁ,జూడ
మే దీని కెవ యని యాడఁగలదె. భార.
కర్ణ. 1. 107. భార. భీష్మ. 1. 68.

సీ. ఈమాట లాడకు మిందువంశవతంస యాడి
తప్పఁగవచ్చునయ్య నీకు. నైష. 3. 68.

2. దూఱు, నిందించు.

మత్త. తాన చుట్టుఁ దగిల్చి యగ్ని యుదగ్రతం
దరికొన్నఁ దా,పానుభూతికి నోర్వఁ జాలక
యప్రయోజన వాక్య సం,తాన శోషిత
వక్త్రుఁడై యతిదైన్య మొందెడు వాని
య,ట్లైన నీదు విలాప మన్యుల కాడఁ బట్టగు
భూవరా. భార. స్త్రీ. 1. 21.

క. అన విని రంభ విజృంభణ, మొనరంగాఁ
బలికె నలుక నూర్వశి యానా,నిమవంటి
మచ్చెకంటికి, ననువగునే యిట్టు లాడి
యాడించుకొనఁగ. వాల్మి. 3. 57.

3. అను, పాడు.

సీ. సంపెంగ నాటకశాలలఁ గలహంస లతమ
తంత్రంబుల నాడుచుండ. విక్ర. 3. 62.

4. ఆచరించు, చేయు, నిర్వర్తించు, జరుపు.
భార. ఆది. 5. 170.

ఉ. ...జలక మాడఁగ లెమ్మని...పారి. 2. 6.

గీ. అతఁడఘమర్షణస్నాన మమ్మరుద్వృ
ధాంబువులనాడి...ఆము. 6. 93.

5. నాటు, గ్రుచ్చుకొను.

క...మ,హోభల్ల మురస్థలమ్ము నాడఁగ నేసెన్.
భార. ద్రో. 4. 229.

క. ...మరున్నందనుండు తొమ్మిదిశరముల్,
తను నాగ నేయ బలువిలు, గొని యన్నియ
కర్ణుఁ డేసెఁ గ్రూరాస్త్రములన్. భార. ద్రో.
4. 189.

ఉ....ఏటికి నన్నుఁ జూడ వ,జ్ఞానవ నీ విలోక
నము లచ్చెరువారఁగ నెన్నఁడేని నా,మానస
మాడి యున్న యవి మన్మథమోహనసాయ
కంబులై. భా. రా. సుం. 117.

6. (యంత్రమున) నలుగునట్లుచేయు.

ఆ. అద్భుతంబుఁ జెంది యతఁడు చేజంత్రానఁ,
జెఱకుఁ గోల లాడి చేసె రసము. హర.
1. 22.

7. ఇది పెక్కుపదముల కనుప్రయుక్తమై విశేషార్థములు కలిగియును లేకయును ఉండును. వానియర్థములునుసకర్మకత్వాకర్మకత్వములును సందర్భానుసారముగ గ్రహించునది.

ఉదా: ముద్దులాడు, సివములాడు, విడనాడు, వెన్నాడు, ఈఁదులాడు, పకపకలాడు, పెండ్లాడు, జూదమాడు, కొనియాడు, తునుమాడు, చెండాడు, తూఁగాడు, మొ.

జ. ఆట, ఆటకత్తె, ఆటకాఁడు, ఆటకోలను, ఆటగీము, ఆటగొట్టు, ఆటచేడియ, ఆటడిగ్గియ, ఆటతిప్ప, ఆటతెఱవ, ఆటతోఁట, ఆటది, ఆటపట్టు, ఆటరి, ఆటవాఁడు, ఆటవిడుపు, ఆటవెలఁది, ఆడిక, ఆడికపడు, ఆడికోలు, ఆడిపోసికొను, ఆడుకొను, ఆర్చు².

ఆడుకొను స. క్రి. (√ఆడు) 1. చెప్పు, పలుకు.

గీ. స్వామి మీ రెన్నటికి నయాచకుల రగుట,
యాచకులు గాక యుండుట నాత్మఁ దెలియు,
నైనఁ గక్కుర్తిమాట దా నాడుకొనెద.
కుచేల. 143.

2. దూఱు, నిందించు.

సీ....బంధువుల్ గనినచోఁ బరఁగ నిందింతురు
తోడికోడలు చూడ నాడికొనును. హంస.
1. 125.

గీ. అకట నాయీడు రాచకన్యకల కెల్లఁ,
గడఁగినన్నాడుకొన నోరు గల్గె నేమ,నందు
...శుక. 1. 385.

క. అన విని రంభ విజృంభణ, మొనరంగాఁ
బలికె నలుక నూర్వశి యానా, నిమవంటి
మచ్చెకంటికి, ననువగునే యిట్టు లాడి
యాడించుకొనఁగ. వాల్మి. 3. 57.

ఆడువరి వి — ఆటువరి, అలంగము, వప్రము.

ఆడువు సం. వి. తే. పుం. స్త్రీ. ఉడుపము, తెప్ప.

ఆడె వి. శాకితమందలి యొకభాగము. అం. భా. 2. 188.

ఆడెబలు వి. బ. – అగడపలు. అం. భా. 1. 73.

ఆడెలు¹ — ఆడేలు.

సీ. కైజా కక్కెర గువ్వకల్లెడు కేరజ మాడెలు
తొగగిజిగాఁడు కొరడు. మద. 3. 194.

ఆడెలు² వి. బ — అగడపలు. అం. భా. 1. 73.

ఆడేలు వి. పొ. (సం. ఆడిః.) శరారి, జలపక్షి విశేషము.

క. బకమై యుండెద వని కౌశికు నతఁడు
శపించె విని వసిష్ఠునకుం గౌశికుఁడును
నాడే లగుమని, ప్రకట క్రోధమున నిచ్చెఁ
బ్రతిశాపంబుగా. మార్క. 2. 3.

ద్వి. గువ్వల వడిఁ బట్టి గువ్వలు వైవ,నవ్వులకుం
దేళ్లనాడేళ్ల శేళ్ల, చాయక మును మింట
జను సాళువములు. అ. మ. క. 5. 222
పొ. 22 పం.

ఆఢకము సం. వి. అ. న. పరిమాణవిశేషము, తూము. (నాలుగుకుంచములకొలఁదిది)

ఆఢకి సం. వి. ఈ. స్త్రీ. 1. కంది (వృ. వి.) 2. సువాసన గలయొకవిధమైనమట్టి.

ఆఢకికము సం. విశే. (అ. ఈ. అ.) 1. ఆఢకము కొలఁదిసంకు పట్టునది. (గంప, మొ.) 2. ఆఢక పరిమాణము గలది. (రాశి)3. ఆఢకముకొలఁది విత్తనములు విత్తఁదగినది (నేల) 4. ఆఢకము కొలఁది బియ్యము మున్నగునవి ఉడుకునది. (పాత్రము.) 5. కొంచెము తక్కువైనను ఆఢక మగునట్లు కొలుచునది. (ఉదా: ఆఢకికుఁడు, ఆఢకికి. మొ.)

ఆఢకీనము సం. విశే. (అ. అ. అ.) 1. ఆఢకము కొలఁది సరకుపట్టునది. (గంప,మొ.) ఆఢకము కొలఁదివిత్తనములు విత్తఁదగినది. (నేల) 3. ఆఢకముకొలఁది బియ్యము మున్నగునవి ఉడుకునది. (పాత్రము.) 4. కొంచెము తక్కువైనను ఆఢకమగునట్లు కొలుచునది. (ఉదా : ఆఢకీనుఁడు, ఆఢకీన. మొ.)

ఆఢ్యంకరణము సం. విశే. (అ. ఈ. అ.) ఆఢ్యుఁడు గానివానిని ఆఢ్యునిగాఁ జేయునది. (రాజసేవ. మొ.)

ఆఢ్యంభవిష్ణువు సం. విశే. (ఉ.) మొదట ఆఢ్యుఁడుగా నుండక పిదప ఆఢ్యుఁడగువాఁడు.

ఆఢ్యంభావుకుఁడు సం. విశే.(అ. అ. అ.)—ఆఢ్యంభవిష్ణువు.

ఆఢ్యకులీనుఁడు సం. విశే. (అ. అ. అ.) ఆఢ్యకులమునఁ బుట్టినవాఁడు.

ఆఢ్యచరుఁడు సం. విశే. (అ. ఈ. అ.) పూర్వము ఆఢ్యుఁడుగా నుండినవాఁడు.

ఆఢ్యవాతము సం. వి. అ. పుం. వాతరోగవిశేషము. (ఊరుస్తంభరోగము-అని కొందఱు.)

ఆఢ్యుఁడు సం. విశే. (అ. అ. అ.) 1. ధనవంతుఁడు. 2. సంపన్నుఁడు, సమృద్ధుఁడు. (ఉదా : ధనాఢ్యుఁడు; గుణాఢ్యుఁడు, మొ.)

ఆణకము సం. విశే. (అ. ఈ. అ.) అధమము, నికృష్టము. వి. అ. న. సురతభేదము.
'ఆణకం సురతం నామ దంపత్యోఃపార్శ్వసంస్థయోః' (వాచ.)

ఆణము వి. మాంసరసము. ఆం. భా. 2. 252.

ఆణవము సం. విశే. (అ. ఈ. అ.) అణుసంబంధమైనది. వి. అ. న. అణుత్వము.

ఆణవీనము సం. విశే. (అ. అ. అ.) ఆవలు మున్నగు అణుధాన్యములు పండునది. (పొలము.)

ఆణి' విశే. ప్రశస్తము, శ్రేష్ఠము.

సీ....కన్నాకు మేల్బంతి నికరము మేటి మేలు
తరం మాణి యంచనఁ దనరు శ్రేష్ఠము......
ఆం. భా. 3. 15.

గీ. ఎచటఁ జూచిన నాణిగా వేర్పఱించి, పెద్ద
ముత్యాలమ్రుగ్గులు వెట్టువారు. యయా.
4. 81.

వి. (త. క. ఆణి.) 1. ఒకజాతిముత్యము, మౌక్తిక విశేషము.

సీ. గంబూరఘుగఘుగల్ గలఁగించుమనుఁబల్కు
పల్కుదు రాణులపసను మించు. హంస. 3.
192, ఆం. భా. 2. 276.

సీ. ...ఆణిముత్తెములసోయగము.విక్ర. 1.50.

సీ. వేణుజాతము లైనయాణిపూసల వెందు
రూడుగపండ్లకు నీడు గాఁగ. కాశ. 3. 4.

2. (ముత్యముల) వర్తులత్వము, గుండ్రఁదనము.

గీ...చందనమునఁ, బరిణయాగార మలుకంగఁ
బాణియాణి, గలుగుముత్తియములమ్రుగ్గుగా
నొనర్పఁ, జతుర పుణ్యాంగనాజనతతిఁ
దొనర్చె. భార. విరా. 5. 386.

ఉ. ఇందునిభాస్య యోర్తు కదియించెఁ గుమారుని పేరురంబునం, గందక యాణి పాణియును గల్గినతోరపుఁ దారహారముల్. నైష.6.55.

ఆణి సం. వి. ఇ. పుం. స్త్రీ. 1. ఇరుసుతుదిచీల. 2. కోటి, అంచు. 3. సీమ, ఎల్ల. 4. మోఁకాలికి మీఁదనున్న మూఁడంగుళముల ప్రదేశము. (ఇది యొక మర్మస్థానము.)

ఆణి² వి. (సం. ఆణిః) ఇరుసుతుదిచీల

సీ. చీల జంజడ యాణి చిలుక యంచనఁగ సంధానితకీలాఖ్య తనరుచుండు ఆం. భా. 2. 204.

(ప్రాఁత ప్రతిపా)

ఆణీ

(దీని నొక కవి దీర్ఘాంతముగాఁ బ్రయోగించినాఁడు.

క...వేణీమూలంబునందు వెలయఁగ బింఛం, బాణీముత్యము ముక్కున...కృష్ణ. శ. 16.

ఆణె వి. దద్రురోగము, దద్దురు. ఆం. భా. 2.131.

ఆణెము వి. దేశము.

సీ. ఆణె మంచనఁగ దేశాహ్వయంబు. ఆం.భా. 2. 7.

ఆతంకము సం. వి. అ. పుం. 1. రోగము. 2. సంతాపము. 3. సందేహము. 4. భయము. 5. మద్దెల మ్రోఁత.

ఆతంకించు సం. అ. క్రి. వెఱచు, భయపడు.

సీ....వేలుపులకు నాతంకించి వలస వచ్చి. వరాహ. 3. 131.

ఆతంచనము సం. వి. అ. న. 1. చేమిరి పెట్టుట, (పాలు) తోడుపెట్టుట; తోడుపెట్టుట కుపయోగించుఆమ్లద్రవ్యము. 2. తనుపుట, తృప్తి నొందించుట. 3. వడి, వేగము.

ఆతఁడు న. ఏ. (క. ఆతం) వాఁడు, అతఁడు.

ఇది 'ఆ' శబ్దమునకు మహదర్థమున వచ్చు ప్రథమైకవచన రూపము. (ఉదా: అతనిన్, ఆతని చేతన్, మొ.)

సీ. వాసవ ప్రతిముండు వసు వసునాథుండు చేదిభూనాథుండు... భార. ఆది. 3.28.

ఆతగాఁడు – ఆతఁడు.

చ. కుదురు మెఱుంగుగబ్బివలిగుబ్బల గ్రుచ్చియు నాతగానికిన్, ముద మొదవించి.... శుక. 2.190.

ఆతతము సం. విణ. (అ. ఆ. అ.) 1. విస్తృతము, విశాలము. 2. అంతటను వ్యాప్తమైనది. 3. ఆరోపితము, ఎక్కింపఁబడినది.

శ్లో. మౌర్వీధనుషిచాతతా. సం. రఘు. 1.19.

ఆతతాయి సం. విణ. (న. నీ. న.) చంప నుద్యుక్తుఁడైనవాఁడు. (ఆతతాయులు ఆఱుగురు:- ఇంటికినిప్పు పెట్టువాఁడు విషము పెట్టువాఁడు. కత్తిగొని నఱకువాఁడు. ధనము దోఁచుకొనువాఁడు. నేల నపహరించువాఁడు. పరస్త్రీని చెఱపట్టువాఁడు.)

ఆతప్రత్త్రికము. సం - ఆతపత్త్రము.

ఆతపత్త్రము సం. వి. అ. న. ఎండనుండి రక్షించునది-గొడుగు.

ఆతపము సం. వి. అ. పుం. 1. ఎండ 2. వెలుతురు, ప్రకాశము. (ఉదా: చంద్రాతపము.)

ఆతపవారణము సం. ఆతపత్త్రము.

ఆతపోదకము సం. వి. అ. న. ఎండమావులు, మృగతృష్ణ.

ఆతరము సం. వి. అ. పుం. తరపణ్యము, ఓడకేవు.

ఆతర్పణము సం. విణ. అ. న. 1 తనుపుట, ప్రీణనము. 2. పండుగులందు గోడలు మొదలగు వానికి వెల్లవేయుట, మంగళాలేపనము; అట్టి పూఁతకై యుపయోగించు ద్రవ్యము.

ఆతల - అవతల.

వి. ఆవలి ప్రదేశము; ఆవలికాలము.

చ. బలిమిఁ దదీయులప్పుడు సభామునిముఖ్యుల రెట్టఁబట్టి యాతలఁ బడవైచుచుం దమకుఁ దామె యవారణఁ దత్తదాసనంబులు గొని కూరుచుండిరి.... ప్రభా. 1.82.

క. దైతేయుపఱుచు శాముల, కేతెఱఁగున నోర్వఁజాల మిట నీయడుగుల్, ప్రీతిం గొలుచుచు నుండెద, మాతల నీ వెట్టులుంచె దటు మూఁడు దయన్. హరి. పూ. 4.30.

జ: ఆతలీతల వేయు.

ఆతలీతలసేయు స. క్రి. (√ఆతల) అటిటుసేయు, తలక్రిందు సేయు.

క. చూపుల గగనము మ్రింగుచు, నేపున దివి భువియు నాతలీతల సేయన్. భాగ. 8.444.

ఆతాపి సం. వి. ఇ. పుం. ఒకయసురుఁ.

శ్లో. ఆతాపిర్భక్షితో యేన వాతాపిశ్చ మహాసురః, సముద్రశ్శోషితో యేన సమేఽగస్త్యః ప్రసీదతు. (వాచ)

న్. పుం. చీపరపిట్ట, చిందపిట్ట, పిన్నగ్రద్ద.

ఆతాయి సం. వి. న్. పుం. ఆతాపి, చీపరపిట్ట.

ఆతారము సం. ఆతరము.

ఆతార్యము సం. విణ. (అ. ఆ. అ.) తరింపఁ దగినది, దాఁటఁదగినది.

ఆతి సం. ఆటి.

ఆతిథేయము సం. విణ. (అ. ఈ. అ) అతిథికియోగ్యమైనది (భోజనాది).

ఆతిథేయుఁడు సం. విణ. (అ. ఈ. అ.) అతిథిసత్కారము చేయువాఁడు.

ఆతిథ్య సం. వి. ఆ. స్త్రీ. ఇష్టివిశేషము.

ఆతిథ్యము సం. విణ. (అ. ఆ. అ.) అతిథికొఱకైనది (భోజనాది). వి. అ. న. అతిథిసత్కారము.

ఆతియాత్రికుఁడు సం – ఆతివాహికుఁడు.

ఆతివాహికుఁడు సం. వి. అ. పుం. మరణానంతరము అతివాహమునందు – ఇహలోకమునుండి పరలోకమునకుఁ గొనిపోవుటయందు–నియుక్తుఁడైనవేలుపు. (ఈదేవతలు అర్చిరాద్యభిమానులుగాను ధూమాద్యభిమానులుగాను నిరుదెగలుగా నుందురు. అర్చిరాద్యభిమానులు జ్ఞానులను ఉత్తరమార్గమునను ధూమాద్యభిమానులు కర్మపరులను దక్షిణమార్గమునను గొనిపోవుదురు.)

ఆతుమ వి. (సం. ఆత్మా. పాళి. ఆతుమా.) ఆత్మ.

క. మాయాతుమ లానినయది, పాయక సంతోసము...కళా. 6. 161. (ఆతుమ-మనస్సు.)

ఆతురపడు మి. అ. క్రి. తొందరపడు, త్వరపడు.

క. కూఁతుర యాతురపడినీ, వాతనిఁ జేరంగఁ బోకుము... చంద్ర. వి. 2.6.

ఆతురపాటు మి వి. (√ఆతురపడు) తొందరపాటు, వేగిరపాటు. కావ్యా. 2.81.

ఆతురసన్న్యాసము సం. వి. అ. పుం. ఆపత్సన్న్యాసము, రోగాదులవలన బ్రతుకునందాశ లేనివాఁడు కైకొను సన్న్యాసము.

ఆతురుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. వ్యాధిగ్రస్తుఁడు; పీడితుఁడు. 2. తమకించువాఁడు, ఉత్కంఠితుఁడు, వేగిరపడువాఁడు.

శ్లో. విద్యాతురాణాం న సుఖం న నిద్రా.

ఆతువు సం. వి. ఉ. పుం. ఉడుపము, తెప్ప.

ఆతృప్యము సం. వి. అ. పుం. సీతాఫలవృక్షము. న. సీతాఫలము.

ఆతోద్యకము సం – ఆతోద్యము.

ఆతోద్యము సం. వి. అ. న. వాదిత్రము, తతము ఆనద్ధము సుషిరము ఘనము అనెడివాద్యచతుష్టయము.

ఆత్తగంధుఁడు సం. విణ. (అ. ఆ. అ.) అభిభూతుఁడు, గర్వభంగము చేయఁబడినవాఁడు.

శ్లో. పక్షచ్ఛిదాగోత్రభిదాత్తగంధాః.... మహీధ్రాః. సం. రఘు. 13.7.

ఆత్తము సం. విణ. (అ. ఆ. అ.) 1. గృహీతము, లబ్ధము. 2. హరింపఁబడినది. (ఉదా: ఆత్తగర్వుఁడు – అభిభూతుఁడు.)

ఆత్మ(ము) సం. వి. న్. పుం. 1. జీవుఁడు, జీవాత్మ. 2. పరమాత్మ, బ్రహ్మము. 3. స్వరూపము. 4. దేహము. 5. మనస్సు.

క. సరసిరుహోదరు మంగళ, చరితామృతమాత్మఁ గ్రోలుజనుఁ డితరకథా, గరళముఁ గ్రోలునె. ...భాగ. 3.191.

6. తాను. 7. బుద్ధి. 8. స్వభావము. 9. ధైర్యము 10. ప్రయత్నము. (1. 2. అర్థములయందు 'ఆత్ముఁడు' అను రూపము గూడ నుండును – చూ. ఆత్ముఁడు.)

ఆత్మంభరి సం. విణ. (ఇ.) దేవతలు అతిథులు మొదలగువారికిఁ బెట్టక తాను మాత్రము భుజించువాఁడు, స్వోదరమాత్ర పూరకుఁడు, కుక్షింభరి.

ఆత్మకము సం. విశే. (అ. త్మకా. అ.) స్వరూపముగాఁ గలది. (అది సమాసాంతముననే యుండును.

ఉదా: దుఃఖాత్మకము, సంశయాత్మకము.) వి. అ. పుం. (మంత్ర) ఆకారము.

ఆత్మఖ్యాతి సం. వి. ఇ. స్త్రీ. భ్రమవిషయమున క్షణిక విజ్ఞానవాదులయొక్కయు సౌత్రాంతికుల యొక్కయు మతము (ఈ మతమున భ్రమస్థలమున ఇదం పదార్థమగు బాహ్యశుక్తియందు బుద్ధిరూపాత్మయొక్క ధర్మమనురజతము- అనగా రజతాకార మగుజ్ఞానము- విశేషణమై భాసించును. అనఁగా ఆంతరజ్ఞానరూపమగు రజతము అబహిస్థమైనను బహిస్థమువలె భాసించును.)

ఆత్మగతము సం. విశే. (అ. ఆ. అ.) మనస్సునందున్నది. వి. అ. న. (నాటక) స్వగతము, ఇతర పాత్రము వినకుండునట్టు తనలో తాను అనుకొనెడి మాట. (వ్యతి - ప్రకాశము.)

ఆత్మగుప్త సం. వి. ఆ. స్త్రీ — పరులనుండి తన్నుతాను గాపాడుకొనునది — దూలగొండి (వృ. వి.)

ఆత్మగ్రాహి సం. విశే. (న్. ఈ. న్.) 1. ఉదరంభరి, తనపొట్టకు మాత్రమే చూచుకొనువాఁడు. 2. ఆత్మజ్ఞుఁడు.

ఆత్మఘాతకుఁడు సం. విశే. (అ. తకా. అ.) ఆత్మహత్య చేసికొనువాఁడు.

ఆత్మఘాతము సం. వి. అ. పుం. ఆత్మహత్య.

ఆత్మఘాతి సం. విశే. (న్. నీ. న్.) - ఆత్మఘాతకుఁడు.

ఆత్మఘాతుకుఁడు సం. విశే. (అ. అ. అ.) — ఆత్మఘాతకుఁడు,

ఆత్మఘోషము సం. వి. అ. పుం. 1. తనకూఁతచేత తననామమును దెలుపునది. 'కాకా' అని కాకమును 'కుకు' అని కుక్కుటమును గూయును — (క) కాకము, కాకి. (చ) కుక్కుటము, కోడి. 2. తన్నుఁదాను పొగడుకొనుట, ఆత్మస్తుతి.

ఆత్మజ సం. వి. ఆ. స్త్రీ. 1. తనూజ, కూఁతురు. 2. బుద్ధి.

ఆత్మజన్ముఁడు సం. వి. న్. పుం - ఆత్మజుఁడు.

ఆత్మజుఁడు సం. వి. అ. పుం. 1. పుత్త్రుఁడు, 2. మన్మథుఁడు. (ఇట్లే. ఆత్మజాతుఁడు, మొ.)

ఆత్మజ్ఞానము సం. వి. అ. న. తన్నుఁదాను తెలిసికొనుట.

ఆత్మజ్ఞుఁడు సం. విశే. (అ. ఆ. అ.) తన్నుఁదానెఱిఁగినవాఁడు.

ఆత్మతత్త్వము సం. వి. అ. న. 1. ఆత్మయొక్కయథార్థస్వరూపము. 2. ఆత్మరూపమగుపరమపదార్థము.

ఆత్మదర్శనము సం. వి. అ. న. 1. ఆత్మసాక్షాత్కారమునకు సాధన మగుశ్రవణమనననిదిధ్యాసనాదికము. 2. ఆత్మసాక్షాత్కారము. 3. సర్వభూతములు తానే యని యెఱుఁగుట.

ఆత్మదర్శము సం. వి. అ. పుం. - దేహము చూపునది - అద్దము, దర్పణము.

ఆత్మదానము సం. వి. అ. న. - తన్నుఁదానిచ్చుకొనుట - స్వార్థత్యాగము, ఆత్మసమర్పణము.

ఆత్మద్రోహి సం. విశే. (న్. ఈ. న్.) - ఆత్మఘాతకుఁడు.

ఆత్మనింద సం. వి. ఆ. స్త్రీ. తన్నుఁదాను నిందించుకొనుట.

ఆత్మనివేదనము సం. వి. అ. న. తన్నుఁ దానర్పించుకొనుట.

ఆత్మనిష్ఠుడు సం. విశే. (అ. ఆ. అ.) ఆత్మజ్ఞానమాత్రమును అన్వేషించు బ్రహ్మనిష్ఠుఁడు, ముముక్షువు.

ఆత్మనీనుఁడు సం. విశే. (అ. ఆ. అ) తనకుహితుఁడైనవాఁడు. వి. అ. పుం. 1. కొడుకు. 2. భార్య సోదరుఁడు, 3. విదూషకుఁడు.

ఆత్మనేపదము సం. వి. అ. న. (సం. వ్యాక) లడాదులకు వచ్చెడిఆదేశవిశేషము, (తఙ్, శానచ్, కానచ్.) (తె. వ్యాక) క్రియాపదవిశేషము. ఇందు అనుప్రయుక్తమగు 'కొను' ధాతువు క్రియాఫలము కర్తృగామియని తెలుపును. (ఉదా: వండుకొను, మొ.)

ఆత్మపురాణము సం. వి. అ. న. ఉపనిషదర్థప్రకాశకమగు నొక పురాణము.

ఆత్మప్రభము సం. విశే. (అ. ఆ. అ.) స్వయంప్రకాశమానము, తనంతటతాను ప్రకాశించునది. (బ్రహ్మము)

ఆత్మప్రశంస సం. వి. ఆ. స్త్రీ. తన్నుఁదానుపొగడుకొనుట.

ఆత్మబంధువు సం. వి. ఉ. పుం. 1. తనబంధువు. 2. (ధర్మ) సొంతచుట్టము (మేనమామకొడుకు, మేనత్తకొడుకు, తల్లియొక్క అప్పచెల్లెండ్రకొడుకులు.)

ఆత్మబోధము సం. వి. అ. పుం. – ఆత్మజ్ఞానము.

ఆత్మభువు సం. విశే. (ఊ. ఊ. ఉ.) 1. తనకుఁదానే పుట్టినవాఁడు. 2. మనస్సునుండి పుట్టినవాఁడు. 3. దేహమునుండి పుట్టినవాఁడు, వి. ఊ. పుం. 1. బ్రహ్మ. 2. ఈశ్వరుఁడు. 3. విష్ణువు. 4. మన్మథుఁడు. 5. కొడుకు. ఊ. స్త్రీ. 1. బుద్ధి. 2. కూఁతురు.

ఆత్మభూత సం. వి. ఆ. స్త్రీ. 1. కూఁతురు. 2. బుద్ధి.

ఆత్మభూతుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. స్వయంభువు, తనంతటఁదానే పుట్టినవాఁడు. 2. ఆత్మకు సాటియైనవాఁడు–అనుకూలుఁడు (సేవకాది), వి. అ. పుం. 1. దేహభవుఁడు – పుత్త్రుఁడు. 2. మనోభవుఁడు–మన్మథుఁడు.

ఆత్మభూయము సం. వి. అ. న. ఆత్మత్వము, బ్రహ్మభావము.

ఆత్మమయము సం. విశే. (అ. ఈ. అ.) ఆత్మస్వరూపమైనది. (ఉదా: సర్వమాత్మమయం జగత్.)

ఆత్మమూలి సం వి. ఇ. స్త్రీ. దురాలభ, తీఁటకసింద (వృ. వి.).

ఆత్మయోని సం. విశే. (ఇ.) వి. ఇ. – ఆత్మభువు.

ఆత్మరక్ష సం. వి. ఆ. స్త్రీ. 1. ఇంద్రవారుణి, పెద్దపాఁవర (వృ.వి.). 2. తనయొక్క రక్షణము.

ఆత్మలాభము సం. వి. అ. పుం. 1. దేహప్రాప్తి, పుట్టుక. 2. (ఆత్మయొక్క యథార్థస్వరూపమును దెలియుటవలనఁ గలుగు) ఆత్మస్వరూపప్రాప్తి. 3. స్వలాభము.

ఆత్మవంతుఁడు సం. విశే. (త్. వతీ. త్.) 1. వశ్యచిత్తుఁడు, చిత్తమును లోఁబఱుచుకొన్నవాఁడు. 2. నిర్వికారచిత్తుఁడు.

ఆత్మవశము సం. విశే. (అ. ఆ. అ.) ఆత్మాధీనము, తనకు వశమైనది. వి. అ. పుం. తనకు లోఁబడియుండుట.

ఆత్మవశ్యుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. తనమనస్సును వశము చేసికొన్నవాఁడు. 2. తనకు వశ్యుఁడైనవాఁడు.

ఆత్మవిదుఁడు సం. విశే. (ద్.)- ఆత్మజ్ఞుఁడు.

ఆత్మవిద్య సం. వి. ఆ. స్త్రీ. ఆత్మయొక్క యథాస్వరూపమును దెలుపువిద్య, ఆధ్యాత్మికవిద్య.

ఆత్మవీరుడు సం. విశే. (అ. ఆ. అ.) మిక్కిలి బలముగలవాఁడు. వి. అ. పుం. 1. పుత్త్రుఁడు. 2. శ్యాలకుఁడు, పెండ్లాము తోఁబుట్టువు. 3. (నాటక) విదూషకుఁడు.

ఆత్మశల్య సం. వి. ఆ. స్త్రీ. శతావరి, పిల్లపీఁచర (వృ. వి.).

ఆత్మశ్లాఘ సం. వి. ఆ. స్త్రీ. తన్నుఁదాను పొగడుకొనుట.

ఆత్మసంతుష్టుఁడు సం. విశే. (అ. ఆ. అ.) తనయందుఁ దాను సంతుష్టుఁడై యున్నవాఁడు, ఆత్మతృప్తుఁడు.

ఆత్మసందేహము సం. వి. అ. పుం. 1. తనకుఁ గలిగినసందేహము. 3. ప్రాణసంశయము, అపాయము.

ఆత్మసంభవ సం. వి. ఆ. స్త్రీ. 1 కూఁతురు. 2. బుద్ధి. (ఇట్లే, ఆత్మసముద్భవ, మొ.)

ఆత్మసంభవుఁడు సం. వి. అ. పుం. 1. దేహసంభవుఁడు–కొడుకు. 2. మనసునఁ బుట్టినవాఁడు–మన్మథుఁడు. 3. స్వయంభువు, తనంతటనే పుట్టినవాఁడు – (క) బ్రహ్మ. (చ) విష్ణువు. (ట) శివుఁడు. (త) పరమాత్మ. (ఇట్లే. ఆత్మసముద్భవుఁడు.)

ఆత్మసంయమము సం. వి. అ. పుం. మనస్సును అడఁచుట, మనోనిగ్రహము.

ఆత్మసాక్షి సం. వి. న్. పుం. – బుద్ధివృత్తి ప్రకాశకము–చైతన్యము.

ఆత్మసాత్కరణము సం. వి. అ. న. తనవశముచేసికొనుట.

ఆత్మసాత్కృతము సం. విశే. (అ. ఆ. అ.) తన వశముగాఁ జేసికొనఁబడినది.

ఆత్మసిద్ధము సం. విశే. (అ. ఆ. అ.) తనంతట సిద్ధించినది, ప్రయత్నము లేక సిద్ధించినది.

ఆత్మసిద్ధి సం. వి. ఇ. స్త్రీ. 1. ఆత్మస్వరూపమగుట, మోక్షము. 2. ప్రయత్నము లేకుండఁగ సిద్ధించుట.

ఆత్మసుఖము సం. వి. అ. న. 1. ఆత్మరూప మగు పరమానందము. 2. తనసుఖము.

ఆత్మస్తుతి సం. వి. ఇ. స్త్రీ. తన్నుఁ దాఁ బొగడుకొనుట.

ఆత్మస్థుఁడు సం. విశే. (అ. ఆ. అ.) ఆత్మస్వరూపజ్ఞానమునకై యత్నించువాఁడు, ఆత్మనిష్ఠ కలవాఁడు.

ఆత్మహత్య సం. వి. ఆ. స్త్రీ. తన్నుఁ దాఁ జంపుకొనుట. (ఇట్లే-ఆత్మహననము, మొ.)

ఆత్మాపహారకుఁడు సం. విశే. (అ. ఇకా. అ.) తన యథార్థస్వరూపమును దాఁచువాఁడు, తన కలరూపును మఱుఁగు పుచ్చువాఁడు.

ఆత్మాపహారము సం. వి. అ. పుం. తనయథార్థస్థితిని గప్పిపుచ్చుట.

ఆత్మారాముఁడు సం. విశే. (అ. ఆ. అ.) ఆత్మయందే రమించుచు దానియందే తృప్తుఁడై యుండువాఁడు. (యోగి)

ఆత్మాశి సం. వి. న్. పుం-తమజాతివానిని భక్షించునది — మత్స్యము, చేఁప.

ఆత్మాశ్రయము సం. విశే. (అ. ఆ. అ.) తనకుఁదానే ఆశ్రయముగాఁ గలది, స్వతంత్రము. వి. అ. పుం. 1. తన ఆశ్రయము 2. (న్యాయ) ఒకానొకదోషము, స్వాపేక్షాపాదక ప్రసంగము.

ఆత్మీభావము సం. వి. అ. పుం. ఆత్మస్వరూపప్రాప్తి, ఆత్మసాయుజ్యము.

ఆత్మీయము సం. విశే. (అ. ఆ. అ.) తనది.

ఆత్ముఁడు సం. (చూ. ఆత్మ.)

క. ...ఆత్ముం, డకులతేజోరూపతఁ, బ్రకృతియు వికృతియును గాక ప్రస్ఫురితుఁ డగుఁ. భార. శాం. 5. 608.

క. విను పూత్ముఁడు క్షేత్రజ్ఞుం, డన భూతాత్ముఁ డనఁ బురుషుఁ డనఁ బరమేశుం, డన బుద్ధిసాక్షి యన నం, జనరహితుం డనఁగఁ బరఁగు శాంతిప్రవణా. భార. శాం. 4.122.

ఆత్మోద్భవ సం. వి. ఆ. స్త్రీ 1. మాషపర్ణి, కారుమినుము (వృ.వి.) 2. కూఁతురు. 3. బుద్ధి.

ఆత్మోపజీవి సం. విశే. (న్. నీ. న్.) దేహకష్టము చేత బ్రదుకువాఁడు.

ఆత్మోపముఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. తనవంటివాఁడు వి. అ. పుం. పుత్త్రుఁడు.

ఆత్మౌపమ్యము సం. వి. అ. న. తనపోలిక, స్వసామ్యము.

ఆత్యంతికదుఃఖనివృత్తి సం. వి. ఇ. స్త్రీ. అపవర్గము, ముక్తి. (ఇందు దుఃఖనివృత్తి అత్యంతముగాను అవిచ్ఛిన్నముగాను ఉండును.)

ఆత్యంతిక ప్రల(ళ)యము సం. వి. అ. పుం. ప్రళయభేదము. (నిత్యము, ప్రాకృతము, నైమిత్తికము, ఆత్యంతికము అని ప్రళయము నాలుగువిధములు. అందుఁ గడపటి ప్రళయమే మోక్షము.)

ఆత్యంతికము సం. విశే. (అ. ఈ. అ.) 1. అత్యంతముగాఁ గలిగినది; సమృద్ధము, పూర్ణము. 2. ఎడతెగనిది, స్థిరమైనది, శాశ్వతమైనది.

ఆత్యయికము సం. విశే. (అ. ఈ. అ.) అత్యావశ్యకము.

ఆత్రగాఁడు విశే. (√ఆత్రము) త్వరపడువాఁడు. (శ. ర.)

ఆత్రపడు అ. క్రి. (√ఆత్రము) త్వరపడు; కళవళపడు.

గీ.....కొలువున్న యెడ వచ్చి కుశికపుత్త్రుఁ, డర్థిదీవించి తా వచ్చినట్టికార్య, మధిపునకుఁ జెప్ప మదిలోన నాత్ర పడుచు, వినయ మొప్పార నిట్లని విన్నవించె. మొ. రామా. బాల. 45.

ఆత్రము — అత్తరము వి. (సం. ఆతురమ్. త. అత్తిరం.) 1. త్వర.

గీ. అకట కనుసన్న చేసినయంతమాత్ర, నాత్రమున వేఁగి సంజీవనౌషధంబు, దెచ్చి యిచ్చిన ....సమీర. 4. 143.

2. విపత్తు. ఆం. సం. మాన. 59.

జ: ఆత్రగాఁడు, ఆత్రపడు.

ఆత్రేయి సం. వి. ఈ. స్త్రీ. 1. అత్రివంశమునఁ బుట్టినయాఁడుది. 2. అత్రిభార్య. 3. ఒకనది. 4. ఋతుమతి, ముట్టుది.

ఆత్రేయుఁడు సం. విణ. (అ. ఈ. అ.) అత్రివంశమునఁ బుట్టినవాఁడు. వి. అ. పుం. 1. ఒకానొక ముని. 2. చంద్రుఁడు.

ఆథర్వణము సం. విణ. (అ. ఈ. అ.) అథర్వ వేద సంబంధమైనది. వి. అ. న. 1. అథర్వసమూహము. 2. అథర్వవేదవిహిత మగుఅభిచారాది కర్మము.

ఆథర్వణికుఁడు సం. విణ. (అ. ఈ. అ.) అథర్వ ప్రోక్తమగు గ్రంథము చదువుకొనినవాఁడు.

ఆద వి. మనస్సు.

ఆ. ఒప్పు హృదయసంజ్ఞ యుల్లంబు మదిడెంద,
మెడద యెడ్ద యాద యెద మనసన. ఆం. భా. 1. 100.

జ. ఆదమఱచు, ఆదమఱపు,

ఆదంశము సం. వి. అ. పుం. 1. కాటు. 2. కాటు వలనఁ గలిగిన గాయము. 3. పల్లు, దంతము.

ఆదట^1 వి. 1. ఆసక్తి, అపేక్ష.

సీ. ...గుండె, కాయ లాదటమెయిఁ గబళించుచును గ్రొవ్వుదెమలిచి నములుచు...భార. స్త్రీ. 2. 9.

క. ఆదివ్యధ్వనియింపున, కాదటఁ జెవు లొగ్గి గోవు లాదిగఁ గల లో, కోదితజంతువు లుల్లము, లేది యొడలు మఱచి సొగసె నెంతయు భ్రాంతిన్. హరి. పూ. 8. 8.

2. ప్రేమము, ప్రీతి; (స్త్రీ పురుషుల) అనురాగము.

క. ఆదట మును వాసినభి,న్నోదరులును సోదరులును నొక్కటియైనన్, సోదరులకు వచ్చుమభి,న్నోదరులకు రాదు పుత్త్రునొడమి ధరిత్రిన్. విజ్ఞా. వ్యవ 141.

చ....కౌతుకం,బతిశయమై తదంగలత లాదటఁ గౌఁగిటఁ జేర్పఁగోరు :.. భార. అర. 5. 197.

ఉ. ఆగమణీలలామ హృదయంబున నాదట లంతకంతకున్, జేరఁగ...కేయూర. 4. 5.

3. వాత్సల్యము; దయ.

ద్వి. ఆదినారాయణుం డవునీవు దక్క, నాదట మముఁ బ్రోవ నమ్య లోపుదురె. రం. రా. 73 పా. 5 పం.

4. భక్తి.

ద్వి. పాదము ల్గడిగి యప్పాదోదకమ్ము,లాదటఁ బ్రాశించి యంత లోపలికిఁ, దోడుకొని పోయి...పండితా. దీక్షా. 41 పా.

ఉ. ...అక్రమలాసనుం గొలుతు నాదటతోవనినిశ్చితాత్ముఁడై. మార్క. 7. 22.

5. తనివి, తృప్తి.

ఉ. ఆమని మేసి యాముకొని యాదటఁ జేర్చి చెలంగుగోధన, స్తోమముఁ గొంచు...హరి. పూ. 7. 91.

జ ఆదటవోవు.

ఆదట^2 అవ్య. ద్రు. అనంతరము, తరువాత.

క. ఆది జనించెన్ గురవయ,యాదటఁ బాపన్న రామనాఖ్యులు పొడమన్. సానందో. 1.

ఉ. ఆదటఁ గొన్ని నాళ్లకు దశాస్యుని పట్టపుదేవి యైనమం,డోదరి గాంచె నొక్కసుతు ఉ. రా. 2. 288.

ఆదటవోవు అ. క్రి. (√ఆదట^1) తనియు, తృప్తి నొందు.

చ. అనఘుఁడు దానిఁ జిత్తమున నాదటవోవక చూచెఁ బ్రీతితోన్. భార. ఆది. 4. 144.

ఉ. పదెన చూచినం బొదలి యింపెసలారెడు నాతృణోత్కరం, బాదటవోవఁగాఁ గదుపు లన్నియుఁ జెన్నుగ మండి మేయ...హరి. పూ. 7. 78.

ఆదత్తము సం. విణ. (అ. అ. అ.) గ్రహింపఁబడినది, పుచ్చుకొనఁబడినది.

ఆదమఱచు అ. క్రి. (√ఆద) 1. స్మృతితప్పు, వివశత్వము నొందు.

క. లేదింకం బగ యని ధను,రాదులదెస వాహనములయందును సంత్య,క్తాదరులై పగతురు నేఁ, డాదమఱచి నిద్రవోదు రదితటి పొడువన్. భార. సౌ. 1. 51.

2. ఉన్మత్తుఁడగు.

క. అని యాదమఱచి పలుకఁగ, వెనుకదెసం జల్లగాలి వీతెంచిన గ్రక్కున నులికిపడి పదంపడి, హనుమంతునిదిక్కు చూచి యవ్విభుఁ డనియెన్. రామా. 7. 46. (చూ. 45.)

3. ప్రమత్తుఁడగు.

క. ...బహుభో, గోన్నతుఁడై యాదమఱచి యుండె నశంకన్. ఆము. 4. 186.

ఆదమఱపు వి. (√ఆదమఱచు) పరాకు, ఏమఱిపాటు.

(వ్యవ) నేను ఆదమఱపుగా నున్నప్పుడు వాఁడు వచ్చి నామీఁద పడినాఁడు. నే నెన్నిమార్లు పిలిచినను వాఁడు ఆదమఱపుగా నుండుట చేత పలుకలేదు.

ఆదరణము సం. వి. అ. న. మన్నించుట, సమ్మానించుట; పాటించుట, లక్ష్యముచేయుట.

ఆదరణీయము సం. విశే. (అ. ఆ. అ.) ఆదరింపఁదగినది.

ఆదరబాదర క్రి. విశే. మిక్కిలి తొందరగా, అతిత్వరితముగా. (బ్రౌ. చి. ని.)

(వ్యవ) కుఱ్ఱవాఁడు వచ్చి ఆదరబాదరగా నాలుగు మెతుకులు నోటవైచికొని వెళ్లినాఁడు.

ఆదరము సం. వి. అ. పుం. 1. సమ్మానము, గౌరవము. 2. పాటించుట. లక్ష్యము చేయుట. 3. అభిలాషము, వాంఛ.

శ్లో. ...భూయాన్ దారార్థమాదరః. సం. కు. సం. 6. 13.

4. ప్రయత్నము, పూనిక.

శ్లో. గృహయంత్రపతాకాశ్రీ రపౌరాదర నిర్మితా. సం. కు. 6. 41.

ఆదరించు సం. న. క్రి. 1. గౌరవించు, సమ్మానించు

ఉ. సారమతిం గవీంద్రులు ప్రసన్న కథాకలితార్థయుక్తిలో, నారసి మేలు నా నితరు లక్షరరమ్యత నాదరింప. భార. ఆది. 1. 25. ('ప్రశంసింప' అని భావము)

2. పాటించు, లెక్కసేయు.

ఆ. అనిన బాహ్లికాదులగుకురువృద్ధుల, నాత్మజనకుఁ గృష్ణు నాదరింప, కతఁడు రాజసమున నప్పుడు దిగ్గన, లేచిపోయె. భార. ఉద్యో. 3. 373.

3. (దీనులను) జాలిచేఁ బ్రోచు.

(వ్యవ) ఈప్రభువు దిక్కులేనివారి నెందఱనో ఆదరించు చున్నాఁడు.

ఆదరింత మి. వి. ఆదరణము. (ఇట తత్సమక్రియపై 'త' వర్ణకము వచ్చినది.

ఉ. వచ్చి లతాగృహంబుతలవాకిలి బోటులు చెప్పిచూపఁ గన్విచ్చి మనంబులో వెఱపు నెయ్యముఁ దియ్యము నాదరింతయున్, మచ్చికయున్ గుతూహలము మక్కువయుం దడఁబాటు నొందఁగా, నచ్చపలాక్షి చూచె లలితాననచంద్రుని మానవేంద్రునిన్. పి. శకుం. 3. 212.

ఆదరువు వి. (సం. ఆధారః. త. ఆదరవు.) ఆధారము, ప్రాపు.

గీ. జగతి కాదరు వై నతత్సద్గుణంబు, లెంచ వారలసమత నీకేల గలుగు. కృష్ణ. 4. 84. సీతా. వి. 2. 126.

ఆదర్తవ్యము సం — ఆదరణీయము.

ఆదర్పించు సం. అ. క్రి. మిక్కిలిదర్పించు, త్రుళ్లు.

వ. మహిషకేతుండు రౌద్ర వృషభకేతుండునుం బోలె నాదర్పించి. కు. సం. 12. 881.

ఆదర్శకము సం. వి. అ. పుం. అద్దము.

ఆదర్శమండలము సం. వి. అ. పుం. సర్పవిశేషము. (దీనికి అద్దమువంటి గుండ్రనిమచ్చలుండును.) న. గుండ్రని యద్దము.

ఆదర్శము సం. వి. అ. పుం. 1. అద్దము, దర్పణము. 2. టీక. 3. ఒకదానిని జూచి వ్రాసినప్రతి. నకలు. 4—చూచి నేర్చుకొనఁ దగినది—దృష్టాంతము, మేలుబంతి.

శ్లో. ఆదర్శ శ్శిక్షితానాం. మృచ్ఛ 1. 48. 'ఆదర్శోగుణానాం' కాదం.

ఆదర్శితము సం. విశే. (అ. ఆ. అ.) చూపఁబడినది.

ఆదాత సం. విణ. (ఋ. త్రీ. ఋ.) గ్రహించువాఁడు, పుచ్చుకొనువాఁడు.

ఆదానము సం. వి. అ. న. 1. గ్రహించుట, పుచ్చుకొనుట. 2. (వైద్య) రోగకారణము, స్కంధత్రయములో నొకటి. (ఆదానము, నిదానము, చికిత్స :- ఇవి స్కంధత్రయము.) 3. గుఱ్ఱము యొక్క అలంకారము.

ఆదాని సం. వి. ఈ. స్త్రీ. హస్తిఘోష యను మొక్క.

ఆదాపనము సం. వి. అ. న. పుచ్చుకొనునట్లు చేయుట, స్వీకరింపఁ జేయుట.

ఆదాయము సం. వి. అ. పుం. 1. పుచ్చుకొనుట, గ్రహించుట. 2. లాభము; లబ్ధద్రవ్యము, రాబడి.

గీ. ఇవ్విధంబున నాదాయ మెల్లఁ జెల్లఁ,నిచ్చలును వెలయాండ్రకు నిచ్చియిచ్చి. శేష. 4. (శ. ర.)

క. కాయకము దలఁపఁ గొంచెము, పాయక నీసేయుచున్న భక్తార్చల కా,దాయము చాలదు దినగతి, యేయనువున జరుగు ననిన నింతి యతనితోఁ. చెన్నబ. 4. 104.

ఆదాయి సం. విణ. (న్. నీ. న్.) 1. పుచ్చుకొనువాఁడు, తీసికొనువాఁడు. 2. ఆదాయము కలవాఁడు.

ఆది వి. (సం. ఆదిః - సదృశము) నగలు మొదలగునవి చేయుట కిచ్చినకొలత; కొలతను దెలిపెడి పదార్థము.

(వ్యవ) ఉంగరమునకు ఆది యిచ్చినాను.
చొక్కాకు ఆది యిచ్చినాను.

ఆది సం. విణ. (ఇ. పుం.) 1. ప్రథమము, మొదటిది. తరువోజ- ఏ నేడ నింద్రాదు లేడ. భార. అర. 2. 42.

క. ఆదియుగంబున నసురుల, కాది యగు హిరణ్యకశిపుఁడు...హరి. ఉ. 9. 193.

వ. తార్కికులు వాదిగాఁగలుగువిద్వజ్జనంబులు. భార. ఆది 1. 8.

వ. కుండోదరమహోదరు లాదిగాఁగల నాగముఖ్యులు పుట్టిన. భార. ఆది. 2. 4.

(కడపటి రెండు ప్రయోగములందును 'ఆదిగాఁగల – మొదటివాఁగాఁ గల, మొదలయిన.)

2. మొదలుగాఁగల, మొదలయిన.

గీ. అమరనాథుఁ డాదిదిక్పతులు...ఉ.హరిశ్చ. 2. 48.

గీ....సుత్రాముఁ డాదిసురలు. భా. రా. అర. 1. 118.

3. సదృశము.

ఉదా: భూవాదయో ధాతవః.

వి. ఇ. పుం. 1. మొదలు. భాగ. 8. 592.

2. మూలము, ప్రమాణము.

ద్వి. వేదార్థములు తెల్పి యాది చూపియును, గాదన్న దృష్టసంపాదనఁ జూపు. బస. పు. 4. 974.

ఆదికవి సం. వి. ఇ. పుం. 1. బ్రహ్మ. 2. వాల్మీకి.

ఆదికారణము సం. వి. అ. న. 1. మొదటికారణము, నిదానము. 2. (వేదాంత) పరమేశ్వరుఁడు. 3. (సాంఖ్య) ప్రధానము. 4. (తర్క) నిమిత్త కారణమగు ఈశ్వరుఁడు; సమవాయి కారణమగు పరమాణువులు.

ఆదికావ్యము సం. వి. అ. న. వాల్మీకిరచిత మగు శ్రీమద్రామాయణము.

ఆదికొ(గొ)ను అ. క్రి. (తె. ఆది - సూటిగా పరుగెత్తుట.) క్రోధముతో సూటిగాఁ బరుగిడు; ఎదుర్కొను.

వ. వృషభంబున కాదికొను బెబ్బులియుం బోలె రాధేయుదెస నడచుకవ్వడిం గని. భార. విరా. 5.73. భార. ద్రో. 5. 308.

మ. పలకఁ బాణపరంపరల్ జడియుచుఁ బ్రద్యుమ్ను సూనుండు మొ,క్కలుఁడై యేనుఁగుఁ జంప నాదిగొను సింగంబుఁ విడంబించి మం,డలవిభ్రాంతి నహర్పతిం దెనయుచుఁ డాసెఁ. ఉ. హరి. 5. 251. మార్క. 6. 106. హరి. ఉ. 10. 101.

సీ. కులగోత్రముల కాదికొన్న చిన్నతనంబు విసములో నుదయించుకసరుఁదనము. కృ. శకుం. పీఠి. 1, 56,

ఆదిగ(గా) అవ్య. ద్రు. తొట్టి, మొదలుకొని.

చ. ...బాల్యమునాదిగ దుష్టభావనం, బెరిఁగిరి
నీనిమిత్తమునఁ బెద్దయు దుఃఖితులైరి
పాండవుల్. భార. సభా. 2. 255.

మధ్యా. ...ఆది యాదిగాఁగ శతద్రునామమై
యన్నది యొప్పె. భార. ఆది. 7. 121.

ఆదితాళ(ల)ము సం. వి. అ. పుం. (సంగీ) తాళభేదము, ఏకోత్తర శతతాళములలో నొకటి.

ఆదితేయుఁడు సం. వి. అ. పుం. – అదితికొడుకు – వేల్పు.

ఆదిత్యపురాణము సం. వి. అ. న. ఒకానొక ఉపపురాణము.

ఆదిత్యపుష్పిక సం. వి. అ. స్త్రీ. – ఆదిత్యవర్ణము గలపూలుగలది-ఎఱ్ఱపూవులజిల్లేడు (వృ.వి.).

ఆదిత్యభక్త సం. వి. అ. స్త్రీ. అర్కకాంత, ప్రొద్దుతిరుగుడు (వృ. వి.).

ఆదిత్యము సం. వి. అ. పుం. జిల్లేడు (వృ.వి.).

ఆదిత్యవారము సం. వి. అ. పుం.–సూర్యదేవతాకమగువారము – ఆదివారము, భానువారము. (రం. ని.)

ఆదిత్యుఁడు సం. వి. అ. పుం. 1. వేలుపు. 2. సూర్యుఁడు. 2. ఆదిత్యమండలాంతర్గతుఁడును హిరణ్యవర్ణుఁడు నగువిష్ణువు.

ఆదిత్స సం. వి. అ. స్త్రీ. గ్రహణేచ్ఛ. గ్రహింపవలయు ననెడికోరిక.

ఆదిత్సువు సం. విశే. (ఉ.) పుచ్చుకొన నిచ్ఛ గలవాఁడు.

ఆదిపర్వము సం. వి. న్. న. మహాభారతమందలి ప్రథమపర్వము.

ఆదిమము సం. విశే. (అ. ఆ. అ.) మొదటిది.

ఆదివరాహము సం. వి. అ. పుం. వరాహావతారమూర్తియగు విష్ణువు.

ఆదివారము సం. వి. అ. పుం. – ఏడువారములలో మొదటిది – భానువారము,

ఆదివిద్వాంసుఁడు సం. వి. న్.-పుం. – మొదటి విద్వాంసుఁడు – కపిలమహర్షి.

ఆదివెలమలు మి. వి. బ. వెలమలలో ఒకతెగవారు. (శ. ర.)

ఆదిశక్తి సం. వి. ఇ. స్త్రీ. 1. పరమేశ్వరునిమాయాశక్తి. 2. దుర్గ, దేవీమూర్తిభేదము.

ఆదిష్టము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఆజ్ఞాపింపఁబడినది. 2. ఉపదేశింపఁబడినది. 3. (వ్యాక) ఆదేశముగా వచ్చినది. 4. తినఁగా మిగిలినది, ఎంగిలియైనది. 5. నిర్దిష్టము. చూపఁబడినది. వి. అ. న. 1. ఆజ్ఞ, ఆనతి. 2. ఉపదేశము. 3. ఎంగిలి, ఉచ్ఛిష్టము.

ఆదీనవము సం. వి. అ. పుం. 1. క్లేశము. 2, దోషము.

ఆదీపకుఁడు సం. విశే. (అ. వితా. అ.) 1. ఇండ్లకు నిప్పుపెట్టువాఁడు, గృహదాహకుఁడు, 2. రేఁపువాఁడు, పురికొలుపువాఁడు, ఉద్దీపకుఁడు,

ఆదీపనము సం. వి. అ. న. 1. ప్రజ్వలింపఁజేయుట, మండించుట. 2. రేఁపుట, ఉద్దీపనము. పురికొల్పుట. 3. ముగ్గులు మొదలగువానిచే గృహాదుల నలంకరించుట.

ఆదీపితము సం. విశే. (అ. ఆ. అ.) 1. జ్వలింపఁజేయఁబడినది, కాల్పఁబడినది. 2. ముగ్గు మొదలగువానిచే నలంకరింపఁబడినది(గృహాది). 3. పురికొల్పఁబడినది, ఉద్దీపితము.

ఆదీప్తము సం. విశే. (అ. ఆ. అ.) 1. మండినది. 2 ప్రకాశించినది. 3. రేఁగినది, ఉద్దీప్తము.

ఆదుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. పుచ్చుకొనువాఁడు, గ్రహించువాఁడు. (ఉదా: దాయాదుఁడు, మొ. 2. (అ. ఈ అ.) తినువాఁడు. (ఉదా: అన్నాదుఁడు. మొ. దీని కీయర్థమున వ్యస్తప్రయోగము లేదు.)

ఆదుకొను అ. క్రి. 1. క్రమ్ము.

ఉత్సాహ. ఆదుకొన్న కావరమున నకట మనుజ
మాత్రుఁ డీ,మేదినిపయి సింధురాజు మీఱి
వచ్చి...రాఘవ. 4. 147.

2, ప్రాపగు, ఆధారమగు.

మ. మకరాంకానలతప్యమానకుచకుంభద్వంద్వ
మధ్యస్థల, ప్రకటస్వేదజలప్లుతాంబుజ దళ
వ్రాతంబు లొప్పారె ద,ర్పకశస్త్రంబుల
గాఁడిపాఱు నవలాభావంపుబల్ గాయ

మూఁదుక గాఁపంగఁ జెలు ల్ఘటించుకలి
పొత్తుల్ వోలె నప్పట్టునన్. చంద్రా. 4.176.

(వ్యవ) తండ్రి చనిపోయినపిమ్మట మేనమామ ఆదుకొని పిల్లలను వృద్ధిలోనికిఁ దెచ్చినాఁడు.

స. క్రి. రక్షించు, ప్రోచు.

ద్వి. నిన్ను నమ్మితినయ్య నిఖలలోకేశ, యన్య
మెఱుంగ నన్నాదుకొమ్మనుచుఁ, బన్నగ
శాయి శ్రీపాదపద్మములు, పన్నుగా మది
లోన భావించుచున్న. ద్వి. శ. సా. 2. 56.
12 పం.

గీ. ...ఓపక్కిమిన్న, యక్కఱలు దీర్చియిపుడు
నన్నాదుకొనుము. రసిక. 5. 10,

ఆదృతము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఆదరింపఁబడినది. 2. మన్నింపఁబడినది,

ఆదృతి సం. వి. ఇ. స్త్రీ. — ఆదరము.

ఆదృతుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. ఆదరింపఁబడినవాఁడు. 2. ఆదరము గలవాఁడు, సాదరుఁడు. సం. రఘు. 18. 72. మను. 7.150.

ఆదేయము సం. విణ. (అ. ఆ. అ.) పుచ్చుకొనఁదగినది, గ్రహింపఁ దగినది.

ఆదేవకుఁడు సం. విణ. (అ. ఇకా. అ.) జూదమాడువాఁడు.

ఆదేవనము సం. వి. అ. న. 1. జూదము. 2. (జూదమునకు సాధనమైన) పాచిక, మొ. 3, (జూదమున కాధారమైన) వెత్తపలక, ద్యూతఫలకము. 4. జూదమాడు చోటు.

ఆదేశకుఁడు సం. విణ. (అ. ఇకా. అ.) 1. ఆజ్ఞాపించువాఁడు. 2. ఉపదేశించువాఁడు. 3. (మార్గాదులు) చూపువాఁడు.

ఆదేశనము సం. వి. అ. న. 1. ఆజ్ఞాపించుట. 2. ఉపదేశించుట. 3. (మార్గాదులు) చూపుట.

ఆదేశము సం. వి. అ. పుం. 1. ఆజ్ఞ. 2. ఉపదేశము. (వ్యాక) ఒకదాని స్థానమున వచ్చిన మఱియొక వర్ణాదికము. 4. జ్యోతిర్వేత్తలు మొదలగువారు చెప్పెడి శుభాశుభఫలము.

ఆదేశి సం. విణ. (న్. ఈ. న్.) 1. ఆజ్ఞాపించువాఁడు. 2. ఉపదేశించువాఁడు. 3. (మార్గాదులు) చూపువాఁడు. వి. న్. పుం-రాఁబోవుదానిని సూచించువాఁడు - దైవజ్ఞుఁడు, జోస్యుఁడు. మొ.

ఆదేశించు సం. స. క్రి. 1. ఆజ్ఞాపించు.

వ. కనకమయపట్టిక పుచ్చికొని చదువుకొమనది
యని యాదేశించి యతని నుచితాశీర్వా
దంబుల నభినందించె. మార్క. 3. 278.

2. ఉపదేశించు.

క. పొడమినసందేహంబుల, జడిసినమందేహులం
బ్రసన్నులఁ జేయఁగ, మృదునకుఁ బడి గావున
మన, మడిగినయర్థంబు నతఁడ యాదేశిం
చుఁగ. పాండు. 1. 157.

ఆదేశ్యము సం. విణ. (అ. ఆ. అ.) ఆదేశింపఁ దగినది.

ఆదేష్ట సం. విణ. (ఋ. ష్ట్రీ. ఋ.) ఆదేశించువాఁడు. వి. ఋ. పుం — ఋత్విజుల నియమించువాఁడు-యజ్ఞము చేయువాఁడు, యజమానుఁడు.

ఆదొంద — ఆరుదొండ (వృ. వి.)

ఆద్య సం. వి. ఆ. స్త్రీ. దుర్గ.

ఆద్యమాషకము సం. వి. అ. పుం. అయిదు గురిగింజలయెత్తు.

ఆద్యము సం. విణ. (అ. ఆ. అ.) 1. మొదటిది 2. అవ్యవహితపూర్వమైనది. (ఏకాదశాద్యము—ఏకాదశమునకు సన్నిహితపూర్వము, దశమము.) 3. తినఁ దగినది, భక్ష్యము.

ఆద్యూనుఁడు సం. విణ. (అ. ఆ. అ.) తిండిమీఁదనే దృష్టి గలవాఁడు, ఔదరికుఁడు, తిండిపోతు.

ఆద్యోతము సం. వి. అ. పుం. కాంతి, ప్రభ.

ఆధమనము సం. వి. అ. న. ఆధి, తాకట్టు.

ఆధమర్ణ్యము సం. వి. అ. న. అధమర్ణత్వము, అప్పుపడియుండుట.

ఆధర్మికుఁడు సం. విణ. (అ. ఈ. అ.) అధర్మము నాచరించువాఁడు.

ఆధర్షణము సం. వి. అ. న. 1. నేరము మోపుట. 2. తిరస్కరించుట; వాదమును ఖండించుట. 3. అన్యాయముగా పీడించుట.

ఆధర్షము సం. వి. అ. పుం. 1. తిరస్కారము. 2. అన్యాయముగా పీడించుట.

ఆధర్షితము సం. విణ. (అ. ఆ. అ.) 1. అవమానింపఁబడినది, తిరస్కరింపఁబడినది. 2. అన్యాయముగా పీడింపఁబడినది. 3. ఖండింపఁబడినది (వాదాది). 4. నేరము మోపఁబడినది.

ఆధవనము సం. వి. అ. న. కదల్చుట, కంపింపఁజేయుట.

ఆధాత సం. విణ. (ఋ. త్రీ. ఋ.) ఆధానము చేయువాఁడు. (చూ. ఆధానము)

ఆధానము సం. వి. అ. న. 1. (సంస్కారపూర్వకముగా వహ్న్యాదులను) స్థాపించుట.
ఉదా: అగ్న్యాధానము.
2. ఉత్పాదనము, కలిగించుట.
శ్లో....కౌతుకాధానహేతోః, మేఘ. 1. 3.
శ్లో. గర్భాధానక్షణ పరిచయాన్నూనమాబద్ధమాలాః. మేఘ. 1. 9.
3. ఉంచుట.
ఉదా: సమిదాధానము.
4. ఆధి, తాకట్టుపెట్టుట. యాజ్ఞ. 2. 247.

ఆధాయకుఁడు సం. విణ. (అ. ఇకా. అ.) — ఆధాత.

ఆధారణము సం. వి. అ. న. 1 ఆదరువుగా నుండుట, ప్రాపుగా నుండుట. 2. భరించుట. 3. ధరించుట, తాల్చుట.

ఆధారము సం. వి. అ. పుం. 1. ఆదరువు, ఆశ్రయము, ప్రాపు. 2. ఆలవాలము, పాదు. 3. (నాటక) పాత్రము.
శ్లో: అప్రాకృతేషు పాత్రేషుయత్రవీరః స్థితో రసః, భేదైః సూక్ష్మైరభివ్యక్తైః ప్రత్యాధారం విభజ్యతే మహా. 1. 3.
4. కారకవిశేషము. (ఇది మూఁడు విధములు. చూ. అందు.)
5. (తంత్ర) షట్చక్రములలో మొదటిచక్రము. మూలాధారచక్రము. 6. జలముండెడిచోటు (హ్రదాది.)

ఆధారశక్తి సం. వి. ఇ. స్త్రీ. 1. సర్వాధారశక్తిరూప మయిన పరమేశ్వరశక్తి, మాయ, ప్రకృతి. 2. (తంత్ర) మూలాధారమందలి కుండలిని అను పరదేవత.

ఆధారాధేయభావము సం. వి. అ. పుం. ఆధారమునకును ఆధేయమునకును గలసంబంధము. (కుండ, జలము, మొ. వానికిఁగల పరస్పరసంబంధము.

ఆధార్యము సం. విణ. (అ. ఆ. అ.) ఉంపఁదగినది, ఆధేయము.

ఆధి సం. వి. ఇ. పుం. 1. మనోవ్యథ. 2. కుదువ, తాకట్టు. 3. అధిష్ఠానము, ఆధారము. 4. అత్యాశ.

ఆధికరణికుఁడు సం. వి. అ. పుం. - న్యాయవిచారణస్థానమందు నియుక్తుఁడైనవాఁడు-ప్రాడ్వివాకుఁడు, న్యాయాధికారి.

ఆధికారికము సం. విణ. (అ. ఈ. అ.) 1. అధికారిచే జరుపఁబడినది. 2. అధికారముచే జరుపఁబడినది.

ఆధిక్యము సం. వి. అ. న. 1. అతిశయము, హెచ్చు. 2. గొప్పతనము.

ఆధిజ్ఞుఁడు సం. విణ. (అ. ఆ. అ.) మనోవ్యథననుభవించువాఁడు.

ఆధిదైవికము సం. విణ. (అ. ఈ. అ.) 1. వరుణాదిదేవతల గుఱించినది. (మంత్రము, మొ.) 2. అగ్ని వాయువు మొదలగు దేవతలవలనఁ గలుగునది (దుఃఖవిశేషము, ఇది తాపత్రయములో నొకటి. తాపత్రయమనగా ఆధ్యాత్మికము, ఆధిదైవికము, ఆధిభౌతికము.)

ఆధిపత్యము సం. వి. అ. న. అధిపతిత్వము, దొరతనము.

ఆధిభౌతికము సం. విణ. (అ. ఈ. అ.) వ్యాఘ్రసర్పాది భూతములవలనఁ గలిగినది. (ఇది తాపత్రయములో నొకటి-చూ. ఆధిదైవికము.)

ఆధిరాజ్యము సం. వి. అ. న. అధిరాజత్వము, ఆధిపత్యము, దొరతనము.

ఆధివేదనికము సం. విణ. (అ. ఈ. అ.) అధివేదనము నిమిత్త మిచ్చినది, రెండవపెండ్లి చేసికొనువాఁడు మొదటి పెండ్లామునకు ఇచ్చినది (ధనాదికము.)

ఆధిస్తేనుఁడు సం. వి. అ. పుం. తాకట్టుసొమ్ము తాకట్టు పెట్టినవానిసమ్మతి లేక యుపయోగించుకొనువాఁడు.

ఆధీకరణము సం. వి. అ. న. కుదువపెట్టుట, తాకట్టుంచుట.

ఆధీకృతము సం. విణ. (అ. ఆ. అ.) కుదువపెట్టఁబడినది.

ఆధీన్యము సం. వి. అ. న. అధీనత్వము, వశము.

ఆధుతము సం — ఆధూతము.

ఆధునికము సం. విణ. (అ. ఈ. అ.) ఇప్పటిది, అర్వాచీనము, నవీనము.

ఆధూతము సం. విణ. (అ. ఆ. అ.) కంపితము, కదల్పఁబడినది.

ఆధృష్టి సం. వి. ఇ. స్త్రీ — ఆధర్షణము.

ఆధేయము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఉంపఁదగినది (ద్రవ్యాది-ఘటము ఆధారము అందలి జలము ఆధేయము.) 2. పుట్టింపఁదగినది, కలిగింపఁదగినది. 3. కుదువపెట్టఁదగినది.

ఆధోరణుఁడు సం. వి. అ. పుం. హస్తిపకుఁడు, మావటివాఁడు.

ఆధ్మాతము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఊఁదఁబడినది. (నిప్పు, మొ.) 2. శబ్దితము. (శంఖము, మొ.) 3. పూరింపఁబడినది, నింపఁబడినది; హెచ్చింపఁబడినది.

శ్లో: అమృతాధ్మాతజీమూతస్నిగ్ధసంహననస్య తే. ఉ. చ. 6. 21.

శ్లో: జ్యానిర్ఘోష మమందదుందుభిరవైరాధ్మాత ముజ్జృంభయన్. ఉ. చ. 5. 6.

4. కాల్పఁబడినది. 5. ఆధ్మానరోగము గలది.

ఆధ్మానము సం. వి. అ. న. 1. (అగ్ని, మొ.) ఊఁదుట, 2. (శంఖము, మొ.) శబ్దము. 3. పూరణము, నిండించుట. 4. దాహము, కాల్చుట. 5. వాతనిరోధమువలనఁ గలుగు రోగవిశేషము, కడుపుబ్బు.

ఆధ్మాని సం. వి. ఈ. స్త్రీ. నలిక అనుగంధద్రవ్యము. గువ్వగుత్తుక.

ఆధ్మాపనము సం. వి. అ. న. 1. ఊఁదించుట. 2. శబ్దము కలిగింపఁజేయుట. 3. ఆధ్మాన మను రోగమును కలిగించుట. 4. (వైద్య) శల్యమును వెలికిఁదీయు చికిత్సాభేదము.

ఆధ్యక్ష్యము సం. వి. అ. న. అధ్యక్షత్వము.

ఆధ్యాత్మికము సం. విణ. (అ. ఈ. అ.) 1. మనశ్శరీరాదులవలనఁ గలిగినది. (శోకమోహజ్వరాది దుఃఖము. ఇది తాపత్రయములో నొకటి-చూ. ఆధిదైవికము.) 2. ఆత్మవిషయకమైనది. (ఉదా: ఆధ్యాత్మిక విద్య.)

ఆధ్యానము సం. వి. అ. న. ఉత్కంఠాపూర్వక స్మరణము; స్మరణము, చింత.

ఆధ్యాసికము సం. విణ. (అ. ఈ. అ.) ఆధ్యాసముచే (భ్రాంతిచేత) కల్పింపఁబడినది. (పదార్థము-శుక్తియందు రజతమును బ్రహ్మమందు జగత్తును ఆధ్యాసికములు.)

ఆధ్వనికుఁడు సం. విణ. (అ. ఈ. అ.) పథికుఁడు, బాటసారి.

ఆధ్వరికము సం. వి. అ. పుం. అధ్వరవిధానమును దెలిపెడువ్యాఖ్యానగ్రంథము.

ఆధ్వరికుఁడు సం. విణ. (అ. ఈ. అ) అధ్వరమును (సోమయాగవిధానమును) తెలిసినవాఁడు.

ఆధ్వర్యవము సం. విణ. (అ. ఈ. అ.) 1. అధ్వర్యువునకు (యజుర్వేదఋత్విజునకు) సంబంధించినది. 2. యజుర్వేదమునకు సంబంధించినది, యజుర్వేదవిహితము. వి. అ. న. అధ్వర్యుత్వము.

ఆన వి. (సం. ఆజ్ఞా. ప్రా. ఆణా. క. ఆణె.) 1. ఆజ్ఞ, ఉత్తరువు.

గీ....ఆనయును ద్రోచివచ్చె నేని. కాశీ. 4. 87.

ఉ....పోవనీ, కంగజుఁ డానవెట్టి కదియన్ గుటి ద్రావెను....మనుచ. 2. 82.

2. ఆజ్ఞాముద్ర. (ఈయర్థమునఁ బ్రాయికముగా 'పొడుచు' అనుదానితోఁ గలిసి యుండును.)

క. వెడదెరువు లిచటఁ జెల్లవు, పుడమి నహహ దొంగ లానఁ బొడిచినఁ గోకల్, విడుతురె ...కళా, 3. 193. శ. ప. మ. 74పా. 6.

3. ఒట్టు, తోడు.

చ....ఈ, యెడ నొకకీడు గల్గ దిఁక నేమనినన్ మఱి నీకు నానసూ, బడలిక దీఱ నిత్తమువుఁ గారణ సేయుము మైత్త్రి గల్గివన్. ఆము. 6. 52.

శా. నామీఁ దానసుమీ మహేమి యనినన్... సారంగ. 3. 75.

ఆ. గురునియలవుఁ జలము వెరవును గలఁచి నీ, యాన గాండివంబునాన దివ్య, శరములాన యెల్లి సైంధవుతల యెల్ల, భంగిఁ దునిమి వైతుఁ బగలు దలఁక. భార. ద్రో. 2.311.

చ....అనిమిషరాజు పాదములయాన సుమీ... నైష. 3. 144.

సీ. సట లెత్తికొని యొత్తుకటినైన మోటాస పడి యేయఁ బొడుతు నీపాదమాన.మనుచ. 4. 84.

4. ప్రమాణము.

ఆ. ఈతఁ డనెడుమాట లెల్ల బూటకములు, కూలి సేయుచుండి కుక్కఁ జెందె, నింతె కాని పూజలేమియు లేవటఁ, గానలేదు దమరెయాన యనిన. (తమరె యానమీరే నిర్ణయించెడివారు.) చెన్నబ. 3. 428.

జః అనపెట్టు, అనపొడుచు.

ఆనంతర్యము నం. వి. అ. న. అనంతరత్వము.

ఆనంత్యము నం. వి. అ. న. 1. అంతములేమి, తుదిలేమి. 2. నాశము లేమి. 3. మేరలేమి. 4. అమృతత్వము, మోక్షము.

ఆనంద నం. వి. అ. పుం. ప్రభవాదిసంవత్సరములలో నొకటి. అ. స్త్రీ. విజయ అనులత.

ఆనందకము నం. విశే. (అ. టికా. అ.) ఆనందింపఁ జేయునది.

ఆనందథువు నం. వి. ఉ. పుం. ఆనందము.

ఆనందనము నం. విశే. (అ. ఈ. అ.) ఆనందింపఁ జేయునది, వి. అ. న. 1. సంతోషపెట్టుట. 2. (బంధు మిత్త్రాదులను) కుశలప్రశ్నములచే సంతోష పెట్టుట.

ఆనందభుజుఁడు నం. వి. జ్. పుం. సుషుప్త్యవస్థలోనున్న జీవుఁడు. (వీనికి ప్రాజ్ఞుఁడని పేరు.)

ఆనందభైరవి నం. వి. ఈ. స్త్రీ. 1. పార్వతి. 2. (సంగీత) రాగభేదము. 3. ఒకానొక యౌషధము.

ఆనందమయకోశము నం. వి. అ. పుం. (వేదాంత) పంచకోశములందు అయిదవకోశము, అవిద్యాస్వరూపమగు కారణశరీరము. (అన్నమయము, ప్రాణమయము, మనోమయము, విజ్ఞానమయము, ఆనందమయము – అని కోశము లైదు.)

ఆనందమయము నం. విశే. (అ. ఈ. అ.) అధికమగు ఆనందము కలది. 2. ఆనందవికారము.

ఆనందము నం. వి. అ. పుం. సంతోషము, సుఖము.

ఆనందయిత నం. విశే. (ఋ. త్రీ. ఋ.) ఆనందింపఁ జేయువాఁడు.

ఆనందయితవ్యము నం. విశే. (అ. అ. అ.) ఆనందింపఁ జేయఁదగినది.

ఆనందవనము నం. వి. అ. న. కాశి.

ఉ....ఆనందవనానుభావకథనంబున... కాశీ. 1. 8. (ఇట్లే ఆనందకాననము, ఆనందవిపినము, మొ. కాశీ. 7. 151, 3. 101.)

ఆనంది నం. విశే. (న్. నీ. న్.) 1. ఆనందము కలవాఁడు. 2. ఆనందము కలిగించువాఁడు.

ఆనందించు నం. అ. క్రి. సంతోషించు.

ఉ. రా. 1. 74.

స. క్రి. 1. ఆనందింపఁ జేయు, సంతోషపెట్టు.

సీ. రోదసీకుహరంబు రుచిరాంశుతతిఁ జేసి యర్కుండు వెలిఁగించునట్టు లమృత, సందోహ నిష్యందచంద్రికఁ జేసి శీతాంశుఁ డానందించునట్లు...భార. సభా. 2. 6.

2. అభినందించు. కొనియాడు, స్తుతించు.

మ. హరియై పాదశిరంబు సాదిమెయి జాత్యశ్వోత్తమాంగంబుఁ గూడ రణోర్విన్ రఘునాథ శౌరి యసిఁ జెండన్ దివ్యమందార వృష్టి రహిం బ్రాణయుతంబులై గగనవాటం బర్వ గంధర్వ కిన్నర రూపంబులు దాల్చి సారె కవి యానందించుఁ దచ్ఛౌర్యమున్. వసు. 1. 70.

ఆనందితుఁడు నం. విశే. (అ. ఆ. అ.) 1. సంతోషము కలవాఁడు. 2. సంతోషపెట్టఁబడినవాఁడు.

ఆనకట్ట వి. (క. అణెకట్టె. త. అణైక్కట్టు.) ఏటి యడ్డకట్ట.

ఆనకదుందుభి నం. వి. ఇ. పుం. వసుదేవుఁడు, కృష్ణునితండ్రి. ఇ. ఈ. స్త్రీ. పెద్దభక్క.

ఆనకము సం. విణ. (అ. ఇకా. అ.) 1. బ్రదికించునది, జీవింపఁ జేయునది. 2. ఉత్సాహపెట్టునది. వి. అ. పుం. 1. పటహము, తప్పెట. 2. మద్దెల. 3. భేరి. 4. ఉఱిమెడుమబ్బు.

ఆనడుహము సం. విణ. (అ. ఈ. అ.) ఎద్దునకు సంబంధించినది (పేఁడ, తోలు, మొ.)

ఆనతి వి. (సం. ఆజ్ఞప్తిః. ప్రా. అణత్తి. క. ఆణతి. త. ఆణై.) ఆజ్ఞ, సెలవు.

క. నావుడు భూసురుఁ డిట్లను, దేవర యాన
తియు నస్మదీయ నియమమును, భావించి
యుభయసమ్మతి. గావించునుపాయ మొకటి
గాంచితి వినుఁడీ. విక్ర. 1. 154.

జ. ఆనతిచ్చు.

ఆనతి సం. వి. ఇ. స్త్రీ. 1. వంగుట. 2. అడఁకువ నమ్రత. 3. మ్రొక్కు.

ఆనతి(తియి)చ్చు స. క్రి. (ఆనతి, సెలవిచ్చు, (గొప్పవారు తక్కువవారికి) చెప్పు.

సీ. ...పోతలో వృత్రుఁ జంప నుపాయ మెయ్య
దియొ మాకానతిమ్మన... భా.ఆ. 8. 2.

క. ఏది కరణీయ మీశ ద,యాదృష్టిని మమ్ముఁ
జూచి యానతియీవే. భార. శాం. 6. 403.

సీ. క్రమమున నిది సమస్తము నీకుఁ దెలిపెదనని
భగవద్గీత లానతిచ్చి. పరమ 5. 189.

(ఇట 'ఉపదేశించి' అని తాత్పర్యము.)

ఆనతుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. వంగినవాఁడు. 2. వినయవంతుఁడు. 3. మ్రొక్కినవాఁడు.

ఆనద్ధము సం. విణ. (అ. ఆ. అ.) కట్టఁబడినది, బద్ధము (కేశభూషణాదికము.) వి. అ. న. చర్మము ముఖమునఁ గట్టఁబడినతప్పెట మద్దెల మొదలగు వాద్యము.

ఆననము సం. వి. అ. న. 1. మొగము. 2. నోరు.

ఆనపత్యము సం. వి. అ. న. అపత్యములేమి, గొడ్డుఁదనము.

ఆనపెట్టు స. క్రి. (√ఆన) ఆజ్ఞచేయు, ఆజ్ఞాపించు.

సీ. గగనస్థల భ్రమద్గ్రహచంద్రసూర్యుల వో
పోకు మందు బిట్టానపెట్టి. ప్రబోధ. 3. 38.

ఆనపొడుచు స. క్రి. (√ఆన) ఆజ్ఞపెట్టు, ఆజ్ఞాపించు.

క. నిలువ కటు పోవుచున్నా, రవికుంతల చెలుల
నేల యానపొడిచె దేఁ, తెలికాఁడఁ గానె
యని పైఁదలిచెవిలోఁ తెక్కుచెక్కుఁ
దార్కొనఁ బలికెన్. ప్రభా. 5. 89.

ఆనమనము సం. వి. అ. న. 1. ఆనతి, వంగుట. 2. చక్కఁగా మ్రొగ్గుట. 3. వంచుట.

ఆనమనీయము సం. - ఆనమ్యము.

ఆనమితము సం. విణ. (అ. ఆ. అ.) 1. వంపఁబడినది. 2. నమ్రముగాఁ జేయఁబడినది.

ఆనము సం. వి. అ. పుం. ఉచ్ఛ్వాసము, లోపలి ప్రాణవాయువును నాసికమూలమున వెలిఁ బుచ్చుట,

ఆనమ్యము సం. విణ. (అ. ఆ. అ.) వంపఁదగినది.

ఆనమ్రము సం. విణ. (అ. ఆ. అ.) 1. కొంచెము వంగినది. 2. మిక్కిలివంగినది. 3. మ్రొక్కినది.

ఆనయనము సం. వి. అ. న. - ఆనయము.

ఆనయము సం. వి. అ. పుం. 1. తెచ్చుట. 2. ఉపనయన సంస్కారము.

ఆనయించు సం. స. క్రి. 1. తెచ్చు. 2. తెప్పించు.

ఉ. రాజులఁ బిల్వఁ బంపుము ధరాసురసంఘము
నామతింపు వే, రోజ నుదాత్తయజ్ఞగృహ
యూపతతుల్ సమకట్టఁ బంపు వి,భ్రాజిత
భక్ష్యభోజ్య విధిభవ్యపదార్థము లానయింపు
ము, వ్యాజవిభూతిమై నమరవల్లభుచాడ్పునఁ
జేయు జన్నముల్ భార. అర. 6. 70.

ఆనర్తము విణ. వి. అ. పుం. 1. నర్తనశాల; నాట్యరంగము. 2. యుద్ధము. 3. ఒకదేశము. (ఇదియే సౌరాష్ట్రము. దీని రాజధాని ద్వారక.)

ఆనర్తుఁడు సం. విణ. (అ. ఆ. అ.) నర్తకుఁడు.

ఆనర్థక్యము సం. వి. అ. న. 1. నిష్ప్రయోజనత్వము, వ్యర్థత, ఉపయోగములేమి. 2. అర్థము లేకపోవుట.

ఆనవాలు¹-ఆనాలు. వి. (ఆన+పాలు. శ. ర.) ఇగురఁ గాఁచినపాలు.

సీ. అష్టావశిష్టంబు లానవా లొకకొన్ని చక్కెర
పావకా లొక్కకొన్ని. నార. 8. 105.

సీ. అమృతరసోపమం బైనకమ్మనియానవాల పాయసము జంబాల మయ్యె. నైష. 6. 124. విక్ర. 4. 188.

ఆనవాలు² వి. (త. అడియాళం.) అడియాలము, గుఱుతు.

సీ. అద్దేవిఁ గని యతం డట్ల చెప్పిన మునివల్లభ నా కానవాలు దెమ్ము, నృపుపాల వనియె నన్నెలఁత. ..భార. అశ్వ. 3. 95.

జ. ఆనవాలుపట్టు.

ఆనవాలుపట్టు స. క్రి. (√ఆనవాలు²) గుర్తించు, చిహ్నములచే తెలిసికొను.

(వ్యవ) స్వరమునుబట్టి వానిని ఆనవాలు పట్టినాఁడు.

ఆనాయము సం. వి. అ. పుం. జాలము, చేఁపలవల.

ఆనాయి సం. విణ. (న్. నీ. న్.) తెచ్చువాఁడు. వి. న్. పుం. ధీవరుఁడు, జాలరి.

ఆనాయ్యము సం. వి. అ. పుం. గార్హపత్యము నుండి తీసికొనిరాఁబడిన దక్షిణాగ్ని.

ఆనాలు—ఆనవాలు.

మ. కలమాన్నంబు ఘృతంబుఁ బాయసము శాకవ్రాతముల్ పిండివం, టలుఁ బాల్ తేనియ జున్ను వెన్న యిడి యానాలుక్కెరల్ చక్కెరల్, ఫలముల్ పానకముల్ రసాయనము లంబ ళ్లూరుఁబిండ్లూరుఁగా, యలు బజ్జుల్దధిపిండఖండములు నం దావిర్భవించెన్ దగన్. రాజ. చ. 2. 127.

ఆనాహము సం. వి. అ. పుం. 1. బంధము, కట్టు. 2. రోగవిశేషము. (ఇందుమలమూత్రనిరోధము గలుగును.) 3. (వస్త్రాదుల) నిడివి, దైర్ఘ్యము.

ఆనాహికము సం. విణ. (అ. ఈ. అ.) ఆనాహరోగమును (మలమూత్రబంధమును) శమింపఁజేయునది,

ఆనిక వి. (√ఆను—త. ఆనికె.) ఆధారము, ప్రాపు, ఊఁత.

చ. ...నుమగబ్బిగుబ్బకవఁ బుట్టెడు రాయిడి కావలగ్నమున్, జడియఁగనీక యానిక యొసంగిన నీలశలాకపోలికన్, బడఁతుకరోమరాజి కనుపండువు నిచ్చు జనంబుచూడ్కికిన్. చం. రా. 3. 86.

ఆనిలము సం. విణ. (అ. ఈ. అ.) 1. వాయుసంబంధమైనది. 2. వాయుదేవతాకమైనది. (హవిరాది)

ఆనిలి సం. వి. అ. పుం. 1. హనుమంతుఁడు. 2. భీముఁడు. ఈ. స్త్రీ. స్వాతీనక్షత్రము.

ఆనీతము సం. విణ. (అ. ఆ. అ.) తేఁబడినది, తీసికొనిరాఁబడినది.

ఆనీతి సం. వి. ఇ. స్త్రీ.—ఆనయము.

ఆను స. క్రి. (క. ఆను. త. ఆనై.) 1. అంటు, తాఁకు.

సీ. వెడఁదకన్నొడఁకు లానెడివీనుఁగవ గ్రమ్మి ముత్తెలచౌకట్లు మురువుమించ. ఇందు. 1. 20.

సీ. తెలిదమ్మికంటివాతెఱ యాన ముం దెంత పెనువంతఁ గుందెనో పిల్లఁగ్రోవి. నీలా. 3. 109.

2. గ్రహించు, పట్టుకొను.

క. ...కైకొనుఁ,డని ఫణము లొసంగి పుచ్చమానె సురలతోన్. దశా. 2. 192.

3. పొందు.

క. మానుఁ డని చాల నెంజిలి, యానెదుగా తల్లిదోన మన కిటు బలిమిన్, బోనీక పట్టి పెనఁగిన,వానిన్ మఱియేమి సేయవలయుం జెపుమా. సారంగ. 3. 59.

4. వహించు, మోయు.

గీ. ఇటులఁ బెకలించి కరములకెత్తి మిగుల, సంభ్రమమున సురాసురుల్ శైలమాని, పట్టఁజాలక.... దశా. 2. 172.

సీ. చలము వచ్చినఁ జొత్తు జలరాశిలోనైన నగము పైఁబడినను నానుకొందు. ఉ. హరిశ్చ. 2. 71.

5. ఆశ్రయముగాఁ జేసికొను, ఆశ్రయించు.

మ. వనజం బానెడితేఁటి యవ్యకుసుమాపానం బపేక్షించునే. భాగ. 9. 529.

6. ఆక్రమించు, క్రమ్ము.

సీ. ప్రతిసాగరంబులై భద్రేభకర్ణప్రసవన్మదాంబువులు భువనము లాన. దశా. 2. 56. వసు. 2. 74.

7. అదుము,

క. నాన యిటు లేమిటికి నలి,నానన కెమ్మోవి పంట నానఁగ నిడి న, న్నానవవిల్తునిచెయువుల,నానందింపఁగ నొనర్చి యలరింపఁగదే. రసిక. 5. 169.

8 అణఁచు.

ఉ. ఆనగరాజభేదియును నానఁగ రానిమనోరథంబుతో, మానిని నాత్మ నిల్పి ధృతి మాని.... నలినాననయేఁగినజాడ నేఁగుచున్. వసు. 3. 79.

ఉ. ఆనఁగ రానికోపమున నప్పుడు కాంతుని ధిక్కరించుచో...నఁస. 2. 47.

9. అడ్డగించు, నిరోధించు.

(అర్జునుఁడు సుభద్రను దీసికొనిపోవుచు నెదిరించిన వీరులతో ననినమాట.)

క. అనుటయు నేమీ కనినం, గనకుండిన నానఁ బూనఁగలరా మీరల్, మనవలసిన నీ మాటలఁ,బనిలేదు చనుం డటంచుఁ బైఁబడి రాఁగన్. విజ. వి. 3. 149.

సీ. చిల్కవల్కులు గాఁడి జీవంబు వెడలుచో నంగుళంబుల వీను లాని యాని. కవిక. 3. 92.

(ఇట 'మూయు' అని భావము.)

10. సహించు, ఓర్చు.

ఉ. సూనశరాస నీశరము నొచ్చినధాతకు నీమహోత్కరం, బానక రౌప్యభూధరగుహాగృహ మీఁగిన శూలికిం ద్వదీ,యానఘ శౌర్యశక్తి హృదయంబునఁ బూనురమావిలాసికిన్, మానదువో రజంబును దమంబును సాత్త్వికముం గ్రమంబునన్. వసు. 3. 175.

11. ఆస్వాదించు, అనుభవించు.

(క) మూర్కొను, ఆఘ్రాణించు.

చ. జలధి మథింపఁ జిక్కి మధుపారత మానుటఁ జావు దక్కి...మనుచ. 5. 52.

(చ) చవిచూచు.

సీ. విరిబోఁడిచీనిచక్కెర మోవిరుచు లాన వలవదే నాలుక గలుగుఫలము. దశా. 2. 307.

(ట) విను.

చ....అ,మరుకథ లానుకర్ణములు కర్ణములై విలసిల్లుఁబో భువిన్. భాగ. 10. ఉ. 963.

సీ. పరశివస్తుతి కథాభాషలు వినువీను లానునే కుంచెన లాడుపలుకు,లు. కాశి. 4. 39.

12. త్రాగు.

ఉ. అక్కట యేను వేడ్కపడి యానెడునానవ మద్ధిఁ దేరఁగా. భార. విరా. 2. 98.

ఉ. అంకముఁ జేరి శైలతనయాస్తనదుగ్ధము లాను వేళ...మనుచ. 1. 4.

13. తిను, భక్షించు.

క. కరికచ్ఛపముల పెన్నె,త్తురుఁ గండలుఁ గ్రొవ్వు మెదడుఁ దుష్టిగఁ బక్షు,ల్వరుఁ డాని...భార. అను. 1. 247.

పంచచా. పలాసి డాసి రాజుఁ జూచి పల్కె నోరి నోరి కీ,లాలానఁ బెన్పొలాన లేకపోవ నీవు దోఁచితా. మనుచ. 4. 98.

అ. క్రి. 1. మోచు, అంటు; నిలిచియుండు.

(వ్యవ) ఆబల్లకోళ్లు భూమిమీఁద సరిగా ఆన లేదు. వాని కొకచోటను గాలు ఆనదు.

2. గోచరమగు, కనఁబడు.

(వ్యవ) చిన్న అక్షరములు నాకు బాగుగా ఆనుటలేదు.

3. నచ్చు. ఇష్టమగు.

(వ్యవ) వానికంటి కీవస్తువు ఆనివది.

బరువాను — భారమగు.

ఉ....ర, త్నాంకితహార ముంప బరువానునొ బిడ్డకి వేలకర్కశా,లంకృతు లంచు... వసు. 3. 87.

(వ్యవ) అంతదూరము వానికి దృష్టి ఆవదు. వృద్ధులకు దృష్టి ఆవదు.

జ. ఆనిక, ఆనుకట్టు, ఆనుకొను, ఆనుడుబిల్ల, ఆనువు.

ఆనుకంట్లము వి. ఒక విధమగు సంచి.

చ. తణగము లానుకంట్లములు తండిగము ల్సల
కల్ దెడల్ కుతూ,గణములు చెక్కు గుంపు
లిడిగంబులు పంజులు...హంస. 5. 97.

ఆనుక(గ)ఱ్ఱ వి. (√ఆను) ఊఁతకఱ్ఱ. చెన్నబ. 2. 209.

ఆనుకూలికము సం. విశే. (అ. ఈ. అ.) అనుకూలముగా నుండునది.

ఆనుకూల్యము సం. వి. అ. న. అనుకూలముగా నుండుట, తగి యుండుట, ఒద్దిక.

ఆనుకొను స. క్రి. (√ఆను) 1. ఆధారము చేసికొను.

(వ్యవ) నన్ను ఆనుకొని కూర్చున్నావు. వాఁడు కఱ్ఱ ఆనుకొని నడచుచున్నాఁడు.

2. అంటియుండు, చేరియుండు.

(వ్యవ) అడవిని ఆనుకొన్న చేలు.

ఆనుగతికము సం. విశే. (అ. ఈ. అ.) అనుగతి వలనఁ గలుగునది, అనుసరణమువలనఁ గలుగునది.

ఆనుగత్యము సం. వి. అ. న.-అనుగతుని భావము-అనుగమనము చేయుట, అనుసరించుట, వెంబడించుట.

ఆనుగము-ఆనుగు వి. సొఱ, అలాబువు (వ్యు.వి.)

గీ. శ్రాద్ధకర్మంబునందు వర్జ్యములు వినుము,
పెండలంబును దోస పలాండు వుల్లి,యాను
గమ్మింగు వలసందియలు విచార, సార
ప్రత్యక్షలవణమసూరములును. మార్క.
8. 208. భార. అను. 8. 189.

ఆనుగు – ఆనుగము (వ్యు. వి.) (చి. ని. శ్రౌ. శ. ర.)

ఆనుగుణ్యము సం. వి. అ. న. అనుగుణముగా నుండుట, తగియుండుట, ఆనుకూల్యము.

ఆనుడువిల్లు వి. (√ఆను) ఒఱగుదిండు, గభోళి.

ఆనునాసిక్యము సం. వి. అ. న. అనునాసికధర్మము, ముక్కుతోఁ బలుకుట.

ఆనుపదికుఁడు సం. విశే. (అ. ఈ. అ.) వెంబడించువాఁడు.

ఆనుపూర్వి సం. వి. ఈ. స్త్రీ – ఆనుపూర్వ్యము.

ఆనుపూర్వ్యము సం. వి. అ. న. అనుక్రమము, మొదటినుండి వచ్చుక్రమము, పరిపాటి.

ఆనుమానికము సం. విశే. (అ. ఈ. అ.) ఊహచేఁ గలిగినది, అనుమానప్రమాణమువలన ప్రాప్తమైనది, అనుమితము.

ఆనుయాత్రికుఁడు సం. విశే. (అ. ఈ. అ.) అనుచరుఁడు, వెంటఁ బోవువాఁడు.

ఆనులోమికము సం. విశే. (అ. ఈ. అ.) 1. క్రమమును అనుసరించి ఉండునది. 2. అనుకూలమైనది.

ఆనులోమ్యము సం. వి. అ. న. 1. అనుక్రమము, యుక్తక్రమము, 2. ఆనుకూల్యము.

ఆనువు – ఆనిక. (√ఆను)

ఉ. ఇవ్విధంబునం గ్రొవ్వునఁ...జానువునాను
వున నదిమియుం గదిమియు ... ఉ. హరి.
6. 108.

ఆనువేశ్యుఁడు సం. వి. అ. పుం. ప్రాతివేశ్యునికి (ప్రక్కయింటివానికి) ప్రక్కయింట వసించువాఁడు.

ఆనుశాసనికము సం. విశే. (అ. ఈ. అ.) అనుశాసించుటకుఁ దగినది (నీతివాక్యాది).

ఆనుశ్రవికము సం. విశే. (అ. ఈ. అ.) 1. వినికివలన పరంపరగా వచ్చినది. 2. వేదమునందు విధింపఁబడినది (కర్మసముదాయము.).

ఆనుశ్రావికము సం – ఆనుశ్రవికము.

ఆనుషంగికము సం. విశే. (అ. ఈ. అ.) – అనుషంగమువలనఁ గలిగినది – ప్రసంగవశమున వచ్చినది. అప్రధానము.

ఆనుష్టుభము సం. విశే. (అ. ఈ. అ.) అనుష్టుప్ఛందస్సు గలది (మంత్రాది). వి. అ. న. అనుష్టుప్ఛందస్సు.

ఆనూపము సం. విశే. (అ. ఈ. అ.) 1. అనూపమునఁ బుట్టినది, చెమ్మనేలఁ బుట్టినది. 2. చెమ్మనేల నుండునది. (ఎనుపోతు, మొ.)

ఆనృణ్యము సం. వి. అ. న – అనృణుని భావము-ఋణములేమి, అప్పు లేకుండుట.

ఆనృతుఁడు సం. విశే. (అ. ఈ. అ.) అనృతము లాడువాఁడు, అసత్య మాడుస్వభావము గలవాఁడు, కల్లరీఁడు.

ఆనృశంస్యము సం. వి. అ. న. అక్రూరభావము, నిష్ఠురత్వములేమి.

ఆనె(నియ) వి. దద్రురోగము, దద్దురు. ఆం. భా. 2. 181.

ఆనేత సం. విశే. (ఋ. త్రీ. ఋ.) తెచ్చువాఁడు.

ఆనేతవ్యము సం – ఆనేయము.

ఆనేయము సం. విశే. (అ. ఆ. అ.) తేఁదగినది.

ఆనైశ్వర్యము సం. వి. అ. న. ఐశ్వర్యము లేమి, ఆధిపత్యము లేమి.

ఆన్నము సం. విశే. (అ. ఆ. అ.) అన్నము పొందినది, అన్నమును సంపాదించుకొన్నది (అ. ఈ. అ.) అన్నమునకు సంబంధించినది.

ఆన్వయికుఁడు సం. విశే. (అ. ఈ. అ.) ప్రశస్తకులమందుఁ బుట్టినవాఁడు.

ఆన్వాహికము సం. విశే. (అ. ఈ. అ.) ప్రతి దినమును చేయఁదగినది (పాకాది).

ఆన్వీక్షకి సం – ఆన్వీక్షికి.

ఆన్వీక్షికి సం. వి. ఈ. స్త్రీ - పర్యాలోచన ప్రయోజనముగాఁ గలది - న్యాయవైశేషిక రూపమైన తర్కవిద్య.

ఆన్వీపికము సం. విశే. (అ. ఈ. అ.) అనుకూలముగా నుండునది.

ఆపకుఁడు సం. విశే. (అ. ఈ. అ.) పొందువాఁడు, పడయువాఁడు.

ఆపక్వము సం విశే. (అ. ఆ. అ.) అర్ధపక్వము. (కొంచెము పండినది, కొంచెము ఉడికినది.) వి. అ. న. అభ్యూషము, గుగ్గిళ్లు.

ఆపగ సం. వి. ఆ. స్త్రీ. నది, ఏఱు.

ఆపగేయుఁడు సం. వి. అ. పుం. గాంగేయుఁడు, భీష్ముఁడు.

ఆపణము సం. వి. అ. పుం. 1. అంగడి, దుకాణము. 2. హట్టము, బజారు.

ఆపణికము సం. విశే. (అ. ఈ. అ.) 1. అంగడివలన వచ్చినది. 2. ఆపణమునకు విహితమైన ధర్మములు గలది. వి. అ. న. రాజగ్రాహ్యమగు అంగడిపన్ను.

ఆపణికుఁడు సం. వి. అ. పుం. వణిజుఁడు, బేహారి.

ఆపతనము సం. వి. అ. న. 1. ఆగమనము, రాక. 2. జ్ఞానము, ఎఱుక. 3. ప్రాప్తి, సంభవము.

ఆపతికము సం. విశే. (అ. ఆ. అ.) దైవాయత్తము దైవవశమున వచ్చినది. వి. అ. పుం. శ్యేనము, డేగ.

ఆపతితము సం. విశే. (అ. ఆ. అ.) హఠాత్తుగా వచ్చినది, దైవవశమున వచ్చినది.

ఆపత్కల్పము సం. వి. అ. పుం. ఆపత్కాలమందు ననుష్ఠింపఁదగువిధి.

ఆపత్తి సం. వి. ఇ. స్త్రీ. 1. ఆపద, ఇడుమ. 2. (అర్థాదుల) సిద్ధి, కలుగుట. 3. (తర్క) అయథార్థ జ్ఞానవిశేషము, తర్కము.

ఆపత్తు సం. వి. ద్. స్త్రీ. విపత్తు, ఇడుమ.

ఆపద సం. వి. ద్. ఆ. స్త్రీ – ఆపత్తు. (వాచ. విల్యమ్సు.)

క. ఆపదఁగడవం బెట్టఁగ... భార. ఉద్యో. 3. 6.

ఆపద్ధర్మము సం. వి. అ. పుం. ఆపదయందు అనుష్ఠింపఁ దగినధర్మము.

ఆపనము సం. వి. అ. న. 1. ప్రాప్తి, లభించుట. 2. మరిచము, మిరియము.

ఆపనికము సం. వి. అ. న. ఇంద్రనీలమణి.

ఆపనికుఁడు సం. వి. అ. పుం. కిరాతుఁడు.

ఆపన్నము సం. విశే. (అ. ఆ. అ.) 1. విపత్తునొందినది. 2. ప్రాప్తము, లభించినది. 3. కలిగినది, సంభవించినది.

ఆపన్నసత్త్వ సం. వి. ఆ. స్త్రీ - లోపల ప్రాణి గలది - గర్భిణి, చూలాలు.

ఆపమిత్యకము సం. విశే. (అ. ఇకా. అ.) ఒక వస్తువు నిచ్చి మాఱుగాఁ బుచ్చుకొనఁబడినది, కుదువ యిచ్చి తెచ్చినది. (వస్తువు - రం. ని.)

ఆపము సం. వి. అ. న. జలసమూహము.

ఆపయిత సం. విశే. (ఋ. త్రీ. ఋ.) పొందించువాఁడు, సమకూర్చువాఁడు.

ఆపరాహ్ణికము సం. విశే. (అ. ఈ. అ.) అపరాహ్ణమందు అగునది.

ఆపసోపాలు వి. బ. జ్వరాదికాపకృతమగుబాధలు. (వ్యవ) జ్వరముచేవానికి ఆపసోపాలు ఎక్కువైనవి. అధికముగా తిని వాఁడాపసోపాలు పడుచున్నాఁడు.

ఆపస్సు సం. వి. స్. న. 1. నీరు. (బ్రువతేకత మేఽపినపుంసకమాపః. బాలమనోరమ.) 2. కర్మము.

ఆపాంగ్యము సం. విణ. (అ. ఆ. అ.) కడకన్నులకు పెట్టునది. (కాటుక)

ఆపాకము సం. వి. అ. పుం. 1. కుమ్మరి ఆవము. 2. కొంచెమగు పాకము. 4. చక్కని పాకము. 4. పుటపాకము, ఔషధములు పుటము పెట్టి వండుట.

ఆపాతము సం. వి. అ. పుం. 1. హఠాత్తుగాఁ బైఁబడుట. 2. క్రిందికి దిగుట, 3. ఆకస్మికమైన రాక, అతర్కితాగమనము. 4. సంభవించుట. 6. పడుట. 6. ఉపక్రమము, మొదలు. 7. అప్పుడు, తత్కాలము.

శ్లో: ఆపాతరమ్యావిషయాఃపర్యంతపరితాపినః.
సం. కిరా. 11. 12.

ఆపాతి సం. విణ. (న్. నీ. న్.) 1. పడునది. 2. దిగునది. 3. సంభవించునది, కలుగునది. 4. పైఁబడునది, మార్కొనునది.

ఆపాదకము సం. విణ. (అ. దికా. అ.) కలిగించునది.

ఆపాదనము సం. వి. అ. న. 1. ఉత్పాదనము, కలిగించుట. 2. సంపాదనము.

ఆపాదము సం. వి. అ. పుం. 1. ప్రాప్తి, పొందుట. 2. ఆగతి, రాక. అవ్య. అ. న. 1. పాదము మొదలుకొని. 2. పాదములవఱకు.

ఆపాదించు సం. స. క్రి. 1. కలుగఁ జేయు, కలిగించు.

క. అందుండుట పరమసుఖము నాపాదించుఁ.
మార్క. 3. 250.

2. చేయు, ఒనరించు.

శా. ...భారతియు నేపుణ్యాత్మువంశ స్తవం,
బాపాదించి కృతార్థయయ్యె...వసు.1.28.

3 ఉపపాదించు, తెలుపు, ఎఱిఁగించు.

క. అలరెడువ్యంగ్యం బశేష మాపాదింతున్
నరస. 2. 105.

క...భ్రాంతిమ, దలంకరణ మయ్యె దీని నాపా
దింతున్. నరస. 5. 56.

ఆపాదితము సం. విణ. (అ. ఆ. అ.) 1. కలిగింపఁబడినది. 2. సంపాదింపఁబడినది.

ఆపాదిల్లు సం. అ. క్రి. కలుగు. (శ. ర.)

ఆపానకము సం — ఆపానము.
(అనేకులు గూడి కల్లు త్రాగుట,)
'ఆపానక ముత్సవః' కాదం. (వాచ)

ఆపానము సం. వి. అ. న. 1. అనేకులు గూడి కల్లు త్రాగుట. 2. కల్లుదుకాణము.

ఆపాయి సం విణ. (న్. నీ. న్) కల్లు త్రాగువాఁడు.

ఆపాలి సం. వి. ఇ. పుం. పేను, యూకము.

ఆపింజరము సం. విణ. (అ. ఆ. అ.) ఇంచుక యెఱుపును పసుపును గలిసినరంగు గలది. వి. అ. న. 1. బంగారు. 2. ఇంచుక యెఱుపును పసుపును గలసినరంగు.

ఆపితము సం. విణ. (అ. ఆ అ.) పొందింపఁ బడినది.

ఆపీడ సం. వి. ఆ. స్త్రీ. చక్కఁగా (కాళ్లమున్నగునవి) పిసుకుట.

ఆపీడనము సం. వి. అ. న. 1. నలుపుట, పిసుకుట. 2. బిగించుట. 3. బాధించుట.

ఆపీడము సం. విణ. (అ. ఆ. అ.) 1. నొప్పించునది. 2. నొక్కునది. వి. అ. పుం. 1. నలఁగుడు 2. సిగనిడిన పూలదండ. 3. శిరోభూషణము 4. గోడబయటికి వచ్చినగృహదారు విశేషము.

ఆపీడితము సం. విణ. (అ. ఆ. అ.) 1. నలుపఁబడినది. 2. రుద్ధఁబడినది, క్షోభఁబడినది. 3. పీడింపఁబడినది, బాధింపఁబడినది. 4. పూలదండచే అలంకరింపఁబడినది (శిరస్సు.).

ఆపీతము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఇంచుకపసుపు వన్నెగలది. 2. పసుపువన్నె గలది. 3. త్రాగఁ

బడినది. వి. అ. పుం. 1. ఇంచుక పసుపువన్నె. 2. పసుపువన్నె. న. మాక్షికధాతువు.

ఆపీనము సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి బలిసినది. వి. అ. పుం కూపము, నూయి. న. పొదుఁగు.

ఆపూపికము సం. విణ. (అ. ఈ. అ.) అపూపముల కుపయోగించునది. (బెల్లము, మొ.) వి. అ. న. అపూపముల సమూహము.

ఆపూపికుఁడు సం. విణ. (అ. ఈ. అ.) 1. పిండివంట చేయువాఁడు, భక్ష్యకారుఁడు. 2. పిండివంటలు తినెడిస్వభావము గలవాఁడు; పిండివంటలు తిన నిష్టపడువాఁడు. 2. పిండివంటలమ్మువాఁడు.

ఆపూరణము సం. విణ. (అ. ఈ. అ.) చక్కఁగా పూరంచునది, అంతట నిండించునది. వి. అ. న. అంతటను నిండించుట, పూరించుట.

ఆపూరము సం. వి. అ. పుం. 1. జలాది ప్రవాహము, వెల్లువ. 2. అంతటను నిండించుట. 3. ఇంచుక నిండించుట.

ఆపూరితము సం. విణ. (అ. ఆ. అ.) నిండింపఁ బడినది.

ఆపూర్ణము సం. విణ. (అ. ఆ. అ.) నిండినది.

ఆపూర్తి సం. వి. ఇ. స్త్రీ. 1. నిండుట. 2. సమృద్ధి. 3. తనివి, తృప్తి.

ఆపూర్యమాణము సం. విణ. (అ. ఆ. అ.) చక్కఁగా నింపఁబడుచున్నది.

ఆపూషము సం. వి. అ. న. తగరము.

ఆపృచ్ఛ సం. వి. ఆ. స్త్రీ. 1. జిజ్ఞాస, తెలిసికొననిచ్ఛ. 2. ఆభాషణము, మాటలాడుట. 3. బంధు మిత్రాదులు వచ్చినపుడు చేయుస్వాగతము, కుశల ప్రశ్నము. 4 వీడ్కొలుపునప్పుడు బంధుమిత్రాదులను ఆలింగనాదులచే ఆనందపఱచుట. 5. యాత్రాదులందు బంధువులు మొదలగువారి యనుజ్ఞ పడయుట, వీడ్కొనుట.

ఆపె — ఆయప న. వి. (ఆ+అప్ప) ఆమె.

ఆపోక వి. (√ఆపోవు) ఆపోవుట, తృప్తిపొందుట.

ఆపోక్లిమము సం. వి. అ. న. (జ్యోతి) లగ్నమునకు తృతీయషష్ఠనవమద్వాదశస్థానములు.

శ్లో. తృతీయం షష్ఠనవమమంత్యం చాపోక్లిమం
విదుః (వాచ)

ఆపోమయము సం. విణ. (అ. ఈ. అ.) 2. జలవికారము. 2. జలప్రచురము, ఎక్కువజలము కలది.

ఆపోవు అ. క్రి. (అదట+పోవు — అని శ. ర.) తృప్తిపొందు.

క. శ్రీపతి కడు నెయ్యంబున, నాపోవక పార్థు
నొద్ద నారాత్రి ప్రియా,లాపములఁ దగిలి
యుండెను....భార. ఆది. 8. 172, ఉద్యో. 2. 32.

మత్త...ఆ, పోవఁ గ్రోలె వధూకథామృత
పూరముఁ దెవిదోయిటఁ. రామా. 7. 18.

ఉ....ఆ,పోయి...విప్ర. 2. 20.

జ. ఆపోక.

ఆపోశనము సం. వి. అ. న. భోజనాదియందును భోజనాంతమందును పుడిసిట జలము పోసికొని మంత్రపూర్వకముగాఁ బుచ్చుకొనుట; అట్లు పుచ్చుకొనుజలము.

గీ. ఎత్త నేటి కాపోశనం బెంగిలికిని. రామలిం.
60.

క. అని యఱచేత నె యాపో,శనముం బట్టుకొని
యున్న చలమరిఁ గని ..భోజరా. 6. 193.

గీ. పోసిరా యెల్ల వారి కాపోశనములు, నార
గింపుఁడు తెందు మీ కమృతమస్తు. భీమ. 2.
137.

ఆపోశనముగొను మి. స. క్రి. (√ఆపోశనము)

1. ఆపోశనముగాఁ గొను, పుడిసిటతో త్రాగు.

సీ. మించి లోకము నావరించినవిషరాశి నాపో
శనముగొన్న యద్భుతాత్మ. రాఘవ. 3.
54.

2. ఆక్రమించు, వశపఱచుకొను.

వ. పరదేశం బాపోశనంబుగొనం దమకించుతన
బలంబుగలిమిజి యుడిపికొని. భార. విరా.
3. 131.

ఆపోశనించు సం. స. క్రి. ఆపోశనముగాఁ గొను, త్రాగు.

గీ. వార్ధు లాపోశనించె మార్వశితమూఁ,డు.
శ్రీరం. మా. 2. 57.

క. మెలఁగుచు నాపోశనించె మిహికాజలధిన్. ఆము. 5. 102.

ఆపోశానము సం. వి. అ. న – ఆపోశనము.

ఆపోసనము వి. (సం. ఆపోశనమ్. ప్రా. ఆపోసన.) ఆపోశనము. భోజనకాలమందు సమంత్రకముగా పుడిసిటితో నీరు త్రాగుట; త్రాగుట. జ. ఆపోసన మెత్తు.

ఆపోసనమెత్తు స. క్రి. (√ఆపోసనము) ఆపోసనముగాఁ గొను. త్రాగు.

ఉ. ఈసున నేకహేలన మహీసురుఁ డొక్కరుఁ డొక్కవార్ధి యాపోసనమెత్తుచో దిగులు పుట్టి...నైష. 5. 68.

ఆప్త సం. విశే. (ఋ. త్రి. ఋ.) పొందువాఁడు. వి. ఆ. స్త్రీ. జట, జడ.

ఆప్తము సం. విశే. (అ. ఆ. అ.) 1. ప్రాప్తము, పొందఁబడినది. 2. పొందినది. 3. విశ్వాసపాత్రము, నమ్మఁదగినది. 4. యథార్థజ్ఞానము గలది, కలరూపు నెఱిఁగినది. 5. సత్యమైనది. యథార్థము. 6. కుశలము, నేర్పుగలది. 7. సంపూర్ణము, నిండినది. 8. సంబద్ధము, చుట్టఱికము గలది. 9. యుక్తియుక్తమైనది. వి. అ. న. (గణిత) భాగహారము చేయఁగా నేర్పడినసంఖ్య, లబ్ధము.

ఆప్తవాక్కు సం. విశే. (చ్.) యథార్థమైనమాట గలవాఁడు. (మహర్షి, మొ.) వి. చ్. స్త్రీ. 1. ఆప్తునివచనము. 2. యథార్థమైనమాట. 3. వేదము. 4. స్మృతీతిహాసపురాణాది(ఇశ్లే: ఆప్తవచనము, ఆప్తవాక్యము, ఆప్తోక్తి.)

ఆప్తవ్యము సం. విశే. (అ. ఆ. అ.) పొందఁదగినది.

ఆప్తి సం. వి. ఇ. స్త్రీ. 1. పొందుట. 2. సంయోగము; స్త్రీసంయోగము. 3. సంబంధము. 4. లాభము, సంప్రాప్తి. 5. ఆయతి, రాఁబోవుకాలము.

ఆప్తుఁడు సం. విశే. (చూ. ఆప్తము.) వి. అ. పుం. 1. బంధువు. 2. సుహృదుఁడు, హితుఁడు, స్నేహితుఁడు. 3. యథార్థవక్త యగు పురుషుఁడు, విశ్వసనీయ పురుషుఁడు.

ఆప్యము సం. విశే. (అ. ఆ. అ.) 1. జలమయము. 2. జలసంబంధమైనది. 3. పొందఁ దగినది, పడయఁదగినది.

ఆప్యానము సం. విశే. (అ. ఆ. అ.) 1. మిక్కిలి బలిసినది. 2. తనివి నొందినది. వి. అ. న. 1. ప్రీతి. 2. వృద్ధి, బలుపు.

ఆప్యాయకుఁడు సం. విశే. (అ. యికా. అ.) 1. తృప్తిపడువాఁడు; సంతోషపడువాఁడు. 2. వృద్ధినొందువాఁడు. 3. తృప్తిపఱుచువాఁడు. సంతోషపెట్టువాఁడు. 4. పెంచువాఁడు, వృద్ధి నొందించువాఁడు.

ఆప్యాయనము సం. విశే. (అ. ఆ. అ.) 1. బలుపు కలిగించునది. 2. ప్రీతి కలిగించునది; తనివి కలిగించునది. వి. అ. న. 1. వర్ధనము, బలుపు కలిగించుట. 2. ప్రీణనము, సంతోష పెట్టుట; తనుపుట. 3. బలుపు, వృద్ధి. 4. ప్రీతి, తనివి.

ఆప్యాయము సం. వి. అ. పుం. 1. బలియుట, వృద్ధి. 2. తృప్తి, తనివి.

ఆప్యాయి సం. విశే. (న్. నీ. న్.) – ఆప్యాయకుఁడు.

ఆప్యాయిత సం. విశే. (ఋ. త్రి. ఋ.)–ఆప్యాయకుఁడు.

ఆప్యాయితుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. తృప్తి నొందింపఁబడినవాఁడు; సంతోషపెట్టఁ బడినవాఁడు. 2. పెంపఁబడినవాఁడు, బలియఁజేయఁ బడినవాఁడు.

ఆప్రచ్ఛన్నము సం. వి. అ. న. గమనాగమనముల యందు బంధుమిత్త్రాదులను కుశలప్రశ్నాదులచే ఆనందపఱుచుట.

ఆప్రపదము సం. అవ్య. అ. న. పాదాగ్రము వఱకు.

ఆప్రపదీనము సం. విశే. (అ. ఆ. అ.) పాదాగ్రము వఱకు వ్రేలాడునది. (అంగీ, ఆఁడుదాని పావడ, మొ.)

ఆప్లవనము సం. వి. అ. న – ఆప్లవము.

ఆప్లవము సం. వి. అ. పుం. 1. స్నానము, మునుక. 2. నీళ్లు అంతటను చల్లుట.

ఆప్లవవ్రతి సం. వి. న్. పుం. స్నాతకుఁడు, వేదముల నధ్యయనముచేసి దారపరిగ్రహము కొఱకు సమావర్తనస్నానము సలిపి దారలాభమునకుఁ బూర్వము వ్రతవిశేషము నాచరించు ద్విజుఁడు.

ఆప్లావము సం. వి. అ. పుం. 1. స్నానము, మునుః. 2. నీళ్లుచల్లుట, తడుపుట. 3. ముంచుట. 4. వెల్లువ, వఱద.

ఆప్లావితము సం. విణ. (అ. ఆ. అ.) జలాది ప్రవాహముచేత అంతటను వ్యాప్తమైనది.

ఆప్లావ్యము సం. విణ. (అ. ఆ. అ.) స్నానము చేయునది (మనుష్యాది). వి. అ. న. స్నానము.

ఆప్లుతము సం. విణ. (అ. ఆ. అ.) 1. మునిఁగినది. 2. ఆర్ద్రీభూతము, తడిసినది. 3. అభివ్యాప్తము. వి. అ. న. 1. స్నానము. 2. దుముకుట.

ఆప్లుతవ్రతి సం. — ఆప్లవవ్రతి.

ఆప్లుతుఁడు సం. వి. అ. పుం. ఆప్లుతవ్రతి, స్నాతకుఁడు.

ఆప్లుష్టము సం. విణ. (అ. ఆ. అ.) 1. కొంచెము దగ్ధమైనది. 2. పూర్ణముగా దగ్ధమైనది.

ఆఫీనము సం. — ఆఫూకము.

ఆఫూకము సం. వి. అ. న. నల్లమందు, అహిఫేనము.

ఆబ¹ వి. కంటిపాప. ఆం. భా. 2. 143.

ఆబ² వి. అత్యాశ.

(వ్యవ) ఎంత తిన్నను వానికి ఆబ తీఱలేదు, వాఁడు ఆబతో అంతయు వడ్డింపు మనియెను.

ఆబంధనము సం. వి. అ. న. — ఆబంధము.

ఆబంధము సం. వి. అ. పుం. 1. గట్టికట్టు, 2. యోక్త్రము, పలుపు. 3. ప్రేమ. 4. భూషణము.

ఆబద్ధము సం. విణ. (అ. ఆ. అ.) 1. బద్ధము, కట్టఁబడినది; స్థిరముగా నిలుపఁబడినది.

శ్లో. స్యందనాబద్ధదృష్టిషు. సం. రఘు 1. 40.

2. ఏర్పఱుపఁబడినది, రచితము.

వ. ఆబద్ధమండలా తాపసపరిషత్. కాదం.

వి. అ. న. 1. దృఢబంధనము, గట్టికట్టు. 2. భూషణము. 3. యోక్త్రము, పలుపు. 4. ప్రేమ.

ఆబర్హణము సం. వి. అ. న. — ఆబర్హము.

ఆబర్హము సం. విణ. (అ. ఆ. అ.) పెకల్చునది, పెల్లగించునది. వి. అ. పుం. ఉత్పాటనము, పెకల్చుట. 2. హింసించుట.

ఆబర్హితము సం. విణ. (అ. ఆ. అ.) పెకలింపఁబడినది.

ఆబాధ సం. వి. ఆ. స్త్రీ. — ఆబాధము.

ఆబాధము సం. వి. అ. పుం. పీడ, దుఃఖము.

ఆబిడ వ. (ఆ + బిడ్డ.) ఆమె.

చ. ...ఆబిడ మొగ మట్టె కన్గొని కుబేరుని
కూరిమిపట్టి యిట్లనున్. ఉ. రా. 4. 226.

ఆబూతి వి. (సం. అభుక్తిః. ప్రా. అవహుత్తి.) పెనుతిండి.

గీ. తనరు నాభుక్తి యాబూతి యనఁగ...ఆం. భా. . 260.

ఆబూతికాఁడు విణ. తిండిపోతు, భక్షకుఁడు. (శ.ర.)

ఆబ్దము సం. విణ. (అ. ఈ. అ.) 1. అబ్దమందుఁ గలిగినది. 2. అబ్దమునకు సంబంధించినది.

ఆబ్దికము సం. విణ. (అ. ఈ. అ.) 1. ప్రతిసంవత్సరమును ఈయఁబడునది (పన్ను, మొ.) 2. సంవత్సర కాలమునకు ఈయఁబడునది (ఋణము, మొ.) 3. ప్రతిసంవత్సరమును చేయఁదగినది (ప్రత్యాబ్దికము, మొ.) 4. సంవత్సరమునకుఁ జేయఁదగినది (ఏఁడుడి, మొ.) వి. అ. న. శ్రాద్ధవిశేషము.

(క.) ప్రథమాబ్దికము, ఏఁడుడి, (చ.) ప్రత్యాబ్దికము, తద్దినము.

ఆభ సం. వి. ఆ. స్త్రీ. 1. దీప్తి, వెలుఁగు. 2. శోభ, కాంతి.

ఆభము సం. విణ. (అ. ఆ. అ.) ఇది సమాసోత్తర పదముగా నుండి 'సదృశము' అను నర్థము నిచ్చును.

శ్లో. ద్యూతం యో యమదూతాభం హాలాం
హాలాహలోపమాం, పశ్యేద్దారాన్ వృథా
కారాన్ సభవేద్రాజవల్లభః. సం. పంచ.
1. 57.

ఆభరణము సం. వి. అ. న. 1. చక్కఁగా పోషించుట. 2. భూషణము, తొడవు.

ఆభరితము సం. విణ. (అ. ఆ. అ.) 1. నింపఁబడినది, పూరితము. 2. అలంకరింపఁబడినది.

ఆభాణకము సం. వి. అ. పుం. లోకోక్తి, జనప్రవాదము. (ఉదా: తథా చ లౌకికానామాభాణకః.)

ఆభాతి సం. వి. ఇ. స్త్రీ. ప్రతిబింబము.

ఆభాషణము సం. వి. అ. న. 1. సంబోధనము, పిలుపు. 2. ఒండొరులతో మాటాడుకొనుట, ఆలాపము. సం. రఘు. 2. 58.

ఆభాష్యము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఆమంత్రణీయము, సంబోధింపఁ దగినది, పిలువఁదగినది. 2. ఆలాప్యము, మాటాడఁదగినది. 3. ప్రశ్నింపఁ దగినది, అడుగఁ దగినది, (క్షేమాదికము.)

శ్లో. (కుశలం) పూర్వాభాష్యం సులభవిపదాం ప్రాణినామేతదేవ. మేఘ. 2. 38.

ఆభాసము సం. వి. అ. పుం. 1. కాంతి, ప్రకాశము. 2. ప్రతిబింబము. 3. ఒకటిమఱియొకదానివలె- అవాస్తవముగా – కనఁబడుట యనుదోషము. (ఉదా: హేత్వాభాసము, రసాభాసము, మొ.)

ఆభాసురుఁడు సం. విణ. (అ. ఆ. అ.) చక్కఁగాఁ బ్రకాశించువాఁడు.

ఆభాస్వరుఁడు సం. విణ. — ఆభాసురుఁడు.

వి. అ. పుం. ఒకానొకగణదేవత. (వీరు అఱువది నలుగురు.)

ఆభిచరణికము సం. విణ. (అ. ఈ. అ.) అభిచారమునకు—శత్రుమారణవశీకరణాదులకు—సాధనమైనది. (మంత్రాది.)

ఆభిచారికము సం. - ఆభిచరణికము.

ఆభిజనము సం. విణ. (అ. ఈ అ.) 1. వంశమును బట్టి వచ్చినది, 2. వంశమునకు సంబంధించినది. 3. తనపూర్వులుండుదేశమునకు సంబంధించినది.

ఆభిజాత్యము సం. వి. అ. న. 1. కులీనత, గొప్ప వంశమునఁ బుట్టుట, 2. పాండిత్యము. 3. సౌందర్యము.

ఆభిజితము సం. విణ. (అ. ఈ. అ.) అభిజిన్నక్షత్రమునఁ బుట్టినది.

ఆభిధానికము సం. విణ. (అ. ఈ. అ.) 1. అభిధానమందలిది, నిఘంటువునందలిది. 2. నామమును బట్టి వచ్చినది.

ఆభిధానికుఁడు సం. వి. అ. పుం. అభిధానము చేసినవాఁడు, నైఘంటుకుఁడు.

ఆభిమానికము సం. విణ. (అ. ఈ. అ.) అభిమానమువలనఁ గలిగినది.

ఆభిముఖ్యము సం. వి. అ. న. 1. అభిముఖభావము, ఎదురుమొగమై యుండుట. 2. ఆనుకూల్యము.

ఆభిరూపకము సం. వి. అ. న.-అభిరూపభావము-సౌందర్యము, చక్కఁదనము.

ఆభిరూప్యము సం. - ఆభిరూపకము.

ఆభిషేచనికము సం. విణ. (అ. ఈ. అ.) పట్టాభిషేకమున కుపయోగించునది (పదార్థము.).

ఆభిహారికము సం. వి. అ. న. రాజాదులకు సమర్పింపఁ దగినకానుక.

ఆభీక్ష్ణ్యము సం. వి. అ. న. – అభీక్ష్ణభావము - 1. సాతత్యము, ఎడతెగకుండుట. 2. పౌనఃపున్యము, మరల మరల వచ్చుట.

ఆభీరపల్లి సం. వి. ఇ. ఈ. స్త్రీ. గొల్లపల్లె, వ్రేపల్లె.

ఆభీరము సం. వి. అ. పుం. ఒకదేశము.

ఆభీరి సం. వి. ఈ. స్త్రీ. 1. గొల్లవాని పెండ్లాము. 2. ఆభీరజాతిస్త్రీ, గొల్లది. 3. ఆభీరులభాష.

ఆభీరుఁడు సం. వి. అ. పుం. 1. మిక్కిలి పిఱికివాఁడు—గొల్లవాఁడు. 2. ఆభీరదేశవాసి. 3. ఆభీరదేశపురాజు.

ఆభీలము సం. విణ. (అ. ఆ. అ.) భయంకరము. వి. అ. న. 1. శరీరబాధ. 2. దుఃఖము.

ఆభుక్తి సం. వి. ఇ. స్త్రీ. పెనుతిండి, ఆబూతి.

ఆభుగ్నము సం. విణ. (అ. ఆ. అ.) కొంచెము వంపఁబడినది; కొంచెము వంకరయైనది.

ఆభేరి సం. వి. ఈ. స్త్రీ. (సంగీత) రాగిణీభేదము.

ఆభోగము సం. వి. అ. పుం. 1. పరిపూర్ణత.

క. ఆభోగము తద్వస్తుచ, యాభోగము నెందుఁ
గన్నయవి గావు మమీ. విజ. వి. 1. 123.

2. వైశాల్యము.

ఉదా : గగనాభోగము, గండాభోగము. మేఘ. 2. 29.

3. ప్రాంతప్రదేశము, చుట్టు నుండుచోటు.

వ. యథాయమాభోగస్తపోవనస్య. శాకుం. 1.

4. యత్నము. 5. చక్కని సుఖాద్యనుభవము. 6. పాటచివరచరణమున కవి స్వనామమును చెప్పుకొనుట. 7. విప్పినత్రాఁచుపడగ. 8. వరుణునిగొడుగు.

ఆభ్యంతరము సం. విణ. (అ. ఈ. అ.) లోపలిది.

ఆభ్యవహారికము సం. విణ. (అ. ఈ. అ.) భోజనయోగ్యమైనది, తినఁదగినది (అన్నాది.).

ఆభ్యాదాయికము సం. వి. అ. న. పితృమాతృకులాదులనుండి ప్రాప్తమైన స్త్రీధనవిశేషము.

ఆభ్యాశికము సం. విణ. (అ. ఈ. అ.) సమీపమందున్నది.

ఆభ్యాసికము సం. విణ. (అ. ఈ. అ.) అభ్యాసమువలన ప్రాప్తమైనది.

ఆభ్యుదయికము సం. విణ. (అ. ఈ. అ.) వృద్ధినిమిత్తమయినది, క్షేమంకరము.

ఆభ్రికుఁడు సం. విణ. (అ. ఈ. అ.) గుద్దలితో త్రవ్వువాఁడు.

ఆభ్ర్యము సం. విణ. (అ. అ. అ.) అభ్రమునుండి పుట్టినది.

ఆమండము సం. వి. అ. పుం. ఏరండము, ఆముదపుఁజెట్టు.

ఆమంత్రణ సం వి. ఆ. స్త్రీ — ఆమంత్రణము.

ఆమంత్రణము సం. వి. అ. న. 1. సంబోధనము. 2. ఆహ్వానము, పిలుపు. 3. అభినందనము, చుట్టములు లోనగువారిని ఆలింగనాదులచేత సంతోషపఱచుట. 4. ప్రయాణాదులందు బంధువులు లోనగువారి యనుజ్ఞ పడయుట, వీడుకొనుట. 5. కామచారానుజ్ఞ, అనుజ్ఞ 6. సంభాషణము.

ఆమంత్రణముసేయు మి. స. క్రి. వీడ్కొను.

వ. ధృతరాష్ట్రవిదురుల నామంత్రణంబు సేసి యద్దేవముని యంతర్ధానంబునొందె ... భార. ఉద్యో. 2. 106.

ఆమంత్రము సం. వి. అ. పుం. 1-ఆమము (అజీర్ణము) నుండి రక్షించునది-ఆముదపుఁజెట్టు. 2-ఆమంత్రణము.

ఆమంత్రయిత సం. విణ. (ఋ. త్రి. ఋ.) ఆమంత్రించువాఁడు, ఆమంత్రణము చేయువాఁడు.

ఆమంత్రించు సం. స. క్రి. 1. ఆమతించు, పిలుచు. (శ. ర.) 2. వీడ్కొను, పోయివచ్చెద నని చెప్పివిడుచు.

వ. వివాహతిథి నేఁటికి నాల్గవనాఁ డని ముహూర్త నిశ్చయంబు సేసి సారుంధతీకులై హిమాలయంబు నామంత్రించి చని ...హర. 4. 71.

ఆమంత్రితము సం. విణ. (అ. అ. అ.) పిలువఁబడినది. వి. అ. న. 1. సంబోధనము. 2.(వ్యాక) సంబోధన ప్రథమాంతము. 4. సంభాషణము.

ఆమంత్ర్యము సం. విణ. (అ. అ. అ.) ఆమంత్రింపఁదగినది, ఆమంత్రణము చేయఁదగినది.

ఆమంద్రము సం. విణ. (అ. అ. అ.) ఇంచుక గంభీరమైనది (ధ్వని, మొ.).

ఆమకము సం. విణ. (అ. మిశా. అ.) పక్వము కానిది, పచ్చిది.

ఆమగంధి సం. విణ. (అ.) పచ్చి వగుమాంసాదులవలె కంపు గొట్టునది.

ఆమజ్వరము సం. వి. అ. పుం. జ్వరభేదము, ఆమసహితమయిన జ్వరము.

ఆమడ వి. యోజనము, నాలుగుకోసులదూరము.

వ...అచటికి రెండామడ యగుసరస్వతీ పొంతంబయలికి బలంబులం గొని చని ... భార. శల్య. 1. 74.

గీ. అలరుఁబోఁడికి నొకయడు గామడయ్యె. ఉ. రా. 2. 187.

ఆమతి వి. సెలవు. (చూ. ఆమతికొల్పు.)

జ. ఆమతించు¹, ఆమతికొల్పు. ఆమతిలు.

ఆమతించు¹-ఆమతిలు. అ. క్రి. (√ఆమతి) పుట్టు, కలుగు.

గీ. వనిత నాకన్న నెనరైనవారు నీకుఁ,గలుగ నేర్తురె నీకోర్కి తెలియఁజెప్పు. కున్న మీ యన్నతో డన్నఁ గన్నుఁగవను, నలరుమును సిగ్గుతో నగ నామతింప. భాగ. 10. ఉ. 840.

క. నగ నామతించుచూపులు, నగధరు మొగమునను నిలిపి...భాగ. 10. ఉ.270.(నవ్వుతోఁ గూడిన చూపులు అని భావము.)

సీ. బుగులుకొంచును దాని దగ నామతించు
కస్తురిజీని వ్రాఁతలదుప్పటములు. యయా.
4. 120.

ఆమతించు^{2} స. క్రి. (సం. ఆమంత్ర్.) 1. ఆమంత్రించు, ఆహ్వానించు, పిలుచు.

ఉ. రాజులఁ బిల్వఁ బంపుము ధరాసుర
సంఘము నామతింపు...భార. అర. 6.70.

క. వినుము సపిండీకరణమ్మున నేకోద్దిష్టమునకు
భోజనవిధి వర్జన మొప్పు నామతింపక,
చన దామెతఁ గుడువఁబోవ సజ్జనవినుతా.
భార. అను. 4. 122.

చ. ...సవతులయిండ్ల నెల్లఁ దొలునాఁడు
క్రమంబున నేఁగి తద్వ్రతో,త్సవమున నామ
తించి యతిసంభ్రమలీలలఁ దోడితేఁ దగున్.
పారి. 5. 57.

2. గౌరవించు, సమ్మానించు, సత్కరించు.

గీ. హర్షమగ్నాంతరంగుఁ డౌనాన్నృపాలుఁ,
డతని కెదురేఁగి కౌఁగిట నామతించి,తోడు
కొని వచ్చి యొక్క యస్తోకచిత్ర,కంబళా
వృతమైన కూటంబులోన. రంగా. 2.212.

గీ. ఓలిఁ దగుచోట్ల వారిఁ గూర్చుండఁబెట్టి,
తమ్ములమ్ములు మంచిగందములు జింక,
పొక్కిలియుఁ గప్పురము గందవొడి మొద
లగు, మంచి సరకులచే నామతించి యంత.
అచ్చ. రా. బాల. 167.

3. విందుపెట్టు, విందిడు.

మత్త. ...అప్పుడు తండ్రి మమ్మామిషంబుగ
నాఖగంబున కామతింపఁ దలంచి...మార్క.
1. 72.

జ. ఆమతింపు.

ఆమతింపు వి. (√ఆమతించు^{2}.) విందు, చుట్టములు మొదలగు వారికిఁ బెట్టెడు భోజనము.

సీ. ఆరాధ వాకిటియామతింపుల వందెమొగ
యింపులహావణింపుల ... వలపువిలువూను
వానికలవ నందింపఁజేసెఁగా యకట నీకు
...బళిరకటివేల్పు శతకము. 79. (చి.ని.)

ఆమతికొల్పు స. క్రి. (√ఆమతి) వెలకొల్పు, ఉంచు.

ద్వి. కోమలవల్లి చన్గొనలఁ బాదంబు, లామతి
కొల్పి హేమాబ్జనిచెంత. ద్వి. పరమ. 5.
389 పొ. 8 పం.

ఆమతిలు(ల్లు) — ఆమతించు^{1}. (√ఆమతి)

చ. అన విని యాలతాంగి నగ వామతిల న్ననుఁ
జూచి భావవే,దినివి గదమ్మ నీకు నిఁకఁ
దెల్పక యుండఁగ నేర్తునమ్మ. కువల. 3.
110.

ఉ. తామరతంపరై సిరులఁ దార్కొను కాసల
నాటిసత్యచిం,తామణి పొట్లచెర్లను సతం
బగు చుండ నమీనుఖానుఁ డిం,పామతిలంగ
నిల్పఁ బొడవై బెడఁగై నమసీదుఁ గాంచి
యం,దేమను వెండికొండపయి కేఁగఁ దలం
పక బెసికంటియున్. యయా. 1. 28.

ఆమదము — ఆముదము. వి. (సం. ఆమంత్రః, ఆమండః. త. అమణక్కు.) 1. ఆముదపుఁజెట్టు, ఏరండము (వృ.వి.) 2. ఏరండతైలము.

సీ. మానెండునూనె యాముదము నేయంతయు
నందులోపలఁ గలయంగఁబోసి. గోచికిత్సా.
1. (చి. ని.)

3. బ. ఏరండబీజములు.

(ఈక్రిందిప్రయోగములందు 'ఆమిదము, ఆమిదెము' అనురూపములుగూడఁ గన్పట్టుచున్నవి.)

సీ. నెఱతుందునుకతైలనీరుల్లి యరపడిమిళితంబు
నేసి యామిదము వెంచి. చికిత్సా. 2. (చి.ని.)

సీ. దివ్వెచమురు నామిదెము నాముదం బనవేరం
డతైలాఖ్య లెసంగు...సాంబ. మా. 47.

ఆమనస్యము సం. వి. అ. న. ప్రసవవేదన, బిడ్డకుట్టు. (—జన్మమువలనఁ గలిగినది—దుఃఖము అని కొందఱు.)

ఆమని వి. 1. వసంతఋతువు; వసంతుఁడు.

గీ. ...తేఁటికదుపు లామనిఁ దలఁపూపె. పారి.
3. 51.

సీ. తనచెలికాని కామని కనంగుఁ డొసంగిన
కృపాణి యేమొ యీవలినపాణి. చం. రా.
3. 33.

2. వంట యొప్పిడిచేయించుట, వంట కోసి జాగ్రత్త పెట్టించుట. అం. భా. 3. 51.

విశే. 1. అధికము, మిక్కుటము.

వ....ఆరామ పేరామనియెదుట నెమ్మనంబునం బేరామనియై వర్తిల్లునార్తి సంబెరం బిచ్చి. హర. 3. 93.

8. తృప్తికరము.

వ. ...లోఁపుచూపఱకుం బేరామనిగా నామని యొప్పెనంత. యయా. 4. 13.

క్రి. విశే. అధికముగా; తృప్తికరముగా.

ఉ. ఆమని మేసి యాముకొని యంతటఁ బెచ్చు
చెలంగు గోధనస్తోమము గాంచు నగ్రజుని
తోడ యశోదతనూభవుండు...హరి. పూ. 7. 91.

(ఇట'ఆమనిగా మేసి'అని అన్వయింపఁదగును.)

క. నామాటకడుగు దాఁటకు, నేమముధర్మంబు
నేయ సిద్ధించుఁ దగన్, భూమీసురులకు
నర్థం,బామనిగా నిడుము మనకు నభివృద్ధి
యగున్. శేష. 1. 92.

జ. ఆమనిచెలి.

ఆమనిచెలి వి. (ఆమని+చెలి) మన్మథుఁడు. సాంబ. దేవ. 8.

ఆమము సం. విశే. (అ. ఆ. అ.)—పక్వముగానిది - 1. వండనిది (తండులాది). 2. పండనిది పచ్చిది (కాయ.) 3. కాలనిది (కుండ). 4. పరిపాక దశకు రానిది (జ్వరము, వ్రణము, మొ.). 5. జీర్ణింపనిది, అఱుగనిది (ఆహారము.) వి. అ. పుం. 1. తెవులు, రోగము. 2. రోగవిశేషము, ఆమవ్యాధి.

ఆమయము సం. వి. అ. పుం. రోగము, తెవులు.

ఆమయావి సం. విశే. (న్. నీ. న్.) రోగి, తెవులుగొంటు.

ఆమరక్తము సం. వి. అ. న. రక్తగ్రహణిరోగము.

ఆమరణాంతము సం. అవ్య. అ. న. మరణావధి వఱకు, చచ్చువఱకు.

ఆమరణాంతికము సం. విశే. (అ. ఈ. అ.) మరణమను హద్దువఱకు నుండునది, చచ్చువఱకు నుండునది.

ఆమరసము సం. వి. అ. న. రక్తముగా మాఱుటకు పూర్వస్థితిలో నుండెడు అన్నరసము.

ఆమర్దము సం. వి. అ. పుం. 1. గట్టిగాఁ బట్టి పీడించుట. 3. పిండుట; పిసుకుట; నలుపుట.

ఆమర్ది సం. విశే. (న్. నీ. న్.) 1. పీడించునది. 2. పిడుచునది; పిండునది; నలఁచునది.

ఆమర్శనము సం. వి. అ. న. — ఆమర్శము.

ఆమర్శము సం. వి. అ. పుం. చక్కఁగా స్పృశించుట.

ఆమర్షణము సం. వి. అ. న. — ఆమర్షము.

ఆమర్షము సం. వి. అ. పుం. అమర్షము, కోపము.

ఆమలకము సం. వి. అ. పుం. న. 1. ఉసిరిక (వృ.వి.) 2. ఉసిరికకాయ.

ఆమలకి సం. వి. ఆ. స్త్రీ ఉసిరిక (వృ.వి.).

ఆమవడ వి. (సం. ఆమ్లవటికా. క. ఆమవడె. త. ఆమవడై.) పొగచిన పుల్లపెరుఁగులో నానవేసిన వడ.

సీ. ...వడియంబు లతిరసంబులు వడ లామ
వడలు,పరమాన్నములు...బ్రహ్మో. 3.330.

ఆమవాతము సం. వి. అ. పుం. అజీర్ణమువలన వాయువుచేత ప్రేగులు మాంద్యము నొందుట, మలబద్ధత.

ఆమశూలము సం. వి. అ. పుం. అజీర్ణమువలనఁ గలుగు శూలబాధ. కడుపునొప్పి.

ఆమశ్రాద్ధము సం. వి. అ. న. బియ్యము మొదలగు అపక్వపదార్థములతోఁ బెట్టెడు శ్రాద్ధము.

ఆమాతిసారము సం. వి. అ. పుం. గ్రహణి, అతిసార రోగవిశేషము.

ఆమాన్నము సం. వి. అ. న. పచ్చిబియ్యము. (ఉప్పుడుబియ్యము కానిది)

శ్లో. ఆమాన్నం తే ప్రయచ్ఛామి ఫలతాంబూల
సంయుతం. (బృహన్నందికేశ్వర ప్రోక్త
దుర్గోత్సవపద్ధతి)

ఆమావాస్యము సం. విశే. (అ. ఈ. అ.) 1. అమావాస్యయందు కలుగునది, అమావాస్యయందు జరుగునది. 2. అమావాస్యకు సంబంధించినది.

ఆమాశయము సం. వి. అ. న. కడుపులో బొడ్డునకు పైభాగము, అన్నకోశము. (ఇందుఅపక్వాన్నముండును.)

ఆమి—ఆము. వి. మదము; గర్వము.

ఉ. ...చిచ్చుపై. నామి నెదిర్చి చచ్చుశలభావళినై వడి నొక్కపెట్టునన్. సీతావి. 4. 21.

ఆమిక—హామిక. వి. (సం. అహమహమికా.) గర్వము, మదము.

సీ. గర్వంబు మేనులుగన్నట్టు లుండెడు దొరల యామిక లెందుఁ దొలఁగిపోయె. విజ. వి. పీఠి. 42.

ఆమిక్ష సం. వి. ఆ. స్త్రీ. పాలవిఱుగుడు, కూకు.

ఆమిషప్రియము సం. విశే. (అ. ఆ. అ.) మాంసమం దిష్టము గలది. వి. అ. పుం. కంకము, రాపులుఁగు.

ఆమిషము సం. వి. అ. పుం. న. 1. మాంసము. 2. భోగ్యమగువస్తువు. 3. ఆశఁగొలుపువస్తువు, లోభనీయవస్తువు. 4. లోభము, ఆశ. 5. భోగము. 6. ఉత్కోచము, లంచము.

ఆమిషి సం. వి. ఈ. స్త్రీ. జటామాంసి (వృ.వి.).

ఆమీలనము సం. వి. అ. న. కన్నులు కొంచెము మూయుట.

ఆము—ఆమి. వి. (సం. అహమ్.) మదము; గర్వము.

సీ. ఆముచేనుఁగు మోముసామి ముద్దులపట్టి చక్కరవిరితోఁడి సవతిమిన్న. రసిక. 1. 2.

ఉ. ఆమునఁ ద్రుళ్లుకొంచు దనుజాధమ నోరికి వచ్చినట్టు తే,మేమొ దురుక్తులాడెదు... రసిక. 6. 31.

వ. ...బిగువుపొట్టలం గనుపట్టునట్టివియును... కమ్మఁదనంబు లీని సుందరీప్రాయంబున నామువలచునవియును... భీమ. 2. 55.

(ఆమువలచు – మదపువాసనవేయు.)

అవ్య. అధికముగా; దట్టముగా.

సీ. ఆమల్లియలదాఁటి శ్రీమల్లికుచవాటి యామల్లి కొనియుండు నరుగఁ దగదె. రా. వి. 3. 84.

(చూ. ఆముకవియు. 2.)

ఐ: ఆముకవియు, ఆముకొను, ఆముచేనుఁగు, ఆమునీరు.

ఆముకవియు అ. క్రి. (√ఆము) 1. మదమెక్కు, క్రొవ్వు.

సీ. కాఱుపుల్ దిని యాముకవిసి మహోక్షులు కారుపోతులనైనఁ గదియఁ జూచు. సారంగ. 1. 63.

గీ. ...అన్నృపాల,తిలకుఁ జేర్పంగ నెన్నఁడు గలుగునొక్కొ, యాము కవిసినకుచకుంభ సీమయందు. విజ. వి. 3. 23.

2. అధికముగా వ్యాపించు, మిక్కుటముగా పర్వు.

గీ. అంతఁ బడమట నెఱసంజ యాముకవిసె, నలిని కనుమూసెఁ దుమ్మెద కలువ కరిగె. రామా. 6. 107.

సీ. నిశ్వాసపవనంబు నెలకొన్నచో నెల్లఁ బ్రామిన్కు నెత్తావు లాముకవియ. పాండు. 2. 152.

ఆముకొను అ. క్రి. (√ఆము) 1. మత్తిల్లు, క్రొవ్వు.

ఉ. ఆమని మేసి యాముకొని యాదటఁ జేర్చి చెలంగుగోధన,స్తోమము గొంచు నగ్రజుని తోడ యశోదతనూభవుండు... హరి. పూ. 7. 91.

2. గాఢమగు, అధికమగు.

గీ. అనుచుఁ బలికిన యశరీరియంచితోక్తి, కాత్మ నలరుచు సతిపతు లాముకొనిన, ప్రేమతో నేఁగి...సురా. 146.

3. అలముకొను, వ్యాపించు.

వ. నిండుపన్నీటి యేటి కాలువలతావులతావు లందాముకొన్న కన్నెవెన్నెలలు. ఘటికా. 2. 146.

4. కవియు, పైకొను.

శా. లేమా! లేమరు లేమరల్పక విరాళిం దూలి పోమాన్పవయో,ద్దాముఁడ గోమున నాముకొంటి నఁటవే తానై హితాలాపముల్, ప్రేమం గోమలకోమలాక్షరముగాఁ బెక్కాడి పొక్కింపన, క్కామిం గామిని కామినీమనసిజుం గైకొంటి నాకౌఁగిటన్. కృ. శతకం. 3. 92.

ఆముక్తమాల్యద సం. వి. ఆ. స్త్రీ. 1–(తనచేత) ధరింపఁబడిన మాల్యము (శ్రీరంగస్వామికి) నిచ్చినది – చూడికొడుత్తనాచ్చియారు, గోదాదేవి. 2. ఈమె నాయికగాఁ గలయొకానొక

ఆంధ్ర ప్రబంధము, శ్రీకృష్ణదేవరాయవిరచితమగు విష్ణుచిత్తీయము.

ఆముక్తము సం. విశే. (అ. ఆ. అ.) 1. విడిచిపెట్టఁబడినది. 2. ధరింపఁబడినది (వస్త్రాదికము). 3. వేయఁబడినది (బాణము, మొ.).

ఆముక్తి సం. వి. ఇ. స్త్రీ. 1. విడుదల. 2. పరిధానము, ధరించుట. 3. మోక్షము. అవ్య. ఆ. న. ముక్తి పర్యంతము.

ఆముఖము సం. వి. అ. న. 1. ప్రారంభము. 2. ప్రస్తావన. (ఇది నాటకముయొక్క అంగభేదము.

ఆముతేనుఁగు వి. (√ఆము) మదపుటేనుఁగు. రసిక. 1. 2.

ఆముత్రికము సం. విశే. (అ. ఈ. అ.) పరలోకమందు కలుగునది.

ఆముదము — ఆమదము.
(ఏరండవృక్షము.)
కాశీ. 7. 234, ఆం. భా. 2. 48.
(ఏరండతైలము.)
ఆం. భా. 2. 268, సాంబ. మా. 47.

ఆమునీరు వి. (√ఆము) మదజలము.

గీ. అగుచు జిగిచెక్కుఁగవ జాలునామునీరు,
గ్రోలుటకుఁ జేరుజమిలిముక్కాలిబారు,
గొనబు పాటల కెదఁ గేరుకొనుచు సొరు,
నెరపు నెఱవేల్పు నామది నిలుచుఁగాత.
అచ్చ. రా. బాల. 7.

ఆముష్మికము సం. విశే. (అ. ఈ. అ.) పరలోకమందుఁ గలుగునది.

ఆముష్యకులిక సం. వి. అ. స్త్రీ. వాసి గన్నవంశమునఁ బుట్టుట; ప్రశస్తమగు కులమునఁ బుట్టుట.

ఆముష్యపుత్రిక సం — ఆముష్యకులిక.

ఆముష్యాయణుఁడు సం. విశే. (అ. ఈ. అ.) ప్రఖ్యాతవంశోద్భవుఁడు, వాసి గన్నవంశమునఁ బుట్టినవాఁడు.

ఆమూలము సం. అవ్య. అ. న. మొదలంట, మొదటినుండి.

ఆమూలాగ్రము సం. అవ్య. అ. న. మొదటినుండి చివరవఱకు, అంతయు.

ఆమృష్టము సం. విశే. (అ. ఆ. అ.) 1. తాకఁబడినది, సంస్పృష్టము. 2. బలాత్కారముగా ఆక్రమింపఁబడినది. (సం. కు. సం. 2. 31.) 3. శుద్ధిచేయఁబడినది, శోధితము; నిర్మలముగా సిద్ధము చేయఁబడినది (అన్నాది).

ఆమె — ఆయమ. స. వి. (ఆ+అమ్మ.) 1. ఆపూజ్యురాలు. 2. ఆస్త్రీ.
(వ్యవ) ఆవచ్చినయామె యెవరు? (ఇటువృత్తి యందు తచ్ఛబ్దార్థకము పోయినది.)

ఆమెత వి. (సం. ఆమంత్రణం.) విందు.

గీ. ...నిఖిలనిలింపసభయు, నప్పటప్పటికిని
జిహ్వాత్రుప్పు డుల్ల, నామెత లిడెంగె
నీతుషారాద్రి కతన. మనుచ. 2. 11.

గీ. ఆమెతల నిచ్చలు నొనర్చు నలఘుమహిమ.
చంద్ర. 1. 5.

గీ. మేటితుమ్మెదగముల కామెతలు పెట్టు.
రసిక. 4. 154.

ఆమోకము సం. వి. అ. పుం. పరిధానము, ధరించుట.

ఆమోచనము సం. వి. అ. న — ఆముక్తి.

ఆమోటనము సం. వి. అ. న. నలఁగఁ గొట్టుట.

ఆమోదకము సం. విశే. (అ. దిశా. అ.) 1. సంతోషపెట్టునది. 2. పరిమళింపఁ జేయునది.

ఆమోదనము సం. విశే. (అ. ఆ. అ.) 1. సంతోషపెట్టునది. 2. పరిమళింపఁ జేయునది. (అ. ఈ. అ.) 1. సంతోషపెట్టుటకు సాధనమయినది. 2. పరిమళింపఁ జేయ సాధనమైనది. వి. అ. న. 1. సంతోషపెట్టుట. 2. పరిమళము కలిగించుట.

ఆమోదనీయము సం — ఆమోద్యము.

ఆమోదము సం. వి. అ. పుం. 1. దూరముగా వ్యాపించెడు పరిమళము; పరిమళము. 2. సంతోషము.

ఆమోదయిత సం. విశే. (ఋ. త్రి. ఋ.) 1. సంతోషపెట్టునది. 2. పరిమళింపఁ జేయునది.

ఆమోదయితవ్యము సం — ఆమోద్యము.

ఆమోది సం. విణ. (న్. నీ. న్.) 1. సంతోషము కలది. 2. సుగంధము గలది.

ఆమోదించే సం. అ. క్రి. 1. సంతోషించు. 2. సమ్మతించు. 2. పరిమళించు.

ఆమోదితము సం. విణ. (అ. ఆ. అ.) 1. సంతోషపెట్టఁబడినది. 2. పరిమళింపఁజేయఁ బడినది.

ఆమోద్యము సం. విణ. (అ. ఆ. అ.) ఆమోదింపఁ జేయఁ దగినది.

ఆమోషము సం. విణ. (అ. ఆ. అ.) దొంగిలించునది, మ్రుచ్చిలించునది. వి. అ. పుం. దొంగతనము.

ఆమోషి సం. వి. న్. పుం. దొంగ.

ఆమ్నాతము సం. విణ. (అ. ఆ. అ.) 1. చక్కఁగా అభ్యసింపఁబడినది, ధారణకై మరల మరల వల్లింపఁబడినది. 2. చెప్పఁబడినది. వి. అ. న. చక్కని అభ్యాసము; చక్కఁగా జదువుట.

ఆమ్నాతి సం. విణ. (న్. నీ. న్.) 1. వేదాదులను అభ్యసించినవాఁడు. 3. వేదములను వల్లెవేసినవాఁడు.

ఆమ్నానము సం. వి. అ. న. 1. (వేదాలను) పఠించుట; వల్లె వేయుట. 2. చెప్పుట.

ఆమ్నాయము సం. వి. అ. పుం. 1. చక్కఁగా అభ్యసించుట, చక్కఁగా పఠించుట. 2. వేదము. 3. శాస్త్రము, 4. సంప్రదాయము, శిష్టాచారము. (సంప్రదాయమువలనఁ గాని వంశక్రమమునఁ గాని యేర్పడినయాచారవ్యవహారాదికము.) 5. వంశము. (కే. ని.)

క. ...పాపమతివై భరతా,మ్నాయులగుపాండ
వేయుల, శ్రీయిమ్మెయిఁ గొనివనిమ్మఁ,
ఛీయనరె యొరుల్. భార. సభా. 2. 185.

6. సముదాయము.

ఉ. ఆయతకీర్తితో వివిధయాగములన్ సుర
ధారణీ సురా,మ్నాయము నాహితాహుతి
సమంచితదక్షిణ లిచ్చి తన్పుచున్. భార.
ఆది. 1. 89.

ఆమ్రకూటము సం. వి. అ. పుం. ఒకానొక పర్వ[illegible]

ఆమ్రగంధకము సం. వి. అ. న. సమష్ఠిలావృక్షము, నద్యామ్రము (వృ. వి.).

ఆమ్రపేశి సం. వి. ఈ. స్త్రీ. ఎండఁబెట్టిన మామిడి పండుముక్క, మామిడిచిన్ని.

ఆమ్రము సం. వి. అ. పుం. చూతము, మామిడి (వృ. వి.) న. మామిడిపండు.

ఆమ్రవణము సం. వి. అ. న. చూతవనము, మామిడితోఁపు.

ఆమ్రాతకము సం. వి. అ. పుం. 1. అంబాళము (వృ.వి.). 2. ఎండఁబెట్టఁగా గట్టిపడినమామిడి పండ్ల రసము, మామిడితాండ్ర. న. అంబాళపు పండు.

ఆమ్రాతము సం. వి. అ. పుం. అంబాళము (వృ.వి.) న. అంబాళపు పండు. (దీనిరసము మామిడి పండు రసమువలె నుండును.)

ఆమ్రావర్తము సం. – ఆమ్రాతకము.

ఆమ్రిమ(ము) సం. వి. న్. పుం. పులుసు, పుల్లఁదనము.

ఆమ్రేడనము సం. వి. అ. న. పదములనుగాని వర్ణములనుగాని రెండు మూడు మారులు చెప్పుట.

ఆమ్రేడించే సం. స. క్రి. రెండు మూఁడు సారులు వచించు; పెక్కుసారులు పలుకు.

వ. కొన్ని (విధిశిరంబులు) యజురామ్నాయం బామ్రేడించునవియును భీమ. 5. 8.

అ. క్రి. ఆమ్రేడితమగు, రెండు మూఁడు సారులు పలుకఁబడు.

వ. సంయమీశ్వరతిలకంబుల వికస్వరస్వరంబుల నామ్రేడించువేదమంత్ర పఠనంబులవలన... ఆ సమయంబు ... ఘూర్ణమానార్ణవంబు గ్రేణి సేయుచుండె. పారి. 5. 76.

ఆమ్రేడితము సం. విణ. (అ. ఆ. అ.) రెండుమూఁడు మాఱులు చెప్పఁబడినది (పదము); అధికముగాఁ జేయఁబడినది, ఎక్కువగా, జేయఁబడినది.

క. ప్రౌఢతనంబులు మీఱఁగఁ, జేడియ లదు
గులు మొగములఁ జేతులు మెఱయన్,
వేడుక నీఁదఁగ నపు డా,మ్రేడితజలజాత
[illegible] పారి. 4. 82

ఉ. ఆడితె నీదువంటె మని హస్తనఖప్రసరచ్ఛవిచ్ఛటా,మ్రేడిత పాండురద్యుతిసమృద్ధి గరం బమరంగఁ గాచికల్, వేడుకతోడఁ బుచ్చికొని...కళా. 6. 119.

వి. అ. న. 1. రెండు మూఁడు సారులు చెప్పుట.

2. (వ్యాక) ద్విరుక్తముయొక్క పరరూపము, రెండుమాఱులు చెప్పఁబడినదానిలో రెండవది.

(బుధవర్ణనము)

సీ. వీప్సయో కాని పూవిలుకానిసఖునకు నామ్రేడితమొ కాని యర్థిజనకు. కాశీ. 4. 191. (ఇట ప్రతిబింబము, సాటి – అని భావము.

ఆమ్ల సం. వి. అ. స్త్రీ. చింతచెట్టు.

ఆమ్లము సం. విణ. (అ. ఆ. అ.) పుల్లనిది. వి. అ. పుం. షడ్రసములలో నొకటి, పులుసు.

ఆమ్లలోణిక సం. వి. ఆ. స్త్రీ. పులిచింత, పులిచెంచలి (వృ. వి.)

ఆమ్లవేతసము సం. వి. అ. పుం. పుల్లప్రబ్బలి (వృ. వి.)

ఆమ్లి సం. వి ఈ. స్త్రీ. చింతచెట్టు.

ఆమ్లిక సం. వి. ఆ. స్త్రీ. 1. చింతచెట్టు. 2. ఆమ్లోద్గారము, పులిత్రేనుపు.

ఆమ్లీక సం – ఆమ్లిక.

ఆయక స. ఏ. (ఆ + అక) ఆకె, అపూజ్యస్త్రీ. బంధురవృత్తము ... గెలుపుల సిరి నెలఁతగా దక్కం గైకొని యాయకతో. యయా. 4. 165. కళా. 1. 68.

ఆయకట్టు మి. వి. (ఆయము + కట్టు – క. ఆయకట్టు. త. ఆయక్కట్టు.) 1. రాబడియొక్క నిర్ణయము.

గీ. సరవి గుడికట్టుగాఁ దెంగ వెరసు వ్రాసి, యంతకము వేసి కులవర్గు లాయకట్లు, దీర్చిదిన వహి వపరగతి ప్రతిర, పౌరవణి నిర్ణయింప శేషాహి యతఁడు. హంస 4 29.

2. చెఱువు మొదలగువాని క్రింద సేద్యమగు భూమియొక్క పరిమితి.

ఆయకము – ఆహకము. వి. తాకట్టు, కుదువ, ఆధి.

ఆయకాఁడు మి. వి. (ఆయము + కాఁడు. క. ఆయగాఱ. త. ఆయక్కారన్.) పన్ను పుచ్చుకొను కరణము మున్నగు గ్రామాధికారి. (శ. ర.)

ఆయగము వి. గజాదులపై వేసెడిచిత్రకంబళము.

సీ. పసిఁడి యాయగములు పన్ని యాయితముగా గజవాజితతికిఁ బక్కరలు వెరయఁ, బెట్టి. కు. సం. 12. 784.

వ. మణికనకనేత్ర పట్టికామయం బగు నాయగంబునం బన్నియున్నవంది నిందుశేఖరుం డెక్కుడు...కు. సం. 8. 25.

ఆయతచ్ఛద సం. వి. ఆ. స్త్రీ. కదళి, అరఁటి (వృ. వి.)

ఆయతనము సం. వి. అ. న. 1. ఇల్లు, ఉనికిపట్టు. 2. స్థానము, ఆశ్రయము. 3. యజ్ఞస్థానము. 4. గుడి, దేవాలయము. 5. బౌద్ధాలయము.

ఆయతము సం. విణ. (అ. ఆ. అ.) 1. దీర్ఘము, నిడుపైనది. 2. విస్తృతము, విరివియయినది. 3. ఆకర్షింపఁబడినది, లాగఁబడినది.

శ్లో....ఆయతవల్గ మగ్రే తురంగిభి ర్యత్ననిరుద్ధవాహైః. శిశు. 3. 80.

4. నిరోధింపఁబడినది.

'త్రిర్జ వేదాయతప్రాణః' (యోగియా-వాచ.)

వి. అ. పుం. (క్షేత్రగ) దీర్ఘచతురస్రము. (దీనికి పొడు గెక్కువగను వెడల్పు తక్కువగను ఉండును.)

ఆయతి^{1} వి. ఆయము, రాబడి.

జ. ఆయతికాఁడు.

ఆయతి^{2} వి. జ్యేష్ఠాదిమాసచతుష్టయము, జ్యేష్ఠము మొదలుకొని నాలుగేసిమాసములకాలము, కందాయము, కారు.

సీ. ఆయతి కారు కందాయ మనంగ జ్యేష్ఠాది మాస చతుష్టయంబు దనరు. అం. భా. 1. 86.

ఆయతి^{3} సం. వి. ఇ. స్త్రీ. 1. ఆయామము, నిడుపు. 2. ప్రభావము, కోశదండములవలన రాజునకుఁ గలుగుశక్తి. 3. ఉత్తరకాలము, భవిష్యత్కాలము. 4. ఫలదానకాలము, ఫలము గలుగుతఱి.

శ్లో. ఇయం శివాయా నియతేరివాయతిః. సం. కిరా. 4. 21.

5. ప్రాపణము. 6. సంగమము, కూడిక. 7. పని, కర్మము. 8. సంయమము, నిగ్రహము.

ఆయతికాఁడు (√ఆయతి') రాజాదాయమును రక్షించువాఁడు.

క. ఆయతికాఁడు వలయునర, నాయకునకు...
భార. శాం. 2. 363.

(శ్లో. రాజకోశస్య గోప్తారం. సం. భార. శాం. 82. 4.)

ఉ. ఆయతికాని కీకు మమరాలయముఖ్యము
లాతఁ డర్థశాస్త్రాయుతుఁడై నిజోర్వివగు
నష్టికిఁ దద్ధనముం దొరల్చి రాజాయత
నంబుఁ జేర్చు మఱి యట్టిదపథ్యము ...
ఆము. 4. 218.

ఆయత్తపడు మి. అ. క్రి. (ఆయత్తము+పడు.) సిద్ధపడు.

ద్వి. ...మీకులం బెల్లఁ, గాయకరోషాగ్ని భస్మీ
కరింతు, నాయత్తపడియుండు మనిన నీ
విపుడు, పోయెదవో నినుఁ బోనీను గాని,
పుడమి శత్రుఘ్నుండు పుట్టనినాఁడు,
కడిఁది వీరుఁడ వైతి గాక నేఁ డగుదె. రం. రా. ఉ. 145 పు. 23 పం.

ద్వి. కాయంబు కడఁజేసి కన్నులు మూసి,
యాయత్తపడియుండె నారాజసుతుఁడు.
ద్వి. శ. సా. 2. 82 పు. 6 పం.

ఆయత్తము సం. విశ. (అ. ఆ. అ.) 1. అధీనము, వశమైనది. 2. సిద్ధము. 3. ప్రయత్నించునది. జాగరూకము. (విల్యమ్సు)

ఆయత్తి సం. వి. ఇ. స్త్రీ. 1. లోఁకువ, అధీనత్వము. 2. స్నేహము, చెలిమి. 3. సామర్థ్యము, శక్తి, బలము. 4. సీమ, ఎల్ల. 5. శయనము, పరుండుట. 6. దినము.

ఆయథాతథ్యము సం. వి. అ. న. 1. అనౌచిత్యము, తగినట్లు లేకుండుట. 2. అవాస్తవత్వము.

ఆయది — అయ్యది వ. (ఆ+అది) అది.

ఆయన వ. ఏ. (ఆ+అవ) ఆతఁడు.

క....ఆతని, కాయన చెప్పినవిధంబు నభివర్ణిం

ఆయప — ఆపె. వ. ఏ. (ఆ+అవ) ఆమె.

ఆయపఱచు స. క్రి. సాగుబడిచేయు. (బ్రౌ.)

ఆయమ వ. ఏ. (ఆ+అమ) ఆమె.
భార. శాం. 1. 7.

ఆయమనము సం. వి. అ. న. 1. నిడివి. 2. సంయమము, నియమించుట, కట్టుపాటులోనుంచుట. 3. (విల్లు, మొ.) లాగి సాగఁదీయుట.

ఆయము వి. (సం. ఆయుః. త. ఆయం. క. ఆయ.)
1. మర్మస్థానము, ఆయువుపట్టు.

క. ఆయమ్ము లమ్మహీసురు, నాయమ్ములు
దాఁకవయ్యె నాయుర్మహిమన్. పాండు. 3. 53.

2. మర్మము, రహస్యము.

గీ. మిగుల రోదగాఁ గిశాకిక నగుచు రతుల,
యాయములు సోఁక నెద్దియే నాడుకొనుచు
...కళా. 1. 40.

ఆయము సం. వి. అ. పుం. 1. రాక. 2. ప్రాప్తి. లాభము. 3. రాబడి. (అంతరాయము, అభినవాయము, సిద్ధాయము, సనుస్తాయము అని ఆయములు నాలుగు విధములు - వ్యతి: వ్యయము.) 4. పన్ను. 5. (జ్యోతి.) లగ్నమునకు ఏకాదశస్థానము.

ఆయలు — ఆయా.

ఆయలె(లే) అవ్య. (√అగు-ఆయెఁ+లే - అయినది లే. ఇది క్రమముగా భ్రష్టమై "ఆయలే, ఆయలె" అని యైయుండును. ఆ+ఆ+లెమ్ము-అని శ. ర.) అనాదరమును దెలుపును.

చ. అలరెఁ బ్రియాళు వోర్తు ప్రియమౌట
వసంతముఁ గాడ నవ్వు డ, వ్వెలఁదిసపత్ని
శక్తికిని వేల్పులు మెత్తురు గావ రాగమున్,
ఛలమునఁ దన్నుఁ గాడఁగ వసంతుఁడు
దా దయచేసెఁ గాక యా, యలె నిజశక్తి
నా యమచు నాపనకుం గొదవెట్టె నీసునన్.
ఆము. 5. 133.

ఉ. నీచెలువంబు నీసొగసు నీసరసోక్తులు నీవిలా
సముల్, నీచతురత్వ మింతయిన నిర్జర
భర్తకు నేది యాయలే, చూచితి మెందు

ఆయల్లకము సం. వి. అ. పుం. ఉత్కంఠ, తహతహ; విరహోత్కంఠ, విరహమువలనఁ గలుగు తహతహ.

ఉ. చల్లనివాఁడు మానెలవుచందురుమామ యటన్నఁ దద్ద్విష, ద్వల్లభమౌగ్ధ్యవైభవము వ్యంగ్యము తద్ధ్వనిచేత నాయకా, యల్లకమగ్న యౌననుటవ్యంగ్యము ... నరస. 2. 122.

ఆయవనము సం. వి. అ. పుం. న. మేఁతపట్టు, పచ్చికబయలు.

ఆయవారము వి. (సం. యాయావరం. శ. యాయవార.) 1. ఇంటింటికి తిరుగుచు ధాన్యమును గాని బియ్యమును గాని యాచించుట; అట్లు యాచించుటవలన వచ్చిన బియ్యము, మొ.

సీ. ఆయవారముకంటె నధికకల్యాణంబు పఱిగయెన్నులధాన్యభక్షణంబు. భాగ. 7. 410.

సీ. అంసభాగమునందు నాయవారపుసంచి దోర్మూలమున నిట్టితోలుసజ్జ. హై. భా. 7. 197. ఆం. భా. 2. 17.

ద్వి. ఆయవారము లెత్తి యతిదైన్యవృత్తి, నడిగిన ధాన్యంబు లవి వేలువేలు, ముడిచిన మూటలు మూఁపుపై వ్రేల్వ. ద్వి. హరిశ్చ. ఉ. 494 పం.

(వ్యవ) వానికి ఆయవారము పెట్టి పంపుము.

ఆయశ్శూలికుఁడు సం. విశే. (అ. ఈ. అ.) మృదూపాయములచేత సాధ్యమైనపనులఁ గూడ తీక్ష్ణములైన యుపాయములచేత నెఱవేర్చుకొనువాఁడు, సాహసికుఁడు.

ఆయసము సం. విశే. (అ. ఈ. అ.) లోహమయము, ఇనుపది. వి. అ. న. 1. ఇనుము. 2. ఆయుధము.

ఆయస్తము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఆయాసపడినది, శ్రమపడినది. 2. క్షిప్తము, త్రోయఁబడినది. 3. దుఃఖపెట్టఁబడినది, క్లేశితము. 4. తీక్ష్ణీకృతము, వాఁడిచేయఁబడినది. 5. కుపితము, కోపించునది. 6. ఉత్సుకము, ప్రయత్నించునది.

శ్లో. ఆయస్తః సురసరిదోఘరుద్ధవర్త్మా సంప్రాప్తుం వనగజదానగంధి రోధః సం. కిరా. 7. 32 ("సంప్రాప్తుం గంతుం ఆయస్తః ఉత్సుకః" వ్యాఖ్య)

ఆయస్థానము సం. వి. అ. న. 1. పన్నులు పుచ్చుకొనెడుచోటు. 2. (జ్యోతి) ఏకాదశస్థానము.

ఆయా న. ("ఆ" యొక్క ఆమ్రేడితరూపము ఇట్లే ఆయయి, ఆయాయి, అయ్యో, మొ.)

శా. ఆయావేళల నాసరోజముఖ నాయాలీలలన్దేల్చి. పారి. 1. 40.

ఆయాతము సం. విశే. (అ. ఆ. అ.) ఆగతము, వచ్చినది (ఉదా: యాతాయాతములు.) వి. అ. న. రాక.

ఆయాతి సం. వి. ఇ. స్త్రీ. ఆగతి, రాక.

ఆయానము సం. వి. అ. న. 1. ఆగమనము, రాక. 2. స్వభావము, ప్రకృతి.

ఆయాపనము సం. వి. అ. న. రప్పించుట, రావించుట.

ఆయామము సం. వి. అ. పుం. 1. దైర్ఘ్యము, నిడుపు. 2. నిరోధము.

ఆయామి సం. విశే. (న్. నీ. న్.) 1. నిరోధించువాఁడు. 2. (దేశకాలములందు) నిడుపైనది.

ఆయాయి — ఆయా.

గీ. అఖిలభువననివాసు లాయాయి తెఱఁగు, లేర్పడ భజించి రాకంసదర్పహారుని, సర్పహారుని గ్రూరప్రచార ముడిగి, రాజబింబాభిరాములై తేజరిల్ల. నార 1. 210.

ఆయాసకము సం. విశే. (అ. ఇకా. అ.) ఆయాసపెట్టునది, శ్రమపెట్టునది.

ఆయాసపడు మి. అ. క్రి. (ఆయాసము+పడు.) శ్రమపడు.

ఆయాసపెట్టు మి. స. క్రి. (ఆయాసము+పెట్టు.) శ్రమపెట్టు.

ఆయాసము సం. వి. అ. పుం. 1. శ్రమము, బడలిక. లిక. 2. ఉత్సాహము, పూనిక.

ఆయాసి సం. విశే. (న్. నీ. న్.) 1. అలసట నొందినవాఁడు, శ్రమ మొందినవాఁడు. 2. పాటుపడువాఁడు, పూనిక గలవాఁడు.

ఆయి వి. (శ. త. ఆయి.) ఇది అమ్మశబ్దమువలె పేర్ల చివర నుపయోగింపఁబడును.

ఉదా: మంగాయి, గంగాయి.

కం. అందగ్రజుండు నరహరి, కుందేందుసమాన కీర్తి గుణవతి లక్కాయిం దగ నుద్వాహం బయి, నందితసుజనుల ముగురు తనయులం గనియెన్ చిత్రభా. పీఠి. 24.

ఆయిటిదూది వి. బూరుగుదూది. (గ్రా.)

ఆ. ఊఁతనీరు చెలఁది నేఁత మూటాయిటి, దూది యెండపసుపు తొట్టియక్క, రంబు మేను దీనిరహిబుణ్యమమ్ముట, కప్పురంబు వెట్టి యుప్పుగొనుట. ఆము 6. 62.

(గాలి కెగిరిపోవుదూది - అని వ్రాఁత ప్రతి వ్యాఖ్య)

ఆయితపడు — ఆయిత్తపడు. అ. క్రి. (√ఆయితము) సిద్ధపడు, సిద్ధమగు.

క. ...సీహారగిరీంద్రా వివిధామరసహితుఁడ, నై వచ్చెదఁ బెండ్లిఁ జూడ నాయితపడుమా. వరాహ. 6. 35,

ఆయితపాటు — ఆయిత్తపాటు. వి. (√ఆయితము) ఆయితపడుట, సిద్ధమగుట. (శ. ర.)

ఆయితపెట్టు స. క్రి. (√ ఆయితము) సిద్ధము చేయు.

ఉ. ...సర్వమునాయితపెట్టి. విజ. వి. 2. 89.

ఆయితము — ఆయిత్తము. విశే. (క. ఆయిత, ఆయత. త. అయత్తం.) సిద్ధమైనది.

క. సమరమునకుఁ దగుమద్యోగమునఁ బ్రవర్తిల్లి రెలమిఁ గౌంతేయులు మత్స్యమహీనాథుఁడు సన్నాహము సేసెఁ ద్రుపదవిభుఁడు నాయిత మయ్యెన్. భార. ఉద్యో. 1. 49.

వి. సన్నాహము, సిద్ధమగుట.

గీ. హర్ష మిగురొత్తఁ గయ్యపుటాయితమునఁ, బురము వెలువడె బలిపుత్త్రుఁ డురుజవమున. ...భాగ. 10. ఉ. 484.

జ. ఆయితపడు, ఆయితపాటు, ఆయితపెట్టు.

ఆయితు(త్తు) విశే. 1. ఉచితము, తగినది.

ఉ. ...నీ, వన్నసదుక్తి కిట్టులన నాయితు గాదన వాతఁ డిట్లనున్. చెన్నబ. 4. 884.

2. శక్యము, సాధ్యము.

ఉదా: నేనురానాయిత్తుగాదు. (గ్రా. వ్యవ)

ఆయిత్తపడు—ఆయితపడు. అ. క్రి. (√ఆయిత్తము) సిద్ధపడు, సిద్ధమగు.

క. ...మీ రాయిత్తపడి వెసన్ రం డనుచున్. సారంగ. 1. 77.

ఆయిత్తపాటు—ఆయితపాటు. వి. (√ఆయిత్తము.)

గీ. ... నేవకులకు, విష్ణుసారూప్యసౌభాగ్యవిలసనంబు, లెప్పుడపుడె సృజింప నాయిత్తపాటు, వెలయ నున్నది. పర. 2. (శ. ర.)

ఆయిత్తము—ఆయితము. విశే. (సం. ఆయత్తమ్.) సిద్ధము.

జ. ఆయిత్తపడు, ఆయిత్తపాటు.

ఆయుఁడు సం. వి. అ. పుం. కంచుకి, అంతఃపురము కాచువాఁడు.

ఆయుక్తము సం. విశే. (అ. ఆ. అ.) 1. నియోగింపఁబడినది. 2. కూడినది, కలిసినది,

ఆయుగము వి. (క. ఆయుగ.) కత్తిపిడి,

వ. మఱియుఁ బసిండియాయుగంబునసురియ సురంగంబుగాఁ దొంగలిపట్టియంగట్టి చెన్నుమిగులఁ గై సేసిన. కు. సం. 9. 224.

(ఆయుగంబున సురియ—పిడియందు బిగింపఁబడిన కత్తి—ఆయగము, అపముద్రి.)

ఆయుధజీవి సం. వి. న్. పుం. — ఆయుధముచేత బ్రదుకువాఁడు—శస్త్రాజీవుఁడు, యోధుఁడు.

ఆయుధధర్మిణి సం. వి. ఈ. స్త్రీ. జయంతీవృక్షము, తక్కిలిచెట్టు (రోగమును నశింపఁ జేయుటలో నిది యాయుధమువంటిది.)

ఆయుధము సం. వి. అ. పుం. న. శస్త్రము, ఖడ్గాది యుద్ధసాధనము.

ఆయుధాగారము సం. వి. అ. న. ఆయుధశాల.

ఆయుధి సం. విశే. (న్. వి. న్.) ఆయుధములు కలవాఁడు, ఆయుధములనుపయోగించువాఁడు. (యోధుఁడు.)

ఆయుధికుఁడు సం. వి. అ. పుం. —ఆయుధముచేత బ్రదుకువాఁడు—యోధుఁడు.

ఆయుధీయుఁడు సం.—ఆయుధికుఁడు,

ఆయుర్దాయము సం. వి. అ. పుం. (జ్యోతి) జాతకునకు జన్మకాలమందలి గ్రహరాశి స్థితివలనను లగ్నవిశేషమువలనను లబ్ధమైన ఆయువు; ఆయువు.

ఆయుర్ద్రవ్యము సం. వి. అ. న. 1. ఔషధము. 2. ఘృతము, నేయి.

ఆయుర్యోగము సం. వి. అ. పుం. (జ్యోతి) ఆయువును దెలుపు ఒకానొక గ్రహయోగము.

ఆయుర్వేదము సం. వి. అ. పుం. చికిత్సాశాస్త్రము, వైద్యశాస్త్రము.

ఆయుర్వేది సం. వి. న్. పుం. ఆయుర్వేదమును దెలిసినవాఁడు, వైద్యుఁడు. (ఇట్లే ఆయుర్వేదదృక్కు, ఆయుర్వేదికుఁడు.)

ఆయువు సం. వి. స్. న. ఉ. పుం. జీవితకాలము. (సాన్తమైనప్పుడు రూ. ఆయుస్సు.)

ఆయుషము సం. వి. అ. న. ఆయువు. (ఈక్రింది మూఁడుసమాసములలోనే ఆయుశ్శబ్దము ఈ రూపమును బొందును. ఉదా: పురుషాయుషము, ద్వ్యాయుషము, త్ర్యాయుషము. దీనికి వ్యస్తప్రయోగము లేదు.)

ఆయుష్కరము సం. విశే. (అ. ఈ. అ.) ఆయుస్సును బెంచునది.

ఆయుష్కర్మము సం. వి. న్. న. 1. ఆయుర్వృద్ధికరమగుపని. 2. హోమము. (శ. ర. వ్యవ.)

ఆయుష్కాముఁడు సం. విశే. (అ. ఆ. అ.) దీర్ఘాయువును గోరువాఁడు.

ఆయుష్టోమము సం. వి. అ. పుం. ఒకానొక యాగము.

ఆయుష్మంతము సం. విశే. (చూ. ఆయుష్మంతుఁడు.) వి. త్. పుం. (జ్యోతి) 1. ఇరువదియేడు యోగములలోనొకటి, 2. కృత్తికానక్షత్రము.

ఆయుష్మంతుఁడు సం. విశే. (త్. ష్మతీ. త్.) చిరకాలము బ్రదుకువాఁడు,

ఆయుష్యము సం. విశే. (అ. ఆ. అ.) ఆయుస్సాధనము, ఆయుర్వృద్ధికరము. (రసరసాయనద్రవ్యకర్మాది) సం. అ. న. దీర్ఘజీవనము, దీర్ఘాయువు.

సీ. హస్తరేఖలుచూచి యాయుష్యమును భవి
ష్యము లేటతెలివిగా నానతిచ్చు. కాశీ. 6. 60.

(ఇట ఆయుష్యము — ఆయుష్ప్రమాణము. కాని ఈయర్థము సం. ని. లలో లేదు.)

ఆయె—అయ్యె.

శా. ...మన్మథవిహారక్లేశవిశ్రాంతిచేఁ, బాయం
బాయెను బట్టకట్టెఁ దల. ... కాళ. శ. 14.

ఆయై—అయ్యై.

ఆయోగము సం. వి. అ. పుం. 1. వ్యాపారము. 2. గంధమాల్యాదుల కానుక: గంధమాల్యాదులు కానుకగా నర్పించుట. 3. చక్కనికూడిక. 4. తీరము, ఒడ్డు. 5. బోధము, తెలివి. 6. కాఁడికిఁ గట్టిన పశువులజత.

ఆయోగవి సం. వి. ఈ. స్త్రీ. 1. వడ్రంగిజాతిస్త్రీ, వడ్లది. 2. వడ్రంగి పెండ్లము.

ఆయోగవుఁడు సం. వి. అ. పుం. (శూద్రునకు వైశ్యస్త్రీయందుఁ బుట్టినవాఁడు. వీనివృత్తి వడ్రము) వడ్రంగి.

ఆయోజనము సం. వి. అ. న. 1. కూర్చుట. 2. ప్రోగుసేయుట. 3. ఉద్యోగము. పూనిక.

ఆయోజించు సం. స. క్రి. కూర్చు. చేర్చు.

మ. ...అయ్యురుభూషామణిఁ దక్కుచాగ్ర
మున నాయోజించి. ధర్మ. 1. 2,

ఆయోధనము సం. వి. అ. న. 1. యుద్ధము. 2. యుద్ధభూమి. 3. వధము,

ఆర—ఆరా, అవ. సంబోధనమునందు బహువచనమున వచ్చు ఆగమము.

గీ. ...మగువలార కనుఁగొంటిరే యమునాళి
వాక్య,మొకటి విననైన నిదె వేళ యొదవె
ననుచు. వసు. 2. 81.

ఆర సం. వి. అ. స్త్రీ. 1. మాదిగవాఁడు చెప్పులు కుట్టుసూది, ఆరె. 2. (వైద్య) శస్త్రవిశేషము. 3. కశ, గుఱ్ఱములనుదోలుకొరడా. శిశు. 18.7.

అరంగపువక్క వి. (తె. అరంగిప్పొక్క.) మేలగు నొకవిధమైన పోఁకచెక్క. (గ్రా)

అరంజోతి వి. (సం. అరుంధతి.) వసిష్ఠునిభార్య; ఆ పేరుగల నక్షత్రము.

క. చీరచెఱంగులు ముడియిడి, కూరిమిఁ జిటికె
నలు వట్టికొనఁ గూరిచి తా,రారంటోటిని
గడు నిం,పారఁగ ద్రొక్కించి రప్పు డాలి
న్మగనిన్. నీలా. 3. 85

ఆరంభకుఁడు సం. విణ. (అ. ఇకా. అ.) 1. ఉపక్రమించువాఁడు. 2. యత్నించువాఁడు.

ఆరంభణము సం. వి. అ. న. — ఆరంభము.

ఆరంభణీయము సం. — ఆరభ్యము.

ఆరంభము సం. వి. అ. పుం. 1. ఉపక్రమము. 2. ప్రస్తావన, ఉపోద్ఘాతము. 3. ఉద్యమము, ప్రయత్నము. 4. కార్యము, పని. 5. త్వర, వడి. 6. గర్వము. 7. వధము. 8. సస్యము, పైరు. (ఈయర్థము తెనుఁగువనే కలదు.) తపతీ. 1. 59.

గీ. వఱపుదోసంబు వాయంగ వాన గురియుఁ,
గొండ్రలం బందు నారంభకోటు లెల్ల. భీమ.
3. 142. (ఆరబకోటులు. అని అపముద్రి.)

(వ్యవ) ఈయేఁడు ఆరంభాలు బాగుగా అంటినవి.

ఆరంభవాదము సం. వి. అ. పుం. పరమాణువుల వలన నుండియే జగదుత్పత్తి యగు నను వైశేషికాదులవాదము.

ఆరంభి సం. విణ. (న్. ణీ. న్.) — ఆరంభములు గలవాఁడు —క్రొత్తపన్నుగడలు పన్నువాఁడు.

ఆరంభించే సం. అ. క్రి. స. క్రి. మొదలుపెట్టు.

శా. మారీచక్షణదాచరుం డపుడు రామస్వామి
తోఁ బోరికై, యారంభించి... చం. రా.
2. 91.

శా. ఆరంభింపరు నీచమానవులు విఘ్నాయాస
సంత్రస్తులై, యారంభించి పరిత్యజింతు
రురువిఘ్నాయత్తులై మధ్యముల్, ధీరుల్
విఘ్ననిహన్యమాను లగుచుఁ ధృత్యున్న
తోత్సాహులై, ప్రారబ్ధార్థము లుజ్జగింపరు
సుమీ ప్రజ్ఞానిధుల్గావునన్. భర్తృ. నీతి.78.

ఆరకాటి వి. (త. ఆఱుకాట్టి) ఓడనడుపువాఁడు, నావికుఁడు, కర్ణధారుఁడు.

ఆరకూటము సం. వి. అ. పుం. న. పిత్తలము, ఇత్తడి.

ఆరక్ష సం. వి. ఆ. స్త్రీ. రక్షణము.

ఆరక్షకుఁడు సం. వి. అ. పుం. 1. తలారివాఁడు, ఆరెకుఁడు. 2. గ్రామదండనాధికారి.

ఆరక్షము సం. విణ. (అ. ఆ. అ.) రక్షించునది. వి. అ. పుం. 1. రక్షణము. 2. ఏనుఁగుకుంభముల క్రిందిచోటు. 3. గజకుంభముల సంధి. 4. సైన్యము.

ఆరక్షుఁడు సం — ఆరక్షకుఁడు.

ఆరగించే స. క్రి. (క. ఆరోగిసు.) 1. ఆహారించు, తిను.

గీ. సరసరంజక మహనీయసంప్రయోగ, మగు
చతుర్విధహృద్యాన్న మారగించె. భార.
ఉద్యో. 3. 229.

ఆ. ఏమి సేయఁ దలఁచి తేని నీ వక్కట,యార
గించి చేయు మయ్య యనుడు. భార.అశ్వ.
1. 54.

2. త్రాగు.

చ. మునుజననీస్తనంబులకు మోపఁగ ద్రేఁగయి
యున్నయట్టియ, వ్వినుతపయస్సు లన్ని
యును వేడుకతోఁ గడుపార నారగిం,చినఁ
బ్రియ మంది...హరి. పూ. 5. 237.

జ. ఆరగింత, ఆరగింపు, ఆరోగిణము.

ఆరగింత — ఆరగింపు.

గీ... మెసవుట యారగింత, యారగింపు కుడుపు
నాఁగ సలరు భుక్తి. ఆం. భా. 2. 260.

ఆరగింపు — ఆరగింత. వి. (√ఆరగించే.) 1. భోజనము, భుక్తి. ఆం. భా. 2. 260.

2. (దేవతాదులకుఁ జేయు) నివేదనము.

(వ్యవ) స్వామికి ఆరగిం పయినది.

3. విందు.

గీ. వైష్ణవసహస్రమునకు సద్భక్తి నార,గింపు
సేయించి కాని భుజింప నొల్లఁ, డాత్మసతి
యును దాను నేమని నుతింప. పర. 4.199.

ద్వి. చారువైష్ణవసహస్రమున కన్వహము, నార
గిం పొనరింతు వని యొడఁబడిన. ద్వి. పర.
6. 455 పా. 10 పం.

ఆరగ్వధము సం. వి. అ. పుం. ఱేల (వృ. వి.) వ. ఱేలపండు.

ఆరఘట్టము సం. వి. అ. పుం. నూతినుండి నీళ్లు వెలుపలికిఁ దెచ్చుట కేర్పఱచినయంత్ర విశేషము, ఏతము.

ఆరచించు సం. స. క్రి. రచించు, ఏర్పఱుచు.

గీ. తవిలి భూలోకసారమై తనరు నగ్ర, హార మొకటిని దనపేర నారచించి. శ్రీరం. 4. 949.

ఆరచితము సం. విణ. (అ. ఆ. అ.) బాగుగా రచింపఁబడినది.

ఆరజము[1] వి. (ప్రా. ఆరజ్జఅం. చి. ని.) వాద్యవిశేషము.

ఉ. సంచితభూరిబాహుబలసంపద పెంపున నారజంబు వా,యించి యనేకభంగుల నుమేశుఁ ద్రిలోకశరణ్యు నాత్మ మె,చ్చించి ...... భాగ. 10. ఉ. 314.

చ...డమరుగోముఖడిండిమమడ్డుశంఖకా,హళ మురళీ మృదంగ పణవానక దుందుభిఢక్కకాంస్యమ,ర్దళమురజారజాది వివిధధ్వను లేపున భూనభోంతరం,బులఁ జెలఁగెన్. భాగ. 10. ఉ. 1100. (ఇట సంస్కృత సమాసమధ్యమున నున్నది. కాని యిది తత్సమ మనుటకుఁ బ్రమాణాంతరము లేదు.

ఆరజము[2]—ఆరజము[1]. వి. 1. పక్షులు మొదలగు వాని) కలధ్వని, అవ్యక్తమధురధ్వని.

గీ. పావురము లారజంబులు పలుకుచోట. మను చ. 3. 111.

వ. ...కివకివఁ గూయుకోయిలల యారజంబు లకుమ. కువల. 1. 17.

2. లీల, విలాసము.

ఉ. ...ఆరజ ముట్టిపడన్ మెలంగుదున్. శుక. 2. 110.

గీ. ప్రథమసంగమకేళి నప్పటికి నంత, ముగ్ధ యనిపించి పిదప నమ్మోహనాంగి, జాతివారాంబుజేక్షణల్ సైత మింత, నేర రనిపించెఁ గలయిక యారజముల. శుక. 4. 26.

3. దుర్విలాసము.

గీ. పుణ్యచిహ్నంబు లవఘనంబున ఘటింప, సిగ్గుపడుఁ గాని కరనఖశిఖరలిఖిత, జాతనూత్న క్షతాంకముల్ సమ్మతించు, నారజము మీఱి యాదుర్విహారహారి. పాండు. 3. 12.

ఉ. ఆరజ మెల్ల నొక్కపొడ వయ్యె నవంగము బ్రాఁతి గానిసిం,గారము తీరుమాలిన వికారము...జెరయఁగా. విప్ర. 5. 25.

విణ. మనోజ్ఞమైనది, సొగసైనది, ఇంపైనది.

సీ. ఱైక సడల్చి యారజపుఁబైఁట ఘటించి యదిమేలొ యిదిమేలొ యనుచు వడుగు. కళాం. 2. 81.

గీ. అత్తెఱంగున నదిరిపాటారజంపు, వన్నెఁ బొడకట్టి తాఁ బాడు సన్నరవళి, పాట లళిఝంకృతిశ్రుతిఁ బాడుకొనఁగఁ, జూడకయ చూచు చూపుతో నుడియుటయును. మనుచ. 6. 32.

సీ. జారకర్ణగ్లాని చేర నారజముగాఁ బలుకు నొక్కొక్కసారి పచ్చిపలుకు. వేం. పంచ. 3. 251.

ఆరట(ము) — ఆరాటము. వి. (క. అఱట,ఆఱాట. త. ఆఱాట్టం.) పరితాపము, సంతాపము; బాధ.

ఉ. అమ్మ యిదేమి పద్మయివు డారటఁ బొర్లుచుఁ బవ్వళించి. వేం. మా. 5.39. దశకు.5.61.

గీ. ఎగ్గతంబునఁ దాముఁ గారగ్గిఁ గాలె,నదె యనాథయై దీనికి నంతరంగ, మలఁదురక తల్లడిల్లక యారటమున, నుడుక కలమటఁ బడక యెట్లుండుఁ జెపుమ. భార. ఆశ్ర. 2. 163.

ఆ. అన్నదాత గానియతఁడు క్షుద్బాధను, గార దాహకారి యారటమున, నన్నృత మాడు సాక్షియును వేదదూషక, జనుఁడు మోహ పరతఁ జత్తు రపుడు. మార్క. 2. 37.

క. అటుగానఁ బాపకర్మునిఁ, గుటిలుని మఱి నార్తు ధూర్తుఁ గ్రూరుని నే మా, రటమునఁ గొని యేఁగెద మం,తట దండమువలన నితఁడు ధన్యత నొందున్. భాగ. 6. 109.

(ఆరటమునఁ గొను - బాధపెట్టుచుఁ దీసికొని పోవు.)

జ. ఆరటపడు, ఆరటపఱుచు, ఆరటపాటు, ఆరటపెట్టు, ఆరటించు.

ఆరటపడు అ. క్రి. (√ఆరట) సంతాపపడు; బాధపడు.

గీ. భర్తృసేవావిధికి నిన్నుఁ బనుపనేని, సడికిలో
నౌదుఁ బనిచిన జాలి దూలి, చిత్త మారట
పడు నేమి సేయువాఁడ. పె. శకుం. 3.166.

ఆరటపఱుచు స. క్రి - ఆరటపెట్టు.

క. పెనురాలు నీటఁ గ్రుంకిన, యనువునదుర్వ్య
థలు నన్ను నారటపఱుపఁగ, ఘనశోక
మొదవి బంధులు విని వగచెద రనుచు నేడ్వ
వెఱతు మునీంద్రా. వా. రా. 1. 81.

ఆరటపాటు వి. (√ఆరట) సంతాపము; బాధ, దుఃఖము.

ఉ. అవ్వచనంబు చిత్తమున నారటపాటొదవిం
పనెంతయు,న్నివ్వెఱఁ గంది...వి. పు. 78.

ఆరటపెట్టు స. క్రి. (√ఆరట) తపింపఁ జేయు; బాధపెట్టు.

చ....విషమెత్తి క్రోలి యది యంగము నారట
పెట్ట నన్యులం, గినిసినయట్ల మీఁదు పరి
కింపక యమ్మెయి నీవు పాండునం,దను
లకుఁ జెట్టవై హృదయతాపము వచ్చినఁ
బల్కె దొందులఁగా. భార. ద్రో. 4.209.

ఆరటి సం. వి. ఇ. స్త్రీ. నటి.

ఆరటించు అ. క్రి. (√ఆరట) ఆరటపడు, పరితపించు.

వ. ఆవద్రావినవానిగతి నారటించుచు...రాకు
మారుండు. పారంగ. 3. 29.

ఆరటుఁడు సం. వి. అ. పుం. నటుఁడు.

ఆరట్టజము సం. వి. అ. పుం. ఆరటదేశమందుఁ బుట్టిన గుఱ్ఱము. వసు. 2.152.

ఆరట్టము సం. వి. అ. పుం. 1. హిందూదేశముయొక్క పశ్చిమోత్తరమున నుండు దేశవిశేషము పంచనదము (పంజాబు) అని కొందఱు. 2. అరట్టదేశమందుఁ బుట్టిన గుఱ్ఱము.

ఆరదము వి. పూనిక, ఉత్సాహము.

క. వెలినాఱును గాలురులును, వలలుఁదెరలు
దీమములును వడిఁ దీరినకు,క్కలు నారె
గోలలును మం,డలక్రోవులు వేఁట కార
డంబుఁ బెనుపఁగా. ఉ. హరి. 4. 22.

ఆరణి సం. వి. ఇ. పుం. ఆవర్తము, నీటిసుడి.

ఆరణేయుఁడు సం. వి. అ. పుం. - అరణియందుఁ బుట్టినవాఁడు - శుకయోగి.

ఆరణ్యకము సం. విణ. (అ. త్యా. అ.) 1. అడవికి సంబంధించినది. 2. అడవియందుఁ బుట్టినది. 3. అడవియందుండునది.

(అధ్యాయన్యాయ విహారమనుష్యహస్తిపథిన్ శబ్దములకు విశేషణ మగునపుడు ఈ రూపము సిద్ధించును. గోమయశబ్దమునకు విశేషణమగునపుడు ఆరణ్యకము, ఆరణ్యము, అని రెండు రూపము లుండును. ఇతర పదములకు విశేషణ మగునపుడు ఆరణ్యమనియే యుండును.)

వి. అ. న. 1. అరణ్యమందుఁ బఠింపఁ దగిన వేద భాగము. 2. ఏఱుపిడుక.

ఆరణ్యకుఁడు సం. వి. అ. పుం. ఆటవికుఁడు, అడవిమనుష్యుఁడు.

ఆరణ్యకుక్కుటము సం. వి. అ. పుం. అడవికోడి.

ఆరణ్యము సం. విణ. (అ. ఆ. అ.)-చూ. ఆరణ్యకము.

1. అడవికి సంబంధించినది. 2. అడవియందుఁ బుట్టినది (ధాన్యాది). వి. అ. పుం. న. అకృష్టపచ్యధాన్యభేదము, సేద్యము చేయకయే పండుధాన్యవిశేషము.

ఆరణ్యముద్గ సం. వి. ఆ. స్త్రీ. ముద్గపర్ణి, కాకిపెసర, పిల్లపెసర (వృ.వి.)

ఆరణ్యముద్గము సం. వి. అ. పుం. అడవి పెసర (వృ. వి.)

ఆరతము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఉపరతము, ఉడిగినది. 2. ప్రశాంతము, నెమ్మదిగా నుండునది.

ఆరతి - హారతి వి. (సం. ఆరాత్రికం. క. ఆరత్తి త. అలత్తి.) నీరాజనము, నివాళి.

చ....యువతికోటులతోఁ దపనీయపాత్రికా, సదమలరత్నదీపికల కారికి నారతు లెత్తి వేడుకన్. ఉ. రా. 8. 308.

ఉ....శోభనపుటారతు లెత్తె. వసు. 1.158.

ఆరతి సం. వి. ఇ. స్త్రీ. 1. విరామము, ఉడుకువ, నివృత్తి. 2. ప్రశాంతి.

ఆరనాళకము సం. - ఆరనాళము.

ఆరనాళము సం. వి. అ. న. పులియఁబెట్టినకడుగు నీళ్లు, కలి, కాంజికము.

ఆరబము వి.(సం.ఆరంభః.) 1. ప్రారంభము,ఉపక్రమము. (మా. ఆరబము సేయు.) 2. (క. ఆరంబు, ఆరంబ.) తొలకరిపైరు, మొదటి సస్యము; పైరు.

శా. వేమం డీగతిఁ బాపకర్మములు గావింపంగ నాకీడునన్, వానల్ గల్గక మానె నారబము లెండన్ జొచ్చెఁ బెక్కాపదల్, గానన్ వచ్చె...వి.పు. 2. 106.

క. ఏనుఁగులతలలు కొమ్ముల,తో నారబములకు దృష్టిదోషము వాయం,గా నెత్తుదు రెలుకులు దమ, చేనికి...కాళ. 3.8.

జ. ఆరబముసేయు.

ఆరబముసేయు అ. క్రి. స. క్రి. (√ఆరబము.) ఆరంభించు, మొదలుపెట్టు.

గీ. భ్రాతృభ్రాతృవ్యబాంధవప్రతతు లెల్ల, క్షేత్రకర్మంబు లొనరింపఁ జేనిపనికిఁ, దాను నొక్కొకవేళ ముందరనె పోయి, యారబము సేయు మిథ్యాప్రయత్నమునను. వి. పు. 3. 279.

ఆరబ్ధృ సం. విశ. (ఋ. త్రీ. ఋ.) ఆరంభించువాఁడు.

ఆరబ్ధము సం. విశ. (అ. ఆ. అ.) ఆరంభింపఁబడినది, మొదలు పెట్టఁబడినది. వి. అ. న. ఉపక్రమము, మొదలు పెట్టుట.

ఆరబ్ధవ్యము సం - ఆరభ్యము.

ఆరబ్ధి సం. వి. ఇ. స్త్రీ - ఆరంభము.

ఆరభటి సం. వి. ఈ. స్త్రీ. 1. (నాట్య)వృత్తులు నాలుగిటిలో నొకటి. (ఇది రౌద్ర బీభత్సరసములలో నుపయోగపడును.)

శ్లో. అత్యుద్ధతార్థసందర్భా వృత్తిరారభటీ స్మృతా. 2. క్రూరత్వము, బంటుతనము. 3. ప్రౌఢి; అతిశయము.

శా. ఆటోపారభటి న్మునీశ్వరుఁడు దన్నందంద వర్ణింపఁ ద,చ్చాటుప్రౌఢిఁ జేసె ధూర్జటి మహాశ్లాఘాశిరఃకంపమున్. కాళ. 4.258.

ఆరభటుఁడు సం. వి. అ. పుం. క్రూరుఁడు.

ఆరభమాణుఁడు సం. విశ. (అ. ఆ. అ.) ఆరంభించుచున్నవాఁడు.

ఆరభి సం. వి. ఇ. స్త్రీ. ఒకానొక రాగము.

ఆరభ్యమాణము సం. విశ. (అ. ఆ. అ.) ఆరంభింపఁబడుచున్నది.

ఆరభ్యము సం. విశ. (అ. ఈ. అ.) ఆరంభింపఁదగినది.

ఆరము^{1} సం. వి. అ. పుం. న 1. పిత్తలము, ఇత్తడి. 2. ముండలోహము, ముండాయసము. 3. కోణము, మూల. 4. తియ్యమామిడి (వృ.వి.) పుం. 1. శనిగ్రహము. 2. అంగారక గ్రహము.

ఆరము^{2} వి. (సం. ఆరామః) ఆరామము.

చ. మలయసమీరణాభిహతి భ్రమఁకుల నాకు లుదుల్లి దుల్లి క్రొ,మ్మొలకలు సాగిసాగి విరిమోసులఁ గెందలి రొత్తి యొత్తి కు,ట్మలములు గ్రమ్మి క్రమ్మి కుసుమంబులు వాసన కెక్కి యెక్కి గు,త్తులు గొని పండిపండి వినుతుల్ దగ నారము లొప్పె నామనిన్. కు. సం. 4. 443.

సీ. ఏపునఁ జెలరేగి యేయుమనోజున్మ చెఱకు విల్ రెండుగా విఱిచి వైతుఁ, బలువలై పలుకుచిల్కలనాలుకల ముల్లు విఱిచి యారములలో వెడల నడుతు, మదమున మ్రోయు తుమ్మెదలఁ జంపకలతాంతములలో మునుఁగంగఁ దఱిమివైతుఁ, దగుల మై వీతెంచుదక్షిణాశా గంధవహు మహాహీంద్రునివాతఁ ద్రోతు, గీ. సేటి కులికెదు నాయట్టిబోటి కలుగ, వెలఁది నీమది లోపల వెఱవకుండు, మమ్మ ధైర్యంబు వదలకు మమ్మ యెందు, గత్తలముగల్గి మేనికిఁ గలదె బాధ (విక్రమసేనము 2 ఆ. కు. సం. 4. 443. వ్యాఖ్య.)

ఆరయు - అరయు స. క్రి. (త. ఆరయు. క. ఆరాయ్.) 1. వెదకు.

వ. ఒక్కవటమహీజాతశీతల శిలాతలంబున నునిచి దానియగ్రవిటపం బెక్కి నీ రారయుచున్నంత. భార. ఆది. 6. 171.

ఉ. అంబురుహంబులం గలయ నారసి చొచ్చి యొకండు నాళసూ,త్రంబున నున్న యింద్రుఁగని...భార. ఉద్యో. 1.188.

2. ఆలోచించు, విచారించు, పరిశీలించు.

ఉ....భూవర రెండు దెఱంగులందు నీ, కారయఁ బథ్యమేది యగు నవ్విధ మేర్పడ నిశ్చయింపుమా. భార. ఉద్యో. 3.284.

క. వారెల్లను భవదీయ,స్ఫారబలము గారణముగ సౌఖ్యంబున ను, న్నారమని పలుకుదురు నిజ, మారయఁగా నట్ల కాదె యది జననాథా. భార. ఉద్యో. 2. 6.

ఉ. ...కవీంద్రులు ప్రసన్న కథాకలితార్థ యుక్తిలో, నారసి మేలు నా నితరు లక్షరరమ్యత నాదరింప...భార. ఆది. 1.25.

గీ....ఇంట వార్త,రవము వీతెంచె దీని నారసి యెఱుంగ,వలయు...భార. ఆది. 6.239.

చ. అరులను మిత్త్రులం దెలియ నారయు టెంతయు సూక్ష్మకృత్యమ,వ్వైరవతిదుర్లభంబు...భార. శాం. 3. 227.

3. కాపాడు, కను పెట్టి చూచు, (యోగక్షేమములు) కనుఁగొను.

క. ...భీష్ముం, డయనయశాలి సముర్థుం,డయి చేకొని రాజ్యభార మారయుచుండున్. భార. ఆది. 4. 250.

క. ద్వారవతి నుండియునునిట,యారసియుండునది దానవాంతక...భార. సభా. 2. 82.

4. చూచు, వీక్షించు.

క. ఆఋషియాగమనం బపు, డారసి చని చెప్పి రంబుజాతునకు బహి,శ్చారిణు లగు పరిచారిక,లు...కళా. 2. 14.

5. కనుఁగొను, తెలిసికొను.

ఉ. ఆరవ మాలకించి సభ నందఱు బమ్మెరపోవు నంతటన్, భూరమణుం డదేమి యటఁ బోయి కనుంగొనుఁ డన్న వేత్రకుం, డారసి వచ్చినిల్చి వినయంబున నిట్లని విన్నవించె...చెన్న. 2. 211.

క. ...అబ్బల్లిదుఁ,డనుపఁగ మీసేమ మెల్ల నారయుకొఱకున్. నీలా. 1. 64.

6. పరీక్షించు, శోధించు.

ఉ. ఆఁడుఁదనంబు నిక్కమున నారసి చూచిన లేదు. భార. విరా. 1. 238.

చ. అనవుడు బ్రాహ్మణప్రవరుఁ డల్లనవ్వుచు నిన్ను నారయ,న్మనమున వేడ్క పుట్టి నరనాయక వచ్చితి నేను ధర్ముఁడన్, బనుపడు నివ్వివేక పరిపాకము గాఢనిరూఢ భావమొం,ది నిలుచుఁగాత నీదగుమదిన్. భార. అశ్వ. 2. 95.

ఆరరే అవ్య. ఆశ్చర్యప్రశంసాదులను దెలుపును.

సీ. ఆరరే యొప్పారునూరులభాగంబు చాఁగురే బాహుల చక్కఁదనము. శ్రీరం. 4. 962.

ఆరల్లు వి. బ. ధాన్యవిశేషము.

సీ. పొన్న శ్రీరాజనా ల్పునుఁగు రాజనములు ముద్దుప్రాలారల్లు ముత్తెసరులు. హంస. 4. 128.

ఆరవము సం. వి. అ. పుం. 1. ధ్వని, మ్రోఁత. 2. అరుపు, అఱపు.

ఆరస్యము సం. వి. అ. న. అరసత్వము, రసములేమి.

ఆరా—అర. అప.

క. ...గౌతముచే, వంపించుకొనక పోవఁ ద,లంపుట భావ్యంబె పెద్దలారా మీకున్. వరాహ. 10. 35.

ఆరాటము—ఆరటము.

క. నీరాటవనాటములకుఁ, బోరాటం బెట్లు గలిగెఁ బురుషోత్తముచే, నారాట మెట్లు మానెను, ఘోరాటవిలోన భద్రకుంజరమునకున్. భాగ. 8. 19.

క. ఈరీతి శిశిరవిధుల ని,వారింపఁగ రానివిరహవహ్నిశిఖలచే, నారాటంబునఁ బొరలం,గా రమణులఁ జూచి కదలికారత్నవతుల్. వరాహ. 4. 36.

జ. ఆరాటించు.

ఆరాటించు—ఆరటించు, అ. క్రి. (√ఆరాటము.) ఆరటపడు, తపించు; ఏడ్చు.

మ. ...పరితప్తస్వాంతుఁడై బాష్పపూరము
లొక్కుమ్మడిఁ గన్నులం దొరుఁగ నారా
టించుచున్. వి. పు. 1. 147.

ఆరాతి సం. వి. అ. పుం. అరాతి, పగతుఁడు.

ఆరాతీయము సం. విణ. (అ. ఆ. అ.) 1. దగ్గఱది. 2. దూరపుది.

ఆరాత్రికము సం. వి. అ. న.—పగటియందుఁగూడ వెలిఁగింపఁబడునది-నీరాజనము, ఆరతి, నివ్వాళి.

ఆరాధకుఁడు సం. విణ. (అ. ధికా. అ.) ఆరాధించువాఁడు.

ఆరాధన సం. వి. ఆ. స్త్రీ. 1. సేవ, కొలువు, పరిచర్య. 2. సంతోషపెట్టుట.

ఆరాధనము సం. విణ. (అ. ఆ. అ.) ఆరాధించునది. వి. అ. న. 1. సంతోషపెట్టుట. 2. గౌరవించుట. 3. (దేవతాదులను) కొలుచుట, సేవనము. 4. (సంతోషపెట్టుట, పూజించుట, మొదలగు వానికి) సాధనము.

శ్లో. ఇదం తు తే భక్తినమ్రం, సతామారాధనం
వపుః. సం. కు. సం. 6. 73.

5. వంట, పాకము. 6. అవాప్తి, పొందుట. 7. సంసిద్ధి, ఒనగూడుట.

ఆరాధనీయము సం. విణ. (అ. ఆ. అ.) ఆరాధింపఁదగినది.

ఆరాధయిత సం. విణ. (ఋ. త్రీ. ఋ.)—ఆరాధించువాఁడు – 1. పూజకుఁడు. 2. సేవకుఁడు, పరిచారకుఁడు. 3. సంతోషపెట్టువాఁడు.

ఆరాధించు సం. స. క్రి. 1. సంతోషపఱచు. 2. గౌరవించు, పూజించు. 3. సేవించు, కొలుచు.

వ. నీ వరిగి యమ్మహాదేవు దేవునింబోలె నారా
ధింపు మని పలికిన. మార్క. 1. 262.

ఆరాధితము సం. విణ. (అ. ఆ. అ.) ఆరాధింపఁబడినది.

ఆరాధ్యమానుఁడు సం. విణ. (అ. ఆ. అ.) ఆరాధింపఁ బడుచున్నవాఁడు.

ఆరాధ్యుఁడు సం. విణ. (అ. ఆ. అ.) ఆరాధింపఁదగినవాఁడు. వి. అ. పుం. శైవులగురువు.

గీ. హరమహాదేవ పార్వతీశ్వర యటంచు, వెంట
శైవద్విజుల్ గొంద ఱంటి రాఁగ, నధ్యయన
ధుర్యులైన యారాధ్యవరులు, సరగ నరు
దెంచిరి నృపాలు సముఖమునకు. కృష్ణ. 2. 6.

ఆరామము సం. వి. అ. పుం. 1. ఉపవనము, తోఁట. 2. క్రీడనము, విహరణము.

శ్లో. అఘాయురింద్రియారామః. గీత. 3. 16.

ఆరామశీతల సం. వి. ఆ. స్త్రీ. ఆనందివృక్షము, గోడసాల (వృ.వి.). (దీనియాకులు పరిమళము గలిగియుండును—అని గం. ని.)

ఆరామికుఁడు సం. విణ. (అ. ఈ. అ.) ఉద్యానవనమును పాలించువాఁడు, తోఁటకాపరి.

ఆరాలి(ళి)కుఁడు సం. వి. అ. పుం. – కుటిలవర్తనుఁడు—వంటవాఁడు, బానసీఁడు.

ఆరావము సం.—ఆరవము.

ఆరావలి(ళి) సం. వి. ఇ. స్త్రీ. వింధ్యపర్వతశ్రేణికి ఉత్తరముగా నున్న ఒకానొక పర్వతపువరుస.

ఆరావి సం. విణ. (న్. ణీ. న్.) 1. మ్రోయునది, ధ్వనించునది. 2. అఱచునది, ఆర్చునది.

ఆరిక—ఆరికె, ఆరుగ (క), ఆరువు (గు). (త్రా). వి. సస్యవిశేషము (వృ.వి.). బ. (ఆరికలు, ఆరికెలు, ఆరుకలు, ఆరుగలు, ఆరుగులు, ఆరువులు, ఆళ్లు) ధాన్యవిశేషము, కోద్రవము.

ఉ. ఆరికకూడు పుచ్చవరు గావులవెన్నయు...
వేం.పంచ. 1.687. (దీనిభేదము 'కుట్టారిక')

ఆరికె—ఆరిక. వి. సస్యవిశేషము.

సీ. జడకొఱ్ఱ కొఱ్ఱలు చామలు వెలిచామ
కుట్టారికారికె. హంస. 4. 127.

ఆరితి (సం. ఆర్తిః) వి. పీడ.

గీ. ఆరితి ఘటిల్లఁ గొందఱు చారవరులు, వచ్చి
నతిసల్పి కువలయాశ్వక్షితీంద్రు, చేతనైనట్టి
పాతాళకేతుపాటు, తోఁపఁ దెల్పినఁ దాళకే
తుండు కనలి. కువల. 4. 74.

ఆరితేఱు అ. క్రి. సమర్థుఁడగు, నిపుణుఁడగు, దిటవగు.

గీ. వాఁడు నానాఁటి కభివృద్ధి వఱలఁ బెరిఁగి,
కాఁకలను దేఱి గడిమీఱి గట్టిపాఱి, రాలు
గాయతనాన బేరజపుదారి, నారితేఱియుఁ
బలుగుంటమారి యయ్యె. హంస. 5. 110.
విజ. వి. 3. 25.

అరిత్రికము సం. విణ. (అ. ఈ. అ.)-అరిత్రమునకు సంబంధించినది — ఓడ గడపు తెడ్డు చుక్కాని మున్నగువానికి సంబంధించినది.

అరిప్స సం. వి. ఈ. స్త్రీ. ఆరంభింప నిచ్ఛ.

అరిప్సితము సం. విణ. (అ. ఆ. అ.) ఆరంభింప నిచ్ఛగింపఁబడినది.

అరిప్సువు సం. విణ. ఆరంభింప నిచ్ఛగించువాఁడు.

అరిరాధయిష సం. వి. అ. స్త్రీ. ఆరాధించునిచ్ఛ.

అరిరాధయిషువు సం. విణ. (ఈ.) ఆరాధించు నిచ్ఛగలవాఁడు.

అరివేరము-అర్వేరము వి. 1. వైరము; కలహము.

గీ. గగనముననుండి వచ్చె నాకస్మికముగ, నారివేరంపుఁదపసి దైత్యారికడకు. పారి. 1.44.

(అరివేరపుఁదపసి — కలహప్రియతపస్వి, నారదుఁడు)

2. (త. అరవారం.) చింత. మనఃక్షోభము.

సీ. కుడుము యాఁకలకెల్లఁ గొననైతిఁగా యంచు జేరి తిఱని యారివేర మొంద. శుక. 2.563.

గీ. ఇట్లు కోలాహలంబుగాఁ బెట్టఁ బెట్టి, పీఁక నందఱ నచట నొయ్యాఁకచేసి, ముమ్మర మ్మైన యారివేరమ్ము మదికిఁ, బుట్టియతఁ డేఁగెఁ దలవరికొట్టమునకు. వైజ. 4.99.

అరు¹ అ. క్రి. 1. కలుగు, జనించు.

ఉ. కౌరవకోటి నేఁ డొదివి క్రందుగఁగయ్యము సేయఁ గర్ణుఁ డా,భూరమణున్ వడింగదిసి భూరిశరంబులు మేన నింప నొ,వ్వారుటయుం దొలంగె నతఁ డాహవరంగము నందులేఁడు.... భార. కర్ణ. 3.21.

క. కౌరవులు నేయునవమతి, కారణముగఁ గోప మెత్తుఁ గర్ణునివదనాం, భోరుహముం గముఁగొన కమ, మారున్ నావశముగాక యంతన బుద్ధిన్. భార. శాం. 1.18.

మ. ...మార్తాండమూ,ర్తి విడంబింపఁగఁ జక్ర గాండివధరుల్ దేజోమయాకారవై,భవ మారం దనపై వెలుంగ నతిదీప్తంబైన తేరొప్పె భార. ద్రో. 1.124.

చ. పరమవినీతిమై వెలుఁగి బాంధవమూరఁగ నల్ల నిట్లనున్, గరుడుఁడు... భార. అను. 1.209.

3. అతిశయిల్లు.

క. ద్రుపదనృపాలునిధవళా,తపత్ర మత్త్రుంబు లె చోటు దాఁకక జిగియా,రి పొలిచె శారద చంద్రుం,డుపమా పాత్రంబుగాఁగ మర్వియనుదివిన్... భార. స్త్రీ. 2.147.

సీ. తలపోసి చూడంగ ధర్మమయ్యె నధర్మమయ్యె నేఁ బ్రాణభయంబుకతన, నట్లు నేసితిఁ గృపయార సైరింపుము... భార. స్త్రీ. 1.157.

4. నిండు, పూర్ణమగు.

సీ. ఉదధిలో నున్న యత్యుగ్రనిషాదుల నారంగ మ్రింగినఘోరవీరుఁ,డు.... భార. ఆది. 2. 83. (ఆరంగన్ — నిశ్శేషముగా.)

క వినుము తెలియంగ శ్లేష్మం, బనుదోషం బారఁ బరఁగి యవయవములు జా,డ్యని రూఢంబులుగాఁ జే,యును.... భార. అశ్వ. 1. 171.

(ఈయర్థమున సందర్భానుసారముగా దీని తుమున్నంతము 'నిండుగా, బాగుగా, తనియునట్లు' మున్నగునర్థముల నిచ్చును.)

ఉదా. ఆరఁ బ్రాఁగినపాలు :- ఆరన్ — పూర్తిగా, బాగుగా. హరి. పూ, 5.204.

ఆరఁబండినపండ్లు :- ఆరన్ — పూర్తిగా, బాగుగా, భార. శాం. 1.160.

వీనులార వినియు :- ఆరన్ - తనియునట్లు. భార. ద్రో. 2. 254.

కడుపార నెవ్వానిఁగన్న తల్లి :- ఆరన్ - తనియునట్లు. మనుచ. 1.18.

మనసారంగను గౌఁగిలించి :- ఆరన్ - తృప్తి నొందునట్లు. పారంగ. 2.40.

అరంగ సుభద్రఁ బెండ్లియై :- అరంగన్ -

(వ్యవ) కనులారఁ జూచిన దానిని లేదనెద వేమి? (కనులారఁజూచు - పూర్తిగాఁజూచు, స్పష్టముగాఁ జూచు.)

5. ఇది కొన్ని పట్ల నర్థవిశేషము లేకయును గొన్ని పట్ల నర్థవిశేషము కలిగియును గొన్ని పదములతోఁ గలసి శబ్దపల్లవమగును.

ఉదా: అడఁగారు – అడఁగు. నిండారు - నిండు. చల్లారు - చల్లఁబడు. ఎసలారు - అతిశయము కలిగియుండు. ఇట్లే పెంపారు, ఏపారు, మొ.

ఆరు² వి. ఓషధివిశేషము, ఆరుకము (వృ.వి.) (ఇది హిమాలయమునఁ గలదు.)

ఆరు³ వి. రోమావళి, నూఁగారు.

సీ. నెడనెడ నూఁగారి వింతయై యేర్పడు దేరని వళులలో నారు నిగుడ. భార. విరా. 1.245.

గీ. బాల్యతారుణ్యసీమావిభాగమునకు, నజుఁడు వ్రాసిన రేఖ తన్వంగియారు. నైష. 2.15.

ఆరు⁴ వి. అవ్వ, నింద.

ఉ. వారక యత్తగారిఁ గనుఁబ్రామి నిజేశ్వరు మోసపుచ్చి యే, యారును దూఱునైనఁ బడి యందఱ కన్ని ఘటించి యాత్మఁ దాఁ,గోరిన నాథునిం గలసి కొల్లలుగా సుఖ మొందకున్నయా, సారసపత్త్రనేత్ర యెలజవ్వన మేటికి జన్మ మేటికిన్. అహ. 3.33.

(వ్యవ) ఆరును దోరును లేకుండఁ జక్కఁగా సంసారము సాగించుకొనుచున్నాఁడు.

ఆరును దోరును లేనిసంసారము. (గ్రా)

జ. అరుదూఱు.

ఆరుకము సం. వి. అ. పుం. చలువ నిచ్చుగుణములు గలయొక యోషధి (వృ.వి.) (ఇది హిమాలయమందుఁ బెరుఁగును.)

ఆరుగ(క) – ఆరిక.

క. ఉలవగువారుగపంటలు, గోలియలపాండియును దలఁ చగుం బురుషులకుం, దెలవల చుట్టము లయ్యెద, రెలచియ భుజియింతు రర్థి నెల్లజనంబుల్. భార. అర. 4.295.

సామె: ఆరుగ కోసినవదనున కంది కోసినట్లు. అయిన నారుగ కాకున్న కంది.

ఆరుచే - ఆర్చు².

(ఆడించు)

క. ఏలినవానిధనంబులు, బాలురు బంధువులుఁ దారు బ్రదికినదినముల్, వ్రే లారిచి తింద్రాతని, యోలము గని విడవ రితి వాదుఁగుడు రాజిన్. భార. విరా. 4.217.

ఆరుణము సం. విశ. (అ. ఈ. అ.) అరుణునకు సంబంధించినది. వి.అ.న. ఆరణ్యకము. వేదము నందలి యొక భాగము.

మ. తుల లే కుండు స్వరూపరూపగుణభూతు ల్దోఁచె నేత్రచ్యుతి,స్థలమై లో వెలిఁ దానె యున్కిఁ దెలిపె న్నారాయణం బారుణం, బులసామాన్యవిశేషరీతి నిఖిలంబు న్సద్విజాలంబు ని,ర్మలనారాయణశబ్దమందునె తుదం బర్యాప్త మయ్యెన్స్మృతిన్ ఆము 3.11.

గీ. త్రిసరకాస్వాదభవ మదోద్రేకలహరి, ధరణి దేవుఁ డాయోజ మత్తా వహించి, యారుణాలు పఠింపంగ నాలకించి, శంబరారాతి రతి చేయి చఱచి నవ్వె. శివరా 3.14 (అరణాలు అపముద్రి)

ఆరుణి సం. వి. ఇ. పుం.-అరుణుని సంతతి-1.ఉద్దాలకుఁ డనుఋషి. 2. యముఁడు.

ఆరుదూఱు వి. (√ఆరు⁴) అవ్వ, నింద.

సీ. మగని నటుంచి మార్గగని వెంబడిఁ జన్న దార కేయిల్లాలితనము తగ్గె. గీ. వారి కెవ్వారికిని లేని యారుదూఱు, నీతలనె వ్రాసెనే ధాత నికృతిచేత...అహ. 3 49. ఆం. భా. 1.115.

(ఔరుదూఱు - అపముద్రి.)

ఆరుదొండ - ఆదొండ. వి. తుణాలకము, అడవి దొండ (వృ.వి.)

ఆరుద్ర వి. (సం. ఆర్ద్రా.) ఆర్ద్రానక్షత్రము.(వా)

ఆరుద్రపురుగు వి. ఆరుద్ర కార్తెలోఁ గనుపట్టెడి పట్టువంటిదేహము గల యొకానొకయెఱ్ఱని పురుగు, ఇంద్రగోపము.

ఆరురుష సం. వి. అ. స్త్రీ. ఎక్కుటకు నిచ్చ. ఉచ్చదశను బొందునిచ్చ.

ఆరురుక్షువు సం. విశే. (ఉ.) ఎక్క నిచ్ఛగలవాఁడు; ఉచ్చదశను బొంద నిచ్ఛగలవాఁడు.

ఆరువు(గు) – ఆరిక.

వ. కొత్తఆరువు వరువు పుట్టి 1 ట్టికి చి. 6. ద. శా. 4. సం. 1884.

ఆరువు సం. వి. ఉ. పుం. 1. పంది. 2. ఎండ్రి, పిత. 3. వృక్షవిశేషము.

ఆరుష్కరము సం. వి. అ. న. భల్లాతకఫలము, నల్లజీడిపండు.

ఆరుహము సం. విశే. (అ. ఆ. అ.) ఎక్కునది.

ఆరూఢము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఎక్కినది; ఉచ్చదశ పొందినది. 2. ఎక్కఁబడినది. (చెట్టు, మేడ, మొ.) 3. ఉత్పన్నము, కలిగినది.

శ్లో. ...తదాగమారూఢగురు ప్రహర్షః సం. రఘు. 5. 61.

4. పొందినది. 5. పొందఁబడినది,

వ. ఆరూఢవినయం....కాదం.

వి. అ. న. 1. ఆరోహణము.

క. ఘోరాస్త్రశస్త్రవిద్యల, నారూఢములందు నిపుణులైరి కుమారుల్. భార. ఆది. 6. 3.

2. పెంపు, వృద్ధి. (చూ. అత్యారూఢము.)

ఆరూఢి సం. వి. ఇ. స్త్రీ. 1. ఎక్కుట. 2. ఔన్నత్యము.

ఆరె¹ వి. ధాతకి, ఏఱుజాజి (వృ. వి.)

ద్వి. బలుసు ముల్ మోదుగు పచ్చారె యారె, వలిచంద్ర ములుచంద్ర వాడగన్నెరు... ద్వి. శ. సా. 2. 661 పం.

ఆరె² వి. (సం. ఆరా. క. ఆరె.) 1. చెప్పులు కుట్టెడు సూది.

సీ. డొంకునామము కుడివంక వంకంనిగ కత్తి యారెయుఁ దోలుఁ గరమువందు. ఉ. హరిశ్చ. 4. 156.

2. ఆయుధ విశేషము.

వ....పేరెలమిం దలపడినవీరుల నారెలం జీరి నాఱులు వోసినట్లు చేసియు. ఉ. హరి. 6. 66.

3. బొట్టె, కోడికాలివెనుక ప్రక్కనుండువాఁడి

క. చరణములు నేత్రములుఁ గడు,వరుణము లారెలును ముక్కు నాయతములు. దశకు. 9. 30.

ఉ. వట్టిపుజుట్టు నిక్కుమెడ బాగునఁ జివ్విన యారెపొంకమున్. కువల. 4. 207.

జ. ఆరెవడ్లు.

ఆరె³ వి. (క. ఆరె.) మరాటివాఁడు.

సీ. ఆరెలు గన్నడీ లరవలుం దెలుఁగులుఁ దన బిరు దందియఁ దగిలి కొలువ...ద్వా. 1. 42.

సీ. ఆరె మరాటివాఁ డన మహారాష్ట్రుఁ డా. ఆం. భా. 2. 108.

జ. ఆరెము².

ఆరెకుఁడు వి. (సం. ఆరక్షః. ఆరక్షకః. ప్రా. ఆరక్ఖో. పా. ఆరక్ఖకో.) గ్రామరక్షకుఁడు, తలారి.

వ. అయ్యాశ్రమంబులో డాఁగినవారి వెను దగిలి వచ్చినయారెకు లమ్మునిం గని రాజ ధనాపహారులైనచోరులు నీయొద్దన పాఱిరి. భార. ఆది. 4. 261.

ఆ. ముచ్చుగాఁ దలంచి చెచ్చెర నారెకుల్, పట్టి తెచ్చి కొఱుతఁ బెట్టినట్టి. మార్క. 2. 167.

ఆరెగోల వి. ఏనుఁగు ప్రక్కలు పొడిచి బెదిరించుటకై అర్ధచంద్రాకారముగా ఉక్కుతోఁజేసిన యలుఁగు గలవేణుదండము, బరిగోల.

సీ...తోత్రంబు బరి యనఁగ నారెగోల యనంగ నలరుచుండు. ఆం. భా. 2. 195.

క. వెలివాఱును గాలురులును, వల లుఁ దెరలు దీమములును వడిఁ దీరినకు, క్కలు నారెగోలలును నుం,డల త్రోపులు వేఁట కార డంబుఁ బెనుపఁగన్. ఉ హరి. 4. 22.

ఆరెము¹ వి. (సం. ఆరామః.) ఆరామము.

ఉ. ఆరెముఁ జొచ్చి కందువకు వర్గెడువంతకు మున్న...పోడ. 4. (శ. ర.)

ఆరెము² వి. (√ఆరె³.) మహారాష్ట్రభాష.

గీ. అరబి పారసి గుజరాతి యారె మచ్చు, తెనుఁగు కన్నడి మొదలుగాఁ దెలిసివ్రాయ.

ఆరెవడ్లు వి. బ. (√ఆరె^{2}) మూదులవంటి తోఁకలు గల ఒకదినుసువడ్లు. (శ. ర.)

ఆరెవెలఁగ వి. ఒకానొక మంచిజాతివెలఁగ (వృ.వి.)

ఆరేకము సం. వి. అ. పుం. 1. శూన్యత. 2. ఆకుంచనము, ముడుఁగుట. 3. అతిరేకము, ఆధిక్యము.

ఆరేచితము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఇంచుక ముడుఁగఁ జేయఁబడినది, ఆకుంచితము.

శ్లో. ఆరేచిత భ్రూచతురైః కటాక్షైః. సం. కు. సం. 3. 5.

2. రిక్తముగాఁ జేయఁబడినది, ఉత్తదిగాఁ జేయఁబడినది.

ఆరేవతము సం. వి. అ. పుం. ఆరగ్వధము, ఱేల (వృ.వి.) వ. ఱేలపండు.

ఆరోగ(గి)ణము వి. (√ఆరగించు-శ. ఆరోగణ.) భోజనము.

ద్వి. చేతిపులగము చెచ్చెరఁ బుచ్చుకొనుచు, నారోగణము చేసి యందఱు చూడ, బస. పు. 5. 623 పం. (ఆరోగణము చేయు-తిను)

ద్వి. అంత నారోగణ మైనమీఁదటను...ద్వి. పరమ. 3.198 పా.

క....నవ్వుచు నారోగిణం బొనర్చిరి తమితోన్. చెన్న. 4.360. (ఆరోగిణ మొనర్చిరి-తినిరి, భుజించిరి.) ఆం. సం. మాన. 28. సాం. ని. మాన. 22.

ఆరోగ్యము సం. వి. అ. న. స్వాస్థ్యము, రోగము లేమి.

ఆరోగ్యశాల సం. వి. అ. స్త్రీ. చికిత్సాస్థానము, వైద్యశాల.

ఆరోచనము సం. విణ. (అ. ఆ. అ.) 1. ప్రకాశించునది. 2. ప్రకాశింపఁజేయునది. వి.అ.న. 1. ప్రకాశించుట. 2. ప్రకాశింపఁజేయుట.

ఆరోఢ సం. విణ. (ఋ. త్రీ. ఋ.) ఎక్కెడివాఁడు.

ఆరోఢవ్యము సం. విణ. (అ. ఆ. అ.) ఎక్కఁదగినది.

ఆరోపకము సం. విణ. (అ. పికా. అ.) 1. ఆరోపించునది, లేనిది మోపునది. 2. నాటునది. (ఉదా:- వృక్షారోపకుఁడు.) 3. ఎక్కించునది.

ఆరోపణము సం. వి. అ. న. 1. ఆరోపించుట, లేనిది మోపుట. 2. పైని ఉంచుట, పైని పెట్టుట.

శ్లో....ఆర్ద్రాక్షతారోపణ మన్వభూతామ్. సం. రఘు. 7.27.

3. (అశ్వాదులను) ఎక్కించుట. 4. ఎత్తుట. (ఉదా:ధ్వజారోపణము.) 5. (వృక్షాదులను) నాటుట. 6. విల్లు ఎక్కు పెట్టుట.

ఆరోపణీయము సం - ఆరోప్యము.

ఆరోపము సం. వి. అ. పుం. 1. ఒక దాని ధర్మములు అవి లేని మఱియొక దానియందు ఉన్నట్లు చెప్పుట. (క) తర్క - మిథ్యాజ్ఞానము.

(చ) అలం - అభేదజ్ఞానము :- ఉపమానోపమేయములను ప్రత్యేకముగాఁ దెల్పి వాని కభేదమునునిరూపించుట. (ఉదా: ఆమె కన్నులు పద్మములు.)

ఉద్దిష్టోపమేయమును ప్రత్యేకముగాఁ దెల్పక యుపమానోపమేయములకు అభేదమును నిరూపించుట అధ్యవసాయము. (ఉదా :- స్త్రీ కన్నులనుజూపి - అవిగో పద్మములు.)

2. (నింద మొదలగు వానిని) మోపుట. 3. పైని ఉంచుట.

ఆరోపయిత సం. విణ. (ఋ. త్రీ. ఋ.) 1. ఆరోపణము చేయువాఁడు. 2. ఎక్కించువాఁడు.

ఆరోపించు సం. స. క్రి. ఆరోపణము చేయు.

(క) లేనిది మోపు.

క. ఆరోపింతును నాపై, నేరము విపరీతముగను
నీపై రారా, యూరకె యుఁకైన రాజకు,
మారక నామాట వినుట మంచిది సుమ్మీ.
సారంగ. 2.136.

(చ) లేనిది కల్పించు.

వ. ఆశతపత్త్రనేత్రయందు మైత్త్రి నారోపించి. మార్క. 5.201.

ఆరోపితము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఆరోపింపఁబడినది. 2. ఎక్కింపఁబడినది, 3. ఎక్కు పెట్టఁబడినది (విల్లు). 4. పైఁ బెట్టఁబడినది.

ఆరోపితవ్యము సం — ఆరోప్యము,

ఆరోప్యము సం. విణ. (అ. ఆ. అ.) ఆరోపింపఁ దగినది.

ఆరోహకము సం. విణ. (అ. హ్రా. అ.) 1. ఎక్కునది. 2. ఎక్కించునది. 3. మొలచునది, బయలు దేఱునది. వి. అ. పుం. వృక్షము.

ఆరోహకుఁడు సం. వి. అ. పుం-ఎక్కెడివాఁడు - 1. మావటీఁడు. 2. గుఱ్ఱపురౌతు.

ఆరోహణము సం. వి. అ. న. 1. ఎక్కుట. 2. అశ్వాదుల నెక్కుట. 3. సోపానమార్గము. 4. అంకురించుట, మొలకెత్తుట. 5. నర్తనమునకై యెత్తుగాఁ గట్టినరంగము. 6. ఆరోపణము, ఎత్తుట.

(ఉదా : ధ్వజారోహణము.)

ఆరోహత్ సం. శతృ. ఎక్కుచున్న.

ఆరోహము సం. వి. అ. పుం. 1. ఎక్కుట. 2. అశ్వాదుల నెక్కుట. 3. ఉన్నతి, ఎత్తు. 4. నిడుపు, దీర్ఘత్వము. 5. నితంబము, స్త్రీల పిఱుఁదు.

'శ్రోణ్యాం చారోహః' (వై. ని.)

సీ...ఆరోహభరమున నడుగులు తడఁబడ. భాగ. 8.393.

6. అంకురాది ప్రాదుర్భావము, మొలకెత్తుట. 7. శిఫ, ఊడ.

ఆరోహి సం. విణ. (న్. ఈ. న్.) ఆరోహించువాఁడు.

ఆరోహించు సం. స. క్రి. ఎక్కు.

వ. ...రెండవయుచ్చైశ్శ్రవంబునుం బోలిన యాసవాహ్యంబు నారోహించి. నైష. 1. 35.

వ. పరితఃపతితమృతవీరులఁ దనుత్రాణశిరస్త్రాణ భూషణవస్త్ర విశేషంబుల యథాతథంబుగాఁ బూన్చి మాతంగతురంగశకటంబు లారోహింపించి .... వినోదించు పిశాచలోకంబు. కవిక. 2. 197. (ఆరోహింపించు-ఎక్కించు.)

ఆరోహుఁడు సం. విణ. (అ. ఆ. అ.) ఎక్కువాఁడు. (ఉదా: అశ్వారోహుఁడు, గజారోహుఁడు, రథారోహుఁడు. మొ.) వి. అ. పుం. 1. మావటివాఁడు. 2. గుఱ్ఱపురౌతు, రౌతు. (శ్లో. సారోహాణాంచ వాజినాం. సం. రామా.)

ఆర్కి సం. వి. ఇ. పుం - అర్కునికొడుకు - 1. యముఁడు. 2. శని. 3. కర్ణుఁడు. 4. సుగ్రీవుఁడు. 5. వైవస్వతమనువు.

ఆర్క్షము సం. విణ. (అ. ఈ. అ.) నక్షత్రసంబంధి.

ఆర్గళము సం. వి. అ. పుం. అర్గళము, తలుపు గడియ.

ఆర్గళి సం. వి. ఈ. స్త్రీ — అర్గళము.

ఆర్గురు – ఆఱుగురు.

క. కట్టా యార్గురుకొడుకులఁ, బట్టి వధించితివి. భాగ. 10. పూ. 151.

ఆర్గ్వధము సం — ఆరగ్వధము.

ఆర్ఘ సం వి. ఆ. స్త్రీ. మధుమక్షికాభేదము, పసుపు రంగుగల ఒకవిధమైన తేనెటీఁగ.

ఆర్ఘ్యము సం. విణ. (అ. ఆ. అ.) ఆర్ఘలు అను తేనెటీఁగలచేఁ గూడఁబెట్టబడినది. (ఒకరకపు తేనె)

ఆర్చము సం. విణ. (అ. ఆ. అ.) ఆర్చాయుక్తము, పూజించునది. 2. (అ. ఈ. అ.) ఋక్కునకుఁ గాని ఋగ్వేదమునకుఁ గాని సంబంధించినది.

ఆర్చికము సం. విణ. (అ. ఈ. అ.) 1. ఋగ్వేదమందున్నది. 2. ఋగ్వేద వ్యాఖ్యానరూపమైనది. (గ్రంథాది) వి. అ. న. సామవేదము.

ఆర్చు¹ – ఆఱుచు¹ అ. క్రి. అఱచు, బొబ్బరించు; ఘోషించు.

క. కలయ నసిముసలదండం, బులు గొని కాంపిల్య నగరమునజను లెల్లన్, నలి రేఁగి యార్చి కౌరవ, బలసుభటులఁ బొడిచి రాజి బడలువడంగన్. భార. ఆది. 6. 71.

సీ. అపుడు బ్రాహ్మణు లెల్ల నన్యాయ మన్యాయ మనుచుఁ జేరెలుఁగున నార్చువారు. వరాహ. 10. 41.

గీ. మధువుఁ గాంతలపుక్కిటి మధువుఁ బేర్ల, యూర్ష్యఁ బస మూపఁ బొగడపై నెలయ దాన, విరిసెఁ దొల్లిటిదళములు విరులు జడిసె, దీవనగ్గెల్చువకు మల్లి తేఁటులార్చె. ఆము. 5. 180.

గీ. వవధి బహుఘోషమున నార్చె వాన పేర్చె. ఉ. రా. 103.

జ. అర్పు.

ఆర్పు² — అరుచు. స. క్రి. (√ఆడు) ఆడఁజేయు. 1. చలింపఁజేయు, కదలుచు; విసరు.

గీ. పచి పావిత్రుఁ డొకశక్తి వైచుటయును, దనుజుఁ డెడఁ ద్రుంచె నతఁడు రథంబు డిగ్గి, ఖడ్గహస్తుఁడై కవిసినఁ గాలు సేయి, యార్పరాకుండ నేసి యయ్యసియుఁ దునిమె. హరి. ఉ. 10. 50.

సీ. పిట్టలనార్ప నాపుట్ట పట్టున మంచెఁ గావించి. ద్వా. 1. 161. (అర్పఁగ — తోలుటకు)

ఉ. ...విటు లార్చునుశీరపుఁదాళ వృంతముల్. అము. 2. 68.

2. వర్తింపఁజేయు, ఆడించు.

క. నేర్పరి పెక్కువిధంబుల, నార్పఁగ బొమ్మలు గడంగి యాడెడుచందం, బేర్పడఁ గాన్పుము. భార. శాం. 1. 283.

3. (స్నానాదులు) చేయించు, నిర్వర్తింపఁ జేయు.

సీ. నీహారసలిలంబు నించి కాంచనకలశముల మజ్జనమార్పఁ జనవు లేదు. వరాహ. 7. 47.

మ. జలకం బార్చె లతాంగి యొర్తు యదువంశ స్వామికిన్ వేడుకన్. పారి. 2. 11.

4. పలికించు, చెప్పించు.

సీ. కెంగేలు గేలితోఁ గిలించి నెయ్యంపు మాటలఁ దగుముఱుమాట లార్తు. భార. విరా. 2. 810.

5. (యంత్రాదులఁబెట్టి) త్రిప్పించు.

క. ఆనెపమున ద్రోహమునకు, వానినకా దరసి యతని వంశంబెల్లన్, గానువునఁ బెట్టి యార్చిన, నేనియుఁ జాల దిది పెద్దయే దతునకున్. కు. సం. 2. 229.

7. (ద్యూతాదులను) ఆడఁజేయు, ఆడించు.

చ. మది మది నుండ నీసుతుఁడు మంత్రులు పాసలు జూదమార్చి సంపద గొని. భార. ఉద్యో. 3. 280.

ఆర్చు³ — అఱుచు². స. క్రి. (√ఆఱు¹) ఆఱఁ జేయు. 1. నిర్ద్రవముగాఁజేయు, తడిలేనిదిగాఁ జేయు.

సీ. కొనగోళ్ల వెఱులచిక్కులు వాపి మెలపున శిరసార్చె నొక్క తేఁటిగురుఁబోఁడి. పారి. 2. 12.

2. మలుగఁజేయు, (దీపాదులను) పోఁజేయు.

సీ. ఒకదీప మార్చిన నున్నదీపంబులు నప్పుడ తమకుఁ దా మాఱుటయును. నైష. 7. 169.

3. ఉపశమిల్లఁజేయు.

ఉ. ఆర్చెదొ తీర్చెదో తెలుప నయ్యెడి దేమని యంతఁ దేటిపో, యొర్చు టెఱుంగ కంటి. సారంగ. ౨. 185.

పటికనార్చినపసిఁడి — పటిక పట్టించి యది యాఱునట్లు కాల్చి శుద్ధి చేసినబంగారము.

గీ. ...పటికనార్చినపదివన్నె పసిఁడిగట్టు, కీలి జిగిఁ బూనుఃక్కసి తనిమేను. దశా. 4. 89.

ఆర్జకుఁడు సం. విణ. (అ. జ్ఞా. అ.) అర్జకుఁడు, సంపాదించువాఁడు, గడించువాఁడు.

ఆర్జనము సం. వి. అ. న. అర్జనము, సంపాదనము, గడన.

ఆర్జము — అరజేము².

(విలాసము)

ఉ. చక్కెర మోవికాటు దమసానులచీరలవల్లె వాటు తేఁ, జెక్కులగోటినీటు మెయిఁ జెల్వగుకీల్జడవాటు నార్జవుం, డెక్కు ఘటింప. చం. రా. 3. 67.

ఆర్జవము సం. వి. అ. న. 1. సరళత్వము, వక్రము కామి. 2. పరులను మోసపుచ్చకుండుట, కపటము లేమి, చక్కనినడవడిక.

ఆర్జించు సం. అ. క్రి. సంపాదించు, గడించు.

వ. సుకృతంబు లార్జించి. వరాహ. 1. 58.

ఆర్జితము సం. విణ. (అ. అ. అ.) అర్జితము, సంపాదింపఁబడినది, గడింప బడినది.

ఆర్జుని సం. వి. ఇ. పుం — అర్జునికొడుకు — అభిమన్యుఁడు.

ఆర్తగళ సం. వి. ఆ. స్త్రీ. నల్లగోరంట (వృ. వి.) (రం. ని. రాజని.)

ఆర్తగళము సం. వి. అ. పుం. 1. నీలఝింటి, నల్లగోరంట (వృ. వి.) 2. ఆరుదొండ (వృ. వి.) (రం. ని.)

ఆర్తము సం. విణ. (అ. ఆ. అ.) 1. పీడితము, నొప్పింపఁబడినది. 2. దుఃఖము నొందినది, కష్టదశయందున్నది. 3. అస్వస్థత, రోగముగలది.

ఆర్తవము సం. విణ. (అ. ఈ. అ.) 1. (వసంతాది) ఋతుసంబంధమైనది. 2. స్త్రీఋతు సంబంధమైనది. వి. అ. న. 1. స్త్రీఋతువు, రజస్సు. 2. పుష్పము. 3. ఋతుస్నానమైనపిదప గర్భోత్పత్తికి అనుకూలమైనకాలము.

ఆర్తవి సం. వి. ఈ. స్త్రీ. గోడిగ, ఆఁడుగుఱ్ఱము.

ఆర్తి సం. వి. ఇ. స్త్రీ. 1. పీడ, నొవ్వు. 2. మనోవ్యథ, దుఃఖము. 3. తెవులు, రోగము. 4. కీడు, ఆపద. 5. వింటికొప్పు.

ఆర్త్విజీనుఁడు సం. విణ. (అ. ఆ. అ.) ఋత్విక్కుగా నుండఁ దగినవాఁడు.

ఆర్త్విజ్యము సం. వి. అ. న. ఋత్విజునిభావము, ఋత్విజునిపని.

ఆర్థపత్యము సం. వి. అ. న. అర్థపతిత్వము.

ఆర్థము సం. విణ. (అ. ఆ. అ.) అర్థమునకు సంబంధించినది. (చూ. అర్థము.)

ఆర్థి సం. వి. ఈ. స్త్రీ. 1. (అలం) అర్థమువలనఁబుట్టు వ్యంజన. (వ్యతి. శాబ్ది) 2. సదృశాదిశబ్దములు గల యుపమాభేదము. (వ్యతి. శ్రౌతి)

ఆర్థికము సం. విణ. (అ. ఈ. అ.) 1. అర్థము, ప్రయోజనముగాఁ గలది. 2. అర్థమువలన వచ్చినది 3. అర్థమును గ్రహించునది. (చూ. అర్థము)

ఆర్థికుఁడు సం. విణ. (చూ. ఆర్థికము) వి. అ. పుం. కవిభేదము. (వివేకి, వాచకుఁడు, రౌచికుఁడు, ఆర్థికుఁడు, శిల్పకుఁడు, భూషణార్థి, మార్దవానుగతుఁడు-అని కవులు ఏడువిధములు.)

ఆర్దుము వి. (ఆఱు+తూములు) ఆఱుతూములు. (తూము – నాలుగుకుంచములు.) ఆం. భా. 2. 271.

ఆర్ద్ర సం. వి. ఆ. స్త్రీ. ఒకానొక నక్షత్రము,

ఆర్ద్రకము సం. వి. అ. న. అల్లము, శృంగబేరము (వృ.వి.)

ఆర్ద్రజాతకము సం. వి. అ. న. సొంటి. (రం. ని.)

ఆర్ద్రమాష సం. వి. ఆ. స్త్రీ. మాషపర్ణి, కారుమినుము (వృ.వి.)

ఆర్ద్రము సం. విణ. (అ. ఆ. అ.) 1. తడిసినది, క్లిన్నము; తేమగలది. (దయార్ద్రము మొదలగుచోట్ల దయారసముచేత తడిసినదని భావము.) 2. పచ్చిది, శుష్కముకానిది: నూతనము. (ఉదా: ఆర్ద్రఘాసము, ఆర్ద్రాపరాధము.) వి. అ. పుం. న. ఆర్ద్రకము, అల్లము (వృ.వి.) (వై. ని.)

ఆర్ద్రశాకము సం. వి. అ. న. అల్లము (వృ.వి.)

ఆర్ద్రాలుబ్ధకుఁడు సం. వి. అ. పుం. కేతుగ్రహము.

ఆర్ధికుఁడు సం. విణ. (అ. ఈ. అ.) పంటమొదలైనవానిలో సగముగ్రహించువాఁడు. (పాలికాఁపు, మొ.) వి. అ. పుం. బ్రాహ్మణునకు వైశ్యస్త్రీయందుఁబుట్టి బ్రాహ్మణునిచేత సంస్కరింపఁబడినవాఁడు, అంబష్ఠకులమువాఁడు.

ఆర్పు–ఆఱుపు. వి. (√ఆర్చు') 1. అఱపు, కేక.

మ. ...బొబ్బలు నార్పుల్ పటుసింహనాద
 ములు నుత్పాదిల్ల ధాత్రీస్థలిన్. భీమ.
 4. 191.

చ. హరి పొడగానరాఁ డలహలాయుధుఁ
 డెక్కడవోయె సాత్యకిన్, బొరిగొనుఁడంచు
 నార్పులను బొబ్బలు నింగిఁ జెలంగ...ఉ.
 హరి. 3. 25.

2. సింహనాదము.

సీ. ఆర్పు బొబ్బ యనంగ వగు సింహనాదంబు
 ...ఆం. భా. 2. 223.

ఆర్భటము సం. వి. అ. పుం. (ఇది తెనుఁగుగ్రంథములందే కాన్పించుచున్నది.) ఆర్పు మున్నగువానితోఁ గూడిన విజృంభణము.

సీ. ...పాపమతుల, పైఁ దాడివెడలి యార్భటము
 సేయఁగ వారు దైత్యాంశజులుగాన ధైర్య
 మెసఁగ. వేం. మా. 3. 3.

ఆర్భటి సం. వి. ఈ. స్త్రీ. (ఇది ఆంధ్రగ్రంథములందే కాన్పించుచున్నది.) 1. మ్రోఁత, ధ్వని.(శ.ర.) 2. విజృంభణము, అతిశయము.

ఉ. ...నభో, వాటి నెసఁగె నంత సురవార వధూమురజారవార్భటుల్ వసు. 2. 156.

శా. ...నమస్కరించి పలికెన్ గంభీరవాచార్భటిన్. ఉ. రా. 2. 187.

ఆర్భటించు సం. వ. క్రి. 1. ధ్వనించు, కూయు.

ఉ. ఆమని వచ్చె నాకు నని యందఱలోఁ గడు విఱ్ఱవీఁగుచున్, గాముఁడు మెచ్చ నెత్తులగు కత్తులు మ్రింగెద వార్భటించుచున్ ... కోకిలా. ఇందు. రా. 3. 128.

2. విజృంభించు.

గీ. ...వసుధ నీటి,బరువు కోపంగలేక లోపలికిఁ గ్రుంకు,నపుడు హైరణ్యలోచనుఁ డార్భటించి. వ. ధరణీతలంబును రసాతలంబునకుఁ గొనిపోయి యందు బహుకాలంబు క్రీడించుచుండె. వేం, మా. 1. 46, 47.

ఆర్భాటము సం. వి. అ. పుం. (ఇది తెనుఁగుగ్రంథములందే కాన్పించుచున్నది.) విజృంభణము, అతిశయము, చెలరేఁగుట.

ద్వి. అందఱు నేకమై యార్భాటమునను,గ్రింద రాకుండఁగఁ గేకలువేయ. ద్వి. శ. సా. 1. 215 పం.

ఆర్య సం. వి. ఆ. స్త్రీ. 1. పూజ్యురాలు. 2.పార్వతి. 3. అత్త. 4. (ఛంద) మాత్రావృత్తభేదము. 5. (నాటక) నటుఁడు భార్యను బిలుచునపు డుపయోగించు నామము.

ఆర్యకము సం. వి. అ. న. గయలోఁ బితృదేవతల నుద్దేశించి చేయు శ్రాద్ధవిశేషము.

ఆర్యకుఁడు సం. విణ.(అ. ఆ,ర్యికా. అ.)పూజ్యుఁడు, శ్రేష్ఠుఁడు. వి. అ. పుం. పితామహుఁడు.

ఆర్యగృహ్యుఁడు సం. విణ. (అ. ఆ. అ.) ఆర్యుల పక్షపువాఁడు.

ఆర్యపుత్త్రుఁడు సం. వి. అ. పుం. 1. మాన్యుఁడగు వానిపుత్త్రుఁడు. 2. (నాటక) భార్య భర్తను బిలుచునప్పు డుపయోగించు పూజ్యనామము. (కొన్నిపట్ల కావ్యభాషయందుఁగూడఁ గనఁబడుచున్నది.)

శ్లో. ఆర్యపుత్త్ర! పితా మాతా భ్రాతా పుత్త్రస్తథా స్నుషా,స్వాని పుణ్యాని భుంజానాః స్వంస్వం భాగ్యముపాసతే. రామా. (కల్ప)

ఆర్యభటుఁడు సం. వి. అ. పుం. జ్యౌతిషగ్రంథవిశేషమును రచించిన యొక విద్వాంసుఁడు.

ఆర్యమిశ్రుఁడు సం. విణ. (అ. ఆ. అ.) గౌరవాన్వితుఁడు, పూజ్యుఁడు.

ఆర్యావర్తము సం. వి. అ. పుం పూర్వపశ్చిమసముద్రములకును వింధ్యహిమాలయపర్వతములకును నడిమిభూమి.

ఆర్యుఁడు సం. విణ (అ. ఆ. అ.) 1. పూజ్యుఁడు. 2. మంచివాఁడు, సాధువు. 3. వినీతుఁడు. 4. కులీనుఁడు. 5. కర్తవ్యము నాచరించుచు, అకర్తవ్యము విసర్జించుచుఁ బ్రకృతాచారమున వర్తించువాఁడు. వి. అ. పుం. 1. ఆర్యావర్తదేశపువాఁడు, (వ్యతి. అనార్యుఁడు, (బ్రాహ్మణక్షత్త్రియవైశ్యులలో నొకఁడు

ఆర్వురు—ఆఱుగురు.

ఉ. ఆర్వురు చక్రవర్తులు పదార్వురురాజులు... విక్ర. 2. 34.

ఆర్వేరము—అరివేరము.

(కలహము.)

గీ. విభునితమకంబుతో నిట్లు వెలఁదిసిగ్గు,పోరు చెల్లను వట్టియార్వేరమయ్యె.అని.1.118.

(ద్వేషము)

గీ. వట్టియార్వేరమున బలవంతుతోడి. సాటికిఁ బెనంగు చెల్లనిష్ఫలము గాదె. అని. 1. 89.

(అల్లరి)

ఉ. కారణమేమి లేకయె వికావిక నవ్వును నిర్నిమిత్తమె,వ్వారల నైననుం బిలిచి వాదుకుఁ బోవునిరర్థకంపుహుం,కారముతోఁ బెలంగు సరికన్నుబొమల్ ముడివెట్టు వట్టియా,ర్వేరము సేయు సీధురసవిభ్రమ యైనమృగాక్షి యత్తఱిన్ కవిరా. 5. 186.

ఆర్వేలవారు వి. బ. ఆఱువేల దేశమువారు,నియోగులలో నొకశాఖవారు.

సీ. అఖిలరాజాధిరాజాస్థానజనహృద్యవిద్యావిహారు లార్వేలవారు. ఉ. రా. 1. 27.

ఆర్షభము సం. విణ. (అ. ఈ. అ.) వృషభసంబంధమైనది.

ఆర్షభ్యము సం. వి. అ. పుం. కాలక్రమమున ఆఁబోతు కాఁదగినకోడె. స్పష్టతారుణ్యము గల కోడెదూడ.

ఆర్షము సం. విణ. (అ. ఈ. అ.) 1. ఋషిసంబంధమైనది. 2. ఋషిప్రోక్తమైనది (పురాణాది). 3. వైదికము, వేదమం దుపయుక్తము (పదాది -వ్యతి. లౌకికము.) వి. అ. పుం. అష్టవిధవివాహములలో నొకటి. (ధర్మార్థము వరునివలన ఒకటి గాని రెండు గాని గోమిథునములు పుచ్చుకొని కన్యక నిచ్చి యథాశాస్త్రముగాఁ జేయు వివాహము) న-ఋషి సేవితమైనది-వేదము.

ఆర్షేయుఁడు సం. విణ. (అ. ఈ. అ.) ఋషులగోత్రమునఁబుట్టినవాఁడు, ఋషిసంతతివాఁడు.

ఆర్హంతి సం. వి. ఈ. స్త్రీ. యోగ్యత, అర్హత.

ఆర్హంత్యము సం. వి. అ. న-ఆర్హంతి.

ఆర్హతము సం. విణ. (అ. ఈ. అ.) జైనునికి సంబంధించినది. వి. అ. న. జైనమతము. ఆర్హతుడు సం. వి. అ. పుం. జైనుఁడు, జైనమతావలంబి.

ఆఱడి. వి. 1. కష్టము, దుఃఖము, బాధ.

ఉ. వారణసీపురంబున నవారణ మేను దొఱంగ నేల కే,దారజలంబు లర్థిమెయిఁ ద్రావి శరీరము కోరవోవఁగా, నాఱడి వొంద నేల ...విక్ర. 1. 200. (ఈయర్థమున నిందును కవిరా. 5. 210. లోను దీనికి సాధురేఫముతోఁ బ్రాసము కన్పట్టుచున్నది.)

మ. అవిశీతాంశుల కావిధుంతుదునిచే నాఱళ్లుగన్నన్...దైవంబె చాల,వరిష్ఠంబని తోఁచెడిన్ సురభిమల్లా నీతివాచస్పతీ. మల్ల. నీతి. 85.

2. హాని; భంగము.

ఉ. ఇంకిట మాట లేమిటికి నింతకు నాతనయాల లామ మే,ణాంకనిభాస్య యొందుఁ బడి యాఱడిఁ బొందెనొ యెంత గుందెనో. రాజ. చ. 2. 56.

గీ. నిత్యనైమిత్తికము లైననిఖిలకర్మ, ములకు

నింటికిఁ జను నుపాయంబు వేఁడి,కావఁగ నిచ్చట నొకతపోధనుఁడు లేఁడె. మార్క. 4. 228.

3. నింద, ఱట్టు, అపవాదము; అపకీర్తి.

క. పరు లెఱిఁగిన నాఱడికిం,గరి యగు నను తలఁపు లేక. దశకు. 4. 69.

గీ. అయినయాఱళ్లు నాఁకోళ్లయిన వమ్మ, కాఁగలట్టిది యేమైనఁ గాని కలదు, ఇంక నీకనుదాఁ పురం బేల పొమ్మ, అంబుజాతాక్షి పక్వబింబాధరోష్ఠి. గంధ. 1. 67.

క. ... అత్తయు నొనరించు పనుల కాఱడి గలదే. కుచేల. 1. 90.

చ. సుగలకు నోడి పాఱకుఁడు సొంపఱిరాఁకను లాఁగి పాఱినన్, మరణము దప్పునే యచట మానుగ ధాత యొనర్చినట్టిపెం, దెరువు మొఱంగ నెవ్వరికిఁ దీరునె యాఱడి యేల కార్యము, న్జిరతరకీర్తియు న్జెడఁగఁ జేయక కయ్యము సేయుఁ డుక్కునన్. మార్క. 1. 53.

విణ. 1. వ్యర్థము, ప్రయోజనము మాలినది.

మ. ...శూరశ్రేష్ఠులన్యూల్ జగం,బుల లేరెవ్వరుఁ గయ్యపుంగఱవు నన్ బొందెం ద్రిలోకేశ బా,హులు వే యాఱడి మోపులై యెటులు పోవోపుం దలం కయ్యెడిన్. హరి. ఉ. 7. 16.

సీ. గతిమాలి బిగియారుకౌఁగిలి లేని యాఱడి కూర్మికే నేల ఱట్టుపడితి. ఉ. హరి. 5. 117.

2. దుష్టము, చెడ్డది.

ఉ. అక్కచు నెట్టుగా మఱతు నాఱడిదయ్యము యింత చేసితే. యయా. 3. 125.

3. నింద్యము, నీచము.

సీ. నహుషుని విరహంపుఁదహతహల్ చూచెనే సాంద్రసద్గుణచర్య యింద్రు భార్య, మఱి సింహబలుని పెన్మాయలఁ జిక్కెనే యాఱడి పనిఁబూని యాజ్ఞసేని. హంస. 1. 127.

వ. ఎంతవానిఁ జేపట్టిన చెట్టయిల్లు మెట్టిన

కంటికిఁ దత్ఫలం బనుభవింపక పోవచ్చునే. ఉ. రా. 3. 81.

ఉ. ఆఱడిబుద్ధిఁ గన్యఁ గవయన్ యమదూతలుముట్టి యాతనిన్, గోఱలఁ జీరి రక్కసులగుంపు దినన్ బొగ నుంచి కత్తెరన్, దూఱిచి మేఢ్రముష్కములు ద్రుంచి యదల్చినశృంఖలాంఘ్రికా, మూఱుయుగంబులుం బగఁ గనుంగొనుఁబిమ్మట నంత్యజన్మతన్. సిద్ధి. శేషధర్మ. (చి. ని.)

క్రి. వి. 1. నిష్కారణముగా.

ఉ. అక్కట లోక మెల్ల నగ నాఱడి కప్పులఁ జంప దీన నీ, కెక్కడి పెంపు గల్గుఁ బృథివీశ్వర కోపము డింపు.... భార. అర. 4. 33.

ఉ. యతుఁ డెఱింగి వచ్చి యిటు లాఱడి చావగ నేల చెప్పు మజ్ఞాతి ... భార. ఉద్యో. 4. 385.

2. వ్యర్థముగా, నిష్ప్రయోజనముగా.

చ. అనుటయు నాతఁడిట్లనియె నాఱడి విప్రుల కేల యశ్వముల్. భార. అర. 4. 349,

ఉ. చచ్చినపిమ్మటం గడఁదిశత్రుల నోర్వఁగ వచ్చునే శుభం, బిచ్చునె చావు లెందును నరేశ్వర యాఱడి చత్తు నంట దా, మెచ్చగునయ్య భార. అర. 6. 58.

3. దీనముగా.

గీ. కాశిరాజ కన్యలకుఁ గాఁగఁ బుడమి, నరపతుల నెల్ల గెలిచినబిరుదు గలన, నాఱడియపడు టూహింప నడలు గదురు. భార. శాం. 1. 196.

చ. ...నిమం బగఱు సంపఁగఁ గావఁగ లేని మీబలాధిపతుల దూఱు సాత్యకి యతిశ్రమ మొందినచోటఁ దాఁకి కష్టపఱిచి చంపెదీ వతఁడు సచ్చునె యాఱడి యేను గల్గఁగాన్. భార. ద్రో. 4. 270.

జ. ఆఱడిచేయు, ఆఱడిపడు, ఆఱడిపుచ్చు, ఆఱడిపోక, ఆఱడివెట్టు, ఆఱడిపోవు.

ఆఱడిచేయు స. క్రి. (√ఆఱడి) వ్యర్థముచేయు, నిష్ఫలముచేయు.

ఉ. అక్కట వాఁడు నాతగుల మాఱడిచేసి ... మను. 3. 5.

ఆఱడిపడు అ. క్రి. (√ఆఱడి) ఆఱడి నొందు.

(వ్యర్థమగు, కృతకృత్యము గాక యుండు)

ద్వి. ...మాతాత లుదగ్రులై వచ్చి, యాతత కపిల కోపాగ్నిచేఁ గ్రాఁగి, దుఃఖ వేలెండ్లు సన్నుతగతి లేక, నాఱడిపడి భస్మమై యున్నవారు రం. రా. బాల. 42 పా. 19 పం.

(హాని చెందు, నాశము నొందు)

ద్వి. నినుఁ జంప వచ్చిన నీపాలిమృత్యు, వనక రామునిచేత నాఱడిపడితి ... రం. రా. కిష్కిం. 215 పా. 13 పం.

ఆఱడిపుచ్చు స. క్రి. (√ఆఱడి) 1. వ్యర్థముచేయు.

ఉ. ఆలము నేసి నాతగుల మాఱడిపుచ్చఁగ నేల జేల న, న్నేలి యనంతభోగముల నిచ్చమెయిన్ విహరింపు... భార. విరా. 2. 253.

2. దుఃఖపెట్టు.

గీ. ...నిన్నిట్లు గానపాలు, నేసి యాఱడిపుచ్చితిఁ జెప్పఁ జిట్టలయ్యె నామను వేమన నంబుజాక్షి. నిర్వ. 9. 88.

3. భంగపఱుచు, చెడఁగొట్టు.

ఉ. అక్కట భర్తకాఁపురము నాఱడిపుచ్చి నృపాలమౌళితోఁ, జొక్కి రమించునందులకుఁ జొచ్చినఁ దావకబంధువర్గముల్, దక్కువ నేతు రమ్మ...హంస. 1. 124.

ఆఱడిపోక వి. (√ఆఱడిపోవు) ఆఱడిపోవుట.

(దూఱుపడుట, నిందపడుట)

ఉ...పనచ్చుట రచ్చ కెక్కుటకు నాఱడిపోకకు నోర్తు మైథిలి. నిర్వ. 3. 89.

(వ్యర్థమగుట, నిష్ఫలమగుట.)

ఉ. ఆఱడిపోకయున్ ఫలము నందుటయుం గని పల్కె నేరమిన్. భార. ఉద్యో. 3. 107.

ఆఱడివె(పె)ట్టు స. క్రి. (√ఆఱడి) 1. వ్యర్థముచేయు.

ఉ. మొల్లసుగంధి నామనసుమోహము నాఱడి వెట్టి నీవు న, న్నొల్లక వీడనాడెద వయో తగవా...వి. పు. 2. 283.

2. బాధపెట్టు.

సీ. నోరూరఁ జేయుచు నాఱడివెట్టినమోవి
గ్రొవ్వాఁడి పల్మొనల నొక్కి. కవిరా. 3. 210.

3. నిందపెట్టు, ఱవ్వనేయు.

క. ఆఱడివెట్టెద నని మది, నాఱనిచల మూని
కఱకు లాడెద వకటా, నూఱిడుములు
వొదవిన నిఁకఁ, గాఱడవుల కనుపఁ జాలఁ
గద యిక్కొడుకున్. అచ్చ. రా. అయో. 25.

అఱడివో(పో)వు అ. క్రి. (√అఱడి) 1. వ్యర్థమగు, నిష్ఫలమగు.

చ. అనవుడుఁ గృష్ణుఁ డిట్టు లను నాఱడివోయెఁ
బ్రయత్నమెల్ల ...భార. అశ్వ. 3. 59.

ఉ. ...నైషధుఁడునుం గడుఁ జింత వహించె
విన్ననై, యక్కట దైవకార్యమిటు లాఱడి
వోవునె యంచు నాత్మలో. నైష. 4. 104.

2. చెడు, భగ్నమగు.

ఉ. అక్కల కన్యకాత్వ మిటు లాఱడివోవఁగ
...నిర్వ. 2. 24.

క. అనుమానింప కతనిఁ జొరు, మనరుగదా
మీయుపాయ మాఱడివోవన్. భార. ద్రో.
2. 234.

3. చచ్చు.

ఆ. అవ్విధమునఁ గర్ణుఁ డాఱడివోయిన, నాదు
మానసంబు వోదు నూఱు, పఱియలై....
ఆశ్ర. 1. 154.

ఆ. అడరి పెలుచ నేడ్చె నాఱడి వోయిన,
ప్రజలఁ బేరు గ్రుచ్చి పనవి పనవి. భార.
మౌ. 107.

అఱు అ. క్రి. 1. నిర్ద్రవమగు, శుష్కమగు,ఎండు.

గీ. క్షేత్రపాలున కుదికినచీర లాఱు,చాకిరేవుల
గములయ్యె సకలదిశలు. ఆము. 2. 46.

సీ. పొలసు లేకాఱి ప్రేగులు మాఁడియున్న
ప్రేతవ్రాతములబీదతనము వాసె. ఉ. రా.
8. 178.

2. (స్వేదాదులు) పోవు.

చ. చెలువ కుమారుని న్వడుగు చేసిన చేతడి
యాఱకుండఁగా. హర. 2. 108.

సీ. చెక్కుల దిగజాఱు చెమట యాఱఁగ నొక్క
విరిబోఁడి కపురంపుసురఁటి విసర. చంద్రా.
2. 118.

3. తీఱు, ఉపశమిల్లు, నశించు.

క...మృగముల,నూఱడకం దిగిచి డస్సియున్న
తనిశ్రమం,బాఱఁగ నెడఁ బరితాపము,
దీఱఁగఁ బై వీచె నన్నదీపవనంబుల్. భార.
ఆది. 4. 19.

క. కౌరవపాండవులకు నీ, వైరము నీవలనఁ
గాదె వచ్చెను నిను మ, ద్ఘోరశరనిహతిఁ
బడఁ గ, న్నారఁ గనుంగొనక కోప
మాఱునె యొంటన్. భార. కర్ణ. 1. 124.

ద్వి. వేఱొక్కచోఁ దనవిపులప్రతాప,మాఱించి
వచ్చినయవ్వీరుతోడ. రం. రా. ఉ. 47 పొ.
27 పం.

సీ. ఒండు చూడండు మూర్ఖుండు మండు
నటించుఁ దొండయై గండాఱియుండె ధన
దుఁ,డు...ఉ. రా. 8. 141.

('గండాఱు' ఇత్యాదిరూపములు శబ్దపల్లవములుగా గ్రహించునది.)

4. (దీపాదులు) పోవు, మలుగు; చల్లారు.

సీ. ఒకదీపమార్చిన నున్నదీపంబులు నప్పుడ తమ
కుఁదా మాఱుటయును. నైష. 7. 169.

ఆ. ఇంద్రియముల నెల్ల నివురంగఁ జేయుచు,
నడరుశోకవహ్ని యాఱ నేర, దింద్ర పదవి
సేరె నేనియు. భార. భీష్మ. 1. 193.

5. క్షీణించు, తగ్గు.

ఉ. ఆరతి బోటికిన్ విభున కప్డు మనంబుల
విప్రలంభ శృంగార మొకళ్లొకళ్ల యిఱి
గౌఁగిటఁ బుట్టిన నిండువేడ్కచే, బోరన
నాఱి యాఱి మదిఁ బొంగె ఘృతం బతి
మాత్రఁ బోసినన్, గూరికి కూర్కి యాక్ష
ణమ గొబ్బున మండిన దీపమో యనన్.
నైష. 3. 116.

ఉ. ఆఱనితేజు గల్గి యలరారెడు నయ్యోకి
మీఁడు. అచ్చ. రా. బాల. 196,

అఱిచను, అఱిపోవు — అఱు, నశించు, పోవు.

సీ. బాల నీబాహుమృణాలము ల్చేర్చక యత
ముతాపవికారం **బాఱి** చనదు. శశిక. 6. 89.

చ. ...జపముల నాఱిపోని కలుషంబులు. నృసిం. 1. 67.

జ. ఆర్చు^{2}. ఆఱుచు^{2}.

ఆఱు^{2} న. దే. (త. ఆఱు. క. ఆఱు.) ఐదునొకటి.

క. తురగముల నాలుగిట ను, త్తరు నాఱిట ... భార. విరా. 5. 108.

ఆఱుమూఁడగు – చెడిపోవు, భగ్నమగు.

గీ. ఆఱుమూఁడయ్యె గచ్చు విచ్చయ్యెనఁగ...
ఆఖ్యలగుఁ గార్యవైకల్య మయ్యెననుట; కు. అం. శే. 9.

ఆఱు మూఁడుచేయు–భగ్నముచేయు.

గీ....మమతల నానాఁడె యాఱుమూఁడు,
నేసి మఱచెను నే నేమి నేతునమ్మ. కలు. శ. 29.

జ. ఆఱుగురు, ఆర్గురు, ఆఱువురు, ఆర్వురు, ఆఱుపలము, ఆఱుమోములవేల్పు, ఆఱువేలదేశము, ఆఱుప.

ఆఱుగురు న. (√ఆఱు^{2}) – ఆఱువురు, ఆర్గురు. ఆర్వురు. (ఆఱునకు మహన్మహాత్యర్థక రూపము.) ఆఱుమంది.

ఆఱుచే^{1} – ఆర్చు^{1}. చిత్రభా. 7. 91.

ఆఱుచే^{2} – ఆర్చు^{2}.

ఆఱుపలము వి. (√ఆఱు^{2}.) ఆఱుపలముల యెత్తు గలమానవిశేషము. ఆం. భా. 2. 269

ఆఱుపు వి – ఆర్పు (√ఆఱుచే^{1}) అఱపు.

క....పొడిచిరి కడుఁ జెంచు లాఱుపులఁ జద
లదరన్. యయా. 2. 19.

ఆఱుమోములవేలుపు వి. (√ఆఱు^{2}.) షణ్ముఖుఁడు, కుమారస్వామి.

ఆఱువురు – ఆఱుగురు.

ఆఱువేలదేశము వి. (√ ఆఱు^{2}) కృష్ణానదికి దక్షిణముగా నుండి పూర్వము ధరణికోట రాజధానిగాఁ గలయొకానొకదేశము.

ఆఱుప వి. (ఆఱు^{2}) ఆఱుకుంచములకొలత గల మానవిశేషము. ఆం. భా. 2. 271.

ఆలంకి^{1} వి. బాలక్రీడావిశేషము

సీ. దాఁగిలిమూఁతలు తనుబిల్ల యాలంకి కుఱ్ఱుటు
గురిగింజ కొండకోఁతి. హంస. 3. 146.

సీ. తూరనతుంకాలు గిరనగింజలు పిల్లదివాలంకి
బిల్లగోడు. కాశ. 3. 33.

సీ. పాలముల్ రిపుఁ జుట్టి సాధింతు ననుబీల
నాలంకిగుడి డింభకాళిఁ దిగుచు. రా. వి. 2. 23.

ఆలంకి^{2} వి. కురిచీవంటిపిల్లకి. (గ్రా.)

ఆలంబనము సం. వి. అ. న. 1. వ్రేలాడుట. 2. ఆశ్రయించుట, ఆధారముగాఁ గొనుట. 3. అవలంబము, ఊఁత, ప్రాపు, ఆధారము. 4. (అలం) రసమునకు ఆశ్రయమైననాయకాది. (రసకారణమైనవిభావము ఆలంబనము ఉద్దీపనము అని ద్వివిధము. అందు నాయికా నాయకాదికము ఆలంబనము. వేష భూషణాదికము ఉద్దీపనము.)

ఆలంబము సం. విణ. (అ. ఆ. అ.) వ్రేలునది, వ్రేలాడునది. వి. అ. పుం. 1. అవలంబము, ఊఁత. 2. ఆశ్రయము, ఆధారము. 3. ప్రాపు, రక్షణము. 4. వ్రేలాడుట.

ఆలంబి సం. విణ. (న్. నీ. న్.) 1. వ్రేలునది. వ్రేలాడునది. 2. ఊఁత గొనునది, ఆశ్రయించునది. 3. ఊఁతయైనది, ఆధారమైనది. 4. ధరించునది, తాల్చునది.

శ్లో. గజాజినాలంబి దుకూలధారి వా. సం.
కు. సం. 5. 78.

ఆలంబించే సం. స. క్రి. గ్రహించు, పట్టుకొను.

శా. ఆలంబించె మరుండు హస్తమున దాక్షా
రామలీలావతీ, భ్రూరేఖానిభవిభ్రమాభ్యు
దయమున్ బుండ్రేక్షు కోదండమున్.
శివరా. 3. 93.

(ఆలంబితవ్యము మున్నగు కృదంతరూపములు అవలంబితవ్యము మున్నగురూపములఁ బట్టి గ్రహించునది)

ఆలంబితము సం. విణ. (అ. ఆ. అ.) 1. వ్రేలఁగట్టఁబడినది. 2. వ్రేలాడునది. 3. గృహీతము, పట్టుకొనఁబడినది. 4. ధరింపఁబడినది (వస్త్రాది).

ఆలంభకుఁడు సం. విణ. (అ. ఇకా. అ.) 1. చంపువాఁడు. 2. స్పృశించువాఁడు.

ఆలంభనము సం. వి. అ. న. – ఆలంభము

ఆలంభనీయము సం. – ఆలంభ్యము.

ఆలంభము సం. వి. అ. పుం. 1. సంస్పర్శము. 2. హింసనము, చంపుట.

ఆలంభి సం. విణ. (న్. నీ. న్.) 1. తాఁకువాఁడు 2. చంపువాఁడు.

ఆలంభించు సం. స. క్రి. వధించు, చంపు.

మ. ...సోమకుఁ డన్మహాపశువు నాలంభించి వేదాప్తియన్, ఫలమున్ జెంగిన సోమయాజి నిను నేఁ బ్రార్థింతు మఖాన్వయకృతీ. భోజసుతా పరిణయము. 1. 158.

ఆలంభ్యము సం. విణ. (అ. ఆ. అ.) 1. హింస్యము, చంపఁదగినది 2. స్పృశ్యము, తాఁకఁదగినది.

ఆలకాపరి వి. (√ఆవు) 1. పసులఁ గాచువాఁడు, గోపాలుఁడు. నా. పంచ. 3. 801.
2. కృష్ణుఁడు. నీలా. 1. 109.

ఆలకించు స. క్రి. (సం. ఆలక్ష్. క. ఆలిసు, ఆలయిసు.) విను.

ఆ. సతియ లత్తెఱంగు సకలంబు నూహించి, కార్యగతిఁ దలంచి కడుఁ జలించి, యుందు వదన యున్న కందువ కేతెంచి, పొంచి నిలిచి యాలకించునపుడు. విక్ర. 1. 128.

అలకించివిను—ఆదరించివిను, శ్రద్ధతోవిను.

ఆ. ...అంచలార యాలకించి వినుఁడు. చంద్రా. 4. 59.

ఆలక్షి సం. విణ. (న్. ణీ. న్.) 1. కనుఁగొనునది. 2. తెలిసికొనునది.

ఆలక్షించు సం. స. క్రి. కనుఁగొను, చూచు. (శ.ర.)

ఆలక్షితము సం. విణ. (అ. ఆ. అ.) చక్కఁగాఁ జూడఁబడినది; చక్కఁగాఁ దెలిసికొనఁబడినది.

ఆలక్ష్యము సం. విణ. (అ. ఆ. అ.) 1. బాగుగాఁ దెలిసికొనఁదగినది. 2. దృశ్యము. 3. ఈషద్దృశ్యము, కొంచెము కనఁబడునది.

శ్లో. ఆలక్ష్యదంతముకులాన్. శాకుం. 7. 17.

ఆలగర్దము సం. వి. అ. పుం. అలగర్దము, నీరుపాము.

ఆలగర్ధము సం – అలగర్దము.

ఆలగోడు బాలగోడు వి. పెడబొబ్బలు (శ. ర.). (ఆలగోలుబాలగోలు—అందఱును గలిసి చేసెడు రోదనము - గ్రా.)

ఆలతి—ఆళతి. వి. (సం. ఆలప్తి. ప్రా. ఆలత్తి. క. ఆళతి.) రాగాలాపము.

క. సోలుచు సమ్మదరసమునఁ, గ్రాలుచు వనపాల బాలికలు నవలతికాం, దోలముల వేడ్కఁ సలుపుచు, నాలతు లొగిఁ జేసి పాడిరభినవలీలన్. కు. సం. 4. 438.

సీ. తీఁగెలు గప్పూర మూఁగి యాలతిసేయు, భృంగమాలికలకు బెదరి బెదరి. దశకు. 9. 38.

ఆలన వి. (√ఆలించు—ఇది అప్పాదులలోనిది,) వినుట; మొఱ్ఱ వినుట.

(వ్యవ) నేను చేసిన విన్నపమునకు ఆలన లేదు పాలనలేదు. ఆలనపాలన లేని రాజ్యములో నుండుటకంటె అడవిలో నుండుట మేలు.

ఆలపత్ సం. శతృ. 1. మాటలాడుచున్న. 2. రాగాలాపము చేయుచున్న.

ఆలపనము సం. వి. అ. న – ఆలాపము.

ఆలపనీయము సం – ఆలాప్యము.

ఆలపించు సం – ఆలాపించు.
(రాగాలాపము చేయు)

ఉ. ...ఉద్యన్నఖర ప్రమాణములఁ దంత్రులు మీటుచు నాలపించు నా, తిన్ననియెల్గు నాచెవులఁ దేనియ లొల్కుచవు ల్దలంచెదన్. పాండు. 3. 94.

ఆలపిత సం. విణ. (ఋ. త్రీ. ఋ.) 1. మాటలాడువాఁడు. 2. (రాగము) ఆలాపించువాఁడు.

ఆలపితము సం. విణ. (అ. ఆ. అ.) 1. పలుకఁబడినది. 2. ఆలాపింపఁబడినది (రాగము) వి. అ. న. వచనము, మాట.

ఆలపితవ్యము సం – ఆలాప్యము.

ఆలపుచ్చు స. క్రి. (√ఆలము²) ఉపేక్ష చేయు, అనాదరము చేయు, తిరస్కరించు.

ద్వి. నాచిదేవయగారి నవ్వుచేసితివో, యాచెన్నబసవన్న నాలపుచ్చితివో. పండితా. మహిమ. 306.

ఆలపోతు వి. (√ఆవు) వృషభము.

సీ. అభ్రంకషంబైనయాలపోతు నితండు త్రుంచి నాఁడితఁడు పెంచినాఁడు. ఉ. హరి. 2. 180.

ఆలప్తి సం. వి. ఇ. స్త్రీ. ఆలతి, రాగాలాపము.

ఆలబ్ధము సం. విణ. (అ. ఆ. అ.) 1. స్పృష్టము, తాకఁబడినది. 1. హింసితము, చంపఁబడినది.

ఆలబ్ధి సం. వి. ఇ. స్త్రీ. 1. స్పర్శము, తాఁకుట. 2. హింస, చంపుట.

ఆలము¹ వి. (సం. హోరః – యుద్ధము) యుద్ధము.

క. వాలమ్ములు దాఁకి ధరన్, వ్రాలుభటులఁ
జూచి యొడలు వడఁకఁగ మేనుల్, దూలఁగఁ
దముఁ దాఁకకయును, నాలము సాలించి
కొంద ఱవలఁ జనంగన్. భార. విరా. 5. 62.

మ. ...గురుముఖ్య యిఁక నిట నీ వాలంబు
సాలింపవే. భార. భీష్మ. 3. 170.

ఆలము² విణ. 1. అలక్ష్యము, ఉపేక్షితము, అనాదృతము.

క. మే లర్థింపను గీడును, జాలింబడి తొలఁగఁ
ద్రోవ సరి తూష్ణింభా,వాలంబి మనస్కుఁ
డనై, యాలంబుగఁ జేసి నడతు నయ్యిరు
తెఱఁగున్. భార. శాం. 4. 58.

ఉ. ఆలము సేసి నాతగుల మాఱడిపుచ్చఁగ
నేల జేలన, న్నేలి యనంతభోగముల నిచ్చ
మెయిన్ విహరింపు. భార. విరా. 2. 253.

క. ఇది ధర్మం బిది యీలువ, యిది వ్రత మిది
సద్వివేక మిది యాచారం, బిది దేవపూజ
యధిపతి, యుదితం బాలంబు సేయకుండుట
సతికిన్. కాశీ. 2. 77.

వ. అని పలికి వానియాలాపంబు నాలంబు సేసి
యభిమన్యుండు పెలుచం దఱిమిన వాఁ
డనుమానించుచు మన సైన్యంబునకు
సమ్ముఖంబుగాఁ దేరు నడపుటయు. భార.
ద్రో. 2. 16.

సీ. ఆలంబులో నింద్రు నాలంబుగావించి వహ్ని
కిఁ దనకోపవహ్ని చూపి. వీర. 2. 5.

2. అసత్యము.

(ముసిడిచౌడయ్యగారు శతాయుష్య మని దీవించినస్త్రీ మరణింపఁగా నామెను ఆయన మరల బ్రదికించినకథ)

ద్వి. ఎనయ దీవించువా రేండ్లేల యిత్తు, రను
పలుకప్పుడ యాలంబు గాఁగ, నిశితఖడ్గం
బాన్చి నిఖిలంబు నెఱుఁగ, శిశువ తెమ్మని
వేఁడఁ జీరఁగఁ దడప, కట్టులు పటుకనఁగాఁ
దెగి నిద్ర, బెట్టులిక్క తెప్పిఱినట్టునుబోలె,
నతిసంభ్రమాక్రాంతమతిఁ దేఱిచూచి, యతివ
చౌడయ్యకు సాష్టాంగ మెఱఁగె. బస. పు.
5. 524.

వి, ఉపేక్ష.

సీ. ...యదుకుమారు, లాలంపుటాలంబుననువున
నయ్యింద్రనందనుం గని పూజనం బొనర్చె.
భార. అశ్వ. 4. 114.

జ. ఆలపుచ్చు.

ఆలము సం. విణ (అ. ఆ. అ.) 1. పర్యాప్తము, చాలినది.

వ. ...చదువ దొంఁకొనిననరునకుఁ గాలంబు
నాలంబు విఘ్నంబు లఖిలోద్యమఘ్నం
బులు. ఆము. 1. 78.

2. అనల్పము, అధికము.

సీ. ......నుడువు లాలములైన నోరు నొక్కు.
కావ్యా. 3. 122.

3. శ్రేష్ఠమైనది. వి. అ. పుం. న. 1. హరితాళము, అరిదళము. 2. తేలుకొండి.

ఆలయము సం. వి. అ పుం. 1. ఇల్లు. 2. ఆధారము, స్థానము. 3. లీనమగుట, కలిసిపోవుట.
క్రి. విణ. అ. న. లయమగువఱకు.

ఆలరి విణ. దుస్స్వభావుఁడు, దుష్టుఁడు.

ఉ. చాలుఁ బురే సరోజభవ సత్పథవృత్తిఁ
దొఱఁగి కూఁతు నిట్లాలరి వై రమింప
హృదయంబునఁ గోరుట ధర్మరీతియే. భాగ.
3. 380.

ఉ. మాలెతవిందు...నిర్ఝరాపగా, కూలమునన్
భుజించి ఘనగోపురవేదిక నిద్రవోయె
న,య్యాలరి బ్రాహ్మణుండు తుహినాచల
కన్యక యాశ్రమంబునన్. శివరా. 3. 105.

2. అవివేకి, మూర్ఖుఁడు.

మ. ...ఆత్మహిత మన్వేషింప కజ్ఞుండు మందిర
దాహం బగు నప్డు శాంతివిధి కెంతేఁ గూప
ముంద్రవ్వ నాలరియట్లె నగుబా టగుజా
సురభిమల్లా. మల్ల. వై. 75.

(ఆఁడెలుకకోరిక తీర్చుటకై ఎండురివటమీఁద నున్నఎండుతోలును దెచ్చుటకు వెళ్లి నిప్పులోఁ బడినమగయెలుకను గుఱించినపద్యము.)

ఉ. బాలిక నన్నుఁ బిల్చి పనిపంపెఁ గృతార్థుఁడ
నైతి నంచు న,య్యాలరియెల్క గంతుగొని
నంతనె తుత్తుము రయ్యెఁ గాష్ఠ మా,తో
లును దానుఁగూడ మును దూరపథాగతు
లైన మానవుల్, లోలత వండికొన్న
ప్రాయిలోఁ బడి రూపఱఁగాలె బ్రేల్మిడిన్.
భోజరా. 4. 25.

ఆలర్కము సం. విణ. (అ. ఆ. అ.) అలర్కసంబంధమైనది.

ఆలఱేఁడు వి. (√ఆవు) ఆఁబోతు.

ద్వి. వెండి కోఁతియుఁ బోలె వికృతినేయుచును,
నాలఱేఁడును బోలె నట నిటఁ జనుచు ...
పండితా. పర్వ. 372.

ఆలవట్టము వి. (సం. ఆలావర్తమ్. ప్రా. ఆలావట్టం. త. ఆలవట్టం.) 1. వస్త్రముతోఁ జేయఁబడిన గుండ్రని విసనకఱ్ఱ (ఇది రాజాద్యుపచారమునకై ఉపయోగపడును.)

గీ. కమలదళము మృణాళకాండమునఁ జేర్చి,
యాలవట్టంబు గావించి లీల మెఱయ,
విసరు నల్లన రామభూవిభుఁడు జనక,
రాజనందనమన మనురాగ మొంద. నిర్వ.
8. 62.

గీ. కనకబహురత్నమయ పీఠమున మృగాక్షు,
లాలవట్టంబు లిడఁ జెలు వమరునట్టి, కౌర
వేంద్రుండు పెను నేలఁ గంకపత్ర,పవన
హతుఁడయ్యెఁ జూచితె పద్మనాభ. భార.
స్త్రీ. 2. 88.

(సూర్యోదయవర్ణము.)

సీ. వృత్రభేదికి వీవ నెత్తినసూరెపుటం పుటం
పాలవట్టం బనంగ. రా. వి. 3. 29.

2. గుండ్రని విసనకఱ్ఱవలె నుండి రాజాదులకు ఎండ తగలకుండఁ బట్టెడునొక సాధనము.

సీ. ...వ్యజనము, విసనకఱ్ఱ సురఁటి వీవన
యంచన నవి యెండముఱుఁగిడ నాలవట్ట,
మన విరాజిలును...అం. భా. 2. 168.

సీ. అచ్చరవిరి బోఁడు లాలవట్టము లూన విను
కొంకి చెలులు వీవనలు వైవ. అచ్చ. రా.
సుం. 35.

ఉ. అంగజరాజు పాంథనిచయంబులపై విజయం
బొనర్ప నేఁగంగఁ దలంచునంత మును
గల్గఁగ దాసులు పట్టుజాళువా, బంగరుటాల
వట్టముల భంగిఁ గనంబడెఁ బూర్వపశ్చిమో,
త్తుంగ మహీధ రాగ్రములఁ దోయజశాత్ర
వమిత్త్ర బింబముల్. విజ. వి. 1. 143.

(1061.) నా. శా. 672.

ఆలవణ్యము సం. వి. అ. న. చప్పన,చప్పఁదనము.

ఆలవాలము సం. వి. అ. న. ఆవాలము, పాదు.

ఆలసించు అ. క్రి. (సం. ఆలస్యము. ప్రా.ఆలస్సం.) ఆలస్యముచేయు, జాగుచేయు.

సీ. ...ఓదేవ నే నున్న వనములోనికిఁ దీర్థవాసి
యొక్కఁ, డిటఁ గొన్నినాళ్ల క్రిందట వచ్చి
యచ్చోటఁ దపము నేయఁగఁ బూనె దాని
కొలఁది, యెఱుఁగునంతకు నేను నిన్నినా
ళ్లాలసించితి నది నానాఁటి కతులమైనఁ,
జెప్పవచ్చితి...కళా. 2. 164.

సీ. అతివ మిక్కిలి దూరె నాలసింపఁగ నేల
చల్లఁగాఁ బన్నీరు చల్లరమ్మ. యయా.
5. 115.

ఆలస్యము సం. వి. అ. న. 1. మాంద్యము, సోమరితనము. 2. అజాగ్రత్త, ఏమఱపాటు.

వ. నీ వేల యేమఱి తనిన నయ్యబల యతని
తోడ.

గీ. కడుపు నిండంగఁ జన్నిచ్చి కొడుకు నిద్ర,
వోవ దీవియ మండంగఁ బ్రొద్దువోవు,నంత
దాఁక మేల్కని యుండి యలసి కన్నొ,కింత
మూసితి నాలస్య మేది యిందు. హరి. పూ.
5. 155, 156.

3. జాగు, విలంబము.

క. అరయఁగ నయ్యెడు తెఱఁగుల, నరయుట
కార్యంబు వారి నాలస్యము లే, కరయునది
...భార. విరా. 3. 105.

ఆలాజ్యము సం. వి. అ. న. ఇంధనము, వంటచెఱకు.

ఆలాతము సం. వి. అ. న. కొఱవి.

ఆలానము సం. వి. అ. పుం. న. 1. ఏనుఁగునుకట్టు కంబము. 2. ఏనుఁగును కట్టుత్రాడు; త్రాడు. 3. బంధనము, కట్టు.

ఆలానితము సం. విణ. (అ. ఈ. అ.) – ఆలానార్థమైనది–ఏనుఁగును కట్టుట కుపయోగించునది (స్తంభాది). వి. అ. న. ఆలానము.

ఆలాపకుఁడు సం. విణ. (అ. వికా. అ.) 1. మాటలాడువాఁడు. 2. (రాగము)ఆలాపించువాఁడు.

ఆలాపనీయము సం. – ఆలాప్యము.

ఆలాపము సం. వి. అ. పుం. 1. మాటలాడుట, సంభాషణము. 2. మాట.

శా. ఆలాపంబులు మాని...భాగ. 1. 216.

(శ్లో. తదోపసంహృత్య గిరః. సం. భాగ. 1. 9. 30.)

3. చెప్పుట, కథనము. 4. (సంగీత) స్వరసన్నివేశ విశేషము, రాగాలాపము. 5. స్వర సాధనాక్షరము లగు స రి గ మాది.

ఆలాపయిత సం. విణ. (ఋ. త్రి. ఋ.) 1. మాటలాడించువాఁడు. 2. (రాగము) ఆలాపింపఁజేయువాఁడు.

ఆలాపి సం. విణ. (న్. సి. న్.) 1. మాటలాడువాఁడు. 2. (రాగము) ఆలాపించువాఁడు, పాడువాఁడు.

ఆలాపించు సం. అ. క్రి. రాగాలాపముచేయు.

సీ. శ్రవణసుఖంబుగా సాధుస్వనంబున మ్రోల
నాలాపించు మొకరితేఁటి. పి. శకుం. 3.218.

స. క్రి. (రాగమును) పెంచిపాడు.

(వ్యవ) వాఁడు భైరవి ఆలాపించుచున్నాఁడు.

ఆలాపిని సం. వి. ఇ. స్త్రీ. సొరకాయ గలవీణ.

ఆలాప్యము సం. విణ. (అ. ఆ. అ.) 1. పలుకఁదగినది. 2. ఆలాపింపఁ దగినది (రాగాది).

ఆలాబువు సం. వి. ఉ, ఊ. స్త్రీ. అలాబువు, సొరకాయ, అనుగుకాయ.

ఆలాయము విణ. 1. పాత్రము. (శ.ర.) 2. సిద్ధము, ఉద్యుక్త.

ఉదా: అన్యాయమున కాలాయమై. (బ్రౌ)

వి. సిద్ధముగా నుండుట. (బ్రౌ)

ఆలావర్తము సం. వి. అ. న. గుడ్డతోఁ జేయఁబడిన వీవన. అలవట్టము.

ఆలాస్యము సం. వి. అ. పుం.–పెద్దమొగముగలది–మొసలి.

ఆలి–నాలి. విణ. హీనము.

(రావణునిచెఱంబడిన స్త్రీలు విలపించుట)

మ. మగఁడా నీవు జగంబుచొప్పు మిగులన్
మానంబు వాటింతువా, లిగ సెగ్గంబగుమాట
వాటిలెనె తల్లీ నీకు లోకంబుపా,టిగ నిట్లాం
డెనె నిందతోడివగ...నిర్వ. 5. 103.

వి. పరిహాసము, గేలి.

ఉ. యజ్ఞరసప్రమత్తుఁడగునాత్మజుపై సడి వెట్ట
లేదు నా, యజ్ఞత నప్పు డేఁ జని సమాధి
నిమగ్నమనఃప్రవృత్తిఁ గా, లజ్ఞుఁడఁ గాక
వారిధిజలంబులలోన మునింగి యుండి య,
ప్రాజ్ఞులచేత నాలిఁ బడుపాటికి వచ్చితి నేమి
సెప్పుదున్, నిర్వ. 6. 9. (చూ. ఆలిగొను,
ఆలిసేయు.)

జ. ఆలిగొను, ఆలితనము¹, ఆలిసేయు.

ఆలి(ళి) సం. విణ. (ఇ.) శుద్ధాంతఃకరణము గలది, విశదాశయము గలది. వి. ఇ. న్. పుం. తేలు. ఇ. పుం. తుమ్మెద. ఇ. ఈ. స్త్రీ. 1. సఖి, చెలికత్తె. 2. పంక్తి, వరుస, శ్రేణి; సమూహము. 3. సేతువు, ఆనకట్ట.

ఆలింగకుఁడు సం. విణ. (అ. గికా. అ.) కౌఁగిలించుకొనువాఁడు.

ఆలింగత్ సం. శత్ర. కౌఁగిలించుచున్న.

ఆలింగనము సం. వి. అ. న. ఉపగూహనము, కౌఁగిలింత.

ఆలింగనీయము సం. – ఆలింగ్యము.

ఆలింగము సం. వి. అ. పుం. ఒకవిధమగు మద్దెల.

ఆలింగి సం.విణ.(న్. సి. న్.) కౌఁగిలించువాఁడు. వి. న్. పుం. యవధాన్యపుగింజవంటి యాకారము గలదై కౌఁగిలించుకొని వాయింప ననువగునొక మృదంగము.

ఆలింగిత సం. విణ. (ఋ. త్రి. ఋ.) కౌఁగిలించుకొనువాఁడు.

ఆలింగితము సం. విణ. (అ. ఆ. అ.) ఆశ్లిష్టము, కౌగిలింపఁబడినది. వి. అ. న. ఆలింగనము, కవుఁగిలి.

ఆలింగితవ్యము సం. – ఆలింగ్యము.

ఆలింగ్యమానుఁడు సం. విణ. (అ. ఆ. అ.) కౌఁగిలించుకొనఁబడుచున్నవాఁడు.

ఆలింగ్యము సం. విణ. (అ. ఆ. అ.) కవుఁగిలింపఁదగినది. వి. అ. పుం. ఆలింగి, గోపుచ్ఛమువంటి యాకారము గల మృదంగము.

ఆలించు స. క్రి. – ఆలకించు.

(విను)

క. ఆలింపుము నావిన్నప, మేలింపు మనోజరాజ్యమెంతయు నింతిన్. విక్ర. 1. 142.

ఆ. ఇంకనైన నన్ను నేల యాలింపవు, నాకు శరణ మగుము నాథ యనుచు. (నన్ను నేల యాలింపవు–నామొఱ నేల వినవు) భార. ఆర. 2. 87.

ఆలించివిను–శ్రద్ధతోవిను; బాగుగా విను.

గీ. ...వజ్ర,ఘోరనాదంబు నీ కోర్వఁ గొలఁది యగునొ. కాదొ నీవ యెఱుంగుదు మేదినీశ, యనుటయును నృపుఁ డాలించివిని భయమున. భార. అశ్వ. 1. 90. జై. భా. 4. 126.

జ. ఆలన

ఆలింజరము సం. వి అ. పుం. అలింజరము, మట్టితోఁ జేసిన పెద్దకుండ.

ఆలిం(ళిం)దకము సం. – ఆలిందము.

ఆలిం(ళిం)దము సం. వి. అ. పుం. 1. బహిర్ద్వారప్రకోష్ఠము, తలవాకిటిగది. 2. వసవగది. 3. శయ్యావేదిక, ఇంటిలోపలఁ బరుండుటకై కట్టిన యరుఁగు.

ఆలింపనము సం. వి. అ. న. ఆదీపనము, పండుగదినములందు గోడలకు సున్నమువేసి నేలను ముగ్గులుపెట్టి యింటి నలంకరించుట.

ఆలిఖత్ సం. శత్ర. 1. వ్రాయుచున్న. 2. చిత్తరువు వ్రాయుచున్న. 3. గోఁకుచున్న.

ఆలిఖించు సం. స. క్రి. లిఖించు; (చిత్తరువులు) వ్రాయు.

గీ. ఆలిఖించిరి గేహకుడ్యములయందు, సర్వతోభద్రమకరికాస్వస్తికములు. శివరా. 2. 53.

ఆలిగొను స. క్రి. (√ఆలి) పరిహసించు; తక్కువపఱుచు, కిడ్పఱుచు.

గీ. అకట సైరంధ్రి నన్ను నిట్లాలిగొనఁగ, నేల చక్కఁగఁ గనువిచ్చి యేను జేడిఁ, గూడరోయుదు రణమున సూతకృత్య, భరము దాల్చుట కెమ్మెయిఁ బనుచువాఁడ. భార. విరా. 4. 18. నిర్వ. 5. 184.

గీ. ఇట్లు వికృతాంగిఁ గావించి యిట్టులనియె, వో నిశాటి యీయొప్పుతో నున్న నిన్నుఁ, గన్న నార్తిని దూలరే కాముచేత, బేల నీ కింత వలవనిజాలి యేల.

క. ఈలీల సుమిత్రాసుతుఁ, డాలిగొనఁగ... భా. రా. అర. 2. 382, 383.

లయగ్రాహి. స్థూలతను కాళిమ విశాలలయకాల ఘన,నీల రుచిజాలముల నాలిగొన. మార్క. 6. 184.

ఆలిచిప్ప వి. (త. ఆళి.) శంబూక, ముత్తెపుఁజిప్పవంటి యొకవిధమైన గుల్ల.

ఆలితనము వి. (√ఆలి) హీనత్వము; దైన్యము.

ఉ. ఏ లనుమాన మేను సమయించెద వైరము నేఁటితోడఁ బాఁ, చాలుర నెల్లఁ దీవ్ర శరజాలములం బొలియించి కాని భూ,పాలక పుచ్చఁ గత్తఁము పాటిగఁ బట్టుము నాదు మాట లి,య్యాలితనంబు వాపెదఁ బ్రియం బొనరించెద నీకుఁ దండ్రికిన్. భార. శల్య. 2. 35.

ఆలితనము² వి. (ఆలు+తనము) భార్యాత్వము. రాఘ. 2. 88. (భావార్థమున.)

ఆలిపుఁడు సం. విణ. (అ. ఆ. అ.) పూయువాఁడు, రాచువాఁడు.

ఆలిసేయు స. క్రి. (√ఆలి) 1. హీనింపఁ జేయు, చెఱచు, పాడుచేయు.

గీ కూలి సేకొన్న తపమెల్ల నాలిసేసి, యతని దేహంబునందు సామాలిఁ జేసి, కామకింకరుఁ జేసి నాకడిమి నెఱపఁ, గంటి నీప్రస్తనము దీర్పఁగంటి నెలమి. కు. సం. 4. 409.

2. అనాదరముచేయు, తిరస్కరించు, దూషించు, నిందించు.

(హరభక్తుఁడై వచ్చిన బానిసకొడుకునకు ఈశ్వరభావముతోఁ గాళ్లు కడుగ భర్త సిద్ధపడఁగా భార్య పాద్యమీయ నిరాకరింప భర్త యనినమాటలు.)

ద్వి. పొలఁతి జలంబులు పోయకున్నంత, నాలి సేసితి గదా హరిమూర్తి ననుచు, నాలి చేతులు రెండు నప్పుడ నఱకి. బస. పు. 4. 955 పం.

ద్వి. ననిచినతనప్రాణనాథుఁ దోడ్తేరఁ, వనజాక్షి యొక్కతె మలసుఁ బంపుగును, జని మనోహరునితోడను రమియింపఁ, దను గిలుబాడెఁ గదా మనం బనుచు, నెనయ నపుంసకంబిల మన శ్శబ్ద, మనినపాణినిసూత్ర మాలి సేయుచును, వనితగోపించుడు వచ్చె నమ్మ. నసు. పండితా. దీక్షా. 77 పొ.

3. ఎగతాళిచేయు; తక్కువపఱుచు.

ద్వి. ఆలిసేయుచుఁ బల్కె నది తథ్యగాఁగ, నాలింగవంతుఁడ ట్లాత్మఁ దలంచి. బస. పు. 3. 573.

పి. క్రాలు గన్నుల నెమ్మొగంబున గళమున నబ్జవిజృంభణ మాలిసేయు. జఘనస్థలంబునఁ జనుఁగవ నతనాభిఁ జక్రవైభవము నతిక్రమించు. ద్వా. 4. 210. (ఇట నౌపమ్యమును దెలుపును.)

ఆలీఢకము నం. వి. అ. న. దూడలు దుముకులాడుచు క్రీడించుట, దూడలు క్రేళ్లుఱుకుట.

ఆలీఢము నం. విశే. (అ. ఆ. అ.) 1. నాకఁబడినది. 2. ఆస్వాదితము. 3, క్షతము, గాయపడినది.

శ్లో. సేనాన్యమాలీఢమివాసురాస్త్రైః. సం. రఘు. 2. 37.

వి. అ. న. బాణములువేయునప్పుడు విలుకాఁడు కుడికాలు ముందఱికి చాఁచి నిలుచుట.

ఆలీనకము నం. వి. అ. న. 1. తగరము. 2. సీసము. 3. సంశ్లేషము, కలిసికొనుట.

ఆలీనము నం. విశే. (అ. ఆ. అ.) సంశ్లిష్టము, అంటియున్నది. వి. అ. న. 1. తగరము. 2. సీసము. 3. సంశ్లేషము, కలిసికొనుట.

ఆలు వి. దే. 1. స్త్రీ, ఆఁడుది. (బ. ఆండ్రు, ఆండురు, ఆండ్రురు.)

క. ఆలవు బాలవు గడుఁ గోమ, రాలవు...కు. సం. 6. 672.

చ. కలుచుట దోసమే మగలఁ గల్గక యాఁడురు దొల్లి యాండురున్, గలుతురె ... కు. సం. 8. 151. (ఈ యర్థమందు వ్యస్త ప్రయోగము ఈగ్రంథముననే కనఁబడుచున్నది. ఇచటఁదక్క మిగిలినచోట్ల వృత్తియం దుత్తరపదముగా నుండును - ఉదా: మగనాలు, ఇల్లాలు, చూలాలు, బాలెంతరాలు, ధీరురాలు, మొ.)

2. భార్య.

ఉ. ఆలునుదాసియున్ సుతుఁడు నన్నవి వాయని ధర్మముల్ మహిన్. భార. ఆది. 8. 174.

సీ. ఆండ్రను బిడ్డలన్...భార. ఉద్యో. 2. 127.

గీ. ... ఆండ్రురఁ బెక్కండ్రఁ జేసికొనుట, పురుషులకుఁ దప్పె...భార. ఆశ్వ. 4. 69.

గీ. ...ఆలి నొల్లనివాఁడు దా నీలకూర, కుప్పు చాలదన్నట్లు తప్పులేని, తప్పు గొట్టించు మమ్ము సంతతము నేమి, చెప్పుకొంగుము నీతోడ సిగ్గుపడక. వరాహ. 7. 47.

3. ఆలితనము, ఆలుమగలయాట.

ఆలుంచనము నం. వి. అ. న. 1. ఉత్పాటనము, పెల్లగించుట. 2. చీల్చుట.

శ్లో మార్జారః క్రమణే మృగః ప్రసరణే శ్యేనో గ్రహాలుంచనే. మృచ్ఛ. 3. 21.

3. జుట్టు విరియఁబోసికొనుట.

ఆలుంచితము నం. విశే. (అ. ఈ. అ.) 1. ఉత్పాటితము, పెకల్పఁబడినది. 2. విరియఁబోసికొనఁబడినది (జుట్టు).

ఆలుంటనము నం. వి. అ. న. కొల్లగొనుట, దోఁచుట.

ఆలుక నం. వి. ఆ. స్త్రీ. ధారాపాత్ర. (చూ. గలంతిక.)

ఆలుకము నం. వి. అ. పుం. 1. శేషసర్పము. 2. ఒకదినుసుదుంప, (దీని భేదములు:- కాష్ఠాలుకము, శాఖాలుకము, హస్త్యాలుకము పిండాలుకము, మధ్వాలుకము, రక్తాలుకము.)

ఆలుగడ్డ వి. (సం. ఆలుః) ఉరలగడ్డ, బంగాళా దుంప.

ఆలుడి వి. మంచినడత, శీలము.

శీ. ఆలుడి యనఁగను శీలంబు విలసిల్లు. అం. భా. 1. 186.

ఆలుమగలయాట వి. (√ఆలు) బాలికా క్రీడా విశేషము.

సీ. ...అత్తకోడలియాట యాలుమగలయాట
తాటిచెట్టాట కోలాటములును. దశా. 9,81.

ఆలువరి — ఆళువరి. వి. అలంగము, వప్రము.

గీ. అనినఁ డిట్టిభుఁ డౌ నంచు ననుచరింప, నాలు
వరిక్రిందిత్రోవగా నరిగి యరిగి, విప్రుఁ
డీక్షించెఁ బలనాటివీరపురుష, పరమదైవత
శివలింగభవవదాటి. క్రీడా. 115.

ఆలువు సం. వి. ఉ. పుం. ఘూకము, గుడ్లగూబ. స్త్రీ. ధారాపాత్రము. (చూ. గలంతిక.) న. 1. ఖేలకము తెప్ప. 2. ఒకదినుసుదుంప. (చూ. ఆలుకము.)

ఆలూనము సం. విశే. (అ. ఆ. అ.) 1. కొంచెము త్రుంపఁబడినది. 2. పూర్తిగా త్రుంపఁబడినది.

ఆలెగాఁడు వి. క్రిందికొలువుగాఁడు. (శ. ర.)

ఆలెప్రొయ్యి వి. ఒకసారిగా నాలుగైదు పాత్రములు వేఱువేఱుగాఁ బెట్టి వండుటకేర్పఱచిన ప్రొయ్యి. (గ్రా)

ఆలేఖకుఁడు సం. విశే. (అ. ఖకా. అ.) 1. చిత్తరువు వ్రాయువాఁడు. 2. వ్రాయువాఁడు.

ఆలేఖనము సం. విశే. (అ. ఆ. అ.) 1. వ్రాయునది. 2. చిత్తరువు వ్రాయునది. 3. ఒఱయునది, స్పృశించునది, వి. అ. న. 1. వ్రాయుట. 2. చిత్తరువు వ్రాయుట. 3. ఒఱయుట.

ఆలేఖని సం. వి. ఈ. స్త్రీ. 1. చిత్తరువు వ్రాయు తూలిక. 2. వ్రాయుసాధనము (కలము, మొ.).

ఆలేఖనీయము సం. విశే. (అ. ఆ అ.)—ఆలేఖ్యము.

ఆలేఖము సం. వి. అ. పుం. లిఖితపత్త్రము. (కమ్మ, క్రయపత్త్రము, మొ.)

ఆలేఖిత సం. విశే. (ఋ. త్రీ ఋ.)—ఆలేఖకుఁడు.

ఆలేఖితము సం. విశే. (అ. ఆ. అ.) 1. వ్రాయింపఁబడినది. 2. చిత్తరువుగా వ్రాయింపఁబడినది.

ఆలేఖితవ్యము సం. — ఆలేఖ్యము.

ఆలేఖ్యము సం. విశే. (అ. ఆ. అ.) 1. వ్రాయఁదగినది. 2. చిత్రింపఁదగినది. వి. అ. న. చిత్తరువు.

ఆలేఖ్యశేషుఁడు సం. విశే. (అ. ఆ. అ.)—చిత్తరువు మాత్రమే మిగిలినవాఁడు-మృతుఁడు, చచ్చినవాఁడు.

శ్లో. బాష్పాయమాణో బలిమన్నికేత,మాలేఖ్య
శేషస్య పితుర్వివేశ. సం. రఘు. 14. 15.

ఆలేపనము సం. వి. అ. న. — ఆలేపము.

(ఆలేపకుఁడు, ఆలేప్యము మొదలగు కృదంత రూపములు లేపకుఁడు, లేప్యము మున్నగు వానివలె గ్రహించునది.)

ఆలేపము సం. వి. అ. పుం. 1. పూయుట, రాచుట. 2. అలుకుట. 3. ఆలింపనము, ముగ్గులు పెట్టుట మొదలగు గృహాద్యలంకరణము. 4. (వైద్య) రాచుట కుపయోగించు ద్రవ్యము (కర్పూరతైలాదికము).

ఆలోకకుఁడు సం. విశే. (అ. కికా. అ.)—ఆలోకి.

ఆలోకనము సం. వి. అ. న.—ఆలోకనము.

ఆలోకనీయము సం, — ఆలోక్యము.

ఆలోకమానము సం. విశే. (అ. ఆ. అ.) చూచుచున్నది.

ఆలోకము సం. వి. అ. పుం. చూచుట, దర్శనము. 2. చూపు, దృష్టి. 3. సూర్యాదిప్రకాశము, కాంతి. 4. వందిభాషణము, బట్టువారుస్తోత్రము చేయునపుడు ఉపయోగించు జయజయాది శబ్దము.

శ్లో. యయావుదీరితాలోక,స్సు ధర్మానవమాం
స భాం. సం. రఘు. 17. 27.

ఆలోకయత్ సం. శత్రు. ఆలోకించుచున్న.

ఆలోకయమానము సం. — ఆలోకమానము.

ఆలోకయిత సం. విశే. (ఋ. త్రీ. ఋ.) ఆలోకించువాఁడు.

ఆలోకి సం. విశే. (న్. నీ. న్.) చూచువాఁడు.

ఆలోకించు సం. స. క్రి. వీక్షించు, చూచు; ఆలోచించు, విమర్శించు.

వ. ...అప్పులుఁగుతేనియాననం బాలోకించి.
...మార్క. 1. 79.

క. ఏకాంతిజనంబులు మ,శ్లోకుం డగుహరిమనం
బులో నుండుదు రా,లోకింప వారి కతనికి,
నేకత్వము గలదు తెల్లమిది వేదములన్...
భార. శాం. 6. 509.

వ. తర్కంబు లాలోడించి మీమాంసాద్వయం
బాలోకించి... కాశీ. 3. 79.

ఆలోకిత సం. విశే. (ఋ. త్రీ. ఋ.) ఆలోకించువాఁడు.

ఆలోకితము సం. విశే. (అ. ఆ. అ.) చూడఁబడినది. వి. అ. న. చూపు. దృష్టి.

ఆలోకితవ్యము సం. - ఆలోక్యము.

ఆలోక్యమానము సం. విశే. (అ. ఆ. అ) చూడఁబడుచున్నది.

ఆలోక్యము సం. విశే. (అ. ఆ. అ.) 1. చూడఁదగినది. 2. చూడ శక్యమైనది.

ఆలోచకుఁడు సం. విశే. (అ. ఇకా. అ.) 1. చూచువాఁడు. 2. ఆలోచించువాఁడు.

ఆలోచన సం. వి. ఆ. స్త్రీ. - ఆలోచనము.

ఆలోచనము సం. వి. అ. న. 1. చూచుట, దర్శనము. 2. ఆలోచించుట.

ఆలోచనీయము సం - ఆలోచ్యము.

ఆలోచమానుఁడు సం. విశే. (అ. ఆ. అ.) ఆలోచించుచున్నవాఁడు.

ఆలోచయత్ సం. శత్ర. ఆలోచించుచున్న.

ఆలోచయమానుఁడు సం - ఆలోచమానుఁడు.

ఆలోచయిత సం. విశే. (ఋ. త్రీ. ఋ.) ఆలోచించువాఁడు.

ఆలోచయితవ్యము సం - ఆలోచ్యము.

ఆలోచి సం. విశే. (న్. నీ. న్.) ఆలోచించువాఁడు.

ఆలోచించు సం. స. క్రి. విమర్శించు. వివేచించు.

వ. నీకు సంక్షేపరూపంబునం జెప్పెద మనస్క
రించి విని యాలోచించి యెట్లు మేలట్లు
ప్రవర్తింపుము. మార్క. 3. 388.

ఆలోచిత సం. విశే. (ఋ. త్రీ ఋ.) ఆలోచించువాఁడు.

ఆలోచితము సం. విశే. (అ. ఆ. అ.) ఆలోచింపఁబడినది.

ఆలోచితవ్యము సం - ఆలోచ్యము

ఆలోచ్యమానము సం. విశే. (అ. ఆ. అ.) ఆలోచింపఁబడుచున్నది.

ఆలోచ్యము సం. విశే. (అ. ఆ. అ.) ఆలోచింపఁదగినది.

ఆలోడనము సం. వి. అ. న. 1. కలఁచుట, కలఁగఁజేయుట. 2. మర్దనము, నూఱుట. 3. మంథనము, చిలుకుట. 4. (గ్రంథాదులు) విమర్శించుట, పరిశీలించుట. 5. మేళనము. కలుపుట.

ఆలోడించు సం. స. క్రి. 1. కలఁచు. 2. తరుచు, మథించు. 3. చక్కఁగా విమర్శించు, చర్చించు.

వ తర్కంబు లాలోడించి మీమాంసాద్వయం
బాలోకించి... కాశీ 3. 79.

ఆ. సర్వశాస్త్రవాక్యసమితి నాలోడించి. భార.
అను. 4. 308.

(ఆలోడకుఁడు, ఆలోడ్యము, మొదలగునవి లోడకుఁడు, లోడ్యము మున్నగువానివలెనే గ్రహించునది.)

ఆలోడితము సం. విశే. (అ. ఆ. అ.) 1. కలియఁబెట్టఁబడినది. 2. చిలుకఁబడినది, మథితము. 3. మర్దితము, నూఱఁబడినది. 4. మిళితము, మిశ్రితము.

శ్లో. ఆలోడితాః కాంచన భూపరాగాః. శిశు.
3. 27.

5. విమర్శింపఁబడినది, పరిశీలింపఁబడినది (గ్రంథాది.). 6. కలఁపఁబడినది. (ద్రవద్రవ్యము)

ఆలోలము సం. విశే. (అ. ఆ. అ.) 1. కదలునది, చంచలము. 2. ఆసక్తము.

ఆలోలితము సం. విశే. (అ. ఆ. అ.) కదల్పఁబడినది, చంచలీకృతము.

ఆళతి — ఆలతి. వి. రాగాలాపము.

క. నాళీకముఖులు గొందఱు, సాళగసంకీర్ణ
శుద్ధసరణి మెఱయఁగా, నాళతులు సేసి
పాడిరి, తాళగతులు మంద్ర మధ్యతార
శ్రుతులన్. వరాహ. 4. 130.

ఆళుగ — ఆళువ. (గ్రా. వ. ర.)

ఆళుతనము వి. (క. ఆళుతన, ఆళ్తన.) ప్రభుత్వము, అధికారము.

క. ...ఖగేంద్రుఁడు, హతుఁడయ్యెను నాకుఁ బూని యకట మహాజిన్.

క. ఆళుతనంబునఁ బెక్కుల్, వేలేఁడులు బ్రదికి యధికవిక్రమయుతుఁడై, యాలమునఁ బోలిసె నితఁడున్, గాలము నెవ్వండు గడిమిఁ గడవఁగనోపున్ భా. రా. అర. 2. 370, 371 (ఆలితనము అపముద్రి.)

ఆళులు — ఆళ్ళు. సేవకులు, భటులు.

క. ఈవలయునర్థ మిచ్చియు, సేవకు మన్నింప వలయు జితమతి విభుఁడా, యీవికి మన్ననకుందగఁ, జావలయు భటుండు పతికి జయముగఁ బోరన్.

ఆ. పొడవు చూడ మగలపొల్లలు నాళుల, పొల్లలును నిజంబపోలె నుండు. కు. సం. 11. 616.

ఆళువ వి. శల్యకము, ఉడుమువంటి యొకానొక జంతువు (దీనిశరీర మంతయు ముత్తెపు చిప్పల వంటి గఱుకు చిప్పల చేతఁ గప్పఁబడి యుండును.)

ద్వి. కుందేలు నుడుమును గూర్మంబు సేదుఁ, బందియాళువయును భక్ష్యముల్గాని, పంచనఖంబని ప్లవగంబుఁ దినరు. రం. రా. కిష్కిం. 212పా. 28పం.

శ్లో. శల్యకశ్శ్వావిధో గోధా శశః కూర్మశ్చ పంచమః. రామా. కిష్కిం. 17. 37

ఆళువరి — ఆడువరి, ఆలువరి. వి. (త. ఆళ్వరి, ఆళువేరి.) వప్రము, అలంగము.

సీ. కోట సింగారించి కొత్తళంబుల నెల్ల నట్టళ్లు పన్నించి యాళువరికిఁ, బందిళ్లు వెట్టించి. ఉ. హరి 2. 92.

ఆళువారు — ఆళ్వారు.

ఆ. అనిన మాఱు వలుక నళికి యయ్యాళువారి య్యకొనియె. ఆము. 2. 94.

ద్వి. జ్ఞానమతద్రావిడాగమసార్వభౌము, లైన మావారల నాళువారులను ద్వి. పర. 3పా.

ఆళ్లకోవ వి. ఒకజాతికాకి (శ. ర.)

ఆళ్లు వి. బ. (చూ. ఆరిక)

సీ. చేటఁ గైకొని యాళ్లు చెరిగెదవని పోవు శుక. 2. 208.

ఆళ్వారు వి. (త. ఆళ్వార్. క. అళ్వర్.) ద్రావిడ ప్రబంధకర్త యగు విష్ణుభక్తుఁడు (వీరు పదిమంది అని కొందఱు పన్నెండుమంది అని కొందఱు.)

శా. అంచత్ప్రేమవశంవదుం డగుచు నాయాళ్వారిఁ జేరంగ రమ్మంచుం బిల్చి మురారి సాదరవిశేషాలింగితుం జేసి లాలించెన్. పర. 4. 218.

ఆవ వి. 1. సర్షపము (వృ. వి.) 2. సర్షపముల పిండి; ఆవాలపిండి కలిపి చేసిన ద్రవద్రవ్యము

క. సేవించి రొకటి దొలఁగం, ద్రోవక జంబీరరసముతో నూనియతో, నావం బెట్టిన కిటిము, ద్రావలయము లమృతమధుర రసఖండంబుల్. నైష. 6. 127.

ఉత్సాహ...ఆవ ద్రాగినట్టికంటకంబునన్. వి. పు. 2. 58.

బ. సర్షపబీజములు. (ఆవాలు. అని వాడుక)

క. తిలలు యవలు గోధూమం, బులు గొబ్బిలు కోవిదారములు ముద్గము లావలు కందులు మినుములు...మార్క. 8. 202.

ఆవంత — ఆవగింజంత, మిక్కిలి కొంచెము.

ఉ. ...మనంబులోన నా, వంతయు శంక లేక... భార. కర్ణ. 3. 288.

జ. ఆవకాయ.

ఆవ^{2} వి. (త. ఆవల్ - చెలువు.) బాడవ, పల్లపు నేల.

ఆవంత్యుఁడు సం. వి. అ. పుం. 1. అవంతి దేశపు రాజు. 2. అవంతి రాజు కొడుకు. (పై రెండర్థము లందును. బ. అవంతులు.) 3. సంకీర్ణజాతి విశేషము, వ్రాత్య బ్రాహ్మణునికి బ్రాహ్మణస్త్రీ యందుఁ బుట్టినవాఁడు

ఆవకము సం. విణ. (అ. వికా. అ.) కాపాడునది.

ఆవకాయ వి. (√ఆవ^{1}) ఆవగుండ మున్నగు పదార్థములలో ఊఁగఁబెట్టిన మామిడికాయ మొదలగునది.

వజకాఁడు వి. (√ఆవజము) ఆవజము వాయించువాఁడు (ఆవజకానికి. చే. శా. 1139.)

వజము వి. ఆరజము, వాద్య విశేషము.

చ. ...అ, య్యనుమతి గాంచి దండియ లుపాంగము మద్దెల తాళ మావజం, బునుఁ గొని మేళమై మునితపోవనికిం జని నిల్చి రొక్కెడన్. రామా. 2. 89. ఆము. 4. 35.

జ. ఆవజకాఁడు, ఆవజీఁడు.

వజీఁడు — ఆవజకాఁడు. (1055.నా. శా. 677.)

వటము వి. పొందిక. (శ. ర.)

విశే. అనుకూలము, వీలైనది.

క. ఆవటము క్రిందఁ దలిరుల, నావటముగ శయ్య దీర్చి యందు సమస్త, క్ష్మావరమణి కోటీర, స్థావర నిజశాసనుండు శయితుం డయ్యెన్. ద్వా. 5. 54.

గీ. ...వలయుసంపద లంద నానటము వటము. భాగ. 4. 136.

వ. ఈకృపీటయోని యతని వివాహంబునం గూటసాక్షియై కైలాటంబు నేసి యప్పాటం దనకుఁ బెండ్లి ఘటింపంజేయ నావటంబై యుండునట్లు సేయక హుతం బెట్లు పరిగ్రహించె. నైష. 7. 108.

క. అటుముందట పటుకైత్యో, దృటమయి దిటమయి నిగాఢదళ సంతతివి, స్ఫుటమయి రుటమయి కదునా, వటమయి బటు వయిన దొక్కవటముం గనియెన్. ప్రబంధ. 207.

జ. ఆవటముచేయు, ఆవటించు, ఆవటిలు.

వటముచేయు స. క్రి. (√ఆవటము) 1. ఆవటించు, పొందుపఱుచు.

సీ. మోఁచేతివంపుగా ముడిఁచిపట్టిన కేల వరదాభయంబు లావటముచేసి. పాండు. 2. 239.

2. సిద్ధముచేయు.

వ. అని యొడంబఱిచి మిలమిలనిమంచుతోడం బురుడించుధళధళమను మెఱుంగులుదుఱంగలిగొనుపటంబు నావటంబుసేసి భాగ. 10 ఉ. 346.

వటించు స. క్రి. (√ఆవటము). 1. సంగ్రహించు, సేకరించు.

సీ ప్రళయానలార్కులపస యంతయును నావటించి ప్రోవిడఁగ దీపించెనొక్కొ. హరి. పూ. 9. 102.

గీ. కడఁగి బయ లావటించి నెన్నడుము, జేసి, కలువ ఱేకులు గన్నులుగా నమర్చె. పద్మ. 2. 9.

గీ. ఓగిరంబులు మంచి మేలోగిరములుఁ నావటించెదఁ బదఁడు మీ రారగింప, బ్రతిదినంబును జంగమార్చనము లేక, తనివు వడ నొల్ల విజితకందర్ప యనుడు. శాళ. 1. 85.

2. పొందుపఱుచు, సవరించు.

మ. ఒక కేలం దుఱు మాపటించు చెలువం బుల్లంబు గొల్లాడదే. పి. శకుం. 2. 161.

3. కలిగించు, కావించు

మ. ...కామాంకము లావటించి రతితంత్ర వ్యాప్తి మోదించితిన్, దశకు. 7. 113.

('ఆవహించి' అని క్రొత్త ప్రతిపాఠము.)

4. భక్షించు, తిను.

సీ. గా లావటించు సేవేళను జూచిన బుసకొట్టుచుం బంట విసముఁ బెట్టు. రామ. 480.

వ. మందపవనంబులన్ దార్కొని యావటించు సానుచరద్భుజంగ సంఘంబుల. ఉ. రా. 8. 191.

5. వహించు, పూను.

ద్వి. ఘన రాజ్యభార మొక్కట నావటించి. ద్వి. పరమ. 6. 459 పా. 9. పం.

ఆవటిలు(ల్లు) అ. క్రి. (√ఆవటము). 1. పొందుపడు.

గీ. అతఁడు గాలి ప్రాణమున నుండి హారువు దెరువు, లావటిలఁ దెల్పఁ జని వాయుదేవసుతుఁడు, క్షీరవారాకరోత్తరతీర భూమి, నుండుదివ్యౌషధంబుల గొండఁ దెచ్చె. రామా. 8. 175.

2. కలుగు. ఆం. భా. 3. 94.

ఆవర వి. అడవిబీలి, చేఁతిబీలి (వృ.వి.) ఆం. భా. 2. 60

ఆవడి — ఆవలి, హావడి, హావళి. వి. (శ.హావళి.) ఉపద్రవము, బాధ.

క. మానుగ జగములయావడి, మానుపఁగాఁ గోరి పుడమిమడఁతుకకై వి, న్మానికపువంగడంబున. రానెలయై పొడమినట్టి రాముని బంటగా. అచ్చ. రా. సుం. 138. ఆం. 2. 223.

ఆవనేయుఁడు సం. వి. అ. పుం. భూపుత్త్రుడు - అంగారకుడు.

ఆవపనము సం. వి. అ. న. 1. విత్తనములు చల్లుట, విత్తుట. 2, విత్తనము, బీజము. 3. ధాన్యము పోసి పెట్టెడు పాత్రము. (గోనె, గంప, మొ.) 4. ముండనము, గొఱుగుట.

ఆవపాఱు అ. క్రి. 1. జ్ఞప్తికి వచ్చు. 2. తోఁచు. (శ. ర.)

ఆవము వి. (శ. ఆవి, ఆమ.) కాల్చుటకై పేర్చిన కుండలు ఇటికలు మొదలగు వాని దొంతర.

సీ. ...కడవకు...గీ. ఎత్తి యొక్కచోట డించిన నెడలుటయును నెండి యవియుటయును నావ మిడినఁ బగిలి, పోవుటయు వాడు జనులచేఁ బొలియుటయును, గలుగుగతి మేని కెట్లునను గలుగుఁజేటు. భార. స్త్రీ. 1.34.

గీ. చక్రి పొడమంగఁ బార్థివ స్థానమయ్యె, నోరి మీ వంశ మందుఁదాఁ గోవ్వజాలు, వారిఁ జూపుము కుమ్మరావమున రాగి, ముంత లేఱంగఁ గలనె నీ కింత యేల. ఉ. హరి. 3. 48.

ఆవరకము సం విణ. (అ. రికా అ.) 1. కప్పునది. 2. మఱుఁగు పఱుచునది.

ఆవరణము సం. విణ. (అ. ఆ. అ) 1. కప్పునది. 2. మఱుఁగుపఱుచునది. 3. చుట్టుకొనునది. 4. అడ్డుపెట్టునది.

శ్లో. ...అశ్రు నేత్రావరణం ప్రమృజ్య. సీతా. సం. రఘు. 14. 71.

వి. అ. న. 1. కప్పుట 2. మఱుఁగుపఱుచుట. 3. చుట్టుకొనుట. 4. ప్రాకారము, ప్రహరి, 5. ఆచ్ఛాదనము, కప్పు. 6. రక్షణసాధనము.

శ్లో. శీలమావరణం స్త్రియాః. సం. రామా.

7. అడ్డు, ప్రతిబంధము. 8. ఖేటకము, డాలు.

ఆవరణశక్తి సం. వి. ఇ. స్త్రీ. (వేదాంత) చైతన్యముకప్పిపుచ్చుమాయాశక్తి (ఆవరణశక్తి, విషేపశక్తి అని మాయాశక్తులు రెండు. లేనిది ఉన్నట్లు కనఁబడఁ జేయునది విషేపశక్తి.)

ఆవరణీయము సం. విణ. (అ. ఆ. అ.) ఆవరింపఁదగినది.

ఆవరసమకము సం. వి. అ. న. రాఁగలసంవత్సరమునఁ జెల్లింపవలసినఋణము.

ఆవరించు సం. స. క్రి. 1. చుట్టుకొను. 2. కప్పు, క్రమ్ము.

వ. నిబిడంబుగా నావరించిన సాత్త్విక గుణంబు రీతిశరీరంబున భసితంబు గన్పట్ట. వరాహ. 4. 100.

3. ఆక్రమించు.

సీ. ఉదుటుఁదుమ్మెదలఁ బస్తునుతుమా యని ముద్దు కొమరాండ్రు విరితేనె కొల్లగొనిరి, మదటగాలివయాళి మాన్తమా యని కుమారికలు పుప్పొడు లావరించుకొనిరి. వేం. పంచ. 4. 129.

ఆవరిత సం విణ. (ఋ. త్రి. ఋ.) ఆవరించువాఁడు.

ఆవరివ్యము సం - ఆవరణీయము.

ఆవరీత సం - ఆవరిత.

ఆవరీతవ్యము సం - ఆవరితవ్యము

ఆవర్జనము సం. వి. అ. న. 1. ఆనమనము, వంచుట. 2. వశీకరణము, వశము చేసికొనుట. 3. దానము, ఈవి. 4. విడుచుట.

('ఆవర్జకుఁడు, ఆవర్జ్యము' మున్నగుకృదంత రూపములు. 'వర్జకుఁడు, వర్జ్యము మున్నగు వానివలె గ్రహించునది)

ఆవర్జితము సం. విణ. (అ. ఆ. అ.) 1. పంపఁబడినది. 2. వశము చేసికొనఁబడినది. 3. దత్తము, ఇయ్యఁబడినది. 4. విడుపఁబడినది.

ఆవర్తకము సం. వి. అ. పుం. 1. మేఘములకు కూటస్థమగు మేఘవిశేషము. 2. నీటిసుడి. 3. వెండ్రుకలసుడి. 4. ఒకానొకవిషకీటకము.

ఆవర్తకి సం. వి. ఈ. స్త్రీ. 1. కొంకణమందు ప్రసిద్ధమగు నొకలత. 2. భద్రదంతిక అను తీఁగ.

ఆవర్తనము సం. వి. అ. న. 1, చుట్టు తిరుగుట; గిరగిర తిరుగుట. 2. మథించుట, చిలుకుట.

3. ద్రావణము, లోహాదులను కరఁగించుట. 4. మరలుట 5. మధ్యాహ్న కాలము. 6. పాఠమును వల్లించుట. 7. త్రిప్పుట.

ఆవర్తని సం. వి. ఈ. స్త్రీ. 1. కలియఁబెట్టుటకు సాధన మగునది - దర్వి గరిఁటె, త్రెడ్డు. 2 (లోహాదులను కరఁగించుటకు ఆధారమైన) మూస.

ఆవర్తనీయము సం. విణ. (అ. ఆ. అ.) 1 మరలఁ దగినది. 2. కరఁగింపఁ దగినది. 3. మథింపఁ దగినది, చిలుకఁ దగినది (పెరుఁగు, మొ.) 4. వల్లింపఁదగినది. మరలమరల జపింపఁ దగినది (పాఠాది.).

ఆవర్తమణి సం. వి. అ. పుం. ఒకానొకమణి, రాజావర్తము.

ఆవర్తము సం. వి. అ. పుం. 1. చుట్టు తిరుగుట. 2. నీటిసుడి. 3. వెండ్రుకలసుడి 4. రాజావర్తమనెడిమణి. 5. మరలుట 6. మేఘములకుఁ గూటస్థ మగు మేఘవిశేషము, ఒకానొక ప్రళయకాల మేఘము. 7. లోహాదులను కరఁగించుట. 8. చింతనము, పర్యాలోచనము. 9. పాఠముయొక్క వల్లె. 10. సంశయము. న. మాక్షికధాతువు.

ఆవర్తి సం. విణ. (న్. నీ. న్.) 1. చుట్టు తిరుగునది. 2. మరలివచ్చునది. 3. మరల మరల వచ్చునది. 4. కరఁగించునది. 5. చిలుకునది, మథించునది. వి. న్. పుం. మంచిసుడులు గల గుఱ్ఱము.

ఆవర్తించు సం. స. క్రి. 1. వల్లించు, వల్లెవేయు.

సీ. ననవిల్తుశాస్త్రంపుమినుకు లావర్తించుపని
వెన్నతోడఁ బెట్టినది మాకు. మనుచ. 2. 43.

2. జపు, చేయు.

క. దేవాధికారులనుభా, ర్యావర్జితులను సురాల
యంబున సురతం, బావర్తించినహీనులఁ,
బావకకుండముల లేదు పడఁద్రోయంగన్.
రుక్మాం. 2.8.

3. త్రిప్పు, మరల్చు.

వ. కుండినావనిపురందర ప్రియనందనయును
దూష్ణీంభావంబుల నవ్విశ్వంభరాభర్త
మీఁదఁ గటాక్షవీక్షణం బావర్తింపదయ్యె.
నైష. 5. 86.

(ప్రసరింపఁజేయు - అని భావము.

4. ఆక్రమించు, క్రమ్ము.

వ. ప్లవంగపుంగవులు తమతమ సైన్యంబుల
తోడ శైలవనసాగరసహిత మైనసర్వం
సహా నావర్తించి గునియుచు నుప్పరం
బెగసి దాఁటుచు. భా. రా. కిష్కిం.
548.

ఆవర్తితము సం. విణ. (అ. ఆ. అ.) 1. మథితము, చిలుకఁబడినది (పెరుఁగు, మొ.). 2. కరఁగింపఁబడినది (లోహాది). 3. వల్లింపఁబడినది, ఆవృత్తి చేయఁబడినది. 4. సుడి గలది. 5. మరల్పఁబడినది. 6. గుండ్రముగాఁ ద్రిప్పఁబడినది.

ఆవర్తిని సం. వి. ఈ. స్త్రీ. 1. నీటిసుడి 2. అజశృంగి, జుట్టుపుటీఁగ.

ఆవర్హితము సం. విణ. (అ. ఆ. అ.) ఉత్పాటితము, పెఱుకఁబడినది.

ఆవల - ఆవ్వల, అవల అవుల, ఔల. వి. దే. అవ్య. (ఆ + వలను) 1. (దేశ కాలములందు) అనంతరము, అవతల.

(దేశమునకు)

సీ. రౌరవం బనఁగ ధరాస్థలి క్రిందమహారౌరవం
బన నవుల దాని, కావల విను కంటకావనం
బన నుండు... భార. అను. 5.170.

చ. అచిరము లైన యన్యరుచు లన్నియు
నావలఁ బోవఁ ద్రోచి...విక్ర. 1.9.
(ఆవల – దూరముగా.)

(కాలమునకు)

చ. అకట నితాంతలోభమున నావలఁ బాటిలు
కీడు గానఁడా, లక ధృతరాష్ట్రసూ
నులు ... భార. భీష్మ. 1. 186.

2 ఆవైపు.

సీ. అవల నిషధరాజకులలోకేశ్వరుం డీవలఁ
బరమేష్ఠిహితుఁడ నేను. నైష. 2. 66.

విణ. ఆవలిది; అన్యము, ఇతరము.

క. విను నూతికప్పవిధమున, నిను నీవ
యెఱుంగు దెఱుఁగ నేరవు గర్వం, బున
నావలికొలఁది ...భార. ఉద్యో. 4. 196.

జ. ఆవలిమొన్న, ఆవలియెల్లుండి.

ఆవలి — ఆవడి

మ. పులుఁ గొక్కం బెదుటన్ జటాధరనిరం
భోవార్ధియై వజ్రియా, వలిఁదన్ జేరెదుగట్టురా
కొమరుశేవం దోఁచి... చం. రా. 5. 19.
వసు. 8.126.

ఆవలించె - ఆవులించె. (చూ. ఆవలింత.)

(జృంభించు)

సీ....సింహనాదంబులు చెలఁగి చేయుట మాని
మానిముంచుతంద్రల నావలించువారు. గీ.
నైమహేంద్రాదిసురలు దైత్యాధినాథ,
మాయజోకొట్టె వన నిద్రవోయి కలవ,
రింతురు...వరాహ. 11.129.

(బ్రద్దలగు, పగులు)

సీ. కాఁక యించుక మేనఁ గలిగెనా యప్పుడె
హవ్యవాహనుగుండె యావలించు. పార్వ.
2. 101.

సీ. ఫణిరాజభూషణుపత్ని నెమ్మది నిల్పు
యతిఁ జూచి గుండియ లావలింప, హరుని
పట్టపుదేవి నాత్మలో నునిచిన జటిఁ జూచి
యొడ లెల్ల జల్లు రనఁగ. చంద్రా. 3.85.

జ. ఆవలింత.

ఆవలింత — ఆవులింత. వి. (√ఆవలించె) జృంభణము, ఆవలించుట.

సీ. ఆవలింత యనంగ నావులింత యనంగ
జృంభణ సంజ్ఞయై చెలఁగుచుండు. ఆం. భా.
1. 141. ద్వి. శ. సా. 1. 34 పు. 14 పం.

ఆవలితము సం. విశే. (అ. అ. అ.) 1. ఇంచుక కదల్పఁబడినది. 2. చక్కఁగాఁ గదల్పఁబడినది. 3. ఇంచుక త్రిప్పఁబడినది. 4. సంవృతము, కప్పఁబడినది. 5. వేష్టితము, చుట్టుకొనఁబడినది.

ఆవలిమొన్న వి. కా. (√ఆవల) నేఁటికి పూర్వము మూఁడవదినము. ఆం. భా. 192.

ఆవలియెల్లుండి వి. కా. అవ్య. (√ఆవల). నేఁటికి తరువాత మూఁడవదినము. ఆం. భా. 1. 91.

ఆవల్గితము సం. విశే. (అ. అ. అ.) కదలునది, చలించునది. సం. కిరా. 4. 17.

ఆవళి—ఆవడి.

చ. ... అత్యలఘుతరంగ సంపదల కావళు
లావళు లుత్పలచ్ఛదో,జ్జ్వలతకు గోళ్లు
గోళ్లు. చమ. 1. 25.

క. పోవక కుమారుఁ డప్పుడు, లావును జేవ
యును నగ్గలంబుగ శ్రీరం,గావరణంబు
కావళి, యావళి కావలయు మాన్పు నని
హాళహాళికన్. శ్రీరం. మా. 4. 88.

ఆవళి(లి) సం. వి. ఇ. ఈ. స్త్రీ. 1. శ్రేణి, వరుస; పరంపర - ఇది 'ముక్తా' శబ్దమునకుఁ బరమైనపుడు హారవాచక మగును. (ఉదా: ముక్తావళి.) 2. సమూహము.

క. పుడమియు రాజ్యము బంధుల, విడిచి మృగా
వలులఁగలిసి విపినంబులలో... భార. అర.
2. 3.

ఆవశ్యకత సం. వి. ఆ. స్త్రీ. ఆవశ్యకత్వము, అక్కఱ.

ఆవశ్యకత్వము సం. వి. అ. న. - ఆవశ్యకత.

ఆవశ్యకము సం. విశే. (అ. అ. అ.) ముఖ్యమైనది, తప్పనిది.

'ఏతేష్వావశ్యక స్త్వసౌ' కారికావళి. 22.

శ్లో. ఉత్థాయావశ్యకంకృత్వాకృతశౌచస్సమా
హితః, పూర్వాం సంధ్యాం జపంస్తిష్ఠే
త్స్వకాలే చాపరాం చిరమ్. మను 4. 93.

వి. ఆవశ్యకత్వము.

ఆవసతి సం. వి. ఇ. స్త్రీ. 1. రాత్రి. 2. అర్ధరాత్రము, నడురేయి.

ఆవసథము సం. వి. అ. పుం. 1. వాసస్థానము, ఉనికిపట్టు, ఇల్లు. 2. విశ్రామస్థానము. 3. గ్రామము. 4. విద్యార్థులు సన్న్యాసులు మొదలగువారు బసచేయు మఠాదికము.

ఆవసథికము సం. విశే. (అ. ఈ. అ.) గృహమునందుండునది, గృహస్థము.

ఆవసథ్యము సం. విశే. (అ. అ. అ.) ఆవసథమునందుండునది. వి. అ. పుం. 1. గృహసంబంధి యగు లౌకికాగ్ని. 2. అగ్న్యాధాన

కర్మమునకు అంగమైనఅగ్ని. 3. యజ్ఞాంగములైనపంచాగ్నులలో నొకటి.(ఆవసథ్యము, దక్షిణాగ్ని, ఆహవనీయము, అన్వాహార్యము, గార్హపత్యము-అని పంచాగ్నులు.) వి. అ. న - ఆవసథము. పుం. న. సన్న్యాసులకును విద్యార్థులకును ఉనికిపట్టు. న. 1. అగ్నిహోత్రమును గృహమునందు స్థాపించుట 2. ఇల్లు, గృహము.

ఆవసానికము సం. విణ. (అ. ఈ. అ.) అవసానకాలమందైనది, అవసానమందు కలుగునది.

ఆవసానుఁడు సం. విణ. (అ. ఈ. అ.) గ్రామముయొక్క చివరను వసించువాఁడు. (చండాలుఁడు, మొ.)

ఆవసితము సం. విణ. (అ. ఆ. అ.) 1. సుక్షేత్రాది గుణసంపన్నమైనది (ధాన్యము). 2. ముగింపఁబడినది. 3. నిర్ణయింపఁబడినది, ఏర్పాటు చేయఁబడినది. 4. అవధారితము, నిశ్చయింపఁబడినది. 5. నూర్చి ప్రోవుగా పోయఁబడినది (ధాన్యము, మొ.). 6. పక్వమైనది, పండినది. వి. అ. న. 1. పండిన ధాన్యము. 2. నూర్చి ప్రోగు పోసిన ధాన్యము.

ఆవస్థికము సం. విణ. (అ. ఈ. అ.) అవస్థయందుఁ గలిగినది.

ఆవహత్ సం. శత్ర. ఆవహిల్లుచున్న, కలుగుచున్న.

ఆవహనము సం. వి. అ. న. కలిగించుట

ఆవహము సం. విణ. (అ. ఆ. అ.) కలిగించునది. (ఉదా: దుఃఖావహము, భయావహము, మొ.) వి. అ. పుం. సప్తవాయువులలో నొకటి 2. అగ్ని యొక్క సప్తజిహ్వలలో నొకటి.

ఆవహించు సం. స. క్రి. 1. కలిగించు, ఆవహిల్లఁ జేయు.

క. విను మచిరవృత్తిఁ జేసిన, పని కర్తకు నావహించుఁ బశ్చాత్తాపం, బనఘా ... భార. శాం. 5. 292.

సీ. భావించి సతతయాగంబుల దేవభూదేవ పితృప్రీతి నావహించి, యధికధార్మికులగుట... హరి. పూ. 5. 6.

2. రప్పించు.

క. కని యిది కన్యకాదోషం, బని తలఁపక బాల్యసంభృతాజ్ఞానము వేడ్క నొనర్పనావహించితి. ముని మంత్రబలమున సూర్యుని నాథవరా. భార. ఆశ్ర. 2. 98.

3. ఆవాహనముచేయు, మంత్రాదులచే ప్రవేశపెట్టు.

గీ. హరిఁ జతుర్వ్యూహు నవ్యయు నభవుఁ బరము, నెలమిఁదమచిత్తముల నావహించి ...మార్క. 1. 107.

సీ. మణికర్ణికావారి మజ్జనం బొనరించి యవిముక్తమునయందు శివుని నిలిపి, యాశివలింగంబు ననిశంబు సేవించి యందు విశ్వేశ్వరు నావహించి. కాశీ. 4. 286.

4. ధరించు, పూను.

వ. వరాహరూపం బావహించి రసాతలంబున సలిలమగ్న యగుపృథివిని నుద్ధరించిన. శివరా. 1. 62.

5. (పిశాచాదులు) సోఁకు, ఆవేశించు.

(వ్యవ)వానిని పిశాచ మావహించినది.

ఆవహిలు(ల్లు) సం. వి. అ. క్రి. కలుగు; ఉండు.

ఉ. ...శుభం, బావహిలుఁగ జగంబులకు...ఉ. రా. 2. 200.

గీ. ...అధ్వరమయాత్ముఁ,డైనవిష్ణుండు దండమై యావహిల్లు. భార. శాం. 3. 110.

గీ. అఖిలసిద్ధులు నతనిచేత నావహిల్లు. భార. శాం. 3. 415.

ఆవాపకము సం. వి. అ. పుం. కంకణము (చేతిగాజు, మురుగు, మొ.)

ఆవాపకుఁడు సం. విణ. (అ. పికా. అ.) 1. విత్తనములు చల్లువాఁడు. 2. హోమము చేయువాఁడు.

ఆవాపము సం. విణ. (అ. ఆ. అ.) 1. (పాచికలు, మొ) త్రోయునది, వేయునది. 2. (విత్తనములు) చల్లునది. వి. అ. పుం. 1. విత్తులు నాటుట; చల్లుట. 2. ధాన్యాదు లుంచెడు పాత్రము (గోనె, గంప, మొ.). 3. పరరాష్ట్రచింతన. (స్వరాష్ట్రచింతన తంత్ర మని చెప్పఁబడును.) 4. ఆలవాలము, పాదు. 5. ఒడుదొడుకునేల, మిట్టపల్లములుగల భూమి. 6.

ఆవాపకము, వలయము (చేతిగాజు, మురుగు, మొ.). 7. ప్రధానహోమము. 8. (సంగీత) తాళాంగమగు నిశ్శబ్దక్రియా విశేషము, హస్తమును వెలికిఁ బెట్టి లయానుగుణముగా వ్రేళ్లు మడఁచుట.

ఆవాపికము సం. విణ. (అ. ఈ. అ.) ఆవాపమునకుఁ దగినది.

ఆవారకము సం. విణ. (అ. రికా. అ.) ఆవరకము, ఆవరించునది.

ఆవారణీయము సం. — ఆవరణీయము.

ఆవారయత్ సం. — ఆవృణ్వత్.

ఆవారయిత సం. — ఆవరిత.

ఆవారయితవ్యము సం — ఆవరణీయము.

ఆవారి సం. వి. ఇ. పుం. దుకాణము, అంగడి.

ఆవారితము సం. — ఆవృతము.

ఆవార్యము సం. — ఆవరణీయము.

ఆవాలము సం. వి. అ. న. ఆలవాలము, పాదు.

ఆవాసము సం. వి. అ. పుం. 1. ఇల్లు, ఉనికిపట్టు. 2. ఉండుట.

ఆవాసించు సం. అ. క్రి. ఉండు, వర్తించు.

శా. వన్యాహారములన్ జితేంద్రియత నావాసించు నాకన్యఁ డీ,కన్యారత్నము నేగతిన్ గనియెడిన్...భాగ. 9. 610.

ఆవాహకుఁడు సం. విణ. (అ. హికా. అ.) ఆవాహనము చేయువాఁడు.

ఆవాహనము సం. వి. అ. న. 1. ఆహ్వానము. పిలుపు. 2. (దేవతలను) మంత్రములచేఁ బిలుచుట, విగ్రహాదుల యందు ప్రవేశ పెట్టుట. (వ్యతి-విసర్జనము. ఉద్వాసనము.)

ఆవాహనీయము సం — ఆవాహ్యము.

ఆవాహయత్ సం. శత్ర. ఆవాహనము చేయుచున్న.

ఆవాహయమానుఁడు సం. విణ. (అ. ఆ. అ.) ఆవాహనము చేయుచున్నవాఁడు.

ఆవాహి సం. విణ. (న్. నీ. న్.) ఆవాహనము చేయువాఁడు; పిలుచువాఁడు.

ఆవాహించు సం. స. క్రి. (దేవతలను) మంత్రముల చేత నాహ్వానించి పూజాస్థానమును బొందించు.

వ. సేతుమూలంబున కరిగి పాషాణంబు వైచి సముద్రు నావాహించి మ్రొక్కి యర్ఘ్యం బిచ్చి ప్రార్థించి... సేతు. 6. 194 పొ.

శా. దేవేశుండు పరిగ్రహించుట సుమాదేవిన్ సఖుల్ డగ్గఱం, బోవం జూడఁగ నోడిరోటు దగదే పొల్పొందఁగా బుత్త్రికన్, దేవార్థంబుగఁ జేసియున్నఁ గని బుద్ధిం దేక యావేల్పునం, దావాహించినమీఁద నెవ్వరికి డాయన్ ముట్టఁగా వచ్చునే. కు. సం. 9. 223.

ఆవాహిత సం. విణ. (ఋ. త్రీ. ఋ.) ఆవాహనము చేయువాఁడు.

ఆవాహితము సం. విణ. (అ. ఆ. అ.) ఆవాహింపఁబడినది.

ఆవాహితవ్యము సం — ఆవాహ్యము.

ఆవాహ్యమానుఁడు సం. విణ. (అ ఆ. అ.) ఆవాహింపఁబడుచున్నవాఁడు.

ఆవాహ్యము సం. విణ. (అ. ఆ. అ.) ఆవాహింపఁదగినది.

ఆవి వి. (క. త. ఆవి.) 1. ఊష్మము, ఆవిరి.

సీ. ఉగ్రముగంధంబు చిట్టుడుకు వట్టినఁ బొంగి యందు దుమారమై యావు లెగసె. పి. శకుం. 8. 176.

మ. ...కట్టావికుట్టాయిగో,గింముల్ మెక్కి... ఆము. 4. 134.

2. తాపము.

మ. విహరించున్ మలయానిలం బచటఁ దావిం జిక్కి నెమ్మేనియా,వి హరించున్...విజ. వి. 2. 53.

3. శ్వాసము, ఊపిరి.

గీ ఆసురయోధనుముక్కున నావి గలుగఁ, బుగమి నీ కీఁడు...భాం. ఉద్యో. 8. 41.

4. సస్యరోగము, చీడ.

గీ. ఆవి యనఁ జీడ యనఁగను వలరు సస్య, రోగము. అం. భా. 2. 124.

జ: ఆవించు, ఆవిగొను, ఆవిరి, ఆవిరిల్లు, ఆవిలి.

ఆవి సం. వి. ఈ. స్త్రీ. 1. ప్రసవవేదన. 2. రజస్వల, ముట్టుది. 3. గర్భిణి, చూలాలు.

ఆవించు స. క్రి. (√ఆవి) ఆవిరితో పక్వముచేయు.

వ. కీచకతండులంబులం బిండికొట్టి కొత్రంటఁబోసి యుప్పి గొప్పలుగాఁజేసి యావించినకుడుములబానలు. కా. 3. 56.

ఆవికము సం. విశ. (అ. ఈ. అ.) గొఱ్ఱెసంబంధమైనది (పాలు, మొ.). వి. అ. న. ఉన్ని (గొఱ్ఱెబొచ్చు)తోఁ జేసినకంబళము.

ఆవికసౌత్రికము సం. విశ. (అ. ఈ. అ.) ఉన్ని పోఁగులతోఁ జేయఁబడినది (యజ్ఞోపవీతాది). మను. 2. 44.

ఆవిగొను అ. క్రి. (√ఆవి) వేఁడిగొను, వేఁడియెక్కు.

సీ. కోకపోట్లం బావిగొన నూఁది యెత్తుచుఁ
గపణోష్ణకరభభాగమునఁ గాంచి. కా. 3. 110.

ఆవిగ్నము సం. విశ (అ. ఆ. అ.) క్షోభపడినది, కలఁగినది. వి అ. పుం అవిగ్నము, కలివె, ఓఁక (వృ. వి.)

ఆవిదూర్యము సం. వి. అ. న. సామీప్యము, దాపు.

ఆవిధము సం. వి. అ. పుం. 1. చెప్పులు మున్నగునవి కుట్టుసూది, ఆరె. 2. కఱ్ఱ మున్నగునవి తొలిచెడు సాధనము పిడిసాన, బర్మా.

ఆవిద్ధకర్ణి సం. వి. ఈ. స్త్రీ. పాఠాలత, చిఱుబొద్ది, అగురుసొంటి (వృ. వి.)

ఆవిద్ధకర్ణిక సం. వి. ఆ. స్త్రీ — ఆవిద్ధకర్ణి.

ఆవిద్ధము సం. విశ. (అ. ఆ. అ.) 1. ఛిద్రితము, తొలుపఁబడినది, బెజ్జమువేయఁబడినది. 2. క్షిప్తము, విసరవైవఁబడినది 3. తాడితము, కొట్టఁబడినది. 4. వంకరయినది.

ఆవిరి వి (√ఆవి-త. ఆవిరి.) 1. ఊష్మము, ఆవి.

గీ. ఎసఁగుకట్టావిక్రియ నావి రెగయఁ బగటి.
యెండయుడు కాలకుండ భూమండలమునఁ, బొలిచె మాపటిపండు వెన్నెల చకోర,
పోత వితతికిఁ జాఁపట్టు వోసినట్టు. ఆము. 2. 60.

2. ఒకవిధమగురోగము.

ద్వి. వెలఁతకు మే నిచ్చె వెలమి సోమేశుఁ,డలర
వావిరి దిగె నల్ల విప్రులకు. పండితా. దీక్షా. 51 పు.

ఆవిరిల్లు అ. క్రి (√ఆవి) చెమర్చు. (శ. ర.)

ఆవిర్భవత్ సం. శత్ర. పుట్టుచున్న.

ఆవిర్భవించు సం. అ. క్రి. ప్రభవించు, పుట్టు.

సీ...దారుణతపోవహ్నిదావాహంబున వింధ్యాద్రి
దరుల నావిర్భవించి. యత్యుచ్ఛమయి ధూమ
మాకాశ మెల్లను గప్పిన...భా. ఆది. 8. 96. మార్క. 1. 28.

ఆవిర్భవిత సం. విశ. (ఋ. త్రి. ఋ.) — ఆవిర్భావకుఁడు.

ఆవిర్భవిలు(ల్లు) సం. అ. క్రి. ఉద్భవించు, పుట్టు.

క. వంశపతియై జగత్పతి, యంశంబున వీని
కొంకరుఁ డావిర్భవిలున్. సంశయ మేమిటికి
...కకు. 2. 66.

ఆవిర్భావకుఁడు సం. విశ. (అ. వికా. అ.) ఆవిర్భవించువాఁడు

ఆవిర్భావము సం. వి. అ. పుం. 1. ప్రకాశము బయలుపడుట. 2. ఉత్పత్తి, పుట్టుక.

ఆవిర్భూతము సం. విశ. (అ. ఆ. అ.) 1. అభివ్యక్తము, బయలుపడినది. 2. పుట్టినది.

ఆవిర్భూతి సం. వి. ఇ. స్త్రీ — ఆవిర్భావము.

ఆవిలము సం. విశ. (అ. ఆ. అ.) 1. కలఁగఁబాఱినది (జలాదికము). 2. నల్లనిది.

'ఆవిలప్రయోధరాగ్ర' విక్రమో. 5. 29.

2. కలుషము (చరిత్రాదికము). సం. కు. సం. 5. 37.

ఆవిలి వి. (√ఆవి) 1. బట్టి. (బ్రౌ.) 2. మాంత్రికుఁ డుపయోగించెడు కావపాత్రవిశేషము. (శ. ర.)

ఆవిశత్ సం. శత్ర. ఆవేశించుచున్న.

ఆవిశ్యమానము సం. విశ. (అ. ఆ. అ.) ఆవేశింపఁబడుచున్నది.

ఆవిష్కరణము సం. వి. అ. న. ప్రకాశనము, ప్రకటనము, వెల్లడిసేయుట.

ఆవిష్కరణీయము సం. విశ. (అ. ఆ. అ.) ప్రకటింపఁ దగినది.

ఆవిష్కరించు సం. స. క్రి. 1. ప్రకటించు. 2. ప్రసరింపఁజేయు.

గీ. వీథికలయందు దృష్టి యావిష్కరించి.
కాశీ. 2. 41.

ఆవిష్కర్త సం. విశే. (ఋ. త్రి. ఋ.) ప్రకాశకుఁడు, వెల్లడించువాఁడు.

ఆవిష్కర్తవ్యము సం. విశే. (అ. ఆ. అ.) ప్రకటింపఁ దగినది.

ఆవిష్కారకుఁడు సం. విశే. (అ. రికా. అ.) ఆవిష్కరించువాఁడు.

ఆవిష్కారము సం. వి. అ. పుం. ఆవిష్కరణము, ప్రకటించుట, వెల్లడిసేయుట.

ఆవిష్కార్యము సం — ఆవిష్కరణీయము.

ఆవిష్కుర్వత్ సం. శత్రు. ప్రకటించుచున్న.

ఆవిష్కుర్వాణుఁడు సం. విశే. (అ. ఆ. అ.) ప్రకటించుచున్నవాఁడు.

ఆవిష్కృతము సం. విశే. (అ. ఆ. అ.) ప్రకాశితము, ప్రకటింపఁబడినది.

ఆవిష్కృతి సం. వి. ఇ. స్త్రీ. ఆవిష్కరణము, వెల్లడి సేయుట.

ఆవిష్క్రియ సం. వి. ఆ. స్త్రీ. ఆవిష్కరణము, ప్రకటించుట.

ఆవిష్క్రియమాణము సం. విశే. (అ. ఆ. అ.) ప్రకటింపఁబడుచున్నది.

ఆవిష్టము సం. విశే. (అ. ఆ. అ.) 1. చొచ్చినది, నివిష్టము. 2. భూతాదులచే గ్రస్తమైనది. ఉదా: పిశాచావిష్టము, భయావిష్టము, మొ.

ఆవీతము సం. విశే. (అ. ఆ. అ.) 1. అంతటను కుట్టఁబడినది, చక్కఁగా కుట్టఁబడినది. 2. ఎత్తి ధరింపఁబడినది. (ఉత్తరీయము, జందెము, మొ.) వి. అ. న. 1. చక్కఁగా కుట్టుట. 2. (యజ్ఞోపవీతాదులను) ధరించుట. (వాచ)

ఆవీరచూర్ణము సం. వి. అ. పుం. ఫల్గువృక్షము, కుక్కమేడి (వృ.వి.).

ఆవు వి. గోవు, మొదవు. (బ. ఆవులు, ఆలు—వృత్తియం దంత్యవర్ణలోపము వికల్పముగ నగును. ఉదా: ఆవుపెయ్య, ఆఁబెయ్య, మొ.)

గీ. ఆలనేయి ముఖ్యము మహిషాదిమేష, జనిత
ఘృతములుఁ దైలంబు మనుజనాథ, మధ్య
మములగు...భార. అను. 4. 22.

జ. ఆఁదోఁక, ఆఁదోఁకపాటు, ఆఁబడ్డ, ఆఁబసి, ఆఁబెయ్య, ఆఁబెరుఁగు, ఆఁబేయ, ఆఁబోతు, ఆలకాపరి, ఆలఱేఁడు.

ఆవుకుఁడు సం. వి. అ. పుం. (నాటక) తండ్రితండ్రి.

ఆవుత్తుఁడు సం. వి. అ. పుం. (నాటక) బావ, సోదరీభర్త.

ఆవుర వి. నోరుతెరచుట కనుకరణము.

గీ. నొసలు స్రుక్కించు నావుర నోరు తెరచు
క్రీడా. 226.

ఆవురు వి. ఏడ్పునందలిధ్వని కనుకరణము.

సీ. అంత బాలిక యావురని యేడ్పుచిఱుచప్పు
డాలించి...భాగ. 10 పూ. 148.

ఉ. ...ఈ వొక యింతి యావురని యేడ్వఁ
గదన్న కుమారరత్నమా. పరమ. 2. 176.

(వ్యవ) వాఁడు అన్నమునకు ఆవురావు రనుచు వచ్చినాఁడు.

ఆవులించు — ఆవలించు. అ. క్రి. (తె. ఆవలి.) 1. జృంభించు. 2. నోరు తెఱచికొని యుండు; వివృతమగు, విచ్చు, విడు,

ఆ. ఆవులించుతలయు నడరెడునట్టయుఁ, జూచి
ప్రీతుఁడగుచు సురవిరోధి. నిర్వ. 4. 40.

సీ. మొన లావులించి వాసన సల్ల బసిగొని లేఁ
దేఁటిగము వెంగిలింపకుండ కు.సం. 3.351.

3. బ్రద్దలగు, పగులు.

జ. ఆవులింత.

ఆవులింత — ఆవలింత. (√ఆవులించు.)

ఆ. ఆవులింత తుమ్ము హాసంబు నిష్ఠీవనంబు
గుప్తవర్తనములు గాఁగఁ, జలుపవలయు...
భార. విరా. 1. 187.

ఆ. మేలు దెలిసికొంటి వాశిరోమణి, వింత లేని
యావులింత గలదె. కృ. శకుం. 2. 87.

సా: ఆవులింతకు అన్నదమ్ములున్నారు గాని
తుమ్మునకు తమ్ముఁడైన లేఁడు.

ఆవృణానము సం. విశే. (అ. ఆ. అ.) ఆవరించుచున్నది.

ఆవృణ్వత్ సం. శత్రు. ఆవరించుచున్న.

ఆవృణ్వానము సం. విశే. (అ. ఆ. అ.) ఆవరించుచున్నది.

ఆవృతము సం. విశే. (అ. ఆ. అ.)-ఆవరింపఁబడినది- 1. మూయఁబడినది, కప్పఁబడినది (ఉదా: మేఘావృతము, మొ.). 2. (ప్రాకారాదులచే) చుట్టుకొనఁబడినది. 3. గుప్తము, సురక్షితము.

(అభిమన్యుఁడు) మత్త. ఆదిఁ గోలెను గృష్ణుచే
దయ నావృతుండయి ధౌమ్యుతో, వేద
మంగయుతమ్ముగాఁ జదివెన్...భార. ఆది.
8. 227.

ఆవృతి సం. వి. ఇ. స్త్రీ. — ఆవరణము.

ఆవృతుఁడు సం. విశే. (చూ. ఆవృతము) వి. అ. పుం. బ్రాహ్మణునకు ఉగ్రకన్యయందు (క్షత్రియునకును శూద్రస్త్రీకిని పుట్టినదానియందు) పుట్టినవాఁడు.

ఆవృత్తము సం. విశే. (అ. ఆ. అ.) 1. గుండ్రముగాఁ ద్రిప్పఁబడినది. 2. తిరుగుడుపడినది, మాఱుపడినది. 3. వల్లింపఁబడినది. 4. మరలినది, ప్రతినివృత్తము. 5. పరావృత్తము, వెనుదీసినది.

ఆవృత్తి సం. వి. ఇ. స్త్రీ. 1. వల్లెవేయుట. 2. మరలి వచ్చుట. 3. వెనుదీయుట, పాఱిపోవుట. 4. తిరుగుడు, గుండ్రముగా తిరుగుట. 5. తడవ, మాఱు, తేప.

ఆవృత్తు సం. వి. త్. స్త్రీ. 1. త్రిప్పుట. 2. మరల మరల చేయుట. 3. పరిపాటి, అనుక్రమము, వరుస. 4. రీతి, విధము.

శ్లో: అనయైవావృతా కార్యం పిండనిర్వపణం
సుతైః. మను. 3. 248.

5. జాతకర్మాదిసంస్కారము.

శ్లో: అమంత్రికా తు కార్యావై స్త్రీణామావృద
శేషతః, సంస్కారార్థం శరీరస్య. మను.
2. 66.

ఆవృష్టి సం. వి. ఇ. స్త్రీ. వాన.

ఆవేగము సం. వి. అ. పుం. ఇష్టముగాని అనిష్టముగాని ప్రాప్తించినపుడు గలుగు తొట్రుపాటు, మనస్సునకుఁ గలుగుతొందర, చిత్తసంభ్రమము.

ఆవేగి సం. విశే. (న్. నీ. న్.) ఆవేగముగలవాఁడు. వి. ఈ. స్త్రీ. బృహద్దారకము, బొడ్డికూర (వృ.వి.).

ఆవేధ్యము సం. విశే. (అ. ఆ. అ.) తొలువఁదగినది, బెజ్జము వేయఁదగినది (ముత్తెము, మొ.).

ఆవేదకుఁడు సం. విశే. (అ. ఇకా. అ.) విన్నవించువాఁడు, తెలుపువాఁడు. వి. అ. పుం. వ్యాజ్యెమును దెచ్చువాఁడు, వాది.

ఆవేదనము సం. వి. అ. న. 1. విన్నవించుట, తెలుపుట. 2. వ్యాజ్యెము తెచ్చుట. 3. వ్యాజ్యెము.

ఆవేదనీయము సం. — ఆవేద్యము.

ఆవేదనీయుఁడు సం. — ఆవేద్యుఁడు.

ఆవేదయత్ సం. శతృ. ఆవేదించుచున్న.

ఆవేది సం. విశే. (న్. నీ. న్.) 1. విజ్ఞాపకుఁడు. విన్నవించువాఁడు. 2. వ్యాజ్యెమునందు వాది.

ఆవేదించు సం. స. క్రి. తెలుపు.

వ. సత్యవతీనందనుం డాగామిశుభంబు లావే
దించి చనిన...భార. ఆది. 7. 164

ఆవేదిత సం. విశే. (ఋ. త్రీ. ఋ.) — ఆవేదకుఁడు.

ఆవేదితము సం. విశే. (అ. ఆ. అ.) 1. విన్నవింపఁబడినది, తెలుపఁబడినది. 2. వ్యాజ్యెములో వాది ప్రతివాదులు చెప్పుకొనినది.

ఆవేదితవ్యము సం. — ఆవేద్యము.

ఆవేదితుఁడు సం. విశే. (అ. ఆ. అ.)-ఆవేదితము (తెలుపుడుసేయుట) కలవాఁడు — విన్నవింపఁబడినవాఁడు, విజ్ఞాపితుఁడు. (ఎవనికిఁ దెలుపఁబడెనో వాఁడు—రాజు, న్యాయాధికారి, మొ.)

ఆవేద్యమానము సం. విశే. (అ. ఆ. అ.) ఆవేదింపఁబడుచున్నది.

ఆవేద్యము సం. విశే. (అ. ఆ. అ.) 1. విన్నవింపఁదగినది, తెలుపఁదగినది. 2. వ్యాజ్యెము వేయుటకుఁ దగినది. (విషయము, వాదకారణము — అప్పుతీర్పకుండుట, మొ.)

ఆవేద్యుఁడు సం. విశే. (అ. ఆ. అ.) విన్నవించుకొనఁ దగినవాఁడు, ఎవనితో విన్నవించుకొనఁ దగునో వాఁడు (న్యాయాధికారి, మొ.).

ఆవేశకుఁడు సం. విశే. (అ. ఇకా. అ.) ఆవేశించువాఁడు.

ఆవేశనము సం. వి. అ. న. 1. ప్రవేశించుట, చొచ్చుట. 2. ప్రవేశపెట్టుట, చొనుపుట. 3. భూతాదు లావేశించుట. 4. శిల్పశాల.

ఆవేశనీయము సం. – ఆవేశ్యము.

ఆవేశము సం. వి. అ. పుం. 1. ప్రవేశము, చొచ్చుట. 2. భూతాదులు సోఁకుట (ఉదా. పిశాచావేశము, క్రోధావేశము, మొ.). 3. సంరంభము, వేగిరపాటు. 4. అభినివేశము, చలము 5. అహంకారము, గర్వము. 6. కోపము.

ఆవేశి సం. విణ. (న్. నీ. న్.) 1. ఆవేశము గలవాఁడు. 2. ఆవేశించువాఁడు.

ఆవేశించు సం. అ. క్రి. ప్రవేశించు, చొచ్చు

క. వీ పట్టఁడ వగు వెలుఁగవు. భావంబున
సంశయమును భయమును బాల్యం, బావే
శింపఁగఁ జేయన భావిత నిశ్చయుఁడ
వగుటఁ బరమ మునీంద్రా భార. శాం.
6. 284.

స. క్రి. ఆక్రమించు.

శా. ...మందరారమణి దయ్యాబో యనం
జిత్తమా, వేశింపఁగా ...చం. రా. 1. 20.

ఆవేశికుఁడు సం. వి. అ. పుం. అతిథి.

ఆవేశితము సం. విణ. (అ. ఆ. అ.) 1. ప్రవేశపెట్టఁబడినది. 2. ఆవేశింపఁ జేయఁబడినది.

ఆవేశ్యము సం. విణ. (అ. ఆ. అ.) ఆవేశింపఁ దగినది, ఆక్రమింపఁ దగినది.

ఆవేష్ట సం. విణ. (ఋ. ష్టీ. ఋ.) – ఆవేశకుఁడు.

ఆవేష్టకము సం. వి. అ. పుం. ఆవరణము. (కంచె, చుట్టుగోడ, మొ.)

ఆవేష్టనము సం. వి. అ. న. 1. వేష్టించుట, చుట్టుట 2. కప్పు (ఒఱ, సంచి, మొ.). 3. ఆవరణము (కంచె. ప్రాకారము, మొ.).

ఆవ్యాధము సం. వి. అ. పుం. మిక్కిలి పీడించుట.

ఆవ్యాధి సం. విణ. (న్. నీ. న్.) బాధ కలిగించువాఁడు, మిక్కిలి పీడ కలిగించువాఁడు.

ఆవ్రియమాణము సం. విణ. (అ. ఆ. అ.) ఆవరింపఁబడుచున్నది.

ఆశ సం. వి. ఆ. స్త్రీ. 1. ఆస, కోరిక; తృష్ణ, ఉత్కటేచ్ఛ. 2. దిక్కు.

ఆశంక సం. వి. ఆ. స్త్రీ. 1. భయము. 2. సందేహము. 3. అనిష్టచింతనము.

(ఆశంకకుఁడు మొదలగు కృదంత రూపములు శంకకుఁడు మొదలగువానివలె గ్రహించునది.)

ఆశంకి సం. విణ. (న్. నీ. న్.) – ఆశంక గలవాఁడు– 1. సందేహించువాఁడు 2. భయపడువాఁడు.

ఆశంకితము సం. విణ. (అ. ఆ. అ.) 1. సందిగ్ధము, సందేహాస్పదమైనది. 2. అనిష్టమైనదిగాఁ దలఁపఁబడినది. 3. భీతము, భయపడినది. వి. అ. న. 1. వెఱపు, జంకు, 2. అనిష్టము కలుగునసెడయూహ. 3. సందేహము.

ఆశంస సం. వి. ఆ. స్త్రీ. 1. కోరిక. 2. చెప్పుట; తెలుపుట.

(ఆశంసకుఁడు ఆశంసనీయము మొదలగు రూపములు శంసకుఁడు శంసనీయము మొదలగు వానివలె ఊహించుకొనవలెను.)

ఆశంసనము సం. వి. అ. న. 1. కోరిక. 2. కథనము, చెప్పుట: తెలుపుట.

ఆశంసి సం. విణ. (న్. నీ. న్.) – ఆశంసిత.

ఆశంసిత సం. విణ. (ఋ. త్రీ. ఋ.) 1. కోరువాఁడు. 2. చెప్పువాఁడు; తెలుపువాఁడు.

ఆశంసితము సం. విణ. (అ. ఆ. అ.) 1. కోరఁబడినది 2. చెప్పఁబడినది; తెలుపఁబడినది. వి. అ. న. ఆశంస.

ఆశంసువు సం. విణ. (ఉ.) కోరిక గలవాఁడు.

ఆశకుఁడు సం. విణ. (అ. ఈకా. అ.) 1. తినువాఁడు; తినిపించువాఁడు 2. భోగించువాఁడు; భోగింపఁ జేయువాఁడు. 3. వ్యాపించువాఁడు.

ఆశనము సం. వి. అ. పుం. 1. పీతసాలము, వేఁగిస (వృ. వి.) 2. అశని, పిడుగు.

ఆశపడు మి. అ. క్రి. (ఆశ+పడు) అపేక్షపడు.

ఆశము సం. విణ. (అ. ఈ. అ.) తినునది. (ఇది సమాసాంతమందే యుండును. ఉదా: ఆశ్రయాశుఁడు, పలాశుఁడు, మొ.) వి. అ. పుం. 1. భోజనము, తినుట. 2. అన్నము. 3. వ్యాప్తి.

ఆశయము సం. వి. అ. పుం. 1. ఆధారము, ఆశ్రయము. 2. స్థానము, పట్టు. (ఉదా: జలాశయము, మొ.) 3. (వైద్య) దేహము నందలి వాతశ్లేష్మాదు లుండెడి స్థాన భేదము (దేహ

మందలి ఆశయములు ఏడు-వాతాశయము, పిత్తాశయము, శ్లేష్మాశయము, రక్తాశయము, ఆమాశయము, పక్వాశయము, మూత్రాశయము. (స్త్రీలకు గర్భాశయ మొకటి స్తన్యాశయములు రెండు ఎక్కువగా నుండును.) 4. అభిప్రాయము. 5. మనస్సు. చిత్తము. హృదయము. 6. శయనము, పడక. 7. మృగములను బట్టుటకై వేటకాండ్రు త్రవ్వు గొయ్యి. ఓదము.

శ్లో. అయంచపార్థో బీభత్సుః ప్రగృహ్యోజ్యావికర్షణే.
ఆస్తేపం మసంతప్తో నూనం సిం ణవాశయే.
సం. భా. వన. 65. 12.

ఆశయాశుఁడు సం. వి. అ. పుం. (ఆశయమును-తన కాధారమగు కాష్ఠాదికమును - తినువాఁడు) అగ్ని.

ఆశయిత సం. విణ. (ఋ. త్రి. ఋ.) తినిపించువాఁడు; పోషించువాఁడు.

ఆశయేశయుఁడు సం. వి. అ. పుం - చిత్తమునందుండువాఁడు - మన్మథుడు.

ఆశరుఁడు సం. వి. అ. పుం. 1. అగ్ని. 2. రాక్షసుఁడు.

ఆశవము సం. వి. అ. న. ఆశుత్వము, వడి.

ఆశాపిశాచిక సం. వి. ఆ. స్త్రీ. పిశాచి వలె పీడించునట్టి యాశ, అడియాస.

ఆశాబంధము సం. వి. అ. పుం. - ఆశయనెడు బంధము, బంధము వంటి యాశ-1. ఇష్టార్థము సిద్ధించుననెడినమ్మకము. 2. సమాశ్వాసము, ఊఱట. 3. మర్కటజాలము, సాలెపట్టు 4. దిగ్బంధము.

ఆశాభంగము సం. వి. అ. పుం. ఆశ యీడేఱక చెడుట.

ఆశాసనము సం. వి. అ. న. 1. ఆశీర్వాదము, మంగళాశాసనము. 2. ప్రార్థించుట, కోరుట.

ఆశాసనీయము సం - ఆశాస్యము.

ఆశాసించు సం. స. క్రి. 1. ఆశీర్వదించు. 2. కోరు.

గీ. వారలకు శ్రీయు నాయువు వైరిజయము,
మానసమున నాశాసించు మానవేంద్ర.
భార. ఆశ్ర. 1. 14.

(ఆశాసకుఁడు మొదలగు రూపములు శాసకుఁడు మొదలగు వానివలె గ్రహించునది)

ఆశాస్యము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఆశీర్వదింపఁదగినది. 2. కోరఁదగినది.

ఆశి సం. విణ. (న్. సీ. న్.) తినువాడు. (తఱచు సమాసాంతమందు వచ్చును-మాంసాశి, మొ.) వి. ఈ. స్త్రీ. పాముకోఱ.

ఆశించు సం. స. క్రి. కోరు, అపేక్షించు.

మ. తను వాశింపక యేండ్లు వేయుఁ గడపెన్
...ఉ. రా. 1 218.

ఆశింజితము సం. విణ. (అ. ఆ. అ.) గలుగల్లుమని మ్రోఁగునది (నూపురాదికము). వి. అ. న. భూషణముల మ్రోఁత.

ఆశిత సం. విణ. (ఋ. త్రీ. ఋ.) 1. తనివి తీర భక్షించువాఁడు. 2. తిండిపోతు.

ఆశితంగవీనము సం. వి. అ. న. గోవులు మేసిన పచ్చిక బయలు.

ఆశితంభవము సం. విణ. (అ. ఆ. అ.) దేనిని భుజించుటచేత అతిథులు తృప్తినొందుదురో అది (అన్నాది). వి. అ. పుం. తృప్తి.

ఆశితము సం. విణ. (అ. ఆ. అ.) 1. చక్కగా తినఁబడినది (అన్నాది). 2. తినుటచే, దనివి నొందినది. వి. అ. న. తినుట, భక్షణము.

ఆశిమ(ము) సం. వి. న్. పుం. ఆశుత్వము, వడి.

ఆశిషుఁడు సం. వి. అ. పుం. - సర్వభక్షకుఁడు- 1. అగ్ని. 2 రాక్షసుఁడు 3 - సర్వవ్యాపి సూర్యుఁడు.

ఆశీర్వచనము సం. వి. అ. న - ఆశీర్వాదము

ఆశీర్వచించు సం - ఆశీర్వదించు.

ఆశీర్వదించు సం. స. క్రి. దీవించు. వరాహ. 1. 8.

ఆశీర్వాదము సం. వి. అ. పుం. దీవన.

ఆశీవిషము సం. వి. అ. పుం. కోఱలందు విషము గలది - పాము.

ఆశీస్సు సం. వి. ష్. స్త్రీ. 1. మంగళాశాసనము. దీవన. 2. హితాశంస, హితము కోరుట 3. అభిలాష, కోరిక 4. పాముయొక్క కోఱ.

ఆశుకవి సం. వి. ఇ. పుం. వేగముగా కవిత్వము చెప్పువాఁడు.

ఆశుకారి సం. విశే. (న్. ణీ. న్.) 1. చుఱుకుగా పని చేయువాఁడు. 2. (వైద్య) వడిగా పని చేయునది (ఔషధము, మొ.).

ఆశుకోపి సం. విశే. (న్. నీ. న్.) శీఘ్రకోపి, ముంగోపి.

ఆశుక్రియ సం. వి. ఆ. స్త్రీ. మందు మొదలగునవి త్వరితముగా పనిచేయుట.

ఆశుగము సం. విశే. (అ. ఆ. అ.) వేగముగాఁ బోవునది. వి. అ. పుం. 1. బాణము. 2. గాలి. (ఇట్లే ఆశుగామి)

ఆశుగుఁడు సం. వి. అ. పుం. సూర్యుఁడు. (ఇట్లే ఆశుగామి)

ఆశుతోషుఁడు సం. విశే. (అ. ఆ. అ.) అల్పసంతోషి, సులభముగా సంతోషించువాఁడు. వి. అ. పుం. శివుఁడు.

ఆశుపత్త్రి సం. వి. ఈ. స్త్రీ. సల్లకి, గజభక్ష్య, అందుగు (వృ. వి.).

ఆశువు సం. విశే. (ఉ.) వేగముగలది. వి. ఉ. పుం.- త్వరగా పంటకు వచ్చునది – ఎఱ్ఱజిలమవరి (వృ. వి.)

ఆశుశుక్షణి సం. వి. ఇ. పుం. – త్వరగా ఎండించునది – 1. అగ్ని. 2. సూర్యుఁడు.

ఆశోషణము సం. వి. అ. న. 1. ఎండుట. 2. ఎండించుట, శోషింపఁజేయుట.

ఆశోషణము సం. వి. అ. న. 1. ఎండుట. 2. ఎండించుట, శోషింపఁ జేయుట.

ఆశౌషము సం. వి. అ. న. అశుచిత్వము, అంటు, మైల.

ఆశ్చర్యము సం. విశే. (అ. ఆ. అ.) అద్భుతము, వింతయైనది. వి. అ. న. అద్భుతము, అచ్చెరువు. ఉదా: ఆశ్చర్యకరము.

ఆశ్చోతనము సం. విశే. (అ. ఈ. అ.) చక్కఁగా తడుపునది. వి. అ. న. 1. చక్కఁగా తడుపుట. 2. నేత్రచికిత్సావిశేషము.

ఆశ్చ్యోతనము సం. – ఆశ్చోతనము.

ఆశ్మనము సం. విశే. (అ. ఈ. అ.) అశ్మవికారమైనది, రాతితోఁ జేయఁబడినది.

ఆశ్మభారికుఁడు సం. విశే. (అ. ఈ. అ.) రాతిని మోయువాఁడు.

ఆశ్మము సం. విశే. (అ. ఈ. అ.) శిలావికారమైనది, రాతిది.

ఆశ్మికుఁడు సం. విశే. (అ. ఈ. అ.) రాతిని మోయువాఁడు.

ఆశ్యము సం. విశే. (అ. ఆ. అ.) తినఁదగినది.

ఆశ్యానము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఘనీభూతము, పేరినది, గడ్డకట్టినది. 2. శుష్కము, ఎండినది, ఆఱినది.

ఆశ్రపణము సం. వి. అ. న. 1. వండుట. 2. కాఁచుట.

ఆశ్రమము సం. వి. అ. పుం. న. 1. మునిపల్లి, మునివాసస్థానము. 2. మఠము. 3. బ్రహ్మచర్యాది. (ఇవి నాలుగు:-బ్రహ్మచర్యము, గార్హస్థ్యము, వానప్రస్థము, సన్న్యాసము.)

ఆశ్రమి సం. విశే. (న్. ణీ. న్.) బ్రహ్మచర్యాదులలో నేదేని యొక యాశ్రమము గలవాఁడు.

ఆశ్రమికుఁడు సం. విశే. (అ. ఆ. అ.)–ఆశ్రమి.

ఆశ్రయకుఁడు సం. విశే. (అ. ఇకా. అ.) ఆశ్రయించువాఁడు.

ఆశ్రయణము సం. వి. అ. న. ఆశ్రయించుట, అండగొనుట. 2. అవలంబించుట. 3. రక్షణస్థానము, ప్రాపు.

ఆశ్రయణీయము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఆశ్రయింపఁ దగినది, అండగొనఁ దగినది. 2. అవలంబింపఁ దగినది.

ఆశ్రయత్ సం. శత్ర. ఆశ్రయించుచున్న.

ఆశ్రయమాణము సం. విశే. (అ. ఆ. అ.) ఆశ్రయించుచున్నది.

ఆశ్రయము సం. వి. అ. పుం. ఉనికిపట్టు; ఇల్లు. 2. ఆధారము, ఊఁత. 3. ఆశ్రయించుట, ఆశ్రయణము. 4. రాజునకు ఉండవలసిన సంధ్యాది గుణములలో నొకటి, సంశ్రయము. (శత్రువులచేఁ బీడితుఁడగుచు వారి నాశ్రయించియుండుట.)

ఆశ్రయాశుఁడు సం. వి. అ. పుం.-తనకాశ్రయమగు కాష్ఠాదికము భక్షించువాఁడు–అగ్ని.

శ్రయాసిద్ధి సం. వి. ఇ. స్త్రీ. (తర్క.) సాధ్యమగు విషయమున కాధార మగుపదార్థము లేక పోవుట యను హేతుదోషము. (సరోజపద్మము వలెనే యాకాశపద్మము పరిమళముగలది యనెడిచోట సాధ్యమగు పరిమళమునకాశ్రయ మగు గగనపద్మ ముండుట యసంభవము.)

శ్రయి సం. విశే. (న్. తి. న్.) 1. ఆశ్రయించువాఁడు. 2. అవలంబించువాఁడు.

శ్రయించు సం. స. క్రి. అండగొను, ఆధారముగా, జేసికొను; ఊఁతగాఁ గొను.

సీ. పురుషునిపదములఁ బొంది యుండిర శుభ
మందిరస్థితి...కలుగంగఁజేయు... గీ. ...
మస్తకమున, కరిగెనేని రయంబున నతని
విడిచి, యతిముదంబున నన్యుని నాశ్ర
యించు. మార్క. 2. 238.

శ్రయిత సం. విశే. (ఋ. త్రి. ఋ.) – ఆశ్రయకుఁడు.

శ్రయితవ్యము సం. – ఆశ్రయణీయము.

శ్రవము సం. వి. అ. పుం. 1. ప్రతిజ్ఞ. 2. అంగీకారము. 3. క్లేశము.

శ్రవుఁడు సం. విశే. (అ. ఆ. అ.) విధేయుఁడు.

శ్రితుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. ఆశ్రయించినవాఁడు. 2, అవలంబించినవాఁడు. 3. ఆశ్రయింపఁబడినవాఁడు, ఆధారముగాఁ జేసికొనఁబడినవాఁడు.

శ్రీయమాణము సం. విశే. (అ. ఆ. అ.) ఆశ్రయింపఁబడుచున్నది.

శ్రుతము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఆకర్ణితము, వినఁబడినది. 2. అంగీకృతము, అంగీకరింపఁబడినది. 3 ప్రతిజ్ఞాతము, ప్రతిజ్ఞ చేయఁబడినది.

శ్రుతి సం. వి. ఇ. స్త్రీ. 1. వినికి. 2. అంగీకారము. 3. ప్రతిజ్ఞ.

శ్రేష సం. – ఆశ్లేష.

శ్లిష్టము సం. విశే. (అ. ఆ. అ) 1. ఆలింగితము, కవుఁగిలింపఁబడినది. 2. ఒండొంటితో పెనఁగియున్నది. 3. సంబద్ధము, కూడికొన్నది.

శ్లేష సం. వి. ఆ. స్త్రీ. అశ్విని మొదలైనవానిలో తొమ్మిదవనక్షత్రము.

ఆశ్లేషము సం. వి. అ. పుం. 1. ఆలింగనము. 2. సంయోగము, కూడిక.

ఆశ్లేషించు సం. స. క్రి. 1. ఆలింగనముచేయు, కవుఁగిలించు.

మ. అతఁడుఁ శౌరిపదాబ్జముల్ గదియ సాష్టాం
గంబుగా మ్రొక్క నూర్జితసౌహార్దము
గానరా బిగియ నాశ్లేషించి...జై, భా.
3. 128,

2. చుట్టుకొను, అలముకొను.

మ. ...కూరుండు కెంజిగి కన్గొనల నంకురింపఁ
దను నాశ్లేషింప రోమాంచముల్ ...చంద్రా.
6. 39.

ఆశ్వత్థము సం. విశే. (అ. ఈ. అ.) 1. అశ్వత్థమునకు సంబంధించినది. వి. అ. న. అశ్వత్థఫలము, రావిపండు.

ఆశ్వము సం. విశే. (అ. ఈ. అ.) 1. అశ్వమునకు సంబంధించినది. 2. అశ్వములు లాగఁ దగినది. (రథము). వి. అ. న. 1. అశ్వసమూహము. 2. అశ్వకర్మము, గుఱ్ఱముయొక్క పని. 3. అశ్వత్వము.

ఆశ్వమేధికము సం. వి. అ. న. భారతమందు బదునాలుగవ పర్వము.

ఆశ్వయుజము సం. వి. అ. పుం. – అశ్వినీ నక్షత్రముతోఁ గూడినపున్నమ గలమాసము-చైత్రాది మాసములలో ఏడవనెల.

ఆశ్వయుజి సం. వి. ఇ. స్త్రీ. ఆశ్వయుజ మాసపూర్ణిమాతిథి.

ఆశ్వలక్షణికుఁడు సం. విశే. (అ. ఈ. అ) అశ్వలక్షణములను దెలిసినవాఁడు; అశ్వశాస్త్రము చదివినవాఁడు.

ఆశ్వలాయనుఁడు సం. వి. అ. పుం. ఒకానొక ప్రసిద్ధ సూత్ర గ్రంథకర్త.

ఆశ్వసత్ సం. శత్ర. ఊఱడిల్లుచున్న.

ఆశ్వసిత సం. విశే. (ఋ. త్రి. ఋ.) ఊఱడిల్లువాఁడు, ఊఱట నొందువాఁడు.

ఆశ్వసితము సం. విశే. (అ. ఆ. అ.) ఊఱడిల్లునది.

ఆశ్వాసకుఁడు సం. విశే. (అ. వికా. అ.) 1. ఊఱడించువాఁడు. 2. బుజ్జగించువాఁడు.

ఆశ్వాసనము సం. వి. అ. న. 1. ఊఱడించుట, ఓదార్చుట. 2. సాంత్వనము, బతిమాలుట.

ఆశ్వాసము సం. వి. అ. పుం 1. నిర్బాధకముగా ఊర్చుట, ఊపిరివిడుచుట. 2. ఊఱట, నెమ్మది. 3. ఊఱడించుట. 4. సాంత్వనము, బతిమాలుట. 4. గ్రంథములయందలి పరిచ్ఛేదము.

ఆశ్వాసయత్ సం. శత్ర. ఊఱడించుచున్న.

ఆశ్వాసయమానము సం. విణ. (అ. ఆ. అ.) ఊఱడించుచున్నది.

ఆశ్వాసయిత సం. విణ. (ఋ. త్రీ. ఋ.) 1. ఊఱడించువాఁడు. 2. బుజ్జగించువాఁడు.

ఆశ్వాసయితవ్యము సం. విణ. (అ. ఆ. అ.) ఊఱడింపఁదగినది,

ఆశ్వాసి సం. విణ. (న్. నీ. న్.) 1. సుఖముగా ఊపిరి విడుచునది. 2. ఆశ్వాసము కలిగించునది, ఓదార్చునది.

ఆశ్వాసించు సం. క్రి. ఊఱడించు.

వ. అసురకరగృహీతయై యాక్రోశించుచున్న
కన్యకం గని దాని నాశ్వాసించుచు ...
మార్క. 8. 162. వి. పు. 5. 174.

ఆశ్వాసితము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఊఱడింపఁబడినది, ఓదార్పఁబడినది 2 బుజ్జగింపఁబడినది.

ఆశ్వాస్యమానము సం. విణ. (అ. ఆ. అ.) ఊఱడింపఁ బడుచున్నది.

ఆశ్వాస్యము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఊఱడింపఁదగినది. ఓదార్పఁదగినది. 2. బుజ్జగింపఁదగినది.

ఆశ్వికుఁడు సం. వి. అ. పుం. గుఱ్ఱపు రౌతు.

ఆశ్వినము సం. వి. అ. పుం. ఆశ్వయుజమాసము.

ఆశ్వినులు సం. వి. అ. పుం ద్వి. అశ్వినీ పుత్త్రులు, దేవవైద్యులు.

గీ. కవలవారు సూర్యేందుప్రకాశ తేజు, లాశ్వి
నుల యంశమునఁ బుట్టి నమలగుణులు. భార.
ఆది. 4. 183,

ఆశ్వినేయుఁడు సం. వి. అ. పుం. - అశ్వినీకుమార పుత్త్రుడు - 1. నకులుఁడు. 2. సహదేవుఁడు.

శ్లో. జిగాయ సమరే వీరానాశ్వినేయః ప్రతాప
వాన్. సం. భార. సభా. 3 అ.

ద్వి. -అశ్వినీపుత్త్రులు - దేవవైద్యులు.

ఆశ్వీనము సం. విణ. (అ. ఆ. అ.) గుఱ్ఱము ఒక దినమున నడవఁదగినది. (ప్రదేశము)

ఆషాఢ సం. వి. ఆ. స్త్రీ. 1. పూర్వాషాఢా నక్షత్రము. 2. ఉత్తరాషాఢా నక్షత్రము. (ఇట్లు దీర్ఘాదిగా కూడ. వాచ)

ఆషాఢకము సం. వి. అ. పుం. ఆషాఢమాసము.

ఆషాఢము సం. వి. అ. పుం. 1 — ఆషాఢానక్షత్రముతోఁ గూడిన పున్నమగలయొక మాసము- చైత్రము మొదలుకొని నాలుగవమాసము. 2. బ్రహ్మచారి మున్నగువారు పట్టుకొనెడు మోదుగుదండము, పాలాశదండము. 3. మలయపర్వతము.

ఆషాఢి సం. విణ. (న్. నీ. న్.) పలాశదండధారి, మోదుగుదండము దాల్చువాఁడు. వి. ఈ. స్త్రీ. ఆషాఢపూర్ణిమ.

ఆషాఢీయము సం. విణ. (అ. ఆ. అ.) ఆషాఢానక్షత్రమందుఁ బుట్టినది.

ఆష్టమము సం. వి. అ. పుం. అష్టమ భాగము, ఎనిమిదవపాలు.

ఆష్ట్రము సం. వి. అ. న. ఆకాశము.

ఆస వి. (సం. ఆశా.) 1. అపేక్ష, కోరిక, అభిలాషము, ఇచ్ఛ.

ఉ. అప్పుర మిచ్చటచ్చటను నాసల వచ్చితి
వెంత దవ్వొకో. భార. విరా. 1. 148.

2. దిక్కు.

సీ. ఆసయుం చనఁ గశ యంచన దెసయనఁ దేజరి
ల్లుచు నుండు దిక్సమాఖ్య. ఆం. భా. 1. 71.

జ. ఆసగొను, ఆసపడు, ఆసపాటు, ఆసమాలు, ఆసవిఱుపు, ఆససేయు, ఆసాస, ఆసించు.

ఆసంగత్యము సం. వి. అ. న. — అసంగతభావము - కూడికలేమి, అసంబంధము, వేఱుపాటు.

ఆసంగము సం. వి. అ. పుం. 1. ఆసక్తి, విషయాంతరములను వదలి మనస్సు ఒక్క విషయమునందే లగ్నమై యుండుట. 2. అభినివేశము, పట్టుదల. 3. సంబంధము, కూడిక.

సంగి సం. విశే. (న్. నీ. న్.) ఆసంగము కలది.

సంగిని సం. వి. ఈ. స్త్రీ. వాత్య, సుడిగాలి.

సంజనము సం. వి. అ. న. 1. – ఆసంగము. 2. సంయోజనము, కూర్పుట.

సంది సం. వి. ఈ. స్త్రీ. 1. వేత్రాసనము, పేము అల్లినకుర్చీ. 2. చిన్నమంచము. 3. రచ్చచావడి నడుమనున్న యరుఁగు, సభామధ్య వేదిక. 4. ఉన్నత పీఠము, ఎత్తయినపీఁట.

సందిక సం. వి. ఆ. స్త్రీ చిన్నకురిచీ, చిన్నపీఁట.

సంబాధము సం. విశే. (అ. ఆ. అ.) ఇఱుకటమైనది, (జనాదికముచే) క్రిక్కిఱిసినది (మార్గాది.)

ఆసకప్పెరగాఁడు వి. పక్షి విశేషము. (శ. ర.)

ఆసక్తము సం. విశే. (అ. ఆ. అ.) ఆసక్తి గలది, తత్పరము.

ఆసక్తి సం. వి. ఇ. స్త్రీ. 1. తత్పరత్వము. 2. అపేక్ష.

ఆసగొను అ. క్రి. (√ఆస) ఆస గలిగి యుండు.

ఆసతప్పడాయి వి. పక్షి విశేషము.

(ఇది పూరేడుపిట్టకంటె కొంచెము పెద్దది, దీని శరీరము చిన్నది, తల పెద్దది, ఇది యెఱ్ఱనై తెల్లని చుక్కలు గలిగి యుండును, కొంచెము అలుకుడైన తోడనే యెగిరిపోయి పచ్చికలోఁ గాని చెట్టునఁగాని యణఁగి యుండును. చి. ని.)

ఆసత్తి వి. (సం. ఆసక్తిః. ప్రా. ఆసత్తి.) ఆసక్తి, అపేక్ష. (శ. ర.)

ఆసత్తి సం. వి. ఇ. స్త్రీ. 1. సంగమము. 2. ప్రాప్తి, లాభము. 3. అతిసామీప్యము, ఒకటి కొకటి మిక్కిలి దగ్గఱగా నుండుట. 4. అన్వయానుకూలముగా పదములు దగ్గఱగా నుండుట 5. (తర్క) ప్రత్యక్ష జనక మగు సన్నికర్షము. (వస్తువులు దాపుగా నుండుటవలనఁ బ్రత్యక్షముగా నుండును. కనుక ప్రత్యక్ష జ్ఞానమును గలిగించునట్టి సామీప్యము ఆసత్తియనఁబడును.)

ఆసదనము సం. వి. అ. న. 1. సంగమము. 2. ప్రాప్తి. 3. సామీప్యసంబంధము. 4. కూర్చుండుట. 4. ఆసనము. (పీఁట, మొ.)

ఆసన సం. వి. ఆ. స్త్రీ. కూర్చుండుట.

ఆసనము సం. వి. అ. న. 1. ఉపవేశనము, కూర్చుండుట. 2. (కూర్చుండుటకు ఆధారమైన) పీఁట, చాఁప, కంబలము, మొ. 3. (యోగ) ఆసన విశేషము, (స్వస్తికాసనము, పద్మాసనము, వీరాసనము, వజ్రాసనము, మయూరాసనము, మొ.) 4. రాజులకు వలయుషడ్గుణములలో నొకటి, స్వస్థానస్థితి, దేశకాలబలాదులబట్టి దండెత్తి పోక నిలుచుట (వ్యతి. యానము.) 5. గజస్కంధము, ఏనుఁగు మూఁపు. పుం. సర్జకము, వేఁగిస (వృ. వి.)

ఆసన్నప్రసవము సం. విశే. (అ. ఆ. అ.) ప్రసవింప నున్నది, ప్రొద్దులు నిండినది.

ఆసన్నము సం. విశే. (అ. ఆ. అ.) ఉపస్థితము, (దేశ కాలములందు) సమీపముననున్నది, దగ్గఱ నున్నది.

ఆసన్నమృత్యువు సం. విశే. (ఉ.) మరణము సమీపించినవాఁడు, చావనున్నవాఁడు. వి. ఉ. స్త్రీ. సమీపించినచావు.

ఆసన్నించు సం. అ. క్రి. ఆసన్నమగు, సమీపించు.

మ. స్వకులం బెల్ల నశించెఁ గాల మిపుడాసన్నించె నింకైన...అధ్యా. యు. 170 పా.

ఆసపడు అ. క్రి. (√ఆస) ఆసగొను, అపేక్షపడు.

గీ. పాండవులు రాజ్యమున కాసపడక మున్న. భార. విరా. 3. 90.

స. క్రి. ఆశించు.

క. ధరణీశ పాండుపాలిత, ధరావలయ మాసపడుట దగదే నీకుఁ. భార. శాం. 1. 112.

ఆ. ... కురురాజుమన్నన,యప్పు దీర్చుఁ బ్రాణమాసపడక. భార. కర్ణ. 2. 21.

ఆసపాటు వి. (√ఆసపడు) అపేక్షపడుట; కోరిక.

సీ. ...ఆసపాటును నవజ్ఞయును నెందును లేక ...భార. అశ్వ. 1. 203. (కరాలప్రతి.)

ఆసమాలు అ. క్రి. (√ఆస) ఆసయుడుగు, నిరాశుఁడగు.

సీ. అనిశంబు కంసభయంబున డెందంబు తటతట నదరంగఁ గుటిలుఁడైన, యవ్విపక్షుని చేత నవమాన వాక్యచయంబులం బడిపడి యాసమాలి, కన్నప్డ కొడుకులఁ గానపాల్ పఱిచి...హరి. పూ. 8. 152.

ఆసము సం. వి. అ. పుం. 1. ఆసనము (పీఁట, మొ.). 2. విల్లు.
శ్లో. ససాసిస్సాసుసూస్సాసః. సం. కిరా. 15. 5. (సాసః – సచాపః. మల్లి. వ్యా.)
న. గుదస్థానము, మూడి.

ఆసరా వి. (సం. ఆశ్రయః. క. ఆసర, ఆసరె. హిం. ఆసరా.) ప్రాపు, ఆధారము, అండ.
(వ్యవ) ముసలితనములో ఎవరిదైనను ఆసరా తప్పక కావలయును. వాఁడే నాకు ఆసరాగా ఉన్నాఁడు.

ఆసరు అ. క్రి. (క. ఆసల్. త. అసరు, అసర్.) అలయు.
వ. వేసరుచు నాసరుచు నసుఁగుసు రనుచు నుసురనుచు నొల్లంబోయి మూర్ఛిల్లిన నప్పల్లి వాధరుం గనుంగొని. పి. శకుం. 3. 191.

ఆసవనీయము సం. విణ. (అ. ఆ. అ.) అభిషవణీయము, బట్టని బట్టి తీయఁదగినది.

ఆసవము సం. వి. అ. పుం. 1. పక్వము చేయని చెఱకురసమునఁ జేసినకల్లు.
శ్లో. శీధురిక్షురసైః పక్వై రపక్వై రాసవస్స్మృతః.
2. పక్వముచేయని ద్రాక్ష మొదలగువాని రసమునుండి తీసినకల్లు. (ఉదా: ద్రాక్షాసవము, మొ) 3. కల్లుతేట. 4. మకరందము, పూఁదేనె.

ఆసవిఱుపు వి. (√ఆస) ఆశాభంగము.
సీ. పరదేశులకుఁ బిలి కాఁపలగాలంబు యాచకకోటుల కాసవిఱుపు. శుక. 3. 20.

ఆససే(చే)యు అ. క్రి. ఆశపడు, అపేక్షపడు.
ఆ. తనకు మీఁదుగట్టి తగ నియ్యఁజాలినాఁ, డనుచు సీరపాణి యాససేసె. వి.పు. 6.341.
చ. ... నుం, గరికడ నాసచేయునిను దప్పక చూచితి విస్మయంబుతోన్. దశకు. 9. 21.
స. క్రి. ఆశించు, అపేక్షించు.
ఉ. ఇంద్రపదంబు గోరఁడు దిగీశులరాజ్యము లాససేయఁడు... వి. పు. 2. 65.

ఆసాదకుఁడు సం. విణ. (అ. దిశా. అ.) పొందించువాఁడు.

ఆసాదనము సం. వి. అ. న. 1. ఆసన్నముగాఁ జేయుట, సమీపింపఁజేయుట. 2. స్థాపనము, ఉంచుట. 3. పొందించుట, కలుగఁజేయుట. 4. పొందుట.

ఆసాదనీయము సం.—ఆసాదయితవ్యము.

ఆసాదయిత సం. విణ. (ఋ. త్రి. ఋ.) పొందించువాఁడు.

ఆసాదయితవ్యము సం. విణ. (అ. ఆ అ.) పొందింపఁదగినది.

ఆసాది వి. 1. గ్రామదేవతను పూజించు పూజారి.
సా: అట్టు పిట్టు ఆసాదివానిది అవ్వ రట్టు గంగనమ్మది.
2. మాదిగ.
సీ. తోటి యనంగను దోఁచ నా వాసాది గోసంగి మాదిగ గూబరి యన, మాతంగుఁ డగు... ఆం. భా. 2. 287.

ఆసాదించు సం. స. క్రి. ప్రాప్తించు, పొందు. (శ.ర.)

ఆసాదితము సం. విణ. (అ. ఆ. అ.) 1. ప్రాప్తము, పొందఁబడినది. 2. ఆసన్నముగాఁ జేయఁబడినది, నికటీకృతము. 3. ఆయోజితము, బాగుగాఁ గూర్పఁబడినది. 4. సంపాదింపఁబడినది.

ఆసాద్యమానము సం. విణ. (అ. ఆ. అ.) 1. పొందింపఁబడుచున్నది. 2. పొందఁబడుచున్నది.

ఆసాద్యము సం. విణ. (అ. ఆ. అ.) 1. ప్రాప్యము, పొందఁ దగినది. 2. ప్రాపణీయము, పొందింపఁ దగినది. 3. ఆసన్నముగాఁ జేయఁదగినది.

ఆసాధనము సం. వి. అ. న. సాధించుట, నెఱవేర్చుట.

ఆసారము సం. వి. అ. పుం. 1. మహావృష్టి. 2. వేగవృష్టి, వడిగలవాన. 3. సేనాప్రసరణము. 4. సుహృద్బలము.

ఆసావ్యము సం.– ఆసవనీయము.

ఆసాస వి. (√ఆస) అధికాశ.
క. ఆసాసల వచ్చితి నను, గాసిం బెట్టి యది యడవిఁ గలసెను మృగయా, వ్యాసక్తుఁడు వగచుం దన, యేసినమృగ మనఘ తప్పి యేఁగుటకుఁ గడున్. భార. శాం. 3. 153.
సీ. పరువంబు గాక చొప్పడని మామిడి తేనె లావ నాసాస వఱ్ఱాడునవియు. పారి. 3. 51.

ఆసించు స. క్రి. (√ఆస) అపేక్షించు.

గీ. ... నీ వింత సెప్ప,నేల సర్వలోకముల
కధికుఁడైన, నీగురుం డొరు నాసించునే
మహేంద్ర. భార. అశ్వ. 1. 36.

అ. క్రి. ఆశపడు.

ద్వి. సీతఁ దెచ్చుటకు నాసించి వచ్చుటయుఁ,
బ్రీతిఁ జెప్పుటయు మారీచుఁ డట్లనియె.
రం. రా. అర. 168 పొ. 2 పం.

ఆసిక సం. వి. ఆ. స్త్రీ. 1. ఉపవేశనము, కూర్చుండుట. 2. స్థితి, ఉండుట.

ఆసికుఁడు సం. విణ. (అ. ఈ. అ.) ఖడ్గాయుధుఁడు, కత్తితో యుద్ధము చేయువాఁడు.

ఆసితము సం. విణ. (అ. ఆ. అ.) కూర్చుండినది. వి. అ. న. 1. కూర్చుండుట. 2. ఆసనము (పీఁట, మొ.) 3. ఉనికిపట్టు.

ఆసిద్ధుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. అడ్డగింపఁబడినవాఁడు. 2. రాజాజ్ఞ వలన వాదిచే నిరోధింపఁ బడినవాఁడు. 3. సన్నద్ధుఁడు, సిద్ధుఁడు.

ఆసిధారము సం. వి. అ. న.—అసిధారావ్రతము.

ఆసీదత్ సం. శత్ర. పొందుచున్న.

ఆసీనప్రచలాయితము సం. వి. అ. న. కూర్చుండి నిదురించుచు ఊఁగుట, తూఁగిపడుట, కునికిపాటు.

ఆసీనుఁడు సం. విణ.(అ. ఆ. అ.) కూర్చున్నవాఁడు.

ఆసు వి. (క. ఆసు.) నేఁతపనిలో పడుగుతోఁడుటకు ఉపయోగించెడు చట్టము. ఆం. భా. 2. 395. (వ్యవ) వాఁడు ఆసులో కండెవలెఁ దిరుగుచున్నాఁడు.

జ. ఆసుఁగ్రోవి, ఆసుపోయు, ఆసుమ్రాను.

ఆసుఁగ్రోవి వి. (√ఆసు) సాలెవాఁడు ఆసుపోయునపుడు నూలుచొప్పించెడు గొట్టము, ఆసుపుల్ల.

గీ. తిమ్మనృపవహాతయవను లొందించులూటి,
నమరపురిఁ జేర వెఱచు దిశాధిపతుల,
కెఱుఁగఁ జేయంగ వచ్చుటి కిచ్చుటికిని,
నారదుం డాసుఁగ్రోవిచందమునఁ దిరుగు.
కువల. 1. 41.

ఆసుతి సం. వి. ఇ. స్త్రీ. 1. అభిషవము, సోమలతాదులను పిడిచి రసముతీయుట. 2. బట్టిని బట్టి మద్యము మొదలగువానిని దీయుట.

ఆసుతీవలుఁడు సం. వి. అ. పుం. 1. సోమలతను పిడిచి రసముతీసెడి యాజ్ఞికుఁడు. 2. శౌండికుఁడు, కల్లుదీయువాఁడు, గవుండ్లవాఁడు.

ఆసుపోయు స. క్రి. (√ఆసు) ఆసున తోఁడు.

సీ. ఆసువో సిడుదానిహస్తంబురీతిని... గీ.చిఱి
నెఱవన్నెకాండ్రకు సివములెత్త, నెనసిచరి
యించు పీట నాహేమరేఖ. హంస. 1. 220.

క. ఈగతి నింద్రుఁడహల్యా,రాగతిరస్కృతశచీ
పురంధ్రీరతియై, ద్రాగతివేలకృతస్వ,ర్యాగ
తియై తిరిగె నాసుపోసినరీతిఁ. అహ. 2.
116.

ఆసుమ్రాను (√ఆసు) – ఆసు.

ఆసురము సం. విణ. (అ. ఈ. అ.) అసురులకు సంబంధించినది. వి. అ. పుం. ధన మిచ్చి కన్యకను కొని పెండ్లాడుపెండ్లి. న. విడ్లవణము, గాజుప్పు.

ఆసురి సం. వి. ఈ. స్త్రీ. 1. కృష్ణిక, నల్లావ (వృ. వి.) 2. ఛేదాత్మక మగుచికిత్సాభేదము; కోయుట చేతను కాల్చుట చేతను రోగములు కుదుర్చుట. 3. రాక్షసస్త్రీ.

ఆసురీణము సం. విణ. (అ. ఆ. అ.) నల్లావలు పండునది (పొలము.).

ఆసురుఁడు సం. వి. అ. పుం. 1. అసుర, రాక్షసుఁడు. 2. నిరృతి.

ఆసేకము సం. వి. అ. పుం. 1. చల్లుట. 2. తడుపుట.

(ఆసేచకుఁడు మొదలగునవి సేచకుఁడు మొదలగు వానివలె గ్రహింపవలయును.)

ఆసేచనకము సం. విణ. (అ. నిశా. అ.) – ఆసేచనము.

ఆసేచనము సం. విణ. (అ. ఈ. అ.) ఎంతచూచినను తనివినొందింపనిది. వి. అ. న. 1.చక్కఁగా చల్లుట. 2. చక్కఁగాతడుపుట.

ఆసేధకుఁడు సం. విణ. (అ. దిశా. అ.) ఆసేధించువాఁడు.

ఆసేధము సం. వి. అ. పుం. 1. అడ్డగించుట, నిరోధము. 2. రాజాజ్ఞచే ప్రతివాదిని నిరోధించుట.

ఆసేధించు సం. స. క్రి. 1. నిరోధించు, అడ్డగించు. 2. రాజాజ్ఞచే (ప్రతివాదిని) నిరోధించు.

ఆసేద్ధ సం. విణ. (ఋ. ద్ధ్రీ. ఋ.) ఆసేధించువాఁడు.

ఆసేధ్యము సం. విణ. (అ. ఆ. అ.) ఆసేధింపఁదగినది.

ఆసేవ సం. వి. ఆ. స్త్రీ. 1. చక్కనిసేవ, చక్కఁగా సేవించుట. 2. పట్టు విడువక యొకపని ననుష్ఠించుట. 3. పౌనఃపున్యము, మరల మరలఁ జేయుట. (ఆసేవకుఁడు మొదలగురూపములు సేవకుఁడు మొదలగు రూపములవలె గ్రహింపవలెను.)

ఆసేవనము సం. వి. అ. న. — ఆసేవ.

ఆసేవి సం. విణ. (న్. నీ. న్.) 1. చక్కఁగా సేవించువాఁడు. 2. చక్కఁగా చేయువాఁడు.

ఆసేవితము సం. విణ. (అ. ఆ. అ.) 1. చక్కఁగా సేవింపఁబడినది. 2. మరలమరలఁ జేయఁబడినది. వి. అ. న. ఆసేవ.

ఆస్కందనము సం. వి. అ. న. 1. పైఁబడుట; ఆక్రమించుట. 2. నొక్కుట, అదుముట.

శ్లో. చరణాస్కందననామితాచలేంద్రః. సం. కిరా. 13. 18.

3. అశ్వగతివిశేషము. 4. యుద్ధము. 5. తిరస్కారము. 5. శోషణము. 7. హింసించుట.

ఆస్కందము సం. వి. అ. పుం — ఆస్కందనము.

ఆస్కంది సం. విణ. (న్. నీ. న్.) 1. పైకిదూఁకునది; ఆక్రమించునది. 2. హింసించునది.

ఆస్కందితము సం. విణ. (అ. ఆ అ.) 1. ఆక్రమింపఁబడినది. 2. శోషితము. వి. అ. న. అశ్వధారావిశేషము, అతివేగముగాఁ బాఱెడియశ్వము యొక్క గతి.

ఆస్కారము వి. ఆధారము.

శా. భూరిగ్రాహగభీరభీషణమహాంభోరాసులన్
దాఁటి యా, స్కారం బింతయు లేనియాక
సమునన్ సంచారమున్ జేయుచున్. విల్హ.
2. 142. (దీనికిఁ బ్రయోగాంతరము కనఁ
బడలేదు, కాని వాడుకలోఁ గలదు.)

ఆస్తము సం. విణ. (అ. ఆ. అ.) విక్షిప్తము, గాఁ జిమ్మఁబడినది.

ఆస్తరణము సం. వి. అ. న. 1. పఱచుట. 2. పఱచెడికంబళి, చాఁప మొదలగునది. 3. చిత్రకంబళము; ఏనుఁగుమీఁదఁ బఱచెడి కంబళి.

ఆస్తరణి సం. వి. ఈ. స్త్రీ. పఱచెడికంబళి చాఁప మొదలగునది.

ఆస్తరణికము సం. విణ. (అ. ఈ. అ.) పఱచుటకుపయోగించునది (వస్త్రాది).

ఆస్తరము సం. వి. అ. పుం. 1. పఱచెడిచాఁప కంబళము మొదలగునది. 2. చిత్రకంబళము. ఏనుఁగుమీఁదఁ బఱచెడి కంబళి.

ఆస్తారము సం. వి. అ. పుం. 1. పఱచుట. 2. వైశాల్యము, విస్తారము.

ఆస్తి వి. (క. త. ఆస్తి.) సొత్తు; సర్వస్వము.

(వ్యవ) వానియాస్తి యంతయు దేవాలయమున కర్పించినాఁడు.

క. తనకాస్తియైనతానము, లని యని వసగాక
కాఁక నతివిహ్వాలుఁడై, ముని యున్నఁ
దుంబురుఁడును, దనచేనైనటులు చూచి
తహతహ గదురన్. సమీర. 6. 218.

సీ....ఆస్తి నా సర్వస్వ మలరుచుండు. ఆం. భా.
2. 275.

జ. ఆస్తికాఁడు.

ఆస్తికత సం. వి. అ. స్త్రీ - ఆస్తికభావము - భగవంతుఁడు కలఁడనియు పరలోకము కలదనియు నమ్ముట.

ఆస్తికత్వము సం. వి. అ. న — ఆస్తికత.

ఆస్తికాఁడు విణ. (√ఆస్తి) ఆస్తి గలవాఁడు, ఆఢ్యుఁడు.

సీ....ఆఢ్యుఁడు విలసిల్లు నాస్తికాఁడు, నాఁగ
...ఆం. భా. 3. 3.

ఆస్తికుఁడు సం. విణ. (అ. ఈ. అ.) దేవుఁడు కలఁడనియు పరలోకము కలదనియు నమ్మువాఁడు. వి. అ. పుం. ఒకానొకముని, ఆస్తీకుఁడు.

ఆస్తిక్యము సం. వి. అ. న — ఆస్తికత.

ఆస్తీకుఁడు సం. వి. అ. పుం. జరత్కారుపుత్త్రుఁడగు నొకముని. (ఇతనికోరికమీదనే జనమేజయుఁడు సర్పయాగమును ఆఁపెను.)

ఆస్తీర్ణము సం. విణ. (అ. ఆ. అ.) పఱవఁబడినది.

ఆస్థ సం. వి. అ. స్త్రీ. 1. శ్రద్ధ. 2. ఆదరము, మన్నన. 3. ప్రతిజ్ఞ. 4. ఆలంబనము, ఊఁత. 5. అపేక్ష. 6. ప్రయత్నము. 7. స్థితి. 8. ఆస్థానము, సభ.

ఆస్థానమండపము సం. వి. అ. పుం. సభామందిరము, కొలువుకూటము.

ఆస్థానము సం. వి. అ. న. సభ; రాజసభ; సభాగృహము.

ఆస్థాని సం. వి. ఈ. స్త్రీ – ఆస్థానము.

ఆస్థాపనము సం. వి. అ. న. 1. ఉంచుట, నిలుపుట, నెలకొలుపుట. 2. (వైద్య) బలకరమగు మందు. 3. (వైద్య) వస్తికర్మము, నూనెగాని నెయ్యిగాని దేహములోనికి గుద ద్వారమున చొనుపుట.

ఆస్థాపితము సం. విణ. (అ. ఆ. అ.) చక్కఁగా నుంచఁబడినది, చక్కఁగా నెలకొల్పఁబడినది.

ఆస్థాయకుఁడు సం. విణ. (అ. యికా. అ.) స్థిరముగా నుండువాఁడు, నెలకొనువాఁడు.

ఆస్థాయి సం. విణ. (న్. నీ. న్.) నెలకొనువాఁడు, స్థిరముగా నుండువాఁడు.

ఆస్థితము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఉండినది, వసించినది; నెలకొన్నది. 2. పొందినది. 3. పొందఁబడినది. 4. ఆరూఢము, ఎక్కినది.

ఆస్థేయము సం. విణ. (అ. ఆ. అ.) అవలంబింపఁదగినది.

ఆస్పందనము సం. వి. అ. న. కొంచెము కదలుట; కదలుట.

ఆస్పదము సం. వి. అ. న. 1. స్థానము, చోటు. (కొన్నిపట్ల మహద్వివక్ష కాన్పించుచున్నది.)

మ. అనివేశాస్పదు లైనపాండవులు ... భార. సభా. 2. 68.

2. ఉన్నతస్థితి, గొప్పపదవి. 3. (జ్యోతి) లగ్నమునకు దశమస్థానము. 4. కృత్యము, పని.

ఆస్పర్ధ సం. వి. అ. స్త్రీ. స్పర్ధ, పోటి.

ఆస్పర్ధి సం. విణ. (న్. నీ. న్.) స్పర్ధపడువాఁడు, పోటిగా నుండువాఁడు.

ఆస్ఫాలకుఁడు సం. విణ. (అ. లికా. అ [illegible] స్ఫాలించువాఁడు.

ఆస్ఫాలనము సం. వి [illegible] 1 [illegible] అచుట; చఱపు. 2. [illegible]

శ్లో: ఏలాలతాస్ఫాల[illegible]గంధః. శిశు. 3. 79.

3. ఆటోపము. 4. ప్రాగల్భ్యము.

ఆస్ఫాలము సం. వి. అ. పుం. 1. అప్పళింత, చఱపు. 2. చాలనము, కదలించుట.

ఆస్ఫాలి సం. విణ. (న్. నీ. న్.)–ఆస్ఫాలకుఁడు.

ఆస్ఫాలించు సం. స. క్రి. 1. చఱచు. (శ. ర.) 2. అప్పళించు, పట్టుకొను.

శా. పంచారించిన నీపయోధరము లాస్ఫాలింతునో.... క్రీడా. 90.

అ. క్రి. చలించు, అదరు.

వ. భుజశిఖరంబు లాస్ఫాలింపహస్తంబుల మణికంకణంబులు గులకరింప... అడుగుఁదమ్ముల మంజీరంబులు మొరయ. ..వరాహ. 4.155.

ఆస్ఫాలితము సం. విణ. (అ. ఆ. అ.) చఱవఁబడినది, అప్పళింపఁబడినది; తాడితము. 2. కదల్పఁబడినది.

ఆస్ఫాల్యమానము సం. విణ. (అ. ఆ. అ.) ఆస్ఫాలింపఁబడుచున్నది.

ఆస్ఫాల్యము సం. విణ. (అ. ఆ. అ.) ఆస్ఫాలింపఁదగినది.

ఆస్ఫోట సం. వి. అ. స్త్రీ. 1. నవమల్లిక, అడవిమల్లె (వృ. వి.) 2. దింటెన (వృ. వి.).

ఆస్ఫోటకము సం. వి. అ. న. పీలుభేదము, కొండగోఁగు (వృ. వి.)

ఆస్ఫోటకుఁడు సం. విణ. (అ. టికా. అ.) బుజము లప్పళించుకొనువాఁడు, మల్లచఱచువాఁడు.

ఆస్ఫోటనము సం. వి. అ. న. 1. చఱపు. 2. బుజము లప్పళించుట. మల్లచఱచుట. 3. ప్రకాశనము, బయలుపఱచుట. 4. వికసించుట, విరియుట. 5. చేట మొదలగువానిచే ధాన్యములు పొట్టుపోవునట్లు చెరుగుట. 6. పోటు; పొడుచుట. 7. చీలిక. 8. పగులఁగొట్టుట.

ఆస్ఫోటని సం. వి. ఈ. స్త్రీ. రత్నాదులకు తొలివేయు పనిముట్టు, పిడిపాన.

ఆస్ఫోటము సం. వి. అ. పుం. 1. చఱపు, దెబ్బ. 2. శూరులు భుజము లప్పళించుకొనుట, మల్ల చఱచుట, దండ కొట్టుకొనుట. 3. జిల్లేడు (వృ. వి.)

ఆస్ఫోటించు సం. అ. క్రి. భుజము చఱచు, దండ కొట్టుకొను.

క. మాటికి మనపై నుఱుములు, చాటుచు
వేగోటులద్రిచరులు గొలువ నా,స్ఫోటించి
నేల కాలం, దాటించుచు నున్నవాఁడు
దంభుఁడు కంచే. భా. రా. యు. 343.

వ. సమీపాటవీమధ్యంబుఁ జొచ్చి యాస్ఫోటించి...మృగంబులం దెగఁ జూచి. పాండు. 3. 39.

స. క్రి. 1. పగులఁగొట్టు, చీల్చు.

వ. పరివహావవసర్ఝంపాసంపాతంబులం దూఁగి యాడుకరళ్లచప్పుళ్లు దిక్పుటంబుల నాస్ఫోటింప...నైష. 3. 28.

వ. కపాలంబుల నాస్ఫోటించుచుఁ గపోలంబుల నుత్పాటించుచు నరంబుల వదలించుచు... ఉ. రా. 2 61.

2. పొడుచు. (శ. ర.)

(అస్ఫుటత్ ఆస్ఫోటకుఁడు మొదలగు రూపములు స్ఫుటత్, స్ఫోటకుఁడు మొదలగు రూపములవలె గ్రహించునది.)

ఆస్ఫోటితము సం. విశే. (అ. ఆ. అ.) 1. చఱవఁబడినది. 2. పొడువఁబడినది. 3. విదళితము, చీల్పఁబడినది; పగులఁగొట్టఁబడినది. వి. అ. న. 1. చఱపు, భుజముల యప్పళింత. 2. ప్రకాశనము, బయలుపఱచుట. 3. హర్షజన్యధ్వని విశేషము. (రం. ని.)

ఆస్ఫోత సం. వి. ఆ. స్త్రీ. 1. అపరాజిత, విష్ణుక్రాంత (వృ. వి.). 2. కారిబ, మామెన (వృ. వి.) 3. వనమల్లిక: అడవిమల్లె (వృ. వి.)

ఆస్ఫోతము సం. వి. అ. పుం. 1. జిల్లేడు (వృ. వి.) 2. కోవిదారము, కాంచనము (వృ. వి.) 3. మోదుగు (వృ. వి.)

ఆస్మాకీనుఁడు సం. విశే. (అ. ఆ. అ.)- ఆస్మాకుఁడు.

ఆస్మాకుఁడు సం. విశే. (అ. ఈ. అ.) మావాఁడు; మనవాఁడు.

ఆస్యా సం. వి. ఆ. స్త్రీ. 1. కూర్చుండుట, కదలకుండుట.

శ్లో. ఆస్యావర్ణకరీ స్థౌల్యసౌకుమార్యకరీ శుభా. సుశ్రుతము.

2. ఉనికి.

ఆస్యందనము సం. వి. అ. న. కాఱుట, స్రపణము.

ఆస్యంధయుఁడు సం. విశే. (అ. ఈ. అ.) ముద్దు పెట్టుకొనువాఁడు. (వాచ)

ఆస్యము సం. విశే. (అ. ఆ. అ.) 1. నోటనున్నది, 2. ముఖమున నున్నది. వి. అ. న. 1. నోరు. 2. ముఖము. 3. (వ్యాక) వర్ణోచ్చారణ ప్రయత్నమునకైన తాల్వాదిస్థానము.

ఆస్యలాంగలము సం. వి. అ. పుం. — లాంగలము (నాఁగలి) వలె నుపయోగపడు నోరు కలది — వరాహము, పంది.

ఆస్యాసవము సం. వి. అ. పుం. లాల, చొంగ.

ఆస్రపుఁడు సం. వి. అ. పుం. — నెత్తురు త్రాగువాఁడు — రాక్షసుఁడు.

ఆస్రము సం. వి. అ. న. 1. అస్రము, నెత్తురు. 2. కన్నీరు. పుం. వెంట్రుక.

ఆస్రవము సం. వి. అ. పుం. క్లేశము, బాధ. (ఆస్రవత్ ఆస్రావకము మొదలగురూపములు స్రవత్ స్రావకము మొదలగు రూపములవలె గ్రహించునది.)

ఆస్రావము సం. విశే. (అ. ఆ. అ.) 1. ప్రవహించునది, పాఱునది. 2. కాఱునది. వి. అ. పుం. 1. క్షతము, గంటి. 2. చక్కఁగా స్రవించుట, కాఱుట. 3. లాల, చొంగ.

ఆస్రావి సం విశే. (న్. ఈ. న్.) 1. స్రవించునది, కాఱునది (జలాది.) 2. (మదజలము, మొ.) కార్చునది (ఏనుఁగు, మొ.).

ఆస్వదనము సం. — ఆస్వాదనము.

ఆస్వదనీయము సం. — ఆస్వాద్యము.

ఆస్వదించు సం. స. క్రి. 1. చవిచూచు, రుచిచూచు. 2. అనుభవించు త్రాగు.

సీ. ఆకావికేటనీ రాస్వదించిన...కాశీ. 6. 39.

చ. ...సంసృతి యన్మరీచికా,వననిధి వెంట
వెంటఁ జని వారక యీఁదుచు నాస్వదింపు

చున్, మునుఁగుచు లేచుచుందు రిదె మూఢ
జనంబులు మోహచేష్టలన్. ప్రబోధ. 4, 8.

4. తిను, భక్షించు.

గీ. కాటిపం డారగించెడుచీటకమున, నత్యయం
బున బ్రహ్మాండ మాస్వదించు, భైరవుం
డిచ్చుఁగాత శోభనము మనకు. కాశీ. 5. 81,

ఆస్వదిత సం. విణ. (ఋ. త్రి. ఋ.) ఆస్వాదించువాఁడు.

ఆస్వదితవ్యము సం. — ఆస్వాద్యము.

ఆస్వనితము సం. విణ. (అ. ఆ. అ.) శబ్దితము, ధ్వనించినది, మ్రోసినది. వి. అ. న. 1. పెద్ద ధ్వని, మ్రోఁత. 2. ఆస్వాంతము, మనస్సు. (ఆస్వనత్ ఆస్వననము మొదలగు రూపములు స్వనత్ స్వననము మొదలగు రూపములవలె గ్రహించునది.)

ఆస్వాంతము సం. విణ. — ఆస్వనితము. వి. అ. న. స్వాంతము, మనస్సు.

ఆస్వాదకుఁడు సం. విణ. (అ. దికా. అ.) 1. ఆస్వాదించువాఁడు. 2. ఆస్వాదింపఁ జేయువాఁడు.

ఆస్వాదన సం. వి. ఆ. స్త్రీ. — ఆస్వాదనము.

ఆస్వాదనము సం. వి. అ. న. ఆస్వాదించుట.

ఆస్వాదనీయము సం. — ఆస్వాద్యము.

ఆస్వాదము సం. వి. అ. పుం. 1. చవిచూచుట. 2. భక్షణము, తినుట. 3. త్రాగుట. 4. అనుభవించుట, రసాద్యనుభవము. 5. చవి, రుచి, మధురాదిరసము. 6. శృంగారాదిరసము.

ఆస్వాదయత్ సం. శత్ర, ఆస్వాదించుచున్న.

ఆస్వాదయమానము సం. విణ. (అ. ఆ. అ.) ఆస్వాదించుచున్నది.

ఆస్వాదయిత సం. విణ. (ఋ. త్రి. ఋ.)—ఆస్వాదకుఁడు.

ఆస్వాదయితవ్యము సం. — ఆస్వాద్యము.

ఆస్వాదించు సం. స. క్రి. 1. చవిచూచు. 2. అనుభవించు. 3. త్రాగు.

వ. కొలంకుల తెఱంగున మెఱయుపాత్రంబు
లలోనిమైరేయం బాస్వాదించియు. వరాహ.
4. 155.

మ. ...ద్రౌపది నిట్లు సేసినఖలున్ దుశ్శాసనున్
లోకభీకరలీలన్ వధియించి తద్విపుల వక్ష
శ్శైల రక్తౌఘనిర్ఝర ముర్వీపతి సూచు
చుండ నని నాస్వాదించు నుగ్రాకృతిన్.
భార. సభా. 2. 283.

4. తిను.

ఆస్వాదితము సం. విణ. (అ. ఆ. అ.) ఆస్వాదింపఁబడినది.

ఆస్వాద్యమానము సం. విణ. (అ. ఆ. అ.) ఆస్వాదింపఁబడుచున్నది.

ఆస్వాద్యము సం. విణ. (అ. ఆ. అ.) ఆస్వాదింపఁదగినది.

ఆహకము–ఆయకము. వి. కుదువ, తాకట్టు.

ద్వి. ఆహాకంబులు పెట్టి యవి దక్కమితులు.
సాహసంబునఁ బల్కి సాతులఁ బెట్టి. ద్వి.
హరిశ్చ. ఉ. 631. 632 పం. (శ. ర. పా.)

ఆహకము సం. వి. అ. పుం. ముక్కునఁ గలుగు నొకఁనొకరోగము.

ఆహతము సం. విణ. (అ. ఆ. అ.) 1. కొట్టఁబడినది. 2. వాయింపఁబడినది (మద్దెల, మొ.). 3, త్రొక్కఁబడినది.

శ్లో. పాదాహతం యదుత్థాయ మూర్ధానమధి
రోహతి. శిశు. 2. 46.

4. హింసింపఁబడినది, చంపఁబడినది. 5. కొట్టివేయఁబడినది. 6. (గణిత) గుణింపఁబడినది (సంఖ్య). 7. మృషార్థకము, అసంగతమైనది (మాట.) ఉదా: ఇదిగో వంధ్యాపుత్త్రుఁడు పోవుచున్నాఁడు.

వి. అ. పుం. భక్క. న. 1. క్రొత్తవస్త్రము.

శ్లో. ఈషద్ధౌతం నవం వస్త్రం, సదశం యన్న
ధారితం, ఆహతం తద్విజానీయా, తత్సర్వ
కర్మసు పావనం (వాచ)

2, ప్రాఁతవస్త్రము. 3. (సంగీత)గమకభేదము. (ఆహంతవ్యము ఆఘాతకుఁడు మొదలగురూపములు హంతవ్యము ఘాతకుఁడు మొదలగు రూపములవలె గ్రహించునది.)

ఆహతలక్షణుఁడు సం. విణ. (అ. ఆ. అ.) కృతలక్షణుఁడు, గుణములచే ప్రసిద్ధుఁడు.

ఆహతి సం. వి. ఇ. స్త్రీ. 1. ఆఘాతము, దెబ్బ. 2. వాయించుట. 3. తాడనము, కొట్టుట. 4. త్రొక్కుట. 5. హింసించుట. చంపుట. 6. (గణిత) గుణనము, గుణించుట.

ఆహననము సం. వి. అ. న. - 1. ఆహతి. 2. దండము. కఱ్ఱ.

ఆహరణము సం. విణ. (అ. ఆ. అ.) 1. తెచ్చునది. 2. అపహరించునది. (ఉదా: అమృతాహరణుఁడు,) వి. అ. న. 1. ఆనయనము, తెచ్చుట, తీసికొనివచ్చుట. 2. అపహరించుట. 3. లాగుట. పైకిఁదీయుట. 4. అనుష్ఠించుట, చేయుట.

శ్లో. అశ్వమేధస్య కౌరవ్య చకారా హరణే మతిం. సం. భార. అశ్వ. 71. 17.

5. అరణము

ఆహరణీయము సం. విణ. (అ. ఆ. అ.) ఆహరింపఁదగినది.

ఆహరము సం విణ. (అ. ఆ అ.—సమాసాంతము లందు వచ్చును) తెచ్చుశీలము కలది, తీసికొని వచ్చు స్వభావము గలది. (ఉదా: పుష్పాహరుఁడు.)

ఆహరించు సం. స. క్రి. 1. అపహరించు.

ఉ. ... నేఁ,దల్లడ మంద భూషణవితానము నర్థము నాహరించి... షోడ. 4 ఆ. (శ.ర.) మార్క. 7. 256.

2. ఆకర్షించు.

సీ. విజ్ఞానమునఁ జేసి విషయాదివలన నెమ్మన మాహరించి... ఆము. 3. 74.

3. ఆరగించు.

ఆ. బ్రహ్మచర్యమునకుఁ బరిమాయు వుపవాస, ములకుఁ జిత్తశుద్ధి ఫలజలంబు, లాహరించి యునికి కాధిరాజ్యము పత్త్ర,భక్షతకు దివంబు ఫలము లధిప. భార. అను 1. 148.

(ఆహరత్ ఆహరి మొదలగునవి హరత్ హరి మొదలగువానివలె గ్రహించునది.)

4. గ్రహించు, కైకొను.

వ. మయుండు లోకంబులం గల యెప్పులం దెల్ల నుత్తమసారంబులు దిలప్రమాణంబు లాహరించి యొక్క కామినిం గావించి తిలోత్తమ యనుపేరిడి... భార. అను. 4. 425.

ఆహర్త సం. విణ. (ఋ. త్రీ. ఋ.) 1. ఆనేత, తెచ్చువాఁడు. 2. ఆర్జకుఁడు, సంపాదించువాఁడు, గడించువాఁడు. 3. చేయువాఁడు. 4. అపహరించువాఁడు.

ఆహవనము సం. వి. అ. న. 1. యజ్ఞము. 2. హోమము, వేలిమి.

ఆహవనీయము సం. విణ. (అ. ఆ. అ.) హోమము చేయఁదగినది (హవిరాది). వి. అ. పుం. 1. అగ్నిహోత్రభేదము. (ఇది దక్షిణాగ్నిగార్హపత్యాహవనీయములనెడు శ్రౌతాగ్నులలో నొకటి.)

ఆహవము సం. వి. అ. పుం. 1. యజ్ఞము. (ఇందు హోమము చేయఁబడును.) 2. యుద్ధము. (ఇందు శూరులు పిలువఁబడుదురు.)

ఆహా వి. ఆశ్చర్యము.

శా. ఆహా పుట్టెడు లాఁతిచూపఱకు హాహాపుట్టు మీవారికిన్. భార. శల్య. 2. 248.

శా. ...ఆతనూవిలసనం బాయొప్పు నేఁ జెప్పి నం,గైవారం బగుఁగాని యయ్యెడ శిరః కంపంబుతోఁగూడ నా,హా పుట్టింపదె యితు ధన్వునకు నయ్యబ్జాక్షి నీక్షించినన్. పి. శకుం. 2. 188.

అవ్య. (సం. ఆహో, అహో. త. ఆహ, ఆహా.)

1. అహాహా, ఔరా—ఆశ్చర్యమును దెలుపును.

2. అధిక్షేపమును దెలుపును.

శా. ... ఆ,హా వేదంబులు యాగభాగము లమర్త్యశ్రేణికే కాని మా,కేవంకం బని లేక యుండునటుగా నేర్పాటు గావించెఁ గా,నీ వేగం బహరించి తత్ప్రభృతులు భగ్నీభూతముల్ సేసెదన్. దశా. 1. 248.

3. ప్రశంసను దెలుపును.

క. ఓహో యనువారును బహు,భావావిరా మోదములకుఁ దలలూఁచుచుఁ దా,రాహా యనియెడువారలు,నై హేమమయాసనముల నధివసియింపన్. వరాహ. 10. 4.

4. సంతాపమును దెలుపును.

క. ...వృత్రాసురేంద్రు కడిమికిలోనై, తిరుగుడు వడ్డహరిం గని, పురపుర నాహాయటంచుఁ బొగిలె జగంబుల్. భాగ. 6. 408.

5. సంతోషమును దెలుపును.

క. కావ ఫలాహారముఁ గొనఁ,గా నీచిత్తమున వేడ్క గలదేనిఁ గృత, స్నానుఁడవై రమ్మన నా,హా నావాంఛితము సఫల మయ్యె నటంచున్. వరాహ. 6. 21.

6. ఎచ్చరిక చేయ నుపయుక్తము.

సీ. ఆహా పరాకు విదేహునికాను కీసొంబగైన యట్టి కస్తురి మెకంబు. యయా. 1. 100.

7. అంగీకారమును దెలుపును.

(వ్యవ) తమరు మాయింటికి దయచేయవలెను అని అనఁగా ఆహా అల్లే వచ్చెద నన్నారు.

ఆహారకుఁడు సం. విణ. (అ. రికా. అ.) తెచ్చువాఁడు.

ఆహారము సం. వి. అ. పుం. 1. ఆనయనము, తెచ్చుట. 2. అపహరణము, పట్టుకొనిపోవుట. 3. భోజనము. 4. భోజనపదార్థము.

ఆహారించు సం. స. క్రి. ఆరగించు, భక్షించు.

సీ. గ్రహణవేళలయందు రాహు వాహారించి తృప్తిమై గఱ్ఱునఁ ద్రేఁచెనేని. నైష. 2. 123.

ఆహార్యము సం. విణ. (అ. ఆ. అ.) 1. తేఁదగినది. 2. అపహరింపఁ దగినది. 3. ఆకర్షింపఁదగినది, లాగఁ దగినది. 4. స్వభావసిద్ధము కానిది, కృత్రిమము. 5. భక్షింపఁ దగినది, తినఁదగినది. వి. అ. న. 1. ఊడఁదీయుటచేఁ జికిత్సచేయఁ దగిన తెవులు (దంతరోగాది) 2. అభినయ విశేషము, పాత్రోచిత వేషధారణము. (చూ. అభినయము.) 3. (తర్క) జ్ఞానవిశేషము, ఇచ్ఛాజన్యభ్రాంతిజ్ఞానము.

ఆహావము సం. వి. అ. పుం. 1. ఆహవము, యుద్ధము. 2. పిలుపు. 3. పశువులు నీరు త్రావుటకై నూతియొద్ద నేర్పఱచినతొట్టి, నిపానము.

ఆహిండికుఁడు సం. వి. అ. పుం. ఒక సంకీర్ణ జాతి వాఁడు. (నిషాదునికి వైదేహస్త్రీ యందుఁ బుట్టినవాఁడు. వీనికిఁ జెఱసాలల వెలుపల కావలి కాచుట వృత్తి.)

ఆహికము సం. వి. అ. పుం. 1. సుషిరవాద్య విశేషము. 2. ధూమకేతువు. (రం. వి.)

ఆహికుఁడు సం. వి. అ. పుం. 1. కేతువు. 2. పాణిని. (వై. ని.)

ఆహితము సం. విణ. (అ. ఆ. అ.) 1. స్థాపితము, ఉంపఁబడినది. 2. కలిగింపఁబడినది, పుట్టింపఁబడినది. 3. ఈయఁబడినది. 4. చేయఁబడినది (అగ్నిహోత్రాది).

ఆహితలక్షణుఁడు సం. విణ. (అ. ఆ. అ.) ఆహిత లక్షణుఁడు, ప్రఖ్యాతగుణుఁడు.

ఆహితాగ్ని సం. విణ. (ఇ.) అగ్నిహోత్రము గృహముసం దెప్పుడును ఆధాన విధిపూర్వకముగా స్థాపించుకొని యుండువాఁడు.

ఆహితుండికుఁడు సం. వి. అ. పుం. ఆహితుండికుఁడు, పాములవాఁడు.

ఆహిరి వి. (సంగీత) స్త్రీరాగవిశేషము.

సీ. ఎలనాఁగ వీణె వాయించుచో నాహిరి ఘంటారవంబునఁ గలసి చెలఁగు. అని. 2. 76.

సీ. భూపాళగౌళులఁ బురుష రాగాష్టకం బాహిరి లలితబిలాహరులును. ప్రబం. 95.

ఆహుతము సం. విణ. (అ. ఆ. అ.) వేల్వఁబడినది, హోమముచేయఁబడినది. వి. అ. న. 1. భూతయజ్ఞము. 2. మనుష్యయజ్ఞము.

ఆహుతి సం. వి. ఇ. స్త్రీ. 1. (దేవత నుద్దేశించి) అగ్నియందు మంత్రపూర్వకముగా వేల్చుట. 2. హవిస్సు, హోమద్రవ్యము.

ఆహూతప్రపలాయి సం. విణ. (న్. నీ. న్.) రాజస్థానమునకుఁ బిలిచినను వాదబలము లేమిచే రాక పాఱిపోవు ప్రతివాది.

ఆహూతము సం. విణ. (చూ. ఆహూతుఁడు.) వి. అ. న. పిలుపు.

ఆహూతి సం. వి. ఇ. స్త్రీ. ఆహ్వానము, పిలుపు.

ఆహూతుఁడు సం. విణ. (అ. ఆ. అ.) పిలువఁబడినవాఁడు.

ఆహూయమానుఁడు సం. విణ. (అ. ఆ. అ.) పిలువఁబడుచున్నవాఁడు.

ఆహేయము సం. విణ. (అ. ఈ. అ.) అహి (సర్పమునకు) సంబంధించినది, పాముది (ఎముక, విషము, మొ.).

ఆహేరువు సం. వి. ఉ. స్త్రీ. పిల్లపీఁచర (వృ.వి.)

ఆహోపురుషిక సం. వి. ఆ. స్త్రీ. అహోపురుషిక, గర్వముచేఁ దన్ను గొప్పగా సంభావించుకొనుట, బడాయి.

ఆహ్నము సం. వి. అ. న. 1. పగళ్లసమూహము. 2. అహోరాత్రముల సమూహము.

ఆహ్నికము సం. విశే. (అ. ఈ. అ.) 1. పగలు చేయఁ దగినది. 2. పగలు జరుగునది. 3. ప్రతిదినము చేయఁదగినది. 4. ప్రతిదినము జరుగునది. వి. అ. న. 1. ప్రతిదినము నిర్ణీతకాలమున చేయఁదగిన కర్మము, ప్రతిదినము చేయఁబడు వ్యాపారము (స్నానభోజనాదికము). 2. పగటఁ జేయఁదగిన కర్మము. 3. మహాభాష్యప్రకరణము (పస్పశాహ్నికము, మొ.).

ఆహ్లాదకుఁడు సం. విశే. (అ. దికా. అ.) సంతోషపెట్టువాఁడు.

ఆహ్లాదనము సం. విశే. (అ. ఆ. అ.) ఆనందము కలిగించునది, సంతోషపెట్టునది. వి. అ. న. 1. సంతోషపెట్టుట, ఆనందము కలిగించుట, 2. ఆహ్లాదము.

ఆహ్లాదనీయము సం. విశే. (అ. ఆ. అ.) సంతోషపెట్టఁ దగినది.

ఆహ్లాదమానము సం. విశే. (అ. ఆ. అ.) సంతోషపడుచున్నది.

ఆహ్లాదము సం. వి. అ. పుం. సంతోషము, ఆనందము.

ఆహ్లాదయత్ సం. శతృ. సంతోషపెట్టుచున్న.

ఆహ్లాదయమానము సం. విశే. (అ. ఆ. అ.)సంతోషపెట్టుచున్నది.

ఆహ్లాదయిత సం. విశే. (ఋ త్రి. ఋ.) సంతోషపెట్టువాఁడు.

ఆహ్లాదయితవ్యము సం. విశే. (అ. ఆ. అ.)సంతోషపెట్టఁ దగినది.

ఆహ్లాది సం. విశే. (న్. నీ. న్.) 1. సంతోషము కలిగించునది, 2. సంతోషము కలది.

ఆహ్లాదించు సం. అ. క్రి. సంతోషించు.

మ. అజవతుం డలరెం దదీయసతి యాహ్లా
దించె...భోజరా. 5. 364.

ఆహ్లాదిత సం. విశే. (ఋ. త్రి. ఋ.) సంతోషపెట్టువాఁడు.

ఆహ్లాదితము సం. విశే. (అ. ఆ. అ.) 1. కృతాహ్లాదము, సంతోషపెట్టఁబడినది. 2. జాతాహ్లాదము, సంతోషపడినది.

ఆహ్లాద్యమానము సం. విశే. (అ. ఆ. అ.) సంతోషపెట్టఁబడుచున్నది.

ఆహ్లాద్యము సం — ఆహ్లాదనీయము.

ఆహ్వా సం. వి. ఆ. స్త్రీ. పేరు, నామము.

ఆహ్వము సం. విశే. (అ. ఆ. అ.) పిలుచునది.

ఆహ్వయత్ సం. శతృ. పిలుచుచున్న.

ఆహ్వయనీయుఁడు సం. విశే. (అ. ఆ. అ.) పిలువఁదగినవాఁడు.

ఆహ్వయమానము సం. విశే. (అ. ఆ. అ.) పిలుచుచున్నది.

ఆహ్వయము సం. వి. అ. పుం. 1. నామము, పేరు. 2. సమాహ్వయము, ప్రాణిద్యూతము (కోడిపందెము, గొఱ్ఱెపందెము, మొ.).

ఆహ్వయిత సం. విశే. (ఋ. త్రి. ఋ.)–ఆహ్వాయకుఁడు.

ఆహ్వయితవ్యుఁడు సం — ఆహ్వయనీయుఁడు.

ఆహ్వానము సం. వి. అ. న. 1. పిలుచుట;పిలుపు. 2. (వ్యవహారమున) పిలుచుటకు సాధనమైన రాజకీయ పత్త్రము.

ఆహ్వానించు సం. స. క్రి. పిలుచు.

మ. కదలంబాఱవు పాఁపపేరులు...వదనాంభో
జము వాడ దా విషము నాహ్వానించుచో
డాయుచోఁ, బదిలుండై కడనేయుచోఁ
దిగుచుచో భక్షించుచో మ్రింగుచోన్.భాగ.
8. 244.

ఆహ్వాయకుఁడు సం. విశే. (అ. యికా. అ.) పిలుచువాఁడు వి. అ. పుం. వార్తాహరుఁడు, దూత.

ఆహ్వాయము సం. వి. అ. పుం. (వ్యవహారమున) వివాదనిర్ణయార్థము రమ్మని అధికారులు ప్రతివాది సాక్షి మున్నగువారికిఁ పంపెడు నాజ్ఞాపత్త్రము.

ఆహ్వాయి సం. విశే.(న్. నీ. న్.)-ఆహ్వాయకుఁడు.

ఆహ్వారకుఁడు సం. విశే. (అ. రికా. అ.) కుటిలుఁడు.

ఇ

ఇ తెలు. ఒకానొక యక్షరము.

ఇ¹ 1. ఇ ఈ ఐలమీఁది కు ను వు క్రియా విభక్తుల యొక్క ఉకారమున కాదేశముగా వచ్చునది.
ఉదా: హరికిన్, కవిని, కవివి, స్త్రీవి, పైకి, చేసిరి, చేసితివి, చేసితిని, చేసితిమి.

2. కొన్నిశబ్దములకు విభక్తి ప్రత్యయములు పరమగునపుడు ఆదేశముగా వచ్చు ఔప విభక్తికవర్ణము. (ఉదా: ఊరియందు, కాలిచేత.)

3. అలుక్సమాసమున 'చేత, తోడ, వలన' ల అంత్యమునకు ఆదేశముగా వచ్చునది.
ఉదా: దొంగవలని భయము, వానితోడి వైరము, వానిచేతి ప్రోపు.

4. ఇ, ఎ.—వర్ణములు కూడునపుడు అనాద్యమైన ధాతూకారమునకు ఆదేశముగా నచ్చునది.
ఉదా: నిగిడి, నిగిడెను

5. ఊష్మరేఫభిన్నమును అసంయుక్తమును అగు హల్లు పరం బగునపుడు వృత్తియందు సర్వనామ మగు 'ఈ' శబ్దమునకు ఆదేశముగా వచ్చునది. (ఉదా: ఇక్కడ, ఇచ్చోట.)

6. ఔపవిభక్తికము లగు 'టి, తి' వర్ణములు పరమగునపుడు ఉకారమునకు ఆదేశముగా వచ్చునది.
ఉదా: అట్టు, అటితికి, నాలుగు, నాలుగిటికి.

7. కొనుధాతు వనుప్రయుక్త మగునపుడు యాంతధాతువులకు నిత్యముగను ఇతర ధాతువులకు వికల్పముగాను వచ్చునది.
ఉదా: చేసికొనెను, వండికొనెను, వండుకొనెను.

8. క్రియలపై భూతంబున వచ్చునది.
ఉదా: కొట్టిరి, కొట్టినవాఁడు, కొట్టినన్.

ఇ² అవ్య. 1. ప్రార్థనంబున మధ్యమపురుష 'ము, ఁడు' వర్ణకములకు విభాషగనుప్రయుక్త మగునది. (ఉదా: చేయుమి, చేయుఁడి.)

2. ప్రశ్నార్థక మగు ఏ' శబ్దమునకు మహన్మహత్వర్థములందు అనుప్రయుక్తమగునది.
ఉదా: ఏఁడి, ఏరి, వేఁడి, వేరి.

ఇ³ ప్ర. 1. ఓయారాదిశబ్దంబులకు మతుబర్థము (కల అనునర్థము) న వచ్చునది.
ఉదా: ఓయారి, కడలి.

2. కొన్ని ధాతువులపై వచ్చుకృత్ప్రత్యయము.
ఉదా: చేయు + ఇ = చేయి. వ్రాయు + ఇ = వ్రాయి. త్రిమ్మరు + ఇ = త్రిమ్మరి.

3. క్త్వార్థమున వచ్చు ప్రత్యయము.
ఉదా: చేసి, కొట్టి.

ఇ సం. వి. ఇ. పుం. మన్మథుఁడు. (దీనికి తెనుఁగున వ్యస్తప్రయోగము లేదు.)

ఇంకఁబాఱు అ. క్రి. (√ఇంకు-స్వార్థమునపాఱు.) (ఇంకు, వట్టిపోవు.)

క. మేరువు దలక్రిందైనను, వారావారంబు లింకఁబాఱిన లోలో, ధారుణి రజమైపోయినఁ, దారాధ్వము బద్ధమైనఁ దప్పక యిత్తున్. భాగ. 8. 595.

చ. ...సంద్రము లింకఁబాఱవే, రగులదే నల్వ గ్రుడ్డుగమి రామున కించుక కీడు గల్గినన్. అచ్చ. రా. అర. 48.

ఇంకటు వి. (క. తు. ఇంగడ-వియోగము, వేర్పాటు.) వియోగమువలని బాధ.

చ. తనియక కమ్ములిచ్చి చవి దాఁకినచొక్కునఁ గన్నువ్రాలఁ జంచునఁ జవి కాటుగాఁ గఱచుచున్నవ చూతజపల్లవంబు గైకొని విహరించు కోకిలము కొమ్మల తియ్యని మోవిమోవి మోహనరుచిఁ బాసి వందు పథికావలి కింకటఁ జేసె నామనిన్. నృసిం. 2. 66.

(దీనికిఁ బ్రయోగాంతరము లేదు. ఇది యింకను విచార్యము.)

ఇంకు—ఇనుకు. అ. క్రి. (క. తు. ఇంగు. త. ఇంచు.)

1. (ద్రవపదార్థములు) నేల మున్నగువానిలో నడఁగు, ఇగురు.

క. మూత్రపురీషాదులు దమ, గాత్రములం దింక వారు గారవ మెసఁగం, బుత్రుం డని సంవర్ధిత, గాత్రునిఁగాఁ జేసి రింతకాలము గూర్మిన్. భార. ఉద్యో. 4. 84.

2. నిర్ద్రవమగు; వట్టిపోవు, ఎండు.

క. ఇంకేమి శ్రుతుల్లఁగల విదె,యింకె నహంకార బంక మెల్లనను ని,శ్శంకత వద్దేవిననియె. ...హరి. పూ. 5. 131.

ఉ. అక్కట కౌరవాన్వయమహార్ణవ మింకెడు నట్లు పుట్టె...భార. ఉద్యో. 4. 54.

గీ. బాడబజ్వాలలట్లు నీపటుశరములు, వార్ధి నింకించునప్పు డిక్ష్వాకుతిలక. ఉ.రా.1.154.

3. కృశించు: క్షీణించు; నశించు.

చ. ఎఱుఁగుదు వేల్పులార వెత నింకకుఁ డింక జయింతు వారలన్. ఉ. రా. 1. 327.

క. రవి గ్రుంకెఁ బంకజాత,చ్ఛవిడొంకెన్ జక్ర వాక చక్రోల్లాసా,రవ మింకె .. శుక. 2. 187.

సీ. అతితీక్ష్ణతర మైనయాశుశుక్షణి తేజ మింగాల తేజమై యింకిపోయెఁ, జండభీషణ మైన జముగదాదండంబు విరు సంతయును బాసి బెండుపడియె. భీమ. 4. 107.

వి. ఇంకుట. (చూ. ఇట్టింకులు.)

జ. ఇంకఁబాఱు, ఇంకుడు, ఇట్టింకులు.

ఇంకుడు వి. (√ఇంకు) ఇంకుట.

విణ. ఇంకినది.

(కృశించినది)

సీ. ఇంకుడుచన్నులు వంకచేతులుఁ గడువల మైన గానుఁగవంటినడుము. హరిశ్చ. 4. 168.

ఇంకువ వి. ఇక్కువ, స్థానము.

సీ. ఇక్కడ గుడితూర్పుదిక్కునఁ బరిగెచెట్టున్నది దానికి నుత్తరమునఁ, బరువేఁడు బరివెంక పడమటివెలపునఁ దొమ్మిదినిధుల మీటి, ధనదుండు దాఁచినధనము పెక్కున్నది గైకొమ్ము నామీఁదఁ గరుణసేయు, చనియెదనని మ్రొక్కి వనిత యేఁగిన రాజు వెఱఁగంది యింకువ వెదకి కాంచి. ద్వా. 5. 294.

ఇంగనము సం. వి. అ. న. 1. చలనము, కదలిక. 2. చాలనము, కదల్చుట, ఆడించుట. 3. జ్ఞానము, ఎఱుక. 4. ఇంగితము, అభిప్రాయము.

ఇంగము సం. విణ. (అ. ఆ. అ.) 1. తిరుగునది- జంగమము. చరము. 2. అచ్చెరువైనది, అద్భుతము. వి. అ. పుం. 1. చలనము, కదలిక. 2. ఇంగితము, అభిప్రాయము. 3. జ్ఞానము, తెలివి. 4. ఆశ్చర్యము.

ఇంగలము వి. (సం. అంగారః. ప్రా. ఇంగాలో.) నిప్పు, అగ్ని.

క. అంగుష్ఠము నిల మోపి ప,తంగునిపైఁ జూపు సాఁచి ధగధగ లర్చి, స్తుంగత నింగులు నాకెడు, నింగలములు నాల్గుదెసల నిడుకొని కడఁకన్. మనుచ. 6. 21.

ఇంగలపుములికి — ఆగ్నేయబాణము. అచ్చ. రా. యు. 215.

ఇంగలపువేల్పు—అగ్నిదేవుఁడు. యయా. 3.94.

ఇంగలాలగుంట—అగ్నికుండము. ఉ. హరి. 4. 120. (వీరేశ. పాఠము.) ఇంగలాలపుట్ట. (వావిళ్ల ప్రతి.)

ఇంగాలము సం. వి. అ. పుం. అంగారము, బొగ్గు. (ఇది అంగారశబ్దభవ మైనప్రాకృతపద మయ్యు సంస్కృత గ్రంథములయందును ఆంధ్రగ్రంథములలో సంస్కృత సమాసమునను వాడఁబడినది.)

శ్లో. ఇంగాలమివాయశః పరే. సం. నైష.1.9.

సీ. అతితీక్ష్ణతర మైనయాశుశుక్షణి తేజ మింగాల తేజమై యింకిపోయె. భీమ. 4. 107.

ఇంగితజ్ఞుఁడు సం. విణ. (అ. ఆ. అ.) పరాభిప్రాయమును గ్రహించువాఁడు.

ఇంగితము సం. విణ. (అ. ఆ. అ.) చలితము, కదలినది. వి. అ. న. 1. చలనము, కదలిక. 2. హృదయమందలి భావమును దెలిపెడిచేష్టావిశేషము. 3. హృదయమందలి భావము, అభిప్రాయము.

ఇంగిలము — ఇంగలము.

గీ. కెరలునాతేనితూపుటింగిలమునందు. అచ్చ. రా. సుం. 147 (ఇది శ. ర. పా.)

గీ. అలరునాతేనితూపుటింగలమునందు. (అనిముద్రితపాఠము.)

ఇంగిలాయి వి. మత్స్యవిశేషము. (గ్రా.)

ఇంగిలించు అ. క్రి. (క. ఇంగడ — పృథక్కుగానుండుట) దాఁగుకొను.

వ....నాళారిం బడిసి వింక తాగిలింపక యింగిలించిన విడుతునే. దశా. 8. 48. (ఇది యింకను విచార్యము)

ఇంగిలికము¹ వి — ఇంగిలీకము¹ (సం. హింగుళమ్.) ఖనిజమగురాగద్రవ్యవిశేషము. (ఇది ఔషధములకుఁ గూడ నుపయోగించును.)

గీ. ప్రాగ్దిశాకాంత నిండుగర్భంబునందు, సూర్యుఁడుదయింపఁ బ్రొద్దులు నొచ్చియుండ, మొదలఁ దీండ్రించు లేఁత క్రొమ్మొల్లకయొండ, నింగి యింగిలికాన నత్యంగమూర్చె. కాశీ. 1. 124.

క. ఇంగిలికము మణిసిలయున్, రంగుగ వైడూర్యరత్న రాజియుఁ దనలో, నం గల త్రిశృంగ నగమున, సంగడి శోభిల్లు యతు సాధ్యపురంబుల్. వరాహ. 10. 149.

ఇంగిలికము² వి. మత్స్యవిశేషము.

ఆ. పరిక మొట్ట రొయ్య పరిగ యింగిలికము, చీరజింపు జెల్ల నారజెల్ల, కుంటముక్కు మొదలుకొని కలవన్నియు, బంటువారికెల్లఁ బంచియిచ్చె. ద్వా. 1. 221.

ఇంగిలీకము¹ — ఇంగిలికము.

సీ. తరుణాంగుళిచ్ఛాయ దంతపుసరికట్టు లింగిలీకపు వింతరంగు లీన. మనుచ. 1. 5.

ఇంగిలీకము² వి. మర్కటవిశేషము.

సీ. కొండముచ్చనఁగను గొండంగి యనఁగ గోలాంగూల మెసఁగును నింగిలీక, మన మర్కటవిశేష మగు. ఆం. భా. 2. 88.

ఇంగిలీకి వి. జంతువిశేషము.

ద్వి. ఇంగిలీకుల లేళ్ల ముంగిసలము ని, జాంగనల్ గొని...పండితా. పర్వ. 348 పా.

ఇంగుదము సం. వి. అ. పుం. గారచెట్టు.

ఇంగుది సం. వి. ఈ. స్త్రీ. గారచెట్టు.

ఇంగులము సం — ఇంగుదము. (విల్యమ్స్.)

ఇంగువ వి. (సం. హింగు) రామఠము, ఒకానొక చెట్టుజిగురు. (దీనిని కూరలు మొదలగువానిలో నుపయోగింతురు.)

ఆ. కటియజీలకఱ్ఱ గటివేము గురుజయిం, గువ ప్రవర్జనీయకోటి యగుట. భార. అను. 3. 189.

ఇంగ్యము సం. విశే. (అ. ఆ. అ.) కదలింపఁదగినది.

ఇంచాతము సం. వి. అ. పుం. రొయ్య. (జలవృశ్చికమని కొందఱు)

ఇంచిమంచి వి. చిఱుదిండి.

గీ. తనకు ననుకూల యగునొక్క దాసితోడ, మాలిమి యొనర్చుకొని యించిమంచి పెట్టి. శుక. 3. 287. (ఇది బ్రౌ. పా.) ఉంచిమంచి పెట్టి. (ముద్రి. పా.)

ఇంచు¹ వి. (సం. ఇక్షుః. ప్రా. ఉచ్ఛూ. పా. ఉచ్ఛు. క. ఇణ — తీపి.) 1. చెఱకు (వ్యు. వి.)

సీ. ముసిఁడి ప్రాఁకునఁ బండ్లు పస మీఱఁ గల్గించి యించున కేల పుట్టించఁడయ్యె. నీలా. 1. 111.

2. ప్రేమము, ప్రణయము.

ఇంచుగీతము — ప్రణయగీతము, వలపుపాట.

సీ. అభ్యాసవశమునఁ బ్రాణేశ్వరునిమీఁదియించుగీతములు వాయించు వీణ. నైష. 1. 74.

(చూ. ఇంచుటలుక, ఇంచుఁబడఁతి.)

అ. క్రి. 1. ఇంపగు, ప్రియమగు, రుచించు.

క. కర్ణుండు రేఁచిపెట్టఁగ; దుర్ణయపరులైన శకుని దుశ్శాసను లీ, నిర్ణయమె మేలనఁగ నీ, కర్ణములకు నించు నెట్లు కార్యవచనముల్. భార. ఉద్యో. 2. 248.

సీ. ఎట్టిది మది కించు నట్టిది వర మిత్తు నడుగుఁడు మీరన్న...వా. రా. 2. 153.

2. అలరు, సంతోషించు.

గీ. వారకామిను లావుణ్యవనముఁ జొచ్చి, మధుర మంజులరవముల మనము లింప, రాగములుదీసి పాడుచు...భా. రా. బాల. 69.

సీ. దైత్యునియత్యుగ్రతపమున కించినకొఱగామి నాయందు నెఱయఁ గలదు. నృసిం. 5. 142.

3. ఒప్పు; అతిశయించు, మించు.

ఉ. ఈవనరాశిమీఁదట శయించినమాధవు గౌరవించి యిం, పావహిలన్ మహీమహిళ యాదటఁ జాఁచినహస్తమో యనం, గా విలసిల్లెడున్ గలితకంకణనాదము లించ రాఘవ, జ్యావరుసేతువు...వాల్మీ. 2. 14. హ. న. 3. 46. (నలపక్షమున.)

చ. ఇరుపుఁబులిలసిరజనిశేషణ లించినవేడ్కతోఁ బరస్పర మెదిరించి కాంచనపుబంతులఁ దచ్చనవాటు లాడఁగాఁ. నైష. 3. 95.

ద్వి. హరభక్తులుప్పొంగ సురలు గలంగఁ,బండితయ్య మతింపఁ బ్రత్యయం బింప...ప్రదక్షిణంబుగను, వడచె ... పండితా. పురా. 92 పా.

స. క్రి. అభిలషించు; ఇంపుగాఁగొను.

క...పులినమ్ముల నించె లీల భూవరుఁడచటఁ. హ. న. 2. 27. (నలపక్షమున)

జ. ఇంచుఁబడఁతి, ఇంచుఁబోఁడి, ఇంచుటలుక, ఇంచువింటిచెంచు, ఇంచువిలు, ఇంచువిలుకాఁడు, ఇంచువిలుతుఁడు, ఇంపితము, ఇంపు, ఇంపెసలారు, ఇంపొందు, ఇంబు, ఇమ్ము.

ఇంచు² అవ. (క. ఇచు, ఇసు. త. ఇక్కు — పూర్వశాసనములు కొన్నిటిలో 'సరియిచ్చువాఁడు, సరిచ్చువాఁడు' ఇత్యాదిస్థలములందు 'ఇంచు' నకు బదులుగా 'ఇచ్చు' కనఁబడుచున్నది. 'అందిచ్చు' అనుచోటఁ గూడ ఈరూపమే కనఁబడుచున్నది. ఈరూపము కర్ణాట ద్రావిడ రూపములకుఁ గూడ చేరికగా నున్నది. ఈ హేతువులచే మొదట నిది 'ఇచ్చు' అను రూపముగా నుండి పిదప 'ఇంచు'గా మాఱియుండు నని యూహ పొడముచున్నది. ఒకప్పుడు ఈ'ఇంచు' లోని పూర్వాక్షరమగు 'ఇం' లోపించి 'చు' వర్ణముమాత్రము మిగులుటయు, అదికొన్ని యెడల 'పు' వర్ణముగా మాఱుటయుఁగూడఁ గలదు.)

సంస్కృతధాత్వాదులకును 'అంగల' మొదలగు తెనుఁగు ధాతువులకును స్వార్థమునందును, అన్నిధాతువులకుఁ బ్రేరణార్థమునను వచ్చు ఆగమము.

ఉదా: భాషించు, ఆవులించు, వ్రాయించు, వచింపించు.

ఇంచు³ వి. (ఇంచుక) ఇంచుకతనము, అల్పత్వము, న్యూనత్వము.

సీ. చికిలిచూపులవాని సిరిమించు దొరయించు దొరయించుకాంచనాంబరమువాని. వసు. 2. 46. (ఇంచు — న్యూనత్వమును, దొరయించు — కలిగించు.)

ఇంచుఁబడఁతి వి. (ఇంచు¹) ప్రియురాలు.

గీ. భానుబింబంబు భేదింపఁ బంతమాడి,యించుఁ బడఁతులమతులు భేదించువారు. కవిక. 2. 182.

ఇంచుఁబోఁడి(ణి) వి. (√ఇంచు¹) చెఱకువలె మనోహర మగుఆఁడుది; ఆఁడుది.

సీ. ఇంచుఁబోఁడిరో విలోకించితే మదభృంగకంపకం బైనయీచంపకంబు. అచలా. 2.78.

ఇంచుక అవ్య. (సం. కించిత్) 1. కొంచెముగా.

ఉ. ఇంచుకయేని పాపమున కెన్నఁడు రోయక యెల్ల వారి బాధించి...భార. ఆది. 6.294.

శా...ఇంచుకయు నేరండు...నైష. 8. 114.

గీ. ఇంచుకేనియు మదిలోన నెంచవు...నీలా. 2. 87.

ఉ ...ఒకయించుక నిల్చితివేని ... హరి. ఉ. 2. 29. (ఒకయించుక — ఇంచుకసేపు.)

చ....ఇంచుకంత నిక్కిన ... ఆము. 5. 116. (ఇంచుకంత — ఇంచుక.) ఆం. భా. 8.74.

(ఆమ్రేడితమున ఇంచుకయించుక, ఇంచుకించుక, ఇంచించుక — అనురూపము లుండును.)

చ...ఇంచుకయించుక...నైష. 2. 58.

వ...ఇంచుకించుక...హర 4. 26.

వ...ఇంచించుక...ఉ. హరిశ్చ. 3. 87. భాగ. 1. 95.

2. కొంచెము, అల్పము; సూక్ష్మము.

ఉ. ఎక్కుడిమాట గొల్లతన మించుకయేనియు లేదు నీయెడఁ. భార. విరా. 1. 281.

క. ...దురితముం,బొరయఁ డొకయించుకయు ...భార. శాం. 296.

ద్వి. కాంచీఝణత్కారఘననితంబములు,నించుక నడుము ... రం. రా. బాల. 46 పా. 20 పం.

క....ఒకయించుక ముల్లయి, నను బాదతలమున నున్న వడవఁగ నగునే. భార. ఆది. 6. 115.

(ఒకయించుక—అత్యల్పము, మిక్కిలిచిన్నది.)

క. పుట్టినకోలెఁ బురశ్రీ, లెట్టివొ యెన్నఁడును జూచి యెఱుఁగనిమాకీ, పట్టున నించుకవడి యీ, పట్టనమున మెలఁగి చూడఁ బట్టదె యనఘా. హరి. పూ. 8. 208. (ఇంచుకవడి – ఇంచుకసేపు. స్వల్పమైన కాలము.)

జ. ఇంచు^{2}, ఇంచుమించు, ఇంచుమించులాడు.

ఇంచేటలుక వి. (√ఇంచే^{1}) ప్రణయకోపము, పొలయలుక.

ఆ. తప్పు గల్గెనేని తార తీర్చి రసజ్ఞు, లస్మదీయకవిత ననుమతింతు, రించుటలుక గలిగెనేఁ దీర్చి ప్రేయసి, నుల్లమున వరింప కోర్తురెట్లు. కవిక. పీఠి. 1. 21.

ఇంచేమించే వి. (√ ఇంచేక – చూ. ఇంచుమించులాడు.)

ఇంచుమించేగా – ఎక్కువతక్కువగా; రమారమి.

ఉదా: ఆపని యించుమించుగా పదిదినములు పట్టును. (బ్రౌ.)

ఇంచేమించేలాడు స. క్రి. (√ ఇంచేమించే.) ఎక్కువతక్కువలాడు; తిరస్కరించు.

ఆ. నలినలీలసంచు నలినలిగావించు, నించుమించులాడు నించుమించు, లేమనగవుఁ జూపు లేమ నగు జూపు, జగ మెఱుంగు దాని జగమెఱుంగు. విజ. వి. 1. 86.

ఇంచేవింటిచెంచే వి. (√ ఇంచే^{1}) ఇక్షుధన్వుఁడు, మన్మథుఁడు.

ఇంచేవిలు(ల్లు) వి. (√ఇంచే^{1}) ఇక్షుధనుస్సు.

ఉ. చక్కెరతిండితత్తడి వెసన్ దుమికించుచుఁ బంక్తికంఠుఁడా, చిక్కితి వంచు నించువిలు చేకొని యెక్కిడి కల్వతూపుచా, లెక్కుడు కిన్కతోఁ దొడిగి యేసి మనోభవుఁ డార్చె. ఉ. రా. 4. 171.

ఇంచేవిలుకాఁడు వి. (ఇంచువిలు + కాఁడు) ఇక్షుధన్వుఁడు, మన్మథుఁడు.

గీ. మొదల మాధైర్యధనమును ముచ్చిలింప, యించువిలుకాఁడు దొంగ మీయింటి కిచ్చె. పి. శకుం. 3. 81.

ఇంచువిలుతు(త్తు)ఁడు వి. (√ ఇంచేవిలు) ఇంచువిలుకాఁడు, మన్మథుఁడు.

ఇంజేటి వి. ఒకజాతి కంద.

తే. ...గొట్టె, చెట్లు నింజేట్లుఁ దుంగముస్తియలు నీఁత, గుంజు మొదలుగఁ దిన దొఱఁకొనియె జనము. కాశ. 3. 151.

ఇంటాతఁడు వి. (√ఇల్లు^{1})–ఇంటియతఁడు (శ. ర.).

ఇంటికాఁపు వి. (√ఇల్లు^{1}) గృహస్థుఁడు.

ఇంటిపట్టు–ఇలుపట్టు (√ఇల్లు^{1}).

(వ్యవ) పట్టుమని పదిదినములు ఇంటిపట్టున నుండలేదు.

సీ. పసుపునిగ్గులు దేఱుపాఁపజన్నిద మొప్పఁ బ్రమథాధిపతి యింటిపట్టెఱింగె. ... గీ. ...ఈ తుషారాద్రికతన. మనుచ. 2. 11. (ఇంటిపట్టెఱింగె–గృహస్థుఁడయ్యెను.)

ఇంటిపాప వి. (√ఇల్లు^{1}) వెలకుఁ గొన్నదాసి (శ. ర.).

ఇంటిపేరు వి. (ఇల్లు^{1}) వంశనామము.

ఇంటిమగఁడు వి. (√ఇల్లు^{1}) పుస్తె కట్టినమగఁడు, యథావిధిగా వివాహము చేసికొన్నవాఁడు. (వ్యతి–ఱంకుమగఁడు.) వేం. పంచ. 1. 598.

ఇంటియ(యా)తఁడు వి. (√ఇల్లు^{1}) భర్త, మగఁడు.

గీ. అట్లు మెలఁగుట యేమిటి కంటిరేని, నింక యెక్కుడిసిగ్గు మాయింటియతని, కాన పుట్టినప మెలఁగుదు. ... శుక. 2. 111.

సీ. కాంతకు మానరతుకుఁ డింటియాతండు సతికి నాఱడి లేనిహితుఁడు వరుఁడు. పి. శకుం. 4. 82.

ఇంటిల్లిపాది వి. (√ఇల్లు^{1}) ఇంటిలో నున్నవారందఱు (శ. ర.).

ఇంటివాఁడు వి. (√ఇల్లు^{1}) గృహస్థు.

సాంబ. మా. 7.

ఇంటివేలుపు – ఇలువేలుపు. వి. (√ఇల్లు^{1}) గృహదేవత, కులదైవము. ద్వా. 11. 15.

ఇంట్రుపడు అ. క్రి. (√ఇంట్రము) సంకటపడు, ఇఱుకుపడు, కదలమెదల నవకాశము లేక యుండు.

గీ. కడఁగి కల్పాదిఁ గ్రమ్మఱఁ గలుగఁజేయఁ, దవక పని గాన నట్లు నొచ్చినజగముల, నోలిఁ

గంజోదరుండు నిజోదరమున,నింట్రు పడ కుండఁగా నిల్పె నెడము లిచ్చి. హరి. ఉ. 9. 144.

ఇంట్రము వి. సమ్మర్దము, ఇఱుకు.

గీ. ఎదురుగా నేఁగుదెంచుచో నింట్రమయ్యెఁ, బెండ్లి యిరువంక చుట్టంపుఁ బెద్దలకును. నైష. 6. 84.

జ. ఇంట్రపడు.

ఇండె వి. (త. ఇండై. క. ఇండె.) పువ్వులదండ; దండ.

ద్వి. ఇండె గట్టెడిది మాయిండెరేకవ్వ. బస. పు. 2. 470 పం.

ద్వి. హాసనాలిగెయ శివయోగి దేవుండు, ఎప్పుడు వ్రేవుల నిండెలు గట్టి,తప్పక మూఁడు సంధ్యల శివుఁ బూన్ప...పండితా. దీక్షా. 80 పా.

ఇండె² వి. ఎముకకీలు (శ. ర.)

(వేశ్యామాత వర్ణనము.)

వ. ...పాడిల్లునుంబోలె వెన్నారగి ముదిరిన మొగలిచెట్టునుంబోలె నేల మోపం జన్ను లుడిగి యొంటనికాఁపుప్రజయుం బోలె నిండెలు దొలంగి. కవిక. 4. 113.

ఇండె³ వి. చీలిక. (వ్రా.)

జ. ఇండెవాఱు.

ఇండెవాఱు అ. క్రి. (√ఇండె³) చీలు, పగులు, బీఁటవోవు. (వ్రా.)

ఇంత న. వి. అవ్య. (సం. ఇయత్. ప్రా. ఇత్తిఅం. క. ఇనితు, ఇనిత్తు. త. ఇనై —చూ. అంత.)

1. ఈకొలఁదిది, ఈపరిమాణము గలది.

(దీనికి బహువచనరూపముకూడఁ గలదు—ఇది సందర్భానుసారముగా ఆధిక్యమును అల్పత్వమును గూడ సూచించును.)

క...మేనకకున్ స,త్పుత్రినయి బొంకు వలుకఁగ, ధాత్రీతలనాథ యింతధర్మేతరమే. భార. ఆది. 4. 97.

ఉ. ఇంతుల నేఁచుపాతక మదింతట నంతటఁ బోదు...వసు. 4. 28.

ఉ. ఇంతలు కన్నులుండఁ దెరు వెవ్వరి వేఁడెదు భూసురేంద్ర...మనుచ. 2. 41.

ఉ. పాండవకౌరవుల్ గలసి పాలును నీరును బోలె నెమ్మిమై,నుండఁగ దుష్టచేష్టల సుయోధనుఁ డింతలు సేసె నాతఁ డొ, క్కండ కులక్షయంబునకుఁ గారణమండ్రు... భార. ఉద్యో. 3. 47.

చ. ఇది దగ దంచు నడ్డపడునింతకు నేరక సభ్యు లందఱున్, మది మది నున్న యట్టి యెడ... భార. ఉద్యో. 1. 348. (శ. ర. చి. ని. పాఠము-'మఱగొన్న' ముద్రి. అడ్డుపడునింతకున్—అడ్డుపడుటమాత్రమునకైనను.)

క. దైవికమున నొక నేరమి, గావించిన నిట్లు విడువఁగాఁదగ వగునే, సేవకుని నమ్ము మునులా, రా వలదా యింతకనికరంబైన మదిన్. వరాహ. 10. 43.

క. అని దనుజు లూరకున్నం,గనుఁగొని నవ్వుచును శౌరి ఘను లిట మీరిం, తన యల్గ నేల గైకొనుఁ,డని ఫణము లొసంగి పుచ్చ మానె సురలతోన్. దశా. 2. 192.

2. ఈసమయము, ఇప్పుడు.

చ. ...ఉమ్మలికమ్మున గొంతి యింతకున్, బడుగయి పాలలోఁ బడిన బల్లి విధంబున నుండ కుండునే. భార. ఉద్యో. 3. 135. (ఇంత కున్ — ఈపాటికి.)

గీ. అనుపమాకారుఁ డవికారుఁ డట్టిపట్టి బ్రదికె నే నింతకును నింతబంటు గండె. హరి. ఉ. 8. 202. (ఇంతకును — ఈపాటికి,ఇప్పటికి.)

క. ఏ నెఱిఁగిన బ్రదుకేగద, యీనడవడి యెట్లు గలిగె నింతటిలో...శుక. 3. 265. (ఇంత టిలోన్ — ఈస్వల్పకాలములో.)

గీ. ఇత్తెఱంగున మనవెట్టి యింటిమీఁది, కాశినైనను నిముఁ జూచుకాశినైన, నింతలో వచ్చె నేని నీ వింట లేమి, కేమనుచు బొంకఁ గలవు పూర్ణేందువదన. శుక. 1. 143. (ఇంతలో — ఈమధ్యమున, ఈనడుమను.)

క. కానఁ దటిచ్చల మగు రా,జ్యానందము మఱగి యింద్రియారాముఁడనై,పో నింత నుండి పరలో,కానందంబునకె యత్న మాపాదింతున్, ఆము. 2. 81. (ఇంత నుండి — ఇప్పటినుండి, ఇది మొదలుకొని.)

3. ఇదమర్థకము, ఇది అనునర్థము నిచ్చును.

గీ. నృప కృతార్థుండ నైతి నా కింతకంటె, నర్థనీయంబు మఱియొద్ది యనుచు...ఆము. 3. 88. (ఇంతకంటె – దీనికంటె.)

4. ఈసర్వము, ఇది యంతయు.

తరువోజ...ఇంతకు నింతయు నెఱుఁగరె జనులు ...భార. ఆది. 5. 28.

క. ఇంతకు మూలము తృష్ణా, తంతులతయ వత్స వినుము దానికి నడరం, గాంతా జనంబు తొలుప్రాఁకింత యెఱిఁగి తృష్ణఁ దొఱఁగు టచ్చు విముక్తిన్. భార. శాం. 4. 293.

అవ్య. 1. అధికముగా, ఎక్కువగా.

గీ. ...ఆకోడియలను బట్టి, గట్టిచేసెద నిఁక నింత కసర వలవ,దు...నీలా. 2. 62.

2. ఇంచుక, కొంచెము.

రగడ... నెఁసులు పల్క నింతయున్ ... వసు. 3. 149.

సీ. ...ఆకురాలువుగండ్ల నానెడునాస నింతడు గూఁది బం కంటి యంగలార్చి. ఆము. 5. 117.

ద్రు. (రూ. ఇఁతటన్.) 1. ఇచ్చట, ఇక్కడ. (ఈయర్థమున అంతశబ్దముతోఁ గలిసియే వచ్చును. ఇంతటనంతటన్, ఇంతటంతటన్, ఇంతంతటన్, ఇంతనునంతన్, ఇంతనంతన్, ఇంతంతన్ – అనతిదూరమున, సమీపమున, సులభముగా, సులువుగా.)

చ. ఎఱుఁగవె నీవు ప్రాంతమున నింతటనంతట నున్కి. నైష. 1. 104.

క. తలవరులు వచ్చి ధరణీ, తలవరులు ప్రధానులును హితజనులుఁ దగువా, రలు నింతటంతటం బం, కలఁజేతు లిడికొని యుండఁగా నృపుప్రోలన్. సారంగ. 3. 200.

మ. ...అంతరిక్షగతులై యింతంతటం గానరాక నిగూఢాకృతి నున్న దేవతలు....నైష. 4. 117.

క. నెఱసి తమ మెల్ల యెడఁ గ్రిక్కిఱిసిన మఱి పాసి నిలిచి రింతనునంతన్. భార. విరా. 3. 195.

వ. వృకోదరుం డతనికి నింతనంత నుండి. భార. ఆశ్ర. 1. 18.

సీ. అమ్మహాత్ములు దన్ను నాత్మల నాదరింపంగఁ దా నత్యంతభక్తిఁ బ్రణతుఁ, డై పరమైకాంతు లగువారి కింతంత నిలిచి దుష్కరతపోనిష్ఠఁ బూని. భార. శాం. 6. 377.

ఇంతట నంతటన్ – న. క్రి: అవ్య. సులభముగా, సులువుగా.

ఉ. ఇంతుల నేఁచుపాతక మ దింతట నంతటఁ బోదు...వసు. 4. 28.

2. ఇంక, ఈమీఁదట.

వ. ...నాఁడునాఁటికి నగుచున్నట్లు కిటకిటనగుచున్న దింత నియ్యింతియొరవు మాన్చి యింగితం బెఱుకపఱచుకొని చింతావనోదంబు చేయకున్నం బ్రమాదంబు. ఆము. 5. 55.

వ. అమ్మణిస్తంభుని నేకాంతంబునకుం దోడ్కొని పోయి యతనిచేతఁ దొల్లిటితత్కోపకారణంబును నటమునుపటి హాస్యవాక్యంబులను జెప్పించుకొని వచ్చి సుముఖాసత్తిం జూచి యింత నీవేమని చెప్పెదొ చెప్పుమనుటయు. కళా. 4. 156.

ఇంతంతగానితమి – అపరిమితమైనతమి. సారంగ. 2. 39.

ఇంతంతగాదు – మిక్కిలియెక్కువ, వేమన. 2. 176.

ఇంతనాఁడు – చిన్ననాఁడు.

క. ఏ నింతనాఁటనుండియు, మానవతులలోన మిగుల మానవతినినై, యీనాఁటికిఁ గడచితిని...శుక. 1. 50.

ఇంతింతలు – 1. అత్యల్పములు, మిక్కిలి తక్కువవి.

క. పలకయు వాలును నింతిం, తలు దునియలు సేసె బాణతతిఁ బాండవుఁడు. భార. విరా. 5. 168.

శా. ....నాతపము పెంపుల్ చూడ నింతింతలే. ప్రబోధ. 2. 22.

2. అల్పఖండములు, తుత్తునియలు.

ఉ. అంతటఁ బోక విప్రుఁడు లయాంతకుఁడై వడి
నగ్ని చాపమిం,తింతలు చేసి. రుక్మాం. 5.26.

ఉ. ...లోహతురంగమంబు నిం,తింతలు చేసి
వైచి...రాజ. చ. 2. 83.

ఇంతలింతలు — అత్యల్పములు,మిక్కిలిచిన్నవి.

సీ. ...దుస్ససేను, తను వింతలింతలు తునియలై
చెదరి రూపఱియున్నఁ గని యుడు కాఁబుఁ
గాక. భార. ఉద్యో. 3. 117.

జ. ఇంతదనుక, ఇంతదాఁక,ఇంతపట్టు,ఇంతియ,
ఇందనుక, ఇందఱు, ఇందాఁక.

ఇంతదనుక — ఇందనుక, ఇందాఁక. అవ్య. ద్రు. (√ఇంత.) ఇంతవఱకు, ఇంతపర్యంతము.

ఇంతదాఁక — ఇంతదనుక.

ఇంతపట్టు వి. (√ఇంత) 1. ఈమాత్రము.

చ. అతులితవిష్ణుశక్తి సముపాహితమూర్తివి
గమ్ము లెమ్ము సం,తతభుజశక్తి నిట్టియవ
ధాన మొనర్పఁగ నీవకాని యీ,క్షితి
నితరుండు లేఁ డధిపకీర్తియుఁ బుణ్యముఁ
జేరు నిన్ను నూ,ర్జితగుణ యింతపట్టు తగఁ
జేయుము గావుము లోకమంతయున్.
భార. అర. 4. 887.

2. ఇదియంతయు, సర్వము.

గీ. ఇప్పుడీసభఁ బుట్టినయింతపట్టు, మీకుఁ
దెల్లంబు గాదె యీ మేదినీవి,భుండు దా
నేమిటికిని ముఖ్యుండగాను, దప్పుతనదెస
లేదని చెప్పివిడిచె...భార. ఉద్యో. 4. 7.

3. ఇంతకాలము.

గీ. ఇట్టి నీవు చుట్టమ వయి యింతపట్టు,వారిలో
నున్నవాఁడవు వారిజాక్ష. హరి. పూ. 7.
233.

ఇంతి వి. (సం. స్త్రీ. ప్రా. ఇత్థిఆ, ఇత్థీ.) 1. ఆఁడుది, స్త్రీ.

ఉ. ఇంతుల నేఁచుపాతక మ దింతట నంతటఁ
బోదు...వసు. 4. 28.

2. భార్య, ఇల్లాలు.

సీ. కా నింతినై యుండఁగా నొరు వర్ధించి
హరి వేఁడె లక్ష్మిమాహాత్మ్య మెంత కు.
సం. 7. 958.

ఇంతియ(తె) వ. (√ఇంత) ఇంతయె, ఇంతమాత్రము.

మ. ...పెక్కండ్ర కిం,తియ కాలం బగునట్టె
నీమనము శాంతిం బొందఁగా నేర్చునే. భాం.
ఉద్యో. 4. 47.

ఉ. నిన్నటిబాల వింతె తరుణీమణి యెన్నఁడు
నేర్చినావె యీ,చిన్నెలు వన్నెలాఁడి ...
ఇందు. 3. 5.

ఉ. ...కూలఁగాఁ, గారణ ముంటఁ జేసి చెడు
కార్యముఁ జేసితి వింత యెమ్మెయిన్.
దశా. 1. 295.

ఇంద(ము) అవ్య. (త. ఇంద.) 'ఇదిగో పుచ్చుకొమ్ము' అని భావమును దెలుపును.

ఆ. అట్లు నేదదేటి యరవిందనాభుండు, సత్య
భామఁ జూచి చంద్రవదన,శార్ఙ్గ మింద నీవు
సమరంబె కోరుదు, నవసరంబు వచ్చె
ననుచు నిచ్చె. ఉ. హరి. 1. 155.

గీ. బొమ్మపొత్తిక లడిగితి కొమ్మ యింద,మనుచు
నిచ్చెఁదాఁ దెచ్చినయంబరములు. భార.
విరా. 5. 304.

ఇందనుక — ఇంతదనుక.

చ. ...మౌనికులావతంస యిం,పడరఁగ మార్ద
వంబు నెల వయ్యెడునీచరణంబు లొత్తెదన్,
బడలినవార లిందనుకఁ బాదులు ద్రవ్వియుఁ
గారె మెత్తియున్. విప్ర. 3. 84.

ఇందఱు వ. బ. (ఇంతశబ్దమునకు మహన్మహత్యర్థక బహువచనరూపము.) 1. ఇంతమంది.

(వ్యవ) సభకు ఇందఱు ఎప్పుడును రాలేదు.

ఉ. ఇందఱుఁ జూడఁగా...భార. విరా.2.142.

2. వీరందఱు. (ఈయర్థమునఁ బ్రాయికము
గా సముచ్చయముతోఁ గూడి యుండును.)

క. ...నీ,కొడు కని యీతని నెంతయు, నెడ
మడుగుగఁ జూపఁ దెత్తె యిందఱు నగఁ
గాన్. భార. ఆది. 4. 100

క. ఇమ్ముద్దియ నర్జునునకు,నిమ్మని బంధు
జనుల కిందఱకుఁ గడున్. సమ్మతము ...
భార. విరా. 5. 859.

ఇందలి విశే. (√ఇందు²) ఇందున్న. (చూ. అందలి)
ఉదా: ఇందలివారు మొ.

ఇందాఁక — ఇంతదనుక.

క. ఇందాఁక విశ్రమించితి, మిందు నినుం దడవి
కంటి మిప్పు డిచట... భార. శల్య. 2. 66.

గీ. ప్రియము మీఱంగ విటకంటకియును దేవ,
దేవియును మిమ్ముఁ దోడ్కొని తెమ్మటంచు,
నన్నుఁ బంపిరి తాము నిందాఁక వెలిచి,
వచ్చి నా రింక సరగఁ బోవలయు మీరు.
విప్ర. 4. 81.

ఇంది నం. వి. ఇ. ఈ. స్త్రీ. లక్ష్మి.

ఇందిందిరము నం. వి. అ. పుం. తుమ్మెద.

ఇందిర నం. వి. అ. స్త్రీ. లక్ష్మి.

ఇందిరామందిరము నం. వి. అ. న. 1. పద్మము. 2. లక్ష్మికి మందిరమువంటివాఁడు–విష్ణువు.

ఇందివరము నం – ఇందీవరము.

ఇందీవరము నం. వి. అ. న. నల్లకలువ.

ఇందీవరి నం. వి. ఈ. స్త్రీ. పిల్లపీఁచర (వృ.వి.)

ఇందీవరిణి నం. వి. ఈ. స్త్రీ. 1. నల్లకలువలగుంపు 2. నల్లకలువతీఁగ.

ఇందు¹ అ. క్రి. 1. భక్షితద్రవ్యములు లోపల ఇముడు; అణఁగియుండు.

చ. ...కుక్కుటనాట్య మిందునే. వేం. పంచ.
1. 247.

ఉ. ఇందలియామునేఁ బొదలునేనుఁగు నెక్కు
మదిం జెలఁగుచున్. యయా. 4 155.

(ఇందనియాము – పైకుబికినమదము.)

2. రుచించు, ఇష్టమగు.

ఉ. కంటికి నిద్ర వచ్చునె సుఖం బగునే రతికేళి
జిహ్వకున్, వంటక మిందునే యితరవైభవ
ముల్ పదివేలు మానసం, బంటునె మాను
షంబు గలయట్టి మనుష్యున కెన్నఁ డేని
యున్, గంటకుఁ డైనశాత్రవుఁ డొకండు
తనంతటివాఁడు గల్గినన్. కాశీ. 1. 108.

ఇందు² (చూ. అందు¹) అవ్య. ద్రు. (త. ఇదిల్.) 1. దీనియందు; వీనియందు; ఈమెయందు; వీరియందు.

సీ. ఇక్కన్య యతిశాల యిం దుద్భవం బగు
దౌహిత్రలాభంబు దలఁగ నెట్లు. భార.
ఆది. 6. 248.

క.... ఇందు వాను లరయఁగ వలయున్. ఆము.
3. 48.

2. ఇక్కడ.

ఆ. పల యెఱుక లేనియితరులయట్ల నీ,వెఱుఁగ
ననుచుఁ బలికె దెఱిఁగియెఱిఁగి,యేన కాని
దీని నెఱుఁగ రిం దొరు లని, తప్పుఁ బలుక
నగునె ధార్మికులకు. భార. ఆది. 4. 78.

క. ఇందుఁ గలఁ డందు లేఁ డని, సందేహము
వలదు చక్రి సర్వోపగతుం,డు... భాగ. 7.
275.

3. ఈలోకమున.

తరువోజ... ప నిందు ధృతిఁబతియిష్టంబు దీర్పవ
కాన, నరిగెదఁ బతితోడ నన్యలోకంబునం
దైనఁ బ్రీతి సేయఁగఁ గాంతు ననియు.
భార. ఆది. 5. 145.

మ.... ఈకృష్ణకథాసుధారసము సంప్రీతాత్ము
లై భక్తిఁ గ్రో,లినపుణ్యాత్ములు గాంతు
రిందు సుఖముల్ నిర్ధూతసర్వాఘులై,
యనయంబున్ దుదిఁ గాంతు రచ్యుతపదం
బైనట్టికైవల్యమున్. భాగ. 10. ఉ. 1886.

5. ఇది, ఇవి అను యర్థముల నిచ్చును.

(ఈయర్థమందు విభక్తిప్రత్యయము పర మగునపుడు ద్రుతము లోపించును. ద్వితీయాది విభక్తులందే ప్రయోగములు కనఁబడుచున్నవి.)

క. కావున మన మెదురుకొనం, గావలయు
సమస్తసైనికవ్రాతముతో,నీ విందుకుఁ
దగు యత్నము, గావింపుము వెసఁ బ్రభాత
కాలంబునకున్. జై. భా. 5. 164.

చ... ఇందుకై కవలకు. ఆము. 6. 28.

చ. వివిధములైన యశ్వములు వేలతరంబులు
నీరుద్రావుచు,న్నవియునుఁ బోవుచున్న
వియు నైనవి యారయ నిందులోపలన్
పవవహాయంబు వచ్చుట కనంబడదు... జై.
భా. 2. 16.

జ. ఇందలి, ఇందుల.

ఇందు^{3} — ఇందుగు.

(చిల్లగింజ)

సీ. ఇందు గిసినరీతి నించుకించుక చేరి గిలు
కాడుఁ దల్లిపైఁ గలపసిండి. పాండు, 3. 16.

ఇందుఁడు సం. వి. ఉ. పుం. చంద్రుఁడు.

ఇందుకము సం. వి. అ. పుం. అశ్మంతకము (వృ.వి.)

ఇందుకలి(ళి)క సం. వి. అ. స్త్రీ. 1. చంద్రకళ. 2. కేతకి, మొగలి (వృ. వి.)

ఇందుకాంత సం. వి. ఆ. స్త్రీ. 1. రాత్రి. 2. మొగలి (వృ. వి.)

ఇందుకాంతము సం. వి. అ. పుం. చంద్రకాంతమణి.

ఇందుక్షయము సం. వి. అ. పుం. 1. చంద్రునిక్షీణదశ. 2. అమావాస్య.

ఇందుగ — ఇందుగు.

సీ...ఇందుగ యనఁ జిల్ల, యనఁ గతకం బగు. ఆం. భా. 2. 63.

ఇందుగు - ఇందుగ, ఇందువు, ఇందు^{3}. వి. 1. కతకము, చిల్ల (వృ.వి.)

గీ. అందుగులు గేదఁగులు మఱ్ఱు లిందుగులును,
మోదుగులు దాసనంబులు మొదలు గలుగు,
మ్రాఁకులకు... అచ్చ. రా. సుం. 25.

2. చిల్లగింజ. (చూ. ఇందువు.)

ఇందుపుష్పిక సం. వి. ఇ. ఆ. స్త్రీ. 1. కలికారి మొక్క. 2. జాంగలి, దూలగొండి (వృ.వి.)

ఇందుప్పు వి. (ఇందు — సం. సింధుః? + ఉప్పు) సైంధవలవణము.

సీ....ఇందు ప్పనంగ, నడరు సైంధవలవణము. ఆం. భా. 2.249.

ఇందుభము సం. వి. అ. న. 1. కర్కటరాశి. 2. మృగశీర్షనక్షత్రము.

ఇందుమణి సం. వి. ఇ. పుం. 1. చంద్రకాంతమణి. 2. ముత్తెము.

ఇందుమతి సం. వి. ఈ. స్త్రీ. 1. పున్నమ. 2. అజమహారాజు భార్య.

ఇందుమౌళి(లి) సం. వి. ఇ. పుం. నెలతాల్పు, శివుఁడు.

ఇందురేఖ సం — ఇందులేఖ.

ఇందుల - ఇందు^{2} 1. ఇందలి, దీనియందున్న. (చూ. అందుల.)

సీ. ...బకుండనురక్కసుం డుండువాఁ డక్కజముగ, నిందులకాఁపుల నందఱఁ దొల్లి యుల్వరుస మ్రింగుచునున్న...భార. ఆది. 6.264.

క. ఇందులతాత్పర్యము నీ, డెందము నొందించి. ...భార. శాం. 5.17.

2. ఇచ్చోటు, ఇక్కడ.

క. వీనికి మార్కొనఁ జాలెడు, దానికిఁదగువాని ధర్మతనయునిపురిలో, నానానియుద్ధలంపటు, నే నొక్కనిఁ గంటి నిప్పు డిందుల నతఁడున్. క. మనబానసీఁడు... భార. విరా. 2.9,10.

క. ఎందుండి వచ్చితిందుల, కెందుల కేఁగెదు మహామునీశ్వర...భార. ఆది. 4.231.

ఉ. ఎయ్యది జన్మభూమి కుల మెయ్యది యెయ్యది యున్నచోటు పే, రెయ్యది మీర లిందులకు నిప్పుడు వచ్చినదానికిం గతం, బెయ్యది...భార. విరా. 1.190.

3. ఇదంశబ్దార్థకము. (దీనికిఁ బ్రథమావిభక్తి యందుఁ బ్రయోగము కనఁబడదు.)

చ. ఎనయఁగ నీకు నెద్ది ప్రియ మిందులలో ననినన్ బురోధసుం, డు...జై. భా. 5. 133.

(ఇందులలోన్ - వీనిలో.)

వ. ఇందులకుఁ బొందుపడు ప్రత్యుత్తరంబుల వీనిఁ గెలఁకిన...ఆము. 6.36. (ఇందులకున్ - వీనికి.)

ఇందులేఖ సం. వి. ఆ. స్త్రీ. 1. చంద్రకళ. 2. సోమలత.

ఇందులోహకము సం - ఇందులోహము.

ఇందు(లో)హము సం. వి. అ. న. వెండి.

ఇందువదన సం. వి. ఆ. స్త్రీ. - చంద్రముఖ - స్త్రీ.

ఇందువల్లి సం. వి. ఇ. ఈ. స్త్రీ. సోమలత.

ఇందువారము సం. వి. అ. పుం. సోమవారము.

ఇందువు - ఇందుగు. వి. 1. చిల్లచెట్టు.

ఉ. ఇందువుగింజచే నుదక మెంతయు శీఘ్రము గం బ్రసన్నతన్, బొందువిధంబువన్... శివయో. ఉ. 2. (శ.ర.)

2. చిల్లగింజ.

సీ.....నీళ్లకలఁక నిందువు రాచి తెలుచుభంగి. వా. రా. 3.32.

ఇందువు సం. వి. ఉ. పుం. 1. ఇందుఁడు. చంద్రుఁడు. 2. మృగశీర్షనక్షత్రము. 3. (గణిత) ఒకటి అనుసంఖ్య. 4. హారతి కర్పూరము.

ఇందువ్రతము సం. వి. అ. న. చాంద్రాయణ వ్రతము, చంద్రకళలయొక్క క్షయవృద్ధుల ననుసరించి దినమున కొక్కొక్కకబళము చొప్పున తగ్గించియు హెచ్చించియు భుజించుచు చేయునొకానొకవ్రతము.

ఇందూరము న. వి. అ. పుం. ఎలుక.

ఇంద్రకము సం. వి. అ. న. సభాగృహము.

ఇంద్రకీలము సం. వి. అ. పుం. అర్జునుఁడు తపస్సు చేసినయొకానొక పర్వతము.

ఇంద్రకూటము సం. వి. అ. పుం. ఒకానొక పర్వతము.

ఇంద్రకృష్టము సం. విశే. (అ. ఆ. అ.) మనుష్య ప్రయత్నము లేకయే వర్షజలము సమృద్ధముగా నుండుటచేఁ బండునది. (ధాన్యము)

ఇంద్రకోశము సం. వి. అ. పుం. 1. మంచె. 2. నాగదంతము, గోడకుఁ గొట్టుపాగాకొయ్య. 3. ఇంటిముంజూరు.

ఇంద్రగోపము సం. వి. అ. పుం. ఆరుద్ర పురుగు. (ఇట్లే ఇంద్రగోపకము.)

ఇంద్రచాపము సం. వి. అ. పుం. ఇంద్రధనుస్సు, మేఘమునఁ జిత్రవర్ణములతో ధనురాకారముగాఁ గనఁబడుసూర్యకిరణసముదాయము.

ఇంద్రచ్ఛందస్సు సం. వి. స్. న. వేయిపేటలు గల హారము.

ఇంద్రజాలము సం. వి. అ. న. 1. కనుకట్టువిద్య; మంత్రౌషధాదులచేత నొకవిధ మగు పదార్థమును మఱియొక విధముగాఁ జూపెడివిద్య; మాయ. 2. కనుఁబ్రాముట, మోసపుచ్చుట.

ఇంద్రజాలి సం. విశే. (న్. నీ. న్.) ఇంద్రజాలికుఁడు.

ఇంద్రజాలికుఁడు సం. విశే. (అ. ఆ. అ.) కనుకట్టువాఁడు, ఇంద్రజాలము చేయువాఁడు.

ఇంద్రజి సం — ఇంద్రజిత్తు. భార. అర. 7.120.

ఇంద్రజితుఁడు సం — ఇంద్రజిత్తు. భా. రా. సుం. 419.

ఇంద్రజిత్తు(త్తుఁడు) సం. వి. త్. పుం-ఇంద్రుని జయించినవాఁడు - మేఘనాదుఁడు. మొ.రా. యు. 2.3.

ఇంద్రతూలకము సం. వి. అ. న. గాలికి ఆకాశమున నెగురుచున్న దూదికణము (త్రి. ని.)

ఇంద్రదారువు సం. వి. ఉ. పుం. దేవదారువృక్షము.

ఇంద్రద్రువు సం. వి. ఉ. పుం. 1. అర్జునము, ఏఱుమద్ది (వృ.వి.) 2. కుటజము, కొండమల్లె (వృ.వి.) (ఇట్లేఇంద్రద్రుమము, ఇంద్రవృక్షము.)

ఇంద్రధనుస్సు(వు) సం. వి. స్. న - ఇంద్రచాపము.

ఇంద్రధ్వజము సం. వి. అ. పుం. భాద్రపదశుక్లద్వాదశియందు రాజు తన రాజ్యమందు సస్యవృద్ధికర మగువాన కురియుటకై ఇంద్రప్రీతిగా నెత్తునట్టిధ్వజవిశేషము.

ఇంద్రనక్షత్రము సం. వి. అ. న. జ్యేష్ఠ.

ఇంద్రనీలము సం. వి. అ. పుం. నీలమణి.

సం. వి. 2 వస్త్రవిశేషము.

ద్వి. ఇంద్రనీలంబు మహేంద్ర భూషణము... మానితవస్త్రవితానముల్ ...బస పు 3. 57 పం.

ఇంద్రపుష్పి సం. వి. ఈ. స్త్రీ. దూలగొండి. (వృ.వి.).

ఇంద్రప్రస్థము సం. వి. అ. న. యమునాతీరమున నున్న యొకానొకపట్టనము.

ఇంద్రభేషజము సం. వి. అ. న. సొంటి.

ఇంద్రము సం. వి. అ. పుం. 1. కుటజము, కొండమల్లె (వృ.వి.) భారతవర్షమునందలియొకానొక ఉపద్వీపము. 3. అధిపతి; శ్రేష్ఠము. (చూ. ఇంద్రుఁడు. 4.)

ఇంద్రయవము సం. వి. అ. పుం. న. కొండమల్లెవిత్తు, కొడిసెవిత్తు.

ఇంద్రలుప్తకము సం – ఇంద్రలుప్తము.

ఇంద్రలుప్తము సం. వి. అ. న. ఒకానొకరోగము, బట్టతల. (దీనిచే తలవెండ్రుక లూడిపోవును.)

ఇంద్రలోకము సం. వి. అ. పుం. స్వర్గము.

ఇంద్రవంశ సం. వి. అ. స్త్రీ. ఒకానొకవృత్తము. (ఇందు ప్రతిపాదమునకుఁ బండ్రెం డక్షరము లుండును.)

ఇంద్రవజ్ర సం. వి. అ. స్త్రీ. ఒకానొకవృత్తము. (ఇందు ప్రతిపాదములోను పదునొకం డక్షరము లుండును.)

ఇంద్రవల్లి సం. వి. ఇ. ఈ. స్త్రీ. 1. ఇంద్రవారుణీలత, పెద్దపాఁపర (వృ.వి.) 2. పారిజాతలత, పారిభద్రము (వృ.వి.)

ఇంద్రవస్తి సం. వి. ఇ. పుం. కాలిపిక్క,

ఇంద్రవారుణి సం. వి. ఈ. స్త్రీ. పెద్దపాఁపర (వృ.వి.)

ఇంద్రశత్రువు సం. వి. ఉ. పుం. 1. వృత్రాసురుఁడు 2. ఇంద్రునిశత్రువు

ఇంద్రశలభము సం. వి. అ. పుం. ఆరుద్ర పురుగు.

ఇంద్రసుర సం. వి. అ. స్త్రీ. పెద్దపాఁపర (వృ.వి)

ఇంద్రసురసము సం. వి. అ. పుం. వావిలి. (వృ.వి.)

ఇంద్రాగ్ని సం. వి. ఇ. పుం – మేఘములవలనఁ గలుగునిప్పు – విద్యుదగ్ని, మెఱపు.

ఇంద్రాణి సం. వి. ఈ. స్త్రీ. 1 – ఇంద్రునిపత్ని – శచీదేవి. 2. దుర్గాభేదము, సప్తమాతలలో నొకతె. 3. పెద్దయేలకి (వృ.వి.) నల్లవావిలి (వృ.వి.)

ఇంద్రాయుధ సం. వి. అ. స్త్రీ. ఒకజాతిజలగ. (దీనిశరీరముపై ఇంద్రధనుస్సురంగులవంటి రంగు లుండును.)

ఇంద్రాయుధము సం. వి. అ. న. 1. వజ్రాయుధము. 2. ఇంద్రధనుస్సు, రతనపువిల్లు.

ఇంద్రారి సం. ఇ. వి. పుం. వేల్పుదాయ, అసురుఁడు.

ఇంద్రావరజుఁడు సం. వి. అ. పుం. ఉపేంద్రుఁడు, విష్ణువు. (ఇతఁడువామనావతారమున నింద్రుని తమ్ముఁడయ్యెను.)

ఇంద్రాశనము సం. వి. అ. పుం. 1. భంగ, గంజాయి (వృ.వి.) 2. గుంజాలత, గురివెంద (వృ వి.)

ఇంద్రియగోచరము సం. వి. అ. పుం – ఇంద్రియములకు గోచరించునది – శబ్దస్పర్శరూపాదికము.

ఇంద్రియగ్రామము సం. వి. అ. పుం. ఇంద్రియసముదాయము.

ఇంద్రియజ్ఞానము సం. వి. అ. న. ప్రత్యక్షజ్ఞానము.

ఇంద్రియనిగ్రహము సం. వి. అ. పుం. ఇంద్రియములను విచ్చలవిడిగా విషయములందు ప్రవర్తింపనీయక వశపఱుచుకొనుట.

ఇంద్రియబోధనము సం. విశే. (అ. ఈ. అ.) ఇంద్రియముల కుద్రేకము కలిగించునది, ఇంద్రియములను రేఁపుట.

ఇంద్రియము సం. వి. అ. న. 1. త్వగాది. (ఇవి పది – త్వక్కు, చక్షువు, శ్రోత్రము, జిహ్వా, ఘ్రాణము – ఇవిజ్ఞానేంద్రియములు. వాక్కు, పాణి, పాదము, పాయువు, ఉపస్థము-ఇవి కర్మేంద్రియములు. మనస్సుతోఁ గూడ ఏకాదశేంద్రియము లగును.) 2. రేతస్సు. 3. అయిదు అనుసంఖ్య.

ఇంద్రియసన్నికర్షము సం. వి. అ. పుం – ఇంద్రియములకు తమతమ విషయములతోడి సంబంధము, ప్రత్యక్షజనక మగువ్యాపారము.

ఇంద్రియారాముఁడు సం. విశే. (అ. ఆ. అ.) ఇంద్రియార్థముల ననుభవించుటయందు ఆసక్తి కలవాఁడు, విషయలోలుఁడు.

ఇంద్రియార్థము సం. వి. అ. పుం. శబ్దాదివిషయము. (ఇవి ఐదు-శబ్దము, స్పర్శము, రూపము, రసము, గంధము.)

ఇంద్రుఁడు సం. వి. అ. పుం – ఐశ్వర్యము గలవాఁడు–1. సురపతి, వాసవుఁడు. 2 ద్వాదశాదిత్యులలో నొకఁడు. 3. పరమేశ్వరుఁడు. 4. సమాసమునం దుత్తరపద మైనపుడు మహాదమహాద్యావముల ననుసరించి 'ఇంద్రుఁడు, ఇంద్రము' అనురూపములతో నుండి 'అధిపతి, శ్రేష్ఠుఁడు, శ్రేష్ఠము' అనునర్థముల నిచ్చును. (ఉదా: నరేంద్రుఁడు, మృగేంద్రము, యోగీంద్రుఁడు, కపీంద్రము, మొ.)

ఇంద్రోత్సవము సం. వి. అ. పుం. ఇంద్రునిగూర్చి రాజులు మొదలగువారు ఏఁటేటఁ జేయు నుత్సవ విశేషము.

ఇంధకుఁడు సం. విశే. (అ. ధికా. అ.) కాల్చువాఁడు.

ఇంధనము సం. విశే. (అ. ఈ. అ.) రగుల్చునది, వెలిఁగించునది. వి.అ.న. 1. రగుల్చుట, వెలిఁగించుట. 2. వంటకట్టియ.

ఇంధనీయము సం – ఇంధ్యము.

ఇంధము సం. విశే. (అ. అ. అ.) 1. రగుల్చునది, వెలిఁగించునది. 2. రగులునది, వెలుఁగునది. వి. అ. పుం. వంటకట్టియ.

ఇంధయిత సం. విశే. (ఋ. త్రీ. ఋ.) కాల్చువాఁడు.

ఇంధయితవ్యము సం. విశే. (అ. అ. అ.) కాల్పఁదగినది.

ఇంధానము సం. విశే. (అ. అ. అ.) కాలుచున్నది; ప్రకాశించుచున్నది.

ఇంధిత సం విశే. (ఋ. త్రీ. ఋ.) కాలునది (కట్టియ).

ఇంధ్యము సం. విశే. (అ. అ. అ.) కాల్పఁదగినది.

ఇంపితము విశే. (ఇంపు+ఇతము.) ఇంపైనది. (ఇది పోరితమువంటిది - శ. ర.)

ఇంపు - ఇంబు, ఇమ్ము వి. (√ఇంచు¹-త. ఇంపు. త. ఇన్పు,ఇనిప్పు.) 1. తీపి, మాధుర్యము.

సీ. అమృతంబునింపు కర్ణములకు నొసఁగెడు మాట లాకర్ణింపు మనుజనాథ. భార.సౌ. 1.228.

2. సంతోషము, ఆనందము.

శా....సీ, వేణీబంధము నవ్విభుండు తనచే వీడ్వంగ నత్యంతక, ల్యాణమ్మూర్తి వెలుంగు నిన్నుఁ గని తెల్లం బేమ నింపొందెదన్. భా.రా.యు. 401.

శా. ఆయింపే పరబ్రహ్మము...మనుచ.2· 62.

3. మనోజ్ఞత, విలాసము, అందము, శోభ.

క. జడనిధి యను తెరమఱుఁగటు,వెడలి నిలిచినట్టి యాటవెలఁదియపోలెన్. గడు నింపులు గులుకుచుఁదన,రెడునీపురలక్ష్మి యవధరించితె యధిపా. ప్రభా, 1.57.

సీ. సత్యభామాభోగసక్తి నాఁడును నేఁడు నాకల్ప మవని నింపార నిలిపె. పారి. పీఠి. 19.

(ఇంపారన్ – చక్కఁగా)

గీ. ఇంపు దళుకొత్త వీణ వాయింపుచుండి. మనుచ. 2. 27.

4. వినోదకృత్యము.

ఉ. పెంపునఁ జందమామ ప్రతిబింబముఖంబునఁ జుంబనంబు గా,వింపను రాయఁ దత్కర నవీనరుచుల్ పలితభ్రమంబు పు,ట్టింపఁగ రోసిపద్మిని ముడించెను మోమునఁ దమ్మి మోడ్చెనా,యిం పటు మూచి నవ్వెనన నెంతయును న్వికసించెఁ గల్వయున్. విప్ర. 3. 36.

5. ఇచ్ఛ, ఆసక్తి; వలపు.

మ. ...వేసటలముంపున్ మాటపైఁ గంటగిం, పును వర్ణ్యక్షితిపాలపాళిపయి నింపున్నింప మిం దెల్పినన్. చంద్రా. 5. 152.

సీ. చారువేణికి వింతచవుల నింపులు మీఱఁ గను పట్టె విశదమై గండరేఖ. వసు. 3. 20.

చ. నలుఁ గిడి చల్వ చాల్చి పయనంపుటలంతల నిద్రఁజెందురో, వెలఁదుల లేపఁ గొంకి పతి వింతగుడారపుఁ జారి వారిగం,టల రొద కుల్కి లేవఁ జిఱునవ్వులతోఁ దమవారిఁ గూడి యిం,పులతమి దీఱినన్ నిదురవోయిరి నన్నుబొజుంగు లత్తఱిన్. కువల. 2. 110.

విశే. ప్రియము, ఇష్టము.

గీ. తల్లి చన్నులపా లేను ద్రావ వెట్టు,లానవే పలుతెఱఁగుల తేనియలును, ఖండశర్కర తోడి దుగ్ధంబు లనుభ,వింపఁబడవే యవియు నింత యింపు గావు. భార. కర్ణ. 3. 216.

గీ. నలుని వరియింపఁ గోరెడు నాకు నిప్పు, డింద్రుపలుకు లయుక్తంబు లింపుగావు. నైష. 3. 131.

క. ... అ,నిందిత చరితములె సుమ్ము నీపతి కింపుల్. కళా. 7. 92.

ఇంపెసలారు అ. క్రి. (ఇంపు+ఎసలు+ఆరు) శోభాతిశయముపొందు, శోభిల్లు. నైష. 3.55.

ఇంపొందు అ. క్రి. (ఇంపు+ఒందు) ఒప్పు.

శా...మా, కింతే చాలు నటంచు సంతసముతో
నింపొందునాభారతీ, కాంతుండు ... దశా.
1. 3,

ఇంబు – ఇంపు.

విశే. (ప్రియము, ఇష్టము.)

ఉ. ఇంబుగ సర్వలోకజను లెవ్వనియేనిముఖా
మృతాంశుబిం,బంబున నుద్భవం బయిన
భారతవాగమృతంబు కర్ణరం,ధ్రం బను
నంజలిందవిలి త్రావుదురు ... భార. ఆది.
1. 76.

వి. (ఆనందము,)

గీ...అ,తఁడు గదాదండమును సమిద్ధజయ
నాది,కంబు వరమునిచ్చెను హరి కిం బడ
రఁగఁ, బలుదెఱంగుల నార్యులు ప్రస్తుతింప.
రాఘ. 2. 111.

ఉ. ఇం బడరంగ నియ్యకొనియెన్ రజనీచరుఁ
డేమి భాగ్యమో,యంబుజనాథ ... ప్రభా.
1. 91.

(శోభ, విలాసము.)

శా. ఇంబుల్ గుల్కెడుచాన...మల్ల. వైరాగ్య.
41.

ఇఁక – ఇఁగ అవ్య. ద్రు. (క. ఇన్ను. త. ఇని.)

1. ఇతఃపరము, ఈపైని, ఇందుమీఁద.

ఆ. ఇంకనైన మమ్ము నెఱుఁగంగ నగునొక్కొ.
భార. ఆది. 6. 90,

వ. ఒక్కయెడ వరదంబు లరిగినచొప్పుగాంచి
దానివెంబడిం జనిచని.

క. కేవలమాతులతోడన,పోవుట గని వారిఁ జేరఁ
బోవక యది యిం, కేవంకఁ బోవునొకో
యను,భావనఁ బోయితిమి దానివజ్జన
యేమున్. భార. విరా. 3.33, 34.

గీ. చాలు సందేహవక్ర భాషణము లింక. నైష.
2. 71.

క. అప్పటి కట్లరుదెంచుట, తప్పనరా దంత
మనము దండ మనికిఁ దా,నప్పుడుచుఁదనము
మానక, యిప్పడఁతుక యంత వెల్తియే
యిఁకఁ జేయన్. ప్రభా. 5. 21.

2. ఏతదన్యము, ఇంతకంటె వేఱు.

ఉ...తండ్రి కా,నిట్టగునన్ను నింకొకనికియ్యక
తొల్తన. ఆము. 5. 80.

3. ఇంతకంటె నధికముగా.

క....నా కింకను బలువురఁ,దనయులఁ బడ
యంగ వలయు ధర్మువు పేర్మిన్. భార.ఆది.
5. 119.

మ. మొదలం దేవర యానతిచ్చితిరి యేముం
జిత్తమం దెంతు మ,య్యాది నాకుం గొడు
కింకనుం గలఁడె. హరి. 2. 131,

4. ఇది సందర్భానుసారముగా ఇప్పటికిని, ఇంతకంటె, మఱియు, మున్నగునర్థముల నిచ్చును.

(వ్యవ) వాఁడింకను రాలేదు. ఏఁబది రూప్యములు మాత్రమే నాయొద్దనున్నవి. ఇంక నెక్కువ సొమ్ము లేదు.

రామాయణము భారతము ఇంకఁగొన్ని పుస్తకములును నాయొద్ద నున్నవి.

ఇఁకమీఁదన్, ఇఁకమీఁదటన్ = ఇఁక.

గీ. తలఁపఁ ద్రైలోక్యలక్ష్మి యాధన్యఁ జేరు,
నీకు నెయ్యది యిఁకమీఁద నిర్జరేంద్ర.
దశా. 2. 32.

క. నీచిత్త మింకమీఁదట, నాచేతం గా దటన్న.
...దశా. 4. 34.

ఇఁగ – ఇఁక.

ద్వి. సంసారి నేటికి సరిచేసికొంటి, విఁగ మెడ
దునిమెద విది యేమి పుట్టె, జగములలో
రిత్తసడి వచ్చె నీకు. బస. పు. 5. 90 పం.

ఇఁడి ప్ర. (త. క, ఇతి.) లేనిది, లేనివాఁడు – అను వర్థముల నిచ్చును. (ఉదా: ముక్కుఁడి,వాలిఁడి, సిగ్గఁడి, మొ.)

ఇకటము సం. వి. అ. పుం. కరీరము, వెదురుమొలక.

ఇక్క – ఇక్కువ. వి. (క. ఇర్కె, ఇక్కె. త. ఇరుక్కై.) 1. స్థానము; సంకేతస్థలము.

శా....నేరా నిశా,చారిం గీశకులాళి నంచు
వెసఁ గేశాకేశి వర్తింపఁ దెం, పారంబోయి
రెలుంగునిక్కలకు నయ్యాశ్చర్యపుం జీఁక
టన్. భా. రా. యు. 587.

చ...ప్రమదంబునఁ బట్టినచోటు లెల్లనుం, గళలకు నిక్కలై మెఱయఁగా రతి సల్పిరి వేడ్క దంపతుల్. విక్ర. 4. 224.

ఉ. అక్కమలాక్షి పొందు దగ నాడి తుదిన్ నిజమేదినేఁటిరే, యిక్కకురాక తక్కినసహించునె నన్ మరుఁడు. భార. విరా. 2. 296.

2. ఇల్లు; నివాసస్థానము; ఆశ్రయము.

ఉ. చయ్యన నేఁగి యంబుజవిశాలవిలోచనఁ గాంచి ప్రీతిమై, నయ్యెడ నేకతంబ హృదయం బలరం దగఁ బల్కి యొక్కమై, నియ్యకొనంగఁ జేసి యెలయించెద నిక్కకుఁ దార్చి నేర్పునన్, శయ్యకుఁ దెచ్చెదం గుసుమసాయకు పూనికి నేఁడ తీర్చెదన్. భార. విరా. 2. 245.

ఉ. చుక్కలు తోడుతోడఁ దలచూపఁదొడంగె మనోభవుండు వి,ల్లెక్కిడి చక్రవాకముల యిక్కలు రోయఁగఁ జొచ్చె...భార. విరా. 2. 319.

సీ. ఎలమి నమ్మెలఁత నన్నెలయింపఁ దివిరిన నెడద యానందంబునిక్క గాదె. భార. విరా, 2. 86.

సీ. సౌశీల్యమున కీప్రశాంతిశాలి విడారు పరహిత క్రియ కీప్రపన్నుఁ డిక్క. ఉ.రా. 5.140.

3. ఉనికి. (చూ. ఇక్కపట్టు.)

జ. ఇక్కపట్టు.

ఇక్కటము సం. వి. అ. పుం. చాఁప లల్లుట కుపయోగించుతృణ విశేషము.

ఇక్కట్టు వి. (ఇరు+కట్టు-క. ఇక్కట్టు, ఇర్కట్టు. త. ఇక్కట్టు.) ఆపద, ఇబ్బంది, ఒత్తుడు.

ఆ. ఎందుఁ జనఁగ రానియిక్కట్టు ప్రాప్తించెఁ, గృష్ణ రాఁదొడంగెఁ గృష్ణరాయ, శివలఁ దఱుమఁ జొచ్చె నెంతయు వెఱపింపఁ, బోయి వెఱచుకొన్న చాయయయ్యె. కృష్ణ 3.43.

విశే. ఇఱుకైనది, సంకుచితము.

సీ. ఇక్కట్టు త్రోవల నెదురైన నెదురుగా నొయ్యారిమేను మే నొరయ నేఁగు. దశా. 8.214.

ఇక్కడ వి. వి. (ఈ+కడ) ఈచోటు. (చూ. అక్కడ.)

ఇక్కన్ను వి. బ. (ఇరు+కన్నులు) రెండు కన్నులు.

ద్వి. ముక్కంటి వాని సమ్ముఖమున నుండి, యిక్కంటితో నొక్కయింతి యేతెంచి. బస. పు. 6. 131 పం.

ద్వి. ముక్కంటివాఁ డేల మును వెట్టనేయు, నిక్కంటివానికి నేఁ జేయ ననుడు. పండితా. మహిమ. 276పా.

ఇక్కపట్టు వి. (√ఇక్క) ఉనికిపట్టు.

సీ. త్రొక్కారు మెఱుఁగులయిక్క ప ట్టిది యని తారముక్తాహారతరలరుచులు... మెచ్చి చూచుచు... కు.సం. 3.261.

ఇక్కు¹ వి. (త. ఇక్కు - ఇఱుకు) ఇఱుకు, సంకటము. (చూ. ఇక్కుపాటు.)

జ. ఇక్కుపాటు.

ఇక్కు² వి. (త. ఇక్కు - నడుము) మధ్యము, నడుము.

ఆ. ఇక్కుముట్ట చక్క నెక్కంగ మఱచి సం, భ్రమముఁ బొంది పిఱుఁదఁ బ్రమథగణము, లార్వఁ బోతుమీఁద నడ్డంబుపడి యుప్పు, పెట్టికవోలె వెఱచి పఱచె జముఁడు. కు. సం. 2.206. (ఇంకను విచార్యము.)

ఇక్కుపాటు వి. (√ఇక్కు¹) – ఇఱుకునఁ బడుట– ఇక్కట్టు, ఆపద.

ద్వి. అక్కటా నీతిజ్ఞుఁ డైన నీ కిట్టి, యిక్కుపాటును గల్గెనే తండ్రియనుచు. రం. రా. సుం. 270 పా. 10 పం.

ఇక్కువ – ఇక్క. వి. 1. ఉనికి, ఉండుట.

ఉ. ఎచ్చటఁ గంటిరో విజయునిక్కువ నిక్కువ మానె రాఁడుగా, యిచ్చటికి ... విజ. వి. 2.167.

2. స్థానము; నివాసస్థానము; ఆశ్రయము.

ఉ. ఎక్కడఁ బోయితో యెఱుఁగ కేనును వెంటనె వచ్చి యప్పు డే,దిక్కున నిన్నుఁ గానకమదిన్ వెఱఁగందుచు దేవుఁడాన నీ, యిక్కర మెత్తునయ్యఱవపిల్లలవాడల నింత

నేవు నీ,యిక్కువ లన్నియున్ వెదకి యే
నిట వచ్చితి లేచి రావయా. వై జ. 4.38.

క. దిక్కులనెల్లఁ బొగడ్తకు, నెక్కినయక్కజ
పుఁగడిమి నేపారెడుమీ, రిక్కడ నుండియ
మీమీ. యిక్కువలకుఁ జనుఁడు వానరేశ్వరు
లారా. భా.రా.యు. 2468.

ఉ. ఎక్కడివాఁడొ యీచెలువుఁ డింద్రుని
పట్టియొ రంభచుట్టమో, చుక్కల ఱేఁడొ
శంబరునిసూడొ వసంతుఁడొ కాక
భూమిలో, నెక్కడ యిట్టిరాజు జని
యించుట లెక్కడ నిక్క మెన్న నే,
యిక్కువ నేర్చె నొక్కొ సృజియింపఁగ
నీతని ధాత గ్రొత్తగన్. ఉ. హరిశ్చ.
3.49.(ఏయిక్కువన్ – ఎక్కడ)

ఉ. ...ఒక్కవయంబ యొండె భయ మొండె
నొనర్చక తద్వయంబుఁ దా, నిక్కి వెఱంగి
చూపు మనుజేంద్రునకున్ వశు లౌదు
రందఱున్. హ. వరాహ. 1.9 పొ.

(ఇక్కువ–యుక్తస్థానము, పాత్రము.)

సీ. మొగమోట కుడుగనిపగ రాజసంబుల
యిక్కువ గురుసేవ కెదురుచుక్క. రాజ.
చ. 2.21.

ఉ. ఈవికి నిమ్ము భోగమున కిక్కువ చక్కఁ
దనం పుఁదేటకున్, దావు... రా.వి. 2.31.
(చి.ని.పా–ఇంకువ. ముద్రి.)

3. సంకేతస్థలము.

మ. అకటా యిక్కువ చెప్పి రాకునికి యే
మంచున్ దదీయాలయో,ర్వికి డాయున్
దలవాకిట న్నిలక పారెన్ జేయు సంచా
రము, ల్సకిలించున్ బ్రకటించుఁ గాటఁబరుఁ
బిల్వం జూచు జారుండు బం,ధకి సంధింపమి
కంధకారఁసమయాంతః ప్రాప్తి సంతప్తుఁడై.
బహు. 3.49.

4. కళాస్థానము.

గీ. పొగసుకాఁడెదఁ గదియించి జుంటిమోవి,
గంటి యొవరించి యిక్కువ లంటి తుంట,
వింటి బలుదంటపనులు గావించునపుడు.
నీలా. 3.94.

5. సూచన, జాడ.

గీ. త్వష్టకు సుదాహరకుఁ జతుర్దశి యవంగ,
నొక్కకూఁతురు గలిగినయిక్కు వెఱఁగి,
గంధగజరూపమునను వక్కన్యఁ దెచ్చి,
కదిసి నరకాసురుండు సౌఖ్యములఁ దేలి.
ఉ హరి. 1.82.

సీ. సుముఖుఁ డోటకు నవ్వుచూపులే యిక్కువ
యింపొంది మెచ్చుట కీగి గుఱుతు. నీతి. 25.

ఇక్షుకము సం. వి. అ. పుం – ఇక్షువు.

ఇక్షుకాండము సం. వి. అ. పుం. న. 1. ఱెల్లు, కాశము (వృ.వి.) 2. ముంజిగడ్డి. 3. చెఱకు గడ.

ఇక్షుకీయ సం. వి. ఆ. స్త్రీ. చెఱకు విశేషముగాఁ గలభూమి.

ఇక్షుకుట్టకుఁడు సం. వి. అ. పుం. చెఱకు నఱికి బెల్లము చేయువాఁడు.

ఇక్షుగంధ సం. వి. ఆ. స్త్రీ. 1. ఱెల్లు (వృ.వి.) 2. గొలిమిడి (వృ.వి.) 3. శుక్లవిదారి, తెల్ల నేలగుమ్మడు. (వృ.వి.) 4. పల్లేరు (వృ.వి.)

ఇక్షుగంధము సం. వి. అ. పుం. క్షుద్రగోక్షురము, చిన్నపల్లేరు (వృ.వి.)

ఇక్షుచ్ఛాయము సం. వి. అ. న. చెఱకులనీడ.

శ్లో. ఇక్షుచ్ఛాయనిషాదిన్య. స్తస్య గోప్తుర్గు
ణోదయం. సం. రఘు. 4.20.

ఇక్షుదండము సం. వి. అ. పుం. చెఱకుగడ.

ఇక్షుదర్భ సం. వి. ఆ. స్త్రీ. తృణపత్త్రిక, ఒకవిధ మగుగడ్డి.

ఇక్షుధన్వుఁడు సం. వి. న్. పుం. ఇంచువిలుకాఁడు, మన్మథుఁడు.

ఇక్షునాళిక సం. వి. ఆ. స్త్రీ. నల్లచెఱకు (వృ.వి.)

ఇక్షునేత్రము సం. వి. అ. న. 1. చెఱకుగనువు. 2. ఒక జాతి చెఱకు (వృ.వి)

ఇక్షుపత్త్రము సం. వి. అ. పుం. ధాన్యభేదము.

ఇక్షుపాకము సం. వి. అ. పుం. పాకము పట్టిన చెఱకు రసము.

ఇక్షుప్రము సం. వి. అ. పుం. శరము, ఱెల్లు (వృ.వి.)

ఇక్షుబాలిక సం. వి. ఆ. స్త్రీ. శరము, ఱెల్లు (వృ.వి.)

ఇక్షుమేహము సం. వి. అ. పుం. మధుమేహ మను రోగము.

ఇక్షుయంత్రము సం. వి. అ. న. చెఱకురసము తీయుయంత్రము, చెఱకుగానుఁగ.

ఇక్షుయోని సం. వి. ఇ. పుం. పుండ్రేక్షువు, నలుపు గలసినయెఱ్ఱ చెఱకు.

ఇక్షురకము సం. వి. అ. పుం. కాశతృణము, ఱెల్లు గడ్డి.

ఇక్షురము సం. వి. అ. పుం. 1. గోక్షురము, పల్లేరు (వృ.వి.) 2. ములుగోలిమిడి (వృ.వి.) 3. చెఱకు (వృ.వి.) 4. కాశము, ఱెల్లు (వృ.వి.)

ఇక్షురసము సం. వి. అ. పుం. 1. చెఱకురసము. 2. ఒకవిధమగు ఱెల్లు (వృ.వి.)

ఇక్షువణము సం. వి. అ. న. చెఱకుతోఁట.

ఇక్షువల్లరి సం - ఇక్షువల్లి.

ఇక్షువల్లి సం. వి ఈ. స్త్రీ. క్షీరవిదారి, నల్లనేల గుమ్ముడు (వృ.వి.)

ఇక్షువాటి సం. వి. ఈ. స్త్రీ. 1. చెఱకుతోఁట 2. పుండ్రకమను చెఱకు (వృ.వి.)

ఇక్షువాటిక సం. వి. ఆ. స్త్రీ - ఇక్షువాటి.

ఇక్షువాలిక సం. వి. ఆ. స్త్రీ. కాశము, ఱెల్లు (వృ.వి.)

ఇక్షువు సం. వి. ఉ. పుం. 1. ఇంచు, చెఱకు (వృ వి.) (దీని భేదములు-పుండ్రము, కాంతారము, శతపర్వము, బంగాళము, నేపాళము, మొ.)

ఇక్షుశరము సం. వి. అ. పుం. కాశభేదము, ఒక జాతి ఱెల్లు (వృ.వి.)

ఇక్షుశాకటము సం. విశే. (అ. ఆ. అ.) చెఱకు పంచెడుది (పొలము.)

ఇక్షుశాకినము సం. - ఇక్షుశాకటము.

ఇక్షూదము సం. వి. అ. పుం. చెఱకుసముద్రము.

ఇక్ష్వాకు(వు) సం. వి. ఉ. పుం. సూర్యవంశపు రాజులలో నొకడు ఉ. స్త్రీ. చేఁదుసొఱ (వృ.వి.)
సీ. మనువు నిక్ష్వాకు వేఁడిన...వైజ. 1. 78.

ఇగము—ఇవము.

తే. చల్లన యివం బిగం బీము చలిమిరి చలి,
జలుబు సీ తివశాశింపు చలువ యివకఁ
యనఁగ శీతంబు గుణిగుణాఖ్యలఁ దగు
హార. ఆం. భా. 1. 80.

ఇగిడించు—నిగిడించు.

(ప్రయోగించు)

సీ. అసురు లుద్ధతి శూలహాలభిందిపాలంబు లడ
రించి రడఁగించె నర్జునుండు, దైత్యు లుద్దం
డించి దండశంకులశక్తు లిగిడించి రుడిగించె
నింద్రసుతుఁడు. హార. 7. 164.

ఇగిరించు¹ అ. క్రి. (√ఇరుగు¹) 1. మొలకలెత్తు, అంకురించు.

వ. ...భవదరుణచరణనిహతిఁ జెకలిన కఱకు చెఱకలు మగుడ నిగిరించిన తెఱంగునఁ బరఁగు కార్ముగుల తెగలను గని. వసు. 2. 11.

2. పల్లవించు, చిగుళ్లుపెట్టు.

శా. ఏదే నొక్క పురంధ్రి గానసుధచే హేలాక
రాంభోజపీ, ఠాదండం బిగిరించెనా నఖరు
చుల్ నర్తింప...రాజ. చ. 1. 4. రా. వి. 4. 128.

3. చిగురువలె నగు—ఎఱ్ఱనగు.

క. పట్టుకొని కట్టి రావణు, కట్టెదుటను బెట్టి
తోఁకఁ గ్రందుగఁ గోగల్ చుట్టించి యింగ
లంబున, ముట్టించిన నసుమఁ డలిగి మొగ
మిగిరింపన్. యయా. 3. 25,

ఇగిరించు² స. క్రి. (√ఇగురు²) ఇగురఁజేయు; పోఁగొట్టు, నశింపఁజేయు.

చ. ...రాక్షసు భయంపడఁ జేసి పయోధినాథు
జీవన మిగిరించి గంధవహు వంచి....పద్మ
7. 39.

ద్వి. ఈదహనజ్వర మిగిరింపు తండ్రి.ద్వి. భాగ. (ప్రా).

ఇగిరిక(కె) వి. (√ఇగురు²) హవిష్యము, అత్తెసరన్నము. ఆం. భా. 2. 172.

ఇగిలించు — ఇగులుచు. అ. క్రి. పండ్లు కనఁబడునట్లు నోరు తెఱచు.

క. ఎనుపోతు నీసమాన మె, యినకిరణమునోఁకె
నేని యిగిలించుచుఁ దాఁ, జనలేక నిలుచు
నీవే, ఘనుఁడవు పద గోవృషంబ కాలా
భ్రనిభా. శేష. 8. 201.

క. తగిలించుకొన్న మీఁదట, నిగిలించుటె కాని
కార్యమే మున్నది. శుక. 2. 291.

వ. క్రి. (పండ్లు) వెలిపుచ్చు, బయలుపఱుచు; (నోరు) తెఱచు.

సీ. సొంపుతో నద్దంబుఁ జూచి పండ్లిగిలించు...
శుక. 3. 78.

ద్వి. తగిలి గద్దించుఁ దలఁకుచు మూఁతి, యిగి
లించుకొని మొగం బెత్తి చూచుచును. బస.
పు. 5. 477 పం.

జ. ఇగిలింత.

ఇగిలింత వి. (√ఇగిలించే) ఇగిలించుట. (శ. ర.)

ఇగురాకుఁబోణి వి. (ఇగురు' + ఆకు + పోణి) ఇగురుఁబోఁడి.

ఉ. ఆ యిగురాకుఁబోణి వినయంబున డగ్గఱి
తండ్రి కిట్లనున్. పర. 4. 68.

ఇగురు' — ఇవురు', చిగురు', చివురు'. వి. (క. ఇగరు, చిగురు.) 1. చిగురు, పల్లవము.

చ. ఇగురులవంటి నీయడుగు లిక్కడికర్కశ
భూమి సోఁకినన్, నొగిలెనో యంచు నా
మనసు నొప్పి వహించినది ... ఉ. రా. 7.
469.

2. పండ్లచుట్టును చిగురువలె నెఱ్ఱగాను మృదువుగాను నుండెడికండ.

ఆ. ...చేతులతీఁట వోఁ, బొడువఁ జాలు నేని
మృదుఁడు గాక, నిరత మిగురు గుట్టి
నెత్తురు ద్రాగిన, భంగి గాక నాకు బాలుఁ
డెదురె. కు. సం. 10. 511.

అ. క్రి. (క. ఇగుర్, ఇగురు, చిగురు.) పల్లవించు; అలరు, సంతసించు.

సీ ...ఈఁదిరు నెంత సువర్ణ మెంత యిచ్చినఁ
జిత్తమిగురు నంత, కాశీ. 7. 244.

జ. ఇగిరించు', ఇగురాకుఁబోణి, ఇగురుఁగైదువుజోదు, ఇగురుఁబోఁడి, ఇగురుకొను, ఇగురుచు, ఇగురుపెట్టు, ఇగురొత్తు, ఇగ్రుచు.

ఇగురు^{2} — ఇవురు^{2}. అ. క్రి. (క. ఇగరు.) ఇంకు, శోషించు.

క. ఈతటిని నిగురఁజేసెద, శాతోగ్రాస్త్రముల
ననుచు... భా. రా. అర. 2. 315.

వి. పులుసు పెట్టకుండ వండినకూర.

(వ్యవ) నేఁడు మాయింట వంకాయయిగురు చేసినారు.

విణ. పులుసు పెట్టకుండ జేసినది. (పచ్చడి, మొ.)

(వ్యవ) వంకాయలతో ఇగురుపచ్చడియు పులుసుపచ్చడియుఁ గూడఁ జేసికొందురు.

జ. ఇగురుచు, ఇగిరించు^{2}, ఇగిరిక.

ఇగురుఁగైదువుజోదు (√ఇగురు') మన్మథుఁడు.

సీ. ఏమంత్రి సౌభాగ్య మిగురుఁగైదువుజోదు
లాలిత్యలీలకు మేలుబంతి. భీమ. 1. 19.

ఇగురుఁబోఁడి(ణి) వి. (√ఇగురు') చిగురువలె మనోజ్ఞురాలగు ఆఁడుది; ఆఁడుది.

సీ. ఏపదార్థంబు నాయెదుటఁ బెట్టకమున్న
యెవ్వారి కొసఁగ దోయిగురుఁబోఁడి.
పారి. 1. 94.

ఇగురుకొ(ర్కొ)ను — ఇగురుచే.

(చిగిరించు.)

ఉ. మారునిమేల్కటారి యెలమావి నిగుర్కొను
కొమ్మ మేలి బంగారు మెఱుంగుతీవ ...
చెన్న. 1. 242.

ఇగురుచే'(ర్చు) — ఇగిరించే.'

(చిగిరించు, పల్లవించు)

ఉ. గట్టున కేఁగుదెంచి తొలుకారు మెఱుం
గులఁ బోలునంగనల్, గట్టిరి చంద్రశావు
లెసఁగన్ దనువల్లు లిగిర్చెనో యనన్. రాజ.
చ. 2. 164.

ఉ. అడపొడ గానరాక తెగటాఱియుఁ గాలిన
యట్టిమ్రోడుకై,వడి రతిలోచనాంబువుల
వాన నిగిర్చెతె. మనుచ. 8. 46.

(అంకురించు, పుట్టు)

వ....పగడంపుఁ జిగురుటధరములతుదల నిగు
రుచు చిఱుతనగవులు విరియ నగివం దెగి
పడియెడు నమవడుపున నడుగడుగునకు

వడవడ వడంకుచుం బిడికిట నడంగునడుముల బెడంగును...భీమ. 1. 117.

సీ. మది నిగిర్చినమాట మగువ నీపెంపునఁ గుదిసి నానాలుకతుదికి రాదు. భార. విరా.2 47.

ఇగురుచే²(ర్చు) – ఇగ్గరించే².

(ఇంకఁజేయు, ఇగురఁజేయు)

క....తడియొత్తుమణుం, గున నొయ్యన మేని తడి యిగుర్పఁగ నొత్తన్. నైష. 6. 42.

ఇగురువెట్టు – ఇగురొత్తు.

(అనురక్తమగు)

సీ. ఏపువ్వుఁబోఁడుల యుసిరింత చూపుల ఋషుల గట్టిమనంబు లిగురువెట్టు. కాశీ. 3. 169.

ఇగురొత్తు అ. క్రి. (√ఇగురు¹) 1. పల్లవించు, చిగిరించు. 2. అనురక్తమగు.

(ప్రభాతవర్ణనము)

సీ. ...మలయపవను, నింపారుచోఁకున నిగురొత్తు చిత్తంబు తెలసి యొండొరులపైఁ బొలయు చూడ్కులు...భార. విరా. 2. 238.

3. నికసించు, ఉత్సాహయుక్తమగు.

క. ఎన మీఱినవేడ్క నుల్ల మిగురొత్తంగన్. అచ్చ. రా. అయో. 3.

గీ. చిత్త మిగురొత్త జన్నయసిద్ధ మంత్రి, కొలువు గూర్చుండి నను వేడ్కఁ బిలువఁబంచి. విక్ర. 1. 19.

4. ఉదయించు, ప్రాదుర్భవించు, కలుగు.

సీ. ఒకదివి తవణిల్లు నొక్కఋతుప్రారంభ మొకదివి నగురొత్తు నొందు ఋతువు. కాశీ. 1. 129.

క. కోరిక లిగురొత్తఁగఁ దత్ప్రారంభ మొనర్చె సత్యధవుని యనుజ్ఞన్. పారి. 5. 63.

వ. వేడ్కలిగురొత్తు చిత్తంబున నద్దేవోత్తముండు. ప్రభా. 1. 67.

ఇగులుచే(ల్చు) – ఇగిలించే.

(న. క్రి. ఇగిలించు.)

సీ. కికురించుచును బం డ్లిగిల్చి చూపుచు వెసఁ గొమ్మకొమ్మకు నుఱుకుచు నదల్చు. భాగ. 10. ఉ. 544.

గీ...పండ్లిగుల్చుచు. నైష. 7. 52.

క. నగచరుఁ డది విని వెఱఁ బం, డ్లిగిలిచి వడవడ వడంకి యొదవడి చెడితిన్,...మోస పోయితి ననియెన్. వేం. పంచ. 4. 76.

ఇగో – ఇదిగో. (శ. ఇగో, ఇకో, ఇకా.)

ఉ...వీఁడిగో, గుఱ్ఱపుదొంగ వచ్చె...శై. భా. 3.114. (శ.ర. పా–వీఁడుగో–ముద్రి.పా.)

ఇగ్గు అ. క్రి. 1. వెనుక కొఱగు; ఒఱగు.

ఉ. ఇగ్గెడు వెన్కకుం బయికి నీడ్చినఁ బైఁట దోలంగఁజేయఁ గే,లొగ్గెడు రెమ్మ పోఁక ముడి యూడ్చినఁ గ్రుంగిలి రెండుకొంగులున్, బిగ్గ నడంచుచున్ విడిచి పెట్టదు బాల ననం బనేమి యా. సిగ్గుకు సిగ్గు లేదిటులు సేసిన పిమ్మట నుండ వచ్చునే. విజ. వి. 2. 30.

న. క్రి. లాగు.

సీ. సాహిణి రా నిగ్గ సాధించునావలరాజు క్రొత్త చిలుకతేజి యనఁగ. చంద్రి. 6. 122.

ఉ...అ, ద్దానిచెఱంగుపట్టిన నుదాత్తత నిగ్గుక కోప మయ్యెడన్, మానక యున్నదాని... బిల్హ. 3. 109.

జ. ఇగ్గులాట, ఇగ్గులాడు, ఇల్లిగ్గులు.

ఇగ్గులాట వి. (√ఇగ్గు) ఇగ్గులాడుట.

ఇగ్గులాడు అ. క్రి. (√ఇగ్గు) పెనఁగులాడు.

వ. కంకణఝుణఝుణత్కారంబు లుల్లసిల్ల నగ్గలం బగు సిగ్గుతమకంబు లిగ్గులాడ నంచలంచల నించించుక తిరిగితిరిగి చూచుచు. ఉ. హరిశ్చ. 3. 87.

గీ. వనమృగంబులపొలకువ గమటఁ దెలిపె, వేఁటకాంద్రకుఁ గుర్కురవితతి యపుడు, పట్టఁ బట్టంగ నిలువక బలిమి నిగ్గు, లాడి యొగురుచుఁ దమకించుజాడవలన. కవిరా. 2. 98.

న. క్రి. వెనకకులాగు,

చ. చిరగతి నిగ్గులాడకువె సిగ్గ మనం బచలత్వ
మొందకే, నెరపకుమీ నిమేషముము నేత్రమ
...చూచెద శ్రీధరుఁడైన కృష్ణునిన్.
రస. 3 గు. 5 కు. 56 వ.

ఇగ్రుచు - ఇగురుచు[1]. (ఇందలి ఇకారము లఘువు.)
(అంకురించు, పుట్టు)

గీ....లతాంగి, యెట్టి క్లేశంబులకు నైన నీడఁ
బోదు, తనమనంబున నిగ్రుచు సంతాన
కాంక్ష. శివరా. 2. 89.

గీ. ఇగ్రుచు కోర్కులఁ దనడెంద మివతళింప.
కవిక. 3. 222.

ఇచటు — ఇచ్చోటు. భార. స్వ. 48, 51. దశా. 2. 143. (ఇచటన్ — ఈవిషయమున)

ఇచికిలము సం. వి. అ. పుం. బురద. (హలా. ని.)

ఇచేటు — ఇచ్చోటు. భార. స్వ. 7.

ఇచ్ఛ వి. (సం. ఇచ్ఛా.) 1. కోరిక.

సీ...నీకు నావిభవంబు కానంగ రాదు, గుప్త
మై యున్నది గుహాయందు నా కిచ్చ పుట్టిన
నప్పుడు పొలిచి తోఁచు. భార. శాం. 4. 392.

గీ. ఇచ్చ యెఱిఁగినరతి కేళి మెచ్చి పొగడు.
మనుచ. 3. 123.

ఇచ్చఁజను, ఇచ్చఁబాఱు — ఇష్టప్రకారము పోవు.

క. ఎచ్చోట నున్నవాఁ డతఁ, డిచ్చోటికి నేల
రాఁడో యిప్పు డనుడుఁ దా, నచ్చట
నంతర్హితుఁడై, యిచ్చఁజనియెఁ దోఁచు
నేఁటియెల్లి టిలోవన్. భార. విరా. 5. 301.

గీ. ...అచ్చెలువచెలువుఁ, దగిలి తనయిచ్చఁ
బాఱుచిత్తంబుపజ్జ, నరిగి యిట్లను నక్కీచ
కాధముండు భార. విరా. 2. 85.

2. చిత్తము, మనస్సు.

ఆ....భూతకోటి మంచు, వోలెఁ దోఁచు విరియు
బుద్ధిమంతులు దాని, కిచ్చ వగవ రింత
యెఱుఁగ నెట్లు. భార. శాం. 4. 392.

ఆ. ఇదియ సుమ్ము మాకు నిచ్చలోఁ గలకోర్కి,
పొసఁగ నీదువలనఁ బొందుపడియె. భాగ.
6. 223.

ఇచ్చకువచ్చినట్లు, ఇచ్చివచ్చిట్లు — మనసునకు వచ్చిసట్లు, యథేష్టముగా.

ఉ...కడు వట్టిప్రజ్ఞచే, నిచ్చకువచ్చినట్లు చరి
యించును దుష్కవి తచ్చరిత్ర మే,యచ్చున
నెన్ని చూచినను వా నగుఁబాటు గదా గడిం
పఁగన్. విప్ర. 1. 14.

విశే. ఇష్టమైనది, ప్రియమైనది.

క. సన్నిధిఁ బన్నగహారుఁడు, పెన్నిధిఁగని
పొంగుచున్న పేదలక్రియ న, య్యన్నం
దమ్మునిఁ గని మీ, కెన్నఁగ నేవరము లిచ్చ
యిచ్చెద వానిన్. ఉ. హరి. 4. 15.

జ. ఇచ్చకదారి, ఇచ్చకము, ఇచ్చకాలమారి, ఇచ్చకుఁడు, ఇచ్చగించు, ఇచ్చగింత, ఇచ్చగొండి, ఇచ్చమానికము.

ఇచ్ఛకదారి విశే. (√ఇచ్ఛకము) ముఖప్రీతికరము లగుకృత్యములు చేయువాఁడు;

గీ. చూచి వలదన్న మానక సురఁటి విసరు,
నేమి మాటాడినను నుతియించు మిగులఁ,
చిటిక లిడు జృంభణంబునఁ జేరి దివిజ,వైరి
కగదారి యిచ్చకదారి యగుచు. దశా. 2.
129.

(ఇది యీయొక చోటనే కన్పట్టుచున్నది.)

ఇచ్ఛకము వి. (√ఇచ్ఛ) 1. ముఖప్రీతి.

చ. అతులమహానుభావ మని యవ్విధిఁ దా నొక
పెద్ద చేసి య,చ్యుతునకు నిచ్చకం బొదవ
నూడిద యిచ్చిన నిచ్చుఁగాక. పారి. 1. 84.

చ. అని మొనఁ బత్తికంఠుఁ డునుమాడినమేలు
దలంచి యిచ్చకం, బునకు ధరాజ మంచి
దని పొంకిరి వేల్పులు సీతభావ మేఁ, గని
యును మూఢులిట్టు లనఁగాఁ గల రంచుఁ
దలంచి కాదె య, య్యనలము మండఁజేసి
చొరు మంటిని దానిని దల్పరైరిగా. ఉ.
రా. 6. 215.

2. ముఖస్తుతి.

గీ. అతివ నీకనుబొమలకప్రతి యటంచు, నెట్టి
ధర్మంబుపై నాన యిడఁగ వచ్చు, నిచ్చ
కము గాదు సుమ్ము నేఁ డిది నిజమ్ము.
పారంగ. 2. 204.

2. ముఖప్రీతికై పలుకుమాట: ప్రియవచనము.

చ...మనుజేంద్ర నీవు గనునట్లు నయస్థితి నేను గాన నేర్తునె యయినన్ మనంబునకుఁ దోఁచినలాగున విన్నవింతు నీ. యనుమతిఁ జేసి నిర్భయత నాప్తుల కిచ్చక మాడ వచ్చునే. కళా. 7. 250.

సీ...ఇష్టోక్తి భాసిల్లు నిచ్చక మన ...ఆం. భా. 1. 117.

గీ. ఏఱు నిలుపఁ గే లొగ్గుట యిచ్చకంబు, మత్త కరిఁ గెరలించుట మాయచేఁత, కొండ నెదిరించి తగరు ఢీకొనుట కడిమి, కాన నధికుని యెడ మేలు దాన మంద్రు. నవిక. 2. 37. (ఇట సామోపాయ మని భావము.)

4. మోహము, వలపు.

సీ. ఇచ్చకం బిగురొత్తఁ బచ్చిదేరఁగఁ బల్కు ముద్దిడరా యని యొద్ది కరుగు. హంస. 2. 104.

గీ. అరమరలు లేనికూటమి నధిపుఁడపుడు, కులవధూటుల నెంతయుఁ గుస్తరించి, పచ్చివగదేరురతులతో నిచ్చనిచ్చ, లిచ్చకము పుట్టఁ జేయుచు నెనసి యుండె. హంస. 5. 385.

విశే. ముఖప్రీతికరము; ప్రీతికరము, ప్రియము.

ఆ. ...వారవనితపలుకు, లిచ్చకంబు లనక యెవ్వరు నమ్మెద,రు...కళా. 4. 24.

గీ. తగవు ధర్మంబు విడిచి సత్యంబు వదలి, యితఁడు పిలువని పేరంట మేఁగుదెంచి, పాడిఁ జెప్పెద ననుచు దబ్బఱలు వలికెఁ, గాలకాశికునకు నిచ్చకంబు గాఁగ. హరిశ్చ. 4. 138.

సీ. మెచ్చినచోఁ గొంచె మిచ్చు నెన్నఁడు లేదు మొగమిచ్చకపు మెచ్చు మొదలె లేదు. విజ. వి. 1. 21.

సీ. ఇనకుమారునిమది కిచ్చకంబుగఁ బొంచి వాలిని జంపు టేవీలు నీకు. సిం. నార. 24.

ఇచ్చకాలమారి విశే. (√ఇచ్చకము) ఇచ్చకము లాడుస్వభావము కలవాఁడు.

తే. ఎసఁగుచుండును బ్రియవాది యిచ్చకాల, మారి యన...ఆం. భా. 8. 8.

ఇచ్చకుఁడు విశే. (√ఇచ్చకము—తె. ఇచ్చగ.) ముఖప్రీతికరుఁడు; కపటవర్తనుఁడు.

గీ. అప్పు డిచ్చకు లగుచు బ్రాహ్మణులు గొంద, ఱాత్మజనిభూమి విడువలే కలికభూతి, గడ్డముల నాన రుదురాక లిడ్డనంది, మూత సంహిత లిఖికించి చొరఁ దొడఁగిరి. ఆము. 4. 46. (ఇది పెక్కు ప్రతులపాఠము. 'ఇచ్చకు లగు బ్రాహ్మణౌఘ మెల్ల, నాత్మ' అని వావిళ్ల ప్రతి.)

ఇచ్చగించు స. క్రి. (√ఇచ్ఛ) 1. వాంఛించు, కోరు.

క. తమపిన్ననాఁటియాటల, క్రమ మంతయుఁ దలఁచి వేడ్క గడలుకొలఁగఁ జిత్తమునందు గోకులాలో, కమహోత్సవ మిచ్చగించి కరమిష్టమునన్. హరి. ఉ. 2. 70.

చ. ...వేఱొక టిచ్చగింప కే,మని వనిఁ జూడఁ గోరితి. ఉ. రా. 6. 238.

2. మెచ్చు:

సీ. భాససౌమిల్లిక ప్రతిభాసమున్మేష హేలా విశేషంబు నిచ్చగించి. నైష. 1. 7.

గీ. కాలకంధర హర కాలకాల యనుచు, వచ్చె నింటికి జనకోటి యిచ్చగింప. హర. 2. 87.

3. అంగీకరించు.

గీ. హరహరహిరణ్యగర్భాదు లగుమహాత్ము, లెల్ల నెప్పుడు సంసార మిచ్చగించి, పుత్రపౌత్ర పరంపరాభ్యుదయవంతు, లగుటెఱుంగనె యేకవీరాగ్రగణ్య. శుక. 1. 278.

ఉ. నాతలఁ పిచ్చగింపు మనినం బ్రభుఁ డంచుక యియ్యకోలునన్. హరి. ఉ. 7. 232.

అ. క్రి. 1. ఇష్టపడు, ఒప్పుకొను.

గీ. ధార్తరాష్ట్రు లున్మత్తులు దగినపలుకు, లేల విని సంధి సేయుట కిచ్చగింతు, రెదిరిఁ దమ్మును నెఱిఁగిర యేని వార, లంతలంతలు సేయుదు రయ్య నాఁడు. భార. ఉద్యో. 4. 73.

సీ. ఆచార్య ప్రియభామ యని కొన్నిదినంబు లిచ్చగింపఁడు రెప్ప లెత్తిచూడ. కాశీ. 4. 198.

2. సంతసించు.

గీ. చంపకారణ్య మరయుచు జగతి నద్భుతం
బయిన పుండరీక కేదార సేతు, వైఖరికి నిచ్చ
గించుచు వచ్చివచ్చి. వసు, 2. 94.

ఇచ్చగింత వి. (√ఇచ్చగించు) ఇయ్యకోలు, అంగీకారము (శ. ర.).

ఇచ్చగొండి విశే. (√ఇచ్చకము) ఇచ్చకము లాడువాఁడు.

సీ. ఇచ్చగొండుల కిచ్చి యుచ్చమల్లుల కిచ్చి
వారక యుబ్బించువారి కిచ్చి. విక్ర. 7.124.

ఇచ్చటు – ఇచ్చోటు.
భార. స్వ. 22. భార. శాం. 3. 502.

ఇచ్చమానికము (ఇచ్చ) - కోరిక లిచ్చుమణి - చింతామణి.

తే. ఇచ్చమానిక మేయూరిరచ్చబాయి, పెట్టె
ఱుఁగు మ్రాఁకు లేయూరి పెరటిచెట్లు,లు
...చంద్ర. 2. 66.

ఇచ్చిపుచ్చుకోలు వి. (√ఇచ్చు) ఇచ్చిపుచ్చుకొనుట (శ. ర.)

ఇచ్చు-స.క్రి. (త. క. ఈ, తు. ఇసీ–ఇండు, ఈఁడు, ఈవుత, మొ. విశేషరూపములు సిద్ధించును.) (ఒకనిది మఱియొకని) అధీనముచేయు.

1. ఇడు, ఒసఁగు.

గీ. మమత మొనవంటఁ దెలనాకుమడుపుఁ
గోటికి, చెలువునకు నియ్యఁగోరు నచ్చి
గురుఁబోఁడి. దశా. 3. 17.

2. దానాదిరూపముగా నొసఁగు.

సీ. ఇట్టి క్రూరులయింటి కిచ్చినమనవారి నందుఁ
గాక...భార. ఉద్యో. 3. 195.

క. రండని పిలువఁ బనిచి పా, లిం డని కొడుకు
లకుఁ జెప్పి యింద్రప్రస్థం బొండెను వేఱొక
పట్టన, మొండెను మా కిచ్చి యనుచు టుచి
తము కాదే. భార. ఉద్యో. 1. 327.

చ. ...దీనిఁ గన్గొన నధికారి వీ వగుటకుం
గొను మిచ్చెద మూలమంత్రమున్. కవిక.
పీఠ. 1. 33.

ఇచ్చిపుచ్చుకొను–(క) కన్య నిచ్చిపుచ్చుకొను, వియ్యమందు.

గీ. చుట్టఱికమున నిచ్చిపుచ్చుకొను బంధు, జాల
మెంతయు గౌరవసరణిఁజూడ. దశా. 3.49.

(చ) అప్పిచ్చిపుచ్చుకొను, వ్యవహారసంబంధము కలిగి యుండు.

సీ. కిఱురించి రిచ్చిపుచ్చుకొనుచోటులవార లాఁ
కఱు లోనుగా కప్పులీక. మనుచ. 3. 129.

3. వశపఱచు, అధీనముచేయు.

సీ. మనసుఁ గామక్రోధమదలోభముల కిచ్చి సడ
లింతు రన్వయాచారసరణి. భీమ. 5. 173.

సీ. ...ఎవ్వఁ. గీ. డేని సప్తాంగములు నీకు నిచ్చి
చెట్లు, వట్టి పెన్రాలతిప్పలు వట్టి తిరుగు.
ఆము. 3. 24.

4. (ధ్వని, పూజ, ప్రతిజ్ఞ, మొ.) చేయు, కావించు.

ఆ. ...ఎలుఁగు లిచ్చుచున్నవాఁడు. భార. ఆది.
6. 290.

ఆ. ఇట్లు సింహనాద మిచ్చినభీముని ... భార.
ద్రో. 4. 157.

సీ. కొక్కొరొకో యని కొమరసామి రథంబు
కంఠంబు సాఁచి క్రేంకార మిచ్చె. భీమ. 2.28.

గీ. అతిథి యైయున్నశంభున కర్ఘ్యలిచ్చి. హర.
8. 34,

చ. తడయక సామభేదముల దానములన్ దయ
తోడ నమ్మఁగా,నొడివియు సత్యమిచ్చియుఁ
జనున్ జననాథ కృతాపకారులన్, గడఁగి
వధింపఁగా...భార. ఆది. 6. 118.

ఆ. ...నా, యిచ్చుబాస కాఁ వేంద్ర వినుము.
భార. ద్రో. 5. 338,

ఉపదేశమిచ్చు–ఉపదేశముచేయు, ఉపదేశించు.

శా. ...నాకుం దపశ్చర్యాసిద్ధికి నొక్కమంత్ర
ముపదేశంబిచ్చి రక్షింపవే. వరాహ. 7. 77.

5. (మనసు, మర్మము, మొ.) వెలిపుచ్చు, ప్రకటించు.

చ. అడిగిన దిచ్చు నర్థులకు నాప్తుల కిచ్చు
మనంబు...కాశ. 3. 147.

గీ. నిన్నుఁ జూచు నహల్యకు నెనరులేదె,
హృదయమియ్యదు పతిభీతి నింతె కాక.
దశా. 7. 1. 108.

క. ...మఱి నమ్మక మర్మమీక మనవలె సుమతీ.
సు. శ. 29.

ఉదా: అర్థ మిచ్చు. తాత్పర్య మిచ్చు.

6. (బలి, కృతి, మొ) అర్పించు.

క. ఈమెఱుఁగుగుండకత్తెర, చే మిడిదల యిచ్చు సాహసికుఁడు శిరం బ,ల్లే మగుడఁగ నదుకు కొనం,గా మని చంపుఁ దనుఁ జంపఁ గడఁగినవానిన్. కళా. 6. 43.

సీ. కన్నె నిచ్చినవానిఁ గబ్బ మిచ్చినవాని సొంపుగా నింపుగాఁ జూడవలయు. వేణు. 29.

క...చంపుకావ్య మ్మగుని, శ్రీవిష్ణుపురాణము నా, కీవలయు...వి. పు. 1. 25.

7. కలిగించు.

గీ. ఇన్ని భాగ్యంబులును గూడి యిచ్చె మనకుఁ, గాశికాక్షేత్ర రాజవీథీసుఖంబు. కాశీ. 2. 34.

గీ. పుణ్యవాసన లూరక పోవు సూవె, యెట్లుఁ దమతమఫలముల నిచ్చుఁ గాని. కళా. 5. 184.

సీ. ఇంచు కేమఱుటఁ దోఁపించి వ్రేటున కాస యిచ్చిన వేయ వాఁ డెత్తినట్టి ... కళా. 8. 68.

ఉ. వేడుక లిచ్చు మెచ్చుగల వెన్నెలడాల్ నెలరాలజాడలున్. ఇందు. 4. 9.

గీ. శోకభయకారణంబులు లోకమున న, నేకములు దానఁ దలపూపుశోకములకు, భయములకు బుద్ధినెడ యీఁడు పండితుండు, మూఢుఁ డవి త్రోవ నేరండు మునుఁగు వగల. భార. శాం. 1. 188.

8. త్యజించు, విడుచు, వదలు.

ఉ...సత్ఫల మొందునంతకున్, బట్టినకార్య మీశ్వరుఁడు పట్టిన నీనిదృఢప్రతిజ్ఞలు... పాండు. 1. 110.

ఆ. ఎట్టి రాజులును మహీసురోత్తము లెదు, రరుగుదెంచు నప్పు డధికభక్తి, నెరఁగి ప్రియము పలికి తెరు విత్తు రిట్టిద, ధర్మ మీవు దీనిఁ దలఁపవెట్టు. భార, ఆది. 7.111.

9. తుమున్నర్థకములకు అనుప్రయుక్తమగు నపుడు.

(క) చేయు, అడ్డు పెట్టకుండు, సమ్మతించు, అంగీకరించు, మొ. అర్థము లిచ్చును. భార. ఉద్యో. 2. 86.

(చననిచ్చు — చనఁజేయు.)

క. నిఱుపేదయింటి కేటికిఁ, బఱతెంచు నిధాన మట్లు పఱతెంచినదే, నిఱుపేద యభాగ్యతఁ దలు, పిఱియఁగ నిడుఁగాక చొరఁగ నిచ్చునె దానిన్. నైష. 4. 73.

సీ. మునివృత్తి నడవికిఁ జనియెద నందునే జనకుఁడు నన్నేల చనఁగ నిచ్చు. మార్క. 3. 43.

(చ) ఉపేక్షను-అనాదరమును-తెలుపును,

ఉ. చిత్తజుఁ డల్గి తూపు మొన చేసినఁ జేయఁగ నిమ్ము పైధ్వజం, బెత్తిన నెత్తనిమ్ము వచియించెదఁ గల్గినమాట గట్టిగా. విజ. వి. 3. 15.

10. ప్రేరణార్థకము. (చూ. ఇంచు^{2}.)

శాపమిచ్చు — శాపము పెట్టు.

సీ....నీ విట్లు సనుదేక తక్కిన శాపమిత్తు. భార. భీష్మ. 1. 157.

చెవియిచ్చివిను — చెవియొగ్గి విను, శ్రద్ధతోవిను.

హారతియిచ్చు — నివాళిపట్టు.

ముద్దిచ్చు — ముద్దు పెట్టుకొన నిచ్చు.

వెన్నిచ్చు - వెనుదీయు.

(ఇట్లే ఇతరములు గ్రహించునది.)

జ. ఇప్పించు, ఈగి, ఈగికాఁడు, ఈగిచేయి, ఈగిమ్రాను, ఈగులకెంపు, ఈవరి, ఈవి, ఈవికాఁడు, ఈవిమ్రాను, ఈవులకెంపు, ఈవులమొదవు, ఈవులమ్రాను, ఈవులరతనము.

ఇచ్చోటు — ఇచ్చోటు.

ఇచ్చో క్రి. (√ఇచ్చోటు) 1. ఈస్థలమునందు. భార. స్వ. 86. భాగ. 10. పూ. 504.

2. ఈసమయమందు, ఇప్పుడు.

ఇచ్చోటు వి. ఔ. ఈచోటు, ఈస్థలము. (చూ. అచ్చోటు.)

భార. విరా. 5. 301. భాగ. 10. పూ. 975.

జ. ఇచటు, ఇచోటు, ఇచ్చటు, ఇచ్చోటు, ఇచ్చో.

ఇచ్ఛ సం. వి. అ. స్త్రీ. అభిలాష, కోరిక.

ఇచ్ఛుకము సం. విణ. (అ. చ్ఛికా. అ.) ఇచ్ఛ గలది, ఇచ్ఛించునది. వి. అ. పుం. మాతులుంగము, మాదీఫలము (వృ. వి.) (వాచ.).

ఇచ్ఛత్ సం. శ ప్ర. కోరుచున్న.

ఇచ్ఛయించు సం. స. క్రి. కోరు.

ఉ. ...న,న్నీ విపు డిచ్ఛయించినవి యిచ్చితి... ఉ. రా. 5. 303.

అ. క్రి. ఇష్టపడు, సమ్మతించు.

మత్త. స్వచ్ఛమైన ఫణంబు మీరలు సక్కఁ బట్టి మథింపఁగాఁ, బుచ్ఛమేటికి మాకుఁ బట్టఁగఁ బూరుషత్వము గల్గి మే, మచ్ఛమైన తపోబలాధ్యయనాన్వయంబుల వారమై, యిచ్ఛయింతుమె తుచ్ఛవృత్తికి నిందు మాకు ఫణాగ్రముల్. భాగ. 8. 195.

(ఇచ్ఛక్రిందనిచ్చిన. చి. ని. ఆనంద. పాఠములు- ఇచ్ఛయుంతుమె. ముద్రి. పాఠము 'ఇచ్ఛయించు' అనురూపముయొక్క సాధుత్వము విచార్యము.)

ఇచ్ఛాకృత సం. వి. ఆ. స్త్రీ. - ఇచ్ఛవచ్చినట్లు వేసినది - అధర్మపువడ్డి.

శ్లో. వృద్ధేర్వృద్ధిశ్చక్రవృద్ధిః, ప్రతిమాసం తు కాలికీ, ఇచ్ఛాకృతా కామకృతా, కాయికా కాయకర్మణా. (వాచ)

ఇచ్ఛాకృతము సం. విణ. (అ. అ. అ.) ఇచ్ఛవచ్చినట్లు చేయఁబడినది, కామకృతము.

ఇచ్ఛావతి సం. వి. ఈ. స్త్రీ. కాముక ధనాదివిషయములందు ఇచ్ఛగలస్త్రీ.

ఇచ్ఛావసువు సం. వి. ఉ. పుం. కుబేరుఁడు.

ఇచ్ఛించు సం. అ. క్రి. ఇచ్ఛగించు, ఇష్టపడు.

వ. అద్దేవుని దివ్యాకారంబుఁ జూడ నిచ్ఛించుచు. భాగ. 1. 124.

సీ. ఎవ్వనిఁ గరుణింప నిచ్ఛించితివి వానియఖిల విత్తంబు నే నపహరింతు. భాగ. 8. 661.

స. క్రి. కోరు. (చూ. ఇచ్ఛయించు.)

ఇచ్ఛితము సం. విణ. (అ. అ. అ.) కోరిక గలది.

ఇచ్ఛుకము సం. విణ. (అ. అ. అ.) కోరునది.

ఇచ్ఛువు సం. విణ. (ఉ.) కోరువాఁడు.

ఇజాతు వి. 1. శ్రమము. 2. సంకటము. (శ. ర.) (ఇజుగు - గ్రా.)

ఇజ్జలము సం. వి. అ. పుం. హిజ్జలము, ఎఱ్ఱగన్నేరు (వృ. వి.)

ఇజ్య సం. వి. ఆ. స్త్రీ. 1. యజ్ఞము. 2. దానము. 3. సంగము, కూడిక. 4. ప్రతిమ. 5. పూజ. 6. కుంటెనకత్తె, తార్పుకత్తె. 7. ఆవు.

ఇజ్యము సం. వి. అ. పుం. - బృహస్పతి దేవతాకము - పుష్య నక్షత్రము.

ఇజ్యుఁడు సం. విణ. (అ. అ. అ.) పూజ్యుఁడు. వి. అ. పుం. 1. బృహస్పతి. 2. గురువు 3. పరమేశ్వరుఁడు. 4. విష్ణువు.

ఇట వి. ఏ. 1. ఈచోటు, ఇక్కడ.

ఆ. ...వార లిట దలంతు రొక్కొ. భార. అర. 1. 96.

ఉ. ...వాఁ డిట వచ్చువాఁడో యే, నందుల కేగుదాననో. భార. అర. 2. 202. (ఇట - ఇటకు).

మ. ...ఇటఁ గైకోవయ్య విస్తారమో, కడ నిల్వంగదవయ్య. దశా. 1. 145. (ఇటన్ - ఇక్కడనుండి)

సీ. ...రా వలసె నిటకు. ఆము. 2. 21.

క. ఉక్కటి సురపతి కైనను, ప్రొక్కము నృపధర్మ మూఁది మొనతలఁ బడినన్, మిక్కిలి పేరును నిట దివి, నక్కజముగఁ బెంపుఁ బడయ నగుట నుపేంద్రా. భార. ఉద్యో. 3. 360. (ఇటన్ - ఈలోకమున)

2 ఇదంశబ్దార్థకము, ఇది అనునర్థమిచ్చును.

క. ఇటువంటివి యిట కెక్కుడు, విటదిగుడువి యొంద వెన్నియే నిదియును నొ,క్కటి యొకనాఁటిద కా దొక, త్రుటిగీతఫలంబు నొసఁగుదునె యిమ్మొయికిన్. ఆము. 6. 60. (ఇటదిగుడివి - దీనికిఁ దక్కువవి)

ఇటమీఁదన్ - ఇటుపైని.

క. ...తమ, కాజికి నిటమీఁద నెవ్వ రాధారంబో. భార. భీష్మ. 1. 63.

ఉ. ...ఇటమీఁద నెప్పుడే, చొప్పున నుండువో. నైష. 2. 67.

ఇటక్రితము - ఇంతకుమున్ను, ఇంతఃపూర్వము.

చ. ఇటక్రిత మెన్నితోయముల నిందుముఖీముఖశేషమద్యమున్, గుటుకునఁ గ్రోలమ... ప్రబోధ. 3. 56.

అవ్య. ద్రు. ఈవల. (చూ. అట.)

జ. ఇటఁబట్టి.

ఇటఁబట్టి అవ్య. (√ఇట) ఇదిమొదలుకొని, ఇంతటినుండి.

చ. ...ఇటఁబట్టి నీకు మీ, యనిమిష రాజు పాదములయాన సుమీ మఱి యేమి పల్కినన్. నైష. 3. 144.

ఆ. దివము కాని యింక భువనంబునం దిటఁ, బట్టి రాత్రి లేనియట్లు గాఁగఁ, జేసె నొక్కవిధి. భార. విరా. 2. 313. (ఇది శ. ర. పాఠము. ఇటవట్టి. ముద్రి)

ఇటిక — ఇట్టిక.

సీ...అష్ట ద్వారసవనమండపమునట్ల, కనకంపు టిటికలఁ గట్టించి వివిధరత్నవితానతోరణ ధ్వజము లెత్తి. జై. భా. 8. 177. ఆం. భా. 2. 29.

ఇటు అవ్య. (చూ. అచ్చోటు) 1. ఈవైపు.

సీ. ఇటు చూడు మిందఱు నిం తొప్పి యున్న వారఖిలభూషణ భూషితాంగు లగుచు. కాశీ. 7. 70.

మత్త. ...ఇంద్రునియల్కసైరింతు నంచును సాహసం బొనరించి యే నిటు వచ్చితిన్. కళా. 3. 258.

2. ఈప్రకారము.

చ. తగునె యదుప్రవీర యిటు ధౌర్త్యము నీ వొనరించి యీమరున్నగము హరించి వంచనఁ జనన్...పారి. 4. 56.

గీ. నింగిటు త్రిశంకుకతన మాతంగవాటి, యయ్యె....ఆము. 2. 82.

వి. ఇదంశబ్దార్థకము. (చూ. ఇటువంటి, ఇటువలె.)

ఇటీవల — కొలఁది కాలము క్రిందట.

(వ్యవ) ఈగ్రంథ మిటీవలనే అచ్చుపడినది.

ఇటీవలివారు — ఆధునికులు, నవీనులు.

జ. ఇటులు, ఇటువంటి, ఇటువలె, ఇట్లు.

ఇటుక — ఇట్టిక. ఆం. భా. 2. 29.

ఇటులు — ఇటు.

(ఈప్రకారము)

రగడ. మృగవిలోచన మేను చుఱుకన మేల మేలత నిటులు ద్రేయఁగ. పారి. 4. 16.

ఇటువంటి విశే. (√ఇటు) ఇట్టి.

క. ఇటువంటిమిమ్ముఁ దెలిసిన, పటుబుద్ధికి భవపయోధిపశుఖురజనితా, వటమాత్రం బఁట...కాశ. 1. 81.

క. ఇటువంటివి యిట కెక్కుడు, విటదిగుడు వియొంద నెన్నియేని...ఆము. 6. 60.

ద్వి. ఇటువంటిదూత నాకిపు డబ్బునేని రం. రా. కిష్కిం. 200 పా. 2 పం

ఇటువలె ద్రు. (√ఇటు) ఈప్రకారము.

క. ఇటువలె వెదకియు. రామా. 6. 65.

చ. ఇటువలె జవ్వనంపుమద మెచ్చఁగ నెచ్చెలులిచ్చ మెచ్చఁగా, నటు నిటుఁ జెంతవారు చెంలాడఁగ...ఉ. రా. 1. 172.

ఇత్వరము సం. వి. అ. పుం.—కామముతోఁ దిరుగునది – ఆఁబోతు.

ఇట్టకలు వి. బ. బాలక్రీడావిశేషము.

వ. గుజ్జనగూళ్లు తుంపెనలు దాఁగిలిమూఁతలిట్టకలు సింగనావత్తి గుజగుజరేకులు. భోజసుతా పరిణయము. 2. 9.

ఇట్టలము విశే. అధికము.

చ. తలపడి పోర వారియరిదంబు లనేకము లొక్కపెట్ట యిట్టలపురయంబునం బొదివి డాసె...భార. విరా. 3. 199.

గీ. వినుము నృపసత్త్వమును రజస్సును దమస్సు, ననఁగ గుణములు ముప్పిరిగొనుచు నాత్మఁ, బుట్టుకొను నొందు మెయిఁ దెగ విట్టలముగ, నొలయు వైరాగ్య మనుకొడవలిన కాని. భార. శాం. 4. 192.

వి. (క. ఇట్టణ, ఇట్టశ.) అతిశయము, ఆధిక్యము.

(వెన్నెల) వ. దట్టపువీచీధట్టంబులం జుట్టుగట్టిగట్టి తొట్టు పాలమున్నీటి యుట్టలంబున ఘూనశశ్చక్రంబు లాక్రమించి. వరాహ. 4. 155.

ఇట్టి[1] వి. (సం. యష్టిః. క. త. ఇట్టి.) ఆయుధవిశేషము.

సీ. కవదొవల్ విండ్లును గత్తలంబులు గుంత
ములు గరవాలముల్ పలక లిట్టు, లడ్డ
నంబులు...కు. సం. 12. 784. (వ్రాఁత
ప్రతి)

జ. ఇట్టికాఁడు.

ఇట్టి² **విశే.** (ఇట్టు+ఇ) ఈదృశమైన, ఇటువంటి.

క....లేడికడుపునఁ బులిపుట్టునె యిట్టిదివ్య
తేజంబునవాఁ డధమాన్వయమునఁ బుట్టునె
చెపుమా. భార. ఆది. 6. 58.

వ....తుర్వసువంశంబునం బుట్టినట్టినీ కిట్టిశోభ
నంబు లే మద్భుతంబులు...అము. 1. 18.

గీ. ఇందు నెవ్వని చేతఁగా దిట్టి పనికి ... దశా.
2. 158.

ఇట్టిపాటి — ఈపరిమాణముగల.

ఉ. కా దన కిట్టిపాటియపకారముఁ దక్షకుఁ డేక
విప్రసంబోధనఁ జేసి చేసె ... భార. ఆది.
1. 124.

ఇట్టిఁడు విశే. (ఇటి²+వాఁడు) ఈదృశుఁడు, ఇటు
వంటివాఁడు.

(బ. ఇట్టిరు – బహువచనమున మహతివాచ
కము గూడ నగును.)

గీ....అర్జునుఁ డొంటిభార్గవుఁడు వింట,నిట్టిఁడే
యని పొగడంగ నెల్లజనులు. భార. ఆది.
5. 280.

చ....చూచియే, నెఱుఁగ సురేంద్ర కన్యకలు
నిట్టిరె రూపవిలాససంపదన్. భార. ఆది.
7. 73.

క. భావితవత్సుతు లిట్టిరె. భార. ఆది.4.188.

ఇట్టిక — ఇటిక, ఇటుక, ఇట్టుక, వి. (సం.ఇష్టకా. ప్రా. ఇట్ఠకా. క. ఇట్టగె. త. ఇట్టిగై.) మట్టిఱాయి, ఇటిక. (ఇది గోడ మున్నగునవి కట్టుటకుపయోగించును.)

గీ. ఇటుక యిట్టుక యిట్టిక యిటిక యనఁగ,
నిష్టకంబొప్పు...ఆం. భా. 2. 29.

క. సురుచిరమై యష్టాదశ,కరమితమై పసిఁడి
యిట్టికల నిర్మితమై. విక్ర. 5. 127.

ఇట్టికనూఁడినవాఁడు — ఇటికావమునకునిప్పంటించినవాఁడు.

క. ఇట్టికనూఁడిన వాఁడో, యొట్టిడు
కొన్నాఁడో యనుచు నుల్లస మాడం,
బట్టగుచు మగిడి చూడక, పట్టనమున
కేఁగె లజ్జ బండతనమునన్. ఉ. హరి.1.36.

ఇట్టికాఁడు విశే. (√ఇట్టి¹) ఇట్టి పట్టుకొని యుద్ధము
చేయువాఁడు.

సీ. కొని మిట్టిపడవైచుకొంతంపుగాని బిట్టెడ
లుచ్చిపోవైచు నిట్టికాని. కు. సం. 11.
610. (వ్రాఁతప్రతిపాఠము.)

ఇట్టు అవ్య. 1. ఈవైపు.

ఉ. కట్టెదురన్ నృపాలుఁ గని క్రమ్మఱ నా
కెఱిఁగింప వచ్చునో, యిట్టును నట్టునుం
దిరిగి యెందును గానక తానె వచ్చునో.
విక్ర. 6. 122.

సీ...అట్టిట్టు గన్గొని. మనుచ. 3. 16.

గీ....చోటీయ నందుఁ గూర్చుంటి నొదిఁగి,
యివ్వలవ్వల దైత్యులట్టిట్టు ద్రోయ. దశా.
2. 101.

2. ఈప్రకారము.

క. ఇట్టగు చెఱుఁగక వచ్చితి, మెట్టోకో మన
భంగి... భార. విరా. 4. 54.

సీ. హరివంశకథ లెల్ల నానుపూర్విగ నిట్టు విని
కృతార్థుఁడనైతి మునివరేణ్య. పారి.1.56.

ద్వి. ఇట్టుండ వలవదా పుట్టినఫలము, ఇట్టుండ
వలవదా ముట్టినచలము. పండితా. పురా.
90 పొ.

ఇట్టట్టగు - తాఱుమాఱగు.

సీ. కలఁగి యిట్టట్టయ్యె జలరాశివర్గంబు
ఘూర్ణిల్లెఁ బాకాశకుహర మెల్ల. గీ.భూరి
భేరినినాదంబు బోరుకలఁగ. ఇందు. 1.187.

ఇట్టట్టు(ట)ను — (క) మాఱాడు;వ్యతిరేకించు.

ఉ. ఇట్టిది క్రూరకర్మమని యించుక కొంకక
లక్కయింటఁ జి,చ్చొట్టితి మాయజూదమున
నుత్తము ధర్మజుఁ దూలఁబుచ్చి తా,చుట్టలుఁ
బెద్దలుం జెలులుఁ జూడఁగ ద్రోవది భంగ
పెట్టితి,ట్టట్టన కింకఁ దత్ఫలము లన్నిటి
నొందుము చేరి తగ్గమై. భార. శల్య. 2.
184.

చ. బలిమిని బట్టఁగాఁ దివురుఁ బట్టిన నొప్పక యిట్లటన్నచోఁ, బలువు రెఱిఁగిరేని నగుఁ బాటని కొంకు...విజ. వి. 2. 145.

ఉ. చుట్టపుమేరు వుగ్రరణశోభితుఁ డిద్రుపదుండు నిన్ను నిట్టట్టన వచ్చునే సురలక్ష్యనను నొల్లవుగాక చివ్వకున్. భాం. ఉద్యో. 1. 297.

సీ. చిత్తంబుతనయాజ్ఞఁ జేసి వర్తించెనే నిట్టట్టనఁ గఁజాల నింద్రియములు. భీమ. 5. 160.

(ఇట్లే అట్టిట్టను)

(చ) నిందించు.

క. నీతిపథంబున నడుచుమ,హితలనాయకున కొక్కెయె గ్గొదవినఁ దా, రాతని నిట్టట్ట నరు వి,ధాతం దిట్టుదురు గాని ధరణిన్ లోకుల్. కళా. 7. 253.

ఇట్టట్టుపడు — తత్తఱపడు.

గీ. అతనివిధ మెఱిఁగింప నిట్టట్టుపడుచు.

క. భూపల్లభుఁ డెట్టెట్టూ,తా వాదముఁ జేసి శివమతంబు జయింపం,గా వచ్చెనొ చూత ముగం, రావింపు మటన్న వాఁటిరాత్రి చనఁగన్. ఆము. 4. 54,55.

ఇట్టట్టొనరించు — కలఁతపెట్టు. క్షోభపఱచు.

మ...వరాహసంఘములరూపుల్మాపి సింగంపుగుం,పుల నెల్లం దెగటార్చి యేనుఁగులతోఁ బోరాడి భల్లూకమం,డలి నిట్టట్టొనరించి యుండుసెడ దండ న్విస్మయం బొప్పఁగన్. శుక. 1. 176.

జ. ఇట్టులు, ఇట్టె.

ఇట్టుక — ఇట్టిక.

ద్వి. తట్టుచేతులుమ్రొత్తడములతోడ,నిట్టుక కోకయు నిరవొందుజాతి, కోటయు ... రం. రా. యు. 281 పు. 3 పం. (చి. ని. పాఠము. ఇట్టిక. ముద్రి.) అం. భా. 2. 29.

ఇట్టులు — ఇట్టు.

(ఈప్రకారము.)

వసంతతిలక...ఎట్లీజాలు మూర్ఖనిభు నిట్టులు డించి పోవం,గా బుద్ధి పుట్టు నని కన్య మనంబులోనన్. భార. ఆది. 5. 29.

ఆ. ...ఇట్టులనియె భూసురేశ్వరుండు. విక్ర. 1. 108.

ఇట్టె(ట్టై) అవ్య. (√ ఇట్టు) వెంటనే. అతిశీఘ్రముగా.

గీ. పదియును జూడ కిజగద్ధితచరిత్రుఁ, డిట్టె చని బాలభానునిఁ బట్టె నపుడు. ఉ. రా. 5. 100.

ఇట్లు — ఇటులు.

1. ఈప్రకారము.

గీ....మీజన్మములు నిట్లు కావె వినఁగ. భార. ఆది. 6. 59.

ఇట్లుగా — ఇటులు.

ఆ....మహాతపంబు చేటు, తేనికృత్య మిట్లుగా నెఱుఁగుట...భార. శాం. 5. 525.

2. దీనికి అర్థవిశేషము లేకయే 'పోలె' మున్నగునవి యనుప్రయుక్తము లగును. (చూ. అటులు)

చ. నముఁ గని యొండుసత్త్వము మనంబున బెగ్గిలి పాఱునప్పుడ, మ్మునివరుఁ డిట్లపోలెఁ గృప మొక్కలమై శరభంబుఁ గాఁగఁ జే,యునొ...భాం. శాం. 3. 95. (ఇట్టు వోలె–శ. ర. పా.)

ఇడ సం. వి. ఆ. స్త్రీ. 1. ఇల, నేల. 2. గోవు. 3. వాక్కు. 4. నాడీభేదము. 5. హవిరన్నము. 6. దేవీభేదము. (మనువుకూఁతురు - బుధుని భార్య - పురూరవునితల్లి - ఈమెకు మైత్రావరుణి అని నామాంతరము.) 7. దుర్గాదేవి.

ఇడాచిక సం. వి. ఆ. స్త్రీ. వరట, కందురీఁగ.

ఇడి వి. (త. ఇడి.) భక్ష్యవిశేషము.

వ. పుడుకులు నడుకులు నిడియుఁ జలిమిడియును. కాశీ. 7. 185.

మ ... పిండివంటలుఁ బాల్ తేనియ జున్ను వెన్న యిడి యానా లుక్కెరల్ చక్కెరల్. రాజ. చ. 2. 127.

ఇడిక సం. వి. ఆ. స్త్రీ. భూమి.

ఇడికుడక వి. భక్ష్యవిశేషము.

వ. ఏలకికాయలు వెన్న మెఱుంగులు నిడికుడకలు పడికుడకలు ... ఆదిగాఁ గలభక్ష్యంబులు. హంస. 1. 105.

ఇడిక్కము సం. వి. అ. పుం. అడవిమేఁకపోతు.

ఇడియు అ. క్రి. (క. ఇడి, ఇడ.) బ్రద్దలగు,పగులు; నలఁగు.

సీ. మారుతాహతి రాలు నారికేళఫలాళి నిడిసి జల్లించుపుండ్రేక్షురసము. పాండు. 1.118.

సీ. ఇది చిల్కపోటుల నిడియుదాడిమఫలమ్ముల జాలురసముజాల్ పొరలువాఁక. చంద్రా. 4. 192.

చ... కఠోరఘనబృందము లడ్డమువడ్డ వాని మేఁ,యిడియ జవోష్మఁ బాఱెడురవిందుల దట్టపు బండికండ్ల చ,ప్పుడుగతి ... ఆము. 4. 85.

ఇడు స. క్రి. (క. త. ఇడు.) 1. ఉంచు.

(క) పెట్టు.

చ...దీని కిం దొడం, బడమని దుర్జనత్వమునఁ బల్కెడు వీరుల మస్తకంబుపై ,నిడియెద నంచుఁ దాఁ జరణ మెత్తె సభన్ సహదేవుఁ డట్టిచో. భార. సభా. 2 30.

వ. నీవు భూభువనంబు భరియింపనినాఁడు భుజంగమ శేఖరుండు మృణాలపేశలం బగు ఫణా మండలంబున నిడి భరింప సమర్థుం డగునే. హర. 4. 62.

(చ) మూయు.

క...తలు,పిఱియఁగ నిడుఁగాక...నైష.4.78.

(ఇట్లే తెప్పలిడు, మొ.)

(ట) తాల్చు, ధరించు.

సీ. చేర్చుక్కగా నిడ్డచిన్ని జాబిల్లి చే...మనుచ. 1. 5.

గీ. రథముమీఁదికిఁ జనుదెంచ పృథులసైన్య, హర్ష భాషణధ్వనులఁ దూర్యస్వనములు, నెగసి దివి ముట్ట మైమలు విడి తలిర్చు, నెలమిఁగోదండ తూణీరములు ధరించె. భార. భీష్మ. 1. 169.

(త) వైచు, వేయు.

క....సాత్రాజి,త్తనయ ముసుం గిడి...పారి. 1. 107.

(వ) దాఁపఁబెట్టు, తిరిగి పుచ్చుకొనుటకై ధనాధిక మితరులయొద్దఁ బెట్టు, న్యాసము చేయు.

చ. జలరుహమిత్రుఁ డాత్మరుచిసంపదఁ జీఁకటి బందెకానికిన్, గలఁగుచు వీనిలోన నిడ కైకొనె నమ్మికకాఁపు లంచుఁ జుక్కల దొర యెండదాడి విని గ్రక్కునఁ దాను గాంతి వీనిలో,పల నెలకొల్పె నాఁ బలుకఁ బాఱె నిశాంత నిశాంతదీపికల్ . పారి.2.59.

(గ) అలఁదు, పట్టించు, రాచు.

సీ. అటకలి యిడె లెస్స యట కలికి యొకర్తు జలజగంధి యొకర్తు జలక మార్చె. సారంగ. 2. 192.

(జ) విత్తు, చల్లు; ఊడ్చు, నాటు, పాఁతు.

క...ఆత్మవిద్యావినయ,ద్విషు లగువారల బ్రతుకులు, విషమంబులు చవుట నిడినవిత్తులు దలఁపగ. వా. రా. 1. 91.

మ. అలుకన్ ఘోటకధట్టికాఖురపుటీహాల్యం గురాసానివు,చ్చలు వోదున్ని చలచ్చమూ గజమదాసారంప్లుతిం గీర్తిపు,ష్కలసస్యం బిడి...ఆము. 1. 42.

ఉ. పొందుగఁ బశ్చిమాబ్ధితటభూస్థలి నంశుమదంశుమత్ఫలా,కందము వాసరాంత హాలిక ప్రవరుం డిడ...పారి 2. 41.

(డ) ఉపయోగించు, వాడు.

సీ. మలయజం బేపీటఁ దొలుచెక్కడులిచి మేడల కిడ్డమిగులె భూములకు డిగ్గు. ఆము. 2. 8.

క. వీనులకు సుధారసముల,సోనలు వర్షించు మృదుల సుస్వరఫణితిం, దా నిట్టటు గ్రుక్కక పని, లేనిపునఃపదము లిడక లీల దలిర్పన్. ప్రభా. 4. 60.

(ద) నిలుపు, నెలకొల్పు.

క. పరమేశ్వరు మనమున నిడి...భార. సౌ.1. 128.

(బ) అటుపెట్టు, విడుచు.

సీ. చక్రస్తన ప్రకాశమునకు ఫేనంపుఁగొం గిడి ...గీ....స్రవంతు లుబ్బ పెనఁచె. ఆము. 4. 188.

ఉ. దావన గుండె గుబ్బ మనఁ దానెరియఁగ విడిచెం ద్వదంగసం,గానుభవేచ్ఛ యిట్లిడిన యట్టిది యాదిగ నాదు చిత్తమో, మానిత శీల...కళా. 4. 20.

ఉ. ఎక్కడ కేఁగుదెంచితి వహీనవిహార చికిత్స
నీకు నేఁ, జక్క నొనర్చెదన్ దెలుపఁ
జంపితి దొంగిలి మున్నదీయులన్, ఠక్కు
సులన్ నిమం బొదివి ప్రాణము గొందుఁ
గడంగి సాదవై, త్రుక్కడియున్నఁ బోవిడువఁ
దొల్లిటి త్రుళ్లిఁకఁ జెల్ల దిచ్చటన్. పాండు.
5. 107.

2. ఒసఁగు.

(క) ఇచ్చు, పెట్టు.

క. పేరు వలలుండు గూడుం, జీరయు నిడి సాక
తంబు సేసినఁ జాలున్. భార. విరా. 1. 219.

సీ. కాంతాజనంబులు కమియార నిడుదురే
పురములోఁ దత్కాలపుణ్యతిథు. భీమ. 3.7.

(చ) వ్రాసియిచ్చు.

సీ. తండ్రికి నిడ్డపత్రములు దొంగిలిపోయి
పోయినంతకు నిచ్చి పొరయు విత్తము....
పాండు. 3. 16.

(ట) అర్పించు, సమర్పించు.

గీ. ...ఈయమ్మ చెప్పినట్లు, శక్తి కిడియెదు
ననుట నిస్సంశయంబు. కళా. 8. 91.

వ. కటిఘటితార్ద్రవసన ఖండంబులతోఁ బొర్లు
దండంబు లిడువారలకు. శుక. 2. 10.

3. ఆరోపించు, మోపు.

చ. ...తమ చేయుతప్పు లెల్లను మగవారిపై
నిడి చలంబున బొం కొనరింతు రెందు జవ్వ
నుల మనోగతుల్ దెలియువారిల నెంతటి
వారు గావలెన్. సారంగ. 2. 243.

4. నిర్మించు.

క. తనరె బలిభుక్తతులు...కొనుకసవులఁ జైత్య
తరుల గూండ్లిడు భ్రమలన్. ఆము. 4.182.

గీ. పుట్ట లిసుమంత లిడ నిడఁ బొదలు చెలఁగి.
విక్ర. 2. 170.

5. ఏర్పఱచు, నిర్ణయించు.

సీ. ఇడ్డవడ్డీకి నోర్చి...పాండు. 3. 16.

గీ...కొలఁది యిడరాని. పారి. 1. 78.

గీ....భ్రమరక మని, తేఁటి బిడ్డపే రిడుట...
ప్రభా. 2. 65.

6. (గ్రుద్దు) పెట్టు.

గీ. అధరసుధఁ గ్రాఁడి జతప్రాఁడి యగుచు
మౌక్తి. కాండమాలిక నిడెను నాసాగ్ర
మౌక్తికంబ యనఁజాలునన లిచ్చి గత
జంతువు, మంపువావిలి మొగమూర్పు నింప
నోర్తు. ఆము. 5. 134.

క. తలచూపె నవ్వు డఖలాశల దట్టపుటిరులు
చిలువజవరాలు నభస్థలమండపకోపరిసీ,
మలనిడినసితాండ పటలిమాడ్కిన్ జుక్కల్.
మనుచ. 5. 84.

అడుగులకుమడుఁగులిడు — అడుగులకుమడుఁగు
లొగ్గు (పఱచు) దశా. 1, 144.

ఆనయిడు — ఒట్టుపెట్టు. సారంగ. 2. 204.

కన్నమిడు — కన్నమువేయు. విక్ర. 8. 9.

కయ్యములిడు — కయ్యములు కల్పించు, కల
హములు పెట్టు. కళా. 2. 6.

క్రుంకిడు — మునుఁగు. స్నానముచేయు. మనుచ.
1. 68.

గంతులిడు — గంతులువేయు. మనుచ. 4. 87.

చామరములిడు — చామరములతో విసరు.
మనుచ. 1. 12.

త్రవ్వటమిడు — త్రవ్వటము పెట్టు, త్రవ్వు.
విప్ర. 2. 69.

పన్నిదమిడు — పందెమువేయు. విజ. వి. 2.164.

బొబ్బిడు — బొబ్బపెట్టు. భార. ఆది. 6.209.

సద్దిడు — సద్దుచేయు. ఉ. హరిశ్చ. 2. 8.

ఇట్లే యితరములు గ్రహించునది.

జ. ఇడుమ్రాను.

ఇడుగడ వి. (త. ఇడుగు. తె. ఇడుక్కు.) 1. కష్టము,
బాధ.

క. కడలేని విరహవేదన, నిడుగడ వడుచుండు
కంజె నీళర మెల్లన్, మృదు నెయిదఁ
దపోవర్తన, నొడలెర్చెద నరిగి దారుణో
గ్రాటవులన్. కు. సం. 6. 662.

2. అమాయ.

చ. తడయక మ్రొక్కియున్న వినతానుతు
నప్పుడు నూచి యాత్మలో, నిడుగడ
సేయుచున్ గడు సహింపక కద్రువ ...
భార. ఆది. 2. 42.

3. అవమానము.

చ. వెడలఁగనీక గొంది నిడి వేయువిధంబుల భంగపెట్టుచుం, బడకలు గట్ట నిచ్చి నిజ సంపదకుం జొరనీక నిచ్చలుం, గడనిడి కూడు వెట్టుచును గాసి యొనర్చుచు నేల తెంకిమై, నిదుగడ సేయఁగా వలయు నిలువుమాలిన యంకుటాంధ్రకున్. విజ్ఞా. ఆచా. 111. (చి. ని. పాఠము. కడియోఁడు ...నేలతెంకిపై -ముద్రి.)

ఇదువు వి. 1. కుడ్యము, గోడ.

మ...మా,యల వంచించి నరేంద్రనందనుల నుడ్డాడించి సప్తాంగముల్, బలుసొమ్ముల్ గొని సంయమీ యిదువులుం బంగారుగాఁ జేసినన్. విప్ర. 3. 14.

సీ. ఇడిసినయిదువులయెడలఁ బ్రొచే మత్తరేను గసింద కోరింద పొదల. ఆము. 6. 13.

సీ. నేలయు నింగియుఁ దాళము ల్వాయింప... ఇదువు లేక చిత్రము వ్రాయ. కు.సం.3.185.

గీ. ఒరగి రతిదేవిపాలిండ్ల నొత్తగిలిన, యించు విలుకాని వ్రాసినా రిదువునందు. నైష. 7. 150.

సీ. పొడుపుగుబ్బలి వెలపురుటింటి యిదువునఁ జఱచినగందంపుఁజట్ట లనఁగ. పారి. 2.38.

2. ద్వారప్రాంతకుడ్యము. ఆం. భా. 2.13.

ఇదుమ వి. (త. ఇడుంబై.) క్లేశము, కష్టము.

క. ఇదుమలు గుడువఁగఁ బుట్టిన,యొడలిది యిటులోపుఁ గాక యొద్దులు నాచేఁ,బడిరి తొలుభవమునం ది,ప్పుడు తత్ఫల మంద కున్నఁ బోవునె నాకున్. నిర్వ. 9. 23.

గీ. మగువఁ గోల్పోయి కడు నిడుమలఁ గలంగు. అచ్చ. రా. సుం. 154.

జ. ఇదుమపడు, ఇదుమపాటు.

ఇదుమపడు అ. క్రి. (√ఇదుమ) క్లేశమునొందు, కష్టపడు.

క. నరసుతుఁడు దొల్లి నలుఁ డను,ధరణీశుఁడు జూద మాడి తనవిభవము పు,ష్కరుచేతనోటువడి యొ,క్కరుఁడు గరం బిదుమపడఁడె కావనభూమిన్. భార. అర. 2.6. (ఇదుమఁ బడు - ముద్రి)

ఇదుమపాటు వి. (√ఇదుమపడు) కష్టపడుట.

చ. ... అ,బడలిక చూడతే కిదుమపాట్లకుఁ జొచ్చి నలంగి తంచు నె,క్కుడుతమకంబుతోడఁ దలగ్రుచ్చి కవుంగిటఁ గూర్చెనత్తఱిన్. కళా. 4. 39.

వ. ...ఇదుమపాట్లకోర్చి...కళా. 4. 93.

ఇదుమ్రాను వి. (√ఇదు) కల్పవృక్షము.

(విష్ణువర్ణనము) సీ. నీటుగాఁగరము మానికపుమాటున మాటుమచ్చవాఁ డిదుమ్రాని రచ్చవాఁడు. చంద్రా. 1. 70.

ఇడ్డెన వి. (క. ఇడ్డళి. త. ఇడ్డలి.) వాసెనకుడుము.

సీ. పరమాన్నములు దేనె ఫలరసప్రకరంబు లిడ్డెనల్ పులగంబు లడ్డువములు. బ్రహ్మో. 3. 330.

ఇత్వరము సం. వి. అ. పుం. షండము, ఆఁబోతు.

ఇతః సం. అవ్య. (దీనికి తెనుఁగున వ్యస్త ప్రయోగము లేదు.) ఇంతకంటె, దీనికంటె.

ఇతఃపూర్వము — ఇంతకుమునుపు.

(వ్యవ) వాని నితఃపూర్వము నే నెఱుఁగను.

ఇతోధికము - ఇంతకంటె ఎక్కువది.

(వ్యవ) వాని కితోధికైశ్వర్యము గలుగుఁగాక.

ఇతఃపరము — 1. ఇంతకంటె నన్యమైనది.

శా. నీవే తప్ప నితఃపరం బెఱుఁగ...భాగ.3. 90.

2. ఇఁకమీఁద, ఇఁకముందు.

(వ్యవ) ఇతఃపరము నేను నిన్ను చూడఁ దలఁచు కొన లేదు.

ఇతఁడు — ఈతఁడు.

చ. ...నీ వితనితోడ రణం బొనరించెదేని. భార. ఆది. 6. 44.

ఇతము వి. (సం. హితమ్.) అభీష్టము, కోరిక.

గీ. పలుపలుకు లేల యింక నాచెలులు గిలులు, నేఁగుదెంచి విఘ్న మొనర్తు రిత మెఱుఁగక. కళా. 3. 61.

ఇతము సం. విణ. (అ. అ. అ.) 1. గతము, పోయినది. 2. పొందినది. 3. ప్రాప్తము, పొందఁబడినది. వి. అ. న. 1. గతి. 2. జ్ఞానము.

ఇతరము సం. విణ. (అ. ఆ. అ.) 1. అన్యము, వేఱైనది. 2. నీచము. అధమము.

ఇతరేతరము సం. విణ. (అ. ఆ. అ.) అన్యోన్యము, ఒండొకటి.

ఇతరేతరయోగము సం. వి. అ. పుం. 1. (వ్యాక) సమాసములోని పదములన్నియుఁ బరస్పరము కలిసి మఱియొక పదముతో నన్వయించుట. (ఇది ద్వంద్వసమాసార్థములలో నొకటి.) 2. పరస్పర సంబంధము.

ఇతరేతరాశ్రయము సం. వి. అ. పుం – అన్యోన్యాశ్రయము.

ఇతవరి – హితవరి. విన. (√ఇతవు) హితము కోరువాఁడు, మేలు కోరువాఁడు.

ఇతవు – హితవు. విణ. హితమైనది.

క. ఏకాంత మెవరి కితవో, యాకాంతను వారు పొగడుటది యుక్తంబే. అహ. 1. 111. (ఇతవు – హితురాలు)

క. పితృపూజన మని యెవ్వరి,కితవుగఁ జేయుదురు దీని నెఱిఁగింపు శివా. భార. అను. 5. 206.

చ. ...ఇట్టివా,రితవులు తండ్రికిన్ సుతుల కేమన నేర్తుము పెద్దరాజులన్. భార. ఉద్యో. 4. 240. (ఇతవులు – హితులు)

వి. హితము, ప్రీతి.

క. ఆరామ కపుడు శుభవా,గ్ధారాగతిఁ దెలిపె నొక్కతరుణి వరకళా,వారనిశాంత మితవు నలు,వార నిశాంతమితిరి హితహారవిభవమున్. చంద్రి. 4. 128.

(వ్యవ) వానికి అన్నముమీఁద ఇతవు తప్పిపోయినది.

ఇతికర్తవ్యత సం. వి. ఆ. స్త్రీ. ఇట్లు చేయవలయును అనుసంగతి.

ఇతికర్తవ్యతామూఢుఁడు సం. విణ. (అ. ఆ. అ.) ఏమి చేయుటకును తోఁచనివాఁడు.

ఇతివృత్తము సం. వి. అ. న. చరితము, కథ.

ఇతిహాసము సం. వి. అ. పుం. పూర్వచరిత్ర ప్రతిపాదక గ్రంథము (భారతాది).

ఇత్కిల సం. వి. ఆ. స్త్రీ. రోచన యనుగంధద్రవ్యము, గోరోజనము.

ఇత్తడి(?) వి. (సం. పిత్తళమ్.) ఒకానొక లోహము, అరకూటము.

క. ...ఇత్తడి బంగారు మౌనె యిలలో సుమతీ. సు. శ. 14.

సీ. చముపైనతోల్కుఁబుసంబు లెక్కయును నిత్తళశంఖచక్రకుండలము లమరు. ఆము. 6. 6. (వ్రాఁతప్రతి).

ఇత్తిగ న. (ఇరు + తిగ) 1. పాచికలమీఁది మూఁడు బొట్లజత, దుందుభి. (పొగటాలాటపరిభాష).

మ. ...దచ్చోక చౌపంచ యి,త్తిగ తారా దుగ యంచుఁ జిల్కరొద లుద్దీపింప దౌదవ్వులన్. కళా. 3. 131.

2. ఆఱు.

(విష్ణువర్ణనము)

సీ. ఇత్తిగశలయెన్ను నీనుచూలాలు వావిరిఁ బూచుతఱి తెప్ప విప్పువాఁడ. ప్రబం. 217.

మ. ...ఆతెల్లునం,బోడమెఱ దైవత మొక్కఁడిత్తిగలమోముల్ కృత్తికల్ మెచ్చఁగన్. చం. రా. 3. 6. (ఇందు బహువచనము విశేషము).

సీ. ఇత్తిగ చక్కన నెసఁగును షట్కంబు. ఆం. భా. 2. 306.

ఇత్థంభూతము సం. విణ. (అ. ఆ. అ.) ఇట్టిది, ఈ ప్రకారము గలది.

ఇత్థంభూతాఖ్యానము – ఇట్టిది అని చెప్పుట.

ఇత్థంవిధము సం. విణ. (అ. ఆ. అ.) ఇట్టివిధము కలది, ఇట్టిది.

ఇత్యము సం. విణ. (అ. ఆ. అ.) ప్రాప్యము, పొందఁదగినది.

ఇత్యాది సం. విణ. (ఇ.) ఇది మొదలుగాఁ గలది.

ఇత్వరము సం. వి. అ. పుం, ఇట్బ్రము, ఆఁబోతు.

ఇత్వరి సం. వి. ఈ. స్త్రీ. అసతి, అంకుటాలు.

ఇత్వరుఁడు సం. విణ. (అ. ఈ. అ.) 1. పోవువాఁడు, పథికుఁడు. 2. క్రూరుఁడు. 3. నీచుఁడు, నిందితుఁడు. 4. దరిద్రుఁడు.

ఇదమ్ సం. న. (మ్.) ఈ. (దీనికిఁ దెనుఁగున వ్యస్త ప్రయోగము లేదు).

క. ఇంపున నేఁ డిట నిలిచి యి,దంపురభూవరకు మారదర్పనము గా, వింపుదు వని యచ్చట

విహారింపుచుఁ బరికింప నొక్కక్షేత్రవన్ శేవన్. చంద్రా. 5. 8.

(ఇట్లే 'ఇదంప్రకారము, ఇదంప్రథముఁడు, ఇదం యుగము' మొ.)

ఇదంకార్య సం. వి. అ. స్త్రీ. దురాలభ, తీఁటకసింద (వృ. వి.)

ఇందతనుఁడు సం. విశే. (అ. ఈ. అ.) ఇదానీంతనుఁడు, ఇప్పటివాఁడు.

శ్లో. అనేకధాకృతాః పుత్రా ఋషిభిశ్చ పురాతనైః, న శక్యతేఽధునా కర్తుం శక్తిహీనైరిదంతనైః. మను. 9. 68 వ్యాఖ్య.

ఇదానీంతనము సం. విశే. (అ. ఈ. అ.) ఇప్పటిది.

ఇద్ది – ఇద్ది–చూ. అది. (ఈ+ది - ఈది, ఇద్ది, ఇది–అనిరూపావతారము. 'ఈది' ప్రస్తుతము భాషలో లేదు–క. త. ఇదు.)

'ఈ' అనుదానికి మహత్యర్థమునందును (స్త్రీవాచక మగునపుడును) అమహదర్థమందును (తిర్యగ్జడములను దెలుపునపుడును) ప్రథమైకవచనమున వచ్చురూపము, ప్రథమాబహువచనమున స్త్రీవాచక మగునపుడు 'వీరు' అనియు, తిర్యగ్జడవాచకమగు నపుడు 'ఇవి' అనియు, రూపము లుండును. ద్వితీయాదివిభక్తులలో ఏకవచనమున రెండిటికిని 'దీని' అను రూపముండును. ద్వితీయాది బహువచనములందు స్త్రీవాచకమునకు 'వీరి' అనియు, తిర్యగ్జడవాచకములకు 'వీని' అనియు రూపము లుండును.

1. దగ్గఱగా నున్నదానిని తెలుపును.

చ. ఇది గడు ముద్దరాలు పను లేమియుఁ జేయఁగ నేరదు. భార. విరా. 1. 108.

సీ. ఇది యాదిగా సతు లెన్నండుఁ బరపురుషార్థినుల్ గాఁ జనదు... భార. ఆది. 5. 85. (ఇది – ఈకాలము)

2. పాదపూరణముగా నుపయోగింపఁబడును.

ఉ. ఇమ్మహి నీవుఁ బాండవులు నెప్పటియట్ల పరస్పరానురాగమ్మున నేలుచున్కి యిది కార్యము. భార. సభా. 2. 186.

3. కొన్ని పట్ల మహద్వాచకముగాఁ గూడఁ గన్పట్టుచున్నది.

గీ. ఎవ్వఁ డిది యని పల్కిన నవ్వధూటి, నోరు నొక్కుచుఁ గౌఁగిటఁ జేరఁ దిగిచి, మగువ చెవిలోన నలుకుడు మాను మేను, వాసవుఁడ నిమ్నుఁ గని కూర్మివచ్చినాఁడ. జాహ్నవి. 4 87. (ఎవ్వఁడిది – వీఁడెవ్వఁడు).

ఇదియదియనక – అనవసరపుమాట లాడక.

క. ఎదిరికి హితమును బ్రియమును, మదికింపును గాఁగఁ బలుకుమాటలు పెక్కై, యొదవినను లెస్సయటుగా,కిదియదియన కూరకునికి యెంతయు నొప్పుఁగా. భార. ఉద్యో. 2. 59.

జ. ఇదిగాక, ఇదిగొ, ఇదిగో, ఇదియో, ఇదె, ఇద్ది.

ఇదిగాక అవ్య. (√ఇది) మఱియు. దశా. 2. 140. (ఇట్లే ఇదియుఁగాక, మొ–చూ. అదిగాక.)

ఇదిగొ – ఇదిగో (√ఇది)

(సమీపవస్తువును జూపుటకును ఎదుటివానిని అభిముఖునిగాఁ జేయుటకును నుపయుక్తమగును.)

గీ. మంచిమేలైన దిదిగొఁ గొమ్మంచుఁ గప్పు,రంబు నగపాలు నించి వీడెం బొసంగి. సారంగ. 2. 84.

(ఇప్పుడే)

సీ. నిలలేక స్వయముగాఁ బిలువఁ బోయినఁ గాని బెదరించు నిదిగొ వచ్చెద నటంచు. కువల. 4. 194.

ఇదిగో–ఇదిగొ. అవ్య. చూ. అదిగో. (త. ఇదుగో, ఇగో, ఇకో. క. ఇదో) ఇది కళగాను ద్రుతప్రకృతికముగాను గూడఁ గనఁబడుచున్నది.

1. సమీపవస్తువును జూపుటకును ఎదుటివానిని అభిముఖునిగాఁ జేయుటకును ఉపయుక్తమగును.

క. అది గని మధురానగరం, బిదిగోఁ దడవులకుఁ గంటిమి. వాల్మీ. 2. 17.

(వ్యవ) ఇదిగో నామాట వినుము.

క పూఁబోఁడి యొఱసికొని చనఁ,గాఁ బయ్యెద యొడిసిపట్టెఁ గనుఁగొంచు చెలీ, లేఁబోన్నమ బళిరా యిది,గోఁ బురుషాహ్వాయము నిలుపుకొను సమయంబుగా. కళా. 1. 85.

2. ఇప్పుడే. (చూ. ఇదిగో.)

ఇదిగో అదిగో—1. దేశసామీప్యమును దెలుపును.

(వ్యవ) ఇదిగో అదిగో అని నాలుగుక్రోసుల దూరము వచ్చినాము. (ఇదిగో అదిగో అని — గమ్యస్థానమును సమీపించుచున్నా మను బుద్ధితో).

2. కాలసామీప్యమును దెలుపును.

(వ్యవ) నా కీయవలసినసొమ్ము ఇదిగో అదిగో అని యీయక జరుపుచున్నాఁడు. (శీఘ్ర కాలములో నే యిచ్చెదనని జరుపుచున్నాఁడు.) ('ఇవిగో' అని. హర. 2. 126 లోనున్నది. కాని అది నిర్ధారక ప్రయోగము కాదు.)

ఇదియో (ఇది + ఓ) — ఇదిగో.

మ. ప్రమదాపాది పయఃప్రపూర్ణ మిదియో పద్మాకరం బంచు...భార. ఆది. 6. 172.

(ఇదిగో. పాఠాంతరము.)

ఇదె అవ్య. (ఇది + ఎ) ఇదిగో.

మ. ఇదె గోవర్గము నేర పచ్చితిమి పోనిం కేల సైన్యంబులుం, గదియన్ వే చనుదెంచె. భార. విరా. 4. 263.

క. ఇదె పోయెదఁ గౌరవ్యులఁ, బదనికి రాఁ బలికి సంధి వాటించెద. భార. ఉద్యో. 8. 69. (ఇదె — శీఘ్రముగా).

ఇద్దరి వి. (ఈ + దరి) ఈవలిగట్టు, అవారము. ఆం. భా. 2. 155. (చూ. ఇవతల)

ఇద్దఱు న. (రెండుశబ్దమునకు మహన్మహత్యర్థక బహువచనరూపము) ఇరువురు.

చ....క్రిక్కిఱిసిన పోటులఁ మిగులఁ గిడ్పడ నెత్తురు గ్రమ్మఁజేసి యిద్దఱు నవలీలఁ బోరి రతిదర్పితులై సమరోత్సవంబులోన్. భా. రా. యు. 1975.

ఉ. ఇద్దఱుముష్టిఘాతములు. భార. ఆది. 6. 297. భీష్మ. 1. 288.

ఇద్ది — ఇది.

గీ. కీడు నేరు ననుచుఁ గినువగొట్టుట, యిద్ది వెఱపుగాక యొఱుక యగునె. కేయూర. 8. 41.

ఇద్దుగ వి. (ఇరు + దుగ) పాచికమీఁది రెండుబొట్ల జత.

క. అత్తివంచ తిగ దుగయు,సత్తా దచ్చొక వంచ చౌవం చీరై, దిత్తిగ యిద్దుగ బద్రలు, చిత్తంబునఁ దలఁచినట్లు చేతికిఁ దెచ్చున్. ఉ. హరి. 8. 121.

ఇద్దుము వి. (ఇరు + తూములు) రెండుతూములు. ఆం. భా. 2. 271.

ఇద్ధము సం. విశే. (అ. ఆ. అ.) 1. దీప్తము, కాంతిమంతము.

శ్లో. తన్వంత మిద్ధమభితో గురుమంశుజాలం లక్ష్మీ ముహాహ సకలస్య శశాంకమూర్తేః. సం. కిరా. 2. 59. భట్టి. 1. 5. (ఇద్ధబోధైః — పటుబుద్ధిభిః. అని. వ్యా.)

2. ఉగ్రము.

శ్లో. తమిద్ధమారాధయితుం సకర్ణకైః కులైర్న భేజే ఫణినాం భుజంగతా. శిశు. 1 63.

3. దగ్ధము, కాల్పఁబడినది.

శ్లో. సమిద్ధశరణా దీప్తా. భట్టి. 10. 7.

4. అప్రతిహతము, అడ్డు లేనిది.

శ్లో. స యౌవరాజ్యే నవయౌవనోద్ధతం, నిధాయ దుశ్శాసనమిద్ధశాసనః. సం. కిరా. 1. 22.

వి. అ. న. 1. ఆతపము, ఎండ. 2. దీప్తి. 3. ఆశ్చర్యము.

ఇధ్మజిహ్వుఁడు సం. వి. అ. పుం. అగ్ని.

ఇధ్మప్రవ్రశ్చనము సం. వి. అ. పుం.—ఇధ్మములను నఱకునది—గొడ్డలి.

ఇధ్మము సం. వి. అ. న. 1. చిదుగు. 2. వంటకట్టియ.

ఇధ్య సం. వి. ఆ. స్త్రీ. వెలిఁగించుట, రగుల్చుట.

ఇధ్యమానము సం. విశే. (అ. ఆ. అ.) కాల్పఁబడుచున్నది.

ఇనము సం. వి. అ. పుం. — సూర్యదేవతాకమగు నక్షత్రము — హస్తనక్షత్రము.

ఇనసభము సం. వి. అ. న. రాజసభ.

ఇని — ఇన్ని (శ. ర.).

ఇను—ఇరు. వ. (వృత్తియందే దీనికిఁ బ్రయోగము.

1. రెండు.

క. తనయొప్పటిరూపముఁ జే,కొని దీనికి నిను
మడుం గగుం బ్రతిబలముం,గనినప్పుడు నా
రూపం, బనుపమముగ ననిన హనుమ కని
లజుఁ డనియెన్. భార. అర. 3. 345.

2. రెట్టి, ద్విగుణితము; అధికము.

క. భూపాల మెఱుఁగుఁబోఁడుల, చూపులకుం
దాయు నీదుసొబ గట్లగుటన్, మాపిన్నది
యినువింతల, చూపుల నఱగంట వెఱచుచు
న్నినుఁ జూచున్. నైష. 8. 61.

జ. ఇనుమడి, ఇనుమడించు, ఇనుమనుమఁడు, ఇనుమాఱు, ఇనుమిక్కిలి, ఇన్మాఱు, ఇబ్బడి, ఇబ్బడించు, ఇమ్మడి, ఇమ్మడించు.

ఇనుఁడు సం. వి. అ. పుం. 1. ప్రభువు, పోషకుఁడు. 2. రాజు. 3. మగఁడు. 4. సూర్యుఁడు.

ఇనుక వి. తుషయుక్తమైన స్వల్పధాన్యము, ఊఁకతోఁ గూడిన చిన్నధాన్యము.

గీ. ...తుషయుక్తములగు స్వల్ప,ధాన్యములు
చింక యిను కనఁ దగు మహేశ. ఆం. భా. 2. 238. బ్రౌ. (ఇనుకు. క. ర. –ఇంకను విచార్యము.)

ఇనుకు–ఇంకు.

అ. క్రి. (కోపిల్లు)

మ....వార్ధు లినికెన్ నక్షత్రముల్ రాలె...
మై. 3. 91. (ప్రయోగాంతరము లేదు.)

ఇనుప(న్ప)యెడ్లు–ఈన్పయెడ్లు. వి. బ.

(త. ఈన్–ఈను. ఆడు–మేఁక; గొఱ్ఱె–వ్యు. ఈనునట్టి మేఁక; గొఱ్ఱె–అనఁగా ఆఁడుమేఁక; ఆఁడుగొఱ్ఱె.) మేఁకలు? గొఱ్ఱెలు?

(ఈన్పయెడ్లు అనునదే ప్రథమరూప మనితోఁచుచున్నది. ఇది ప్రాచీనశాసనములందు మాత్రమే కాన్పించుచున్నది.)

స్వస్తిసమస్తప్రశస్తిసహితం శ్రీమన్మహామండలేశ్వరకోటకేతరాజులు శకవర్షములు 1104 గునేంటిమాఘశుద్ధ 10 గురువారమునం దమకు ధర్మార్థణముగా శ్రీమద్బుద్ధదేవరకు నఖండ వర్తిణ దీపములు రెంటికినై ఇచ్చినఇన్పఎడ్లు 110 వీనిలోన దామక అమరేలోయుండు ఎంథదేనుగొఱియలం జేకొని అచంద్రార్కణముగాం దనపుత్రులును పౌత్రికముననిత్య మావెందునేసి నేయిం వోయంగలవాండు. అమరావతి. శా. Ep. Ind. 6. 160.

ఇనుమ(న్మ)డి – ఇమ్మడి, ఇబ్బడి. విశే. (ఇను+మడుఁగులు) రెట్టి, ద్విగుణితము.

క. అనినఁ గృపాచార్యుం డీ,యినుమడిదివస
ములఁ దీర్ప నేనోపుదు. భార. ఉద్యో. 4. 414.

ఇనుమ(న్మ)డించు అ. క్రి. (√ఇనుమడి) రెట్టియగు, ద్విగుణితమగు.

తే. చేటువకుఁ జావునకు వగఁజెందుజనుల, కిను
మడింపదె మానసమున వలంత. భార. స్త్రీ. 2. 166.

సీ. కాఁబోలు నివి బాలకమనీయపదలీల లిచటఁ
బల్లవజాల మినుమడించె. వసు. 3. 80.

స. క్రి. ద్విగుణీకరించు, ద్విగుణముచేయు. (చిన్నియసూరి ధాతుమాల).

ఇనుమద్ది వి. (ఇనుము+మద్ది) నల్లమద్ది (వృ. వి.)

ఇనుమనుమఁడు వి. (√ఇను)మునిమనుమని కొడుకు, ప్రపౌత్రుని కొడుకు.

ఇనుమా(న్మా)ఱు వి. (ఇను+మాఱులు) రెండు మాఱులు.

క. ననుబోఁటిజోదునుం గా, దని పలుకఁగ
నేర్పు నీకు నంత గలదె య,ట్లును గాక
వినుము కర్ణుం,డినుమాఱొకశరము దొడు
గునే పరులు నగన్. భార. కర్ణ. 3. 317.

సీ. అట్లుగ నిశ్శబ్దమై యుండ ముమ్మాఱు
డ్రావి యిన్మాఱు తిర్యగ్విధమున,నాస్యంబుఁ
దొడసి...భార. అను. 3. 284.

ఇనుమిక్కిలి విశే. (√ఇను) అత్యధికము.

ఉ. ...ఎయ్యోడన్, మీరలు రాజుకంటె నిను
మిక్కిలి మాకనురక్తి మైమముఁ, గొంవ
లీలఁ బ్రోతురు...సారంగ. 2. 267.

చ. ...మందగా,మిని యను చెల్లి నప్ప డిను
మిక్కిలిగాఁ దనయందె నిల్వఁగన్. విజ.వి.
3. 207.

ఇనుము – ఇన్ము. వి. (త. ఇరుంబు—వృత్తియందు మువర్ణమునకు పవర్ణం బగు) కాలాయసము, ఒకానొక లోహము.

గీ. ఎఱ్ఱగా నగ్నిఁ గాఁగినయినుపయినుక ...
కాశీ. 3. 152.

చ. ఇనుమునఁ జేసినం బోలుచునెన్మిదిగండ్లగు
తేరు వేయి పెం, పెనసిన గర్దభంబులు
వహింపఁగ...హరి. పూ. 4. 88.

గీ. అరఁటిపం డొల్వ నేటికి నినుపగోరు. పి.
శకుం. 4. 47.

సా: ఇవి యినుపగుగ్గిళ్లు గాని అనుపగుగ్గిళ్లు కావు. (ఒకానొకచో మువర్ణము లోపించును - చూ. ఇనుమద్ది.)

జ. ఇనుమద్ది.

ఇన్నాళ్లు వి. బ. (ఇన్ని+నాళ్లు) ఇన్నిదినములు. ('ఇన్నాళ్' అనియుఁ గలదు.)

గీ. తెలవ! యిన్నాళ్లు నడుగఁ బుత్తేఁడు నిన్ను,
నరయ నిది తప్పు గాదె. నైష. 3. 128.

శా....ఏలా పుట్టె నీదూఱు నీ,కిన్నాళ్ లేనిది
చెల్లఁబో జనని గాదే యల్ల చిత్రాంగి.
సారంగ. 3. 88.

శా....ఇన్నాళ్రోప్పదియొనర్పఁ గేళివనిలో నిం
పొందునమ్మాధవీ, పున్నాగంబుల పెండ్లి
సేయవలెఁ బూఁబోండ్లారరారే...విజ. వి.
3. 77.

ఇన్ని న. బ. దే. (త. ఇత్తనై) ఇంతశబ్దముయొక్క అమహదర్థక బహువచనరూపము

1. కొన్నిచోట్ల సందర్భానుసారముగా అధిక సంఖ్య గలవానిని గాని అల్పసంఖ్యగల వానిని గాని తెలుపును.

(అధికసంఖ్యకు)

ఉ. మున్ను విధాత మీకు వరముల్ కరుణిం
చుటఁ జేసి త్రోయరా, కిన్నిదినంబు లేను
క్షమియించితి...ఉ. రా. 2. 97.

(అల్పసంఖ్యకు)

గీ....మునీంద్ర, యిన్నినీళ్లైన వంటకం బించు
కైనఁ, దొల్లి దానంబు చేయనిదుష్కృత
మున, నిర్భరక్షుత్పిపాసలు నిలువ వనిన.
వరాహ. 12. 66.

2. ఇవి యన్ని

క. ఇదె దేహం బిదె యర్థం, బిదె నాపరిజన
సమూహ మిన్నిటిలో నె,య్యది మీకిష్టము
దానిన, ముద మొదవఁగ నిత్తు ... భార.
ఆది. 5. 242.

జ. ఇన్నాళ్లు.

ఇన్నూఱు – ఇరునూఱు. న. దే. (√ఇను) రెండు వందలు.

సీ. ఇన్నూఱు మున్నూఱు నేనూఱు కన్నులు
గల వేలు పెవ్వానిఁ గన్నతండ్రి. నైష.
6. 72.

ఇన్ము – ఇనుము.

చ....అనేక రాక్షసు, ల్వాదిగొని కావ నిన్ము
వలలో నమృతంబు సురక్షితస్థితిన్.

క. ఉండునన విని ... భార. అను. 1. 216,
217.

ఇన్వకలు నం – ఇల్వలలు.

ఇపుడు – ఇప్పుడు. నైష. 2. 77.

ఇప్డు – ఇప్పుడు, ఇపుడు. భార. అర. 5. 432.

ఇప్ప వి. (త. ఇలుప్పై. క. ఇప్పె. తు. ఇర్పె.) మధూకము, ఒకజాతిచెట్టు.

మత్త. ఏచె మావులు గ్రోవులున్ దగునిప్పలున్
గురువిందలున్. యయా. 4. 7.

గీ. అతిమనోజ్ఞంబు ధమ్మిల్ల మలరుఁబోణి,
యిప్పపూదండఁ గై సేసె నెలమి నోర్తు.
హర. 4. 80.

చ. కదళిగభీరపుష్పపుటికాచ్ఛటఁ జేతుల నిప్ప
పిండిపైఁ, గుదురుగ నిల్పి...ఆము 1.83.

జ. ఇప్పపూరాజనములు.

ఇప్పపూరాజనములు వి. బ. (√ఇప్ప) ధాన్యవిశేషము. హంస. 4. 128.

ఇప్పించు న. క్రి. (√ఇచ్చు) ఈయఁ జేయు.

వ. అయ్యా మదీయధర్మపత్ని యక్కుండ
లంబులు దొడుగ నవసరంబై యున్నయది
మద్వచనంబున వాని నిప్పించుకొమ్ము.
భార. ఆది. 1. 95.

క. ఇయ్యఁగ నిప్పింపం గల,యయ్యలకే కాని
మీస మందఱకేలా. కవిచౌడప్పశతకము.
18.

ఇప్పుడు – ఇపుడు, ఇప్డు వి. దే. వి.

(దీనిరూపాంతరములగు 'ఇపుడు, ఇప్డు' అనునవి ద్వితీయాదివిభక్తులతోఁ గూడియుండవు— శ. ఇప్పాళుడు.)

ఈసమయము.

చ. ...జరకై వయస్సునను బూని పరంబున
కిప్పుడుద్యమం, బనువుగఁ జేయఁగా వలయు
...ఆము. 2. 76. (ఇప్పుడు — ఈజీవితకాలమున).

ఇబ్బంది[1] వి. (ఇరు+బందులు) ఇక్కట్టు, అనివార్యమైనబాధ.

ఇబ్బంది[2] విశే. (శ. ఇబ్బంది) మూర్ఖుఁడు.

ద్వి. పొంగి చిచ్చులుకంగఁ బోవుచుఁ జీర,గొం
గోసరించు పెన్వెంగలియట్ల, చెల్లుఁ బొమ్మని
సన్న్యసింపఁ బోవుచును,నిల్లప్పగించునయ్యి
బ్బందియట్ల, పదపడి నూతిలోఁ బడఁ
బోయి తాప, వెదకుచు మెట్టెడిపీటఁడి
యట్ల. బస. పు. 3. 1140 పం.

ద్వి. ఇబ్బందిజనమును తీయబ్బలూర, మెట్టి
మాతోఁ బ్రతిఘటించి యాడ. బస. పు. 6. 559. పం.

ఇబ్బంది[3] వి. (శ. ఇబ్బంది — సంకరజాతిది.) సంకరజాతిమృగము. (ఇరు+పంది — అడవిపందికిని ఊరఁబందికిని పుట్టినపంది. శ. ర. పెద్దపులికిని చిఱుతపులికిని పుట్టినపులి. చి. ని.).

జ. ఇబ్బందిగాఁడు, ఇబ్బందిగుఱ్ఱము.

ఇబ్బందిగాఁడు వి. (√ ఇబ్బంది³) సంకరజాతిమృగము. (బెబ్బులికిని చిఱుతపులికిని పుట్టినపులి—శ. ర. బ్రౌ.).

ఇబ్బందిగుఱ్ఱము వి. (√ ఇబ్బంది³.) సంకరజాతిగుఱ్ఱము. (బ్రౌ.)

ఇబ్బడి — ఇమ్మడి, ఇనుమడి (√ఇను).

ఆ. ద్విగుణమున కభిఖ్యలగు నిబ్బడిమ్మడి,జంట
దంట దంగయు జమిలి రెట్టి, యినుమడి
యన...ఆం. నం. మాన. 42.

ఇబ్బడించు — ఇనుమడించు. అ. క్రి. స. క్రి. (√ఇబ్బడి.)
(అ. క్రి. రెట్టియగు.)
అప్ప. 4. 220 పొ. 1 పం.

ఇబ్బెడ వి. వృక్షవిశేషము.

సీ. మఱ్ఱివిరిగి తొండ్లి మఱ్ఱితూ కిబ్బెడ పెద్ద
విరిగి. హంస. 4. 11.

ఇభకణ సం. వి. ఆ. స్త్రీ. గజపిప్పలి (వృ. వి.)

ఇభకేసరము సం. వి. అ. పుం. నాగకేసరము (వృ. వి.).

ఇభనిమీలిక సం. వి. ఆ. స్త్రీ. 1. భంగ, గంజాయి. (దీనిని తినినయెడల ఏనుఁగునకైనను నిద్ర వచ్చును.) 2. వైదగ్ధ్యము, నేర్పు.

ఇభపోట సం. వి. ఆ. స్త్రీ. మగయేనుఁగులక్షణములు కూడఁగల ఆఁడేనుఁగు.

ఇభభరము సం. వి. అ. పుం. యూథము, గజసమూహము.

ఇభము సం. వి. అ. పుం. 1. ఏనుఁగు. 2. (గణిత) ఎనిమిది.

ఇభయ సం. వి. ఆ. స్త్రీ స్వర్ణక్షీరి. రెడ్డివారినానఁబ్రాలు (వృ. వి.)

ఇభాఖ్యము సం. వి. అ. పుం. నాగకేసరము (వృ. వి.).

ఇభి సం. వి. ఈ. స్త్రీ. ఆఁడేనుఁగు.

ఇభోషణ సం. వి. ఆ. స్త్రీ. గజపిప్పలి (వృ.వి.)

ఇభ్య సం. వి. ఆ. స్త్రీ. 1. ఆఁడేనుఁగు. 2. అందుగు (వృ. వి.)

ఇభ్యకుఁడు సం. విశే. (అ. భ్యికా, భ్యకా. అ.) వి—ఇభ్యుఁడు.

ఇభ్యుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. ధనవంతుఁడు. 2. ప్రభువు. వి. అ. పుం. 1. రాజు. 2.మావటివాఁడు.

ఇమడిక వి. (√ఇముడు) ఇమిడియుండుట.

ఇముడు అ. క్రి. అడఁగు, అంతర్భూతమగు.

గీ. జగము తీరేదు గర్భవాసమున నిముడు.
రా. వి. 1. 38.

సా: ఒక యొఱలో రెండు కత్తు లిముడవు.

స. క్రి. అణఁచు, కనఁబడకుండఁ జేయు. (హిరణ్యకశిపుఁడు వైకుంఠముపై దాడి వెడలినప్పుడు సారూప్యముక్తులయవస్థ యొక్క వర్ణన)

సీ. ధవళాబ్జలోచనద్వయి మాయువారును దమగుడాకేశంబు లిముడువారు. దశా. 4. 109.

జ. ఇమిడిక, ఇముడుకొను, ఇముడుచు.

ఇముడుకొను స. క్రి. (√ఇముడు) ఇముడు.

వ. చెన్నగుచవికెల నిముడుకొన్న కన్నెసుర పొన్నగున్నలు...కువల. 4. 92.

స. క్రి. 1. కనఁబడకుండఁ బెట్టుకొను.

క. ఆవృద్ధనారియును గరుణావిలమతి యగుచు నాథయార్త మృగాక్షిం, దా వెనుక నిముడుకొనుచుం, గావుము కావు మని వానికరములు పట్టెను. శశా. 3. 118.

2. దగ్గఱనుంచుకొను.

సీ. అది నిన్నుఁ బూజించి యమ్మ నీ కెయ్యది కోర్కి చెప్పు మటన్నఁ గొన్నివాళ్లు. గీ. నన్నిముడుకొమ్ము కరుణ ననాథ ననిన. ప్రబోధ. 5. 80.

ఇముడుచే(ర్చు) స. క్రి. (√ ఇముడు) ఇముడ జేయు. నైష. 2. 6.

ఇమురుకొను అ. క్రి. (క. ఇమురు, ఇమరు-స్వార్థమున 'కొను') చమురు మొదలగునవి అయిపోవు, సమాప్తమగు.

ద్వి. ఇమురుక యాఱిపోయిన దీపమునకుఁ, జమురు వోసినయట్టు చచ్చినయట్టి, వారికిఁ బరలోక వైదికకర్మ, మూరక జనులు సేయుటయు వ్యర్థంబు. రం. రా. అయో. 141 పొ. 20 పం,

ఇమ్మడి — ఇనుమడి. విశే. (√ఇను) 1. ద్విగుణితము, రెట్టి యగునది.

సీ.... అగ్గోవిందు సందర్శనంబున నుత్సవోన్మత్త భావ, మిమ్మడియై ప్రమోదమ్మునం దేలి ...భార. అశ్వ. 3. 119.

చ. ఇనుమున కద్దిలోఁ బసిఁడి యిమ్మడి గల్గుట నాలు గోడలం, గనకము దాను దెచ్చి చెలికానిభటప్రకరంబుఁ గ్రూరతన్, వననిధిఁ ద్రోచి చంపుట సువర్ణము పాఁతినచోటు సర్వమున్, గొనములప్రోక యైనధన గుప్తుఁడు సెప్పిన రాజు నవ్వుచున్. కేయూర. 8. 208.

2. రెండవవాఁడు.

ఉదా: ఇమ్మడినరసింగరాయలు. ఇమ్మడి దేవరాయలు (ఇట ఏకనామము గలవారిలో రెండవ వాఁడు).

వ. దానధర్మపరాయణుండును నిమ్మడిగరుడనారాయణుండును. హర. పీఠి. 7.

(ఇమ్మడిగరుడనారాయణుఁడు :- గరుడనారాయణుని వంటివాఁడు అనిభావము.)

ఇమ్మడించు — ఇనుమడించు (√ఇను)

(అ. క్రి. రెట్టియగు)

(దిక్పాలురు) గీ. అలఘుశతకోటి కాంతులు నతను దండ, భృతులు నంజనతృష అలకేహితములు, నిమ్మడింపఁగ ననిమిషదృష్టులై రి, యంబుజభవోపలాల్య నహల్యఁ జూచి. అహ. 2. 28. (వ్రాఁతప్రతి).

ఇమ్ము¹ వి — ఇంబు. (క. ఇంబు. త. ఇంపు, ఇంపం.)

1, సుఖము; ప్రీతి, సంతోషము.

(ఈయర్థమున నిది ద్వితీయాబహువచనాంతము గానే కనఁబడుచున్నది.)

క. కులపాంసనులై యహితంబులు సేయుచు నుండుచుట్టములఁ బొందక యిమ్ముల నుండువాఁడ పుణ్యుఁడు, వెలయఁగ గ్రామస్థితైక వృక్షము పోలెన్. భార. ఆది. 6. 181,

శ్లో. జ్ఞాతయో యస్య నైవ స్యుర్విషమాః కులపాంసనాః, స జీవేత సుఖం లోకే, గ్రామద్రుమ ఇవైకజః. సం. భార. ఆది. 164, 140.

ఉ. ఇమ్ముల నున్నవాఁడె హరి యిక్కడ కెన్నఁడు వచ్చు వచ్చి మా, యిమ్ములికంబు వాపునె...భాగ. 10. పూ. 1474.

ఉ. తమ్ములు ధౌమ్యుఁడున్ సతియుఁ దావరదంబులతోడఁ గ్రోశమాత్రమొక్కచోటి కల్లఁ జని ధర్మతనూభవుఁ డందు నాఁటి రే, యిమ్ములఁ బల్లవేగుటయు నీప్సితకార్యము సేయఁగా విచారమ్మున నున్నచో నమరరాజతనూభవుఁ జూచి యిట్లనున్. భార. విరా. 1. 58.

సీ. ఇమ్మహాభారతం బిమ్ములఁ జాయక విహితావధానులై వినుచునుండు, వారికి ... భార. ఆది. 1. 71.

క. ఇమ్ముద్దియదెసయక్కటి, కమ్మనుభవదీయసఖ్యకౌతూహలమున్, నెమ్మదిఁ బిరిగొనుటయు నా,యిమ్ములఁ జనుటుడిగి రాకయిది మిత్త్రనిధీ. దశకు. 5. 104. (నాయిమ్ములఁ — నాయిష్టము చొప్పున.).

2. అనుకూల్యము, వీలు.

క. తన కిమ్మగునంతకు దు,ర్జనుఁ డిష్టుఁడ పోలె నుండి సర్పమపోలెం, దన కిమ్మగుడును గఱచును, ఘనదారుణ కర్మగరళ ఘనదంష్ట్రలచేన్. భార. ఆది. 6. 112.

ఉ. లోకవిరుద్ధవృత్తి చపలుం డతఁడి మ్మెఱుఁగండ యేమియున్. భార. శల్య. 2. 370.

3. అవకాశము.

ఉ. తన్నినవాఁడు తచ్చరణ తామరసంబుల వ్రాలి నన్ను నే,మన్నది లేదు నావలన నన్నియు నేరము లోర్చుకొమ్ము నా,పిన్నతనం బొకళ్ళ చెవిఁ బెట్టకు పెట్టిన సిగ్గువోవు నా, వన్నియ సన్నమా నగరివారికి దండుగఁ బెట్ట నిమ్మగున్. వేం. పంచ. 4. 511.

శా. ...ఈప్రోలోకఁ డెంత నాధనము నా యైశ్వర్యమున్ బ్రోవఁ దా,నే యష్టుండగు లేమి మీ రెఱుఁగరే యి మ్మేది భేదోక్తికిన్. ఉ. రా. 2. 239.

4. ఉపాయము.

క. నెమ్మిగలవారి నొల్లరు, త మ్మొల్లనివారి వెనుకఁ దగులుదు రధిక,త్వ మ్మెఱిఁగి యెఱిఁగి తొడరుదు, రి మ్మెఱుఁగనియట్టివారి లిభపురనాథా. భార. ఉద్యో. 2. 34.

విశే. 1. అనుకూలము, వీలయినది.

ఆ. ఎత్తికొని చనంగ నిమ్మగునట్లుగా, మెదలుచున్న ద్రవ్యలదిమి రెంటిఁ,గూడఁ బట్టె నవియుఁ గూడి యొండొంటితోఁ, జక్కనంటి రెండు నొక్కఁడయ్యె. భార. సభా. 1. 147.

వ. ...వార లేమఱి నమ్మి కొండొకకాలం బుండ ని వ్వారు తెఱుంగకుండ నిమ్మయిన యవసరంబునం దద్గృహద్వారంబునందు దహనంబు దరికొలిపి పగఱపంచత్వం బెఱింగి రమ్ము. భార. ఆది. 6. 139. దశా. 3. 173.

2. మనోహరము.

క. ఇది నా నుద్యోగపర్వ మి మ్మగు సభలన్. భార. ఆది. 1. 43.

ఇమ్మగ — బాగుగా. (ఇది సందర్భమును బట్టి 'స్పష్టముగా' మున్నగు నర్థములఁ గూడ నిచ్చును.)

ఉ. ఇమ్మగ నాత్మరక్ష విధియించువిధంబున మంత్రరక్ష యత్నమ్మునఁ జేయఁగావలయు ...భార. ఆది. 6. 110.

గీ. వృక్షశాఖాగ్రమున నున్న పక్షిశిరము, దెల్లముగఁ జూచితే మహీవల్లభుండ, యనిన నిమ్మగఁ జూచితి. భార. ఆది. 5. 249.

వ. ...సూపకారుండు వధ్యస్థానంబునకుం జని మనుష్యమాంసంబు దెచ్చి యిమ్మగా వండి పెట్టిన. భార. ఆది. 7. 114. (ఇమ్మగా— రుచ్యముగా.)

ఇమ్ము^{2} వి. (క. ఇంబు.) 1. స్థానము, చోటు.

గీ. ...పసులకెల్ల,నిపుడు దగినయి మ్మెయ్యది యిచట ననకుఁ,డు...హరి. పూ. 7. 182.

మ. ...కార్తవీర్యభుజపంక్తిం జక్కఁ గావించి తం,బునిధిం గ్రొత్తగ నాశ్రమంబునకు నిమ్ముంగొంటి వీ వమ్మునన్. పారి. 3. 34.

2 వైశాల్యము, విరివి.

ఇమ్ముచాలు — వైశాల్యమున సరిపడు.

ఆ. ... దశ,దిశలనడుమ నెఱయ దీటుగట్టి, జగములెల్ల నిమ్ము సాలక మల్లడి,గొనియె గుహబలంబు కొలఁది మిగిలి. కు. సం. 11. 582.

చ. వినుమిటు లున్న యీజనులవిప్పు గనుంగొన వచ్చినం బురం,బున కిచటిమ్ము చాలదనుబుద్ధిజనించె గణించి చూడుమా. హరి. ఉ. 2. 158.

3. ఆశ్రయము.

ఉ. ఇ మ్మనవద్యహృద్యసముదీర్ణగుణాళికి... బాలకమంత్రిభార్యయా, నమ్మను...పాండు. 1. 60.

గీ. అతులధైర్యంబునకు నీమహాత్ముఁ డిమ్ము. ఉ. రా. 5. 140.

4. ఇల్లు.

సీ. అనయమ్ము పెఱయిమ్ములను ద్రిమ్మరుచు నుండు చలివెలుంగు ననుంగుచెలియ లెవరు. నీలా. 1. 52.

గీ. తలుకు కపురంపుబరణి గందంపుఁగుడుక, చిన్నియడపంబు రతనంపుఁజిలుక పంజ,ర మ్ములును గల యొక మిద్దెటిమ్మునందు. రసిక. 4. 4.

జ. ఇమ్ముకొను.

ఇమ్ముకొను అ. క్రి. (√ఇమ్ము²-క. ఇంబుగొళ్.)
1. కలుగు. 2. నివసించు, ఉండు.

సీ. కావున నవ్వీర్యకలితుఁ డాశత్రులయమ్ము నాకులవృత్తి నిమ్ముకొనఁగ. గీ. జేసె. రాఘవ. 2. 2.

(రామాయణార్థమున 'కలుగు' అనియు, భారతార్థమున 'ఉండు' అనియు అర్థములు.)

ఇయ (ప్రాచీనశాసనములందు నామాంతములవచ్చు 'అయ్య'శబ్దమునకుబదులుగా కన్పించుచున్నది.)
ఉదా: వెంటియ, దొడ్డియ, కాటియ, భీమియ. మొ. ద. శా. 977, 990, 995.

ఇయత్ సం. విశే. (త్. ఈ. త్.) — తెనుఁగునఁ దఱచు సమాసపూర్వపదముగానే యుపయోగింపఁబడును—ఇంత పరిమితి గలది, ఇంత.
ఉదా: ఇయద్భాగ్యము—ఇంత భాగ్యము.

ఇయత్త సం. వి. ఆ. స్త్రీ. ఇంత (ఇన్ని) యను పరిమాణము, కొలఁది.

ఇయత్త్వము సం. వి. అ. న. - ఇయత్త.

ఇయ్య¹ – ఈయ¹.
ఉదా: ఇయ్యఁగలఁడు, ఇయ్యఁడు, ఇయ్యక, ఇయ్యన్, మొ.

ఉ....పనుఁగు నిచ్చి యంకుశం,బియ్యక కయ్యమాడఁ దగునే నను నీగతి వేఁచఁబాడియే. శశిబిందుచరిత్రము.

క. ఇయ్యఁగ నిప్పింపఁ గల, యయ్యల కే కాక మీస మందఱ కేలా. కవిచౌ. 4. 18.

ఇయ్య² అవ్య. (త. ఇయ్యో.) అంగీకారమును దెలుపును.

మధ్యా. ఒనం నామతునకు భార్యవగు మన్న నొడఁబడి యయ్య యనియె. భార. ఆది. 4. 141.

క. చక్కనగు మనిన రక్కసుఁ, డక్కజముగఁ బెఱఁగి యియ్య యగు నిప్పుడు నీ,యుక్కున శిరముఁ జూచెద. భార. ఆది. 6. 208.

జ. ఇయ్యకొను, ఇయ్యకొలుపు, ఇయ్యకోలు.

ఇయ్యకొను – ఈయకొను. స. క్రి. (√ఇయ్య²) అంగీకరించు, సమ్మతించు.

ఉ. ముందటియట్ల యింకఁ బదుమూఁడు దినంబుల మాత్రకున్ భవ,న్మందిరవాస మియ్యకొనినం గడతేఱు మదీయవాంఛ.... భార. విరా. 3. 62.

క. అక్కడిబంధులఁ బంపుచు, నిక్కడిబాంధవుల సచ్చు టియ్యకొనుచు నిం, దెక్కడి పెంపొందెదను. భార. భీష్మ. 1. 184.

అ. క్రి. అంగీకరించు, సమ్మతించు

ఉ. ఈతనితోడికయ్యమున కియ్యకొనం దగ దేమ.... భార. విరా. 5. 7.

ఆ. పాడుతు నెట్లుఁ బాండుపుత్రులతోఁగయ్య, మేము నీవు దీని కియ్యకొనుము. భార. శల్య. 1. 69.

చ. సమబలుతోడఁ జేయఁదగు సంధి బలాఢ్యుని తోడ సంధియున్, సమరముగాదు హీను నెడ సంధికి నియ్యకొనంగఁ జెల్లదు. ఉ. రా. 3 877.

ఇయ్యకొలుపు స. క్రి. (√ఇయ్యకొను) అంగీకరింపఁజేయు, ఒప్పించు.

గీ. ....సముచిత మగుమాటలఁ జక్కఁబడక, తక్కనే మక్కువం దగుధార్తరాష్ట్రుఁ గ్రూర తరముల నే నియ్యకొలుపువాఁడ, నవని కౌంతేయులకు నిచ్చునట్లు గాఁగ. భార. ఉద్యో. 1. 27.

ఇయ్యకోలు వి. (√ఇయ్యకొను) ఇయ్యకొనుట, అంగీకారము; అనుమతి.

చ. పెనఁకువ నాక యేల మనపెద్దల కెవ్వరి
కియ్యకోలు గాదు. భార. ఉద్యో. 2. 246.

ఉ. నాతలఁ బిచ్చగింపు మనినం బ్రభుఁ డించుక
యియ్యకోలువడన్. హరి. ఉ. 7. 282.

గీ. ఏమి సేయుదు నాదైత్యునియ్యకోలు, లేక
పీ డెవ్వరికిఁ జొరరాక యునికి, యంసి
వేఁగుచున్నాఁడ.... ప్రభా. 4. 87.

ఇయ్యది—ఈయది.

ఇయ్యన — ఈయన.

క. అయ్యై కర్మంబులదెస, నెయ్యం బెసలారఁ
గలిగి నియమనిరూఢుం, డియ్యన యన సుకృ
తంబుల, నయ్యెడుసౌఖ్యంబు నిహమునందుఁ
బరమునన్. గీ. అనుభవించుచు .... భార.
అను. 3. 306, 307.

ఇర సం. వి. ఆ. స్త్రీ. 1. భూమి. 2. వాక్కు. 3. మద్యము, కల్లు. 4. జలము.

ఇరణము సం. వి. అ. న. ఊషరభూమి, చౌటినేల.

ఇరమ్మదము సం. వి అ. పుం. వజ్రాగ్ని, మేఘము నందలి జ్యోతి.

ఇరవగు అ. క్రి. (√ఇరవు) నెలకొను, ఉండు.

మ. హరిణీలోచన కంటివే యెదుట నొయ్యా
రంబుగా సౌరభో, త్కరగుంజాతరుసీమఁ
దెమ్మెరలరాక స్వీఁక నల్లాడుక్రొ, వ్విరి
తీఁగం గని యొక్క రాచిలుక తీవిన్ బోటు
లీడింప వం, దిరవై యుయ్యల లూఁగుచున్న
యది తాయిం దుమ్మెదల్ పాడఁగన్.
విప్ర. 2. 62. నైష. 1. 52.

ఇరవారు అ. క్రి. (ఇరవు+ఆరు) స్థిరమగు, నిశ్చలమగు.

క. నరపతికి నాకుఁ బరిణయ, మిరవారఁగ
నాఁడు చేసి తిప్పుడు దేశాం, తరమునఁ
జిక్కిన నన్నును, వరునిం గూర్పంగ నీవ
వచ్చితి కరుణన్. భా. రా. సుం. 294.

గీ. అప్పు డవలీల గోవర్ధనాద్రిఁ బెఱికి, పూని
యొకకేల నెత్తుడు దానిక్రింద, గోపగోపి
సహస్రంబు గోగణంబు, నుండి ఇరవార
మేడలోనున్నయట్లు. పద్మ. 9. 233. (ఇర
వారన్ — నిర్భయముగా అనిభావము).

ఇరవు — ఇరువు². వి. (ప్రా. ఇరిఅ = కుటి. త. ఇరవు. క. ఇరుప్పు.).

1. స్థానము; యుక్తస్థానము.

క. శిరమును నాభియు హృదయము, నురమును
గర్ణములుఁ బార్శ్వయుగళము నాత్మా,
దరణీయస్థానము లి, య్యిరవులఁ గను
యోగి యాత్మ నిభవుగ నాథా. భార. శాం.
5. 589.

క. ...ధా, త్రీదైవత సమ్మానము, నేదేశము
నందుఁ గలుగు నిర వది నిలువన్. భార.
శాం. 5. 455.

క. ఇర వటే ప్రాణంబులు వే, తిరుగుడువడఁ
జొచ్చె నాదు దేహంబు గడుం, బగవశ
మయ్యెడు... భా. రా. అర. 2. 367.

2. ఇల్లు; బస.

చ. ఇరవును తల్లిదండ్రులను నెత్తినపెంచిన
వారిఁ బాసితిన్, దురమునఁ దండ్రి సైన్య
పతిఁ దోలితి నేసలతోడఁ గూడ... విక్ర.
6. 110.

క. అనవుడు మండూకేశుఁడు, విన మెన్నఁడు
నంచ లేమివిధమునఁ గాకం, బునకు నిర
విచ్చె నెవ్విధ, మున వానిం బిచపఁ గీడు
పొందెం జెపుమా. కేయూర. 3. 38.

గీ. తెరువు నడిచెడువారికి నిరవు చేసి, ధాన్య
ములు నెయ్యి నూనె వస్త్రములు లవణ,
మాదిగాఁగల యాత్రాపదార్థ సమితిఁ,
బాయ కెవ్వండు పెట్టు నాభక్తుఁ డతఁడు.
భీమ. 6. 52.

విశే. 1. స్థిరము.

సీ. ఎనమద్ల వీరన్న కిరవుగాఁ బ్రాకారమును
భోగరాగంబు లనువుపఱచె,... మల్లనర
నాథు చినబొమ్మమనుజవిభుఁడు. దా. శా.
4. 933.

2. అనుకూలము.

చ. ఇరువురు వాసుదేవులు మహిం గలరే యది
మాన్పఁ గోరునా, కిర వగుకాల మిప్పగిది
నింపెసలారఁగ నేఁగుదెంచె మ, ద్ధుర మగు
మద్భుజావిభవధుర్యత లోకము మెచ్చఁ
జేసెదన్. హరి. ఉ. 8. 108.

జ. ఇరవగు, ఇరవారు, ఇరవుకొను, ఇరవుకొలుపు, ఇరవుపడు, ఇరవొందు.

ఇరవుకొను అ. క్రి. (√ ఇరవు) 1. నివసించు, ఉండు.

క. పురిరాకొమరులకీర్త్యం,బరవాహిని భుజగపురికి బలువిడిఁ జని యం,దిరవుకొన నెడము చాలమి, మరలిన తెలిబుగ్గ లన నమరు సౌధంబుల్. పాండు. 1. 107.

క. పరమాణుతఁ గృశతం దగు, వరవర్ణినియుదర మవుడు వటపత్త్రశయుం, డిరవుకొనం దొలుతటిగతి, హరిపదబహుపాద్దశాభమై తగె నంతన్. చం. రా. 2. 47.

2. స్థిరపడు.

గీ. కలఁచి కబళించి కడువడి బలిమి మించి, గెలిచి యార్వీటి వేంకటక్షితిపుతిర్మ, తేంద్రు వంబమూఁపునను నిల్పి యిరవుకొనియె. రాజనుతు లొప్ప ధరణీవరాహమూర్తి. రామ. 387.

3. కలుగు, పుట్టు

సీ. మృగనేత్ర నేత్రలక్ష్మిని గణించినయంత నెదలోనఁ జాంచల్య మిరవుకొనియె. శశాం. 4, 53.

వ. అనుడు శుచిముఖ మెచ్చు నచ్చెరువు నిరవుకొన నతనిం జూచి యిట్లనియె. ప్రభా. 3. 57.

ఇరవుకొలుపు స. క్రి. (√ఇరవుకొను) ఇరవుకొనఁ జేయు.

క. కలికి పలుకుంజిలుకల, కొలికి నీకరుణ యిరవుకొలుపుము నాపై. రసిక. 6. 156.

సీ. తెరువులఁ గుక్కల నిరవుకొల్పవఁ జాలు నెఱెలె యోదంబులై నిలుపఁగలవు. చంద్ర. 2. 13.

ఇరవుపడు – ఇరవుకొను. (చూ. ఇరవుపఱుచు.).

ఇరవుపఱుచు స. క్రి. (√ ఇరవుపడు) నిలుపు, స్థాపించు,

సీ. తనుఁ జూచి శిథిలబంధశిరోజ యగుట నయ్యతివకు ముక్తకేశాహ్వయంబు, దయచేసి తత్త్రార్థితము లైనవరముల నొసఁగి యప్పని గాపుటసరబుద్ధి, చిఱుగుబ్బ లాని తత్క్షేత్రరాజమునకు నీశానదిక్కున నిరవు పఱిచె, వెన్నుఁడు... పాండు. 5. 157.

ఇరవొందు అ. క్రి. (ఇరవు+ఒందు) 1. కలుగు.

మ... యుష్మద్విక్రమప్రక్రమం, బనపాయంబు నపేతవిఘ్నమును నై యాఢ్యం బగుం గాత మెం,దును ధన్యం బగుఁగాత ధర్మ మిరవొందుంగాతఁ గల్యాణముల్. హరి. ఉ. 4. 99.

2. ఒప్పు.

గీ. హరిహరవిరించిముఖ దేవతానుభావ, ఘనతర స్వర్ణకారు లొక్కటియ కాఁగఁ, గరఁగి కూర్చిన యుపరంజికడ్డి యనఁగ, సూర్యుఁ డిరవొందుఁ దేజోనివార్యుఁ డగుచు. నరస. 1. [illegible]. వసు. 1. 124.

(ఇట్లే 'ఇరవందు')

శా.... రఁ డోలాలకులారఁ జల్ది గుడువన్ రమ్యస్థలం బిక్కడి,దండన్ లేఁగలు నీరుద్రావి యిరవందం బచ్చికల్ మేయుచుం,దండంబై విహరించుచుండఁగ సమందప్రీతి భక్షింతమే. భాగ. 10. పూ. 493.

ఇరాంబరము సం. వి. అ. న. వడగల్లు.

ఇరాచరము సం. విణ. (అ. ఈ. అ.) 1. భూచరము. 2. జలచరము. వి. అ. న. వడగల్లు, కరక.

ఇరాలు – ఈరాలు (√ఇరు).

(అచ్చు పరం బగునపుడు ఈయొక్కచోటనే 'ఇరు' అను నాదేశము కనఁబడుచున్నది.)

ఉ. అనగరంబుత్రోవను దినాధిపుఁ డేఁగుచు దారి కడ్డమై,పూనిక నున్నకోటఁ గని పోవఁగ లేక యిరాలు మేనులం,దా నటు దిడ్డి దూఱి చనెఁ దథ్యము గాదని యంటి రేని యా,భానుని ద్వాదశాత్ముఁ డని పల్కఁగఁ గారణ మేమి నిచ్చలున్. రుక్మి. 1. 43.

ఇరావంతుఁడు సం. వి. డ. పుం. 1. రాజు. 2. అర్జునునకు ఉలూచియందుఁ బుట్టినకొడుకు.

ఇరావతి సం. వి. ఈ. స్త్రీ. 1. పంజాబునందలి యొక నది (రావి). 2. వటపత్త్రివృక్షము.

ఇరిణము సం. విణ. (అ. ఆ. అ.) శూన్యము. వి. అ. న. ఊషరము, చౌటనేల.

ఇరిమేదము సం. వి. అ. పుం. అరిమేదము, వెలితుమ్మ (వృ. వి.)

ఇరివిలి వి. పోఁగరతోఁ జేయఁబడినరంధ్రము. (గ్రా)

ఇరివిల్ల సం. వి. అ. స్త్రీ. తలయందుఁ గలుగు వ్రణభేదము.

ఇరివిల్లిక సం — ఇరివిల్ల.

ఇరు వ — ఇను. (చూ. రెండు).

(హల్లు పర మగునపుడు 'రెండు' అనుదానికి వృత్తియందు వికల్పముగా వచ్చు ఆదేశము. 'ఇరుగురు'లోఁ దక్క విడిగా దీనికిఁ బ్రయోగము లేదు.)

జ. ఇక్కట్టు, ఇక్కన్ను, ఇద్దుగ, ఇద్దుము, మొ.

ఇరుకారు — రెండుకారులు.

(కారు—నాలుగేసిమాసముల కాలము)

భీమ. 1. 109.

ఇరుగాలు — రెండుకాళ్లు, పాదద్వయము.

వ. ఉరంబును మెడయు నిరుగాలం ద్రొక్కినఁ ద్రోచియు....భార. సౌ. 1. 152.

ఇరుగెడ — రెండుప్రక్కలు. ఆము. 6. 125. వేం. మా. 1. 287.

ఇరుదెగలు—ఉభయపక్షములు. ఉ. రా. 2. 61.

ఇరుదెఱఁగు — రెండు విధములు. కవిజనా. సంజ్ఞా. 11.

ఇరుపక్కియలు — ఉభయపార్శ్వములు. భార. అర. 1. 306.

ఇరుపీనుఁగు — రెండు పీనుఁగులు. భార. భీష్మ. 2. 209.

ఇరుపుట్టి — రెండుపుట్లు. ద. కా. 4. 978.

ఇరుప్రొద్దు — రెండుపూఁటలు.

సీ. ఇరుప్రొద్దు గుడుచుచు వెడనెడఁ గుడువక యుండునాతండు సదోపవాసి. భార. శాం. 4. 368.

ఇరుబరులు — రెండుపార్శ్వములు, రెండు ప్రక్కలు.

(కిరాతార్జునులకథ)క. ఇరువురు నేసినబాణము, లిరుబరులును దాఁకి తిరిగె నిరుదెసలకు న,క్కి యిరుమొదములవట్టువ, తిరుప గొనెడు క్రమముతో నతిత్వరితగతిన్. కా. 4. 181.

ఇరుమేయి, ఇరుమేలు — రెండుపార్శ్వములు. కు. సం. 10. 486. అప్ప. 4. 151.

ఇరుమేను — రెండు దేహములు.

క. హరుఁడు వినోదార్థముగా, నిరుమే నయి రణ మొనర్చె నింతియ కా కి,వ్వరుసున నక్కజమగుసం,గర మొనరింపంగ నొరులఁ గంటిమె యెందుఁ. భార. ద్రో. 5. 295.

ఇరువంక — 1. రెండుపక్షములు.

గీ. ఎదురుగా నేఁగుదెంచుచో నింద్రమయ్యెఁ, బెండ్లి యిరువంక చుట్టంపుఁ బెద్దలకును. నైష. 6. 84.

2. రెండుప్రక్కలు.

సీ. ఉరుచిత్ర కాగ్నిశిఖోన్మేష మిరువంక నిరువంకఁ గుండలిస్ఫురితకర్ణ,ము. వసు. 1.6.

ఇరువ(ప)ఱియ — రెండు పఱియలు. భార. కర్ణ. 1. 93, సౌ. 1. 191.

ఇరువాఁగు(లు) — 1. ఉభయపక్షములు. వా. 6. 110.

2. ఉభయసైన్యములు. భార. విరా. 3.198.

ఇరువాయ — రెండుపాయలు.

ఉ...ఇరువాయగా ముడిచిఁ దార్చినవెండ్రుకల న్మిషంబునఁ. నైష. 1. 51.

ఇరువైపు — ఇరువంక. వరాహ. 11. 106.

ఇర్మేలు — ఉభయపార్శ్వములు.

శా....తెలిదీవిం బోల్చు పెన్ప్రేలు ని,ర్మేలం బాయనివేల్పుదాలుఁ గలసామిన్ వెన్నునిం గొల్చెదన్. చంద్ర. 5 58.

ఇరుగన్ను వి. ఔ. రెండు నేత్రములు.

చ....ఇరుగంట నిప్పుకల్, చిటచిట రాల... రా. వి. 5. 17.

ఇరుఁబుట్టువు వి. (√ఇరు) — రెండు పుట్టువులు కలది—1. పక్షి. 2. బ్రాహ్మణుఁడు.

సీ. తేజునఁ బడగ లెత్తియు నిరుఁబుట్టువు గోరలఁ గన్గొని మూలఁ దూఱుకొనుచు. అచ్చ. రా. బాల. 106. (రెండర్థములకు నిదే యుదాహరణము).

ఇరుగడ(లు) వి. (√ఇరు) రెండుప్రక్కలు. భార. విరా. 5. 204. యయా. 2. 8.

ఇరుగాలిపసి వి. (ఇరు+కాలు+పసి) ద్విపాత్పశువు, రెండు కాళ్లు గల పశువు.

ద్వి. మిమ్మిరుగాలిపసుల...బస. పు. 6. 575. (ఇరుగాలిపసులఁ – పశుప్రాయులను)

ఇరుగు – ఇరువు'. విశే. ప్రక్కనున్నది. (చూ. ఇరువు^{1}) వి. ప్రక్క, సామీప్యము.

ద్వి. ఇరుగింటిలోఁ బని యెఱుఁగ వేమియును, నొరుగింటిపనిఁ దీర్పఁబోయెదు కంస. అ. మ. క. 2 118 పే. 11 పం.

ఇరుగుడు – ఇరువుడు. వి. (క. ఇరుగండి.) శింశుప (వృ. వి.) ఆం. భా. 2. 49. అచ్చ. రా. సుం. 31.

ఇరుగురు – ఇరువురు.

ఇరుగేలు వి. ఔ. (ఇరు+కేలు) రెండుచేతులు.

సీ. తనయిచ్చఁ బగవానిదర్పమంతయుఁ బుచ్చి యిరుగేలితోఁ బ్రాణ మిచ్చి కాచె. హరి. ఉ. 8. 280.

ఇరుచే(సే)యి వి. ఔ. (√ఇరు) రెండుచేతులు.

సీ. ఇరుచేయి నెత్తి...భార. మౌ. 151.

(ఇరుచేయిఁ – ఇరుచేయియును.)

గీ. శిరముగోఁకంగఁదగ దిరుసేత...భార. అను. 4. 102.

ఇరుచేఁబడు అ. క్రి. కుదియఁబడు.

ఉ...తల యల్లనఁ గాళ్ళకు నందియందిలోఁ, చక్కికి నొక్కి నొక్కి యిరుచంబడ గుమ్మడి మూటగట్టి పీ, పెక్కి దువాళిచేసి చలి యిక్కడ నక్కడఁ బెట్టు వేకువన్. క్రీడా. 45.

ఇరుచేవంచె న. (√ఇరు) – రెండు అయిదులు – పది. అచ్చ. రా. యు. 17.

ఇరుదలగ్రుడ్డుకానుపు వి. (√ఇరు)– రెండు తలలు గలపక్షి–గండభేరుండము. అచ్చ. రా. అర. 4. (ఇశ్లే. ఇరుదలపులుఁగు.)

ఇరుదలపాము వి – రెండు తలలు గలపాము – డుండుభము. (శ. ర.).

ఇరునూఱు న. (√ఇరు - క. ఇన్నూఱు. త. ఇరునూఱు.) రెండువందలు.

ఉ. నూఱు మదావళంబు లిరునూఱు హరుల్ ...ఉ. రా 7. 46.

ఇరుపర్వునేల వి. (√ఇరు) రెండుకోసుల దూరము. ఆం. భా 2. 9.

ఇరుమూఁడు వి. ఔ. (√ఇరు) ఆఱు.

క. ఇరుమూఁడు రుచుల...మనుచ. 5. 16.

ఇరుల(లు)గొంగ వి. (√ ఇరులు) – చీఁకటికి విరోధి – 1. సూర్యుఁడు.

సీ. ఇరులగొంగ తమ్మివిరిబోఁడివగకాఁడు ... నీలా. 3. 45.

2. చంద్రుఁడు. 3. అగ్ని.

ఇరుల(లు)దాయ – ఇరులగొంగ. నైష. 8. 201.

ఇరులు – ఇర్లు. వి. ప. (క. త. ఇరుళ్.) 1. అంధకారము, చీఁకటి.

సీ. ఇరులున నొంటిఁ బోఁ బరసతి నెట్టుట యది తన్ను నంటుట కానపడుట ...విజ్ఞా. ప్రా. 105.

గీ. ఇరులు గెలిచిన యంతఃపురేందుముఖుల, కురులు మరుఁ డనువేఁటకాఁ డురులు సేసి. నైష. 3. 90,

క. విదితేనె మేపరులకుఁ, హరినీలపుసరుల కిరుల కజ్జాళికురుల్, గురులై ...చం. రా. 3. 74.

వ. పృథువనంబులలోఁ దరలనియిరుల కిరవగు తోరంపుటిరంపుగుంపుల. ఉ. రా. 3.191.

2. నలుపు.

గీ. మృగమదము మించుతములంపుటిరులమోవి, దళముగా...ఆము. 4. 185.

(పై మూఁడు ప్రయోగములఁ బట్టి నిత్యబహువచనాంతముగాఁ గూడఁ గన్పట్టుచున్నది.)

బ. ఇరులగొంగ, ఇరులదాయ, ఇరులుకొను, ఇర్లగొంగ, ఇర్లు.

ఇరులుకొను అ. క్రి. (ఇరులు+కొను) చీఁకటులు గ్రమ్ము.

సీ. పార్శ్వభూమి నభీరుభటకదంబకరాళహేతిచ్ఛటాచ్ఛాయ లిరులుకొనఁగ, సామంత

మండనోద్దామమాణిక్యాంశుమండలంబొలసి యీరెండ గాయ. మనుచ. 1. 12.

సీ. శైత్యపాండిమలు తుషారాంతమునఁ జేరె నిరులుకొనఁ ద్రాక్షపందిరులపిఱుల. ఆము. 5. 189.

(ఇరులుకొను అనఁగా 'సాంద్రముగా నల్లుకొను' అని భావము.)

ఇరువది — ఇరువయి, ఇరువై, ఇర్వది. న. (ఇరు + వది) రెండుపదులు.

క. ఇరువదిచేతుల శంభుని, పరిపూజనసేయుచుండి...ఉ. రా. 8. 208.

ఇరువయి న. (√ఇరు) ఇరువది.

ఉదా: ఇరువయిపుట్లు వెలిసేను. ద. శా. 4. 661.

ఇరువాఁడికైదువు వి. (ఇరు) రెండువైపులను వాఁడి గలఆయుధము. చంద్రి. 4. 107.

ఇరువాయికట్టు వి (√ఇరు) మలమూత్ర బంధరోగము. (చి. ని.).

ఇరువు¹ — ఇరుగు. విశే. ప్రక్కనున్నవాఁడు.

మ. సరిసామంతుఁడు శ్రీకుమారవనికాచాళుక్య భీమేశ్వరే,శ్వరదేవుం డుపకంఠబాంధవుఁడు శ్రీసంవేద్యరాజైకవుం, డిరువుం బొర్వ్యను బల్వలేశుఁడు మృకండేశుండుగా నేలె ని,ద్ధరణీమండలి భీమనాథుఁడు .... భీమ. 5. 89.

వి. ప్రక్క.

క. అని నియతి చేయుటయు న,మ్ముని పలుకులు కన్యకాసమూహం బెల్లఁ,విని యట్లిరువులఁ జేరక, చవనం దొక్కర్తు విధివశంబున వినమిఁ. నిర్వ. 2. 20. (శ. ర. పా- ఆయిరువునఁ జేరక-ముద్రి).

ఇరవు² — ఇరవు. వి. స్థానము.

రగడ. మావులు దగుమరుమావుల కిరువులు, కావులకును గడుకావులవిరువులు. యయా. 4. 26.

సీ.... నెఱనీటు కిరువు పన్నీటిచెలువు. శశాం. 4. 50.

ఇరువుడు — ఇరుగుడు. వి. శింశుప (వృ. వి.)

ఇరువు(ర్వు)రు — ఇరుగురు న. బ. (రెండు అనుదానికి మహన్మహత్వార్థక బహువచనరూపము) ఇద్దఱు. భార. ఆది. 2. 10. ఉ. రా. 2.160

ఇరువున — ఇరుస. దా. శా. 1015.

ఇరువై — ఇరువది.

మ. ఇరువైనాలుగుమూళ్ల (?) మేం ... కాశీ 1 58.

క. ఈయొనిమిది భేదంబులఁ, బ్రేయసులు పదార్వురం బ్రభిన్నాత్మకలై, యాయతగతి నిల నూటిరు, వైయొనిమిది భేదములను వఱలుదు రెలమిన్. నంస. 2. 50.

ఇరుస వి. (√ఇరు) రెండుకుంచముల పరిమితిగల మానవిశేషము, అరిదూము.

సీ. ఇరుసవడ్లను బోసి యొడ నెరపి. దశకు. 10. 105.

ద్వి. ఎట్టకేలకు బియ్య మిరుస గల్గినను బస. పు. 4. 900 పం.

గీ. ప్రస్థయుగ్మాఖ్య యిరుస నాఁ బలుకఁబడును, జనను ముక్కుస నాఁగఁ బ్రస్థత్రయంబు. ఆం. భా. 2. 270.

ఇరుసత న. (ఇరు + సత) పదునాలుగు.

గీ. ఎపుడు నిరుసతజగముల నెదురు లేక, మిక్కుటంబైన తేజున మెఱయుచున్న. అచ్చ. రా. సుం. 57.

ఇరుసు వి. (క. ఇరసు. త. ఇరుసు) బండియొక్క అక్షము. కు. సం. 4. 489.

ఇరుసె(చె)వి వి. (√ఇరు) రెండవచెవి; రెండవ మనుష్యుఁడు.

క. ఇరుసెవి యెఱుఁగక యుండం, దరుణీ సుఖమనుభవింపఁ దలఁచినఁ బదివే,వుల్ కన్నులెదుటఁ బడితిని, సరిపా రెల్లిదముచేయ జాణెత నయితిన్. ఉ. హరి. 5. 197.

గీ. ఒంటి నేతెంచి మంతనం బుండి నిలిచి, చక్రధరుతోడ హితకార్యచర్చ చేసి, యేఁగె దేవేంద్రుఁ డిరుచెవి యెఱుఁగకుండ, సిద్ధసంకల్పుఁడై యాత్మశిబిరమునకు. భీమ. 4. 50.

ఇర్గళ(ల) నం. వి. అ. స్త్రీ - ఇగ్గళము.

ఇర్గళము సం. వి. అ. న. అర్గళము, తలుపుగడియ.

ఇర్పలము, ఇరువలము వి. (ఇరు+పలము) రెండు పలములు. ఆం. భా. 2. 269. దా. శా. 4. 1291.

ఇర్ల(ర్లు)గొంగ — ఇరులగొంగ. అచ్చ. రా. యు. 19. (ఇర్లే. ఇర్లవేఁటకాఁడు. మొ. అచ్చ. రా. అయో. 42.)

ఇర్లు — ఇరులు.

(చీఁకటి).

వసు. 6. 4.

ఇర్లుగొను — చీఁకట్లుగ్రమ్ము. కు. సం. 3. 261.

ఇర్వది — ఇరువది.

గీ. ...ఇర్వదేనేండ్లనిన్నుఁ దలఁచి. కాశీ. 4. 91.

ఇర్వారువు సం. వి. ఉ. పుం. స్త్రీ. ఉర్వారుకము, దోస (వృ. వి.) (వై. ని.).

ఇర్వురు — ఇరువురు. దశా. 2. 430.

ఇఱి[1] విశే. (√ఇఱియు)-ఇది ప్రత్తియందే కనఁబడుచున్నది-1. ఇఱుకైనది, సందులేనిది.

ఉ. ఆరథికోత్తముం డధికహర్షముఁ బొందుచు నమ్మహీశ్వరుల్, గాఁవ మొప్ప గ్రుచ్చి యిఱి కౌఁగిట జేర్చి ... భార. శల్య. 2. 416.

గీ కన్నియలమిన్న యిఱిగుబ్బచన్నుఁగవకు. రసిక. 3. 65.

2. సన్నమైనది.

సీ. హరిణాక్షియిఱిగౌను హరికైనఁ బల్లవాధర యూరులు సరసతరులకైనఁ. గీ. బట్టి వర్ణింప నలవిగాదు.. అచలా. 2. 58.

ఇఱి[2] — ఇఱ్ఱి. (వి. ఇర్లు—చూ. ఇఱ్ఱి.)

ఆ. ఆత్మజవము వచ్చి హరిణంబు డిగి భీతిఁ, బాఱఁ గాళ్లు రాక పవముఁ డమర, తెగిచి కూడముట్ట రెక్కిరింత యిఱివోరి, గఱికఁ దిగిచి వోరఁ గఱచుకొనియె. కవిక. 2. 120.

ఇఱించు స. క్రి. (√ఇఱియు) — ఇఱియించు.

చ. అవవుడుఁ గృష్ణుఁ జూచి యనిలాత్మజుఁ గబ్బలుఁ బట్టి త్రిప్పి గ్రక్కున ధర వైచి త్రొక్కి కడకాలొకకేల నిఱించి యెత్తి వేచె నకఁగ నీక ముష్ణి జరచే నదుకైన శరీర మంతయుఁ, బనుపడ రెండువ్రయ్యలుగఁ జాపి రవుం బరిమార్చి యార్చుచున్. పద్మ. ఉ. 10. 221.

చ. తొలఁగక శౌరి యగ్రజముతుండము కేల నిఱించి పట్టినన్. పద్మ. ఉ. 9. 311. (చి. ని. పా. మలంచిపట్టినన్. అని. ముద్రి).

ఇఱికి వి. బాలక్రీడావిశేషము. (శ. ర.).

ఇఱికించు స. క్రి. (√ఇఱుకు) ఇఱుకఁజేయు.

గీ. కఱకుటంఘ్రుల నిఱికించి గట్టిగదల. మనుచ. 4. 58. ఆము. 4. 46.

(వ్యవ) ఆమాటనడుమ నిఱికించి వ్రాసినాఁడు.

ఇఱియించు — ఇఱించు. స. క్రి. (√ ఇఱియు) ఇఱియఁజేయు.

(క) బిగియించు.

గీ. హస్త మిఱియించి పట్టినయపుడు కదిసి, యంగుళులు రంధ్రహీనంబు లయ్యె నేని, యతనిఁ గల్యాణ లక్షణాన్వితునిఁగాఁగఁ, జెప్పు సాముద్రికజ్ఞానసిద్ధబుద్ధి. కాశీ. 4. 82.

(చ) బిగించిపట్టు.

సీ. అద్దంబుపిడి ముట్ట వలయుపాణితలంబు లస్త్రకం బిఱియించు లావుకలిమి. ఉ. హరి. 1. 161.

వ. ఇఱియించినయోషాధరంబులు ముమ్మాఱు న్వ్యాశియించి. కాశీ. 5. 201.

(ట) బిగించికట్టు.

క. అని కరుణ పుట్ట వేఁడిన, విని యొకబలు తీవ బగ్గవిడిచిన నావృద్ధుని నద్దెస మొల నిఱియించిన వెంవును లావు మెఱయఁ జేఁదిరి వెడలన్. దశకు. 11. 77.

ఇఱియు అ. క్రి. 1. బిగియు.

సీ. ...అభ్యామిని వగచుచు నాతని నెత్తి కాఁ గౌఁగిట నిఱియఁ జేర్చి. భాగ. అశ్ర. 2. 84.

సీ. దాకలివను బూవుదండ చేరిచి మెడ యిఱియంగ నురి బిగియించుదాన. రసిక. 4. 86.

క. నిఱుపేదయింటి కేటికిఁ, బఱతెంచు నిధానమట్లు పఱతెంచెవయే, నిఱుపేదయభాగ్యతఁ

దలు,పిఱియఁగ నిడుఁ గాక చౌరఁగ నిచ్చునె దానిన్. నైష. 4. 73.

2. దట్టమగు.

ద్వి. మెఱుఁగుఁ గైదువుల క్రొమ్మెఱుఁగులు దిశల, నిఱిసినచీకట్ల నెడలఁగ జడియ. ద్వి. హరిశ్చ. ఉ. 2317.

ద్వి. ఆకులతఱుచున నంటి పెల్లిఱియు,చీఁకటి మేన నిల్పినవల్పు గాఁగ. ద్వి. హరిశ్చ. పూ. 1997.

స. క్రి. ఇఱియునట్లుచేయు, అంటసిల్లఁజేయు.

చ...కిరణంపుఁగొన ల్గొని మోము మోముతో, నిఱియుచుఁ జేర్చి ప్రేయసుల కిచ్చుచు నాడె దివిం జకోరముల్. పి. శకుం. 3. 159.

జ: ఇఱి¹, ఇఱించు, ఇఱియించు.

ఇఱుకటము – ఇఱుకు వి. (√ఇఱుకు) 1. సంబాధము, ఇఱుకుచోటు.

క. తఱచగు పెనుసందడిలో, నిఱుకటమునఁ బడ్డ నృపతి...నైష. 40. 124

వ ఇవ్విధంబున వరదంబులయిఱుకటంబు గడచి యెడ గలుగ నిలిచి. భార. విరా. 5.213. (ఇఱకటము అని ముద్రితము).

శ్లో. తస్థౌ విముక్తో రథబృందమధ్యాత్. సం. భార. విరా. 67. 27.

వ. ఈరథబృందంబుల యిఱుకటంబు వెడలి నిలుతమని కదలిన...భార. విరా. 5. 211. (చి.ని. పా-ఇఱకటము. ముద్రి.

2. ఇక్కట్టు, చిక్కు, బాధ.

ద్వి. క్రూరాత్మ మద్ఘనఘోరశాపాగ్ని, నీ రాష్ట్రమును నిన్ను నీఱు గావింతుఁ, గాదేని యీ యిఱుకటములు మాని, లేదు బొంకితి నని లెమ్ము...ద్వి. హరిశ్చ. పూ. 1414. (ఇఱకటము. ముద్రి.)

విశే. ఇఱుకైనది.

గీ. ఎత్తినప్పుడు విడియుచో నిఱుకటంపుఁ, దెరువునందు నడపు సెడి తిరుగఁబడిన, యట్టియెడ నిద్రవోయెడునవసరమున, శాత్రవుల బెట్టు పైఁబడి చంపవలయు. భార. శా. 1. 25. (ఇఱకటము. ముద్రి.)

ఇఱుకాటము – ఇఱుకటము (√ఇఱుకు)–శ.ర.

ఇఱుకు స.క్రి. (క. ఇఱకు, ఇఱకు. త. ఇఱుక్కు.)

1. ఇముడ్చు.

క. చఱచి యొక చేతఁ గూర్మముఁ, బెఱచేత గజంబుఁ బట్టి పెనఁచి ఖగేంద్రుం, డిఱికికొని గగనవీథిన్, బఱచె వియచ్చర విమానపంక్తులు దూలన్. భార. ఆది. 2. 69.

2. రెంటిసందున నొక్కి పట్టు, బిగియఁబట్టు.

ఆ. గరుడినడుము మెడయుఁ గాలును గేలును, నిఱికికొనుచుఁ జక్రి వెఱచి పఱచె. కు. సం. 2. 204.

క. నెరవునఁ దత్తనువుం దన, చరణంబులనిఱికి యెత్తి చా వుడిపి... భార. కర్ణ. 2. 80.

చ. ఇరువురఁ జంకలం దిఱికి యే పెసలారఁగ బాహుపీడన,స్ఫురణ నొగిల్చి పెల్చఁ దెగఁ జూచి జలంబులలోన వైచినన్...హరి,పూ. 5.26.

అ. క్రి. 1. ఇముడు, అణఁగు.

గీ. ప్రాఁకి యమ్మేటి యిరుగుడు మ్రాఁకు చివురు, కొంపములలోన నిఱికి యజ్జోటి సారె, సారెకును రామ రామ యన్పేరు నుడువ, నొనం నాలించి సీతయంచును దలంచి. అచ్చ. రా. సుం. 31.

సీ. అంగుష్ఠమున నిల్చినా కిరీటము తాఁకి పట పట బ్రహ్మాండభాండ మదరు, నట్టె చేతులు చాఁచెనా పూర్వపశ్చిమచంద్రదినేంద్రులుం జంక నిఱుకు. దశా. 3. 171. (ఇట మహా ద్బహువచనాంతకర్తకు ఏకవచన క్రియ యుపయోగింపఁబడెను.)

2. రెంటిసందునఁ జిక్కి అదుముడువడు.

గీ. తలలు దఱిగి పూజించినదర్పలీల, పెసఁగు వీరుఁడు నీశైల మెత్తఁబోయి, బాహులిఱుకంగఁదాల్మిని బాసి కూసె. హరి. ఉ. 6. 9.

క. బిగు వెడలి సీల యూడిన, నగచరుబీజంబు లిఱుక నా వొప్పిఁ గడున్, వెగ డొంది

మొఱలు వెట్టుచుఁ, దెగియెన్ మర్కటము దానిత్రిమ్మరట వింటే. నా. పంచ. 1. 92.

వి. సంకుచితస్థలము, ఇఱుకుచోటు.

సీ... పాతాళభవనకోటి, కెల్లను గ్రిందైన యిఱుకున నున్న మీతండ్రి విరోచన తనయుఁ డెలమి... హరి. ఉ. 7. 30.

విశే. సంకుచితము, విశాలము గానిది.

(వ్యవ) ఆయిల్లు మిక్కిలి యిఱుకుగా నున్నది.

జ: ఇఱికించు, ఇఱుకటము, ఇఱుకాటము, ఇఱుకుడు, ఇఱుకుమెడ, ఇఱుకుమ్రాను.

ఇఱుకుడు విశే. (√ఇఱుకు) బాధకము.

మ. కుపితానంగశరాగ్ని దాహమున నాషోణి విధుం డెంతయున్, దపియింపన్ వెస నుగ్రభానురుచు లుద్గారించుచున్ జంద్రికా, తపమున్ ముంచినఁ గ్రిందుమీఁ దిఱుకుడై దాపంబు రెట్టింప నే, యుపచారంబున మామనోక్కొ యిది యం చూహించి చిత్తంబునన్. పి శకుం. 3. 162.

ఇఱుకుమెడ వి. (√ఇఱుకు) మిక్కిలి కుఱుచ మెడ. (చి.ని.)

ఇఱుకుమ్రాను వి. (√ఇఱుకు) ఆవరణములోపలికి మనుష్యుఁడు మాత్రము వెళ్లుటకు వీలుగాను పశువులు పోకుండునట్లుగాను పాఁతినపంగల కొయ్య. (బ్రౌ.)

ఇఱుము వి. (త. ఇఱుంబు.) మూల, మఱుఁగుచోటు.

క. తనకడుపున నొకయిఱుమునఁ, గొనకొని జగములను నిముడుకొను పెనుముదుకండు.... భాగ. 8. 496. (చి.ని.పా- ఇరువున. అనిముద్రి.)

వ.... ఎడ లిఱుములు సందులు రంధ్రంబులు లేకుండ నిండి. భాగ. 8. 824, 10 పూ. 1627.

జ. ఇఱుముకొను.

ఇఱుముకొను అ.క్రి. (√ఇఱుము) మఱుఁగుపడు.

చ. ఇఱుముకొనం దొడంగె దెస లేచినచీఁకటి వంచుఁ జేతులం, గొఱవులు పట్టిక్రుమ్మరుచు.... భా. రా. యు. 1080.

ఇఱ్ఱి వి. (బ. ఇఱ్ఱులు, ఇర్లు) మగజింక, హరిణము.

క. మనసిజరాగంబునఁ బెనఁగినయిఱ్ఱిని లేడిఁ జూచి కృతహస్తుఁడు పెల్చన యేనమ్ముల నారెంటిని ద్రెళ్లఁగ నేసెఁ గడుఁ గఠినహృదయుండై. భార. ఆది. 5.40.

చ.... ఋక్షసంఘముల తేజము దూలిచెఁ బుండరీకముం, డలిఁ దెగటార్చె నిర్లదటడంచె నహో కరిచాతురిగతుల్, విలసిల రాజు నైజగుణవిక్రమచాతురి.... సారంగ. 1.101. (చంద్రపక్షమున 'చీఁకటు' అని అర్థము.)

జ. ఇఱ్ఱిగోఱజము. ఇఱ్ఱిపోతు.

ఇఱ్ఱింకుఁజూపు వి. (√ఇఱ్ఱింకులు) అఁగంటిచూపు. క్రేఁగంటి చూపు. కవిక. 3. 226.

ఇఱ్ఱింకులింకు అ.క్రి. (√ఇఱ్ఱింకులు. త. ఇఱంకు.)

1. మిక్కిలికుపిక్కుచు; ఊఁగుచు.

సీ. ఇఱ్ఱింకులింకి బీడెండఁ బెన్బీఁటికల్ గాతంబులై తటాకములు బలసె. శ్రీరం. మా. 4. 62.

సీ.... భామవారంపు వీఁ భద్ర పల్లెఁ మిడుగృహదైవతంబు లిఱ్ఱింకులింక అము. 4.43. (ఇఱ్ఱింకులింక. ఆము. 4.43. (ఇఱ్ఱింకులింకు - పస్తుచేఁ గృశించు.)

2. క్రుంగఁబడు.

సీ. ఎవ్వాఁడు వింధ్యాద్రి నిఱ్ఱింకులింకించె గంభీరహుంకారగర్జనమున. భీమ. 2.77

ఇఱ్ఱింకులు వి. బ. (ఇంకులు + ఇంకులు) మిక్కిలి యింకుటలు. (చూ. ఇఱ్ఱింకులింకు, మొ.)

జ. ఇఱ్ఱింకుఁజూపు, ఇఱ్ఱింకులింకు, ఇఱ్ఱింకులు చేయు.

ఇఱ్ఱింకులుచేయు స. క్రి. (√ఇఱ్ఱింకులు) అడఁచు.

ఉ. మంకెనపువ్వుమీఁదియళిమాడ్కి వృపాధర పల్లవోదరా, లంకృతి యైవదంతపదలాంఛనముం గని కన్నుఁగోనలం, దంకురితంబులైన దరహాసలవంబులు పద్మనేత్ర యిఱ్ఱింకులు సేసెఁ బక్ష్మములయీఱమిఁ గాటుకచిమ్మచీఁకటిన్. నైష. 7. 198.

ఇఱ్ఱిగోఱజము వి. (ఇఱ్ఱి) మృగమదము, కస్తూరి.

గీ. ఒక్కయెఱుకుతేఁడు వక్కకొమ్మును నిఱ్ఱి, గోఱజంబు జున్నుఁ జాఱపప్పుఁ, బిలి

గఱుల యంపకోలలు నెలవిండ్లుఁ, గాను
కచ్చి కరయుగంబు మొగిచి. మనుచ.
4. 14.

ఇఱ్ఱిపోతు — ఇఱ్ఱి. మనుచ. 4.22.

ఇఱ్ఱియ వి. పార్శ్వము, ప్రక్క. (చి.ని.)

ఇల వి. (సం. ఇలా) భూమి. సాం. ని. 62.

ఇలతాల్పు - భూధరము, పర్వతము. సాం.ని. 53.

ఇలవేల్పు - భూసురుఁడు, బ్రాహ్మణుఁడు. నిరం. 4. 31.

ఇల నం - ఇడ.

ఇలకఱచు - ఈలకఱచు. అ.క్రి. మీఁదిపండ్లు. క్రింది పండ్లతోఁ గదియ బిగించు.

గీ. కడిఁదివిలు చేఁది గుఱి కిలకఱచి నిలువు,
మరునికువలయశరముకంపములఁ బోలు...
సలజ్జ దృగ్విభ్రమములు. ఆము. 5. 13.
(శ. ర. పా.).

స. క్రి. బిగఁబట్టు.

ఆ. అట్టు దూల నేయ నాతండు మన సిల,కఱచి
ధైర్య మూఁత గాఁగ నిలిచి. భా. రా.
యు. 702.

ఇలకోడి వి. (త. ఇల్‌కోళి, నిలక్కోళి.) ఝిల్లిక, ఈలపురుగు, చిమ్మట.

ఇలటము — ఇల్లటము.

ద్వి... వెల్మఁ దొక్కఁ,దధముఁడై చింకాల
మఱివ నర్థించి, యిలట ముండఁగఁ గూఁతు
లేద్వుర మొఱఁగి, పిలిపించి యొరులకుఁ
బెండిండ్లు సేయ...పండితా. పురా. 98పా.

ఇలబిల సం. వి. అ. స్త్రీ. విశ్రవసుని భార్య,కుబేరుని తల్లి.

ఇలాయి(యీ) వి. చుట్టవత్తులు వేసెడు దివ్వటి.

మ. తగ సూర్యప్రభ లాయిలాయులును జంద్ర
జ్యోతులున్...హంస. 8. 28.

మ. ఇట్టై కరదీపికాతతు లిలాయీలున్...
రంగా. 8. 145.

ఇలారము — ఇలువారము. (శ. ర.).

ఇలి వి. ఎంగిలిమెతుకు.

గీ. పామునకు బలి వెట్టని ప్రతినవారు, ఈఁగ
కెన్నఁడునే నిలి యిడనివారు. నైష.7.55.

(వ్యవ) వానియింటిలో ఇలభిక్షము బలిభిక్షము పుట్టదు.

ఇలి సం. వి. ఈ. స్త్రీ. కరవాలము, కటారం.

ఇలింద — ఇలివెంద. వి. ఇంద్రవల్లి (వృ. వి.). (బ్రౌ.)

ఇలిక సం. వి. అ. స్త్రీ. భూమి.

ఇలివెంద — ఇలింద.

ఇలు — ఇల్లు^{1}. (చూ.)

(గృహము)

క. ఇలు వెలువరించి...భార. ఆది. 6. 180.

క. లక్కయిలు గాలినది మొద,లక్కట మాతల్లి
....భార. ఉద్యో. 3. 136.

సీ....లక్కయి ల్గాలిచి....భార.ఉద్యో. 3.366.

(గృహకృత్యము)

ఉ....సఖులై తలిదండ్రులు గూడి దేవియుం,
దేవరవోలె నుండి యిలు దీర్పఁగఁ గాఁపుర
మొప్పువానికిన్. మనుచ. 1. 53.

ఇలుకరించు స. క్రి. ఇగిలించు, తెఱచు.

క. భూకాంత నీరువట్టుకుఁ, గాక వదన మిలు
కరింపఁ గాన్పించినపం,డ్లో కాకన వెలి
పుచ్చులు, లోకములోఁ గాచె నిట్లు లోఁబడె
జనముల్. వరాహ. 10. 30. (ప్రయో
గాంతరము కనఁబడ లేదు.

ఇలుకు(ల్కు) అ. క్రి. బెణఁకు.

సీ. గోరక్షణమునకై గోవర్ధనమహీధ్ర మెత్తిన
నాఁ డెంత యిల్కెనొక్కొ.... గీ... అని
తొంటినొప్పి దీఱ, నట్టవలచేయి గట్టిగాఁ
బట్టి పట్టె. బహు. 3. 29.

వి. (శ. ఇలుకు.) బెణఁకు తొలఁగుడు.

ఉదా: ఇలుకునొప్పి — బెణఁకువలనినొప్పి.

(వ్యవ) వాచేయి యిలుకు పట్టినది.

ఇలుగు — నీలుగు.

(చచ్చు)

క. బలవిక్రమఘను లగుదొరఁ, లిలిగిన మనసేన
మేదినీశ్వర వినుక,న్నులు సెడినట్లున్నది....
భార. శల్య. 1. 61.

చ. అలఘుఁడు వాలి రామవసుధాధిపుఘోర శిలీముఖంబుచే, నిలిగిన వేఁడిమాట విని యెంతయు నుల్లము జల్లనంగఁ గొందల వడి తార....భా. రా. కిష్కిం. 266.

ఇలుపట్టు – ఇంటిపట్టు. (√ఇల్లు') వి. నివేశన స్థలము ఇల్లు కట్టుకొనుట కుపయోగించునట్టి ప్రదేశము.

క. అమ్ముమొన నద్రితరఁగలు, గ్రమ్మన నెడ గలుగఁ ద్రోచి కాదే యిలుపట్టిమ్ములఁ బడసితి వీనహ్యమ్మునఁ బశ్చిమధరిత్రి యపరాంతమునన్. హరి. ఉ, 1. 36. దా. భా. 4. 1080, 1082, 1148.

ఇలుఱేఁడు వి. (√ఇల్లు'-త. ఇల్లఱన్.) ఇంటియజమానుఁడు, గృహి.

వ. అంతఁ దెల్లవాఱుటయు నయ్యిలుఱేఁ డెల్ల కొమరులఁ బిలిపించి....నీలా. 3. 56.

(ఇల్లే ఇలుదొర మొ. ఆం. భా. 2. 176.)

ఇలువ(ల్వ)డి వి. (√ఇల్లు'–త. ఇల్వళి.)

1. కులీనత, సత్కులమునఁ బుట్టుట.

క. ఇలువడియుఁ జెలువుఁ గలిమియుఁ, గల వానికిఁ గన్నె నొసఁగఁగాఁ గోరుదు రిట్లిలువడియుఁ జెలువుఁ గలిమియుఁ, గల వానికిఁ గన్నెనొసఁగఁ గాంచితి మింతీ. యయా. 4. 126.

క ఇలువడి గలనాకూఁతురు, కొలఁది యెఱిఁగి జీవఘాతికూఁతుర యనుచుం, బలుకఁగ నోయి మునీ నీ, కులకామిని యేవిశిష్టుకూఁతురు చెపుమా. వరాహ. 2. 148.

2. మంచినడత.

క. కులమును రూపును బ్రాయము, నిలువడియుం గలుగువరున కీఁ గంటి నిసున్. రాజచ. 8. 195.

సీ....ఇలువడి ఘటశుద్ధి గలిగినకాంతలందు. గీ. నిల్తు వల్లభప్రతికూల నిష్ఠురాత్మ, నన్య మందిర గామిని నధికనిద్ర, నైనమానినిఁ దొలఁగుదు....భార. అను. 1. 285.

చ. ఇలువడి సున్న చేసి హృదయేశుల సిగ్గులు పుచ్చి యత్తమామల వెరియించి....భాగ. 10. పూ. 977.

చ. ఇలువడి వీటఁబుచ్చి హృదయేశ్వరునిం గనుఁబ్రామి బోటులం, దలఁపక కన్న తండ్రికినిఁ దల్లికి నాడిక తెచ్చి....విక్ర. 7. 152.

3. మానము, అభిమానము.

ఉ. రాముఁడు పెద్దకాల మటు రావణునింట వసించి యున్నయా, కోమలి సీతఁ దెచ్చుకొని కూరిమి నొందు దలంపకున్న వాఁ, డేమిటిమర్లో రానుతుల కెక్కడి యిల్వడి యంచు దుర్జనస్తోమము నింద సేయ....పద్మ. 9. 6. (చి. ని. శ. పా– 'ఇల్వరుస' అని ముద్రి.).

ఇలువరము – ఇలువారము. వి. 1. మాటు మొదలగువానిమీఁది గొల్లెము. (గుడారమువలెనుండు) గుడిసె.

సీ. ఆలగుంపులు గొఱియలందొడ్లు లేఁబూరి యెనుములమునిమంద లెడ్లకదుపు, లిలు వరంబులు వాఱుపోలము వాకిటఁ బది కట్టుబండ్లు....వేం. పంచ. 4. 416. చి. ని. (ఉలుగరంబులు. ముద్రి.).

2. ఆనేయమగు కుటీరము.

ఆం. భా. 2. 14.

ఇలువ(ల్వ)రుస వి. (√ఇల్లు') 1. ఇంటివంతు.

సీ ఇందులకాఁపుల సంపదఁ దొల్లి యిల్వరుస మ్రింగుచున్న....భా. ఆది. 6. 284.

క. ఇలువరుసగాఁగ నీక్రియఁ, గలవారల నెల్లఁ బుచ్చెఁ గాలునిపురికిన్. విక్ర. 5. 206.

2 (త. ఇల్వరిసై.) కులమర్యాద.

క. ఇలువరుస చెడఁగ బంధులు, దలవంపఁగ మగఁడు రోయఁ దల్లి కట్టా, వెలి నేల నన్నుఁ గంటివి, గలిగించిన వాఁడు శితకరుఁడో గురుఁడో. భాగ. 9. 382.

క. కులసతుల విడిచి పురుషులు, కులహీనుల యిండ్లఁ బోయి కూటికొఱకుఁ గ, న్నెలఁ బెండ్లియాడి యుందురు, నిలువరుసలుఁ బౌరుషములు నెడలి మునీంద్రా. వి. పు. 8. 299.

ఇలువారము – ఇలువరము. వి. 1. ఆనేయ మగు కుటీరము, ఒకచోటనుండి మఱియొక చోటికిఁ గొనిపోఁదగు గుడిసె.

గీ. అలకుటీరంబె యానేయమైన నిలువరమన నిలువారి మనఁగాను రహికి నెక్కె. ఆం. భా. 2. 14.

2. గాదెపై వేసినకప్పు.

గీ. భూమి వశ్రుతస్మృతదృష్ట పూర్వమైన, బహుళ సంపత్పరంపర పాదుకొనిన, గరిసె యన గోట మించఁగ గణనకెక్కె, నందు పయి నుంచు నిలువారి మన దివంబు. చంద్రా. 1. 5.

ఇలువిందు వి. (ఇలు + విందు) అతిథి. బస. పు. 5. 188 పం.

ఇలువే(ల్వే)లుపు – ఇంటివేలుపు.

చ. ప్రమదవిలాసవర్తన విభాసురగోపకిశోర మూర్తితోఁ, దమ యిలువేలుపై వెలయు పాండవకృష్ణు పదాబ్జసేవ...కళా. 1. 2.

ఇలువేల్పు. హరి. ఉ. 9. 47.

ఇల్ల అవ్య. (క. ఇల్ల. త. ఇల్లై.) నాస్తివాచకము.

ఉ. మందత నాస్తి లేదనెడుమాట హుళిక్కి మదంబు మిథ్య చుల్కందన మిల్ల కుత్సితము కల్ల యసత్యము సున్న...పె. శకుం. 1. 50.

ఆ. తల్లి గలుగులంజె నుల్లోలమతిఁ జేరు, పల్లవులకు సౌఖ్య మిల్ల జగతి. చంద్ర. వి. 3. 29.

ఇల్లంట్రము – ఇల్లటము (ఇల్లటపుమగనితోఁ దన పుట్టినింటఁ జేయుకాఁపురము.

సీ. గారాబమునఁ దాలికడలి ముద్దులు సేయ నలరునిల్లంట్రంపుటాఁడుబిడ్డ. ప్రబంధ. 2.

ఇల్లటము – ఇల్లంట్రము, ఇలటము. వి. (√ఇల్లు') అల్లుఁడు తనభార్యతో అత్తవారి యింటనే చేయుకాఁపురము.

గీ. అర్యపైఁ జేర్మి యెట్టిదో యద్రియింట, నిల్లటంబుండెఁ ద్రిభువనాధీశ్వరుండు. హర. 5. 4. నిరం. 1. 6.

సీ....ఇల్లంట్ర మనఁగను నిల్లట మన... గీ. శ్వశుర గేహాధివాసంబు చనను....ఆం. భా. 2. 111.

ఇల్లటపల్లుఁడు – ఇల్లటిక మున్న యల్లుఁడు. నీలా. 1. 14. (ఇల్లే. ఇల్లటపుటల్లుఁడు. విక్ర. 7. 161.).

ఇల్లడ వి. (ఇల్లు + అడకము – త. ఇల్లడై) న్యాసము, అడిగినప్పుడు తిరుగ నిచ్చుపద్ధతిని ఒకరియొద్ద దాఁచినధనాదికము.

క. ఇల్లడ లోగి యాఁచికొనిన, బల్లిదు లదె యిఱియఁ గట్టఁబడి కీటకముల్, పెల్లుగ దేళ్లుంగాకులు, తల్లడపెట్టంగ నోఱలెదరు నోరెండఁగన్. మార్క. 2. 102. (ఇల్లడ గొని. ముద్రి).

ఇల్లడధనము - ఇల్లడముగాఁ బెట్టిన ధనము. మార్క. 2. 113.

ఇల్లడమానిసి – ఇల్లడగా నుంచినమానిసి. వి. పు. 5. 151.

ఇల్లడయిడు – ఇల్లడగా నిడు..

చ....బృహద్రథాత్మజుం, గడఁదిరిపుం జయింతుము జగన్నుత నన్నెద నమ్మదేని యిల్లడయిడు భీము నర్జును నలంఘ్యబలాఢ్యుల నావశంబునన్. భార. సభా. 1. 163.

శ్లో. భీమసేనార్జునౌ శీఘ్రం న్యాసభూతౌ ప్రయచ్ఛ మే సం. భార. సభా. 20. 7.

సీ....ఏమిట నేమఱ కెపుడు మీర, లితనిఁ బోదివి సంప్రీతిగ వర్తింపుఁడయ్య యిల్లడ యిమ్మహానుభావు, నిడితి మీకడ....భార. ఆశ్ర. 1. 93. (ఇల్లడపెట్టిన వస్తువు వంటి వానిఁగా–అని తాత్పర్యము).

ఇల్లడవెట్టు – జాగ్రత్తగాఁ గాపాడి మరల నడిగినపుడు ఒప్పగింపు మని దాఁపనిచ్చు.

ఉ. ఏనును మీరుఁ గానలకు నేఁగునెడన్ ననుఁ జేరి యొంతయున్, దీనత దోఁపఁ గుంతి సహదేవుని నిల్లడవెట్టి నాకు నమ్మా నిను నమ్మి చాల విషమం బగునివ్వనవాస మీతఁడుం, బూనఁగ నియ్యకొంటనని బోరన నశ్రులు గ్రమ్ముచుండఁగన్. భార. విరా. 2. 211.

ఇల్లడము వి. (√ఇల్లు¹) అవకాశము, నివాసస్థానము, చోటు.

చ. పొడువను జంపను జనుట పోల నెఱింగియుఁ దాను వారితోఁ, నెడనెడ మాటలాడినను నిల్లడమిచ్చినఁ గూడు వెట్టినం, బొడువఁగఁ గైదు విచ్చినను బుద్ధులు చెప్పిన ద్రోహి గానఁ దప్పుడుగకవానిపైఁ దగులు నుత్తమ సాహసదండ మెమ్మెయిన్. విజ్ఞా. ప్రా. 97.

శ్లో. భక్తావకాశాగ్న్యుదక మన్త్రోపకరణ వ్యయాన్, దత్త్వా చౌరస్య వా హన్తుర్జానతో దమ ఉత్తమః. యాజ్ఞ. వ్యవ. స్తేయప్రకరణము. 276.

ఇల్లరి వి. (ఇల్లు¹+అరి) ఇంటిపన్ను.

సీ....గృహభాగధేయ మౌ నిల్లరి యన....అం. భా. 2. 192.

ఇల్లఱికము — ఇల్లటము.

ఇల్లవ వి. మత్స్యవిశేషము. (శ. ర. బ్రౌ.).

ఇల్లాపె వి. (ఇల్లు¹+ఆపె) గృహిణి.

శా. వాపోచున్ క్షుధఁ గుంది చాల సుతు లవ్వా బువ్వ బువ్వంచు ని,ల్లాపెన్ జీర్ణపటావకర్ష ముల నుడ్డాడింపఁగాఁ జూచి....మల్ల. వై. 31.

ఇల్లామల్లి విశే. (క. కల్లామల్లి) కొండెగాఁడు, పిశునుఁడు. (శ. ర. బ్రౌ.).

ఇల్లాలు వి. (ఇల్లు¹+ఆలు-త. ఇల్లాళ్.)

1. భార్య, గృహిణి.

(అర్జునుఁడు ఊర్వశితో నన్నమాట.) శా. మత్తారాతివిదారణుండు జనసమ్మాన్యుండు శీతాంశువంశోత్తంసుండు పురూరవుండు ప్రచలద్యోగుండు మాతాతగా, రత్తోయాకర మేఖలాసతికి నిల్లాలైతిగా గావునన్, ముత్తో వీవు....హం. 7. 125.

2. స్త్రీ.

సీ. మలయాచలంబుపైఁ జిలువయిల్లాండ్రురఫణ రత్నములయందుఁ బ్రతిఫలించి. కాశీ. 1. 130.

సీ. గొల్లయిల్లాండ్రతోఁ గోడిగించుటఁ జేసి పరకామినీసహోదరతఁ బాప. పారి. పీఠి. 17.

ఇల్లి వి. ఉపవాసము.

సీ. పస్తిల్లి నుంకు నిప్పస్తు నిట్రనఁగను నుపవాససంజ్ఞలై యొప్పుచుండు. అం. భా. 2. 175.

ఇల్లింద — ఇలింద. (శ. ర.).

ఇల్లిగ్గులు వి. బ. (√ఇగ్గు) - మిక్కిలి వెనుదీయుటలు-మరలఁబాటు; తగ్గుదల.

క. వెల్లియగుగవల త్రొక్కున, నిల్లిగ్గులు గాన వచ్చు హృదయములోనన్, మల్లామడి యగుమదనుఁడు, మెల్లన కూర్చుండెఁ దాల్మి మినుమిను కనఁగన్. ఉ. హరి. 5. 116. (లొల్లియగు-శ. ర. పా.).

ఇల్లిముక్కు వి. (త. ఇల్లిమూక్కు.) పగిలి నెత్తురుగాఱెడుముక్కు. (బ్రౌ.).

ఇల్లు¹ — ఇలు. వి. దే. (క. త. ఇల్. తు. ఇల్లు.) ఇది హల్లు పరమగునపుడు వైకల్పికముగా 'ఇలు, ఇల్' అనురూపముల నొందును.

1. గృహము, ఉనికిపట్టు.

చ. ఎఱిఁగిరయేని యిట్లు తమయిండులనుండిన యట్లు మెచ్చ కేమఱి శయనింతురే కడుఁ బ్రమాదము నేసిరి....భార. ఆది. 6. 194.

చ....వింట లేదె యిం,ట గెలిచి రచ్చ గెల్వుమనునానుడి నానుడి నానుఁడీ చెవిన్. సారంగ. 2. 259.

సీ. పకొండ యిల్లుగా నీశానుఁ డేప్రొద్దుఁ బార్వతీసహితుఁడై పాయకుండు. విక్ర. 1. 197.

2. (మంచము చదరంగము మొదలగు వాని) గడి.

3. (జ్యోతి) స్థానము, రాశి.

గీ. అవపరాధ వనవద్య నీయబల నింత, యేఁచెదవు చంద్ర యీయును తెలపోవు, నష్టకళ మిత్త్రునింట హైన్యమున నుండ, నీకు సంప్రాప్త మగుఁగాక నెలకు నెలకు. కవిరా. 3. 188.

4. గృహకృత్యము.

క. గొల్లఁడు వ్యాధుఁడు రజకుఁడు, కల్లమ్మెడువాఁడు లోనుగాఁ గొందఱు దా, రిల్లాలప్ప

రుపం దగు,నిల్లు నడపుచనవు దాని కిచ్చిన కతనన్. విజ్ఞా. వ్యవ. 80.

5. వంశము, కుటుంబము.

మ. భవదీయాత్మజు నాత్మజుండు కురుభూభా
రోద్వహుం డయ్యె యా,దవవంశోత్తరుఁ
డై నవ్రజునకు నింద్రప్రస్థరాజ్యంబు గౌ,రవ
దీప్తంబుగ నిచ్చినాఁడ సుచరిత్రాంగణి
యంబులై,నవి యీయిండులు రెండు నీవు
దృఢధైర్యం బొప్ప రక్షింపుమీ. భాగ.
మహా. 11.

ఆ. వలదు సీత నిచ్చి నలినాప్తకులనాథు,
కొలువు వట్టి యిల్లు నిలుపుకొనుము.
రామా. 7. 74.

గీ. పాకనాటింటి వాఁడవు బాంధవుఁడవు ...
శ్రీనాథకవివరేణ్య. భీమ. 1. 22.

ఇల్లునుబొల్లును—ఇల్లు మొదలుగా సర్వమును.

శా. లోలత్వంబున మత్తకాశినుల కిల్లుంబొల్లు
నుం జెల్లఁగా, నేలా వెచ్చముసేయ ...
పాండు. 3. 42.

ఇల్లుగుల్లసేయు — ఇంట నుండున వెల్ల నాశనము చేయు.

ఆ. పెల్లుకల్ల లల్లి బొల్లిమాటలఁ జల్లి, మెల్ల
మెల్ల నిల్లు గుల్లసేయు, తల్లి గలుగులంజె
మల్లోలమతిఁ జేరు, పల్లవులకు సౌఖ్యమిల్ల
జగతి. చంద్ర వి. 2. 29.

సా: ఇంటిదీప మని ముద్దుపెట్టుకొన్నచో నోరు కాలును.

ఆ. ఇంటిదీప మనుచు నిగిలించుకొని ముద్దు,పెట్టు
కొన్న నోరు బిట్టుగాలు. కుచేల 2. 39.

సా: ఇంటికన్న గుడిపదిలము.

గీ. ఇందిరను గూడి యుంటి వీ వింటికన్న, గుడి
పదిల మంచు యపనుఁ గొట్టవయ్య,
వైరివారణవా...సిం. నారసిం. 2.

జ: ఇంటూతఁడు, ఇంటికాఁపు, ఇంటిపట్టు,మొ.

ఇల్లు²(లు) అవ. కొన్నిధాతువులమీఁది ఇంచుగా గమనమునకు ఆదేశముగా వచ్చునది.

ఉదా: రంజిలు, రంజిల్లు, రాగిలు, రాగిల్లు, మొ.

ఇల్లుటాలు — ఇల్లాలు.

ఆ. నందునింటఁ జేరె నందునియిల్లుటా, లగు
యశోద పాపఁ డనుచుఁ బెనుప. నీలా. 1.
71.

ఇల్లెము వి. మత్స్యవిశేషము.

సీ....మలుఁగుమీ నరుజు నిల్లెపుఁజేఁప యాకు
జెల్ల. హంస. 4. 187.

ఇల్వలము సం. వి. అ. పుం. మత్స్యభేదము.

ఇల్వలలు సం. వి. ఆ. స్త్రీ. బ. మృగశీర్ష నక్షత్రము యొక్క శిరోదేశమున నున్న అయిదు చిన్న నక్షత్రములు.

ఇల్వలుఁడు సం. వి. అ. పుం. ఒకానొక రాక్షసుఁడు, వాతాపియన్న. (ఇతఁడు అగస్త్యునిచేఁ జంపఁబడెను).

ఇళ సం — ఇడ.

ఇవక వి. (సం. మిహికా.) శైత్యము. విణ. శీతలము.

గీ. జలుబు నీ శివకాశింపు చలువ యివక,
యనఁగ శీతంబు గుణిగుణాఖ్యలఁదగు ...
ఆం. భా. 1. 80.

ఇవతల — ఇవల. వి. క్రి. (ఇవలి+తల — చూ. అవతల.

1. ఈవలిప్రదేశము; ఈవలియొడ్డు.

సీ. ... మీఱుచుముందును బాసంజ్ఞ, యిద్దరి
యావల యివ్వల యివల యీతల యివతల
యన...ఆం. భా 1 155.

2. **ఈవలికాలము**

ఇవతళించు — ఇవతాళించు.

గీ. ఇగ్రుచుకోర్కులఁ దనడెంద మివతళింప.
కవిక. 8. 222.

ఇవతాళించు — ఇవతళించు. అ. క్రి. (ఇవము+తాళించు) చల్లనగు. శీతమగు.

మ. నవనీహారపయోమిళన్మలయజస్నానార్ద్ర
పర్యంతమై, యివతాళించు విదర్భరాజ
తనయాహృద్యస్తనద్వంద్వముల్. నైష.
8. 84.

క. జవరా లగుకాపాలిని, కవుఁగిటఁ దనమేను
గజరుగజరులు వోఁగా, నవిరళ సుఖమున

హృదయం, బివతాళింపంగ బౌద్ధుఁ డి ట్లని తలఁచెఁ. ప్రబోధ. 3. 46.

ఇవతాళింపు వి. (√ఇవతాళించు) శైత్యము, చలువ. విణ. శీతలము. ఆం. భా. 1. 80.

ఇవము — ఇగము. వి. (సం. హిమమ్.) 1. మంచు.

సీ. వేఁడవేలు పివమువేఁటాడుపోటరి...నీలా. ఠ. 45.

2. శైత్యము, చల్లఁదనము.

ద్వి. పన్నీటియివము క్రమముమీఁదిచలువ, వెన్నెలలోసీతు...ద్వి. పరమ. 2. 57 టీ.

విణ. చల్లనిది. ఆం. భా. 1. 70. (చూ. ఈము¹).

జ. ఇవతళించు, ఇవతాళించు, ఇవతాళింపు, ఇవముకొను, ఇవముమేపరి, ఇవముసూడు.

ఇవముకొ(గొ)ను అ. క్రి. (√ఇవము) 1. వడియు.

చ. అవిరళపుష్పరేణుయుతమై పొలుపొందు మరందవృష్టిచే, నివముగొనంగఁ దద్వన సమృద్ధిఁ గనుంగొని యవ్వసుంధరా, దివిజకుల ప్రసూతుఁడు మదిం బరితోషము నొంది యుత్తఱిఁ. కళా. 4. 60.

2. చలినొందు, శీతబాధ నొందు.

గీ. చంద్రబింబాస్య కుచశైలజవన్మథూమి, గానరారూపువోలె నక్కడిఁదిచలికి; నించుకంతయుఁ గంపింప దివముకొనుచు ... పాండు. 4. 5.

గీ. ఎండ నెండతి మంచున నివముకొంటి; వానఁ దడిసితి సీతున వడఁకుచుంటి, గాలిఁ దూలితి నశనంబు గానవైతి. కాశీ. 6. 44.

ఇవముమేపరి వి. (√ఇవము) సూర్యుఁడు. అచ్చ. రా. యు. 311.

ఇవముసూడు వి. (√ఇవము) సూర్యుఁడు. అచ్చ. రా. కిష్కిం. 39.

ఇవల — ఇవ్వల, ఈవల వి. & అవ్య. (ఈ + వలను-చి. ని శ. ర లు ఇట్లు అన్మథ్యముగా గ్రహించినవి. కాని అచ్చుప్రతులలో ఈక్రింది ప్రయోగములందు ఉన్మథ్యముగా కాన్పించుచున్నది.)

1. ఇవతలిభాగము.

క. కనక మసంఖ్యము మోపులు, గొని వచ్చె నతండు మంచుకొండయివలకున్. భార. అశ్వ. 1. 63.

2. ఇవతలికాలము.

గీ. ఇవల నేడుదరంబుల నవల నేడు, దరములకు బితృవర్గంబు నరుఁడు గంగ, నాడి శుచిఁ జేయు. భార. అను. 2. 110.

ఇవిరించు అ. క్రి. 1. (√ఇవురు¹) చిగిరించు. 2. ఎఱ్ఱనగు. శ. ర. (చూ. ఇగురు, ఇగిరించు.).

ఇవురు¹ — ఇగురు¹.

(పల్లవము, చిగురు)

గీ. పెద్ద లివురాకుఁబట్టైన పెట్టువడిరి. ఆము. 5. 111.

జ. ఇవిరించు, ఇవురుఁబోణి, ఇవురుచు, ఇవురొత్తు.

ఇవురు² — ఇగురు². అ. క్రి. 1. వట్టు, ఎండు, శుష్కించు.

సీ. కల్పాంతవాయుసఖ స్ఫురణంబున నివిరి పోయినమహార్ణవముకరణి. భార. శల్య. 2. 399.

ఆ. ఇంద్రియముల నెల్ల నివురంగఁ జేయుచు, నదరుశోకవహ్ని యాఱనేర, దింద్రపదవి నేరె నేనియు...భార. భీష్మ. 1. 193.

2. లీనమగు.

గీ. ఇంద్రియంబులు మనమునం దివురఁ జేసి, మనసు దిగిచి...భార. శాం. 6. 117.

ఇవురఁబాఱు — ఇంకు.

సీ. గగనంబుతో రాయు కరడులు గల జలం బివురఁబాఱినమహార్ణవము కరణి. భార. ద్రో. 2. 126.

జ. ఇవురువంటకము.

ఇవురుఁబోణి — ఇగురుఁబోడి. (√ఇవురు¹).

గీ. శీతలజలావగాహమన్నేహతువర, కందమూలఫలాశాదికదశనంబు, సేయుటకు నెట్లు దవరెకచీవిలాస, మెన్న దొఁగకొన్ననిచిన్నెయివురుఁబోణి. కృ. శకుం. 2. 70.

ఇవురుచే(ర్చె) – ఇగురుచే. (√ఇవురు^{1}) (శ. ర. ప్రా.)

ఇవు(గు)రువం(ర్వం)టకము వి. (√ఇవురు^{2}) ఇగిరిన అన్నము, అత్తెసరు.

సీ. రాగిలోహాండి సన్నాయి .లేకుండంగ వండి
దించిన యివుర్వంటకంబు. కాశీ. 3. 121.

ఇవురొత్తు – ఇగురొత్తు. (√ఇవురు^{1}) అ. క్రి. అంకురించు, కలుగు.

ఆ. కురులు గూడె మేను మెఱుఁగెక్కెఁ
జాలిండ్లు, బయలు మెఱసెఁ బిఱుఁదు బలిసె
నడలు, మురిప మెఱిఁగె సిగ్గు మోమున
నివురొత్తెఁ, దోయజాస్య కలఁగుఁబ్రాయ
మైన. వేం. పంచ. 3. 301.

ఇవులుచే(ల్చె) – ఇగులుచే.

ఇవ్వల – ఇవల. వి. 1. ఈవైపు.

గీ. ఇవ్వలవ్వలదైత్యు లట్టిట్టు ద్రోయ. దశా.
2. 101.

2. ఈపతము.

క. ఎవ్వనితో నెచ్చోటం, బివ్వకుఁ జేసాఁప
వలదు చేసాఁచినచో, నివ్వల నవ్వల నెవ్వరు,
నవ్వకయుండంగఁ బగ సనం దీర్పఁదగున్.
కాశీ. 1. 109. (చి. ని. పా. 'పగఱనణఁ
గింపఁ దగుఁజ' ముద్రి).

ఇషము .నం. వి. అ. పుం. ఆశ్వయుజమాసము న. ఇనుము. (కే. ని.).

ఇషిక నం – ఇషీక.

ఇషీక(ము) నం. వి. అ. స్త్రీ. 1. కాశము. రెల్లు (వృ. వి.) 2. వీరణతృణము, అవురుగడ్డి. 3. ఏనుఁగు కనుగ్రుడ్డు. 4. చిత్తరువు వ్రాసెడి కుంచె. 5. ముంజదర్భయొక్క లోని మొవ్వ

క. కాకుత్స్థాన్వయనాథుఁ డిషీకము మం
త్రించి వైచెఁ దెన్నఁటి కాకిఁ. భా. రా.
సుం. 318.

6. ఒకజాతిచెఱకు (వృ. వి.)

ఇషుధి నం. వి. అ. పుం. స్త్రీ. తూణీరము, అమ్ముల పొది.

ఇషుపుంఖ నం. వి. అ. స్త్రీ. – బాణపుంఖమువంటి పువ్వులు గలది – శరపుంఖావృతము, వెంపలి (వృ. వి.).

ఇషువు నం. వి. ఉ. పుం. స్త్రీ. 1. బాణము. 2. (గణిత) అయిదు 3. (క్షేత్రగ)వృత్తక్షేత్రము లోపల జీవమధ్యావధి పరిధిపర్యంతము గీచిన సరళ రేఖ. (లీలావతి).

ఇష్ట నం. వి. అ. స్త్రీ. శమి, జమ్మి (వృ. వి.)

ఇష్టక నం. వి. అ. స్త్రీ. ఇటిక.

ఇష్టకాపథము నం. వి. అ న. అవురుగడ్డివేరు. పుం. ఇటికలతోఁ గట్టినమార్గము.

ఇష్టగంధము నం. విశే. (అ. ఆ. అ.) మంచివాసన గలది. వి. అ. పుం. సుగంధిద్రవ్యము. న. ఇసుక.

ఇష్టదేవత నం. వి. అ. స్త్రీ. ప్రియదేవత. (ఇట్లే. ఇష్టదైవతము, ఇష్టదైవము, ఇష్టదేవుఁడు).

ఇష్టము నం. విశే. (అ. ఆ. అ.) 1. కోరఁబడినది.2. ప్రియమైనది. 3. పూజితము. 4. యజింపఁబడినది, యజ్ఞముచేత సంతోష పెట్టఁబడినది. (దేవతాదికము) వి. అ. న. 1. కోరిక. 2. (యజ్ఞాది) కర్మము. 3 ఉపనయనాది సంస్కారము. 4. అతిథ్యాదివిహితకృత్యము. 5. ఇష్టక, ఇటిక.

ఇష్టాపత్తి నం. వి. ఇ. స్త్రీ 1. కోరిక నెఱవేఱుట. 2. (తర్క) ఇష్టమైనయాపత్తి, ప్రతివాది కనుకూలమైన యాక్షేపము.

ఇష్టాపూర్తము నం. వి అ. న. ఇష్టమును పూర్తమును. (ఇష్ట మనఁగా అగ్నిహోత్రాదికర్మము. పూర్తమనఁగా వాపీకూపతటాకారామ దేవాలయ నిర్మాణమును అన్నదానమును.).

ఇష్టి నం. వి. ఇ. స్త్రీ. 1. ఇచ్ఛ, కోరిక. 2.యాగము. 3. యాగభేదము (దర్శేష్టి, మొ.) 4.(వ్యాక) భాష్యకారుల యుద్దేశమును దెలుపువాక్యము. 4. సంగ్రహశ్లోకము. న్. పుం. యాగము చేసినవాఁడు, యజ్వ

ఇష్టిపచుఁడు నం. వి. అ. పుం – దేవతార్థము కాక స్వతృప్తికొఱకు మాత్రమే వండుకొనువాఁడు- 1. కృపణుఁడు, పిసినిగొట్టు. 2. దైత్యుఁడు.

ఇష్టుఁడు సం. వి. అ. పుం. 1. ప్రియుఁడు, మగఁడు. 2. చెలికాఁడు, మిత్త్రుఁడు; ఆప్తుఁడు.

క. ...అ, వ్విదురువచనంబ నిలుపుదు, హృదయంబున నతఁడు పెద్దయిష్టుఁడు మీకున్. భార. ఆది. 8. 19.

3. విష్ణువు.

ఇష్మము సం. వి. అ. పుం. వసంతఋతువు.

ఇష్మఁడు సం. వి. అ. పుం. మన్మథుఁడు.

ఇష్యమాణము సం. విశే. (అ. ఆ. అ.) కోఁబడుచున్నది.

ఇష్యము సం. వి. అ. పుం. వసంతఋతువు.

ఇష్వసనము సం. వి. అ. పుం. - బాణము చిమ్మునది - ధనువు, విల్లు.

ఇష్వాసనము సం. వి. అ. పుం. — ఇషువులు వేయునది — విల్లు, ధనుస్సు.

ఇష్వాసుఁడు సం. వి. అ. పుం విలుకాఁడు.

ఇష్వుఁడు సం. వి. అ. పుం —ఉపదేశము కొఱకు చేరఁ దగినవాఁడు - ఆచార్యుఁడు.

ఇసిరో — ఇస్సిరో. అవ్య. నిందను రోఁతను సూచించును.

చ...కిరీటి చే నలుక శాంతత నొందినసోమదత్తనందనుతల ద్రుంపవే మఱచితా యిసిరో యిది పోరిపాడియే. భార. మౌ. 44.

ఇసిఱింత వి. చలనము.

సీ. ఏపువ్వుఁబోఁడుల యిసిఱింత చూపులు ఋషుల గట్టిమనంబు లిగురువెట్టు. కాశీ. 8. 169.

చ. మనతరళాక్షి సిగ్గు తెరమాటున నుండక దాఁటిదూఁటి పాఱినఁ గదియంగఁ బట్టి యిసిఱింతల చూపులఁ దన్నుఁ జూడఁగా, మనుజవిభుండు ప్రేమగరిమంబునఁ జూచె లతాంగి నయ్యెడన్, జనుమొన నాటె నాన్నృపతిచంద్రుని చూపులఁ గంతుతూపులన్. పి. శకుం. 3. 52.

జ. ఇసిఱింతలువాఱు.

ఇసిఱింతలువాఱు అ. క్రి. (ఇసిఱింతలు+పాఱు) చలించు.

వ...కులాంగనాజనంబు నపాంగదృక్తరంగంబులం జెలువగవు లిసిఱింతలువాఱఁ గనుంగొనుచు. హర. 5. 51.

క. అంతట నిద్దఱమనసులు, కంతుని పనఁ గలసె వింతకసమన లోలయన్, మంతనములఁ బెదవులు నిసి, ఱింతలువాఱంగ నగవు తెప్పలు గొనఁగన్. విక్ర. 8. 87. (ఇసు, ఱింతలువాఱంగ నగవు తెప్పల జాఱన్. చి. ని. పా.).

ఇసీ — ఇస్సీ. అవ్య. (శ. ఇస్సి.) నిందను రోఁతను తెలుపును.

క. ...అఖిలజనులు నిన్, గడుఁ జేదమనను వాఁ డని; సెడవాడుదు రనిన మము నిసీ యనుటరుదే. భార. శాం. 1. 117. మార్క. 3. 588.

ఉ. ...దు, శ్శీలములం గనుంగొని యిసీ యని రోసె మనంబులోపలన్. ఉ. రా. 8. 324.

ఇసుక — ఇసుము. వి. ఏ. సికత, వాలుక. కు. సం. 5. 516.

ఇసుకఁ జల్లిన రాలకుండుట — మిగుల దట్టముగా నుండుట. ద్వి. హరిశ్చ. పూ. 587, 588.

ఇసుకపోసిన రాలనియంతసందడి — ఇసుక చల్లినఁ గ్రిందికి పడని యంత సమూహము, మిక్కిలి దట్టమగు గుంపు. కుచేల. 2. 11.

జ. ఇసుకతిన్నియ, ఇసుకదాసరి, ఇసుకదొందు, ఇసుకపులకండము, ఇసుకవేలు, ఇసుకమ్రాను, ఇసుకరాజనములు.

ఇసుకతిన్నియ(న్నె) వి. (ఇసుక+తిన్నె) సైకతము. (శ. ర. శ్రా.).

ఇసుకదాసరి వి. (√ఇసుక) ఒకవిధమైన కూర, సైకతశాకము (వ్య. వి.) (శ. ర.)

ఇసుకదొందు వి. (√ఇసుక) మత్స్యవిశేషము. ప్రబంధ. 195.

ఇసుకపులకండము వి. (√ఇసుక) మత్స్యండిక, కండచక్కెర (శ. ర.).

ఇసుకవేలు వి. (√ఇసుక) ఒకానొక తీఁగ (శ.ర.).

ఇసుకమ్రాను వి. (√ఇసుక) ఉలిమిరి, వరుణము (వ్య. వి.) (శ. ర.).

ఇసుకరాజనములు వి. బ. (√ఇసుక) ధాన్యవిశేషము.

సీ. ఏదుకట్టులవంటె లిసుకరాజనములు పులిగోళ్ల వంకెలు. హంస. 4. 128.

ఇసుము–ఇసుక.

(సికత)

సీ....ఇసుము చల్లుచు నమరేంద్ర పుత్రుఁడు వోయె.... భార. సభా. 2. 301.

(సూక్ష్మాంశము.)

గీ. ఇసుముచేయదె గద గోపుఁ డెత్తుగదను. ఉ. హరి. 3. 7.

గీ. ఇనుపటోళ్లను బడవైచి యిసుముగాఁగఁ, గ్రుమ్ముచుందురు.... శేష. 3. 37.

ఇసుమంత – కొంచెము, అల్పము.

సీ. వెస నంపమున నిడ్డవసిగఁ గొన్నిటి నిసుమంతలుగా నుఱుమాడి యాడి. భార. విరా. 5. 35.

గీ. సంగతియె యోయి యిసుమంత లింగదావు, తత్త్వనిర్ణయవాదంబు తరమె నీకు. ఆము. 4. 60.

ఇసుమంతలగు – క్షీణించు.

గీ. తోఁట చేను కొటారంబు దొడ్డియవెడి, యాన లన్నియు నిసుమంతలయ్యె సామి. వసు. 2. 149.

ఇసుళ్లు–ఉసుళ్లు. వి. బ. ఱెక్కచెదలు.

ముదిరి ఱెక్కలు కలిగి రూపాంతర మొందిన చెదలు.

వ...నేల యీనినటుల మున్నీరు వెల్లివిరిసిన వైఖరిఁ బుట్టయిసుళ్లకరణిఁ గాకులకోకఁ గొండ్రముచ్చుల బాగున...ప్రబంధ. 788.

ఇస్తువు వి. సొత్తు, ఆస్తి. (గ్రా.)

ఇస్ము – ఇసుము.

సీ. ఇంద్రుఁ డంబుధిఁ బైఁడియిస్ము గొల్మిని బెట్టి కరఁగించు కరుపుముఖం బనంగ మల్హణ. 3. 140.

ఇస్సిరో – ఇసిరో. భార. కల్యా. 2. 58. మార్క. 1. 182.

ఇస్సిస్సి – ఇసిరో.

గీ. కోప ముదయింపఁగాఁ బండ్లు కొఱుకుకొనుచు, దంభుఁ డిస్సిస్సి పైగాలి తగిలి నీదు, చెమటబిందులు మామీఁదఁ జిలుకకుండ, వోయి విప్రుండ యెడగల్గ నుండుమనిన. ప్రబోధ. 2. 14.

ఇస్సిస్సియగు – అసహ్యమగు, రోఁతయగు.

వ. ...గళన్మలపంకపిచ్ఛిల బీభత్సదేహంబున దొనదొన ముసురునీఁగలం జేత నెమిలిపురికుంచెం గొని చోపుకొనుచుం గేశోల్లుంఛనంబునం బురబుర మనుబోడితల నిమురుకొనుచు దిస మొలయుం దానును జాడ నిస్సిస్సియై వచ్చువీఁడు పిశాచంబు గాని రక్కసుండు గాఁడు. ప్రబోధ. 3. 12.

ఇస్సిస్సిరో – ఇసిరో.

శా....సం, పన్నత్వంబున నున్నదాన వని చెప్పన్వింద మిస్సిస్సిరో ... దొంగసొమ్ములకు నైయిట్లేల ప్రాల్మాలితే. విప్ర. 5. 35.

ఇస్సి – ఇస్సీ.

క. అందఱు రథికులు పఱవఁగ, నిందేటికి మున్ము వచ్చి రిస్సీ యని సంక్రందనసుతు మార్కొనియెఁ దగం దెగి సంగ్రామజిత్తు గర్వోద్ధతుఁడై. భార. విరా. 5. 79. భా. రా. అర. 2. 140.

ఇహత్యకము నం. విశే. (అ. త్యకా. అ.) ఇహత్యము.

ఇహత్యము నం. విశే. (అ. అ. అ.) 1. ఇక్కడిది, ఈలోకమున నున్నది. 2. ఇప్పటిది, ఈకాలమందున్నది.

ఇహము నం. అవ్య. ఈలోకము.

ఆ. ఇహపరముల వెనక మెసఁగ సౌఖ్యముతులా,ధారుఁడును సమున్నతత్వ మొందె. భార. శాం. 5. 257.

గీ. ఏల చింతింప నిహమునం దెల్లసుఖము, లనుభవించితి మధురా మహాపురమునఁ, బరమునందు విముక్తిసంపదయుఁ గలిగె, నేడుపురములఁ దీర్థంబులాడఁ గనుట. కాశీ. 3. 126.

2. ఐహికసుఖము.

గీ. ...భూవిభుఁడు ప్రజకు, రక్షణము సేయ
నిహముఁ బరంబుఁ గల్గు. భార. శాం. 5. 297.

ఇహలోకము సం. వి. అ. పుం. ఈలోకము.

ఇహాగతుఁడు సం. విణ. (అ. ఆ. అ.) ఇక్కడకు వచ్చినవాఁడు.

ఇహాముత్రఫలము సం. వి. అ. న. ఐహికాముష్మిక ఫలము, ఇహపరములందలి కర్మఫలము.

ఇహిహి అవ్య. నిందను తెలుపును.

క. తగవా మగవారికి నిటు, మగువదెసం
దెగువఁ జూప మాదృశవీరుల్, జగతిం
గలవా దొరవా, మగఁటిమి గలరాచ
చందమా యిది యిహిహి. రామా. 5.148.

వి. పరిహసించుటయం దగుధ్వన్యనుకరణము.

చ...ఇహిహి యని నవ్వె...రుక్మి. 3. 94.

ఇహీ వి. పరిహసించుటయం దగుధ్వన్యనుకరణము.

ఉ...న, న్నెట్టుల మెచ్చు శంకరుఁ డిహీ యని
భక్తులు నవ్వకుందురే. చెన్నబ. 4. 216.

ఈ

ఈ ఉత. ఒకానొకయక్షరము.

ఈ^{1} వ. దగ్గఱ నున్నదానిని నిర్దేశించును. (దీనికి వృత్తియందే ప్రయోగము కలదు.) భార. విరా. 2. 78.

ఈ^{2} ఇచ్చుధాతువునకు భవిష్యదర్థక వ్యతిరేకార్థక ప్రార్థనాద్యర్థక తుమున్నర్థక ప్రత్యయములు పరమగునపుడు ఆదేశముగా వచ్చునది. (ఉదా: ఈఁగలఁడు, ఈఁడు, ఈమి, ఈ, ఈక. మొ.).

ఈ^{3} అవ్య. 1. సంప్రార్థనంబున మధ్యమపురుష 'ము,ఁడు' వర్ణకంబులకు విభాషను అను ప్రయుక్తమగునది. (ఇది అదాదులలోనిది)

క. ఓ విప్రులార వినుఁడీ. దశా. 1, 289.

2. ప్రశ్నించునపుడు (కిమర్థమగు) 'ఏ' అను శబ్దమున కనుప్రయుక్తమై అర్థవిశేషమును తెలుపును. అము. 6. 65.

ఉదా. ఏఁడీ. (=ఎక్కడనున్నాఁడు) ఏరీ, వేఁడీ, వేరీ, మొ.—ఇట్లే. ఏఁడి, ఏరి, మొ.

ఒకప్పుడుకాక్వర్థమునందుఁ గూడ ప్రయోగింపఁబడును.

శా. కారే రాజులు రాజ్యముల్ గలుగవే గర్వో
న్నతిం బొందరే, వా రేరీ సిరి మూటగట్టు
కొని పోవం జాలిరే... భాగ. 8. 590.

ఈ^{4} ఇకారాంతపదములకు సంబుద్ధియందు విభాషను ఆదేశముగా వచ్చునది.

ఉదా:— హరీ, మతీ, మొ.

ఈ^{5} ప్ర. 1. కొన్నిశబ్దములకు పుంస్త్వమున మతుబర్థమందు వచ్చునది.

ఉదా: అటమటీఁడు, కమ్మతీఁడు, మొ.

2. కొన్నిశబ్దములకు స్వార్థమునందు వచ్చును.

ఉదా: కల్లరీఁడు, మొక్కలీఁడు, మొ.

ఈ సం. వి. ఈ. స్త్రీ. లక్ష్మి.

ఈండ్ర వి. (క. ఈడిగ. త. ఈట్టువన్ — ఈడిగవాఁడు.) తాటిచెట్టు లోనగువాని గీచుకొని జీవించుజాతి, ఈడిగ.

గీ. కటకటా పద్మగర్భుఁ డెక్కడిరసజ్ఞుఁ, డీండ్ర
నరకని కిటువంటి శీంద్రవయసు, టోర
చూపులనెఱవోంతకారిఁ దెచ్చి, యాలు
గాఁ గూర్చి పాపాత్ముఁ డాయె నహహ.
సురా. 59.

ఉదా:- ఈండ్రవాఁడు, ఈండ్రది.

ఈండ్రము వి. (త. సీండఱము) పీడించుట.

క. ము న్నెన్నదురు వదాన్యుల, నెన్నెడుచో
నిన్నుఁ ద్రిభువనేశుం డనుచున్, ఇన్నిదివం
బులనుండియు, నెన్నఁడు నిముఁబెట్టు మనుచు
నీండ్రము సేయన్. భాగ. 8. 565. (ఈండ్రము సేయన్ - పీడింపను).

జ. ఈండ్రించు.

ఈండ్రించు స. క్రి. (√ఈండ్రము - త. సీణ్డు.) పీడించు, నలుఁగుడువెట్టు.

శా. ఈరీతిం గుమతోక్తులన్ జనని త న్నీండ్రింప
నారాటమున్, పోరాటంబు ఘనంబులైన
...శాశ. 4. 50.

ఈఁక - ఈఁకె. వి. 1. పక్షిఱెక్క, పక్షము.

సీ. గటి యీఁక చట్టువ యెలుక డాకన నొప్పుఁ
బకంబు...ఆం. భా. 2. 99.

2. పక్షి ఱెక్కలోని భాగము.

ఉ. తమ్ముఁడ నీవు నాకొలఁది తథ్య మెఱుం
గక నాకు నీచభా, వమ్మగుభంగిఁ జేసితివి
వాసన యి య్యదితి ప్రమాతనం,తమ్ముఖ
అమ్ముఁ దాల్తు నొకసన్నపుటీఁకన...భార.
ఉద్యో. 3. 298.

చ. ...తోరమైనయాఁ,కలుఁ జెనుఁగండలుం
దొరఁగఁగా ఖగదానవవీరులిట్లు మూ,ర్ఛలఁ
బడి సోలుచున్. భా. రా. అర. 2. 183.

ఈఁకు — ఇంకు. (బ్రౌ. శ. ర.).

ఈఁకె(కియ) — ఈఁక.

సీ. గఱులు చఱు క్కన నెఱసంజకాఁక సోఁకిన
వెఱఁగంది యీఁకియలు ముడుఁచు.ప్రబంధ.
59.

ఈఁగ వి. (త. ఈ.) 1. మక్షిక.

ద్వి. లోఁగక తేనియలోఁ బడినట్టి, యీఁగల
చందాన నెడఁబాయఁ గల రె. ద్వి. పరమ.
4. 272 పా. 5 పం.

సా: ఈఁగకుఁ గా టీక పామునకు బలిపెట్టక.

వ. అదనంబుగా ధనంబు గూడఁబెట్టి యీఁగ
కుం గాటీక పామునకుం బలి పెట్టక రట్ట
నకుం దిట్టునకు నొడికట్టుకొని కట్టఁడులై
పొట్టలు పోసికొందురు. వరాహ. 9. 123.

సా: ఈఁగకు ఇలి పామునకు బలిపెట్టఁడు.

2. తుపాకికిఁ జివర గుఱి చూచుకొనుట కేర్పఱచిన యినుపపూస.

సీ. గుఱి తప్పనీనియబ్బురపుఁజూడ్కులు వాతి
యుక్కుటీఁగలమీఁద మూలుకొలిపి. రంగా.
3. 34.

జ: ఈఁగపులి.

ఈఁగపులి వి. (√ఈఁగ — త. ఈప్పులి.) — ఈఁగలకు పులివంటిది — 1. ఒకజాతి సాలెపురుగు.

సీ. పాదొ ట్టనఁగ లూత పరఁగుఁ దద్భేదంబు
దోఁచు నీఁగపులి విందుపురు వనఁగ. ఆం.
భా. 2. 87.

2. సాలెపురుగు. (చి. ని.).

ఈఁగు¹ — నీఁగు. స. క్రి. (క. నీగు త. నీంగు.)

1. తొలఁగించు, పోఁగొట్టు.

సీ. గ్రాహనిగ్రహ మీఁగి కరిఁ గాచె నెవ్వఁడా
త్రిభువనాధీశుండు దిక్కు నాకు. పాండు.
5. 189.

గీ. ఎల్ల భంగుల మాతంగ మీఁగు మతన. భాగ.
6. 341.

2. (ఋణము, పగ, మొ.) తీర్చు.

ఉ. ఎందును నెవ్వరుం బడనియొంతయుఁగష్టము
పాటు వచ్చినన్,గొందల మంది పాండువిభు
కోడలు దవ్వుల మన్నవన్ను గో,విందుఁడ
కావు మంచుఁ బలవించుట యీఁగఁగ రాని
యప్పువో,లెం దలపోయ వ్రేఁగయి చలిం
పక యున్నది యెప్పుడున్ మదిన్. భార.
ఉద్యో. 2. 129.

ఉ. ఎచ్చరికం గళింగధరణీశుఁడు రుక్మి మొగంబు
చూచి నీ,యొచ్చెము దీర్చుకో నిదియ
యొప్పగువేళ బలుండు జూదమం, దిచ్చ
గలండు గాని పోలు పెక్కువ నేర్పరి గాఁడు
గాన నీ,కిచ్చు నవశ్యమున్ జయము
నీఁగుము తొల్లిటఁ బడ్డబన్నమున్. భాగ.
10 ఉ. 290.

ఈఁగు² అ. క్రి. 1. చొచ్చు, ప్రవేశించు.

క. ఈగంగాదికతీర్థము, లీఁగం గానీవు తమ
సమిద్ధాంబువులన్, దోఁగెడువారల గనగనఁ
గ్రాఁగెడు నంగారసింధు కల్లోలములన్.
పాండు. 1. 150.

2. దాఁగు.

ఆ. పొదలఁ దూఱువారుఁ బుట్టలమాటున,
నీఁగువారుఁ బరువులెత్తువారు. అచ్చ. రా.
యు. 141.

ఈఁచే వి. కణిశవృంతము, ఊఁచ.

గీ...ఈఁచ యనఁగఁ, గణిశవృంతము చెలఁ
గును...అం. భా. 2. 286.

ఈఁటె(టియ) వి. (క. త. ఈటి.) కుంతము అనెడి యాయుధవిశేషము.

సీ...నేజ బరిచి యీఁటె యనంగఁ బరఁగుఁ
గుంత,ము...ఆం. భా. 2. 217.

సీ. వంకుల జముదాళ్ల వాల్బల్లెములఁ గ్రుమ్మ
పయికొని పెద్దయీఁటియలఁ బొడిచి.అచ్చ.
రా, యు. 180.

సీ...దివము కాణోత్కరములఁ, గప్పుఁ డీఁటెల సెలకట్టయలను వ్రేయుఁ దొడిసెల కాండ్రము నొడ్డుఁ డెందు. హరి.ఉ. 1.83.

ఈఁటెకాఁడు విశే. (√ఈఁటె) ఈఁటి పట్టుకొని యుద్ధము చేయువాఁడు.

సీ...విచ్చుకత్తులవా రీఁటెకాండ్రట్ల వర్తిల్ల నిట్టి యేనుఁగులను జుట్టు మూఁడు, వేల యేనూఱును...నడవంగ. రామ. 208.

ఈఁత¹ వి. (√ఈఁదు¹ - క. ఈజు, ఈసు.) ఈఁదుట.

సీ. శచి కీఁత గఱపుచుఁ జదలేట సురరాజు... మనుచ. 2. 11.

సా: ఈఁతకు మిక్కిలి లోఁతు లేదు.

సీ. వెలిచవు ల్గొనుకాంత వెఱవదు నిందకు నీఁతకు మిక్కిలి లోఁతు లేదు. రామలిం. 47.

ఈఁత² వి. (త. ఈన్దు.) ఖర్జూరిక (వృ. వి.)

గీ. కొమ్మిపం డ్లీఁతపండ్లును. కాశీ. 8. 69.

సీ....ఈఁదాడు ఖర్జూర మీఁత నేల,తాడి ... హంస. 4. 11.

ఉ...ఈఁ దన నీఁత నాఁగ ఖర్జూరిక ... ఆం. భా. 2. 79.

సీ. ఈఁత చెట్టును లోఁతు నీఁత యనఁ దెలంగు ...పాంచ. 87.

చూ. ఈఁతకాయ².

ఈఁత³ వి. (√ఈను—త. ఈన్దల్.) ఈనుట. రా. ఐ. 8. 45.

ఈఁతకాఁడు విశే. (√ఈఁత¹) ఈఁదుడువాఁడు.

ద్వి. వఱదవోవు నెలుఁగు గొఱువడం బనుచు, నెఱుఁగక యీఁతకాఁ డేఁగి పట్టుడును. బస. పు. 8, 1187 పం.

ఈఁతకాయ¹ — ఈఁదుఁగాయ.

ఉ. కోవనకావనవ్యాళిక గోల్మసఁగం గసుగంది మ్రంది తత్తాపము నాఁపలేక తిమిధామ జలభ్రమిఁ గూలి తూలుజం, భాపహరాజ్యలక్ష్మి వెరవారఁగఁ దేల్పవె యీఁతకాయరూపై పృథుకర్పరం బమర నాశ్రితరక్షణదక్షదేక్షణా. పాండు. 2. 57.

ఈఁతకాయ² వి. (√ ఈఁత²). ఈఁత చెట్టుకాయ.

ఈఁతకొట్టు అ. క్రి. (√ ఈఁత¹) ఈఁదు.

ఈఁద¹ — ఈఁదర. వి. 1. చలిగాలి.

గీ. నన్ను వదవద వణఁకించి నలఁపవలసి, వర్షమిదె యీఁదయును దాను వచ్చె ననుచు. విప్ర. 3. 56.

గీ. ఈఁద యన నీఁదర యనంగ నెసఁగు శీత, వాయువు. ఆం. భా. 1. 60.

2. గాలి, వాయువు.

సీ. బలితంపుఁ దేడ్పాటు తొలుకరి యదను క్రొక్కార్కి న్నరు దాలుపుగముల యీఁద అచ్చ. రా. బాల. 68.

చూ. ఈఁదకొమరుఁడు, ఈఁదతూపు, ఈఁదర.

ఈఁద² వి. ఆయుధవిశేషము.

చ. పరశులు గొంతముల్ గదలు ... త్రిశూలము లీఁదలు మండలాగ్రముల్ ...కు.సం. 12. 786. (ఇది సబిందుకమనుటకుఁ గాని నిర్బిందుక మనుటకుఁ గాని తగిన ప్రమాణము లేదు).

ఈఁదకొమరుఁడు వి. (√ఈఁద¹)-వాయుపుత్రుఁడు-

1. హనుమంతుఁడు. అచ్చ. రా. సుం. 99.
2. భీముఁడు.

(ఇట్లే. ఈఁదచూలి, ఈఁదపట్టి. మొ.)

ఈఁదతూపు వి. (√ఈఁద¹) వాయవ్యాస్త్రము.

గీ. ...సోఁకుజోదు గుదియ, కాల్పుతూ పేసె నేసిన దాని నపుడె, రాకొమరుఁ డీఁదతూపేసి క్రమ్మఱించె. అచ్చ. రా. యు. 265.

ఈఁదర — ఈఁద¹.

ఈఁదాడు వి. కొ. (ఈఁదు² + తాడు ? — సం. హింతాలః.) గిఱక తాటిచెట్టు.

సా: ఈఁదాడన్నను గోఁదాడను —ఒకఁ డొకటి యన రెండవవాఁడు తద్వ్యతిరిక్తముగానను; ప్రతికూలముగా ప్రవర్తించు.

క. మీఁదన్ వియోగసాగర, మీఁదం గలవా లతాంగి యే మెఱుఁగ వయో, యీఁదా డన్నను మదనుఁడు, గోఁదాడనువాఁడు బిగువు కొన సాగునొకో. విజ. ఐ. 2. 192.

ఈఁదు¹ అ. క్రి. (క. ఈజు, ఈసు. త. నీన్దు.) ఈఁతకొట్టు, ఈఁదులాడు.

ఆ. జలముమీఁద నీఁదుసర్వంసహాకాంత,తెలిమి మూఁపుదెప్ప యిచ్చినట్లు విక్ర. 6. 58.

ప. అగడ్తలో నీఁదుచిలువచెలువ. నీలా. 1.85.

వ. క్రి. (కాలుసేతుల సాహాయ్యముచే నద్యాదులను) తరించు, దాఁటు.

గీ. ఏచి మున్నీరు సేయీఁత నీఁద.భార.విరా. 4. 213.

వ. జననీ ముదిసి ముప్పుకాలంబున సుతశోకసాగరం బెబ్బంగి నీఁదఁ గలదానవు. నైష. 1. 108.

గీ. ప్రళయకాలసముద్రముభంగిఁ బొంగి, కడు భయంకరుఁ డగుభీముఁ గడవ నీఁద,వశమె నాపుత్రులకు...భార. ఉద్యో. 2. 190.

గీ. ఎవ్విధంబున నీవల నీఁద నేర్తు. చిత్రభా. 3. 85,

వి. ఈఁదుట. (చూ. ఈఁదుఁగొయ్య, ఈఁదులాడు.).

జ. ఈఁత¹, ఈఁతకాఁడు, ఈఁతకాయ¹, ఈఁతకొట్టు, ఈఁదుఁగాయ, ఈఁదుఁగొయ్య, ఈఁదులాట, ఈఁదులాడు.

ఈఁదు² వి. ఈఁతచెట్టు.

వ. ...వేము పులుగుడు గురివెంద యీఁదు గేదంగి మోదు గారు కోరింద కనుము కానుగు మొదలగుపాదలన్ బొడువగు నానావిపినపాదపకలాపంబులును...మనుచ. 4. 87.

జ: ఈఁదాడు.

ఈఁదు³ వి. చల్లఁదనము, తడి.

శా. తారాప్రోష్ఠులఁ గాలమూతుఁడు వియద్వారాశి వేఁటాడి ప్రా,హ్ణారంభం బనుబుట్టఁ బెట్టి నులివాయం గుంజి యీఁ దాటఁ బెన్నారగా వైచిన జాలమో యనఁగ శోభాళించనత్వంబునగా, దారానాయకమండలం బమరెన్ నస్త్రగ్రావకూటంబునన్. కాళ. 4. 98. (ఈఁర + అటా - అనియు విడఁదీయ వచ్చును.)

ఈఁదుఁగాయ వి. (√ఈఁదు¹) ఈఁదుటకు సహాయమగు సొరకాయ. (చూ. ఈఁదుఁగొయ్య.)

ఈఁదుఁగొయ్య వి. (√ఈఁదు) ఈఁదుటకు సహాయమగుప్రమాను.

గీ. ఈఁదుఁగొయ్యలు తెప్పలు నీఁదుఁగాయ, లరద లరిగోళ్లు పడవలు తరులు పుట్లు, చేపడవ లోడ లాదిగాఁ దెలఁగునట్టి,యంబుతరణంబులకు నెల్ల నధిపుఁ డతఁడు. హంస. 4. 182.

ఈఁదులాట వి. (√ ఈఁదులాడు) 1. ఈఁదుట. ప్రబంధ. 268.

ఈఁదులాడు అ. క్రి.(ఈఁదులు + ఆడు.) 1.ఈఁదు.

క. అది చాలక బ్రహ్మాండం,బుదితము గావించి బాహ్యమున నుదితం బౌ,నుదకమున నీఁదులాడఁగ, మదిఁ దలఁచుచు నుండె దితికుమారుం డధిపా. దశా. 3. 176.

2. వ్రేలాడు.

గీ. ఈఁతెబిపోటులఁ బడి వ్రేవు లీఁదులాడ. మనుచ. 4. 42.

ఈకువ వి. తడి, తేమ, ఆర్ద్రత. (చి. ని. శ. ర.).

ఈకె స. ఏ. (ఈ + అక) ఈమె. (చూ. ఆకె.).

ఈకొను న. క్రి. అ. క్రి – ఈయకొను.

ఈకోలు – ఈయకోలు.

సీ. ఇయ్యకో లొప్పికో లీకోలు మైకోలు ... సమ్మతిపేరు. ఆం. భా. 1. 104.

ఈక్ష సం. వి. అ. స్త్రీ. 1. చూచుట; చూపు. 2. పర్యాలోచనము.

ఈక్షకుఁడు సం. విశే. (అ. త్రి. అ.) చూచువాఁడు.

ఈక్షణము సం. వి. అ. న. 1. చూచుట; చూపు. 2. కన్ను.

ఈక్షణిక సం. వి. అ. స్త్రీ. దైవజ్ఞ, సోదెచెప్పునది.

ఈక్షణికుఁడు సం. విశే. (అ. అ. అ) హస్తరేఖలను జూచి శుభాశుభఫలములు చెప్పువాఁడు, సాముద్రికుఁడు.

ఈక్షించు సం. న. క్రి. చూచు. కళా. 8. 2.

(ఈక్షితవ్యము. ఈక్ష్యమాణము మొదలగునవి అవేక్షితవ్యము, అవేక్ష్యమాణము మొదలగు వానివలె గ్రహించునది.)

ఈక్షిక నం. వి. ఆ. స్త్రీ. 1. కన్ను. 2. చూపు.

ఈక్షిత నం. విశే. (ఋ. త్రీ. ఋ.) 1. చూచువాఁడు. 2. ఆలోచించువాఁడు.

ఈక్షితము నం. విశే. (అ. ఆ. అ.) 2. చూడఁబడినది. 2. ఆలోచింపఁబడినది. వి. అ. న. చూపు, దృష్టి.

ఈగడ వి. జాడ.

క. కడు మేటి యైనదొంచేఁ, బడినది మీనొమ్ము వెచ్చపడ నోపివనీ,గడ కొంత దివ్వవచ్చుఁగా, బెడిదపురొదచే ఘటింప నేర దొకటియుఁగా పరమ. 5. 57, 58.

గీ. ఇచట శుచిముఖ యనుహంసి యీగడ యొక, కొంత దొరకునొ యంచు నక్కజమునందు, నొయ్యనిలిచితి...ప్రభా. 4.3.

ఈగి – ఈవి. వి. (√ఇచ్చు-త. ఈగై, ఈవు.) ఇచ్చుట; దానము, త్యాగము.

గీ క్రతువునేఁత సేయించుట శ్రుతులు గాథ, నియతిఁ జదువుట చదివించుటయును ధనము, లీగి కొనుట షట్కర్మంబులు... భార. శాం. 5. 81.

సీ.... దీనుఁడు విపద్బాధితుండు. గీ. నీగికర్హులు ...భార. శాం. 1.329. నైష. 4. 6.

ఈగికాఁడు – ఈవికాఁడు, విశే. (√ఈగి) ఇచ్చువాఁడు, దాత.

ఈగిచేయి వి. (√ఈగి) – దాన మిచ్చెడిచేయి – కుడిచేయి.

సీ. అలరారుసిరిఁ దనయడుగునఁ గూర్చి గట్టిగ నీగిచేయి మాటకొనఁడేని. వసు. 1.34.

ఈగిమ్రాను వి. రూ. √ఈగి. (కోరికలు) ఇచ్చుచెట్టు, కల్పవృక్షము.

సీ. ఈగిమ్రాన్వ్రాలె ఫలం బిడి బిగి దప్పక నురభి కైవడిఁ గొలు వరసి యీక. నరస. 5.19.

సీ. ఉలుపకై యీగిమ్రాఁకుల చెంతకును దానె చని యిప్పు డాదుకొం డనఁగ వలసె.కువల. 1. 46.

ఈగులకెంపు వి. √ఈగి. (కోరికలు) ఇచ్చుకెంపు, చింతామణి.

సీ. నిగిడి యీగులకెంపు నెలకట్టు గలచోటఁ గల్పకావిరి కాయు గ్రమ్ముచోట. పాండు. 3. 158.

ఈచె విశే. (క. ఈన్చు. త. ఇంచు.) 1. శుష్కించినది, ఎండినది, సన్నగిల్లినది. 2. నిష్ఫలము, వ్యర్థము. (చూ. ఈచవోవు) వి. 1. శుష్కపదము, వ్యర్థపదము. (ఇది కావ్యదోషములలో నొకటి).

సీ. ...అతుకుఁబలుకు, లును పునరుక్తములును వట్టిపూదెలుఁ గాకుదెనుంగులుఁ గటువు లీచ,లును...ప్రబంధ. 16.

2. వంకర.

ద్వి. కాలకౌశికుఁ డనఁగాఁ బేరువడసి, కా లీచఁ బనుచు...ద్వి. హరిశ్చ. ఉ. 490.

జ. ఈచవడు, ఈచవోవు.

ఈచేవడు–ఈచేవోవు (నిస్సత్త్వమగు).

క. కా లీచవడఁ బరింపుదు, నీలోకమునందు... పాండు. 2, 204.

సీ. కా లీచవడ నిండ్లకడ కేఁగి వవరుచుండెడు వాఁడు వైరాగ్యనిష్ఠుఁ డయ్యె. పాండు. 4. 210.

ఈచేవోవు అ. క్రి. (√ఈచె) 1. శుష్కించు, ఎండిపోవు. నిస్సత్త్వమగు.

సీ. బూరకాకులు నీచవోయిన చేతులుఁ గోల మూఁపులు గుదిగొన్నతొడలు. ఉ. హరి. 2. 122.

సీ. పొఱటవీఁపు నీచవోయినచేతులు గుదియఁ బడ్డ మెడయుఁ గుందు కాళ్లు, గుజ్జు పొడవు నైన కోమలినాకృతి గంధపాత్ర హస్తుఁ గాంచె నెదుర. పద్మ. 9. 298.

2. నిష్ఫలమగు.

సీ. తఱితోడ విత్తినఁ దఱచుగాఁ బండుఁ జే నెపుడైన విత్తిన నీచవోవు. నీతిసీ. 33.

ఈమేకానిపోవు అ. క్రి. (పశువు) నెలలు నిండక మునుపు చెడిపోయినగర్భము కలది యగు.

ఈటార్చు స. క్రి. (√ఈటాఱు) తడిపోఁజేయు, ఆఱఁబెట్టు.

సీ. కసటు వోఁ దెలినీటఁ గడిగి యీటార్చిన పలిలకషాయవల్కలముగట్టి. హర. 7.111.

గీ. వేణి యీటార్చి సురపొన్నవిరులు ముడిచి. హం. 2. 107.

ఈటాఱు అ. క్రి. నిర్ద్రవమగు, ఎండు.

సీ. జలము లూటలు గ్రమ్మ శశికాంత పాషాణ నికరమ్ము లీటాఱ నీరు దివియ. పి. శకుం. 3. 202.

జ. ఈటార్చు.

ఈటు విశే. 1. వ్యర్థము. 2. శూన్యము (శ.ర.).

జ. ఈటువోవు.

ఈటువోవు అ. క్రి. (ఈటు+పోవు) 1. శూన్యమగు. 2. వ్యర్థమగు. (శ. ర.)

ఈట్టు(టు) సం. వి. ట. పుం. అధిపతి, ఏలిక.

ఈడ¹ వి. (ఈ+కడ) ఇక్కడ, ఈచోటు.

మత్త. తోడఁబుట్టుగు కన్న నీవాగిఁ దోడునీడయి ప్రోవఁగా, నీడ నేకాద లేక యుండితి నింక మాతలిదండ్రులన్, జూడఁ బోయెద ... యయా. 3. 151.

మ. ... చోద్యంబుగా నీడకుం, జనుదెంచుం దరియంచుఁ బల్కితి...దశా. 1. 176.

ఈడాడ—ఇక్కడక్కడ.

ద్వి. సీత యాకాకంబుఁ జెచ్చెరఁ జోవ, నేతెఱంగునఁ బోవ కీడాడఁ జూచి. రం. రా. అయో. 121 పా. 12 పం.

ఈడ²—ఈడె. వి. పారేవతము, ఎఱ్ఱికత్తలి (వృ.వి.).

సీ. ఇంపుగాఁ బండిన యీడలనీడలఁ జెలువైన సురపొన్న చెట్లవట్ల. శ్రీరం. 2. 268.

ఈడ సం. వి. ఆ. స్త్రీ. పొగడిక, స్తుతి.

ఈడఁబడు అ. క్రి. (√ఈడు³). వెనుకఁబడు, ప్రాఁతపడు.

గీ. ఏలయొక్కొ తరంబుల నీడఁబడ్డ, పెద్దవావులు శోధించి గుద్దలింప, వారకాంతాజనములకు వావి కలదె. హర. 7. 128.

ఈడఁబోవు అ. క్రి. (√ఈడు⁴) వెనుదీయు, వెనుకకుఁబోవు.

శా. ఈడంబోవక వీఁక మైఁ బొడువఁగా వేసారు ఘోరాజి...భార. ఆది. 1. 69.

చ. ..కవ్వడి ద్రోణియు నీడఁబోక యుత్తలఁ దలుమంగ వస్త్రములు దండడి మార్కొని మండుచుండె ... భార. విరా. 5. 148. శాం. 5. 548. శివరా. 2. 89.

ఈడకుఁడు సం. విశే. (అ. త్రి. అ.) స్తుతించువాఁడు.

ఈడన సం. వి. ఆ. స్త్రీ.—ఈడనము.

ఈడనము సం. వి. అ. న. పొగడుట.

ఈడనీయము సం.—ఈడ్యము.

ఈడ(డా)ము—ఈళము. వి. (త. ఈజము.) సింహళద్వీపము. (ఈద్వీపములో మంచినీలములు దొరకునని ప్రసిద్ధి)

గీ. ఈడము వళంద బందర యింగిలీషు, కళము మొదలైన పేఁటలగారు లెల్ల, సౌరభద్రవ్యముల బేరసార మాడఁ, బిలువ సంపిరి తమ తమ పేఁటలకును. హంస. 1.112. (ఈడము పేఁట—సింహళదేశమువా రుండు పేఁట.)

సీ. ఇందిరామదిరాక్షి కీడాపునీలంపు మేడచట్టు ప్రహారిగోడ యనఁగ ... గీ. వేంకటాధిశు నురముపై వినుతి గనిన, వైజయంతిక మా కిచ్చు వైభవములు. రా. వి. 1. 4.

ఈడయత్ సం. శత్ర. స్తుతించుచున్న.

ఈడయమానుఁడు సం.—ఈడానుఁడు.

ఈడయిత సం. విశే. (ఋ. త్రి. ఋ.) 1. స్తుతించువాఁడు. 2. స్తుతింపఁ జేయువాఁడు.

ఈడవిడుచు స. క్రి. (√ఈడు³) దిగవిడుచు; విడుచు.

సీ....కూర్చువా రొవ్వరుండు, వా రని తనకు నెవ్వరును గల్గక త్రివర్గేచ్ఛ యెవ్వనిచేత నీడవిడువఁబడు... భార. అశ్వ. 1. 208.

గీ. ఈడవిడిచిన మేఁదీఁగ యింతవయసు, గలిగి యున్నది వాడుక గలిగెనేని, యెంత నవకమై యుండునో యింతికనుచు, శివుఁడు గిరిరాజసుత విశేషించె నర్థి. కు. సం. 7. 888. (ఈడవిడిచినన్—ఉపేక్షించినను)

ఈడాడు స. క్రి. (√ఈడు¹) ఎదిరించు, మార్కొను.

ద్వి. ఓడకోడకు దేవి యుగ్రరాక్షసుని, నీడాడి నీచెఱ నే విడిపింతు. రం. రా. అర. 181పా. 5 పం.

ఈడానుఁడు సం. విశే. (అ. అ. అ.) స్తుతించుచున్నవాఁడు.

ఈడిక వి. (√ఈడు³) 1. గడ్డి మొదలగు వానిని దెచ్చెడి బండి పరమువంటి సాధనవిశేషము, నరవడి.

సీ. అలరుఁ దృణాద్యానయనసాధనవిశేషసంజ్ఞ యీడిక యన సరవడి యన. అం. భా. 2. 201.

2. విత్తనములు చల్లినతరువాత చేను చదును చేయుటకై ఈడ్చెడుకంప, కంపతోడుగు.

సీ.... తోడుగట్టు యీడిక సుడుము కంప, యనఁద వర్చును గంటకాదిభారము. అం. భా, 2.38.

ఈడిగ — ఈండ్ర. వి. (క. ఈడిగ, త. ఈఴిగన్, ఈఴువన్.) ఈండ్రజాతి.

ఆ. పాలు నీడిగింటఁ గ్రోలుచు నుండెనా, మనుజులెల్లఁగూడి మద్యమండ్రు. వేమన. 2. 168.

గీ. చిఱుతవగలాఁడి నీడిగ చిగురుఁ బోఁడిఁ, గాంచె నమ్మౌని కన్నులకఱవుదీఱ. సురా. 44.

ఈడిగి(గ్గి)లఁబడు అ. క్రి. — ఈడిగిలు.

వ... జనకతనయ... హా రామ హా రామయనుచు నొక్కవృక్షం బిరుగేలం బట్టికొని యీడిగిలంబడి యున్న బెట్టదల్చి తరువు విడిపించి యెత్తుకొని వియత్తలంబున కెగసి పఱవం దొడంగిన... భా. రా. అర. 2. 147.

సీ. తిగిచిన రాక యీడిగిలంబడుచును లజ్జాలసత్వమున మల్లాడి యాడి. ప్రభా. 5. 28.

గీ. ఆఁకటను బోవఁ జాలవే వంగడింట, గంట తాకట్టుగా నుంచి కడుపునిండఁ, గుడువు మిచ్చుట నీడ్గిలఁబడి తెలాఱు, దాఁక నొఱలినఁ గలుగదు తథ్యమనిన. చెన్న. 2. 42.

ఈడిగి(గ్గి)లు(ల్లు) అ. క్రి. (√ఈడు³ — త. ఇఱుక్కణ్.) ముందునకు రానని కూలఁబడు, చదికిలఁబడు.

గీ. మాటుకొనియును వెనుదిక్కు మరలి చనియుఁ, గూడి కేల్వట్టి తిగిచిన నీడిగిలియు, నలిగి బొమముడి చూపియు నానలిడియుఁ, జాలఁ దరలతఁ గనియు రాఁ జాలకున్న. సీమంతి. 8. 176.

క. నిను విడిచినఁ గొంపోయినఁ, బనికొదవలు లేమి పరిణయపత్త్రిక చేఁ జిక్కినయది నీవిఁక నీడిగిలిన నోచ్చుట మీఁదుమిక్కిలి వివేకింపన్. ప్రభా. 3. 145.

ఈడిత సం. విణ. (ఋ. క్రీ. ఋ.) — ఈడకుఁడు.

ఈడితము సం. విణ. (అ. అ. అ.) పొగడఁబడినది.

ఈడితవ్యము సం — ఈడ్యము.

ఈఁడు¹ వి. (క. త. ఈడు.) 1. సామ్యము, ఉద్ది.

క. చూచెదరు గాని సఖులు, నీచిన్ని కుమారకులకు నీమల్లుంకున్, ఓచెల్ల యీడు గాదని, సూచింపరు పతికిఁ దమకు శోకము గాదే. భాగ. 10 పూ. 1351.

2. తాకట్టు, ఆధి.

సీ. ...ఈ దనంగను నాధి చెలంగుచుండు. అం. భా. 2. 229.

విణ. సమానము, సాటి.

ఆ. భూతములకు దుఃఖములు వాపికొనుటకు, నే విధములు గంగ కీడు గావు. భార. అను. 2. 106.

2. అనుగుణము, తగినది.

ఉ... ఎవ్వరున్, ధర్మజుపాటి గారవఁగ ధాత్రిఁ బ్రసిద్ధుఁడ వైనయట్టనీ, పేర్మికి నీడె దుర్దశల పెల్లునకున్ దురపిల్లుటారయన్. భార. విరా. 1. 51, ఉద్యో. 1. 154.

3. శక్యము, తరము.

క. ఓడక నినుఁ బొగడఁగ నా, యీ డగుఁ గాదని తలంప కేవేదుఱునై, చూడవె పొగడెద వనియెద, వేడుక కారణము గాఁగ వెఱవక రుద్రా. శివ. సా. 9.

జ: ఈడాడు, ఈడుజోడు, ఈడువచ్చు, ఈడువాఁడు, ఈడుసేయు, ఈడ్వడు.

ఈడు² స. క్రి. (క. ఈడు — లాగు. త. ఈఴ్ఴు.) పిదుకు.

వ. గోవులకుఁ గ్రేపుల విడువకయు విడిచివిడిచి యీడకయు నీడియీడి యీడినపాలు కాఁపకయు... భాగ. 10పూ. 966. (శ.ర.పా.).

ద్వి. దూడ చచ్చిన నొండు దూడఁ గైకొలిపి యీడుదుఁ గ్రొత్తగా నీనినయావు. పవ. 1. 40 పా. 6 వం.

జ: ఈడుముంత.

ఈడు^{3} అ. క్రి. 1. సాగు, ముందునకుఁ బోవు. (ఈడిక, ఈడుచు శబ్దముల కిది ప్రకృతియై యుండును.).

2. వెనుకఁబడు.

(ఈడఁబడు, ఈడఁబోవు, ఈడవిడుచు, ఈడిగిలు, ఈడిగిలఁబడు శబ్దముల కిది ప్రకృతియై యుండును. దీనికి స్వతంత్ర ప్రయోగము కనఁబడలేదు.)

ఈడు^{4} వి. 1. వయస్సు.

సీ. పలు తేఁడులకు మూడు బలియించి పొలియించి లలిఁ గేరుపంటవలంతి సరియె. గీ. యివ్వేలందుక కని తనయీడుచేడె, లందఱును డెందముల నుబ్బి యాడుకొనఁగ. నీలా. 1. 52. విక్ర. 1. 116.

2. యౌవనము.

గీ. ...అలరు నీడు,పాయ మన జవ్వన మన యౌవనము శర్వ. అం. భా. 2. 117.

విశే. అనురూప మైన వయస్సు గలది.

(వ్యవ) ఆపిల్ల ఆతనికి ఈడు కాదు.

జః ఈడుమీఱు, ఈడేర్చు, ఈడేఱు.

ఈడుచు(డ్చు) స. క్రి. (√ఈడు^{3} - త. ఇఝు.(ప్రు)) లాగు, తిగుచు

సీ. శరభసింహామదేభసమితి నీడిచి తెచ్చి గట్టిగా దామెనఁ గట్టివైచు. ఉ. రా. 2. 147.

ఉ. ఏవురుఁ జూడఁగా సభకు నీడ్చెఁ గులాంగన నిట్లొనర్తురే. భార. ఉద్యో. 3. 110.

ఈడుజోడు విశే. (√ఈడు^{1}) సమానము, సాటి.

గీ. కలిమి బలిమిని నీకు లోకములయందు, నీడుజోడును లేదుగా యింద్ర. దశా.2.80.

క. ఆవెంగళ మంత్రీశ్వరు, దేవికి శ్రీయాబకాఖ్య తిలకవతికి రా,ధావిభుదేవేరియు నల,కావేరియు నీడుజోడు గౌరవకళలన్. పాండు. 1. 46.

ఈడుజోడాడు—ప్రతిఘటించు, మార్కొను.

(చూ. ఏడుజోడాడు, ఈడాడు)

ద్వి. ... కిన్న, రేంద్రు మందిరముతో నీడుజోడాడి. రం. రా. అయో. 96 పా. ఘటికా. 2. 82. (ఈ రెండింటను ఔపమ్య ద్యోతకము).

ఈడువు వి. (√ఈడు^{3} - త. ఇఝుప్పు.)

1. లాగుట, ఈడ్చుట.

సీ. శిబికావతంసరాజితపదాబ్జములకా యీడువు తొట్రుపాటుల్లిదములు. సారంగ. 3. 87.

2. విలంబనము (శ. ర.).

3. వి. కర్ణాభరణవిశేషము, బొగడలగొలుసు (శ. ర.)

ఈడుమీఱు—ఈడేఱు. అ. క్రి. (√ఈడు^{4}.) వయసు వచ్చియుండు, యౌవనము వచ్చియుండు.

సీ. ఈడుమీఱె ననంగ నీడేఱె ననఁగను వయసు వచ్చె ననుట వఱలు నెందు. ఆం. భా. 3.94.

ఈడుముంత వి. (√ఈడు^{2}) పాలు పిదుకుపాత్రము (శ. ర.).

ఈడువచ్చు అ. క్రి. (√ఈడు^{1}) సమానమగు, పాటియగు.

గీ. ఇందుమతి యే మనఁగ వచ్చు నెంచిచూడ, నెందు మతిమంతు లతనితో నీడురారు. 4. 16,

మ. ...దాడిమీ, ఫలబీజాదులు నద్రిజావయవ సౌభాగ్యంబుతో నీడురాఁ,గలవో లేవో యటంచుఁ జూచుగతి నాగ్రావంబులన్ ద్రిమ్మరున్. కాశ. 1. 100.

ఈడువాఁడు విశే. (√ఈడు^{1}). సమానుఁడు.

గీ. పరమపావని విశ్వప్రపంచ జనని, వైననిను వంటి కూఁతును గానలేరు,గాన నానాసుపర్వులలో నపత్య,వంతు లెవ్వారు నాయీడు వారు గారు. వరాహ. 6. 33.

ఈడుసేయు స. క్రి. (ఈడు^{1}) పోల్చు పాటిచేయు.

ఉ దోసము గాదె యయ్యతివతోఁ జెలితో య్యలి నీడుసేసినన్. కవిక. 3. 28.

ఈడె—ఈడ^{2}. వి. ఎఱ్ఱకిత్తలి (వ్య. వి.)

సీ. మీపండ్ల చెలువూనుమేటిగుబ్బలుగల చేడియఁ గావరే యీడెలార. అచ్చ. రా. అర. 88.

గీ. ఈడెఱుంగనివిభుఁ జూపుఁ డీడెలార. భాగ. 10 పూ. 1015.

ఈడేర్చు(ఱుచు) స. క్రి. (√ఈడేఱు) ఈడేఱఁ జేయు.

(సిద్ధింపఁ జేయు.)

గీ. ఈనృపతికోర్కు లీడేర్పు మెట్టులైన. కళా. 5. 211.

(చరితార్థునిఁ జేయు, ధన్యునిఁ జేయు.)

ఉ. ...నీ వెవరయ్య నన్ను నీడేర్పఁ దలంచి మానవునితేవను వచ్చిన శంకరుండవో. సారంగ. 3. 185.

ఉ....ఇచ్చో రయమార మమ్ము నొక చొప్పున దుస్థితి నొందకుండ నీడేఱువు మయ్య నేమము ఘటింపఁ గదయ్య ప్రసన్నమూర్తివై. వేం. పంచ. 1. 304. (ఈగ్రంథమందు తఱచుగా ఉభయ రేఫములకు ప్రాసము కన్పట్టుచున్నది.)

ద్వి. పృథివిజంతువుల నీడేఱుచుకొఱకుఁ,బృథుల వేదార్థగర్భితములుగాఁగ. ద్వి. పరమ. 3. 175 పా. 11 పం. (చి. ని. పా.)

ఈడేఱు అ. క్రి. (ఈడు^{4}+ఏఱు) 1. యౌవనము వచ్చియుండు.

క. ఏడస్మికాలమింటన్, జూడము ముంగురులు గూడుచున్ గొనబున నిట్టీడేఱి కట్టుదప్పిన, చేడియ కిఁకనైనఁ బెండ్లిసేయం దగదే. యయా. 3. 100.

2. వర్ధిల్లు, పెరుఁగు.

సీ. గతిలక్షణము చూచి ఘనుఁడౌ ననిరి గాని యీడేఱఁ దని నాఁడె యెంచరైరి,యనుపమాకృతిఁ జూచి ఘనుఁడౌ ననిరి గాని కడతేఱఁ దని నాఁడె మడువరైరి. సారంగ. 3. 102.

మ. ... నా, తనయుం డెంతయుఁ బూఁట పూఁటకు సముద్యత్కాంతి నీడేఱఁగా. మైరా 2. 142.

3. సాంతమగు, పూర్తియగు.

ద్వి. ఏక్రియలందుమ వెడపడకుండ, నీక్రియ హాయమేధ మీడేఱుటయును. రం రా. బాల. 16 పా. 8 పం.

మ. ...సజ్జనుల్,పని యీడేఱకపోదురే సురభిమల్లా...మల్లభూ. నీతి. 71.

4. సిద్ధించు.

శా. ఈరీతిం గడు వేగ వాంఛితఫలం బీడేఱ ధన్యుండ...వరాహ. 7. 105.

సీ. తనకోర్కి లీడేఱె నను చొక్కి పరువుతోఁ గలహాభోజి ముకుందుకడకుఁ బఱవ. ఉ. రా. 2. 28.

5. సఫలమగు.

శా. ఏమన్ వేగమయేఁగి నాపడినపాట్లీడేఱ... కళా. 2. 64.

6. నెగ్గు, నిర్వహిల్లు.

క. అనుమాటలు చెవి నాటిన, ననుమానము మాని సౌమ్యుఁ డలరుచు నవుడ,య్యనుమానమధ్యఁ జేకొని,యెను మానసభవుని పంత మీడేఱంగన్. ఉ. రా. 7. 471.

గీ. ఇతనితోడుత వైర మీడేఱ దనుచు, సకల ధరణీశు లెవుడు నిచ్చక మొనర్ప. కువల. 1. 59.

గీ. ...కవాట,బంధన మొనర్చి తా నుండెఁ బాన్పుమీఁదఁ, బంత మీడేఱె ననుచున్న యంతలోన. శుక. 2. 125.

2. ధన్యుఁడగు, కృతార్థుఁడగు.

ద్వి. ఇలలోనిజను లెల్ల నీడేఱుకొఱకు, సలలిత వేదార్థసార సంతతులు. ద్వి. పరమ. 3. 175 పా. 11 పం.

ఈడ్యమానుఁడు సం. విణ. (అ. ఆ. అ.) స్తుతింపఁబడుచున్నవాఁడు.

ఈడ్యము సం. విణ. (అ. ఆ. అ.) పొగడఁ దగినది.

ఈడ్వ(డువ)డు అ. క్రి. (√ఈడు^{1}) సమానమగు, సరిపడు.

చ. ... పనసలం బోలుచుం గలుగుండ్లతోడ నీడ్వడు పెనుఁబండ్లు...ఆము. 1, 68.

ఈతఁడు-ఈతగాఁడు, ఇతఁడు. స. వి. (క. ఈతం, ఈత. త. ఇవర్.) ఈపురుషుఁడు; ఈయన.

గీ. నిర్మలస్వాదు సలిలాంబునిధివిహార, మతివ యీతండు నీవును నాచరింపు. వైష. 5. 84.

ఈతగాఁడు-ఈతఁడు (శ. ర.).

ఈతల-వి. ఔ. (ఈ+తల - క. ఇత్తల్, ఇత్త.)- ఇవతల.

(ఈవలికాలము, పిమ్మట.)

కాశ. 2. 92.

ఈతలాతలగు (ఈతల+అతల+అగు)-తాఱుమాఱగు.

క. బలభేదిభిదురధారకుఁ, దలఁకని తనమాన
సంబు దర్పకబాణం,బుల నీతలాతలైనం,
దలకొను తాపమున మహిషదానవుఁ
డాత్మన్. వరాహ. 11. 55.

ఈతి సం. వి. ఈ. స్త్రీ. 1. కొల్ల మొదలగు దేశోపద్రవము. 2. అతివృష్ట్యాది.

శ్లో. అతివృష్టి రనావృష్టి ర్మూషకా శ్శలభా
శ్శుకాః, అత్యాసన్నాశ్చ రాజానష్షడేతా
ఈతయస్స్మృతాః.

3. మారి మొదలగు రోగము, అంటుతెవులు.

4. ప్రవాసము, ఊరు విడిచిపోవుట.

ఈదు హిం. వి. పండుగ.

సీ. తురకలయీదునందు ముదంబుగల్గెనో భక్త
నిత్యోత్సవపరత మాని. సిం. నార. 3.

ఈదృక్కు సం. విశే. క్. ఇట్టిది. (రూ. ఈదృశము.)

ఈదృక్షము సం. విశే. (అ. ఆ. అ.) ఇట్టిది.

ఈదృశము సం. విశే. (అ. ఈ. అ.) ఇట్టిది.

ఈన–ఈనె.

సీ. ఈనగాగ్రంబున నీనగాఁడినయంత శిలనైన
మిన్నేఱు సెలవకున్నె. ఉ. హరి. 2, 161.

ఈనాము హిం. వి. బహుమతిగా నిచ్చుద్రవ్యము.

సీ. కరిమయూరమరాళికలకు నొయ్యారమీనా
మిచ్చి నడపు నన్నంపు నడపు. వరాహ.
4. 159.

ఈనిక వి. √ఈను. (తిర్యగ్జడములు) ఈనుట, ఈఁత.

ఈను అ. క్రి. స. క్రి. (క. ఈన్, త. ఈను.)
(తిర్యగ్జడములు) ప్రసవించు.

సీ. మానుషీక్షీరంబు నీనినపదివాళ్లలోని ధేను
వుల పాలును నపేయ,ములు... భార. శాం.
1. 322.

క. ఎవ్వఁడు సచరాచరగురుఁ, డెవ్వని నాభీ
సరోజ మీనె విధాతన్. భార. శాం. 4. 218.

గీ. వేల యీనినతెఱఁగున వోలి వెపుడు,కడిమి
నెడ యీక తిరుగు మెకంబు లడవి.
యయా. 1. 106.

(వ్యవ) చేలు బాగుగా ఈనినవి.

స. క్రి. 1. కలిగించు.

సీ. రథసమాగమవసంరావంబు మేరు గహ్వర
ములఁ బ్రతిరవోత్కరము నీన. భార.
మహా. 43.

సీ. అవతంసకుసుమంబునం దున్న తొలదేఁటిరుతి
కించిదంచితశ్రుతుల నీన. మనుచ. 1. 5.

2. అమితముగా వెలువడఁజేయు, వెలువరించు.

చ...ఆసుమాలిపైఁబడి గొన నమ్ము లీనుహరి
శార్ఙ్గ ధనుర్లత...ఆము. 1, 3.

చ. చనుఁగవ యొప్పునెన్నడుము సన్నఁదనంబు
మెఱుంగు లీనుమో,మునఁ గలతేట...శుక.
2. 551.

సా: ఈనఁ గాఁచి నక్కలపాలు చేసినట్లు.

ఱ: ఈఁత°, ఈనిక.

ఈనుపెడ్లు–ఇనుపయెడ్లు.

వ. ...నూఱు ఈనుపెడ్లు. దా. శా. 1315.

ఈనె(నియ)–ఈన. వి. 1. సిర, ఆకులనరము.

చ. పరమవినీతి నాతి వెలిపావడచేఁ దడి యొత్తి
యొత్తి పై,పారవడిమీనెయుం దిగిచి పొంక
ముగాఁ గొనగోరఁ ద్రుంచి...ఆకుమడు
పిచ్చిన...సారంగ. 3. 139.

వ. కదళీపలాశంబునడిమి యీనియ పుచ్చి.
హార. 2. 125.

2. చీలినయల్పభాగము.

చ. గొనికొని రాజశేయుశరకోటి పరస్పర
ఘట్టనంబులన్, తునుకలు వ్రక్క లీనెలు
చిదుర్పలు తుత్తుము రై పడంగ...భోజరా.
5. 22.

ఈనెకట్టు అ. క్రి. (√ఈనె) ఈనెవలె ఏర్పడు.

ఉ. అత్త యొసంగ నొక్కకబళాన్నము గైకొని
వీటికారుచుల్, క్రొత్తమెఱుంగు లీమరద
కోరకముల్ గబళించి తినివ,ల్లొత్తులు బట్ట
బైటనిడవోవుచు బాతెఱ నీనెకట్టఁగా,
నత్తరళాక్షి చూపులనిజాంఘ్రుల నిల్పుచు
వీథి నేఁగఁగన్. శుక. 1. 425.

ఈనెగాజులు వి. బ. కాలికా క్రీడావిశేషము. (త్రా.)

ఈన్పయెడ్లు–ఇనుపయెడ్లు.

వ. కొమ్మునివసమునం బెట్టిన ఈన్పయెడ్లు 50 టికి
నిత్యపడి (పతిచ్చు)...ద. శా. 1113.

ఈపి వి. పుంటిమీఁద ఈఁగ పెట్టినగ్రుడ్లు. (చి. ని.) ఈఁగమలము. (గ్రా.) ఈరు (శ. ర.)

ద్వి. ...మశక మీపిఁ బెట్టె నయ్యెడలఁ,దోడి తోడిఁ బురుగులు దొలువంగఁ దొల్చె. వవ. 5. 244 పొ. 12 పం.

ఈపె వ. వి. (ఈ¹+అప్పు.-త. ఇవళ్.) ఈమె. (చూ. ఆపె.)

చ...ఇక్కువ లన్నదియవు,శ్రుతులగుదు రీపెసాధ్వి యగు రూఢిగ...ఉ. రా. 8. 88.

ఈప్స సం. వి. ఆ. స్త్రీ. ఇచ్ఛ, కోరిక.

ఈప్సితము సం. విణ. (అ. ఆ. అ.) 1. కోరఁబడినది. 2. పొందుట కిష్టమైనది. వి. అ. న. కోరిక.

ఈప్సువు సం. విణ. (ఉ.) కోరువాఁడు.

ఈబరి విణ. అప్రయోజకుఁడు. (గ్రా.)

ఈబరిగొట్టు-ఈబరి. (గ్రా.)

ఈబిడ న. వి. (ఈ+బిడ్డ-త. ఇవళ్.) ఈమె.

గీ. ...ఈబిడారు మృగిమద శ్రీబిడారు. విజ, వి. 1. 130.

ఈమిరి వి. (క. త. ఈఱమ్.) కడి, ఆర్ద్రత్వము. (గ్రా.)

ఈము¹- ఇవము,

గీ. ....ఇవం బిగం బీము చలిమిరి చలి,జలుబు సీ తివశాళింపు చలువ యువక,యనఁగ శీతంబు గుణిగుణాఖ్యలఁ దగు హర. అం. భా. 1. 80.

ఈము² (ఇచ్చుధాతువుయొక్క వ్యతిరేకార్థకోత్తమ పురుష బహువచనరూపము.) భార. ఉద్యో. 4. 198.

ఈమె వ. వి. (ఈ¹+అమ్మ - త. ఇవ్వమ్మై.) ఈ పూజ్యస్త్రీ. ఈబిడ, ఈపె. (చూ. ఆకె.)

గీ. ఈమె యా వని చుట్టంబు లెల్లఁ బొగడ. ఉరా. 1. 80.

ఈయు¹-ఈ². (ప్రార్థనాద్యర్థమందు మాత్రము 'ఈయ' అను నాదేశము రాదు.)

ఉదా: ఈయఁగలఁడు, ఈయఁడు, ఈయని, ఈయక, ఈయరా, మొ.

సీ. బలిమి నీయని భూమివలయపతుల...భార. ఆది. 1. 7.

క. ఈయక...శుక. 2. 532.

మ. ఈయఁగ...ఇందు. 3. 14.

ఈయు²- ఇయ్య². చూ.

జ. ఈయకొను, ఈయకోలు.

ఈయక(ఈక) అవ్య. ఇచ్చుధాతువునకు వ్యతిరేకక్త్వార్థకరూపము.

ఈయకొను-ఇయ్యకొను, ఈకొను. చూ. (√ఈయ²)

ఈయకోలు-ఇయ్యకోలు, ఈకోలు. చూ. (√ఈయకొను.)

ఈయది-ఇయ్యది, ఇద్ది, ఇది. స. (ఈ¹+అది)ఇది.

క...యశః,పూర్ణులు మీరలె యీయది,నిర్ణయ మని పలుకఁ దగువె నిండిన సభలోన్. విక్ర. 1. 151.

ఈయన స. వి. (ఈ¹+అన) ఈతఁడు.

క. ఈయనతో రణ మిప్పుడు,సేయఁగ మది గొల్పదు...భార. భీష్మ. 2. 252.

ఈయమ స. వి. (ఈ¹+అమ)-ఈమె.

క. ఈయమ నీకోడలు...హరి. ఉ. 3. 206.

ఈరకుఁడు సం. విణ. (అ. రికా. అ.) 1. చెప్పువాఁడు. 2. ప్రేరించువాఁడు.

ఈరణ సం. వి. ఆ. స్త్రీ. 1. ఈరణము, పురికొల్పుట. 2. గతి, పోక.

ఈరణము సం. విణ. (అ. ఆ. అ.) ప్రేరకము, పురికొలుపునది. వి. అ. పుం. గాలి. న. 1. ప్రేరణము, పురికొల్పుట. 2. గతి, పోక 3. ఇరణము, చౌటనేల.

ఈరణీయము సం. - ఈర్యము.

ఈర(ఱ)మి వి. జొంపము, తీఁగలు ఆకులు మొదలగు వానిగుంపు.

వ పొదరిండ్ల యీరమిమఱుంగున వారిపల్లవంబు లాలకించుచుం జని...కళా. 1. 62.

వ. ఇక్కడ నొక్కచిగురుంబొదరుటీఱమి నిడి నదాన...ప్రభా. 1. 137.

2. సాంద్రత, తఱచు.

ఉ....కమ్మని గోవలం,దంకురితంబులై నదరహాసలవంబులు పద్మనేత్ర యి,ట్టీంకులు సేసెఁ

బిఱ్ఱములయీఱమిఁ గాటుకచిమ్మచీఁకటిన్.
నైష. 7. 193.

విశే. సాంద్రము, దట్టమైనది.

చ. అరుదుగఁ దమ్మభూవిభునియన్నని దాడిఁ
బోడి శాత్రవుల్, దిరుగనిడొంకలుం బడని
తెక్కలిచెంకులుఁ బాదచారులై, యెఱుఁ
గని కానలుం జొరనియీఱమికోనలు భీత
చిత్తులై, సురుఁగని త్రోవలు న్నిలువఁ
జూడని క్రేవలులేవు భూస్థలిన్. వి.పు. 1.44.

ఈర(ఱ)ము వి. (క. ఈర. త. ఈరమ్. మ. ఈరమ్.)
పొద, కుంజము.

ద్వి. ఈరముల్ మెచ్చుచు భేదింప రాని, యీర
ముల్ చొచ్చుచు....రం. రా. అర. 150పా.
30 పం.

క. ఈఱములాఱట నొందక, తూఱుచు ... వేం.
పంచ. 4. 271.

విశే. సాంద్రము, దట్టము.

గీ. తఱచు వెన్నెలగుంపులఁ దారితారి, యీఱ
మగు వెన్నెలలలోనఁ దూఱితూఱి, పలుచ
నగు వెన్నెలలలోనఁ బాఱిపాఱి, మెలఁగెఁ
బెక్కు చకోరంపుఁబులుఁగుగములు. విక్ర.
6. 71.

ఉ. ఈరపుమోకమావిగమియుక్కవ గొజ్జఁగ
లందు జాఱువ,న్నీరులయేట .... కవిక.
3. 115.

ఈరయత్ సం. శత్ర. 1. చెప్పుచున్న. 2. ప్రేరించు
చున్న.

ఈరయమాణము సం. విశే. (అ. ఆ. అ.) 1. చెప్పు
చున్నది. 2. ప్రేరించుచున్నది.

ఈరయిత సం. – ఈరిత.

ఈరయితవ్యము సం. – ఈర్యము.

ఈరస–ఈరసము.

(కోపము)

మ....ద్రేయున్ వడిం జీరు నీఁరసతో నొంచుఁ
బరాభవించుఁ గలఁచున్ రౌద్రంబుతోఁ
దాఁకు...భా. రా. యు. 1974.

ఈరసపడు అ. క్రి. (√ఈరస) ఈరసము నొందు.
(అసహనపడు)

క. నారూపమునకు మదిలో, నీరసపడుచున్న
వాఁడు హృదయేశ్వర...కాశీ. 4. 152.

ఈరసమాడు స. క్రి. (√ఈరసము) నిరసించు,
తిరస్కరించు.

క. కుందనపుఁ గాహళంబులు, పొందెఱుఁగక
యున్న బిరుదములు పలికినఁ ద, మ్మంద
దుకు లనుచు నాలిక, నిందీవరనయనజంఘ
లీరసమాడున్. వరాహ. 11. 44. (ఇట
ఔపమ్యమును దెలుపును.)

ఈరసము–ఈరస. వి. (సం. ఈర్ష్యా.)

1. ఓర్వ లేకపోవుట, అసహనము.

గీ. బుద్ధిమంతులవలన దుర్బుద్ధు లధికు, లలన
హీనులు రూపసివలనఁ గొనటి, వా రసూ
యలు సేయుదు రీరసమున, నింత యెఱు
గంగ వలవదే యీవు కొడుక. భార. శాం.
3. 70.

2. ద్వేషము, పగ.

క. పెక్కండ్రతోడ నీరస, మొక్కతఱిన కొనక
తఱఁగియున్న పగతుతో, నుక్కడి బంధు
భావముఁ, దక్కటిపగఱయెడ వలయుఁ
దా నెఱపంగన్. భార. శాం. 3. 25.

ఆ. కొడుకు తండ్రిమాటఁ గొనక యీరసమున,
నడచునేని వాఁడు కడిఁదిదాయ, గావఁ
బగతుఁ జంపఁగాఁ దగుఁ బగవాని, పక్షమైన
వారు పగఱ కారె. నృసింహ. 4. 26.

3. కోపము.

ఉ. ...సారథి...హితం బెఱిఁగించుట నీతి గాన
నీ,వీఁస మెత్తినోఁ బలికి తేనియుఁ దెప్పదు
సూతనందనా. భార. కర్ణ. 2. 52.

మ. సుకవిత్వంబె ప్రభుత్వ మీరసమె ద్వేషుల్
కొండెకాఁడే మహా,హి కరం బోర్మియె
తోడువిద్యయె ధనంబు....మల్ల భూ.నీతి.17.

(మూలము: కిమరిభిః క్రోధోస్తి చేద్దేహినామ్.)

4. చలము, పట్టుదల, మాత్సర్యము.

సీ. ధరణికుఁ దనరాదు 'తనకు నోడితి' నన్న
దాఁక నీరసమున వీఁకఁ జావుఁ. గీ. కాయపు
నెలంత యనరాదు పాపమునకు, భయపడక
యెట్టులైనను బట్టి కలయు. ఉ.రా.3.101.

ఈరసించు అ. క్రి. (√ఈరస) ఈరసమునొందు. (కోపించు)

ఉ. ...ఆహా విభుఁ డీరసించెను గదయ్య నిమిత్తము లేమి నీపయిన్ వేం. పంచ. 1.438.

ఈరాలు న. (√ఈరు³) పండ్రెండు.

గీ. పరఁగు నీరాలు పండ్రెండు బార యనఁగ. ఆం. సం. మాన. 43.

ఈరిక¹ వి. అంకురము, మొలక.

సీ. మొలక మొలప మొక్క మోక మోసిరిక మొటిక నా నంకురం బొప్పుచుండు. ఆం. భా. 2. 35.

జ: ఈరికలెత్తు.

ఈరిక² — చీరిక. వి. (త. ఈరి.) గుడ్డపేలిక.

సా: ఈరికలవంటి గుడ్డలు ముత్యాలవంటిబిడ్డలు గలది. (మొక్కజొన్న పొత్తి).

ఈరికలెత్తు అ. క్రి. (√ ఈరిక¹.) అంకురించు, మొలచు.

సీ. ఎలమితోఁ గోరిక లీరికలెత్తిన సరణి మేఁ బులకలు జాదుకొనఁగ. విక్ర. 1. 122.

ఉ. ఎచ్చటఁ గంటిరో విజయునిక్కువ నిక్కువ మౌనె రాఁడుగా, యిచ్చటి కంచుఁ గోరికలు నీరికలెత్త రహోక్తిఁ బల్కఁగా...విజ. వి. 2 167.

ఈరిణము సం — ఇరిణము.

ఈరిత సం. విశ. (పు. స్త్రీ. పు.) — ఈరకుఁడు.

ఈరితము సం. విశ. (అ. అ. అ.) 1. ప్రేరింపఁబడినది. 2. వేయఁబడినది, త్రోయఁబడినది (బాణాది). 3. చెప్పఁబడినది.

ఈరితవ్యము సం - ఈర్యము.

ఈరు¹ వి. (క. ఈరు, ఈర్. త. ఈర్—బ. ఈరులు, ఈళులు, ఈళ్లు) పేనుగ్రుడ్డు, లిక్ష.

గీ. ఎలయు సీత్కారములతోడ నీళ్లు గ్రుక్కి, యంటుసంటులు పరికించి యంట్లఁ బొడిచె, గోరుముక్కుల దిగదువ్వి తూరుపెత్తి, వెఱులఁ గలిగిన పేల నన్నింటిఁ నిగిచె. పాండు. 3. 30.

ఈరు దువ్వఁగఁ బేనువచ్చును — కొంచెము కదలిచిన నంతయు బయలుపడును. (తీఁగఁ దీసిన డొంక కదలును - అనుదానివంటిది).

ఆ. మీర లూరకుండ రీరు దువ్వఁగఁ బేను, వచ్చుననుట వినరె వనితలార, యూనపెట్టి యడుగ మాన రాదిఁకఁ జెప్పవలసె మీర హాస్యవర్తనములు. ప్రభా. 5. 78.

జ: ఈరుచు, ఈరుపెన.

ఈరు² విశ. అల్పము, హీనము. (చూ. ఈరెండ, ఈరెలుఁగు.).

ఈరు³ న. 'రెండు' శబ్దమునకు వృత్తిలో అజాది సంఖ్యావాచకము పరంబగునపుడు ఆదేశముగా వచ్చునది. (చూ. ఈరేడు, మొ.).

జ: ఈరేడు, ఈరేను, ఈరైదు. మొ.

ఈరు⁴ న. 'ఈవు' నకు బహువచనరూపము. భార. అశ్వ. 3. 78.

ఈరుచు(ర్చు) స. క్రి. √ఈరు¹. (ఈర్పెనతో ఈళ్లను) ఈడ్చు, దువ్వివైచు.

ఈరుపె(ర్పె)న వి. (√ఈరు¹) ఈళ్ల నీర్చెడిదువ్వెన.

గీ. వెలయు లిక్షావికర్షి యీర్పెన యనంగ. ఆం. భా. 2. 168.

ఈరువు వి. ఎఱచి, మాంసము.

క. ...పొల యీరు వెఱచి నంజుడు, పొలసన నివిపరఁగు మాంసమునకు మహేశా. ఆం. సం. 3. 18.

ఈరె వి. పంచెను చుట్టి తీసిననూలు.

ఈరెండ — నీరెండ. వి. (√ఈరు²).

లేఁతయెండ, కొంచెపాటియెండ.

శా. ఓరుంగంటి పురంపుసౌధములపై నొప్పారెడిన్ జూచితే, యీరెండల్ మణిహేమకుంభములతో నేకాంతముల్ సేయుచున్. క్రీడా. 65.

సీ. కెంపులో పవడంపుగుంపులో యీరెండ సొంపులో యీమేటిజోగిజడలు. పాండు. 4. 287.

ఈరెలుఁగు వి. (√ఈరు²) హీనస్వరము.

చ. ...వండఁ గుంది యీరెలుఁగునఁ దమ వానిఁ బిల్చుచు శకుంతము లయ్యెడ నిల్చె మ్రాఁకులన్. పారి. 4. 21.

ఈరెలుఁగుపడు — హీనస్వరము కలవాఁడగు.

గ/ ఎరసి వ్రాలినబొమ లెత్తి పరమవృద్ధు,తల
వడంకఁగ నొయ్య నీరెలుఁగువడుచు ....
శివుని కారుణ్య మనుచు నాశీర్వదించె.హర.
2. 48.

ఈరేడు న. (√ఈరు³) పదునాల్గు.

గీ. ఏను విల్లందుకొనిన నీరేడుభువన,ములును
వడవడ వడఁకు...భార. విరా. 4. 219.

క. తారలకు నగ్రగణ్యుం,డై రవి సంవర్త
సమయ హవ్యవహశిఖా, దారుణకరముల
భువనము, లీరేడును వేఁచిపోఁత నెఱిఁగి
నథయుతై. వరాహ. 6. 103.

ఈరేను న. (√ఈరు) పది.

ఉ. ఓవరనాథ యిద్ధగతి నొక్కనిశాచరుఁ డాన
నంబు లీ,రేను ధరించినాఁడు నను నెక్కటిఁ
దోకొని పోవుచున్నవాఁడు...భా. రా.అర.
2. 108.

ఈరైదు న. (√ఈరు³) పది.

మ. ...ధర్మసుతుఁ డీరైదమ్మ లమ్మద్రనా,
యకుపై నన్నియుఁ బిన్నతమ్ముఁడును
దోరైనాట నాటెం గడుఁ. భార. శల్య.
1. 226.

ఈర్మము సం. వి. అ. పుం. న. వ్రణము, పుండు.

ఈర్య సం. వి. ఆ. స్త్రీ. 1. ధాన్యమౌనాది రూపమగు భిక్షుకచర్య. 2. ఈర్ష్య. (వాచ).

ఈర్యమాణము సం. విశే. (అ. ఆ. అ.) 1. చెప్పఁబడుచున్నది. 2. ప్రేరింపఁబడుచున్నది.

ఈర్యము సం. విశే. (అ. ఆ. అ.) పురికొల్పఁ దగినది, ప్రేరింపఁ దగినది.

ఈర్వారువు సం. వి. ఉ. పుం. స్త్రీ. ఉర్వారుకము, దోస (వృ. వి.).

ఈర్ష్య సం. వి. ఆ. స్త్రీ. అసూయ, ఓర్వలేమి.

ఈర్ష్యకుఁడు సం. విశే. (అ. ర్ష్యికా. అ.) 1.ఈర్ష్య గలవాఁడు. 2. పరులసంగమముఁ జూచినఁ గాని సంభోగేచ్ఛ గలుగని యొకవిధమైన నపుంసకత్వము గలవాఁడు.

ఈర్ష్యత్ సం. శతృ. అసూయపడుచున్న.

ఈర్ష్యాలు(కు)వు సం. వి. (ఉ.) ఈర్ష్యపడువాఁడు.

ఈర్ష్యితము సం. విశే. (అ. ఆ. అ.) అసూయ పడినది.

ఈర్ష్యుఁడు సం. విశే. (అ. ఆ. అ) ఈర్ష్యగలవాఁడు, అసూయపడువాఁడు.

ఈర్ష్యువు సం. విశే. (ఉ.) – ఈర్ష్యుఁడు.

ఈఱకాఱు వి. (ఇది బహువచనముగాఁ గూడఁ బ్రయుక్తమై యున్నది). డోలావచ్చలనము, ఉయ్యాలవలె నూఁగులాడుట.

క. పెనుగాలిఁ దూలు మేఘం,బును బోలెను
బఠివిభుని భూరిబలమువం,దన కెట్లు నరుగ
రా క,ద్దనుజు రథము దిరిగె నీఱకాఱుల
నడలన్. భా. రా. అర. 2.124. (చి.ని.).

విశే. 1. కాఱుమాఱైనది; వక్రము.

గీ. వంక లైయునతలం పెల్ల వసుమతీశ,యరయ
మృత్యుపదం బగు నార్జవాన్వి,తంబు
బ్రహ్మపదం బింత తథ్య మేల,యీఱకాఱు
తలంపులు బీఱువాఱ. భార. అశ్వ.1.108.

గీ. బహువిధంబులఁ బలుకువాపలుకు లెల్ల,
చెవిటి కైవడిఁ దనపెడచెవులఁ బెట్టి,యీఱ
కాఱులు మఱుమాట లిచ్చి యపహ,సించె
దుర్యోధనుఁడు వేయుఁ జెప్పనేల. భార.
ఉద్యో. 4. 76. (చి. ని. పా.).

గీ. ఈఱకాఱు లనంగను దాఱుమాఱు,లు.
అం. భా. 3. 29.

2. పరుషము, కఠినము.

గీ. మరలె దుర్మర్షణుఁడు తోన తెరలె సేన,
యపుడు సమ్మెటకోలల వంకుశములఁ,
జేఱుకోలల వ్రేటుల నీఱకాఱ, యదలు
పుల వాహనంబులు సెదరి పఱచె. భార.
ద్రో. 3. 48.

ఆ. బాల ముద్దరాలు పసిగాపు గసుగందు,కూన
ముద్దుగుమ్మ గోల యబల, యీఱకాఱ
లాడ నెట్లు నోరాడెనో, రామరామ నిరప
రాధసుమ్ము. కృ. శకుం. 3. 24. (ఇట
పరుషవచనములు)

ఈల వి. (శ. ఈచల్.) 1. (వేఁటకాండ్రు దొంగలు మున్నగువారు) సంకేతముగా నోటఁ జేయు ధ్వని,

గీ. ...ఈల, యవఁగఁ దస్కర సంకేతనినద
మెసఁగు. ఆం. భా. 1. 122.

ఉ. ...ముకుందవేణుకలనాదపు టీలకు లేటి
మొత్తమై, త్రొక్కునుకాఁకచే నడికిరే లరు
దెంచిన గోపికావళిన్. ఆము. 5. 68.

ఈలవెట్టు – సంకేతముగా నోటితో ధ్వనిచేయు.

గీ. ...వాఁ డిందు రం డని త్రోవ యడవిఁ, బెట్టి
యొకవాఁగు డిగ నీలవెట్టుటయును. ఆము.
6. 78.

ఆ. పీఁకె వెట్టి యీలవెట్టుచు బడిబడిఁ, బాఱు
తెంచి చుట్టువాఱుకొనిరి. సారంగ. 3. 28.
(ఇట్లే ఈలవేయు.)

2. చిమ్మటకూఁత. (శ. ర.)

3. ఈలపెట్టుట కుపయోగించు సాధనము.

శా. ఈల ల్వీఁకెలు దిక్కులం జెలఁగ. కాశీ. 3. 58.

జ: ఈలకూఁతలు, ఈలగ్రద్ద, ఈలపురుగు.

ఈలక(ల్క)ఱచే - ఇలకఱచే.
(అ. క్రి. ప్రాణములు బిగఁబట్టు.)

క. పొడవునకు నెగసి యొప్పటి, పడమటి దెస
నిగిడి పెలుచఁ బఱచినఁ గూడం,గడు రయ
మునఁ జని యంచం, గడవం గా కీలకఱచి
కాకము పాఱున్. భార. కర్ణ. 2. 68.

వ. ఇట్లు సన్నిహితవిశేషవేదనాజాతభేదంబున
నారాటంబు పుట్టి యడియాసపసనుసుఱు
పరిత్యజింపఁ జాలక యీలకఱచుకొని యె
డతెగక నిగుడునమందోష్ణ నిశ్వాసమాత
రిశ్వంబున. వేం. పంచ. 3. 187.

చ. పడి వడి యాన మీల్కఱచి పట్టుచు వాఁడుమ
నెట్టకేలకున్,వడికొని... భా. రా. యు. 996.

ఈలకూఁతలు వి. బ. (√ ఈల) బాలక్రీడా విశేషము.

గీ. ఏలపాటలు సరిబేసు లీలకూఁత, లాదిగా
శైశవక్రీడ లాడిరచట. వి. పు. 7. 208.

ఈలకూర వి. ఒకజాతి ఉప్పనికూరాకు. (వృ. వి.)
సా: ఆలి నొల్లనివానికి ఈలకూరలో ఉప్పు చాలదు. - దోషమున కవకాశము లేకున్నను దోష మారోపించుటను తెలుపును.

ఈలగ్రద్ద వి. (√ఈల.) ఈలవేసెడు గ్రద్ద, ఒకజాతి గ్రద్ద.

ఆ. పిట్ట గాదు కోడిపిల్ల గాదు, కొట్ట బట్టు
పట్టుకొనిపోవఁ బసిబిడ్డ, లేడ నీలగ్రద్ద లేడఁ
జెపుమ. వేం. పంచ. 1. 782.

విశ. లోకి.

ఆ. ఏము నలువురందు నెవ్వాఁడు గాఁజాలు,
నిచ్చిపుచ్చుకొన్న యీలగ్రద్ద, మాకు నింపు
గావు మాను మీసుద్దులు, కలహముల
మొగంబ కలియుగంబ. నైష. 7. 107.

ఈలపురుగు వి. (√ఈల) - ఈలవలె ధ్వని చేయు పురుగు - ఝిల్లి, ఇలకోడి, చిమ్మట.

ఈలి సం. వి. ఇ, ఈ. స్త్రీ. 1. కరవాలిక, చిన్న కటారి. 2. చిన్నగదవంటిచేతికఱ్ఱ, దుడ్డుకఱ్ఱ.

ఈలిక సం. వి. అ. స్త్రీ – ఈలి.

ఈలుగు(ల్గు) అ. క్రి – నీలుగు.
(మరణించు, చచ్చు.)

ఉ. ...వాలి మదంబున వచ్చి యోట లే,కీనగ
మెప్పు డెక్కు నపు డీలుగుఁ బొమ్మని శాప
మిచ్చె... భా. రా. కిష్కిం. 165.

గీ. ఇత్తెఱంగున నిజపుత్రుఁ డీల్గుటయును.
భార. భీష్మ. 2. 196.

వి. గాత్రవినామము, ఒడలువిఱుచుకొనుట.

సీ. ...గాత్రవినామంబు గనుపట్టు నీల్గన. ఆం.
భా. 1. 141. (ఇట 'నీల్గు' అనియు భేదింప వచ్చును.).

ఈలువు వి. (క. ఈలు. త. ఇయల్బు - మంచి నడత.)

1. కులాచారము.

గీ. ఇవ్విధంబున సుకుమారుఁ డీలు వుడిగి, మాల
చిగురాకుఁ బోఁడితో మమవు మనఁగ, వచ్చె
నొయ్యన మధుమాసవాసరములు. శివ.
రా. 3, 117.

2. సత్ప్రవర్తనము, మంచినడవడి.

ఉ. ఈలువువంగడంబు గల దీజవరా లని
యోలిరొక్కరొ,క్కలిడి యొట్టి యంకు
తడకన్ వరియించితి. వేం. పంచ. 4. 507.

3. మానము, చిత్తసమున్నతి.

ఉ. కొమ్మపదారవిందములకుం బ్రణమిల్లె
విభుండు మేనఁ గం,పమ్ము దలిర్ప నప్పడఁతి

పాపము గట్టుకు పార్థివేంద్ర నీ, విమ్మెయి
నిప్డు వేగవడి యీలువుపెం పెడలించి
పోవఁగాఁ, బిమ్మటిమాట కోర్వ వనుఁ
బెండిలిగ మ్మటులైన మేలగున్. భోజరా.
7. 118.

చ...లలనానలినాస్త్రుఁడ వీవు నిమ్నుఁ గ,న్గొని
నలతాంగి యీలువు మనోభవుఁ డింతకుఁ
గొల్లలాడఁడే. వసు 3. 67.

4. పాతివ్రత్యము.

చ. మఱుఁ బరిమార్చి...యా,తరుణులయీలు
వుల్ చెఱిచి తాపసులన్ బెడఁబాచి...కు.
సం. 10. 529.

క. గక్కసిమగువుల యీలువు; మొక్కపఱిచె
దివ...పారి. 1. 50.

గీ. పొలసుమేఁతరిక్రొన్ననఁబోఁడి తెగల,
యీలువులు మొక్కపఱిచియు మేలికత్త,
లానిపై నెక్కి మొనసి పొలసుల నెల్లఁ,
జిదుమఁగల బల్లిదుఁడ వీవె గదవె తండ్రి.
అచ్చ. రా. బాల. 159.

జ: ఈలువుటాలు.

ఈలువుటాలు వి. స్త్రీ. (ఈలువు+ఆలు). పతివ్రత, సాధ్వి.

సీ...అమరుల యీలువుటాండ్రను జెఱవట్టితి.
భార. అర. 7. 61.

క. పతి యున్నను బతి చచ్చిన,నితరులఁ దాఁ
బొందకున్న యీలువుటాలి, ఖ్యాతిఁగీర్తియుఁ
బిమ్మటఁ బా,ర్వతితోడ సతిత్వమును ధ్రువం
బుగఁ బడయున్. విజ్ఞా. ఆచా. 115.

చ. ఇలు గలనైన వెల్వడని యీలువుటాండ్రకుఁ
దాపిక త్తెవై ...ఆము. 5. 70.

ఈళ(ళా)ము — ఈడము.

సీ. ఈళంపునీలంపు మేలికంబంబులు కులశైల
జాలంబుకొమరు దాల్చ. అహ. 1. 80.

రగడ. తళుకుఁడు మ్మొదతాళి కగు నని తలఁపు
మీ యీళాపునీలము. శుక. 1. 138.

ఈవ — ఈఁగ.

గీ. ఈవ యీఁగ యనఁగ, మఱికకు నొప్పు,
సాంబ. 88.

ఈవరి విశే. (ఈవి+అరి) ఇచ్చువాఁడు, దాత.

క. సిరిరాచవేల్ప కడు నీ,వరితనమున నీట
దాల్ప వలమురిసుడివాల్, దొరవంటి
యొప్పు గలదే, వర జాణ యమీనుఖాన
వలపుల జేఁడా. యయా. 5. 1.

ఈవల — ఇవల.

(ఇవతలియొడ్డు.)

చ. అలయక సప్తవారిధుల నావలి కీవలి కొక్క
రీతిగాఁ, గలయఁగ నీఁదవచ్చును నగంబుల
నచ్చనగండ్లుగాఁ గరం,బులఁ గొని యాడ
వచ్చు. సీతారా. 3. 39.

(ఇక్కడ)

ఉ. దేవర నేఁడు కొల్వున మదింగడు నెంతయు
సంతసించి సం,భావన మీఱ నాకు నొక
ప్రత్యుపకారము సేయఁ బూను టే, నావల
నీవల న్వని యథార్థ మెఱుంగుటకై యొన
ర్చితిన్. విక్ర. 5. 154.

ఈవలవలఁజేయు — ఇట్టటు చేయు, తలక్రిందు
చేయు.

సీ. పశ్చిమోత్తర పూర్వపాథోధిపర్యంత ముఖల
దిక్కుల నీవలావలఁజేసి. భా.రా. యు.263.

ఈవలావలగు — వ్యత్యస్తమగు.

చ.అదలుపులం బ్రచండ మగునార్పుల లంకయు
నీవలావలై, కదలినభంగి...భా. రా. యు.
1319.

ఈవి — ఈగి. వి. (√ఇచ్చు) 1. ఇచ్చుట,దానము.

గీ. అడుగకయ మున్న యీవి భాగ్యంబు
గాదె. నైష. 8. 53.

ఆ. ఈవిమాన మెక్కి యెల్ల వేల్పులలోన, నీవి
మాన కలరు మింక ననుచు. ఉ. రా.1.229.

2- ఈయఁబడినది — వరము.

గీ. వెలయునజుని వరముల గర్వింప వలవ,దట్టి
బ్రహ్మను బుట్టించునతఁడె యితఁడు, అట్లు
గావున నాదేవుఁ డలిగెనేని, పద్మజునియీవు
లెందుకుఁ బనికిరావు. సీతావి. 2. 169.

3. బహుమానద్రవ్యము.

గీ. ఆత్మ మెచ్చితి నిచ్చెద మడుగు మనిన,నింద్రు
నకు వేల్పుబూఁబోఁడి యిట్టు లనియె.

ఉ. మెచ్చుల కెంత కార్యమిది మేకొని యీనివు
డీవు లందఁగా, నిచ్చటియచ్చరల్ నగరె

యిట్టిదియే సమయంబు వేఁడ...చంద్రా. 3. 45, 46.

ఈవికాఁడు — ఈగికాఁడు.

ఈవిమ్రాను — ఈగిమ్రాను.

సీ. పచ్చజాతళుకుఁ జప్పర కోళ్ల సకినల
మంచంబు పై నీవిమ్రానికమ్మ, విరిశయ్య
...దశా. 4. 103.

గీ. కూటిచవి వేలుపు లెఱింగికొనుట యెల్ల,
నమర మన మావి మ్రాఁకుల నమరు చెల్ల,
హరుఁడు శ్రీకంఠుఁ డనుపేర నలరు చెల్లఁ,
దలఁప నీక్షీరవారాశివలనఁ గాదె. ఉ.రా. 5. 208.

ఈవు స — నీవు.

('నీవు'లో ఆద్యక్షరము లోపించినరూపము. ఈ లోపము 'మీరు, మీరలు' అనుచోట్లను గలదు. 'నీకు, మీకు' అనువానిలోఁ గూడ నొక్కొక్కచోట నీలోపము కానిపించుచున్నది.)

చ....పా, మెనసిన తోలు వాయుక్రియ నీవు
దొలంగుదు పాపపుంజమున్. భార. శాం. 5. 183.

ఈకు — 1. నీకు.

గీ. కలిత సౌభాగ్యగరిమంబు గాంచి మించి,
యీకుమాఁదిక పరతోష మీకు నొసఁగ,
మనుమలను గూడి జననాథ మను మటంచు.
చంద్రా. 3. 18.

2. మీకు.

గీ. ఎంతచెప్పిన వినరేమి యీకు మాకు, హరుని
యాజ్ఞయ బలవంత మల్ప మెట్లు. శివరా. 4. 63.

ఈరు — మీరు.

క...విపన్నుల, యెడఁ గృప నేయుటయ లెస్స
యీ రలుగకుఁడీ. భార. విరా. 5. 123.

ఈరలు — మీరలు.

క....మ, మ్మెవ్వరు నెఱుంగకుండఁగ, నివ్విధ
మున మున్న నెట్టు లెఱిఁగితి రీరల్. భార.
ఆది. 7. 217

ఈవుత ద్రు. ఇచ్చుధాతువుయొక్క ఆశీరర్థక రూపము. 'ఇచ్చుతన్' అనుదానికి రూపాంతరము.

చ. ... సరస్వతీశ్వరుఁ డుదారత మాకుఁ
జిరాయు వీవుతన్. ఉ. రా. 1. 5.

ఈవులకెంపు — ఈగులకెంపు.

ఈవులమొదవు వి. (√ ఈవి) కామధేనువు (శ.ర.).

ఈవులమ్రాను — ఈవిమ్రాను. వి. (√ ఈవి) కల్పవృక్షము. అం. భా. 1. 57.

ఈవులరతనము — ఈవులకెంపు. వి. (√ ఈవి.) చింతామణి (శ. ర.).

ఈశ సం. వి. ఆ. స్త్రీ. 1. ఐశ్వర్యము. 2. ఐశ్వర్యము గలస్త్రీ, ధనవంతురాలు. 3. దుర్గాదేవి. 4. ఈష.

ఈశనము సం. వి. అ. న. ఐశ్వర్యము.

ఈశానము సం. వి. అ. పుం. 1. పదునొకండు అను సంఖ్య. 2. ఆర్ద్రానక్షత్రము. న. 1. కాంతి, 2. ఈశ్వరుని అయిదుముఖములలో నొకటి.

ఈశాని సం. వి. ఈ. స్త్రీ. 1. దుర్గ. 2. బూరుగు (వృ. వి.).

ఈశానుఁడు సం. వి. అ. పుం. 1. అధిపతి, రాజు. 2. శివుఁడు. 3. ఒకదిక్పాలకుఁడు.

ఈశి సం. వి. ఈ. స్త్రీ. ఈశపత్ని, పార్వతి.

ఈశిత సం. విణ. (ఋ. త్రి. ఋ.) ప్రభువు

ఈశుఁడు సం. వి. అ. పుం. 1. ప్రభువు. 2. యజమానుఁడు. 3. మగఁడు. 4. మహాదేవుఁడు, శివుఁడు, 5. ఈశానుఁడు, ఒకానొకదిక్పతి.

ఈశ్వర సం. వి. అ. పుం. ఒక సంవత్సరము పేరు. (ఇది ప్రభవాదులలో పదునొకండవది.)

ఆ. స్త్రీ. 1. దుర్గ. 2. లక్ష్మి.

ఈశ్వరప్రియములు సం. వి. అ. పుం. బ ఒకజాతి వడ్లు.

సీ. వరికరాజనా లీశ్వరప్రియములు రావిపూ
రాజనాల్ రత్నసరులు. హంస. 4. 128.
ప్రబంధ. 112.

ఈశ్వరవిభూతి సం. వి. ఇ. స్త్రీ. లోకమున స్థావవిశేషములందుఁ గలఈశ్వరాంశము.

శ్లో: ఆదిత్యానామహం విష్ణుర్జ్యోతిషాం రవిరంశుమాన్, మరీచిర్మరుతామస్మి నక్షత్రాణామహం శశీ, వేదానాం సామవేదోఽస్మి

దేవానామస్మి వాసవః. (ఇత్యాదిరీతిని అదిత్యాది గణమందు విష్ణురూపాదిగా నుండునది ఈశ్వరవిభూతి. చూ. గీత. 10అధ్యా.)

ఈశ్వరసభము సం. వి. అ. న. రాజసభ.

ఈశ్వరసాక్షి సం. వి. ఇ. పుం. (వేదాంత) మాయోపహితచైతన్యము.

ఈశ్వరి సం. వి. ఈ. స్త్రీ. 1. దుర్గ. 2. లక్ష్మి. 3. లింగినీలత. 4. వంధ్యాకర్కటీలత. 5. క్షుద్రజటాలత. 6. నాకులి. సర్పాక్షి (వృ.వి.).

ఈశ్వరుఁడు సం. విణ. (అ. ఆ. అ.-కే. ని.) 1. ప్రభువు, నియమించువాఁడు. 2. ఆఢ్యుఁడు, ధనవంతుఁడు. 3. శక్తుఁడు, సమర్థుఁడు. వి. అ. పుం. 1. యజమానుఁడు. 2. రాజు. 3. మగఁడు, భర్త. 4. పరమేశ్వరుఁడు. 5. శివుఁడు. 6. మన్మథుఁడు. 7. పరమాత్మ.

ఈష సం. వి. ఆ. స్త్రీ. 1. లాంగలదండము, ఏఁడికోల; బండినొగ. 2. నూటయెనుబదియెనిమిది అంగుళముల ప్రమాణము (కే. ని.).

ఈషణము సం. విణ. (అ. ఆ. అ.)1. త్వరపడునది. 2. త్వరపెట్టునది. వి. అ. న. త్వర.

ఈషత్ సం. అవ్య. ఇంచుక, కొంచెము.

(ఇది తెనుఁగున సమాసపూర్వపదముగానే యుండును. ఉదా: ఈషత్ స్పృష్టము, ఈషదుష్ణము, మొ.)

ఈషత్కరము సం. విణ. (అ. ఆ. అ.) సులభముగాఁ జేయఁ దగినది. 2. (అ. ఈ. అ.) కొంచెముగా చేయునది.

ఈషాదంతము సం. విణ. (అ. ఆ. అ.)-నాఁగటికోల వంటి దంతములు గలది - మహాదంతము, పెద్ద దంతములు గలది. వి. అ. పుం. నిడుపైన దంతములు గలయేనుఁగు.

ఈషిక సం. వి. ఆ. స్త్రీ. 1. ఏనుఁగుకనుగ్రుడ్డు. 2. చిత్తరువు వ్రాసెడికుంచె. 3. అస్త్రవిశేషము.

ఈసడము వి. నింద. దూఱు.

సీ...ఆడిక యేవ మీసడ మీసడింపు తెగడు తెగడిక...నా నపవాదసంజ్ఞలై యలరుచుండు, ఆం. భా. 1. 115.

ఊ. ఈసడించు.

ఈసడించు అ. క్రి. (√ఈసడము) విరోధించు, పగఁబూను.

సీ. ఇది తమ్మికంటిపై నీసడించిన నిశాధవుఁ ద్రోలు లోకబాంధవునిపొడుపు. వసు.4.56.

స. క్రి. 1. నిరసించు.

సీ. చండాలుఁ డని సారెసారుకు నన్ను నీ వీసడించుట పాటియే తలంప. హరిశ్చ.4.221.

సీ. చతురభాషామనీషావిశేషావాప్తి నేభోగి యాభోగి నీసడించు. వరస. 1. 11. (ఇట ఔపమ్య ద్యోతకము).

2. అసహ్యించుకొను, రోయు.

గీ. అంత నొకనాఁడు నిర్మలస్వాంత మౌని, మౌళి భుజియింపఁ బాత్రలో వ్రేలు దునిసి, పడిన మది నీసడింపక కడకుఁ దిగిచి, వైచి భుజియించె నప్పతివ్రతలతల్లి. పాంచాలీ. 3. 47.

(ఇట 'వ్రేలిఁ'అను కర్మపద మధ్యాహార్యము.)

ఈసపిట్ట వి. శరీరముపైని ముండ్లు గలిగి గుండ్రముగా నుండు నొకజాతిచేఁప. (వ్రా).

ఈసు వి. (సం. ఈర్ష్య.)1. ఓర్వలేమి. అసహనము.

ఉ. ఈసునఁ బుట్టి డెందమున హెచ్చినశోకదవానలంబుచే, గాలిసి యేడ్చెఁ బ్రాణవిభుకట్టెదుటన్ లలితాంగి...పారి. 1. 138.

ఉ. అందఱు లీలఁ జూడ నొకయంగన తామనువచ్చి రాజసంక్రందనునందమంతయు నెగాదిగఁ గన్గొని చొక్కి యట్టియానందమెయుంద ఱొందెదరు నావలెనే యని యీసుఁ జెందె...ఉ. రా. 6. 152.

2. కోపము.

వ. అంతఁ బంక్తివదనుండు నిబిడజ్వాలం బగు శూలంబు రాఘవుమీఁదం బ్రయోగించిన నతండును దానిఁ దునియలు చేసిన నీసునం జెఱిఁగి సురవైరి మఱియునుం దరతరంబ...తోమరంబులు శరంబులుం బఱఁగించి...భార. అర. 7. 149.

శ్లో. తతః క్రుద్ధస్ససర్జాశు దశగ్రీవశ్శితాన్ శరాన్. సం. భార. అర. 291. 28.

ఉ. ఈసున నొక్క పేలన మహీసురుఁ డొక్కరుఁ డొక్క వార్ధి యాపోసన మెత్తుచో ...నైష. 5. 63.

3. ద్వేషము, పగ.

ఉ. ...అమ్మహాక్రూరుఁడు కంసుభార్య తన కూఁతురు గావున దాని సంతత, ప్రేరణ నాకుపద్రవము పెక్కువిధంబులఁ జేసె నీసునన్. భార. సభా. 1. 113.

4. మాత్సర్యము, చలము.

ద్వి. ...ఇబ్భంగి మర్నాఁడు, ఆసేతు విరువది యాఱుయోజనము, లీసున బంధింప నినుఁ డస్తమించె. రం.రా.యు. 314పొ. 20పం.

ఆ. కప్పువెట్టి వెన్నుకందమ్ము సమముగాఁ, బొదలి జోళ్లు గట్టి పోరుచుండి, మలయుఁ గాని పోవు మానిసిఁ బొడగన్న, నేమి చెప్ప వానియీసు లధిప. మనుచ. 4. 23.

5. నింద.

గీ. ప్రథమమున నీవు చేసినబాస నమ్మి, మోసపోయితిఁ గులమునం దీసు వడితి. శివరా. 3. 129. (ఈసువడు – నిందనొందు).

ఈసుళ్లు – ఇసుళ్లు. (క. త. ఈచల్.)–వా.

ఈహ సం. వి. ఆ. స్త్రీ. 1. కోరిక, వాంఛ. 2. చేష్ట, కాయిక వ్యాపారము. మను. 9. 205.

ఈహకుఁడు సం. విశే. (అ. హికా. అ.) 1. కోరువాఁడు. 2. చేయువాఁడు.

ఈహనము సం. వి. అ. న. 1. కోరిక. 2. చేష్ట, పని.

ఈహనీయము సం – ఈహితవ్యము.

ఈహమానము సం. విశే. (అ. ఆ. అ.) 1. కోరుచున్నది. 2. చేయుచున్నది.

ఈహామృగము సం. వి. అ. పుం. 1. తోఁడేలు. 2. కృత్రిమపులేడి. 3. రూపభేదము. (కథానాయకుఁడు లేడివలె నలభ్యయగుస్త్రీని పొందఁ గోరినట్లు వర్ణింపఁబడినకథ గలనాలుగంకముల రూపకము).

ఈహిత సం. విశే. (ఋ. త్రీ. ఋ.) – ఈహకుఁడు.

ఈహితము సం. విశే. (అ. ఆ. అ.) కోరఁబడినది. వి. అ. న. 1. కోరిక. 2. పని, చేష్టితము.

ఈహితవ్యము సం. విశే. (అ. ఆ. అ.) 1. కోరఁదగినది. 2. చేయఁదగినది.

ఈహీ – ఇహీ.

శా. ...తక్కినబలాధీశాఖ్యకీటంబు లిం, దెవ్వం డెవ్వఁడో మీఁదిచే లెఱుఁగ రీహీ...కవిక. 2. 112.

ఈహ్యమానము సం. విశే. (అ. ఆ. అ.) 1. కోరఁబడుచున్నది. 2. చేయఁబడుచున్నది.

ఈహ్యము సం – ఈహితవ్యము.

ఉ

ఉ తెలి. ఒకానొక యక్షరము.

ఉ^{1} 1. హలంతసంస్కృత శబ్దములు తత్సమము లగు

ఉదా : వాక్ + ఉ = వాకు, వాక్కు. దిక్ + ఉ = దిక్కు.

2. మహద్వాచకము లగుబల్లిదాదుల యొక్కయు పెక్కుపుంలింగ మహద్వాచక తత్సమశబ్దముల యొక్కయు తుది అకారమున కాదేశముగా వచ్చునది.

ఉదా: బల్లిదుఁడు, రాముఁడు, మొ. (రంగడు లింగడు మొదలగువానియందు రాదు.

3. ఆలుశబ్ద ముత్తరపదమగునపుడు బల్లిదాదుల యొక్కయు తత్సమశబ్దముల యొక్కయు తుది అకారమున కాదేశముగా వచ్చునది.

ఉదా: బల్లిదురాలు, ధీరురాలు, గుణవంతురాలు.

4. నామములతుది ఇకారమునకు బహువచనము పర మగునపు డాదేశముగా వచ్చునది.

ఉదా : హరులు, సిరులు, మొ.

5. ఇకారాంతములగు తెలుఁగుశబ్దముల యుపోత్తమేత్వమునకు బహువచనమున ఆదేశముగా వచ్చునది. (చూ. ఉపోత్తమము).

ఉదా: కలికి-కలుకులు. (పందిరులు, వాకిలు, మామిడులు, తొమ్మిదులు, మొదలగు కొన్నిటియందు రాదు.)

6. ప్రేరణార్థమున వచ్చు 'చు, పు' వర్ణములు పరమగునపుడు ధాతువులలోని ఇకారమున కాదేశముగా వచ్చునది.

ఉదా: వడియు - వడుచు, తెలియు - తెలుపు, బిగియు-బిగుచు, మొ.

7. కృత్ప్రత్యయములు పరమగునపుడు కొన్ని యువర్ణాంత ధాతువుల తుది ఇకారమున కాదేశముగా వచ్చునది.

ఉదా: కినియు-కినుక, కినివు, బలియు-బలుపు, ముదియు-ముదుక, మొ.

ఉ² అవ్య. ద్రు. (క. ఉం. త. ఉమ్ - ఉదంతేతరములకు పరమగునపుడు దీనికి నిత్యముగా యడాగమము వచ్చును. ఒకానొకచో నిందలిద్రుతము మాత్రము మిగిలి ఉకారము లోపించును - 'ను' సముచ్చయాద్యర్థక మనియు, ఉకారేతరముల మీఁద యువర్ణపూర్వకముగావచ్చునని యు పూర్వలాక్షణికమతము.)

1. అపిశబ్దార్థమును దెలుపును.

(క) సముచ్చయార్థమును దెలుపును.

మ. ఇవి యేనున్ సతతంబు నాయెడఁ గరం బిష్టంబులై యుండుఁ బా,యవు భూదేవకులాభితర్పణమహీయఃప్రీతియున్ భారత,శ్రవణాసక్తియుఁ బార్వతీపతిపదాబ్జధ్యానపూజామహో,త్సవమున్ సంతత దానశీలతయు శశ్వత్సాధుసాంగత్యమున్. భార. ఆది. 1. 12.

మ...భూ,వర మున్నిట్టివి చూడరున్ వినరు నెవ్వారుం ద్రిలోకంబులన్. భార. ద్రో. 3. 162.

మ....విక్ర,మాఢ్యులలో నేనును వాసుదేవుఁడ నతండున్ వాసుదేవుండటే. ఉ. హరి. 3.12.

(చ) విరోధమును దెలుపును(కూడ,సయితము, అయినప్పటికి, మున్నగువాని యర్థముల నిచ్చును.

క. ఎట్టివిశిష్టకులంబునఁ,బుట్టియు సదసద్వివేకములు గల్గియు మున్,గట్టినకర్మఫలంబులు,నెట్టన భోగింపకుండ నేర్తురె మనుజుల్. భార. ఆది. 5. 58.

సీ....వారలిగినఁ జెడుదు రయ్యమరులైన,నట్టివీరులకారి కగపడి యుండియు నేమియుఁ గారైతి రీవుఁ బాండు. గీ. తనయు లందఱు నీకూర్మితమ్ముఁడును...(అగపడియుండియు-అగ్గమైయుండికూడా) భార. స్త్రీ. 2. 155.

గీ. పైత్యదోషోదయంబునఁ బరుసనైన,జిహ్వకకుఁ బంచదారయుఁ జేఁదు గాదె. (పంచదారయు-పంచదారసైతము) నైష. 2.82.

శ్లో. పిత్తేన దూనే రసనే సితాపి,తిక్తాయతే హంసకులావతంస. సం. నైష. 3. 94. విజ. వి. 2. 10.

2. కిమర్థక మగు ఏ, ఎవఁడు ఎప్పుడు మున్నగు పదములకును ఒకఁడు మున్నగు మఱికొన్ని పదములకును అనుప్రయుక్తమై సర్వార్థము నిచ్చును. (అప్పుడు వ్యతిరేకార్థక క్రియలతోడనే సంబంధించి యుండును)

ఉ. ...చిచ్చొప్పడిం, గట్టినయట్లు...వీనికి నాఱు లెన్నఁడున్, బుట్టదు ... భార. ఉద్యో. 3. 118.

వ. యుష్మద్ఘటితంబులైన సంబంధముల కెన్నండును వికారంబు పుట్టనేరదు. హర. 4. 49.

క. పాండవులవలనికి డొ,క్కండును లే దధిప నీదుకొడుకులు ధరణీ,మండల మంతయు మ్రింగిరి,పాండునృపతి భాగమునకుఁ బాపిరి వారిన్. భార. స్త్రీ. 1. 88.

3. ఆనంతర్యమును దెలుపును.

చ. అనుటయుఁ బిన్ననవ్వునగి యంబుజనాభుఁడు వల్కె నెన్నఁడున్,విననివి భీముపాలఁ గడు వింతలు వింటిమి మాటలు ... భార. ఉద్యో. 3. 52.

క. మఱెవ్వ రనుటయును శృం,గారిణి మే మురగ కన్యకల మింతకు మున్,ధారణి కేతెంచితి మన...ఆము. 5. 73.

4. వాక్యాలంకారముగా నుపయోగింపఁబడును.

సీ. విషయోపభోగాభిలషణ మింకను నాకు వదలక పెరుఁగుచున్నదియుఁ గాన. భార. ఆది. 3. 95. కాశీ. 2. 86.

(ఉత్వలోపమున కుదాహరణములు.)

శా. వాలిం గీలియు వాయుపుత్రుసరియే... నిర్వ. 7. 99.

శా. తల్లిం దండ్రియు నన్నుఁ గానని మనస్తాపంబునం బొక్కఁగా, నిల్లాలార్తిఁ గృశింపఁగా...మనుచ. 3. 98. (ఇట్లే. ఏమిన్, మఱిన్, మొ.)

ఉ² ప్ర. కొన్ని ధాతువులపై వచ్చు కృత్ప్రత్యయము. ఉదా : ఒప్పు + ఉ = ఒప్పు. పలుకు + ఉ = పలుకు. అంటు + ఉ = అంటు.

ఉ సం. వి. ఉ. పుం. (దీనికిఁ దెనుఁగున వ్యస్తప్రయోగము లేదు) 1. శివుఁడు. 2. బ్రహ్మ.

ఉంకించు అ. క్రి. యత్నించు, పూను.

మ....పై చెఱం, గొడియం జేవిరదమ్మి ద్రేయుటకునై యుంకించి జంకించినన్. పారి. 1. 119.

ఉ. చంచలనేత్రఁ గాంచి నృపచంద్రుఁడు మోహము నిల్పలేక చే, లాంచల మంటి శయ్యకపు డల్లనఁ దార్చి కవుంగిలింప నుం,కించుఁ బయంట నంట గమకించుఁ జలించు నిఁకెప్పుడెప్పుడం, చించుకసేపు లోన మెఱయించు ననేకమనోవికారముల్. విజ. వి. 2. 27.

(ద్రౌపది) సీ. లలి నుల్లసిల్లుచు లలితలోచన దీప్తు లడరి నుంకించిన నాఁగి యాఁగి. భార. విరా. 3. 55.

ఉంకుచెండు వి. బాగుగా నెగురుస్వభావము గల యొక విధమైనబంతి.

గీ. నీర ముంచినసొఱకాయ నెగసినట్లు, పేరుకొని వైచు తెల్లఁటిచీర వోలె, నుంకుచెండు విధంబున మత్తరంచు, తములపాకు నిక్కెడు భంగిదాఁటె నిట్టి. ఉ. హరి. 4. 28. చి. ని. (దీని కీయొక్క ప్రయోగమే కలదు)

ఉంకుణము సం. వి. అ. పుం. 1. మత్కుణము, నల్లి. 2. పేను.

ఉంకువ¹ వి. 1. కన్యార్థము మామకుఁ గాని కన్యకకుఁ గాని యిచ్చుద్రవ్యము, కన్యాశుల్కము, ఓలి.

గీ. ఇందుఁ బుట్టినసుతుఁడు మాకిందువంశ, వంశవిస్తారకుండు గావలయు నిదియ, యీలతాంగికి నుంకు విట్లీఁగ నోపు, దేని పెండిలి యగుమ యీయింతిఁ బ్రీతి. భార. ఆది. 8. 144.

క. ఇది నాకు నుంకు విచ్చుట, యిది మొదలుగ నన్ను నరణ మిచ్చితి. కు. సం. 7. 972.

సీ. హయమేధ రాజసూయము లనఁ బేర్పడ్డ సవన తంత్రంబు లుంకువలు మాకు. మనుచ. 2. 43.

ఉ...సామనసుపాఁ తగలించి వెలార్చినట్టియా, మాటలుమూఁడు నుంకువగ మానవనాయక నీకు దక్కితిన్. విక్ర. 8. 104.

క. తివిర యొకరుండు మున్నుం, కువ పెట్టిన దాని నడుగఁ గూడునె. దశకు. 6. 51.

2. కానుక, బహుమతి. (ఈయర్థమున నిది మువర్ణకాంతముగాఁ గన్పడుచున్నది).

మ. వినుతానోకహకుంజమంజులలతల్ విస్ఫూర్తిఁ బొందంగ న,త్యను రాగంబున భృంగకేకి కలకంఠారావముల్ మ్రోయఁ గ్రొ,న్ననవిల్కానికి నుంకువం బగుచు నానాగంధముల్ నిండ ము,న్నవతో వచ్చె వసంతకాలము జనానందంబు గావించుచున్. ధనాభి. 2. 4.

('ఉంకివము' అని వ్రాఁతప్రతి. ప్రయోగాంతరము లేదు. ఇంకను విచార్యము.)

ఉంకువ² వి. వాసస్థానము.

క. వెండియుఁ బసిఁడియుఁ దడఁబడు,చుండఁగ నాయిల్లు లచ్చి కుంకువ యయ్యెన్. పద్మ. 2. 217. (చి. ని. పా. - 'ఉఱవున' అని. ముద్రి.)

చ. వలవదు రోయఁ బాండవుల వారొకయుంకువ లేని త్రిమ్మరుల్, బలమఱి వన్యసత్త్వముల పాల్పడి చచ్చినచోటఁ బూరియున్, మొలవ దెయింతకున్. భార. విరా. 3. 95. (చి. ని, భా. ల. వ్యా. పాఠములు-'ఊఱట' అని ముద్రి).

ఇట స్థైర్యము, నిలుకడ-అని భావము.

ఉంగ వి. శిశువుల యవ్యక్తధ్వని కనుకరణము. దీని యామ్రేడితరూపము-ఉంగుంగ.

సీ. కనుఱెప్ప వేయక కనుఁగొంచుఁ దనలోన నుంగుంగ యని సారె మగ్గడింప. సారంగ. 1. 49.

ఉంగరపువ్రేలు వి. దే. (√ఉంగరము) ఉంగరము పెట్టుకొనెడువ్రేలు, అనామిక, చిటికెనవ్రేలి ప్రక్క వ్రేలు. శుక. 2. 412.

ఉంగరము – ఉంగ్రము. వి. (సం. అంగులీయమ్. ప్రా. అంగురీయమ్. క. ఉంగుర, ఉంగర,

ఉంగ్ర. తు.ఉంగిల.) 1. చేతివ్రేలికిఁ బెట్టుకొనెడి నగ, ఊర్మిక.

సీ. ఁవయుంగరంబులరత్నాలదీప్తులు వాలారు గోళ్లపై జీలువాఱ. హంస. 5. 44.

2. ఉంగరమువలె గుండ్రముగా నుండువస్తువు. (రింగు).

సీ. మక్కళించినతావు మంటిళ్లపెందెర లుంగరంబులఁ బట్టి యొత్తువారు. నైష.6.108.

ఉంగరపుఁగురులు, ఉంగరపువెండ్రుకలు – ఉంగరమువలెఁ జుట్టుకొన్నతలవెండ్రుకలు.

క....మరునికా,లాయసచక్రపరంపర, లోయన నుంగరపుఁగురులు యువతికి నమరున్. ఆము. 5. 9.

చ. తొకతొకమాటలు న్నొసలఁ దుంపెస లాడెడు మంగరంపువెండ్రుకలును. కవిరా. 2. 47.

జ. ఉంగరపువ్రేలు.

ఉంగిడి వి. నాము ఆముదపాకు మొదలగునవితినుట వలనఁ గలుగుపశురోగము.

వ. ఉంగిడి యదురుఁద్రిక్క యనువానికినావేరు సెప్పవం జాలు. భార. విరా. 1. 286.

సీ....పశువ్యాధిభేదాభిధ యొప్పుచు నుండును మంగిడి యన. ఆం. భా. 3. 125.

జ. ఉంగిడిగొను.

ఉంగిడిగొను అ. క్రి. (√ఉంగిడి) ఉంగిడిరోగము గలది యగు.

ఆ. జొన్ననాము మేసి పొలసి యుంగిడిగొని, తొట్టతట్టుపసికిఁ దోరముగను, దద్విషంబుఁ దెలుపఁ దడయక నల్లేరు, కొనలు దవుడ లందుఁజొనుప వలయు. గోచికిత్స.(చి.ని.)

వ. ఉంగిడిగొన్నభంగి. కాశీ. 2. 188.

ఉంగుటము వి. (సం. అంగుష్ఠః. ప్రా. అంగుట్ఠో. క. ఉంగుట, ఉంగుట్ట.) బొటనవ్రేలు.

ఆ. మ్రొక్కి నిలిచి యతనిముందట మేదిని, నుంగుటమున వ్రాయుచున్నఁ జూచి, యెచటనుండి రాక యెవ్వనిసుత వేమి, పనికి నిందువచ్చి తనిన నదియు. నిర్వ. 8.49.

క. చెటచెటఁ జేలుచు నలుగడఁ,బటుతరశిఖిశిఖలు వెగయఁ బదిలముగా నుం,గుటము ధరమూఁది సుస్థితిఁ, గుటిలాలక వదన మెత్తుకొని రవిఁ జూచున్. కు. సం. 6.800.

ఉ....వికసించిన తెల్లదమ్మిలో, భానుసమాను నుంగుటముపాటి ప్రమాణమువాని నొక్కనిన్. వరాహ. 9. 74.

ఉంగే వి. శిశువులు ఏడ్చునప్పటియవ్యక్తధ్వని కనుకరణము.

క. ...ఉంగేఉంగే యటంచు...పరమ. 1.125.

ఉంగ్రము – ఉంగరము.

ఉంచు,ఉనుచు(న్చు) స. క్రి. (√ఉండు) – ఉండునట్లు చేయు–1. కూర్చుండఁబెట్టు,

ఉ....రత్నపీఠమున నుంచి. విక్ర. 1. 107.

2. నివసింపఁ జేయు.

గీ. ఆలమందలో నునిచి. హరి. ఉ. 2. 112.

3. నెలకొల్పు.

చ. అమృతు ననంతు నచ్యుతుని నాత్మఁ దిరంబుగ నున్చి నిత్యబో,ధమునఁ గరంగున ప్పరమ ధార్మికుఁడు నృసిం. 4. 88.

4. స్థాపించు.

ఉ. ఉంచినయగ్రహారములమన్నతవైఖరి విద్యలెల్ల ర,ప్పించినవిప్రవక్త్రములఁ బెంచిన నవ్యవనోత్కరంబులన్, నించినబత్తిటాకముల నెమ్మిఁ గనం దగు వెంగళాంబయ, భ్యంచితకీర్తిసౌధ విశదాభంమూనమరాళ రాజమై. వసు. 1. 64.

గీ. సకలచతురంగసేనతో సంతసిలుచుఁ, గృష్ణరాయక్షితీంద్రుండు కీర్తివెలయు, సంగ నచ్చట నొకజయస్తంభ మునిచె. కృష్ణ. 3. 112.

5. అమరుచు.

చ. విమలమణిగణోజ్జ్వలనవీనవిచిత్ర గవాక్ష సీమలన్,రమణులముద్దుమోములు విరాజిలెఁ దన్మధుగంధలుబ్ధసం, భ్రమవిచరన్మదాళిని కరంబు లనంగఁ గనీనికాతతుల్, మెఱయఁగ శిల్పు లబ్జములు మేడలజాడల నుంచిరో యనన్. ఇందు. 6.4. (ఇటనాల్గవ పాదమున ప్రాసభంగము.)

6. ధరింపఁజేయు, పెట్టు.

ఉ. పంకజపాణిశంఖపరిభావక కంధరఁ దల్లి యే
లకో, సంకులు గట్టి నంచుఁ గులశైలను
శాగ్రణి పాయఁ ద్రోచి ర,త్నాంకితహార
ముంప బరు వానువౌ బిడ్డకివేల కర్క,శాలం
కృతులంచు హల్లకకలాపము లుంచు నదీల
లామయున్. వసు. 3. 31.

7. (భోగార్థమై వేశ్యను) వశమునఁ బెట్టుకొను.

క. చేరినదాని నతఁడు గని, కూరిమితోఁ
గౌఁగిలించుకొని మక్కువ నా,హారాదికంబు
లిడి సుకు,మార క్రీడలఁ దెలంగి మన్నన
మనిచెన్. చంద్ర. వి. 1. 49.

8. ఆఁపు, నిలుపు; నిరోధించు.

చ. ...భీష్ముఁ డెఱింగి వారి కి,ట్లను సురలార
కాలగతి నాత్మఁ దలంచియ కాదె మేనిలో,
మనిచినవాఁడఁ బ్రాణముల నుమ్మలికింపకుఁ
డించుకేనియున్. భార. భీష్మ. 3. 415.

సీ. తమకు వేసినవెన్కఁ దాఁ జరించినఁ బట్టి
యునుపకుండఁ దలార్ల కొసఁగి యొసఁగి.
శుక. 4. 111.

9. దిగవిడుచు.

సీ. దుర్దమసమ్మర్దకర్దమ స్థలములఁ జన రాక
మదసామజముల డించి,చటులనికుంజపుంజ
ములఁగా లాడనీక తనఁ గంఖాణసంఘము
లనునిచి. శుక. 1. 182.

10. నియమించు, ఏర్పఱచు.

క. ...జనకునకుఁ గావలిగా, మనిచినవాఁడయి
నెమ్మదిఁ, జనినవారికిఁ జావుసెప్పఁ జని
యొద నకటా. భార. మౌ. 156.

మ. ... రా,జకులగ్రామణి యుంచె నవ్వను
పదుగా సైన్యాధిపత్యంబునన్. వసు. 6. 39.

11. న్యాసముచేయు, (తాకట్టుగా) పెట్టు.

చ. ... అ,భ్రగతరువంతతిం బ్రథమభార్యఁ
బురిగా గిరవుంచె వార్ధి నాన్. ఆము. 1. 54.

ఉంఛనము సం. వి. అ. న – ఉంఛము.

ఉంఛము సం. వి. అ. పుం. క్షేత్రాది స్థానములందు రాలినగింజలను జీవనార్థమై ఏఱుకొనుట.

ఉంఛవృత్తి సం. విణ. (అ.) ఉంఛముచే బ్రదుకు వాఁడు. వి. ఇ. స్త్రీ. రాలినగింజల నేఱుకొని బ్రదుకుట, ఏఱుబ్రదుకు (చూ. ఉంఛము).

ఉంట¹ వి. (√ఉండు) ఉండుట.

ఉ. బంటుతనంబుమాటలకుఁ జాలకు పాండు
నృపాలుపాలు గై. కొంటయ చాలు నన్న
నృపకుంజరు పల్కుల కడ్డ మాట రా,కుంట
యెఱుంగవే మును. భార. ఉద్యో. 3. 59.

సీ. దుగ్ధాబ్ధికన్యక తోడికోడలు గాఁగ, నౌరిమ
మైమంట నీ కొప్పుఁగాదె. నైష. 3. 126.

ఉంట² – ఉండ.

సీ. కలఁచి వారిధి బయ ల్వెలసి కొమ్మునఁ
గొట్ట నంటి వచ్చిన నాఁచుటుంట పుడమి.
చంద్రా. 1. 75.

ఉ....చంద్రునిఁ బెశాలునఁ బెన్నిగివింటి యుం
టచే, వేసి సుధంగొనన్...పార్వ. 1. 54.

జ. ఉంటగాలము.

ఉంటగాలము వి. (ఉంట² + గాలము) సీసపుగుండు కట్టినయొకవిధమైనగాలము. (శ ర.).

గీ. ఉంటగాలంబు తెండిము లుసురుగాల,ము...
హంస. 4. 188.

ఉండ వి. (క. ఉండె. త. ఉండై, ఉరుండై.) గుళిక, గుండ్రముగాఁ జేయఁబడినవస్తువు. నిర్వ. 6. 88.

చ....వలపుదేవర పచ్చలమేడ యెక్కియ, చ్చె
రువుగఁ దుంటవింట వడిఁ జిమ్మెడుకస్తురి
యుండలో యనన్. యయా. 5. 56.

గీ. పటికంపుటుండలు. పారి. 2. 36.

గీ. విబుధామృతంపుటుండ. రా. వి. 1. 31.

(ఇట్టి మిఠాయియుండ, నులకయుండ, మొ·)

జ. ఉండ క్రోవి, ఉండగట్టు, ఉండవిల్లు, ఉండ సురియ.

ఉండ(ం)క్రోవి వి. (√ ఉండ) ఘుటికాక్షేపణ నాళము, ఒకవిధమైన వేఁటసాధనము.

క. వెలిపాఱును గాలురులును, వలలుఁ దెరలు
దీములును వడిఁ దీరినకు,క్కలు నారె
గోలలును మం,డల క్రోవులు వేఁట కార
దంబుఁ దెమపఁగా. ఉ. హరి. 4. 22.
(వీరేశ. పాఠమును 'అరడము' క్రిందనిచ్చిన శ. ర. చి. ని. పాఠములును.)

ఉండగట్టు అ. క్రి. (√ఉండ) ఉండగా చేర్పడు. (వ్యవ) పిండి ఉండగట్టినది.

ఉండవిల్లు వి. కొ. చూ - ఇల్లు'. (√ఉండ) ఉండలు వేయువిల్లు

గీ. తరుణి నతనాభిమండలోదంచనాభి, రామ
రోమావళీజ్యావిరాజమాన, నీదుతను వుండ
విలు చేసి నెఱఁకు లేయు, రతివరుఁడు హార
గుళికల రాజహంసు. నై ష. 2. 97.

ఉండసురియ వి. (√ఉండ) ఒకవిధమైన కత్తి.

వ. వేదండంబులఁ గోదండంబులఁ గొండగొఱియల నుండసురియల...చెండాడుచు...రా. వి. 3. 65.

ఉండి అవ్య. (√ ఉండు) 1. ఉండు ధాతువునకు క్త్వార్థకరూపము.

ఉదా: అక్కడ రెండుదినము లుండి వచ్చెదను.

2. అపాదానార్థమందు (ఎడఁబాటును దెలుపునప్పుడు) వచ్చిన 'వలన' కును, దానికి వికల్పముగా నాదేశ మగుద్వితీయాసప్తము లకును అనుప్రయుక్తమగును.

ఆ. విష్ణువలనఁ ద్రిపురవిజయిమౌళివలన, నుండి
హిమనగమున నొలసె గంగ. భార. అను. 2. 118.

క. ...వనజాయతనేత్రకడకు వచ్చెను గగనం,
బుననుండి కమలమిత్రుఁడు, తనతీవ్రకరత్వ
ముడిగి తరుణద్యుతితోన్. భాం. ఆది. 5. 20.

3. హేత్వర్థకము.

క. నిన్నుండి పీనిరూపముఁ, గన్నులఁ జూడం
గఁ గలిగెఁగా నేఁటికి. అని. 2. 187.

(నిన్నుండి – నీవు కారణముగా, నీవు హేతువుగా.)

4. ప్రభృతి (మొదలుకొని) అనునర్థమును దెలుపును.

ఉ ...సుధారసము చిందిి పయిన్ దిగువాఱ
నంతనుండి వెన్నెల సన్నగిల్లు. విజ. వి. 1. 7.

(అంతనుండిన్-అంతనుండియును, అదిమొదలుకొని.)

ఉండిగ వి. (క. ఉండిగె – ముద్ర.) ముడుపులు వేయుటకై దేవాలయమున ముద్రవేసియుంచిన పాత్ర.

సీ. ఉండిగ ల్నిండఁ బొన్నూళ్ల కేఁగెడు పేరు
లకలంకభక్తిఁ గానుకలు వైవ. శుక. 3. 442.

ఉండు అ. క్రి. (త. ఉళ్, ఉంటు – ఉన్నది. క. ఉంటూ. √ఉళ్) ఉందురు, ఉంద్రు, ఉండ్రు, ఉంటివి, ఉన్నను, ఉన్నది, ఉన్నె, ఉన్నే, మొ. రూపములు సిద్ధించును. (ఇది సంస్కృతము నందలి భూధాతువువంటిది.)

1. సత్తను (స్థితిని) తెలుపును.

వ. పరమ బ్రహ్మణ్యులైన పాండవులును బ్రాహ్మణసమూహములో నుండి పాంచాలరాజు సమృద్ధినిం జూచి సంతసిల్లిరి. భార. ఆది. 7. 166.

మధ్యా. పరమధర్మాత్ముకుఁ డయినపాండు
భూపతి దొట్టి సకల, ధరణీశు లెల్ల యము
సభ నుండంగఁదా నేమి పుణ్య, చరితఁ
బ్రవర్తిల్లె నయ్య దేవేంద్రసభ హరిశ్చంద్రుఁ,
డురుతరమహిమతో దేవపూజ్యుఁడై యుం
డంగఁ గనియె భార. సభా. 1. 81.

2. ప్రవర్తిల్లు.

తరల... కామభో, గంతి నుండితి మిష్టచారి
మృగవ్రజంబుల పొత్తులన్. భాం. ఆది. 5.
51. భార. సభా. 1. 31.

3. నివసించు.

వ. మద్భాగ్యంబు నీకుం గోడలు నీపాదచర్య సేయుచు నీయాశ్రమంబున నుండం గలయది. హర. 1. 8.

క. ఎయ్యది నీ వుండెడునెల, వు...విక్ర. 3. 244.

4. జీవించు.

క. నిరతంబు బ్రహ్మ మొదలగు, వరుసన యెడ
తెగక యిట్లు వచ్చిన వంశం, బురుభుజ
నీవుండఁగ నీ, శరమున విచ్ఛిన్న మగుట
ధర్మువె యనినన్. భార. ఆది. 4. 221.

చ....పండితుల్, వగతురె యున్నవారికి నవ
శ్యవిధేయతఁ జన్నవారికిన్, దెగు వగ లెల్లఁ
జిత్తము ప్రదీప్తవివేకమయత్వ మొందినన్.
భార. భీష్మ. 1. 195. సుమతి. 13.

5. ఆఁగు, నిలుచు.

మ. అదటున నిల్లు చొచ్చి యమృతాశనుఁ
ద్రొక్కుఁడు దల్పుమూలయం, దొదిఁగినతమ్ము
నీడ్వఁ బద మూరకె వచ్చెదవంచు నాలుగే,

న్పదములు వెంటఁబోయి కలపం బిదె
తెచ్చెదనుండు మంచుఁ దా సదనముఁ జేరి
తలుపుగడెసాఁచె నొకానొక కాంత నేర్పు
నన్. దశ. 4. 46.

గీ. వచ్చి యరదంబు డిగ్గి తద్ద్వారసీమ, దారు
కుని నుండ నియమించి తాన యొకఁడు,
కమలనాభుండు కక్ష్యాంతరములు గడచి.
పారి. 1. 105.

6. ఊరకుండు.

సీ. ...వీఁడు విజయుఁ. అ. డొక్క యనుచు
సంశయోపేతచిత్తులై, యుండి యుండ
నోప కొక్కనాఁడు, భోజనావసానమున
నున్న యమ్మౌని కిందువదన ప్రీతి నిట్టు
లనియె. భార. ఆది. 8. 185.

క. నోరిసని నుండ కే నో, రోరి యకట మాస
మీప పూరనె మనియుం, దూరము వోయితి
వే నామ్మో రితని నీకు దక్కనే కానీరా.
ఆము. 6. 82.

7. శేషించు, మిగులు.

చ. వరవర పొల్చునోఘవతి నానదియై జనపావ
నాకృతిం, బరమతపంబులోని సగపాలను
నియ్యమ యున్నసామున, స్వైరవునఁ దొంటి
మై నిలిచి నీకుఁ దగం బరిచర్య సేయు
నిచ్చరితము మీకు నిర్మలయశంబు నొన
ర్చుట కేనొనర్చితిన్ భార. అను. 1. 82.

ఉ. ఒక్కటి మున్ను వచ్చుటయు నున్నవి
రామికి బెగ్గడిల్లుదున్. మార్క. 8. 66.

గీ. అదియుఁ గాక మరుత్తుండు యజ్ఞవేళ నుచిత
దక్షిణ లర్పించి యున్నధనముఁ, గొల్లవిడి
చిన....త్తై. భా. 1. 78.

8. కొన్ని ధాతుజన్యము లగు అవ్యయముల
కనుప్రయుక్తమగును.

వ. రాజు లెల్లం బ్రతిసంవత్సరంబు నింద్రోత్స
వంబు సేయుచుండుదురు. భాగ. ఆది. 8. 24.

చ. ఇది గొనిపోయి భర్తృహరి కిచ్చెద నిచ్చిన
నాతఁ డాయురభ్యుదయముఁ బొంది
యుండు. విక్ర. 8. 11.

గీ. ఉరగసంఘంబులకుఁ గవ్వలోడు చెల్ల నీవు
పుట్టకతమున గాని నీప్రతాప, మెఱిఁగి రిఁక
మిమ్ము దొరయ రా వెఱవకుండ్రె, చారు
తరం మూర్తి మండుఁక చక్రవర్తి. కేయూర.
8. 23.

9. కొన్నిపట్ల తుమున్నంతముల కనుప్రయుక్త
మై భవిష్యదర్థమును సూచించును.

వా. నిన్నుం జంపి మహోపహారముగ వండింపంగ
నున్నాఁడు. హం. 2. 74.

ఉ. ఎందఱు రాజు లీయవని నేలినవా రిఁక నేల
మున్నవా రెందఱు లెక్క సేయఁ దరమే పర
మేష్ఠికి నైన. కవిరా. 1. 181.

10. కొన్నిపట్ల తుమున్నంతముల కనుప్రయు
క్తమై సిద్ధమగు, అభిముఖముగా నుండు, అను
నర్థమిచ్చును.

తరువోజ. ఇది యిట్టిదారుణ మిమ్మోయిఁ
జేయఁగా మున్నవిధి యేల కడవంగ నిచ్చు.
భార. ఆది. 6. 247.

ఆ. స్వజనములును దాను భుజియింప నుండి
యా సత్తు వతిథి కిచ్చెఁ జనదె పొగడ. భార.
అశ్వ. 4. 259.

ఉపవాసముండు — ఉపవాసముతోనుండు, ఉప
వాసముచేయు, పస్తుండు.

క. నృప శ్రావణకృష్ణాష్టమి, నుపవాసంబుండి
వారిజోదరుఁ బూజించి పిదపఁ దిల
హోమము చేసి పారణ హావిష్యమునన
చేయఁగ వలయున్. వరాహ. 9. 88.

కొలువుండు — (రాజాదులు) సభతీర్చియుండు.

క. కవితామధురిమ డెందముఁ, దవులం గొలు
వుండి సదయతన్ ననుఁ బల్కెన్. మనుచ.
1. 18.

సుఖముండు — సుఖముతో నుండు.

క...హరి నిజపురమున సుఖముండె నతివిభూతి
దలిర్పన్. భాగ. 10. ఉ. 525.

ఉన్నది — 1. ఉన్నయట్టిది. భార. ఆది.7.72.

2. ఉండునది, ఉండవలయును.

సీ. ...దుర్జనయోధవరులకడ నుండకున్నది
కరుణ యార్జవ మక్షయము సత్యంబును
శమము శౌచమనునవి యెద నిల్పునది.
భార. ఆది. 8. 206.

క. వరునకు నాకుం దక్కఁగ,వారలకు మీరూపు సూపకున్నది విషవి,స్ఫురిత భుజభంగి భయం,కర మూర్తులు దాల్చి యుండఁగా వలయుఁ జుడీ. భార. విరా. 1. 176.

ఉన్నరూపు — కలరూపు, యథార్థస్థితి.

ఆ. ఉన్నరూప పలుకువన్నరు లెక్కడఁ,గలరు ...భార. విరా. 1. 191.

ఉన్నట్టులు — యథార్థముగా.

క. న న్నడుగ నేల నీవును, వన్నిచుఁడు నేమి మాట లాడితి రది నా,కున్నట్టు తెలుఁగఁ జెప్పుము, ని న్నే మెచ్చించువాఁడ నీరజ వదనా. భార. విరా. 2. 278.

ఉన్నట్లేయుండి వాఁడు వెళ్లిపోయినాఁడు — ఆకస్మికముగా వెళ్లిపోయినాఁడు.

ఉన్నవాఁడు — 1. ఉన్నయట్టియతఁడు. 2. ధనికుఁడు, ధనము కలవాఁడు. 3. అన్యుఁడు.

మ. ...వీఁ, డతఁడే కాఁదగు నున్నవారలకు నాయాత్మకు సారూప్యసం,గతి సిద్ధింపదు. భాగ. 10. ఉ. 84.

ఉన్నే — ఉండునే.

క. పురుషార్థంబునకు హాని పుట్టక యున్నే. భార. విరా. 1. 122.

క. డెందమున కింద్రియములకు, నొందఁగ రాకున్న లేకయున్నే తత్త్వం,బు. భార. శాం. 4. 180.

ఉన్నేని — ఉన్నయెడల. (ఉండెఁ + ఏని-ఉండెనేనియొక్క సంగ్రహరూపము.)

సీ. నిటలంబుకను దెఱచుటకుఁ గారణ మేమి సర్వేశ యిది రహస్యంబు గాక, యున్నేనిఁ జెప్పవే యన్న నద్దేవుండు ...భార. అను. 4. 422.

జ. ఉంచు, ఉంట¹. ఉండి, ఉంపుడుకత్తె. ఉనికి, ఉనుకువ.

ఉండేరకము సం. వి. అ. పుం. ఉండ్రము.

ఉండ్ర — ఉండ్ర. వ. వి. వెలిచండ్ర, కదరము (వృ. వి.)

సీ. ఒండొండ తిండ్రించు నుండ్రలఁ జుండ్రలఁ బొరిగొన్న పేకీఁతపొదల. వాల్మి. 2. 82.

సీ....కదంమో నుండ్రస యనఁగను నుండ్ర యనఁగ. ఆం. భా. 2. 48.

ఉండ్రకము — ఉండ్రము.

గీ. ...సంపూర్ణభక్తి, ననుదినము లుండ్రకము లుపహార మొసఁగి. ధర్మ. 7. 115.

ఉండ్రము — ఉండ్రకము. వి. (సం. ఉండేరకః) మోదకము, ఉడికించిన వరిపిండిని ఉండలుగాఁ జేసి ఆవిరిమీఁద వండినభక్ష్యము.

(వ్యవ) ఉండ్రముముక్క.

సీ. ఉండ్రాలు నూఁబిండి పుండ్రేకులుం దేనె యనఁటిపండ్లుం బూరియలు ఘృతంబు.గీ. నాదిగా భక్ష్యచోష్యలేహ్యాదు లయిన,బహు పదార్థంబు లర్పించి ప్రణతు లయిరి, వేలుపులు రాక్షసులును నావిఘ్నపతికి. హర. 6. 55.

ఉండ్రస — ఉండ్ర. ఆం. భా. 2. 48.

ఉందనము సం. వి. అ. న. తడుపుట.

ఉందరువు సం — ఉందురువు.

ఉందురకర్ణి సం. వి. ఈ. స్త్రీ. మూషికపర్ణి,ఎలుకచీడ (వృ. వి.)

ఉందురకర్ణిక సం. వి. ఆ. స్త్రీ — ఉందురకర్ణి.

ఉందురము సం. వి. అ. పుం. — ఉందురువు.

ఉందురుకర్ణి సం — ఉందురకర్ణి.

ఉందురువు సం. వి. ఉ. పుం. 1. ఎలుక. 2. పందికొక్కు.

ఉంపుడుకత్తె(త్తియ) విజ. (√ఉంచు) భోగార్థము ఉంచుకొన్నస్త్రీ.

ఉంబ వి. గోవుల యంభారవము, గోవులయఱపు నందలిధ్వని కనుకరణము (గ్రా).

ఉంబరము సం. వి. అ. పుం. నాస, ద్వారముమీఁది కమ్మి.

ఉంబళి — ఉంబళిక. (క. ఉంబళి. త. ఉంబళమ్.) (పన్ను లేకుండ ననుభవించుట.)

గీ. సత్యలోకంబుఁ బాలించు శంభులోక, మేలు శ్రీవిష్ణులోకంబు లాలనంబు, సేయుఁ బాతాళ మరపదతలతలముల, నుంబళి నిచ్చుఁ దనుఁగొల్చి యున్న ప్రజకు. హర. ఉ. 3. 48.

ఉంబళిక వి. (క. ఉంబళికె. త. ఉమ్మళిక్కై.) 1. పన్నియ వక్కఱ లేకుండ ననుభవించుభూమి గ్రామము, మొ. (మొఖాసా).

సీ. అలసహ్యజాతటి నగ్రహారంబులు బహురేఖ
మించునుంబళిక యూళ్లు. రాజగో. 1. 38.

సీ. అఖలసీమామూల మైనదుర్గమ్ము లుంబళికలు
గల కమ్మ వెలమదొరలు, చేరి కై దేసి వేల్
శివరాయలవరాల నెలకట్టడలపటాణీల్
గరీబు,లు. రా. వి. 5. 13. (ఉమ్మళికలు — ముద్రి).

2. (భూమి గ్రామము, మొ.) పన్ను లేకుండ ననుభవించుట.

సీ. ఇగురుకై జీతంపు చెక్కటీలకు గుజ్జుపఁపు
మామిడిఁ గట్టుబడిగఁ జేసి, చలువపూఁదేనె
గాసపునల్ల ప్రజలకు వలరుటీఁముమ్మ లుంబళిక
కొసఁగి. చంద్రా. 4. 84.

ఉంబి సం. వి. ఈ. స్త్రీ. గడ్డినిప్పున సగము పక్వమగునట్లు కాల్చినయవగోధూమమంజిరి(యవల యొక్కగాని గోధుమలయొక్కగాని వెన్ను).

ఉంబురము సం. — ఉంబరము.

ఉంభకుఁడు సం. విణ. (అ. భికా. అ.) — ఉంభిత.

ఉంభత్ సం. శత్ర. నిండించుచున్న.

ఉంభనము సం. వి. అ. న. పూరించుట, నించుట. ఆము. 2. 55.

ఉంభనీయము సం — ఉంభితవ్యము.

ఉంభిత సం. విణ. (ఋ. త్రీ. ఋ.)పూరించువాఁడు, నిండించువాఁడు.

ఉంభితము సం. విణ. (అ. ఆ. అ.) పూరితము, నింపఁబడినది.

క. అంభోధికన్యకాకుచ, కుంభోంభితఘుసృణ
మసృణగురువతునకుఁ. ఆము. 1. 46.
(ఇచట అంతటను పూయఁబడినది అని తాత్పర్యము).

ఉంభితవ్యము సం. విణ. (అ. ఆ. అ.) నిండింపఁదగినది.

ఉంభ్యమానము సం. విణ. (అ. ఆ. అ.) నిండింపఁబడుచున్నది.

ఉంభ్యము సం — ఉంభితవ్యము.

ఉక ప్ర. చిఱుత మొదలగువానికిస్వార్థమునవచ్చు తద్ధిత ప్రత్యయము.

ఉదా: చిఱుత + ఉక = చిఱుతుక, పొలఁతి + ఉక = పొలఁతుక, ఎమ్ము + ఉక = ఎమ్ముక.

ఉకానహము సం. వి. అ. పుం. 1. పీతరక్తవర్ణమగుగుఱ్ఱము. 2. కృష్ణరక్తవర్ణమగుగుఱ్ఱము.

ఉక్క వి. (√ఉక్కు^{1}? సం. ఉల్కా. ప్రా. ఉక్కా. త. ఉక్కమ్ — నిప్పు) ఊష్మము, ఉబ్బ, ఉమ్మ.

సీ. మిక్కుటంబుగ మేనియుక్కచేఁ గమలినవిరి
పూవుసజ్జ లకటఁణి చూచి. రాజ. చ. 8. 146.

వ. మఱియు నొక్కయెడ నెడ మీనిమానిసి
యుక్కలఁ జిక్కి .... ఊర్పుగాడ్పులఁ గవ
కాశంబు లేకునికి. ప్రబంధ. 78.

ఉక్కటు వి. (సం. ఉత్కటః) మదము.

ఉ. చక్కెరబొమ్మపైఁ గరము సాఁచుటకొట్టిన
పిండి నీకు నీ,వక్కట యుక్కటం గలుష
మన్నఁ గలంగవుతారఁ గొంద్రె కాల్,
ద్రాక్షవలీల కూలితలఁ ద్రొక్కఁ దలంతురె
యొల్లు చెడ్డవాఁ,డెక్కటిదేవిమిండఁ డను
చెల్ల యథార్థము పాండురాంగకా. రా.
వి. 4. 55.

ఉక్కడ(ఱ)ఁగు అ. క్రి. (√ఉక్కు^{2}) దుర్బలమగు, నిస్సత్త్వమగు.

చ. అవనితలంబు వ్రస్సెనొ హిమాచలశృంగము
వ్రయ్యలయ్యెనో,శ్రవణవిదారణం బయిన
శబ్దము దా నిది యేమియొకొ భై,రవ
మయి విన్పె నంచును బురంబునవారు
భయంబు వొంది రం, దువిదలగర్భముల్
గలఁగె నుక్కడఁగెఁ మగధేశుసైన్యముల్.
భార. సభా. 1. 212.

ఉక్కడ(ఱ)ఁచు స. క్రి. (√ఉక్కడఁగు.) ఉక్కడఁగఁ జేయు.

1. బలహీనముచేయు.

సీ. పొలపంబు మెఱసి దిక్కులఁగాంతిపూరించు
క్రొక్కారుమెఱుఁగుల నుక్కడంచి. భార.
విరా. 2. 83. (ఇట ఔపమ్యద్యోతకము)

2. చంపు.

సీ. ఉగ్రశరముల నుదగ్రవీర్యుని ద్రుంచెనుగ్రా
స్యవాశకోలముక్కడంచె. మార్క. 6.108.

క. రక్కసు నాయోధనమున, నుక్కణఁచి మదీ
యపుత్త్రి నాగిఁ గాచి మమున్, గ్రక్కున
రక్షించినమీ. చక్కని కారుణ్యరసము చను
వర్ణింపఁగ. రుక్మా. 5. 75.

(ఇట్లే ఉక్కడఁగించు, ఉక్కణఁగించు.)

సీ. అదిమి కప్పంబుల ముదముతోఁ గొనుచును
బలిమి నీయనిభూమివలయపతుల, నుక్కడఁ
గించుచు ...భార. ఆది. 1. 7.

క. ఉడుపుం గ్రోధుఁ డహింసను,సడలింపుదు
నేను బ్రహ్మచర్యాదుల ను,క్కడఁగించు
లోభుఁడుద్ధతి, నడవోడ లేకుండ సూనృతా
స్తేయములన్. ప్రబోధ. 1. 56.

ఉ. ఆగ్రహ మాత్మలోఁ బొడమునట్లుగఁ దండ్రి
నకారణంబ యు,త్యుగ్రనిశాచరప్రతతు లు
క్కణఁగించుట చెప్పి...వి. పు. 1. 18.

వ. పదితలలరక్కసు నుక్కణఁగింపనోపక సీతా
వియోగుండనై యకారణంబున వాలింద్రుంచి
కోఁతులమఱువు చొచ్చి యనేక ప్రయాసం
బుల వైరంబు చక్కంబెట్టి లోకంబు లుద్ధ
రించితి నది యట్లుండె. సీతావి. 1. 65.

ఉక్కడము^{1} విశే. (సం. ఉత్కటః) గొప్ప.

ఉ. ఉక్కడమైన మంచిమను వొప్పెడునాహయ
రత్న మెక్కినఁ, గక్కస మేమి లేక...
సారంగ.1.82. (శ.ర–ఉక్కళము,ముద్రి.)

ఉక్కడము^{2}–ఉక్కళము^{1}.
(సేనలకై ఉంపఁబడిన కావలి)

వ. కొక్కెరలు కెరలి యిరుచక్కియల నుక్క
డంబు నడువఁగ...హర. 2. 20.

జ. ఉక్కడీఁడు

ఉక్కడీఁడు విశే (ఉక్కడము^{2} + ఈఁడు) ఉక్కడముగా వచ్చినబంటు, సేనకు ముందుగాఁ బంపఁబడినబంటు.

గీ. ఉక్కడీఁడయి యేతెంచె నుక్కు మిగిలి,కలి
గారాబుచెలికాఁడు కలికిమరుఁడు. నైష.
7. 41.

శ్లో. అగ్రాతురాజివాహనం తే స్మరమగ్రేసరం
సురాః,అజావినయశ్చార్థం కలినేవ పుర
స్కృతం. సం. నైష. 17. 14. (పురస్కృ
తం–పురఃప్రేషితం, అనివ్యాఖ్య)

ఉక్కఱు అ. క్రి. (√ఉక్కు^{2}) ఉక్కుచెడు.

ఉ. ఉక్కఱి యిట్లు మధ్యము మహోగ్రశరం
బులు దాఁకనోర్వ కా,రక్కసులెల్ల నాహవ
పరాఙ్ముఖులైన...భార. అర. 4. 13.

క. ఉక్కఱి సురపతి కైనను,మ్రొక్కము...
భార. ఉద్యో. 3. 360

ఉక్కలుఁడు విశే. (సం. ఉత్కలః. ప్రా. ఉక్కల, ఉక్కలో.) ధురంధరుఁడు.

మ. విలసచ్చక్రచతుష్కమై ఘనతరద్వీపిత్వగా
వేష్టనో,జ్జ్వలమై కిష్కుచతుశ్శతత్రితయవి
స్తారాఢ్యమై రెండువే,లెలుఁగు ల్పూనిన
కాంచనోన్నతరథం బేపెక్కఁగా నెక్కి
యు,క్కలుఁడై యేఁగె మయుండు సైన్య
మున కేకస్వామి యాతం డవన్. హరి.
పూ. 4. 82. (వ్రాఁతప్రతులలో 'ఉత్క
లుఁడు' అని యున్నది.)

ఉక్కళము^{1}–ఉక్కడము^{2} వి. (క. ఉక్కడ. త. ఉక్కళమ్.) సేనలకై యుంపఁబడినకావలి; శత్రువులరాకను గనిపెట్టుటకై యుంచినకావలి, కోవురము.

చ. పయనము చాటఁ బంచి సుముఖంబుగఁ బూని
యు నీరు వంటక,ట్టియలును గల్గుచోట్లను
గడిందిమగల్ దగునుక్కళంబుగా, భయమను
పేరు లేక నిరపాయముగా విడియించుచుఁ
మనః,ప్రియ మగుభంగి సేననడిపించె విశృం
ఖలవైభవంబునఁ. నిర్వ. 7. 96. ('ఉక్క
ణము' అని శ. ర. చి. ని. పాఠములు.)

ఉ. చుక్కలఱేఁడు తూర్పుదెసఁ దోఁచు తనుం
గురుసంగరార్థమై. యుక్కునఁ దారసిల్లు
నని యుక్కళ మంపినరీతి వేగురుం,జుక్క
సురేంద్రుదిక్కునను శోభిలె...శశాం. 4.
126.

ఉక్కళము^{2} వి. (సం. ఉపనిష్కరః) పట్టణమునకుఁ బోవు రాజమార్గము.

సీ. ఉపనిష్కరం బన నుక్కళం బమరును. ఆం.
భా. 2. 9.

ఉక్కస-ఉక్కిస.

(శ్వాసబాధ)

చ. కుసుమసుగంధి యోర్తు నృపకుంజరుఁగన్గొని మోహితాత్మయై, యసురుసు రన్న దాని నికటాంగన యాఁగసి నీకు నేటి కీ,ట్లుసు రన నన్న నిఁటికడనుం డిటకుం బరువెత్తి వచ్చు ను,క్కస నుసు రంటిఁ బొమ్మనుచు గ్రక్కునఁ బోలఁగ బొంకె నయ్యెడన్. వేం.పంచ. 4. 848. (దీనికిఁ బ్రయోగాంతరము కనఁబడలేదు.)

ఉక్కాడు అ. క్రి. (√ఉక్కు²) బలముచూపు.

క. పెక్కండ్రతోడనీరస, మొక్కతఱినకొనక తఱిఁగియున్న పగతుతో,నుక్కాడి బంధుభావముఁ,దక్కటి పగఱయెడ వలయుఁ దానెఱపంగన్. భార. శాం. 8. 25.

ఉక్కిరిబిక్కిరి వి. ఊపిరియాడకుండుట.

(వ్యావ) నాకు ఉక్కిరిబిక్కిరి యగుచున్నది. మెడ వదలుము

విశే. ఊపిరియాడనిది.

వ. క్రిక్కిఱిసి యుక్కిరిబిక్కిరియై ధరణిం గాళ్లందక పక్కిజక్కి వెక్కసామిపాదంబులకు మ్రొక్కి. మృ. వి. 3. 43.

(వ్యావ) పాలు త్రాగలేక పిల్లవాఁడు ఉక్కిరిబిక్కిరియైనాఁడు.

ఉక్కివము వి. (క. ఉక్కివ. త. ఉక్కుమమ్.) కపటము, మోసము; కపటకృత్యము.

ఆ. ఇట్టికార్యమునకు నే నవశ్యంబును, వొడఁబడంగ నోప నుక్కివమున, సుతులతోడ నేల సుతులకు భేదంబు, నేయఁ గడఁగి తిదియుఁ జెట్ట యనక. భార. సభా. 2. 180.

క. ఎక్కువతక్కువమాటలు, నుక్కివములు నెందుఁ గీడు లొందించుటలుం, బెక్కుతనయన్న దమ్ముల, దిక్కులవన్నియును సైఁపఁ దేజము నేయున్. భార. శాం. 2. 850.

జ. ఉక్కివుఁడు.

ఉక్కివుఁడు విశే. (√ఉక్కివము) 1. కపటముగలవాఁడు, మోసగాఁడు.

సీ. కడుఁగ్రొవ్వి తొల్లి యెప్పుడు నాకు నేఁచేఁటఁ జేయుపూజలు నేఁడు నేయనొల్ల,నుక్కివుఁడై నదామోదరుకఱవులు విని యొక్కచిడిపిగట్టునకుఁ జేసి, రి. హరి. పూ. 8. 157.

ఉ. టక్కరు లుక్కివుల్ బలుకుటారులు క్రూరులు వేషధారులున్, రక్కసు లౌట .... సమీర. 4. 22.

2. ఉక్కిఁడు, మూర్ఖుఁడు, బుద్ధిహీనుఁడు.

ఉ. అక్కట వాసుదేవుపను పాదరణంబునఁ జేయరైరి వీ, రెక్కడిబుద్ధిమంతు లని నిందును నందును లోక మెల్లఁ జే,రుక్కిన మ్రగ్గుటన్ దలఁప నొల్ల కపాయము నేసి రట్టె యీ,యుక్కివు లెందునుం గలరె యొప్పరువో ధృతరాష్ట్రనందనుల్. భార. ఉద్యో. 4. 20.

3. ఖలుఁడు, దుష్టుఁడు.

వ ....భవత్ప్రతాపంబున నహుషునకుఁ బరాభవం బొనరించి నన్ను రక్షింపక తక్కిన నుక్కివుం డగు నతని పాపనిశ్చయంబున నాపద వచ్చు. భార. ఉద్యో. 1. 174.

ఉక్కిస వి — ఉక్కస. 1. దగ్గు.

క. ...వళీ,పలితంబు లయ్యె వగరును, దలయేరును నుక్కిసయును దలకొను దెంచెన్. భార. ఆది. 8. 191.

చ....వగరంపుటూర్పులున్, నిలుపఁగ రాని యుక్కిసయు నెమ్మొయి నెక్కొనుదప్పి పెంపుఁ జే,వెలుఁగునఁ జూచుచూపుఁ గల వృద్ధమహీసురుఁ డమ్మహీశ్వరున్. విక్ర. 2. 155. అం. భా. 2. 126. ('ఉక్కిస యన' ప్రా. పాఠము 'ఉక్కిసమన'ముద్రి).

2. శ్వాసబాధ, ఊపిరి పీల్చుకొనునపుడు విడుచునపుడును గలుగుశ్రమము.

ఆ. ఉక్కిసయును దగ్గుఁ బిక్కటిల్లె. భాగ. 6. 61.

ఉక్కిఁడు - ఉక్కివుఁడు

(మూర్ఖుఁడు.)

ఉ....ఉ,క్కిలయి నేర్పు లేక తమకించి పయింబడి నొచ్చువారు...నిర్వ. 8. 11.

ఉ. బాలురు మీఁద లిద్ధంణిభాగము క్రిందును మీఁదుదిక్కులున్, మూలలు నెంత యక్కలఁది ముందర నిక్క మెఱింగి కాక

యు,క్కలయి యిట్లు సృష్టిపనిశిం దమకిం
పఁగ జన్నె. హరి. పూ. 1. 72.

ఉక్కు^{1} అ. క్రి. (క. ఉక్కు.) 1. ఉడుకు; గాలి లేక తపించు.

(వ్యవ) శరీరము గాలిలేక ఉక్కపోవుచున్నది.

2. ఊపిరి యాడకుండు.

ఉ. పాడి యొఱుంగవోటు వేఁ,బట్టిన నుక్కి
చచ్చు ... అతఁడు కూర్చుతపంబనవెంత.
చంద్రా. 3. 60.

3. (త. ఉక్కు.) నశించు, చచ్చు.

ద్వి. ఘోరాహవంబునఁ గుంభకర్ణాది, వీరులు
పెక్కండ్రు విషమవిక్రములు, ఉక్కిరందఱు
విభుఁ డొక్కఁడె చిక్కె, వెక్కటిరఘు
రాము నితఁ డేమి గెలుచు. రం. రా. యు. 514 పు. 5 పం.

ఉక్కఁబట్టు — ఉక్కునట్లు పట్టు, ఊపిరి యాడకుండఁ బట్టు.

సీ.... ఈవైరి కంకణం బెగయఁ బోఁ బోదవున
కెక్కించి డించి తా నుక్కఁబట్టు. చంద్రా. 2. 77.

సీ. ఒకవేళ వానల నుపహతి వొందించు నొకవేళ
రంధ్రంబు లుక్కఁబట్టు. భాగ. 7. 199.

ఉక్కు^{2} వి. (సం. ఊర్క్—బలము. త. ఉరుక్కు. క. ఉర్కు.) 1. ప్రతాపము; బలము.

చ. చక్కనగు మనిన రక్కసుఁ, డక్కజముగఁ
బెరిఁగి వచ్చి యయ్యనిలజు నీ,యుక్కుమ
భీరముఁ జూచెదఁ, జిక్కన నిలు మనుచుఁ
గడువిజృంభించి వడిన్. భార. ఆది. 6 203.

గీ....ఉక్కు లావును నంతంత కెక్కు డయ్యె.
భార. విరా. 5. 184.

2. వేగము, వడి.

ఉ.... పే, రుక్కున వేఱు నిక్కచన నొక్కఁడు
వంకలు నొక్క శక్తుఁడే. పాండు. 5.218.

3. మదము, గర్వము, పొగరు.

గీ. పాండుపుత్రులమాత్రకు భయము నాకు,
నెక్కుడిది వ్రేల్మిడిన వారియుక్కు మడఁతు.
భార. ఉద్యో. 4. 216.

క. పెక్కండ్రము గల మని యి,ట్లుక్కునఁ
బోరఁబడుట నీతియునుపాయముఁగా,దక్క
జమగుదైవబలం,బెక్కుడు బాలురవ వచ్చునే
యాదవులన్. హరి. ఉ. 1. 86.

4. అయస్సారము, కాఁచి శుభ్రము చేసిన యినుము.

క. ఉక్కుగద మురారిదెసకు నుక్కునవైచెన్.
హరి. ఉ. 6. 211.

ఉక్కుతునియ — ఉక్కుముక్కవంటివాఁడు, శూరుఁడు.

గీ. ద్రౌపదేయులు నాసుభద్రాసుతుండు, నుక్కు
తునియలు గారె మిమ్మక్కుమార,వరులఁ
గొని యోర్చువాఁడయి వచ్చు ధర్మ,పుత్రుఁ
డిది నీకుఁజూడంగఁ బోల దెట్లు. భార. ఉద్యో. 2. 176.

(ఇట్లే ఉక్కుతునుక)

ఉ. గాళకులాపురీభటశిఖామణు లెక్కటియు
క్కుతునుక్కలా,శిలతరాశనుల్ చిదిమిపెట్టిన
బంటులు...విజ. వి. 1. 10.

విశే. క్రూరము, ఘోరము,

చ. తరుణులఁ శాంతులన్ వెడఁగుఁదాపసులన్
బ్రసవాశుగంబులం, బోరిగొనునట్లు గాదు
ననుఁ బోర జయించుట యన్న నవ్వినా,
శరములు పువ్వుతోట సహజంబులు వారికి
నిన్ను నొంచుచో, గరళముకంచె నుక్కు
లని గ్రక్కున నైదు శరంబు లేసినన్. వై.
భా. 3. 102.

జ. ఉక్కడఁగు, ఉక్కడఁచు, ఉక్కఱు, ఉక్కాడు, ఉక్కుమడఁగు, ఉక్కుమడఁచు, ఉక్కుమిగులు, ఉక్కెక్కు.

ఉక్కుమడఁగు — ఉక్కడఁగు. (చూ. ఉక్కుమడఁచు.)

ఉక్కుమడఁచు స. క్రి. (√ఉక్కుమడఁగు) ఉక్కడఁగఁజేయు; చంపు.

ఆ. అని నివాతకవచు లనుదానవుల నాతఁ,
డొక్కరుండ కాఁడె యుక్కుమడఁచె. భార.
విరా. 4. 210.

ఉక్కుమిగులు అ. క్రి. (√ఉక్కు^{2}) ప్రబలు, అతిశయిల్లు.

క. రెండుబలంబులవారలు,నొండొరువులకంటెఁ
జాల నుక్కుమిగిలి యొం,డొండ కడంగుచు

నుజ్జ్వల, చండస్థితి నొప్పిరపుడు జగతీనాథా.
భార. భీష్మ. 1. 138.

(ఇట్లే ఉక్కుమీఱు, ఉక్కుమెఱయు.)

సీ...కల్పాంతభైరవాకారులై శూరులై బిరుదు
లందినభటుల్ పెక్కువేలు. గీ. మిక్కుటపు
వీఁక దిక్కులఁ బిక్కటిల్ల, నొక్క మొగిఁ
దన్నుఁ గొల్వఁగా నుక్కుమీఱి, కదనమున
కాయితంబయి కదలిపోయె, రావణునిమీఁద
మనయనరణ్యనృపతి. ఉ. రా. 3. 159.

ఆ. అనుచు నతని నుడిపి ధనువు మ్రోయించుచు,
నంపగములు వఱప నవ్విభుండు, వానినెల్ల
వింట వడిఁ బాఱఁ జదువుచు, లెక్కసేయ
కుండె నుక్కు మెఱసి. భా. రా. అర. 1.228.

ఉక్కెక్కు అ. క్రి. (√ఉక్కు^{2}) సత్త్వవంతమగు, దృఢమగు.

ఉ. గ్రక్కున లేచి వాలమున గాఢతరంబుగఁ
జుట్టి పిక్కలు,క్కెక్కఁగఁ ద్రొక్కి నిల్చి
తను వించుక వంచి. కాశ. 4. 74.

ఉక్కెఱ వి. (సం. ఉత్కరికా? ఉపకారికా? త. ఉక్కారి—ఇది శకటరేఫ మని లాక్షణికులు. శ. ర. చి. ని. నిర్ధారకప్రయోగము లేదు. ప్రయోగములం దుభయరేఫములు కనఁబడుచున్నవి.) బెల్లమును పిండియుఁ గలిపి చేసిన భక్ష్యవిశేషము.

ప....ఉక్కెరలుఁ జక్కెరలును నేతులుఁ దేనె
తొలలును. కాశీ. 7. 185.

క. చక్కెరలో నిండువెన్నెల, యుక్కెరలో
యమృతధారలో యివి యనఁగాఁ,జొక్కిం
చు నెంచఁ దరమా, యక్కొమరునితొక్కుఁ
బల్కు లతిమధురంబుల్. సుద. 2. 125.

సీ. ... ఉక్కెఱయుఁ బక్కెఱయును గుఱు
మాపు ... ఇవి యాదిగాఁగఁ, గొన్ని
తెనుంగుఁ బల్కుల హ్రస్వములమీఁదఁ,
దప్పక బండిఱా లొప్పుచుండు. అప్ప. 2.
167.

ఉక్త సం. వి. ఆ. స్త్రీ. ఒకానొకఛందస్సు.

ఉక్తము సం. విణ. (అ. ఆ. అ.) 1. అడుగఁబడినది (మిత్రాది).

శ్లో. అనుక్తేనాపి వక్తవ్యం, సుహృదా హిత
మిచ్ఛతా. (నీతి).

2. చెప్పఁబడినది (వాక్యాది). వి. అ. న. 1. మాట. 2. వాక్యము.

ఉక్తి సం. వి. ఇ. స్త్రీ. 1. చెప్పుట, కథనము. 2. మాట, పదము. 3. శబ్దశక్తి.

శ్లో. ఏకయోక్త్యా పుష్పవంతౌ దివాకరనిశాకరౌ.
అమరము. (చూ. శక్తివాదము. 33 పా.)

4. సరస్వతి.

ఉక్థము సం. వి. అ. న. 1. సామవేదము; సామవిశేషము (స్తోత్రము). 2. ప్రాణము.

శ్లో. ఉక్థేన రహితోఽప్యేష, మృతకః ప్రోచ్య
తే యథా. భాగ. 1. 15. 5.

ఉక్షణము సం. వి. అ. న. (నీరు, మొ) చల్లుట, సేచనము.

ఉక్షతరము సం. వి. అ. పుం. మహోక్షము, పెద్ద యెద్దు.

శ్లో. గోణీం జనేన స్మ నిధాతుముద్ధృతామనుక్ష
ణం నోక్షతరః ప్రతీచ్ఛతి. శిశు. 12. 10.

ఉక్షము సం. వి. న్. పుం. 1. వృషభము, ఎద్దు. 2. వృషభమను ఓషధి.

ఉక్షితము సం. విణ. (అ. ఆ. అ.) 1. చల్లఁబడినది, చిలుకరింపఁబడినది. 2. తడుపఁబడినది.

ఉఖ సం. వి. ఆ. స్త్రీ వంటకుండ.

ఉఖర్వలము సం. వి. అ. పుం. భూరి పత్త్రమను తృణవిశేషము.

ఉఖలము సం — ఉఖర్వలము.

ఉఖ్యము సం. విణ. (అ. ఆ. అ) ఉఖయందు వండఁబడినది (మాంసాది).

ఉగము వి. (సం. యుగం — జన్మము?) ఆయువు.

క. ఏనుం గనికర మరయక,పూనితిఁగా కట్టెయెడ
లఁ బొసఁగునె యేయం,గావమె కాలనియ
మగతి,తో నావేఁట మునియుగము ద్రుంగిం
చెఁ దుదన్. రాఘవ. 1. 25. (రామాయ
ణార్థమున ఉగ మనియు భారతార్థమున
యుగమనియుఁ బదచ్ఛేదము. ప్రయోగాం
తరము లేదు.)

2. (క. ఉగరిసు) ఆయాసము బాధ మున్నగు వానిచే విడుచు నిట్టూర్పు.

చ. ఉగమున నంబ యంచు జను లుల్లములం గడుఁ దల్లడంబులం, బొగులఁగఁ గొన్ని దిక్కులఁ గపోతకపోత సమూహధూమ్రమై, పొగయుచుఁ గొన్నిదిక్కులఁ బ్రభూతశిఖాచయ మంట మింటిపై, నెగయుచు నన్ని లోకములు నేర్చెఁ దదీయతపోగ్ని మిక్కిలిన్. వాల్మీ. 3.4.

ఉగాది వి. (సం. యుగాదిః. క. ఉగాది.) చాంద్రమానసంవత్సరాది, చైత్రమాసము నందలి మొదటి దినము.

ఉగ్గఁగట్టు స. క్రి. బిగియఁగట్టు.

క. అని దామపాశమున నాఁ,తనినెన్నడు ముగ్గఁ గట్టి తక్కినకొనన్ త్రా,డొనరఁగ నులూఖలముతో, జనని వెస న్మడిచి నిలిపె సదనము నందున్. వి. పు. 7. 185.

ఉగ్గఁబట్టు స. క్రి. 1. బిగఁబట్టు.

చ. బలితపుఁదావిమూనెఁ దలపై నిడి వెండ్రుక లుగ్గఁబట్టి తొ,య్యలిరితనం బొకర్తు తల యంచె ధరాతలవజ్రపాణికిన్. రా. వి. 5. 52. ('ఉగ్గఁబెట్టు.' ముద్రి).

2. నిరోధించు.

క. నీ కిష్టం బిది గానీ, నాకాపాపాత్ముఁ జెప్పవం బదిలతల్, లేకున్న విడుతుఁ బ్రాణము, నీకై కూ డుగ్గఁబట్టి నీలగ్రీవా. కాశ. 3. 101. (చి. ని. ముద్రి–ఉక్కబట్టు. శ. ర. పాఠము. కూడుగ్గఁబట్టు–అభోజనముండు)

ఉగ్గడన వి. (√ ఉగ్గడించు – సం. ఉద్ఘాటనా.) ప్రకటనము, పైకిఁ జెప్పుట.

తరల. కొడుకుసద్గుణకోటులెల్లను గోటిభంగుల వోలి ను,గ్గడనసేయుచు సత్యవంతునిఁ గావరే మునులార. భార. అర. 7. 269.

ఉగ్గడి వి. మేర, మర్యాద.

గీ. గడు వవఁగ మేర యనఁగ మగ్గడి యనంగ, వడరు మర్యాద...ఆం. భా. 2. 191.

ఉగ్గడించు స. క్రి. (సం. ఉద్ఘాట్. ప్రా. ఉగ్గాడ, ఉగ్ఘాడ. క. ఉగ్గడిసు, ఉగ్గళిసు,) 1. ప్రకటించు, తెలుపు; చెప్పు.

ఆ. అక్కుమారి చతుర యగుట శిఖండివ,ర్తనము నెడఁ బ్రమాదమున నెఱింగి, యుగ్గడింప నొల్ల కూరక యెఱుఁగని,యదియ పోలె నుండె నాత్మ నొచ్చి. భార. ఉద్యో. 4. 374.

క. వగళులలోపలిమాటలు, దగునే వెలి నుగ్గడింపఁ దన కేర్పడ నోం,డుగడం బుట్టినఁ బతి విన,నగునని చెప్పెడిది గాక యాతని తోడన్. భార. విరా. 1. 30.

సీ. హాళి పుట్టించునుద్యత్సుధారసధార లుప్పతిల్లఁ గవిత్వ ముగ్గడించి, రక్తిఁ గల్పించు ...శుక. 1. 89.

2. (మంత్రాదులను) ఉచ్చరించు, పఠించు.

చ. అలవర పాలమౌళి విమలాంబుజరాగవివాహపీఠికా.స్థలి వసియించి లాజసముదాయము నన్ శిఖిహోమ మూన్చె,మత్కలిక చెలంగ భూమరవితానము మంత్రము లుగ్గడింపఁగన్. చంద్రి. 6. 73.

ఉ. ...వందిజనంబు ముందటం, జాటువు లుగ్గడింప...నైష. 4. 126.

3. స్తుతించు, ప్రశంసించు.

గీ. సముచితంబుగఁ గూరలచంద ముగ్గ,డించి కుడుపు తెఱంగు పుట్టించి పలుకు, నాసుయోధనుతో...భార. ఉద్యో. 3. 212.

ఉ. మానిని భోజనావసరమధ్యమునం గొని యాడ గోస్తనిం, దేనయ సంస్తుతింప వినుతింపను మిఁగడ ఖండశర్కరా, పానక ముగ్గడింపఁ బ్రతిపక్షచటూక్తినిసర్గరోషర, క్తాన మైననీ యధర మల్గునొ యంచు మదిం దలంకుచున్. నైష. 8. 85.

4. (నాట్యమునందు లయను సూచించు శబ్దములను) పలుకు.

గీ. తొలుత సుతి కోయిల యొసంగఁ దోడ గోరు, వంక తాళము లుగ్గడింపంగ నెమిలి, సకియ నటియింప మరునాట్యశాలలీలఁ, బంతువగఁ బొల్చు కేళిగృహాంతరమున. ప్రబంధ. 706. శశాం 3. 21.

అ. క్రి. ధ్వనించు, మ్రోయు.

చ....తగువిన్నపంబులం,బలుములుఁ జేయుచందమున బంగరుటందియ లుగ్గడింపఁగన్. పాండు. 2. 32.

ఐ. ఉగ్గడన.

ఉగ్గడువు విశే. (సం. ఉత్కటమ్. క. ఉగ్గడ.) అధికము, ఎక్కువ.

క. నడురేయి తీవ్రభానుఁడు, పుడమి వెలసె ననుతలంపు పుట్టించుచు ను,గ్గడు వగు తేజంబున వెలిఁ,గెడుఁ గర్ణుఁడు బాణరుచులు గిలికొన దెసలన్. భారం. ద్రో. 5. 195.

క. మడువులనీ రింకించుచు, నెడపడఁ జేయుచుఁ బ్రవాహ మెట్టిదియైనన్, వడ యొయ్యనఁ బెనుచుచు ను,గ్గడు వయ్యె నిదాఘబలము క్రమయోగమునన్. హరి. పూ. 6. 52.

చ...ఉ,గ్గడు వగుమేని కాంతి...విక్ర. 6. 45.

ఉగ్గము వి. (సం. ఉద్గ్రాహః) చేతఁ బట్టుకొని పోవుటకు ననుకూలమగునట్లు కుండ మొదలగువాని మూతికిఁ గట్టెడు త్రాడు.

గీ. హాలికుఁ డొకండు తన్నగరాశ్రయుండు, చేత నుగ్గంపుఁగుండతోఁ జెర్లకోల,తోడ... పరమ. 5. 28.

ద్వి. అకలంకుఁ డగుబాలు నాత్మగేహమున, నొకచోటఁ బెనుకోల నురిత్రాటఁ బెనఁచి, కట్టఁబూనిన నింత గడ మైన నింట,గట్టిగాఁ గలుగు పగ్గముల నుగ్గముల, ముడుపలేమి దయాసముద్రుండు కట్టు,వడియె నేమిటఁ బట్టువడని బ్రహ్మంబు. అ. మ.క. 1.40పా. 28 పం.

2. తఱిమెన పట్టుటకై తా డమర్చెడుచక్రము.

చ....అతని పటుదీప్తిమండలి ముదంబున నుగ్గమునం దమర్చి వే, తునియఁగఁ ద్రచ్చె ... హరి. పూ. 1. 188.

ఉగ్గళించు స. క్రి. అధికముచేయు, గొప్పచేయు.

మ. ఎలదోఁటన్ జవరాలి నొక్కతెను నీ వీపూవులం గోయుమా,లలనా యంచు భ్రమంబుఁ బూన్చి పతి లీలాచంచలల్లోచనాం, చలయై యున్నవాధ నొక్కతెను జంచత్పంచబాణావృతా, నిలముల్ వీవఁగ నుగ్గళించెఁ గుహానాని స్తంద్ర చేతస్కుఁడై . గంధ. 59. ('ఉగ్గలించె' ముద్రి).

సీ...లఘువుల క్రింది వెల్లను గూడి వెండియు నొక్కటి గలుపుక యుగ్గళింప. ఆ. నైన సంఖ్య వృత్తమది గురులఘువుల, సంఖ్య ఛందమునకు సంఖ్య యిట్లు, దెలిసి చెప్ప వలయు దీనివృత్తోద్దిష్ట, మంత్రు ప్రత్యయజ్ఞు లంబుజాక్ష. అప్ప. 4. 149. (ఉగ్గళించు – పెద్దదిగాఁ జేయు).

ఉగ్గించు స. క్రి. దట్టముగా నేయు, తఱచుగా నేయు. (వ్రా).

ఉగ్గు¹ వి. చనుఁబాలతో రంగరించి బిడ్డలకుఁ బెట్టెడు ఆముదము మొదలగు చమురు.

గీ. పల్మఱును దేఁటి చిన్ని పాపలకుఁ గులికి, పువ్వుఁదేనియ నుగ్గులు పోసి పోసి. యయా. 4. 25.

ఉ. పాలడలోనఁ బోసి చమఁబాలు నెయింగిల కొట్టి కాళ్లపై, బాలకు నుంచి వ్రేల్ సెలవిపై నెడగా నిడి యుగ్గువెట్ట యా,కేలటు బొజ్జపై నిమిరి కెంజిగిచేతుల నెత్తి గట్టురా,చూలి యనుంగు సామికిని జోతలు జోత లటంచుఁ బల్కుచున్. సారంగ. 1.44.

ఉగ్గు² వి. నొక్కు, ముడుత, వంపు.

సీ. మేనియుగ్గులు మాన్చి మెదలక చిత్రరూపము భంగిఁ బర్వతభాతి నుండె. వా. రా. 4.242.

ఉగ్గువడు – నొక్కువడు, మణఁగు, కుంఠితమగు.

క. సిగ్గువడి నిడుదబుడుపుల, బొగ్గువలెం బడిన వజ్రముం గని సురరా, జగ్గణములతోఁ దన ధృతి, యుగ్గువటన్ వే పితామహునికడ కరిగెన్. కళ. 1. 209.

ఉగ్గులువాఱు–(మూలిపోఁగు) మెలిపడు(శర.)

ఉగ్గు³ వి. (క. ఉగ్గు) అవ్యక్తవచనము.

ఉ. ఉల్లముఁ జూపుచూపు లన నొల్లనియుగ్గులు విచ్చు సిగ్గులున్...కావ్యా. 2. 63.

ఉగ్మలి వి. ఆఁడుది, స్త్రీ. నిర్వ. 8. 75.

గీ. తిరిగె నింటింట భిక్షాం ప్రదేహి యనుచు, బాదరాయణుఁ డీశానుపట్టనమున, నొట్టు పెట్టిన భంగి నేయుగ్మలియును, బిలిచి

యొక పట్టెఁడన్నంబు పెట్టదయ్యె. కాశీ. 7. 185.

ఉగ్ర సం. వి. ఆ. స్త్రీ. 1. వచ, వస (వృ. వి.) 2. యవాని, ఓమము. 3. ధన్యాకము, దనియాలు. 4. ఉగ్రజాతిస్త్రీ. (చూ. ఉగ్రుఁడు).

ఉగ్రంపశ్యము సం. విణ. (అ. ఆ. అ.) క్రూరముగాఁ జూచునది, క్రూరదృష్టి గలది; భయంకరమైనది (వ్యాఘ్రాది).

ఉగ్రకాండము సం. వి. అ. పుం. కాఁకర (వృ.వి.).

ఉగ్రగంధ సం. వి. ఆ. స్త్రీ. 1. వస (వృ. వి.) 2, 2. ఓమము. 3. అజమోద (ఒకదినుసుఓమము).

ఉగ్రగంధము సం. విణ. (అ. ఆ. అ.) గాటయిన వాసన గలది. వి. అ. పుం. 1. సంపెంగ (వృ. వి.) 2. కట్ఫలము, పినగుమ్ముడు (వృ. వి.) 3. తెల్లగగ్గెర (వృ. వి.) 4. వెల్లుల్లి (వృ.వి.) న. ఇంగువ.

ఉగ్రధన్వుఁడు సం. విణ. (న్.) భయంకరమైన విల్లు గలవాఁడు. వి. న్. పుం. 1. శివుఁడు. 2. ఇంద్రుఁడు.

ఉగ్రము సం. విణ. (అ. ఆ అ.) 1. క్రూరమైనది, భయంకరమైనది. (ఉగ్రదృష్టి.)

2. ఉత్కటమైనది, మిక్కుటమైనది. (ఉదా: ఉగ్రాతపము, ఉగ్రశోకము.)

తీక్ష్ణమైనశక్తి గలది. (ఉదా: ఉగ్రవిషము).

4. కోపించునది, మండిపడునది. 5. దీర్ఘము, నిడుదయైనది. (ఉదా: ఉగ్రనాసికుఁడు).

వి. అ. పుం. 1. శోభాంజనవృక్షము, మునగచెట్టు. 2. కేరళదేశము, మలయాళము. 3. రౌద్రరసము. న. 1. వత్సనాభవిషము, వసనాభి. 2. (జ్యోతి) క్రూరమగు నక్షత్ర పంచకము. (పూర్వఫల్గుని, పూర్వాషాఢ, పూర్వభాద్రపద, మఘ, భరణి).

ఉగ్రశ్రవసుఁడు(వుఁడు) సం. వి. న్. పుం. సూతుని కొడుకు, రోమహర్షణుఁడు.

ఉగ్రసేన సం. వి. ఆ. స్త్రీ. అక్రూరునిభార్య.

ఉగ్రసేనుఁడు సం. విణ. (అ. ఆ. అ.) భయంకరమైన సేనలు గలవాఁడు. వి. అ. పుం. 1. ధృతరాష్ట్రుని పుత్రులలో నొకఁడు. 2. మధుర రాజు, కంసునితండ్రి.

ఉగ్రాక్షుఁడు సం. విణ. (అ. ఈ. అ.) ఉగ్రమైన కన్నులు గలవాఁడు. వి. అ. పుం. శివుఁడు.

ఉగ్రాణగాఁడు విణ. (ఉగ్రాణము + కాఁడు.) కొట్టు మీఁద పెత్తనము గలవాఁడు. వేణు. 46.

ఉగ్రాణము వి. (క. ఉగ్రాణవు. త. ఉక్కిరాణం.) సామగ్రులుంచెడిగది, కొట్టు.

సీ. నిపుణత రంగమండపములో నారసి యెల
మినుగ్రాణంపుటిండ్లు చూచి. విప్ర. 5. 6.

జ: ఉగ్రాణగాఁడు.

ఉగ్రుఁడు సం. వి. అ. పుం. 1. శివుఁడు 2. క్షత్రియునకు శూద్రజాతి భార్యయందుఁ బుట్టిన సంకీర్ణ జాతివాఁడు.

ఉచిఁత – ఉచ్చిఁత. (శ. ర.) పరమ. 5. 185.

ఉచితము సం. విణ. (అ. ఆ. అ.) 1. తగినది, యుక్తము. 2. అలవాటువడినది, పరిచితము.

శ్లో. ...భీమాసురశోణితోచితః, పపావనాస్వా
దితపూర్వమాశుగః కుతూహలేనేవ మనుష్య
శోణితం. సం. రఘు. 3. 54.

3. తెలియఁబడినది. 4. మితము, కొలఁదియిడఁబడినది. 5. ఉంపఁబడినది, వ్యస్తము.

ఉచుకరించు అ. క్రి. (√ఉచుక్కు) ఉచుక్కుమను (చూ. ఉచుకరింపు).

ఉచుకరింపు వి. (√ఉచుకరించు) ఉచుక్కు మనుట.

మ. అనుచుం బ్రాణవయస్య తెల్పి తనకా
యజ్ఞాతక్రేఁగంటి కెం,పును జంపుం దలవంపు
లోనుచుకరింపుం దొట్టునిట్టూర్పు గుం,పును
....వర్ణ్యక్షితిపాలపాళి పయినింపుల్ నింప
మిన్ దెల్పినన్. చంద్రా. 5. 152.

ఉచుక్కు వి. (అనాదరమును విషాదమునుసూచించు) ధ్వన్యనుకరణము.

సీ. తనవిలాసముఁ గనుంగొని నీటు పెట్టెడుసూ
నాస్త్రురతియు నుచుక్కురనఁగ. దశా. 1 57.

ఉ....వాఁ,డాపుఁబోఁడిఁ జూచి విరహాతురుఁ
డైతన సర్వశక్తులుం, జూపియు దాని
గర్వము నుచుక్కులు గాంచి రిరంస మించఁ
గన్. శుక. 3. 166. రా. వి. 1. 76.

జ. ఉచుకరించు, ఉచుకరింపు.

ఉచ్చె వి. (క. ఉచ్చె.) మూత్రము.

ఉచ్చపోయు – మూత్రవిసర్జనము చేయు.

జ. ఉచ్చగిత్త, ఉచ్చబుడ్డ, ఉచ్చమల్లి.

ఉచ్చండము సం. విణ. (అ. ఆ. అ.) 1. మిక్కిలి యుగ్రమైనది. 2. ఆగ్రహము కలది, అతి కోపము గలది. 3. వడి గలది. 4. మిక్కిలి వేఁడిది.

ఉచ్చంద్రము సం. వి. అ. పుం. రాత్రియొక్క చివరిభాగము, అపరరాత్రము.

ఉచ్చక్షువు సం. విణ. (స.) 1- పైకెత్తినకన్నులు గలది – పైకిఁ జూచునది. 2. పెఱుకఁబడిన కన్నులు గలది; గ్రుడ్డిది.

ఉచ్చెగిత్త వి. (√ఉచ్చె) ఆవులమూత్రమును ఆఘ్రాణించును వానిని వెంబడించుగిత్త; స్త్రీలోలుఁడు.

ఉచ్చట సం. వి. ఆ. స్త్రీ. 1. దంభము. 2. చర్య. 3. ఒకదినుసువెల్లుల్లి (వృ. వి.) 4. గురివెంద (వృ. వి.) 5. చూడాల, వట్రువముస్తె (వృ. వి.) 6. భూమ్యామలకి, నేలయుసిరిక (వృ. వి.) 7. నాగరముస్త; భద్రముస్త (వృ. వి.).

ఉచ్చతరువు సం. వి. ఉ. పుం. 1. పొడుగైనచెట్టు. 2. కొబ్బరిచెట్టు, నారికేళము (వృ. వి.).

ఉచ్చతాళము సం. వి. అ. పుం. 1. గట్టిగాఁగొట్టు చప్పటలు. 2. పానగోష్ఠి, కల్లుపాక. 3. పొడుగైనతాటిచెట్టు.

ఉచ్చనీచము సం. విణ. (అ. ఆ. అ.) 1. నిమ్నోన్నతము, మెరకపల్లములుగా నున్నది. 2. గొప్పవి కొలఁదివి కలిసియున్నది.

ఉచ్చెబుడ్డ వి. (√ఉచ్చె) 1. మూత్రకోశము. 2. ప్రసవకాలమునందు శిశువుతో వచ్చునీరుతిత్తి. (చి. ని.)

ఉచ్చెమల్లి వి. (ఉచ్చె+మల్లి – క. ఉచ్చెమల్లి) ఎఱ్ఱరాసియాఁడుది, రోఁత పుట్టించుస్త్రీ; నగ్నిక.

గీ. బేరజపుగట్టిజంత పాడూరిసంత, చలము
సాధించుదిట్ట రోసాలపుట్ట, లోకముల కెల్ల
మూచి యల్లుంద్రబూచి, యెంచఁ గల
యుచ్చమల్లి యయ్యింతితల్లి. శుక. 3.18.

సీ. ఇచ్చగొండుల కిచ్చి యుచ్చమల్లుల కిచ్చి
వారక యుబ్బించువారి కిచ్చి. విక్ర. 7.124.

వ. హృషీకేశుండు సమయుంపం దలంచి వెంటం దగులునవసరంబునం గోటవి యనునొకయుచ్చమల్లి వచ్చి యడ్డపడిన నానగ్నికం జూచి నారాయణుండు మాఱుమొగంబు వెట్టి. ఉ. హరి. 6. 182.

ద్వి. బద్దపిక్కలు నంటబలిసినతొడలు, మొద్దుఁ
బాదంబులు ముడిగినవ్రేళ్లు, గఱుకు నల్లని
యేను గలిగి దయ్యంబు, మఱపింపఁ దగు
నుచ్చమల్లిచందమునఁ, గనుఁగొన రోఁతైన
కాలకౌశికుని, వనిత...ద్వి. హరిశ్చ. ఉత్త.
1092.

ఉచ్చము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఉన్నతము, ఎత్తైనది. (ఉదా: ఉచ్చతటి) 2. ఉత్కృష్టము, గొప్పది. (ఉదా: ఉచ్చకులము) 3. మిక్కుటము, పెద్దది. (ఉదా: ఉచ్చభాషణము, ఉచ్చస్వరము, మొ.) వి. అ. పుం. 1. (జ్యోతి) గ్రహములగతికిఁ గారణమై గ్రహకక్షాశిఖరమున నుండుజీవభేదము. 2. (జ్యోతి) రాశిచక్రమందు ఆయాగ్రహమున కేర్పడినస్థానవిశేషము. (వ్యతి–నీచము).

ఉచ్చయము సం. వి. అ. పుం. 1. సమూహము. 2. పువ్వులు మొదలగువానిని కోయుట. 3. నీవిబంధము, పోఁకముడి. 4. పఱికూర్చిననివ్వరిధాన్యము. 5. అతిశయము, పెంపు. (ఉచ్చయాపచయౌ. హితో. 3. 133).

ఉచ్చరణము సం. వి. అ. న. 1. మీఁదికిఁ బోవుట, ఊర్ధ్వగమనము. 2. వెలికిఁబోవుట, బహిర్గమనము. 3. ఉచ్చరించుట, నోటఁ బలుకుట.

ఉచ్చరించు సం. స. క్రి. వాక్రుచ్చు, పలుకు, చెప్పు.

సీ. ఉచ్చరించితివి విద్వచ్చయంబు నుతింపఁ
జాటు ప్రబంధముల్ శతకములును. చంద్ర.
వి. 1. 14

ఉచ్చరితము సం. విణ. (అ. ఆ. అ.) 1. మీఁది కెగసినది, పుటమెగసినది. 2. వెలుపలికి పోయినది, బహిర్గతము. 3. ఉచ్చరింపఁబడినది. వి. అ. న. పురీషము, మలము.

ఉచ్చరియించే సం — ఉచ్చరించే.

క. అచ్చట మూన్నాళ్లెవ్వరు, వచ్చి కృతస్నాను లగుచు వనమాలిజపం, బుచ్చరియింతురు వారు వి, యచ్చరు లరుదందఁ గనుదు రచ్యుతు సందున్. శ్రీరం. మా. 2. 10.

ఉచ్చలత్ సం. (శతృ) మీఁది కెగయుచున్న, పైకి వెడలుచున్న.

ఉచ్చలనము సం. వి. అ. న. 1. కదలుట. 2. వెడలుట, పయనమగుట.

ఉచ్చలము సం. విణ. (అ. ఆ. అ.) చలస్వభావము కలది. వి. అ. న. మనస్సు.

ఉచ్చలితము సం. విణ. (అ. ఆ. అ.) 1. బయలుదేఱినది. 2. పై కెగసినది. 3. చెరుగఁబడినది. (ధాన్యము).

ఉచ్చాటనము సం. వి. అ. న. 1. ఉత్పాటనము, పెల్లగించుట. 2. స్వస్థానమునుండి లేవఁగొట్టుట. 3. పిశాచాదులను విడిపించుట.

ఉచ్చాటము సం. వి. అ. పుం — ఉచ్చాటనము.

ఉచ్చారకుఁడు సం. విణ. (అ. ఇకా. అ.) ఉచ్చరించువాఁడు.

ఉచ్చారణము సం. వి. అ. న. ఉచ్చరించుట, పలుకుట.

ఉచ్చారణీయము సం — ఉచ్చార్యము.

ఉచ్చారము సం. వి. అ. పుం. 1. ఉచ్చరించుట, పలుకుట. 2. పురీషము, మలము. మను. 4. 50.

ఉచ్చారితము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఉచ్చరింపఁబడినది. 2. పురీషము విడిచినది (జంతువు).

ఉచ్చార్యము సం. విణ. (అ. ఆ. అ.) ఉచ్చరింపఁదగినది.

ఉచ్చావచము సం. విణ. (అ. ఆ. అ.) — ఉచ్చనీచము.

ఉచ్చి వి. (సం. ఉచ్చైః. క. త. ఉచ్చి.) బ్రహ్మరంధ్రము, నడితల, నోడు.

సీ. బ్రహ్మరంధ్రాభిధ పరఁగు నుచ్చన... ఆం. భా. 2. 145.

ఉచ్చింగటుఁడు సం. వి. అ. పుం. కోపస్వభావము గల మనుష్యుఁడు.

ఉచ్చింత — ఉచింత. వి. అలర్కము, ఉస్తై(వృ.వి.)

సీ. చెవుల కీతెల్లయుచ్చింతకాయ లెంతేసి పారుటాకులది కుప్పస మిదప్ప. యయా. 1. 120.

వ. ఉచ్చింతపువ్వులలో నికేసరంబులక్రియ భాసురం బగుపలువరుసయు. భోజరా. 4. 19.

ఉచ్చిత్రము సం. విణ. (అ. ఆ. అ.) పైని చిత్తరువులు కలది (వస్త్రాది).

శ్లో. ...ఉచ్చిత్రచీనాంశుక, ప్రస్తారస్థగితాః. మాలతీ, 6. 5.

ఉచ్చు¹ వి. వాగుర, పక్షి లోనగువానిని బట్టుటకుఁ బెట్టు ఉరి.

సీ.... ఉచ్చు నా నురి యన నొప్పుచుండుఁ, బక్షిబంధనసంజ్ఞ ... ఆం. భా. 2. 293.

గీ. పెంపుడిఱ్ఱులఁ గినుకను బెనఁచిపోయి, కొమ్ము నుచ్చులఁ దగిలించుకొన్న నరిగి, రాజు చూడంగఁ జెప్పంగ రానికడిమి, నీఁటియలఁ గ్రుమ్మినొంచిరి లేటిమగల. యయా. 2. 17.

ఉచ్చు² (దీనికిఁ దఱచు 'పోవు' మున్నగుగమనార్థక ధాతువు లనుప్రయుక్తము లగును.) అ. క్రి. (క. ఉచ్చు, ఉర్చు.) 1. ఉద్గతమగు, పైకివచ్చు; అంకురించు.

గీ..... కుంభజుండు కోపించి దొడ్డ, నారసంబేయ నమ్మత్స్యనాథుతనయు, నురము వడిఁగాఁడి వీఁపున నుచ్చిపోయె. భార. భీష్మ. 3. 19.

మ. ...హరి శ్రీపాదతలంబు దూఱఁ గొని యయ్యస్త్రంబు మీఁగాల ని, ష్ఠుం వేగంబున నుచ్చిపోయె వెస వాఁడుం జేరెఁ గైకొంట కున్. భార. మౌ. 83.

సీ. అన్నంబు కడుపులో నఱుగకుండినయప్పుడుడివోక పుల్త్రేన్పు లుచ్చునపుడు. శివధ. 6 26.

శా. ఆ సర్వేశ్వరు విశ్వరూపమున కత్యాశ్చర్యుఁడై హర్షబాష్పాసారంబుల మేనిపైఁ బులకసస్యం బుచ్చి వర్తింపుచుం, గాసారప్రభవాసవాత్మజుఁడు.... వరాహ. 9. 109.

2. ఛేదిల్లు, చీలు.

మ.... మాయల్ వన్ను నేర్పెంకఁ జెల్లదు సూనీ కని యాసుయోధనునియుల్లం బుచ్చిపో నాడుమీ. భార. ఉద్యో. 3. 97.

స. క్రి. ఛేదించు, చీల్చు.

గీ. గొరక మే నుచ్చి ధరఁ గాఁడ శిరము విసరె,
తే దస్పృశ్యాన మనుచుఁ దెల్పెదుననంగ.
మనుచ. 4. 47.

వ. అవ్వీరవరునారాచాదినానావిధవిశిఖవ్రాతంబులు హేతిసంఘట్టనంబున మండుచుఁ గఱుల నుచ్చిపోవుచుఁ దేరుల విఱుచుచు ... భార. ద్రో. 2. 18.

చ. ఎలనగ వంకురింప మొగ మెత్తి కనుంగొన
రాదొ మేనఁ గ్రొం,బులక లెసంగఁ జై
నొంగి పొంకపుఁజన్మొన లుచ్చిపాఱఁ గౌఁ,
గిలి దయసేయరాదొ. సమీర. 2.226.(ఇట
'ఉరమును'అధ్యాహార్యము)ఉ. రా. 4.315.

ఉచ్చుచ్చిరే వి. కుక్కను బిలుచుట యందలి శబ్దమునకు అనుకరణము.

ద్వి. ఉచ్చుచ్చిరే శంకరోచ్ఛిష్టభోగి,యనియిటు
తెలుఁగించునమ్మాత్ర లోన. బస. పు. 212పా.
110 పం.

ద్వి. ఉచ్చుచ్చిరే యని యొగిఁ జిట్టమిడిచి. బస.
పు. 243 పా. 946 పం.

ఉచ్చూడ(ల)ము నం. వి. అ. పుం. 1. ధ్వజపటము, జెండాగుడ్డ. 2. జెండాకు ఊర్ధ్వముఖముగాఁ గట్టినకుచ్చు.

ఉచ్చైర్ఘుష్టము నం. వి. అ. న. 1. పెద్దకలకలము, కోలాహలము. 2. బిగ్గరగా చాటుట.

ఉచ్చైశ్శ్రవము నం. విశే. (స్.) 1. నిక్కినచెవులు గలది. 2-గట్టిగామాటాడినఁ గాని వినలేనిది-చెవిటిది. వి. స్. పుం. ఇంద్రునిగుఱ్ఱము.

ఉచ్చైస్తమము నం. విశే (అ. అ. అ.) 1.మిక్కిలి యెత్తైనది. 2. మిక్కిలి గొప్పది.

ఉచ్చైస్తరము నం. విశే. (అ. అ. అ.) 1. ఎక్కువ యెత్తైనది. 2. ఎక్కువ గొప్పది.

ఉచ్చైస్స్వరము నం. విశే. (అ. అ. అ.) పెద్దకంఠధ్వని గలది. వి. అ. పుం. పెద్దకంఠధ్వని.

ఉచ్ఛన్నము నం. విశే. (అ. అ. అ.) అచ్ఛన్నము, మఱుఁగుపడినది.

ఉచ్ఛలనము నం. వి. అ. న – ఉచ్చలనము.

ఉచ్ఛలము నం. విశే. (అ. అ. అ.) 1. పైకెగయునది. 2. మట్టుమీఱి పైని వ్యాపించునది. 3. తేలియాడునది.

ఉచ్ఛలితము నం. విశే. (అ. అ. అ.) – ఉచ్చలితము.

ఉచ్ఛాదనము నం. వి. అ. న. 1. అచ్ఛాదనము, కప్పుట. 2. గంధద్రవ్యములు దేహమునకు అలఁదుట. (శ్లో. స్నాపనోచ్ఛాదనేన. రామా).

ఉచ్ఛాసనుఁడు నం విశే. (అ. అ. అ.) శాసనము నతిక్రమించినవాఁడు, అవిధేయుఁడు.

ఉచ్ఛాస్త్రము నం. విశే. (అ. అ. అ.) శాస్త్రము నతిక్రమించినది; శాస్త్రవిరుద్ధమైనది.

ఉచ్ఛింఘనము నం. వి. అ. న. చీఁదుట.

ఉచ్ఛిఖము నం. విశే. (అ. అ. అ.) 1. ఎత్తైనశిఖ కలది. 2. ఎత్తైనశిఖరము గలది. 3. పైకి ఎగయు జ్వాలలు కలది, జ్వలించునది (అగ్ని).

ఉచ్ఛిత్తి నం. వి. ఇ. స్త్రీ. 1. త్రుంచుట. 2. వ్రేళ్లతోఁ బెకలించుట; నిర్మూలము సేయుట. 3. నశింపఁ జేయుట.

ఉచ్ఛిన్నము నం. విశే. (అ. అ. అ.) 1.విదళితము, చీల్పఁబడినది. 2. త్రుంపఁబడినది. 3. సమూలముగా నాశనము చేయఁబడనది. నిర్మూలింపఁబడినది.

ఉచ్ఛిరస్కుఁడు నం. విశే. (అ. అ. అ.) - ఉచ్ఛిరుఁడు.

ఉచ్ఛిరుఁడు(రసుఁడు) నం. విశే. (స్.) 1. పైకెత్తుకొనిన శిరస్సు గలవాఁడు. 2. పొడుగైన వాఁడు. 3. మహిమగలవాఁడు, గొప్పవాఁడు.

ఉచ్ఛిష్టచాండాలిని నం. వి. ఈ. స్త్రీ. (తంత్ర) మాతంగిదేవియొక్క మూర్తిభేదము.

ఉచ్ఛిష్టము నం. విశే. (అ. అ. అ.) భుజింపఁగా మిగిలినది, ఎంగిలిది. 2. పూర్వ ముపయోగించినది, ప్రాఁతపడ్డది. (ఉదా: ఉచ్ఛిష్టకల్పన) వి. అ. న. తేనె, మధువు.

ఉచ్ఛిష్టమోదనము నం. వి. అ. న. సిక్థకము, మైనము.

ఉచ్ఛిష్టుఁడు నం. విశే. (అ. అ. అ.) అన్నము భుజించినపిదప ప్రక్షాళనాది శుద్ధి చేసికొనని వాఁడు. శ్లో న చోచ్ఛిష్టః క్వచిద్వ్రజేత్. మను. 2. 56.

ఉచ్ఛీర్షకము నం. విశే. (అ. ర్షికా. అ.) తలపైకెత్తుకొన్నది. వి. అ. న. 1. తలగడ. 2. శిరఃప్రదేశము. మను. 3. 89.

ఉచ్ఛుష్కము సం. విణ. (అ. ఆ. అ.) ఎండినది; ఇంకినది.

ఉచ్ఛూనము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఉబ్బినది, వాఁచినది. 2. బలిసినది. 3. ఎత్తైనది. వి. అ. న. 1. బలుపు. 2. పొంగుట; వాఁచుట. 3.ఉన్నతి. ఎత్తు.

ఉచ్ఛృంఖలము సం. విణ. (అ. ఆ. అ.) 1. బంధనరహితము, కట్టు లేనిది. 2. నిరంకుశము, స్వేచ్ఛగా వర్తించునది; పద్ధతి గాని క్రమము గాని లేనిది.

ఉచ్ఛేత్త సం. విణ. (ఋ. త్రి. ఋ.) 1. తుంచువాఁడు. 2. చీల్చువాఁడు. 3 సమూలముగా నాశనము చేయువాఁడు.

ఉచ్ఛేదనము సం. వి. అ. న. – ఉచ్ఛేదము.

ఉచ్ఛేధనీయము సం – ఉచ్ఛేద్యము.

ఉచ్ఛేదము సం. వి. అ. పుం. 1. ఛేదించుట, త్రుంచుట. 2. సమూలముగా నాశనముచేయుట. 3. మొదలంట పెల్లగించుట.

ఉచ్ఛేది సం. విణ. (న్. నీ. న్.) 1. త్రుంచువాఁడు. 2. సమూలముగా నాశము సేయువాఁడు.

ఉచ్ఛేదించు సం. స. క్రి. 1. త్రుంచు. 2.పోఁగొట్టు, నశింపఁజేయు.

మ. చిగురాకుల్ దమకంటి దోషముల నుచ్ఛేదిం
పఁగాఁ జాల మెం,డుగతిన్ వ్రాలి...చిత్రభా.
2. 100.

(ఉచ్ఛేదకుఁడు మొదలగునవి ఛేదకుఁడు మొదలగు వానివలె గ్రహించునది.

ఉచ్ఛేద్యము సం. విణ. (అ. ఆ. అ.) 1. త్రుంపఁదగినది. 2. నశింపఁజేయఁ దగినది.

ఉచ్ఛేషణము సం వి. అ. న. ఉచ్ఛిష్టపదార్థము, ఎంగిలి.

ఉచ్ఛేషణము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఎండించునది; ఇంకించునది. 2. తపింపఁజేయునది. వి. అ. న. 1. ఎండుట; ఇంకుట. 2. తపించుట.3. ఎండించుట; ఇంకించుట. 4. తపింపఁజేయుట.

ఉచ్ఛ్రయణము సం. వి. అ. న. 1. ఎత్తు. 2. గొప్పతనము.

ఉచ్ఛ్రయము సం. వి. అ. పుం. 1. ఎత్తు. 2. గొప్పతనము. 4. (గ్రహాదులు) ఉదయించుట. 4. అతిశయము, పెంపు.

ఉచ్ఛ్రయి సం – ఉచ్ఛ్రాయి.

ఉచ్ఛ్రాయము సం – ఉచ్ఛ్రయము.

ఉచ్ఛ్రాయి సం. విణ. (న్. నీ. న్.) 1. పొడుగైనది. 2. గొప్పది.

ఉచ్ఛ్రావణము సం. వి. అ. న. గట్టిగా వినిపించుట, గట్టిగాఁ జెప్పుట.

ఉచ్ఛ్రితము సం. విణ. (అ. ఆ. అ.) 1. పయికెత్తఁబడినది. 2. ఉన్నతము, మీఁదికిఁ బోయినది. 3. గొప్పది. 4. పుట్టినది. 5. పెరిఁగినది.

ఉచ్ఛ్రితి సం. వి. ఇ. స్త్రీ. – ఉచ్ఛ్రయము.

ఉచ్ఛ్వసనము సం. వి. అ. న. 1. ఊర్చుట, ఊపిరి విడుచుట. 2. ఊపిరి లోనికిఁ గొనుట. 3. సడలుట, వదులగుట. (నీవీబంధోచ్ఛ్వసనమ్' మాలతీ. 2. 5.)

(ఉచ్ఛ్వసిత, మొ. రూపములు శ్వసిత, మొ. వానివలె గ్రహించునది.

ఉచ్ఛ్వసితము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఊపిరి లోనికిఁ గొనినది. 2 ఊర్చినది, ఊపిరి విడిచినది. 3. వికసించినది, విరిసినది. 4. సంతోషించినది. 5. ఆశాయుక్తము.

శ్లో ధర్మేణాపి పదం శర్వే కారితే పార్వతీం
ప్రతి. పూర్వాపరాధభీతస్య కామస్యోచ్ఛ్వ
సితం మనః. సం. కు. సం 6. 14.

6. ఊఱటనొందినది, ఓదార్పఁబడినది. 7. చెదరినది.

శ్లో. ఇదముచ్ఛ్వసితాలకం ముఖం. సం. రఘు.
8. 55.

వి. అ. న. 1. ఊపిరి. 2. ఊపిరి విడుచుట. 3. నిట్టూర్పు విడుచుట. 4. ప్రాణము. 5. వదులగుట. 6. వికసించుట.

ఉచ్ఛ్వాసము సం. వి. అ. పుం. 1. అంతర్ముఖశ్వాసము, ఊర్పు లోపలికిఁ గొనుట; లోపలికిఁ బీల్చుగాలి. 2. బహిర్ముఖశ్వాసము, ఊర్పు వెలికిఁ బుచ్చుట; పైకి విడిచినయూపిరి. 'ముఖోచ్ఛ్వాసగంధం' విక్రమో. 4. 22.

శ్లో. ఉష్ణోచ్ఛ్వాసం సమధికతరోచ్ఛ్వాసినా దూరవర్తి. మేఘ. 2. 39.

3. నిట్టూర్పు. 4. ప్రాణము, జీవనము. 5. ఊఱట. 6. పరిచ్ఛేదము, గ్రంథభాగము.

ఉచ్ఛ్వాసి సం. విణ. (న్. సీ. న్.) 1. ఊపిరి లోపలికిఁ గొనువాఁడు. 2. ఊపిరి పైకి విడుచువాఁడు. ఊర్ధ్వశ్వాసము గలవాఁడు, చాపునకు సిద్ధముగా నున్నవాఁడు. 4. నిట్టూర్పు విడుచువాఁడు. 5. వెలికిఁబోయినది. సం.కు.సం.7.82

ఉజ్జగించు స. క్రి. (√ఉజ్జనము) ఉజ్జగిల్లఁజేయు. 1. విడుచు, విసర్జించు, త్యజించు.

గీ. లజ్జ పాటించి మదివెఱ యుజ్జగించి, రయము మెఱయ నప్పాంచాలరాజసుతుఁడు. భార. శల్య. 1. 320.

ఉ. ఆమహనీయచాపమున నర్జునుదర్ప మడంచి నేఁడు సంగ్రామము నుజ్జగించెర నకంటకసుస్థితి గల్గ మేటినై. భార. కర్ణ. 1. 234. (సమాప్తి నొందును గనుక విడుతు నని భావము.)

2. పోఁగొట్టు.

సీ. వేరు వెల్లఁకి కాయ గూర పండనికోర కుదరాగ్ని గాడ్పుచే నుజ్జగించు. పాండు. 2.29,

3. త్రోసివేయు, నిరసించు.

క. కమలముల నుజ్జగించుం, గుముదంబుల బుజ్జగించుఁ గోమచూపులు పున్నమచందమామ వెలుఁగుల, కోమ రంతయుఁ బుణికిపుచ్చు కొనఁబోలుఁ జుమీ. విజ. వి. 1. 133. (ఇట ఔపమ్యద్యోతకము.)

ఉజ్జగింపు వి. (√ఉజ్జగించు.) విసర్జనము, విడుపు.

సీ. ఉజ్జన మనఁగను నుజ్జగింపనఁగను విడియన విడుపన విడుదల యన. ఆం. భా. 2. 178.

ఉజ్జగిల్లు(లు) అ. క్రి. (√ఉజ్జనము.) తొలఁగు, పోవు.

సీ. గంజాయి దినఁగ నుత్కంఠచేసిననాఁడలజ్జాభిమానంబు లుజ్జగిల్లె. శివరా. 3. 62.

ఉ... ద్వాపర ముజ్జగిల్లుతఱి... పాండు. 3.186.

ఉ... చం, చజ్జరకాహళకంచుకముదాయమడుంగుల నొత్తెఁ జెమ్మనీ, రుజ్జగిలఁగా. ముమచ. 5. 57.

ఉజ్జనచే(సే)యు స. క్రి (ఉజ్జనము+చేయు.) విడుచు.

సీ. సంధ్యాభివందనశ్రద్ధ యుజ్జనసేయు గీతవాద్యవినోదకేళిం దగులు. కాశీ. 4. 81.

ఉజ్జనము వి. (సం. ఉజ్ఝనమ్.) త్యజించుట, విడుచుట.

సీ ఉజ్జన మనఁగను నుజ్జగింపనఁగను విడియన విడుపన విడుదల యన. ఆం. భా. 2. 178.

గీ. అనిన నాసకారంబు నుజ్జనమొనర్చి, యక్కుమారుఁడు 'నేమిరా' యనుచు నుండె. విక్ర. 3. 112. (ఉజ్జనమొనర్చి–ఉజ్జగించి)

జ: ఉజ్జగించు, ఉజ్జగింపు, ఉజ్జగిల్లు, ఉజ్జనచేయు.

ఉజ్జని–ఉజ్జేని. వి. (సం. ఉజ్జయినీ. ప్రా, ఉజ్జనీ.) ఉజ్జయిని.

గీ.... వీఁ డెలునుజ్జనివీటియందు. నైష. 5. 83.

మ.... తానేఁగె నుజ్జనికిన్ సమ్మతిఁ బాదుకంబు వలనన్ సంతోషితస్వాంతుఁ. ద్వై. విక్ర, 3. 48.

ఉజ్జయిని సం. వి. ఇ. స్త్రీ. ఒకనగరము, అవంతి. (ఇది మాళవదేశమందలిది. విక్రమాదిత్యుని రాజధాని. మోక్షదాయక సప్తనగరములలో నొకటి. వాచస్పత్యాదినిఘంటువులలో 'ఉజ్జయిని' అను రూపముగూడఁగలదు.)

ఉజ్జాయించు స. క్రి. (ఊహించు. (శ. ర. చి. ని.) జ: ఉజ్జాయింపు.

ఉజ్జాయింపు వి. (√ఉజ్జాయించు) ఊహ. (గ్రా.)

ఉజ్జాసనము సం. వి. అ. న. వధము, చంపుట.

ఉజ్జి–ఉద్ది. (గ్రా. చి. ని.–'ఉజ్జీ'అనివాడుక.)

ఉజ్జిఘ్రము సం. విణ. (అ. ఆ. అ.) వాసనచూచునది.

ఉజ్జీవకుఁడు సం. విణ. (అ. విశా. అ.) 1. జీవింపఁజేయువాఁడు. 2. జీవించువాఁడు.

ఉజ్జీవనము సం. వి. అ. న. 1. బ్రతుకుట. 2. బ్రతికించుట.

ఉజ్జీవి సం. విణ. (న్. సీ. న్.)–ఉజ్జీవకుఁడు.

ఉజ్జీవించు సం. అ. క్రి. బ్రతుకు.

వ. గుజ్జుతేమావులపజ్జల నుజ్జీవించు గొజ్జంగయీరంబుల నంటుగోరంటలతో... ఉ. రా. 6. 24,

('ఉజ్జీవత్' మొదలగురూపములు 'జీవత్' మొదలగు వానివలె గ్రహించునది.)

ఉజ్జీవకల్లు వి. (క. ఉజ్జుకల్లు.) గోడలు మొదలగు వానిని నునుపుచేయుటకు రాచురాయి–బ్రౌ. (ఇది అగ్నిపర్వతములనుండి వెడలఁగ్రక్కఁబడును)

ఉజ్జృంభ సం. వి. ఆ. స్త్రీ. 1. ఆవులించుట; ఆవులింత. 2. వికసించుట. 3. అతిశయము.

ఉజ్జృంభణము సం. వి. అ. న.–ఉజ్జృంభ.

ఉజ్జృంభము సం. విణ. (అ. ఆ. అ.) 1. వికసించినది. 2. ఆవులించినది. 3. విజృంభించినది. వి. అ. పుం. 1. వికాసము, విరియుట. 2. బీఁటలువాఱుట, బ్రద్దలువాఱుట. 3. ఆవులింత. 4. విజృంభణము

ఉజ్జృంభించు సం. అ. క్రి. విజృంభించు, చెలరేఁగు.

శా. ...నీబాహాప్రతాపంబు ని,స్సీమంబై నొక
కొంతనే పిచట నుజ్జృంభింపరాఁజేయుమా.
హరి. 7. 63.

('ఉజ్జృంభకుఁడు' మొదలగునవి 'జృంభకుఁడు' మొదలగువానివలె గ్రహించునది.)

ఉజ్జృంభితము సం. విణ. (అ. ఆ. అ) 1. వికసించినది, విరిసినది. 2. విజృంభించినది. వి. అ. న. 1. ఆవులింత. 2. చేష్ట.

ఉజ్జైని–ఉజ్జేని.

ఉ, ... ఉ,జ్జైనికిఁ జేరఁ బోవుటయుఁ జెప్పి ...
దశకు. 3. 59.

ఉజ్జ్వలనము సం. వి. అ. న. 1. ప్రకాశించుట. 2. జ్వలించుట, మండుట.

ఉజ్జ్వలము సం. విణ. (అ. ఆ. అ.) 1. జ్వలించునది; ప్రకాశించునది. 2. వికాసి, విరియునది. 3. ఉచ్ఛృంఖలము, అడ్డులేనిది. (శ్లో: స్వాతంత్ర్య ముజ్జ్వలమవాప కరేణురాజః. శిశు. 5. 48.) 4. సహితము, కూడినది. (శ్లో: హింగూజ్జ్వలా జీరకభద్రముస్తా వచాయాగ్రంథిస్సగుడా చ శుంఠీ. మృచ్ఛ. 8. 13. ప్రాకృతచ్ఛాయ.) వి. అ. పుం. శృంగారరసము, న. బంగారు. ('ఉజ్జ్వలత్, ఉజ్జ్వాలకుఁడు' మొదలగునవి 'జ్వలత్, జ్వాలకుఁడు' మొదలగువానివలె గ్రహించునది.)

ఉజ్జ్వలితము సం. విణ. (అ. ఆ. అ.) 1. జ్వలించినది. 2. ప్రకాశించినది. 3. జ్వలింపఁజేయఁబడినది. 5. ప్రకాశింపఁజేయఁబడినది.

ఉజ్ఝకుఁడు సం. విణ. (అ. జ్ఝికా. అ.) విడుచువాఁడు.

ఉజ్ఝత్ సం. శత్ర. విడుచుచున్న.

ఉజ్ఝనము సం. వి. అ. న. విడుపు.

ఉజ్ఝనీయము సం – ఉజ్ఝితవ్యము.

ఉజ్ఝము సం. విణ. (అ. ఈ. అ.) విడుచునది, త్యజించునది. (సమాసాంతమునందే యుండును ఉదా: కర్మోజ్ఝుఁడు – కర్మమును విడిచినవాఁడు.)

ఉజ్ఝి సం. విణ. (న్. నీ. న్.) – ఉజ్ఝకుఁడు. (సమాసాంతమందే యుండును, ఉదా: కర్మోజ్ఝి, సముజ్ఝి.)

ఉజ్ఝిత సం. విణ. (ఋ. త్రీ. ఋ.) విడుచువాఁడు.

ఉజ్ఝితము సం. విణ. (అ. ఆ. అ.) విడువఁబడినది.

ఉజ్ఝితవ్యము సం. విణ. (అ. ఆ. అ.) విడువఁ దగినది.

ఉజ్ఝ్యమానము సం. విణ. (అ. ఆ. అ) విడువఁబడుచున్నది.

ఉజ్ఝ్యము సం – ఉజ్ఝితవ్యము.

ఉటంకము వి. సంగ్రహము (బ్రౌ).

ఖ. ఉటంకించు.

ఉటంకి – ఉటంకు. విణ. నీచుఁడు, హీనుఁడు. ('చౌరవ గలవాఁడు' అని. శ. ర.

ఉ. ఓరియుంటకి యీవికసితోత్పలగంధిని మారు
నింటిసింగారపుఁబూజవారువముఁ గారు
మెఱుంగులలోని తేట నా, కూరిమిపట్టి నిట్టి
నసగూఁటితనంబున బేలువెట్టి తా, కార
గణింప నన్ను వినవా మఱి యుప్పరిలోని
తక్కరిన్. విప్ర. 4. 25.

ఉటంకించు స. క్రి. (√ఉటంకము) సంగ్రహముగా చెప్పు; చెప్పు. (బ్రౌ. చిన్నయసూరిధాతుమాల).

ఉటంకు – ఉటంకి.

సీ. పేరుకోఁ దగినట్టి యూర లేని యుటంకు
పరుల బుద్ధులకుఁ జొప్పడనిమంకు. గీ ...
ఎంచఁ గల యుచ్చమల్లి యయ్యింతితల్లి.
శుక. 3, 13.

ఉ. నింగిఁ బొరలెక వేరజ మునింగి సిరంగని సేవ చేసి యా,పొంగలిముద్ద మ్రింగి విధుపుష్కరిణీజల మాని మానితో,త్తుంగతరోత్తమోప వనిఁ దూఱి సిరంగములోన నున్నవాఁ, డుంగమనా యుటంకు టకటోంకుపురంబుల కాఁపురంబులన్. పాంచాలీ. 1. 21.

ఉటజము సం. వి. అ. పుం. న (పూరితోఁ గాని ఆకులతోఁ గాని కట్టినది.) ఆకుటిల్లు, పర్ణశాల.

ఉటము సం. వి. అ. న. 1. ఆకు. 2. గడ్డి.

ఉట్టంకించు సం. స. క్రి. స్తుతించు పొగడు.

క. పంకజగర్భుండైనను, శంకామతి నుండుఁ బొగడఁజాలక నే ను,ట్టంకింపఁ గలనె సకలా,లంకారము తత్ప్రతాపలంక మహిమా. సీతావి. 1. 127.

ఉట్టాడు – ఊటాడు.

(త్వరపడు)

మ. బొమ లెక్కించిన విల్లు వంచు నునుఁజూపుల్ చంచలాచంచల, క్రమరేఖన్ నిగిడింప శాత విశిఖౌఘంబుల్ మెయి నిల్చు నె,య్యము నం బల్కఁగ నల్క మీఱి చటులజ్యాఘోషముం జేయు న,య్యుమప్రాపొంది రతీశ్వరుండు హరు బిట్టోడింప నుట్టాడుచున్. పాండు, 1. 189.

ఉట్టి వి. (క. ఉట్టి.) కుండలు మొదలగునవి వ్రేలాడఁ గట్టుట కల్లినచిక్కము, శిక్యము.

మత్త.... శా,నుట్టి యందక ఱోళ్లఁ బీఁటలు నొక్క ప్రోవిడి యెక్కి చే,వెట్టఁ జాలక కుండ క్రిందొక పెద్దతూఁ టొనరించి మీ,పట్టి మీఁగడ పాలుఁ జేరలఁ బట్టి త్రావెఁ దలోదరి. భాగ. 10 పూ. 310.

సా: కలిఁ బోయ నుట్లవంకఁ జూచుట – అన్నములో కలి పోసినను పెరుఁగుపోయు నను ఆశచే నుట్ల వంక చూచుట.

గీ. ఇంగితవిచార మాత్మలో నించు కయిన, నూహసేయక కలిఁ బోయ నుట్లవంకఁ,జూచుచుండెద రజ్ఞ శిరోమణియందు. యమలిం. 65.

సీ. భీష్మాదులెంతచెప్పిన నిచ్చగించెనే కాలికుఁ డగు శిశుపాలకుండు. గీ. కొట్టకుండఁగ ధూర్తుల వట్టి శాంతి, తాలి మేటిఁ దుంకలు తఱిమిరాఁగ, వోదిఁగి చూచెదు కలిఁ బోయ నుట్లదిక్కు. సిం. నారసిం. 39.

ఉట్టి కట్టుకొని వ్రేలాడెదవా – చావు లేక స్థిరముగా నుందువా.

ద్వి. వినుము హరిశ్చంద్రవిభుఁడు ..., పెట్టిన సత్యంబు నెఱపెద ననుచు, నుట్టిగట్టుక వ్రేలుచున్నాఁడు ద్వి. హరిశ్చ. ఉ. 1760.

(ఇట 'దృఢప్రతిజ్ఞుఁడై యున్నాఁ'డనిభావము)

జ. ఉట్టి చీల.

ఉట్టిచీల వి. (√ఉట్టి) సందులో చొప్పించి యవతలిమొదను వెడల్పుగాఁ గొట్టినచీల. (వ్రా).

ఉట్టిపడు అ. క్రి. (√ఉట్టు¹) 1. కాఱు, స్రవించు; పైకివచ్చు.

సీ. అత్యంతగాఢదంతాగ్రపీడనమునఁ దొట్ట వాతెఱ నెత్తు రుట్టిపడఁగ. నైష. 7. 46.

చ.... జీవకళ యుట్టిపడన్ శివ వ్రాసినట్టియా, చెలువున శాఖిముఖ్యము ఫలింపఁ దలంకెను దాను బోటియున్. ప్రభా. 1. 188.

సీ. బ్రహ్మతేజం బుట్టిపడు నెమ్మొగముశివి రాకాశశాంక గౌరవముఁ దెల్ప. పె. శకుం. 2. 53.

2. తలఁపనితలంపుగాఁ గలుగు,హఠాత్తుగాఁ గలుగు; కలుగు.

(రాజునకు కిరాతలక్షణము కలుగుట,)

సీ. మాణిక్యమకుటంబు మాటి మస్తమునందు బట్టి యీఁకల నెట్టె ముట్టిపడియె. ఘటికా. 1. 153.

క. పెట్టె వెనువెనుక కటు చని,యట్టిటు భయచపలచేష్టులై యరుగుచుఁ గ,న్పట్టెడి యా కాలురఁ గృప, యుట్టిపడఁగఁ జూచి నృపతి యొయ్యన నగుచున్. కళా. 6. 159.

3. శీఘ్రముగా వచ్చు. వెంటనేవచ్చు.

గీ. చట్టుపలఁ బుట్టులే గాడ్పుకొట్టువకును,.... కొట్టుకొట్టుచుఁదారక ల్పట్టు దుల్లఁ, బిట్ట దొర కాఱికట్టడ ఉట్టిపడియె. బహు. 3.3.

ఆ. అని ప్రయాణ మిటకు నవుడె యంతయు సమ,కూర్చి యతని వీడుకొంటి నమ్మ,కొని

ఫలించె నీదుకోరిక లని పొంగి, జాల యిటకు
నుట్టిపడితి నమ్మ. చమ. 3. 63.

ఉట్టిపడ్డట్టు — ఊడిపడ్డట్టు, హఠాత్తుగా.

గీ. ఉట్టిపడ్డట్టు యోగిని యోర్తు వచ్చి,శీల నా
రాజశేఖరు మ్రోల నిలిచి. రాజ. చ. 2.94.

ఉట్టు¹ అ. క్రి. (క. హుట్టు, పుట్టు.) 1. పుట్టు, కలుగు.

చ.అలమిననిద్రఁ జొక్కిచెడి యంతన మేల్కని
కాళికుండు పే,రెలుఁగున సారెకుం బిలువ
నించువెఱం బరకీయ గావునం, బలుకక
యుండె నందులకు భావమునం గన లుట్టి
మేలువాల్, కెళవులఁ బూని ముక్కు దటి
గెన్ రుధిరంబు బోరునన్. వేం. పంచ. 1.
276.

ఉ....మర్దలప్రముఖ తూర్యరవంబులు నిండ
నేర్పునన్, సుందరు లాటపాటల వినోదము
సూపిరి తీవు లుట్టఁగన్. ద్వా. 7. 23.

2. కాఱు, స్రవించు.

ఆ. ఆర్చి నెత్తురుట్ట నమ్మస్తకము పట్టి,కొని
యతం డుదాత్తఘోరభంగి. భార. ద్రో.
5. 205.

గీ. మొదలఁ నేనియ లుట్టునంభోరుహాక్షి,ముద్దు
పల్కులు శ్రుతిపుటంబుల భుజించి, పిదప
భుజియింపఁ దొడఁగిరి త్రిదశవరులు,దైత్యు
లును దథ్యమిథ్యాసుధారసములు. హర.
6. 121.

జ, ఉట్టిపడు.

ఉట్టు² వి. ఉప్పు పండఁ దగిననేల (బ్రౌ).

ఉత్రవడియము వి. ఒకవిధమగు వడియము.

క. గుడిమ్రింగెడువానికి లో,వడరెడువే ల్పుత్ర
వడియ మగుఁ గద తలఁపఁగ. అచ్చ. రా.
సుం. 155.

ద్వి. పతెంచితే నేమి యిప్పుడే జముని, వాలికి
నిమ నుత్రవడియం బొనర్తు.రం.రా.కిష్కిం.
211 పా 8 పం.

ఉట్లబొద్ది వి. ఒకానొకచెట్టు (శ. ర.).

ఉఠాజి విశే. గొప్పది. ఎత్తైనది. (శ. ర.)వి. పొడుగు. (చి. ని.)

ఉడాయించు హిం. అ. క్రి. పాఱిపోవు.

జ: ఉడాయింపు.

ఉడాయింపు వి. (√ఉడాయించు) 1. పాఱిపోవుట.
2. మల్లబంధవిశేషము.

వ....చొరవనేర్పులును నుడాయింపువితంబును
...మల్లపు. 3. 69.

ఉడికించు స. క్రి. (√ఉడుకు) ఉడుకునట్లుచేయు.

ఉడికిల్లు(లు) అ. క్రి. (√ఉడుకు.) ఉడుకు,తపించు. (చి. ని. శ. ర. బ్రౌ.)

ఉడిగపుఁగత్తె వి. (ఉడిగము+కత్తె-క.ఉఱగత్తె.) సేవకురాలు, దాసి.

గీ. అన్నగేంద్రునికిని గిరీటార్పణకరి, యైన
యుడిగంపుఁగత్తె మధ్యాహ్నలక్ష్మి. కళా.
5. 179.

ఉడిగము — ఊడిగము.

(సేవ, పరిచర్య.)

చ. పుడమి సమస్తవర్ణములపొత్తుల నిలుపు
దప్పి లంజెలై, పడిచి గడింతు రర్థములు
బ్రాహ్మణ భూవర వైశ్యజాతిచే, నుడిగము
గొంచు గర్వమున నుందురు శూద్రులు సత్య
శౌచముల్, పొడవడఁగుం గలిం బరిసిపోవు
మహత్త్వము దేవకోటికిన్.వరాహ.9.128.

సీ. పతి పిల్వఁబంచిన పని యేమి యని వచ్చి
చెప్పినయుడిగంబు సేయ వలయు. కాశీ.
2. 75.

ద్వి. ఓరి నాపంచినయుడిగ మేమైనఁ, గోరి
సేయుచు నొఱగొడ్డెంబు లేక, కొలిచెదవేని
యీగోఁచిబాఁపనికి,వలసినధన మంతవట్టును
నిచ్చి, బంటుగా నేలుదు .... ద్వి. హరిశ్చ.
ఉ. 1403.

(నమ్రత, అడఁకువ)

ఉ. కాలికిఁ గేలు సాఁచి యుడిగంబున మ్రొక్కు
ము రాచమిన్న యిల్లాలికి ... అచ్చ. రా.
యు. 469.

విశే. పరిచారకుఁడు, సేవకుడు.

సీ. ఉడిగము చాకిరి యూడిగం బనఁగను దాస
దాస్యములుగాఁ దనరుచుండు. ఆం. భా.
2. 288.

జ: ఉడిగపుఁగత్తె.

ఉడిగి(వి)ంచు — ఉడుచు, ఉడుపు¹. స. క్రి. (√ఉడుగు) — ఉడుగఁజేయు-

(మానిపించు, ఆఁపు.)

క. ఉడిగింతును సర్పయాగ మోడకుఁ డింకన్. భార. ఆది. 2. 221.

ఉ... మహోగ్రమున సర్పయాగ ముడివింపుము కావుము సర్పసంహతిన్. భార. ఆది. 2. 230.

(అణఁచు.)

ఉ.... వాని నెల్లఁ గ్రక్కించెద నీమదాంధ్య ముడిగించెద నిప్పుడ కాలుద్రోలి కేఁగించెద ... భార. ఆది. 6. 294.

సీ. దైత్యు లుద్దండించి దండశంకులశక్తు లిగిడించి రుడిగించె నింద్రసుతుఁడు. హరి. 7. 164.

ఉ. వింతయె కాముశక్తి యుడివింపఁగ శక్యమె యెట్టివారికిన్. భార. ఆది. 7. 58.

ఉడివుచ్చు స. క్రి. (√ ఉడివోవు.) ఉడివోవఁజేయు.

(భంగపఱచు, పోఁగొట్టు.)

గీ. మునుపటి పతివ్రతలు మహామూర్ఖచిత్తు, లైనదుర్జను లతిఘోరసూనసాయ, కాస్త్రజర్జరితాత్మలై యాసపడిన, మాన ముడివుచ్చుకొనిరఁటే మచ్చెకంటి. హంస. 1. 127.

ఉడివోవు అ. క్రి. (ఉడిగి+పోవు) ఉడిగిపోవు, విచ్ఛిన్నమగు; నశించు.

సీ. లేవయ్యె స్వాహాస్వధావషట్కారంబు లుడివోయెఁ ద్రేతాగ్నిహోత్రవిధులు. కాశీ. 1. 137.

సీ. అన్నంబు కడుపులో నఱుగకుండినయప్పు డుడివోక పులిత్రేన్పు లుచ్చునపుడు శివధ. 6. 26.

సీ. ఉడివోనిమిన్కు లీనెడుపేరు లిరుదెస నిరుదెసఁ గమలబంధురకరంబు. వసు. 1. 6.

ఉడుంబరము సం — ఉదుంబరము.

ఉడుఁగోఁత వి. (ఉడుగు+కోఁత)-పాదులు మొదలగువవి కాపు ఉడిగెడితఱిని కోసెడుకోఁత — చివరకోఁత.

ఉదా: మిరపచేను ఉడుఁగోఁతకు వచ్చినది.

(వ్యవ) ఉడుఁగోఁతపిందె — చివరకాపుపిందె, నిస్సారపుపిందె. ('ఉడుఁబోతుపిందె' అని. శ. ర.)

ఉడుక — ఉడుక్క.

చ. తొలకరిచూపు లింపొసఁగుధూమములై పయిఁ బర్వఁగంధరో,జ్జ్వల కల నిస్వనం బుడుకచాల్ రొదయై విన వేడ్కఁ దాఁపఁ బూ,విలు గలవేల్పురాసివము వేగమె మానికి రేఁచి మత్కుచా,చలయుగరంగవీథి ఘన సంభ్రమతన్ నటియింప నూన్పెదన్. చంద్రికా. 2. 47.

ఉడుకు(డుక్కు) అ. క్రి — తపించు — 1. కాఁగు, తప్తమగు.

సీ. కళపెళ నుడుకుచక్కనినూనియలు మీఁదఁ జిల్కఁ జెల్లునె మీకుఁ జెలియలార. నీలా. 3. 34.

క. అలజడిపడు చెలులం గని, పలవించుచుఁ గౌఁగిలించుపగిది ముఖములం, జిలజిల రసములు చిప్పిల, నలినాతులబాహువుల మృణాళము లుడుకున్. వరాహ. 4. 34.

సీ. ఉడికిన ట్లున్న పుష్పాడి మెట్టఁగాఁ బొక్కు నడుగుఁదమ్ములు కేల నలము కొనుచు. యయా. 5. 119.

వ. చిగురువాతెఱ తుకతుక నుడుక ... ఉ. రా. 6. 276.

2. పక్వమగు.

వ. చిచ్చు లాత్రంపులం దవిలించి చిముడ నుడికిన వెలువరించి యుప్పువెప్పునన్ గల యప్పిశితఖండంబులు ... మనుచ. 4. 60.

3. (భయదుఃఖాదులచే) తాపము నొందు.

సీ.... పకువుఁ జేయ, విప్రులు పట్టరా వెఱచొచ్చి యొదిఁగెడుగవయంబు లాడ్పునఁ గర్ణభీతి, మల్లల నుడుకుచు నుండుదు. ... భార కర్ణ. 3. 38.

గీ. హంసతూలికాతల్పములందుఁ బొందు, భోగిజనములమృదుగాత్రములు ముకుంద, కంటి పరుసని ధరణి భాగమునఁ గూలి, యున్నయవి చూచువారలయుల్ల ముడుక. భార. స్త్రీ. 2. 14.

4. కోపించు.

క. విడువక తలపయిఁ గొన్నాళ్లిడి చూచి కళంకి వగుట యెఱిఁగి మహేశుం, డుడుకుచు దక్షాధ్వరమున, నడుగునఁ బడవైచె దాన నడఁగవు చంద్రా. మనుచ. 3. 48.

(వ్యవ) వారు వేళాకోళముగా నన్న మాటలకు వాఁ డుడికినాఁడు.

వి. 1. వేఁడి, ఉష్ణత్వము.

గీ...పగటి, యెండయుడు కాఱకుండ భూమండలమున. ఆము. 2, 60.

గీ. అకట గుడమిశ్ర మగుపాయసాన్న మేని, నుడుకువాఱిన రుచ్య మైయుండు నెట్లు. కృ. శకుం. 2. 76.

2. బాధ, పీడ.

క. కడుఁ గ్రొవ్వి వాఁడు లోకము, నుడుకులఁ బెట్టఁగ విసివి యుగ్రతపమునం, గొడుకుఁ బడసి...భార. అను. 4. 407.

సీ. ఏతెరు వైతివో యే నని పురపురఁ బొక్కుచుండరె బంధు లక్కటకట, యొరులకుఁ దొలుమేన నుడుకులఁ బెట్టనదాని కిప్పాపేలి మాను రాక. మార్క. 5. 178.

3. అంతస్తాపము, విచారము.

ఆ. ఓడి వచ్చినాఁడ నుద్ధతి నా కేల, యుడుకు మాని నీవ యుర్వి యేలు, గుఱ్ఱములును నేనుఁగులు లేని బయలు నీతలనె కట్టుకొనుము ధర్మతనయ. భార. శల్య. 2. 72.

శ్లో. ఏషా తే పృథివీ రాజన్ భుఙ్క్ష్వైనాం విగతజ్వరః. సం. భార. శల్య. 31. 50.

విశే. ఉష్ణము.

చ. పడమటి వెట్ట నయ్యుడుకుఁ బ్రాశన మొల్లక కూటి పేదలై ...ఆము. 2. 49.

చ. కరమున నున్న పుఱ్ఱయును గాముని దూలియు నుడుకు ఫాలమున్, కరివం చర్మమున్ దొఱఁగి గ్రక్కున లేమికి బొమ్మగట్టఁడే, హరుఁడు కుబేరుచెల్మిడలి యాదట మానసఖుఁడైన నంచు నప్పురమున వైశ్యులాడుదురు... విక్ర. 1. 73.

సీ. దానిచేరువ నుడుక్క నూనెకొప్పెరపొంత విపుల మౌ కనకమండపము క్రింద. ద్వా. 6. 118.

జ. ఉడికించు, ఉడికిల్లు, ఉడుకుఁబోతు, ఉడుకుబుట్టు, ఉడుకెత్తు.

ఉడుకుఁబోతు విశే. (ఉడుకు+పోతు) ఉడుకు నట్టిస్వభావము గలవాఁడు.

ఉడుకుబుట్టు అ. క్రి. (ఉడుకు+పుట్టు) – ఉడుకు పదార్థము పుట్టు-తొందరపడు.

ఉ. వేడుక కేఁగుదెంచితిరొ వెఱ్ఱులొ మీరవు గాము లేమియుం, జూడక యేలయిట్లుడుకు బుట్టిద రించును లాభ మెద్ది ... సత్వరవాక్యము చెల్ల దేరికిన్. పరమ. 5. 56.

ఉడుకువ వి. (√ఉడుగు) విశ్రాంతి, ఊఱట, తెఱపి, విరామము.

చ. ఉడుకువ లేనికయ్యమున కోర్వఁగ వచ్చునె నాకు దప్పి పుట్టెడు నొకమాటు నాగ్రహము డింపవు ... భార. విరా. 5. 186.

ఉడుకె(వె)త్తు అ. క్రి. (ఉడుకు+ఎత్తు) ఉడుకొందు.

క. వెడవిలుతుకీర్తిజాలము, వడువునఁ జంద్రాతపంబు వాలుటయును ము,న్నుడుకెత్తిన డెందముతో, వడఁ కాఁడెడుధైర్య మెడల పగలఁ బొగులుచున్. భా. రా. యు. 38.

గీ. వెంటనె తపోగ్ని ఘోరమై వెడలుటయును, శరధు లుడుకెత్తె... దశా. 4. 73.

గీ. ఉడుకు లెత్తెడియడుసులఁ గడు నసహ్య, మైన జలదారిమడువు లందందుఁ గలవు. సానందో. 2. 11.

ఉడుక్క – ఉడుక వి. (సం. హుడుక్కః. శ.) హుడుక్కై.) చర్మవాద్యవిశేషము. (శ.ర.)

ఉడుగర వి. 1. కానుక; బహుమానము.

క. తొడవులు మానికములు విడ, ముడియున్నాడెంపుఁబుట్టములుఁ బ్రోవులు గా,నుడుగరలు దెచ్చి యిడి య,య్యొడయని యడుగుల కెఱఁగి యొప్పుగఁ బలికెన్. అచ్చ. రా. కిష్కిం. 48.

క. కలిమి మెఱయంగ మఱియున్, గల బాంధవు లొసఁగి రపుడు కాంచన మణిభూ, షలుఁ జీరలు నరపతికిన్, బొలఁతికి నుడుగరలు ముదము పొదలఁగ నంతన్. మనుచ. 5. 97.

సీ. తనధాటి పదములందమున విన్పించు గంధర్వుల కుడుగరల్ దయ నొసఁగుచు. దశా. 2. 103.

2. ఉడుగరగా నీయఁ దగుసన్నిబట్ట.

సీ. విఁ[illegible] వస్త్రము పేరు వెలయు నుడుగరనా.... ఆం. భా. 2. 152.

సీ. తనరంభ వారి కీయ నటించు వాదించుకా బేరి కుడుగఁ గప్పవలసె. కువల. 1. 46.

ఉడుగు (వు) స. క్రి. (క. ఉడుగు. త. ఒడుంగు.) మాను, విడుచు, త్యజించు.

సీ. ధర్మార్థి గావున ధారణీసురుండై యడుగుద మీక్రతు వుడుగు మనియు. భార. ఆది. 2. 130.

క. సమరంబున భటులు గడున్, శ్రమ మొందిరి తమము నవిసినం గాని సము, ద్యమసంరంభముడుగ రిది, సమయం బని తొలఁగినట్లు సవితృఁడు గ్రుంకెన్. భార. విరా. 3. 193.

ఆ. అధిక మైనయజ్ఞ మల్పుఁడు తాఁ జేసి, శాస్త్ర ముడివి మురువు దక్కు. వేమన. 2. 97.

అ. క్రి. 1. విరమించు, ఆఁగు.

క. ఉడు గుడుగు మోహనాస్త్రము, విడువకు మనునెలుఁగుతోడ ... భా. ఉద్యో. 4. 348.

క. ద్యుమణికరాళి మొగుళ్ళై, యమవసతిఁ గలయఁ గూర్చె పదనౌటయు న,య్యమృతపుబిందులై క్రమ్మఱ, నుమిసెడు ననఁ గలయఁ గరక లుడుగక రాలెన్. ఆము. 4. 99. (ఇట 'అవిచ్ఛిన్నముగా' అని భావము)

క. ఎడ లేదు దివెల నడుమ నె,గడచున్ మీవురముఁ జేరఁగా లేమి యేఁ,డుడుగుము వచ్చెడు పండువ, కెడపక యట కేఁగుదెంతు మిందఱ మనిసన్. చెన్నబ. 3. 164.

క. కదియుచుఁ గాయుచుఁ బట్టుచు, నుదలుచుచుం బడుచు లేచు చుడుగుచు వడిగొం, చొదవెడు కినుకం గడు బెట్టిదముగఁ బెనఁగిరి చలంబు డింపక కడిమిన్. భార. విరా. 2. 348.

(వ్యవ) ఆమెకు కాను పుడిగినది.

2. తీఱు, పోవు, నశించు; తగ్గు.

గీ. చిత్రతరభంగి నంగుష్ఠమాత్రు డగుచు, దాని జఠరాంతరము సొచ్చి తాన మరలి, వదన మార్గంబు వెలువడి వచ్చి నగుచు, నోనిశాటి నీయాఁకలి యుడిగె నోటు. భా. రా. సుం. 49.

సీ. రోగాపమృత్యువార్తాగంధ మెడలెను జార చోరాదులపేరు నుడిగె. రాఘవ. 4. 259.

క. అడలుచుఁ బెదవులు దడుపుచు, గుడికొను కన్నీరు గ్రుక్కుకొనుచున్ మడిలో, నుడువని నెంజిలి నేమియు, నుడువనియమ్మాన ధనుఁ గనుంగొని వేగన్. సారంగ 3. 164.

3. శోషిల్లు, ఇంకు.

క. వనరాసు లేదు నుప్పరి, పెనమున నీరులును బోలెఁ బెల్లున నుడిగెన్. కు. సం. 6. 812.

ఉడిగిపోవు - ఉడుగు.

వ. మఱియు నుడిగిపోయిన మ్రాఁకునుం బోలెఁ బండ్లు డుల్లి. కవిక. 4. 113.

(ఉడిగిపోయిన – కాపు ఆఁగిపోయిన.)

ఉడిగినుడు(ద)ఁగు - ఉడుగు.

(అణఁగు)

గీ. ఉపవసింతుము గాక నేఁ డుడిగిముడిఁగి, యస్తమించుచున్నవాఁ డహిమభానుఁ, డెల్లి పారణకైన లే దెట్టు మనకు, మాధుకరభిక్ష బ్రాహ్మణమందిరముల. కాశీ. 7. 153.

ఆ. అనిన ధౌమ్యుఁ డిట్టులనియె నీవత్సరం, మొక్కఁడు నెట్టులయిన నుడిగిముడిఁగి సంకటముల నోర్చి చరియించి యాపద, నిస్తరించి పిదప నెగడ వలయు. భార. విరా. 1. 143.

(తీఱించు, నశించు.)

గీ. మనసు చేరిన యింద్రియమహిమ లెల్ల,
నుపరతంబైన మనసుతో నుడిగిమడఁగు.
భార. శాం. 6. 86.

ఉడుదేనెలు - ఉడిగిన తేనె కలవి, తేనె లేనివి.

ద్వి. కడివోవ నళు లానఁగా రేకు లెడలి,
యుడు దేనెలైన పర్యుషితపుష్పములు.
పండితా. పురా. 69 పు.

కామపుడుగు - (బిడ్డలను) కనుటను మాను.

సీ. బహువారములయందు బహువస్తువులు
గాంచి కలశపాథోరాశి కానుపుడిగె. హర.
6. 129.

జ: ఉడిగించు, ఉడివచ్చు, ఉడివోవు, ఉడుకువ; ఉడుచు, ఉడుపు.

ఉడుచే - ఉడిగించు.

(నివర్తించు, మరలించు.)

క. ధరణీదిశాప్రసారిత, గురుకరనికరంబు లుడి
చికొని దీర్ఘనిరం,తరగతి భన్నుఁడపోలెను,
హరిదశ్వుఁడు విశ్రమించె నస్తాద్రిదరిన్.
భార. ఆది 6. 174.

(నివారించు, ఆఁపు.)

వ...వారాశియుం బోలె బోరన మ్రోయు
చున్న వాదిత్రశబ్దంబు లుడిచి... భార. ఆది.
6. 15.

(లయింపఁజేయు)

సీ. గాఢతమోగుణాకలన నీకుండ నా నొక్కట
నిఖిలంబు మడిచి యడఁచు. నృసిం. 1. 65.

ఉడుత-ఉడుత. వి. చిత్రోడము, వీఁపున మూఁడు చాఱలు గలజంతువిశేషము.

సీ. ఉలుత నా నుడుత నాఁ దరుమూషికం బగు
...ఆం. భా. 2. 87.

జ. ఉడుతచాఱలు.

ఉడుతచాఱలు వి. బ. (√ఉడుత) – ఉడుతచాఱల వంటి చాఱలుగలది.

గీ. పప్పళి బవంతి కరయఁచు పట్టెమార్పు, మాద
కంబులు దళ్లు బొమ్మంచు లుడుత, చాఱ
లేనుఁగడుగు లన మీఱు నిట్లు, చిత్రవస్త్రవిశే
షము లిత్తస్వరూప. ఆం. భా. 8. 154.

ఉడుపకుక్క వి. (ఉడుము+కుక్క) ఉడుము లోనగువానిని వేఁటాడెడుకుక్క.

గీ. మున్ను జాగిలములఁ గూడి చన్నయట్టి,
యుడుపకుక్కలు కుందేళ్ల నుందురువుల,
నుడుముల గ్రహింప...మనుచ. 4. 51.

ఉడుపతి సం. వి. ఇ. పుం. 1. చంద్రుఁడు. 2. వరుణుఁడు.

ఉడుపథము సం. వి. అ. పుం. నక్షత్రమార్గము.

ఉడుపము సం. వి. అ. పుం. వ – నీటినుండి రక్షించునది–1. తెప్ప. 2. పుట్టి, గంపవలె నుండియేఱు దాఁటుటకుపయోగించు సాధనవిశేషము.

ఉడుపు(డ్పు)' – ఉడిగించే.

(అణఁగించు)

క. నిన్న యఱ నచ్చిపోయితి, వున్నయఱయు
నేఁడు దీర్చి యుడిపెద నీగ, ర్వోన్నతి ...
భార. ఉద్యో. 4. 341.

(నిరోధించు)

క. మురనరకాసురు లిరువురు, సుర లరిగెడు
త్రోవ లుడిపి...ఉ. హరి. 1, 89.

(–ెక్కను - డించు)

క. సగరుఁడు మీకులవిభుఁ డ,జ్జగతీపతి పేర నేను
సాగర మనఁగా, నెగడుదుఁ గావున నిట్టులు,
తెగఁ దగునె నరేంద్రచంద్ర తెగ యుడుపఁ
గదే. భా. రా. యు. 225. భీమ. 4. 139.

(వదలు, విడుచు)

క. అని చూపఱ కద్భుతముగ, దనుజుఁడు
యుద్ధంబు చేసి తచ్ఛక్తిఁ దుదన్, దనువుతగు
లుడుపుకొని యొం,దనవారలు గలఁగఁ బగఱ
దళములు నెలఁగన్. రాఘవ. 4. 205.

(పోఁగొట్టు, తీర్చు, మాన్చు)

ద్వి....పదివుల్లెలాకులును, వేలిమిసమిధలు వెల
యుదర్భలును, జాలుంబో రుడ్పఁబండ్లు
దోసెఁడును. ద్వి. హరిశ్చ. ఉ. 1718.

గీ. తేమ లుడిపెడు తేఁజాపుతేమతోడ. ఆము
1. 12.

(ఆఁపు)

క. ఏయెడఁ బతిఁ బొడగానక, హా యని యెలుఁ
గెత్తి దిక్కుల ద్రువఁగ నఱచున్, గూ యిడ
మొఱ యిడుఁ బలుమఱు, వా యుడుపక
చీరు చేద్పువడి వాపోవున్. కు. సం. 5. 547

ఉడుపు(ప్పు)² వి. (క. ఉడుపు. త. ఉడుప్పు.) దుస్తు.

ఉడుము వి. (క. ఉడు. త. ఉడుంబు.) గోధ, బల్లియాకారము గలిగి అంతకంటె పెద్దదిగా నుండు నొకానొకజంతువు.

గీ. ఉడుము నడఁకిన నడుఁకునే బడియపెట్టు. కాశీ. 2. 144.

జ. ఉడుపకుక్క.

ఉడువు సం. వి. ఉ. స్త్రీ. న. నక్షత్రము. న. నీరు.

ఉడుసర వి. వాయసి, కాఁచి (వృ. వి.) (బ్రౌ).

ఉడ్డ స. (క. ఉడ్డి.) 1. నాలుగు.

సీ. ...చౌ యుడ్డ తీవంచ చౌకము నలు, నాలు గనఁగఁ జతుర్నామముల్ ...సాం. ని. 29. (చూ. ఉడ్డకేలుగలాఁడు.)

2. నాలుగువస్తువులప్రోగు; ప్రోగు, రాశి.

వ. ఈపరి యుందఱు మొక్కిచిదుమై వెంటనే గుంపు లుడ్డలు తుటుములు మూఁకలు గాడాక మీఱ నాలుగు కోపులతో నీనినపులుల కాళిని. ప్రబంధ. 788.

జ. ఉడ్డకేలుగలాఁడు. ఉడ్డమోమువేల్పు.

ఉడ్డకేలుగలాఁడు వి. (√ఉడ్డ) — చతుర్భుజుఁడు — విష్ణువు. సాం. ని. 4.

ఉడ్డబిదగలు వి. బ. (√ఉడ్డ?) ఆభరణవిశేషము.

సీ. మెఱుఁగంచు కమ్మలు మెణ్ణూలు గెఱలముక్కుఱ యుడ్డ బుదగలు కట్లసరులు. హంస. 4. 138.

ఉడ్డమోమువేల్పు వి. (√ ఉడ్డ.) చతుర్ముఖుఁడు, బ్రహ్మ (శ. ర.).

ఉడ్డయనము సం. వి. అ. న. పై కెగురుట.

ఉడ్డా — ఉడ్డ (శ. ర. బ్రౌ.).

ఉడ్డాడించు స. క్రి. (√ఉడ్డాడు) 1. కలఁగించు, ఇటునటు కదలించు.

మ. ఇభలోకేంద్రుఁడు హస్తరంధ్రముల నీ రెక్కించి పూరించి చండభమార్గంబున కెత్తి నిక్కి వడి నుడ్డాడించి పింఛింప న్నాంభటిన్ నీరములోనఁ బె ల్లెగసి నక్రగ్రాహపాఠీనముల్, నభమందా డెడుమీనకర్కటములన్ బట్టె న్సురల్ మ్రానపడఁగా. భాగ. 8. 47.

2. బాధించు, పీడించు.

శా. వాపోచున్ క్షుధఁ గుంది బాల సుతు లవ్వా బువ్వ బువ్వంచు ని,ల్లాపెఁగా జీర్ణపటాపకర్షముల నుడ్డాడింపఁగాఁ జూచి .... మల్ల భూ. వై. 21.

క. పోయెదఁ బోయెద నంచి, ట్లోయంచలతల్లి యేల యుడ్డాడింపఁగా, మాయేకాంతపుఁబని కిని,నీయునికి విరోధి గాదు నిర్వాహకముఁగా. ప్రభా. 3. 70.

మ. అన దాకానుబెడంగు సింగముల నుడ్డాడించు .... ముకుంద. 2. 210 (ఇట ఔపమ్య వాచకము).

ఉడ్డాడు అ. క్రి. (√ఉడ్డు+ఆడు) కలఁగు, చీకాకుపడు.

ద్వి. వేగ నందుని పల్లె వెఱచి యుడ్డాడ, నల యక వర్షింపఁ గని పక్కి. యనుప. ద్వి. భాగ. 10 (శ. ర.).

ఉడ్డామరము సం. విణ. (అ. ఆ. అ.) 1. భయంకరము.

శ్లో. విషజ్యోతిరుజ్జృంభణోడ్డామరవ్యస్తవిస్తారి. మాలతీ. 5. 23.

2. శ్రేష్ఠము.

ఉడ్డీనము సం. విణ. (అ. ఆ. అ.) పయి కెగిరినది.

వి. అ. న. పై కెగురుట.

ఉడ్డు వి. (చూ. ఉడ్డాడించు, మొ.)

జ: ఉడ్డాడు, ఉడ్డాడించు, ఉడ్డుకుడుచు.

ఉడ్డుకు(గు)డుచు అ. క్రి. (√ఉడ్డు) ఊపిరి తిరుగక బాధపడు, ఉక్కిరిబిక్కిరి యగు.

సీ. బేతాళములు నీళ్ల వ్రేసి త్రొక్కఁగఁ గాళియుడు చెల్లఁ బెడఁబాసి యుడ్డుగుడిచె. దశా. 2. 898.

క. మినుకుచమగుబ్బగుబ్బలి, కొననుండియు గాఢ నాభికూపంబున గ్రక్కున దుమికి వెలవుమఱిఁ గనుఁగొనమి న్నృపుచూపు లుడ్డుకుడుచు వెడలెన్. కువల. 4. 150.

వ. ఉదవాసక్లేశంబున నుడ్డుగుడిచి.... పాండు. 3. 150.

ఉడ్రము సం. వి. అ. పుం. ఓడ్రదేశము.

ఉడ్లపల్లంచి వి. బాలికాక్రీడావిశేషము (శ. ర.).

ఉతక – ఉదుక. వి. తలుపుకుసి తిరుగుటకై తలుపునకు క్రింద నమర్చినకొయ్యచిప్ప. కవాటమూలాలవాలము (శ. ర. వా.).

ఉతథ్యుఁడు సం. వి. అ. పుం. అంగిరునికొడుకు, బృహస్పతియన్న.

ఉతము సం. విశ. (అ. ఆ. అ) నేయఁబడినది.

ఉతుకు – ఉదుకు.

క. తిరుపుట్టము లుతికి వేగ దెచ్చెద దినముఁ.
వై. జ. 2, 115.

ఉత్కంఠ సం. వి. ఆ. స్త్రీ. 1. ఇష్టవస్తుప్రాప్తికైన వేగిరపాటు, తహతహ. 2. చింత, విరహాదులవలనివిచారము.

ఉత్కంఠము సం. విశ. (అ. ఆ. అ.) 1. కంఠము పయికెత్తినది. వి. అ. పుం. ఒకానొకరతిబంధము.

ఉత్కంఠిత సం. వి. ఆ. స్త్రీ. (అలం) విరహోత్కంఠిత, ప్రియుఁడు వేళకు రాకుండుట కోర్వక దుఃఖించునాయిక.

ఉత్కంఠితము సం. విశ. (అ. ఆ. అ.) ఉత్కంఠ గలది.

ఉత్కంపనము సం. విశ. (అ. ఆ. అ.) 1 వణఁకునది. 2. వణఁకించునది. వి. అ. న. వణఁకుట.

ఉత్కంపము సం. విశ. (అ. ఆ. అ.) వణఁకునది. వి. అ. పుం. వణఁకు.

ఉత్కంపి సం. విశ. (న్. నీ. న్.) 1. వణఁకునది. 2 వణఁకించునది.

ఉత్కంపించు సం. అ. క్రి. కంపించు, వణఁకు.

మ.... ఉదగ్రులై నడిచి రుత్కంపింపఁ ద్రైలోక్యముల్. హరి. ఉ. 9. 168.

(ఉత్కంపకుఁడు మొదలగునవి కంపకుఁడు మొదలగువానివలె గ్రహించునది)

ఉత్కట సం. వి. ఆ. స్త్రీ. సైంహిలత.

ఉత్కటము సం. విశ. (అ. ఆ. అ.) 1. పెద్దది, అధికమైనది. 2 తీవ్రము, ఉగ్రము. 3. మదించినది. 4. బలముగలది. వి. అ. పుం. 1. మదపుటేనుఁగు. 2. ఎఱ్ఱచెఱకు (వృ.వి.). 3. శరము, ఱెల్లు (వృ.వి). 4. త్వక్పత్త్రము, ఆకుపత్రి (వృ.వి.). న. లవంగపుపట్ట, దాల్చినిచెక్క.

ఉత్కత సం. వి. ఆ. స్త్రీ. 1. ఉత్కంఠ. 2. గజపిప్పలి (వృ. వి.).

ఉత్కము సం. విశ. (అ. ఆ. అ.) కుతూహలము గలది, ఉవ్విళ్లూరునది.

శ్లో. అద్రిసుతాసమాగమోత్కః. సం. కు సం.
6. 95.

ఉత్కరము సం. వి. అ. పుం. 1. సమూహము, గుంపు. 2. రాశి, ప్రోగు 3. కసవూడ్చుట. 4. తుడువఁబడిన ధూళి, పెంట.

ఉత్కరిక సం. వి. ఆ. స్త్రీ. పాలు నెయ్యి బెల్లపుపాకమును జేర్చి చేసెడునొకతియ్యని భక్ష్యము.

ఉత్కరీయము సం. విశ. (అ. ఆ. అ.) ఉత్కరమునకు (ప్రోగునకు) సంబంధించినది.

ఉత్కర్ణము సం విశ. (అ. ఆ, ఈ. అ.) నిక్కిన చెవులు గలది.

ఉత్కర్తనము సం. వి. అ. న. త్రుంచుట, ఛేదనము.

ఉత్కర్షకము సం. విశ. (అ. ర్షికా. అ.) ఊడఁబెఱుకునది. 2. మీఁదికి లాగునది. 3 అతిశయింపఁజేయునది, గొప్పతనమునుగలిగించునది.

ఉత్కర్షము సం. వి. అ. పుం. 1, పైకిలాగుట. 2. ప్రాశస్త్యము, శ్రేష్ఠత్వము. 3. అతిశయము, గొప్పతనము.

ఉత్కర్షి సం విశ. (న్. ణీ. న్) 1. ఊడఁబెఱుకునది. 2. మీఁదికిలాగునది. 3. ఉత్కర్షముగలది.

ఉత్కర్షించు సం. స. క్రి. గొప్పచేయు, స్తుతించు, పొగడు.

క. సరసప్రజ్ఞోత్సాహా, స్ఫురితుఁడవి వెచట
నున్నఁ బూజ్యుఁడవు గుణాకర మూషక
కులశేఖర, యురగేంద్రుఁడుఁ గాను నిన్ను
నుత్కర్షింపఁ. వేం. పంచ. 2. 165.

వ. అని లఘుపతనకుం డనేక ప్రకారంబుల
మందరకు నుత్కర్షింపుచుండె నాసమయం
బున. వేం. పంచ. 2 175.

అ. క్రి. అధికమగు.

క. తప ముల్లముకల్మషముల, నపగతములఁ
జేయు విద్య కాస్పద మగు నా,తపసిమహిత
దానంబున, నుపచిత మగు విద్య దపము
నుత్కర్షించుఁ.

క, శానఁ దపంబును విద్యయు,దానోదాత్త్య ప్రవర్ధితంబులు...భార.అను. 4.351,352. (ఉత్కర్షకుఁడు మొదలగునవి కర్షకుఁడు మొదలగువానివలె గ్రహించునది.

ఉత్కలము సం. వి. అ. పుం. ఓఢ్రదేశము.

ఉత్కలిక సం. వి. ఆ. స్త్రీ. 1. ఉత్కంఠ, తహతహ. 2. కామాదులవలనఁ గలుగునుద్రేకము. 3. తరంగము. 4. కలిక, మొగ్గ. 5. హేల, విలాసము.

ఉత్కలికాప్రాయము సం. వి. అ. న. సమాసములతోను కటువైన యక్షరములతోను గూడినగద్యభేదము.

ఉత్కలుఁడు సం. విణ. (అ. ఆ. అ.) భారవాహకుఁడు. వి. అ. పుం. 1. ఓఢ్రదేశస్థుఁడు. 2. వ్యాధుఁడు, బోయవాఁడు

ఉత్కషణము సం. వి. అ. న. దున్నుట.

ఉత్కారి సం. వి. ఆ. స్త్రీ. ఏఁటేఁట ఈనెడిఆవు.

ఉత్కారము సం. వి. అ. పుం. 1. తూర్పెత్తుట, ధాన్యాదులను ఎగుఁబోయుట. 2. ధాన్యమును రాశిచేయుట.

ఉత్కారిక సం. వి. ఆ. స్త్రీ. వాఁపు, మొదలగునవి తగ్గుటకు గట్టెడిపిండి మొదలగునది.

ఉత్కాషుఁడు సం. వి. అ. పుం. ధాన్యమును చల్లువాఁడు.

ఉత్కాశనము సం. వి. అ. న. ఉత్తరువుచేయుట, ఆజ్ఞాపించుట

ఉత్కాసనము సం. వి. అ. న. 1. లోనిశ్లేష్మమును వెడలఁగ్రక్కుట. 2. శ్లేష్మము పడిపోవుదగ్గు.

ఉత్కిరము సం. విణ. (అ. ఆ. అ.) చిమ్మునది, వ్యాపింపఁజేయునది.

శ్లో. పుష్పరేణూత్కిరైర్వాతైః. రఘు. 1.38.

ఉత్కీర్ణము సం. విణ. (అ. ఆ. అ.) 1. పైకిఁజిమ్మఁబడినది, ఎగుఁవైవఁబడినది. 2. ఉల్లిఖితము, చెక్కఁబడినది (రూపము అక్షరము, మొ.)

శ్లో. లీనేవప్రతిబింబితేవ లిఖితేవోత్కీర్ణరూపేవ చ. మాల. 5. 10.

3. విద్ధము, తొలివేయఁబడినది (రత్నాది).

ఉత్కీర్తనము సం. వి. అ. న 1. (దేవనామాదులను) బిగ్గఁగాఁ బలుకుట. 2. చాటుట. 3. పొగడుట.

ఉత్కీర్తితము సం. విణ. (అ. ఆ. అ.) 1. గట్టిగా నుచ్చరింపఁబడినది. 2. చాటఁబడినది. 3. పొగడఁబడినది.

ఉత్కీలితము సం. విణ. (అ. ఆ. అ.) 1. మేకులుతీసి తెఱవఁబడినది. 2. మేకులుకొట్టి బిగింపఁబడినది.

ఉత్కుణము సం. వి. అ. పుం. 1. మత్కుణము, నల్లి. 2. పేను.

ఉత్కులుఁడు సం. విణ. (అ. ఆ. అ.) కులభ్రష్టుఁడు, కులమర్యాదలు దాఁటినవాఁడు.

ఉత్కూజము సం. వి. అ. పుం. (కోయిల మొదలగువాని) కూఁత.

ఉత్కూటము సం. వి. అ. పుం గొడుగు.

ఉత్కూర్దనము సం. వి. అ. న దుముకుట, పైకి దూఁకుట.

ఉత్కూలము సం. విణ. (అ. ఆ. అ.) 1. గట్టుదాఁటి ప్రవహించునది. (నది, మొ.) 2. కూలమును (గట్టును) పొడినది.

ఉత్కూలితము సం. విణ. (అ. ఆ. అ.) గట్టునకుఁ జేర్పఁబడినది.

శ్లో. ప్రతిక్షణోత్కూలితశైవలాః. శిశు. 3.70.

ఉత్కృతి సం. వి. ఇ. స్త్రీ. 1. గొప్పపని, 2. ఉద్గ్రంథము. 3. ఛందోవిశేషము. (దీని ప్రతిపాదమునకు 26 అక్షరము లుండును.)

ఉత్కృష్టము సం. విణ. (అ. ఆ. అ.) 1. పైకిలాగఁబడినది. 2. శ్రేష్ఠము, ప్రశస్తము. 3. మిక్కుటమైనది, అధికము. 4. దున్నఁబడినది.

ఉత్కోచకుఁడు సం. విణ. (అ. విశా. అ.) లంచము పుచ్చుకొనువాఁడు. మను. 9. 258.

ఉత్కోచము సం. వి. అ. పుం. లంచము.

ఉత్క్రమణము సం. వి. అ. న. 1. మీఁదికిఁ గాని వెలికిఁ గాని పోవుట. 2. అతిక్రమించుట, మీఱుట.

ఉత్క్రమణీయము సం. విణ. (అ. ఆ. అ.) అతిక్రమింపఁ దగినది, మీఱఁదగినది.

ఉత్క్రమము సం. వి. అ. పుం. 1. వెలుపలికిఁ బోవుట. 2. మీఁదికిఁ బోవుట. 3. క్రమముతప్పుట. 4. అతిక్రమించుట.

ఉత్క్రమించు సం. అ. క్రి. వెడలిపోవు.

(నరుఁడు) గీ. దుస్సహక్లేశమున మహాతురత యొదవ నొఱలుచును దేహ మొకభంగి నుత్క్రమించు. కవిక. 5. 111. (దేహ ముత్క్రమించు – దేహమునుండి వెడలి పోవు.)

(ఉత్క్రామకుఁడు మొదలగునవి క్రామకుఁడు మొదలగువానివలె గ్రహించునది.)

ఉత్క్రాంతము సం. విణ. (అ. ఆ. అ.) 1. వెలువడినది, వెడలిపోయినది. 2. మరణించినది.

శ్లో. ఉత్క్రాన్తానామామిషాయోపదిష్టా, దధ్యాశీకాళం బభ్రముః పత్త్రవాహాః, మూర్తాః ప్రాణా మాన మద్యాప్యవేక్షా, మాసుః కాయం త్యాజితా దారుణాస్త్రైః. శిశు. 18. 73.

(ఉత్క్రాంతానాం – మృతానాం–వ్యా) 3. చెడిపోయినది. (రంగు, మొ.) 4. అతిక్రమింపఁ బడినది. 5. అతిక్రమించినది.

ఉత్క్రాంతి సం. వి. ఇ. స్త్రీ – ఉత్క్రమణము.

ఉత్క్రామము సం. వి. అ. పుం – ఉత్క్రమము.

ఉత్క్రుష్టము సం. విణ. (అ. ఆ. అ.) 1. బిగ్గరగా పిలువఁబడినది. 2. గోలున వేడ్చినది. వి. అ. న. 1. బిగ్గరగాపిలుచుట. 2. గోలునవేడ్చుట.

ఉత్క్రోశము సం. వి. అ. పుం. 1. మొఱపెట్టుట. 2. చాటుట. 3. కురరము, ఒకజాతిపక్షి. (లకుముకిపిట్ట అనికొందఱు. పెన్నడపులుఁగు అని కొందఱు.)

ఉత్క్లేదము సం. వి. అ. పుం. తడియుట.

(ఉత్క్లిన్నము మొదలగునవి క్లిన్నము మొదలగు వానివలె గ్రహించునది.)

ఉత్క్లేది సం. విణ. (న్. నీ. న్.) 1. తడియునది. 2. తడుపునది.

ఉత్క్లేశకము సం. విణ. (అ. ఇకా. అ.) 1. క్లేశమును గలిగించునది. 2. ఉత్క్లేశరోగమును గలిగించునది. వి. అ. పుం. అగ్నిప్రకృతి గలకీట భేదము.

ఉత్క్లేశనము సం. విణ. (అ. ఆ. అ.) – వ్యాధిని– రేఁపునది. (కఫోత్క్లేశనము – కఫమునురేఁపునది.)

ఉత్క్లేశము సం. వి. అ. పుం. 1. మనస్సునందలి కలఁత, వ్యథ. 2. (వైద్య) ఊర్ధ్వగత మగు వాయువుచేఁ గలుగురోగభేదము.

ఉత్క్లేశి సం. విణ. (న్. నీ. న్.) – ఉత్క్లేశనము.

ఉత్క్షిప్తము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఎగఁజిమ్మఁబడినది, ఎగురవైవఁబడినది. 2. పైకెత్తఁబడినది.

శ్లో. తత్ర నాగఫణోత్క్షిప్త సింహాసననిషేదుషీ, వసుంధరా... రఘు. 15. 83.

3. త్రోలఁగింపఁబడినది, నిరసింపఁబడినది. 4. ఆక్రమింపఁబడినది, ఆవరింపఁబడినది. (ఉదా: విస్మయోత్క్షిప్తము, అనురాగోత్క్షిప్తము.) వి. అ. పుం. ఉమ్మెత్త (వృ. వి.).

ఉత్క్షిప్తిక సం. వి. ఆ. స్త్రీ. ఉమ్మెత్త పువ్వువంటి యొకానొకకర్ణభూషణము.

ఉత్క్షేపకుఁడు సం. విణ. (అ. ఇకా. అ.) ఎగఁజిమ్మువాఁడు. వి. అ. పుం. వస్త్రాదుల నపహరించు దొంగ. యాజ్ఞ. వ్యవ. 2. 274.

ఉత్క్షేపణము సం. వి. అ. న. 1. ఎగఁజిమ్ముట, పయికెత్తుట. 2. దోఁకుట. 3. పంపుట. 4 ధాన్యమును రాలఁగొట్టుబడిత, మొ. 5. ధాన్యమును ఎగురఁబోయుగంప, మొ. 6. పదియాఱుపణముల మానము. 7. వీవన, వ్యజనము.

ఉత్క్షేపము సం. విణ. (అ. ఆ. అ.) ఎగఁజిమ్మునది, ఎగురవైచునది. వి. అ. పుం. 1. ఎగఁజిమ్ముట, ఎగురవైచుట. 2. ఎగఁజిమ్మఁబడినపదార్థము.

శ్లో. బిందూత్క్షేపాన్ పిపాసుః పరిపతతి శిఖీ భ్రాంతిమద్వారియంత్రం, మాళవి. 2. 13.

3. పంపుట. 4. త్రోసిపుచ్చుట, పాఱవైచుట. 5. దోఁకు. 6. (ద్వి.) కణఁతలమీఁది ప్రదేశములు (విల్యమ్సు).

ఉత్క్షేపించు సం. స. క్రి. ఎగఁజిమ్ము, పైకి విసరు.

మ. గిరిరుద్ధాంఘ్రులు మింటితో నొఱయ నుత్క్షేపించులాంగూలముల్, దరుణాదిత్యవిధూమపావకసముద్దామాననంబుల్ గరం, బరుదారంగ... భా. రా. కిష్కిం. 808.

(ఉత్క్షిపత్ మొదలగునవి క్షిపత్ మొదలగువానివలె గ్రహించునది.)

ఉత్ఖచితము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఖచితము, తాపఁబడినది. 2. గ్రథితము, గ్రువ్వఁబడినది. సం. రఘు. 13. 54.

ఉత్ఖల సం. వి. ఆ. స్త్రీ. మురయనెడిగంధద్రవ్యము (వ్య. వి.).

ఉత్ఖాతకేళి సం. వి. ఇ. స్త్రీ. వప్రక్రీడ, ఏనుఁగులు మొదలగునవి దంతములు మొదలగువానితో కోరాడుట.

ఉత్ఖాతము సం. విశే. (అ. ఆ. అ.) 1. త్రవ్వఁబడినది. 2. పెల్లగింపఁబడినది. 3. తుదముట్ట నాశము సేయఁబడినది, ఉన్మూలితము. వి. అ. న. త్రవ్వుట. (ఉత్ఖననీయము మొదలగునవి ఖననీయము మొదలగువానివలె గ్రహించునది)

ఉత్త విశే. (వా) 1. రిక్తము, వట్టిది.
ఉదా: ఉత్తకుండ, ఉత్తగంప.
2. కేవలము.

గీ. ఓయి ధృతరాష్ట్ర నీకొడుకుత్తగోల, కొండ
వలె నుండు తృణ మాల ముండ దిఁకను,
ఖండనంబున గెల్తురు పాండుతనయు, లుదర
మునఁ బూలదండ రే కొత్తకుండ (చాటువు).

(వ్యవ) వాఁడు ఉత్త అమాయికుఁడు.
3. అసత్యము (ఉదా: ఉత్తమాట).
4. నిర్వ్యాపారము, పనిలేనిది.
ఉదా : అట వ్రాయువారును ఉత్తవారును గూడ నున్నారు. వాఁడు భోజనకాలమున మాటాడఁడుగాని ఉత్తప్పుడు మాటాడును.

ఉత్తండము వి. ఆఁడువారి కంఠభూషావిశేషము.

సీ. సరవిశేషంబు లుత్తరిగె యుత్తండంబు బన్న
సరంబు నాఁబరఁగుచుండు. ఆం. భా. 2. 149.

(ముత్తండము – అపముద్రి. చూ. బ్రౌ. శర.)

సీ. సరిగె ముక్కర బన్నసరము నుత్తండాలు
కంకణంబులు తట్లు కడియములును. హంస. 2. 190.

ఉత్తంభకుఁడు సం. విశే. (అ. ఇకా. అ.) నిలుపువాఁడు, ఆఁపువాఁడు.

ఉత్తంభత్ సం. శతృ. ఉత్తంభించుచున్న.

ఉత్తంభనము సం. వి. అ. న – ఉత్తంభము.

ఉత్తంభనీయము సం. విశే. (అ. ఆ. అ.) ఉత్తంభింపఁదగినది.

ఉత్తంభమానము సం విశే. (అ. ఆ. అ.) ఉత్తంభించుచున్నది.

ఉత్తంభము సం. వి. అ. పుం. 1. ఆధారము, ప్రాపు, ఊఁత. 2. ఆఁపుట. 3. వృద్ధిచేయుట.

ఉత్తంభి సం. విశే. (న్. నీ. న్.) – ఉత్తంభకుఁడు.

ఉత్తంభించు సం. స. క్రి. 1. నిలుపు, ఆఁపు. 2. పొడిగించు (శ. ర.).

ఉత్తంభిత సం. విశే. (ఋ. త్రీ. ఋ.) – ఉత్తంభకుఁడు.

ఉత్తంభితము సం. విశే. (అ. ఆ. అ.) 1. వహింపఁబడినది.

శ్లో:...స్కంధోత్తంభితతీర్థవారికలశా రాజ్యా
భిషేకాయ తే. వేణీ. 6. 44.

2. వృద్ధిపఱుపఁబడినది. 3. ఆఁపఁబడినది.

ఉత్తంభితవ్యము సం – ఉత్తంభనీయము.

ఉత్తంభ్యమానము సం. విశే. (అ. ఆ. అ.) ఉత్తంభింపఁబడుచున్నది.

ఉత్తంభ్యము సం – ఉత్తంభనీయము.

ఉత్తంసము సం. వి. అ. పుం. 1. సిగబంతి, తలమానికము, శిరోభూషణము. 2. కర్ణాభరణము, చెవిపోఁగు.
(ఈపదము శ్రేష్ఠవాచకముగాఁ గూడ నుపయుక్తము. ఉదా: నృపోత్తంసము, మొ.)

ఉత్తంసితము సం. విశే. (అ. ఆ. అ.) ఉత్తంసముగాఁ జేయఁబడినది. 2. ఉత్తంసము కలది.

ఉత్తటము సం – ఉత్కూలము.

ఉత్తప్తము సం. విశే. (అ. ఆ. అ.) 1. కాఁగినది; కాలినది. 2. సంతాపము నొందినది, ఆరటపడినది. వి. అ. న. 1. ఉత్తాపము, మిక్కిలి వేఁడిమి. 2. సంతాపము, ఆరట. 3. ఎండినమాంసము.

ఉత్తబ్ధము సం – ఉత్తంభితము.

ఉత్తమ సం. వి. ఆ. స్త్రీ. 1. ఉత్తమస్త్రీ. 2. కీరావి, చిఱుపాల (వ్య. వి.) 3. ఒకవిధమైనపొక్కు.

ఉత్తమపురుషము సం. వి. అ. పుం. (వ్యాక) ప్రథమమధ్యమోత్తమపురుషములలో కడపటిది.

నేను, మేము, మనము కర్తగాఁ గల క్రియా రూపము.

ఉత్తమఫలిని సం. వి. ఈ. స్త్రీ. దుగ్ధిక, చిఱుపాల మొక్క.

ఉత్తమము సం. విణ. (అ. ఆ. అ.) 1 శ్రేష్ఠమైనది. గొప్పది. (వ్యతి. అధమము) 2. ముఖ్యము, ప్రధానము. (ఉదా: ఉత్తమాంగము.) 3. రెంటికెక్కువైన దానిలో కడపటిది(అక్షరము, మొ—'కలికి' ఇట 'కి' ఉత్తమము).

ఉత్తమర్ణి సం. విణ. (న్. నీ. న్.)–ఉత్తమర్ణుఁడు.

ఉత్తమర్ణికుఁడు సం — ఉత్తమర్ణుఁడు.

ఉత్తమర్ణుఁడు సం. విణ. (అ. ఆ. అ.) అప్పిచ్చువాఁడు. (వ్యతి. అధమర్ణుఁడు)

ఉత్తమసాహసము సం. వి. అ. పుం. న. 1. అపరాధమునకు విధించుదండుగు (జుల్మానా)లలో పెద్దది. (1000 పణములని కొందఱు 80000 పణములని కొందఱు.) 2. శిరశ్ఛేదము మొదలగు పెద్దదండనము.

ఉత్తమాంగము సం. వి. అ. న. శిరస్సు, తల

ఉత్తమారణి సం. వి. ఈ. స్త్రీ. ఇందీవరి, పిల్లపీఁచర (వృ. వి.).

ఉత్తమీయము సం. విణ. (అ. ఆ. అ.) ఉత్తమమైన దానికి సంబంధించినది.

ఉత్తము సం. విణ. (అ. ఆ. అ.) ఉన్నము, తడిసినది.

ఉత్తర సం. వి. ఆ. స్త్రీ. 1. ఉత్తరపుదిక్కు. 2. ఉత్తరఫల్గునీ నక్షత్రము.

సీ....మఘ పుబ్బ యుత్తర మఱియు హస్త.
హంస. 4. 65.

3. విరాటరాజుకూఁతురు. (అభిమన్యునిభార్య, పరీక్షిత్తుతల్లి).

ఉత్తరంగము సం. విణ. (అ. ఆ. అ.) 1. లేచినట్టి తరంగములు గలది. 2. (అలవలె) తటాలున నెగిరిపడునది; చపలము.

శ్లో. కళా ప్రహారభయేన జాతకంపోత్తరంగాః.
...తురంగాః. ముద్రా, 6. 8. (ప్రాకృతచ్ఛాయ).

వి. అ. న. ద్వారముమీఁదికమ్మి.

ఉత్తరకాండము సం. వి. అ. పుం. రామాయణము నందలి యేడవకాండము.

ఉత్తరకాయము సం. వి. అ. పుం. దేహముయొక్క ఊర్ధ్వభాగము.

ఉత్తరక్రియ సం. వి. ఆ. స్త్రీ. 1. పిదపఁ జేయఁదగుకార్యము 2. మృతుల నుద్దేశించి చేయఁబడుకర్మము, అపరకర్మము

ఉత్తరగోగ్రహణములు సం. వి. అ. న. బ. ఒకదినుసువస్త్రములు.

సీ. ముత్తెలపందిళ్లు నుత్తరగోగ్రహణంబులుకరకంచు నాఁచువన్నె. నిండువన్నెలు ....
గీ. మొదలుగా వల్వలు ధరించి ముదితలప్పుడు. ప్రబంధ. 372.

ఉత్తరచ్ఛదము సం — ఉత్తరపటము.

ఉత్తరజందెము — ఉత్తరజన్నిదము.

ద్వి. క్రొత్తముత్యంబులుగూర్చినయట్టి యుత్తరజందెంబు లురమునఁ బ్రేల. ప్రభు 148 పు. 15 పం.

ఉత్తరజన్నిదము మి. వి. యజ్ఞోపవీతమువలె ధరించుముత్యాలహారము సువర్ణసూత్రము, మొ.

సీ. ఇభకుంభమణు లెడనెడఁ గూర్చుగురివెందజమలియుత్తరజన్నిదములు దనరె. రా. వి. 3. 34.

ఉత్తరడొక్కరము వి. (సం. ఉత్తరదోఃకరము.) మల్లబంధవిశేషము.

వ. డొక్కరము నుత్తరడొక్కరము కత్తికొక్కెస కుమ్మరింపు జోడింపు సమసీసము సందుసీసము. మల్లుపు. 3. 69.

ఉత్తరణము సం. విణ. (అ. ఆ. అ.) దాఁటునది, కడచునది. వి. అ. న. దాఁటుట: అవ్వలిగట్టు చేరుట.

ఉత్తరదాయకుఁడు సం. విణ. (అ. యికా. అ.) 1. ఉత్తరము (జవాబు) చెప్పువాఁడు. 2. మాఱాడువాఁడు, ఎదురాడువాఁడు.

శ్లో. దుష్టాభార్యా శఠంమిత్రం భృత్యాశ్చోత్తరదాయకాః, ససర్పేచ గృహే వాసో మృత్యురేవ నసంశయః. హితో. 2. 121.

ఉత్తరదోఃకరము సం. వి. అ. న. ఉత్తరడొక్కము, మల్లబంధవిశేషము.

శ్లో. గ్రీవాయాశ్చ భుజాయాశ్చ పాదేనాక్రమణే సతి, అన్యజాన్వవబంధేన కుర్యాదుత్తరదోఃకరమ్. శివతత్త్వరత్నాకరము. (శ. ర.)

ఉత్తరపక్షము సం. వి. అ. పుం. 1. కృష్ణపక్షము. 2. వాదమందు సిద్ధాంతపక్షము. (వ్యతి-పూర్వపక్షము.)

ఉత్తరపటము సం. వి. అ. పుం. 1. ఉత్తరీయము. 2. శయ్యపయిని పఱచువస్త్రము.

ఉత్తరపదము సం. వి. అ. న. 1. తర్వాతిమాట. 2. సమాసమందుకడపటియవయవముగుపదము.

ఉత్తరపశ్చిమ సం. వి. ఆ. స్త్రీ. వాయవ్యదిక్కు.

ఉత్తరపశ్చిమము సం. విణ. (అ. ఆ. అ.) ఉత్తరపశ్చిమపుది. వాయవ్యదిక్కున నున్నది.

ఉత్తరపాదము సం. వి. అ. పుం. ప్రతివాది యుత్తరము, ప్రతివాదిసమాధానము.

శ్లో. పూర్వపక్షస్స్మృతః పాదో ద్వితీయశ్చోత్తరస్స్మృతః, క్రియాపాదస్తృతీయస్స్యాచ్చతుర్థో నిర్ణయస్స్మృతః, బృహస్పతిః. (వాచ.)

1. పూర్వపక్షము-వ్యాజ్యము తెచ్చుట. 2. ఉత్తరము-ప్రతివాదియొక్క సమాధానము. 3. క్రియ-సాక్ష్యము మొదలగునవి వినుట. 4. నిర్ణయము-తీర్పు-అని వ్యవహారమునకు నాలుగు పాదములు)

ఉత్తరపూర్వ సం. వి. ఆ. స్త్రీ. ఈశానదిశ.

ఉత్తరపూర్వము సం. విణ. (అ. ఆ. అ.) ఈశానదిక్కునందలిది.

ఉత్తరప్రత్యుత్తరము సం. వి. అ. న. 1. ఉత్తరోత్తరము. 2. బ. లేఖప్రతిలేఖములు (జాబుజవాబులు.)

ఉత్తరఫల్గుని సం. వి. ఈ. స్త్రీ. అశ్విని మొదలగువానిలో పండ్రెండవనక్షత్రము.

ఉత్తరఫాల్గుని సం.—ఉత్తరఫల్గుని.

ఉత్తరభద్రపద సం. వి. ఆ. స్త్రీ. అశ్వని మొదలగువానిలో ఇరువదియాఱవనక్షత్రము.

ఉత్తరభాద్రపద సం.—ఉత్తరభద్రపద.

ఉత్తరమీమాంస సం. వి. ఆ. స్త్రీ. శారీరకసూత్రగ్రంథము. (ఇది వేదవ్యాసరచితము. దీనికి వేదాంతశాస్త్రమనియు నామము కలదు. ఇది వేదమందలి జ్ఞానకాండమునకు సంబంధించినది. కర్మకాండమునకు సంబంధించినది 'పూర్వమీమాంస' యనియు 'మీమాంస'యనియుఁ జెప్పబడును. దీనినిబట్టియే ఇది 'ఉత్తరమీమాంస' అనఁబడును.)

ఉత్తరము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఉత్తరపుదిక్కుది. 2. మీఁదిది, పయిది. (వ్యతి. అధరము.) శ్లో. అవనతోత్తరకాయమ్. సం. రఘు. 9. 6. 3. దేశమునందును కాలమునందును పిదపటిది, అనంతరము. (వ్యతి. పూర్వము) 4. ఎడమది, డాపటిది. (వ్యతి. దక్షిణము) 5. ప్రధానము, ముఖ్యము.

వ. ప్రహర్షోత్తరంబుగాఁ బ్రజాపాలనంబు సేయుచు. భా. ఆది. 5 5. ఆ. 2. 7.

6. అధికము, ఎక్కువ. (ఉదా. అష్టోత్తరశతము-ఎనిమిదిచే ఎక్కువైననూఱు, నూటయెనిమిది.) 7. అతిక్రమించునది, దాఁటునది. 8. శ్రేష్ఠము. వి. అ. పుం. 1. భవిష్యత్కాలము, రాఁగలకాలము. 2. అనంతరప్రదేశము, తర్వాతిచోటు. న. 1. ప్రతివచనము, సమాధానము. 2. రాజునొద్ద వాది తెచ్చినవ్యాజ్యమును రద్దుపఱుచుటకుచేయు ప్రతివాదము. (ఇది వ్యవహారమున కొకయంగము.) 3. (మీమాంస) సిద్ధాంతమున కనుకూలముగా తర్కము నుపన్యసించుట, (వ్యతి. పూర్వపక్షము:- 'విషయము, సంశయము, పూర్వపక్షము, ఉత్తరము, నిర్ణయము.' అని అధికరణముయొక్క అవయవము లయిదు. ఉత్తరమునందు పూర్వపక్షమును ఖండించి సిద్ధాంతమునకు అనుకూలముగా తర్కము ఉపన్యసింపఁబడును.) 4. నిగమనము, సిద్ధాంతము. 5. ఊర్ధ్వభాగము. మీఁదు. 6. వామభాగము, డాపలిప్రక్క. 7. ఉత్తరణము, ఉల్లంఘనము, దాఁటుట. 8. (గణిత) రెండుసంఖ్యలకుఁ గలభేదము. 9. లేఖ, జాబు. (ఈయర్థము సంస్కృతమున లేదు. 'ఉత్తరప్రత్యుత్తరములు' అని సమాసఘటితముగా వాడుకొనుచుండుటచే ఇది తత్సమముగానే గ్రహింపవగును.)

నేను, మేము, మనము కర్తగాఁ గల క్రియా రూపము.

ఉత్తమఫలిని సం. వి. ఈ. స్త్రీ. దుగ్ధిక, చిటుపాల మొక్క.

ఉత్తమము సం. విణ. (అ. ఆ. అ.) 1 శ్రేష్ఠమైనది. గొప్పది. (వ్యతి. అధమము) 2. ముఖ్యము, ప్రధానము. (ఉదా: ఉత్తమాంగము.) 3. రెంటికెక్కువైన దానిలో కడపటిది(అక్షరము, మొ—'కలికి' ఇట 'కి' ఉత్తమము).

ఉత్తమర్ణి సం. విణ. (న్. సీ. న్.)—ఉత్తమర్ణుఁడు.

ఉత్తమర్ణికుఁడు సం — ఉత్తమర్ణుఁడు.

ఉత్తమర్ణుఁడు సం. విణ. (అ. ఆ. అ.) అప్పిచ్చువాఁడు. (వ్యతి అధమర్ణుఁడు)

ఉత్తమసాహసము సం. వి. అ. పుం. న. 1. అపరాధమునకు విధించు దండుగు (జుల్మానా)లలో పెద్దది. (1000 పణములని కొందఱు 80000 పణములని కొందఱు.) 2. శిరశ్ఛేదము మొదలగు పెద్దదండనము.

ఉత్తమాంగము సం. వి. అ. న. శిరస్సు, తల.

ఉత్తమారణి సం. వి. ఈ. స్త్రీ. ఇందీవరి, పిల్లపీఁచర (వృ. వి.).

ఉత్తమీయము సం. విణ. (అ. ఆ. అ.) ఉత్తమమైన దానికి సంబంధించినది.

ఉత్తము సం. విణ. (అ. ఆ. అ.) ఉన్నము, తడిసినది.

ఉత్తర సం. వి. ఆ. స్త్రీ. 1. ఉత్తరపుదిక్కు. 2. ఉత్తరఫల్గునీ నక్షత్రము.

సీ....మఘ పుబ్బ యుత్తర మఱియు హస్త.
హంస. 4. 65.

3. విరాటరాజుకూఁతురు. (అభిమన్యునిభార్య, పరీక్షిత్తుతల్లి).

ఉత్తరంగము సం. విణ. (అ. ఆ. అ.) 1. లేచినట్టి తరంగములు గలది. 2. (అలవలె) తటాలున నెగిరిపడునది; చపలము.

శ్లో. కరాప్రహారభయేన జాతకంపోత్తరంగాః.
...తురంగాః. ముద్రా. 6. 3. (ప్రాకృతచ్ఛాయ).

వి. అ. న. ద్వారముమీఁదికమ్మి.

ఉత్తరకాండము సం. వి. అ. పుం. రామాయణము నందలి యేడవకాండము.

ఉత్తరకాయము సం. వి. అ. పుం. దేహముయొక్క ఊర్ధ్వభాగము.

ఉత్తరక్రియ సం. వి. ఆ. స్త్రీ. 1. పిదపఁ జేయఁదగుకార్యము 2. మృతుల నుద్దేశించి చేయఁబడుకర్మము, అపరకర్మము

ఉత్తరగోగ్రహణములు సం. వి. అ. న. బ. ఒక దినుసువస్త్రములు.

సీ. ముత్తెలపట్టులు నుత్తరగోగ్రహణంబులుకరకంచు నాఁచుపన్నె, నిండువన్నెలు ....
గీ. మొదలుగా వల్వలు ధరించి ముదితలుండు. ప్రబంధ. 272.

ఉత్తరచ్ఛదము సం — ఉత్తరపటము.

ఉత్తరజందెము — ఉత్తరజన్నిదము.

ద్వ. క్రొత్తముత్యాలంబులుగూర్చినయట్టి, యుత్తరజందెంబు లురమున వ్రేల. ప్రభు 14[illegible] పు. 15 పం.

ఉత్తరజన్నిదము మి. వి. యజ్ఞోపవీతమువలె ధరించు ముత్యాలహారము సువర్ణసూత్రము, మొ.

సీ. ఇభకుంభమణు లెడనెడఁ గూర్చుగురివెందజ
మలియుత్తరజన్నిదములు దనర. రా. వి. 3. 34.

ఉత్తరడొక్కరము వి. (సం. ఉత్తరదోఃకరము) మల్లబంధవిశేషము.

వ. డొక్కరము నుత్తరడొక్కరము కత్తికొక్కెన కుమ్మరింపు బోడింపు సమసీసము సందుసీసము. మల్లపు. 3. 69.

ఉత్తరణము సం. విణ. (అ. ఆ. అ.) దాఁటునది, కడచునది. వి. అ. న. దాఁటుట: అవ్వలిగట్టు చేరుట.

ఉత్తరదాయకుఁడు సం. విణ. (అ. యకా. అ.) 1. ఉత్తరము (జవాబు) చెప్పువాఁడు. 2. మాఱాడువాఁడు, ఎదురాడువాఁడు.

శ్లో. దుష్టాభార్యా శఠంమిత్రం భృత్యాశ్చో
త్తరదాయకాః, ససర్పేచ గృహే వాసో
మృత్యురేవ నసంశయః. హితో. 2. 121.

ఉత్తరదోఃకరము సం. వి. అ. న. ఉత్తరడొక్కము, మల్లబంధవిశేషము.

శ్లో. గ్రీవాయాశ్చ భుజాయాశ్చ పాదేనాక్రమణే సతి, అన్యజాన్వవబంధేన కుర్యాదుత్తరదోఃకరమ్. శివతత్త్వరత్నాకరము. (శ. ర.)

ఉత్తరపక్షము సం. వి. అ. పుం. 1. కృష్ణపక్షము. 2. వాదమందు సిద్ధాంతపక్షము. (వ్యతి-పూర్వపక్షము.)

ఉత్తరపటము సం. వి. అ. పుం. 1. ఉత్తరీయము. 2. శయ్యపయిని పఱచువస్త్రము.

ఉత్తరపదము సం. వి. అ. న. 1. తర్వాతిమాట. 2. సమాసమందుకడపటియవయవముగుపదము.

ఉత్తరపశ్చిమ సం. వి. ఆ. స్త్రీ. వాయవ్యదిక్కు.

ఉత్తరపశ్చిమము సం. విణ. (అ. ఆ. అ.) ఉత్తరపశ్చిమపుది. వాయవ్యదిక్కున నున్నది.

ఉత్తరపాదము సం. వి. అ. పుం. ప్రతివాది యుత్తరము, ప్రతివాదిసమాధానము.

శ్లో. పూర్వపక్షస్స్మృతఃపాదో ద్వితీయశ్చోత్తరస్స్మృతః, క్రియాపాదస్తృతీయస్స్యాచ్చతుర్థో నిర్ణయస్స్మృతః, బృహస్పతిః. (వాచ.)

1. పూర్వపక్షము-వ్యాజ్యెము తెచ్చుట. 2. ఉత్తరము-ప్రతివాదియొక్క సమాధానము. 3. క్రియ-సాక్ష్యము మొదలగునవి వినుట. 4. నిర్ణయము-తీర్పు-అని వ్యవహారమునకు నాలుగు పాదములు)

ఉత్తరపూర్వ సం. వి. ఆ. స్త్రీ. ఈశానదిశ.

ఉత్తరపూర్వము సం. విణ. (అ. ఆ. అ.) ఈశానదిక్కునందలిది.

ఉత్తరప్రత్యుత్తరము సం. వి. అ. న. 1. ఉత్తరోత్తరము. 2. బ. లేఖప్రతిలేఖములు (జాబుజవాబులు.)

ఉత్తరఫల్గుని సం. వి. ఈ. స్త్రీ. అశ్విని మొదలగు వానిలో పండ్రెండవనక్షత్రము.

ఉత్తరఫాల్గుని సం.—ఉత్తరఫల్గుని.

ఉత్తరభద్రపద సం. వి. ఆ. స్త్రీ. అశ్వని మొదలగు వానిలో ఇరువదియాఱవనక్షత్రము.

ఉత్తరభాద్రపద సం.—ఉత్తరభద్రపద.

ఉత్తరమీమాంస సం. వి. ఆ. స్త్రీ. శారీరక సూత్రగ్రంథము. (ఇది వేదవ్యాసరచితము. దీనికి వేదాంతశాస్త్రమనియు నామము కలదు. ఇది వేదమందలి జ్ఞానకాండమునకు సంబంధించినది. కర్మకాండమునకు సంబంధించినది 'పూర్వమీమాంస' యనియు 'మీమాంస'యనియుఁ జెప్పబడును. దీనినిబట్టియే ఇది 'ఉత్తరమీమాంస' అనఁబడును.)

ఉత్తరము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఉత్తరపుదిక్కుది. 2. మీఁదిది, పయిది. (వ్యతి. అధరము.) శ్లో. అవనతోత్తరకాయమ్. సం. రఘు. 9. 6. 3. దేశమునందును కాలమునందును పిదపటిది, అనంతరము. (వ్యతి. పూర్వము) 4. ఎడమది, దాపటిది. (వ్యతి. దక్షిణము) 5. ప్రధానము, ముఖ్యము.

వ. బ్రహ్మోత్తరంబుగాఁ బ్రజాపాలనంబు సేయుచు. భాగ. ఆది. 5 స్క. అ. 2. 7.

6. అధికము, ఎక్కువ. (ఉదా. అష్టోత్తరశతము-ఎనిమిదిచే ఎక్కువైననూఱు, నూటయెనిమిది.) 7. అతిక్రమించునది, దాఁటునది. 8. శ్రేష్ఠము. వి. అ. పుం. 1. భవిష్యత్కాలము, రాఁగలకాలము. 2. అనంతర ప్రదేశము, తర్వాతిచోటు. న. 1. ప్రతివచనము, సమాధానము. 2. రాజునొద్ద వాది తెచ్చినవ్యాజ్యెమును రద్దుపఱుచుటకుచేయు ప్రతివాదము. (ఇది వ్యవహారమున నొకయంగము.) 3. (మీమాంస) సిద్ధాంతమున కనుకూలముగా తర్కము నుపన్యసించుట, (వ్యతి. పూర్వపక్షము:- 'విషయము, సంశయము, పూర్వపక్షము, ఉత్తరము, నిర్ణయము.' అని అధికరణముయొక్క అవయవము లయిదు. ఉత్తరమునందు పూర్వపక్షమును ఖండించి సిద్ధాంతమునకు అనుకూలముగా తర్కము ఉపన్యసింపఁబడును.) 4. నిగమనము, సిద్ధాంతము. 5. ఊర్ధ్వభాగము. మీఁదు. 6. వామభాగము, దాపలిప్రక్క. 7. ఉత్తరణము, ఉల్లంఘనము, దాఁటుట. 8. (గణిత) రెండుసంఖ్యలకుఁ గలభేదము. 9. లేఖ, జాబు. (ఈయర్థము సంస్కృతమున లేదు. 'ఉత్తరప్రత్యుత్తరములు' అని సమాసఘటితముగా వాడుకొనుచుండుటచే ఇది తత్సమముగానే గ్రహింపవగును.)

గీ. అచటి కరుగుచు నుండి సురాధినేత, మిమ్ము
రమ్మని యిదె యుత్తరమ్ము పనిచె. కువల. 4. 203.

ఉత్తరరామచరితము సం. వి. అ. న. భవభూతియను కవి రచించిన యొకసంస్కృతనాటకము (ఇది ఉత్తరరామాయణకథను దెలుపును.)

ఉత్తరవయస్కుఁడు సం. విశే. (అ. ఆ. అ.) వృద్ధుఁడు, ముసలివాఁడు.

ఉత్తరవయస్సు సం. వి. స్. న. వార్ధకము,ముదిమి.

ఉత్తరవస్తి సం. వి. ఇ. పుం. (వైద్య) ఒకవిధమైన చిన్న చిమ్మనగ్రోవి, మూత్రపురీషద్వారముల నుండి నీరు మున్నగువాని నెక్కించుట కుపయోగించుసాధనము.

ఉత్తరవస్త్రము సం. వి. అ. న. ఉత్తరీయము, పయిబట్ట.

ఉత్తరవాది సం. విశే. (న్. నీ. న్.) సమాధానము చెప్పువాఁడు, ప్రతివాది.

ఉత్తరవాసము సం. వి. స్. న. అ. పుం. ఉత్తరీయము, పయిబట్ట.

సీ. చంద్రాతపముతోడ సరియైనవెలిపట్టుపుట్ట
ముత్తరవాసముగ ధరించి. నైష. 8.103.

ఉత్తరవాసస్సు సం. వి. స్. న.—ఉత్తరవాసము.

ఉత్తరవేది సం. వి. ఇ, ఈ. స్త్రీ. 1. యజ్ఞమం దగ్నిస్థాపనార్థమై ఉత్తరదిక్కున వేసినవేది. 2. కురుక్షేత్రమందలి యొకానొకతీర్థము.

ఉత్తరసక్థము సం. వి. అ. న. (ఉత్తర + సక్థి.) ఎడమతొడ.

ఉత్తరసాక్షి సం. వి. న్. పుం. 1. సాక్షులు చెప్పిన విషయమును తాను విన్నదానిఁబట్టి ధ్రువపఱుచు సాక్షి. 2. మోపిననేరమును పరిహరించుకొనుటకు ముద్దాయి తెచ్చుకొను సాక్షి.

ఉత్తరస్ఫుటితము సం. వి. అ. న. యోనియందు చేయుచుంబనము.

సీ. చిత్తజుగృహమున ముత్తరస్ఫుటితంబు పొ
క్కిట సంపుటంబను శిరోధి, నమువదం బూ
రుల నన్వితం బన నొప్పు దశచుంబనములు
దత్తత్ స్థలముల. హంస. 5. 148.

ఉత్తరాత్రయము సం. వి. అ. న. ఉత్తరఫల్గుని ఉత్తరాషాఢఉత్తరభాద్రపద-అనునక్షత్రత్రయము.

ఉత్తరాధరము సం. విశే. (అ. ఆ. అ.) 1. మీఁదిది క్రిందిదియును, ఎక్కువది తక్కువదియును. 2. ఉచ్చావచము, ఎక్కువతక్కువలుగలది. వి. అ. పుం. మీఁదిపెదవి.

ఉత్తరాధికారము సం. వి. అ. పుం. అనంతరదాయాదత్వము, తర్వాతివార సగుట.

ఉత్తరాధికారి సం విశే. (న్. నీ. న్.) వారసు, యజమానుఁడు మరణించినపిదప నతనిసొత్తునకు స్వామ్యము గలవాఁడు, దాయాదుఁడు.

ఉత్తరాపథము సం. వి. అ. పుం. ఉత్తరదేశము.

ఉత్తరాపర సం. వి. ఆ. స్త్రీ. వాయవ్యదిక్కు.

ఉత్తరాభాసము సం. వి. అ. పుం. (ఉత్తరమువలె తోఁచునది.) సరి కానియుత్తరము.

ఉత్తరాయణము సం వి. అ. న. సూర్యుఁ డుత్తరపువైపుగాఁ బోవు ఆఱునెలలకాలము, మకరసంక్రాంతి మొదలు కర్కటసంక్రాంతివఱకుఁగల కాలము.

ఉత్తరార్ధము సం. వి. అ. న. 1. దేహముయొక్క మీఁదిభాగము. 2. (గ్రంథాదులయొక్క) రెండవ సగము. (వ్యతి. పూర్వార్థము – మొదటి సగము.) 3. ఉత్తరపువైపునఁ గలభాగము.

ఉత్తరాషాఢ సం. వి. ఆ. స్త్రీ. అశ్విని మొదలగువానిలో ఇరువదియొకటవనక్షత్రము.

ఉత్తరాసంగము సం. వి. అ. పుం.—ఉత్తరీయము.

ఉత్తరాసులు వి. బ. తలుపునకు క్రిందను మీఁదను అమర్చినకుసులు.

ఉత్తరించు స. క్రి. ఖండించు.

గీ. ...ఉత్తరించు,తములపాకు నిక్కెడు క్రియ
దాఁచె నిల్చి. ఉ. హరి. 4. 28.

చ. ...అమ్మగలమగండు వీఁక దశమం బగు
మస్తక ముత్తరించి వేల్వఁ గడఁగి హోమ
వహ్నిచటులంబుగఁ బ్రజ్వరిలంగఁ జేసినన్.
ఉ. రా. 2. 178.

ద్వి. తల లుత్తరించి డెందమ్ములు వ్రచ్చి. అ.
మ. క. 3. 171 పా. 19 పం.

గీ. అతఁ డవరోధగమన మెట్లనుచు వెఱచి, యొడఁబడకయున్న నాప్రాణ ముత్తరింతుఁ, దనకుఁగానని యే నంటిననుచు ధైర్య మిచ్చి తోడ్కొని నిమ్మిపు డేఁగు మనిన. శుక. 2. 50.

(ఇట 'పోఁగొట్టుకొందును' అని భావము.)

ఉత్తరించు(రియించు) సం. స. క్రి. దాఁటు; కడపు.

గీ. ...జీవుండు భవాబ్ధి యుత్తరింపలేఁ డిది నిజము గరిష్ఠచరిత. భార. శాం. 5. 535.

సీ. చదలేఱు ప్రవహించుచాయ యుత్తరియించి ధ్రువమండలంబు పెంద్రోవ నడచి. నైష. 7. 37.

గీ. అనుచుఁ గృతకాద్రిమణికందరాంతరముల, రత్నసౌధాగ్రములఁ గృహారామములను, గమలకాసారపులినభాగములదినము, లుత్తరించును మనుజనాథోత్తముండు. భాను. 4.23.

(ఉత్తరింత్ మొదలగునవి తరింత్ మొదలగువాని వలె గ్రహించునది.)

ఉత్తరిగె వి. ఒకవిధమైనహారము.

సీ. సరివిశేషంబు లుత్తరిగె యుత్తుండంబు బన్నసరంబు నాఁ బరఁగు చుండు ఆం. భా. 2. 149.

వ. కంఠమాలికలు కంఠసరు లుత్తరిగెలు చౌకట్లు లోంటులు మురువులు తురాలు కిరీటంబు లనం బరఁగునాభరణంబులును ... ప్రబంధ. 605.

ఉత్తరీయము సం. వి. అ. న. పైబట్ట.

ఉత్తరుఁడు సం. వి. అ. పుం. 1. విష్ణువు. 2 శివుఁడు. 3. విరాటునికొడుకు.

ఉత్తరువు వి. (సం. ఉత్తరమ్. క. త. ఉత్తిరువు.) అనుజ్ఞ, ఆజ్ఞ, సెలవు.

వ. దొంగ యగునని నిశ్చయించి యభిమానధనుని కెఱిఁగించి మూఁ డుత్తరువులు గైకొని ....అతని వధియించి...శుక. 3. 587.

సీ. ఊళ్లాయములమీఁద హౌరపుత్తరువు గన్నరాయకై జీతంబు రాయవారు. రా.వి.5.18.

ఉత్తరేను వి. (క. ఉత్తరేణి.) అపామార్గము, మయూరకము (వృ. వి.) (దీనివేరు దంతధావనమున కుపయోగింతురు.)

సీ. ఇడిపినయిడుపులయొడలఁ బ్రోచేనుత్తరేను గసిఁద కోరిందపొదల. ఆము. 6. 18.

గీ. ఒప్పుచుండు నపామార్గముత్తరేన, నంగ. ఆం. భా. 2. 54.

(ఉత్తరేణి. వాడుక.)

ఉత్తరోత్తరము సం. విశే. (అ.అ.అ.) 1. తరువాతిదానికంటె తరువాతిది. 2. క్రమముగా హెచ్చునది.

వ. ఉత్తరోత్తరస్నేహానదృష్టః. సం. పంచ. 1.

వి. అ. న. 1. ఉత్తరమున కిచ్చిన ప్రత్యుత్తరము. 2. ఉత్తరమును ప్రత్యుత్తరమును గల వాదము, మొ. క్రి. విశే. 1. పైపై. 2. మఱిమఱి. 3. ఎడతెగక, పరంపరగా.

గీ. ఉత్తరోత్తర మభివృద్ధి నొందుచుండు. కాశీ. 2. 51.

ఉత్తర్జనము సం. వి. అ. న. తీవ్రముగా అదల్చుట, గట్టిగా బెదరించుట.

ఉత్తలపడు అ. క్రి. (ఉత్తలము+పడు.) 1. క్షుభితమగు, కలఁగు.

క. ఇత్తఱి మనుష్యభువనం, బుత్తలపడు చున్న యది మహోగ్రాసురదు,ర్వృత్తముల నీవు కరుణా,యత్తమతిం బుట్టవయ్య యదువంశమునన్. భార. భీష్మ. 2. 267.

2. త్వరపడు.

మ....వీచీభుజావళియాలిఁ గనకేళి కుత్తలపడన్. హరి. పూ. 7. 112.

ద్వి. చిత్తంబుదీనిపైఁ జేరిచిమీర, లుత్తలపడివట్టు నూహింప వలదు. రం. రా. అర. 174 పొ. 9 పం.

3. వ్యత్యస్తమగు, తాఱుమాఱగు.

సీ. పొలుపొందఁగ విభూతిబొట్టు జెన్నొసలిపైఁ దళుకొత్తుచెమట కుత్తలపడంగ. వీథి. 25.

చ. కలఁగెఁ బయోనిధుల్ గిరులు గంపమునొందెఁ జలించెఁ భూమి ది,క్కులు వడఁకెన్, వియత్తలము గుబ్బటిలెన్ గ్రహతారకంబు, లుత్తలపడఁజొచ్చె నచ్యుతపితామహశంభులిదొఱలాత్మ,కాంతల నుపగూహనక్రియకుఁ దార్చిరి బెగ్గిలకుండ నాధ్వనిఁ. భోజరా. 4.77.

ఉత్తలపాటు వి. (√ఉత్తలపడు) ఉత్తలపడుట. (క్షోభము, కలఁత.)

క. అత్తఱి సీతనయుం డెలుఁగెత్తి రథికవరుల తోడ నిట్లను నీదుర్వృత్తునిఁ బోదువుఁడు భీముని, యుత్తలపాటుడుపు కడఁక నుడువుఁడు గడిమిన్. భార. భీష్మ. 2. 372.

క. క్రొత్తగవచ్చిన గంధయు, నత్తెఱఁ గంత యును గని కరాంగుళి నాసన్, హత్తించి తలఁ గదల్చుచు, నుత్తలపాటేర్పడంగ నుస్సురు మనియెన్. కళా. 3. 178.

సీ. తళుకొత్తె మదిఁ దిలోత్తమకు నుత్తలపాటు ప్రమ్లోచ ప్రమ్లానభావ మొందె. నైష. 3. 36.

ఉత్తలపెట్టు స. క్రి. (√ ఉత్తలము) ఉత్తలపడఁ జేయు.

(పరితపింపఁజేయు)

క. మత్తుఁ బ్రమత్తుని విషయా, యత్తుని దుర్బలునిఁ జూచి యట్టిపగతుపై, నెత్తునది శిక్ష విషాదుల, నుత్తలపెట్టునది యతని యుర్వ కడంకన్. భార. శాం. 2. 381.

ఉ.... అ, త్యుత్తమతేజు భూరిగుణు నొప్పెడు మెత్తనిమేనివాని నెట్లుత్తలపెట్టిరో పలువురుగ్రమనస్కులు గూడి యక్కటా. భార. ద్రో. 2. 3.

ఉత్తలము వి. 1. కలఁక, కాలుష్యము.

ఉ....నీరధి యెంతయు ఘూర్ణమానమై, యుత్తల మొందె.... నిర్వ. 2. 93.

2 సంక్షోభము.

క. అప్పయిఁ బరిజనములుఁ దనుఁ, దప్పక కనుఁగొనుచు నుండఁ దగ వేదికరుం, బొప్పని తమకము చిత్తముఁ, గప్పికొనుట నుత్తలంబు గదురంగ నచ్చోన్. భార. విరా. 2. 36.

3. పరితాపము.

క. చిత్తంబునఁ బైకొనియెడు, నుత్తల మడఁచుచును ముఖపయోరుహమునఁ దళ్కొత్తెడు వెడ నవ్వునఁ బ్రియు, చిత్తం బిగురొత్తఁ జని యెఁ దెలువ యడవికిన్. భార. అర. 7. 210.

శ్లో. సహాభర్త్రా హసంతీవ హృదయేన విదూయ తా. సం. భార. వన. 297. 30.

గీ. అబ్జముఖులార యేఁ బోయి యచలకన్య, యుత్తలము దెల్పి వసురాజు చిత్త మరసి, వత్తు... వసు. 4. 25.

4. సంభ్రమము, తత్తర.

సీ ...సంభ్రమసంజ్ఞ యుత్తలంబు. అం. భా. 1. 140.

లయగ్రాహి....జొత్తిలెడి మాంసం, బుత్తలముతో మెసఁగి నృత్తములు సేయుమదమత్తఘన డాకినులు.... భాగ. 6. 373.

5. భీతి, బెదరు.

సీ.... వెఱ యుత్తలము భీతు బెదరు....అన నధృతి యగు. అం. భా. 1. 183.

జ: ఉత్తలపడు, ఉత్తలపాటు, ఉత్తలపెట్టు.

ఉత్తలితము సం. విణ. (అ. ఆ. అ.) ఎగఁజిమ్మఁబడినది, ఉత్క్షిప్తము.

ఉత్తాడించు సం. స. క్రి. కొట్టు, తాడనముచేయు.

వ. సాధ్యులం జెఱిచి రుద్రులం బఱపి మరుత్తుల నుత్తాడించి విశ్వు వైచి విద్యాధరుల వెఱచి గంధర్వులఁ గారించి... కాశీ. 7. 95.

ఉత్తానకము సం. వి. అ. పుం. ఉచ్చట, వట్రువము స్తై (వృ. వి.).

ఉత్తానపత్త్రకము సం. వి. అ. పుం. ఎఱ్ఱయాముదపుఁజెట్టు.

ఉత్తానపాదుఁడు సం. వి. అ. పుం. ఒకానొక రాజు (ధ్రువునితండ్రి).

ఉత్తానము సం. విణ. (అ. ఆ. అ.) 1. విస్తృతము. 2. వెలికిలఁ బరుండునది. 3. ఊర్ధ్వముఖము, మీఁదిమొగమైనది (పాత్రాది). 4. లోఁతు లేనిది, నిష్కపటము.

వ....స్వభావోత్తానహృదయమిమం జనం ... శాకుం. 5. 20 శ్లో. క్రింద.

ఉత్తానశయుఁడు సం. విణ. (అ. ఆ. అ.) వెలికిలఁ బరుండువాఁడు (బోంగిల లేనిబిడ్డఁడు, మిక్కిలి చిన్నబిడ్డ).

ఉత్తానితము సం. విణ. (అ. ఆ. అ.) 1. విస్తృతము చేయఁబడినది. 2. ఊర్ధ్వముఖముగాఁ జేయఁబడినది.

ఉత్తాపము సం. వి. అ. పుం. 1. ఉష్ణత్వము, మిక్కిలి వేఁడిమి. 2. సంతాపము. 3. సంరంభము, వేగిరపాటు.

శ్లో. ప్రత్యూహస్సర్వసిద్ధీనాముత్తాపః ప్రథమః
కిల. హితో. 3. 45.

(ఉత్తప్తము మొదలగునవి తప్తము మొదలగు వానివలె గ్రహించునది).

ఉత్తాపితము నం. విశే. (అ. ఆ. అ.) 1. కాల్పఁబడినది (కట్టె, మొ). 2. సంతాపితము(మనస్సు, మొ).

ఉత్తారకుఁడు నం. విశే. (అ. రికా. అ.) దాఁటించువాఁడు, గట్టెక్కించువాఁడు; (ఆపదను)కడవఁబెట్టువాఁడు, రక్షకుఁడు.

ఉత్తారణము నం. విశే. (అ. ఆ. అ.) 1. దాఁటించునది. అవ్వలిగట్టును జేర్చునది. 2. రక్షించునది, (ఆపదనుండి) కాపాడునది. (అ.ఈ.అ.) దాఁటుటకు సాధకమైనది. వి. అ. న. 1. దాఁటించుట, అవ్వలిగట్టును జేర్చుట; రక్షించుట.

ఉత్తారము నం. విశే. (అ. ఆ. అ.) 1. పయికిత్రిప్పఁబడినగ్రుడ్లు కలది (కన్ను) 2. మిక్కుటమైన ధ్వని గలది. వి. అ. పుం. 1. ఉల్లంఘనము, దాఁటుట. 2. పారగమనము, అవ్వలిగట్టునకుఁ గొనిపోవుట; (కష్టమునుండి) గట్టెక్కించుట, (విపత్తునుండి) దాఁటించుట. 3. ఉద్వమనము, వాంతి.

ఉత్తారి నం. విశే. (న్. ఈ. న్.) 1. దాఁటించువాఁడు. 2. రక్షించువాఁడు, (ఆపదను) కడవఁబెట్టువాఁడు. 3. చపలుఁడు.

ఉత్తార్యము నం. విశే. (అ. ఆ. అ.) 1. దాఁటఁదగినది. 2. అవ్వలిగట్టును జేర్పఁదగినది 3. రక్షింపఁదగినది, కష్టమునుండి దాఁటింపఁదగినది. 4. క్రక్కఁదగినది (విషాది).

ఉత్తాలము నం. విశే. (అ. ఆ. అ.) 1. గొప్పది, బలియమైనది. 2. బెట్టిదమైనది, భయంకరము, 3. మిక్కిలి ఉరువైనది, చాల విరివి గలది, 4. మేలైనది, శ్రేష్ఠము. 5. పొడువైనది. వి. అ. పుం. కోఁతి.

ఉత్తిష్ఠత్ నం. శత్రు. లేచుచున్న, నిలఁబడుచున్న.

ఉత్తిష్ఠమానము నం. విశే. (అ. ఆ. అ.) అభివృద్ధి నొందు చున్నది.

శ్లో. ఉత్తిష్ఠమానస్తుపరైర్నోపేక్ష్యః పథ్యమిచ్ఛ
తా. శిశు. 2. 10.

ఉత్తీర్ణము నం. విశే. (అ. ఆ. అ.) 1. దాఁటఁబడినది, కడవఁబడినది. 2. పారంగతము, దాఁటినది, గట్టును బొందినది; పరీక్షాదులందుఁ దేఱినది, పరీక్షాదులఁ గృతార్థమైనది. 3. (ఆపదను) కడచినది, (ఆపదను) దాఁటినది.

ఉత్తుంగము నం. విశే. (అ. ఆ. అ.) ఎత్తయినది.

ఉత్తుండి నం. వి. ఈ. స్త్రీ. గురుజ, ఒకదినుసుకూరాకుచెట్టు.

ఉత్తుఁడు విశే. (నం. యుక్తః. పా. యుత్తో. ప్రా. జుత్తో.) అర్హుఁడు, తగినవాఁడు. పాత్రుఁడు.

ఉ. చిత్తజు రాజ్యసంపద యశేషము గైకొని
సౌఖ్య మందఁగా నుత్తులు దాం నాఁ బుర
పరోపవనంబులు సొచ్చి యిచ్చఁ బూ,గు
త్తులఁ వ్రాలి తేనియలు కుత్తుకబంటిగఁ గ్రోలి
లీలమై, నొత్తిలి మ్రోయు చింపు నళులొత్తు
చునుండు మదాళిదంపతుల్. విక్ర. 1. 94.

ఉ. ఎత్తిన లేచి కరద్వయ, మెత్తి లలాటమున
మోపి యిందుముఖి య,త్యుత్తమధర్మపథ
మునకు, నుత్తునిఁ గావించి కార్యయుక్తిఁ
దెలుపవే. భోజరా. 4. 334.

ఉత్తుషము నం. వి. అ. పుం. — వేఁచుటచేత పొట్టు పోయినది- లాజలు, పేలాలు.

ఉత్తేజకము నం. విశే. (అ. ఇకా. అ.) 1. ప్రేరించునది, ఉద్దీపకము. 2. వాఁడి సేయునది.

ఉత్తేజన నం. వి. ఆ. స్త్రీ. — ఉత్తేజనము.

ఉత్తేజనము నం. వి. అ. న. 1. ప్రేరణము. ఉద్దీపనము. 2. సానఁబట్టుట, వాఁడిసేయుట. 3. మెఱుఁగుపెట్టుట.

ఉత్తేజితము నం. విశే (అ. ఆ. అ.) 1. ప్రేరితము, ఉద్దీపితము. 2 సానఁబట్టఁబడినది, వాఁడిసేయఁబడినది. 3. మెఱుఁగుపెట్టఁబడినది. వి. అ. న. 1. ఉత్తేజనము. 2. మధ్యవేగము గలఅశ్వగతి.

ఉత్తేరితము నం. వి. అ. న. అశ్వధారలలో నొకటి, ఆస్కందితము. పుం. అట్టిగతితోఁ గూడిన గుఱ్ఱము.

శ్లో. ఉత్తేరితముపకంఠమాస్కందితక మిత్యపి,
ఉత్ప్లుతోత్ప్లుత్య గమనం కోపాదేవాభిహితైః
పదైః (చూ. ఆస్కందితము. అమరసుధ)

ఉత్తోలనము సం. వి. అ. న. 1. పైకెత్తుట. 2. తూంచుట.

ఉత్తోలితము సం. విణ. (అ. ఆ. అ.) 1. పైకెత్తఁబడినది. 2. తూనికవేయఁబడినది.

ఉత్త్యక్తము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఎగఁజిమ్మఁబడినది. 2. త్యక్తము, విడువఁబడినది. 3. వైరాగ్యము కలది.

ఉత్త్యాగము సం. వి. అ. పుం. 1. విడుపు, విడుచుట. 2. ఎగఁజిమ్ముట, పైకిఁద్రోయుట. 3. వైరాగ్యము.

ఉత్త్రాసము సం. విణ. (అ. ఆ. అ.) 1. మిక్కిలి భయము గలది. 2. భయము నతిక్రమించినది, భయము లేనిది. వి. అ. పుం. మిక్కిలిభయము.

ఉత్త్రిపదము సం. వి. అ. న. ఎత్తయినముక్కాలిపీఁట.

ఉత్థము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఉద్భూతము, పుట్టినది. 2. ఉద్గతము, వెలువడినది.

సీ. ఛిద్రోత్థవంశవలత్క్రూజ మనఁ జుట్టుతో
విప్పుతో దరిఁ దొండమాడ. ఆము. 4. 158.

3. ప్రబుద్ధము, మేల్కొన్నది.

సీ. ...సుప్తోత్థశార్దూలముల్. మనుచ. 3. 11.

ఉత్థాత సం. విణ. (ఋ. త్రీ. ఋ.)–ఉత్థాయి.

ఉత్థానము సం. వి. అ. న. 1. లేచుట, పైకి లేచుట. 2. నిలుచుట, నిలఁబడుట. 3, ఊర్ధ్వపతనము, పైకెగయుట. 4. ప్రబోధము, నిద్రనుండి లేచుట, మేలుకొనుట. 5. పురుషప్రమాణము, నిలువు. 6, ఉద్భవము, పుట్టుక; చంద్రాదుల ఉదయము.

శ్లో. ఇందుం నవోత్థానమివేందుమత్యై. సం. రఘు. 6. 31.

7. ఉద్యమము, పూనిక; పౌరుషము, పురుషప్రయత్నము. 8. సంతోషము. 9. తంత్రము, స్వరాజ్యచింత. 10. ప్రాంగణము, ముంగిలి. 11. చైత్యము, (పదుగురుచేరెడి యజ్ఞశాల దేవాలయము, మొ.) 12. సైన్యము. 13. యుద్ధము. 14. మలస్రావరోగము. 15. సమాప్తి. 16. హర్షము. 17. ఇల్లు. 18. ఇచ్ఛ.

ఉత్థానైకాదశి సం. వి. ఈ. స్త్రీ. విష్ణువు నిద్రనుండి లేచెడియేకాదశి, కార్తికశుక్లపక్షమందలి యేకాదశి.

ఉత్థాపకము సం. విణ. (అ. ఇకా. అ.) 1. లేవఁదీయునది. 2. మేలుకొలుపునది. 3. ప్రేరించునది, ఉద్దీపము. 4. నిలఁబెట్టునది.

ఉత్థాపనీయము సం –ఉత్థాప్యము.

ఉత్థాపయత్ సం. శత్ర. 1. లేవఁదీయుచున్న. 2. నిలఁబెట్టుచున్న. 3. ఉదయింపఁజేయుచున్న; బయలుదేఱఁదీయుచున్న.

ఉత్థాపి సం. విణ. (న్. నీ. న్.) – ఉత్థాపకము.

ఉత్థాపించు సం. స. క్రి. నిక్కించు, నిగుడఁజేయు.

క. మెండుగ నుత్థాపించిన,దండము గమనమున
కెగ్గు దలఁపఁగ వీనుల్,బెండువడ నోంద్ర
పెట్టుచు, దుండగపుఖరంబు దన కెదుర్పఱ
తేరన్. వేం. పంచ. 3. 54.

ఉత్థాపితము సం. విణ. (అ. ఆ. అ.) 1. లేపఁబడినది. 2. పురికొల్పఁబడినది. 3. పుట్టింపఁబడినది.

ఉత్థాపితవ్యము సం.– ఉత్థాప్యము.

ఉత్థాప్యమానము సం. విణ. (అ. ఆ. అ.) 1. లేవఁదీయఁబడుచున్నది. 2. నిలఁబెట్టఁబడుచున్నది. 3. లేపఁబడుచున్నది. 4. వృద్ధినొందింపఁబడుచున్నది.

ఉత్థాప్యము సం. విణ. (అ. ఆ. అ.) 1. లేపఁదగినది. 2. పైకెత్తఁదగినది. 3. పురికొల్పఁదగినది. 4. లేవఁగొట్టఁదగినది.

ఉత్థాయకము సం. విణ. (అ. యికా. అ.)–ఉత్థాయి.

ఉత్థాయి సం. విణ. (న్. నీ. న్.) 1. లేచునది. 2. వెలువడునది. 3. పొడచూపునది, ఉదయించునది.

ఉత్థితము సం. విణ. (అ. ఆ. అ.) 1. లేచినది. 2. నిలఁబడినది, నిలిచియున్నది. 3. పైకెగసినది, మీఁదికిఁ బోయినది. 4. పెరిఁగినది,వృద్ధినొందినది. 5. పుట్టినది; ఉదయించినది (చంద్రాది). 6. పూనినది, ఉద్యుక్తము. 7. ఎత్తయినది.

ఉత్థితాంగుళి సం. వి. ఇ. పుం. వ్రేళ్లు చాఁచినఅఱచేయి, చపేటము.

ఉత్థితి సం. వి. ఇ. స్త్రీ – ఉత్థానము.

ఉత్పచిష్ణువు సం. విణ. (ఉ.) 1. పచనము సేయునది, వండునది. 2. పైనుండి వంచెడిస్వభావము గలది (తృణాది).

ఉత్పతనము సం. వి. అ. న. 1. ఎగురుట; పైకి దుముకుట. 2. (గర్భాదులనుండి) వెలువడుట, పుట్టుక. 3. మీఁదికిఁబోవుట, (చెట్టు మొదలగునవి) ఎక్కుట.

(ఉత్పతత్ మొదలగునవి పతత్ మొదలగువాని వలె గ్రహించునది.)

ఉత్పతము సం. వి. అ. పుం. – పైకెగురునది – పిట్ట, పక్షి (త్రి. ని.).

ఉత్పతిత సం. విశే. (ఋ. త్రీ. ఋ.) ఎగిరెడువాఁడు.

ఉత్పతితము సం. విశే. (అ. ఆ. అ.) పైకిఁబోయినది, ఊర్ధ్వగతము.

ఉత్పతిష్ణువు సం. విశే. (ఉ.) మీఁదికిఁ బోవుస్వభావము గలది, ఊర్ధ్వగమనశీలము.

ఉత్పత్తి సం. వి. ఇ. స్త్రీ. 1. పుట్టుక, జననము. 2. ఊర్ధ్వగమనము, పైకిఁ బోవుట. 3. ఉత్పత్తిస్థానము (ఉదా : 'ఉత్పత్తిః కలానాం' కాదం. 10 పా. 2 పం.)

ఉత్పథము సం. విశే. (అ. ఆ. అ.) 1. మార్గమునతిక్రమించినది. 2. న్యాయమును మీఱినది. వి. అ. పుం. 1. కానిత్రోవ, తప్పుదారి. 2 – న్యాయరీతి నతిక్రమించినది – తప్పు.

ఉత్పన్నభక్షి సం. విశే. (న్. నీ. న్.) ఎప్పుడు దొరకినది అప్పుడు తినువాఁడు; నిలువఁజేయుట కేమియు లేనివాఁడు; కష్టజీవనుఁడు.

ఉత్పన్నము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఉద్భూతము, పుట్టినది 2. సిద్ధించినది, ఒనగూడినది.

ఉత్పల సం. వి. ఆ. స్త్రీ. ఉత్పలశారిబ, నల్లసుగంధిపాల (వృ. వి.).

ఉత్పలగంధికము సం. వి. అ. న. గోశీర్షమనెడి చందనము, హరిచందనము, పచ్చనిగంధము.

ఉత్పలపత్త్రకము సం. వి. అ. న. (వైద్య) కలువఱేకువలె నుండునొకశస్త్రము.

ఉత్పలపత్త్రము సం. వి. అ. న. 1. కలువఱేకు. 2 బ. పిఱుఁదులమీఁదినఖక్షతములు.

సీ. పురుషుఁ డుత్పలపత్త్రములు పిఱుందను
నుంప నవని లాంగలరేఖ నమరె ననియు.
కవిరా. 4. 80.

వ. అతివిపులపులినజఘనారోహంబుల నుత్పలపత్త్రంబుల నెంపుచు. వసు. 2. 140.

3. ఒకవిధమైనబొట్టు, తిలకభేదము.

ఉత్పలమాల సం. వి. ఆ. స్త్రీ. 1. కలువలదండ. 2. (ఛంద) ఒకానొకవృత్తము.

ఉత్పలము సం. విశే. (అ. ఆ. అ.) కండలేనిది, కృశించినది. వి. అ. న. 1. కలువ 2. చెంగల్వకోష్టు (వృ. వి.).

3. పద్మము, కమలము (అమరసుధ).

శ్లో. ఇదమార్ద్రస్మితజ్యోత్స్నం స్నిగ్ధనేత్రోత్పలం ముఖం, ఇతి జ్యోత్స్నోత్పలాయోగాదయుక్తం నామరూపకమ్ కావ్యాద. 2. 79).

(ఈ యర్థమున ప్రచుర ప్రయోగము లేదు.)

ఉత్పలశారిబ సం. వి. ఆ. స్త్రీ. నల్లసుగంధిపాల (వృ. వి.).

ఉత్పలాక్షి సం. వి. ఈ. స్త్రీ. కలువకంటి; స్త్రీ.

ఉత్పలి సం. విశే. (న్. నీ. న్.) ఉత్పలములు మిక్కిలి కలది (సంస్కృ. మొ.).

ఉత్పలిని సం. వి. ఈ. స్త్రీ. 1. ఉత్పలముల సమూహము. 2. కలువతీఁగ.

ఉత్పవనము సం. వి. అ. న. 1. ద్రవద్రవ్యములకు దర్భలతోఁజేయునొకానొక సంస్కారము. 2. శుద్ధిచేయుట.

ఉత్పవిత సం. విశే. (ఋ. త్రీ. ఋ.) 1. దర్భలతో పవిత్రము చేయువాఁడు. 2. శుద్ధిచేయువాఁడు.

ఉత్పశ్యుఁడు సం. విశే. (అ. ఆ. అ.) మీఁదుగా చూచువాఁడు.

ఉత్పాటకము సం. విశే. (అ. ఇకా. అ.) పెకల్చునది, పెల్లగించునది. వి. అ. పుం. చెవితమ్మెయందలి రోగవిశేషము.

ఉత్పాటనము సం. వి. అ. న. 1 పెఱుకుట, పెకలించుట. 2. కుఱుపువలనఁ గలుగునొకానొక బాధ.

ఉత్పాటనీయము సం – ఉత్పాటితవ్యము.

ఉత్పాటము సం. వి. అ. పుం. 1. పెకల్చుట, నిర్మూలము సేయుట. 2. చెవితమ్మెయందుఁగలిగెడి యొకానొకరోగము.

ఉత్పాటయత్ సం. శత్ర. పెకలించుచున్న.

ఉత్పాటయమానము సం. విణ. (అ. ఆ. అ.) పెకలించుచున్నది.

ఉత్పాటి సం. విణ. (న్. నీ. న్.) పెకల్చునది.

ఉత్పాటించు సం. స. క్రి. పెఱుకు, పెకల్చు.

వ. ...కపాలంబుల నాస్ఫోటించుచుఁ గపోలంబుల నుత్పాటించు నరంబుల వదలించుచు ....ఉ. రా. 2. 61.

ఉత్పాటిక సం. వి. ఆ. స్త్రీ. చెట్టుయొక్క పైపట్ట, బెరడు.

ఉత్పాటిత సం. విణ. (ఋ. త్రీ. ఋ.) ఉత్పాటించువాఁడు.

ఉత్పాటితము సం. విణ. (అ. ఆ. అ.) ఉత్పాటింపఁబడినది.

ఉత్పాటితవ్యము సం. విణ. (అ. ఆ. అ.) పెకలింపఁదగినది.

ఉత్పాట్యమానము సం. విణ. (అ. ఆ. అ.) పెకలింపఁబడుచున్నది.

ఉత్పాట్యము సం — ఉత్పాటితవ్యము.

ఉద్పాతకము సం. విణ. (అ. తికా. అ.) 1. పైకెగయునది, పయికిఁబోవునది. 2 ఉపద్రవమును గలిగించునది.

ఉత్పాతము సం. వి. అ. పుం. 1. పైకిఁబోవుట. 2. దుముకుట, ఎగురుట. 3. శుభాశుభసూచకముగుమహాభూతవికారము. (ఇది దివ్యాదిభేదములచే త్రివిధము: దివ్యము—సూర్యగ్రహణము చంద్రగ్రహణము,మొ. అంతరిక్షము — ఉల్కాపాతము,మొ. భౌమము — భూకంపాదికము). 4. ఉపద్రవము.

శ్లో. ఉపలింగం త్వరిష్టం స్యాదజన్యం డింబవిప్లవౌ, డమరోపప్లవోత్పాతా ఉపసర్గ ఉపద్రవః. (వై. ని.).

ఉత్పాదకము సం. విణ. (అ. దికా. అ.) పుట్టించునది, కలిగించునది. వి. అ. పుం. శరభము (ఇది ఎనిమిది కాళ్లమృగము-దీనికి ఇతరమృగములకు వలె నాలుగుకాళ్లును అదనముగా వీఁపుమీఁద నాలుగు కాళ్లును ఉండును).

ఉద్పాదనము సం. విణ. (అ. ఆ. అ.) పుట్టించునది, కలిగించునది. వి.అ.న. పుట్టించుట, కలిగించుట.

ఉత్పాదనీయము సం — ఉత్పాద్యము.

ఉత్పాదము సం. విణ (అ. ఆ. అ.) పైకెత్తినపాదములు కలది. వి. అ. పుం. పుట్టుక; సంభవము, కలుగుట.

ఉత్పాదయత్ సం. శత్ర. పుట్టించుచున్న, కలిగించుచున్న.

ఉత్పాదయమానము సం. విణ. (అ. ఆ. అ.) పుట్టించుచున్నది, కలిగించుచున్నది.

ఉత్పాదయితవ్యము సం — ఉత్పాద్యము.

ఉత్పాదశయము సం. వి. అ. పుం — కాళ్లు పైకిఁబెట్టుకొని పరుండునది-టిట్టిభపక్షి, తీతువుపిట్ట.

ఉత్పాదశయము సం. విణ. (అ. ఆ అ.) కాలు పయికెత్తుకొని పరుండువాఁడు. వి. అ. పుం. శిశువు.

ఉత్పాది సం. విణ. (న్. నీ. న్.) 1. పుట్టుకగలది, పుట్టినది. 2. పుట్టించునది; కలిగించునది.

ఉత్పాదించు సం. స. క్రి - ఉత్పాదిల్లఁజేయు—1. పుట్టించు, కను.

క. భూదేవుఁడు శూద్రస్త్రీ,నాదఁ మునఁ బెండ్లియాడి యాసతియందు,త్పాదించినపుత్త్రుండు ని,షాదుం డనఁబరఁగుచుండు సమ్మదలీలన్. విజ్ఞా. ఆచా. 135.

2. సృజించు.

వ. నలువ...సప్తమునుల నుత్పాదించి కౌమారంబున షష్ఠసర్గంబు నిర్మించె. మార్క. 4. 25.

ఉత్పాదిక సం. వి. ఆ. స్త్రీ. 1. హిలమోచిక,చిలుకకూర (వృ.వి.) 2. పూతిక, కొమ్మనగొట్టెపిండిచెట్టు. 3. దేహిక యనుకీటము.

ఉత్పాదిత సం. విణ. (ఋ. త్రీ. ఋ.) — ఉత్పాదకము.

ఉత్పాదితము సం. విణ. (అ. ఆ. అ.) పుట్టింపఁబడినది; కలిగింపఁబడినది.

ఉత్పాదిల్లు సం. అ. క్రి. 1. పుట్టు.

క. ...విష్ణుదేవునంశంబున ను,త్పాదిల్లెఁ గృష్ణుఁడపగతఖేదుఁడు వసుదేవదేవకీదేవులకున్. భార. ఆది. 8. 74.

2. కలుగు.

క. ...యుష్మద్వేదమునఁ జేసి యెగ్గు,త్పాదిల్లు
ధరిత్రిఁ బ్రజకు భయజననంబై. భా. సభా. 2. 185.

ఉత్పాద్యమానము సం. విశే. (అ. ఆ. అ.) పుట్టింపఁబడుచున్నది; కలిగింపఁబడుచున్నది.

ఉత్పాద్యము సం. విశే. (అ. ఆ. అ.) పుట్టింపఁదగినది; కలిగింపఁదగినది.

ఉత్పాలి సం. వి. ఈ. స్త్రీ. ఆరోగ్యము, స్వస్థత.

ఉత్పావము సం. వి. అ. పుం — ఉత్పవనము.

ఉత్పింజర(ల)ము సం. విశే. (అ. ఆ. అ.) మిక్కిలి వ్యాకులమైనది.

ఉత్పిబుఁడు సం. విశే. (అ. ఆ. అ.)-పాత్రాదులను -ఎత్తి త్రాగువాఁడు.

ఉత్పీడన సం. వి. ఆ. స్త్రీ — ఉత్పీడము.

ఉత్పీడనము సం. వి. అ న — ఉత్పీడము.

ఉత్పీడము సం. వి. అ. పుం. 1. ఉన్మథనము, కలఁచుట. 2. రాయిడి, రారాపు. 3. పిడుచుట. 4. అతిశయము.

శ్లో. పూరోత్పీడే తటాకస్య పరీవాహః ప్రతిక్రియా. ఉ. చ. 3. 29.

ఉత్పుచ్ఛము సం. విశే. (అ. ఆ. ఈ. అ.) తోఁక పైకెత్తుకొన్నది.

ఉత్పుటకము సం. వి. అ. పుం. (వైద్య) చెవితమ్మె యందుఁ గలుగురోగవిశేషము.

ఉత్పుటము సం. విశే. (అ. ఆ. అ.) వికసించినది.

ఉత్పులకము సం. విశే. (అ. ఆ. అ.) 1. గగ్గురుపాటు గలది. 2. సంతోషించినది.

ఉత్ప్రబంధము సం. విశే. (అ. ఆ. అ.) ఎడతెగనిది. వి. అ. పుం. ఉద్గ్రంథము, గొప్పగ్రంథము.

ఉత్ప్రభము సం. విశే. (అ. ఆ. అ.) పయికి వచ్చిన కాంతులు గలది; మిక్కిలి కాంతిగలది.

ఉత్ప్రసవము సం. వి. అ. పుం. గర్భస్రావము.

ఉత్ప్రాసనము సం. వి. అ. న — ఉత్ప్రాసము.

ఉత్ప్రాసము సం. వి. అ. పుం. ఉపహాసము, ఎత్తిపొడుపుమాట.

ఉత్ప్రేక్ష సం. వి. ఆ. స్త్రీ. 1. ఊహించుట; ఊహ. 2. (అలం) ఒక అర్థాలంకారము 3. అనవధానత, పెచ్చరికలేమి.

ఉత్ప్రేక్షణము సం. వి. అ. న. 1. పైకి చూచుట. 2. ఊహించుట, ఇది యీపదార్థముగా నుండవచ్చునని తలంచుట; ఉత్ప్రేక్షించి చెప్పుట.

ఉత్ప్రేక్షించు సం. స. క్రి. 1. ఊహించు.

శా. ...ఆ, భీముం బిమ్మను వద్దురాత్మునెల పుత్ప్రేక్షింప నేతంగులన్. హరి. పూ. 7. 7.

2. ఉత్ప్రేక్ష గలుగునట్లు చెప్పు; ఉత్ప్రేక్షాలంకారయుక్తముగా వర్ణించు.

(ఉత్ప్రేక్ష్యము మొదలగునవి అపేక్ష్యము మొదలగువానివలె గ్రహించునది.)

ఉత్ప్లవ సం. వి. ఆ. స్త్రీ. పడవ.

ఉత్ప్లవనము సం వి. అ న. 1. దాఁటుట. 2. పైకి దూఁకుట. 3. పైని తేలుట.

ఉత్ప్లవము సం. వి. అ. పుం. దాఁటు, గంతు.

ఉత్ఫుల్లము సం. విశే. (అ. ఆ. అ.) 1 వికసించినది (పువ్వు). 2 విడినది; తెఱచియున్నది (కన్ను). 3. ఉబ్బినది, బలిసినది. 4. ఉత్తానము, వెలికిలఁబడియుండునది. వి. అ. న. 1. ఆఁడుగుఱి. 2. సురతబంధవిశేషము.

ఉత్సంగము సం. వి. అ. పుం. 1. ఒడి. 2. తొడ. 3. తుంటి, నితంబము. 4. మధ్యభాగము. (కర్ణోత్సంగము, మొ.) 5 పైభాగము 6. శిఖరము 7. అధికమైనకూడిక. 8. పైనికలియుట. 9. అభినయహస్తవిశేషము 10. ఆలింగనము.

ఉత్సంగితము సం. విశే. (అ. ఆ. అ.) 1. సంసర్గము కలదిగాఁ జేయఁబడినది. 2. ఒడియందు పెట్టుకొనఁబడినది.

ఉత్సంగిని సం. వి. ఈ. స్త్రీ కనుఱెప్పల లోపలియందున లేచుమొటిమ.

ఉత్సంగుఁడు సం. వి. అ. పుం-సంగము విడినవాఁడు - సన్న్యాసి.

ఉత్సన్నము సం. విశే. (అ. ఆ. అ.) 1. నష్టము, నశించినది. 2. ఖండించినది. 3. వాడుకలో లేనిది, ప్రచారములో లేనిది (గ్రంథము, మొ.) 4. ఉద్గతమైనది, ఉబికినది.

ఉత్సము సం. వి. అ. పుం. ఊటగలచోటు; ఊట.

ఉత్సరణీయము సం. విణ (అ. ఆ. అ.) తొలఁగింపఁ దగినది.

(ఉత్సృతము మొదలగునవి సృతము మొదలగు వానివలె గ్రహించునది.)

ఉత్సర్గము సం. వి. అ. పుం. 1. విడుచుట. 2. విచ్చలవిడిగాఁ దిరుగ విడుచుట, జన్నియవిడుచుట (వృషోత్సర్గము, మొ.) 4. ఈవి. 4. (వేదాధ్యయనవ్రతాదుల) ముగియుక, సమాప్తి. 5. సామాన్య విధి. (వ్యతి అపవాదము-విశేషవిధి.) 6. గుదస్థానము, పాయువు.

ఉత్సర్గి సం. విణ. (న్. నీ. న్.) 1. విడుచువాఁడు. 2. ఇచ్చువాఁడు.

ఉత్సర్జనము సం. వి. అ. న. 1. విడుచుట. 2. దానము. 3. అధ్యయనాదులు సమాప్తిచేయుట.

ఉత్సర్జించు సం. అ. క్రి. విసర్జించు, విడుచు.

సీ. మాట లాడుచు మలమూత్రము లుత్సర్జించు
...కాశీ. 6. 46.

(ఉత్సృజన్ మొదలగునవి సృజన్ మొదలగు వానివలె గ్రహించునది.)

ఉత్సర్జితము సం. విణ. (అ. ఆ. అ.) విడిపింపఁబడినది.

ఉత్సర్పణము సం. వి. అ. న — ఉత్సర్పము.

ఉత్సర్పము సం. వి. అ. పుం. 1. పైకిఁ బోవుట, ఎగఁబ్రాఁకుట. 2. ఉల్లంఘనము, దాఁటుట. 3. పయి కుబుకుట.

ఉత్సర్పి సం. విణ. (న్. నీ. న్.) 1. పైకెగురునది, మీఁదికిఁ బ్రాఁకునది. 2. గొప్పవిషయములగుఱించి పోవునది. ఉదారము.

వ. ఉత్సర్పిణీ ఖలు మహతాం ప్రార్థనా. సం. శాకుం. 7.

ఉత్సర్య సం. వి. ఆ. స్త్రీ. పొర్లుటకుఁ దగినస్థితిలో నున్నయావు. ఎదపదను గలయావు.

ఉత్సవము సం. వి. అ. పుం 2. ఆనందమును పుట్టించుకార్యము (పండుగు వివాహము, మొ.) 2. సంతోషము. 2. కోపము. 4. గర్వము. 5. కోరికలు పుట్టుట.

ఉత్సవసంకేతులు సం. వి. అ. పుం. బ. వివాహము సంబంధములు లేక విచ్చలవిడిగా స్త్రీలును బురుషులును వర్తించునొక పర్వతీయజాతిభేదము.

ఉత్సహించు సం. అ. క్రి. 1. యత్నించు, కడఁగు.

గీ. అనఘులార సంసిద్ధుల రైతి రింకఁ, దడయ
నేటికి నిర్మలోదాత్తగతిక, నుత్సహింతురుగా
కన్న మత్సరాది, బంధకంబులఁ బోఁద్రోచి
బ్రాహ్మణుండు. భార. శాం. 4. 168.

2. ఉత్సాహపడు, ఉబ్బు.

ఉ. వాయువుచేఁ బ్రభూత మగువానవలెన్ నిజ
శార్ఙ్గముక్త మౌ, సాయకజాత మద్దనుజసై
న్యముముంచిన నుత్సహించి నా, రాయణుఁ
డొత్తెనప్పుడు యుగాంతపయోధరఘర్షణో
దిత, స్ఫాయదభంగురాశనినిభధ్వనిధుర్యము
శంఖవర్యమున్. ఉ. రా. 2. 58.

న. క్రి. పూను.

సీ. పయాయుధంబున నెమ్మియుఁ బోరంగనిష్ట
మయ్యాది యుత్సహింపుఁ డనిన. భార.
సభా 1. 197. (ఈయర్థమునఁ బ్రయో
గాంతరము గనఁబడలేదు.)

ఉత్సాదకము సం. విణ. (అ. దికా. అ.) నాశము సేయునది.

ఉత్సాదన సం. వి. ఆ. స్త్రీ. – ఉత్సాదనము.

ఉత్సాదనము సం. వి. అ. న. 1. తొలఁగించుట. 2. జిడ్డు పోవునట్లు తోముట; నలుఁగు పెట్టుట. 3. నశింపఁజేయుట, పోఁగొట్టుట. 4. పైకెత్తుట. 5. పెల్లగించుట. 6. దున్నుట. 7. ఔషధమురాచి వ్రణమును శుద్ధిచేయుట.

ఉత్సాదనీయము సం. విణ. (అ. ఆ. అ.) ఉత్సాదనముచేయఁ దగినది. వి. అ. న. పుండు మాన్పు మందు.

ఉత్సాదము సం. వి. అ. పుం. నాశము.

ఉత్సాదించు సం. స. క్రి. 1. పైకెత్తు. 2. పెల్లగించు. 3 నశింపఁజేయు.

వ. దైవానుకూల్యంబు లేక మానుషం బెంత
యయ్యు నేమి సేయుఁ బాండవు లేమిదైవ
సంపన్నులై రో యని వగచి యీయవసరం
బున ద్రుపదు భేదించి పాండవుల నుత్సాదింప
వలయు నెట్లనిన. భార. ఆది. 8. 12.

ఉత్సాదితము సం. విశే. (అ. ఆ. అ.) 1. పెల్లగింపఁబడినది. 2. నశింపఁజేయఁబడినది. 3. నలుఁగు పెట్టఁబడినది (శరీరాది.) 4. పైకెత్తఁబడినది.

ఉత్సారకుఁడు సం. విశే. (అ. రికా. అ.) తొలఁగించువాఁడు. వి. అ. పుం. 1. ద్వారపాలకుఁడు. 2. కావలివాఁడు. 3. మార్గమం దుండుజనులను తొలఁగించి దారిచేయుభటుఁడు.

ఉత్సారణ సం. వి. ఆ. స్త్రీ. — ఉత్సారణము.

ఉత్సారణము సం. వి. అ. న. 1. తొలఁగించుట, 2. కదలించుట. 3. జనులను తప్పించి దారిచేయుట.

ఉత్సారణీయము సం. విశే. (అ. ఆ. అ.) తొలఁగింపఁ దగినది.

ఉత్సారించు సం. స. క్రి. 1. తొలఁగించు. 2. కదలించు.

ఉత్సారితము సం. విశే. (అ. ఆ. అ.) 1. తొలఁగింపఁబడినది. 2. కదల్పఁబడినది.

ఉత్సార్యము సం. — ఉత్సారణీయము.

ఉత్సాహకము సం. విశే. (అ. హికా. అ.) ఉత్సహించునది.

ఉత్సాహన సం. వి. ఆ. స్త్రీ. — ఉత్సాహనము.

ఉత్సాహనము సం. వి. అ. న. ఉత్సాహము కలిగించుట.

ఉత్సాహము సం. వి. అ. పుం. 1. ప్రయత్నము, పూనిక. 2. ఆస్థ, అభిలాష. (మమోత్సాహభంగం మాకృథాః. హితో. 3.) 3. (రాజునకు వలయు) ప్రభుమంత్రోత్సాహశక్తులలో నొకటి. 4. (అలం) స్థాయిభావములలో నొకటి. (ఇది వీరరసమునకు స్థాయి) 5. శుభము. 6. సూత్రము, దారము. 7. (ఛంద) ఒకానొక వృత్తము.

ఉత్సాహవర్ధనము సం. వి. అ. పుం. వీరరసము.

ఉత్సాహి సం. విశే. (న్. నీ. న్.) ఉత్సాహము గలది.

ఉత్సాహించు సం. అ. క్రి. 1. విజృంభించు.

శా....ఝుంఝూమరు,ద్వైశ్రీం బొల్చుచు శా
ఖులిలఁ గుశుఁ డుత్సాహించె సోదర్యతోన్.
వై. భా. 6. 146.

2. ఉత్సాహపడు, కుతూహలపడు.

శా. ఓరత్నాకర నీకుమారిక నకుంఠోదారికిన్
శౌరికిన్, సారోదారికి దారగా నొసఁగ
నుత్సాహించునీవాంఛ యీ,డేఱున్...ల.
వి. 5. 15.

3. యత్నించు, కడఁగు.

సీ. వెడవింటిదొర దాడి వెడల నుత్సాహించు
చిలుకపైకములు విందులకుఁ దిరుగు. గీ....
చెలిపలుక...చంద్రా. 4. 141.

ఉత్సిక్తము సం. విశే. (అ. ఆ. అ.) 1. (జలాదులచే) ప్రోక్షింపఁబడినది, చల్లఁబడినది. 2. అతిశయించినది. 3. గర్వించినది. 4. పొంగినది (నది, మొ.) 5. (క్రోధాదులచే) ఉద్రేకము నొందినది.

ఉత్సుకము సం. వి. అ. పుం.—తహతహ,తమకము.

శ్లో. ప్రకుర్వతే కస్య మనో న సోత్సుకం. ఋతు
సంహారము. 1. 6.

ఉత్సుకుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. ఇష్టవస్తుప్రాప్తికై త్వరపడువాఁడు, తహతహపడువాఁడు, ఉవ్విళ్లూరువాఁడు. 2. ఇష్టార్థమునకై యత్నించువాఁడు.

ఉత్సూత్రము సం. విశే. (అ. ఆ. అ.) 1. సూత్రము (దారము)నుండి వీడినది, పెరిగిపోయినదారము గలది.

శ్లో. ...హారాణాం మణిభిరుపాశ్రితా సమన్తా
దుత్సూత్రైః. శిశు. 8. 53.

2. సూత్రమును (శాస్త్రనిబంధన వాక్యమును) మీఱినది.

శ్లో. అనుత్సూత్రపదన్యాసా. శిశు. 2. 112.

ఉత్సూరము సం. వి. అ. పుం. సాయంకాలము, దినావసానము.

ఉత్సృజించు సం. స. క్రి. విడుచు, విసర్జించు.

ఉ. తుమ్మను నింద్రియంబు నిజతోయమలంబు
లు నొందె నొందె మూత్రమ్ము మలమ్ముఁ
దుమ్ము బలదార్ఢ్యము పాలక యెవ్వఁడేని
నొక్కమ్మడి నుత్సృజించు నతఁడుండఁడు
ప్రాణముతోడఁ గూడి యేకమ్ముగువత్సర
మ్ము గడిగాంచినపిమ్మట వాసరార్ధమున్.

కాశీ. 5. 258. (బాలవ్యాకరణానుసారముగ 'ఉత్సర్జించు' అనియుండనగు.

ఉత్సృష్టము సం. విశే. (అ. ఆ. అ.) 1. విడువఁబడినది. 2. ఈయఁబడినది.)

ఉత్సృష్టి సం. వి. ఇ. స్త్రీ. 1. విడుచుట. 2. ఇచ్చుట.

ఉత్సేకము సం. వి. అ. పుం. 1. ప్రోక్షణము, చల్లుట. 2. ఉద్రేకము, అతిశయము, హెచ్చుట. 3. గర్వము, కావరము. 4. (నది, మొ) పొంగుట; ఉప్పొంగుట.

ఉత్సేకి సం. విశే. (న్. నీ. న్.) 1. అతిశయించినది. 2. పొంగినది; ఉప్పొంగినది. (నది, మొ.) 3. గర్వము గలది.

ఉత్సేకించు సం. స. క్రి. 1. అతిశయించు. 2. గర్వించు. 3. పొంగు; ఉప్పొంగు.

సీ. ...ఉత్సేకించి యుల్లాసించినాఁడో కలంగినాఁడో. గీ. యుత్సవమొ వైభవమొ లేమియో కలిమియొ, పగలొ రాత్రియొ యెఱుఁగఁడా బ్రాహ్మణుఁడు. నవమధూకప్రసూనసంభవపు మధువు,దలము దప్పంగఁ ద్రావి మత్తా వహించి. శివరా. 3. 15.

స. క్రి. ప్రోక్షించు, చల్లు.

ఉత్సేచనము సం. వి. అ. న. పైకి చల్లుట.

ఉత్సేధము సం. విశే. (అ. ఆ. అ.) పొడువైనది. వి. అ. పుం. 1. పొడవు. 2. బలుపు. 3. దేహము. 4. గొప్పతనము.

ఉత్స్మయము సం. విశే. (అ. ఆ. అ.) వికసించినది (పుష్పాది). వి. అ. పుం. చిఱునవ్వు.

ఉత్స్మితము సం. వి. అ. న. చిఱునవ్వు.

ఉత్స్వనము సం. విశే. (అ. ఆ. అ.) పెద్దధ్వనిగలది. వి. అ. పుం. పెద్దధ్వని

ఉత్స్వప్నుఁడు సం. విశే. (అ. ఆ. అ.) స్వప్నమున కలవరించువాఁడు.

ఉద్ సం. అవ్య. ఇది సమాసపూర్వపదముగా నుండి తఱచుగా నీక్రిందియర్థములఁ దెలుపును.

1. ఊర్ధ్వము.

ఉదా: ఉద్గమనము—ఊర్ధ్వగమనము.

2. ఉద్ధృతము, ఎత్తఁబడినది.

ఉదా: ఉద్బాహువు—ఎత్తఁబడినబాహువులుగలవాఁడు.

3. ఉత్కృష్టము, అధికము.

ఉదా: ఉద్బలుఁడు—అధికబలము గలవాఁడు.

4. ఉన్నతము, ఎత్తైనది.

ఉదా: ఉత్తోరణము — ఎత్తయినబహిర్ద్వారము గలది.

5. ఉత్క్రాంతము, మీఱినది.

ఉదా: ఉత్కులుఁడు—కులమర్యాదలు దాఁటినవాఁడు.

6. ఉద్గతము. (క) పోయినది.

ఉదా: ఉన్నిద్రుఁడు—నిద్రలేనివాఁడు.

(చ) పైకివచ్చినది.

ఉదా: ఉత్పటము — చెట్టుపట్టనుండి వెలుపలికి వచ్చినది. (జిగురు, మొ.)

ఉదంకము సం. వి. అ. పుం. (నూనె నెయ్యి మొదలగునవి పోసెడి) తోలుతిత్తి, సిద్దె.

ఉదంచనము సం. విశే. (అ. ఈ. అ.) ఎగఁజిమ్ముటకు సాధనమయినది, పైకిఁ ద్రోయుటకు సాధనమైనది. వి. అ. న. 1. మూయుట కుపయోగించు పాత్రము, మూఁకుడు. 2. నూతినుండి నీళ్లు చేఁదుపాత్ర; చేఁద. 3. ఎగఁజిమ్ముట, పైకివైచుట.

ఉదంచితము సం. విశే. (అ. ఆ. అ.) 1. పూజింపఁబడినది. 2. విజృంభించినది. 3. పైకి విసరఁబడినది.

ఉదంతపాలము సం. వి. అ. పుం. 1. ఒకజాతిచేఁప 2. సర్పభేదము.

ఉదంతకము సం. — ఉదంతము.

ఉదంతము సం. వి. అ. పుం. వృత్తాంతము, వార్త.

ఉదంతిక సం. వి. ఆ. స్త్రీ. తృప్తి.

ఉదంతుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. వడ్డివర్తకముచేయువాఁడు, వార్ధుషికుఁడు. 2. మంచివాఁడు, సజ్జనుఁడు.

ఉదకక్రియ సం. వి. ఆ. స్త్రీ. పితృదేవతాదులకుఁ జేయుజలాదితర్పణము. (ఇట్లే ఉదకకర్మము, ఉదకకార్యము, మొ.).

ఉదకదానము సం. వి. అ. న — ఉదకక్రియ.

ఉదకదుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. నీరిచ్చువాఁడు. 2. పితృదేవతలకు జలతర్పణము చేయువాఁడు, సన్నిహితజ్ఞాతి.

ఉదకపరీక్ష సం. వి. ఆ. స్త్రీ. వివాహాదులందు లౌకిక ప్రమాణములు దొరకనిచోఁ జేయఁదగు దివ్య ప్రమాణభేదము.

ఉదకమాడు సం. అ. క్రి. (ఉదకము+ఆడు) స్నానముచేయు.

గీ. ఒక్కప్రొద్దుండి సెలయేట నుదకమాడి,నాథ
నాథుండు. ..కాశీ. 3. 37.

ఉదకములాడు — నీళ్లాడు, ప్రసవించు.(గ్రా.) ఉదకాలాడు (వ్యవ).

ఉదకము సం. వి. అ. న. జలము, నీరు.

ఉదకమేహము సం. వి. అ. పుం. నీరుడురోగము, మూత్రమధికముగాఁ అగువ్యాధి.

ఉదకమేహి సం. విశే. (న్. నీ. న్.) ఉదకమేహరోగము గలవాఁడు.

ఉదక(కి)లము సం. విశే. (అ. ఆ. అ.)జలముగలది.

ఉదకశాకము సం. వి. అ. పుం. న. నీళ్లయందే మొలచుకూర (తూఁటికూర, మొ.)

ఉదకీర్ణము సం. వి. అ. పుం. కానుగు (వృ.వి.)

ఉదకీర్యము సం — ఉదకీర్ణము.

ఉదకుంభము సం. వి. అ. పుం. ఉదకకుంభము, నీటిపాత్ర.

ఉదకేవిశీర్ణము సం. విశే. (అ. ఆ. అ.) - నీటియందు ఎండఁబెట్టఁబడినది-ఇది నిష్ఫల మనునర్థమును దెలుపుమ.

ఉదక్కు సం. విశే. (చ్. చీ. చ్.) 1. ఊర్ధ్వగతము, పయికిఁ బోవునది. 2. ఎత్తయినది.(చూ. ఉదగ్భూమము.) 3. (దేశకాలములందు)అనంతరము, పిమ్మటిది, అవ్వలిది. 4. ఉత్తరపుది; ఉత్తరంపు వంకకుఁదిరిగినది. (ఉదా : ఉదఙ్ముఖుఁడు).

ఉదక్తము సం. విశే. (అ. ఆ. అ.) - నూయి మొదలగువానినుండి - పైకెత్తఁబడినది (జలాది). ఉదా: ఉదక్తముదకం కూపాత్ (కౌముది).

ఉదక్ప్రవణము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఉత్తరంపు వైపునకు ఏటవాలుగా నుండునది. 2. ఉత్తరమార్గగతికి హేతువయినది (యజ్ఞము, మొ.).

ఉదక్య సం. వి. ఆ. స్త్రీ. రజస్వల, ముట్టుత.

ఉదక్యము సం విశే. (అ. ఆ. అ.) 1. జలము నపేక్షించునది (వరి, మొ.) 2-జలస్నానముచేయవలసినది-అశుచియైనది.

ఉదగద్రి సం. వి. అ. పుం. - ఉత్తరదిక్కునందలి పర్వతము - హిమాలయము.

ఉదగయనము సం. వి. అ. న. ఉత్తరాయణము.

ఉదగాహము సం. వి. అ. పుం - నీటియందుఁ జొచ్చుట - ఉదకగాహము, స్నానము.

ఉదగ్భూమము సం. విశే. (అ. ఆ. అ — ఉదక్+భూమి) ఉన్నతమైనభూమి గలది (దేశము, మొ.).

ఉదగ్రము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఉన్నతము, ఎత్తయినది. 2. దీర్ఘము, పొడువైనది. 3. గొప్పది, పెద్దది. 4. వృద్ధము, మిక్కిలి పెరిఁగినది. 5. భయంకరము. 6. ఉద్ధతము,గర్వించినది.

శ్లో. మదోదగ్రాఃకకుద్మన్తః.సం.రఘు. 4. 22.

ఉదజము సం. వి. అ. పుం. (పశువులను) త్రోలుట.

ఉదధి సం. వి. ఇ. పుం. 1. సముద్రము.2.(గణిత) నాలుగు.

సం. విశే. ఇ. పుం. నీరు పోసికొనుట కుపయోగించునది (కుండ, మొ.).

ఉదధిమలము సం. వి. అ. పుం.సముద్రపునురుఁగు.

ఉదధిమేఖల సం. వి. ఆ. స్త్రీ - సముద్రము మొలనూలుగాఁగలది - భూమి.

ఉదన్య సం. వి. ఆ. స్త్రీ. పిపాస, నీళ్లుత్రాగనిచ్ఛ.

ఉదన్వంతము సం. వి. త్. పుం. సముద్రము.

ఉదపాత్రము సం. వి. అ. న. ఉదపాత్రము, నీటిపాత్ర.

ఉదపాత్రి సం. వి. ఈ. స్త్రీ. ఉదకపాత్రి,నీటిపాత్ర.

ఉదపానమండూకము సం. వి. అ. పుం. నూతిలోని కప్ప (ఇది తనయిరుగుపొరుగులుతప్ప ఇతరము లేదనుకొనువాఁడు అనునర్థమున నుపయుక్తము.).

ఉదపానము సం. వి. అ. పుం. న. నూయి.

ఉదబిందువు సం. వి. ఉ. పుం. ఉదకబిందువు, నీటిబొట్టు

ఉదమానము సం. వి. అ. పుం. న. ఆఢకమానమందు ఏఁబదియవపాలు.

ఉదమేఘము సం. వి. అ. పుం. నీళ్లుగలమబ్బు.

ఉదయనీయ సం. వి. ఆ. స్త్రీ. యజ్ఞాంతమందుఁ జేసెడి యిష్టి.

ఉదయనుఁడు సం. వి. అ. పుం. 1. అగస్త్యుఁడు. 2. వత్సరాజు. 3. ఉదయనాచార్యుఁడు.

ఉదయపురము సం. వి. అ. న. మార్వాందేశపు రాజధాని.

ఉదయభాస్కరము సం. వి. అ. పుం. సుగంధిద్రవ్యవిశేషము.

ద్వి. కడు నొప్పునుదయభాస్కరమున మెదిచి, చక్కఁగా మేళవించినచందనంబు, మిక్కిలి తనుపుగా మెయినిండ నలఁది. నవనాథ. 1. 63 పా. 16 పం.

ఉదయము సం. వి. అ. పుం. 1. ఉదయించుట, (సూర్యాదులు) పైకివచ్చుట. 2. (జ్యోతి) రాశియొక్క ఉదయరూప మగులగ్నము. 3. ఉద్గమము, వెడలుట. 4. ఉద్భవము, పుట్టుక. 5. వృద్ధి. 6. సృష్టి. (వ్యతి: ప్రలయము.) 7. తూర్పుకొండ, పొడుపుకొండ. 8. ఫలసిద్ధి.

శ్లో. అగమైస్సదృశారంభః ప్రారంభసదృశోదయః. సం. రఘు. 1. 15.

9. వడ్డి.

శ్లో. ఆజీవన్ స్వేచ్ఛయా దండ్యో దాప్య స్తంచాపి సోదయమ్. యాజ్ఞ. 2. 67.

ఉదయరాగపట్టులు వి. వి. బ. ఒకరకమువస్త్రములు.

వ. వెలిపట్టులును హొంబట్టులును బులుగోరుపట్టులును నుదయరాగపట్టులును నేత్రపట్టులును వజ్రపట్టులును...ద్వా. 3. 206.

ఉదయరాగము సం. వి. అ. పుం. 1. ఉదయకాలమందలియెఱుపు. 2. ఒకరకమువస్త్రము.

సీ....బొమ్మంచు ముయ్యంచుఁ బొవ్వళిహొంబట్టు నుదయరాగము....గీ. మొదలుగా వల్వలు ధరించి ముదిత లపుడు. ప్రబంధ. 272.

ఉదయాచలము సం. వి. అ. పుం. తూర్పుకొండ, పొడుపుకొండ.

ఉదయి సం. విశే. (న్. సీ. న్.) 1. ఉదయించునది. 2. పైకివెడలునది. 3. వర్ధిల్లునది.

ఉదయించు సం. అ. క్రి. 1. పుట్టు, కలుగు.

వ....అరిషడ్వర్గం బేమిట నుదయించు నెట్లు సమయు నెఱింగింపవే. భార. శాం. 3. 420. మార్క. పీఠి. 30.

2. (సూర్యచంద్రాదులు)ఉదయమగు, పొడుచు.

ఉదరంభరి సం — ఆత్మంభరి.

ఉదరగ్రంథి సం. వి. ఇ. పుం. గుల్మరోగము.

ఉదరత్రాణము సం. వి. అ. న.. 1. కడుపుతొమ్మి మొదలగుచోట ధరించెడియినుపకవచము. 2. మొలనూలు; నడికట్టు.

ఉదరపిశాచుఁడు సం. విశే. (అ. ఈ. అ.) సర్వాన్నభక్షుఁడు, తిండిపోతు.

ఉదరపోషణము సం. వి. అ. న. పొట్టపోసికొనుట, జీవనము చేయుట.

ఉదరము సం. వి. అ. న. 1. కడుపు. 2. మధ్యభాగము. 3. జలోదరాదిరోగము. 4. యుద్ధము. 5. నడుము, శరీరమధ్యభాగము.

శ్లో. ఉదరం పరిమాతి ముష్టినా కుతుకీ కోపిదమ స్వసుః కిము. సం. నైష. 2. 35.

ఉదరశయము సం. విశే. (అ. ఆ. అ) బోరగిలి పరుండునది. వి. అ. పుం. గర్భమందలిశిశువు.

ఉదరసర్వస్వుఁడు సం. విశే. (అ. ఆ. అ.) తిండిపోతు.

ఉదరావర్తము సం. వి. అ. పుం. బొడ్డు, నాభి.

ఉదరావేష్టము సం. వి. అ. పుం. 1. నడికట్టు. 2. ఏటికపాము.

ఉదరి సం. విశే. (న్. ఈ. న్.) పెద్దకడుపు గలవాఁడు.

ఉదరికుఁడు సం. విశే. (అ. ఆ. అ.) పెద్దబొజ్జ గలవాఁడు.

ఉదరిణి సం. వి. ఇ. స్త్రీ. గర్భిణి, చూలాలు.

ఉదరిపడు – ఉదరు. అ. క్రి. (ఉదరి+పడు)-హఠాత్సంభవము లైన భయక్రోధాదులచే-త్రుళ్లిపడు, చలించు, అదరిపడు, ఉలికిపడు.

వ. అమ్మహాధ్వని విని యుదరిపడి ధృతరాష్ట్రుం డిదియేమి రభసం బని విదురు నడిగిన ... భార. ఆది. 6. 21.

క. ఇది పూర్వపుఁగథ యంచును,మది నరయఁగ నీనిశక్తిమహిమావేశం, బుదితముగ నప్పు డట వి,ట్టాదవిన యర్థంబురీతి నుదరిపడి వెసన్. పరమ. 3. 108

ఉదరిపాటు వి. (√ఉదరిపడు) 1. అదరిపాటు,ఆకస్మికత్వము.

ద్వి. ఉదరిపాటునఁ దదంకోపరినుండి. విష్ణుమాయావిలాసము. పూ. 1. (శ. ర.).

2. ఉలికిపాటు.

గీ. అతనియాకారమును జూచి యదరి బెదరి, చెదరి పదములు తడఁబడ నుదరిపాటు,గదుర...ఉ. రా. 3. 347.

ఉదరిలుఁడు నం - ఉదరికుఁడు.

ఉదరు — ఉదురు. అ. క్రి. (క. ఒదఱు త.ఉదఱు.)

1. (భయక్రోధాదులచే) కంపించు.

ద్వి. అటు మూర్ఛ నొందినయంగదుఁ డపుడు, దెలిసి మోమునఁ గ్రమ్మదెంచు రక్తములఁ, బలుమఱుఁ గరములఁ బాయఁ ద్రోయుచును, నుదరుచు నప్పు డయోమయంబైన, గద యెత్తికొని మహాకాయుని రథము,పయికి లంఘించి...రం.రా. యు. 377పా. 18పం.

2. కదలు, చలించు.

చ. ఉదరెడుమోవి ముత్తుపలక లొత్తెడుమారులుఁ గేలుఁ జన్నులున్. కు. సం. 5. 630.

3. భయపడు, బెదరు.

ద్వి. ఉదరి తాపసు లెల్ల నొండొరుఁ గడవఁ,బదపదం డిదె మహాప్రళయంబు వచ్చె.ద్వి.హరిశ్చ. పూ. 416 పం.

4. కోపించు.

ఆ. అనుచు నుదరి పలుక విని హిడింబయుఁగడు, వెఱచి...భార. ఆది. 6. 201.

సీ. తోడికోడండ్రు వంతులకుఁ బట్టినచోట నుదరక తాలిమి నుండు మమ్మ.వరాహ,2.124.

రం. రా. బాల. 58 పా. 18 పం.

వి. కొ. అనా. (చూ.ఉదురు.) ఉద్ధతి, ఉదుటు.

చ. ఉదట రణోత్సవంబొదవ నూఱట నార్వఁగ నొక్కనోరు చాలదు. కు. సం. 12. 783.

జ. ఉదరిపడు, ఉదరిపాటు.

ఉదర్కము నం. వి. అ. పుం. 1. రాఁగలఫలము, భావిఫలము. 2. ఉత్తరకాలము,రాఁగలకాలము. 3. మదనకంటకము (వృ. వి.).

ఉదర్చి నం. వి. (స్.) పైకి ఎగయుజ్వాలలు గలది. వి. స్. పుం. 1. అగ్ని. 2. మన్మథుఁడు. 3. శివుఁడు.

ఉదర్దము నం. వి. అ. పుం. ఒకవిధమైనదద్దురురోగము, కుష్ఠభేదము.

ఉదర్యము నం. విశే. (అ. ఆ. అ.) ఉదరమందున్నది; ఉదరమునకు సంబంధించినది.

ఉదలావణికము నం. విశే. (అ. ఈ. అ.) 1. ఉప్పులో ఊరవేసినది. 2. ఉప్పునీట పక్వముచేయఁబడినది.

ఉదలు స. క్రి. విడుచు, వదలు. (చూ. ఉదలుచు). జ. ఉదలుచు.

ఉదలుచు(ల్చు) స. క్రి. (√ ఉదలు – క. ఉదర్చు)

1. (స్వార్థమున 'చు') వదలు, విడుచు.

క. కదియుచుఁ బాయుచుఁ బట్టుచు, నుదలుచుచుం బడుచు లేచు చుడుగుచు వడి గొం,చొదవెడుకినుకం గడు బె,ట్టిదముగఁ బెనఁగిరి చలంబు డింపక కడిమిన్. భార. విరా. 2. 348.

2. విదిలించు, విడిపించు.

ఉ. పాపవినిశ్చయుండు సతిపయ్యెదకొంగు కడంగి పట్టినన్, గోపముతో నుదల్చికొని కోమలియున్ వెస వావి వ్రేయుడున్. భార. అర. 6. 190.

ఉదవసితము నం. వి. అ. న. ఇల్లు.

ఉదవాపుఁడు నం. వి. అ. పుం. పితృదేవతలకు ఉదకతర్పణము చేయుజ్ఞాతి.

ఉదవాసము నం. వి. అ. పుం. 1. జలమందు నివసించుట. 2. (తపస్సునకై) జలమందు నిలిచియుండుట.

ఉదవాసి నం. విశే. (స్. సి. స్.) 1. (తపస్సునకై) నీటియందు నిలిచి యుండువాఁడు. 2. నీటియందు నివసించునది.

ఉదవాహము నం. వి. అ. పుం - నీటిని మోయునది - మబ్బు.

ఉదపీవధము సం. వి. అ. పుం. ఉదకపీవధము, నీళ్ల కావడి.

ఉదశరావము సం. వి. అ. పుం. నీటితో నిండియున్న మూఁకుడు.

ఉదశ్రువు సం. విణ. (ఉ.)-వెలికి వచ్చినకన్నీళ్లు గలవాఁడు - ఏడ్చువాఁడు. వి. ఉ. న. వెలికివచ్చిన కన్నీరు.

ఉదశ్విత్ సం. వి. త్. న. పెరుఁగును నీళ్లను సమభాగములుగాఁ గలిపి చేసినమజ్జిగ.

ఉదసక్తువు సం. వి. ఉ. పుం. ఉదకసక్తువు, నీటనానఁబెట్టిన బియ్యము యవలు మొదలగువాని పిండి.

ఉదస్తము సం. విణ. (అ. ఆ. అ.) 1. పైకి వైవఁబడినది, ఎగఁజిమ్మఁబడినది. 2. నిరసింపఁబడినది, తొలఁగింపఁబడినది; తఱుమఁబడినది. 3. కీడ్పఱుపఁ బడినది, అవమానపఱుపఁబడినది.

ఉదహారుఁడు సం. విణ. (అ. ఈ. అ.) నీళ్లు మోయువాఁడు.

ఉదాజము సం. వి. అ. పుం. పశుభిన్నములను (సేనాదికమును) నడుపుట.

ఉదాత్తము సం. వి. అ. పుం. 1. స్వరభేదము.(వ్యతి. అనుదాత్తము.) 2. దానము. 3. పెద్దమద్దెల. 4. అర్థాలంకారభేదము.

ఉదాత్తుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. గొప్పవాఁడు, అధికుఁడు. 2. ఇచ్చువాఁడు. 3. మనోజ్ఞుఁడు, ఒప్పిదము గలవాఁడు. వి. అ. పుం. (అలం) ధీరోదాత్తనాయకుఁడు.

ఉదానము సం. వి. అ. పుం. 1. కంఠమునం దుండు వాయువు,ప్రాణాదిపంచవాయువులలో నొకటి, 2. బొడ్డు. 3. సర్పవిశేషము.

ఉదాయుధుఁడు సం. విణ. (అ. ఆ. అ.) ఎత్తఁబడిన ఆయుధము గలవాఁడు, కత్తిదూసి నిలువఁ బట్టుకొన్నవాఁడు.

ఉదారము సం. వి. అ. పుం. ధాన్యవిశేషము, ఊదరలు.

శ్లో॥ ప్రియంగవోహ్యుదారాశ్చకోరదూషాస్సతీనకాః. విష్ణుపురాణము. ప్రథమాంశము. 6. అధ్యాయము.

ఉదారుఁడు సం. విణ (అ. ఆ. అ.) 1. దాత. 2. ఘనుఁడు, గొప్పవాఁడు. 3. సరళుఁడు, ఋజుభావము గలవాఁడు. 4. గంభీరుఁడు, మనస్సునందలి వికారములు వెలికిఁ దెలుపనివాఁడు. 5. నేర్పరి.

ఉదావర్త సం. వి. అ. స్త్రీ. నురుఁగుతోను నొప్పితోను ముట్టురక్తమును వెలువఱుచుయోనిరోగము

ఉదావర్తము సం. వి. అ. పుం. మలమూత్రాదుల నిరోధమువలనఁ గలిగెడియొకానొకరోగము.

ఉదాసము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఎగఁజిమ్మునది. 2. ఉపేక్షించునది, 3. నిరసించునది. వి. అ. పుం. 1, ఎగఁజిమ్ముట. 2. నిరసించుట. 3. ఉపేక్ష, తటస్థముగా నుండుట.

ఉదాసి సం. విణ. (న్. నీ. న్.) 1. ఉపేక్షించువాఁడు, ఉదాసీనుఁడు. 2. నిస్సంగుఁడు, దేనియందు నాసక్తిలేనివాఁడు. (సన్న్యాసి)

ఉదాసించు సం. స. క్రి. ఉపేక్షించు.

సీ.... కైకకన్నఁ, బ్రాయంబుచేఁ బెద్దపత్ని ను
దాసింపఁ బాడి గాదంచును బంకపాలు,మా
త్రం బొసంగి సుమిత్రకుఁ గైకకుఁ బాలిక
పా లిచ్చి...దశా. 7. 13.

ఉదాసిత సం. విణ.(ఋ. త్రీ. ఋ.)-ఉదాసి. వి. అ. స్త్రీ. ఉదాసీనత.

ఉదాసీనుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. తటస్థుఁడు, ఉపేక్షించువాఁడు. 2. వ్యవహారమునందు రెండుపక్షములలో నొకపక్షమును అవలంబింపనివాఁడు. వి. అ. పుం. (సాంఖ్య) కూటస్థుఁడు,సృష్టి మొదలగు కార్యములందుఁ దగులులేకుండెడి పురుషుఁడు. 2. శత్రువును మిత్త్రుఁడును గాని రాజు.

ఉదాస్థితుఁడు సం. వి. అ. పుం. 1. అధ్యక్షుఁడు. 2. ద్వారపాలుఁడు. 3 స్వకర్మమును విడిచి వేగులవాఁడుగా పని చేయుసన్న్యాసి.

ఉదాహరణము సం. వి. అ. న. 1. కథనము, చెప్పుట. 2. వృత్తాంతము.

శ్లో. తుల్యానురాగపిశునం లలితార్థబంధం,
పత్త్రే నివేశితముదాహరణం ప్రియాయాః.
విక్రమో. 2. 33.

3. ఒకవిషయమును ధ్రువపఱుచుటకు ప్రామాణికవాక్యము లుపన్యసించుట 4. దృష్టాంతము, తార్కాణ, చెప్పెడివిషయమునకు సరిపడునట్లు చూపెడివిషయాంతరము, తెలివిడి. 5. ప్రకృతవిషయము సిద్ధించుకొఱకు చెప్పిననిదర్శనరూప మైనయుపోద్ఘాతము. 6. చెప్పవలసినవానిలో మచ్చునకై కొన్నింటిని మాత్రము చెప్పుట. (వ్యతి. పరిగణనము.) 7. (తర్క) ప్రతిజ్ఞాదిపంచావయవములలో మూఁడవది. 8. ఒక విధమైన ప్రబంధము.

శ్లో. యేన కేనాపి తాలేన గద్యపద్యసమన్వితం, జయత్యుపక్రమం మాలిన్యాదిప్రాసవిచిత్రితమ్, తదుదాహరణం నామ విభక్త్యష్టకసంయుతమ్. ప్రతాపరుద్రీయము. కావ్య. 74.

9. (అలం) అర్థాలంకారభేదము.

ఉదాహరము సం. — ఉదాహారము.

ఉదాహరించు సం. స. క్రి. ఉదాహరణముగాఁ జెప్పు.

క. తనమహిమ నాశ్రయతతి, యొనరుచుఁ జనఁ జూచి సుగ్రహులకులిసత యం,చు నుదాహరింతు రెఱుఁగుఁడి, యనుజుఁడు సుమ్మాతఁ డిమ్మదాశయుపతికిన్. కళా. 7. 43.

ఉదాహారము సం. వి. అ. పుం.—ఉదాహరణము.

ఉదాహితుఁడు సం. విణ. (అ. ఆ. అ.) పైకెత్తఁబడినవాఁడు, ఉన్నతికిఁ దేఁబడినవాఁడు.

ఉదాహృతము సం. విణ. (అ. ఆ. అ.) 1. కథితము, చెప్పఁబడినది. 2. ఉదాహరింపఁబడినది, ఉదాహరణముగా తేఁబడినది.

ఉదాహృతి సం. వి. ఇ. స్త్రీ. — ఉదాహరణము.

ఉదితము సం. విణ. (అ. ఆ. అ.) 1. పయికి లేచినది; ఉదయించినది. 2. పుట్టినది, కలిగినది. 3. చెప్పఁబడినది. వి. అ. న. 1. కురువేరు (వృ.వి.) 2. చెప్పుట. 3. వాక్యము. 4. (జ్యోతి) లగ్నము. 5. (జ్యోతి) ఉదయము నొందినరాశి.

ఉదితి సం. వి. ఇ. స్త్రీ. ఉదయము.

ఉదియ—ఉద్దియ.

మ.... తొలఁగున్ డాయున్ దెగన్ ద్రేయు వీ, ద్వడనొత్తున్ దివి కెత్తుఁ గిట్టి యుదియన్ బట్టున్... భా. రా. అర. 2. 138. (శ. ర. పా-'కటయుం బట్టున్' అని ముద్రి.)

జ: ఉదియకొను.

ఉదియకొ(గొ)ను అ. క్రి. (√ఉదియు) యత్నించు.

సీ. ఒండొరు నొప్పింప నుడుగక పెనఁగఁ గనొదపునదల్పుల నుదియగొనుచు. భా. రా. అర. 2. 137. (శ. ర. పా—'ఒదవినదప్పుల నుదిలకొనుచు' ముద్రి.)

ఉదిరి వి. మేలిమి, శ్రేష్ఠమైనబంగారము; బంగారము.

సీ. ఉదిరిబంగరువ్రాఁతవోఁ గట్టువలెవాటు సడలించి వెసఁ గటిస్థలిని జుట్టి. పాండు. 1, 198.

(వింధ్యము) క. ఉదిరిమలతోడ నొరయఁగ, నెదిరినదొర... రా. వి. 2. 79. (ఉదిరిమల-మేరుపర్వతము.) ఆం. భా. 2. 279. సాం. ని. 67.

ఉదిరిపడు—ఉదరిపడు (√ఉదురు)

ఉదిల వి. (√ఉదిలు) 1. అధృతి, చలనము.

సీ. తల్లడింపు తలఁకు... అంటిక యుదిల యటన నధృతి యగు. ఆం. భా. 1. 183.

2. పరితాపము. (చూ. ఉదిలకొను)

ఉదిలకొ(గొ)ను అ. క్రి. (ఉదిల + కొను.) 1. (భయాదులచే) చలించు, వణఁకు.

ఆ.... బెదరి వజ్రాయుధు,హృదయ ముదిలకొనఁగఁ ద్రిదశగణము, భార. ఆది. 2. 21.

క. పనరుఁడు మానసము ధృతి,నూన నుచితవృత్తిసుండు నుదిలగొనక యెండైనను నెయ్యది యేనియు,వానికి దుర్లభము లేదు వసుధాధీశా. భార. శాం. 3. 161.

2. సంభ్రమముపొందు, త్వరపడు.

సీ. సత్యభామ మదీయజనకునిపడపిన యర్థంబు వనుఁ జేరునని తలంచె, నగ్రజుఁ బ్రియురాలి నాత్మఁ జూడక కృష్ణుఁ డొక్కంతవడి కోర్కె నుదిలకొనియె. హరి. పూ. 3. 252.

గీ. ఇందుబింబాస్య నారాక కెదురుమాచు, నయనములు వేయు విరియించి నాకభర్త, యుదిలకొను చున్నవా రాత్రి నున్నముగురు, కాలయాపన సేయఁగాఁ గాదు నీకు. నైష. 4. 64.

3. కులుకు, మురియు.

గీ. తనవిలోచనములు నాదుమనసు నాఁచి, కొనఁగ నయ్యింతి ననుఁ గమ్మఁగొనియె నాత్మ, గైకొనియె రాగరసమునఁ గడలుకొనియె, మదనవికృతి బయల్పడ నుదిలకొనియె. భార. విరా. 2. 83.

4. ప్రసరించు, వ్యాపించు; అతిశయించు.

వ. వారివాహవ్యూహంబులు కడలవియఁ జదల నుదిలకొనియె. హర. 6. 58.

గీ. అమమ నరనాథపుత్రిక మనములోన, మదనవికృతు లంతంతకు నుదిలకొనఁగ, వేడుకలు మెచ్చులును జోడుగూడి పొదల, ధరణినాయకు చెలువంబుఁ దగిలిపొగడె. కేయూర. 4. 7.

5. పరితపించు.

వ. ఇట్లు మదనాగ్ని నుదిలగొని యగ్ని దేవుం డక్కాంతతో నేకాంతంబున నిట్లనియె. భార. అను. 1. 49. ఉ. హరి. 5. 102.

ఉదిలు అ. క్రి. చలించు, కదలు.

గీ. పెటిలె బ్రహ్మాండభాండంబు చిటిలె దిక్కు. లురగెఁ బాతాళభువనంబు లుదిలె నభము, మేటిధాటీజనిత కాలకూటవిషము, చిచ్చు విడివడి యంతంతఁ హెచ్చుపెరుఁగ. భీమ. 4. 61.

జ. ఉదిల, ఉదిలకొను.

ఉదీక్షణము సం. వి. అ. న. 1. మీఁదికిఁ జూచుట. 2. బాగుగా ఆలోచించుట.

ఉదీచి సం. వి. ఈ. స్త్రీ. ఉత్తరపుదిక్కు.

ఉదీచీనము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఉత్తరపుదిక్కున నున్నది. 2. ఉత్తరకాలమున (తర్వాతికాలమున) నున్నది.

ఉదీచ్యము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఉత్తరపుదిక్కున నున్నది. 2. ఉత్తరకాలమున (తర్వాతికాలమున) నున్నది. వి. అ. పుం. 1. శరావతీనదికి పశ్చిమోత్తరములమధ్యమున (వాయవ్యదిక్కున) నుండుదేశము. 2. ఉత్తరదేశము. న. కురువేరు (వృ. వి.).

ఉదీవము సం. విణ. (అ. ఆ. అ) - ఉత్ + అవ - వెల్లువపాఱినది (దేశము) వి. అ. పుం. ప్రవాహము.

ఉదీరణ *సం. వి. ఆ. స్త్రీ - ఉదీరణము.*

ఉదీరణము సం. వి. అ. న. 1. ఉచ్చారణము, పలుకుట; చెప్పుట. 2. విసరివైచుట (బాణాదులను) వేయుట.

ఉదీరితము సం. విణ. (అ. ఆ. అ.) 1. చెప్పఁబడినది. 2. ఉద్రిక్తము, చెలరేఁగినది. 3. ప్రేరితము, పురికొల్పఁబడినది. వి. అ. న. చెప్పుట.

ఉదీర్ణము సం. విణ. (అ. ఆ. అ.) 1. గొప్పది. 2. ఉత్పన్నము, పుట్టినది.

శ్లో:... తారోదీర్ణగ్రైవనాదం వ్రజంతః. శిశు. 18. 37.

3. ఉద్రేకము నొందినది. 4. గర్వించినది. 5. ఉచ్చరింపఁబడినది, పలుకఁబడినది.

శ్లో.... అనుదీర్ణవర్ణనిభృతార్థమాహ్వయత్. శిశు. 13. 42.

ఉదుంబరదళ సం. వి. ఆ. స్త్రీ. దంతి (వృ. వి.).

ఉదుంబరపర్ణి సం. వి. ఈ. స్త్రీ. దంతి (వృ. వి.).

ఉదుంబరము సం. వి. అ. పుం. 1. మేడి (వృ. వి.) 2. గడప, దేహళి. 3. రక్తమునందుండి కుష్ఠమును బుట్టించుక్రిమిభేదము. పుం. న. ఎఱ్ఱని పొడలుగలకుష్ఠభేదము. న. 1. మేడిపండు. 2. రాగి. 3. కర్షము అనెడిమానవిశేషము.

ఉదుంబరుఁడు సం. వి. అ. పుం. నపుంసకుఁడు.

ఉదుక - ఉతక.

సీ. తోలుబ్రామ నుదుక నాఁ బోలుఁ గవాటమూలాలవాలాభిధ... ఆం భా. 2. 22.

ఉదుకు - ఉతుకు. స. క్రి. 1. ముఱికిపోవుటకై బట్టలు రాతిమీఁద వేసి కొట్టు.

చ.... త్రాట ము, న్నుదికినశాటి వ్రేల... ఆము. 1. 83. మనుచ. 1. 54.

2. బట్ట ఉదికినట్లు కొట్టు; కొట్టు.

గీ.... అన్నిశాచరుని నొడిసి, కాలు పట్టి మీఁదికి నెత్తి నేలతోడ, నొడలు గుల్లలత్తిగా నుదికి చంపె. భా. రా. యు. 680.

3. వశింపఁజేయు, పోఁగొట్టు.

గీ. ఘనత శివగంగయును రుద్రగంగ యనఁగఁ, గూపములు రెండు దక్షవాటిపురమున, మొ

దలియది పాపముల నెల్ల నుదుకఁ జాలు. భీమ. 6. 17.

ఉదుటు – ఉదురు. వి. 1. ఉద్ధతి, గర్వము.

వ. అట్టియెడ రెండుసేనలయందును నుదుటు గలపోటరు లామనికాలంబున మేపుక్రొవ్విన మందలయందుఁ గడంగి నలి రేఁగి తొడరు వృషభంబులుం బోలె దర్పించి...హరి. ఉ. 10. 90.

చ. ఉదుటున నట్లు తన్మహిపుఁ డొడ్డినయొడ్డు జయించి...రాఘవ. 2. 68. ప్రబంధ. 17.

2. **నీటు, విలాసము.**

సీ. నుదుటఁ గస్తూరిచే నుదుటు మీఱఁగ వధూతిలక మొక్కతె వింతతిలక మునిచె. ఇందు. 5. 79.

సీ. ఉదుటుతో నారాక కెదురుచూచుచు ముద్దు దాఱఁగా నది నిల్చుకడపఁ జూచి. శుక. 3. 555.

సీ. ఒరగంట మెఱుఁ గెక్క నొరయంగఁ గల దొక్కపొన్నంచుపక్కెర యుదుటు నూప. దశా. 2. 66.

విశే. 1. ఉదుటుగలది, గర్వించినది; నిక్కినది.

సీ. మిన్నేటిదరులందు మేఁతలాడుచు నున్నయుదుటురాయంచ రేఁగొదమ యనఁగ. సారంగ. 1. 122.

గీ. ఉదుటుగుబ్బలు గలతల్పటురము నూచి. ఆము. 2. 10.

సీ. ఉదుటుఁజన్నులనై యుఱుకునగ్గలికల మన సొగ్గ నీయనిమౌగ్ధ్యములను. విప్ర. 3. 87.

2. నీటుగలది, సుందరము.

చ. ఉదు టగువానిఁ బ్రాయమున నుండెడువాని మనోజ్ఞ లీలసం,పద గడిదేఱువాని...హంస. 5. 157.

జ: ఉదుటెక్కు.

ఉదుటెక్కు అ. క్రి. (ఉదుకు+ఎక్కు) ఉదుటు పొందు, విజృంభించు.

సీ. దినిచూ పుదు టెక్కఁగానె సిరిపట్టికిని బోర విరుదుఁ డెక్కంబు గలిగె. ఆము. 6. 105.

ఉదురు – ఉదరు. అ. క్రి.

(భయపడు, బెదరు.)

ద్వి. పొదల గ్రక్కదలఁ జోఁవుదుకోలఁ జోఁవ, నుదిరి బెట్టెగసినయుదిరికైదులును. అ.మ. క. 5, 222 పొ. 22 పం.

(కంపించు, వణఁకు)

సీ. కొసరుమాటలును బైకొన్నచిన్నె గణింపఁ గినుకతో నుదిరి జంకించువగలు. ఉ. రా. 6. 169.

వి. ఔ. అనా – ఉదిరు, ఉదుటు.

చ. ఉదుటఁ దెమల్చి మ్రింగు సరసోదకబిందుల మౌక్తికంబు లం,గదఁ గబళించు...ఉప్పరం బెగయుఁ జాతకపోతకముల్ సెలర్చుచున్. కు. సం. 6. 756.

చ. ...మహోదరుం,డుదురున నొక్కఘోరగద యూని కృతాంతునిలీల నుగ్రుఁడై ... ఉ. రా. 3. 14.

ఉదురఁదోలు – పాఱఁదోలు, పోఁగొట్టు.

ఉ. అదియుఁ గాక యాధరాధిపుఁ డింతకు,మున్న మనసమీపమునకుఁ దవదు, దేగఁబిలిచి కొనుచు శివితో రాఁడె యా,యొప్పు మిగులఁ దాల్మి నుదురఁదోలె. కళా. 7. 265.

జ. ఉదిరిపడు, ఉదురుమిడుకు.

ఉదురుమిడుకు విశే. (√ ఉదురు) ఉద్ధతుఁడు; దుష్టుఁడు.

గీ. ఉద్ధతులు గొంట్లు పలుగాకు లుదురుమిడుకు, లాతతాయులు శఠులు గయ్యాళు లగుచు. హంస. 5. 10.

సీ. ఒకకాలఁ జిరకాల మోహతపోవృత్త మొనరె నాఁటెసె నీయుదురుమిడుకు. కకు. 5 87.

ఉదూఖలము సం. వి. అ. న. 1. ఉలూఖలము, రోలు. 2. గుగ్గిలపుచెట్టు.

ఉదూఢము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఊఢము, పెండ్లియైనది. 2. స్థూలము, బలిసినది. 3. వహింపఁబడినది.

ఉదేజయము సం. విశే. (అ. ఆ. అ.) వడఁకించునది, గజగజలాడించునది.

ఉదేష్యత్ సం. కృత్. ఉదయింపనున్న.

ఉదా: ఉదేష్యత్సూర్యుఁడు – ఉదయింపనున్న సూర్యుఁడు.

ఉదౌదనము సం. వి. అ. న. (ఉదకౌదనము) 1. నీటిలో వేసినఅన్నము. 2. జలాహారము.

ఉద్గంధి సం. విణ. (ఇ.) ఎక్కువవాసన గలది.

ఉద్గతము సం. విణ. (అ. ఆ. అ.) 1. భేదించుకొని వెలికి వచ్చినది. 2. పైకిఁ బోయినది. 3. పుట్టినది; ఉదయించినది. 4. క్రక్కబడినది.

ఉద్గతి సం. వి. ఇ. స్త్రీ. 1. పైకిఁ బోవుట. 2. పుట్టుక; ఉదయము.

సీ. జగదుద్గతికిని బీజము ప్రధానమని...ఆము. 3. 8.

3. వాంతి.

ఉద్గమనము సం. వి. అ. న — ఉద్గమము.

ఉద్గమనీయము సం. వి. అ. న. 1. ధౌతవస్త్రయుగము. 2. ధౌతవస్త్రము, ఉదికినవస్త్రము.

గీ. తండ్రియుద్గమనీయంబు తానె యుదుకు. పాండు. 3. 46 (ఇట వస్త్రసామాన్యమున వాడఁబడినది.).

ఉద్గమము సం. వి. అ. పుం. 1. పైకిఁ బోవుట. 2. పుట్టుక, ఉదయము. 3. ఉన్నతి, ఎత్తు. 4. నిక్కుట, నిట్టకనిలుచుట. (ఉదా: స్తనోద్గమము, రోమోద్గమము.) 5. వెలువడుట. (ఉదా: ప్రాణోద్గమము.) 6. మొలక. 7. క్రక్కుట.

ఉద్గమించు సం. అ. క్రి. ఎగురు, ఎగయు.

ఉ...వాలి మింటికిఁ, గ్రక్కున నుద్గమించె... ఆ. రా. 3. 282.

ఉద్గరణము సం. వి. అ. న. 1. క్రక్కు. 2. త్రేఁపు.

ఉద్గరణీయము సం. విణ. (అ. ఆ. అ.) ఉద్గారింపఁదగినది.

ఉద్గరిత సం. విణ. (ఋ. ఈ. ఋ.) ఉద్గారించునది.

ఉద్గరితవ్యము సం. విణ. (అ. ఆ. అ.) ఉద్గారింపఁదగినది.

ఉద్గాఢము సం. విణ. (అ. ఆ. అ.) అధికము, మిక్కుటమైనది. వి. అ. న. అతియము, ఎక్కువ.

ఉద్గాత సం. వి. ఋ. పుం. యజ్ఞమునందు సామవేదతంత్రము నడపువాఁడు.

ఉద్గారకుఁడు సం. విణ. (అ. రికా. అ.) ఉద్గారించువాఁడు.

ఉద్గారము సం. వి. అ. పుం. 1. క్రక్కుట. 2. కాఱుట. 3. త్రేఁచుట.

ఉద్గారి సం. విణ. (న్. ఈ. న్.) 1. క్రక్కునది. 2. త్రేఁచునది. 3. వెడలించునది.

ఉద్గారించు సం. అ. క్రి. త్రేఁచు స. క్రి. క్రక్కు; వెలువరించు.

మ....తదీయసౌరభము లుద్గారించుచున్ సంతతస్మరసంజీవనమై చరించుఁ గలయన్ మందానిలుం డప్పురిన్. పి. శకుం. 1. 84.

ఉద్గార్యము సం. విణ. (అ. ఆ. అ.)-ఉద్గరణీయము.

ఉద్గిరత్ సం. శత్ర. ఉద్గారించుచున్న.

ఉద్గీతి సం. వి. ఇ. స్త్రీ. 1. గట్టిగా పాడుట. 2. సామగానము చేయుట. 3. (ఛంద) ఒకానొకమాత్రావృత్తము.

ఉద్గీథము సం. వి. అ. పుం. 1. ఉద్గాత గానముచేయు సామవేదభేదము. 2. ప్రణవము

ఉద్గీర్ణము సం. విణ. (అ. ఆ. అ.) 1. క్రక్కఁబడినది. 2. వెడలింపఁబడినది.

ఉద్గీర్యమాణము సం. విణ. (అ. ఆ. అ.) ఉద్గారింపఁబడుచున్నది.

ఉద్గూర్ణము సం. విణ. (అ. ఆ. అ.) పైకెత్తఁబడినది

ఉద్గ్రంథము సం. విణ. (అ. ఆ. అ.) కట్టునుండి విడిపింపఁబడినది. వి. అ. పుం. 1. గొప్పగ్రంథము. 2. విడిచిపెట్టుట.

ఉద్గ్రంథి సం. విణ. (ఇ.) 1. బంధనము లేనిది. 2. విషయబంధమునుండి విడివడినవాఁడు.

ఉద్గ్రహణము సం. వి. అ. న. పైకెత్తిపట్టుకొనుట.

ఉద్గ్రాహము సం. వి. అ. పుం — ఉద్గ్రహణము.

ఉద్గ్రాహిణి సం. వి. ఈ. స్త్రీ. పాశము, కట్టుత్రాడు.

ఉద్గ్రాహితము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఉపన్యస్తము. 2. బద్ధము. 3. గ్రహింపఁజేయఁబడినది.

ఉద్గ్రీవుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. మెడపైకెత్తినవాఁడు. 2. గర్వముగలవాఁడు (వై. ని.).

ఉద్ఘటితము సం. విణ. (అ. ఆ. అ.) కూర్పఁబడినది.

ఉద్ఘట్టము సం. వి. ఆ. స్త్రీ — ఉద్ఘట్టనము.

ఉద్ఘట్టనము సం. వి. అ. న. ఒరపిడి.

ఉద్ఘట్టితము సం. విణ. (అ. ఆ. అ.) తెఱవఁబడినది. శివ. 11. 42.

ఉద్ఘనము సం. వి. అ. పుం. చెక్కెడు మ్రానికి ఊఁతగా క్రిందనుంచుకొనెడిదుక్క మున్నగునది.

ఉద్ఘము సం. వి. అ. పుం. ప్రశస్తము, శ్రేష్ఠము. (ప్రశస్తవాచక మగునీపదము జాతివాచకముతో సమసించి ఉత్తరపదముగానే యుండును. ఇది నియతలింగము. ఇతరవిశేషణములకువలె విశేష్యానుసారముగ దీనిలింగము మాఱదు. ఇట్లే మతల్లికాదులు ఉదా: గవోద్ఘము మొ.) వి. అ. పుం. 1. హస్తపుటము, దొప్పవలెపట్టిన చేయి. 2. అగ్ని. 3. దేహమునందలివాయువు.

ఉద్ఘర్షణము సం. వి. అ. న. రాచుట, రుద్దుట.

ఉద్ఘసము సం. వి. అ. న. మాంసము.

ఉద్ఘాటము సం. విణ. (అ. టీకా. అ.) ఉద్ఘాటించునది, వి. అ. పుం. న. నీళ్లు తోఁడెడిపతము గిలక చేఁద, మొ. పుం. కుంచిక, తాళపుఁజెవి.

ఉద్ఘాటనము సం. విణ. (అ. ఆ. అ.) ఉద్ఘాటించు సాధనము. వి.అ.న. 1. పైకిలాగుట. 2. నీళ్లు తోఁడెడిపతము గిలక చేఁద, మొ. 3. ఉగ్గడించుట, వెలికి చెప్పుట. 4. అడ్డు లేకుండఁగఁ జేయుట. 5. తెఱచుటకు సాధన మగుకుంచిక; తాళపుఁజెవి.

ఉద్ఘాటము సం. వి. అ. పుం. సరకులపై సుంకము పుచ్చుకొనుచోటు, ఘాటి.

ఉద్ఘాటించు సం. స. క్రి. 1. పగులఁగొట్టు.

వ. భేరీమృదంగవేణువీణానినాదంబులు రోదసీ
కటాహంబు నుద్ఘాటింప.... నైష. 6. 80.

2. చంపు.

మ. మును లంకాపురిలోన రావణుబలంబుల్
రాము సైన్యంబుతో,వనిఁ గావించువెడఁగ
నిశాచరుల నుద్ఘాటించి రామావనీశుని మె
ప్పించితి... వి. పు. 6 269.

3. పెఱుకు, పైకిలాగు.

వ. యూపస్తంభంబు లుద్ఘాటించిరి... కాశీ. 7.
83.

అ. క్రి. వ్యాపించు, ప్రసరించు.

స్రగ్ధ. ఉద్ఘాటించుఁ..... వరసనరేశప్రతాపా
తపంబుల్. వరాహ. 1. 40.

ఉద్ఘాటితజ్ఞుఁడు సం. వి. అ. పుం. బుద్ధిమంతుఁడు.

ఉద్ఘాటితము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఉగ్గడింపఁబడినది, చెప్పఁబడినది. 2. భేదింపఁబడినది, తెఱవఁబడినది. 3. బయలుపఱుపఁబడినది. 4. పైకి లాగఁబడినది.

ఉద్ఘాతము సం. వి. అ. పుం. 1. ప్రతిఘాతము, దెబ్బ. 2. కొట్టుట. 3. ప్రాణవాయువుచేతఅపానవాయువునకుఁ గలుగునొత్తుడు. (అపానవాయువు ప్రాణవాయువుచేతఁ బీడితమై నాభిమూలమునుండి కదలి మీఁదికిఁబోయి శిరస్సుమోఁదుట.) 4. ఆరంభము. (ఉదా: కథోద్ఘాతము.) 5. ముద్గరము, ఇనుపగుదియ. 6. స్ఖలనము, (కాలుబండి మొదలగువాని) తొట్రుపాటు.

ఉద్ఘాతి సం. విణ. (న్. నీ. న్.) 1. తొట్రుపాటు గలది (రథాది.) 2. తొట్రుపాటు కలిగించునది (భూమి, మొ.).

ఉద్ఘుషితము సం. విణ. (అ. ఆ. అ.) శబ్దముచేతఁ దెలుపఁబడినయభిప్రాయము గలది (వాక్యము).

ఉద్ఘుష్టము సం. విణ. (అ. ఆ. అ.) 1. ధ్వనిచేసినది, మ్రోఁగినది. 2. పేనఁబడినది (త్రాడు).
వి. అ. న. ధ్వని.

ఉద్ఘోషము సం. వి. అ. పుం. 1. గట్టిగా మాట లాడుట. 2. చాటుట. 3. కింవదంతి, జనప్రవాదము. 4. మొఱ్ఱ.

ఉద్ఘోషించు సం. అ. క్రి. పెద్దధ్వనిచేయు.

మ. ...దృప్యద్గ్రీష్మనిర్వాపణో,ద్ధురవర్షాగమ
రాజభద్రకరు లుద్ఘోషించె నూత్నాభ్ర
ముల్. కవిక. 6. 12.

స. క్రి. చాటు.(ఉదా: అహింస పరమధర్మమని
వేదము లుద్ఘోషించుచున్నవి.)

ఉద్దండము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఎత్తఁబడిన కఱ్ఱగలది. 2. పైకిలేచినకాఁడ గలది. 3. ప్రచండమైనది, భయంకరమైనది. 4. ఉత్కటము, ఎక్కువైనది. 5. పొడువైనది. వి. అ. పుం. ఉన్నత మగుదండము.

ఉద్దండించు సం. అ. క్రి. 1. అతిశయించు, విజృంభించు.

మ...అ,ద్ధరణీనాథునికీర్తి దాఁటుఁ గడు నుద్దండించి బ్రహ్మాండముల్. కాశీ. 1. 52.

2. తెగించు, సాహసించు.

మ. తరుణుల్ గొందఱు మూలగేహమున నుద్దడించిరారాక త,ద్విరహాగ్నిం బరితాపమొందుచు మనోవీథిన్ విభున్ మాధవున్, పరిరంభంబులు సేసి జారుఁ డనుచున్ భావించియుం జొక్కి పొం,దిరి ముక్తిన్ గుణదేహమున్ విడిచి ప్రీతిన్ బంధనిర్ముక్తలై. భాగ. 10 పూ. 967 (మూలగేహములన్ — మూలగేహములనుండి).

ఉద్దంతురము సం. విణ. (అ. అ. అ.) 1. మిట్టపండ్లు గలది. 2. పొడువైనది. 3. భయంకరమైనది. 4. మిక్కిలి నిమ్నోన్నతము.

ఉద్దంశము సం. వి. అ. పుం. 1. నల్లి. 2. పేను. 3. దోమ. 4. జోఁటీఁగ.

ఉద్దడ వి. ఆయుధపువిసరులలో నొకటి.

వ. దథ ధారు ధాణు అంత్రటీక టీక ఉద్దడనాట్యదారుధాణు... మొదలగువిసరులును... మల్లుపు. 3. 69.

వ. దారు ధాణు దథ యుద్దడ అంత్రటీకటీక ...మొదలగుపదునాలుగు విసరులు. ప్రబంధ. 78 (ఉద్భడ అపముద్రి.).

ఉద్దము వి. 1. చెప్పు, పాదరక్ష. సాం. ని. 44.

సీ. నిద్ద మౌకుచ్చులయుద్దాలు గిఱ్ఱని మ్రోయఁగా మల్లాసమునఁ జెలంగి. ద్వా. 10. 84.

2. పాదరక్షావిశేషము, ఒకవిధమగు చెప్పు.

సీ. పాదరక్షావిధ పరఁగును జెప్పన మలకడమ్మనఁగ సమ్మాళి యనఁగఁ, దద్విశేషమ్ములు తగుఁ బాయబోసు పావో మూడు పుద్దము. ఆం. భా. 2. 298.

ఉద్దర — ఉద్దరువు, వి. అధి, కాకట్టు.

సీ. కాకట్టు కుదువ యుద్దర వారకంబీ డనంగను నాధి చెలంగుచుండు. ఆం. భా. 2. 229.

(వృద్ధి చెలంగుచుండు — అపముద్రి).

ఉద్దరి వి. 1. నిట్రముగా నుండుఒడ్డు, కత్తెరఒడ్డు. (గ్రా.) 2. (నదియొక్క) రెండుగట్లకు నడిమి భాగము (వా).

ఉద్దరువు — ఉద్దర.

ఉ. వెచ్చము వెట్టు మన్నఁబదివేలకు నుద్దరు వొల్లరు...వి. శకుం. 1. 78.

ఉద్దవడి — ఉద్దవిడి.

(అత్యంతము, మిక్కిలి.)

సీ.పరమేశుమన ముద్దవడి ముట్టి సాధింప నెత్తిన గతిఁ దలయెత్తఁ దొడఁగె. కు. సం. 3. 275.

(అతివేగమున, వడిగా.)

గీ. పారువంబులఁ బట్టెడువారిఁ జీరి,యుద్దవడి రమ్మనిన భృత్యులొకనిఁ బట్టి,పదుగురత్తఱి బడిబడిఁ బాఱుదెంచి. సారంగ. 1. 115.

ఉ. ఓమనుజేంద్ర నీవెనుక నుద్దవడిం బఱతెంచుదాన నీ,వామహనీయ వేగమున కంకిలి సేయక తూఁగనోపినం, గామితసిద్ధి పొందు... భోజరా. 7. 17.

చ. అలిగి ప్రహస్తుఁ డుద్దవడి హైహయుపై ముసలంబు వైచినన్. ఉ. రా. 3. 248.

ఉద్దవిడి — ఉద్దవడి. అవ్య. క్రి. 1. శీఘ్రముగా, వడిగా, వెంటనే.

ఆ. ఉద్దవిడిన పసుల నూఁచముట్టుగఁ దెత్తు, నతఁడు వెనుకవచ్చి యడ్డుపడిన, చోటఁబాండు రాజసూనుల నరయుదు. భార. విరా. 8. 120. భార. ఉద్యో. 8. 837. వై. భా. 4. 14. ఆం. భా. 1. 65.

2. మిక్కిలి, అత్యంతము.

ఉ.దుందుభివాద్యనిస్వనముతోఁదులఁదూఁగెడు పక్షనాద మం,దంద యతర్కితోపనతమై వినఁబడ్డ విహారలీలలం, జెంది పరాకునన్ మెలఁగుచిత్తము లుద్దవిడిం గలంగఁగా, నిందునిభాస్యలప్పుడు సమీక్షణచేసిరి రాజహంసముల్. నైష. 2. 45. ఆం. శే. 57.

ఉద్దాంతము సం. విణ. (అ. అ. అ.) మిక్కిలి అడఁపఁబడినది.

ఉద్దానము సం. వి. అ. న. బంధించుట.

ఉద్దామము సం. వి. అ. పుం. (ఛంద) ఒకానొక దండకము.

ఉద్దాముఁడు సం. విణ. (అ. అ. అ.) 1. కట్టు లేని వాఁడు, బంధరహితుఁడు. 2. స్వతంత్రుఁడు.

3. భయంకరుఁడు. 4. గంభీరుఁడు. 5. గర్వితుఁడు.

శ్లో: పౌలస్త్య విజయోద్దామ కార్తవీర్యార్జున ద్విషమ్. మహా. 3. 45.

6. అధికుఁడు. వి. అ. పుం. వరుణుఁడు.

ఉద్దారుఁడు హిం. వి. ఒకానొక పెద్దయధికారి.

గీ. వడుమ సీ లున్నతోలుదాల్పెడఁగు సూప,న
భయముగ వెంట నరుదెంచె సభరువాఁడు,
నమరుముస్తైదు తేజితో నరుగుదెంచె,దారు
ణాకారుఁడైన యుదారుఁ డొకడు. శుక. 2. 426.

ఉద్దాలకపుష్పభంజిక సం. వి. ఆ. స్త్రీ. ఉద్దాల పుష్పములను (విరిగిపువ్వులను) భంగము కావించెడియొకయాట.

ఉద్దాలకము సం — ఉద్దాలము.

ఉద్దాలకుఁడు సం. వి. అ. పుం. ఒకానొకఋషి.

ఉద్దాలము సం. వి. అ. పుం. 1 బహువారకము, విరిగి (వృ.వి.). 2. అడవియాళ్లు,వనకోద్రవము.

ఉద్ది¹ — ఉజ్జి. విశే. 1. ప్రతిస్పర్ధి, ఎదిరి, పోటివాఁడు; సమానము, సాటి.

శా. రాజేంద్రుండు విదర్భరాజతనయారత్నంబు
వెన్నుద్దులై, రాజీవాక్షుల నుద్దు లుంచుకొని
నీరం జల్లుఁబో రాడుచో, రాజీవాకర మె
ప్పె...విక్ర. 5. 57.

సీ. ...తక్కినవారికిఁ దగినవారి. గీ. నుద్దులేర్పా
టు చేయుచు నున్నచోఁ, ప్రలంబదైత్యుం
డు గోపవేషంబుతోడ, వచ్చి వంచనచే సీరి
వధ మొనర్తు, ననుచు సంకర్షణున కుద్దియ
య్యె నపుడు. దశా 8. 10.

క. ఉద్దు లవుపెనఁకువలయం, దిద్దఱు సరియై
న చోట నెవ్వఁడు పైపై, గద్దించి యరుగు
నాతఁడ, పెద్దయు దండ్యుండు చలముపె
క్కువ కలిమిఁ. విజ్ఞా. ప్రా. 119.

సీ. అనవద్యహృద్యవిద్యాబుద్ధిసంసిద్ధి బిసరుహా
సనునుద్ది పెద్దవిభుఁడు. నైష. 1. 26.

సీ. శాగొప్ప హరహరిహా గారినాగారిహరిహ
రు లుద్దని యాడవచ్చు. ప్రబంధ. 32.

2. యమళము, జంటగా నున్నది.

దండ...నిక్కపుంబట్టవే యంచు ని వ్వట్టి చట్రో
లితోఁ గట్టిన న్దిట్టవై కిట్టి పెన్నుద్దిమద్దుల్
పడం ద్రోచియుఁ. పారి. 3. 33.

వి. (త. ఉత్తి.) 1. జత.

వ. ....ఉద్దులుద్దులుగా గ్రుద్దులాడుకాలుబంట్లును...శశాం. 5. 21.

2. సమానులగువారిసముదాయము, జట్టు.

సీ. వేడ్కతోఁ బాడుచు విరిబంతు లాడుచు ను
ద్దులు గూడుచు నుబ్బియుబ్బి, మెఱుఁగుఁ
బోండ్లు...పరమ.4. 100. దశా. 8. 10.

3. సాంగత్యము, చెలిమి.

సీ. పాషండభండదుర్భాష లావర్తించు ద్యూత
కారులతోడియుద్ది వడయు. కాశీ. 4. 81.

సీ. వెలిదామరలఁ బోలు వెడఁద క్రాల్గన్నులు
మద్దికాయలతోడ నుద్ది వడయ కాశీ. 3.
240. (ఇటఔపమ్యము).

4. (జ.) బాలక్రీడావిశేషము.

ద్వి. బంతు లాలంకి యప్పలములు పాటి, గంతు
లుద్దులు గ్రచ్చకాయలాటలును. అ. మ.క.
1. 50 పా. 26 పం.

జ: ఉద్దించు,ఉద్ది కాఁడు, ఉద్దిగొను, ఉద్దిచేయు.

ఉద్ది² వి. కారెము గూడ మున్నగువానితో తోఁడినసీరు పొర్లిపోకుండ బోదెమొదట ఎత్తుగా కట్టినకట్ట. మల్లము (బ్రా.).

ఉద్దించు అ. క్రి. (√ఉద్ది¹) పోటిచేయు, ప్రతిఘటించు, ప్రతిస్పర్ధించు.

సీ. ఉదయాద్రితటముతో నుద్దించునురమునఁ
గౌస్తుభం బను దివాకరుఁడు దోఁప. ఉ.
హరి. 2. 146 (ఇట ఔపమ్యద్యోతకము).

అ. క్రి. స. క్రి. ఉద్దులువేయు.

గీ. చెంచుకొమరులతోడ నుద్దించు కాడుఁ, దిన్నఁ
డభినవబాల్యసంపన్నుఁ డగుచు, కాళ. 3. 33.

వ. తానును బలభద్రుండును వెన్నుద్దులై యితర
వల్లవులెల్ల నుద్దించుకొని చిఱుద్దులై వచ్చిన
సమయంబున విభజించుకొని ... భాగ. 10
పూ. 730.

ద్వి. నెఱయుసొంపులతాపసీనదిఁ జేరి,యుద్దించి
గద్దించి యొడఁబడి పడుచు, లుద్దులై రాఁగఁ

తెమ్ముద్దులై తాము. అ. మ. క. 2. 69 పా. 4 పం.

ద్వి. నలి రేఁగి గోపాలకులు నటింపుచు నగము
తేర్చి యుద్ధించి కొల్లన్నవారిఁ, దమలోనఁ
గేలివాదంబు పుట్టుటయు. బస పు. 5. 454.

ఉద్దికాఁడు వి. (√ఉద్ది¹) 1. జతకాఁడు.

ఉ. ...భా, స్వంతునియుద్దికాఁడు...భల్లా. 5 ఆ. (శ. ర.).

2. చెలికాఁడు, మిత్త్రుఁడు.

సీ. ఎద్దుత త్తడిజోదునుద్దికాఁడిడినహోంబట్టు నా
డెపుజిట్టుఁబుట్టములును. అచ్చ. రా. అర. 57.

ఉద్దిగొను అ. క్రి. (ఉద్ది¹+కొను.) జతగూడు.

వ. ఇద్దఱు ముద్దియ లుద్దిగొని వీణలందుకొని వీణలం బ్రవీణలై ...వాయించుచు ... భాగ. 10 పూ. 1092.

ఉద్దిచేయు స. క్రి. (√ఉద్ది¹) జతచేయు, కూర్చు.

గీ. దక్షునల్లుండ్ర మెడలసూత్రములుగట్టి, యూ
పములు సూత్రములతోడ నుద్దిచేసి, దామె
నలు గూర్చి నడిపించెఁ దరతరంబ, వీరభ
ద్రుండు పశువుల వేల్చునట్లు. కాశీ. 7. 88.

ఉద్దితము సం. విణ. (అ. అ. అ.) కట్టఁబడినది.

ఉద్దియ వి. (సం. ఉద్యమః. ప్రా. ఉద్దమం, ఉజ్జమం.) యత్నము.

ఉద్దియచేయు – యత్నించు.

ఉ. నిద్దుర మేలుకొమ్ము రజనీకరవంశవతంస
కుంకుమం, బద్దినభంగి మింట నదె యామిని
చెల్లెలు కాల్యసంధ్య రా, నుద్దియ నేయుచు
న్నయది యుష్ణమయూఖసుత ప్రసూతిశిం,
బ్రొద్దులుసొచ్చియున్నయవి పూర్వదిశాసర
సీరుహకోశికల్. నైష. 8. 17. (శ. ర.- ప్రయోగాంతరము లేదు. శ్లో: 'త్వంయతికథం సంధ్యేయం త్వాం న నామనిశానుజా, సం. నైష. 19. 22' అనుమూలమునుబట్టి 'కానుద్దియచేయుచున్నయది' అనుపాఠము. నాకానొకరు గ్రహించి 'త్వరం పెట్టుచున్నది' అను నర్థమును చెప్పియున్నారు.)

ఉద్దిశత్ సం. శత్ర. ఉద్దేశించుచున్న.

ఉద్దిశ్యమానము సం. విణ. (అ. అ. అ.) ఉద్దేశింపఁబడుచున్నది.

ఉద్దిష్టము సం. విణ. (అ. అ. అ.) 1. ఉద్దేశింపఁబడినది. 2. కోరఁబడినది, బోధింపఁబడినది.

ఉద్దీఁడు – ఉద్దికాఁడు.

(జతకాఁడు.)

సీ. పిల్లదీపాడుచుఁ బెనఁగునుద్దీలచే గ్రుద్దులఁబడి
కంది కుంది కుంది. శేష. 3. ఆ (శ. ర.).

ఉద్దీపకము సం. విణ. (అ. వికా. అ.)– వెలిఁగించునది–1, రగుల్చునది, జ్వలింపఁజేయునది. 2, ప్రకాశింపఁజేయునది. 3. పురికొలుపునది.

ఉద్దీపనము సం. విణ. (అ. అ. అ.) 1. ఉద్దీపింపఁజేయునది. వి. అ. న. 1. జ్వలించుట. 2. ప్రకాశించుట. 3. జ్వలింపఁజేయుట. 4. ప్రకాశింపఁజేయుట. 5. పురికొలుపుట. 6. (అలం) విభావభేదము. (ఆలంబనగుణాదికము.) 7. మెఱుఁగుపెట్టుట.

ఉద్దీపించు సం. అ. క్రి. 1. ప్రకాశించు.

మ. త్రిజగన్మోహనశీలకాంతిఁ దను వుద్దీపింప...
భాగ. 1. 218.

2. విజృంభించు, చెలరేఁగు.

మ. ...కన్నె కయ్యంబున, ర్థి భవత్పుత్రులమీఁది
కోపమున నుద్దీపింప నేతెంచి ర, య్యభి
మన్యుండును ద్రౌపదేయులును మాద్యద్దం
తియూథాకృతిఁ. భా. భీష్మ. 1. 110.

స. క్రి. వెలిగించు, జ్వలింపఁజేయు.

మ. పరమస్నేహము హృత్సరోరుహమునం బా
త్రంబుగా నించి సుస్థిరతం బుణ్యదశం ద
పోగ్ని మది నుద్దీపించి బ్రహ్మాండక, ర్పరఖం
డంబున మంత్రకజ్జల మొగిఁ బాలాక్షుఁ
గూర్పింపన, గ్గిరిరాజాత్మజ వట్టైనా నమరి
నింగింబర్వె నీలాభ్రముల్. కు. సం. 6. 758.

ఉద్దీపితము సం. విణ. (అ. అ. అ.) 1. ప్రకాశింపఁజేయఁబడినది. 2. జ్వలింపఁజేయఁబడినది. 3. రేఁపఁబడినది, హెచ్చింపఁబడినది (కోపాది).

ఉద్దీప్తము సం. విణ. (అ. అ. అ.) 1. వెలిఁగినది, ప్రకాశించినది. 2. రేఁగినది, హెచ్చినది (కోపాదికము).

ఉద్దీప్రము నం. విశే. (అ. ఆ. అ.) 1. ప్రకాశించునది. 2. మండునది. వి. అ. పుం. న. గుగ్గిలము.

ఉద్దు వి. (క. ఉద్దు.) మినుము (వ్యు.వి.) (బ.)మినుములు. ఉద్దుపొడి — మినుపపొడి.

క. ఉడికినపిమ్మట మిరియము, పొడి బెల్లము
చల్లి యుద్దుపొడి రాలిచి నేయిడి యెల్లగ
వేఁచినవేఁ, పుడుఁగంద మిళిందవేణి పొందు
గ నిడియెన్. పాంచాలీ. 4. 47.

ఉద్దుపప్పు — మినుపపప్పు (వ్యవ).

ఉద్దేశకము నం. వి. అ. పుం. ఉదాహరణవాక్యము.

ఉద్దేశకుఁడు నం. విశే. (అ. శా. అ.) 1. ఉద్దేశించువాఁడు. 2. ఉపదేశించువాఁడు. 3. అడుగువాఁడు, ప్రశ్నించువాఁడు.

ఉద్దేశనీయము నం — ఉద్దేశ్యము.

ఉద్దేశము నం. వి. అ. పుం. 1. లక్ష్యము, గుఱి; అనుసంధానము, గుఱిగాఁ జేయుట. 2 ఉపదేశము. 3. అభిప్రాయము. 4. ఉదాహరణములతో వివరించుట. 5. అభిలాష. 6 ఎత్తయిన ప్రదేశము. 7. శ్రేష్ఠమైనప్రదేశము; ప్రదేశము. 8. ఏకదేశము, ఒకభాగము.

శ్లో: ఏష తూద్దేశతః ప్రోక్తః. గీత. 10. 40.

ఉద్దేశి నం. విశే. (న్. నీ. న్.) ఉద్దేశించువాఁడు; ఉద్దేశము గలవాఁడు.

ఉద్దేశించు నం స. క్రి. 1. గుఱించు.

వ. భార్గవుండు వారల నుద్దేశించి చెప్పినవా
క్యంబులు వినుండు. మార్క. 1. 52.

2. భావించు, అనుకొను, తలఁచు.

ఉదా: వాఁడు వెళ్లవలె నని ఉద్దేశించుకొన్నాఁడు.

ఉద్దేశ్యము నం. విశే. (అ. ఆ. అ.) 1. గుఱిగాఁ జేయఁ దగినది. 2. ఉదాహరణములతో వివరింపఁ దగినది. 3. ఉపదేశింపఁ దగినది. 4. కోరఁ దగినది 5. ఉద్దేశింపఁ దగినది, తలఁపఁ దగినది. వి. అ. న. అభిలాషకుఁ గాని అభిప్రాయమునకుఁ గాని విషయమైనవస్తువు.

ఉద్దేష్ట నం. విశే. (ఋ. ష్ట్రీ. ఋ.) ఉద్దేశించువాఁడు,

ఉద్దేష్టవ్యము నం. — ఉద్దేశ్యము.

ఉద్దేహిక నం. వి అ. స్త్రీ. చెదపురుగు.

ఉద్ద్యోతము నం. విశే. (అ. ఆ. అ.) ప్రకాశింపఁజేయునది. వి. అ. పుం. 1. కిరణము. 2. కాంతి. 3. వ్యాకరణమునం దొకానొకగ్రంథము. 4. అలంకారశాస్త్రమునం దొకానొకగ్రంథము.

ఉద్ద్యోతించు నం. అ. క్రి. శోభిల్లు, ప్రకాశించు.

వ. ఆతపత్రం బురీతి నుద్ద్యోతించుగగనమండలం
బునకు...కళా. 2. 9.

(ఉద్ద్యోతకుఁడు మొదలగునవి ద్యోతకుఁడు మొదలగువానివలె గ్రహించునది.)

ఉద్ద్యోతితము నం. విశే. (అ. ఆ. అ.) ప్రకాశితము.

ఉద్ద్రావము నం. విశే. (అ. ఆ. అ.) 1. ఉత్కృష్టమైనగమనము గలది, పరుగిడునది. 2. వెనుదీయునది. వి. అ. పుం. పలాయనము, వెనుదీసి పాఱిపోవుట.

ఉద్ద్రుతము నం. విశే. (అ. ఆ. అ.) 1. వెన్నిచ్చి పాఱిపోయినది. 2. వడిగా పరుగెత్తినది.

ఉద్ధతము నం. విశే. (అ. ఆ. అ.) 1. అవినీతము, అడఁకువ లేనిది: గర్వించినది. 2. ఉద్గతము, పైకెగిరినది (ధూళి, మొ.) 3. నిష్ఠురము, కఠినమైనది.

శ్లో: వచనైరసతాం మహీయసో న ఖలు వ్యేతి
గురుత్వముద్ధతైః. శిశు 16. 27

4. ఆహతము, కొట్టఁబడినది.

ఉద్ధతి సం. వి. ఇ. స్త్రీ. 1. పై కెగరుట. 2. గర్వము, అడఁకువలేమి. 3. (ఱాయి మొదలగువానిచేఁ గొట్టిన) పెద్దదెబ్బ.

ఉద్ధతుఁడు సం. విశే. (చూ. ఉద్ధతము.) వి. అ. పుం. రాజునొద్ద నుండుమల్లుఁడు.

ఉద్ధమము నం. విశే. (అ. ఆ. అ.) — పిల్లనగ్రోవి మొదలగువానిని — ఊఁదునది, పూరించునది.

ఉద్ధరణము నం. వి. అ. న. 1 (ముల్లు మొదలగువానిని) ఊడఁదీయుట, వెలికిఁదీయుట. 2. (వస్త్రాదులను) లాగుట, విప్పుట. 3. ఆపదనుండి తొలఁగించుట, రక్షించుట 4. పెకలించుట, నిర్మూలముసేయుట. 5. పదవినుండి దీసివైచుట, స్థానభ్రంశము కలిగించుట. 6. మీఁదికెత్తుట. 7. క్రక్కుట, వాంతి. 8. క్రక్కినపదార్థము. 9. మోక్షము. 10. ఋణవిమోచనము.

ఉద్ధరణి సం. వి. ఈ. స్త్రీ. (ఆచమనాదిసమయము లందు) నీళ్లెత్తి చేతఁ బోసికొనెడు సాధనము.

ఉద్ధరించు సం. స. క్రి. 1. పెల్లగించు. 2. మీఁది కెత్తు, లేవనెత్తు.

గీ. మౌనినాథ కుటుంబజంబాలపటల,మగ్నమా
దృశగృహమేధిమండలంబు, నుద్ధరింపఁగ
నౌషధ మొండు గలదె, యుష్మదంఘ్రిజల
లేశ మొకటిదక్క. మనుచ. 1. 64.

3. రక్షించు, ఆపదనుండి తొలఁగించు.

వ. ప్రభాకరవర్తనంబు వెల్ల ననుగ్రహించి లోకంబు లుద్ధరింపు మనిన...మార్క. 2. 185.

(ఉద్ధరణీయము మొదలగునవి హరణీయము మొదలగువానివలె గ్రహించునది.)

ఉద్ధర్త సం. విశ. (ఋ. త్రీ. ఋ.) 1. మీఁది కెత్తువాఁడు. 2. ఆపదనుండి విడిపించువాఁడు, రక్షకుఁడు. 3. నిర్మూలించువాఁడు, నాశము సేయువాఁడు.

ఉద్ధర్షము సం. విశ. (అ. ఈ. అ.) 1. సంతోషము కలిగించునది. 2. ప్రోత్సాహపెట్టునది. వి. అ. న. 1. సంతోషము కలిగించుట. 2. ప్రోత్సాహపెట్టుట. 3. రోమాంచము, గగ్గురుపాటు.
(ఉద్ధర్షకుఁడు మొదలగునవి హర్షకుఁడు మొదలగు వానివలె గ్రహించునది.)

ఉద్ధర్షము సం. విశ. (అ. ఆ. అ.) సంతోషించునది; ఎక్కువసంతోషము గలది. వి. అ. పుం. 1. మిక్కుటమైనహర్షము, ఎక్కువసంతోషము. 2. ఉత్సవము.

ఉద్ధర్షి సం. విశ. (న్. ఈ. న్.) 1. ప్రోత్సాహపెట్టునది, సంతోషకరము. 2. ఎక్కువసంతోషము గలవాఁడు.

ఉద్ధవము సం. వి. అ. పుం. 1. యజ్ఞాగ్ని. 2. ఉత్సవము.

ఉద్ధవుఁడు సం. వి. అ. పుం. కృష్ణునికి మంత్రియైన ఒకానొకయాదవుఁడు.

ఉద్ధానము సం. విశ. (అ. ఆ. అ.) 1. క్రక్కఁబడినది. 2. ఉద్గతము, లేచినది. వి. అ. న. 1. పొయ్యి. 2. క్రక్కుట, వాంతి.

ఉద్ధార సం. వి. ఆ. స్త్రీ. తిప్పతీఁగ.

ఉద్ధారకుఁడు సం. విశ. (అ. రికా. అ.)-ఉద్ధర్త.

ఉద్ధారణము సం. వి. అ. న. 1. ఉత్థాపనము, పైకెత్తుట. 2. నీళ్లు మొదలగునవి చేఁదుట. 3. ఆపదనుండి విడిపించుట, రక్షించుట. 4. పంచుకొనుట.

ఉద్ధారము సం. వి. అ. పుం. 1. ఊడఁదీయుట, వెలికిఁదీయుట. 2. ఆపదనుండి విడిపించుట, రక్షించుట. 3. పైకెత్తుట, లేవనెత్తుట. 4. (నీళ్లు మొదలగునవి) చేఁదుట. 5. భాగమును ప్రత్యేకముగా విడఁదీసి యుంచుట. 6. ప్రత్యేకముగా విడఁదీసియుంచినభాగము. 7. (వ్యవహారమున) దాయపు సొత్తునుండి జ్యేష్ఠునకుఁగాను ప్రత్యేకముగా ఈఁదగినపాలు, తక్కినతోడఁబుట్టువుల పాళ్లకంటె జ్యేష్ఠునిపాలికి నెక్కువగా నియ్యఁదగినధనము. 8. యుద్ధమునందు కొల్ల మొదలగువానివలన వచ్చినధనములో రాజునకు చేరవలసిన యాఱవపాలు. 9. అప్పు. (అమరము) 10. వడ్డి లేనియప్పు. (వై. ని.) 11. ముక్తి. 12. ఋణశుద్ధి.

ఉద్ధురము సం. విశ. (అ. ఆ. అ.) 1. దింపినబరువు గలది, భారశూన్యము. (ఎద్దు, మొ.) 2. దృఢము. 3. ఉచ్చము (ధ్వని, మొ.). 4. దట్టమైనది. 5. నిండినది. 6. సమర్థము.

ఉద్ధూతము సం. విశ. (అ. ఆ. అ.)—ఉత్ + ధూతము—1. వడఁకింపఁబడినది. 2 మీఁదికిఁగదలింపఁబడినది. 3. ఎగురఁగొట్టఁబడినది; చెదరఁగొట్టఁబడినది. 4—ఉత్ + హూతము—గట్టిగాపిలువఁబడినది.

ఉద్ధూననము సం. విశ. (అ. ఆ. అ.) ఎగురఁగొట్టునది. వి. అ. న. 1. ఎగఁజిమ్ముట. 2. ఉత్కంపనము. వడఁకించుట. 3. ఎగురఁగొట్టుట; చెదరఁగొట్టుట.

ఉద్ధూపనము సం. వి. అ. న. 1. ఊఁదరపెట్టుట. 2. పొగవేయుట. 3. పొగవేయుట కుపయోగించుపదార్థము.

ఉద్ధూయమానము సం. విశ. (అ. ఆ. అ.) 1. (ఉత్ + ధూయమానము) ఎగురఁగొట్టఁబడుచున్నది. 2. (ఉత్ + హూయమానము) బిగ్గరగాఁ బిలువఁబడుచున్నది.

ఉద్ధూలనము సం. వి. అ. న. 1. పొడిచేయుట. 2. పొడిచల్లుట. 3. (భస్మాదులు) అలఁదుట. 4. వేళవారము, సంబారపుపొడి.

ఉద్ధూషణము సం. వి. అ. న. రోమాంచము, గగుర్పాటు.

ఉద్ధృతము సం. విశే. (అ. ఆ. అ.)-ఉద్ధరింపఁబడినది- 1. పైకెత్తఁబడినది. 2. చేఁదఁబడినది (నీరు.) 3. ఆపదనుండి విడిపింపఁబడినది. 4. పెకలింపఁబడినది, నిర్మూలము సేయఁబడినది. 5. ఎగఁజిమ్మఁబడినది. 6. పంపకము చేయఁబడినది, విభక్తము. 7. చెల్లచెదరు సేయఁబడినది. 8. భుక్తోజ్ఝితము, అనుభవించి విడువఁబడినది. 9. తీసివేయఁబడినది.

ఉదా: ఉద్ధృతస్నేహము — తీసివేయఁబడిన చమురు గలది (తెలికపిండి, మొ.).

ఉద్ధృతి సం. వి. ఇ. స్త్రీ. 1. ఉత్క్షేపణము, ఎగఁజిమ్ముట. 2. పైకెత్తుట. 3. (నీళ్లు మొదలగునవి) చేఁదుట. 4. ఊడఁదీయుట, వెలికిఁదీయుట, 5. ఆపదనుండి తప్పించుట, రక్షించుట. 6. విమోచనము, విముక్తి. 7. గర్వము.

ఉద్ధ్వంసము సం. వి. అ. పుం. గొంతు బొంగురుపోవుట.

ఉద్ధ్మానము సం. వి. అ. న. పొయ్యి.

ఉద్బంధకుఁడు సం. విశే. (అ. ఇకా. అ.) వ్రేలాడఁ చేయువాఁడు, ఉరిదీయువాఁడు. వి. అ. పుం. చాకలపని చేయునొకసంకీర్ణవర్ణమువాఁడు.

శ్లో: సూనికస్య నృపాయాం తు జాతా ఉద్బంధ
కాః స్మృతాః, నిర్ణేజయేయు ర్వస్త్రాణి అ
స్పృశ్యాశ్చ భవన్త్యతః. (వాచ.)

(ఉద్బద్ధము మొదలగునవి బద్ధము మొదలగువానివలె గ్రహించునది.)

ఉద్బంధనము సం. వి. అ. న.—ఉద్బంధము.

ఉద్బంధము సం. విశే. (అ. ఆ. అ.) 1. కట్టువీడినది. 2. చెఱనుండి తొలఁగినది. వి. అ. పుం. 1. పైకెత్తికట్టుట, వ్రేలాడఁగట్టుట. 2. ఉరితీయుట.

ఉద్బలుఁడు సం. విశే. (అ. ఆ. అ.) మిక్కిలి బలము గలవాఁడు.

ఉద్బాష్పము సం. విశే. (అ. ఆ. అ.) పయికి వచ్చు కన్నీరు గలది, కన్నీరు కార్చునది.

ఉద్బాహువు సం. విశే. (ఉ) పయి కెత్తినచేతులు గలవాఁడు, చేతు లెత్తినవాఁడు.

ఉద్బిలము సం. విశే. (అ. ఆ. అ.) కన్నమునుండి పైకి వచ్చినది (ఎలుక, మొ.)

ఉద్బుద్ధము సం. విశే. (అ. ఆ. అ.) 1. (నిదుర నుండి) మేలుకొన్నది. 2. ఉద్రేకించినది. అతిశయించినది. 3. వికసించినది. 4. (తర్క.) ఉద్బోధము గలది (సంస్కారము.)

ఉద్బృంహణము సం. వి. అ. న. చక్కఁగా పెరుఁగుట.

ఉద్బృహితము సం. విశే. (అ. ఆ. అ.) ఉన్మూలింపఁబడినది, పెల్లగింపఁబడినది. (వై. ని.)

ఉద్బోధకము సం. విశే. (అ. ఇకా. అ.) 1. (తర్క.) ఉద్బోధమును కలిగించునది. 2. మేలుకొలుపునది.

ఉద్బోధనము సం. వి. అ. న. 1. (తర్క.) సంస్కారోద్దీపనము. 2. వికాసము. 3. మేలుకొనుట

ఉద్బోధము సం. వి. అ. పుం. — ఉద్బోధనము.

ఉద్బోధించు సం. స. క్రి. 1. లేపు, మేలుకొలుపు. 2. రేఁపు, ప్రేరించు.

మ. ఎదుటన్ సత్కృపతోడ దుర్జయధరాధీశాన్న
సేవావనం,బు దహింపం గలచక్రదావశిఖ
నుద్బోధింప నేతెంచె...వరాహ. 5. 39.

(ఇట 'రగుల్చు' అని భావము.)

(ఉద్బోధనీయము మొదలగునవి బోధనీయము మొదలగువానివలె గ్రహించునది.)

ఉద్భటము సం. వి. అ. పుం. 1. చేట. 2. తాఁబేలు,

ఉద్భటుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. మహాశయుఁడు, శ్రేష్ఠమైనభావము గలవాఁడు. 2. శౌర్యము గలవాఁడు. 3. శ్రేష్ఠుఁడు. వి. అ. పుం. సూర్యుఁడు.

ఉద్భవము సం. విశే. (అ. ఆ. అ.) పుట్టినది.

ఉదా: ఆకరోద్భవము, సోమోద్భవ.

వి. అ. పుం. 1. ఉత్పత్తి, పుట్టుక.

ఉదా: పుత్త్రోద్భవము, హర్షోద్భవము.

2. దేనినుండి పుట్టినదో యది—జన్మకారణము.

శ్లో: అహమంతశ్చ భూతానాముద్భవశ్చ భవి
ష్యతామ్. గీత.

ఉద్భవించు సం. స. క్రి. జనించు. పుట్టు.

ఉ. ఆభరతాన్వయంబున రణాధ్వరయూపభు
జుల్ మహోధరి,శ్రీభుజు లుద్భవించిరి యుధి
ష్ఠిరముఖ్యులు...వసు. 1. 24.

(ఉద్భవత్ మొదలగునవి భవత్ మొదలగువానివలె గ్రహించునది.)

ఉద్భవిల్లు సం.-ఉద్భవించు. మార్క. 3. 52.

ఉద్భావనము సం. వి. అ. న. 1. కల్పనము,పన్నిక. 2. పుట్టించుట. 3. చింతనము. 4. ఉత్ప్రేక్షణము, ఊహించుట.

ఉద్భావము సం. వి. అ. పుం. 1. ఉద్భవము, పుట్టుక. 2. మహాశయము, గొప్పభావము.

ఉద్భావయిత సం. విశే. (ఋ. త్రి. ఋ.) ఉద్భావనము చేయువాఁడు.

ఉద్భాసము సం. వి. అ. పుం. ప్రకాశము, కాంతి.

ఉద్భాసి సం. విశే. (న్. సి న్.) ప్రకాశించునది, మెఱయునది.

ఉద్భాసితము సం. విశే. (అ. ఆ. అ.) 1. మిక్కిలి ప్రకాశించినది. 2. మిక్కిలి ప్రకాశింపఁజేయఁబడినది.

ఉద్భాసిల్లు సం. అ. క్రి. మిక్కిలి ప్రకాశించు.

క. ఆసంతతి వైభవజిత,వాసవుఁ డగుతాతపిన్న
వసుధాధిపుఁ డు,ద్భాసిల్లె ...వసు. 1. 25.

(ఉద్భాసకము మొదలగునవి భాసకము మొదలగువానివలె గ్రహించునది.)

ఉద్భాసురము సం. విశే. (అ. ఆ. అ)-ఉద్భాసి.

ఉద్భిజ్జము సం. విశే. (అ. ఆ. అ.) భూమిని భేదించుకొని పుట్టునది (తరుగుల్మాది.)

ఉద్భిదము సం. విశే (అ. ఆ. అ-ద్-) భూమిని భేదించుకొని పుట్టునది (తరుగుల్మాది). వి. అ. న. ఒకవిధ మయినఉప్పు. ద్. పుం. ఒకానొకయాగము.

ఉద్భిన్నము సం. విశే. (అ. ఆ. అ.) 1. పుట్టినది. 2. మొలచినది, 3. వికసించినది. 4. దళితము, చీల్పఁబడినది. 5. (ఒకరిచేత) మోసమున పట్టియియ్యఁబడినది; (సఖ్యాదులచే) వెలిపుచ్చఁబడినమర్మము గలది. 'ఉద్భిన్నాస్మి సహవాసిన్యా విస్రంభేణ.' మాలతీ. 7.

ఉద్భూతము సం. విశే. (అ. ఆ. అ.) 1. పుట్టినది. 2. (తర్క) ప్రత్యక్షయోగ్య మైనది. (రూపము, మొ.)

ఉద్భూతి సం. విశే. (ఇ) గొప్పఐశ్వర్యము గలవాఁడు. వి. ఇ. స్త్రీ. 1. పుట్టుక, ఉత్పత్తి. 2. గొప్పఐశ్వర్యము. 3. ఔన్నత్యము.

ఉద్భేదనము సం. వి. అ. న. 1. ఉద్భేదము. 2. ప్రకాశనము, బయలుపఱుచుట.

ఉద్భేదము సం. వి. అ. పుం. 1. చీల్చుట. 2, భేదించుకొని వెలికివచ్చుట. 3. ప్రకాశము, బయలుపడుట, (ఉదా: స్తనోద్భేదము, యౌవనోద్భేదము.) 4. ఊట. (విల్యమ్సు.)

(ఉద్భేదనీయము మొదలగునవి భేదనీయము మొదలగువానివలె గ్రహించునది.)

ఉద్భ్రమణము సం. వి. అ. న. – ఉద్భ్రమము.

ఉద్భ్రమము సం. వి. అ. పుం, 1. చుట్టుతిరుగుట. 2. పయిని తిరుగుట. 3. ఉద్వేగము, మనస్సుయొక్క వ్యాకులపాటు.

ఉద్భ్రాంతకము సం. విశే. (అ. ఇకా. అ.) వి. – ఉద్భ్రాంతము.

ఉద్భ్రాంతము సం. విశే. (అ. ఆ. అ.) 1. చుట్టుతిరిగినది. 2. పైని తిరిగినది. 3. భ్రాంతినిపొందినది (మనస్సు. మొ.) 4. గిరగిరఁద్రిప్పఁబడినది (కత్తి, మొ.) వి. అ. న. 1. ఉద్భ్రమణము, చుట్టుతిరుగుట. 2. పయినితిరుగుట. 3. గిరగిరఁదిరుగుట. 4, కత్తినిద్రిప్పుట.

ఉద్యత్ సం. శత్రి. 1. పైకిఁ బోవుచున్న, లేచుచున్న. 2. ఉదయించుచున్న; పుట్టుచున్న. 3. బయలుదేఱుచున్న.

ఉద్యంత సం. విశే. (ఋ. త్రి. ఋ.) 1. పైకెత్తువాఁడు. 2. ఉద్యమించువాఁడు.

ఉద్యతము సం. విశే. (అ. ఆ. అ.) 1. పూనినది, యత్నించినది. 2. పైకెత్తఁబడినది. 3. సిద్ధము. (ఉదా: జయోద్యతుఁడు, వధోద్యతుఁడు.) వి. అ. న. ఉద్యమము, పూనిక.

ఉద్యతి సం. వి. ఇ. స్త్రీ. 1; పై కెత్తుట. 2. యత్నము. పూనిక.

ఉద్యమనము సం. వి. అ. న. పై కెత్తుట. 2. పైకిఁ జిమ్ముట, ఎగఁజిమ్ముట.

ఉద్యమము సం. వి. అ. పుం. 1. పై కెత్తుట. 2. ప్రయాసము. 3. పూనిక. 4. సిద్ధమగుట.

ఉద్యమి సం. విణ. (న్. ఈ. న్.) ప్రయత్నించువాఁడు; ప్రయాసపడువాఁడు; గట్టిపూనికగలవాఁడు.

ఉద్యమించు సం. స. క్రి. ప్రారంభించు.

చ. ...శుభవేళ వాస్తుపూ,జనబలిహోమతంత్ర
ములు సద్విధిఁ జెల్లఁగ సూత్రహస్తులై,
మునుకొని కోవిదస్థపతిముఖ్యులు శిల్పము
లుద్యమింప. ...హరి. ఉ. 2. 150.

అ. క్రి. ప్రయత్నించు, కడఁగు. (శ. ర.)

ఉద్యమితము సం. విణ. (అ. ఆ. అ.) 1. పై కెత్తఁబడినది. 2. ప్రయత్నించుటకు పురికొల్పఁబడినది.

ఉద్యానకము సం. — ఉద్యానము.

ఉద్యానము సం. వి. అ. పుం. న. 1. విహారార్థము వెడలుట, వయాళి వెడలుట. 2. విహారార్థమగుతోఁట. 3. ప్రయోజనము,

ఉద్యాపనచేయు మి. స. క్రి. విడిచిపెట్టు, వదలివేయు.

ఉ. ...చం, చూపుటమౌనముద్రఁదలఁ జూచి
వినిద్రవివేకశాలియు,ద్యాపనచేసెఁ గన్నుఁ
గొనలందుఁ దొలంకఁగ మందహాసముల్.
నైష. 2. 85.

ఉద్యాపనము సం. వి. అ. న. 1. (వ్రతాదులను) ముగించుట. 2. వెడలించుట.

(ఉద్యాపకుఁడు ఉద్యాప్యము మొదలగునవి యాపకుఁడు యాప్యము మొదలగువానివలె గ్రహించునది.)

ఉద్యాపితము సం. విణ. (అ. ఆ. అ.) 1. ముగింపఁబడినది. 2. వెడలింపఁబడినది.

ఉద్యావము సం. వి. అ. పుం. మిశ్రణము, కలుపుట.

ఉద్యాసము సం. వి. అ. పుం. యత్నము, పూనిక.

ఉద్యుక్తము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఉద్యోగించినది. పూనినది. 2. సిద్ధమైనది.

ఉద్యోగపర్వము సం. వి. న్. న. భారతమున ఐదవ పర్వము.

ఉద్యోగము సం. వి. అ. పుం. 1. యత్నము,పూనిక. 2. పని. (శ్లో: తులోద్యోగ స్తవ దినకృతశ్చాధికారో మతో నః—విక్రమో. 2. 1.) 3. ప్రయాసము, పాటుపడుట.

ఉద్యోగి సం. విణ. (న్. ఈ. న్.) 1. వ్యాపారము గలవాఁడు. 2. పూనిక గలవాఁడు; పాటుపడువాఁడు.

ఉద్యోగించు సం. అ. క్రి. 1. ప్రయత్నించు.కడఁగు.

మ. ఉదయం బొందఁగఁ జేసి నీవు ప్రియ కుద్యో
గించు చెల్లఁ శుభప్రదమై.. హరి. పూ.
7. 204.

2. ఆయితపడు, సిద్ధమగు.

వ. ...అతండు పయనంబునకు నుద్యోగించిన.

ఆ. అతని ననుప నేఁగి యధికసంప్రీతి నేతెంచు
నప్పు డయ్యుధిష్ఠిరుండు. భార. ఉద్యో. 1.
214, 215.

ఉద్రథము సం. వి. అ. పుం. 1. రథకీలకము, బండియిరుసుకడచీల. 2. కోడి.

ఉద్రము సం. వి. అ. పుం. జలమార్జాలము,నీరుపిల్లి.

ఉద్రిక్తము సం. విణ. (అ. ఆ. అ.) 1. అతిశయించినది. 2. విజృంభించినది. 3 స్పష్టమైనది, తెల్లమైనది.

ఉద్రేక సం. వి. ఆ. స్త్రీ. మహానింబము, పెనువేము (వృ. వి.).

ఉద్రేకము సం. వి. అ. పుం. 1. విజృంభణము. 2. అతిశయము. (ఉదా: మోహోద్రేకము, ధనోద్రేకము, మదోద్రేకము.)

ఉద్రేకి సం. విణ. (న్. ఈ. న్.) ఉద్రేకము గలవాఁడు.

ఉద్రేకించు సం. అ. క్రి. 1. అతిశయించు

వ. ఉదరశూలంబు పుట్టి జగజెట్టి వైద్యులచేత
భేద్యంబు గాక మిగుల నుద్రేకించిన.వరాహ.
2. 65.

2. విజృంభించు (శ. ర.)

ఉద్వమనము సం. వి. అ. న. క్రక్కుట, దోఁకు.

ఉద్వయస్కుఁడు సం. విణ. (అ. ఆ. అ.) వయస్సు గడచినవాఁడు, ముదుసలి.

ఉద్వర్తకము సం. విణ. (అ. ర్తికా. అ.) 1. అతిశయింపఁజేయునది, హెచ్చించునది. 2. నలుఁగు పెట్టునది.

ఉద్వర్తనము సం. విణ. (అ. ఆ. అ.) నీతి మీఱిన నడత గలది, చెడునడవడి గలది. వి. అ. న. 1. పైకిఁ బోవుట. 2. ఎగిరిపడుట, అదరిపడుట.

శ్లో: మోఘీకర్తుం చటులశఫరోద్వర్తనప్రేక్షితాని. మేఘ. 1. 40.

3. వృద్ధి. 4. నలుఁగుపెట్టుట. 5. నలుఁగుపిండి. 6. విలేపనము, పూఁత. 7. ఒరపిడి, రాయిడి. 8. చెడునడవడి, నీతి మీఱి నడచుట.

ఉద్వర్తము సం. విణ. (అ. ఆ. అ.) అతిశయించినది, ఎక్కువ. వి. అ. పుం. 1. ఎక్కువ యగు పదార్థము, పై పెచ్చు. 2. మీఱుట, అతిశయము. 3. నలుఁగుపెట్టుట.

ఉద్వర్తితము సం. విణ. (అ. ఆ. అ.) నలుఁగుపెట్టఁబడినది.

ఉద్వసించు సం. స. క్రి. ఉద్వాసనముచేయు, (విగ్రహాదులయం దావాహనముచేసినదేవతను) పూజాంతమున స్వస్థానమునకుఁ బంపు.

ఉ. ...లింగమున్, నిక్కపుభక్తిఁ బీఠమున నిల్పి భజించుచు నుద్వసింపఁబో, నక్కడ దేవుఁ డుండ... కాశ. 4. 72.

ఉద్వహ సం. వి. ఆ. స్త్రీ. కూఁతురు.

ఉద్వహనము సం. వి. అ. న. 1. పై కెత్తుట. 2. మోచుట. 3. పెండ్లియాడుట.

ఉద్వహము సం. వి. అ. పుం. 1. వివాహము, పెండ్లి 2. సప్తవాయువులలో నొకటి.

ఉద్వహించు సం. స. క్రి. 1. గ్రహించు, పట్టుకొను.

సీ. అనుయాయిపృథుక హస్తాంతరన్యస్తోపదోచితార్థము తానె యుద్వహించు. పాండు. 1. 198.

2. మోచు.

సీ. కంబళకటబృసీకాషాయకరకంబు లొక్క యంతేవాసి యుద్వహింప. పాండు. 5. 190.

3. ధరించు, తాల్చు.

చ. ...క్రమశా, వనతరుపుష్పమాలిక దనర్చును రస్థ్సలి నుద్వహించి... హరి. పూ. 6. 179.

4. పెండ్లియాడు.

క. ఆలక్ష్మీనారాయణుఁ, డోలిని యతిరాజు రాఘవోత్తముసుత యా, శీలవతి సుబ్బమాంబను, బాలామణి నుద్వహించె భాగ్యము లొలయన్. బ్రహ్మో. 1. 48;

5. ఎగఁబట్టు, పై కెత్తు.

(ఉద్వహనీయము మొదలగునవి వహనీయము మొదలగువానివలె గ్రహించునది.)

ఉద్వహుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. మోచువాఁడు; పై కెత్తువాఁడు. 2. పైకిఁ గాని అవ్వలికిఁగాని కొనిపోవువాఁడు. 3. (వంశాదికమును) కొనసాగించువాఁడు, క్షయము నొందకుండ నుద్ధరించువాఁడు. (ఉదా: కులోద్వహుఁడు, రఘూద్వహుఁడు.) 4. ముఖ్యుఁడు, శ్రేష్ఠుఁడు. వి. అ. పుం. 1. పితృదేవతలను నరకమునుండి యుద్ధరించువాఁడు—పుత్రుఁడు.

ఉద్వాంతము సం. విణ. (అ. ఆ. అ.) ఉద్గీర్ణము, క్రక్కఁబడినది. వి. అ. పుం. మదముపోయిన యేనుఁగు.

ఉద్వాంతి సం. వి. ఇ. స్త్రీ. —ఉద్వమనము.

ఉద్వానము సం. విణ. (అ. ఆ. అ.) క్రక్కఁబడినది; వెలిక్రోయఁబడినది. వి. అ. పుం. క్రక్కుట. వెలిక్రోయుట.

ఉద్వాపము సం. వి. అ. పుం. 1. పాఱవైచుట, తీసివేయుట. 2. గొఱుగుట. 3. ఉద్ధరణము, పై కెత్తుట. 4. వేళ్లతోఁ బెకల్చుట.

ఉద్వాసకుఁడు సం. విణ. (అ. సికా. అ.) ఉద్వాసనముచేయువాఁడు.

ఉద్వాసనము సం. వి. అ. న. ఇంటినుండిగాని పురమునుండిగాని వెడలఁగొట్టుట. 2. త్యజించుట, విడనాడుట. 3. చంపుట.

ఉద్వాసనీయము సం. —ఉద్వాస్యము.

ఉద్వాసము సం. విణ. (అ. ఆ. అ.) ఇంటినుండిగాని పురమునుండిగాని తొలఁగినది, ప్రవాసమునకుఁ బోయినది. వి. అ. పుం. 1. తొలఁగించుట, ఇంటినుండిగాని పురమునుండిగాని వెడలఁగొ

ట్టుట. 2. విడుచుట. 3. చంపుట, వధింపఁజేయుట.

ఉద్వాసయత్ సం. శత్ర. ఉద్వాసనముచేయుచున్న.

ఉద్వాసయిత సం. విణ. (ఋ. త్రీ. ఋ.) ఉద్వాసనముచేయువాఁడు.

ఉద్వాసయితవ్యము సం. — ఉద్వాస్యము.

ఉద్వాసి సం. విణ. (న్. నీ. న్.) ఉద్వాసనము చేయువాఁడు.

ఉద్వాసించు వం. స. క్రి. తొలఁగించు, పోఁజేయు.

సీ. అంతర్విలోకనవ్యాప్తియుద్వాసించి బాహ్యంబునకు దృష్టి పాఱవిడిచి. కాశీ. 2. 64.

శా.... నిర్వ్యాపారత్వముఁ బోవఁద్రోచి పగలుద్వాసించి... నిర్వ. 9. 78.

2. విడుచు.

సీ. మూసి కండూతి ముమ్మరమైనఁ గట్టదుద్వాసించి వేఱొక్కవల్కలంబు. పి. శకుం. 4. 121,

ఉద్వాసితము సం. విణ. (అ. ఆ. అ.) ఉద్వాసనము చేయఁబడుచున్నది.

ఉద్వాస్యము సం. విణ. (అ. ఆ. అ.) ఉద్వాసము చేయఁ దగినది.

ఉద్వాహనము వం. విణ. (అ. ఈ. అ.) 1. పైకెత్తునది. 2. చేఁదునది.

శ్లో: ఉద్ఘాటనం ఘటీయన్త్రం సలిలోద్వాహనం ప్రహేః. అమరము.

వి. అ. న. 1. పైకెత్తుట. 2. చేఁదుట. 3. (పుత్రాదులకు) పెండ్లిచేయుట. 4. పెండ్లాడుట. 5. మఱియొకచోటికిఁ గొనిపోవుట. 6. ఇనుమాఱు దున్నినపొలము.

ఉద్వాహని సం. వి. ఈ. స్త్రీ. గవ్వ.

ఉద్వాహమగు మి. స. క్రి. (√ఉద్వాహము) పెండ్లాడు, వివాహమగు.

గీ. తల్లమాంబికాదేవి నుద్వాహమయ్యె. నైష. 1. 32.

ఉద్వాహము వం. వి. అ. పుం. 1. వివాహము, పెండ్లి. 2. పైకెత్తుట. 3. మోచుట.

ఉద్వాహి సం. విణ. (న్. నీ. న్.) 1. పైకెత్తునది. 2. చేఁదునది. 3. మోచునది. 4. పెండ్లాడునది.

ఉద్వాహితము సం. విణ. (అ. ఆ. అ.) పెండ్లియైనది.

ఉద్వాహిని సం. వి. ఈ. స్త్రీ. త్రాడు.

ఉద్విగ్నము సం. విణ. (అ. ఆ. అ.) — ఉద్వేగము గలది — 1. (దుఃఖమును బరిహరింప నోపమిచే) మనస్సుకుదురులేనిది, వ్యాకులచిత్తము. 2. వెఱపునొందినది.

ఉద్విజమానము సం. విణ. (అ. ఆ. అ.) భయపడుచున్నది.

ఉద్విజిత సం. విణ. (ఋ. త్రీ. ఋ.) భయపడువాఁడు.

ఉద్వీక్షణము సం. వి. అ. న. 1. మీఁదికి చూచుట. 2. చూపు; చూచుట. 3. కన్ను.

ఉద్వీక్షించు సం. స. క్రి. చూచు.

రగడ. ఉడురాజకళాభరణు నుల్లమున,నుద్వీక్షించును శ్రీమణికర్ణిక. కాశీ. 6. 125.

(ఉద్వీక్షకుఁడు మొదలగునవి వీక్షకుఁడు మొదలగువానివలె గ్రహించునది.)

ఉద్వృత్తము సం. విణ. (అ. ఆ. అ.) 1. నీతిని అతిక్రమించి నడచునది, చెడునడత గలది. 2. పైకెత్తఁబడినది. 3. అనుభవించి విడువఁబడినది, ఉచ్ఛిష్టము. 4. అధికము, పయిపెచ్చు. 5. వెలికుబ్బినది, పయికి పొంగినది. 6. గ్రక్కఁబడినది. 7. గర్వించినది. 8. కలతనొందినది, క్షోభపడినది.

ఉద్వృత్తి సం. వి. ఇ. స్త్రీ. 1. చెడునడత. 2. గర్వము. 3. ఆధిక్యము. 4. వాంతి. 5. కలఁత. 6. పైకెత్తుట. 7. ఎగిరిపడుట.

ఉద్వేగము సం. విణ. (అ. ఆ. అ.) 1. శీఘ్రగామి, వేగముగాఁ బోవునది. 2. నిశ్చలము, స్తిమితము. 3. మందగామి, మెల్లఁగాఁ బోవునది.

వి. అ. పుం. 1. వ్యాకులచిత్తత, మనస్సుకుదురులేమి. 2. ఊర్ధ్వభాగమును గదలించుట. 3. చమత్కారము. 4. విరహమువలనఁ బుట్టుదుఃఖము. 5. భయము. 6. వడఁకు. న. 1. పోఁకపండు. 2. పూగఖండము, పోఁకచెక్క. (కే.ని.)

ఉద్వేగి సం. విణ. (న్. నీ. న్.) 1. ఉద్వేజకము. 2. ఉద్వేగము గలవాఁడు.

ఉద్వేగించు సం. అ. క్రి. వ్యాకులపడు; వెఱచు, భీతిల్లు.

వ. ఇట్లు సకలభువనభవనాధీశ్వరుం డగుపరమేశ్వరుం డనవరతతపోనిరతుండై జగద్వ్యాపారం బారయమికి నింద్రాదిదేవత లుద్వేగించి విరించి పాలికిం జని...కు. సం. 9, 355.

ఉద్వేగిల్లు సం. అ. క్రి. — ఉద్వేగించు.

శా.... కేశినా,మక్రూరాసురుఁడు...చరియించె గోపకుల ముద్వేగిల్ల వేగోద్ధతిన్. హరి.పూ. 8. 99.

ఉద్వేజకము సం. విణ. (అ. ఇకా. అ.) 1. మనస్సును వ్యాకులపెట్టునది, కలఁచునది. 2. దుఃఖపెట్టునది. 3. కలఁగినది, వ్యాకులపడినది. 4. కుందునది, దుఃఖించునది. 5. భయపెట్టునది.

ఉద్వేజనము సం. విణ. (అ. ఆ. అ.) 1. భయపెట్టునది. 2, (మనస్సును) కలఁచునది. వి. అ. న. 1. వ్యాకులచిత్తత, కలఁత. 2. వ్యాకులపెట్టుట. 3. విరహామువలనిదుఃఖము. 4. వెఱపు, భయము.

ఉద్వేజనీయము సం. విణ. (అ. ఆ. అ.) 1. భయపెట్టఁ దగినది. 2 (మనస్సును) కలఁతపెట్టఁ దగినది.

ఉద్వేజయిత సం. విణ. (ఋ. త్రీ. ఋ.) 1. భయపెట్టువాఁడు. 2. (మనస్సును) కలఁతపెట్టువాఁడు.

ఉద్వేజితము సం. విణ. (అ. ఆ. అ.) 1. కలఁతపెట్టఁబడినది, వ్యాకులితము. 2. వెఱపింపఁబడినది, భయపెట్టఁబడినది.

ఉద్వేజ్యము సం. విణ. (అ. ఆ. అ) భయపెట్టఁదగినది. 2. కలఁతపెట్టఁదగినది.

ఉద్వేలము సం. విణ. (అ. ఆ. అ.) 1. వేలను అతిక్రమించినది, గట్టును మీఱినది (నది, మొ.) 2. మర్యాద నతిక్రమించినది, మేఱ మీఱినది. 3. మిక్కుటమైనది, ఉత్కటము.

ఉద్వేల్లితము సం. విణ. (అ. ఆ. అ.) 1. కదలింపఁబడినది. 2. మీఁదికిఁ జిమ్మఁబడినది. వి. అ. న. కదలిక, చలనము.

ఉద్వేష్టనము సం. విణ. (అ. ఆ. అ.) 1. ప్రిదిలినది, సడలినది, విడిపోయినది; కట్టువీడినది. వి. అ. న. 1. చుట్టుకొనుట. 2. (గుండె వెన్ను మున్నగువానియందుఁ గలుగు) నొప్పి. (ఉదా: హృదయోద్వేష్టనము.)

ఉద్వేష్టము సం. విణ. (అ. ఆ అ.) చుట్టుకొనునది. వి. అ. పుం. చుట్టుకొనుట.

ఉద్వేష్టితము సం. విణ. (అ. ఆ. అ,) చుట్టుకొనఁబడినది.

ఉద్వోఢ సం. వి. ఋ. పుం. — పెండ్లాడినవాఁడు — మగఁడు.

ఉనికి(న్కి)—ఉనుకువ. వి (√ఉండు) 1. ఉండుట.

చ. ధరణికిఁ గోట చక్రగిరి దాని కగడ్తలు వారిరాసు లా,పరిఖలు కోటలో నునికిభావ్యము గాదని యబ్జసూతి భా,సురముగఁ జక్రభూధరము చుట్టును వార్ధులు నిల్పె...విక్ర. 1. 64.

చ. ఎఱుఁగనె నీవు ప్రాంతమున నింతట నంతట నున్కి...నైష. 1. 104.

2. అవస్థ, దశ.

ఆ. సారమేయపక్షిజాలంబుఁ బెంచిన,వాఁడు కరుణ లేనివాఁడు విప్ర,వరుఁ డధోముఖాఖ్య నరకంబులోపల, నుండు ఘోరమైన యునికితోడ. వి. పు. 3. 121.

సీ. నాయున్కిఁ గనుఁగొన్న నాసాటివారిలో నిదిలాఘవంబని యెంచుకొంటి. అని. 2. 137.

3. జీవనము, బ్రదుకు.

క. నీ వస్త్రశస్త్రవిద్యా,కోవిదుఁడవు రణములందుఁ గ్రూరుఁడ వరివి,ద్రావణ సాహసికుండవు, గావున నీయున్కినమ్మఁగా నోపనెడన్. భార. ఆది. 4, 182.

సీ. తనయుని కీపాటు నెనయఁ జేసితి వయో తనయుని కిఁక నేల యనుచుఁ నొగులు. సారంగ. 3. 281.

4. స్థానము.

మ. ఉనికిన్ నిల్వక ప్రాణముల్ తొలఁగిపో నూహింప వారిర్వురున్. చంద్రా. 6. 107.

5. సంధి మొదలగుషడ్గుణములలో నొకటి,ఆసనము. ఆం. భా. 2. 187.

సుఖమున్కి—సుఖముతో నుండుట.

సీ. ...కుమార, వర్గంబు నెల్లను వనితాజనంబుల నుచితంపుమై సుఖమున్కి యడుగు. భార. ఉద్యో. 1. 366.

ఉన్నయున్కి నయుండు – ఉన్నట్లే యుండు. నైష. 4. 2.

ఉనికి(న్కి)పట్టు–నివాసస్థానము; ఆశ్రయము.

క. మునిగరుడోరగవిద్యాధరాది భూతములు
సూతతనయుని నేఁ డేఁ; బొరివుచ్చిన ననుఁ
బొగడుచు, నరుగుంగా కునికిపట్ల కంబుజ
నాభా. భార. కర్ణ. 3. 139.

సీ. వైరాగ్యమహిమ కీవడుగు నివాసంబు విన
యంబునకు నీతఁ డునికిపట్టు. ఉ. రా. 5. 140.

ఉనుకువ–ఉంకువ², ఉనికి. (√ఉండు.)

ఉనుకువగొను – నెలకొను.

వ. శశాంకశిలా సౌధవిటంకంబుల నునుకువ
గొన్నతఱి శరన్నీరదవశంవదం బగునునా
సీరశిలా శకలంబన మెలంగుచు... పాండు.
4. 237.

ఉనుచే (చూ. ఉంచు.)

ఉనుపు స. క్రి. (క. ఉని.) – బట్టలను – రంజించు, రంగు గలవానినిగాఁ జేయు.

వి. ఉనుపుట.

ఉనుపులవాఁడు – (బట్టలకు) రంగులు వేయువాఁడు.

ఉన్నతము సం. విణ. (అ. ఆ. అ.) 1 ఎత్తయినది. 2, గొప్పది. 3. ఎత్తఁబడినది. వి. అ. న. ఉన్నతి.

ఉన్నతానతము సం. విణ. (అ. ఆ. అ.) మెరకపల్లముగా నుండునది, విషమము.

ఉన్నతి సం. వి. ఇ. స్త్రీ. 1. ఎత్తు. 2. ఉచ్చస్థితి. వృద్ధి. 3. గరుడుని భార్య. 4. నాట్యవిలాసవిశేషము.

క. లయకోపు దృష్టియును నభినయ ముదుటు
దుఁమ్ము మోడి నయ మున్నతి రేకయును
బ్రమాణము హారువుగా, మెయిసిరియవఘళ
ము మురుపు మెలఁకువ యమరుగా. ప్ర
బంధ. 108.

ఉన్నతిల్లు సం. అ. క్రి. అతిశయించు.

గీ. పాదపీఠోరువజ్రప్రభాతికంచె, మున్న పద
నఖసంకాశ మున్నతిల్లె. కు. సం. 6. 369.

ఉన్నద్ధము సం. విణ. (అ. ఆ. అ.) 1. కట్టఁబడినది. 2. పైకెత్తికట్టఁబడినది. 3. ఉబ్బినది; పెరిఁగినది.

ఉన్నమనము సం. వి. అ. న. పైకెత్తుట.

ఉన్నమితము సం. విణ. (అ. ఆ. అ.) 1. పైకెత్తఁబడినది. 2. పొడిగింపఁబడినది; హెచ్చింపఁబడినది.

ఉన్నము సం. విణ. (అ. ఆ. అ.) ఉత్తము, తడిసినది.

ఉన్నమ్రము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఉన్నతము. 2. నిట్టనిలువుగా నుండునది.

ఉన్నయత్ సం. శత్ర. 1. పైకి ఎత్తుచున్న. 2. పైకిఁ దీసికొనిపోవుచున్న. 3. ఊహించుచున్న

ఉన్నయనము సం. విణ. (అ. ఆ. అ.) కన్ను లెత్తినది. వి. అ. న. 1–ఉన్నయము. 2. (పాపట మొదలగునవి) దిద్దుట, సవరించుట. 3. ఎత్తిన కన్ను.

ఉన్నయనీయము సం – ఉన్నేయము.

ఉన్నయము సం. వి. అ. పుం. 1. పైకెత్తుట. 2. పైకిఁ దీసికొనిపోవుట. 3. (బావి మొదలగు వానినుండి జలము మొదలగువానిని) పయికిఁ దీయుట. 4. ఊడఁబెఱుకుట. 5. ఉన్నతి, ఎత్తు 6. అనుమతి, ఊహించుట.

ఉన్ననము సం. విణ. (అ. ఆ. అ.) పొడుగైన ముక్కు గలది.

ఉన్నామము సం. వి. అ. పుం. 1. పయికెత్తుట. 2. ఉత్కృష్టమైన నామము.

ఉన్నాయకము సం. విణ. (అ. ఇకా. అ.) 1. పైకెత్తునది. 2. పైకిఁ దీసికొనిపోవునది. 3. అనుమాపకము, ఊహింపఁజేయునది.

ఉన్నాయము సం – ఉన్నయము.

ఉన్నాయి సం. విణ. (న్. నీ. న్.)–ఉన్నాయకము.

ఉన్నాహము సం. వి. అ. పుం. 1. కట్టుట; పయికెత్తికట్టుట. 2. ముందఱికి నిక్కుట. (ఉదా, స్తనోన్నాహము) అ. కాంజికము, పుల్లనీళ్లు.

ఉన్ని వి. (సం. ఊర్ణా. ప్రా. ఉన్నా.) గొఱ్ఱె మొదలగువాని బొచ్చు.

ఉన్నిగాఁడు వి. పక్షివిశేషము.

సీ. పాలఁకుల యుల్లంగి పూరేడు లావుక పొన్నం
గి దాలయు మన్నిగాఁడు. సుద. 3. 194.

ఉన్నిద్రము సం. విణ. (అ. ఆ. అ.) 1. నిదుర లేనిది. 2. ఎచ్చరిక గలది. 3. వికసించినది.

ఉన్నీతము సం. విణ. (అ. ఆ. అ.) 1. పైకెత్తఁబడినది; పైకిఁ దీసికొనిపోఁబడినది. 2. ఊహింపఁబడినది.

ఉన్నేత సం. విణ. (ఋ. త్రి. ఋ.) 1. పైకెత్తువాఁడు. 2. పైకిఁ గొనిపోవువాఁడు. 3. ఊహించువాఁడు.

ఉన్నేతవ్యము సం – ఉన్నేయము.

ఉన్నేత్రము సం. విణ. (అ. ఆ. అ.) ఎత్తిన కన్నులు గలది. వి. అ. న. ఎత్తినకన్ను.

ఉన్నేయము సం. విణ. (అ. ఆ. అ.) 1. పైకెత్తఁదగినది. 2. పైకిఁ దీసికొనిపోఁదగినది. 3. ఊహింపఁ దగినది.

ఉన్మంథకము సం విణ. (అ. థికా. అ.) – ఉన్మథనము. వి. అ. పుం. చెవివెలుపలిభాగమునఁ గలుగు నొకరోగము.

ఉన్మంథనము సం – ఉన్మథనము.

ఉన్మంథము సం. వి. అ. పుం. 1–ఉన్మథనము. 2. 2. చెవివెలుపలిభాగమునఁగలుగునొకరోగము.

ఉన్మంథితము సం – ఉన్మథితము.

ఉన్మజ్జకుఁడు సం. విణ. (అ. జ్జికా. అ.) నీళ్లుమొదలగువానిపై తేలువాఁడు. వి.అ.పుం.గొంతులోఁతున నీటిలో నుండి తపస్సు చేయుఋషి.

శ్లో. కంఠదఘ్నే జలేస్థిత్వా తపః కుర్వన్ ప్రవర్తతే, ఉన్మజ్జకస్సవిజ్ఞేయస్తాపసో లోకపూజితః (వాచ).

ఉన్మజ్జనము సం. వి. అ. న. నీరు మొదలగువానిపైఁ దేలుట.

ఉన్మత్తగంగము సం. అవ్య. అ. న. (ఇచట గంగ ఉన్మత్తవలెఁ బ్రవహించును) దేశవిశేషము.

ఉన్మత్తము సం. విణ. (అ. ఆ. అ.)1. ఉన్మాదము గలది, వెఱ్ఱియెత్తినది. 2. మత్తుగలది, కైపెక్కినది. 3. ఉద్ధతము, గర్వించినది. 4. పిశాచాద్యావేశము గలది. వి. అ. పుం. 1. ఉమ్మెత్తచెట్టు. 2. ముచుకుందవృక్షము.

ఉన్మథనము సం. విణ. (అ. ఆ. అ.) 1. తరుచునది, కలఁచునది; కదలించునది. 2. పీడించునది. 3. చంపునది. 4. మర్దించునది, రాచునది. వి. అ. న. 1. తరుచుట, కలఁచుట, కదలించుట. 2. మర్దనము, రాపిడి. 3. పీడించుట. 4. చంపుట.

ఉన్మథితము సం. విణ. (అ. ఆ. అ.) 1. మథింపఁబడినది, చిలుకఁబడినది. 2. పీడింపఁబడినది. 3. వధింపఁబడినది, 4. మర్దింపఁబడినది.

ఉన్మదనము సం. విణ. (అ. ఆ. అ.) కామోద్రేకము గలది.

ఉన్మదము సం. విణ. (అ. ఆ. అ.) 1. మదమెక్కినది, 2. వెఱ్ఱియెత్తినది. 3. మత్తుగలిగించునది. వి. అ. పుం. 1. వెఱ్ఱి, 2. మత్తు.

ఉన్మదితుఁడు సం. విణ. (అ. ఆ. అ.) ఉన్మాదము పట్టినవాఁడు.

ఉన్మదిష్ణువు సం. విణ. (ఉ.) 1. ఉన్మాదశీలము, వెఱ్ఱిపట్టు స్వభావముగలది. 2. మత్తుగొనినది. 3. మదముపట్టునది (ఏనుఁగు, మొ.).

ఉన్మనసుఁడు సం – ఉన్మనుఁడు.

ఉన్మనస్కుఁడు సం. విణ. (అ.ఆ.అ.)–ఉన్మనుఁడు.

ఉన్మని సం. వి. ఈ. స్త్రీ. యోగుల అవస్థలలో నొకటి.

(ఇందు మనస్సు సంకల్పరహితముగా నుండును.)

శ్లో. ఉన్మన్యవస్థాధిగమాయ విద్వన్నుపాయమేకం నిర్దిశామి, పశ్యన్నుదాసీనదృశా ప్రపంచం సంకల్పమున్మూలయసావధానః (వాచ).

ఉన్మనుఁడు సం. విణ. (న్.) 1. తహతహపడువాఁడు, ఉత్కంఠగలవాఁడు. 2. మనస్సు కలఁగినవాఁడు. 3. మనస్సు మఱియొకచోటఁగలవాఁడు, అన్యమనస్కుఁడు.

ఉన్మయూఖము సం. విణ. (అ. ఆ. అ.) 1. మయూఖములు (కాంతులు) నిగిడించునది, మిక్కిలి మెఱయునది. 2. మీఁదుగాఁ బ్రసరించు కాంతులు గలది. వి. అ. పుం. మీఁదుగాఁ బ్రసరించు కిరణము.

ఉన్మర్దనము సం. వి. అ. న. 1. రాచుట, రుద్దుట. 2. పిసుకుట. 3. (వైద్య) ఒడలునొక్కి పిసుకుట రుద్దుట మొదలగువ్యాపారము. 4. ఒడలిని రాచుకొనుట కుపయోగించుసుగంధిద్రవ్యము.

ఉన్మాథము సం. విణ. – ఉన్మథనము వి. అ. పుం. 1 – ఉన్మథనము. 2. జంతువులను బంధించుసాధనము (గాలము బోను ఉరి, మొ.).

ఉన్మాథి సం. విణ. (న్. నీ. న్.) – ఉన్మథనము.

ఉన్మాదకము సం. విణ. (అ. దికా. అ.) ఉన్మాదము కలిగించునది. వి. అ. పుం. ఉన్మాదము కలిగించుద్రవ్యము (ఉమ్మెత్త, మొ.).

ఉన్మాదనము సం. విణ. (అ. ఆ. అ.) 1. వెఱ్ఱికొలుపునది. 2. మత్తు గలిగించునది. వి. అ. పుం. మన్మథుని యొక్క బాణవిశేషము (త్రి. ని.).

ఉన్మాదము సం. వి. అ. పుం. 1. వెఱ్ఱి. 2. (అలం.) సంచారిభావములలో నొకటి.

ఉన్మాదయిత సం. విణ. (ఋ. త్రీ. ఋ.) ఉన్మాదము గలిగించునది.

ఉన్మాదయిత్నుకము సం. విణ. (అ. ఆ. అ.) – ఉన్మాదయిత. శాకుం. 1.

ఉన్మాది సం. విణ. (న్. నీ. న్.) ఉన్మాదము గలవాఁడు.

ఉన్మానము సం. వి. అ. న. 1. త్రాసు మొదలగువానిచేఁ బైకెత్తి తూఁచుట. 2. తూఁచుటకు సాధనమైన త్రాసు, మొ. పుం. ద్రోణపరిమాణము, తూము.

ఉన్మార్గము సం. విణ. (అ. ఆ. అ.) దారితప్పినది. వి. అ. పుం. తప్పుత్రోవ, చెడ్డనడత,

ఉన్మార్జనము సం. వి. అ. న. 1. తుడిచివైచుట. 2. తొలఁగించుట.

ఉన్మార్జించు సం. స. క్రి. తుడుచు.

మ... సమరస్వేదోజ్జ్వలంబై నయు, గ్మవిభాళం
బుఁ గపోలయుగ్మకము నున్మార్జించుచుఁ
దేవి యగ్గలికం బెద్ద పెనంగి డస్సి తిటు
లింకంజాలు నిల్మంచు...హరి. ఉ. 4. 159.

(ఇట మార్జించు అనియు పదచ్ఛేదము చేయవచ్చును.)

ఉన్మితము సం. విణ. (అ. ఆ. అ.) తూనిక వేయఁబడినది.

ఉన్మితి సం. వి. ఇ. స్త్రీ – ఉన్మానము.

ఉన్మిశ్రము సం. విణ. (అ. ఆ. అ.) సంకీర్ణము, కలిసినది.

ఉన్మిషము సం. విణ. (అ. ఆ. అ.) వికసించినది. వి. అ. పుం. వికసించుట.

ఉన్మిషితము సం. విణ. (అ. ఆ. అ.) 1. వికసించినది (పుష్పము.) 2. తెఱవఁబడినది (కన్ను, మొ.) వి. అ. న. 1. చూపు, దృష్టి. 2. తెఱచుకొనుట. 3. వికసించుట.

ఉన్మీలనము సం. వి. అ. న. 1. (కన్ను) తెఱచుట. 2. వికాసము. 3. బయలుపడుట. 4. బయలుపఱచుట. 5. రంగుచేఁ బ్రకాశింపఁజేయుట, రంగువేయుట.

ఉదా: ఆలేఖ్యోన్మీలనం. కాదం. 267 (ఆ.ని.).

ఉన్మీలితము సం. విణ. (అ. ఆ. అ.) 1. తెఱవఁబడినది, విప్పఁబడినది. 2. వికసించినది. 3. బయలుపెట్టఁబడినది. 4. రంగుచేఁ బ్రకాశింపఁజేయఁబడినది, రంగువేయఁబడినది. (శ్లో: ఉన్మీలితం తూలికయేవ చిత్రం. సం కు. 1. 32.) వి. అ. న. 1. ఉన్మీలనము. 2. ఒకానొక అర్థాలంకారము (చంద్రాలోకము.).

ఉన్ముక్తము సం. విణ. (అ. ఆ. అ.) విడువఁబడినది; బంధనరహితము.

ఉన్ముఖము సం. విణ. (అ. ఆ, ఈ. అ.) 1. మొగము పైకెత్తినది, మీఁదికి చూచునది. 2. ఎదురుచూచునది. 3. సిద్ధమైనది, ఉద్యుక్తము. 4. పలుకునది.

శ్లో: చూతయష్టిరివాభ్యాశే మధౌ పరభృతో
న్ముఖీ. సం. కు. సం. 6. 2.

ఉన్ముఖరము సం. విణ. (అ. ఆ. అ.) బిట్టుగామ్రోఁగునది.

ఉన్ముద్రము సం. విణ. (అ. ఆ. అ.) 1. ముద్రవీడినది, తెఱచుకొన్నది. 2. వికసించినది.

ఉన్ముద్రించు సం. స. క్రి. బయలు పఱచు, వెలిపుచ్చు.

మ. మునువుం ముచ్చటయుం రహస్యమును
నున్ముద్రించి నానాదివౌకసు లాస్థానముఁ
గూడి యాడుదురు శ్రీకాశీప్రదేశంబునం,
గనవై పుట్టెడుభాగ్యమైన మనకుం గల్పిం
పదా దైవమీ, కసునూలం బగునాక మేల
యని యుత్కంఠాతిరేకంబునం. కాశీ. 7.
206.

ఉన్మూలనము సం. వి. అ. న. 1. వేళ్లతోఁ బెల్లగించుట. 2. అడుగంటఁ దెఱుచుట.

ఉన్మూలము నం. విశే. (అ. అ. అ.) 1. పైకివచ్చిన వేరు గలది. 2. వెల్లంగింపఁబడినవేరు గలది. 3. అడుగంటఁ జెడినది.

ఉన్మూలించు నం. స. క్రి. పెల్లగించు.

సీ. శేల నున్మూలించి గిరిశృంగములుపూచి కా
చిన తరులపై వైచివైచి. చం. రా. 2.88.

2. నాశముచేయు, మొదలంటఁ బోఁగొట్టు,

శా. ...రాజకాంతావిలా, పాలాపంబులు భూ
మి నెల్లెడల మెండై నిండెఁదద్దైన్యము,న్మూ
లించెన్ మది నెంచి కశ్యపుఁడు రాముంజేరి
దీవించుచున్. దశా. 8. 146.

ఉన్మూలితము నం. విశే. (అ. అ. అ.) ఉత్పాటితము, పెల్లంగింపఁబడినది.

ఉన్మృష్టము నం. విశే. (అ. అ. అ.) 1.తుడిచివైవఁబడినది. 2. కడుగఁబడినది, శుద్ధిచేయఁబడినది. 3. తొలఁగింపఁబడినది.

ఉన్మేయము నం. విశే. (అ. అ. అ.) తూఁచుటకుఁ దగినది.

ఉన్మేష నం. వి. అ. పుం — ఉన్మేషము. ('ము'వర్ణలోపమువలన చరిత్రాదులలో గ్రాహ్యము.) (అభివ్యక్తి. స్ఫురణము.)

సీ. క్రముకఖండము తీయఁగాఁ బోయి సంగ్ర
హోన్మేషలేమిని శయ్యమీఁద మునిచి. శుక.
3. 487.

ఉన్మేషణము నం. వి. అ. న — ఉన్మేషము.

ఉన్మేషము నం. వి. అ. పుం. 1. (కన్ను, మొ.)తెఱచుట. 2. మెలకువ. 3. (పువ్వు, మొ.) వికసించుట. 4. కాంతి. 5. అభివ్యక్తి, స్ఫురణము.

ఉన్మేషి నం. విశే. (న్. న్. న్.) 1. పైకివచ్చునది, బయలుపడునది. 2. ప్రకాశించునది, తళతళలాడునది. 3. వికసించునది. 4. తెఱచికొనియుండునది (కన్ను, మొ.).

ఉన్మోచనము నం. వి. అ. న. 1. విడుచుట. 2.విడిపించుట. 3. విప్పుట.

ఉప నం. అవ్య. (ఇది సమాసపూర్వపదముగానుండి తఱచుగా నీక్రిందియర్థములను దెలుపును.)

1. ఆసన్నము, సమీపముగ నున్నది.

ఉదా: ఉపశిష్యము, ఉపదశము.

2. అల్పము, చిన్నది.

ఉదా: ఉపపాతకము.

3. అధికము.

ఉదా: ఉపతప్త.

4. సదృశము.

ఉదా: ఉపమాత. చూ. 2. అర్థము.

5. కొన్నిపట్ల నిరర్థకముగాఁ గూడఁ గనఁబడుచున్నది.

ఉదా: ఉపహసించు. చూ. 1. అర్థము.

ఉపకంఠము నం. విశే. (అ. అ. అ.) దాపైనది, దగ్గఱ నున్నది. అవ్య. అ. న. 1. కంఠసమీపమందు. 2. కంఠమున. వి. అ. న. 1.పొలిమేర. 2. ఆస్కందితము, అశ్వగతులలో నొకటి. 3. సమీపదేశము. 4. సమీపకాలము.

ఉపకథ నం. వి. అ. స్త్రీ. ఒకకథలో అప్రధానముగా వచ్చుకథ.

ఉపకనిష్ఠిక నం. వి. అ. స్త్రీ – చిటికెన వ్రేలిదగ్గఱ నున్నది – అనామిక. ఉంగరపువ్రేలు.

ఉపకన్య నం. వి. అ. స్త్రీ. కన్యకకు చెలికత్తె,కన్యక యొక్క సహవాసిని.

ఉపకరణము నం. వి. అ. న. 1. ఉపకరించుట, ఉపయుక్తమగుట. 2. సాధనము, పనిముట్టు. 3. రాజాదులఛత్రచామరాదిచిహ్నము.

ఉపకరణీయము నం — ఉపకార్యము.

ఉపకరించు నం. అ. క్రి. ఉపయోగించు, ఉపకారకమగు.

ఆ. పరుల కుపకరించి పంమునమ్మిక నుండి,యొ
నరుచుండు రాజయోగి వేమ. వేమన. 3.35.

ఉపకర్ణము నం. అవ్య. అ. న. కర్ణసమీపమున.

ఉపకర్త నం. విశే. (ఋ. త్రీ. ఋ.) ఉపకరించువాఁడు, మేలు చేయువాఁడు.

ఉపకర్తవ్యము నం — ఉపకార్యము.

ఉపకల్పన నం. వి. అ. స్త్రీ — ఉపకల్పనము.

ఉపకల్పనము నం. వి. అ. న. 1. సిద్ధపఱుచుట. 2. కల్పించుట, పన్నుట.

ఉపకల్పితము నం. విశే. (అ. అ. అ.) 1. సిద్ధపఱుపఁబడినది. 2. పన్నఁబడినది.

ఉపకారకము నం. విశే. (అ. రికా. అ.) 1. ఉపయోగించునది, అనుకూలమగునది; ఉపకారము చేయునది.

ఉపకారము సం. వి. అ. పుం. ఉపకృతి మేలు.
క. నా కభిమతంబు నిట్టిద, మీకును నుపకార
మగు సమీహితబుద్ధిఁ, జేకొని చేసెద మీఁల,
శోకస్థితి నుండుఁ డనుచు సుగనదికరుణన్.
భాం. ఆది. 4. 128.

ఉపకారి సం. విణ. (న్. ఈ. న్.) ఉపకారము చేయువాఁడు.

ఉపకారిక సం. వి. అ. స్త్రీ. 1.రాజగృహము, నగరు; ఉప్పరిగ, మేడ. 2. గుడారము. 3. ఉక్కెఱ, చక్కెర చేర్చి పిండితోఁ జేసినభక్ష్యము.

ఉపకార్య సం. వి. ఆ. స్త్రీ. 1. రాజగృహము, నగరు;ఉప్పరిగ,మేడ.2. పటగృహము,గుడారము.

ఉపకార్యము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఉపకారముచేయఁ దగినది. 2. ఉపకారమును పొందుటకుఁదగినది.

ఉపకిరణము సం. వి. అ. న. 1. వ్యాపించుట. 2. పయిని చల్లుట. 3. అంతటను చిమ్ముట. అవ్య. అ. న. కిరణముల సమీపమున.

ఉపకీచకుఁడు సం. వి. అ. పుం. కీచకునితమ్ముఁడు. (ఉపకీచకులు నూటైదుగురు)

ఉపకుంచి సం. వి. ఇ. స్త్రీ. నల్లజీలకఱ్ఱ.

ఉపకుంచిక సం. వి. అ. స్త్రీ. 1. చిన్నయేలకిఁగ. 2. నల్లజీలకఱ్ఱ.

ఉపకుర్వత్ సం. శతృ. ఉపకారము చేయుచున్న.

ఉపకుర్వాణుఁడు సం. విణ. (అ. ఆ. అ.) ఉపకారము చేయువాఁడు. వి, అ. పుం—దక్షిణయిచ్చుటచే గురువున కుపకరించువాఁడు—స్వాధ్యాయగ్రహణమునకు బ్రహ్మచర్యమును జరపి తర్వాత గురుదక్షిణ యిచ్చి స్నాతకవ్రత మాచరించి గృహస్థాశ్రమమునఁ బ్రవేశింపఁ బోవు బ్రహ్మచారి. (వ్యతి. నైష్ఠికుఁడు.).

ఉపకుల్య సం. వి. ఆ. స్త్రీ. 1. చిన్నకాలువ. 2. పిప్పలి (వృ. వి.).

ఉపకుశము సం. వి. అ. పుం. పండ్ల యిగుళ్ల వాఁపు. అవ్య. అ. న. కుశసమీపమున.

ఉపకూజితము సం. విణ. (అ. ఆ. అ.) ప్రతిధ్వనించునట్లు చేయఁబడినది. వి. అ. న. 1. కూఁతననుసరించి కూసినకూఁత. 2. ప్రతిధ్వని.

ఉపకూపజలాశయము సం. వి. అ. పుం. నిపానము. నూతియొద్దపసులు నీరుత్రాగుటకై కట్టినతొట్టి

ఉపకూపము సం. అవ్య. అ. న. నూతిదగ్గఱ.

ఉపకృతము సం. విణ. (అ. ఆ. అ.) ఉపకారము చేయఁబడినది. వి. అ. న. ఉపకారము.

ఉపకృతి సం. వి. ఇ. స్త్రీ. 1. ఉపకారము.2.మూఁడువిధములైన తత్సమధాతువులలో నొకటి. (తత్సమధాతువులు 'ఉపకృతి, పరిణతి,సంస్కృతి' భేదముచేత మూఁడు విధములు.)

1. ఉపకృతి: పుష్, ను మొదలగునవి. ఈధాతువులు కృత్ప్రత్యయముతోఁ గలసియే ప్రకృతియగును.

ఉదా: పుష్-పోష-పోషించు.ను-నుతి-నుతించు.

2. పరిణతి: భూ,జి, మొదలగునవి. ఈధాతువులు 'అయ్,అవ్, అర్' వీనితోఁ గలసియే ప్రకృతి యగును.

ఉదా: అనుభూ—అనుభవ్—అనుభవించు.
జి — జయ్—జయించు.

3. సంవృతి: రంజ్, వస్, మొదలగువి. ఈధాతువులు స్వస్వరూపముతోనే ప్రకృతులగును.

ఉదా: రంజ్—రంజించు. వస్—వసించు.

ఉపక్లృప్తము సం. విణ. (అ. ఆ. అ.) 1. సజ్జీకృతము, సిద్ధపఱుపఁబడినది. 2. ఉంపఁబడినది. 3. అర్హమైనది. 4. నియతము.
(ఉపకల్పనీయము మొదలగునవి కల్పనీయము మొదలగువానివలె గ్రహించునది)

ఉపక్రాంత సం. విణ. (ఋ. త్రీ. ఋ.)ఉపక్రమించువాఁడు.

ఉపక్రమకుఁడు సం. విణ. (అ. ఇకా. అ.) ఉపక్రమించువాఁడు.

ఉపక్రమణము సం. వి. అ. న. 1. సమీపించుట. 2. ఉద్యోగించుట,పూనిక. 3. ప్రారంభించుట. 4. (వైద్య) చికిత్స

ఉపక్రమణి సం. వి. ఈ. స్త్రీ.—ఉపక్రమణిక.

ఉపక్రమణిక సం. వి. అ. స్త్రీ పీఠిక, అవతారిక, భూమిక.

ఉపక్రమణీయము సం. విణ. (అ. ఆ. అ.) సమీపింపఁ దగినది. 2. ఆరంభింపఁదగినది. 3. చికిత్స చేయఁ దగినది

ఉపక్రమమాణుఁడు సం. విణ. (అ. ఆ. అ.) ఉపక్రమించుచున్నవాఁడు.

ఉపక్రమము సం. విణ. (అ. ఆ. అ.) ఉపక్రమింపఁబడినది, ప్రారంభింపఁబడినది. (ఉపక్రమశబ్దము ఉత్తరపదముగాఁ గలతత్పురుషము 'ఈ విషయమును మొదట ఉపక్రమించినవాఁడు వీఁడు' అని చెప్పఁదలఁచినపుడు నిత్యనపుంసకమగును.

ఉదా: రామస్య ఉపక్రమా – రామోపక్రమమ్–ఈ స్తిరస్కృతిః.)

వి. అ. పుం. 1. ఉపాయము నెఱిఁగి ప్రారంభించుట; ప్రథమారంభము; ఆరంభము, మొదలు పెట్టుట. 2. సమీపించుట. 3. విక్రమము. 4. సామాద్యుపాయము. 5. ఉపధ, మంత్రులు లోనగువారిని బరీక్షించుట. 6. చికిత్స. 7. (వేదాంత) తాత్పర్యము నిర్ణయించునట్టి హేతువిశేషము. (ఉపక్రమోపసంహారౌ హేతుస్తాత్పర్యనిర్ణయే. వాచ.) 8. భూమిక, ఉపోద్ఘాతము.

ఉపక్రమించు సం. అ. క్రి. స. క్రి. ప్రారంభించు, మొదలుపెట్టు.

చ. ...పో, దము చమదెమ్ము నావుడు నతండరు
గంగ నుపక్రమించినన్. మార్క. 2. 122.

చ. అని యట దీక్ష పూని ముని యధ్వరకర్మ
ముపక్రమించె...రామా. 4. 44.

ఉపక్రమితవ్యము సం. – ఉపక్రమణీయము.

ఉపక్రమ్యమాణము సం. విణ. (అ. ఆ. అ.) ఉపక్రమింపఁబడుచున్నది.

ఉపక్రమ్యము సం. – ఉపక్రమణీయము.

ఉపక్రాంతము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఆరంభింపఁబడినది. 2. విస్తృతము, విరివియైనది.

ఉపక్రామత్ సం. శత్రు. ఉపక్రమించుచున్న.

ఉపక్రామ్యత్ సం. – ఉపక్రామత్.

ఉపక్రియ సం. వి. ఆ. స్త్రీ. – ఉపకారము.

ఉపక్రోశనము సం. వి. అ. న. నింద.

ఉపక్రోశము సం. వి. అ. పుం. నింద.

ఉపక్రోష్ట సం. విణ. (ఋ. స్త్రీ. ఋ.) నిందించునది. వి. ఋ. పుం. – ఓండ్రపెట్టునది – గాడిద.

ఉపక్వణము సం. వి. అ. పుం. వీణానాదము.

ఉపక్వాణము సం. – ఉపక్వణము.

ఉపక్షయము సం. విణ. (అ. ఆ. అ.) క్షీణించినది, తఱిఁగినది. వి. అ. పుం. 1. తఱుఁగుట, క్షీణించుట. 2. వ్యయము. అవ్య. అ. న. ఇంటి సమీపమున.

ఉపక్షీణము సం. విణ. (అ. ఆ. అ.) 1. క్షీణించినది, తఱిఁగినది. 2. కార్యాదులకు అసమర్థమైనది, ఓపనిది.

ఉపక్షేపణము సం. వి. అ. న. 1. త్రోసివేయుట; విసరుట. 2. ఆక్షేపించుట, దోషారోపణము చేయుట. 3. సమర్పణము, ఇచ్చుట. 4. శూద్రుని సొత్తయినబియ్యము మొదలగుపదార్థములను బ్రాహ్మణుని గృహమునందు వంటకమునకై సమర్పించుట.

ఉపక్షేపము సం. వి. అ. పుం. 1, త్రోసివేయుట: విసరివైచుట. 2, సూచించుట. 3. ఆక్షేపము, దోషారోపము. 4. ప్రారంభము. 5. సమీపమున నుంచుట.

ఉపగంత సం. విణ. (ఋ. త్రీ. ఋ.) 1. సమీపించువాఁడు. 2. పొందువాఁడు. 3. తెలియువాఁడు 4. స్వీకరించువాఁడు. 5. అంగీకరించువాఁడు. (ఉపగంతవ్యము మొదలగునవి గంతవ్యము మొదలగువానివలె గ్రహించునది.)

ఉపగణము సం. విణ. (అ. ఆ. అ.) గణమును–సముదాయమును–పొందినది, గణమును చేరినది.

వి. అ. పుం. 1. చిన్నగణము, అముఖ్యమగు గణము. 2. గణమనెడిసేనాసముదాయముకంటె తక్కువసేన.

ఉపగతము సం. విణ. (అ. ఆ. అ.) 1. ప్రాప్తము, పొందఁబడినది. 2. సమీపించినది. 3. పుచ్చుకొనఁబడినది. 4. తెలియఁబడినది. 5. పోయినది. 6. పొందినది. 7. అంగీకరింపఁబడినది. వి. అ. న. 1. ప్రాప్తి. పొందుట. 2 స్వీకారము. 3. సమీపించుట. 4. జ్ఞానము. 5. ప్రాప్తిసూచకపత్త్రము (రసీదు.) 6. అంగీకారము.

ఉపగతి సం. వి. ఇ. స్త్రీ. 1. సమీపించుట. 2. జ్ఞానము. 3. అంగీకారము. 4. ప్రాప్తి, పొందుట. 5. పుచ్చుకొనుట.

ఉపగమనము సం. వి. అ. న. – ఉపగమము.

ఉపగమము సం. వి. అ. పుం. 1. సమీపించుట. 2. స్వీకారము. 3. అంగీకారము. 4. జ్ఞానము, ఎఱుక. 5. ప్రాప్తి, పొందుట. 6. కలియుట.

ఉపగము సం. విణ. (అ. ఆ. అ.) 1. సమీపించునది. 2. పొందునది.

శ్లో. ...బహుపుష్పఫలోపగాః. మను. 1. 46.

శ్లో. ...తచ్చరణోపగం శిరః. శిశు. 16. 63.

ఉపగాత సం. విణ. (ఋ. త్రీ. ఋ.) తోడుగాఁ బాడువాఁడు. వి. ఋ. పుం. యజ్ఞమున ఉద్గాత దగ్గఱ గానముచేయునొకానొక ఋత్విజుఁడు.

ఉపగామి సం. విణ. (న్. నీ. న్.) – ఉపగంత.

ఉపగిరము సం. అవ్య. అ. న. కొండదగ్గఱ.

ఉపగిరి సం. అవ్య. ఇ. న. – ఉపగిరము.

ఉపగీతము సం. విణ. (అ. ఆ. అ.) 1. పాడఁబడినది. 2. స్తుతింపఁబడినది. 3. సమీపమున పాడుటకు ప్రారంభించినది. శిశు. 4. 57.

(ఉపగేయము మొదలగునవి గేయము మొదలగువానివలె గ్రహించునది)

ఉపగీతి సం. వి. ఇ. స్త్రీ. 1. గానము. 2. స్తుతి. 3. ఆర్యావృత్తభేదము.

ఉపగుప్తము సం. విణ. (అ. ఆ. అ.) దాఁపఁబడినది.

ఉపగురువు సం. వి. ఉ. పుం. 1. సహోపాధ్యాయుఁడు. 2. (తంత్ర) గురువువలె ఉపదేశాదులు చేయువాఁడు, గురువువంటివాఁడు.

ఉపగువు సం. విణ. (ఉ) గోవులను పొందినవాఁడు.

ఉపగుహ్యము సం. విణ. (అ. ఆ. అ.) 1 కౌఁగిలింపఁ దగినది. 2. పట్టుకొనఁ దగినది. వి. అ. న. కౌఁగిలి.

ఉపగూఢము సం. విణ. (అ. ఆ. అ.) 1, దాఁపఁబడినది. 2. కౌఁగిలింపఁబడినది. 3. పట్టుకొనఁబడినది.

శ్లో: కశ్చిత్కరాభ్యాముపగూఢనాళమ్. రఘు. 6. 13.

వి. అ. న. కౌఁగిలి.

ఉపగూహనము సం. వి. అ. న. 1. దాఁచుట. 2. కౌఁగిలింత.

ఉపగోహ్యము సం. – ఉపగుహ్యము.

ఉపగ్రంథము సం. వి అ. పుం. ఒక పెద్దగ్రంథమునకు అనుబంధముగాఁ గాని దాని ననుసరించి గాని రచించిన చిన్నగ్రంథము.

ఉపగ్రహణము సం. వి. అ. న. 1. పట్టుకొనుట. 2. బందిగాఁ బట్టుకొనుట, చెఱఁబెట్టుట. 3. తోడ్పడుట. 4. అనుకూలించుట. 5. స్వీకరించుట.

ఉపగ్రహము సం. వి. అ. పుం. 1. చెఱఁ బెట్టుట. 2. చెఱఁబడ్డది–బంది. 3. చెఱ. 4. నిరోధము,అడ్డు.

శ్లో: అథచ విహితే మత్కృత్యానాం నికాముపగ్రహే. ముద్రా. 4. 2.

5. ఉపయోగము. 6, అనుకూలించుట. 7. రాహువు కేతువు, మొ. 8. సంధి.

శ్లో: క్రియతే ప్రాణరక్షార్థం సర్వదానాదుపగ్రహః. హితో. 4. 121.

9. (జ్యోతి)విద్యున్ముఖాదినక్షత్రము.(సూర్యుఁడుండునక్షత్రమునకు ఐదవనక్షత్రము విద్యున్ముఖము. ఎనిమిదవది శూన్యము. పదునాల్గవది సన్నిపాతము. పదునెనిమిదవది కేతువు. ఇరువదియొకటవది ఉల్క. ఇరువది రెండవది కంపము. ఇరువదిమూఁడవది వజ్రము. ఇరువదినాల్గవది నిర్ఘాతము.)

ఉపగ్రాహము సం. వి. అ. పుం. 1. కానుక. 2. కానుక యిచ్చుట.

ఉపగ్రాహ్యము సం. విణ. (అ. ఆ. అ.) 1. దరిఁ జేర్పఁ దగినది, దగ్గఱ పెట్టుకొనఁ దగినది. 2. కానుకగా నీయఁ దగినది. వి. అ. న. కానుక.

ఉపఘాతకము సం. విణ. (అ. ఇకా. అ.) 1. నాశము సేయునది. 2. పీడించునది.

ఉపఘాతము సం. వి. అ. పుం. 1. దెబ్బ. 2. కొట్టుట. 3. బాధ. 4. నాశము. 5. అపకారము. 6. రోగము.

ఉపఘాతి సం. విణ. (న్. నీ. న్.) - ఉపఘాతకము.

ఉపఘుష్టము సం. విణ. (అ. ఆ. అ.) 1. ప్రతిధ్వనించునది,మాఱుమ్రోఁగునది. 2. శబ్దించునది.

ఉపఘోషణము సం. వి. అ. న. 1. ధ్వని చేయుట. 2. ప్రతిధ్వనించుట. 3. చాటుట.

ఉపఘ్నము సం. వి. అ. పుం. ప్రాఁకు, దగ్గఱ నుండెడియాశ్రయము; ఆధారము, ప్రాపు.

ఉపచక్రము సం. వి. అ. పుం. చక్రవాక పక్షివలె నుండునొకపక్షి.

ఉపచక్షుస్సు(వు) సం. వి. స్. న. ఉపనేత్రము, సులోచనము.

ఉపచయము సం. వి. అ. పుం. 1. వృద్ధి 2. ప్రోఁగు. 3. ఎత్తు, ఔన్నత్యము. 4. (జ్యోతి) లగ్నమునకు, 3,6,10,11వ స్థానము.

ఉపచరణము సం. వి. అ. న. 1. ఉపచారము చేయుట. 2. సమీపించుట. 3. చికిత్సచేయుట.

ఉపచరించు సం. స. క్రి. 1. సమ్మానించు. 2. సేవించు.

క. అచటికి వీణామౌనిస, హాచరుఁ డగు పర్వ
తాఖ్యుఁ డరుదెంచిన రామచంద్రుఁ
డుపచరించి స, ముచితస్థితి మాటాడు
చుండెడు వేళన్, ఉ.రా. 4.47.

ద్వి. ముక్తులై యరుదెంచువారి...ఫలముల
చేతఁ బుష్పములచేత, నుపచరించుచు
నుండు నుచిత వైఖరుల. ద్వి. పరమ. 10పా
12 పం.

3. బోధించు, ఉపన్యసించు.

సీ. పాణినీయపు ఫక్కి వాదించు నొకవేళ నొక
వేళ వేదాంత ముపచరించు. నిరం. 4. 74.

ఉపచరితము సం. విశ. (అ. ఆ. అ.) 1. సేవింపఁబడినది. 2. సమ్మానింపఁబడినది 3 (లక్షణచే) అర్థమును బోధించుటకు ప్రయుక్తము (శబ్దము)

ఉపచరితవ్యము సం - ఉపచర్యము.

ఉపచర్మము సం.విశ. (న్.న్,ఆ.న్.) చర్మమును పొందినది. అవ్య. న్, అ. న. చర్మముదగ్గఱ.

ఉపచర్య సం. వి. ఆ. స్త్రీ. 1. సేవ, కొలువు. 2. చికిత్స (హాలా. ని.)

ఉపచాయి సం. విశ. (న్. నీ. న్.) 1. పెరుఁగునది, వర్ధిల్లునది. 2. పెంపునొందించునది.

ఉపచాయ్యము సం. వి. అ. పుం. యజ్ఞమునందు అగ్నిధారణముకొఱకు ఇష్టకాదులచేత నిర్మింపఁబడినస్థలవిశేషము.

ఉపచారము సం. వి. అ. పుం. 1. సేవ, కొలువు. 2. సమ్మాననము, గౌరవించుట. 3. చికిత్స 4. లంచము. 5. వ్యవహారము, వాడుక, 6. నడవడి, ప్రవర్తన. 7. అలంకారము; అలంకారసాధనము. 8. పూజాసాధనము (పంచోపచారములు:-స్నానము,పూజ, నైవేద్యము, ప్రదక్షిణము, నమస్కారము. షోడశోపచారములు :- ఆవాహనము, ఆసనము, పాద్యము అర్ఘ్యము, ఆచమనీయము, అభిషేకము, వస్త్రము, యజ్ఞోపవీతము, గంధము, పుష్పము, ధూపము, దీపము, నైవేద్యము, తాంబూలము, ప్రదక్షిణము, నమస్కారము.) 9. విధ్యుక్తమగుసంస్కారము.

శ్లో. ... ప్రయుక్తపాణిగ్రహణోపచారౌ...
సం. కు. సం. 7.86.

10. లక్షణావృత్తి. 11. ప్రార్థనము, వేఁడుకొనుట. 12. సమీపించుట. 13. ఇతరుని సంతోషింపఁజేయుటకై కావించెడి అసత్యభాషణము.

శ్లో : ఉపచారపదం న చేదిదం. సం. కు. సం. 4.9.

ఉపచారి సం. విశ. (న్. ణీ. న్.) ఉపచారము చేయువాఁడు.

ఉపచార్యము సం - ఉపచర్యము.

ఉపచికీర్ష సం. వి. ఆ. స్త్రీ. ఉపకారము చేయనిచ్ఛ.

ఉపచికీర్షువు సం. విశ. (ఉ.) ఉపకారముచేయనిచ్ఛగలవాఁడు.

ఉపచితము సం. విశ. (అ. ఆ. అ.) 1. సంచితము, కూడఁబెట్టినది. 2. పెరిఁగినది; బలిమి నొందినది. 3. కుదురుపడినది. 4. సమృద్ధము, నిండినది. 5. పూయఁబడినది.

ఉపచితి సం. వి. ఇ. స్త్రీ. 1. ప్రోఁగగుట. 2. వృద్ధి 3. ఎత్తు.

ఉపచిత్ర సం. వి. ఆ. స్త్రీ. 1. ఎలుక జీడిచెట్టు. 2. చిత్రాతారకు సమీపముగా నున్న నక్షత్రము. (హస్త, స్వాతి.) 3. దంతీవృక్షము 4. ఒకానొక మాత్రావృత్తము.

ఉపచేయము సం. విశ. (అ. ఆ. అ) ప్రోఁగుచేయఁదగినది.

ఉపచ్ఛందనము సం. వి. అ. న. 1. సాంత్వనము, బతిమాలుట. 2. పిలుచుట.

ఉపజనము సం. వి. అ. న. 1. ఉత్పత్తి, పుట్టుక. 2. శరీరము. అవ్య. అ. న. జనసమీపమున.

ఉపజప్యుఁడు సం. విశే. (అ. ఆ. అ.) వేఱుపఱుపఁదగినవాఁడు, భేదము కలిగింపఁ దగినవాఁడు.

ఉపజల్పనము సం. వి. అ. న. సంభాషణము, మాటాడుట.

ఉపజల్పి సం. విశే. (న్. నీ. న్.) సంభాషించువాఁడు.

ఉపజల్పితము సం. విశే. (అ. ఆ. అ.) చెప్పఁబడినది. వి. అ. న. సంభాషణము.

ఉపజాతము సం. విశే. (అ. ఆ. అ.) 1. పుట్టినది, కలిగినది. 2. జరిగినది, సంభవించినది.

ఉపజాతి సం. వి. ఇ. స్త్రీ. (ఛంద) 1. వృత్తభేదము. 2. ఆంధ్ర పద్యభేదము (సప్తవిధసీసములును నవవిధగీతములును ఉపజాతు లనఁబడును.)

ఉపజాపకుఁడు సం. విశే. (అ. ఇకా. అ.) భేదము పుట్టించువాఁడు.

ఉపజాపము సం. వి. అ. పుం. 1. భేదోపాయము. 2. ఉపాంశువు, మెల్లఁగా చేయుజపము.

ఉపజిహ్వా సం. వి. ఆ. స్త్రీ. 1. కొండనాలుక. 2. నాలుక క్రింది ప్రక్కను కండపెరుఁగు రోగము. 3. కీటభేదము.

ఉపజిహ్వాక సం - ఉపజిహ్వా.

ఉపజీవకుఁడు సం. విశే. (అ. ఇకా. అ.) 1. ఒకరి ననుసరించి జీవించువాఁడు. 2. ఆశ్రయించువాఁడు, అండ గొనువాఁడు (భృత్యుఁడు.)

ఉపజీవనము సం. వి. అ. న. - ఉపజీవిక.

ఉపజీవి సం. విశే. (న్. నీ. న్.) - ఉపజీవకుఁడు.

ఉపజీవించు సం. స. క్రి. ఆశ్రయించి జీవించు.

గీ.... అమరు లింద్రు, ననిశమును నుపజీవించు
నట్లు బంధు,జనులు నిన్నుపజీవింప మనుము
పేర్మి. భార. సభా. 2.79.

వ. సకల భూతంబులుం ద న్నుపజీవింపం
బెంపారువాని. భార. అను. 1.315.

ఉపజీవిక సం. వి. ఆ. స్త్రీ. 1. జీవనము, బ్రతుకు. 2. జీవనాధారము.

ఉపజీవ్యము సం. విశే. (అ. ఆ. అ.) 1. జీవనోపాయము గలిగించునది. 2. అవలంబింపఁ దగినది. 3. విషయాదులు సంగ్రహించుటకు ఆధారమైనది (గ్రంథాది.) వి. అ. న. జీవనోపాయము.

ఉపజుష్టము సం. విశే. (అ. ఆ. అ.) 1. సేవింపఁబడినది; అనుభవింపఁబడినది. 2. ఇష్టమైనది.

ఉపజ్ఞ సం. వి. ఆ. స్త్రీ. ఆద్యజ్ఞానవిషయ మగునది, మొట్టమొదట కనిపట్టఁబడునట్టిది, మొట్టమొదట తెలిసికొనఁబడునట్టిది. (ఇది ఉత్తరపదము గాఁ గల తత్పురుషమున 'ఈవిషయమును మొదటఁ దెలిసికొనినయతఁ డితఁడు' అని చెప్పఁదలఁచినపుడు నిత్యనపుంసకమగును.-ఉదా: పాణిన్యుపజ్ఞము వ్యాకరణము, ప్రాచేతసోపజ్ఞము రామాయణము, బ్రహ్మోపజ్ఞము వేదము' ఇత్యాది. కాని పాణినిచే ఉపజ్ఞమైనవ్యాకరణమున్నగుచోట్ల ఆకారాంతస్త్రీ లింగముగానే యుండును.)

వి. ఆ. స్త్రీ. ఆద్యజ్ఞానము, పరులయుపదేశము లేకయే మొట్టమొదట కలుగుజ్ఞానము.

ఉపజ్ఞాతము సం. విశే. (అ. ఆ. అ.) ఉపదేశాదికము లేకయే తెలియఁబడినది; అపూర్వముగాఁ గనిపట్టఁబడినది.

ఉపజ్వలితము సం. విశే. (అ. ఆ. అ.) 1. జ్వలింపఁజేయఁబడినది. 2. జ్వలించినది.

ఉపఝుంతె వి (వాద్యములయొక్క) ఒకవిధమగు వాయింపు ప్రబంధ 100.

ఉపఢౌకనము సం. వి. అ. న. 1. కానుక, ఉడుగర. 2. కానుక యిచ్చుట.

ఉపతటము సం. అవ్య. అ. న. తటసమీపమున.

ఉపతపనము సం. విశే. (అ. ఆ. ఈ. అ.) తపింపఁజేయునది; బాధించునది. వి. అ. న. తపింపఁజేయుట.

ఉపతపించు సం. అ. క్రి. సంతాపము నొందు, దుఃఖపడు.

సీ. ఒరులసంపదకునై యుపతపింపఁడు లోన
నిందింపఁ డెంతటినీచు నైన. పాండు. 2.6.

ఉపతప్త సం. విశే. (ఋ. త్రీ. ఋ.) మిక్కిలితపింపఁజేయునది. వి. ఋ. పుం. 1. రోగము. 2. వేఁడి.

ఉపతప్తము సం. విణ. (అ. ఆ. అ.) 1. వేఁడఁబడినది; కాఁగునట్లు చేయఁబడినది. 2. బాధింపఁబడినది.

ఉపతాపకము సం. విణ. (అ. వికా. అ.) ఉపతాపము కలిగించునది.

ఉపతాపనము సం. వి. అ. న. 1. వేఁడి కలిగించుట. 2. పీడించుట.

ఉపతాపము సం. వి. అ. పుం. 1. సంతాపము, వేఁడిమి. 2. రోగము. 3. అశుభము, కీడు. 4. తొందర.

ఉపతాపి సం. విణ. (న్. నీ. న్.) 1. వేఁడి కలిగించువాఁడు. 2. పీడించువాఁడు. 3. ఉపతాపము కలవాఁడు.

ఉపతాయి వి. మల్లబంధవిశేషము.

('మల్లవిజ్ఞానము' అని. శ. ర. ఇంకను విచార్యము)

సీ. ఉపతాయిలోఁ దన కొదవిన తోరహత్తము
చూపి....భార. విరా. 2. 15.

క. నిపుణతఁ బెనఁగంగఁ దొడఁగి, రుపతాయిన్వే
షభాష లుపలాస్యముగన్. హర. 7. 82.

వ. ....సింగంబులు పెనంగుభంగి నుపతాయిలో
ననువార లిరువురుం జదిసియుఁ గుదిసియు...
ఉ. హరి. 3. 70. (వీరేశ. పా.).

ఉపతిష్యము సం. వి. అ. న. - పుష్యనక్షత్రసమీపమున నున్నది-1. పునర్వసు. 2. ఆశ్లేష.

ఉపత్యక సం. వి. ఆ. స్త్రీ. కొండచేరువనేల. (వ్యతి. అధిత్యక.)

ఉపద సం. వి. ఆ. స్త్రీ. 1, కానుక. 2. లంచము.

ఉపదంశము సం. వి. అ. పుం. 1. ఊరుఁగాయ. 2. (భక్ష్యద్రవ్యమునకు ఉపకరణమయిన) కూర మొదలగునది. 3. సందంశనము, కొఱుకుట; (తేలు, మొ.) కుట్టుట. 4. కొఱుకురోగము. 5, మునగ (వృ. వి.) ఏఱువంగ (వృ. వి.).

ఉపదంశి సం. విణ. (న్. నీ. న్.) ఉపదంశరోగముగలవాఁడు.

ఉపదర్శకుఁడు సం. విణ. (అ. ర్శికా. అ.) 1. (కార్యమును లోపములు లేకుండఁగ) కనుపెట్టి చూచువాఁడు. 2. చూపువాఁడు. 3. చూచువాఁడు, సాక్షి. వి. అ. పుం. ద్వారపాలకుఁడు.

ఉపదశము సం. విణ. (అ. ఆ. అ.)—పదికి దగ్గఱగా నున్నది—1. తొమ్మిది. 2. పదునొకటి.

ఉపదానము సం. వి. అ. న. 1. అరణము. 2. కానుక. 3. లంచము.

ఉపది సం. వి. ఈ. స్త్రీ. 1, బదనిక (వృ. వి.) 2. చెదపురుగు.

ఉపది(దీ)క సం. వి. ఆ. స్త్రీ — ఉపది.

ఉపదిక్కు సం. వి. ఉ. స్త్రీ. విదిక్కు, మూలదిక్కు. (ఐశాని ఆగ్నేయి నైరృతి వాయవి అని నాలుగు ఉపదిక్కులు.)

ఉపదిగ్ధము సం. విణ. (అ. ఆ. అ.) పూయఁబడినది, లేపనముచేయఁబడినది.

ఉపదిశ సం. వి. ఆ. స్త్రీ. — ఉపదిక్కు.

ఉపదిష్టము సం. విణ. (అ. ఆ. అ.) 1. 'ఇది ఇట్టిది' అని తెలుపఁబడినది.

శ్లో: పృథూపదిష్టాం దుదుహుర్ధరిత్రీం. సం. కు.
సం, 1. 2.

2. ఉపదేశింపఁబడినది (విషయము.) 3. ఉపదేశమునొందినది (శిష్యాది.) వి. అ. న. ఉపదేశము.

ఉపదేవత సం. వి. ఆ. స్త్రీ. దేవయోని (విద్యాధరాది.)

ఉపదేశకుఁడు సం. విణ. (అ. శికా. అ,) ఉపదేశము నేయువాఁడు.

ఉపదేశనము సం. వి. అ. న. ఉపదేశించుట.

ఉపదేశము సం. వి. అ. పుం. 1. బోధనము; హితబోధనము. 2. దీక్షాపూర్వకముగ మంత్రాదుల నుపదేశించుట. 3. విధివాక్యము. 4. (వ్యాక) ధాత్వాదికము.

శ్లో: ధాతుసూత్రగణోణాదివాక్యలింగానుశాస
నం, ఆగమప్రత్యయాదేశా ఉపదేశాః ప్ర
కీర్తితాః.

ఉపదేశి సం. విణ. (న్. నీ. న్.)—ఉపదేశకుఁడు.

ఉపదేశించు సం. స. క్రి. ఉపదేశముచేయు, బోధించు.

క. ...నీకు ననఘ పండితజను లైనను నేంరు, హిత ముపదేశింప నేర్తురే యెలనాఁగల్. మార్క. 2. 823.

వ. ...నీకు నొక్కటి యుపదేశించెద ... భా. రా. యు. 2071.

మ. ...శచీప్రాణేశుకుం గేలికిన్, జీవుఁడుం గైదువుఁడోఁదు వైద్య ముపదేశించెన్ రహస్యంబునన్...విదర్భరాజతనయాహృద్యస్తనద్వంద్వమున్. నైష. 3. 84.

ఉపదేష్ట సం. విశే. (ఋ. ష్ట్రీ. ఋ.)—ఉపదేశకుఁడు.

ఉపదేహిక సం. వి. ఆ. స్త్రీ. చెదపురుగు.

ఉపదోహము సం. వి. అ. పుం. పాలు పితికెడు పాత్రము.

ఉపద్రవము సం. వి. అ. పుం. 1. విపత్తు, ఆపద. 2. బాధ. 3. రోగోద్రేకమును సూచించువికారము.

ఉపద్రష్ట సం. విశే. (ఋ. ష్ట్రీ. ఋ.) దగ్గఱ నుండి చూచువాఁడు. వి. ఋ. పుం. — యజ్ఞాదికర్మములయందలి గుణదోషములను కనుపెట్టిచూచువాఁడు—ఒకానొకఋత్విక్కు.

ఉపద్రుతము సం. విశే. (అ. ఆ. అ.) ఉపద్రవము నొందినది.

ఉపద్వీపము సం. వి. అ. పుం. చిన్నద్వీపము.

ఉపధ సం. వి. ఆ. స్త్రీ. 1. స్థాపనము, ఉంచుట. 2. మంత్రి మొదలగువారిగుణములను పరీక్షించుట. 3. ఉపాయము. 4. కపటము, మోసము,కూటకల్పన. 5. (వ్యాక) కడపటియక్షరమునకు పూర్వాక్షరము.

ఉపధర్మము సం. వి. అ. పుం. 1. అప్రధాన మగు ధర్మము. 2. అవైదికధర్మము.

ఉపధాతువు సం. వి. ఉ. పుం. 1. తక్కువరకపు ధాతువు. (ఇట్టిధాతువు లేడు-స్వర్ణమాక్షికము తారమాక్షికము తుత్థము కాంస్యము రీతి సిందూరము శిలాజతువు.) 2. శరీరమందలి రసాది సప్తధాతువులవలనఁ బుట్టినచనుఁబాలు మొదలగునవి (స్తన్యము రజస్సు వస స్వేదము దంతములు కేశములు ఔజస్యము.)

ఉపధానము సం. వి. అ. న. స్థాపనము, ఉంచుట. 2. తలగడ. 3. విశేషము, ప్రత్యేకగుణము, ప్రత్యేకలక్షణము. 4. స్నేహము. 5. విషము.

ఉపధానీయము సం. విశే. (అ. ఆ. అ.) దగ్గఱనుంపఁదగినది. వి. అ. న తలగడ.

ఉపధాయి సం. విశే. (న్. నీ. న్.)—భుజాదులను-తలగడగా నుపయోగించువాఁడు.

ఉపధారణ సం. వి. ఆ. స్త్రీ. — ఉపధారణము.

ఉపధారణము సం. వి. అ. న. 1. మీఁద నుండు వస్తువును డొంకెనమొదలగువానితోఁ గ్రిందికి లాగుట. 2. ఏకవిషయముననే చిత్తమునిలుపుట.

ఉపధావనము సం. వి. అ. న. 1. వెంబడించుట, వెంటఁ బరుగిడుట. 2. మననముచేయుట.

ఉపధావనుఁడు సం. విశే. (అ. ఆ. అ.) వెంబడించువాఁడు; వెంటఁ బరుగెత్తువాఁడు.

ఉపధి సం. వి. ఇ. పుం. 1. కపటము, మోసము. 2. (వ్యవహారమున) సత్యమును గప్పిపుచ్చుట, అసత్యవిషయము సత్యముగాఁ దోఁచునట్లు చేయుట. 3. భయము. 4. రథచక్రము.

ఉపధూపితము సం. విశే. (అ. ఆ. అ.) 1. పొగవేయఁబడినది. 2. చావుసమీపించినది. 3. సంతాపము గలది; మిక్కుటమైనబాధ గలది. వి. అ. పుం. మృత్యువు.

ఉపధూమితము సం. విశే. (అ. ఆ. అ.) పొగసినది. పొగ గలది.

ఉపధృతి సం. వి. ఇ. స్త్రీ. 1. సంధారణము, పైకి ఎత్తి పట్టుకొనుట. 2. కిరణము.

ఉపధ్మ సం. వి. ఆ. స్త్రీ. ఊఁదుట, ముఖమార్గమున గాలివిడుచుట.

ఉపధ్మానము సం. వి. అ. పుం. 1. ఓష్ఠము, పెదవి. 2. ఊఁదుట, ముఖమార్గమున గాలి విడుచుట.

ఉపధ్మాని సం. విశే. (న్. నీ. న్.) ఊఁదువాఁడు, ముఖమార్గమున గాలి విడుచువాఁడు.

ఉపధ్మానీయము సం. వి. అ. పుం.—ఉపధ్మానము (ఓష్ఠము) నందుఁ బుట్టినది—'పఫ'లకు పూర్వము అర్ధవిసర్గమువలె నుండువర్ణభేదము.(ఉదా: తపᳶఫలము, శిరᳶపాతము, మొ.)

ఉపధ్వస్తము సం. విశే. (అ. ఆ. అ.) నశించినది.

ఉపనక్షత్రము సం. వి. అ. న. అప్రధాననక్షత్రము. (అశ్విన్యాదు లగునిరువదియేడు నక్షత్రములందొక్కొక్కటికిని వేఱువేఱ యిరువదియేడేసి

చిన్ననక్షత్రములు అనుగతము లయి రాశిచక్రమునం దుండును.)

ఉపనఖము సం. వి. అ. న. చిప్పము, గోళ్లయందలి మాంసమునం బుట్టురోగము.

ఉపనగరము సం. వి. అ. పుం. శాఖానగరము, పేట.

ఉపనతము సం. విణ. (అ. ఆ. అ.) 1. సమీపించినది. 2. పొందఁబడినది. 3. సంభవించినది. 4. వంగినది; లోనయినది.

ఉపనతి సం. వి. ఇ. స్త్రీ. 1. సమీపించుట. 2. పొందుట. 3. వంగుట.

ఉపనయనము సం. వి. అ. న. 1. దగ్గఱకుఁ దెచ్చుట. 2. ఇచ్చుట, అర్పించుట.

శ్లో: ధారాసారోపనయనపరా నైగమాస్సానుమంతః. విక్రమో. 4. 4.

3. వేదపఠనార్థము బాలుని గురుసమీపమునకు పంపుటకైనసంస్కారము, వడుగు.

ఉపనయనీయుఁడు సం. — ఉపనేతవ్యుఁడు.

ఉపనయము సం. వి. అ. పుం. 1. దగ్గఱకుఁదెచ్చుట. 2 పొందుట. 3. ఉపయోగించుట. 4. వేదపఠనార్థము బాలుని గురుసమీపమునకు పంపుటకైనసంస్కారము, ఉపనయన సంస్కారము. 5. (తర్క) పంచావయవవాక్యములలో నాలుగవది. (ఏదేది ధూమము గలదియో అది అది వహ్నిగలది, ఇదియు నట్లే యిత్యాదిరూపము. వ్యాప్తి విశిష్ట మగుహేతువునకు పక్షధర్మతను ప్రతిపాదించువచనము ఉపనయము అని లక్షణము.) 6. (తర్క) జ్ఞానలక్షణారూపమై అలౌకిక ప్రత్యక్షసాధనమగు సన్నికర్షభేదము. (చందనమును జూడఁగా 'చందనము సురభి' అను ప్రత్యక్షము కలుగుచున్నది. అందు చందనము చక్షువునకు గ్రాహ్యమై లౌకికప్రత్యక్షము కలిగించుచున్నది. సౌరభము అట్లు గ్రాహ్యము కాకున్నను పూర్వజ్ఞానముచేత లక్షితమై అలౌకిక ప్రత్యక్షమును కలిగించుచున్నది. ఇట పూర్వజ్ఞానలక్షణారూప మగు సన్నికర్షమే ఉపనయము.)

ఉపనహనము సం. వి. అ. న. 1. కట్టుట; ముడివైచుట. 2. కట్టుటకు సాధన మగువస్త్రాదికము.

ఉపనామము సం. వి. న్. న. కులనామము, ఇంటిపేరు.

ఉపనాయకుఁడు సం. విణ. (అ. యుకా. అ.) దగ్గఱకుఁ దెచ్చువాఁడు. వి. అ. పుం. 1. ఉపపతి, విటకాఁడు. 2. (నాటకాదులందు) నాయకునకుఁ గొంచెము తక్కువదై సహాయుఁడుగా నుండు నాయకుఁడు. (నాయకునిగుణోత్కర్షమును జెప్పువాఁడు ఉపనాయకుఁ డని కొందఱు. రామాయణమునందు లక్ష్మణుఁడు ఉపనాయకుఁడు.)

ఉపనాయనము సం వి. అ. న. ఉపనయనము.

ఉపనాయము సం. వి. అ. పుం. ఉపనయనము, వడుగు.

ఉపనాయిక సం. వి. ఆ. స్త్రీ. నాటకాదులందు ముఖ్యనాయికకుఁ గొంచెము తక్కువ యగు నాయిక.

ఉపనాహనము సం. వి. అ. న. 1. విలేపనము. పూయుట. 2. పుంటిపై మందు పూయుట.

ఉపనాహము సం. వి. అ. పుం. 1. మూట; కట్ట. 2. పుండు మానుటకై పూసెడుమందు. 3. వీణాదులతంతి చుట్టెడుబిరడ, వీణాదులతీఁగలు బిగించు కొయ్యచీల, 4. ఒకానొకరోగము.

ఉపనిక్షేపము సం. వి. అ. పుం. 1. ఇల్లడపెట్టుట, న్యాసము, వస్తురూపసంఖ్యాదులను చెప్పి ఏదేనియొకవస్తువును ఒకనియొద్ద దాఁచుట. 2. రూపమును సంఖ్యను జెప్పి చూపి పదిలపఱచుటకై యొకని కప్పగించినవస్తువు.

ఉపనిధాత సం. విణ. (ఋ. త్రి. ఋ.) 1. ఇల్లడపెట్టువాఁడు, ఏదేనియొకవస్తువును ఒకనియొద్ద ఉపనిధిగా దాఁచువాఁడు.

ఉపనిధానము సం. వి. అ. న. — ఉపనిధి.

ఉపనిధాయకుడు సం. విణ. (అ. యుకా. అ.) — ఉపనిధాత.

ఉపనిధి సం. వి. ఇ. పుం. 1. (వ్యవహార) రూపమును సంఖ్యను జెప్పక చూపక తనధనమును పదిలపఱచుటకై మఱియొకనియొద్ద నుంచుట. 2. అట్లుచెప్పక చూపక యుంచినయిల్లడ, వాడిక.

ఉపనిపాతము సం. వి. అ. పుం. 1. దగ్గఱకువచ్చుట. 2. ఆకస్మికముగా సంభవించుట. 3. ఆకస్మికముగా పైఁబడుట.

ఉపనిపాతి సం. విశే. (న్. నీ. న్.) ఆకస్మికముగా వచ్చువాఁడు.

ఉపనిబంధనము సం. వి. అ. న. 1. ఒడఁగూర్చెడు సాధనము. 2. కూర్చుట, కట్టుట.

ఉపనివేశితము సం. విశే. (అ. ఆ. అ.) 1. కాఁపురముగా నుంపఁబడినది (మనుష్యాది) 2. ఉంపఁబడినది.

ఉపనిషత్తు సం. వి. త్. స్త్రీ. 1. బ్రహ్మజ్ఞానము. 2. (బ్రహ్మవిద్యాప్రతిపాదకమును వేదశిరోభాగము నగు) వేదాంతము.

(శ్లో. ఈశ కేన కఠ ప్రశ్నముండ మాండూక్య తిత్తిరి, ఐతరేయం చ ఛాందోగ్యం బృహదారణ్యకం తథా ఇవి పది ఉపనిషత్తులు- బ్రహ్మకైవల్యాదులు కలిపినచో నూట యెనిమిది ఉపనిషత్తులు.) 3. సమీపగృహము. 4. ధర్మము. 5. ఏకాంతము, నిర్జనస్థానము.

ఉపనిషాది సం. విశే. (న్. నీ. న్.) దగ్గఱకూర్చుండువాఁడు; (గురువు మొదలగువారి) దగ్గఱ నుండువాఁడు.

ఉపనిష్కరము సం. వి. అ. న. పురమార్గము. (రాజమార్గము అని హేమచంద్రుఁడు.)

ఉపనిహితము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఉపనిధిగా నుంపఁబడినది. 2. దగ్గఱ నుంపఁబడినది.

ఉపనీతుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. దగ్గఱనుంపఁబడినవాఁడు, దగ్గఱకుఁ దేఁబడినవాఁడు. 2. ఉపనయనసంస్కారము నొందినవాఁడు. 3. పొందఁబడినవాఁడు.

ఉపనేత సం. విశే. (ఋ. త్రీ. ఋ.) దగ్గఱకుఁదెచ్చువాఁడు. వి. ఋ. పుం. (ఉపనయనసంస్కారము చేయువాఁడు) ఆచార్యుఁడు.

ఉపనేతవ్యుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1 దగ్గఱకు తేఁదగినవాఁడు. 2. ఉపనయనార్హుఁడు.

ఉపనేయుఁడు సం. - ఉపనేతవ్యుఁడు.

ఉపన్యసనీయము సం. - ఉపన్యసితవ్యము.

ఉపన్యసించు సం. స. క్రి. ఉపన్యాసముచేయు, విస్తరించి చెప్పు; చెప్పు.

వ. ...అప్పరమపతివ్రత వేఱొండుతెఱంగుల నభ్యర్థనీయంబు లగువస్తువు లుపన్యసించిన నతం డవి యెవ్వియు నొల్లననుటయు... భార. అను. 1. 71.

వ. అమ్మహాత్మునిలీలావతారాద్భుతకర్మంబులు లెక్కపెట్ట నెవ్వరికి నశక్యంబై యుండు నీకు సంక్షేపరూపంబున నుపన్యసించితి సవిస్తరంబుగా నెఱింగింప నాకుం దరంబు గాదు. భాగ. 2. 199.

చ. ధనపతిమిత్రుఁ డట్లు ప్రమదాప్రమదార్థముగా నుపన్యసించినవచనామృతంబు ... పాండు. 2. 171.

ఉపన్యసిత సం. విశే. (ఋ. త్రీ. ఋ.)—ఉపన్యాసకుఁడు.

ఉపన్యసితవ్యము సం. విశే. (అ. ఆ. అ.) ఉపన్యసింపఁదగినది.

ఉపన్యస్తము సం. విశే. (అ. ఆ. అ.) 1. దగ్గఱఁబెట్టఁబడినది. 2. ఇల్లడపెట్టఁబడినది. 3. ఉపన్యసింపఁబడినది.

ఉపన్యస్యత్ సం. శత్ర. ఉపన్యసించుచున్న.

ఉపన్యస్యమానము సం. విశే. (అ. ఆ. అ.) ఉపన్యసింపఁబడుచున్నది.

ఉపన్యస్యము సం.—ఉపన్యసితవ్యము.

ఉపన్యాసకుఁడు సం. విశే. (అ. నికా. అ.) ఉపన్యసించువాఁడు.

ఉపన్యాసము సం. వి. అ. పుం. 1. దగ్గఱనుంచుట. 2. ఇల్లడపెట్టుట. 3. ఒకవిషయమును విస్తరించి చెప్పుట; చెప్పుట. 4. స్వకార్యము వెలిపెట్టుటకై చేసికొనుసంధి.

ఉపన్యాసి సం. విశే. (న్. నీ. న్.) ఉపన్యసించువాఁడు.

ఉపపతి సం. వి. ఇ. పుం. మఱుమగఁడు,జారుఁడు

ఉపపత్తి సం. వి. ఇ. స్త్రీ. 1. పుట్టుక, కలుగుట. (ఉదా: ఇష్టానిష్టోపపత్తులు.) 2. ప్రాప్తి, పొందుట. (ఉదా: సంతానోపపత్తి.) 3. సిద్ధి. ఒనగూడుట. (ఉదా: స్వార్థోపపత్తి, మనోరథోప

పత్తి.) 4. యుక్తి. (ఉదా: ఉపపత్తిగల వచనము.) 5. సంగతి, పొందిక. 6. హేతువు. 7. అర్హత. 8. అంతము, సమాప్తి. 9. ఉపాయము. 10. సాహాయ్యము. 11. వృత్తాంతము. 12. సమాధి, చిత్తవృత్తినిరోధము. 13. ప్రతిపాదనము, చెప్పుట. 14. కలిమి.

ఉపపదము సం. వి. అ. న. 1. ఒకపదమునకు అవ్యవహితపూర్వముగా నున్నపదము. (ఉదా: ధనురుపపదం వేదం – ధనుర్వేదము. సం. కిరా. 18. 44.)

2. ఒకనామమునకు వెనువెంట నుచ్చరింపఁబడు బిరుదాదిసూచక మగుశబ్దము. (ఆర్య శర్మవర్మాది.)

ఉపపదసమాసము సం. వి. అ. పుం. ఉపపదము (పూర్వపదము) గానున్న నామవాచకము కృదంతరూపముతో సమసించినసమాసము. (ఉదా: కుంభకారుఁడు, జలజము, మొ.)

ఉపపన్నము సం. విశే. (అ. ఆ. అ,) 1. ఉత్పన్నము, పుట్టినది. 2. ప్రాప్తము, పొందఁబడినది. 3. పొందినది. 4. కూడినది 5. సంపన్నము, కలిమి కలది. 6 అర్హమయినది. (వ. ఉపపన్నమేతదస్మిన్ రాజని. శాకుం. 2.) 7. యుక్తియుక్తమైనది. (ఉదా; నీతర్కము ఉపపన్నము.)

ఉపపర్శుక సం. వి. ఆ. స్త్రీ. ప్రక్కయెముకకు బదులుగా కూర్చినయెముక.

ఉపపాతకము సం. వి. అ. న. పాతకమువంటిదై దానికంటెఁ గొంచెము తక్కువఫలము గలపాపభేదము, చిన్నపాపము.

ఉపపాతకి సం. విశే. (న్. నీ. న్.) ఉపపాతకము గలవాఁడు.

ఉపపాతము సం. వి. అ. పుం. 1. అకస్మికముగా వచ్చుట. 2. ఫలించుటకు సిద్ధముగా నుండుట, 3. నాశము.

ఉపపాదకము సం. విశే. (అ. దికా. అ.) 1. ఉత్పాదకము, కలిగించునది. 2. యుక్తియుక్తముగాఁ జెప్పునది. 2. ఉపపత్తి కలదిగాఁ జేయునది.

ఉపపాదనము సం. వి. అ. న. 1. ఉత్పాదనము, కలిగించుట. 2. ఇచ్చుట. 3. యుక్తిచేత సమర్థించుట. 4. చక్కఁగా ప్రతిపాదించుట, (ఏదేని విషయమును) వివరించి చెప్పుట.

ఉపపాదము సం. విశే. (అ. ఆ. అ.) పాదమును పొందినది; పాదముదగ్గఱకు వచ్చినది. వి. అ. పుం. – ఉపపత్తి.

ఉపపాదించు సం. అ. క్రి. తెలియఁజేయు, తెలుపు.

వ. బలాంగచతుష్టయప్రవర్ధనోపాయంబు లుపపాదించి బలాధ్యక్షుల నిర్ణయించి...హరి. ఉ. 2. 177.

ఉపపాదితము సం. విశే. (అ. ఆ. అ.) 1. కలిగింపఁబడినది. 2. యుక్తిచేత సమర్థింపఁబడినది. 3. చక్కఁగా ప్రతిపాదింపఁబడినది.

ఉపపాద్యము సం. విశే. (అ. ఆ. అ.) 1. కలిగింపఁదగినది. 2. యుక్తిచే సమర్థింపఁదగినది. 3. చెప్పఁదగినది, ప్రతిపాదింపఁ దగినది.

ఉపపాపము సం. – ఉపపాతకము.

ఉపపురము సం. వి. అ. న. శాఖానగరము, పేఁట.

ఉపపురాణము సం. వి. అ. న. వ్యాసప్రోక్తములగు అష్టాదశపురాణములవంటివై నానామునిప్రణీతములగు నారసింహాదిపురాణములలో నొకటి.

శ్లో: ఆద్యం సనత్కుమారోక్తం నారసింహాంతతః పరం, తృతీయం వాయవీయం చ కుమారేణ చ భాషితం, చతుర్థం శివధర్మాఖ్యం సాక్షాన్నందీశభాషితం, దుర్వాససోక్త మాశ్చర్యం నారదీయమతఃపరం, నందికేశ్వరయుగ్మం చ తథైవోశనసేరితం, కాపిలం వారుణం సాంబం కాలికాహ్వయమేవ చ, మాహేశ్వరం తథా కల్కి దైవం సర్వార్థసిద్ధిదం, పరాశరోక్తమపరం మారీచం భాస్కరాహ్వయం. అని కూర్మపురాణము.

ఉపపుష్పిక సం. వి. ఆ. స్త్రీ.–దీనిచే పువ్వువలె నోరు వికసించును–జృంభ, ఆవులింత.

ఉపప్రదానము సం. వి. అ. న. 1. అప్పగించుట, 2. లంచము. 3. సంధికొఱకు భూమ్యాదుల నిచ్చుట; కప్పము.

ఉపప్రలోభనము సం. వి. అ. న. 1. ఆసగొలుపుట. 2. ఆకర్షణము, వశీకరణము. 3. లంచము.

ఉపప్రాణము సం. వి. అ. పుం. గౌణమగు ప్రాణవాయువు. (నాగకూర్మకృకరదేవదత్త ధనంజయములలో నేదియేని యొకటి.)

ఉపప్లవనీయము సం. విణ. (అ. ఆ. అ.) – ఉపప్లవ్యము.

ఉపప్లవము సం. వి. అ. పుం. 1. (ఆకాశమునుండి ఉల్కలు రాలుట మొదలగు) ఉత్పాతము. 2. ఉపద్రవము, విపత్తు. 3. భయము. 4. విఘ్నము. 5. మారి మసూరిక మొదలగువ్యాధుల వలని పీడ. 6. ఉపరోధము, అరికట్టుట. 7. సూర్యచంద్రుల గ్రహణము. 8. రాహుగ్రహము. 9. (నీటిపై) తేలుట. 10. సమీపగతి.

ఉపప్లవి సం. విణ. (న్. నీ. న్.) ఉపప్లవము నొందినవాఁడు.

ఉపప్లవ్యము సం. విణ. (అ. ఆ. అ.) పీడింపఁ దగినది. వి. అ. పుం. – ఉపప్లావ్యము. (వాచ)

ఉపప్లావ్యము సం. విణ. (అ. ఆ. అ.) అవశ్యము పీడింపఁ దగినది. వి. అ. పుం. మత్స్యదేశమునందలి యొకానొకపురము.

క. నడచి యుపప్లావ్యపురంబు డగ్గఱి వనప్రదేశముల బలచయముల్, విడియించి తనప్రతాపము, కడు నఖిలదిగంచలములఁ గ్రమ్ముకొనంగన్. రాఘవ. 4.80. (విణ. వి. ల కిదే యుదాహరణము.) నం. భార, ఉద్యో. 23. 1.

ఉపప్లుత సం. వి. ఆ. స్త్రీ. స్త్రీలకు గర్భాశయమునఁ గలిగెడియొకానొకరోగము.

ఉపప్లుతము సం. విణ. (అ. ఆ. అ.) ఉపప్లవయుక్తము, ఉపప్లవము నొందినది.

ఉపబంధము సం. వి. అ. పుం. 1. దృఢముగా నుండుటకై రెండవమాఱు బంధించుట. 2. పద్మాసన బంధమువంటియొకయాసనభేదము. 3, రతిబంధ విశేషము.

ఉపబర్హణము సం. వి. అ. న. – ఉపబర్హము.

ఉపబర్హము సం. వి. అ. పుం. 1. ఉపధానము, తలగడ. 2. పీడించుట.

ఉపబృంహణము సం. వి. అ. న. చక్కఁగా పెరుఁగుట.

ఉపబృంహి సం. విణ. (న్. నీ. న్.) చక్కఁగా పెరుఁగునది.

ఉపబృంహితము సం. విణ. (అ. ఆ. అ.) చక్కఁగా పెరిఁగినది.

ఉపభుక్తము సం. విణ. (అ. ఆ. అ.) 1. అనుభవింపఁబడినది 2. ఆస్వాదింపఁబడినది. 3. ఉపయోగింపఁబడినది.

ఉపభుక్తి సం. వి. ఇ. స్త్రీ. – ఉపభోగము.

ఉపభూషణము సం. వి. అ. న – భూషణమువంటిది – ఉత్తరీయాదికము.

శ్లో: ప్రావారః పానపాత్రంచ గేండుకో గృహమేవ చ, పర్యంకాది యదన్యచ్చ సర్వం తదుపభూషణం, ఘంటాచామరకుంభాది పాత్రోపకరణాదికం, తద్భూషణాంతరే దద్యాద్యస్మాత్తదుపభూషణం.

ఉపభృత్తు సం. వి. త్. స్త్రీ. యజ్ఞాంగపాత్ర విశేషము, రావికఱ్ఱతోఁ జేసినస్రుక్కు.

ఉపభోక్త సం. విణ. (ఋ. త్రీ. ఋ.) 1. అనుభవించువాఁడు. 2. త్రాగువాఁడు. 3. తినువాఁడు. 4. ఉపయోగించువాఁడు.

ఉపభోక్తవ్యము సం – ఉపభోగ్యము.

ఉపభోగము సం. వి. అ. పుం. 1. అనుభవము. 2. ఆస్వాదించుట, తినుట 3. వినియోగించుట. 4. సంభోగము. 5. విషయసుఖము.

ఉపభోగి సం. విణ. (న్. నీ. న్.) ఉపభోగము కలవాఁడు.

ఉపభోగించు సం. స. క్రి. అనుభవించు.

మ....దుశ్చేష్ట ని,ట్లుపభోగింపఁగ నయ్యెనిట్టి
వెత...రంగా. 3. 259.

ఉపభోగ్యము సం. విణ. (అ. ఆ. అ.) ఉపభోగమునకుఁ దగినది.

ఉపభోజనీయము సం – ఉపభోగ్యము.

ఉపభోజి సం. విణ. (న్. నీ. న్.) – ఉపభోక్త.

ఉపభోజ్యము సం. విణ. (అ. ఆ. అ.) భక్ష్యము, తినఁ దగినది.

ఉపమ వి. ఉపాయము.

ఉ. అవ్వచనంబు చిత్తమున నారటపాటొదవింప నెంతయున్, నివ్వెఱఁ గంది యొం

పత్తి.) 4. యుక్తి. (ఉదా: ఉపపత్తిగల వచనము.) 5. సంగతి, పొందిక. 6. హేతువు. 7. అర్హత. 8. అంతము, సమాప్తి. 9. ఉపాయము. 10. సాహాయ్యము. 11. వృత్తాంతము. 12. సమాధి, చిత్తవృత్తినిరోధము. 13. ప్రతిపాదనము, చెప్పుట. 14. కలిమి.

ఉపపదము సం. వి. అ. న. 1. ఒకపదమునకు అవ్యవహితపూర్వముగా నున్నపదము. (ఉదా: ధనురుపపదం వేదం — ధనుర్వేదము. సం. కిరా. 18. 44.)

2. ఒకనామమునకు వెనువెంట నుచ్చరింపఁబడు బిరుదాదిసూచక మగుశబ్దము. (ఆర్య శర్మ వర్మాది.)

ఉపపదసమాసము సం. వి. అ. పుం. ఉపపదము (పూర్వపదము) గానున్న నామవాచకము కృదంతరూపముతో సమసించినసమాసము. (ఉదా: కుంభకారుఁడు, జలజము, మొ.)

ఉపపన్నము సం. విణ. (అ. ఆ. అ,) 1. ఉత్పన్నము, పుట్టినది. 2. ప్రాప్తము, పొందఁబడినది. 3. పొందినది. 4. కూడినది 5. సంపన్నము, కలిమి కలది. 6 అర్హమయినది. (వ. ఉపపన్నమేతదస్మిన్ రాజని. శాకుం. 2.) 7. యుక్తియుక్తమైనది. (ఉదా; నీతర్కము ఉపపన్నము.)

ఉపపర్శుక సం. వి. ఆ. స్త్రీ. ప్రక్కయెముకకు బదులుగా కూర్చినయెముక.

ఉపపాతకము సం. వి. అ. న. పాతకమువంటిదై దానికంటెఁ గొంచెము తక్కువఫలము గలపాపభేదము, చిన్నపాపము.

ఉపపాతకి సం. విణ. (న్. నీ. న్.) ఉపపాతకము గలవాఁడు.

ఉపపాతము సం. వి. అ. పుం. 1. ఆకస్మికముగా వచ్చుట. 2. ఫలించుటకు సిద్ధముగా నుండుట, 3. నాశము.

ఉపపాదకము సం. విణ. (అ. ఇకా. అ.) 1. ఉత్పాదకము, కలిగించునది. 2. యుక్తియుక్తముగాఁ జెప్పునది. 2. ఉపపత్తి కలదిగాఁ జేయునది.

ఉపపాదనము సం. వి. అ. న. 1. ఉత్పాదనము, కలిగించుట. 2. ఇచ్చుట. 3. యుక్తిచేత సమర్థించుట. 4. చక్కఁగా ప్రతిపాదించుట, (ఏదేని విషయమును) వివరించి చెప్పుట.

ఉపపాదము సం. విణ. (అ. ఆ. అ.) పాదమును పొందినది; పాదముదగ్గఱకు వచ్చినది. వి. అ. పుం. — ఉపపత్తి.

ఉపపాదించు సం. అ. క్రి. తెలియఁజేయు, తెలుపు.

వ. బలాంగచతుష్టయప్రవర్ధనోపాయంబు లుపపాదించి బలాధ్యక్షుల నిర్ణయించి...హరి. ఉ. 2. 177.

ఉపపాదితము సం. విణ. (అ. ఆ. అ.) 1. కలిగింపఁబడినది. 2. యుక్తిచేత సమర్థింపఁబడినది. 3. చక్కఁగా ప్రతిపాదింపఁబడినది.

ఉపపాద్యము సం. విణ. (అ. ఆ. అ.) 1. కలిగింపఁదగినది. 2. యుక్తిచే సమర్థింపఁదగినది. 3. చెప్పఁదగినది, ప్రతిపాదింపఁ దగినది.

ఉపపాపము సం. — ఉపపాతకము.

ఉపపురము సం. వి. అ. న. శాఖానగరము, పేఁట.

ఉపపురాణము సం. వి. అ. న. వ్యాసప్రోక్తములగు అష్టాదశపురాణములవంటివై నానామునిప్రణీతములగు నారసింహాదిపురాణములలో నొకటి.

శ్లో: ఆద్యం సనత్కుమారోక్తం నారసింహంతతః పరం, తృతీయం వాయవీయం చ కుమారేణ చ భాషితం, చతుర్థం శివధర్మాఖ్యం సాక్షాన్నందీశభాషితం, దుర్వాససోక్త మాశ్చర్యం నారదీయమతః పరం, నందికేశ్వరయుగ్మం చ తథైవోశనసేరితం, కాపిలం వారుణం సాంబం కాలికాహ్వయమేవ చ, మాహేశ్వరం తథా కల్కి దైవం సర్వార్థసిద్ధిదం, పరాశరోక్తమపరం మారీచం భాస్కరాహ్వయం. అని కూర్మపురాణము.

ఉపపుష్పిక సం. వి. ఆ. స్త్రీ.-దీనిచే పువ్వువలె నోరు వికసించును—జృంభ, ఆవులింత.

ఉపప్రదానము సం. వి. అ. న. 1. అప్పగించుట, 2. లంచము. 3. సంధికొఱకు భూమ్యాదుల నిచ్చుట; కప్పము.

ఉపప్రలోభనము సం. వి. అ న. 1. ఆసకొలుపుట. 2. ఆకర్షణము, వశీకరణము. 3. లంచము.

ఉపప్రాణము సం. వి. అ. పుం. గౌణ మగు ప్రాణవాయువు. (నాగకూర్మకృకరదేవదత్త ధనంజయములలో నేదియేని యొకటి.)

ఉపప్లవనీయము సం. విణ. (అ. ఆ. అ.) – ఉపప్లవ్యము.

ఉపప్లవము సం. వి. అ. పుం. 1. (ఆకాశమునుండి ఉల్కలు రాలుట మొదలగు) ఉత్పాతము. 2. ఉపద్రవము, విపత్తు. 3. భయము. 4. విఘ్నము. 5. మారి మసూరిక మొదలగువ్యాధుల వలని పీడ. 6. ఉపరోధము, అరికట్టుట. 7. సూర్యచంద్రుల గ్రహణము. 8. రాహుగ్రహము. 9. (నీటిపై) తేలుట. 10. సమీపగతి.

ఉపప్లవి సం. విణ. (న్. నీ. న్.) ఉపప్లవము నొందినవాఁడు.

ఉపప్లవ్యము సం. విణ. (అ. ఆ. అ.) పీడింపఁ దగినది. వి. అ. పుం. – ఉపప్లావ్యము. (వాచ)

ఉపప్లావ్యము సం. విణ. (అ. ఆ. అ.) అవశ్యము పీడింపఁ దగినది. వి. అ. పుం. మత్స్యదేశమునందలి యొకానొకపురము.

క. నడచి యుపప్లావ్యపురం,బు డగ్గఱి వన
ప్రదేశముల బలచయముల్, విడియించి
తనప్రతాపము, కడు నఖలదిగంచలములఁ
గ్రమ్ముకొనంగన్. రాఘవ. 4.80.
(విణ. వి. ల కిదే యుదాహరణము.) సం. భార, ఉద్యో. 23. 1.

ఉపప్లుత సం. వి. ఆ. స్త్రీ. స్త్రీలకు గర్భాశయమునఁ గలిగెడియొకానొకరోగము.

ఉపప్లుతము సం. విణ. (అ. ఆ. అ.) ఉపప్లవయుక్తము, ఉపప్లవము నొందినది.

ఉపబంధము సం. వి. అ. పుం. 1. దృఢముగా నుండుటకై రెండవమాఱు బంధించుట. 2. పద్మాసన బంధమువంటియొకయాసనభేదము. 3, రతిబంధ విశేషము.

ఉపబర్హణము సం. వి. అ. న. – ఉపబర్హము.

ఉపబర్హము సం. వి. అ. పుం. 1. ఉపధానము,తలగడ. 2. పీడించుట.

ఉపబృంహణము సం. వి. అ. న. చక్కఁగా పెరుఁగుట.

ఉపబృంహి సం. విణ. (న్. నీ. న్.) చక్కఁగాపెరుఁగునది.

ఉపబృంహితము సం. విణ. (అ. ఆ. అ.) చక్కఁగా పెరిఁగినది.

ఉపభుక్తము సం. విణ. (అ. ఆ. అ.) 1. అనుభవింపఁబడినది 2. ఆస్వాదింపఁబడినది. 3. ఉపయోగింపఁబడినది.

ఉపభుక్తి సం. వి. ఇ. స్త్రీ. – ఉపభోగము.

ఉపభూషణము సం. వి. అ. న – భూషణమువంటిది – ఉత్తరీయాదికము.

శ్లో: ప్రావారః పానపాత్రంచ గేండుకో గృహ
మేవ చ, పర్యంకాది యదన్యచ్చ సర్వం
తదుపభూషణం, ఘంటాచామరకుంభాది
పాత్రోపకరణాదికం, తద్భూషణాంతరే
దద్యాద్యస్మాత్తదుపభూషణం.

ఉపభృత్తు సం. వి. త్. స్త్రీ. యజ్ఞాంగపాత్ర విశేషము, రావికఱ్ఱతోఁ జేసినస్రుక్కు.

ఉపభోక్త సం. విణ. (ఋ. త్రీ. ఋ.) 1. అనుభవించువాఁడు. 2. త్రాగువాఁడు. 3. తినువాఁడు. 4. ఉపయోగించువాఁడు.

ఉపభోక్తవ్యము సం – ఉపభోగ్యము.

ఉపభోగము సం. వి. అ. పుం. 1. అనుభవము. 2. ఆస్వాదించుట, తినుట 3. వినియోగించుట. 4. సంభోగము. 5. విషయసుఖము.

ఉపభోగి సం. విణ. (న్. నీ. న్.) ఉపభోగము కలవాఁడు.

ఉపభోగించు సం. స. క్రి. అనుభవించు.

మ....దుశ్చేష్ట ని,ట్లుపభోగింపఁగ నయ్యెనిట్టి
వెత...రంగా. 3. 259.

ఉపభోగ్యము సం. విణ. (అ. ఆ. అ.) ఉపభోగమునకుఁ దగినది.

ఉపభోజనీయము సం – ఉపభోగ్యము.

ఉపభోజి సం. విణ. (న్. నీ. న్.) – ఉపభోక్త.

ఉపభోజ్యము సం. విణ. (అ. ఆ. అ.) భక్ష్యము, తిన దగినది.

ఉపమ వి. ఉపాయము.

ఉ. అవ్వచనంబు చిత్తమున నారటపా టొద
వింప నెంతయున్, నివ్వెఱఁ గంది యొం

డుపమ నేరక యూరక యుండి యింతలో, నువ్వునఁ జేవ గైకొని సహోదరిపాడి దొలఁగి చెల్లెలిన్, మవ్వపుముద్దరాలి నభిమానవతిన్ వధియించు తెంపుతోన్. వి. పు. 7. 8.

క. భల్లూకేశ్వరవానరు,లెల్లను నృపవరులతోడ నిలమీఁదను మూ,ర్ఛిల్లియుఁ జచ్చియు నున్నా, రొల్లంబోవుచును దీని కుపమ యెటన్నన్. మొ. రా. యు. 1. 61.

క. ఉపమ యెఱుంగనివారల, కపరిమితావస్థ లొందు నది యెట్లన న, య్యుపమ యెఱుంగఁగ కాదే,చపలత మున్నొక్కనక్క సమసెం బెలుచన్. హంస. 1. 145.

జ. ఉపమరి.

ఉపమ సం. విశే. అ. స్త్రీ. సదృశము.

(చూ. తుల్యార్థైరతులోపమాభ్యాం. కౌముది.)

వి. అ. స్త్రీ. 1. (తర్క) ప్రత్యక్షాదిప్రమాణములలో నొకటి. 2 (తర్క) ఉపమానజన్యమైన శబ్దశక్తిజ్ఞానరూపానుభవవిశేషము. 3. (అలం) అర్థాలంకారవిశేషము.(భిన్నము లగు రెండుపదార్థములకు సమానధర్మమును బట్టి కంఠోక్తముగా ప్రతిపాదింపఁబడు సాదృశ్యము.) 4. సాదృశ్యము.

ఉపమంత్రణము సం. వి. అ. న. 1. ఆమంత్రణము, పిలుపు. 2. ఉపచ్ఛందనము, బుజ్జగించుట,

ఉపమంత్రి సం. విశే. (న్. తీ. న్.)–ఉపమంత్రణము చేయువాఁడు – 1. పిలుచువాఁడు. 2. బుజ్జగించువాఁడు వి న్. పుం. చిన్నమంత్రి.

ఉపమము సం. విశే. (అ. ఆ. అ.) సదృశము. (ఇది సమాసోత్తరపదముగానే యుండును.)

ఉపమరి విశే. (ఉపమ+అరి) ఉపాయశాలి.

సీ. సమబుద్ధి గలవానిచరితంబు సన్మతి యుపమరి యగువానియునికి బాగు. నీతి. 45.

గీ.ఉభయభాషల నేర్పరు లుపమరులు స,మర్థు లీకృతిరాజనిర్మాణమునకు. ప్రబోధ. 1. 24.

ఉపమర్దకుఁడు సం. విశే. (అ. ద్దకా. అ.)1. నలఁగఁజేయువాఁడు 2. హింసించువాఁడు. 3. అవమానపఱుచువాఁడు.

ఉపమర్దము సం. వి. అ. పుం. 1. నిష్పీడనము, ఒఁపిడి. 2. హింసనము, బాధించుట. 3. అవమానపఱుచుట.

వ. తస్య గేహం ప్రవిశ్య పరిజన స్యైదృశ ఉపమర్దః క్రియతే. మృచ్ఛ. 1.

4. (ధాన్యాదులు) దంపుట. 5. ఆలోడనము, కలియఁబెట్టుట. 6. మోపినతప్పును ఖండించుట.

ఉపమాత సం. విశే. (ఋ. త్రీ. ఋ.) ఉపమించువాఁడు,పోల్చువాఁడు. వి. ఋ. స్త్రీ. 1. దాది. 2. మాతృతుల్యురాలు (పినతల్లి, మొ.)

శ్లో. మాతృష్వసా మాతులానీ పితృవ్యస్త్రీ పితృష్వసా, శ్వశ్రూః పూర్వజపత్నీ చ మాతృతుల్యాః ప్రకీర్తితాః.

ఉపమాదకము సం. విశే. (అ. దికా. అ.) హర్షము కలిగించునది.

ఉపమాదనము సం. వి. అ. న. హర్షము కలిగించుట

ఉపమాదము సం. విశే. (అ. ఆ. అ.) ఉపమాదకము, హర్షము కలిగించునది. వి. అ. పుం. హర్షము.

ఉపమాద్రవ్యము సం. వి. అ. న. ఉపమానముగా గ్రహింపఁదగినవస్తువు (చంద్రాది).

ఉపమానము సం. వి. అ. న. 1. పోలిక, సాదృశ్యము. 2. దేనితోఁ బోల్పఁదగునో యది (చంద్రాది-వ్యతి. ఉపమేయము.) 3. (తర్క) ఒక ప్రమాణము (ఉపమితి ప్రమాకరణము. ఇది సాదృశ్యజ్ఞానాత్మకముగా నుండును.)

ఉపమానోపమేయభావము సం. వి. అ. పుం. ఉపమానోపమేయములకుఁ గలసంబంధము.

ఉపమించు సం. స. క్రి. 1. పోల్చు.

ఉ. భావిపురాతనాద్యతనపార్థివలక్ష్ములుపాండవేయుల,లక్ష్మివిభవంబుతోడ నుపమింప సమంబులు గావు... భార. సభా. 2.114.

2. పోలు.

గీ. మించుక్రొమ్మించు నుపమించుమెలఁతయగుచు,నిలుచునవ్వనదేవతన్నృపతిసూచి.మనుచ. 6. 96.

ద్వి. మునుకొని తూణీరమున వెలువడుచుఁ, దనరారుసాయకతండంబుఁ జూడు, కుప

సంబు లూడ్చిన క్రూరసర్పముల, నుప
మింప ననువులై యొడియు రాఘవుని.
రం. రా. యు. 384 పా. 9 పం.

3. పోల్చిచూచు.

ఉ. వీరలు దైవశక్తిఁ బ్రభవించినవారగు టేమి
సందియం, బీరమణీయకాంతి నుపమింపఁగ
వేల్పుల కాక యిట్టియా, కారవిశేషసంప
దఁ బ్రకాశిత తేజము పేర్మిఁ జూడ సా,
ధారణమర్త్యులే యని ముదంబునఁ బౌరులు
దమ్ముఁ జూడఁగన్. భార. ఆది. 5.151.

ఉపమితము సం. విశే. (అ. అ. అ.) ఉపమింపఁబడినది.

ఉపమితి సం. వి. ఇ. స్త్రీ — ఉపమ.

ఉపమేయము సం. విశే. (అ. అ. అ.) పోల్పఁదగినది, వర్ణనీయము (ముఖాది.)

ఉపమేయోపమ సం. వి. అ. స్త్రీ. ఒక అర్థాలంకారము. (ఇందు మొదట ఉపమేయోపమానములుగాఁ జెప్పినవానినే రెండవమాఱు ఉపమానోపమేయములుగాఁ జెప్పుట. ఉదా: ఓ రాజా నీయందు ధర్మ మర్థమువలెను అర్థము ధర్మమువలెను భాసిల్లు చున్నవి.)

ఉపయంత సం. విశే. (ఋ. త్రి. ఋ.) ఆజ్ఞాపించువాఁడు. వి. ఋ. పుం. వరుఁడు, మగఁడు.

ఉపయంత్రము సం. వి. అ. న. (వైద్య) శల్యమును దీయుటకు సాధన మైనయంత్ర భేదము.

ఉపయమనము సం. వి. అ. న. 1. వివాహము. 2. సంయమనము, కట్టుపాటులో నుంచుట. 3. బంధించుటకు సాధన మైనకుశాది.

ఉపయమము సం. వి. అ. పుం. 1. వివాహము. 2. ఆజ్ఞ; కట్టుపాటు.

ఉపయాచకుఁడు సం. విశే. (అ. విశా. అ.) దగ్గఱకు వచ్చి యాచించువాఁడు.

ఉపయాచనము సం. వి. అ. న. సమీపమునకు వచ్చి అభీష్టములను ప్రార్థించుట, దగ్గఱకు వచ్చి యాచించుట.

ఉపయాచితము సం. విశే. (అ. అ. అ.) 1. దగ్గఱకు వచ్చి యాచింపఁబడినది (ధనాది) 2. అభీష్ట సిద్ధికై దేవతల కిఁబడినది (పశ్వాది) వి. అ. న. యాచన, ప్రార్థన.

ఉపయాతము సం. విశే. (అ. అ. అ.) 1. దగ్గఱకు వచ్చినది. 2. మరలి వచ్చినది. 3. వచ్చినది. వి. అ. న. 1. రాక. 2. మరలి వచ్చుట. 3. దగ్గఱకు వచ్చుట.

ఉపయానము సం. వి. అ. న. ఉపసర్పణము, దగ్గఱకు వచ్చుట.

ఉపయామము సం. వి. అ. పుం. వివాహము.

ఉపయాయి సం. విశే. (న్. నీ. న్.) దగ్గఱకు వచ్చువాఁడు.

ఉపయుక్తము సం. విశే. (అ. అ. అ.) 1. (బండి మొదలగువానికి) కూర్పఁబడినది. 2 ఉపయోగపడినది. 3. న్యాయ్య మైనది; అర్హ మైనది. 4. తినఁబడినది, భుక్తము. (వాచ)

ఉపయోగము సం. వి. అ. పుం. 1. అనుకూల్యము 2. వాడుక; ఆచరణము. 3. అనుభవించుట. 4. ప్రయోజనము, ఫలము.

ఉపయోగి సం. విశే. (న్. నీ. న్.) 1. ఉపయోగపడునది. 2. ఉపయోగపఱుచునది.

ఉపయోగించు సం. అ. క్రి. ఉపయోగపడు. ఉదా: కలము వ్రాయుట కుపయోగించును.

స. క్రి. ఉపయోగపఱుచు, అనుభవించు.

క. అపహృతసర్వస్వుల మై, సపత్నుల నికార
మునఁ బ్రచండాటవిలో, విపులఫలశాకమూ
లము, లుపయోగించుచును నిష్ఠ నుండెదు
మాతోన్. భార. అర. 1. 13.

సీ...ఈభిక్ష యొప్పుఁగొను మని నాకుఁ జెప్పిన
ను నేవురు నుపయోగింపుఁ డంటి నాయుక్తి
దొల్లి, యనృత మెన్నండుఁ గాదు...భార.
ఆది. 7. 209.

వ. నాకును బాంధవులకును హితంబు సేసినన్నుం
గురురాజ్యంబు నుపయోగింపు మనిన నట్ల
చేయుదు నని కర్ణుఁ డొడంబడి.... భార.
ఆది. 634.

ఉపయోజనము సం. వి. అ. న. 1. గుఱ్ఱము మున్నగువానిని బండికి పూన్చుట; కాఁడికిఁ గట్టుట. 2. ఉపయోగించుట.

ఉపరంజకము సం. విశే. (అ. విశా. అ.) ఉపరాగము కలిగించునది.

ఉపరంజనము సం. వి. అ. న. ఉపరాగము కలిగించుట.

ఉపరంజనీయము సం — ఉపరంజ్యము.

ఉపరంజ్యము సం. విణ. (అ. ఆ. అ.) ఉపరాగము కలిగింపఁదగినది.

ఉపరంధ్రము సం. వి. అ. న. తొలకు, మృగముల వెనుక కాలిమూలమునకును ప్రక్కకును నడిమి చోటు.

శ్లో: ద్వావురస్యౌశిరస్యౌద్వౌద్వౌద్వౌరంధ్రో
పరంధ్రయోః, ఏకః ఫాలేహ్యపానేచదశా
పర్శ్వాధ్రువాస్స్మృతాః శిశు. 5. 4. మల్లి.
వ్యాఖ్య.

ఉపరక్తము సం. విణ. (అ. ఆ. అ.) 1. ద్యూతాది వ్యసనములందు తగులువడినది. 2. (దుఃఖాదులచే) పీడితము, బాధనొందినది. 3. రంగు వేయఁబడినది. 4. రాహుకేతు గ్రస్తమైనది (సూర్యచంద్రాది) 5. దాసనపుఁబువ్వుయొక్క సన్నిధియందుండుటచే దానియెఱుపు గుణము గలదియై తోఁచుపటికపుఱాయివలె ఉపాధి సాన్నిధ్యమువలన ఆయుపాధిగుణము గలదిగా తోఁచునది (జీవాత్మ).

ఉపరక్షణము సం. వి. అ. న. 1 రక్షార్థము సైన్యాదులను స్థాపించుట, కావలి. 2. శిబిరరక్షణము కొఱకు చుట్టును వేసినకంచె మున్నగు ఆవరణము.

ఉపరక్షుఁడు సం. వి. అ. పుం. అంగరక్షకుఁడగు భటుఁడు, ఇతరులవలన నపాయము లేకుండఁగ రాజునొద్ద కావలి యుండుభటుఁడు.

ఉపరతకర్ముఁడు సం. విణ. (న్. న్. అ.న్) - కర్మము లుడిగినవాఁడు - పనులు చాలించుకొన్నవాఁడు; లోకవ్యవహారముల యెడ విరక్తి చెందిన వాఁడు.

ఉపరతము సం. విణ. (అ. ఆ. అ.) 1. విరమించినది. 2. మరలినది, 3. చచ్చినది 4. విరక్తి నొందినది. వి. అ. న — ఉపరతి.

ఉపరతి సం. వి. ఇ. స్త్రీ. 1. విరమించుట. 2. (లభ్యమైన విషయమునఁ గూడ) ఉదాసీనత, ఉపేక్ష. 3. ఇంద్రియములను విషయములనుండి మరల్పుట. 4 శాస్త్రవిహితకర్మములను విధ్యుక్తముగా త్యజించుట, సన్న్యాసము 5. బుద్ధి. 6. పురుషాయితము. 7. మరణము.

ఉపరత్నము సం. వి. అ. న. తక్కువరకపు రత్నము (గాజు, మొ.)

ఉపరథ్య సం. వి. ఆ. స్త్రీ. 1. పనులు లోనగువాని రాకపోకలచేత నేర్పడిన (యూరిముందటి) దారి, పుంత. 2. చిన్నదారి.

ఉపరమణము సం. వి. అ. న — ఉపరతి.

ఉపరమము సం. వి. అ. పుం. 1. విరమించుట. 2. విషయవైరాగ్యము. 3. మరలుట. 4. చావు.

ఉపరసము సం. వి. అ. పుం. 1-పాదరసముతో సాటియైనది-గంధకము ఇంగిలీకము. మొ. 2. (అలం) ప్రధానరసమునకు అంగమైన రసము.

ఉపరాగము సం. వి. అ. పుం. 1. సూర్యచంద్రుల గ్రహణము. 2. ఎఱుపు, ఎఱ్ఱరంగు. 3. రంగు. 4. దుఃఖము; ఆపద. 5. నింద. 6. దుర్నయము, చెడునడవడి. 7. దాసనపుఁబువ్వు పటికపుఱాతియందుఁ బోలె దగ్గఱనుండుటంబట్టి తనయందలిగుణము మఱియొకదానియందుఁ గలిగించుట; సత్పదార్థమునకు గుణాంతరమును గలిగించుట యను వాసనారూపసంస్కారము.

ఉపరామము సం. — ఉపరమము.

ఉపరి సం. అవ్య. 1. పైని. మీఁద. మీఁదిది.

ఉ. ...పూర్వశైలశిఖరోపరిఁ దోఁచెఁ బయోజ
బంధుఁడున్. భోజరా. 5. 208.

మ. కృకవాకుల్ మొరసెన్ గృహోపరిఁ ద్రి
భంగిన్ భుగ్నకంఠధ్వనిన్ మనుచ. 3. 55.

సీ. అటమీఁదఁ దారలకన్నిటి కుపరియై రెండు
లక్షలకుఁ గ్రిందుండి... భాగ. 5. 2. 88.

క. మునిసప్తకమున కెగువం,దనరుచు...శింశు
మారచక్రం,బనఁగా నిన్నిటికి నుపరి యగు
చుండు నృపా. భాగ. 5. 2. 72.

2. అనంతరము, తర్వాత. 3. పైఁగా, అదనముగా.

ఉపరిజము సం. విణ. (అ. ఆ. అ.) మీఁద పుట్టినది.

ఉపరితనము సం. విణ. (అ. ఈ. అ.) మీఁదిది. పయిది.

ఉపరిస్థము సం. విణ. (అ. ఆ. అ.) మీఁద నున్నది.

ఉపరీతకము సం. వి. అ. పుం. ఒకానొక రతిబంధము. (దీనికి 'విపరీతకము' అనియు పేరు)

ఉపరుద్ధము సం. విణ. (అ. ఆ. అ.) 1. అడ్డగింపఁబడినది. 2. చెఱఁబెట్టఁబడినది. 3. కప్పఁబడినది. 4. ముట్టడింపఁబడినది. 5. పీడ పెట్టఁబడినది.

ఉపరూపకము సం. వి. అ. న. దృశ్యప్రబంధభేదము, (ఇది అష్టాదశవిధము:- 'నాటికాత్రోటకం గోష్ఠి సట్టకం నాట్యరాసకమ్, ప్రస్థానోల్లాప్యకావ్యాని ప్రేఙ్ఖణం రాసకం తథా, సంలాపకం శ్రీగదితం శిల్పకఞ్చవిలాసికా, దుర్మల్లికా ప్రకరణీ హల్లీ శోభాణికా' సా. ద.)

ఉపరోధకము సం. విణ. (అ. దికా. అ.) 1. ప్రతిబంధకము, అడ్డగించునది. 2. ముట్టడించునది. 3. ఆవరించునది. 4. బంధించునది. వి. అ. న. వాసగృహము, పడుకటిల్లు.

ఉపరోధనము సం. వి. అ. న. — ఉపరోధము.

ఉపరోధము సం. వి. అ. పుం. 1. అడ్డగింత. 2. ముట్టడించుట. 3. ఆవరించుట. 4. కట్టుట.

ఉపరోధి సం. విణ. (న్. నీ. న్.) ఉపరోధము చేయునది.

ఉపరోధించు సం. స. క్రి. అడ్డగించు.

మ. ... ఈ,విపినం బుజ్జ్వలపుష్పపల్లవఫలావి
ర్భూతినానాలతా,గపరీతం బన విందుఁ జూ
డఁగ మదిం గౌతూహలం బయ్యె న, న్ను
పరోధింపకు మింతపట్టు చన వీ యుక్తుండ
వెబ్భంగులన్. భార. అర. 7. 208.

ఉపర్యాసనము సం. వి. అ. న. ఎత్తుగాఁ గూర్చుండుట.

ఉపల సం. వి. ఆ. స్త్రీ. 1. తిరుగటియొక్క పై ఱాయి. 2. పాత్రము. 3. శర్కర, గులకఱాయి.

ఉపలంభకము సం. విణ. (అ. లికా. అ.) 1. తెలుపునది, ఎఱిఁగించునది. 2. పొందించునది.

ఉపలంభనము సం. వి. అ. న. — ఉపలంభము.

ఉపలంభము సం. వి. అ. పుం. 1. పొందుట. 2. ప్రత్యక్షాదిజ్ఞానము, అనుభవము.

ఉపలంభ్యము సం. విణ. (అ. ఆ. అ.) పొందఁదగినది (ప్రశంసనీయముగువిద్యాది).

ఉపలక్షకము సం. విణ. (అ. ఈకా. అ.) 1. చూచునది, కనుఁగొనునది 2. ఊహించునది.(ఉదా: పరిచిత్తోపలక్షకుఁడు.) 3. స్వార్థమును విడువక అన్యార్థమును లక్షణచేఁ దెలుపునట్టిది. (శబ్దము—చూ. ఉపలక్షణము. 4 అర్థము)

ఉపలక్షణము సం. వి. అ. న. 1. చూచుట, కనుఁగొనుట 2. గుఱుతు, చిహ్నము. 3. సూచించుట. 4. వాచ్యార్థమునే కాక దానికంటె వేఱగు నర్థమునుగూడ లక్షణచేఁ దెలుపుట. ('కాకుల నుండి పెరుఁగును గాపాడుము' అనుచో కాకశబ్దము కాకినే కాక దానికంటె వేఱై కాకివలె పెరుఁగును త్రాగివేయు కుక్క మొదలగువానిని గూడఁ దెలుపుచున్నది. ఇట్లు తెలుపుట ఉపలక్షణ మనఁబడును.)

ఉపలక్షయితవ్యము సం.—ఉపలక్ష్యము.

ఉపలక్షించు సం. స. క్రి. చూచు, కనుఁగొను.

వ. ధర్మజుఁడు విదురునిం దమ్ముల నుపలక్షించి
ధర్మార్థకామంబులయం దుత్తమమధ్యమా
ధమత్వనిరూపణంబు సేయుఁడు చూత మని
పల్కిన. భార. శాం. 3. 452.

ఉపలక్షితము సం. విణ. (అ. ఆ. అ.) 1. కనుఁగొనఁబడినది, చూడఁబడినది. 2. ఊహింపఁబడినది, ఉపలక్షణముచే తెలియఁబడినది. 3. సహితము, కూడుకొన్నది.

ఉపలక్ష్యము సం. విణ. (అ. ఆ. అ.) 1. కనుఁగొనఁదగినది, చూడఁ దగినది. 2. ఊహింపఁ దగినది. 3. గుఱుతిడఁ దగినది. 4. సూచింపఁ దగినది. 5. ఉపలక్షణముచే గ్రహింపఁ దగినది. వి. అ. పుం. ఆశ్రయము, అవలంబనము.

ఉపలధిప్రియము సం. వి. అ. పుం. (వాలధిః + ప్రియః—ప్రియ మైనవాలము కలది.) చమరమృగము.

ఉపలబ్ధి సం. విణ. (ఇ. స్త్రీ. ఇ.) 1. పొందునది. 2. తెలియునది.

ఉపలబ్ధము సం. విణ. (అ. ఆ. అ.) 1. ప్రాప్తము, పొందఁబడినది. 2. తెలిసికొనఁబడినది.

ఉపలబ్ధి సం. వి. ఇ. స్త్రీ. 1 పొందుట. 2. జ్ఞానము, తెలివి.

ఉపలభేది సం. వి. న్. పుం. పాషాణభేది, కొండపిండిచెట్టు.

ఉపలభ్యము సం. విణ. (అ. ఆ. అ.) 1. పొందఁదగినది. (చూ. ఉపలంభ్యము.) 2. తెలియఁదగినది.

ఉపలము సం. వి. అ. పుం. 1. ఱాయి. 2. రత్నము. 3. మేఘము.

ఉపలాలనము సం. వి. అ. న. బుజ్జగింపు.

ఉపలాలించు సం. స. క్రి. బుజ్జగించు, లాలించు.

క. ఉపకారము కోరక యే, నపరిమితప్రీతి
తోడ ననుదినము ని, న్నుపలాలించుచుఁ
బెంచుట, విపరీతపుఁగొడుక వైరి వేయును
నేలా. మార్క. 5. 302.

(ఉపలాలనీయము మొదలగునవి లాలనీయము మొదలగువానివలె గ్రహించునది.)

ఉపలాలితము సం. విణ. (అ. ఆ. అ.) బుజ్జగింపఁబడినది.

ఉపలింగము సం. వి. అ. న. అరిష్టసూచకమగు భూకంపము, మొ.

ఉపలిప్తము సం. విణ. (అ. ఆ. అ.) 1. అలుకఁబడినది. 2. పూయఁబడినది.

(ఉపలేపనీయము మొదలగునవి లేపనీయము మొదలగువానివలె గ్రహించునది.)

ఉపలిప్స సం. వి. ఆ. స్త్రీ. పొందుటకు నిచ్ఛ.

ఉపలిప్సువు సం. విణ. (ఉ.) పొంద నిచ్ఛగించువాఁడు.

ఉపలేపనము సం. వి. అ. న. — ఉపలేపము.

ఉపలేపము సం. వి. అ. పుం. 1. (గోమయాదులచే) అలుకుట. 2. (సున్నము మొదలగునవి) పూయుట. 3. (తైలాదికము) రాచుట. 4. అలుకుటకు పూయుటకు రాచుటకు నుపయోగించు ద్రవ్యము.

ఉపలేపి సం. విణ. (న్. నీ. న్.) ఉపలేపముచేయునది.

ఉపవక్త సం. విణ. (ఋ. త్రీ. ఋ.) 1. వక్తకు సాహాయ్యము చేయువక్త. 2. ఒకానొకఋత్విక్కు, బ్రహ్మ.

ఉపవటము సం. వి. అ. పుం. ప్రియాలము (వృ.వి.)

ఉపవడమగు అ. క్రి. (√ఉపవడము. తె. ఉపవడ-మేల్కొల్పుపాట.) మేలుకొను.

(నిద్రించియున్న) క. ...నృపుఁ డుపవడమై,
జవ్వాడు లతికయో యన, నవ్వేలఁది వడం
కఁజూచి యతఁ డిట్ల నియెన్. శుక. 1. 224.

ఉపవడము — ఉప్పవడము. వి. మేల్కొనుట, అవబోధము.

సీ. ... మేలు,కొంట యనఁగ మేలుకంట య
నఁగ. గీ. మేలుకాంచుట యనఁగమ మెలఁ
కువయన,నుపవడ మనంగ నవబోధ మొప్పు
...అం. భా. 1. 142,

జ: ఉపవడమగు.

ఉపవనము సం. వి. అ. న. ఆరామము, పెంచినతోఁట. అవ్య. అ. న. వనముదగ్గఱ.

ఉపవర్ణనము సం. వి. అ. న. వర్ణించుట.

ఉపవర్ణము సం. వి. అ. పుం. — ఉపవర్ణనము.

ఉపవర్తనము సం. వి. అ. న. 1. వ్యాయామస్థానము, సాదనచోటు. 2. ప్రదేశము. 3. మండలము (జిల్లా.) 4. దేశము.

ఉపవర్షుఁడు సం. వి. అ. పుం. ఒకానొకఋషి, పాణినియొక్క గురువు.

ఉపవల్లిక సం. వి. ఆ. స్త్రీ. అమృతస్రవ యనులత.

ఉపవసథము సం. వి. అ. పుం. 1. గ్రామము. 2. యాగమునకు పూర్వదివసము.

ఉపవసించు సం. అ. క్రి. భుజింపకుండు, పస్తుండు.

ఆ. నియతి నుపవసించి నిధులకు నధిపతి,యైన
ధనదుముంద అధికభక్తిఁ, బూజచేసి నిధులఁ
బూజించి లక్ష్మికిఁ, బొలుపు మిగుల నగ్ర
పూజసేసి. మార్క. 8. 147.

ఉపవస్త సం. విణ. (ఋ. స్త్రీ. ఋ.) ఉపవసించువాఁడు.

ఉపవస్తము సం. వి. అ. న. ఉపవాసము.

ఉపవాసకుఁడు సం. విణ. (అ. సికా. అ.) ఉపవసించువాఁడు.

ఉపవాసము సం. వి. అ. పుం. పస్తు, భోజనములేమి.

ఉపవాసి సం. విణ. (న్. నీ. న్.)—ఉపవాసకుఁడు.

ఉపవాహనము సం. వి. అ. న. 1. కొనిపోవుట. 2. దగ్గఱకుఁ గొనిపోవుట.

ఉపవాహ్యము సం. విణ. (అ. ఆ. అ.) రాజాదు లెక్కఁ దగినది (గజాశ్వాది). వి. అ. పుం. రాజాదు లెక్కెడిపనుఁగు.

ఉపవిత్తి సం. వి. ఇ. స్త్రీ.—ఔపవిత్తికము.

ఉపవిశత్ సం. శతృ. కూర్చుండుచున్న.

ఉపవిష సం. వి. ఆ. స్త్రీ. అతివస (వృ. వి.).

ఉపవిషము సం. వి. అ. న. కృత్రిమవిషము. పుం. జిల్లేడుపాలు, మొ.

శ్లో. అర్కక్షీరం స్నుహీక్షీరం తథైవ కలిహా
రికా,దుత్తూరః కరవీరశ్చ పఞ్చ చోపవిషాః
స్మృతాః.

ఉపవిష్టుఁడు సం. విణ. (అ. ఆ. అ.) కూర్చున్న వాఁడు.

ఉపవీతము సం. వి. అ. న. ఎడమబుజముమీఁదనుండి కుడిచేతిక్రిందుగా వ్రేలాడునట్లు ధరింపఁబడు జందెము.

2. మల్లవిద్యయందలి క్రియాభేదము.

వ. ...పైసర శృంగిపటలము ఝుంపు చెక్కుకరలాఘవంబులాది యాషోడశోపవీతంబుల రీతులనేర్చి....హంస. 1. 206. ప్రబంధ. 78. (దీనికి యర్థమున తెనుఁగు భాషయందే ప్రయోగము కన్పడుచున్నది.)

ఉపవీతి సం. విణ. (న్. నీ. న్.) ఉపవీతము గల వాఁడు.

ఉపవృత్తి సం. వి. ఇ. స్త్రీ. దగ్గఱకుఁ బోవుట, కదియుట.

ఉపవేదము సం. వి. అ. పుం. వేదసదృశ మగు ఆయుర్వేదాదికము (ఋగ్వేదమునకు ఆయుర్వేదమును, యజుర్వేదమునకు ధనుర్వేదమును, సామవేదమునకు గాంధర్వవేదమును, అథర్వవేదమునకు స్థాపత్య—శస్త్ర-వేదమును ఉపవేదములు.)

ఉపవేశనము సం. వి. అ. న. —ఉపవేశము.

ఉపవేశనీయము సం. విణ. (అ. ఆ. అ.) కూర్చుండఁ బెట్టఁ దగినది.

ఉపవేశము సం. వి. అ. పుం. కూర్చుండుట,

ఉపవేశి సం. విణ. (న్. నీ. న్.) కూర్చున్నవాఁడు.

ఉపవేశ్యము సం. — ఉపవేశనీయము.

ఉపవేష్ట సం. విణ. (ఋ. ష్ట్రీ. ఋ.) కూర్చుండు వాఁడు.

ఉపవేష్టవ్యము సం. — ఉపవేశనీయము.

ఉపవ్యాఖ్యానము సం. వి. అ. న. వ్యాఖ్యానము చాలనిపట్టులకు వ్రాయువ్యాఖ్యానము.

ఉపవ్యాఘ్రము సం. వి. అ. పుం. సివంగి.

ఉపశమకము సం. విణ. (అ. మికా. అ.) ఉపశమము కలిగించునది.

ఉపశమనము సం. వి. అ. న. — ఉపశమము.

ఉపశమము సం. వి. అ. పుం. 1. (రోగాదులు) మానుట, నిమ్మళించుట. 2. తగ్గుట, క్షీణమగుట. 3. ఓర్పు.

ఉపశమించు—ఉపశమిల్లు. సం. అ. క్రి. 1. శాంతించు.

వ. అని మఱియు నత్యంతాపరాధులైనయీ దుష్టాంగమ్ములకు నే నుపశమించు మదీయ ధర్మంబు విడిచి నీపంపున నే నొనరింప ననిన...మార్క. 8. 258.

2. తగ్గు, క్షీణించు; అడఁగు.

(వ్యవ) ఆమందుచేత కుఱుపుబాధ ఉపశమించినది.

స. క్రి. ఉపశమిల్లఁజేయు, అణఁచు.

గీ. ఇంతకాలంబు నాతోడ వెరవులేక, కూడి
యుండితి వటుగానఁ గోపమెల్ల, నుపశమిం
చితి నీ వింక నుండవలదు, పొమ్ము పోకుండి
తేని యిప్పుడె. శపింతు. వి. పు. 2. 244.

ఉపశమితము సం. విణ. (అ. ఆ. అ.) శాంతి నొందింపఁబడినది, ఉపశమింపఁజేయఁబడినది.

ఉపశమిల్లు - ఉపశమించు సం. అ. క్రి.
(అడఁగు, నశించు.)

వ. శారీరదుఃఖంబు లాకుక్రియాదిప్రతియోగంబుల నుపశమిల్లు.మఱి స్నేహజంబు లైన మానస దుఃఖంబులు జలంబుల నగ్ని యుపశమిల్లునట్లు విమలజ్ఞానంబునం జేసి యుపశమంబునం బొందు...భార. అర. 1. 22.

ఉపశయము సం. విశే. (అ. ఆ. అ.) ప్రక్కఁ బరుండునది. వి. అ. పుం. 1. దగ్గఱఁ బరుండుట. 2. (వైద్య.) అన్నౌషధాదులచేత వ్యాధిని కనిపట్టుట (ఇది నిదానాంగములలో నొకటి.). 3. పథ్యాదులచేత రోగమునకు ఉపశమము కలిగించుట. 4. వల యొడ్డి యాచెంత దాఁగి యుండుటకై త్రవ్విన గొయ్యి. అవ్య. అ. న. హస్తసమీపమున.

ఉపశల్యము సం. వి. అ. న. 1. గ్రామాంతము, ఊరిపొలిమేర. 2. ప్రాంతభాగము,

శ్లో. శైలోపశల్యనిపతద్రథనేమిధారాః. శిశు, 5. 8.

ఉపశాంతము సం. విశే. (అ. ఆ. అ.) ఉపశమము నొందినది.

ఉపశాంతి సం. వి. ఇ. స్త్రీ.—ఉపశమము.

ఉపశాఖ సం. వి. ఆ. స్త్రీ. శాఖనుండి పుట్టినశాఖ.

ఉపశాయము సం. వి. అ. పుం. కావలివారు వంతుల ప్రకారము పరుండుట.

ఉపశాయి సం. విశే. (న్. నీ. న్.) 1. దగ్గఱఁ బరుండువాఁడు. 2. పరుండువాఁడు. 3. (వైద్య) నిద్రను గలిగించునది (మందు, మొ.)

ఉపశాస్త్రము సం. వి. అ. న. ఒకశాస్త్రమున కంగమయినశాస్త్రము, అప్రధానశాస్త్రము.

ఉపశింఘనము సం. వి. అ న. 1. మూర్కొనుట, ఆఘ్రాణించుట. 2. ఆఘ్రాపణము, మూర్కొనఁజేయుట.

ఉపశిక్ష సం. వి. ఆ. స్త్రీ. 1. బాగుగా విద్య నేర్పుట. 2. బాగుగా విద్య నేర్చుకొనుట.

ఉపశిక్షణము సం. వి. అ. న. 1. విద్య నేర్చుకొనుట. 2. విద్య నేర్పుట.

ఉపశిష్యుఁడు సం. వి. అ. పుం. శిష్యునకు శిష్యుఁడు, ప్రశిష్యుఁడు.

ఉపశోభ సం. వి. ఆ. స్త్రీ. 1. ప్రకాశము, శోభ. 2. అలంకరణము. శిశు. 18. 36.

ఉపశోభనము సం. వి. అ. న. 1. ప్రకాశించుట. 3. శోభింపఁజేయుట.

ఉపశోభితము సం. విశే. (అ. ఆ. అ.) 1. ప్రకాశించినది. 2. ప్రకాశింపఁజేయఁబడినది.

ఉపశోషణము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఎండునది. 2. ఎండించునది. వి. అ. న. 1. ఎండుట. 2. ఎండించుట.

ఉపశ్రుతము సం. విశే. (అ. ఆ. అ.) 1. వినఁబడినది. 2. అంగీకరింపఁబడినది.

ఉపశ్రుతి సం. వి. ఇ. స్త్రీ. వినికి, వినుట. 2. ఒకదేవతను శుభాశుభములనుగూర్చి ప్రశ్న నేయఁగా తద్దేవతావేశము గల బాలాదులద్వారమునఁ జెప్పఁబడు నుత్తరవాక్యము; ప్రసంగసమయమున దైవికముగా వినఁబడుశుభాశుభసూచకమగు వాక్యము.

గీ....నృప యుపశ్రుతి వింటివే...వసు. 2. 59.

3. అంగీకారము. అవ్య. ఇ. న. చెవిదగ్గఱ.

ఉపశ్రోత సం. విశే. (ఋ. త్రీ. ఋ.) వినువాఁడు.

ఉపశ్లిష్టము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఆలింగనము చేసికొనినది. 2. కలసి యున్నది. 3. కౌఁగిలింపఁ బడినది.

ఉపశ్లేషణము సం. వి. అ. న. – ఉపశ్లేషము.

ఉపశ్లేషము సం. వి. అ. పుం. 1. (గృహఘటములకుం బోలె) ఆధారాధేయములకుఁగల ఏకదేశసంబంధము 2. కౌఁగిలి.

ఉపశ్లోకించు సం. స. క్రి. కీర్తించు, స్తుతించు.

క. ...ఆ,భూకాంతునిగుణము లుప,శ్లోకించుచు
నృపుఁడు మగిడి లోనికిఁ జనియెన్. ద్వా. 11. 108. వరాహ. 8. 98.

ఉపసంక్రమణము సం. వి. అ. న. ఉన్నయాధారమును విడిచి సమీపమున నుండుమఱియొకయాధారమును జేరుట.

ఉపసంఖ్యానము సం. వి. అ. న. 1. (వ్యాక.) సూత్రములోఁ జెప్పినదానికంటె అదనముగాఁ జెప్పుట. 2. లెక్కించుట.

ఉపసంగ్రహణము సం. వి. అ. న. – ఉపసంగ్రహము.

ఉపసంగ్రహము సం, వి. అ. పుం. 1. పట్టుకొనుట. (ఉదా: పాదోపసంగ్రహము – నమస్కరించుటకై పాదములను బట్టుకొనుట.) 3. ఉపకరణము, సాధనము, పరికరము. 3. లెస్సగా సంగ్రహించుట, చక్కఁగాఁ గూర్చుట. 4. స్వీకా

రము. (ఉదా: దారోపసంగ్రహము.) 5. సంతోషపెట్టుట.

వ. చంద్రగుప్తశరీరమభిద్రోగ్ధు మస్మత్ప్రయుక్తానాం తీక్ష్ణరసదాయినాముపసంగ్రహార్థం పరకృత్యోపజాపార్థంచ మహతా కోశసంచయేన స్థాపితశ్శకటదాసః, ముద్రా. 2.

ఉపసంగ్రాహ్యుఁడు సం. విణ. (అ. అ. అ.) నమస్కారముకై పాదములు పట్టుకొనఁ దగినవాఁడు.

ఉపసంధానము సం. వి. అ. న. కూర్చుట, చేర్చుట.

ఉపసంపత్తి సం. వి. ఇ. స్త్రీ. 1. సమీపించుట. 2. ప్రాప్తి.

ఉపసంపన్నము సం. విణ. (అ. అ. అ.) 1. పొందఁబడినది. 2. సమీపమున నున్నది. 3. సహితము, కూడుకొన్నది. 4. సమృద్ధము, చాలినది. 5. సిద్ధమైనది. 6. మృతము, చచ్చినది. 7. యజ్ఞమునందు విశసనముచేయఁ బడినది (పశువు, మొ.) 8. పాకముచేత సంస్కరింపఁ బడినది (వ్యంజనాది.)

ఉపసంభాష సం. వి. ఆ. స్త్రీ. 1. సంభాషణము, మాటాడుట. 2. బతిమాలుట.

ఉపసంయమనము సం. వి. అ. న. చక్కఁగా బంధించుట.

ఉపసంయమము సం. వి. అ. పుం. 1. చక్కఁగా నియమించుట. 2. బంధనము. 3. ఉపసంహారము.

ఉపసంవాదము సం. వి. అ. పుం. ఒడంబడిక.

ఉపసంవ్యానము సం. వి. అ. న. పరిధానము, దోవతి.

ఉపసంహరణము సం. వి. అ. న.—ఉపసంహారము.

ఉపసంహరించు సం. స. క్రి. 1. సంహరించు, నశింపఁజేయు.

సీ. వితత తమోగుణావృతి రుద్రుఁడై పుట్టి జగములన్నియు నుపసంహరించు. మార్క. 4. 15. భార. శాం. 4. 206.

2. ముగియఁజేయు (చూ. ఉపసంహారము.) 3. మరలించు, నివారించు.

వ. ఇట్లస్త్రద్వయంబు నుపసంహరించి ధనంజయుండు ద్రోణనందనుం గూడ వరిగి పట్టుకొని...భాగ. 1. 158.

4 అణఁచు.

వ. స్వామి కోపం బుపసంహరింపుము. భార. శాం. 5. 441.

ఉపసంహారము సం. వి. అ. పుం. 1. మరలించుట. 2. ముడుఁచుట, సంకుచితముచేయుట. 3. సమాప్తి, ముగియుట (వ్యతి. ఉపక్రమము.) 4. సంగ్రహము, సంక్షేపము. 5. నాశనము. 6. (తర్క.) ఖండనము.

ఉపసంహర్త సం. విణ. (న్. త్. న్.) ఉపసంహారము చేయువాఁడు.

ఉపసంహితము సం. విణ. (అ. అ. అ.) సహితము, కూడుకొన్నది.

శ్లో. శ్రుతవృత్తోపసంహితః. సం. భార. (ఆ.ని.)

ఉపసంహృతి సం. వి. ఇ. స్త్రీ — ఉపసంహారము.

ఉపసత్త సం. విణ. (ఋ. త్రీ. ఋ.) 1. ఆసన్నుఁడు, దగ్గఱ నుండువాఁడు. 2. అనుసరించువాఁడు. 3. సేవకుఁడు.

ఉపసత్తి సం. వి. ఇ. స్త్రీ. 1. సంబంధము; సమీపసంబంధము. 2. అనుసరించుట. 3. సేవ.

ఉపసదనము సం. వి. అ. న. 1. సమీపించుట. 2. గురుపాదములకడఁ గూర్చుండుట; శిష్యుఁడగుట. 3. సేవ, కొలువు. 4. పొందుట. అవ్య. అ. న. గృహసమీపమున.

ఉపసదము సం. విణ. (అ. అ. అ.) 1. దగ్గఱ నుండునది. 2. కొలుచునది, సేవించునది. వి. అ. పుం. 1. సమీపించుట. 2. సేవించుట.

ఉపసన్నము సం. విణ. (అ. అ. అ.) 1. దగ్గఱ నున్నది. 2. సేవకై సన్నిధి నున్నది. 3. సేవింపఁబడినది. 4. పొందఁబడినది.

ఉపసమాధానము సం. వి. అ. న. ప్రోగుచేయుట, రాశీకరణము.

ఉపసరణము సం. వి. అ. న. సమీపించుట.

ఉపసరము సం. విణ. (అ. అ. అ.) సమీపించునది. వి. అ. పుం. 1. ఎదపడనున్న స్త్రీ పశువునకు పురుషపశువులు చేరుట. 2. పశువుల ప్రథమగర్భగ్రహణము. 3. నిరంతరగమనము. (శ్లో. వీనాముపసరం దృష్ట్వా. భట్టి. 9. 60.)

ఉపసర్గము సం. వి. అ. పుం. 1. రోగవికారము. 2. ఆపద. 3. ఉత్పాతము. 4. సంస్కృతధాతువులకు మొదటఁ జేర్పఁబడు 'ప్ర, పరా' మొ. (ఇవి 'ప్ర, పరా, అప, సమ్, అను, అవ, నిస్, నిర్, గుస్, దుర్, వి, ఆఙ్, ని, అధి, అపి, అతి, సు, ఉద్, అభి, ప్రతి, పరి, ఉప' అని 22. వీనిఁ జేర్చుటవలన ధాతువుల యర్థము తఱుచుగ మాఱును.)

ఉపసర్జనము సం. విణ. అ. న. అప్రధానము (అమరము) వి. అ. న. 1. ఉపద్రవము. 2. త్యాగము.

ఉపసర్పణము సం. వి. అ. న. — ఉపసర్పము.

ఉపసర్పము సం. వి. అ. పుం. సమీపించుట.

ఉపసర్పి సం. విణ. (న్. నీ. న్.) ఉపసర్పముచేయువాఁడు.

ఉపసర్పించు సం. స. క్రి. సమీపించు. (ఆశ్రయించు—శ. ర.)

ఉపసర్యా సం. వి. ఆ. స్త్రీ. ఎదపదనున్న స్త్రీపశువు.

ఉపసాంత్వన సం. వి. ఆ. స్త్రీ. — ఉపసాంత్వనము.

ఉపసాంత్వనము సం. వి. అ. న. ఓదార్చుట.

ఉపసుందుఁడు సం. వి. అ. పుం. సుందునితమ్ముఁడును నికుంభునికొడుకును అగు నొక రాక్షసుఁడు.

ఉపసూర్యకము సం. వి. అ. న. (సూర్యచంద్రుల) పరివేషము, గుడి.

ఉపసృష్టము సం. విణ. (అ. ఆ. అ.) 1. (వ్యాక) ప్రాద్యుపసర్గయుక్తము (ధాతువు). 2. కూడినది. 3. విడువఁబడినది. 4. గ్రస్తము, ఉపరాగయుక్తము 5. కాముకము.

వ. రాజానః...ఉపసృష్టా ఇవక్షుద్రాధిష్ఠితభవనాః. కాదం. 170 పు. (వాచ.)

6. ఉపద్రవయుక్తము. వి. అ. న. మైథునము.

ఉపసేకము సం. వి. అ. పుం. తడుపుట.

ఉపసేక్తృ సం. విణ. (ఋ. త్రీ. ఋ.) జలాదులచే తడుపువాఁడు.

ఉపసేచనము సం. విణ. (అ. ఆ. అ.) తడుపునది. (అ. ఈ. అ.) తడుపుటకు సాధనమైనది. వి. అ. న. తడుపుట. (ఉపసేచకుఁడు మొదలగునవి సేచకుఁడు మొదలగువానివలె గ్రహించునది.)

ఉపసేవ సం. వి. ఆ. స్త్రీ. — ఉపసేవనము.

ఉపసేవకుఁడు సం. విణ. (అ. ఇకా. అ.) 1. సేవించువాఁడు. 2. అనుభవించువాఁడు.

ఉపసేవనము సం. వి. అ. న. 1. సేవించుట, 2. అనుభవించుట.

ఉపసేవి సం. విణ. (న్. నీ. న్.)—ఉపసేవకుఁడు.

ఉపస్కరణము సం. వి. అ. న. 1. ఉపస్కరము. 2. మఱొకదానికి గుణము కలిగించుట. 3. అలంకరించుట 4. రుచి కలిగించుట.

ఉపస్కరము సం. వి. అ. పుం. 1. గుణాధాయకద్రవ్యము, మఱొకదానికి గుణము కలిగించు ద్రవ్యము. 2. మఱొకదాని నలంకరించు వస్తువు (కటకకుండలాది). 3. మఱొకదానికి రుచి కలిగించు ద్రవ్యము, సంబారము. 4. (కుండ చీఁపురుమొదలగు) గృహోపకరణము. 5. వాక్యమందలి యధ్యాహారము. 6. వికారము, వికృతి, 7. సముదాయము. 8. హింస.

ఉపస్కారము సం. వి. అ. పుం.—ఉపస్కరణము.

ఉపస్కీర్ణము సం. విణ. (అ. ఆ. అ.) హింసింపఁబడినది.

ఉపస్కీర్ణి సం. వి. ఇ. స్త్రీ. హింస.

ఉపస్కృతము సం. విణ. (అ. ఆ. అ.) 1. నవీనగుణము కలుగునట్లు చేయఁబడినది. 2. అలంకరింపఁబడినది. 3. రుచి కలుగునట్లు చేయఁబడినది. 4. వికారము కలదిగాఁ జేయఁబడినది. 5. కూర్పఁబడినది. 6. అధ్యాహృతము, తెచ్చిపెట్టుకొన్నది (పదాది.)

ఉపస్కృతి సం. వి. ఇ. స్త్రీ. — ఉపస్కరణము.

ఉపస్తం(ష్టం)భకము సం. విణ. (అ. ఇకా. అ.) 1. ఆధారముగా నుండునది, ఊఁతయైనది. 2. తోడ్పడునది.

ఉపస్తం(ష్టం)భనము సం. వి. అ. న.—ఉపస్తంభము.

ఉపస్తం(ష్టం)భము సం. వి. అ. పుం. 1 అవలంబనము, ఊఁత. 2. స్థితి, ఉనికి. 3. తోడ్పాటు.

ఉపస్తరణము సం. వి. అ. న. 1. ఆస్తరణము, పఱచుట. 2. అన్నాదులు పెట్టుటకు అడుగున ఆధారముగా వేసిన ఆకుపాత్ర, మొ.

ఉపస్తరించు సం. స. క్రి. అభిఘరించు, (నేయి,మొ) కొంచెముగా వేయు.

గీ. పాత్రసంశుద్ధి కాజ్యం బుపస్తరించి యూర
కుండిరి...భీమ, 2. 185.

ఉపస్తుతి సం. వి. ఇ. స్త్రీ. స్తుతి.

ఉపస్త్రీ సం. వి. ఈ. స్త్రీ ఉంచుకొన్నస్త్రీ.

ఉపస్థపత్త్రము సం. వి. అ. పుం. అశ్వత్థవృక్షము, రావిచెట్టు.

ఉపస్థము సం. విశే. (అ. ఆ. అ.) దగ్గఱ నున్నది, దాపైనది. వి. అ. పుం. 1. ఒడి. 2. మధ్యము, నడిమిచోటు. పుం. న. 1. (స్త్రీపురుషుల) రహస్యావయవము. 2. గుదము. 3. స్థితి.

ఉపస్థాత సం. విశే. (ఋ. త్రి. ఋ.) 1. సేవించువాఁడు. 2. నమ్రుఁడు. 3. పరిచారకుఁడు. 4, చెప్పినకాలమునకు సరిగా వచ్చువాఁడు.

ఉపస్థాతవ్యుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. ఉపాసింపఁ దగినవాఁడు (సూర్యాది). 2. సేవింపఁ దగినవాఁడు (రాజాది.)

ఉపస్థానము సం. వి. అ. న. 1. దగ్గఱుట, దరిఁజేరుట. 2. (దేవతాదులను) ఉపాసించుట. 3. సేవ. 4. అనుసంధానము, స్మరణము. 5. వాసస్థానము. 6. ఉపాసనగృహము, దేవపూజాగృహము. 7. పొందుట.

ఉపస్థానీయుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. ఉపాసకుఁడు. 2. సేవించువాఁడు. 3. ఉపాసింపఁదగినవాఁడు (దేవతాది) 4. సేవింపఁ దగినవాఁడు (రాజాది) 5. దగ్గఱనుండఁ దగినవాఁడు (పోషకాది).

ఉపస్థాపకుఁడు సం. విశే. (అ. పికా. అ.) 1. దగ్గఱకుఁ దెచ్చువాఁడు; దగ్గఱ నుంచువాఁడు. 2. తలఁపించువాఁడు, స్మరింపఁజేయువాఁడు.

ఉపస్థాపనము సం. వి. అ. న. 1. దగ్గఱ నుంచుట. 2. సిద్ధముచేయుట, 3. తలఁపించుట, స్మరింపఁజేయుట

ఉపస్థాపనీయము సం. విశే. (అ. ఆ. అ.) 1. దగ్గఱ నుంపఁదగినది. 2. తలఁపింపఁ దగినది. 3. సిద్ధము చేయఁదగినది.

ఉపస్థాయకుఁడు సం. విశే. (అ. యికా. అ.) – ఉపస్థాయి.

ఉపస్థాయి సం. విశే. (న్. నీ. న్.) 1. దగ్గఱనిలుచువాఁడు. 2. ఉపాసించువాఁడు. 3. సేవించువాఁడు.

ఉపస్థితము సం. విశే. (అ. ఆ. అ.) 1. దగ్గఱనున్నది. 2. దగ్గరకు వచ్చినది. 3. పొందఁబడినది. 4. జ్ఞప్తికి వచ్చినది. 5. సేవింపఁబడినది. 6. ఉపాసింపఁబడినది (దేవతాది) 7. సంభవించినది, జరిగినది. వి. అ. న. 1. సమీపించుట. 2. సేవ. 3. తోఁచుట, తలఁపునకువచ్చుట.

ఉపస్థితి సం. వి. ఇ. స్త్రీ. 1. సమీపించుట. 2. దగ్గఱ నుండుట. 3. పొందుట. 4. జ్ఞప్తి. 5. సేవ. 6. (దేవతాదుల) ఉపాసన.

ఉపస్పర్శనము సం. వి. అ. న. ఉపస్పర్శము.

ఉపస్పర్శము సం. వి. అ. పుం. 1. స్పర్శము, తాఁకుట. 2. ఆచమనము. 3. స్నానము.

ఉపస్పర్శి సం. విశే. (న్. నీ. న్.) 1. స్పృశించువాఁడు, తాఁకువాఁడు. 2. ఆచమించువాఁడు 3. స్నానము చేయువాఁడు.

ఉపస్మృతి సం. వి. ఇ. స్త్రీ. జాబాలిమున్నగు ఋషులచే రచింపఁబడిన ధర్మశాస్త్ర విశేషము.

ఉపస్రవణము సం. వి. అ. న. 1. క్షరణము, కాఱుట. 2. క్షరణనివృత్తి, రక్తాది స్రావము ఆఁగుట.

ఉపస్వేదము సం. వి. అ. పుం. అగ్ని మొదలగువాని దాపున నుండుటవలనఁ గలిగినయూష్మము, ఉక్క; చెమట.

ఉపహంత సం. విశే. (ఋ. త్రి. ఋ.) 1. అడ్డుపెట్టువాఁడు. 3, చంపువాఁడు.

ఉపహతము సం. విశే. (అ. ఆ. అ.) 1. కొట్టఁబడినది. 2. పిడుగు మొదలగునుత్పాతములచే ఉపద్రవము నొందినది. 3. నాశము చేయఁబడినది. 4. దూషితమైనది, చెడినది. 5, నిందింపఁబడినది.

ఉపహతి సం. వి. ఇ. స్త్రీ. 1. దెబ్బ. 2. ఉపద్రవము. 3. నాశము. 4. అస్తగింత.

ఉపహరణము సం. వి. అ. న. దగ్గఱకుఁ దెచ్చుట. 2, పట్టుకొనుట. 3. కానుకలు ఇచ్చుట. 4. బలియిచ్చుట. 5. వడ్డించుట.

ఉపహవము సం. వి. అ. పుం. పిలుచుట, ఆహ్వానము.

ఉపహసించు నం. అ. క్రి. నవ్వు.

వ. నీ వెంతవాఁడ వఖిలభువనభవనాధీశ్వరుండ యుసపఁగమేశ్వరు దూషింప ననుచున్న గిరిజ పలుకులు విని కృతకమువికుమారుం డుపహసించుచు. కు. సం. 6. 863.

నం. క్రి. పరిహసించు,

ఉపహసితము సం. విశే. (అ. ఆ. అ.) పరిహసింపఁబడినది. ఎగతాళిచేయఁబడినది. వి. అ. న. ఎగతాళితోఁ గూడిననవ్వు.

ఉపహస్తిక నం వి. ఆ. స్త్రీ. అడపము, తాంబూలద్రవ్యము లుంచెడిసంచి.

ఉపహారము నం. వి. అ. పుం. 1. కానుకగా నిచ్చుద్రవ్యము (దేవతలకును రాజాదులకును ఇచ్చుబలి, ధనము, మొ.) 2. సత్కారము, పూజ.

ఉపహారి నం. విశే. (న్. నీ. న్.) 1. ఉపహార మిచ్చువాఁడు. 2. తెచ్చువాఁడు,

శ్లో. అహో పరిభవోపహారిణో వినిపాతాః. మాళవి. 5. 146 పొ.

ఉపహాసకుఁడు నం. విశే. (అ. నితా. అ.) 1. పరిహసించువాఁడు. 2. హాస్యము చెప్పువాఁడు.

ఉపహాసము నం. వి. అ. పుం. నిందాసూచక మగు హాస్యము; పరియాచకము.

ఉపహాస్యము నం. విశే. (అ. ఆ. అ) నవ్వఁదగినది, పరిహసింపఁ దగినది.

ఉపహితము నం. విశే. (అ. ఆ. అ.) 1. ఉంపఁబడినది. 2. కూడుకొన్నది,

ఉపహూతము నం. విశే. (అ. ఆ. అ.) పిలువఁబడినది

ఉపహూతి నం. వి. ఇ. స్త్రీ. పిలుపు, ఆహ్వానము.

ఉపహృతము నం. విశే. (అ. ఆ. అ.) 1. ఇయ్యఁబడినది: కానుక యిడఁబడినది. 2. యజ్ఞపశువుగా నీయఁబడినది. 3. వడ్డింపఁబడినది.

ఉపహ్వరము నం. వి. అ. న. ఏకాంతము, నిర్జనప్రదేశము. 2. సమీపము.

ఉపహ్వానము నం. వి. అ. న. 1. పిలుపు, ఆహ్వానము. 2. మంత్రము నుచ్చరించి (దేవతాదులను) పిలుచుట.

ఉపాంగము నం. వి. అ. న. 1. సుతి వేసెడితిత్తి. 2. అంగమునకు అంగముగా నుపయోగించు నంతర్భాగము.

శ్లో. ... సాంగోపాంగైరిహోదితాః. అమరము. 2. 1.

3. (వేదాంగసదృశమైన) మీమాంసాది. (అవి- మీమాంస, న్యాయశాస్త్రము, పురాణము, ధర్మశాస్త్రము అని నాలుగు.) తిలకము, బొట్టు. (వాచ.)

ఉపాంజనము నం. వి. అ. న. అలుకుట; సున్నము మొదలగువానిని పూయుట.

ఉపాంతము నం. విశే. (అ. ఆ. అ.) 1. అంతమునకు సమీపమం దున్నది. 2. సమీపమం దున్నది. వి. అ. పుం. 1. ప్రాంతము, సమీపము. 2. కొన. (ఉదా: నయనోపాంతము.)

ఉపాంతికము నం. విశే. (అ. ఆ. అ.) అత్యంతసమీపమున నున్నది. వి. అ. న. అతిసమీపము.

ఉపాంతిమము నం. విశే. (అ. ఆ. అ.) కడపటిదానికిఁ బూర్వపుది.

ఉపాంత్యము నం. విశే. (అ. ఆ. అ.) 1. కడపటిదానికి మునుపటిది. 2. ప్రాంతమందున్నది.

ఉపాంశుక్రీడితుఁడు నం. విశే. (అ. ఆ. అ.) రాజునకు రహస్యక్రీడలయందుసంగడికాఁడు.

ఉపాంశువు నం. అవ్య. ఏకాంతము, విజనప్రదేశము.

క. శీలముఁ బట్టియు గుంజాహాల లుపాంశువ
భుజించునధముల బైటం,జాలఁడు వైవన్
విప్రస్ఖాలిత్యము బైట వేసి కనుగిలుపు
సభన్. ఆము. 4. 47. (ఉపాంశువన్ :- రహస్యముగా అనిభావము.) వి. ఉ. పుం. పైకి వినఁబడకుండఁగాజపించు జపము. (జపము 'మానసికము, ఉపాంశువు, వాచికము' అని ఉత్తమమధ్యమాధమ భేదములచేత త్రివిధము.)

ఉపాకరణము నం. వి. అ. న. 1. = ఉపాకర్మము. 2. యజ్ఞపశువును విధ్యుక్తముగాఁ జంపుట.

ఉపాకర్మము నం. వి. న్. న. సంస్కారపూర్వకమగునధ్యయనారంభము, ఉపాకరణము.

ఉపాకృతము సం. విశే. (అ. ఆ. అ.) ఉపద్రుతము, ఉపద్రవమునొందినది. వి. అ. పుం. 1. యజ్ఞమందు చంపుటకై సంస్కారము చేయఁబడిన పశువు. 2. ఉపద్రవము. న. 1. యజ్ఞపశు సంస్కారము. 2. ఉపాకర్మము.

ఉపాకృతి సం. విశే. (న్. నీ. న్.) ఉపాకర్మము చేసికొన్నవాఁడు. వి. ఇ. స్త్రీ. ఉపాకర్మము.

ఉపాఖ్య సం. వి. ఆ. స్త్రీ. 1. నిర్వచించుట, వర్ణించుట. 2. ఉపనామము.

ఉపాఖ్యము సం. విశే. (అ. ఆ. అ.) ప్రత్యక్షమగునది (సూ. ద్వితీయేచానుపాఖ్యే. కౌముది).

ఉపాఖ్యానకము సం. – ఉపాఖ్యానము.

ఉపాఖ్యానము సం. వి. అ. న. 1. ప్రధానకథలో వచ్చెడి యవాంతరకథ. (ఉదా: నలోపాఖ్యానము.) 2. పూర్వవృత్తాంతమును జెప్పుట. 3. చెప్పుట.

ఉపాగతము సం. విశే. (అ. ఆ. అ.) 1. సమీపించినది. 2. జరిగినది, సంభవించినది. 3. ఒప్పుకొనఁబడినది, అభ్యుపగతము.

ఉపాగమము సం. వి. అ. పుం. 1. దగ్గఱకు వచ్చుట. 2. జరుగుట, సంభవించుట. 3. అంగీకారము.

ఉపాగ్రము సం. వి. అ. న. చిట్టచివరకు దగ్గఱగానుండుభాగము.

ఉపాగ్రహణము సం. వి. అ. న. సంస్కారపూర్వకముగా వేదమును గ్రహించుట.

ఉపాత్తము సం. విశే. (అ. ఆ. అ.) 1. పొందఁబడినది. 2. సంపాదితము. 3. గ్రహింపఁబడినది. 4. ఆరంభింపఁబడినది. (ఉదా: ఉపాత్తయజ్ఞము) వి. అ. పుం. మదముడిగిన యేనుఁగు (ఉపాత్తో మదవర్జితః. హలా. ని.)

ఉపాత్యయము సం. వి. అ. పుం. 1. శాస్త్రలోకాచారముల నతిక్రమించుట. 2 నాశము.

ఉపాదానకారణము సం. వి. అ. న. సమవాయికారణము. (కుండకు మన్ను ఉపాదానకారణము.)

ఉపాదానము సం. వి. అ. న. 1. గ్రహించుట, స్వీకరించుట. 2. పొందుట. 3. ప్రతిగ్రహించుట, పుచ్చుకొనుట. 4. ప్రత్యాహారము, ఇంద్రియములను విషయములనుండి మరల్చుట. 5. కారణవిశేషము (ఘటమునకు మృత్తు ఉపాదానము) 6. భిక్షము, ఆయవారము.
సీ. తలమీఁద మంత్రాక్షతము లుంచి కలశాఁపుటిండ్ల నుపాదాన మెత్తి తెచ్చి. హంస. 2. 15.

ఉపాదానలక్షణ సం. వి. ఆ. స్త్రీ.—అజహత్స్వార్థ.

ఉపాదేయము సం. విశే. (అ. ఆ. అ.) 1. గ్రహింపఁదగినది. 2. పొందఁదగినది. 3. సంపాదింపఁదగినది. 4. ఉపాదానకారణజన్య మగుకార్యము (మట్టి ఉపాదానము, కుండ ఉపాదేయము.) 5. ఉత్తమము.

ఉపాధానము సం. వి. అ. న. 1. ఉంచుట. 2. ధరించుట. 3. ఆరోపించుట. 4. కప్పుట.

ఉపాధి సం. విశే. ఇ. పుం. కుటుంబవ్యాపృతుఁడు, కుటుంబమున మిక్కిలిఆసక్తిగలవాఁడు. వి. ఇ. పుం. 1. కపటము, మోసము. 2. స్ఫటికమునెఱ్ఱగాఁ జేయుజపాకుసుమమువలె తనసామీప్యాదులవలన మఱియొకదానియందు తనధర్మమును ఆరోపించుటకు సాధన మగుపదార్థము. 3. (ఉపలక్షణరూపమగు) విశేషణము. (ఇది – జాతి, గుణము, క్రియ, సంజ్ఞ – అని నాలుగు విధములు.) 4. ఉపనామము(భట్టాచార్యమిశ్ర పండితాది.) 5. ధర్మచింత, ధర్మవిషయ మైన యాలోచన. 6. (తర్క.) వ్యభిచారమును స్ఫురింపఁజేయు పదార్థభేదము. (సాధ్యవ్యాపకమును సాధనావ్యాపకమును అయినదిఉపాధి. ('వహ్నిగలది గనుక పర్వతము ధూమవంతము' అనుచో వహ్నిమత్త్వమనెడు హేతువునకు ఆర్ద్రేంధనము ఉపాధియగును.) 7. జాడ, గురుతు

ఉపాధికము సం. విశే. (అ. ఆ. అ. – ఉప + అధికము.) పైపెచ్చయినది, మీఁదుమిక్కిలియైనది.

ఉపాధ్యాయ సం. వి. ఆ. స్త్రీ. ఉపాధ్యాయురాలు, చదువుచెప్పు ఆఁడుది.

ఉపాధ్యాయాని సం. వి. ఈ. స్త్రీ. ఉపాధ్యాయుని పెండ్లాము.

ఉపాధ్యాయి సం. వి. ఈ. స్త్రీ 1. ఉపాధ్యాయురాలు, చదువుచెప్పు ఆఁడుది. 2. ఉపాధ్యాయుని పెండ్లాము.

ఉపాధ్యాయుఁడు సం. వి. అ. పుం. చదువు చెప్పువాఁడు, గురువు. 2. వేదమం దొగభాగమునో వేదాంగమునో వేతనము పుచ్చుకొని చెప్పువాఁడు (ఇతఁడు ఆచార్యునికంటె తక్కువవాఁడు.)

ఉపానసము సం. వి. అ. న. మన్ను మున్నగువానితో చేసిన బండి (వాచ).

ఉపానహము సం వి. హ. పుం. చర్మపాదుక, చెప్పు.

ఉపాయనము సం. వి. అ. న. 1. ప్రాప్తి, పొందుట. 2. (గుర్వాదుల) సమీపమునకుఁ బోవుట. 3. కానుక.

ఉపాయము సం. వి. అ. పుం 1. సాధనము (స్వర్గమునకు యాగము ఘటమునకు దండమును ఉపాయములు.). 2. వెరవు; పన్నుగడ. 3. (రాజు శత్రువుల జయించుటకై ప్రయోగించు) సామాది (ఇవి నాలుగు 'సామము, దానము, భేదము, దండము' వీనితో 'ఉపేక్ష' చేర్చి 'అయిదు ఉపాయములు' అని శుక్రుఁడు. 'మాయ, ఉపేక్ష, ఇంద్రజాలము' అను మూఁటి చేర్చి సప్తోపాయము లని కొందఱు)

ఉపాయయోగము సం. వి. అ. పుం. ఉపాయమును ప్రయోగించుట.

ఉపాయాతము సం. విణ. (అ. అ. అ.) సమీపించినది. వి. అ. న. రాక.

ఉపాయి సం. విణ. (న్. నీ. న్.) 1. సమీపించువాఁడు. 2. ఉపాయము గలవాఁడు.

ఉపారంభము సం. వి. అ. పుం. ప్రారంభము.

ఉపారతము సం. విణ. (అ. అ. అ.) 1. మరలినది. 2. విరమించినది.

ఉపారతి సం. వి. ఇ. స్త్రీ. 1. మానుట, చాలించుట. 2. మరలుట.

ఉపారము¹ వి. (సం. ఉపహారః.) కానుక.

సీ. కానుక కానిక కప్పము మూడిద యులుపా
యుపారంబు మలుప యనఁగఁ,బను నుపా
యన సంజ్ఞ...ఆం. భా. 2. 198.

ఉపారము² వి. మల్లబంధవిశేషము.

వ. పణంబును కరాతుమ ఉపారంబును చొంగ
ణయు...మల్లువు. 3. 69.

ఉపారూఢము సం. విణ. (అ. అ. అ.) 1. పెరిఁగినది. 2. బయలుదేఱినది, ప్రాదుర్భూతము (ఉదా: ఉపారూఢయౌవనుఁడు.)

ఉపార్జకుఁడు సం. విణ. (అ. ర్జికా. అ.) గడించువాఁడు, ఆర్జించువాఁడు.

ఉపార్జన సం. వి. ఆ. స్త్రీ. – ఉపార్జనము.

ఉపార్జనము సం. వి. అ న. గడన, సంపాదనము.

ఉపార్జనీయము సం. విణ. (అ. అ. అ.) సంపాదింపఁదగినది.

ఉపార్జించు సం. స. క్రి. సంపాదించు.

సీ. తపమున నగణితద్రవ్యముపార్జించి భూరి
ధనంబు విప్రులకుఁ బెట్టి. మార్క. 8. 52.

ఉపార్జితము సం. విణ. (అ. అ. అ.) గడింపఁబడినది.

ఉపార్జితవ్యము సం. – ఉపార్జనీయము.

ఉపార్జ్యము సం. – ఉపార్జనీయము.

ఉపాలంభనము సం. వి. అ. న. – ఉపాలంభము.

ఉపాలంభము సం. వి. అ. పుం. 1. దెప్పుట. 2. నిందించుట.

ఉపాలంభించు సం. స. క్రి. నిందించు.

వ. అని యుపాలంభించి యారంభోరువు కరాంభోరుహంబులు మొగిడ్చి మహాపరాధంబుఁ జేసితి నని యతండు మన్మనోనాథువంశనాథుండు వంద్యుండు గాని నింద్యుండు కాఁడని...పి. శకుం. 3. 185.

వ. అని యీలాగునఁ బౌరవిలాసవతీజనంబులు తమ్ము నుపాలంభింప నక్కుంభినీసురుండు కోపించి. హరిశ్చ. 4. 191 ('ఉపలంభింప' అని అపముద్రితము.)

ఉపాలబ్ధము సం. విణ. (అ. అ. అ.) 1. దెప్పఁబడినది. 2. నిందింపఁబడినది.

ఉపాలభ్యము సం. విణ. (అ. అ. అ.) 1. చెప్పఁదగినది. 2. నిందింపఁదగినది.

ఉపావర్తన సం. వి. ఆ. స్త్రీ. – ఉపావర్తనము.

ఉపావర్తనము సం. వి. అ. న. 1. మరలివచ్చుట. 2. నేలపైని పొరలాడుట. 3. సమీపించుట.

ఉపావృత్తము సం. విణ. (అ. అ. అ.) 1. మరలివచ్చినది. 2. ఉడిగినది. 3. శ్రమము వాయుటకై పలుమాఱు నేలఁ బొర్లాడినది (గుఱ్ఱము.)

ఉపాశ్రయము సం. వి. అ. పుం. 1. ప్రాపు, ఆశ్రయము 2. ఊఁత. 3. ఆస్పదము, స్థానము.

ఉపాశ్రయించు సం. స. క్రి. ఆశ్రయించు, సేవించు.

ఉ. ... గిరిప్రభుకన్య నుపాశ్రయించెదన్. సమీరం. 1. 4.

ఉపాశ్రయుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. ఆశ్రయించువాఁడు. 2. ఆశ్రయ మగువాఁడు.

ఉపాశ్రితుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. ఆశ్రయింపఁబడినవాఁడు. 2. ఆశ్రయించువాఁడు.

ఉపాస సం. – ఉపాసన.

ఉపాసంగము సం. వి. అ. పుం. అమ్ములపొది.

ఉపాసకుఁడు సం. విణ. (అ. సికా. అ.) 1. సేవించువాఁడు. 2. దేవతోపాసన చేయువాఁడు. వి. అ. పుం. సేవకుఁడు.

ఉపాసన సం. వి. ఆ. స్త్రీ. 1. సేవ. 2. పూజనము. 3. చింతన. మననము.

ఉపాసనము సం. వి. అ. న. 1. ఉపాసన. 2. శరాభ్యాసము. 3. చిన్నపీఁట.

ఉపాసనీయము సం. – ఉపాస్యము.

ఉపాసము వి. (సం. ఉపవాసః.) ఉపవాసము, పస్తు.

క. దిన మొక్కొక్కటి యెక్కఁగ, వనజాతుం
డుపవసించి వత్సర మెల్లం, బనఁగా నొక్కొ
క యేఁ డెక్క నుపాసం బుడిగి యశనకర్మ
ము నడుపున్. ఉ. హరి. 2. 163.

('ఒక్కొకయది యొక్క నుపాసం బుండి' అని శ. ర. పా.)

ఉపాసాదితము సం. విణ. (అ. ఆ. అ.) పొందఁబడినది. వి. అ. న. పొందుట.

ఉపాసించు సం. స. క్రి. సేవించు, కొలుచు.

క. హరిదత్తాత్రేయుం డన, ధరణి నవతరించి
యోగతత్పరుఁడును నిర్జరమునిసేవితుఁ
డును నై, పరఁగుచు మన్నాఁ డతని నుపా
సింపు నృపా. మార్క. 2. 215.

ఉపాసిత సం. విణ. (ఋ. త్రీ. ఋ.) ఉపాసించువాఁడు.

ఉపాసితము సం. విణ. (అ. ఆ. అ.) 1, పూజింపఁబడినది. 2. సేవింపఁబడినది. 3. మననముచేయఁబడినది.

ఉపాసితవ్యము సం. – ఉపాస్యము.

ఉపాసీనుఁడు సం. విణ. (అ. ఆ. అ.) సమీపమందుఁ గూర్చున్నవాఁడు.

ఉపాస్తి సం. వి. ఇ. స్త్రీ. – ఉపాసన.

ఉపాస్త్రము సం. వి. అ. న. అప్రధానాస్త్రము, చిన్నయస్త్రము,

ఉపాస్యము సం. విణ. (అ. ఆ. అ.) – ఉపాసింపఁ దగినది–1. సేవింపఁ దగినది. 2. పూజింపఁ దగినది. 3. మననముచేయఁ దగినది.

ఉపాహారము సం. వి. అ. పుం. చిఱుతిండి (పండ్లు, పిండివంట, మొ.)

ఉపాహితము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఉంపఁబడినది. 2. ధరింపఁ బడినది. 3. జనితము, కలిగింపఁ బడినది.

శ్లో: కపోలకాన్తైః కరిణాం మదారుణై, రుపా
హితశ్యామరుచశ్చ చందనాః. సం. కిరా.
8. 12.

4. ఆరోపింపఁ బడినది, మోపఁబడినది (నింద, మొ.) 5. సంయోజితము, కూర్పఁబడినది. వి. అ. పుం. ఉల్కాపాతము మొదలుగాఁగల అగ్న్యుత్పాతము.

ఉపాహృతము సం. విణ. (అ. ఆ. అ.) 1. గ్రహింపఁబడినది, పట్టుకొనఁబడినది. 2. తేఁబడినది. 3. ఇయ్యఁబడినది.

ఉపేంద్రవజ్ర సం. వి. ఆ. స్త్రీ. ప్రతిపాదమునకు పదునొకండక్షరములు గలవృత్తభేదము.

ఉపేంద్రుఁడు సం. వి. అ. పుం.–ఇంద్రుని తమ్ముఁడు– 1. విష్ణువు (ఇతఁడు కశ్యపునకు అదితియందు వామనుఁడై పుట్టెను.) 2. కృష్ణుఁడు.

ఉపేక్ష సం. వి. ఆ. స్త్రీ. 1. అశ్రద్ధ. 2. ఉదాసీనత్వము, తగులు లేకుండుట. 3. (యోగ) భావనాభేదము (ఇది చిత్తప్రసాదనమునకు అగుభావనాచతుష్టయములో నొకటి–'మైత్రి, కరుణ, ముదిత, ఉపేక్ష'అని భావనలు నాలుగు;) 4. రాజుల సప్తవిధోపాయములలో నొకటి.

ఉపేక్షకుఁడు సం. విణ. (అ. క్షికా. అ.) అశ్రద్ధ చేయువాఁడు. 2. ఉదాసీనుఁడు.

ఉపేక్షణము సం. వి. అ. న.–ఉపేక్ష.

ఉపేక్షణీయము సం. విశే. (అ. ఆ. అ.) ఉపేక్షింపఁదగినది.

ఉపేక్షించు సం. స. క్రి. 1. అశ్రద్ధచేయు, ఒప్పరికించు.

సీ. తమతమధర్మము ల్దప్పి దుర్మార్గులై దురి
తంబు లొనరించునరుల ధార, ణీశుండు
దండింప కెడ నుపేక్షించినఁ బోలియు నిష్టా
పూర్తపుణ్యఫలము, లతనికి ... మార్క.
3. 150,

2. విడుచు.

క. వాయుసుతుఁ బనిచి నేఁ డటు, నేయుంపక
తక్క లేనిఁ జెప్పెద విను మేఁ, బ్రాయోపవేశ
మున నీ, కాయ ముపేక్షింతుఁ జుమ్ము కౌరవ
నాథా. భార, సౌ. 2. 33.

ఉపేక్షితవ్యము సం. - ఉపేక్షణీయము.

ఉపేక్షితుఁడు సం. విశే. (అ ఆ. అ.) ఉపేక్షింపఁబడినవాఁడు.

ఉపేత సం. విశే. (ఋ. త్రీ. ఋ.) 1. ఉపాయములు పన్నువాఁడు 2. సమీపించువాఁడు.

ఉపేతము సం. విశే. (అ. ఆ. అ) 1. పొందఁబడినది. 2. పొందినది. 3. సమీపగతము. 4. కూడుకొన్నది.

ఉపేతి సం. వి. ఇ. స్త్రీ. 1. రాక. 2. దగ్గఱకు వచ్చుట.

ఉపేయము సం. విశే. (అ. ఆ. అ.) 1, ఉపాయముచే సాధ్యమైనది 2. పొందఁ దగినది. 3. సమీపింపఁ దగినది.

ఉపోఢము సం. విశే. (అ. ఆ అ.) 1. వహింపఁబడినది. 2. ప్రోగుచేయఁబడినది. 3. దగ్గఱకుఁ దేఁబడినది. 4. పన్నఁబడినది (సేన.) 5. వివాహితము, పెండ్లియైనది. వి. అ. న. వ్యూహము, పన్నఁబడినసేన.

ఉపోతి సం. వి. ఈ. స్త్రీ. ఉపోదక, దుంపబచ్చలి, మట్టుబచ్చలి (వృ.వి.).

ఉపోత్తమము సం. విశే. (అ. ఆ. అ.) రెంటికెక్కువైనవానిలో కడపటిదానికి పూర్వపుది (అక్షరము, మొ. ఉదా: కలికి. ఇందు 'లి' ఉపోత్తమము. చూ. ఉత్తమము.)

ఉపోదక సం. వి. ఆ. స్త్రీ. దుంపబచ్చలి, మట్టుబచ్చలి (వృ. వి.).

ఉపోదకి సం. వి. ఈ. స్త్రీ. — ఉపోదక (వాచ).

ఉపోదిక సం. — ఉపోదక (వాచ).

ఉపోదీక సం. — ఉపోదక (వాచ).

ఉపోద్ఘాతము సం. వి. అ. పుం.—చెప్పఁబోవు విషయము నెఱుఁగఁజేయునది—1. పీఠిక, అవతారిక. 2. (తర్క) ఒకానొక సంగతి.

శ్లో. చింతాం ప్రకృతసిద్ధ్యర్థాముపోద్ఘాతం వి
దుర్బుధాః. (సంగతులు ఆఱు:— శ్లో. సప్ర
సంగ ఉపోద్ఘాతః హేతుతా వసరస్తథా,
నిర్వాహకైకకార్యైక్యే షోఢా సంగతి
రిష్యతే)

3. ప్రారంభము.

ఉపోద్బలకము సం. విశే. (అ. లికా. అ.) బలపఱుచునది, ధ్రువపఱుచునది.

ఉపోద్బలనము సం. వి. అ. న. బలపఱుచుట, ధ్రువపఱుచుట.

ఉపోషణము సం. వి. అ. న. ఉపవాసము, పస్తు.

ఉపోషితము సం. వి. అ న. ఉపవాసము, పస్తు.

ఉపోషితుఁడు సం. విశే. (అ. ఆ. అ.) ఉపవసించినవాఁడు, పస్తున్నవాఁడు.

ఉపోష్యము సం. విశే. (అ. ఆ. అ) పస్తుండఁ దగినది (తిథ్యాది.)

శ్లో. త్రిసంధ్య వ్యాపినీ యా తు సైవోపోష్యా
సదా తిథిః (కాలమాధవము).

ఉప్తకృష్టము సం. విశే. (అ. ఆ. అ.) విత్తినపిదప దున్నఁబడినది

ఉప్తము సం. విశే. (అ. ఆ. అ.) 1. విత్తఁబడినది (ధాన్యాది) 2. ధాన్యములు విత్తఁబడినది (నేల) 3. గొఱిగింపఁబడినది.

ఉప్తి సం వి. ఇ. స్త్రీ. విత్తుట, వెద.

ఉప్త్రిమము సం. విశే. (అ. ఆ. అ.) విత్తుటవలనఁ బుట్టినది, చల్లుటవలన బయలుదేఱినది.

ఉప్ప విశే. √ఉప్పు^{2} (కర్మధారయమున దీనికి 'ని' గాగమము వికల్పము. ఉదా: ఉప్పనీరు, ఉప్పనినీరు.) లవణరసము గలది, ఉప్పనిది (శ్రౌ. చి. ని.) ఉదా: నీళ్లు మిక్కలి ఉప్పగా మున్నవి.

ఉప్పఁబడు అ. క్రి. (√ఉప్పు¹) ఉప్పనగు.
ఉదా: నీరు ఉప్పఁబడినది.

ఉప్పత వి. ఓర్వలేనితనముచే పరులసంపత్తు మున్నగు వానినిగూర్చి యెక్కువగా చెప్పుట (అట్లు స్తుతింపఁబడినవానికి కీడు మూఁడు నని ప్రసిద్ధి.) 'అవ్వ, ఒట్టు' అని ఆం. భా. 1. 115.
జ: ఉప్పతించు.

ఉప్పతించు స. క్రి. (√ఉప్పత)-ఓర్వలేనితనముచే పరులగుణములను-శ్లాఘించు.

ఉప్పతిల్లు(లు) అ. క్రి. (సం. ఉత్పత్. ప్రా. ఉప్పత.)
1. కలుగు, పుట్టు; సంభవించు, తటస్థించు.
చ. గుణమున లస్తకంబునను గోటియుగంబునఁ గేలఁ దా భీషణముగ నుప్పతిల్లి రభసంబుగ రేఁగినమార్కొఁ దీవ్రమార్గణనికరంబు లొక్కట నరాతిబలంబులఁ గప్పి... భా. విరా. 5. 20.
క. ఎప్పుడు గర్భగతుండగు నప్పుడ యాదేహినాశ మందుట సిద్ధం, బొప్పఁగ విధివశగతి నగు, నుప్పతిలుట చచ్చుటయు మహోత్పల గంధీ. బ్రహ్మో. 4. 49.
గీ. ఓడి గంధర్వు లూఁగనిఁబాడి చ్చెలకుఁ జెలు లుప్పతిలె...ఉ. రా. 1. 285.
2. అతిశయించు, ఉప్పొంగు
చ. వరనవరత్ననిర్మిత సువర్ణమనోజ్ఞవిమాన పంక్తులన్, హరిహరపద్మసంభవసురాధిప ముఖ్యులు సన్మునీంద్రులున్, వరుసగ నంబరస్థలమున న్వసియించిరి తత్స్వయంవరస్ఫురణము గన్గొనంగ మదిఁ బుట్టినవేడుక లుప్పతిల్లఁగాన్. ఇందు. 5. 67.
సీ. ...పొంగె నుప్పతిలె నుప్పొంగె ననఁగ, నుబ్బనమటకు నర్థమై యొప్పుచుండు. ఆం. భా. 3. 94.
3. నిండు.
ఉ. అర్వుల నట్టహాసముల నబ్జభవాండము లుప్పతిల్ల ...దశా. 9. 158.

ఉప్పన వి. (√ఉప్ప) షడ్రసములలో నొకటి.
సీ. లవణ ముప్పుప్పన యనఁ జెలంగు...ఆం. భా. 1. 104.

ఉప్పనఁబట్టెలు-ఉప్పఁబట్టెలు వి. బ. (√ఉప్పన) బాలక్రీడావిశేషము.
ఉ. కప్పము వేర నేఁడు నొడికారితనంబున మోసపుచ్చఁగా, నుప్పులు దెత్తురే సమరయోగ్య తలంబున వైరికోటితో, నుప్పనఁబట్టెలాడునెడ నుప్పులు దెత్తురు గాక యాదవుల్. ఉ. హరి. 4. 155.
సీ. చిడుగు డువ్వలపోటి చెండు గట్టనకోది యల్లి యుప్పనఁబట్టెలప్పళాలు. గీ....ఆడుఁ, దిన్నఁడభినవబాల్యసంపన్నుఁ డనుచు. కాళ. 3. 38.

ఉప్పయనము వి. (క. ఉప్పయణ.) ప్రయాణ మాఁపుట, బస చేయుట.
క. అప్పాలఁతికురులు శివుమన, సొప్పరిఁదనుఁ దగులఁబెట్టునురు లన నెఱులై, కప్పారి కొదమ తుమ్మెద, లుప్పయనము సేసినట్టి యొఱపున నొప్పున్. కు. సం. 3. 318. (ఇంకను విచార్యము. ప్రయోగాంతరము లేదు.)

ఉప్పర వి. చెఱువులు మొదలైనవి త్రవ్వియు గోడలు మున్నగునవి పెట్టియు జీవించెడుజాతి.
ఉదా: ఉప్పరవాఁడు, ఉప్పరది.
జ: ఉప్పరి¹.

ఉప్పరగుడి వి. (క, ఉప్పరిగుడి-ఉప్పర+కుడి= ఎత్తైనపతాక.) ఎత్తయినపతాక. పండితా. మహి. 295 పొ. (చూ. ఉప్పరవట్టము.)

ఉప్పరము వి. (సం. ఉపరి. క. ఉప్పర.) 1. మీఁదు, ఊర్ధ్వభాగము.
వ. పాఱమ్ములు లొమ్ముకెలంకులం గాఁడఁ గాంద్రుకాంద్రు మని రొప్పి నొప్పి కుప్పరంబుగా వియత్తలంబునకు విల్లెత్తుపొడు వెగసి. మనుచ. 4. 87.
2. ఆకాశము.
మ. ...రంజక మైయుప్పర మంటుచప్పరమున న్సౌవర్ణడోలావిలోలకుఁడై నిల్చిన...శుక. 3. 605. ఆం. భా. 1. 69
విశే. ఉన్నతము, ఎత్తయినది.
వ. గృహారామావనికి రామామణిం దోడ్కొని చని చలువచప్పరంబున నప్పరంధ్రు లుప్ప

రంబై నకప్పురంపుఁదిప్ప నప్పు డొప్పులకుప్ప సుంచి. రా. వి. 4. 26.

సీ. గమకించు చమరివాలము లోనఁ గీలించి యుప్పరంబుగ నొంగొప్పు దిద్ది. వై జ. 4. 30.

చూ: ఉప్పరిగుడి, ఉప్పరముదాఁటు, ఉప్పర మెగయు, ఉప్పర మెత్తు, ఉప్పరవట్టము. ఉప్పర వీది, ఉప్పరించు.

ఉప్పరముదాఁటు అ. క్రి. (√ఉప్పరము) మీఁదికి దాఁటు; దాఁటు.

సీ. అంటినఁ గందునో యనుమేనినునుఁగాంతి యురుగెలంకులకు నుప్పరముదాఁటు. విక్ర. 8. 101. (ఇట 'వ్యాపించు' అని భావము.)

ఉప్పరమెగయు, ఉప్పరములునెగయు, ఉప్పరములెగయు అ. క్రి (√ఉప్పరము) పైకెగయు; ఎగయు; అతిశయించు.

గీ. ...కంపితధరాధరాధిత్యకా ఝరీత,రంగ ఘటలెల్లెడల నుప్పరంబులెగసి, పడితడిపి... రామా. 6. 88.

వ. దచ్చికాళ్ల మెకంబుల నిఱికించి కఱచుక యుప్పరంబున కుప్పరంబెగసి మలల సెలయేర్ల పులినతలంబుల నజ్జుగానజ్జుగాఁ జెండు గండభేరుండ కాండంబులును .... ప్రబంధ. 186.

క. మగపిండు మగువపిండుం,దెగ తేర్పడి చల్లులాడ దివి కుప్పరముల్, నెగసిపడువారి ధారల, నగుదెంచె నమేఘవృష్టి యంచలు చెదరన్. కకు. 3. 86.

క. అప్పలుకుల కలుకలు మది,నుప్పర మెగయంగ వినఁగ ఉ. హరి. 5. 220.

ఉప్పరమెత్తు స. క్రి (√ఉప్పరము) మీఁదికెత్తు.

ఉ. ...దోమతెర లుప్పరమెత్తిరి. ...ఆము. 5. 104.

ఉప్పరవట్టము వి. (√ఉప్పరము) పురాలంకార విశేషము.

ద్వి. మకుటతోరణములు మార్గపార్శ్వముల, నుప్పరవట్టంబు లొగిఁ గల్వడమ్ము,లుప్పర గుళ్లు మహోతపతాక,ములు...ఆతపత్ర, ములు నలంకారించి. పండితా మహి. 295 పా.

ఉప్పరవీది వి. (ఉప్పరము+వీది) ఆకాశవీథి.

మ. ...కని తేరుప్పరవీదిఁ దోలుకొని...భార. భీష్మ. 2. 90. విరా. 3. 176, 5. 98.

వ. ఉప్పరవీదికి దెప్పరంబుగా నెగసి సతురంగులై నరాహుతులు సమయఁ గుప్పించి యుఱుకుచు...భా. రా. యు. 1949.

ఉప్పరి¹ వి. (√ఉప్పరం) ఉప్పరవాఁడు.

గీ....పరఁగుఁ గుడ్యాదికారి యుప్పరియనంగ ఆం. భా. 2. 285. ప్రభు 3. 82పా. 1పం.

ఉప్పరి² విశే. (ఉప్పు¹+అరి.) కాలినది, తప్తము.

క. వనరాను లేదు నుప్పరి,పెనమునసీరులును బోలెఁ జెల్లున నుడిగెన్. కు. సం. 6. 812.

సీ. కలయంగ ధారణీతల మగ్నితప్తమై యుప్పరి పెనమట్టు లుచ్చియుండఁ, గులపర్వతంబులు కొలిమిలోఁ గ్రాఁగినయినుపముద్దలక్రియ నెసఁగియుండ. విజయసేనము. కు. సం, వ్యాఖ్య. అనుబంధము. 11 పా. (ఇంకను విచార్యము.)

ఉప్పరించు స. క్రి.—ఉప్పళించు². (√ఉప్పరము — క. ఉప్పరిసు.) పైకి ఎత్తు. (మల్లయుద్ధక్రియా విశేషము.)

వ. మడమల మెడ మలంచియు నలంచియుఁ బిక్కల మొక్కలంబునఁ జప్పరించియు నుప్పరించియు...ఉ. హరి. 6, 108.

ఉప్పరిగ వి. (సం. ఉపకారికా. ప్రా. ఉవఆరిఆ. క. ఉప్పరిగె. త. ఉప్పరికై.) సౌధము, మేడ.

ఉ. అప్పరిగొప్పయుప్పరిగలందు వసించెడిముగ్ధ కాంతులు...దశా. 1.84. అం. సం. స్థా. 31.

ఉప్పలము–ఉప్పళము. వి. (√ఉప్పు¹.) ఉప్పుపండు పొలము.

వ. జెరసినయుప్పలములఉప్పుయమ్మినవహిండి వలన ఆషాఢ బ 13 గురువారము మొదలుగా మాడ రెండు వీసాలు హావిబలియచ్చుటనలకుం...ఇచ్చితిమి...దశా. 8 సం. 635.

గీ. ...లవణాకరంబు, వెలయు నుప్పల మనఁగను వేదవేద్య. ఆం. భా. 2. 9.

ఉప్పలవాయి వి. దే? అంగుష్ఠమునకును తర్జనికిని మధ్యభాగము బొటనవ్రేలికిని చూపుడువ్రేలికిని నడుమ నుండుచోటు.

గీ. అంగుళాగ్రముల్ సిటికెనలందు మొదలు,
లనఘ దేవర్షితీర్థము లనఁగఁ బరఁగు, వ
రుస వలకేలియుప్పలవాయిపైతృకంపుఁ
దీర్థంబు తర్పణకార్యమునకు. భార. అను.
4. 113.

ఉ. చెప్పిన వెట్టిబోయ వలచే యటు నొవ్వుడు
నందుఁ గన్నులన్, నిప్పులు రాలుచున్న
మహనీయగదోజ్జ్వలభీషణోరగం, బుప్పల
వాయి దిన్న విష ముగ్రత నెక్కుడు దృష్టి
చీఁకటుల్, గప్పఁగ నోరఁ బెన్నురువు
గ్రమ్మ మృతుం డయి కూలె మేదినిన్. కే
యూర. 4. 75. పండితా. పురా. 148 పా.

ఉప్పలి వి. కీడు ఆపద. (శ. ర.)

ఉప్పళము–ఉప్పలము. వి. (త. ఉప్పళమ్) ఉప్పుగని; ఉప్పుపొలము, ఉప్పు పండుభూమి. (ఉప్పురాసు లుండెడుచోటు అని కొందఱు అని శ. ర.)

ఉప్పళించు¹ స. క్రి. (బట్టలు) గుంజు, ఉదుకు.
ఉదా: బట్ట ఉప్పళించి తెమ్ము.

ఉప్పళించు²–ఉప్పరించు.

గీ. ...సీసానఁ బట్టియు నుప్పళించు ... భార.
విరా. 2, 15.

ఉప్పవడమగు అ. క్రి. (√ఉప్పవడము) మేలుకొను.

క. ఉప్పవడంబై వేలుపుఁ, గప్పురగంధులును
వేడ్కఁ గైసేయుచు నేఁ, డప్పురమమౌని
యుండెదు,చొప్పరయుదమనుచు నడుచు
చును దమలోనన్. వాల్మీ. 3. 107. ద్వి.
పరమ. 3. 189 పా. 16 పం.

ద్వి. జననాథుఁ డంత మజ్జనభోజనాదు, లొన
రించి నగరిలో నొకకొంతదడవు,పవళించి
యుండి యుప్పవడమై...ద్వి. పరమ. 3,
207 పా. 18 పం.

ఉప్పవడము–ఉపవడము.
చూ: ఉప్పవడమగు.

ఉప్పి వి. కుండలి (వృ. వి.).

సీ. తెల్లకాంచనము తుందిల మెట్టకాంచన
ముప్పి తెల్లుప్పి నీరుప్పి యుప్పు. హంస.
4. 11.

ఉప్పిఁడి విశే. (ఉప్పు² + ఇఁడి – త. ఉప్పిలి.) అలవణము, ఉప్పు లేనిది. ఆం. భా. 1. 105.

వి. ఉపవాసము, పస్తు.

గీ. వలవ దెన్నఁడు నీళ్లలోపల మునుంగఁ,బలు
తెలుంగుల నుప్పిఁడుల్ సలుపవలదు, పున్న
యపు నేలలకు నిచ్చఁ బోవవలవ, దెపుడు
పెనిమిటిపై బత్తి యొసఁగుచెలికి. అచ్చ.
రా. అయో. 54.

ఉప్పిఁడియుపవాసము వి. (√ఉప్పిఁడి) శుష్కోపవాసము.

సీ. ఓర్పుమై నుప్పిండియుపవాస ముండనీ మగ
నాలి సరిపోల్పఁ దగదు విధవ. కాశీ. 2. 83.

ద్వి. ...ఒక్కపాము, గదిసి పక్షిని జూచి కన
లుచుఁ బలికె, నుప్పిఁడియుపవాస మున్న
నాయాస, తప్పించుకొని పోవ ధర్మంబు
గాదు. ద్వి. పారంగ. 3. 66 పా. 7 పం.

ఉప్పిడి వి. బ. (√ఉప్పు¹) ఉడుకఁబెట్టిన వడ్లబియ్యము.

సీ. పక్వచరవ్రీహిభవతండులసమాఖ్య యుప్పి
ళ్లనంగను నొప్పుచుండు. ఆం. భా. 2. 254.

ఉప్పిడిబియ్యము–ఉప్పుడుబియ్యము.

క. ఉప్పిడిబియ్యమ యోముఖఁ, గప్పారంగఁ
గొట్టి పిట్టు గావించి మఱిన్, ఒప్పగుగుడా
జ్యములతో, ముప్పొద్దులు గొనిన రక్తమూ
లము లడఁగున్, చికిత్స. (చి. ని.)

ఉప్పిరింత వి. (త. ఉప్పిరి.) జ్యోతిష్మతి, మానేరు (వృ. వి.).

ఉప్పు¹ స. క్రి. ఉడికించు, ఉడుకబెట్టు.

వ. కీచకతండులంబులం బిండిగొట్టి కొట్రఁ బోసి
యుప్పి గొప్పలుగాఁ జేసి యావించినకుడు
ములకానలు... కాశీ. 3. 86.

వి. ఉడుకఁబెట్టుట; కాల్పు. కాపము. (చూ. ఉప్పరి².)

బ. ఉప్పరి², ఉప్పిడు.

ఉప్పు^{2} వి. (క. త. ఉప్పు.) లవణము; షడ్రసము లలో నొకటి.

ఉప్పుతిను–సొమ్ము అనుభవించు.

క. తొంటిజని వానియుప్పటు, తింటిఁ జూమీ యింతపాటుఁ దెచ్చుకొనుటకై ...శుక. 3. 411.

ఉప్పుతోఁ దొమ్మిది–ఉప్పుతోఁ గూడ వంటకు కావలసిన అన్ని పదార్థములు.

సీ. ఉప్పుతోఁ దొమ్మిదియును బెట్టి కృపణంతుణము గావించు నేగుణసముద్రుఁడు. రామా. 1. 107.

ఉప్పుతోఁ దొమ్మిది–జీవితమునకు ఆవశ్యకము లగు తొమ్మిది వస్తువులు.

శ్లో. ఘటః పటం జలం కాష్ఠం తండులస్తైల మేవ చ, శాకమగ్ని సమాయుక్తం లవణం నవసంయుతం (అభియుక్తోక్తి.)

ఉప్పుచఱచు–ఉప్పఁబడు, ఉప్పనగు.

ద్వి. మడుఁగులు పసులకాల్మడి నుప్పుచఱచె.

2. ఊషరక్షేత్రము, చౌటనేల.

సీ. చౌడు కారపుమన్ను చవుడన నూషరమృత్స్నంజ్ఞ దోఁచుఁ దత్పృథివిపేరు,లుప్పనఁ జౌడన నూసర యన నొప్పు ... ఆం. భా. 2. 63.

జ: ఉప్పు, ఉప్పఁబడు, ఉప్పనఁబట్టెలు, ఉప్పలము, ఉప్పిఁడి, ఉప్పిఁడియుపవాసము, ఉప్పుఁగండ, ఉప్పుఁగడలి, ఉప్పుఁగల్లు, ఉప్పుఁగాయ, ఉప్పుఁగుండము, ఉప్పుఁగొటారు, ఉప్పుఁజేఁప, ఉప్పుఁబట్టెలు, ఉప్పుఁబఱ్ఱ, ఉప్పుఁబిండి, ఉప్పుఁబొలము, ఉప్పుటుండలు, ఉప్పురాయి, ఉప్పురియు, ఉప్పుసంద్రము.

ఉప్పు^{3} వి. ఊఁదుటయందగుధ్వని కనుకరణము.

నీ. పొలయరా దని పూని మలయమారుతము నుప్పున నెగనూఁదు నొక్కనాఁడు. సీతావి. 1. 27.

ఉప్పుఁగండ వి. (ఉప్పు^{2}+కండ.) ఉప్పులో ఊరవేసినమాంసపుముక్క.

గీ. శరవిఖండితయోధమాంసములు నిండి, యొప్పెఁ బందిరిపైఁ బచ్చియుప్పుఁగండ, లెండఁ బెట్టినవిధమున ఖండనమున. కు. సం. 11. 741.

సీ. దుప్పులఁ బడనేసి యుప్పుఁగండలు చేసి చప్పరింపుచు నుండుచవులు మఱచి. వాల్మీ. 2. 129.

ఉప్పుఁగడలి వి. (ఉప్పు^{2} + కడలి.) లవణసముద్రము.

సీ. అని హనుమంతుఁ గన్గొని మేల్పరుద నీవు గ్రన్నన నీయుప్పుఁగడలి దాఁటి. అచ్చ. రా. యు. 402.

ఉప్పుఁగల్లు(లు) వి. (ఉప్పు^{2} + కల్లు.) ఉప్పురాయి, లవణకణము.

క. తప్పదు చంపెడు వదనము, చెప్పక చెప్పెదు నరక్తిసక్తంబయి నా, కుప్పుఁగలు వోలెఁ గలిగిన, యిప్పాపని దీని కేన యిచ్చితి మెసవన్. వేం. పంచ. 5. 25,

ఉప్పుఁగాయ వి. ఉప్పు^{2}+కాయ–క. ఉప్పుగాయ, ఉప్పినగాయి. త. ఉప్పుక్కాయ్.) ఊరుఁగాయ, ఉపదంశము.

మ. ...తేనె కప్పురపుందోయము మీఁగడల్ పెరుఁగు లుప్పుంగాయలున్ మున్నుగాఁ, బరిపూర్ణంబుగ నారగించి రమవొప్పం బెండ్లివా రందఱున్. అని. 1. 105.

ఉప్పుఁగుండము వి. (√ఉప్పు^{2}+కుండము) బాలక్రీడావిశేషము (శ. ర.).

ఉప్పుఁగొటారు వి. (√ఉప్పు^{2}) ఉప్పు నిలువచేసెడి స్థలము.

ఉప్పుఁజేఁప వి. (√ఉప్పు^{2}) 1. ఉప్పులో ఊరవేసిన చేఁప. 2. మత్స్యవిశేషము.

గీ. అల్లెద మ్ముప్పుఁజేఁపయు గొల్లదొందు, పరిగె రొయ్యాదియగుమీలఁ బట్టు నతఁడు. హంస. 4. 167.

ఉప్పుఁబట్టెలు – ఉప్పనఁబట్టెలు. (ఉప్పు^{2} + పట్టెలు – 'ఉప్పట్లు' వ్యవ.) వి. బ. బాలక్రీడావిశేషము, ఒకజట్టువారు ఉప్పుదొంగిలించుచుండ రెండవజట్టువారు పట్టుకొనినట్లు అభినయించు ఆట.

ఉప్పుఁబఱ్ఱ వి. (ఉప్పు^{2}+పఱ్ఱ.) చవుటనేల.

ఉప్పుఁబిండి వి. (ఉప్పు^{2}+పిండి) ఉప్పు వేసివండిన పిండి.

ఉప్పుఁబొలము – ఉప్పలము (ఉప్పు¹ + పొలము.) 1051. దా. శా. 1175.

ఉప్పుటుండలు వి. బ. (ఉప్పు² + ఉండలు.) భక్ష్యవిశేషము.

సీ. బొబ్బట్లు తైలంబు లుబ్బుగుడుము గీ. సాగు
వలు నుప్పుటుండలమేరువులును. శ్రీరం. మా. 6. 110.

ఉప్పుడు విశే. (√ఉప్పు¹) ఉడుకఁబెట్టినది.

ఉప్పుడుబియ్యము – ఉడుకఁబెట్టినవడ్లబియ్యము. (ఇట్లే ఉప్పుడుచిట్టు. ఉప్పుడుతవుడు.)

ఉప్పురాయి – ఉప్పుఁగల్లు.

వాఁడు ఉప్పురాతికి మాఱఁడు – వాఁడు కొంచెమైనను విలువ లేనివాఁడు.

ఉప్పురియు అ. క్రి. (ఉప్పు² + ఉరియు.) ఉప్పుపట్టు.

ఉదా: వానియొడలు ఉప్పురిసినది.

ఉప్పుసంద్రము – ఉప్పుఁగడలి. నీలా. 2. 41.

ఉప్పెన వి. (సం. ఉల్బణమ్.) సముద్రముయొక్క పొంగు.

సీ. క్రమ్మోలవచ్చినకల్పసాల ముప్పెనఁ బోయె
వచ్చినభాగ్యదేవత దొలంగె. కాశీ. 4.111.

ఉప్పొంగు అ. క్రి. (ఉబ్బి + పొంగు.) 1. పొంగు, మీఁదికి ఉబుకు.

సీ. కాఁగినయెసరులకరణిఁ బొరింబొరి శరనిధు
లుప్పొంగి పొరలఁబడియె. భార. ఉద్యో. 4. 116.

2. అతిశయించు.

మ. బొమ లల్లన్ ముడివడ్డ రౌద్రరస ము
ప్పొంగం దనర్పన్ భుజాగ్రములిం దెవ్వఁడు
నాకుమా అనుచు శౌర్యస్ఫూర్తిశోభిల్ల ...
భార. ఉద్యో. 2. 188.

గీ. అనుదినము తీర్థసందర్శనాభిలాష, మాత్మ
నుప్పొంగ నత్తరుణాగ్నిహోత్రి. మను. 1. 57.

3. మిక్కిలి యానందించు, మిగుల సంతోషించు.

మ. ...పసిండి యందెరవళిన్ రాయంచ లం
తంత రాఁ, జెలులుం దామును సత్యభామ సను
దెంచెన్నాథుఁ డుప్పొంగఁగన్. పారి. 2.14.

ఉప్యము సం. విశే. (అ. అ. అ.) విత్తఁ దగినది (వడ్లు, మొ.)

ఉబలాటము వి. ఉత్కంఠ, కుతూహలము, వేడుక. (శ. ర. వా.)

ఉబుకు అ. క్రి. (క. ఉబకు, ఉబికు. త. ఉపుక్కు.)

1. పైకిలేచు.

సీ. చెందుగోరించినచెలువున లిపమీఱ నాయ్యా
నమునఁ గొంత యుబికి యుబికె. శశాం. 3. 111.

2. ఉప్పొంగు, ఉబ్బు.

గీ. ...ఓయబల నృపుకు,తేంద్రుఁ గలసెద నని
వచ్చుశే నెఱుఁగుదు,నుబికి చనఁ దగ దిది
వాస మొకటి వినుము. శుక. 1. 86.

3. పొంగుట (శ. ర.).

బ: ఉబుకువాఁడు.

ఉబుకువాఁడు విశే. వర్ధిష్ణువు, వృద్ధిలోనికి రాఁగలవాఁడు.

గీ. ఉబుకువాఁడన వర్ధిష్ణుఁ డొప్పుచుండు. ఆం. భా. 3. 9.

ఉబుసు – ఊసు. వి. 1. పనిలేనికాలము. (ఈయర్థమున 'పోవు, పుచ్చు' అనువానితోఁ గలసియే యుండును.) 2. వృత్తాంతము, సమాచారము.

సీ. నే శూకకీటంబ నేఁ బుండరీకంబ నే ఖంజరీ
టంబ నేను డోమ. గీ నేను మానిసి ము
న్నుంచు నేకతమున, నొండొరులతోడుతను
జెప్పుకొందు రుబుసుఁ, దారక బ్రహ్మమణి
పేటి దతవాటి, సంభవించిన ప్రత్యగ్ర
చంద్రధరులు. భీమ. 4. 38.

ఉ. ఇంచుక ప్రొద్దుపోకడకు నెవ్వరితో నుబు
సేమి చెప్పుదున్. విక్ర. 6. 88.

ఉబుసుపుచ్చు – ఉబుసుపోవఁజేయు, కాలక్షేపమగునట్లు చేయు.

గీ. అమరపతిఁ గొల్వఁ జనువార లతివ యెపు
డు, నుబుసుపుత్తురు వివిధోపయోగ్యకళల.
పారి. 2. 92,

శా. ...నీ కుబుసుపుచ్చన్ నెచ్చెలిం బోలి యీ,
రా చిల్కన్ గయికొమ్ము... రాజ. చ. 2.
102.

ఉబుసుపోక — కాలక్షేపము.

సీ. ఒక్కనాఁడు భవాని యుబుసుపోకకుఁ బైఁడిజలపోసనముకసీసంపుఁబట్టు బంతి... ఆడు చుండ. కాశీ. 6. 161.

క. అలమానసారుఁ డాత్మజ, లలనామణి నుబుసుపోకలకుఁ బిన్నపుడే, కలభాషిణి యెవ్వనిఁ బెండిలియాడెద వన్న మగధనృపు వని పలికెన్. రా. వి. 5. 44.

ఉబుసుపో(వో)వు — కాలక్షేపమగు.

గీ. శమనలోకాభివర్ణన శ్రవణపరత, నుబుసుపోవంగ శివశర్మ యొయ్యఁ జేరె, నప్సరోలోకము... కాశీ. 8. 165.

వ. ఓచిలుకచెలువ యుబుసువోదు కథ యొక్కటి చెప్పవుగా. కళా. 5. 17.

క. కట్టియఁ జేకొని డేగం, బట్టి యుబుసుపోక పొలము మట్టినఁ జాలున్, దొట్టిన క్రొవ్వులు గల యవి, చెట్టడిచినఁ జెచ్చెఁ డేమి చెప్పన్ బులుఁగుల్. మనుచ. 4 24

ఉబ్బ — ఉమ్మ. వి. వేఁడి, తాపము.

సీ. రసధూమ మఖలగాత్రచ్ఛిద్రములఁ ద్రాఁక నుబ్బలఁ బడి మాల్గుచుండువారు. వేం. పంచ. 1. 688.

గీ. ఉడుకు సెగ వెట్ట వేఁడిమి యుబ్బ యావి, యుక్క యన నొప్పు నామంబు లుష్ణమునకు. ఆం. శే. 57.

జ. ఉబ్బనీరు.

ఉబ్బతము ని. (√ఉబ్బు — క. ఉబ్బడిగ.) ఉబ్బుట. (గ్రా.)

ఉబ్బతిల్లు(బు) అ. క్రి. (√ఉబ్బు) ఉబుకు.

మ. ఒకపాదంబున భూమి గప్పి దివి వేఱొంటన్నిరోధించి యొం, డొకటన్ మింట జగంబులెల్లఁ దొడి యొండొంటన్ విలంఘించి ప, ట్టక బ్రహ్మాండకటాహ ముబ్బతిలి భింద్రంబై పగుల్ గావరా, నొకఁడై వాగ్దృగలభ్యుఁడై హరి విభుం డొప్పారె విశ్వాకృతిన్. భాగ. 8. 625 (చి. ని. పా.)

ఉబ్బనీరు — ఉమ్మనీరు. (√ఉబ్బు.) (శ. ర. గ్రా.)

ఉబ్బరపో(వో)వు అ. క్రి. (ఉబ్బరము² + పోవు)
1. నివ్వెఱపడు, ఆశ్చర్యపడు.

చ. ...తద్భుజదండముఁ దాఁకి బిట్టురవడిఁ జెండు గ్రమ్మఱిన నుబ్బరపోయిరి భామినీజనుల్. నైష. 3. 95.

చ. ...రిక్కమొత్తమును జక్కఁగఁ జూచి మెఱుంగుఁబోఁడు లిచ్ఛపు బిడికిళ్ల బట్టి యవి జాఱి చనం దమగోళ్లు చుక్క లం, చును నెడ నిల్చి చే వదలి చూచుచు నుబ్బరపోదు ఱందురున్. నీలా. 1. 29.

2. పీడనొందు, బాధపడు.

ఉ. ఒయ్యన వెల్పు మాపి జడి నుబ్బరవోయెడు ప్రాణికోటికిన్, దయ్యము నెత్తికోలు తుది దాఁకఁగఁ దూరుపు తెల్లవాఱె తె, ల్పయ్యెను... హర. 2. 24.

ఉబ్బరము¹ వి. (√ఉబ్బు — క. ఉబ్బర.) ఉబ్బుట.

(అతిశయము.)

వ. ప్రత్తిసంపత్తియు బొబ్బరయుబ్బరంబును ...భీమ. 3. 57.

(—కడుపు — ఉబ్బుట.)

(వ్యవ) వానికి కడుపుబ్బరము కొంచెము తగ్గినది. వానికి కడుపుబ్బరముగా నున్నది.

ఉబ్బరము² వి. (సం. ఉద్భ్రమః) 1. నివ్వెఱపాటు. 2. బాధ, పీడ (చూ. ఉబ్బరపోవు.)

జ. ఉబ్బరపోవు.

ఉబ్బరించు — ఉబ్బు. అ. క్రి. (ఉబ్బరము¹ + ఇంచు — క. ఉబ్బరిసు.)

(పొంగు.)

(మున్నీరు.) సీ. రేఱేనిసిరి కుబ్బరించు మ్రోఁతల ప్రోవు తపసిరోసపుమంట దాఁచు తావు. కవిరా. 4. 63.

(—కడుపు, మొ — పొంగు, ఉబ్బు.)

ఉదా: వానికి అజీర్ణవ్యాధిచే కడుపుబ్బరించినది.

(విజృంభించు)

ద్వి. ఉబ్బుమారులతోడ నొకకొంత సేపు, ఉబ్బరింపక పట్టి యూరకుండుచును, నిమ్మెయిఁ బోరుచో... రం. రా. యు. 889 పు. 25 పం. (ప్రయోగాంతము లేదు.)

ఉబ్బలి — ఉమ్మలి. వి. బురద.

క. ధరలో విత్పురుషులు సత్పురుషాపద్ధరణ హేతుభూతులు గారే, కరు లుబ్బలిలోఁ

చిక్కవఁ, గరులెత్తఁగఁ జాలి యుండుఁ గాదె పుడమిన్. వేం. పంచ. 2. 171.

సీ. ...అసలు. గీ. ఔచ్చు వండడు నుబ్బలి రొంపి బురద, యుమ్మలి యవుజు జవుకు నా నొప్పుఁ బంక,ము...ఆం. భా. 1. 156.

ఉబ్బసము వి. (సం. ఉచ్ఛ్వాసః. క. ఉబ్బస. తు. ఉబ్బస.) శ్వాసరోగము, వగరుపురోగము.

ఆ. ఒడలు పెంచులంజె యుబ్బసంబునసైన, వేగ విటునిమీఁద విఱిగెనేనిఁ, బందికొక్కుమీఁద బండికల్ పడ్డట్లు. వేమన. 2. 101.

గీ. ...కాసంబు పేరు దనర్చుచుండు, నుబ్బస మనంగ దగ్గ నుక్కస యన. ఆం. భా. 2. 126.

ఉబ్బించు స. క్రి. (√ఉబ్బు) ఉబ్బఁజేయు. (పొంగునట్లు చేయు)

శా. అయ్యంభోనిధివారిగర్భమునయం దైరావణం బుద్భవం, బయ్యెన్ గండతలంబునన్ దొరఁగుదానాంభః ప్రవాహంబులు...తజ్జలధినీ రుబ్బింప...హరి. 8. 67.

(స్థూలముచేయు, పెద్దదిచేయు)

సీ. ఉత్సాహ మొదవమై నుబ్బించెనేనియుఁ బచ్చిగోడలజాడ విచ్చు దిశలు. ఉ. రా. 2. 196.

(–ముఖస్తుత్యాదులచే–సంతోషపఱుచు.)

సీ. ...వారకయుబ్బించువారికిచ్చి. విక్ర. 7. 124.

వ. చండికయే యి ట్లానతిచ్చెనో కాక యావిప్రుండె నెపంబున న న్నుబ్బించి ధనంబు వడయం జూచెనో. ద్వా. 8. 217.

ఉబ్బు అ. క్రి. 1. పొంగు.

క. కడు నధికవృష్టి గురియఁగ, వడితో నదులెల్ల నుబ్బి వఱదలువాఱెన్. వి. పు. 7. 156.

2. ఉబుకు, పైకి వచ్చు.

సీ. చక్రవాకములలోచన యుగ్మకముల నెట్లుబ్బెనో విరహాబాష్పోదకములు. నైష. 8. 168.

సీ. నీటిలో మునిఁగిన నేలచేడియఁ గొమ్ముకొన నుబ్బ నెత్తినఘోణివీవ. పారి. 1. 49.

3. బయలుపడు, ప్రకటమగు.

గీ కానవచ్చిన యుబ్బులింగంబులకును, గానరాని నిగూఢలింగంబులకును, బుణ్యవాసరముల మహాపూజ చేసి. కాశీ. 8. 226.

గీ. ...ఏమయ్యె నలకళాపూర్ణనుద్దికడమచెప్పు మన్న రంభ యప్పుడ తెలుపదె. నీకు మఱి చెప్పరాకుంట నీకథయును. నీకు నాతోడు సుమ్ముబ్బనీకు మనియె. కళా. 1. 86. ('నాతోడు సుమ్ము నుబ్బనీకు మనియె' అని ప్రాఁతవ్రా. పా.)

4. అతిశయించు, మిక్కుటమగు.

సీ. ఒకదీవి నిండుచంద్రికలు మిన్నులుప్రాఁకు నొకదీవిఁ జేరెండ యుబ్బి కాయు. కాశీ. 1. 129.

5. స్థూలమగు, పెద్దదియగు.

మ. జెరసెన్మైన నిగిర్చినట్లు పలు లుబ్బెం దుర్బలాంగంబు లం, కురముల్వాసె ఁదంబు లంఘ్రుల వడంకు ల్దీఱె ... వృద్ధాళికిన్, మఱలన్ బ్రాయము వచ్చెఁ దత్తరుచల న్మందానిలాసంగతిన్. పారి. 5. 46

మ. అవు కావా యమృతంబు ముందు మన దైత్యశ్రేణికిం బంతునో, దివిజుల్ గుయ్యిడ కుండముం దొసఁగి యుందేఁ గొంతతర్వాత దా, నవదైత్యాసుర రాక్షసావళులకున్ వడ్డింతునో యానతీ, యవలెన్ మీ రవ మంచిదే యనియె దైత్యస్వామి మే నుబ్బఁగాన్. దశా. 2. 354.

(వ్యవ) వాతముచే వానికి శరీరము ఉబ్బినది. నానినగింజలు ఉబ్బును. అజీర్ణపదార్థములు తినినఁ గడుపు ఉబ్బును.

6. గర్వించు.

క. తను లోకము గొనియాడఁగ, విని యుబ్బఁడు సజ్జనుండు...భార. ఉద్యో. 2. 48.

క. మన్నన కుబ్బక యవమతి, ద న్నొందిన స్రుక్కఁబడక ధరణీశుకడన్, ము న్నున్నయట్ల మెలఁగిన, యన్నరువకు శుభము లొదవు నాపద లడఁగున్. భార. విరా. 1. 188.

7. ఉత్సాహపడు, వేడుకపడు.

చ. ...కులవిశిష్టుని సుప్రవకు వృద్ధు నాద్యభీ, ష్ముని నెసకొల్పి సేనలకు ముఖ్యుఁడ వీవని యుబ్బఁజేసి యీ, సునఁ దలపెట్టి చంపికొనఁ జూచెఁ సుయోధనుఁ డింత నేమగున్. భార. ఉద్యో. 4. 207.

(కుకవికిని చోరునకును అభేదాధ్యవసాయము) సీ. తనవచోరచన లెంతయు నెఱింగింపఁడు తమి నిరంధ్రాన్వేషణమున కుబ్బు. రా.వి. 1.13.

గీ. ఉపనిషత్తులు వారిచే నుబ్బి వినును. ఆము. 4. 43.

3. సంతోషించు.

ఉ. మాలిశిరంబు ద్రుంచె క్షణమాత్రములో దివి వేల్పు లుబ్బఁగన్. ఉ. రా. 2. 79.

సీ. కావేరిఁ గట్టించెఁ గార్పాసరాసుల నుబ్బి చోడఁడు మెచ్చ నొక్కకాత. హరి. 1.10.

వి. 1. ఉబ్బుట.

చ. సుదతిముఖేందుమండలముసొంపున రాగరసాంబురాశి యభ్యుదయముఁ బొందియెంతయును నుబ్బున వేల నతిక్రమించుచున్. నైష. 3. 143. (ఉబ్బునన్—పొంగుటచేత)

2. ఉబ్బు కలిగించుపదార్థము.

చం ... చిత్తసంభవుదళవాయి దేవతలప్రాణ మంబుధియుబ్బు లోచనోత్సవము ... భా. రా. సుం. 170.

3. ఆధిక్యము.

వ. అప్పాండవకౌరవసైన్యంబులతో నెయ్యది యుబ్బు గలిగియుండె నని యడిగిన సంజయుండతని కిట్లనియె. భార. భీష్మ. 1.137.

4. ఉత్సాహము.

చ. ...వెమ్మనములన్ రణకౌతుక మావహిల్లు నాననములు దోఁప దర్పవచనంబుల సేనకు నుబ్బొనర్చుచున్. భార. శల్య. 1. 73.

5. విజృంభణము.

ఉ. పాండునృపాలనందనులు పావని మున్నుగ నేచి యప్డు భీష్ముండు గడంకమై నడచు చోటికిఁ జక్కటిగాఁగఁ ద్రోచి యొండొండ కడంగి సేన తమయుబ్బున నుబ్బఁగ నన్యసైన్యవేదండముఖాంగముల్ దృణవిశానముగాఁ గొని నిర్వికారులై. భార. భీష్మ. 1. 284.

చ. ...ద్వారపాలురన్, నెఱిచెడ మట్టికొంచుఁ ఘోర నిర్భరగర్వము నుబ్బు బింకమున్, మెఱయఁగ వచ్చి యాయసుర మించె మద గ్రహానవస్థితిన్. ప్రభా. 1. 81.

6. గర్వము.

అ. నువ్వుఁబువ్వు నవ్వు జవ్వనినాసిక, చివురు నవురు జవురు నువిదమోవి, మబ్బునుబ్బు గెబ్బు బిబ్బోకవతివేణి, మెఱపునొఱపుఁ బఱపుఁ దెఱవమేను. విజ. వి 1. 84.

7. సంతోషము.

సీ. మనమున నుబ్బుమై మాట నాలుకకు రాఁ గడఁగిన నాడక కడపి కడపి. భార. విరా. 3. 55.

(ప్రాణనాథునకు) ఉ. ...ఊరువు లొత్తి చిత్తమున కుబ్బొనరించుట ధర్మ మింతికిన్. కాశీ. 2. 81.

8. వ్యాధివిశేషము (ఇందు దేహము పొంగును.)

విశ. ఎత్తైనది.

సీ. కలిమిగుబ్బెతమిన్న గబ్బినిబ్బరపుబ్బుగుబ్బలా జక్కవగిబ్బజోడు. దశా. 1. 164.

ఉ. ముంగల నుబ్బుచప్పరము ముత్తెపు ముగ్గులుఁ బూలమేలుకట్లుం గొద లేనిచిత్తరువులున్. కువల. 5. 102.

కడుపుబ్బు—అసహనము, చూపోపమి.

(వ్యవ) వానిబాగు చూచిన నీకంత కడుపుబ్బు ఏల?

జ: ఉప్పొంగు, ఉబ్బకము, ఉబ్బతిల్లు, ఉబ్బరము', ఉబ్బరించు, ఉబ్బించు, ఉబ్బుఁగుడుము, ఉబ్బెత్తు.

ఉబ్బుఁగుడుము వి. (√ఉబ్బు) ఉబ్బునట్టికుడుము, భక్ష్యవిశేషము.

సీ. ...బొబ్బట్లతైలంబు లుబ్బుఁగుడుము, సారువలు... శ్రీరం. మా. 6. 110.

ఉబ్బెత్తు అ. క్రి. (ఉబ్బు+ఎత్తు) ఉబుకు, ఉబ్బు, పైకిలేచు.

ద్వి. పసిఁడితే కుబ్బెత్తుపగిది వీడెమునఁ బొసఁగి నిగ్గులుదేఱు పుక్కిటతోడ. ఆ. మ. క. 1. 26 పా 18 పం.

విశ. ఎత్తుగా నున్నది, ఉబికినది, (ఉదా: మురుగులు నడిమిభాగమున ఉబ్బెత్తుగానున్నవి.)

ఉభయచరము సం. విశ. (అ. ఈ. అ.) — రెంటఁ దిరుగునది — నీటియందును భూమియందును

గాని, నీటియందును ఆకాశమందును గాని, భూమియందును ఆకాశమందును గాని తిరుగునది (తాఁబేలు, పక్షి, మొ.).

ఉభయతోదంతము సం. విశే. (అ. ఆ, ఈ. అ.) రెండువరుసలపండ్లు గలది, పయివరుసను క్రిందివరుసను పండ్లు గలది.

ఉభయతోముఖము సం. విశే. (అ. ఆ. అ. మా - అభిముఖము.) రెండుప్రక్కల ముఖద్వారములు కలది (ఇల్లు, మొ.)

ఉభయతోముఖి సం. వి. ఈ. స్త్రీ - (ఈనునప్పుడు) ఒకప్రక్క దూడముఖమును ఒకప్రక్క తన ముఖమును గలది - ఈనుచున్న యావు

ఉభయము సం. న. (అ. ఈ. అ.) 1. రెండవయవములు గలది. 2. రెండు. వి. అ. న. అనేకులు గలిసిచేసెడు ధర్మకార్యములలో వంతులప్రకారము ఒక్కొక్కరిచ్చెడు ధనము.

(వ్యవ) ఈయుత్సవమునకు నేఁటియుభయ మెవరిది (ఈయర్థము ఆంధ్రద్రావిడములందే వాడుకలో నున్నది.),

ఉభయవేతనుఁడు సం. వి. అ. పుం.- రెండుపక్షములనుండియు జీతము పుచ్చుకొనువాఁడు - పైకి శత్రురాజుకొలువులో నున్నట్లగపడు చారుఁడు.

ఉభయవ్యంజనము సం. వి. అ. న. పోట. స్త్రీపురుషలక్షణములు గలవ్యక్తి.

ఉభయాత్మకము సం. విశే. (అ. త్మికా. అ.) రెంటిస్వరూపము కలది.

ఉమ సం. వి. ఆ. స్త్రీ 1. పార్వతి. 2. కీర్తి. 3. కాంతి. 4. పసుపు 5. నల్లయగిసె (వృ.వి.) 6. శాంతి.

ఉమాకటము సం. వి. అ. పుం. 1. నల్లయగిసెయొక్కరజము, 2. పసుపుపొడి.

ఉమాచతుర్థి సం. వి. ఈ. స్త్రీ - పార్వతి పుట్టినచవుతి - జ్యేష్ఠశుక్ల చతుర్థి.

ఉమాతము - ఉన్మాదము. (శ. ర. బ్రౌ. చి. గ.)

ఉమాపతి సం. వి. ఇ. పుం. శివుఁడు (ఇట్లే - ఉమేశుఁడు, ఉమావల్లభుఁడు ఉమాసహాయుఁడు, మొ.)

ఉమావనము సం. వి. అ. న. శోణితపురము, దేవికోట. (ఇది బాణుని పట్టనము)

ఉమాసుతుఁడు సం. వి. అ. పుం. 1. వినాయకుఁడు. 2. కుమారస్వామి.

ఉమి - ఉమ్మి (√ఉమియు. త - ఉమిళ్వు.) ఉమిసినద్రవము; ఉమియుట.

క. క్రమ మఱి శూద్రుఁడు విప్రోత్తముపై
ని దప్పులేక కాగర్వితుఁడై, యుమిసినఁ
బెదవులు గోయుట, యుమి కొలఁదిని
పించు టుచిత ముర్వీశులకున్. విజ్ఞా. ప్రా.
46.

సీ. నాసాపుటంబులు మూసి యుమకన్
మాని... శివధ. 7. 5.

ఉమియు అ. క్రి. (త. ఉమిళ్.) నిష్ఠీవనముచేయు, ఉమ్మివేయు.

ఆ. నీవు సూచుచుండ నీయిష్టుఁ డుమ్మఁడి,
మంతుఁ డిపుడు దనదుమదము పేర్మి,
నన్ను నుఱక యుమిసె నామీఁద నిట్టియు,
ద్దనుజుఁ డీల్గు నొక్కమనుజు చేత. భార.
ఆర. 4. 31.

సీ. కలికి ప్రేంకణము చెంగటఁ బాడి పొగడపై
నుమిసితి విటి యెదురుత్తు లాడె. ఉ. రా.
6. 89.

స. క్రి. (నోటనున్న వస్తువు) వెలువరించు; వెలువఱచు.

సీ. కొని బాలురైనను దిని పిప్పి యుమి
సెడు చెఱకు పిల్లని నమిలి చేతఁబట్టి.
కు. సం. 4. 41

క. ఎఱమంట లుమియుచూడ్కులఁ జుఱ
చుఱఁ జూచుటయు... హరి. పూ. 2 66.

జ: ఉమి, ఉమ్మి.

ఉముక - ఊఁక. వి. (క. ఉమ్మి, ఉయ్. త. ఉమి.) తుషము, ధాన్యత్వక్కు. వడ్లపైపొట్టు.
భార. శాం. 4. 391. ప్రబోధ. 2 40.

ఉమెత - ఉమ్మెత్త.

క. ముది మది దప్పెనొ పైత్యము, గదిరెనొ
యటుగాక యుమెతకాయ నమలితో,

మదనారిభ క్తవర్యుల, సదనములకుఁ గాక
యిటకుఁ జనుదే నగునే. చెన్నబ. 2.35.

ఉమ్మ - ఉబ్బ వి. (సం. ఊష్మ. ప్రా. ఉమ్హా.) ఉక్క. ఉబ్బ.

సీ....సమీరణుండు, పుట్టి తీవ్రత నేల బెట్టు
గాఁ జఱచుచు విసరె బిఱ్ఱాడతో నెసఁగె
నుమ్మ, యీఁగ మిక్కుటమయ్యె...హరి.
పూ. 7. 160.

జ. ఉమ్మగించు, ఉమ్మగిల్లు, ఉమ్మనీరు.

ఉమ్మగించు అ. క్రి. (√ఉమ్మ) ఉక్క పెట్టు, ఉక్కగా నుండు.

సీ. ఎండలు ప్రబలుట....మంచు గాలియు
నుమ్మగించుటయును, సన్నపు వానయుఁ
జలియును నివిపది వివరింప వర్ష ధాతువులు
మఱియు. రెట్టమత శాస్త్రము. 2. 15.

ఉమ్మగిల్లు (లు.) అ. క్రి. √ఉమ్మ. (వార్చి పెట్టిన అన్నము మొదలగునవి) లోపలి ఆవిరిచే సరిగా నుడుకు.

వ. లోన నుమ్మగిలి గబ్బువలవక కమ్మతావులు
గల నావురాకులు వఱచి...మనుచ.
4. 60.

ఉమ్మడి విశే. పలువురకు స్వామ్యము గలిగి అవిభక్తముగా నున్నది; ఏకము.

ఉ. ఉమ్మడిసొమ్ము గావఁ దనయోపినయంత
యు నన్నివంకలన్, సెమ్మదిఁ బాఱఁ
జల్లుచున నీగ్గెడుఁ దాన ప్రదాత
నంచు... భోజరా. 6. 137.

గీ. మంపు దులకించుచు త్తిగ మానిక ముల,
మొలక నిద్రాకడానిసొమ్ముల మెఱుంగు,
లుమ్మడిగఁ గ్రమ్మ నెమ్మేన నొఱపు
చూప, రాజవరుఁ గాంచి లేచి యారాజ
వదన. రసిక. 3.47.

(వ్యవ) ఉమ్మడిగొడ్డు పుచ్చి చచ్చినది. నేఁటి వఱకు సోదరు లందఱు ఉమ్మడిగానే యున్నారు.

వి — ఉంబళిక.

సీ. శ్రీరంగవిభుఁ బ్రతిష్ఠించి యర్వదివేలు
మాడలద్దేవునుమ్మడికి నొసఁగె. జై. భా.
1. 32.

ద్వి ...వారితోఁ జోళ కాంతుఁ డిట్లనియె,
నేమోయి పరశాలుఁ డేలుచు నున్న,సీమ
దానెంత నేఁ జేసినయట్టి, యుమ్మడియును
తానె యుత్తరు వమర, మిమ్మెయిడింప
మా కియ్యేఁటి వఱకుఁ,జెల్లినధన మెంత
చేసేత నతఁడు, చెల్లింపఁగా వలసినధన
మెంత. ద్వి. పరమ. 6. 458పం.

అవ్య. ద్రు. ఒక్కమాటుగా. ఏక కాలమున. (ఇది తఱచు 'ఒక్క' శబ్దపూర్వకముగా కన్పించుచున్నది.)

క. కృతవర్మయుఁ గృపుఁడు గురుఁడు, నతని
సుతుఁడుఁ గర్ణుఁడును బృహద్బలుఁడును
శా,సితశరములు గురియుచు న,చ్యుతు
నల్లునిఁ బొదివి రొక్క యుమ్మడిఁ బెలుచన్.
భాం. ద్రో. 2. 92.

ఉ. ...ఒ,క్కుమ్మడిమ్రోసె దివ్యముం జోద్గత
నాదము లెల్లదిక్కులన్. హరి పూ. 1.113.

మ. ...అ,బలియు డేయుమెఱుంగుటమ్ము లన
మొప్పన్ ద్రుంచువాఁ డుమ్మడిన్. అచ్చ.
రా. యు. 346.

ఉమ్మదము వి. ఉమ్మ, ఉక్క.

గీ. ఉమ్మలిక యుమ్మలిం పుబ్బ నుమ్మయుక్క,
యుమ్మదం బావి యావిరి యుమ్మలిక య,
వంగ నూష్మాఖ్యలౌ...ఆం. భా. 1. 87.

చ. పటుతరవిక్రమస్ఫురణఁ బాశుపతంబులు
రెండుఁ దోంఁగాఁ, జిటిలినవిస్ఫులింగములఁ
జిల్లులవోయె వక్షఃస్థలంబు...గర్భగోళసం,
పుటములు వ్రక్కె నుమ్మదము పుట్టెఁ జెమ
ర్చెఁ బురాణకూర్మమున్. శివరా. 1. 90.

ఉమ్మనీరు వి. (√ఉమ్మ) గర్భకోశములో శిశువు నావరించి యుండి ప్రసవకాలమున వెలువడు నీరు, ప్రసవజలము.

గీ. ఉర్విఁ గాదంబినులఁ గలయుమ్మనీరు, తొ
రుఁగఁ గేకులు కేకలుతోన నేసె. ఆము. 4.
77. (ప్రాఁతప్రతి.) చంద్రా. 3. 101.

ఉమ్మలము—ఉమ్మలిక. వి. సంతాపము, దుఃఖము.

ఆ. ఇంత తలఁర నేలయిమ్మెయినైనను, గొమ్మ
నలవరించి కూర్చు టరుదె, యుమ్మలంబు

లంబు దక్కి యూఱటతోడ నీ, వేఁగు మసల
వలవ దింక నిచట. భార. విరా. 2. 80.

క. కనకమయయూప మొప్పఁగ, ననూనవిభ
వమున నీవు యాగం బొనరిం,చిన యొప్పును
నిప్పటి నీ, యునికియునుం జూచి నాకు
నుమ్మల మయ్యెన్. భార. శాం. 4. 590.

జ. ఉమ్మలించు, ఉమ్మలింపు, ఉమ్మలిక, ఉమ్మలి
కించు.

ఉమ్మలి–ఉబ్బలి.

వ. నొసల నసలుకొనుకమ్మకస్తూరియుమ్మలిం
బడి కదలమెదలలేని నీలాలకజాలంబుల...
కళా. 6. 224

గీ. ...అసలు, ఱొచ్చు పం డడు సుబ్బలి రొంపి
బురద, యుమ్మలి యవుజు బవుకు నానొప్పుఁ
బంక,ము... ఆం. భా. 1. 165.

ద్వి. అనయంబుఁ గోపించి యాజ్ఞఁ గావించు,
వడువున సౌగతవరమూర్తి రొంపి, మడి
యుండ నందు నుమ్మలిలోనఁ ద్రొక్కి. ద్వి.
పరమ. 7. 530 పొ.

ఉమ్మలించు–ఉమ్మలికించు. అ. క్రి. (ఉమ్మలము + ఇంచు) 1. తపించు, దుఃఖించు, శోకించు.

ఉ. అక్కట యేను వేడ్కపడి యానెడునాసవ
మర్థిఁ దేరఁగా, నొక్కనికృష్టుఁ బంచుటకు
నోపక చెప్పినదిని నీవు గో,సెక్కఁగఁ జేసి
నిన్ను నతిహీనవిధానని యుక్తుఁ జేఁతగా,
నిక్కమ యుమ్మలించి తిది నెయ్యముతియ్య
ము కల్మియె సఖి. భార. విరా. 2. 98.

గీ. తనకులంబునఁ బుట్టినధార్తరాష్ట్రు, లన్నద
మ్ములతో విగ్రహంబు గొనుట, కుమ్మలించి
వివర్ణత నొందినట్లు, గంది యెంతయుఁ
జెలువేదెఁ బందురుండు. భార. ఉద్యో. 2 107.

గీ. ...ద్రోణుపాటు వినియు, వేయిపఱియలై
పోవదు ఱాయి, గాఁగ,నోపు నాగుండె యే
మని యుమ్మలింతు. భార. ద్రో. 1. 80.

2. ఉక్కనొందు, తాపమునొందు

సీ. ఒడ లుమ్మలించిన నొకపూఁట వెలుపట నుం
డుమీ చనుదెంచి యూరుఁబోక. భోజరా.
5. 210.

ఉమ్మలింపు వి. (√ఉమ్మలించు) ఊష్మము, ఉక్క. ఆం. భా. 1. 87.

ఉమ్మలిక(ము)–ఉమ్మలము. వి. 1. సంతాపము, దుఃఖము, శోకము.

క. ఇమ్మహి యెల్లమ నీమది, యుమ్మలికకుఁ
జాలనొచ్చె నుర్వివరా... భార. ఉద్యో. 1. 197.

ఉ. పాములచేతఁ జచ్చి భువిఁ బడ్డమునీంద్రులఁ
గాంచి పార్థివ, గ్రామణి యుల్ల ముమ్మలికఁ
గాలఁగఁ బల్కుచుఁ దన్నుఁదిట్టుకొం,చు...
మార్క. 8. 288.

క. మునుముట్ట నెఱిఁగ శ్రాద్ధం,బునకుం గై
కొనుట మేలు భూసురునిం గై,కొని యరసి
కాఁ డనిన నా,తనియుమ్మలికంబు నెఱచు
ధార్మికునైనన్. భార. అను. 3. 182.

వ. ఇవ్విధంబున గాండివమ్ములావు వమ్మయినం
గ్రమ్మనుమ్మలికంబున విన్ననైన నన్నుఁ
జూచి యవ్విప్రుండు. ఉ హరి. 2 29.

2. కష్టము, ఇడుము, బాధ

సీ. నలునిపిఱుందఁ గావల కేఁగి దమయంతి
మనుజులు వడనియుమ్మలిక వడదె. భార.
విరా. 2. 284.

వ. ఇవ్విధంబునఁ గృష్ణునితోడఁ దనయుమ్మలి
కంబు లన్నియుఁ ద్రవ్వికొని శోకంబు వెల్లి
గొన భార. ఉద్యో 3. 191.

ఉమ్మలికించు- ఉమ్మలించు. (ఉమ్మలిక + ఇంచు.) (దుఃఖించు, శోకించు.)

ఉ. ఇమ్ముల భూమి యంతయును వేలుచు నాత్మ
వధూటితోడి సౌ,ఖ్యమ్ములు గోరియున్న
మదయంతియుఁ దొల్లిటి విప్రకాంతకా,ప
మ్మొఱఁగించి నీకు నిది ప్రాణభయం బగునన్న
నాత్మలో,నుమ్మలికించుచున్ దితుల నొల్లక
యుండెను షండుడై వడిన్. వి. పు. 5. 300.

చ. ...భీష్ముఁ డెఱింగి వారి క,ట్లను సురలార
కాలగతి నాత్మఁ దలంచియ కాదె మేనిలో,
మనిచినవాఁడ బ్రాణముల నుమ్మలికింపకుఁ
డించు కేనియున్. భార. భీష్మ. 3. 416.

ఉమ్మాదము – ఉమాదము. వి. (సం. ఉన్మాదః. ప్రా. ఉమ్మాదో. క. ఉమ్మాదవు.) ఉన్మాదము, చిత్తవిభ్రమము, పిచ్చి.

సీ. వెఱ్ఱి యవంగను బిచ్చి యనంగ నున్మాద
మనంగ నున్మాదసంజ్ఞ. ఆం. భా. 1. 186.

ఉమ్మాయముత్తెము వి కృత్రిమమౌక్తికము, చేఁత ముత్యము (చి. ని. బ్రౌ. శ, ర.)

ఉమ్మి—ఉమి.

(వ్యవ) ఇచట ఉమ్మివేయకుము.

ఉమ్మెత—ఉమ్మెత్త.

సీ. పరుపంపుఁ గ్రొమ్మావిపండు లేపున మెక్కు-
చిలుక గొంటుపుటుమ్మెతలకుఁ జనునె. నీలా.
2. 76.

ఉమ్మెత్త—ఉమెత, ఉమ్మెత. వి. (సం. ఉన్మత్తః. ప్రా. ఉమ్మత్తో.) దుత్తూరము (వృ.వి.). (దీని గింజలు తిన్నచో మత్తెక్కును.)

గీ. కంతుమాయల నుమ్మెత్తకాయ దిన్న, వొ
లుపు సారెకుఁ దెల్పు నప్పుడమివేల్పు. శుక.
2, 458.

ఉమ్మెత్తపువ్వుగిన్నె — ఆకారములో ఉమ్మెత్త పువ్వువలె నుండుగిన్నె (బ్రౌ.)

ఉమ్మ్యము సం. విశే. (అ. అ. అ.) నల్లయగిసెచెట్లు బయలుదేఱునది (పొలము)

ఉయాల—ఊయెల.

సీ. నిలుపుటద్దములు గంటలయుయాలలు వాసి
తూలికపాన్పులు దోమతెరలు. షోడశ. 3 ఆ.
(శ. ర.)

ఉయేల—ఊయెల (శ. ర. చి. ని).

ఉయ్యల—ఊయెల.

గీ. అనుపమం బగుపసిఁడియుయ్యలఁ గుమారు,
నునిచి...పారి. 10. 59.

క. ...ఉ, య్యల నూఁపుచుఁ బెనుపఁ దొడఁగె
పెంపఁ శిశువున్ కళా. 6. 193.

జ: ఉయ్యలచేరుపిట్ట, ఉయ్యలపులుఁగు.

ఉయ్యలచేరుపిట్ట వి. (ఉయ్యల + చేరు + పిట్ట) సారసపక్షి, బెగ్గురు.

సీ. ...బెగ్గురుయ్యలచేరుపిట్ట యుయ్యలపు
లుఁగు నాఁగ సారసమగు...ఆం. భా. 2. 94.
(ఇట్లే ఉయ్యాలచేరుపులుఁగు, మొ.)

ఉయ్యలపులుఁగు వి. (√ఉయ్యల) సారసపక్షి, బెగ్గురు. ఆం. భా. 2. 94.

ఉయ్యాల — ఊయెల.

సీ. కొదలఁ జదలేటిలేఁదరఁగలు వాలుఁ దగు
చందమామ నుయ్యాలలూఁప. హరి. పూ.
6. 84.

సీ. అచ్చరచెలువ లుయ్యాలచేరులు నేలవ్రైచితి
రని తోడివారిఁ బదర. కువల. 8. 10.

ఉయ్యాలోజంపాలో — ఉయ్యాల ఊఁగుచుఁ బాడెడియొకానొక పాట.

క. లోలయగులోలలోచన, వాలుంజనుదోయిఁ
గేల వడిఁ బట్టుక యు,య్యాలో జంపాలో
యని, ప్రేలుఁ గృష్ణుండు సఖులు వికవిక
నవ్వన్, దశా. 8. 195.

ఉయ్యాలతొట్టి వి. (√ఉయ్యాల) త్రాళ్ల యాధారమున నూఁగుతొట్టి.

సీ. ఉయ్యాలతొట్టిలో నునిచి చేతులు వట్టి
యూఁచి యాడెడుపాట నుబ్బ నేర్చె. వి
ష్ణు. 7. 12.

ఉయ్యాలమంచము వి. (√ఉయ్యాల) గొలుసుల యాధారమున నూఁగుమంచము, డోలామంచము.

గీ. మించువ తపటుయ్యాలమంచమునను, బొ
లుపు మీఱుచుఁ దనరు దివ్యరమణుల,
యూడిగంబులు గైకొంచు నున్నవారి.
కళా. 2. 16 (శ. ర. పా. 'ఉయ్యెల' ముద్రి.)

ఉయ్యెల - ఊయెల.

చ. ...గతాగతకారియైన యుయ్యెలయును
బోలె నూఱడక యెంతయుఁ బ్రొద్దు విని
శ్రాంతాత్ముఁడై. భార. అను. 2. 78.

జ: ఉయ్యెలజిట్ట.

ఉయ్యెలజిట్ట వి. (√ఉయ్యెల) సారసము, బెగ్గురుపక్షి.

ఉయ్యేల—ఊయెల (శ. ర. చి. ని.).

ఉరక—ఉఱక, ఊరక. అవ్య; (త. ఉరై. క. ఒరె-మాటాడు. 'ఉరక, ఉఱక, ఊరక' అనునవి వ్యతిరేకక్త్వార్థకరూపములుగాఁ గనఁబడుచున్నవి. వీనిమూలధాతువులకు ఇతరరూపములు లేవు).

1. మాటాడక, పలుకక.

చ. అని యురకున్న రంగరమణా సహాయింపు
ము తప్పు చేసితిగా, మనమున నింత హెచ్చ
రిక మానిన మత్తుఁడ నంచు...శ్రీరం.మా.
5. 87.

2. వ్యర్థముగా, ప్రయోజనము లేకుండ.

గీ. ఉఱికి యం దెవ్వరినిఁ గావ కుఱికి నీటఁ, బడి
తి నని వజ్రఘటితసోపానపంక్తిఁ, జేరనంత
సరోవరశ్రీ స్వరూప,మిచ్చె నన నొక్కొ
క్కనియుంతి యయ్యె. ఉ. రా. 5. 158.

గీ. పెక్కువోళ్ళ నురక పెక్కుదెగుంగుల,నఱచె
దిట్టవట్టికలకు లేల,మగతనంబు నెఱపి జగ
డం బొనర్పుము, నోఁకుతేఁడ యెందు ప్రస
క్తి చనక. అచ్చ. రా యు 409. (శ. ర.
పా. 'ఉఱక' ముద్రి.)

ఉరగము సం. వి. అ. పుం. 1-ఱొమ్ముతోఁ బ్రాఁకునది-సర్పము 2. సీసము. 3 -సర్పదేవతాకము-ఆశ్లేషానక్షత్రము

ఉరగరాజు సం. వి. అ. పుం. 1. వాసుకి. 2. శేషుఁడు.

ఉరగారి సం. వి. ఇ. పుం - సర్పశత్రువు - 1.గరుడుఁడు. 2. నెమిలి. 3. ముంగి.

ఉరగాస్యము సం. విశే. (అ. ఆ. అ.) పాముముఖమువంటి ముఖముగలది. వి. అ. న తొల్లిక, మొ.

ఉరగి సం. వి. ఈ. స్త్రీ. ఆఁడుపాము.

ఉరడించు — ఉరవడించు (చి. ని. శ. ర.).

ఉరణము సం. వి. అ. పుం. 1. గొఱ్ఱెపోతు. 2. తగిరిస, తంగేడుచెట్టు.

ఉరణాక్షకము సం — ఉరణాక్షము.

ఉరణాక్షము సం. వి. అ. పుం. తంగేడుచెట్టు, తగిరిస (వృ.వి.).

ఉరణాఖ్యము సం — ఉరణాక్షము.

ఉరణి సం. వి. ఈ. స్త్రీ. ఆఁడుగొఱ్ఱె.

ఉరణించు — ఉరడించు.

(విజృంభించు)

క. జ్వరవగ యే మండఁగ నీ,కొరుఁ దొడరంగఁ
దగునె రమ్మ యురణింపుము నీ,పరు వెల్లఁ
జూపు నంచేఁ, బొరివోయెడు తెఱఁగు నొ
య్యఁ బొందెదు పిదపన్. హరి. ఉ.8.118.

ఉరభ్రము సం. వి. అ. పుం. 1. పొట్టేలు. 2. తగిరిస (వృ. వి.).

ఉరము(స్సు) సం. వి. స. న. ఱొమ్ము.

ఉరరీకరించు సం. స. క్రి. అంగీకరించు, ఒప్పుకొను.

గీ. దరముచెలువంబుఁ దలుముకంధరమువాని,
నరి నురరీకరించు పేరుఁ మువాని, రాము
సౌమిత్రి మైత్ర్యభిరాముఁ జూచి.చం.రా.
3. 99.

(ఇట నౌపమ్యద్యోతకము.)

ఉరరీకారము సం. వి. అ. పుం. 1. అంగీకారము. 2. విస్తృతము చేయుట.

ఉరరీకృతము సం. విశే. (అ. ఆ. అ) 1. అంగీకరింపఁబడినది. 2. విస్తృతముచేయఁబడినది.

ఉరరీకృతి సం. వి. ఇ. స్త్రీ. 1. అంగీకారము. 2.విస్తృతముచేయుట.

ఉర(రు)లఁద్రోచు స. క్రి. (√ఉరులు¹) 1. దొర్లించు.

క. తరువం బెట్టినబానల, పెరువులు మును గిలక
రించి పేర్చినవెన్నల్,నురువు తెసఁగఁ గ్రోలి
పిదప, నురలంద్రోచుచును బోవు నుక్కివపు
గనిగా. హరి. పూ. 5. 208.

2. త్రోసివైచు, పోఁగొట్టు.

క.గురుఁ డనఁగఁ దండ్రికంటెను,వరని యొకనిఁ
జదివి చెప్పుమా శ్రుతిధర్మం,బురులఁ ద్రోవ
గ నగునే, గురుశాసన ముజ్జగించి కుటిలవుఁ
దెలివిన్. నృసిం. 4. 94.

ఉర(రు)లఁబడు — ఉరలు¹. (స్వార్థమున 'పడు')

(కూలు, పడిపోవు.)

గీ. ఒలుపుఁబప్పులతీరంబు లురలఁబడఁగఁ,బూ
రియలు లడ్డువంబులు పొరలిపాఱ....ఆజ్య
ధారా ప్రవాహసాహస్రములకు. నైష.
6. 124.

ఉర(రు)లఁబాఱు — ఉరలు¹.

(విఱిగిపోవు, చెదరు.)

మ....దిగ్దంతావళశ్రేణికం, ధరముల్ మ్రొగ్గఁ
బడన్ దిశావలయ ముత్కంపంబుగా నీల

లం, బురులం బాఱఁగ భీష్ముపైఁ గవిసె...
హరి...భార. భీష్మ. 3. 268.

ఉరలు¹(రులు) — ఉర్లు. అ. క్రి. 1. పడు,

(క) పడు, రాలు.

క. అప్పుడు ధృష్టద్యుమ్నుఁడు, నిప్పు లురులు
చూపులడరి నిశితాస్త్రములం, గప్పెగురుని.
భార. ద్రో. 1. 168.

చ. చిరముగ నొల్వువడ్డవరసింహునికంటెను బెద్ద
వే శిరం, బురలఁగ నాటువడ్డజలజోద్భవు
కంటెను బెద్దవే...కు. సం. 4. 432.

శా. వాలాగ్ని ప్తగిరుల్ సురారిపురిపై వ్రాలన్
విశీర్ణంబులై, రాలెన్ గోపురముల్ గ్రహం
బు లురలెన్. దశా. 2. 286.

(చ)—వలలో—పడు, చిక్కు.

క. ఒగ్గములు ద్రవ్వి పడుమని, యొగ్గెడు పెనుఁ
దెరల వలల నురలుమృగములన్, డగ్గఱి చం
పెడు వేడుక, పెగ్గలమై చిత్తమందు వెంటా
డింపన్. భాగ. 1. 454

(ట) విఱిగిపడు, కూలు.

సీ. పూఁదేనెదొన దాఁటఁ బొరలి యొడ్డురలిన
నిప్పలి కంత లాఁగెత్తెనొకతె. బహు. 2.28.

(త) క్షీణించు, నశించు. (చూ. ఉరలుకొను).

(ప) దొర్లు, జాఱిపడు.

ఆ. పొదివి పలువు రేయఁ బొడువ వ్రేయఁగ భగ,
దత్తుదంతిరక్తధార లొప్పెఁ, జెలువు రెట్టి
గాఁగ జేవులు సెలయేఱు, లున్నతాచల
మున నురులువట్లు. భార. భీష్మ. 3. 146.

క. డెందము గలంగఁ గన్నీ, రందంద మొగంబు
మీఁద నగ్గల మురులన్. భార. మౌ. 196.

2. విడిపోవు, విరియు.

క. నటనోద్భటుఁడై నమహా, నటునిజటాజూట
మురిలినన్ దొరఁగు మరు, త్కటకనది యది
యనుచుఁ జని, యటఁ గనియెన్ దుంగభ
ద్రనఘముఖముద్రన్. పాండు. 1. 188.

3. పగులు (చూ. గుబ్బు).

వ... పెనుబొబ్బలం బ్రహ్మాండకటాహంబు నిర్భరంబై గుబ్బు గుబ్బని యురల...భాగ 8. 208.

జ. ఉరలుకొను, ఉరలఁద్రోచు, ఉరలఁబడు, ఉరలఁబాఱు, ఉర్లఁబడు, ఉర్లపెంటెర, ఉర్లు.

ఉరలు² అ. క్రి. (త. ఉరి — దగ్ధమగు) దగ్ధమగు, మండు.

గీ. పెటిలె బ్రహ్మాండభాండంబు చిటిలె దిక్కు, లు
రలెఁ బాతాళభువనంబు లుదిలె వథము,
మేటి ధాటీజనితకాలకూటవిషము, చిమ్ము
విడివడియంతంతఁ బెచ్చుపెరుఁగ. భీమ. 4. 61.

('సప్తాధోభువనాన్యాసన్నిర్దగ్ధాని సమంతతః' మూలము.)

ఉర(రు)లుకొను — ఉరలు¹. (స్వార్థమున 'కొను'.) (క్షీణించు, నశించు)

సీ. అఖిలజీవులు నిజవ్యాపారశూన్యులై యు
న్నత తేజంబు లురలుకొనఁగ. గీ. జరగున
య్యవస్థా విశేషంబు లెల్ల, విదితమగునట్లు
పలుకుట యది నిరోధ, మన నిది యహం
తప్రళయం బనంగఁ, బరఁగు...భాగ. 2.
266.

ఉరశించు అ. క్రి. వెలుఁగు, ప్రకాశించు. (బ్రౌ. చి. ని. శ. ర.)

ఉరవడి — ఉరువడి, ఉర్వడి. వి. (ఉరవు¹ + వడి. త. ఉరువణి, ఉరవణి.) 1. మిక్కిలివేగము.

సీ. ఉరవడి సేనలు దెరలఁ బైఁ దోఁతెంచుధూళి
పెల్లడరినఁ దూలపోక. భార. విరా. 4. 62.

సీ. కుప్పించు నురవడిఁ గుంభిని వడిఁ గ్రుంగి
సర్పాధిపతి తలల్ సదియ నదుమ. భా. రా.
యు. 628.

చ. ఉరవడి నేఁగుచోట నొకయుగ్మలి యొల్లె
చెఱంగు మేదినీశ్వరునిభుజావిభూషణము
వజ్రములం దవులంగఁ జాఱివన్. నైష.
8. 94.

2. శౌర్యము, పరాక్రమము.

క. తరువు వెసఁ బెఱికికొని నీ, వురవడిమై గవిసి
తేని యుభయబలము వ, చ్చెరు వందుచుఁ
జూచి వృకో, దరుఁడ వగుట యొఱుఁగకున్నె
తద్విధ మేలా. భార. విరా. 3. 266.

క. కురుబలముఁ దొడరి గెలువఁగ, సురగణము
లకైన నరిది శూరోత్తమ నీ, వురవడి గెలి

చితి భాగ్య, స్ఫురణంబును బాహుబలముఁ బొగడం దగదే. భార. ద్రో. 5. 7.

3. విజృంభణము.

వ. భయంకరంబగు నతిసంకులంబున సామజ వాజి రథంబులయురవడికి నోసరింపనికాలు బలంబులు... భార. భీష్మ. 1, 267.

చ. పొరిఁబొరి నార్పుచుం గవిసి భూరితరంబుగ గర్జదభ్రముల్, ఖరకరుఁ గప్పినట్లు రణ కర్కశు నారఘువీరుఁ గప్ప నాయురవడి చూచి యప్పుడు నృపోత్తముఁ డొక్కఁడు వీంద్రుడు పల్వురిద్దఱ మెటులౌనో యంచు మదిదూలఁగ నుండిరి నింగి నిర్జరుల్. భా. రా. అర. 1. 198.

జ: ఉరవడించు. ఉరవణించు.

ఉరవడించే — ఉరవణించే, ఉరువడించే, ఉరువణించే. అ. క్రి. (√ఉరవడి) 1. వేగిరపడు. (చూ. ఉరువడించు.)

2. విజృంభించు, రేఁగు.

సీ. కసిమసంగినమాఱి గడఁగి జీవులమీఁద నుగ్రతఁ గవియునట్లురవడించి. భార. ఉద్యో. 2. 189.

వ. ఇవ్వరుసున నిజపార్శ్వచరులైనచతుస్సహస్ర యక్షప్రవరులం బరిమార్చి పేర్చిన ప్రహస్తాదులం గనుంగొని నిర్నిద్రరౌద్రంబున మాణిభద్రుండు వానిపై నురవడించిన. ఉ. రా. 3. 37.

3. పరాక్రమించు.

ఉరవణించే—ఉరవడించే.

(విజృంభించు, రేఁగు)

చ. యజనము దానకర్మమును...సంగరంబునన్, విజితవిభీతిమై నురవణించుటయున్ నృపధర్మముల్ గురువ్రజతిలకాయమాన సమరంబునుధర్మువు వీనిలోపలన్. భార. శాం. 2. 224.

ఉరవు¹—ఉఱవు. విశే. (√ఉరు) 1. ఉచితము, అర్హము, తగినది, అనుకూలము.

క. దురమునకు న్మధురయుఁ బుష్కరముఁ బ్రయాగంబుఁ దగినకలఁకులు మీ కే,దుర వగు వది గొనుమనె హరి...ఉ.హరి.4.208.

2. అధికము, గొప్పది.

ద్వి. ఉరవుకెంజడ లెల్ల నొగిఁ జుట్టుఁగట్టి. పల. 1. 14 పం.

సీ. లలితసంపచ్ఛాలిలక్ష్మీవిలాసమై యురవైన వైకుంఠపురము వోలె. మొ. రా. బాల. 3.

3. ఔచిత్యము.

వ. ఉరవున నూఁకియు వెరవునఁ దాఁకియు... ఉ. హరి. 6. 304 (శ. ర.).

ఉరవు² వి. (సం. ఉరః—ఱొమ్ము) వక్షస్స్థలము. ఆం. భా. 2. 187.

ఉరశ్ఛదము సం. వి. అ. పుం. కవచము.

ఉరసము సం. విశే. అ. న. శ్రేష్ఠము (ఇది సమాసోత్తరపదముగనే యుండును.).

ఉదా: అశ్వోరసము, నరోరసము. వనితోరసము.

ఉరసిజము సం.—ఉరోజము.

ఉరసిలుఁడు సం. విశే. (అ. ఆ. అ.) విశాల మైన ఱొమ్ముగలవాఁడు; శౌర్యవంతుఁడు.

ఉరసుఁడు సం. విశే. (అ. ఆ. అ.)—ఉరసిలుఁడు.

ఉరస్త్రాణము సం. వి. అ. న.—ఉరశ్ఛదము.

ఉరస్యము సం. విశే. (అ. ఆ. అ.) ఱొమ్మునం దుండునది, ఱొమ్మునఁ బుట్టునది.

ఉరస్యుఁడు సం. వి. అ. పుం. ధర్మపత్నియందుఁ బుట్టినవాఁడు, ఔరసపుత్రుఁడు.

ఉరస్వంతుఁడు సం. విశే. (త్. స్వతీ. త్.) ఉరసిలుఁడు.

ఉరసూత్రిక సం. వి. ఆ. స్త్రీ. ఱొమ్మున వ్రేలాడు ముత్యాలహారము.

ఉరి వి. (క. ఉరల్, ఉరుల్. త. ఉర్లు.) 1. వాగుర, ఉచ్చు, మృగములను పక్షులను పట్టుకొను రజ్జువిశేషము.

గీ. ద్రౌపదీరూప మనునురిఁ దగిలి తనదు, హృదయమనుమృగ మత్తఱి నుదిలకొనుచు. భా. విరా. 2. 24, శాం. 5. 578.

గీ. ఇరులు గెలిచిన యంతఃపురేందుముఖుల, కురులు మరుఁ డను వేఁటకాఁ డురులు సేసి, మరులు గొలుపంగ లేఁడయ్యె మనుజ

విధుని, సరులు లేనిదృక్షంజనశాబకముల. నైష. 3. 90. ఆం. భా. 2, 293.

2. కంఠపాశము.

గీ. వానిఁ దెగఁ జూడవై తేని వాయుపుత్ర,
నీవు గనుఁగొన నురినైన నీరనైన, నగ్ని
నైన విషంబునవైన నేను, మేము దొఱఁ
గుదు...భార. విరా. 2. 229.

ఉరిపోయు – ఉరిదగుల్చు.

ఉరివేఁటకాఁడు – ఉరి యొగ్గి వేఁటాడెడు వాఁడు. పి. శకుం. 3. 73.

3. చోరసాధనవిశేషము.

చ. ...కొ,య్యయు నురిత్రొంకి నారసము...
దశకు. 5. 72.

జ: ఉరిగోల, ఉరిత్రాడు, ఉరిదీయు, ఉరులు గొలుపు.

ఉరిగోల వి. (ఉరి + కోల) పిట్టలు మున్నగువానిని బట్టుటకై చివర నురి పెట్టి కట్టినకోల.

క. కట్టులుకఁ దడుకుచాటునఁ, బిట్టల నురిగోలఁ
దిగిచి బిఱుసున ఱెక్కల్, పట్టి విఱిచి...
భాగ. 7. 59.

ఉరిడె వి. కుమ్మరపురుగు, యమకీటము.

గీ. ఉరిడెపురు గెల్ల వేళల బురదలోనె, పొరలు
చుండియుఁ బంకంబుఁ బొందనట్లు, జ్ఞాని
యగువాఁడు సంసారసంగుఁ డగుచు,నెందు
నేనియుఁ బంకంబుఁ జెందఁ డభవ. రుక్మి.
4. 36.

ఉరిత్రాడు వి. వా. (√ఉరి) 1. ఉరిపోయుట కుపయోగపడుత్రాడు, కంఠపాశము. మనుచ. 3 31.

2. ఒకవిధ మైనగాయమానము, శస్త్రవిద్యావిశేషము.

వ. తొలకరిమెఱపును ... హస్తారణంబును...
ఉరిత్రాడును...పదఖండనంబును,లోబిత్తరి
...అనియొడిగాయమానమ్ములును. మల్లుపు.
3. 69.

ఉరిదీయు స. క్రి. (√ఉరి) ఉరిపోసి చంపు.

(వ్యవ) నరహత్య చేసినవాని నురిదీసినారు.

ఉరియాట వి. (√ఉరియాడు) ఉరియాడుట, సందేహము.

గీ. ...ఇట్లు...మీరు సెప్పంగ నురియాటమేలె.
భార. శాం. 1. 275. (శ్లో. న తే భిశంకే
వచనం యద్బ్రవీషి తపోధన. సం. భార.
శాం. 31. 10.)

ఉరియాడు అ. క్రి. డోలాయమాన మగు, సందేహించు: కళవళపడు.

క. అందంద పొడముతమకము, ముందటికిం
దిగువ సిగ్గు మునుకొని నిలుపం,డెంద ముఱి
యాడ నిలిచిన, మందగమనఁ జూచి హరి
కుమారసుతుండుఁ. చిత్రభా. 5. 143.

వ. అని వితర్కించుచుఁ గిరీటి యురియాడు
చిత్తంబునుత్తలం బుడిపికొని...భార. విరా.
1. 161.

క. సతి దనపతివచనంబులు, మఱిఁ జొనుపుం
దెంపు మాను మాన వెఱచు న, య్యతిథి
పనుపు సేయక త్రోఁచుతలఁ పలవఱుచుఁ
జేయఁ జూచుఁ దలరున్.

గీ. ఇటు లురియాడుచి తంబు నెట్టకేని, నాధు
[illegible]ంచె అ. క్రి. వెమినకుఁ జొరంగ, నూలుకొల్పి
[illegible]ప్పన శ. ౯.) ఎనఁ గిలుకొన్న, లజ్జవేఁగునఁ
యహారుసాలంగ మోము. భార. అను. 1.
72,78.

2. చెదరు, చలించు.

మ. కచభారం బురియాడి వెన్నొరయ. చిత్ర
భా. 3. 60.

ఆ. అన్న రేంద్రుపాణి యల్లనఁ దనకరా,బ్జ
మునఁ గీలుకొల్పి బహుళ బాష్పకలిత
వదనుఁ డగుచు గళమున నెలుఁగురి,యాడ
వగచి యమ్మురాంతకుండు. భార. శల్య.
2. 361.

జ: ఉరియాట.

ఉరియు[1] అ. క్రి. (క. ఉరి. త ఎరి.) 1. ఎరియు. కాలు. దగ్ధమగు: పరితపించు.

సీ. దక్షాధ్వరానలత్రయతీర్థ మొక్కటి యో
గాగ్ని నెందేని నురిసె గౌరి. భీమ. 3. 66,

ఆ. ఇదియ,తల్లులార కరము తప్పయితోఁచుట,
మల్లమలఁతపేర్మి నురియుచుండు. భార.
మౌ. 201.

2. ఉడుకు, పక్వమగు.

వ. పాకంబునకు రాక యుండ వెండియుఁ దన సవరించిన కాష్ఠంబులు గ్రమంబున నిడి యనలంబుఁ బ్రబలంబు సేయం గాష్ఠంబులు సమసెఁగాని యారేఁగుఁబండ్లురియవయ్యె. భార. శల్య. 2. 192. ('న చ స్మ తాన్యపచ్యంత' మూలము.)

3. (వెండ్రుకలు) తెల్లనగు, నరయు.

చ. ఉరిసినతెల్లవెండ్రుకలు నూడినదంతము లంబకంబులన్, గురిసెడుబాష్పజాలములు గూనువడంకెడు మస్తకంబు...హంస. 2. 34.

ఉరియు² అ. క్రి. (త. ఉళై.) ఒరపిడినొందు, రేఁగు.

గీ. అరులు మనమీఁద నురవడి నరుగుదేర, నేము సిడిముడిపడుచుండ నిట్టు లనుట, యొప్ప దురిసినపుండుల నుప్పు వెట్టెదరయ దీనికి నిన్ను నేమందుఁ బార్థ. భార. ద్రో. 5. 358.

క. చాలఁగ నురిసినపుండులు, గోలలఁ గెలఁకుట. పి. శకుం. 3. 170.

ద్వి. ఉరిసినపుండ్లపై నుప్పును జల్లి, కెలఁకఁజేసెదవు నేఁ గినిసితి నేని, చక్కఁజెట్టఁగ లేరు ...ద్వి. హరిశ్చ. ఉ. 1257.

ఉరియు³ అ. క్రి. ఉలియు, చలించు.

గీ. కాను లురియంగఁ బిఱుఁదులుఁ గదలి మేఖ, లావళులు గదలింప నేత్రాంతు లలరఁ, జెరువు ద్రచ్చుచు వేకువఁ బ్రేమ మిగులఁ, జాడి రబ్జాక్షు గోపాలభామ లెలమి. హరి. పూ. 8. 168.

ఉరీకారము సం. వి. అ. పుం.—ఉరరీకారము.

ఉరీకృతము సం. — ఉరరీకృతము.

ఉరు — ఉఱు¹.

(మేలగు, శ్రేష్ఠమగు, అధికమగు.)

క. ఈలోకమ యురుఁ గొందఱ, కాలోకము కొందఱకు నిహంబును బరమున్, మేలగుఁ గొందఱ కధిపా. భార. అర. 4. 174. (ఉరున్ :- మేలని తోఁచును అని తాత్పర్యము.)

(తగు)

క. ...క్రియ, న్విమనక పరిశుద్ధి జీవునికిఁ జేయుటురున్. భార. శాం. 5. 417.

జః ఉరవు¹, ఉరవడి.

ఉరుకాలము సం. వి. అ. పుం. 1. మహాకాలలత. 2. దీర్ఘకాలము.

ఉరుక్రముఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. పెద్ద యడుగు లిడువాఁడు వి. అ. పుం. విష్ణువు, వామనమూర్తి.

ఉరుజు వి. మత్స్యవిశేషము.

సీ. మినికల్లురుజు తేలుమేను తొల్లిక జాతి గొరక మాపురమును గుంటముక్కు. గీ... పరిగె రొయ్యాది యగుమీలఁ బట్టునతఁడు. హంస. 4. 187. ('ఉరుజ' శ. ర.)

ఉరుటు వి. (త. ఉరుటు – 1. కంపితస్వరము. 2. ఉంగరము) 1. (సంగీత) కంపితస్వరము. 2. ఉంగరము.

సీ. అంగహారముఁ జూపి యంగాధిపుమనోహరాంగహారముఁ గొన్న యబ్జవదన, యురుటింత గనిపించి హూణాఢ్యుకెంగేలియురుటుఁ గైకొన్ననీలోత్పలాక్షి. బహు. 5. 63.

(పై రెండర్థములకు ఇదియే యుదాహరణము)

ఉరుధోడ వి. మల్లవిద్యాసంబంధమగు పదునాలుగు విసరులలో నొకటి.

వ అప్వీరుండు ... ఉరుధోడ ... ఝాటు నివి మొదలైన పదునాలుగువిసరుల మర్మంబులుం జూచి...హంస. 1. 206.

ఉరుబూకము సం. — ఉరువుకము (వృ.వి.).

ఉరుమ వి. (త. ఉఱుమి.) తప్పెటవలె గుండ్రముగా నుండెడిదియు చుట్టు వంపఁబడిన పట్టెకు సందు లేర్పఱచి యాసందులలో కంచుతేకులబిళ్లలు రెండు మూఁడు గూర్చినదియు నైన చర్మవాద్యవిశేషము (ఖంజరి).

వ. మృదంగం బుపాంగం బావజంబు దండె తాళంబురుమ ... లోనగు నసంఖ్యాతవాదిత్రత్రితయపరంపరలు...ఆము. 4. 85.

వ. ఉరుమ గినిసగరిన్ దేఁటిమ్రోసిన క్రియ వాదాలక. మనుచ. 4. 115.

ఉరుమం(ముం)జి-హురుమంజి. వి. (హిం ఆర్మజ్.) పారసీకదేశమునందలి యొకమండలము; అచ్చ

ట నూడుసముద్రము (ఇవి మంచిగుఱ్ఱములకును, మంచిముత్యములకును ప్రసిద్ధికెక్కినవి.)

సీ. సింహళంబున గంధసింధురమ్ములు దెచ్చి యురుమంజిబలు తేజివారులు తెచ్చి. హర. పీఠి. 25. ('హురుమంజి' ముద్రి.)

ఉ. నాయపరంజిమేడ యొకనాఁడును జూడవుగా యగోచరం, బాయురుమంజిముత్తియపుటన్నువసోరణగండ్లయందము...సారంగ. 2. 62. (శ. ర. పా. చూ. బ్రౌ. హురుమంజి.)

ఉరుముడు వి. వృక్షవిశేషము (బ్రౌ.).

ఉరులుగొ(కొ)లుపు స. క్రి. (√ఉరి) – వలలో వైచు–వశపఱచు.

సీ. హరిఁ దెత్తుమే నీకు నమ్ముడుపడియుండ... ఉరగేంద్రుఁ దెత్తుమే యురులుగొలిపి. కు సం. 6. 674, 8. 267.

ఉరువడి–ఉరవడి.

(మిక్కిలివేగము.)

సీ. ఉరువడిఁ బఱతెంచి యురుపక్కియలు దాఁకి గంధసింధురకోటిఁ గనుపుకొట్టి. రాజ. చ. 2. 75.

జ: ఉరువడించు, ఉరువణించు, ఉర్వడి.

ఉరువడించు–ఉరవడించు (√ఉరువడి.)

(వేగపడు, తొందరపడు.)

ద్వి. అని గర్వదుర్వారులై పల్కుచున్న, దనుజులనందఱఁ దప్పక చూచి, యురువడింపకుఁడి యోహో మానుమానుఁ, డంసి కార్యము చూతుమని విభీషణుఁడు. రం. రా. యు. 238 పా. 26 పం. (ఉరవడింపకుఁడు. శ. ర. పా.)

ఉరువడు అ. క్రి. నెఱవేఱు, నెగ్గు.

క. నీసట్టురువడ నొక్కటెఁ, జూపి యొకతెగర్వమడఁచుచున్ వలయుగతిన్, ప్రాపింపవచ్చు భోగము, నీపుణ్యం బినుమడించి నేఁడు ఫలించెన్. కళా. 8. 211.

ఉరువణించు–ఉరువడించు, ఉరవడించు.

(పరాక్రమించు.)

వ. భీషణం బగుసేనయుఁ దానును నతని వెనుకొని చని యతిరయంబునం బురంబు చొర నురువణించినన్. కళా. 8. 78.

ఉరువు¹ వి. (త. ఉరుపు, ఉరువు) 1. స్వరూపము–వస్తువు.

ఉదా; ఇత్తడిసరకులు మొత్త మెన్నియురువులో లెక్కచూడుము (పశ్చిమాంధ్రము.).

వ. హరుని గుఱించి వత్సరసహస్రము ఘోరతపంబు చేసి త,త్కరుణ దుకూలకంథయును దండముఁ గావలు రత్నపాత్రమున్, వరమునఁ గాంచె మద్గురుఁ డవారణమైఁ బ్రబలాఖిధాముఁ డీ,యురువులచేత నయ్యెడు ప్రయోజన మెల్లను జిత్తగింపుమా. విక్ర. 2. 6. చి. ని. పాఠము ('ఉరువిడి' అను శ. ర. ముద్రిత పాఠములు చింత్యములు.)

2. విధము, ప్రకారము.

వ. ఏనదులుం దనకు సరి రావని నవ్వునురువున నురువులు చూపుచు...వరాహ. 10. 62.

గీ. తెఱవయధరంబు పవడంపుఁదీవెయురువు. విక్ర. 6. 25

ఉరువు² స. క్రి. 1. మాను, విడుచు, త్యజించు.

ఆ. కరము నతురంబుఁ గానంగఁ బోలు వే,దార్థచింతనమున నమ్మిథువము, నందుఁ బూర్వమురివి యపరంబు నేపట్టి, నిలువ వలయు నధిక నిష్ఠ గలిగి. భార. శాం. 6. 144.

ఉ. చేతిశరాసనం బురివి శీఘ్రము సర్వవిపక్షజీవితా, ఘాతిని యైనయుగ్రగదఁ గైకొని వైచినఁ దన్నిపాతనన్, సూతతురంగకేతువులు చూర్ణములై యెడలెన్... హరి. ఉ. 10. 71.

గీ. ఊడ్చి బొందువు వ్రచ్చి వ్రేవురివి వంజు, డంతయును బుచ్చి పాదుకగా నమరఁగట్టి. భార. శాం. 3. 499.

2. వెడలించు.

ఆ. మరువు లురువువెడఁదనోళ్ల తోడుత మోర, లెత్తికొనుచు వేఁదుకొత్తినట్టు, లుబ్బు రేఁగియున్న యుష్ట్రములును. భా. రా. యు. 518.

ఉరువు సం. విణ. (ఉ. ఉ, ర్వీ. ఈ.) 1. వెడలుపైనది, విశాలము. 2. పెద్దది. 3. మిక్కిలియైనది, అధికము. 4 శ్రేష్ఠము. (వరీయము – ఉరుతరము. వరిష్ఠము – ఉరుతమము.)

ఉరువుకము సం. వి. అ. పుం. 1. ఆముదపుచెట్టు. 2. ఎఱ్ఱాముదపుచెట్టు.

ఉరువువు సం. వి. ఉ. పుం. ఎఱ్ఱాముదపుచెట్టు.

ఉరువూ(బూ)కము సం. వి. అ. పుం. ఆముదపుచెట్టు.

ఉరోగ్రహము సం. వి. అ. పుం. ఱొమ్మునఁగలుగు నొకతెవులు.

ఉరోఘాతము సం – ఉరోగ్రహము.

ఉరోజము సం. వి. అ. పుం–వక్షమునఁ బుట్టినది– కుచము.(ఇట్లేఉరోజాతము,ఉరోభవము,మొ)

ఉరోభువు సం. వి. ఊ. పుం. ఉరోభవము,కుచము.

ఉరోహస్తము సం. వి. అ న. మల్లయుద్ధభేదము· (ఇందు హస్తముతో ఱొమ్ము గొట్టుకొని బాహుయుద్ధము చేయుదురు.)

ఉర్లఁబడు – ఉఱులఁబడు. అ. క్రి (√ఉర్లు)

(కూలు, పడిపోవు)

మ...పరిఖాంభోనిధిలక్ష్యమాణపురసౌభాగ్యంబు మించుచు...వియద్గంగాతరంగాహతిన్, దరు లుర్లంబడి పెల్లగిల్లి పడు నానాశంబు చందంబునన్. చంద్రా. 1 11.

ఉర్లు – ఉఱులు¹ అ. క్రి.

(రాలు)

ఉ. యక్షవరాజ్ఞ మౌళి నిడి యక్షులు నక్షుల నిప్పు లుర్ల ...ఉ. రా. 8. 8.

(దొర్లు.)

దండ. పుష్కలావర్తకాబ్దంబులన్ బంపఁగా నంపజాలంబుగాఁ గొండ లుర్లంగ వర్షించినన్. పారి. 5. 38.

ఉర్లుపెంజెర వి. (√ఉర్లు) ఒకజాతిపెంజెర, సర్పవిశేషము.

సీ. వ్రల్లదంబునఁ ద్రుళ్లువల్లనాగులు నాగపెంజెరలును బొట్టపెంజెరలును, శంఖపాలకులును జాతినాగులు నుర్లుపెంజెరలును వెఱ్ఱిపెంజెరలును. ద్వా. 8. 100.

(ప్రాంత ప్రతి పా. చుట్టు పెంజెర చి. ని. పా. తుచ్చుపెంజెర బ్రౌ. పా. తుమ్సుపెంజెర శ. ర. పా. ఉర్లుఁబెంజెర ముద్రి. పా.)

ఉర్వటము సం. వి. అ. పుం. (ఉరు+అటము)సంవత్సరము.

ఉర్వడి – ఉరువడి.

(మిక్కిలివేగము.)

చ. ఒడిసెలరాతిచందమున నుర్వడి సింగిణికోలవాలుకై ,వడి...సారంగ. 1. 93, 96.

ఉర్వర సం. వి. ఆ. స్త్రీ. 1. ఎల్లపైరులు పండెడు నేల, సర్వసస్యాఢ్య మగుభూమి. 2. భూమి.

ఉర్వశి సం. వి. ఇ. స్త్రీ – గొప్పవారిని వశపఱచుకొనునది– ఊర్వశి. ఒకానొకస్వర్గవేశ్య.

ఉర్వారుకము సం. వి. అ. న – ఉర్వారువు.

ఉర్వారువు సం. వి. ఉ. పుం. దోస (వృ. వి).

ఉర్వి సం. వి. ఈ. స్త్రీ–విరివియైనది–భూమి, నేల.

ఉర్వీధరము సం. వి. అ. పుం. - భూమిని ధరించునది – పర్వతము.

ఉర్వీభృత్తు సం. వి. త. పుం. 1. కొండ. 2. రాజు.

ఉర్వీరుహము సం. వి. అ, హా. పుం–భూమియందు మొలచునది – చెట్టు.

ఉఱక – ఉరక (చూ.).

(పలుకక, మాటాడక.)

క. వెఱచఱవ నింతకంటెం, దఱచుగ బాణంబు లేసి తడయక పగఱం, జెఱుతువని యిసుము చల్లుచు, నుఱక ధనంజయుఁడు రణజయోన్నతుఁ డరిగెన్. భార.సభా, 2. 306.

(వ్యర్థముగ, ప్రయోజనము లేకుండ; నిష్కారణముగా.)

చ. ఎఱిఁగియెఱింగి...దుర్నయుఁ డైనవీనితో, నుఱక పెనంగ మాకుఁ జలమో ఫలమో... భా. రా. యు. 916.

సీ. ఉఱక దివోదాసు నుచ్చాటనముచేసి...కాశీ. 6. 189.

ఉఱవడి – ఉరవడి. (ఉఱవు+వడి)

(విజృంభణము.)

క. విఱిగి పఱచుసైన్యంబుల,వెఱ పెల్లను దీర్చి చటులవిక్రమగరిమన్, మెఱయఁగ నుగ్రుఁ

దాఁకిరి, యుఱవడి నార్పులును బొబ్బలుఱు
ములఁ దెగడఁగ. శాశ. 2. 45. ('ఉరవడి' ముద్రి. 'ఉఱుములు నార్పులును బొబ్బలుఁగవడి నెగడఁగ అని 'ఉఱుము' క్రింది శ. ర. పాఠము.)

ఉఱవు — ఉఱ్ వు¹. (√ఉఱు¹) విణ. 1. ఉచితము, యుక్తము.

ఆ. అంతతోడ నెల్లయాపదలును దీఱు, వశ
మధిక గౌరవంబు నొందుఁ, గూడి మనుట
గలుగుఁ గురుపాండవులకు ని, త్తెఱఁగు
మీఁద మీకు నుఱవగాదె. భార. ఉద్యో. 3. 380.

క. ఎఱిఁగించి మీకు ననికిఁ, నొఱపు సకలదైత్య
కోటియును మీరలు నే, ర్తుఱఁ జని యం
దుండుఁడు గడు, నుఱ వని నెయ్యంపుసముచి
తోక్తులఁ దెలుపఁగ. నిర్వ. 2. 80

2. అధికము; విశాలము.

క. ఉఱ వగునారుగపంటలు, గొఱియలపాఁడి
యును దఱ చగుఁ బురుషులకుఁ, దెఱవల
చుట్టము లయ్యెద, రెఱచియ భుజియింతు
రర్థి నెల్లజనంబుల్. భా. అర. 4. 295.

చ. ...ని, న్నుఱపుగ నేను వేఁడుకొన యుక్తుఁ
డఁ గాక మొఱంగి నన్ను, న,క్కఱపడి నీవు
వేఁడుటది కర్జమె నిర్జితదైత్య చెప్పుమా
...భార. ఆది. 7. 366.

క. కఱకంఠునిభక్తులకుఁ, జెఱుతొండఁడు మిగుల
భక్తి సేయుచును గడుఁగ, దఱ చగుపెను
వానలలో, నుఱ వగుకూటముల మడుఁగు
లో రెము లిడుచుఁగ. హం. 2. 82.

3. ఔచిత్యము.

ద్వి. నెఱిచకోరములకు వెలవెలవంట, యుఱ
వేది విరహుల నుడికించుమంట. రం. రా. యు. 318 పా, 12. పం. (శ.ర.పా. 'ఉరవేది' ముద్రి.)

జ; ఉఱవడి.

ఉఱిది వి. (క. ఉఱుబు. త. ఉఱుది.) 1. వేగము. వడి.

గీ. మరుని వాశికసాయకోత్కరము కరము, ధర
ముఁదరమిడి మెఱము చేయఁగది సొరిది,
నుఱిదినవి మెట్లు తెగఁగోయునురునదియు, రం
బుల జనింపవో శతాంగములు గావొ. వసు. 2. 115.

క. కవలని నీటికి మీనము, లెదురెక్కెనె యుఱి
దిఁ బాఱునేటికిఁ బోలెం, బదవి నిరుద్యోగు
లఁ బొం,దదు సోద్యోగులన కాని ధార్మిక
ముఖ్యా. వేం. పంచ. 2. 160.

2. శక్తి, బలము.

గీ. తిరుగఁబడి కురులతగరుల్ దీకొనుగతి, నుఱి
దిఁ దలఁదలఁ దాఁకెడు రొకరి కొకరు.
ప్రబంధ. 86.

విణ. తీవ్రము.

క. ఉఱిదివిషము పెంపున నిడి, చెఱ నున్న ప్రవా
గివర్స్రఁ జెచ్చెఁగఁ జంపఁ, దెఱఁగు విచారించి
తి మతఁ, డఱుగమిఁ బచ్చె వనువాంగ్మై లలి
శాంగి. దశకు. 7. 149.

ఉఱియ విణ. (త. ఉఱవియన్ — బలవంతుఁడు, ధీరుఁడు.) 1, ధీరుఁడు, దిట్టతనము గలవాఁడు.

గీ. అనుచుఁ బెక్కు దెఱఁగుల నడలుచున్న,
యన్నఁ గన్గొని లక్ష్మణుఁ డనియె నహహ,
తెఱవ కై యిట్టు చెల్లఁబో దిటము దప్పి,
యొఱలఁ దగునయ్య నీవంటియుఱియ దొ
రకు. అచ్చ. రా. అర. 103.

2. క్రూరము; దుష్టము, చెడ్డది.

క. అని మరుబాములఁ బడ తే, నని కైదుపు
దుస్సి దాఁటునాయితముబలెఁగ, బెనఁగునల
యుఱియచేసురి, య నులిమి బలిమి విడిపించి
యను ననురక్తిఁగ. సారంగ. 2. 295. (ఉఱియ — క్రూరురాలి.)

వ. అట్లు బుద్ధికౌశలంబున నేను నియ్యుఱియ
యొలుకచోట నిక్షేపంబు గలదని నిశ్చయిం
చితి...వేం. పంచ. 2. 117.

ఉఱియు అ. క్రి. ఇల్లు లోనగునవి వానిపై కప్పు చెడి యాద్వారమున కురియు; కురియు.

సీ....నా కొక్కమందిరము నిర్మింపుమీ యుదక
ధారలచేత మఱియకుండ. కాశీ. 7. 40.

గీ. పల్లి మామూల వలిపిరి చల్లు నిచట,
మఱియు నీదాయ నిద్రమై నుందు నచట,
మహిత రామానుజోదీర్యమాణ భాష్య,

ముఖబహుగ్రంథసామీప్యమునకుఁ జనకు. విప్ర. 3. 72.

గీ. బోరుబోరున వర్షాంబుధారలుఱిసె. శుక. 1. 187.

జ : ఉఱుపు.

ఊఱు¹ - ఉరు. అ. క్రి. (క. త. ఊఱు.) 1. కలుగు.

సీ. అరదంబు లడరిన నళనివేగోద్ధతు లుఱ మీఁద నుఱుముగా నుఱుకువారు. భా. రా. యు. 976.

2. బహిర్గతమగు, పైకివచ్చు

ద్వి. మెఱుఁగుఁగోఱ లుఱ వల్మీకముల్ వెడలి. ద్వి. హరిశ్చ. పూ. 1961.

3. తగు, ఒప్పు, ఉచితమగు.

క. ...జగంబును, గులమును రక్షించు టుఱదె కువలయనాథా. భార. ఆది. 5. 111.

చ...నీ, యుఱుకడ కేఁగి తోడుపడు మొడ్లకు నెవ్వరి కేని...భార. ఉద్యో. 4. 179.

ఉ...ఇది పథ్యము సుమ్మొకనక్క నిచ్చి సిం, హమ్ముల విల్చికో లుఱదె యన్యులె వారలు కౌరవేశ్వరా. భార. సభా. 2. 181.

4. ఇష్టమగు.

క. తెలిపి గొని నీవు నొచ్చినఁ బిఱుఁదనె చొచ్చెదము రిపులు పెల్లగిలఁగ నం,దఱ మును మా కిది యెంతయు, నుఱునట్టి వరంబు దీని నొసఁగుము పుత్రా. భార. ద్రో. 2. 7.

జ : ఉఱవు.

ఊఱు² (క త. ఊఱు. దీనికి వ్యతిరేకమునందే ప్రయోగములు కనఁబడుచున్నవి.) స. క్రి. లక్ష్యపెట్టు, గణించు, సరకుగొను.

చ. ఉఱఁడు సురేంద్రుడైన బలియుండు హిడింబుఁడు...భార. ఆది. 6. 194, 7. 271.

క. ధనదుధనసంఖ్య నవనిధు,లన విని యర్థేశ నామమతనికి నీ మే, మొనర నసంఖ్యార్థేశుల, మని ధనపతి మఱరు పేర్మి నప్పురి వైశ్యుల్. కు. సం. 7. 358, 3. 259.

క. పిఱుఁదం గురుధరణీపతి, నఱచేతం బ్రాణములు ఘనారాతిబలం, బుఱని తెగువ ముందటఁ బెన్గొఱలుట చిత్తమునఁ బెట్టుకొని విహరించెన్. భార. స్త్రీ. 2. 87.

అ. క్రి. మాను, విరమించు.

వ. పజ్ఞిన్యప్రసాదంబున మహాదృష్టి కొడుకుల వయిం గురియించి యయ్యురగుల విగత పరితాపులం జేసి కద్రువ గర్వంబు నుఱక గరుడుని వినతనుం బనులుగొను చున్నంత. భార. ఆది. 2 47.

సీ. ఉక్కుతాఁకున త్రుక్కి నిక్కి ప్రక్కలు నొక్కనుఱక కల్లేటి నాకొక్కరణంబు. మనుచ. 4. 58.

2. జంకు, వెనుదీయు.

క. ఉఱఁడు సుసిఖండంగొని,నఱక నయోమయము లగు ఘనస్తంభములన్...కకు. 4.45.

క. ఉఱక యెదురేఁగి మూఁకకు, నుఱికి మొఱఁగు కొనుచు మిగుల నుగ్రాకృతియై, కఱవం బైకొనఁ బెల్కుఱి,పఱచిరి తద్భటులు రాజపట్టుకుఁ బెలుచన్. భోజరా. 6. 258.

ఊఱు³ - ఉఱ్ఱు² (చూ.)

జ: ఉఱుఁద్రాడు.

ఊఱు⁴ - ఉఱ్ఱు¹ (చూ. 2. వ అర్థము)

వి. పాము ఉఱుకునప్పుడు పుట్టెడిధ్వని.

ద్వి. మెఱుఁగుఁ గోఱ లురల వల్మీకముల్ వెడలి యుఱు పుట్టఁ గోమలనుఱికి... ద్వి. హరిశ్చ. పూ. 1962 పం.

జ: ఉఱుకొట్టు, ఉఱువు.

ఊఱుఁద్రాడు - ఉఱ్ఱుఁద్రాడు. వి. దే. (ఊఱు³ + త్రాడు) ఆవులను పాలుపిదుకునప్పుడు వెనుక కాళ్లకు కట్టుబందపుత్రాడు.

వ. ఉఱుఁద్రాళ్లుం దలుగులు తలమొలలం బుట్టి యుట్టు నట్టుమం గలయం బాఱి త్రేపుల నేర్పరించువారును. హరి. పూ. 5. 142.

గీ. తీరకల్లరంబు నుఱుఁ ద్రాళ్లుఁ దేరఁ బట్టి, యమరుగోపాలకృష్ణు నల్లంతఁ గాంచె. వి. పు. 7. 338.

ఉఱుకు (ఉర్కు) అ. క్రి. (త. ఉఱుక్కు.) 1. దుముకు.

క. మఱియు నొకవిల్లు గొనున, త్తెఱపిన విరథుఁడుగఁ జేయ ధృతిఁ గంపాలం, బుఱక కొని విభుఁడు నేలకు, నుఱికి యత నిమీఁద నడరె నుగ్రాకృతియై. భార. భీష్మ. 3. 27.

క. ఎఱిఁగి పిఱుసనిన వెసఁ బై, కుఱుకుదు సాళువము గాకి నొడిసినభంగిన్. భార. విరా. 2. 282.

సీ. ధనము లుత్కృష్టంబు లమధనంజయు మాట పాటిగాఁ గొనుము సోపానభంగి, నున్నది మార్గంబు యోగసమారోహణమునకు దానన నడచి కాక, వడి నుఱికపడ నీకు వచ్చునే ధనసంగ్రహంబు భోగార్థకృతంబు దుఃష్ట, మగుటయుఁ గలదు యజ్ఞార్థకృతంబైన నదియు నిచ్చెన బ్రహ్మపదము నంద. భార. శాం. 1. 144.

2. పరుగెత్తు, పాఱు.

చ....ఘర్మధేను వా, కెళవుల నాడువాలభుజ గింగని గోండ్రని యంగలార్చుచుం, గళగతఘంటమ్రోయ నుఱుకం బిడుగుంబలెఁ దాఁకి యుద్ధతిన్. ఆము. 3.19.

గీ. ఆరెకులు చూచిరేని మహాప్రమాద, మీవిలాసిని విడిచి నీ వెచటి కయిన. వేగ నుఱుకుము కాదేని విశ్వసించి, పూని నాయుపదేశించుబుద్ధి వినుము. హరిశ్చ. 4.107. ఆం. భా. 3. 86.

3. వెలికివచ్చు, ఉద్గతమగు.

సీ. కోర కెవ్వఁడు పదాంగుష్ఠ భాగంబున నుదు రాజు పొట్ట గుజ్జుఱుక నూఁదె. కాశీ. 3. 82.

లయగ్రా. పిఱుసనక యతఁ డడరి మెఱుఁగు గమి దశదిశల మెఱసి గిఱికొనుపరశు వుఱక గొని కోపం,బుఱుక నృపవరుని పయి నుఱికి కసిమసఁగి...పద్మ. 7. 278. (ఉఱుకన్ - బయలుపడఁగా)

వ. మెడ యొడిసి పట్టి గ్రుడ్లు వెలి కుఱుక నొక్కుచు...కళా. 3. 256. (వెలికుఱుకు- పైకివచ్చు).

జ: ఉఱుకుడుఁగప్ప, ఉఱుకుబొద్దు.

ఉఱుకుడుఁగప్ప వి. (√ఉఱుకు) ఒకజాతికప్ప. (బ్రౌ. చి. ని.)

ఉఱుకుబొద్దు వి. (√ఉఱుకు) పైకిఉబికిన బొద్దు.

ద్వి. బరుసుమీసము చెక్కుపైఁ బులిపిరియు, నుఱుకుబొద్దును మేన నొదవినదద్దుఁ, బిల్లి కన్నులు బల్ల పెరిఁగినకడుపు. నవనాథ. 3. 107 పొ. 20 పం.

ఉఱుకొట్టు అ. క్రి. (√ఉఱు^{4}) కోఁతి ఉఱ్ఱుమని ధ్వనిచేయు (శ. ర.).

ఉఱుత-ఉడుత. వి. (క. ఉడుతె. త. ఉఱుత్తై.) చిక్రోడము, వీఁపున మూఁడు నిడుపుచాఱలు గల యొకానొక జంతువు.

(భద్రవటవర్ణనము) సీ. ఉఱుతలు మొగడలు గఱవంగ దీనిపా ల్దొరిఁగియో తెలుపయ్యె హరునికై ల,మనఁగ...వరాహ. 12. 52.

సీ. ఉఱుత నా నుడుత నాఁ దరుమూషికం బగు ...ఆం. భా. 2. 87, అప్ప. 2. 197.

ఉఱుతవన్నె వి. ఉడుత వీపునం దుండు చాఱల వంటి చాఱలును, దాని వర్ణమువంటి వర్ణమును గల బట్ట.

సీ. బొమ్మంచు ముయ్యంచు సొప్పుళి హొంబట్టు నుదయరాగము కందు లుఱుత వన్నె. ప్రబంధ. 2. 72.

ఉఱుపు వి. (√ఉఱియు) ఉఱియుట. (బ్రౌ. చి. ని. శ. ర.)

ఉఱుము^{1} అ. క్రి. (త. ఉఱుము.) గర్జించు.

క. ఉఱుముచు మెఱుముచుఁ బిడుగులు,వఱలఁగ నలుగడలఁ బడ నవారితవృష్టుల్. ఆది. 8. 270.

ఉ. విల్లుఱుమంగఁ జేసి యొకవేఁడికరం బరివోసి యేసి య,బ్భల్లి దుప్రక్క నొంచిన నపాయపుటూపిరికుట్టు వట్టె మూ,ర్ఛిల్లి యొకింత లోఁ దెలిసి...కఱు. 2. 146.

వి. 1. మేఘధ్వని, గర్జనము.

క. ఉఱు ముఱిమి మూలగాడ్పులు, చఱచి విసరఁ జొచ్చె...హర. 2. 17.

2. వీరహుంకారము.

క. మాటికి మనపై నుఱుములు, చాటుచు వేగో
టులద్రిచరులుగోలువ...భా. రా. యు. 348.

ఊఱుము² – ఉడుము.
వ. తొఱుద్రొక్కనం గుక్కలచేఁ బఱివఱియైన
యుఱుములును...ఉ. హరి. 4. 29.
ఉఱుముతిండి – ఉడుపకుక్క.
ఉత్సాహ...ఎలుకవేఁట కుఱుముతిండ యేం.
...కు. సం. 2. 194.

ఊఱువు వి. (√ఉఱు⁴) కోఁతులు ఉఱ్ఱుమని చేయు
ధ్వని.
సీ. ఒండొరులఁ గడచుచు నుఱువులు మూఁపుచుఁ
బాతంలాడుచుఁ బరువు గొనుచు.... గీ. ...
అక్కోఁతిమూఁక యెలమి నడచి. అచ్చ.
రా. యు. 90.

ఊఱ్ఱటలూఁగు(ఱ్ఱూఁగు) అ. క్రి. (ఉఱ్ఱటలు +
ఊఁగు) మిక్కిలియూఁగు, మిగులచలించు.
మ. అనుచుం జెందము గందళింప ధృతి జవ్వా
డంగ మోహాంబుపై, కొనసిగ్గుఱ్ఱటలూఁగఁ
గ్రొవ్వలపుఁజూడ్కుల్ మిఱు వాంఛాలతల్,
ననలెత్తన్ నంనాథదర్శనసవానందం బమం
దాకృతిన్, గని యమ్ముద్దులగుమ్మ మన్మథ
బలాత్కాంస్ఖలన్మూర్తియై. కృ. శకుం. 2. 57.
క. తక్కఁగలదనుజవీరులు, తక్కటిగీర్వాణ
వరులు దలపడివైరం, బెక్కఁగ నెక్కటి
పోరిరి, యుక్కన బ్రహ్మాండభాండ ముఱ్ఱ
ట్లూఁగన్, శశాం. 5, 86
సీ. బలిమిఁ గావవపరంపరల నుఱ్ఱటలూఁచి శివ
వందిళ్లలోఁ దిరిగి తిరిగి ... చనుదెంచె ...
సాయంసమీరణంబు. వేం. పంచ. 4. 281.

ఊఱ్ఱాడు అ. క్రి. (ఉఱ్ఱు¹ + ఆడు–ఉఱ్ఱుమని కదలు)
మిక్కిలి చలించు.
గీ. గమనజవమున నుఱ్ఱాడుకావడదరి, కిఱ్ఱుకి
ఱ్ఱని భుజమునఁ గేళిసల్ప, గౌడరుద్రాక్ష
మాలికల్ కంఠసీమఁ, దవర వచ్చెను వేడ్క
వత్తైర్థికుండు. హంస. 1. 172.

ఊఱ్ఱు¹ వి. 1. చలించుటయందు ఊఁగుటయందును
అగుధ్వని కనుకరణము.
2. కోఁతి, మొ. ఉఱ్ఱుమని చేయుధ్వని.
జః ఉఱ్ఱటలూఁగు, ఉఱ్ఱాడు, ఉఱ్ఱూఁతలూఁగు.

ఊఱ్ఱు² – ఉఱు³. వి. బంధము, పాలు పిదుకునప్పుడు
ఆవుకాళ్లకుఁ గట్టుత్రాడు.
(హోమధేనువర్ణనము) సీ. కలహంబునకుఁ
బోదు కల్గివంతన తుష్టినొందు నందడి కోర్చు
నుఱ్ఱువేయ, వలవదు పిదుకుచో వరవృష్టి
ధారల చెలువునఁ జన్నులు చేఁపికురియు.
భోజరా. 4. 129.
ఉఱ్ఱుకట్టు – పాలు పితుకునప్పుడు ఆవుకాళ్లకు
బంధముసేయు.
జః ఉఱ్ఱుఁద్రాడు.

ఊఱ్ఱుఁద్రాడు – ఉఱుఁద్రాడు. వి. ఔ. (ఉఱ్ఱు² +
త్రాడు) పాలు పిదుకునప్పుడు ఆవుకాళ్లకు
గట్టుత్రాడు, బంధము.
సీ. కుఱ్ఱులఁ బట్టఁగ నుఱ్ఱుఁద్రాళ్లు వలదు కుండ
యొడ్డినఁ బాలు నిండఁ గురియు. మైరా
1. 57.

ఊఱ్ఱూఁతలూఁగు అ. క్రి. (ఉఱు¹ + ఊఁతలు +
ఊఁగు) 1. మిక్కిలి ఊఁగు, చలించు.
సీ. ఉర్వీధరశ్రేణు లుఱ్ఱూఁతలూఁగంగ నేడు
గాడ్పులు వీచు నెన్నఁడేని. కాశీ. 2. 51.
సీ. ముత్తియంబులవేరు చిత్తజన్మునితూఁగుటు
య్యాలపగిది నుఱ్ఱూఁతలూఁగ, రతినైపు
ణము చూచి నుతియించువిధమున మణిమ
యకాంచి కింకిణులు మొరయ. వరాహ.
4. 162.
సీ. యుగవిరామమున నుఱ్ఱూఁతలూఁపఁగఁ
జాలుగాలి కొండ దమింపఁ జాల దెట్లు. కాశీ.
2. 105.
గీ. ధరణియుఱ్ఱూఁతలూఁచె నాదైత్యవిభుఁడు,
కల్పవిసరంబువేళ దిగ్గజమువోలె. శేష.
4. 95.
(ప్రతాపము.) సీ. ఆదిత్యువస యాఁచి హాల
హాలంబున లోఁచి హుతవహుగర్వ ము
ఱ్ఱూఁత లూఁచి. కళా. 1. 76.
2. కుతూహలపడు, ఉత్సహించు.
మహాస్రగ్ధర ...తనివి సనక యత్తన్విఁ గీర్తింపఁ
బొచ్చెన్, దల యూఁచున్ దైవ్య మొందున్
దడ వగు నముచున్ డాయ మఱ్ఱూఁతలూఁ
గున్. సురా. 47.

ఉలంకలము సం. వి. అ. పుం. పెద్దనల్లచీమ, గండ్రచీమ.

ఉలక – చులక. విశే. (దీనికి కర్మధారయమునందు నిగాగమము వికల్పముగా వచ్చును.) చులకన, లఘువు (బ్రౌ. చి. ని. శ. ర. ఉలుక – అని సాం. ని. 24. చులుకశబ్దసాదృశ్యమును బట్టి చూడఁగా ఉన్మధ్యరూపమే సాధువేమో.)

జ: ఉలకన.

ఉలకన వి. (√ఉలక) లాఘవము. విశే.- లఘువు. (బ్రౌ. చి. ని. శ. ర. చూ. ఉలక.)

ఉలగరము – ఉలవరము,

ఉలపము సం. వి. అ. పుం. న. రెమ్మలు ఆకులు జొంపముగాఁ గలతీఁగ, ఒకటితో నొకటి పెనఁగొన్న ద్రాక్షలోనగునది. పుం. బల్బజము, మొదవగడ్డి.

ఉలవ వి. 1. సస్యవిశేషము, కుళుత్థము (వృ.వి.).

సీ. ఒప్పుఁ గుళుత్థాఖ్యయులవ యంచనఁగను ...ఆం. భా. 2, 236.

2. బ. వ. ధాన్యవిశేషము, కుళుత్థములు.

ఉలవరము–ఉలగరము. వి. (త. ఉళవీరమ్–ఉళవు–దున్నుట. ఈరమ్–పదను) దుక్కిపదను. ('తడిచేత నేల ఉబుకుట' శ. ర.)

జ: ఉలవరించు.

ఉలవరించు (√ఉలవరము) అ. క్రి. (నేల) దుక్కిపదను కలది యగు ('తడిచేత నేల ఉబుకు' శ.ర.)

ఉలస¹ వి. తృణవిశేషము.

ఉలస² – ఉలుచే.

సీ. కొరద దాసరికొయ్య కొఱ్ఱమీ నులస ముచ్చంగి వేడిస జెల్ల చాఱమీను. హంస. 4. 187.

ఉలసకమ్మలు వి. బ. కర్ణాటదేశమందలిస్మార్తబ్రాహ్మణులలో ఒక తెగవారు.

ఉలి¹ వి. (త. క. ఉళి.) 1. వడ్రంగికత్తి తెగఁగొట్టుట కుపయోగించు ఒకానొకపనిముట్టు.

సీ.....ఒవరు దారుచ్ఛేది యులి యనంగ. ఆం. భా. 2. 800,

2. ఱాతిని తెగఁగొట్టెడు ఒకానొకపనిముట్టు.

ఉ....మోములు రాహువుదంష్ట్రికాగ్రముల్, ముట్టనిచంద్రు లింతు లులి ముట్టనిలింగము లౌట చిత్రమే. కాశ. 4. 47.

సీ. గుద్దండ్లనుం బెద్దగునపంబులను గొట యొండొండ త్రవ్వుట యుక్కుటులుల, రాకట్టనపు చెడల్ గైకొని నఱకుట···గీ. ఓలిఁ గర్జంబుగా నెల్లయోధులకును, జెప్పి ... హరి. ఉ. 2. 15.

జ: ఉలియాడు.

ఉలి² – నులి. విశే. అల్పము. (ఇది వృత్తియందే కనఁబడుచున్నది.

క. గురుఁడనుజలనిధిఁ గడచితి, నొరులు దలంపంగ నాకు నులి గాలువ వీ,నరపతుల సరకుగొననీ, వందము సననిమ్ము నేఁటియని కలయకుమీ. భాం. ద్రో. 4. 68.

జ: ఉలిపచ్చి. ఉలివాడు¹.

ఉలింద వి. వృక్షవిశేషము (బ్రౌ. శ.ర.).

ఉలికిపడు అ. క్రి. (√ఉలుకు.) (ఆకస్మికముగాఁ గలిగినభయాదులచే) కంపించు, అదరిపడు, త్రుళ్లిపడు.

వ....నే నపహాసార్థంబు తృణమయసర్పం బమ్మునిపై వైచిన నతం డులికిపడి నా కలిగి నీవు నిర్వీర్యం బైనయురగంబ వగు మని శాపం బిచ్చె...భార. ఆది. 1. 156.

ఉలికిపాటు వి. (√ఉలికిపడు) ఉలికిపడుట, త్రుళ్లిపడుట.

సీ. ధానుష్కశింజినీధ్వానముల్ చెవిఁజాఱ నులికిపాటున నిద్ర లుడుగునవియు. ఉ. రా. 7, 410.

సీ. ఎడనెడ మిట్టించి పడుమీలబెళుకుల కులికిపాటొదవంగ నోసరిలుచు. కళా. 6. 228.

ఉలిపచ్చి – నులిపచ్చి. విశే. (√ఉలి²) కొంచెము పచ్చిగానున్నది.

(నేల) ద్వి. ఉలిపచ్చియై యుండ నొకయింతయూరి, పలుకెక్కి గుగ్గిలపదను గానిచ్చి. ద్వి. పరమ. 4. 265 పా. 8 పం.

ఉలిపి వి. ఒకానొకచెట్టు. (దీనికఱ్ఱ కాల్చినయెడల చిటచిటలాడును.) విశే. 1–ఉలిపివంటివాఁడు–కులువ, దుర్మార్గుఁడు.

సీ. పరులకు బుద్ధిసెప్పఁగనేర్చు పెద్దల కుండక పోదొక్కయులిపిగుణము. సావందో. 4. ఆ.

2. ముంగోపి. 3. పొగరుఁబోతు. (గ్రా.)

జ: ఉలిపికట్టె, ఉలిపిగొట్టు.

ఉలిపికట్టె విణ. (√ఉలిపి)

(పొగరుఁబోతు)

సీ. పలువిత్తు పలుగాకి ప్రాడ్వాకుఁ డుచ్ఛిష్ట మొందుసుద్దులమారి యులిపికట్టె. హంస. 5. 113.

(చెష్టవాఁడు.)

సా: ఊరందఱది యొకదారి ఉలిపికట్టె దొకదారి.

ఉలిపిగొట్టు – ఉలిపికట్టె.

ఉలిమిరి వి. (క. ఉలిమిరి) వరుణము (వృ.వి.)

వ. ఇప్ప కప్పురమద్ది గద్దగోరు గోరంట వెలమ యులిమిరి మూఁగ వేఁగిస మొదలుగఁ బెక్కుతెఱంగుల మ్రాఁకులు. పి.శకుం. 2. 14.

సీ. వరుణనామము లులిమిరి యన...ఆం. భా. 2. 43. (రూ. ఉలిమిడి, శ. ర.)

ఉలిమ్రాను వి. చంద్ర. ఖదిరము(వృ.వి.)(శ.ర.).

ఉలియాడు స. క్రి. (ఉలి¹+ఆడు) 1. గంట్లు గలదిగాఁ జేయు

(వ్యవ) తిరుగలి ఉలియాడినారు.

2. (ఊడ్చిన మొక్కలు పోయినచోట్ల) మరల నూడ్చు. (వా.)

ఉలియు అ. క్రి. (క. ఉలి. త. ఉళై.) 1. మ్రోయు, శబ్దించు; అఱచు; రుతముచేయు, కూయు.

సీ. తమతమనియమితస్థానంబులం దోలి నుండిరి పొంచ నులిసె భేరు,లు... భార. ఆది. 6. 7.

చ. అలుగుల మంది యందులమృగావలియుఁ విహగంబులున్ భయాకులగతిఁ బొంది మూఁగలును గుంటులుఁ జీకులు నైనయట్టులై, యులియక యున్నచో నడఁగియుండ ...భార. ఆది. 1. 301.

2. తొలఁగు, పోవు.

గీ. చెయ్వు లులియంగ మూర్ఛలఁ జెంది చెంది, ...ఉభయయోధులు పోరాడి రొక్కమొగిని. ఉ. రా. 8. 175.

జ: ఉలివు, ఉలివాడు², ఉలుచు, ఉలుపు¹.

ఉలివాడు¹ – నులివాడు వి. వి. (ఉలి²+వాడు) కొంచెము వాడుట.

క. కలహమున సురలు దాఁకు, ప్రళయానలరూప మదరిపడి యొక్కొకమా, ద్దలఁచిన మీసలు గడ్డము, నులివాడులువాడుచుండు నొందిన భీతిన్. కు. సం. 10. 466

ఉలివాడు² అ. క్రి. (ఉలివు+ఆడు) చలించు, కదలు.

సీ. కడు నల్లికలు కొనుకరిళిబిత్తరపుఁజూపుల క్రొమ్మెఱుంగులు వలలు గాఁగఁ, గొమరొందు నవవిలాసములఁ గన్బొమ లులివాడు చోపుడుఁగోల లగుచుఁ దనర ఆ. కిరాతి యతనిఁ గ్రీడామృగంబుగాఁ, జేయవలయుఁ గుసుమసాయకునకు. క. భా. 2. 172.

ఉలివు(ల్వు) వి. (√ఉలియు) 1. శబ్దము, మ్రోఁత.

వ. అట్టియవసరంబున బోరన మ్రోయుజనుల యులివును వాదిత్రనాదంబును వారించి... భార. ఆది. 7. 168.

ఆ వారు సంభ్రమించి వడిఁ గోలదివియలు, గొముచు నులివు మిగులఁ గూడఁ జాఱి, వృత్తశాలఁ జొచ్చి తత్తఱి నాకలఁకల మెఱింగి కీచకవ్రజంబు. భార. విరా. 3. 4.

ద్వి ...అంత, నందంద శా హస్తినయనసంజ్ఞలను, మందియుల్వణఁచి సమాధానపఱచి. పండితా. మహిమ. 252. (మొదటిపాదమున అఖండయతి).

2. చలనము. (చూ. ఉలివాఁడు².).

ఉలుకు(ల్కు) అ. క్రి. (క. ఉలుకు. త. ఉలుక్కు.)

1. భయపడు, బెదరు.

క అలయుచుఁ బులుఁగులయెలుఁగుల, కులుకుచు నుగ్రాతపమున కోపక వృక్షం, బులనీడల నిలుచుచు నెలుఁగులఁ బులులం జూచి భయముగొని వగ వగచున్. భార. అర. 2. 84.

సీ. అధ్వర ప్రముఖ్నకాయంబు లాలోకించి యురగంబులో యని యులికి యులికి. నైష. 7. 124.

గీ. అలరువిలుకానిములుకుల కాత్మ నులికి. విప్ర. 1. 133.

ద్వి. చాల నీతని కుల్కి సత్యంబు కోలకు, నూలి పోఁగునఁ జిక్కి నుసల కున్నాఁడ ద్వి. హరిశ్చ. ఉ. 1525.

2. ఉడుకు, అసూయపడు.

క. జనులకు నోడఁక టగువిధ,మున నడచుచు లోక నింద్యముల నుడుగుచు మీఁ,దని యొక నికలిమి కులుకక, మనుజులతోఁ బొందిపొసఁగి మను టొప్పు నృపా. భా. ఉద్యో. 2. 21.

గీ. వెట్టికై వంబు ముదిరి మద్వినుతి వినఁడు, నతి యొనర్పఁడు మామక ప్రతిమలకును, హరుఁడె పరతత్త్వ మను మదీయాలయముల, నుత్సవంబుల కులుకు నెయ్యరును నట్ల. ఆము. 4. 42.

వి. 1. భయము.

క. ఉలుకును వెక్కసపాటును, దలకొను నెమ్మనముతోడ ధాత్రీరమణుం, డలఘుభుజవిపుల వక్ష,స్థ్సల రేఖాకాంతిఁ బసివళస్వముఁ బొందెన్. భా. విరా. 1. 218.

చ. ఇలు గల నైన వెల్వడనియీలువుటాండ్రకుఁ దాపిక త్తెవై, యులు కెడలించి శౌరి తనుయోగపువాచవిఁ జూపి... ఆము. 5. 70.

2. ఉడుకు, సంతాపము.

సీ. ఒవరి వేఁపఁగ నెందు సెనగ లెత్తఁగఁ బోవు నూరికిఁ బొమ్మన్న నులుకుఁ జెందు. శుక. 2. 208.

జ: ఉలికిపాటు.

ఉలుచే – ఉలస² వి. (సం. ఉలూపి. త. ఉళువై.) మిక్కిలి చాపల్యము గలచేఁప.

సీ. ఉలుచలఁ జిలుతగుల్లల నములుచు... తనరు బక పంక్తులకు... ఆము. 2. 58.

సీ. ...ఉలుచ నాఁ దిరిక నా మలుఁగనంగ, బొమ్మడాయ యనంగఁ బొలుపారుచుండును మత్స్యభేదంబులు... అం. భా. 1 160.

ఉలుచే (ల్చు) – ఉలుపు¹ స. క్రి. (√ఉలియు) ఊడఁదీయు.

గీ. సత్కవుల త్రుప్పు డుల్చువసంతవేళ... నృసింహ, సార్వభౌమునిబిరుదైనసాళువంబు. జై. భా. 1. 45. (ఒక యర్థమందు 'త్రుప్పుడు+ఉల్చు' అనియు రెండవ యర్థమున 'త్రుప్పు+డుల్చు' అనియు పదవిభాగము.)

ఉలుప¹ – ఉలుపా.

గీ. సురఁటు లొక రెండు గోవకస్తురి జవాది, గాజుగిన్నియ చందురుకావిఱవిక, కొప్పుసవరంబు పోఁక లాకులు దుకూల, ములుపగాఁ బట్టి సెట్టి కూర్చున్న తటిని. బహు. 5. 114.

ఉ. ...సం,బారము లుప్పు నెయ్యొలువుఁ బప్పు మొదల్గొని తెచ్చి యన్నియున్, వేఱుగ ని టిలో నులుప నించినకై వడి నుంచె... శుక. 3. 189.

గీ. అట్టియజుపట్టి కెదురుగా నరిగి పురికిఁ, దోడుకొని తెచ్చి రతనపుదొడ్డనగ రొ,కటి విడిదిచేసి సలఁప శక్యంబు గాని, యులుప పట్టించి నిమివంశతిలకుఁ డంత.

మ. ...అయోధ్యాధినే, తనికేతంబున కేఁగి... చం. రా. 3. 105, 106.

ఉలుపపట్టు – కానుకగా పట్టు; (కానుకవలె) అర్పించు; అర్పించు, ఒసఁగు.

సీ. ఉలుపాంకురము లేర్చి యులుపవట్టెడుపూన్కిఁ గుళ పల్లవావ్యాప్తి గుంటువడియె. పాండు. 5. 238.

ఉలుప² – పులుప. వి. పలుచని పుల్ల యూరుఁబిండి.

గీ. పులుప యులు పన విరళామ్లకలితపిష్ట, మమరు... అం. భా. 2 251.

ఉలుపఁడు (ల్పఁడు) వి (√ఉలుపు²) శోఫరోగము గలవాఁడు. అం. భా. 2. 122.

ఉలుపము సం – ఉలపము.

ఉలుపా – ఉలుప¹ వి. (హిం. ఉల్ఫా. క. ఉలిపె, ఉలుఫె. త. ఉలుప్పై.) ఉపాయనము, (రాజాదుల కిచ్చు) కానుక.

మ. అలరాఁగ వెలజాలఁ గట్టివమహీజావాలము ల్గొన్ని సత్ఫలసాంద్రంబులు గొన్ని పల్లవరుచిప్రాగ్భారపట్టాంబరో, జ్జ్వలము ల్గొన్ని సమగ్ర శారదరతో

జాలంబులై మాధవుం, డులుపా నించిన
రౌప్యపాత్రికలు నా నొప్పెన్ నృపాగ్రంబు
వన్. వసు. 1. 154.

సీ. తన కులుపా సాల దని మిట్టిపడఁగ నవా
మధేయవు దైత్యునకు నడంగి. ప్రభా.
1. 78.

ఉలుపావట్టు – కానుకలుగాఇచ్చు.

(రాముఁడు పుష్పకము కిష్కింధకడ నిలిపెను.)

క. నిలిపిన ఫలాదివస్త్యము, లులుపావట్టిచె
నినజుఁ డొడయని కవ్వించుదుం వెనుకఁ
గపుల సకుటుంబులఁగా నెక్కించుకొని
యెఁ బుష్పక మతఁడుఁ. రామా. 8 287.

ఉలుపాలుపట్టు – కానుకల నిచ్చు.

మ. ఉలుపాల్పట్టి నయిండ్ల మజ్జనన్నపార్థోదాన
ఘుక్తిక్రియోజ్జ్వలులై .. ఆము 4 86.

ఉలుపాచేయు – కానుకగా నిచ్చు.

యయా. 4. 75.

ఉలుపి విశే.(√ఉలుపు²) శోఫరోగము గలవాఁడు.

గీ. వాఁపి యన నులుపి యన నుబ్బుఁ డన
శోఫి,శోథిలు...ఆం. భా. 2 122.

ఉలుపి సం. వి. న్. పుం. ఉలూపి, శిశుకము, ఉలుచమీను.

ఉలుపు¹ – ఉలుచే. (√ఉలియు)

గీ. ... మేకములమీఁద గొలుసు, లులిపి జాగిల
ముల నుసికొలిపి రిపుడు. సారంగ. 1.62.
(శ. ర.-'ఉడిపి' ముద్రి.)

ఉలుపు² వి. శోఫరోగము. (శ. ర.)

జ : ఉలుపఁడు, ఉలుపి.

ఉలుమఁడు వి. (√ఉలుము¹) కుష్ఠరోగముగల వాఁడు.

సీ. ఉలుమఁడొక్కఁడు మూనెతలతోడ నేతెంచె
మైలచీరలచాకి మ్రోలనెదిరె. ద్వా. 1.213.

ఉలుము¹ – పులుము. వి. కుష్ఠరోగము.

ఆ. ఉలుము గొన్నవాఁడు దొలుమేన నాఘాత,
బంధవముల నొరుల ప్రన్నఁదనము, సెఱ
చినాఁడు...భార. అను. 5. 100.

సీ....కుష్ఠములు మనఁ గుష్టనఁ బులు మన
విలసిల్లు...ఆం. భా. 2.128.

జ : ఉలుమఁడు.

ఉలుము² – నులుము. స. క్రి. నలుపు.

గీ. నిడుఁదఁ దెప్పిలి మేల్కాంచి నీల్గి మలఁగి,
యొడలు విఱుచుచుఁగనుఁగవ లులుము
కొనుచు, ధాత గూర్చుండె సృష్టిసంధాత
యగుచు. భాగ. 8.734. (చి. ని. పా. 'ఉసు
ముకొనుచు' ముద్రి.)

ఉలూకము సం. వి. అ. పుం. గ్రుడ్డిగూబ. వ. బల్బజము, మొదవగడ్డి.

ఉలూకుఁడు సం. వి. అ. పుం. 1. ఇంద్రుఁడు.(మే. ని.) 2. భారతయోధుఁడు, శకునిపుత్రుఁడు. 3. విశ్వామిత్రునికొడుకు.

ఉలూఖలకము సం. వి. అ. పుం. 1. ఱోలు. 2. గుగ్గిలపుచెట్టు.

ఉలూఖలము సం. వి. అ. పుం. మేడికఱ్ఱ. వ. 1. ఱోలు. 2. గుగ్గిలపుచెట్టు.

ఉలూతము సం. వి. అ. పుం. కొండచిలువ.(నిఘంటువు లన్నియు త్రికాండశేషప్రమాణముతోనే అజాదిగా గ్రహించినవి. కాని త్రికాండశేషములో 'వలూతః' అని ముద్రితము కాన్పించుచున్నది.)

ఉలూపి సం. వి. న్. పుం. ఉలుచమీను. వి. ఈ. స్త్రీ. ఒక నాగకన్య. ఉలూచి. (ఈమె అర్జునుని భార్య. ఇరావంతునితల్లి.)

ఉల్క(ము) సం. వి. ఆ. స్త్రీ. 1. దివ్వటీ, కాఁగడా. 2. దీపావళినాఁడు లక్ష్మీపూజానంతరమున వెలిఁగించుదీపవిశేషము 3. ఆకాశమునుండి రేఖాకారముగాఁ బడుతేజఃపుంజము. (ఇది అగ్న్యుత్పాతములలో నొకటి.) 4. మంట లేనినిప్పు కట్టె, కొఱకచ్చు. 5. అగ్నికణము. మిణుఁగుఱు.

శ్లో. బాధేతోల్కాక్షపితచమరీవాలభారో దవా
గ్నిః. మేఘ. 1. 53.

సం – ఉల్క (ఇదికంధరాదులలోనిది)

ఉ...మహోల్కముల్. మొత్తము గట్టి రాలె
బలముల్ వెఱఁగందగఁ జేటు దెల్పుచున్.
నిర్వ 2. 98,

ఉల్కాధారి సం. విశే. (న్. ఆ. న్.) దివ్వటీవాఁడు, కాఁగడా వేయువాఁడు.

ఉల్కాపాతము సం. వి. అ. పుం. ఆకాశమునుండి రేఖాకార మగు కాంతి పుంజము పడుట.

ఉల్కాముఖము సం. వి. అ. పుం. కొఱవిదయ్యము.

ఉల్కాముఖి సం. వి. ఈ. స్త్రీ. ఆఁడునక్క.

ఉల్పా – ఉలుపా.

క. అల్లునికి విడిదియుల్పా, తెల్లమ ఘటియించి
పంపి...ఉ. హరిశ్చ. 2. 79.

ఉల్బణము సం. విశే. (అ. ఆ. అ.) 1. అధికము, మిక్కుటమైనది. 2. తెఱపయైనది. (శ్లో. తస్యాసీదుల్బణో మార్గః. సం. రఘు. 4. 33..) 3. డాబు కలది. (అనుల్బణవేషము – డాబులేనివేషము.)

ఉల్బము సం. వి. అ. న. 1. మావి, జరాయువు. 2. గర్భపిండము.

ఉల్ముకము సం. వి. అ. పుం. అలాతము, మండుచున్నకొఱవి.

ఉల్ల న. (క. ఉల్లి – నాతిదూరము నాతిసమీపమును కానిస్థలమునందు) నాతిదూరము నాతిసమీపము కానిదానిని తెలుపును (ద్రావిడభాషలన్నిటియందును దూరమునందున్నదానిని తెలుపుటకు 'అ' అనునదియు, సమీపమందున్నదానిని తెలుపుటకు 'ఇ' అనునదియు అతిసమీపస్థము అతిదూరస్థము కాక నడుమ నున్నదానిని తెలుపుటకు 'ఉ' అనునదియు సర్వనామములు తొలుత వాడుకలో నున్నట్లు తోఁచుచున్నది. 'అ, ఇ'లు ఇప్పటికిని అన్నిభాషలలోను కలవు. 'ఉ' కన్నడమునను, తమిళమునను ప్రాయికముగా కలదు. తెలుఁగునందు ఈ క్రింది ప్రయోగములందే కనఁబడుచున్నది.)

గీ. ఉల్లపద్మాకరముపొంత నుండి నిన్ను, మెచ్చి
కనుఁగొనుచున్న యున్మీలితాక్షుఁ, డుత్ప
లాక్షుఁ యిక్ష్వాకువంశోద్భవుండు, సుబలభూ
పతి పుత్త్రుండు సుభగుఁ డతఁడు. భార. అర. 6. 164. (ఒనరపద్మాకరము...అని బరూరివారిప్రతి).

గీ. ఉల్లకాంచనరథముపై నున్నవాఁడు. భార. అర. 6. 168 ('అల్లకాంచనరథముపై నమరువాఁడు' అని బరూరివారిప్రతి).

సీ. మేలుగా కేమి టంకాలజాలెము లెవ్వి యుల్ల
పెట్టి యనిండియున్నయవియ. కాశీ 7. 244.

ఉల్లంకి – ఉల్లంగి.

సీ. పొటిపిట్ట యుల్లంకి పొన్నంగి తీతువు గు
న్నంగి యేట్రింత కొక్కరాయి. ప్రబంధ. 234

ఉల్లంగి–ఉల్లంకి. వి. (క. ఉల్లంగి) ఒకానొకపక్షి.

సీ. ...బైరిజావళము సాళ్వము డేగ గూడబా
తుల్లంగి...ఆ. ఆదియైనపక్షు లతఁడు దీర్చె.
హంస. 3. 13.

ఉల్లంఘనము సం. వి. అ. న. 1. దాఁటుట, కడచుట. 2. అతిక్రమించుట, మీఱుట.

ఉల్లంఘనీయము సం. విశే. (అ. ఆ. అ.) ఉల్లంఘింపఁదగినది.

ఉల్లంఘించు సం. స. క్రి. 1. దాఁటు, కడచు.

సీ. పక్షులు చరియించుపదవి నుల్లంఘించి ఘన
ములు దిరుగుమార్గంబు గడచి. నైష. 7. 37.

2. నిరసించు, అనాదరముచేయు.

స. నాపలు కుల్లంఘింపక...హరిశ్చ. 2. 175.

వ. శ్రీవిష్ణుప్రసాదంబుఁ బ్రాకృతాన్నంబునుం
బోలె నుల్లంఘింపఁ దగునే. వైజ. 1. 62.

అ. క్రి. దూఁకు, ఎగురు.

శా. జంఘాలత్వముతో నగోపరిచలత్సారంగ
హింసేచ్ఛ నుల్లంఘింపఁగ గమకించుసింహ
ముక్రియఁ. భాగ. 10. పూ. 1872.

ఉల్లంఘితము సం. విశే. (అ. ఆ. అ.) 1. దాఁటఁబడినది. 2. అతిక్రమింపఁబడినది, మీఱఁబడినది.

ఉల్లంఘితవ్యము సం. – ఉల్లంఘనీయము.

ఉల్లంఘ్యము సం – ఉల్లంఘనీయము.

ఉల్లంబితము సం. విశే. (అ. ఆ. అ.) 1. పయిని వ్రేలాడినది. 2. పయికెత్తఁబడినది, పయిని వ్రేలాడఁ గట్టఁబడినది.

ఉల్లడ – ఉల్లెడ. వి. (క. ఉల్లడె.) వితానము, మేలుకట్టు.

గీ. ...చిత్రాకృతిఁదనర్చువంబరంబు, తనకు ది
క్పద్మనయన లెత్తినమెఱుంగు, లడరుమం
జిడి వన్నెయుల్లడ యనంగఁ, దనర నొయ్య
వఁ గుండినమునకుఁ జనియె. చంద్ర. 5. 20

గీ. ...వితానమగు మేలుకట్టు లుల్లి, బమ్మ లు
ల్లడలనఁ జందువలన...ఆం. భా. 2. 158.

ఉల్లఖము వి. వితానము, మేలుకట్టు. ఆం. భా. 2. 158.

ఉల్లము వి. (త. ఉళ్ళమ్.) 1. హృదయము.

క. ...ఉర్వీధరసార్వభౌమ యుల్లము నీకున్, సర్వోన్నతంబు గాదె య,ఖర్వము లగు నీ మహోత్సుకములతఁగిన్. హంస. 4. 61.

2. ఇచ్ఛ. కోరిక.

ఆ. ఉసురు గాచికొనఁగ నుల్లంబు గలిగిన,నిపుడ బాల విడిచి యేఁగు మట్లు,కాక నిలిచితేని గ్రక్కున నిదె తలఁగోను మదీయతీవ్రఘోరశరము. హరి. ఉ. 3. 139. కళా. 6. 261.

ఉల్లరపుబిరుదు విశే. (√ఉల్లఱము) దుస్సహ పరాక్రముఁడు.

సీ. మొగతోరు కృతవర్మ మూఁడవవాఁడు నాలవవాఁడు నిశరుఁ డుల్లఱపుబిరుదు. ఉ. హరి. 4. 200.

(భయంకరమైనబిరుదులు గలవాఁడు - అని ఆం. భా.)

గీ. ...కర్కశం బగుబిరుదులు గలుగునాతఁ డుల్లఱపుబిరుదు ...ఆం. భా. 8. 26.

ఉల్లఱము విశే. సహింప రానిది, దుస్సహము. (ఉల్లము+అఱు - శ. ర.)

వ. ...దిక్కులు పిక్కటిల్ల నుల్లఱపుబిరుదధ్వజపటపటల పటపటాత్కారంబులు రాహుత్తులఝూత్కారములు...ప్రబంధ 788.

(ఉల్లరపు - ముద్రి.)

జ: ఉల్లఱపుబిరుదు.

ఉల్లల వి. ఉడుకుట (పరితపించుట) యందలి ధ్వని కనుకరణము.

సీ. విప్రులు పట్ట రా వెఱ పొచ్చి యొదిఁగెడు గవయంబుచాడ్పునఁ గర్ణభీతి, నుల్లల నుడుకుచు నుండుదు...భార. కర్ణ. 3. 33. శాం. 4. 44.

ఉల్లలత్ సం. శతృ. 1. చలించుచున్న. 2. ఎగురుచున్న. 3. విలవిలఁ గొట్టుకొనుచున్న.

ఉల్లలన సం. వి. ఆ. స్త్రీ - ఉల్లలనము.

ఉల్లలనము సం. వి. అ. న. 1. కదలుట,చలించుట. 2. ఉత్పతనము, ఎగురుట. (శ్లో. తావత్తరప్రఖరముల్లలయాంచకార. శిశు. 5. 7.)

ఉల్లలము సం. విశే. (అ. ఆ. అ.) 1. కదలునది. 2. పెక్కు తెగుళ్లు గలది. వి. అ. పుం. చలనము, కదలిక.

ఉల్లలితము సం. విశే. (అ. ఆ. అ.) 1. కదలినది. 2. పైకెగిరినది. 3. అల్లలాడినది. 4. ఊఁపఁబడినది.

ఉల్లసత్ సం. శతృ. ఉల్లసించుచున్న.

ఉల్లసనము సం. వి. అ. న. 1. సంతోషము. 2. ప్రకాశము. 3. వికాసము, స్ఫుటత. 4. బయలుదేఱుట. 5. గగుర్పు, రోమాంచము.

ఉల్లసమాట వి. (√ ఉల్లసమాడు) ఉల్లసమాడుట.

క. అని తను నుల్లసమాటకుఁ, గినిసి యునత నూఱుఁ దేను గ్రీడి నిచట మా,ఱొక్క నువీఁకఁ గన్నులారఁ,గనుఁగొనుమీ...భార. విరా. 5. 182.

ఉల్లసమాడు(ములాడు) స. క్రి. (ఉల్లసము+ఆడు) ఎత్తిపొడుచు, మర్మము దూఱనాడు.

సీ. ఈయొడ్డు భేదింప నే మెవ్వరము నేర మర్జునుండును నీవు నచ్యుతుండుఁ, బ్రద్యుమ్నుఁడును దక్కఁ బార్థుండు మనల నుల్లసమాడకుండ నీలావు మెఱసి, భేదించి మా కెల్లఁ బ్రియ మొనర్పుకుమార... భార. ద్రో. 2. 5.

గీ. ...ఒండొరుల గరువంబుగ నుల్లసంబు,లాడుచును జేరి నడతేరఁ. భార. భీష్మ. 1. 112.

(చీఁకట్లు) సీ. ఋభుగణ ప్రభుమణిఘృణుల నుల్లసమాడి హాళికటీపటలీల నగడుసేసి. పె. శకుం. 2. 182. (ఇటఔపమ్యద్యోతకము.)

2. పరిహాసముచేయు, గేలిగొను. భార. శల్య. 2. 215 (సం. భార. శల్య. 54. 8.)

అ. క్రి. ఎత్తిపొడుపుమాటలాడు.

క. ...అమరవల్లభుహాగితో, నుల్లసమాడంజాలెదు,తెల్లని యొకకత్తలాని తేజీహయముల్. నైష. 6. 96. (ఇటఔపమ్యద్యోతకము.)

ఉల్లసము వి. ఉత్ప్రాసము, ఎత్తిపొడుపు; సోల్లుంఠవాక్యము ఎత్తిపొడుపుమాట.

గీ. లావునను గూడి పాణిపల్లవయుగమున,నొత్తి పట్టిన సరంకుగా నుల్లసమున, హారకాంతిచ్ఛలంబున వల్లనవ్వు, తరుణిచన్నులు రాజు చిత్తము హరించె. నైష. 7. 179.

క. కల్లలు నిజములు వర్థము,మొల్లంబును ప్రి
యము మోహమును వలుకయు నా,యుల్ల
సము నయము సరిగాఁ,జెల్లును వెలయాండ్ర
యందు ఉచితతలమందున్. ద్వా. 11. 42.

గీ. ఒల్లఁ బొమ్మన్నఁ బోదె తా నుల్లసముల,
నేఁపనది రక్కసియ యాటయొగ్గె...ఆము.
5. 51, ఆం. భా. 1. 118.

జ: ఉల్లసమాట, ఉల్లసమాడు.

ఉల్లసము సం. విశే. (అ. అ. అ.) 1. ప్రకాశించునది. 2. సంతోషించునది. 3. వెలువడునది, బయలుదేఱునది. 4. వికసించునది; స్ఫుటమగునది. వి. అ. పుం. 1. సంతోషము. 2. ప్రకాశము. 3. వికాసము, స్ఫుటత.

ఉల్లసించే సం.—ఉల్లసిల్లు.
(స్ఫుటమగు, వ్యక్తమగు.)

మ. ...కు,లుక్కనడల్ గొంచెఁ గృశించె మే
నరుచి యాలో మించె నా రుల్లసిం,చె నుగు
శ్రాంతిజనించె గర్భము రహించెన్ ... ఉ.
రా. 1. 181,

ఉల్లసితము సం. విశే. (అ. అ. అ.) 1. ప్రకాశించినది. 2. సంతోషించినది. 3. గర్వించినది. 4. అదరినది, చలించినది. 5. పయికిలాగఁబడినది. (కత్తి, మొ.)

శ్లో. దదృశురుల్లసితాసిలతాసితాః. శిశు.6.51.

ఉల్లసిల్లు(లు) — ఉల్లసించే. సం. అ. క్రి. సంతోషించు.

వ. ... ప్రసవనారాచశరాసనాతివిభ్రమభ్రూ
విలాసం బగు నీముఖశ్రీసముల్లాసంబునకు
నుల్లసిల్ల...నైష. 4. 40

ఉ. సంతసమంది యందఱును సమ్మత మౌ నిది
యంచుఁ బల్కినన్, జింతఁ దొఱంగి యా
నృపతి చెల్వయుఁ దా మది నుల్లసిల్లుచున్.
ద్వా. 6. 75.

2. ఒప్పు, ప్రకాశించు.

గీ. ఒనర బహువిశేషంబుల నుల్లసిల్లు,నట్టి భార
తాఖ్యానంబునందు...మార్క. 1. 8.

3. స్ఫుటమగు, వ్యక్తమగు (చూ. ఉల్లసించు)

4. బయలుదేఱు, పుట్టు.

చ. ...ఈ,చలిమలవల్ల నుల్లసిలుచల్లదనంబును
మానకుండినన్. మనుచ. 2. 10.

క. మగువా నీ పెంచినలత, చిగురున ముకుళంబు
నుల్లసిల్లెనె చెపుమా, పగడపుఁ గెమ్మోవి
పయిన్, నగ వుదయించినవిధంబునఁ బ్రస్ఫు
టమై. హర. 4. 19.

ఉల్లాకు వి. ధాన్యాదులపరిమితి స్వామ్యము మొదలగువానిని తెలుపుటకై వ్రాసి వానియందుంచిన పత్త్రము (ఉలి + ఆకు–చీటి, ఖండపత్త్రిక అని శ. ర.)

ఉల్లాకుఁజేఁప వి. మత్స్యవిశేషము (గ్రా.శ.ర.)

ఉల్లాఘము సం. విశే. (అ. అ. అ) 1. రోగనిర్ముక్తము, వ్యాధికుదిరినది. 2. దక్షము, సమర్థము. 3. శుచి యయినది. 4. సంతోషయుక్తము. వి. అ. పుం. మిరియము.

ఉల్లాపనము సం. వి. అ. న. వ్యాఖ్యానము, వివరణము.

ఉల్లాపము సం. వి. అ. పుం. 1. మాట. 2. శోకభీత్యాదులచేఁ గలిగినధ్వనివికారముతో చెప్పుమాట. 3. దూషణవాక్యము. 4 సూచనము. 5. బిగ్గరగాఁ బిలుచుట.

ఉల్లాపి సం. విశే. (న్. ఈ న్.) 1. బిగ్గరగాఁ బిలుచునది. 2. సూచించునది. 3. శోకభీత్యాదులచే వికృతస్వరముతోఁ బలుకునది. 4. చెడ్డమాటలాడునది.

ఉల్లాపించు సం. స. క్రి. దూషించు.

వ. అని విధి నుల్లాపించుచు నక్కుసుమకోమల
నల్లనల్లన తడవికొనివచ్చి...కు.సం.5.628.

ఉల్లాప్యము సం. విశే. (అ. అ. అ.) 1. బిగ్గరగాఁ బిలువఁ దగినది. 2. నిందింపఁ దగినది. 3 వివరింపఁ దగినది. వి. అ. న. ఉపరూపకభేదము.

ఉల్లాము వి. పక్షివిశేషము (దీనిముక్కు పొడుగుగానుండును. ఇది చెమ్మనేలలయందు సంచరించును. గ్రా.)

ఉల్లారు వి. (శ. ఉల్లార) 1. గుజ్జుపుటీనిమీఁదిపఱపు.

వ. ...అవిరళదళకిసలయవిలసితలతావితానం
బులు మరకతకురువిందనిచయఖచితంబు
లగుపగతులపగిదిఁ జాపట్ట సమకట్టుజల్లుల

మొల్లమిమల్ల సిల్లుచు నిరుగడల వ్రేలునిడు
సోగపూవు గెలలు పొలుపొంద నగ్రభాగ
పల్లవంబు లింద్రగోపంపుటుల్లారుల యోజ
రాజిల్లఁ దేజిలపోలిక భాసిల్లువాసంతికాకు
డుంగంబులును...కళా. 6. 224.

ద్వి. ...ఇంద్రగోపంపుటుల్లారు... ద్వి. పరమ. 3. 228 పొ.

2. జాలరు.

వ. ...మూర కొక్కెండును జేన కొక్కెండును గాఁ గుట్టినడొల్లుటుల్లారు లుల్లసిల్ల నల్లించిన పల్లంబులపై ...ఆము. 4. 35.

ఉల్లాసనము సం. విశే. (అ. అ. అ.) ఉల్లసింపఁ జేయునది. వి. అ. న. 1. ప్రకాశము, కాంతి. 2. సంతోషము. 3. వికాసము

ఉల్లాసము సం. వి. అ. పుం. 1. ప్రకాశము. 2. ఆహ్లాదము, సంతోషము. 3. ఒకానొక యర్థాలంకారము (ఇందు ఒకరిగుణదోషములు మఱియొకరి గుణదోషము లెత్తిచెప్పుటచే సూచింపఁబడును). 4. గ్రంథమందలి ప్రకరణము. 5. ప్రారంభము. 6. వికాసము, స్ఫుటత.

ఉల్లాసి సం. విశే. (న్. నీ. న్.) 1. ఉల్లాసముకలది, ఉల్లసించునది. 2. ఉల్లసింపఁజేయునది.

ఉల్లాసించు సం. అ. క్రి. 1. ప్రకాశించు.

సీ. అభినవబర్హిబర్హాపీడలక్ష్మి నుల్లాసించుకేశకలాప మమర. హరి. పూ. 3. 7.

2. సంతోషించు, ప్రసన్నుఁడగు,

సీ. ఆడుచున్నాఁడో...గర్వించి యున్నాఁడో శోకించి యున్నాఁడో ... యుల్లాసించినాఁడో కలంగినాఁడో. గీ. పగలో రాత్రియో యెఱుఁగఁ డాబ్రాహ్మణుండు, తలము దవ్వంగఁ ద్రావి మత్తావహించి. శివరా. 3.15.

ఉల్లాసితము సం. విశే. (అ. అ. అ.) ఉల్లసింపఁ జేయఁబడినది.

ఉల్లి వి. (క. త. ఉళ్లి.) 1. లశునము (వృ. వి.) (నీరుల్లి, వెల్లుల్లి అని యిది రెండువిధములు)

ఆ. మునగ యుల్లి యడవిమునగ దుర్మాంసము, లానుగమ్మ మలినమైనయుప్పు, కఱియ జీలకఱ్ఱ కఱివేము గురుజ యుంగువ ప్రవర్జనీయకోటియగుట. భార. అను. 3. 189.

(వ్యవ) ఉల్లిగడ్డ. ఉల్లిపాయ.

2. వెల్లుల్లి.

గీ. శ్రాద్ధకర్మంబునందు వర్జ్యములు వినుము, పెండలంబును దోస పలాండు వుల్లి ... మార్క. 3. 208.

సా: ఉల్లి చేసినమేలు తల్లియును చేయలేదు.

జ: ఉల్లికుట్టు.

ఉల్లింగితము సం. విశే. (అ. అ. అ.) గుర్తులవలన తెలిసికొనఁబడినది.

ఉల్లికుచ్చెరము వి. మత్స్యవిశేషము (శ. ర.)

ఉల్లికుట్టు వి. (√ఉల్లి) ఎత్తిపొడుపు: ఎత్తిపొడుపుమాట, సోల్లుంఠనవాక్యము.

క. సమరమునకుఁ బురికొల్పుచు,మము దలఁచిన నుల్లికుట్టుమాటలఁ దచ్చిత్తము లుడికించుచుఁ బాండవ,సమితిం గడఁగించువారిచట నెవ్వరొకో. భార. ఉద్యో. 2. 242.

చ. విను మఱిఁ జంపనుం జెఱుప వేచుట లెస్స ప్రతాపభాషణం, బున వెడమ (యు?)ల్లికుట్టులను బొంకుల వానిఁ గలంగఁజేసి రేఁచినఁ దనపూఁపు దప్పు... భార. శాం. 3.20.

(ఉల్లకుట్టు - ఉల్లము + కుట్టు - అని శ. ర.)

ఉల్లిఖితము సం విశే. (అ. అ. అ.) 1. గోఁకఁబడినది. 2. రాచి సన్నముగాఁ జేయఁబడినది, సానఁబట్టఁబడినది. 3. వ్రాయఁబడినది.

ఉల్లిపాషాణము మి వి. (వైద్య) సౌవీరము, ఒకానొకవిషపదార్థము.

ఉల్లీఢము సం. విశే. (అ. అ. అ.) సానఁబట్టఁబడినది, మెఱుఁగుపెట్టఁబడినది. (శ్లో. మణిశ్శాణోల్లీఢః. సం. భర్తృ. నీతి. 44.)

ఉల్లుంచనము సం. వి. అ న. 1. ఛేదించుట; కత్తిరించుట. 2. ఉన్మూలనము, పెకల్చుట,

ఉల్లుంచితము సం. విశే. (అ. అ. అ.) 1. పెకల్పఁబడినది. 2. ఛేదింపఁబడినది; కత్తిరింపఁబడినది.

ఉల్లుంఠ సం. వి. అ. స్త్రీ. – ఉల్లుంఠనము.

శ్లో. ధీరాధీరాతు సోల్లుంఠభాషితై స్సంతుదేదముం. సాహిత్యదర్పణము.

ఉల్లుంఠనము సం. వి. అ. న. 1. వ్యాజస్తుతి, మనమున కోప ముంచుకొని పయికి స్తుతించుచున్నట్లు పలుకుట. 2. ఉపాలంభము, దెప్పుట.

ఉల్లుంఠితము సం. విణ. (అ. ఆ. అ.) 1. చెప్పఁబడినది. 2. వ్యాజస్తుతిచేయఁబడినది.

ఉల్లూనము సం. విణ. (అ. ఆ. అ.) ఛేదింపఁబడినది, త్రుంపఁబడినది,

ఉల్లెడ – ఉల్లడ.

వ. ...విస్రుమరపరాగపూగంబు చదల నెల్లెడ
నుల్లెడగట్టిన ట్టమర. మనుచ. 5. 71.

సీ. శరదభ్రములచాలు దొరయునుల్లెడ యెత్తి.
ముకుంద. 3. 281. ఆము. 6. 180.

ఉల్లేఖనము సం. వి. అ. న. 1. గోఁకుట. 2. రాచుట. 3. త్రవ్వుట. 4. క్రక్కుట. 5. ఉచ్చారణము. 6. వ్రాయుట.

ఉల్లేఖము సం. వి. అ. పుం. 1. గోఁకుట. 2. రాచుట. 3. చెప్పుట. 4. ఉచ్చరించుట. 5. ఒకానొక యర్థాలంకారము (బహుధర్మములు గల యొకపదార్థమును బహువిధముగా గ్రహించుట. ఉదా: ఓ రాజా! నీవు స్త్రీలచే మన్మథుఁడుగాను, శత్రువులచే యముఁడుగాను గ్రహింపఁబడుచున్నావు...

ఉల్లేఖి సం. విణ. (న్. నీ. న్.) 1. రాపిడి చేయునట్టిది. 2. గీచునట్టిది. 3. గోకునట్టిది.

ఉల్లేఖించు సం. స. క్రి. 1. ఒరయు. రాచు.

సీ. ఆటమండపముపైనభ్ర ముల్లేఖించుజాంబూ
నదత్రిశూలంబుఁ జూచి. శివరా. 3. 107.

2. చెప్పు.

శా. ...క్రీడావిహారక్రియా, లీలాహాస్యకళా
ప్రసంగముల నుల్లేఖించి వర్తింతురే, కా
ల్యంబుల్ ఘటజన్మ కాశినడుమన్ గర్వించి
యద్దేవతల్. కాశీ. 6. 310.

ఉల్లోచము సం. వి. అ. పుం. మేలుకట్టు, వితానము.

ఉల్లోలము సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి చలించునది. వి. అ. పుం. మహాతరంగము, పెద్దఅల.

ఉళిక్కి – హుళిక్కి. విణ. 1. శూన్యము, లేనిది (చూ. హుళిక్కి.) 2. అసత్యము.

గీ. జడలు రుదురక్కపేరులుఁ జాలఁ బూని,
బూది మెయిఁ బూసి పులితోలుమీఁదఁ
గూరుచుండి ముక్కున గన్నులు వొవర
మూసి, కాని యుళిక్కగ నేమేమొ గొడఁగు
చుండె. అచ్చ. రా. యు. 409.

ఉళిగము – ఊడిగము.

(సేవ)

ద్వి. తవిలి యీయుళిగంబు తప్పింపరాదు. బస.
పు. 6. 610 పం.

ఉవిద వి. (ఘూన్యాదుపతిః) 1. స్త్రీ, ఆఁడుది.
మహానిని తెలుపుటప్పుంగవ మొగిచి తెలివక
పత్రము (ఉలి + అకు–శాగ. ఆది. 4. 258.
2. భాగ్య.)

ద్వి. అవనీశ దమయంతి యనఁబడుకాంత,
నువిదఁ జేసెద నీకు నొగి నమ్ము విడువు. ద్వి.
నల. 1, 374.

ఉవ్వ వి. వృక్షవిశేషము (శ. ర. ఈచెట్టుయొక్క పువ్వు పెద్దదిగను మిగుల సువాసనగలదిగను ఉండును. త్రా.)

ఉవ్వకాయ–ఉవ్వచెట్టుయొక్క కాయ.

ఉవ్వపిట్ట వి. ఒకజాతిపక్షి, గోలత్తిక. (శ. ర. త్రా.)

ఉవ్వలపోటి వి. బాలక్రీడావిశేషము.

సీ. చిడుగు డువ్వలపోటి చెండు గట్టనబోదియల్లి
యుప్పనఁబట్టె లప్పళాలు. కాళ. 3. 38.

ఉవ్వాయి వి. (త. ఉవగై.) సంతోషము, ఉత్సాహము.

క. ఇవ్విధమున రుక్మిణిమదిఁ, బువ్వు బరిమళముఁ
బోలెఁ బొలుపుగ నెత్తం, బువ్వాయి గలిగె
శౌరికి, మవ్వము దిగఁద్రొడఁగె గెలుపు
మట్టంబయ్యెన్. ఉ హరి. 3. 125.

విణ. సోల్లాసము.

ద్వి. జవ్వాది మెఱుఁగుహస్తముల జాలించి, యు
వ్వాయిగా నూర్పు లోసరింపుచును, భూమీ
శ్వరున కింపు పుట్ట నేర్పునను, మైమర్ద
నంబు వేమఱు నొనర్చుటయు. ద్వి పరమ.
3. 204 పా. (చి. ని. పా.)

ఉవ్విళులూ(ళ్లూ)రు అ. క్రి. (ఉవ్విళులు + ఊరు. త. ఉళ్వాయియూరు.) త్వరపడు; తమకించు, తహతహపడు.

క. నవ్వెడువారల నెఱుఁగవు, క్రొవ్వున నిటు
వలికె దేల గోవిందుని నీ, వెవ్వనిఁగాఁ దలఁ

చితి వతఁ, డువ్విళ్లూరెడు భవన్మదోద్ధతి యడఁపఁగన్. హరి. ఉ. 6. 116.

ఉ. వీనులఁ దియ్యమెక్క మును విన్కిఁ బరిస్ఫుర రాగవృత్తి లో,నూనినఁ జూచువేడుతల నువ్విళులూరెడు నెమ్మనంబులు ... భార. విరా. 5. 393.

సీ. మీమొగంబులు నాల్గు నీమాడ్కి నువ్విళు లూరిన నేకాస్య నొకతె నేను, జాలుదునె ...కళా. 5. 15.

మ. అనినం గేకయరాజనందన ప్రభూతాశ్చర్య యై యిట్లనున్,విను నీరూపము చూచి మా నృపతి యువ్విళ్లూరు నే నెమ్మెయిన్,బని గొందున్...భార. విరా. 1. 321.

ఉవ్విళ్లు(ళులు)–ఊవిళ్లు. వి. బ. త్వరం,

మ. హనుమంతుం డపు డుగ్రుఁడై దనుజలోకాధీశ్వరున్ డాసి క్రొ,వ్వున న న్నట్టఁగఁ బూని తిస్పుడు మదంబువ్విళ్లు నీ కేల యం,చును...సీతావి. 3. 70.

జ: ఉవ్విళులూరు,ఉవ్విళ్లుగొను,ఉవ్విళ్లుగొలుపు, ఉవ్విళ్లూర్చు.

ఉవ్విళ్లుగొను – ఉవ్విళులూరు (√ఉవ్విళ్లు.)

ఉ. వీళ్ళ విరెండుఁ బన్నుడు దివిం గలహాశనమౌని చూడ్కి లు,వ్విళ్లుగొనంగఁ జొచ్చె నలవేల్పు వడంతులనెమ్మనంబు పిం,పిళ్లొగిఁ గూయఁ జొచ్చెఁ దమిపెక్కువ మృత్యువు మ్రింగఁజొచ్చె గ్రు,క్కిళ్లవియంగఁజొచ్చె రవికిన్ హృదయం బతలంబు నయ్యెడన్. కవిక. 2. 150.

ఉవ్విళ్లుగొలుపు స. క్రి. (√ఉవ్విళ్లుగొను) ఉవ్విళ్లు గొనఁజేయు, త్వరపఱుచు; తహతహపెట్టు.

సీ. మాధుర్యధుర్యకోమలవచనామృతం బనుభ వింపఁగఁ గౌతుకాంతరంబు. గీ. గలుగఁజే యుచు నువ్విళ్లుగొలుపునీదు,సంగతియొకింత గని యెట్లు జాఱవిడుతు. ప్రభా. 3. 66.

ఉవ్విళ్లూర్చు స. క్రి. (√ఉవ్విళ్లూరు.) ఉవ్విళ్లూరఁ జేయు, సంభ్రమింపఁజేయు: తహతహపెట్టు.

సీ. ఏగంధగజయాన హృదయ మువ్విళ్లూర్చి భవునిమైఁ జక్కపాఁజాలు గొనియె. కాశీ. 4. 150.

ఉవ్వ వి. శీఘ్రత్వాదులను దెలుపు ననుకరణము. (చూ. ఉవ్వన, ఉవ్వెత్తు.)

జ: ఉవ్వన, ఉవ్వెత్తు, ఉవ్వెత్తుగొను.

ఉవ్వన అవ్య. ప్ర. 1. తటాలున, శీఘ్రముగా.

ఉ. ...నన్నునుపుఁ డంచు, బసిండివిమాన మెక్కి తా, నువ్వన నచ్చరల్ గొలువ నుర్వికి వచ్చి ముహూర్తమాత్రలో...వి.పు. 5.310. రుక్మాం. 3. 133.

2. అకస్మాత్తుగా.

ఉ. త్రైవేదుగంటలం గుటువుదేజౌడు నెత్తురు రాకమున్న యే,నొవ్వియు నేవికారము మనోగతిఁ జెందకమున్న నాయకం,బవ్వలఁ బోకమున్న మకుటాగ్రవిఘట్టన రాణ మొప్పఁగా, నువ్వననువ్వతిల్ల నసురోద్వహ మూర్ధచయంబు గ్రక్కునన్. భా. రా. యు. 2146.

ఉ. అవ్వచనంబు చిత్తమున నాటపాటొద వింప నెంతయున్, నివ్వెఱఁ గంది యొండుపమనేరక యూరక యుండి యింతలో, నువ్వనఁ జేవగైకొని...వి పు. 7. 8.

ఉవ్వెత్తు క్రి. వి. (ఉవ్వ+ఎత్తు) 1. నిశ్శేషము గం, పూర్తిగా. (చూ. ఉవ్వెత్తుగొను)

వ. పిశితఖండంబు లొండొండ యువ్వెత్తుగా నాఁకుఁ బోత్తంలం గట్టియు ... మనుచ. 4. 60.

ఉ. అత్తఱిఁ దద్బలం బరిబలౌఘములన్ నుఱుమాడివైచె ను,వ్వెత్తుగఁ జుట్టు ముట్టుకొని యూఁచెల ... కాలు గేల్గుత్తుక దొక్క ప్రక్కచెవి గొమ్మని యేర్పడకుండునట్లుగన్. కళా. 8. 57.

2. అవలీలగా, అనాయాసముగా.

మ. నను నువ్వెత్తుగఁ గాఱ మీటితివి నానా ధైర్యసామగ్రి మ,జ్జనకు మ్మన్నె తృణీకరించితి...వసు. 2. 10.

3. ఎక్కువగా.

ఉ. అత్తఱి నిప్పుద్రొక్కినటు లాదలఁ దేల్గొని నట్టు లావ యు, వ్వెత్తుగఁ ద్రావినట్లు విబుధేశుఁడు మాణవకోగ్రనిష్ఠకున్, జిత్తమునం దపించి...పాండు. 5. 189. చంద్రా. 6. 83.

ఉవ్వెత్తుగాఁగ – ఉవ్వెత్తుగా.

ద్వి. బలువిడి వాయవ్యబాణ మేయుటయు, నురువడి మారీచునువ్వెత్తుగాఁగ.సరభసవృత్తిమై శతయోజనములు, గొనిపోయి యఱిముఱిఁ గ్రూరరాక్షసుని, వనధిలోపలఁ బాఱవైచె నాశుగము. రం. రా. బాల. 31పా. 22పం.

ఉవ్వెత్తుగొను స. క్రి. (ఉవ్వెత్తు+కొను) నిశ్శేషముగా చంపు; నశింపఁజేయు.

క. అఱువదికోటులు గపివరు, లుఱక జగత్త్రయము నొకట నువ్వెత్తుగొనం, దఱిగొన్న యట్లు నడవఁగ, నెఱసి కుముదుఁ డరుగుదెంచి నృపవరుఁ గనియెన్. భార. అర. 7. 36.

ఆ. కవలవారుఁ గొడుకుగమియుఁ బాంచాల వ,ర్గంబు వృష్ణివరులుఁ గడఁగి రేని, యొక్క మాత్రలోన నువ్వెత్తుగొనరె దు,ర్యోధనాది శతము నుద్దవిడిన. భార. ఉద్యో. 1. 20.

ఉశనసుఁడు సం.—ఉశనుఁడు.

ఉశనుఁడు సం. వి. స్. పుం. శుక్రుఁడు.

ఉశి సం. వి. ఈ. స్త్రీ. ఇచ్ఛ.

ఉశీనరము సం. వి. అ. పుం. ప్రకృతగాంధార దేశము.

ఉశీరకము సం.—ఉశీరము.

ఉశీరము సం. వి. అ. పుం. న. వట్టివేరు (వృ. వి.).

ఉశీరికుఁడు సం. విణ. (అ. ఈ. అ.) వట్టివేరు అమ్మువాఁడు.

ఉష సం. వి. ఆ. స్త్రీ. 1. రాత్రిశేషము, ఉషస్సు. 2. రాత్రి (శ్లో. అధికరుచిరశేషామప్యుషాం జాగరిత్వా. శిశు. 11. 22,) 3. ఆవు. 4. స్థాలి. 5. బాణునికూఁతురు (అనిరుద్ధునిభార్య.)

ఉషణ సం. వి. ఆ. స్త్రీ. 1. పిప్పలి (వృ. వి.). 3. చవ్య మనుమందుదినుసు. 3. శొంటి.

ఉషణము సం. వి. అ. న. 1. మిరియము. 2. శొంటి. 3. పిప్పలివేరు.

ఉషపము సం. వి. అ. పుం. 1. అగ్ని. 2. చిత్రమూలము (వృ. వి.).

ఉషపుఁడు సం. వి. అ. పుం. అహర్పతి,సూర్యుఁడు.

ఉషము సం. విణ. (అ. అ. అ.) కాల్చునది. వి. అ. పుం. 1. గుగ్గిలపుచెట్టు. 2. రాత్రిశేషము, వేకువ. 3. దినము, పగలు. 4. చౌటిమన్ను, క్షారమృత్తిక.

ఉషర్బుధము సం. వి. అ. పుం. చిత్రమూలము (వృ. వి.).

ఉషర్బుధుఁడు సం. విణ. (అ. ఆ. అ.) వేగుజామున మేలుకొనువాఁడు. వి. అ. పుం. 1, అగ్ని. 2. బిడ్డఁడు.

ఉషసి సం. వి. ఈ. స్త్రీ. మఱుసంజ, సాయంసంధ్య.

ఉషస్యము సం. విణ. (అ. ఆ. అ.) ఉషఃకాలమున నున్నది.

ఉషస్సు సం. వి. స్. న. ప్రత్యూషము, తెల్లవాఱుటకు ముందు నాలుగుగడియలకాలము (ఐదుగడియలకాలము—అని కొందఱు.)

ఉషాకలము సం. వి. అ. పుం. – ఉషఃకాలమున కూయునది – కోడి.

ఉషాపతి సం. వి. ఇ. పుం. అనిరుద్ధుఁడు.

ఉషితము సం. విణ. (అ. ఆ. అ.) 1. కాల్పఁబడినది. 2. ఉన్నది. 3. పర్యుషితము, బహుకాలముంపఁబడినది, పాసిపోయినది. వి. అ. న. నివాసము.

ఉష్ట్రగ్రీవము సం. వి. అ. పుం. భగందరరోగభేదము.

ఉష్ట్రము సం. వి. అ. పుం, ఒంటె, లొట్టియ.

ఉష్ట్రి సం. వి. ఈ. స్త్రీ. ఆఁడులొట్టియ.

ఉష్ట్రిక సం. వి. ఆ. స్త్రీ. 1. ఆఁడులొట్టియ. 2. ఒంటెవలె నుండు ఒకరకముకుండ, లొట్టి.

ఉష్ణంకరణము సం. వి. అ. న. వేఁడి సేయుట, విణ. (అ. ఈ. అ.-అ. న. అనికొందఱు.)వేఁడికి సాధనము (చిత్రమూలము, కంబళి, మొ.)

ఉష్ణకము సం. విణ. (అ. ఇకా. అ.) 1. చుఱుకుగలది. 2. జ్వరము కలది. 3. వేఁడిసేయునది, కాఁక గలిగించునది. వి. అ. పుం. 1. జ్వరము. 2. వేసఁగి.

ఉష్ణగుఁడు సం. వి. ఉ. పుం. (ఉష్ణ+గో) వేఁడివెలుఁగు, సూర్యుఁడు.

ఉష్ణనది సం. వి. ఈ. స్త్రీ. వైతరణి (నరకమందలి యొకనది.)

ఉష్ణము సం. విణ. (అ. ఆ అ.) 1. వేఁడియైనది. 2. చుఱుకైనది. 3. నేర్పుగలది. 4. క్షారము

గలది, గాటయినది (రసము). 5. కోపోద్రేకము గలది, ముంగోపి. వి. అ. పుం. 1. వేఁడిమి. 2. వేసఁగికాలము. 3. ఎండ. 4. తాపము. 5. పలాండువు, నీరుల్లి. 6. నరకభేదము.

ఉష్ణరశ్మి సం. వి. ఇ. పుం. వేఁడివెలుఁగు, సూర్యుఁడు.

ఉష్ణవారణము సం. వి. అ. న. ఆతపత్రము, గొడుగు.

ఉష్ణాంశువు సం. వి. ఉ. పుం. వేఁడివెలుఁగు, సూర్యుఁడు (ఇశ్లే: ఉష్ణకరుఁడు, ఉష్ణభానువు, ఉష్ణదీధితి, ఉష్ణరుచి, మొ.)

ఉష్ణాగమము సం. వి. అ. పుం. 1. వేసఁగి. 2. వేసఁగియొక్క రాక.

ఉష్ణాభిగమము సం. – ఉష్ణాగమము.

ఉష్ణాలువు సం. విశే. (ఉ.) ఉష్ణమున కోర్వనివాఁడు.

ఉష్ణాసహము సం. విశే. (అ. ఆ. అ. – ఉష్ణ + అసహము) వేఁడిసహింపలేనిది. వి. అ. పుం. (ఉష్ణ + ఆ + సహము – వేఁడిని బాగుగా సహించు కాలము) హేమంతఋతువు.

ఉష్ణించు సం. అ. క్రి. కాఁకనొందు, వేఁడియెక్కు.

సీ. సారెకు నుష్ణించి నీరు గ్రమ్మెడునేత్రముల
మీఁద నంసినబొమలు వ్రాల. వరాహ. 6. 17.

ఉష్ణిక సం. వి. ఆ. స్త్రీ. యవాగువు, కాఁపుడుగంజి.

ఉష్ణిక్కు సం. వి. హ్. స్త్రీ. సప్తాక్షరపాదక మగు నొకకావ్యచ్ఛందస్సు. అప్ప. 4. 137.

ఉష్ణిమ(ము) సం. వి. న్. పుం. వేఁడిమి, ఔష్ణ్యము.

ఉష్ణీషము సం. వి. అ. పుం. న.–వేఁడిని తగులకుండఁ జేయునది – 1. తలపాగ, శిరోవేష్టనము. 2. కిరీటము.

ఉష్ణీషి సం విశే. (న్. తి. న్) ఉష్ణీషము కలవాఁడు. వి. న్. పుం. శివుఁడు.

ఉష్ణోపగమము సం. – ఉష్ణాగమము.

ఉష్మము సం. వి. అ, న్. పుం. 1. వేఁడి, ఉష్ణత. 2. ఉక్క. 3. ఆవిరి. 4. ఎండ. 5. వేసఁగి, గ్రీష్మము.

ఉష్మాగమము సం. వి. అ. పుం. ఊష్మాగమము, గ్రీష్మఋతువు.

ఉష్మోపగమము సం. – ఉష్మాగమము.

ఉసి¹ (కుక్క మొదలగువానికిఁ జేయు) ప్రేరణము; ప్రేరణము.

(వ్యవ) ఇరుగుపొరుగువారు ఉసి యిచ్చుటచేత దొంగలు దోఁచుకొని పోయినారు.

జ: ఉసికొను, ఉసికొలుపు,

ఉసి² – నుసి. వి. పొడి.

ద్వి. పఁగినకంతి త్తి పత్త్రాలసంచి, యొఁగిన
గొడుగును నుసి రాలుకోల. ద్వి. పాఠళ్ళ. ఉ. 504.

జ: ఉసిపోవు.

ఉసి³ వి. (సంగీత) తాళము వేయునపుడు దెబ్బకు దెబ్బకు నడుమఁ గాపించెడు నొకవిధమగుహస్తవిక్షేపము.

ఉసికొను అ. క్రి. (√ఉసి¹) ప్రోత్సాహ మొందు. (చూ. ఉసికొలుపు)

ఉసికొలుపు(ల్పు) స. క్రి. (√ఉసికొను)–కుక్కలు మొదలగువానిని–ప్రేరించు; ప్రేరించు.

గీ. ....గొలుసు, లులిపి జాగిలముల నుసికొలిపి
రపుడు. సారం. 1. 98.

సీ. గౌరివాహనము దిగ్గజముల కుసికొల్పి...
కు. సం. 4. 377.

క. అనుభమతి తరుణవయశ్శ్రీసంగతి నలరు
విటులఁ జేరి రతులకున్, వేసారక యుసి
కొల్పఁగ...హంస. 4. 38.

ఉసిమొన వి మల్లయుద్ధపుమొనలలో నొకటి.

వ. లోమొన వెలిమొన యుసిమొన... సరిశాకంపుమొనలాదిగాఁగల పదిరెండు మొనలు. ప్రబంధ. 78.

ఉసిరి – ఉసిరిక.

గీ. ...ఉసిరి యుసిరిక యన ధాత్రి కొప్పు.
సాం. ని. 57.

జ: ఉసిరిక, ఉసిరికాయ.

ఉసిరిక – ఉసిరి. వి. ఆమలకీవృక్షము,

క. కాచె నుసిరికలు తఱుచుగఁ, బూచెన్ జే
మంతివిరులు...ఉ. రా. 5. 288.

చ. ...కాటుకకన్నులనీరు సోనలై, యుసిరిక
కాయలంతలు పయోధరముల్ దిగువాఱున
ట్లుగన్. కాశీ. 5. 167.

ఉసిరికాయ వి. (√ఉసిరి) ఉసిరికకాయ. దశా. 6. 15.

ఉసివోవు అ. క్రి. (ఉసి^{2} + పోవు) వ్యర్థమగు.

ఉ. కానకు సంపద ప్పెఱుఁగుగల్గి మెకంబులు నేఁ ... పసినయే టుసివోయె ... కళా. 4. 57.

ఉసుక వి. (క. ఉసుక.) ఇసుక.

ద్వి. ఉసుక వంటకముగా నుడికింప వచ్చు. ద్వి. హరిశ్చ. ఉ 1819. (శ. ర. 'ఇసుక వంటకముగా నివిరింప వచ్చు' ముద్రి)

ఉసుగు అ. క్రి. (శ. ఉసిగు.) ఒరపిడి నొందు, నలఁగు.

ద్వి. ఒప్పెడుకన్నపు చెప్పురాయిడిని, జొప్పార నుసిగినచోట్ల ... పండితా. పురా. 104పా.

ఉసుము స. క్రి. 1. ఉదుకు, నిర్ణేజనముచేయు.
(వ్యవ) వాఁడు బట్టలు ఉసిమినాఁడు.
2. తుడుచు.

క. బిసరుహరజమునఁ బైకం, దుసిమిన దగదగ వెలుంగు మదురాజు క్రియన్, బిసరుహపాణి ముఖాంబుజ, మసమాయుధ సౌధకుంభ మై జృంభించున్. పాండు. 8. 196.

3. పులుము.

ఉ. సంపదచేతఁ గాని కొనసాగవు నువ్వె గృహస్థధర్మముల్, సంపద పూర్వజన్మవిక సత్సుకృతంబునఁ గాని చేరదా, సంపద చేరియుఁగా స్వరంవశంవదుఁ జేయు మహాత్ము నేనియున్, జంపకు నన్నుఁగ న్నుసిమి చంపుడుముంపుడు బోధ గాథలన్. పాండు 5. 224.

(కన్నుసిమి :- కన్ను గప్పి, మోసపుచ్చి అని భావము.)

ఉసురసురు వి. (ఉసురు^{1} + అసురు) తాపమునందగునిశ్వాసధ్వనికి అనుకరణము.

చ. మునుఁ గిడి పండుకొ మ్మనుచు మోహముతోడ వితర్దిఁ జూపి తా, నుసురసు రంచు భిన్నయయి యొయ్యన నేఁగి.... హంస. 4. 118.

ఉసురు^{1} - ఉస్సురు. వి. తాపమునందగు నిశ్వాసధ్వనికి అనుకరణము.

గీ. అని ప్రమోదించు నుసు రసు రను నలఁతఁ గుందు. సారంగ. 2. 147.

జ: ఉసురసురు, ఉసురుసురు.

ఉసురు^{2} వి. ('ఉసుఱు' అని చి. ని. శ. ర. కాని ప్రయోగములందు ఉభయరేఫములును గన్పట్టుచున్నవి. నిర్ధారకములు లేవు–త. ఉసురు.)
1. ప్రాణము; ప్రాణి; ఆయువు.

ఆ. ఉసురు గాచికొనఁగ నుల్లంబు గలిగిన, నిపుడ కాల విడిచి యేఁగు మట్లు, కాక నిలిచి తేని గ్రక్కున నిదె తల, గొను మదీయతీవ్రఘోరశరము. హరి. ఉ. 3. 189. (1870. సం. ప్రతి.)

గీ. క్షత్త్రధర్మంబు విడిచినఁ గలదె యిహముఁ, బరముఁ బేరోలగంబునఁ బలుకుపలుకు. తెల్ల మఱచితె విను మవి పొల్లులైనఁ, గష్టపాటుగా నుసు రేల గాన వచ్చు. భార, శల్య. 2. 56. (కరాలవారి ప్రతి.)

గీ. ఉసుఱు నాఁగను బ్రాణాఖ్య యొప్పుచుండు, నదియె యొకచోట జీవాఖ్యయై చెలంగు, నాయురభిధానముగ నదె యలరుచుండు. అం. భా. 1. 61.

క. గోలలనావల్లభుఁ డిది, గోలలనలయుసురు వోసికొందు వని వనీ, బాలానిల నిను మెసవం, గాలాహికి నేండ్లు వేయుఁ గావించె వెసన్. వసు. 4. 47. (ఉసురువోసికొందువు ప్రాణములు తీయుదువు.)

2. ప్రాణక్షోభమువలనిదుష్ఫలము.

గీ. పాన్పు కెక్కించి తన ప్రక్కఁ బవ్వళింపఁ, గోరి నేఁ జూడ రేలు తాఁ గుడిచి కట్టి, యూరకే యిల్లు వెడలు నాయుసుఱు తాఁకి, దీపములు సైత మల్లాడుఁ దెఱవలార. శుక. 2.114.

ఆ. భూపతికృప నమ్మి భూమిఁ దెఱుచువాఁడు, ప్రజలయుసురు దాఁకి పడును పిదప. వేమన. 1. 46.

ద్వి. చూడు మే మందు నీచుఁడ నుంతలోన, నాఁడుదానిది యుసురంటక పోదు. ద్వి. సారంగ. 1. 31 పా. 9. పం.

జ: ఉసురుకొను.

ఉసురుకొను అ. క్రి. (√ఉసురు^{2}) - ప్రాయయుక్తమగు—పెరుఁగు, వర్ధిల్లు.
వ....పెన రుసురుకొనియె దవనిక వొదలె... కాశీ. 3. 28.

ఉసురుగాలము వి. మత్స్యగ్రహణసాధనము
గీ. ఉంటగాలంబు తెరదీము లుసురుగాల, మొసుకు గొంక పుణుకు సొక్కు లెసఁగు చుండు. హంస 4. 158.

ఉసురుసురు వి. (ఉసురు^{1}+ఉసురు^{1}) తాపమందగునిశ్వాసధ్వనికి అనుకరణము.
గీ. అచట శయనించి తన మోసు మాత్మ వెంచి, యుసురుసు రటంచుఁ బొరలాడు చుండె నంత. శుక. 8. 200.

ఉసులు వి. వీలు, ఆనుకూల్యము.
వ....ఉసులు లేక మానంబు మనంబునకు ధనంబుగా వనంబునం గాచ్చునం గమలిన యట్లు రూపుసెడి పీనుఁగుపెంట లగు చోట్ల ...ఉ. హరి. 3. 80.
(వ్యవ) ఆపని చేయుటకు ఉసులుగా లేదు.

ఉసుళ్లు - ఇసుళ్లు. (శ. ర.)

ఉసూరు - ఉస్సురు.
చ. పదరుచుఁ బ్రాణనాయకుఁడు పైనముపో యెదనంచుఁ బల్కినన్, సుదతియు విన్నదై కడు నుసూరని మోమువాంచి యుండ... రస. 2. 92.

ఉస్తె – ఉచ్చింత (వ్య. వి.)
సీ. జిల్లేడు వెంపలి పైఁడి తంగేడు తంగేడి తగిడి యుస్తె. హంస. 4. 10.
ఉదా : ఉస్తెకాయ, ఉస్తెవరుగు, మొ.

ఉస్ర సం. వి. ఆ. స్త్రీ. 1. ఆవు. 2. భూమి. 3. ఎలుకజీడి (వ్య. వి.)

ఉస్రము సం. వి. అ. పుం. 1. కిరణము. 2. ఎద్దు.

ఉస్రిక సం. వి. ఆ. స్త్రీ. 1. ఆవు. 2. పాలు తక్కువగా నిచ్చెడియావు.

ఉస్సు – ఉస్సురు. వి. (శ. ఉస్.) తాపమందగు నిశ్వాసధ్వనికి అనుకరణము.
ఉ. ఓరువరానివంతఁ దలయూఁచుచు నుస్సని వెచ్చ నూర్చు... విక్ర. 7. 154.

ఉస్సురస్సురు వి. (√ఉస్సురు+అస్సురు) తాపమందగు నిశ్వాసధ్వనికి అనుకరణము.
ఆ. అంత నంతకంత కంతయు సంతాప, మతిశయిల్ల నుస్సురస్సు రనుచు. పరమ. 8. 48. (శ. ర. పా.)

ఉస్సురు – ఉసురు^{1}, ఉసూరు, ఉస్సు. వి. తాపమందగునిశ్వాసధ్వనికి అనుకరణము.
సీ. అలసి నివ్వెఱఁ గందు నంచు యుస్సురు మను నని కెలంకులచప్పుడరయు....విప్ర. 8. 58.
మ. తరుణుల్ వానివిలాససంపదకు నాంతర్యంబునం జొక్కి తత్పరిరంభానుభవంబుఁ గోరుచు విధాతా వీని మజ్జీవితేశ్వరుఁగా నేటికిఁ జేయ వైతి వనుచున్ సంతాపముం జెందు నుస్సురుగాడ్పుల్ విధి కంగదాహ మొదవించున్ మందు వేసంగియై. అని. 1. 83.
జ : ఉస్సురస్సురు.

ఉహుహూ వి. (ఉహూ+ఉహూ—శ.ర.) చలిచే వడఁకునప్పుడు చేయుధ్వనికి అనుకరణము.
క. బహుశీతోపేతం బయి, యుహుహూ యని వడంకె లోక ముర్వీనాథా. భాగ. 10. పూ. 900.

ఉహ్యమానము సం. విణ. (అ. ఆ. అ.) వహింపఁబడుచున్నది.

ఉహ్హు వి. (నిప్పు. మొ. వానిని) ఊఁదుటయందగు ధ్వని కనుకరణము.
మ....ఉహ్హని వక్త్రంబు బిగించి యూఁదుటయు... కాశీ. 6. 228.
సీ. ఉహ్హున...పాండు. 3. 12.

ఊ. తెలు. ఒకానొకయక్షరము.

ఊ. ఉకారాంతతత్సమపదములమీఁది సంబుద్ధిడుజ్జువకు వికల్పముగా ఆదేశమై వచ్చునది. (ఇది ప్లుతముగా నుచ్చరింపఁబడును.)
ఉదా: శంభూ 3, విష్ణూ 3.

ఊ. సం. విణ. (ఊ. ఊ. ఊ.) రక్షకుఁడు. వి. ఊ. పుం. 1. శివుఁడు. 2. చంద్రుఁడు. (దీనికిఁ దెనుఁగున వ్యస్తప్రయోగము లేదు.)

ఊఁ అవ్య. (సం. హుమ్) 1. కథాదులు వినునప్పుడు శ్రోత వానిని వినుచున్నట్లు సూచించుటకు ఉపయోగింపఁబడును. 2. సమ్మతిని దెలుపును.

ఉదా: నేను వెళ్లుదునా? ఊఁ! వెళ్లు.

3. క్రోధాదులను దెలుపును.

ఉదా: ఊఁ! వాఁడిట్లు చెప్పెనేమి?

చూ: ఊఁకొట్టు, ఊఁకొను.

ఊఁక¹ — ఉముక.

సీ....ఊఁక పొట్టుముక నానొప్పుఁ దుషము. ఆం. భా. 2. 289.

ఊఁకదంపు — వ్యర్థప్రయాసము.

చూ: — ఊఁకబంతి.

ఊఁక² వి. (√ఊఁగు) ఊఁగులాట.

చ. మొకరిపిసాళితుమ్మెదలమూఁకకు గందపుగాలిరాకకున్, మకరిపతాకుడాకకును మామిడి మోకకుఁ జంద్రుకాఁకకున్, పికముల వీఁకకున్ సిరులఁ జేర్చినయామని యూఁచునూఁకకున్, చకితమృగాక్షి యోర్వ నికఁ జాలఁ గృపామతి నాదరింపుమా. రుక్మాం. 3. 154.

ఊఁకబంతి వి. (√ఊఁక¹) ఒక జాతిబంతిచెట్టు. (దీని పువ్వునందలి రేకులు ఊఁకపాయలవలె సన్నముగా నుండును.)

ఊఁకర వి. (సం. హుంకారః) సంతోషాదులు గలుగునప్పుడు చేయుహుంకారము.

ఊఁకరలిచ్చు-(సంతోషాదిసూచకముగా)హుంహుం అను.

(శిశువర్ణనము సీ. ఊఁకరలిచ్చు నా యుయ్యాల చేరిన వడు మెత్తివైచు ముందలయు నెత్తు. ద్వా. 3. 45.

సీ....వెడయేడ్పు నంతన యుడుగు ను గ్గడుగు నూఁకరలిచ్చు నాలకించు. భోజరా. 7. 176.

ఊఁకరలుగొట్టు — ఊఁకరలిచ్చు.

(ఆఁబోతులు) ద్వి. పలుగాండ్లు తెఱపింప వలరుచుఁ బసులు, వలివేగమున వచ్చివచ్చి యొండొండ, యూఁకరల్ గొట్టుచు నుత్తలపడుచు. బస. పు. 7. 828 పం.

ఊఁకరలువెట్టు — ఊఁకరలిచ్చు.

(ఆఁబోతు) ద్వి. ఊఁకరల్ వెట్టుచు నురవడింపుచును. బస. పు. 5. 481.

ఊఁకించు అ. క్రి. (√ఊఁకు. త. ఊక్కు.) ఉంకించు, ఉత్సహించు, పూను.

శా. నీ తోడ్పాటున నేఁ ద్రివిష్టపములన్ గెల్వంగ నూఁకింతు...భార. కర్ణ. 3. 130.

సీ. మంచుపై నెగయ నూఁకించుజక్కవ లనఁ జన్నులు జిలుఁగుకంచలుల నలుమ. భాగ. 10. ఉ. 803.

గీ. వెన్కకును జాఁగి యూఁకించి వ్రేసి వ్రేటు, తోన చంగున లంఘించి దానిఁ దిగిచి, హస్తమునఁ బూని పక్షిసంహారమునకు, వేఁటకాండ్రను దోడ్కొని విపినభూమి. ప్రబంధ. 233.

ఊఁకు అ. క్రి. (త. ఊక్కు) ఉంకించు, పూను.

చ. ఉరవడి నుప్పరం బెగయ నూఁకు మదీయపదోగ్రఘట్టన,స్ఫురణము సైఁప లేక వడి భూమి దిగంబడు. భా. రా. సుం. 3.

వి. పూనిక, యత్నము.

ఉ. ప్రాఁకుదుమా త్రికూటశిఖరంబులమీఁదికి నెల్ల వారు నొ,క్కూఁకున నంచు నున్న... భా. రా. యు. 280. భాగ. 10. ఉ. 436. (ఒక్కూఁకున:— ఒక్కమాఱుగా అని భావము.)

చూ: ఊఁకించు, ఊఁకువ¹.

ఊఁకువ¹ వి. (√ఊఁకు. త. ఊక్కం.) ఊఁకు, పూనిక, యత్నము.

వ. అప్పులుఁగు లొక్కయూఁకునఁ దెప్పరంబుగా నుప్పరంబున కెగసిన సమ్మీళితకీలంబై జాలంబు వెంటరాఁ గొని. వేం. పంచ. 2. 13. (ఒక్కయూఁకునన్ — ఒక్క మాఱుగా.)

(దశరథుఁడు) వ. రథంబుఁ గూడ పరిగెదం గాక యనుచు నొక్కూఁకునం గదలి వని

ష్ఠుండు వారింప నిల్చి మఱియు వద్దెసం
గనుంగొనుచుండె. రామా. 5.7. (ఒక్కూఁ
కునన్:– తటాలున అని భావము.

ఊఁకువ² వి. ఆశ్రయము, ఆధారము.

చ....ఇదె పావని పోవుచున్న వాఁ. డుడుగణ
వీథి లంకవల నొక్కఁడు నొక్క నిమేష
మాత్రమం,బుడుగ హిరణ్యనాభ తగ
నూఁకువ గమ్మని నెమ్మిఁ బల్కినన్.

క. పారావారముపంపున, మారుతి కొక్కింత
తడవు మైనాకం బా,ధారం బగుతలఁపున...
భా. రా. సుం. 26, 27.

ఊఁకువలుగొను – నెలకొను.

వ. కంక కాకగృధ్రంబు లుపరితలంబునం దిరు
గ నులూకంబులు సిడంబుల నూఁకువలు
గొన...భా. రా. యు. 686.

ఊఁకొట్టు అ. క్రి. (√ఊఁ) ఊఁ అను.

మ. సొలయన్ జూచు నగున్ బయల్ పలుకరిం
చున్ బల్కు నూఁకొట్టు బి,ట్టలుగున్ మ్రొ
క్కుఁ బ్రియంబుఁ జెప్పు వధరం బల్లార్చి కో
కొమ్మనున్. చంద్రా. 3. 4.

స. క్రి. ఊఁ అనుచు విను.

ఉదా: వాఁడు కథ ఊఁకొట్టుచున్నాఁడు.

వి. (కోపాదిసూచకముగా) ఊఁ అనుట.

సీ. పెదవికాటువఁ బుట్టుబెడిదంపుటూఁకొట్టు
గుబ్బచీరలఁ దొట్టుగోడఁగుటిట్టు...గీ.ధవున
కెంతయు వలరాచసివము రేఁప...చంద్రా.
6. 151.

ఊఁకొను అ. క్రి. (√ఊఁ) ఊఁ అను.

గీ. తనువు మఱచితి వేమొ యూఁకొన వదేమి,
యవలికతఁ దెల్పు మని యెదో యైనఁగాని.
పార్వ. 6. 2.

స. క్రి. 1. (కథాదులు) ఊఁ అనుచువిను; విను,
ఆలకించు.

శా. ఊఁకోఁ జెప్పఁగ నెంతయేని తడవా వోవి
ప్రశార్దూల నీ,వాఁకొన్నాఁడవు భోజనోత్త
రమునం బాస్థానమై యుండి య,ట్లాఁకం
జెట్టక చెప్పెదన్ సకలవృత్తాంతంబునుం దేట
గా...కాశీ. 7. 173.

ఉ. రెక్క సమాట లాడెదరు రాజును దమ్ములు
వానిలోన నీ,వొక్కటి యైనఁ గా దనక
యూఁకొనుచుండుట యంతకంటె మే,లు
...భార. ఉద్యో. 3. 94.

2. అంగీకరించు, కైకొను.

చ. ...ము,ట్టలుఁ దగువారుఁ దండ్రియు నొడం
బడఁ జేయుము కార్య మల్పబు,ద్ధుల వెడ
మాట లూఁకొనకు దోసము సేగియు వచ్చు
నెమ్మెయిన్. భార. ఉద్యో. 3. 381.

ఊఁగాడు అ. క్రి. (ఊఁగు+ఆడు. చూ. ఊఁగు
లాడు–ఊఁగి+ఆడు అని శ. ర)–ఊఁగు.

శా. కంఠారావ మొనర్చె నత్తఱి మహోగ్ర
స్ఫూర్తిదిఙ్నాగముల్, గుంభీభూతముదంబు
లై వడఁకఁగా గోత్రంబు లూఁగాడఁగా.
చిత్రభా. 3. 86.

ఊఁగు అ. క్రి. (క. త. తూఁగు.) తూఁగు, వెను
కకుముందునకు చలించు; చలించు, కదలు.

సీ. ఒకచోఁ బునర్వను పూఁగె వృక్షముకొమ్మ
నుడివడ్డముత్యాలసోఁగు వోలె. కాశీ. 1.
138.

క. ఊఁగెడువల్లును విసమువఁ,దోఁగినవంటక
ముఁ గుత్సితుం డగుమంత్రిన్, లోఁగక
యున్మూలించిన, చోఁ గలుగు నఖండమైన
సుఖ మెవ్వరికిన్. వేం. పం. 1. 376.

జ: ఊక², ఊఁగాడు, ఊఁగులాట, ఊఁదులాడు,
ఊఁచు, ఊఁపాడు, ఊఁపు, ఊవు.

ఊఁగులాట వి. (√ ఊఁగులాడు) ఊఁగులాడుట,
ఆందోళనము.

ఊఁగులాడు అ. క్రి. (ఊఁగులు+ఆడు) – ఊఁ
గాడు.

గీ. ఓరచూపుల విటచిత్త మూఁగులాడ. వీథి. 50.

ఊఁచె వి. (క. ఊచె – తృణవిశేషము.) 1.తృణవి
శేషము, ఇషీక (వ్య. వి.).

గీ. విసరి యొకయూఁచఁ గొని వేయ వెంట
వెంట,నదియ యొక్కమహాస్త్రమై కదియఁ
గాకి, లావు సెడి వచ్చి ననుఁ గావు కావు
మనుచుఁ,బాదముల వ్రాలఁ బరమకృపాళుఁ
డగుచు. రామా. 5. 68.

2. తొన్నకాఁడ. 3. ఇనుము మున్నగువానిచే చేసినకడ్డి. (ఉదా: కిటికీఊఁచ.) 4. బాణముగా నుపయోగించుటకై చెక్కినవెదురు మున్నగువాని కోల. (ఉదా. కోయలు ఊఁచ లేసి మృగములఁ జంపుదురు.) 5. అరఁటిదూఁట. (చూ. ఊఁచపడు.).

జ: ఊఁచకండె, ఊఁచపడు; ఊఁచపోవు. ఊఁచబియ్యము. ఊఁచముట్టు, ఊఁచముట్టుగొను.

ఊఁచేకండె వి. (√ఊఁచే) నూలు చుట్టినతొన్నకాఁడ.

గీ. ఎన్నికలు పట్టి పుంజంబు తేర్పరించి, పంట కట్టులు మఱి తోఁడుపడుగు లూఁచ, కండె లొనరించి చాలించి కాఁపుటింతు, లున్నయవ్వేళ నద్భుతం బుట్టిపడఁగ. శుక. 2.423.

ఊఁచేపడు అ. క్రి. (√ఊఁచే. త. ఊచు – నిస్సారమగు.) 1. ఊఁచవలె సన్నవగు, కృశించు, నిస్సారమగు. 2. ఊఁచ (దూఁట) కలదియగు.

చ. సరసిజగంధి పెందొడలసాటికి రా నెదిరించి పోరుని, కరభము తెల్లఁ జేపడఁగఁ గన్గొని యుండియుఁ దజ్జయార్థియై, పొరిఁ బెనంగి యూఁచపడిపోవుట లింతియ కాక ధాత్రిపై, నరఁటులు పిల్లపిల్లతరమైనను సామ్యముఁ బొందనేర్చునే. భాను. 2. 13. (పై రెండర్థములకు నిదియే యుదాహరణము.)

ఊఁచేపోవు అ. క్రి. (√ఊఁచే) కృశించు. క్షీణించు.

సీ... ఊఁచపోయినపిఱుఁదు దుదుటుఁబొట్ట. భల్లా. 4. (శ. ర.).

ఊఁచేబియ్యము వి. (√ఊఁచే) గుడ్డలోఁ బెట్టి తొన్నకఱ్ఱతోఁ గొట్టగా రాలినలేఁత జొన్నలు.

సీ. కంకుల వొజ్జలే కాలంబు గడపంగ నూఁచబియ్యంబు శిష్యులకుఁ గలవె. రామలిం. 85.

ఊఁచేముట్టు క్రి. విశే. (√ఊఁచే)-అరఁటిపొరలను దూఁట తగులువఱకు నొలిచినట్లు-మూలముట్టుగ, నిశ్శేషముగా (చూ. ఊఁచముట్టుగొను.)

ఆ. ఉద్దవిడిన పసుల నూఁచముట్టుగఁ దెత్తు. భార. విరా. 8. 120.

గీ. మునుపు చదివినశాస్త్రసమూహ మెల్ల, నూఁచముట్టుగ నొజ్జల కొప్పగించి, యుద్వహనకేళి చింతించుచునికిఁ జేసి. శుక. 2.261.

ఊఁచేముట్టుగొను స. క్రి. (ఊఁచముట్టు+కొను) నిశ్శేషముగాఁ జంపు: చంపు.

గీ. కొడుక తమ్ములు దోడ్పడఁ గడఁగి శత్రువరుల గెల్చెద నంటి వొక్కరుఁడు దక్క, కుండ నీ తమ్ముఁగుఱ్ఱల నూఁచముట్టు, గొని యునే విధియేగతిఁ జనుదుఁ దెపుమ. భార. శల్య. 1. 28.

ఊఁచు – ఊఁపు. స. క్రి. (√ఊఁగు) ఊఁగఁజేయు. (ముందునకు వెనుకకుఁ జలింపఁజేయు)

చ. దళితనవీనకందళకదంబకదంబక కేతకీరజో, మిళితసుగంధబంధుర సమీరణుఁ డాసఖుఁ డూఁచుచుండఁగా, నులియుచు మొల్లగుత్తులనుయ్యెల లొప్పఁగ నెక్కి యూఁగె న, ల్లలదళినీకులంబు మృదులధ్వనిగీతము విస్తరించుచున్. భార. అర. 4. 138.

(ఆడించు, కదలించు)

ద్వి.... విప్రు, నాడిసి గడ్డము పట్టియూఁచె నవ్వెలఁట ద్వి. హరిశ్చ. ఉ. 1180.

తలయూఁచు – తలయాడించు. (ఇది సందర్భమును బట్టి క్రోధవిషాదాది భావములను సూచించును.)

(క) క్రోధమునకు.

చ. ప్రజ్వలత్క్రుధా, రుణవయవంబులన్ మిడుఁగుఱుల్ సెదరంగ దలయూఁచి యిట్లనున్. ఉ. రా. 2. 92. వరాహ. 11. 126.

(చ) విషాదమునకు

చ.... గద్గదికన్ దలయూఁచి యక్కటా, వనిత తనంతఁ దా వలచి వచ్చినఁ జుల్కన గాదె యేరికిన్, మనుచ. 2. 66.

(ట) మెప్పునకు.

ఉ. ...సవ్యసాచి నింద్రోపలరోచిఁ జూచి తలయూఁచి యులూచి రసోచితంబుగన్. విజ. వి. 1. 68. చిత్రభా. 8. 84.

(త) అంగీకారమునకు.

(వ్యవ) మేము చెప్పినదాని కతఁడు తలయూఁచినాఁడు.

ఊఁటు–ఊఁడు. స. క్రి. పొడుచు.

సీ. పులిపులి గాఁగ బెబ్బులిపిండు వోకనాఁడు బెదరఁగా నూఁచె నాచేతియూఁచె. రామా. 2. 24.

సీ. కోటకొమ్మలు డాయఁ గుఱుచయూఁచెల మూఁటి వడఁద్రోయఁ జదికిలపాటుగాంచి. గీ. పొరలుచుండియుఁ గ్రమ్మఱ నురువడించి. లగ్గలకుఁ దూఁగిరి పరాసు లగ్గలికల. రంగా. 8. 119.

వి. పొడుపు, పోటు.

క. దాఁటి తమఁ బూఁచి వ్రేయఁగ, నూఁటాడెడు నతనిఁ గృష్ణుఁ డొకయమ్మున నొ, క్కూటున నడిదముఁ బలుకయుఁ, దూఁటులుగా నేయ వాఁడు దొలఁగక కడిమిన్. పద్మ. 10. 32.

ఊఁడు—ఊఁటు, ఊను². అ. క్రి. (త. ఊన్ఱు. క. ఊఱు. మ. ఊన్ను) నాటు, గ్రుచ్చు. (మూలరూపమగు 'త. ఊన్ఱు' లో రేఫమునకు డకారోచ్చారణ ముండును గాన 'ఊఁడు' అను రూపమును రేఫములోపింపఁగా 'ఊను' అను రూపమును 'ఊఁడు' నకు 'ఊఁటు' అనురూపమును సిద్ధించినవి.)

ఊఁడుకొను—ఊఁడు. (స్వార్థమున 'కొను')

గీ. పొదలి మాయ నదృశ్యులై చదలనుండి, కొండలంతలు రాలుముకుందుమీఁద, నూఁడుకొనవైవఁ దొడఁగి రొండొండ దెసలు, మూసెఁ బాషాణరోధసముత్థతమము. హరి. ఉ. 9. 212.

గీ. చాల సుడివడి దనుజుఁ డాఖిలరౌద్ర, భంగిఁ బదివిండ్లు నెత్తి యప్పటివిధని, నూఁడుకొన నేసి తిరిగి వేఱొక్క దిక్కు, తెరువుగానూడఁ జూచిన నరుగ నీక. భా. రా. అర. 2. 125.

క. ఊఁడుకొనఁ బడుమధూళిక, యోడికలకుఁ గ్రిందఁ గ్రమ్మి యుండెడు తేంట్లన్, నీడలు దిరిగియుఁ దిరుగని, జాడఁ దరు ల్వోలిచె నవ్వసంతపువేళన్. ఆము. 5. 137. నృసింహ. 4. 178.

రూ: ఊఁడుచు, ఊఁడుపు, ఊఁడువు.

ఊఁడుచు(డ్చు) స. క్రి. (√ఊఁడు.) ఒకచోట నున్న మొక్కలను తీసి మఱొక్కచోట నాటు, ప్రతిరోపించు.

ఉదా: వరియాకు ఊఁడిచినారు.

మ. ... వియద్గంగాప్రవాహంబులో, పటిహైమాంబుజనాళముల్ పెఱికి యూఁడ్పం జేయు దేవాళిచే, నిటు దైతేయుఁడు కేళిదీర్ఘికలలో నిచ్ఛావినోదంబుగన్. హం. 3. 7.

ఊఁడుపు(డ్పు) — ఊఁడుపు. వి. (√ఊఁడు.) వరి మొదలగువానిని దమ్ము చేసినపొలమున నాటుట, ప్రతిరోపణము.

ఊఁడువు(డ్వు) — ఊఁడుపు. (√ఊఁడు - 'చు' వర్ణాంత ధాతువులకు 'పు' వర్ణకమువలెనే 'వు' వర్ణకము కొన్ని ప్రాచీన గ్రంథములయందుఁ గాన్పించుచున్నది - ఒల్వు - ఒలుపు, గెల్వు - గెల్పు, తాల్వు - తాల్పు. చూ. బస. పు. పీఠి. 101 పొ.)

వ. శకవర్షంబులు 1048 గ్రాహి... పెద్దదాకరేమి శ్రీభీమేశ్వరమహాదేవరకు పోలునాణ్టిఅరియవట్టనమున సత్తిరాజు తనవృత్తియైన అరియవట్టనమున విడ్చినఊడ్వునేల పదుపుట్లకుం జతుస్సీమములు... దశా. 4. 1364.

ఊఁత వి. (√ఊఁడు²) 1. ఆధారము, ఆశ్రయము; ప్రాపు.

గీ. ...చిత్తమునకుఁ, గన్నుఁగవ కూఁతగా నహికటకురూపు, చిత్ర మిడి చూచె దిదియేమి చిత్ర మబల. కు. సం. 5. 602.

గీ. అధిప పెఱయాశ్రమస్థుల కందఱకును, విను గృహస్థాశ్రమమువాఁడె వెలయ నూఁత. భోజరా. 2. 72.

క. చనుటయు ద్రౌపది యతనిం, గనియుంగావ నివిధంబు గైకొని చిత్తంబున బెదరక తన ముందటి, పనివెంపున నుండె భీముపలుకుల యూఁతన్. భా. విరా. 2. 248.

2. అడుగున లావుగను పైని సన్నముగను నుండునట్లు రెండువైపుల మూఁతలేకుండఁగ వెదురుపేళ్లతో అల్లిన మత్స్యగ్రహణసాధనము.

గీ. ఊఁతయలబళ్లఁ జెలువుల నుండ రాక, కార్మొసళ్లు వెగళ్లును గవులు విడిచి, తరలి చెంతల మాఱిగుంతల వసించె. వేం. పంచ. 1. 294.

గీ. ...కైవర్తు లిచటికి నరుగుదెంచి, వలలు మూఁతలు మొదలుగా వలయునట్టి, సాధనంబులు గొని జలజంతుకోటిఁ, బొరిగొనఁగ వత్తు మనఁగను బొసఁగ వింటి. నా. పంచ. 1. 221. ఆం. భా 1. 159.

ఊఁతకోల వి. (త. ఊన్ఱుకోల్ – ఊఁత + కోల.) అవలంబముగా పట్టుకొనెడికఱ్ఱ; అవలంబము.

ఆ. ఏము కాఁపువార మెద్దుల మే మెఱుం, గుదుము తండ్రి యల్లకొండచెంత, నడుచు కాఁపనయ్య నా కెదురయ్యెఁ దా, నూఁత కోల చేతనూఁదికొనుచు. భోజరా. 4, 68.

గీ. అంధునకు నూఁతకోల గా నకటయొకని, నైన నిలుపక నూర్వుర నదయవృత్తి. మ్రింగితి...భార. స్త్రీ. 1. 170.

ఊఁతగొను స. క్రి. (త. ఊన్ఱిక్కొల్ – ఊఁత + కొను) అవలంబముగాఁ బట్టుకొను; అవలంబముగాఁ జేసికొను.

గీ. కదిసి బలునారసంబు పతమున నాట, నొల్లఁ బోవుచు సిడ మతఁ డూఁతగొనియె. భార. భీష్మ. 2. 242.

ఉ. కాననివాని నూఁతగొని కాననివాఁడు విశిష్ట వస్తువుల్, గాననిభంగి...భాగ. 7. 182.

ఊఁతము విశే. (√ఊఁదు²) బరువైనది.

(వ్యవ) ఈకఱ్ఱ ఊఁతముగా నున్నది.

వి. 1. బరువు, భారము.

(వ్యవ) దీనిఊఁత మెక్కువగా నున్నది.

2. ప్రాపు, ఆధారము.

(వ్యవ) వీఁడువానిఊఁతము చూచుకొని విఱ్ఱవీఁగుచున్నాఁడు.

ఊఁతయిచ్చు స. క్రి. ఊఁతగా ఇచ్చు, అవలంబముగాఁ జేయు.

ఉ. నావుడు మూర్ఛవచ్చినమనంబునకున్ ధృతి యూఁతయిచ్చి...నిర్వ. 8. 108.

ఊఁద వి. (√ఊఁదు¹. క. ఊదు త. ఊదల్.) 1. ఉబ్బు, ఉబుకుట (చూ. ఊఁదబొద్దు–వాఁపు. శ. ర.) 2. కడుపుబ్బు–ఈర్ష్య.

గీ. ఈసు నా నూఁద నాఁ దగు నీర్ష్య...ఆం. భా. 1. 184.

ఊఁదబొద్దు వి. (ఊఁద + బొద్దు) ఉబికినబొద్దు.

సీ. బొక్కఱొమ్మును నూఁదబొద్దును మిడిపండ్లు తెఱ్ఱనోరును బాఁచిదేఱు మొగము. భల్లా. 4. ఆ. (శ. ర.)

ఊఁదర వి. (√ఊఁదు¹. త. ఊత్తం.) (కాయలు పండుటకును ఎలుకలు మొదలగు వానిని ఈవలకురప్పించుటకును చంపుటకును ఒకరంధ్రమునుండిపొగ లోపలికిపోవునట్లు) ఊఁదుట. (చూ. ఊఁదరలిడు, ఊఁదరవెట్టు.)

ఊఁదరలిడు – ఊఁదరవెట్టు (ఊఁదరలు + ఇడు).

ద్వి. ఉరుధూమతతుల నిట్టూఁదరలిడిన, పరుసునఁ దొఱటలఁ బాములు మడియ. ద్వి. హరిశ్చ. పూ. 2288.

ఊఁదరవెట్టు స. క్రి. (ఊఁదర + పెట్టు.) (పొగవేసి జంతువులను) తపింపఁజేయు.

గీ. పొదలుతనపూత్కృతుల నెల్ల బొగలుగవిసి యబ్జజాండ మూఁదరవెట్టినట్లు గాఁగఁ, గాల కర్కశకాయుండు గాళియుండు, గవిసె గోపాలబాలుపైఁ గసిమసంగి. హరి. పూ. 7. 21.

ఊఁదు¹ అ. క్రి. 1. ఆధ్మానము చేయు. అగ్నిప్రజ్వలనము మున్నగు వానికొఱకు నోటితో గాలిని విడుచు.

మ. ...ఉష్ణాని వక్త్రంబు విగించి యూఁదుటయు నుల్కాగ్నిచ్ఛటల్ గ్రమ్మ...కాశీ. 6. 228.

సీ. పుప్పొడివెర పొయ్యిఁ బోవ నూఁదెద నని నయనచుంబన కేళి నడపి నడపి. విక్ర. 5. 26.

2. పై కుబుకు, ఉబ్బు.

ద్వి. అది యేల కడు పూఁదదయ్యెడుఁ జెపుమ. బస. పు. 8. 883 పం.

స. క్రి. (క. త. ఊదు) 1. ధమనము చేయు, నోటి గాలితో (నిప్పు) రేఁగఁజేయు.

చ. అనలము నోర నూఁదఁ దగ దగ్గియు నీరుము నొక్కమాటు తేఁజనదు...మార్క. 3.247.

2. కరఁగించు.

చ. నిధి యనుశంక భూతలము నిచ్చలు ద్రవ్వితి నావచే మహో,దధిఁ దరియించితిన్ శిఖరిధాతువు లూఁదితి రాజుఁ గొల్చితిన్. భర్తృ. 3. 3.

గీ. తామ్ర మాదిగఁ గలయట్టిధాతుచయముఁ, గొలిమి నిడి యూఁదఁ గీ డెల్లఁ బొలియు వట్లు. మార్క. 3.315.

3. (శంఖము లోనగువానిని) పూరించు.

ఉ. ఊఁదుకపోవు శంఖము నహో గళరేఖ శరాసనంబుల, న్నాదుకుఁ బట్టి కన్బొమల వైఖరి వంకలు దీరుచుం గటా. విజ. వి. 1. 69.

(ఇది 5. అర్థమునకుఁగూడ నుదాహరణము. ఊఁదుకపోవున్-ఎగుఁగొట్టు - ఔపమ్యద్యోతకము)

4. నోటిగాలిచే వెలువడఁ జేయు.

ఉ. ఘట్టతరూద్ధతిం గరిముఖంబునఁ బీలిచి గౌతమీనదిం, బుట్టిన సత్ప్రవాహజలపూరముఁ ద్రుస్సన నూఁదుచున్...భీమ. 5. 116.

సీ. కన్నీరు పన్నీటఁ గడిగి కర్పూరంపుఁబలుకులు సెవులలోఁ బాఱ నూఁది. భాగ. 10. ఉ. 241.

సీ. కవ జక్కవలు వాయఁ గరనాళములఁ జందురుం దూఁదుపటికంపుటుండ లనఁగ. పారి. 2. 36.

5. ఎగురఁగొట్టు.

గీ. పగఱ నిబ్బంగి శతకోటిఁ బాఱనూఁది. కాశీ. 6. 229.

ఆ. సాయకములు పఱపి చంపుచుఁ గపిసేన, బాణ మారుతమునఁ బాఱనూఁదె. భా. రా. యు. 690.

వి. వాఁపు. (శ. ర.)

జ. ఊఁద, ఊఁదబొద్దు, ఊఁదర, ఊఁదరలిడు, ఊఁదరవెట్టు, ఊఁదుఁగ్రోవి, ఊఁదుఘుటికలు, ఊఁదువత్తి, ఊఁదువెండి.

ఊఁదు' స. క్రి. 1. గ్రహించు.

(క.) పట్టుకొను.

క. ఉరగపతితల లవల నురు,తరజవమున నను గులూఁది తత్పుచ్ఛము ని,ర్జరవరు లూఁది మహామ,త్సరమున వడిఁ ద్రచ్చిత్రచ్చి జవమఱియున్నన్ భార. ఆది. 2. 16.

ఆ. వినఁగ నిష్ట మేని విను మని ద్రుపదుచే, యూఁది యింటిలోని కొనర నరిగి, తాను నతఁడు నేకతమ యుండి...భార. ఆది. 7. 254.

చ. ...మత్ప్రతాపు ము,గ్రడు నగుచంద మేమియును గానవు కాలునికోల యూఁదఁగాఁ, దొడఁగుట కాదె నాకు భుజధుర్యత మాపఁ గడంగు చెమ్మెయిన్. హరి. ఉ. 2. 126.

(చ) అవలంబముగాఁ గొను.

క. ...ధాత్రీ,వరుఁడు భంటుచే యూఁదుచు, సురుచిరగతి నంద మెక్కెఁ జూపఱు లలరన్. భా. రా. యు. 2599.

ఉ. మానినిహస్తమూఁది యొకమంజులభాషిణి వచ్చె వీథికిన్. కాశీ. 7. 159.

2. అవలంబించు

(క) ఆశ్రయముగాఁ జేసికొను; ప్రాపుగాఁ జేసికొను.

వ. ...గజకచ్ఛపంబులఁ గరంబుల నిఱికికొని గరుడుండు గగనంబునం బఱచి తనకునూఁద నిమ్మగు ప్రదేశం బెందునుం గానక గంధమాదనంబునకుం జని...భార. ఆది. 2. 68.

గీ. ...ఉ,లూక మొక్కటి వచ్చె భూలోకనాథ.

వ. వచ్చి యవ్విటపివిటపంబు నూఁది యక్కాకంబుల నాలోకించి...భార. సౌ. 1. 16, 17.

సీ. ...వెనువెంట గ్రుడ్డవ్వకో లూఁదికొని రాఁగ. హర. 2. 87.

సీ. పాండుమానులతోడిపగ కోర్చె నెవ్వనియుత్సాహ మూఁది సుయోధనుండు. భార. కర్ణ. 1. 21.

చ. తనభుజశక్తి లేక యొరుదర్పము యూఁది పరాక్రమింప వచ్చిన నది సెల్లునే... భార. ఉద్యో. 4. 207.

(చ) ప్రమాణముగాఁ గొను.

ఆ. ఒడమి లేనివాఁడ నడపీనుఁ గను నహు, షోక్తి వినమె దాని నూఁద వలదె. భార. శాం. 1. 49.

చ....నీవు సెప్పినపలు కూఁది యాక్రతువు ప్రీతి నొనర్చెద నెల్లభంగులన్.... భార. అశ్వ. 1. 13.

3. ఆను, నిలుపు, మోపు.

గీ. ఇంతపాపంబు సేయంగ నెత్తికొందు, మయ్య రాజ్యలోభంబున నఖిలబంధు, జనుల వధియింపఁ దొడఁగితి మని రథంబు, మీఁదఁ గూర్చుండఁబడియెఁ జే యూఁదుకొనుచు. భార. భీష్మ. 1. 188.

సీ. జలభేదికరి...మత మటి...నేలఁ గొమ్మూఁది మ్రొగ్గె. కు, సం. 10. 481.

గీ. అకట దిక్కులకెల్ల దిక్కైనమాకు, నొక్క దిక్కును లేదు కా లూఁద నైన, దిక్కు గానయ్య నేఁడు మాదిక్కుఁ జూచి. భాగ. 6. 339.

4. నొక్కు.

(క.) అదుము.

(గిరిని) ఆ. ఉంగుటమున నల్ల నూఁదుటయును. నిర్వ. 4. 92.

సీ. కోరి కెవ్వఁడు పదాంగుష్ఠభాగంబున నదు రాజుపొట్ట గుజ్జుటుక నూఁదె. కాశీ. 3. 82.

(చ) దృఢపఱుచు, బలపఱుచు.

వ. అని యూఁది చెప్పి యొకనాఁడు, భార, అను. 1, 69.

(ట) పలుకునపుడు ఒత్తు.

క. గురువులు నిడుదలు జడ్డక్కరములబొట్టుల పిఱిందికడ నూఁదినయక్కరములుఁ బెఱ యవి లఘువులు, గురులఘువులు మూఁడుఁ గూడికొనగణములగున్. కవిజనా. సంజ్ఞా. 13.

(త) గ్రుచ్చు, నాటు.

శా. చేతోజాతవిరోధి కాశినగరీక్షేత్రోపకంఠంబునన్, శాతాగ్రం బగుశూల మూఁద ధరణీచక్రంబు భేదించుచున్, పాతాళంబులు గ్రొచ్చుచు న్నిగిడె పాశవ్యాయుధంబు...

గీ. దృఢముగా నూఁది శూలంబు దివిచె హరుఁడు, తివిచినప్పుడ తన్మహావివరసరణి, నేడు పాతాళములు దాఁటి యిలయు దూఁటి, యంబరముఁ దాఁకె నావరణాంబుధార. కాశీ. 5. 137, 138.

5. వహించు, పూను.

చ. బలుసెగ నించువి ల్లదుగుపట్టినదే యిపు డాకుబూదిగెం, పులఁ ద్రిరుచిత్వమూఁది... ఆము. 4. 96.

చ. ఇటు దగునయ్య శూరులకు నెల్లను బోకడ యిట్టుకాదె యే, మిటికి వలందురన్ మొనలు మేకొని యాయుధజీవనంబు నూఁ, దుటయు నెఱుంగవే రిపులఁ ద్రుంచి యశం బిల నించి పుత్రుఁ డెక్కటి దివి చూఱకోల్ ప్రియ మకా కిది యప్రియమే తలంపఁగన్. భార. ద్రో. 2. 257.

క. ఉక్కఱి నుగపతి కైవను. మ్రొక్కము నృపధర్మమూఁది మొనతలఁ బడినన్, మిక్కిలి పేరును నిట దివి, నక్కజముగఁ బెంపు, బడయవగుట నరేంద్రా. భార. ఉద్యో: 3. 360.

6. (చేఁపలను) ఊఁతతోఁ బట్టు (చూ. ఊఁత.).

వి. చేఁపలను బట్టెడియూఁత.

క, వెరవున నూఁదుల నెత్తెలఁ, గరముల మత్స్యములఁబట్టి... భార. శాం. 3. 193. (కరాల వారిప్రతి.)

జ: ఊఁత, ఊఁతకోల, ఊఁతగొను, ఊఁతము, ఊఁతయిచ్చు.

ఊఁదుఁగ్రోవి వి. (ఊఁదు¹ + క్రోవి – త. ఊదుకుళల్.) 1. ఊఁదెడుగొట్టము.

(శ) నిప్పు మొదలగువానిని ఊఁదెడుగొట్టము.

మ. ప్రతిసూర్యం డనుశమ్మటంబు మఘవద్బాణాస మగ్గాలు రో, హిత మన్వేరిటియూఁదుఁగ్రోవి చపలోపేతాంతరాంభోదసం, తతి యన్మచ్చులసంచి కావి రమనిద్దాటీకము ల్గప్పడన్, జతనొన్నారితెడంగువ ల్దనరె వర్ణావేశవిన్నంగడిన్. చంద్రా. 4. 17.

(చ) పిల్లనఁగ్రోవి.

2. (బ. వ.) బాలక్రీడావిశేషము.

సీ. కోలాటములు పిల్లఁగ్రోవులు గుమ్మడిక్రోవి కూఁతలు మూఁదుఁగ్రోవులు ... హంస 3. 146.

ఊఁదుఘుటికలు మి. వి. బ. (√ఊఁదు¹) ఒక జాతి వరిధాన్యము.

వ. ...పునుఁగుఁదావులు తేనెతోలలు మోహనాలు గుజ్జుపుఁదోఁకలు తేటచలములు ఊఁదుఘుటికలు గాజుకడియములు జాజికుసుమలు... అనుమూటనాలుగువగల పైరులు... ప్రబంధ. 112.

ఊఁదువత్తి వి. (√ఊఁదు¹) గంధధూపవర్తిక, తావిపొగకయి కర్పూరాదిపిష్టముచే వత్తిరూపముగాఁ గావించినది. చి. ని. (సాధారణముగా గొప్పవారు ముఖసువాసనార్థమయి దీనిపొగ త్రాగెడివారు చూ. కాదంబరి పూ. పొ. ప పీతధూపవర్తిః)

ఊఁదువెండి వి. (√ఊఁదు¹-త. ఊదువెళ్లి.) శుద్ధమైనవెండి. (శ. ర.)

ఊఁపర — తూఁపర. వి — నోటితుంపరవంటిది-వ్యర్థభాషణము.

ఉ. నేరక కల్పి భిక్షుకుని నీ వొకపెద్దగఁ జేసెదింత...అధనదుండె భూరివి, త్రోరుసమృద్ధి నీచెనఁటియూఁపర లేటికి నాడె దెన్నియుఁ. కు. సం. 2. 365.

జ. ఊఁపరలాడు.

ఊఁపరలాఁడు విశ. (√ఊఁపర) వ్యర్థభాషణములవాఁడు.

సీ. ఊఁపరలాఁడు గాఁ డుపకారి నవ్వుమేలము గాని తనవారు లాఁతివార. గీ. వఁడు... ఉ. హరి. 5. 278.

ఊఁపాడు అ. క్రి. (ఊఁపు+ఆడు) ఊఁగాడు.

సీ. చూపుఁదేఁటులఁపిల్లలూఁపాడఁ జొచ్చెఁబో యాడక యవి యేల యడఁగి యుండు. రాజ. చ. 1. 84.

ఊఁపు — ఊఁచు.

శా. భూమీచక్రము పూని యెట్లు దల లూఁపుం బన్నగస్వామి...నైష. 5. 187.

వి. ఊఁపుట.

(వ్యవ)వాఁడొకయూఁపుఊఁపి చూచినాఁడు.

జ. ఊఁపాడు.

ఊఁపురము వి. మూఁపురము, కకుదము.

సీ. మూఁపురమం చన నూఁపురమం చనఁగను దళిధానమై క్రాలుచుండు ఆం. భా. 2. 263.

ఊకసబొద్దు వి. ఒకానొకమందాకుచెట్టు (శ. ర. ఇది జ్వరమున కుపయోగించునని ప్రా.)

ఊచు అ. క్రి. (వ్యాధిచేత తలవెంట్రుకలు) రాలు. (ప్రా. శ ర.)

ఊట వి. (√ఊరు². క. ఊటె త. ఊట్టు) 1. ఊరిన ద్రవము.

చ. అనిశము ... గోవులపాలవాతిఁ మహితలం, బనయముఁ గ్రుంగి మట్టవిసి యప్పురి చుట్టున నూట రేఁగి బోఁ న నట జాలువాఱి నదులై చను నంబుధిఁ గూడఁ జెల్లునన్. కు. స. 7. 955.

సీ. ...పణ్యంబు భైక్షమును...దుర్గంధబుద్బుద దూష్యతఁ బోయనియూటనీరును శుచులు...మార్క. 3. 266.

ఉదా: ఆవకాయయూట, మొ.

2. సారము.

సీ. ...ఎముకయూట, చవిగని యానుచు... భార. స్త్రీ. 2. 9 (ఎముకయూట = మూలగ, ఎముకలలోని క్రొవ్వు.)

3. చేప, బలము.

గీ. ఉదకసంభూతి బలమగు నూట యనఁగ... ఆం. భా. 3. 50.

జ. ఊటమెకము, ఊటాడించు, ఊటాడు, ఊటించు.

ఊటమెకము వి. (√ఊట.) దంష్ట్రి. పంది. సాం. ని. 75.

ఊటాడించు స. క్రి. (√ఊటాడు) ఊటాడఁజేయు.

(వడఁకించు.)

క. ...వియచ్చరావ్యోమోద్గా, త్రుచ్చరితసామమంత్రము, ఖోచ్చధ్వను లంతరిక్షమూటాడింపన్. భై. భా. 7. 203.

శా. ....జక్కవకవల్ చక్కట్లుదిద్దు స్తనాహం
కారంబు మదాళిమాలికల నూటాడించు
వేణీరుచుల్. విజ. వి. 2. 16. (ఇట ఔప
మ్యమును దెలుపును.)

ఊఁటాడు – ఊఁటాడు. అ. క్రి. (శ. ఊఁటాడు ఊఁట + ఆడు - పదచ్ఛేదమునకు చూ. 5. అర్థము. క్రింది. ఉదా:)

1. ఊఁగు, ఊఁగాడు.

మ. కలఁగెం దోయధిసప్తకంబు గిరివర్గం బెల్ల
నూటాడె సం, చలతం బొందె వసుంధరా
వలయము...భాం. విరా. 4. 172.

క. సొమ్మసిలి కొంత తడసివఁ, గ్రమ్మఱఁ దెలి
వొంది లేచి కన్ దెఱచి సమీ,పమ్మున నెవ్వ
రుఁ గానక, నుమ్మలిక లెసంగ నసుపు లూ
టాడఁగన్. సారంగ. [illegible] 116.

2 వడఁకు, కంపమొందు.

క. కాటుపడి భీతిఁ గాయం, బూటాడం బఱచి
జనకు నూరుద్వితయా,స్ఫోటితమస్తకుఁడై
శిశు, వేటుపడినకుఁ బోలె నేడుచును
డన్. వేం. పంచ. 2. 351.

3. సంభ్రమించు, త్వరపడు.

సీ. ఒక్కఁడాఁకొని కోయు చున్నట్టికాయలు
మిన్నక యూటాడి మ్రింగు నొకఁడు. మొ.
రా. సుం. 238.

4. సంచరించు.

వ. ఒంటిపాటున వేఁటపైఁ గలతివుట నూటా
డుచు సమీపాటవీమధ్యంబు సొచ్చి పాండు.
3. 89.

5. అతిశయించు.

శా. ఆరాజుం గనువేడ్క చిత్తముల నూటా
డన్ విధం బెవిధం,బో రామా ననవింటి
వేలుపునకుం బుష్పాంజలుల్ సేయుమం,
చైరావత్యలికుంతలన్ మొఱఁగి తోడై
చంపకత్కాజమున్, జేంరం గ్రమ్మఱ నేఁగు
దెంచిరి సుకేశిమిత్రకేశీసతుల్. వరాహ.
3. 127.

6. తొలఁగు.

క. కావున మన మిటకు మృగాం,కావలిఁ గొని
వచ్చి చూపి యధిపుమనంబున్, దేవివలన
నూటాడం,గా వేగమ చేయవలయు గాధ
వివేకా. కేయూర. 2. 88.

జ. ఊటాడించు.

ఊఁటి వి. ఒకజాతి మొక్క. చిఱుచెట్టులలో నొక
జాతిది.

సీ. శ్రీతులసియు సంబరేను నేలుసిరి కీళ్ళ
నేలవే మూటి చల్లగడ్డ. హంస. 4. 10

ఊఁటించు స. క్రి. (√ఊఁట) బెల్లించు. ముఖస్తుతి చేయు.

సీ. వెఱయును దేలి చె బెల్లి. చె మాటి చె ననఁగ
నెక్కించె నం చనెడిమాట. ఉ. భా. [illegible].
1[illegible]4.

ఊఁటు వి. వాననీనుకులచేతఁ గలిగిన చెమ్మ. (శ.ర.)

ఊఁడ వి. (త. ఊఁడె.) మఱ్ఱి మొదలగు చెట్లకొమ్మలనుండి క్రిందికి దిగువేరు, శిఫ కు. సం. 1. 946.

ఊఁడనిఁబాడు అ. క్రి. 1 పాఱిపోవు.

చ. గరుడుని నెక్కి కేశవుఁడు గ్రక్కున బాణ
పురంబు చేరఁగా, నరిగినఁ డా రాజుఁ గని
యచ్యుత పౌత్రునిఁ బట్టికొన్నయ, య్యుగ్ర
గములెల్ల నద్రెసల నూడనిఁబాడినఁ జూచి
...ఉ. హ[illegible]. 6. 239. పాండు 2. 19.
ఉ. రా. 1. 265.

2 తొలఁగిపోవు.

సీ. ప్రతి యొచ్చుటను లేక ప్రబలిన శౌర్యంబు
బాపురే యూడనిఁబాఱఁజేసె. చంద్రా.
4. 96.

(నృసింహావతారఘట్టము) దండ. .. స్తంభమున్
...ముష్టిచే వ్రేయన్ ... ఒక్క రావంబు
పుట్టెన్....దిగ్భిత్తికల్ పట్టువీడెన్.... వెలుం
గూడనింబాడెఁ జీఁకట్లు వేయాడె...దశా.
4. 2[illegible]2

క. అక్కాంతామణి నెచ్చెలు, లొక్కకపని పేరు
చెప్పియూడనిఁబాడన్. కవిజ. [illegible]. 98.

ఊఁడాడు – ఊఁటాడు.

సీ. బెడిదంపుమదకీరపికరావముల కుల్కి పెల్లు
గా మదిఁదల్లడిల్లుదాని. గీ. నుసురు లూడా
డ విసవిస విసరి మునరి. దొసఁగు లెసఁగిం
చు సురగాడ్పుతుటుముదాడి, కదలి తద్దయు
గడగడ వడఁకుదాని...రసిక. 4. 17.

ఊడి వి. ఒక దినుసుకూరాకు. (బ్రౌ.)

ఊడిగము—ఊడెము, ఉడిగము, ఊళిగము, ఉళిగము. వి. (క. ఊటిగ. త. ఉళియమ్) సేవ, పరిచర్య.

ఉ. కత్తులున్న సంచి కడువేగఁ గొనిమ్ము, పోయి యూడిగమ్ము సేగవలయు, రాజు పిలువఁబంపె నిమణిరో తెమ్మన్న, నదియుఁ గత్తియొకటి యనని కొసఁగ. నా. పం. 1 198.

సీ. విద్యాధరులు రుద్రవీణలు వాయింప గరుడోరగము లూడిగముల మెలఁగ. వరాహ. 11. 33.

విశే. సేవకుఁడు, పరిచారకుఁడు.

గీ. ...వె న్నృపువెంబడిన యూడిగములగములు. ఉ. రా. 7. 40[illegible].

చ. బడలిన మోము గువ్వగుమిపట్టులఁ జాఱెడు చూపు మించఁగాఁ, దొడఁదొడి నూడిగంపుఁ దెగతోఁ జనియెన్ మముఁ జూడఁ డేమియున్. కువ. 3. 75.

ఊడిగపుఁజేడియ = సేవకురాలు.

గీ. ఊడిగపుఁజేడియలు గొందఱొదిఁగి చేరి. సీమం. 4. 11.

జ. ఊడిగీఁడు.

ఊడిగీఁడు వి. (ఊడిగము + ఈఁడు) పరిచారకుఁడు.

గీ. దొరలు ప్రెగడలు మన్నీలు బిరుదు లొజ్జ లూడిగీలును భోగపుఁజేడియలును... కొలువఁ గొలువుండి పెద్దలఁగూర్చి పలికె. అచ్చ. రా. అయో. 5.

ఊడిగెము—ఊడిగము.

సీ. కిన్నరాంగన లూడిగెములు సేయ. చిత్ర భా. 4. 59

ఊడిత వి. (సాలెవాఁడు పడుగు చేయునపుడు అది పడిపోకుండ క్రింద నూఁతగా నిలువున నిలిపెడు.) కట్టెలజంట, కత్తెరకాలు.

సీ. పరిపరి యచ్చులు చరకుండ యూడిత, చీడు దబ్బలు దండె నాడె ద్రోవి. హంస. 2. 11.

ఊడు అ. క్రి. 1. క్రిందఁబడు, రాలు.

చ. ...ఉగ్రకేతనములు నూడినన్...కళా. 2. 160.

చ. .... వీనిఁ గపటాత్ముని నిచ్చట నుండనీక పండ్లూడఁగ వేసి ద్రొబ్బుఁ డని యుగ్రతఁ బల్కినఁ గొంత లందఱున్. వీర. 2. 284.

2. వీడు, వదలు, సడలు; జాఱు.

ఉ. .... కీ, లూడినయందెతోడ బిగియూడిన తాలిమితోడ వచ్చె. సుద. 3. 4.

గీ. ....తొడిమ లూడి తొటతొటఁ దఱచుగా నుర్వి రాలి పడఁగ.... వరాహ. 10. 125.

గీ. అరసికొనియుండ నొక్కనాఁ డవ్వరాహ, లలన యీనుచో నిటలస్థలమునఁ బొల్చు. తెల్ల మచ్చతో నొకపోతుపిల్ల యూడి, పడఁగ నిదియొపి ప్రసి దాని నడుపఁ దలఁచి. భోజరా. . 181.

క. పెరుఁగిన త్రివిక్రమేశ్వరు, చరణతులాకోటి యతఁడు సంప్రాప్తదేహ, స్ఫురణుం డగునపు డూడిన, కరణిం బురకోట రొప్పుఁ గనకమయంబై. పాండు. 1. 105.

3. తెగు, ఖండితమగు. (చూ. ఊడుచు. వసు. 3. 107.

4. చెడిపోవు.

ఉ. ...సరివారలు నవ్విన నేమి కాఁపురం, బూడిన నేమి నాదగు ప్రియుం డిలుపాసి చనంగ నేనుమం, దోడనెపోవనైతి మదిఁ దోఁపక పోయె నిఁకేమి సేయుదున్. శశాం. 4 87.

5. నశించు; చచ్చు.

క. నారీమణికిఁ బురాకృతి, ఘోరాఘము లూడె మిగులఁ గూడెన్ శుభముల్. ఘటికా. 2. 54.

(వ్యవ) వాఁడు ఉన్నవాఁడును గాఁడు ఊడినవాఁడును గాఁడు.

6. పాఱిపోవు.

గీ. దనుజుఁడు ... తిరిగి వేఱొక్క దిక్కు, తెరువుగా నూడఁ జూచిన నరుగనీక. భా. రా. అర. 2. 125.

7. ఊడఁదన్నుకొను, తొలగించుకొను, త్రోసివైచికొను.

క. అమరత్వమునకుఁ బోవుచుఁ, దమభవబంధంబు లూడఁదన్నుకొను గతిన్. వరాహ. 5. 32.

జ. ఊడుచు, ఊర్చు², ఊడుఁదెగులు, ఊడుబొట్టు, ఊడుపు.

ఊడుఁదెగులు వి. (√ఊడు) - పశ్వాదులకు - రోమము లూడిపోవువ్యాధి.

ఊడుగు వి. అంకోలము (వృ. వి.)

సీ. వేణుజాతములైన యాణిపూసల నెంతు రూడుగుపండ్లకు నీడుగాఁగ కాశ. 8. 4.

ఊడుచే (డ్చు) — ఊర్చు². స. క్రి. (√ఊడు) ఊడఁజేయు.

(తొలగించు, తీసివేయు; సడలించు.)

సీ. కస్తూరికాపుష్పగంధబంధుర మణిబంధ మూడిచి జటాభారం మూని. భా. రా. అయో. 65.

గీ. ఘటితనిర్మల భూరిముక్తాఫల ప్రకాండసౌభాగ్యనిర్జితగగనసింధు, కంకణంబైన నిజ హస్తకంకణంబు, కడఁక నూడిచి ఁతుగా బడసి వైచె. హరిశ్చ. 2. 80.

శా. ప్రాక్కోణాంబరవీథిరీతిఁ గులటా పాళిము ఖాబ్జంబు తెల్పెక్కం జాంధుఁడు దట్టిగట్టఁ దనవిల్లె కూర్కొడ్చి నాల్గింటపై, లెక్కమ్ము ల్దానవైవ.... బహుళా. 3. 94.

(విప్పు.)

క. సాయక గురు మీరు నూడఁ జంపినకష్టో, పాయుని ధృష్టద్యుమ్నుని, మాయించియ కాని తొడినములు వే నూడ్పఁగ. భార. కర్ణ. 2. 130. భార. భీష్మ. 1. 152.

సీ. సాలావలులు దాఁటి యేలాలతావారబాలాతతిపరాగపటము లూడ్చె. వసు. 1. 184.

వ. అయ్యువరాజు శాసనంబున యుగ్యంబుల పగ్గంబు లూడ్చి కేతనాతపత్రంబులు తొలంగించిన. వరాహ. 4. 120.

(త్యజించు, విడుచు)

ఉ. దేవుని వామభాగమున దేహము మూడ్చిన పార్వభాముఁడా ... కావున మానవుండెపుడు గాఁపుర మంయెడఁ జేయఁగాఁదగుఁగా. పాండు. 2. 286.

గీ. కుబుస మూడ్చెడి మేటినాగువును బోలె. భీమ. 5. 70.

(ఉన్మూలించు, పెఱుకు)

ఆ. పడుచు లీఁక లూడ్చి పట్టి యాడెడునట్టి, పులుఁగుచందమయ్యెఁ దలఁప నాయ, వష్ఠ ...భార. కర్ణ. 1. 84.

సీ. అమరునేజాజల్లు లగు నని జేసితాపసులకూర్చము లూడ్పఁ బఱచువారు. నరస. 5 90

(జాఱిపోవఁజేయు)

మ. ...రాజాంగనాజనగర్భంబుల నూడ్చెహంకృతిధనుర్జ్యాటంకృతిఁ. దశా. 6. 144.

(ఖండించు, నఱకు)

ఉ. కొంచక యంబుధం బడినకొండలపత్త్రము లూడ్పదయ్యె నూ, అంచులకత్తి... వసు 3. 107.

(చిమ్మివేయు)

చ. ఘనతరశైలముల్ వెఱికి క్రన్ననమూడ్చెదఁ గాలమ త్యువుఁగ, దునిమెద మేరువుఁగ విఱుగఁద్రోచెద.. భా. రా. కిష్కిం. 819.

(తుడుచు)

సీ. ఘల్లుఘల్లని రత్నకంకణంబులు మ్రోయ గంధవాహునియాలు కసవు నూడ్చు. భీమ. 3. 62,

ఊడ్చుకొను—ఒలుచుకొను, అపహరించు.

శా. ...ఒక్కయెడ నిక్కంబైనచో దానినానం తోష్ణజ్వలభూష లూడ్చుకొని యానందం బుతోడం బురిం, జేరెఁగ...శుక. 3. 504.

ఊడుపు వి. (√ఊడుచే) 1. పాదరజావిశేషము.

సీ. పాదరజాభిధ పరఁగును జెప్పన మలకడ మ్మనఁగ సమ్మార్మి యనఁగఁ, దద్విశేషమ్ములు తగుఁబాయపోను పాపో నూడు పుద్దము ముచ్చమెట్టు...ఆం. భా. 2. 293.

2. ఖండిత మగుట. విడిపోవుట.

వ. వెదురుపొదలకనుపూడుపునం జిటులు మౌక్తిక పటలంబులు దటాలువం దాఁక. అచలా. 2. 71.

ఊడుబొట్టు వి. (√ఊడు) పశురోగవిశేషము.

ద్వి. పుప్పి పంపఁ యూడుబొట్టు బొల్లూత ....ఆదిగానెన్నఁ, గలపసరాలరోగములకు నెల్ల, మందులుపెట్టను....నేర్తు. నవనాథ. 1. 41. పొ. 3 పం

ఊడె(డియ)ము—**ఊడిగము**

ఊడెపుఁగత్తె—పరిచారిక.

ఉ. ....శృంగారరసంపుగిండి గలశాముని యూడెపుఁగత్తెయో యనఁగ. కళా. 8. 142.

ఊఢ సం. వి. అ. స్త్రీ 1. పెండ్లాడినస్త్రీ, వివాహిత. 2. భార్య.

ఊఢము సం. విణ. (అ. ఆ. అ.)-వహింపఁబడినది- 1. మోయఁబడినది. 2. తీసికొనిపోఁబడినది. 3. పెండ్లిచేసికొనఁబడినది.

ఊఢి సం. వి. ఇ. స్త్రీ. 1. మోయుట. 2. పెండ్లి.

ఊఢుఁడు సం. వి. అ. పుం. పెండ్లాడినపురుషుఁడు.

ఊతము సం. విణ. (అ. ఆ. అ.) 1. రక్షింపఁబడినది. 2. నేయఁబడినది. 3. కుట్టఁబడినది. (వస్త్రాది.)

ఊతి సం. వి. ఇ. స్త్రీ. 1. రక్షణము. 2. కుట్టుట. 3. నేయుట. 4 లీల, క్రీడ.

ఊదర వి. (సం. ఉదారః త. ఊదరె.) తృణవిశేషము. ప్రబంధ. 200

(బ. ఊదర్లు, ఊదరులు) ధాన్యవిశేషము

గీ. గుసుకు లూదర్లు బంపటల్ గోళ్లగొండు, ఎల్లి బియ్యంబు వెదురుబియ్యంబు.... కాశి. 3. 151.

ఊదలు వి. బ. (గంటెలవంటి) వన్యధాన్యవిశేషము.

వ. ఒడిసెప్రాలు దూసరబియ్యంబు నివ్వరివడ్లు గుసుకు లూద లాదిగాఁగలుగు వన్యధాన్యంబులు ముడియలం గావళ్లం బెట్టించి పట్టించికొని....పి శకుం. 3. 12.

ఊదా హిం. వి. ఒకవిధమగురంగు, ఎఱుపు నలుపు కలిసినరంగు.

ఊదువత్తి వి. (హిం. ఊద్‌బత్తి-సాంబ్రాణివత్తి, త. ఊదువత్తి క. ఊదుబత్తి) సాంబ్రాణివత్తి; అగరువత్తి.

ఊధము సం. వి. న్. న. (ఆవు మొదలగువాని) పొదుఁగు. ఇది బహువ్రీహియందు ఉత్తరపదమైనపుడు స్త్రీలింగమున 'ఊధ్ని' అగును. ఉదా: కుండోధ్ని, వ్యూఢోధ్ని, అత్యూధ్ని. మొ.)

ఊధస్యము సం. వి. అ. న.-పొదుఁగునఁబుట్టినది-పాలు.

ఊనము సం. విణ. (అ. ఆ. అ.) 1. హీనము. తక్కువైనది. 2. కొఱవడినది, అసంపూర్ణము. (ఉదా: ఏకోనవింశతి = ఒకటి కొఱవడియున్న ఇరువది-పందొమ్మిది)

ఊనిక వి. (√ఊను^{1}) ఆనిక. (శ. ర.)

ఊనితము సం. విణ. (అ. ఆ. అ.) ఊనము సేయఁబడినది.

ఊను^{1} = పూను. స. క్రి. 1. పట్టుకొను.

ఉ. శ్రీహరి యెంతయుక్రమము చేసితి వాసుకిభోగిభోగసం, దోహము మీఁ లూని కడుఁదుచ్ఛపుఁ బుచ్ఛము మా కొసంగ మే, మూహ యొనర్ప లేక యిది యూనిన వధ్యయన శ్రుతంబులు, న్సాహసముం బరాక్రమము సత్కులజత్వము వీటిఁబోవదే. దశా. 2. 91. వసు. 6. 78.

2. అవలంబించు.

గీ. అదియునుం గాక జనియించు టాది గాఁగఁ, బసులలోనన పెరిఁగినపాలసుఁడు, వావిమాలిన పశుమార్గవర్తనంబు, నూను టరిదియె యిదియేల యుగ్గడింప. హరి. ఉ. 8. 108.

గీ. గార్గ్యసిద్ధాంతమత ముషఃకాలకలన, శకున మూనుట యది బృహస్పతిమతంబు. భీమ. 3. 41. (శకునము-శకునముచూచుపద్ధతి.)

3. పొందు.

ఆ. ...ఏమిసంభవించె, నేని దానఁ దృప్తినూనుట దప్పిన, పనికి పగవకునికి భవ్యగుణము, భార. శాం. 5. 28.

మ. ...నను నీయంకతలంబున న్నిదుర నూనం జేయవే వేఁడెదఁ. విక్ర. 3. 94.

4. ధరించు, తాల్చు.

సీ. కస్తూరికా పుష్పగంధబంధుర మణిబంధ మూడిచి జటాభారమూని. భా. రా. అయో. 65.

గీ. నాయెదుట మీకు భూమిభృన్నామమూనఁ, జెల్లునే... రామా. 2. 55.

గీ. మీకులములేటిఁ జేపట్టి మీవిరోధి యైన పులిఁజెండి మైచర్మ మూనెఁ గాదె. సాం. గ. 3. 285.

సీ. పైడుపచ్చలశాలి మీఱ మొల్కలగు రాపటుఁ గంచుక మూనె రత్నగర్భ. ఉ. రా. 1. 186.

5. ఆశ్రయముగాఁ గొను, అధిష్ఠించు.

శా. ...భాషాదేవి మత్ప్రౌఢజిహ్వాసింహాసన మూనుఁగాతఁ గృతియుక్తాలంక్రియాహంక్రియన్. కవిక. పీఠి. 5.

6. ఊఁదు, మోపు.

సీ. గాలమేఁతరిఁ జేనిఁగా లూనఁగా నీక. నీలా. 1. 42.

7. అను.

గీ. ఉక్కుగద యూనుకొని నిలుచున్నవాని. ఉ. రా. 4. 10.

8. (యజ్ఞము) చేయు. (చూ. ఊనుచు)

చ. వేదశాస్త్రముల్, సదివితి మీవు లిచ్చితిమి జన్నము లూనితి మైహికంబునన్. ఉ. రా. 2. 24.

అ. క్రి. కలుగు.

ఉ. వీనులఁ దియ్య మెక్కమును విన్కిఁ బరస్పరరాగవృత్తి లో,నూనివఁ జూచువేడుకల నువ్విళు లూరెడు నెమ్మనంబులు... భా. విరా. 5. 398.

క. జ్ఞానంబున వైరాగ్యము, మానుగ వైరాగ్యమున సమగ్రజ్ఞానం,బూను మది మోక్షార్థం, బైనది శా జ్ఞానమన్య మజ్ఞానమగున్. మార్క. 8. 312.

ద్వి. దీనితో భాషింప దీనిఁ గన్గొనిన, మానుఁ బాతకమని యుల్లంబులోన, నంతంత నదరు శోకావేశమునను ద్వి. హరిశ్చ. ఉత్త. 2864.

ఊనఁగట్టు – తోలు బాగుచేయుటకై నీటితో నింపి వ్రేలాడఁగట్టు.

(వ్యవ) మాదిగవాఁడు తో లూనఁగట్టినాఁడు.

మడుఁగులూను-మడుఁగులుగా నేర్పడు.

ఉ. తోడనె లేచి దండము ప్రతోదముగా నెను పోతుతో జముఁ, డూడినచక్కటిన్ మడుఁగులూనిననెత్తుట భగ్నశృంగముల్, ప్రోడతనంబునన్ జిగినబూఁటుకొమ్ములు గాఁగఁ జల్లుపో,రాడితి నిన్న రావణా యావని భూతపిశాచవాలికల్. కవి. 2. 117.

పన్నిదమూను-పందెమువేయు

సీ. తనవైభవముఁ జూచి తనవాని నింద్రుఁడు చోరులతోఁ బన్నిదమూనికొనఁగ. దశా. 1. 57.

ఱ: **ఊనుచు, ఊనిక**.

ఊను²- ఊఁదు. అ. క్రి. నాటుకొను

ఉత్సా. భామవిందుఁ డుద్ధతిన్ విపక్షపక్షసైన్యదు,ర్మానకాననానలోపమాన చండకాండసం,తాన మూన నేసి చూర్ణితంబు చేసె. భాగ. 10. ఉత్త. 860.

ఊనుచే(న్చు) స. క్రి. (√ఊను¹) 1. (యజ్ఞము) చేయించు (చూ. ఊను¹. 8. అర్థము.)

సీ. ఈతండ నిఖిలావనీశలెకుల నోర్చి రాజసూయము ధర్మరాజు నూన్చు. భా. ఆది. 5. 124. ('ఉనుచు' అని ముద్రితము)

క. ...కప్పముగొని చెచ్చెరఁ దెచ్చి యిచ్చె వన్నును, భరతకులశ్రేష్ఠుఁ డూన్చె బహుయజ్ఞంబుల్. భా. ఆది 6. 155 ('ఉనిచె' అని ముద్రితము)

2. తగుల్చు.

చ. ...తొలితొలిధాంకే వెఱచి తోనె ఘనాఘము వానకాళ్లకున్,బలరిపుఁ డాలయాశ్రముల భంగినె సంకెల లూన్చెనో యనన్. ఆము. 4. 84.

3. ఉంచు, మోపు.

క. ఒలసి మనోవాక్కాయం,బుల ద్రోహభావమఖిలభూతముల యెడం, గలిమి విమలశీల మది మే, లొలయించుమ దాన నుల్ల మూన్పుము పుత్రా. భార. శాం. 3. 147.

చ. తలఁగక ధైర్యమన్మనక శాఁచుశిరంబునఁ బాద మూన్చి పెం, పలరెదుసిగ్గు పేరిటి గుహావది దాఁటి కురంగనేత్ర దా,వలచిన

ప్రాణనాథు నలుసైపులుఁగానక చిమ్మచీఁకటుల్, వాలయఁగ నాలకించు శ్రుతిభూరికరాఘనాఘనాఘటిన్. గ.ధ. 1. 117.

4. కలిగించు.

మ. మసివాలాగ్రముచేఁ బులుందొరఁగు నమ్మాం దేనెతోఁగూడి య, య్యసివిందాళిఁ బళీ పుంగవ గపిస్థైయఁగవీన బు నిష్ఫహాష్టబు నౌనర్చెమున్న రుచిసౌభ్యంబునం బిమ్మటన్, మురియం ద్రోయుచు నూన్చె నెమ్మనమునన్ మూర్ఛాసముచ్ఛ్రాయమున్. నైష. ౨. 99.

ఊపిరి వి. ఊర్పు. శ్వాసము.

గీ. ...ఊపిరి యూర్పు నా శ్వాస మలరు... ఆం. భా. 1. 60.

ఊపిరికుట్టు - ఊపిరి విడుచునప్పుడు ఘట్టునొప్పి.

ఉ. పిల్లులుమంగఁజేసి యొకవేఁడిశరం బఱవోసి యేసి యబ్బల్లిదు ప్రక్క నొంచిన సపాయ పుటూపిరికుట్టు పట్టి మూర్ఛల్లి యొకింత లోఁ దెలిసి. కకు. 2. 146.

ఊబ విశే. గుల్లగా పెరిగినది, దుర్బలము. (శరీరము) వి 1. ఒకవిధముగుపాఁతర.

సీ. ముంగిటి రెండు చప్రమాఁకు, లినుగోడిగ తేగురిటిబిడ్డలు మూళ్ల తార్పులు నూబపాఁతరలఁగొలుచు...కలిగి కాఁపురము సేయు. పే. పంచ. 4. 416.

గీ. పరఁగు ఖాతవిశేషము లావుఁతర యన, నూబయనఁగను జంద్రమశ్వాబకధర. ఆం. భా. 2. 340.

2. పేడి, నపుంసకుఁడు. (శ. ర.)

ఊబి వి. బురద, పంకము.

సీ. ఉదక మల్పంబైన నూబిలోఁబడు చేఁప చెఱువు నిండినవెన్కఁ జిక్కు జెట్లు. రామలిం. 81.

ఊయల - ఊయేల.

ఊయాల - ఊయేల.

ఊయెల - ఊయేల

గీ. ...మంచి, సేయుటకుఁ బంచునపరంజియూయెలలును. అచ్చ. రా. అర. 59. చంద్ర. 4 ౭.

ఊయేల - ఉయాల, ఉయేల, ఉయ్యల, ఉయ్యాల, ఉయ్యెల, ఉయ్యేల, ఊయల, ఊయాల, ఊయెల. (క. ఉయల్, ఉయ్యలు, ఉయ్యలె, ఉయ్యాలు, ఉయ్యాలె, ఉవాలె, ఉవ్వాలె. త. ఊచల్, ఊంచల్. తు. ఉజ్జాలు - 'ఊఁచు+ఏల' అని ప్రాచీనులవ్యుత్పత్తి.) వి. డోల.

ఊరఁగంద వి. (√ఊరు¹)-ఊరియందు పైరుచేసెడు కంద-ఒక జాతికంద. (వ్య. వి)

ఊరఁబంది వి (√ఊరు¹) ఊరియందు తిరుగుపంది-ఒక జాతిపంది. మార్క. 8. 207.

ఊరఁబిచ్చుక వి. (√ఊరు¹)-ఊరియందు తిరిగెడు పిచ్చుక-ఒక జాతిపిచ్చుక.

సీ. వైనతేయఖగంబుతో నూరఁబిచ్చుక రాజరత్నంబుతో గాజుపూస. చెన్నబ. 5. 71.

ఊరఁబిల్లి వి. (√ఊరు¹) - ఊరియందు తిరిగెడు పిల్లి - ఒకజాతిపిల్లి.

ఊరఁబోవు అ. క్రి. (ఊరన్+పోవు? త. ఊఱ్) ఊరించు.

సీ. తఱపోఁత తఱుకు వెగ్గల మయ్యె భావంబు నూఱటఁ బోరఁబోరి నూరఁబోవ. హరి. ఉ. 7. 178. భోజరా. 5. 210.

ఊరక - ఉరక. అవ్య. (యత్నము కారణము ఫలము మున్నగువాని అభావమును తెలుపును.)

1. యత్నము లేక.

గీ. తన్నుఁ గేవలమాత్మగాఁ దలఁచి యిష్ట, మతిశయము పృథముగఁ జూచునపుడు గాని, జన్మదుఃఖజరావ్యాధి శాంతికరము, బ్రహ్మవిజ్ఞాన మూరక పట్టువడదు. భీమ. 5. 165.

2. తగినకారణము లేఁ; కారణము లేక

ఉ. సత్యవతీతనూభవ నృశంసత భీష్మునిఁ గుంభజన్ము నా,దిత్యకుమారు నూరక వధించితి రాజ్యరమావిభూతి కా,ద్దత్యముతోడుతన్ సమరధర్మము వీసరవుచ్చి...జై. భా. 1. 56.

గీ. అగ్నిముఖముల వభివృద్ధి యొసఁగదేని, యొదిఁగి పవలించియట్లన యుండుఁ గాక, యూరకేల విజృంభించు నదధు లేదు, న

త్పలేక్షణ యూరకాంక్షోదయమున. నైష. 3. 168.

3. ఫలము లేక, వ్యర్థముగా.

మ. అకటా భాగ్యము లేమిఁ జేసి...సైనికసన్నాహము నస్త్రశస్త్రవిభవోన్మేషంబు నీ భంగి నూరక పోయెన్. భా. రా. యు. 1392.

గీ. పుణ్యవాసన లూరక పోవు నూవె, యెట్లుఁ దమతమఫలముల నిచ్చుఁ గాని కళా. 5. 184.

4. మానక.

సీ. తోఁక నూరక మేను సోఁకఁగ నులివెట్టి వెడ వెడ వాలుక వెడలఁబెట్టు. భాగ. 10. ఉ. 544.

క. ఓరిదురాత్మక కామా, రారామం దోడ నీ వలచుపల్లవులన్, సైరించితి మిఁక నూరక, నోరెత్తితివేని మిగుల నొత్తువు సుమ్మీ. వరాహ. 11. 91.

5. ప్రతీకారము పొందక,

వ. మహాపరాధులైనవా రూరక పోవరు. భాగ. 11. 118.

6. అయాచితముగా, అడుగకుండ.

గీ. ఊరకిచ్చుట గాదది యునికి యెఱిఁగి, యడుగుటయు భక్తి నిచ్చెద నపుడ యేను, నేఁడడుగు వెల్లియడుగు నన్నీరజాక్షుఁ, దనుచుఁ గోరుదు భవదీప్సితార్థకృతియ. హరి. పూ. 8. 249.

7. వివరణముచేయక.

చ. మగదలపద్మనాథునిసమస్తగుణవ్రజముం గణింపఁగా, వగణిత మౌట నూరకె గుణాకరుఁ డంటిని...దశా. 1. 45,

8. ఉపేక్షించి, ఉపేక్షాభావముతో.

క. విను విధికృత్యము లూరక, కనుఁగొనుచును సిద్ధ్యసిద్ధికల్పితసుఖదుః, ఖనిరూఢిఁ బొందకుండఁగ, మనముం దొలగించువెరవు మహనీయమగున్. భార. శాం. 4. 379.

9. పలుకక, మాటాడక.

క. ఊరకయుండక పలువుర, తో రవ మెసఁగఁ బలుకఁ దొడరుపక మదిం, దెరువ గలనా గంకులుఁ, దారుఁ గలసి పలుక వలయు ధరణీశుకడన్. భార. విరా. 1. 127. భీమ 1. 14. దశా. 1. 240.

10. కొన్నిపట్ల ఇది వాక్యాలంకారముగా నుపయోగింపఁ బడును.

క. నారాయణాభిధానులు, వారలు గయ్యంబు సేయువా రొక్కెడ నే, నూరక నిరాయుధవ్యాపారతమైనుండువాఁడఁ బో మాప్తుఁ డనై భార. ఉద్యో. 1. 24.

(ఇట్లే సందర్భమును బట్టి ఇతరార్థములు గ్రహించునది.)

ఊరగోఁగు వి. (√ఊరు^{1}) తీక్ష్ణవృక్షము.

ఊరజోగి వి. (ఊరు^{1}) ఊరియందు తిరుగుసన్న్యాసి.

ద్వి. ఉరగకంకణుతోడ నూరజోగులను, సరిచేసి యెన్నినచందాన నీవు ద్వి. హరిశ్చ. పూ. 2, 29.

ఊరబీఱ వి. (√ఊరు^{1})-ఊరియందు పైరుచేయఁబడుబీఱ-ఒకజాతిబీఱ (వ్య. వి)

ఊరరీకృతము సం. -ఉరరీకృతము.

ఊరవ్య సం. వి. ఆ. స్త్రీ వైశ్యజాతిస్త్రీ, కోమటిది

ఊరవ్యుఁడు సం. - ఊరుజుఁడు.

ఊరార్చు(రుచు) స. క్రి. (ఊరుపు^{1}+అరుచు = ఊరుపు ఆడఁజేయు) 1. ఊఱడించు, ఓదార్చు.

గీ. బాలుఁ డొక్కఁడు కొండొకకోల నేతఁ, బట్టుకొని యేను రక్కసుఁ గిట్టి చంపి, చులుకఁగా వత్తు మీ రేడ్వవలవదనుచుఁ, గలయ నూరార్చెఁ దనతొక్కుఁబలుకులొప్ప. భార. ఆది. 6. 260.

క. ఊరార్చి యుంక నుచితాచారంబులు నడపుటయ యుచటఁగృత్యము ... భార. మౌ. 203. భార. అర. 3. 160.

ద్వి. అలుగంగఁదగునయ్య యతివమాటలకు, ననుచు సౌమిత్రి నూరార్చి యెంతయును. రం. రా. అర. 184. పొ. 91 పం.

2. బతిమాలు.

(ప్రగల్భాధీర) క. కూరిమిపతి తనకోపము, వారించినఁ ద్రోచి పిదప వచ్చియతనిఁ దా, మా

రార్చునది ప్రగల్భాధీర యనం బరఁగు రసికదృష్టికి నరయన్. కావ్యా. 3. 53.

ఊరించు స. క్రి. (√ఊరు²) ఊరఁజేయు.

1. కలిగించు.

గీ. ఎడతెగని మోహ మూరించి యెపుడేని, వేశ్మమున నొంటిపాటైన వేళలందు. మదన కదనంబునకుఁ జాలమరులుకొనఁగఁ, జేసె శుభవాటి ధూర్తునిచిత్తమంర. హంస. 2. 200. 164.

2. ఆసగొనఁజేయు, ఆసక్తిగలదిగాఁజేయు

సీ. మాటిమాటికి వ్రేలు మడిచి యూరించుచు నూరుఁగాయలఁ దినుచుండు నొక్కఁ, డు... భాగ. 10. పూ. 493.

వ. అవేలమోహమయ విభావరీసమాగమోదితమై శీతాంశురేఖ యన లోచనచకోరకల నూరించు నంచిత గుణాభిజాత యగు సీత. చం. రా. 6. 9.

క. ...న, న్నూరింపవచ్చెఁ గాకి, కీరం బని చింతయుడిగి కీలించె ధృతిన్. తపతీ. 2. 53.

ఊరీకరించు. సం. స. క్రి. అంగీకరించు; గ్రహించు.

ద్వి. ...నిర్వాణతత్త్వంబు, నూరీకరించి వేఱొక ప్రదేశమున, సానిష్ఠఁ దపంబు సల్పుచుండెదను. విష్ణు. పూ. 8. (శ. ర.)

సీ. ...సముపవిష్టుఁ, డైయుండఁగ వసిష్ఠుఁ డాగమించి సమాచరించు సపర్య లూరీకరించి. కకు. 1. 158.

ఊరీకృతము. సం. – ఉరరీకృతము.

ఊరు¹. వి. ఔ. (సం. పూర్. ప్రా. ఊరో. త. క. ఊరు. బ. వ. ఊళులు, ఊళ్లు, ఊరులు, ఊర్లు) గ్రామము (సందర్భవశమున 'గ్రామమునందలి జనము, గ్రామాంతరము' అను అర్థము లిచ్చును.

ఉ. ...ధారిణీ,పాలకురంతము వ్వడని భార్గవను బ్రతుల నర్థయుక్తితో, వోలిన మేలుగాఁ బడసి యూళ్లను మున్నది. భార. ఆది. 6. 267.

క. ఇక్కన్యకు మగఁడే యితఁ, డక్కట యీ మగని కేటియా లిది యనుచుం, బొక్కట్ట వలదు చెలులకుఁ, బెక్కేటికి నూరు మెచ్చఁ బెండిలి గలిగెన్. ఉ. హరి. 5. 152.

ఉ. ఊరికిఁ బంపి వచ్చితివె యొజ్జల... శకుం. 3. 7.

ఉ. ఏవురకుండ నొక్కొకటి యిమ్మని యూళులు వేఁడి కానరై. రేవలనైన... భార. శల్య. 2. 366.

ఉ. కూరుఁడ వంద్రు నిన్ మడువు సొచ్చుట శౌర్యము చొప్పె మాన మే, యూరికిఁ బోయె నాజి నృపు లోడుదురే... భార. శల్య. 2. 55.

ఊరును పేరును లేనివాఁడు = అప్రసిద్ధుఁడు.

ఈయూరికి ఆయూ రెంతో ఆయూరికి ఈయూరు నంతే :- రెంటికిని సమాన ప్రతిపత్తిని తెలుపును.

ఊరిపిడుగు పీరిసెట్టిని కొట్టుకొని పోయినది.

ఊరిమీఁద ఊరు పడినను కరణముమీఁద కాసు పడదు.

ఊరివానికి కాటిభయము పొరుగూరివానికి నీటి భయము.

ఊరు లేనిది పేరఁ బిలుచుట :- లేనిదానికి పేరు పెట్టుట—అని భావము.

ద్వి. జనపతు లేయూరు సత్య మేయూరు. ద్వి. హరిశ్చ. పూ. 256. (రెంటికి సంబంధము లేదని భావము.

ఏయూరి కేది త్రోవ :- రెండును అసంబద్ధము లను భావమును తెలుపును.

గీ. మోసపోయితి నిన్నాళ్లు నాసఁ దగిలి, యాలు బిడ్డలు దాముఁ జుట్టా లనంగ, నెవ్వ రెవ్వారి లేయూరి కేది త్రోవ, వీరి కేఁ బాటుపడుటెల్ల వృథయ యనుచు. వాల్మీకి. 2. 111. భోజరా. 4. 337.

బ. ఊరఁగంద, ఊరఁబంది, ఊరఁబిచ్చుక, ఊరఁబిల్లి, ఊరఁబోవు, ఊరగోఁగు, ఊరజోగి, ఊరబిఱ, ఊరేఁగించు, ఊరేఁగింపు, ఊరేఁగు.

ఊరు². అ. క్రి. (దీనిని అప్పకవి శకట రేఫముతో గ్రహించెను. అప్ప. 2. 197. శ. ర.

ఊఱు. తు. ఊఱు.) 1. లోపలనుండి (ద్రవము) పైకి వచ్చు.

సీ. శశికాంత పంక్తుల జలము లూరె. మనుచ. 3. 23.

గీ. చేరి రేయి మహీకాంతుచెంతఁ గరుగు, దానితోఁ బూని తోయజోద్యన్మరంద. ధారలూరఁగఁ గిరి మోతరుణి యొక్క, కథ వినుమటంచు వెసనరకట్టి పలికె. శుక. 3. 543.

2. నాను.

(వ్యావ) నిమ్మపండ్ల రసములో అల్లము ఊరవేసిరి.

3. తడిగలది యగు, ద్రవించు.

సీ. ఊరక చూచి నోరూరుట టియ కాని యందని మ్రానిపండ్లంద వశమె. దశా. 7. 1. 101.

4. ఆసక్తి గలది యగు, ఆసగొను (చూ. ఊరించు. 2.)

5. పుట్టు, కలుగు

ఉ. ఊఱటచెయ్యువలెం దివుట లూరఁగ దర్పము లొండొకంటికిన్, మాఱుకొనంగ... ప్రౌఢదంపతులతీరునఁ బెంపెసలారి పెద్దలున్. హరి. ఉ. 7. 182.

ఉ. ...జగదేకమోహినిన్, నావలవంత దీఱఁగ మనంబునఁ గోరిక లూరఁ జూచెదన్ వి. వ. 2. 94

6. పెరుఁగు, పెద్దది యగు

సీ. కలిగెఁబో పొదలుచుఁ గలయఁ దీఁగెలు వాటి ముదురి నూరఁగఁ గదమూలములకు. వరాహ. 4. 88.

(వ్యావ) పెండలపుదుంప బాగుగా ఊరినది.

జ: ఊట, ఊరించు, ఊరుఁగాయ, ఊరుఁబండు, ఊరుఁబిండి, ఊర్గాయ.

ఊరుఁగాయ. వి. (√ఊరు². త. ఊఱుగాయ్)– ఉప్పులోను కారములోను ఊరెడుకాయ–ఉపదంశము.

సీ. మాటిమాటికి వ్రేలు మడిఁచి యూరించుచు నూరుఁగాయలు దినుచుండు నొక్కఁడు. భాగ. 10. పూ. 496.

మ. ...అవంజిగు రొక్కను పచ్చళ్లును బాయసాన్నములు నూరుఁగాయలున్. ఆము 1. [illegible].

ఊరుఁబండు. వి. (√ఊరు² + పండు) ఊరవేసిన నిమ్మ లోనగువానిపండు.

గీ. పాలు ఫలములు నెడనీళ్లు పానకములు, నూరుఁబం డ్లూరుఁగాయలు తైరు నొంటి. ఘటికా. 2. 16.

ఊరుఁబిండి. వి. (√ఊరు²) ఊరఁబెట్టినపిండి వ్యంజనవిశేషము.

మ. ఫలముల్ పానకముల్ రసాయనములం బళ్లూరుఁబిం డ్లూరుఁగాయలు బజ్జుల్ దధిపిండఖండములు నం దావిర్భవించెన్ దగన్. రాజ. చ. 2. 127.

ఊరుకొను - మూరుకొను స. క్రి. ఆఘ్రాణించు.

క. ఈరీతిఁ దొడల మెదలుచు, నారీతిలకంబు మేని నచ్చిక యిచ్చెం. గోరిక నవసహకారక, కోరిక మూరుకొని వడి నిగుడఁ గమనించెన్. వసు. 3. 119. (ప్రయోగాంతరము లేదు)

ఊరుగ్రాహము. సం. – ఊరుస్తంభము

ఊరుజుఁడు సం. విణ. (అ. త్రి.) తొడనుండి పుట్టినవాఁడు. (వి. అ. పుం.) వైశ్యుఁడు, కోమటి (ఇట్లే – ఊరుసంభవుఁడు, ఊరుజన్ముఁడు.)

ఊరుదఘ్నము సం. విణ. (అ. త్రి.) తొడలోఁతు గలది, తొడవఱకు వచ్చునది. (నీరు మొ.)

ఊరుద్వయసము. సం. – ఊరుదఘ్నము.

ఊరుపర్వము సం. వి. న్. పుం. న. మోఁకాలు.

ఊరుపు¹ (ర్పు). వి. (√ఊర్చు¹) శ్వాసము, ఊపిరి.

గీ. నారికేళాంబు వపుఁదీపుటూరు పొలయ. ఆము. [illegible]. 61.

ద్వి. తనయుని ముక్కునఁ దనవ్రేలు మోపి, యుడుగక మెల్లనె యూరుపు లరసి. ద్వి. హరిశ్చ. ఉ. 2023.

ఉ. ...ఇట్టిమీ, ముక్కున నూర్పు గల్గ మన మోహార మీదురవస్థఁ బొందునే. భార. భీష్మ. 3. 119 భార. శల్య. 1. 357.

ఊరుపు²(ర్పు). వి. వ్యంజనవిశేషము, ఒకవిధముగా పండినకూర.

సీ. మేలింపుచవి గుల్కు తాలింపు వంకాయ యూర్పులు గొనియాడ నేర్పుగలదె. రా. వి. 2. 105.

గీ. ఒలుపు దనరారఁ జేపలయూర్పుగుంపు, యుడిన... శుక. 3. [illegible].

సీ. ఒకకొన్ని కాఁగల్పు లొకకొన్ని బజ్జులు నొకకొన్నిరీతుల యూర్పువగలు. పాండు. 4. 184

ఊరుపో(ర్పో)క. వి. (ఊరుపు¹+పోక) ఉబుసుపోక, కాలక్షేపము.

మ ...అంగ్రదుమా, స్థలికిం బోఁదమె యూరుపోకకు వినోదంబుల్ రీతిం బంగన్. భీమ. 5. 14.

(వేశ్యావర్ణనము) సీ. ఘనునొద్ద నుండియుఁ దనకాసపడియె నేఁ బోఁటుకుండయె యూర్పోకకూర్మి కవిక. 4. 121.

ఊరుభిన్నుఁడు నం. విశే. (అ. అ. అ.) – భిన్నోరుఁడు – విఱిగినతొడలు గలవాఁడు.

ఊరుమాత్రము. నం – ఊరుదఘ్నము.

ఊరువు నం. వి. ఉ. పుం. తొడ.

ఊరుస్తంభ నం. వి. ఆ. స్త్రీ. అరఁటి (వృ. వి.)

ఊరుస్తంభము నం. వి. అ. పుం. తొడలయందుఁ గలుగు వాతరోగము (దీనిచేత తొడలు శక్తి తప్పి స్వాధీనము కాకయుండును.)

ఊరూణింపు వి. మల్లబంధ విశేషము.

వ. ఉపాంగంబును జొంగణయుఁ బెట్టాఁగు నూరూణింపును సరిబిత్తరంబును లాఁగును.... మల్లుపు. 3. 66.

ఊరేఁగించు నం. క్రి. (√ఊరు¹) ఊరేఁగునట్లు చేయు.

ఊరేఁగింపు వి. (√ ఊరేఁగించు) ఊరేఁగించుట.

ఊరేఁగు అ. క్రి. (√ఊరు¹) ఉత్సవముతో నూరిలో విహరించు.

(వ్యవ) పెండ్లివా రూరేఁగి వచ్చినారు.

ఊర్గాయ – ఊరుఁగాయ.

శా. ...తియ్యబోండ్లు మేలూరుఁబి, ద్రాక్షా యల్ వనపర్ణ భాజనములం దోపార నర్పం బొంగన్. బహు 4. 19.

ఊర్పు¹(ర్చు) అ. క్రి. ఊపిరి విడుచు. నిశ్వసించు.

ఉ. విమనుఁడై పడియుండె నో యని వెచ్చ నూర్చుచు విన్నవై. భా. సభా. 2. 810.

చ. ...నేర్పై, నొఱగెడు రూపులున్ వెలఁగ నూర్చెడు రూపులు. . కు. సం. 11. 700.

అము. . . [illegible].

జ. ఊరార్పు, ఊరుపు¹, ఊరుపోక, ఊర్పోవు.

ఊర్పు² – ఊడుచు నం. క్రి. (పాత్రము సానమున్నగువాని నంటియున్న దానిని) చేతితో నొక్కితీయు.

(గోదావివాహము)

వ. ...కన్యాంతరంబులం బంచలాంతులు కడుగు వడుగులు జలబులకున్ బయిపయిం బడి గీర్వాణసిద్ధసంఘంబు లహంపూర్వికను ర్వి నిర్వారిగా నూర్చుకొని ప్రాశింప... అము. 6. 1[illegible]0

సీ. పక్వశాకంబు బెల్లఁ బతికంచమున నుంచి యొడికంబుగాఁ బట్టి యూర్చవైచు. శుక. 3. 348.

ఊర్జము నం. విశే. (అ. అ. అ.) బలము గలది. వి. అ. పుం. 1. కార్తిక మాసము. 2. ఉత్సాహము. 3. బలము. 4. ప్రాణనము, జీవనము. న. జలము.

ఊర్జస్వంతము నం. విశే. (త్. వ్రతి. త్.) 1. మిక్కిలి బలముగలది. 2. మిక్కిలి యుత్సాహము గలది.

ఊర్జస్వలుఁడు నం. విశే. (అ. అ. అ.) 1. మిక్కిలి బలముగలవాఁడు. 2 మిక్కిలి యుత్సాహము గలవాఁడు 3 గొప్పవాఁడు, శ్రేష్ఠుఁడు

ఊర్జస్వి నం. విశే. (న్. వి. న్)– ఊర్జస్వలుఁడు. వి. న్. న. ఒక అర్థాలంకారము.

ఊర్జస్సు నం. వి. స్. న. 1. అన్నము. 2. ఉత్సాహము. 3. బలము.

ఊర్జి నం. విశే. (న్. వి. న్.) – ఊర్జస్వంతము.

ఊర్జితము సం. విణ. (అ. ఆ. అ.) 1. దృఢము, బలము గలది. 2. వృద్ధి గలది. 3. వృద్ధిచేయఁబడినది. 4. గొప్పది, ఉదారము. 5. గంభీరము. వి. అ. న. 1. బలము. 2. ఉత్సాహము.

ఊర్ణ సం. వి. ఆ. స్త్రీ. 1. ఉన్ని, గొఱ్ఱెలోనగు వాని బొచ్చు. 2. కదళ్యాదుల తంతువు, అరఁటి మున్నగువాని నార. 3. కనుబొమలనడుము నుండు పలుచని వెండ్రుకల సుడి. (ఇది మహాపురుష లక్షణము.)

ఊర్ణనాభము సం. వి. అ పుం. 1. బొడ్డున ఊర్ణవంటి దారము గలది - సాలెపురుగు. 2. అభినయహస్తవిశేషము. (అయిదు వ్రేళ్లను గొంచెము వంచి కొనలు కూడకుండఁ బట్టినది.)

ఊర్ణనాభి సం. వి. ఇ. పుం. సాలెపురుగు

ఊర్ణపటము సం. వి. అ. పుం. సాలెపురుగు.

ఊర్ణము సం. వి. అ. న. ఉన్ని గుడ్డ.

ఊర్ణాపిండము సం. వి. అ పుం. ఉన్నియుండ.

ఊర్ణాయువు సం. విణ. (ఉ) ఉన్నిగలది. వి. ఉ. పుం. 1. పొట్టేలు. 2. బొచ్చుకంబళి. 3 సాలెపురుగు.

ఊర్ణావలము సం. విణ. (అ. ఆ. అ.) ఉన్ని గలది.

ఊర్ధ్వకంఠి సం. వి. ఈ స్త్రీ. మహాశతావరి, పెద్ద పీఁచర (వృ. వి.)

ఊర్ధ్వకము సం. వి. అ. పుం. యవమధ్యమువంటి మధ్యముగల మృదంగము. (దండాకారముగా నుండు మృదంగము అని కొందఱు.)

ఊర్ధ్వకాయము సం. వి. అ. పుం. ఒడలి పై భాగము. (నాభి మొదలు తల చివరవఱకు నుండు భాగము.)

ఊర్ధ్వగతి సం. విణ. (ఇ) పైకిఁ బోవునది. వి. ఇ. స్త్రీ. పైకిఁ బోవుట. 2. ఊర్ధ్వలోకములగు స్వర్గాదులకుఁ బోవుట. 3. ప్రాణోత్క్రమణము, మరణము

ఊర్ధ్వగుఁడు సం. విణ. (అ. ఆ. అ.) పైకిఁబోవువాఁడు. 2. పై నున్నవాఁడు. 3. పైకి లేచువాఁడు. 4. ఊర్ధ్వలోకమును పొందువాఁడు.

ఊర్ధ్వచరణము సం. వి. అ. పుం. అష్టపాదము. శరభమృగము.

ఊర్ధ్వచరణుఁడు సం. విణ. (అ. ఆ. అ.) కాళ్లు పైకెత్తినవాఁడు. వి. అ. పుం. కాళ్లు పైకెత్తి తపస్సు చేయుఋషి.

ఊర్ధ్వజానువు సం. విణ. (ఉ.) ఎత్తయిన మోఁకాళ్లుగలవాఁడు.

ఊర్ధ్వజ్ఞువు సం. — ఊర్ధ్వజానువు.

ఊర్ధ్వదృష్టి సం. విణ. (ఇ) 1. మీఁదిచూపు గలవాఁడు. 2. ఉన్నత స్థితియందు దృష్టి కలవాఁడు. వి. ఇ. స్త్రీ. 1. మీఁదిచూపు. 2. ఉన్నతస్థితిపైని దృష్టి. 3. (యోగ) కనుబొమలనడుమ నెలకొలుపు దృష్టి. (ఇది ఉపాసనాంగము.)

ఊర్ధ్వదేహము సం. వి అ. పుం మరణమునకుఁ బిదపఁ గలుగు దేహము.

ఊర్ధ్వపుండ్రము సం వి. అ. పుం. నిలువుబొట్టు

ఊర్ధ్వమంథి సం. విణ (న్. నీ. న్.) నైష్ఠిక బ్రహ్మచారి, యావజ్జీవ బ్రహ్మచారి.

ఊర్ధ్వమానము సం. వి. అ న. 1. తూఁచుకొనుటకుపయోగించుఱాయి, తూనికఱాయి. 2. ఎత్తును కొలుచు సాధనము.

ఊర్ధ్వము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఉచ్చము, ఎత్తయినది 2. ఉపరిస్థలము, మీఁదిది. 3. ఉన్నమితము, మీఁది కెత్తఁబడినది. 4. నిట్టనిలువుగా నున్నది. 5. ఉత్క్షిప్తము, ఎగఁజిమ్మఁబడినది. పుం. న. 1. తరువాతి కాలము. 2. తరువాతి దేశము.

ఊర్ధ్వముఖము సం విణ (అ. ఆ అ.) మీఁదుగా నున్న మొనకలది (అ. ఆ. ఈ అ. చూ. అభిముఖుఁడు.) మొగము పైకెత్తినది.

ఊర్ధ్వమూలము సం. వి. అ. పుం. దర్భ (వృ. వి.)

ఊర్ధ్వమౌహూర్తికము సం. విణ. (అ. ఈ. అ.) తర్వాతి ముహూర్తమున జరుగునది.

ఊర్ధ్వరేతసుఁడు(రేతుఁడు సం. విణ. (న్) అధఃపతనము లేని రేతస్సు గలవాఁడు వి న్. పుం. మునివిశేషము (సనకాది). 2. భీష్ముఁడు 3. మహాదేవుఁడు, ఈశ్వరుఁడు.

ఊర్ధ్వరోమము సం. వి. న్. పుం. కుశద్వీపమందలి సీమాపర్వతములలో నొకటి. (చక్రకబ్రభవు.

చతుశ్శృంగము, కపిలము, చిత్రకూటము, దేవానీకము, ఊర్ధ్వరోమము, ద్రవిణము — ఇవి ఏడును కుశద్వీపస్థ సీమాపర్వతములు)

ఊర్ధ్వలోకము సం. వి. అ. పుం. స్వర్గము (వై. ని.)

ఊర్ధ్వవర్త్మము సం. వి. న్. న. ఆకాశము, వాయుమార్గము.

ఊర్ధ్వశాయి సం. విణ. (న్. సీ. న్.) మీఁది వంకగాఁ మొగము త్రిప్పి పరుండువాఁడు, వెలికిలఁ బరుండువాఁడు (బాలుఁడు) వి. న్. పుం. శివుఁడు.

ఊర్ధ్వశ్వాసము సం. వి. అ. పుం. 1 శ్వాసరోగ భేదము, ఉబ్బసము 2 ఎగరోఁజుట.

ఊర్ధ్వస్రోతసుఁడు (స్రోతుఁడు) సం. - ఊర్ధ్వరేతసుఁడు.

ఊర్ధ్వస్రోతస్సు సం. వి. అ పుం. — జలాంశములను వేళ్ళమూలమున పైకి తీసికొనునది - వృక్షలతాది.

ఊర్ధ్వాసితము సం. విణ. (అ ఆ అ.) ఊర్ధ్వముగాఁ గూర్చుండునది. వి. అ పుం. కాఁకర (వృ. వి.)

ఊర్పోవు అ. క్రి. (ఊర్పు¹ + పోవు) ఊపిరివెడలు, శ్వాసమాడు.

శా.... శస్త్రవ్రాతముల్ సాంద్రమై, యూర్పో
కుండఁగ నించినన్ మురవైరుం డుద్దామ
కోపాగ్నియై. నిర్వ. 8. 17.

ఊర్పుచ్చు-ఊపిరవిడుచు; నిట్టూర్పు విడుచు.

శా. కంపం బొందె సురేంద్రుఁ డగ్ని వెఱచెన్
గాలుండు శంకించెఁ జింతింపఁ బూనె నిశా
చర ప్రభుఁడు వార్ధిస్వామి యూర్పుచ్చె...
తద్దీవ్యత్తపోవృత్తికిన్. శేష. 5. ఆ. (శ. ర.)

ఊర్మి సం వి. ఇ. పుం. స్త్రీ. 1 తరంగము. 2. తరంగమువలెఁ గన్పడునట్లు పంక్తిగా నుండి వేగముగా పరుగెత్తు అశ్వముల గతి విశేషము. 3. వేగము. 4. బట్టముడుత. 5. ప్రకాశము. 6 పీడ. 7. బుభుక్షాది. (షడూర్మలు:- బుభుక్ష, తృష్ణ, శోకము, మోహము, జర, మరణము.) 8. ఆఱుసంఖ్య. 9. ఉత్కంఠ, తహతహ. 10. వంకర.

ఊర్మిక సం వి. ఆ స్త్రీ. 1—ఊర్మి. 2. ఉంగరము. 3. భృంగనాదము, తుమ్మెదలరవళి.

ఊర్మిమాలి సం. వి. న్. పుం. సముద్రము.

ఊర్మిళ సం. వి. ఆ స్త్రీ. 1. లక్ష్మణుని భార్య, జనకమహారాజు కూఁతురు. 2. త్యక్తభర్తృక. మగనిని విడిచిపెట్టిన స్త్రీ. (శ్లో. ఊర్మిళా త్యక్తభర్తృకా — వై. ని.)

ఊర్వంగము సం. వి. అ. న. పుట్టగొడుగు (వృ. వి.)

ఊర్వశి సం — ఉర్వశి.

ఊర్వష్ఠీవము సం. వి. అ. న. తొడల యొక్కయు మోఁకాళ్ళ యొక్కయు సముదాయము.

ఊర్వి సం. వి. ఈ. స్త్రీ తొడనడిమిచోటు.

ఊర్షి సం. వి. ఆ స్త్రీ. దేవతాడము (వృ. వి.)

ఊఱట. వి. (√ ఊఱడు¹) 1. విరామము.

సీ కోలుమసంగెడు కోర్కులు వెనువెంటఁ
బాయుచు నునికియు నూఱటయును. భార.
విరా. 2. 215.

చ. ...ఊఱటలేని యూర్పులన్... ఉ. రా.
6. 309.

2. విశ్రాంతి

ఉ. చెందిన సేదలం దృణముసేయుచు సేతువు
గట్టికట్టి మధ్యందినవేళ నూఱటల కాసలు
చేయుచు... భా. రా. యు. 271.

క. ఆరాచవేల్పు రాయఁడు, వేరపుఁబె రెండు
నైన వినఁబడకుండన్, దోఁ ముగఁ జిల్వ
జేనికి, నూఱటగాఁ బుడమిదాల్పు యొక
నాఁడంతన్. యయా. 1. 24.

3 స్వాస్థ్యము; స్వస్థచిత్తత.

ఆ. ఉమ్మలంబుదక్క యూఱటతోడ నీ, వేఁగు
మసలవలవదింక నిచట భార. విరా. 2. 80.

ఉ. ...భోజనృపాలకన్య సత్యుత్తమ రాజుఁ
గూర్చి సుం లూఱటఁ బొందిరి... వైష.
7. 86.

విణ. విశ్రాంతి నిచ్చునది; సహాయము

సీ. కుంభినీభృత్కుంభికుంభినసేంద్రుల కూఱట
యొవ్వనియురుభుజంబు వి. పు. 1. 46.

గీ. మాటిమాటికిఁ బొంకించి మందడీల, కెల్ల నూఱట యగుచు వర్తిల్ల నేర్తు. భార. విరా. 1. 95.

క. ఆ ధనము నీకు వచ్చిన, సాధనముగ నధ్వరంబు సాగించి బుధా,రాధనము చేయుని తా,యోధనచణులైన తమ్ములూఱట గాఁగన్. జై. భా. 1 67. భా. రా. యు. 935.

ఊఱడించు స. క్రి. (√ ఊఱడు¹) ఊఱడఁజేయు.

(ఓదార్చు)

క. అనవుడు మోము లరఁగ నజ్జనపతి లక్ష్మణునిఁ జూచి చయ్యనఁ జని విప్రుని నూఱడింపు తత్సుతు, తనువు తగన్ సంగ్రహింపు తైలద్రోణిన్. నిర్వ 10 64.

సీ. సప్తపాతాళ విష్కంభమూల స్తంభ మూఱడించునె నన్ను నుపేక్షితాత్మ. భీమ. 3. 10.

సీ. సంచితయామున సైకతస్థలములనుండ మమ్మేమని యూఱడించె. భాగ. 10. ఉ. 492.

ఊఱడిల్లు(లు) – ఊఱడు¹.

(ఉపశాంతి నొందు)

ఉ. వీఁడె నలుండు విశ్వపృథివీపతులైన విభుండు వచ్చుచున్నాఁడని భీమభూమిపతినందన యూఱడిలంగఁ బల్కుపూఁబోఁడుల మాట నేర్చికొని... నైష. 3. 104.

క. అని వాఁడు మఱువు సొచ్చినఁ, గనికర మొదవంగ భద్రకాళీశ్వరి యో,రి నిశాట యోడకోడకు మని యూఱడిలంగఁ బలుకు నత్తఱిలోనన్ రాజ. చ. [illegible]. 84.

(స్వస్థమగు; స్వస్థచిత్తమగు)

తే. పగయ కలిగె నేని పాము న్నయింటిలో, నున్న యట్లుకాక యూఱడిల్లి, యుండు నెట్లు చిత్తము... భార. ఉద్యో. 3. 20.

ఆ. ఏను నిల్చినట్ల కా నూఱడిల్లు నీ,వున్న వన్నరేశ్వరోత్తముఁడు, నిర్భయుండ వగుము నీవు నా దెస నాకు, హాని గలఁడు. భార. ద్రో. 3. 22.

ఉ. ...అక్కారుణికుండు చెంద వనికౌతుక మూఱడిలెన్ వధూటియున్. ఉ. రా. 6. 319.

(విశ్రాంతినొందు, విశ్రమించు.)

ఆ. పుట్టినింటి కేను బోయి యొక్కించుక, యూఱడిల్లి వత్తు నవిద నీవు, వింతతనము లేక విభునకుఁ బ్రియము నా, మాఱుగాఁ నొనర్చి మనుము నెమ్మి. పారి. పూ. 1 170.

ఊఱడు¹ – ఊఱడిల్లు. అ. క్రి. 1. విరమించు, ఊఱకుండు.

క. కాఱడవిఁ బఱచుమృగముల, నూఱడఁ వధించి. భాం. ఆది. 4. 19.

(శ. ర. పాఠము-'ఊఱడకన్ దిగిచి'అనిముద్రిత)

వ. కృతవర్మ యాతనిం దాఁకి.

క. ఆఱమ్ములతనిమేన, దూఱంగా నేసి నాల్గు తురగంగములన్, గీఱించినఁ గని ద్రోణుం, డూఱడి ధర్మజుని దెసకు నున్ముఖుఁ డయ్యెన్. భాం. ద్రో. 4. 12, 13.

2. ఉపశాంతి నొందు.

ఉ. ఈపగిది న్మురారి హృదయేశ్వరి నూఱడఁ బల్కి...పారి. 4. 15.

క. కనుఁగొని వెఱవకు వెఱవకుమని యూఱడఁబలికి సతిఁ నభయప్రదుఁడై ... విక్ర. 2. [illegible]5. ఉ. రా. 7. 217.

3. స్వస్థమగు; స్వస్థచిత్తమగు.

క. ...ఈ,వున్నను సుతు లందఱు నిం,దున్నట్టుల నాకుఁ జిత్తమూఱడి యుండున్. భా. సభా. 2. 358.

క. ఉత్సాహంబున శత్రుకులోత్సాదనవిధి యొనర్చి యున్నత సామ్రాజ్యోత్సవము నొందు పుత్రుల, నుత్సుకతం జూతు గాక యూఱడుమింకన్. భార. ఉద్యో. 3 206. భార. శాం. 4 18.

జ. ఊఱట, ఊఱడించు, ఊఱడిల్లు.

ఊఱడు² స. క్రి. (క. ఊఱు = ఉంచు) అప్పగించు.

క. నిను నిట్లూఱడి పోయెను, మనుజేంద్రుఁడు నాకుఁ దగునె మానిని యిచ్చో,నిను డించి పోవ... భా. రా. అ. 2. 69.

(శ్లో. న్యాసభూతాసి వైదేహి న్యస్తా మయి మహాత్మనా - సం. రా. అ. 45. 16.)

ఊఱు స. క్రి ప్రోలు.

ఉ. వేలోకవంకఁ గొండగుహ వేశ్మము గాఁగ నులూకభక్తి తన్మూలినయంత లేసి బలి యుక్ గలవాఁ డుపమర్దనాము డు...నా. పంచ. 3. 9. (శ. ర. పాఠము 'తస్త్రీళిన యట్టి మంత్రులఁగమిన్' అని ముద్రి.)

ఊల వి. (చూ. ఊళ. 2.) ఆర్తధ్వని, మొఱ్ఱ.

సీ. కాయసంధుల నవహోగ్రగంధు లొదవిఁ బెట్టినంబుగ నూలఁ బెట్టువారు. వేం. పంచ. 1. 688.

శా. ఫలల్ తందనతాన లేమయిన లేవేయుచు బాధించునే, నూలఁ బెట్టఁగఁ జాల మూఢ న్నృపుఁ డోపరో నామహోసాహితీ. కూలం బుల్ సెవులాడ సొమ్ముసిలు నొచ్చుం జచ్చుఁ దత్కల్మషం, బెలాయు జలిచేసి ముక్కెదఁ బదార్థేచ్ఛా సిశాచాంకన్. వేం. పంచ. 2. 138. ('ఊలల్ వెట్టఁగ' చి. ని. పాఠము)

జ. ఊలమాలగుడుచు.

ఊలమాలగుడుచు అ. క్రి. (ఊల+మాల+కుడుచు) ఆర్తినొందు.

ద్వి. చిక్కిముడిఁ బొందుచు సిగ సిట్టి మిట్టి, పడఁగఁ బలుకులు తొట్రుపడ నూలమాల, గుడుచుచు...నవ. 3. 80. పా. ('గ్రుక్కిళ్లు మ్రింగు' అని బ్రౌ – 'తహతహపడు' అని శ. ర.)

ఊలుకొ(ల్కొ)లుపు – నూలుకొలుపు స. క్రి. (√ఊలుకొను)

(నెంకొలుపు. నిలుపు)

సీ. గుటి దప్పనీనియబ్బుపుఁ జూడ్కులు వాణి యుక్కుటీఁగలమీఁద నూలుకొలిపి. గీ. గండికోట తుపాకిందండిబారు. బారుగా నిల్పె...రంగా. 2. 24.

ఊలుపి సం. వి. న్. పుం. 1. జలజంతుభేదము. 2. ఉలుచమీను, ఉలూపి.

ఊలూకము సం. – ఉలూకము.

ఊల్కొ(లుకొ)ను – నూల్కొను. అ. క్రి. (ఒప్పు. తగు)

చ. ఘనపురుషార్థభూత మవఁగాఁ దగునాత్మకు నేనిమిత్తమై, యొనరఁ ననర్థహేతు వన నూల్కొను సంసృతి సంభవించు...భాగ. 4. 665.

జ. ఊలుకొలుపు.

ఊళ వి. (క. ఊళ్. త. ఊళై) 1. నక్కకూఁత.

మ. ...అయ్యండ నిల్చి యదల్చె నప్డు శివాళి యూళల...మనుచ. 4. 61.

గీ ...ఊళ యగున జంబుకధ్వని... ఆం. భా. 1. 129.

2. ఆర్తధ్వని, మొఱ్ఱ.

క. ఊళలు వెట్టఁగఁ దాఁ గాలాన్వడిఁ దన్నుట యు ఘుగాలున నొరం, బాలు వెడల నాసరమయు, జాలిగుడిచి మంచుకొండ చక్కికిఁ బోవన్. వరాహ. 5. 68.

ఊళిగము – ఊడిగము.

ద్వి. కాళులు నుఁటియుఁ గరములఁ బట్టి, యూళిగంబులు సేయునుత్పలాక్షులును. ప్రభు. 1. 68. పా. 5. ప.

ఊవిళ్ళు(ళులు) ఉవ్విళ్ళు – (చూ. ఊవిళ్ళూరు)

ఊవిళ్లూరు – ఉవ్విళులూరు.

శా. ...పాలిండ్లపైఁ, బ్రోవుల్వోసినభంగి ముత్యలకముల్ పుంఖానుపుంఖంబుగా, నూవిళ్లూరుచుఁ జూచె భూవిభుని దానొయ్యారపుం జూపులన్. పి. శకుం. 3. 51.

ఊషకము సం. వి. అ. న. ప్రభాతము, వేకువ.

ఊషణ సం. వి. ఆ. స్త్రీ. 1. పిప్పలి (వృ. వి.) 2. చవ్యము.

ఊషణము సం. వి. అ. పుం. చిత్రమూలము (వృ. వి) న. 1. పిప్పలివేరు 2. సొంటి. 3. మిరియము.

ఊషము సం. వి. అ. పుం. 1. చవుటిమన్ను 2. రంధ్రము. 3. కర్ణరంధ్రము. 4. మలయపర్వతము. 5 వేకువ.

ఊషరజము సం. వి. అ. న. చవుటియుప్పు.

ఊషరము సం. విణ. (అ. ఆ. అ.) చవుటిది. (నేల)

ఊష్మ(ము) సం. వి. అ. న్. పుం. 1. వేఁడిమి.

చ. ఘనతరశంపఁ గాంచ మిడి కాటుకఁ దీర్చి పునుంగినోష్మఁ దట్టినది యలంది...ఆము. 2. 16.

మ. ఇనరశ్మిల్ తృష వార్ధిఁ జేరి జల మొక్కింతాన సాతోష్మఁ జుయ్యని వెంటం బొగ ముంచికో...ఆము. 4. 69.

2. ఉమ్మ, ఉక్క. 3. వేసఁగి. 4 ఆవిరి. వి. న్. పుం. (వ్యాక) 'శ ష స హ'లలో నొకటి.

ఊష్మకము సం. వి. అ. పుం. వేసఁగి.

ఊష్మలము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఉమ్మ గలది. 2. ఆవిరి గలది. 3. వేండ్రమైనది.

ఊష్మాగమము సం. వి. అ. పుం. 1. గ్రీష్మము, వేసఁగి. 2 వేసఁగియొక్క రాక.

ఊష్మోపగమము సం — ఊష్మాగమము.

ఊసర వి. (సం. ఊషరః) ఊషరక్షేత్రము, చౌటి నేల. ఆం. భా. 2. 5.

ఊసరము¹ విశే. కృశించినది. (శ. ర.)

జ. ఊసరిల్లు.

ఊసరము² విశే. (సం. ఊషరః. శ. ఊసరవు) చవుటిది. (నేల)

ఊసరవెల్లి వి. (శ. ఊసరవల్లి) బింబము, మూఁడు రంగులుగల తొండ.

గీ. వేగ నేతెంచి యూసరవెల్లి తొండ, పాదము లనుండి తలదాఁకఁ బ్రాఁకెనేని యతఁడు షణ్మాసములఁ జూచు యముని మొగము. కాశీ. 5.261. (ద్రుతమారుహ్య సరటస్త్రివర్ణో యస్య మస్తకమ్, ప్రయాతి యాతి తస్యాయుః షణ్మాసే పరిసంక్షయమ్ - మూలము)

ఉ. ఊసరవెల్లి చందమున నొక్కట బీఱనరాలు దేరఁగా...మనుచ. 4. 79.

ముదిరనతొండ. (వాడుక, గ్రా.)

సా. తొండ ముదిరి యూసరవెల్లి యైనట్లు.

'తొండ' అని ఆం. భా. 2. 87.

ఊసరిల్లు అ. క్రి. (√ఊసరము¹) చిక్కు, కృశించు. (శ. ర.)

ఊసిళ్లు — ఉసుళ్ళు.

సీ. ...వల్మీకమఠిక యూసిళ్ళు సాఁగను బహుతచే నలరియుండు. ఆం. భా. 2. 65.

ఊసివానము వి. (సం. ఉచ్ఛ్వాసః) ఊర్ధ్వశ్వ. (శ. ర.)

ఊసు - ఉబుసు.

ఊసుపోవు-ఉబుసుపోవు, కాలక్షేపమగు.

క. జనపతికి నింక నే నేమనిచెప్పిన నేమియగును నది గడచనె నై,నను నూసుపోక వెండియు. నని యెద నొకమాట రఘువరానుజ నీతోఁ. నిర్వ. 9. 26.

ఊహ సం. వి. ఆ. స్త్రీ. — ఊహము (కే. ని.)

ఊహనము సం. వి. అ. న. ఊహించుట.

ఊహనీయము సం. — ఊహ్యము.

ఊహము సం. వి. అ. పుం. 1. వితర్కము, అపూర్వార్థము నుత్ప్రేక్షించుట, ఊహించుట. 2 పరీక్షణము, ఏదేని విమర్శించి నిర్ణయించుట. 3. (మీమాంస) అనన్వితార్థకము లగువిభక్తిలింగములను త్యజించి అన్వయయోగ్యములగు విభక్త్యాదులను కల్పించుకొనుట 4. (పదాంతరముచేత ఆకాంక్షను పూరించుటకైన) అధ్యాహారము, లేనిమాటలను గొన్నింటిని దెచ్చుకొనుట. 5. ఆరోపము.

ఊహి సం. విశే. (న్. నీ. న్.) ఊహము కలవాఁడు, ఊహించువాఁడు.

ఊహించు సం. స. క్రి. వితర్కించు, ఆలోచించు.

మ. ...విద్యలా,తతతీవ్రార్తిభయ బున న్దలఁకి యత్యంతంబు వాపోయెడిఁ, ధృతినీ రాజును నోడకుం డనుచు నేతెంచెం గతం బేమియో

వ. అని యూహించి. మార్క. 1. 148. 149.

ఊహితము సం. విశే. (అ. ఆ. అ.) ఊహింపఁబడినది.

ఊహితవ్యము సం — ఊహ్యము.

ఊహ్యము సం. విశే. (అ. ఆ. అ) 1. తర్క్యము, విచారము సేయఁదగినది. 2. అధ్యాహార్యము, ఆకాంక్షను పూరించుటకై తెచ్చుకొనఁదగినది.

ఋ

ఋ సం. ఒకానొక వర్ణము.

ఋక్కు సం. వి. చ్. స్త్రీ – దేనిచే దేవతలు స్తుతింపఁబడుదురో అది – 1. ఛందోబద్ధమగు వేద మంత్రము. 2. ఋగ్వేదము.

ఋక్థము సం. వి. అ. న. 1. ధనము, రిక్థము. 2. పితృధనము, దాయము. 3. బంగారు.

ఋక్షగంధ సం. వి. ఆ. స్త్రీ. 1. వృద్ధదారకము, బొద్దికూర (వృ. వి.) 2. క్షీరవిదారి, పాలగుమ్ముడు. (వృ. వి.).

ఋక్షగంధిక సం – ఋక్షగంధ.

ఋక్షము సం. వి. అ. పుం. 1. ఎలుఁగుగొడ్డు. 2. రైవతకపర్వతము. 3. భల్లక మనువృక్షము. 4. శ్యోనాకవృక్షము, దుండిగము (వృ. వి.) న. 1. నక్షత్రము. 2. మేషాదిరాశి.

ఋక్షరము సం. వి. అ. న. వానధార. 2. అ. పుం. కంటకము, ముల్లు.

ఋక్షరాజు సం. వి. అ. పుం. చంద్రుఁడు. 2. జాంబవంతుఁడు.

ఋక్షరుఁడు సం. వి. అ. పుం. ఋత్విజుఁడు.

ఋక్షీ సం. వి. ఈ. స్త్రీ. ఆఁడు ఎలుఁగుబంటి.

ఋక్సంహిత సం. వి. ఆ. స్త్రీ. ఋగ్వేదమున మంత్రాత్మకమగు భాగము.

ఋగ్యజుషము సం. వి. అ. న. ఋగ్వేదయజుర్వేదముల సముదాయము.

ఋగ్వేదము సం. వి. అ. పుం. ఒకానొక వేదము.

ఋచీకుఁడు సం. వి. అ. పుం. జమదగ్ని తండ్రి, గుష్యంత పౌత్రుఁడు, భుమన్యు పుత్రుఁడు.

ఋచీషము సం. వి. అ. న. 1. నరకభేదము. 2. పిండివంట చేసెడు పాత్రము.

ఋజిమ సం – ఋజిమము.

ఋజిమము సం. వి న్. పుం. ఋజువగుట, ఋజుత్వము.

ఋజిష్ఠము సం. విశ. (అ. ఆ. అ.) మిక్కిలి ఋజువైనది. ఋజుతమము.

ఋజీయము సం. విశ. (స్. సీ. స్.) ఋజుతరము, ఎక్కువ సరళమైనది.

ఋజీషము సం. వి. అ. న. 1. పిండివంట చేసెడు పాత్రము. బూరెల మూఁకుడు. 2. నరకభేదము. 3. సారము తీసివేసిన సోమలతయొక్క చూర్ణము.

ఋజుతము సం. విశ. (అ. ఆ. అ.) – ఋజువు

ఋజుకాయుఁడు సం. విశ. (అ. ఆ. అ.) ఋజువైన శరీరము కలవాఁడు. వి. అ. పుం. కశ్యపముని.

ఋజుగము సం. విశ. (అ. ఆ. అ.) 1. తిన్నగాఁ బోవునది. 2. నిష్కపటముగా వ్యవహరించునది. వి. అ. పుం. బాణము.

ఋజువు సం. విశ. (ఉ. ఉ, వీ. ఉ.) 1. సరళము, వంకరలేనిది 2. నిష్కపటము. 3. ఉత్పత్తిరహితము, పుట్టుకలేనిది. (వై. ని.)

ఋజూకరణము సం. వి. అ. న. ఋజువైనదానినిగాఁ జేయుట.

ఋజూకృతము సం. విశ. (అ. ఆ. అ.) ఋజువుగాఁ జేయఁబడినది.

ఋణకర్త సం. విశ. (ఋ. త్రీ. ఋ.) అప్పు చేసినవాఁడు.

ఋణగ్రస్తుఁడు సం. విశ. (అ. ఆ. అ.) అప్పుపడ్డవాఁడు.

ఋణగ్రహుఁడు సం. విశ. (అ. ఆ. అ.) అప్పు పుచ్చుకొనువాఁడు.

ఋణగ్రాహి సం. విశ. (న్. నీ. న్.) – ఋణగ్రహుఁడు.

ఋణదాత సం. విశ. (ఋ. త్రీ. ఋ.) అప్పిచ్చువాఁడు.

ఋణదాయి సం. విశ. (న్. నీ. న్.) ఋణదాత.

ఋణదాసుఁడు సం. వి. అ. పుం. తనయప్పు తీర్చినవానికి దాసుఁడైనవాఁడు.

ఋణమత్కుణుఁడు సం. వి. అ. పుం. ప్రతిభువు, జామీనుదారుఁడు.

ఋణమార్గణుఁడు సం – ఋణమత్కుణుఁడు.

ఋణము సం. వి. అ. న. 1. అప్పు; దేవాది ఋణము. (ఇది దేవఋణము పితృఋణము ఋషిఋణము - అని మూఁడు తెఱఁగులు 'దేవా

నాంచ పితౄణాంచ ఋషీణాంచ తథానఘః, ఋణవాన్ జాయతే'. కల్ప. 'మనుష్య ఋణముతో నాల్గు తెఱఁగులు' అని సం. భా. ఆది. 126. 16.) 2. దుర్గభూమి. 3. జలము. 4. (బీజగ) తీసివేయు సంఖ్య; తీసివేఁతగుర్తు.

ఋణముక్తుఁడు సం విణ. (అ. ఆ. అ.) ఋణమునుండి విముక్తుఁడైనవాఁడు, అప్పుతీర్చుకొనినవాఁడు.

ఋణలేఖ్యము సం. వి. అ. న. అప్పుపత్త్రము.

ఋణవంతుఁడు సం. విణ (త్. వతీ. త్.) అప్పుపడ్డవాఁడు, ఋణము గలవాఁడు.

ఋణాంతకుఁడు సం. వి. అ పుం. అంగారకుఁడు. (అంగారక గ్రహోపాసనముచే ఋణవిముక్తియగును.)

ఋణాపనయనము సం. వి. అ. న. ఋణముతీర్చుట. (ఇట్లే ఋణాపనోదనము, ఋణాపాకరణము, ఋణశోధనము, ఋణముక్తి. ఋణమోక్షము, మొ.)

ఋణార్ణము సం. వి. అ. న. (ఋణ + ఋణ) అప్పుతీర్చుటకై చేసిన మఱియొక యప్పు.

ఋణి సం. విణ. (న్. నీ. న్.) అప్పుపడినవాఁడు, ఋణగ్రస్తుఁడు.

ఋణికుఁడు సం. విణ. (అ. ఆ. అ.) — ఋణి.

ఋణిధనిచక్రము సం. వి. అ. న. (జ్యోతి) అర్వణము చూచెడు ఒకానొక చక్రము.

ఋతంభరుఁడు సం. వి. అ. పుం. — సత్యపాలకుఁడు - పరమేశ్వరుఁడు.

ఋతధాముఁడు సం. వి. న్. పుం. విష్ణువు.

ఋతధ్వజుఁడు సం. వి. అ. పుం. 1. శివుఁడు. 2. ఒక బ్రహ్మర్షి.

ఋతము సం. విణ. (అ. ఆ. అ.) 1. సత్యమైనది. 2. పూజింపఁబడినది 3. దీప్తము, ప్రకాశమొందినది. 4. ప్రాప్తము, పొందఁబడినది. వి. అ. న. 1. ఉంఛశిలవృత్తులు. 2. జలము. 3. మోక్షము. 4. సత్యము. 5. పరబ్రహ్మము. 6. ప్రాప్తి. 7. యజ్ఞము.

ఋతవ్యము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఋతుభవము. ఋతువునందలిది. 2. ఋతుదేవతా మైనది.

ఋతి సం. వి. ఇ. పుం. శత్రువు (స్త్రీ. 1. గతి, పోక. 2. స్పర్ధ, పోటి. 3. జుగుప్స, రోఁత. 4. త్రోవ. 5. మంగళము.

ఋతింకరుఁడు సం. విణ. (అ. ఈ. అ.) ఋతిని చేయువాఁడు.

ఋతీయ సం. వి. ఆ. స్త్రీ. 1. జుగుప్స. రోఁత. 2. కృప.

ఋతుఁడు సం వి. అ. పుం. సూర్యుఁడు.

ఋతుకాలము సం. వి. అ. పుం. 1. వసంతాది ఋతుకాలము. 2. గర్భధారణకు యోగ్యమగు కాలము. (ఋతువైన దినము మొదలు పదియాఱు రాత్రులు ఋతుకాల మనఁబడును.)

ఋతుగామి సం. విణ. (న్. నీ. న్.) ఋతుకాలమందే భార్యను పొందువాఁడు.

ఋతుపతి సం. వి. ఇ పుం. వసంతర్తువు

ఋతుపర్ణుఁడు సం. వి. అ పుం అయోధ్యాపుర రాజులలో నొకఁడు. (నలునకు అక్షహృదయముపదేశించి అశ్వహృదయ మతనివలనఁ బడసిన వాఁడు.)

ఋతుప్రాప్తము సం. విణ. (అ. ఆ. అ.) ఫలేగ్రహి, అవంధ్యము, గొడ్డుదికానిది. (వృక్షము.)

ఋతుమతి సం. వి. ఈ. స్త్రీ. పుష్పవతి, ముట్టుత.

ఋతువు సం. వి. ఉ. పుం. 1. రెండు మాసముల కాలము. (ఋతువులు ఆఱు:- వసంతఋతువు, గ్రీష్మఋతువు, వర్షఋతువు, శరదృతువు, హేమంతఋతువు, శిశిరఋతువు.) 2. ఆఱు అనుసంఖ్య. 3. స్త్రీరజస్సు. 4. దీప్తి, వెలుఁగు. 5. గర్భధారణ యోగ్యమగు కాలము. 6. మాసము.

ఋతువృత్తి సం. వి. ఇ. పుం. సంవత్సరము.

ఋతుసాత్మ్యము సం. వి. అ. న. ఋతువునకు దగిన పథ్యాదికము.

ఋతుస్నాత సం. వి. ఆ. స్త్రీ ఋతుస్నానము చేసిన స్త్రీ.

ఋతుస్నానము సం. వి. అ. న. ఋతుమతి నాల్గవ

దినమున శుద్ధికొఱకు చేయు స్నానము.

ఋత్విక్కు సం – ఋత్విజుఁడు.

ఋత్విజుఁడు సం. వి. జ్. పుం. యాజకుఁడు, (యజ్ఞకర్తచేత దక్షిణ పుచ్చుకొని) యజ్ఞము చేయించు బ్రాహ్మణుఁడు (హోత, ఉద్గాత, అధ్వర్యువు, బ్రహ్మ-అని వీరు నలువురు వీరిలో ఒక్కొక్కనికి ముగ్గురుచొప్పున, బ్రాహ్మణాచ్ఛంసి, ప్రస్తోత, మైత్రావరుణుఁడు, ప్రతిప్రస్థాత, పోత, ప్రతిహర్త, అచ్ఛావాకుఁడు, నేష్ట, ఆగ్నీధ్రుఁడు, సుబ్రహ్మణ్యుఁడు, గ్రావస్తుతుఁడు ఉన్నేత-అని పండ్రెండుగురు సహాయ ఋత్విజులు.)

ఋద్ధము సం విశే. (అ. ఆ. అ.) 1. సమృద్ధము. 2. పెరిఁగినది. 3. నూర్చి తూర్పెత్తుటకు సిద్ధముగా నుంచినది (ధాన్యము). వి. అ. న. 1. వృద్ధి, పెనుపు. 2. సమృద్ధి. 3 సిద్ధాంతము.

ఋద్ధి సం. వి. ఇ. స్త్రీ 1. వృద్ధి, పెంపు. 2. సమృద్ధి. 3 సిద్ధి 4. పార్వతి. 5. లక్ష్మి. 6. గంధద్రవ్యవిశేషము. 7. కుబేరునిభార్య.

ఋభుక్షము సం. వి. అ. పుం. 1. దేవతలు వసించు నది – స్వర్గము. 2. వజ్రము

ఋభుక్షుఁడు సం. వి. అ. న్. పుం. (నకారాంతమైనప్పుడు మూలరూపము 'ఋభుక్షిన్.' సమాసమున డు ఋభుక్షిపురము, ఋభుక్షిసభ, మొ. రూపములగును.) – వజ్రస్వర్గములు గలవాఁడు – ఇంద్రుఁడు.

ఋభువు సం. వి. ఉ. పుం. 1. వేల్పు, దేవత 2. దేవతలకుఁగూడ యజింపఁదగిన దేవుఁడు. 3. చాక్షుష మన్వంతరపు దేవగణ భేదము. 4. రథకారుఁడు.

ఋశ్య సం. వి. ఆ స్త్రీ. మనుఁబెంటి, ఒకజాతిమృగి.

ఋశ్య(ష్య)కేతనుఁడు సం. వి. అ. పుం – ఋశ్యకేతువు.

ఋశ్య(ష్య)కేతువు సం. వి. ఉ. పుం. అనిరుద్ధుఁడు. (వై. ని – మన్మథుఁడని కొందఱు.)

ఋశ్యదము సం వి. అ. పుం. మనుఁబోతులను బట్టుటకై త్రవ్వినగోయి, ఓదము.

ఋశ్యప్రోక్త సం. వి. ఆ. స్త్రీ. 1. దూలగొండి (వృ వి.). 2. పిల్లపీఁచర (వృ. వి.). 3. అతిబల, ముత్తవపులగము (వృ. వి.) 4. ఋద్ధి యను గంధద్రవ్యము (వృ. వి.)

ఋశ్యము సం. వి. అ. పుం. ఋష్యము, మనుఁబోతు, ఒక జాతిమృగము

ఋషభకము సం. వి. అ. పుం. ఓషధి విశేషము.

ఋషభతరము సం. వి. అ. పుం. బరువు మోయుటకు తగిన ప్రాయము రాని యెద్దు, చిన్నగిత్త.

ఋషభద్వీపము సం. వి అ. పుం, న. శ్వేతద్వీపము.

ఋషభధ్వజుఁడు సం వి. అ. పుం. శివుడు. (ఇట్లే ఋషభకేతనుఁడు, మొ.)

ఋషభము సం. వి. అ. పుం. 1 వృషభము, ఎద్దు. 2. మదించిన ఏనుఁగు. 3. సప్తస్వరములలో నొకటి. 'రి' 4. కర్ణరంధ్రము. 5. పందితోఁక. 6. మొసలితోఁక. 7. శృంగి యనుగంధద్రవ్యము (వృ. వి.) 8. ఒకానొక యజ్ఞము. 10. ఒకానొకసామము

ఋషభి సం వి. ఈ. స్త్రీ. 1. మీసములు మొదలగు పురుషలక్షణములుగల స్త్రీ. 2. విధవ. 3. దూలగొండి (వృ. వి.).

ఋషభుఁడు సం. వి. అ. పుం. 1. ఒకముని. 2. విష్ణుని యవతారభేదము. విశే. అ. పుం. శ్రేష్ఠుఁడు. (ఉదా: పురుషర్షభుఁడు, వానరర్షభము, మొ.)

శ్లో. ...స మే ఋషీణామృషభః ప్రసీదతామ్.
సం. భాగ. 2. 4 22.

ఋషి సం. వి. ఇ. పుం – జ్ఞానముచే సంసార పారము పొందినవాఁడు – వసిష్ఠాది. 1. (సప్తర్షులు-మరీచి, అత్రి, అంగిరుఁడు, పులస్త్యుఁడు, పులహుఁడు, క్రతువు, వసిష్ఠుఁడు. మఱియొక మన్వంతరమున - కశ్యపుఁడు, అత్రి, భరద్వాజుఁడు, విశ్వామిత్రుఁడు, గౌతముఁడు, జమదగ్ని, వసిష్ఠుఁడు. వీరు దేవర్షులు, రాజర్షులు-బ్రహ్మర్షులు - అని మూఁడు తెగలు. మఱియొక క్రమమున-మహర్షి, పరమర్షి, శ్రుతర్షి, కాండర్షి అని నాలుగు తెగలు) 2. శాస్త్రకారుఁడగు ఆచార్యుఁడు. 3. మంత్రద్రష్ట,

మంత్రములు కనిపట్టినవాఁడు. 4. వేదము. 5. కిరణము. 6. చక్షురాది జ్ఞానేంద్రియము (కే. ని.)

ఋషిజాంగలము సం. వి. అ. పుం. ఋక్షగంధ, బొద్దికూర (వృ. వి.)

ఋషిజాంగలికి సం. వి. ఈ. స్త్రీ.— ఋషిజాంగలము.

ఋషితర్పణము సం. వి. అ. న. ఋషులను గూర్చి చేయు జలతర్పణము.

ఋషిపంచమి సం. వి. ఈ. స్త్రీ. భాద్రపద శుక్ల పంచమి. (ఇందు సప్తర్షుల నుద్దేశించి వ్రత మాచరింతురు.)

ఋషిప్రోక్త సం. వి. ఆ. స్త్రీ. మాషపర్ణి, కారు మినుము (వృ. వి.)

ఋషియజ్ఞము సం. వి. అ పుం. వేదాధ్యయన రూపమగు బ్రహ్మయజ్ఞము.

ఋష్టి సం. వి. ఇ. పుం. స్త్రీ. 1 రెండు ప్రక్కల వాదరగల కత్తి; కత్తి. 2. ఆయుధము

ఋష్య సం — ఋష్య.

ఋష్యకము సం — ఋష్యము.

ఋష్యగంధ సం. వి. ఆ. స్త్రీ — ఋక్షగంధ.

ఋష్యగత సం — ఋష్యప్రోక్త.

ఋష్యజిహ్వము సం. వి. అ. న. మహాకుష్ఠరోగ భేదము.

ఋష్యప్రోక్త సం. వి. ఆ స్త్రీ. 1. శతావరి, పిల్లపీచర (వృ. వి.). 2. అతిబల, ముత్తవపులగము (వృ. వి). 3. శూకశింబి, దూలగొండి (వృ.వి.). 4. మాషపర్ణి, కారు మినుము (వృ. వి.).

ఋష్యము సం — ఋష్యము.

ఋష్యమూకము సం. వి. అ. పుం. పంపాసరస్సునకు దగ్గఱనున్న పర్వతము.

ఋష్యశృంగుఁడు సం. వి. అ. పుం — ఋష్యమృగము కొమ్మువంటి కొమ్ము గలవాఁడు – ఒక ముని. (విభాండకునికి ఋష్యమృగియందుఁ బుట్టిన కొడుకు. ఇతనికి నెత్తిమీఁద నొక కొమ్ము గలదు. ఇతని భార్య శాంత. ఇతఁడు దశరథుని చేత పుత్రకామేష్టి చేయించినవాఁడు.)

ౠ

ౠ సం. ఒక అక్షరము.

ఌ

ఌ సం. ఒక అక్షరము.

ౡ

ౡ సం. ఒక అక్షరము. (కొందఱమతమున.)

ఎ

ఎ^{1} ఒకానొక యక్షరము.

ఎ^{2} — ఏ^{1} అవ్య. 1. అవధారణార్థకము.

గీ. వెంటనె తపోగ్ని ఘోరమై వెడలుటయును. దశా. 4. 78.

సీ. అఘటనప్రఘటనోద్యముఁడవౌటకు ఱాలు నీటిపైఁ దేలించు నేర్పె సాక్షి. ఉ. రా. 1. 151.

2. నిర్దేశమును (చూపుటను) బలపఱుచును.

చ. హరుఁ డదె చిక్కె నింక నసురాధిపుచేఁ దెగు నంచుఁ బొంగి భీకరముగ దైత్యులార్వఁగ...భార. అర. 5. 260.

చ. ఇదె యొక పిన్నవాఁ డడరి యెక్కుడు మూఁకల క్రందు ద్రోలెడుఁ. భార. ద్రో. 2. 11.

సీ. అల్లదె శింశుమారాకారహరిమూర్తి వీఁడె భాస్వంతుఁడు వాఁడె ధ్రువుఁడు వీరె సప్తర్షులు వారె యశ్విన్యాదు లిరువాడదేవేరు లిందుభార్య. గీ. అల్లవాఁడె సుధాకరుం డవె గ్రహంబు, లిల్వలాఖ్యంబు లగుచుక్క లివె కెలఁకుల, ననుచు మాతలి చూపంగ...హరి. 7. 11[illegible]

3. అల్పత్వమును (తక్కువను) తెలుపును.

ఉ. పూని ముకుందునాజ్ఞఁ గనుబొమ్మనె కాంచి....ఆము. 1. 4.

4. ఆధిక్యమును (ఎక్కువను) తెలుపును.

ఉదా: అతనిని శేషుఁడె వర్ణింపలేనపుడు ఇతరులు చాలరని చెప్పనేల ?

5. తనంతటఁ దాను (అన్యప్రేరణములేక) అను

భావము తెలుపును.

ఉదా: నేను పిలువలేదు వాఁడె వచ్చెను

ఎ³ అవ్య. 1. ప్రశ్నార్థకము (ఇది సందర్భానుసారముగా అభీష్టపరిహాసాదులనుగూడఁ దెలుపును)

క. [illegible]ననుత యాత్రమానిని నన్నును మఱి నీ భ్రాతృవరులను జూచితె నీవనవుడుఁ జూచితి నన్నిటి, ననఘా వృకమున నున్న యవ్విపాగముతోడన్. భారం. ఆది 5. 250.

క. అతిగర్వమున్నత మగు నతనిశిరము వాని వారలందఱు బాష్పోద్గతితోఁ జూడంగ నమరు, ఉతి డొల్లెనె విజయు నీదు శితభల్లమునన్. భార. కర్ణ. 3. 67. (ఇట అభీష్టమును దెలుపును.)

క. వీ రెవ్వరయ్య ద్రుపదమహారాజుల యిట్లు [illegible]యి పట్టువడఁగ, వీరికి వలసెనె యహహా మహారాజ్యమదాంధకా మది వానెనొకో. భా. ఆది 6. 87. (ఇట పరిహాసమును దెలుపును)

క. ...నేఁ, బ్రాంటభూసురకన్యక, నీ కట్టిన మైలపట్టు నేర్చెనె యనినన్ భా. ఆది. 3. 136.

(ఇట కాకువార్థమును - ప్రశ్నించిన విషయము యొక్క వ్యతిరేక నిశ్చయమును - తెలుపును.)

2. ప్రార్థనార్థకములగు మధ్యమ 'ము, డు'ల కనుప్రయుక్తమగును.

రగడ రావె తేనియ కంచు... పారి. 4. 16.
(రమ్ము + ఎ = రావె.)

గీ. తాఁచి పోఁ జూడఁ దన రాజసీచయంబు, నెల్ల జేరిన డిగ్గి వారేఁగుదేరఁ, బోయె నదె వాఁడు రారె రారే యనుచుఁ, బాటి వారు దానును బట్టికొనుడు. ఆము. 6. 23.
(రండు + ఎ = రారె. ఇట్లే వ్యతిరేక ప్రార్థనమునందును. 'రాకుము + ఎ = రాకువె. రాకుఁడు + ఎ = రాకురె.)

3. స్త్రీత్వమును (ఆఁడు దగుటను) తెలుపును.

శా. రావే సుందరి యేమె బోటివినవే... భాగ. 10. పూ. 772.

సీ. ...మాటలు బేలములేలె మంజువాణి. చంద్రా. 6. 185.

గీ. ఓమె యేమె యిదే మేమె లేమ యేమె, మేఘపుష్పంబు దేవఁచు మేలమాడ. నైష. 6. 114.

ఎ⁴ న సమాసపూర్వపదముగా నున్న యత్కిమర్థకమగు 'ఏ' అనుదానికి కొన్నిచోట్ల వచ్చెడి యాదేశము.

ఉదా: ఎక్కాలము, ఎక్కడ, మొ.

ఉ. ఎన్నినుఁ గూర్చునన్న విమ మే మును దాల్చిన మూల్య మిచ్చునప్పిన్నది రంగమందదయిన పెండిలి చెప్పుము... ఆము. 1. 14.

ఎ⁵ అవ. 'ఎ' అను స్త్రీవాచకతద్ధిత ప్రత్యయము పరమగునపుడు కొన్నిశబ్దముల చివర వచ్చెడి యాదేశము

ఉదా: మాలెత, చెంచెత, గుబ్బెత, మొ.

ఎంగిలి విశ. (క. ఎంజలు. త. ఎచ్చిల్.) 1. ఉచ్ఛిష్టము, తినఁగా మిగిలినది; నోటికి తగిలి అపవిత్రమైనది.

(కేసరవృత్తము) ఉ...ఎంగిలికల్లు సల్లినన్, మన్ననఁ దప్పి పూచె...కు. సం. 9. 821.

2. అనుభవింపఁబడినది.

క. ఈమగువ దేవకామిని, గామి యెఱింగించెఁ గన్నుఁగవ యిదెయుద్యత్కామచరితమున నెంగిలి, గామి యెఱింగింపఁ బెక్కు గల వూహింపన్. దశకు. 8. 8.

వి. 1. తినఁగా మిగిలిన పదార్థము.

క. ఎంగిలులు గుడిచి క్రొవ్వునఁ, బొంగిన మెయితోడ గర్వమునఁ దిరుగుచు కాకు గలదె యందు నెదురు విహంగమపతి నైన గెలుతు నని మును దలఁతున్. భార. కర్ణ. 2. 76.

సీ. ఎత్తె నేటి కాపోశనం బెంగిలికిని. రామలిం. 60.

క. అంగనసంగతి యగురులు, యొంగిలి మధుమాంససేవ యేఁటిఁ బలుకులన్, శంగము పఱుచుట తములము, శృంగారము వడువునకు నిషిద్ధములు మహిన్. విజ్ఞా. ఆచా 65.

2. భుక్తశేషము తినుటవలనఁగాని స్పృశించుటవలనఁ గాని కలుగు దోషము.

సీ. అమృతసిక్తుఁడవైతి వఖలేశ గోవుల కెంగిలి లేదిందుఁ జెట్టు లమృత, మొసఁగు పట్టుల గోవు లొసఁగు దుగ్ధంబులఁ దద్వత్సపీతదుగ్ధంబు శుచియ. భార. అను. 3. 24.

ఎంగిలిచేతఁ గాకి వేయఁ జాలవు — ఎంగిలిచేతితోఁ గాకిని (కొట్టినయెడల ఒక మెతుకైన ను పోవునని) కొట్టవు (అతిలోభి వని భావము.)

గీ. పాతకుఁడ కాన యొంగిలిచేతఁ గాక, వేయఁ జాలవు....వరాహ. 2. 146.

ఎంగిలిమంగలము — ఎంగిలియైన మంగలము వంటిది, అపవిత్రము

మ. కులదైవం బని యల్కఁ బూసి గుడి ముగ్గు లొప్పెట్ట కై సేయ లో,పలి కెంగిలిమంగలంబులగు దొప్పల్ రాఁ గతం బేమి... కాళ. 3. 96.

జ: ఎంగిలించు.

ఎంగిలించు స. క్రి. (√ఎంగిలి) ఎంగిలిచేయు, ఉచ్ఛిష్టము కావించు.

సీ. మొన లావులించి వాసన సల్ల బసిగొని లేఁదేఁటిగము లెంగిలింపకుండ. గీ. మున్ను గొనివచ్చి గణికాసమూహితోడ, గిరిజ పూజించెఁ బసిఁడితామరల నందు. కు. సం. 8. 851. ('ఎంగులించు' వ్రాఁతప్రతి. 'ఏఁగులించు' ముద్రి.)

ఎంగెన వి. ఒకజాతి అడవిచెట్టు.

ఎంచు — ఎన్ను. స. క్రి. 1. గణించు, లెక్కించు.

ఉదా: ఆకాయ లెన్ని యున్నవో ఎంచి చెప్పుము.

2. ఉన్న దున్నట్లు నిరూపించు

ఉ. ఎంచి నుతింప శక్యమె యహీశ్వరునంతటి వానికైన...శితశైలముఁ. హర. 5. 21.

3. పరకుసేయు, పాటించు.

ఉ. ...నిజకార్యము లెంతురె మిత్రతత్పరుల్. వసు. 4. 8.

4. ప్రశంసించు, మెచ్చు, పొగడు.

క. దాంతుఁడయి రఘువీరుఁ డు,దారకుతూహలముతోడఁ దండ్రి పనుప బృం,దారకు లెంచఁగ మునిబృం,దారకు క్రతురక్ష కరిగెఁ దమ్ముఁడు గొలువన్. ఉ. రా. 1. 81.

5. ఆక్షేపించు, నిరసించు.

సీ. ముద్దువెమ్మొగము తమ్ముల నెంచు చేచోద్య మిందుబింబముచంద మెనసియుండ. దశా. 2. 239.

క. పరసతికూటమిఁ గోరకు, పరధనముల కాస పడకు పరు నెంచకుమీ. సు. శ. 72.

6. భావించు.

సీ. ఒకవేళఁ దనయందు సకల ప్రపంచంబు కల్పితంబని యెంచి కాంచి నవ్వు. సీతారా. 2. 179.

7. సంకల్పించు.

సీ. పెల్లు నల్లిండ్లు నిల్పెదనన్న నదలించుఁ గొలువు గావింప నెంచినను గసరు విప్ర. 3. 15.

క. అని పలికి మౌని యచటను, ధనలాభము లేమి దెలిసి తహతహతోడన్, జన నెంచ నతని హృదయం, బనుపమమతి నెఱిఁగి యమ్మహారా జనియెన్. ఇందు. 1. 180.

8. స్మరించు.

మత్త. అంతఁ గంతునిపంత మెంతయు నంతకాంతకనంతవిక్రాంతిఁ బంక్వగ నొవ్వ కెట్టులు గాని యింగ్రనియం [illegible] సైరింతు నంచును సాహసం బొనరించి యే నిటు వచ్చితిన్, గొంత వెండియు నింద్రు నెంచుచుఁ గొంచితిన్ నిను డగ్గఱన్. కళా. 6. 258.

వ. అని గుగుఁ డానతిచ్చినఁ దదానందోద్రేకిఁ బొంగి వేగ వందన మొనరించి మాట జవదాఁటుట శిష్యలక్షణంబు గాదని మును సన్మునిప్రవరు లాడినవాక్యము తలంచి యెంతయున్, వినయ మొప్పఁ బ్రమ్రొక్కి తిరి వేమఱు నగ్గురు భక్తివైఖరిన్. ఇందు. 1. 171.

9. పరిశీలించు, విమర్శించు.

చ. నిను నెదిరింపఁ గోరుటలు నిక్కము సింహకిశోరకంబుతో, నని ఘటియింప నక్కహృదయంబున గోరుట లెంచి చూచినన్. చంద్రా. 6. 103.

10. ఊహించు

ఉ. ....ఎట్లయిన శ్రీతరుణీమణి వచ్చునట్లుగా, నొక్కయుపాయ మెంచవలె నూహ యొనర్చితి లక్ష్మరాకరున్. దశా. 2. 84.

11. ఆరోపించు.

శా. ...తల్లీ నిన్ను శోధింప కే,నేరం బెంచితి వంతఁ జెందకుము...ఉ. రా. 1. 193.

12. ఏఱు, ఎన్ను.

ఉ. అల్లద్విజుండు రాఁడు పడవాయెఁ గదా నిషధనాథనందనుం, డుల్ల మెఱుఁగ నన్విని యొనో విని యుద్వహనేచ్ఛ యాత్మలో, నుల్లసిలంగ నెంచెనో మఱొక్కతె నెవ్వతెనైన నెంచెనో, పల్లవపాణులారం యల భావజుబారిఁ బడంగ శక్యమే ఇందు. 5. 12.

13. అనుకొను, భ్రాంతిచే తలఁచు.

సీ. ఎండమావులు గాంచి మెండునీరని యెంచి క్రేళ్లుదాఁటుచుఁ బాఱులేళ్ళ సొరు ఇందు. 3. 94.

ఎండ వి. (√ఎండు) సూర్యప్రకాశము, ఆతపము.

ఎండకన్ను వానకన్నును నెఱుంగని—రాణివాసమునుండి బయటికి రాని.

ఆ. వచ్చి రెండకన్ను వానకన్నును నెఱుంగని పురంధ్రు లెల్ల...అక్కురువృద్ధుఁ జూడ. భార. ఆశ్ర. 1. 143.

ఇట్లే: ఎండకన్ను నీడకన్ను నెఱుంగని

గీ. క్రీడమై నెండకన్నును నీడకన్ను నెఱుఁగ కన్నలఁ దమ్ము హితుల సుతులఁ గూడి సుఖమున్న వారము కోర్కు లొదవ, సత్య సల్లాప యోహరిశ్చంద్ర భూప. హరిశ్చ. 1. 212.

ఎండగొట్టు — ఎండదెబ్బ.

సీ. త్రావ నీఁ ప్పడనివిస్త్రీదుస్త్రీపుఁ ద్రోన నెత్తు పైనమునాఁటి యెండగొట్టు, మదహస్తిఁ గని గత్తబెదరఁ చిల్లిఁగోనెఁ బడవైచి కదలు నప్పంటిగోడు. రా. వి. 2. 69.

ఎండదొర వి. (ఎండ+దొర.) ఎండఱేఁడు, సూర్యుఁడు.

గీ. విపులఘుంకర భీతి నవ్విపినసీమ, యండగొని యెండదొరఁ బోర కరయఁ బిలుచు, వీఁక ఘూకమహోత్కటుల్ వెలయుఁ జీమలైనఁ దూఱంగ రాని యక్కానన నధిప. శేష. 2. ఆ. (శ. ర.)

ఎండ పసుపు వి. నీరెండచే వస్తువులందు తాత్కాలికముగ నేర్పడు పసిమి.

ఆ. ఊఁత నీరు చెలఁదినేఁతమూటఁయిటి, దూది యొండపసుపు దొట్టియక్కరంబు ... ఆము. 6. 62.

ఎండమావులు వి. బ. (క. బిసిలుకుదురె — ఎండగుఱ్ఱము. — ఎండ+మావులు- ఎండలో గుఱ్ఱమువలె చలించుచుఁ గనఁబడుచాయలు) మట్టమధ్యాహ్నమున బయళ్లయందు నీటివలెఁ దోఁచెడు చాయలు, మృగతృష్ణ.

సీ. ఎండమావులు గాంచి మెండునీరని యెంచి క్రేళ్లుదాఁటుచుఁ బాఱులేళ్ళ సొరు. ఇందు. 3. 94.

సీ. నేలయు నింగియుఁ దాలముల్ వాయింప నెండమావులఁ బట్ట బండతలయు, మోఁకాలు ముడివెట్ట....కు సం 8. 185.

గీ. తెలుపులుగఁ దోఁచె నెండమావులబయిళ్లు. ఆము. 2. 46.

ఎండఱేఁడు వి (ఎండ+ఱేఁడు) సూర్యుఁడు.

ఆ. ఎండఱేఁడు గ్రుంకుకొండ నడఁగె ద్వా. 1. 263.

ఎండు అ. క్రి. నిర్ద్రవమగు; నీరసమగు, నిస్సారమగు.

ఉ. ఎండెఁ గొలంకు లెల్లను....కాశ. 1. 128.

గీ. అలఁతఁ గుత్తుక యెండఁగా నవ్విభుండు, గరణఁ బ్రత్యక్షమై నన్నుఁ గావఁడయ్యె. జై. భా. 7. 210.

ఉదా: బట్ట యెండినది. ఆపిల్ల తిండి లేక యెండిపోయినది.

ఎండఁగట్టు—ఆఱఁగట్టు.

ఉదా: చేను ఎండఁగట్టెను. తిండి పెట్టక పిల్లను ఎండఁగట్టెను.

ఎండఁబాఱు—ఎండిపోవుటకు సిద్ధమగు.

సీ. పైపరామరిక చొప్పడమిఁ బక్వము దప్పి పండఁబాఱినపోల మెండఁబాఱె. మనుచ. 8 129.

ఎండఁబెట్టు—ఎండుటకై యెండలో నుంచు.

ఉదా: వరుగులు ఎండఁబెట్టుము.

ఎండఁబోయు—ఎండుటకై పోయు

ఉదా: ధాన్య మెండఁబోసినారు.

జ: ఎండ, ఎండదొర, ఎండమావులు, ఎండఱేఁడు, ఎండుగులు, ఎండుతెవులు, ఎండుపుఁదట.

ఎండుగు (పు) లు వి. బ. (√ ఎండు) ఎండఁబోసిన ధాన్యము.

చ. కలనుపుచెందుగుల్ ద్రవిడ కన్యలు ముంగిటఁ గాచియుండి...ఆము. 1. 75.

క. ముంగిళ్ల నెండువులు గా,వంగఁ బడవు గలుగు పట్టునఁ గాపు ఘనం, బెంగిలిమెతుకులు చల్లుట, యుం గలుగదు మున్ను వోలె నుర్వింఁ దలుచుగఁ. కేయూర. 3. 84.

ఎండుతెవులు వి. (√ ఎండు) దేహము శుష్కించెడు వ్యాధి విశేషము. (శ. ర.)

ఎండుపుఁదట్టు (√ఎండు) వి. ఏదేని యెండఁ బెట్టుటకు వెదురు బద్దలు లోనగువానితో అల్లినతట్ట. దాఁగర. (బ్రౌ. చి. ని.)

ఎంద్ర వి. గ్రుడ్డికామ చి. ఛత్త్ర, తృణ విశేషము వృక్షవిశేషము.

చ. వెనుతురు ప్రోల్లబూదియును వీడలి పిచ్చుకబియ్య మెంద్రయున్.

గీ. ... అంట్రింత సాలువయుప్పుగడ్డి, ఎంద్ర ముల్లూచి మొదయము బైటితుఁగ, మొదలుగాఁ బూరిందవళింప. ప్రబంధ. 200,201.

సీ. ...కామంచి కావంచి యనఁ దగుఁ గత్త్రిణంబు, నెంద్ర యంచన ఛత్త్రి నెగడును ....అం. భా. 2. 76.

ఎంద్రకాయ – ఎంద్రి (శ. ఎంద్రకాయ.) కర్కటకము, పీత.

సీ. ...గోఁదురుకప్ప కప్ప కత్తరి యెంద్రకాయ జలగ. హంస. 4. 186.

ఎంద్రి – ఎంద్రకాయ, ఎంద్రిక వి. (శ. ఏడి) (కర్కటకము, ఎంద్రకాయ, పీత).

సీ. ఎంద్రికా లిటికిన నెగసి యెక్కించుక తొలఁగి శిత్రతోటి దూఁటి తినును. గీ. తసరు బక పంక్తులకు...ఆము. 2. 58.

(కర్కటకరాశి)

గీ. వవతతి వరాహవాహారివాయుభుగ్వి.రోధి వారణవర్షాభు లాధిఁ దొలఁగె, నెంద్రి రవి చేర...ఆము 4. 77.

ఎంద్రిక – ఎంద్రి.

గీ. ఎంద్రి యన నెంద్రిక యనంగ నెంద్రకాయ, యనఁగఁ గర్కటకాభిధ యలరుచుండు. ఆం. భా. 1. 160.

ఎంద్రు వి. కాయధాన్యము.

వ. ...పెసలు మిన్ము అన్ము లోపైన ఎఙ్డ్రు కు పుట్టి 1. ట్టికి చి 6 ద. శా. 4. 1581. (ప్రయోగాంతరము లేదు).

ఎంత న. (సం. యావత్. కియత్. (పా. జెత్తుల, కెత్తులు. క. ఎనితు, ఎనిత్తు. త. ఎత్తనై – చూ అంత.) ఔ. అనా. 1. ఏపాటిది, ఏకొలఁదిది (ఈ యర్థమున 'లు' వర్ణాంత రూపమును ఆమ్రేడిత రూపమును గూడఁ గలవు.)

సీ వెలఁది యీనీదండ వెలయెంత ... ఆము 2. 19.

ఉ. ...ఎంతటి విస్మయము ... పాఱి. 1. 10.

చ. ...మునిచోదితవ్రతంబుల మహానీయదానములఁ బుణ్యచరిత్రములన్ మహోత్సవములెం, తలు రమణీయ విశ్రుత పదంబుల కేఁగుచు నంతకంతకు నుజ్జ్వల మగుసద్గతిం బడయు ...భార. ద్రో. 2. 538.

గీ. సర్వపార్థివులును జరాసంధుఁగూడి, యెతలెంతలు సేసిరి యెఱుఁగ రెల్ల. హరి. ఉ. 2.97. (ఎంతలెంతలు–ఎంతేసిపనులు)

(ఇది సందర్భమునుబట్టి అల్పత్వమును అధికత్వమును సూచించును.)

సీ. ఏనుఁగులావెంత యీ మూవటి డెంత తిమిరంబులబల మెంత దీప మెంత. గీ. ఎవ్వరికి దొడ్డకొంచెంబు లెంచరాదు నీతి. సీ. 56.

గీ. తప్పకుండ మీ యుద్ధబ తారతమ్య. మెంతవారును దెలియంగ నెంతవారు. కాశీ. 1 104.

2. ఎంతకాలము.

క. ఎంతకుఁగృతకార్యుండగు, నంతకుఁడీ రంతకును భయంబందక నిశ్చింతమున నుండుఁడు...భార. ఆది. 7. 236.

మ. త్రిదివం బెంతటిదాఁక నేలు నెలమిన్ దేవేంద్రుఁడందాఁక సమ్మదమొప్పారఁ దదీయ మిత్త్రిపదవిన్ ధన్యుండవై యుండు... హరి. ఉ. 5. 248.

మ. ...సంతత భేదంబునఁ గూర్కు పట్టక మదిన్ ధ్యానించు వేదయ్య కాయతమై

యెంతట వేగదాఁసు భిమల్లా...మల్లభూ. శృం. 101.

ఉ. ...వట్టిగొడ్డు తా,కట్టినఁ డెంతయున్న... కళా. 4. 74.

౮. సందర్భమునుబట్టి ప్రదేశాగ్రములనుదెలుపును.

ఉదా: ఆ చెట్టు మన కెంతలో నున్నది. (ఎంతలో — ఎంత దూరములో)
ఆయిల్లెంతకు వచ్చును. (ఎంతకు — ఎంత వెలకు)

సా: ఈయూరికి ఆయూరెంతో ఆయూరికి యీయూరును అంతే. (ఎంతో - ఎంత దూరమో)

ఎంతకుఁ దెచ్చెను-ఎట్టి స్థితికిఁ దీసికొని వచ్చెను.

ఉ. ఎంతకుఁదెచ్చెనే సఖి సితేక్షణ చయ్యములు... ఆము. 5. 77.

ఎంతకులేఁడు — ఎంతకుఁగాఁడు, అన్నిటికి తగినవాఁడు

ఉ. ఎంతకులేఁడు నారదమునీంద్రుఁడు శౌరి వినంగ రుక్మిణీకాంత వినంగ నేను వినఁగాఁ బలికెం బతి కూర్చుదాన నాయటివారు లేరని యహంకృతి నెప్పుడు విఱ్ఱవీఁగుచున్, వంతుకువచ్చుసత్యగర్వం బిఁకఁ జెల్ల దటంచు మానినీ. పారి. 1. 80.

ఎంతకులేదు — ఎంతకైనను గలదు, అన్నిటికిని జాలును.

ఉ. కోరెం జళుక్యనాథుకడకుం జనునింతికి రత్నకాంచనాం,కారము లైనభూషణనికాయము లందఁదడవంగనేల యీ,నూరెలఁ గ్రాలునంగముల సోయగ మెంతకులేదు చూడుఁడా, మారుని పూవుఁదూపులకు మాఱటరూపమవంగ నొప్పెడున్. కావ్యా. 2. 27

ఎంతకెంత-పోల్చిచూచిన నెంతతారతమ్యమున్నది.

సీ. పడుతేవఁ మేన నెనయునే నెక్కడ నీదృగ్విధాండంబు లెరకైన. గీ. సంఖ్య నేయంగ రానివి సంతతంబు, వోలిఁ బరమాణువుల భంగి నొడలి రోమ, వివరముల యందు వర్తించు విపులభాతి, నెనయు చున్న నీ వెక్కడ నెంతకెంత. భాగ. 10. పూ. 567.

చూ: ఎంతదనుక, ఎంతదాఁక, ఎంతయు, ఎంతేని, ఎంతో, ఎందనుక ఎందఱు, ఎందాఁక.

ఎంతదనుక — ఎంతదాఁక, ఎందనుక, ఎందాఁక. అవ్య. ద్రు (√ఎంత) ఎంతవఱకు, ఎంత పర్యంతము.

ఎంతదాఁక — ఎంతదనుక (√ఎంత.)

గీ. ఇలయు గిరులును శరధులు నెంతదాఁకఁ, గలుగు నంతకాలంబును వెలయుచుండు. శకునికీర్తియు... భార. శాం. 6. 241.

ఎంతయు విశ. ద్రు. (√ఎంత) అధికము, మిక్కిలి.

గీ. సుతులవిద్యాప్రవీణతఁ జూచువేడ్క, నెంతయును సంతసంబునఁ గుంతిదేవి, రాజసన్నిధి గాంధారరాజపుత్రి, కెలన నుండె... భార. ఆది 6. 6.

[illegible] ఎలమియు నచ్చెరువును సరి, నెనసి పొదలు మానసమున నెంతయుఁ బ్రొద్దెఁ,గలలోనఁ, గన్న చందము, దలఁచుచు నుండితిని భక్తితాత్పర్యమునఁ. భార. విరా. 1. 25.

క్రి. విశ. ద్రు. మిగుల, అత్యంతముగా.

సీ. ...తత్త్వమున, కెంతయు వెఱచి... భాగ. ఆది 4. 6.

క. ...మాతృవియోగం, బెప్పుడువాటిల్లెనపుడ యెంతయుఁదూలున్. భార. శాం. 6.277, 6. 203.

ఎంతేని విశ. (ఎంత+ఏని చూ. ఏని.) అధికము. మిక్కిలి.

ఉ. ...ఎంతేరుషద్రొబ్బ నంతలునునింతలునై పడు... ఆము. 4. 107.

గీ. అన్ని యున్నియు నవరాక చెన్నుమిగిలి, తెగలుగాఁ గొల్వవచ్చి యెంతేని వేడ్కఁ, మానితములయ్యె నారాచ తేని కెదుట, నంతకంతకుఁ గనుదోయి కబ్బురముగ. రంగా. 1. 156.

క్రి. విశ. అత్యంతము, అధికముగా.

శా. ఆసిస్థానిధి గేహసీమ నడురే యాలించినన్ ప్రేమోయు నెంతే నాగేంద్ర శయానుపుణ్యకథలున్ దివ్యప్రబంధానుసంధావధ్యానము. ఆము. 1. 84.

ఎంతో విశే. (ఎంత+ఓ) ఎంతేని, అధికము, మిక్కిలి.

ఉ. అతఁడు ముఖ్యజాతిఁ గనినంతన పాయుచు నెండ గాలి నెంతో తడపున్ బ్రసాదవిని యోగము వార్చి...ఆము. 6. 9.

ఉ. ...మునీంద్రుఁ డెంతో ముదమొప్పఁ బల్కె, దయతోఁ దననిస్పృహాభావ మేర్పడన్. ఇందు. 1. 176.

క్రి. విశే. అధికముగా.

ఉదా: నీమాటకు వాఁ డెంతో నొచ్చుకొన్నాఁడు.

ఎందనుక — ఎంతదనుక. (√ఎంత)

ఎందఱు స. బ (√ఎంత. ఎంత శబ్దమునకు మహన్మహత్వార్థకరూపము.) ఎంతమంది.

ఉ. ఎందఱపొందుగూడి...చంద్రరే. [illegible]

ఎందఱేని (ఎందఱు+ఏని) — పెక్కురు, అనేకులు.

గీ. ఎత్తె మున్నన్నగుఱ్ఱల నెందఱేని; పాండు. 4. 167.

చ. ..వత్తు రెందఱే, వదలకయాతనింట శనివారిమునం బరదేశి వైష్ణవుల్. ఆము 1. 88.

ఎందఱో — పెక్కండ్రు, అనేకులు.

ఉదా: ఎందఱో మహానుభావులున్నారు.

ఎందలి విశే. (√ఎందు-చూ. ఎందుల, అందలి) ఎక్కడనున్న.

ఎందాఁక — ఎంతదనుక. (√ఎంత.)

గీ. ధరణిఁ బొగడిత యెందాఁకఁ బరఁగునంత, కాలమును బుణ్యలోకంబు గల్గు నండ్రు. భార. ఉద్యో. 2. 66.

గీ. ధరణి యెందాఁక నుండు సుస్థిరత నీదు, కీర్తి యందాఁక నక్షయస్ఫూర్తిఁ దాల్చి, నడవఁగలయది...భార. శాం. 2. 148.

ఎందు అవ్య. ప్ర. (చూ. అందు.¹) ఇది సందర్భమునుబట్టి దేశము విషయము మొదలగు వానిని దెలుపును.

1. దేనియందు.

ఉ. ఎందును నిట్టిరూపు నరు లెవ్వరుఁ గాంచిరె నాక కాదు సంక్రందన మూర్తిం దగిలి కన్గొనఁజాలదె... భా. విరా. 2. 29. (ఎందు — ఏచోటనైనను.)

ఆ. ఎల్లదాని నేన యెఱుఁగుదు నెందు వాఁడు ఘల్గ్రదానయోగ్యుఁ డయ్యెఁ జెపుమ భా. సభా. 2. 41. (ఎందు - ఏవిషయమందు)

2. దీనికి కొన్ని విభక్తులు చేరుటయుఁ గలదు.

ఎందుండి — ఎచటినుండి.

క. ఎందుండి వచ్చితిందుల, కెం దుండఁగ నీకు నిష్ట మెఱిఁగింపుము... భార. ఆది. 5. 213.

ఎందుకు — దేనికి.

ఉ. బి బఫలోష్ఠికన్యలను బేడసమీ లిరుదిక్కులన్ సమానంబుగఁ బఱ్వచున్నశ్రుతినామ సరోయగశోభ లిట్టు నట్టుం బిరువీఁకు సేయుఁగఁ గదుర దమి నెందుకుఁ గాక రెంటమ, ధ్యంబునఁ జాఱెడిం ఒరువు లాగయఁ జూపల మట్ట దేకదా. ప్రభా. 2. 71.

ఎంద లోసిరి. ద్రో. [illegible]

సీ. సర్వపార్థివశ్రేష్ఠ మ సహస్రాశ్వమేధములు తత్తెంపులె విప్రులకు నన్న జలదాన మొసఁగుట యెందులోనిది యింక హేమశాంస్య, రత్నభూషాంబర గ్రామగజాశ్వాదు లొసఁగుదు...వరాహ. 12. 59.

ఎందును — 1. అన్నిటియందు.

ఆ. ...అమర, భావమున సుఖంబు జీవింతు రెదీని నేలఁగనినవాఁడ యెందుఁ బెద్ద. భార. ఆది. 4. 158.

2. సర్వత్ర, అంతట.

ఉ. ఇమ్మహితేతిహాసమున నెందును నబ్బుఁ జాస్వయప్రసంగమ్మునఁ బూర్వభూపతులకర్మవిశేషములున్ గుణప్రకారమ్ములు దేవదైత్యమునిరాక్షసయక్షఖగాది పుణ్యవృత్తమ్ములు ధర్మనిశ్చయవిధమ్ములు పెక్కెఱిఁగించి రిపుగణ. హరి. పూ. 1. 45

ఎందునేని — ఎచ్చటికైనను.

చ. ధరణిపుఁ డెందునేఁ దగదుకాఁ జననూఱట కొక్కనిం దగుం, దొర నొనరించి పంప... ఆము. 4. 255.

ఎందేనినుండి — ఎక్కడనుండియో.

వ. శక్తిష్ఠల జ్జావనతవదన యయి యిట్లను నెందే నినుండి యొక్క మహాముని నిఖిలవేదవేదాంగపారగుండు వచ్చి ఋతుమతినై యున్న నన్నుం జూచి నాకుం బుత్త్రోత్పత్తిం బ్రసాదించి... భార. ఆది. 3. 151.

ఎందేనియు–ఎక్కడకో.

వ. ...మీకు మేలయ్యెడుం బోయి వచ్చెదనని నాండు నెందేనియుం జనియె... కాశీ. 1. 106

జ: ఎందలి, ఎందుల.

ఎందుల - ఎందు. ప్ర. అవ్య. 1. దేనియందు; దేని వలనను

క. విను బ్రహ్మానందము తెలిసినవాం డెందుల నభయముం జెందం డనంగా, వినవే శ్రుతివాక్యంబుం, గనఘా తత్ప్రీతిం జెంద సర్వము కాదే. దశా. 1. 221.

2. (–ఎందలి) ఎక్కడనున్న.

ఉ. ఎందులదాన వేకతమయియ్యమునానది నోడ నిల్చుచున్, సుందరి నీకునుర్వి యిటుసూడంగం దా నుచితంబె నావుడున్. భార. ఆది. 4. 172.

సీ. ఎందులపాకు భోగీంద్రబృందమునకు భాసురకేళినివాసమయ్యె. దశకు. 2. 3.

ఎందులకున్ – 1. ఏ చోటికి.

క. ఎందుండి వచ్చితిందుల, నెందుల కేంగెదు మహామునీశ్వర... భార. ఆది. 4. 231.

క. ...నన్నుం బొడగని దివిం దా, నెందుల కేంగుచునో గిరినందన దరి వచ్చి కరుణ నాకిట్లనియెన్. మనుచ. 6. 55.

2. దేనికి.

మ. ...ఇందు నెందులకే మోదుమటంచు పాదులలయన్. ఆము. 2. 29.

ఎంపలి – వెంపలి (క. ఎమ్పలి)

ఉ. ఏనుంగు చిక్కనేని మఱి యెంపలి చెట్టునం గట్టవచ్చునే. ద్వా. 11. 27.

ఎంబెరు వి. ('ఎంబెరుమానారు' యొక్క సంక్షిప్త రూపము.) రామానుజుండు.

ఎంబెరుమతము – రామానుజమతము.

ఆ. ఎంబెరుమతవాండు నెసంగ మాంసము దిని, మాలువేగు పెట్టి మధువు ద్రావి. వేమన 3. 184.

ఎండు ప్ర. పరిమాణమును దెలుపును. ('ఎండు' ప్రత్యయాంతపదములు అసమాసమందు ఔపవిభక్తికములు.)

గీ. అతండు పుడిసెండు నీరైన యప్పు డతనిం, దెలచి... భార. అశ్వ. 1. 84.

చ. పిడికెండు కానుంగోప్పుం గని... ఆము. 1. 8.

మ. బోదమై నాథులుం దారుం గాంపురము లింపు శ్రీలగాం జేయుచున్, గడెపెండేసి కొమాళ్లం గూంతులం దగన్ గన్నట్టి యిల్లాండ్రకున్, మది లజ్జాదులు లేవె నీకు బళి... కళా. 7. 119.

ద్వి. జేనెంట నొక్క శివమూర్తి గలడు... మూరెంట నొక్క మునిపల్లె గలదు... బారెంట నొక్క పర్వతం బలరి.... పండితా. పర్వ. 384 పు.

చ. కరలక క్రమ్మఱింప నడుగెంటనె నిల్చి నొకింత నూకినన్. పాండు. 1. 114.

సీ. ఇవి గాలి కనిన మూకవరాహదనుజేంద్రునైన జుట్టెంటిలో నాంగజాలు మనుచ. 4. 81.

జేనెంటజేనెంటన్ – జేనెండు జేనెండు దూరమందు. కాశీ. 3. 108.

ఎక న. (సం. ఏకః. క. ఎక్క, యక్క. హిం ఏక్.) ఏకార్థకము. (వృత్తియందే దీనికి ప్రయోగము. చూ. ఎకకంటి రథము, మొ.)

జ: ఎకకంటి రథము. ఎకతాళము, ఎకతాళి, ఎకరంగి, ఎకవాయిచెప్పులు

ఎకందొట్టు - ఎగందొట్టు. (అతిశయించు)

మహాప్రసద్ధర...నిట్టూ, ర్పెకందొట్టం డసిన్ ... ఆము. 5. 3.

ఎకకంటిరథము వి. వి. (ఎక+కన్ను+రథము) ఏకచక్రరథము, సూర్యునిరథము.

కవిరాజ...ఎకకంటి రథంబు వెసన్ బఱచెన్. కళా. 2. 62.

ఎకతాళము వి. వి. (√ఎక–సం. ఏకతాళః, క. ఎక్కతాళ) (సంగీ) ఒకానొకతాళము.

మ. ఎకతాళంబున వీనిమద్దెలఁ బంచేకంబుగా.. శ్రీరం. మా. 4. 161.

ఎకతాళి వి. – ఎకతాళము

క. పదలక ధ్రువమును మఠమును విదితంబగు జంపెగిపుడ వినుమెకతాళిన్. బొదలెడిచంచత్పుటమును, మొదలగు నూటొక్క తాళములు విలసిల్లున్. ధనాభి. 2. 4[illegible].

ఎకరంగి వి. – ఏకరంగి (√ఎక.)

సీ. ఇంత పై కెక్కెవయొకరంగి పలుపలుపై కుంకుమ పుటంబుపటుపుదోయి రా.వి. 5. 86.

ఎకరా వి. ఏనుఁగును గట్టు మొగసాల; మొగసాల. మహాస్రగ్ధర. ఏకరాలన్ మందురవాసాహిణములఁ గలభద్రదేశసందోహవాహ ప్రకరంబుం గాంచు...మనుచ. 1. 40.

ఎకవాలుచెప్పులు వి. బ (√ఎక) ఒంటివాలు గల చెప్పులు.

(దొంగవానివర్ణనము) ద్వి. చేయమ్ము నెకవాలు చెప్పులు రాఁగి చాయలుదేలునచ్చపు నీలిదట్టి. ద్వి పంమ. 485 పొ. 18 పం.

ఎకసకియము – ఎకసక్కెము. (శ. ర.)

ఎకసకెము – ఎకసక్కెము.

(విషమము, ఎచ్చుతగ్గులు గలది)

సీ. జడలల్లి చొళ్లియ విడి యొకసకెముగా శాతేందు శకలంబు పదిలపఱచు కాశీ. 2. 146.

ఎకసక్కియము – ఎకసక్కెము.

గీ. అట్టిజగదండకే కాని యనఁగిపెనఁగి, యుండుదుడుకు నీవు మాటొంట్ల యొద్దఁజేరి, వనుచు నెకసక్కియములాడు వనజముఖులఁ గాంచి నవ్వుచు గోపికాకాంతుఁ డనియె. దశా. 8. 317.

ఎకసక్కెము – ఎకసకియము, ఎకసకెము, ఎకసక్కియము, ఎకసెకియము, ఎకసెకెము, ఎకసెక్కియము, ఎకసెక్కెము, ఎక్కసకియము, ఎక్కసకెము, ఎక్కసక్కియము, ఎక్కసక్కెము, ఎక్కసెకియము, ఎక్కసెకెము, ఎక్కసెక్కియము, ఎక్కసెక్కెము విణ. (క. ఎక్కసక్క, ఎక్కసక్కి, ఎక్కసెక్క. త. ఎక్కచ్చక్కమ్) 1. విషమము, ఎచ్చుతగ్గులు గలది. (చూ. ఎకసకెము.) 2. వికటము, అననుగుణము, పొసఁగనిది.

ఉ. చక్కనివారిలో మిగులఁ జక్కనివాఁడవు గాన నీకెనౌ, చక్కనివారిఁ జంద్రుని వసంతుని గూర్చికొంటి వందమౌఁ, జక్కెంచి వింటిరాజయొకసక్కెమదేమని కూర్చుకొంటి వమ్మక్క యరూపకం బయినయాయొల దెమ్మొగ నాలిబూతమున్. విజ. వి. 3. 45.

వి. 1. పరిహాసము; పరిహాసపుమాట.

ఉ. జంకులు తేఱిచూపు లెకసక్కెములున్ నెవంకబొమ్ముడులున్. భాగ. 10. ఉ. 265.

గీ. అర్ధచంద్రుని నెకసక్కె మాడునట్టి. యళికఫలకందిలకము లలరఁ దీర్చి. భాగ. 10. ఉ. 674 (ఎకసక్కెమాడు–ఇట ఔపమ్యద్యోతకము.)

2. అవమానము.

చ. నీ విఁక వచ్చుట పారిజాతపాసనఁ బ్రకటించి నాకు నెకసక్కెము సేయుట కాందెచెప్పుమా.

క. మానరహిత మయినబ్రదుకు మానిని కేలా. పారి 1. 1. 8. 1[illegible].

3. వంచన, మోసము.

ద్వి. అకట చేతికిఁ జిక్కినటుల మాటాడి, యొకసక్కెమొనర్చి యిచట నిల్వక యె, యిప్పు డొంగంజనియె నయ్యిందీవరాక్షి. విష్ణు. ఉ. 4 అ. (శ. ర.)

ఎకసర వి. మల్లవిద్యాసంబంధమగు షోడశోపవీతములలో నొకటి.

వ. అప్పీరుండు...ఎకసరం బైనఁ ...కరలాఘవంబులాదియౌ షోడశోపవీతంబులరీతుల నేర్చి. హంస. 1. [illegible]06.

ఎకసెకియము – ఎకసక్కెము. (శ. ర.)

ఎకసెకెము – ఎకసక్కెము. (శ. ర.)

ఎకసెక్కియము – ఎకసక్కెము. (శ. ర.)

ఎకసెక్కెము – ఎకసక్కెము.

(పరిహాసము, పరిహాసవచనము)

చ. బొమ తెగవైచి కన్గొనుచుఁ బొందుగఁ గన్గొని వేరు గ్రుచ్చి కొం, చెముగ హసించి యొక్కయొకసెక్కెమటాడి యయారె నీకు గంధము కడునందమౌ నని ముదంబునఁ జెక్కిలి

గీఁటి యిట్లు నెయ్య మెసఁగఁ బల్కరించె నలినాక్షుల నందఱ నన్నిభంగులన్. చమ. 1. 62.

ఎకాయెకి క్రి. విశే. ద్రు. (హిం. యకాయక్.) ఒక్కవాఱుగా.

చ. కదనమహామహి వెలుంగు గత్తులఁ గత్తులు
నీఁటు దీఁటియల్, గనియ నెకాయెకి బడి
చెకా చెకలై తునియంగ.. ర గా. 2. 198.

ఎకిమీఁడు వి. రాజు, ప్రభువు; శ్రేష్ఠుఁడు.

సీ. ...మణునిదొంతనము కేళిభవన బురుడలు
యెకిమీఁడు కన్నతండ్రి జాహ్నవి. 1. 6.

సీ జేజేలయెకిమీఁ జెక్కినగండపెండారంబు
పదమునఁ గడుమీఱు. దశా. 3. 188.

దీ. విటులకెకిమిని పీనిఁ గావించనేని, యుగ్మలి
నీకు దాసినై యుండుదాన. విప్ర. 2. 84.

ఎకిరింత-ఎక్కిరింత[1].

(వాహనము.)

సీ. రేవెలుఁగుల తాల్పుదేవేరి యగుదుర్గ కెకి
రింత యైమించు మేకముదక్క. రామా. 2. 58.

గీ. సంయమిక్రతుహుతపాశనము మఱఁగి,
యగ్నిభట్టారకుఁడు నిచ్చలచట నుండ, నతని
యెకిరింత యేడిక యనుదినంబు, గొండ
గొఱియల బెదరించుచుండు బలసి. శశి. 1. 158.

ఎక్కటి స. వి. (ఇది మహాదమహావిక్రముఁడును మహత్త్వర్థము నందుఁగూడ నుపయోగింపఁబడును. (సం ఏకః ప్రా. ఎక్కమ్, ఎక్కో. క. ఎక్కటి.) 1. ఒక్కఁడు; అసహాయుఁడు, పరాపేక్ష లేనివాఁడు.

క ...ఉర్వీరాజ్యం, బెక్కటి నేలొని భుజము,
దిక్కుల వెలిఁగింపు... భా. ఆది. 4. 220.

ఉ. దక్కెను రాజ్యమంచు నకటా యిటు నమ్ము
ని భాగమీక నీ, వెక్కటి మ్రింగఁ జూచెదది
యెట్లఱుగున్. భా. ఉద్యో. 2. [illegible]

సీ. ...హిడింబు, వెడఁ గల్లఁగొనిపోయి యెక్క
టి నంపిన దండితశత్రుఁడీతండ కాఁడె.
భార. ఆది. 6. 278.

ఉ. ఒక్కరుఁడైనఁ గేశవుహితోక్తికి మేకొనఁ
డయ్యె నర్జునుం, డెక్కటదాన చాలుఁ దము
నిందఱఁ దీవ్రశరాగ్నిఁ గాల్ప... భా.
ఉద్యో. 4. 54.

2. కేవలుఁడు, అద్వితీయుఁడు.

సీ. పరాక్రమములు లేక యెనయు నెక్కటికిని జాత
కర్మంబులు సంభవించె. భాగ. 10. పూ. 194.

గీ. కటికచీఁకటి వెలుఁగు నెక్కటి వెలుంగు.
ఉ. రా. 1. 80.

3. సహాయము లేనిది, దిక్కులేనిది.

ఉ. ఓనరనాథ యుద్ధగతి నొక్కనిశాచరుఁ డాన
నంబులీ, రేను ధరించినాఁడు నను నెక్కటిఁ
దోకొని పోవుచున్నవాఁడు... భా. రా. అర.
2. 108.

క. మించినపనులకు నేమము, లెంచంబని లేదు
సీత నెక్కటినటులన్, గొంచు న్వెడలంబడి
యే, తెంచితిగా చాల సుస్థితిన్ నిలు మిం
కన్. రామా. 7. 63.

ఉ. అక్కడ లక్ష్మణుండు నటు లాతురుఁడై చను
చుండి త్రోవలో, మ్రుక్కుచు సద్వినీతుఁ డ
సుసూతుని జూచి సుమంత చూచితే, యక్క
టి నిన్నిమిత్తము ధరాత్మజ కెంత యుపాధి
వచ్చెఁ దా నెక్కటినై తినఁ జు వెతనెక్కడఁ
బ్రాణము విడునో కదే. ఉ. రా 6. 321.

4. ప్రత్యేకమయినది, రెండవదానితోఁ గలియనిది.

క. ఎక్కటియిట్టివి దోషము, లొక్కొక్కమరి రెం
డు మూఁడునొదవి బెరయుఁ దా, నక్కఁడు
సన్నిపాతంబు... భార. అశ్వ. 1. 174.

సీ. పికభాషలకు విపంచికల మ్రోఁతకు భావ ము
ఱలేక తోడ్పడి మెఱసెనేని. గీ. బాణనందన
యాననప్రభకుఁ జన్న, దోయికాంతి కపాంగ
దీప్తులసంగతిక. వాక్యార్థంబికి నెనయనవచ్చుఁ
గాక, యెక్కటిగఁ దోల్ప నుపమాన మెందుఁ
గలదు. హరి. ఉ. 7. 164.

5. సాటిలేనిది.

ఉ. గాశకు లాపురీభటశిఖామణు లెక్కటియు
క్కుతున్క లా, శిలతరాశమల్ చిదిమి
పెట్టిన బంటులు... విజ. వి. 1. 10.

6. శూరుఁడు.

సీ. గడుసరి దిట్టయొక్కటి వాఁడి గలవాఁడు వడికాఁడు పోటరి బంటు మేటి, మనసరి తెంపరి మొనకాఁడు మిడిమాసి వడివాఁ డసంగ శూరుఁడు సెలంగు సాం. ని. మాన. 31.

సీ. ఇటు గిల్పు తేజి యెక్కటి రౌతు చేపట్టు గరితఁ గాంచినగట్టు గాంచినాఁడ. ప్రబంధ. 149.

సీ. బొక్కలాయపుజక్కి యెక్కటితో డెక్కనత్తడిపురి సికఁదాల్పు వేల్పు. ప్రబంధ. 153.

7. అధికము.

చ. ...మన్మథకేళిమీఁద నెక్కటివడి జారసంగమసుఖంబునకే తమకింతు రిద్దఱున్. శుక. 2. 334.

8. ఏకాకిత్వము, ఒంటరితనము.

ఉ. ఇంకొకఁ డెవ్వఁడేని నను నెక్కటి నుండఁగఁ జూచి పట్టునో. కాశీ. 5. 168.

ఉ. ఈసకలాపనీతలము నెక్కటిఁ దాన పరిభ్రమించి... నైష. 5. 118.

9. (ఛంద) ఒకానొక యతి. ఎక్కటివడి. కవిజనా. సంజ్ఞా. 62.

ఎక్కటిపాటన్-ఒంటిపాటున.

చ. ఎనసినచెల్మి నుండుటయు నెక్కటిపాటఁ దర్థభాండముం, గనుటయు నాకుఁ జెప్పుటయుఁ గప్పుటయుం గలదు... వేం. పంచ. 1. 724.

ఎక్కటిబవరము - ఒకనితో ఒక్కఁడే చేయు యుద్ధము, ద్వంద్వయుద్ధము.

సీ. బహుదివ్యశరములు వడయఁడే యెక్కటిబవరాన మెప్పించి శివునిచేత. భార. భీష్మ. 3. 177.

ఇట్లే-ఎక్కటికయ్యము విక్ర. 4. 98.

ఎక్కటిపోరు చం. రా. 2 64.

ఎక్కటివీరుఁడు-అసహాయశూరుఁడు కు. సం. 11. 610.

ఎక్కసెక్కటి-ఒక్కనితో ఒక్కఁడు.

ఆ. ఏను నర్జునుండు నెక్కసెక్కటి దల, పడక యున్న నగరె పుడమిజనులు భార. ఉద్యో. 4. 41. (శ్లో. యదిహ్యాద్య న గచ్ఛేయం ద్వైరథం సవ్యసాచినా, అకీర్తిస్స్యాద్ధృషీకేశ మమ పార్థస్య చోభయోః. సం. భార. ఉద్యో. 141. 18.)

గీ. ఎక్కసెక్కటి పెనఁగిన యంతవట్టు, పెనఁకువలు నిట్టు లేమనే పృథివి నింక, జనము లీకురుపాండవసంగరంబు, సెప్పికొంద్రు మనంబు లచ్చెరువునొంద. భార. ద్రో. 1. 178.

గీ. అంతలో నేకలవ్యుండు హలధరుండు, సంహావోత్సాహసన్నాహ మతిశయిల్ల, నెక్కసెక్కటి దలపడ్డ నేకలవ్యుఁ, డేసె బలభద్రునమ్ముల సిరువదింట. ఉ. హరి. 3. 7.

జ: ఎక్కటీఁడు.

ఎక్కటికము - అక్కటికము. వి. దయ. (ఈరూపము ప్రాచీనకవులగ్రంథములందుకనఁబడదు)

ఉ. భూమిపతుల్ మృగవ్యసనిఁ బూనుట యుక్తమటంచు ధార్మిక, స్వామివి నీవె యానతియొసంగుట నా చెవి సోఁకి యుండఁగా, భామృగిఁ దావకీనశరఘాతనిపాతితఁ జేయకుందువా, యే మృగిమీఁద నేమృగయుఁడెక్కటికంబిడు రాఘవేశ్వరా. చం. రా. 6. 4. ('కో నామ రామ మృగయుర్దయతే మృగీణాం. మూలము.)

ఎక్కటీఁడు విశే. (ఎక్కటి + ఈఁడు-స్వార్థమున 'ఈఁడు'-ఎక్కటీలు, ఎక్కటీనికి, మొ.) అసహాయశూరుఁడు.

సీ. ఇగురుఁగై జీతంపు టెక్కటీలకు గుజ్జుపఱపు మామిడి గట్టుబడిగఁ జేసి. చంద్రా. 4. 84

ఉ. అక్కటదిక్కటాహ్వయదరార్భటిఁ బర్వెడు సోఁకుసెక్కటీ, లెక్కడఁ గాకపక్షధరుఁ డీసు నెక్కడ వారితోడ వీఁ, డెక్కటిపోరికిం దొడరు టెక్కడ యెక్కడి సంగతంబు లీ, మొక్కలపుం బ్రసంగములు మోసముఁ దెచ్చు దురూహ లేకదా. చం. రా. 2. 64.

ఎక్కడ వి వి (ఏ + కడ - వృత్తియందు ఔపవిభక్తికము ఉదా: ఎక్కడివాఁడు)

1. ఏచోటు.

క. ...ఎక్కడియది... భార. ఆది 4. 34

2. అత్యంత తారతమ్యము, అసంగతత్వము (-పొసఁగమి), అనాదరము, లోక వైపరీ

త్యము, మొదలగువానిని తెలుపును.

(అత్యంతతారతమ్యము.)

సీ. అఖిలలోకాధీశుఁ డమరేంద్రుఁ డెక్కడ నే నెక్కడ వరాటి నెన్ని చూడ. నై. ష. 4. 68.

(అసంగతత్వము, పొసంగమి)

ఉ. అక్కట యిట్లు వేఁడికొననై నను బోయెదు వో సుయోధనుం, డెక్కడ భూమిలోన సగ మిచ్చుట యెక్కడ దానవాంతకా. భా. ఉద్యో. 3. 94.

సా: నక్క యెక్కడ నాకలోక మెక్కడ?

(అనాదరము)

మ. యమసూనుం డనుఁ గృష్ణుఁ జూచి బకదాల్భ్యవ్యాసకణ్వాదులం, యములుండన్ దెగుదెంపు నేయకిటు లేలా వారిఁ బొమ్మంటి వ, న్న ముకుందుం డను నీసమక్షమున నానాసౌఖ్యగోష్ఠిన్ వినోదములన్ బ్రొద్దులు పుచ్చ నెక్కడివివాదం బంచు నట్లంపితిన్. వై. భా. 8. 210.

ఉ. ఎక్కడిరాజ్యవైభవము లెక్కడిభోగము లేటిసంభ్రమం, బక్కడి బుద్బుదప్రతిమ మైన శరీరము నమ్మి...అము. 2. 78.

(లోకవైపరీత్యము)

ఉ. అక్కట వాసుదేవుపను పాదరణంబునఁ జేయరైరి వీ, రెక్కడిబుద్ధిమంతులు... భా. ఉద్యో. 4. 20.

ఉ. ఎక్కడిమాట గొల్లతన మించుక యేఁయు లేదు నేదెసన్. భార. విరా. 1. 281.

(ఇతరముల కుదాహరణములు)

గీ. ...ఇట్టిచౌకపనికి, మీరు వేంచేయ వలయునే మీగృహమున, కరుగుదెంచితి రందులకను టగాదు, పదము లెక్కడబడ లేవో కద మునీంద్ర. కువల. 2. 45

(వ్యవ)వాఁడు ఎక్కడవచ్చునోయని పాఱిపోయితిని. పెండ్లాము ఎక్కడ అలసిపోవునో యని వంటలక్కను నియమించినాఁడు

ఎక్కము¹ వి. పొలమునకు పొలమునకు నడుమ నేర్పఱచినగట్టు. గ్రా. (మడికి చుట్టు నేర్పఱచిన చిన్నకట్ట, గనిమ. అని శ. ర.)

ఎక్కము² న. (సం. ఏకమ్. ప్రా. ఎక్కమ్.) 1. ఏ. ఒక్కటి 2. గుణకారపథకము.
ఉదా: మూఁడవయెక్కము వచ్చినది నాలుగవ యెక్కమింకను రాలేదు.

ఎక్కలమ్మ వి. (√ఎక్కలి¹) ఒకానొక గ్రామ దేవత. శుక. 2.49.

ఎక్కలి¹ వి. (క. ఎక్కలి.) ఒకానొక గ్రామ దేవత.
గీ. .. ఎక్కలో జోగటంచు. శుక. 2. 424.
జ: ఎక్కలమ్మ, ఎక్కలిదేవి.

ఎక్కలి² వి. (త. ఎక్కర్.) ప్రవాహముచే కొట్టుకొని వచ్చి క్రమ్ముకొనిన యిసుక. (శ. ర.)

ఎక్కలిదేవి – ఎక్కలమ్మ. (ఎక్కలి¹) శుక. 2. 444.

ఎక్కసకియము – ఎకసక్కెము. (శ. ర.)

ఎక్కసకెము – ఎకసక్కెము. (శ. ర.)

ఎక్కసక్కియము – ఎకసక్కెము. (శ. ర.)

ఎక్కసక్కెము – ఎకసక్కెము.

(పరిహాసము; పరిహాసవచనము.)

ద్వి. ఎక్కసక్కెమో నిక్కమే పల్కినదియొ, యక్కట హరుఁ బెండ్లియాడెద ననుచు, నేలాగు దోఁచె నీ కిటువంటిబుద్ధి, బాలరో నీ బుద్ధి బంగారు గాను. మృ. వి. 2. 67.

సీ. నిక్క వీనులతోడ నెక్కసక్కెము లాడుకరణి నున్నవి వీనిఘనభుజములు. మనుచ. 2 36.

ఎక్కసెకియము – ఎకసక్కెము (శ. ర.)

ఎక్కసెకెము – ఎకసక్కెము. (శ. ర.)

ఎక్కసెక్కియము – ఎకసక్కెము. (శ. ర.)

ఎక్కసెక్కెము – ఎకసక్కెము. (శ. ర.)

ఎక్కించు స. క్రి. (√ఎక్కు) ఎక్కునట్లుచేయు.

1. అధిష్ఠింపఁజేయు

క. ....పృథివీపతి నీ,తలన తనకార్యఖడ్గం,బుల మోపెక్కించెఁ జిత్త వోపునె నీకున్. భా. విరా. 5. 28.

సీ. గరుడుండు మోమోటఁగాదె వాహనమయి వనజాతునెక్కించుకొనియె వీఁపు కాశీ. 2. 107.

2. నిక్కించు, ఎత్తు

మ. ...బొమ లెక్కించిన విల్లు వంచు నునుఁజూపు
ల్పంచలాచంచల, క్రమరేఖన్ నిగిడింప శా
తవిశిఖౌఘ బులీ మెయిన్ నించు...ఉమ
ప్రాపొంది రతీశ్వరుండు వారు బిట్టోడింప
నుట్టాడుచున్. పాండు. 1. 189.

3. కలిగించు

క. ...ధర్మనందనునిఁ దగంగను మతఁడు రాజ
నని తన,మనమున నెక్కించుకొనఁడు మదగ
ర్వంబుల్. భాగ. శల్య. 1. 59

మ. ...నమ్రమ్మై, యెస సంక్రందనశాఖ డెంద
మునయం దెక్కించు మందాతమున్. నైష.
5. 156.

4. ప్రసరింపఁజేయు.

గీ. నిశలఁ గుంకుమ మగలు మై నిండ నలఁది,
గేహమున ధూపధూమ మెక్కించి కుధర,
ధరుని హేమంతమునఁ గొల్వ దొరకు
ముత్రి. పాండు. 2. 112.

5. అధికముచేయు, అతిశయింపఁజేయు.

సీ. అంగుళంబుల నల్ల నలకలు గబళించి
కెమ్మావి యాని యెక్కింతుఁ గయ్యు,
భార. విరా. 2. 310

6. సజ్యముచేయు, ఎక్కుపెట్టు

క. నిగిచి శరాసన మెక్కించి గుణధ్వని చేసి
యంపశరముల దొనలన్, బిగియించి...పారి.
5. 5

7. బెల్లించు

సీ. వేయును దేలించె బెల్లించె నూటించె ననఁగ
నెక్కించె నంచనెడిమాట. ఆం. భా. 8. 124

8. (నారిని) సంధించు, కూర్చు

శా. ...ధాత్రీశోత్తంసము విల్లువంచి గొనయుం
బెక్కించి...చంద్ర. 3. 58

ఎక్కిడు ఎక్కుద్రోచే, ఎక్కువెట్టు. వ. క్రి.
(√ ఎక్కు) 1. సజ్యము చేయు, జ్యాసంధాన
ము కలదిగాఁ జేయు.

ఉ. చుక్కలు తోడుతోడఁ దలచూపఁ దొడంగె
మనోభవుండు వి,ల్లెక్కిడి చక్రవాకముల
యిక్కలు రోయఁగఁ జొచ్చె ... భార.
విరా. 3. 319

2. (నారిని) సంధించు, కూర్చు.

మ. ...భృగురాముకార్ముక మనాయాసంబుగా
వంచి యా గొనయ బెక్కిడి టంకృతుల్ స
లిపి తళుక్కుదూపు సంధించి యి,ట్లని ప
ల్కెన్ రఘురాముఁడయ్యెడ... రామా.
4. 186.

మ. ...భార్గవరోషపోషణపటువ్యాహారముల్మి
అఁద,ద్ధనువుం దేజముతోడఁ గైకొని సము
ద్యద్బాహుఁడ ప్రంబునన్, గొనయం బెక్కిడి
యమ్ముగూర్చి యిఁక నీకున్ శాస్తి గావింపకే,
జన నా బాణ మమోఘమంచు ధరణీజాధర
యత్యుగ్రుఁడై. దశా. 7. 303.

ఎక్కిరింత¹ – ఎకిరింత. వి. (√ ఎక్కు) 1. వాహన
ము.

సీ. వేదాదివిద్యలు విహరణస్థలములు చక్కని
రాయంచ యెక్కిరింత. నైష. 1. 5.

2. గుఱ్ఱము.

సీ. . వావురము పటాణి వారువంబు. గీ. జక్కి
మావు గుఱ్ఱము తేజి యెక్కిరింత,తత్తడి
రవాలు నడగఁడు కత్తలాని, తురకి బాబా
యనఁగనొప్పుఁ దురగమునకు. సా. వి. 71.

సీ. తత్తడియనఁ దగుఁ గత్తలాని పటాని జక్కి
బాబా మావు నెక్కిరింత. గీ. యన హయము
పేళ్లు... వేంక. 61.

ఎక్కిరింత²--వెక్కిరింత. వి. ఆక్షేపణము.

సీ. వెలిద్వాజు లెక్కిరింతలు సెప్పఁ దగునట్టిజంబ
సంభవునియాచార మెంత. అచలా. 1. 17.
(ఇట వాహనమని అర్థాంతరము.)

ఎక్కిలి – వెక్కిలి. (సం. హిక్కా. త. సిక్కల్)
వి. వై. దప్పిమొదలగు వానిచేఁగలుగు
రోగ విశేషము, హిక్క.

గీ. గొంతు తడితీయు నెక్కటఁ గొంతతడవు,
దాహమున కుదకము లేక తడసెనేని. దశా.
2. 186.

ఎక్కు అ. క్రి. 1. అధిష్ఠించు.

ఉ. ...అస్తోక నిజప్రభావములు సూపెడుగద్ది
యమీఁద నెక్కి...పారి. 1. 79.

ఉ. ...చొక్కపుఁ గొక్కు జక్కిపై, నెక్కెడు
బల్వజీరునకు...నీలా. 1. 7

2. పైకిపోవు; (పైకి) వ్యాపించు.

క. గొనయంబు నెక్కఁ ద్రోచిన, గనయంబున
కెక్కుచున్నఁ గ్రమ్మిన తమకంబున విల్లు
విడిచి వేఱొక యనిమిషభటుఁ డనికి వెడలె
నడిదము గొనుచున్. పారి. 4. 71.

సీ. ...ఇడఁ బింగళను గాలి యెక్కు డిగ్గు.
కాశీ. 2. 121.

సీ. కమలించెఁ గాక యంగజవిరోధిశిరోధిఁ దల
కెక్కఁ జాలెనే హాలహాలంబు. వసు. 4. 9.

ఉదా: తేలు విషము గజ్జలలోని కెక్కినది.

3. పాఱు, ప్రసరించు.

క. ....వెఱమడి కెత్తినసిరును దెగి యల రా,
జనపు మడికి నెక్కినట్లు చను మదు మందన్.
ఆము. 4. 82.

4. సంతోషకరమగు, ఇష్టమగు; నచ్చు.

వ. పాండవుల బరిమార్చుపని నేఁడ చేయక
మఱచేసిన రారాజు నిర్గతప్రాణుండైన నా
కెలనం బెవ్వరి కెక్కెడు. .... భార. సౌ.
1. 24.

గీ. ఇతఁడు పుట్టినకోలెను నెసక మెసఁగు, దర్ప
మునన వర్తిల్లు నుదగ్రహృదయుఁ డకట
యొరుల చిత్తమున కెక్కునట్లుగాఁగ, మెలఁగి
యేమి విధంబునఁ గొలుచువాఁడు. భార.
విరా. 1. 74.

5. అధికమగు, అతిశయించు, హెచ్చు.

క. తమకు బలం బెక్కినతఱి, సముచిత మగువిగ్ర
హంబు .... భార. శల్య 1. 56.

గీ. అధికధార్మికులగుట పరాక్రమంబు, లాత్మ
ధర్మముల్ దప్పక యాచరింప, నెల్లవారును
గడు నాయువెక్కి తెవులుఁ, జావు లేకుండ
నున్నారు దేవదేవ హరి. పూ. 6. 6.

ద్వి. .. నిత్య. మెక్కువుఁ దఱుఁగవు నేను మా
నికలు. బస. పు. 4. 300. పం.

6. సంభవించు, కలుగు.

శా. ...బరువడిన్ హర్షోదయం బెక్కఁగా, జా
యం దమ్మునిరూఢదృష్టిఁ గన భ్రూసంజ్ఞన్
నియోగించుచున్. రాఘవ. 8. 50.

ద్వి. చెక్కుల సన్నంపుఁజెమ రెక్క... ద్వి. హరి
శ్చ. ఉ. 909.

7. నెఱవేఱు, సిద్ధించు.

ఉ. ఏమటుపోక శౌరి మది నేర్పడ మున్ గని
డాఁగురించెనో, యేమిట కెందుఁ బోయిరో
నరేంద్ర యెఱుంగము ధర్మదూష్యసం,
గ్రామ విధంబులం జయము గల్గియు వారికి
దక్కదయ్యె వా, రేమయిరేమి మాకెలన
మెక్కె నెఱుంగుము మమ్ము మువ్వురన్.
భార. సౌ. 1 2[illegible]0.

చ. జననివి నీవు వేఁడుదవు సత్యము తండ్రికి నె
క్కునట్టి నా, యనుజుఁడు నేల యేలునటు
... భా. రా. అయో. 89.

8. మాఱొక్కను ఎదురొక్కను

సీ ఒక్కఁడు పెక్కండ్రఁ గెక్కిన విచ్చియుఁ
బోటవి చెఱొకపోటు పొడుచు నెడలు
భార. విరా. 3. 161.

సీ. చేరి యెక్కినచోటఁ బూరి మెక్కినచోట భ
యదోక్తి దయశక్తిఁ బఱఁగఁ జూపెఁ, బోరు
ముట్టినచాయఁ జేరు వెట్టినచాయఁ గర హేతి
వరభూతిగడలుకొల్పె. రా. వి. 5. 12 కను.
4. 98.

9. స్పష్టపడు

క నినుఁ గీడు వొందకుండఁగ, జనులకు నా
నిక్కమెక్క జననాయక నే, ననలంబుఁ జొచ్చి
వెడలెదఁ, గనుఁగొను మిచ్చనవునాకుఁ గరు
ణింపు దగన్. భార. అర. 7. 160.

10. ఆవేశించు.

ఉ. మ్రొక్కినఁ గౌఁగిలించి మది ముట్టిన మోహ
ము ద్రెంపలేక లోఁ బొక్కుచు వేఁడియూ
ర్పుఁ దగఁ బుచ్చి తొడంబడఁ గొంత సేపు వే,
ల్పెక్కినభంగి నుండి ధృతి నెట్టకు నేనియుఁ
బూని కుత్తుకం, జిక్కెడలించి పుత్రుఁ గని
చిత్తములోనఁ దలంపుగూడినన్. భా. రా.
అయో. 89.

స. క్రి. 1. (చెట్టుమున్నగువానిని) ఆరోహించు.

గీ ఎఱకుఁ దెరువరిఁ గన శాఖ లెక్కజాలు, ప్రేవు
జందెంబు కసరి పైఁ బెట్టువాని. అము. 6. 19

2. అధిష్ఠించు, ఆశ్రయముగాఁ గొను.

క వల్దెయని రాజనందను, లెల్లను సమకట్టి
రథము లెక్కి దిశల్ భే, దిల్లఁగ ... భార.
ఆది. 6. 64.

సీ. పట్టమాత్రమయంబు పసిఁడియొడ్డాణ మేయిగురుఁబోఁడి కటీర మెక్కె నొక్కొ. కాశీ. 4. 108.

వి. 1. జ్యాసంధానము. (చి. ని.)

గీ. కనియుఁ దమ్ముఁడుఁ దాను గార్ముకంబు, లెక్కు లటు డించి విసతులై యేఁగి మ్రొక్క. భా. రా. అర. 1. 11.

క. చతుప్రీతి యనంజను, నక్షీణవిలాసగుణసమగ్రునిఁ బ్రీతిన్, వీక్షించుకుతుక మది మరునిక్షుధనుర్దండమునకు నెక్కెక్కించున్. కావ్యా. 2. 62.

('వింటినారి' అని బ్రౌ. శ. ర-కాని ఆం. భా. మున్నగుపద్యనిఘంటువులలో వింటినారికిచ్చిన పర్యాయ పదములలో 'ఎక్కు' అనునది లేదు.)

2 దుష్ప్రోత్సాహము.

ఉ. ఎగ్గులు చూపి చంపు మని యెక్కులు పెట్టినవారివల్లులే, లగ్గుగ నాత్మలోపలఁ దలంచి వివేకము లేక యిట్టి నీ, కగ్గల మైనదండ మనయంబునఁ జేసితి మోసపోయి ... దశకు. 8. 46.

ఎండయెక్కు – ఎండతీక్ష్ణమగు. భార. ఆర

ఎక్కఁబాటు (ఎక్కన్ + పాటు - స్వార్థమున పాటు)-ఎగబ్రాఁకు.

(తూపులు) ఉ. ...పెద్దలు పిల్చినపిన్నపాపలట్లక్కునముండఁ దూఱుచుఁ దదంసతటంబుల కెక్కఁ బాఱుచుం, జెక్కులు చీరుచున్ నడుమఁ జివ్వకుఁ జీరుచునుండె నచ్చుగన్. కకు. 3. 187.

ఎక్కుకొను - ఎక్కు, ఆరోహించు.

ఉ. పట్టపుదంతి నెక్కుకొని భట్టి నృపాలుని సేన కంతకుం, బెట్టని కోటయై నడచె ... విక్ర 4. 58.

ఉ. ...రత్నఘంటికా, క్రాంతవిమాన మెక్కుకొని కన్నులపండువుగా ధనేశ్వరుం, డెంతయు వేడ్క వచ్చుచెలువు...ఉ.రా. 2. 125.

కీర్తికెక్కు-కీర్తికివచ్చు. కీర్తిమంతుఁ డగు. భా. రా. యు. 2087.

(ఇట్లే కీర్తనకెక్కు. గణనకెక్కు. నుతికెక్కు. మొ.)

కీర్తనకెక్కు. దశకు. 1. 75.

గణనకెక్కు. వరాహ. 10. 82.

నుతికెక్కు. పారి. పీఠి. 18.

జామెక్కు – జాముప్రొద్దుకడచు. విక్ర. 5. 217.

పల్లెరు(ర్లు) దుడిచిపాడెక్కు - (మొదటపల్లెరుమొక్కలు మున్నగువానితో నిండియున్నప్రదేశమును బాగుచేసి పల్లె కట్టుకొనియుండు) గ్రామనిర్మాణము చేసికొని ప్రథమనివాసులగు; ప్రథమ నివాసులగు.

గీ. పదియునెనిమిది వేలును బంచశతియు, నేఁబదియు నైదు సంఖ్యలయిండ్లవారి, మాశ్రితులు కాశికాపురి కస్మదీయు, లీశ పల్లెరుదుడిచి పాడెక్కినారు. కాశీ. 6 155.

వ. ...భువనప్రపంచపంచజనహృదయభవనంబులం బద్మాపద్మాక్షులు పల్లేర్లు దుడిచి పాడెక్క భక్తిబోధించి భూతలంబుఁ బావనంబు సేయంగలవాఁడు...ఆము. 6. 66.

పసరెక్కు – పసరుకలది యగు.

(వ్యవ) నీరు పసరెక్కినది.

మదమెక్కు. కాశీ. 1. 189.

ఆమాట లన్నియు పుస్తకములోని కెక్కినవి - పుస్తకములో చేరినవి.

సూదిలో దార మెక్కినది – సూదిరంధ్రములో దారము దూఱినది.

వారు వివాదపడి రచ్చకెక్కినారు-1. రాజసభకు వెళ్లిరి. 2. వీథికెక్కిరి.

ఆపనికి ఎవరును ఎక్కలేదు–సిద్ధపడలేదు.

చక్కఁదన మెల్ల నొకరాశికెక్కు – చక్కఁదన మంతయు నొకరాశిగా ఏర్పడు. వరాహ. 9. 101.

జః ఎకిరింత, ఎక్కించు, ఎక్కుడు, ఎక్కిరింత', ఎక్కుడించు, ఎక్కుడు, ఎక్కుడుఁదిఁగ, ఎక్కుగాఁడు, ఎక్కుడుమోకము, ఎక్కుదీయు, ఎక్కుద్రోచు, ఎక్కుబావి, ఎక్కువ, ఎక్కువెట్టు.

ఎక్కుడించు స. క్రి. (ఎక్కు+డించు)1 – ఎక్కు

దీయు. అపసవ్యముచేయు, జ్యాసంధానరహితముగాఁజేయు.

మ. కని బాణాసన మెక్కుడించి ధరణీకాంతుండు కాంతారమం, దనకల్పం బగునాశ్రమాంతతరువాటం బప్డు నొత్తేఱఁగా... భా. రా. అర. 1 8.

ఉ. అంత లతాంతచాపలత యగళవుం డపు డెక్కుడించె... శుక. 1. 128.

3. (ఎక్కుడు+ఇంచు) హెచ్చించు.

గీ. వర్ణములు నాశ్రమంబులు వసుమతీశ, కలియుగంబున ఁగత్తరిఁ గలసిపోవుఁ, గాన ధర్మంబు రూపయి కావరా దొ, కింత గలిగిన నది ఫలం బెక్కుడించు. హరి. ఉ. 9. 32.

ఎక్కుడు వి. (√ఎక్కు)1. ఆరోహణము, ఎక్కుట.

ద్వి. ... మెలఁతకునెక్కు, డల్లన నేర్పుచు... రం. రా. 150 పొ. 29 పం.

ద్వి. అలయక యలసినయట్ల నాథులకు, విలవిలఁ బొలుపులవిగువు సూపుచును, కొమరుదలిర్ప నెక్కుళ్ళ గుగ్గిళ్ళ, తమతమ పతుల హస్తము లూఁదికొనుచు. పండితా. పర్వ 343 పొ

2. వాహనము.

క. తొడవులు చివికినయెమ్ములు, గుడిముట్టు కపాల మిల్లు గుడి ముడియె ద్దెక్కుడు... కు. సం. 7. 870.

ఉ. ఎక్కుడివారొకో గరుడుఁ డెక్కుడుగాఁ గలవారు వీరొకో. యెక్కుడువారు...ఉ హరి. 6. 87.

3 ఆధిక్యము, పెంపు

సీ. పరసేన సచ్చియుం బాటియు బయలైన యనిలోన జయము సేకొనెడుచోట.

ఆ నొక్కరూపకాని యెక్కుడు డిగ్గను, గావ రాదు. ముఖవికాసమునకు. నిర్వ. 1. 44

విశ.— ఎక్కువ.

(హెచ్చైనది.)

చ చిడిముడిపాటు లేక యతిశీఘ్రమునన్ ఘనశక్తి నాతఁ డెక్కుడుముద మొప్ప నానృపతిఁ గూలఁగ వైచె సుంల్ మతింపఁగాన్. భార. ద్రో. 3. 250.

(ఉత్కృష్టము, శ్రేష్ఠము.)

ఉ ఎక్కుడివారొకో గరుడుఁ డెక్కుడు గాఁగలవారు వీరొకో, యెక్కుడువారు లోకులకు ...ఉ హరి. 6. 87.

(అధికముగా నాదరింపఁదగినది.)

చ. ...నిను రాజరాజ యిమ్మడువున కీర్తి తెచ్చె విధి మానము ప్రాణముకంటెఁ జాల నెక్కుడగుట సెప్పఁగా విననొకో కడు నీచతఁ బొందితక్కటా భా. శల్య. 2. 67.

(పెచ్చుగా నున్నది.)

చ. ఇరువదిరెండు నూఱులకు నెక్కుడు నిర్వది యోజనంబులు . విక్ర. 1. 7.

(స్థితికి మీఱినది.)

సీ. సంజయుతో మీరు శ కలేకాడినయెక్కుడు మాటలు పెక్కుకలవు భార. ఉద్యో. 4. 191.

(సామాన్యముగా నుడవఁబడిన దానికంటె ఎక్కువ)

ఉ. ఎవ్వఁడొకో లయాంతకుని నే నని మార్కొని కోల మీఱువాఁ, డెవ్వఁడొకో పురాంతకుని యెక్కుడుక న్నలఁకాలఁ ద్రున్నె... భా. రా. అర. 1. 158.

(అతీతము.)

క. ఏను గృతాంజలినై పది, యేనుఁ బదియుఁ దత్త్వములకు నెక్కుడగుచు వే, గోనలకైదువుచే న, య్యేనుఁగు రక్షించినతని నిట్లంటి మునీ. వరాహ. 10. 87.

క్రి. విశ. అధికముగా, మిగుల.

వ. అప్పటప్పటికెక్కుడొదవుమదంబున ద్రిగర్తాదు లగు నమ్మార్తురు పైపయిం గ్రమ్మి ...భార. కర్ణ. 2. 317.

క. కడు నమ్మియునికియును నెక్కుడు నమ్మమియును సుశీల కుశలతగా దె, య్యెడ నైనను... భార. శాం. 2. 187.

ఎక్కుడుఁదీఁగ వి. (√ఎక్కు) జ్యోతిష్మతి, మానేరు తీఁగ. (శ. ర.)

ఎక్కుడుగాఁడు వి. (ఎక్కుడు+కాఁడు) రౌతు

చ. ఎలుకలరాచ తేజి నెఱయెక్కుడుగాఁ డపరంజి పైఁడిని, గ్గులు గలమేని పెన్వడుగు క్రొన్నెలదాలుపు ముద్దుపట్టి ... రాజ. చ. 1. 5.

ఎక్కుడుమెకము వి. (ఎక్కుడు + మెకము) మహామృగము, ఏనుఁగు.

సీ. ఎక్కుడు మెకవుమూఁ క్లిరుదల గ్రుడ్డుకానుపు లుఁబిల్లులు నడిదపుమెకములు. అచ్చ. రా. అర. 4.

ఎక్కుడీయు – ఎక్కుడించు. 1. (ఎక్కు + ఈయు.)

చ. ...మరుండు తుంటవిల్, బలువడి నెక్కుడీ సెఁ దొగపై దలియుం గనుమూసె నెంత యుఁగా. నీలా. 3. 44.

ఎక్కుద్రోచు – ఎక్కిడు. (ఎక్కు + త్రోచు.) (సజ్యముగాఁ జేయు)

చ. ...గాండివ,బలవడ నెక్కుద్రోచి బిగియం గదియించి నిషంగయుగ్మమున్. భాగ. 10. ఉ. 1592.

గీ. ...పూవింటి నెక్కుద్రోచి, శరము సంధించి యేయుచో శంకరుండు, కలఁగు నంగజ మమ్మెలు కావవయ్య. వీర. 3.68.

ఎక్కుబావి వి. (ఎక్కు + బావి – ఎక్కుటకు మెట్లు గల బావి నడబావి

గీ. ఇలుకుమ్రాను పెరంటిలో నెక్కుబావి...తన ర నిరతంబు వెలయు నాతనిగృహంబు. శుక. 2. 408.

ఎక్కువ వి. (√ఎక్కు) ఆధిక్యము.

ఆ. ఇరువురందు నప్పు డెక్కువ తక్కువ, యింత లేక కూర్మియెలుకపడియె. విక్ర. 4. 183.

విశే. అధికము.

చ. భువనములం బ్రసిద్ధిగని పొల్చినసద్ద్విజకోటి కన్న నెక్కువ యగుహంసచక్రములుగోరి భజింపఁగ...చిత్రభా. 1. 100.

ఎక్కువె(పె)ట్టు – ఎక్కిడు. (ఎక్కు + పెట్టు) (సజ్యముచేయు.)

గీ. ఇట్టియేఁ దేరుగడపంగ నెందు నుతికి,నెక్కు గాండివ మేర్తెఱ నెక్కువెట్టి, రెండు దొనలు ను బూని కిరీటి యనికి,వచ్చు నేఁడెల్లి యెం దుఁ బోవచ్చు మీకు. భార. ఉద్యో. 2. 180.

సీ. పల్వలంబులఁ గిరిప్రకరంబు లనుశంక నెఱుకు రాజులు వింటి లెక్కువెట్ట గీ....అంధకా రంబు ప్రబలె. భీమ. 3. 35.

(–నారిని–సంధించు, కూర్చు)

క. భసలగుణ మెక్కువెట్టఁగఁ, గుసుమశరా సముని విల్లు కుసులకు విఱిగెఁగా. కళ. 1. 179.

ఎగఁగట్టు స. క్రి. (√ఎగు) పైకిఁగట్టు.

క. తలవెంట్రుక లెగఁగట్టెడు. కొలఁదిని .... నైష. 1. 62.

ఎగఁగొట్టు స. క్రి. (√ఎగు) 1. ఎగురఁగొట్టు.

సీ. వీచి త న్నెగఁగొట్టువెక్కసం బగుసుడిగాలి దక్కనుమీఁద లాలియూఁగి. చమ. 1. 52.

2. (ఋణాదుల)అపహరించు, ఎగవేయు.

(వ్యవ) వాఁడు ఋణము ఎగఁగొట్టినాఁడు.

ఎగగొలుపు(ల్పు) స. క్రి. (√ఎగు) పురికొల్పు.

వ. నీమది నెఱుంగుదురు గాదె యమనెడ నీ వనమాలిక కనుగొలిపి యెగఁగొల్పఁగల వాణి మఱియు నిట్లనియె. మృ. వి. 2. 18.

ఎగఁద్రోలు స. క్రి. (√ఎగు) – నోటితో నీరు మొదలగునవి – పీల్చు.

క, బలుమీనొక్కటి నోరఁగా,సలిలం బెగఁద్రోలుచుండఁ జని రాచెలువల్, వలువురు తద్వదనములో,పలి కాసలిలంబు వెంటఁ బార్థివ తిలకా. కళా. 6. 109.

ఎగఁజల్లు స. క్రి. (√ఎగు) పైకిఁ జల్లు.

చ. నెలఁతలు బంతిగట్టుకొని నీ రెగఁజల్లఁద దీయ మ జులాం,జలికలితోదకం బెగయు జాడ నుతింపఁగనయ్యె...వసు. 3 157.

ఎగఁజేఁపు అ. క్రి. (√ఎగు) ఆవు మొదలగునవి పాలు పైకిలాగి బిగఁబట్టు.

ఉదా : ఆవు ఎగఁజేఁపినది.

స. క్రి. ఆవు మొదలగునవి (పాలు)పైకి లాగి బిగఁబట్టు.

ఉదా : ఆవు పాలు ఎగఁజేఁపినది.

ఎగఁజోపు స. క్రి. (√ఎగు) 1. పైకిఁద్రోలు.

సీ. ఒకవేళ దేగవేఁటకుఁ జని యెగఁజోపి నా నాండజముల ప్రాణములు గడపి. కాళ. 3. 47.

2. విడుచు, త్యజించు.

రగడ. మగువ లెగఁజోపి రభిమానముల మానములు. రాఘవ. 3. 6.

ఎగఁదట్టు అ. క్రి. (√ఎగు) ఎగఁదాఁకు, పైకి వచ్చి తగులు; హెచ్చగు.

ఉదా : శ్లేష్మము కంఠమునకు ఎగఁదట్టినది.

చ. దళముగ వేఁడియూర్పు లెగఁదట్టఁగ జెమ్మట లూరి.... చెన్న 4.30.

ఎగఁదన్ను అ. క్రి. (√ఎగు) 1. ఆవు మొదలగునవి పాలీయకుండు.

ఉదా : పాఁడియావు ఎగఁదన్నినది.

2. ఎదురు తిరిగి ప్రవహించు.

(వ్యవ) అడ్డుగట్టుపోయుటచే ఏఱు ఎగదన్నినది.

స. క్రి. ఎగఁజిమ్ము. మీఁటు

(వ్యవ) ఆవిరి మూఁతను ఎగఁదన్నుచున్నది.

ఎగఁదీయు స. క్రి. (√ఎగు) పైకెత్తు.

గీ. తిరిగి చూచుచు దల్లెగఁదీసికొనుచు, దగలు దొట్ట యథాయథలగుచు విఱిగి, యొకఁడు వోయినత్రోవ వేఱొకఁడు వోక, చెట్టొకఁడు గాఁగఁ బఱచిరి చెంచు లపుడు. మనుచ. 4. 103.

(వ్యవ) బట్ట ఎగఁదీసికొని వచ్చినాఁడు

సా : ఎగఁదీసిన బ్రహ్మహత్య దిగఁదీసిన గోహత్య.

ఎగఁదొట్టు - ఎకఁదొట్టు. అ. క్రి. (√ఎగు) ఎగువకు వ్యాపించు.

గీ. ఎదుటఁ బడకున్న మునికోటి వెదకివెదకి, పట్టి భక్షించుఁ గ్రొవ్వెగఁదొట్టి గుఱక, విడిచి నిదురించు లేచు వల్గడలఁ దిరుగుఁ, గుంభకర్ణుండు నడయాడుకొండకరణి. ఉ. రా. 2. 148.

ఎగఁద్రోచు స. క్రి. (√ఎగు) పైకిత్రోయు.

వ. విమలమణిస్థలంబు జలాశయంబుగా వగచి పరిధానం బెగఁద్రోచికొని... భార. సభా. 3. 86.

ఎగఁద్రోయు స. క్రి. (√ఎగు) మీఁదికిఁ ద్రోయు: త్రోయు.

గీ. గాజు లెగఁద్రోసి చప్పుడు గాక యుండ, వచ్చెమూర్వశి యర్జునావాసమునకు. హర. 7. 119.

సీ. సడలి ముంజే వ్రాలుజాలువాపైఁడిగాజులు పైకి నెగఁద్రోయుచో విలాసము...దశా. 2. 860.

ఎగఁబట్టు స. క్రి. (√ఎగు) ఎత్తిపట్టు

చ. కరముల నెత్తరాక యధికంబుగ వ్రేఁగయి యున్న దేవుఁగ్రమ్మఱఁ బెనుఁగౌఁగటంబెనఁచి మాటికిమాటికిఁ బట్టి యెత్తినన్, బరువయి తోఁచె నంత నెగఁబట్ట నమర్థుఁడుగాక యుద్ధత,స్ఫురితగతిన్ విభీషణుఁడు బుద్ధి గలంగి దురంతచింతతోన్. శేష. 5. ఆ. (శ. ర.)

ఎగఁబడు అ. క్రి. (√ఎగు) పాఱు, పరుగెత్తు.

గీ. స్తనితములఁ కెగఁబడి పచ్చశాఖములను, బట్టి యొయ్యన ధాత్రిపైఁ బెట్టికొంచు, గండభేరుండపక్షులు గలిగి యజుని, యాశ్రమము శాంతరసరూపమయ్యె నపుడు. కాళ. 2. 70.

ఎగఁబాఱు స. క్రి (√ఎగు) ఎగువకుపాఱు. (శ. ర.)

ఎగఁబీల్చు స. క్రి. (√ఎగు) పైకి పిల్చు.

(వ్యవ) పొడుము ఎగఁబీల్చినాఁడు

ఎగఁబెట్టు స. క్రి. (√ఎగు) - ఋణాదులను - అపహరించు, ఎగఁగొట్టు.

(వ్యవ) వాఁడు ఋణము ఎగఁబెట్టినాఁడు.

ఎగఁబోఁత వి. (√ఎగఁబోయు) ఎగఁబోయుట

ఎగఁబోయు స. క్రి. (ఎగన్ + పోయు) 1. అధికముగా త్రాఁగు.

(వ్యవ) గాడుపు ఎక్కువగా నుండుటచే పిల్లవాఁడు నీళ్లు ఎగఁబోయుచున్నాఁడు.

2 పురికొల్పు.

మ. అజహన్మత్సరవృత్తి చిత్త మెగఁబోయం జేట బల్గోటిజం,త జనస్థానము రీతి లంక నజనస్థానంబుఁ గావింప... చం. రా. 5. 49.

3. విజృంభింపఁజేయు, అతిశయింపఁజేయు.

సీ. మధువదం బెగఁబోసె మాకందమాలికాక్రీడానుషంగిభృంగీరవంబు. మనుచ. 6. 29.

అ. క్రి. దుర్బోధముచేయు.

సీ. కామాంధురాలయి కలయఁ గోరిననీవు జననివే సుతుఁడ దోసం బటంచుఁ, దలఁగి వచ్చినఁ దనతప్పు నాపయిఁ జూపి భూపాలునకు నెగఁబోసి యీర్ష్య. అ. నాజ్ఞ వెట్టఁజేసె

నలకన్నతండ్రియు, వెరవు మాలి యిటుల వేగురించె. సారంగ. 3. 186.

చ. దయ వృషపర్వపుత్రి యెడఁ దద్దయునుంచి
యయాతి భార్గవ, ప్రియసుత నాదరింపక
చరింప యదుం డది చూచి తల్లి కెం,తయు
నెగఁ ద్రోసి రోస మెదఁ దార్కొనఁ జేసిన...
ఉ. రా. 6. 397.

ఎగఁబ్రాఁకు అ. క్రి. స. క్రి. (√ఎగు) మీఁదికిఁ బ్రాఁకు, ప్రాఁకుచు నెక్కు.

సీ. కర్ణడోలామౌక్తికచ్ఛాయ లెగఁబ్రాఁకు
మరువారరుచులఁ బ్రసక్తికిఁ దన్న. అము 2. 75.

సీ. తెఱగంటిదొరయింటి తెలిమ్రాఁకు లెగఁ
బ్రాఁకి. నీలా. 1. 45.

ఎగఁచు - ఎగయించు — ఇది పొగచు వంటిది. కాని నిర్ధారక ప్రయోగములులేవు.(1.ఎగయఁ జేయు. 2. తఱుము — అని సోదాహరణముగా శ. ర. కాని 1. వ. అర్థము క్రింద నిచ్చిన భార. ఆర. 3. 13. లోని 'ఎగచియెగచి' అను నది చి. ని. లోను, ప్రాఁతభారతప్రతులలోను 'ఎగిచియెగిచి' అని యున్నది. మఱియు 2. వ యర్థము క్రిందనిచ్చిన 'విహంగగమనుం డెగవన్' అను నిర్వ. 3 33. ఉదాహరణము. శ. ర. యే 'ఎగుచు' అను ఉన్మధ్యరూపము క్రిందఁ గూడ నిచ్చెను. 'ఎగయు' యొక్క ప్రేరణమగు 'ఎగచు' నకు 'ఎగవన్' అనురూపము సిద్ధించుటయుఁ జింత్యము. చూ. ఎగుచు.)

ఎగతాళి వి. (త.ఎక్కతాళి. ఎగతాళి) పరిహాసము గేలి. (చి. ని. శ.ర. బ్రౌ.)

(వ్యవ) పెద్దలను ఎగతాళి చేయరాదు.

ఎగదిగ క్రి. వి. ద్రు. (ఎగన్ + దిగన్) పైకిని క్రిందికిని; వెనుకకు ముందునకు.

గీ. ...తనకూఁతుసింగార మెల్లఁ జెక్కు, మాఱు
లెగదిగఁ ద్రేఁగంటఁ జాఱఁజూచి, యింతకం
టెను గయిసేయ నెవ్వరింక, నేర్తురు...కళా.
7. 67.

ఉ. శాకునిక ప్రసంగ మిది సాహసికాదరణీయ
మౌనె చీ,కాకయి యూరకే యెగదిగం దల
పోయుచునున్నవారికిన్, గాక సదా మహోజ
యముగల్గి నధిరులకున్ భయంబులే,దు ...
రామా. 7.69. (ఎగదిగన్ — సంశయాత్మతో.)

ఎగదువ్వు స. క్రి. (ఎగన్ + దువ్వు.) మీఁదికి దువ్వు.

సీ. డిగజాఱుముంగురు లెగదువ్వుకై తవంబున
నెమ్మొగంబుపై మోముఁజేర్చి. కవిజ. 3.
124.

ఎగనూఁదు స. క్రి. (ఎగన్ + ఊఁదు) ఎగుర నూఁదు, ఎగసిపోవ నూఁదు.

సీ. వాంశికవంశికావైభవం బెగనూఁదెఁ జాళి
కాధరకరతాళగరిమ. వసు. 5. 69. (ఇట 'తిరస్కరించు'అని తాత్పర్యము.)

ఎగనెత్తు స. క్రి. (ఎగన్ + ఎత్తు) ఎగయ నెత్తుఁ మీఁదికెత్తు.

చ. ...తేఁటిగో,యిలగొరవంకపాఁజు లెగనెత్తి
పొంకపుమీనుడాలు పెం, పలర ... కవిరా.
3. 69.

సీ. అభివీక్షణేచ్ఛ నమ్రాననం బెగనెత్తికొన
గోళ్లఁ బలుమఱుఁ గుఱులు దువ్వి. ప్రభా.
5. 44.

ఎగపు వి. (ఇది 'అలపు,సొలపు'ల వంటిది. √ఎగయు)

1. ఉడ్డీనము, ఎగురుట.

సీ. ...ఎగపునాఁగమ విహంగగతి దనరు. ఆం. భా. 2.99.

2. మండిపడుట.

ద్వి. బాగు మీఱిననాగబంధపుమొగపు, తీఁగదా
నికిఁగల్గఁ దీఱ దేయెగపు. ద్వి. భాగ. 10
స్కం. (శ. ర.)

ఎగమీటు స. క్రి. (ఎగన్ + మీటు) పైకిఁ బోవం జిమ్ము.

మ. జనవాధాగ్రణి ... కోలాహలా,ఖ్యనగాధీ
శుఁడు వ్రాలి శుక్తిమతి వాఁగన్ వేగ లేగ
వ్వ మీ,టినమాటన్ బొటవ్రేలిగోట నెగమీ
టున్... వసు. 1. 119.

ఎగయించు - ఎగచు. స. క్రి. (√ఎగయు) ఎగయఁజేయు.

(ఎత్తు)

సీ. ...అతఁడు, తెప్పల నెగయించి యప్పాండవోత్తముఁ దప్పక చూచి... భా. ఆశ్ర. 2. 60.

క. ...ఇంచుకవడి మోసమ్ము దగం దాల్చి యుండిన తవదను డై.

వ. పదంపడి నిట్టూర్పు నిగిడించి మొగం బెగయించి భూపాలు నాలోకించి... భా. భీష్మ. 3. 173, 174.

(లేచునట్లుచేయు)

చ. మగలమనోనివాసముల మానిని దృష్టిమద నాస్త్రపావకున్, దగులుకొనన్ రగిల్చి చిఱు నవ్వనుగందపుఁగొండగాడ్పుచేఁ, బొగ లెగయించి... కాళ. 4. 34.

ఎగయు - నెగయు. అ. క్రి. (క. నెగె) 1. పైకి పోవు, ఎగురు.

సీ. ...ప్రమథులు గాసి సేయుచును రక్తములు సల్లి, యారంగ మృగరూపమై గగనంబున కెగసె నధ్వరము. భా. శాం. 5. 489.

క. పిడుగువలె వచ్చి వన్నొక, పిడికిట మఱి ధర్మనొక్కపిడికటఁ గొని తా, నుడువీథి కెగసి మాంసము, నొడిసి పడిన్నెగయు గృధ్రియుం బలె నన్నున్. ప్రబోధ. 3. 77.

2. లేచు, ఉత్థితమగు.

సీ. మంకినాఁ బరఁగు బ్రాహ్మణుఁడు ధనేచ్ఛమై వర్తించు శిక్షింపవలయువట్టి, గుజ్జుదోయిని జట్టిగొని ప్రీతి లంఘించి యుండ లంకియతోన గండుమీఁటి, పాఱి నక్కోడియల్ పడియున్నగనపలొట్టెముంగుపై నదియెగసి పఱవ, నుభయపార్శ్వంబుల నురిపోసిన ట్లవి ప్రేలి చచ్చినఁ జూచి విప్రుఁ డడలి. భా. శాం. 4. 40.

గీ. నగతనూజాతపెండ్లై ననాఁటినుండి, నేఁటిదాక నగస్త్యుండు నిలువఁ డేని, నిమ్మహానేన బరువున నెగయకున్నె, దక్షిణంబున నరిగె నుత్తరమునకును. వరాహ. 3. 30.

3. ఎత్తగు.

గీ. అతఁడు నాఁగట నెత్తినయంతనుండి, యేటి దిక్కున కంతయు నెగసి యుండు, హస్తినాపురి... ఉ. హరి. 1. 10.

వ. ...వారణపురంబు నేఁడును దక్షిణం బెగసి యున్నభాగం బొకించుక గంగకై క్రుంగి బలభద్రుని మాహాత్మ్యంబుఁ దెలుపుచున్నది... భాగ. 10. ఉ. 597.

4. ఉద్భవించు, కలుగు పుట్టు.

ఉ. .. ఊర్పులందుఁ గార్చిచ్చెగయంగఁ జాటి కలిచెన్ విహగేంద్రునహీంద్రుఁ డుగ్రతన్. భాగ. 10. పూ. 704

సీ. చెలిపాన్పుకడ నున్న చిగురుఁ గోయిలనోటి కిడిన నాలుక బొబ్బ లెగయు చెంత. రా. వి. 4. 36.

5. చిట్లి లేచు.

ఉ. ...అక్కృపామతిఁగొంకక చేతికోలఁ బై, తో లెగయంగ వ్రేసి వెస దోడ్కొని...మార్క. 1. 230.

6. వెడలు, ఉద్గతమగు.

గీ. ...ఖండితతర్జనిగుండ నెత్తు, రముక మొదలుగ లేదయ్యె నించుకైన, భూతియె వెడలె నౌర తపోవిభూతి.

ఆ. సత్యతపునివ్రేలు సమిధలతోఁ గూడఁ, దెగిన విధము భస్మ మెగయువిధము, ధరణిఁ బడ్డతునుక తనుఁదానె కీల్కొన్న, విధముఁ దెలియ విన్నవించుటయును. వరాహ. 12. 25. 29.

జ: ఎగచు, ఎగవు, ఎగయించు, ఎగసిపడు, ఎగసిపాటు.

ఎగరొప్పు అ. క్రి. (ఎగన్ + రొప్పు) వగర్చు.

(మల్లయుద్ధమువర్ణనము) వ. చక్రమ్ములనీటున జిఱజిఱఁ దిరిగి దగల నెగరొప్పుచు... ప్రబంధ. 788.

వి. వగర్చు. (బ్రౌ. శ. ర.)

ఎగరోఁజు అ. క్రి. (ఎగన్+రోఁజు) వగర్చు.

వ. పికిలిపిట్టలు... కఱచిన కాటులు విడక కాళ్లుపట్టుక పడి యెగరోఁజు నవతునను విచ్చుకలు కాట్లాడి పట్లు పట్టెడికోడున.... ప్రబంధ. 788.

వి. వగర్చు (బ్రౌ. శ. ర.)

ఎగవిడుచు స. క్రి. (ఎగన్ + విడుచు) విడిచి వేయు.

క. పలువలు చలువలు నేసెదు, నెలవునఁ బగ
తెల్ల నిలిపి నిసి యగుటయ నప్పలుగాకి
చాకి పెనుఁగోల్పులిచర్మముఁగప్పి సస్య
ముం దెగవిడుచున్. వేం. పంచ. 3.49.

క. మగఁడాపట్టెంబునఁ దలఁ, దెగఁగొట్టినఁ
గొట్టుఁగాక తెగ తేంగ నీ, కెగవిడిచి పోయె
దనె ప్రావగ నాకాణాచి యైనవలపుల
పంటన్. కళా. 8. 191

ఎగవేయు స. క్రి. (ఎగన్ + వేయు) 1. (ఋణాదులను) అపహరించు. ఎగఁబెట్టు.
(వ్యవ) వాఁడు ఋణము ఎగవేసినాఁడు.
2. (చేసినతప్పు చేయలేదని) తప్పించుకొను.

ద్వి. ఎంత నేరమిచేసి యెగవేయఁగలదు, అంత
కురాలిది యనియెదువారు. ద్వి. సారంగ.
3. 107. పా.

ఎగవైచు స. క్రి. (ఎగన్ + వైచు) ఎగుర్వైచు.

ఉ. శైలములెత్తి కందుకముచందముగా నెగవై
చి నేలకున్, వ్రాలఁగ నీక పట్టు...రామా.
5. 291.

ఎగసన విశే. (√ఎగు) ఎక్కువ.

సీ. యౌవనంబున నృశంసావతంసక కంస
విధ్వంసనరిరంస వెలసినావు గీ. భూసురులఁ
ద్రోవవేమి మహాసురారి, యిప్పు డేటికిఁ
ద్రుంపవేండ్లెగసనైన, బుద్ధి దిగసనవచ్చెనో
పో మహేమి. సిం. నార. 19.

క్రి. విశే. ద్రు. పైకిపోవునట్లు. (చి. ని. శ. ర.)
(వ్యవ) పొయ్యిలోనిపుడుక లెగసనఁద్రోయుము.

సీ. అన్నపాత్రావలోకార్థమై దీపంబు శంఖుస
న్నిధి కెగసనఁగఁ ద్రోసె. సానందో. 5. ఆ.

చ. మగలమనోనివాసముల మానిని దృష్టదనా
స్త్రపావకున్, దగులుకొనఁగ రగిల్చి చిఱునవ్వ
నుగందవుఁగొండగాడ్పుచేఁ, బొగలెగయిం
చి పల్కునెయివోయుచు మండఁగ మాయ
కట్టెచే, నెగసనఁద్రోచి యార్పఁదగు నించుక
యించుక కూర్మి తుంపరల్. కాళ. 4. 84.

(ప్రయోగములిట్లున్నను ద్రుతాంతమేయనుటకు నిర్ధారకములు కావు)

ఎగసిపడు అ. క్రి. (√ఎగయు) 1. ఎగిరిపడు. 2. గర్వపడు.

క. తానెంత యెగసిపడినం, గానీ దీని కుచముల
కుఁ గందుకమెనయే, నానాఁటఁ జక్రములె
గసైన న్మఱి వన్నెవాసియగు కోడునకున్.
రా. వి. 8. 101. (రెండర్థములకు నిదియే యుదాహరణము.)

3. కోపపడు.
(వ్యవ) ఈమాట చెప్పఁగానే నామీఁద వాఁడు ఎగసిపడినాఁడు.

ఎగసిపాటు వి. (√ ఎగసిపడు) 1. ఎగిరిపడుట.
2. గర్వపడుట.

క. పసినిసువగు మా మగువన్, విసిగింపకు
మనుచు నెంతవేఁడినఁ బైపై, ముసరుచు
మఱిమఱి మోఁసెదు, భసలమ నీకింత
యెగసిపాటేమిటికిన్. రసిక. 4. 171.
(రెండర్థములకు నిదియే యుదాహరణము.)

ఎగాదిగ — ఎగదిగ.

చ. ...మోము గుబ్బలున్, గడకొనుకతుదీధితు
లెగాదిగఁగన్గొనుచిట్టకంపుఁ ద్రాగుడుఁగని
....ఆము. 5. 57.

ఉ. ప్రాయపుగాయకుల్ వెలనెపాన నెగాదిగఁ
జూడ నేర్పులా, రా యువిదండమీఁదఁ గొన
రందొడఁగొంటిరి మంచిసాములే, పో ...
విజ. వి. 1. 14.

ఉ. ...ఒకయంగన తానును వచ్చి రాజసం,
క్రందమవంద మఱియు నెగాదిగఁ గన్గొని
చొక్కి...ఉ. రా. 6. 152.

ఎగు అ. క్రి. (త. ఎగు. క. ఎఱు.) దీనికి సమాపక క్రియారూపమున ప్రయోగము లేదు. కాని 'ఎగించు' అనిమాత్రము వాడుకలో నిప్పటికిని గలదు.
(వ్యవ) ఈయేఁడు వాన లెగించినవి.
మఱియు పెక్కుజన్యములకు ప్రకృతిగాఁగూడ నున్నది.

1 క్రిందినుండి మీఁదికిఁబోవు.

ద్వి. సంగడికాండ్రను జప్పరించుచును, వంగ మె
గంగదిగంగఁజూచుచును. బస. పు. 4.725.
(ఇది ప్రాఁతప్రతి పాఠము. క్రొత్త ప్రతిలో 'ఎక్కంగదిగంగ' అని సవరింపఁబడినది.)

చ. కొలుచును జేన వెట్టి కుచకుంభయుగం బెగ
డిగ్గఁ గన్నుఁగ్రేవలఁ బరికించు ... క్రీడా.
106.

2. ఎత్తగు, ఉన్నతమగు

సీ. ఎగుభుజంబులవాఁడు ... విజ. ౨. 2. 164.

సీ. ఎగుపిక్కలు...కళాశాస్త్రము. 1. 11.

3. ఎగురు. (చూ. ఎగుబోద.)

జ: ఎగఁగట్టు,ఎగఁగొట్టు,ఎగఁగొలుపు,ఎగఁగ్రోలు,ఎగఁజల్లు,ఎగఁజేఁపు,ఎగఁజోపు, ఎగఁదట్టు,ఎగఁదన్ను,ఎగఁదీయు,ఎగఁదొట్టు,ఎగఁద్రోచు,ఎగఁద్రోయు, ఎగఁబట్టు, ఎగఁబడు, ఎగఁబాఱు,ఎగఁబీల్చు,ఎగఁబెట్టు, ఎగఁబోఁత,ఎగఁబోయు,ఎగఁబ్రాఁకు,ఎగదిగ,ఎగదువ్వు,ఎగనూఁదు,ఎగనెత్తు, ఎగమీటు, ఎగరొప్పు,ఎగరోఁజు,ఎగవిడుచు,ఎగవేయు,ఎగవైచు,ఎగసన ఎగాదిగ,ఎగుడు, ఎగుడుదిగుడు, ఎగుదల,ఎగుబోద,ఎగుమతి,ఎగువ.

ఎగు(వు)చు స. క్రి. (చూ.ఎగచు.) 1. వెంబడించు; తఱుము.

ఆ. భీమసేనసుతుఁడు వీరుండు హంసల, నడబెడం
గుఁ జూచి నగుచు వాని, నెగిచి యెగిచి యందు
నెగయకుండఁగ నొక్క, హంసఁ బట్టుకొని
యె నతిశయమున. భార. అర. 2. 12.

క. బాలహరిణములఁ బట్టెడు, లీలను విషమాటవీ
చరత కేసరిశా, ర్దూలేభశరభములఁ దన, బాల
త్వమునంద యెగిచి పట్టుచు మఱియున్.
భార. ఆది. 4. 6.

క. అమ్మోయిని నోడి కానుం, దమ్ముఁడు హత
శేషమైనదానవ బలముం, గ్రమ్మఱి తమ
వచ్చిన మార్గమ్మునఁ బాఱెను విహంగగమ
మం దెగువన్. నిర్వ. 8. 88. (చి. ని. పా)

క. దివిజులుతొలుకాఁకునఁ ద, మ్మొవిచినదను
జులను మనుకులేశ్వర శరముల్. పొవయని
మంటలు మింటికి, నెవయంబడి కెడప మొనసి
నిలిచిరి కారున్. కకు. 5. 87.

ఉ. ... నిన్, నమ్మినముగ్ధలన్ రహితనాథల
నక్కట నేఁడు రెండుమూఁ, డమ్ములయేటు
కాఁ దెగువ నడ్డము రాఁదగదే కృపానిధీ.
భాగ. 10. పూ. 1056. (చి.ని.పా—ఇట
'బాధించు' అని భావము.)

2. త్రోలు.

చ. అనవుడు సూతుఁ డెంతయు రయంబునఁ
దేరు వృకోదరాంతికం, బున కెగువంగ
శంఖరవముల్ గుణనిస్వనమున్ నిగిడ్చి ...
భార. కర్ణ. 1. 159.

ఆ. వలుఁదనారసంబు వక్షంబుఁ దూఱంగ, నే
యుటయును బాండవేయుఁ డార్తుఁ, గూరి
నిలువలేక కూర్చుండఁబడి సూతు నందమె
గువు తొలఁగ ననియె నధిప. భార. కర్ణ.
2. 381.

3. త్రోయు, పడఁద్రోయు.

మ. ...విజయుఁడమ్మాధీశ్వరుం గాసిగా, నెవిచెన్
జోశనమన్మసిద్ధి యని ప్రాయమేటం బ్రగాఢోద్ధ
తిన్. నిర్వ. 1. 39.

4. చోపు, తేవఁగొట్టు.

సీ. ఎగుచుకూఁతలు ముట్టె యెత్తి బిట్టాలించి గ
మికిఁ గన్నాకయి గాలి యరయు. మనుచ.
4. 42.

5. (బాణాదులతో) కొట్టు.

క. కనిమసఁగి యసువిసరము, లనిలతికల
సుఁల నెగువ నసువులు వెడలఁ, బసచెడిరి
పడిరి కెడసిరి...భాగ. 8. 145. చి. ని పా.
(కత్తులతో చావఁగొట్టఁగా, అని భావము)

శ్లో. యదా యుద్ధేఽసురైర్దేవా వధ్యమానాశ్శి
తాయుధైః, గతాసవో నిపతితా నోత్తిష్ఠేర
న్ పునశ్చ తే సం భాగ. 8. 5. 15.

ఎగుడు విశే. (√ఎగు) ఉన్నతము. (చూ. ఎగుడు దిగుడు.)

ఎగుడుదిగుడు విశే. (ఎగుడు + దిగుడు) 1. సమము కానిది, విషమము.

ఉదా: ఎగుడుదిగుడు నేల.

2. అసంగతము.

ఉదా: ఎగుడుదిగుడుమాటలు.

ఎగుదల వి. (√ఎగు) 1. పై భాగము. 2. అభివృద్ధి (శ. ర.)

ఎగుదు (ఇది శైవకవియగు సోమనాథుని కవిత్వము నందే కాన్పించుచున్నది) అ. క్రి. 1. పరుగిడు; పరుగిడివచ్చు.

ద్వి. మహి నెదురే చూచు మత్తభూతములు,
ఎగిది యొక్కటి చాల కేమ్నాలు నచటి,

పొగ దాఁకి కైలాసమున కప్పు వోవ. బస. పు. 7. 198. పం.

ద్వి. మగనిఁ బాయుడు వాఁడు తెగ నున్నయెడను, నెగిరి శివాలయం బింతి సొచ్చుడును. బస. పు. 6. 548. పం.

ద్వి. చక్కన గుడివెన్కటక్కున కరిగి, యెగుదు దురోయని వగపడి వెనుక, మగిడి యాలించుచు బెగడుచుఁ జనుచు. బస. పు. 4. 777. పం.

2. దొరకు, లభించు

ద్వి. ఆవేళమున భక్తులగ్గల బనుచు, నెగుదునొకో వత్తు లిప్పాఁట కనుచు, నెగుదుకున్నను లింగ మెఱుఁగుఁగాకనుచు, బడి యోగిరము లలవ దునొకో యనుచు. పండితా. పర్వ. [illegible]

ఎగుబోద వి. (√ఎగు) ఱెక్కలుమొలచి యెగిరెడు వయసువచ్చిన పక్షిపిల్ల.

సీ. ఎగుబోదలయి గూఁడు దిగనాడి పెఱ ద్రుమాఁకు లెక్క నాఁచిసి యుత్సహింప లేదు. వేం. పంచ. 1. 287.

ఎగుమతి వి. (√ఎగు-త. ఏట్రుమతి) ఓడ మొదలగువానిమీఁద సరకు లెక్కించుట.

ఎగుమతిచేయు-(సరకు)ఓడ మొదలగువానిలో నెక్కించు.

ఎగురఁగొట్టు స. క్రి. (ఎగురన్ + కొట్టు) ఎగిరి పోవునట్లు చేయు.

గీ. దాఁగురే బావచందోయి చక్రవాక, ముల నెగురఁగొట్టు...ఇందు. 2. 188. (ఇట భావ మ్యర్థోద్యోతకము.)

ఎగురు అ. క్రి. (క. ఎగురు. త. ఎక్కు, ఎహ్కు.)

1. ఉడ్డీనము చేయు, ఎగయు.

ఆ. మువ్వగదల నత్తెములమండి యెగురుచుఁ, బదనుమీఱ నెరలు వెదకుదేగ, పదువు వట్టి దండ పాఱులై నడిచిరి, విభునిగెడల దేగ వేఁటకాండ్రు. మనుచ. 4. 85.

2. పైకిలేచు, ఉత్పతనము సేయు.

వ. దారుహారంబు లెగుర, వసు. 4. 28.

సీ. భ్రూసంజ్ఞసంకేతములు దెల్పనముచికి నింపుగాఁ గమబొమలెగురవైచె, దశా. 2. 303.

వి. 1. ఎగురుట. 2. గర్వము, పొగరు.

ఉదా: వాని ఎగురు అణఁగినది.

జ. ఎగురఁగొట్టు, ఎగురులాడు.

ఎగురులాడు అ. క్రి. (ఎగురులు+ఆడు) దుముకులాడు. (శ. ర. బ్రౌ.)

ఎగువ వి. (√ ఎగు) మీఁదు; ఆవలిభాగము.

ఆ. అపుడు దేవదేవి యాచల్లగాఁడ్పుల, వింతవాసనలకు వెఱఁగుపడుచు, నెగువ నొక్కతోఁట యెద్దియో గలదుగాఁ, బోలు దానిఁ జూచిపోద మనుచు. పంమ. 8. 198.

విశే. మీఁద నున్నది; ఆవలిభాగమున నున్నది.

వ. గాలి పరికించి దిగువదెస దొడ్డివల పన్ని యెగువ పొలిమేర బారాదియగుదూరం బేఁగ... మనుచ. 4. 87.

ఎగ్గడి-హెగ్గడి. వి. 1. అంతఃపురపు కావలివాఁడు.

సీ. ..షఁడుఁ డొప్పు, నెగ్గడి యనంగ...ఆం. భా. 2. 188.

2. అంతఃపురపు కావలికత్తె (చూ. ఎగ్గడికత్తె).

జ: ఎగ్గడికత్తె, ఎగ్గడివాడు, ఎగ్గడీడు.

ఎగ్గడికత్తె-హెగ్గడికత్తె. వి. (√ఎగ్గడి - స్వార్థమున 'కత్తె') అంతఃపురపు కావలికత్తె.

గీ. ఒడలిబడలికఁ గైటభద్విడలికచలు, కదలుదురె నాఁటి కెగ్గడికత్తె కేలి, చికిలిబెత్తంబు తఱలింత చేసెఁగాక. బహు. 2. 65.

ఎగ్గడికాఁడు - హెగ్గడికాఁడు. (√ ఎగ్గడి)

ఎగ్గడీఁడు - హెగ్గడీఁడు. (√ ఎగ్గడి.)

ఎగ్గతము విశే. (సం. ఏకాంతః ?) ఏకాంతమైనది, నిర్జనమైనది.

(గాంధారికృష్ణునిశపించుట) గీ. ...అయ్యవ్వ యతఁడెగ్గతంపుఁజోట, నరయ దిక్కెవ్వరును లేనియట్టితెగుట, నొందఁగలవాఁడుగాఁ బల్కె నొద్దమండి, వింటి...భార. మౌ. 157.

వి. ఏకాంతస్థలము, ఒంటరిగానుండుచోటు.

గీ. ఎగ్గతంబునఁ దామఁ గారగ్గిఁ గాలె, నకట యనాథయై దీనికి నంతరంగ, మలఁదురక... యెట్లుండుఁ దెపుమ. భార. ఆశ్ర. 2. 168.

ఎగ్గించు స. క్రి. (√ ఎగ్గు) 1. అనాదరము సేయు, నిరసించు.

మ. తనరాజీవశరం బెఱుంగదు నిశాతత్త్వంబు లేఁగల్వతూ, పువకుం జాలదు వేగలీల యని యాపూములుక్కలెగ్గించి క్రొన్ననవిల్కాఁడు

వహాంబుజోత్పలవితానం బీ మమీ నాళి లో,చవము ల్వింట ఘటింపఁ బొల్చె నవి నిస్తంద్రాంబకఖ్యాతులన్. వసు. 2. 48.

2. ఆక్షేపించు, దూషించు.

సీ. బహ్వా[illegible] మనంబున వగచి యిట్టి వరంబు లీ[illegible]ంగిరి వద్దురాత్మునిచే నఖిల కపినరరాక్షసప్రళయంబు సమకూరుచున్న యది యని యింద్రాదు లెగ్గింప విన్ననై యుండె. సీతావి. 3. 185.

3. ఎగ్గుగాఁదలఁచు, తప్పనితలఁచు.

శా. ...అయోధ్యకాధుండు చే,తోవీథిన్ సహజాధవాపహరణోద్యోగంబు నెగ్గించునే ... వసు. 4. 34.

ఎగ్గు వి. 1. కీడు, అశుభము.

ఆ. ...నిమిత్తములు నయంబునఁ జూచితి, నెగ్గు లేదు వారి కెల్ల లగ్గు. భార. ఆది. 7. 23.

క. వలచి హితంబునఁ బథ్యముఁ, బలికినఁ జేకొనని ధర్మబాహ్యుల నవివే,కుల నిగ్రహింతు మీకె,గ్గులు మత్సాన్నిధ్యమున నగునె యెయ్యెడలన్. భార. అర. 1. 149.

2. అశుభచిహ్నము, దుర్నిమిత్తము.

క. ఖలుఁ డీదుర్యోధనుఁ డె,గ్గులతోడన యుద్భవిల్లె గోమాయురుతం, బులు వించె దుర్నిమిత్తం,బులు పెక్కులు పుట్టె వీని పుట్టిన వేళన్. భార. సభా. 2. 178.

3. అపరాధము.

గీ. ...అమ్మ మిమ్ము,నెఱుఁగ కొనరించినట్టి నాయెగ్గు లెవ్వి,గల్గినఁ గృతార్థ(కృపార్ద్ర?) చిత్తవై కావు మనుచు. కళా. 5. 130.

శా. ఏలా యింత వృథాభిమానము క్రియాహీనుండవై నావిధం,బాలోకింపక యెగ్గుచేసితిట నీ యాచారము న్నీదువా,గ్జాలంబు న్మతి నీ తపోమహిమయుం జర్చింప నీపాటియే, నీలాగంతయుఁ గంటి నంత్యజుఁడవై నీవుండు మిద్ధాత్రిలోన్. భోజరా. 3. 114.

4. తప్పు; నిషిద్ధమైనపని.

క. ప్రతికూలమైనకార్యం, బతి విడిచిన నెగ్గు లేమి ప్రకటంబ శ్రుతి,స్మృతులందుఁ జెప్పఁబడుట...పరమ. 5. 273.

క. ఏమనిన నని యగజ,గామినియలు కార్పఁటము గామిని నృపతి, గ్రామణి సాఁగిలి మ్రొక్కెను. గాముకులకు నెగ్గుసిగ్గుఁ గలవే యెందున్. సారంగ. 2. 213.

గీ. సబము నెంగిల్లు దీనిభోజనము క్రూరం,మిట్టి యెగ్గులు వేయును నేల చెప్ప, ఖగములందుఁ జండాలుఁడు కాకి యనుట,గడుఁ బ్రసిద్ధంబు గాదె యానోడువు వినవె. కేయూర. 3. 38.

5. భంగము, ఓటువు

శా. ఆపంచాయుధు పెంపు నాహిమకరాహంకారి మాకోకిలా,టోపంబుం దరియింప లేక సతి నిండుంగూర్మితో ధైర్యసీ,మాపర్యాప్తి నెగ్గుగా మదిం గణన్మంజీరపుంజీకృత, క్ష్మాపవ్రాతకిరీటు మ్రొక్కి నిలిచెం జాళుక్య విశ్వేశ్వరున్. కావ్యా. 3. 54.

చ. నిను హరియించునట్టి మహనీయ బలాఢ్యుని గాని యేవరిం,ప ననుచుఁ బల్కుతిం గలదె పల్కున కెగ్గనియెన్ వధూటియున్. కళా. 6. 50.

6. నింద.

ఉ. ...ధర్మకీర్తులన్, బొగ్గులు సేసి జారు శశిఁ బొందిన టాకదు పేల తెచ్చుకొం, టెగ్గు దలంపఁగా వలదె. భాగ. 9. 378.

7. అమంగళవాక్యము, కీడుమాట; దూషణవాక్యము.

సీ. ...ఎగ్గు నా గుళశిపై రెసఁగుచుండు. ఆం. భా. 1.117.

గీ. కలికిజవ్వన ముడివోయి కడుఁగురూప,యై మదీయభామిని యుండు నధిప యట్టిదైన నయ్యింతి నొక్క యెగ్గాడ దాని,కీవు మిగులంగ వర్తింతునిది నిజంబు. మార్క. 5. 142.

8. అవమానము. (చూ. ఎగ్గుసేయు.)

విశే. కీడైనది, హానికరము.

క. అంతిపురముచుట్టఱికఁ, బెంతయుఁ గీడంత కంటె నెగ్గు తదీయో,పాంతచరకుబ్జవామన, కాంతాదులతోడి పొందు కలిమి భటునకున్. భార. విరా. 1. 131.

ఎగ్గాడు – నిందించు.

శా. తోడఁబుట్టినవానిభంగమునకున్ దుఃఖించి మాకృష్ణు నె, గ్గాడం జూడకు మమ్ము ... భాగ. 10. పూ. 1778.

ఎగ్గులాడు — నిందించు.

ఉ. ధీయుత యంచు ధర్మజనదీసుతకృష్ణుల నెగ్గులాడుచుం, బోయె సదంబు వెల్వడి సపుత్రబలుండయి చైద్యుఁ డల్కతోన్. భార. సభా. 2. 15.

సీ. భూభారభరణలీలాభిముఖ్యంబున నేమేటి తామేటి నెగ్గులాడు. నరస. 1. 11. (ఇట ఔపమ్యవాచకము)

ఎగ్గులుపల్కు — నిందించు.

చ. ఇతనికి నిట్లు వన్నుఅక యెగ్గులు పల్కఁగఁ బోలెఁ గాక యుద్ధతమతి నన్యు లీతనివిధంబునఁ బల్కి మదీయచాపనిర్గతచటులోగ్రమార్గణనికాయపయోధిమును గకిట్లు దరిప్లుతులయి పోవ నేర్తురె... భార. సభా. 2. 61.

ఎగ్గువల్కు — ఎగ్గాడు.

గీ. అట్టి సర్వేశుఁ బాపసంహారు ధీరు, శాశ్వతైశ్వర్యు నాత్మసంసారు నీశు, నెగ్గువల్కిన పాపాత్ముఁ డెల్లభంగి, దండనార్హుఁడు గాకెటు దలఁగఁ గలఁడు. భాగ. 6. 496.

సీ. వలుఁదచిందము నెగ్గువలుకుకుత్సకవాఁడు.. నీలా. 1. 88. (ఇట ఔపమ్యవాచకము)

జ. ఎగ్గించు, ఎగ్గుగొను, ఎగ్గుచేయు.

ఎగ్గుగొను స. క్రి. (√ఎగ్గు) ఎగ్గుగా భావించు.

క. కావునఁ బ్రభుత్వసంపద, నీవిభుఁ డాడినది యెల్ల నెగ్గుగొనక నా, చే వినుము నీదు ప్రతినకు, నేవిధి నేయ నగు దాని నేర్పడ ననఘా. భార. కర్ణ. 8. 83.

ఎగ్గుచే(సే)యు స. క్రి. (ఎగ్గు+చేయు) అవమానపఱచు, పరాభవించు.

ఆ. పోతుటేఁగ కైనఁ బోలయంగ రాదు నా, యానఁ జేసి మందయాన నిన్ను. నెవ్వ రెగ్గు చేసి రెఱిఁగింపవే మది, నలుక వలదు నీకు నలుక వలదు. సారంగ. 2. 201.

ఎచేటు – ఎచ్చోటు.

గీ. ..ఏకలవ్యుఁ డచట, నెచట నున్నాఁడు సాత్యకి యొందుఁ బోయె, హాలధరుం డని యదలించి యంతఁ బోక. ఉ. హరి, 3. 29.

ఎచేరించు – ఎచ్చెరించు.

((ప్రేరేఁచు, ప్రోత్సాహపఱచు, పురికొల్పు)

గీ. పట్టికూడును వేన్నీళ్లు పెట్టి యొట్టి, గలుగుపీడ్యంబు లిప్పించి వలఁతియైన, వెజ్జు నెచరించి యరయించె విప్రసుతుని, గంటవత్తిడుకొని సైరికప్రభుండు. పాండు 3. 56. (ఎచరించి:- ఏర్పఱిచి అని భావము.)

ద్వి. చలపట్టి లేనిదోషంబు నామీఁదఁ బచరించి మాయలు పన్ని భూపాలు, నెచరించి గోయింప నెట్లాడె మనసు. నవ. 2. 94. పా. 11. పం.

ఎచోటు - ఎచ్చోటు.

ఎచ్చేటు - ఎచ్చోటు.

సీ. రంభాప్రధానాప్సరః పృథూరోజకుంభంబు లెచ్చటఁ గన్నఁ బట్టిపట్టి, ఆము 1 41.

ఎచ్చెరము వి. (√ఎచ్చె) ఎచ్చరిక.

వ. మఱియు నయ్యెచ్చర లెచ్చరంబుల కచ్చువదలి... కవిక. 6. 94 (శ.ర పా.–మచ్చరంబులకచ్చువదలి. ముద్రి.)

వి. ఎచ్చరము, హెచ్చరిక

సీ. ఎచరంబు నేర్పని యెన్నఁగాని; ఉ. హరి 8. 124. (అరచంబు నేర్పని యరయుఁగాని. వీరేశ పా)

ఎచ్చెరించు - ఎచెరించు, ఎచ్చెరికించు, హెచ్చరించు, హెచ్చెరికించు. స. క్రి. (√ఎచ్చె. క. ఎచ్చఱిసు. త. ఎచ్చరి.) 1. ప్రోత్సాహపఱచు, పురికొలుపు.

గీ. ముచ్చటలు దెల్పు రతికేళి కెచ్చరించు. శుక. 1. 801.

ఉ. ... టంక్రియా, రావమునన్ ధనుర్గుణము రక్షసినొంచుట కెచ్చరింప ర, ఖోవిసరాంగ శోణితముఁ గ్రోలి యెఱుంగని కోల యేయుడున్. చం. రా. 2 77.

2. జాగరూకుని చేయు.

చ. అతినికటంబు లగ్నమని యాంగిరసుం డపు డెచ్చరింప... వసు. 6. 8.

గీ. మఱియు నచ్చోట విహరించుతఱిని మంద, మందగంధవహాప్తిమై మఱచియుండు, నంత నమ

నెచ్చరింపక యరిగె బంధుతతి మనంబున నిల్లాండ్రఁ దలఁచికొనుచు. శుక 1. 304.

3. జ్ఞప్తికిఁ దెచ్చు.

ఉ. ఎంతకుఁ దెచ్చె నే సరసిజేక్షణ చెయ్దము లందు మీఁద జన్మాంతరవర్తనంబు హృదయంబున కిత్తఱి నెచ్చరించి గోరంతలు గొండలంత లగునట్లుగఁ జేసితి మంచుఁ జేటికా, వాంత సతాళవృంతమృదువాతహిమాంబుకణాళిఁ దేర్చినన్. ఆము. 5. 77.

4. తెలుపు.

ఉ. రామవిభుండు నిస్తులశరంబుల రావణు హస్తమస్తకస్తోమము ద్రుంచినన్ మొలచుఁ దోడనె తోడనె త్రుంచు రాముఁడున్, వేమఱు నట్లు ద్రుంచి యటువెన్క విభీషణుఁ డెచ్చరింప గర్భామృతమున్ హరించె నవలాస్త్రమునన్ శిరం మొండు దక్కఁగన్. దశా. 7. 156.

ఎచ్చేరింత వి. (√ఎచ్చేరించే) ఎచ్చరించుట.

ఉ. వింతకవుంగిలింతల నవీనగళధ్వని యెచ్చరింతలన్.. కంతుకేళిగిల్గింతలు గొల్పునాఁటి తగులే మనసయ్యెడు నేమి సేయుదున్. పాంచా. 8. 60.

ఎచ్చేరింపు వి. (√ఎచ్చేరించే తె. ఎచ్చఱు. త. ఎచ్చరిప్పు) ఎచ్చరించుట.

సీ. పెనఁగొన నేరని ప్రేమానుబంధంబుపై కొన నెఱుఁగని పడుకసొంపు, ఎచ్చరింపెఱుఁగని యెడఁదబల్ తమకంబు ప్రతికారమెఱుఁగని భావచేష్ట. చంద్రా. 6. 143.

ఎచ్చేరిక-పొచ్చేరిక. వి. (√ ఎచ్చే త ఎచ్చఱికె. త. ఎచ్చరిక్కై). 1. ప్రోత్సాహము.

వ. ...రథంబు వఱపించి యొఱపుగఱపున నడ్డగించుపగఱ యొడ్డుగడ్డుఱికి చించుకొని తన తోన చొచ్చునిచ్చలంపు నెచ్చరిక చాలక యక్కడక్కడం దలపడి వెలివెలిన పోరునిజయోధవీరులకు దూరదృశ్యమాన కేతవదోర్యతనంబునం బ్రీతి యొసంగుచు... రాఘవ. 4 152.

2. జాగ్రత్త, అవధానము.

వ. తనమేళగాండ్ర నాలోకించి యుబ్బాలకులు మనవాలకపుసొమ్ములంటు నేమేనియు నపహరించుటకు సన్నాడుచున్నవారు మీరలీ ప్రముచ్చుల నెచ్చరికం గనుపెట్టుకొని యుండుం డనుటయు. ప్రభా. 1. 107. పాండు. 2. 97.

3. ప్రభువులయవధానమునకై వేత్రధరు లుపయోగించుమాట. (ఇది 'పరాకు'వంటిది)

క. ఎచ్చరిక సామి యనురవ, మెచ్చుఁగఁ గంచుకులు వెంటనే తేఁగఁగన్. ఉ. రా. 7. 398.

సీ. ఎచ్చరికయ్య మాహిష్మతి యేలువాఁ డని చినాఁ డిచిన్నయలరుఁబోండ్లను ...... యయా. 1. 100.

ఎచ్చేరికించే-పొచ్చేరికించే, ఎచ్చేరించే. (√ ఎచ్చేరిక) స. క్రి. ఎచ్చరించు.

(జ్ఞప్తికిఁ దెచ్చు)

సీ. మఱవక నే నన్నమాట యెచ్చరికించి యడిగితి గాన నీ కనువచింతు. శ్రీరం. మా. 4. 4.

(ప్రోత్సాహపఱచు, పురికొల్పు)

ఉ. వచ్చి పురంబువాకిట రువారపుఁగోడెతనంబుతోడఁ గన్నిచ్చకు వచ్చు చేడియల నెచ్చరికించుచు... సెలవిపాఱఁగ నవ్వుచుఁ గేకరించుచున్. విక్ర. 8. 9.

ఎచ్చిరిలు(రిల్లు, ర్లు) - పొచ్చిరిల్లు అ. క్రి. (√ ఎచ్చే) 1. వృద్ధినొందు.

గీ. ఏయుపాయంబుచేనైన నెచ్చిరిలఁగ, నీక రాక్షసకులము రమేశ్వరుఁడు, దునుము ... కళా. 6. 32.

చ. అనిమిషమండలీరుచిరమై కవిరాజవిరాజితోక్తులన్, దనర మరున్నికేతన మనం గనుపట్టినదాని నొక్కచోఁ గనియె సరోవరంబు ఝషకంబులఁ బట్టుకొనంగ శక్తిలేక నిలిచి క్రౌంచ మెచ్చిరిలు కాఁకియఁ దత్తటి నూరకుండఁగన్. వేం. పంచ. 1. 297.

2. విజృంభించు.

గీ. వృపులకపుల సమరనిష్ఠురత్వంబుల, నొచ్చి చరమదశకు వచ్చి దనుజు, లెపుడు ప్రొద్దు

గ్రుంకు నెపుడు మా కెచ్చిర్లఁ గలుగు నను
చుఁ బోరు సలుపుచుండ. రామా. 8. 6.

3. జాగరూకుఁ డగు.

గీ. బీజమాత్రంబు చిక్కక జెడిపోవు,నెల్లధరణి
యు నింతట నెచ్చిరిల్లి,కాన నిది వేళ తగిన
మార్గంబుఁ జూడు,మనిన నెంతయు భీతిల్లి
యబ్జభవుఁడు. శ్రీరం. మా. 3. 14.

ఎచ్చిఱు అ. క్రి. (√ ఎచ్చె. క ఎచ్చఱు) 1. వృద్ధి నొందు.

చ. మఱునటి నాఁటి వేకువ నమాత్యుఁడు మే
ల్కొని వంశ మంతయుం, దెలిచిరి కూఁతు
రుం గొడుకుఁ జెల్లరె మీఁదటఁ జంద్రహా
సుఁ డెచ్చిఱినఁ బ్రమాదమౌ ననుచుఁ జిత్త
మునం దలపోసి వీని నే,తెఱఁగున నైనఁ
జంపెద యతిప్రవరోక్తులు బొంకుచేసెదన్.
జై. భా. 8. 98.

2. తేఱు, ప్రబోధము చెందు.

వ. అని హితోపదేశంబు చేసినం గైకొని రతి
నతిశయభక్తిం బరమేశ్వరారాధనంబు సే
యుచుండె నట గిరిజ శిశిరగిరివరకరిస్పర్శం
బు శిశిరోపచారంబుగా నెచ్చిఱి...కు. సం.
5. 583.

ఎచ్చిలు(ల్లు), - హెచ్చిల్లు. అ. క్రి. (√ ఎచ్చె) హెచ్చు,అతిశయించు.

ద్వి. గవఁకులు దెఱపించి ఘనవాద్యతతుల,రి
పము లెచ్చిలఁగ ధింధింఁ గోటవెడలి. ద్వి.
ప. మ. 6. 494 పొ. 4 పం.

ఎచ్చె-హెచ్చె అ. క్రి. (క. త. ఎచ్చు) 1. అధికమగు

క. ఎచ్చరిక సామి యనుఁ వ,మెచ్చఁగఁ గంచు
కులు వెంట నే తేరంగన్. ఉ. రా. 7. 398

గీ కుంకుమకొనకొమ్మ డిగి క్రిందికొమ్మమీఁది,
నిలువు గైకొనుపులుఁగుల యెలుఁగు లెచ్చె.
విక్ర. 4 27.

2. చెలరేఁగు, రెచ్చు.

ఉ. దుర్మతు లెచ్చి సాధులకు ద్రోహము సేయు
నెడన్ జగంబునన్,ధర్మము తప్పునప్పు డవ
తారము లెత్తి విశిష్టరక్షణల్,గూర్మి నొనర్చి
దుష్టజనకోటి హరింతువు...ఉ. రా. 2. 110.

వి. 1. అధికము, హెచ్చైనది.

క. వచ్చినవారికి నాపద,వచ్చిన నదిపరిహరించు
వాని ప్రభుత్వం, బెచ్చౌను గాని ... దశా.
2. 217.

2. గొప్ప, గౌరవకరము.

సీ. నీవిశ్వరూపంబు సేవించుటకు వేయిచక్షువు
ల్ గల్గువాసవుఁడఁ గాను. గీ ఇట్టివారలఁ
గృపఁ జూచు టెచ్చు గాదు, దేవ నావంటి
దీనుని బ్రోవవలయు. వేణు. 2.

వి. ఆధిక్యము, గొప్పతనము.

గీ. నిచ్చలంబునఁ గడలఁ దా నెచ్చుఁ గాంచి.
నీలా. 1. 42.

జ. ఎచరించు, ఎచ్చరము, ఎచ్చరించు, ఎచ్చ
రింత, ఎచ్చరింపు, ఎచ్చరిక, ఎచ్చరికించు,
ఎచ్చరలు, ఎచ్చిఱు, ఎచ్చిలు.

ఎచ్చోటు-ఎచ్చోటు.

తోటకము. చోర నెచ్చోటు లేమి.... భార. స్త్రీ.
1. 45.

మ. ...రక్షోవీరు వీక్షించి యె,చ్చోట లేదిట్టిక
డానిచోఱ యిది కొంచుం బోయి చేకాన్క
గా,ఘటియింపం దగు దైత్యకోటికి ....
దశా. 1. 278.

ఎచ్చో క్రి. (చూ. ఎచ్చోటు.)

(ఏ ప్రదేశమందు)

క. చెచ్చెరఁ బఱియును దోడన,చొచ్చి రసాతల
ముదాఁక సూకరమార్గం, బెచ్చో వదలక
వెనుచన, నచ్చెరువుగ మాయమయ్యె నది
యచ్చోటన్. విక్ర. 2 137.

(ఏకాలమున, ఎప్పుడు.)

క ఎచ్చో గజఘోటక్రయ.తచ్చర్వణసుభటజీవి
తద్విజసురపూ. జోచ్చనిజభోగముల కగు.
వెచ్చము వెచ్చంబు గాదు విత్తంబునకున్.
ఆము. 4. 262. (ఎచ్చోన్-ఏకాలమునను,
ఎన్నఁటికిని).

ఎచ్చోటు-ఎచ్చోటు, ఎచ్చేటు, ఎచేటు, ఎచోటు.
వి. వి. (ఏ.+చోటు-చూ అచ్చోటు) ఏస్థాన
ము, ఏచోటు.

సీ. ....చీకుల మెచ్చోటఁ జేరువార,ము. భా.
రా. అయో. 205.

ఎట వి. వి. ఎచ్చోటు. ఎక్కడ.

వ. అని శాపం బిచ్చినదీర్ఘతమునకు నలిగి ప్రద్వేషిణి యిమ్ముదుకని నెటయేనియుం గొనిపొండని తనకొడుకులం బంచిన ... భార. ఆది. 4. 230.

క. ....ప్రణయపుటలుకం, బూని యెట నిల్చెనో యని, యే నుండితి... దశా. 2. 83.

స్రగ్ధర ... ఎటకుఁ బోఁ గూడు మీ కంచు నవ్వున్. ఉ. రా. 4. 92.

క. ఏ నెట నీ వెట సుతుఁ డెట ....భార. ఆది. 4. 99. (ఇట సంబంధములేమిని దెలుపును.)

ఎటవారె వి. కుందురికి, అందుగు వృక్ష విశేషము (శ. ర)

ఎటు–ఎట్టు. **అవ్య.** (చూ. అచ్చోటు) 1. ఏవైపు.

సీ. ఏమికార్యము గోరి యెటు పోవుచున్నాఁడవు. నైష. 3. 46.

వ. అవ్వాలుఁగంటి యెటు వోయెనో యని యొంటిగా నవ్వలం జని చని. ఉ. రా. 1. 179.

2. ఏప్రకారము.

గీ. ....కామాంధచిత్తుఁ, డెవ్వరి వధింపఁ డెటు సేయఁ డేమి గాఁడు. మనుచ. 6. 50.

ఉ. భానుతలీల రుక్మిణికిఁ బుట్టి మనోభవమత్ప్రియత్వమున్, బూనినవాఁడ వీవయఁట పూర్వపునీయతనుత్వధర్మమున్, మానక యేఁచుచున్న నది మామకభాగ్యము నిన్నెటాడఁ బోఁ,గా నెటు వచ్చునో తడవఁగా వెఱతున్గరముల్ మొగిడ్చెదన్. ప్రభా. 5. 8.

క. కుటిలత్వము కూడు గాఁగఁ గుడుతురు మగవా,రిటువంటివారి మదిలో, నెటుగాం నమ్ముదురు సతులు హితు లని పతులన్. విక్ర. 7. 131.

జ. ఎటులు, ఎటువంటి, ఎటువలె, ఎట్లు.

ఎటు(ట్టు)లు అవ్య. (√ ఎటు) ఏ ప్రకారముగా.

ఉ. ఓయి దయావిహీనమతి యూరక యీపని బిడ్డఁ గొట్టఁగాఁ, జేయెటు లాడె నీకు ... మనుచ. 4. 88.

గీ. నీల యనుపేరఁ దేజున నివ్వటిల్లు, నింతిపెండిలి కతతెఱఁ గెట్టు లనిన. నీలా. 1. 23.

ఎటువంటి విశే. (√ ఎటు) ఎట్టి.

చ. తన కెటువంటివేడుక యొ.... కాశీ. 1. 99.

క. భూసురులకు నవమానము, సేసిన నెటువంటి వానిశ్రీయు వెలయునే. దశా. 2. 83.

ఎటువలె **అవ్య.** గ్రా. (√ ఎటు) ఎట్లు, ఏరీతిగా.

చ. కటకట మమ్ము నొక్కత్రుటికాలముఁ బాయనిదాన వొంటిమై, నెటువలె వచ్చితమ్మ చెలి ... వసు. 3. 121.

ఎట్టకునేని – ఎట్టకేని.

ఉ. ...కొంతసేపు వే ల్పెక్కినభంగి నుండి ధృతి నెట్టకునేనియుఁ బూని కుత్తుకం, బిక్కడలించి పుత్రుఁ గని చిత్తములోనఁ దలంపు గూడినన్. భా. రా. అయో. 89.

ఎట్టకేని – ఎట్టకునేని. **అవ్య.** (ఎట్టకున్ + ఏని) చాలసేపటికి; చిట్టచివరకు; అతిప్రయాసమున.

వ. ...ఇక్కార్యంబున దోషంబు లేదు వినిద్రకరణం బయిన నాహృదయశల్యంబు నుద్ధరింపు మని ధృతరాష్ట్రు నెట్టకేనియు నొడంబఱిచి దుర్యోధనుఁడు. భార. ఆది. 6.180.

గీ ఇట్లు ప్రార్థించి పాంచాలి యెట్టకేని, సింహబలుమందిరంబల్లఁ జేర నరిగి, యొల్లఁ బోవుచు బెబ్బులి యున్నపొదరు, సొచ్చు లేడిచందంబునఁ జొచ్చుటయును. భార. విరా. [illegible]. 11[illegible].

ఎట్టకేలకు అవ్య. గ్రా. (ఎట్టకున్+ఏలకు.) ఎట్టకేని.

చ. ఒకరుఁడ తాను భీతి వెగ డొందెడురెండవ నన్ను నెట్టకేలకుఁ దగఁ దేర్చునప్పుడు బలంబులతోఁ గురురాజు చూడ ... భార. విరా. 5. 326.

క. తదనంతరంబ చెదరిన, హృదయము దవ లోన నెట్టకేలకు నిలువన్. ద్వా. 4. 17.

క. పెన్నిధిఁ గని సోపఁగ లే,కున్నకృపణుమాడ్కిఁ జిత్తమూటాడఁగ నా,కన్నెపరాధీనత నతి, ఖిన్న యగుచు నింటి కెట్టకేలకుఁ జనియెన్. జై. భా. 8. 78.

ఎట్టట అవ్య. (ఎట్టు + అటు + అ.) ఎట్లైనను.

మత్త. అంతఁ గుంతునిపంత మెంతయు నంత కంత కనంత విక్రాంతిఁ బర్వఁగ నోర్వ కెట్టటకాని యింద్రునియల్క సైరింతు నంచును సాహసం బొనరించి యే నిటు వచ్చితిఁ. కళా. 3. 258. ('ఎట్టటు' అని ముద్రితము.)

క. పడఁతీ యెట్టట ప్రాణము పిడికిటఁ బెట్టుకొని నేఁడు ప్రియుతో నీ వెప్పుడుబలెఁ బలుకక యుంచుక తడ వుండుము మాకుఁ గాను దాలిమితోడన్. కళా. 7. 205. (శ. ర. పా. 'పడఁతి యెటులయిన' అని ముద్రితము.)

క. ముద మొదవఁగ సుతుఁ డెట్టట బ్రతికినఁ జాలు నని చనియె...పఁమ. 2. 192.

ఎట్టయెదురు వి. వి. (ఎదురు + ఎదురు) మిక్కిలి యెదురు.

గీ. భాగవతులార భాగ్యసంపన్నులార, యింత యొప్పునె యుడులోక మెట్టయెదుర. కాశీ. 4. 186.

ఎట్టి విశే. (ఎట్టు + ఇ) ఎటువంటి. భార. ఆది. 5. 58. మనుచ. 3. 46.

ఎట్టిపాటివారు – ఎంతటివారు. భార. శాం. 4. 426.

ఎట్టిఁడు విశే. (ఎట్టి + వాఁడు - బ. ఎట్టిరు.) ఎటువంటివాఁడు.

చ. పతియెడ రెండు లేక కులభామలు తా రతఁ డెట్టిఁడైన సన్మతిఁ జరియించు టొప్పు...భా రా. అయో. 297.

క. ...విప్రద్రోహంబున నెట్టిఁడైన దురితముఁ బొందున్. మార్క. 1. 119.

ఎట్టు – ఎటు.

1 ఏవైపు.

ఉదా: నీ వెట్టు పోయెదవు.

2. ఏప్రకారము.

క. అట్టవ నేల మహాబలుపట్టికి సురఖచరదనుజపన్నగులును మాఱెట్ట రనివఁ గర్ణాదుల కెట్టు నిలువ వచ్చు వానియెదురం దిరమై. భార. ద్రో. 4. 205.

ఎట్టెట్టగునో – ఏరీతిగాఁ బరిణమించునో.

ఉ. ఇట్టివరంబు లయ్యసుర కిచ్చినవాఁ డజుఁ డిజ్జగంబు లెట్టెట్టగునో యటం చపుడ యింతటి తేరు సృజించి యిచ్చి మాపట్టియ నిర్వహించు నని పంచె....కకు. 2 125.

జ. ఎట్టట, ఎట్టి, ఎట్టిఁడు, ఎట్టువోలె, ఎట్టూ.

ఎట్టువోలె – ఎటువలె. (శ. ర.)

ఎట్టూ. అవ్య. (√ ఎట్టు) ఏప్రకారము.

(ఆశ్చర్యము, ఆక్షేపణము, మున్నగువానితోఁ గూడిన ప్రశ్నమును దెలుపును.)

శా. ఎట్టూ యిట్టగునయ్య పల్క .... ఆము. 6. 54. (వ్రాతప్రతి పాఠము.)

ఆమ్రేడితమందు ఎట్టెట్టూ, ఎట్టెటూ.

శా. ఎట్టెట్టూ వినమైతి మింక నొకమా టేర్పాటుగాఁ జెప్పుమా. కాశీ. 7. 107.

చ. అన విని వార లందఱును నత్యధికం బగు విస్మయంబునన్, మునుఁగుచు నెట్టెటూ చెపుమ ముద్దియ....కళా. 4. 3, 7. 32.

ఎట్లు – ఎటులు.

1. ఏప్రకారము.

క అమరవరులందుఁ బురుషోత్తముఁ డెట్లు విశేషుఁ డట్లు ధరణిం గలతీర్థములందుఁ బుష్కరత్రితయము గయము విశేష మతి మహార్థప్రదమై. భార. అర. 2. 247.

చ. ....పూవిలుకాఁడ విట్టి నీ, వెడపక నిష్ఠురత్వమున కెట్లలవాటుగఁ జేసి తక్కటా, పడఁతులమీఁద నేయ రతిపయ్యెదకున్నను వైనచేతులన్. మనుచ. 3. 49.

గీ. వేలుపుల నెల్లఁ బరిపాటి వీడుకొలిపి, సముచితంబైన శాంతమ్యమున శివుఁడు, మఱచె దక్ష ప్రజాపతి మామ ననుప నెట్టి వారికి మఱపులేదె ట్లోకపుడు. కాశీ. 7. 44.

(ఎట్లు లేదు–ఏల యుండదు–ఉండు నని భావము.)

2. పొసఁగమిని దెలుపును.

గీ. తగవు ధర్మంబు పాడి పంతంబు లెట్లు, భామ లెట్లు వృథానులాపంబు లేల. శివరా. 3. 76.

ఎట్లో కదా (దే)—ఎలాగో కదా. (భయాదుల వలనిసంతాపమును దెలుపును.)

మ. ...ఆహా యింక నెట్లో కదా, వనధుల్ ముంపంగఁ జాగె ముజ్జగములు .... దశా. 1. 176.

శా. ...ఉండ లే, కీ నీరాస ని యేల వచ్చితి భయం బెట్లో కదే యీశ్వరా. భాగ. 8. 72.

ఎడ¹ వి. (క. ఎడ. త. ఇడం.) 1. స్థానము, చోటు.

ఆ. ...పార్థు,నరిగినెడక మనము నరిగి యతని, యున్నచోన ప్రీతి నుండుద మిం దుండ, నేల యనుచుఁ బౌరు లెల్లఁ దెరలి. భార. ఆది. 6. 142.

క. సరిగా నారెండెడలకు,నరులు సనుటఁ గోరి మనమునన్. ...భార. అను. 5. 160.

చ. అతఁడు ప్రియంబు గల్గునెడ కర్పణ సేసినఁ జేసెఁ గాక యా,మతకరి వేలుపుం దపసి మమ్ముఁ దలంపఁగ నేల యచ్చటన్. పారి. 1. 84.

2. నెత్తపలకపై కాయ లుంచెడుగడి.

సీ. ... ఎక్కుడాయంబుల యెడలు గడపి. దశకు. 5. 64.

గీ. లంచములు గొని యెడ పొరలంగఁ బలికి. దశకు, 5. 65.

3. అంతరము, ఎడము.

గీ. వ్రేలెఁ డెడ లేనియట్లుగ వివిధభంగి, నిష్ఠురాస్త్రశస్త్రంబుల నిలిచి రధిప. భార. భీష్మ. 3. 411.

సీ. వెడఁదముత్యములతో నెడ వెట్టి గ్రుచ్చిన మంచి రుద్రాక్షదామములు దాల్చి. హర. 7. 111. కాశీ. 7. 5.

చ. పొడగన వేళ యబ్బె నని పొంగి కళింగ శకాంగముఖ్యు ల,య్యెడ నెడ యీక. వసు. 1. 147.

4. మధ్యము. (నడిమి ప్రదేశము — నడిమి కాలము)

సీ. ఎడ సొచ్చి దైత్యుచేఁ బడినజటాయువు వలన నంగన చన్నవల నెఱింగి. నిర్వ. 1. 79. (ఎడసొచ్చు - అడ్డపడు, అడ్డము వచ్చు.)

క. అని మామఁ బలుకు పలుకులు, విని యశ్వత్థామ క్రోధవివశుం డయి గ్ర,క్కున వాలు వెఱికికొని క,ర్ణునిదెసకుం గవియ భూవరుం డెడసొచ్చెన్. భార. ద్రో. 5. 106.

క. కదిసి శరాసనగురుఁ డిరు,వదియేనుశరంబు లేయఁ బార్థుఁడు వానిం,గుదియించి విశాలాస్య, ప్రదరము లడరింపఁ గుంభజవుఁ డెడఁ ద్రుంచెన్. భార. ద్రో. 3. 75.

శా. నీ సొమ్మై పెనుపొందు రాజ్యము దగన్నీకిక నీచాత్ముఁడై, నీసూనుం డెడ నాక్రమించికొనియె న్నిర్వ్యాజభంగిన్ దుదిన్, దోసం బేమియు లేక యంతయును నిన్నుం జేరెఁ గైకొమ్ము... హరి. పూ. 9. 179.

5. దూరము.

సీ. ఆవణిక్ప్రథమున కనతిదూరంబున గవ్యూతి యెడ నుదక్పశ్చిమమున. శివరా. 4. 81.

చ. తడ వగుదెంచె జమ్మికిఁ బ్రదక్షిణవృత్తిగఁ దేరు వోవని.మ్మెడ గలుగంగఁ బోయెఁ బను లిప్పుడ కూడుద మన్న.... భార. విరా. 4. 171. (ఎడగలుగంగ - దూరముగా)

సీ. అడవిలో నిద్రావశాత్ములమై యున్న మన నిద్రఁ జెఱుపఁ గాదని హిడింబు, నెడ గల్గఁ గొనిపోయి యొక్కటి సంపిన దండితశత్రుఁ డీతండ కాఁడె. భార. ఆది. 6. 278.

వ. అల్లెల్లవారునుం జాల నెడగలిగి చూచుచుండ.... హరి. ఉ. 2. 59. (ఎడగలిగి - దూరముగా నుండి.

వ. .... పవమానసూనుం డవమానపూర్వకంబుగ నీ వెందులదాన వింత ప్రొద్దేల వచ్చితెటవోయె దెడగలిగి పొమ్మనిన విని హిడింబ యిట్లనియె. భార. ఆది. 6. 191. (ఎడగలిగి - దూరముగా.)

6. వ్యవధానము, అవకాశము.

గీ. జలధి యొక్కింత యెడ యిచ్చి చనియె నేని, సర్వలోకాతిశాయిగా సంఘటింప, వచ్చుఁ బట్టన మన విని వాసుదేవుఁ డట్ల కాకని యా ప్రొద్ద యధిక నియతి. హరి. ఉ. 2. 159.

గీ. శోక భయకారణంబులు లోకమున ననే
కములు దానఁ దలమూపుశోకములకు,
భయములకు బుద్ధి నెడ యీఁడు పండి
తుండు, మూఢుఁ డవి త్రోవ నేరండు
మునుఁగు వగల. భార. శాం. 1. 188.

7. విచ్ఛిత్తి, విరామము

ఉ. ...పెల్లై యతిరేకమై పొదుఁగులం దెడ
లేక స్రవించుచున్న పాలా యెడ... భాగ.
10. పూ. 519.

క. ఎడ లేక కపురవాసనలడరెడి బాగాలు
కొన్ని యాకుమడుపులున్. ఉ. రా.
4. 177.

చ ....తనివి దీరని ముచ్చట లోసగింత లేకల
రెడి కౌఁగిలింత లెడ లన్నది విన్నది లేని
కూర్ములున్, గలఁకలు గాని కూటములు
గల్గి రమించిరి మించి రిర్వురున్. ఉ. రా.
6. 165.

8. తెలివి, తీఱిక.

ఆ. వేగజాము గలుగ నెడనిద్రఁ బొందుదుఁ,
గాని రాజ్యభార కార్యయుక్తి, నజ్జినయన
నాకు నాహారనిద్రల, కెడయు లేదు నువ్వె
యెల్ల ప్రొద్దు. భార. అర. 5. 308.

గీ. మమ్ము నున్నారె యనుమాటమాత్రకైన,
నెడగలదె నీకు మాకొలు విపుడు గాక.
కళా. 7. 20.

2. గడువు, వ్యవధి.

ఉ. అల్లన యింతి యిట్లనియె నారసి వాసవు
కల్మి లేమియుం, దెల్లముగా నెఱింగికొని
లేఁకువలేకిట వచ్చుటొప్పు నా, యుల్లము
శంకితం బగుచు నుండఁగ వేగిరపాటు మేలె
నీ, వెల్ల నెఱుంగు దిప్పు డెడ యిచ్చుట
యుక్తము నాకుఁ జూడఁగన్. భార.
ఉద్యో. 1. 165.

వ. అని యొడం బఱిచి కొండొక కాలం బెడ
వలికొని యింద్రాణియు మగుడం జను
దెంచె. భార. ఉద్యో. 1. 166. (గడువుగా
మాటాడుకొని అని తాత్పర్యము.)

క. ఎడ యిమ్ము నా కొకించుక, తడవెద నా
బుద్ధి యంద త్రైలోక్యమునన్, బొడవై
నవి యెల్లను గని, తడయక నీ ప్రియుని
నెవ్విధంబునఁ దెత్తున్. హరి. ఉ. 7. 111.

సీ. ....ధనమున, కెన్ని నాళ్లెడ గొనియెదు
చెప్పు మంతలో సవరింపకుండిన శాప మిత్తు.
మార్క. 1. 170.

10. సమయము.

క. గెలుపునెడ నేయునెడ వడిఁ, బఱచునెడం
బెనఁగునెడ నపార బలంబుల్, మెఱయు
నెడ భీమునకు నందొఱుఁ గిడ్వడఁ
దొడఁగి రుద్ధతులు రాజసుతుల్. భార.
ఆది. 5. 164.

సీ. ఇతని విక్రమ మాశ్రయించియ కాదె య
య్యెడ లక్కయిల్లు వెల్వడఁగఁ గంటి,
మి. భార. ఆది. 6. 278.

గీ. ....పైమగతనముల,నొక్కెడలఁ గూడుచు
స్రవంతు లుబ్బు పెనిచె ఆము 4. 183.
(ఎడల – ఎడ)

11. వీలు, ఆనుకూల్యము.

క. ఇవి మీ కన్నియుఁ జేయఁగ, నవు నని
తలఁపకుఁడు భూసురాహుతిమంత్రోద్భవ
దారుణ దహనశిఖల్, గవిసిన నెద్దియును
జేయఁగా నెడ గలదే. భార. ఆది.
2. 182.

12. ఆలస్యము, విలంబము.

క. ధరణీసురవరులకుఁ గడు, నెరగై నెడ
నెఱిఁగి యెడయుఁ జేయుదురె మహా,
పురుషు లని నరుఁడు విలుగొని.... భార
ఆది. 8. 119.

క. నా కెంతయుఁ బ్రియశిష్యుం, డీ కపివరుఁ
డితని పనికి నెడ గాకుండం,బోక యుచిత
మను కరణి విభాకరుఁ డపుడపరశిఖరిపై
కరుగుటయున్. భా. రా. సుం. 74.

13. ఎడఁబాటు, వియోగము.

సీ. ఈ రూపుతో మన కెడ సేయ నేతెంచి
నదియొ తొల్లియు నొక్క యసురజంత,
జనకనందనకు రామునకుమ నెడ సేయఁ
గడఁగి వచ్చుట వినఁబడుచు నుండు. కళా.
8. 177.

14. అడ్డు. (చూ. ఎడపెట్టు)

15. భేదము.

మ. ...మహర్షుల్ విష్ణునంశాంశజుల్, హరికృష్ణుండు బలానుజన్ముఁ డెడ లే దావిష్ణుఁడౌ నేర్పడన్. భాగ. 1. 64.

క. ఎడ యెఱిఁగియుఁ దమలోపల, నెడ యెఱుఁగక ధర్మపథసమేతస్థితికిన్, నడిమింటివార లైరా, నడిమింటరవిన్ హసించు నవ్యప్రభలన్. రామా 3. 155.

16. దౌత్యము, రాయబారము.

(తారావిలాసము.) ద్వి. నీకోరినట్లయ్యె నీ పగదీరెఁ, గైకొని భోగింపు కపిరాజ్యపదవి, నెడమాట లాడ నాయినవంశుతోడఁ, గడఁకను హనుమండు గలిగెనే నీకు. రం. రా. కిష్కిం. 215. పా. 30. పం

ద్వి. వెడపను ల్వంపఁగ వేశ్యయింటికిని, నెడయును బుచ్చంగ ని ల్లెఱింగియును. బస. పు. 4. 884.

విశే. 1. దూరస్థము, దవ్వైనది.

క. కడు నెడ గావున నది యిక్కడ వినఁబడదేమొ.... కళా. 4. 53.

మ. అయోధ్య కెడై వచ్చియు. చం. రా. 5. 67.

2. అన్యుఁడు, ఇతరుఁడు.

ద్వి. పడఁతి యాశవముఁ గంబంబునఁ జేర్చి, యెడ వారి నెవ్వరి నెఱుఁగంగ నీక. పండితా. పురా. 153. పా.

సీ. పెఱవారు కడవారు వింతవా రెడవారు, లాఁతి వారన నన్యులకుఁ దెలుంగు. సాం. ని. మాన. 10.

గీ. ....తక్కటి యెడ కడ కడమ తక్కు, వేఱు పెఱ యన నిత రాఖ్య మూరవైరి. ఆం. భా. 3. 24.

3. అధికము. (చూ. ఎడదవ్వు.)

అవ్య. ప్ర. అందు; విషయమున

చ. మన మరయం దలంచి యొక మార్గము వన్నితో నవ్వుటాలకున్, నను వెలిపించెదో యకట నాయెడ నిక్కము తప్పు గల్గెనో. పారి. 1. 116. (నాయెడన్-నాయందు)

క. మాతండ్రియెడఁ జేసిన, పాతకములకతంబు గాఁగఁ బాంచాల నికృష్టాతు నిమె దనిసు... భార. కర్ణ. 2 327. (తండ్రియెడన్-తండ్రివిషయమున)

క. ....సజ్జన సేవ్య యన్నదానము, మును లధికం బండ్రు పాపములఁ బాపు నెడన్. భార. అను. 4. 270.

4. ఎల, లేఁతది (చూ. ఎడనీరు)

వ. ... గుత్తుల యెడ చిగుళ్లు.... కేయూర. 4. 50.

ఎడతప్పుసఁద్రోచు - హారమును గ్రుచ్చునపుడు తరువాతిపూసకు చోటిచ్చుటకై పూర్వపు దానిని దూరముగాఁ ద్రోచు.

చ. సమయవిలాసి శోణమణిసంగతమౌక్తిక చారుహారముం, గ్రమమునఁ గ్రుచ్చుచో నరుణరత్నము దా మును సాంధ్యరశ్మియూ, త్రమునఁ బొసంగఁ గ్రుచ్చి యెడతప్పునఁ ద్రోచి పిఱుందఁ జేర్చుముత్తము క్రియఁ దోఁచె నయ్యమృతదీధితి లాంఛనరంధ్ర సంగతిన్. పారి. 2. 42

ఎడయొనర్చుకొను – తప్పించుకొను.

క. ఆఁటది కా దిది మృగముల వేఁటాడన్వచ్చు మృత్యువే తప్పదు పో, రాట మిది యేల యిచ్చట, నేఁటి కెడయొనర్చుకొనుట నీతియొ కాదో. శుక. 2. 279.

(వ్యవ) వారిద్దఱు ఎడమొగము పెడమొగముగా నున్నారు. వానిస్థితియంతయు ఎడదారి పెడదారిగా నున్నది.

ఇ. ఎడఁబాటు, ఎడఁబాపు, ఎడఁబాయు, ఎడకట్టు, ఎడకత్తె, ఎడకాఁడు, ఎడకారు, ఎడగడ్డ, ఎడగిల్లు, ఎడగొను, ఎడతాఁకు, ఎడతీయు, ఎడతెగు, ఎడతెఱపి, ఎడత్రెవ్వు, ఎడదవ్వు, ఎడదూడ, ఎడనీరు, ఎడనెడ, ఎడపక, ఎడపడు, ఎడపరి, ఎడపు, ఎడపెట్టు, ఎడప్రొద్దు, ఎడబిడ్డ, ఎడయగు, ఎడయాడు, ఎడయిక, ఎడయు, ఎడల, ఎడలించు, ఎడలు, ఎడలుచు, ఎడలువాపు, ఎడలు సేయు, ఎడవల, ఎడవిడివడు, ఎడ

వోవు, ఎడసంది, ఎడసను, ఎడసాల, ఎడ
నేయు, ఎడాటము.

ఎడ² — ఎడఁద, ఎడ్డ, ఎద్ద, ఎద. **వి.** (సం. హృద్. (ప్రా. హాడక్క) హృదయము.

క. కొడుకుం ద్రిలోకవిజయుం, బడయుదు నని
ఘోర మగుతపం బొనరింపం,దొడఁగె సుర
రాజు నెడలో. నిడికొని యేకాగ్రబుద్ధి
నేకాంతమునన్. భార. ఆది. 5. 116.

చ, ఎడఁ బొలివోని వేడుకలయేడ్తెఱ నొంపున
.... నిర్వ. 3. 73. (శ. ర,)

ఎడ³ — ఎల³. **విణ.** (చూ. ఎడమ) ఎడమ, వామ భాగమున నున్న.

క. కుడిచేత మాంసఖండము, లెడకేలను మద్య
రససహిత మగు కంచుం, గుడుకయు
ధరించి... శివరా. 4. 33.

సీ. పెరిఁగినవింధ్యాద్రి పెం పెంత కలశజుఁ
డెడగాల మెట్టిన నడఁగె నట్టె. కు. సం.
3. 243.

ద్వి. మడమయ మోపుచు మఱి కొంతదవ్వు,
ఎడకాల నేఁగుచు నించుక దవ్వు, పండితా.
పురా. 132. పా. ఉ. హరి. 3. 65.

ఎడ⁴ **వి.** తృణవిశేషము. వృక్షవిశేషము ప్రబంధ. 200.

ఎడ⁵ - వెడ. **విణ.** 1. వ్యర్థము,

గీ. ఇందులో నిష్ట మెద్ది మీ యిందుముఖికి,
సడుగుఁ డెడమాటలకుఁ బ్రొద్దునిడివి లేదు.
పి. శకుం, 3. 33.

2. స్వల్పము.

ఆ. కర్షకునకు నేల కాల మెఱుంగుట, జట్టి
కాని కేది సంభవించె, నందు విలువ మొదల
నగులాభమును నెడ,వ్యయము గల్గుటయు
శివప్రదములు. భార. అను. 5. 75.

ఎడ⁶ **వి.** వ్యవహారము; లోకవ్యవహారము,

క. ఎనిమిది యేఁడులు శిశు వగు, నెనిమిది
యేఁడులట బాలుఁ డెడ యెఱుఁగఁడు
గా,పున బాలుఁ డెన్నిభంగుల, జనకుని
ఋణ మరువఁ జనదు చను వటమీఁదన్.
విజ్ఞా. వ్యవ. 33.

శ్లో. గర్భస్థైస్సదృశో జ్ఞేయ అష్టమాద్వత్స
రాచ్ఛిశుః, బాల ఆషోడశాద్వర్షాత్పౌగండ
శ్చేతి శబ్ద్యతే. పరతో వ్యవహారజ్ఞస్స్వ
తంత్రః పితరావృతే. యాజ్ఞ. వ్యవ.
3. 50. వ్యాఖ్య.

గీ. అబలఁ గడు నెడ యెఱుఁగనియాఁటదాన,
మెలఁత వతిభీత నన్ను నమ్మించి తెచ్చి, కాన
నంబు లోఁ గన్నులుగట్టి కాడు, పఱచి నీ
కిట్లు పోఁజన్నె భావజన్మ. కు. సం.
5. 544.

ఎడఁద — ఎడ్డ, ఎడ్డ, ఎడ², ఎద¹, **వి.** (సం. హృద్, పా. హాదయమ్. క. ఎదె. త. ఇదయమ్.) 1. మనస్సు.

చ. ....భీష్ముఁ డర్ధరథుఁ జేసి యెడందఁ
గలంచె.... భారం. శాం. 1. 35. (శ. ర.
కరాల. ప్రతిపాఠములు.)

సీ. ఎలమి నమ్మెలఁత నన్నెలయింపఁ దివిరిన
యెడఁద యానందంబునిక్క గాదె. భార.
విరా. 2. 36.

2. గుండె.

క. గడగడ వడఁకుచు నుడువులు, దడఁబడ సి
గ్గడర యెడఁద దడదడ మనఁగా, జడువుం
జెమ్మట నొడలుం,దడియ దశాస్యుఁ గని
రంభ తడయక పలికెన్. ఉ. రా. 4. 203.

3. పక్షము, ఱొమ్ము.

సీ. జెడఁ ద వా దెఱచి యేంప్రడ దవానలు
మ్రింగు నెడఁదవాటంపుఁ బేరెడఁదవాని.
చంద్రా. 1. 34.

ఎడఁదవచ్చు - మనసువచ్చు, బుద్ధిపుట్టు. ఇష్ట
మగు.

సీ. పొరుగింటి కేలాగు పోయితిరా యంచు
జడకొద్దిఁ గొట్ట నా కెడఁద రాదు. కలు.
శ. 35.

ఎడఁబాటు **వి.** (√ఎడఁబడు - చూ. ఎడపడు.) ఎడఁబాయుట, వియోగము.

సీ. సాదరంబుగ రఘుస్వామివెంటనె లక్ష్మ
ణుం డెడఁబాటు లేకుండు...అధ్యా. బాల.
12. పా.

ఎడఁబాపు స. క్రి. (√ ఎడఁబాయు) 1. తొలఁగించు; తీర్చు

గీ. ....అవధారు దైతేయపట్టభద్ర, భద్రగజ
చర్మధారిపై భక్తి యుంచి, యంచితోక్తుల
నతని నుతించితేని, నీ నిరోధంబు నెడఁ
బాపు నీక్షణమున. ఉ. రా. 8. 88.

ఉ. ....ఎన్ని జన్మమ్ములకైన నీతని ఋణం
బెడఁ బాపుకొనంగ నేర్తునే ఉ. రా.
5. 80.

2. వేఱుచేయు.

(వ్యవ) భార్యాభర్తలను ఎడఁబాపినారు.

ఎడబాఁయు — పెడఁబాయు. స. క్రి. (√ ఎడ¹) వదలు, విడుచు.

క. ఆయమ్మ యాగ్రహం బెడఁ బాయక నా
మీఁద విన్నపము చేసిన భూనాయకుఁ డిది
యాఁ గాదన, కీయెడ నామీఁద నాగ్ర
హింపం దగునే సారంగ. 2. 272.

అ. క్రి. దూరమగు, వీడిపోవు.

ఉ. అవ్యయనవ్యవాసన లోకకప్పుడు వీడక
వాడకుండునీ, దివ్యసరోజదామకము ధీధితి
మాత్ర దినేశమిత్త్రతా భవ్యము దీనిఁగన్న
నెడఁబాయుఁ బ్రదోషము లన్నచోఁ బ్ర
దోషవ్యసనంబు పైకొనంగఁజాలునె దీని
జగత్త్రయంబునన్. వసు. 5. 98.

ఎడకట్టు అ. క్రి. (√ ఎడ¹) ఆఱినపుండు మరల చీముపట్టు. (శ. ర. బ్రౌ.)

ఎడకత్తె(త్తియ) వి. (√ ఎడ¹) దూతిక, తార్పుస్త్రీ.

సీ. హితయును జాతుర్యవతియును నైనసృగా
లిక తా నెడకత్తె గాఁగ. దశకు. 6. 180.

సీ. ....కుట్టనీ నామధేయంబు తాసికత్తియ
యన వెడ, కత్తియ యనఁ బొంతకత్తియ
యనఁగఁ గుంటెనకత్తియ యనంగఁ
దనరు.... ఆం. భా. 2. 110.

ఎడకాఁడు వి. (ఎడ¹ + కాఁడు) తార్పుకాఁడు. కుంటెనకాఁడు.

మ. అతివృష్టి న్మను వార్ధిఁ గూర్పు నెడకాఁ
డౌటం దముం గూర్పున, న్మతి లంచంబుగ
హేమటంకములు మింటం బొల్పువర్షఘనవ్ర
దేవత కెత్తిన కేలునాఁ బొలిచె. ఉన్నాళ
నాళికముల్. అము. 2. 52. పె. శకుం.
3. 44.

ఎడకారు వి. (√ ఎడ¹) అకాలపు పంట, మాఘమాసము మొదలు జ్యేష్ఠమాసములోపల పండెడు పంట. (బ్రౌ. శ. ర.)

ఎడగడ్డ వి. (√ ఎడ¹) ఒడ్డు, తీరము.

సీ. జలరాసు లేడును గలగుండుకొని యెడ
గడ్డలపై దొంగడలు దొడర, దిక్కూల
ములు గూల.... హరి. ఉ. 9. 220.

ఎడగిల్లు అ. క్రి. (√ ఎడ¹) తొలఁగు, అపసరిల్లు.

క. తిరువాముడి పఠియించుచు, హరిభక్తులఁ
గన్న భక్తి నడియఁడ ననుచున్, శిర మటు
వంచుచుఁ బ్రాకృత, పురుషుల కెడగిల్లి
దూరమునకుం జనుచున్. విప్ర. 2. 80.

ఎడగొను అ. క్రి. (√ ఎడ¹) అవకాశముచేసికొను.

సీ. అంతఁ గామిని కన్ను లరవిచ్చి సురతసంక్షు
భిత వేషము పతి చూడకుండఁ, దనదు
చెక్కిలి మొగంబున కడ్డముగఁ జేర్చి పొరిఁ
బొరి నది దానఁ బులకితముగఁ, గెంగేల
నతని కౌఁగిలి యాఁగి యెడగొంచుఁ
జేలాంచలము పెఱచేతఁ దడవి, తెచ్చి
పాలిండ్లమీఁదికిఁ జొనుపుచు.... ప్రభా.
5. 53.

ఎడకాఁచు అ. క్రి. (√ ఎడ¹) 1. వచ్చుచుఁ బోవుచు నుండు.

సీ. తనభూమి వదలక ధనవంతు లగువారి
యిండ్లకు నెడకాఁచు చెల్లప్రొద్దుఁ, జేరి
మిథ్యానమస్కారముల్ చేయుచుఁ బ్రియ
ములు నయములుఁ బెక్కు చూపి, విశ్వాస
మొదవించి....హరిశ్చ. 4. 121.

క. భావపరీక్షార్థం బతఁడీవిధిఁ బదియేడు
మాఱు లెడ కాఁకించెన్, దా విసువకుండె
మాటికిఁ, బోవుచు వచ్చుచును యోగిపుంగ
వుఁ డంతన్. పరమ. 5. 804.

సీ. విడిచియు విడఁజాల కెడకాఁచుసిగ్గుమో
మోరసింపులయింపు దారసింప. అని.
3. 95. పరమ. 5. 47.

2. కాఁకు, మార్కొను.

సీ. ఒక నరుం డెడకాఁక నోర్చుబీరము లేక గిరిజాధినాథుండు క్రిందుపడియె. కృ. శకుం. పీఠి. 33.

ఎడతీయు అ. క్రి. (√ ఎడ^1) ఎడతెగు. (శ. ర)

ఎడతెగు అ. క్రి. (√ఎడ^1) 1. ఎడపడు, విచ్ఛిన్నమగు.

క. జనవినుత యగ్నిహోత్రం,బును సంతానము వేదములు నెడతెగఁగాఁ, జనదు.... భార. ఆది. 4, 181.

క. ద్రోణుఁడు రయమున నేసిన, బాణము లెడతెగక యొక్క బాణమపోలెన్, శ్రేణియయి వోవఁ బార్థుఁడు, రేణువు గావించుఁ గంటిరే చిత్రగతిన్. భార. విరా. 5. 129.

2. వేఱుపడు.

క. ఎక్కడఁ జూచిన లెక్కకు, నెక్కువయై యడవి నడచు నిభయూథములో, నొక్క కరినాథుఁ డెడతెగి, చిక్కె .... భాగ. 8. 37.

ఎడతెఱపి(ర్పి) వి. √ఎడ^1. (దేశకాలములందు) వ్యవధానము.

చ. ....ఇద్దెస వచ్చెనేని య,త్తెఱఁగయిపోమె యంచు నెడ తెర్పిగఁ గొందఱు పాయ వాఱఁగన్. భార. విరా. 5. 61. శ. ర. పా - 'ఎడ తెంపిగ' ముద్రి.

ఎడత్రెవ్వు అ. క్రి. (√ ఎడ^1) ఎడతెగు, విచ్ఛిన్నమగు.

క. మడు వింకఁగఁ బాఱెడు నీ, రెడత్రెవ్విన నొండుచోటి కేఁగఁగ రా దె,ప్పుడు నింకని నీళ్లు గల,మడుపునకుం బోవ వలదె మన కిట్టియెడన్. భార. శాం. 3. 166.

క. పెనఁకువ యెడత్రెవ్వక పదు,నెనిమిది దివసములు సెల్లె... భార. శల్య 1. 343.

ఎడదవ్వు వి. (√ ఎడ^1) అతిదూరము.

గీ. కాశి, కాపురి కెడదవ్వు గలుఁగునడవి. కాశీ. 7. 197.

గీ. చారుగుణరత్నములకు విదూరభూమి. శమదమాదికములకును సంశ్రయంబు, దైన్యరసమున కెడదవ్వు హైన్యమునకు, నప్రదేశంబు వైరాగ్య మరసి చూడ. విప్ర. 1. 84. (ఇట కడుదూరముగా నుండునది అని భావము)

ఎడదూడ వి. (√ ఎడ^1) పాలు విడిచిన దూడ, తఱపిదూడ. (బ్రౌ)

ఎడనీరు - ఎలనీరు. వి. (√ ఎడ^1) లేఁతకొబ్బెర కాయలోని నీరు.

చ. తెలినులివెచ్చ యోగిరముఁ దియ్యని చేరులుఁ దిమ్మనంబులున్, బలుచని యంబళుల్చెఱకుపా లెడనీళ్లు రసావళుల్.... ఆము. 1. 81.

ఎడనెడ అవ్య. ద్వి. (√ఎడ^1) మధ్యమధ్యమున.

(క) అక్కడక్కడ.

క. ఎడనెడఁ బఱపై యొప్పెడి, యడవులు.... భార, భీష్మ. 1, 39.

(చ) అప్పుడప్పుడు.

సీ. ....చక్కనిపిన్నబాలకుం డొక్కఁడు...ఎడనెడ నవ్వుచు నేడ్చుచుండు. జై. భా 8. 143.

(ట) మధ్యకాలములందు

సీ. ఇరుప్రొద్దు గుడుచుచు నెడనెడఁ గుడువక యుండు నాతండు సదోపవాసి. భార. శాం. 4. 368.

ఎడపఁదడప అవ్య. ద్వి. అప్పుడప్పుడు.

చ. పలికినమాట నిల్వఁ డెడపందడపం బెడనాడు వచ్చు మె,చ్చుల దిగమ్రింగుఁ దొల్దొలుతఁ జూచిన చూపులఁ జూడఁడు.... శే, వల నృప సంశ్రయంబు పగవారలకున్ వల దివ్యసుంధరన్. వేం. పంచ. 1. 434.

గీ. ఎడపఁదడపఁ దనూభవుం డెచట నుండుఁ, గావ రాఁడని గృహభర్త కాంత నడుగ, నింత తడవును నాయొద్ద నిచట నుండి, యరిగెఁ జదువంగ నని భర్త కలిక మొఱఁగు. కాశీ. 4. 85.

ఎడపక అవ్య. (ఎడపుధాతువుయొక్క వ్యతిరేక క్త్వార్థకము) 1. తప్పక, అవశ్యము.

క. ఎడ లేదు దివెల నడుమనె గడచున్నీ పురముఁ జేరఁగా లే మీయోఁ, దుడుగుము వచ్చెదు పండువ, కెడపక యట కేఁగుదెంతు మిందఱ మనినన్. చెన్న. 3. 164.

2. అవిచ్ఛిన్నముగా, సంతతము.

చ. ఎడపక రేయియుంబగలు నెమ్మెల నమ్మల తాల్పుఁ గూడి పూ,వడిదపుజోదునిబ్బరపు టాబమునందమి హెచ్చ నొచ్చె మె,య్యెడలను లేని బల్వోయలు నిమ్మగఁ గోరుచుఁ జాలఁ బ్రోడలై, యడరెడుగొల్లకన్నె లహా హా తొలుబాముల నేమినోఁచరో. నీలా. 1. 108

3. వారు వీరు అని భేదము లేకుండ.

క. అడవులు నేలులు నవి నీ పడసినయవి యట్టె పుణ్యభాగీరథి యి,ప్పుడమిఁ గల జనుల కెల్లను, నెడపక సేవ్యంబ కాక యిది నీయదియే. భార. ఆది. 7. 40.

4. ఎడయక, దూరము గాక.

క. పుడమి నచలేంద్రు లెచ్చట, జడవాహిను లెచట నెచటిసఖ్యము వినఁ డొ,ప్పడదు పొడ వడరు మీయెడ, నెడపక మానసము లెచటి కెక్కు మహాత్మా. వసు. 2 133.

5. విలంబము చేయక.

క. కడుఁ జెల్లగు నాఁకలి నా,యొడ లెరియుం బంగఁ దొడఁగె నొక్కఁడ జగముల్, పొడిపొడిగా దరికొనియెద, నెడపక యించుక యనుజ్ఞ యిమ్ము మహాత్మా. హరి. పూ. 4. 115.

ఎడపడు (పడు.ఁబడు) అ. క్రి. (√ ఎడ¹)

1. విచ్ఛిన్నమగు.

క.....ఎడపడకయ,కురిసె మహావృష్టి...కు. సం. 6. 76[illegible].

వ. ..ఎడపడక పొగడు పొగడికల కలకలమ్ములును, మనుచ. 5. 71.

క. ఎడఁబడక యహోరాత్రము, వడగొని చదివింప నిట్లు వలయునె... భార. అర. 3. 388.

2. విడిపడు, వీడు

వ. మొదవులనోరినురువులుం, బెయ్యలరేణంబులుం బాలకుండలమసలునుం దమయొడళులకు నెడపడని తొడవులుగాఁ బిదికి. హరి. పూ. 5. 14[illegible].

3. లోపము నొందు.

ద్వి. ఏ క్రియలందును నెడపడకుండ, నీ క్రియ హాయ మేధ మీడేఱుటయును. రం. రా. బాల. 16. పా. 3. పం.

4. అవరోధము నొందు, విఘ్నమునొందు.

ద్వి. కడపట బ్రహ్మర్షిఁగా నే నైతి, నెడపడి చెడి పోయి యీయుగ్రతపము. రం. రా. 55. పా. 60. పం.

5. ఒకదాని తరువాత నొకటి యగు.

ఆ. బ్రదుకు చేటు పొగడువడుట దూఱొండిట, యీగివేఁడుకొనుట యిట్లు మఱియుఁ, గలుగు సౌఖ్యదుఃఖములు వచ్చు నెడపడి, వాని కింత యేల వగవ నధిప. భార. ఉద్యో. 2. 79.

(శ్లో. పర్యాయశస్సర్వమేతే స్పృశన్తి. సం. భార. ఉద్యో. 36. 47.)

6. దూరమగు. (చూ. ఎడ¹)

సీ. ....ముక్తకామస్థితి నమ్మూఁడు మార్గములను నడచి పరంబున కెడపడకుండుదు. భార. శాం. 6. 174.

7. అడ్డుపడు - జామీనుగా నుండు, పూఁటపడు.

క. కుడిచినతఁ డరువకుండిన, నెడపడిన యతండ యచ్చు చెల్లిఁగి నృపతి యా,కుడిచినతనిఁగని నప్పుడ, యెడపడినాతనికి రెట్టి యిప్పింపఁదగున్. విజ్ఞా. వ్యవ. 88.

ఎడపరి వి. (ఎడపు+అరి) ఎడఁబాపునది.

ద్వి.....అఁగనలు... ఎడపరుల్ మదవతు లే వంపుఁ బుట్ట, లొడుసరులు... పండితా. పురా. 116. పా.

ఎడపు స. క్రి. (√ఎడయు) 1. తొలఁగించు.

గీ. పొదువు పోనీక పట్టుము భూమిదేవ,వర్య యనుకొంచు వచ్చి కవాటముగదె, యెడపి నంతనె తద్భర్త యింతితోడ, నెవ్వఁ డితం

డు గజిబిజి యేమి యనుచు. హంస. 5. 242.

2. తప్పించు, మానుపు.

గీ. అతని కొలయును నెడపలేవైతి గానఁ, బుత్రహీనపు నిన్నంటఁ బోల దనిన. జై. భా. 4. 78.

3. విడుచు.

సీ. కడఁగి పని చలం బెడపక యతిదుష్కరం బైనఁ గడతేర్చు ప్రభువులార. భార. విరా. 3. 21.

4. విఘాతము నొందఁ జేయు, విఘ్నము నొందించు.

క. క్రతు వంత రాయమైనను, గ్రతుకర్త వినాశ మొందు ఘనపాపముచేఁ, గ్రతు వెడపకుండఁ జయ్యనఁ, గ్రతుపశువుం దేరవలయుఁ గ్రతు పుణ్యనిధీ. భా. రా. బాల. 621.

ద్వి. నోడివిన మా వ్రతం బెడపకుమమ్మ, గుడికేఁగి నిత్యంబు కుంచెఁడుపాలు, వడి మృడుఁ డారగింపఁగఁ బెట్టవమ్మ. బస. పు. 3. 409. పం. (ప్రాఁత ప్రతి)

5. క్షీణింపఁ జేయు, నశింపఁ జేయు. (చూ. ఎడయు) వి. 1 అభావము, లేమి.

క. ఇమ్మెడపున నిజసర్వస్వమ్ము గళత్రంబునైనఁ బను నీఁగ .... కు. సం. 10. 557. (ఇమ్మెడపున – ఇమ్ము యొక్క అభావమున, ఇమ్ముకానప్పుడు)

2. ఎడఁబాపుట. (చూ. ఎడపరి)

ఎడపె(వె)ట్టు స. క్రి. (√ ఎడపడు) 1. విడుచు, విడిచిపెట్టు.

గీ. దినము లెడపెట్టి కుడుచుచు.... భార. అను. 4. 148.

క. గెలుపును నోటమియును ననిఁ, గలుగవె యెడ పెట్టి యెట్టి ఘనులకు నిమ్మైఁ, బలుకుదురే తగువారిం, దులువా నీకులము గుణముఁ దోఁచెం బ్రజకున్. భార. ద్రో. 4. 289. (ఎడపెట్టి - ఒకదాని విడిచి యొకటి, ఒకటి తరువాత నొకటి - ఎడపడి అని భావము.)

2. అడ్డుగాఁ బెట్టు, మితిగాఁ బెట్టు.

వ. అనిన విని కుటిలం బగు నతని యభిప్రాయంబునకు రోసి యస్త్రగురుం డవ్వరంబునకు నేమేనియు నెడవెట్టి యిచ్చువాఁడుగా నూహించి. భార. ద్రో. 1. 112.

(శ్లో. తస్యజిహ్మమభిప్రాయం, జ్ఞాత్వాద్రోణో ఽర్థతత్త్వవిత్, తం వరం సాంతరం తస్మై, దదౌ సంచింత్య బుద్ధిమాన్. సం. భార. ద్రో. 12. 23.)

ఆ. గురుని ప్రతిన వించె వెరవున లావునఁ, జేసి దీని బొంకు సేయ వలయు, నెఱుఁగు మతఁడు నిన్ను నెడవెట్టి పలికిన, వాఁడు గానఁ జెప్ప వలసె నీకు. భార. ద్రో. 1. 116.

ఎడప్రొద్దు వి. (√ ఎడ^{1}) సంధ్యాసమయము, సంజవేళ.

ద్వి. ఈపథిశ్రాంతి నేఁ డింతయుఁ దీఱఁ, బల్లె పట్టయినను బసులమందయిన, నుల్ల మారఁగఁ జేర నున్నదే ప్రొద్దు, ఈ ముని పుత్రున కీ విధి మూఁడె, నీ మహాటవిలోన నీయెడప్రొద్దు,.... ఎలమిమై నిచ్చట నీ రాత్రి మనము నిలుచుట కార్యంబు నిక్కమూహింప. ద్వి. హరిశ్చ. పూ. 1729.

ఎడబిడ్డ వి. (√ ఎడ^{1}) పాలు విడిచినబిడ్డ, చంటిబిడ్డకు పూర్వపు బిడ్డ. (ఇట్లే ఎడపిల్ల, మొ.) (వా.)

ఎడబెట్టు వి. దీనారభేదము, నాణెములలో నొకటి.

సీ. ఎడ బెట్టనంగను నెరుస నా శారిముద్ర యన దీనార భేదములు చెలఁగు. ఆం. భా. 2. 274.

ఎడమ – ఎడ్మ. వి. (క. ఎడ. త. ఇడమ్.) వామభాగము.

క. ....ఎడమన్, అర్ధాంగలక్ష్మి గౌరియు.... భీమ. 5. 180.

గీ. ....ఎడమకొక్కింత యొఱఁగ, నిడినధమ్మిల్లవలయంబు నడుగునందు. ఆము 5. 38.

గీ. తొడరి బడిబడి వెడవింటఁ గుడియెడమల, నదరిపడి నేయుకలివేల్పుకొడుకు... నీలా. 3. 15.

విశే. సవ్యము, డాపలిది. (దీనికి వృత్తియందు వికల్పముగా అంత్యవర్ణము లోపించును.)

ఉదా: ఎడమకాలు, ఎడకాలు. (చూ. ఎడ^3)

ఎడమపెనపెట్టు – ఎడమవైపునకు పెనవేయు; వ్యతిరేకము చేయు. (సామాన్యముగా త్రాళ్లు కుడివైపునకు పెనవెట్టిన పేటలతో వేయుదురు. అందొకపేట ఎడమపెనవెట్టినది యైనచో మిగిలినవానితోఁ గలియదు.)

క. అనుమానపడక వల్లభ, వినుమా నామాట వారి వీరిం బలె నన్, గనుఁగొనకుము కులకాంతలు, పెనిమిటిధర్మమున కెడమ పెనపెట్టుదురే. ప్రబోధ. 1. 81.

ఎడమపెనవాఁడు – ఇతరులతోఁ గలియనివాఁడు (వా.)

జ: ఎడమడుగు, ఎడమడుగుపరువడి, ఎడమయోరభ్రంశి.

ఎడమడుగు(వు) విశే. (ఎడమ + అడుగు)

1. వ్యత్యస్తము, తాఱుమాఱయినది.

క. నడిపింపఁగఁ దొడపింపఁగ, నెడమడువై కలఁగినప్పు డేర్పఱుపఁగ నేఁ, గడు నేర్తుఁ జేర్పు నాదగు, కడమియ నీసైన్యమునకు గానెన గాదే. భార. ఉద్యో. 4. 214.

2. విపరీతము, విరుద్ధము.

క. పొడువునఁ బ్రాయంబునఁ గడుఁ, గడిఁది బలంబునను జూడఁగా నసదృశు నీ, కొడుకని యీతని నెంతయు, నెడమడుగుగఁ జూపఁ దెత్తె యిందఱు నగఁగాన్.

వ. ఇట్టిలోకవిరుద్ధంబుల కే మోడుదు మయుక్తంబు లయినపలుకులు వలుకక ... భార. ఆది. 4. 100. 101.

క. నడుమ నొకబోయపల్లెం, గడువేడుకఁ గోడిపోరు గనుఁగొని యెడుసం, దడిఁ దఱియఁ జొచ్చి కోళుల, నెడమడువుగ విడుచుచున్న యెడ నిట్లంటిన్. దశకు. 9. 29.

గీ. దబ్బవ్రేలి యుంగరము మేదావిబొట్టు, మడుఁగుపేలిక పిరచుట్టు బెడఁగు గాఁగ, వడుగుచందంబు దన కెడమడుగు గాక, కొమరుగా నేఁగె నెలకత్తి గుజ్జువేల్పు. హరి. ఉ. 10. 283. (శ. ర. పా–'ఎడమడుగుగాఁగ' ముద్రి.)

3. కుటిలము.

క. ...అతండును దత్సే, వనతాత్పర్యంబు తగనెపం బిడి యేప్రొద్దును నెడమడు గగు మదితో, ననువర్తింపఁగఁ గించిదవశిష్టము గాన్. హరి. పూ. 1. 61.

వి. 1. వైషమ్యము, భేదము, అంతరము.

క. అనవుడు రోమకుఁ డిట్లను, మనలో నెడమడుగు గలదె మంటికి నీవట్లన నేల మమ్ము మఱవక, యుని కిది సంతసము గాక యొండొక టగునే. పద్మ. 4. 180.

క. పొడగంటి నిన్ను బ్రతికితిఁ, గడచితి నాపదల నింకఁ గార్యంబుల నే, యెడమడుగు లేని వెచ్చెలిఁ, బొడగాంచుట చచ్చి మరలఁ బుట్టుటగాదే. భాగ. 10. పూ. 202.

క. అడలడఁచి నెమ్మనంబున, వెడతెలి వొడఁగూర్చి మాట వేర్పడకుండం, జిడిముడిపడక నయంబున, నెడమడు వొక్కింత లేక యిట్లను సతితోన్. నిర్వ. 8. 131.

2. ఆలస్యము, జాగు

ద్వి. ...ఈపాలు ద్రావు, మెడమడు గేమిటికి పాలలోని, కడుకులు దెచ్చెద నల్లైనఁ జెపుము. బస. పు. 3. 484. పం. (సందేహమనియు నర్థము చెప్పవచ్చును.)

చ. అడవులనుండి వచ్చిరంట యద్భుతశౌర్యులు రామకృష్ణు లిక్కడకు నరేశ్వరుండు గడుఁ గౌతుకియై పిలిపించెఁ దోడితెం, డెడమడువేల యింక నఖిలేచ్ఛలుఁ జేకుఱె నంచుఁ గంచుకుల్, బడిబడిఁ బాఱుతెంచి తమభావమెలర్పఁగఁ బల్కి పిల్వఁగన్. హరి. పూ. 9. 87.

ఎడమడుగుపరువడి వి. (√ ఎడమ) పదిరెండు పరవడులలోనొకటి (పదునాల్గు విసరులలోనొకటి అని హంస. 1. 206.)

వ. ఎడమడుగుపరువడి కుడియడుగుపరువడి కదలుపరువడి... మొదలుగాఁగల పదిరెండు

పరువడులును...ప్రబంధ. 78. ఎడమడుగు పరువడి కుడియడుగు పరువడి కదలు పరువడి...ఇవి మొదలైన పదునాలుగు విసరుల మర్మంబులఁ జూచి. హంస. 1. 206.

ఎడమయోరశృంగి మి. వి. (√ ఎడమ) మల్లబంధ విశేషము, ఒకానొక జెట్టిపట్టు. ప్రబంధ. 79.

ఎడము వి. నడిమిభాగము, మధ్యప్రదేశము; అవకాశము.

సీ. కవట లొండొంటితోఁ గదియుచు నెడములు మ్రింగి ప్రబ్బఁగ సొంపు మిగులుదాని. భార. విరా. 1. 162.

క. ...రెండువీళ్ళయెడమున విడిసెన్. హర. 6. 101.

వ. ...నిషాదయోధులు....

క. మిడుతవరి వోలె దిక్కుల యెడములు దమ మయముగాఁగ నేకాకృతితోఁ, గడిఁదిగఁ బొదివిరి రాముని. హరి. ఉ. 6. 164, 165.

గీ. ఇట్లు కడ లేనియాసాస లీనుచుండ, జనులు బ్రహ్మాండకోటులఁ దనివి నొంద, ంనిన శాంతిఁ గా లూఁదనైనఁ గలదె, యెడము మదిఁ దృష్ణ నీ వింత వెడలితేని. ప్రబోధ. 2. 64.

2. దూరము.

సీ. తనమదిలోఁ దాను దలఁచె నిమ్మెయి సిరి నెడఁబాసి నరుఁడనై యున్నియేండ్లు, గడపుచునుంటి నింక నెడంబునం దుంచి యుండుట పాడిగా దుదధిసుతను. వేం. మా. 6. 12.

3. కాలవ్యవధానము, తెఱపి.

ఆ. అబ్జనయన నాకు నాహారనిద్రల, కెడము లేదు...భార. అర. 5. 308. (శ. ర. పా. 'ఎడయులేదు' ముద్రి.)

క. వివరింప వెడము లేదిఁక, నువిదకు నోఁబనపు జలక మొనరింపంగా, జవరాండ్రఁ బనుపు మనవుడుఁ, బువుఁబోఁడియు నలరి తగిన పొలఁతులఁ బనిచెన్. యయా. 4. 86.

4. గడువు.

చ. ఇది నిజ మిందు కాఱునెల లిమ్మెడము ...వేం. పంచ. 1. 84.

5. విచ్ఛిత్తి, తెంపు.

ఆ. మిన్న జన్నిగట్టుఁ గ్రొన్నెల వెన్నునిచెన్నుమీఱ నప్పు డెన్న మున్న, విన్నకతన నెపుడుఁ గన్నులఁ గట్టిన,ట్లున్న దెడము లేక యన్నులార. నీలా. 2. 98.

ఎడముకొను - 1 అవకాశము కలిగించుకొను; తెఱపి చేసికొను.

(మల్లయుద్ధము.) వ. ..పట్టిన నిట్టట్టు పెనంగి పట్టు వదలించి కరంబులు నురంబుల నడిమికి ముడించి యెడముకొని బడిబడిం బొడుచుచు ... కళా 3. 266

2. ఆక్రమించుకొను.

గీ. ... వైజయంతీవితాన, మెడములకు నెడమీక మీఁ దెడముకొనఁగఁ బరఁగి నడతెంచెఁ గాండ్ర భూపాలుసేన. ఉ హరి. 3. 24.

ఎడయగు అ. క్రి. (√ ఎడ^1) దూరమగు.

(క) విలంబమగు.

సీ. ....అపత్యం బెడయైనఁ దత్సోదరి గౌరి వివాహమై గౌరవమున,సుతుఁ గాంచె ... దశకు. 2. 110.

(చ) బాహ్యమగు.

గీ. ... బంధుల కెడయగుఁ గులము వాయు, బైసి వోకార్చుకొనుఁ బాపపంకనివహతిఁ, గూలుఁ గా ల్జాఱి నారకకూపమునను, సంతత స్త్రీరతుండు దుష్యంతతనయ. పి. శకుం. 4. 163.

చ. తుద నవి యేమి చెప్ప నతిదుఃఖకరంబుగ నిట్లు పుత్రసం,పద కెడయైతి. రాఘవ. 1. 44.

ఎడయాడు అ. క్రి. (ఎడ^1 + ఆడు) 1. అల్లాడు, సమీపమున తిరుగాడు.

ఉ. ..వేడ్కతో నిషధభూపతికై యెడయాడు దృష్టిల,జ్జావతి యెట్టకేల కొక చందమున న్మగిడించి చేర్చె వా,గ్దేవిముఖేందుబింబమున....నైష. 5. 184. (చూ. 188.)

2. ప్రవర్తించు.

చ. ....భవత్ప్రయత్నము ప్రకారము బుద్ధి నెఱింగి దాని కే, ననుగుణ మైనభంగి నెడ యాడఁగఁజొచ్చెద నీవు చెప్పుమా. దశకు. 7. 52.

ఎడయిక వి. (√ ఎడయు) ఎడఁబాటు, వియోగము. (శ. ర.)

ఎడయు అ. క్రి. (√ ఎడ^1) 1. సంబంధము లేకపోవు, దూరమగు; తొలఁగు.

గీ. పరులు తెలియంగ రాని యీ పరమ గోప్య, మైన కార్యంబు నీవు నన్నడిగితేని, స్వపతి జారుల కెడసిన చపల యనెడి, కాంతతో జంట యగుదు వా గాథ వినుము. శుక. 3. 479.

వ. చూచి యెందును ఫలంబు గానక యా సుగాత్రి యాయన నిం కేమి ప్రపంచంబుఁ జేసిన నెఱయ నెడసిపోవుట దక్కఁ బ్రయోజనంబు లేదు. కళా. 4. 78.

సీ. ఎడసిన జిలుఁగుఁ బయ్యెదతోడ ముడి వీడి నేల జీరాడు పెన్నెఱులతోడ. అచ్చ. రా. సుం. 16.

2. విముఖమగు, (మనసు) విఱుగు.

గీ. నేఁటి రాత్రి తెఱంగు నా నేమున జనించె నది యొక్క మాటకే నెమ్మనమున, వలిగి తేఱన యే నెన్ని ప్రార్థనముల, దానిచే నెంత యెడసెనో ధవునిమనము. ప్రభా. 5. 166.

క. రామాజ్ఞ లేక యే నను, దీమసమున నిందుఁ దోడి తెచ్చితొ నాపై, స్వామిమతి యెడసి యున్నదొ, యేమిటి కడలెదవు తండ్రి యెఱిఁగింపఁగదే. ఉ. రా. 6. 262.

3. చెడు, భగ్నమగు.

గీ. ...అడుగ వచ్చిన వారలు... జార యను పేరు విన్నంత జాఱుటయును, వీఁటమీఁదటి పెండిండ్లు పెక్కు లెడసె. శుక. 2. 153.

4. క్షీణించు, నశించు.

సీ. సంరక్ష నేయని స్వర్ణ మప్పుడె చెడు వృద్ధిఁ బొందింపని విత్త మెడయు. నా. పంచ. 1. 70.

సీ. విటులఁగూడినను వివేక మెడయు. నీతి. 52.

స. క్రి. విడుచు, త్యజించు.

క. మామీఁద నీమనంబునఁ, బ్రేమము లేకుండుఁ గాక ప్రియబాంధవమి,త్త్రామాత్యులు తేరే వా, రేమి గొఱఁత చేసి రెడసి యేఁగితి దివికిన్. హరి. పూ. 9. 147.

(పుడమిచెలి) సీ. వంకనిశ్శంకుఁడై పాఁదారిక వృత్తి వదలక పల్లొత్తువాని నెడసి. వసు. 1. 76.

ఎడరు అ. క్రి. విఱుగు, భగ్నమగు.

చ. తడయక ఘోరదర్శన సుదర్శన పావకుచే దహింపఁగాఁ, బడి పరమేశ్వరోగ్ర శర పావక దగ్ధపుర త్రయాభమై, యెడరి ధరిత్రి మీఁదఁ బడియెం జెడి సౌంభక మంత సాల్వుఁడుం, బడియె మదీయచక్ర పటు పాతరయంబున రెండు వ్రయ్యలై. భార. అర. 1. 198. ('ఎడలి' భా. ల. వ్యా. పాఠము – ప్రయోగాంతరము లేదు.)

వి (క. ఎడరు. త. ఇదర్, ఇడరు.) 1. కష్టము, ఆపద.

ఆ. ఎడరుచోట నృపతి కీ నాల్గు వృత్తులుఁ, దగుఁ బ్రతిగ్రహంబు దగదు తలఁప, నాపదవసరముల వధముఁ డెక్కువ జాతి, వృత్తి నున్న దోషవిధము గాదు. భాగ. 7. 410.

శా. ...వి,శ్వామిత్త్రుం డెడ రైనచో శునక మాంసంబున్ భుజింపండె. ... శివరా. 3. 87.

2. కీడు, అశుభము.

గీ. ఇట్టి యప్పుడు సదివిన నెల్లభంగి, నెడరు పుట్టుఁ గావునఁ జదు వుడుగ వలసె. భార. శాం. 6. 309.

3 యుక్తసమయము, సందు.

ఆ ఎడరు వేచి సంధ్య నిమ్మఁడు వృద్ధత మున్న, వెడలె నవఁగ గుహాలు వెడలెఁ గరులు. భాగ. 8. 27.

ఆ. ఎడరు వేచి చెఱచు సేవకాఁ డగువాని, కంటె మేలు మూవె కాలయముఁడు. భా. రా. యు. 2263.

గీ. ...జాఱుఁ దప్పులుఁ దనరి, నెత్తికొని పోవ నిం దందు నెడరు వేచు. పాండు. 3. 72.

4. భంగము, అవమానము.

చ. ఇది తగ దంచు వడ్డపడు నింతకు నేరక సభ్యు లందఱున్, మదిమది నున్న యట్టి యెడ మానినికిం దనుఁ దాన కాచికో, లోదవిన దానఁ జేసి సభ నొచ్చెము దక్కనఁ బాండునందనుల్, బ్రదికిరి గాక యయ్యెడరు రాచకొమారుల కోర్వునట్టిదే. భార. ఉద్యో 1. 348. (వి. ని. శ. ర. పాఠములు.)

ఎడల అవ్య. ద్రు — ఎడ^{1} అవ్య.

(విషయమున)

వ. పద్మాసనుని శిల్పప్రయాసంబు లక్ష్మీనారాయణుల యెడలను గౌరీవృషభాంకులపట్టుననుంబోలె మీ యెడలఁ బరస్పరయోగ్య సమాగమనంబునకుం బాల్పడుం గాక. నైష. 2 57.

(పక్షమున)

క. చెలియా కాంతామోదము, కలుగని యెడలన్ మదాళి కలియునె... దశ. 3. 18.

ఎడలించు స. క్రి. (√ ఎడలు) ఎడలఁ జేయు

1. తొలఁగించు.

వ. ...నవ్వుటాలకు వెనుకపాటునఁ గదిసి ముముంగు లెడలింప... మనుచ. 3. 28.

2. వెలికిపోఁజేయు.

చ. బలసిన హాల్లకచ్ఛటలపైఁ దమ జుంజుఱు ముండ్లు రాయఁగాఁ, గలమము లుండుఁ బంచి యొఱగంబడి నీ రెడలింపఁ దృష్ణలోఁ, దలకొన వంగి ముస్ జలముఁ ద్రావెడు క్రిందటి వేళ్లు మీఁదటన్, నిలిపి మరంద మానుకరణి న్నికటోపవనానిలాహతిన్. ఆము. 1. 67.

3. భగ్నముచేయు.

శా. ...శౌర్య సంపత్సారున్ వృషకేతుఁ గూడుకొని యా భద్రావతీ సైనిక, ప్రోత్సాహం బెడలించి యధ్వరహయంబున్ దెచ్చు పర్యంతమున్. జై. భా. 1. 98.

4. విడుచు, త్యజించు; విసర్జించు.

ఉ. సైనికు లెల్ల నంత రణసన్నహనం బెడలించి పాటిన, స్నానయు నచ్చలంబు మది నాటుకొనంగఁ గపోలమండలీ, దానమిళద్ద్విరేఫనివదంబులఘుంకృతి సందడింప వెల్లేనుఁగు మీఁద డీకొలిపి యింద్రుఁ డుపేంద్రునిఁ దాఁకె నుద్ధతిన్. పారి. 5. 18.

క. వెడబుద్ధు లుడిగి నా చెప్పెడు మతమున మీరు గోత్రభిత్పూజ తెఱంగెడలించి గోత్రపూజకుఁ, గడఁగుఁడు పనుపుఁ డిది పల్లెఁ గ్రమ్మఱఁ జాటన్. హరి. పూ. 7. 136.

5. వదల్చు.

ఉ. వేవిన మేడపై వలభి వేణికఁ జంట వహించి విప్పఁగా, బూవులు గోట మీటుతఱిఁ బోయెడు తేఁటుల మ్రోఁత కామికం, కావహమౌఁ గృతాభ్యసన తోటను దంతపు మెట్ల వెంబడిం, జేవడి వీణె మీటుటలుఁ జిక్కెడలించుటలు న్సరింబడన్. ఆము. 1. 62

6. పోఁగొట్టు, నశింపఁజేయు.

సీ. చల్లలమ్మఁగఁ బోవు గొల్లకొమ్మల నడ్డుకొని సిగ్గు లెడలించి యెనసి కేరు. నీలా. 1. 76.

క. ఇతఁడు కిరాతుం డే దుర్మతి మమ్మడిగియె మపేశ మన్నించి ప్రసన్నతఁ జూపితిరీ తెఱఁగున, హితలీల భవప్రయాస మెడలింపఁ గదే. కాశ. 3 125.

7 వెలిపుచ్చు, బయలుపఱుచు, ప్రకటించు.

(జగన్మోహిని) సీ. వదినె మఱందలి వావులు కల్పించి మర్మంబు లెడలించి మఱుఁగు సేసి. భాగ. 8. 318.

8. తీయు, తెఱచు.

గీ. ఇదియె ధన మున్న గృహ మని యెంచి యచట, నిర్గమద్వార మెడలించి వెమ్మి వెడలి, దైవవశమున మదన సేనావధూటి, పడుక యి ల్లొట నిలిచి విశ్రాంతుఁ డగుచు. శుక. 3. 333.

ఎడలు అ. క్రి. (√ ఎడ¹) 1. తొలఁగు, అపసరిల్లు; పోవు.

మ. జిలుఁగుంబయ్యెద జీరువాఱి యెడఁ న్... / నైష. 6. 67.

ద్వి. మెఱుఁగుఁ గైదువుల క్రొమ్మెఱుఁగులు దిశల, నిఱిసినచీఁకట్ల నెడలంగ జడియ. ద్వి. హరిశ్చ. ఉత్త. 2317.

వ. ...ఈఁటియలు నాటుకొల్పి యుసుఱు లెడల మీటుచు. అచ్చ. రా. యు. 364.

2. సడలు, వదలు.

వ. పయిం బడినవీరులం గీలెడలిన యంత్రంబులుం బోలె నేలం గూల నేయుచు. భార. భీష్మ. 2. 137.

ఉ. భూవరసూతి కీ లెడలు బొమ్మ విధంబున వ్రాలె భూస్థలిన్. సారంగ. 3. 115.

3. రాలు, క్రిందఁబడు.

సీ. ...పల్లాకు లెడలెఁ దరుల. కు. సం. 4. 445.

వ. ...కుంభముల మౌక్తికంబు లెడల వ్రేయు నెడల... దశా. 1. 261.

4. విచ్ఛిన్న మగు.

సీ. ...ఆ శిశువు సంజీవితుఁ జేయకున్న. ఆ. బ్రదుక రన్వయమున కుదకపిండప్రదా, నంబు లెడలు... భార. అశ్వ. 3. 170.

(భీష్ముఁడు) క. కురువంశ మెడల వచ్చినఁ, బరమోపాయమున మగుడఁ బడసెన్. భార. స్త్రీ. 2. 111.

5. వికలమగు.

చ. తనువు ఘనాస్త్రశస్త్రములు తాఁకిన నొప్పిని దప్పి పుట్టెనా, మనము వశంబుగా కెడలె మాటల చందము సూడ మీరు ద, ప్పినయటు లున్నవారలు... భార. శల్య. 2. 33.

6. పగులు, భిన్నమగు.

సీ. ...నృప విను కడవకు సారెపై నమర మృత్తిక యిడునపుడు విరియుటయు వెర వారఁ లట్టఁగ రాక చెడుటయు వాని యొత్తెడు నెడ వ్రయ్యుటయును. గీ. నెత్తి యొకచోట డించిన నెడలుటయును, వెండి యవియుటయును నావమిడినఁ బగిలి పోవుటయు వాడుజనులచేఁ బొలియుటయును, గలుగుగతి మేని కెట్లును గలుగుఁ జేటు భార. స్త్రీ. 1. 34.

7. చెడు.

క. అంబయు నట సాళ్వునికడ, కుం బోయిన నతఁడు భీష్ముకొనిపోయినదా, నిం బడుచుం గైకొన ధర్మంబే కన్యాత్వ మెడలె మగువా నీకున్. భార. ఉద్యో 4. 278. (ప్రాఁత ప్రతి).

క. పడఁతికిఁ గన్యాధర్మం, బెడలినఁ గొఱయగునె వెండి యెవ్వరికైనం, గడివోయిన పువ్వులు మఱి, ముడుచునె రసికుఁ డగువాఁ డమోఘ వివేకా. భోజరా. 4. 234.

8. తగ్గు, క్షీణించు; నశించు.

సీ. కాళ్ల యొప్పిద మాఁడుకట్ట నుజ్జ్వలముగనే, యంగ సంకుల బాహు లంద మెడల. భార. విరా. 1. 228.

క. గురునలుక నాకు నస్త్ర, స్ఫురణ మెడలె నంద్రు జనులు బొంకది... భార. ఉద్యో. 3. 266.

9. చచ్చు.

ఆ. గొడ్డు బడుగుఁ దెవులుగొంటుఁ గ్రాగే పెడలిన, దాని... భార. అను. 2. 402.

క. కడుఁ గూర్తుఁ గవ్వడికి న, య్యెడలు గలుగ నేను బ్రదికి యుండుదుఁ గాకె, క్కడి బ్రదుకు నాకు నాతం, డెడలిన నపార్థఁ గాతు నెల్లవిధములన్. భార. ద్రో. 2. 349.

10. లేకపోవు.

గీ. దర్భపోటులఁ దిని లేనితఱుల మైత్రి, నంటి పితృశేషము భుజించి యదియు నెడల, నక్కవాడల నఱకూళ్లు మెక్కి... ఆము. 6. 69.

11. దూరమగు.

క. నీ రథమునకుం బౌరమ, నోరథమునకున్ భవత్తనుజు లెడలిరి మి, న్నే యవ్వలిదరి వని దౌ, వారికులై తావిదేహవరసుత కథిపా. చం. రా. 4. 74.

స. క్రి. విడుచు.

శా. ఉద్యద్విక్రము లైన యీ ద్రుపద ముఖ్యోర్వీపతుల్ నిన్ను సం,పద్యోగోజ్జ్వలుఁ జేయఁ బూని కడఁకం బ్రాణంబు లీ నున్నని, ట్లుద్యోగం బెడలంగ నేమిటికి నీ కుర్వీశ... భార. భీష్మ. 2. 18.

ఎడలుచు(ల్చు) - ఎడలించు. స. క్రి. (√ ఎడలు)

1. ఊడ్చు, ఊడదీయు; తొలఁగించు.

క. ఒడలఁ గల తొడవులన్నియు, నెడలిచి కామినులచేతి కిచ్చి ప్రియం బే,ర్పడ... చిత్ర. భా. 4. 3.

క. తుఱుమునఁ దుఱిమిన మొల్లల, సరు లెడలిచి గగనలక్ష్మి సంపెంగ విరుల్,దుఱిమెను నా రిక్కలపరి, తఱుఁగన్ రవిరుచులు గొన్ని తఱిఁ దింద్రించెన్. ఘటికా. 2. 158.

గీ. చెలియ తెచ్చిన వీణఁ గెంజేత నంది,కొని మెఱుఁగు గవియఁగ గవుసెన యెడల్చి, తీఁగెలు బిగించి సారెలు దిద్ది శ్రుతులు, గూర్చి యుత్తర తుంబిక కుచముఁ జేర్చి. చిత్ర భా. 3. 83.

చ. తొలఁకెడు కావి గందవొడి తూరుపు వాఱఁగఁ బట్టి మల్లెపూ,వలపులు కొల్లలాడి హిమవారిఁ గలంచి మెఱుంగుఁబోండ్ల గు,బ్బలపయి చంద్రకావిజిగి పయ్యెద కొంగు లెడల్చి యొందుమై, తెలియక తూలుకొంచు వలిదెమ్మెరలాహిరికాఁడు త్రిమ్మరున్. కువల. 1.88.

2. తీయు.

చ. దొనపయిఁ బాయకెప్పుడును దూపు లెడల్చుచు నున్నరీతిఁ దాఁ,జనుమఱచేర్పువం దెపుడు జాఱక యమ్మరిఁబోసియున్నదా,డ్డున శ్రవణాంతసీమ నెపుడున్ వలయీకృతచాపమైన శిం,జినిగతిఁ దోఁచెఁ దత్కరము చిత్రరయంబునఁ బెక్కు రూపులై. కళా. 8. 122.

3. వదల్చు.

గీ. తళుకుఁగొనగోర మీసలనులి యెడల్చి. కళా. 5. 113.

ఎడలువాపు - యెడఁబాపు. (√ ఎడ'.)

ఆ. హా మహానుభావ హా రాజనందన,హా యశోనిధాన హా కులీన, యెడలువాపె మనల నీశ్వరుండు. బ్రహ్మో. 3. 51.

ఎడలుసేయు - యెడసేయు (√ఎడ'.)

(ఎడఁబాపు.)

గీ. అని యనుజ్ఞసేయ నవనికి నేతెంచి,యుర్వశియు నృపాలుఁ డున్నయట్టి, చెలిమి గాంచి యెడలు సేయుటకై వేళ,గాచియుండి రప్రకాశ వృత్తి. కవిరా. 5. 241.

ఎడవల వి. (√ఎడ') జాలవిశేషము, ఒకవిధమగు వల.

క. మెడపల సన్నపువల త్రో,పుడువల డొంకవల మింటముక్కిడివల దాఁ,టుడువల సింగితమనుకువ, లెడవల కుందెవల లాదు లెనఁగెడి వలలున్. హంస. 4. 185.

ఎడవిడివడు అ. క్రి. (√ఎడ^1) - అడ్డు(బంధము) నుండి తప్పించుకొను – విశృంఖలమగు.

ద్వి. ఎడవిడివడ్డమత్తేభంబు వోలె. పండితా. 176. పా. 4. పం.

ఎడవు వి. నిర్జలప్రదేశము, మరుదేశము, యెడారి.

వ. ...యెడవుఁ జలిపందిరిడియెద మనియు ...ఆము. 4. 53. ('ఎడరు' శ. ర. పా.)

విశే. దవ్వు. దూరము.

గీ. ...తెరువు, నెడ వనుచు జాలి గొని సంశయించువేళ. ఆము. 6. 18. (శ. ర – వి. ఎడారి. ప్రాఁతప్రతివ్యాఖ్య)

ఎడవోవు అ. క్రి. (ఎడ'+పోవు) రాయబారము పోవు, దౌత్యమునకై పోవు.

ద్వి. ఎడవోవు లంజియ యింటికిఁ దాన బస. పు. 4. 739.

క. కడుఁ జోద్యము భక్తులకును, గడుఁ గూర్చుట నీదు భక్తిగౌరవమునకుం, గడు మెచ్చి యొడయ నంబికి, నెడవోయితి గాదె లంజెయింటికి రుద్రా. శివ. సా. 407.

ఎడసంది వి. (√ ఎడ^{1}) నడిమిసందు, మధ్యభాగము.

క. దయ్యా మెఱుంగున్ వారల, నెయ్యంబులు మక్కువలును నిజమరితనముల్, వియ్యములును నెడసందిని, బయ్యెదకొంగడ్డమైనఁ బ్రాణము వెడలున్. భాగ. 9. 401.

ఎడసను అ. క్రి. (√ ఎడ^{1}) ఎడముగా చను, తొలఁగిపోవు.

క. ... పతివ్రతారత్నము నన్నెవ్వు డెడసనక కంటికి, ఱెప్పవలెం గాచి తిరుగు రేలుం బవలున్. శుక. 1. 299.

ఎడిసాల వి. (√ ఎడ^{1}) ప్రత్యేకమైన యిల్లు. (బ్రౌ. శ. ర.)

ఎడసేయు స. క్రి. (√ ఎడ^{1}) 1. దూరముచేయు, ఎడఁబాపు.

ఆ. ఏల వృద్ధరాజు లెడసేసిరో పార్థు, నరిగి నెదక మనము నరిగి యతని, యున్నచోన ప్రీతినుండుదము... భా. ఆది. 6. 142.

2. భేదము కలదానినిగాఁ జేయు.

మ. అమరంగాఁ దనమీఁది నేరమిపు డాహా నా పయిం జూపెఁ దండ్రిమనం బిట్లెడ సేసెనే...సారంగ. 3. 12. (మనం బెడ సేసెన్: మనసు విఱిచెను అని భావము.)

ఎడాటము వి. (ఎడ^{1}+ఆట+ము) 1. భేదము, మార్పు.

ఉ. ...మాటలకోటికి నవ్విరించికిన్, బొందికలం దెడాటములు పుట్టినమాన్తును వారు మెచ్చఁగన్. అహ. 3. 7.

2. విషయము. (ఈ యుద్ధమున 'ఎడాటమునన్, ఎడాటములందు, ఎడాటములన్' అని సప్తమీవిభక్తిలోనే ప్రయోగములు కన్పట్టుచున్నవి.)

సీ. నెప మేమియును లేక నీ యెడాటమ్మునఁ బాటిఁ దప్పఁడు గదా భైరవుండు. భీమ. 2. 88.

ఉ. అన్నలపట్లఁ దమ్ముల యెడాటమునన్ సముఁ డంచు నెన్నఁగా...విజ వి. 1. 27. వరాహ. 2. 129.

ఉ. ...జవరాండ్రయెడాటములందు శక్యమే, యొంతటివానికైనఁ జలియింపక బిగ్గమనంబు నిల్పఁగన్. సారంగ. 2. 11.

ఉ. ...కెట్టిపో, రాటము లాయె నాయన కో యారి యెడాటములన్ హుటాహుటిన్. పాంచా. 5. 20.

ఎడారి వి. చెట్టుచేమలు లేని విశాలపునిర్జలభూమి, బయలు.

సీ. ...నలుచోటు లొకత్రోవఁ గలిసియుండు, నట్టి యెడారిఁ బెన్గొట్టంబుఁ గట్టించి కూళ్లు గంజియు వేఁడినీళ్లు....సిద్ధి శేషధర్మములు. 2. ఆ. (ని. ని.)

ఎడారె వి. (ఎడ^{1}+ఆరె.) చెప్పులు కుట్టెడు చిన్నసూది. (శ. ర.)

ఎడి — ఎడు.

(భవిష్యత్కాలమునకు)

క. పలికెడిది భాగవత మఁట, పలికించువిభుండు రామభద్రుం డఁట నేఁ, బలికిన భవహర మగు నఁట, పలికెద వేఱొండుగాథ పలుకఁగ నేలా. భాగ. 1. 18.

ఎడు అప. తద్ధర్మాద్యర్థములందు ప్రథమ పురుషైకవచన 'ను' వర్ణకము పర మగునపుడు ఆగమముగను, తృవర్థకార్థము దు ప్రత్యయముగను వచ్చునది.

(వర్తమానకాలమునకు)

క. ఇగ్గజములు మిన్నకయును, మ్రొగ్గెడు నుత్తమతురంగములు బాష్పజలం, బగ్గలము విడుచుచున్నవి, తగ్గెడుఁ గారణము లేక తడఁబడి పడగన్. భార. విరా. 4. 87.

(తాచ్ఛీల్యమునకు)

క. కడు ననురక్తియు నేర్పును, గడఁకయుఁ గలవారి మఱక కడవఁగ నెగ్గుల్, నొడివెడు వివేకశూన్యుల, కడ నుండెడు నంతకంటెఁ గష్టము గలదే. భార. ఆది. 8. 149.

(భవిష్యత్కాలమునకు)

వ. ...నాగముఖ్యుల పెల్లి వాసుకి చెలియలైన జరత్కారువునకు జరత్కారుం డను

మహామునికిం బుట్టెడువాఁ డధిక తేజస్వి యాస్తీకుం డను మహాముని జనమేజయ సమారబ్ధ సర్పకులప్రళయంబువలన రక్షించును. భార. ఆది. 2. 187.

(భూతకాలమునకు)

క. తడఁబడఁబడియెడు రవమును, బడి కాలెడు రవముఁ గాలి పలు దెఱఁగుల ప్రవ, ర్పెడు రవమును దిగ్వలయము, గడుకొని ప్రమోయించె నురగకాయోత్థితమై. భార. ఆది. 2. 215.

సీ. కరులఁ ద్రుంచెడువేళ గిరులఁ దున్మాడు సంక్రందను కైవడి గావవచ్చు. భార. శల్య. 1. 282.

ప్ర. ఆశీర్వాదసంప్రార్థనములందు క్రియాప్రత్యయములకు వచ్చు ఆదేశము. దీనికి అచ్చు పరమైనచో 'మ' వచ్చును.

(ఆశీస్సునకు)

వ. ...యయాతికి నీకును నయిన యీ వివాహంబునం దపక్రమదోషంబు లేకుండెడు మని వరంబిచ్చి... భార. ఆది. 8. 169.

(శాపమునకు)

క. పతిహీనలైన భామిను, లతిధనవతు లయ్యుఁ గులజలయ్యును ననలం, కృత లయ్యెడు మాంగల్య, హిత లయ్యెడుఁ గృపణవృత్తి నిదియు మొదలు గాన్. భార. ఆది. 4. 229.

ఎడ్డ - ఎడఁద.

ఆ. వీనివలనఁ గులము వెలుఁగు నంచును నెడ్డ, జాహ్నవీసుతుండు సంతసిల్లి. భార. ఆది. 5. 15.

క. వికచముఖుఁ డగుచు శాత్రవు, లకు హితు లగునట్టివారలం గని భూపా, లకుఁ డెడ్డ కత్తెరయు నా, లుక బెల్లమునై మనంబులం గన వలయున్. భార. శాం. 8. 268.

ఎడ్డముల్లు - హృదయశల్యము.

గీ. మూఁడు లోకంబులకు నెడ్డముల్లు వోలె, మున్న దశకంఠురక్షచే నొప్పు మిగిలి. భా. రా. యు. 488.

ఎడ్డమి వి. ఎడరు, ఆపద.

ఉ. ఎడ్డమి యైనయప్పటికి నెవ్వరుఁ జేరరు లోకులేమియున్, సడ్డలు సేయ నొల్ల రవసానపు వేళల దండధారుచే, బడ్డలె కాని మేలు కొనసాగ దయో తలపోసి చూచినన్, బిడ్డలు లేనివారి కడవిన్ మృగజన్మము రోఁత పుట్టదే. వి. పు. 5. 102.

ఎడ్డము వి. అడ్డము, నిరోధము; ఇబ్బంది.

క. బిడ్డలు వెఱతురె నీ కఱ, గొడ్డంబులు సేయ కెల్లకోడంద్రును మా, ఱొడ్డారిఁ బక నడతురె, యెడ్డముగా కున్నదే మృగేక్షణ యుంటన్. భాగ. 8. 467.

ఉ. పదుదినంబు లన్నమున కెడ్డము పుట్టిన యంతమాత్రలో, నేడుచు చున్నవాఁడవు మునీశ్వర ...భీమ. 2. 116.

ఎడ్డె(డ్డియ) విశే. 1. మూర్ఖుఁడు, విరసుఁడు, మోటువాఁడు.

మ. ధనికుం జేయును లోభివాని నెఱదాతన్ బేదగాఁ జేయు ర, త్యనభిజ్ఞుం డగు నెడ్డెకున్ మదనతంత్రప్రౌఢ యాదాని భా, ర్యనుగాఁ జేయు... అహ. 3. 14. ఉ. హరిశ్చ. 4. 12.

2. మోటుది, ముదుకది.

ఉ. చాలనిదట్టిబట్టయన్, మాసినయెడ్డెదుప్పటి దనర్పఁగ... శుక. 2. 362.

3. అసహ్యమైనది, రోఁత పుట్టించునది.

(వ్యవ) ఎడ్డెవాఁడు, ఎడ్డెపనులు. మొ.

జ. ఎడ్డెఁడు.

ఎడ్డెఁడు. విశే. (√ ఎడ్డె) మూర్ఖుఁడు.

('ఎడ్డె'కు మహద్వాచకమగు రూపాంతరము)

ఉ. బిడ్డయొ పాపయో చిదిమి పెట్టినకైవడి మన్న నిన్నుఁ దా, సడ్డ యొనర్ప కవ్వలఁ బిశాచము వంటి గరాముఁ గూడె నీ, యెడ్డెఁడు. శుక. 1. 488.

ఎడ్డెన వి. భోజనపాత్రము లుంచుకొనెడి యెత్తుపీఁట.

సీ. వెండియెడ్డెనలపై వెలచి తెచ్చిన పైఁడి పళ్లెంబు లాయత్తపఱచువారు. నైష. 6. 108.

గీ. పసిఁడియొడ్డెనలను మించు పద్మరాగ,భాజ
నంబుల వడ్డించు బహుపదార్థ, వితతు లమ
రెను...జై. భా. 8. 202.

ఎద్ద – ఎడఁద.

ఉ. ఏ నొక పాపభావమును నెద్దఁ దలంపక
యుండు నట్లుగా, నానతవైరి నీ యడుగు
లంటఁగ నోపుదు... భార. అర. 2. 214.

ఎద్మ – ఎడమ.

(ఎడమది.)

మ. ...మురారియొడ్మబరి వ్రేయన్. పాండు.
2 103.

ఎతఁడు – ఏతఁడు.

ఎతుబరికాఁడు – ఎత్తుబరికాఁడు. (బ్రౌ))

ఎత్తనగోల వి. (√ ఎత్తు) 1. గోనె నెత్తి యెడ్ల మీఁద వేయుటకు సాధన మైన కఱ్ఱ. (శ. ర.) (ఇరువురు మనుష్యులు గోనె మున్నగు బరువులను త్రాళ్లుకట్టి మోచికొని పోవుటకై యుపయోగించు కఱ్ఱ (బ్రౌ)

సీ. తనరు గోణ్యుద్ధారిదండాఖ్య యెత్తన
గోల నా బట్టనగోల యనఁగ, ఆం. భా.
2 267.

2. ఊఁతగా ఆనించిన కోల. (శ. ర.)

ఎత్తనగోలు వి. మొదలు, ప్రారంభము. (శ. ర.)

ఎత్తరము – ఎత్తరవు విశ. (√ఎత్తు–శ ఎత్తర.) ఉన్నతము, ఎత్తైనది.

సీ. ఇలఁ బుట్టువడు తొండములు మించు
పూర్వాంగ మెత్తరంబై పటుబలం దత్తమిల్ల.
మనుచ. 5. 98.

వి. ఉన్నతి, ఎత్తు.

సీ. ఒక్కింత బటు వైన యుదుటు దెల్పెడి
శ్రోణితటి పటంబునకు నెత్తరము నెఱప.
దశా. 8. 210.

ఎత్తరవు – ఎత్తరము. విశ. (√ఎత్తు) ఉన్నతము, ఎత్తైనది.

ఉదా: ఇది చాల ఎత్తర వైన యెద్దు. (అరుఁగు, మేడ. మొ.)

వి ఎత్తు. (బ్రౌ)

ఎత్తళి వి. కొలుముట్టు సాధనము. (శ ర)

ఎత్తి(త్తు)కొను అ. క్రి. (√ఎత్తు) యత్నించు, పూను; సిద్ధపడు.

ఆ. ఎట్టి కష్టుఁ డైన నిట్టిపాపము సేయ,
నెత్తికొనునె ధరణి నీవు దక్క. భార.
అర. 6. 252.

గీ. ...ఎక్కడనైన జనని ప్రజల, కింతకీ డొన
రింపఁగ నెత్తికొనునె. మార్క. 5 346.

సీ. దయ యింత లేక యెంతకు నెత్తుకొంటి
రక్కట... శుక. 4. 42.

స. క్రి. 1. గ్రహించు, పట్టుకొను.

(విరటుఁడు) ఆ. అనుజన్మతేరియం దున్న
ఘనగదాదండ మెత్తికొని యుదగ్రవృత్తి,
జరఠదేహుఁడయ్యుఁ దరుణవయస్కునట్ల
వని కుఱికి పోయి యతని వ్రేసె. భార.
విరా. 3 217.

2. తీసికొను, తోడ్కొను.

వ. ఏము పోయి యాముద్దియకు బుద్ధి చెప్పి
యెత్తుకొని వచ్చెదము. ప్రభా. 5 12.

3. వహించు, మోయు.

గీ. వాయువేగంబులైన తద్వాహనములు,
భీష్ము తేరెత్తికొనిపాఱెఁ బృథివి యుద్రువ
భార. భీష్మ. 2. 82.

గీ. ఏ నొకఁడఁ బోయి యొకవంక నెత్తి,
కొంటి, నాతఁ డొకవంక నెత్తె మో యద్రి
తనయ. హర. 2. 11.

4. అపహరించు, దొంగిలించు.

క. ఆయసుర నన్ను సూకరమై యప్పుడ
యెత్తికొని రయంబునఁ జనుచోన్. భార.
ఆది. 1. 133.

మ. ....గిన్నె యెత్తుకొని పోంకుల్ పల్కు
చు న్నేమముగా, దనివం బోవునె.... విప్ర.
5. 15.

5 ఆపదనుండి యుద్ధరించు, రక్షించు.

గీ. భ్రమసి మతిదప్పి పడితి నీ ప్రాఁతనూత,
నింతలో వచ్చి మీరెల్ల నెదురుకొంటి, రెత్తు
కొంటిరి నా ప్రాణ మేమి చెప్ప. విక్ర.
7. 105.

6. అవలంబించు, పూను.

గీ. అతవుదేహార్ధ మురవడి నాక్రమించి,
కొనఁగఁ జువ్వె యీ తప మెత్తికొనియె
నగజ. కు. సం. 7. 882.

7. చంకఁ బెట్టుకొను.

(వ్యవ) ఆమె పిల్లను యెత్తుకొని వచ్చుచున్నది.

ఎత్తి(త్తు)కోలు వి. (√ ఎత్తికొను) 1. సంకల్పము, ఇచ్ఛ.

గీ. ధాతమదియెత్తికోల్ తుది దాఁకకున్నె.
నైష. 1. 80.

ఉ. తొయ్యలి రాజనందనువితోడన కూర్పఁ
దలంచుచున్న యా,దయ్యము నెత్తికోలు
తుది దాఁకుట గానఁగ నయ్యె నయ్యెడన్.
నైష. 1. 81.

శ్లో. విధే ఽవంధ్యేచ్ఛతయా వ్యలాసి తత్.
సం. నైష. 1. 46.
భాం. ఉద్యో. 3. 67.

2. ప్రయత్నము, పూనిక.

వ. ఇట్లు పితామహు నెత్తికోలునకుం జిత్తంబు వికసిల్ల నమజనసహితంబుగా నతనిం బరివేష్టించి. భాం. భీష్మ 1. 103.

క. తరతరమ ప్రజలఁ దునిమెడునరునప్పటి
యెత్తికోలునకు సుర విద్యాధర ఖేచరు
లును భీతిం, బొఁసిరి తమదెసకు నేమి
పుట్టునొ యనుచున్. భార. విరా. 5. 64.
(ఇట 'విజృంభణము' అని భావము)

ఎత్తిపొడుచు స. క్రి. (√ఎత్తు) దోషములు బైట, బెట్టి మనస్సు నొవ్వనాడు.

సీ. తలిదండ్రు లెఱిఁగినఁ దలలెత్త కుండుదు
రే రాలెఱింగిన నెత్తిపొడుచు. భాగ. 10.
పూ. 978.

ఎత్తిపోవు అ. క్రి. (√ఎత్తు) 1. చెడిపోవు.

ఉ. ...శా. నే నను అవ్వచేసినఁ దృణీకృత
మింతె శరీర మొక్కము, టైన నమూనదుఃఖ
మెనయన్ దనకాఁపుర మెత్తిపోవదే శుక.
2. 188.

ది. శిలఁ జిగురుఁబోఁడిమై యుల్లసిల నొనర్చె,
యెత్తిపోయిన గౌతము నిల్లు నిలిపె,
నడుగుఁ గెందమ్మి కమ్మపుప్పొడిన యిఁక,
నే మని నుతింపవచ్చు శ్రీరాముమహిమ.
రామ. 4 57. (ఎత్తుపోవు. శ. ర. పా)

సీ. బలవంతు లధముల బాధింపఁ దొడఁగిరి
యిల్లాండ్రయీలువు లెత్తిపోయె పరాహ.
7. 81.

2. నిశ్శేషమగు, పూర్తిగఁబోవు.

ఉదా : వాని పద్దెత్తిపోయినది :- వానిబాకీ పూర్తిగా తీఱిపోయిన దని భావము.

ఎత్తిలి అవ్య. (ఇది 'ఒత్తిలి' వంటిది) గట్టిగా, బిగ్గరగా.

గీ. ...విషపుఁ జన్ను మొదలు తదనాజ్ఞ
మున నదిమె,నదముటయుఁ బాపఁ డార్తుఁ
డై నట్లపోలె.

ఉ. ఎత్తిలి కావు కావు మని యేడ్చి తదీయ
పయోధరాగ్రముల్. కుత్తుకదాఁకఁ దీల్చి
కొని... హరి. పూ. 5. 149, 150.

గీ. వేడ్క నృత్యంబులాడిరి వీథులందు, బాడి
రెత్తిలి పిక కుహూ పంచమమునఁ, బంజ
రంబున ధవళ ప్రబంధగీత,కముల నవ్వేళఁ
గర్ణాటకమలముఖులు. శివరా. 2 54.

ఎత్తివేయు స. క్రి (√ ఎత్తు). 1. పైకెత్తి క్రిందఁ బడవేయు.

ఉదా: సిరాబుడ్డి ఎత్తివేసినందున పగిలిపోయినది.

2 లాఘవపఱచు, అలక్ష్యముచేయు.

ఉదా: ఎంతవానినైనను వాఁడు ఇట్టె ఎత్తివేసి మాటలాడును,

3. తీసివేయు.

ఉదా: పాఠశాల ఎత్తివేసినారు.

ఎత్తు అ క్రి. (క. ఎత్తు. త. ఎడుత్తల్) 1 కలుగు

మ. అతులైశ్వర్యవిభూతి నొప్పు భవదీయం
బైన రూపంబు నూ,చుతలం బెత్తెడుఁ బోలు
నేని దయఁ జతుప్రీతిఁ గావింపవే. భార.
భీష్మ. 1. 2 6

క. అడుకులు దిన్నట్లగునే, కడుపునఁ గుబ్బెత్తి
నపుడు...భార ద్రో. 4 89.

క. కాంపులు సేయు ననమతి, కారణముగఁ
గోపమెత్తుఁ గర్ణుని నదనాం, ఘోరుహముం

గనుఁగొన శమ,మారున్ నావశము గాక యంతన బుద్ధిన్. భార. శాం. 1. 13. భా. రా. యు. 519. హంస. 1. 220.

2. (పోరుటకు) పూను, కడఁగు.

క. నీ యనుజులు దివిజులకు న,తేయులు ధృతరాష్ట్రసుతులఁ దెలచుట వ్రేఁగే, తోయజనాళము గజలీ,లాయత్తముగాదె యెత్తు మాహవమునకుఁ. భార. ఉద్యో. 4. 112.

3. దండెత్తు, పోరుటకై బయలుదేఱు.

క. బలవంతుఁడు పైనెత్తిన, బలహీనుఁడు ధనము గోలుపడిన యతఁడు ప్రముచ్చిల వేచువాఁడుఁ గామా,కుఁ చిత్తుఁడు నిద్ర లేక యుందు రధిపా. భార. ఉద్యో. 2. 21.

గీ. ...ఎవ్వరిఁ గొని యతండు, కౌరవుల మీఁద నెత్తి రాఁ గలుగువాఁడు. భార. ఉద్యో. 2. 169.

4. అతిశయించు.

ఉ. ఎత్తినవేడ్కఁ గంధరము లెత్తి మొగంబులు సాఁచి...చిత్తజు కేళిఁ దేలె విలసిల్లుచు జక్కవదోయి వేకువన్. భార. ఉద్యో. 2. 109.

ద్వి. ఎత్తిన కడఁకతో నే తెంచి చాప, మెత్తఁ జాలక పోదు రెంద ఱేనియును రం. రా. బాల. 68 పొ. 16. పం.

స. క్రి. 1. లేవఁ దీయు, పైకిఁ దీయు; ఉన్నమితము చేయు, ఊర్ధ్వముగా నుండునట్లు చేయు.

ఉ. అంబుధిఁ జొచ్చినన్ గడు భయంపడి వార్ధిలసత్తరంగహ,స్తంబుల నెత్తి పెట్టెఁ దన సైకతతీరముఁ జేర నమ్మునిన్. భా. ఆది. 7. 119.

క. పెనురొంపిలోపలను బ్రుంగినధేనువు నెత్తు పోలికని శల్యుం డ,మ్మొనఁ దన భుజబలమునఁ గలఁ,గనియట్లుగ నిలిపె శౌర్యగర్వము మెఱయఁ. భార. శల్య. 1. 158.

గీ. నంసి వ్రాలినబొమ లెత్తి పంమువృద్ధు. హరి. 2. 48.

2. (అర్ఘ్యాదులు) ఇచ్చు, సమర్పించు.

గీ. అర్ఘ్య మెత్తిన యా సమయంబు నందు. కాశీ. 3. 179.

ఉ. అఁతు లెత్తువేళ జవరాలి ముఖాబ్జము తేటఁ జూచు.... ఉ. రా. 8 309.

3. పైని పెట్టు, మీఁద నుంచు

గీ. ... నేను ముడిమోపు వటునకెత్తి ...అము 6. 78.

4. స్థాపించు, నిలుపు, పన్నఱచు, అమర్చు.

సీ. కంబాళఁ జీనిచీనాంబరములు చుట్టి గోపురంబులఁ బైడికుండ లెత్తి. విప్ర. 4. 136.

సీ. తరుణరంభాతరుస్తంభంబు లెత్తిన కట్టి రెల్లెడఁ బట్టుకలువడములు. శివరా. 2. 5.

సీ పవడపుఁ జివురుంగవఁకు లుత్పాదించి తమ్మిరేకుల దోరుతలుపు లెత్తి భీమ. 5. 100.

5. ఊడఁదీయు; పెల్లగించు.

గీ. ..మహీవరుండు శిబిర మెత్తఁ బడాళ్లకుఁ జెప్పఁ బనిచె. నైష. 7. 8.

సీ. బలువాహినుల మించు మలకల ఘనసామకంబులు దూల మూలంబు లెత్తు. గీ. సాహసోదగ్ర విరుద వరాహమూర్తి. వసు. 1. 68.

6. చాపు ఆపద మొదలగువానినుండి ఉద్ధరించు, కాపాడు, రక్షించు.

క. ...విగతాసులఁ దన,మృదువచన ప్రశ్నమను నమృతమున నెత్తెన్. భార. ఆది. 6. 232.

శా ...భూతకోటులకు నట్లాధారమై యున్కి మి, తద్రిం బంకజసంభవాదులు జగత్ప్రాణుండు నా రే మముం,దండ్రి యెత్తుదు గాక... భా. రా. యు. 1068

గీ. నన్ను బ్రతికించుటయు నీదు నైపుణముల, కెల్లఁ దలకట్టు చెలిప్రాణ మెత్తు టనఁదె. హరి. ఉ. 7. 144. భా. రా. యు. 1086.

7. తోఁడు, చేఁదు; (చేను మొదలగువానికి నీరు) పెట్టు

ఉ. ఆ యనఘుండు దారుజలయంత్రముచేతఁ గవేరకన్యకా, తోయము లెత్తియెత్తి... విప్ర. 2. 50,

క.....పెఱమడి కెత్తిన నీరును ... ఆము. 4. 282.

8. ఎత్తుకొను, చంకఁ బెట్టుకొను.

ద్వి. ఏరాలిసుతు నెప్పు డెత్తి ముద్దాడు. పండి తా. మహి. 288.

సీ. ఏరాలిపట్టి నెట్టెత్తి చెక్కిలి నొవ్వఁ గఱచి వాఁ డేడ్చినఁ గౌఁగిలించు. పాండు. 3. 62.

9. చేతఁ బట్టుకొను. కైకొను.

సీ. సంశయించి కరాంబుజములఁ గ్రొమ్మించు టద్దము లెత్తి చూతురు తమ్ముఁ దారు. నైష 1. 68.

గీ. అతివ యతఁ డొండు కోదండ మందికొన్న, నఱకె వేఱ విల్లెత్తిన విఱుగ నేసె ఉ. హరి. 1. 165.

10. తాలుచు, ధరించు

చ. ...జీవుఁడు పదంపడి యట్టిశరీర మెత్తి తా, ననుగతమైనకర్మఫల మందక.... భాగ. 8. 1011.

క. ప్రొద్దుల నెల చొచ్చిన న,మ్ముద్దియకు జనించి రపుడు మోహనమూర్తుల్, ముద్దు మొగంబుల కన్యక, లిద్దఱు శివభక్తి తనువు లెత్తిన పగిదిన్. కా. 4. 8.

11. వహించు, పూను.

ఆ. పుణ్యపరులు తోడఁబుట్టువు లార్యులు, వైరమెత్తఁ దగునె వారితోడ. భార. ఉద్యో. 3. 227.

క. రామున కే నపరాధం, బేమియుఁ జేయ మ దురుక్తు లేమియు నాడన్. సౌమిత్రి యూరం కేలకొ, నామీఁదం గోప మెత్తినాఁ డుగ్రముగన్. భా. రా కిష్కిం. 452.

12. సంకల్పించు, తలఁచు.

సీ. ఉన్నఁ దద్విపుల గుణోన్నతి సైఁపక దుర్యోధనుండు దుష్కార్య మెత్తి భార. ఆది. 3. 12.

13. ప్రస్తావించు.

క. ఓ సామి యింక నెత్తకుఁ, డీసుద్దులు... పార్వ. 5. 197.

(వ్యవ) వానిమాట యెత్తవలదు.

14. ఉద్ఘాటించు, బయలుపెట్టు.

చ. మఱియు బహుప్రకారముల మర్మము లెత్తుచు నత్తదిట్ట.... వరాహ. 2. 136.

ఉ. లేనగ వొప్ప మానము చలింపఁగ మర్మము లెత్తి యాడుచున్. చిత్ర భా. 2. 70

15. పొందు, పడయు.

గీ. అఖిల కల్యాణగుణశీల యా సుశీల, పెట్టెఁ జే మీఁదుగా నెల్ల చుట్టములకు, భక్తితోఁ గూడ ముత్తాఁపందు దినియె, నెత్తె మున్మన్మగుఱ్ఱల నెందఱేని. పాండు. 4. 267.

ద్వి. ఇదిగదా సంతోష మిదిగదా తేజ, మిదిగదా పుత్రుల నెత్తిన ఫలము ద్వి. భార. విరా. 4. 84. పౌ.

16. (పన్ను) రాఁబట్టు.

చ. విరహపు శీతల క్రియల వెచ్చము సర్వము నాయము గొనం,ద్వారపదులాగో యట్ల యునఁ దద్ధన మెత్తుద మూళ్లమీఁదటన్, విరహపుఁబన్ను వేసడి...కళా. 7. 23.

17. అపహరించు.

గీ. కామరసమున నతితృష్ణుఁడై మనుష్యుఁ, డస్థితృష్ణాపరితాంతరంగుఁడైన, గొఱియ నడవిలో నెత్తెడు తోలుపులియుఁ బోలె మృత్యు వాతనిఁ గొనిపోవు దేవి. భార. అను 5. 235.

గీ. నేరములు వెట్టి దండువు నిశ్చయించి, ధరణిఁ గలచోట నర్థ మెత్తంగఁ దలఁచి. నైష. 7. 78.

18. (కంఠస్వరము) హెచ్చు చేయు. (ఈ యర్థమున 'ఎలుఁగు, గొంతు' మున్నగు శబ్దములతోనే కూడియుండును.)

క. అత్తఱి నీతనయుం డెలుఁగెత్తి రథికవరుల తోడ నిట్లను... భా. భీష్మ. 3. 372. వసు. 4. 53.

19. లోపలికి పుచ్చుకొను

గీ. ఎత్త నేటి కాంపోశనం బెంగిలికిని. రామలిం. 60.

గీ. ఏను మున్న ప్రాణాహుతు లెత్తఁ జూచి, చేయఁ బ్రాణాగ్నిహోత్రంబు శిష్యకోటి. కాశీ. 7. 178.

20. (గ్రంథాదులనుండి) గ్రహించు, సంగ్రహించు.

ఉదా: ఆ పద్యములు భారతాదులనుండి ఎత్తి వ్రాసితిని.

వి. 1. తూనిక, బరువు.

క. చిత్తజమహోగ్ర కాంకల, నెత్తు దిఱిఁగి వన్నె యెక్కె నెంతయు నెమ్మోముత్తరుణికి జను లందఱుఁ బుత్తడిబొమ్మ యనుమాట బొంకేల యగున్. ప్రభా. 4 78.

ఉదా: ఈ బిందె యెత్తు మణుఁగు

2. రెండు వీసెలకొలఁది.

ఉదా: ఒక ఎత్తు చింతపండు.

3. ఒక వస్తువు నణఁచి పెట్టుటకుఁ బైని పెట్టెడు బరువు.

ఉదా: ఎగిరిపోకుండా ఆ కాగితముల మీఁద ఎత్తు పెట్టుము.

4. క్రిందుగా నున్నదాని నెత్తుగాఁ జేయుటకు అడుగునఁ బెట్టువస్తువు.

ఉదా: మంచపుకోళ్ల క్రింద ఎత్తులు పెట్టినారు.

5. సామ్యము.

గీ. ఎసఁగి వేపురు దైత్యులయెత్తు నెనయ, వచ్చె నెవ్వఁ డొకఁడు సురవ్రజముఁ గలఁచు,నట్టి యానిసుందుఁడు హతుఁ డైనఁ గలఁగె,నసురసైన్యంబు నరకుని యాస మాలె. హరి. ఉ. 4. 180.

6. ఊర్ధ్వప్రమాణము, ఉన్నతి.

వ. వియత్తలంబునకు విల్లెత్తుపొడు వెగసి. మనుచ 4. 87.

ఉదా: ఆ గోడయెత్తు నాల్గు గజములు.

7 గౌరవము, గొప్పతనము.

క. తొత్తుం దగిలినవారికి, నెత్తు చెడున్ ప్రోలు చెడ వేకాలంబున్. మల్హణ. 2. 124.

8. రీతి, విధము.

వ. మృత్యుదేవత యెత్తునం గాలుపోలిక శమనుని గమనిక నెదిరి... భాగ. 10. పూ. 1318.

వ. పూవుచెత్తుల యెత్తున సోగతీఁగలబాగున. పాండు. 3. 179

9 ఉపాయము, యుక్తి.

గీ. ఇంతపట్టున నాపాల నిచటఁ గూడె, నేమి సేయుదుఁ బనికిఁ బై యెత్తు దోఁప,దనుచుఁ జింతాపరంపరాత్యంతతపించు, రంతరంగంబుతో నుండె నవ్విభుండు. రామా. 7. 48

చ. ...మీఁదిచె, త్తెఱుఁగవు ... సారంగ. 2. 14.

సీ. ...ఎత్తు జిత్తనఁగ నిప్పెసఁగు యుక్తి. ఆం. భా. 1. 112.

10. పన్నుగడ, పన్నిక.

ఉదా: నీయెత్తు లిక్కడ సాగవు.
వాడు పెద్దయెత్తుమీఁదనే వచ్చినాఁడు.
వాఁ డెత్తినయెత్తు పనికి వచ్చునది కాదు.

11. మాఱు, తడవ, పర్యాయము. (ఈ యర్థమున 'ఒక్క' శబ్దపూర్వకముగానే యుండును)

శా. జ్ఞానాజ్ఞానకృతంబు లైన యఘముల్ సర్వంబు నొక్కెత్తునన్, మాను న్మానవకోటి శుద్ధంగతిన్...భీమ 4. 28,

క ...కర్ణుఁడు బాణరుచులు గిఱికొన దెసలన్.

ఆ ఇట్లు దఱిమె నేని యిప్పుడ యాతఁడి,ద్దిక్కువారి నెల్ల నొక్కయెత్తు,గాఁగఁ బిలుకు మార్చుఁ గావున నెమ్మోయి, నైనఁ బ్రతివిధానమాచరింపు. భార. ద్రో. 5. 195, 196.

12. చదరంగములో కాయ నొకగడియలో నుండి మఱియొక గడిలోనికి నడపుట.

ఉదా: ఇంక నైదెత్తులలో వాని యాట కట్టును.

13. ఒక విధమగు పూలదండ.

సీ. పువ్వులు బహువిధంబులఁ గట్టి ముడికొక్క భంగిగా నెత్తులు వట్టి యిత్తు. భార. విరా. 1. 107.

క. ...పువ్వుల్గోసి నృపాత్మజుఁడు దండలును నెత్తులుఁగా, వేసరక కట్టి... భోజరా. 5. 207.

గీ. బోడిగట్టిన చెంగల్వ పూవు టెత్తుఁ, దరు పరిణతోరు కదళి మంజరియుఁ గొనుచు. ఆము. 5. 91.

14. వలపుకత్తె విటున కిచ్చు ధనము. (ఈ యర్థమున ఐ అని శం.)

సీ. పద్మాస్యపుర వనుభవితకు నీవ యెత్తులు వెట్టు దనఁగ రా వలసె నిటకు. ఆము. 2. 21.

విశే. 1. ఉన్నతము; గొప్పది, అధికము.

ఉదా: ఇది మిక్కిలి యెత్తైన గోడ.

ఉ. ...వసుధమ్మా, వాసవ చాల నెత్తయిన వారికి నెందును బేరు దప్పునే. వసు. 5. 108.

2. తూనిక కలిగినది, ఎత్తు గలిగినది.

సీ. తొలునాఁడు శోధ్యుని దులదూఁచి యాతని యెత్తైన యిట్టిక లెల్ల దాఁచి. విజ్ఞా. వ్యవ. 117.

ఆపోసనమెత్తు — ఆపోశనముగా త్రాగు.

ఉ. ఈనున నేక పేలన మహీసురుఁ డొక్కరుఁ డొక్కవార్ధి యాపోసన మెత్తుచో దిగులు పుట్టి .... నైష. 5. 68. భా. రా. యు. 120.

ఉడుకెత్తు — ఉడుకు కలదియగు, ఉడుకు. పారి. 2. 87.

ఎత్తుకెత్తు — సరికి సరిగా, సమముగా.

రగడ. ఎత్తుకెత్తు మెఱుంగుఁగుందన మిచ్చి తెచ్చితి మీసిరాజులు. శుక. 1. 133.

ఒక్కయెత్తు — సమానము.

క. ఈయున్న రాజులందఱు, వాయుసుతున కొక్క యెత్తు వాఁ డలిగిన ఘూ,లాయుధుఁడు వడఁకు .... భార. ఉద్యో. 3. 387.

(ఇది రెండుమాఱు లుపయోగింపఁబడి పరస్పరసామ్యమును దెలుపును.)

గీ. ...ఎసఁగవలయు, సాంగరాజ్య మొకెత్తుగ స్వాంగ రాజ్య మొక్కయెత్తుగ నృపతి యాయుష్య పరత. ఆము. 4. 270.

సా. అగస్త్యుఁ డొకయెత్తు కమండలు వొకయెత్తు.

చర్మమెత్తు — తోలూడ్చు, ఒలిచిన చర్మము కలదానినిగాఁ జేయు.

సీ. చర్మ మెత్తుదుము రోసమున మీసములు దీండ్రించు ధీర చమూరు రిపుల నైన. హా. వ. 2. 19.

దండెత్తు — యుద్ధార్థము సేనతో నడచు, దాడివెడలు.

నోరెత్తు — మాటాడు.

ఉదా: వాఁడు తిట్టినను నేను నోరెత్తలేదు.

పరుగెత్తు — పరుగిడు, పాఱు.

పరువులెత్తు — పరుగెత్తు. వసు. 1. 66.

పేళెత్తు — పగులు కలదియగు, పగులు. దశా. 2. 136.

పొంలెత్తు — లేచిన పొంలు కలదియగు. కు. సం. 8. 287.

భిక్షమెత్తు — భిక్షాటనము చేయు. మనుచ. 5. 13.

(ఇట్లే తిరిపమెత్తు, ముష్టియెత్తు, బిచ్చమెత్తు.)

మొలకెత్తు — మొలక కలదియగు, మొలచు. నీలా. 1. 13.

ఓగిరములెత్తు — అన్నము భిక్షించు.

సీ. కడపోని దెంనాటకవుటూరు జంగాలు కేళికల్ గూడ కోగిరములెత్త. వేం. పంచ. 4. 240.

జ. ఎత్తవగోల, ఎత్తరము, ఎత్తరవు, ఎత్తికోను, ఎత్తికోలు, ఎత్తిపొడుచు, ఎత్తిపోవు, ఎత్తివేయు, ఎత్తుగడ, ఎత్తుగడ్డలు, ఎత్తుగల్లు, ఎత్తుగీతము, ఎత్తుగున్న, ఎత్తుదెంచు, ఎత్తుబరికాఁడు, ఎత్తులిడు, ఎత్తువచ్చు, ఎత్తువడు, ఎత్తువెట్టు, ఎత్తువేయు, ఎత్తువోవు.

ఎత్తుగడ వి. (√ ఎత్తు – క. ఎత్తుగడె.) 1 యత్నము. 2. ఉపాయము; కుటిలోపాయము.

ఎత్తుగడ్డలు వి. బ. (√ ఎత్తు) ఎత్తుడు ప్రొయ్యిగడ్డలు. (శ. ర.)

ఎత్తుగల్లు వి. (ఎత్తు + కల్లు) ఎక్కుటకై ఎత్తుగాఁ బెట్టుకొన్న ఱాయి.

ఉత్సాహ. బలిమిఁ బట్టఁ గలిగి పాంశుపటము
దొడుగ నేటికఁగ్గలిమి ముంగాయ కెత్తు
గల్లు గొనఁగ నేల. కు. స. 2. 194.

ఎత్తుగీతము వి. (√ ఎత్తు) సీసపద్యమునకు అనుబంధముగా వచ్చు గీతపద్యము.

ఎత్తుగీతి మి. వి. (√ ఎత్తు) - ఛంద - పద్యభేదము.

ఎ. గీ. సురనాథుమీఁద సూర్యు, లిరువురు రెంట
విరతి, ధరణిఁ బ్రాసంబు దనరు, హరి
యెత్తుగీతియందు. అప్ప. 4. 155.

ఎ. గీ. యతులుఁ బ్రాసములు నమరు, పతి
యొనిపయి పద్మ, హితు లిద్దఱుగమ
నిడిన, గృతిఁ దగు నెత్తిగీతి. లక్షణ 2. 96.
(రూ. ఎత్తుగీతము)

ఎత్తుగున్న వి. (√ ఎత్తు) లేఁతయేనుఁగుపిల్ల.

గీ. అచటి మదపుటేనుఁగుల కమరఁ గంటి,
యెత్తుగున్న యచట నున్న యుత్తమాశ్వ,
ములకు నేరాది శేఖ్షఘునితుంగ, మనఁగ
సురపురి తత్పురంబునకు సరియె. చంద్రా.
1. 43.

గీ. అచటి యొకపాటిదొర మదహస్తులకును,
నెత్తుగున్నలు దిక్కులమత్తకరులు. పాంచా.
1. 89.

ఎత్తుదెంచు అ. క్రి. (√ ఎత్తు) దండెత్తివచ్చు.

ఆ. కాలయవనుఁ డనఁగఁ గాలకల్పుఁడు
శత్రుఁ,డేచి మథురమీఁద నెత్తుదెంచఁ,గదలె
ననికి నపుడ యొదవి జరాసంధుఁ,డును
గడంగె ననియు వినియె నొకట. హరి.
ఉ 2. 108.

వ. ద్రుపదుపయి నెత్తుదెంచిన ద్రుపదుండును
భీతుండై బ్రాహ్మణుల మఱువు సొచ్చె.
భార. ఆది. 7. 191.

ఎత్తుబరికాఁడు వి. (√ ఎత్తు) దొంగ, చోరుఁడు.

సీ. దొంగ తెక్కలికాఁడు దొంగకోలుసన్యాసి
ము చ్చెత్తుబరికాఁడు ముడియవిడుపు. ఆం.
నా. మాన. 11.

ఎత్తులిడు స. క్రి. (ఎత్తులు + ఇడు) ప్రోత్సాహము చేయు. ప్రేరించు.

మ. తను లేలెమ్మని కొమ్మ యెత్తులిడ మోదం
బొప్ప నాథుండు పై, కొని యానందపయో
ధి నీఁదుచును. శశా. 3. 66.

సీ. ఇరువంకఁ జెలు లెత్తులిడుచు నుబ్బింపంగఁ
జిలువప్పులో, గొంత సిగ్గు వదలి. కళా.
7. 76.

ఎత్తువచ్చు అ. క్రి. (√ ఎత్తు) సరితూఁగు; సమమగు, సాటియగు.

వ. వారెల్లఁ దేశోర్ధైర్యపరాక్రమోపాయ
విచార వివేకంబుల నా కెత్తువత్తురే. భార.
ఉద్యో. 2. 265.

గీ. వాజిమేధముల్ వే యొక్కవలనఁ బెట్టి,
యనఘుసత్యంబు దక్కటివలనియందు,నిల్పి
తులఁదూఁపఁగా సత్యనిష్ఠలోని, యర్ధమున
కెత్తువచ్చె నయ్యధ్వరములు. భార. అను
2. 43.

వ. భూపకుమారులతోఁ బసులకాపరు లెత్తు
వత్తురే. భాగ. 10. ఉ. 300.

ఎత్తువ(ప)డు అ. క్రి. (ఎత్తు + పడు) 1. బలహీనమై పడిపోవు.

క. ...కొన్ని యతిసాంద్రదుస్తరబాధంబడి ప్రే
వులు నిండెఁ దునిసి, పడకుండునె యనఁగ
నెత్తువడె నెల్లెడలన్. హరి. పూ. 6. 44.

2. చెడు.

శా. సంపన్నుం డొరుఁ గాన లేఁడు తనువున్
సంసారమున్ నమ్మి హింసింపం జూచు
దరిద్రుఁ డెత్తువడి శుష్కీభూతుఁ డై
చిక్కి హింసింపఁడు ... భాగ. 10. పూ.
394.

3. భగ్నమగు.

మ. ....ధర్ముఁడు శ్రద్ధయుం గలిసినన్ వేగంబె
యబ్బున్ వివేకునకున్ వాంఛితసిద్ధి

యెత్తుపడుఁ గోర్కుల్ మోహభూభర్తకున్. ప్రబోధ. 3. 68.

4. —ఎత్తుటనుపొందు—ఎత్తబడు. (ఇది'కొట్టువడు'వంటిది.)

సీ. తారాచలము వ్రేఁకఁదన మెంత వింశతిబాహునిచే నెత్తువడియె నట్టె. కు. సం. 3. 248.

ఎత్తు(లు)వెట్టు అ. క్రి. (√ ఎత్తు) కపటోపాయము పన్ను.

ఉ. చిత్తజవైరిఫాలశిఖచే జగమెల్లను వేచ్చఁ జూచెనో, యిత్తఱిగంటిపట్టమున కే నిటు లుండకయుండ నెవ్వఁడే, నెత్తులువెట్టెనో మఱియు నేకతమో వివరింపుమయ్య నా, కిత్తఱిఁ గంతయుం గృతరమేశ్వరవందన బ్రహ్మనందనా వాశి. 8 7.

న. క్రి. ప్రోత్సాహపఱుచు, పురికొల్పు.

చ. విలసితమోహదాహపరివేదన బొమ్మని యెత్తువెట్టఁగా, వలపులవింటివాఁడు నెఱవాదితనంబునఁ ద్రోవఁ జూపఁగా, నలమిన భీతి లజ్జ వలదంచరికట్టఁగ నింతి నింతలో, జలజహితుండు గ్రుంకె నలచానవెత ల్గనలేని కైవడిన్. హంస. 1. 114.

చ. మునుకొని మేరమీఱువలపుం దనముంగల త్రోవ చూపఁగా, వెనుక రతీశ్వరుండు పదవే యని యెత్తులువెట్ట నెమ్మదిం, బెనఁగొనులజ్జయుం బొడముభీతియుఁ దన్నరికట్ట నంతలో, నినుఁ డపరాంబుధి మ్మునిఁగె...శుక. 1. 61.

ఎత్తువేయు స. క్రి. (√ ఎత్తు) తూఁచు.

ఉదా: నాను ఎత్తువేయఁగా నాలుగుతులముల తూనిక వచ్చినది.

ఎత్తుపోవు అ. క్రి. (ఎత్తు+పోవు) తగ్గు, తీసిపోవు

క. అవియును నొక టొకటికి నెత్తుపోవక పెనఁగినఁ గని మధుత్రిపురహరుల్, సవరణతో మగుడంగాఁ, దివిచిరి ఖేచరగణంబు దివిరి నుతింపన్. ఉ. హరి. 6. 160.

ఎత్తెల వి. చేఁపలను బట్టుకొనెడి యొకానొక సాధనము.

క. వెరవున నూఁతల నెత్తెలఁ, గరిముం మత్స్యములఁ బట్టి కడుసంతసముం, బొరయుచుఁ ద్రాళ్లం గ్రువ్వఁగ., గర మూహించి మదిఁ బ్రాప్తకాలజ్ఞుండున్. భా. శాం. 3. 193.

గీ. చాఁప యెత్తెల గూడయు .... హంస. 4. 184.

ఎత్తెలగొను—ఎత్తెలతోఁ జేఁపలను బైకి లాగునట్లు అవలీలగా లాగు, అవలీలగా స్వాధీనముచేసికొను, సులభముగా జయించు.

ఉ. ఎత్తెలగొందు దిక్పతుల నిందఱ ముందఱెఱుంగనట్ల ...నిర్వ. 6. 147.

క. ఇత్తఱిఁగు పరిజనములకుఁ, జిత్తక్షోభంబు సేయుఁ జేసిన నాకున్, మెత్తని మెయితో రాజ్యం, బెత్తెలగొన రాదు నమ్ము నెఱుఁగరు వారల్ దశకు. 7. 30.

ఉ ఎత్తెలగొందుఁ గొంపుల నెల్లను మార్గొని రేని గోపులం, దెత్తు ముహూర్తమాత్రమున. ... భార. విరా. 4. 9. (ప్రాఁత ప్రతి.)

ఎద^{1}—ఎడఁద. వి. 1. హృదయము, మనస్సు.

ఉ. ...ఎదన్ భయకంపము లుప్పతిల్లఁగా. హర. 8. 66.

గీ. అనివఁ దద్భక్తికెద మెచ్చి ... ఆము. 2. 92.

2. గుండె.

గీ. ఎఱిఁగ పై నెత్తి రా నెన్ని యెదలు గలవు. కు. సం. 9. 241.

3. వక్షస్థలము, ఱొమ్ము.

శా. శ్రీవక్షోజకురంగనాభ మెదపైఁ జెన్నొంద ...మనుచ. 1. 1.

4. భయము.

సీ. ఎద డింది మద మొంది గద నంది రోదఁ జెంది పొదసంది పెదపంది మెదువు నొక్కఁ, డు. చంద్రా. 2. 88.

గీ. ... ఎద యన భయమును హృదయ మెసఁగు ఆం. భా 8. 51.

ఎదముల్లు — హృదయశల్యము.

ద్వి. ఇంద్రాదిదివిజుల యెదమల్లు రామ,చంద్రుండ పెటికిటి జగ మెల్ల నెఱుఁగ. రం. రా. ఉ. 157. పొ. 8. పం.

జ. ఎదవడు.

ఎద²-వెద. వి. పశుఋతువు.

వ. ఎదపదనునఁ బోదలుపెట్టలకుం జుట్టంబులై ...చిఱుగున్నలకు వెన్నాడుతోఁడేళ్ల సివంగులం దిరిగి తిరిగి మొత్తి పోనొత్తి చరియించు నేకచరంబుల. మనుచ. 4. 87.

ఎదపోవు-(పశువు) ఋతుసమయమునకువచ్చు. ఉదా: ఆవు ఎదపోయినది.

ఎదావు-ఎదపోయినఆవు, పొర్లుటకుసిద్ధముగానున్నఆవు (బ్రౌ. శ. ర.)

ఎదవ(ప)డు అ. క్రి. (ఎద¹+పడు) భయపడు అధైర్యపడు.

క. అవ్వేళ దివ్యబాణము లెవ్వియుఁ బనిసేయకున్న నెదవడి మదిలోఁ, గవ్వడి దూలఁగఁ గని యొం,నవ్వుచుఁ జిత్రాంగదాతనయుఁ డిట్లనియెన్. జై. భా. 7. 42.

క. ఎదపడి పెదవులు దడుపుచు, నదవద నెదతాల్మి వదల నంగము గదలన్, దుద మొదలు లేని దీనత, గదురఁగ జనకసుత యతనిఁ గనుఁగొని యనియెన్. ఉ. రా. 6. 257. వేం. పంచ. 4. 763.

ఎది — ఏది.

ఎదిరి వి. (√ ఎదురు) అన్యుఁడు, ఇతరుఁడు.

క. ఎదిరికి హితమును బ్రియమును, మది కింపునుగాఁగఁ బలుకుమాటలు పెక్కై, యొదవినమలెస్స యటుగా,కిది యది యన కూరకునికి యెంతయు నొప్పున్. భార. ఉద్యో. 2. 59.

గీ. కావఁ దనయట్ల యెదిరిని గాన్పు కాన్పు, జీవులకుఁ దారతమ్యంబు సెప్పఁదగదు, సర్వభూతములందును సమత మేలు, కరుణ చేపట్టవలయుఁ గాఁగాదు హింస. కాశీ. 6. 78.

వి. ప్రతిపక్షుఁడు, విరోధి.

క. మ మ్మెఱుఁగు దెదిరి నెఱుఁగుదు, నెమ్మి యెఱుఁగు దర్థసిద్ధి నెటి యెఱుఁగుదు వాక్యమ్ముల పద్ధతి నెఱుఁగుదు, పొ మ్మొవ్వఁడ నేను నీకు బుద్ధులు సెప్పన్. భార. ఉద్యో. 3. 34.

క. ...ఎదిరికిఁ, దమగు ట్టిచ్చుట శుభప్రదము గాదు.... ప్రబోధ. 4. 68.

ఎదిరించు-ఎదురుచు, ఎద్రుచు. అ. క్రి. స. క్రి. (√ ఎదురు) ప్రతిఘటించు, మార్కొను.

క. ....భగదత్త మహాశుండాలమునకుఁ దానెదిరించెన్. రాఘవ. 4. 188.

క. ఎవ్వరు చూచినఁ జూపులఁ, జివ్వకుఁ బదనడఁగి వశముసిగ్గున నొఱలపై, అవ్వకు మొదలగుపాపపు, జవ్వన మెదిరించె జిగి యొసఁగ నామేనన్. మనుచ. 6. 42. (ఇట 'ప్రతికూలముగా సంభవించు, దాపరించు' అని భావము.)

చ. ఇరువురు నీలనీరదనిభేక్షణ లించినవేడ్కతోఁ బరస్పర మెదిరించి కాంచనపుఁబంతులఁ దచ్చనవాటు లాడఁగాన్. నైష. 8. 95.

గీ. కొంచ కెవ్వాఁడు నిన్నెదిరించువాఁడు. ఉ. రా. 1. 325.

ఎదుగు అ. క్రి. హెచ్చగు, పెరుఁగు.

గీ. భీకరము లగు విధములు పెక్కు సేయు, గర్వమెదుగంగ నాదశకంధరుండు. నిర్వ. 4. 22. భాగ. 10. పూ. 75.

గీ. వేళలాకాంక్షయై మించి పెండ్లి కెదుగ. శుక. 2. 152.

('అది ఎదుగుఁబొదుఁగు లేక యున్నది' అని వ్యవహారమున విశేష్యముగాఁ గూడ నుపయోగింపఁబడుచున్నది.)

ఎదురాడు అ. క్రి. (ఎదురు+ఆడు) వ్యతిరేకముగాఁ జెప్పు.

ఉ. దేవసమూహమున్ ధరణిదేవుని సుశ్రుతు నాశ్రయింపు త,ద్భావము పల్లవింప వని పార్థివుఁ డాడినఁ గన్య యంత లజ్జావనతాస్యయౌచు నెదురాడఁగ లేక వరించె విప్రునిన్. ద్వా. 6. 139. శుక. 2. 209.

ఎదురు అ. క్రి. (క. ఎదురు. త. ఎదిర్.) 1. ఎదురుపడు, అభిముఖమగు.

సీ. చరణంపుసరిపణిమొరపంబు విన్న దంతుల కట్ల యెదురునింతులకుఁ దొలఁగి. ఆము. 6. 94. వసు 2. 110.

2. మార్కొను. ప్రతిఘటించు.

క. ...మీరలందఱు. నేవలఁజూచిన శిఖండి కెదురుం డెపుడున్. భార. భీష్మ. 1. 51.

చ. ...విస్తరముగ నీదువంశమును దల్లిని దండ్రిని జెప్పు చెప్పినన్, దొరయగుదేని నీ కెదిరి దోర్బలశక్తినితండు చూపెడున్. భార. ఆది. 6. 44. భీష్మ. 1. 48.

స. క్రి. ఎదిరించు. మార్కొను.

ఉ. చివ్వకు వచ్చి నిన్నెదురఁ జెల్లెనె దైత్యకులాధినాథ ము,న్నెవ్వరికైన ...రామా. 7. 56.

చ. తలఁపఁగ వాక్యవైఖరిఁ గథమ్మున శక్తుఁడు గాఁడు శేషకుం,డలిపతియైన మిమ్మెదిరి...వరాహ. 7. 86. విక్ర. 4. 112.

వి. పొ. 1. పురోభాగము, ముందు; సమక్షము.

ఆ. ...ఇందఱ,యెదుర నీవు గోరి తవ్విధంబు. భార. శాం. 4 160.

గీ. ఎంత చేసిన నాసింహ మెదుట కదుగు, వెట్టదయ్యెను...కళా. 3. 79.

గీ. ... దైవికమునెదుట, యుక్తులు ఫలింప వనుచు బిట్టూర్పు నవ్వు. ఆము. 6. 147. (దైవిక విషయమున అని భావము.)

2. వలపుకాఁడు వలపుకత్తెకిచ్చుటకు మాఱుగా వలపుకత్తెయే వలపుకాని కిచ్చు ధనము.

గీ. ఇటుల నజ్జారశేఖరుఁ డేలఁబట్టి, యింటిలోనున్న వస్తువు లెదురువెట్టి. హంస. 2. 112.

గీ. ఇవ్విధంబునఁ జలి దీఱ యింటిపనులు, నూఱునటువెట్టి వల్లభునోరు గొట్టి,యెల్ల సొమ్ములు జారుల కెదురువెట్ట సాగె .... శుక. 3. 358.

విశే. 1. ముందఱనున్నది.

సీ ఇరుగింటిదయ్యంబు పొరుగింటికిని గూబ యొమరింటివారల కెదురుచుక్క. శుక. 3. 20.

(వ్యవ)హారియింటికి ఎదురుగా నున్నదే మా యిల్లు.

2. అన్యుఁడు, ఇతరుఁడు.

గీ. మాలకరి పుష్పములు గోయుమాడ్కిఁ దేటి, పువ్వుఁ దేనియఁ గొనియెడుపోల్కి నెదురు, గందకుండఁగఁ గొనునది కార్యఫలము. భార. ఉద్యో. 2 57.

క. ఎదురెనఁ డారనఁగ నేమి యెఱుఁగుదు రింకన్. కు. సం. 9. 338.

3. అభిముఖుఁడు.

గీ. అమ్మహామోహుఁ డెదురుగా నరుగుదేర నైష. 7. 59

సీ. ఎదురైనచోఁ దనమదకరీంద్రము నిల్పి కేలూఁత యొసఁగి యెక్కించుకొనియె. (పెద్దన చాటువు.)

సీ. తీర్థసంవాసు లేతెంచినా రని విన్న నెదురుగా నేఁగు దవ్వెంతయైన మనుచ. 1. 57.

4. ఎదుర్కొనఁ సమర్థమైనది, ప్రతిఘటింపఁ జాలినది; సాటి, సమానము.

క. అకృతాస్త్రుఁడ బాలుఁడఁ గా,ర్ముకవిద్యాప్రౌఢిమై నిరూఢు లయినయా,శకునిజయద్రథదుర్ముఖ,వికర్ణకర్ణాది యోధవీరుల కెదురే భార. విరా. 4. 53.

క. దారుణదంభోళిహతికిఁ దరు వొక యెదురా. సుద. 3. 117

గీ. ముందు వెలనాడు దివ్యమా నందులోన, నుదురుపాటికులంబున కెదురు గాన,ను ... పాంథ. 1. 15.

సీ. చింతింప సోమకాశికభద్ర భద్రకాశిక సోము లెదురని చెప్పవచ్చు. ప్రబంధ. 32.

5. మాఱు, బదులు.

క. ఈమాటకు నెదురుత్తర,మే మైనను నియ్యవలయు నే నని తలఁపం, గా మహిషదూతఁ జూచి జ,యామానిని రోషకంపితాధరయగుచున్. వరాహ. 11. 90.

క్రి. విశే. 1. ఎదురుగా, అభిముఖముగా.

క. జననాథున కెదురు వచ్చి సరసాశ్లేషం, బొనరించి యతని గద్దియ,నునిచికొనెన్ ... విక్ర. 2. 85.

సీ. ఇట్లు దూరంబున నీక్షించి యెదు రేఁగి సాష్టాంగ మెఱఁగి నిజాశ్రమంబునకుఁ దెచ్చి .. వరాహ. 5. 50.

చ. కలిగినవాఁడుగా మరునికన్నను వన్నియ గల్గువాఁడుగాఁ, గులమున మేటిగా సవతి గోరముగాన మటచు నెంచి వేడ్కల నెదు రేఁగుదురు. శుక. 2. 112. (ఎదు రేఁగుదురు-ప్రత్యాశతో నెల్లుదురు.)

గీ. ఇత్తెఱంగున నూరార్చి యుంతిఁ దఱిమి, యల్లనల్లనఁ దోకొని యాశ్రమమున, కరుగుదేరంగ నమ్మునీశ్వరుని కర్థి, నెదురువోయి తపస్విను తెఱఁగుటయును. నిర్వ. 9. 47.

2. సమానముగా.

వ. సుయోధనుఁడు...భీష్ముకడకుం జని శోకగద్గదకంఠుం డగుచు నతనితో నిట్లనియె...

వ. అనిన విని నదీసూనుండు దాను నెదురు శోకించి యతని కిట్లనియె. భార. భీష్మ. 8. 76, 78.

ఎదురీఁదు-ప్రవాహమున కెదురుగా నీఁదు.

క. ఏటికి నెదురీఁదుమాడ్కి నింటికిఁ బోయెన్. దశకు. 8. 120. సు శ. 78.

ఎదురుండు-ఎదురుగానుండు కాశీ. 2. 147.

ఎదురుకెదురు-ఇది ఎదుటివాఁడు చేయవలయు పనిని తానే చేయునపు డుపయోగింపఁబడును.

గీ. కూడు పెట్టక యేన్నాళ్లు కుతిలపఱచి, గాసినేయుట యిది తప్పుగాదె తనకు, నెదుర కెదు రేల కోపించె నిందుధరుఁడు, అకట గ్రుడ్డెద్దు బాదరాయణునిమీఁద. భీమ. 4. 12.

ఎదురుమేనఱికము-మేనమామకూఁతును పెండ్లియాడుటకు మాఱు మేనత్తకూఁతును పెండ్లియాడుట.

ఎదురుమ్రోయు-ప్రతిధ్వనించు.

సీ. ఘురఘురధ్వనులు నిర్భరముగఁ బర్విన వెలసి బ్రహ్మాండంబు నెదురుమ్రోయు. హరి. పూ. 4. 16.

ఎదురువడ్డి-అప్పుపుచ్చుకొన్నవాఁడు అప్పుడప్పుడు చెల్లించినసొమ్ముమీఁద కట్టెడువడ్డి.

ఎదురుసన్నాహము-ఎదురుకోలు 2. (చూ.)

ఎదురెత్తు-ప్రతిఘటనము చేయు, ఎదిరించు.

చ. ...మా వేంద్రున కెదురెత్తరా దతఁడు రోషమునన్ బయి నెత్తి వచ్చినన్. దశకు. 2. 29.

ఎదురెదురగు - ఎదుటఁబడు, అన్యోన్యాభిముఖులగు.

చ. ఎదురెదురై పెనంగుటకు నేమియు నోర్వక మాయ పన్ని యీ త్రిదశవిరోధి చేసిన యుదీర్ణవికారము నవశ్యభావియై. కదిరె... హరి. ఉ. 7. 236.

(వ్యవ) వాఁడు నన్ను కొట్టి ఎదు రేడ్చుచున్నాఁడు-నే నేడ్చుటకుమాఱు వాఁడే ఏడ్చుచున్నాడు

జ: ఎదరి, ఎదిరించు, ఎదురాడు, ఎదురుకట్టు, ఎదురుకుత్తుక, ఎదురుకొను, ఎదురుకొలుపు, ఎదురుకోలు, ఎదురుగడ, ఎదురుచు ఎదురుచుక్క, ఎదురుచూచు, ఎదురుతాఁకగు, ఎదురుపడు, ఎదురుపాటు, ఎదురురొమ్ము, ఎదురుసెలఁగు, ఎదురెక్కు, ఎదురొడ్డు, ఎదురొత్తు, ఎదురొమ్ము, ఎద్రుచు.

ఎదురుక(ర్క)ట్టు వి. (ఎదురు + కట్టు - తఱుచుగా బహువచనాంతముగా నేకన్పట్టుచున్నది.)-దేశకాలముల-ఎదురు, ముందఱ.

క. ...కౌండిన్యుఁ.

క అల్లంత నెదురుకట్టుల, నుల్ల మలరఁ గాంచి భక్తియుక్తులగుచు నుత్ఫుల్లముఖాంబుజములు శోభిల్ల నమస్కృతులొనర్చి పేర్చిన వేడ్కన్. భోజరా. 5. 215, 216.

ఉ. ఎట్టు మతింతు నల్పమతి నిల్వాలమర్దన యేను గాశికా, పట్టనశంభుమూర్తులకృపాగుణ మొక్కలతాంగి తెపెదు, ర్కట్టున ముంగిటం గసవు గాండ్రయుఁ బుచ్చుచుఁ జేరిచీఁపురుం, గట్టయుఁ దాముఁ దొచ్చెఁ గఱకంఠుని నోంకృతినాదదేవునిన్. కాశీ. 6. 262. (చి. ని. పా—తెపెదుర్కట్టువ-ప్రాతఃకాలపూర్వమువ.)

గీ. గొల్లపడుచులు చని గుంపుగూడి చూడ, తోలుదామెనత్రాడును లీలతోడ, నీడ్చి

కొనివచ్చి తమయింటియెదురుకట్లఁ, దవరు
ధవళార్జునంబులఁ దగులఁ బెట్టి. వి. పు
7. 187.

చ. మలఁచినఁ జాలుఁ గాక మకమానిసిరూపు
లు ఆలకైనఁ జెక్కులు పులకింపఁజేసి
యదిగో వలపింతు మనన్ వినం గనం గల
మగరూపు మాయెదురుకట్లకు వచ్చిన నెంత
గాదు ప్రేమల వలరాచమోమెఱుక మాని
సిఁ జేసిటఁ దెత్తు మమ్మునిన్. రామా.
2. 88.

ఎదురుకుత్తుక వి. (√ ఎదుగు) అంకిళ్లుపట్టుకొను వ్యాధివిశేషము. (శ. ర.)

ఎదురుకొ(ర్కొ)ను స. క్రి. (√ ఎదురు) 1. ప్రత్యుద్గమించు

గీ. కమలసంభవసములైన కవులతోడ, మహి
మమై వచ్చి సత్యధర్మక్షితీంద్రుఁ, డింపు
రెట్టింప నల్లుని నెదురుకొనియె. విక్ర.
7. 74.

2. మార్కొను.

చ. ...శాత్రవు నెదుర్కొనఁ జేసి... ఉ. రా.
2. 78.

అ. క్రి. అభిముఖమగు; తారసిల్లు.

వ. ... మదాధికపదాతిపదాఘాతధూతధరా
తల పరాగపటలంబుతోఁ గలిసి మలసి ప్రతి
కూలమారుతంబు లెదురుకొన సరకుగొనక
పశ్చిమోన్ముఖుండై పంక్తిముఖుండు తత్త
టినీతటంబునకు జని చని .... ఉ. రా.
8. 228.

గీ. ఉదరభాగప్రపూరణోద్యోగ విముఖ, వమ
ధువిరహోన్నమత్కురవ్యక్తవిటప, కించి
దాతపవ్యాప్తవనీసంచరిష్ణు, మదగజేంద్రం
బు వేసవి యెదురుకొనియె. విప్ర. 2. 49.
(ఆసన్నమైనదని భావము.)

ఎదురుకొలుపు స. క్రి. (√ ఎదురుకొను) ఎదురుకొనఁజేయు.
(ఎదురుగా నుండునట్లుచేయు, గోచరింపఁజేయు.)

గీ. నహుషఋషివిద్విషచ్ఛైలమహీధర ప్ర, శివ
వశరాజదుర్మదాటోపహరణ, పటుతరఘ
టీతమాంభవప్రాక్చరిత్ర, మెదురుకొలిపెదు
మదికినిం దిగురుఁబోఁడి. చం. రా. 5. 13.
(ఎదురుకొలిపెదున్ – స్ఫురింపఁజేయును, స్మృతికిఁదెచ్చుము.)

ఎదురుకో(ర్కో)లు వి. (√ ఎదురుకొను) 1. ఎదురుగాఁ బోవుట, ప్రత్యుద్గమనము

సీ. తనచక్రమునకు నాతనిదివ్య తేజంబు గురు
భావమున నెదుర్కోలు సేయ. కళా.
2. 182.

క. పురలక్ష్మి సరసతరనిజ, సరసీతామరసరస
లసన్మృదులీలా, సురభిపరిభోగపవనాఁ, కు
రమిషమున హరికి నెదురుకోలు వహిం
చెన్. అని. 5. 59.

2. ఆఁడుపెండ్లివారు మగపెండ్లివారి నెదుర్కొనుట, ఎదురుసన్నాహము.

సీ. ప్రేమ నెదుర్కోలు పెండ్లివారల కిచ్చి తెవు
లైనవారి కద్దెంకు నొసఁగి హంస.
5. 40.

ఎదురుగడ వి. (√ ఎదుగు) మాఱువ్రాసిన ఒడంబడికలోనగునది.

ఉదా : ఎదురుగడయొడంబడిక, ఎదురుగడలెక్క, మొ. (శ. ర.)

ఎదురుచే(ర్చు) అ. క్రి. స. క్రి. (√ ఎదురు) ప్రతిఘటించు, మార్కొను.

క. పొదలెడువప్పుడు శౌర్యోన్మదుఁడగు న
య్యనిలతనయుమార్గణములు బెట్టిదము
గఁ గవియుడు నోటఱి, యెదురుపతేరైరి
కురుకులేంద్రుఁడు వారున్. భార. కర్ణ.
2. 164.

ఆ. అనఘ నీకెదిర్చి యని సేయువాఁడనై,
మున్ననుజ్ఞఁ గొనఁగ నిన్నుఁ గాన, నెమ్మి
వచ్చినాఁడ...భార. భీష్మ. 1. 156

చ. నెలకొని కృష్ణరాయధరణీవిభుఁ డుత్కల
భూమిపాలుతోఁ, గలన నెదిర్చి ... పారి.
పీఠి. 22.

చ. అనిలజవంబునం బఱచునమ్మదనాగ మెది
ర్చి క్రమ్మఱిం,చివపరిశాఁడవోలె ... భార.
ఆది. 4. 206.

చ. ...ఆగ్రహమున నేను దుంతిగణరాజు నెదిర్చితి మమ్మునీంద్రునిన్. కాశీ. 7. 30.

ఎదురుచు(ర్చు)క్క-చుక్కయెదురు. విశే. (√ ఎదురు) ప్రతికూలము, హానికరము. (చుక్క-శుక్రునకు – ఎదురుగా ప్రయాణముచేయుట కార్యభంజకమును అనిష్టకరమును అని జ్యోతిశ్శాస్త్ర సంప్రదాయము.)

సీ. వెలయ భాగవతోత్తములకుఁ జేరువపంట మదమత్సరాదుల కెదురుచుక్క. పరమ. 1. 21.

గీ. పదులకు మిత్తి తేళ్లకు నెదురుచుక్క. శుక. 2. 283.

ద్వి. కామరోషములు దగ్గఱ నోడు నతని, వ్యామోహమదముల కతఁ డెదుర్చుక్క, మత్సరం బాతని మాటన్న వెఱచుఁ, గుత్సితవృత్తులకును పెన్నుగుదియ. ప్రభు 3. 102 పా. 17. పం.

ఎదురు(రులు, ళ్లు)చూచు అ. క్రి. (√ ఎదురు) ప్రతీక్షించు, వేచియుండు.

గీ. ఇందుబింబాస్యనారాక కెదురుచూచు, నయనములు వేయు విరియించి నాకభర్త. నైష. 4. 64. భార. శాం. 6. 594.

చ. ...ఎన్నఁడొకో పదునాలుగేఁడులుం, దుదిగను నెల్లనేమములతోఁ గొడుకెప్డొకోవచ్చునంచు నీ, కెదురులుసూచుచున్. భా. రా. యు. 5. 86.

క. ...మా, రాకకు నెదుళ్లుసూచుచుఁ, బ్రాకటగతి నుండువారు పౌరులు ప్రీతిన్. భా. రా. యు. 2455.

క. అమరు లమృతపానంబున, సమరనవారయ్యు నేనిశాటునిపంచత్వమునకు నెదుళ్లు సూతురు, తము నమ్మక యట్టియఘుండు దురోద్ధతుఁడై. భాగ. 10. పూ. 464.

ఎదురుకాఁగు అ. క్రి. (√ ఎదురు) ఎదురుపడు, తారసిల్లు.

క. ద్వైవిధముగ రెండు నెదురుకాఁకై నిలువన్. జై. భా. 7. 144.

గీ. నీకుఁ బరదానతుఁడనైతి నేత్రజితచకోర వన్నిచ్చలో నేల కోరనైతి, వందు రాత్మప్రపంచకులైన వారు, లెదురు కాఁకైన నవ్వాడవదినెఁ గూర్చి. వేం. పంచ. 3. 252.

2. సమానమగు, పాటియగు.

ద్వి. ...అచ్చటిమేడలందుఁ జరించు, నేణలోచనలముఖేందుబింబంబు, లేణాంకబింబంబు నెదురుకాఁకైనఁ, దమపతి యితఁ డంచుఁ దలఁపంగలేక, భ్రమసి తారాళి యేర్పఱుపరాకుండు. ద్వి. పరమ. 5. 348. పా. 4. పం.

ఎదురుప(ర్వ)డు అ. క్రి. (√ ఎదుగు) 1. ఎదురుగావచ్చు.

క. ...తారశేఖరుఁ, డావెలఁదికి నెదురుపడియె నంతన్ వేడ్కన్. హంస. 2. 117.

సీ ... దక్షిణాంబుదపూర్ణకుంభంబు లెదురుపడియె. పి. శకుం. 1. 132.

2. ఎదిరించు, ప్రతిఘటించు.

క. కురుపతికిఁ జిత్రసేనుఁడుఁ, బురుమిత్త్రుఁడు వేల్పుసేనపుత్రుఁడుఁ బ్రాపై, యురవడిఁ దఱిమినవారికి, నానందనుఁ డెదురుపడె గుణధ్వని సెలఁగన్. భార. భీష్మ. 2. 318.

చ. దివిజులకోర్కెఁ దీర్ప వసుదేవునియింట జనించి కంసదానవుఁడు వధించు నన్నయమునం జని నందునియింట నుండుటకున్, యవన జరాసుతాదులకు నాజి నెదుర్పడలేక సజ్జన, స్తవమధురాపురిన్ విడిచి దాఁగుటకున్ మదిఁ జింత నొందుదున్. భాగ 3. 92.

వ. ...వినుకెంపునునుఁగెంపుసొంపులతో నెదురుపడఁగల విడికెంపుల పడగలఁ జెలువగు చిలువరాచకొడుకులచేత...ఉ. రా. 8. 94. (ఇట ఔపమ్యవాచకము)

ఎదురుపో(ర్పో)టు వి (√ ఎదురుపడు) ఎదురుపడుట. (శ. ర.)

ఎదురురొ(ఱొ)మ్ము-ఎదురొమ్ము. వి. (√ ఎదురు) రొమ్మునడిమిభాగము. (శ. ర.)

ఎదురుసెలఁగు అ. క్రి. (√ ఎదురు) ప్రతిధ్వనిచేయు, మాఱుమ్రోయు.

సీ. కులపర్వతావళి కులిశభయంబున బెదరి

వాపోవునట్లెదురుసెలఁగె, భార. ఉద్యో. 4. 116.

ఎదురెక్కు-(ఎదురుఎక్కు) అ. క్రి. (√ ఎదురు)

1. ఎదురుగాఁబోవు, అభిముఖముగాఁజను.

ఆ. జడిసి జడిసి జహ్నుసంభవాంభోవేణి, కెదురెక్కు మీలకొదమ లనఁగ. మనుచ. 5. 68.

మ. హరి పూరింపఁ దదాస్యమారుతసుగంధాకృష్టమై నాభిపం, కరుహక్రోడమిళిందబృంద మెదురెక్కఁగ...ఆము. 1. 5. నీలా. 3. 13.

2. మీఁదికివచ్చు.

గీ. వజ్ర మెదురెక్క కుండఁగ వరము వడసె, వచ్చు యమదండ మనకుండ వరము వడసె, వరుణపాశాదు లుడివోవ వరము వడసె. కకు 4. 145.

ఎదురొడ్డు అ. క్రి. (√ ఎదురు) - ఎదురుగాఒడ్డు- ఎదురుగా వ్యూహము పన్ను; ప్రతిఘటించు.

గీ. విడిసెఁ బతిసేన కెదురొడ్డి విమతసేన. కవిక. 2. 147.

(రజనీచరుఁడు) క. దొడ్డచలంబున నీ కెదు, రొడ్డి విజృంభించె నవలియొడ్డున నధిపా. ఉ రా. 3. 237. కళా. 3. 266.

స. క్రి. 1. ప్రతిప్రయోగము చేయు, ఎదురు వేయు

గీ. అతఁ డెదురొడ్డినట్టి శూలాయుధమును, హాయురము గాఁడి యారాతుశిరము పైకి, వెడలె...కళా. 8. 97.

2 (జూదమున) పందెమునకు మాఱుగా పందెముపెట్టు (చూ. ఒడ్డు¹. స. క్రి. 1. అర్థము)

ఎదురొత్తు స. క్రి. (√ ఎదురు) మాఱొత్తు.

చ. ....ఉరఃస్థలంబుఁ జన్నుల నెదురొత్తి మక్కువ ననుం బిగికౌఁగిటఁ జేర్ప వేటికే. పారి 1. 117.

వి. బ మాఱొత్తులు, ప్రతిఘట్టనములు.

సీ. సామి పైకొని రతి సల్పినయపు డీవు నించుక యెదురొత్తులియ్యవమ్మ. రాధికా. 1. 64.

సీ. చాన యింతకు మున్నె శౌరి పైకొన వెడతియక యెదురొత్తులీయకున్నె. రాధికా. 1. 78.

ఎదురొ(ఱొ)మ్ము-ఎదురురొమ్ము. వి. (√ ఎదురు)

చ. ....నీదు పెద్దత,మ్ముని యెదురొమ్ము నెత్తురు సముద్ధతిఁ గ్రోల... రాఘవ. 4. 111.

ఎదురొమ్ముమీఁదికుంపటి-మిగులబాధాకరమైనది.

ఎద్దడి వి. 1. పేదఱికము, దారిద్ర్యము.

గీ. ...పేదఱికంబు నిప్పచ్చరమ్ము, నెవ్వ యెద్దడి లేమి నా నివ్వటిల్లు, రిక్తతకు నామధేయము ల్భక్తవరద. ఆం. భా. 2. 210.

సీ. తొలుకడరాజాపసలు గెబ్బునర్తిచేఁ దెద్దడి గుబురుకాటిగ్గప్రొద్దు. అచ్చ. రా. బాల. 8.

2. అభావము, లేకపోవుట.

ఉదా: ఆగ్రామములో నీటియెద్దడిచేఁ బ్రజలు బాధపడుచున్నారు.

విశే. 1. దరిద్రము. (శ. ర.)

2. శూన్యము, లేనిది.

క. పసులకు మే పెద్దడియై .... హరి. పూ. 7. 69.

(వ్యవ) ఆయూరిలో నీటికి ఎద్దడిగా నున్నది.

(ఎద్దడిగానున్నది-కష్టముగానున్నది.)

(వ్యవ) ఎద్దడినీళ్లు తెచ్చుకొనుట కష్టము.

(ఎద్దడినీళ్లు-చాలియుఁజాలని నీళ్లు.)

ఎద్దడినేల వి. నిర్జలభూమి, మరుభూమి.

గీ. పరఁగు నెద్దడినే లవ మరుధరిత్రి. ఆం. భా. 1. 5.

ఎద్దము వి. పట్టెతీరిన అంచు.

ఉదా: ఎద్దపుచీర. (శ. ర.)

ఎద్ది-ఏది భార. శాం. 6. 547.

ఎద్దు వి. (బ ఎద్దులు, ఎడ్డులు, ఎడ్లు-క ఎత్తు. త. ఎరుదు.) 1. వృషభము.

ఉ. ...ఎద్దీ వెనటన్నఁ గొట్టమున నేర్పడఁ గట్టుమటన్నచందమే, కానఁగవయ్యె .... సారంగ. 2. 276.

క. వడిగలయెద్దులఁ గట్టుక, మడి దున్నక బ్రదుకవచ్చు మహిలో సుమతీ. సు. శ. 8.

గీ. వలయుమున్నెల్లఁ దెమ్ము కంటలపుటెడ్ల, నాయితము సేయు ... హరి. పూ. 6. 21.

2. (బ) పశుస్త్రీ, ఆఁడుపశువు. (ఈయర్థము పూర్వశాసనములలోనే యున్నది)

వ. శక. 1014 ... (నేతికై) నెరియమువసమునం బెట్టినఎడ్లు 50. ... ... ద. శా. 4. 1009.

(చూ. ఇనుపయెడ్లు. ఈన్పయెడ్లు.)

జీ: ఎద్దుతత్తడిజోదు, ఎద్దునాలిక, ఎద్దుపట్టు, ఎద్దుముట్టె, ఎద్దుమొద్దు, ఎద్దురాసి.

ఎద్దుతత్తడిజోదు వి. (√ ఎద్దు) వృషభవాహనుఁడు, శివుడు. అచ్చ. రా. అర. 59

ఎద్దునాలి(లు)క వి. (√ ఎద్దు) గోజిహ్వా. బెండ (వృ. వి)

సీ. ఎద్దునాలిక యయి యింపొందు గోజిహ్వ .... ఆం. భా. 2 61.

ఎద్దుపట్టు స. క్రి. (√ ఎద్దు) ముష్కహీనము చేయు, (ఎద్దును) బీజములు లేనిదానినిగాఁ జేయు.

వ. వానిం బట్టి కట్టింపు మొండె నెద్దుపట్టింపుము గాకున్న నరణ్యంబు నొంద వెలువరింపుము ... హరి. పూ. 6. 127.

ఎద్దుముట్టె వి. (√ ఎద్దు) ఒక జాతిదుంప. (శ. ర.)

ఎద్దుమొద్దు విశే. (√ ఎద్దు) మూఢుఁడు, అరసికుఁడు.

చ. ... మోహనాంగిఁ దా, నిటువలె నెద్దుమొద్దునకు నేమిటికిం దగులంబుచేసె నక్కటకట నిర్దయాపరుఁడు గాక సరోజభవుండు సభ్యుఁడే. సురాభాం. 60.

ఎద్దురాసి వి. (√ ఎద్దు) వృషభరాశి.

ఎద్దువేఁట వి. (√ ఎద్దు) ఒకవిధమగువేఁట. (ఇందు ఎద్దును మాటుగాచేసికొని మృగములను వేఁటాడుదురు)

గీ. హెచ్చరికమించి తెరవేఁట యెద్దువేఁట, గంటవేఁటయు మొదలుగాఁ గలుగువేఁట, లెన్నిగల వన్నియు ఘటించి యన్నరేంద్రుఁ, డుగ్ర మృగభంజన క్రియోద్యుక్తుఁ డయ్యె. రామా. 2. 29. (ప్రా. ముద్రి. పా. పసువేఁట అని చి. ని. శ. ర. పా.)

ఎద్రుచే- ఎదురుచే - (√ ఎదురు—ఇందలి ఎకారము లఘువు.) అ. క్రి.

(ప్రతికూలమగు)

చ. ఎద్రిచినకాలపాకమున నీగతి నీమదిఁ గ్రోధవల్లికల్, బద్రిచినవారు మన్నిశితబాణపరంపరలై మిడుఁగుఱుల్, విద్రుపఁగఁ దత్ఫలంబులచవిం బరితార్థులుగా శరీరపుం, జిద్రుపలుచేరుఁ దత్సుతులచేతులఁ గాకకులంబువాతులన్. ఉ. హరి. 4. 109. (చి. ని. వీరేశ. పా.)

ఎన విశే. (క. ఎణె. త. ఇణై.) పాటి, సమానము.

క. అతిరథుఁడు బాహ్లికుఁడు విను, మతులిత బలుఁ డితనియట్ల యాత్మజుఁడును విశ్రుతశక్తి సోమదత్తుం, డితనికి నీతనికి సమంమెన పెండిలికిన్. భారం. ఉద్యో. 4. 230.

క. ధనదుసభ యింద్రసభతో, నెన యగుచు మహావిభూతి నెంతయు నొప్పున్. భార. సభా. 1. 73.

వి. 1. సామ్యము.

చ. ...మించున దెరవలిం గలహంసలు రా ససైన్యమై, తగుమరుమించుఁబోణి కెన దాలుతు రచ్చటిశాలిపాలికల్. చం. రా. 3 69.

సీ. చిఱునవ్వు దవ్వైనచెంగావిజిగిమోవి నన లేనిచిగురాకు నెనకుఁ దీయ. చం. రా. 6. 40.

2. జత జోడు (చూ. ఎనవాయు.)

జ. ఎనవచ్చు, ఎనవాయు, ఎవవోవు, ఎనసేయు.

ఎనపు - ఎనయించే.

(పొందించు)

రగడ. పొదలుపొదలును దఱిసి నెలఁతలుఁ బొగడఁ బొగడలమీఁద మాటికి మదిరమది రహిమించ నుమిసిన మధురమధురస మెనపుఁబోటికి. చంద్రికా. 4 63.

ఎనమండ్రు(డ్రురు) స. బ. (√ ఎనిమిది—త. ఎణ్మర్) ఎనిమిదిమంది. (ఎనిమిదికి మహన్మహాత్యర్థకరూపము.)

క. ...వసువుల, నెనమండ్రం గాంచి గంగ యొంతయుఁ బ్రీతిన్. భార. ఆది. 4. 125.

క. వారలఁ బోదువ నడరు బలు, తేరులమొత్తముల మిగిలి దీప్తపటురథో,దారు లగుచు నెనమండ్రురు,వీరులు దఱిమిరి నితాంత వేగోజ్జ్వలులై. భార. ద్రో. 3. 216.

ఎనమందుము వి. (ఎనిమిది + తూము.) ఎనిమిది తూములపరిమాణము. ద. శా. 4. 781.

సీ. ....అష్టాఢకీసంజ్ఞ యలరుచుండు, నెవమందుమనఁగను....ఆం. భా. 2. 271.

ఎనమనూఱు(న్నూఱు) న. వి. (ఎనిమిది + నూఱు.) ఎనిమిదివందలు.

గీ. .. శివమంత్రపఠన మెనమనూఱుమాఱులు కావించి మీఱి యతఁడు, బ్రహ్మహత్యాదికంబులు వాయు.... శివధ. 7. 65.

ఆ. తొలుత నెనమనూటతొమ్మిది పైఁడిట్టి, కల సుపర్ణరూపు గా నమర్చి. జై. భా. 8. 176.

వ. ...అర్జునుండు భీష్ముని వధియించుటయు ననువృత్తాంతంబుల నొప్పి యైదువేలు నెనమన్నూటయెనుబదినాలుగు శ్లోకంబులు గలిగి.... భార. ఆది. 1. 44.

ఎనయించు స. క్రి. (√ ఎనయు) ఎనయఁజేయు.

1. కలుపు, అతుకు.

క. అనలమునఁ గాఁచి లోహము, నెనయించిన కరణి.... వేం. పంచ. 2. 63.

2. చేయు, కావించు.

సీ గిఱిగింత లొకకొన్ని కలయంగ నెనయించి మోవినొక్కు మటంచు మొనసి నిలుచు ....

గీ. ... వెతల నేఁకారుమది నిట్లు విటులఁ జూచి, చిత్తజోన్మత్తయై గొల్లచిన్నెలాఁడి. హంస. 2. 104.

3. కలిగించు.

సీ ఏను నీ వనుమాట లెనయించె నెవ్వాఁడు కోమలపదవీలఁ గూర్చె నెవ్వఁడు. వసు. 1 9. (అనిపించు అనిభావము.)

ఎనయిక వి. (√ ఎనయు) ఎనయుట.

1. పొందిక.

క. అనఘ యనులోమమునఁ దోఁ,పును బ్రతిలోమమున లయముపొందుటయును గ,ల్గును సర్వతత్త్వముల కవి, యెనయిక బ్రహ్మమున గలయు టేకత్వముగన్. భార. అను. 4. 184.

క. వినుఁ డీఁదగుసంబంధవు, టెనయికఁ గని మోచి తెచ్చి యిచ్చె ననరె చుల్కనివరులు ... ఆము. 6. 119.

2. సామ్యము, పోలిక. (శ. ర.)

ఎనయు న. క్రి. 1. పోలు.

చ. ఎనయుదె నీవు పౌరుషవిహీనుఁడ వద్దివిజేంద్ర నందనున్. భార. కర్ణ. 2 28.

గీ. ఎఱుఁగునే పూర్ణచంద్రుని నెనయునట్టి, నీదు నెమ్మోము ముద్దియ... హరి. పూ. 8. 153. భా. శా. 5. 75.

2. పొందు.

శా. ఆ వాక్యంబులలో సుధామయ రుచైకాయత్త చిత్తేశసం,జ్ఞావర్ణంబు లొకింత వీను లెనయన్ సంజాత చైతన్యయై. వసు. 3. 183.

3. (రతియందు) కూడు, కలియు.

సీ. అగ్నిసాక్షిగను బెండ్లాడిన తనయింతి నేలక పరకాంత నెనయువాని వేణు 39.

క. ఇంత యుపాయము గలిగిన, నింతి చన వచ్చు జారు నెనయఁగ... హంస. 2. 66. ఇందు. 5. 157.

4 తాఁకు, స్పృశించు, అంటు.

క. అని వనితలు జవ్వని కవ్వనివిభవముఁ దెల్పి కమ్మవలపులు గొనుగా, ద్వనయ మికి ఫణులఁ బెనఁచిన,యనువున జడ లడరఁ గుసుమహారిణోత్సుకలై. వసు. 3. 148.

చ. గనగన వెల్లప్రొద్దుఁ గొనిక్రాలెడు వేఁడిమిఁ బేర్చుభర్తమే,నెనయను దగ్గఱన్ సయిఁప కెంతయుభీతి నొదుంగుచున్ లస,ద్వనరుహపత్రలోచన యవంధ్యచరిత్రమునన్ దాత్మ కంపు నెఱయఁజేయుచుం గనియె

బుత్రుల నిద్దఱ నొక్క కన్నియన్. హరి. పూ. 1. 167.

5. గ్రహించు, పుచ్చుకొను.

సీ. గాదెలధాన్య మెల్కల కయ్యెగుత్తకై యెనసిన గ్రామంబు లెల్ల నెండె. శుక. 2. 360.

అ. క్రి. (త. ఇణై) సరియగు, సమానమగు.

క. ఈనలువుర భుజశక్తుల, తో నెనయఁగఁ జాలునట్టి దోర్బల మెందుం, గానము... భార. విరా. 3. 114.

క. నెల్లఁడు యమతనయునితో, నెల్లగుణం బులను జాల నెనయుదు నని శాం, నుల్ల మున నిశ్చయించున్. భాగ. త్రి. 2. 104. హరి. ఉ. 5. 186.

2. కలుగు, సంభవించు. అగు.

సీ. ...ఇల్లెనసినపోరాటఁ బదునెనిమిదిమాఱు లెదిరి రిపుఁడు. గీ. భగ్నుఁడై పోయె.... హరి. ఉ. 2. 68.

క. అని తెల్పు నెడఁ బ్రభాతం, బెనయుట గని రథ తురంగ హేషారవమో, యనఁ బటీర వము నెలఁగె...శుక. 1. 219.

3. వ్యాపించు, ప్రసరించు.

చ. ఎనసిననిండువెన్నెలలు నింపగు రాత్రుల .. హరి. పూ. 6. 39.

4. ఏకమగు, కూడుకొను.

ఆ. అతఁడు కాలకలిత మైన కర్మమున సం, సారవర్తనంబు సలుపుచుండు, స్వప్నసం ప్రవృత్తి సలిపెడు నగుమాడ్కి, నింద్రియ ములతోడ నెనయ బొంది. భాగ. శాం. 4. 295.

5. సంగమించు, రమించు,

సీ. మేనత్తయను మేర మీఱి రాధికతోడ నెన యఁడే నిన్న నీయమునఁగు బావ. శశా. 3. 81.

6. చేకూరు, లభించు.

క. జనవర తపమువలనం జొచ్చినఁ గన్నులు మూసికొంచు నెల వింతియకాక నిధి ధ్యాసకు బ్రహ్మం, బెనయునె పరిభవపు శల్య మెదలో మెఱమన్. ఆము. 3. 40.

7. ఒప్పు.

సీ. రత్నసానువుతేవఁ బ్రాలేయనగ మొప్ప సౌరాగగరి శిఖరైల మెనయ. ఇందు. 1. 106.

8. మూఁగు

సీ. ఎంగిలిపుల్లపై నెనయు కాకులరీతి గోష్యాంగములు మూఁగు కొణుజులట్లు. గీ. దుష్ట ప్రభు ననుసరింతురు దుర్జనములు రామ. శ. 88.

జ. ఎనవు, ఎనయించు, ఎనయిక.

ఎనవచ్చు అ. క్రి. (√ ఎన) సాటివచ్చు, సమానమగు.

సీ. ఎనవచ్చు ననవచ్చు ననసూయ కైతయుఁ బరమపాతివ్రత్యభవ్యగరిమ. జాహ్నవీ. 1, 72.

ఎనవాయు అ. క్రి. (√ ఎన) జతవీడు, జోడువాయు.

క. అనుచరి యగుమత్ప్రియతో, నెనవాసిన నాదు జన్మ మేటికి నాకుం, దను వేటికి మను వేటికి, ధను వేటికి దివ్యబాణతతు లేమిటికిన్. భా. రా. సుం. 208.

ఎనవోలు అ. క్రి. (√ ఎన) సాటియగు, సరిపోలు.

ఉ. ఇంతిమృదూక్తి మాధురికి నిక్షురసం బెన వోలఁ జాల కా, ద్యంతము నోడి.... వసు. 2. 49.

ఎనసేయు స. క్రి (√ ఎన) సమానము చేయు, సాటిగాఁ దెచ్చు.

చ. కలువలు గండుమీలు తొలుకారు మెఱుంగులు నీడు రామికిం, జెలువుగ నేపదార్థ మెనసేయుదునో సతికన్నుదోయికిన్. విక్ర. 3. 46.

ఎని – ఎన్ని. (ఇది 'అని²' వంటిది. దీనికి హల్లు పరమగుచో వికల్పముగా ఇత్వము లోపించును.)

ఉదా: వాని కెన్మలల్ గలవు. (శ. ర)

ఎనిక¹ – ఎన్నిక¹. వి. (√ఎన్ను) గణనము, లెక్క.

క. తనకంటె నధికుఁ బరిసతి, నెనిక మిగులఁ దిట్టె నేని నేఁబదిపణముల్, తనకంటె

హీనుఁ డిట్టినఁ, దనరఁగఁ బండ్రెండు నరయు దండువు గలుగున్. విజ్ఞా. ప్రా. 45.

క. తనమనములోన నెంతట, ననుమానము తీఱశుద్ధియగు నందాఁకన్, మనుశౌచము చేయుట తగు, నెనికయుఁ గొలఁదియును వెదక రెవ్వఁడుఁ బెద్దల్. విజ్ఞా. ఆచా. 40.

ఎనిక² – ఎన్నిక². నాలుగు పోఁగుల నూలు దారము. (శ. ర.) – తంతువాయ పరిభాష యందు – నాలుగు పోఁగులు, కొంత దేశ మందు ఐదుపోఁగులు. (చి. ని.)

ఎనిమి(న్మి)ది స. వి. (క ఎంటు. త. మ. ఎట్టు. తు. ఎణ్మ.) ఎనిమిదిటన్. ఎనిమిదింటన్, ఎనిమిదిటన్, ఎనిమిదింటన్. మొ- బ. ఎనిమిదులు. 1. ఏడునొకటి.

క. ఎనిమిదియగుపర్వం బిది, యనఁ బరఁగుం గర్ణపర్వము. భార. ఆది. 1. 49. (ఎనిమిదియగు – ఎనిమిదవ.)

క. ...ఉత్తరు నాఱిట నెనిమిదిట రథము... నాటఁగ నేసెన్. భార. విరా. 5. 103.

క. ...అం, దెనిమిదిటఁ గూల్చె బాణము, లెనిమిది యెనిమిదులఁ దమ్ముఁ దేత్తెఱ నధిపా. భార. కర్ణ. 2. 645.

క. .. మేరు నగేంద్ర మమ్మహాశైలము నెన్మిది దిక్కుల వసియింతురు, త్రిదశేంద్రుం దొట్టి యష్ట దిక్పాలవరుల్. భార. ఆది. 4. 37.

జ. ఎనమంద్రు, ఎనమందుము, ఎనమనూఱు. ఎనిమిదికాళ్ల చుక్క, ఎనిమిదికాళ్లరిక్క నెల, ఎనుబంద్రు, ఎనుబది.

ఎనిమిదికాళ్లచుక్క వి. (ఎనిమిది) భాద్రపదానక్షత్రము. (ఇది పూర్వభాద్రపద ఉత్తరభాద్రపద అని రెండువిధములు. ఈ రెండింటికి మొత్తము ఎనిమిదిపాదములు)

ఎనిమిదికాళ్లరిక్కనెల వి. (√ ఎనిమిది) భాద్రపద మాసము.

ఎనియు అ. క్రి. కలసికొను (శ. ర.)

ఉదా : పప్పు ఎనియలేదు.

జ. ఎనుచు, ఎనుపు, ఎనుపుడు.

ఎను అవ. ద్రు. భూతార్థక ప్రథమపురుషైకవచన ప్రత్యయము. (తిర్యగ్జడములు వాచ్యము లగునపుడు బహువచనమునకు కూడ ఇది వచ్చును. ఉదా : చిలుకలు పలికెను. గంటలు మ్రోఁగెను.)

క. ...భూతవర్గం బెల్లన్, బరమోత్సవ మొందెను. భార. ఆది. 5. 95.

ఉ. ...సం, వాదమునేసె దేవమునివంద్యుఁడు భార. శాం. 5. 570.

ఎనుచు (శ. ర. చి. ని.) స. క్రి. (√ ఎనియు) ఎనియఁజేయు, కలియఁజేయు.

ఉదా : వాఁడు పప్పు బాగుగా ఎనిచెను.

ఎనుపతేలు వి. (ఎనుము + తేలు) నల్లతేలు

సీ. ఎనుపతేలనఁ గృష్ణవృశ్చికం బగు... ఆం. భా. 2. 88.

ఎనుపమోఁకాలు వి. ఒకానొకచెట్టు. (శ. ర.)

ఎనుపశువు – ఎనుపసరము. మి. వి. గేదె, బఱ్ఱె. (చాలుమూల. శా. 1565. నె శా. 3. 1121.)

ఎనుపసరము వి. (ఎనుము + పసరము) గేదె, మహిషి.

సీ. ఎనుపసరం బన నెను మన నెను పెంటి యన బఱ్ఱె నాఁగను దనరు మహిషి. ఆం. భా. 2. 264.

ఎనుపు – ఎనుచు.

(వ్యవ) వాఁడు పప్పు బాగుగా ఎనిపినాఁడు.

ఎనుపుడు వి. (√ ఎనియు) ఎనుపుట. (శ.ర.ప్రా.)

ఎనుపెంటి వి. (ఎనుము + పెంటి) మహిషి, గేదె వరాహ. 11. 76.

ఎనుపోతు వి. (ఎనుము) దున్నపోతు, మహిషము.

చ. ...కోలుపులినైనను గాఱెనుపోతునైన... పట్టుదు... భార. విరా. 1. 83.

ఎనుబంద్రు స. బ. (√ఎనిమిది-ఎనుబదికి మహన్మహత్వార్థక రూపము - ఎనుబంద్రన్, ఎనుబంద్రకు, మొ.) ఎనుబదిమంది.

ఎనుబ(న్బ)ది న. వి. (√ఎనిమిది–క. ఎంబత్తు. త. ఎన్పాదు–'ఎనిమిది, ఎనుబది' ఈ శబ్దములయొక్కయు వీనిసమానార్థకమైన ద్రావిడాది పదములయొక్కయు రూపములను బట్టి యూహింపఁగా 'ఎనిమిది' యను నర్థముగల 'ఎన్' అను మూలరూప మొకటి యున్నట్లు స్ఫురించుచున్నది) అశీతి, ఎనిమిది పదులు.

క ఎనుబదియెనిమిది వేవురు, దనుజుల కాధ్యుండు వక్ర దనుజుఁడు తోడై చను దేఁ వాంపసడిభకులు చెనకిన వెసఁ దునిమె శౌరి చెప్పెద నదియుఁగా. ఉ. హరి. 4. 6.

ఎనుము(న్ము) వి. (√ఇనుము - నల్లనిది ? - క. ఎమ్మె. త. ఎరుమై తు. ఎర్మె–వ్యుత్పత్తియందు దీని మువర్ణమునకు లోపముగాని ప వర్ణము గాని వచ్చును.) మహిషి, బఱ్ఱె, గేదె.

గీ. ...పరఁగు నెను పెంట్లు గేదెలు బఱ్ఱె లెనుము, లనఁగ మహిషీసమాఖ్యలు ... ఆం. సం. తిర్య. 10.

క. ఎనుమునకుబందె పాతిక, గొన నగు మొదవునకుఁ బరక గొఱియకు వీసం,బొన నొరుచేను మేసిన, నినుమడి గొనవలయు నొడయఁ డెఱిఁగి విడిచినన్. విజ్ఞా. ప్రా. 4.

గీ. ... కొడుకుఁగాంచి, యెనుప మేను దొఱంగె... వరాహ. 11 84.

ఎనుపకదుపు - బఱ్ఱెలమంద.

గీ. అతిథిసంఘంబునకు నీవినట్టి యెనుప, కదుపులేఁ గలగమికి వాకట్టు లెసఁగె ఆము. 4. 128.

జ. ఎనుపతేలు. ఎనుపశువు ఎనుపసొము, ఎనుపెంటి, ఎనుపోతు

ఎన్నఁడు - ఏనాఁడు వి. వి. 1. ఏదినము; ఏకాలము.

చ. ...వసుంధరాసురు,త్కులమణులార శాపమునకుం గడ యెన్నఁడు నాకుఁ జెప్పుఁడా వరాహ. 7 87.

క. అని యతనిజత్రుదేశంబున నొకవాలమ్ము వతమునఁ జెక్కును గ్రుచ్చినఁ ద్రెళ్లి యెన్నఁడో చచ్చినయట్లు రథంబుమీఁదఁ దేఁపడి యుండెన్. భా. ద్రో. 2. 50.

(ఎన్నఁడో చచ్చినయట్లు - చిరకాలము క్రిందట చచ్చినట్లు.)

2. ఎప్పుడును, ఎల్లప్పుడు. (ఈయర్థమునఁ దఱచు ద్రుతాంతముగా నుండును.)

గీ. ఒకఁడు భజియించు నెన్నఁడు నొప్పు... హా. 2. 1 9

మ ... ప్రకృతి నచ్చుందైన సన్మార్గి యెన్నటికిన్ గూఢమివంక వచ్చువికృతిన్ మగ్నుండు గానేర్చునే మనుచ. 3 24 కాశీ. 2. 45.

ఎన్నఁటివలె - ఎప్పటిరీతిగా, యథాపూర్వముగా.

సీ. ఎన్నఁటివలె సప్తఋషులు వేగన వచ్చి విజయోస్తు టంచు దీవించిరి. ఉ.శా. 2. 51.

ఎన్నాళ్లు వి. బ. (ఎన్ని+నాళ్లు) ఎన్నిదినములు.

శా ఎట్టా యిట్టగునయ్య పక్కదయ లేకిన్నాళ్లు నీకూడె యీ పొట్టం బెట్టి మహాఘలబ్ధిదనువుం బోషించి యెన్నాళ్లకే, నెట్టే నొక్క తపస్వి యొక్క ప్రతి రాఁడే చూడఁడే తత్కృపను, బుట్టు న్నీఁగెద... ఆము. 6. 54.

(ఎన్నాళ్లకేన్ - ఎప్పటికైనను)

క. ఆకవ్వడియతివేషముఁ, జేకొని యున్నాఁడు నీకుఁ జెంతనె యెన్నాళ్లో కలదు వచ్చి. విజ. వి. 2. 174.

ఎన్ని న వి. (క. ఎనిత్తు, ఎనితు. త. ఎత్తనై - ఎంతశబ్దమునకు అమహదర్థక బహువచనము సంఖ్యావాచకము. ఉదా: ఎన్ని వెలలు. ఎన్నిటికి, మొ. చూ. అన్ని.) 1. ఎంత సంఖ్య గల వి. (ప్రశ్నార్థకము)

ఉదా : నీవెన్ని గ్రంథములు చదివితివి ?

2. యావదర్థకము (ఇది తావదర్థకము నపేక్షించును.)

ఉదా ; వానికెన్నిమాయ లున్నవో అన్నియు నుపయోగపఱచినాఁడు.

ఎన్నియేని, ఎన్నేని, ఎన్నైనను - పెక్కులు, అనేకములు.

గీ. ఏను గయ్యపుశకునంబు లెన్ని యేని, కంటి ...భార. ఉద్యో. 3. 41.

శా. ...కజాయంబు లిం దెన్నే నున్నవి... పాండు. 4. 176.

శా. ఆనందమ్మునఁ జాం నందనుఁడు సాష్టాంగ ప్రణామంబు లెన్నైనం జేసి... కాశీ. 4 176.

జ. ఎన్నాళ్లు.

ఎన్నిక¹ - ఎనిక¹. వి. √ఎన్ను¹ - త ఎణ్ణికై)

1. లెక్క, గణనము.

గీ ఎన్నికకు రోమకూపంబు లెన్ని గలవు, దివ్యవర్షంబు లన్ని మోదించు సాధ్వి. నాకభువనంబునం దాత్మనాథుఁ గూడి. వెలి పోకింతయు లేక చిప్పటికెనేని. కాశీ. 2. 91.

2. ప్రసిద్ధి, ఖ్యాతి.

క. ఈరేడు జగములం దిఁక, నేరి నీరితిగోతు లెన్నికగనునో, యాగ్యారి తీరగుకులుకుమి, టారి వలజేని మేల్కటారి నారి. నిక 3. 81

సీ. నీ పినతండ్రు లెన్నికలు గాంచిరి... నీలా. 1. 15.

3. అపఖ్యాతి, నింద.

గీ. అది దిగుల్పడి నీ వెట్టులరుగుదెంతు, వెన్నికా వటుమీఁద నీ కేమి కాక, ముక్కఱయుఁ గమ్మలును దాల్చి మురియువన్నుఁ, జూడఁ జాలక యిమ్మాట లాడెదేమొ. శుక. 3. 299.

4. ఊహ, తలఁపు.

గీ. కానికలఁ గంటి తటు మొన్న గన్నయపుడె. యుగము గ్రుంగినయట్లైన నొల్లఁబోయి, నిలువఁగూడక యెన్ని యెన్నికలొ పొడమె శుక. 3. 149.

ఉ. ఇత ప్రయోజనంబు తను నేలినయేలిక చోళధారణీ, కాంతునకున్ సవిస్తరముగా వినిపింపఁ నే నహంక్రియా,వంతుఁడనై గణించి తగువైపునఁ దిప్ప నతండు విన్న నా,యింతయు మాటవచ్చు నను నెన్నిక నయ్యధికారి గ్రక్కునన్. విప్ర. 5. 43.

5. (క. ఎణికె.) సంకల్పము.

గీ. రాక్షసశ్రేణులకు సమారాధనంబు, సేయ నెంచిన దయ్యంపుఁ జెలుల యెన్ని,కలును ఫలియించె నమ్మహాకదనమునను. ఉ. రా. 8. 178.

ఉ. నిన్న గదమ్మ గాలవముని ప్రభు వెంబడి నేఁగి ఱక్కసు, న్వన్నియ మార్చి రాచిలుక వంటి మదాలసఁ దెచ్చి యుద్వహో,త్సవోన్నతి గోరి నేఁటికి ముహూర్తమటంచును నిశ్చయించె నీ, యెన్నిక చిన్నవోవఁగ ఋషీ,శ్వరుఁడెక్కడ వచ్చెనక్కటా. కువల. 4. 90.

6. ఎన్నుకొనుట.

ఉదా : సభ్యుల ఎన్నిక లయినవి.

విశే. 1. కోరదగినది; తగినది.

క. అంతట డగ్గఱి యా వే,దాంతసరస్వతి మనంబు నదలింపుచుఁ బ్రా,ణాంత వ్యవసాయం బిది, యింతులకుం గాక నీకు నెన్నిక యగునే. ప్రబోధ. 5. 18.

ఉ. ...పో,రెన్నిక యానె పోరిన జయింప నశక్యము... ఆము. 3. 57.

2. గణనీయము, శ్రేష్ఠము.

ఉదా: వాఁడు ఎన్నికైనమనుష్యుఁడు.

ఎన్నిక మాటలు.

ఎన్నిక కెక్కు – ప్రసిద్ధినొందు, గణనకెక్కు.

క. ...వరరుచి. యేకముఖ బ్రహ్మ యనఁగ నెన్నిక కెక్కెన్. విక్ర. 1. 187.

ఎన్నిక² - ఎనిక². వి. నాలుగు పోఁగుల నూలి దారము. (చూ. ఎనిక².)

గీ. ఎన్నికలు పట్టి పుంజంబు లేర్పరించి, పంచెకట్టులు మఱి తోఁడు పడుగు లూఁచ, కండె లొనరించి చాలించి కాఁపుటంతు,లు ...శుక. 2 423.

సీ తంతుచతుష్కంబు దవరు వెన్నిక యన... ఆం. భా. 2. 295.

ఎన్ను¹. స. క్రి. (క త. ఎణ్ణు) గణించు.

1. లెక్కించు లెక్కపెట్టు

చ. అమలిన తారకాసముదయంబుల నెన్నను సర్వ వేద శా,స్త్రముల యశేషసారము

ముదంబునఁ బొందను.... విధాతృనకై
వను నేరఁబోలునే. భార. ఆది. 1. 19.

ఆ. తారకములు వృష్టిధారలు లెక్కఁప,
వచ్చుఁ గాని యతనియిచ్చుగోవు,లెన్నఁ
గొలఁది గావు ... భార. ద్రో. 2. 200.
(ప్రాంతప్రతి పాఠము.)

2. లక్ష్యపెట్టు, సరకుసేయు

గీ. అజ్యపటముఖ్యులయ మెన్న రాలయాఁగ,
దారులయ మెన్నరు... అజ్జడిని ... అము.
4. 127.

3. స్తుతించు, కొనియాడు.

దండ. అప్పాఁప తేఁ డట్టిరాయంచవాహ్యంబు
తోడైన వోరాఁ నగ్గింప లేఁ న్నచోఁ బిన్న
లెల్లెన్నఁగాజాలువారు... నీలా. 2. 41.

4 ఆక్షేపించు, దూఱు.

గీ. ఇంకఁ బుట్టలు వన్నెమి యెన్నువారొ,
కులమునకుఁ దాయవడి యేమ గులటవైతి,
నీవు నల్పాయుషుండవై నీచ పోదు, నర
కమునకుఁ బరస్త్రీవినాశి వగుట. హరి.
పూ. 9. 74.

సీ. చంద్రచంద్రాతపచందన శారదాశారదాం
భోదకేసరుల వెన్ని. గీ. మీఱి తనకీర్తి జగ
ముల మెఱయ నలదె. రసిక. 1. 24. (ఇట
ఔపమ్యవాచకము.)

5. ప్రసంగించు, చెప్పు.

సీ. వినుము ధర్మము లెల్ల వినుతకృత్యంబుల,
తపమెన్ని యెన్నఁగా ధర్మ మెందుఁ,
గలదు... భార, అను. 4. 82.

ఆ. అలతాంగి చూపు లల్లార్చి చూచిన, నతను
మహిమచేత యతులకైనఁ, దెమలి యినుప
కచ్చడము లూడిపడు నన్న, మన్న వారి
నింక నెన్న నేల. విక్ర. 8. 73. భార.
ఉద్యో. 1. 338.

6. భావించు, ఊహించు, ఆలోచించు.

చ. విపదపహర్తయైన రఘువీరునకుం దుర
వస్థ రాదు నీ,విపుడు దలంకి యొం డొకటి
యెన్నక మిన్నక యుండుమమ్మ. రామా.
5. 220.

7. పన్ను.

క. నన్నిచట నుంచి చనియెం, గన్నియ మఱి
రాక తడసెఁ గపటోపాయం, బెన్నెనొకొ
యెవ్వఁ డెఱుఁగుఁ బ్రపన్నాంబుజముఖుల
యింద్రజాలము లెల్లన్. శుక. 2. 191.

8. తెలిసికొను, గ్రహించు.

మ ...అట్టి శుక్తిమతియున్ బ్రాలేయశై
లేంద్ర నందనుఁడుం గాంచినకన్యఁగా
నధిప యీ తన్వంగి నెన్నం దగుఁ. వసు.
3. 57.

9. జపించు.

ద్వి. మదిలోని మంత్ర మేమఱక యెన్నుచును
ద్వి. పరమ. 50. పు.

జ: ఎనిక¹, ఎన్నిక¹, ఎన్నుకొను, ఎన్నువ.

ఎన్ను² – వెన్ను. వి. సస్యాదిమంజరి, కణిశము, కంకి.

గీ. ఎన్ననఁగఁ గణిశ మలరు నీఁచ యనఁగఁ,
గణిశ వృంతంబు చెలఁగును. ఆం. భా.
2. 236.

మ. ...పండి సో,యగమై యెన్నుల వ్రేఁగు
నన్ ధరణి మ్రోయన్ వ్రాలి సస్యావళుల్
ఉ. రా. 1. 74.

సీ: వక్షస్థలమునఁ బద్మాక్షమాలిక కర్ణబిలమున
మలివాడు తులసియెన్ను. శై. భా.
7. 197.

ఎన్నుకొను స. క్రి. (√ ఎన్ను¹) వరించు, కోరుకొను, ఏఱుకొను.

(వ్యవ.) ఆమె వానిని భర్తగా ఎన్నుకొనినది.
ప్రజలు వానిని సభ్యునిగా ఎన్నికొనిరి.

ఎన్నువ వి. (√ఎన్ను¹) ఆఁడువా రేడ్చునపుడు అనుభవము నెంచి యెంచి పాటగా పాడెడు చచ్చినవారి చారిత్రము. (శ. ర.)

ఎన్నెమ్మ(మ) వి. పురుటిలో పిల్లలను పీడించెడి భూతవిశేషము.

జ. ఎన్నెమ్మ పురుగు.

ఎన్నెమ్మపురుగు వి. (√ ఎన్నెమ్మ) పురుగురూపముగా వచ్చిన యెన్నెమ్మ, ఒకానొక పురుగు

ఎపుడు(ప్డు) – ఎప్పుడు.

(ఎల్లప్పుడు)

గీ. ఏ కొలంతయు లేక యస్తోకభక్తి,చే నిశే
శుని పరిచర్య సేయు నెపుడు...నరసమాం
బావధూటి. ఉ. రా. 1. 84.

శా. ...తేజోగణ్యుఁ డయి యొప్పు శ్రీ
వారిహారేశుం డెప్డు రక్షించు... సిద్ధా
మాత్యచూడామణిన్. విక్ర. 1. 1.

ఎప్పటి అవ్య. (√ఎప్పుడు) ఎప్పటివలె, యథాపూర్వముగా. (మరల, తిరిగి అని తాత్పర్యము.)

క. విడిచిన నెప్పటి చని యాగడములు చేసె
దవు నిన్నుఁ గాంచుట మాకుం, గడు వ్రేఁగు
...హరి. పు. 5. 240. భాగ. 8. 729.
ప్రభా. 5. 52.

ఎప్పుడు – ఎపుడు (ప్డు) వి. వి. జా. (క. ఏపొత్తు. త. ఎప్పొఴుదు-ఎప్పటితో. ఎప్పటికి, ఎప్పటన్, మొ. దీని రూపాంతరములగు 'ఎపుడు, ఎప్డు' అనునవి ద్వితీయాది విభక్తులతోఁ గూడి యుండవు.)

1. ఏసమయము (ప్రశ్నార్థకము.)

ఉదా: ఎప్పుడు వచ్చెదవు

2. యదార్థకము. (ఇది 'అప్పుడు' అనుదాని నపేక్షించును.)

క. ఎప్పుడు హరిఁ గని రమరులు... అప్పుడు
తత్కరములతో, విప్పినగొడుగులును మింట
వేగమ మొగిడెన్. ఆము. 4. 12.

3. ఏ కాలమును, ఎల్లప్పుడును. (ఈ యర్థమునఁ దఱచు సముచ్చయసహితముగా నుండును.)

క. ...యాజ్ఞికుఁడు ప్రయోగనిపుణుఁ డై
యేమఱకుం,డునె నిజకృత్యముల నెప్పు
డును సమబుద్ధిన్. భార. సభా. 1. 29.

గీ. ఎప్పటికి నిత్తునో లేక యీశరీర, మిప్పటికిఁ
జాలునో నిక్క మెఱుఁగ నెవుడు. శివరా.
8. 71.

తే. ...రేయుఁ బగలు నిద్రయు నెప్పు డెఱుఁ
గక...భార. అర. 2. 26. (ప్రాంత ప్రతి
పాఠము.)

4. పూర్వము, మునుపు.

సీ. వంటపూఁటింటి కెప్పటికంటెను బాలు
పెరుఁగు నే గూర లంపెడు తెగువలు.
ఆము. 6. 71. (ఎప్పటికంటె – మునుపటి
కంటె అధికముగ.)

ద్వి. శ్రీరంగపతి సమంచితవైభవముల, నెప్ప
టికంటెఁ దా నిమ్మడి గాఁగఁ, దప్పక
నడుచు చందంబు నేయించి. ద్వి. పరమ.
8. 616. పా. 3. పం.

క. మందరశైలము నెప్పటి,కందువ నిడి...
వి. పు. 1. 198. (ఎప్పటికందువ–ఎప్పుడు
ముందు చోటు, పూర్వస్థానము.)

ది. ...ఎప్పటికరణి. దశా. 1. 98.

క. ...నీ వెప్పుడువలెఁ బలుకక యుంచుక,తడ
వుండుము... కళా. 7. 205 (ఎప్పుడు
వలె–యథాపూర్వముగా.)

చ. లలనలు బాహులన్ బదములన్... లతలఁ
బల్లవగుచ్ఛ మిళింద కీర కో,కిలముల నెప్ప
టట్ల కలిగించ వనేందిర మించె... ఉ. రా.
6. 64.

(ఎప్పటట్ల –ఎప్పటిరీతిని, యథాపూర్వము.)

ఎప్పటియాటయాడు – పూర్వపురీతిని సంచరించు.

ఉదా: నే నెన్ని చెప్పినను వాఁ డెప్పటియాట
యాడుచున్నాఁడు

ఎప్పటికప్పుడు – 1. వెంటవెంటనే.

సీ. చనవరియై వడిజాఱెడు రత్నభూషణము
లెప్పటికప్డు చక్కఁబెట్టు. దశా. 2. 129.

2. ఎప్పు డావశ్యక మగునో అప్పుడు, ఆవశ్యకమైనప్పుడు.

ఉదా: పదార్థము లన్నియు నెప్పటికప్పుడే
కొనవచ్చును.

3. ఎప్పుడును.

ఉదా: నీ వెప్పటికప్పుడు ఏవో మాయమాట
లాడి తప్పించుకొనుచున్నావు.

ఎప్పుడెప్పుడను – ఎప్పుడు లభించును ఎప్పుడు లభించును అని అనుకొను, తహతహపడు.

చ. అట జగదేక సుందరికి నై యతివేషముఁ
బూని వచ్చినాఁ,డట తనచేయు భాగ్యమున
నప్పువుఁబోణియె యెంత సేవసే,యుట కని

వచ్చి యుండునట యొక్కొకపట్టున
నొంటిపాటు నొందట యతఁ డెప్పుడెప్పు
డను టబ్బురమే మదిఁ దత్తఱించుచున్.
విజ. వి. 2. 146.

ఆ: ఎప్పటి.

ఎబ్బె **అవ్య.** రోఁత పడుటయందుపయోగింపఁబడు మాట.

ఉదా : ఎబ్బె! ఏమిపని చేసినావురా.

జ: ఎబ్బెట్టు, ఎబ్బెతనము, ఎబ్బెరాసి, ఎబ్బెలికము.

ఎబ్బెట్టు **విశే.** (√ఎబ్బె.) వికటము, విరసము.

ఉదా : వాఁడు ఎబ్బెట్టుగా మాటాడుచున్నాఁడు.

గీ. కుమ్మరికిఁ జూడ నొకయేఁడు గుదియ
కొక్క, పెట్టటన్నట్టు దీని యెబ్బెట్టు
తనము, తెల్లనిదె తీఱు నొకసారి యిటకు
రారి, వచ్చి నిన్నేలు నిందుకు వగవ
నేల. రాధికా. 3. 24.

ఎబ్బెతనము – ఎబ్బెలికము. (గ్రా)

ఎబ్బెరాసి **విశే.** (√ఎబ్బె - క. ఎబ్రాసి.) రోఁత పుట్టించువాఁడు; రోఁత పుట్టించునది.

ద్వి. ఈ క్రూరకర్మున కీయెబ్బెరాసి, కీకష్టచరి
తున కీబహుభాషికి. ద్వి. హరిశ్చ, ఉ. 829.
పం.

సీ. ...ఎబ్బెరాసిగాతలకొటారు. గీ. మగని
కంటి వెరసు. చెన్న. 2. 24.

ఎబ్బెలికము వి. (√ఎబ్బె) రోఁత.

సీ. తొడమీఁద నిడుకొని దోషాచరాగ్రణి యె
త్తుక చని లంక నేఁడుకాల, ముంచిన
యిల్లాలి నించుక కొంచక మరలఁ దాఁ
గొనివచ్చి మరులు హెచ్చి, యెబ్బెలికము
లేక యేలుచున్నాఁడు చెఱకువిల్కానికిఁ
జిక్కువాఁడు. ఉ. రా. 6. 200.

ఎమిడిక – ఏటిక. వి. 1. కడుపులోఁబుట్టు పాము వలె నుండు పురుగు, క్రిమి. 2. మట్టిలోనుండు నొకవిధమైనపాము, ఎఱ్ఱి.

ఎముక – ఎమ్ము, ఎమ్ముక. వి. అస్థి. ఆం. భా. 2. 188.

ఎముకబలియు — బలసిన యెముకలు కలదియగు.

సీ. అల బలీంద్రునిచేత నడుగువెట్టఁగ నేర్చె
ధారాధరముచేత నీరువోసి, కానీనుచేఁ
గంచుకముఁ బూనఁగా నేర్చె యెలమి
దధీచిచే నెముకబలిసి.... గీ. ధరణిఁ బ్రోది
వహించిన దానకన్య ... నీకరంగ్రహణా
వాప్తి నెఱసె నౌర, సరసగుణహార యో
బయనరసధీర. నరస. 1. 116.

(వ్యవ) వానిచేతి కెముక లేదు: వాఁడు మహాదాత అని భావము.

జ: ఎముకయూట, ఎముకలపోగు, ఎముకలవట్టు, ఎముకలేఱు

ఎముకయూట వి. (√ఎముక) మూలగ, మజ్జ, నెనడు.

సీ. ...గుండె,కాయ లాదట మెయిఁ గబళించు
చును గ్రొవ్వు దెమలిచి నములుచు నెముక
యూట, చవిగొని యానుచు.... గీ. కాటు
లాడుచు నున్న సృగాలములును, గాక
ములు...భార. స్త్రీ 2. 9.

ఎముకలపోగు వి. (√ఎముక) 1. అస్థిరాశి. 2. మిక్కిలి చిక్కినవాఁడు; మిక్కిలి చిక్కినది.

ఎముకలవట్టు **విశే.** (√ఎముక) వ్యాధిచేబక్కటిల్లినవాఁడు: బక్కటిల్లినది (శ. ర.)

ఎముకలేఱు స. క్రి. (√ఎముక) ఎముకలు లేనివానిఁగాఁ జేయు; బాధించు.

సీ. దివనాథనందనుఁ దిత్తొల్చి విడిచిరి కరుణలే
కెముక లేఱిరి దధీచిఁ, బాతాళ బిలమున బలిఁ
గట్టవైచిరి... గీ. అయ్య లెంతకు నేర
రర్థార్థి జనులు. నైష. 7. 81.

ఎమ్ము – ఎమ్ముక, ఎముక. వి (త. ఎన్బు.) అస్థి.

సీ. మొగిని దధీచియెమ్మునఁ బుట్టదయ్యెనే
వాసవాయుధమైన వజ్ర మదియు. భార.
ఆది. 6. 59.

ఎంపనుగ్గు – ఎముకలపొడి.

ఉ. ...ఎంపనుగ్గు లొండొండ ధరిత్రి పైఁ
దొరఁగ... భార. ద్రో. 2. 122

ఎంపనుర్వుడు – ఎముకలను నలఁగఁగొట్టుట.

సీ. ...ఎంపనుర్వుడు నేయునేనికకాని... కు. సం. 11. 610.

జ: ఎమ్ముక, ఎమ్మూట.

ఎమ్ముక - ఎమ్మ. వి. అస్థి.

గీ. ఎమ్ముకలు చల్లినట్టిచో నెఱుఁగఁడయ్యె. దైవవశమున నాభిల్లతస్కరుఁడు. కాశీ. 5. 78.

ఎమ్మూట వి. (ఎమ్ము+ఊట.) మూలగ, నెనడు, మజ్జ.

సీ. ... నెఱవైనయెమ్మూట నెయ్యిగాఁగ. కవిక. 2. 196. (శ. ర. పా- 'అయ్యూట' అపముద్రి)

ఎమ్మె వి 1. చక్కఁదనము, మనోహరత్వము.

ఉ. ...నీ,యెమ్మెకు రాముఁ డానపడు నింతియ కాక నిరాకరింపఁబో..డు... చం. రా. 5. 88.

2. విలాసము, శృంగారచేష్ట.

ఉ గుమ్మలుపోవ వాక్కు చెలిగ్రోలిన తేనియ కావి మోవితో, నెమ్మెలు మీఱఁ జంద్రుఁ డొక యింతికరం బవలంబనంబుగన్.

గీ. ...కొలువుకూటమునకు, లీల నరుదెంచి... శకుం. 4. 169, 170.

గీ. ఇట్లు చరియించునయ్యింతియెమ్మె లెఱిఁగి. పొరుగుననె యుండెడు నియోగిపుత్రుఁ డొకఁడు, జారశేఖరుఁ డను బ్రహ్మచారి మీఱి,యొంటిపాటైనఁ దెరువులో నొడిసి పట్టె. హంస. 2. 106.

3. (శ. ఎమ్మె.) ఉద్ధతి, గర్వము.

క. తెమ్మెర నీకెం తెమ్మెర, గమ్మని విలుకాని దొరవు గమ్మని నెలఁతై,రమ్మని యలిపిక శుకనిక,రమ్మనిగా నిలిపి ముందరగ వచ్చి శివా. విజ. వి. 3. 48.

4. ప్రీతి.

క. విను నీకు కావ యగువం,దుని కెంగటనుండి యెమ్మెతో నీకడకుం, జనుదెంచితి వల్లభుఁడుఁ, దనుపఁగ నీ సేమ మెల్ల నారయు కొఱకున్. నీలా. 1. 64.

సీ. కరఁకతో వెలియాకుమడుపు తెమ్మెను తేలి కొసఁగెడికొయ్యలిఁ గసరె దేమి. నీలా. 3. 96.

(బ.) అధిక ప్రసంగములు. పనికిమాలిన మాటలు.

ఉ. ఎమ్మెలు సెప్ప నేల జగ మెన్నఁగఁ బన్నగరాజశాయికిన్, సొమ్ముగ వాక్యసంపదలు సూఱలు నేసినవాని భక్తిలో, నమ్మినవాని భాగవత నైష్ఠికుఁడై తగువానిఁ జేర్మితో, బమ్మెరపోతరాజుఁ గవిపట్టపురాజుఁ దలంచి మ్రొక్కెదన్. భాగ. 6. 12.

క. ఎమ్మెలు నాముందఱనా, యమ్మక్కరో చెల్లవగ్రహారములోనఁ, దమ్మశికోస్యము లన్న వి,ధమ్మిది నీవలన నాకుఁ దథ్యం బయ్యెన్. రుక్మా. 5. 88.

విశే. మనోజ్ఞము, చక్కనిది.

చ. ...లవలీనవవల్లిక తెమ్మెసొమ్ములై... మనుచ. 4. 26.

జ: ఎమ్మెకాఁడు, ఎమ్మెలాఁడి.

ఎమ్మెకాఁడు విశే. (√ఎమ్మె) 1. విలాసవంతుఁడు, వన్నెకాఁడు; అందగాఁడు

సీ. అనుపమచ్ఛాయా విహార మందఁగఁ గల్గెఁ జిమ్మ చీఁకటి మ్రింగు నెమ్మెకాని,కి... నరస. 2 92.

సీ. ఏయెమ్మెకాని కియ్యింతి వాతెఱ తేనె లిచ్చి పైకొని రమియించునొక్కొ. ఉ. రా. 4 194.

2. ప్రియుఁడు.

ఆ. ఎమ్మెకాఁడ యగ్గియెల గాఁగఁ బెండిలి, యైన చెలిని డించి యకట యొంటి,నేఁగఁ దగునె. అచ్చ. రా. అయో. 70.

ఎమ్మెలాఁడి వి. (ఎమ్మెలు+ఆఁడి) విలాసముగల యాఁడుది; విలాసిని.

సీ. ఘుమఘుమార్భటితోడ ఘోషించువదులైన నీఁది పోవని కేటకెమ్మెలాఁడి. హంస. 1. 102. శుక. 1. 55.

ఎయిదించు స. క్రి. (√ఎయిదు) ఎయిదఁజేయు. (తెలుపు, యొఱఁగించు.)

క. చని యక్కుమారుఁ జేమ,య్యోనా యత్తఱిఁగెఱిఁగి మనకు నెయిదించుట పుట్టిన

కార్యమునకుఁ తగియెడు, పని... భార. విరా. 5. 237. (ఈయర్థమునఁ బ్రయోగాంతరము లేదు.)

ఎయిదు – ఎయ్వు. స. క్రి. (క. అయ్దు. త. ఎయ్దు.) 1 చేరు. అందుకొను.

1. చేరు, అందుకొను.

ఆ. ఇట్లు పఱచుటయును నెంతయు రయమున, నమ్మృగంబు వెనుక నరిగి యరిగి, యెయిద లేక ధారణీశుండు సారథిఁ బదరి తేరు వేగ పఱపుమనియె. భార. అర. 4. 337.

గీ. రతియెలుం గగు నది వలరాజు పేరు, సెప్ప వనవెడు నది యేమిచిత్ర ముగ్రు, నెయిదఁ దడ వెద్ది మరుఁడు దండెత్తిపోవఁ, బోవ నడుమను బిందంబు పుట్టెనొక్కొ. కు. సం. 5. 567.

2. వెంబడించు, వెంటాడు.

వ. .. అందఱం గడచి తన తేరు దోలుకొని పోయి గోవిందు నెయిది యెలుంగెత్తి... హరి. ఉ. 3. 137.

3. పొందు.

క. ఎఱిఁగి పిలుసనిన వెసఁ బై, కుఱుకుదు సాళువము గాకి వొడిసినభంగిన్, వెఱచుఱవం బొదువుదుఁ బఱిపఱిసేయుదు నీదువూన్కి పారం బెయిదఁగ. భార విరా. 2. 282.

సీ. ఎలయించి ప్రాణేశ యెందుఁ బోయితి వని తోరంపుటలుకతో దూఱె నొకతె, జలజాక్ష ననుఁ బాసి చనఁగ నీ పాదంబు లెట్లాడెనని వగ నెయిదె నొకతె. భాగ. 10. పూ. 1063.

అ. క్రి. 1. సాగు

క. ఇలఁబుట్టదు పుట్టియుఁ దా, నిలువదు నిలిచియును నొక్క నిజమునఁదిరమై, కలదాఁక నెయిద నేరదు, వెలయాండురకలుపు... కు. సం. 8. 165.

సీ. ...ముంద గీ. రున్న యునికినె వెలువడ నుత్సహింపఁ, దలఁచి లేనియు నిది తుది దాఁక నెట్లు, నెయిద నేరదు... కు. సం. 6. 670.

2. సరిపడు, సమానమగు

ద్వి. ...నానా వ్రత ప్రకర సంజనిత, ఫలకోటు లొక్క పువ్వుం బీకుఁ బూన్చు, ఫలములో వెయిపాళ్ల పాలికి నెయిద, వసుపురాణము బ్రాహ్మణాదులు వినరె. పండితా. దీక్షా. 17 పొ.

3. అనుకూలమగు.

సీ. ...వెండ్రుకలు కొప్పునకు నెయిద. హరి. పూ. 6. 177. (చాలఁగా, అందఁగా అని భావము.)

4. పోవు. చను.

ఆ. అనిన నట్ల కాక యని శౌరి యరదంబుఁ, ద్రిప్పి యాత్మ సేనదిక్కు వోవ, నిచ్చటయును వెనుక నెయిది సంశప్తకులార్చి పేర్చి కురిసి రస్త్ర సమితి. భార. ద్రో. 1. 338.

సీ. గమనించుతఱి మందగమనశ్రీఁ గారాప్తి నంటు వాయక వెంట వెంట నెయిదు. శుక. 1. 301.

క. జ్ఞాని యగువాఁడు భక్తివిహీనుం డగునేని ముక్తి కెయిదఁడు. శివ. సా. 248.

ణి: ఎయిదించు.

ఎయ్దు – ఎయిదు.

(వెళ్లు.)

చ. ...ఇప్పుడ వెసన్ మన మెయ్దక తక్కినం బశుప్రచయము దప్పిపోవుఁ దుది భంగము సేగియు వచ్చు... భార. విరా. 8. 140.

(ఎగురు)

చ. హరిగరుడుండు బ్రహ్మకలహంసము నాఖచరేంద్రులుం గర, బురవడి నద్రిపై కెగుర నోపక తత్పృథుపాదపంక్తిపై, నిరవుగ నిల్చి నిల్చి తుది కెయ్దిరి... కు. సం. 7. 977.

ఎయ్యది – ఏయది, ఏది, ఎది, ఎద్ది. స. (ఏ + అది – త. ఎద్దు, ఎదు.) 1. (క) ప్రశ్నార్థకము.

ఉ. ఎయ్యది జన్మభూమి కుల మెయ్యది యెయ్యది యున్నచోటు పే, రెయ్యది మీర లిందులకు నిప్పుడు వచ్చినదానికిం గతం, బెయ్యది నాకు నంతయును నేర్పడఁగా నెఱిఁగింపుఁడు... భార. విరా. 1. 190.

(చ.) కాక్వర్థకము (లేదు అను తాత్పర్య మిచ్చును.)

గీ. స్వాస్థ్య మెయ్యది జలజాక్షశక్తి మెఱసి,
నాఁడె స్వర్గంబు గైకొనినాఁడు బలియె...
దశా. 2. 78.

2. యచ్ఛబ్దార్థకము.(అది తచ్ఛబ్దార్థకము నపేక్షించును.)

ఉ. ఎయ్యది కారణంబుగ మహీపతియంచిత
ధైర్యకంచుకం,బయ్యతనుండు సించె నల
రమ్ములచే నది కారణంబుగాఁ, దొయ్యలి
రాజనందనునితోడన కూర్పఁ దలంచుచున్న
యా, దయ్యమునెత్తికోలు తుదిఁ దాఁకుట
గానఁగనయ్యె నయ్యెడన్. నైష. 1. 81.

ఎర వి. (క. ఎరె. త. ఇరై.) 1. పక్ష్యాదుల యాహారము, ఆహారము.

సీ. అర్కమండలి కర్ధ మడ్డమైనంతనె యెర
మాని మోము బిట్టెత్తి చూచి . కేకు లుండె.
ఆము. 4. 181.

సీ. అర్ధరాత్రపువేళ నాఁకొని డస్సి నే నెర
కునై యిట్టట్టు దిరుగుచుండ. నా. పంచ.
3. 122.

గీ. కుంభకునిమందఁ బుట్టినగోవృషంబు, లేదు
నీ భూమి సస్యంబు లెల్లఁ గెలిచెఁ, గావ
నలవిగాం దేరికి దేవ యెరకుఁ, జెడితి మర
యంగవలయు మాచేటు నీవు. హరి. పూ.
6. 125.

2. (భూతాదులకు వేయు) బలి, ఆహుతి.

క. నరపతుల నెల్ల భీష్ముని, కెరగా నొప్పింపఁ
జాలనే నడవులకున్, మరలం బోయెద...
భారం. భీష్మ. 2. 8.

3. వ్యసనము.

చ. తిరుగుచుఁ బుట్టలం బొదలఁ ద్రిమ్మరు
పాముల రోసి రోసి నిష్ఠురతర దీర్ఘదండ
మున డొల్లఁగ వ్రేయుచు వచ్చి వచ్చి
య,య్యెరం నొకడుండుభంబను నహింగని
వ్రేయఁగ దండ మెత్తుడున్, హరిహరి
యంచు డుండుభమహాహి భయంపడి పల్కె
భార్గవున్. భార. ఆది. 1. 152.

(వ్యవ) వాఁడు దానియెరను బడి పోవుచున్నాఁడు.

4. ఆఁకలి.

సీ. ఆహార మాఁకలి యవనిపన్నగములు పరఁ
గుచు నుండును నెర యనఁగ. ఆం. భా.
3. 84.

(అవనిపన్నగార్థమున 'ఎఱ')

జ: ఎరగొను, ఎరవేయు.

ఎరఁగు - ఎఱఁగు.

(ఉఱుకు, దూఁకు.)

ఆ. జరఠదేహుఁడయ్యుఁ దరుణవయస్కుఁ,డట్ల
వని కెరఁగి పోయి యతని వ్రేసె. భార.
విరా. 8. 217. (శ గ పా 'అవనికుఱికి
పోయి' అని ముద్రి.)

సీ. ...మృగంబుపై కెరఁగుసింగముపోలెఁ గిట్టి
సత్యేషుని గిటడంచి. భార. శల్య.
1. 879.

(నమస్కరించు)

ఆ. ఎట్టిరాజులును మహీసురోత్తము లెదు,
రరుగుదెంచునప్పు డధిక భక్తి, నెరఁగి
ప్రియము వలికి తెరువిత్తురు... భార. ఆది
7. 111. హర. 1. 5.

జ: ఎరఁగుడు.

ఎర(ఱ)ఁగుడు వి. (√ఎర—ఱ—ఁగు.) నమస్కారము.

సీ. మ్రొక్కు దండము కేలుమోడ్పెరఁగుడు
నాఁగఁ దెన్నొందును నతి... ఆం. భా.
2 175.

ఎరగ(వ)లి వి. దావాగ్ని, కార్చిచ్చు; అగ్ని.

చ. ఎరగలిచిచ్చు కాఱడవి యెల్లను బెల్లుగ
నొక్కపాయగా, దరికొని రూపడంచిన
విధంబున...భార. భీష్మ. 2. 5.

క. ఎరగలి యెండినయడవుల, దరికొను చం
దంబు మిగుల... భా. రా. యు. 1822.
యయా. 5. 8.

ద్వి. కఱకంతునెరగలికనుచూపు మగుడ, నఱ
కాల నయనసహస్రములూపి. ద్వి. పరమ.
137. పా. 11. పం.

ఎరవ(గ)లులువోవు—దవాగ్నులచే మండు.

గీ. కనక భూషణజాలంబు కతన గజము. లెరవళ లుపోవు కొండల నెనసి యొప్పె. భార. భీష్మ. 1. 88.

ఎరగొను స. క్రి. (ఎర+కొను.) ఎఱఁగొను, మ్రింగు.

క. ఉరగము నెరగొనుగరుడుని, వెరపున నరు నణఁతు నని దివిజ వెస దాఁచెన్. ఉ. హరి. 5. 261.

సీ. సురపొన్న నెరగొన్న సొబగు పొక్కిలివాని ... కృ. శకుం. 2. 45. (ఇటఔపమ్యమును దెలుపును)

అ. క్రి. 1.—ఎరనపేక్షించు — ఆఁకలిగొను.

ద్వి. నీలకయును నిన్ను నీలంధుజములఁ, గాలుచు నోరి రాఘవుకోపవహ్ని, యెఱిఁగియు విషమిట్టు లేల క్రోలెదవు, ఎఱగొన్న పెనుఁబాము నేల త్రొక్కెదవు రం. రా. అర. 181 పు. 18 పం.

ద్వి. కోపంబు చలమును గోటలుగాఁగ, నేపటి యుండుచే యెరగొంట కాఁగ. రం. రా. యు. 293. పు. 14. పం.

(ఎఱగొను - కోపగించు. అని శ. ర. కాని రెండవ ప్రయోగమునుబట్టి ఆయర్థము సరిపడ దని తోఁచుచున్నది. మొదటి ప్రయోగములో రేఫశకటరేఫములకుఁ బ్రాస మనుకొనవలెను.)

2. మత్తెక్కు.

వ. ...మృణాళంబు లాహారంబులుగ మెసంగి యెఱగొని సుఖంచు రాజహంసంబులుం గల పులినస్థలంబులవలనను... మైరా 2. 74.

(ప్రయోగాంతరము లేదు.)

ఎరబిల్లపురుగు వి. క్షుద్రజలజంతువిశేషము.

సీ. మలిగుల్ల యెరబిల్లపురుగు గోఁదురుగప్ప కప్ప కత్తెరి యొండ్రకాయ జలగ. హంస. 4. 186.

ఎరవు వి. (క. ఎరవు. త. ఇరవల్.) కొంతకాలము వాడుకొని తిరుగ నిచ్చుటకు అడిగి తెచ్చికొను సొమ్ము.

క. ఇమ్ము నరేశ్వర మాతుర, గమ్ముల నీకార్య మయ్యెఁగాదే కడులో, భమ్మున నొండ్లవి సొమ్ములు, సొమ్మనినన్ వచ్చునే యెఱవు సత మగునే. భార. అర. 4. 147.

గీ. అఱయవచ్చినఁ దన మేను నెఱవ తనకు, నొండు రూపులు దక్కక యునికి యగుదె. భార. స్త్రీ. 1. 33. (ఇట 'ఎఱవువంటిది, అనిత్యము' అని భావము.)

2. భేదము, అఱమఱిక.

క. గురుభీష్మాదులమనములు, దురమునకుం గొంక యుండ దుర్యోధనుఁ డాతురుఁడై యొడఁబడుపఁగ నిప్పురుసున నెఱవైన యిచ్చవడు బలమెల్లన్. భార. ఉద్యో. 1. 58. (శ. ర. పా.)

గీ. ఇంత కాలంబు నాతోడ నెఱవు లేక, కూడియుడిది వటుగావఁ గోప మెల్ల, నుపశమించితి నీ వింక నుండవలదు, సొమ్ము పోకుండితేని యిప్పుడ శపింతు. వి. పు. 2. 244.

విశే. 1. ఎఱవయినది.

చ. హరి గలుగంగ నేటికి భయంబున వచ్చితి నీదు గాండివం, బెఱవుగ నిచ్చి నీవు నొగ లెక్కి హరిన్ రథిఁ జేయఁగన్న నిష్ఠురభుజవిక్రమోగ్రుఁ డగుసూతతనూభవుఁ దత్సహాయులం, బోరిగొనఁడే సుయోధనుని పోఁడిమి దూలఁగ నొక్కమాత్రలోన్. భార. కర్ణ. 3. 65.

ఉదా: ఎఱవునగ, ఎఱవుబిందె, మొ.

సా: ఎరవుసొమ్ము బరువుచేటు.

2. అన్యము, లాఁతి. అపరిచితము.

వ. మమ్మెరవుగాఁ దలంచి యియ్యెడ నిట్టట్ట నవలవదు. భార. విరా 3. 184.

3. విలక్షణము, వికృతము. విపరీతము; అస్వస్థము.

క. కని యల్లల్లన యచటికిఁ, జనుచు నిరూపించి యతని చందము దనవె, మ్మనమున కెరవయి తోఁచిన, మనుజేంద్రుఁడు చేర నరిగి మధురోక్తిమెయిన్. నిర్వ. 10. 72.

క. మఱిగినజాలమృగంబులు, దిరుగుడువడు తెఱఁగుఁ జూచి ధృతి గలఁగఁగ న, న్నరపతి బహువిధముల వచ, కెరవయి మునికూవ్య

మగుట నింపక యున్నన్. భా. రా. అయో. 279.

మ. ...మురారి సుతుఁడై పేమంబుతో నుండునా, యెరవై యున్నది చిత్తమీశ్వర కృతం బెట్లోకదే మారుతీ. భాగ. 1. 328.

4. అసక్తుఁడు, తగులు చెందనివాఁడు.

క. నరనాయక నీ వేలెదు, పురమున భూమిని మమత్వబుద్ధి గలుగక యెరవై యుండుటకుఁ గతం, బరయఁగ నెద్ది... భార. అశ్వ. 2. 91.

ఎరవిచ్చు — ఎరవుగానిచ్చు.

చ. ఇనుఁడు ప్రభావిలాస మెరవిచ్చెనొకో యన మేనఁ దాల్చు నూ,తనమణిభూషణద్యుతివితానము గ్రమ్మఁగ... పి. శకుం. 4. 142.

ఎరవుదెచ్చు — ఎరవుగాఁదెచ్చు.

సీ. చిక్కంచె యొరవుదెచ్చెద నంచుఁ జని యిచ్చుఁ గమనాతురున కింపుకాఁగిలింపు. శుక. 2. 368.

జ: ఎరవుపడు, ఎరవుసేయు.

ఎరవుపడు అ. క్రి. (√ఎరవు) భేదపడు; కలహించు

వ. అట్టియెడ సహదేవుం డా కైనేయు మద్దేశించి... మీలో మీ రెరవుపడం దగునే యలుక దక్కు మనునెడ.... భార. ద్రో. 5 371.

ఎరవుసేయు స. క్రి. (√ఎరవు) అన్యముగా భావించు, వేఱుసేయు; ఉపేక్షించు.

సీ. .... నెఱిలేక నీతోడునీడయై గెడగూడి పెరఁగిన నన్నింత యెరవుసేసి. కు. సం. 5. 602.

గీ. ఏను మీచెలి నింతేల యెరవుసేయ, వింతవారైన మొఱ యాలకింతు రకట, ప్రాణసఖులరు కావరె ప్రాణమిచ్చి, మమత విడువక మాన్పరె మధుపబాధ. పి. శకుం. 2. 75.

ఎర(చే)సేయు స. క్రి. (√ఎర.) ఎరగాఁ జేయు, బలియిచ్చు.

చ. అతని శిఖండిబాణముల కెరసేసితి ... భార. కర్ణ. 3. 129.

సీ. లోనగ కొల్లఁ బెల్లుగ నగ్గి కెరచేసి...అచ్చ. రా. సుం. 172.

ఎరియు అ. క్రి. (త. ఎరి.) 1. దగ్ధమగు, మండు, కాలు.

సీ. కమలజుపాశంబు గాలాపుఁ ద్రాడుగాఁ గాలోగ్ర దండంబు గడయుఁగాఁగ...ఆదిమత్స్య కూర్మములఁ దిగిచి. గీ. హరులలాటాగ్నిలోపల నెరియఁబెట్టి, నములు నిజభుజభూరివిక్రమము మెఱయ. కు. సం. 10. 585.

క. గురుకర్ణులయస్త్రాగ్నుల, నెరిసినయది మున్న దీని నిటుగాకుండన్, ధరపడి రక్షించితి సం,గరము దెగినఁ దొలఁగి యిపుడు గాల విడిచితిన్. భార. శల్య. 2. 387.

శ్లో. ద్రోణకర్ణాస్త్రనిర్దగ్ధః పూర్వమేవాయమర్జున. మదాస్థితత్వాత్సమరే న విశీర్ణః పరంతప. ఇదానీం తు విశీర్ణోయం దగ్ధో బ్రహ్మాస్త్రతేజసా. భార. శల్య. 63. 18, 19.

2. పరితపించు, బాధపడు.

క. పరులధనమునకు విద్యా,పరిణతికిం దేజమునకు బలమునకు మనం,బెరియఁగ నసహ్యపడు న,న్నరుఁడు దెవులులేని వేదనం బడు నధిపా. భార. ఉద్యో. 2. 58.

గీ క్రోధమోహనామకులైన ఘోరశత్రు, లిరువు రెరియించుచుండుదు రెపుడు నంత, రంగ మయ్యుభయంబు నడఁగకున్నఁ, గలదె యూరక బ్రాహ్మణ్యగౌరవంబు. భార. అర. 5. 23.

క. శర వేదన సర్వాంగము, నెరియఁగ నాకిపుడు పెదవులెండెడుఁ దృష్ణా,భర ముడుపఁదగిన నీరులు. వెరవునఁ దే నేర్తువీవ వే తెమ్మనఘా. భార. భీష్మ. 3. 429.

3. నశించు, చచ్చు.

క. కౌరవులు దమదురితమునఁ,దా రెరిసిరి కల్మషంబు దానఁ గలదె భూ,భారము వహింపు బహుయ,జ్ఞారంభణ మాచరింపు మఖిలహితముగన్. భార. శాం. 1. 105.

తోదకవృత్తము. తమతమ తప్పులఁ దా రెరియంగా, విమలమతీ యిటు వీరికి నై శో,క

మున దహింపఁగఁగాదు మనంబుగా. భాం. స్త్రీ. 1. 81.

జ: ఎరివు.

ఎరివు వి. (√ఎరియు - త. ఎరివు.) తాపము, బాధ.

ద్వి. అరయంగ నీయిచ్చువరములు సాలు, నెరివు మాన్పింపవే యేమియు నొల్ల. బస. పు. 1. 861. (ప్రయోగాంతరము లేదు.)

ఎరువంటి వి. వంజెచెట్టు (శ. ర.)

ఎరువాటు వి. (√ఎరువు) ఎరువు.

సీ. సిరివుఁగ్రపుదుమ్ము మగువంపుఁబాదుల కెరువాటు వైచిన యింపుసొంపు. రా. వి. 3. 81.

ఎరువు వి. (క. ఎరుబు - పేఁడ. త. ఎరు.) భూమి బలపఱుచుటకు వేయు పేఁడ మున్నగు దోహద పదార్థము; అటువంటి పదార్థము.

సీ. ఎలమిఁ గస్తురిబూదియెరువునఁ బెరిఁగిన సంపెంగ యున్నదే చంద్రవదన. విక్ర. 5 19.

సీ. ...సీకాయయెరువున జిడ్డువిడిచి. హం. 2. 107. (ఇట'అటకలి' అని భావము.)

జ: ఎరువాటు.

ఎరున వి. దీనారభేదము, ఒక విధమగు నాణెము,

సీ. ఎడబెట్టవంగను నెరున నా బారిముద్ర యన దీనారభేదములు చెలఁగు. ఆం. భా. 2. 274.

ఎరుసు వి. (సం. ఈర్ష్య) ఈసు, అసూయ.

ఆ. వారిలోన నగ్రవనజాతి చల్లాంబ,మఱియుఁ జిన్న పొలఁతి మల్లికాంబ, సవతు లెరుసు లేక సతతంబు మెలఁగుచు,సవతులేక యుండ్రు సమ్మదమున. రాజశేఖరవిలాసము. 1. 64.

ఎర్కు - ఎఱుకు. వి కిరాతుఁడు, వ్యాధుఁడు.

మ జననం బాదిగ నాలలోఁ బెరిఁగి సంస్కారంబు నాచారమున్, ఘనవిద్యాగ్రహణంబు లేక యడవిం గానెర్కుచందంబునన్...హరి. పూ. 9. 165. కు. సం. 6. 692.

ఎర్గు - ఎఱుఁగు.

గీ. తద్జ్ఞానం దెర్గవగుఁ గవితావిశేష,మజ్ఞానం దేమి యెఱుఁగంగనగు సమస్త,కనకవర్ణోత్కరం బొరగంట నొంసి,చూచితా కెర్గ వచ్చునే సుద్దరాత. కు. సం. 1. 32 (వ్రాత ప్రతి.)

ద్వి. వలఁతులై మనుజు లెవ్వరు నెర్గకుండ. రం. రా. ఉ. 117. పా. 20. పం.

ఎఱ - ఎఱ్ఱ. వి. 1. వానపాము, మహీలత, గండూపదము.

గీ. ఎఱల పెనుపట్లై నేలపైఁ గొఱలఁ జొచ్చె. విక్ర. 4. 27.

2. అరుణిమ, ఎఱుపు, రక్తిమ.

సీ. ఈఁగ మిక్కుట మయ్యె నెఱ నింగిఁ గడు మించె నిడుదలై తిలకించె నీరుకాళ్లు. హరి. పూ. 7. 160. ప్రబంధ. 78.

విశే. ఎఱ్ఱనిది, అరుణము.

క. ఎఱమంట లుమియు మూడ్కలఁ, జుఱ చుఱఁ జూచుటయు...హరి. పూ. 2. 66.

ఉ. నెత్తుటఁ దోఁగి నేల యెఱనింగి తెఱంగున నుండె నక్కమా,రోత్తముఁ డందుఁ జంద్రుక్రియ నొప్పె ... భాం. ద్రో. 2 127.

జ: ఎఱగందు, ఎఱగన్ను, ఎఱమట్టి, ఎఱసంజ.

ఎఱఁగు - ఎరఁగు అ. క్రి. (క. ఎఱగు - దిగు. త. ఇఱంగు - దిగు.)

1. (మీఁదికి) ఉఱుకు, దూఁకు.

క. విఱిగినయలువులతునియలు, మెఱచుచు దివి కెగయఁదొడఁగె మింటికి వడిఁ బోం, గెఱఁగెడు వీరుల వెనుచని, యెఱకలుగొని క్రమ్మఱింప నెగయువిధమునన్. కు. సం. 11. 738. (ఇట 'ఎగయ' అని భావము.)

2 వ్రాలు, దిగు.

ఆ. దానిమీఁదనుండి వాని రెంటిని భుజింపంగ మదిఁ దలంచి పంచయోజనములు నిడుపు గల్గు రమణీయశాఖపై. గరుడుఁ డెలమి నెఱఁగెఁ గురువరేణ్య.

క. ఎఱఁగినయప్పెమ్మువ్రేఁగున, విఱుగుటయును ....భార. అను. 1. 286, 287.

గీ. కరులదానంబులకు మధుకరము లెఱఁగి, కుంజరమ్ములు నీటిలోఁ గ్రుంకియున్న, మీఁద సుడియుచు నుండెఁ దుమ్మెదలు వాయ, కుదధి కెఱఁగిననీలనీరదము లనఁగ. కు. సం. 1. 96.

3. అభిముఖమగు, ప్రవణమగు.

గీ. నెఱయ రసవంత మగుకృతి కెఱఁగ నేర, రల్ప రసకృతి కెఱఁగుదు రల్పు లెల్లఁ, జెఱకు విడిచినరసమున కెఱఁగి రాక, పిప్పి కరిగెడు నీఁగల పెల్లువోలె. కు. సం. 1 53.

4. నమస్కరించు.

సీ. ...తండ్రికి రేపు మ్రొక్కి యాచార్య విప్రులకు వరుస; మఱి మ్రొక్కునది వీరి కెఱఁగుట తక్క దేవార్చనంబునకు మున్నన్యుకడకుఁ జనఁ గాదు.... భార. అను. 4, 105.

సీ. అతనియున్నెడ కప్రకాశతఁ జన్న నెఱిఁగి యమ్మహాత్ముఁ డెఱఁగిభక్తిఁ, బూజించి ...భార. అను. 4. 348.

ఎఱక వి. (√ఎఱఁగు ? క. ఎఱకె. త. ఇఱగు, ఇరక్కై) 1. పక్షిఱెక్క.

క. ఎఱకలు విచ్చుచుఁ దుండము, తెఱచుచు వ్రేఁగడరి సొగసి త్రెళ్లి వివశుఁడై యఱచిన నోడకు మని హరి, నెఱి సక్కఁగఁ ద్రోచి యెత్తె నెగయఁ గృపన్. భార. ఉద్యో. 3. 301, కర్ణ. 2. 72.

2. భుజము.

ద్వి. చంద్రహాసం బెత్తి జానకి వ్రేయ నింద్రారి గమకింప నెఱకలు వట్టి. రం. రా. సుం. 252. పా. 7. పం. (శ. ర.)

('జానకి నేయ, నింద్రారి గమకించునెడఁ గేలు వట్టి' ముద్రి.)

ఎఱగందు వి. (√ఎఱ) నెత్తురుకందు, లేఁతబిడ్డ.

చ. ... కరుణయొకింత లేక యెఱగందుల దేవకి గన్నయార్వురన్ ...చంపెఁగంసుఁడు ...హరి. పూ. 5. 106.

ఎఱగన్ను వి. (√ఎఱ) 1. ఎఱ్ఱనికన్ను. మద్యపానాదులచే ఎఱ్ఱఁబడినకన్ను. మనుచ. 6. 44.

2. శివునియొక్క యగ్ని నేత్రము. శివుని మూఁడవకన్ను.

చ. హరునెఱగంట్రమ దిన లతాంతశరుఁ... వరాహ. 11. 37.

క. వెలిపట్టును బులితోలును, మలయజమును భూతిపూఁత మణులుఁ ఫణులున్, దిలకము నెఱగన్నుఁ గల, వెలఁదియు మగవాఁడు నైన వేలుపుఁ గొలుతున్. ద్వా. 7. 107.

ఎఱగొయ్యి వి. క్షుద్రతృణవిశేషము. హంస. 5. 45.

ఎఱచి వి. మాంసము.

క. ఉఱ వగు నారుగపంటలు, గొఱియలపాఁడి యును దఱ చగుం బురుషులకుం, దెఱవల చుట్టము లయ్యెద, రెఱచియ భక్షియింతు రర్థి నెల్లజనంబుల్. భార. అర. 4. 395.

ద్వి. మఱి యట్లుగాక నీమవసువచ్చినను, నెఱచులుఁ గఱకుట్లు లెన్నేనిఁ గలవు. బస. పు. 3. 662.

జ. ఎఱచిదిండి, ఎఱచిమేపరి.

ఎఱచిదిండి వి. (√ఎఱచి) క్రవ్యాదుఁడు, రాక్షసుఁడు; రాక్షసి. అచ్చ. రా. అర. 121.

ఎఱచిపిడుక వి. చోరపుష్పి (వృ. వి.)

ఎఱచిమేపరి – ఎఱచిదిండి. అచ్చ. రా. కిష్కిం. 65.

ఎఱబఱము వి. ఎఱబఱికము, రోఁత.

సీ. ఈరీతిఁ బుట్టినయింటికిఁ జొచ్చినయింటికి నెప్పుడు నెఱబఱంబు. గీ. సేయకాయంబు తో నుంట సిగ్గుగాదె. వరాహ. 6. 3.

విశే. అసహ్యము, రోఁతకలిగించునది.

క. నిపుణుల చెవి కెఱబఱమగు, నుపమలు వొక కొన్ని గలవ యొక్కొకచోటన్, తపవోలె జముఁడు కృష్ణుఁడు, విపినంబువోలె వనధి విపులం బనఁగన్. కావ్యా. 5. ఉల్లా. 13.

జ: ఎఱబఱికము

ఎఱబఱికము వి. (√ఎఱబఱము) 1. రోఁత. అసహ్యత.

క. కాంతామణియును జంద్రుఁడు, మంతనమునఁ దెలిఁగి మెలఁగుమార్గముఁ జూడన్, వింతగఁ దోఁచిన మది నొక్కింతయునున్ సంశయించి యెఱబఱికమునన్. శశాం. 4. 10.

2. భేదము, అరమఱిక.

చ. అఱమర యేల నే నిలుచునాశ్రమదేశము నీదె కాదె నీకెఱబఱికంబు లేక యుఁక నిచ్చట నున్న తపస్వికాంత లందఱు నుచితోపచారము లొనర్పఁగలారు వివేకశాలినుల్. ఉ. రా. 6. 312.

ఎఱమట్టి వి. (√ఎఱ) అలంకారముగా గోడలకుఁ బూయు నొకవిధ మగు ఎఱ్ఱమన్ను, జేగుఱుమట్టి.

సీ ఎఱమట్టిపూఁతచే మెఱుఁగారు గోడల ... వైజ. 4. 80. హంస. 1. 161.

ఎఱసంజ వి. (√ఎఱ) సంధ్య (సాయంసంధ్య. ప్రాతస్సంధ్య)

క. అఱిముఱిని గ్రుంకుమలపై, నెఱసంజను గ్రమ్మినట్టి యొంవలిసెగ బిట్టఱిమినఁ జని వడిఁ గ్రుంకెన్. బఱపున వనఁ బ్రొద్దు గుంకెఁ బడమటికడలిన్. యయా. 5. 8.

సీ ఎఱసంజకెంజాయ కెదురు మొగ్గములై కమపట్టు వల్కలాగ్రములు దూల రామా. 5. 114.

ఎఱిఁగించు స. క్రి. (√ఎఱుఁగు) ఎఱుఁగఁజేయు. (ప్రకటించు)

సీ. ...ప్రాసశక్తి,కుంతతోమరగదా కుశలత్వ మెఱిఁగించువారునుగా నిట్లు వసుధలోన

ఆ. రాజసుతులతోడ రమణఁ బాండవధృత, రాష్ట్రసుతులు వృద్ధరాజులొద్దఁ, దద్దయును ముదమునఁ దమతమవిద్యలు. మెఱసి రెల్ల జనులు మెచ్చి పొగడ భార. ఆది. 6. 11.

గీ. చిత్రజుని శౌర్య మెఱిఁగించెఁ జిత్రశాల. క్రీడా. 191.

(తెలియఁజేయు.)

క. అన విని తగుమాటల నాతని గొందలపాటు పాండుతనయుండు గ్రమంబున డిందుపఱిచి యందము, సనఁగా నెఱిఁగించి పట్టె శంఖము మఱియున్. భార. విరా. 4. 178.

క. ...అప్పావకుఁడు నీలకేతున కేవిధమున నల్లుఁడయ్యె నెఱిఁగింపు మనన్. జై. భా. 4. 34.

(నేర్పు. అభ్యాసపఱుచు)

వ. క్రేపులం గొవని యావులం దొలఁగం గట్టి పిల్లు వెట్టియు మందులు సల్లియుం జాల దుఃఖపఱిచి చేఁ బెఱిఁగించువారును ... హరి. పూ. 5. 142.

ఎఱుఁగు — ఎర్గు. స. క్రి. (క. త. మ. అఱి.) 1. తెలియు.

క. ...ధర్మం, బెఱుఁగుచు నెఱిఁగినదానిని, మఱవ కనుష్ఠించునది సమంజసబుద్ధిన్. భార. 3. 203. కు. సం. 6. 701.

2. నేర్చు, అభ్యసించు.

క వేదములు తదంగంబులు, వేదాంగప్రముఖనిఖిలవిద్యలును ధనుర్వేదము నెఱిఁగిరి.. వాసిష్ఠ. 1. 68.

క. నీతి విచారించినచో, జాతులయం దెల్ల విప్రజాతికిఁ బ్రతి లే, దేతఱి బాపఁడ వయ్యును, నీ తెఱఁగున దొంగిలింప నెట్లెఱిఁగితిరా. వి. ప్ర. 5. 36.

3. అనుభవముచే గ్రహించు; అనుభవించు.

క. హరికులిశహతి యెఱుఁగని, గురుతరపక్షములతోడికులగిరివోలెన్, గరుడుండు గగనగతి నుగ్ర, తరజవమున నరుగుదెంచి తల్లికి మ్రొక్కెన్. భార. ఆది 2. 41.

సీ. సంతోషహృదయులై సర్వకాలంబును దుఃఖమెఱుఁగరు.... వి. పు. 3. 61

వినియెఱుఁగఁడు — వినలేదు.

చూచియెఱుఁగఁడు — చూడలేదు.

క. ...ఇట్టిసభన్. మానవలోకేశ్వరులం, దేనెన్నఁడుఁ జూచి వినియు నెఱుఁగ ధరిత్రిన్ భార. సభా. 1 58.

చొచ్చి యెఱుఁగఁడు — చొచ్చుట యెఱుఁగఁడు. ప్రవేశించినవాఁడు కాఁడు. భార. ద్రో. 2. 141.

తన్నుఁ దా నెఱుఁగక – స్మృతి తప్పి; అవివేకి యయి.

వ. దేవా యీవేళ కావజ్రనాభుండు ప్రాభవాభిమానంబునఁ గన్నుఁ గానమిఁ దన్నుఁ దా నెఱుంగకున్నవాఁడు. ప్రభా. 1. 117

(వ్యవ) వాఁడు ఒడలెఱుఁగక తిరుగుచున్నాఁడు.

ఎఱిఁగి యెఱిఁగి (ఎఱిఁగి + ఎఱిఁగి - భృశార్థమునం దామ్రేడితము.) - బాగుగా తెలిసి. భార. అర 3. 321.

జ: ఎఱిఁగించు, ఎఱుక, ఎఱుకచేయు, ఎఱుకత, ఎఱుకపడు, ఎఱుకపఱుచు, ఎఱుకసాని, ఎఱుకువ.

ఎఱుక వి (√ఎఱుఁగు-క అఱికె. త. అఱిక్కై.)

1. తెలివి, జ్ఞానము.

క. ఎఱుక గలవారి చరితలు, గఱచుచు సజ్జనుల గోష్ఠిఁ గదలక... భార. ఆది. 3. 208.

2. స్మృతి.

ఆ. ఎల్ల వారు నెఱుక లెడలి చొక్కి నిద్రాతిశయము గూరినట్టులైరి... భార. విరా. 5. 208.

3. ఆనవాలు, చిహ్నము, గుఱుతు.

క. పురహర్మ్యవిహారిణు లగు, తరుణుల వదనములతోడఁ దడఁబడు నని పం,కరుహభవుఁ డెఱుక యిడెఁగా,కరయం గం దేల యిందునందు ఘటించున్. కేయూర. 1. 58.

సీ. కూడియుండుట కోర్చుకొనుటయ సూచనమన్నించుటకు మంచిమాట యెఱుక. నీతి. 25.

4. పరిచయము.

గీ. పూర్వసఖుఁడైన యాదవపుంగవుండు, మిమ్ముఁ గొడగన్న సిరు లెల్ల మిన్నకొసఁగు, నెఱుక పిడికెఁడు ధన మన్న గుఱుతుమాట, తథ్యమే కాదె యొండైనఁ దావనేంద్ర. కుచేల 1. 46.

5. సోదె.

క. ఇఱుకువలిగుబ్బచన్నుల, యెఱుకుంజవరాలొకర్తె యెఱుకో యవ్వా,యెఱుకో యని తన చందం, బెఱుకపడంగా హాజార మెలమిం గదిసెన్. కుక. 1. 11.

6. జోస్యము.

గీ. రాజునకుఁ గీడుపుట్టెడు రాజ్యమడఁగు, ననుచు నెఱుక చెప్పెడు జ్యోతిషాధములను, గుడుపుకొఱకు విప్రాకృతి గొన్న శూద్రుఁ బణసహస్ర దండము గొనఁ జాడి గలదు. విజ్ఞా. ప్రా. 187.

ఎఱుకచేయు స. క్రి. (√ఎఱుక) 1. తెలియఁజేయు, తెలుపు.

ఆ. ద్వారపాలు రచట వారింప శాంతిమై, నూరకున్నఁ జూచి వారు వెఱచి, లోనికెఱుక చేసి లోఁగుచువారు దన్నుప నరిగె నృపగృహంబు పేర. భార. శాం. 6. 263.

ఎఱుక చేసికొను – సరకుచేసికొను, లక్ష్యము చేసికొను.

క. మొదలె సివవెట్టి యటువయి, ముదిమది వెసఁ దప్పి కోపమున నాడిన నీ,వది యెఱుకచేసికొని యలు,గుదువా నేఁ గాక యామె గుఱుతా నీకున్. వైజ. 4. 59. (ఈ యర్థమునఁ బ్రయోగాంతరములేదు.)

ఎఱుకత వి. (√ఎఱుక) సోదెచెప్పు స్త్రీ

క. ఎఱుకత యిట్లనియెను నా,యెఱుకయ జీవనము జనుల కెల్ల ... వేం. మా 5. 9.

ఎఱుకపడు అ. క్రి. (√ఎఱుక. త. అఱియప్పడు.)

1. తెలియు, విదితమగు; స్పష్టమగు, ప్రకటితమగు.

క. ...పెన్నిధుగును గాడ్పును జనులకుఁ, బడుటయు వీచుటయు నెఱుకపడియెడు భంగిన్. భార. ఆది. 6 113.

ఆ ...ప్రథమపుత్రస్నేహ, మెఱుకపడకయుండ నింతియుండె. భాం. ఆది. 6. 61.

క. అలయుపమేయము ఛన్నత,నలరఁగ వార్యమాణ మగునుపమానం, బిల నెఱుక పడఁగ భ్రాంతిమ,దలంకరణ మయ్యె దీని నాపాదింతున్. వరప. 5. 56 నిర్వ. 7. 121.

2. అనుభవించుచున్నట్లు తెలియఁబడు

గీ. అధిక దుఃఖ రోగార్తున కౌషధంబు, సురుచిరంబుగ భార్యయ చూవె యెందు, నౌవర భార్యా సమేతుఁడై యున్నవాని, కెంతలయ్యును నాపద లెఱుకపడవు. భార. అర. 2. 73.

ఎఱుకపఱుచు స. క్రి. (√ఎఱుకపడు.) 1. తెలియఁజేయు, బోధపఱుచు

గీ. ఇంక నీవయిఁ గరుణచే నెఱుకపఱుతు,సాంఖ్యయోగంబు విను మాప్రసంగ మనఘ. సీతారా. 2. 4.

2. ప్రకటించు.

వ. ...ఇంగితం బెఱుకపఱుచుకొని... ఆము. 5. 55.

ఎఱుక(ల)సాని (√ఎఱుక) – ఎఱుకత.

ఉ ఈముఖపంకజంబురుచులు ... సామజయాన యీయెఱుకసాని కిదేలయొ యింత యొప్పునే. వీర. 3. 176.

గీ. పల్కి రిట్లని తల్లి యాపట్టనమున, కొనం నెఱుకలసాని వచ్చినది దాని, నిటకు రప్పించి సుతకష్ట మేవిధమునఁ, దీఱునో తద్రహస్యంబుఁ దెలియ నడుగు. వే. మా. 5. 11.

ఎఱుకు-ఎరుక్క వి. (త. ఎరుక్కు – చంపు.) కిరాతుఁడు, వ్యాధుఁడు.

క. ఎఱుకని యెఱుఁగక మిమ్మున్, మఱకువ మార్కొన్న తప్పు పఱవుఁడు...భార. అర. 1. 327.

మ బలుఁడుం గృష్ణుఁడు నాఁగఁ జెప్పఁబడు గోపాలార్భకుల్గాసిన స్థలిలోఁ గారెఱుకుం దవంబునన యిందాఁకం బ్రవర్తిల్లినారు... హరి. పూ. 9. 54.

'కిరాతభేదము' అని ఆం. భా. 2. 289.

ఱ: ఎఱుకెత.

ఎఱుకువ వి. (√ఎఱుఁగు – త. అఱి.) 1. తెలివి, జ్ఞానము. 2. అనురాగము.

వ. ...ఏను...సుతపుం డనువాఁడ నీ మృగియందు బద్ధానురాగుండనై మృగరూపంబు ధరియించి దీనివెనుక వచ్చితి. నావలన నిదియు నెఱుకువ గలిగియున్న తఱి నీవిట్లు చేసితి... మార్క. 5. 241.

ఎఱుకెత వి (√ఎఱుకు.) కిరాతస్త్రీ.

గీ. ...ఎఱుకెత యనఁ గిరాతి గా నెనఁగుచుండు. ఆం. భా. 2. 108. (ఎఱుకత – అపముద్రి.)

ఎఱుపు వి. (√ఎఱ్ఱ) ఎఱ్ఱన, రక్తవర్ణము.

ఎఱ్ఱ – ఎఱ. వి. 1. వానపాము.

ఆ. అలయఁకేసి మలిచి యడిగండ్లు మలిగండ్లు, తిరిపెమిడెడుకటిక తేజరిల్ల, నెలమి మన్నుదినెడు నెఱ్ఱలై పుట్టును, విశ్వదాభిరామ.. వేమన. 8. 84.

2. ఎఱుపు, ఆరుణ్యము.

ద్వి. మిక్కిలియైన నీమీఁదికోపమున, నక్కన్నులం దెఱ్ఱ యమరినవాఁడు... వాఁడె పో రాముండు వనజాప్తకులుఁడు. రం. రా. యు. 332. పా. 16. పం.

రగడ. కన్నె చంటిముట్టిగిఱఁ గన్నఁ గన్నతల్లి దిట్టు. నన్ను సకియ నిట్టు లేటి కంటి కంటి కెఱ్ఱ పుట్టు, వరాహ. 3. 92. (కంటి కెఱ్ఱ పుట్టు – కోపముగలుగు.)

(వ్యావ) నన్నుఁజూచిన వానికిఁ గన్నెఱ్ఱ. (కన్నెఱ్ఱ – అసూయ.)

3. నెత్తురు.

సీ. రక్తాభిధాన మెఱ్ఱ యనంగ నెత్రు నా నెత్తురనంగను నెగడుచుండు. ఆం. భా. 2. 182.

సీ. పిసుగీక పెనఁగినఁ బెద్దనొంపక యెఱ్ఱఁ గాఱించి....ఆము. 6. 78.

విశే. ఎఱ్ఱనైనది.

మ. ధర కెంధూళులు కృష్ణరాయలచమూధాటీగతిన్ వింధ్యగ,హ్వరముల్ దూఱఁగఁ జూచి తా రచటఁ గాఁపై యుండుటన్ జాల న,చ్చెరువై యెఱ్ఱనివింత చీఁకటులు వచ్చెన్ జూడరే యంచు వే,సారిదిశా జాతురు వీరరుద్రగజరాట్ శుద్ధాంతముగ్ధాంగనల్. మనుచ. 1. 38.

సీ. కట్టెఱ్ఱసెరలదీర్ఘవిలోచనంబులకడల నగ్నిస్ఫులింగంబు లురల. నైష. 7. 46.

గ్రుడ్లెఱ్ఱ సేయు - కన్నులెఱ్ఱ సేయు. కోపగించు.

గీ. మున్ను కొన్నాళ్లు పలుగాకిమూఁకలోనఁ,
గలసి మెలఁగిన తెఱఁ గెల్లఁ గానిపింపఁ,
గేడియలమీఁద గ్రుడ్లెఱ్ఱ సేయ రాకు,
కోయిలా యింక నీ యిల్లు గూలిపోను,
నీలా. 3. ౬౫.

జ: ఎఱుపు, ఎఱ్ఱకాంచనము, ఎఱ్ఱగందము, ఎఱ్ఱగడ్డ, ఎఱ్ఱగన్నేరు మొ.

ఎఱ్ఱకాంచనము వి. (√ఎఱ్ఱ) వృక్షవిశేషము.

సీ. తెల్లకాంచనము తుందిల మెఱ్ఱకాంచనముప్పి
తెల్లుప్పి నీరుప్పి యుప్ప. హంస. 4. 11.

ఎఱ్ఱగందము వి. (√ఎఱ్ఱ) కుచందనము (శ. ర.)

ఎఱ్ఱగడ్డ వి. (√ఎఱ్ఱ) నీరుల్లి. (వృ. వి.) (శ. ర.)

ఎఱ్ఱగన్నేరు వి. (√ఎఱ్ఱ) చండకము. (వృ. వి.) (శ. ర.)

ఎఱ్ఱగలిజేరు వి. (√ఎఱ్ఱ) వర్షకేతువు (వృ. వి.) (శ. ర.)

ఎఱ్ఱగిసె వి. (√ఎఱ్ఱ) లాలసి. (వృ. వి.) (శ. ర.)

ఎఱ్ఱగురిజ వి (√ఎఱ్ఱ) కృష్ణల. (వృ. వి.) (శ. ర.)

ఎఱ్ఱగొల్ల వి. (√ఎఱ్ఱ) ఒకానొక గొల్లజాతి (జ.) ఆజాతివారు. (శ. ర.)

ఎఱ్ఱగోరఁట వి. (√ఎఱ్ఱ) కురవకము. (వృ. వి.) (శ. ర.)

ఎఱ్ఱచిత్రమూలము వి. (ఎఱ్ఱ) ఓషధివిశేషము.

సీ. ...తిప్పతీఁగె విష్ణుక్రాంత తిం డ్రెఱ్ఱచిత్ర
మూలము దొండతీఁగె ముల్లంగి...హంస. 4. 10.

ఎఱ్ఱచీమ వి. (√ఎఱ్ఱ) రక్తపిపీలిక. ఆము. 2. 70.

ఎఱ్ఱచేమంతి వి. (√ఎఱ్ఱ) రక్తసేవంతిక. (వృ. వి.) (శ. ర.)

ఎఱ్ఱతుమ్మ వి. (√ఎఱ్ఱ) రక్తారిమేదము. (వృ. వి.) హంస. 4. 9.

ఎఱ్ఱతుమ్మి వి. (√ఎఱ్ఱ) ఒకజాతికూరాకు. హంస. 4. 10

ఎఱ్ఱతుమ్మెద వి. (√ఎఱ్ఱ) గండోలి. (శ. ర.)

ఎఱ్ఱతెగడ వి. (√ఎఱ్ఱ) కాకనాసిక. (వృ. వి) (శ. ర.)

ఎఱ్ఱదాపెనము వి. (√ఎఱ్ఱ) వృక్షవిశేషము. హంస. 4 11.

ఎఱ్ఱన విశే. (√ఎఱ్ఱ) ఎఱ్ఱనిది.

క. ఆకులు మిక్కిలి తెల్లన, ప్రాకటముగ వాని
పండ్లు పచ్చన పుష్పానీకంబు లరయ
నెఱ్ఱన. భా. రా. యు. 1600.

వి. ఎఱుపు, అరుణిమ.

ఎఱ్ఱ(ని)వేలుపు వి. (√ఎఱ్ఱ) 1. జ్వలనుఁడు, అగ్ని (శ. ర.) 2. అరుణుఁడు, సూర్యుఁడు. (చి. ని.)

ఎఱ్ఱపులుము వి. (√ఎఱ్ఱ) కుష్ఠభేదము (శ. ర.)

ఎఱ్ఱపోతమ్మ వి. (√ఎఱ్ఱ+పోతు+అమ్మ.) ఒకానొక గ్రామదేవత. ద్వా. 3. 21.

ఎఱ్ఱపోలిక్క వి. (√ఎఱ్ఱ) వృక్షవిశేషము. హంస. 4. 11.

ఎఱ్ఱప్రత్తి వి. (√ఎఱ్ఱ) రక్తకార్పాసము.

ఎఱ్ఱమన్ను వి. శౌ. (√ఎఱ్ఱ) శోణమృత్తిక. (చూ. ఎఱ్ఱమట్టి)

ఎఱ్ఱమల్లె వి. (√ఎఱ్ఱ) ముచుండ. (వృ. వి.) (శ. ర.)

ఎఱ్ఱమీను వి. (√ఎఱ్ఱ) రోహితము (శ. ర.)

ఎఱ్ఱమునగ వి. (√ఎఱ్ఱ) మధుశిగ్రువు. (వృ. వి.) (శ. ర.)

ఎఱ్ఱలొద్దుగు వి. (√ఎఱ్ఱ) పట్టిక. (వృ. వి.) హంస. 4. 11.

ఎఱ్ఱవాఱు అ. క్రి. (ఎఱ్ఱ+పాఱు) 1. ఎఱ్ఱనగు. 2. కోపగించు.

సీ. ప్రతిఘటించు చిగుళ్లపై నెఱ్ఱవాఱినరితి
మున్నవి వీని మృదుపదములు. మనుచ. 2. 36.

సీ. ... పాణిపాదము లె(దం లె?)ఱ్ఱవాఱఁ
దొడఁగె.

గీ. అనుచు జాలినకరణి బాల్యంబు జాఱె. ఆము. 6. 7. (రెండర్థములకు నుదాహరణములు)

ఎఱ్ఱాముదపుఁజెట్టు వి. (√ ఎఱ్ఱ) హస్తిపర్ణి. (వృ. వి.) (శ. ర.)

ఎల^{1} విశే. (క. ఎళె త. ఇళై.) (దీనివృత్తిలోనే ప్రయోగములు కనఁబడుచున్నవి.) 1. లేతది, కోమలము.

సీ. ఎలదీఁగ... భార. విరా. 2. 168.

2. అభినవము.

సీ. ఎలజవ్వనము.... భార. ఆది. 8. 27.

3. స్వల్పము.

చ. ఎలనవ్వు. భార. శల్య. 1. 186. — మందస్మితము, చిఱునవ్వు.)

క్రి. విశే. స్వల్పముగా, కొంచెముగా.

క. ...అతం డెల నగుచున్. జై. భా. 5. 132

గీ. అంతఁ బరకాలుఁ డెల చూచునాత్మభృత్యు, లీలఁ బెట్టియుఁ జేబుట్టలిడియు మిగులఁ, దన్ను నెచ్చరింపఁగ నార్చి తాఁకె వారిఁ, గడు నడవిఁ జేర్చు నొక వాఁకకనుమలోన. పరమ. 4. 205.

జ: ఎలగోలు, ఎలదోఁట, ఎలనాఁగ, ఎలనీరు, ఎలపొంగ, ఎలప్రాయము, ఎలమావి.

ఎల^{2}-ఎడ^{2} విశే. ఎడమ, కుడికానిది.

గీ. ....యోధు,లెలమి నెలవంక వలవంక బలసి కొలువ. దశా. 1. 127.

వ. విలసిల్లు రామభద్ర విజయరాఘవేంద్రులు ఎలవంక వలవంక నెనసి కొల్వఁగను. రఘునా. 16. పొ.

ఎల^{3} విశే. సాటి.

ఆ. ఎమ్మెకాఁడ యగ్గి యెల గాఁగఁ బెండిలి, యైన చెలిని డించి యకట యొంటి, నేఁగఁ దగునె మీర లెఱుఁగని నడవడు, లింకఁ బుడమిఁ గలవె యేర్పరింప. అచ్చ. రా. అయో. 70. (ప్రయోగాంతరము కనఁబడలేదు.)

ఎలగోలు వి. (√ఎల^{1}) 1. ప్రథమకృత్యము, మొదటిపని.

గీ. మనుజనాథ కుమారుండు మాయ యవ్వ, డర్పణము నేయు మధుపర్క మాదరించె, నానుదక్షిణకెమ్మోవియమృతరసము, క్రోలు సన్నాహమున కెలగోలుగాఁగ. సుద. 5 154.

2. ప్రథమయుద్ధము, తొలిపోరు.

మ. కలయంబర్వినచూపుతూపుటెలగోల్గావించి వేమించి య,య్యలినీలాలకయున్ విభుండు తమి బాహాబాహిఁ బోరాడఁగా, వలరాయండు ప్రసూనవర్షముల శేవల్ చూపి నట్లయ్యె న,య్యలరుంబోఁడికిఁ గొప్పు వీడి వడి క్రందై క్రొవ్విరుల్ చిందఁగన్. రాజగో. 8. 25.

సీ ...గీర్వాణచమూసమూహములతో సేనాని యెలగోలు చేసి రాత్రించరసైన్యముల బారిసమరె నాదైత్యులు సురల మార్కొని యేపు చూపుచోట. వరాహ. 6. 114. ద్వి. పరమ. 4. 298. పొ. 18. పం.

3. ప్రథమ ప్రసారము.

గీ. దవుల జల్లనితూఱ నంతకు మునుపటి, జల్లు నీరూనివచ్చు నాజల్లు మొదలి, గాలి యెలగోలుచేఁ గొమ్మ కదలి జల్లు, తల పడకమున్నె వంగుళ్లఁ దడిపెఁ దరులు. ఆము. 4. 130.

4 ముందటిసేన; కాల్బలము.

చ. కులగిరి రాజనందనుఁడు కూరిమి నాథువ నాభినందితం, దలఁపఁ దలంపులోపల నెదర్పక కేతనవల్గనంబు లం,చల యెలగోలు నంబుజవిశాలశిలీముఖతాండవంబు లు,త్పలదళమండలాగ్రములు పైకొను నెట్టివో తత్ప్రభావముల్. వసు 2. 114. (ఇది 'కలకలము'నకుఁగూడ నుదాహరణము.)

గీ. శాత్రవభయంకరోద్దండచండపటిమ, మెండుకొనుచుండ నెలగోలు గండుమెఱసి. రంగా. 8. 34.

సీ. జింకతత్తడులతోఁ డెంకి నిల్వనికల్లి మేని క్రిమ్మరితేర్లు మెండుకొనఁగ ... పూఁదేనె తేటల పొగరుపాటల తెక్కలీలి డాల్దాఁ బెలగోలు నడువ. గీ. నిట్టుచతుర్విధదళ

ము లుద్భటము గాఁగ... ఉ. హరి. 8. 12.

5. కోలాహలము. కలకలము, అలజలము; సంకుల సమరము, దొమ్మిజగడము.

ఉ. అల్లది కంటివే నృపకులాగ్రణి మంథమహీధరంబు రా,గిల్లెఁ బ్రఫుల్లకింశుకవికీర్ణరుచిచ్ఛవి పిక్కటిల్ల నీ, యుల్లసిత ప్రతాపదహనోగ్రశిఖావలి తాను మున్న య,ఱ్ఱల్లిదుఁడై నరక్కసునిపై నెలగోలున వచ్చెనో యనన్. రాజ. చ. 2. 44.

ద్వి. పదిలమై చోళభూపతివరూథినికి, నెదురుగాఁ జనుదెంచి యెలగోలు నేయ. ద్వి. పరమ. 6. 467. పా. 2. పం.

ఉ. .... అమరాసురసైన్యము లంత నెంతయున్, గోపము లగ్గలింప నెలగోల్ జగడంబునఁ జేరి చేరి... శశాం. 5. 19.

విశే. ప్రథమము, ముందటిది; సేనాముఖమునందుండునది.

సీ. ఎలగోలుజల్లు మున్వెళపెళ నేటవాల్పడిగాలి నట్టిండ్లఁ దడిపి చనఁగ,నట్టె తో వడగండ్ల కట్టావులు కమారు మావులు రేఁచి రెండవదియుఁ బన. ఆము. 4. 91.

వ. ...ఎలగోలుచూపుల నితరేతరధైర్యంబులు గంటివడ... పారి. 2. 52.

ఉ. ...క్రొన్ననవింటివాని యెలగోలుదురంబొనరించి డస్సిన, ట్లున్నది మేను... శుక. 8. 175.

ద్వి. ...ప దెనిమిదివేల యెలగోలు ప్రజల... రఘునా 12 పా.

వ. ...ఎలగోలుమూఁకల గగ్గోలు కేకలకు... ఉ. హరి. 8. 110.

క్రి. విశే. బోరున, పెద్దరొదతో.

సీ. పుష్కలావర్తకాంభోధర వ్రాతంబు లెలగోలు వర్షించు నెన్నఁడేని. కాశీ. 2. 51.

ఎలదాయరక్కసుఁడు వి. బిరుదవిశేషము. (శత్రుభయంకరుఁ డని భావము. ఇది పూర్వము కొందఱు సామంతరాజులు పెట్టుకొనుచుండెడి బిరుదము.)

వ. సప్తసహస్రావనీవల్లభ మల్లికావల్లభ ఎలదాయరక్కసపరబలకక్కెస ... శ్రీమన్మహామండలేశ్వర పరిచ్ఛేదఅల్లాడనాథదేవండు.... ద. శా. 4. 986.

ఎలదాయసింహుఁడు మి. వి. బిరుదవిశేషము.(శత్రువు లనుగజములకు సింహము అయినవాఁ డని తాత్పర్యము.)

వ. ఎలదాయసింహ విక్రమసింహ... నామాది ప్రశస్తిసహితంబున శ్రీమన్మహామండలేశ్వర కొండ పడ్మటిబుద్ధరాజు శకవర్షంబులు 1070 అగు నేఁటి ... ద. శా. 4. 678, 663, 692.

ఎలదోఁట వి. (√ఎల^{1}) ఉద్యానము, ఉపవనము.

మ. ఎలదోఁటల్ వనముల్ వధూకుచములద్రీంద్రంబు లాఁకంటికిన్, ఫలముల్ వాతెఱలు.... సంభోగంబు కైవల్య మం,దుల లీలారతి నుండు మానవులకు .... కాశీ. 1. 21.

ఎలనాఁగ వి. (√ఎల^{1}) యువతి; స్త్రీ.

సీ నాదులావణ్యంబునకు నిచ్చ మెచ్చిన యెలనాఁగ పైఁబడ కేల నిలుచు. భార. విరా. 2. 835.

గీ. ...అయ్యెలనాఁగయు సంభ్రమంబు, దెచ్చికొని తా నెఱుంగని తెఱఁగు దాల్చి. శాఠ్యమున మమ్మలించి పాంచాలితోడ, నెలుఁగు వేఱొకభంగిగా నిట్టులనియె భార. విరా 2. 155. ఆం. భా. 2. 104.

ఎల(ళ)నీరు – ఎడనీరు. వి. (√ఎల^{1} – త. ఇళనీర్.) లేఁత టెంకాయలోని నీరు.

సీ. ఎలనీటి బొండలంబులువోలె మెద డెల్లజుట్టివైచిన డొల్లుపుట్టగములు. ఆము. 6. 17.

సీ, ...ఎళనీరటం చనఁ జనుఁ దచ్చలాటు జలము...ఆం. భా. 2. 78

ఎలపొర వి. (√ఎల^{1}) పల్లవము, చిగురు.

చ. ఎలపొరవోనిమేని నవయించియు... భోగవృద్ధి ని,ష్ఫలముగఁ జేసియుం దుదిఁ దపం

బున నయ్యెడి దేమి సెప్పుమా. కు. సం. 7. 872. (చూ. తేఁబోర)

ఎలప్రాయము వి. (√ఎల') జవ్వనము.

క. ఎలప్రాయ మిచ్చితిని నీ,కలఘుమతీ యిచ్చె దను మదాత్మజ నుల్లం,బలరఁగఁ బెండిలి గమ్మని, పలికి మఱియు నాతపస్విపతి యిట్లనియెన్. భా. అశ్వ 3. 76. (చూ. 79)

ఎలమావి వి. (ఎల' + మావి) సహకారము, తియ్య మామిడి. (వృ. వి.) ఆం భా. 2. 45.

ఎలమి వి. (√ఎలము) 1. సంతోషము.

ఉ. కాననదేశవాసములఁ గాఱియ కోర్చి యడంగి యుండి మీ,పూనిక దీర్చి మీ రెలమిఁ బొందుట యెల్లను బుణ్యదేవతా, మానదయాసమృద్ధి నను నొందుటగాదె సురేంద్రనందనా. భా. విరా. 5. 346.

గీ. ఇవ్విధంబున నభిషేక మెలమిఁ జేసి. భా. ఉద్యో. 4. 159.

2. అనుగ్రహము, దయ.

గీ. సురనదియును గాలి దియు బెరసినట్టు, కాంతిపూరంబు శోభిల్ల శాంతమూర్తి, నామనంబు నానందమగ్నముగఁ జేయ, నెలమి సన్నిధి సేసె సర్వేశ్వరుండు. భార. విరా. 1. 12.

3. ప్రేమ, అనురాగము.

సీ. ఎలమి నమ్మోలఁత నన్నెలయింపఁ దివిరిన నెడఁద యానందంబునిక్క గాదె. భార. విరా. 2. 89

4. వికాసము.

క. అని పలికి గాఢనిశ్చయ,మున వదనం బెలమిఁబొంద మును కలఁగిన నీ,మొన లెల్ల నొక్క మొగముగ,నొనరిచి తలకొలిపె భూసురోత్తముఁ డనికిన్. భార. ద్రో. 5. 42.

గీ. దానవుని వీటిలోన మార్తాండుఁ డెండ, యంతమాత్రంబ కాని కాయంగ వెఱచు, నెంతమాత్రము కానివ నెలమిఁ బొందుఁ, గేళిదీర్ఘికలందుఁ బంకేరుహములు. హర. 3. 6.

5. మనోవికాసము, వివేకము,

గీ. బొర సకలంక మైనట్టి యబ్జకుండ,లమున శృంగాబ్జమండల భ్రమ గడంగి, జలధిజల కరి తుండంబు సాఁచి తివియు, నే మనఁగ వచ్చు మత్తుల కెలమి గలదె. దశా. 1. 188.

6. పెంపు. అతిశయము, వృద్ధి.

క. అలుచైనను బగతునిదెసఁ,దలఁపు గలుగ వలయుననిన దర్పోజ్జ్వలదో,ర్బలు లగు కౌంతేయుల మన,మెలమికలిమి నచ్చి యిట్టు లేమఱ నగునే. భార. విరా. 3. 107.

క. హీనస్థానమున విభవ, హీనత ని ట్లుండి రిపుల యెలమిఁ గనియు నీ,మానసమున శోకింపమి, దానవకులనాథ యెవ్విధంబునఁ గలిగెన్. భార. శాం. 5. 428.

7. ఉత్సాహము.

(అర్జునసాత్యకులకు సహాయునిగా భీముని పంపుట)

గీ. పెక్కుచోటుల నెఱిఁగిన యుక్కు లావుఁ, గలుగు నీతనిఁ బనుచుట కలుక నేల,యితఁడు గలయ నయ్యిరువుర కెలమి వచ్చుఁ,బనుతు నే నటు శోకంబు వాయవలయు. భార. ద్రో. 4. 181.

8. ధైర్యము.

గీ. శంఖభేరీరవంబులు సామజముల, బృంహితంబులు వింతలే పృథులసైన్య,పరిచయోదాత్తులగు నరపాలసుతుల, కెలమిఁ బొందము దీనికి నింత యేల. భార. విరా. 4. 175.

ఎలమికాఁడు విశే. (√ఎలమి) ఎలమి కలవాఁడు. (శ. ర.)

ఎలము అ. క్రి. 1. వికాసమునొందు.

సీ. వంది కందిన నింతవఱలెడు ముఖరోచు లెలమిన నెంత సల్లలిత మగునొ. కు. సం. 7. 838.

2. ప్రకాశితమగు, చూపట్టు.

చ. జలజల దుల్లు వర్ణములచప్పుడు లక్కడఁ జూడఁజూడఁ జై, నెలమెడు పల్దమోము లను నేర్పడు కెందలిరాకుజొంపముల్ ...

అదియెట్టివసంతవేగమో. కు. సం. 6. 787.

ఱ: ఎలమి, ఎలమికాఁడు.

ఎలయించు స. క్రి. ఎలయఁజేయు.
(తీసికొనిపోవు.)

చ. ... దివ్యసౌరభలతాగృహసీమల మేము డాఁగఁగా, మఱువులనుండి నీడలకు మమ్మెలయించి కలంచి దేహముల్, మఱచినఁ దేర్చి నూల్కొలిపి మన్మథలీలలఁ దేల్చుచందముల్, భాగ. 10. పూ, 1475.

చ. అనుటయుఁ గోపదీప్తహృదయంబున నా నృపుఁ డమ్మురాంతకున్, వెనుకొని పాఱుచుండ యదువీరవరుం డెలయించుకొంచుఁ జయ్యన నొక శైలగహ్వరమునందుఁ బ్రవేశము చేసె... వి. పు. 8 19.

ఎలయు అ. క్రి. 1. ప్రవణమగు. ఉన్ముఖమగు.

గీ. రాజభావంబు తొడుసునఁ గ్రచ్చుకొన్న, మనసుతో మండ కెన్నఁడో మఱలి యింద్రి, యముల నిర్జించి సత్త్వాదు లవులఁ ద్రోచి, యేను శాంతిసుఖంబున కెలయు టవఘ. భార. శాం 5. 395.

సీ. ...వేఁటకు నెలయు టఘము గాదు ... భార. అను. 5. 66.

2. లోనగు. వశమగు.

సీ. ఇంద్రియార్థంబుల కెలసినపురుషుండు గాఢరాగంబునఁ గరఁగుచుండు. భార. అర 5. 81.

సీ. హారఁదెత్తుమే నీకు నమ్ముదు పడియుండ....

గీ. మదన సంహారుఁ డొక్కఁడు మాకు వెలసి, వచ్చు రాఁ డవుఁగా కెట్టివారికైన, నొరుల నొక ప్రేలిమిడిఁ దిరుల్ మరులుగొలిపి, శివి యమే దేవి నీయట్టిదిము గలుగ.... కు. సం. 6 674.

3. ఒలయు, వ్యాపించు.

క. తనకొలఁది యెఱుంగక యీ, దనుజుఁడు వనితావినోదతత్పరు నన్నున్, బెనఁచి ననియుగ్గడించుచు, ననిమిషరిపుమీఁదఁ బోరిఁ గటాక్షం బెలయన్. నిర్వ. 7. 60.

గీ. మధువుఁ గాంతలపుక్కిటిమధువుఁ బేళ్ల, యీర్ష్యఁ బసమూపఁ బొగడపై నెలయ దాన, విరిసెఁ దొల్లిటిదళములు విరులు జడిసె, దీన నగ్గెల్పునకు నుబ్బి తేఁటు లార్చె ఆము. 5. 180,

4. ప్రవేశించు.

సీ. విను తొల్లి ధర్మవర్తనము లసహ్యంబులైన దానవులు మహాగ్రహమున, నరులయం దెలసిన నరవర వారలు దర్పరోషముల నధర్మవృత్తిఁ, దగిలినఁ గలఁగె వేదములును గ్రతువులు.... భార. శాం. 5. 496.

వ. ఇట్లానష్టపూర్వద్విజుండు కష్టమార్గంబున నెలసి నెలఁతయుం దానును బ్రాలుమాలి ....పాండు. 8. 89.

5. కలుగు, పుట్టు.

గీ. అమరనిమ్నగానిత్యసేకముల నెలయు, జడల తేఁగెంపు విమలతఁ గడు మెఱయఁగ, మెకము తోలు విభూతి సమిద్ధతనువు, నొండొకటి కందమై యొప్ప నొప్పువాని. రాఘవ. 3. 54.

ఆ. పగ యడంగె నంచు మిగుల డెందములోన, నలరి వేల్పురాచ గెలుపుకాఁడు, దివి కేఁగి గెలుపు తెఱఁ గెల్లఁ దంద్రికిఁ, దెలియఁ జెప్పి యెలమి నెలయఁజేసె. అచ్చ. రా. యు. 152.

6. ఉండు.

సీ. మృతిఁ బొంది వేగ జన్మించినఁ బూర్వదైహికములన్నియు బుద్ధి నెలయువాఁడు, జాతిస్మరుం డనఁ జను నయ్యెఱుక పెద్దవాఁడు గాఁగాఁ జెడు వనిత వినుము. భార. అను. 5. 150.

సీ. అతివల వేర్వేఱ యడగి చచ్చినపొంత నెలసిడు వారల నెల్ల నరసి. విజ్ఞా. ప్రా. 108. భార. ద్రో. 5. 118. అచ్చ. రా. బాల. 25,

7. చేరు.

సీ. ఏనుఁగుమదమున కెలయు తేఁటులమొత్తముల నీలిగొడుగులు చెలువుమిగుల భార. భీష్మ. 1. 104. (శ. ర. పా.)

జః ఎలయించు.

ఎలరారు అ. క్రి. (ఎలరు+ఆరు.) 1. అతిశయించు, అధికమగు.

క. ఇవ్విధమున నాయితమై, క్రొవ్వెలరారంగ నిలిచి కురుపాండవులం, దెవ్వరు మును గడఁగిరి... భార. భీష్మ. 1. 332.

2. ప్రకాశించు, ఒప్పు.

సీ. మలయుచుఁ బొలుపారు మకరకేతనముతో నెలరారు కెందలిరెల్లి గాల. కు. సం. 9. 245.

3. వికాసమునొందు.

సీ. ఎలరారు క్రొవ్విరు లెత్తులుగట్టి యొయ్యారంపుఁ గ్రొమ్ముడి నలవరించి. హరి. ఉ. 4. 250.

4. పుష్పించు.

ఆ. ఎల్ల ఋతువులందు నెలరార పరువమై, యింద్రు విరులతోఁటకేపు దెచ్చి, కోరి వమ్ము వారి కోర్కుల నీనెడు, వేల్పుమ్రాను పాలవెల్లిఁ బుట్టె. భాగ. 8. 261.

ఎలరు వి (చూ. ఎలరారు) 1. అతిశయము. 2. వికాసము.

జః ఎలరారు, ఎలరుచు, ఎలరుపు.

ఎలరుచు(ర్చు) అ. క్రి. (√ఎలరు-క. ఎలర్చు. త. అలర్.) 1. అతిశయించు.

గీ. అనినఁ దలఁకకు మింతేల యకట యేను, గలుగ ననుచు నవ్విభుఁడన్నఁ గౌఁగిలించెఁ, గృష్ణసంస్పర్శమునఁ బాసెఁ గిల్బిషంబు, బలువ కెప్పటికంటెను బల మెలర్చె. హరి. ఉ. 8. 112. భార. ద్రో. 1. 42.

2. సంతోషించు.

క. కురుజాతి యెలర్పఁగ న,న్నరపతి భీష్మాభిషేచనం బొనరించెన్. భార. ఉద్యో. 4. 158.

ఉ. ...మనఃప్రియముం దగ నిత్తువన్నఁ గౌం, తేయు లెలర్చి రవ్వసుమతీపతి మోదము నొందె నెంతయున్. భార. అశ్వ. 2. 82.

3. ఒప్పు, ప్రకాశించు, శోభించు.

ఉ. మ్యూర్జితధర్మవృత్తిఁ గ్రతువుల్ పదివే లొనరించి మించి యా,నిర్జరకోటిఁ దన్పి కమనీయగతిన్ నిజబాహువిక్రమో,పార్జితమైన యర్థము వ్యయం బొనరించి యెలర్చెఁ గార్తవీ,ర్యార్జునచక్రవర్తి.... వి. పు. 6. 293.

ఉ. భావ మలంక్రియాగుణవిభావితమై వికసద్రసోదయ, శ్రీవినివారితేతరవిశేషనివేదనమై యెలర్చ.... నరస. 3. 155.

ఎలరుపు(ర్పు) వి. (√ఎలరుచు) ఎలర్పుట. (అతిశయము)

ఉ. ....సంభ్రమంబు గరువంపు టెలర్పునుల్లసిల్లి.... భార. శాం. 6. 574.

ఎలిఁగించు అ. క్రి. (√ఎలుఁగు¹) కూయు.

చ. ఎలమిఁ బికాలితోడ నెలిఁగించుచు... నలి వనకేళిసల్పి రెలనాఁగలు దీఁగలతోఁ బెనంగుచున్. కు. సం. 9. 309.

క. కాకంబు లెల్ల మడిసెం,గాకిచ్చట నొకటి యైనఁగలిగెనె యనుచున్, గాకారు లరుగు వంతట, నాకాకము కావుకావు రని యెలిఁగింపన్. నా. పంచ. 3. 169.

('ఎలుఁగించు'అని ఉన్మథ్యముకూడ పెక్కు ప్రయోగములలో కన్పట్టుచున్నది.)

సీ. చంచులఁ జికురాకుఁ జించి యాడుచు నలి నెలుఁగించుగండుఁగోయిలలపొంపు. భార. అను. 1. 181.

ఎలిసె — వెలిసె. వి. గోడకును ఇంటికప్పునకును నడుమనుండు తెఱప ప్రదేశము.

గీ. ...ఎలిసె నా నలరు భిత్తి, కాచ్ఛదిస్సంధి సంజ్ఞయై యచ్ఛదేహ. అం. భా. 2. 20.

ఎలుఁగు¹(ల్గు) — ఎలువు¹.

1. కంఠస్వరము.

ఆ. భీముఁ జేర నరిగి బీభత్సు నీతమ్ముఁ,డని యెలుంగు గళమునందుఁ దగుల, వక్రు లొలుక మాట యట చెప్పలేఁడు.... భార. ద్రో. 4. 138.

గీ. ...పులుఁగుల యెలుఁగు లెచ్చె.... విక్ర. 4. 27.

2. ధ్వని, మ్రోఁత. (చూ. ఎలుఁగులిచ్చు 2. అర్థము.)

3. పిలుపు.

క. అని యతఁడు వెదకఁ దొడఁగినఁ, గని
కుంభియు నింత నంతఁ గాళ్లీడ్చుచుఁ బిల్చి
నఁ బదియెలుఁగుల కొకమఱి మునుకుచు...
భోజరా. 5. 66.

ఈరెలుఁగు – హీనస్వరము,

చ. కనుఁగవ మ్రాన్పడంగ నెఱక ల్వీరియం
బడ బోర మోవ వెండినవదనంబులం
దెఱచి నిక్కిన యఱ్ఱులు దల్లడించుటల్,
గనఁబడ నూరుపు ల్దళముగా నిగుడ న్వడఁ
గుంది యీరెలుంగునఁ దమవానిఁ బిల్చుచు
శకుంతము లయ్యెడ నిల్చె మ్రాఁకులన్.
పారి, 4. 21. వి. పు. 2. 134.

ఎలుఁగుచేయు – కూయు.

ఆ. ఎలుఁగుచేసెఁ బెద్దపులుఁగు పా మటఁ దోఁ
చె, డబ్బు బొబ్బలిడియె నుబ్బు లడర.
ద్వా. 1. 218.

ఎలుఁగుసూపు – 1. పలుకు, మాటాడు.

ఆ. ...అతిథి దాని నల్ల, నూరకుండు మనియె
నునిదయు భూసుర, శాపభీతి నెలుఁగు
సూపకుండె. భార. అను. 1. 75.

2. గట్టిగా అఱచు, పెద్దకేక వేయు.

గీ. ఏచి దుర్యోధనుండు చే వీచి యెలుఁగు,
సూపి పురికొల్ప నెంతయు నేపుమిగిలి.
భార. భీష్మ. 2. 28.

ఎలుఁగె(గ్గె)త్తి – ఉచ్చైస్స్వరముతో, బిగ్గరగా.

చ. కనుఁగొని సైన్యముల్ విఱిగి క్రందు
కొనన్ వెసఁ బాఱ నాపగాతనయుఁడు
సేన నాఁగి యివి దైత్యులమాయలు గాని
కొంకు కొంకని యెలుఁగెత్తి చెప్పఁగ
భయంబున నమ్మకపోయె.... భార. భీష్మ.
3. 135.

సీ. ఇందుబింబానన యెలుఁగెత్తి పాడిన దాన
వేంద్రులకు గద్గదికపొడమె. దశా. 2. 301.

శా. ...మోమునఁ బటాగ్రం బొత్తి యెగ్గెత్తి
యా, రాజీవానన యేడ్చె ... వసు.
4. 52.

పేరెలుఁగు – పెద్దకంఠధ్వని, ఉచ్చైస్స్వరము

ఉ. అందలివార లెల్లను జయంబునఁ బొంగు
చుఁ బేరెలుంగు లందంద చెలంగఁగా...
భార, సౌ. 1. 5.

మాఱెలుఁగు – ఒకదానిననుకరించి చేయుకంఠ
ధ్వని. కు. సం. 3. 260.

జ: ఎలిఁగించు, ఎలుఁగులిచ్చు.

ఎలుఁగు²(ల్గు) – ఎలువు². వి. (త. ఎలుక, ఎల్లి.)
భల్లూకము.

చ. ఎలుఁగులు వేయు పూనిన సితేతరలోహ
రథంబు. హరి. ఉ. 10. 21.

చ. అని తన యంకపీఠిపయి నాతనిఁ జేరిచి
నిద్రవుచ్చె నంత నది యెఱింగి బెబ్బులి
ముదం బెసలారఁగ నెల్గు తోడ నిట్లను...
విక్ర. 3. 89. మనుచ. 4. 37.

గీ. కలహభూమిలో... చాముండిదేవి... రాక్ష
సుల నెల్ల మ్రింగె వడి నెల్గు చీమల మ్రింగి
నట్లు. కు. సం. 12. 892.

జ; ఎలుఁగుగొడ్డు, ఎలుఁగుబంటి

ఎలుఁగు(ల్గు)గొడ్డు వి. (√ ఎలుఁగు²) ఎలుఁగు,
భల్లూకము.

సీ. పుట్టజున్నంగళ్లఁ బెట్టించువాడుకకోమట్లు
మా కెల్గుగొడ్లుసుమ్ము. సారంగ. 1. 78.

ఎలుఁగుబంటి వి. (√ఎలుఁగు²) ఎలుఁగు, భల్లూ
కము. (శ. ర. వా.)

ఎలుఁగులిచ్చు (ఎలుఁగిచ్చు) స. క్రి. (√ఎలుఁగు¹)
పిలుచు.

గీ. నీదునిష్ఠురబాణంబు నెఱఁకు దూఱఁ,
గాఁడి పరవశుఁడై వ్రాలుకడఁక నవుడు,
తండ్రి నేమని యెలుఁగిచ్చెఁ దల్లడంబుఁ,
జెంది తల్లి నే మని పిల్చెఁ జెప్పుమయ్య.
భా. రా. అయో. 205.

ఆ. తెచ్చి యిచ్చుబలియుఁ దెచ్చి యీఁగ,
వోల్లి కెలుఁగు లిచ్చుచున్నవాఁడు. భార.
ఆది. 6. 290.

అ. క్రి. 1. ధ్వనిచేయు, మ్రోఁగు.

వ. ... విలాసినీమంజుమంజీరంబు లెలుఁగు
లియ్య.... ఆము. 4 35.

2. పలుకు, మాటాడు; ప్రతిగాఁబలుకు.

క. ...అయ్యా యని పిలిచిన నంబికి,వో యని యెలుఁగిచె తొల్లి యురగాభరణా. శివ. సా. 112.

చ .... తన్మృదుపంచమషడ్జశయ్యకో,య్యవ నెలుఁగిచ్చె వింటె ప్రమదాకులకోకిల కేకి లోకముల్. వసు. 2. 17.

ఎలుఁగులుచూపు.

చ. అలుగకు తప్పు సైచు సుకుమాయుధుఁ గావుము దేవ యంచు నా, కొలఁదిన దేవతల్ చదలఁగూడి యెలుంగులు సూపి వేఁడ.... హరి. ఉ. 6. 65.

ఎలుక(ల్క) వి. (క. ఎలి. త. ఇలి.) మూషికము. (దీనిభేదములు - కల్లెలుక, చిట్టెలుక, చుంచెలుక.)

గీ. బిలము సొచ్చితి మేని నం దెలుక సంపు. భార. ఆది. 8. 307.

చ. అనుటయు నెల్క యిట్టులను ... భార. శాం. 3. 218.

జ: ఎలుకచెవి, ఎలుకజీడి. ఎలుకమొక్క, ఎలుకరౌతు.

ఎలుకచెవి వి. (√ఎలుక) ఎలుకజీడి, మూషికపర్ణ, చిత్ర. (వ్యు. వి.)

ఎలుకజీడి — ఎలుకచెవి.

ఎలుకమొక్క వి. (√ఎలుక) ఒకానొక చెట్టు. (శ. ర.)

ఎలుకరౌతు వి. (√ఎలుక) మూషకవాహనుఁడు, విఘ్నేశ్వరుఁడు.

ఎలువు¹ - ఎలుఁగు¹.,

ఎలువు² — ఎలుఁగు².

ఆ శతసహస్రకోటిసంఖ్యల యెలువులు,గొలువ జలదనీలఘోరమూర్తి, జాంబవంతుఁ డతుల సత్త్వుఁడై చనుదెంచె, భూపవరుని కార్యమునకుఁ బూని. భార. అర. 7. 39.

ఎల్ల¹. వి. (క. త. ఎల్లై.) సీమ, పొలిమేర; అవధి.

క. పొలి మేరన గడి యనఁగాఁ, బొలిమెర యన నెల్ల యనఁగఁ బోలును సీమా,స్థల నామధేయములు....ఆం. భా. 2. 24.

ఉదా. గ్రామమునకు ఉత్తరపుటెల్ల, పడమటి యెల్ల, ఎల్లరాయి మొ.

ఉ. .... భాగ్యమ్ముల కెల్ల నెల్ల యయి కాంచెఁ బ్రసిద్ధి... నైష. 1. 31.

జ: ఎల్లమ్మ, ఎల్లాఁపి, ఎల్లాఁపికత్తె.

ఎల్ల² అవ్య. ద్రు. (క. ఎల్ల. త. ఎల్లామ్. తు. గుల్లె.) సర్వశబ్దార్థకము. (దీనికి వృత్తిలో ద్రుతలోపము. మఱియు 'ఎల్లరు, ఎల్లందు, ఎల్లయందు' అని సవిభక్తికముగా ప్రయోగములును. అసమాసంబున విశేష్యమునకు ముందు ప్రయోగాభావమును చూపట్టుచున్నవి. కాని 'ఎల్లన్ శిష్యులఁ గొంచువత్తునా' భీమ. 2. 120. అనువిశేష ప్రయోగము కలదు.)

మ. ....జనులెల్లం గడు సంభ్రమింపఁగ... భా. ర. ఆది. 6. 28.

చ. ...మాకు నెల్లను బతి వాఁడ .... భార. ఆది. 4. 186.

గీ. ...దివికి, నేఁగుఁడని పల్కె భార్గవుం డెల్ల వినఁగ. భార. అను. 2. 283.

ఆ. ....కృపుఁడు రాజసుతుఁ దన తేరిపై, నిడి తొలంగఁదెచ్చె నెల్లఁ జూడ. భార. భీష్మ. 2. 222.

గీ. ....ఎల్ల పురుషుఁడు. కవిక. 5. 148.

ఎల్లందున్, ఎల్లయందున్—సర్వత్ర, అంతట, అన్నిచోట్లను.

ద్వి. కృతయుగంబున దశగ్రీవుండు జగము, లతి భీతిఁ జెంద నెల్లందుఁ గ్రుమ్మరుచు. రం. రా. ఉ. 101. పొ. 27. పం.

క. కోరికలకుఁ జోరక యసం,గారూఢత గలిగి యెల్లయందును సమతం,గూరిన చిత్తంబులు గల,పారాత్మకు లీ పథమునఁ జనుటకు శక్తుల్. భార. అశ్వ. 2. 215. హరి. పూ. 5. 160.

ఎల్లనాఁడు — ఎల్లప్పుడు.

గీ. శౌరితో నెల్లనాఁడు మచ్చరము సేయు, చుండు .... హరి. ఉ. 8. 5. వి. పు. 6. 256.

ఎల్లప్రొద్దు—ఎల్లప్పుడు. సీతారా. 1. 97.

జ: ఎల్లకమ్మరి, ఎల్లది, ఎల్లప్పుడు, ఎల్లబోఁటి, ఎల్లరు, ఎల్లవాఁడు, ఎల్లెడ.

ఎల్లకమ్మరి వి. (ఎల్లన్ + కమ్మరి.) విశ్వకర్మ, దేవశిల్పి.

ద్వి. బొమ్మరవోయి వేల్పులమూఁక లెల్ల, కమ్మరిఁ బిలిచి యక్కజము చూచితివె. ద్వి. పఁమ. 27. పా. 6. పం. (చి. ని. పా— 'వేల్పుఁగమ్మరి' ముద్రి.)

ఎల్లది వ. (ఎల్లన్ + అది.) సమస్తము.

క. కావునఁ గృష్ణునిదెస భయ, మేవిధమునఁ బొందకుండ నీవలయుఁ గృపన్, నీవరవు డుషాకన్యకు,దేవా యిట్లైన నెల్లదియు సిద్ధించున్. హరి. ఉ. 7. 158.

సీ. అనవుడు నాతఁ డమ్మనుజవల్లభుతోడ వినుము తీర్థము లెల్లవియును మేల. భార. అను. 4. 241.

ఎల్లప్పుడు(పుడు, ప్డు) వి. వి. (ఎల్లన్ + అప్పుడు) సర్వకాలము. ఉ. రా. 1. 60. దశా. 2. 6.

ఎల్లఁబోఁటి విశే. (ఎల్ల + బోఁటి) అందఱవంటి, సామాన్యమైన. (దీనికి వృత్తియందే ప్రయోగము.)

క. వీఁ డెల్లబోఁటిబాలుఁడు,గాఁ డాకంసున కుఁ గీడు గావించుటకై, పోఁడిమి యొసఁగ జనించిన,వాఁడ యగును .... హరి. పూ. 5. 148.

ఎల్లమ్మ వి. (ఎల్ల¹ + అమ్మ—త. ఎల్లమై) ఎల్లయందుండునది—ఒకానొక గ్రామదేవత. (శ. ర.)

ఎల్లరు వ. బ. (√ఎల్ల²) అందఱు.

ఉ. ఎల్లరు నంత మేలుకొని యిందుముఖుల్ ముఖమజ్జనాదికం, బల్లనఁదీర్చి.... రామా. 2. 107.

గీ. సులభమై యెల్లరకుఁ దేటి చూడవచ్చు, ననఁగ.... రామా. 2. 106.

ఎల్లవాఁడు వ. (√ఎల్ల² — బ. ఎల్లవారు మొ.) ఎల్లమనుజుఁడు, ప్రతివాఁడు.

సీ. వెర విట్టితెఱఁ గని వెంగలితనమని యెల్లవాఁడును దనయెఱిఁగినట్టి. తెఱఁగున నిజ కార్య దృష్టిఁ గనుఁగొనుచు. భార. సౌ. 1. 45.

ఉ. ...భూసురు లాదిగ వచ్చి చూచి ర,వ్వాఁ డిమగంటిమిన్ వెలయువాని వృకోదరు నెల్లవారలున్. భార. ఆది. 6. 306.

ఎల్లాఁపి వి. (ఎల్ల¹ + ఆఁపి) ఎల్లయందుండి దోఁచుకొను దొంగ; దొంగ. (గ్రా.)

ఎల్లాఁపికత్తె(త్తియ) వి. (√ఎల్ల¹.) దొంగతనము చేయు స్త్రీ. (గ్రా.)

ఎల్లి¹ వి. ఛత్రము, గొడుగు.

ఉ. అల్లదె కంటె పాండుతనయాగ్రణితేరు సితాశ్వయుక్తమై, తెల్లనియెల్లి నొప్పునది .... భార. శల్య. 1. 134.

క. ...మణిమయంపుటెల్లులు మెఱయం, గానివేతెంతువు .... భార. శాం. 4. 889

ఎల్లి² వి. వి. [illegible] నేఁటికి మఱుసటి దినము, [illegible]

వ. ... దమయంతీస్వయంవరం బెల్లియో యెల్లుండియో యయ్యెడు సని చెప్పిన.... భార. అర. 2. 168.

క. అచ్చట నంతర్హితుఁడై, యిచ్చఁ జనియెఁ దోఁచు నేటియెల్లిటిలోనన్. భార. విరా. 5. 301.

క. ...పౌండ్రావనివిభుని నీవు చూడఁగఁ, దునుముదు నేఁ డెల్లిలోనఁ దుత్తునియలుగాన్. ఉ. హరి. 3. 22.

2. ముందుకాలము, భావికాలము.

(శ్వేతుఁడు కామాతురుండై రంభతో నన్న మాటలు.)

ద్వి. ఎల్లింటివరకంబు నే లెక్కసేయ. పండితా. పురా. 120. పా.

జ: ఎల్లుండి.

ఎల్లిదము — పలిదము. విణ. (క. పళిద. త. ఎళిదు. తు. ఎల్లి.) 1. లఘువు, తేలికయైనది; సమర్థత లేనిది: గౌరవము లేనిది.

(వసంతఋతువర్ణనము.) ఉ...మావుల నెల్లిదంపుఁగా, రాకులపాటు డెందమున నాకులపాటొదవింపఁ జొచ్చె.... దశకు. 8. 98.

చ. త్రిదశులు పిల్వ వంపు డొక తేజముగాఁ
గొని దేవదేవు నెల్లిదముగఁ జెప్పి యింత
గొని లేవడి లేచెదు.... కు. సం. 4. 421.

ఉ. ...నీ,కింతభయంబు లే కడుగ నెల్లిదమై
తిమి మాటలేటికిన్. మనుచ. 2. 41.

2. అగౌరవపఱచునది, అవమానకరము.

గీ. వేడ్కఁ దొడి పూసి కట్టి యవ్విరటుఁ
డుత్తరుండు దోఁ జనుదేరఁ గొల్వుండు
బుద్ధి,నచటి కేతెంచి కని విస్మయంబునొంది
యెల్లిదంబుగఁ దలఁచుచు నిట్టు లనియె.
భార. విరా. 5 817.

వి. అవమానము, అగౌరవము, తిరస్కారము

సీ. మృగమద శ్రీగంధమిళిత దేహమునకా
గాటంపుఁగెంధూళికప్పడములు, శిఖా
వతంసరాజిత పదాబ్జములకా యీడుపు
తోట్రుపాటెల్లిదములు. సారంగ. 8. 87.

క. ఇరుసెవి యెఱుఁగక యుండం, దరుణీసుఖ
మనుభవింపఁ దలఁచినఁ బదివేవురకన్ను
లెదుటఁ బడితిని. సరివా రెల్లిదము చేయ
జాణెత నయితిన్. ఉ హరి. 6. 197. ఆం.
భా. 1. 184.

జ: ఎల్లిదుఁడు.

ఎల్లిదుఁడు విశే (√ఎల్లిదము - త ఎల్లియన్,) అసమర్థుఁడు. అల్పుఁడు.

చ. ... దుష్ట దుర్మద ఖరదండమండన పరా
యణులై చనువట్టివారి కిట్టిది దగుఁ గాక
పూని యొకటిం గడతేర్పఁ గడంగలేక
యెల్లిదు లగువారి కేటికి సలిలవిహారము
వేడ్క సేయఁగన్. నిర్వ. 8. 7.

చ. ఎడపక పంచె నాతఁ డొక యేలినవాఁడని
పూనికాఁడవై, పొడువఁగఁ బోయె దీవు
నొక పోటరిమూటవ నీకు నక్కడ, నమ్రు
డుఁడొకొ యెల్లిదుం డకట... కు. సం.
4. 418.

ఎల్లుండి వి. క్రి. అవ్య.(ఎల్లి² + ఉండి—త. ఎల్లంటి.) రేపటికావలిదినము.

వ. .... దమయంతీస్వయంవరం బెల్లియో
యెల్లుండియో యయ్యెడు. భార. అర.
2. 163.

ద్వి. అనఘ నీవాక్యంబు లఖిలసంయములు,
వినఁ గోరి యున్నారు విమలచిత్తముల,
నిమ్ముగఁ గథ యెల్ల నెల్లుండినుండి, సమ్ము
దంబున మీరు చదివింపవలయు. రం. రా.
ఉ. 170. పా. 9. పం.

వ. అమూర్ధాభిషిక్తునకు శుద్ధాంతకాంతాజన
చింతాభరంబో శకుంతలాచింతాభరంబో
నేఁట రేపట నెల్లి యెల్లుండి మెల్లమెల్లనఁ
దెలిసికొనియెద.... పి. శకుం. 8. 70.

ఎల్లెడ(ఎల్ల యెడ) వి. (√ఎల్ల².) 1. సర్వదేశము, అన్నిచోటులు.

చ. ....కెంపుజాజిగితలుపుల్ కడున్మెఱయుఁ
జెన్ను దలిర్పఁగఁ బ్రోల నెల్లెడన్. నీలా.
1. 30.

ఉ. ...తా, నింతయి యంతయై వెనుక వేనిక
యంతయి కొండయంతయై, యెంతయుఁ
బెద్దయై కడలి నెల్లెడ నిండి .... దశా.
1. 281.

2. సర్వవిషయములు.

గీ. ...ప్రజలకు నెల్లయెడలఁ, దల్లిదండ్రియు
నేలి నాతఁడు గాఁడె. విప్ర. 6. 40.

ఎళ్లము వి. (ఏడు + పలము) ఏడుపలముల మానము.

గీ. ఉల్లసిలు సప్తపలినామ మెళ్ల మనఁగ. ఆం.
భా 2. 169. (శ. ర. పా.)

ఎళ్లు వి. బ. 'ఎడ్లు' యొక్క మాఱురూపము.

సీ బండ్లమెట్టింపుపై బరువు లెక్కింపు మీఁ
దెళ్లను బూన్పు కావళ్లు మనుపు. హరి.
పూ. 6. 20. (శ. ర. ప్రాంత ప్రతి పాఠ
ములు.)

ఎవఁడు — ఏవాఁడు, ఎవ్వాఁడు, ఎవ్వఁడు, ఏఁడు, వేఁడు. స. (త. ఎవన్ — బ. ఎవరు, ఎవండ్రు — ఇది బహువచనమున మహతీ వాచకము గూడ నగును.) 1. యచ్ఛబ్దార్థకము. (ఈ యర్థమున తచ్ఛబ్దార్థకము నపేక్షించును.)

ఉదా: ఎవఁడు పుట్టించివాఁడో వాఁడే
ప్రోచును.

2. కిమర్థకము (ప్రశ్నమును దెలుపును.)
ఉదా: మీయింటికి వచ్చినవాఁ డెవఁడు?
ఎవరు — అందఱు.
గీ. దొడ్డిపట్టుల నిల్వక త్రోవ నెవరి, నెదిరి
కొమ్ములఁ గ్రుమ్ముచు... నీలా. 2. 43.
నన్ను మందలింప వాఁ డెవఁడు:- వానికి నాకును సంబంధములేదు అని భావము.
ఎవఁడైనను ఆకాశమున కెగురలేఁడు. (ఎవఁడైనను - ఎంతటివాఁడైనను)
ఆయూర నెవఁడును లేఁడు. (ఎవఁడును— ఒక్కఁడును.)

ఎవత - ఎవ్వతె.

ఎవతి - ఎవ్వతె.

ఎవతుక (ఎవత+ఉక.) - ఎవ్వతె.

ఎవతె - ఎవ్వతె.

ఎవయు - ఎగయు.
క. దివిజులు తొలుతాఁకునఁ ద, మ్మొవిచిన
దనుజులను మనుకులేశ్వరశరముల్, పొన
యని మంటలు మింటికి, నెవయంబడి కెడప
మొనసి నిలిచిరి తారున్. కకు. 5. 87.
(స్వార్థమున 'పడు')

ఎవరిత (ఎవరి+త. అని శ. ర.) — ఎవ్వతె.

ఎవరితి (ఎవరి+తి. అని. శ. ర.) — ఎవ్వతె.

ఎవరితె (ఎవరి+తె. అని. శ. ర.) — ఎవ్వతె.

ఎవర్త - ఎవ్వతె.

ఎవర్తి - ఎవ్వతె.

ఎవర్తుక (ఎవర్త+ఉక.) - ఎవ్వతె.

ఎవర్తె — ఎవ్వతె.

ఎవ్వఁడు — ఎవఁడు. (ఏ+వాఁడు — బ. ఎవ్వరు, ఎవ్వండ్రు - శ. ఎవన్. ఇది బహువచనమున మహతీవాచకము గూడ నగును)
1. యచ్ఛబ్దార్థకము.
వ. ఎవ్వనియేనివీర్యంబున నిక్కన్య యుద్భ
విల్లెనట్టియుపరిచరుం డను రాజర్షి ...
భార. ఆది. 4. 188.
చ. సుచరిత రామసంస్తవన సూక్తి సుధారస
మాను నెవ్వఁ డాప్రమరకవిత్వతత్త్వనిధి
భక్తి భజించెద....విక్ర. 1. 9.

2. కిమర్థకము. (ప్రశ్నమును దెలుపును.)
క. ....కురుపాండవులం, దెవ్వరు మును గడఁ
గిరి రణ, మెవ్విధి నూలుకొని చెల్లె నెఱిఁ
గింపు తగన్. భార. భీష్మ. 1. 282.
వ. ...పౌలోమి నీ వెవ్వర వని యడిగిన నది
యును భవత్పాతివ్రత్యశౌచంబులకుఁ
ప్రియంబంది వఃప్రతి నుపశ్రుతివని చెప్పి....
భార. ఉద్యో. 1. 171.
3. ఎంతవాఁడు, ఏపాటివాఁడు, ఎట్టివాఁడు.
మ. జననీ నీవు మహాపతివ్రతవు నీ శౌశీల్య
మిల్లాండ్ర కెల్లను మేల్బంతి రఘూద్వ
హాంఘ్రియుగశీలగ్నాత్మవై యుండుమీ,
యని నే నెవ్వఁడ విన్నవింపఁ బతిఁ బాయన్
జేసి నిన్నొంటిడించిన పాపాత్ముఁడ నూరి
కేఁగు మనుచున్ సెలవిచ్చెదే నావుడున్....
ఉ. రా. 6. 274.
గీ. ....అసరణి నీవు, దమ్ముఁడును జరించిన
యద్భుతంపుఁజరిత, మెన్నఁ గొనియాడ
నెవ్వర మిప్పుడేము. హరి. ఉ. 2. 77.
4. ఎల్లవాఁడు. (ఈ యర్థమున బహువచనము ననే ప్రయుక్తము. అపుడు తఱచు సముచ్చయార్థకసహితమై యుండును. ఎవ్వరు - అందఱు.)
క. ఇమ్మణిమతీపురంబునఁదమ్ముండును దాను
నతి ముదంబున నుండున్, నెమ్మిని నిల్వ
లుఁడను వాఁ, డిమ్మహి ధనవంతుఁ డతఁడ
యెవ్వరికంటెన్. భార. అర. 2. 338,
క. వివరే యెవ్వరుఁ బాపం,బనఁ బుణ్యంబన
నిషేధమన విధియనఁ గీడన మేలనఁ బర
లోకం, బనఁ దలఁపఁగ లేరుగాక యాత్మ
హితంబున్. కళా. 2. 100.
ఉ. ఎవ్వరు నట్లపో సెరను లెన్నకమానరు
ప్రాణభర్తలన్. ఆము. 5. 56.
5. ఎట్టి (అధికారాది) సంబంధముగలవాఁడు.
గీ. ఇంట నెవ్వా రయిన భిక్ష మిడిన ముష్టి.
పెట్టిన....ఎగిరిపడి యిందులకు మీర లెవ్వ
రముచుఁ, బెద్దపులివోలె రొప్పు నాలిసరు
హాస్య. కుక. 3. 349.
6. ఒకానొకఁడును.

(సముచ్చయార్థకముగా నుండును)

క. ఎవ్వఁడు దుశ్చరితుఁడు లేఁ, డెవ్వఁడు దుర్గతుఁడు లేఁడు హీనాత్ముఁడు లేఁ, డెవ్వఁడు బలి రాజ్యంబున, నెవ్వఁలవ గృతార్థమతుల యిలఁ గల మనుజుల్. హరి. ఉ. 10. 284.

ఎవ్వత - ఎవ్వతె. భార. శాం. 3. 144. అను. 8. 222.

ఎవ్వతి - ఎవ్వతె

ఎవ్వతుక (ఎవ్వత + ఉక) - ఎవ్వతె.

ఎవ్వతె - ఎవత, ఎవతి ఎవతుక, ఎవతె, ఎవరిత, ఎవరితి, ఎవరితె, ఎవర్త, ఎవర్తి, ఎవర్తుక, ఎవర్తె, ఎవ్వత, ఎవ్వతి, ఎవ్వతుక, ఎవ్వరిత, ఎవ్వరితి, ఎవ్వరితె, ఎవ్వర్త, ఎవ్వర్తి, ఎవ్వర్తుక, ఎవ్వర్తె. — స. ఏ. ('త. ఎవళ్.') ఏ స్త్రీ మనుచ. 2. 89.

ఎవ్వరిత (ఎవ్వరి + త. అని. శ. ర.) - ఎవ్వతె.

ఎవ్వరితి (ఎవ్వరి + తి. అని. శ. ర.) - ఎవ్వతె.

ఎవ్వరితె (ఎవ్వరి + తె. అని. శ. ర.) - ఎవ్వతె.

ఎవ్వర్త - ఎవ్వతె.

ఎవ్వర్తి - ఎవ్వతె.

ఎవ్వర్తుక (ఎవ్వర్త + ఉక) - ఎవ్వతె.

ఎవ్వర్తె - ఎవ్వతె.

ఎవ్వల - ఏవల.

(ఏవైపు)

ఉ. ఎవ్వరు గన్న సెత్తికొని యెంతయు వేడుక ముద్దులాడఁగా, నెవ్వలఁ బాటిపాటి తరలేక్షణ దీధితు లొప్ప నొప్పుమై, మువ్వలు గంటలున్మ్రోయ ముందటి కూఁకటిరావిరేకతో, నవ్వనజాతుఁ డాడు చెలు వర్మిలిఁ బెంచు జనంబు చూడ్కికిన్. హరి. పూ. 5. 191. (ఎవ్వలన్ - ఏదో యొకవైపునకు.)

ఎవ్వాఁడు - ఎవ్వఁడు. (బ. ఎవ్వారు, ఎవ్వాండ్రు, ఎవ్వారలు.)

(యచ్ఛబ్దార్థకము)
మనుచ. 1. 18.

(కిమర్థకము.)
భార. భీష్మ. 1. 179.

(ఎంతటివాఁడు, ఏపాటివాఁడు, ఎట్టి వాఁడు.)

శా. ....ఎవ్వాఁడున్ మాపురిఁ జేరి నీకరణి గర్వస్ఫూర్తి నిట్లాడఁగా, లేఁడు.... ఉ. రా. 3. 187.

ఎస వి. 1. విధము.

క. అత్తాలుగోల మలరులసర, మెత్తి నక్రియఁ బాలు పొంగునెస వికసిత మో,నెత్తమ్మికోలని చెలువునఁ, దత్తత్సౌభాగ్యముల నుదాత్తంబయ్యెన్. పాండు. 4. 266.

2. ప్రేరణము. (చూ. ఎసకొలువు, ఎసవెట్టు.)

క్రి. వి. (ఇది 'వెస' సామ్యమునుబట్టి భ్రాంతమని తోఁచుచున్నది. కాని నిర్ధారక ప్రయోగము కాన్పింపలేదు.) 1. అత్యంతము, మిక్కిలి.

మ. ....నమ్రమై, యెస సంక్రందనశాఖ డెందమునయం దెక్కించు మందారమున్. నైష. 5. 156.

2. చక్కఁగా, బాగుగా.

సీ. జనకుండు నిర్మలస్వాంతుఁడై శాంతుఁడై యెస మిధిలాపురి నేలుచుండి. వేం. మా. 4. 11.

జ: ఎసకొలువు, ఎసరేఁగు, ఎసలారు, ఎసవెట్టు.

ఎసఁగించు స. క్రి. (√ఎసఁగు) ఎసఁగఁజేయు.

(కలిగించు)

సీ. ఇనకరసంప్రాప్తి నెసఁగించె నెవ్వాఁడు రహినించె నర్థగౌరవము నెవ్వఁడు. వసు. 1. 9.

ఎసఁగు అ. క్రి. 1. అతిశయించు; ఒప్పు.

క. వసునిభుఁడు పైతృకం బగు, వసుధారాజ్యంబు భీష్మవచనమున గత,వ్యసనుఁడయి తాల్పెఁ దేజం, బెసఁగంగ విచిత్రవీర్యుఁ డిద్ధయశుండై. భార. ఆది. 4. 196.

క. భూతాత్మక మైన యఖిల,ధాతుచయము వెలిగ లేదు తన వా మొత్తం,బాతతజీవవ్యాప్తి స,మేతము కాకున్నఁ జేష్ట నెసఁగదు వత్సా. భార. శాం. 6. 888.

ఉ. ....సోమశర్మ పేరిట నెసఁగు ... శుక. 2. 144. మనుచ. 3. 80.

2. కలుగు.

సీ. ధర్మాభిసంరక్షితం బైనభూప్రజ కెంతయు నభివృద్ధి యెసఁగుచుండె. భార. ఆది. 5. 3.

పెంపెసఁగు - ఎసఁగు

చ. ప్రమహితకీర్తిఁ బెం పెసఁగె భాస్కరమంత్రిప్రతాపధాముఁడై. విక్ర. 1. 41.

ణి: ఎసఁగించు.

ఎసకము వి. (క. ఎసక. త. ఇయక్కం.) 1. విజృంభణము.

క. అపన్నిద్ధలు సైన్యాటోపసమేతముగఁ గవియుడును పాంచాల,మాత్స్యపాలసుతుఁడు భీముఁడు, నేపారిరి నీదుసేన యెసకం బడఁగన్. భార. భీష్మ 2. 378.

2. అతిశయము, పెంపు.

గీ. ...ఎంతయు వంతఁ బొందుఁ,జింత యెసకంబు వడిగొని చిక్కుపఱుప. భార. విరా. 2. 292.

3. విధము.

ఉ. అంధకవైరి నాయెడ దయాగుణసంపద గల్గెనేని నీ,స్కంధమునందు నాయొడలి చర్మము పాయక యుండుఁగాక.... వెండికొండపైఁ, గంధగజుండ మున్న యెసకంబున నీవరమే వరించెదన్. కాశీ. 6. 195.

విశే. 1. అధికము, హెచ్చైనది.

క. స్వాతిగతుం డగుశుక్రుం,డేతెఱఁగున బరఁగఁజేయు నెసకపు వర్షం, బాతెఱఁగున సాయక వ,ర్షాతిశయం బావహించె నతఁడు నరేంద్రా. భార. కర్ణ. 3. 42.

2. మనోహరము; ప్రియము

తరువోజ. ...కేల, నెలదమ్మి కేళికై యిచ్చి తేఁ దేఁటియెసకపుటులివున నింపులు వలికి, చెలితనంబున గంగచెల్వ పార్వతికిఁ జేసె సత్కృతులెల్ల....హరి. ఉ. 7. 75.

సీ. ఎందులబోధంబు లిందిరాదేవికి నెసకంపుఁ బుట్టినయిండు లయ్యె. దశకు. 2. 8.

చూ: ఎసక మెసఁగు.

ఎసకమెసఁగు - ఎసఁగు. అ. క్రి. (ఎసకము + ఎసఁగు) 1. అతిశయించు, పెంపొందు.

గీ. ఇతఁడు పుట్టినకోలెను నెసక మెసఁగు, దర్పమునన వర్తిల్లు ... భార. విరా. 1. 74.

2. ఒప్పు, శోభిల్లు.

గీ. పసుపుఁబోడి తోలువల్వంబు నెసక మెసఁగ, పచ్చు సేవింప సురియాళు వైష్ణవుండు. ఆము. 6. 6.

3. కలుగు.

గీ. తాను దెచ్చినకతన మత్స్యక్షితీశు,నింట నిమ్మెయిఁ గ్రొత్తయొ ప్పెసక మెసఁగ, నమ్మహాదేవి యున్నెడ కల్లనల్లఁ,బాండురాజతనూభవ పత్ని యరిగె. భార. విరా. 1. 303.

గీ. విప్రుఁ డేమిట దేవత్వవిభవ మొందు, నేమి కతమున సాధుత్వ మెసక మెసఁగు, నతనికెద్ది యసాధుత్వ మావహించు, మానుషుం డగు నెద్దాన మహితమూర్తి. భార. శాం. 5. 566.

ఎసకరి వి. కిరాతభేదము.

గీ. ....పట్ట యెఱుకు వేఁకరి యెసకరి యనఁ దద్భేదములుగఁ,బొల్చును వినంగ శ్రీమాతృభూతలింగ. ఆం. భా. 2. 289.

ఎసకొలుపు(ల్పు) స. క్రి. (√ఎస) 1. పురికొల్పు, ప్రేరేఁచు.

సీ. పాండుపుత్రులతోడిపగకు ని న్నెసకొల్పుఁ గొలువున రజ్జులు వలుకు నట్టి, రాధాసుతుండు...భార. ఉద్యో. 4. 234.

గీ. ... మావంతుఁ డెసకొల్ప మలయుమత్త, వారణేంద్రంబు ద్వారంబుఁ జేరి... రా వి 5. 50.

2. కలిగించు, ఆపాదించు.

వ. ..పుండరీకములపసకు మసమసక లెసకొల్పు మిసిమిగల భోగిభోగభాగంబులకుఁ బారదస్ఫటిక పటీరపాండురుచిం బరభాగంబు మిగుల,...ఆము. 6. 98.

ఎసటిపోఁతలు వి. అ. (ఎసరు¹ + పోఁతలు) ఎస

టఁబోయఁదగిన బియ్యము. దంపి బాగుచేసిన బియ్యము.

సీ. ఎసటిపోఁతలుగాఁగ నేర్చి నించినచిరంతనపు శాలిక్షేమతండులములు. ఆము. 2. 97.

సీ. ఆహతతండులాంహ్వాయము లెసటిపోఁత లన నడింపు లనంగ నలరుచుండు. ఆం. భా. 2. 264.

ఎసరు¹ – ఏసరు. అ. క్రి. విజృంభించు, మీఱు, అతిశయించు.

క. ఈసున నాసుంపతి జం,భాసురున కెసరి రావణాసురు శీఘ్రం, బేసియు వ్రేసియుఁ బొడిచియు, వేసరి దిక్పాలకోటి విన నిట్లనియెన్ నిర్వ. 6. 187.

క. ఇనుమంత గాని లేఁడి,పసిబాలుఁడు కూడు గూటిప్రాయమువాఁడ, కెసరి బహుభక్ష్య రాసులు, మెసఁగెడి నిసువఁడు ప్రతుష్టి మేకొనఁడుగదే. పాండు 4. 180. ('కుడువఁ గూటి' అని శ. ర. పా.)

ఎసరు² వి. బ. (క. ఎసరు) వంటకై కాఁగఁబెట్టిన నీరు, పచనయోగ్యజలము.

సీ. కాఁగినయెసరులకంటెఁ బొరిఁబొరి శరనిధు లుప్పొంగి పొరలఁబడియె. భార. ఉద్యో. 4. 116.

సీ. రతిరూపుపస మాపుగతిచూపు గల కాఁపు గుబ్బెత లెసటికై కుండ లరయ. హంస. 1 157. ఆం. భా. 1. 153.

జ: ఎసటిపోఁతలు, ఎసరువెట్టు.

ఎసరు వె(పె)ట్టు అ. క్రి. (√ఎసరు²) 1. వంటకై నీటినొకపాత్రలో మఱుఁగఁబెట్టు.

చ. అడరుగళాస్రధారలు మహాముఖవాంత సుధాంబుధారలు,నొప్పడ నగు వహ్నికీలములుఁ బొంగుమ గాఁ బెఱదైత్యకోటికి, నెప్పుడిదవుఁ గివ్వతో నెసరువెట్టినపెద్ద పనంటిఁబోలె నె,క్కుడునెస రాహుమస్తకముఁ గొన్న సుదర్శనదేవుఁ గొల్చెదన్. ఆము. 1 9.

2. హానికలిగించు.

సీ అసురప్రాణంబున కెసరువెట్టినకుఱ గలుగు పినిఁడిగదా కలశజన్మ, మునఁదనరు... చం. రా. 5. 16.

వ. ...లాయంబుల కపాయంబు దెచ్చి గుల్లు గూలిచి... చప్పరంబుల కెసరుపెట్టి. రామా. 6. 249.

పెద్దకుండల కెసరుపెట్టుట—శక్తికి మీఱినపనికిఁ బూనుట.

ఎసరేఁగు – ఏసరేఁగు అ. క్రి. (√ఎస) విజృంభించు; అతిశయించు.

గీ. ఎడప కెసరేఁగి నుతియించె దిచట నతని. హరిశ్చ. 1. 142. (శ. ర. పా.)

ఎసలారు అ. క్రి. (ఎసలు + ఆరు – త. ఇసైయార్.) ఒప్పు; అతిశయించు.

(ఇది ఉభయయతులలోనిది.) చూ. కావ్యా. 7. 69.

క. అయ్యోకర్ణంబులదెస, నెయ్యం బెసలారఁ గలిగి.... భార. అను. 3. 306.

క. కరములు రెండాఫణిపై,నిరవుగ నూనుకొని లక్ష్మియెదపై వెలుఁగన్, ధరణియు నీయు భక్తిని,నిరుగెడ వసియించి వేడ్కనెసలారంగన్, వేం. మా. 1. 287.

ఇంపెసలారు – ఎసలారు.

శా. శర్వాణీస్తనచక్రవాకములు వక్షస్ఫారకాసారమున్, గర్వం బింపెసలారఁగాఁ దఱిసి వేడ్కల్పల్పరోమాంచమున్, సర్వాంగీణముగా ధరించుకొని యిచ్చున్ బేర్చు శంభుండు స,ర్వోర్వీరక్షణదక్షు వేమనృపు వత్యూర్జస్వలుం జేయుతన్. హరి. పూ. 1. 2.

ఒప్పెసలారు – ఎసలారు. వి. పు. 1. 188.

చెన్నెసలారు – ఎసలారు. కళా. 6. 199.

పొల్పెసలారు – ఎసలారు హర. 3. 58.

పొంపెసలారు – ఎసలారు.

క. చుట్టంబులుఁ జెలులుం దన,చుట్టుఁ దిరిగి యుండ ముదము పొంపెసలారన్. చెట్టపడి చచ్చిక్రమ్మఱఁ,బుట్టినచందమున హంసము దటాకములోన్. నైష. 2. 4.

(ఇట్లే ఇతరములు గ్రహించునది.)

ఎవలిక వి. తీఱిక. అవకాశము. (శ. ర.)

ఎసవెట్టు – ఎసకొలుపు. స. క్రి. (ఎస + పెట్టు.) పురికొల్పు, ప్రేరించు.

లయగ్రాహి....క,య్యాల కెసవెట్టుచును హాళిఁ జలపట్టుచు సుమాశములఁ గిట్టుచును బాలికలు వేడ్కన్. కళా. 6. 281

ఏ

ఏ ఉళ. ఒకానొక యక్షరము.

ఏ¹ – ఎ², ఆ². **అవ్య.** (సం. ఏవ. ప్రా. ఎవ్వ. క. త. ఏ.)

1. అవధారణార్థకము.

మ. ...ఏ, తెరు వైనం దనయుచ్చతోఁ బడియె నింతే కాక యేఁ బూఁటయే. భార. ఉద్యో. 3. 858.

గీ. అన్న నీయట్టియన్న న న్నుదినంబు, గార వింపఁగ నుండనేఁకరుదు నన్న, నింకఁ జాల నెవ్వగలచే నిచట నిలువ,నాకు నేల నీతోడిదే లోకమన్న. ఉ. హరి. 4. 800.

(ఈయర్థమున 'ను' అనుప్రయుక్తమై 'ఏను' అను రూపమును దానిపైఁ బ్రశ్నార్థక మగు 'ఆ' చేరి 'ఏనా' అనురూపమును ఏర్పడినవి. ఇవి ప్రాచీన ప్రయోగములలో కనఁబడవు. ఈ క్రిందియుదాహరణములలోఁగలవు. వ్యవహారమునను ప్రసిద్ధములు.)

చ. అళిరుచి కొప్పు కొప్పు శశియందు రమం దిర మోము మోము చం, చలనము మేను మేను లకుచమ్ములలీల కుచమ్ములింపు ... ముకుంద. 1. 46. పా. 4 పం.

ఉ. నీమదిలోన సంశయము నివ్వటిలెన్ బదు వాల్గుకోటులే,నా మఱియున్ ఘనంబుగ ధనం బొనగూర్చెద సూర్యవంశజుల్, లేమిడిఁ జెంది యుండియును లే దను వాక్యముఁ బల్కరెన్నఁడున్. ఇందు. 1. 181.

క. అతులితవిలాసరేఖా,కృతులన్ వలపించి యిటులఁ ద్రిభువనలీలా,వతుల నలయించుచే నా,వ్రత మనఁగా నీకు రూపవంచితమదనా విజ. వి. 1. 91.

శా. ...ని,ర్భీతిన్ శాలికఁ గొంచుఁ బోవ మచి తంతే కండగర్వంబు దు,ర్నీతుల్ యాదవ వీరసింహములతోనేనా ... విజ. వి. 3. 162.

క. ధవళుఁడ వీవేనా యని, గవుఁగిటఁ గదియించి వెనరుగల బంధుఁడ వౌ,దువు ... శుక. 2. 516.

2. తనంతట తాను – అన్యప్రేరణము లేక – అను భావమును దెలుపును.

ఉదా : నేను పిలువకుండ వాఁడే వచ్చెను.

3. నిర్దేశమును – చూపుటను – బలపఱుచును.

మ. ఇతఁడే రామనరేంద్రుఁ డీయబల కాయిం ద్రారి ఖండించె న,ల్లతఁడే లక్ష్మణుఁడు... అటంచున్ జేతులన్ జూపుచున్, సతులెల్లన్ బరికించి చూచిరి... భాగ. 9. 325.

4. ఆధిక్యమును – ఎక్కువను – తెలుపును,

సీ. కంకుల నొజ్జలే కాలంబు గడపంగ నూఁచ బియ్యంబు శిష్యులకుఁ గలవె. రామలిం. 85.

ఏ² **అవ్య.** 1. ప్రశ్నార్థకము. (ఇది సందర్భానుసారముగా ఆశ్చర్యప్రశంసాదులను గూడఁ దెలుపును.)

గీ. స్నానమాడెనె వార్చెనే సంధ్య యగ్ని, హోత్ర మొనరించెనే యిఁక పుత్రుఁ డనిన, స్నానమాడెను వార్చెను సంధ్య యగ్ని, హోత్ర మొనరించె ననుచును నువిద మొఱఁగు. కాశీ. 4. 86.

క. చూచితిరే శ్రీహరి మా,యాచాతురి... దశ. 1. 201. (ఇట ఆశ్చర్యమును దెలుపును.)

వ. ...నాయాడినమాటలకు నయ్యుధిష్ఠిరుండు పలికిన వచనంబు లింత యొప్పునే యని యగ్గించిన... భార. ఉద్యో. 2, 117. (ఇట ప్రశంసను దెలుపును.)

గీ. తారు కందమూలంబు లాహారములుగఁ బొదలఁ బట్టులఁ బడియుండి పులుఁగ

మొకము,లలవ మేల్కనుచుండిరే యక్కటకట. భార. ఉద్యో. 3. 183. (ఇట దుఃఖమును దెలుపును.)

ఉ. తొంటినృపాలజాలములతోఁ దులఁదూఁగెడు మాగధేంద్రుచే, నంటినవింటిమంటకు భయద్రుతుఁడై పరివారు నవ్వఁగా, గొంటుతనంబునం దుదిని గోటముబుంగువ డాఁగియుండెనే, బంటిఁక మానసారుఁ డని పల్మఱు మాగధయోధు లాడిరన్. రా. వి. 5. 23. (ఇట పరిహాసమును దెల్పును)

మ. ...మామిడన్న సుతుఁ డేతన్మాత్రుఁడే చెప్పఁగాన్. నైష. 1. 27. (ఇటకాక్వర్థమును దెలుపును.)

2. స్త్రీతోమాటాడునపుడుపయోగింపఁబడును.

చ. ...ముదిమి దాఁకిన మైన మ ఱేటిసుద్దులే, గతజలసేతుబంధములు గావె ధనార్జనపుం బ్రసంగముల్. విప్ర. 4. 22.

సీ. వీఁడటే రక్కసి విగతజీవగఁ జన్నుఁబాలు ద్రావినమేటిబాలకుండు. భాగ. 10. పూ. 1. 249.

3. ప్రార్థనార్థకములగు మధ్యమ 'ము, ఁడు' ల కనుప్రయుక్తమగును.

శా. రావే యీశ్వర కావవే వరద సంరక్షింపు భద్రాత్మకా. భాగ. 8. 90. (చూ. ఎ^{3}. 2. అర్థము.)

ఏ^{3} — ఎ^{4}. వ. (సం. యద్. ప్రా. ఏ. క. త. ఏ) 1. యచ్ఛబ్దార్థకము. (ఇది తచ్ఛబ్దార్థకము నపేక్షించును.)

క. ఏకథలయందుఁ బుణ్యశ్లోకుఁడు హరి సెప్పఁబడును మూరిజనముచే, నాకథలు పుణ్యకథలని, యాకర్ణింపుదురు పెద్ద లతిహర్షమునన్. భాగ. 8. 21.

2. కిమర్థకము (ప్రశ్నార్థకము.)

శా. ఏయే దేశములన్ వసించితిరి మీ రేయే గిరుల్ చూచినారు...మనుచ. 1. 68.

జః ఏకె, ఏడ, ఏది, ఏదీ, ఏపె, ఏలిడ, ఏమొ, ఏయది, ఏవల, ఏవాఁడు.

ఏ^{4} — ఏమి. వ. అవ్య. ఏమియొక్కలుప్తశేషము. (చూ. ఏమి. వ. 3. అవ్య — చ. ట.)

ఏఁకట వి. (√ఏఁకరు.) 1. మిక్కిలి అపేక్ష; అపేక్ష.

క. ఆఁకొంటి రిన్నిదినములు, పోఁకంతయు భిక్ష పెటఁ బుట్టకయునికిన్, ఆఁకటిదూఁకట నలిఁగితి, రేఁకట వాయంగ భిక్ష లిడియెద రండి. భీమ. 2. 134.

చ. కని [illegible]నాంఘ్రిఘటిత్నకటకంబులు మ్రోయక యుండ నల్లనల్లనఁ జని యక్కుమారునివిలాసము లేఁకటవాయఁజూచి మ్రోలనడవ సంచిత్రాటఁ బదిలం బగుపత్రిక వీడ్చి తండ్రి వ్రాసిన పటంపుఁ బద్ధతిఁ జిత్తమునం బరితాప మదుచున్. వై. భా. 3. 78.

ఉ. ...తియ్యని రేఁకటవోవఁ గ్రోలి [illegible] నిమ్మగు చెట్టుల నీడనుండఁగా... కేయూ. 3. 87.

ఉ. ...ప్రాణనాయకు, డెక్కుడువశ్యతన్ రతుల నేఁకటదీర్చు...మనుచ. 3. 7.

సీ. ఇచ్చకాయువు కోర్కె యేఁకట కోరిక యాస యంచనఁగఁ జెన్నలరుఁ గాంక్ష. ఆం. భా. 1. 187.

2. బాధ.

ఉ. అన్న మొసంగఁ బాడియగు నాఁకట నేఁకటఁ జెందువానికిం, జెన్నగ శీతభీతునకుఁ జేల మొసంగఁ దగున్...ధర్మ. 4. 127.

ఏఁకటపడు — ఏఁకరు, వాఁచిపోవు. మిక్కిలి అపేక్షపడు.

వ. ...అన్నదానవిరహితంబుగా విప్రులకు సకల దానంబు లొసంగి శరీరావసానంబున నాకలోక భోగంబు లనుభవించుచుండియు నాఁకట నన్నంబున కేఁకటపడి సకలలోకంబులం బరిభ్రమించుచు...వరాహ. 12. 68.

ఏఁకరి వి. కిరాతభేదము

గీ. బోయనాఁగఁ గిరాతుఁడాఁ గోయ చెంచు పరికి యేనాది యేఁకరి పట్ర యెఱుకు, వేఁకరి యొసకరి యవఁ దద్భేదములుగఁ, బొల్చును ... ఆం. భా. 2. 289. (శ. ర. పా.)

ఏఁకరు - ఏఁకారు. అ. క్రి. (త. ఏక్కఱు, ఏక్కఱి.)

1. మిక్కిలికాంక్షకలిగియుండు, ఉవ్విళ్లూరు.

ఉ. లావున వైరిదర్పము వెలార్వక యేఁకరి
యున్న చేతులఁ, భావభవారిపాదములు
పట్టి పరాక్రమకేళిఁ గోరినన్. ఉ. హరి
5. 59.

మ. తొలుతం జేరెఁడువడ్ల కేఁకరు దరిద్రుం
డంత సంపన్నుఁడై, యిల సర్వంబు తృణీ
కరించు ...మల్ల. నీతి. 36.

(మూలము పరిక్షీణః కశ్చిత్ స్పృహయతి యవానాం ప్రసృతయే, స పశ్చాత్సంపూర్ణః కలయతి ధరిత్రీం తృణసమాం.)

2. భయపడు.

చ. .... ఏడురాత్రులు మహోద్ధతి వానలు
గుర్వఁ జూచి యయ్యోడరువ కించుకేని
మది నేఁకరకుండఁగఁ జేసె వెన్నుఁడున్.
పద్మ. 9. 231.

జ: ఏఁకట.

ఏఁకారు - ఏఁకరు.

(మిక్కిలి కాంక్ష కలిగియుండు.

సీ. ఎడ లేక కవగూడి యే ప్రొద్దుఁ రతి సల్పు
వారివై ఖరుల కేఁకారఁ దొడఁగు. హంస.
3. 205

సీ. కవగూడి యెడఁబాయఁగా లేని మిథునంబు
కాంక్ష వీక్షించి యేఁ కారఁ దొడఁగు.
శుక. 3. 488.

(బాధపడు)

గీ. ఉపరతికి నెంచఁ బరిహాసకోక్తులాడుఁ,
జేష్ట లెనయించుఁ దొలయల్కచేతఁ గుందు,
వెతల నేఁకారు మది నిట్లు విటులఁ జూచి,
చిత్తజోన్మత్తయై గొల్ల చిన్నెలాడి. హంస.
2. 104.

ఏఁగించు స. క్రి. (√ఏఁగు.) 1. ఏఁగఁజేయు, వెళ్లఁజేయు, పంపు.

ఉ. ...ఇప్పుడ కాలు ప్రోలి కేఁగించెదఁ జక్క
నై నిలుము గిట్టి రణంబున రాక్షసాధమా.
భార. ఆది. 6. 294.

2. (ఉత్సవముతో) త్రిప్పు. (చూ. ఏఁగు. 5. అర్థము.)

మ. పురియేఁగించి తదీయమైన నగరంబున్
జేర్పుఁడంచు న్వడిన్. ఆము 4. 9. (పురి - పురియందు.)

క. నిచుళేశుఁడు... తాను బల్లకి మోఁచుచు
నేఁగించెన్ విభూతితో భిల్లఁ బురిన్. పరమ.
3. 303

గీ. పట్టపేనుఁగుమీఁదటఁ బెట్టి యతనిఁ,
బురము గలయ నేఁగింపఁగ ... పరమ.
4. 55. (పురము - పురమునందు.)

ఏఁగు అ. క్రి. (శ. ఏఁగు - శ. ర. నిర్బిందుకముగా గ్రహించెను. కాని ఈ క్రింది సాధక ప్రయోగములఁ బట్టి సబిందుకముగాఁ గ్రహించితిమి.)

1. పోవు, వెళ్లు.

క. విని యతనిం దనపై సిడు,కొని యేఁగిని
యమికిఁ దగనిఘోరార్తి యొన,ర్చనవాఁడ
మీకు దండ్యుఁడ,నని తనుఁదెలుపుచును
వారి కప్పన సేసెన్ రాఘవ. 1. 28
(ఇట భారతార్థమున 'ఏన్ + కినియమికి' అనియు, రామాయణార్థమున 'ఏఁగి + నియమికి' అనియు భేదము.)

క. రాఁగానిమాట లాడెదు, రాఁగూడదు
నేదపశ్చరణమై మండం,గాఁ గోమలి యిటు
నిల్వక, యేఁగుము మగనాలి కేల యీ
దుర్గుణముల్. భోజరా. 4. 148.

ఉ. లోఁగక వారం లవ్వనములో విహరించి
రొకళ్లొకళ్లకై, యేఁగుచుఁ గమ్మపూఁ
బొదరు లీఁగుచుఁ దేనియసోనవానలం,
దోఁగుచుఁ దూగుటుయ్యెలలఁ దూఁగుచు
నొక్కెతె కోయి గుత్తికిన్, మూఁగుచుఁ
గంతువీణె లన మ్రోఁగుచు నొండొరుచేతు
లాగుచున్. కళా. 3. 15. ఉ రా.
3. 269.

ఉ. ...అట్లుగాని నాఁ,డేల గృహస్థవృత్తి సుఖ

మేఁగి వనంబున నున్కి కష్టమే. భార. ఆది. 6. 267.

2. నడచు.

ఉ. ఇప్పటిభంగి నొక్కఁడుగు నేఁగెడువానికి నోర్వ నెమ్మెయిన్. భార. విరా. 1. 148.

3. కడచు.

సీ. ...తద్భూరిగర్భమూర్తి యైయుండి బహు వత్సరాత్మకంబగుకాల మేఁగిన నది యవి యుంచుకొనుచుఁ. గీ. బుట్టె నతఁడు...హరి. పూ. 1. 58.

4. గతించు, చనిపోవు, చచ్చు.

సీ. శచిమాఱుమనువు రచ్చలఁ బెట్టె యెందఱే నింద్రుల మనువార లేఁగి రహహ. గీ. చూడ నవి యెల్ల యుగచర్యసుద్దు లయ్యె హంస. 1. 190.

సీ. శార్దూలకబళుఁడు సచ్చె దుర్జయుఁ డేఁగె శతమాయుఁ డొరంగెను సమసె వక్ర. నానుండు... మొ. రా. సుం. 159.

5. (ఉత్సవముతో) తిరుగు.

(ఈయర్థమున వ్యవహితముగనో అవ్యవహితముగనో ఊరు, పురము. మొ. పదములతోఁ గలిసియే యుండును—చూ. ఊరేఁగు, ఏఁగించు 2. అర్థము.)

సీ. మనుచరిత్రంబందుకొనువేళఁ బుర మేఁగఁ బల్లకీ తనకేలఁబట్టియెత్తె. (పెద్దనచాటువు)

జ: ఏఁగించు, ఏఁగుడు, ఏఁగుదెంచు, ఏఁగుపెండ్లి, ఏతెంచు.

ఏఁగుడు వి. (√ఏఁగు) ఏఁగుట

గీ. చనుట యేఁగుట యేఁగుడం చనఁగ యాత్ర. ఆం. భా. 2. 219.

ఏఁగుదెంచు అ. క్రి. (√ఏఁగు) 1. వచ్చు. (ఇట 'తెంచు' ధాత్వర్థమునకు వ్యతిరేకార్థమును దెలుపును.)

ఉ. ....పరాశరనందనుఁ డేఁగుదెంచె... భార. ఆది, 6. 225.

అ. ....ఎయ్యది నీనామ, మెచటినుండి యిచటి కేటికి వ్వు, దేఁగుదెంచినాఁడ వెఱిఁగింపు మనుటయు. విక్ర. 1. 108.

2. వెడలు, పోవు. (ఇటస్వార్థమున 'తెంచు' వచ్చినది. ఇది ప్రాయికము గాదు)

చ. ...భీమసేనుఁ డాగ్రహమునఁ జూచి కన్ను లెదురన్ వృషకేతునిపాటు గాంచి యా, యహితుల నెల్లడించి పవనాశ్వయుతోఁ బురి కేఁగుదెంచి యమ్మహిపతిఁ గాంచి యానని క్రమంబపుడే మని విన్న వించెదన్. జై. భా. 2. 78.

ఏఁగుపెండ్లి వి. (√ఏఁగు) పెండ్లికడపట వధూవరులను ఊరేఁగించునుత్సవము.

సీ ...వివాహనామంబు పెడ్లి ... పెండిలి యనఁగఁ బెం పెక్కు నేఁగుపెండ్లనఁ దదంతవిధి కావిహ్వాధి యగుభవ ఆం. భా. 2. 178.

చ. జలనిధిసాంద్రఘోషణనుజాదమజాంగుల మేఁగుపెండ్లినాఁ, డఘుఁడు విశ్వకర్మ యథ వాబ్జభవాదులు మెచ్చఁ జేసెఁ గౌశలమున దీని... వసు. 3. 10.

ఏఁచు – ఏఁపు స. క్రి (త. ఏఙ్గు – బాధపడు. కష్టపడు.) బాధించు.

ఉ. ఏఁచు నుపేంద్రునిం బదక మిమ్ముని రుక్మిణి మున్ను దేవుడుం, బూఁచిన పూవు దప్పుటకుఁ బోకలఁ బోవుచునుండు.... ఉ. హరి. 1. 168.

చ. ....అంగనాజనములు నన్నుఁ జూచి మరు సాయకముల్ దమచిత్తవృత్తు లేఁచినఁ వచ్చి యిత్తురు విశిష్టధనంబులు నాకు లంచముల్. భార. విరా. 2. 384.

ఏఁచెల్ల అవ్య. (ఏను+చెల్ల) సంతాపార్థకము.

ద్వి. ఎన్నఁడు నెండకన్నెఱుఁగని శిశువు, గమ్మల ముత్యాలు గాలి నేడ్చెడిని, నేఁ జెల్ల యోయమ్మ యూచక్రవన్న. ద్వి. హరిశ్చ. ఉ. 927.

ఏఁట – వేఁట. వి. మేషము, గొఱ్ఱె.

ద్వి. కాటకోటండు నాఁ గలఁ డొక్క గొల్ల, యేఁట పెంట్రిక తన కీశ్వరుఁడనుచు. బస. పు. 2. 417.

ద్వి. పాటివీఁడు కాటకోటయ్యగారి, కేఁట పెంట్రికయుఁ దా నిల లింగ మయ్యె. పండితా. దీక్షా. 58. పా.

(పై రెండు ప్రయోగములందు 'ఏట' అని ముద్రితము. కాని యీగ్రంథములలో సరిందు నిర్బంధక ప్రాసములు గలవు

ఏఁడాది వి. (ఏఁడు¹ + అది – శ. ర.) ఒకయేఁడు పరిమితిగలకాలము.

క. అలరాజతనయుఁ డలరుచు,నిలరాజ య
యైన మంచి దేఁడా దిచటన్, నిలువుము
నీకు శుభంబులు, గలిగెడినని తెలుప నతఁడు
గై కొని నిలిచెన్. ఉ. రా. 7. 487.

ఆ. ఎద్దుఁ దెలుపవచ్చు నేఁడాదికైనను, మౌనిఁ
దెలుపవచ్చు మాసమందు, మొప్పెఁ దెలుప
రాదు ముప్పదేండ్లకునైన. విశ్వదాభిరామ
వినుర వేమ. వేమన 2. 68.

ఉ. ...ఏఁ, డాది భజించెనేని గురుఁ డాతని
కీఁదగు మంత్ర మిమ్ముల౯. పద్మ.
5. 100.

ఏఁడి – ఏఁడీ, వేఁడి, వేఁడీ. స. (ఏఁడు² + ఇ.) ఎక్కడనున్నాఁడు.

గీ. ఏఁడి జ్యోతిర్ముఖుఁడు నీలుఁ డేఁడి యేఁడి,
కుముదుఁ డాగవయుఁడు నేఁడి.... సీతావి.
2. 65.

ఏఁడికోల వి. (√మేఁడి ?) ఈష, నాఁగటికొయ్య.

సీ. కోళ్ల గూండ్లను గొట్టు కులుగాఁడి యేఁడి
కోలలు కాఁడి పలుపులు గలుగువటుక.
శుక. 2. 408.

పి. ఏఁడికోలనఁగను నెసఁగు నీష. ఆం. భా.
2. 282.

ఏఁడీ – ఏఁడి. (ఏఁడు² + ఈ.)

క. ఒడితిమె మేము రణమునఁ, గ్రీడిఁ గ్రే
డించి రాక గెలుపే యతఁ డేఁడీ డాఁగి
పోయెనాళా... భాగ. ద్రో. 1. 374.

ఏఁడు¹ వి. దే. (బ. ఏఁడులు, ఏండ్లు – క. ఏడు-కాలము. త అందు) 1. సంవత్సరము.

మధ్యా. వనమునఁ బదియురెండేఁడు లజ్ఞాత
వాస మొక్కేఁడు, జనపదంబునమండి తగఁగ
నయ్యేండ్లు సలిపి... భార. ఆది 8. 19.

వ. ....ఏఁటేఁట నింద్రోత్సవం బనుమత్సవంబు
చేయుచు. భార ఆది. 8 24.

2. ఆయువు.

క. అధరణిపాలుఁడు తమ,సాధుని యతికొమరు
నేఁడు సమసెనె యిట్లా,హా ధాత వ్రాఁత
యని శర,బాధం గలఁగఁగను వార్ధిపజ్ఞుకుఁ
జనియెన్. రాఘవ. 1. 28. (రామాయ
ణార్థమున ప్రయోగాంతరము లేదు.)

జ: ఏఁడాది, ఏఁడుడి.

ఏఁడు² – వేఁడు. స. (బ ఏరు.) ఎవఁడు.

(ఏపురుషుఁడు)

గీ. ....ఏనాజ్ఞనింద్రియ ప్రతతి నడుచు, నట్టి
భీమేశ్వరుఁడు మాకు నభయ మొసఁగు.
భీమ. 4. 88.

క. కనలుచు శివశివ యి దేమి కారణ మెటు
లం, గనువాఁడ నేఁతో నే, మనువాఁడ....
శుక. 1. 116.

(ఎల్లవాఁడు)

మ. ...అత్తరుణీశీలతనుత్ర మేరికి నసాధ్యం
బౌటఁగా కేశవా. ఆము. 4. 80.

జ: ఏఁడి, ఏఁడీ

ఏఁడుడి వి. (ఏఁడు¹ + ఉడి.) ఆబ్దికము. (శ. ర.)

ఏఁదర వి. కుటుంబమునకు సంబంధింపని స్వతంత్రపుసొత్తు. స్వార్జితధనము

ఉదా: వానికి కొంత ఏఁదర ఉన్నది.

విశే. కుటుంబమునకు సంబంధింపక స్వతంత్రమైనది. స్వార్జితము.

ఉదా: నా కాయూరిలో ఏఁదరకమతము కలదు. (శ. ర.)

ఏఁదుము వి. (ఏను + తూము) అయిదుతూములు.

సీ. ...పంచాధకియు నేఁదు మంచుఁ దోఁచు.
ఆం భా. 2. 270.

ఏఁపరించు స. క్రి. (√ఏఁపు) దుఃఖపెట్టు,

ద్వి. ఏఁపరించుచుఁ బతి కెదురు భాషించు,పాపా
త్మురా లూరఁబందియై పుట్టు ద్వి. హరిశ్చ.
ఉ. 1180 పం.

ద్వి. మనమున మోహంబు మల్లడిగొనఁగ,
జమదేవు నీ వేల చమ్నులు సేఁపె, నేఁప
రింపుదురె న న్నిట్లు మాయయ్య, నాపుత్ర
రత్నంబ నానిధానంబ,యని పెక్కు భంగుల
నడలు...ద్వి. హరిశ్చ. ఉ. 1887 పం.

ఏఁపు – ఏఁచే. స. క్రి. ('ఏఁచు'నుబట్టి సబిందుకముగా గ్రహింపబడినది కాని నవనాథ, వి. పు. ప్రయోగములు నిర్బిందుకమనుటకు సాధకములుగా నున్నవి. ఇంకను విచార్యము.) బాధించు,

ద్వి. పాపాత్ముఁ డనఁ దల్లిఁ బట్టి యీరీతి, నేఁపినకష్టు లేయెడ నైనఁ గలరె. నవనాథ 2. 81 పా. రి. పం.

గీ. .. కోవ్రతిమ్మరులు సెలంగి యిటు లేఁపుచున్నఁ దలంక వకట. అచ్చ రా. యు. 451.

వి. సంతాపము, బాధ

క. శ్రీపతిభార్యలఁ గోల్పడి యా పార్థుఁడు చిన్నవోయి యప్పుడు చనియెన్, ఏఁపున గోవులఁ గోల్పడి, గోపాలకుఁ డరిగినట్లు ఘోరాటవిలోన్. వి. పు. 8. 279.

ఉ. మిన్నక వచ్చి యాజఱిభి మేడ్పడి చిత్రపటంబు చూపి తా,నెన్నివిధంబులం బఱచి యిక్కకు నాఱడి యిట్లు దెచ్చునే, నన్నుఁ దలంచి యిట్టి నృపనందనుఁ డిందులఁ గేల వచ్చు నిం కెన్నఁడు నీఁగలేని మగునేఁపుల పాల్పడుదాననైతినే దశకు. 7. 108.

జ: ఏఁపరించు

ఏఁబంట్రు స. బ (√ఏను² – 'ఏఁబది'కి మహాన్మహాత్వ్యర్థకరూపము.) ఏఁబదిమంది.

సీ. దక్షుఁడు దత్క్రియాదశత జగములఁ బ్రకటింపఁ దలఁచి యేఁబంట్ర సుతులఁ బడసి.... కు. సం. 1, 74

ఏఁబది స. సం. అసా. (ఏను² + పది - త. ఐంబదు) అయిదుపదులు

చ. ....వయస్సు డెబ్బదిటికి లోను నేఁబదికి బాహ్యమునై ...ఆము. 4 211.

ఉదా: ఏఁబదికి, ఏఁబదిటన్, మొ.

ఏఁబలము వి. (ఏను² + పలము) అయిదుపలములు.

సీ. పంచపలీసంజ్ఞ వరఁగు నేఁబలమున... ఆం. భా. 2. 269. (ఇప్పటి వాడుకలో పది పలములు.)

ఏకకుండలుఁడు సం. వి. అ. పుం. 1. కుబేరుఁడు. 2. బలరాముఁడు. 3. శేషుఁడు.

ఏకకుఁడు సం. విణ. (అ. కా. అ.) అసహాయుఁడు. ఎక్కటి. ఒంటరి.

ఏకగురువు సం. వి. ఉ. పుం. సమానగురువుకలవాఁడు, సతీర్థ్యుఁడు.

ఏకచక్ర సం. వి. అ. స్త్రీ. భారతప్రసిద్ధమగు నొకానొక పురము

సీ. ..ంచె నేకచక్రాపురంబు. భార. విరా. 1. 74.

శ్లో. ... ఏకచక్రాం గతాస్తేతు సం. భార. ఆది. 171. 1.

కాని నన్నయ దీనిని అకారాంతముగా ప్రయోగించినాడు.)

సీ. కదుఁ గ్రొవ్వి రేకచక్రంబున వారల కేనింత యెల్లిద మేల యైతి. భార. ఆది. 6. 293.

వ. ... ఏకచక్రపురంబున కేగి భార. ఆది 6. 228.

ఏకచక్రము సం. వి. అ. పుం- ఒకచక్రము కలది- సూర్యరథము

ఏకచత్వారింశత్తమము సం. విణ. (అ. ఈ. అ.) నలువదియొకటవది.

ఏకచత్వారింశత్తు సం. వి. త. స్త్రీ. నలువదియొకటి.

ఏకచత్వారింశము సం. విణ. (అ. ఈ. అ.) నలువదియొకటవది

ఏకచరము సం. విణ. (అ. ఈ. అ.) 1. ఏకాకి. అసహాయము సం. భాగ. 5. 5. 30. సం. కిరా. 3. 58. 2. ఒక్కచారుఁడు గలది వి. అ. పుం-ఒంటరిగాతిరుగునది-1. ఖడ్గమృగము 2. ఒంటిగాఁడు, అడవిపంది సం. కిరా. 13. 3. మనుచ 4. 37.

ఏకజన్ముఁడు సం. వి. న్. పుం. 1. ముఖ్యమైన జన్మము గలవాఁడు - రాజు. 2. ఉపనయనరూప జన్మము లేనివాఁడు - శూద్రుఁడు. (వ్యతి. ద్విజన్ముఁడు.)

ఏకజాతి సం. వి. ఇ. పుం. 1. శూద్రుఁడు. 2. కీటభేదము, స్త్రీ. ఒక్కజాతి.

ఏకజాతీయము సం. విశే. (అ. అ. అ.) ఒక్కజాతిలోనిది.

ఏకతమము సం. విశే. (అ. అ. అ.) పెక్కింటిలో నొక్కటి.

ఏకతము - ఎగ్గతము. విశే. (సం. ఏకాంతమ్. ప్రా. ఎక్కంత.) ఒంటరిగానున్నది; రహస్యముగా నున్నది.

సీ. ...ఏకతఁపు, గుడిప్రామానిపొంతను... భాం. కాం. 6. 198.

క. స్త్రీయును బురుషుఁడు నేకత, మై యున్నెడఁ జూచి ధెట్టి యధముండైనఁ, డాయఁగవచ్చునె...మార్క. 1. 62.

వి. ఏకాంతప్రదేశము, నిర్జనస్థలము.

సీ. ఏకతంబున వసియించి యెవ్వనిఁ గండ్రు యోగీశ్వరేశ్వరుల్ యోగదృష్టి. హరి. 4. 63.

క్రి. విశే. ఒంటరిగా, తోడులేకుండఁగా.

క. .. హయరత్నము త, ద్వీపములోదధితీరంబు నఁ గొమరుగ నేకతమ యిచ్చఁ గ్రుమ్మరుచున్నన్. భార. ఆది. 2. 176.

సీ. ఇప్పాండుపుత్రుల నేలొకో ధృతరాష్ట్రుఁ డేకత మనుపంగ నిచ్చగించె. భార. ఆది. 6. 142.

ఆ. తాను నతఁడు నేకతమ యుండి హానికం, తయును జెప్పఁదొడంగె ధర్మవిదుఁడు. భార. ఆది 7. 254.

ఏకతమాడు - రహస్యముగా మాటలాడు

ఉ. కూరిమిమంత్రితోడ నలకూబరుఁ డేకత మాడి... మనుచ. 5. 96.

ఏకతరము సం. విశే. (అ. అ. అ.) రెంటిలో నొక్కటి.

ఏకతానుఁడు సం. విశే. (అ. అ. అ.) ఏకవిషయాసక్తచిత్తుఁడు, ఏకాగ్రచిత్తుఁడు. (ఇట్లే - ఏకతానకుఁడు)

ఏకతాళము సం. వి. అ. పుం. 1. గీతవాద్యాలయసామ్యము. 2. తాళభేదము.

ఏకత్రింశత్తమము సం. విశే. (అ. ఈ. అ.) – ఏకత్రింశము.

ఏకత్రింశత్తు సం. వి. త. స్త్రీ. ముప్పదియొకటి.

ఏకత్రింశము సం. విశే. (అ. ఈ. అ.) ముప్పదియొకటవది.

ఏకదండి సం. వి. న. పుం. శిఖాయజ్ఞోపవీతాదిశూన్యుఁడయి యేకదండమును దాల్చు సన్న్యాసి, హంసుఁడు. (సన్న్యాసులు – కుటీచకుఁడు, బహూదకుఁడు, హంసుఁడు, పరమహంసుఁడు–అని నాలుగువిధముల నుందురు. కుటీచకబహూదకులు త్రిదండమును, హంసుఁడు ఏకదండముమ ధరింతురు. పరమహంసునకు దండధారణము లేదు.)

ఏకదంతుఁడు సం. విశే. (అ. అ. అ.) ఒకదంతము గలవాఁడు. వి. అ పుం. ఒంటికొమ్మువేలుపు, వినాయకుఁడు.

ఏకదంష్ట్రుఁడు సం. – ఏకదంతుఁడు.

ఏకదృక్కు సం. విశే. (క) 1. సర్వమును ఒకటి (బ్రహ్మమును) గాఁ జూచువాఁడు, బ్రహ్మజ్ఞాని. 2. ఒకకన్నుగలవాఁడు, కాణుఁడు. వి. క. పుం. 1. కాకి. 2. శుక్రాచార్యుఁడు. 3. శివుఁడు.

ఏకదృష్టి సం. విశే. (ఇ) వి. ఇ. పుం – ఏకదృక్కు.

ఏకదేవుఁడు సం. వి. అ. పుం. పరమేశ్వరుఁడు.

ఏకదేశము సం. వి. అ. పుం. 1. ఒకచోటు. 2. అంశము. భాగము, అవయవము.

ఏకదేశి సం. విశే. (న. ఈ. న.) 1. అవయవి, అంశములు కలది. 2. ఏకదేశస్థుఁడు.

ఏకదేశీయుఁడు సం. విశే. (అ. అ. అ.) సమానదేశమువాఁడు, ఏకదేశస్థుఁడు.

ఏకధని సం. విశే. (న. ఈ. న.) – ఏకధనుఁడు.

ఏకధనుఁడు సం. విశే. (అ. అ. అ.) అవిభక్తుఁడు, పంచుకొననివాఁడు. (సోదరాది)

ఏకధర్మి సం. విశే. (న. ఈ. న.)– ఏకధర్ముఁడు.

ఏకధర్ముఁడు సం. విశే. (న. అ, న. న.) 1. సమానధర్మముగలవాఁడు. 2. సమానమతముగలవాఁడు.

ఏకధుర సం. వి. అ. స్త్రీ. ఒక్కబరువు,

ఏకధురము సం. విశే. (అ. అ. అ.) ఒక్కబరువు

మోయునది. నాఁగటినైనను బండినైనను ఒక్కటిని మాత్రము లాగెడిది. (ఎద్దులో నగునది.)

ఏకధురావహము సం. - ఏకధురము.

ఏకధురీణము సం. - ఏకధురము.

ఏకన వి. అంచు (ఉదా: బద్ద కంచము ఏకన ముంచుము. శ. ర.

ఏకనవతము సం. విణ. (అ. ఈ. అ.) తొంబదియొకటవది

ఏకనవతి సం. వి. ఇ. స్త్రీ తొంబదియొకటి.

ఏకనవతితమము సం. - ఏకనవతము

ఏకపంచాశత్తమము సం - ఏకపంచాశము

ఏకపంచాశత్తు సం. వి. త్. స్త్రీ. ఏఁబదియొకటి

ఏకపంచాశము సం. విణ. (అ. ఈ. అ.) ఏఁబదియొకటవది

ఏకపత్త్రిక సం. వి. ఆ. స్త్రీ. గంధపత్త్రావృక్షము.

ఏకపత్ని సం. వి. ఈ. స్త్రీ. 1. ఒకఁడేభర్తగాఁ గలది- పతివ్రత. 2-తనభర్తకు తానొకతియే భార్య యైనది - సవతులులేనిది 3 సవతి, తోడి పెండ్లాము.

ఏకపత్నీకుఁడు సం. వి. అ. పుం. ఒకతియే భార్యగాఁ గలవాఁడు.

ఏకపత్నీవ్రతము సం. వి. అ. న. 1. ఒక్కభార్యతోనే యుండుట అనెడు వ్రతము 2. ఒక భర్తతోనే యుండుట యనెడు వ్రతము.

శ్లో. కామేక పత్నీవ్రతదుఃఖశీలాం స. కు. సం. 3 7.

ఏకపదము సం. వి. అ. న. తత్క్షణము పుం. ఒకానొక రతిబంధము (వై. ని)

ఏకపది సం. వి. ఈ. స్త్రీ - ఒకఁడు నడువఁదగిన త్రోవ - త్రోవ మార్గము.

ఏకపాత్తు సం. విణ. (ద్) ఒక్కపాదముగలది. వి. ద్. పుం. 1. శివుఁడు. 2. విష్ణువు.

ఏకపాదిక సం. వి. ఆ. స్త్రీ. పక్షులొక్కకాలిమీఁద నిలిచియుండుట.

ఏకపింగళుఁడు సం - ఏకపింగుఁడు.

ఏకపింగుఁడు సం. వి. అ. పుం. కుబేరుఁడు. (ఇతని యెడమకన్ను పార్వతీశాపమున పింగళవర్ణమయినది.)

ఏకపిండుఁడు సం. విణ. (అ. ఆ. అ.) - సమానమగు దేహముగాని శ్రాద్ధమునందీయఁదగిన పిండముగాని గలవాఁడు - సపిండుఁడు.

ఏకపుష్కల(ర)ము సం. వి. అ. పుం. కాహళవాద్యము.

ఏకపుష్ప సం. వి. ఆ. స్త్రీ. ఒకానొక చెట్టు.

ఏకఫలి సం. వి. ఈ. స్త్రీ ఓషధిభేదము.

ఏకభక్తము సం. వి. అ. న. పగలు రెండుజాములు దాఁటిన తరువాత ఒక్కపూఁటమాత్రమే తినుట.

శ్లో. దినార్ధసమయేఽతీతే భుజ్యతే నియమేన
యత్. ఏకభక్తమితి ప్రోక్తమతస్తత్స్యాద్ది
వైవహి. (కాలమాధవీయము)

ఏకభోగము సం. వి. అ. పుం. (ఫలానుభవము ఒకనికే ఉండునది) కుటిక. భృత్యాదిసహితుఁడైన ఒక్కఁడే అధిపతి యుండు గ్రామము (కల్పద్రుకోశము 2. ప్రకాండము. 11. 12. పం.)

2. ఒకపంటకే జలానుభవము గల భూమి. (వ్యతి- ఇరుభోగము రెండు పంటలకును జలానుభవము గల భూమి.)

ఉ. ...సుగనాథుఁడు దక్షిణకాశి భీమలిం
గంబున కేకభోగముగఁ గట్టడఁ జేసె వసుం
ధరాస్థలిన్. భీమ. 5. 76.

గీ. ఏకభోగంబు గాఁగ నేలేలుగరుసు, గడలిసీ
మయు గౌతమీ గంగమేర, కప్పురపుఁ గ్రోలి.
కాశ్మీరఖండ మవధి, యేలె విశ్వకుటుంబి
భీమేశ్వరుండు. భీమ 5. 88.

ఏకము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఒకటి. (ఈయర్థమున నిత్యైకవచనము.) 2. ముఖ్యము, ప్రథమము.

సీ. ఏకుండు వాగ్ద్వైతీయాకఫణావదధ్యతుఁ
డాకృతిఁ దృతీయాశ్వినేయుఁడు ... రా.
వి. 2. 31, (ఇందలి 'ద్వైతీయాక' అను రూపము చింత్యము 'ద్వైతీయీక' అనునది సాధువు.) 3. అన్యము 4. కేవలము. 5. సమానము, అభిన్నము (ఉదా: ఏకోదరులు, ఏకకాలము, మొ.) 6, సత్యము.

7. అల్పము 8. అసమానము, సాటిలేనిది.

ఏకముఖము సం. విశే. (అ. ఆ. ఈ. అ. చూ. అభిముఖుఁడు) 1. ఒక్కవైపునకేయున్న ముఖముగలది. 2. ఒకముఖమేగలది. 3. ఒకద్వారముగలది. (మండపము, మొ.) 4. ఒకటే యుద్దేశముగలది. వి. అ. న. ఒక ముఖము గల రుద్రాక్షము.)

ఏకమూలి సం. వి. ఈ. స్త్రీ. 1. అతసి, నూనెయగిసె (వృ. వి.) 2. సాలపర్ణి, ముయ్యాకుపొన్న. (వృ వి.) ('ఏకమూల' అని కొందఱు.)

ఏకయష్టి సం. వి. ఇ. స్త్రీ. ఏకావళి, ఒక్కపేట గల హారము.

ఏకయష్టిక సం. వి. అ. స్త్రీ – ఏకయష్టి.

ఏకరంగి (గ్రా. మిశ్రని) మి. వి. (హిం. ఏక్‌రంగి.) ఒక్కరంగుగల మొకమాలు.

సీ. కనకంబు గెలుచునంగంబు తేజములీల నేక
రంగికబాయి యింపుగులుక. దశా. 1. 42. హంస. 5. 356.

ఏకరజము సం. వి. అ. పుం. భృంగరాజము, గుంటగలగర (వృ. వి.)

ఏకరాత్రము సం. వి. అ. పుం. ఒక్కరాత్రియంతయు చేయఁదగు కర్మము. వి. అ న. 1. ఒకరాత్రి. 2. ఒక్క అహోరాత్రము.

ఏకరాత్రికము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఒక్కరాత్రిభోజనమునకుఁ జాలినది. 2. ఒక్కదినపు భోజనమునకుఁ జాలినది. 3. ఒక్కరాత్రి చేయునది. (వ్రతాది.)

ఏకరువు (ఏక + రువ్వు ?) మి. వి. ఒక్కవల్లె.

ఏకరువిడు – (వచ్చినవేదాదులను మఱచిపోకుండుటకై) పఠించు, చదువు.

గీ. తెలఁగి తొలునాఁడు తరువాయి చెప్పునట్టి,
యొల్లపన్నంబు లేకరువిడి పదంబుఁ, గ్రమము గుణియించు నైష్ఠికబ్రహ్మచారి, నికరములు...రా. వి. 2. 85

(ఇట్లే. ఏకరువుపెట్టు, ఏకరువువేయు.)

ఏకరూపము సం. విశే. (అ. ఆ. అ.) 1. అతిస్థిరమైనది. (వై. వి.) 2 సమానరూపముగలది.

శ్లో. వనం విశంత్యో వనజాయతేక్షణాః, క్షణద్యుతీనాం దధురేకరూపతామ్. సం. కిరా. 8. 2.

ఏకరూప్యము సం. విశే. (అ. ఆ. అ.) ఒకదానినుండియే వచ్చినది.

ఏకలము-ఏకలీఁడు. వి. (క. ఎక్కల.) అడవిపంది

గీ. పంది సలు గేకల మ్మనఁ బరఁగు ఘృష్టి. ఆం. భా. 2. 82.

సీ ...పంది...ఏకలము గుర్గురం తన నెసఁగు దంష్ట్రి). సాం. ని. తిర్య. 76. పారి. 3. 30.

(ఇది యీగ్రంథప్రయోగములో మాత్రము సంస్కృతపదముగాఁ గనుపట్టుచున్నది.)

ఉ. చేకొని యాకుపీటవిభు శ్రీపెదవేంకటుఁ
డెంచి యాత్మలో, నేకలసద్గుణంబు మహి యెన్న దనేకలసద్గుణాప్తిచేఁ, గైకొని శేషభోగములకల్మిఁ దలంప దశేషభోగలీలాకలనంబు చేతఁ గరులన్ గిరులన్ మఱి చెప్ప నేటికిన్. రాఘవ. పీఠి. 39.

జ. ఏకలీఁడు.

ఏకలము సం. విశే. (అ. ఆ. అ.) అసహాయము, ఒంటరిగానుండునది

ఏకలీఁడు – ఏకలము వి. (ఏకలము + ఈఁడు – బ. ఏకలీలు. అడవిపంది, ఏకలము.

మ. సహసోత్కీర్ణఘనాంకురంబు లగునంచ
ద్వృత్తసారంగరాట్సహకారంబుల నేకలీల సమయించ న్నాగె సచ్చో మహీమహిళా భర్త ధృతిన్...హ. వ. 2. 24.

(హరిశ్చంద్ర– 'సారంగరాట్సహకారంబులఁ + ఏకలీలఁ' అని పదచ్ఛేదము.)

ఏకవచనము సం. వి అ. న. 1. (వ్యాక.) ఏకత్వమును దెలుపు ప్రత్యయము. (వ్యతి – బహువచనము.) 2. ఒకమాట.

ఏకవర్షిక సం. వి. అ. స్త్రీ. ఒక్కయేఁడు వయసుగల యావు పెయ్య.

ఏకవాదము సం. వి. అ. పుం. 1 – ఒకచేతితో వాయింపఁబడునది – డిండిమవాద్యము. 2. బ్రహ్మముకంటె వేఱుగామిచే సర్వమును

ఒక్కటే (బ్రహ్మమే)అని ప్రతిపాదించు వేదాంతుల వాదము, అద్వైతవాదము.

ఏకవారము సం. వి. అ. న. ఒకపర్యాయము, ఒకమాఱు.

ఏకవింశతి సం. వి. ఇ. స్త్రీ. ఇరువదియొకటి.

ఏకవింశతితమము సం — ఏకవింశము

ఏకవింశము సం. విణ (అ. ఈ. అ.) ఇరువది యొకటవది.

ఏకవిలోచనము సం. వి. అ. పుం 1. కాకము. 2. ఒకకన్ను. 3. ఒకానొక దేశము.

ఏకవిషయి సం. విణ. (న్. ఈ. న్.) ఒకటే విషయముగలవాఁడు; ప్రతిస్పర్ధి, పోటిగాఁడు

ఏకవృందము సం. వి. అ. పుం. కంఠరోగభేదము.

ఏకవృక్షము సం. వి. అ. పుం. నాలుగు కోసుల లోపల ఒక్కచెట్టుతక్క రెండవచెట్టులేనిచోటు.

ఏకశతతమము సం. విణ. (అ. ఈ. అ.) నూటయొకటవది.

ఏకశతము సం. విణ. (అ. ఈ. అ.) నూటయొకటవది. వి. అ న. నూటయొకటి.

ఏకశఫము సం. విణ. (అ. అ. అ.) రెండుపాయలుగాలేని డెక్కలుగలది. (గాడిద, గుఱ్ఱము, మొ.)
శ్లో. ఖరోశ్వోశ్వతరోగౌరశ్చమరీశరభస్తథా,
ఏతేచైకశఫాః...సం. భాగ. 3. 10. 22.

ఏకశాఖీయము సం. విణ. (అ. అ. అ.) 1. ఒక్కటే శాఖయందుఁబుట్టినది. 2. ఒకశాఖకు సంబంధించినది.

ఏకశృంగము సం. విణ. (అ. అ, ఈ. అ.) ఒంటికొమ్ముగలది. (అ. అ. అ.) ఒకశిఖరముగలది. వి. అ. పుం. ఖడ్గమృగము.

ఏకశేషము సం. విణ. (అ. అ. అ.) ఒకటి మిగులుగాఁగలది. వి. అ. పుం. 1. ఒకటేమిగులుట. 2. (వ్యాక) వృత్తిభేదము (ఇందు విగ్రహవాక్యమునందు అనేకపదములకుమాఱు ఒకపదమే నిలుచును—ఉదా: పితరులు—మాతాపితరులు.) 3 ఏకాంతము, రహస్యప్రదేశము.

ఏకషష్ఠము సం. విణ. (అ. ఈ. అ.) అఱువదియొకటవది.

ఏకషష్టి సం. వి. ఇ. స్త్రీ. అఱువదియొకటి.

ఏకషష్టితమము సం. విణ (అ. ఈ. అ.) అఱువదయొకటవది.

ఏకసప్తతము సం. విణ. (అ. ఈ అ.) డెబ్బదియొకటవది.

ఏకసప్తతి సం వి. ఇ స్త్రీ. డెబ్బదియొక్కటి.

ఏకసప్తతితమము సం — ఏకసప్తతము.

ఏకసర(ము) — ఏకసర వి మల్లబంధవిశేషము

వ. దేహపుపాగువ నయనపుపాగువ లివ రాకడ యేకసరం పైసర ఝుంప పిక్కు కలాఘవంబు మొదలగు వితమ్ము లెఱిఁగి ... ప్రబంధ. 78.

వ. ... రాకడ ఏకసరము పైసరము ఝుంప పిక్కు ... వితంబులును ... మల్లుపు. 3. 69.

ఏకసర్గము సం. విణ. (అ. అ. అ.) ఏకతానము. ఏకాగ్రచిత్తముగలది. వి. అ పుం 1. ఏకాగ్రచిత్తము 2. ఏకసృష్టి.

ఏకసహస్రతమము సం. విణ. (అ. ఈ అ.) వేయునొకటవది.

ఏకసహస్రము సం. వి. అ. న. 1. ఒకవేయి. 2. వేయునొకటి.

ఏకసూత్రము సం. వి. అ. న. - ఒకత్రాడుగలది- డమరువాద్యము.

ఏకస్థము సం. విణ. (అ. అ. అ.) 1. ఒకచోటనుండునది 2. ఒంటిగానుండునది.

ఏకహాయనము సం విణ. (అ. ఈ. అ)-ఒకయేఁడు వయసు గలది - శిశువు (అ అ. అ.) ఒకయేఁడువయసుగలది. (శాలాది.) వి. అ. పుం. న. ఒకయేఁడు.

ఏకహాయని సం. వి. ఈ స్త్రీ. ఒకయేఁడు ఈడుగల యావుపెయ్య.

ఏకాంగము సం. వి. అ. పుం. నిరుపమానమైన అవయవములు గలది- 1. బుధగ్రహము. 2. అంగారకగ్రహము. న 1. ఒకయవయవము. 2. చందనము 3. ఉత్తమాంగము, శిరస్సు

ఏకాంగి సం. వి. న్. పుం. - ఒంటరి — సన్న్యాసి- భగవద్భక్తుఁడు

క. కేవల నేకాంగులు రా. ఆము. 2. 96.

ద్వి. ఎన్నంగఁ దగినట్టియేకాంగిముఖులు. ద్వి. పరమ 8. 642. పా. (ఈయర్థము సంస్కృత గ్రంథములలోఁ గానరాదు.)

ఏకాంగిక సం. వి. అ. స్త్రీ. చందనముతోఁ జేయఁబడిన ద్రవ్యవిశేషము.

ఏకాంగుఁడు సం. వి. అ. పుం. 1. విష్ణువు 2. అంగరక్షకుఁడు ద్వి. - వివాహముచే ఏకశరీరము గలవారు - దంపతులు.

ఏకాండము విణ (సం. అఖండం. త. ఏకాండమ్) అఖండము, అతుకులులేక యొక్కటిగానే యున్నది.

ద్వి. ఆలోన నేకాండ మౌబలుపచ్చ. మేలిపెండ్లి యరుంగు మృగనాభి నలికి. రం. రా. బాల. 78. పా. 13 పం.

గీ. మలిచి యేకాండముగ నొక్క మానికమున. వేడ్క నెద్దాని నిర్మించె విశ్వకర్మ. నైష. 6 98.

రగడ కాళంజులు మసకపుఁబ్రతిమలు మేల్. కట్టులు నేకాండపుఁదెరచీరలు. కవిక. 3. 195.

ఏకాంతము సం. విణ. (అ. అ. అ.) 1. రహస్యమైనది, ఇద్దఱకంటె నెక్కుడుజనము లేనిది. (చోటు) 2. ఒక్కవిషయమునే గుఱిగాఁ జేసికొనినది, ఏకాగ్రము. (ఉదా : ఏకాంతభక్తి) 3. మిక్కిలి, అధికము. 4 మాఱుపాటులేనిది ఏకరూపముగానున్నది వి. అ. పుం 1. రహస్యప్రదేశము 2. రహస్యవిషయము. 3. అతిశయము. 4. అవయవము. క్రి. విణ. 1. అవశ్యము, తప్పక.

శ్లో. ఏకాంతవిధ్వంసిషు మాదృశానాం పిండేష్వనాస్థా ఖలు భౌతికేషు. సం. రఘు. 2. 57.

2. అత్యంతము, మిక్కిలి.

శ్లో. కూరేభ్యోఽత్యధికం బిభేత్యుపహసత్యేకాంతధీరా నహో, శ్రీ... ముద్రా. 3. 5.

3. రహస్యముగా. 4. ఒంటరిగా. (ఉదా. ఏకాంతవిహారి)

ఏకాంతమిచ్చు - రహస్యముగా మాటాడుటకు అవకాశమిచ్చు.

క. నానాదేశమ్ములకును, దానటు పనుపంగఁ జనిన తనచారులలో, ధీనిధి మతిమంతుఁ డనంగా నొక్కఁడు వచ్చి సమయకర్తవ్యంబుల్.

వ. నడపి యుండ నేకాంతంబిచ్చిన వాఁడును దనయరయం బోయిన లాటదేశమందలి విశేషంబు లెఱింగించి. కేయూర. 1. 72, 7..

ఏకాంతరము సం. విణ. (అ. అ. అ.) ఒక్కటి యెడగాఁ గలిగినది; ఒక్కప్రేలువిడిచినది. (మేనఱికము, మొ.)

ఏకాంతి సం. వి. న్. పుం. - ఏకాగ్రచిత్తుఁడు - విష్ణుభక్తుఁడు.

ఏకాకి సం. విణ. (న్. నీ. న్.) ఏకకుఁడు, ఒంటరి.

ఏకాక్షము సం. విణ. (అ. అ. అ.) ఒక అక్షము (ఇరుసు) కలది. (అ. ఈ. అ.) ఒక కన్ను గలది. వి. అ. పుం. కాకి.

ఏకాగ్రము సం. విణ. (అ. అ అ.) 1. ఒకవిషయమందే చిత్తము నెలకొల్పినది. (మనుష్యాదికము.) 2. ఒక విషయమందే లగ్నమైనది. (చిత్తము.)

ఏకాతపత్రము సం. విణ. (అ. అ. అ.) - ఒక్కటే ఆతపత్రము కలది - ఏకచ్ఛత్రాధిపత్యము గలది.

ఏకాదశ సం. విణ. (న్.) పదునొకండు.

(ఇది తెనుఁగున సమాసపూర్వపదముగానే యుండును. ఉదా: ఏకాదశరుద్రులు.)

ఏకాదశకము సం. విణ (అ. శా. అ.) పదునొకండుభాగములుకలది.

ఏకాదశద్వారము సం. విణ. (అ. అ. అ.) పదునొకండుద్వారములుగలది. వి. అ న. శరీరము. (తలయందు ఏడు. బొడ్డుతోఁగూడ క్రిందివి మూఁడు, శిరస్సునందలి బ్రహ్మరంధ్రము ఒకటి - వెరసి పదునొకండు ద్వారములు గలది.)

ఏకాదశము సం. విశే. (అ. ఈ. అ.) పదునొకండవది.

ఏకాదశి సం. వి. ఈ. స్త్రీ. 1. పక్షమున పదునొకండవతిథి. 2. పదునొకండుతంత్రులు గల వీణ.

ఏకాన్న(ద్న)వింశతి సం. వి. ఇ. స్త్రీ. ఒకటితక్కువ ఇరువది, పందొమ్మిది.

ఏకాన్నుఁడు సం. విశే. (అ. అ. అ.) ఏకభాండాశనుఁడు, అవిభక్తుఁడు (భ్రాత్రాది)

ఏకాబ్ద సం. వి. అ. స్త్రీ. – ఏకహాయని

ఏకాయనము సం. విశే. (అ. అ. అ.) 1. ఒక్కఁడు మాత్రము నడువఁదగినది. (కాలిత్రోవ.) 2. ఒకవిషయముననే మనస్సు నిలిపినది, ఏకాగ్రము.

ఏకావళి సం. వి. ఇ. ఈ. స్త్రీ. 1. ఒకయర్థాలంకారము. 2. ఒంటిపేటహారము.

ఏకాశీతము సం. ఏకాశీతితమము.

ఏకాశీతి సం. వి. ఇ. స్త్రీ. ఎనుబదియొకటి.

ఏకాశీతితమము సం. విశే. (అ. ఈ. అ.) ఎనుబదియొకటవది.

ఏకాష్ఠిల సం. వి. ఆ. స్త్రీ. పాఠ, అగలుసొంటి, చిఱుబొద్ది. (వృ. వి.)

ఏకాష్ఠిలము సం. వి. అ. పుం. బక పుష్పము. (వృ. వి.)

ఏకాహగమము సం. విశే. (అ. అ. అ.) ఒకనాఁటి పయనముచే చేరఁదగినది. (గ్రామాది)

ఏకాహము సం. వి అ. పుం. ఒకదినము.

ఏకీకృతము సం. విశే. (అ. అ. అ.) ఒక్కటిగాఁ జేయఁబడినది.

ఏకీభవించు సం. అ. క్రి. ఒక్కటియగు.

సీ. తతవాదక సమీరహతకిన్నరియుతుల్ కిన్నరియుతులు నేకీభవించె. వసు. 1. 149. ఉ. రా. 8. 94.

ఏకీభావము సం. వి. అ. పుం. ఒక్కటియగుట, ఐక్యము.

ఏకీభూతము సం. విశే. (అ. అ. అ.) ఒక్కటిగా అయినది.

ఏకు స. క్రి. (క. తు. ఎక్కు.) 1. దూదిమొదలగు వానిని విడిపోవునట్లు యంత్ర విశేషముతో కొట్టు; దూదేకినట్టు విడఁగొట్టు

ఉదా: దూది ఎండవేసి ఏకి పఱుపు కుట్టినాఁడు.

క. ...తాదృశమహిమోద్దండత ముందుమహారథు, కండలు తనవింట నేకి కాకులకిచ్చెన్. కకు. 5. 76.

2. (దోషమును) ప్రకటించు; దూఱు.

ఉదా: వానిలోపములు అంతటను ఏకివేసి వచ్చినాఁడు. నలుగురులోను వానిని ఏకివేసినాడు.

వి. ఏకినదూదిచుట్ట, తూలకణిక.

అ. ముక్కుపచ్చలాఱకెక్క చకోరపు, నినుపు మెఱుపుకొంగము నిశిత మునుచు, నేకు వాఁడి చేసి యిపు డేల పలికెదు. చంద్రా. 5. 86.

సీ .. అగుఁ దూలకణిక యేకని వచింప ఆం. భా. 2. 294.

సా : ఏకయి వచ్చి మేకయి బిగిసినాఁడు.

జ: ఏకుడు.

ఏకుడు వి. (√ఏకు) దూది ఏకుట.

సీ తూలమృదూకృతి దోఁచు నేకు డన గ... ఆం. భా. 2. 294

ఏకుదోఁక వి. (√ఏకు ?) ఒకానొకపిట్ట.

సీ. ఏకుదోఁక చెమరుఁగాకి గోకిల చీఁద గొరువంక నెమిలి కారొక్కడి యనెడి, గీ. పక్షులు ...పాంచ. 6. 77.

ఏకులనారిగాఁడు వి. (√ఏకు ?) పక్షివిశేషము.

సీ. ...కోడి కాకులో దేకులనారిగాఁడు ... ఆదియైన పక్షు లతఁడు దీర్చు. హంస. 8. 1.

ఏకె న. వి. (ఏ + అక.) ఏమె (చూ. ఆకె.)

ఏకైకము సం. విశే. (అ. అ. అ.) ఒక్కొక్కటి, ఒకటొకటి. (శ్లో. ఏకైకమక్షరం ప్రోక్తం మహాపాతకనాశనమ్.)

ఏకోత్తరము సం. విశే. (అ. అ. అ.) ఒకటి ఎక్కువగాఁగలది. (ఏకోత్తరశతము-నూటయొకటి.)

ఏకోదకుఁడు సం. వి. అ. పుం. – సమానజలము కలవాఁడు – ఏడవతరమునుండి పదునాలుగవ

తరమువఱకుఁగల గోత్రజుఁడు, సమానోదకుఁడు

ఏకోదరుఁడు సం. విశే. (అ. అ. ఈ. అ.) ఒకతల్లి కడుపునఁబుట్టినవాఁడు, సోదరుఁడు. (వ్యతి. భిన్నోదరుఁడు.)

ఏకోద్దిష్టము సం. వి. అ న. - ఒకఁడు ఉద్దేశింపఁబడినవాఁడుగాఁ గలది - ప్రేతము నుద్దేశించి చేయు శ్రాద్ధము

ఏకోనము సం. విశే (అ. అ. అ.) ఒకటితక్కువదైనది

ఉదా: ఏకోనవింశతి — ఒకటితక్కువ ఇరువది, పందొమ్మిది. (ఇట్లే ఏకానవతము, ఏకానవమము, ఏకన్యూనము)

ఏకోనవింశతి సం. - ఏకాన్నవింశతి.

ఏకోను వి. (త. ఏకూను, ఏకోను - మొత్తము.) సమష్టి. (శ. ర.) యావత్తు. (చి. ని)

ఏగాని వి. కానిలో సగమువిలువగల రాగినాణెము

2 రెండు దమ్మిడులు. (వా)

ఏగుడు విశే. (త. పగులు.) రోఁతయైనది.

ఆ. ఏగుడైనపెగవి తేగు డమ్మృత మంచుఁ,గవులు వొగడఁ బేరు కలిగెఁ గాక, తత్త్వ మెఱిఁగి యిట్లుదలపోసి చూచిన నింతి రోఁతకెల్ల నిల్లుగాదె ద్వా. 1. 96. (ప్రయోగాంతరము కనఁబడలేదు.)

ఏగురు —ఏవురు వ. (ఏను² + గురు - ఏనుశబ్దమునకు మహన్మహత్యర్థకరూపము - త. ఐవర్.) అయిదుగురు.

క. గురువచనస్థితి మన కే,గురకును నిది పత్నిగాఁ దగుం గావున...భార. ఆది, 7. 218.

ఏగుస వి. (√ఏని².) అయిదుకుంచములమానము.

సీ. ప్రస్థపంచకసంజ్ఞ వరఁగు నేఁగుస యన... ఆం. భా. 2. 271.

ఏచే - ఏస². విశే. 1. వికృతస్వరముగలది (మాట)

గీ. ఏచమాటలు జడగొన్న పీఁచుఁగురులు, గలుగు నెఱుకులు దగఁ బొడగనఁగ వచ్చి. యయా. 1. 102.

2. వక్రము (చూ. ఏచకంకటిముక్క.)

ఉ: ఏచకంకటిముక్క.

ఏచేకంకటిముక్క వి. (√ఏచే) — వంకరముంచము వలెనుండుచుక్క - ఉత్తరాషాఢానక్షత్రము. (శ. ర.) ఆషాఢానక్షత్రము ?

ఏచు అ. క్రి. 1. అధికమగు పెద్దదియగు అతిశయించు.

మ. ...పౌత్రుని భూరిశ్రవసుం గనుంగొనుచు నింద్రుం గ్రేణిసేయంగ నేచిన పెంపొప్పఁగ బాహ్లికుం డరిగె నిశ్చింతంబునం బోరికిఁక. భార. భీష్మ. 1. 94.

క. ఏచిన తన నిడువాలువి,లోచనముల చెలువమునకు లోఁగి జలజముల్,కైచెఱ యిచ్చెననం గే,శిచాలితనలిన మాకలికి ధరియించున్. వరాహ. 11, 59.

క ఏచినబలములతో రజనీచరులం జలము గలిగి నిష్ఠురతరనారాచములు మునుఁగనేసిరి, చూచుసురల్ దల్లడిల్ల స్రుక్కృకహరులన్. భారా. యు 1438.

2 పెరుఁగు. బలియు.

మానిని. ఏచి తనర్చి తలిర్చిన క్రోవుల నిమ్మగు తావులకొంపములన్ భార. ఆది. 4. 20.

సీ. నెగసినకొలన తేచి నింగి యంతంతకు నవులఁ ద్రోవఁగ దనరారుదాని ... శమితరుచక్రవర్తి. భార. విరా. 1. 162.

చ. విబుధతపోధనేంద్ర విను వేయువిధంబుల నాతఁడేద నేచి బలవిభేదినై చికి విశృంఖలమై....పాండు. 5. 289.

3. విజృంభించు, చెలరేఁగు.

ఆ. అధికదర్పయుక్తమై బలివర్ధంబు,నగముదరి విదారణంబు సేయఁ, గాలుద్రవ్వువట్లు గడు బలాఢ్యులతోడ, నేచి వీఁడు విగ్రహింపఁ దొడఁగె. భార. సభా 2. 183.

క. ...మీ రేచి జగంబులు నొవ్వ రణము సేయఁగ నేలా. భార. ఉద్యో. 1. 158.

4. కలుగు.

ఉ. నీచెఱఁ బాసిపోయి రజనీచర చక్రి భజింప ముక్తిపొం,దెచెర యేచెఱ దవులనేనిఁక ...ఆము. 6. 45.

క. ఆ చెలికి గర్భచిహ్నము, లేచినఁ బరితోష మాత్మ నేపారఁగ మా,రీచుండు నిజతో

దరిఁజూచి యకర్మమున కాత్మ ప్రసుక్కుచుఁ బలికెన్. భాగ. 3. 476.

చూ: ఏపడఁచు, ఏపారు, ఏపు, ఏపుమాపు, ఏపురేఁగు

ఏజకము సం. విణ. (అ. ఇకా. అ.) 1. చలించునది. 2. చలింపఁజేయునది, వడఁకించునది. 3. ప్రకాశించునది. 4. ప్రకాశింపఁజేయునది

ఏజనము సం. వి. అ. న. 1. చలించుట, వడఁకుట, 2. చలింపఁజేయుట. 3. ప్రకాశించుట. 4. ప్రకాశింపఁజేయుట.

ఏజితము సం. విణ. (అ. ఆ. అ.) 1. చలింపఁజేయఁబడినది; 2. చలించినది. 3. ప్రకాశింపఁజేయఁబడినది. 4. ప్రకాశించినది.

ఏటము విణ. ప్రధానము; అధికము, గొప్పది.

క. మాటలు నేరక పలికిన, నోటమిగాఁ గొనక కార్యమున్న నిజముఁ దాఁ, బాటించి నృపతి ధర్మం, బేటముగాఁ జూచి నిర్ణయింపఁగ వలయున్. విజ్ఞా. వ్యవ. 27.

ద్వి. కోకమ్ము చెడసినఁ గొలుచు గాదియల, తే కేమి గాని రావుగాక యేమియును, నేటంపు సంపద లెం దేఁగెనింక. బస. పు. 4. 351.

వి. ప్రక్క. (చి. ని.)

ఏటలవి వి. ఏటునకు అందునంత దూరము.

సీ. నగరాజతనయ పన్నగరాజధరుమ్రోల నిలుచుడు మదనుఁ డేటలవి నిలిచె. కు. సం. 5. 515.

మ. ...ఏటలవికిఁ జాపాంబు నడ్డఁబునూఁకి రపావల్లభుఁ డేసె భల్లమున ... మనుచ. 4. 44.

ఏటవాలు విణ. (√ఏటము+వాలు-ప్రక్కకు వంగినది.) ఓరగానున్నది, ఒఱిగినది.

రగడ. ఏటవాలైనయది యీయరఁటి బాలెంత. మనుచ. 3. 84.

సీ. ఇట్లు గన్పట్టుచు నేతెంచి యంచలు వసుధ చేరువ నేటవాలుగాఁగ, నతినిశ్చలప్రసారితపత్త్రంబులై దిగుచు... ప్రభా. 2 42.

సీ పనిలేనిపని కనుంగొను నేటవాలుగ వాలుఁ గన్నుల గరువమ్ము పొదల. ఘటికా. 2. 34.

క్రి. విణ. వంపుగా.

సీ. ఎలగోలుజల్లు ముఱఁ పెళపెళ నేటవాల్పడి గాలి నట్టిండ్లఁ దడిపి చవఁగ. ఆము. 4. 91.

ఏటిక – ఎమిడిక వి. 1. ఎఱ్ఱ, వానపాము.

సీ. ఉటజాజిరంబుల నూఱి పాఱఁగ గ్రొచ్చి యేటికల్ దినివైచు నేకలంబు. కకు. 1. 152.

2. ఎమిడిక, కడుపులో బుట్టు పామువలెనుండు పురుగు. (శ. ర. బ్రౌ.)

ఏటికోళ్లు వి. బ. నమస్కారములు.

క. ....నరునకు, వర మిండీ వేల్పులార వారని కరుణన్.

వ. అని ప్రార్థించుచు దైవంబుల కేటికోళ్లు నిరూపించుచు మఱియు బహుప్రకారంబులం బలుకుచుండిరి...భార. ద్రో. 2. 346, 347.

వ. దండపాణికి దండప్రణామంబును, గుక్కుట చతుష్టయంబునకు మ్రొక్కును, సకల దేవతా కోటికి నేటికోళ్లును జేసి. భీమ. 2 50.

ఏటిరింత – ఏట్రింత.

సీ. కాకియును గోరువంకయును జెక్కులపోతు నేటిరింతయు దాఁటె నెడమదెసకు. ద్వా. 1. 231.

ఏటిఱేఁడు వి. (ఏఱు^{1}+ఱేఁడు) సరిత్పతి, సముద్రుఁడు.

ఉ. ...ఏటిఱేఁ, డమ్మెయిఁ ద్రోవయీమి మది నల్గుచుఁ దా విలు కేలఁ బూనుచున్. యయా. 3. 27.

ఏటు వి. (√ఏయు) బాణప్రయోగము; బాణపు దెబ్బ.

గీ. వారి కేటును వ్రేటును వోటు వొక్కయలవిఁ దెలఁగంగ నుభయసైన్యముల వారు. భార. భీష్మ. 3. 225.

ఏటుకాఁడు విణ. (ఏటు+కాఁడు) – బాణములు

ప్రయోగించువాఁడు. — విలుకాఁడు, ధానుష్కుఁడు.

ఉ. ... నిస్సమ్మిన్నముగ్ధలన్ రహితనాథుల
నక్కట నేఁడు రెండుమూఁడమ్ములయేటు
కాఁ డెగువ నర్దము రాఁదగదే కృపానిధీ.
భాగ. 10. పూ. 1056.

ఏటులా(ట్లా)డు అ. క్రి. (ఏటులు + ఆడు) బాణములతోఁబోరు; పోరు.

క. అలిమలి నడరవ రథికుల, తఱచునకు
సుభద్రకొడుకు దలఁకక తా నం,దఱ కన్ని
రూపులై యేడ్తెఱ నవ్వుచు నేటులాడె
ధీరత మెఱయన్. భార. భీష్మ. 2. 88.

సీ. మీఱుచు నేట్లాడు కాఱుపోతులకొమ్ము
చప్పుళ్లఁ బులుఁగులు కుప్పగూల. యయా.
1. 116.

ఏట్రింత — ఏటిరింత. వి. వ్యాఘ్రాటపక్షి, భారద్వాజపక్షి.

సీ. ఒలితపువెలిచె పావళము చేతువ చిందక
క్కృగ యేట్రింత కారుకోడి. యయా.
2 24. ఆం. భా. 2. 91.

ఏడ వి. వి. (ఏ^{3}+కడ.) ఎక్కడ.

తరువోజ. ఏ నేడ నింద్రాదు లేడ వారలకు
నెప్పుడు మ్రొక్కుదు ... భార. అర.
2. 47.

చ. వెఱవకు మోఁకుమాఁ పదివేలవిధంబుల
నైన నిన్ను నేమఱవ మహేడకుం జనుట
మాని సుఖంబుగ దక్షవాటికిన్, దుఱఁగలి
గొన్న సమ్మదముతో గమనింపుము ...
భీమ 2 155.

ఏడ(ళ)క సం. వి. ఆ. స్త్రీ. ఆఁడుగొఱ్ఱె.

ఏడ(ళ)కము సం. వి. అ. పుం. 1. మేషము. గొఱ్ఱె 2. అడవిమేఁక.

ఏడగజము సం. వి. అ. పుం. చక్రమర్దము, తగిరిస, తంటెపుచెట్టు.

ఏడ(ళ)ము సం. వి. అ. పుం. గొఱ్ఱె.

ఏడమూకుఁడు సం — అనేడమూకుఁడు.

ఏడాకుమొలకలు వి. బ. (√ఏడు) ధాన్యవిశేషము.
ప్రబంధ. 112.

ఏడాకు(ల)పొన్న వి. (√ఏడు) ఒకానొక చెట్టు.
హరి పూ. 7. 117. కాశీ. 3. 28.

ఏడాకులరఁటి వి. (√ఏడు) సప్తవర్ణము, ఒకజాతి అరఁటి. (వ్య వి.) మనుచ. 3. 84.

ఏడాగోడము విణ. విరుద్ధము.
ఉదా: ఏడాగోడపుమాట, మొ. (శ. ర.)

ఏడాటలాడించు స. క్రి. (ఏడు + ఆటలు + ఆడించు.) మిక్కిలి శ్రమపఱచు.
ఉదా: వాఁడునన్ను ఏడాటలాడించినాఁడు.
ఏడాటలాడించుట—సప్తవ్యసనములను గలుగఁజేయుట. అనఁగా సప్తవ్యసనములు గలిగినప్పుడు ఎంతశ్రమము గలుగునో అంతశ్రమమును గలిగించుట అని యర్థమై యుండవచ్చును-అని (శ. ర.)

ఏడి — ఏడిక. వి. (సం. ఏడః. క. ఎళగ. త. ఆడు. మ. ఓడా.) మేషము. గొఱ్ఱె.

గీ. సింగములు పులిపిల్లలు జింక లేదు,గములు
మానిసికోఁతులు కారుపోతు, లేడికదుపులు
పులిజున్ను పాఁడిపసులు ప్రబంధ. 155.

ఏడి(ళి) సం. వి. ఈ. స్త్రీ. ఆఁడుగొఱ్ఱె.

ఏడిక — ఏడి.

సీ. శరభసింహవ్యాఘ్రసత్త్వచయంబుల నేడిక
లెల్లెట్ల యెక్కయాడి భారం. ద్రో
2 210.

గీ. కొదమబెబ్బులి నేడిక లెదురఁ గలవె.
అచ్చ. రా. సుం. 44.

గీ. సంయమిక్రతుహుతరసాశనము మరగి,
యగ్నిభట్టాంకుఁడు నిచ్చ లచట నుండ,
నతని యెకిరింత యేడిక యనుదినంబు,
గొండగొఱియల బెదరించుచుండు బలిసి.
కళా. 1. 158.

ఏడు స. (క. ఏఱు. త. ఏళు.) ఆఱునొకటి.

క విన నేడగుపర్వము మే,లనఁగా ద్రోణాభి
షేక మాదిగఁ గలయ,య్యైనిమిదిపర్వము
లను.... భార. ఆది. 1. 47.

శా. ఏ డక్షౌహిణు లెన్నఁ బాండవబలం బేకా
దశాక్షౌహిణుల్, గూడెం గౌరవసైన్యము
...భార. ఆది. 1. 69.

జ: ఏడాకుమొలకలు, ఏడాకులపొన్న, ఏడాకుల రఁటి, ఏడుకొండలరాయఁడు, ఏడుకొండలు, ఏడుగురు, ఏడుగుఱ్ఱాలజోదు, ఏడునూఱు ఏడువురు, ఏడ్దుము, ఏన్నాళ్లు. ఏన్నూఱు- డెబ్బది.

ఏడుఁడు నం. విశే. (అ. అ. అ.) చెవిటివాఁడు.

ఏడు(డూ)కము నం. వి. అ. పుం. న. లోపల ఎముకలు పెట్టికట్టినగోడ (అమరము.) ఎముకలును వానివంటి కఠినపదార్థములును లోపల నుంచి కట్టిన కట్టడము, బౌద్ధాలయము. (విల్యమ్సు.)

ఏడుకొండలరాయఁడు వి. (√ఏడుకొండలు) తిరుపతివేంకటేశ్వరుఁడు.

ఏడుకొండలు వి. బ. 1. సప్తకులపర్వతములు. యయా. 3. 54.

2. తిరుపతియందలి సప్తపర్వతములు.

ఏడుగ(డ్గ)డ విశే. నియంత, రక్షకుఁడు.

గీ. ...ఏడుగడ నా నియంతసంజ్ఞ. ఆం. భా. 3. 22.

క. మనమునఁ దెలియఁగ నీదగ, యనివార్యం బగుచున్నయది యాతని చొప్పున నెఱుఁగంబడ దెట్లును,గన మన కేడుగడ కమలకమనుఁడ యనుచున్. పరమ. 1. 91.

ఆ. అనిన నట్లు కాక యఖిలధర్మజ్ఞాన,ఘనుఁడు మనకు నేడుగడయుఁ దాన,దారి నిశ్చయింప సంశయం బేటికి, సంఘటింపుఁ డుగ్రసమరపథము. భార. ఉద్యో. 4. 93.

సీ. దహనుఁ డేడ్గడయు నుత్తమవర్ణభవులకుఁ బావకుం డీశుండు బ్రాహ్మణులకు. కాశీ. 3. 205.

ఏడుగ(డ్గ)డయు క్రి. అవ్య. (√ఏడుగడ) సమస్తము, ఎల్ల.

ఆ. ఎట్టిసాధ్వులకును బుట్టినయిండ్లను, బెద్దకాలమునికి తద్ద తగదు,పతులకడన యునికి సతులకు ధర్మువు, సతుల కేడుగడయుఁ బతులచూవె. భార. ఆది. 4. 65.

శా. వాలుఁగంటికి నింటియాతఁడు మనోవాంఛా ప్రదానక్రియా, హేలాలోలుఁడు నీలవేణికి బ్రియుం డేప్రొద్దు నొప్పారు ర,త్నాలంకారము కాంతకున్ మగఁడు నిత్యానందసంపాది యిం, కేల వేయును చెప్ప నేడ్గడయుఁ బ్రాణేశుండ తన్వంగికిన్. హరిశ్చ. 3 164.

గీ. ఎనయు సర్వపదార్థమై యేడుగడయు, నాఁగ ... ఆం. భా. 3. 79.

ఏడుగు(డ్గు)రు — ఏడువురు. న. ('ఏడు'నకు మహత్త్వార్థకరూపము. త. ఎళువర్. ఏడుమంది.

క. సుందరి యనునిజసుందరి,యందుఁ గనియె మాల్యవంతుఁ డాత్మజ నొకతెన్ నందనుల నేడుగుర విను, మందఱనామములు దశరథాత్మజతిలకా. ఉ. రా. 1. 197.

గీ. ఆపతివ్రత పెనిమిటి ననుసరించి,సులభముగ నిర్వదేడ్గురు సుతులఁ గనియె కుచేల. 1. 31.

ఏడుగుఱ్ఱాలజోదు వి (√ఏడు) సప్తాశ్వుఁడు, సూర్యుఁడు సమీర. 2. 219.

ఏడుచు(డ్చు) అ. క్రి. రోదనముచేయు.

గీ. కటకటా నందనుండ వొక్కఁడవు నీవు, గురుల నేడ్పించుచున్నావు ఘోరముగను. శివరా. 2. 109.

సీ. .. ఒక్కరుఁ బలువు రట్లు,సంపితి రది మీకు సంతోషకాలమే యేడ్తురు గా కార్య నేల చెప్పుఁడ. భార. ద్రో. 2 264.

ఏడుచుకొను అ. క్రి (ఏడుచు+కొను-స్వార్థము.) రోదనముచేయు, విలపించు

ద్వి. ...ఆకోమలాంగి, తననాథుఁ జేరొక్కని కానేడ్చుకొనుచు. ద్వి. నల. 4. 394. పం

జ: ఏడుపు.

ఏడునూఱు — ఏన్నూఱు. న. (√ఏడు)

ద్వి. పొందుగా నిజపార్శ్వముల నేడునూఱు, మంది యెంతయు నసమానులై యంత. ద్వి. పరమ. 3. 642. పొ. 12. పం.

ఏడుపు(డ్పు) వి. (√ఏడుచు) రోదనము.

భార. ఉద్యో. 1. 347, ఉ రా 6. 276.

ఏడువు(డ్వు)రు — ఏడుగురు. (√ఏడు)

గీ. గగనమున నేడువుర వారి కట్టెదురన పతిపదంబులపై దృష్టి [illegible] నిడిన,దివ్యచరిత నరుంధతీదేవిఁ జూచి, సమ్మదము నొందెఁ గందర్పశాసనుఁడు. హర. 4. 41.

వ...ఏడ్వురుకొడుకులం బడసె. భార. ఆది. 5. 84.

ఏడ్తెఱ వి. (శ ఏఱు. శ. ఏఱ్ఱు-వృద్ధిపొందు.) 1. అతిశయము.

ఉ ఇమ్మహనీయరూపమున యేడ్తెఱఁ గన్గొని వేడ్క నీకు యోగ్యమ్ముగఁ జెప్పితిమి గాని నరోత్తమ కొండు గాదు ... భార. విరా. 1. 226.

ఉ. రోహిణియొండె నొండెను నరుంధతి గాక మనుష్యజాతియే, యీ హరిణాక్షి చెల్వము నయేడ్తెఱ చూడ్కులనాఁచికోల కాదు... భార. విరా. 1. 296.

2 పవు. చేవ; విజృంభణము.

చ. మఱియు నొకండు వింటె పవమానతనూజుని చెయ్యిఁ బెన్గొడల్, విఱిగి ధరిత్రిఁ బడ్డ యెడ వేగమె వచ్చి శిలింబుఁ దన్నె నేడ్తెఱ గలయప్పు శత్రు నవధీరితుఁ జేయుట యొప్పుఁగాకయే పఱినఁ బరాభవించిన జనావళి నవ్వదె నొవ్వదే మదిన్. భార. శల్య. 2. 187.

సీ అక్కుమారుఁడు దరహాసాభిరాముఁడై భల్లమొక్కటి దొడ్గి విల్లుదునిమి, యేడ్తెఱ నిరువదియేను దూపులు వడి నడరింప... భార. భీష్మ. 1. 254.

3. పూనిక.

క ...ఇనునిదెసఁ జూచుచు నేడ్తెఱ నూర్ధ్వబాహుఁడై మతిఁ, దఱుమక శ్రుతి నొడివి కొనుచుఁ దప మొనరించెన్. ఉ. రా. 2. 164.

4 వడి, వేగము.

క. ఎఱిఁగించి మీకు మునికికి, నొఱపు సకల దైత్యకోటియును మీరలు నేడ్తెఱఁ జనియుండుండుఁడు గడు, నుఱు వని నెయ్యంపు సముచితోక్తులఁ దెలుపన్. నిర్వ. 2 80.

5. శక్తి. సామర్థ్యము; పరాక్రమము.

చ. అని సడిసన్న యేడ్తెఱ బృహన్నలకుం గలదంబుజాననా. భార. విరా. 4. 15.

ఉ ...అర్జునుం, డెక్కటి దాన చాలుఁ దమునిండఱఁ దీవ్ర శరాగ్నిఁ గాల్పఁ జెం, పెక్కిన పాండునందనులయేడ్తెఱఁ దొల్లి యుఁ దా రెఱుంగరే. భార. ఉద్యో. 4. 54.

ఆ. ఇట్లు దొంగలు నొవ్వ నేడ్తెఱఁ దన చేతి, కొలఁది మూపి క్రీడి సెలఁగి దేవదత్త మొత్తుటయును ...భార. విరా. 5. 67.

6. తేజస్సు, కాంతి.

ఉ. ... నేల కెంపెక్కుచు వచ్చె దివియల యేడ్తెఱ పోయగ మందె... భార. విరా. 2. 319.

సీ. తోరంపుచేనికతోలియేడ్తెఱ కప్పుకుత్తుకతోఁ బ్రీతిఁ బొత్తుసేయ. హరి. ఉ. 6. 84.

ఏడ్దుము వి. (ఏడు+తూములు.) ఏడుతూముల మానవిశేషము

సీ ...సప్తాఢకీసంజ్ఞ జరుగుచుండు, నేడ్దు మంచనఁగను... అం. భా 2. 271.

ఏణకము సం-ఏణము.

ఏణతిలకుఁడు సం. వి. అ. పుం. చంద్రుఁడు.

ఏణము సం. వి. అ. పుం. పెద్దకన్నులుగలనల్లయిఱ్ఱి.

ఏణి సం. వి. ఈ. స్త్రీ. 1. పెద్దకన్నులుగలనల్లయాఁడులేడి. 2 విషక్రిమిభేదము.

ఏత వి. ఈడిగ, కల్లుగీయుజాతి, ఈంద్రజాతి. (ఉదా: ఏతవాఁడు, మొ.)

ఏతఁడు - ఎతఁడు స. వి. ఏవాఁడు.

ఏతద్ సం. స. (ద్.) ఈ. (ఇది సమాసపూర్వ పదముగానే తెనుఁగున నుపయుక్తము. ఉదా: ఏతదనంతరము-దీనికితర్వాతిది, ఏతత్కాలము-ఈ కాలము.)

ఏతదీయము సం. విశే. (అ. ఆ. అ.) 1. వీనిది. 2. దీనిది 3. వీరిది.

ఏతనము సం. వి. అ. పుం. 1. నిశ్వాసము. 2. ఒక జాతిచేఁప.

ఏతము - ఏతాము. వి. (సం. యంత్రమ్) నీళ్లెత్తెడి యంత్రవిశేషము. ఘటీయంత్రము.

గీ. ఏత మనఁగ ఘటీయంత్ర మెసఁగుచుండు. అం. భా. 2. 298.

ఏతము సం. విశే. (అ. ఆ. అ. - స్త్రీలింగమందు 'ఏనీ' అనురూపముగలదు) కర్బురవర్ణము కలది, చిత్రవర్ణముకలది. (అ. ఆ. అ.) వచ్చి

నది. వి. అ. పుం. 1. ఇఱ్ఱి. 2. ఇఱ్ఱితోలు. 3. చిత్రవర్ణము.

ఏతరి వి. (√ఏతు.) 1. దుర్నయుఁడు.

ఉ. ఏతరిదైత్యుఁ డాతఁడు మహీతనయాకృత భూషణావళీపాతము నైజతేజమునిపాత మెఱుంగక లంక కుద్ధతాజ్ఞానవిరోధిజాత భయశబ్దకలంకకు నేఁగి శోకసంయూతను సీత నప్పురి నశోకనికేత నొనర్చె వింతగన్. చం. రా. 5. 75. (మూ: అనయాభిజ్ఞో దశగ్రీవః)

క. మీఁతఁముపార లేఁతటి. నేతరితనమునఁ దపస్వి గృహకన్యకలన్. వీతభయవృత్తి వేఁడిరొ, కోతముఁ దరిక్రంప కొంగ్రొవ్వు లటంచున్. మనుచ. 6. 46.

ఉ. ఇందుకులావతంస మతఁ డేతటి నేతరి గాఁడరిం బ్రబలక్రందఁ గొనండు ... ఆము. 2. 40.

గీ. కఱటి యడిగొట్టు పలువ యేతరి గరాసు, చెనఁటి చెన్నఁటి కూళ కుచ్చితుఁడు మొండి, కట్టె నాఁగను గుణనాఖ్యగాఁ దెలంగు. ఆం. భా. 3. 7.

2. ఉద్ధతుఁడు.

ఉ. ఆతటి భూరిబాహుబలులై నవిరోధినరేశ్వరుల్ మృగవ్రాతము లొక్కపెట్ట మృగరాజకిశోరముపై నెదిర్చిన,క్లైతరులై చతుర్విధసమిద్ధబలంబులతోడఁ గూడి నిర్ధూతకళంకుఁడైన వనతోయజనేత్రునిఁ జుట్టుముట్టినన్. భాగ. 10. ఉ. 1109.

3. నిరంకుశుఁడు, స్వేచ్ఛావిహారి.

క. ఏతెంచి చూచి చెలఁగుచు, నేతులఁ దెఱుఁగులను బాల నీళ్లను వెన్నం,బ్రీతివసంతము లాడిరి,యేతరులై సరసభాష లెసఁగన్ గొల్లల్. భాగ. 10. పూ. 182.

4. లోభి, దురాశగలవాఁడు.

ఉ. ఏతరినక్క వెక్కసపుటేడికకయ్యముచేతఁ దొల్లిచే,నేతఁ బరిగ్రహించి యతి శిష్యునిచే నొకనేఁతకానిచే,దూతిక నొచ్చె నాత్మకృతదోషమువన్నద... వేం. పంచ. 1. 214.

చూ. 1. 284. (చి. ని. పాఠము 'ఊతటి' అని అపముద్రితము.)

ఏతాదృక్కు సం. విశే. (శ్.) ఇట్టిది.

ఏతాదృశము సం. విశే. (అ. అ. అ.)–ఏతాదృక్కు.

ఏతాదృక్షము సం. విశే. (అ. ఈ. అ.) – ఏతాదృక్కు.

ఏతాము – ఏతము.

ద్వి. కోఁతికట్టికలు సాఁగు బళాయనంగ, నేతామువలెఁ దారుఁ దేతెంచి మ్రొక్కె రం. రా. కిష్కిం. (చి. ని.)

ఏతావత్ సం. విశే. (త్.) ఇంతమాత్రమైన, ఇంత పరిమితిగల ఇది తెనుఁగున సమాసపూర్వపదముగానే యుపయుక్తము – ఉదా: ఏతావత్కాలము.

ఏతు వి. (క. ఏతు లోపము) 1. లోపము. దోషము.

గీ. తన కనిష్ఠులు లగు కలిద్వాపరముల, కేతు మూపియుఁ బోలె ధాత్రీశ్వరుఁడు, నిత్యసత్త్రత బుత్విక్ప్రణీతయైన త్రేత సేవించె విజితమిత్త్రేతరుండు నైష. 8. 7.

2. గర్వోక్తి. బడాయిమాట. (ఈ యర్థమున బహువచనాంతముగానే ప్రయోగములు కనఁబడుచున్నవి.)

ఉ. చేతులు ద్రిప్పుచుఁ బ్రభులచెంతల నూఁక దుర్వినీతులై, యేతులఁ బోవుచున్ దిరుగు నిప్పటి మంత్రులు... పాండు. 1. 78 (ఏతులఁబోవుచున్–డంబములుకొట్టుచు.)

గీ. సైన్యములు డస్సె నపరాహ్ణసమయమయ్యె, నిందు నొకపూఁట నిలిచిన నేమి దప్పెఁ, బాత మీతాపసుని వట్టియేతు లంచు, నృపతి విందారగింపంగ నియ్యకొనిన. వరాహ. 4 102.

జ: ఏతరి.

ఏతుల¹ వి. సామాన్యస్త్రీ.

గీ. ఏతుల యనంగఁ దగుపాటియింతి వెలయు. ఆం. భా. 2. 116.

క. వాతెఱకు నమృతమే తుల, మేతులకింపుల పిసాళిమిసిమికిఁ గ్రొమ్మించే తుల చేతుల కబ్జము, లే తుల లేతుల వెలందు లిచ్చేతులయే. విజ. వి. 1. 181.

ఏతుల² వి. చాఁపలల్లెడుజాతివిశేషము.

వ. ...వేడుకకుం జూడ వచ్చినయవ్వీటి మేటి సాలె యగసాలె పటుసాలె వాని వైజాతి సాఁతు లేతులకోమలు ... ఆము. 4. 85. (శ. ర. వేదము. పాఠములు.)

ఏతెంచు – ఏఁగుదెంచు.

1. వచ్చు.

సీ. ప్రీతితోఁదానిప్పు డేతెంచె మేలయ్యె నిమ్మహాత్ములకు దైవమ్ముఁ బురుష,కారంబుఁ గలుగంగ...భార. ఆది. 8. 68.

క. ఆతురత నీవు నాకడ, కేతెంచినదానఁ జేసి యెలసివధర్మ,ద్యోతనకౌతూహలమున ... భార. శాం. 8. 857.

సీ. ఇదె యెల్లి కల్యాణ మేతెంచుచున్నది... నైష. 4. 82.

2. సంభవించు.

క. నావుడు నందమహీపతి,కేవెరవున బ్రహ్మహత్య యేతెంచె...విక్ర. 3. 84.

3. జరుగు, ప్రవర్తిల్లు.

క. తమమేనయత్త గొంతికిఁ, బ్రమదంబుగ దత్తమాజపంచకమును గ,య్యముల బ్రతికింతు వనియెన్, గమలాక్షుఁడు పలికినట్ల కథయేతెంచెన్. హరి. ఉ. 6. 239.

4. పోవు.

మ. అరదం బెక్కి ప్రమోద మేర్పడఁగ నయ్యక్రూరుఁ డేతెంచుచున్, బరమాహ్లాదము భక్తియుక్తియును దాత్పర్యంబుఁ జిత్తంబులో,బెరయఁ గృష్ణునిఁ బుండరీకనయనున్ బీతాంబరున్ భారిణీ,ధరునిన్ జూడఁగ నేఁడుగల్గెను గృతార్థంబయ్యెనాజన్మముఁ. వి. పు. 7. 330. (చూ. 332. వ. అరిగి యరిగి నందగోకులమునకు వచ్చె.)

ఏద¹ వి. అవధానము ఏకాగ్రత.

గీ. ఎచ్చరిక యొచ్చరిం పేవ యేద పదిల,ము హవణిక పోణిమి యన నొప్పు నవధానము. ఆం. భా. 1. 188.

ఏద² వి. ఒకానొకచెట్టు. (గ్రా.)

ఏదడి వి. ఒకజాతి ఎలుఁగుగొడ్డు. (చి. ని, శ. ర.)

ఏది – ఎది. వ. (√ఏ°–ఏశబ్దమునకు అమహన్మహత్యర్థకప్రథమైకవచనము.) 1. ప్రశ్నార్థకము

ఉదా: వీనిలో నీ పుస్తకమేది?

గీ. కాకవుల కేది లోక విఖ్యాతకీర్తి. దశా. 1. 11.

(ఏది – ఎక్కడనున్నది – లేదనిభావము.)

ఉ. ఏయెడ నెన్నఁడుఁ గననియింపులు గుల్కెడు తద్గళస్వనం, బాయత మైనకౌతుకము నద్భుతమున్ మొలపింప నేది యే.దీ యిది చాలఁ గ్రొత్త బళి యింకొక మాటీఁక నొక్క మాటటం, చాయలినీలవేణి నలకాధిపసూనుఁడు వేఁడె వేఁడినన్. కళా. 1. 92. (ఇట 'ఏది' అనునది కౌతుకాద్భుతాదులను సూచించును.)

2 యచ్ఛబ్దార్థకము – 'అది'అనుదానితో అన్వయము నపేక్షించును.

ఉదా: నీకేది యిష్టమో అది తినుము.

ఏదీ వ. (ఏది+ఈ) ప్రశ్నార్థకము,

(క.) ఎక్కడనున్నది – లేదనిభావము.

శా. మాదివ్యత్వము నీకునిత్తు మని సంభావింప సిగ్గయ్యెడిన్, వైదర్భీ భవదీయరూపవిభవైశ్వర్యంబు మాభూమియం,దేదీ...నైష. 4. 48.

(వ.) కౌతుకాద్భుతాదులను సూచించును.

(చూ. ఏది.) కళా. 1. 92.

శా. ఈరాజన్యునిమీఁద నేఁ గవిత సాహిత్యస్ఫురన్మాధురీ,చారుప్రౌఢిమఁ జెప్పి పంప విని మాత్సర్యంబు వాటించి స,త్కారుం డూరకె తప్పువట్టెనఁట యేది లక్షణంబో యలం,కారంబో పదబంధమో రసమొ చక్కం జెప్పఁ డా తప్పనన్. కాళ. 3. 167.(ఇట వేగిరపాటును సూచించును.)

ఏదు¹ అ. క్రి. 1. నశించు, చెడు, ఉడుగు.

ఉ. ...నాని న,త్యున్నతుఁ డాఁకి రాక్షస వధోచిత నీబలగర్వ మేదఁగా,నిమ్ము వధించి... భార. ఆది. 6. 202.

శా. పెం పేదం దమ కిట్టితక్కువలు రూపింపంగ నేలా.... భార. ఉద్యో. 3. 108.

2. లేనిదగు; పోయినదగు.

శా. శృంగారంబు నలంగ దేమియును బ్రస్వే

దాంకురచ్ఛేదితేదంగంబుల్ మెఱుఁగెద వించుకయు మాహారాష్ట్రసామంతు సారంగుం దోలి తురంగముం గొనినసంగ్రామంబునం దృప్తప్రాంగస్ఫారోత్సాహుండు పన్న విభుపంపై చన్న సైన్యంబునన్. నిర్వ. 1. 48.

క. ముట్టఁబడి దీర్ఘసూత్రుం, డట్టట్టరుగఁగ నుపాయ మేది యొకనిచేఁ,బట్టువడెఁదనదు డెందము,పట్టువదలి చకితవికలభావేంద్రియుఁడై. భార. శాం. 8. 198.

8. పెరుఁగు.

వ. ...ముత్తెపుఁ దేటనీటి చౌకట్టుంపుసెలయేటిదరుల వఱలుచలువలలోమున నేదిన పంటవలంతినెమ్మేన శృంగారింపం బుప్పొంగినతెఱంగునఁ జెంగలించిన నిచ్చలపుఁబచ్చికల మచ్చికల విచ్చలవిడి మెసవి...ప్రబంధ. 186.

స. క్రి. 1. రక్షించు, ప్రోచు; పోషించు, పెంచు.

గీ. కాన శరణాగతులఁ బ్రోచుకంటెఁ బుణ్య. మేది మేదినిలోన నెన్నేది యొంక,నాది రాజన్యకీర్తులఁ బ్రోదిసేయు,ధర్మగుణ సాంద్ర సత్యవ్రతశిబీంద్ర. దశా. 1. 188.

సీ. అఁగిన సరకుసేయనివానిధనము భూతల నాథునకుఁజెప్పి బలిమిఁ గొనుచు,ధనమెల్ల నిచ్చి పేదఱిక మొందినవానికిగిగా ధనమిచ్చి యేదికొనుచు. దశకు. 5. 17.

క. కడుపునకుఁ బెట్ట యొడయక, యొడనెడఁ బన్నిచ్చి పాడి యేద్పుడిపి యొడల్,గడిగి తెలిమడుఁగుఁగాన్పున,నిడి యూగతి రఘుకుమారు నేదిరి దాదుల్. రామా. 3. 185.

2. పొందు.

తరువోజ. కాలవు నీకు నిప్పటఁగోలె నీతపంబిది గైకొని పాఱ మేది పఁ,బోలదు వలదని బుద్ధులు చెప్పఁ బోయిన ... కు. సం. 6. 678.

మ. తరుణీ యెంతయు ధన్య వీవు దయితుః దచ్ఛేదితున్ లోకమం,దరు విశ్వాధికుఁ బొంది తెట్లుఁ దుది యేదం గాంచు నీ కోరికల్. హరి. ఉ. 7. 112.

ఏదు² వి. (శ. ఏదు.) శల్యము, ముండ్లపంది.

వ. ఇట్లు విరథుండును విశిఖక్షతదేహుండును నై యతఁ డేదు వెరిఁగినట్లు నిగుడుమఱిండి యగు వృషకునందంబు మీఁది కరిగె. భార. భీష్మ. 3. 30.

చ. కనుఁగొని నెమ్మనం బలరఁగాఁ బులిజున్నును నేదుకన్నుఁ దెమ్మనినను దెచ్చువాఁడ ...విప్ర. 1. 169.

గీ. పాండుబహుళశశపాపరంపరలు వెడల,కోటిలో నేదుముల్లయ్యె నిండుముఖికి. ఆము. 5. 84.

ఏదుకఱ్ఱలు వి. బ. ధాన్యవిశేషము హంస. 4. 128.

ఏధ సం. వి. అ. స్త్రీ. 1. వృద్ధి. 2. ధనాదిసమృద్ధి

ఏధనము సం. వి. అ. న. 1. వృద్ధి, పెరుఁగుట 2 సమృద్ధి

చ. ..భవదేధనైధనై,ధితఙవశశి... ఆము 4. 19.

ఏధమానము సం. విణ (అ. అ అ) వర్ధిల్లుచున్నది.

ఏధము సం. వి. అ. పుం స్. న. 1. సమిధ, చిదుగు. 2. వంటచెఱకు

ఏధస్సు సం వి. స్. న. — ఏధము.

ఏధితము సం. విణ. (అ. అ. అ.) 1. వృద్ధిపొందినది. పెరిఁగినది. 2. పెంపఁబడినది. 3. నిండింపఁబడినది. (శ్లో : బంధీకిరేధితాః శూరాః. మహా. 7. 6.) వి. అ. న. అడవి. పుం. కొండకాలువ.

ఏనస్యము సం. విణ. (అ. అ. అ.) 1. అపరాధమువలనఁగలిగినది. 2. పాపమువలనఁగలిగినది.

ఏనస్వంతుఁడు సం. విణ. (త్. న్వతి. త్.) 1. పాపముకలవాఁడు 2. అపరాధముకలవాఁడు.

ఏనస్వి సం. విణ. (న్ నీ. న్.) — ఏనస్వంతుఁడు

ఏనస్సు సం. వి. స్. న 1. అపరాధము. 2. పాపము.

ఏనాఁడు — ఎన్నఁడు.

ఏనాదము వి. సముద్రతీరము. (చి. ని. శ ర.)

ఏనాది వి. (శ. ఏనాది.) కిరాతభేదము.

సీ. ఏనాదిరాయ నీ వీకోనలో రమ్ము ముత
రాచ నీ వల్లపొదను నిలువు. ప్రబంధ. 193, రా. వి. 3. 56.

ఏనాళ్లు వి. బ. (ఏను^{2} + నాళ్లు.) 1. అయిదుదినములు. 2. వివాహానంతరము వియ్యంకులొకరి కొకరు పంపెడు సారె.

ఏని – దే. అవ్య. ('ఏన్' అనునది 'ఏనియున్' అనుదాని సంక్షిప్తరూపము.) 1. చేదర్థకము.

(క.) పక్షాంతరమును తెలుపును.

ఆ. సభకు వచ్చి ధర్మసందేహ మడిగిన, నెఱిఁగి
చెప్పకుండిరేని సభ్యు, లనృతదోషఫలము
నం దర్ధ మొందుదు,రు ... భార. సభా. 2. 237.

(చెప్పకుండిరేని – చెప్పనిపక్షమున.)

మ. ... అది కాదేఁ దెగి బంటవై యఱుము ...
భార. ఉద్యో. 3. 97. (అదికాదేన్ – అది కానిపక్షమున.)

(చ) వికల్పమును తెలుపును.

క. మానవనాయక యగ్రజుఁడైనను నను
జన్ముఁడేని యన్యాయంబుం, బూని సహో
దరులకుఁ గీడైన నతఁడు దండ్యుఁ డండు
రవనీపతికిన్. భార. అను. 4. 136.

(ట) సందేహములేమిని తెలుపును.

గీ. పాండుపుత్రుల కేను దప్పనిమనంబు,గలు
గుదాననయేని యోకమలమిత్ర,కీచకుని
దెస నన్నొక కీడుతెరువు,పొరయకుండఁగ
రక్షింపు కరుణతోడ. భార. విరా. 2. 108.

2 అవ్యర్థకము.

(క) ఉత్కర్షమును దెలుపును.

ఆ. అదరుశోకవహ్ని యాఱనేర,దింద్రపదవి
చేరె నేనియుఁ గావున,ఖండవంబు నేయ
కుండువాఁడ. భార. భీష్మ. 1. 193.

(చ) అపకర్షమును తెలుపును.

చ. ... ప్రతివుఁ డిట్లనియె నంబురుహానన
యగ్నిసాక్షికం,బునఁ బరిణీత యైనసతిఁ
బొల్పుగ నొక్కతఁ గాని యన్యులన్, మన
మున నేనియుం దలఁప మానిని ... భార.
ఆది. 4. 187,

శా. ఎచ్చోనైనను నిల్పు వాఁకటికి వేమేనిం
గొనున్ రాత్రియై,నచో వెమ్మి శయించు
నగ్నిపరిచర్యం బాసి వర్తించు ... భార.
శాం. 2, 233.

3. నిర్ధారణము లేమిని సూచించును.

చ ... మీఱనకుండు పంచి యి,ప్పుడ యొటనే
నిఁ బోయె హుతభుక్ప్రియంబు దలంప
కక్కటా. భార. ఆది. 8. 305. (ఎటనేని – ఎటకో.)

4. వాక్యాలంకారము.

సీ. ఎందేని సర్వభూతేశుండు సృజియించె సచ
రాచరము లైనజగములెల్ల ... అట్టిబిందు
సరము... భార. సభా. 1, 9.

ఉ. ఇంబుగ సర్వలోకజను లెవ్వనియేని ముఖా
మృతాంశుబిం,బంబున నుద్భవం బయిన
భారతవాగమృతంబు కర్ణరం,ధ్రం బను
నంజలిం దవిలి త్రావుదు రట్టిమునీంద్రలోక
వం,ద్యుం బరముం బరాశరసుతుం బ్రణ
మిల్లి కరంబు భక్తితోన్. భార. ఆది.
1. 76.

వైశ్వర్యజాండము కందళించు రహిచే నేకా
4. 43న్...అయింవే పరబ్రహ్మము ...
౪. మనుచ. 2. 62.

ఏనిక వి. (సం. అనేకపః, త. ఆనై.) ఏనుఁగు.

క. నీనమ్మిన భూరిశ్రవుఁ,డేనికలావు... భార. శల్య. 1. 26. (ఏనికలావు – ఏనుఁగుబలము కలవాఁడు.)

ఏనికదిండి వి. (ఏనిక + తిండి) సింహము.

గీ. పఱలు నేనికదిండివార్వమ్ము దొలుతఁ,
గాఁగఁ దా నెక్కి నమ్మఁ దాఁకకయ దీని,
కటివిభాగంబు నెక్కి రాఁగలవె యబల,
వెనుక మగగొమ్ము మాఁతగాఁ గొనుచు
ననియె. కళా. 3. 62.

ఏనికదోమ వి. తొండపుదోమ, ఘోటిక.

ఏను^{1} – నేను. (బ. ఏము.)

గీ. ఏను నీయింటియును గాని యెఱుఁగ
రన్యు,లు...భార. ఆది. 4. 108.

ఉ. ...వంకమాట లే, నేర... భార. ఉద్యో.
3. 96,

క. ...మీ రిట, కరుదేరఁగ నిప్పు డేఁ గృతార్థుఁ
డ నయితిన్. పారి. 1. 47.

సీ. ఏము సంపితి మని యించుకేనియు నహం
కారంబు వారికిఁ గలుగదు.... భార. అను.
5. 58.

జ: ఏఁజెల్ల.

ఏను² స. దే. అయిదు.

క. వర్ణించు స్త్రీపర్వాదిక, పర్వంబుల నేనిటం
గృపాయితమై స్త్రీ,పర్వము...భార. ఆది.
1. 55.

ఉ. ...తదీయ దేహముల్, ధీరుఁడు సూచెఁ
దాళసమదీర్ఘతఁ బొల్చినవాని నేనిటన్.
భార. ఆది. 7. 276.

చ. ...నాలు గేన్పొగపినకూరలు వడియము
ల్వరుగు ల్వెరుఁగు ఘృతప్లుతిన్ ... ఆము.
1. 80. (ఇట ఉకారలోపము.)

గీ. ...శివునికరుణ, నివ్వటిలు నిర్వదేనేండ్లు
నిన్నుఁ దలఁచి... కాశీ 4. 91.

జ: ఏఁదుము, ఏఁబండ్రు, ఏఁబది, ఏఁబాము, ఏగురు, ఏగుస, ఏనాళ్లు, ఏనూఱు, ఏవురు.

ఏనుఁగడుగుగారెలు వి. బ. (√ ఏనుఁగు) భక్ష్యవిశేషము, పెద్దగారెలు.

వ. డాకినులవెంబడిం బడిన యేనుఁగడుగు
లేనుఁగడుగుగారెలు నప్పలంబు లప్పలంబు
లుఁ గెరయువలుదవడలు వలుఁదవడలుగా
మెసవు బ్రహ్మరాక్షసులు ... చంద్రా.
6. 98.

ఏనుఁగడుగులు వి. బ. (ఏనుఁగు + అడుగులు.) చిత్రవర్ణవస్త్రవిశేషము.

గీ. పచ్చళిబవంతి కరకంచు పట్టుమార్పు, మూద
శంబులు దళ్లు బొమ్మంచు లుడుత, చాలి
లేనుఁగడుగు లన మీఱు నిట్లు, చిత్రవస్త్ర
విశేషములు....ఆం. భా. 2. 154.

ఏనుఁగు(గ్గు) - ఏనిక. వి. (సం. అనేకపః. త. ఆనై. క. ఆనె) గజము, దంతి.

క. కనుఁగొని సాత్యకి యేనుంగునకు సిడులు
సూపినట్లు కోపంబున భీ,ష్మునిమీఁదఁ గవిసి
యుజ్జ్వల,మునిశితభల్లంబు లేసె మరలు
మతింపఁగ. భార. భీష్మ. 2. 297.

ద్వి. రంజితమదనిర్ఝరంబులు గలిగి, యంజనం
బను నేన్గు వచ్చుటఁ గాంచి. రం. రా.
బాల. 40. పా. 27. పం.

సీ. ...ఏనుఁగు హత్తి గా రేమఁ గేన్గు, నాఁగ
దంతావళనామ మౌ...ఆం. భా. 2. 194.

సా: ఏనుఁగు చచ్చినను వేయిరూపాయలు బ్రతికియున్నను వేయిరూపాయలు.

విశే. పెద్దది.

ఉదా: ఏనుఁగుకలబంద, ఏనుఁగుకాలు, ఏనుఁగుజలగ, ఏనుఁగుతుమ్మి, ఏనుఁగుపల్లేరు, ఏనుఁగుబీఱ, మొ.

(వ్యావ) ఏనుఁగుదాహము – అధికాశ.
ఏనుఁగుపాఁడి – అమితమైన యీవి.

ఉ. ... ఇచ్చెనా, యేనుఁగుపాఁడి యీడు
గలదే రఘునాథనృపాలమౌళికిన్. విజ. వి.
పీఠ. 54.

ఏనుఁగుమీఁదిసున్నము-ఏనుఁగుమీఁది సున్నము వంటిది. (దుర్లభమనిభావము)

సీ. అతనితాంబూలగంధాస్యాప్తి యేనుఁగు
మీఁదిసున్నం బని మేన యెంచె. కవిరా.
2. 48.

ఏనుఁగుదిన్న వెలఁగపండు (కాయ)–1. తల్లి బిడ్డకు ఉగ్గుపెట్టి జీర్ణమగుటకొఱకు దీవించునపుడు దృష్టాంతముగా చెప్పుమాట (ఏనుఁగు తిన్న వెలఁగపంట గుంజులేక డొలుకయై దాని పురీషమునందు పడుట ప్రసిద్ధి.)

గీ. ముదమునను గడ్పునకుఁ బెట్టె మూతిబిడ్డు,
మోమునను మేనఁ జమిరి యమ్ముదిత
యక్కు, గలయ నిమిరి యేనుఁగు దిన్న
వెలఁగపండు, నాఁగ నొప్పు కృష్ణుఁడు
సాశ్రునయనుఁ డగుచు. హరి. పూ.
5. 195.

2. అంతస్సారము లేని దాంభికునిగూర్చిన సాధిక్షేపవచనము.

మ. జగదాశ్చర్యకర ప్రభావమగు నీ సర్వజ్ఞ
విఖ్యాతి యేనుఁగు దిన్నట్టి వెలంగకాయ
గతి నొందున్ లోన లొత్తై బయల్, పొంగ
సై యుండెడిదో విశుద్ధతరమో చూడంగ

నాతోడుతఁ. సొగటా లాడెదవే నవేందు కుసుమస్తోత్రవ్యాజాటాంతికా. నిరం. 3. 8.

మానెఁడుజలములో నేనుఁగు మెయి దాఁచుట- గొప్పవస్తువును చిన్నవస్తువులో నిముడ్ప యత్నించుట,

క. మానఘనుఁ డాత్మధృతి చెడి, హీనుం డగు వాని నాశ్రయించుట యొల్లన్, మానెఁడు జలములలోపల, నేనుఁగు మెయి దాఁచినట్లు లెఱుఁగుము సుమతీ సు. శ. 91.

జ: ఏనుఁగడుగులు ఏనుఁగడుగుగారెలు, ఏనుఁగు కలబంద, ఏనుఁగుకొమ్ములు, ఏనుఁగుకోల, ఏనుఁగుగొంగ, ఏనుఁగుతోలుదాల్పు, ఏనుఁగుదాయ, ఏనుఁగుపల్లేరు, ఏనుఁగుమొగమయ్య, ఏనుఁగుమొగసాల, ఏనుఁగుమోముసామి, ఏనుఁగురాకాసిగొంగ, ఏనుఁగులమూడు, ఏనుఁగుసొరము.

ఏనుఁగుకలబంద వి. (√ఏనుఁగు) ఏనుఁగువలె పెద్దది యగు కలబంద. నారి కుపయోగించెడి పెద్దకలబంద. (వృ. వి.)

ఏనుఁగుకొమ్ములు వి. బ. (√ఏనుఁగు) ధాన్యవిశేషము.

సీ. ఇప్పపూ రాజనా లేనుఁగుకొమ్ములు మల్లె శ్రీగంధులు మదనగంధులు... హంస. 4. 123.

ఏనుఁగుకోల వి. (√ఏనుఁగు) అస్త్రవిశేషము.

సీ. జగములగొంగ యేనుఁగుకోలఁ బఱప రాయండు సింగపుఁగత్తిఁ దెండివైచె. అచ్చ. రా. యు. 521.

ఏనుఁగు(ల)గొంగ వి. (√ఏనుఁగు) సింహము శ. ర. ఆం. సం. తిర్య. 1.

ఏనుఁగుతోలుదాల్పు వి. (√ఏనుఁగు) గజచర్మధారి, శివుఁడు.

వ. దోవతు లుతి కిచ్చెద వంటివా యీవే లేనుంగుతోలుదాల్పు. మ్నా. వి 1. 22.

ఏనుఁగుదాయ వి. (√ఏనుఁగు) సింహము. కకు. 4. 57.

ఏనుఁగుపల్లేరు వి. (√ఏనుఁగు) పెద్దపల్లేరు. (వృ. వి.)

ఏనుఁగుమొగమయ్య వి. (√ఏనుఁగు) గజాననుఁడు, గణపతి.

క. బోనములు నడపఁగా నీ, యేనుఁగుమొగమయ్య వెలసె నిచ్చట ననినఁ. శుక. 8. 462.

ఏనుఁగుమొగముసామి వి (√ఏనుఁగు) గజాననుఁడు, విఘ్నేశ్వరుఁడు. ఆం. భా. 1. 48.

ఏనుఁగుమొగసాల వి. (√ఏనుఁగు) యామకుంజరములుండెడు ముఖశాల, మొదటి మొగసాల.

వ. ఇవ్విధంబున నేనుంగుమొగసాల గడచి కక్ష్యాంతరంబులు గడచి... నైష. 8. 85. చూ. నైష. 6 82.)

ఏనుఁగురాకాసిగొంగ వి. (√ఏనుఁగు) గజాసురారి, శివుఁడు. (శ. ర.)

ఏనుఁగులమూడు వి. (√ఏనుఁగు) సింహము.

(కీర్తి) సీ. చల మూని యలయేనుఁగులమూడు దిగనాడి...నీలా. 1. 46.

ఏనుఁగుసొరము వి. (√ఏనుఁగు) సప్తస్వరములలో నొకటి, నిషాదము. (శ. ర.)

(శ్లో: నిషాదం బృంహతే గజః)

ఏనూఱు న. (ఏను² + నూఱులు.) అయిదువందలు

సీ. ఇన్నూఱు మున్నూఱు నేనూఱు గన్నులు గలవేలు పెవ్వానిఁ గన్నతండ్రి. నైష. 6. 72.

ఏన్నాళ్లు వి. బ. (ఏడు + నాళ్లు) ఏడుదినములు.

గీ. కూడు పెట్టక యేన్నాళ్లు కుతిలపఱచి, గాని సేయుట యిది తప్పుగాదె తనకు, నెదురుకెదు రేల కోపించె నిందుధరుఁడు. భీమ. 4. 12. (చూ. 2. 107.)

ఏన్నూఱు వి. (√ఏడు + నూఱులు.) ఏడువందలు.

ద్వి. ...మత్తిభూతములు, ఎగిది యొక్కటి పాల కేన్నూఱు నచటి, పొగదాఁకి కైలాన మున కప్పు వోవ. బస. పు. 298. పం.

ఏపడఁచు న. క్రి. (√ఏపు.) -గర్వమడఁచు-అణఁచు.

మ. ...ఏపడంపుము రిపు న్సంరంభివై ....భార. కర్ణ. 2. 307.

ఏపారు అ. క్రి. (√ఏపు + ఆరు.) 1. అతిశయించు, అధికమగు.

శా. ఈడంబోవక వీఁకమైఁ బొడువఁగా నేపారు ఘోరాజి... భార. ఆది. 1. 69.

క. ఏపారి తొల్లి త్రేతా, ద్వాపరముల సంధి నొక్కవఱపు ధాత్రిం గాపంబుఁ జేసె జనముల, పాపంబున వత్సరములు పండ్రెండధిపా. భా. శాం. 3. 279.

2. విజృంభించు.

క. ఆపన్నిద్దఱు సైన్యా,టోపసమేతముగఁ గవియుదురు పాంచాల,క్ష్మాపాలసుతుఁడు భీముఁడు, నేపారి నీదు సేనయొసకం బడఁగన్. భా. భీష్మ. 2. 373.

3. అధికముగాఁగలుగు

క. ...జగ.ద్దీపక నీదర్శనమున, నేపారె భక్తజనుల కిహపరసుఖముల్. భాగ. 10. ఉ. 662.

శా. దేవా దేవరయాజ్ఞ మోచుకొని ధాత్రిం బొల్చుభూతావళిన్. దైవానీకము నేచి మ్రింగుదు నసాధ్యం బెద్దియున్ లేదు నా, కివిప్రోత్తముఁ జూడ దగ్గఱ భయం బేపారె నాకాళజుం, డేవెంటన్ మఱి నాకు లోఁబడఁడు వీడెవ్వాఁ డెఱింగింపవే వాసిష్ఠ. 3. 14.

4. ఒప్పు, శోభిల్లు.

శా. క్రూరాసిత్రుటితారివారణఘటాకుంభస్థకూటస్థలీ; రారాజన్నవమౌక్తికోత్కరకిరారంభక్రమోజ్జృంభియై. యీ రాజన్యకరంబు పోరులఁ గం బేపారు సత్కీర్తిశ్రీ, జారోపంబొనరించుభంగి హయరింఖాగ్రతతక్షోణులన్. నైష. 5. 146.

ఏపిరి వి. ఎల్ల, హద్దు.

చ. పలపల వేగ నిచ్చలును బొంజులు దీర్చియతండు నాతఁడున్, వెలువడి వచ్చియిరుమతివేణిక యేపిరి గాఁగ వీఁగుచున్, దలపడుచుం బెనంగఁగఁ గృతధ్వజనందను సైనికావళీ,హాళహాళికిం బెడ న్వెఱగెనార్తిమితధ్వజనందనుం డనిన్. ఆము. 3. 16. (ప్రయోగాంతరములేదు)

ఏపు వి. (√ఏచు.) 1. ఆధిక్యము, అతిశయము.

సీ. ఏకాంగణంబున నేమయ్యెనో వానయేపునఁ దెగియెఁగానోపు నకట. భార. శాం. 3. 310.

2. అభ్యుదయము, అభివృద్ధి.

ఉ. క్రూరత లేనిచూపు కెలకొన్న వికారము లేని రూపహంకారము లేనియేపు కల కాలము వేసట లేనిప్రాపు .... వరన. 5. 106.

3. ఉత్సాహము.

గీ. ఏచి దుర్యోధనుండు చేవీచి యెలుఁగు, సూపి పురికొల్ప నెంతయు నేపు మిగిలి, మనబలంబులు పాండుకుమారసైన్య,సమితి తోఁ దాఁకె నత్యంతసంకులముగ. భార. భీష్మ. 2. 23.

గీ. ....చింత నేపు దక్కి, ప్రక్క యుండియు రాజుల మక్కువడఁతు. భా. ఉద్యో. 4. 361.

4, విజృంభణము.

ఉ. ... రణంబునందు నీ,యేపున కోర్వ దేవతల కేనియు దైత్యులకేని రాదు.... భా. శాం. 2. 437.

5. ఔద్ధత్యము, గర్వము.

శా. ఈకౌరవ్యుల నెల్లఁ గాచికొనవే యేపొప్ప నెందుం దుదిన్, శోకం బొందక వేగమే కదలి కృష్ణుం గూడఁబోవే నృపా. భార. ఉద్యో. 4. 24.

గీ. పోతరం బేపు నా గర్వ మొప్పుచుండు ఆం. భా. 1. 133.

6. విలాసము,

గీ. ఈపటికి నేఁటప్రాయంపుటేపు గలదె. హంస. 1. 100.

సీ. హొరఁగు చెన్నె పొలు పొయ్యారము బులుపు హొయ లవఁగ విలాస మొప్పుచుండు. ఆం. భా. 1. 139.

7. విధము.

గీ. ఱెల్లు పూచినయేపున మల్లెవిరుల,వీఁక వెలిదమ్మి రేకులతోక నిండఁ, బండువెన్నెల వెల్లి యఖండరుచులఁ, గంజజాతాండ ఖండంబు గలయఁ బర్వె. ఘటికా. 2. 145.

క. ...అతఁడు నిక్షేపముఁగనిన దరిద్రుని, యేపున ముదమంది... హంస. 2. 46.

విశే. అధికము, గొప్పది.

క. తాపసవరు లందఱు నా,భూపతి వీక్షించి యకట బుద్ధివిహీన,వ్యాపారదోషమున నీ, వేపుగ గర్వంబు దాల్తు వింతియుఁబోలెన్. వి. పు. 5. 113.

ఉ. ఎందఱు జంగమ ప్రముఖు లెత్తఱి నేమి పదార్థ మెంత యే కందువ వేఁడినం దిరముగా నతఁ డందఱ కాపదార్థ మా,కందువ నేపుప్రాణ మెడగా నిడియైన ఘటించి పెట్టు....హం 2. 5. (ఏపు:- ప్రియమైనది అని భావము.)

ఏపుమాపు స. క్రి. (ఏపు + మాపు.) 1 ఒడిచు.

ఆ. వెల్లదమ్మితొగల వీని కందోయితీ, రేపుమాపు బాపు రేపుమాపు. సారంగ. 2. 41. (ఇట ఔపమ్యవాచకము)

2. చంపు.

చ. కనుఁగవఁ గెంపుసొం పడరఁగా నతఁ దానవనాథుచాపముం,దునిమి హయంబులం జదిపి తోడనె సారథి నేపుమాపి కే, తనము ధరిత్రిఁ గూల్చిన రథంబును దిగ్గన డిగ్గి యాతఁడుం, గినుక దలిర్ప సైనికుల గీటణఁగించెఁగృపాణపాణియై. విక్ర. 4. 102.

ఏపురేఁగు అ. క్రి. (ఏపు+రేఁగు.) చెలరేఁగు.

గీ. ఎడతెగని మోహమూరించి యేపురేఁగి, వేశ్మమున నొంటిపాటైనవేళలందు,మదనకదనంబునకుఁ జాల మరులుకొనఁగఁ,జేసె శుభవాటధూర్తునిచిత్త మలరి. హంస. 2. 200, 195.

సీ. ఏపురేఁగిన ఱంకు టెలదీఁగబోఁడులు వింత కౌఁగిలి లేక వెతలఁబొంద. వేం. పంచ. 4. 240.

ఏపె^{1} వి. నల్లమద్ది, ఇనుమద్ది. (వృ. వి.)

చ. ...తదీయపశ్చిమం,బునఁ గలకోట యొక్క సురపొన్నలు నేపెలు మన్నతోఁటలో... ద్వా. 11. 20. రా. వి. 8. 40.

ఏపె^{2} వి. వి. (ఏ^{3}+అప.) ఏ స్త్రీ.

ఏబిడ వి. వి. (ఏ^{3} + బిడ్డ) ఏ స్త్రీ.

ఏబ్రము వి. ఎబ్బెటికము, రోఁత.

గీ. దేవపూజావిధానంబుఁ దీర్చు మన్న, నేబ్రముదయించు నా బ్రాహ్మణబ్రువునకు. నిరం. 3. 25.

జ: ఏబ్రాసి.

ఏబ్రాసి విశే. (ఏబ్రము + రాసి-శ. ఏబ్రాసి.) ఎబ్బెరాసి, రోఁతపుట్టించువాఁడు. (గ్రా.)

ఏమఱించు - ఏమఱుచు. స. క్రి. (√ఏమఱు.) ఏమఱఁజేయు.

సీ. .... ఉత్తమద్రవ్యమైయున్న దీని. గీ. చెన్ని భంగులనైన నిన్నేమఱించి,కొనఁగఁ దలఁతు రనేకులు క్రూరకర్ములు. దశకు. 6. 17.

చ. ...లవణాసురుమాతులుఁ డేమఱించి తీవ్రతఁ గొనిపోయె నాలవకరస్థశరాసన మృధవీథికిన్. జై. భా. 6. 168

ఏమఱిక వి. (√ఏమఱు,) పరాకు, ప్రమాదము.

సీ. ఏమఱిపాటన నేమఱిక యన మోసమునఁ బరా కనఁ జను బ్రమాద,ము. అం. భా. 1. 138.

ఏమఱిపాట క్రి. విశే. ద్రు. (√ఏమఱు.) అకస్మాత్తుగా.

ద్వి. ఇప్పు డేమఱిపాట నిటకు నేతెంచి, ముప్పిరిగొనుకోపమునఁ గౌశికుండు. ద్వి. హరిశ్చ. ఉ. 128. పా. 155. పం.

ఉ. ...ఇగురుఁబోఁడుల నేమఱిపాటఁ జంపినం, బేరును బెంపునుం గలదె పృథ్వి నెఱుంగవె వీరధర్మముల్. భోజరా. 5. 108.

చ. అలుక జనింపఁ గౌశికమహాముని యేమఱిపాట భీమభంగులఁ జనుదెంచి మాధవును గొబ్బునఁ దెమ్మని యానఁ బెట్టినం. గలఁగుచు నేయుపాయమును గానక విమ్మను నీతనూజుఁ గొం, దలమున విక్రయించు వసుధావరుఁ డెవ్వరికైనఁ జెప్పరన్. హరిశ్చ. 3. 158.

ఏమఱిపాటు వి. (√ఏమఱు.) పరాకు, ప్రమాదము. (ఇది 'కునికిపాటు, ఎగసిపాటు' వంటిది. ఇట్లే చి ని. గ్రా. లు ఇన్నర్థ్యరూపమిచ్చినవి.)

సీ. ఏమఱిపాటున నేమఱిక యన మోస మునఁ
బరాకనఁ బనుఁ బ్రమాద,ము. ఆం. భా.
1. 188.

క్రి. విశే. అకస్మాత్తుగా

గీ. అంతనొకనాఁడు పువుఁదోఁట కాత్మగురుని,
వెంటఁ జని యందు నట్ల కావించి నూతి,
నీటిలో నీడఁ జూడంగ నెలఁతఁ జూచె,
విష్ణుచిత్తుఁ డేమఱిపాటు వెనుకఁగదిసి.
పరమ. 4. 61.

సీ. గ్రుచ్చి శ్రీహరి యెత్తుకొనఁగ నేమఱి
పాటు బెదరుచే నెదగుండె యదరుచుండ....
గీ.....స్వయంవరమున ధవునిచేతఁ,దవిలి
చెలువొందునట్టి మాతల్లి కమల, రుక్మిణీ
దేవి మము వేడ్కఁ బ్రోచుఁగాత. ఉ.
హరిశ్చ. 1. 2.

ఏమఱిలు(ల్లు) – ఏమఱు. అ. క్రి. ప్రమాదపడు.

సీ. పదబంధశిథిలతఁ బాటిల్లఁగానీక యేచంద
ములయందు నేమఱిలక. కళా. 1. 8.

స. క్రి. మఱచు

సీ. కత్తి యేమఱిలునె కన్నగాఁడు. రామలిం.
101.

ఏమఱు స. క్రి. (త. ఏమర్.)

1. ఉపేక్షించు, ఆలస్యముచేయు.

క. మఱచునొకో మఱవకుండియు, నెఱుఁగక
యుండునొకో యనలుఁ డెఱిఁగియు నెడ
నేమఱునొకో పుత్రులఁ గావఁగ ... భార.
ఆది. 8. 314.

గీ. తీర్థములు మాసములు ముక్తిప్రదములు,
తరుణి యివి మేలు బాహ్యతీర్థములకంటె,
మానవుం డివి యేమఱి మధురవాణి,
బాహ్యతీర్థంబు లాడ నిష్ఫలముసూవె.
కాశీ. 3. 71.

సీ. ....చేరువనృపులకు వైరబంధ. ఆ. మెట్లు
గలుగు దాని నేమఱ కుండుము,వారి
యవులమున్న వారు మిత్త్రు,లగుదు రెల్ల
భంగి నధిపయుదాసీను,లట సమీపవర్తులైన
విభులు. భార. ఆశ్ర. 1. 66.

2. మఱచు.

చ. ...తోడయుంతులమానము దక్కి భజింపఁ
కెంపు గై,కొని యెదు మమ్ము నేమఱకు
కూరిమినంచు మునీంద్రుఁ డంపినన్. పరమ.
2. 34.

అ. క్రి. ప్రమాదపడు. ప్రమత్తుఁడగు. జాగ్రత్త
లేకుండు.

క. మనవంశంబును వృత్తం,బును బె పును
గావఁజాలుపుణ్యసతివి దుర్గమలగుతులువల
తలఁపులు,గనుఁగొని యేమఱక మెలఁగఁ
గావలయుఁ జుమీ. భారం. విరా. 1. 110.

వ. ...ఏ,మఱి శయనింతురే కడుఁ బ్రమా
దము సేసిరి బుద్ధిహీనులై. భార. ఆది.
6. 194.

జ: ఏమఱించు, ఏమఱిక, ఏమఱిపాట, ఏమఱి
పాటు, ఏమఱిలు, ఏమఱుచు, ఏమఱుపు.

ఏమఱుచు – ఏమఱించు. (శ. ర.)

ఏమఱుపు వి. (√ఏమఱుచు) 1. ప్రమాదము,
పొరపాటు, తప్పు. 2. ఒకానొక కావ్యదోషము.

సీ. ...ఈచ,లును బ్రాలుమాలికలును సంది
యము లేమఱుపులు మఱుఁగులు వ్యర్థ
పదములు ర,వణమీఱు పదునైదు వాక్య
దోషములు గనక... ప్రబంధ. 16.

ఏమాఱు – ఏమఱు. స. క్రి.
(ఉపేక్షించు అలక్ష్యముచేయు.)

క. ఓమంత్రి శిఖామణి యిదె నాముద్దుల కూర్మి
తనయ నయ మలరంగాఁ,గోమలగతి లయ
పద్ధతులేమాఱక సరసగాన మింపుగ నేర్చెన్.
బిల్హ. 1. 68.

ఏమి (ఇదివాక్యమునకు చివరనున్నపుడును దీనికి
హల్లు పరమైనపుడును వైకల్పికముగా 'మి'
లోపము.) స. ఏ. వ. అవ్య. 1. యత్కిమర్థ
కము. ఏది; ఏ.

సీ. ...కాను బరుల. గీ. దిక్కు పలుకక దివి
యొల్లఁ బిక్కటిలఁగఁ, దావ యున్నట్లు
గనుచు నేమేని గుడిచి. భార. శాం.
5. 148.

క. ఏమికులంబునవాఁడౌ,నామం బెద్దియగు
నొక్కొ. భార. విరా. 1. 216.

మ. సుదతీ యెవ్వరిదాన వేమికొఱ కిచ్చోటం
బ్రవర్తించెదు...భాగ. 10 ఉ. 117.

ఆ. తనది యనక యేవిధమునఁ బ్రియమందు, రెద్ది కుడువకుండ నెసఁగుఁ దృప్తి. భార. శాం. 5. 198.

క. ఏమిటఁ రూపగుఁ బురుషుం, డేమెయి రూపు సెడు. భార. శాం. 5 8.

క. మనకడకు నేమిటికి వచ్చెనొకో. భార. విరా. 187. (ఏమిటికిన్ :- ఎందులకు అని భావము.)

ఉ. ఏమిఁ గర్ణభీము నటు లేటికిఁ దిట్టితి... భార. ద్రో. 4. 288. (ఏటికిన్ :- ఎందులకు అని భావము.)

ఉ. నారదమౌని యేమి సురనాథ విశేషము లేమి వింటిరో. దశా. 1. 67.

సీ. అర్థముల్ దుఃఖదోషాకరంబులు విను మేమిట పైనాశలేమిఁ జేసి, పొరఁ దేపు నను దుఃఖములు మునినాయక మి41. గాలఁగ నేమియును నాకుఁ, గాలని ట్లుండె.... భార. శాం. 5. 376.

2. ఉచ్చరింపరాని యశ్లీలపదములకు మాఱుఁగా నుపయుక్తము (ఇట్టిచోట 'ఒ, ఓ' అను వానితోఁ గలసియుండును.

సీ. కడపటఁ జుట్టాలగరితలపైఁటలోఁ జెయి వేసి యేమేమొ చేసె నముచు. గీ. వ్రాని కొన్నారు. కుశ. 2. 547.

క. కలకాలము సాధించిన, యలఘుతపం బేమి యయ్యె నయ్యో న్యూర్ణములు నేమి టనో పోవుట, దలపోయఁగ నేఁడు నాకుఁ దథ్యంబయ్యెన్. పరమ. 1. 117. (ఇట 'ఉంకు' అనుటకుమాఱుగా నుపయుక్తము)

శా. ... ఏకాంతనిద్రారతిన్, మోదింపం గలలోఁ గుమారుఁడొకఁ డేమో చేసినం దాల్మి పెం, పేదన్ దిగ్గన మేలు కాంచి... ఉ. హరి. 5. 84

3. ఎట్టిది, ఎంతటిది.

క. ఏమితపం బొనరించితి, భూమీశ్వర .... భార. ఆది. 3. 208. (ఏమితపంబు-ఎట్టియుత్కృష్టమగుతపము.)

క. పదివేవురురాజులు దన, కెదిరి పొలిసి రా ఖండి యేమిటివాఁడై, తుదిఁ బోయి తన్ను నాజిఁగదియుచుఁ బొలియించె నియతిఁ గడవఁగ వశమే. భార. భీష్మ. 1. 48.

క. యదుఁడగ్రతనూజుఁడు నా, హృదయసము దృఢుఁడు వాఁ డయిన మద్వచనం, బిది యేటిది యని కడుదు, ర్మదుఁడై చేయక కృతావమానుం డయ్యెన్. భార. ఆది. 3. 198.

మ. కలకాలంబును నన్నదాన మొసఁగం గాంక్షించి యామంబులో, పలనే సస్యము విత్తఁ బండనితపఃప్రాధాన్య మేధాన్య మిట్టల వోకం బదలేటనీరు మృతమాయాధేనుపైఁ దేని వా, రలదే జీవన మంచుఁ దమ్ము ఫణితి క్రోధిం బ్రశంసింపఁగన్. వరాహ. 10. 64.

4. సందర్భానుసారముగా దీనితర్వాతనుండఁ బ్రష్టవ్యము అధ్యాహార్యమగును.

ఏమఱిక వి. (√ఏమ గొలిచి యలవడఁ, దిరిగితి నా

సీ. ఏమ[illegible]చుఁ దేఁకువలేమిన్, మరియాద దప్పి మెలఁగినఁ, బురుషార్థంబునకు హాని పుట్టకయున్నె. భార. విరా. 1. 122. (ఏమి - ఏమిభయము.)

గీ. కలశవారాశిఁ బుట్టుట కప్పెనయుట, శైలచాపశిరోధివాసంబుఁ గనుట, యెవ్వరికి నంటరాకుంట యెఱిఁగి కాల, కూట మన నేమి నినుఁ జంద్ర నేఁటనుండి. విజ. వి. 3. 52. (ఏమి - ఏమితప్పు.)

అవ్య. ప్రశ్నార్థకము.

(క) లేదు

వ. ...అంతవత్త్వంబునకుఁ దారతమ్యం బేమి ...ఆము. 6. 81.

(చ) కాదు.

శా. ఏలో యిందును నందుఁ గాఱెదవు నీ కేప్రాఁతి యేమెన్నలుం, గాలుం గాలక ... హరి. పూ. 5. 284. (ఏప్రాఁతి - ఏమి ప్రాఁతి.)

(ట) జుగుప్సను దెలుపును

క. ఏటికి నీరాచఱికం, బాఁటది మొఱపెట్టఁ బఱువు లాతురపడనో, యాఁటదని లేచి దొంగల, గీఁటవు వెడలంగ శవముఁ గ్రియ మంచె

దిదే. భాగ. 6. 408. (ఇదే – ఇదేమి.)

(త) వ్యతిరేకార్థముతోఁగూడి అనిషేధమును నివర్తించును.

ఉ. ఔర యి దేటియోజన మృగాయతలోచన నమ్మఁ గోరునో, కొండొ కోఁ కేమి నలకూబరు ముఖ్యులు నాదుబంట్లు... దశా. 2. 318. (కోర కేమి – కోరును.)

(వ) క్రోధాద్భుతాదులను సూచించును.

సీ. ఏమేమి తాఁ గాక యింక నెవ్వరున్నారు యాగభాగంబుల కనెడువారు. దశా. 1. 240.

చేయుఁగా కేమి – చేయుఁగాక దానికేమి– అనాదరమును దెల్పును.

క. ఆయైశ్వర్యము గ్రమ్మఱ, మాయుటకుం గారణంబు మాన్యచరిత తే, దే యొక దుష్కృత మది యిటు, సేయుంగా కేమి యేల చింతింపంగన్. భార. శాం. 5. 404.

(ఇట్లే ఎఱుఁగుదుఁగా కేమి.)

ద్వి. పొలఁతుక నీతోడభోగేచ్ఛ నాకు, వలయుటఁదలపోసి వచ్చితి ననిన, నెఱిఁగి యహల్య నీ వింద్రుండ వగుట, యెఱుఁగుదుఁగా కేమి యిందురమ్మనుచు. రం. రా. బాల 50 పొ. 14. పం.

ఏమగు – (క) ఎట్టిదుస్థితికివచ్చు.

మ. ఇలఁ బాదద్వయి రాయ నొక్కసఁగు నెం దేఁ బాఁబుచో నంకెవ, న్నెలు రెండై లఘిమం దకీర్తియిడు మున్నె యెక్కుచో నిందు నెం, దుల కేమౌదు మటంచు పాదు లలయన్ రూపోచ్చము ల్వ్రాఁజు లం, దలరున్.... ఆము. 2. 29.

(చ) ఎట్టిదుష్టుఁడగు.

గీ. ...పుడమిఁ గామాంధచిత్తుఁ డెవ్వరి వధింపఁ డెటు సేయఁ డేమిగాఁడు. మనుచ. 6. 50.

(ట) ఎట్టిబంధుత్వము కలిగియుండు.

ఉదా: నీ కతఁ డే మగును.

ఏమియున్, ఏమిన్ – ఎంతమాత్రమైనను, కొంచెమైనను.

శా. ... కీర్తనీయముగుణస్తోమంబులం దేమియున్, రామున్బోల్పఁ గొంచ్చుగాక సరియై రాజిల్లె... హరి. పూ. 1. 80.

చ. ...సారమే, యకములఁ జెల్గి కొట్టి నుఱుమాడుచు నొక్క వరాహ మేఁగెఁ జే, వ కలిమి నప్పు డాయెఱుకువాండ్రదలి పుల కేమి సడ్డసే, యక తనయిచ్చఁగా. సాంగ. 1. 94.

ఏమని, ఏమనుచున్ – ఏమికారణముచెప్పి, ఏకారణమున,

క. ఎవ్వరు నెఱుఁగక యుండఁగ, నివ్వనమునఁ దపము సేఁత యిది నిర్ణయ మే, నెవ్వారి కడకు నే మని, యెవ్విధిఁ బోనేర్తుదావ నేటికి బంధుల్. భారం. ఉద్యో. 4. 287. (ఇట లజ్జను సూచించును.)

ద్వి. నాపుత్రరత్నంబు నకట కానలకు, భూపాలుఁ డేమని పొమ్మన నేర్చె. రం. రా. అయో. 97. పొ. (ఇట అధర్మమును సూచించును.)

సీ. అమ్మునీశ్వరుశాప మరయి సామాన్యమే యనుభవింపక పోదు వారునకైనఁ. గీ. గాన నమరావతికి నిట్టిమేనితోడ, నేమనుచుఁ బోదు... జాహ్నవి. 4. 96.

ఏమిగా – ఎట్లుగా, ఎట్లు.

సీ. ఎట్లుగా మురిసితి వేఁమిగాఁ బెద్దవైతో కాని...హరి. పూ. 870.

ఏమిర – ఓరి.

ఉ. ఏమిర కర్ణ భీము నటు లేటికిఁ దిట్టితి ... భారం. ద్రో. 4. 288.

జ: ఏమీ, ఏమొ, ఏమో, ఏర, ఏరా.

ఏమీ – ఏమి. న. (ఏమి + ఈ.) ఏది, కిమర్థకము. (ప్రశ్నమును దెలుపును.)

క. కామునసేత్ర నీవే, రేమీ యెవ్వరితనూజ విశ్లేల మహా, వ్యామోహితవై తనవుడుఁ, గోమలి సురరాజపుత్రకున కిట్లనియెన్. భార. ఆది, 8. 129.

క. చెలివనములు శశికారా, వశిసఖములు గాకయున్న కానింబలెనే, యిలఁ బుష్కర పద సంగతి, కలనన్ సశాంకంతి నొందఁ గారణమేమీ. ముకుంద. 2. 107.

క. తెలిసె నిఁకఁ గొన్నినాళ్లీ యిలఁ గల చెలువములు చూడ నిచటనె నిలువం, దలఁచినకైవడి నున్నది, చెలువా యది తెన్న యట్లు చేయుదమేమీ. కువల. 3. 105.

(చేయుదమేమీ - చేయుదమా.)

(కౌతుకమును సూచించును.)

శా. ఏమేమీ యని విన్నమాటయె వినున్ ... నైష. 2. 102.

(క్రోధమును సూచించును.)

శా. ఏమే జాహ్నవి యేమి రాఘవ యిదేమే వైరి నెన్నేవు నీ, వేమీ వాసవతిం గణించెద వదేమీ నీవు కాళిందివా, యేమే నేఁటికిఁ దెల్ల నాయె జలధీంద్రా తిమ్మమంత్రీశ్వర. శ్రీమత్కీర్తులు గ్రమ్మఁగా ననిన నాశ్లేషించు హర్షంబునన్. దశా. 1. 26.

(అనాదరమును సూచించును.)

శా. పోపొం డమ్మరొ పోవుచెట్లు బెదరింపుల్మామఁ డిచ్చోట మీ, మీపల్కొకడమాట నేరుపుల కేమీ చాలుఁ జాలింపుఁడీ. చంద్రా. 2. 148.

(ఆశ్చర్యమును సూచించును.)

క. ఏమీ యిది దేవరకనుఁ, దామరలకు నింత వెఱఁగు దలకొలిపెడునే, యే మనఁగ నహహ నాక, స్వామికి నగ్ర మగుప్రోలు వసుమతిఁ గలిగెన్. ప్రభా. 1. 56.

ఏమె న. వి. (ఏ^{3} + అమ - త. ఎవ్వమ్మె.) ఎవతె, ఏస్త్రీ.

అవ్య. స్త్రీ సంబోధనమం దుపయుక్తము.

గీ. ఓమె యేమె యిదేమేమె లేమ యేమె, మేఘపుష్పంబుఁ దే వంచు మేలమాడ, మేమె మేమెలు దఱచయ్యె మేలుమేలు, మేఁక మేఁకన నభవారు మిగుల నగిరి. నైష. 6. 114.

ఏమే - ఏమె. అవ్య.

శా. ఏమే జాహ్నవి యేమి రాఘవ యిదేమే వైరి నెన్నేవు నీ, వేమీ వాసవతిం గణించెద వదేమీ నీవు కాళిందివా. దశా. 1. 26.

శా. ఏమే హేమలతా యటంచుఁ బని యేమే మాధవీ యంచు. వసు. 4. 76.

ఏమొ - ఏమో. అవ్య. (√ఏమి.) 1. ఊహను దెలుపును.

ఉ. ...ఆటు లార్తులఁ గాచుట కేమొ గాక యే, కాంతముగాఁగ నేఁగుదురె ... విజ. వి. 1. 115.

2. ఎందుచేతనో, ఏకారణముననో.

చ. తడఁబడు మాట గద్గదిక దార్కొను నిల్చిన చోట నిల్వరా, దడుగులఁ దొట్రుపాటు గదియంబడుఁ గంపము చెందు నిద్ర రా, దెడపని కోర్కి హెచ్చు మది నేమొ వికావిక జాలి జాలి యా, నడిగినఁ జెప్పఁ గూడఁ దకటా మరు లెత్తిన యాఁటదానికిన్. కువల. 3. 100.

ఏమో - ఏమొ.

(ఊహను దెలుపును)

క. ఏలికయై తను రా జొకఁ, డేలఁగ మని యునికి మెచ్చ కేమో యల కా, రాళి యుగ మళిరాజశి, ఖాలంకృతి యయ్యె మదధిపాంఘ్రినఖములై. కళా. 7. 111.

(ఎందుచేతనో)

శా. ఏమో నాహృదయంబు నిమ్నఁగని యుల్లే చాపమం దాసమై, కామాసన్నిధి ముబ్బుచున్న యది నీకాహో ప్రతాపంబు ని, స్సీమం బేనొక కొంతసే పిచట నుజ్జృంభింప రాఁ జేయుమా. హం. 7. 63.

ఏయది - ఏది (ఏ^{3} + అది)

ఏయు స. క్రి. (క. ఏయ్, ఏసు. త. ఏయ్.)

1. (బాణాదులను) ప్రయోగించు.

క. ...దేవవ్రతుమీఁదను పాల్పుఁ దేసె వాఁడిశరంబుల్. భార. ఆది. 4. 208.

సీ. ఏసును గులిశాస్త్ర మేసి పాషాణముల్ మఱుముగావించితి... భార. అర. 4. 68.

మ. తలిరుంగైదువు లోదు నానతి వధూధైర్యంపుఁ బెన్గోట గం, దశికాహార్ముఖయంత్రకాడుఁ దలుక వ్యానాఁటికిం ద్రెళ్లఁ గో, మల మార్తాండ మరీచిదీపక శిఖోష్మం జాఁడి యేయుందల, ద్దళపాథోరుహలోహనాళకుహరోద్యచ్చంచరీకాశ్మముల్. ఆము. 5. 85.

2. (బాణముతో)గొట్టు; కొట్టు.

తరువోజ. ఈవిల్లు మోపెట్టి యేనుబాణముల నీయంత్రమత్స్యంబు నేసినవాఁడ... భాగ. ఆది. 7. 169.

మ. ఘనరోషంబున మీనమూర్తి నిజశృంగం బెత్తి తీరస్థుఁడై, మనుజాళిప్రభు నేయఁగా ...దశా. 1. 301.

3. వేయు, వైచు, ఉంచు.

ఉ. ఏటికి వేఁటవోయితి మునీంద్రుఁడు గాఢసమాధి నుండఁగా, నేటికిఁ దద్భుజాగ్రమున నేసితి సర్పశవంబుఁ దెచ్చి ... భాగ. 1. 439.

క. ....హనుమంతుని, యెదుర వెసన్ గుప్పి గంతు లేయుట సుమ్మీ. ద్వా. 2. 49.

జ: ఏటు, ఏటుకాఁడు, ఏటులాడు.

ఏర — ఏరా. శివధ. 1. 103.

ఏరం(లం)గము సం. వి. అ. పుం. ఒకజాతి చేఁప.

ఏరండ సం. వి అ స్త్రీ. పిప్పలి. (వృ. వి.)

ఏరండకము సం. వి అ. పుం. - ఏరండము.

ఏరండపత్త్రిక సం. వి. అ. స్త్రీ. దంతీవృక్షము.

ఏరండము సం. వి. అ. పుం. ఆముదపుచెట్టు.

ఏరక సం. విణ. అ. స్త్రీ. కనుపులేని తృణభేదము.

ఏరవకడ వి. డావరడంగి, దేవకాళము (వృ. వి.)

సీ. డావరడంగి నా దేవకా డన నేరవకడ యంచనఁగను వఱలు దేవ. గీ. కాళ నామంబు...ఆం. భా. 2. 51.

ఏరా - ఏర. అవ్య. (ఏమి + రా.) మైత్త్రితోపాదులతో చేయుసంబోధనమం దుపయుక్తము.

శా, ప్రారంభించిన వేదపాఠమునకున్ బ్రత్యూహమా నంచునో, యేరా తమ్ముఁడ నన్నుఁ జూడఁ జనదే వెన్నాళ్లవోయుండి ... పాండు. 3. 33.

ఏరాది వి. గుజ్జుపిల్ల.

గీ. ...అచట నున్న యుత్తమాశ్వములకు వేరాది శేఖర్షభనితురంగ, మనఁగ ... చంద్రా. 1. 43.

(ఇట 'నేరాది' యనియు హాలాదిగా పదచ్ఛేదము చేయవచ్చును. రూపమును అర్థమును గూడ నింకను విచార్యము.)

ఏరాలు వి. దే. 1. యాత, తోడికోడలు.

సీ. ఏరాలిపట్టి బిట్టెత్తి చెక్కిలి నొవ్వఁగఁ గఱచి వాఁ డేడ్వఁ గౌఁగిలించు. పాండు. 3. 62.

సీ. జాఁగవై మేన మీఱక సపత్నులఁగూడి చెలువుని కన్నుసన్నల మెలంగి, మన్నించి యత్తమామల బావమఱఁదుల నేరాండ్ర కనుకూలవృత్తిఁ దిరిగి, పె శకుం. 3. 190.

ద్వి. మగువ యేరాలికి మసలె గర్భంబు. పండితా. మహి. 287. పొ. 9. పం. అం. భా. 2. 113.

2. సవతి. (వ్యవ)

ఏరాళము — హేరాళము. విణ. (త. ఏరాళ.) అధికము, పెద్దది.

మత్త. ...ఏ,రాళమైనపిఱుందుఁ బల్లవరాగ పాదకరంబులుం, జాలదొడ్డగు కొప్పు నొప్పఁగ సర్వ మోహనమూర్తితోన్. భాగ. 10. పూ 213.

క్రి. విణ. అధికముగా, అసంఖ్యాకముగా.

గీ. ఇరులు గవియుచు నేరాళ మెట్టయెదుర, నల్లనల్లన నేతెంచె నల్లమంద. నైష. 7. 39.

సీ. అంతరాయము లసంఖ్యములు గన్పట్టెడు సందేహములు పెక్కు చాయవాటె, నంకురితములయ్యె శంక లేరాళంబు వికృతు లెన్నేని యావిష్కరించె. శివరా. 3. 71.

ఏరి - ఏరి, (ఏరు + ఇ.)

గీ ...అజుఁడు గూఁతుఁ, గలయఁడే శశి గురుకాంతఁ గలసికొనఁడె, యింక శుద్ధాత్ము లగు వేల్పులేరి ద్రేలుమడఁచి యెఱిఁగింపుఁ డెఱిఁగిన మౌనివర్య. దశా. 1. 253.

ఏరీ — ఏరి. స. (ఏరు + ఈ) ఎక్కడనున్నారు.

శా. కారే రాజులు...వారేరీ సిరిమూటగట్టుకొని పోవంజాలిరే... భాగ. 8. 590.

ఏరు^{1} వి. దే. (క. ఏరు. త. ఏర్.) ఎద్దులను గట్టి దున్నుటకు సిద్ధపఱచిన నాఁగలి.

క. ఏరికి నెద్దులు లే కూ,రూరికి మోచుకొని తిరుగు నొక ముసలియుఁ దా,నేరు గలిగి

యొక యెద్దునఁ, గోరుదిగంబరుఁడునరియె పురిశాఁపులకున్. రా. వి 1. 56.

మత్త. ఓరి యెవ్వరిచేను దున్నెదవు... నేఁ, డేరు మోపిన నీకుఁ జోళవరేంద్రు డాన సుమీ యిఁకన్. పరమ. 5. 30. అం. భా. 2. 232.

ఎద్దులనుకట్టి దున్నుటకు సిద్ధపఱచిన నాఁగలి

సీ వృషమహిషంబుల నేరుగా సవరించి కృషి యాచరింప లోనిచ్చుఁజేసి సిద్ధశేషధర్మము 4. (చి. ని.)

జ: ఏరునేల, ఏరువాక, ఏరుసాగు.

ఏరు² వి. (క. ఏర్.) నొప్పి

గీ. .. తలయేరు మొదలుగాఁగఁ, గలుగు తెవులులవేదన సడలుఁగొలుపు. మార్క. 3. 87

ఱ: ఏర్చు¹, ఏర్పు.

ఏరుకలప వి. (√ఏరు¹.) ఐరగట్టు, హాలోపకరణము.

సీ. కఱ్ఱు యనఁగను హాల మొప్పునై రగట్టేరు కలప నాఁగ మీఱుఁ దదువ,కరణము ... అం. భా. 2. 291.

ఏరుగు అ. క్రి. విష్ఠించు, మలమువిడుచు.

వి. మలము.

సీ. ...ఏరుగనఁగ విష్ఠ యొసఁగుచుండు. అం. భా. 2. 184.

ఏరునేల వి. (√ఏరు¹) ఒకనాఁగటితో దున్నఁదగిన నేల

ఆ. ఏరు నేలకొలఁది నెడనెడ విడియుచుఁ, బోవవలసియుండె భూరిభార, వహులడప్పి యొలుఁగువాఁ డగు నాధర్మనందనునకు ధరణినాథవర్య. భార. అశ్వ. 3. 158.

శ్లో. గోరుతే గోరుతేచైవ వన్యవసత్పురుషర్షభః, సాధురాభిముఖా రాజన్నావాహా మహతీచ మూః, క్రవ్యాద్భిరిణ భారాత్తావార్ష యంతీ కురూద్వహాన్. సం భార, అశ్వ. 65. 21, 22.

(మూలమునుబట్టి రెండుకోసుల దూరమని అర్థమగుచున్నది.)

ఏరుప(ర్ప)డు అ. క్రి. 1. వేఱుపడు, వేఱుగాఁ గనఁబడు.

గీ. ఏరుపడి నాల్గు పోఁజులై యెప్పు దెప్పు, డుర దురం బనుచున్న నావరులఁ జూచి. రామా. 8. 90.

చ. నడుములు జంఘ లంఘ్రులు లలాటము లంసము లాననంబులే,ర్పడక పడం బ్లవంగ భటపంక్తులఁగూల్చి తెరల్పఁ జొచ్చినన్. భా. రా. యు. 645.

2. తేటపడు, స్పష్టపడు.

క. జననుత కృష్ణద్వైపాయనమునివృషభాభిహిత మహాభారతబంధనిరూపితార్థ మేర్పడఁ, దెనుఁగున రచియింపు మధికధీయుక్తి మెయిన్. భార. ఆది. 1. 16.

3. గోచరమగు.

(క) నేత్రగోచరమగు, కనఁబడు.

గీ. ఊరుమూల మేర్పడఁగ నయ్యువిదవలువ, దొలఁగె ననిలంబుచేత విధూత మగుచు. భార. ఆది. 4 122.

(చ) బుద్ధిగోచరమగు. తెలియు.

సీ. అవలిత ప్పెన్ని కన్న విదేశ్యుఁ జెఱచుట ప్రతి ప్రవర్తకున కేర్పడఁగఁ జేత గీ. ... వలదు పలికి. ఆము. 4. 252.

(ట) ఘ్రాణగోచరమగు.

వ. ...దానిశరీరసౌగంధ్యంబు యోజనంబునం గోలె జనులకు నేర్పడునట్లుగాఁ బ్రసాదించిన నది గంధవతి యనియు యోజనగంధి యనియుఁ బరఁగి ... భార. ఆది. 3. 41.

(త) బయల్పడు.

వ. ...తనవంచన యేర్పడకుండఁ గృతప్రణాముండై తదాగమన ప్రయోజనం బడిగిన.... భార. అర. 2. 348

4. స్థిరపడు

వ. దీనంజేసి యోగామ్మ యిమ్మహాత్ముని వాక్యపద్ధతి యంతయు సత్యంబయగుట యేర్పడియె....కళా. 2. 176,

5. వర్తిల్లు, ఉండు.

శా. ఏపై చీఁకటి మూఁది మోవ నెడయా

కేర్పడ్డ వేళన్ ధ్వనుల్, చూపట్టెఁ జిటిపొట్టిచిన్కులఘనాళుల్ మింటవర్తిల్లి... మల్ల. శృం. 94.

(వ్యవ) దానికి అవయవము లేర్పడ్డవి. వాఁడు రాజుగా ఏర్పడెను. వాని కిల్లును వాకిలియును ఏర్పడినవి.

జ: ఏరుపఱుపు, ఏరుపాటు, ఏర్పడు దెంచు, ఏర్పరించు, ఏర్పఱుచు.

ఏరుపఱుపు వి. (√ఏరుపడు) కడుగుడు, వడియఁగట్టుట, శోధనము. ఆం. భా. 2. 252.

ఏరుపా(ర్పా)టు వి. (√ఏరుపడు) ఏర్పడుట. (విభాగము; భేదము.)

సీ. ఉనికి నిచ్చలెకాని వనజాత బాంధవుం డేరుపా టొనరింప నేఁడయ్యె... వేదములకు... చంద్రా. 1. 19.

వ. ...కాలు చేయి తల డొక్క యని యేరుపాటు లేక వండం దఱిగినయట్లున్నయొడలును... భార. భీష్మ 3. 249.

(నియమము, కట్టుపాటు.)

శా. ...ఆ,హా వేదంబులు యాగభాగముల మర్త్యశ్రేణికే కాని మా, కేవంకం బనిలేక యుండునటుగా నేర్పాటు గావించెఁ గా, నీ వేగంబ హరించి తచ్ఛ్రుతులు భగ్నీభూతము ల్సేసెదన్. దశా. 1. 248.

విశే. 1. నిర్ణీతము.

క. ఈనీతి సమాకర్ష, స్థానము లేర్పాటు గాఁగ దైవాసురసం, తానంబు లైకమత్యము, గా నమృతాబ్ధి మథింపఁ గడఁగిరి కడిమిన్. దశా. 2. 198.

2. స్పష్టము; ప్రకటితము.

గీ. నీవు చదివినచదువులో నికరమైన, పద్యమొక్కటి చదివి యేర్పాటుగాఁగ, వర్ణమెఱఁగింపు మనినఁ బ్రహ్లాదుఁ డనియెఁ, దండ్రి వినిపింతు వినుము చిత్తంబు నిలిపి. దశా. 4. 154.

శా. ఎట్టెట్టూ వినమైతి మింక నొకమా టేర్పాటుగాఁ జెప్పుమా, భట్టారా.. కాశీ. 7. 107.

(గట్టిగా అని భావము.)

మ. నిలువం జాలుదురే రణాంగణములో... దర్పమేర్పాటుగా, బలభద్రుం డతి రౌద్రుఁడై కదిసినం బ్రత్యర్థిభూపాలకుల్. ఉ. హరి. 4. 125.

ఏరువాక వి. (√ఏరు') ఏఁటేఁటను చేయు దుక్కియొక్క ప్రారంభము.

ఉదా: ఏరువాక సాగించుట, ఏరువాక ముహూర్తము. మొ.

ఏరుసాగు అ. క్రి. (√ఏరు') దుక్కిదున్ను, ఏరువాకచేయు (ఏరువాక సాగు అని వాడుక.)

ఉ. హాలికు లెన్నఁడుం దెగనియారులచేలును జౌకుమళ్లను, గాలలి నేరుసాగిరి... ఆము. 4. 124.

ఏర్చు' అ. క్రి. (√ఏరు^{2}) నొచ్చు, బాధనొందు.

గీ. ....తపము గావించువారిఁ, గనివఁ దల యేర్చుగాదె యాఖండలునకు. పాండు. 5. 231.

సీ. కస్తూరితిలకంబు గాలి వాఱిన నేర్చునొసలెట్లు వనిచెనో భసితమునకు. పాండు. 4. 8.

స. క్రి. 1. మండఁజేయు; బాధించు.

మ. ...ముకుమందై యేర్చునావ న్జిగుర్కొను వచ్చళ్లను... ఆము 1. 92. 4. 218.

ఆ. ఆయసాగ్ని కంటె నసిధారకంటెను, బిడుగుకంటెఁ జాల బెడిద మగుచుఁ, దృష్ణ పేర్చి మిగులఁ దీవ్రమై సతతంబు, హృదయముల వసించి యేర్చు ననఘ. వాసిష్ఠ. 1. 106.

2. దహించు, కాల్చు.

క. రయమున మ్రింగుడు గాలము, క్రియ నెవ్వఁడు కంఠబిలము క్రిందికిఁ జనక, గ్నియపోలె నేర్చుచుండును, భయరహితా వాని నెఱుఁగు బ్రాహ్మణకులుఁగాన్. భార. ఆది. 2. 60.

క. కార్చిచ్చు గవిసి మృగతతి, నేర్చుకరణి... భార. భీష్మ. 3. 278.

చ. ...దశాస్య మ, ద్విపులశిలీముఖజ్వాలనదీర్ఘతరార్చుల నేర్తు నిన్ను ... భా. రా. యు. 502.

3. ధ్వంసము చేయు, పాడుచేయు.

మహాస్ర. ... జిఱజిఱన్ ద్రిప్పివైచెన్ గదన్

వై.చినఁ దేజిన్ రాజు గెంటించెఁ దొలఁగ వద యచ్చెంతకాంతార మేర్చెన్. మనుచ. 4. 99.

ఏర్చు² స. క్రి. (√ఏఱు¹.) 1. (కావలసినదానిని) ఏఱు, ఎన్ను.

సీ. గోడిగజాతిలోఁ గొదమ పెంటుల నేర్చి మావుల హత్తించుమార్దవంబు. భార. విరా. 1. 95.

ఉ. సౌవరమాధురీస్పృహావసం బికమో శుకమో తదీయజిహ్వావిలసత్సరస్వతి నుపాసన చేయుచు నగ్రభూమి నింపావహిలంగ నేర్చి యుపహారముగా నిడినట్టిపల్లవంబో విమలంపు బింబ ఫలమో యన వాతెఱ యొప్పు నింతికిన్. ప్రభా. 2. 74. అచ్చ. రా. సుం. 132. మనుచ. 4. 88.

2. విభజించు, కలిసిపోకుండఁ జేయు.

మ. వికసిల్లం బ్రజ చక్రపాలనము గావించెఁ గఁ వ్యాపృతిన్, గకుబంతంబుల నాక్రమించెఁ బొసఁగంగా నేర్చు వర్ణాళి....మనుచ. 5. 32.

3. సంధించు, కూర్చు.

గీ. ఆచమూరువు యూథంబుఁ ద్రోచి పఱచె, వింట నమ్మేర్చి బోయ వెన్వెంటఁ దఱుమ. పాండు. 5. 15.

4. నిర్మించు; ఏర్పఱుచు.

గీ. మంటినైనను లింగంబు మలిచి కొలుఁడు, ఇసుకనైనను లింగంబు నేర్చి కొలుఁడు భీమ. 3. 102.

సీ. గహతారనక్షత్రగతు లెఱుపఱచితి సరణు లేర్చితి వత్సరాంతమునకు శివరా. 1. 75.

5. (వ్యూహముగా) పన్ను.

ఉ. అందఱు నింతకున్ వెనుకలై మొనలేర్చి చనంగ... భార. విరా. 4. 184.

చ. ....భూవర భవదీయ సైన్యబలవర్గము నొడ్డనమేర్చి వీఁకమైఁ, బరికొలుపంగ నిర్భయతఁ బోరెడునట్లుగఁ దాను ముందరై, తిరముగఁ జేయఁజాలు నొక ధీరు నొనర్పుము సైన్యనాథుఁగన్. భార. శల్య. 1. 75. భీష్మ. 3. 11.

6. శోధించు.

సీ. శ్రుతిపురాణోపసంహిత లేర్చి కూర్చితి సకల కథాసారసంగ్రహంబు. ఆము. 1. 13.

7. ఏఱిపాఱవేయు, తొలఁగించు.

సీ. చందురుమనుఁ గాంతికం దేర్చి కూర్చి బాగు నకుఁ దెచ్చినయట్లు కొమరుమిగిలి. భాం. విరా. 2. 52.

ఏర్పడుదెంచు – ఏరుపడు. అ. క్రి. (ఏర్పడు + తెంచు స్వార్థమున 'తెంచు')

(కలుగు)

వ. ....వసంతసమయంబు సకలజీవలోకానంద జననంబై యేర్పడుదెంచిన.... భార. ఆది. 5. 187,

(స్పష్టపడు)

సీ. వెడవెడ మూఁ గారి వింతలై యేర్పడు దేరనివళులలో నారు నిగుడ భార. విరా. 1. 245, భాం. 1. 248.

ఏర్పరించు - ఏర్పఱుచు. స. క్రి. (√ఏర్పడు.) ఏర్పడఁజేయు.

(నిరూపించు, నిర్ణయించు.)

క. మనలోన నెవ్వఁ డెమ్మెయి, పనివెంటను విరటుమనము వడయుద మది యెల్లను నేర్పరించి యందఱుఁ, దనతనమది నున్న తెఱఁగు తథ్యమ చెపుఁడా. భార. విరా. 1. 65.

(విభజించు.)

శా. నీళ్లున్ బాలును వేర్పరింపఁగలపాండిత్యంబు మాన్పంగలేఁ, డల్లోకేశ్వరుఁ డేమెయిన్ సుకవిమల్లా...మల్ల. నీతి. 14.

ద్వి. .... ఇరువురయందు, నీతఁడు సుగ్రీవుఁ డితఁడు వాలి యని యేర్పరింపంగ వలవి గాకున్న. రం. రా. కిష్కిం. 208. పా. 25. పం.

(వివరించి చెప్పు.)

క. అవరపతిచరితం బెంతైనఁ గలదు దానిఁ బిదప నంతయుఁ దెలియంగా నీకు నేర్పరించెదఁ, గాని యిపుడు చెప్పుచున్న కథ విను తెలియన్. వి. పు. 3. 18.

ఏఱువావిలి వి. (√ఏఱు²) సప్తల(వ్యు. వి.) (శ. ర.)

ఏల¹(లా) అవ్య. ఎందులకు,

1. ఏకారణముచేత.

సీ. ...నేఁడు మొదలుగా నేడుదివంబుల కివ్వ
యోధి,భువనము ద్రిభువనంబులను లోఁ
గొను నేల యన్న నానాఁటికి నబ్జభవుని,రే
యైన నతఁడు నిద్రించు...దశా. 1. 168.

క. బాలున్ హరిపదచింతా.శీలున్ సుగుణాల
వాలు శ్రీమన్మేధా,జాలున్ సంతోషింపక,
యేలా శిక్షించె రాక్షసేంద్రుం డనఘా.
భాగ. 7. 27.

2. వలదు, కూడదు, అనావశ్యకము, మున్నగు తాత్పర్యములు తెలుపును.

క. నాకంబె నధికుఁ డెవ్వఁడు,లోకత్రయమున
మనంబులో విశ్వాస,స్వీకారి మేల వదలెద,
వాకాంక్షింపంగరాదె యభిమతవరముల్.
కాశీ. 4. 47.

సా: అడుసు త్రొక్కనేల ? కాలు కడుగనేల ?

క. ఏలా దాఁచెద గర్థము.లు...నిలువదు సిరి
పెను,గాలికిఁ గంపించు దీపకళికయుఁ
బోలెన్. విక్ర. 2. 184.

ఉ. వారణసీపురంబున నవారణ మేను దొఱంగ
నేల కే,దారజలంబు లర్థిమెయిఁ ద్రావి
శరీరము కోరవోవఁగా, నాఱడి వొందనేల
యొకయప్పుడు జన్మము లేక యుంటకై,
యారయ శ్రీనగంబుశిఖరాగ్రము చూచినఁ
జాలు నెమ్మదిన్, విక్ర. 1. 200.

క. జపము లను స్మృతిఁ జదువఁగ, విని మ్రొ
క్కిన యంత్యజునకు విశ్రుతగతి గ,ల్గు ననిన
సద్భక్తి జపిం,చిన యుత్తమజాతిజునకుఁ
జెప్పఁగ నేలా. భార. శాం. 4. 253.

3. ఏమి ప్రయోజనము; ఏమి.

గీ. అన్న నీయట్టియన్న నన్నునుదివంబు, గార
వింపఁగ నుండ నేఁకరుదు నన్న,నింకఁ జాల
నెవ్వగలచే నిచట నిలువ,నాకు నేల నీ
తోడిదే లోక మన్న. ఉ. హరి. 4. 300.

క. ఏలా యీమాటలఁ బని, పౌలోమీవరుఁడ
నీ ప్రభావము కంటే,కాలుని ప్రభావమును
నీ, త్రైలోక్యం బెఱుఁగు వలదు తగవరి
పలుకుల్. కాశీ. 4. 49.

4. ఎట్లు; ఎట్లుకలుగును.

క. బాలుఁడు సుకుమారుఁడు పెం,డ్యాలము
లం జొచ్చి యెఱుఁగఁ డనక మొన సొరం.
బాలుదు చోరు మని పనిచితి, నేలా వన్నా
స దోసమెఱుఁగఁగ నిచ్చున్. భార. ద్రో.
2. 141.

వ. ...హింస పరలోకంబునకు గదా బాధకంబు.
పరలోకంబు ప్రాణాంతంబునం గదా, చిర
స్థిరప్రాణుల మగు మా కేల హింసాభయం
బన వలదు... ఆము. 6. 31.

జ: ఏలకో.

ఏల² వి. (సం. హేలా;) ఒకవిధమైన పాట.

గీ. పాట యనఁగను గానాఖ్య పరఁగుచుండు,
నాలతి యనంగ నాలప్తి యలరుచుండు,
దద్విశేషాభిధానముల్ దవరు నేల, జోల
నువ్వాల యనఁగను....అం. భా. 1. 123.

సీ. కో యని యార్పుచుఁ గుప్పించి దాఁటుచు
నేలలు పాడుచు నీల లిడుచు. అచ్చ రా.
యు. 90.

సీ. వీథి నేఁగెడు ప్రౌఢవిటుఁడు పాడెడు వి త
యేల పదా లట్టె యాలకించు. శుక.
2. 182,

జ: ఏలపాట.

ఏల సం. వి. ఆ. స్త్రీ. 1. పెద్దయేలకి (వ్య. వి.) 2. విలాసము. 3. పంచదశాక్షరపాదక మగునొకానొక వృత్తము. 4. పీఠికాపురప్రాంతము నందలి ఒకనది.

శ్లో: ఏలాయావారిపూరేణ ... సం. భీమ.
3. 21.

శ్లో. ఏలానదీతటగ్రామాః...సం. భీమ. 3. 23.
(వై. వి. సం. "హేలా" అని. శ. ర.)

సీ. ఏ పట్టనము మ్రోల నేలేఱు ప్రవహించు
...భీమ. 2. 52. (ఏలేఱు-ఏలానది.)

ఏలకి వి. (సం. ఏలా.) 1. ఒకానొకలత.

సీ. ...ఏలకితీవపొదల, పె. శకుం. 2. 23.

2. (బ.) ఏలకిగింజలు.

సీ. ...ఏలకులు పొంటియును. ప్రబంధ. 57.

జ: ఏలకికాయ, ఏలకిరాజనములు.

ఏలకికాయ వి. (√ఏలకి) ఏలాఫలము.

(వా.)–ఏలకికాయవలె నుండునది – భక్ష్యవిశేషము.

వ. ...ఇడ్డెనలుఁ దేనెతొలలు బొరుగులు నేలకికాయలు... ఆదిగాఁగలభక్ష్యంబులు ... హంస. 1. 105. ప్రబంధ. 112.

ఏలకిరాజనములు వి. బ. (√ఏలకి) ఒకవిధమైన ధాన్యము.

వ. ... ఏలకిరాజనాలు.. అను నూటనాలుగు వగల పైరులు...ప్రబంధ. 112.

ఏలకొ(కో) అవ్య. (√ఏల¹.)ఎందులకో.

ఉ. ఒకనాఁడొంటిగఁ గేళికాగృహములో నుండఁగ శ్రీకృష్ణుఁ డేటికో నేఁ బోయితిఁ బోయినం దెలుఁగు బట్టెం బట్టినం గొంగు దీయకురా వచ్చెద రెవ్వరైన నని మల్లాడంగ నా వేళ నేలకో యేతెంచి యశోద చూచి చనె నుల్లాసంబు సంధిల్లఁగా. దశా. 8. 266. ద్వి. పరమ. 4. 289. పా.

ఏలపాట వి. (√ఏల².) ఒకవిధమైనపాట, ఏల.

(బ.) బాలక్రీడావిశేషము.

గీ. గుజ్జు దాఁగిలిమ్రుచ్చులు గోడవట్టె, లేలపాటలు సరిబేసు లేకకూఁత,లాదిగా శైశవక్రీడ లాడి రచట, రామకృష్ణులు గోపదారకులఁగూడి. వి. పు. 7. 202.

ఏలము¹ – వేలము². వి. (హిం. ఏలామ్.) అమ్ముటలో నొకవిధము, వేలము. (శ. ర. వా.)

ఏల(లా)ము² వి. కల్లుగీచువాఁడు తోఁటలో వేసికొనెడు గుడిసె. (శ. ర.)

ఏలవాలుకము సం. వి. అ. న. – ఏలవాలువు.

ఏలవాలువు సం. వి. ఉ. న. 1, నూఁగుదోస, కూఁతురుబుడమ. (వృ. ని.) 2. వెలఁగపట్ట, వెలఁగచెట్టు యొక్కబెరడు.

ఏలాటము వి. పరిహాసము.

సీ. ఏమఁగుతో వల దేలాట మాడంగ నెవయని బాంధవం బెపుడు వలదు. నీతి. 85. (ప్రయోగాంతరము లేదు ఇంకను విచార్యము.)

ఏలాపర్ణి సం. వి. ఈ. స్త్రీ. కారేలకి, రాస్న. (వృ. వి.)

ఏలావాలుకము సం. వి. అ. న. – ఏలవాలువు.

ఏలావాలువు సం. – ఏలవాలువు.

ఏలి విశే. 1. కృత్రిమము, చేఁతది.

(రాజాలంకారవర్ణనము.) సీ. మూలజాచొక్కపు ఏలిసింగపుటాకుపని మేలికడియముల్ గొనబుమీఱ. చంద్రా. 2. 36. (శ. ర. పా. 'మేలిసింగపుటాకు' అనిముద్రితము.)

2. కపటయుక్తము, మోసముతోఁగూడినది.

సీ. పాలు పంపని యీక యేలిమాటలనమ్మలుక దీర్చెదరు కారు... భార. ఉద్యో. 3. 9.

ఏలిక వి. (√ఏలు) 1. ప్రభువు, రాజు; యజమానుఁడు. ఆం. భా. 2. 182.

గీ. ... గవనికావరులచేత, నేలికకుఁ దమరాకడ యెఱుఁగఁ జెప్పి. నీలా. 2. 47.

2. భర్త.

క. సిరియేలిక యగువంకే,సరి...భీమ. 1. 76.

ఏలికరాజనాలు వి. బ. (√ఏలిక) ధాన్యవిశేషము, ఒకజాతి వడ్లు.

సీ. ఏలికరాజనా లీశ్వర ప్రియములు రావిపూరాజనాల్ రత్నసరులు. హంస. 4. 128.

ఏలికసాని వి. (ఏలిక + సాని) రాజ్ఞి, దొరసాని; యజమానురాలు.

సీ. ఏ మన్న ననియెఁగా కేమి మీ యేలికసాని వచ్చితి వీవ చాలు మాకు. కాశీ. 6. 221.

ద్వి. ఇనుఁ డుదయాద్రికి నేతేకమున్న, చనకున్న నేలికసానిచేఁజావు. ద్వి. హరిశ్చ. ఉ. 2252.

ఏలిదము – ఎల్లిదము.

వి. లాఘవము, చులుకఁదనము; ఉపేక్ష.

క. బాలుఁడని నమ్మి రిపుతో, నేలిదమునఁ గలసి యునికి యిది కార్యమె...భార. ఆది. 6. 116.

శ్లో. ... బాలశ్శత్రురుపేక్షితః,గహనేగ్నిరివోత్సృష్టః క్షిప్రం సంజాయతే మహాన్. సం. భార. ఆది. 154. 108.

విశే. (లఘువు, చులుకన.)

ఉ. బాలకుఁబట్టెరే మరలు బల్విడి నావయి

ఆ ఎమ్మెకాఁడ యగ్గియెలఁగాఁగఁ బెండ్లి,కైన చెలిని డించి యకట యొంటి, నేఁగఁ దగునె మీర తెఱుఁగని నడువడు, లింకఁ బుడమిఁ గలవె యేర్పరింప. అచ్చ రా. అయో. 70.

(నిర్మించు.)

గీ. మిఱ్ఱుపల్లంబు లెల్లను మెలపుతోడ, సరసి నాలుగుమూలలఁ జదునుగాఁగ, నేర్పుతో నాలవాలంబు లేర్పరించి, తమిని నానాఁటికిని వానితతి యెఱింగి. విప్ర. 2. 21.

(–వ్యూహము–పన్ను)

గీ. దైవసైన్యంబు లీరీతిఁ దరతరంబ, వెడలి మొన లేర్పరించి యుద్వేలవృత్తి. పారి. 5. 2.

ఏర్ప(రుప)ఱు(ఱ)చు – ఏర్పరించు. స. క్రి. విభజించు.

ద్వి. పాలును నీరు వేర్పఱుపంగ నేర్పు,సాలిన పక్షిరాజవు గావె నీవు. ద్వి. నల. 1. 411, 412. పం.

క. ...అజుఁడు నోవని,వేదము లేర్పఱిచె నంద్రు వేదవ్యాసున్. కు. సం. 1. 18.

గీ. అర్జునుం డను పర్జన్యునస్త్రవృష్టిఁ, బల్లములు మిఱ్ఱు లని యేరుపఱుపరాక,యుండ నెత్తురు వెల్లి లొండొండ పెరిఁగె. భార. ద్రో. 3. 103.

2. అమర్చు, కూర్చు.

గీ. వారి వేర్వేఱ బంతిగా నేరుపఱిచి. దశా. 2. 357.

3. స్థిరపఱుచు, నిర్ణయించు.

మ. ...మహేశ్వరుఁ డంచుం బరమాత్ముఁ డంచు శ్రుతిశాస్త్రజ్ఞానపారీణు లేర్పఱుపన్ జాలక పెక్కుభేదముల నేకవ్యాత్ము నూహింతు రా,పరమేశున్ నిన్నుఁ గొల్తుమేము శుభముల్ ప్రాపింప నశ్రాంతమున్. ఉ. రా. 1. 280.

4. కనఁబఱుచు, చూపు; తెలియఁబఱుచు.

ఉ. ...అజ్ఞావనఁ బట్టి తెచ్చి హృదయం బలరంగ వనంగతంత్రవిద్యానిపుణత్వ మేర్పఱిచెదం బ్రమదాంబుధి నోలలార్చెదన్. భార. విరా. 2. 298.

సీ. లలితంపురతికేళి వలరింపనేగాని బంధబాహుర్య మేర్పఱుపరాదు. దశా. 2. 311.

క. అంగన నిలిచిన బాహువు,లుం గౌను వేరుపఱుచు లోకమునకు ర,క్తాంగదకాంచీభేదము,లుం గొకవుల నడిమియునుకులు మ్రాఁగారున్. ఆము. 6. 26.

5. చక్కఁబఱుచు.

క. నడిపింపఁగఁ గొడిపింపఁగ, నెడమడుపై కలఁగి నవ్వు లేర్పఱుపఁగ నేఁగడు నేర్తుఁ జేర్చు నాదగు,కడిమియ నీసైన్యమునకు గొనెవగ్గాదే. భార. ఉద్యో. 4. 214.

ఏర్పు వి. (√ఏర్చు¹) 1. మంట (శ. ర.) (మండుట, వేఁడిమి. అని బ్రౌ.)

2. బాధ.

ద్వి. ...చేఁపి యేర్పులు దట్టు తనదు, చన్నుల పాలెల చవిగొన విపుడు. ద్వి. పరమ. 3. 152. పా.

ఏర్వారుకము సం. వి. అ. పుం. – ఏర్వారువు

ఏర్వారువు సం. వి. ఉ. పుం. చిర్భటి, కర్కటీభేదము, నక్కదోస. (వృ. వి.)

ఏఱు¹ స. క్రి. 1. (క్రిందినుండి గింజలు మున్నగు చిన్న చిన్న వస్తువులను) ఒకటొకటిగా ఎత్తు.

గీ. వారు నలువురుఁ జని తృణధాన్యమల్ప, మేఱికొనివత్తు రాఁకలి డిఱకుండు. భార. అశ్వ. 4. 220.

క. ఏనాటనుండి వచ్చియు, మానవు లేఱ్కొంద్రు దివుట మైత్రావరుణీ,యానందకాననంబున, నానాకైవల్యశోభనము లను ఫలముల్. కాశీ. 6, 51. మనుచ. 4. 87.

2. (కావలసినవానిని) ఎన్ను; ఎంచు; గణించు.

గీ. ఏఱికొను మీవు పోర్కని మాయెవ్వరందు, వాఁడు నీతోడఁ దగఁ బోరువాఁడు వానిఁ, బంపి మహియేలు...భార. శల్య. 2. 108.

వ. ...ఆ రెండవబ్రాహ్మణునిం బ్రార్థించిన నతండును జలంబు డింపక పదివే లేఱికొనిన పాఁడిమొదవుల నిచ్చిన నైనను దీనిం గాని యొల్లనని నిలువక చనియెను. భాగ. 10. ఉ. 474.

గీ. ...కుమ్మరావమున రాఁగిముంత లేఱంగఁ గలచె ... ఉ. హరి. 3. 48.

సీ. ఆశార్తులము మాయహంకృతిస్ఫురణకు నెరసు లేఱకుమయ్య వరుణదేవ. నైష. 7. 90.

3. ఎంచిఖండించు; ఖండించు, నఱకు. (ఈయర్థమున 'తలలు' అను పదముతోఁ గలసియే ప్రయోగములఁ గన్పట్టుచున్నది.)

సీ. ....మనమోపి సర్వపాండవులను జంపితి మేనిఁ బ్రచండచక్ర,ధారఁ గౌరవకోటితల లేఱి రాజ్యంబు గోవిందుఁ డిచ్చెఁ గొంతి కయిన. భార. ద్రో. 1. 111,

మ. హనుమంతుం డను నేటిమాట పతికార్యం బట్లు పోకార్చి యీ,వని నెట్లుండెడువార మాదోఁగకు దవ్వా యివ్వనం బెందుఁ దూ, టినఁ బోనీయక వంపువెట్టి తల లేఱించుం గపిస్వామి యొ,వ్వనియాలోచన మాని మే వ్వడలుఁడి ప్రాయోపవేశంబునన్. చం. రా. 6. 80.

జ: ఏర్చు², ఏరునుగ్గు, ఏఱుపిడుక.

ఏఱు² వి. దే. (త. మ. ఆఱు.) నది.

సీ. శూరుల జన్మంబు సురలజన్మంబును నేఱుల జన్మంబు నెఱుఁగ నగునె. భార. ఆది. 6. 59.

సీ. ఏ మేటియడుగుఁ గెందామర బల్గాఁపురపు టేర్లఱేని కట్రంపుఁదెప్ప అచ్చ. రా. బాల. 11.

గీ. అరయ నుపహారి వాటిల్లినట్టిచోట, వాజి తైలాభ్యపేత భాండావలులకు, వేళ్ళ నీరుల నొండె వేనీళ్ళనొండెఁ,గడువజాతఁ దోమిన నొండెఁ గలుగుశుద్ధి. మార్క. 3. 154.

ఏటఁగలుపు – ధ్వంసము చేయు.

ఏటఁబఱపు–ధ్వంసముచేయు. చంద్ర. 1. 112.

ఏటావలిగిలిగింతలు– 1. దుర్లభములు. కవిరా. 3. 48,

2. దుష్కరములు, చేయ శక్యము గాని పనులు.

క. కలువలు కిలకిల నవ్వెన్, తొలిమల నెల యేటి యవలి తుహినాంశుకరం,బులు గని యవు డేటావలి,గిలిగింత లటంట వానికిన్ సరిదాఁకెన్. సారంగ. 2. 162.

ఏటికెదురీఁదు :–

చ. ...మానసం, బెరియఁగఁ జొచ్చె నేటి కెదురీఁదినచాడ్పున నేమి చెప్పుదున్. భార. మౌ. 98.

ఏటిపాలగు – వ్యర్థమగు.

ఏర్లఱేఁడు – సముద్రుఁడు. అచ్చ. రా. బాల. 11.

ఏఱుదొర – సముద్రుఁడు. ముకుంద. 2. 25.

జ: ఏటిఱేఁడు, ఏఱుజాజి, ఏఱుపుచ్చ, ఏఱుమద్ది. ఏఱుమల్లె, ఏఱువంగ, ఏఱువావిలి.

ఏఱుజాజి వి. (√ఏఱు²) ధాతకి. (వృ. వి, శ. ర.)

ఏఱునుగ్గు – ఏఱుపిడుక. (చూ. నుగ్గు.)

ఏఱుపి(ర్పి)డుక వి. (√ఏఱు¹) నేలఁబడియెండి యేఱఁబడెడు పేఁడకడి, కరిషము.

వ. ఉపరిప్రదేశంబులఁ గారెనుపపెంటపట్ల నీరాఱు నేఱుపిడుకల దాల్చి... మనుచ. 4. 60. ఆం. భా. 2. 258.

ఏఱుపుచ్చ వి. (√ఱు²) కళింగపత్త్రము. (వృ. వి.) (శ. ర.)

ఏఱుమద్ది వి. (√ఏఱు²) నదీసర్జము, ఒకజాతిమద్ది. (వృ. వి.)

ద్వి. ఏమను జిరశాల మీయేఱుమద్ది,మ్రాని పెందలనుండి ... నవనాథ. 4. 117. పొ. 13. పం.

ఏఱుమల్లె(ల్లియ) వి. (√ఏఱు²) వాసంతిక. (వృ. వి.) (శ. ర.)

2. ధాన్యవిశేషము.

వ, ...మధురములు చామరాలు పెండెముదువులు రాచవన్నెలు తులసీవనమాలికలు సింధుకర్పూరాలు రాయమెచ్చు లేఱుమల్లెలు మునిమనోహరాలు...అనుమాట నాల్గువగల పైరులు...ప్రబంధ. 112.

ఏఱువ వి. విలాతి, దేశము. (శ. ర.)

ఏఱువంగ వి. (√ఏఱు² – త. ఏరువంగ.) ఒకజాతి వంగ. (వృ. వి.) (శ. ర.)

(ఇది సమాసపూర్వపదముగానే తెనుఁగున నుపయుక్తము)

క. ఏవంవిధగుణవంతునకు...మనుచ. 1. 48.

ఏవల — ఎవ్వల వి. క్రి. అవ్య. (ఏ³+వలను-చూ. ఆవల) ఏప్రక్క, ఏవైపు.

క. ...మీఱ లందఱు, నేవలఁ జూచిన శిఖండి కెదురుండెవ్వఁడున్. భార. భీష్మ. 1. 81.

గీ. భీతి యేవల నరిగె...దశకు. 9. 7.

ఏవాఁడు - ఎవ్వఁడు. ఆము. 4. 67.

ఏవురు - ఏగురు. వి. అయిదుమంది.

క. పరమాన్న భైక్షభిస్సా,పరిపూర్ణతరంబు లైన పాత్రము లయ్యే,వురు నిత్యంబు నివేదింతురు దల్లికి...భార. ఆది. 6. 237.

ఏష సం. వి. ఆ. స్త్రీ. 1. కోరిక. ఇచ్ఛ 2. గమనము.

ఏషణ సం. వి. ఆ. స్త్రీ. 1. (దారపుత్రధనములందలి) కోరిక. (దారైషణ, పుత్త్రైషణ, ధనైషణ.) 2. కొత్తిమిరి. (వ్య. వి.) 3. యాచన.

ఏషణము సం. వి. అ. పుం. ఇనుపయమ్ము, లోహబాణము. న. 1. — ఏషణ. 2. వ్రణవిదారణ వ్యాపార విశేషము.

ఏషణి సం. వి. ఈ. స్త్రీ. 1. నారాచి, త్రాసు. 2. వ్రణములోని చీము మొదలగువానిని పయికి తీయుసాధనము, వ్రణరంధ్రమునఁ జొప్పించెడు శలాక.

ఏషణిక సం. వి. ఆ. స్త్రీ. - ఏషణి.

ఏషణీయము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఆశా

ఏష్యము సం. విశే. (అ. ఆ. అ.) 1. పొందఁదగినది. 2. కోరఁదగినది. 3. శలాక చొప్పింపఁదగినది, ఏషణకర్మసాధ్యము. (వ్రణాది.) 4. రాఁదగినది.

ఏస¹ - ఎస

(అత్యంతము.) చూ. ఏసరేఁగు.

ఉ: ఏసరేఁగు.

ఏస² విశే. — ఏచే.

(వికృతస్వరముగలది - మాట-)

గీ. ఒదుగుఁదండాలు నద్దెస కొదుఁగుచూపు,
లేసమాటలు సందిట నిడిన కేలుఁ,గవయుఁ
గల చెంచుచేరువకాఁ డొకండు,వచ్చి నృప
తికిఁ గానుక లిచ్చి నిలిచి. చంద్రా. 2. 33.

(వ్యవ) తూర్పువారిమాటలు పడమటవారికి ఏసగా నుండును.

(వక్రము, వంపుగలది.)

వ. ... ఏసగాఁ దివిసి తడవిండ్ల నేసి కెవ్వనం గూసి దాని...వసు. 2. 11.

(అల్పము)

ఉ. ఏసవిరి న్విరించి వ్రాఁక యెట్టుఁ
దామరపాన్పుపైఁ బడం,ద్రోసినజోదు
మన్మథుఁడు దుర్వహ నూత్న వియోగవేద
నా,యాసిత మైనరాజు హృదయాబ్జము
గాఁడగ నేసె నెంతయుం,గావిలి తేఁటి
టెక్కెగఱిగట్టిన పుష్పశిలీముఖంబులన్.
నైష. 1. 82.

ఏసరించు — ఏసరు.

ద్వి. బిట్టుదాఁటుచు జిగిబిగి నేసరించు. హరి.

గీ. ఇప్పు డమితాగ్రహంబున నేసరేఁగి, యిప్పు
డమివేల్పుఁగొలమువా రిందిరేశ, వెలి గిలి
యటంచు నున్నారు .... పరమ. 2. 186.
('వెలియు గిలియంచు' అని శ. ర. పా.)

సీ. ఆసక్తి నాలేమయౌవనవనములో నెన్నండు
విహరింతు నేసరేఁగి. వరాహ. 11. 56.

క. దశయుగమున హంసంబులు,పాలుపొందఁ
జిదంశ మగుచు భూరిమణివిభా,వలిఁ దగు
వాఙ్మా పురమునఁ, గలవాసన శేసరేఁగి
కడలు కొనంగన్. పాండు. 4. 78.

ఏసి - చేసి. అవ్య. 1. వంతున.

ఆ. కృష్ణుఁ డిచ్చు నాలు గేసి చీరలు కూర్మి,
నింతులకును నాలుగేసి మణులు, శివితోడ
దోసెఁ డేసి మాడలు కడు,నింపెసఁగ గం
పెఁడేసి పొమ్ము. కావ్యచింతామణి. అని
అప్ప. 3. 220.

క. ఆసమయంబునను దివో,దాసుఁడుఁ గాశీశ్వ
రుండుఁ దరుణికి నిన్నూ,టేసిహయంబుల
నిచ్చి మ,హాసత్త్వుల సుతులఁ బడసి రథిక
ప్రీతిన్. భార. ఉద్యో. 3. 317.

2. పరిమాణమును దెలుపును.

మ. తలఁపం గూడునె యింత లేసిదొర శ్రీ
దైన్యంబు చుట్టములుం, జెలులుం దిట్టరె.
భార. ఉద్యో. 3. 95.

ఏహ్యము విశే. (సం. హేయం.) హేయము, రోఁత పుట్టించునది.

ద్వి. మును శుక్లశోణితంబులు ముద్దగట్టి, ఘన
పాపరత లైన కాంతలయుదర,ములఁ జాల
మలమూత్రములను నుప్పొంగి. యిలపయి
నేహ్యపు నెలవులఁ బుట్టి. నవనాథ. 4. 137.
పా. 10. పం.

ఐ

ఐ [illegible]. ఒకానొక యక్షరము.
(పెక్కుపట్ల తత్సమేతరపదములలోని 'ఐ' కారమునకు 'అయి' యును 'అయి' కి 'ఐ' కారమును వికల్పముగా వచ్చును. చూ. అహోబలపండితీయము. 406. పా. ఉదా: ఐదు, అయిదు - కైదువు, కయిదువు. మొ.)

ఐ – అయి. అవ్య. 1. అగుధాతువుయొక్క క్త్వార్థక రూపము.
ఉదా: ఆకాశము స్వచ్ఛమై యున్నది.
2. చతుర్థీవిభక్త్యర్థకము లగు 'కి, కు' లు చివరఁగల పదములకు అనుప్రయుక్తమగును.

గీ. ...నేను వారి లందఱును మఱచు,నట్లు
చేయుదు నరునకునై కుమార. భార. ద్రో.
5. 250. (నరునకునై –నరునినిమిత్తము.)

ఆ. ధాత నిన్ను నేమిధర్మంబు నడపుట,కై
సృజించె దాని నాచరించి, యుండు ...
భార. శాం. 1. 209.

క. వలువకుఁ గూటికి నై నీ,చుల వేఁడం బోఁడ
...పాండు. 3. 21.

3. స్వయముగా, తనంతట తాను, మొదలగు అర్థములను తెలుపును.

క. ఏనై మేల్కొనునంతకు, భూనాయక
వర్య నన్ను బోధింపకుఁడీ. భార. అను.
2. 301.

జ: ఐపోవు, ఐమూల, ఐయు, ఐవచ్చు.

ఐ సం. వి. ఐ. పుం. శివుఁడు (దీనికి తెనుఁగున వ్యస్తప్రయోగము లేదు.)

ఐంగుదము సం. విశే. (అ. ఈ. అ.) ఇంగుదీవృక్ష సంబంధమైనది, గారచెట్టుది. వి. అ. న. 1. గారపండు. 2. గారపువ్వు.

ఐందవము సం. విశే. (అ. ఈ. అ.) 1. చంద్రునకు సంబంధించినది. 2. చంద్రదేవతాకమయినది. (హవిరాది.) వి. అ. పుం. చాంద్రమాసము. న. మృగశీర్షనక్షత్రము. 2. చాంద్రాయణ వ్రతము.

ఐందవి సం. వి. ఈ. స్త్రీ. సోమరాజీలత, కారుగచ్చ (వృ. వి.)

ఐంద్రజాలికుఁడు సం. విశే. (అ. ఈ. అ.) 1. ఇంద్రజాలము చేయువాఁడు. 2. మోసకాఁడు, మాయావి.

ఐంద్రము సం. విశే. (అ. ఈ. అ.) 1. ఇంద్రదేవతాకమయినది. (హవిరాది) 2. ఇంద్రునకు

నెత్తిరింతయే, నేలిదమైతినే తమకు... కు. సం. 10. 514.

ఏలినవాఁడు వి. (ఏలు) ఏలిక, ప్రభువు. రాజు; యజమానుఁడు.

క. తమతమ కనియెడుతటి జీ,తము గానక నవయు భటులదౌర్గత్యవిషా,దము తెలిప వాని కవశ్యము వెగ్గొవరించు నతఁడు శక్రుండైనన్. భార. సభా. 1. 87, ఉద్యో. 2. 38.

ఏలినాతఁడు (√ఏలు) - ఏలినవాఁడు.

గీ. ...ప్రజలకు నెల్లయెడలఁ,దల్లిదండ్రియు నేలినాతండు గాఁడె. విప్ర. 5. 40.

ఏలీక సం. వి. అ. స్త్రీ. చిట్టేలకి, చిన్నయేలకి. (వృ వి.)

ఏలు స. క్రి. (క. త. అళ్.) 1. (రాజ్యాదికము) పాలించు; శాసించు.

గీ. ఏలుమీ లోక మెల్ల నీ కేల రాధ,కొడుకితండనుతక్కువ కొడుకుఁగుఱ్ఱ. భార. ఉద్యో. 4. 59.

ఆ. దీనిపాలు ద్రావి మానవుల్ పదియువే,లేండ్లు జరయు రుజయు నెఱుఁగ కమర, భావమున సుఖంబు జీవింతురంటు దీని, నేలఁ గనినవాఁడ యెందుఁ బెద్ద. భార. ఆది. 4. 158. (ఏలు - స్వామ్యమున నుంచుకొను.)

గీ. పాశుపతదివ్యదీక్షఁ జేపట్టె గౌరి, చంచరికాంగనాగరుచ్ఛాయ నేలు, కుటిలకోమలతరదీర్ఘకుంతలములు, మడమ లంటంగ నిడుపాటి జడలు గట్టె. హర. 4. 10. (ఇట ఔపమ్యద్యోతకము.)

2. పరిగ్రహించు, చేకొను.

చ. ... చిత్రగృహంబుననుండి పోవుచున్, పొలపున నీవు నన్నరలిచూడఁ ద్రిశుద్ధిగ నేలితంచు నే,నలరితిఁ గాని భావజుని కగ్గము సేయు టెఱుంగఁ గోమలీ. వసు. 4. 84. (ఏలు-భర్తగాఁ గైకొను.)

క. పద్మాధరంబుల నేలిన, పద్మాక్షునిలీల.... దశా. 1. 80. (ఏలు-భార్యగాఁగైకొను.)

క. అవి హార్షోత్కర్షంబున, మన మలరఁగఁ బలికి మత్స్యమనుజాధీశుం,డనిలసుతు నేలె నాతఁడు. తనమనమున నూఱడిల్లెఁ దదవసరమునన్. భార. విరా. 1. 227. (ఏలు-భృత్యుఁడుగాఁగైకొను.)

జ: ఏలిక, ఏలికరాజనాలు, ఏలికసాని, ఏలినవాఁడు, ఏలినాతఁడు, ఏలుకొను, ఏలుకోటి, ఏలుబడి.

ఏలుకము సం. వి. అ. న. - ఏలవాలువు

ఏలుకొను - ఏలు.

(పాలించుకొను)

సీ. ధరణి నేకాతపత్రముగ నేలుకొనంగ సతతంబు రాగమంజరి తలంచు. విక్ర. 1. 167.

(వశపఱుచుకొను)

గీ. ...అట్లు నీవొక్కతవె నన్ను నేలుకొంటి, గాక మాటలిం కేటికిఁ గమలవదన. భార. విరా. 2. 355.

(కైకొను)

ఉ. ... మహాత్ము దక్షపురిధూర్జటి శంభుఁడు భీమనాథుఁ డా,ర్యావిభుఁ డాశ్రయార్థుఁ డగునా వను నేలికొనం దలంచునా. భీమ. 3. 5.

(కాపాడుకొను)

సీ. లలితంపురతికేళి నలరింపనే కాని బంధచాతుర్య మేర్పఱుపరాదు గీ. ఈఁగ్రవాలినఁ గందు నీయిగురుఁబోణి. కమ్మనెమ్మెను గనఁగఁబొంకమ్ము దెలిపి, యేలికొనవలె మన్మథకేళియందు. దశా. 2. 311.

ఏలుకోటి వి. (√ఏలు) ఏలుబడికిలోఁబడినజనము, ప్రజావర్గము.

సీ. ఏలుకోటియనంగ వెసఁగుఁ బ్రజాకోటి .... ఆం. భా. 2. 117.

ఏలుబ(ప్ప)డి వి. (√ఏలు) ఏలుట, పాలన.

(కావేరి) సీ. జడధినాయకు నేలుబడి గన్న యిల్లాలు నిఖిలపుణ్యపుఁ జాలు నిలుచు ప్రోలు. శుక. 1. 375.

వి. ఏలుబడిలోనున్నది.

సీ. వలికావియేర్పాటు వడిగలదొంకుఁ బొప్పడికెన్నెగము నేలుబడిగఁజేసి. చంద్రా. 4. 84. (అధీనము అనిభావము.)

గీ. చక్రమేల్పడి గాఁబోలు జఘనవరమును. వసు. 2. 70. (తక్కువది అని భావము.)

ఏవ(ము) వి. (త. ఎసమ్ – దోషము, తప్పు.) 1. జుగుప్స, రోఁత.

ఉ. ... మున్ను గొంటి మే,వ న్ననదండ యొక్క మగవాఁ డిడ...ఆము. 1. 14.

ద్వి. ఎంగిలిపా ల్ద్రావి రేవంబు లేక. బస. పు. 7. 32. వం.

2 హేయవృత్తి.

క. మీవంటిభాగవతులుం, బావనులుగఁ జేయ లేని మఱిగతి యేది,మావంటివారి కిఁక మా,యేవము వెనుకటిది చూడ కీడింపు కృపన్. ఆము. 6. 55.

3. అవధానము, ఎచ్చరిక, ఏకాగ్రత.

గీ. ఎచ్చరిక యెచ్చరిం పేవ యేవ పదిల,ము హావణిక పోడిమియన నొప్పు నవధాన,ము ...ఆం. భా. 1. 138.

గీ. ...పై యద్దికముగ,నేవఁ దిరుగాడువిశ్వాసు లెపుడు మాకు,జాగిలంబులు ... సారంగ. 1. 78.

(వ్యవ) వాఁ డాయేవమీఁద నున్నాఁడు.

4. రోషము, మాత్సర్యము.

సీ. రోషజుగుప్సాఖ్య లొప్పు నేవ యనంగ... ఆం. భా. 8. 46.

గీ. ఉక్కుపాడిరాల రోషంబు పిక్కటిల్ల, నొక రొకరి కేవవెట్టు నత్యుగ్రసింహ, రవములు సెలంగ సైనిక ప్రభులు దార, సిలి రుదార శిలిముఖార్చులు నటింప. విజ. వి. 8. 152.

విశే. 1. రోఁతకలిగించునది, అసహ్యమైనది.

క. నాయున్న తాము దలఁపవ, యీయొడ లిచ్చిర యుట్టియేవపుఁజందం, బోయను

ఆ. అఖిలబంధురహిత మైనరాజ్యము సేఁత, కంటె నరసిచూడఁ గలదె మేలు, ఎడరు వేచి చెఱుచు నేవకాఁ డగుపాని, కంటె మేలు సూవె కాలయముఁడు. భా. రా. యు. 2253. (ఏవకాఁడు:- ఏవమీఁదనున్న వాఁడు, జాగరూకతతో నున్నవాఁడు. అనియుఁ జెప్పవచ్చును.)

ఏవగించు అ. క్రి. (√ఏవ) 1. రోఁతపడు, అసహ్యపడు.

గీ. ...కూటిలోనఁ, దునిసి పడియున్న ప్రేల్ వుచ్చి తోయఁజాఁచి, యేవగింపక యుచ్ఛిష్ట మిష్టలీలఁ, దగిలి కుడుచుచున్నంత నత్తరుణిఁ జూచి. భార. ఆది, 7. 256.

2. రోషపడు.

సీ. ...అయ్యలఘుభుజుఁడు, ద్రోణభీష్ములు దనతోఁబాటి యనుపలుకున కోర్వఁ డచ్యుతార్జునులు దనకు, నెక్కుడు నా విన్న నేవగించుచునుండు...భార. కర్ణ. 2. 318.

స. క్రి. 1. పరిహరించు. విడుచు

మ. అరిగాఁ బంచమ మేవగించి వవళా లవ్వేళ హిందోళవై భరి చూపన్...వసు. 1. 180.

2. తిరస్కరించు, తెగడు.

గీ. హీనకులుఁడని యితఁడు న న్నేవగించి, పలికె నాయాత్మ కది యంపములికి యయ్యె హరిశ్చ. 4. 229.

సీ లలితాకలంకకలాకలాపంబున నేరాజు రేరాజు నేవగించు. వరస. 1. 11.

ఉ. .... శిబికర్ణుల త్యాగము నేవగించు .... కావ్యా. 2. 91.

ఏవగింపు వి. (√ఏవగించు.) రోఁత.

([illegible] — 1. 115)

గీ. ఐదుపదినేసె వెనుక ముందయ్యె జుణిఁగె, వీఁగె వెన్నిచ్చె వెనుకంజవేసె ననఁగ,నోహటించె ననంగఁ బేర్లొప్పుచుండు, నాహవ పరాఙ్ముఖుండయ్యె ననుట కథన. ఆం. శే. 12.

ఐదుమోములవేల్పు – అయిదుమోముల వేల్పు. (√ఐదు)

ఐదువ – అయిదువ

సీ. పతిపత్ని యని పల్కఁబడు మగనాలు నా నైదువరా లన నైదువ యన. ఆం. భా. 2, 107,

క. పసుపుల నలుఁగిడి రైదువ, బిసరుహలోచనలు పెండ్లిపెద్దలయాజ్ఞన్. మనుచ. 5. 56

ముత్తైదువ - 1. వృద్ధసువాసిని. (చూ. అయిదువ.) 2. సువాసిని. ఆం. సం. మా. 4.

ఉ: ఐదువతనము, ఐదువత్రాడు, ఐదువరాలు.

ఐదువతనము – అయిదువతనము. వి. (√ఐదువ.) సువాసినీత్వము. ల. వి. 5, 46.

ఐదువత్రాడు – అయిదువత్రాడు. వి. (√ఐదువ.) మంగళసూత్రము, మాంగళ్యతంతువు.

క. నగవఁ బని లేదు లేమికి,మొగి నైదువత్రాడు పదిలముగ నెపుడు మెడన్,దగులు గొని యున్నఁ జాలున్, మగఁడేకద తొడవు లెల్ల మగువల కెందున్. అచ్చ. రా. అయో. 58. వరాహ. 4. 18.

ఐదువరాలు – అయిదువరాలు. వి. స్త్రీ. (ఐదువ+ఆలు.) అయిదువ, సౌభాగ్యవతి.

ఉ. ఐదువరాండ్రతోఁ గదలి యాత్మమనో

ఆ. వె. బాంధవమున నైనఁ బగనైన నగనైనఁ, బ్రీతినైనఁ బ్రాణభీతినయిన, భక్తి నైన హరికిఁ బరతంత్రులై యుండు, జనులు మోక్షమునకుఁ జనుదు రధిప. భాగ. 10. పూ. 972.

గీ. అన్నమున దుగ్ధమునఁ బండ్ల నైన మూల, కోటనైనను దనుపారునీట నైన, నిత్యమును జేయునది పితృకృత్య మోపి. భార. అను. 8. 887. (ఇట పూర్వపూర్వప్రాధాన్యము కల వికల్పము.)

3. పూర్వోత్తరవాక్యములకుఁ గల విరుద్ధభావము దెలుపును.

వ. ఇట్టి సంబంధ మెవ్వరికిఁ బడయ నగు.

క. వినుమైనను సాపత్న్యం,బనుదోషము కలదు...భార. ఆది. 4. 183, 184.

చ. ఎఱుఁగుదు నైన వాని నమయించుటకున్ సమయంబు గాదు....దశా. 4. 124.

4. ఉత్కర్షమును (ఆధిక్యమును) తెలుపును.

క. ఉక్కటి సురపతి కైనను,మ్రొక్కము ... భార. ఉద్యో. 3. 860.

గీ. పలుకుఁబూఁబోఁడికైనను నలవి గాదు. నైష. 2. 9.

5. అపకర్షమును (హైన్యమును) తెలుపును.

శా. ....భూమిపైఁ, బేరైనం గలదే... భాగ. 8. 590.

6. నిర్ధారణము లేమిని తెలుపును. (ఈయర్థమున కిమర్థకము లగు 'ఏ, ఎవఁడు, ఎవతె' మొదలగువానితో సంబంధించి యుండును.)

క. తాన సుతుఁ డగుట తెలియం,గా నగు మును లాత్మవీర్యకలనం బెచ్చో,నైనం

ఐపోవు – అయిపోవు. (√ఐ)

ఐభము సం. విశే. (అ. ఈ. అ.) ఇభమునకు – ఏనుఁగునకు – సంబంధించినది.

ఐభి సం. వి. ఈ. స్త్రీ. హస్తిఘోషి యను లత. (కల్ప) గుమ్మడి, కూశ్మాండము. (విల్యమ్సు)

ఐమూల – అయిమూల. వి. రెండుదిక్కులకు నడుమనుండుదిక్కు, విదిక్కు.

ఐయత్యము సం. వి. అ. న. ఇయత్త. ఇంత యను పరిమితి.

ఐయు – అయ్యు. (√ఐ.)

ఐర – అయిర వి. నేత్రరోగవిశేషము

సీ. ...అక్షిరోగవిశేష మైర యనఁగ. ఆం. భా 3 127.

ఐరకొను – అయిరకొను. అ. క్రి. 1. చక్కఁబడు.

క. భీషణవనమున నాయు, శ్శేషవిశేషమునఁ గుల్లి
చివుకక యచ్చో, నీషద్రుజ లేక మహా, ఘో
షవృషంబునకు నైరకొని కాల్వచ్చెన్. వేం.
పంచ. 1. 99. (శ. ర. పా.–'ఇరవుకొని'
ముద్రి.)

2. వర్ధిల్లు, పెరుఁగు.

గీ. పెట్టి ముది గ్రుడ్లువడ కుండఁ గట్టు గాచి,
పొదుగుటయు నైఁకొని కొన్నిపూఁటల
కును, వికిలె డింభంబు లాలోన బకవిభుండు,
నెండ్రి చెప్పినగతి మీల నిండనైచె. వేం.
పంచ. 1. 750.

ఐరగట్టు – అయిరగట్టు, వి. హాలోపకరణము. ఆం. భా. 2. 231.

ఐరము సం. విశే. (అ. ఈ. అ.) 1. భూమివలనఁ బుట్టినది. 2. జలమువలనఁబుట్టినది.

ఐరావణము సం. వి. అ. పుం. ఐరావతము, ఇంద్రుని యేనుఁగు.

ఐరావతము సం. వి. అ. పుం. 1- సముద్రమునుండి పుట్టినది– ఇంద్రుని యేనుఁగు. 2. ఒకానొక పాము. 3. నారంగము. నారింజ. (వృ. వి.) 4. లకుచము, గజనిమ్మ. (వృ. వి) 5. ఇరావతీనదీ ప్రాంతదేశము. న. 1. వంపులేకుండ నిడుపుగానున్న యింద్రధనుస్సు. 2. మరుస్థల భేదము. 3. రక్తచందనము. 4. ఒకానొక వర్షము. (దేశము.) 5. దేవయానము, అశ్విన్యాద్యాశ్లేషాన్తనవకము. (అశ్విన్యాదినక్షత్రములు మూఁడు భాగములు చేయబడినవి. అందు అశ్విన్యాద్యాశ్లేషాన్తనవకము ఐరావత మనియు. ఉత్తరమార్గమనియు దేవయాన మనియుఁ జెప్పఁబడును. ఇందు మూఁడు వీథులు కలవు. వానిలో అశ్విన్యాదిత్రికము నాగవీథి. రోహిణ్యాదిత్రికము అజవీథి. పునర్వస్వాదిత్రికము ఐరావత వీథి మఘాదిజ్యేష్ఠాంతనవకము, జారద్గవ మనియు మధ్యమమార్గ మనియు యోగియాన మనియుఁ జెప్పఁబడును. ఇందుఁ గూడ మూఁడు వీథులు గలవు. వానిలో మఘాదిత్రికము ఆర్షభి. హస్తాది త్రికము గోవీథి. విశాఖాదిత్రికము జారద్గవి. మూలాదిరేవత్యంతనవకము. వైశ్వానర మనియు దక్షిణమార్గమనియు పితృయాన మనియుఁ జెప్పఁ బడును. ఇందుఁ గూడ మూఁడు వీథులు గలవు. అందు మూలాది త్రికము గజవీథి. శ్రవణాదిత్రికము మృగవీథి పూర్వాభాద్రాదిత్రికము వైశ్వానరవీథి.)

ఐరావతి సం. వి. ఈ. స్త్రీ 1. ఐరావతముయొక్క భార్య, అభ్రమువు. 2. విద్యుత్తు, మెఱపు. 3. విద్యుద్విశేషము. 4. పంజాబునందలి రావి యనునది, ఇరావతీనది. 5. వటపత్త్రివృక్షము (వృ. వి.) 6. దేవయానమునందలిమూఁడవ వీథి. (చూ. ఐరావతము.)

ఐరిణము సం. వి అ. న. – చౌటినేలఁ బుట్టునది– ఒక విధమైనయుప్పు, పాంశులవణము.

ఐరేని – అయిరేని. వి. వివాహవేదికయందు నిలుపు చిత్రితజలపూర్ణఘటము. (చి. ని.) వి. బచ్చెన పనిచేసిన పెండ్లికుండలు. (శ. ర.)

సీ. ఐరేనిఁగొని వచ్చి రైదువల్ పాటలు
పాడుచు శుభవేళ వేడు కలర. విజ. వి.
3. 395.

గీ. రిక్కరాయఁడు దమి మీఱి రేవెలందిఁ,
బెండ్లియగు నని కడ యను పేరఁటాలు,
మొనసి యైరేని నీటకై, ముంచుపనిఁడి,
కుండ యనఁ బ్రొద్దు మున్నీటఁ గ్రుంకె

సంబంధించినది, వి. అ. పుం. 1. జ్యేష్ఠానక్షత్రము. 2. అడవియల్లము. (వృ. వి.) 3. (జ్యోతి) విష్కంభము మొదలగు ఇరువదియేడు యోగములలో నొకటి.

ఐంద్రలుప్తికుఁడు సం. విణ. (అ. ఈ. అ.) రోగము వలన బట్టతల అయినవాఁడు, ఇంద్రలుప్తరోగము కలవాఁడు. (వై. ని.)

ఐంద్రవాయవము సం. విణ. (అ. ఈ. అ.) ఇంద్రవాయువులు దేవతలుగాఁ గలది, (హవిరాది)

ఐంద్రాగ్నము సం. విణ. (అ. ఈ. అ.) ఇంద్రుఁడు అగ్నియును దేవతలుగాఁ గలది, (హవిరాది)

ఐంద్రి సం. వి. ఇ. పుం. 1. జయంతుఁడు. 2. అర్జునుఁడు. 3. వాలి. 4. మాలకాకి. - ఈ. స్త్రీ. 1. ఋగ్విశేషము. 2, తూర్పుదిక్కు. 3. జ్యేష్ఠానక్షత్రము. 4. మార్గశీర్ష పుష్యమాసముల కృష్ణపక్షాష్టమి. 5. ఇంద్రశక్తి రూపమగు దేవీమూర్తి. 6, యోగధారణాభేదము. 7. ఒకజాతిదోస. (వృ. వి.) 8. చిట్టేలకి. (వృ. వి.) 9. శచీదేవి. 10. అలక్ష్మి, దౌర్భాగ్యదేవత. 11. ఇంద్రవారుణి, పెద్దపాఁపర. (వృ. వి.)

ఐంద్రియకము సం. విణ. (అ. అ, యికా. అ.) - ఐంద్రియము. వి. అ. పుం. ఒకానొకరోగము.

ఐంద్రియము సం. విణ. (అ. ఈ. అ.) 1 ఇంద్రియములకు సంబంధించినది. 2. చక్షురాదీంద్రియగోచరము, ప్రత్యక్షము.

ఐకకంఠ్యము సం. వి. అ. న. ఏకకంఠత్వము, పలువురమాట యొక్కటి యగుట.

ఐకపత్యము సం. వి. అ. న. సార్వభౌమత్వము.

ఐకమత్యము సం. వి. అ. న. ఒకటే యభిప్రాయము కలిగియుండుట, ఏకమతిత్వము.

ఐకరాజ్యము సం. వి. అ. న. చక్రవర్తిత్వము.

ఐకశతికుఁడు సం. విణ. (అ. ఈ. అ.) నూటయొకటి (పదార్థములు) కలవాఁడు.

ఐకశఫము సం. విణ. (అ. ఈ. అ.) ఏకశఫముగల పశువులకు సంబంధించినది. (పాలు, మొ.)

ఐకసహస్రికుఁడు సం. విణ. (అ. ఈ. అ.) వేయునొకటి (పదార్థములు) కలవాఁడు.

ఐకాంతికము సం. విణ. (అ. ఈ. అ.) అవశ్యంభావి, తప్పక కలుగునది.

ఐకాగారికుఁడు సం. వి. అ. పుం. చోరుఁడు, దొంగ.

ఐకాగ్రుఁడు సం. విణ. (అ. ఈ. అ.) ఏకాగ్రచిత్తుఁడు, ఏకతానుఁడు.

ఐకాగ్ర్యము సం. వి. అ. న. ఏకాగ్రత్వము, వేఱొక విషయమున మనస్సు తగులకుండుట.

ఐకాత్మ్యము సం. వి. అ న. ఏకాత్మత్వము. ఒక్కటే స్వరూపము కలిగియుండుట. అభేదము.

(ఐకాత్మ్యవాదము—ఆత్మలన్నియు నొక్కటియే యనెడి వాదము.)

ఐకాధికరణ్యము సం. వి. అ. న. సామానాధికరణ్యము. (అనేకాధేయములు) ఏకాధికరణమున నుండుట.

ఐకాన్యికుఁడు సం. విణ. (అ. ఈ. అ.) అధ్యయనమును పరీక్షించుకాలమున విపరీతోచ్చారణరూప మగు నొకతప్పు గలిగినపాఠకుఁడు. (శిష్యుఁడు.)

ఐకార్థ్యము సం. వి. అ. న. ఒక్కటే యర్థము కలిగియుండుట.

ఐకాహికము సం. విణ. (అ. ఈ. అ.) 1. ఏకదినసాధ్యమైనది. (యాగాది.) 2. ఏకదినవ్యాపకమయినది, ఒకదినముండునది. (జ్వరము, ఉత్సవము, మొ.)

ఐకాహికుఁడు సం. వి. అ. పుం. 1. దినభృత్యుఁడు. ఒకదినముకూలి చేయువాఁడు. 2 సత్కృతుఁడై యొక్కనాఁటికి అధ్యయనము చేయించు అధ్యాపకుఁడు.

ఐక్యము సం. వి. అ. న. 1. ఏకత్వము ఒక్కటి యగుట. 2. ఐకమత్యము. ఒరిమ.

ఐక్షవము సం. విణ. (అ. ఈ. అ.) చెఱకుసంబంధమయినది. వి. అ. న. 1 చక్కెర. 2. చెఱకునుండి తీసిన మద్యము.

ఐక్షుకము సం. విణ. (అ. ఈ. అ.) 1. చెఱకు పండునది. (పొలము.) 2. చెఱకుమోపు మోచుకొనిపోవునది, (శకటాది.)

ఐక్షుభారికుఁడు సం. విణ. (అ. ఈ. అ.) చెఱకుల మోపు మోచికొనిపోవువాఁడు.

ఐక్ష్వాకము సం. విణ. (అ. ఈ. అ.) ఇక్ష్వాకుదేశమం దున్నది.

ఐచ్ఛికము సం. విణ. (అ. ఈ. అ.) ఇచ్ఛచొప్పున చేయఁబడునది.

ఐడబిడుఁడు సం. - ఐలబిలుఁడు.

ఐడము సం. విణ. (అ. ఈ. అ.) గొఱ్ఱెది. (ఉన్ని, మొ.)

ఐణము సం. విణ. (అ. ఈ. అ.) ఏణమునకు - ఇఱ్ఱికి-సంబంధించినది. (చర్మ్మము, మొ.)

ఐణికుఁడు సం. విణ. (అ. ఈ. అ.) లేళ్లను వేఁటాడువాఁడు.

ఐణేయము సం. విణ. (అ. ఈ. అ.) ఏణికి - ఆఁడు లేడికి - సంబంధించినది. (చర్మ్మము, మొ.) వి. అ. పుం. నల్లయిఱ్ఱి - న. -రతిబంధభేదము.

ఐతదాత్మ్యము సం. వి. అ. న. ఈస రూపము గలిగియుండుట.

ఐతరేయము సం. వి. అ. న. - ఐతరుఁ డను ముని వలన వచ్చినది- 1. ఒకానొక ఉపనిషత్తు. 2. ఒకానొక అరణ్యకము. 3. ఒకానొక బ్రాహ్మణము.

ఐతి – అయితి.

ఐతిహాసికము సం. విణ. (అ. ఈ. అ.) 1. ఇతిహాసమునకు సంబంధించినది. 2. ఇతిహాస గ్రంథము వలన లభించినది.

ఐతిహాసికుఁడు సం. వి. అ. పుం. - ఇతిహాసము (పూర్వచరిత్రము) [illegible]

శా. ఐదు న్నాలుగు నాలు రెండు నిరుమూఁడశ్వాహిణుల్ సుట్టి సంధాదించెన్. భాగ. 10. పూ. 1530.

గీ. నాలుగింటను వెండియు నాలుగింట, రెంట నైదింట మఱియును రెంట వేల్చి.... భార. శాం. 4. 222.

ఉ: ఐదు కైదువులజంత, ఐదుగురు, ఐదుదాయులు, ఐదుపది గావించు, ఐదుపదిసేయు, ఐదుమోముల వేల్పు.

ఐదుకైదువులజంత - అయిదుకైదువులజంత. (√ఐదు.) చం. రా. 2. 99.

ఐదుగురు – అయిదుగురు. వ. (√ఐదు)

ఐదుదాయులు - అయిదుదాయులు. వి బ. (ఐదు + దాయి - దాకలి) - అయిదువిధములగు దాయులమీఁద చేయుపనులు:- వద్రము, కమ్మరము, కంచరము, అగసాలెపని, కాసెపని -అను పంచశిల్పములు.

ఐదుపదిగావించు- అయిదుపదిగావించు. (√ఐదు.) స. క్రి. (ఖండించు.)

వ. రథుల విరథులం జేసియు ఘోటకంబుల విటతాటనం బొనర్చియుఁ గైదువ లైదుపది గావించియుఁ గుత్తుకలుత్తరించియు... హ. వరాహ. 2. 29.

ఐదుపదిసేయు – అయిదుపదిసేయు. (√ఐదు)

అ. క్రి. - 1. (అయిదేసి వ్రేళ్లు గల రెండు చేతులను జోడించినయెడల పది యగును.) అంజలిచేయు, నమస్కరించు. (శ. ర.) 2. ముందుకాలు వెనుకకాలితో చేర్చినయెడల రెంటి [illegible]

(వ్యవ) వాఁడు ఒంటరిగాఁడు నీ కేమి సాహాయ్యము చేయఁ గలఁడు

వి. ఏకచరము, పంది.

సీ. క్రమ్మి యొంటరిగాని దొమ్మి నొంచుయశంబు లై టిపల్లెలు గూల్చు బలిమికలిమి. చంద్రా. 1. 20.

2. అసహాయశూరుఁడు.

చ. ...ఒంటరి కాండ్ర నేక మూకరముల గుప్పుగుప్పు మనఁగాఁ బడఁ గ్రుమ్మరి. ఉ. రా. 7. 414.

ఒంటరిపాటు వి (√ఒంటరి.) ఏకాకిత్వము.

(వ్యవ) నేను ఒంటరిపాటున నుండఁగా వాఁడు నాపైఁ బడెను.

ఒంటరీఁడు వి. (ఒంటరి + ఈఁడు – స్వార్థమున.) ఏకవీరుఁడు, అసహాయశూరుఁ డగుబంటు.

సీ. ఒంటరి యెక్కటీఁ డొంటరీఁ డొంట్రింపు నా నేకభటునకు నామమగును. ఆం. భా. 2. 185.

చ. .... అందలమునందుఁ దగన్ జనియెన్ విభుండు క్రేవలఁదగ నొంటరీలు గొలువం గరదీప తతుల్ వెలుంగఁగన్. శుక. 1. 281.

ఒంటి విశే. (√ఒండు – త. ఒండి. క. ఒంటి.) ఏకాకి, ఒంటరి, అసహాయుఁడు.

సీ. ఒంటి యనంగను నొప్పు నేకాకియై.... ఆం. భా. 8. 25.

చ. అసమున మీఁదెఱుంగక మహోగ్రహావృత్తిఁ గడంగి చెచ్చెరం బనులకుఁ గూయిగాఁ జని యెఁ బాపఁడు కౌరవసేన యెడ యొంటి సనుట యెడ.... భార. విరా. 5. 284. (ఒంటి - ఒంటియై.)

ఉ మత్తగజంబు లీల నెలమామిడిఁ గూల్చిన భంగిఁ బాండుపుత్రోత్తమ వీనిఁ గూల్చ మతఁ డొంటిగ రాజ్యము నీకుఁ జేకుఱున్. భార. కర్ణ. 2. 850. (ఒంటిగ – ఒంటివాఁడు కాఁగా.

వి. ఏకాకిత్వము ఒంటరితనము, అసహాయత్వము.

క. ఒంటిమెయిఁ దాఁక నాము,క్కంటికి వశమగునె కృష్ణగాండీవుల .... భార. కర్ణ. 2. 85.

గీ. ఒంటి వెచ్చోటి కరుగుట యుక్తి గాదు. కాశీ. 2. 75.

ఇ: ఒంటరి, ఒంటరికాఁడు, ఒంటరిపాటు, ఒంటరీఁడు, ఒంటికాఁడు, ఒంటిపడు, ఒంటిపాటు.

ఒంటింపు వి. (√ఒంటు) అనుకూల్యము. వీలు. (గ్రా)

ఒంటికంటిగాము వి. (√ఒండు) శుక్రుఁడు. చుక్క. (శ. ర.)

ఒంటికంటియురుమ వి. (√ఒండు) చర్మవాద్యవిశేషము.

వ. ....ఉరుమ యొంటికంటియురుమ.... మొదలైన హృద్యానవద్య వాద్యవిశేషంబులు. హంస 3. 29.

ఒంటికా(గా)ఁడు విశే (√ఒండు – త. ఒండి కార్ఁన్. క. ఒంటిగ, ఒంటిగాఱ.) 1. ఏకాకి, ఒంటరి, అసహాయుఁడు.

ఉ. అక్కట వీరి నందఱ మహాటవిఁ గోల్పడి యొంటికాండ్ర మై, యెక్కడఁ జూచు వార మిఁక నింటికి నేమని పోదము... పద్మ. 9. 157. బిల్హ. 1. 45.

2. అన్యుఁడు.

ఉ. ఆయతికాని కీకు మమరాలయముఖ్యము లాతఁ డర్థతృష్ణాయుతుఁడై నిజోర్వి నగునష్టికిఁ దద్ధనముం దొరల్చి రాజ్యాయతనంబుఁ జేర్చు మఱి యట్టి దపథ్యము దాన నొంటిగాఁ, డేయధికారి గావలయు నించుక తిన్నను వాఁడె రూపఱున్. ఆము. 4. 218. (ప్రయోగాంతరము మృగ్యము.)

3. వియోగి, విరహి.

సీ. అనురక్తి రేఁచుమాతనసాంపుటొప్ప మొంటికాండ్రకుఁ జెంపు లొసఁగు నెచట. హ. వ. 2. 80.

(హరిశ్చంద్రకథలో 'పందు' అనియు, నలకథలో 'వియోగు' అనియు నర్థము.)

వి. ఏకచరము, పంది.

గీ. క్రొవ్వి వడగొండ కై వడి గుముకువొక్క,

యొంటిగాని మహీనాథుఁ డొదిఁగి యేయ. మనుచ. 4. 47.

ఒంటికొమ్ముదేవర వి. (√ఒండు) ఏకదంతుఁడు, వినాయకుఁడు. ఆం. సం. దే. 12. (ఇట్లే ఒంటికొమ్ము వేల్పు, మొ.)

ఒంటితలయేరు వి. (√ఒండు) తలయొక్క యొక పార్శ్వమునకుఁ గలిగెడునొప్పి, పార్శ్వపునొప్పి.

గీ. నెఱయఁ గుంకుడుపండ్లు వేన్నీళ్లఁ బిసికి, వాని నురుఁగెల్లఁ దల నంటి వరుస మునుఁగఁ, బాయు నీగతిఁ ద్రిదినముల్ పరఁగఁజేయ,నొంటితలయేరు మఱి చేరకుండ నెపుడు. (చికిత్స - చి. ని.)

ఒంటిప(వ)డు అ. క్రి. (√ఒంటి) తోడు లేకుండు, అసహాయుఁడగు.

గీ. ...అభిమన్యు వీరుని నతని తమ్ముఁ, గుఱ్ఱలను గర్ణు నాఱడి గోలుపోయి, యొంటి వడితి మనియుఁ గడు నుమ్మలంపు,మాట లాడుదు స్త్రీజనుల్ మఱుఁగుచుండ. భా. ఆశ్ర. 2. 15.

మ. తనవా రెల్లరు వోవ నొంటిపడి భీతస్వాంతుఁడై ....కేయూ. 3. 257.

ఒంటిపాటు వి. (√ఒంటిపడు) ఒంటరిగానుండుట, ఏకాంతస్థితి,

చ. అటు జగదేకసుందరికి నైయతివేషముఁ బూని వచ్చినాఁ,డఁట తనచేయుభాగ్యమున నప్పువుఁబోఁడియె చెంత సేవ సే, యుట కని వచ్చియుండు నఁట యొక్కొక పట్టున నొంటిపాటు నౌ,నఁట యతఁ డెప్పు డెప్పు డను టబ్బురమే మదిఁ దత్తఱించుచున్. విజ. వి. 2. 146.

సీ. ఒంటిపాటుగఁ జూచి యింటిదాయకు నేనె చేరఁ దీసిన నేమి చేయఁ డయ్యె. గంధ. 208, (కన్ - కాఁగా.)

ఒంటియడుగుకత్తెర వి. (√ఒండు) మల్లబంధవిశేషము.

వ. ....ఒంటియడుగుకత్తెర సర్పబంధకత్తెర... మొదలుగాఁ గల పదిరెండు పరువడులు. ప్రబంధ. 78.

ఒంటీలు వి. బ. (√ఒంటు) కర్ణభూషణములు, ఒంట్లు.

సీ. చన్నారి చెలువంపుఁజికిలి యొంటీలపొంకము కీవిగా భుజాగ్రముల నెరయ. ముకుంద. 1. 50. పా. కే. పం.

ఒంటు అ. క్రి. (త. ఒణ్ణు. క. ఒఁటు.) అనుకూలించు, సరిపడు, గిట్టు; అత్తు. (చూ. ఒంటుకొను.)

మ. కకుబంతాంతరధాత్రిపై నిది మొదల్గా సర్వకాలంబు న,త్తుకుఁ గోదండ్రకునొంటకుండెడును ముగ్ధ నాతమూజాత నూ,రక భర్జింపక యేలుకొండు మునివర్యా... వరాహ. 2. 150.

సీ అటు మొన్న భార్గవజటికి శౌనకమౌని కొకవాదుమై నొంటకుండఁ జేసె. కువల. 2. 80.

స. క్రి. అంటు, తాఁకు.

రగడ. కమలము లంటుచుఁ గలువల నొంటుచు, మలసె నుదారము మలయసమీరము. శశాం. 2. 118.

వి. గ్రామసమూహము. (శ. ర.)

బ. (ఒంటులు, ఒంట్లు.) కర్ణభూషణములు.

సీ. హురుముంజిముత్యాల యొంటులచకచకల్ తళుకుఁ జెక్కులయందుఁ దాండవింప. చం. రా. 2. 61.

సీ. ....కట్టాణి యొంట్లు...రా. వి. 1. 35.

జః ఒంటనివాఁడు, ఒంటమి, ఒంటింపు, ఒంటీలు, ఒంటుకొను.

ఒంటుకొను స. క్రి. (√ఒంటు) కలియు.

గీ. ఒంటిపాటున నవ్వాలుఁగంటి నంటి, యొంటుకొనఁ జూచి యోహో యయుక్త మనుచుఁ, దలఁచు...శశాం. 3. 89.

ఒంటె(టియ) వి. (సం. ఉష్ట్రః త. ఒట్టై. క. ఒంటె. తు. ఒంటి.) లొట్టిపిట్ట,

సీ. ...ఒంటె యనఁగను లొట్టియ యనఁగను లొట్టెనాఁగ, లొటిపిట యనఁగను లొటిపిట్ట యనఁగను లొట్టిపిట్ట యనఁ గన్పట్టు నుష్ట్రము. ఆం. భా. 2. 265.

ఒంట్రింపు వి. అసహాయశూరుఁ డైన బంటు.

సీ. ఒంటరియొక్కటిఁ డొంటరిఁ డొంట్రింపు

సంత. అచ్చ. రా. అయో. 12. నీలా. 8. 79.

ఐరేనికడవలు. (కుండలు.) ఆం భా. 3. 86.

ఐరక్ష్యము సం. వి. అ. న - వ్రణమునకు హితమయినది - వ్రణమును మాన్పునొక లేపన ద్రవ్యము.

ఐలబిలుఁడు సం. వి. అ. పుం. - ఇలబిలకొడుకు- కుబేరుఁడు.

ఐలము సం. విణ (అ. ఈ. అ.) భూసంబంధమయినది. వి. అ. న. అన్నరాశి.

ఐలారము-ఆయిలారము. వి, మూలికావిశేషము. ('ఉబ్బులకుపయోగించువేరు'అని శ్రా.)

ఐలుఁడు సం. వి. అ. పుం. 1, అంగారకుఁడు. 2. పురూరవుఁడు.

ఐలేయము సం. వి. అ. పుం. - ఏలవాలువు

ఐలేయుఁడు సం. - ఐలుఁడు.

ఐవచ్చు - అయివచ్చు. అ. క్రి. (√ఐ.) అచ్చివచ్చు. ఆం. భా. 3. 94.

ఐశము సం. విణ. (అ. ఈ. అ.) 1. ఈశునకు- శివునకు - సంబంధించినది. 2. పలికకు సంబంధించినది.

ఐశానము సం. విణ. (అ. ఈ. అ.) ఈశానునకు సంబంధించినది.

ఐశాని సం. వి. ఈ. స్త్రీ. పూర్వోత్తరదిక్కు, తూర్పునకు ఉత్తరమునకు నడిమిమూల.

ఐశి సం. వి. ఈ. స్త్రీ. 1. దుర్గ. 2 ప్రభ్వి.

ఐశ్వరము సం. విణ. (అ. ఈ. అ.) 1. ఈశ్వరునకు సంబంధించినది. వి. అ. న. నాలుగుమూరల ప్రమాణము.

ఐశ్వర్యము సం. వి. అ. న. 1. ప్రభుత్వము, నియంతృత్వము, పాలకత్వము. 2. విభూతి. (ఇది 8 విధములు - 1. అణిమ. 2. మహిమ. 3. గరిమ. 4. లఘిమ. 5. ప్రాప్తి. 6. ప్రాకామ్యము. 7. ఈశత్వము. 8. వశిత్వము) 3. సంపద.

ఐషమస్తనము సం. విణ. (అ. ఈ. అ.) ఈ సంవత్సరపుది.

ఐషమస్త్యము సం విణ. (అ. అ. అ.) ఈసంవత్సరపుది.

ఐషీకము సం. విణ. (అ. ఈ. అ.) ఇషీకకు సంబంధించినది. వి. అ. న. 1-ఇషీక. 2. సంస్కృత భారతమున సౌప్తికపర్వమందలి యవాంతర పర్వము.

ఐష్టికము సం. విణ. (అ. ఈ అ.) 1. ఇష్టికి సంబంధించినది. 2. ఇష్టినిగూర్చి చెప్పునది. (గ్రంథము)

ఐహలౌకికము సం. విణ. (అ. ఈ. అ.) ఇహలోక సంబంధమయినది. (వ్యతి. పారలౌకికము.)

ఐహికదర్శి సం. విణ. (న్. నీ. న్.) ఇహలోక వ్యాపారమందు దృష్టిగలవాఁడు.

ఐహికము సం. విణ. (అ. ఈ. అ.) ఇహలోక సంబంధమయినది. 2. ఇచ్చటిది. వి. అ. న. ఇహలోకవ్యాపారము, ఇహలోకవృత్తి.

ఒ

ఒ¹ ఒకారొక యక్షరము.

ఒ² ఓ. చూ. అవ్య. (శ. ఒ.) 1. ప్రశ్నార్థకము.

క. పవమునకును నీకును బాంధవము గదొ యతఁడు నిన్ను దయ రక్షింపన్, సవినయ వృత్తిని బ్రదికితొ, చెవులకు నిం పెసఁగ నిజము సెప్పుము నాకున్. భార. శాం. 8. 884.

2. శాశ్వర్థకము.

మ. అని కైవం బతి నిమ్నుఁ బాసి చనునో ప్రాణంబు ప్రాణంబుగా, నిను మన్నింపఁడొ నీ మనోరథముల న్నెయ్యంబుతోఁ జేయఁడొ, చనవు ల్నీవతె నెవ్వ రేఁ గనిరొ నీ సౌభాగ్య మింతంతయే, నిమఁ బోలంగల రబ్జగంధు లన వింటే యొందు పారిజాతమే. పారి. 2, 25. దశా. 7. 1. 84.

3. సందేహమును దెలుపును.

క. విహరింప మానవాకృతి,స్సహితంబుగ మహిఁ వర్తిఁ జనుదెంచిన పద్మహితుఁడొ హిమ

కరుఁడొ శచీగృహమేధియొ కాక
యితఁడు కేవలనరుఁడే. భార. విరా.
1. 215. నీలా. 1. 40.

4. ఏమో. సంభావన (ఊహ)ను దెలుపును.

క. ఆకన్నియ వెత చూడఁగలేక సఖిజనులె
యుమ్మలించుచు నెపుడుఁ, నాకు వినిపింతు
రొక తఱి, నీకేఁ జెప్పుదునో యనుచు
నృపకులతిలకా. కళా. 7. 87.

చ. నియమవిచిత్రభంగి మహనీయుఁడు భూమి
విభుండు మిత్రజేతయును నమిత్రజేత
యుఁ బ్రతాపగుణంబున నీతిఁ జారదృష్టి
యును విచారదృష్టియు నశే పరిపంథి
మహీశు లట్ల తద్భయమున శైత్యతా
గుణము వాసెనొ కాక విరుద్ధధర్మముల్.
నైష. 1. 52. (ఇట ఉత్ప్రేక్షావాచకము.)
ఆము. 5. 152.

5. అప్రాచుర్యమును దెలుపును.

సీ. భసిత మెన్నఁడొ కాని ప్రతిదినంబు నలందు
మలయజంబుఁ గురంగమదముఁ గూర్చి.

గీ. ఎన్నఁడొ పిశాచులను గాని యిందుము
ఖుల నెల్ల కాలంబుఁ దలఁచు భీమేశ్వరుండు.
భీమ. 1. 115. (ఎన్నఁడొ కాని - ఎప్పుడో
ఒకప్పుడు కాని.)

6. ప్రార్థనాదులను దెలుపును
(ఆజ్ఞ)

క. పాతాళమునకుఁ జనరో, పాతాళము లెచట
లేని వలసినయెడకున్, భూతము లేఁగరొ
యని యత్యాతతగతిఁ జాటి రవని నధిపతి
దూతల్. కాశీ 6. 274.

కినిసెనొలేదొయాలోన - కినిసియు కినియక
మునుపే, కినిసినవెంటనే.

క. ఆదారి నత్త కినిసెనొ, లేదో యాలోన నుమ్మ
లించుచు నే నిం, కేదియుఁ జెప్పన నిక్కము,
గాదేకద యనుచు గోపకామిని యేడ్చెన్.
శుక. 2. 571.

ఒంకె(కియ) వి. (సం. వంక్యం క. ఒంకి, వంకి.)
చిలుకకొయ్య (శ. ర.)

ఒంజలి వి. పని, కార్యము.

గీ. అక్కఱ పని, యొంజలియు గొలి యనఁ
గార్య మొనరు...పాం. ని. మాన. 28.

ఒంజిలి - ఒందిలి. (త. ఒంజల్.)-గ్రా.

ఒంటనివాఁడు విశే. (√ఒంటు) గిట్టనివాఁడు.

సీ. ఒంటనివారిపై నోర్వజాలనివారు లేని నేరం
బు కల్పించిరేని. విప్ర. 5. 40.

వి. శత్రువు.

సీ. ...వైరి. గీ. మనను నొంటనివాఁడన
మార్తుఁడనఁగఁ, బగతుఁ డనఁ బగ అనఁ
బగవాఁ డనంగ. అం. భా. 2. 185.

ఒంటమి వి. (√ఒంటు)వైరము, పగ.

గీ. ...వేరమనఁగఁ బగటన నొంటమి యనఁ
బగ యన, నొప్పమి యనంగఁ గంటు నా
నొప్పు వైరము. అం. భా. 1. 184.

క. ఒంటమిని లేనియొంటర, మింటరములు
పలుకుటుచితమే యర్థరథుండంటి నను
నేమి తక్కువగంటి చెపుమ...భార ఉద్యో.
4 287.

శ్లో. పితామహ యథేష్టం మాం వాక్యైరుప
కృంతసి. అనాగసం సదా ద్వేషా దేవ
మేవ పదేపదే, సం. భార. ఉద్యో. 168.
11.

ఒంటరమింటరములు వి. బ. ఎక్కువతక్కువ
మాటలు, పరుషవచనములు. భార. ఉద్యో.
4. 287. (చూ. ఒంటమి)

ఒంటరి విశే. (ఒంట+అరి) ఏకాకి, అసహాయుఁడు.
(వ్యవ) వాఁడు ఒంటరిగా వెళ్లుచున్నాఁడు.

వి. 1. అసహాయశూరుఁ డైవబంటు, ఏక
వీరుఁడు. అం. భా. 2. 185.

గీ. ...పులులఁ బొడిచిననాఁటి పాములను
దొంటి, యొంటిబగడంబు బెళఁకు లిం
పొసఁగ నడచె,డాక నరపాలు వెంట నొం
టరులమూఁక. రా. వి 2. 57.

మ. ... పువ్వుఁదీఁ, గెగుదెన్ దా నలరాచ
యొంటరి కదున్ గేరించుచుఁ జిమ్మెనన్.
యయా. 5. 74.

2. ఒకానొకకులమువాఁడు.

ఒంటరికా(గా)ఁడు విశే. (√ఒంటరి - స్వార్థమున
'కా') ఏకాకి.

నా నేకభటులకు నామ మగును. ఆం. భా. 2. 185.

ఒంట్లు వి. బ. (√ఒండు) అంకెలు. (శ. ర.)

ఒండు స. వి. – ఒకఁడు. (త. ఒన్ఱు. క. ఒందు. తు. ఒంజి. మ. ఒన్ను. కు. రొండి.)

ఈ శబ్దమునకు నన్నయభట్టారకుని కవిత్వమందును అంతకుఁ బూర్వము పుట్టిన కొన్ని శిలాశాసనములందును 'అన్యము' అను నర్థము మాత్రము కనఁబడుచున్నది. తరువాతి కవులు 'ఒకటి' అను నర్థమం దీశబ్దమును వాడిరి. దీని సజాతీయ శబ్దములకు కర్ణాటాది భాషలలో 'ఒకటి' అను నర్థము మాత్రమే యగపడుచున్నది. మఱియు నీ శబ్దము 'ఒక్క' శబ్దమునకుఁ బర మయినప్పుడు 'ఒక్కొండు' అయి క్రమముగా 'ఒకొండు, ఒక్కండు, ఒకండు, ఒక్కఁడు, ఒకఁడు' ఇత్యాది రూపములనొంది 'ఒకటి' అను నర్థమున అమహదర్థక ప్రథమైక వచనరూపముగా వ్యవహరింపఁ బడుచుండెను. ప్రథమేతరవిభక్తులందు వచ్చు 'ఒక్కొంటికి, ఒక్కంటికి, ఒకంటికి' ఇత్యాద్యౌపవిభక్తిక రూపముల యందలి 'ఒక్కొంటి' మున్నగునవి 'ఒక్కొటి' మున్నగు అమహదర్థక ప్రథమైక వచనరూపములుగాను పూర్వరూపములైన 'ఒక్కొండు' మున్నగునవి మహదర్థక ప్రథమైకవచనరూపములుగాను ఇటీవల మాఱి యిప్పుడును ఆరీతినే వ్యవహరింపఁ బడుచున్నవి. 'ఒక్కొండు, ఒక్కండు' ఇవి అమహదర్థక రూపములుగానున్నపుడు 'ఒక్కొరుఁడు, ఒక్కరుఁడు' అనునవి పుంవాచకములును 'ఒక్కొరిత, ఒక్కరిత' అనునవి స్త్రీవాచకములుగను ఉండి యిప్పుడుగూడ నట్లే వాడుకలోనున్నవి.

1 అన్యము.

మధ్యా. త్రినయనసుతు ణ్డొణ్డుసోటు మెచ్చక
తివిరి యిన్నెలవ, యనఘుణ్డు సేకొని ...
శా. ప. 2. 4.

క. ఈ వ్యాధి యొంటఁ దీఱదు, దివ్యౌషధ
యుక్తమైన దివిజవనంబుఁ, హవ్యాశన
భక్షింపు మ,హావ్యాధిశమంబు దాన నగు
నీ కనినన్. భార. ఆది. 8. 248.

ఉ ...మీ,రొండువిధంబు సేయు టది యుక్త
మె బ్రహ్మనియుక్తి యుండఁగన్. భార.
ఆది. 2. 87.

క. ...ఎ,వ్వానికి మోక్షంబునకుం,దాన తెరువు
తెరువు లొండ్లు దలఁపం గలవే. భార. శాం.
6. 163. హరి. ఉ. 7. 81.

2. ఏకము, ఒకటి (ఈ యర్థమున బహువచనము లేదు.

ఆ. ఒంటికంబ మొప్పనింటివాకిళులు దొ,మ్మి
దియు నెఱయ మూసి నిదుర వోదు. భార.
ఆశ్ర. 4. 17.

సీ. ఒంటికాలనె నిల్చి యూర్ధ్వమారుతములం
జిగురు టెక్కులఁ జేకు లెగయుచు డ నైష.
1. 98.

చ. మనమున నొండు రెండు మఱుమంత్రము
లన్ సరిపోవఁ జెప్పినన్. ఆము. 4. 166.

శా. ఓవాచంయమిచంద్ర సంద్రములు నేఁ
డొండైన వేళన్... దశా. 1. 237. (ఒం
డగు – ఏకమగు, కలియు.)

జ: ఒంటి, ఒంటికంటిగాము, ఒంటికంటియురుము, ఒంటికొమ్ముదేవర, ఒంటితలయేరు, ఒంటియడుగుకత్తెర, ఒండొండ, ఒండొండు, ఒండొక', ఒండొకఁడు, ఒండొకరుఁడు, ఒండొరుఁడు, ఒండొరువుఁడు.

ఒండె అవ్య. ద్రు. (త. ఒన్రు.) పక్షాంతరమును దెలుపును.

వ ...వలను గలవారలం బంచి కౌంతేయ
మాద్రేయులను దమలో విరక్తులగునట్లుగాఁ
జేయుంత మొండె నతిలలిత ప్రమదాజనం
బులఁ బ్రత్యేకంబ యేవురకుం బ్రయో
గించి ద్రౌపదివలన విరక్తిఁ బుట్టింత
మొండె నేవురకు నొక్కతియ యాలగుట
కష్టంబు...భార ఆది. 8. 22.

సీ. ఆయంబునందు నాలవభాగ మొండె
మూఁడవభాగ మొండె నం దర్ధ మొండె.
భార. సభా. 1. 46.

చ. ...అప్పురుషసింహులు భూరితపోనిధుల్
మనం,బునఁ గలుషించి రేనియుఁ దపోమహి
మన్ మిము నిర్దహింతు రొం,డె నతు

విశాస్త్ర శక్తిని వడిం దునుమాడుదు రాజ
నందనన్. భార. అర. 5. 868.

సీ. అలమట సెడి యొండె నిలువదు చిత్తంబు
మూర్ఛిల్లి వెడఁబాసి పోవదొండె. కు. సం.
5. 580.

జ: ఒండేని.

ఒండేని (ఒండెనేని) – ఒండె. **అవ్య.** (ఒండెన్ + ఏని)

(పక్షాంతరమును దెలుపును.)

మ. అనుషంగంబున నొండె నొండెను విహా
రాపేక్ష నొండేని ధర్మనిరాసంబున నొం
డెఁ దీవ్ర భయ సంత్రాసార్థ మొండేని
నన్యనియోగంబున నెవ్వఁడే మునుఁగు
గంగాంభః ప్రవాహంబునన్, జనుఁ డాతం
డును బుండరీక నయనా శాసించుఁ బాపౌఘ
ముల్. కాశీ. 5. 45.

ఉ. భావములో నదంభ యగు భక్తికి సంతస
మందుఁ డొండెనొం,డె విధియింపుఁ డిప్పుడు
కడిందిగ దండము తప్పు గల్గెనే,నీ విరహా
నలంబునకు నింకిట నేమియు నోర్వలేఁ
జుఁడీ. నైష. 4. 118.

సీ. అనుమతి నిచ్చిరో యావేల్పు లొండేని
బలిమిఁ జేకొనియెనో పాడి దొఱఁగి. పారి.
1. 86.

గీ. అష్టమీభానువాసరంబందు నొండె,నొండెనే
ని చతుర్దశి నిండుభక్తిఁ,బూజఁ గావించి
యెవ్వఁడే భూమి మన్న,దుర్గ సేవింప దురి
తంబు దొలఁగు నంద్రు. భీమ. 6. 72.

ఒండొండ **అవ్య.** (ఒండు + ఒండు + అ.) వరుసగా;
యథాక్రమముగా; క్రమక్రమముగా.

గీ. భక్ష్యభోజ్యలేహ్యంబులు పానకములు,
మున్నుగాఁ గలయోగిరంబులు సమృద్ధి,
వెలయఁ గొనివచ్చె నొండొండ వివిధము
లును కాశీ. 4 118.

గీ. ఉసులుగొనుటకు శరము లొండొండ పఱ
పఁ, ద్రుంచె నాతనివిలు మాగధుండు పేర్చి
హరి. ఉ. 2. 56.

గీ. మాయురే తోయనిధిలోన మకరమీన, కర్క
టక రాసు లొండొండ గగనమకర, మీన
కర్కటరాసుల మించువేడ్కఁ, గౌగిలించె
సజాతీయ గౌరవమున. దశా. 1. 190.

క. పాండవులవిభవ మది యా,ఖండలువిభ
వంబుకంటెఁ గడు మిక్కిలి యై, యొండొండ
పెరిఁగి దిక్కులు,నిండెఁ దదీయ ప్రతాప
నిర్మల రుచితోన్. భార. సభా. 2. 104.

ఒండొండు వ. **బొ.** (ఒండు + ఒండు.) పరస్పరము
అన్యోన్యము.

సీ. ధర్మవిదుండవై ధర్మార్థకామంబు లొం
డొంటి బాధింపకుండ నుచిత, కాల విభక్త
ముల్ గాఁజేసి... భార. సభా. 1. 25.

ఆ. క్షత్త్రమునకుఁ బుట్టఁగా బుట్టు బ్రహ్మంబు,
బ్రాహ్మణునకు యోని రాజు గాన, నుభయ
వర్ధనంబు నొండొంటి విడువమి, వెలుఁగు
రెండు మాయు విడిచెనేని. భార. శాం.
2, 314. ఆం. భా. 8. 68.

ఒండొక¹ వ. (ఒండు + ఒక) మఱియొక, వేఱొక.

ఉ. ...కుం,భాండుఁడు మంత్రివర్యుఁ డసురా
ధిపు నత్తఱిఁ జూచి నేఁడు నీ,వొండొక
చందమై మిగుల నుబ్బెదు వచ్చిన మేలు
చెప్పుమా. ఉ, హరి. 5. 25.

క. నీ పుణ్యతనువువలనన, యీపుత్త్రకుఁ డుద్భ
విల్లె నెంతయు నొప్పున్, దీపంబువలన
నొండొక,దీపము పుట్టించినట్లు తేజం బెసఁ
గన్. భార. ఆది. 4 89,

ఒండొక² – **కొండొక** **అవ్య.** ఇంచుక, ఇంచు
కైనను.

శా. అన్నం బొండొక లేదు చల్దియది వి న్మధ్వ
శ్రమారూఢ తె,మ్మన్నం దెచ్చెద... పాండు.
4. 176.

వ. ...తొలంగఁద్రోవరానిలేమిః నొండొక
యుపాయంబు మదిం దోఁపమికిం గొండొక
చింతించి ధీరతావధీరితమందరుండగు పురం
దరుండు ధైర్యం బవలంబించి ... విక్ర.
2. 188.

ఒండొకఁడు వ. (ఒండు + ఒకఁడు) 1. ఇతరుఁడు.

గీ. మాత్రసంచి తలాడగా మార్గవేది, నొక్కఁ
డార్యులు గీత లొండొకఁడు దా ను, భాషి
తంబులుగాఁ దోడి బ్రాహ్మణౌఘ, ముబు
సుపోకఁ జదువఁ బరున్న వేళ. ఆము.
2. 74. ఆం. శే. 71.

2. ఇతరము, మఱియొకటి. (ఈ యర్థమున ఔపవిభక్తికము. చూ. ఒకఁడు 1.)

ఒండొకరుఁడు — ఒండొరుఁడు. చూ.

గీ. అంతకంతకు నుత్సాహ మతిశయిల్లి,
యుల్లమునఁ బల్లవింపఁగ నొండొకళ్లఁ,
బిలిచికొనుచును దమతమపేరు వాడి, కొనుచు
దేవాసురులు దుగ్ధవనధిఁ జేరి. దశా.
2. 188.

ఒండొరుఁడు — ఒండొరువుఁడు, ఒండొకరుఁడు. న· (ఒండు+ఒరుఁడు.) అన్యోన్యము, పరస్పరము. (ప్రథమైకవచనాంతమునకు మాత్రము ప్రయోగము కనఁబడ లేదు.)

వ. అని యిట్లు గంగావసువు లొండొరులు సమయంబు చేసికొని చనిరి. భార. ఆది 4. 181

మ. పరమాస్త్రైక విశారదుల్ బలయుతుల్
పాంచాలకౌంతేయు లొం, డొరులన్ మా
ర్కొని యేయునప్పుడు .... భార. ఆది.
6. 85.

క ఒండొరులకు రక్షకులై, యుండుదురు ...
భార. శాం. 2. 200.

క. అని యొండొరులు వచించుచుఁ, గనఁగ...
దశా. 1. 194.

చ. పరువడి నొండొరుం బెనఁగి పట్టుచుఁ ద్రో
చుచు నీడ్చుచున్ బర, స్పర జయకాంక్షు
లైన బకపాండవవీరుల పాదఘట్టనన్...
భార. ఆది. 6. 296.

ఉ. ఒండొరు కేతువుల్ దునిమి...నిశాంతవిస్ఫు
ర, త్కాండచయంబు లొండొరులకాయము
లన్ వడి గ్రుచ్చి...భార. కర్ణ. 1. 108.

ఒండొరువుఁడు — ఒండొరుఁడు.

క. ఇరువురు నొండొరువులఁ గడు, నురుచిరము
గఁ జూచు వాఁడిచూడ్కులు దవకున్, శర
ములు గాఁగొని యేసెను, మరుఁ డయ్యిరు
వుర మనోభిమానచ్యుతి గాన్. భార. ఆది.
4. 146.

చ. అరదముమీఁద మున్ పొలుచునాఁతఁడొ
యిప్పటియాతఁడో దివా, కరుఁ డను సంది
యంబు భుజగంబుల చిత్తములందుఁ బుట్టి
యొం, డొరువులతోడ వారు కడు నొచ్చ్య
నఁ బల్కఁగ... భార. శాం. 6. 608

క. రెండుబలంబులవారలు, నొండొరువులకం
టెఁ జాల నుక్కు మిగిలి యొం, డొండ
కడంగుచు నుజ్జ్వల, చండస్థితి నొప్పిరపుడు
జగతీనాథా. భార. భీష్మ. 1. 128

ఒందించు స. క్రి. (√ఒందు) ఒందఁజేయు.

దండకము... గుజ్జుప్రోయాలికిన్ సజ్జకంబైన
యందంబు నొందింపవే... పారి. 3. 88.

ఆ. అందు ముదిమి నొకటి యపనయించు, నొ
కటి చాల సిరుల నొందించు నని చెప్పి,
యిచ్చి యనుప నిలకు వచ్చె నృపతి. విక్ర.
2. 153.

ఒందిక — పొందిక. వి (√ఒందు) ఒద్దిక.

సీ. కలశపాథోరాశికన్యకారత్నంబు నొందిక
తోఁ గూడియున్నవాని. వి. పు. 5. 79.
(శ. ర. పాఠము - ఒద్దికతో అని ముద్రి)

ఒందిలి — ఒంజిలి. వి దుఃఖము. (చూ. ఒందిలిపడు) విశే. దుఃఖితుఁడు.

సీ. ...ఎవ్వనిమీఁద నాకనుగ్రహబుద్ధి వొడము
నాఘనునివిత్త, మంతయుఁ గ్రమమున నప
హరించిన వాఁడు ధనహీనుఁ డగుచు సం
తాప మంద, విడుతురు బంధు లవ్విధమున
నొందిలియై చేయునది లేక యఖిలకార్య,
భారంబు లుడిగి.... భాగ. 10 ఉ. 1284.

జ: ఒందిలిపడు.

ఒందిలిపడు అ. క్రి (√ఒందిలి) దుఃఖపడు, వ్యాకులత నొందు.

వ. సహోదరహితులై యొందిలిపడి యునికిం
జేసి వసుదేవసూనులు దీనికిం బ్రతివిధానంబు
నేరక చిక్కువడుదురు. హరి. ఉ. 1. 88.

ఒందు — పొందు అ. క్రి. (త. ఒష్టు. క. ఒందు.) 1. కలుగు, అగు.

మ. అనిలం బప్పురిఁ దొరఁచిత్రముల కళ్యా
నంద మొందంగ నం,దిని యన్నొటితరంగ
లం బెనఁగుచున్. భార. ఆది 8, 79.

సీ. విమలశ్రస్త్రజలవహ్నివిమతతస్కరబాధలొందద
వెన్నఁడు...హరి. పూ. 4. 67.

2. ఒప్పు. (ఈ యర్థమునఁ గొన్నిపట్ల వాక్యాలంకారముగా నుపయోగింపఁబడును.)

ఉ. ...వారలఁ బంపి తెచ్చి నా,కొందఁగ
వండి పెట్టుము రసోత్కట మానవమాంస
ఖండముల్. భార. ఆది. 6. 186.

సీ. అందు ఋచీకున కొందంగ జమదగ్ని యను
ముని పుట్టె... భార. ఆది. 3. 70. హరి.
ఉ. 3. 163.

వ. క్రి. 1. పడయు, పొందు.

ఉ. చెందుచు నుండుఁ బుణ్యములు చేసి సుర
త్వము మర్త్యకర్ముఁడై, యొందు నర
త్వముఁ దురితయోగమునఁ బశుకీటభావ
ముఁ, బొందు...భార. శాం. 5. 607,
విరా. 1, 138.

2. చేరు

గీ. నగరిపుసమానుఁ డీరీతి నగరి కరిగి, సింధు
రము డిగ్గి గాంధార సింధు కురు, కాశ
ముఖ్యుల ననిపి ప్రకాశవృత్తి, శాంతి మగు
నాత్మకేళీనిశాంత మొంది వసు. 3. 92.

ఉ. మచ్చిక రెట్టిగాఁగఁ దనమందిర మొందె...
కేయూర. 3. 274.

3. తాఁకు, స్పృశించు.

గీ. అపుడు పద్మాక్షుఁ డవ్వీరుపాదమునకు ధ,
రాతలము జానుపాణిశిరంబు లొంద,
మ్రొక్కి...భార. ద్రో. 5. 409.

మ. అని యిట్లగ్నివిషోపమంబు లగుదుష్టాలాప
ముల్ వీనులొందినఁ జిత్తం బెరియంగ...
హరి. పూ. 2. 178.

4. (రతియందు) కలియు, కూడు.

క. గురివెందఁ జైత్రుఁ డొందఁగఁ, గరములు
కన్ మావి యవురుకలచిన నునువా, తెర
మీఁదఁ గావనగు వలు,వరుస యనన్ నవలు
పల్లవము పై మొనసెఁ. పారి. 3. 48.

అందమొందు - అందముకలిగియుండు, ఒప్పు.

క. తననీచయోని పడు చేటలని సకళత్రమును
నుమపదారాధన కొం,దిన విష్ణుకమఠ
రూపమొ, యనఁ దగి మీఁగాళు లగజ
కందం బొందుచుఁ. కు. సం. 3. 288.

మఱపొందు - విస్మృతమగు.

గీ. జడసముత్సాహి వగుటకు జడధి సాక్షి,
వామనుఁడ వగుటకు బలీశ్వరుఁడు సాక్షి,
మందమతి వౌట నది మఱపొందెఁ గాక,
సదవిఁ బేర్కొనఁ దరమె నీసటలు కృష్ణ.
జై. భా. 1. 126.

జ: ఒందించు, ఒందిక.

ఒక - ఒక్క, న. వృత్తియందుఁ బ్రత్యయము లోపించినరూపము. ఒకండున్, కొండొక అను నవి విశేషప్రయోగములు. (సం. ఏకః ప్రా. ఏకో.) 1. ఏకార్థకము,

చ. నుతజలపూరితంబులగు నూతులు నూఱిటి
కంటె సూనృతవ్రత యొకబావి మేలు...
భార. ఆది. 4. 98.

2. సామాన్యము, సాధారణము.

క. నరుఁ డొకరథికుని యనుమతిఁ, జొరఁ
దలఁచునె మనుజసేన సురబలమైన, న్దైరలిచి
కొని విచ్చలవిడి. నరుగుం దనవలచినెడకు
నది యట్లుండెన్. భార. ద్రో. 4. 147.

ఆ. యోగబలము లేని యొకభంగియోగి బల్
ద్రోపు లేని మీను నేపు లేని మృగము వలయు
నురియుఁ దెగిపోవ నుఱకంగ,లేనియట్ల
భవములోన నడఁగు భార. శాం. 5. 578.

3. అన్యము, వేఱైనది.

గీ. ... భీము, డెచట నున్నాఁడు నాయొడ
లెట్లు ప్రాణ,సహితమై యుండు నతఁడొక
చంద మైన, నేమిగతిఁ బోదు నక్కట
యెఱుఁగఁ జెపుమ. భార. భీష్మ. 2. 365.
(ఒక చందమైన - మరణించిన)

ఆ. నీవి దేమి చెప్పు నేఁ డొకలాగునఁ, గాని
పించుచున్నదాన వబల. కళా. 7. 218.
(ఎప్పటి యట్లు గాక వేఱువిధముగా అని
భావము.)

4. ఒకానొక (అనిర్దేశమును దెలుపును).

క. విలువిద్య నొరులు నీ క, గ్గలముగ లే కుండ నిన్నుఁ గఱపుదు నని మున్, పలికితి నాక కాదీ, త్రిలోకముల కధికుఁ జూచితిమి యొక యెఱుకున్. భార. ఆది. 5. 259.

5. అనిర్వాచ్యము.

సీ. మగమీల నగఁజాలు తెగ గీలుకొను వాలుఁ గనుఁగవ కొకవింత కాంతి యొదవె. పారి. 1. 159.

6. గణనీయము, ఎంచఁదగినది.

ఉ. వేలుపుఁజేని గెల్చు టొక విక్రమమే బలి దైత్య వల్లభా. దశా. 2. 423.

7. కొన్నిపట్ల వాక్యాలంకారముగా నుపయుక్తము.

శా. ...ఇం కొక కొంత సేపునకు ... ఆము. 5. 59.

గీ. క్రౌంచ మొక కొన్ని గ్రుడ్డులు గాంచె మింట ... ఆము. 4. 179.

సీ ....చంచు లొకించు కాకుంచితముగ. నైష. 1. 98.

క. క్రుయ్యదొక యించు కైనన్. భాగ. 9. 577.

8. కొంత. (ఈయర్థము 'ఒకపడి' అనుచోటనే కనఁబడుచున్నది.)

క. ఊరకిఁ బోయెద మే మని, పూరిత బాష్పాత్ముఁ డగుచుఁ బోయిన విప్రుం, డూరక యొకపడి నిలిచి య, గారంబున కేఁగి లజ్జ గదిరినమదితోన్. కేయూర. 3. 237.

క. ప్రకృతికరంబుల నిరువురు, నొకపడి పోరాడి యుడిగి...హరి. ఉ. 10. 176.

ఒకందున్ - ఒక చోటను.

క. ... ఈ, వ్రీడావతీకదంబక, చూడామణి వంటిదానిఁ జూడ మొకందున్. రసిక. 2. 67.

ఒకకాలమున్ - ఏకాలమందును, ఎప్పుడును. (ఇది ఈ యర్థమందు వ్యతిరేకార్థముతోఁ గూడి యుండును.)

చ. ... నరేంద్ర యప్డు సంగర మతిఘోర మయ్యె నొక కాలము వట్టివి మూడ మెయ్యెదన్. భార. ద్రో. 3. 117.

ఉ. కన్నులు చిత్తజాతుఁ డొకకాలము నేయని పుష్పబాణముల్. కాశ. 4. 46.

ఇట్లే 'ఒకనాఁడును' మొ భార. ఆది. 4. 114.

ఒకకుత్తుకగు - ఏకగ్రీవము కలవారగు, ఒకమాట కలవారగు, ఐకమత్యము కలిగియుండు.

గీ. అందునది భూతిఁ దొలుత నీయనుఁగు భార్య, యందుకొనువాఁడ వీవు ననంతరమున, వాలుమగఁడును నొకకుత్తుకైనఁ గాక, యిట్టిధర్మంబు మిన్నక యేల కలుగు. హరి. 2. 60.

ఒకపూఁట నొకపూఁటకు - పూఁటపూఁటకు, అంతకంతకు, క్రమక్రమముగా.

సీ. పార్వతీప్రాణేశభక్తియుఁ గూఁకట్లు వెలసి నానాఁటికి వృద్ధిఁబొందఁ, వాంకులాచారవాసనాభాగ్యంబు లొక పూఁట నొకపూఁట కుడిగిపోవ. కాశ. 4. 28.

ఒకమరికొకమరి - ఒకసారికంటె నొకసారి, అంతకంతకు, క్రమక్రమముగా.

క. ఒకమరికొకమరి మించి, ద్వికచారుణపద్మపత్త్రవిధివిగళన్మకరందధారగతిఁ దన, ముకుళితనేత్రమున బాష్పములు ఘన మైనన్. కాశ. 3 107.

ఒకవేళ :—పక్షాంతరమును దెలుపును

ఉదా: వాఁడు ఱేపు వచ్చెదనన్నాఁడు. ఒకవేళ రానిచో మన మేమి చేయవలయును.

జ: ఒకఁడు, ఒకట, ఒకటి, ఒకత, ఒకతి, ఒకతుక, ఒకతె, ఒకప్రొద్దు, ఒకరిత, ఒకరితి, ఒకరితె, ఒకరుఁడు, ఒకరువుఁడు, ఒకర్త, ఒకర్తి, ఒకర్తు, ఒకర్తుక, ఒకర్తె, ఒకానొక, ఒకొ, ఒకొత, ఒకొతి, ఒకొతుక, ఒకొతె. ఒకరిత, ఒకొరితి, ఒకొరితె, ఒకొర్త, ఒకొర్తి ఒకొర్తు, ఒకొర్తుక, ఒకొర్తె, ఒక్క, ఒక్కఁడు, ఒక్కట, ఒక్కటి, ఒక్కత, ఒక్కతి, ఒక్కతుక, ఒక్కతె, ఒక్కప్రొద్దు, ఒక్కరిత, ఒక్కరితి, ఒక్కరితె, ఒక్కరుఁడు, ఒక్కర్త, ఒక్కర్తి, ఒక్కర్తు. ఒక్కర్తుక, ఒక్కర్తె, ఒక్కొ^{1}, ఒక్కొట, ఒక్కొటి, ఒక్కొఁడు. ఒక్కొత, ఒక్కొతి, ఒక్కొతుక, ఒక్కతె, ఒక్కొరిత, ఒక్కొరితి,

ఒక్కొరితె, ఒక్కొరుఁడు, ఒక్కొర్త, ఒక్కొర్తి, ఒక్కొర్తు, ఒక్కొర్తుక, ఒక్కొర్తె.

ఒకఁడు – ఒక్కఁడు. వ. (ఇది అమహదర్థమున ఔపవిభక్తికము :– మహన్మహత్యర్థక బహువచనములు 'ఒకరు, ఒకండ్రు, 'ఒకరు' ఏకవచనార్థమునఁ గూడ తఱచుగా వచ్చును. ఉదా: ఆస్త్రీపురుషులిద్దఱలో దీని నొకరికిమ్ము –సం. ఏకః) 1. ఒకటి.

శా. ధీఁతత్త్వం బొకఁడున్ సహాయముగ రాధే
యుండు దివ్యాస్త్రసం,ధారోల్లాసము
సూపె.... భార. ద్రో. 5. 326.

మ. తరుణత్వత్సుతబాణపంచకమునం దైశాన్య
బలాశ్రేణి త,ద్వ్యగసందోహము యుష్మ
దాత్మకజరద్బాణం బొకంట సైడన్,ద్వరఁ
గావించితివి...ఆము. 4. 30.

క. మన కొకటం బాపము రా,జునికిఁ గత
మైన పలుకు లొండెను గలుగున్. భార.
ఉద్యో. 3. 30.

గీ. ఒకట నైనను వారియం దొకరిలోని,
చిదుర పాలును బోలండు...భార. ఉద్యో.
2. 161.

చ. ఒకటను మేలు నేయని సుయోధనుఁ డమ్మె
యి దేవపూజ్యుడై, సకల సుఖానుభూతియు
నజస్రము పెంపు వహింప.... (ఒకటన్ –
ఒకవిషయమునను.) భార. స్వ. 25.

2 ఒక్క పురుషుఁడు, ఏకాకి, ఒంటరి.

క. ఎల్లరు మెచ్చని మత్కృతి, మల్లంబున
మెచ్చుఁ గాక యొకఁ డుష్ట్రకులం, బొల్లని
పల్లవితామ్రము,గొల్లలుగాఁ బొగడ
నొక్క కోయిల లేదే. కవిక. పీఠి. 20.

గీ. వచ్చి యరదంబు డిగ్గి తద్ద్వారసీమ,దారు
కుని మంద నియమించి తాన యొకఁడు,
కమలనాభుఁడు కక్ష్యాంతరములు గడచి.
పారి. 1. 105.

3. అన్యుఁడు.

(వ్యవ) వాఁడు ఒకనిమాట వినఁడు.

4. ఏకీభూతుఁడు, కలిసినవాఁడు,

ఉ. అగ్గణముఖ్యుతోడ నొకఁ డై సరి నా చెలు
కుల్ ధరించి తాఁ,దిగ్గన వచ్చె శంకరుఁడు
దెప్పర మైనవడిం జెమర్చుచున్. హర.
1. 21.

ఒకరొకరు – ఒక్కొక్కరు.

క. పెకలిచి యిచ్చినఁ జాలుం, బ్రకటితదో
శ్శక్తి బెండువలెఁ దెచ్చెద మే, మొకరొక
రమె యని దైత్యప్రకరమ్ములు మదము
మీఱ పలుకఁగ వించున్. దశా. 2. 168.
(ప్రత్యేకముగా అని అర్థము.)

ఒకట – ఒక్కట. అవ్య. ద్రు. (√ఒక)
(ఏక కాలమున, ఒక్కమాఱుగా.)

గీ. ...కృష్ణుండు నాలుగుతూపు లొకట, నేసి
చేసె యుగ్యంబుల నిలఁ బడంగ. హరి. ఉ.
1. 120.

ఒకటి – ఒక్కటి. వ. (√ఒక. సం. ఏకః. చూ. ఒండు.)

1. ఏకము, ఏకత్వసంఖ్యాకము.

ఆ. కంటె తాలిబొట్టు కమ్మలు కడియంబు,
లొక్కవన్నె చీర యొకటి రెండు, వీడి
యములెకాని విభవము గ్గలిగియు, వలవ
కుండు దైత్యవరపురంధ్రి. దశా. 4. 58.

చ. చెలువయు నంత నందొకటిచే జనితాధర
పీడయై... కళా. 5 27. (ఒకటిచే – ఒక
ముఖముచేత.)

2. ఒకసంగతి, ఒకవిషయము.

గీ. అనుఁగు చెలికాఁడ యొకటి నిన్నడిగి తెలి
య, వలయు నని యుండుదును .... కళా.
7. 6.

గీ. కలవి మామూఁక నిప్పింతుఁ దొలఁగుఁ
డొకట,యాఁడుదానిఁ జే నంటకుఁ డనుచు
...ఆము 6. 77. (ఒక సంగతి వినుఁడు
అని భావము.)

3. అన్యము, భిన్నము, వేఱు.

ఉదా: వాఁడు చెప్పినది యొకటి చేసినది యొకటి.

క. వల దిటువలెఁ గయ్యాళివి, పలుకులు పలు
కంగ నింత పదరం దగునే, తలపోసి చూడ

తెన్నగ, నెలఁతా రత్నాంగి యొకటి నీవొక్కటియే, సారంగ. 2. 109.

4. సమానము.

ఉదా: ఈవిలో తండ్రియు కొడుకును నొకటియే.

ఒకటికి – మూత్రవిసర్జనమునకు.

సీ. ఒకటికి నెల వియ్య నుఱికి చీఁకటిదాఁకఁ బములగాపరుల వెంబడిన పోదు. హంస. 3. 142. (ఇట్లే ఒంటికి.)

ఒకటియగు – 1. ఏకమగు.

(వ్యవ) అన్నయు తమ్ముఁడును ఒకటైనారు.

2. అన్యథాయగు.

క. అతఁడొకటైన నే నే,గతిఁ బోదుం జెపుమ యెల్ల కార్యంబులలో, నతనికిఁ దోడ్పడఁ బోవుట,యతి ముఖ్యము దానిఁ జేయు మనఘ విచారా. భాం. ద్రో. 3. 287. (చచ్చు - అని భావము.)

ఒకత – ఒకతె.

క. నీ వొకత వేల యిలఁ బడి,వేపుర నే వలచి పట్ట వెదకిన నడ్డం,బై వచ్చి వలదు నా నిం,దేవాఁడు మగండు... భార. విరా. 2. 256. శుక. 3. 344.

ఒకతి – ఒకతె.

ఒకతుక – ఒకతె

ఒకతె న. ఏ. – ఒకత, ఒకతి, ఒకతుక. (ఇది 'ఒక' శబ్దము యొక్క మహత్యర్థకరూపము.) ఒక స్త్రీ; అన్యస్త్రీ.

సీ. అదివో యి యెంతసేపయ్యెఁ జూచితె తోడుకొనివత్తు నేనంచుఁ జనియె నొకతె. కళా. 7. 148.

(వ్యవ) ఒకతెను పిలువఁగా ఒకతె వచ్చినది.

ఒకప్రొద్దు - ఒకప్రొద్దు. (√ఒక.

ఆ. కొఱ్ఱగింజ నోరఁ గొఱికియు నొక ప్రొద్దు, తెలుచుకొన్న విధము కొఱఁత లైన, నిరులు నమ్మి నీదు శ్రీపాదచింతన,మఱచి నాఁడ నెంత మందమతిని. కుచేల. 3. 52.

ఒకరిత న. ఏ. – ఒకరితి, ఒకరితె, ఒకర్త, ఒకర్తి, ఒకర్తు, ఒకర్తుక, ఒకర్తె. (ఇది మహత్యర్థక రూపము – √ఒక.) ఒక స్త్రీ; అన్యస్త్రీ.

గీ. వీణ వాయింపఁ బోగడంగ విరులు గట్ట, నేర్చువట్టిది యొకరిత నియత యొర్తు. కాశీ. 5. 316.

ఒకరితి - ఒకరిత.

ఒకరితె - ఒకరిత.

ఒకరుఁడు – ఒకరువుఁడు. న. (√ఒక – సం. ఏకః– బ. ఒకరులు, ఒకళులు, ఒకళ్లు - ఇవి మహత్యర్థకములు కూడనగును – వీనికి ఏక వచనార్థమందును ప్రయోగములు గలవు.)

1. ఒక పురుషుఁడు; ఒకానొకఁడు.

చ. కలఁ డొకరుండు పేరుకొనఁగాని కులంబు మదీయభక్తుఁడు... ఆము. 6. 3.

క. ఏవేళఁ జూచినం దన శ్రీవాకిటఁ బగటివేళ శివయోగివరుల్, వేవేలసంఖ్య లుండెద, రావేళ నొకళ్లు లేమి యద్భుతమయ్యెన్. హర. 2. 38.

2. అన్యుఁడు.

చ. ఒకరుని చేతి ప్రోవుమ దదున్నతిప్రాపును గాంచి యెల్ల వెం,టకును గొఱంత లేక పొగడం దగు సంపద నొంది...భార. ఉద్యో. 2. 77.

చ. ...మౌనులు శాపమిచ్చి రి,తని కొకరుండు పేర్కొనినదాఁక స్వశక్తి యెఱుంగకుండఁ గన్. ఉ. రా 5. 85.

శా. నాచేతం దొలుమేన నిష్ఠురగతిన్ నానా విషాదోన్నమ,ద్వీచీదుస్తర మైన పుత్త్ర విరహాబ్ధిం ద్రోవఁబడ్డా రొక,ళ్లిచందఁబున నిప్పుడా ఫలము నా కేతంగులం దప్పునే. భా. రా. అయో. 80.

3. ఒంటరి, ఏకాకి.

చ. అరుదుగ విక్రమార్క వసుధాధిప చంద్రుఁడు కీర్తిచంద్రికల్, ధరఁ బరఁగింప దిగ్విజయతత్పరుఁడై యొకరుండు వింధ్యభూ,ధరమున కేఁగి...విక్ర. 2 2.

ఒకళ్లొకళ్లు – ఒకరొకరు

వ. మీమీధనువుల బాణంబులు సంధించి నా వంచినయప్పుడ యుప్పతిలఁ దెగవేయుం డే నొకళ్లొకళ్లవ పంచెద నని ముందఱ ధర్మ

నందనుఁ బిలిచి ... భార. ఆది. 5. 248. (ఒక రొకరిని అని అర్థము.)

చ ... ఒకళ్లొకళ్లకై, యెదురుగ వచ్చి వచ్చి యొక యిద్దఱు ముద్దియ లొత్తిరివ్విభున్. నైష. 3. 86. (ఒకతెకోసమొకతె - అని భావము)

ఒకరువుఁడు - ఒకరుఁడు. (వి. 'ఒకరువులు' - ఇది మహత్త్వర్థకముకూడ నగును — ఇందలి 'వు. రువు, క, కవు.' లోపించి 'ఒకరుఁడు, ఒకఁడు, ఒరువుఁడు, ఒరుఁడు' అను రూపములు క్రమముగా నేర్పడినవి.)

ఒకర్త - ఒకరిత.

ఒకర్తి - ఒకరిత.

ఒకర్తు - ఒకరిత.

సీ. చక్రవర్తినొకర్తు సక్కనికువలయంబుల ముంచి యివి నీకుఁ బోలు ననియె. ఉ. రా. 3. 215. కాశీ. 5. 316.

ఒకర్తుక - ఒకరిత.

ఒకర్తె - ఒకరిత.

గీ. జాలుసిగ కేల నొత్తుచు జాళువా మెఱుంగు దుప్పటివలెవాటుకొంగు జాఱఁ, జీర కెంగేలఁ బూన నెచ్చెలి యొకర్తె, యంబుజో దరుఁ డంతిపురంబు వెడలె. దశా. 3. 144.

ఒకానొక వ. (√ఒక - వృత్తియందు ప్రత్యయము లోపించినరూపము. దీనికి ప్రత్యయము చేర్చునపుడు మహదర్థమున 'ఒకానొకఁడు' మొదలగు రూపములును, మహత్యర్థమున 'ఒకానొకత' మొదలగురూపములును, అమహదర్థమున 'ఒకానొకఁడు, ఒకానొకటి' యను రూపములును సిద్ధించును.) నిర్దేశములేమిని దెలుపును.

గీ. మది నొకానొకయెడ రోష మొదవెనేని, నేర్పు గల దూతి యొకరితిఁ దేర్పవలయు. శుక. 1. 255.

మ. ...ఒకానొక మరున్నారీశిరోరత్నమున్. మనుచ. 2. 25.

ఒకానొక్క - ఒకానొక

క ...అలలనామణి కాగ, య్యాళి నొకానొక్కవేళ ...పాటలన్ దగ నేర్పున్ శుక. 1. 433.

ఒకొ¹ - ఒక్కొ¹. చూ. (√ఒక.)

ఒకొ²(**కో**) - ఒక్కొ². అవ్య. 1. ప్రశ్నార్థకము.

గీ. ...ఆరాజనందనుండు, దీని యావలిదెస నొకో ద్విజకుమారవరులయూ రని యడుగంగ. మార్క. 5. 66.

2. ఏమో, కాఁబోలు, (ఊహను దెలుపును.)

క. ...దీనున్.... శరణుచొంగఁ గూల్చుట కడుఁగీడు... అను కణ్వవాక్యములు తలఁపరొకో. ఆము. 3. 50.

చ. ...కర్ణుఁడు పుట్టె సూర్యమండల మొకొ భూతలంబున బెడంగయి దీప్తిసహస్రకంబుతో, వెలిఁగెడు నా నిజద్యుతి సవిస్తరలీల వెలుంగుచుండఁగన్. భార. ఆది. 6. 26. (ఇట ఉత్ప్రేక్షావాచకము.)

3. కాక్వర్థకము.

శా. ఘంటాకర్ణునిమించుకర్మమొకొ నాకర్మంబు మౌనీంద్రులన్, దుంటల్ సేయఁడె మాన్పి యీఁడె భగవంతుం డట్టి శ్రీ. ఆము 6. 68.

4. సందేహమును దెలుపును.

క. ఈ మేలు ప్రజ కొనర్చిన యామహిమకు నెలవు గొంతియగ్రతనయుఁడో, భీముఁడొకొ తమ్ముఁగుఱ్ఱలొకొ మఱి యెవ్వరొకొ తలఁపు కొలఁదికి మీఱెఁ. భార. ద్రో. 2. 229.

ఒకొఁడు - ఒకఁడు.

ఒకొట - ఒకట.

ఒకొటి - ఒకటి.

ఒకొత - ఒకొతె.

ఒకొతి - ఒకొతె.

ఒకొతుక - ఒకొతె.

ఒకొతె వ. ఏ. - ఒకొత, ఒకొతి, ఒకొతుక. (√ఒకొ¹) ఏకస్త్రీ; అన్యస్త్రీ.

ఒకొరిత వ. ఏ. - ఒకొరితి, ఒకొరితె, ఒకొర్త, ఒకొర్తి, ఒకొర్తు, ఒకొర్తుక, ఒకొర్తె. (√ఒకొ¹) ఒక స్త్రీ; మఱియొక స్త్రీ.

ఒకొరితి - ఒకొరిత.

ఒకొరితె - ఒకొరిత.

ఒకొరుఁడు — ఒకరుఁడు.

ఒకొరువుఁడు — ఒకరుఁడు.

ఒకొర్త - ఒకొరిత.

ఒకొర్తి - ఒకొరిత.

ఒకొర్తు - ఒకొరిత

ఒకర్తుక — ఒకొరిత.

ఒకొర్తె - ఒకొరిత.

ఒక్క - ఒక. (√ఒక).

(ఏకార్థకము)

సీ. కడకు వెళ్లఁగ నొక్క కడనుండి... ఆము. 2 58.

(ఏకీభూతము.)

చ ఉడుగక యొండొరుం బఱచి యొక్క బలంబున దేవదానవుల్, వడిగొని వార్ధి నిట్లు దరువన్ దఱువన్.... భార. ఆది. 2. 15.

(కేవలార్థకము)

ఉదా : ఒక్క బియ్యముతో సంతర్పణము సాగునా?

సీ. ఇఁక నొక్క యేమె కాదిల మఱి యెవ్వాఁడు నెఱుఁగఁడు....ఆము. 3 24.

(అన్యము)

ఉ. వీరును వారుఁ బోలెఁ బృథివీవర మాగురు లొక్కచోటికిన్, రారు...పరమ. 2. 60.

(అనిర్వాచ్యమైనది.)

సీ. జాళువాజిగిబిరాసరిపెణల మెఱుంగు చిలుక తాళికి నొక్కసిరి యొసంగ. శుక. 1. 160.

(ఒకానొక - నిర్దేశములేమిని దెలుపును.—)

వ. సింగపుఁబల్లనముప్రోక యక్కడ నొక్క మఱుంగున డాఁచి....కళా. 8. 82.

(ఇది:-పెట్ట, పెట్టునన్, మాటు, మొగిఁ, ఉమ్మడి, సరి, సారి, ఊఁకునన్ మున్నగుశబ్దములకుఁ బూర్వము ప్రయుక్తమై వానితోఁ గలిసి యుగపదర్థక మగును.)

ఒక్క పెట్ట.

చ. ...పాండవసైన్య మొక్క పెట్ట పరఁగి ...భార. ద్రో. 5. 98.

ఉ. అందును నిందుఁ జేయఁగల యట్టి భటుల్ దలపడ్డ సైన్యముల్, గ్రుందుగ నొక్క పెట్ట తమకంబునఁ బోరుట చూచి కైకసీ, నందనుఁడు ... నిర్వ. 4. 47.

ఒక్క పెట్టునన్.

ఉ. ....మరుత్తులు బిట్టెదిరించి యద్రిశృంగ ద్రుమసంఘముల్ గురిసి కాఱియపెట్టిర యొక్క పెట్టునన్. ఉ. రా 4. 327.

ఒక్కమాటు.

ఉ. ...తన్నఘురాఘరామ్మృతాక్రాంతిః సోద్ధతిం దన మొగంబులు నాలుగు నొక్కమాటు యత్యతముఁ దత్తఱిల్లఁగ. శా. 5. 14.

ఒక్కమొగిన్.

ఉ. ... పర్వతము లొక్కమొగిన్ గదలెన్ మహోల్కముల్, మొత్తము గట్టిరాతె ... నిర్వ. 2. 98.

ఒక్క యుమ్మడిన్, ఒక్కుమ్మడిఁ.

చ, కడఁగి సుయోధన ప్రభృతి కౌరవవీరులు భీష్మతోన బెట్టదరిన భీమముఖ్యు లగు నక్కడి యోధులు నొక్కయుమ్మడిన్, వడిఁ దలపడ్డ ...భార. భీష్మ. 2. 131.

శా. .... బహుబంధుశ్రేణితో దోర్బలాహంకారంబునఁ జేరి రప్పురి నిశాటాధ్యక్షు లొక్కుమ్మడిన్. ఉ. రా. 1. 292.

ఒక్కసరి.

క. ...తరుచరరక్షో,వీరు లిటు లనుచుఁ బోగడిరి. సారెకు బహువార్థు లొక్కసరి మోయు రహిన్. ఉ. రా. 5. 796.

ఒక్కసారి,

గీ. ధవళ కేతన రుచులు ఛత్రముల రుచులు, చామరంబుల రుచు లొక్కసారి నిగిడి, మెండుకొని వెండికొండపై నిండ....ఉ. రా 2. 331.

ఒక్కూఁకునన్.

ఉ. ప్రాఁకుదమా త్రికూట శిఖరంబులమీఁదికి నెల్ల వారు నొక్కూఁకున నంచు... భా. రా. యు. 280.

ఉ. తాఁకి భుజావిజృంభణము దర్పము నేర్పును నేర్పడంగ నొక్కూఁకున వేయి చేతుల

మహోగ్రశరావళి పింజ పింజతోఁ, దాఁ
కఁగ నేసినన్. భాగ. 10. ఉ. 436.
(వాక్యాలంకారముగా నుపయుక్తము.)

మ. మది నొక్కించుక శంక లేక సమరోన్మా
దంబునం బేర్చు....పారి. 5. 17.

సీ. ...ఎద నహంకార మొక్కింతయేని, లేదు
... భార. శాం. 5. 32.

ఒక్కింత - సమానము.

క. సంతోషామృతసుఖిత,స్వాంతుం డగునేని
నట్టివాఁడు గృహంబుం, గాంతారదేశ
మును నొ,క్కింతగ నిశ్చింతవృత్తి నక్షో
భ్యుఁ డగున్. భార. శాం. 6. 387.

క. విను పృథివియును సరస్వతి,యును గోవును
దాననిధికి నొక్కింతలుగా, వినియుండుదు
వీనిం బో,లినదాతవ్యములు నొండు లే వని
విందున్. భార. అను. 2. 411.

ఒక్కఁతగ - 1. ముక్కముక్కలుగా.

ఉ. అంతటఁ బోక మూఁడు నిశితాస్త్రము
లుద్ధతి నేయఁ జూప మొ,క్కంతగఁ ద్రుంచి
యశ్వనివహంబుల నొంచి...ద్వై. భా.
2. 68,

2. ఏకముగా.

ద్వి. పాటించి మణిఫణాపంక్తులచేత, హాటక
గిరిఁ గప్పె నపుడు శేషుండు, నన్ని వాయు
వుల నొక్కంతగాఁ గూర్చి, పన్నగవరుఁ
గరువలి దాఁకుటయును. రం. రా. ఉ. 10.
పా. 12. పం.

3. ఒక్కమాఱుగా, యుగపదర్థకము.
ఆం. భా. 3. 80.

ఒక్కరూపు - సమానము.

క. కౌరవులకుఁ బాండవులకు, నారయ నే
నొక్క రూప... భార. ఉద్యో. 1. 41.

ఒక్కొకఁడు - ఒక్కఁడొకఁడు.

చ. పొలయక నిత్య మొక్కొకని పూవరివోలె
వధించి నేమమున్, బలిమియు నేర్పడం గడఁ
గి భైరవపూజ యొనర్చు నుగ్రుఁడై.
భార. సభా. 1. 118.

ఒక్కొక్కరుఁడు - ఒక్కఁడొక్కఁడు.

వ. ....గాంధారికి నొక్కొక్క దివసంబున
నొక్కొక్కరుండుగాఁ గ్రమంబున.. నూర్వు
రు కొడుకులు పుట్టిరి... భార. ఆది. 5. 107.

ఒక్కొక్కొరుఁడు – ఒక్కొక్కరుఁడు,

క. మాయం దొక్కొక్కొల్లకు,రియార్థముఁ
దాల్చి శుభ చరిత్రుండై దీ,ర్ఘాయుష్యం
దష్టమవసు, వాయతభుజుఁ డుండు నీకు
నాత్మోద్భవుఁడై. భార. ఆది. 4. 130.
(ప్రతివాని యొక్క అని అర్థము.)

ఒక్కఁడు - ఒకఁడు. వి. (√ఒక్క - చూ. ఒండు- అమహదర్థమున బౌపవిభక్తికము. బ. 'ఒక్కరు, ఒక్కండ్రు'. ఇవి మహత్యర్థకములు గూడ నగును. 'ఒక్కరు' ఏకవచనార్థమునఁగూడ తఱచుగా వచ్చును. ఉదా : సీతారాములలో నొక్కరికిది యిమ్ము.)

(ఒకటి)

సీ. ...నీనాలుక యొక్కఁ డయ్యె. ఆ. వ్రయ్య
వలయు నూఱు వ్రయ్యలు గాఁగ వ,క్తైనఁ
గాని చాల వతనిఁ బొగడ. భార. సభా.
2. 41.

సీ. వరరథ మొక్కండు వారణ మొక్కండు
తురంగముల్ మూఁడు కాల్వురును నేవు,రు
...భార. ఆది. 1. 80.

సీ. భల్ల మొక్కంటను విల్లు ద్రుంచుటయును
...హరి. ఉ. 4. 21,

సీ. భల్ల మొక్కట వానివిల్లు ద్రుంచుటయును
...హరి. ఉ. 1. 124.

(అభిన్నము, ఏకీభూతము; సమానము.)

చ. ... అ,హవభరు లైన భోజులును నంధక
వీరులు నొక్కఁడై దెసల్, సెవుడుపడంగ
నార్చి...భార. మౌ. 80.

ఉ. ... అ,య్యెద్దఱ పాదఘట్టితమహీరవ
మున్ విని చూప తెల్లమం,దద్దయు భీతి
వచ్చుటకిఁ దారెడ గల్గఁగఁ గాలి రొక్కఁ
డై.... భార. ఆది 6, 297.

సీ. వీరలపలుకులు వేల్పులమతమును నొక్కండ
భార. ఆది. 7. 254,

(ఒక పురుషుఁడు)

సీ. ఆదినారాయణుం డాయె నొక్కఁడ బ్రహ్మ
లేఁడు మహేశుండు లేఁడు...ఆము. 1. 10.

(ఒకానొకఁడు — నిర్దేశము లేమిని దెలుపును.)

గీ. స్థాణు వొక్కండు మగవాఁడు దలఁక కుమి
యఁ.ఫల మొసఁగె నట్టి కినియక పద్మవదన,
వదనసుఁ గూర్మి నొసఁగ నీవలదె పుష్ప,
మైన నను మాడ్కి నుమిసిన నలరెఁ
బొగడ. ఆము. 5. 129, 2. 71.

(అన్యార్థకము.)

వ. ...మఱియు నెన్నియేని విచిత్రంబులు గని వచ్చినాఁడ నది యొక్కరితోడం జెప్పెదు నందాఁక హృదయంబు వేగిరపడుచున్నది ...కళా. 3. 140.

ఒక్కట — ఒకట. అవ్య. ద్రు (√ఒక్క) 1. ఏక కాలమున, ఒకమాఱుగా.

సీ. ద్రోణుండు మఱి పృషతువ కుద్భవించిన
ద్రుపదుండు నొక్కటఁ దొడఁగి యిష్టి,
సఖులయి వేదముల్ సదివి.... భార. ఆది. 7. 5.

గీ పాండు సుతులు శిఖండియుఁ జండశక్తి,
మెఱయ నొక్కటఁ బైఁబడ్డ ... భార. భీష్మ. 1. 58.

మ. ...రాహుకేతువులయతుద్రోత్తమాంగంబు
లొక్కట ఖండించెను ..హరి. 6. 127.

2. కూడ, కలిసి.

వ. ...దానితో నొక్కటఁ జని చని. భార. ఆది. 3. 87.

వ. ...నలుండు దవదేవి నాశ్వాసించుచు నొక్కటఁ జని... భార, అర. 2. 75.

3. ఏకత్ర, ఒకచోట.

గీ. ఒప్పు నేకత్రతుల్యమై యొక్కట నన. ఆం. భా. 8. 79.

గీ. కడఁగి భక్షింప నొక్కటఁ గలసి యాడు,
చున్న యెలుకలపిల్లల యొండు సహజ,
వైరివర్గంబులయు సహవాస మవుడు,
మాచి...భార. ఆది. 4. 28.

ఒక్కటి — ఒకటి. వ. వి. (√ఒక్క-చూ. ఒండు.)

1. ఏకము.

(క) ఏక సంఖ్యాకము.

వ. ... ఒక్కనాఁడు పెక్కు మృగంబుల నెగచి యొక్కటి నేనియు నేయం గానక ... భార. ఆది. 5. 48.

(చ) అభిన్నము, ఏకీభూతము.

క. దేవాసురవరు లొక్కటియై వచ్చినఁ జిక్కు
పఱచు నాహవమున నా, దేవవ్రతుఁడు ...
భార. భీష్మ. 1. 51.

2. స్థిరమైనది

క. నామన సొక్కటి యయ్యెను, నీ మన సా
రఁగ భుజింపు నీ కే నధిక, ప్రేమమున
సమర్పించితి, నామే నిదె పుణ్యగతికి నముఁ
బుచ్చుపనా భోజరా. 6. 62.

(వ్యావ) వారందఱును ఒక్కటి మేమందఱమును ఒక్కటి.

3. అన్యము, వేఱు.

క. నెలఁతా రత్నాంగి యొకటి నీ వొక్కటియే
సారంగ 2. 109.

ఒక్కటిచేయు - ఏకము చేయు, కలుపు.

ద్వి. అచటికి నేతెంచి యని మాన్చి వారి,
నుచిత వాక్యమ్ముల నొక్కటిచేసి. రం. రా. ఉ. 68. పొ, 9. పం.

వ. మంచి మూరుతమ్మున నాల్మగల నొక్కటి నేయఁ దలంచి... 3, 89.

ఒక్కత — ఒక్కతె.

(ఒక స్త్రీ)

ఉ. ...ఒక్కతన్, బాలికఁ దొల్లి యేవురకు
భామినిఁగా సృజియించి... భార. ఆది.
7. 211.

ఒక్కతి — ఒక్కతె.

వ. తొల్లి గౌతముండయిన జటిలుఁ డనుఋషి కూఁతురు తపఃప్రభావంబున నేడ్వురు ఋషులకు నొక్కతియ భార్య యయ్యె. భార. ఆది. 7, 251.

ఒక్కతుక — ఒక్కతె.

ఒక్కతె - ఒక్కత, ఒక్కతి, ఒక్కతుక. వ. వి. ('ఒక్క' శబ్దముయొక్క మహత్వార్థక రూపము.) ఒకస్త్రీ; అన్యస్త్రీ. భార. ఆది. 3. 318.

ఒక్కప్రొద్దు — ఒకప్రొద్దు వి. (√ఒక్క)—ఒకప్రొద్దుండెడి యుపవాసము — ఉపవాసము.

గీ. ఒక్కప్రొద్దుండి సెలయేట మునకమాడి,
నాథనాథుఁడు తండ్రియు నైజమైన, చతు
రలంకారములు దాల్చి సహజశక్తి, నాత్మ
జునిఁ జూచి కైసేయు మన్న నతఁడు.
కాశ. 3. 37

సీ తుదలేని యొక్క ప్రొద్దులచేతఁ గొన్నాళ్లు
ఘోరతపంబులఁ గొన్నినాళ్లు. శశాం.2. 136.

ఒక్కరిత – ఒక్కరితి, ఒక్కరితె ఒక్కర్త, ఒక్కర్తి, ఒక్కర్తు, ఒక్కర్తుక, ఒక్కర్తె. న. వి. ('ఒక్క' యొక్క మహత్వార్థక రూపము.)
ఒక స్త్రీ; అన్యస్త్రీ
శా. నే నిర్మించిన కామినీమణులలో నీ టొందు
నీలాలకన్, నే నిం కొక్కరితన్ సృజింతు
....ఉ. రా. 5. 24.

ఒక్కరితి – ఒక్కరిత.

ఒక్కరితె – ఒక్కరిత.

ఒక్కరుఁడు - ఒకరుఁడు. (√ఒక్క - బ. ఒక్కరులు ఒక్కళులు, ఒక్కళ్లు - ఇవి మహత్వార్థకములు గూడ నగును.)
(ఒక్క పురుషుఁడు)
చ. వింటుఁడు సూచుచుండ నిను వేవురముం
దట నట్లు ద్రోవ నొక్కరుఁడును గాదు
గూడ దనఁ గల్గెనె పోటరులైన భర్తలే,
వురుగల రంటి.... భార. విరా. 2. 257.
గీ. తరుణి యేవురకంటె నొక్కరుఁడ భర్త.
యగుట లగ్గు.... భార. సభా. 2. 246.
(ఏకాకి, ఒంటరి.)
మ. ... ఒక్కరుఁడున్ గోవులలోనఁ జొచ్చు
బలుసింగంబొక్క నా నట్లు సొచ్చి రయం
బార ననేక వీర శిరముల్ చెండాడె నుద్దం
డుఁడై. భార. ద్రో. 2. 188.
(అన్యుఁడు)
శా. ....మీ, రింకం బోయి వరింపుఁ డొక్క
రుని భోగేచ్ఛన్ నివారించితిఁ. మనుచ.
6. 79.

ఒక్కొక్కరుఁడు - ఒక్కొక్కఁడు, ఒక్కఁడొక్కఁడు.
వ. ... ఇయ్యష్టమపుత్రుండు వసువులయం
దొక్కొక్కళ్ల చతుర్థాంశంబులు దాల్చి సకల
ధర్మమూర్తియయి పుట్టినవాఁడు...భార.ఆది.
4. 153. (ప్రతివానియొక్క అని భావము.)
వ. ...గాంధారికి నొక్కొక్కరుండుగాఁ గ్రమం
బున...నూర్వురు కొడుకులు పుట్టిరి.
భార. ఆది. 5. 107.

ఒక్కరొకళ్ళు – ఒక్కరొకరు.
సీ. పడఁతు లొక్కరొకళ్లపైఁ జల్లు జలబిందు
లొడలు సోఁకినఁ బోక యోర్చియోర్చి.
ప్రభా 2. 108. (ఒక్క రొకళ్లపై – ఒకరి
మీఁద నొకరు).

ఒక్కరువుఁడు — ఒకరుఁడు.

ఒక్కర్త – ఒక్కరిత.

ఒక్కర్తి – ఒక్కరిత.

ఒక్కర్తు – ఒక్కరిత.
(అన్యస్త్రీ.)
విక్ర. 5. 59.

ఒక్కర్తుక – ఒక్కరిత.
(అన్యస్త్రీ)
యయా. 4 100.

ఒక్కర్తె – ఒక్కరిత.

ఒక్కనికొక్కు వి. బాల క్రీడావిశేషము.
సీ. గద్దెనబోడి యొక్కనికొక్కు బరిగాయపో
టు గిరవగింజ బోఁగరములు. హంస.
3. 146

ఒక్కాస్తి విశే. ఒక్క పరిమాణముగలది.
గీ. ఉచిత నిజభాషణంబుల నొంటియొంటి,
హస్తమునఁ బూని యొక్కాస్తి బెస్త బిడ్డ,
లందలము నిల్పి రవనిపాలాగ్రసీమ రా.
వి. 2, 44.

ఒక్కెఱ క్రి. విశే. ఆకస్మికముగా.
క. వెఱచఱవ నీరిలో నొక్కెఱగా నొక
మొసలి చూడ్కికి నగోచరమై, పఱతెంచి
కుంభసంభవు, చిఱుతొడ వడిఁ బట్టుకొనియె
....భార. ఆది 5. 256.
చ. వఱలఁగ రాముఁ డంత ననవద్యుఁడు
వచ్చి బహు ప్రలాపయై,యఱచుచు నున్న
తల్లిని గృతాంతవశస్థితుఁ దైవతంత్రి
నొక్కెఱ చని తీవ్రశోక పరిభేదహతుం
డయి...భార. అర. 8. 158.

ఒక్కొ¹ – ఒక.

(ఏకార్థకము.)

సీ. ఆరాజహంసపై నడరించె మృదుజలార్ద్రానిలం బొక మానసాభిరామ, యామోహనాగ్రణి కలరు లందిచ్చె నొక్కొలతానిభాత్యంత కోమలాంగి. వసు. 5. 84.

ఒక్కొమొగిన్ – ఒక్క మొగిన్.

(ఒక్కమాటుగా.)

మ. ....వాయునందనుఁడు...రారాజుసైన్యంబు లొక్కొ మొగిన్ బెల్లగిలంగ బెట్టడరె సక్రోధాంతరంగంబుతోన్. భార. కర్ణ. 2. 25[illegible].

ఒక్కొ²(**క్కొ**) – ఒకో².

(ఊహను దెలుపును.)

క. శంకరనిభుఁ డగువిప్రు భయంకరకోపాగ్ని యొక్కొ యనుచును జాతాతంకుఁ డయి ...భార. ఆది. 1. 112.

సీ ప్రళయకాలాఖిలభైరవోదగ్రత నూకరాకృతిఁ బొడసూపె నొక్కొ. గీ. అనఁగ... విక్ర. 2. 125. (ఇట ఉత్ప్రేక్షావాచకము.)

(సందేహమును దెలుపును.)

సీ. అనుకూలవతి నాదుమనసులో వర్తించుకుల కాంత మది నెంత కుందునొక్కొ. మనుచ. 2. 17,

(ప్రార్థనమును దెలుపును.)

చ. ...దీనికిన్ విషవ్యపగతమైన జీవ మది వచ్చు నుపాయము సేయ రొక్కొ నాతపము ఫలంబు నధ్యయనదానఫలంబులు నిత్తు వారికిన్. భార. ఆది. 1 149.

ఒక్కొఁడు – ఒకఁడు. (√ఒక్కొ¹ – చూ. ఒండు అమహదర్థమున ఔపవిభక్తికము బ ఒక్కొరు, ఒక్కొండ్రు. ఇవి మహత్యర్థకములు గూడ నగును)

(ఒకటి)

క. పాండవులవలనికి డొక్కొండును లే దధిప నీదుకొడుకులు ధరణీమండల మంతయు మ్రింగిరి... భార. స్త్రీ. 1. 88.

(ఒక పురుషుఁడు)

స్రగ్ధర. ...చేతి కాఁటం, గ్రూరేష్వాసంబు లే దొక్కొఁడు గలుగునె తద్ఘోరయుద్ధంబు సైఁపన్. రాఘవ. 2. 106. (రామాయణార్థమున)

ఒక్కొట – ఒకట. (√ఒక్కొ¹.)

(ఏక కాలమున, ఒక్కమాటుగా)

క, ఇట పాండవకౌరవు లొక్కొట నందఱు గురుననుజ్ఞఁ గొని మృగయాలంపటులై వనమున కరిగిరి... భార. ఆది. 5. 288. అర. 1. 305.

(ఏక ముఖముగా, ఒకటిగాఁ గూడి.)

క. ఇట నవ్వరూథినియు నొక్కొటఁ గలిపయ సఖులు దన్నుఁ గొలిచినడువఁగా. మనుచ. 3. 7[illegible].

ఒక్కొటి – ఒకటి (√ఒక్కొ¹)

(ఏకము)

సీ. హరిహరబ్రహ్మమహానుభావంబు లొక్కొటిగాఁగఁ గరఁగిన గుటిక యనఁగ. గీ. భానుబింబంబు పూర్వాద్రిపై వెలింగె. భార. విరా. 2. 240.

ఒక్కొత – ఒక్కొతె.

ఒక్కొతి – ఒక్కొతె.

ఒక్కొతుక – ఒక్కొతె.

ఒక్కొతె – ఒక్కొత, ఒక్కొతి, ఒక్కొతుక. న. ఏ. ('ఒక్కొ¹' యొక్క మహత్యర్థకరూపము.) ఏకస్త్రీ; అన్యస్త్రీ.

ఒక్కొరిత – ఒక్కొరితి, ఒక్కొరితె, ఒక్కర్తు, ఒక్కొర్తి, ఒక్కొర్తు, ఒక్కొర్తుక, ఒక్కొర్తె, న. ఏ ('ఒక్కొ¹' యొక్క మహత్యర్థకరూపము.) ఏకస్త్రీ; అన్యస్త్రీ.

ఒక్కొరితి – ఒక్కొరిత.

ఒక్కొరితె – ఒక్కొరిత.

ఒక్కొరుఁడు–ఒకరుఁడు (√ఒక్కొ¹ – బ ఒక్కొరులు, ఒక్కొళులు, ఒక్కొళ్లు– ఇవి మహత్యర్థకములు గూడ నగును.)

సీ. వాతాపి యను దైత్యవరు మ్రింగి యరిగించుకొనఁడె భూదేవుఁ డొక్కొరుఁడు గనివి. భార. అర. 5. 20.

ఒక్కొరువుఁడు - ఒకరుఁడు.

ఒక్కొర్త - ఒక్కొరిత.

ఒక్కొర్తి - ఒక్కొరిత.

ఒక్కొర్తు - ఒక్కొరిత.

ఒక్కొర్తుక - ఒక్కొరిత.

ఒక్కొరై - ఒక్కొరిత.

ఒగరు వి. (సం. తువరః. క. ఒగరు, ఒగర్. త. తువర్.) షడ్రసములలో నొకటి, కషాయరసము.

సీ. జిగి కందకుండ లేఁజిగురాకు గొని వచ్చి
యొగరెల్లఁ బుచ్చి యిం పొసఁగకున్న.
విక్ర 5. 172.

మ. ఒగరెక్కం గడులేఁతలై మృదువులై
యోగ్యంబులై యున్న యా,చిగురాకుల్
...చిత్రభా. 2. 100.

విశే. ఒగరైనది, కషాయమైనది.

వ. కోవెల లొగరుంజిగురు లుమియం గని.
యయా. 4. 18.

ఒగరుచే(ర్చు) అ. క్రి. ఒగరు కలది యగు, ఒగరెక్కు.

సీ. ...గొం తొగర్చు....అము. 2. 53.

ఒగి అవ్య. క్రి. 1. యథాసంఖ్యముగా.

క. ఆరాజీవజముఖ బాహూరుపదంబుల జనించి
రొగి బ్రాహ్మణ ధాత్రీరమణ వైశ్య
శూద్రులు .... మార్క. పీఠి. 27.

క. కుడి యెడమ మధ్యనాడుల,కుడురాజాసన
త్రిమూర్తులొగి దైవంబుల్. కాశీ. 2. 122.

2. క్రమముగా

మధ్యాక్కర. తన జనకుండు నన్నప్రదాత
యును భయత్రాత యును ననఁగ నింతు
లకు మువ్వురొగిన గురువులు. భార. ఆది.
4 48.

శ్లో. శరీరకృత్ప్రాణదాతా యస్య చాన్నాని
భుంజతే క్రమేణైతే త్రయో ప్యుక్తాః పిత
రో ధర్మశాసనే. సం. భార. ఆది. 98. 25.

3. చక్కఁగా, లెస్సఁగా. ఆం భా 3. 67.

ఆ. దారసంగ్రహంబు ధరణీశ రతిపుత్ర,
ఫలము శీలవృత్తఫలము శ్రుతము, దత్త
భుక్తఫలము ధనము వేదము లగ్నిహో
త్రఫలము లనియు నొగి వెలుంగు. భార.
సభా. 1. 51.

4. కొన్నియెడల వాక్యాలంకారముగా నుపయుక్తము.

గీ. ఒగి నిరాయుధహస్తుఁడై యొక్కరుండు,
కాలయవనునికడ కేఁగి.... వి. పు. 5. 18,
5. 328.

క. బ్రతికించి యసంబుఁగన్న బల్లిదున నొగిన్.
నీలా. 1. 22.

ఒగుడు వి. జొన్నమున్నగు వానియొక్క యెండిన యాకు.

గీ. గాలిఁ బోయెడి యొగుడాకుగతిఁ గరంబు,
తూలి పోయెడి నెమ్మనితోడఁ జనుచు.
కుచేల. 2. 7. (బ్రా. పాఠము – 'వరుగాకు' ముద్రి.)

(వ్యవ) ఆయెద్దు ఒకు డొలుచుకొని తిని దంటు పాఱవేసినది. (బ్రా)

జ: ఒగుడుకఱచు,

ఒగుడుకఱచు అ. క్రి. (√ఒగుడు) కృశించు. శ. ర.

ఒగ్గము వి ఓదము, అవపాతము.

(ఏనుఁగులోనగువానిని బట్టునపు డవి పడుటకై త్రవ్వి మీఁద తేలికైన కఱ్ఱలను కంపలను కప్పి యాపైని కొంచెము మట్టి పఱచి నేలమట్టముగాఁ జేసిన పల్లము.)

క. ఒగ్గములు ద్రవ్వి పడుమని, యొగ్గెడు పెనుఁ
దెరల వలల నురలు మృగములన్, దగ్గఱి
చంపెడు వేడుక,వెగ్గలమై చిత్తమందు వెం
టాడింపన్. భాగ 1. 454

ఒగ్గాళము విశే. ఉగ్రము. భయంకరము

సీ. కటికియొగ్గాళంపు గండకత్తెర వట్టి మిసి
మింతులును గాక మ్రింగువారు. క్రీడా.
142.

(ప్రయోగాంతరము లేదు.)

ఒగ్గు స. క్రి. 1. పెట్టు; అడ్డముగాఁ బెట్టు; అడ్డముగాఁ జాఁచు.

ఆ. ఆ వెలంత మెడకు వడ్డంబుగా మెడ, యొగ్గె వృద్ధసతి యనూనకృపను. 3. 119.

ఉ. ...గదల్, ద్రిప్పుట లెత్తి వేయుటలు దీవ్రగతిం బయి దాఁటి పోవుటల్, దప్పఁ దొలంగుటల్ బహువిధంబుల నొంచుట లార్చి వ్రేసినం, జిప్పలువాఱ నొగ్గుటలుఁ జెల్లఁగ నిద్దఱుఁ బోరి రుద్ధతిన్. భా, రా. యు. 711.

గీ. పఱు నిలుపఁ గే లొగ్గుట యిచ్చకంబు, మత్త కరిఁ గెరలించుట మాయచేఁత, కొండ నెదిరించి తగరు డీకొనుట కడిమి, కాన నధికుని యెడ మేలు దాన మంద్రు. కవిక 2. 37.

2. పట్టు, ఘటించు.

చ. తొడిఁబడ నమ్మ యక్క యని తూలుచు దీనత దోయి లొగ్గుచున్, వడమటి తేఱఁ దేఱ నల వాక్యము లెన్నక .... ఆము. 2 59.

3. (వినుటకు చెవిని) అభిముఖము చేయు, ప్రవణము చేయు.

చ. ఉవిద తదుక్తి కంతఁ జెవియొగ్గక పోఁ జెనఁగన్ ,...ప్రభా. 5. 41

శా. ఆ మాటల్ చెవి యొగ్గి తా వినియెనా... పారి, 1. 33.

సీ. నిజదేశ బహువర్ణనీయ విచిత్రముల్ చెవులొగ్గు వారితోఁ జెప్పువారు. శుక. 3. 199. (చెవులొగ్గు – శ్రద్ధతోవిను)

సీ. ... భేకవుఁ డెంకిపడియచోఁ గర్ణ మొగ్గి. ఆము 4. 181.

4. (పందెము) వేయు, ఒడ్డు.

సీ. పందె మొగ్గినఁ గూఁడఁ బగఱఁ గెల్చు కటారి యిది దీనివగ నిశ్చయింపఁ గలిగె. కువల. 2. 45

5. (వల, బోను, మొ,) పఱచు, ఒడ్డు, పన్ను.

క. మచ్చరిలి యురులు బోనులు, వచ్చట వెస నొగ్గి చనిన...విక్ర. 5. 212.

6. నిల్చు.

ఆ. అటుల నా కుచేలుఁ డత్యంతమును లేమి కలిమియును సమంబుగాఁ దలంచి, దైవ ఘటన దొఁని తన కర్మమున మనసొగ్గి యుండు జ్ఞానయుక్తుఁ డగుచు కుచేల. 3. 22.

అ. క్రి. (√ఒఱగు?) 1. వ్రాలు, ప్రవణమగు.

ఉ. ... నేను సన్న్యాసినై యొక్కటే తపోతహాన్ మన సొగ్గదు కేళిపై ... మనుచ. 3. 99.

క. దిగ్గజకుంభస్తనిపై, నొగ్గినభావంబు నూఁది యుడుపతి యుండెన్. శశాం. 2. 109.

2. సిద్ధపడు.

గీ. జన్నిదము లమ్మి గ్రహశాంతి జపముఁ జేసి, శవములను మోచి దుర్దానసమితి కొగ్గి, వచ్చునాదాయములు గ్రాసవాసములకుఁ, గాఁగ దినములు గడపె నక్కాలమునను. హంస. 2. 152.

గీ. రమణుఁ డిటు రమ్మనినఁ బునారతికి నొగ్గు దశా. 3. 39.

ఉ. అక్కట దిక్కుటీర నటదాహవతేజులు రాజు లెల్ల వి, ల్లెక్కిడలేకయుండ ద్విజుఁ డెక్కడ కార్ముకకర్మ మెక్కడ, మ్మక్క యితఁడు విప్రకుల మాఱడి పెట్టె నటంచుఁ గొందఱే యుక్కును లేక యిట్టిపని కొగ్గునె యం చొకకొంద ఱాడఁగన్. పాంచా. 2. 49.

3. ఒప్పు, ఇష్టపడు.

గీ. మానుమీ మోహ మని తెల్పి మానవేంద్రు, చిత్త మొగ్గించి యొకమాటఁ జేసి రాచ, కొమిరె నిదురించుతఱి మందసమున నుంచి వీడు వెడలించుకొని తెచ్చువేళ నెదుట. శుక. 1. 374.

చ. అని వచియించు తైర్థికున కావనజాయతపత్త్రినేత్ర యిట్లను నవయౌవనంబున రజాస్థదొలంగి కులాబ్జగంధి పైఁ, గనికర మింత లేక తిరుగ న్మనసొగ్గసటోయి. నీకు ...హంస. 1. 628,

4. లోనగు, వశమగు.

చ. చెఱగొని పోయి యాత్మపురిఁ జేర్చి దశాననుఁ డాసరేఁగి కి,ద్వఱిచిన సీతఁ దెచ్చుకొని భావజుత్రిక్కుల కొగ్గి యెగ్గు సిగ్గె

ఖుఁగళ కూడినాఁ డినకులేశ్వరుఁడు... ఉ.
రా. 6. 210.

మనసొగ్గు — ఒప్పు, ఇష్టపడు.

క. అని చెలి పుడుకలు విఱిచినఁ, గనుఁగొని
యది క్రొత్తగుమ్మ గావున మన సొఁగ్గిన
నదియును నేనొక్కనిఁ, గొనివచ్చెద నూరి
కై టిగుడికడ కనుచున్. శుక. 1, 442.

జ: ఒగ్గుబల్ల.

ఒగ్గుబల్ల వి (√ఒగ్గు) తఱిమెన పట్టెడు కొయ్యకు ఆధారమైనబల్ల. (బ్రౌ.)

ఒచ్చెము — ఒచ్చెము శ. ఒచ్చయ.)
(వ్యాజము, కపటము.)

ద్వి. చలికొండకూఁతు నొచ్చములేని ప్రేమ,
తళుకొత్తకొత్తవామాంకతలముపై నునిచి.
నవనాథ. 1. 10 పొ. ౪. పం.

(అవమానము)

గీ. పెండ్లియాడుదునని కడుఁ బేర్మితోడ, నిట్లు
గైనేసి తుది నింత యెడరు నొంది, యున్న
నాకు కా కీయొచ్చ మొగల కేమి, కార
ణము సిల్వుఁ డెవ్వాఁగుఁ గాఁ లవలదు హరి
ఉ. 3. 105.

ఒచ్చపడు — అవమానపడు.

గీ. సిగ్గుపడి రొచ్చపడిరి ఋషిస్వయిసియైరి,
తాఁకుని చేత మునులు బృందారకులును.
హరి. 3. 10.

ఒచ్చెము — పొచ్చెము. వి. (శ. ఒచ్చెయ) 1 అవమానము మానహాని.

క. అది విదురు చెప్పినట్టిద, తుదిఁ గృష్ణుఁడు
పాండుసుతులతో వేఱగు నే,పదనే యీగికి
నిచ్చిన,బెదర రనరె యొచ్చెమైనఁ బిమ్మట
వగరే. భార. ఉద్యో. 3, 163.

శ్లో. మంస్యత్యధోక్షజో రాజన్ భయాదర్పతి
మా మితి, అవమానశ్చ యత్ర స్యాత్
క్షత్రియస్య విశాంపతే, న తత్కుర్యా
ద్బుధః కార్యం. సం. భార. ఉద్యో. 88.
3, 4.

చ. ....మానినికిం దనుఁ దాన కాచికో,లొద
విన దావఁ జేసి సభ నొచ్చెము దక్కినఁ
బాండునందనుల్, బ్రదికిరిగాక యయ్యో
దరు రాచకొమారుల కోర్చునట్టిదే. భార.
ఉద్యో. 1. 348. (సం. భార. ఉద్యో. 29.
41, 42.) భాగ. 10. ఉ. 290.

2. తప్పు, దోషము.

ఉ. ఒచ్చెము లేనిచో వెదకు నొచ్చెములు ...
దుష్కవి...విప్ర. 1. 14.

3. కొఱఁత, లోపము; భంగము.

గీ. అధ్వరారంభ మిం తొప్పునయ్య దక్ష,
శివునిఁ దోడ్తేని యొక్క యొచ్చెంబ కాని.
కాశీ. 7. 57.

సీ. తనవారియొచ్చెంబుఁ దానె తీర్పఁగఁ జాలఁ
డొరుల యొచ్చెముఁ దీర్ప నోపు నెవఁడు.
రామలిం. 78.

క. మచ్చరమునఁ గన్నెఱికి, మ్మొచ్చెము గన
నెవ్వ రిటుల నొనరించి రొకో ఉ. రా.
1. 184.

4. వ్యాజము, కపటము.

గీ. అంత నొచ్చెంబు లేని నెయ్యమునఁ గూడి,
యున్న పతిఁ బాసి తెగువ లేకున్నదాన.
కు సం. 5. 572.

విశ. అనుచితము.

ఉ. ...నైజమగుహీనత గల్గినఁ జెప్ప టొచ్చె
ము,ద్దామత గల్గె నేని యుచితంబయియుం
డదు, సెప్పికొంట. నైష. 4 54.

ఒచ్చెముపట్టు — తప్పుపట్టు, అవమానపఱచు.

సీ. విక్రమార్కుని నైన వెఱఁ గొందఁగాఁ
జేయుఁ జండతరాఖిలసాహసములఁ. గీ. భర
తముని నైన నొచ్చెంబు పట్టుచుండు, వివిధ
నర్తన చాతుర్యవిక్రమముల...అప్పురివా
రుపములు. విక్ర. 1. 87.

ఒచ్చెల(ల్లి) — ఓ చెల్ల. అవ్య. సంతాపము ఆశ్చర్యము మున్నగువానిని దెలుపును.

మ. సచ్చరితానువర్తనము సాధుజనంబులు
సమ్మతింపఁగా, నచ్చపుబ్రహ్మచర్యము
ప్రయత్నమునం జరియించుచుండి నేఁ,
డొచ్చెల శూద్రభామినికి నువ్విళులూరి
పథంబు దప్పఁగా, వచ్చెనె.... విక్ర. 150.
భోజరా. 5. 58.

క. అమ్మగఁ బ్రయాగలోపల, విచ్చలవిడిఁ దనదు మేను విడిచినమనుజుం, డొచ్చెల్ల యేమి చెప్పుదుఁ, జెచ్చెరఁ గను నిష్టకామ్యసిద్ధి ధరిత్రిన్. భోజరా. 1. 182.

ఒజ్జ — ఓజ², వి. (సం. ఉపాధ్యాయః. ప్రా. ఉపజ్ఝాఓ.)

1. గురువు, ఉపాధ్యాయుఁడు; ఉపాధ్యాయురాలు; ఉపాధ్యాయునివంటివాఁడు (వంటిది).

చ. అపగతదోషుఁ డైనసిరియాళకుమారకుఁ డొజ్జయింటిలో, లిపి పఠియింపఁగా... హరి. 2. 70.

సీ. వంచనామతిఁ బ్రాడ్వివాకు లై వటువు లొజ్జల కొప్పగించిరి చదువులెల్ల. మనుచ. 3. 129.

సీ. ఎవ్వనిచారిత్ర మెల్లలోకములకు నొజ్జయై వినయంబు నొఱపు గఱపు. భార. విరా. 2. 191. (ఒజ్జ — ఒజ్జ వంటిది.) హరి. పూ. 1. 8

సీ. పడఁతుల కిపుణ్యభామ యొజ్జ. కేయూర. 1. 76.

2. పురోహితుఁడు; ఋత్విక్కు.

మ. చెలికత్తెల్ చిఱునవ్వు చెక్కులపయిం జెల్వొంద వీక్షింప నొజ్జలు మంత్రంబులు సెప్పఁ బ్రెగ్గడ...శలలీకంటక మెత్తి యా దలపయిన్ సంధించె సీమంతమున్. శివరా. 2. 59. విక్ర. 4 127.

ఆ. భక్ష్య భోజ్య లేహ్య పానీయములమీఁద, సదములోని విప్రజనులమీఁద, వెగడుపడఁ గఁ జాటి వెఱపింత మొజ్జలు, తత్ప్రయోగ విధులు దప్పి పఱప. భార. ఆది. 2. 130.

ఒజ్జలపుచ్చకాయ — ఒజ్జలుతాము పుచ్చకాయను దినుచుండియుఁ బరులకుఁ దినఁగూడదని చేసెడి యుపదేశము; ఆ యుపదేశము వంటిది.

శా. ఆహా యొజ్జలపుచ్చకాయవిత మౌరా వేయు నిం కేటికిన్. శశాం. 4. 181.

చ. వయసునఁ గంటి కిం పయినవాని రమించుట న్యాయ మింతి కట్లయె మగవాఁడుఁ జక్కనిమిటారికి దక్కి రమింపఁగా వలెన్, నయమిది న్యాయశాస్త్రముల నమ్మకు మొజ్జలపుచ్చకాయ యా,నయవిదుఁ డౌ గురుండు మదనత్వర నగ్రజు భార్యఁ గూడఁడే. దశా. 7. 1. 81. కశా. 1. 8.

జ: ఒజ్జనము ఒజ్జబంతి, ఒజ్జలికము, ఒజ్జసాని.

ఒజ్జనము వి. (√ఒజ్జ) ఒజ్జతనము.

సీ. ...నాపసాని, యొజ్జన మొనరింప నుచిత క్రమంబునఁ బుణ్యాంగనల్ గడఁ బ్రోలు చొచ్చి. కశా. 7. 83.

ఒజ్జబంతి వి. (√ఒజ్జ) విద్యార్థులు చూచి వ్రాఁత వ్రాయుటకై ఉపాధ్యాయుఁడు వ్రాసెడు పంక్తి, మేలుబంతి, ఒరవడి

సీ. తనకులాచారవర్తన వైష్ణవాచారపర్యాయముల కొజ్జబంతి గాఁగ. పాండు 1. 20

ఒజ్జలికము — ఒజ్జనము.

ఉ. చిత్తరుబొత్తరుల్ నడ భజించి రనన్ జిగి నీలికాసె దళుక్కొత్తెడు పాత్రకత్తియల కొజ్జలికంబు వహించి కోహళుం,దత్తిలు నైనఁ గాదనెడునైపుణి మార్గవిధంబు దేశియున్, బెత్తము కేలఁ బూని వినిపింపఁగ నోపుదు రిందు నట్టువల్. చం. రా. 3 64.

ఒజ్జసాని వి. (ఒజ్జ) ఉపాధ్యాయుని భార్య, గురుని భార్య.

ద్వి. చపలాత్ముఁ డా యొజ్జసాని కిట్లనియె. ద్వి. హరిశ్చ. ఉ. 1080.

గీ. ....తనరు నుపాధ్యాయ భార్య యొజ్జ, సాని యన...ఆం. భా. 2. 107.

ఒజ్ఝ — ఒజ్జ

ఉ. అజ్ఝషలోచనల్ పలుకునప్పుడు విప్రులు హోమవేళ మీ,రొజ్ఝలు రండు తెండు సమిదుత్కర మీయవధాని బ్రహ్మ యీ,యజ్ఝములోని యాపనస యన్న వసిష్ఠులు మీరు శ్రౌతమా, దజ్ఝరె యంచుఁ బంచుకొని రందఱు వేల్చుచు ద్రవ్యదక్షిణల్. పాంచా. 4. 25. (ప్రయోగాంతరము లేదు.)

ఒట్టు అ. క్రి. 1. జనించు; కలుగు.

ఉ అట్టినృపాలకీటముల నాజి నెదుర్పఁగ లేని
వానియ,ట్లొట్టిన భీతిమై నిటు పయోధిశర
ణ్యుఁడవై తివి.... భాగ. 10. ఉ. 263.

క. పెట్టినవానికిఁ గలిమియుఁ, బెట్టనిమనుజు
నకు లేమి పెంపగుచుండున్, బెట్టుటయుఁ
బెట్టకుండుట, యొట్టిన తన సుకృతదుష్కృ
తోన్నతి చేతన్. శేష. 3. 245.

2. ప్రజ్వలించు, మండు.

ఉ. పెట్టనికోట నీకు హరి భీముఁడు నర్జునుఁ
డున్ రణంబునం, దొట్టినమంట లాకొలఁది
యోధుల సాత్యకియున్ విరాటుఁడుం.
భార. ఉద్యో. 1. 207.

ఉ. ...తత్ప్రతిహారపాలకుం, దొట్టినమంట
వోలెఁ గడు నుగ్రతఁ బేర్చిన... నిర్వ. 4. 54.

చ. ఎఱిఁగి యెఱింగి మృత్యువు పయిం జను
దెంచునె యెట్టివాఁడు ని,ట్లుఱక సురా
సురాదులకు నొట్టిన చిచ్చగుచున్న నన్ను
నె,త్తెఱఁగున నోర్వవచ్చు నొకో ... భా.
రా. యు. 789.

స. క్రి. 1. ఉంచు, పెట్టు.

ఉ. ఇట్టిది క్రూరకర్మ మని యింతక కొంకక
లక్కయింటఁ జి,చ్చొట్టితి... భార. శల్య.
2. 134.

ఉ కట్టిరి సన్నపుం దమువుఁగావి కటీతటి మేని
తీఁగపై, నొట్టిరి కమ్మపుప్పొడి. విక్ర.
4. 160. (ఇట 'చల్లు' అని భావము)

2. దహించు, కాల్చు.

క. ...పెనుమంటలయం,దొట్టుదు రొడళ్లు వలి
యన్.మట్టుదు రప్పాపచిత్తు మత్తుం బెలు
చన్. భాగ. 3. 988.

3. సం. క్రి. త్రాగు.

చ. కెరువులు మెట్టుచున్ వనలఁ దేనియ
యొట్టుచుఁ గూర్కి దిట్టుచున్. బహుళ. 2. 27.

వి. (క, త. ఒట్టు.) శపథము, ప్రతిజ్ఞ; శాపము.

గీ. నలువు మెఱయంగఁ బెద్దలనాఁటనుండి,
మున్ను దమయింట దాఁకొని యున్న నిన్ను
మూలదేవర విల్లెత్తఁ జాలు మేటి,కిత్తుఁ
దవకమెన్న వంచు నొట్టిడుక యతఁడు. అచ్చ.
రా. బాల. 120.

క. ఒట్టిడుకొంటివి గద నీ,కెట్టిరహస్యంబు
దాఁప నే వని.... ప్రభా. 1. 128.

క. ఎట్టిపదార్థము లబ్బిన, నొట్టిడిన ట్లంట
వోవ నొల్లక మదిలో,గట్టియగు దిట్టతన
మది,యిట్టలముగ ధృతి యనంగ నెందును
బరఁగున్. కావ్యా. 1. ఉల్లా. 107.

ఒట్టుగొను — ఒట్టుపెట్టుకొను.

సీ. ...శ్రేష్ఠశూద్రాదులకును, బితృదేవభోజ్య
ముల్ పెట్టినఁ దల్లితోఁబుట్టువు వేఁ
దానొట్టుగొన్న ...గీ అతఁడు తా నచ్చు
నృపతికి శతపణములు. విజ్ఞా. ప్రా. 60.

ఒట్టుపెట్టు — శపించు.

అ. ....గర్వంబు గిర్వంబు, మడుపనైతి నేని
నొట్టుపెట్టు. దశకు 6. 54.

ఒడఁగూడు అ. క్రి. 1 కలయు, కూడు.

క. ... పాండుతనయులు వినయాన్వితులు
గుమారక్రీడారతు లయి యొడఁగూడి
ధార్తరాష్ట్రులతోడన్. భార. ఆది.
5. 163.

గీ దొరకుఁ గులనాశనుం డనుదూఱు మేలె,
పాండవులతోడ నొడఁగూడి బ్రదుకవయ్య.
భార. ఉద్యో. 3. 341. (ఒడఁగూడి — మైత్రి కలిగి. కలసి మెలసి) కాశ.
1. 158.

2. సిద్ధించు, కలుగు, లభించు, ప్రాప్తించు.

చ. ...వరూథితోడ నవరూథికి సజ్జనుతోడఁ
గష్టదు,ర్జనునకు నెవ్విధంబునను సఖ్యము
దా నొడఁగూడ నేర్చునే. భార. ఆది.
5. 204.

సీ. ...ఈదివస మతిక్రమింప,కుండంగఁ గోక
యెట్లొడఁగూడు నిష్కాగభవన మెప్పాట
వెల్వడఁగఁ గోలు. భార. ఆది. 1. 114.

క. ఆచారపరత వేకువ,లేచి పఠింపుము కుమార
శేఖర్షక యా,శ్రీచింతామణి మంత్రము,
ప్రాచికి నభిముఖుఁడవై శుభం బొడఁ
గూడున్. నైష. 6. 20.

క. ఒడఁగూడినసామ్రాజ్యము, వదలుచ దిగఁ
ద్రావిచనిన నళినజములు నిన్,గడుఁ బేద

మనసువాఁడని, చెడనాడుదురు ... భార. శాం. 1. 117.

గీ. అబ్ధి నొడఁగూడె రత్నాకరాహ్వయంబు. కాశీ. 3. 117.

3. వర్తిల్లు, ఉండు.

క. నడవడి యనుమున్నిటం, గడవం బెట్టంగ నోడ కరణిం దగి తా, నొడఁగూడు ననిన సత్యము, గడచినగుణ మింక నొండు గలదే యరయన్. భార. ఉద్యో. 2. 39.

4. ప్రోగుపడు. సంఘీభవించు.

క. అమవస గావున నేఁడ, క్కమలజుఁ గొలువఁగ మహర్షిగణములు పితృసంఘములును బోదురు బ్రహ్మాండమునం గలవార లం దొడఁగూడంగాన్. భార. ఆది. 5. 66

5. పీలగు, అనుకూలమగు.

సీ. ...ఇందఱఁ గొనిపోయి తేని వత్తుఁ. గీ. గూర్చుకొని పోవ నీ కొడఁగూడె నేని, యట్లు గాకున్న విచ్చేయు మథవ... హర. 2. 136. (ప్రయోగాంతరము కనఁబడదు.)

వ. క్రి. పొందు.

క. తనమూడగుధనదదిశాం, గన నిముఁ దొడఁగూడఁ బోక గని యామ్యదిశాం, గన నొచ్చి...కు. సం. 4. 442.

చూ: ఒడఁగూర్చు.

ఒడఁగూర్చు స. క్రి. (√ఒడఁగూడు.) ఒడఁగూడఁ జేయు

1. కూర్చు.

గీ. గిరిజ నొడఁగూర్చి వరదుచే వరము వడయ, నోపుఁబొ మ్మని సమ్మిమ్మ యే మున్న చోట, నెట్టవిడుమర వచ్చె ... కు. సం. 5. 552.

2. లభింపఁజేయు.

క. ఆపదఁ గడవం బెట్టఁగ, నోపి శుభం బైన దాని నొడఁగూర్పను మా, కీపుట్టువునకుఁ బాండు, క్ష్మాపాలుఁడు నిన్నుఁ జూపి చనియె మహాత్మా. భార. ఉద్యో. 3. 6.

గీ. ఈప్సితార్థంబు లొడఁగూర్చు నిదిలతాంగి. పారి. 1. 53.

3. సిద్ధపఱచు, అమర్చు.

సీ. ఆఁకొని యొడఁగూర్చి యన్నంబు దళి యకు వచ్చినఁ గుడువని వానిథంగి. భార. శాం. 1. 64.

సీ. దేవకార్యకు దూపదీపాదు లొడఁగూర్చి... హర. 2. 128.

4. చేర్చు, ప్రోగుచేయు.

గీ. అచట నచ్చట నున్న కావ్యాగములఁ, దెలిసి సత్కవి సౌకర్యసిద్ధికొఱకు, నొక్క చోటనె యొడఁగూర్ప నుత్సహించి. సత్క థావర్తి విశ్వేశ చక్రవర్తి. కావ్య. 1. 9.

5. సిద్ధింపఁజేయు, నెఱవేర్చు.

క. స్వాగతమే మీ యిద్దఱ, యాగమనంబునకు హేతు వగుకోర్కి యను, ద్వేగంబున నెఱిఁగింపుఁడు, వేగమ యొడఁగూర్తు నెల్లవిధముల దానిన్. భార. ద్రో. 2. 362.

మ. ...వేఁడు మభీష్టం బొడఁగూర్తు ... ఉ రా. 2. 203. విజ. వి. 2. 175

6. కలిగించు.

(కీచకుఁడు) క. చిడిముడిపడుచు నెదురుసనఁ గడఁగుచు...దుర్విలాసం బొడలికి నొడఁ గూర్చుచుండ...భార. విరా. 2. 114.

ఒడఁబడిక వి. (√ఒడఁబడు) 1. సమ్మతి, అంగీకారము.

క. ఏకైకము నోదరనా, కౌకులు నను బద్ధము లకు నొగి నేత్వాత్వానీకము వక లగుఁ గొందఱు, గైకొందురు వృద్ధివకులు కవు లొడఁబడికన్. కావ్య. 7. 72.

గీ. కాశి పుట్టించు దాని కవ్వథికులెల్ల, నొడఁబడిక మీఁదనే మిన్కు లొసఁగి రపుడు. శుక. 4. 7.

2. అంగీకారసూచక మగుపత్త్రము.

(వ్యవ) వ్యవహారము పరిష్కరించుకొని వారు ఒడంబడికలు వ్రాసికొన్నారు.

ఒడఁబడు అ. క్రి. (వి. ఒడంబడు, ఒడబడు. త. ఉడన్‌పడు.) 1. అనుమతించు, ఒప్పుకొను.

చ. ఎడపక యర్ఘ్య మచ్యుతున కిచ్చితి మిచ్చిన దీని కిం దొడఁబడ మని దుర్జనత్వమునఁ బల్కెడు వీరులమస్తకంబుపై, విడిదొడ

వంచుఁ దాఁ జరణ మెత్తె నఘన్ సహదేవుఁడు...భార. సభా. 2. 30.

క. ...మేను వెలిగ వట వో,నొడఁబడ వని పలికె బ్రాహ్మణోత్తముఁడు. భార. శాం. 4. 189.

2. సంతోషించు.

క. ...భక్తికి,నొడఁబడి యాయమకు ముక్తి యొసఁగవె రుద్రా. శివ. సా. 486.

మాలిని... ధర్మతనూజుఁడు... అమ్మునినాథ వరేణ్యునకుఁ వినయమ్మున మ్రొక్కి సమున్నత పీ,ఠమ్మున నుంచి యథావిధి పూజ లొడంబడఁ జేసి... భార. ఆది. 3. 91.

3. వాక్యాలంకారము.

చ. ...నేఁడు పన్నగమునోరికి వీరికి నొక్కలంకెగా,నొడఁబడ నేల చేసె విధి యోడక నేయుఁగదయ్య క్రౌర్యముల్. భాగ. 10. పూ. 478.

స. క్రి. సహించు, ఓర్చు.

ఉ. ....విధాత నిర్దయుఁ డొడంబడునే కడు మేలివస్తువుల్, పెక్కుదినంబు లున్కి.... భార. ద్రో. 2. 240.

జ: ఒడఁబడిక, ఒడఁబఱుచు. ఒడఁబాటు.

ఒడఁబఱుచు(ర్చు) స. క్రి. (√ఒడఁబడు) ఒడఁబడఁజేయు, ఒప్పించు, ఆమోదింపఁజేయు

వ. అమ్మొఱకుల నెమ్మెయినైనను.

క. ఒడఁబఱిచి మాకు వారికిఁ, బుడమి సగము గాఁగఁజేసి పొందిపొసఁగి యుండెడువట్టి తెలుఁగు సేయుట కడు మేలు .... భార. ఉద్యో. 3. 77, 78.

ద్వి. అడుగులఁ బడి సిరియాలుండు దపసి, నొడఁ బర్చి యింటికి వడి నేఁగుదెంచి. బస. పు. 4. 389. పం.

ఒడఁబాటు వి. (√ఒడఁబడు.) 1. సమ్మతి, ఒప్పుదల, అంగీకారము.

క. అనుచు నొడఁబాటు లేకు,న్నను నయ్యుత్తరుని నొగల నడుకొన నిడి తా,నును రథ మెక్కి రథికుఁ డయి, చనియె నరుఁడు జమ్మి చేం సమ్మదలీలన్. భార. విరా. 4. 84.

2. సంధి.

ఆ. మేలు గాఁగ నీకుఁ బోలినట్లయిన సం, దరిగి మేము వారు నర్థిఁ బొంది,యుండు వట్లు గాఁగ నొడఁబాటు గావింపు, మెల్ల భంగి మనకు నిదియ లెస్స. భార. ఉద్యో. 3. 33.

క. అనివను వెండియు నొడఁబా,టునకుఁ జొరని దానికిం గొడుకుతోడఁ గడుం,గినిసి ధరణీశ్వరుం డి,ట్లనుఁ గొలువున నున్నవార లందఱు వినఁగన్. భార. ఉద్యో. 2. 283.

ఒడగోలుగొను స. క్రి. (ఒడమె? ఒడలు?+కోలు +కొను) అడగోలుగొను, అపహరించు.

వ. మనుష్యుండు పుట్టినకోలె నిడుములంబడి గడించినయొడమి పుడమి జేఁ డలిగి గడియ తడవులోన నొడగోలుగొన శక్తుం డగు నట్లు గృహాగతుం డగు నతిథి తిరస్కృతుం డైయతనిపూర్వార్జితసుకృతంబు లన్నియు నపహరింపంజాలు... భోజరా. 3. 124.

ఒడచూఱ వి. (ఒడమె? ఒడలు? +చూఱ) కొల్ల, దోఁపుడు.

ద్వి. ఒట్టినదొమ్మొల్ల నొడచూఱ గాఁగఁ, ఒట్టి లేదనుసర్వ భటకులాం ద్వి. పరమ. 4. 321. పా.

ఒడదోలు వి. (ఒడలు+తోలు?—'వడదోలు' శ. ర. బ్రౌ. 'ఒడదోలు' చి. ని. ఇంకనువిచార్యము.) వేఁటకాండ్రు తొడుగుకొను తోలు కవచము.

సీ. మెడను బున్కల పేరు మేటి తామరలునాఁ దోలుదుప్పటి యొడదోలు గాఁగ. కాశీ. 4. 178.

గీ. చల్లడంబులు నొడదోళ్లుఁ జలిదికూళ్ల, చిక్కములు ... దాల్చి .. భిల్లవరులు. వరాహ. 4. 72.

క. ఒడదోళ్లును ముప్పిళ్లును, వడిదంబులు .... గెడలున్ ధరియించి భటులు కెలఁకులఁ గొల్వన్. భల్లా. 3. ఆ. ('వడదోలు' అని 'గెడ'. క్రింది శ. ర పా.)

ఒడపి వి. గండి, రంధ్రము.

క. జుఱుజుఱు కని నెత్తురు వెలి,కుఱుకుచు రొద సేయ వఱితియొడపిని యూర్పుల్,

పఱవ మిడిగ్రుడ్లు వడఁకఁగఁ, గొఱ ప్రాణముతోడఁ దన్నికొను నమ్మొదవున్. ఆము. 3. 23.

ఒడమె(మి) వి. (క. ఒడమె. త. ఉడైమై.) 1. ధనము, సొమ్ము; సంపత్తు.

ఆ. ఒడమె లేనివాఁడు నడపీనుఁగను నహు, షోక్తి వినమె దాని మీఁద వలదె. భార. శాం. 1. 49

(ప్రాఁత ప్రతిపాఠము.)

క. ఒడమెయన సొమ్మనంగా, విడిముడియన రొక్కమనఁగ విత్తంబునకున్, బుడమిని నామములగు...ఆం సం. స్థా. 30.

గీ. పడఁతు లేపునఁ బద్మిని యొడమి యెల్లఁ, బాఱఁగొని...కు. సం. 9. 290.

2. నగ, భూషణము.

సీ. ఒడమెలు సొమ్ములు తొడవు లనఁగఁ జెల్లు భూషణాఖ్యలు... సాం. ని. మా. 48.

ఒడయఁడు వి. (క. ఒడెయ — స్వామి, ప్రభువు. త. ఉడైయవన్ - స్వామి - ఉడై — ఐశ్వర్యము,స్వామ్యము.) 1. ప్రభువు, రాజు.

గీ. శేషజనత కొడయనిఁ జేయవచ్చు, వాసుదేవుని మనుమని వజ్రదేవు. భార. మౌ. 38.

ద్వి. పెనుపొందు నప్పురిపే రేమి దేవ, యొనరంగ నేలెడియొడయఁ డెవ్వాఁడు. ద్వి. హరిశ్చ. ఉ. 121. పొ. 7. పం.

ఉ. అత్తఱి జోగివేల్పుటొడయం డెద నాతని మెచ్చి...అచ్చ. రా. బాల. 126. (జోగివేల్పు టొడయఁడు — మునీంద్రుఁడు.)

2. పతి, భర్త.

సీ. తదనురూపంబుగాఁ దత్సభాజనములు నీ యూరుఁ బేరును నెమ్మి నడిగి, రడిగి యాతఁ డొడయఁ డగు మాన్యపాత్మజకని కార్య గతి దేరనాడి నన్ను. గీ. మరలఁ బనిచిరి... భోజరా 8. 261.

విజ. 1. స్వామి, యజమానుఁడు.

క. కాంచి హర్షించి శబలి,యంచున్ బిలుచుటయు నొడయఁ డరుదెంచినవాఁడంచు నది దూడతోఁ జను,దెంచి తనువు మూర్కొనంగ ద్విజుఁ డిం పొదవన్. ఉ. రా. 6. 359.

2. శ్రేష్ఠుఁడు.

గీ. ...దైత్యేంద్రుదాడి,కోడి దివి వీడి శచిఁ గూడి యుర్విఁ జేరె. నడుగుచూపరిబడ దారి యొడయనింటి, కోడికోడిగముల వేల్పు ప్రోడ యపుడు. దశా. 5. 26.

ఒడయదేవర - జంగముదేవర. జంగమయ్య.

ద్వి. ఒడయదేవళ్లు లక్షోపలక్షలును, నరుగుదెంతురుగాని యందొక్కరైనఁ, దిరిగియుఁ జూఁడరా దివ్యపీఠంబు, ప్రభు. 21. పొ 16, 17- పం.

ఒడయుఁడు — ఒడయఁడు.

(స్వామి, యజమానుఁడు.)

ఆ. .. గృహ,యుక్తుఁ డోషధులకు నొడయుఁ డగుట. భార. శాం. 5. 312. (గృహయుక్తుఁడు - గృహస్థు)

(అధికారి)

సీ. ఋతుమతి గాక శుద్ధతయుఁ గల్గినయుంతి కన్య తత్పరిణయకరణమునకు, నొడయులు విను తల్లియును దండ్రియును...భార. అను. 5. 285.

(ప్రభువు)

గీ. యువతి మండలముల కొడయుఁడవు గమ్ము జై. భా. 5. 117. (శ. ర. పా.)

జ: ఒడయురాలు.

ఒడయురాలు విజ. (√ఒడయుఁడు.) స్వామిని, యజమానురాలు.

సీ. .... తల్లిదండ్రులును బాంధవజనులును, గారు నిన్నిఁకఁ గర్తలు విను నీవ యొడయురాలవు నీకు నుజ్జ్వలాంగి. భార. అర. 7. 837. (స్వతంత్రురాలవు - అని భావము.)

ఒడలిచూపొడయఁడు వి. (√ఒడలు)-ఒడలి నిండ కన్నులుగలవాఁడు — సహస్రాక్షుఁడు, దేవేంద్రుఁడు ఆం. సం. దేవ. 17. అచ్చ. రా. కిష్కిం. 41. (శ్లే. ఒడలిచూపుల తేఁడు. పె. శకుం. 2. 214.)

ఒడలు వి. దే. (క. ఒడల్. త. ఉడల్.) దేహము.

గీ. ...అప్పగ్వ్రతమునఁ, బడినవడిఁజేసి శాలకు
నొడలు దాఁకి, యాతణంబ రా లెల్ల
నుగ్గయ్యెఁ జూవె. భార. ఆది. 6. 281.

క. పగవారియింటఁ గుడిచిన నగుఁ దమ కను
మాన మమృత మైనను దారుం, బగతునకుఁ
గుడువఁ బెట్టఁగఁ, దగ దొడలుల కెప్పు డె
వ్విధము వాటిలునో. భార. ఉద్యో 3. 224.

చ. ఒడలను బ్రాణముల్ గలుగ నూరక యుం
డుదురే త్రిగర్తులు...భార. ద్రో. 1. 248.

శా. ఈ నెంతేఁ గడుఁ జాల హెచ్చఁగ నొడ
ళ్లెంతేఁ జెమర్పంగ...పరమ. 2. 182.

మ. ...ఒడల్. తిరమే... మనుచ. 2. 65.

లయగ్రాహి ... మీయునికి చింత కొడ లై
యునికి దోఁచెన్. కళ. 4. 163. (ఇట ఆస్పదము అని భావము.)

ఒడలెత్తు – దేహముధరించు, జన్మమెత్తు, పుట్టు.

ఉ ఈయఖిలాండసృష్టి నొడలెత్తినధన్యుల
నెల్ల నేను నీ,కై యిదె....శా,లా యిటు
చిత్ర విన్యాసనలక్ష్యులఁ జేసితి... హరి. ఉ. 7. 115.

జ: ఒడలిచూపొడయఁడు.

ఒడి¹ వి. 1. బాలకాదులను గూర్చుండఁబెట్టుట కనుకూలముగ నుంచిన తొడల పై భాగము, ఉత్సంగము.

సీ. తమకించి యొడి నుంచి తమ్మిఁ బోలిన
మోము జిగిదక్క మోములు చేర్చి చేర్చి.
ఉ. రా 4. 217.

2. ఒడిసైఁగట్టుకొనుబట్ట, వస్త్రపుటి ఆం. భా. 2 158.

ఉ. చి చ్చొడిఁ గట్టినట్టు చెడుసింహసటాటచ్ఛ
లూడ్చు పూన్కికిన్, జొచ్చుమదాంధు
బోల్కిఁ దనకూరత రావణుమీఁదఁ బావఁ
గా, వచ్చెఁ గదా మధుండు...ఉ. రా.
4. 128. కుశ. 3. 179.

3. పశుయోని.

ఉదా: ఆవునకు ఒడిజారినది. నేఁడో రేపో దూడ వేయును. (వ్యా).

జ: ఒడిఁబ్రాలు, ఒడికట్టు.

ఒడి² వి. (√ఒడియు¹) ఒడుపు.

క. కడు వెఱఁగంది మురాంతకుఁ, డొడి
దప్పిన పాముపోలె నుండఁగ మఱి దా,
నొడిసెల కొన్నల గాడెడి, పడుపువఁ జొం
ద్రుండు జాలవైచెం జెలుచన్. ఉ. హరి.
3. 103.

ఒడిఁబ్రాలు వి. బ. (√ఒడి¹) మంగళార్థము నూతన వధువునకు నొడిలోఁ గట్టు బియ్యము.

ఇట్లే – ఒడిబియ్యము.

ద్వి కడుమించు నపరంజికమ్మి తోఁపులును,
నొడిబియ్యమిడి....ద్వి. పరమ. 5. 483.
పా.

ఒడికట్టు అ. క్రి. (√ఒడి¹) ఒడిపట్టు, (నిందాదులు) వచ్చిన రానిమ్మని భరింప సిద్ధపడు.

క. ...నిందకు నొడికట్టితివు నీచచరిత్రా. భా. రా. యు. 1835.

క. అడవులఁ బదునాల్గేఁడులు, గొడివెల కొడి
గట్టి సాఁకుకొంటిని మమ్మా.బడలిక నిపు
డిజ్జగడపుఁ, బుడమిం బవళించి నిదుర
వోయితొ తండ్రి. అచ్చ రా. యు 393.

వి. 1. ఒడి ప్రదేశమునఁ గట్టుకొనెడు కట్టు.

(జంగమవేషవర్ణనము) సీ కుట్టిన చెంగావి
గుడ్డల యొడికట్టుఁ బొంకపుఁ దామ్రతా
టంకములును. కాశ. 4. 54.

2. (క ఒడి – నడుము) ఒడ్డాణము. (శ. ర.)

ఒడికట్టుబియ్యము – ఒడిఁబ్రాలు.

ఒడిశము విశే. 1. మనోహరము, ఇంపైనది.

చ. కుడిచినపిమ్మటం గుసుమకోమల విస్తృత
సంస్తరంబుగా, నొడిశపుసెజ్జనేసి ప్రియుఁ
డొయ్యన నందు శయింప ... భార, అర.
5. 11.

సరసిజవృత్తము. కప్పుఁగఁ దోలున్ గొప్పన
జాలుగ గమవినుకుల యొడిశములగు నరు
లున్. యయా. 2. 46.

ఉ ...వ, స్మిఱఁగ శావమేని వొకవిం బురిఁ
గానవియట్లుగాఁగ మేన్, గాజియవెట్టి
కైవడ నొడిశంబుగ నందుదు జెల్లకూర

లున్ భార. విరా. 1. 77. (ఇట 'రుచ్యము' అని భావము.)

క. సంశుద్ధి విడిచి మునుగల సంబంధం బెడలకుండ సప్తవిభక్త్యాడంబర మడరించిన నొడికంబగు సద్ధి యనంగఁ గవులకుఁ జెప్పన్. కావ్యా. 4. ఉల్లా. 21. (ఇట 'శ్రావ్యము' అని భావము)

2. నేర్పరి.

సీ. గజపతినరపతిఖ్యాథర్త లంపిన యొడికంపు రాయబా ర్లొక్క వంక. తపతీ. 1. 14.

3. ఇది సందర్భమును బట్టి 'యుక్తము' మున్నగు మఱికొన్ని యర్థముల నిచ్చును.

చ. ...నేల నొడికంబుగ నేఁగినమాడ్కి నాహరుల్, చనియెడు నంబుపూరము శిలాసదృశంబుగఁ జేయు నావుడున్. ఉ. హరి. 2. 48. (ఇట 'అప్రతిహతముగా' అని భావము.)

ఉ. ....ఒకింత యాఁకటన్, గాయము డయ్యనీక యొడికంబుగ నన్నము వెట్టు...ఉ. రా 1. 200. (ఇట 'తృప్తికరముగా' అని భావము.)

చ. గవుసెన దీసి... మెట్టు లొడికంబుగ నొత్తి స్వరంబు లన్నియున్, సవురు వహింప.... ఉ. రా. 6. 134.

వి. 1. మనోజ్ఞత, ఇంపు, అందము.

చ. ....మెఱుంగులకట్లదండయుం, గనుఁగవఁ గల్గు తేఁటి యొడికంబును సంది కడెంబు మించన,వ్వనిత యువాంతరంగమృగవాగుర యై మెలఁగున్ గృహంబునన్. శుక. 3 105.

2. ఉపాయము, నేర్పు.

చ. ఒడికముతోఁ బ్రయత్నమున నొక్క మహాశిలఁ గొండమీఁదికిన్, గడపఁగ భార మచ్చటది గ్రక్కున భూమికి డిగ్గఁ ద్రోవఁగాఁ, గడు సులభంబ....నా. పంచ. 1. 107.

3. ప్రేమము, వాత్సల్యము.

క. తనయఁ గని గారవంబున, ననుదినమును సావధానయై యొడికమునం, బెనిచి ... దశకు. 6. 13.

ఒడికారము వి. ఉద్రేకము.

రగడ. కా రనకే యొడికారపుఁగింకమ... యయా 4. 25. (ఇది యింకను విచార్యము-అని శ. ర)

ఒడిత్రాడు వి. (√ఒడి²) వేఁటాడుటకుఁ దగిన సాధన విశేషము.

వ. .... జిగురుఁగండెలుఁ దీపుఁద్రాళ్లు నొడిత్రాళ్లుఁ దలముళ్లుగొని...కాశీ. 3. 46.

ఒడిదామర వి. వృక్ష విశేషము (శ. ర.)

ఒడిదారము వి. (శ. ఒడి - నడుము.) స్త్రీల మొలనూలు.

ద్వి. మొనపి నౌన్నాటంకముల యొడిదార, మునకుఁ గాఁదగదె యమ్ముద్దియ చీర.... ద్వి. శో. భాగ. 10. స్కం. (శ. ర.)

సీ. చెలువంపు నెఱికకుచ్చెలలపైఁ బచ్చరా మొగపుల యొడిదారములు వొసంగ. రఘునాథ రామాయణము. 2. 103.

ఒడిపిలి వి. ఒకవిధమగు బియ్యము (ఆహారవిశేషము-అని బ్రౌ. శ. ర.)

క. ఓలింగమ విను నివ్వరి, ప్రాలును నొడిపిళ్ళు గుమకుఁబ్రాలును వెదురుం, బ్రాలును నవరపు మెకముల, పాలును గల వచట నీకుఁ బాయసమునకున్. కాశీ. 3. 67.

ద్వి. అడవుల మనుఁబిళ్ళ కడు మంచిపాలు,నొడిపిలి పాసెంబు నడుపనేతులును. బస. పు. 3. 660. పం.

ఒడియించు స. క్రి. (√ఒడియు¹) ఒడియఁజేయు. (లాగించు, తీయించు)

సీ. ఇదె నాదువిభునిచే నీవదాన్యనగ బు నొడియించుకొని యేఁగుచున్నదాన. పారి. 4. 58.

గీ. ఎసఁగు నొడియించె ననఁగఁ దీయించె ననుట. ఆం. భా. 3. 182.

ఒడియు¹ స. క్రి. 1. హఠాత్తుగాఁ బట్టుకొను.

గీ. పడ కతఁడు వానిముందల నొడిసి తిగిచి, పుడమిఁ బడఁ ద్రోచి బలిమి మక్కడఁగఁ బట్టె. జై. భా. 3. 113.

సీ. ఘోరగృధ్రము సుకుమారబాగాంగనఁ

బట్టుగతి నొడియంగఁ గాలుకరణి. భార. విరా. 2. 128.

గీ. అళరావళి నమ్మనుజాళినుండు, లీల మృగదంశకము మశకాలి నొడిసి, చప్పరించు విధంబున శాతదీర్ఘ, దంష్ట్రికలఁ జప్పరించి రౌద్రమునఁ గెరలి. మనుచ. 4. 112.

2. (క. త. ఒడి.) విదారించు, చీల్చు; నశింపఁ జేయు.

క. నాకభిముఖమై క్రమ్మఱఁ, గాక మొన్నడియంగ రాక గనుఁగొని కిన్కం, గాకుత్థాన్వయనాథుఁ డిషీకము మంత్రించి వైచెఁ జెన్నఁటికాకిన్. భా రా. సుం. 318.

సీ. భోగభాగాభోగభాగన ఘృణిచింత్నరత్నదీప్తులు తమిస్రంబు నొలియ. దశా. 1. 206.

గీ. ఇంద్రజాలంబు పన్నక యెటుల నొడియ, వచ్చు ననిమిషబలముల....దశా. 2. 409.

అ. క్రి. ఒడుపు వేసికొనియుండు, (పట్టుకొనుట, కొట్టుట, మొదలగువానికి) వీలు చూచుచుండు, కాచికొనియుండు.

వ. జుట్టునట్టునపిట్టలు కటిఁ లువ తెఱవ లను తలంపు తెంపున ఒడల కొడియ వడివడిం దీవయురెయ్యల లూఁగుమగువల...యయా. 4. 18.

సీ. కొన్ని జాగిలములు కోలాగ్రమున నిల్వ నొక కొన్ని వెనుక కాలికిని నొడియు. రా. వి. 3. 66.

ద్వి. కడఁకతో నొకదుష్టకాకంబు కాల,నొడియుచు గాని పేయుచు నున్నఁ జూచి. రం. రా. అయో. 121. పా. 11. పం.

జ: ఒడి^{2}, ఒడిత్రాడు, ఒడియించు, ఒడుపరి, ఒడుపు.

ఒడియు^{2} – వడియు. అ. క్రి. (క. ఒడి.) 1. కాలు.

ద్వి. ....నిర్ఝరవృత్తి విషము, లుడుగక ముఖమున నొడియ ... ద్వి హరిశ్చ. పూ. 1979.

2. వ్యాపించు,

క. నెలవొడిచెం దెంగలువలు,వలి విడిచెం జక్రవాక నయనోదకముల్, జలజల వడిసెన్వెన్నెల, జిలజిల దిక్కులకు నొడిసెఁ జీఁకటు లెడసెన్. రంగా. 3. 187.

ఒడిసె(సియ) వి. ఒకానొకచెట్టు.

వ. ....కొడిసెల నొడిసెల నందుగుల నిందుగుల...పి. శకుం. 2. 14.

ఒడిసెగర్ద వి. బిళ్లరోగము (గ్రా).

ఒడిసెప్రాలు వి. బ. వన్యధాన్యవిశేషము.

వ. ....ఒడిసెప్రాలు దూసరిబియ్యంబు నివ్వరివడ్లు గునుకు లూద లాదిగాఁ గలుగు వన్యధాన్యంబులు...పి. శకుం 3. 12.

ఒడిసెల వి. ఱాలు విసరివేయుటకై నడుమ పర్వలు పఁబడిన చిన్న చిక్కముగల త్రాడు, డేపణి.

సీ. ....ఒవరుదంచనముల నొడిసెలలను,జాలంగ నెందును సవరించుట... గీ ఓలిఁగర్జంబుగా నెల్ల యోధులకును. జెప్పి .... హరి. ఉ. 2. 15.

ఉ. .... పిట్టలన్, జెంచెతలార్చి వ్రేయుదురు చిత్రముగా నొడిసెళ్ల కావాఁమూ, లాంచిత దీధితుల్ చిఱుతలైన గనుంగవమీఁదఁ బర్వఁగన్. కాశ. 3. 10.

చ ఒడిసెలరాతిచందమున నుర్వడి సింగిణికోల వాలుకై ,వడిలగు డాఁకటం బలుచువై ఖరి ....సారంగ. 1. 93.

జ: ఒడిసెలకాఁడు.

ఒడిసెలకాఁడు వి. (√ఒడిసెల) ఒడిసెల వేయువాఁడు.

సీ. ... ఈఁకెల నెలకట్టియలను వ్రేయుఁ డొడిసెలకాండ్రను నొడ్డుఁ డెందు. హరి. ఉ. 1. 83.

ఒడుచు స. క్రి. (√ఓడు? పొడుచు?) 1 ఓడించు, జయించు, గెలుచు

గీ. మదముఁ గామంబుఁ గ్రోధంబు మత్సరంబు, లోభమును మోహమును నను లోనిసహజ, వైరివర్గంబు నొడిచిన నాఁడ యొడుచు, నక్రమంబున వెలుపలియహితతతుల. భార. ఆది. 3. 206.

క. కడు నధికుతోడఁ దొడరినఁ, బొడిచిన నొడిచినను బురుషపురుషగుణం బే,ర్పడుఁ గాక హీను నొడుచుట,కడఁదియె పౌరుషము

దానఁ గలుగునె చెపుమా. భార. సభా. 1. 128.

సీ. త్రైలోక్యభస్మసాత్కరణదీక్షాదక్షరూక్షాశుశుక్షణిరూఢి నొడిచి ... దశా. 2. 211.

(ఇట ఔపమ్యవాచకము)

2. అడఁచు, నశింపఁజేయు.

సీ. ...పుణ్య, పాపసంబంధంబుల నోపి బంధింపఁగఁ బడక మనోవృత్తి నొడిచి... భార. ఆది. 5. 60.

క. ...సూర్యోదయమున యజ్ఞతటాకోదకమునఁ గ్రుంకి మనుజుఁ డొడుచు నఘంబుల్. భీమ 6. 32.

3. పెఁద్రోచు, తీసివేయు.

సీ. ఇతతుండచాంచల్య మిల ననంటులజాడ్య మొడిచి యారెండింటిఁ దా నొకటిఁ జేసి. అహల్యా 3. 11.

4. బాధించు, నొంచు

సీ. సురుచిరోరులు గని కరులు బెగ్గిలఁ జేయుఁ గేశపాశముఁ గని కేకు లోడుచు. భా. రా. అర. 2. 303.

5. వధించు, చంపు.

వ. ... ఇద్దురంతకాంతారంబునం గల మృగసంతానంబు నొడిచి బహుసైన్యసమేతుండై మన యాశ్రమంబున కరుదెంచిన వాఁడు. పె. శ. కుం. 2. 118.

6. బలాత్కారముగా గ్రహించు; అపహరించు.

తే. ... ఆశక్తి నీంజాతుఁ, డొడిచికొనియెనె మొలకుచే మున్నతియ్య, పండు వెస నాఁచికొనిన నేర్పరియుఁ బోలె, భార. ద్రో. 5. 243. అర. 1. 55.

గీ. విశ్వనాథుండు దేహళివిఘ్నరాజు, గసని మొగసాల నధికారిగా నొనర్చెఁ, గాశిఁ జొర నీఁడు తనముద్ర గాని యెర, ముక్తినిధి నెవ్వఁ డొడుచునో మోస మనుచు. కాశీ. 5. 57. (చి. ని. పా.)

7. గ్రహించు, తెలియు.

వ. ప్రసంగవాక్యంబుల నింగితంబు నొడిచికొని ధరణీశుండు దానిం గారవించి... కేయూర. 4. 120.

ఒడుదొడుకు వి. 1 విషమము, నిమ్నోన్నతము. (నేల)

వ ...అడవికడ కొత్తికొని నడచి యొడుదొడుకగుడు...మనుచ. 4. 115.

2. కష్టముకలది (స్థితి).

(వ్యవ) వానిస్థితి మిక్కిలి ఒడుదొడుకుగా నున్నది.

వి. 1. విషమత్వము, నిమ్నోన్నతత్వము 2. కష్టస్థితి.

క. తరుణీమణిజఘనమునకు, దొరగాక తృణంబు పూని తుద లేక వసుంధర యొడుదొడుకులఁ బడిమహీధరములు చుట్టుపడి తావు దరలక యుండెన్. రసిక. 2. 98.

(పై రెండర్థములకు నిదే యుదాహరణము)

ఒడుపరి వి. (ఒడుపు+అరి) టక్కరి.

ద్వి. ఎడపరుల్ మదవతు లేవ పులుట్ట, లొడుపరులు...పండితా. పురా. 116 పొ.

ఒడుపు వి. (√ఒడియు¹) 1. పట్టుకొనుట మొదలగు వానికి అనుకూలమగుస్థితి. వీలు.

(శ్యేనము) వ. అప్పటికి నొడుపు దప్పి తొలంగి యెక్కడకేనియుం బోయె. కాశీ. 6. 293.

వ. ... అజ్ఞాలపాదంబు నత్యాంతలం పెఱింగి యొగసియుం దప్పఁ గ్రుంగియు దాఁటుకొనియుం దనమీఁద వ్రాలుకేలుదోయి యొడుపు దప్పించుకొనియె. నైష. 6, 46.

ద్వి. ఒడుపు దప్పినయట్టియురగంబుపోలెఁ, దడయక వచ్చిన తనపూన్కిఁ దప్పి. ద్వి. హరిశ్చ. పూ. 466.

(వ్యవ) పెద్దపులి మేఁకకై ఒడుపు వేసికొనియున్నది.

2. టక్కు, మాయ, (చూ. ఒడుపరి).

ఒడ్డగ వి. రెం డిఱ్ఱికొమ్ములు జత చేసి యేర్పఱచిన ఆయుధవిశేషము.

సీ. జింక కొమ్ములు రెండు చేర్చి యల్గు లమర్చి డాకేలఁబూన నొడ్డగవఁ బొడువ, సంగతి గలయది సింగోట యనఁగను దివిదారి కొమ్ము వాఁదేజరిల్లు అం. భా 2. 206.

ఒడ్డగించు స. క్రి. (√ఒడ్డగిల్లు) అతిశయింపఁజేయు.

(నృత్యవర్ణనము) ద్వి...అందియలు గదల్చుచును, హోహో యనుచు గతు లొడ్డగించుచును. పండితా. పర్వ. 271. పా.

ఒడ్డగిల్లు(లు అ. క్రి. 1. ఒఱగు, వ్రాలు.

గీ. దొడ్డవయిసున శీతాంశుఁ డొడ్డగిల్లె. భీమ 2. 46.

ఉ. రాజతనూజసేనలభరంబున మేదిని యొడ్డగిల్లినన్, ధూళము లెల్లఁ బెల్లొరగి పొల్పు వహించె.. భోజరా 4. 79.

ద్వి. చుక్కలుడుల్లె శేషుఁడు భీతిల్లె, దిక్కులు వ్రేల్లె నద్దివి యొడ్డగిల్లె, రం. రా. యు. 3018. పా. 7. పం.

2. స్రవించు.

క. బిడ్డఁడు మ్రొక్కినఁ దల్లులు, జడ్డన నంకముల నునిచి చన్నులతుదిఁ బా, లొడ్డగిలఁ బ్రేమభరమున, జడ్డువడం దడిపి రశ్రుజలముల ననఘా. భాగ. 1. 260.

శ్లో. తాః పుత్ర మంక మారోప్య స్నేహస్నుత పయోధరాః. సం. భాగ. 1. 11. 30.

3. అతిశయించు.

క. ... అపుడప్పలభుక్కుల కన్యావన్యఫలభుక్కులకుఁ, గల వయ్యెనందుఁ బైకొని గెలుపునఁ గపివీరు లొడ్డగిల దొరఁకొనినన్. రామా. 9. 54.

జః ఒడ్డగించు.

ఒడ్డగెడవు విశే. ఒకప్రక్క క్రింది కొఱగి మఱి యొకప్రక్క పైకి లేచినది, తలక్రిందైనది. విపర్యస్తము.

ఆ. పుడమి యెల్ల నొడ్డగెడ వయి గజవాజి, యుతముగాఁ గడంగి యుగ్రమృత్యు, ముఖము సొరఁగఁ దివురు మూర్ఖత మాన్చుట, యధికమైన పుణ్య మనఘ చరిత భార. ఉద్యో. 3. 288.

ఆ. కెడసె హయము లొడ్డగెడవయ్యె రథములు, చాఁపకట్టుపడియె సామజములు. భార. భీష్మ. 2. 165

సీ. తన పెండ్లిఁ జూడంగ దక్షిణదిక్చరాచరభూతములు హిమశైలమునకుఁ, జనుదేర నుత్తరాశాభూమి క్రుంగి దక్షిణభూమి కడు నొడ్డగెడవు గాఁగ. కాశీ. 1. 108. భీమ. 2 7. భార. భీష్మ. 3. 320.

ఒడ్డణము - ఒడ్డాణము. వి. (క. ఒడ్డణ.) ఒడ్డాణము, కాంచి.

సీ. ...ఒడ్డాణంబు కమరి యొడ్డణ మనఁ గాంచి వెలయు. ఆం. భా. 2 150.

సీ. పదివన్నియలకోట పసిఁడి యొడ్డణముగా సౌధశృంగము లురోజములు గాఁగ. దశా. 3. 116.

ఒడ్డనము వి. (√ఒడ్డు¹.) 1. (జూదమున) ఒడ్డిన వస్తువు.

గీ. వాహనంబులు సారెలు వాఁడిశరము, లూర్జితాక్షము లనువుతె యొడ్డనములు, గాఁగఁబోరెదు నీద్యూతకర్మమందు, నెసఁగ జయమును నపజయ మెవ్వఁ డెఱుఁగు. భాగ. 6. 416.

2. వ్యూహము.

సీ. నాగరథాశ్వసన్నాహ మొనర్పక యొడ్డనంబులు దీర్పక.. భార. సభా. 2. 147.

క. అనురూపము లగు మాఱొడ్డనముల్ ప్రస్ఫురితములు దృఢంబులుగాఁ దీర్చినఁ గాక తెఱంగగునే.. భార. భీష్మ. 2. 26. ఆం. భా. 2. 210.

3. (సం. అడ్డనమ్) కేడెము; ఒకరకము కేడెము

చ. అమవున నద్భుతంబు లగు నాక్రమణంబుల వాని నెల్ల నొడ్డనమున వాఁగి యాఁగి సుదృఢంబగు ఖడ్గముచేతఁ గొన్ని తుత్తునియలు సేయుచుఁ...హరి. ఉ. 7. 206.

క. పలకలు నొడ్డనములుఁ గత్తలములు వసి శక్తికుంతతతియుం గొని... కు. సం. 11. 640.

ఒడ్డరి విశే. (ఒడ్డు¹ + అరి) ఆశపెట్టువాఁడు.

ఉ. నన్నడకించి యొడ్డరితనంబున నాదగు విద్య నీవు గైకొన్న సహింప నేర్తునె... భోజరా. 2. 166.

ఒడ్డాణము - ఒడ్డియాణము. వి. (సం. ఓడ్యాణం. క. ఒడ్యాణ. త. ఒడ్డియాణం.) స్త్రీలు యోగులు మొదలైనవారు నడుమున ధరించెడి స్వర్ణాదిమయమగు పట్ట.

ఉ. శోణితశేఖరుఁ జూడ నొకకొమ్మ వడిం బఱతెంచి యుల్లస,ద్వేణిభరంబుతో మొగవుఁ దీఁగె పలగ్నమునం దమర్చి యొడ్డాణము తీఁగెగా నిడి మెడన్...కళా. 8. 139.

సీ. ఐణేయ మైనయొడ్డాణంబు లవణిచే వక్కళించినపొట్ట మక్కళించి. మనుచ. 1. 59.

సీ. ఘనచక్రవర్తి యిచ్చిన ప్రవాళంబులయొడ్డాణము ధరించు నొక్క వేళ. భీమ. 1. 116.

ఒడ్డాణము – ఒడ్డియాణము

2. ఆసనవిశేషము

శివయో 2. 74. (చూ. గొడ్డగము)

ఒడ్డారము వి. (√ఒడ్డు^{1}–త.ఒడ్డారం) 1 పంతము. పోటి.

సీ. ....అవ్వధూటి, కేవలధవళంబు నా విని యొడ్డారమునకు నేనదె నల్లఁదనము గంటె గీ. వెనుకదెస నన్న వాదయ్యె .... భారం. అను. 1. 193.

వ. ... మనకు నక్కసెలియు బిడ్డలకు నొడ్డారంబు లేమిటికి నేకకార్యపరత్వంబున నడ్డంబు లేక బ్రదుకుదము ... భాగ. 8. 182. బహు 2. 67. ఉ. రా. 3. 246.

2. ప్రతిఘటనము. ఎదురెత్తు.

వ. చుఱుకుమినుకు జేని కొడుకుకడకుం జని నయభయరసంబు లొలుకం బలుకు పలికినం గనక వినక రాక యొడ్డారంబు లొడ్డెనేని... మన్నిశితవిషమాశుగ విషంబునకు నొప్పింతు నను. రామా. 6. 42.

3. వక్రోక్తి. వంకరమాట.

సీ. ఒడ్డారమం చన నొఱగొడ్డె మనఁగను నడుగునా వక్రోక్తి యడరుచుండు. అం. భా 1. 118.

ఒడ్డారించు అ. క్రి (√ఒడ్డారము) ప్రతిఘటించు.

సీ ఏలయొడ్డారించె నీపావఁ డిటు పాప మడిసెఁ గటాయని యడలువారు. నృసిం. 4. 28.

వ. ఇట్లు తనకు నొడ్డారించి యడ్డంబు వచ్చిన నిర్జరేంద్రాదుల నిర్జించి. భాగ. 10. ఉ. 218.

క. బిడ్డలు వెఱతురె నీ కఱ,గొడ్డెంబులు సేయ కెల్లకోడండ్రును మాఱొడ్డారింపక నడతురె. యెడ్డము గాకున్నదె మృగేక్షణ యింటన్. భాగ 8. 467.

మ. ....రాచబిడ్డలునున్ వెల్మదొరల్ దుమ్మునకు నొడ్డారించి క్రొవ్వాఁడిబాఁకులతోఁ గ్రుమ్మెసలాడ సాగిరి...రంగా. 8. 218.

ఒడ్డిక వి పాత్రవిశేషము.

మ. గరిఁటెల్ గిండ్లును దట్ట లొడ్డికలు గంగాళాలు పింగాండ్లు...వరాహ. 4. 112.

ఒడ్డియాణము – ఒడ్డాణము.

గీ, కత్తెరల నొడ్డియాణము గ్గత్తరించి. ప్రబంధ. 789 పండితా. పర్వ 344.

ఒడ్డి వి. పారావతభేదము, ఒకజాతిపావురము

సీ. పారావతం బగుఁ బావురాయి యనఁగ... తద్భేదములు గాను దనరుచుండును.. ఒడ్డి కూకి బకదారి దూఁబారు లనంగ ... అం. భా. 2. 89.

క. మేలైనలకోరి లొడ్డిలుం బదటీలు పల్లటీ ల్బక్కువలున్ ... అనెడు పేరులం దగిన పావ్వములన్. సారంగ. 1. 117.

జ: ఒడ్డీఁడు^{2}.

ఒడ్డీఁడు^{1} వి. (ఒడ్డె+ఈఁడు) ఓఢ్రదేశపురాజు.

వ. .... గడుసుఁదనంబునం దనకు మొనయొడ్డిన యొడ్డిని పై బలంబుల విడియించె...కళా. 8. 78.

ఒడ్డీఁడు^{2} వి. (ఒడ్డి+ఈఁడు–స్వార్థమున) ఉడ్డీనగతి గల పావురాయి, పారావతవిశేషము.

సీ. ఘనమైన కండక్రొవ్వునఁ బాఱుతెంచిన యొడ్డిని పెనులావు లూడఁదన్ని. హై. భా. 1. 45.

(ఇట 'ఓఢ్రదేశపురా' జనియు నర్థాంతరము కలదు.)

ఒడ్డు^{1} స. క్రి. (క. త. ఒడ్డు.) పందెముగాఁ బెట్టు.

గీ. ఈతఁ డొడ్డినధనరాసు లెవ్వియైనఁ, గోఁడిగా నీకు నీఁ గలవాఁడ నేను. భార సభా. 2. 174.

చ. ఉదుటున నట్లు తన్మహిపుఁ డొడ్డిన యొడ్డు జయించి...రాఘవ. 2. 16.

2. వైచు, పడవేయు.

ఉ. దట్టముగా ధరాధర వితానము లొడ్డుచు
మీఁద బ్రాఁకులుఁగ,మట్టలు వైచి కప్పుచు
భా. రా. యు 272.

3. (వల. మున్నగునవి) ఒగ్గు, పఱచు, పన్ను.

సీ. ... నిత్యమును మృగంబుల కురు లొడ్డి
వేకువ వచ్చి యొక్కమాలఁ డు .... భార.
శాం. 8. 208. వరాహ. 3. 103.

4 పేర్చు. అమర్చు.

సీ. విను మట్టిధృతరాష్ట్రతనయులు గారె యీ
యొడ్డినమొనలో నున్నవారు. భార.
భీష్మ. 1. 1[illegible].

వ. ..మృగయుండు విసి యొడ్డి సంఘటించిన కాలిబోనునం బడి. మనుచ. 4. 37.

5. అడ్డముగాఁ బెట్టు; పెట్టు.

ఉ. పాఱఁడు లేచి దిక్కులకు బావులు లొడ్డఁడు బంధురాజిలోఁ, దూఱఁడు... భాగ. 7 194

సీ నికటద్రుమస్థిత నీలకంఠంబులు పురు లొడ్డి
వానలఁ బిలుచు మాన్ప. కాశ. 3. 69

మ. అనికిం దారిచి తోడు తెచ్చుకొని మి
మ్మొడ్డంబుగా నొడ్డుచున్,దనమై నోఁకక
యుండఁగాఁ దిరిగెడుఁ దవ్వై జరాసం
ధుఁడు. హరి. ఉ. 1. 111.

6. (దానాదికము పుచ్చుకొనుటకుహస్తాదికము) చాఁచు, పట్టు.

గీ. అనిన నాతఁడు ప్రియ మంది యాత్మలోన,
నొరులయాగికి నకట చే యొడ్డకుండు,
నట్టనా కిది వలసెనే యనుచుఁగరము. సాఁచె
నవ్విప్రు డెనకు నిశ్చయముతోడ. భార.
శాం. 4. 158.

మ. అమరారాతి కరాతతోజ్ఝితపవిభ్రాంతఘః
కణశ్రేణికిం;గమలాధీశ్వరుఁ డొడ్డె ఖండిత
దివౌకస్స్వామిజిహ్మాస్త్రమున్... హస్తమున్.
భాగ. 8. 611.

7. ఆఁపు, అడ్డగించు.

సీ. సురపథం బొకవేళ నోలి వాలినఁగాని ఉరి
ఱాఁగరై యఱచేత నొడ్డు..,గీ..ఖండోజి
ధీరుని ధైర్యలక్ష్మి ఘటికా. 1. 50.

8. (చెవి) ఒగ్గు

క. జిలిబిలియెలుఁగులు ఘంటా,నిలయములోఁ
దెలఁగుటయు ముని ప్రభుఁ డచ్చో. నిలిచి
చెవి యొడ్డి విని...మార్క. 1. 48.

క. ...విహగ విభునియాలాపంబుల్ ; వినియెఁ
జెవి యొడ్డి... విక్ర. 5. 216.

9. ప్రయోగించు.

ఉ. ఏ నలరమ్ము లొడ్డఁ బరమేశ్వరుచిత్తము
గౌరి చిత్తముం, దాన కరంగి ... కు. సం.
4. 425.

వి. (క. త. ఒడ్డు. ప్రా. ఊడిఅం, ఆహుడం.)

1. పందెముగాఁ బెట్టినసొమ్ము.

గీ. శకునిజూదంబు దీనియ చొక్కొ యనంగ,
గెలుపు నాయది కా నొడ్డు గెలువ నేర్చి,
యెల్లఁ బిడికిళ్ల విడిపించి యేన కొందు.
ద్వా. 10. 83.

2. వ్యూహము, ఒడ్డనము.

ఉ. ఱెక్కలు సించి కంఠమున ఱెకులు వాపి
శిరంబు ద్రవ్చి వేఁ;రుక్కునఁ గ్రౌంచచంద
మగునొడ్డు గలంగఁగఁ జేసి... భార. భీష్మ.
2. 80.

వ. ఇక్కడ భారద్వాజుఁడు పద్మవ్యూహంబు
గావించినం గౌంతేయాగ్రజుననుమతి నభి
మన్యుం డయ్యొడ్డు భేదించి .. భార. ద్రో.
1. 394.

3 అడ్డు, ప్రతిబంధము.

క. ...కావలివారల,యొడ్డు గడచి పురుటిసాల
యొయ్యన వెడలెన్. భాగ. 10. పూ.
140.

గీ. నాఁడు నేఁడును దమ కీడు లేఁ డటంచు,
గొడ్డలాడుదు రొండొరు లొడ్డు లేక. రా.
వి. 1. 54.

4. తీరము

క. అడ్డమువోయిన మంత్రుల, జడ్డిగములు
ద్రుంచె భటుల సందడి మాన్పెన్, దొడ్డ
చలంబున నీ కెదు రొడ్డి విజృంభించె నవలి
యొడ్డున నధిపా. ఉ. రా. 3. 237.

సీ. ఒడ్లపైఁ బాఱుచు నుండిన నది పెంపు దూలి
పోవును స్వల్పకాలమునను. రామలిం. 86.

ఒక్కయొడ్డునన్—ఒక్కమాఱుగా.

మ. ...ఒక్కయొడ్డున బాష్పాంబుఝరంబు
లుప్పతిల్లెఁ బోటుం బాటుగా నెంతయును
మనుచ. 3. 186.

ఒడ్డుచూపు – ఎదుర్కొను.

గీ. ఒకరథమె చాలుఁ గనకాద్రి కొడ్డుచూప.
దశా. 1. 89.

వఱ్ఱొడ్డు-ప్రవాహములోఁ బడి కొట్టుకొనిపోవు.

సీ. ...కాన యంతయు జలమయంబైన బెగ్గిలి
యన్నరాధముండు. గీ. వేగ వఱ్ఱొడ్డి
యల్లన వెడలి మిఱుత, నొక వనస్పతి కొంప
మై యున్న దానిఁ, జెంది... భార. శాం.
3. 207. (ప్రాఁతప్రతిపాఠము)

సీ. కన్నీరువఱ్ఱొడ్డి కాంతి యంతయుఁ గుంది
వెలఁది నీకనుఁగవ విన్నవయ్యె. భార.
విరా. 2. 156. (ప్రాఁతప్రతిపాఠము -
కన్నీరు వఱ్ఱొడ్డి - కన్నీటిప్రవాహములోఁ
బడి కొట్టుకొనిపోయి) మార్క. 5. 280.

జ: ఒడ్డనము ఒడ్డరి. ఒడ్డాణము, ఒడ్డారించు,
ఒడ్డుకొను

ఒడ్డు² విశే. పెద్దది; విశాలమైనది; అధికము.

వ. పయోధిగన్న బిడ్డలు వోని యొడ్డు చెఱు
వుల చేతను... భీమ. 1. 109.

ద్వి. ఒడ్డుఱొమ్ములు దొడ్డయూరులు బిగువు,
టొడ్డియాణము లిన్నయుంగరంబులును.
పండితా. పర్వ. 344.

సీ. కాంక్షిత క్రీడ కంగము పను సేయమి
నొడ్డుగా నిట్టూర్పు లొలయఁ బొగులు.
మనుచ. 3. 128.

వి. వైశాల్యము, వెడలుపు; స్థౌల్యము.

వ. వలువకు రాజధానియైన మనస్వతీనగరంబు
దనకు మణికిరీటంబుగా మెఱయు మేరు
నగరాజంబునకు రెడ్డిగంబును బోలె నొడ్డు
నం బదివేలయోజనంబులు పొడవున ము
ప్పదివేల యోజనంబులు నైచుట్టి వచ్చి...
వరాహ. 10, 114.

క. ఒడ్డును బొడవును రూపును, దొడ్డతనముఁ
గలిగి ప్రజ్ఞతో మెలఁగనియా, బిడ్డను గను
కంటెను సతి గొడ్డైనను మే లనఁగఁ గుం
దుట గలిగెన్. ద్వా. 8. 187.

ఆ. ఒడ్డు పొడుగు గలిగి గడ్డంబు పొడుగైన,
దానగుణము లేక దాత యగునె. వేమన.
2. 180.

ఒడ్డు³ న. (బ. ఒడ్డులు, ఒడ్లు) అన్యుఁడు; అన్యు
రాలు. (ఈయర్థమున ఏకవచనమందుఁ బ్రయో
గము కనఁబడలేదు.)

ఉ. ...చుల్కనివృత్తి దుర్గమునఁ, డొక్కనిఁ జొచ్చి
క్రిందుపడు నొడ్లకుఁ గీడొనరింపఁ గల్గినన్.
మనుచ. 3. 50.

ఉ. ..నృపాలుఁడు... ఏ, యోజ విదగ్ధుడై
పలుకు నొడ్డులకుం దగ దట్లు సేయఁగన్.
భార. విరా 1. 123.

ఉ. ఉత్పలగంధి నన్నుడుగు మొడ్లనుబంపుము
గల్లుదేర.. భార. విరా. 2. 98.

ఒడ్డుకొను అ. క్రి. (√ఒడ్డు¹) తప్పుకొను.

గీ. ...విడియ, మైనఁ బందైన నాచేతఁ గాని
వేఱ, యొకరిచే నంప దే నెంత యొడ్డు
కొనిన. దశా. 8. 268.

ఉ. వ్రేటున కెత్తినట్టి ప్రతివీరునికత్తికి నొడ్డు
కొంట యెచ్చోటను గల్గినట్టిది .. కళా.
8. 70.

ఒడ్డువిడుపు వి. బాలక్రీడావిశేషము.

సీ. ..ఊఁదుఁ గ్రోవు లొడ్డువిడుపు నెట్టుడు
గాయ విండ్లమ్ములాటలు పులిజూదములు..
హంస. 3. 146. ప్రబంధ. 6. 15.

ఒడ్డె(డ్డియ) వి. (సం. ఓడ్రాః. క. ఒడ్డ, త. ఒడ్డన్.)
1. ఓడ్రదేశస్థుడు. 2 మట్టిపనిచేయునొక
జాతి

ఉదా: ఒడ్డెవాఁడు, ఒడ్డెది

జ: ఒడ్డీఁడు¹.

ఒడ్డెనపని వి. అలంకారవిశేషము.

ద్వి. ఒత్తులు గాజులు నొడ్డెనపనులు, గపుడ
సరాలు బంగారుకడెములు. ప్రభులిం.
4. 148. పా. 16. పం.

ఒడ్డోలగము వి. (ఒడ్డు² + ఓలగము.- క. ఒడ్డోలగ
త. ఒడ్డోలకం.) పేరోలగము. నిండుకొలువు

సీ. ఆస్థానసంజ్ఞయై యలరు నోలం, గీ. గమ్ము
కొలువ నది మించి కానిపింపఁ; బోలుఁ
బేరోలగమ్ము నొడ్డోలగ మన. ఆం. భా.

2. 171. భార. విరా. 5. 204. రా. వి 3. 33. దశా. 7. 31.

ఒత్తగిలు(ల్లు) అ. క్రి. (√ఒత్తు) 1. ప్రక్కకొఱగు; చేరఁబడు.

గీ. ఒత్తగిలి యూఁద...కవిక. 4. 48.

మ. అలరుఁగ శయ్యకుఁ జేరి యొత్తగిలి సయ్యాటంబునఁ గవ్వగుబ్బలు ఱొమ్మునఁగఁ బ్రాణనాథుకటిపైఁ బాదంబు కంఠంబునన్. వలకేల్ గ్రుచ్చి కవుఁగిలించి...దశా. 3. 77. మనుచ. 5. 67.

గీ. ... రతిదేవిపాలిండ్ల నొత్తగిలిన, యించువిలుకాని వ్రాసినా రిడుపుపందు. నైష. 7. 150.

2. తొలఁగు.

సీ. వనధికన్యక కిన్క వక్షంబుడిగ్గి యొత్తగిలఁ జేపలగొమదంటతనము దశా. 3. 141.

గీ. మానినీయుతఁ గాంచి యస్మద్విరోధి, జవనయనవాశ్వకులతోడ సంభ్రమించి, యొత్తి వచ్చిన యపుడు మే మొత్తగిలుట, రావణంబు దుష్కీర్తికావుఁ గనుట. రంగా. 2. 236.

3. చెదరు. చలించు

ఉ. అత్తగిలాయకాతులు ప్రియంబగునమ్మని నాథురూపముఁ జొత్తినరీతి నెమ్మనము లందుఁ జెలంగఁగఁ బంచబాణుచేఁ, జిత్తములొత్తగిల్లి వలుచింతలఁ జేద్వడి. పద్మ. 3. 148.

4. అంటుకొను.

సీ. ఘ్రాణంబు నీచమై కన్నులు తెల్లనై యుదరంబు వీఁపుతో నొత్తగిల్లి. కాశీ. 6. 41.

క. అంగన యొక్కొకమఱి యుత్తుంగమణిస్తంభయష్టితో నొత్తగిలన్. కాశీ. 4. 209.

ఒత్తడము - ఒత్తుడు. వి. (√ఒత్తు - క. ఒత్తడ.) రాపిడి, ఒత్తుడు ఒత్తుట; పీడనము.

సీ. కారవాఁకముల యొత్తడమెఱుంగఁగరాని పరిరంభముల ప్రేమపరవశంబు. కవిరా. 2. 165.

సీ. ...క్రుక్కడదుము డొత్తడ మ్మొత్తునాఁ బీడనమ్ము విరాజిల్లు... అం. రా. 1. 150.

ఒత్తడి వి. (√ఒత్తు.) 1. రాపిడి. సమ్మర్దము.

వ. ఒండొరుల యొత్తడిం బొడిపొడియై. మనుచ. 5. 71.

2. ఒత్తుడు, బాధ.

సీ. పగఱ నొత్తడి నోర్వఁ బాడి మిక్కిలివారి సిరి చేటుగల దైన తెలిపి గాంచి. అచ్చ. భా. 1. 10. పో.

వ. పెంపు గలవారియొత్తడిఁ బడియు మేటిమానిని వెలయు. అచ్చ. భా. 2. 81. పో.

3. తఱుచుఁదనము.

సీ. ఒడికంపుసరిగ యొత్తడిపరంబున మించు మిసిమికళ్లెపుఁగెంపు మేలివాగె. చంద్రా. 2. 69. (శ. ర. పా.) విక్ర. 1. 83.

ఒత్తరము వి. (క. ఒత్తర.) ఉద్రేకము.

వ. ... అప్పుడమితేఁడు వెడందవాఁడితూపుల నతని కాళ్లు కత్తిరించి యయ్యుత్తరము నొత్తరముం గుఱుచపఱిచిన ... రామా. 6. 154. (శ. ర. పా.)

విశే. ఉద్రిక్తము, ఉద్రేకించినది.

వ. ఇత్తెఱంగున నొత్తరంబై జగత్తు లుత్తలపడ నొత్తివచ్చిన యత్తెఱ్ఱమోలఁ గోసలేశ్వరకుమారుండు .. రామా. 3. 138.

జః ఒత్తరించు

ఒత్తరించు స. క్రి. (√ఒత్తరము - సం. ఉత్తృ. ప్రా. ఒత్తరఇ. క. ఒత్తరిసు) 1 అతిక్రమించు, మించు.

సీ. వితతవీరాగ్రహావేశాతిదర్పితచిత్తులై యొండొరు నొత్తరించు, నుగ్రమహోద్ధతి నుద్భటాటోపతీవ్రములగు సమరవిభ్రమము లంగ, సంగతంబులు గాఁగ .. భార. శల్య. 2. 269.

సీ. కరమూలముల జిగి గడలొత్తి వల్గత్కుచప్రాంత కాంతుల నొత్తరింపఁ, దూఁగాడు హారపంక్తుల దీప్తి వెలవెల్ల నగు దీపరుచులను నతకరింప. హరి. పూ. 3. 167.

2. వెడలఁగొట్టు, త్రోయు

వ. ఇట్లు మధుసూదనుం డేయుసాయకంబులు.. చరణంబులు తొలిచియుఁ బర్శ్వంబు లొలిచియు బాహుదండంబులు గత్తరించియు

బయల్లకు నొత్తరించియు బలుగండలు చెండియు . .ఉ. హరి. 1. 148.

3. ఉద్రేకపఱచు.

చ ...వ,చ్చినవివరంబు విన్నపముచేసి కుళింద కుఁ బట్ట రాజుచే, నమమతుఁడై యమాత్యుఁడు రహస్యము చిత్తము నొత్తరింపఁ గన్.

ఆ. తమక మినుమడింప దశముతోడుత నాఱు, యోజనముః పయన మొక్కనాఁడె, తెంలి ...జై. భా. 8. 58, 59.

ఒత్తి అవ్య. (√ఒత్తు) గట్టిగా.

(క) నిర్బంధపూర్వకముగా.

క. అనుడు విదురుఁ డాతని కి,ట్లను నిమ్మెయి నన్ను నొత్తియడిగినఁ జెప్ప,జను మన్న రూపు సెప్పెద,విను మవధానంబుతోడ విమల విచారా. భార. ఉద్యో. 2 51.

ఉ. ...పు,ష్పంధయ మీయధీశువకుఁ బాదము లం బడి యొత్తి చెప్పవే. భాగ. 10. పూ. 1468

(చ) దృఢముగా.

గీ. అనుచు నిబ్బంగి నొత్తి చెప్పినను వినియు, నుత్తరము లేక యూరక యున్నఁ జూచి. నైష. 5. 146.

(ట) హృదయపూర్వకముగా.

ఉ. అత్తఱి భీష్మముఖ్యు లగు నచ్చటి వృద్ధ జనంబు లెల్లనో,రెత్తక యూరకుండిరి మహీశ్వరుచిత్త మెఱుంగ కున్కిఁ దా, నొత్తి కుమారులం గినియనోపఁడ యక్కట ....భార. ఉద్యో 1. 346.

ఒత్తియాడు స. క్రి. (ఒత్తి + ఆడు) నొవ్వనాడు. దూషించు.

వ. ...చెలికత్తియల మొత్తంబుల నొత్తియాడుచు...నీలా. 2. 118.

చ. గురుకుచగుబ్బచన్నుఁగవ ... జిగిజాళపుఁజివ్వల నొత్తియాడుఁ దా,మరవిరి మొగ్గ గుత్తిఁ బలుమాఱును జేకుమడంచు నెంత యున్. చంద్రా 2. 122. (ఇట ఔపమ్య వాచకము)

ఒత్తిలి అవ్య. (√ఒత్తిలు?) 1. డగ్గరగా, గట్టిగా.

ఉ. అందలివార లెల్లను జయంబునఁ బొంగుచుఁ బేరెలుంగు లం,దంద చెలంగఁగాఁ బలుక నార్వఁగ నొత్తిలి నవ్వ నాకసం,బందిన యట్టి మ్రోఁత విని యక్కడ వోవఁగ నుల్కి రప్డు...భార. సౌ. 1. 5.

క. ఒత్తిలి పొగడుచు సురలు వి,యత్తలమున నుండి మెచ్చి యలరులవానల్, మొత్తములై కురిసిరి...భాగ. 1. 508.

క. ...దిశావలయ మద్రువ దేవాంతకుపై, నొత్తిలి యార్చుచుఁ గడఁగె మ.రుత్తనయుఁడు సమగ్రపరుషరోషం బెసఁగన్. భా. రా. యు. 997.

2. మఱిమఱి. మాటిమాటికి.

(దుష్యంతుఁడు), సీ. వనితయూర్పుల వాడి వత్తలైన పయోజముకుళంబు లొత్తిలి మూరుకొనుచు. పి. శకుం 3. 209.

ఒత్తిలు(ల్లు) – ఒత్తగిలు.

(తప్పుకొను)

(శ్లేష్మము.) క. కుత్తుకకు నడ్డపడు మా,రొత్తిలి పోసిక యాఁగు నూర్ధ్వశ్వాసం, బెత్తఁగఁ జేయును...భార. అశ్వ 1. 178

(స్థానభ్రంశము నొందు)

చ. తపనహిమాంశు లొత్తిలిరి తారలు డుల్లెఁ బయోఘు లింకె ని,ట్లపరిమితంబుగా మొరయు నాజి నిశానినదంబుడంబునన్. రంగా. 3. 54.

ఒత్తు స. క్రి. (క. త ఒత్తు.) 1. అణఁచు; అదుము; నొక్కు.

సీ. ...అవనిఁ బెట్టియొత్తిన బెగ్గలం బొందక యొండొరు బలువిడి నొత్తుచు నలవు మిగిలి. భార. విరా. 2 347.

2 (పల్లు, గోరు మున్నగువానితో) నొక్కు.

గీ.. ధనదసుతుఁ డమ్మాటకుఁ దరుణిమోవి, దంతశిఖ నొత్తె నత్తఱిఁ దనరుతమిని. కళా 1. 90. నైష, 1. 101.

గీ. పాలచేఁపున గిలిగింత వాఱుటయును, మెత్త మెత్తన నఱచేత నొత్తికొనుచు. హం. 2. 95.

చ. తలో,దరి మది గాఢమై తగిలె దర్పకుఁ డచ్చున నొత్తినట్లయై. భాగ. 10. ఉ. 330.

3. నిర్బంధించు.

ఉ. నీ కెనవచ్చు రాజమణిన్ ధర నెంచను గంటిమే నృపానీకము వించుమండ నుతు నిం దగుపల్కుల నంత యొత్తుదే. భార. శల్య. 2. 370.

4. పీడించు, బాధపెట్టు; కొట్టు.

గీ. తొలుత మూఁడుపాయంబులు గొలువ కున్నఁ, దుదిఁ గదా విక్రమోద్యోగ మదియు రిపుఁడు, మత్తుఁడై యున్న నొరు చేత నొత్తఁబడిన, వీత బలుఁడైనఁ జను నంద్రు నీతివిదులు. భా. రా. యు. 77.

సీ. గడి నున్నవానితోఁ దొడరుచుండుట యొప్పు నూరకుండిన నతం డొత్తఁ జూచు. నీతి. 84.

ఉ. ఒత్తితి శత్రుభూపతు నుగ్రరణంబున భూమిఁ ద్రెళ్లఁగా మొ రా. సుం. 49.

5. ఆక్రమించు, అన్యాయముగా వశపఱచు కొను.

వ కొందఱు కొందఱ నివేశనంబు లధికాభి లాషంబున నొత్తికొనుట కారణంబుగా వివాదంబు పుట్టిన సహదేవుఁడు కలియు గంబు ప్రవేశించుటం జేసి కాదే యిట్టివి పుట్టెడు నని తలంచి నవ్వి వరనాథునకుం జెప్పిన. భార. మహా. 19.

6. దూఱు, నిందించు.

గీ. ఎలమిఁ గోమల మగుతావ వేర్పు డెంత, తనదు తీవ్రత్వమని తీవ్రధాము నొత్తుఁ,దన కుఁ బ్రతి లేక దక్కులు దాఁకి వెలుఁగుఁ, దారకాసురు ఘోరప్రతాపవహ్ని. కు. సం. 10. 526.

7. త్రోయు

ఉ. మక్కళించినతావుమఁజీళ్ల పెందెర లుంగ రంబులఁ బట్టి యొత్తువారు. నైష. 6. 108.

సీ జిగివెండ్రుకలకప్పు జిష్ణునీలమహాంధకార పంక్తుల నైనఁ గడకు నొత్తు. పరమ. 2. 37.

8. అద్దు

ఉ. ...బుజ్జన మొప్పఁ బాదములఁ బుప్పొడి యొత్తె విదర్భకన్యకున్. నైష. 2. 140.

9. (పాదాదులు) పట్టు, పిసుకు.

గీ. శ్రీకుచాలిప్తచందనాంచిత కరాబ్జ, తల ములను నడ్గులొత్తె నత్సలత మెఱసి. భాగ. 10. ఉ. 1017.

సీ. కుచకుంభమర్దనక్రూరకర్మంబైన కరము పాదము లొత్తి కరుణపడసె నైష. 7. 192. హరి. 7. 121.

10. తుడుచు.

గీ. కన్నుఁగవ నశ్రుజలములు గ్రమ్ముదేరఁ, బాణితలమున నొత్తి యాద్రోణతనయుఁ, డిట్టు లను ...భార. ద్రో. 5. 334.

11. సవరించు, దిద్దు; తీర్చు.

మ. ... ఆకర్ణికాంతర ధమ్మిల్లముఁ జక్క నొత్తఁడు...భాగ. 8. 96.

గీ. జాఱుసిగ కేల నొత్తుచు...దశా. 3. 144.

గీ. వంక యొత్తినమన్మథువాలురమ్ముఁ, బోలె నెమ్మేను చక్కనై పొలుపు మిగిలెఁ, గుబ్జకు... హరి. పూ 9 35.

ఉ. .. బొఁ,గా దని వంక లొత్తఁ దిలకంబు లె రాజులచిత్తవృత్తముల్. విక్ర. 3. 48.

12. (శంఖము మున్నగునవి) ఊఁదు.

ఉ. శాంతనవుండు నప్డు నిజశంఖము కౌరవ రాజసైన్యముల్. సంతస మంద నొత్తుచు నస భ్రమలీల నెదుర్కొనంగ ... భార. విరా 5. 164.

ఉ ఒత్తిరి శంఖకాహళము లూఁదిరి శృంగక వంశకాండముల్. కాశీ 6. 145. భార ఉద్యో. 4. 191.

13. వాయించు.

సీ. కిసలయాధర యొత్తు కిన్నర మీటంగ లోల లోచన యొత్తు తాళ మొత్త. వాల్మీకి. 3. 121.

14. పరిశోధించు, పరిశీలించు.

ద్వి. మాటసందులు పట్టి మన సొత్తి చూడ, నేటికి ననుడు... ద్వి. హరిశ్చ పూ 1400, 467.

15 ఇది కొన్ని తుమున్నంత క్రియలకు అను ప్రయుక్తమై ప్రేరణార్థము నిచ్చును.

చ. మును వెనుకేనియుం గనక మోసమునం గడుఁ గార్యభంగ మౌ,నవక మొత్తిపోవి

పదమంచుఁ దలంపక కన్యకామణిన్, వనధి
పరీతయై పొదలువాహినిలో నొకమందసం
బునం, దునిచి రయంబునన్ వెడలనొత్తుట
నీతి యటంచుఁ దెల్పినన్. శుక. 1. 370.

అ. క్రి. 1. హెచ్చు, అధికమగు.

ఉ. ఉల్లము ప్రక్కలై కలఁగ నొత్తినమూర్ఛ
వహించి ధారుణిం, ద్రెళ్లిన ... జై. భా.
7 50. కాళ. 3. 155.

2. బిగ్గరగా ఉచ్చరించు, కేకవేయు.

క. దీవించి యతనివదనముఁ, దేవెలుఁగిడి
చూచి యేమి చెప్పెదు చెపుమా, యేవీనుల
వినఁ గావున, నీ వొత్తుచుఁ జెప్పు చెప్పె
దేని మహాత్మా. హరి. 2. 49.

శా. అత్తన్వంగి సమస్తదిక్కులను బర్యాయక్ర
మంబొప్పఁగా, నొత్తెం జిన్నికుమార రార
యని యత్యుచ్చైఃశ్రుతిం జీరవం, జిత్తం
బుంగన వచ్చె బాలుఁడు మహాశీఘ్రప్రచా
రంబునన్, దత్తద్వ్యంజనపాక గంధ్యవ
యవస్థానప్రతానంబుతోన్. హరి. 2. 184.

3. ఒరసికొనివచ్చు, పైఁబడు.

సీ. సటలెత్తుకొని యొత్తు కటినైన మోటాస
పడి యేయఁ బొడుతు నీపాదమాన.
మనుచ. 4. 34.

క. పగవా రొత్తినయప్పుడ, జగ మెఱుఁగఁగ
దెగుట యొండె సైరణ యొండెన్, దగుఁ
గాక మిగుల వగచుచు, మగవాఁడై మగువ
పగిది మడియుట దగునే. ద్వా. 8. 119.

4. క్రుచ్చుకొను, ఒత్తుకొను.

సీ. ...శుచిపరాస్తీర్ణ, శయనతలంబున శయనించి
యును నిద్రపోనియది దప్పిఁ బొంది
కటకట. ఆ. నేలఁ గండ్లు లొత్త నిద్రపోయిన
యది భార. ఆది 6. 178.

గీ. హంసతూలికపాన్పు పైయలరు మొగ్గ,
యొత్తు నుమమేనుగల్గు నీలోత్పలాక్షి. హర.
4. 12.

5. నొక్కులువడు.

సీ. మెత్తనిపాన్పున మేనొత్తు సుఖ నేఁడు
తనువు సేర్చినవాఁడు దర్భశయ్య. భా.
రా. అయో. 256.

6. బయలుదేఱు, కలుగు.

సీ. సమ్మదంబునఁ గామిజనుల చిత్తంబులు
చిగురొత్తఁదరులందుఁ జిగురు లొత్తె. కు.
సం. 4. 445.

ఉ. దాని మొగంబుఁ గన్న జడదారులకైన
విరాళియొత్తదే. నీలా. 2. 26.

7 ఒఱగు, వ్రాలు.

చ. గరువున కొత్తఁ జెంగలువకచ్చు ఘటించిన
మౌళిఁ జుట్టఁ జెం,దిరిక చెఱంగునఁ బసిఁడి
తీఁగెలు నించినశిల్గుపాగ... మనుచ. 5. 58.
(ప్రయోగాంతరము లేదు.)

వి. 1. అదుముడు, నొక్కుడు.

సీ. చేదోయియొత్తునఁ జేసి నెత్తుగులైన యవయ
వంబులు నొర సవరించేయు నైష. 5
ఆం. భా. 1 150.

2. ఒత్తుకొనుటవలనఁ గలిగినముద్ర, నొక్కు.

గీ. యోగివంద్యుని సందిటయొత్తులకును దని
తకేయూరమణులు కారణముగాఁగఁ,
దలఁపుదురుగాని రమ కుపధాన మగుటఁ,
గొప్పవిరులొత్తు చెఱుఁగరు కొంతయైన.
దశా. 3. 148.

3. బాధ.

(విష్ణుఁడు) సీ. ఉత్తరవృత్తలోకొత్తఁ దమజాతు
నొత్తలంజేయునమత్తరతుఁడు. రా. వి.
1, 82.

4. తుడుపు.

ఉ. పుట్టుగు దెల్పుకొన్నగతిఁ బూని సఖుం
డని చూడ వచ్చినన్, వట్టిప్రియంబు లాడి
వరివంటక మించుక పెట్టఁ గాని నా, యొ
ట్టిన లేమిఁ జూచి తడియొత్తులదోవతియైన
నీఁడ యే, పట్టునఁ బేదవారలకు బాంధవు
లెక్కడివారు చూడఁగన్. పద్మ. 10. 246.

5. దట్టము, సాంద్రత.

వ. మట్ట లెత్తికొని యొత్తు గల పొదరుటడ
వులు చొరంబాఱు పిడికడికదుపు ...
మనుచ. 4 87.

వి. ముఱుగులవంటి హస్తాభరణవిశేషము.

ద్వి. ముత్తెంపుఁ జేరులు ముంగాముఱములు.

నొత్తులు గాజులు నొడ్డెనపములు. ప్రభులిం. 4. 143. పా. 16. పం. శుక. 2. 832.

విశే. 1. దట్టము.

ఉ. ఒత్తుగ మౌళిఁ బింఛములు నుత్పలపత్త్రము కర్ణపాళి నా,యత్తము చేసి వేణుధరుఁడై హరి నాకుఁ బ్రసన్నుఁ డయ్యెడున్. గంధ. 231.

2. అధికము.

ఉ. ఒత్తుగ మాంసమున్ మడుఁగుటోఁగిరమున్ ఘృతశర్కరాదులుఁ, గుత్తుకబంటిగా మెసఁగి.. హరిశ్చ. 1. 140.

అడుగులకు మడుఁగు(గ్గు) లొత్తు. (చూ. అడుగు¹.)

గీ. అడుగులకు మడ్గు లొత్తెడు నవని యనఁగఁ, బదనఖజ్యోత్స్న ముందటఁ బర్వ.... వరాహ. 4. 95.

సీ. రమణి నాథాంధవరాహంసాళి నీ యడుగుల కేవేళ మడుఁగు లొత్తు. సారంగ. 2. 202.

అంట్లొత్తు – అంట్లుత్రొక్కు.

సీ. అంట్లొత్తుపదనున నంట్లొత్తు నెలమిఁ గాన్పించు లేఁగొమ్మలు వంచి వంచి. కళా. 4. 78.

ఒత్తురెచు (స్వార్థము: – తెంచు) - అదుము, నొక్కు.

(పార్వతీమేనకలు) గీ. ఉరుకుచాగ్రంబు లొండొంటి నొత్తుదేర, నెదురు కౌఁగిలింపఁగ నమవెట్లుఁ గాక, కెలనికొఱగుచుఁ గుచతటుల్ బలిమి నొత్త. కు. సం. 9. 84.

జ: ఒత్తగిలు, ఒత్తడము, ఒత్తడి, ఒత్తి, ఒత్తియాడు, ఒత్తుకమ్మి, ఒత్తుకాఁడు, ఒత్తుకొను, ఒత్తుకొల్లు, ఒత్తుడు, ఒత్తురేకు, ఒత్తువడు, ఒత్తొరవు.

ఒత్తుకమ్మి వి. (√ఒత్తు) బొద్దులకు ప్రక్కలను కమ్మివలె నేర్పఱచెడు తదవయవవిశేషము (శ. ర.)

ఒత్తుకాఁడు వి. (√ఒత్తు)నుతిపోయువాఁడు.

వ. ...అతండును గుణధ్వని తంత్రీనాదంబుగా వావిండ్లవా రొత్తుకాఱుగా గాండీవంబు వీణగా వినోదంబు సలిపె. భార. విరా. 5. 78.

ఉ. తొండము మీఁది కెత్తుకొని దోర్యుగళంబున దాళగించుచున్, గండమదాంబుధారలకుఁ గ్రమ్మెడుతుమ్మెద లొత్తుకాఱుగాఁ, గొండలచేనికూర్మిసుతకుం బ్రియ మొందఁగ నాడుచున్న వే,దండముఖుండు నవ్యకవితారసమూర్తుల మాకు నీవుతన్. పద్మ. 1. 6.

ఒత్తుకొను స. క్రి. (√ఒత్తు). 1. ఆక్రమించుకొను, వశపఱచుకొను.

క. వారు దెసలొత్తికొనియు ధ,రా రాజ్యం బిచ్చి పోయిరా పోరా తా,రారణ్యపీడఁ బడియును, రారాజుం జెఱకుఁ బాపరామన మెఱుఁగన్. భార. ఉద్యో. 2. 204.

చ. తమతమవృత్తు లొత్తుకొని దైత్యుల నిల్పినఁ దూలియాడు నేమములఁ బయోధికిం జనియె మాధవుఁ డద్రికిఁ జేరె నీశుఁడు.... కు. సం. 10. 584.

2. అద్దుకొను.

(ప్రసూనదామము) గీ. కన్నుఁగవ నొత్తికొనుచు వక్షంబు చేర్చి, కంఠమున వైచి యవల నుత్కంఠఁ జనుచు. దశా. 2. 18.

అ. క్రి. 1. అతిశయించు.

వ. గోపిక లోపికలులేని చిత్తంబుల నొత్తిన తత్తఱంబు లొత్తుకొన నుదారంబు లగు శృంగారంబులతో నిండ్లు వెడలి ... భాగ. 10. పూ. 185.

2. త్రోసికొను, చొచ్చుకొను.

వ. మనుజాళియు నట్లట్ల వెనుక వెనుక కదుగిడుచు నడ్డంబుగా నడవికడ కొత్తికొని నడచి యొడుదొడుకగుడు.... మనుచ. 4. 115.

క. ఒత్తికొనుచు రానీఁజన, దెత్తినరోగముల రిపుల నింద్రియముల నుత్పత్తిసమయములఁ దెలుపక...భాగ. 10, పూ. 167.

ఒత్తుకొల్లు వి. దే. (√ఒత్తు) ఒత్తుమేకు, గ్రుచ్చుకొను ముల్లు, కంటకము.

ఉ. ఈయసురేంద్రు గెల్చుటకు నీ వొకరుండును దక్క లేఁడు నారాయణ మూఁడు లోకముల నమ్మఁడు వేల్పుల యొత్తుకొట్టు నేఁ, డాయత శక్తి మైఁ బెఱికి తత్ప్రతిఘాత విఘాతి యొన్నఁడుం, బాయక యుండ నిచ్చి కడుభవ్యునిఁ జేసితి దేవతావిభున్. హరి. పూ. 4. 179. (కంటకము వలె బాధకుఁడని భావము.)

ఒత్తుడు వి. (√ఒత్తు.) 1. అదుముడు, పీడనము,

ఉ. ....ఎవ్వతెన్, బెట్టినవాఁడవో హృదయపీఠిక దానికి నొత్తుడౌఁజుమీ. కవిక. 4. 151.

2 కాగితములోనగునది వ్రాయునపుడు మెత్తనకై దానిక్రింద నుంచుకొనఁబడు కాగితములోనగునది. (శ. ర.)

ఒత్తురేకు వి. (√ఒత్తు) చెవికమ్మలు మున్నగు ఆభరణములలో రత్నముల కాంతి నధికము చేయుటకై అడుగున వేసెడి రేకు.

ఒత్తువడు అ. క్రి. (√ఒత్తు) సమ్మర్దము నొందు, పీడితమగు.

గీ. ఒత్తువడి కాంచనాదిధాతూచ్చయముల, రసము జొబ్బిల....హరి. పూ. 7. 17[illegible].

ఒత్తెడుపిల్లి వి. గంధమార్జాలము, పునుఁగుపిల్లి

సీ. ...పునుఁగుఁ గి. బిల్లి యొత్తెడుపిల్లి నాఁ బేళ్ళు వెలయు, గంధిలముసకు .... సాం. ని. తిర్య. 82.

ఒత్తోరవు వి. (√ఒత్తు) ఒత్తుడు, సంపీడనము, పీడనము: బాధ.

క. అత్తఱి మృగఖచరాదుల, చిత్తము లనిఁ బూచు వేడ్కఁ జిడిముడివడఁగా, నొత్తోరపున నిరు దెఱఁగుల, నుత్తమవీరులును దాఁక నుంకింపంగన్. భార. భీష్మ. 1 151.

సీ. ప్రజఁ దల్లిదండ్రులపగిదిఁ బాలింపుదే పరు లొత్తోరవు లేక బ్రదుకునట్లు. విక్ర. 4. 7.

సీ. ...బ్రాహ్మణులకు మన్నన గల్గియుండునే యే మర్థి నొసఁగినట్టి, వృత్తులు సెల్లునే యొత్తర వొందులవలనఁ బుట్టదుగదా... భార. ఉద్యో. 1. 278.

ఒదరు అ. క్రి. (క. ఒదఱు.) 1. ప్రేలు, వాఁగు, వదరు.

గీ. ఒదరి విరహుల నులికింప నోపెఁ గాని,
యిరులకలిమి బయల్లింద యేఁగెడు నళి,
సారికల శంకగొలుపంగఁ జాలవయ్యె,
నూర్జితము లైన ఘన కాలగర్జితములు
కవిక. 6. 17.

2. విజృంభించు, అడరు.

సీ. వలఁతులై నిగిడెడువలుఁదతోండములచే నొదరి చేసాఁచుమృత్యువులువోలె ... ఆ. అదరి దిగ్గజంబు లమ్మహాభాగునిఁ, బొదివి పొడువ నడువ నదుమఁ దొడఁగె. నృసిం. 4. 46.

3. క్రి. నిందించు.

వ దుర్యోధనుండు విదురుం దూఱ నొదరి ప్రాతికామి యనువానిం బిలిచి... భార. సభా. 2 205.

శ్లో. ధిగస్తు క్షత్తా మితిబ్రువాణః సం. భార. సభా 69. 18. కు. సం. 8. 1[illegible]8.

ఒదరుచు(ర్చు) స. క్రి. (√ఒదరు?) ఊడఁదీయు.

ఉ. కంటకముల్ పదాగ్రములఁ గాఁడ నొదర్చిన నొప్పిఁగూయిడన్. ఆము. 3. 33.

('కాఁడఁగ దూసిన' అని పాఠాంతరము. ప్రయోగాంతరము లేదు.)

ఒదలు – పొదలు అ. క్రి. వర్ధిల్లు.

గీ అనిన నాచంద్రమౌళి వాక్యముల భంగి,
భూరి నియమముతో నభిచారహోమ,
మొదలఁ గావింప నగ్ని యథోచితముగఁ,
దెలఁగి దక్షిణవలమాన శిఖల వెలిఁగె.
భాగ. 10. ఉ. 632. శ. ర. పా. ('ఒనఁ గావి ప' ముద్రి.)

ఒదవు అ. క్రి. (సం. ఉద్భవః. క. ఒదవు, ఒదగు)

1. కలుగు; పుట్టు, జనించు.

క. ఒదవెడుతృష పెల్లిదమున, వదనము వఱువట్లువట్టె...భార. విరా. 2. 88.

సీ. లోనిజొంపము పవలుమ బెముఁడీఁకటి నొదవి చి పొదలంగ నొప్పుదాని భార. విరా. 1. 162.

క. బకదనుజాంతకదనుజాం, తకజనములఁ బన్నగాశనరథంబు నిరుత్సుకత డిగి పార్థువపమూర్ధకళేబర మెదుటఁ గని రొదవుశోకమునన్ జై. భా. 7. 120.

క. యదుతుర్వసులను పుత్రకు, లుదయించిరి దేవయానకున్నతమతులై, ముద మొదవఁగ శర్మిష్ఠకు, నొదవిరి ద్రుహ్యానుపూరు లుత్తములగుచున్ వి. పు. 6. 171. దశా. 1. 19.

2. ఉద్గమించు, బయలువెడలు.

గీ. ఒదవువృత్రురక్తమున బుద్బుదము లెసఁగి, పుట్టకొక్కులై యవి జనభోజ్యభావ, మొందె... భార. శాం. 4. 433.

చ. అది మదిఁ దోఁచువేడుక బయల్పడనీయక వేఁడికంటినీ రొదవఁగ మోము వాంచ... శుక. 2. 184.

3. లభించు, దొరకు.

(కుక్క మాంసము చూచి విశ్వామిత్రుఁ డను కొన్న మాటలు.)

క. ఇది దప్ప నిప్పు డియ్యెడ, నొదవదు ప్రాణంబు గావ నొండొకఁడు... భార. శాం. 3. 286.

సీ. ...నేనేన్నాళ్ల నుండియు గుడువఁ గూఁ డొదవ కునికి. గీ. వేఁడి యగుదాఁక నోరువ... పాండు 4. 153.

4. ఉపయోగపడు, ఉపయోగించు.

సీ. .... అఁకటి కొదవు సస్యము కుటుంబి. మనుచ. 1. 66.

సీ. సఫల మీతురగంబుజన్మంబు ధర్మజుం డొనరించు క్రతువున కొదవెఁ గాన జై. భా. 8. 17. ప్రభా. 1. 111

5 వచ్చు.

గీ. ముదియ మతి దప్పి నోరికి నొదవినట్లు, పలుకు వెడఁగులమాటలు పాటి యగునె. భార. ఉద్యో. 4. 243.

క. ....వెట్టిదమును రెండును వగుపలు, కొదవదు నీనాలుకకు నయోన్నత యెపుడున్. భార. ఉద్యో. 1. 363.

6. మురగు.

క. చదువక పెద్దలగోష్ఠికి, నొదవక ధర్మంబు తెలియఁగ కూరక మిగులన్, జదివినవారై యెఱుకలు, పదివేలు నటింతు రుర్విఁ బండితమానుల్. హరి. ఉ. 9. 44.

క. ఇది యంతయుఁ దగఁ గనుఁగొని, మది నిస్సారంపువిద్య మరగక బంధచ్ఛిదఁ జేయు నాత్మ విద్యకు, నొదవఁ దొడఁగినాఁడ నుడుగ నుద్యమ మెట్లున్. వృసిం. 4. 16.

7. వర్ధిల్లు, పెరుఁగు.

ద్వి. నగరిలో నామేఘనాదుఁడు నంతనొగి నాఁడు నాఁటికి నొదవంగ నచట. రం. రా. ఉ. 19. పొ. 14. పం.

చ. ఒదవెడు జవ్వనంబు వెలి కొత్తఁగఁ బయ్యెద సిగ్గుఁ గూడి బిట్టదుమఁగ లేఁత తౌట దిగనాఁకకు మీఱను లేక వతువుం జదుపునఁ బ్రక్కలన్నొఱసి చప్పటలై మఱి లావు గూడఁ బైఁ, బొదలె ననఁగఁ బిక్కటిలెఁ బొల్తుక చన్నులు నాఁడు నాఁటికిన్. ఆము 5. 21. (ఒదవెడు — వృద్ధిపొందుచున్న. ప్రాఁతప్రతివ్యాఖ్య.)

8. నెఱవేఱు.

క. అలఁతులకు దైవయత్నము, బలవంతంబైన నెల్ల పనులొదవు మహాబలుల కది లేక యుండినఁ, బలుకులు వేయేల కడమపడు సర్వంబున్. వేం. పంచ. 3. 381. ('ఒదగు' ముద్రి)

9. ఒప్పు.

చ. కదలనిక్రొమ్మెఱుంగుపొడ గల్గినశారదనీరదం బొకో, యిది యని సంశయించుచు మహీపతు లెల్లను మీఁదు చూడఁగా, నొదవుపిశంగజూటముచు నుజ్జ్వలదేహ మెలర్పఁ దోఁచె నారదుఁడు...హరి. ఉ. 5. 10.

గీ. మిత్రదేహంబునొద్దవ మేదినికి మహోపకారమై నీ మేను నొదవుఁగాక, యనుచు శార్ఙ్గశార్ఙ్గచ్యుత సునిశితాస్త్రజాలములఁ గప్పె నతని నాభీలలీల. హరి. ఉ. 6. 2[illegible]0.

వ. క్రి. (త. ఉదవు.) ఇచ్చు.

సీ. ముదితకై యరఘేని నొదవినశామూరి ... దశా. 3. 61. అచలా 1. 26.

జ: ఒదవుబడి.

ఒదవుబడి వి. (√ఒదవు) ఉపయోగము.

విశే. ఉపయుక్తము. (శ. ర.)

ఒదికిలు అ. క్రి. ప్రక్కకొఱగు, ఒత్తగిలు. (ఇది 'చదికిలు' వంటిది.)

(ఓడ) సీ. కడల వే నొదికిలఁబడుచు భారంబునఁ బలకలు నొగలుచుఁ బగులుచున్న. దశకు 10. 63.

చ. ఒదికిలి పాన్పుపైఁ బతికి నొయ్యన కేలు దలాఁపి చేసి....ఉ. హరి. 5. 204.

ఒదివిరిప్రాలు వి. బ. ధాన్యవిశేషము. శ. ర. (తండులవిశేషము?)

సీ. ...క్రొత్తగోనియల బియ్యము వడ్లు నెమిలివడ్లు,నొదివిరిప్రాలును నొసంగఁ బోసి చాఁపలు మంచములు మీఁద బలియఁగట్టు. హరి. పూ. 6. 21.

ఒదుఁగు అ. క్రి. (క. ఒదుగు.) 1. ముడిఁగియుండు సంకుచితావయవుఁడగు: నమ్రుఁడగు.

గీ. అచట శంబళి శంబళి యను జనములఁ, గదియకావలఁ దొలఁగుచు నొదుఁగుచుండె. భా. రా. బాల. 593.

చ. గొరిజలత్రొక్కునం బ్రిదిలి కుండలిభర్త యొదుంగ...నృసిం. 3. 36.

ద్వి. అది యిది యేల నీ వాపధూమణికి, నొదుఁగుచు దాసివై యుండఁగవలయు. రం. రా. అయో. 90. పొ. 4. పం.

2. తొలఁగు: వెనుకకు తొలఁగు; వెనుదీయు.

సీ. ఆదోసకారి సన్న్యాసి దవ్వులఁ గాంచి యోలంబునకు దారి యొదిఁగి యుండు. నైష. 7. 130.

చ. శినిమనుమండు వద్దనుజు శీఘ్రము నాలుగు నారసంబులన్, వెనుక కొదుంగఁ జేసి పటు విక్రమ మొప్పఁగ ..భార. భీష్మ. 2. 228.

క. పలినవానిధనంబులు, బాలురు బంధువులుఁ దారు బ్రదికినదినముల్, వ్రేలారిచి తింత్రాతని, యోలము గని పిదప భీతి నొదుఁగుదు రాజన్. భార. విరా. 4. 257, ద్రో. 1. 869.

3. లీనమగు.

క. మొదలఁ గలిగించి జగములఁ, బదిలంబుగ నునిచి వానిఁ బదపడి తనయం, దొదిఁగించి మఱియు నెమ్మెయి,నుదాంగతి నడపుచిన్నయునిఁ గొలుతు హరున్. భార. శాం. 6. 414, 4. 243.

4. డాఁగియుండు.

చ. ...ఇ,వ్విధమునఁ బన్ని నీ వనృత విక్రముముం బ్రకటించుకొంటె నం,బుధినడుమైన నీ పురికిఁ బోయి యొదుంగుము చాల మేలగున్. నిర్వ. 7. 20.

చ. అదటున నిల్లు చొచ్చి యమృతాశనుఁ డొక్కఁడు దల్పమూలయం, దొదిఁగినఁ దన్ను నీడ్వఁ బద మూనికె వచ్చెద నంచు నాలుగే, న్పదములు వెంటఁ బోయి కలపం బిదె తెచ్చెద నుండు మంచుఁ దా,సదనము చేరి తల్పుగడె సాఁచె నొకానొకకాంత నేర్పునన్. దశా. 4. 46.

వి. ఒదుఁగుట. (చూ. ఒదుఁగుపడు.)

ఒదుఁగఁబడు – ఒదుఁగు.

(ముడుఁగు)

ఉ అంటలు గట్టి చెల్కలకు నాఁడ్రును బిడ్డలుఁ గూరిఁ గోయఁ బోఁ, గంటకముల్పదాగ్రములఁ గాఁడ నొదర్చిన నొప్పిఁ గూయిడన్, గంటికి నిద్ర గాన కొదుఁగంబడి వేఁగెద మిందు....ఆము. 3. 33.

ఒదుఁగఁబాఱు – ఒదుఁగు.

(తొలఁగిపోవు)

చ. తలఁకెడువానికిన్ మగఁడ తానటె నన్నడకించువాఁ డిసీ, వలుకకు భీతు నట్లొదుఁగఁ బాఱునె శూరుఁడు...భార. విరా. 5. 25.

చ. పలికిన బ్రాహ్మణుం డొదుఁగఁబాఱక నిల్చి...భార. అను. 3. 261,

ఒదుఁగుపడు – ఒదుఁగు (ఒదుఁగు+పడు.)

(అణఁగిపోవు.)

గీ. నాగభీషణబాణ ప్రయోగములను, భీమ నరవరచేష్టలు బెండువడఁగఁ, దదనుజుల సత్త్వతాపంబు లొదుఁగువడఁగఁ, గట్టువఱిచెఁ బల్మఱు నాజి ఘనులు పొగడ. రాఘవ. 4. 126.

(తొలఁగు)

క. ఒదుఁగువడ యోజనత్రయము దళం బగు
విమత సైన్యముల నీరితిఁ, మద మడఁచి
...జై. భా. 5. 58.

జ: ఒదుఁగువాటు.

ఒదుఁగువాటు వి. (√ఒదుఁగువడు.) ఒదుఁగువడుట, తొలఁగుట. (శ. ర.)

ఒదుగు(వు) అ. క్రి. 1. అధికమగు, సమృద్ధమగు.

గీ. అఘమొకింత యొనర్చిన నది యొకపుడు,
గాలములు గొట్టు నాటి దుఃఖములు దెచ్చు
నొదుగఁజేసినఁ దలయేరు మొదలు గాఁగఁ,
గలుగు తెవుళుల వేదన గడలుకొలుపు.
మార్క. 2. 87.

శ్లో. స్వల్పపాపం కృతం పుంసా దేశకాలోప
పాదితం, పాదన్యాసకృతం దుఃఖం కంటకో
త్థం ప్రయచ్ఛతి, తత్ప్రభూతతరం స్థూలం
శంకుకీలక సంభవం, దుఃఖం యచ్ఛతి తద్వ
చ్ఛ శిరోరోగాది సంభవం. సం. మార్క.
13. 41, 42.

చ. ...లంకెకు,న్ధన మొదువంగఁ బుచ్చికొని
నాథుని మూఁపునఁ దాల్చి చెచ్చెరన్.
మార్క. 2. 164.

శ్లో. ...శుల్క మాదాయ చాధికం,స్కంధే భ
ర్తారం మారోప్య...సం. మార్క. 16. 21.

2. పొదువు, క్రమ్ము.

సీ. పొడముంపావేశమున వచ్చునర్మోక్తులొదివి
నాలుకకు రాకుండఁ గ్రుక్కి. మనుచ.
3. 97.

స. క్రి పట్టుకొను.

ద్వి. ఉరఁ బడి తూఁగాడుచున్న సారంగి, కరణి
జాతినవీని గదియ డాకేల,నొదువుచు నం
దమ నొకచేతఁ బట్టి. ద్వి. హరిశ్చ. పూ.
1682.

విశ. అధికము; సమృద్ధము.

క. ఉల్లసిలునలరక్కాళ మొదుగుగఁ గొమ
చున్. ఆము. 4. 195.

వి. (సంగీ) సంగతులు పలుకుట.

శా. గౌరా రాగము శాపురే యొదుగు
తాయంబుల్ బళీ ... వాల్మీకి. 8. 186.
(ప్రయోగాంతరము మృగ్యము)

జ: ఒదుగుబడి.

ఒదుగుబడి వి. (√ఒదుగు) — సంగీ — సంగతులు పలికెడు శక్తి.

(వ్యావ) అతనికంఠములో ఒదుగుబడి లేదు.

ఒద్ద వి. దే. అవ్య. సమీపము, దాపు, దగ్గఱ.

క. క్రకచా వికచాద్భృతి నొద్దకుఁ గ్రమ్మఱ
నరుగుదెంచెదవు కులకాంతా, నికట
మకటా యసహ్యం, బొకొ సత్యముఁ జెప్పు
మనిన సుదచరుఁ డనియెన్ వేం. పంచ.
4. 48. కళా. 2. 45.

సీ ఇచ్చకం బిగురొత్తఁ బచ్చి దేరఁగఁ బల్కు
ముద్దిడరా యని యొద్ది కరుగు. హంస.
2. 104.

గీ. ఒక్కపుణ్యాశ్రమంబున యొద్దియేట,
విడిసి దివసప్రవర్తనవిధులు నడపి, భార.
ఉద్యో. 3. 146.

ఒద్ది వి. (త. ఒది.) ఒకానొక చెట్టు.

వ. ... రేలల జాలల నొద్దుల మద్దుల విరుగుల
నిరుగుల...పి. శకుం. 2. 14.

సీ. కలుజువ్వి వావిలి గండువావిలి యేఱుమద్ది
మద్దియును నేలొద్ది యొద్ది. హంస. 4. 11.

ఒద్దిక వి. (క. ఒద్దికె. త. ఒద్దిక్కై) 1. విధము, పోలిక.

వ. పూఁదేనియల జలకం బాడుతోఁపు వేలుపు
చానకు దిద్దిననిద్దంపుఁబసుపుముద్దల యొద్ది
కందగు పెద్దనిమ్మపండ్లును .... యయా.
4. 18.

2. ఒకవస్తువునకు సరిగా తూఁగెడు రాయి మొదలగునది, ప్రతిమానము.

సీ. తొలునాఁడు శోధ్యునిఁ దులఁదూఁచి
యాతని యెత్తుగనొద్దిక లెల్ల దాఁచి.
విజ్ఞా. వ్యవ. 117. (శ. ర. పా. — చూ.
యాజ్ఞ. 2. 100.)

3. ప్రేమము, అనురాగము; మైత్రి, చెలిమి.

సీ. కలశపాథోరాశి కన్యకారత్నంబు నొద్ది
కతోఁ గూడి యున్నవాని. వి. పు. 5 79.
అని. 2. 87.

సీ. చెయ్యము...చెయ్యమి సంగడి యొద్దిక....

అనఁ. గీ బిగఁగుచుండును మిత్త్రభావంబు ...ఆం. భా. 2. 186.

4. వినయము, నమ్రత.

సీ. ఒకపైఁడి ప్రతిమ యొద్దికతోడ గండూష
మొనరింపఁ గాళాంజిఁ గొనుచు వచ్చె.
దశా. 7. 320. చిత్రభా. 4. 17.

5. అనుకూలము.

క. మద్దెలసద్దున నీతని, నిద్దుఁమ బ్బెల్లఁ బోవ
నేర్పు మెఱయ నే,నిర్దముఁగ దేశిఁ గొని
యొద, నొద్దికగా నుండుఁ డనుచు నొనరిచి
సఖులఁ. వాల్మీక 3. 123.

క. ముద్దులగుమ్మకు నయ్యెడఁ, బ్రొద్దులవెల
నొరఁగఁ జెలిమిపొలఁతులు దమలోఁ,
గద్దయు వేడుక నొండొరు,లొద్దికయై
పలికి రప్పుడుచితంపునుడుల్. ఇందు. 2. 4.

ఒనగూడు అ. క్రి. (కొన్ని ప్రతులయందు సబిందుకముగ ముద్రింపఁబడి యున్నది. కాని అవి నిర్ధారక ప్రయోగములు కాకపోవుటచేత శ. ర. చి, ని. మతానుసారముగా నిర్బిందుక రూపము గ్రహింపఁబడినది.) 1. సిద్ధించు, నెఱవేఱు.

క. ఈతెఱఁగున దశకంఠుఁడు, ధాతవరంబు
నను గామితము లొనగూడన్ భ్రాతృసమే
తంబుగ శ్లేష్మాతకవనమునకుఁ జనియె సం
తోషమునన్. ఉ. రా. 2. 209.

ఉ. భారత మర్థితో వినిన భక్తిఁ బఠించిన శ్రీ
యు నాయువున్, భూరియశంబును బ్రమ
దమున్ దృఢవిద్యయుఁ గల్గు వారి కే,
కోరిక లైన వేగ మొనగూడు ... భార.
స్వ. 90.

2. ప్రాప్తించు.

ద్వి. మనకు జయం బనుమానంబు లేదు, ఒన
గూడు నిఁకఁ దడయుట గాదటంచు. రం.
రా. యు. 340. పా. 18 పం.

క. చెప్పంగా రాని దొడ్డచే టొనగూడెన్. నీలా.
2. 53.

3. జనించు, కలుగు.

మ. ....లోఁబాల్కి యూఁ,డనిఁబాడన్ బుల
కాంకురంబు లొనగూడం గట్టివాయింతి
వే, చని....సాంగ. 2. 93.

4. కూడు, కలియు.

క. తనపేరు కుచేలుండఁట, జనసన్నుత మీకుఁ
బాల్యసఖుఁడఁట మీతో, నొనగూడి చదివి
నాఁడఁట,మును మీరు తెలియంగుదురఁట
మురకంసారీ. కుచేల. 2. 56.

5. (రతియందు) కలియు

ద్వి. ఉండితి నిన్నాళ్ళు నొక్కరితి నింక, ముందుఁ జే
గలి వాని నొనగూడ కుంతి. ద్వి. పరమ.
5. 420. పా

చూ: ఒనగూర్చు.

ఒనగూర్చు స. క్రి. (√ఒనగూడు) ఒనగూడఁ జేయు.

1. సిద్ధింపఁజేయు, నెఱవేఱఁ జేయు.

గీ. తన్ను వినఁ దన్నుఁ జేరఁ గన్నఁ దను నెఱిఁ
గిన,వారియఘములఁ గడతేర్చి వాంఛిత
ములఁ, గరుణ నొనగూర్చు బంధమోక్షముల
కతఁడె, కర్తసుమ్మని బలిదైత్యభర్త యనిన.
ఉ. రా. 4. 27.

2. కలుగఁజేయు, జనింపఁజేయు.

సీ. పసిఁడిసలాకకుఁ బరిమళం బొనగూర్చి గరు
వంపు వెన్నెలఁ గరఁగకున్న. విక్ర.
5. 172.

3. కూడఁబెట్టు, ప్రోగుచేయు.

(ద్రవ్యమును) ఉ. ఇట్టొనగూర్చి వైశ్యునకు
నిచ్చి ...ఆము. 6. 70.

క. చనిరి పురిసవిధమార్గం,బున సద్విజలీలలు
నడపుచు మాధుకరా,శన మొనగూర్చుచు
నపుడుప,వనసంతతి యలరఁజేసె వారల
యాత్మన్. రాఘవ. 2. 47.

4. చేర్చు, కూర్చు, కలుపు.

క. అని నిశ్చయించి సొద పే,ర్చి నిజేశున్ సుతు
లఁ దండ్రిఁ జేర్చి హుతాశం,బొనగూర్చి
తాను దఱియఁగ, వనితారూపంబు మాని
నారదుఁ డగుచున్. వరాహ 9. 106.
(ఇట ‘అంటించు’ అనిభావము)

ఉ. చిత్తరి యోర్తు ముత్తియపుఁ జేరు వలగ్న
మునన్ఘటించి కే,ల్గుత్తపుఁజన్నుదోయి నొన

గూర్చెరయంబునఁ జూడ వచ్చె రాజో
త్తము...వసు. 6. 14.

చ. చని యది యొక్కనాఁ డరదిజంగము
రాలయి శిష్యఁగాఁగఁ గై కొనుచుఁ
బ్రవీణుఁ దెచ్చి యొనఁగూర్చనఁ బెచ్చు
తమిన్ శశిప్రభా, వనరుహపత్త్ర నేత్ర
యును వాఁడును వేడుక మీఱఁ గేళిం,
జనుపడి సౌఖ్య మొందిరి... శుక. 2. 51.

ఒనరారు అ. క్రి. (ఒనరు + అరు) ఒప్పు.

క. అని తెల్పి యమ్మొలంతుక, పనిఁబూనిచి
పంపఁ బంపపజ్జకు వారల్, సని యచటి
చెట్లనీడల, నొనరారఁగ మెలఁగుచుండి
రోరిమి వెలయన్. అచ్చ. రా. అర. 124.

క. ....ఈ,చక్కనిపాపఁడు నీకుం,డక్కెం బో
యల్లుఁడై దిటం బొనరారఁగా. అచ్చ. రా.
బాల. 185.

ఒనరించు - ఒనరుచు. స. క్రి. ఒనరఁజేయు.

1 కావించు, చేయు.

మ. ....అ,చ్చపలాక్షిమణికి న్వివాహ మొనరిం
చం గార్యమూహించుచున్. శుక. 1. 363.

చ. అతని నతిప్రతాపు ననిలాత్మజుఁ గానఁగ
వచ్చి చేదిభూ,పతి శిశుపాలుఁ డెంతయును
భక్తిపరుం డయి రాజసూయ ము,న్నతి
నొనరింప మున్న యమనందమయత్న
మెఱింగి రత్నకో,టితధవరాము లిచ్చెఁ గడు
బ్రీతిసమన్వితుఁడై ముదంబునన్. భార.
సభా. 1. 242.

2. రచియించు.

గీ. అట్టినై షధసత్కావ్య మాంధ్రభాష, ననఘ
యొనరింపు నా పేర నంకితముగ. నైష.
1. 16.

3. నిర్మించు.

గీ. వరము వడసినయాదైత్యవరులు దమకుఁ,
బురము లొనరింప దానవపూజ్యు మయుని,
వేఁడికొనుటయు....భార. కర్ణ. 1. 262.

4. ఏర్పఱుచు, నియమించు.

క. ....పితృపితామహాక్రమమునవ,చ్చిన విప్రుల
మంత్రులఁ గా,నొనరించితె కార్యసంప్ర
యోగము పొంచెన్. భార. సభా. 1. 26.

క. ఇతని సమయింప నయ్యు,చ్యుతుఁడు ననుం
బనిచె నాకు నొనరించినపాలితఁ డని తలంచి
మొగ ము,గ్రత నొందఁగ శక్తి మీఁదఁ
గనుదో యొలయఁగా. భార. శల్య. 1. 278.

5. ఇచ్చు. సమర్పించు.

సీ. తాంబూల మొనరించె నంబి మాధవునకు...
హర. 2. 67.

ఉ. ...విశేషవస్తుసం, భావన లెల్ల నిచ్చియులు
పా లొనరించి పురంబు చేరినన్. శుక.
1. 309.

వ. ....దేవదేవునకు అఖండరత్న దీపం బొన
రించె. (1056) దశా. 4. 677.

6. సిద్ధపఱుచు, సిద్ధముచేయు.

క. ముదమునఁ గృష్ణుఁడు గుంతీ,సదనమునకుఁ
జనియె నపుడు సమ్మదమున న,వ్విదురుం
డోగిర మొనరిం,చెదనని తన్నడుగ నట్ల
చేయుండనుచున్. భార. ఉద్యో 3 181.

7. ఒనగూర్చు. చేయించు.

వ. ధర్మతనయానుమతంబున సంజయునకు
సపరివారంబుగా సముచితప్రకారంబున
మజ్జన భోజనంబు లొనరించి మాల్యాను
లేప నాద్యుపచారంబులు చేయించి....భార.
ఉద్యో. 1. 380.

ఒనరిక వి. (√ఒనరు.) పొందిక, పొంకము.

ద్వి. ఒనరకతోట నాయువిదమ గూడి,యనుభ
వించెద....రం, రా. మం. 252. పా. 13.
పం. (చి. ని. - 'ఒనర దుర్బుద్ధి'ముద్రి.)

విశే. ఇంపైనది, మనోజ్ఞము.

ద్వి. అకలంక కేయూరహారజాలములు, నొన
రికలై యొప్ప నొకపాద మూఁది,యున
కోటికోటుల హెచ్చుతేజమున. ద్వి. పరమ.
218. పా.

ఒనరు - పొదరు. అ. క్రి. 1. కలుగు.

క. యాగంబునందు శ్రద్ధా,యోగము గలయ
కుచి శ్రద్ధ యొనరనికుచి పు,ణ్యాగమ సం
పదఁ దుల్యులు,గా గణుతించిరి నిరూపకత
నమరవరుల్. భార. శాం. 5 247.

ఆ. ....పతికిఁ బుత్రులకును,మనుములకు హితంబ

యొనర నడతు. భార. ఉద్యో. 2. 158, విక్ర. 4. 61.

2. ఒప్పు. (ఇది 'ఒప్పు' వలెనే కొన్ని యెడల వాక్యాలంకారముగా నుండును.)

క. మనుజులు నిద్రాళయులై, యొనరినతఱి నాల్గు దిక్కులొగిఁ జూచుచు వే,చని భామిని యింటికి ముదమునఁ జతురుఁడు నిచ్చ దాని ముచ్చటఁ దీర్చున్. హంస. 3. 167.

క. ఒనరుఁ ద్రయోదశపర్వం, బనఁగా....అనుశాసనికపర్వమిలన్. భార. ఆది. 1. 59.

క. ....నామే,ల్కనునంతకు నుండక యునుఁ, డొనరఁగ నస్త్రాది కేగ నోడఁడె చెపుమా. భార. ఆది. 2. 159.

3. ఇంపగు, రుచించు.

క. వడి విడువక యివ్వడువున, నుడుపతిమకుటుండు చెవుల కొనరనిముడుగుల్, నొడివిన నేనయ్యిరువుర, యడుగులఁబడి కాశివెడలి యరిగెద వేగన్. భీమ. 2. 154

4. పొసఁగు, సరిపడు.

గీ. తత్తదవయవవాక్య తాత్పర్య భేదములు మహావాక్యతాత్పర్యమునకు నొనరఁ, బలుక నేర్చుట బహుతపఃఫలము గాదె. ప్రభా. 2. 3.

గీ. ...ఇదియు నదియు, నొనరు టెట్లొకో... కళా. 4. 162.

విశే. ఇంపైనది.

సీ. నలిఁ దదానయనంబునకుఁ బంప దానిఁ జేయంగ నబ్బక దానవాంతకుండు, రామభద్రుండు గరంబు దూరంబుగా నరిగి యంతటను దామరలుదృష్టి. గీ. కొనరుగై కొని పౌలస్త్యఘన నియుక్త,తచ్చమూరుదర్ప మడంచి.... రాఘవ. 3. 95. (భారతార్థమున — దృష్టికొనరు — కంటి కింపైన వానిని—'తామర' అనుదానికి విశేషణము.)

వి. 1. ఇంపు. రాఘవ. 3. 95 (రామాయణార్థమున — మరలుదృష్టి కొనరుగై కొని —మరలుట కిష్టపడి)

2. అనుకూల్యము.

(వ్యవ) ఆగ్రామమునకు నీటియొనరు లేదు.

జః ఒనరాగు, ఒనరించు, ఒనరిక, ఒనరుచు, ఒనరుపడు, ఒనర్చు, ఒనపెట్టు.

ఒనరుచు(ర్చు) — ఒనరించు స. క్రి. (√ఒనరు)

1. చేయు, కావించు, ఆచరించు.

మ. ....వాత్సల్య మేపారఁగాఁ, జదు రొప్పం బరిచుంబనం బొనరుచుం జంచూపుటాగ్రంబునన్. నైష. 8. 191.

క. దీనికి సదృశముగా మఱి,యే నేమి యొనర్తు నీకు నిష్టం బనినన్, మామగ నాతోఁ జెలిమి మ,హీనుతముగఁ జేయు మిదియ యిష్టము నాకున్. భార. ఆది. 6. 50. వి. పు 2, 338.

2. రచించు.

సీ. నవరసంబులయందు నవ్యకావ్యంబులు కవిజనంబులు మెచ్చఁగా నొనర్చె. విక్ర. 1. 50

3. నిర్మించు, కట్టు.

శా. ....ముఖలక్ష్మికి న్ముకురమై రంజిల్లఁ జేఁ బట్టికిన్, మాణిక్యాయతనం బొనర్చె గిరి యాత్మ శ్రీప్రభావంబునన్. వసు. 3. 84.

4. ఏర్పఱచు, నియమించు.

క. మద్దెలసద్దున నీతని, నిద్దురమెల్లఁ బోవ నేర్పు మెఱయ నే,విద్దముగ దేశిఁ గొని యెద, నొద్దికగా నుండుఁ డనుచు నొనరిచి సఖులన్. వాల్మీకి. 3. 122.

5. ఘటించు, పెట్టు.

సీ. కనకవల్లి యొనర్పు కర్పూరతిలకంబు.... నైష. 2. 141.

సీ. మురువైన చక్కని మొగముట్టు సవరించి నవరత్నమయఖలీనం బొనర్చి, పచ్చమూర్య పుటంపుఁబల్లంబు ఘటియించి .... సారంగ. 1. 81.

గీ. అలర బ్రాహ్మముహూర్తంబునందుఁ దవయుఁ, దుద్భవించుట నితఁడు మహోన్నతగతి, భూరిసామ్రాజ్యవిభవంబుఁ బూని వెలయు,నని యజాఖ్య యొనర్చె నిజాత్మజునకు. ఇందు. 2. 18.

6. ఇచ్చు, అర్పించు.

క. మునివరుఁ డైన యగస్త్యుఁడు, సముదెంచిన శతమఖుండు సమ్మతి నుచితాసన మిడి యర్ఘ్యముఁ బాద్యము, నొనరిచి యిట్లనియె సవినయోక్తి నతనితోఁ. భార. ఉద్యో. 1, 199.

7. నెఱవేర్చు.

చ. ....మీఁదటే.తదభిమతం బొనర్చు టుచితంబు మహాత్మక సిద్ధశేఖరా కళా. 5. 118.

8 కూర్చు.

సీ. ఇందిరావిభు గొల్లయిల్లాండ్రఁ దగిలించి రజనీశు గురుసతిరతి గొనర్చి. విక్ర. 5. 11.

ఒనరుపడు అ. క్రి. (√ఒనరు) పొందుపడు (శ. ర.)

ఒనర్పు వి. (√ఒనర్చు) ఒప్పు.

చ. .. ప్రవాహముపైఁ బ్రవాళముల్, నలువుగఁ దోఁచె మేఁ ననుచు నాథుఁ డొనర్పుగఁ బల్కె నవ్వనప్పలుకులకుల్కులాఁడి నను భవ్యకవిత్వధురీణుఁ జేయుతన్. భోజసుతా. 1. 6 ('చమత్కారముగా' అని భావము)

ఒనవెట్టు అ. క్రి. (ఒనరు+పెట్టు — శ. ర. - ఇది 'కొను' తోఁ గలిసియే కనఁబడుచున్నది.) పొంచియుండు.

సీ. ఓగిరంబు హరింప నొనవెట్టుకొనియైన వేగు నంతకుఁ జేసె జాగరంబు. కాశీ. 4. 133

ద్వి. అని నేయు తలఁపోకో యటుగాక యున్న, నొనవెట్టుకొని యేల యున్నాఁడ విచట. రం. రా. ఉ. 14. పా. 6. పం.

వి. పొంచియుండుట.

సీ. ఒనవెట్టు నాఁగను దనరును పొంచడము... ఆం. భా. 3. 30.

ఒప్పందము వి. (√ఒప్పు - క. తు. ఒప్పంద. త. ఒప్పందం.) అమ్మెడివాఁడును కొనెడివాఁడును సరకు వెల మున్నగువాని గుఱించి చేసికొనెడు ఒడంబడిక. (బ్రౌ. శ. ర. – ఒప్పన్నము.వా.)

ఒప్పగించు – అప్పగించు. (సం. అర్పణం. ప్రా. ఒప్పెయి. క. ఒప్పయిసు. ఒప్పిసు.)

(అర్పించు, ఇచ్చు.)

క. అని విన్నవించి తాఁ దెచ్చిన కానుక లొప్పగించి చెంచులదొర నిల్చిన ... చంద్రా. 2. 44.

సీ. వంచనామతిఁ బ్రాడ్వివాకులై వటువు లొజ్జల కొప్పగించిరి చదువులెల్ల. మనుచ. 3, 129. (ఒజ్జలకొప్పగించిరి:- మఱచిపోయిరి అని భావము.)

(అధీనముచేయు, వశపఱుచు)

ద్వి. అనవుడు సుగ్రీవ యాత్మలో నింత, యనుమానపడ నేల యకట నావలనఁ, దప్పు లేశము లేదు దాయకు నిన్ను, నొప్పగింతునె వినుమొకమాట తెలియ రం. రా. కిష్కిం. 209. పా. 14, 15. పం.

ఉ. ...ముచ్చిలఁ బట్టి యోషధీపాలున కొప్పగించె....ఆము 2, 63.

(చదివినపాఠమును కంఠస్థము చేసికొని గురువుల యెదుట మరలఁ జదివి వినిపించుట.)

ఉదా: వాఁడు పాఠము తిన్నగా ఒప్పగించినాఁడు. శిష్యునొద్దనుండి గురువు పాఠమును ఒప్పగించుకొన్నాఁడు – శిష్యుఁడు అప్పగించఁగా వినినాఁడు.

జ: ఒప్పగింత.

ఒప్పగింత - అప్పగింత. (√ఒప్పగించు) శ. ర.

ఒప్పన - ఒప్పనము.

జ: ఒప్పనచేయు.

ఒప్పనచేయు – ఒప్పనముచేయు (√ఒప్పన)

(అర్పించు)

ఉ. కప్పము లెల్లఁ దెచ్చి మదిఁగప్పెడుభీతి దొలంగ నమ్రులై, యొప్పన సేసి రాన్నృపతు లుజ్జయినీపతికిం గ్రమంబునన్. ద్వా. 7. 28.

(వశము చేయు.)

(నక్షత్రకుఁడు.) క. .... ఒప్పనచేసె మహీశు వీరబాహునకు...హరిశ్చ. 5. 4.

ఒప్పనము – అప్పనము. వి. అర్పణము.

సీ. ఒఱఁ గత్తి వెఱికి నీ కొప్పన మిదె యంచు సత్తికిఁ గత్తిచేయెత్తి మ్రొక్కి. కళా. 8. 119.

విశే. అర్పితము.

ఉ. ....ఈధనంబు నీ కోవటపత్త్రతల్ప యిదె యొప్పనమయ్యె నటంచుఁ బల్కి....పరమ. 4. 45.

జ: ఒప్పనము చేయు.

ఒప్పనముచే(సే)యు – అప్పనచేయు. స. క్రి. (ఒప్పనము+చేయు) 1. ఇచ్చు అర్పించు.

వ. కామధేనువును వరుణున కొప్పనంబు సేసిరి ... హర. 6. 94.

2. వశముచేయు.

వ. పాశనిబద్ధంబగు నమ్మకరంబు నతని కొప్పనంబుచేసి ... కాశీ. 4. 68.

ఒప్పనితనము వి. (√ఒప్పు) అపచారము, తప్పు.

క. ...ఇప్పని మనవారల యొప్పనితనమున మూఁడె నని వంతఁ దలపోయకుఁడీ. భార. మౌ. 12.

ఒప్పనివాఁడు వి. (√ఒప్పు) శత్రువు.

గీ. జ్ఞాతినాశనమునఁ గాదె సకలదేవతలు ప్రవర్ధన మొందుట ధనము లడచి, పొడిచి యొప్పని వారచేఁబుచ్చికొనక, యడఁగి యుండగఁ జేరునే యంద్రు బుధులు. భార. శాం. 1. 54.

ఉ ఒప్పదె కూడిమన్కి మన కొప్పనివారల యుక్కు దక్కఁగన్. భార. ఉద్యో. 1, 371.

ఒప్పమి వి. (√ఒప్పు.) 1 కీడు, కష్టము, ఆపద.

క. మన్ననమానిసివై నీవున్నం గడుమేల కాక యొప్పమిగలదే. భార. విరా. 1. 288.

ఉ. ఇప్పు డుపేక్ష సేసి కృప యేమియు లేక విహీనవృత్తి వారొప్పమిఁ బొందఁ జూచు టిది యొప్పునె.... భార. ఉద్యో. 1. 871.

సీ. పురుడించి మన మొక్కపూఁపున వలయొత్తి గగనభాగమునకు వెగసి చనిన...ఇప్పు డీ యొప్పమి దప్పు ... నా పంచ. 2. 9. భార. అను. 4. 420.

2. తప్పు, దోషము.

సీ అవధరింపుము మీ మహాన్వయంబున మహీవిభులయం దొప్పమి వెదకి రైనఁ గానము ...భార. ఆశ్ర. 1. 98. కళా. 4, 106.

3. పరాభవము.

ఉ. అప్పుడు నీవుఁ గర్ణుఁడును వాడినమాటలు గొల్వులోపలం, జెప్పెదువట్టివే కులము శీలముఁ గల్గిన పుణ్యకాంత కిట్లొప్పమి నేయుచెల్లఁ గని యున్న జనంబులు వించు నుండఁగాఁ, దప్పొకయింత లే దనువిధంబది నీక చనుం గుమారికా. భార. ఉద్యో. 3. 368.

4 వైరము.

గీ. పగ యన నొప్పమి యనంగఁ గంటు నా నొప్పు వైరము ఆం. భా. 1. 184.

ఒప్పము¹ వి. (√ఒప్పు – క. ఒప్ప. త. ఒప్పమ్. – మెఱుఁగు.)

1. ఒప్పు, అందము.

చ. నుతనవయౌవనద్యుతి తనుద్యుతికిన్ మెఱుఁగీఁగఁ దత్తనూద్యుతి మణిభూషణద్యుతుల కొప్పముతో మెఱుఁగీఁగ .... కు. సం. 8. 56.

క. తొడవులు దొడుగుచుఁ బువ్వులు ముడుచుచుఁ దిలకంబు లొప్పముగఁ బెట్టుచుఁ బొ, ల్పడరఁగఁ బూఁతలు పూయుచు, మడుఁగులు గట్టుచుఁ గడంగి మగువలు ప్రీతిన్. దశకు. 10, 7.

2. మెఱుఁగు.

ద్వి. పసిఁడి చెక్కుల డాలు భాను భానువుల, పసలకు మించ నొప్పము వెట్టుచుండ. అ. మ. క. 5. 281. పొ. 23. పం.

క. తప్పక వళ్లను ప్రాలును, ముప్పిరిగొనఁ దగిన శబ్దములు మెఱుఁగెక్కన్, జెప్పిన కవితాచాతురి, యొప్పము వెట్టినపసిండి యొఱపున మెఱయున్. ద్వా. 4. 192.

ఒప్పము² వి. (త. ఒప్పమ్ – 1. ఆజ్ఞ 2. చేవ్రాలు.) 1. ఆజ్ఞ. అనతి.

ఉ. ఒప్పము చెల్లఁ జేసితిఁ బయోనిధి వేష్టిత భూమి నంతటన్. రఘునాధరామాయణము. 2. 49.

2. సాక్షులు మొదలగువారు చేయుచేవ్రాలు.

ద్వి. స్వరుచిమ యొడఁబడి సవరించిపత్ర, మగయ నిందుల వత్రహస్తు నొప్పంబు, అరంగపతిసాక్షులగువారి యొప్ప. మారంగపతి యంచు వపుడు వ్రాయించి. ద్వి. పరమ. 7. 546. పొ. 18. 19 పం.

సీ. చెవిదండఁ జేరి నిల్చిన వ్రాయసమువారి

ముదలకమ్మల కొప్పములు లిఖించి. కువల. 2 9

ఒప్పర విశే. విరూపుఁడు, కురూపి.

సీ. ధరలోనఁ గలుగు నొప్పర మిండలకు నెల్ల మొదలు నాఁ జాలిన మూర్తివాని. దశకు. 5. 40.

వ. అగ్రగణ్యమనభిరూపాణాం. సం. దశకు. 2. 90 పా. (ప్రయోగాంతరము లేదు.)

ఒప్పరగించు స. క్రి. ఒప్పగించు.

క. ఒప్పించె నొప్పగించెను, నొప్పరగించె నన మూఁడు నొక యర్థంబౌ. ఆం. భా. 3. 151.

ఒప్పరము వి. జలనిర్గమము, తూము.

సీ. తూపరాణ పుటమ్ముతూ మొప్పరము జల ధారియం చనఁగను దనరును జల,నిర్గమము ...ఆం. భా, 1. 154.

ఒప్పరికము వి (సం ఉపేక్షా.) ఉపేక్ష. (శ. ర.) జ: ఒప్పరికించు.

ఒప్పరికించు స. క్రి. (√ఒప్పరికము.) ఉపేక్షించు.

సీ. అడరి పోరాడక యన్నియక్షౌహిణు లొప్పరికించెనే యొకనిఁ గలన. భార. భీష్మ. 1. 68.

ఉ. ....దర్పోన్నతిఁ బట్టికొంచుఁ జన నూరక చూచెద విట్లు నీకు నే మున్నొకయొగ్గు నేసి తినె ముందట దుర్దశ నొంద స్వామివై, యున్న మునీంద్ర నన్ను నిటు లొప్పరి కింపఁగ నీకుఁ బాడియే. భా రా. బాల. 145. (చూ. 147.)

చ. కొడుకులఁ గానరే నృపు లకుంఠిత తేజుల నెందు నిమ్మెయిం,జెడుతెరు వైనచోఁ దగవు సెప్పక యొప్పరికించి చూతురే .... భారం. ఉద్యో. 2. 10.

ఒప్పారు అ. క్రి. (ఒప్పు+ఆరు) - ఒప్పు.

శా. ఆరూఢస్థితి నెల్లదేశములు నొప్పారుం బ్రకాశంబుగఁ. భార. అర. 4. 813. కాశీ. 1. 89.

ఒప్పించు¹ – ఒప్పగించు.

(అర్పించు, ఇచ్చు.)

మ. గజతాఘోటక హాటక ప్రముఖముల్ గప్పంబు లొప్పించుచుఁ, విజితారాతులు మ్రగ్గ. .హరి. పూ. 1. 16.

(తనుత్రాణము) క. తెప్పించి తొడుగు మీవని, యొప్పించిన నిట్టునట్టు నొఱపలుగా మైఁ, గప్పికొని యాబృహన్నల... భార. విరా. 4. 39.

(వశపఱుచు)

క. ...నీమది రతి,కొప్పించెదొ నన్నుమరువ కొప్పించెదవో. సమీర. 3. 226.

గీ. వినుఁడు నే యజ్ఞశర్మ నీవిష్ణుశర్మ, చేత నొకవృత్తిఁ గొంటి నాక్షేత్ర మిపుడు, దున్న నందొకని కీప మున్నఁ దన్నుఁ,బిలిచి కైకొను మన్న నొప్పించుకొనఁడు జై. భా. 8. 207. (ఇట 'పుచ్చుకొను' అని భావము.)

(చేర్చు, కూర్చు.)

సీ. కొమమేని కొప్పించి సుమముల నుడికించి చెందె విభ్రమ మళిచికురం యొకతె. చంద్రా. 4. 165.

ఒప్పించు² స. క్రి. (√ఒప్పు) ఒప్పుకొనఁజేయు, సమ్మతింపఁ జేయు.

క. ఇప్పు డొక మాట చెప్పవె,తప్పక యో యొప్పులాఁడి తప్పు నొడువులన్. నొప్పిం చెదొ నీమది రతి,కొప్పించెదొ నన్ను మరువ కొప్పించెదవో. సమీర. 3. 226.

ఒప్పిదము వి. (√ఒప్పు) 1. అందము, చక్కఁదనము.

సీ. కాళ్ల యొప్పిద మూఁడుక ట్టనుజ్జ్వలము సేయంగ సంకుల బాహు లంద మెడల. భార. విరా. 1. 228.

2 విధము.

చ. ఉచితసమగ్ర బోధుఁ డగు యోగి నిశ్చల దీపరూపసం, పద సుఖసుప్తభంగి ఘనపంక్తు లు లేని వియత్తలంబు నొ,ప్పిద మొదవుఁ ...భార. శాం. 6. 119.

వ. .. చౌదంతి యొప్పిదంబున నంబరగవీ లలామంబు పొందున... చం. రా. 3. 25.

3. వేడుక, ఉత్సవము.

గీ. పెండ్లికని పిల్వఁ బంచినఁ బ్రియముతోడ, నేఁగుదెంచితి మిన్నాళ్లు నెల్లయొప్పిదములఁ జూచితి మియ్యెడఁ దడవుగాఁగ, నిలువఁ దీఱదు పోయి రావలయు మాకు. భార. ఉద్యో. 1. 42.

4. (పురాదులకుఁ జేయు) అలంకారము.

చ. ... ఒప్పిదము లొనర్పఁ బంచిరి గభీరవిభూతి యెలర్ప వీటికిన్ హరి. ఉ. 3. 158.

విశే. 1, యోగ్యము, తగునది.

క. ... దేవపితృపూజనంబుల కాలంబులఁ బతి శుభమందుటఁ దత్ఫలంబుగాఁ గోరు టొప్పిదము సతికి శివా. భార. అను. 5. 296.

2. ఒప్పునది, మనోహరము.

క. విదితంబై యుద్యోగము, మొదలుగఁ బదునొకఁడు పర్వముల నెంతయు నొప్పిదమై యేనవపర్వం బిది నా నుద్యోగపర్వ మిమ్మగు సభలన్. భార. ఆది. 1. 43.

ఒప్పు అ. క్రి. (క. త. ఒప్పు.) 1. తగు, కూడు, ఉచితమగు.

ఉ. ... ఆహవ మొప్పదు ధర్మమూర్తితో ... భార. ఉద్యో. 2. 165.

2. ఒప్పిదమగు, శోభిల్లు, ప్రకాశించు.

క. తను వొప్పెడునది యౌవనమును నూతన మిట్టి నీకుఁ బోలఁతి యోగంబున నింత చౌరవ యెమ్మెయిఁ బనుపడియెం జెపుమ దాఁపఁ బని లేదింకన్. భార. శాం. 6. 187.

మ. సకలాంగంబులు నిక్కి దీపకలికాస్తంభంబులై యుండ్రు పాయక చూడామణు లొప్ప రాజసుని శుద్ధాంతంబులన్ శేషవాసుకి కర్కోటక తక్షక ప్రముఖచక్షుశ్శ్రోత్ర బృందారకుల్. హర. 3. 5. దశా. 1. 84.

3 ప్రశస్తమగు, ఉత్తమమగు.

గీ. దీనికంటెను నొప్పెడువాని నొక్కలక్ష మొదవుల నిచ్చెద నక్షయముగ. భార. ఆది. 7. 100.

అ. క్రి. స. క్రి. ఒప్పుకొను, అంగీకరించు.

చ. చంచలనేత్ర యిట్లు వనసంగతి నొప్పుటఁ గాంచి మౌని దాఁ గొంచక పట్టెఁ బైచెఱఁగు.. కళా. 8. 32.

సీ. వెలయొప్ప కవలఁ గో విఱుచు మోవియుఁ గోప మొదవెడు చూపు మోమోటఁ ద్రిప్ప. ఆము. 2 32.

వి. చక్కఁదనము, అందము; కాంతి, శోభ.

సీ. తనయొప్పెదురఁ గన్నఁ దగిలి యెవ్వరికైన మలఁగి క్రమ్మఱఁ జూడవలయు వాఁడు భార. విరా. 2. 208.

మ. ...అవ్విభునొప్పు నగ్నదకుఁ గామావేశముం జేసినన్, వనితారూపముఁ దాల్చి పొందె నతనిన్.. భార. అను. 1. 44.

గీ. ధరణిఁ బడియుండియును నొప్పు దఱుఁగకున్న, యన్నరేశ్వరుఁ గనుఁ గొని ... భార. శల్య. 2. 399.

2. విధము, రీతి.

ఉ. ... చిప్పిలి వేడి నెత్తురులు జేగుఱుచేఱులు కొండనుండి జాఱొప్పునఁ గాఱు ... కాశీ. 2. 56 నిర్వ. 10 29.

3. గుణము. (వ్యతి. - తప్పు.)

క. ... తప్పొప్పు మదిన్, భావించి దిద్దకుండను దేవానాం ప్రియుల మ్రొక్కి తెలుతుఁ గుకవులన్. రాఘవ. 1. 5.

4. సుందరవస్తువు.

వ. మయుండు లోకంబులం గల యొప్పులం దెల్ల నుత్తమసారంబులు దిలప్రమాణంబు లాహరించి... భార. అను. 4. 425.

5. సమ్మతి, అంగీకారము.

గీ. గంధమాల్యాదివాసనల్ గ్రమ్ముదేరఁ, దోడుకొని వచ్చి రప్పు డాతోయజాక్షి, సరసుఁడున్నట్టి కేళికాసదనమునకు, బలిమిచే నొప్పు చేతను బద్మముఖులు అని. 1. 110. (శ. ర. పా. - 'నేర్పుచేతను' ముద్రి.)

విశే. 1. విశ్వాసపాత్రము 2. సమ్మతము.

ఆ. అని పలికి భవద్వరాత్మకు నామాట, యొప్పగుట కొకగుఱుతొసఁగు మనియె, నిచ్చెఁ దత్పతిప్రహిత మైనవమ్మిక, యుంగరంబు సతికి నుబ్బు మెఱయ. రాఘవ.

4. 20. (రామాయణార్థమున 'విశ్వాస పాత్రము' అనియు భారతార్థమున 'సమ్మతము' అనియు అర్థములు..)

3. మంచిది, యుక్తమైనది.

క. ఒప్పగునో తప్పగునో, యిప్పటికిం దోఁచు కార్యమిది. . ఉ. హరి. 4. 130.

ఉ. తప్పిది చెప్పరాదు కవితాసమయంబున కొప్పు గాదు నీ,విప్పగిది న్రచింపఁ దగునే యన...కాశ. 3. 159.

జ: ఒప్పందము, ఒప్పనితనము. ఒప్పనివాఁడు, ఒప్పమి, ఒప్పము¹ ఒప్పారు, ఒప్పించు², ఒప్పదము, ఒప్పుకొను². ఒప్పుకోలు, ఒప్పుమిగులు, ఒప్పులకుప్ప, ఒప్పులాఁడి,

ఒప్పుకొను¹ స. క్రి. స్వీకరించు, గ్రహించు, అప్పగించుకొను.

ఆ. ఒప్పుకొనుము వీని నుర్వీశ యని సుతు; నిచ్చి గంగ చనిన...భార. ఆది. 4. 168.

వ. ఇక్కుమారుండు మేరుగిరిశృంగంబును బోలె నా కెత్తికొన నశక్యుం డయ్యె వీని నొప్పుకొను మనిన విని బృహద్రథుండు ముదితహృదయుం డయి దాని కిట్లనియె. భార. సభా. 1. 151.

(శ్లో. బృహద్రథసుతస్తేయం మయా దత్తః ప్రగృహ్యతాం. సం. భార. సభా. 17. 62.)

ఒప్పుకొను² అ. క్రి. (ఒప్పు.) సమ్మతించు.

సీ. కుటిల మానసుఁ డతిక్షుద్రుండు కేవలజఠర పూరకుఁడు మార్జాలజాతి, బెడిదుండు వీని నమ్మెడి తెఱం గెయ్యది యెద్దికిఁ జనఁ జిత్తమొప్పు కొనదు. వేం. పంచ. 8. 12[illegible].

ఒప్పుకోలు వి. (√ఒప్పుకొను²) ఒప్పుకొనుట, సమ్మతించుట. ఆం. భా. 1. 104.

ఒప్పుమిగులు అ. క్రి. (√ఒప్పు) ఒప్పారు.

సీ. ఎవ్వండు వరయోగిహృదయాబ్జమునఁ బరంజ్యోతిస్స్వరూపుఁడై యొప్పు మిగులు. దశా. 2 71.

ఇట్లే: ఒప్పుమీఱు – ఉ. రా. 2. 42.

ఒప్పుమెఱయు – భార. విరా. 2. 52.

ఒప్పెసఁగు - భా. భీష్మ. 1. 24. విక్ర. 8 86.

ఒప్పులకుప్ప వి. (√ఒప్పు) 1. అందములప్రోగు, సౌందర్యరాశి: సుందరి.

ఉ. పువ్విలుకానితోడ సరిపోలెడు చక్కని వాఁడు భూమిలో,నెవ్వఁడు చెప్పఁడా యనుచు నిష్టవయస్యలఁ గూర్చి యాత్మలో, నువ్విళు లూరుచుం బలుకు నొప్పుల కుప్ప నలుండు గాక యొం,డెవ్వఁ డనంగ మెచ్చుఁ దరళేక్షణ నెయ్యము లియ్య మెట్టిదో నైష. 1. 75.

ఉ. ... ఓ,యొప్పులకుప్ప నీ వలిగి యుండెడి కారణమేమి తెల్పవే. సారంగ. 2. 199.

ఉ. అప్పుడు వచ్చి వహ్ని తనయాకృతితో ధరణీజఁ దెచ్చి యీ, యొప్పులకుప్ప సాధ్వి. ఉ. రా. 6 214.

2. బాలికా క్రీడావిశేషము.

'ఒప్పులకుప్ప, ఒయ్యారిభామ' అనిపాడుచు ఆడెడు ఒకయాట.

ఒప్పులాఁడి వి (ఒప్పులు + ఆఁడి.) సుందరి.

వ. ... అచ్చర యొప్పులాఁడులక్కప్పు కొప్పులం జుట్టిన వేల్పుఁజెట్టు పూదండల దండితవంబున ..ఉ. రా. 4. 163.

వ. ...కులుకు వలి చన్నులఁ దలిరు మను మోవులు నలరు పెనుఁదావులఁ గల యొప్పులాఁడులు తమకప్పు పెన్నెఱులకు జోడుగా కివి వెలవెల నయ్యెఁ జూడుం డని తెలిపెడు వడువున వెలిచామరంబులు వైవ...ఉ. రా. 5. 249.

ఒబ్బట్లు - బొబ్బట్లు. వి. బ. (క. ఒబ్బట్టు,ఒబ్బిట్టు.) భక్ష్యవిశేషము.

వ. ...గారెలు బూరెలు మండెంగ లంగరొల్లెలు మణుఁగుఁబువ్వులు పేణీ లొబ్బట్లు కడియపుటట్లు... ప్రబంధ. 11[illegible].

సీ. కలవంటకములు బూరెలుఁ దేనెతోలలు చాఁపట్లు మండెంగ లొబ్బట్లు వడలు. కళా. 7, 81.

ఒబ్బిడి వి. 1. బాగు.

ద్వి. వాఁడిమిమై ములువాఁడిచట్టునను, వాఁడి యొబ్బిడి సేయువానయుఁ గొట్టె. అ. మ. క. 1. 89, పా. 13. పం. (ఒబ్బిడి చేయు— చక్కఁ జేయు.)

2. పంటనుఱిపిడి. (శ. ర.)

3. పొదుపు.

(వ్యవ.) ఆ మెదగ్గఱ ఒబ్బిడి లేదు.

ఒబ్బిడియగు - చక్కఁబడు.

(వ్యవ) పనులన్నియు ఒబ్బిడియయినవి.

ఒమ్మచ్చు వి. (ఒమ్ము + అచ్చు.) మణులను పొదుగుటకు బంగారుతోఁ జేసెడు పీఠస్థానము. (బ్రౌ. శ. ర.)

ఒమ్మిక వి. (√ఒమ్ము.) 1. పొలుపు, అందము.

వ. శ్రీకారంబుల జోకయుఁ దొమ్మిదింటి లెక్కల యొమ్మికయు మోదుగువిరులసిగులను బోసరించి వాని వఱయు శ్రుతిశష్కులికలును ... పాండు. 3. 179. ప్రబంధ. 52.

2. పొందిక.

ద్వి. సమ్మదంబునఁ బర్ణశాల గావించి, యొమ్మిక గురుల నందునిచినవాఁడ. రం. రా. అయో. (చి. ని.) ఆం. భా. 2. 186.

ఒమ్ము అ. క్రి. ఒవ్వు, సరిపడు.

ఉదా: ఈనీళ్లు నాకు ఒమ్మలేదు. (బ్రౌ.)

విశే. (-పొమ్ము) స్థూలము, పెద్ద. ఆం. భా. 3. 20.

సీ. ఒమ్మైన బకవుగోతమ్ములు ద్రొబ్బిన ఱొమ్ముల గాయమ్ము లెమ్మె మీఱ. శశాం. 2. 13.

క. కురులో యొమ్మగు తుమ్మెద, గఱులో చకచకితకాంతి గనునీలపురా సరులో యిందీవరపున్, విరులో యురులో యనంగ వెలఁదికి నమరున్. అహల్యా. 2. 67.

వి. స్థౌల్యము, బలుపు. (బ్రౌ.)

ఒమ్మివచ్చు — అచ్చివచ్చు.

ఉదా: పశువులు ఇతనికి ఒమ్మిరాలేదు. (బ్రౌ)

జ: ఒమ్మచ్చు, ఒమ్మిక.

ఒయారము — ఒయ్యారము, ఓయారము. వి. 1. విలాసము; సౌందర్యము.

చ పెనిమిటియైన వెన్నుఁ డొగిఁ బ్రేముడి నిచ్చినఁ బుట్టు గ్రుంకుగ, ట్లను తన రెండు చేతుల నొయారము మీఱఁగ నేలఱొమ్ము దా,ల్చినపవడపుఁజుట్టలుఁగుఁ జిందమునుం బలెఁ జూడ నొప్పెనం,తను దగఁ దూర్పు వన్ వెనుకఁ దమ్ముల విందుమ జందమామ యున్. యయా. 5. 30.

ఉ. అంచితలీల రంభ మునియగ్రమునన్ విహరించె నెంతయుఁ, మించు నొయారమున్ గులుకు నెన్నడయుఁ... పొల్పుమీఱఁగన్. కళా. 3. 17. ఆం. భా. 1. 139.

గీ. రతివిధంబునఁ గడునొయారంబునఁ బొదలి. చంద్రా. 4. 199.

2. విధము.

(మాయావిమానము.) వ. ఒక్కయెడఁ జుక్క తెగిపడ్డ విధంబున డిగ్గుచు నొక్కచోటం బుట్టచెండువడువున నుప్పరంబునకుం బోవుచు నొక్కవంక జీను దిగవైచిన కప్పలి చొప్పునఁ గదలక నిల్చుచు నొక్కపరి భైరి డేగయొయారంబునం దిక్ప్రచారంబుఁ జూపుచుఁ బోయి.. కువల. 4. 92.

విశే. సవిలాసము.

ఉ. ... మజ్జనం,బై పువుఁబప్పరమ్మున నొయారముగాఁ గయిసేసి రాజలీ,లాపరతంత్రుఁడై కలకల న్నగుచుండెడు సవ్యసాచి నింద్రోపల రోచిఁ జూచి తలయూఁచి యులూచి రసోచితంబుగన్. విజ. వి. 1. 63.

ఉ. దాని జగానిగారము ను దాని యొయారపుఁ దళుక్కుఁ జూపులున్. నీలా. 3. 23.

జ: ఒయారి.

ఒయారి - ఒయ్యారి, ఓయారి. విశే. (√ఒయారము.) ఒయారముగలది.

(మనోహరము; చక్కనిది.)

గీ వయసువాఁడును మిగులబా గయినవాఁడు, నన్నిట నొయారియై యుండునట్టివాఁడు, దైవగతి నొంటిపాటునఁ దగిలె నేని, యోజ చెడి పైకొనదె యెట్టియువిదయైన. సారంగ 2. 9.

సీ. చిన్నిక్రొన్నెల వెన్ను వెన్నొసల్ల నొయ్యా
రి యలఁతికస్తురి రేక లనువుమీఱ. అచ్చ.
రా. బాల. 87.

సీ. వేలుపుఁబూఁబోండ్ల గేలి సేయు నొయ్యారి
చెలువలు దగవీర మలహారియును...బంగారు
వీరణములు ... కడఁగి మ్రోయింప ...
మయూ. 4 159.

వి. విలాసముగలస్త్రీ, స్త్రీ.

శా ఏమే పల్కవు మోహనాంగి యిటు లేలే
యల్క చిత్రాంగి ని,న్నే మంటిం గలకంఠి
నావలనన్ దప్పేమే యొయ్యారి యయో,
నామీఁదన్ దయ లేదకే చెలి నను న్మన్నిం
పవే కోమలీ. సారంగ. 2. 210.

ఒయ్యన — ఒయ్యన. అవ్య. ద్రు 1 మెల్లఁగా.

గీ. అట్టియాలోను కదురయం బారఁ గొచ్చి,
యొయ్యఁ దలయంపిదిక్కున నొదిఁగి
యుండె హరి. ఉ 2. 156.

చ. విసరుహలోచనామణినిఁ బెండిలితిన్నియఁ
దేర్పరుపప్పటన్, మునుఁ గొనరింపుఁడీ,..
విసవిసఁ బోక యొయ్య నడపింపుఁడు ..
పాంచా. 4. 21.

మ. ... నిజం,బడుగం జూచెద వంతయుం
దెలియ నొయ్యం జెప్పురా నావుడున్.

చ. అనిలజుఁ డోరి రావణుఁడ యల్లన నేటికి
బెట్టు చెప్పెదన్, విను...రామా. 6. 231.
232.

సీ అంతఁ బులోముఁడా వింతరక్కసుఁ
డగ్ని హోత్రగృహంబున కొయ్య వచ్చి.
భార. ఆది. 1. 129.

2. ఇది కొన్ని చోట్ల వాక్యాలంకారముగా నుపయుక్తమై 'ఒప్పిదముగా' మొదలగు అర్థము లిచ్చును.

గీ. ప్రాణబాంధవుఁ డైన యప్పతిరాజు, నర్థ
మార్గంబునం దొయ్య ననుచరింప. నశ్రు
ధారా ప్రవాహంబ యవధిగాఁగ, దైన్య
మందుచు మరలె నైదర్భిచూడ్కి. నైష.
2. 100

ఒయ్యొయ్యన్ - మెల్లమెల్లఁగా; క్రమక్రమముగా.

మ, ఇతఁడే నైషధుఁ డంచు నొండొరులతో
నేకాంత మొయ్యొయ్య నా,శతమన్యుప్ర
ముఖామరుల్ మునుకుచుఁ దర్పించి
రుత్కంఠతోన్, నైష 3. 42.

గీ. తారమైదీఁగ వికచలోధ్ర ప్రసూన, పాండు
రచ్ఛాయ నొయ్యొయ్యఁ బలుకఁబాఱె.
కాశీ. 4. 206.

ఒయ్యన — ఒయ్య. (క. ఒయ్యనె. త. ఒయ్యెణ.)

(తిన్నగా)

సీ. ఒకనాడు నారదుఁ డొయ్యనఁ గంసుని
యింటికిఁ జనుదెంచి...భాగ. 10. పూ. 52.

(మెల్లఁగా)

క. ... బలం బేర్పడ విల్లు వంప నోపక,యుడి
గిరి నృపసుతులు గొంద ఱొయ్యన లజ్జన్.
భార. ఆది 7. 176.

(కొన్ని చోట్ల వాక్యాలంకారముగా నుపయుక్తమై 'ఒప్పిదముగా' మొదలగు అర్థము లిచ్చును.)

చ. ... ఆ,నృపమణిభాగ్యలక్ష్మికరణిం దరుణీ
మణి వచ్చె నొయ్యనన్. వసు. 6. 28.

ఒయ్యనొయ్యనఁ — మెల్లమెల్లఁగా; క్రమక్రమముగా.

ఉ. ... పెనుఁజేటు దప్పెననుచుం దివి కేగిరి
యొయ్యనొయ్యనన్. ప్రభా. 1, 91.

గీ. మగువ మొగమున కెనగాగ మిగులఁ బొగి
లి,తొగల చెలికాఁడు పదియాఱుతునియ
లయ్యె,సిరుల కిర వగునెత్తమ్మివిరి దలంచి,
యొయ్యనొయ్యన వేమాఱు ప్రయ్య
లయ్యె సీలా 2 21.

ఒయ్యొయ్యనఁ - మెల్లమెల్లగా: క్రమక్రమముగా,

మ. వడి మొయ్యొయ్యనఁ దోఁచె మయ్యెఁ బన
రెన్ నాభీతలం బంగముల్, జడనొందెఁ..
కమనీయదౌహృదపరిశోభంబునం బొల్తి
కిఁ. హరి. ఉ. 3 180.

ఒయ్యాఁక వి. (ఒయ్య+ఆఁక?) నిరోధము.

గీ. ఇట్లు కోలాహలంబుగాఁ బెట్టఁ బెట్ట,పిఁక
నందఱ నచట నొయ్యాఁక చేసి, ముమ్మర

మ్మైన యారివేరమ్ము మదికిఁ బుట్ట నతఁ
డేఁగెఁ దలవరికొట్టమునకు. వైజ. 4. 66.

ఒయ్యారము – ఒయారము, వి. (క. తు. ఒయ్యార. త. ఒయ్యారమ్.) విలాసము.

క. ఆ రాజు నిజపురం బగు, నారాయణవన
ముఁ జేరి నానాజనముల్, గారవమునఁ
గనుఁగొన నొయ్యారంబున రాజవీథి యం
దుఁ జరింపన్. కాళ. 1. 31.

విశే. 1. సవిలాసము గలది.

వ. పురారి యొయ్యారంపునిలుకడ నిలిచి వల
కేల వాలమ్ముఁ ద్రిప్పుచు. హర. 7. 49.

మ. ...మేనొయ్యారమై వ్రాలఁగా, జలకం
బార్చె లతాంగి యొర్తు యదువంశస్వామికి
న్వేడుకన్. పారి. 2. 11.

2. అప్రయత్నముగా సంభవించునది, యాదృచ్ఛికము.

మ. ఒకమా ఱెవ్వని పేరు గర్ణములలో నొయ్యా
రమై సోఁకినన్, సకలాఘంబులుఁ బల్లటిల్లి
తొలఁగునన్ ...భాగ. 9. 142.

3. మనోజ్ఞము.

సీ. హారముల్ మెఱయ నొయ్యారంబులుగ
గ్రుచ్చి యందంద వింతగా వలవరింతు.
భార. విరా. 1. 107.

('ఒయ్యరము' అనురూపాంతము ఒక్కచోటఁ గానిపించుచున్నది.)

ఉ. ...చెక్కుఁగవకెంపుప్పైద మారె మెఱుంగు
దోమినట్లున్నది పోఁగకన్దళుకుటొయ్యార మే
మనవచ్చునైననీ, చిన్నది తుంటవింటిదొర
చిల్కయ ముద్దులు మూటగట్టెడిన్. మృ.
వి. 2. 60.

జ: ఒయ్యారి.

ఒయ్యారి – ఒయారి విశే. (√ఒయ్యారము) 1. సుందరుఁడు.

శా. .. మునీంద్ర మాకు నెపుడున్ జేతోభవుం
గన్నయొయ్యారిన్ శౌరి వరించు వేడు
కలు మల్లాడున్ మహీవీథులన్. వరాహ.
9. 38.

2. నిపుణుఁడు, నేర్పరి.

సీ. త్రయ్యంతవాసనా గ్రహబుద్ధి నొయ్యారి
యొయ్యారి రామానుజయ్యగారు. పాండు.
1. 42.

వి. విలాసము గల స్త్రీ; స్త్రీ.

గీ. అన్న లతకూన యొయ్యారి యతివ వెలఁది
....గరిత యన భామినీసమాఖ్యలగు సాంబ
సాం. ని. మాన. 20.

సీ. ... కలిమి యొయ్యారి నోములఫలంబు ...
ఉ. రా. 1. 80.

ఒర వి. (క. ఒరె. త. ఉరై.) 1 పరీక్షార్థము ఒర గంటిమీఁద గీచెడుగీటు.

సీ. ఒఱవైనకటికటి నొరకునచ్చు పదాఱు
వన్నె దుప్పటి వింతవన్నె మీఱ దశా.
5. 46.

(యజ్ఞవరాహవర్ణనము.) సీ. పుత్తడికొండ
మూఁపురం మనునొరగంట నొరకురా రా
పాడు నొక్కమాటు. భాగ. 3. 415.

2. సామ్యము.

క. శృంగారము ముఖ్యం బగు, నంగియు నంగ
ములు దలఁప నష్టరసములున్, సాంగమగు
నేనిఁ డంకము, బంగారముతోడి యొర ప్రబం
ధము పొందున్. పి. శకుం. 1. 25.

3. ఆలోచన.

చ. ద్రవిణము నొవ్వఁ గొంటనొర ద్రాబలతో
నిడుచుంట భూమి గొం, తవలికి నిచ్చు
చుంట ... భూధవుఁడు ... తనయం దివి
మాన్పకోఁ దగున్. ఆము. 4 248.

ఒరప(వ)ట్టు – రాపిడి పెట్టు.

చ. ప్రమదవనంబునం బ్రియసరస్సుల రత్న
కృతంబులై నకుట్టిమములఁ జుట్టుకోటలఁ
దటిన్మయకుడ్యములన్ బరస్పరం, భ్రమద
మహాస్వరూపమునఁ బజ్జయు దవ్వు
నెఱుంగనీని విభ్రమముల నాసుధర్మ
నొరవట్టు విధాతృపురీనికేతముల్. కకు.
8. 18. (ఔపమ్యవాచకము.)

సీ. ఎఱపట్టు తెరబెట్టు నొరపట్టు చిఱుచట్టు
పలుఱిక్కదొర వెక్కి ప్రబలువాఁడు. అచలా.
1. 62.

ఒరపెట్టు – 1. బంగారము గీచి గీటు పెట్టు.

వ. ...నికషపాషాణపట్ట నిభంబయినవక్షస్థలంబునం దన పసిండిఱెక్క లొరపెట్టుచందంబున...నైష. 2. 85.

2. సంఘర్షించు; మించు.

సీ. పులుఁగురాయనిచట్టువలవన్నె నొరవెట్టు వాలంబట్టుజిలుఁగురెంటెంబుతోడ. మనుచ. 6. 102.

ఒరవచ్చు - పాటివచ్చు.

ఉ. ...పదార్వన్నెపసిండితోడ నొరవచ్చునృపాలుని యంగకంబులన్. నైష. 6. 50. భార. భీష్మ. 2. 381.

జ: ఒరకొను, ఒరగట్టు, ఒరగడుగు, ఒరగల్లు.

ఒరకొను స. క్రి. (ఒర+కొను) ఒరపెట్టు; పరీక్షించు.

సీ. వంటక మొనరించి పరుసతో నిప్పులు బొగ్గులుగా నార్చి ప్రోవుచేసి. క్రమ్మఱ నొరకొన్న గవ్వల కమ్మించి సమ్మదంబునఁ జల్లచమురు విలిచి. గీ. వెన్నవు భక్తియు బెరయంగ వేడ్కతోడఁ, గుడువఁబెట్టిన ... దశకు. 10. 105.

(ఒరకొన్నగవ్వలకు - ప్రశస్తమైనగవ్వలకు.)

ఒరగట్టు వి. (ఒర+కట్టు.) చుట్టగా చుట్టి కట్టిన వస్త్రపుకట్టు.

సీ. ఒరగట్టువంచెలు బెరసుఁబచ్చడములుఁ గార్కొన్నలోవంక కఱియొడళ్లు. నీలా. 3. 49. (శ. ర. పా. 'ఒరుగట్టు' ముద్రి.)

ఒరగడుగు వి. (ఒర+కడుగు) రెండవసారి బియ్యము కడిగిన నీరు. (శ. ర.)

ఒరగల్లు వి. దే. (ఒర+కల్లు.) బంగారు మున్నగునవి ఒరపెట్టెడుఱాయి. గీటురాయి. నికషము

సీ. పుత్తడికొండ మూఁపుర మనునొరగంట నొరకు రా రాపాడు నొక్క మాటు భాగ. 3. 415.

ద్వి. విద్దెల కొరగల్లు వితరణం బిల్లు. ప్రభు. 2. 27. పా. 16. పం. (విద్దెలకొరగల్లు - విద్యాపరీక్షాస్థానము.) ఆం. భా 2. 299.

ఒరగాలు[1] వి. దే. (క ఒర్. త. ఒరు - ఒకటి.) ఒంటికాలు.

ద్వి. ఇంక నెట్లని యాత్మఁ గొంక మనను, బింకంబు వదలక పృథుసాహసమున, నొరగాల నేఁగుచు నొకకొంతదవ్వు, పొరిఁ బరుగెత్తుచు భువిఁ గొంతదవ్వు. పండితా. పురా. 132. పా.

ద్వి. నెక్కొన నొరగాల నిలుచుచుఁ జనుచు. బస. పు. 3. 1120. పం.

సీ. చే సంకు పట్టుచుఁ జిదురుప ల్వెదకుచు నొరగాల దేవుచు నులికిపడుచు. దశకు. 6 157.

(దీనిని శకటరేఫముతో అప్పకవి గ్రహించినాఁడు)

సీ. ఒఱలుట విలపించు టొఱవదేహం బొఱగాల నుండుట యొఱ కత్తి మూఁత. అప్ప. 2. 197.

ఒరగాలు[2] వి. దే. (ఒరగు+కాలు.) కుంటికాలు.

క. కప్పకు నొరగాలైనను, సప్పమునకు రోగమైన సతి తులువైనన్, ముప్పున దరిద్రుఁడైనను, దప్పదు మఱి దుఃఖ మగుట తథ్యము సుమతీ. సు. శ. 27.

ఒరుగు అ. క్రి. 1. వంగు.

గీ. ...ఎడమ కొక్కింత యొరగ నిడినధమ్మిల్లవలయంబు నడుగునందు. ఆము. 5. 38.

2. వ్రాలు; పడు.

చ. ... కొలవులై యొరగంబడెఁ గొన్ని భూజముల్. ఆము. 5. 126.

క. గడగడ వడఁకుచు మున్నీరడరెడు నెమ్మెను దాల్చి యన్నెఱజేజే, యడుగులపై నొరగెఁ దన యడుగసలును జిప్పప్రోవునై కనఁబడఁగన్. అచ్చ. రా. యు. 75. ఉ. హరి. 1. 58.

గీ ...పుడమి ఱేఁడు, తెలిసి గదగొన్న రిపు శక్తి దిగిచివైచి, మఱియొరగి క్రమ్మఱం దేఱి యురక నిలిచి. కకు. 2. 147. ('మూర్ఛపడు' అని భా.)

3. కూలు, చచ్చు.

సీ. శార్దూలకబళుండు నచ్చె దుర్జయుఁ డేఁగె శత మాయుఁ డొరగెను సమసె వక్రనాసుండు ...మొ రా సుం. 159.

4 పోవు, నశించు.

క. ...కృప, యొరగిన చిత్తముల వార లొండొరుతోడన్.

క. ...చిరుదము వీరిఁ బట్టి యుదరముల్.

వ. అనుచుండ. కేయూర. 3 828, 324, 325.

వి. 1. ఒరగుదిండు.

సీ. ఒక్కకే లొరగుపై నునిచి యేకాంతంబుఁ దెలుపుచుఁ గూర్మి నెచ్చెలులు సనఁగ. శుక. 1. 821. చంద్రా. 3. 68.

2. లోపము.

సీ. భట్టి యుగంధర ప్రముఖులకృత్యంబు లొరగు లొత్తెడుమంత్రు లొక్కవంక. రాజ. చ. 1. 11.

3. వంపు. (శ. ర.)

విశే. వంకరైనది. (శ. ర.)

ఒరగుపాగ — వంకపాగ.

సీ వాలుగుమంజిముత్యాలయొరగుపాగ మెఱుంగు నొసలబొత్తరిబొట్టు ముసుఁగు వేయ. సారంగ. 1. 79.

చూ: ఒరిగాలు².

ఒరచాలుదుక్కి వి. చాలు తేలికగాఁ బాఱిన దుక్కి. (శ. ర.)

ఒరపదను వి. కొంచెముతడి. (శ. ర.)

ఒరపిడి వి. (√ఒరపు) రాయిడి.

క. అన్నలుఁ దమ్ములుఁ గలుగుట, యున్నతుఁ జేయు నృపు నెంతయొరపిళ్లయినన్, మన్ననయు నీఁగియును సం, పన్నంబులు గాఁగ వారిఁ బాటించు టురున్. భార. శాం. 2. 356.

ఒరపు వి. (√ఒరయు.) సంఘర్షణము, రాపుడు; అదుముడు.

సీ. మెండు మీఱెడుబండికండుల యొరపునఁ జిలువలదొకిమీఁదు దలలు ముడువ. అచ్చ. రా. యు. 184.

ఒరయిక వి. (√ఒరయు.) 1. స్పర్ధ.

సీ. ఉరమెక్కుసిరితోడ నొరయిక శిరమెక్కు మహి యన హరినీలమకుట మొవర. చంద్రా. 1. 71.

2. సంఘర్షణము.

చ. సరసిజసంభవుండు పురసారసగేహినికిఁ బ్రవచించుచ, చ్చెరువగునీలపుంగుళుపు చెక్కిన మేలిపసిండిముద్దుటుం, గర మన మింటితో నొరయికన్ గనుపట్టెడు గోపురస్ఫురద్గురుతరశాతకుంభరుచిగుంఫితసాలము నీటు మీటుగన్. చంద్రా. 1. 8.

ఒరయు స. క్రి. 1. రాచు, సంఘర్షణము చేయు.

క. రావణుఁడు వచ్చి నన్నుం ద్రోవ యడిగె నేను జెప్ప దోర్బల్మి మెసఁగన్, వేవేగ నన్నుఁ జిక్కొని, నావాససమీపపథమునం బోవు నెడన్. భా. రా. కిష్కిం. 713. ఉ రా 2. 147.

సీ. ప్రవహించు నేవీటిపశ్చిమప్రాకార మొరసి గంగమ్మ సాగరముకొమ్మ. కాశీ. 1. 58.

2. గోఁకు.

శా. బేటం బేటముగా నిభంబు కరిణిం బ్రేమంబుతోఁ జేరి. . క్రీఁ, గోటన్మె యొరయున్. కు. సం. 1. 100.

3. ఎదుర్కొను, ఢీకొను.

సీ. కండక్రొవ్వునఁ గన్ను గానక పందులు బిరుదేనుఁగుల నైన నొరయఁ జూచు. సారంగ. 1. 68.

చ. ... నిన్నొరసి తా రెనరాక కదా నిలింపభూజములు వహించు దుర్యశము షట్పదకోకిల కైతవంబునన్. ఆము. 1 43.

4. (పరీక్షార్థము బంగారు మున్నగువవి రాతిపై) గీటుపెట్టు.

సీ. యోగార్థసాధనములల్లం ముపాసించి పరమత గాంగేయ మొరసి చూచి. కాశ. 4 187.

చ. ఒరసిరి నిన్నుఁ దక్క నికషోపలధారల వన్నెఁ గానరు. ఉ. హరి. 5. 11.

5. పరీక్షించు.

ద్వి. అడుగు లొత్తుచు నున్న నతనిమనంబు, నొరయ మాయానిద్రనొంది రేయెల్లఁ, జరణసేవ యొనర్చు జననాథుఁ జూచి. ద్వి. హరిశ్చ. ఉ. 1601.

గీ. అడిగితిమి గాని యెవ్వండ వైన నేమి ... ఒక్క తికకుఁగా నిన్ను నొరయ నేల. హర. 2. 51.

6. పరిశీలించు, విచారించు.

క. నరపతి భృత్యులఁ దొడవుల, నొరసి తగిన నెలవు లందు నునుపక యున్నన్, జరణం బునఁ జూడామణి, శిరమున నందియయుఁ బెట్టు చెలువము గాదే. నా. పంచ. 1. 130.

7. పొరయు, పొందు; చేరు.

సీ. దరి లేని భంగపా టొరయఁ డావం తైన బహుజీవనసమృద్ధిఁ బరిఢవిల్లి. పె. శకుం. 1 41.

సీ. బాహులేయ క్షేత్ర పదము నుల్లంఘించి ఢుంఠిరాట్తీర్థోపకంఠ మొరసి. గీ. భవతి భిక్షాం ప్రదేహి యన్పలుకు పలికి కాశీ. 6. 127.

అ. క్రి. 1. స్పర్ధచేయు; మార్కొను

సీ. ఉమరోమరాజితో నొరసి కీడ్పడినచందమున ధూమాహులు తలలు వంప. వరాహ. 6. 46.

గీ. లలితకాశ్మీరభవసమాలంభకర్మ,పాటలంబైన నీముఖాబ్జంబుతోడ, నొరయుఁ గాక భవత్కృతియోగ్యమైన,పొడుపుగుబ్బలిఁ బొడ తెంచు పూర్ణవిధుఁడు. నైష. 5. 48. (ఇట ఔపమ్యద్యోతకము.)

2. రాచు, సంఘర్షించు.

చ. ...నితంబచక్రములతో నెఱివాలు మెఱుంగుఁగప్పుఁ బెన్నడ లొరయంగఁ దద్గగన శైవలినిం దగఁ జొచ్చి రందఱున్. పారి. 4. 28.

3. (రాపిడివలన నొక్కుడుపడు.

పీ. గురివెందపూసపే రొరయ సందిటఁ గట్టి ...నీలా. 1. 81. (సందిటి యొరయఁ:- అని యన్వయము.)

జ: ఒరపిడి, ఒరవు, ఒరయిక, ఒరయుగడ, ఒరసికొను.

ఒరయుగడ — ఒరయిక.

(రాపిడి; కష్టము.)

క. కోపించి సురల వెలువడఁ, ద్రోపించె సురారిబలిమి ధూర్జటి నీళ్లన్, మోపించె విష్ణుఁ బసులన్, గాపించెను మీకు నొరయుగడ దాపించెన్. కు. సం. 4. 881.

ఒరలు — దొరలు. అ. క్రి.

(దొర్లు)

చ. ...దుఃఖపరంపర నిద్ర లేక తా,నొరలుచు లేచుచున్ వనట నొందుచుఁ గన్నులు సాము మూయుచున్, భా. రా. కిష్కిం. 375.

గీ. ఒరలుమదకరు లుర్విపైఁ బొరలుహరులు, విఱుగుతేరులు బల మేది యెఱుగు భటులు. ఉ. రా. 8. 177.

ఒరవడి వి. విద్యార్థులకు అక్షరములు కుదురుటకై గురువు మున్నుగువారు వ్రాసిన మేలుబంతి. (వ్యావ) నాకు గురువుగారు ఒరవడి పెట్టినారు. ఒరవడి వ్రాయు - ఒరవడి చూచివ్రాయు. (వ్యావ) పిల్లవాఁడు ఒరవడి వ్రాయుచున్నాఁడు.

ఒరవు వి. విధము.

ద్వి. వెఱయఁ బాయసముపై నె య్యొల్కినట్టి, యొరవు నాకయ్యె నాయొడయ రమేశ. పండితా. పురా. 181.

ఒరసికొను స. క్రి. (√ఒరయు) రాచికొను; అంటు.

వ. కొన్నివాసరంబులకుఁ గుంభసంభవుండు గోదావరి నొరసికొనుచు నాంధ్ర దేశమున నరుగునప్పుడు. కాశీ. 3. 13.

వ. మాతలిసారథికంబైనయారథంబు నక్షత్రమండలం బొరసికొనుచు జని. హర. 7. 116.

ఒరసికొనుపోవు — (రాపిడివలన) నొక్కుడుపడు; పుండుపడు.

(వ్యావ) దారము బిగించి కట్టినందువలన సందిలి ఒరసికొనిపోయినది. చెమ్మనేలఁ దిరుగుట వలన వ్రేళ్లు ఒరసికొనిపోయినవి.

ఒరసు వి. పోలిక (ఉపమావాచకము.)

క. దొఱయు గెడ జో పోలిక, సరి సంగడి యుద్ది యీడు సాటి పగిది నాఁ, గరణి యనఁ జాడ్పు చందం,బొరసు పరుసు నాఁగ నుపమ కొప్పున్ జెప్పన్. కావ్యా. 5. 16.

ఒరిగ వి. మ్రొక్కు, నమస్కారము.

సీ. జోతలు కైటభాసురగర్వహరునకు నొరిగ బ్రహ్మాండభాండోదరునకు. రుక్మాం.

1. 123. (శ. ర. పా. 'ఒరిగె' ముద్రితము. ఇంకను విచార్యము.)

ఒరిగట్టు అ. క్రి. మార్కొను.

సీ. దేవాసురోగ్రాజి..., ఉగ్రుఁడై జమునికి నొరగట్టి తన కెందు మాఱు లే దను కేతుమాలి యితఁడు. కు. సం. 11. 670. ('ఒరగిట్ట' వ్రాఁత ప్రతి. ఇంకను విచార్యము.)

ఒరిజ వి. ఏనుఁగుయొక్క మెడగొలుసు, కలాపకము.

సీ. వనుల నోదాలఁ ద్రోవక దేవకరిఁ బట్టి యొరిజ వైవక యెక్కునుదుటుఁదనము రా. వి. 3. 46.

సీ. గళలిప్తకస్తూరికారేఖ లొరిజలు మనుఁ జెక్కులజవాది మొనపుమదము. గీ. ...అంగ సంభవుమదపుటేనుఁగు లనఁగ, వఱలుదురు వీటఁ బణ్యలావణ్యవతులు. చంద్రా. 1. 32. ప్రబంధ. 58.

ఒరిమ వి. 1. మైత్రి; ఒద్దిక.

సీ. దుగ్ధాబ్ధికన్యకఁ దోడికోడలు గాఁగ నొరిమ మై నుంట నీ కొప్పుఁ గాదె, నైష. 3. 126.

చ. కని తను రాజు లెన్న కొనఁగాఁ జెమఁ బొంజులతో సిరిఁగరా, యనికడ కేఁగి మాటలనె యాయనఁ దేలిచి తెచ్చి మల్క కున్, మనుకువ నంటు చేసి యొరిమం గడు మెచ్చులు గొన్న మేటి నే,మని పొగడంగ వచ్చు నపునౌ నిఁక పాటిలుభానలాయనిన్. యయా. 1. 51.

2. దయ.

సీ. కిరులారం వరదరిహాగులారం శైలనిర్ఝరులారం కాపాడుఁ దొరిమతోడ. ఉ. హరిశ్చ. 2. 185.

3. ఆసక్తి

(గీ. ఒరిమ నొండొంటిఁ జూచు నాథగణము లుమ, విమలహారినీలమణివిభావీక్షణముల. నైష. 6. 61.

గీ. పొం దొరిమ పొత్తు గాఁము పొందిక యనఁ, బరఁగుచుండును మిత్త్రభావంబు.... ఆం. భా. 2. 186. — 'ఒరిమె' అని, ముద్రి. ప్రా. పా. కాని ఏదంతమనుటకు నిర్ధారక ప్రయోగములు లేవు.)

జః ఒరిమిఁడి.

ఒరిమిఁడి విశే. (ఒరమ+ఇఁడి.) - మైత్త్రిలేనివాఁడు -ద్వేషి.

ద్వి. మఱియు దుష్కులుఁ డని యొరిమిఁడి విప్రు, లఱతోడ శివనాగమయ్య నిందింప. పండితా. దీక్షా. 73. పొ.

ఒరిమిక వి. — ఒరిమ.

(వినయము)

క. ఒరిమికయు బత్తియున్ మదిఁ, గర మలరఁగఁ బూజఁ జేసెఁ గన్నియ... అచ్చ. రా. అర. 121.

ఒరుఁడు వ. 1. అన్యుఁడు. (బ. ఒరులు - చూ. ఒకరువుఁడు.)

క. నరునకు నాకుందఁక్కఁగ, నొరులకు మీరూపు మూప కున్నది...భార. విరా. 1. 176.

క. ధరణిఁ గల రాజు లిట నెవ్వరు వచ్చిన వారు లేరు వైదర్భ యొరున్, వరియింప నంత ధర్మేతర చరితయె...భార. అర. 2. 184. అము. 2. 40.

2. ఒక్కఁడు.

సీ. ఘనుఁడు గదాయుద్ధమునను భీముఁడు బల దేవున కొరునకు దిగుడు కాని. దశా. 8. 150.

ఒరుదల వి. (ఒరు+తల- శ. ర.) కొండెకాని తనము, పైశున్యము.

ఉ. ...ఒరుం డొరుదలన్ వినిపించినమాట డెందముం, జెంద ముదంబు దక్కి చెడఁజే యుఁడు....అము. 2. 40.

విశే. కొండెకాఁడు.

సీ. ఒరుదలగా వచ్చి యొగి మఱుంగుపడంగఁ జెవినిల్లు గట్టుక చెప్పి రేని. గీ. పదర కధిపతి తెలియంగఁ గాడి యగును. విప్ర. 5. 40.

జః ఒరుదలకాఁడు.

ఒరుదలకాఁడు విశే. (√ఒరుదల) కొండెకాఁడు, పిశునుఁడు.

క. మొదలనె యొరుదలకానిం, జెదరంగా నాడ కాత్మఁ జింతింపు పదిం,బదిగ మృష

యేని మఱివిడు ముదస్తుఁగాఁ గాక యుండ నొక్క మతమునన్. అము. 4 220.

ఒరుదలే(లయే)రు వి. (ఒరు+తల+ఏరు)–ఒంటి తలయేరు

వ. పొగడవిత్తులు చనుఁబాలనూఱి నస్యము మఱుముక్కున వేయ నొరుదలయేరులును రెండు ముక్కులవేయఁ దలనొప్పులును మానును చికి. (చి. ని.)

క. రవివారపు రేపకడన్, నవమగు తిలజంబు మాఱు నాసికలోనన్, బ్రవసి ప నస్యమిడినను, నివసించిన యొరుదలేరు నిజముగఁ బోవున్. చికి. (చి. ని.)

ఒరుము అ. క్రి. (క. ఒమ్ము.) చుఱుకగు.

క. శరనిధి మును గ్రోలినని, ప్పుంజలములు గురిసి మేఘ భావం బఱి య,క్కరములు కరములెకా జిగి, నొరమె నవన్ రవియు మెఱసెనుడిగెన్ మొయిలున్. అము. 4. 171.

గీ. పరంగుఁ జుఱుకయ్యెన నుమాట యొరిమె ననఁగ. అం. భా. 3. 94.

ఒరువుఁడు న – ఒకరుపుఁడు. (చూ.)

(ఇతరుఁడు)

ఆ. ...శోషి దివిరి యొరువు, లనుభవింపఁ దెచ్చి కొనిన మాంసము దొంటి, పుట్టువున హరించి నట్టి నీచు. భార. అను. 5. 99, 89.

ఒఱ వి. (త. ఉఱై. తు. ఒరె) 1. ఖడ్గాదికోశము, ప్రత్యాకారము.

క. ఉఱుమక పిడుగులు పడియెడు, వఱకులు వాపోవఁ జొచ్చె వాహిని కెదురై, యొఱ లందు వాయుధంబులు, విఱిగి పడం దొడఁగెఁ బుట్టె విపరీతంబుల్. జై. భా. 8 188.

ద్వి. అఱకడంబునఁ గాంత నమువుగా నునిచి, యొఱ వాయఁ బెఱికి మహోగ్రంబుగాఁ గఁ, గరమునఁ బూనినఖడ్గ ప్రకాశ, మరు దుగాఁ గందివ్వెయై త్రోవఁ జూప, నస హాయ శూరుఁడై యరుగు చున్నంత, ద్వి. హరిశ్చ. పూ. 1853 - 1857.

(వ్యవ) సులోచనముల యొఱ.

2. సూతియొఱ.

మ. కలయన్ నీలమయంపుఁదల్లి యొఱదాఁకం దేటనీ రొప్పు రథ్యలకూపంబుల... అము. 1. 57, 2. 66.

ఒఱక(కా)టము వి. 1. విషమస్థితి.

ద్వి. మెఱయ నీతఁడు వోవ మీఁదటఁ జాల, నొఱకటంబున నొత్తురొగిఁ బ్రజ లెల్ల. ద్వి. భాగ. 1. (శ. ర.)

విశే. విషమము.

(వ్యవ) ఈ నేల ఒఱకటముగా నున్నది.

ఒఱకము వి. 1. పల్లము; క్రింది ప్రదేశము.

క. ఒఱకం బిది మెర కిది యని, యెఱుఁగఁగ రాకుండఁ జేసె నిరులు ధరిత్రిన్. సురా, 99.

గీ. ఎన్నఁడును నేగి లేనట్టియుమ్మహాశ్మ శానమున యందుఁ గాఁపున్న జంతువులకు, నేటినాఁకఁబు వున్నియం బెడలినప్పు, డొఱ కమునఁ గూలవలయుఁ గిలూడినట్లు. కాశీ. 2. 46. (ఇట 'క్రిందిలోకము' అనిభావము.)

2. ఇబ్బంది, కష్టము.

గీ. అతిథి పంక్తికి రాకున్న నాఁగింపఁ, దొంటి నొకనాఁడుఁ బఱి యెట్టి యొఱకమునను. కాశీ. 7. 166.

విశే. నిట్టనిలువైనది.

(వ్యవ) గోదావరి యొడ్డు ఒఱకముగా నున్నది

ఒఱగద్దము వి. (ఒఱవ+గడ్డ.) సంకటము.

విశే విషమము (శ. ర.)

ఒఱగు(వు) – ఒరగు. అ. క్రి. (క. ఒఱగు. త. ఒల్గు.) (వంగు, వ్రాలు; వ్రేలఁబడు; పడు)

సీ. క్రముకంబులును వంఖర్జూరనికరంబు నొగిఁ బండి వానిపై నొఱగియుండు. కు. సం. 7. 930.

సీ. తనయార్పు చెలుఁగునఁ దలఁకువైరులు వొంగ నొఱలుచు నేలకు నొఱగ నేఁడు. భార. భీష్మ. 1. 47.

క. అఱకడ నిడి ప్రాఙ్ముఖుఁడై, పఱచి జలధి లోనఁ జదలఁ బాఱెడు నెడఁ జె,య్యొఱి దప్పి నిలువఁ జాలక, యొఱగిన గాలవుని డించె నొకగిరిమీఁదఁ. భార. ఉద్యో. 3. 310.

ద్వి. తఱిగినకదళిచందంబున నేల,నొఱగిచేష్టలు
దక్కి యొయ్యనఁ దెలిసి ద్వి. హరిశ్చ.
ఉ. 1816.

(ఒక పక్షమునకు ప్రాలు. పక్షపాతము వహించు.)

ఆ. .. దండింపఁ దగునెడ, ననుగుణ పుదండ
మాచరింపు, మొఱగఁ బలికి తేని నుండదు
ప్రజడేగఁ,గనిన పులుఁగు పిండు కరణిఁ
జెదరు. భార. శాం. 2. 374

వి. 1. వంపు. (చూ. ఒఱగుపోవు.)

2. ఒఱగుదిండు, ఆనుడుబిళ్ల.

ఒఱగ(ప)ఁబడు — ఒఱగు, ప్రాలు.

చ. కలమము లుండుఁ బండి యొఱగంబడి ...
అము. 1. 67.

(రాముఁడు) చ. ...ప్రాణమ్ముల్ ,వదలి
శరాంగయష్టి నొఱవంబడ... జై. భా.
6. 230.

జ: ఒఱగుదిండు, ఒఱగుపోవు; ఒఱగుబిళ్ల.

ఒఱ(ర)గుదిండు వి. — ఒఱగుబిళ్ల.

సీ. రతిదేవి జగిమించు రారాపుఁజమదోయి నొఱ
గుదిండులు సేయు నొఱపులాఁడ. సుద.
5. 50.

ఒఱగుపోవు అ (క్రి. ఒఱగు+పోవు) వంగు. వంగి
పోవు; వంకరయగు.

సీ. కొంగ మెడయు నిడుగూనివీఁపు నొఱగు
పోయినరొండియు బొక్కఱొమ్ము. హరిశ్చ.
4. 168.

ఒఱ(ర)గుబిళ్ల వి. (√ఒఱగు) ఒఱగుదిండు. ప్ర
గ్రీవము. (శ. ర.)

ఒఱగొడ్డెము — వఱగొడ్డెము. వి. మర్యాద మీఱిన
మాట.

సీ. పైక మీఁజాలక బాకీ కటాయించి యొఱ
గొడ్డెములఁ బలుకుచుండినామొ. రంగా.
2. 171. భాగ. 1. 318. ద్వి. హరిశ్చ.
ఉ. 1404.

ఒఱటు విశే. (క. ఒఱటు.) మొఱకు.

గీ. ఉసుఱు పిరియును నొల్లకిట్లొఱటుబాకి,
యాదిదేవుని దెస వినయంబు దక్కి, యిహ
పరమ్ములు లేక యిట్లేఁగె... హరి. పూ.
9. 13.

ఆ. ఆలుబిడ్డ లొఱటులై లేమిఁ గుందుచుఁ,
దెవులుచేతఁ బడుచు నవయుజనులు,మున్ను
క్రోధలోభముల నాస్తికతఁ బర,పీడనంబు
సేసి పేర్చినారు. భార. అను. 5. 98.

ఒఱపరి విశే. (ఒఱపు+అరి) అందగాఁడు.

చ ఒఱపరిఁ గన్నఁ గూడఁ జను నూరక
సన్నలు వాఱ నాడుఁ ద,త్తఱపడు బోటిఁ
బిల్చెడు విధంబున నొత్తిలి పల్కు...జార.
ధారణిన్. జై. భా. 3. 28.

చ. ఒఱపరి వాఁడు నీ పయిన నొక్కఁతె కోర్వ
మి నన్నొకప్పు డే,మఱక భజించు నీతరుణి
...దీనిమాయకు,న్వెఱతుము గాక లేక కను
విందగు నిం దగులంగఁ జెల్లదే. చం. రా.
5. [illegible].

ఒఱపిఁడి విశే. (ఒఱపు+ఇఁడి.) అయోగ్యుఁడు.

క. వెఱవకు నెమ్మది నుండుము, పెఱవారల
బుద్ధి నాత్మఁ బెట్టునె యనఘుం,డొఱపిఁడి
చాడ్పున నామది,నఱమర లేదొండు నమ్ము
మనియె నరేంద్రా. విక్ర. 8. 101.
దశకు. 8. 4.

ఒఱపు వి. 1. సౌందర్యము; శోభ, ఒప్పు; విలా
సము.

ద్వి. ఎఱసంజఁ గనువిచ్చు నెఱ్ఱదామరల,
యొఱపు నెల్లిదమాడుచున్న పాదములు.
ద్వి. పరమ. 1. 15. పా.

గీ. మకరకుండల మాణిక్యమండనంబు, లొఱపు
వాటిల్లఁ గిలించె నొక్క యువిద. రామా.
4. 107.

క ఒక్కతె భయశోకంబుల. వెక్కుచు మెయిఁ
గలవిలాసవిభ్రమంబుల్, దక్కుటయును
నొక యొఱపై. నెక్కొన ధరణీశు నెదుర
నిలిచి వినీతిన్. మనుచ. 4. 69.

2. విధము. రీతి: మార్గము, పద్ధతి.

క. కడపడక కూలుగొడుగులుఁ, బడగలుఁ
జామరలుఁ గలయఁబడి మూర్ఛితులై, పడి
యెడు వారలకును ము,న్నొడఁగూడెడు

మెత్తపఱపు నొఱపు వహించున్. కవిక. 2. 159. కు. సం. 3. 313.

సీ. ఎవ్వనిచారిత్ర మెల్లలోకములకు నొజ్జయై వినయంబు నొఱపు గఱపు. భార. విరా. 2. 191.

3. నేర్పు, నైపుణ్యము.

క. పెఱవారలుఁ దమ మెలఁగుడు, తెఱఁగుల దొరకొన్న వింతతెరువుల నేర్పుల్, మెఱయుచుఁ బఱి చిత్తము గొన, నొఱపు గలిగి మాన్యవృత్తి నుండుదురు దగన్. భార. విరా. 2. 21.

4. కల్పన.

చ. అనుచుఁ దదీయనైపుణగుణాళి విరాళి గొనంగఁ జెప్పఁగా, విని యిటువంటి వెన్నఁడును విన్నది కన్నది లేదు మున్ను చా, లును గణుతింప నీయొఱపులో నిజమో తెలియంగఁ జెప్పుమా. విక్ర. 8. 48.

5. ప్రతాపము.

గీ. మదురుగోడల మెఱపు వాల్మగల యొఱపు ...తనరి వెలుఁగొందు నాప్రోలు ధరణి యందు రసిక. 1. 86.

6. తాపము; బాధ.

గీ. బాలతమకాంతితో సాటిపోలఁగోరి, పృథ్వి ననల ప్రవేశంబు పెక్కుమార్లు. చేసి యొఱపులఁబడెఁ గాని వీనమైనఁ, బోలఁగాఁ జాలదయ్యె జాంబూనదంబు. రసిక. 2. 105.

క. అఱపొఱడు కుఱుచ చేతులు, నొఱవశరీరంబుఁ గలిగి యొరులకుఁ జూడం, గొఱగా కుండియు మన్మథు, నొఱపులఁ బడియెడు నితండు యువతిప్రీతిన్. భార. అర. 2. 184.

7. ఉపాయము.

గీ. శక్రుతేరై వవడవంగఁ జాలువాఁడ, నొఱపు సెప్పుదు రథికు నేమఱకుఁగనీను. భార. కర్ణ. 1. 314. (శ. ర. ప్రాఁత ప్రతిపాఠములు.)

గీ. పిలిచి యాఁబోవ పెవ్వారుఁ దొలఁగ వాడి, పడుచు నొల్లమి లోకంబు పాడిగాదె, భాస్కరానిలస్వర్లోకపతులు దగిన, యొఱపు చెప్పిరి గాని తా రొల్లరైరి. నా. పంచ. 3. 267.

విశే. 1. ఒప్పైనది, ఇంపైనది; ప్రకాశించునది. (మాయామృగవర్ణనము.) ద్వి. తఱుచు వజ్రములతోఁ దడఁబడు తొడలు, మెఱుఁగుఁ బచ్చలడాలు మీఱుగొరిసెలు, నొఱపువెన్నెలఁ గాయు నుదరంబుఁ గలిగి, వెఱచినగతి దిశల్ వీక్షించి కొనుచు. ద్వి. హరిశ్చ. పూ. 671.

క. నెఱిఁ జదువు లెన్ని చదివియు, నెఱుఁగరు జడమతులు శివుని నిట్టిద కాదే, యెఱుఁగునె వంటకములచవి, యొఱపుగ మఱి యందమెలఁగుచుండెడిదర్వుల్. శివ. సా. 289. (ఇట వాక్యాలంకారముగా నుపయోగింపఁబడినది.)

2. యుక్తము.

క. మొన లొఱపుగఁ దీర్చికొనుఁడు, దనతవ వాహనము లాయుధము లెల్లజనంబును ననువు నేసికొనుఁడో పినయంతయుఁ గాచి కొనుఁడు బెదరంక పసులన్. భార విరా. 4. 89.

చ. ఎఱుఁగరు గాక లోకమున నెవ్వరికైనను మేలు సేయఁగా, నొఱపగు నాశ్రమంబున సమున్నతమైనగృహస్థధర్మముం, బఱగడవైచి గోఁచి గొని పాఱెడుపొల్లకు ముక్తి గల్గునే, పఱిగల నేఱినం గొలుచు పాఁతఱకుం గలదే తలంపఁగన్. ఉ. హరి. 4. 48.

3. విశాలము, పెద్దది.

(అశ్వవర్ణనము.) క. ఒఱపగు నురమును బిఱుఁదును, నెఱిడోఁకయు...చూడఁ దగు నాహారికిన్. భాగ. 8. 256.

సీ. ఒఱపైనకటితటి నొరకు వచ్చుపదాఱు వన్నె దువ్వటి వింతవన్నె మీఱ. దశా. 5. 46.

ఒఱపుమీఱు – ఒప్పు.

సీ. తొలుదొల్తఁ బండుటాకులు రాలి నవలెత్తి యొండురెండివురుల నొఱపుమీఱ. గీ... ధరిత్రీరుహాళి....నవవసంతాగమమున. కృ. శ. కుం. 1. 71.

జ; ఒఱపరి, ఒఱపిఁడి, ఒఱపుకాఁడు, ఒఱపులాఁడి ఒఱపులాఁడు.

ఒఱపుకాఁడు విశే. (√ఒఱపు) అందగాఁడు.

గీ. పొలుపు మీఱంగఁ దృణరాజభూరుహంబుల, యగ్రముల నున్న బుంగలయాసవంబు, పొడిచికొని తెచ్చుచున్నట్టియొఱపుకాఁడు. విక్రమార్కుండు వారుణీవిక్రయుండు. సురా. 57. (ఇట వ్యతిరేకలక్షణచే 'మోటవాఁడు' అవిభావము.)

ఒఱపులాఁడి విశే. (ఒఱపులు+ఆఁడి.) సౌందర్యవతి, అంతకత్తె. వి. సౌందర్యవతి యగుస్త్రీ; స్త్రీ.

వ. అత్తఱి వియత్తలంబు హత్తిలాఁగెత్తు మెఱపుటొఱపులాఁడినర్తనచమత్కృతికి నచ్చెరువడి. ...చం. రా 6. 64.

ఒఱపులాఁడు విశే. (ఒఱపులు+ఆఁడు.) అందగాఁడు.

సీ. రతిదేవిజిగిమించురారాపుఁజనుదోయి నొఱగుదిండులు సేయు నొఱపులాఁడ సుద. 5. 50.

ఒఱపెంతు వి. నూతియొఱ. (గ్రా.)

ఒఱలు అ. క్రి. (క. ఒఱలు, ఒఱల్.) 1. ఱోలు, విలపించు; అఱచు; ధ్వనిచేయు.

గీ. ....వృషభాంకుఁడు....చంపె నాదైత్యు నొఱలంగఁ జంక నిఱికి. కాశీ. 6. 163.

క. నెఱి దప్పంబడి పెల్లుగ, నొఱలెడినరవాజికరులయులి వఖిమన్యుం,డఱిముఱిఁ బడుటకు వగమదిఁ, బఱిగొన నిల పెలుచ వఱచు భంగిఁ జెలంగెన్. భార. ద్రో. 2. 182.

మ. ...ఓ దేవ నీ,యఱకా లుద్ధతి రాహుమండలము బ్రహ్మాండంబుతో నొత్తినం, గుఱుగుట్టం చెడసంది బిట్టొఱలు నఘోరాహినీయంఘ్రికిన్, గిఱుచెప్పైవవిధంబు నామనములోఁ గిలించినట్లయ్యెడున్. నైష. 8. 125.

2. కలఁతనొందు, శోకపడు.

క. ....దా,నవురాండ్రువలుకుపలుకుల్, చెవిఁదాఁకి చుఱుక్కుమనినఁ జిత్తం బొఱలన్.

ఆ. అడలు నిలుపలేక యాయమ్మ వాయెత్తి, దుఃఖపడఁ దొడంగెఁ దోఁటలోన. రామా. 6. 141, 142.

ఒఱవ విశే 1. వక్రము; వికృతము.

ఆ. ...పంగు నొఱవగఁ గాలు నే,విఱిచి సాధుజనులఁ బఱిచినాఁడు. భాం. అను. 5. 100.

క. అఱపొఱదు కుఱుచ చేతులు,నొఱవశరీరంబుఁ గలిగి యొరులకుఁ జూడం,గొఱ గాకుండియు మన్మథు,నొఱపులఁ బడియెడు నితండు యువతీప్రీతిన్. భార. అర. 2. 184.

2. తాఱుమాఱు, వ్యత్యస్తము.

క. తెప్పించి తొడుగు మీ వని,యొప్పించిన నిట్టునట్టు నొఱవలుగా మైఁ,గప్పికొనియా బృహన్నల,యప్పుడు నగిపించె నచటియబలాజనమున్. భార. విరా. 4. 89.

జ: ఒఱగడ్డము.

ఒఱుబీజము మి. వి. (ఒఱ్ఱు+బీజము.) ఒక ప్రక్కబీజము వాచు వ్యాధివిశేషము. (శ. ర.)

ఒఱ్ఱ విశే. కటువు, కారమైనది.

సీ. ఒకకొన్ని ద్రవ్వెడ లొకకొన్ని కాలింపు లొకకొన్నివిధముల యొఱ్ఱ చేరు,లు ... పాండు. 4. 184.

వి. కారము, కటుత్వము (ఉదా. ఈ కూరలో ఒఱ్ఱ యెక్కువగానున్నది.)

గీ. ఆవపచ్చళ్ళు చవిచూచి రాదరమునఁ, జుఱ్ఱు మని మూర్ధములు దాఁకి యొఱ్ఱఁదనము, పొగలు వెడలింప నాసికాపుటము లందు. నైష. 6. 180. (యొఱ్ఱదనము, అపముద్రి.)

శ్లో. నరాజి కారాద్ధమభోజి తత్రకైః, ముఖే వ సీత్కారకృతాదధద్ధి,ధుతోత్తమాంగైః కటుభావపాటవా, దశాండకండూయితమూర్ధశాలిభిః. సం. నైష. 16. 78.

జ: ఒఱ్ఱన.

ఒఱ్ఱకసింద వి. కచ్చుర. (వృ. వి.) (శ. ర)

ఒఱ్ఱన విశే. (√ఒఱ్ఱ-శ. ఉక్తైవృతనం.)కటువు, కారముగలది.

చ. చిలువ సుధాంశుసౌధముల చెల్వపుఁ గిక్కటి తావిఁ దీయనై, వలపుల నందుతప్రియుల వక్త్రవిషజ్వలనోష్మ నొఱ్ఱనై, వెలువడి తద్గుణద్వితయవేధఁ జుమీ యన భ్రామనుపట్టుటల్, తలిరులు పుట్టుటల్ గలుగఁ దార్కొనెఁ జందన శైలవాతముల్. ఆము. 5. 107.

వి. ఒఱ్ఱఁదనము, కాఁకము. (శ. ర.)

ఒఱ్ఱు విశే. గొప్పది, పెద్దది. (శ. ర.)
జ: ఒఱుబీజము.

ఒఱ్ఱె(ఱ్ఱియ) విశే. లొంగనిది. (ఆపు. మొ.)
ద్వి. ఒఱ్ఱెయై తన క్రేపు నొల్లకపోవు, కుఱ్ఱకి లేఁగ పైఁ గూర్మిఁ బుట్టంతు. నవనాథ. 1. 40. పా. 3. పం.

ఒలపక్షము మి వి. పక్షపాతము.
క. ఖలవృత్తి మత్తనూజల, నొలపక్షము చేసి వరుస లోనఁగక శోకా, కులితలఁగాఁ జేసి వచంచల చిత్తుఁడ చెడు మటంచు శపయించుటయున్. వరాహ 7, 50.

ఒలయించు స. క్రి. (√ఒలయు) ఒలయఁజేయు.
(కలిగించు.)
క. ఒలసి మహోవాక్యయంబుల ద్రోహాభావ మఖలభూతముల యెడం, గలిమి విను శీల మది మే,లొలయించును దాన నుల్ల మూన్పుము పుత్రా. భార. శాం. 3. 147.
(నిగుడ్చు)
సీ. ప్రాక్సపత్నిఁ గరంచుభర్తఁ జూచి ప్రతీచి యొలయించు వేఁడి నిట్టూర్పుగమి యొ. కృ. శకుం. 1. 80.

ఒలయు - పొలయు. అ. క్రి. 1. ప్రవేశించు, చొచ్చు.
క. వారిజనాభుని తేజం, బారాతోత్తముని యాత్మయం దొలయఁగ ఘోరారిజయ హేతుభూత,స్ఫారవికాస మయి యతని భావం బలరెన్. హరి. పూ. 2. 80.
క. సతిముఖవిష్కరసంబును, బతిరేతో బీజ మందఁ బరలోకసమాగతుఁడై నయట్టి జీవుం, డతిఁయమున వాయుభూతుఁడై యం దొలయున్. మార్క. 2. 52,
2. వ్యాపించు, ప్రసరించు.
సీ. సామంత మండనోద్దామ మాణిక్యాంశు మండలం బొలసి యారెండ గాయ. మనుచ. 1. 12. హంస. 5. 370,
3 వీచు, విసరు.
క. మృగమదసౌరభ విభవ.ద్విగుణిత ఘనసార సాంద్ర వీటీ గంధ,స్థగితేతర పరిమళమై, మగువపొలుపు దెలుపువొక్క మారుత మొలసెన్. మనుచ. 2. 24. ఆము. 5 103.
4. అతిశయించు.
గీ. దర్ప మొలయ నాలీఢపాదమున నిల్చి, మండలీకృతచాపుఁడై మన్మథుండు. నైష. 2. 119.
5. కలుగు, జనించు, సంభవించు.
ఆ. ... సునిష్ఠమై నుపవాస,మున్న వివిధ శుభము లొలయునండ్రు. భార. అను. 4. 147.
సీ ....మాంసములచవి మఱగినవారికి మావ వశమె, యట్లుగాకయు సుశాంతునకు బల మొలయు నధ్వరశాంతుఁ డుల్లసిల్లు. భార. అను. 4. 304.
శా. క్షోణీనాయ యెంత తామసగుణస్థుండైన చో సద్గుణశ్రేణి నిర్మించినవారిపొం దొలసి నన్ జేకూరుఁ దద్భావముల్. ఉ. రా. 2. 282.
6. సంచరించు, తిరుగు.
గీ. చిలుకగుంపులు గండుఁగోయిలలగములు, నొలయఁ జాలక చెట్లనె యొదుఁగఁ దొచ్చె. చిత్రభా. 3 103.
7. ఉన్ముఖమగు, ఇష్టపడు.
సీ. చెప్పిన విని యుధిష్ఠిరుఁడు ప్రస్థానంబునకు మది యొలయ నన్నరునితోడ. భార. మహా. 4.
8. ఉండు, వర్తిల్లు.
సీ ఒకయింతి కెదురుగా నొలసినాఁ డొక్కడ నన్యోన్యముఖములై యంఘ్రము లొప్పె. భాగ. 10. పూ. 1028.

9. వ్రాలు, పడు.

చ. పరిసర చంపక ప్రసవపంక్తులఁ బుట్టినవెట్ట వాసనల్, గరిమములై పయింబొరియగా సిలివచ్చుమదాళిసీపరంపరలు భవత్పదాబ్జములపై నొలసెన్ దమ నొంచుచంపకో, త్కరముల నీజిగిన్ గెలిచి కావఁగదే యని మ్రొక్కు కైవడిన్. ఉ. రా. 6. 43.

10. వ్రేలాడు.

వ. .... దుశ్శాసనకరాకృష్టవికీర్ణ వేణీభరంబు వెనువెంట నొలయం బాంచాలి పంచపర్వతంబుల నడిమినదియుంబోలెఁ బతులనడుమ భయవ్యాకులితచిత్తయైన.... భార. అర. 1. 107.

11. కలయు, కూడు.

గీ. ఒలసి నీపుత్రు లెల్ల నొండొరులతోడ, నెట్లొడంబడి యుండుదు రట్లు చేయ, వలయు ...భార. సభా. 2. 181.

క. అలఘులు రైభ్యభరద్వాజులు దమలో సుహృదులై విశుద్ధతపోనిశ్చలితమతు లివ్వనంబున, నొలసి తపం బొప్పఁ జేయుచుండిరి నెమ్మిన్. భార. అర. 3. 153.

12. స్ఫురించు, తోఁచు.

(సూతాత్మజుఁడు)క. మనమునఁ గుంతీవాక్యం, బున నొలసిన నేయుటుడిగిపోయి కదిసి న, వ్వున మో మొప్ప... భార. ద్రో. 4. 288.

గీ. మోక్షపరులు శుచిస్థానముగఁ బ్రశంస, సేయుదురు విజనత్వవిశేష మెఱిఁగి, కాననింపై శ్మశానంబు మానసమున, నొలసెఁ గావున నయ్యెడ నునికి గలిగె భార. అను. 4. 437.

13. ఒప్పు, ప్రకాశించు.

సీ. తూలుతీఁగెలవెంటఁ దూఁగుతేఁటులు వోలె నసదువెన్నడుముల నారు లొలయ, ఉ. హరి. 5. 276.

సీ. శివుఁ డోంకారేశ్వర శ్రీమహాదేవుఁ డై దాతృస్వరూపంబుఁ దాల్చి యొలసె. కాశీ. 6. 251.

స. క్రి. 1. కదియు, సమీపించు.

గీ. ఒలసినను వెట్టనరునైనఁ గులము దెలియఁ, బ్రభుత సెడి పల్లవుఁడు పేదపడిన నేర... వలఁతు లప్పద్మముఖులు. ఆము. 1. 60. వావిళ్ల. పా–'పొలసినను యెట్టి' వేదము. పా.)

2. పొందు.

ఆ. సహజకఠిన కోశ సంవృద్ధితోడన, చాలవృద్ధి నొందువారికేళ, ఫలముమాడ్కిఁ గోశ పంజరంబున జంతు, వుండి దానితోన యొలయు వృద్ధి. మార్క. 2. 55.

మధ్యా. తిలలందుఁ దైలంబు కాష్ఠములయందుఁ దిరముగా నగ్నిఁ గలుగు టెఱిఁగి యుపాయపూర్వమునఁ గడఁగి తత్సిద్ధి, యలయక యుత్సాహవంతుఁడు వడయున ట్లనుత్సాహ, మొలసి దైవపరుఁ డది వడయంగను నోపునె యొందు. భార. అర. 1. 284.

3. తాఁకు; స్పృశించు.

చ. ...అంపవెన్నెలగతి మాగతిన్ వెనుకఁ జిక్కక మానదు తప్పిదారి వెన్నొలసినఁ దారు వెన్నెఱుఁగ కుండుట నొచ్చెము పాదికోటకం, చు...ఆము 2. 27.

చ. కొలువున కేఁగి రామనృపకుంజరుపాదయుగంబు మస్తకం, బొలయఁగ మ్రొక్కి ఉ. రా 7. 172.

4. అభిలషించు, కోరు.

గీ. ...వసిష్ఠుండు దానిఁ దలఁచి, కడుఁ బ్రశాంతాత్ముఁ డయ్యు రాక్షసవినాశ మొలసి మనుమని వారింపకుండె నంత. భార. ఆది. 7. 149.

ణి: ఒలయించు.

ఒలవి వి. ఔన్నత్యము, ఎత్తు

(సేతువు) ద్వి ... మలయ సువేలాచలముల, యొలవి నెంతయుఁ గూడ నొప్పు వహించి. రం. రా. యు. 816, పు. 18. పం (ప్రయోగాంతరము లేదు.)

ఒలవు అవ్య. మిక్కిలి.

చ. చెలువ య దేమి యామగువ చిత్రము నందు నృసింహభూవరుం, గలయ లిఖించు

వేళఁ బులకంబులుఁ గ్రొంజెమరుం దలిర్పఁగా, నొలవు వడంకుచున్నది సముజ్జ్వలమైన నృపాలరూపమున్, వలపులు రేఁచుచున్న రతి వల్లభురూపని భీతిఁ జెందెనో. వ.స 2. 148. (ప్రయోగాంతరము లేదు.)

ఒలి వి. (√ఒలుచు) ఒలువు, దోఁపుడు, అపహరణము.

క. మొలకలు రాజకుమారులు, తలిదండ్రులు లేని వారు దయ కర్హులు భూ,తలమునఁ గల ప్రజలందఱు, నొలిచిన నొలి వాడెదరు...జై. భా. 1. 63.

ఒలికి(లిక్కి) వి. చితి, పొద; చితిపేర్చెడుచోటు, కాడు, శ్మశానము.

ద్వి. అత్తఱిఁ గమరుఁగం పడర దిక్కులను, మొత్తమై నిగుడుక్రొంబొగల నంతంత, మందునొల్కులఁ జేరి ... ద్వి. హరిశ్చ. ఉ. 1623.

ద్వి. ఒలికిలోపలిబూది ... ద్వి. హరిశ్చ. ఉ. 2276.

ఆ. ఊరం ముండనొల్లఁ డొలుకులలోఁ గాని, యొనసి హాయము నెక్కఁ డెద్దుఁగాని, చెలువ యేమి చెప్ప సిగ్గయ్యెడును నాకు, వెఱ్ఱివాఁడు శివుని వివవె చెపుమ. వీర. 2. 274.

జ: ఒలకులమిట్ట.

ఒలికించు స. క్రి. (√ఒలుకు) ఒలుకఁ జేయు. (క్రక్కు)

సీ. పటువిషం బొలికించుపాములతో నైనఁ జెలఁగి యుంపుఁగఁ జెల్మి సేయవచ్చు. మొ. రా. యు. 1. 25.

ఒలిదామర వి. (ఒలి+తామర.) ఒకానొకచెట్టు. (శ. ర.)

ఒలియు అ. క్రి. (త. ఉరి) 1. (చర్మము. మొ.) ఊడివడగు.

క. వదలక పెనఁగి పదుండ్రం, బదియేపుర నొక్కపెట్ట పట్టి ధరిత్రిన్, జెదరఁ బడవైచి పవనజుఁ డదయుం డయి వీఁపు లొలియ వందఱ నీడ్చున్. భార. ఆది. 5 165.

2. (చర్మము, మొ.) ఊడు. (చూ. ఒలుచు.)

జ: ఒలి, ఒలిదామర, ఒలుచు, ఒలుపు

ఒలుకు(లుక్కు) అ. క్రి. (త. ఒళుకు.) 1. స్రవించు, కాఱు.

మ. ... మహాదేవా నిర్గత సాంద్రారుణపూర మొక్క మొగి నొల్కన్ ... భార. ఆది. 2. 24.

గీ. ఉచ్చిపోయిన యేటుల నొలుకుశోణితమున సర్వాంగకంబులుఁ దడిసి .... భార. ఉద్యో. 4. 321.

2. వెడలు, వెలువడు; కనఁబడు, వ్యక్తమగు.

గీ. వదనముల మంట లొలుకంగ ముదిసినట్టి. జంబుకంబులు కొఱవిదయ్యంబులట్లు, బెట్టురాత్రులు కూఁతలఁ బెట్టుచుండు. వి. పు. 2 48.

క. వెయ్యాఱులు తనయుడిగపు, టొయ్యారులు గొలువఁ జెలువ మొలకఁగఁ గొలువై ...సాం. గ 1. 136.

3. రాలు; చిందు, చెదరు.

చ. ...పలికె లతాంగి లేవగవుపల్కులఁ గప్రపుఁబలుక్కు లొల్కఁగన్. దశా. 7. 1, 107.

చ. కల తనూజ యచ్చెరువు కాశిక యం దొక శంభు లింగమున్, దిలలను నక్షతంబులను ధీనిధి యొక్కఁడు పూజచేసి పో,నొలికినవాని మేయుటకు నోలిఁ బ్రదక్షిణ మాచరించి చి,ట్టెలుక శరీరముం దొఱఁగ కెక్కెనుబో రజతాద్రికూటమున్. కాశీ. 6. 257

4. తొలఁకు, తొనఁకు.

చ. .. శంఖ మొత్తినన్.

చ. చినిఁగె దిశల్ నభం బవిసెఁ జిందఱ వందఱయ్యె గ్రహస్థితుల్, చనియె వియజ్ఝరం బొలికె...శకు. 2. 182. 183.

స. క్రి. 1. చల్లు.

వ. మునివరుండు హుంకారంబున రాజును వారించి వానిపయి మంత్రపూతంబు లైన కమండలుజలంబు లొలికిన.... భార. ఆది. 7. 125.

(విరటుఁడు.) గీ. ... విప్రులును వనితాజనంబు, సేసలొలుక సింహాసనాసీనుఁ డయ్యె. భార. విరా. 5. 232.

2 వెలువడఁ జేయు.

ఉ. ఎవ్వఁడు వెల్పఁబ లొల్కులుకు నెంతయు నమ్యనిశారకంబుల, దెవ్వనిరూపు దోఁపదు ...వారినాయుషుల్. మార్క. 3. 352.

వి ఒలుకుట. (చూ. ఒలుకులువాఱు)

ఒలుకుఁబప్పు – ఒలుపుఁబప్పు. (శ. ఒళకు)

మ. ...చిక్కుడుబట్టల్ మొదలైన శాకములు నొల్కుంబప్పు లొడ్డింపఁగన్. రా. వి. 2. 100.

జ: ఒలికించు ఒలుకులువాఱు.

ఒలుకులమిట్ట వి. (√ఒలికి) కాడు. (శ. ర.)

ఒలుకులువాఱు అ. క్రి. (√ఒలుకు) ఒలుకు.

వ. ఎదుటఁ జిత్ర శిలాతలంబున బ్రహ్మవర్చసం బొలుకులువాఱ నతినియతిం దపంబు సలుపు చున్న సత్యతపునిం గని...వరాహ. 12, 43.

ఒలుచు(ల్చు) స. క్రి. √ఒలియు–(చర్మము, బట్ట, పొట్టు, మొ) ఊడఁదీయు, ఊడుచు;

ఉ. ...శివదూషకునాలుక గోసి యుప్పు నిం, పుండు...దురాత్మచర్మపట మొల్వుఁడు ....కు. సం. 2. 217.

గీ. అన్నదమ్ములు నెత్తంబులాడి సతులఁ, దలలు వట్టి సభాస్థలంబులకు నీడ్చి, చీర లొలిపింతురే...భార. ఉద్యో. 3 367.

ఆ. ...రాజుఁ బెద్దదొలుఁ, జీర లొలువఁ బడిరి...భార. విరా. 5. 222. (చీరలొలువఁబడు – ఒలువఁబడినచీరలు కలవారగు.)

సీ. ...ఒలిచినపప్పు సద్యోఘృతంబు. ఘటికా. 2. 16.

2. (మనుష్యులను) దోఁచు; (ధనాదులను) అపహరించు.

సీ. ...వారలవాయి గొనక యప్పులుకులన్నియును రజ్జులుగఁ గొనుచుఁ, జాముల నచట నచ్చట నొల్చికొనఁగ నాలోకించి యవ్వీర లోక వరుఁడు గీ. గాండివం బెక్కువెట్టి... భార. మౌ. 185.

గీ. సాతుఁ గూడి చనంగఁ దస్కరులు దాఁకి, నలుగురం బట్టి ధన మెల్ల నొలిచికొనిరి. కాశీ. 7. 250.

3. పెఱుకు, పెల్లగించు.

చ. ఖరతర వజ్రతుండములు కన్నుల నొల్వఁగ నార్తిఁ బొందుచున్, బరవనితాధనావళుల పైఁ దమకంబునఁ జూడ్కి లిడ్డదు,ష్పురుషు లఖర్వదుఃఖములఁ బొందుదురు ... మార్క. 2. 90.

ఒలఁబడు. (ఒలువన్ + పడు) – ఒలుచుకొనఁబడు, అపహరింపబడు; దోఁపుడుపోవు.

సీ. ఒలఁబడ్డ నెపమునఁ గలలేనిసిరిఁ జెప్పి చుట్టలపై దాడివెట్టువారు. ఆము 6. 85. ('ఒలివడ్డ' అని శ. ర. వ్రాఁతప్రతి.)

ఒలుప వి. కవిత్వదోషములలో నొకటి.

ద్వి. తలవిరు పసమగ్రత శిథిలబంధ, మొలుప బంధంబు గ్రామ్యోక్తి కంటకము. పండితా. దీక్షా. 5. పా. (ఒలుప బద్ధంబు, ప్రాఁత ప్రతిపాఠము.)

ఒలుపు(ల్పు) వి. (√ఒలుచే) ఒలుచుట

ఒలుపు(ల్పు)ఁబప్పు - పొట్టుతీసినపప్పు, చాయపప్పు.

వ. ....ఒలుపుంబప్పు మాఁడ్డును...(1084. ద. శా. 1114.

ఉ. ...చిఱుతొండనంబి దై,వాఱెడుభక్తిఁ బెట్టు శివభక్తుల కర్థిఁ జతుర్విధాన్నముల్, తారని యొల్పుఁబప్పునుఘృతంబును దియ్యని పాయసంబులున్. హర. 2. 41. (ఇట 'ఒలుపుపప్పుతో వండినమూపము' అని భావము.)

ఒలె – ఒల్లె. వి. చీర, బట్ట, వస్త్రము.

సీ. ....దుడ్డు పెట్లకుఁ గాఱుచునె యొలెలైవ్యమవారు. ఆము. 6. 77.

ఒల్లఁబాటు వి. (శ. ఒల్లామై – ఒల్లమి + పాటు. అని శ. ర.) ఒల్లమి. అపేక్షింపమి; ఉపేక్ష, నిరసనము.

ఆ. ...నాకు, నీవు చెప్పు మేది నీప్రాణముల యందు,నొల్లఁబాటు నీకు నొలయఁజేసె. మార్క. 8. 60.

మ. ...పుణ్యాపుంజనికిం దవ్వుగఁ గాయుచుఁగా మెలఁగఁగా కామిమ్మెయిం బోయె పేఁ,

డును ముల్లంబున నొల్లఁబాటొలసె నెట్లుం
బూని యిమ్మెపయిన్. హరి. ఉ. 5. 182.

విణ. అనపేక్షితము, ఉపేక్షితము.

సీ. యాగాదిదుర్లభం బైనదేవత్వంబు నీ కొల్లఁ
బాటయ్యె నేఁడు మూఢ. నైష. 4. 74.

సీ. ఒడల రోగంబు లే దొల్లఁబా టెట్లు నీ
కయ్యెఁ బ్రాణము లన్న హరిణి యనియె.
మార్క. 5. 88

ఒల్లఁబుచ్చు స. క్రి. (√ఒల్లఁబోవు) ఒల్లఁబోవఁ జేయు.

(మూర్ఛిల్ల జేయు.)

ఆ. ఒక్కమాటు గముల నొక్కటఁ జెండాడు,
నొక్కమాటు సురల నొల్లఁబుచ్చు, వీర
భద్రుఁ డనుము వే ఱెవ్వరని పోల్ప వచ్చు
నతని బోల్పవచ్చుఁ గాక. వీర. 4. 182.

ఒల్లఁబోఁక వి. (√ఒల్లఁబోవు) అనాదరము.

ద్వి. మెల్లనఁ దా వచ్చి మెచ్చి నా కీక, యొల్లఁ
బోకలు సేసె నొల్లఁబో నిన్ను. రం. రా.
అర. 154 పా.

ఒల్లఁబోవు అ. క్రి. (ఒల్లమి+పోవు. శ. ర.)

1. మూర్ఛిల్లు; (దుఃఖభయాదులచే) వైక
ల్యము నొందు.

ఆ. అడ్డపడి గురుండు దొడ్డనారసము వక్షంబు
దూఱ నేయ సవ్యసాచి, యొల్లఁబోయి తెలి
సి పెల్లెసె నక్కుంభజన్మమీఁద నిశితసాయ
కములు. భార. ద్రో. 3. 63.

చ. ....కులిశప్రహతాచలరాజశృంగముల్
బలె నతఁ డొల్లఁబోయి యిలపైఁ బడియెన్
జడియ న్నిశాచరుల్. ఉ. రా. 3. 248.

గీ. ఇట్లు ప్రార్థించి పాంచాలి యెట్టకేని,
సింహబలు మందిరం బల్లఁ జేర నరిగి,
యొల్లఁబోవుచు బెబ్బులి యున్నపొదరు,
సొచ్చు లేడిచందంబునఁ జొచ్చుటయును.
భార. విరా. 2. 112.

శా. ... వెడలె నుర్వీజాతచిత్తంబు రా, గిల్లం
జేయుచు రామభూవిభుఁడు సాకేతంబు
సాకేతమై, యొల్లంబోవఁగఁ జూచు పౌర
సుజనవ్యూహంబు లాహా యనన్. చంద్రా.
1 24.

2. వాడు, మ్లానమగు.

గీ. మెండు మీఱినపగటి పేరెండ దాఁకి, యొల్లఁ
బోయిన లేఁబొండుమల్లెపొదల. ఆము.
2, 56.

ఒల్లగిల్లు(లు) అ. క్రి. పోవు, తొలఁగు.

మ. పతిచూపున్ సతిచూడ్కియున్ సమగతిం
బ్రస్ఫీతరాగంబులై, ధృతి వాయం బయి
లోట యొల్లగిల నుద్వేగం బఱన్ హ్రీపరి,
చ్యుతి వాటిల్లఁ బరస్పరాంగములపై
నొండొండఁ బ్రాఁకంగ...హరి, ఉ. 3. 85.

ఒల్లన క్రి. విణ. ద్రు. (త. ఒల్లైన – వడిగా) 1.
తిన్నగా, ఋజువుగా,

క. వల్లవకాంతలు దనకథ, లెల్లను బాడంగ
నీరజేక్షుఁ డంతన్, వల్లవబలసంయుతుఁ
డై, యొల్లన గోష్ఠంబు సేరె నుర్వీనాథా.
భాగ. 10. పూ. 9. 27.

2. వడిగా. వేగముగా.

ద్వి. చల్లనిజలము లచ్చటిగుంటఁ ద్రావి,
యొల్లన మరలి యాయుర్వీరుహంబు, నీడఁ
గొండొక సేపు నిద్రించి... ద్వి. హరిశ్చ.
ఉ. 1803.

3. అధికముగా, మిక్కిలి.

వ. ...చెడిపజవరాండ్రం గని తమజవరాండ్ర
నెదలం దలంచి యొల్లన మల్లంబులు దల్ల
డిల్ల నున్నఁ గని సౌమ్యసీలం బాఱు తెరు
వరులును....నీలా. 3. 10. వరాహ. 4. 11.

ఒల్లమి వి. (√వలచే.) 1. ఇచ్చగింపకుండుట.

వ. భ్రూవల్లరివేల్లనవిలాసంబు చూచి యప్ప
ల్లవాధరయందు నొల్లమి యెఱింగి....
నైష. 5. 38

క. అతఁడు దల దువ్వఁ గడున్, వింతలు సింగా
రములు ప్రవీణతఁ జెలులా, కాంతకుఁ
జేసిరి లజ్జా, క్రాంతత నొల్లమి నటింపఁ
గాఁ దమబలిమిన్. కళా. 7. 9.

2. అనాదరము.

ఉ. ఒక్కొకవేళఁ బద్మముఖు లొల్లమి సేయు
దు రొక్కవేళఁ జెన్నక్కువ నాదరిం
తురు క్షణక్షణముల్ జవరాండ్ర చిత్తముల్.
మనుచ. 3. 69.

3. రోఁత.

క. కూరిమి విఱిగినపతిపై, నేరమి దోఁచుగతి విషయనిస్స్పృహామతియై, కోరికలుడిగిన వానికి, నూఁక విశ్వంబుమీఁద నొల్లమి పుట్టున్. కవిక. 5. 151.

ఒల్లియ(ల్లె) వి. వస్త్రము, బట్ట; చీర

ఉ. శృంగము లేని నీఁగిరి చెల్వునఁ గ్రీడి కిరీటహీనుఁడయ్యుఁ గనుపట్టె వెల్లతలయొల్లియ మౌళి దృఢంబుగా నమర్చి గురునాథ ....భార. కర్ణ. 1. 327 (తలయొల్లియ–తలగుడ్డ, పాగ)

గీ. పలిపయొంటొల్లెతో మఁస్థలులఁ గూర్చు. ప్రియుల...ఆము. 2. 61.

ఒల్లెంత వి. మత్స్యవిశేషము (శ. ర.)

ఒల్లెవాటు – వల్లెవాటు. (శ. ర.)

ఒల్వు – ఒలువు

చ. చిరముగ నొల్వువడ్డ నరసింహునికంటెను బెద్దవే శిరంబురంబుగ నాటువడ్డ జలజోద్భవు కంటెను బెద్దవే... కు. సం. 4. 432. (ప్రయోగాంతరము మృగ్యము.)

ఒళగు – ఒళవు¹ వి. (త. ఉళగు) వీణాదండము, ప్రవాళము.

ఆ. చారుమౌర్వి లేని చాపదండమునోజ, లలిత తంత్రి లేనియొళగుఁబోలె. భా. రా. అర. 2. 255.

ఒళవరి విశే. (ఒళవు² + అరి) మర్మజ్ఞుఁడు. (శ. ర.)

ఒళవు¹ – ఒళగు

ఆ. తివిచి చూడ లేదె గవుసెన యెన్నండు, నొళవు దుమ్ము గప్పియుప్పుడాఁగి, తంత్రు లూడి విన్నఁదన మొందె నిది యేమి, మహతి యున్న యునికి మౌని చంద్ర. కకు 2 45. చంద్రికా 2. 95.

ఒళవు² వి. 1. మర్మము, రహస్యము.

వ. ...ఇయ్యొళవు సకియులకుం జెప్పకు మని రాచిల్కకుఁ బ్రియంబు సెప్పుచు ... విజ. వి. 2. 200.

2. రహస్యవార్త.

సీ. నునుమోవిపై తివిమును బింబనికురంబముల కేఁగురాచిల్క కొళవులియ్య...గీ. అచట కేతెంచె నొక చకోరాయతాక్షి. కువల. 4. 138.

జ: ఒళవరి.

ఒళ్లు – ఒడలు, వి. దే. శరీరము, మేను.

ఉ. ఆఱని చెక్కుటేఁ జెమట లప్పటికిం దొడమంగ నిక్కుచొప్పాఱని మేని ముత్తువలక లగ్గలమై యుదయింప బ్రమానుపాటాఱని చూడ్కి వెండియును నన్నన ప్రోల రతాంతతాంత యొళ్లారకమున్న వచ్చి యొక యంగన చూచె నరేంద్రచంద్రునిన్. కవిక. 5. 156. (శ ర. పా.)

(చంద్రోపాలంభము) ఉ. ... ఒళ్లు పెద్దవాఁ డెక్కటి దేవి మిండఁ డనుటెల్ల యథార్థము పాండురాంగకా. రా. వి. 4. 55.

ఉదా : చెడఁద్రాగి వాఁడు ఒంటిమీఁద గుడ్డ ఉన్నది లేనిది యెఱుఁగకుండ నున్నాఁడు. వానికి తిన్న అన్నము ఒంటఁబట్టుటలేదు.

ఒళ్లుపెట్టు అ. క్రి. (ఒళ్లు + పెట్టు) బలియు. (శ. ర.)

ఒవ్వమి వి. (√ఒవ్వు¹.) 1. గిట్టమి, ద్వేషము.

ఉ. ఎవ్వతెనేని ధాత సృజియించెఁ దగన్ మగవానిఁగాఁగ నా కొవ్వమిఁ జేసి యట్టినిను నుగ్మలి సేయఁగ నొల్ల నావయుం గ్రొవ్వెసలార నీవు శతకోటి వెసం బరఁగించితేని నే నవ్వుదుఁ గావి కోపము మనంబునఁ బుట్టదుసూ శిఖండినీ. భార. భీష్మ. 3. 322.

క. ఒవ్వమిఁ గౌరవులకుఁ గడు దవ్వయి మఱి విప్రవేషధారులమయి మమ్మెవ్వరు నెఱుంగకుండఁగ, నివ్విధమున నున్న నెట్టు లెఱిఁగితిరిల్. భా. ఆది. 7. 217.

2. దోషము, తప్పు.

ఉ. నవ్వులు గావు నేఁడు వదనంబున విన్నఁదనం బహేతుకం బెవ్విధి సంభవించె నిటు లెవ్వరు నీ కహితమ్ము చేసిరే, యొవ్వమి లేదు నావలన నొక్కయెడన్నము నుజ్జగించి నీ వివ్వనవీథి నివ్వటిల నేమి కతంబు నితంబినీమణీ. కృ శకుం. 2 85

ఒవ్వు¹ – ఓవు. అ. క్రి. (త. ఒవ్వు – దీనికి వ్యతిరే

కార్థమునవే ప్రయోగములుగలవు.) అనుకూలించు, సరిపడు. గిట్టు.

సీ. ...కూర్చువా రొవ్వకుండు వా రని తనకు నెవ్వరును గల్గక త్రివర్గేచ్ఛ యెవ్వనిచేత వీడ విడువఁ. గీ. బడు...భార. అశ్వ. 1. 203.

ఉ ఒవ్వనివారు నవ్వ మహిమోదధి ధర్మ సుతుండు దీనికి,న్నెవ్వగఁ బొంద... భార. విరా. 2. 286. (ఒవ్వనివారు–పగవారు)

ఒవ్వు² అ. క్రి. చెడు, పాడగు

గీ. పొడువు నిడుదయు నై కడుఁబొలుచు నితని, ముక్కుతుద యంతయును గడు నొక్కువడియెఁ, గుసుమముకుళసన్నిభరదాంకురము లింత,కంది యొవ్వెడునే దైవ ఘటన యకట. మార్క. 1. 256.

ఒవ్వు³ వి వరి మొదలగు వాని పన. (గ్రా.)

ఒసఁగు, ఒసవు స. క్రి. 1. ఇచ్చు.

అ. అఖిలరత్నపూర్ణ యగువసుంధర యెల్ల, నొసఁగి లేని యొసఁగు యోగ్యశాలి, యుక్తి లేని వాని కొసఁగకుమీ విద్య, తగిన పాత్ర మైనఁ దడయకిమ్ము. భార. శాం. 6. 66.

ఉ ...పిన్నబిడ్డలన్. వెన్నుఁడు మెచ్చి యెన్నఁ డొసవెఁగా వరముల్ వినువంటివారికిఁ. వి. పు. 2. 50.

సీ. .. డాచేత మణికమండలు వొసంగి. పారి. 5. 56.

2. అర్పించు.

గీ పాక మొనరించి వడ్డింప భవునకొసఁగి, కుడుతు...హం. 2. 53.

క. ... పరలోకసుఖా,దరపరతం జనిన తల్లి దండ్రుల కొసఁగెన్, గురుభక్తి నిగుడు కొడుకు కతి,కరుణామతి గంగ వస్థి గయఁ బిండంబున్. పాండు. 2. 26.

3. కలిగించు; భావించు, చేయు.

సీ. తనబాహుపీఠంబు ధరణీభృత్కమఠాహిసామజంబులకు విశ్రాంతి యొసఁగ నైష. 5. 3.

వ. ప్రావృషేణ్య పయోవాహగర్జాగంభీరం బై నస్వరంబున నింద్రకీలగిరిగహ్వరంబులు ప్రతిధ్వని యొసఁగ....హర. 7. 49.

4. అధీనముచేయు ఒప్పగించు.

క. మొన యంగవకా కటకట, మొనయం గన కాద్రిదరుఁడె ముదిత నుపవనా,తనుపవనాహతి కొసఁగక, తనుపవనామదన నీయుదంచిత కరుణన్. వసు 3 176.

వి. 1. ఈవి.

(నేమ)కా...మేయొసఁగుఁ దప్పింపన్...ఆము 6. 87.

2. బహుమానము, కానుక.

గీ. ...అబ్రపడుచుఁ,జూచి సామాజికులు తమ సొమ్ము లెల్ల, నొసఁగులుగ నైన నడుపుచు నొప్పు మీఱె,రుక్మిణిసుతుండు మాయా నిరూఢి మెఱసి. ప్రభా. 4. 101.

సీ. జక్కిణిగతుల నొసంగు లంది. ప్రబంధ. 110.

క. అని వాని నరిది యొసఁగుల,ననిపి గృహంబు నకు వచ్చి... చంద్ర. 2. 14.

ఒసపరి విశే. సుందరి; సుందరుఁడు, సుందరము, మనోహరము; విలాసవంతము.

క. నీ కాయొసపరి దగు నని,కైకోఁ జని విగ్రనైతి ఖరుఁ డంత మదీ,యాకృతిఁ గనలి బలాన్వితుఁ,డై కదలి తదీయవిశిఖహతిఁ బడె నముడున్. చం. రా. 5. 54. నైష. 6. 133.

క. ఒసపరి వడకలు మృదుసా, రసవిసరవిజేత లగు కరంబులు గంధో,ల్లసనము కొమ్ములు నమ[illegible]ఁగ. గసుమాస్త్రినిమదపుజేనుఁగుల గతిఁ దెలువల్. వేం పంచ. 4. 143.

ద్వి. యోగవాగలు మెట్టి యొకపాద మూఁది, బాగుగా నొసపరిబాగు నటించు, నా దేవ దేవుని నానందమూర్తి, మోదంబుతోఁ జిత్తమున నిల్పి మ్రొక్కి. ద్వి. హరిశ్చ. ఉ. 186.

జ: ఒసపరికాఁడు, ఒసపరితనము.

ఒసపరికా(గా)ఁడు విశే. (ఒసపరి + కాఁడు.) విలాసవంతుఁడు; సుందరుఁడు.

సీ. చివురువాతెఱ రచ్చసేయుఁబో వేఱొరి యొసపరి గాని పల్లొత్తుకెంపు. వేం. పంచ. 3. 269.

ఒసపరితనము వి. (√ఒసపరి.) అందము, చక్కఁదనము.

లయవిభాతి .. నొసలిపయి ముంగురులయొసపరితనంబునకు దెసలఁ బరువెత్తన్ ... బహుళా. 2. 55

ఒసి – ఓసి.

సీ ....ఒసి యోసి యనఁగఁ జేటి. గీ. కాది సంబోధనార్థమై యలరుచుండు. ఆం. భా. 3 72.

ఒసుకు వి. మత్స్యగ్రహణసాధనము

ది ఒసుకు గొరక పుణుకు నొక్కు తెసఁగుచుండు హంస. 4. 184.

ఒసులు అ. క్రి 1. సడలు.

(వ్యవ) కీళ్లు ఒసిలిపోయినవి.

2. తొలఁగు.

ద్వి. దెసదిక్కు నీవన నొసిలిపోవంగ, నసమాన మీఁది యర్హమే దేవ. పండితా. పురా. 150. పొ.

(వ్యవ) బట్ట ఒసిలిపోయినది.

ఒహో అవ్య. – ఓహో.

(ఆశ్చర్యార్థకము.)

ది. ఎంతదయగలవాఁడో సర్వేశ్వరుండో, హో యటంచును నిష్ఠతో నుండునంత. దశా. 1. 169.

(పిలుచుటయం దుపయుక్తము)

క. ఆతనిని వేత్రహస్తు లొహో తుంబురుఁడా యటంచు నుచ్చైస్స్వరము, ద్ఘోషింపఁబిల్చి... కళా. 2. 72.

ఉ. వచ్చితి మింక నెదుఁ జనవచ్చు నొహో నిలు పారిజాతపా, టచ్చర...పారి. 5. 8. భాగ. 8. 371.

ఒహోహో – ఓహోహో అవ్య. ప్రశంసాదులను దెలుపును.

(ప్రశంస)

క. ఎలన వ్వాలయఁగ నాతఁడు, కలయఁగ నవి చుట్టిపట్టి గంభింపుఁ జే, తెలుఁ గొప్ప నొహోహో యని, పలుమఱు నెగురంగ వైచి పట్టుచు వేడ్కన్. ప్రభా. 1. 103

ఓ

ఓ ఉభ. ఒకానొక యక్షరము.

ఓ అవ్య. (తె. త. ఓ.) 1. సంబోధనము దెలుపును. (ఇది సంబోధ్యవాచకమునకు ముందే ప్రయోగింపఁబడును.)

ఉ. ఓసదయాత్మ సంయమి కులోత్తమ ... వరాహ. 7. 75.

(క్రిందికొన్ని యర్థములందు 'ఓ' – ఒ.)

2. ప్రార్థనాదులను దెలుపును.

(క.) ప్రార్థనము.

ఉ. ఓ జనకాత్మజా దశరథేశ్వరుకోడల రాముభార్యఁ జూం, డో జములార యడ్డపడరో సురలార సురారికంచు... భా. రా. యు. 41.

(చ.) ఆజ్ఞ.

క. పాతాళమునకుఁ జనరో, నాకావను లెచటికేని వలపినయెడకున్, భూతము లేఁగరో యని యుత్పాతగతిఁ జాటఁ వని నధిపతి దూతల్. కాశీ. 5. 274.

3. దేనినైనను విక్రయించుటకు చేయు ప్రకటనమును తెలుపును.

సీ. ఒక సుధాఘటి నెత్తి నుంచి చల్లోచల్ల యంచును వనవీథి కరిగె నొకతె. దశా. 8. 155. విజ. వి. 3. 41.

4. ఆర్తిని దెలుపును.

గీ. ఒక్కదనుజాధముండు మొఱ్ఱో యనంగ, నమ్మఁ జెలఁగొనిపోయెడు నన్నలాస. భార. అర. 5. 177. (శ. ర. ప్రాంతప్రతిపాఠములు.)

5. పిలిచినపుడు మాఱుపలుకుటయం దుపయుక్తము.

క. వినుదఁట జీవులమాటలు, సమదఁట చనరాని చోట్ల శరజార్థుల కో, యనుదఁట

పిలిచిన సర్వముఁగనుఁగొంట సందేహమయ్యెఁ గరుణావార్ధీ. భాగ. 8. 91.

గీ. ఒకతె రూపసి గాకున్న నోసి యన్న,నో యనెడు మాత్రమున కైన నుండవలయు. శుక. 3. 845.

శా. ఓ నావే ... దేవకీనందనా. ఉ. హరి. 2. 129. (ఓనావే – ఓయనిపలుకవే.)

6. అప్రాచుర్యమును దెలుపును.

సీ. నృశిరంకరుండ మాలిక లెన్నఁడో కాని ధరియించుఁ గహ్లారదామ మెపుడు. భీమ. 1. 115.

7. సందేహమును దెలుపును.

చ. అవనితలంబు వ్రస్సెనొ హిమాచలశృంగము వ్రయ్యలయ్యెనో, శ్రవణవిదారణం బయిన శబ్దము దా నిదియేమి యొక్కొ భైరవమయి వించె...భార. సభా. 1. 212.

మ. .... ఆర్యామహాదేవియున్ .నను రక్షింప నెఱుంగునో యెఱుఁగదో నాభాగ్య మెట్లున్నదో. భాగ. 10, పూ. 1725.

8. ప్రశ్నము దెలుపును,

చ. ...సమరంబె యొనర్చెదవో యిదేల యం,చిపుడు జితోస్మి యంచు వచియించెదవో యిదియేమి నాపుడున్. ఉ. రా. 4. 42. దశా. 1. 67.

9. ఏమి. (కిమర్థకము.)

సీ. ఓ యన నేమి నా నొప్పుఁ గిమర్థంబు ... ఆం. భా. 8. 70.

10. ఇ క్వర్థకము.

మ. గృహసమ్మార్జనమో జలాహరణమో ... నృహరీ వాదము శేల శేరె యితరు ల్నీలీల కుం బాత్రముల్. ఆము. 2. 91.

11. ఊహను దెలుపును.

వ. పరమోపకారియైన యీబ్రాహ్మణునకు నేమి ప్రియము సేయ సమకూరునో యని చింతించు చున్నచో...భార. ఆది. 6, 240.

సీ. దీనిపండుల తేనెసోనలు గూడియో మాధవశయ్యార్ధి మధుర మయ్యె. వరాహ. 12. 42. ఆము. 4 144.

12. ఆక్షేపమును దెలుపును.

ఉ. ఓ సరిపోయె నిల్వెడలకుండ నయో వను రాణివానిఁగాఁ, జేసితో ... వేం పంచ. 1. 246.

13. నిరసనమును దెలుపును.

(వ్యవ) ఎవఁడో ఏమో అన్నాఁడని వీఁడు గడగడలాడుచున్నాఁడు.

14. పరిమాణాతిశయమును గాని సంఖ్యాబాహుళ్యమును గాని తెలుపును. (ఈయర్థమున 'ఎంత, ఎన్ని' అను సర్వనామములతోఁ గూడియే యుండును.)

శా. ప్రారంభించిన వేదపాఠమునకున్ బ్రత్యూహమౌ నంచునో,యేరా తమ్ముఁడ నన్నుఁ జూడఁ జనుదే వెన్నాళ్లనోయుండి చక్షూరాజీవయుగంబు వాఁచె నినుఁ గన్గో నున్కి ...పాండు. 3. 38.

మ ....నిన్నుఁ గని యెన్నాళ్లో కదా యంచు వచ్చితివా యన్న కిరీటి కూర్మి కలదా చెల్లెండ్రపై నంచు. . విజ వి. 2. 126.

(వ్యవ) వాఁ డెంతో దూరమున నున్నాఁడు.
వాఁ డెంత దూరముననో యున్నాఁడు.
నేనెన్ని తీర్థములనో సేవించితిని.
నే నెన్నో తీర్థములను సేవించితిని,

15. తుచ్ఛార్థకము.

శా. ధేనుగ్రాసము మాన్ప దోస మని సందేహించినన్ సస్యమెంతే నష్టం బగు నైన నేమి మఱియున్ విత్తంగ యామంబులో, నౌనన్నన్ మును లెల్ల మిక్కిలియుఁ నేఁడాఁ గొందు రీ ధేనువుం,దానో మానము నప్ప మేసినది యింతం దోలెదన్ మెల్లనన్. వరాహ. 10. 39. (తానో – తానన్ననో.)

16. ఎట్లు, ఏమి మొదలగుపదములతోఁగూడిన వాక్యములం దుపయుక్తము,

క. ... ఎమ్మె,ప్రాలెదవోరిపు లెట్టులు, గూలెదరో చూడు వాఁడుఁ గురుబల మెదురే. భార ద్రో. 2. 350.

క. ... పృథా,మాముల నెట్లు జయించెద,నో నమ్ముము బాణలంబును గలితవంబున్. భార. శల్య. 1. 32.

(వ్యవ) వాఁ డేమి చేసినాఁడో చెప్పుము.

17. ఒక. (ఒకశబ్దమున కియాదేశము ఈ క్రింది ప్రయోగమునందే కన్పడుచున్నది.)

శా. ఓ రాత్రిం గనుఱెప్ప వేయక మహోద్యోగంబునం ధీరతా, ధౌరంధర్యము పూను మానవునకుం దాత్పర్యవృత్తి న్సదాచారం బెట్లొనరింప వచ్చు.... కాశీ. 5. 189. (ఓ రాత్రిని – ఒకరాత్రి యందైనను అని భావము.)

ఓ సం. వి. ఓ. పుం. బ్రహ్మ. (దీనికి తెనుఁగున వ్యస్తప్రయోగము లేదు.)

ఓంకారము సం. వి. అ. పుం. ఓమ్ అను ప్రణవాక్షరము.

ఓండ్ర వి. గాడిదకూఁత. (చూ. ఓండ్రపెట్టు)

జ: ఓండ్రపెట్టు ఓండ్రించు.

ఓండ్రపెట్టు – ఓండ్రించు. (√ఓండ్ర) అ. క్రి. (గాడిద) కూయు ఓండ్రించు.

క. మెండుగ నుత్థాపించిన, దండము గమనమున కెగ్గు దలఁపఁగ వీనుల్, బెండువడ నోండ్రపెట్టుచు, దుండగపుఖరంబు దన కెదుర్పొలతేఁన్. వేం. పంచ. 3. 58.

ఓండ్రించు అ. క్రి. – ఓండ్రపెట్టు. (శ. ర.)

ఓఁక వి. కరిమర్దము, పుల్లకలివె. (వృ. వి.)('వాక కాయ, వాకపండు' అని వాడుక.)

సీ. ఉదకంబు లూఱుట యోఁక పం డ్లేఱుక యేఱువసీమలో నేఱు దాఁటి. అప్ప. 2. 197.

జ: ఓఁకలివె.

ఓఁకలివె వి. (ఓఁక+కలివె.) పుల్లకలివె, ఓఁక. (వృ. వి.) (శ. ర.)

ఓకణము సం. వి. అ. పుం. – ఓకోదని.

ఓకణి సం. వి. ఇ. పుం. – ఓకోదని.

ఓకము సం. వి. అ. న. 1. ఇల్లు. 2. ఆశ్రయము, పట్టు. పుం; పక్షి.

ఓకర – ఓకిలి. వి. (సం. ఉద్గారః. ప్రా. ఒగ్గార. క. ఓకరికె. త. ఓంగారి.) 1. ఓకరింత, వమనము.

సీ. ఓకర బలిసెఁ జిట్టములనందడి మించెఁ గలఁకవాఱెఁ గపోలఫలకయుగళి. వేం. పంచ. 5. 6.

2. రోఁత. (శ. ర.)

జ: ఓకరించు, ఓకరింత.

ఓకరించు – ఓకిలించు అ. క్రి. (√ఓకర – క. ఓకరిసు.) 1. వమనము చేసికొను. 2. రోఁతపడు. (శ. ర.)

ఓకరింత వి. (√ఓకరించు) 1. ఓకరించుట, వమనము. 2. రోఁత. (శ. ర.)

ఓకస్సు సం. వి స్. న. 1. ఇల్లు, 2. ఆశ్రయము, పట్టు.

ఓకిలి – ఓకర. వి. (త. ఓక్కాళం.) 1. డోఁకు.

క. లోకములోపల మాయా, వ్యాకులచిత్తమున నన్ను సగములు గన రా, లోకింపఁ దలఁచు వాఁడికి, నోకిల్లెత్తుచు నెపుడు యోగం బనినన్. శివయోగసారము. 1 (చి. ని.)

2. రోఁత. (శ. ర.)

జ: ఓకిలించు, ఓకిలింత.

ఓకిలించు – ఓకరించు. అ. క్రి. (√ఓకిలి.) డోఁకు వమనము చేసికొను.

(భూతసమితి) సీ. పలలఖండంబులు పడఁతుక లిచ్చుచో నొల్లఁ బెట్టకు మని యోకిలించు. భా. రా. యు. 2216.

చ. సుదతిరో చూచితే వెస నశోకపుఁ గొమ్మదె నీవు దన్నఁ దు,మ్మెదరొద నోకిలింపుచు నమేయపికధ్వని బెట్టు మూల్గుచున్. చంద్రా. 4. 219,

అ. క్రి. స. క్రి. ఏవగించు, రోయు,

వ. అట్టి శౌచవిరహాత్వంబున నెల్లరోఁతలకు నెల్లలై భృత్యు లవమానింపం బరిజను లపహసింప బాంధవులు ముక్కువిఱువం బుత్రులు వేసరం గళత్రం బోకిలింప నివి మొదలుగా వార్ధకదుఃఖంబు లనేకంబు లనుభవించి యంతమీఁద నత్యంతదుస్సహంబైనమరణం బనుభవించు ... కవిక. 5. 110.

చ. మనమున నోకిలించి...ఉ. హరి. 8. 14.

సీ. నాకలోకసుఖంబు నోకిలింపఁడుగదా కాశి లోపలఁ జావఁ గలిగినతఁడు. రుక్మాం. 3. 55. (ఓకిలింపఁడు - ఓకిలింపనైన ఓకిలించుటకు అర్హమనియైన ఎంచఁడు.)

ఓకిలింత వి (√ఓకిలించే - త. ఒక్కాళిప్పు. 1. ఓకరింత, డోఁకు,

ద్వి. ఓరున రాక బిట్టోకిలింతొదవ, నోం మదర్థ పుంగంపు మూల్కొనఁ బలికె. ద్వి. హరిశ్చ. ఉ. 1402.

చ. ...ఓకిలింతలు పొడసూపె వెల్మిడిఁ దినన్ మనసయ్యెఁ బయోజగంధికిన్. పె. శకుం. 3. 57

2. రోఁత, ఏవ. (శ. ర.)

ఓకు వి. దుర్భిణి, దూరదర్శనయంత్రము. (శ్రీ. మిశ్రనిఘంటువు.)

ఓకుఁడు సం. వి. అ. పుం. వృషలుఁడు, శూద్రుఁడు.

ఓకులము సం. వి. అ. పుం. సగముకాలిన గోదుమ రొట్టె.

ఓకోదని సం. వి. ఈ. స్త్రీ - ఆశ్రయమును తినునది (బాధించునది) - కేశకీటము, పేను.

ఓక్కణి సం. - ఓకోదని.

ఓక్యము సం. విశే. (అ. ఆ. అ.) ఓకమునకు (నివాసమునకు) హితమైనది.

ఓగాత్యము విశే. అమంగళము. (శ. ర. వా.)

ఓగితము విశే. (సం. యుక్తమ్.) అర్హము, తగినది, పాత్రము

సీ. ఆటలు పసిబిడ్డయాటలై పెంపతి యొరుల యాటలఁ బడ నోగితముగ. గీ. అసుర చిత్తంబు గానఁగ వలవిగాక, సిగ్గువోయితి యచ్చర చెలువలెల్ల. నృసిం. 2. 90. (ఒరులయాటలఁబడనోగితముగ - పరుల నిందలు పడుటకు పాత్రము కాఁగా.)

ఉ. హాజగదేకవీర భవదంఘ్రికరాబ్జము లెందుఁ బోయె నే, రాజులు నోర్వలేనిబలురక్కసు నోర్చినయట్టినీవు ని, స్తేజము నొంది యల్పునిగతిం గొలమాలిన ప్రక్క మీఁద నీ, యోజ ననాథుపాటువడ నోగితమైతె మదీయ వల్లభా. భోజరా. 5. 288.

ఓగిరము - ఓయిరము, ఓరెము, ఓవిరము. వి. (సం. ఆహారః త. ఒగిర.) అన్నము, ఆహారము.

సీ జీవితేశ్వరుఁడు డించినయోగిరంబులు గుత్స నేయక భుక్తిగొనుట తగవు. కాశి. 2. 76.

సీ. ...యాగహవిర్భాగ మోగిరంబు. హర. 5. 19.

ఓగు వి. (వ్యతి బాగు) 1. కీడు

(వ్యవ) బాగోగులు.

2. ఒట్టు. శపథము. (పూర్వశాసనము లందు మాత్రమే యీ యర్థము కనఁబడుచున్నది)

వ. ఏము శ్రీపరాంతక దేవనిం గాగ ఓరిం (ఒరుని) గొలిచితిమేని మాయాజ్ఞ) వానికిచ్చినవారము ఈ మార్గణము భీమేశ్వర మహాదేవర సన్నిధిని సత్యముసేసి యోగుం గొంటిమి. దశా. 4. 1271, 1269, 1270.

విశే. 1. కీడైనది.

(వ్యవ) ఆపని ఓగైనది బాగైనది కూడ తెలియదు.

2. దుష్టుఁడు,

ఆ. ఉత్తమునికడుపున నోగు జన్మించి, వాఁడు చెఱుచు వానివంశ మెల్లఁ, జెఱకువెన్ను పుట్టి చెఱుపదా తీపెల్ల, విశ్వదాభిరామ. వేమన. 2. 2.

ది. ఓగు నోగు మెచ్చు నొనరంగ నజ్ఞాని, భావమిచ్చి మెచ్చుఁ బంచమలుద్ధు. వేమన. 1 88.

జ: ఓగులవాఁడు, ఓగులోడుచు.

ఓగులవాఁడు విశే. (√ఓగు;) అధముఁడు, నీచుఁడు.

గీ. పోరఁ దన కోడి పాలుసీహారరోచిఁ, బట్టుకొని పోయి దానవప్రభుఁడు పితికి, వారికెల్లను నోగులవానిఁ గాఁగ, నుగముపై జీడి నిల్పి యచ్చొత్తి విడిచె. కు సం 4. 87?.

ఓగులోడుచే అ. క్రి. (√ఓగు) దేవురించు, దైన్యము నొందు (శ. ర.)

ఓఘము సం. వి. అ. పుం 1. సమూహము. 2. ప్రవాహము. 3. పరంపర. 4. ద్రుతనృత్యాదికము. 5. ఉపదేశము. 6. ఆధ్యాత్మికతుష్టిభేదము, సన్న్యసించి చిరకాలము సమాధియందుండుటవలనఁ గలుగు సంతుష్టి.

ఓచేవాఁడు వి. దుష్టుఁడు, దుష్టుగాఁడు.

సీ. ఓగు దుర్బలశిఖండి యోచేవాఁ డవలక్షణము లాఁడు....హంస. 5. 118. (ఓచవాడు అని క్రొత్త ప్రతి పా.)

ఓచెల – ఓచెల్ల. అవ్య. (ఓ+చెలియల.) ఆశ్చర్య సంతాపాదులను దెలుపును

(ఆశ్చర్యము.)

మ. కలుచన్ గోళబిలంబు వెల్వడి యదఃఖడ్గాహిపై వచ్చునో, జలనం బించుక లేక యీ తనిరిపుక్ష్మాపాల సంఘాత మో,చెల హస్తాంబురుహాంగుళీమయమహాసిద్ధౌషధీ పల్లవాం, చలముల్ మేసి భజించు జా గళింతన్ సంగ్రామరంగంబునన్. నైష. 5. 157.

ఓచెల్ల అవ్య. (ఓ+చెల్లెల) సంతాపాదులను దెలుపును)

(సంతాపము.)

క. ఓ చెల్ల విరహిణీవధ, మేచతురంత నీకు.... మనుచ, 3. 86.

ఆ. అడుగఁదలఁచి కొంచెము డిగితి వోచెల్ల. దాత పెంపు సొంపుఁ దలఁప వలదె. భాగ. 8. 568.

ఓజ వి. (సం. ఓజస్, క. ఓజె.) 1. శోభ. కాంతి. వికాసము.

ఉ. రాజనిభాస్య యోర్తు నవరత్న కిరీటము సంఘటించె ని,ర్వ్యాజమనోజ్ఞ మైనమహీవల్లభుమూర్ధమునందు నప్పుడా, రాజముకల్పశాఖకది రత్నమయం బగుపువ్వుగుత్తి పే,రోజ వహించి కన్నులకు నుత్సవముం బొనరించె నెంతయున్. నైష. 6. 52.

వ. దర్పణంబుల దర్పంబును సరోజంబుల యోజయు సుధాకరశకలంబుల విలసనంబును ...పాండు 3. 179.

2. ఉత్సాహము.

గీ. వసి యీరెంటిఁ దునియలు సేసి యెలుఁగు, చూపి యేనుండ పెఱ వేల నాపగాత, మాజిఁ బొదువుఁడు మీరని యోజఁ జెప్పె, శక్రతనయుండు దనయోధజనుల కెల్ల. భార. భీష్మ 3. 407.

మ. హాలికుం డెంతయు నోజ దున్ను పెడ సీరాగ్రంబునం బొంది ప్రాణు లనేకంబులు సచ్చు హింస యది యానో కాదో...భార. ఆర. 5 67. (శ. ర. ప్రాఁత ప్రతి పా.)

3. మహిమ, గొప్పతనము

ఉ. ...తాపసులు రాజఋషీంద్రుఁ డటంచుఁ బల్కఁగాఁ, దేజము నొంది యాహరిణదేహమునందలి ప్రీతిఁ జేసి నా, యోజ చెడంగ నేఁ జెడితి యోగిజనంబులలోన జేలనై. భాగ. 5. 1. 116.

4. పద్ధతి, రీతి, విధము. పోలిక.

ఉ. రాజగృహంబుకంటె నభిరామముగా నిలుగట్టఁగూడదే, యోజ నృపాలుఁ డాకృతికి నొప్పగు వేషము లాచరించు...ఒద్దులకుం దగ దట్లు సేయఁగన్. భార. విరా. 1. 123

ఉ. రాజుల కెందు నాయఁ బరాక్రమజీవనవృత్తి దక్క నొం,డోజ నిషిద్ధ మంద్రు మునులు...భార. ఉద్యో. 4. 14.

క. రాజోచితధర్మంబుల, యోజ విశదభంగిఁ జెప్పితి...భార. శాం. 4 3.

క. తేజోధనుఁ డగునరుఁ డు,ద్వ్యాజిగతి నడుమ మెఱసి బడబాగ్ని దనంబై జలనిధిఁ ద్రెక్కొని యొడు, నోజం గురుబలము పేర్చి యుడిపెం దోడ్తోన్. భార. విరా 5 58.

మ. ...మహాశనిపాతంబునఁ గూలు నీలగిరి యోజన్ వ్రాలె వాఁ డుర్వింగా. ఉ రా. 2. 100.

5. క్రమము, యుక్తమార్గము

క. ఓజ సెడి నడుచుభక్తుల, నోజకు రాఁ జేయ శివుఁడ యొడయఁడు... శివ. సా. 211.

గీ. మావటీఁ డల్లనల్లన మదగజంబు, విచ్చతో గూడ నోజకుఁ దెచ్చినట్లు, యోగవిద్యాపరుండును నొయ్య నొయ్య, నమువుతోఁ గూడఁ బవనంబు నాఁగవలయు. మార్క. 3. 318.

6. పాడి, నీతి, ధర్మము, తగవు

గీ. రాజవై నేఁడు కడపట నోజమాలి, తెచ్చుకొంటివి పాయనితిట్టు రట్టు, నకట యుఁక సైన నా చెప్పినట్లు చేసి, దేవతాచార్యు

నకుఁ దారఁ దిరుగనిమ్ము. వరాహ. 7. 26.

ద్వి. అదరిపాటున నొంటి నరిగితివేని, ముదిత నీపైఁ జాల మోహింపఁగలదు, ఓజ గాదని నీవె యొనరతేని. రాజుతోఁ జెప్పి వైరమ్ము ఘటించు ద్వి. సారంగ. 1. 17. పా. 14. పం. ఘటికా. 2. 107.

7 కౌశలము, నేర్పు.

వ. మఱియు ననేక గతుల యోజలు మెఱయుచుఁ గొండొక సేపు విరాటునకు వినోదంబు సలిపి... భార. విరా. 2. 19.

క. రాజునకుఁ దియ్య మెసఁగెడు, పూజావచనముల నెయ్యపుం బలుకులఁ జే, రోజమెయి బంధుమిత్త్ర స, మాజములకు మేలములఁ గుమారులకుఁ దగన్.

వ. ఇంపు పుట్టించుచు. భార. ఉద్యో. 3. 179, 180

8. భయము, వెఱపు.

చ. ...మృగాక్షి నీ వకట హీనపరాక్రము రాము గీముఁ జె, ప్పెద విటు మూడు నన్ననుచు బిట్టు నిజాకృతితోడ నిల్చె ని, ర్వది భుజశాఖలుం బదిశిరంబులు నోజ యొనర్పఁ జూడ్కికిన్.

వ. ఇట్లు నిలిచి తనదుభయంకరాకారంబునకు మూర్ఛం బొంది పుడమిం బడియున్న జనకతనయం బొదివి పట్టి. భా. రా. అర. 2, 105, 106.

9. ఆజ్ఞ.

గీ. వానరేంద్రులఁ బంపుము వలను గాఁగ, నుదయవేళకుఁ జనుదేర నోజచేసి. భా. రా. యు. 2681

10. ప్రకృతి, స్వభావము.

ఆ. ఒడలిగుణము వేఱ యోజ వేఱ. వేమన. 1. 140.

సీ. ఏనుఁగు మేఁకపోతెనుపోతు మానిసి మొసలిట్టి గుఱ్ఱము పసుల తేఁటు, తీవియుఁ దేజుఁ వాడియు మగంటిమి తాల్మి వడి కల్మి యుడివోనికడఁది మేలు... గీ. ... ఎక్కుళ్లు వోజలు...ఒప్పు గట్టులగొంగ యగ్గిజముఁడు తొలివేల్పు పడమటిసామి గాలి, దాగ కాఁడును నెలతాల్పు మూఁగి కొలువ. అచ్చ. రా. యు. 681. సారంగ. 2. 119.

11. విరివి, విస్తృతి.

క. ఈజంబూద్వీపమునకు, యోజనములు లక్ష యొప్పు నుదధియు నంతే, యోజన్ శాకద్వీపం, బీజంబూద్వీపమునకు నినుమడి విరివిన్. వరాహ. 10. 166.

జ; ఓజగొను, ఓజగొల్పు, ఓజపడు. ఓజపఱుచు.

ఓజ² – ఒజ్జ వి. (తె. ఓజ) ఉపాధ్యాయుఁడు, గురువు.

సీ. శకునిఁ జూచితె మురసంహార యితఁడు మాయాజాలములకు నాఁ డోజ సకల, మాయలు నీచేత మడిసె... భార. స్త్రీ. 2. 186.

గీ. ఈకుఁ దగువారిపైఁ గోపమే ఘనంబు, గాక యబలలపై వట్టి కాఁక పుట్టి, రాజవై యీవు విరహాగ్ని రాఁజవైచు, నోజవై తెగణింపఁ బయోజవైరి. రా. వి. 4. 49.

జ: ఓజబంతి,

ఓజగొను అ. క్రి. (√ఓజ¹.) సిద్ధించు.

చ. ...శితగిరీశ్వరుపాలి కేఁగి మ, త్పరిణయకార్యమోజగొనఁ బల్కి రయంబున రండు గ్రమ్మఱన్. కు. సం. 7. 918,

ఓజగొల్పు స. క్రి. (√ఓజగొను.) ప్రేరేఁచు, పురికొల్పు.

వ. అని తలయిండ్లన పాయం బలికి నిజనందనల బుజ్జగించి వెలయాలికేనంబు లలవడ నోజగొల్పుచు... కు. సం. 8. 141.

ఓజపడు అ. క్రి. (√ఓజ¹) సరిపడు, పొసఁగు, చక్కబడు.

వ. ...ప్రియంవద మృదూక్తులం దత్ప్రకారంబు విరహవికారంబుగా నిశ్చయించి తమ్ముఖంబునం దెలియక ప్రయోజనం బోజపడ నేర దని యనసూయ శకుంతలం దగ్గఱి... పి. శకుం. 3. 55.

ఓజపఱుచు స. క్రి. (√ఓజపడు) 1. చక్కఁబఱుచు.

గీ. అవధరింపుము మా పంత మధిప యేము, వదల కీ బాలు శిక్షించువారి మింక,నొయ్య నొయ్యనఁ దెలివికి నోజపఱిచి,వెట్టిఁ దేర్తుము మాటలు వేయు నేల. నృసిం. 4. 56. (తెలివికిఁదెచ్చి-అనిభావము.)

2. ఒనర్చు, చేయు, నిర్మించు.

సీ. పసిఁడికుంభంబులమిసిమి యంతయుఁ గూర్చి యొగిఁ జన్నుఁగవ గాఁగ నోజపఱిచి. పద్మ. 2. 9.

ఓజబంతి - ఒజ్జబంతి. వి. (√ఓజ²) ఒరవడిబంతి. విద్యార్థులు చూచి వ్రాయుటకై ఉపాధ్యాయుఁడు పైని వ్రాయు మచ్చుతుదిములపంక్తి, మేలుబంతి, మేలుబంతివంటిది, ఆదర్శము

గీ. ...విలసిల్లు ననుపమక్షాత్రధర్మ.పరత నృపపంక్తికిఁ డోజబంతి యనఁగ. నరస. 1. 38.

సీ ఏమంత్రిదాతృత్వ మినతనూభవకల్ప భూజాత మేఘుల కోజబంతి. వైజ. 1. 26.

సీ. ...ఉవిదల కీభామ యోజబంతి చిత్రభా. 1. 41.

ఓజము నం. విశే. (అ. ఆ. అ.) — జ్యోతి - విషమము, బేసి. (రాశి, మొ). వి. - ఓజస్సు.

ఓజస్వంతుఁడు నం. విశే. (త్. స్వతీ. త్.) ఓజస్సు కలవాఁడు.

ఓజస్వి నం. విశే. (న్. సీ. న్.) - ఓజస్వంతుఁడు.

ఓజస్సు నం. వి. స్. న. 1. బలము. 2. వీర్యపుష్టి, ధాతుపటిమ. 3 జ్ఞానేంద్రియముల పటుత్వము. 4. అవష్టంభము, అవలంబము. 5. ఉత్సాహము. 6. దీప్తి, ఎండ. 7. శస్త్రాది కౌశలము. 8. (అలం) ఒకానొక కావ్యగుణము. (రచనలో దీర్ఘసమాసము లుండుట)

ఓజించు స. క్రి. (సం. యుజిర్) యోజించు, సంఘటించు, సమకూర్చు.

శా. సర్వశ్రీఁ దన పేరివాఁ డగుటచే సంతుష్టచేతస్కుఁడై, సర్వజ్ఞత్వము రాజశేఖరతయున్ శంభుత్వముఁ విశ్వనాథోర్వీభర్తకు విశ్వనాథుఁడు శివుం డోజించెఁ గాకున్న నీ.దుర్వారం ప్రతిభాతిభాగ్యశుభదస్తుత్వత్వముల్ గల్గునే. కావ్యా. 1. 5. (ప్రయోగాంతరము కనఁబడలేదు.)

ఓజిష్ఠుఁడు నం. విశే. (అ. ఆ. అ.) మిక్కిలిఓజస్సు కలవాఁడు.

ఓజీయుఁడు నం. విశే. (స్. యస్. స్.) — ఓజస్వితరుఁడు - 1. ఇద్దఱిలో నెక్కువబలము కలవాఁడు. 2. ఇద్దఱిలో నెక్కువకాంతిగలవాఁడు

ఓజు వి. (క. ఓం - శిల్పి.) 1 శిల్పి.

ద్వి. ఒడిసెలకాండ్రను నోజులనెల్ల బస. పు. 3. 511. పం. (ప్రాఁత ప్రతి – 'ఓజులవారి' అని క్రొత్తప్రతి)

సీ. ....పనివాని పేరుగా భాసిలు నో జన.... ఆం. భా. 2. 282

2. శిల్పుల పేర్లతుదినివచ్చు బిరుదాంకము. (శర్మ. వర్మ. వంటిది.)

ఉదా. కామోజు, లింగోజు. మొ.

వ. శిలవోజు పెట్టినఅఖణ్డవతిఁ లోహదణ్డు దివియ...దా. శా. 1369.

ఓట — ఓటమి, ఓటము, ఓటు¹. వి. (√ఓడు - త. ఓడల్.) 1 భయము.

(శత్రుజంతువులు వచ్చినప్పుడు ముని తత్తద్రూపములు శుక్రకు నిచ్చుట.)

సీ. ఒక మత్తకరిఁ జూచి యోటమై నొదిఁగిన నుద్ధతకరిఁ జేసి యొసఁగె జయము. భార. శాం. 3. 93. మనుచ. 2. 39.

2. కొంకు, సంకోచము.

ఉ. ఓట యొకింతయేనియు సుయోధను చిత్తము నందు లేదు నీ.మాటలఁ గోవునే దురభిమానము యెక్కుడు పూనుఁగాక.... భార. ఉద్యో. 3. 104.

3. వినయము

ఆ. మాటపొం దెఱింగి యోటమైనల్లన. చేరి కౌరవేంద్రు చిత్తవృత్తి,కనుగుణంబు గాఁగ నానతుం డగుచుఁ బ్రార్థించి యడుగకున్నఁ దెలుఁగుపడదు. భార. ఉద్యో. 1. 21.

4. అపజయము.

చ. ....మి,కొనఁగఁ బన్నిదంపు గెలుపోటలు
దీర్పఁగ నిప్పు డేను జెప్పినదియ చాలు...
ప్రభా. 3. 63.

ద్వి. శివమంత్ర లేఖయు జినమంత్ర లేఖ,తవిలి
కావేరి మధ్యంబున వైవ. నేఁడు బోయిన
పత్త్రి మోటపత్త్రింబు. నేటికి నెదురెక్కి
నది నిజంబనిన. బస. పు. 6. 126. పం.
(ప్రాఁత ప్రతి పా.)

కండ వి. (√ఓట) పిఱికికండ, భయము.

సీ. అజశిరోదళనుఁ డున్నదరు లేదేనియుఁ
గాలారి యను నోటకండ లేక. కు. పం.
4 417.

కాఁడు వి. (√ఓట) ఓటకలవాఁడు.
శుక. 1. 83.

మి – ఓటి. (√ఓడు) వి. ఓడుట
(అపజయము.)

క. గెలుపును నోటమియును ననిఁ,గలుగవె
యెడ పెట్టి యెట్టిఘనులకు.... భార. ద్రో.
4; 289.

(భంగము, అవమానము.)

క. కావున నీయోటమి నీ,కేవెరవునఁ బాయునది
యధిపుఁడు కానే.కావించు ఋణము పలుక
క,నీ వుండిన నే మెఱుఁగమె నెయ్యము
కొలఁదుల్. కళా. 7. 207.

(భయము.)

క. ఓటమితో నెల్లప్పుడు,పాటవమునఁ బనులు
చేసి బాలురతో నే,యాటలకుఁ బోక యొక
జం,జాటంబును లేక భక్తి నలుపుదు ననఘా.
భాగ. 1. 104.

ము - ఓట. వి. (త. ఓట్టం) ఓడుట.

వ. దురోదరపరాయణుం డైనయన్నారాయ
ణుండు గెలుపు నోటంబును సరిగా నద్దేవీ
ద్వయంబుతో వినోదించు ... ఉ. హరి.
3 156.

మహాస్ర...నా.యికలం గందర్పుఁ డోడం జె
ఱఁగి తఱిమి ఛీఁ చేసె నా. ఆము. 5. 9.

ఱు – ఓటాఱు. అ. క్రి. 1. పరాజయము
నొందు ఓడిపోవు.

ఉ. ఇంతకు మున్న నీజనకుఁ డెంతయు నోటఱి
పాఱె నీవు నా,పొంతకు వచ్చి తింక నెట
వోవగు నంచు... భార. ద్రో. 2. 99.

2. భయపడు.

ఉ. ...వే,కప్పెశరాళి సూతుఁడు దెగన్ హరు
లోటఱి గ్రేళ్లువాఱ గన్. భార. ద్రో.
4. 125.

గీ. అధిపతియు వస్త్రగురుఁడుఁ బేరగ్గలికలఁ,
దఱుమఁ జతురంగములుఁ బేర్చి యుఱక
వారి,మొనలతోఁ దాఁకి గాండీవముక్త వి
శిఖ, శిఖలవేఁడిమి కోటఱి చెదరి పఱచె.
భార. ద్రో. 5. 138.

3. నిస్సత్త్వమగు.

గీ. వల్లియలు వైచి యోఁదముల్ పెల్లుద్రవ్వి,
కార్చి వేసరి యూరు లొగ్గి తఱిసి డయ్యఁ,
దోలి యోటఱి పోనీక దొడ్డి నాఁగి,పొడువ
నడువమ నలుదెస పొంచి యోడి హరి.
పూ 7. 138.

ఓటవ(ప)డు అ. క్రి. (√ఓట.) 1. భయపడు.

వ. ...లుంటాకులం దోలి యోటవడకుండ
సార్థవాహులఁ గడపి పుచ్చి ... కాశీ.
4. 64

2. అవమానపడు.

గీ. మధురలాలసపాటపై మదిని దవకు,నింత
వేడుక గలిగిన నేకతమున,సతతమును వింటి
గాక యి ట్లతఁడు నిన్ను,నోటపఱచుట
దగునె నీ కోర్వఁదగునె. కళా. 7. 206.

ఓటాఱు – ఓటఱు. అ. క్రి. (ఓట+అఱు-ఓటచే
అఱు.) నిస్సత్త్వుఁడగు.

క. వే ఱొక విలు గొని యెమ్ముల,గీఱ మె
ఱుఁగు నారసములు గిఱికొలిపిన నో,టాఱి
మెయిం గ్రొన్నెత్తురు,వాఱ నతఁడు దేరి
మీఁదఁ బడి మూర్ఛిల్లెన్. భార. ద్రో.
5. 188.

క. కిమ్మీరమర్దనుని చే, నిమ్మెయి నోటాఱఁ
బెక్కు లేటులు వడి దర్ప మ్మెడలి మూర్ఛ
మునిఁగియుఁ, గ్రమ్మఱఁ గురునాథుఁ డెట్లు
గదఁగొనా యనికిన్, భార. భీష్మ. 2. 406.

ఓటాఱుచు(ర్చు) స. క్రి. (√ఓటాఱు) ఓడించు.

సీ. దట్టించి పారిజాతము దెచ్చె లోహితహ్రద
మున వరుణునోటార్చె...ఉ హరి. 2. 64.

ఓటిలు(ల్లు) అ. క్రి. (√ఓట) సంకోచించు, జంకు.
ద్వి. తన్ని యంతటఁ బోక తనవీటిలోన,
మున్నఁ జంపుదు నని యోటిల కాడె. రం.
రా. యు 300. పా. 12. పం.

ఓటిల్లుచిందఱ వి. బాలక్రీడావిశేషము
గీ. చిక్కనాబిల్ల లోటిల్లు చిందఱాది,యైన
శైశవక్రీడావిహారసరణి. శుక. 3. 88.

ఓటు¹ - ఓట. (చూ. ఓటుపడు, మొ.)

ఓటు² అవ్య. ప్రశ్నమును దెలుపును.
(క) ఆక్షేపముతోఁగూడిన ప్రశ్నము.
గీ. ...తాను మఱలి, వదనమార్గంబు వెలువడి
వచ్చి నగుచు,నో నిశాట నీయాఁకలి యుడిగె
నోటు. భా. రా. సుం 49.
(చ) కాకువుతోఁగూఁడిన ప్రశ్నము.
మ. గయ కేలా యరుగంగ మానవులకుం గాశీ
పురివాహినీ, త్రయవేణీపులినంబులందు నిడ
రాదా తల్లినిం దండ్రినిం బ్రియమాతా
మహులం బితామహులనుం బేర్కొంచుఁ
బిండాన్నముల్. గయికో రోటు ప్రియంబు
తోడఁ బితరుల్ హస్తాగ్రముల్ సాఁచుచున్.
కాశీ. 6. 273.

ఓటుచేయు స. క్రి. (√ఓటు¹) భంగపఱచు.
ఆ. పొన్న పువ్వు దీటు పోల్చు లోకులమాట,
నోటు చేసి వేల్పుబోటి నాభి, విస్తరిల్లె
నపుడు వెడఁదఱావిని బోల్చు, నేర్పు
కాండ్రమాట నేటు చేసి. రసిక. 6. 100.
(అసత్యముచేయు-అని భావము)

ఓటుప(వ)డు అ. క్రి. (ఓటు¹+పడు.) 1. అపజయమునొందు, ఓడిపోవు.
వ. ...ఏ నోటువడితినేని సకలమహీరాజ్యంబు
నీయది నీ వోటువడితేని దమయంతినాయది
యని పలికి....భార. అర. 2. 228.
ఆ. .... మన్మథార్తు నన్ను, నొడిచి తిందు
రాత్రి యుద్ధంబు చేసి కా,మోపభోగ
నిరతుఁ డోటు వడఁడె భార. ఆది, 7. 62,
వరాహ. 8. 82.
2. లోనగు, లొంగు, వశమగు.
వ. మఱియును ప్రియాలాపంబులు పలుకు
గోమాయువుమృదుమధుర భాషణంబులకు
నోటువడి గార్దభం బిట్లనియె వా. ప.చ.
4. 98.
వ. ...అమ్మహీపతిరూపయౌవన సౌందర్య
విలాసంబుల కోటువడి మహానురాగంబున
వానిన చూచుచున్నంత. భార ఆది.
4. 145 భాగ.8. 100.
3. ఱిచ్చవడు. మ్రానుపడు. నిశ్చేష్టితుఁడగు.
ఉ. ...ఉదగ్రత వారలు సోఁక వారిదోఃకీ
లలు సూచి రోటువడి రెండు బలంబుల
యోధవీరులున్ భార. శల్య. 1. 321.
4. క్రి. (ద్యూతాదులందు) కోలుపోవు, పోఁ
గొట్టుకొను
గీ. మున్ను దన్నోటువడి మఱి నన్ను నోటు,
వడియెనో నన్ను మున్నోటువడి విభుండు,
గ్రన్నఁ దన్నోటువడియెనో యన్న నాకు,
నెఱుఁగఁ జెప్పుము...భారం. సభా. 2. 209.
ఉ. ఎల్లధనంబు నోటువడి తిందుకుశేశ్వర
....భార. సభా. 2. 194.

ఓటుపఱచు స. క్రి. (√ఓటుపడు.) ఓడించు, జయించు.
గీ. లాటభూపాల ముఖ్యుల నోటుపఱచె.
రామవ. 1 7.
క. నడలం దొడలం గుబ్బల,నడరఁగ నిన్నోటు
పఱిచె నని డెందమునన్,గడు నలుగక
యేనుంగురో, పడఁతుక తెలఁ గిప్పుడెలుక
పలుపుము నాకున్. అచ్చ. రా ఆర.
90. (ఇట ఔపమ్యమును తెలుపును.)

ఓటుపాటు వి. (√ఓటుపడు) ఓటుపడుట
(లొంగుట.)
గీ. మొనసి నిశితాస్త్రములు వానిముఖము
నిండ, దీటుకొలిపిన వాఁ డోటుపాటు లేక,
తోన గదిసిన...అధ్యా. యు. 184 పా.

ఓటుపుచ్చు స. క్రి. (√ఓటుపోవు) ఓటుపఱచు, ఓడించు.
వ. ....రావణుం డింద్రుభంగించె హుతాశను
నోటుపుచ్చె నంతకుఁ జఱపె... భా. రా.
యు; 890.

ుపో(వో)వు స. క్రి. (ఒటు¹+పోవు) ఒటుపడు, కోల్పోవు.

సీ. అని యనుజాదంబునందుఁ బ్రాణ. గీ. మోటు వోయె ... భార. స్త్రీ. 2. 186 (వ్రాఁతప్రతులపాఠము. అని. శ. ర. - ఒటుపడియె. అనిముద్రి.)

టించు స. క్రి. మోసపుచ్చు.

మ. కవు లొట్రింతురుగాక చందురుఁడె వక్త్రం బ్జయుగ్మంబె కన్గవ బంగారుసలాక నైన దియె త్వఙ్మాంసాస్థిరూపంపు మేను విత ర్కింపఁగ.. మల్ల. శృం. 46.

("కింత్వేవం కవిభిః ప్రతారితమనాః" అను మూలమునుబట్టి యీ యర్థము నిర్ణయింపఁ బడినది. ప్రయోగాంతరము లేదు.)

డ వి. (సం. హోడః. ప్రా. బేడో, లేడో. త. ఓడం. క. ఓడ) నావ, పడవ.

ఉ. నెట్టన ధర్మనందనుఁడు నిన్నవలంబము నేసి యోడతోఁ, గట్టినయోడవోలె గత గౌరవుఁడై కడుఁ దూలె.... భార. సభా. 2. 40.

ఉ. ... ఓడలు బండ్లవచ్చు బండ్లోడల వచ్చు ప్రభా. 1. 94. రామా. 8. 60

ఱ: ఓడంగి, ఓడకూలి, ఓడపసుపు, ఓడపోఁక, ఓడబేహారి, ఓడరేవు, ఓడవాఁడు.

డంగి వి. (√ఓడ) 1. ఓడవాఁడు, పడవవాఁడు 2. దోనెకు లోతట్టువేసెడు దూలము.(శ. ర.)

డకూలి వి. (√ఓడ) అత[illegible]ము. కేవు.

ఆ. తిరిగమునకుఁ బణము పురుషున కరపణ, మాఁడుదాని కైన నందు సగము, ప్రేఁగు ముట్టునందు ప్రేఁగువిడుపునను, నోడకూలి గొమట యుచితమండ్రు. విజ్ఞా. ప్రా. 86.

డపసుపు వి. (√ఓడ)- ఓడమీఁదఁదెచ్చిన పర దేశపు పసుపు - ఒకరకపు పసుపు

(కేదారగౌరీ వ్రతవర్ణన.) ఉ. పోఁకలు పాకు లోడపసుపున్ గుడము స్మృతి గంధమాత్ర లెం,తే కొమరౌవపూపములు వెన్నిదివంబుల కన్ని నిల్పుచున్. ఉ. హరిశ్చ. 4. 66.

ఓడపోఁక వి. (√ఓడ) - ఓడమీఁదఁదెచ్చిన పర దేశపు పోఁక - ఒకవిధమైన పోఁక.

రగడ. తీని సలఖర్జూరములఁ బురుడింపు నల్లవె యోడపోఁకలు, శుక. 1. 188.

ఓడబేరము వి. (√ఓడ) ఓడమీఁద సరకులు గొని పోయి చేయు వాణిజ్యము.

చ. అటువలె విష్ణుదాసుఁడు హితావళి గొల్వఁగ నోడబేరమందుటకుఁ జనంగ ... హంస. 1. 118.

అ. ఓడబేర మాడ వేడుక నే నేఁగి,నదియు మొదలు శుభమె యందఱకును. హంస. 1. 349.

ఓడబేహారి వి. (√ఓడ) ఓడవర్తకుఁడు, ఓడమీఁ దసరకులు గొనిపోయి వాణిజ్యము చేయు వాఁడు.

సీ. అతనికి గీతాదిగతు లెల్ల వినిపించు నవ్వేళ నోడ బేహారి యొకఁడు. నైష. 4. 22.

ఓడరేవు వి. (√ఓడ) సముద్రమందుఁ గాని నది యందుఁగాని ఓడలు నిలుచు రేవు.

చ. ...పరాశరుఁ డన్మునీంద్రుఁ డయ్యతివఁ దలోదరిం గనియె నయ్యమునానదియోడ రేవునన్. భార. ఆది. 3. 86.

ఓడవము సం. వి. అ పుం. ఋషభ(రి)పంచమ(ప) వర్జితమై శేషించినపంచస్వరములతోఁగూడిన రాగము.

ఓడవాఁడు వి. (√ఓడ) ఓడ నడపువాఁడు, నావికుఁడు.

సీ. మాలిమి కాఁడనఁ దీలికాఁడన నోడవాఁ డన నావికాహ్వయము చెలఁగు. ఆం. భా. 1. 158.

ఓడి సం. వి. ఈ. స్త్రీ. నీవారధాన్యము.

ఓడించు - ఓర్చు¹.(√ఓడు.)అపజయమునొందించు.

సీ. ... గాండీవధరుఁడు ... పుళిందావనీశ్వరు నోర్చి ప్రతివింధ్యుఁ డమ్మవాని నోడించి యశ్రమమున. భార. సభా. 1. 228.

ఓడిక వి. (√ఓడు - త. ఓడై) ప్రవాహము.

క. ఏడాకుపొన్నకొమ్మలఁ, గ్రోడా డెడు నడవి గౌరుకొందములు మోద, క్రీడఁ దవరు

చాడ్పునఁ జై,నోడిక లయి పువ్వుఁదేనె
లురలఁగ నొప్పెన్. హరి. పూ. 7. 117.
మనుచ. 4. 68. జై. భా. 6. 85

ఓడిక సం. వి. అ. స్త్రీ. — ఓడి.

ఓడిగిల్లు(లు) అ. క్రి. (√ఓడు.) 1. ప్రవహించు.

గీ. ఉదక మున్నతభూమిపై నుండ లేక, పల్ల
మునకోడిగిల్లి నపగిది నతఁడు,కదలెఁ దీర్ఘాం
తరమునకుఁ గాశినుండి. కాశీ. 3. 101.

2. పాఱు, పరుగెత్తు.

(ప్రభాతవర్ణనము) సీ. ఒక్కింతవెన్నెల
యూర్చితీసినభంగి నుదధీశుదిశకునై యోడి
గిలియె. వి. శకుం. 3. 202.

క. ...వెన్నెల పడమట దిక్కునకున్, బలపల
నై యోడిగిలఁగఁ బలపల వేగెన్. జై.
భా. 1 186. (శ. ర. పా.)

3. స్రవించు, కాఱు.

సీ. బ్రహ్మరంధ్రము మోవఁ బాఱి యయ్యిం
ద్రియద్రవ మోడిగిల్లె నేత్రములలోన.
కాశీ. 4 174.

ఓడినక్క వి. ఒకజాతినక్క. పొట్టినక్క. (శ. ర.)

ఓడు అ. క్రి. (క. త. ఓడు — పాఱిపోవు) 1.
(యుద్ధాదులందు) పరాజితుఁడగు, అపజయము
నొందు.

క. ... అయ్యర్జునుఁ జూచి వీని విడువుము,
యని నోడినవాని హీను నయశోవీర్యున్
భార. ఆది. 7. 46.

గీ. తత్త్వనిర్ణయవాదంబు తరమె నీకు,నోడి
తేనియుఁ బట్టి మొత్తో యనంగ, లింగ
మును గట్టకుడుగము... ఆము 4 60.

రగడ. కాదల్లయది పుల్లకం కేళి పన్నిదము,
'మోదుగోడిన నీదు ముత్యాలజన్నిదము.
మనుచ. 3. 84.

2. భయపడు, వెఱచు.

ఉ. భయప్రసన్నుఁడై, యున్నహుతాశను
న్విజయుఁ డోడకు మంచును మారుతాస్త్ర
మత్యున్నతచిత్తుఁ డేసె ... భార. ఆది.
8. 276.

క. ...ఉడిగింతును సర్పయాగ మోడకుఁ డింకన్.
భార. ఆది, 2. 221. మార్క. 8. 158.

3. కొంకు, సంకోచించు, వెనుదీయు.

మ. అని ప్రార్థించినఁ జంప నోడి కృపతో నా
వేశకుం బోయె.... మై. 2. 142.

ఉ. ...కృష్ణమా,కొడుకు ల దేల రా ంనుచు
గోపిక లెల్లను బల్క నేత్రియన్, నోడివెద
నేఁడు పన్నగము నోరికి వీరికి నొక్కలం
కెగా, నోడఁబడ నేల చేసె విధి యోడక
నేయుఁ గదయ్య క్రౌర్యముల్. భాగ.
10. పూ. 476.

4. లొంగు, వశుఁడగు.

ఉ. పాడియు సత్యముం గలరు పాండుతనూ
జులు నీదు పుత్రుల,పాపడికి నోడర త్తెఱఁగు
పాపము సేయఁగఁ జూచి తీవు వ,క్కిడటు
సేయ కేలుడుగు గెల్వదె ధర్మువు.... భార.
భీష్మ. 2. 260.

5. పాఱు, పరుగెత్తు.

మ. వెఱచి నిమీలితాక్షు లయి వెన్క కొదంగెడు
పువ్వుఁబోఁడులన్, వెఱవకుఁ డోడకుం
డనుచు....హరి. పూ. 8. 46.

6. స్రవించు, కాఱు.

(వ్యవ) తలచమురు మెడమీఁదికి ఓడుచున్నది.
వాఁడు స్నానము చేసి తుడుచుకొనకుండనే
నీళ్లోడుచు వచ్చినాఁడు.

స. క్రి. (ద్యూతాదులందు) కోల్పోవు, పోఁ
గొట్టుకొను.

సీ. ఓడినధన మింక నాడినం గాని యేఁ బెట్టఁ
జూపొ మ్మని పెనఁగువారు. దశకు. 5. 65.

వ. సీతనయుండు గుణనిధి ద్యూతంబున నోడిన
విత్తంబునకై యీయంగుళీయకంబు నా
కిచ్చె... కాశీ. 4, 100.

వి. (వృత్తియందుమాత్రమే దౌపవిభక్తికము
గాఁ గనుపట్టుచున్నది) 1. కుండలో నగు
వాని తూఁటు,బీఁట.

ఉ. ...అణిముత్యముల్, పుట్టెడు తామ్రపర్ణి
మఱిపుట్టక యున్నదె యోటిగుల్లయున్.
ప్రబంధ. 679.

ఉదా. ఓటికుండ.

2. ఓటికుండ.

ద్వి ఓడువఁ బోసినయుదకంబు లట్లు బస. పు 7. 876. పం.

క. చూడఁగ శివభక్తునిఁ గని, వేడుకఁ గొని యాడఁడేని వృథ యాతనిమి, థ్యాడంబర దేవార్చన, యోడువఁ బోసినజలంబుయుక్తి మహేశా. శివ. సా. 154. పండితా. దీక్షా. 68. పా.

విశే. ఓటిఁ, బీఁటలువాఱినది, పగిలినది.

ద్వి మద్దెల యల రంగమధ్యంబునందు, నుద్ద విడిని నేల నోడుగా వైచి, యూరు వెడలి పోయె నొక్కెడ మాయ. ప్రభు 2. 48. పా. 2. పం.

సా అంచుఓడన్న కంచమంతయు ఓడన్నట్లు.

జ: ఓట, ఓటకండ, ఓటకాఁడు, ఓటమి, ఓటము, ఓటఱు, ఓటపడు, ఓటాఱు, ఓటిలు, ఓటు', ఓటుచేయు ఓటుపడు, ఓటుపఱుచు, ఓటుపాటు ఓటుపుచ్చు, ఓటుపోవు, ఓడించు, ఓడిక, ఓడిగిల్లు, ఓడుపడు, ఓడుపఱుచు, ఓడుబిళ్ల ఓడుసేయు, ఓర్పు'.

పడు అ. క్రి. (√ఓడు.) పగులు. (చూ. ఓడుపఱచు.)

పఱచు స. క్రి. (√ఓడుపడు) చిల్లులుపడఁజేయు; పగులఁగొట్టు.

(నరకాసుర సైనికులు స్వర్గమును బాడు చేయుట.)

వ. ....పగులవడిచిన పట్టెలుం బైఁబడం దిగిచిన పెట్టెలు నోడుపఱచిన చిందంబులును. ఉ. హరి. 1 5.

బిళ్ల (ల్ల) వి (√ఓడు) ఇంటిపైఁ గప్పెడు పెంకు.

ద్వి. ఈడుజోడును లేనియింద్రనీలముల, యోడుబిల్లలచేత నొప్పుమాళిగల. అ. మ క. 3. 178. పా. 18. పం.

సీ. ....నీలపు గవాక్షములఁ గెంపు, టోడు బిళ్లల కప్పు లుదిరిబంగరుబ్రవిటాకుల పచ్చల దంబుమీఱు, తిన్నెలు...శశాం. 4. 170

సీ. ... పిల్లి కన్రతనంపుబిగియోడుబిళ్లలు .... అచ్చ. రా. అయో. 4.

ఓడుసేయు స. క్రి (√ఓడు.) తూఁటులుపడునట్లు చేయు, చిల్లులువోఁజేయు.

చ. ...బలఘస్మరు నమ్ముల నోడు సేసి, నిట్టల మగు డప్పి సోలుటయు దాసి దశాననవంద నుండు వి, చ్చలవిడిఁ బట్టి కట్టి జయశంఖముఁ బట్టఁగఁ బంచి యార్చుచున్ నిర్వ. 6. 144.

ఓడ్యాణనము సం. వి. అ. న. ఆసనవిశేషము.

శ్లో. జాలంధరొడ్యాణనమూలబంధాన్, జల్పంతి కంఠోదరపాయుమూలాన్ యోగతారావళి 5.

ఓడ్యాణము సం. వి అ. న. 1 భూషావిశేషము.

శ్లో. విచిత్రౌడ్యాణబంధేన కటిశోభాం విధాయచ. హాలాస్యమాహాత్మ్యము.26.అధ్యా.

2. ఆసనవిశేషము.

శ్లో. ఓడ్యాణజాలంధరయోగబంధై,రున్నిద్రితాయామునాంగనాయాం, ప్రత్యఙ్ముఖత్వాత్ప్రవిశన్సుషుమ్నాం, గమాగమౌ ముంచతి గంధవాహః. యోగతారావళి. 6.

ఓడ్రము సం. వి. అ. పుం. 1. ఉత్కలదేశము, ఒడ్డెదేశము (ఒరిస్సా) 2. జపావృక్షము, దాసనము (వృ. వి.) ('ఓఢ్రము' అని కొందఱు.)

ఓడ్రపుష్పము సం. వి. అ. పుం. దాసనము (వృ.వి.) (త్రి. ని. — 'ఓఢ్రపుష్పము' అని కొందఱు)

ఓడ్రుఁడు సం. వి. అ. పుం. ఓడ్రదేశస్థుఁడు. (ఓఢ్రుఁడు — అని కొందఱు)

ఓతప్రోతము సం. విశే. (అ. ఆ. అ.) 1. అడ్డముగాను నిలువుగాను నేయఁబడినది. 2 పలు ప్రక్కల విస్తరించినది.

ఓతము సం. విశే. (అ. ఆ. అ.) అడ్డముగా నేయఁబడినది.

ఓతువు సం. వి. ఉ. పుం. పిల్లి.

ఓదనపాకి సం. వి. ఈ. స్త్రీ. నీలఝింటిక, ఒక యోషధి

ఓదనము సం. వి. అ. పుం. న. అన్నము, వంటకము.

న. మేఘము పుం. కడుగు.

శ్లో. ఓదనస్త్వస్త్రియామయం, అశ్నోక్తి బంతు

మేఘే స్యాత్, కాంజికే తు పుమానయమ్. (కే. ని.)

ఓదనాహ్వాయ సం. వి. ఆ. స్త్రీ. పెద్దముత్తవపులగము. (వృ. ని.)

ఓదని సం. వి. ఈ. స్త్రీ. బల, ముత్తవపులగము. (వృ. ని.)

ఓదనోదనిక సం. — ఓదనాహ్వాయ.

ఓదము వి. (సం. అవపాతః ప్రా. ఓవ.) ఏనుఁగు మున్నగు మృగములను బట్టుకొనుటకై త్రవ్వెడు గొయ్యి, అవపాతము.

క. వల యురి యోదము గాలము, గలిగి గదా
మృగముఁ బక్షి గజము ఝషము దక్షులు
వట్టుదు రట్టుల తజ్జ్ఞులు విజ్ఞానంబుకలిమిఁ
జూతురు పురుషున్. భా. శాం. 4. 181.

గీ. వల్లియలు వైచి యోదముల్ పెల్లు
ద్రవ్వి. హరి. పూ. 6 128.

వ. ....ఇవ్వలవ్వలనుండి యెడత్రెవ్వకుండఁ
ద్రవ్విన యోదంబులం బడి క్రొవ్వఱిక
మవ్వంబు నివ్వటిల్లం బట్టువడిన చివ్వంగు
లును... ఉ. హరి. 4. 29

ద్వి. ...కాలుఁ డసురేశుఁ డనులులాయముఁ
బట్టితేఁ, గాలవుగాఁ ద్రవ్విన యోదంబు
లనఁగ, నెఱసినపరిఖల నెలకొన్నదావి.
రం. రా. యు. 338. పా. 1. పం.

ఓదారుచు(ప్పు) స. క్రి. ఊరార్చు, ఆశ్వాసించు.

ఓదె(దియ) వి. కోఁతకోసి చేనియందక్కడక్కడ నుంచెడు చిన్న మున్నగువాని వెన్ను పోఁచల ప్రోగు, చిన్నపన.

(అతికాయుఁడు) క. ఇరుఁగెలఁకులకవులుం
దన, శరముల నోదెలు వడఁగఁ జనియెఁ
సమరో, ద్ధురుఁడంట యేఁడి రఘువరుఁ,
డరుదేరుఁడు చూడుఁ డేయుఁ డనుచుం
బెలుచన్. రామా. 8. 166. (ఓదెలుపడు–
ఓదెలుగాపడు.) అం. భా. 2. 287.

ఓదెపాటుచేయు - ఓదెగాపడునట్లుచేయు.

గీ. కావునిలుపవె బేతాళగణము వెల్ల, నట్టి
పట్టుఁ గరిగి నీ వరుల నోదెపాటుచేసితి
పనుట యోపాటి తలఁప, సమరనిశ్శంక
రఘునాథసాహసాంక విజ. వి. పీఠి. 44.

ఇః ఓదెకొంగ, ఓరుకొఱుకు.

ఓదెకొంగ వి. (ఓదె+కొంగ) ఒకజాతికొంగ. (ఇది కోఁతకాలములో ఆహారమునకై ఓదెల దగ్గఱ తిరుగుచుండును. బ్రౌ.)

ఓదెకొఱుకు — ఓదెకొంగ. (బ్రౌ.)

ఓద్మము సం. వి. అ. పుం. తడుపుట.

ఓనామాలు వి. బ. విద్యారంభమునందు పిల్లలచేఁ దొలుత వ్రాయించు 'ఓం నమఃశివాయ'మున్నగు అక్షరసముదాయమునకు వాడుకపేరు. (సామాన్యముగా 'ఓనమాలు' అందురు.)

సీ. నన్నయ్యవారి లోనామాలు దిద్దుకొమ్మని
పచోఁ గడుపునొప్పనుచు నేడ్చు. హంస.
హంస. 8. 141.

ఓనికట్టు వి. కొండలనడిమి గొందిదారి. (శ. ర.)

ఓపమి వి. (√ఓపు) అసామర్థ్యము.

క. పాపనిపోయినకాలఁ గే, నోపి యరసి చక్కఁ
బెట్టుకున్నను జనులా రోపింతురు నాపై
నొక, యోపమి యటుగానఁ జింత నొందఁగ
వలసెన్. హరి. ఉ 8. 14.

ఓపిక – ఓపు వి. (√ఓపు – త. ఓరుప్పు) 1. క్షమ, తాలిమి, ఓరిమి; విసుగులేమి.

ఉ. ఓపిక లేక చచ్చినమహోరగముం గొని
వచ్చి కోపినై, తాపసుమూఁపుపై నిశిత
దారుణ చిత్తుఁడ మత్తుఁడన్ ... భాగ.
1. 500.

ద్వి. అపుణ్యవాహినియందవగాహ, మోపికఁ
గావించి యుచితాహ్నికములఁ, గ్రమము
నఁ దీర్చి... ద్వి. హరిశ్చ. ఉ. 44.

2. శక్తి, సామర్థ్యము.

సీ. కోల్పులి నయిన నుక్కునఁ బట్టి మీసాల
నుయ్యాల లూఁగెడు నోపికలును విక్ర.
1. 77.

సీ. లావు సత్తి సత్తువ బల్మి పేఁచ మోపికయన
వెలయు శక్తి. ఆం. భా. 2. 2 1

ఓపు అ. క్రి. 1. చాలు, సమర్థమగు.

ఉ. ...కావున విప్రుఁడోపు నో,పం డతిశాంతుఁ డయ్యు వరపాలుఁడు శాపము గ్రమ్మఱింపఁగన్. భార. ఆది. 1. 100.

అ. గాడ్పుచూలి పిఱుఁదు గావంగ నర్జును, నోర్వ నమరు లైన నోప రాజి. భార. ఆది. 8. 28.

2. ఇష్టపడు.

ఉ. అక్కట యేను వేడ్కపడి యానెడు నాసవ మర్థిఁ దేరఁగా, నొక్కనికృష్టుఁ బంచుటకు నోపక చెప్పిన దీని నీవు గో, నెక్కఁగఁ జేసి నిన్ను వతిహీనవిధాననియుక్తుఁ జేఁతగా, నిక్కమయమ్మలించి తిది నెయ్యముతియ్యము కల్మియే సఖీ. భార. విరా. 2. 98.

3. ఇదితుమున్నంతముల కనుప్రయుక్తమై తద్ధర్మ్యాద్యర్థకమగును.

(భవిష్యత్తునకు)

సీ. ధరణీశ ముదిసి తెంతయు నిప్డు నీకుమ గొడుకొక్కఁ డుండ నాకొడుకు నారి,వరి యింపనని యున్నవాఁడు మీకుల మింకఁ దెగనోపుఁ బృథివికి దిక్కులేక. గీ. యుండ నోపు నకట పితృపిండవిధులు, నిలువఁబడ నోపు నిదిగడు వెగులు పుట్టె. మార్క. 8. 148. (తెగనోపు – తెగును.)

(సంభావన – ఊహా – కు.)

సీ. రాజనామమునకు భాజనంబై మహోద్భుత చరిత్రుండగు పురుషుఁడొకఁడు, గలిమికి మూలంబు ఘన విశేషము గల్గనోపుఁ గౌర వకులదీప జనన. భార. శాం. 2. 197. కల్గనోపు – ఉండవచ్చును.)

వ. ....ఇది యేటితపం బున్మాదంబు గానోపు.... ఆము. 6. 157. (కానోపు –కానవచ్చును.)

స క్రి. అ. క్రి. సహించు, ఓర్చు, సైఁచు.

సీ. క్రొవ్విరు లెసఁగి పూగొలలమో పోవక నవకంపులేఁదీఁగె నెవులునట్లు. కు. సం. 8. 9.

గీ. ఎన్నఁడును మున్ను వారలయోపు నోపఁ, గాన మెట్లు సముద్రంబులోన బుట్టి,పైనఁ గొన్నంత గోముఁగాక వారి గెల్వ, మాకు శక్యంబె చవిగానిమాట లేల. భార. భీష్మ. 2. 282.

శా. ఓయయ్యా దయసెయవే యవధి యే నోపంగదే హింసకున్. మనుచ. 5. 20.

సీ. బాడబాతేవపాపమున కోపక కాక యౌర్వాగ్ని నైనఁ జల్లార్పలేదె. వసు. 4. 22.

వి. – ఓపిక.

(బలము, శక్తి.)

ఉ. ...అన్నపైఁ,దప్పుఘటించి నీవు నొకశాలిమి గల్గినవాఁడవై నెపం,బొప్పినఁ జెల్లె నీదు నిలుపోపును జూతముగాక యిచ్చటన్. భార. విరా. 5. 98.

శ్లో. యోత్స్యసే హి మయా సార్థ మత్ర పశ్యామి తే బలం. సం. భార. విరా. 58. 56.

ఓపలేనిది – నిండుచూలాలు.

(వ్యవ) ఆమె ఓపలేనిది గనుక ఏపనియుఁ జెప్పవలదు.

నిలుపోమి – నిలుపఁజాలమి, కాఁలేమి.

మ. ...నీ, నిడువాలుంగడకంటఁ జూడు మనుచు న్నిల్పోపమిం బైచెఱం, గొడియం జేవిరి దమ్మి వ్రేయుటనునై యుంకించి బంకించినన్ పారి. 1. 119.

జ: ఓపమి, ఓపిక

ఓపె – ఓమె. అవ్య. (ఓ + ఆపె.) ఓసి (స్త్రీసంబోధనమందుపయుక్తము.)

సీ. ఓమె యోపె యనంగ నొప్పు స్త్రీసంబోధనార్థమై. ఆం. భా. 3. 72.

ఓమటి వి. అన్నము

సీ. ...అన్నంబు వెలయుచుండు. బువ్వ యోమటి కూడు బోనము వంటకం బోరె మోగిరము నా... ఆం. భా. 2. 257.

ఓమనగాయలు వి. బ. ఓమనగుంటలాడుట కుపయోగించు గింజలు మొదలగునవి.

వ. ఇట్లతివృద్ధులు శిథిలబుద్ధులునగు జనయిత్రీజనయితలన్ .... క్రొత్తయగు మచ్చికం గచ్చువదలక గోము బోలని యోమనగాయలంగా నోముచు. పాండు. 2. 25 (ఓమనగాయలంగానోము – ఓమనగాయలవలె

చేతులలోఁ బెట్టుకొని యాడించుచు పెంచు, మిక్కిలి ప్రేమతోఁ బోషించు.)

ఓమనగుంటలు వి. బ. బాలికా క్రీడావిశేషము.

మ. ...గిరవంగింజ లోమనగుంటల్ కనుమూసి గంత నలుగంబాలాటలో నైన ఖేలనముల్ మీఱఁగ బోట్లతో నలరె బాలారత్న మెల్లప్పుడున్. కళా. 6 202.

సీ. మఱి యాడియాడి తామర కెంపుఁబీఁటపై నోమనగుంటల నుజ్జగించి. యయా. 3. 149.

ఓమనపీఁట వి. ఓమనగుంటలాడుపీఁట. (శ. ర.)

ఓమము వి. దీపకము, ఒకానొక అంగడిదినుసు. ('వాము' అనివాడుక)

సీ. చెంగల్వకోష్టును జీఱుతపిప్పలియును మంచి యోమపుఁబొట్టు మ్రానిపసుపు. అప్ప. 2. 481.

ఓము స. క్రి. (త. ఓంబు. క. ఓవు.) 1. రక్షించు, కాపాడు. పోషించు.

సీ. ఎపుడు సంధ్యలయందు నిలువెళ్ల నీకనన్నో మెడు తల్లి యెంతొఱలునొక్కొ.. మనుచ. 2. 17.

క. ఆనందము సజ్జననిచ,యానందముఁ జూచి బ్రహ్మ హైరణ్యధరో,ద్యానమ్ములఁ గల ఫలములఁ, దేనెఁ దను వోమికొనుచుఁ దిరుగు మటన్నన్. ఉ. రా. 5. 148.

2. దాఁచు, గోపనము చేయు.

సీ. నేరంబు లోమెడువియతికానికి గట్టి మీఁగడ గానుక గాఁగ నిచ్చు శుక 2. 557.

3. సంస్కరించు, బాగుచేయు.

సీ. ... శత్రుఘ్నుండు విమలవసన, గంధ మాల్య మూల్యకమనీయభూషణ ప్రతతి నన్నల నలంకృతులఁ జేసెఁ, గూర్మికోడలిఁ దోడి కోడండ్రతోఁ గూడి యొడ లోమి కౌసల్య యుపచరించె. రామా. 8. 246.

సీ. అంగకంబులబాగు లరసి యోమఁ దొడంగె ...కళా. 6. 208.

4. (పురుడు) పోయు పోసికొను.

సీ. నేలయు నింగియుఁ దాళముల్ వాయింప ....ఏనుంగుపురు డోమ...కు. సం. 8 185. (ఇట అసాధ్యకార్యకరణమును దెలుపును.)

చ. ....కుఱుమాపుఁ జీరతో,నెలపురు డోమె నంత ధరణీవర కాంత యొకింత వింతగా. ఇందు. 2. 14.

5. వహించు, తాల్చు.

గీ. అని యుదగ్రహాలగ్రహ వ్యగ్రుఁ డైన, యన్న మాటలు సభవారు లన్నిమాట,లేమి చవి గామియును దాల్మి యోమి భక్తజన కుశలకామి యల యదుస్వామి కనియె. విజ వి. 3. 166.

గీ. ఒఱపు గలచందురునిచంద మోము మోము. అని. 2. 25.

6. అనుగ్రహించు.

రగడ. ఓమి యోమితమధ్య నీపద ముంచు ముంచు నశోకవాసన. వసు. 3. 149. (ప్రయోగాంతరము లేదు.)

ఓమె – ఓపె. (ఓ+ఆమె.) స్త్రీసంబుద్ధియందుప యుక్తము.

గీ. ఓమె యేమె యిదేమేమె లేవె యేమె. మేఘపుష్పంబుఁ దే వంచు మేలమాడ. నైష. 6. 114. ఆం. భా. 3. 72.

ఓయన – ఒయ్యన. అవ్య. క్రి. తిన్నగా, ఋజువుగా.

క. ఈయగ్నిదేవుఁ డసురకు, నోయనఁ జెప్పుటయు విని మహోగ్రాకృతితో, నాయసుర నన్ను నూకర,మై యప్పుడ యెత్తుకొని రయంబునఁ జనుచోన్. భార. ఆది. 1. 133.

ఓయలపాట వి. స్త్రీలు పాడెడి యొకానొక శృంగారపుపాట,

ఆ. ఎలమిఁ జిలుకపిండు దొలుమేనఁ జేసిన, తపము పండఁ బండెఁ దరువనంబు, లువిద కింపు మిగుల నోయలపాటలు, వాడ మధుమదమునఁ బాడె నలులు. కు. సం. 4. 446.

ఓయారము – ఒయారము.

విశే. (సవిలాసము.)

క. ఆయంగన క్రేఁగన్నుల, యోయారంపుఁ
గలికి చూపుటురులం బడినం, గాయజునిచిత్త
మైనను, గాయజసంతాపవహ్నిఁ గరఁగక
యున్నె. వి. క. 5. 171.

జ: ఓయారి.

ఓయారి – ఒయారి. (√ఓయారము.)

ఓయి(యీ) అవ్య. (సం. అయి త. ఓయ్. క. ఓయి.) 1. పురుషసంబోధనమందుపయుక్తము.

ఉ. ఓయిదయావిహీనమతి యూరక యీపని
బిడ్డఁ గొట్టఁగాఁ, జే యెటు లాడె ...
మనుచ. 4 87.

గీ. సంగతియె యోయి యనుమంత కింగలావు.
ఆము 4. 80. పార గ 2. 123.

శా. శైనేయాత్మజుఁ డాము రారినుతు సాళం
కంబుగాఁ జూచియో, యీ నిట్టూర్పు లేల
పెల్లడరె...చంద్ర. 6. 26.

2. సంప్రార్థనంబునఁ గ్రియలకు అనుప్రయుక్తము. (ఇది ఎదాదులలోనిది.)

క. వినవోయి యింద్ర దైవం, బనుకూలం
బైనఁ గలుగు నన్నిశుభంబుల్. దశా.
2. 419.

క. నీయిచ్చయె మిన్నక పో, వోయి మునిప్ర
వర...ఆము 2 93.

3. సమాపకక్రియలతుదిని వచ్చి కొన్నిచోట్ల ప్రశ్నమును దెలుపును.

(వ్యవ) వాఁడు వచ్చెనోయి–వాఁడు వచ్చెనా?
చేయుచున్నాఁడోయి – చేయుచున్నాఁడా?
ఇంతటితో ముగియునోయి – ముగియునా?

ఓయిరము – ఓగిరము. వి. (సం. ఆహారః) అన్నము.

గీ. అగ్నిమనలోన నొక్కరుఁడౌనొ కాఁడొ,
చేయదే మారుతము మన చెప్పినట్లు, వరు
ణుఁ డెవ్వరివాఁడు ముగ్గురును లేక, యా
యితంబగు చెబ్బంగి నోయిరంబు. కాశీ.
5. 297.

ఓర¹ వి. (క. ఓర, ఓరె) 1. అంచు.

వ. ...చెంగలువకావులడగ్గఱఁ గుంకుమనీటికే
ళాకూళియోర వట్టి వట్టివేళ్లచప్పరంబుల
నీడ క్రీడాళరం బీడిచికొనిపోవ నివ్విధంబున

క. ఆఘనుని కాసి మంజీ, రాఘోషము మెఱయ
నరిగె నంతఃపురికిన్. విజ. వి. 2. 200,
201

2. మేర, మర్యాద.

ఆ. ఓరలేక దొరలు పోరికిఁ జొచ్చిరి, కడిఁది
మగలుఁ బేరుగలుగువారు, నడరిముట్టఁ
గవిసిరి..., నిర్వ. 8. 15.

మ. కలరే రాజులలో మదీయకర చక్రక్రీడ
పైరింపఁ బెద్దల భీష్మాదుల ధిక్కరింపఁ
దగ దెత్తంజాల రికెత్తుదువో. రలువో నాడ
కు గోపవీరు నొరుపేరం జీరవే విక్రమా,
ఢ్యులలో నేనును వాసుదేవుఁడ నతండుఁగా
వాసుదేవుండటే. ఉ. హరి. 3. 12.

3. ప్రక్క, వైపు.

సీ. ఒకయోరఁ బటుచారణకుమార పఠితంబు
లోకదండ నలిమండలికలగాన, ము...వసు.
2 7.

4. క్రేగంటిచూపు, అపాంగవీక్షణము.

చ. ...అవ్విభుండు న, వ్వొదవెడు మోముతో
నతని నోరలవాఱఁగఁ జూచు .... భార.
అను. 1. 281.

సీ. తొలఁగి వెంటనె యోరఁ దళుకొత్తఁగనుఁ
గొనుఁ గన్గొని వానిఁ జెంగటికిఁ బిల్చి.
శశాం. 2 77.

విశే. 1 పెడగాలి గివది.

ఉ. నోఁ బగ ద్దమాంకమునఁ జొచ్చినసన్నని
గాలి యొక్క యం, ధోరుహపత్త్రినేత్త్రి
మనుఁ బొంకపుఁ డన్నులమీఁది సన్నపుం, జీర
చెఱంగువాయగిలఁ జేసిన విశ్వధరాతలేశ్వ
రుం, డోరఁ యొగిర్చెఁ జాపభయ మొంది
నిజాననచంద్ర బింబమున్. నైష. 3. 89.

శ్లో. ...ఆపస్యం, దధార శిరస్యగ్వలితం విలక్షః
సం నైష 6. 18.

2. ప్రక్కకుతొలఁగినది.

చ. ... శంకరుముద్దుమఱందికుఱ్ఱలై, మను

తన భాగధేయమహిమంబున మిన్నులు ముట్టి వచ్చు ధన్యుని నతనిన్ భజించి నదియున్ వినయంబున నోరయై చనన్. వసు. 2. 109.

3. అడ్డమైనది, తిరశ్చీనము.

సీ. కంటికిఁ జే యోరఁగా నిల్పి కన్గొని యన్నన్న యెంతదవ్వనెదు వారు. సారంగ. 1. 122.

4 కొంతమూయఁబడినది.

చ. కిలకిల నవ్వు మోవి పలుకెంపుల దీటుఁ గుచంబు లోరఁగాఁ, వెలువడఁ బైఁటవేయు ...హంస. 1. 217.

మ. ఒకనేత్రాంబుజ మొక్కగల్ల మొకచన్నొయ్యారపుఁ లీల వీథికిఁ దోఁపఁ దలు పోరగా నొక పురంధ్రీరత్న మీక్షించె రాజకిశోరంబు...మనుచ. 5. 69.

అవ్య. సాచి. అడ్డముగా.

సీ. ఓర నా సాచవ్యర్థ మొప్పును ... ఆం. భా. 8. 72.

జః ఓరకన్ను, ఓరకొప్పు, ఓరగచ్చ, ఓరగట్టు, ఓరగించు, ఓరగిల్లు, ఓరచూపు, ఓరచ్చులు, ఓరతలపాగ, ఓరపడు, ఓరపయఁట, ఓరపాక, ఓరపాటు, ఓరపార, ఓరమోము, ఓరవాకిలి, ఓరవుచ్చు, ఓరవోవు, ఓరసించు, ఓరసింపు, ఓరసిల్లు, ఓరనేయు.

ఓర² వి. (సం. హోరా) అహోరాత్రము (చూ. ఓరంతప్రొద్దు.)

ఓరల్దిద్దు వి. స. క్రి. (√ఓర¹) వంకలుదిద్దు, తప్పులు దిద్దు. రఘు 1 6

ఓరంతప్రొద్దు వి. (ఓర² + అంత + ప్రొద్దు) అహోరాత్రము; ఎల్లప్పుడు.

సీ. అశన మబ్బకయున్ననైనను శివరాత్రి యోరంతప్రొద్దును నుపవసించె. కాశీ. 4. 183.

సీ. ఏను బోయినజాడ యెఱుఁగక నాతల్లిదండ్రులు మది నెంత తల్లడిలుచు, నుండుదురో నన్ను నోరంతప్రొద్దును నెత్తి పెంచిన దాది యెంత వగచుచుండునో...భోజరా. 4. 120.

మ. ...బ్రహ్మమిత్త్రుండు శిష్యులకున్ గంటను వత్తిఁ బెట్టుకొని యాయుర్వేద మోరంత ప్రొద్దులఁ జెప్పఁగ...మనుచ. 5. 7.

గీ. మఱియుఁ గోపించి వలసినమాడ్కి నుండు వారిజాతులఁ దగినట్లు గారవించి, రతి సుఖంబులఁ జొక్కు నోరంత ప్రొద్దు, నజుఁడు మన్మథరాజ్యసింహాసనమున. కాశీ. 2. 18.

ద్వి. ఉన్నతోన్నతబుద్ధి నోరంతప్రొద్దు నన్ను గాచుటకుఁ గాననభూములందు, నిద్రవోవెన్నఁడు నేఁ డిట్లు దీర్ఘ,నిద్ర పోవుట నీకు సిరియే తండ్రి. రం. రా. యు. 493. పా. 11. పం.

ఓరకన్ను వి. ఔ. - ఓరచూపు (√ఓర¹)

సీ. ఓరకంటనె కాని తేఱి చూడవుగదా యలకళానిధినైన నలంగమన. కవిరా 3. 98.

ఓరకొప్పు వి. (√ఓర¹) వంకకొప్పు.

సీ. గమకించుచమరివాలము లోనఁ గీలించి యుప్పరంబుగ నోరకొప్పు దిద్ది వైజ. 4. 30.

ఓరగచ్చె వి. (ఓర¹ + కచ్చె) ప్రక్కకొదిఁగించిన కౌపీనము.

సీ. చని చని యోరగచ్చగఁ జేసి నిలుచుండి కాల్మడి విడుచుఁ దక్కక చెలంగి. భల్లా 8. ఆ. (శ. ర.)

ఓరగట్టు వి. (√ఓర¹ - త. ఓరక్కట్టై - ప్రక్క ఊఁత.) ఆధారము.

సీ. ...కాయమున కతఁ డోరఁగట్టు కాఁడె. దశకు. 7. 60. (అధికుఁడు-అని భావము.)

మూ. భువన మిదం సనాథీకృతం యద్దేవేఽపి కుసుమధన్వని నేదృశీ వపుశ్శ్రీః సన్నిధత్తే. సం. దశకు. 3. 144. పా.

ఓరగించు స. క్రి. (√ఓర¹) 1. ప్రక్కకొరగునట్లు చేయు.

ద్వి. బోరున నెగయుచుఁ బొంగుచుఁ గొమ్మలోరగించుచు మలయుచు వంగికొనుచు బస. పు. 5. 480. పం.

2 నిరాకరించు.

గీ. ప్రాణనాయకమిత్త్రిలు ప్రాణసఖులు,
గాఁగ మది నెంచి విభునకుఁ గానివారి,
నోరగింపుమఁ గనుఁగొని యుర్వి మనిన.
మానినీమణు లార్య సమ్మత విచార.
సానందో. 3. ఆ. 58.

ఓరగిల్లు(లు) అ. క్రి. (√ఓర¹) 1. ఒఱగు. 2. ఒదుఁగు, తొలఁగు.

గీ. కల్గుభూపాలకోటి మొగ్గరము లెల్లఁ, గలఁ
గఁ దిరుగుడువడ నోరగిలఁగఁ బెల్ల, గిల్లఁ
దల్లడపడ రణక్రీడ సల్పె. భార. భీష్మ.
1. 268.

ఓరచూపు వి. (√ఓర¹) ప్రక్కచూపు, కడగంటి చూపు.

గీ. ఓరచూపుల విటచిత్తమూఁగులాడ, బాహు
కుశలతఁ జక్కనిమోహనాంగి, పాట పాడు
చుఁ గూర్చుండి ఱోటిమీఁదఁ, బిండి రుబ్బం
గఁ గన్నులపండు వయ్యె. వీథి. 50.

ఓరచ్చెలు వి. బ. (ఓర¹+అచ్చెలు) కాలిమడమలు చెడుచోట ఎత్తుగాచర్మమువేసికుట్టినమోట పని చెప్పులు. (గ్రా)

క. మొలనీలికాసెయును బద, ముల నోరచ్చులు
ధరించి ముదముదలిర్పన్, సెలగోలయు
ములు బంతియు, బలపము గత్తియును
బూని పటు సాహసియై. హరిశ్చ. 5. 111.

ఓరడి వి. స్పర్ధ, సంఘర్షము.

చ. ఉడుగక యుద్ధలొక్కనన నోరడిఁ దోరఁగ
...చమ. 1. 75.

ఓరణము వి. ఒకజాతిడేగ.

సీ. తెక్కుళాఁకున ముక్కు నిక్కి ప్రక్కలు
నొక్కి మెఱక కల్లేటి నొక్కోరణంబు.
మనుచ. 4. 68

గీ. సాళువము గిడ్డు లగుడు వేసడము కురుజు,
బాజు జలకట్టె జాలియ వైల యణుజు,
నోరణంబును నాదిగాఁ దెరువడిన, వేఁట
డేగల గిఱి కొన విడిచి కడిమి. హరిశ్చ.
2. 220.

సీ. సాళ్వము జాలె వేసడము డేగ లగుడు
బైరి కణసరంబు నోరణంబు, జలకట్టెగిద్దు
చెంచడమన శ్యేవభేదములు .... అం. భా.
2. 90.

ఓరతలపాగ వి. (√ఓర¹) ఒక ప్రక్కకు నొరగునట్లు చుట్టు పాగ.

సీ. తళుకుబంగరు చెఱంగుల యోరతలపాగ...
దశా. 10. 112.

ఓరపడు అ. క్రి. (√ఓర¹) ప్రక్కకుఒరగు; ఒరగు (చూ. ఓరపాటు.)

ఓరపయఁట వి. (√ఓర¹) ప్రక్కకొదిఁగినపైఁట, ఱొమ్ముసగముగప్పినపైఁట

ఉ. కమ్మజనవాదివాసనలు గ్రమ్మఁగ నోర
పయంట జాఱఁగా, నెమ్మొలు మీఱ నగ్గు
రుని యుంతి....శశాం. 2. 78.

ఓరపాక – మోరపాక, దోరపాక. వి. (ఓర¹) పంచనుదూలములులేక గోడపైనుండి ప్రక్కకు దింపి రాడులయాధారమునఁ గట్టినశాల.

సీ. దోరపాకనఁగను నోరపాకనఁగను బాదలి
యంచనఁ బరఁగుచుండు, భిత్త్యేకధాకృత
గృహాభిధ...అం. భా. 2. 16.

ఓరపాటు వి. (√ఓరపడు) ప్రక్కకుఒరగుట; ఒరగుట.

ఉ. అందున నొచ్చి పంక్తిముఖుఁ డగ్గి గదా
హతి మాణిభద్రుమౌళిం దిలకించి కొట్టినఁ
జలించి యతం డలమౌళియోరపాటొందెఁ
దదాదిగా రఘుకులోత్తమ యాయన
పార్శ్వమౌళినాఁ, జెందె నభిఖ్య....ఉ. రా.
3. 40.

(మౌళియోరపాటు – మౌళియొక్క యోరపాటు)

ఓరపొరలు వి. బ. (√ఓర¹) 1. లోపము, కొఱఁత.

గీ. సత్కవీంద్రులు రచియించి చదువు పద్య,
సమితియం దోరపొరలు చక్కదిద్ది, ప్రౌఢి
గనిపింపఁ జేయు భూపాలుకొలువు, ప్రజల
కవ్వేళఁ గన్నులపండువయ్యె. కువ.
2. 9.

క. ఆ పట్టణంబులోపలఁ, బాపట్టును దంతు
వాయచూడామణి రే, భాపట్టభద్రుఁడై
విరి, నే పట్టున నోరపొర లింతయు లేకన్.

హంస. 2. 11. ('ఓరపార మింతయు' ము॥ ది.)

2. అరమర, భేదము.

సీ. ఒండొరులమదులలో నోరపారలు లేక ప్రావు దాపునైన బలిమి చెలిమి. సుద. 4. 67.

ఓరమోము వి. (√ఓర²) పెడమొగము (ప్రాయికముగా వైముఖ్యమును సూచించును.)

శా. ...హా శ్రీహరి, యంచున్ బ్రాహ్మణుం డోరమోమిడి...మనుచ. 2. 68.

ఓరవాకిలి వి. దే. (ఓర¹+వాకిలి) సగము తెఱచియుండు గుమ్మము, అర్ధవివృతమైనగృహద్వారము.

సీ. తలుపు గిఱ్ఱనకుండఁ దఱిమి కొంచెమైన యోరవాకిట దేహ మొయ్యఁ జొనిపి. కాశీ. 4. 121,

విశే. 1. సగము తెఱవఁబడినది.

ద్వి. ...లోన,నున్న పక్వాన్నాదు లువిదకుఁ గాన, రాకుండఁ దలు పోరవాకిలి చేసి. పండితా. పురా. 96. పొ,

2. సగము తెఱవఁబడిన గుమ్మముకలది

చ. ...తా నొకఁడ వేగ నగారము సొచ్చి యోరవా. కిలియయి యున్న తల్లలితకేళి నిశాంతముఁ జేరి యచ్చటన్. శుక. 2. 220.

ఓరవుచ్చు స. క్రి. (√ఓరవోవు) ఓరవోవఁజేయు. (ప్రక్కకుత్రిప్పు.)

వ. ... మిమ్ముం గడగంటం జూచుచు నెమ్మొగం బోరవుచ్చుచు నటఁ గడచి యప్పుడఁతి యెట్లు చనియె మీరెట్లు సహించితిరి ... నైష. 7. 103.

ఓరవోవు అ. క్రి. (ఓర¹+పోవు.) 1. ఒరగు.

గీ. అతనిఁ గాంచితి నతఁ డశ్రు లడర వడలు, చూడ్కి నామోము చక్కఁగాఁ జూడ కోర, వోవఁ జూచుచు దీనతఁ బొంది యునికి, గని మనంబున శోకంబు గదుర నేను. భార. కల్య. 2. 9. బస. పు. 6. 563. పం

2. వక్రమగు ?

సీ. ...పొలఁతికన్బొమ లోరవోని విండ్లు. చంద్రా. 6. 128.

3. ప్రక్కకుఁ బోవు, తొలఁగు

చ. కదిసిన నోరవోయి...వాసిష్ఠ. 1. 7.

ఓరసించు స. క్రి. (ఓర¹) తప్పుకొను.

చ. అవ విని యానృపాలకనయామణి వార్ధి గుఱించి వేడ్కతోఁ, జనెదునదీవతంస మొక శైలము త్రోవ వసింపనోరసించినగతి నానృపుం గడచి శీఘ్రగతిన్ మఱి వేఱ యొక్క రాజ్యతనయుని చెంత నిల్వఁగ ముదంబలరంగ సునంద యిట్లనెన్ ఇందు. 5. 148.

ఓరసింపు వి. (ఓరసించు) పెడగాఁద్రిప్పెడి (మోము యొక్క) త్రిప్పు

సీ. విడిచియు విడఁ జాల కెడతాఁకు సిగ్గు మోమోరసింపులయింపు దాఁసింప. అని 3. 95.

ఓరసిల్లు(లు) - ఓసరిల్లు అ. క్రి. (√ఓర¹ - సం. అపసృ ప్రా. ఒసర.) అపసరిల్లు, తొలఁగు.

క. మగువలు మగ లని యెఱుఁగదు, మృగముల కోరసిలఁ డేమి మిడిమేల మితం,డగపడు నని తలఁచితిమి...రామా. 2. 113.

ఓరసేయు స. క్రి (√ఓర¹) ప్రక్కకువంచు, ప్రక్కకొరగించు.

ద్వి. ఒకపడ గించుక యోరసేయుటయు, నకలంక మగు వాయు వందులఁ జొచ్చి. రం. రా. ఉ. 10. పొ. 21. పం.

ఓరి(రీ) అవ్య. నీచమిత్రపురుష సంబోధనమందుపయుక్తము. (ఆమ్రేడితము-ఓరోరి)

ఉ. ఓరి దురాత్ములార...విక్ర. 2. 286.

శా. ఓరి బ్రాహ్మణధూర్త...ఉ. హరి. 4. 167. శుక. 2. 71.

చ. సట లిట మాను రోరి హరి సర్వమయుం డటె యంచు...పారి. 3. 33.

క నోరినని ముండకేనో,రోరియకట... అము. 6. 82.

ఓరిమి(ర్మి) వి. (ఓర్చు¹) క్షమ, సహనము, సైరణ.

గీ. కోరి యోరిమి నోరెంబు గుడువ నేమి. నీలా. 2. 83.

రు¹ వి. గోడలకును అరుఁగులకును గ్రింది భాగ నఁదీర్చి పెట్టు ఎఱ్ఱమట్టిపట్టి.

ఉ. ముత్తెపుఁజాలగన్పునుపుల్ జిగికెంపు
మెఱుంగుటోరులున్ ... పుత్తడియిండ్ల
తీర్పులను బొందులవిందు లొనర్పు నప్పు
రిన్. ముకు ద. 1. 26. పా. 8 పం.

ఓరుతీర్పు — ఓరులుపెట్టు

సీ. ఓరుతీర్చెను గుంకుమోరుపంకిల రేఖ సొగ
సూన నొక సూనసురుచిరాంగి. ఇందు.
5. 20. (ఇట్లే ఓరుతీయు. వా.)

రు² — హోరు. వి. గాలివీచుట మున్నగువాని యందగు ధ్వనికనుకరణము. (చూ. ఓరుగాలి)
జ: ఓరుగాలి.

రుఁగల్లు వి. దే. (త. ఓర్ - ఏకము) పురవిశేషము, ఏకశిలానగరము.

శా. ఓరుఁగంటిపురంపు సౌధములపై నొప్పా
రెడిన్. క్రీడా. 65. ఆం. భా. 2. 11.

రుగాలి వి. (ఓరు¹ + గాలి) హోరుమనివీచుగాలి, పెద్దగాలి.

సీ. ఒచ్చెమేమి యొనర్చె నోరుగాలికి దీప మెర
గలి కడ వేమి యొ గ్గొనర్చె. రామలిం. 63.

సా. ఓరుగాలిలో దీపము పెట్టి దేవుఁడా నీ
మహిమ యన్నట్లు,

రెము - ఓగిరము.

సీ. మలమల మాఁడుచు మానసం బెరియఁగఁ
బట్టెఁ డోరెము మాకుఁ బెట్టుమనుచు
భాగ. 10. ఉ 966.

సీ. నీతల్లి లచ్చమ్మ నే సంతసిల నోరెములు
వెట్టుఁ బుడమి వేల్పులకు నెల్ల. అచ్చ.
రా. బాల. 15.

ర్చు¹(రుచు) — ఓడించు. స. క్రి. (√ఓరు) ఓడఁజేయు.

(జయించు)

ఆ. పరశురాముఁ డొండె హరుఁడొండె నరుఁ
డొండెఁ, గాక యొరులు గలరె కర్ణు
నోరం. బలిమి భీముఁ డొండె బలదేవుఁ
డొండెఁ గాక, యొరులు నరులు శల్యు నోర్వఁ
గలరె. భార. ఆది. 7. 203.

గీ. నీవు మీతండ్రి యట్లన నిఖిలదనుజ, పతుల
నోర్వుము దినిచే ఖాండవేయ. హర.
7. 154.

జ: ఓర్పు¹.

ఓర్చు²(రుచు) స. క్రి. అ. క్రి. సహించు, సైఁచు, తాళు.

సీ. ధనువునా అంగంబులను బరిణతులు దాఁ
కోర్తురు పరులకు నోర్వరాని, కోల్తల
గలరు... భార. ఉద్యో. 4. 257. కళా.
8. 224.

క. చేరి ప్రణమిల్లి నేరిచి, నేరక నే నడుచు
కొన్న నేరము దయ మీ,రోరుచుకొనుఁడు
శశాం. 4. 27. (క్షమించు అని భావము.)

ఉ. ఓరి దురాత్ములార దశితోత్పలలోచన
నేల యీ క్రియన్,ఘోరకశాభిఘాతములఁ
గుందఁగఁ జేసెద రింత కోర్తురే, యూర
యఁ బుష్పకోమలలు... విక్ర. 2. 286.

(దమయంతి దేవదూతికతో నన్నమాటలు)

సీ. హరియాజ్ఞలక్షించి నాకరోచ్చారపారుష్య
భారమున కోరుచునె జిహ్వ. నైష.
8. 150.

సీ. ఏ వేఁడుటకు నీవు బుతు వేల చెప్పెద
వువిద మే మందాఁక నోర్వఁగలమె. అము
2. 21.

అ. క్రి. 1. సమకట్టు, సిద్ధపడు,

ఉ. ఈదురుపాయ మగ్గురుఁడొ యింద్రుఁడొ
రుద్రుఁడొ నీకుఁ జెప్పెదా,మోదరుఁ డింత
పాపమున కోర్వఁగఁ జేయునె నిన్ను
నర్జునా. భార. ద్రో. 4. 268.

ఉ. అన్నయుఁ దమ్ములుం దమకు నయ్యెనగం
బిల వేఁడి కాన కి,ట్లున్నమ వారి మార్కొ
నుట కోర్చితి నేనొక బ్రాహ్మణుండనే.
భార. ద్రో. 5. 32.

సీ. పాండుసూనులతోడి పగ కోర్చె నెవ్వనియు
త్సాహ మూఁది మయోధనుండు. భార.
కర. 1. 21.

2. ఓపు, చాలు, సమర్థమగు

క. సేనాధిపత్యమును దగఁ, బూనెద నను మార్కొనంగఁ బురుషుల నుర్విం, గావఁ గిరిటికి నొక్కని, కే నోర్వ నతండు శరము లెక్కు డెఱుంగున్. భార. ఉద్యో. 4. 149.

సీ. ఓర్చునాఁగలి గూర్చి యొకకొండ్ర యెత్తిన ఫణిరాజుతలగుట్టు బయలు వడదె. కళా. 1. 129.

ఉ: ఓరిమి, ఓర్పరి, ఓర్పు², ఓర్వమి.

ఓర్త – ఓర్తు. (ఒకర్త యొక్క రూపాంతరము.)

ఓర్తి – ఓర్తు. (ఒకర్తి యొక్క రూపాంతరము.)

ఓర్తు – ఓర్త, ఓర్తి, ఓర్తుక. స. వి. (ఒకర్తు యొక్క రూపాంతరము – త. ఒరుత్తి) ఒక స్త్రీ; అన్య స్త్రీ.

సీ. పుష్పలావిక యోర్తు బూమెకత్తియ యోర్తు గంధవాహిని యోర్తొకర్తె లంజె కాశీ. 5 316.

గీ ....ఓర్తోర్తు దియ్య మెక్కఁ, గూడికొని రహస్యక్రియాకుశల లగుచు. కేయూర. 3. 345.

(ఓర్తోర్తు – ఒకతెయునొకతెయు, ఇద్దఱును.)

క. మునుచెప్పినదియ యుత్తమ, వెనుకటిదే హీనగాఁగ వివరింతురు పద్మిని చిత్రిణి శంఖిని హస్తిను లన నోర్తోర్తుకంటె స్త్రీజాతులకున్. కళాశాస్త్రము. 1. 6. ('ఓర్తుకంటె నోర్తు' అని యన్వయము.)

క. కొలఁదికి మీఱిన నెవ్వగ, నలఁదురి నానా విధంబులైన తమతలం, పులగతి నోర్తోర్తునకుం, దెలియ విలాపములు సేయు తెఱఁగెట్లనినన్. నిర్వ. 5. 101. ('ఓర్తునకుఁ దెలియునట్లు ఓర్తు' అనియన్వయము.)

ఓర్తుక – ఓర్తు. (ఒకర్తుక యొక్క రూపాంతరము)

ఓర్పరి(రుపరి) విశే. (√ఓర్చు²) క్షమావంతుఁడు, శాంతుఁడు.

సీ. వరఁగును క్షంతయోర్పరి యనఁ దాలిమి కాఁడన...అం. భా. 3. 11.

ఉ. ఓర్పరియందు సత్యవిభవోజ్జ్వలునందు రసజ్ఞశీలలన్, నేర్పరియందు భోగముల నెక్కుమ చక్కనివానియందు...కూర్పుదు రింతు లొక్కయెడఁ గూర్తురె వీనిని నేటి కూరుముల్. ప్రబంధ. 657.

ఓర్పు¹(రుపు) వి. (√ఓర్చు¹) పరాజయము నొందించుట, ఓడించుట.

గీ. ఓర్పుగలవారి లామీఁద దర్పితారి, యోర్పుగలవారు రాజకందర్పులార. పాంచా. 4. 52.

ఓర్పు²(రుపు) – ఓరిమి. వి. (√ఓర్చు² – త. ఓర్పు) క్షమ, సహనము, సైరణ.

గీ. ఓర్పొకయింతలేని వికచోత్పలలోచనచిత్తవీథిఁ జల్లార్పఁగ నీలనీరదశుభాంగుఁడు వేసనుదెంచె....పారి. 1. 212.

ఓర్వ(రువ)మి వి. (ఓర్చు²) 1. ఈర్ష్య.

సీ. ...ఓర్వమి యీరసం బనఁగను నీరస యన
గీ. నీను నామీఁద నాఁ దగు నీర్ష్య....
అం. భా. 1. 184

2. సహింపమి, సైఁపమి.

క. మాటలు వేయును నేటికి, హాటకధాన్యాది శివ పదార్థములయెడం, జేటున కోర్వమి తుదిఁ బరిపాటించిన శంభుభక్తిపథము మునీంద్రా, భీమ. 5. 148.

ఓల¹ వి. (త. ఓలమ్. క. ఓలు.) 1. జలక్రీడాసమయమున 'పట్టుకోచూతము' అని యితరునిఁ బ్రేరేఁచుటకై యుపయోగించునట్టిశబ్దము.

సీ. ఒండొరుఁ జేర్కొని యోలయో లని రేఁచి యదటున జల్లుచిఁ గాడియాడి. హరి. పూ. 6. 96.

సీ. ఒక్కింత మునుఁగుచు గ్రక్కున లేచుచు, లీల నీఁదుచు నోలయోలయనుచు. పరమ. 4. 107.

గీ. జలవిహృతికాలశబ్దంబు వెలయు నోల, యన... అం. భా. 1. 122.

2. జలక్రీడ, జలవిహారము.

సీ. కాముఁ గొలను కందర్పునియోలకు వనిత
నీవదనలావణ్యరసము. కళా. 3. 78.

ఓలయిడు, ఓలలిడు, ఓలపె(బె)ట్టు-ఓలశబ్దము ప్రయోగించు.

క. అలిశ్రేణి యొకతె యొకతో, య్యాలిపై నోల
యిడి పలిచి యంబుజముఁ గం, బులనడుమ
డాఁగె...ఐనిక. 4. 75.

గీ. ఓలలిడి పట్టు నఁగిన నొయ్య నీట, మునిఁగి
దవ్వుల లేతురు ముదితలు...యయా.
3. 64. కువల. 8. 132.

చ. తనముఖ మంబుజాత మని దండడి మూవు
వలి వ్రజంబుతోఁ, బెనఁగువిదగ్ధ మ్రోల
నొక తేల సతిం గని యోఁ బెట్టి పిల్చిన
నది దమ్ముఁ బట్ట నని చేరినఁ దేఁటులదాని
మూవికొం, డనుచును గ్రుంకి పోయి చదురా
లయి నవ్వుచు లేచె నొక్కెడన్. కు. సం.
9. 287.

సీ. ఈఁత నేర్తు నటంచు నెలుఁగవా నామీఁద
నోలఁ బెట్టితు వోయి దుఁడు మనుచు.
ఉ. రా. 6. 80.

జ: ఓలగంధము, ఓలచెంగనాలు, ఓలలనాడు, ఓలలాట, ఓలలాడు, ఓలలార్చు, ఓలాడు ఓలార్చు.

² వి. వ్యాజము, నెపము.

గీ. ... ఓల నెపంబు సాక, నంగ వ్యాజం
బమరు...సాం. ని. మాన. 22.

గంధము వి. (ఓల¹+గంధము) స్నానముచేయునపుడు పూసికొనుటకుపయోగించు పరిమళవంతమగు నొకవిధమైన పసుపు, పూఁత పసుపు; పసుపు.

సీ. అనుదినంబును బ్రాతరారంభవేళల నోల
గంధమ్ముతో నుదకమాడి. కాశీ. 8. 212.

సీ. పరిపాటలోష్ఠబింబములు తేనియతొలల్
తమ కాంతి యోలగంధంపుఁబసుపు. గీ.
గాఁగ సౌభాగ్య వివిధమంగళపదార్థ, వర్గ
ములు గ్రంతనదముభావంబు దోఁచె. నైష.
6. 68.

సీ. ఓలగంధపుబొట్టు నుదరిభాగంబుపై సిందూ
రతిలకంబుఁ బొందుపఱచి. క్రీడా.
1. 184.

ఓలగమగు - ఓలగముండు

వ. .... కొలువుకూటంబుగ .... ఓలగంబై ....
దశా. 1. 14.

ఓలగము వి. (క. ఓలగ. త. ఓలక్కం) 1. కొలువుకూటము, ఆస్థానమండపము.

క. ....తుంబురునారద, గానరసం బఱవునోల
గంబునఁ బర్వెన్. కు. సం. 9. 285. వసు.
1. 15.

క. భ్రాజితమణిభూషాంబర, రాజివలన సమ
విభావిరాజితులగుటన్, భోజుని యోలగ
మునఁ గవిరాజుల రాజులను దెలియరా
దెవ్వరికిన్. భోజరా. 2. 55

2. సభ. (చూ. ఓలగమగు, ఓలగముండు)

3. సేవ, కొలువు.

ఉత్సాహ. కానలో మృగంబు లోలగంబు సేయ
నుండున మ్మౌనిమండలేశ్వరుండు మనలఁ
గూడుజాడలే, దు...రామా. 2. 76.

జ: ఓలగమగు, ఓలగముండు, ఓలగించు.

ఓలగముండు అ. క్రి. (√ఓలగము) కొలువుండు, కొలువుతీర్చియుండు; సభగూర్చుకొనియుండు

గీ. భానుఁ డుదయాద్రిపై నున్న పగిది రత్న,
ఖచిత సింహాసనంబుపైఁ గడుముదమున,
నాత్మ తేజంబు దిక్కుల నాక్రమింప, నోల
గంబుండె సకల నేత్రోత్సవముగ. చిత్రభా.
8. 114.

(ఇట్లే. పేరోలగముండు, మొ.)

వ. పాకశాసనుండు బృందారకులు పరివేష్టిం
పఁ బేరోలగంబుండి. హర. 3. 87.

(కృష్ణదేవరాయలు) వ. ... నిండోలగంబుండి
...ఆము. 1. 18.

ఓలగించు స. క్రి. (√ఓలగము - క. ఓలగిసు) కొలుచు, సేవించు.

సీ. సంతుష్టమానసస్వాహాస్వధాకాంత లుభయ
పార్శ్వంబుల నోలగింప. గీ. ...అవలు నీ

ఱించి యావిభుం డనియె నిట్లు. చిత్రభా. 4 63.

సీ. యోగీంద్రవంద్యుఁ డయ్యు నుగ్రసేనుని
నోలగించిననాఁటి యొచ్చె మొకటి. జై. భా. 1. 44.

గీ. ఉపనిషత్తులు బోటులై యోలగింప. మనుచ 1. 5.

అ. క్రి. సభదీర్చు.

సీ. జాతినీలపుఁదాళిచాకచక్యప్రథల్ కస్తూరి
వెలిపూఁతఁ గుస్తరింప, సొగసుసూర్యపటం
పు నురెవాలు మైతళ్కువహాంబట్టుదట్టిపై
నోలగింప. సారంగ. 1. 79. (ఒప్పియుండు. అని భావము.)

ఓలచెంగనాలు వి. బ. (√ఓల¹) అపజయము.

సీ. అపజయసంజ్ఞలై యలరు బన్నము విఱు
గోటమి యోడుట యోలచెంగనాలు ...
ఆం. భా. 2. 224.

ఓలమానగొను¹ (ఓలము¹+అన+కొను) అ. క్రి. న క్రి. (మఱుఁగున) ప్రవేశించు; (రహస్యస్థలము) చొచ్చు.

గీ. ఎదురుగద్దియ డిగ్గి పృథ్వీశతనయ, యవని
కాంతరమున నోలమానగొనియె. నైష. 4. 97.

వ. ఇట్లు పేరెలుంగునం బెదరిన మదవకల
హంస కామినీ కామనీయకంబున నమ్మత్త
కాశిని తోరంబగు కరవీరంపుటీరం బోల
మానగొని. కృ శకుం. 2. 48.

ఓలమానగొను² అ. క్రి. (ఓలము²+అన+కొను) దేహము నపేక్షించు; యుద్ధమునకు వెనుదీయు; వెనుదీయు.

చ. మునుమునఁ దాఁగసిల్లి తన మొగ్గరపుం
బలుమూకముల్ గడున్, వెనుకకు నోల
మానగొని వీఁగినఁ గ్రమ్మఱఁ గూడఁ గట్టి
...రంగా. 3. 82.

వ. నీలుం డతిరథుం డతనికి సహదేవునకుఁ
దెగని పగయైయుండు దానం జేసి యాలం
బున నోలమానగొనండు. భార. ఉద్యో. 4. 123.

ఆ. దొరలు వెన్ను దన్ని పుఱికొల్పి యిరు
వురుఁ, జేరి చూచుచుండఁ దెలఁగి యుభయ,
బలముఁ బోటులాడఁ జలమున నొక్కింత,
యోలమానగొనక యోలి నార్చి. నిర్వ. 4, 60.

గీ. ఆహవోన్ముఖతకు నోలమానగొనక, పిఱు
తివియ కిడఁబో కనఁ జేళ్లు దనరు. అం. వే. 14.

క. అతిథి నినుఁ గోరె నేనియు, మఱిఁ గింకిరి
పడక యోలమానగొనక నీవతనికిఁ బ్రి
యంబు సల్పుము, నతికిం బతిపనుపునేయఁ
జను నెల్లదియున్. భార. అను. 1. 68.

ఓలము¹ – ఓలిమి. వి. 1. రహస్యస్థానము, మఱుఁగుచోటు.

క. జనములు సూచుచునుండఁగఁ, జనదు
మలము మూత్రమును విసర్జింపఁగ నప్పను
లకు శౌచాచరణం, బునకు నవశ్యంబు
నోలములు గావలయున్. భార. అను. 3. 282.

క. దూరగ్రామంబునఁ బని, పే రొక్కటి చెప్పి
కపట పేశలమృదుభాషారసమునఁ దేల్చి
గృహద్వారము వీడుకొని పోయి తగు
నోలమునన్.

మ. పగలెల్లన్ వెలి నిల్చి రాతి రరుదొంగిన్
స్వగేహంబునట్టుగమీఁదన్ వసియించి.
కేయూర. 3. 288, 289.

2. దాటు, మాటు, మఱుఁగుపాటు; దాఁపఱికము.

గీ. భావజన్మనిపూనికి పారమెద్ద, నన్ను బంటు
గా నేలుము నలినవదన, యింక నీసిగ్గుతెర
యోల మేల నీకు. భాం. విరా. 2. 118.

చ. వననిధినీటనిల్చి ఖగవల్లభుతో నొకకూర్మ
ముఖ్యుఁ డిట్లనియె మదీయబంధునివహం
బులు దేవరవాతఁ ద్రుంగె నేన నిలిచి
నాఁడ నిప్పటికి నాకుఁ దొలంగినఁ బోదు
నీకు నాకు నొకటి పన్నిదంబు నమకూ
రునె యోలముమాని చెప్పుమా. కేయూర. 3. 56. కు. సం. 11. 624.

విశే. 1. మఱుఁగైనది, రహస్యమైనది.

సీ. ఇయ్యోల మగుచోటనిందాఁకఁ దెలుపుండు గాఢంబుగా నన్నుఁ గౌఁగిలించె. భాగ. 10. పూ. 1038.

2. గంభీరము, లోఁతైనది.

చ. సుదతులనున్న క్రొవ్వెదలఁ జొచ్చెనొ కాంతల రోమరేఖలం, దొదిఁగెనొ పుష్పకోమలల యోలపునాభుల లీనమయ్యెనో, ముదితల చూడ్కిఁ జేరెనొకొ ముగ్ధలరెప్పలలోన డాఁగెనో, వెదకిన లేకపోయె నభివృద్ధతమంబు విధూదయంబునన్. కవిక. 4. 131.

ఓలముకొను - చాటుచేసికొను

వ. ఇట్లెట్టకేనియుం బరమేశ్వరావాసంబు సొత్తెంచి దహనాంబకు దృష్టిఁ దప్పించి కెలనం దమాలలతావేష్టితాశోకసహకారంబు నోలంబుగొని త్రినయనుం గనుగొని .... కు. సం. 5. 494.

జ: ఓలమాసగొను^{1}, ఓలిమి.

ఓలము^{2} వి. దేహము.

శా. ఓలంబాసకు నేక మత్స్యంబుతో నుప్పొంగి పెక్కుఁడులున్, లీలాకారమునన్ గొలంకు నడుమ న్మిట్టాడునక్రంబుతోఁ, జాలంగయ్యము చేసి చిక్కనమదస్త్రంబెఁ మస్వామి మై, కేలం బట్టి నిమిర్చినట్టిహరికై కృష్ణాంబుభృన్మూర్తికై. అహ్వ. 4 320.

జ: ఓలమాసగొను^{2}.

ఓలము సం. విశే. (అ. ఆ. అ.) తడిసినది. వి. అ. పుం. కంద, సూరణము (వ్యు. వి.)

ఓలలనాడు - ఓలాడు.

క. కలలోనఁ గన్నరూపముఁ, గలలోవన కౌఁగిలింపఁ గంటిఁ బిదప నో, లలనా నీపలుకులనో, లలనాడితిఁ గాని పతిఁ దలంప నెఱుంగన్. ఉ. హరి. 5. 107.

ఓలలాట వి. (√ఓలలాడు) ఓలలాడుట, జలక్రీడ

సీ. పడఁతు లొక్కరొకళ్లపైఁ జల్లుజలబిందు లొడలు సోఁకినఁ జోక యోర్చియోర్చి, యోలలాటలతమి నొండొరుఁ దఱుము చెల్వలడాక కులుకక మెలఁగి మెలఁగి. ప్రభా. 2. 106.

ఓలలాడు - ఓలాడు అ. క్రి. (ఓలలు+అడు.) జలక్రీడచేయు, ఈఁదు; స్నానముచేయు.

క. ... కొలనన్, గేళీలాలసగతి డిగి, యాళీనివహంబు లోలలాడెడు వేళన్. మనుచ. 8. 85.

గీ. అప్రమేయుండు విష్ణుండు నాదికాల, బుద్ధిసర్వంబు మానసంబునఁ దలంచి, యోగనిద్రానుభవకేళి నోలలాడె, నింద్రియార్థాస్తరణభుజగేంద్రశయ్య. వరాహ. 7. 11.

గీ. ...సంభృతోత్సాహలీల, నుబ్బి భూతబేతాళంబు లోలలాడ, నిట్టలంబగు నెత్తురుటేఱు పఱపె, భార. ద్రో. 1. 146.

వ. తుల్యభాగతోయంబుల మునుఁగుదము కణ్వవాహిని నవగాహింతము కాంతేయంబున నోలలాడుదము. భీమ. 6. 106.

ఓలలార్చు - ఓలార్చు, స. క్రి. (ఓలలాడు) ఓలలాడించు, (జలాదులందు) విహరింపఁజేయు, స్నానమాడఁజేయు.

వ. రక్తనదీప్రవాహంబు భవదీయ సేనామధ్యంబునం బఱపి బేతాళక్రవ్యాదాది భూతంబుల నోలలార్చె....భార. భీష్మ. 2. 166.

ఆ. ...వసుమతీశు, భక్తి నోలలార్చి భగవత్ప్రపన్నుఁగాఁ, జేసి.... ఆము. 4. 5.

(కృష్ణుని) సీ. గంగఁ గాటుకకొండ గప్పు నొప్పిదము దళ్కొత్తనావులపాల నోలలార్చి. పాండు. 2. 109. (అభిషేకించు అని భావము.)

ఓలాకు వి. 1. అలయిక, శ్రమము. 2. వ్యాకులత, క్షోభము. (చూ. ఓలాకుపడు.)

జ: ఓలాకుపడు.

ఓలాకుపడు అ. క్రి. (√ఓలాకు) 1. అలయు, శ్రమపడు.

వ. తరుణతరుణీజనంబులు..వినోదంబుల నదటు

మీఁటి కడచి చనం బఁగ్వాంధజరఠ ప్రముఖులు క్రుస్సి యోలాకుపడ నెడనెడం గావలితగువారు నడపింప.. హరి. పూ. 6. 22.

2. **క్షోభపడు, వ్యాకులపడు.**

వ. సుశర్మయు .... గోగణంబులయగపాటూహించి జతనంబుతో నడచుచుండియు వెసఁ గుందక వేగిరంపుఁబయనంబు లయ్యును బ్రజల నోలాకుపడనీక ... వేగులవారివలన విరాటు తొట్టులున్నయెడ యెఱింగి కదుపులం గార్చచ్చుచందంబునం బొదివి వెలిచిన. భార. విరా. 3 131.

ఓలాడు - ఓలలాడు, ఓలలనాడు. (ఓల¹ + ఆడు.)
అ. క్రి. (జలాదులందు) విహరించు, జలకమాడు.

గీ. అలసి చెమటలు వాయ నోలాడఁ దలఁచి. యయా. 3. 54.

మ. కురిసెం బువ్వులవాన చూపఱులచూడ్కుల్ వేడ్క నోలాడఁగా. రాజ. చ. 1. 88.

ఓలార్చు రుచు) - ఓలలార్చు. స. క్రి. (√ఓలాడు) ఓలాడఁజేయు. (జలాదులందు) విహరింపఁజేయు.

దండ... సౌఖ్యవారాశి నోలార్చవే .... పారి. 8. 38,

శా. ఒయ్యం జేరఁగ వచ్చి మాశివుని నే నోలార్చెదం గానఁ దే,వయ్యా యిటురసంబు తుంమెఁ డనుచుం బ్రార్థించి నేమించినన్. హరి. 2. 7. (ఇట - అభిషేకించు అని భావము.)

ఓలి¹ వి. సం. ఆళిః. (ప్రా. ఓలీ-ఇది తృతీయాంతము గానే ప్రయోగములందుఁ గనఁబడుచున్నది.)
1. వరుస, క్రమము.

గీ. ఒగి వరుస యోలి సొరిదినా నోజనాఁగఁ, గ్రమమునకు నాఖ్యలు...అం. శే. 16.

(చంద్రోపాలంభము.) ఉ. ఎందఱో, వేలుపులోలిమై ననుభవించిన రెండవయావిషంబు ని,ర్మూలము గాక యున్నయది ముద్దియ పాంథులపాప మెట్టిదో. నైష. 2. 121.

ఉ. అమ్మెయిఁ బాపముల్ వోలియునంతకు దుఃఖములంది కీట,జ,న్మమ్ములఁ బక్షియోనులఁ గ్రమంబునఁ బొంది మృగత్వమానుష,త్వమ్ములనోలిఁ బొందుదురు.... భార. అను. 5. 172

2. వాక్యాలంకారముగా నుపయోగింపఁ బడి కొన్నిపట్ల సందర్భానుసారముగా 'బాగు, సంపూర్ణత' మున్నగు నర్థములనిచ్చును.

గీ. ఏల మ్రింగితి వాతాపి నిల్వలు నిల, నేల త్రోచితి దివినుండి యోలి నహుషు. కాశీ. 2 157.

గీ. వాఙ్మనసగోచరేతరాద్వైత రాగ, జలధి నపుడోలిఁ దేలి రాజన్యమౌళి, ఘనతరాశ్చర్యశాలియై...వసు 2. 69 (ఓలిన్:- బాగుగా అని భావము.)

గీ. స్త్రీలు దుర్జనగోష్ఠి వర్జించి కులము, శీలమును గొల్ల పుచ్చక యోలి భర్తృ,వశత వర్తించిరేని వైవస్వతాల,యంబుఁ జొరక ప్రవేశింతు రమరపురిని. జాహ్నవీ. 8. 79. (ఓలిన్:- నిండుగా అని భావము.)

ఓలి² వి. ఉంకువ, కన్యాశుల్కము.

ఆ. ఓజమాలుపొలఁతి యోలిమూటలు చేటు, పోటు కెడలుబంటు కూటిచేటు, పనికిమాలు తొత్తు బత్తెంబుచేటురా. వేమన. 2. 17. ఆం. భా 2. 179.

సా. ఓలి తక్కువ యని గ్రుడ్డిదానిని బెండ్లియాడిన నెలకు మూఁడావము లగును

ఓళిగ - హోళిగ. వి. భక్ష్యవిశేషము, బొబ్బట్టు. (శ. ర.)

ఓలిమి - ఓలము¹. వి. చాటు, మఱుఁగు.

గీ. మఱుఁగు చాటోల మోలిమి మాటు మూఁత, యనఁగ వ్యవధానమౌ .. ఆం. భా. 1, 76.

ఓల్లము సం. - ఓలము. (మే ని.)

ఓవము - ఓదము. వి. ఏనుఁగు మున్నగువానిని బట్టు కొనుటకై త్రవ్వినగోయి, అవపాతము

గీ అనుచుఁ బలుకుచు నట వీరు లటవి కిటుల, వలలు ఘటియించి నరగ నోవములు ద్రవ్వి.

జోను లమరించి తెరలెత్తి పోఁగువాఱి,
చుట్టియునుకుల మేకములఁ జోపువెట్ట. రా.
వి. 3. 58.

సీ. ఎలయించి నేల్పు తేఁ డెక్కు నేమఁగు
నైన, నోవంబులోపలఁ ద్రోవఁ గలము.
వరాహ. 4. 75.

ఓవరి వి. (సం. అపవరకః ప్రా. ఓవరఅ. క. ఓవరి.) 1. లోపలిగది, గర్భాగారము; ఇల్లు.

ద్వి. చంద్రశాలలఁ గేళిసౌధవీథికలఁ, జంద్ర
కాంతశిలావిశాలవేదికల, గాజుటోవరుల
బంగరు పడుకిండ్ల. రం. రా. బాల. 83.
పా. 11. పం.

ఉ ఓవరిలోన గొందిదెస నున్నవి యెన్నియె
యెన్నఁ బెద్దభాం,డావలి .... హరి. పూ.
5 218.

క. నఁ పతివప్రముఖసర,త్పరిసరమున నోల
మైన పట్టున నావు,ష్కరికకు నేకత మొక
యో,వరి గలుగుట నందుఁ జని యవారిణ
నచ్చోన్. దశకు. 7. 100.

2. చంద్రశాల, శిరోగృహము.

ఉ. ఆపురి మించుటోవరుల నాడు మెలంతల
గావ మాధురిన్, బ్రాపితజీవలయ్యును
దదగ్రమణిప్రతిమల్ నిమేషము. ద్రాపలి
కాదివై కృతముఁ దాల్పవు ప్రాంతపరిభ్రమ
త్త్రియా,మాపతిబింబనిర్గళదమందసుధారస
ధారఁ దోఁగుటన్. హ. వ. 1. 8.

సీ. ఓవరిపైని సీకునికిఁ గావించిరే బజగెడి యని
దూఱు కావగారు శుక. 3. 204.

తీఁగెయోవరి - లతాగృహము.

వ. పల్లవసముల్లసితం బగు సహకారంబునీడ
మవ్వంపుఁదీఁగెయోవరిం బుప్పొడి నొప్పె
డ యరఁగుమీఁద...పి. శకుం. 3. 40

ఓవిరము – ఓగిరము.

వ. వంగేశ్వరదేవరకూం బరివారదేవతలకూ
...మాపటిఓవిరం బియ్యం. ఈ ఓవిరాల
పప్పునకుం బెసలు మా. 3. ఈ ఓవిరాలకు
వెయి పోలభు. 8. 1178. దుర్గి. శా.

ఓవు – ఒప్పు. అ. క్రి. సరిపడు, గిట్టు, అనుకూలమగు.

ఉ. ఓవరవైశ్యవంశగలశోదధిచారుహిమాంశు
రేఖనీ,వోవనివారిముందఱ నయో మగ
నిం గడకాలఁ ద్రోచి నేఁ,డివసుధేశునిం
గలయ నెంచితివెట్లు...శుక. 1. 70.

ఓషణము సం. వి. అ. పుం. కటురసము, కారము.

ఓషణి సం. వి. ఈ. స్త్రీ. శాకభేదము (వృ. వి.)

ఓషధి సం. వి. ఇ. ఈ. స్త్రీ 1. ఫలించినతోడనే నశించెడి వరి అరఁటిచెట్టు, మొ. 2. మందున కుపయోగించుమొక్క తీఁగ, మొ. 3. దీపమువలె వెలుఁగు తృణజ్యోతి, జ్యోతిష్మతి. (వృ. వి.)

ఓషధిధరుఁడు సం. వి. అ. పుం. 1. మందుమూలికలమ్మువాఁడు. 2. వైద్యుఁడు.

ఓషధిప్రస్థము సం. వి. అ. పుం. హిమాలయమందలి యొకానొక పెద్దపట్టనము.

ఓషధీశుఁడు సం. వి. అ. పుం. చంద్రుఁడు (ఇట్లే ఓషధిపతి, ఓషధినాథుఁడు, మొ.)

ఓషము సం. వి. అ. పుం. కాల్చుట.

ఓష్ఠకుఁడు సం. విణ. (అ. ష్ఠికా. అ.) పెదవులను అలంకరించుకొనువాఁడు.

ఓష్ఠజాహము సం. వి. అ. న. పెదవియొక్క మూలము.

ఓష్ఠపుష్పము సం వి. అ. పుం. బంధూకము, మంకెనచెట్టు. న. మంకెనపువ్వు.

ఓష్ఠప్రకోపము సం. వి. అ. పుం. ఒకవిధమగు పెదవిరోగము.

ఓష్ఠము సం. వి. అ. పుం. – ఉష్ణాహారముచేతఁ గాదునది – పెదవి.

ఓష్ఠి సం. వి. ఈ. స్త్రీ. - ఓష్ఠతుల్యమగు ఫలముల నిచ్చునది - బింబిక, దొండతీఁగ,

ఓష్ఠ్యము సం. విణ. (అ. అ. అ.) 1. పెదవులయందున్నది. 2. పెదవులయందుఁబుట్టునది. (ప, ఫ, బ, భ - మొ.)

ఓష్ణము సం. విణ. (అ. అ. అ.) నులివెచ్చనైనది,

ఇంచుక వేఁడియైనది, వి. అ. పుం. ఇంచుక వేఁడి, నులివెచ్చన.

ఓసరించు స. క్రి. (√ఓసరు.) 1. తొలఁగజేయు, అపసరిల్లఁజేయు.

ద్వి. పొంగి చిమ్ముటకుఁగఁ బోపుచుఁ జీర, కొంగోసరించు పెన్వెంగలియట్ల చెల్లుఁ బొమ్మని సన్న్యసింపఁ బోవుచును.నిల్లప్పగించు నయ్యెబ్బందియట్ల. బస. పు. 8. 1140. పం.

గీ. సారె జంకించె దేటికే సాంసాకి. యేల మేనోసరించెదే యిగురుఁబోఁడి. దశా. 9 285.

2. విడుచు, త్యజించు; విసర్జించు.

గీ. మలినవర్త్ముఁడును సుధాలలితమూర్తి, మించి వర్తించుమతిలేని మేదకుండు, మౌని వర్యులఁ జదివించు మఱ్ఱినీడఁ, బంచముఖు వీట మే నోసరించె నేని. పాండు. 1. 101. (మేనోసరించు - చచ్చు, మరణించు.)

గీ. ముటపముల నుజ్జగించినముగుదనడుపుఁ, గలికి చూపుల వీడ్కొన్నకన్నుఁగవయుఁ, జిఱునగవు నోసరించినచిగురుమోవి, యింతి మది భీతి వెలుపలి కెఱుక సేయ. ఉ. హరి. 1. 57.

ఉ. ...ఈ,దాసరి నోసరింపవలదా సరివేశ్యలు నవ్వకుండఁగన్. వైజ. 8. 94.

క. అని యిట్లు దేవతా ప్రార్థన మాపాదించి గురులఁ బ్రణుతించి పురాతనకవుల నెంచి దుష్కవి, జడపశువుల నోసరించి సమ్మద మొదవన్. నిరం. 1. 10.

అ. క్రి. 1. ఓసరిల్లు, అపసరిల్లు, తొలఁగు; అంతరించు, పోవు.

వ. తడసినఁ గర్జంబు దప్పు నితనికి నోసరించి పోవలయు...భార. ద్రో. 4. 12.

వ. భయంకరంబగు నతి సంకులంబున సామజ వాజిరథంబుల యుఱవడికి నోసరింపని కాలుబలంబులు...భార. భీష్మ. 1, 267. కు. సం. 4. 457.

శా. ...కూర్కులు సందడించె వడ చండించెన్ మృదామోదముల్,గాంచెన్ వాతెఱ యోసరించెఁ ద్రిదశుల్ నానాఁటికిన్ బోటికిన్. విజ. వి. 2. 36.

2. విముఖుఁడగు, ఇష్టపడకుండు.

చ. ఘనుఁ డతఁ డేఁగుదెంచి సరిగద్దియ నుండ నగారి శైలఖం,డవకథ చారణాళి పొగడన్ నిజసన్నుతి కోసరించు నే,ర్పునఁ దలవంచి పీఠతటరూఢమణిన్ బొటవ్రేల మీటు.... వసు. 1. 122.

ఓసరింత వి. (√ఓసరించు) ఓసరిల్లుట.

(ఎడతెఱపి)

చ. వలపులరాజువేడబమొ వారలయద్భుత మోహాభారమో. తెలియదు నిచ్చలున్ దనివి దీరని ముచ్చట లోసరింత లే,కలరెడి కౌఁగిలింత లెడ లన్నది విన్నది లేని కూర్ములున్, గలఁకలు గానికూటములుఁ గల్గిరమించిర మించి రర్వురున్. ఉ. రా. 6. 165.

ఓసరిల్లు(లు) అ. క్రి. (√ఓసరు.) 1. ఒదుఁగు, అపసరిల్లు, తొలఁగు; (పని మొదలగువాని నుండి) తప్పుకొను.

క. ఓసరిలి పఱచుమృగముల,నేనియు డాసిన మృగముల నెగచి భుజాసిన్, వ్రేసియుఁ జంపెను మృగయా,వ్యాసక్తి నపారఘోర వన్యమృగాళిన్. భార. ఆది. 4. 18.

సీ. ఎదురుగాఁ జనుదెంచు నిందీవరాక్షుల కొయ్యనఁ దెరు విచ్చి యోసరిల్లు. నైష. 3. 64.

గీ. ... చొచ్చెఁ బ్రీతిసఖుఁడుఁ దాను రథ ఘోటకశకటకంటి, యూథ సంబాధముల కొయ్య నోసరిలుచు, మందగతి నోరుగల్లు గోవిందశర్మ. క్రీడా. 132.

గీ. అరయ నిది యెంతపని యైన వయ్యెఁ గాని, యోసరిలవచ్చునే మన కొడయఁడైన బ్రాహ్మణుఁడు కోరి చెప్పినపనుల కెల్లఁ,బూని వేగంబ యరుగక మానరాదు. హరిశ్చం. 5. 22.

2. తగ్గు.

గీ. ఓసరిలెఁ దగ్గెఁ దఱిఁగె నా నొప్పు దక్కు-
వాయె ననుమాట....ఆం. భా. 3. 95.

ఓసరు – ఓసరిల్లు. అ. క్రి. (సం. అపసృ. ప్రా. అవసర ఇ. క. ఓసరిసు, ఓసర.) తొలఁగు, అపసరిల్లు.

ద్వి. అదిరిపాటున నొంటి నరిగితి వేని, ముదిత
నీపైఁ జాల మోహింపఁగలదు, నోజ గా
దని నీవె యోసరితేని, రాజుతోఁ జెప్ప
వైరమ్ము ఘటించు. ద్వి. సారంగ. 1. 17.
పొ. 14. పఁ.

జ: ఓసరించు, ఓసరింత, ఓసరిల్లు.

ఓసి(సీ) అవ్య. నీచమిత్రస్త్రీసంబోధనమున నుపయుక్తము.

ఉ ఓసి దురాత్మురాల...మనుచ. 4. 82.

ఉ. ఓసి యిదేమి యీ నడత యెప్పుడు సాధ్వి
వటంచు నమ్మితిఁ. శశాం. 4. 14.

శా ఓసీ నీకొఱఁగామియే యిది ... కళా.
3. 216.

ఓహటము వి. వెనుదీయుట. (శ. ర. చ. ని. చూ. ఓహటించు.

జ: ఓహటించు, ఓహటిలు.

ఓహటించు – ఓహటిలు. అ. క్రి. (√ఓహటము.)

1. వెనుదీయు.

గీ. ఆహవంబునయందు నీ వోహటించి, పోవ
నడివచ్చు నడికంటెఁ జావు మేలు. భార.
స్త్రీ. 2. 38.

చ. నెప మిడి యోహటించి యిటు నీవు దొలం
గినఁ బోవవచ్చునే, కుపితమనస్కుఁడై
నరుఁడు గూల్పఁ గ్రమంబున దొడ్డ లెల్లఁ
జన్నపిదప నెట్లుఁ జచ్చెదు...భార. ఉద్యో.
4. 249. ఆం. శే 12.

2. జంకు, భయపడు.

ఆ. మర్మభేదులైన మార్గణంబుల కోహటించి
సిగ్గుఁ జలము డిగ్గఁ ద్రావి, యెల్లజనులుఁ
జూడఁ బొల్లఁదనంబున, కోర్చి యక్కు-
మారుఁ డోడి పాఱె. భార. కర్ణ. 1. 188.

చ. నగరి సమీపమైన నర నాథునిసన్నిధి కోహ
టించి నెమ్మొగము వివర్ణతం బొరయ
మోసల నల్లన తేరు డిగ్గి నెవ్వగ దలకొన్న
ద్రేఁగడరి వ్రాలుగతిం దలవాంచి యేఁగె
సౌమ్యగుణవిభాసి లక్ష్మణకుమారకుఁ డా
నృపుఁ డున్నచోటికిన్. నిర్వ. 9. 69.

3. ఓడు.

గీ. నవసమాగమ వేళ నయ్యవసరమున, మవి
ద లజ్జాభరంబున కోహటించి, యెదుపడి
నేసె నలరాజునంతవాఁడు, నరయ నెవ్వా
ని సొమ్ము జయాపజయములు. నైష.
7. 168.

సీ. ఓహటించె ననంగ నోడె నంచును దోఁచు
...ఆం. భా. 3. 97.

ఓహటిలు(ల్లు) – ఓహటించు. అ. క్రి. 1. భయపడు. జంకు.

(శివునిఁగూర్చి పార్వతి యన్నమాట.) క.
అకటా పదుగురలోఁ బదు, నొకఁ డైతి వి
దేమి నాథ యొనరఁగ మునినాయకుని
తపస్థితి వేఱొక, టికి వ్రజికి దాన నోహటిల
నేమిటికిన్. చంద్రా. 3. 185.

2. స్రుక్కు, అలయు.

క. తాపసనాథుఁడు పలికినఁ, దాపసనాథుఁ
డగు రాజతనయుఁడు ముంజే, మోపి మొగ
మెత్తి నెమ్మన, మోపిక లే కోహటిల్లి
యుసురసు రనుచున్. సారంగ. 8. 134.

3. రూపఱు, లయమందు.

గీ. కంతుఁడును నీవిధుండు నొక్కంత వారు,
సఖ్యమీయిద్దఱకు నొప్పు సదృశు లగుట,
ముదిత యొక్కండు హరుని వెన్నుదుటి
కంట, నొకఁడు కంసారి కుండికంట నోహ
టిలిరి. నైష. 8. 179.

శ్లో. స్థానే విధోర్వ్యామదనస్య సఖ్యం, సశంభు
నేత్రే జ్వలతి ప్రలీనః, అయం లయం గచ్ఛతి
దర్శభాజి, భాస్వన్మయే చక్షుషి చాది
పుంసః. సం. నైష. 22. 89.

ఓహరిసాహరి అవ్య. ద్రు. అహమహమికతో, సాహంకారముగా.

వ. ...ఉభయబలంబులుం బురికొని యోహరిసాహరిం బెనంగుచుండె ... భార. ద్రో. 3. 140.

ఉ. మత్తగజంబులీలఁ జిలుమామిళ్ల వేంకటరామ శౌరి పుత్రోత్తముఁ డైన రామవిభుఁ డోహరి సాహరి శత్రుకోటిపైఁ గత్తి జరినదూసి యెసకం బెసఁగన్ జళిపింప...కృ. శకుం. 1. 80.

ఉ. అహారిఁ జూచి వేలుపు లహంకరణంబుల దైత్యసేనతో, నోహరిసాహరిం బెనఁగ ...వరాహ. 6. 114.

సీ. ఓహరిసాహరి నుయ్యాల చేరుగా వెనుకొంచుఁ దేలుచుఁ బెనఁగునెడలు. భార. విరా. 3. 164.

ఉ. ఓహరిసాహరిం బ్రథమ మొత్తెడుధారల గాడ్పు లేటవా,ల్గా హతి నిడ్చి ... ఆము. 4. 93. (ఎడతెగక, అవిచ్ఛిన్నముగా - అని భావము)

క పురికొనుచుం దెరలుచు నో,హరిసాహరి నొక్కచోట నలవడు నొకచో, విరియు నొకచోటఁ దిరుగుం, దిరుగక యొకచోట రెండు తెఱఁగులు నొచ్చున్. భార. భీష్మ 2. 173.

(గుంపులుగుంపులుగా- అని భావము.)

వి. అహమహమిక.

సీ. అహమహమిక పేరు రహికెక్కు నోహరిసాహరి యనఁగను...ఆం. భా. 2. 221.

ఓహా - ఓహో. (చూ. ఓహోహా.)

జ. ఓహోహా.

ఓహో - ఓహా. అవ్య. (సం. అహో. క. త. ఒహో)

1. సంబోధనమునందువచ్చును

క. ...ఓ,హో తడక క్రమ్మఱు మని,యాతతభయుఁ గ్రమ్మఱించె నాస్తికుఁ డెడఁ. భార. ఆది. 2. 224.

శా ఓహో నామొఱ యెవ్వరున్ విననియట్లున్నా రోశం బైన మీ,బాహాదర్ప మెలర్పఁ దాఁకఁదగదే.. భా. రా. అర. 2. 109.

2. పిలుపునకు మాఱుపలుకుటయం దుపయోగింపఁబడును.

సీ. పిలువకుండఁగ నైనఁ బలుకు నోహోయని బయలూఁతగొనఁ జూచుఁ బాఱఁ జూచు. కవిక. 4. 161.

3. ఆశ్చర్యప్రశంసాదులనుదెలుపును.

(ఆశ్చర్యమునకు)

శా. ఓహో విస్మయ మంచు నే మనసులో నూహింపనమ్మౌని భూ,యోహుంకారము చేసినఁ....వరాహ. 9. 140.

(ప్రశంసకు)

క. ఓహో యనువారును బహు,భావవిరామోదములకుఁ దలలూఁచుచుఁ దా,రాహా యనియెడువారలు, నై హేమమయాసనముల నధివసియింపన్. వరాహ. 10. 4.

(అధిక్షేపమునకు)

మ. కడుఁ జోద్యం బిది పంచభూతపరిపాకప్రాప్తచైతన్య మీ,యొడలే యాత్మను సత్యవాదులఁట యోహో నాస్తికుల్ దేహముం, బడఁ గానాత్మయు వేఱయుండు నని దబ్బర్లాడు వారాస్తికుల్, పుడమిం బూజ్యులు నైనవారలఁట యీ బొంకుల్ వినం బోలునే. ప్రబోధ. 2. 32.

వా. ...కామశా,స్త్రోపాధ్యాయిని నా వచించెదవు మే లోహో త్రయీధర్మముల్. పాపంబుల్ రతిపుణ్యమంచు ... మనుచ. 2. 64.

జ: ఓహోరె, ఓహోహో.

ఓహోరె(రే) అవ్య. (ఓహో+రె.) బహి, ఆశ్చర్యప్రశంసాదులను దెలుపును.

మత్త. ధార తప్పక చెప్ప నేర్తు వుదారవాక్పటుత్వ మో,హోరె నాఁగఁ బ్రబంధ మొక్కటి యొక్క నాఁటనె.. సమీర 1. 15.

సీ. చల్లనై యోహోరె యుల్లాసిత మొసంగె స్ఫురితవిస్ఫూర్తి తాపురె స్ఫురించె. సమీర. 6. 218.

శా. ఔరా మీటు బళిరె కంపిత మహో యాందోళితస్ఫూర్తి హో, హోరే మూర్ఛన వాపురే శ్రుతులు మే ఉల్లాసిత ప్రౌఢి .... చంద్ర. 1. 127.

ఓహోహా - ఓహోహో. **అవ్య.** (ఓహో + ఓహా) ఆశ్చర్యాదులను దెలుపును.

మ. ...శూన్యమనస్కుఁడై ధనమదాంధుల్ మెచ్చఁ గల్పద్రు భూజముఁ డోహోహా వృథా విడంబ మగు తృష్ణం జేసి యేయే విహేళనముల్ సల్పునొకో యిఁకన్...మల్ల. వైరా. 4.

ఉ. మోహకరస్తనోచ్చలనముల్ గనిపింపఁగ వేసవిన్ ప్రపా. గేహవిలాసినుల్ పసిండి గిండ్ల జలంబులు దేరఁ బాంథులో, హోహా లసత్పయోధరము లున్నతపుంగలశంబు లంగభూ, దాహము దీర్చికొందుము గదా దయచేసిన నంద్రు నవ్వుచున్. కవిరా. 4. 14.

ఓహోహో - ఓహోహా. **అవ్య** (ఓహో + ఓహో) ఆశ్చర్యసంతాపప్రశంసాదులను దెలుపును.

శా. ఓహోహో యిది యేమి యంచు సభలోనున్నట్టిదైత్యాధిపుల్, హాహాకారమునం గలంగుచును...దశా. 4. 172.

ఔ

ఔ ఉభ. ఒకానొక యక్షరము.

(పెక్కు పట్ల తత్సమేతరపదములలోని 'ఔ' కారమునకు **'అవు'ను, 'అవు'** నకు ఔకారమును వికల్పముగా వచ్చును చూ. అహోబల పండితీయము. 406 పు ఉదా. ఔను, అవును – కౌను, కవును.)

ఔ – అగు

అ క్రి. (అవు)

మ. ... హింసయదియౌనో కాదో ... భార. అర. 5. 57.

అవ్య. ద్రు. (అట్లే)

ఉ. పర్వతపార్శ్వభాముసుతపై ననురాగము సంప్రరూఢమై, శర్వునిచిత్తవృత్తి గొనసాగుచునుండుట గానవచ్చుటం, బూర్వపుఁ దప్పుఁ జేసి వెతఁ గొందుచునున్న యనంగుఁ డెంతయున్, నిర్వృతిఁ జెందె నౌఁ దవదునీతిఫలించి తపంబు పండివగ. హర 4. 44 (అది సహజమే – అని భావము

(ప్రశంసను దెలుపును)

చ ...భట్టహర్షునికవితాగుంభములు సోమరిపోతులు కొందఱయ్యె నౌ, నని కొనియాడ నేర రది యట్టిద.. నైష 1. 17.

ఔలెండు – అగులెండు. (చూ. అగు - ఔను + లెండు.) సరేలెండు. (ఇది వ్యతిరేకలక్షణచే అసమ్మతిని దెలుపును.)

శా. ఔ లెం దేమిటిమాట హా పయనమూ హాస్యానకుం బల్కుటో. శశాం. 2. 182.

క. ఔ లెండ యేటిమాటలు, మేలే యిది బ్రదికినట్టి మీఁదటఁగద యా, జోలి...శుక. 2. 150

ఔలెమ్మ(లే) - అగులెమ్మ (చూ. అగు - ఔను + లెమ్మ) ఏది యెట్లయినను గానిమ్ము:– అను నర్థము నిచ్చును.

మ ఇది భోజాత్మజ కిచ్చినం గినుకతో నేమంచు నూహించునో, మది సాత్రాజితి దాని కే నిపుడు ప్రేమన్ బంపినన్ దీని నెల్లిదముం జేసిన జాడఁ దోఁచునో యౌలెమ్మిందు నే నుక్కిఁ జెల్లదువో యేరికిఁ బంపఁగా ననుచు లీలన్ రుక్మిణీకాంతకున్.

చ కనుఁగవఁ దిన్ననవ్వు దొలఁకన్ మునినాధుని కన్ను సన్న నిచ్చిన...పారి. 1. 54. 55.

జః ఔఁగదే, ఔఁగా, ఔఁగాక, ఔఁగాదను, ఔఁబొమ్ము, ఔగాములు, మొ.

ఔ సం. వి. ఔ. పుం. అనంతుఁడు, శేషుఁడు.. **స్త్రీ.** విశ్వంభర, భూమి.

ఔఁగదే – అగు(వు)ఁగదే.

సీ. ఔఁగదే లావణ్యమౌఁగదే మాధుర్యమౌఁ
గదే సతినవయౌవనంబు. భాగ. 8. 305.

ఔఁగా – అగు(వు)ఁగా.

ఔఁగాక – అగు(వు)ఁగాక.

(అంగీకారమునుదెలుపును.)

క. అనవుడు వందలు నౌఁగా,కని సంతస
మంద నధిపుఁ డభిషేకించెన్, జను లెల్ల
సంప్రమోదం,బునఁ బొందఁగ నప్పు డతి
విభూతిం బ్రభులన్. భారం. ఉద్యో.
4. 141

ఔఁగాదను – అగు(వు)ఁగాదను

(ఆలోచించు)

ఉ. యాదవసింహ నాతలఁపు నప్పుఁడు వారల
పాటొకింత యౌఁ,గా దనుదాఁక లేదు
గలఁకంబడఁ జొచ్చె...ప్రభా. 1. 83.

(విమర్శించు.)

క. అన్నపటుమీఁద రాజవు,ని న్నౌఁ గాదనుట
నాదు నేరమి యైనం గన్నది యనకున్నను
విన,కున్నను గపట మది మనకు నొండొ
రులయెడన్. రాఘవ. 4. 103.

ఔఁగు – అవుఁగు. వి. భక్ష్యవిశేషము.

మ. ఇడి రమ్మౌనికి .... కుడుముల్ గారెలు
బెల్లమండెఁగలు నౌఁగు ల్కమ్మచాఁపట్లు
...రామా. 2. 115.

ఔఁబొమ్మ – అవుఁబొమ్మ.

ఔకాఁపు – అవుకాఁపు. వి. అద్దెకాఁపురము. (శ. ర.)

ఔకు – అవుకు.

ఔక్షకము సం. వి. అ. న. ఉక్షముల (ఎద్దుల) సమూహము

ఔక్షము సం. విణ. (అ. ఈ. అ.) ఎద్దులసంబంధమయినది.

ఔగాములు – అగు(వు)గాములు.

(సత్యాసత్యములు.)

(ప్రోత్తరంభమాట) క. అన నయ్యంగన నా
కే,మన నో రున్నయది మీర లనినంతయుఁ
జె,ల్లున మీ కౌగాములు దె,ల్ప నుపాయం
బొకటి గానఁబడు నందాఁకన్. కళా.
3. 180.

(సుఖదుఃఖములు)

వ. ఏకాంగుల నిరువదినలుగుర నిలిపి యా
యందఱయౌగాములు విచారించుచుం దమ
వారై యుండునట్లుగా యతి ముఖ్యుల
నిద్దఱఁ బట్టంబుగట్టి....పరమ. 5. 341.

(యుక్తాయుక్తములు, మంచిచెడ్డలు.)

వ. నే నతనియతిదైన్యాతిభారంబు భావించి
కారుణ్యపరవశత్వంబు నొందినదానవై
తక్కిన యౌగాములు లెక్క సేయక.
ప్రభా. 4. 3.

ఔగ్ర్యము సం. వి. అ. న. ఉగ్రత్వము, భయంకరత్వము, క్రూరత్వము.

ఔఘళము – అవఘళము, అవుఘళము.

వి. (అతిశయము, పెంపు.)

గీ. ఔర కరివాఁడి చూపుల యౌఘళంబు.
పాండు. 1. 117.

ఔచితి సం. వి. ఈ. స్త్రీ. – ఔచిత్యము.

ఔచిత్యము సం. వి. అ. న. ఉచితత్వము. యుక్తత్వము.

ఔజసము సం. వి. అ. న. బంగారు. (వై. ని.)

ఔజసికుఁడు సం విణ. (అ ఈ. అ.) ఓజస్సుతోఁ బ్రవర్తిల్లువాఁడు, ఓజస్సుకలవాఁడు. (బలవంతుఁడు, శూరుఁడు, మొ.)

ఔజస్యము సం. వి. అ. న. ఓజస్సు.

ఔఝ^{1} – అవుఝ^{1}

ఔఝ^{2} – అవుఝ^{2}.

ఔజ్జ్వల్యము సం. వి అ న ఉజ్జ్వలత్వము. తళతళమనుజిగి.

ఔడవము సం. విణ. (అ. ఈ. అ.) ఉడువులకు (నక్షత్రములకు) సంబంధించినది. వి. అ. పుం. (సంగీ) అయిదుస్వరములు గలరాగము, ఓడవము.

ఔడు – అవుడు. వి. (సం. ఓష్ఠః. శ. అవుడు)

పెదవి అధరము.

ఆ. అలిగి యౌడు గఱచి యాఁకటి వెలుచన, నిలువలేక...భార. ఆది. 6. 291.

శ్లో. త్రిశిఖాం భ్రుకుటిం కృత్వా, సందశ్య దశనచ్ఛదం. సం. భా. ఆది 177. 31.

గీ. తనబలము నేలపాలైనయునికిఁ జూచి, యలిగి యనరణ్యభూపాలుఁ డౌడుగఱచి. ఉ. రా. 3. 162.

2. దంతము, పల్లు.

సీ. ....అలరు దంతంబు వేరౌడనంగ ఆం. శే. 4.

ద్వి. అదె గవాక్షుం డనునతఁ డాలమునకుఁ, ద్రిదశారి యౌడులు దీఁటుచున్నాఁడు. రం. రా. యు 380. పా. 25. పం.

ఔడుంబరము సం — ఔదుంబరము.

ఔడుపము సం. విశ (అ. ఈ అ) ఉడుపసంబంధమయినది

ఔడుపికుఁడు సం విశ. (అ. ఈ. అ.) 1. ఉడుపముచేత దాఁటువాఁడు. 2 ఉడుపముమీఁద తీసికొనిపోవువాడు.

ఔడ్రుఁడు సం. వి అ. పుం 1. ఓడ్రదేశపువాఁడు. 2. ఓడ్రదేశపురాజు (ఔఢ్రుఁడు. అని కొందఱు.)

ఔత్కట్యము సం. వి. అ న. ఉత్కటత్వము.

ఔత్కృష్ట్యము సం. వి. అ. న. ఉత్కృష్టత్వము.

ఔత్తరపథికుఁడు సం. విశ. (అ. ఈ. అ.) ఉత్తరపథమునఁబోవువాఁడు

ఔత్తరము సం. విశ. (అ. ఈ. అ.) 1. ఉత్తర దిక్కుననున్నది 2. తర్వాతిది. 3. తరింపఁజేయునది.

ఔత్తరాహుఁడు సం. విశ. (అ. ఈ అ.) ఉత్తరకాలమునఁ గాని ఉత్తరదేశమునఁ గానియున్నవాఁడు.

ఔత్తానపాది సం. వి. అ. పుం - ఉత్తానపాదుని కొడుకు - ధ్రువుఁడు.

ఔత్తానపాదుఁడు సం. వి. అ. పుం.- ఔత్తానపాది.

శ్లో. ధ్రువస్యౌత్తానపాదస్య బ్రహ్మర్షీణాం తథైవచ. సం. భార. అను. 6. 15.

ఔత్పత్తికము సం. విశ. (అ. ఈ. అ.) 1. ఉత్పత్తిచేతఁగలిగినది, స్వభావమువలనఁగలిగినది. 2. నిత్యము. (శబ్దార్థసంబంధము, మొ)

ఔత్పాతికము సం. విశ. (అ. ఈ. అ.) ఉత్పాతమును గలిగించునది. అశుభమునుసూచించునది.

ఔత్పాదము సం. విశ. (అ. ఈ. అ.) ఉత్పాదమును (పుట్టుకను) గూర్చి చెప్పునది,

ఔత్సంగికము సం. విశ. (అ. ఈ. అ.) ఒడిలోఁదీసికొనిపోవునది. ఒడిలోఁబెట్టికొని తీసికొనిపోవునది.

ఔత్సము సం. విశ. (అ. ఈ. అ.) ఉత్సమునందు (సెలయేటను) పుట్టినది.

ఔత్సర్గికము సం. విశ. (అ. ఈ అ.) 1 సామాన్యవిధికి సంబంధించినది. 2. విడుచునది, త్యజించునది. 3. స్వాభావికము. సహజము. (విల్యమ్సు.)

ఔత్సుక్యము సం. వి. అ. న. 1. ప్రియస్మరణాదులచేతఁగాలవిలంబము నోర్వలేమి, ఉత్సుకత్వము ఉత్కంఠ. 2. తీవ్రేచ్ఛ.

ఔదంచనము సం. విశ. (అ. ఈ. అ.) ఉదంచనమునకు (మూఁకుడు మున్నగువానికి) సంబంధించినది

ఔదకము సం. విశ. (అ ఈ. అ.) ఉదకసంబంధమయినది.

ఔదనికుఁడు సం. విశ. (అ. ఈ. అ.) వంటవాఁడు, సూపకారుఁడు,

ఔదపానము సం. విశ (అ. ఈ. అ.) 1. ఉదపానము (నూయి మొదలగువాని) నుండి వచ్చునది (పన్ను, మొ.) 2 ఉదపానసంబంధమయినది.

ఔదయికము సం. విశ (అ. ఈ అ.) 1. ఉదయకాలమున నున్నది. ఉదయకాలమందైనది. 2. అభివృద్ధి ప్రయోజనముగాఁ గలది, అభివృద్ధికి హేతువయినది.

ఔదరికుఁడు సం. విశ. (అ. ఈ. అ.) పొట్టబోసి

కొనుటయే ప్రయోజనముగాఁ గలవాఁడు, తిండియందే యాసక్తిగలవాఁడు.

ఔదల — అవుదల వి. (ఔ+తల) తల; ముందల.

సీ. ఔదలఁజదలేటి లేఁదరఁగలుజాలుఁడగు చందమామ నుయ్యాలలూఁప. హరి. ఉ. 6. 34.

సీ. కఱకులై పెరిఁగిన కుఱు వెండ్రుకలతోడ బట్టయౌదలఁ గావిపాగ యమర. నైష. 7. 93.

మ. తలవంపుల్ ఘటియించి తిందఱకుఁ గాంతా యింక నీ కేల యౌదల వంపన్. ఉ. రా. 1. 191.

సీ. ఔదల ముందల యన శిరోగ్రము మీఱు... ఆం. భా. 2. 145.

సీ. పెంపారు బలునెమ్మి పించె మౌదలఁ బూని నీలా. 1. 81.

ఔదలఁదన్ను — తలఁదన్ను; అధఃకరించు, మించు.

మ. ... వారలడోలాచలనోచ్చలచ్చరణముల్ త్రైవిష్టపస్త్రీలనౌదలఁ దన్నం జనునట్లు మించె... కళా. 1. 54.

ఔదలమోపుడించు — కార్యభారమును దొలఁగించు. రామా. 6. 75.

ఔదశ్వితము సం. విశే. (అ. ఈ. అ.) మజ్జిగతోఁ జేయఁబడినది. (భక్ష్యాది.)

ఔదశ్విత్కము సం. — ఔదశ్వితము.

ఔదస్థానుఁడు సం. విశే. (అ. ఈ. అ.) ఉదకమందు నిలుచుండుటకు నలవాటుపడినవాఁడు.

ఔదార్యము సం. వి. అ. న. — ఉదారత్వము — 1. దాతృత్వము. 2. మహత్త్వము, గొప్పతనము. 3. (అలం) ఒకానొక కావ్యగుణము.

ఔదాసీన్యము సం. వి. అ. న. — ఉదాసీనత్వము — 1. ఉపేక్ష, తాటస్థ్యము. 2. రాగనివృత్తి, వైరాగ్యము.

ఔదాస్యము సం. — ఔదాసీన్యము.

ఔదు — అవుదు. వి. నీటికాలువ.

వ. వలిమించు క్రొమ్ముంచుకౌదు లేఁది యూఁది, మనుచ. 3. 28.

ఔదుంబరము సం. విశే. (అ. ఈ. అ.) ఉదుంబర సంబంధమయినది. (ఫలాది) వి. అ. న. 1. కుష్ఠభేదము. 2. రాగి.

ఔద్గాత్రము సం. వి. అ. న. ఉద్గాతృత్వము; ఉద్గాతయొక్క విహితకృత్యము.

ఔద్దాలకము సం. వి. అ. న. పుట్టతేనె.

ఔద్ధతి సం. వి. ఈ. స్త్రీ. — ఔద్ధత్యము.

ఔద్ధత్యము సం. వి. అ. న. ఉద్ధతి.

ఔద్ధారికము సం. విశే. (అ. ఈ. అ.) విభాగకాలమందు జ్యేష్ఠునకుఁ దక్కినకొడుకులకంటె కొంత యెక్కువగా పైతృకధనమునుండి యిచ్చుద్రవ్యము, ఉద్ధారము. మను. 9. 150.

ఔద్భిజ్జము సం. విశే. (అ. ఈ. అ.) 1. ఉద్భిజ్జ సంబంధమయినది. 2. ఉద్భిదము. (తరుగుల్మాది.) వి. అ. న. పాంశులవణము, చౌటియుప్పు.

ఔద్భిదము సం. విశే. (అ. ఈ. అ.) 1. ఉద్భిద సంబంధమయినది. 2. భూమినిభేదించుకొని వచ్చునది. (తరుగుల్మాది.) వి. అ. న. 1. పాంశులవణము, చౌటియుప్పు. 2. ఊటనీరు, లోఁతునుండి భూమిని పెకల్చుకొని పెద్ద ధారగా వెడలివచ్చు జలము.

ఔధసము సం. విశే. (అ. ఈ. అ.) ఊధస్సునందలిది, పొదుఁగులోనిది. (పాలు.)

ఔధస్యము సం. వి. అ. న. — పొదుఁగునఁ బుట్టినది — ఊధస్యము, పాలు.

ఔనటే — అగునటే.

సీ. ఔనటే నైవేద్యమాయెనా యన నాయెననక పదార్థమ్ములనుచు నేర్పు. దశా. 6. 33.

ఔనె(నే) — అగునె.

గీ. అనిన విని సోమయాజి కోపాగ్రహమునఁ, దత్తఱించుచు వడి సోమిదమ్మఁ బలికె, నౌనె సత్పుత్రజనయిత్రి యౌనె సాధ్వి, యౌనె సూనృతభాషిణి యౌనె దేవి. కాశీ. 4. 106.

శా. ఔనే యోసిదురాత్మురాల ... దశా. 6. 89. (దీనికి ఆమ్రేడితరూపము- ఔనౌనే-నె)

శా. ఔనౌనే వెలయాల...దశా. 7. 1. 79.

ఔనౌఁగదే – ఔఁగదే. అవ్య. అపుర (ప్రశంసావాచకము.)

మ. అమరేంద్రాదులు మౌళికల్పములతో నౌనౌఁగదే యాపురే, కమలాక్షా శరణంచు... భాగ. 8. 203.

ఔన్నతి సం. వి. ఈ. స్త్రీ. - ఔన్నత్యము.

ఔన్నత్యము సం. వి. అ. న. 1. ఉన్నతి, ఎత్తు. 2. గొప్పతనము.

ఔపకర్ణికము సం. విశే. (అ. ఈ. అ.) కర్ణములకు దాపున మున్నది. చెవులవఱకు వ్యాపించినది. (ఉదా: ఔపకర్ణికలోచనః – భట్టి.)

ఔపకారిక సం. - ఔపకార్య

ఔపకారికము సం. - ఔపకార్యము.

ఔపకార్య సం. వి. ఆ. స్త్రీ. 1 గుడారము, డేరా. 2. రాజగృహము.

ఔపకార్యము సం. విశే. (అ. ఈ అ.) 1. గుడారమునకు సంబంధించినది. 2. గుడారము నందలిది. 3. రాజగృహసంబంధమయినది. 4. రాజగృహమందున్నది.

ఔపగ్రస్తికుఁడు సం. వి. అ. పుం. 1. గ్రహణకాల సూర్యుఁడు. 2. గ్రహణకాలచంద్రుఁడు.

ఔపగ్రహికుఁడు సం. - ఔపగ్రస్తికుఁడు.

ఔపచారికము సం. విశే. (అ ఈ. అ.) 1. ఉపచారహేతుకమైనది. గౌణము. (వ్యతి. - ముఖ్యము.) 2. ఉపచారము ప్రయోజనము గాఁగలది.

ఔపచ్ఛందసికము సం. వి. అ. న. ఒకానొక మాత్రావృత్తము.

ఔపదేశికము సం. విశే. (అ. ఈ. అ.) 1. ఉపదేశముచేత ప్రాప్తమైనది. (ద్రవ్యము, మొ.)

ఔపద్రష్ట్ర్యము సం. వి. అ. న. ఉపద్రష్టృత్వము.

ఔపధర్మ్యము సం. వి. అ. న. 1. అపకృష్టధర్మము. 2. కుత్సితసిద్ధాంతము, పాషండమతము.

ఔపధికుఁడు సం. విశే. (అ. ఈ. అ.) మోసకాఁడు, కపటముగలవాఁడు.

ఔపధేయము సం. విశే. (అ. ఈ అ.) ఉపధి (బండికన్ను)గా నుపయోగింపఁబడునది. వి. అ. న. రథాంగము, చక్రము. (సిద్ధాంతకౌముది.)

ఔపనాయనికము సం. విశే. (అ. ఈ. అ) 1. ఉపనయనము ప్రయోజనముగాఁ గలది. 2. ఉపనయనమునకు యుక్తమయినది.

ఔపనిధికము సం. విశే. (అ. ఈ అ.) ఉపనిధి ప్రయోజనముగాఁ గలది. (భూషణాది.) వి. అ. న. ఉపనిధి, ఇల్లడ, న్యాసము.

ఔపనిషత్కుఁడు సం. విశే. (అ. ఈ. అ.) ఉపనిషద్ధర్మము నుపదేశించి జీవించువాఁడు

ఔపనిషదము సం. విశే. (అ. ఈ. అ.) 1. ఉపనిషత్తులయందలిది. 2. ఉపనిషత్తులచే బోధింపఁబడినది. (బ్రహ్మము) 3. ఉపనిషత్తులవలనఁ గలిగినది. 4. ఉపనిషత్సంబంధమయినది. 5. ఉపనిషద్వ్యాఖ్యాన మగునది. (గ్రంథము) 6. ఉపనిషత్తును తెలిసినది.

ఔపపత్తికము సం. విశే. (అ. ఈ. అ.) 1. ఉపపత్తి గలది యుక్తియుక్తము. 2. యుక్తము, తగినది.

ఔపపాతికుఁడు సం. విశే. (అ. ఈ. అ.) ఉపపాతకము చేసినవాఁడు.

ఔపమ్యము సం. వి. అ. న, ఉపమ, పోలిక.

ఔపయికము సం. విశే. (అ. ఈ. అ.) న్యాయముతోఁ గూడినది, యుక్తము. వి. అ. పుం, న. ఉపాయము.

ఔపరాజికము సం. విశే. (అ. ఈ. అ.) ఉపరాజునకు సంబంధించినది, రాజప్రతినిధికి సంబంధించినది.

ఔపరిష్టము సం. విశే. (అ. ఈ. అ.) మీఁద నున్నది, పైనున్నది.

ఔపరోధికము సం. విశే. (అ. ఈ. అ.) ఉపరోధము ప్రయోజనముగాఁ గలది, ఉపరోధనిమిత్తమైనది. వి. అ. పుం. పీలుదండము, గోఁగుకఱ్ఱ.

ఔపలము సం. విణ. (అ. ఈ. అ.) 1. ఱాతిది. 2. ఱాలనుండి వచ్చునది. (పన్ను, మొ.)

ఔపవస్తము సం. వి. అ. న. ఉపవాసము, పస్తు.

ఔపవస్త్రము సం. విణ. (అ. ఈ. అ.) ఉపవస్త్ర సంబంధమయినది. వి. అ. న. ఉపవస్త్రము.

ఔపవాస్యము సం. వి. అ. న. ఉపవాసము.

ఔపవాహ్యము సం. విణ. (అ. ఈ. అ) స్వారి చేయుటకుఁ దగినది. (గుఱ్ఱము బండి లోనగునది) వి. అ. పుం. రాజెక్కెడి యేనుఁగు రథము, మొ.

ఔపవిభక్తికము సం. వి. అ. పుం. 1. (ఆంధ్ర వ్యాక.) ఉపవిభక్తి, ద్వితీయాద్యేకవచనములు పరమైనపుడు వచ్చెడు ఆగమాదేశరూపమైన 'ఇ, టి, తి' మొ. 2. ఉపవిభక్తులు చేర్పఁబడు ప్రాతిపదికము. (కాలు, నీరు, నేయి, మొ.)

ఔపశ్లేషికము సం. విణ. (అ. ఈ. అ.) 1. కౌఁగిలింతచేఁ గలిగినది. 2. ఏకదేశసంబంధము కలది. (ఆధారవిశేషము – చూ. అందు').

ఔపసర్గికము సం. విణ. (అ. ఈ. అ.) అరిష్టసూచకమైనది. (గ్రహదోషాది) వి. అ. పుం. సన్నిపాతరోగవిశేషము.

ఔపస్థానికుఁడు సం. విణ. (అ. ఈ అ.) సేవచేసి జీవించువాఁడు.

ఔపస్థానుఁడు సం. విణ. (అ. ఈ. అ.) – ఉపస్థానశీలుఁడు – 1. ఉపాసకుఁడు. 2. సేవకుఁడు.

ఔపస్థికి సం. వి. ఈ. స్త్రీ. వ్యభిచారవృత్తిచే జీవించుస్త్రీ.

ఔపస్థ్యము సం. వి. అ. న. ఉపస్థవ్యాపారము, సురతము; సురతసుఖము.

ఔపహారికము సం. విణ. (అ. ఈ. అ.) ఉపహారార్థమైనది. (ద్రవ్యము.)

ఔపాధికము సం. విణ. (అ. ఈ. అ.) ఉపాధికృతమైనది, ఉపాధివలనఁ గలిగినది.

ఔపాధ్యాయకము సం విణ. (అ. ఈ. అ.) ఉపాధ్యాయునివలన లభించినది.

ఔపానహ్యము సం. విణ. (అ. ఈ. అ.) చెప్పులు చేయుట కుపయోగించునది. (తోలు, మొ.)

ఔపాసనము సం. విణ. (అ. ఈ. అ.) 1. గృహ్యాగ్నికి సంబంధించినది. 2. ఉపాసనకు సంబంధించినది. వి. అ. పుం. గృహ్యాగ్నియందు ప్రాతస్సాయంకాలములలో చేయుహోమము.

ఔబలము – అవుబలము. వి. మల్లక్రియావిశేషము. సీ. దండమై దప్పనఁ దప్పుగ్రేళ్లుఱికినఁ దలచుంచుఁగొన్న నౌబలముగొన్న. ద్వా. 7. 60. (వ్రాఁతప్రతి.)

ఔమకము సం. విణ. (అ. మికా. అ.) ఉమావికారమైనది, అగిసెచెట్టువలనఁ గలిగినది. (నార, మొ.)

ఔమము సం. విణ. (అ. ఈ. అ) 1 – ఔమకము. 2 ఉమకుసంబంధించినది.

ఔమీనము సం. విణ. (అ. ఆ. అ.) ఉమలు (అగిసెలు) పండునది (పొలము)

ఔర(రా) - అగుర.

(ప్రశంసను దెలుపును.)

గీ. కటకపురిఁ గాల్చె గజరాజు కలఁగి పాఱఁ,
దోఁకచిచ్చన నౌర నీదురవగావహ ఖేలదు
గ్రప్రతాపాగ్ని కృష్ణరాయ అము. 1. 36.

(ఆశ్చర్యమును దెలుపును.)

గీ. గౌరి యందుఁ గుమారుని గనియె సోముఁ,
డౌర యచ్చెరు వని జనులనఁగ … దశా. 1. 25.

శా. ….ఔరా యెంత సౌఖ్యప్రదంబై కవ్వ
ట్టిన దీస్థలంబు…ఉ. రా. 4. 166.

ఆమ్రేడితమున - ఔరౌర(రా)

శా. .. ఔ,రౌరా మైసిరి…శశాం. 3. 28.

ఉ. … ఔ,రౌర విచిత్రమైనపురుగబ్బెనటంచుఁ
తెలంగుచున్నెడన్. ఉ. రా. 5 . 218.

ఔరగము సం. విణ. (అ. ఈ. అ.) ఉరగసంబంధమయినది, పాముది. వి. అ. న. – ఉరగదేవతాకము – ఆశ్లేషానక్షత్రము.

ఔరభ్రకము సం. వి. అ. న. ఉరభ్రసమూహము, గొఱ్ఱెలమంద.

ఔరభ్రము సం. విశే. (అ. ఈ. అ.) ఉరభ్రసంబంధ మయినది, గొఱ్ఱెది. సం. వి. అ. న. గొఱ్ఱె మాంసము పుం. న. ఉన్నివస్త్రము, కంబళి.

ఔరభ్రికుఁడు సం. విశే. (అ. ఈ. అ.) ఉరభ్రముల (గొఱ్ఱెల) వలన బ్రదుకువాఁడు.

ఔరసము సం. విశే. (అ. ఈ. అ.) 1. ఉరస్సునఁ బుట్టినది. 2. ఉరస్సంబంధమయినది.

ఔరసి సం. వి. ఈ. స్త్రీ. ధర్మపత్నియందుఁ బుట్టిన కూఁతురు.

ఔరసికము సం. విశే. (అ. ఈ. అ.) - ఉరస్సువంటిది - ముఖ్యము.

ఔరసుఁడు సం. వి. అ. పుం. ధర్మపత్నియందుఁ బుట్టినకొడుకు.

ఔరస్యము సం. విశే. (అ. ఆ. అ.) ఉరస్సునందుఁ బుట్టినది. (అక్షరము)

శ్లో. హకారం పంచమైర్యుక్తమంతస్థాభిశ్చ సం
యుతం, ఔరస్యం తం విజానీయాత్
కంఠ్యమాహురసంయుతమ్ శిక్షా. 16.

ఔరస్యుఁడు సం. - ఔరసుఁడు.

ఔరు - అవురు.

ఉ. హాలికు లెన్నఁడుం దెగనియారులచేలను
జౌకుమల్లునుం,గా లలినేరుసాగిరి... ఆము.
4. 124.

ఔరుసౌ(అవు)రు - అవురుసవురు.

చ. ...చీఁకటి యౌరుసౌరుగాఁ, గుముదము
నిద్రవోఁ గొడువుఁగొండపయిఁ దవి
యొప్పె...కాశీ. 1. 125.

ఔరుసౌ(సవు)రుపడు - అవురుసవురుపడు. అ. క్రి. క్షీణించు, నశించు.

సీ. ధర్మశాస్త్రవ్యాసతాత్పర్యమున నైన
సంస్కార మెల్లౌరుసౌరుపడియె. శివరా.
2. 109.

ఔర్జిత్యము సం. వి. అ. న. ఊర్జితత్వము.

ఔరకము సం. విశే. (అ. స్త్రీ. అ.) — ఔర్ణము.

ఔర్ణము సం. విశే. (అ. ఈ. అ.) ఊర్ణామయము, ఉన్నిది (కంబళాది).

ఔర్ధ్వకాలికము సం. విశే. (అ. ఈ. అ.) ఊర్ధ్వకాలమందలిది, తరువాతికాలపుది.

ఔర్ధ్వదేహము సం. విశే. (అ. ఈ. అ.) ఊర్ధ్వదేహమునకు సంబంధించినది. (కర్మము.)

ఔర్ధ్వదేహికము సం. విశే. (అ. ఈ. అ.) ఊర్ధ్వదేహప్రాపక మయినది, మరణానంతరము చేయఁబడునది. (కర్మము, మొ) వి. అ. న. ఉత్తరక్రియ.

ఔర్ధ్వదైహికము సం. — ఔర్ధ్వదేహికము.

ఔర్వము సం. విశే. (అ. ఈ. అ.) 1. ఔర్వునికి సంబంధించినది. 2. ఉర్వికి సంబంధించినది. వి. అ. పుం. బడబాగ్ని. న. పాంశులవణము,

ఔర్వరము సం. విశే. (అ. ఈ. అ.) ఉర్వరకు (భూమికి) సంబంధించినది.

ఔర్వవ్రతి సం. వి. న్. పుం. జలాహారనియమము గలవాఁడు. (వై. ని.)

ఔర్వశము సం. విశే. (అ. ఈ. అ.) ఊర్వశీసంబంధ మయినది.

ఔర్వశేయుఁడు సం. వి. అ. పుం. - ఊర్వశీ పుత్రుఁడు—1. అగస్త్యుఁడు. 2. ఆయువు. (పురూరవుని కొడుకు.)

ఔర్వుఁడు సం. వి. అ. పుం. భృగువంశీయుఁ డగు నొకానొకమహర్షి. (ఇతని క్రోధమునుండి పుట్టిన అగ్నియే బడబాగ్ని)

ఔల — అవుల.

వి. (అవతలిప్రదేశము.)

ద్వి. సారధి రథ మౌలఁ జనఁ దోల నదియు,
దారుణధ్వనితోడ ధరఁ గ్రుంగఁబడియె.
రం. రా. యు. 452. పా. 29. సం.

(వరుసయందు అనంతరము.)

గీ. కలరు స్వాధీనపతికయు ఖండితయును,
ప్రోషిత ప్రియయును విరహోత్కంఠికయు,

వాల నభిసారికయుఁ గలహాంతరితయు, సంప్రవాసిని వాసకసజ్జికయును. కావ్యా. 3. 56.

ఔలూకము సం. విణ. (అ. ఈ. అ.) ఉలూకసంబంధమయినది. వి. అ. న. ఉలూకముల (గ్రుడ్లగూబల) గుంపు.

ఔలూక్యుఁడు సం. వి. అ. పుం. కణాదుఁడు. (ఉలూకుని కొడుకు, వైశేషికదర్శనస్థాపకుఁడు.)

ఔలూఖలము సం. విణ. (అ. ఈ. అ.) 1. ఉలూఖలసంబంధమైనది. 2. ఱోటదంపఁబడినది. 3. ఱోటనున్నది.

ఔల్బణ్యము సం. వి. అ. న. ఉల్బణత్వము.

ఔశనము సం. వి. అ. న. ఉశనసునిచే దృష్టమగు సామము.

ఔశనసము సం. విణ. (అ. ఈ. అ.) 1. ఉశనసునకు సంబంధించినది. 2. ఉశనసునివలనఁ గలిగినది. 3. ఉశనసునిచే రచింపఁబడినది. వి. అ. న. 1. ఉశనసునిచే రచింపఁబడిన రాజనీతిశాస్త్రము. 2. ఉశనసునిచే రచితమగు నొకయుప పురాణము. (ఉశనసుఁడు–శుక్రుఁడు) 3. ఉశనసునిచే దృష్టమగు సామము, ఔశనము.

ఔశీనరుఁడు సం. వి. అ. పుం — ఉశీనరునికొడుకు— శిబిచక్రవర్తి.

ఔశీరము సం. విణ. (అ. ఈ. అ.) 1. ఉశీరమునకు సంబంధించినది. 2. ఉశీరమువలనఁ బుట్టినది. వి. అ. న. – ఉశీరము (వట్టివేరు)తోఁ జేయఁబడినది. — 1. శయ్య. 2. పీఠము. 3. లేపనద్రవ్యము. 4. చామరము. 5. దండము, కఱ్ఱ.

ఔషణము సం. వి. అ. న. 1. కటురసము, కారము. 2 – ఊషణము.

ఔషణశౌండి సం. వి. ఈ. స్త్రీ. సొంటి.

ఔషధము స్త్రీ. సం. విణ. (అ. ఈ. అ.) ఓషధి సంబంధమయినది, ఓషధులవలనఁ గలుగునది. (అన్నాది) వి. అ. న 1. ఓషధి. 2. ఓషధుల సమూహము. 3. మందు.

ఔషధీయము సం. విణ. (అ. అ. అ.) ఔషధసంబంధమయినది.

ఔషరకము సం. వి. అ. న. చౌటియుప్పు.

ఔషరము సం. విణ. (అ. ఈ. అ.) చౌటనేలకు సంబంధించినది. వి. అ. న. 1. చౌటియుప్పు. 2. అయస్కాంతభేదము, ఒకజాతి సూదంటురాయి.

ఔషసము సం. విణ. (అ. ఈ. అ.) ఉషస్సునకు సంబంధించినది; ఉషస్సునందలిది.
శ్లో. ఔషసాతపభయాత్. సం. కిరా. 9 11.

ఔషసి సం. వి. ఈ. స్త్రీ. వేకువ, ప్రభాతము. (విల్యమ్సు.)

ఔషసికము సం. విణ. (అ. ఈ. అ.) ఉషస్సునందుఁ బుట్టినది.

ఔషసికుఁడు సం. విణ. (అ. ఈ. అ.) ఉషస్సున (ప్రభాతమున) తిరుగువాఁడు.

ఔషికము సం. – ఔషసికము. (విల్యమ్సు)

ఔషికుఁడు సం. – ఔషసికుఁడు. (విల్యమ్సు)

ఔష్ట్రికము సం. విణ. (అ. ఈ. అ.) ఉష్ట్రములనుండి కలుగునది. (పాలు, మొ) వి. అ. న. ఉష్ట్రములసమూహము, ఒంటెలగుంపు.

ఔష్ట్రము సం. విణ. (అ. ఈ. అ.) 1. ఉష్ట్రమునకు సంబంధించినది. 2. ఉష్ట్రములు మిక్కిలి గాఁగలది. (దేశము.) వి. అ. న. ఒంటెపాలు.

ఔష్ణము సం. విణ. (అ. ఈ. అ.) 1. ఉష్ణసంబంధమయినది. 2. ఉష్ణము, వేఁడిది. వి. అ. న. ఉష్ణత, వేఁడిమి.

ఔష్ణ్యము సం. వి. అ. న. ఉష్ణత, వేడిమి,

ఔష్మ్యము సం. వి. అ. న. తాపము, వేడిమి.

ఔసు - అవుసు. వి. 1. సొగసు. 2. ఒయ్యారము.
చూ: ఔసుకాఁడు,

ఔ(అవు)సుకాఁడు వి. (√ఔసు) 1. సొగసుకాఁడు.
సీ. .... ఎమ్మెకాఁ డౌసుకాఁ డవ సొగసైన వాఁడు. పాం. ని. మావ. 8.
2. విలాసవంతుఁడు.

శ్రీ సూర్యరాయాంధ్రనిఘంటువు

ప్రథమసంపుటము

సంపూర్ణము.

—o—

ముద్రణ :
శివాజీ ప్రెస్,
1732. గంజిబజార్,
సికింద్రాబాదు – 3

శ్రీ

సూర్యరాయాంధ్రనిఘంటువు

పీఠిక.

శ్రీసూర్యరాయాంధ్రనిఘంటువు ద్వితీయసంపుటము ప్రకటింపఁగలిగినందులకు సంతసించుచున్నాము. కవర్గాక్షరము లాదియందుఁగలశబ్దములు మాత్రమే యిం దున్నవి. ప్రథమసంపుటముకన్న నీసంపుట మించుక చిన్నదిగా నున్నది. చవర్గాక్షరములఁగూడఁ జేర్చినచో సంపుట మతిమాత్ర మగుననియు వర్గమధ్యమునందు నిలుపుట యుక్తముగా నుండ దనియుఁ దలచి యీ సంపుట మింతటితో ముగించితిమి.

ఈసంపుటము సర్వవిధముల మొదటిసంపుటమురీతినే రచింపఁబడినది. ప్రథమసంపుటముపై నిటీవల నొకటిరెండువిమర్శనములు బయలుదేఱినవి. వాని నామూలాగ్రముగాఁ జూచినారము. కాని వానినిబట్టి రచనావిధానము మార్పవలసినయావశ్యకత కాన్పింప లేదు.

ఈసంపుటము రచియించుటలో కార్యనిర్వాహకులుగా నున్నపండితులు:—

బ్ర. శ్రీ. చర్ల నారాయణశాస్త్రిగారు.
„ కూచి నరసింహముపంతులుగారు.
„ పిసుపాటి చిదంబరశాస్త్రిగారు.
„ వెంపరాల సూర్యనారాయణశాస్త్రిగారు.
„ దర్భా సర్వేశ్వరశాస్త్రిగారు.
„ పిసుపాటి విశ్వేశ్వరశాస్త్రిగారు.

పని యారంభించినకొలఁదికాలములోనే వెంపరాల సూర్యనారాయణశాస్త్రిగారు నిఘంటుకార్యమునుండి విరమించినారు. మఱికొంచెము కాలమునకే యనారోగ్యముచేత కూచి నరసింహముపంతులుగారుగూడ నిఘంటుకార్యమునుండి విరమింపవలసినవారైరి. తక్కిన నలువురుపండితులు ఆమూలాగ్రముగాఁ బనిచేసినారు. ఇటీవల శరీరస్వాస్థ్యము

తక్కువ యగుటచేత నేనుగూడ మునుపటివలెఁ బని చేయఁజాలక కార్యభారము చాఁవఱకుఁ బండితులపైనే యుంచితిని. పైనిఁ బేర్కొనఁబడినపండితు లందఱు ప్రథమసంపుటరచనమునందుఁగూడఁ బనిచేసినారు.

బ్ర. శ్రీ. శ్రీపాద లక్ష్మీపతిశాస్త్రిగారును.
,, శ్రీపాద పాపయ్యశాస్త్రిగారును.

ఇంచుమించుగాఁ బ్రథమసంపుటముద్రణము నారంభించువఱకును బనిచేసియున్నారు

మిగిలినసంపుటములుగూడ భగవదనుగ్రహమువలన నచిరకాలములోనే వెలువడుఁగాక.

పీఠికాపురము
10—10—39

జయంతి రామయ్య.

[illegible]

http://telugutheisis.com

సంకేతములు.	వివరణము.
అ.	అకారాంతము - ఇట్లే:- ఆ, ఇ, ఈ, చ్, జ్. మొదలగునవి తత్తదంతములుగా గ్రహించునది.
అ. ఆ. ఈ. అ.	పుంలింగవిశేషణమయినప్పుడు అకారాంతము. స్త్రీలింగవిశేషణమయినప్పుడు ఆకారాంతము లేక ఈకారాంతము. నపుంసకలింగవిశేషణమయినప్పుడు అకారాంతము. స్త్రీలింగములలో విశేషము లున్నపుడు అవి సూచింపఁబడినవి. చివరయచ్చులనుబట్టి యవి తత్తదంతములుగా గ్రహించునది. ఉదా:- (1) అంకకుఁడు. విణ. (అ. కికా. అ.) ఇట స్త్రీలింగరూపము ఆకారాంతమగు 'అంకికా' (2) అంతర్ధాత. విణ. (ఋ. త్రీ. ఋ) ఇట స్త్రీలింగరూపము ఈకారాంతమగు 'అంతర్ధాత్రీ'. (3) అంకి. విణ (న్. నీ. న్) ఇట స్త్రీలింగరూపము ఈకారాంతమగు 'అంకినీ'. (4) అపటువు. విణ. (ఉ. ఉ, ట్వీ. ఉ). ఇట ఉకారాంతమగు 'అపటువు'ను ఈకారాంతమగు 'అపట్వీ'యును స్త్రీలింగరూపములు. (5) అనామము. విణ (న్. న్, మ్నీ, అ. న్). ఇట నకారాంతమగు 'అనాము'యును ఈకారాంతమగు 'అనామ్నీ'యును ఆకారాంతమగు 'అనామా'యును స్త్రీలింగరూపములుగా నెఱుంగునది.
అ. క్రి.	అకర్మకక్రియ.
అనా.	అనాపవిభక్తికము.
అప.	అపదము. (ఆగమము మొదలగునవి)
అలం.	అలంకారశాస్త్రము.
అవ్య.	అవ్యయము.
ఆ[illegible]	ఆమ్రేడితము.
[illegible]	ఉదాహరణము.
ప.	ఉపపదము. (చూ. అసి-తెలుఁగు)
ఉభ.	ఉభయము. (సంస్కృతమును తెనుఁగును)
ఏ.	ఏకవచనాంతము.
ఔ.	ఔపవిభక్తికము.
క.	కన్నడము.
కు.	కుయిభాష
క్రి.	క్రియ.
క్రి. విణ.	క్రియావిశేషణము.
క్షేత్రగ.	క్షేత్రగణితము.
గణిత.	గణితశాస్త్రము.
చూ.	చూడుఁడు.
ఛంద.	ఛందశ్శాస్త్రము.
జ్యోతి.	జ్యోతిశ్శాస్త్రము.
త.	త[illegible]

సంజ్ఞావివరణపట్టిక.

సంకేతములు.	వివరణము.
తంత్ర.	తంత్రశాస్త్రము.
తర్క.	తర్కశాస్త్రము.
తు.	తులుభాష.
ద్రు.	ద్రుతాంతము.
ద్వి.	ద్వివచనాంతము. (తెనుఁగున బహువచనాంతములో అంతర్భూతము.)
ధర్మ.	ధర్మశాస్త్రము.
న.	నపుంసకలింగము.
నాటక.	నాటకపరిభాష.
నాట్య.	నాట్యశాస్త్రము.
పా.	పాళీభాష.
పీఠి.	పీఠిక.
పుం.	పుంలింగము.
పుం. న.	పుంనపుంసకలింగము.
పుం. స్త్రీ.	పుంస్త్రీలింగము.
ప్ర.	ప్రత్యయము.
ప్రా.	ప్రాకృతము.
బ.	బహువచనాంతము.
బీజగ.	బీజగణితము.
మంత్ర.	మంత్రశాస్త్రము.
మ.	మలయాళము.
మహా.	మహారాష్ట్రము.
మి.	మిశ్రము-సంస్కృతేతరపదముతోఁగాని తెలుఁగుకృత్ప్రత్యయతోఁగాని తెలుఁగుతద్ధితప్రత్యయముతోఁగాని కలిసిన సంస్కృతపదము.
మొ.	మొద
యోగ.	యో స్త్రము.
రూ.	రూ ంతరము.
వా.	వాడుక.
వి.	విశేష్యము.
విశే.	విశేషణము.
వేదాంత.	వేదాంతశాస్త్రము.
	వైద్యశాస్త్రము.
	వ్యతిరేకార్థకపదము.
	వ్యవహారము.
	వ్యాకరణశాస్త్రము.
	ంతము. (దీనికి తెలుఁగున వ్యస్త ప్రయోగము లేదు)

సంకేతములు.	వివరణము.
శ. సం.	శకసంవత్సరములు.
శ్లో.	శ్లోకము.
స.	సర్వనామము.
సం.	సంస్కృతము.
సంగీ.	సంగీతశాస్త్రము.
స. క్రి.	సకర్మకక్రియ.
సా.	సామెత.
స్త్రీ.	స్త్రీలింగము.
హిం.	హిందూస్థానీభాష.
√	(మూలచిహ్నము) ఇది జనకపదములకు ముందుపయోగింపఁబడును.
=	(సామ్యచిహ్నము) ఇది రూపమందుఁగాని యర్థమందుఁగాని సామ్యముగల పదములనడుమ నుపయోగింపఁబడును.
♣	చెట్టు లత మొదలగువానిగుర్తు.

(తక్కినవి స్పష్టములు.)

సంఖ్య.	గ్రంథసంకేతములు.	గ్రంథనామములు.	గ్రంథములయందలి ఆశ్వాసాదుల సంఖ్య.	గ్రంథకర్తలనామములు.
1	అచలా.	అచలాత్మజాపరిణయము.	ఆ. ౩.	వేంకటాచార్యకవి.
2	అచ్చ. భా.	అచ్చతెలుఁగుభారవి.	ఆ ౫.	శ్రీరామకవి.
3	అచ్చ. రా.	అచ్చతెనుఁగురామాయణము.		కూచిమంచి తిమ్మకవి.
		బాల. బాలకాండము.		
		అయో. అయోధ్యాకాండము.		
		అర. అరణ్యకాండము.	కాం. ౬.	
		కిష్కిం. కిష్కింధాకాండము.		
		సుం. సుందరకాండము.		
		యు. యుద్ధకాండము.		
4	అధ్యా.	అధ్యాత్మరామాయణము. (బాలకాండాదులుఆఱును ఉత్తరకాండమును కలిసి ఏడుకాండములు.)	కాం. ౭.	కోటమరాజు నాగయామాత్యుఁడు.
		ఉ. ఉత్తరకాండము.		
5	అని.	అనిరుద్ధచరిత్రము.	ఆ. ౫.	కనుపర్తి అబ్బయామాత్యుఁడు.
6	అప్ప.	అప్పకవీయము. (లక్షణగ్రంథము.)	ఆ. ౫.	కాకునూరి అప్పకవి.
7	అ. మ. క.	అష్టమహిషీకల్యాణము. (ద్విపద)		తిరువేంగళనాథుఁడు.
8	అహ.	అహల్యాసంక్రందనము.	ఆ. ౩.	సముఖము వేంకటకృష్ణప్పనాయకుఁడు.
9	ఆం. చం.	ఆంధ్రచంద్రాలోకము.		అడిదము సూరకవి.
10	ఆం. భా.	ఆంధ్రభాషార్ణవము (నిఘంటువు)	కాం. ౩.	నుదురుపాటి వేంకనార్యుఁడు.
11	ఆం. శే.	ఆంధ్రనామశేషము. (నిఘంటువు)		అడిదము సూరకవి.
12	ఆం. సం.	ఆంధ్రనామసంగ్రహము. (నిఘంటువు)		పైడిపాటి లక్ష్మణకవి.
		దేవ. దేవవర్గు.		
		మాన. మానవవర్గు.		
		స్థా. స్థావరవర్గు.	వర్గులు. ౫.	
		తి. తిర్యగ్వర్గు.		
		నా. నానార్థవర్గు.		
13	ఆము.	ఆముక్తమాల్యద.	ఆ. ౬.	శ్రీకృష్ణదేవరాయలు.
14	ఇందు.	ఇందుమతీపరిణయము.	ఆ. ౬.	కుమారధూర్జటి.
15	ఇందు. రా.	ఇందుమతీపరిణయము.	ఆ. ౮.	తెనాలి రామభద్రకవి.
16	ఉ. రా.	ఉత్తరరామాయణము.	[illegible]	కంకంటి పాపరాజు.

సంఖ్య.	గ్రంథసంకేతములు.	గ్రంథనామములు.	గ్రంథముల యందలి ఆశ్వాసముల సంఖ్య.	గ్రంథకర్తలనామములు.
17	ఉ. హరి.	ఉత్తరహరివంశము.	ఆ. ౫.	నాచన సోమనాథుఁడు.
18	ఉ. హరిశ్చ.	ఉత్తరహరిశ్చంద్రోపాఖ్యానము.	ఆ. ౪.	తక్కెళ్లపాటి లింగన.
19	కకు.	కకుత్స్థవిజయము.	ఆ. ౫.	మట్లె అనంతభూపాలుఁడు.
20	కలు. శ.	కలువాయిశతకము.		డబ్బీరు నరసు.
21	కవిక.	కవికర్ణరసాయనము.	ఆ. ౬.	సంకుసాల నృసింహకవి.
22	కవిచౌ. శ.	కవిచౌడప్పశతకము.		కవిచౌడప్ప.
23	కవిజ.	కవిజనరంజనము.	ఆ. ౩.	అడిదము సూరకవి.
24	కవిజనా.	కవిజనాశ్రయము. (లక్షణగ్రంథము.) సంజ్ఞా. సంజ్ఞాధికారము. వృత్తా. వృత్తాధికారము. జాతి. జాత్యధికారము. దోషా. దోషాధికారము.	అధికారములు ౪	వేములవాడ భీమకవి.
25	కవిరా.	కవిరాజమనోరంజనము.	ఆ. ౫.	కనుపర్తి అబ్బయామాత్యుఁడు.
26	కవిస.	కవిసర్పగారుడము (లక్షణగ్రంథము)	ఆ. ౨.	కాచన బసవన్న.
27	కళా.	కళాపూర్ణోదయము.	ఆ. ౮.	పింగళి సూరన్న.
28	కార్తిక.	కార్తికమాహాత్మ్యము.		కుందుర్తి వేంకటాచలపతి.
29	కావ్యా.	కావ్యాలంకారచూడామణి. (లక్షణగ్రంథము.)	ఉల్లాసములు. ౯.	విన్నకోట పెద్దన్న.
30	కాశీ.	కాశీఖండము.	ఆ. ౭.	శ్రీనాథుఁడు.
31	కాళ.	కాళహస్తిమాహాత్మ్యము.	ఆ. ౪.	ధూర్జటి.
32	కాళ. శ.	కాళహస్తీశ్వరశతకము.		ధూర్జటి.
33	కిరా.	కిరాతార్జునీయము.	ఆ. ౫.	గోపాలుని సింగయ.
34	కుచేల.	కుచేలోపాఖ్యానము.	ఆ. ౩.	గట్టుప్రభువు.
35	కువల.	కువలయాశ్వచరిత్రము.	ఆ. ౫.	సవరము చిననారాయణకవి.
36	కు. సం.	కుమారసంభవము.	ఆ. ౧౨.	నన్నెచోడుఁడు.
37	కృ. క.	కృష్ణకర్ణామృతము.	ఆ. ౩.	వెలఁగపూడి వెంగన.
38	కృ. శకుం.	శకుంతలాపరిణయము.	ఆ. ౩.	కృష్ణకవి.
39	కృష్ణ.	కృష్ణరాయవిజయము.	ఆ. ౪.	కుమారధూర్జటి.
40	కృష్ణ. శ.	కృష్ణశతకము.		నృసింహకవి.
41	కృష్ణా.	కృష్ణాభ్యుదయము.	ఆ. ౫.	గోంతేటి సూరన్న.
42	కేయూర.	కేయూరబాహుచరిత్రము.	ఆ. ౪.	మంచన.
43	క్రీడా.	క్రీడాభిరామము.	ఆ. ౧.	వల్లభరాయకవి.

సంఖ్య.	గ్రంథసంకేతములు.	గ్రంథనామములు.	గ్రంథముల యందలి ఆశ్వాసాదుల సంఖ్య.	గ్రంథకర్తలనామములు.
44	గంధ.	గంధవహము.	ఆ. ౧.	మంచర్ల వాసుదేవకవి.
45	ఘటికా.	ఘటికాచలమాహాత్మ్యము.	ఆ. ౩.	తెనాలి రామకృష్ణుఁడు.
46	చంద్ర.	చంద్రభానుచరిత్రము.	ఆ. ౫.	తరిగొప్పుల మల్లన్న.
47	చంద్ర. వి.	చంద్రరేఖావిలాపము.	ఆ. ౩.	కూచిమంచి జగ్గకవి.
48	చంద్రా.	చంద్రాంగదచరిత్రము.	ఆ. ౬.	పైఁడిమఱ్ఱి వేంకటపతి.
49	చంద్రి.	చంద్రికాపరిణయము.	ఆ. ౬.	సురభిమాధవరాయ ప్రభువు.
50	చం. రా.	చంపూరామాయణము.	ఆ. ౮.	ఋగ్వేదికవి వేంకటాచలపతి.
51	చమ.	చమత్కారమంజరి.	ఆ. ౩.	సింహాద్రి వేంకటాచార్యుఁడు.
52	చిత్ర. భా.	చిత్రభారతము.	ఆ. ౮.	చరికొండ ధర్మన్న.
53	చి. ని.	చిన్నయసూరినిఘంటువు. (వ్రాఁతది)		పరవస్తు చిన్నయసూరి.
54	చెన్న.	చెన్నబసవపురాణము.	ఆ. ౫.	అత్తనూరి పాపకవి.
55	జాహ్నవీ.	జాహ్నవీమాహాత్మ్యము.	ఆ. ౪.	ఏనుఁగు లక్ష్మణకవి.
56	జై. భా.	జైమినిభారతము. (అశ్వమేధపర్వము.)	ఆ. ౮.	పిల్లలమఱ్ఱి పినవీరభద్రుఁడు.
57	తపతీ.	తపతీసంవరణోపాఖ్యానము.	ఆ. ౫.	అద్దంకి గంగాధరకవి.
58	దశకు.	దశకుమారచరిత్రము.	ఆ. ౧౨.	కేతన.
59	ద. శా.	దక్షిణహిందూస్థానశాసనము.	సంపుటములు ౬	
60	దశా.	దశావతారచరిత్రము.	ఆ. ౧౦.	ధరణిదేవుల రామయామాత్యుఁడు.
61	దా. శ.	దాశరథిశతకము.		కంచెర్ల గోపన్న.
62	దిలీప.	దిలీపచరిత్రము.	ఆ. ౪.	కొటికలపూడి వేంకటకృష్ణకవి.
63	ద్వా.	(సింహాసన) ద్వాత్రింశిక.	ఆ. ౧౨.	కొఱవి గోపరాజు.
64	ద్వి. కో. భాగ.	ద్విపదభాగవతము.	స్కం. ౧౨.	కోనేటి నాథుఁడు.
65	ద్వి. తి. సా.	ద్విపదసారంగధరచరిత్రము.	ఆ. ౨.	కూచిమంచి తిమ్మకవి.
66	ద్వి. నల.	ద్విపదనలచరిత్రము	భా. ౫.	చక్రపురి రాఘవాచార్యుఁడు.
67	ద్వి. పరమ.	ద్విపదపరమయోగివిలాసము.	ఆ. ౮.	తాళ్లపాక తిరువేంగళనాథుఁడు.
68	ద్వి. భార.	ద్విపదభారతము. (విరాటపర్వము-వ్రాఁతప్రతి.)	ఆ. ౫.	తిమ్మన్న.
69	ద్వి. శ. సా.	ద్విపదసారంగధరచరిత్రము.	ఆ. ౩.	బాడాల శంభుదాసుఁడు.

సంకేతములు.	వివరణము.
అ.	అకారాంతము-ఇట్లే:-ఆ,ఇ,ఈ,చ్,జ్. మొదలగునవి తత్తదంతములుగా గ్రహించునది.
అ.ఆ,ఈ.అ.	పుంలింగవిశేషణమయినపుడు అకారాంతము. స్త్రీలింగవిశేషణ మయినపుడు ఆకారాంతము లేక ఈకారాంతము. నపుంసకలింగవిశేషణ మయినపుడు అకారాంతము. స్త్రీలింగములలో విశేషము ఉన్నపుడు అవి సూచింపఁబడినవి. చివరయచ్చులనుబట్టి యవి తత్తదంతములుగా గ్రహించునది. ఉదా:- (1) అంకకుఁడు. విణ. (అ. కికా. అ.) ఇట స్త్రీలింగరూపము ఆకారాంతమగు 'అంకికా'. (2) అంతరాతృ. విణ. (ఋ. త్రీ. ఋ). ఇట స్త్రీలింగరూపము ఈకారాంతమగు 'అంతరాత్రీ.' (3) అంకి. విణ. (న్. నీ. న్) ఇట స్త్రీలింగరూపము ఈకారాంతమగు 'అంకినీ'. (4) అపటువు. విణ. (ఉ.ఉ,ట్వీ,ఉ). ఇట ఉకారాంతమగు 'అపటువు'ను ఈకారాంతమగు 'అపట్వీ'యును స్త్రీలింగరూపములు. (5) అనామము. విణ. (న్. న్, మ్నీ, ఆ. న్). ఇట నకారాంతమగు 'అనామ'యును ఈకారాంతమగు 'అనామ్నీ'యును ఆకారాంతమగు 'అనామా'యును స్త్రీలింగరూపములుగా తెలియఁగునది.
అ. క్రి.	అకర్మకక్రియ.
అనౌ.	అనౌపవిభక్తికము.
అప.	అపదము. (ఆగమము మొదలగునవి)
అలం.	అలంకారశాస్త్రము.
అవ్య.	అవ్యయము.
ఆమ్రే.	ఆమ్రేడితము.
ఉదా.	ఉదాహరణము.
ఉప.	ఉపపదము. (చూ. అసి- తెలుఁగు)
ఉభ.	ఉభయము. (సంస్కృతమును తెనుఁగును)
ఏ.	ఏకవచనాంతము.
ఔ.	ఔపవిభక్తికము.
క.	కన్నడము.
కరాలపా.	కరాలపాటి రంగయ్యగారి భారతపాఠము.
కు.	కుయిభావ.
క్రి.	క్రియ.
క్రి. విణ.	క్రియావిశేషణము.
క్షేత్రగ.	క్షేత్రగణితము.
గణిత.	గణితశాస్త్రము.
చూ.	చూడుఁడు.
ఛంద.	ఛందశ్శాస్త్రము.
[illegible]	[illegible]

సంజ్ఞావివరణపట్టిక.

సంకేతములు.	వివరణము.
జ్యోతి.	జ్యోతిశ్శాస్త్రము.
త.	తమిళము.
తంత్ర.	తంత్రశాస్త్రము.
తర్క.	తర్కశాస్త్రము.
తు.	తులుభాష.
ద్రు.	ద్రుతాంతము.
ద్వి.	ద్వివచనాంతము. (తెనుఁగున బహువచనాంతములో అంతర్భూతము)
ధర్మ.	ధర్మశాస్త్రము.
న.	నపుంసకలింగము.
నాటక.	నాటకపరిభాష.
నాట్య.	నాట్యశాస్త్రము.
పా.	పాళీభాష.
పీఠి.	పీఠిక.
పుం.	పుంలింగము.
పుం. న.	పుంనపుంసకలింగము.
పుం. స్త్రీ.	పుంస్త్రీలింగము.
ప్ర.	ప్రత్యయము.
ప్రా.	ప్రాకృతము.
బ.	బహువచనాంతము.
బీజగ.	బీజగణితము.
భా. ల. వ్యా.	భారతము లక్ష్మీపతిశాస్త్రిగారి ఆంధ్రభారత వ్యాఖ్య.
మంత్ర.	మంత్రశాస్త్రము.
మ.	మళయాళము.
మహా.	మహారాష్ట్రము.
మి.	మిశ్రము-సంస్కృతపదము సంస్కృతేతరపదముతోఁగాని తెలుఁగు కృత్ప్రత్యయముతోఁగాని తెలుఁగు తద్ధితప్రత్యయముతోఁగాని కలిసినపదము.
మొ.	మొదలైనవి.
యోగ.	యోగశాస్త్రము.
రూ.	రూపాంతరము.
వా.	వాడుక.
వి.	విశేష్యము.
విణ.	విశేషణము.
వీరేశ. పా.	కందుకూరి వీరేశలింగముగారి పాఠము.
వేదము. పా.	వేదము వేంకటరాయశాస్త్రిగారి పాఠము.
వేదాంత.	వేదాంతశాస్త్రము.

సంకేతములు.	వివరణము.
వైద్య.	వైద్యశాస్త్రము.
వ్యతి.	వ్యతిరేకార్థకపదము.
వ్యవ.	వ్యవహారము.
వ్యాక.	వ్యాకరణశాస్త్రము.
శత్రు.	శత్రంతము (దీనికి తెనుఁగున వ్యస్తప్రయోగము లేదు.)
శ. సం.	శకసంవత్సరములు.
శ్లో.	శ్లోకము.
స.	సర్వనామము.
సం.	సంస్కృతము.
సంగీ.	సంగీతశాస్త్రము.
స. క్రి.	సకర్మకక్రియ.
సా.	సామెత.
స్త్రీ.	స్త్రీలింగము.
హిం.	హిందూసానీభాష
√	(మూలచిహ్నము) ఇది జనకపదములకు ముం దుపయోగింపఁబడును.
=	(సామ్యచిహ్నము) ఇది రూపమందుఁ గాని యర్థమందుఁ గాని సామ్యముగల పదములనడుమ నుపయోగింపఁబడును.
†	చెట్టు లత మొదలగువానిగుర్తు.
;	ఇది విభిన్నార్థమును దెలుపును.
,	సమానార్థమును దెలుపును.

(తక్కినవి స్పష్టము.)

సంఖ్య.	గ్రంథసంకేతములు.	గ్రంథనామములు.	గ్రంథములయందలి ఆశ్వాసాదుల సంఖ్య.	గ్రంథకర్తలనామములు.
1	అచలా.	ఆచలాత్మజాపరిణయము.	ఆ. ౩.	వేంకటాచార్యకవి.
2	అచ్చ. భా.	అచ్చతెలుఁగుభారవి.	ఆ. ౫.	శ్రీరామకవి.
3	అచ్చ. రా.	అచ్చతెనుఁగురామాయణము.		కూచిమంచితిమ్మకవి.
		బాల. బాలకాండము.		
		అయో. అయోధ్యాకాండము.		
		అర. అరణ్యకాండము.	కాం. ౬.	
		కిష్కిం. కిష్కింధాకాండము.		
		సుం. సుందరకాండము.		
		యు. యుద్ధకాండము.		
4	అధ్యా.	అధ్యాత్మరామాయణము.		కోటమరాజు నాగయామాత్యుఁడు.
		(బాలకాండాదులుఆఱును ఉత్తరకాండమును కలసి ఏడుకాండములు.)	కాం. ౭.	
		ఉ. ఉత్తరకాండము.		
5	అని.	అనిరుద్ధచరిత్రము.	ఆ. ౫.	కనుపర్తిఅబ్బయామాత్యుఁడు
6	అప్ప.	అప్పకవీయము.	ఆ. ౫.	కాకునూరిఅప్పకవి.
		(లక్షణగ్రంథము.)		
7	అ. మ. క.	అష్టమహిషీకల్యాణము.(ద్విపద)		తిరువేంగళనాథుఁడు.
8	అహ.	అహల్యాసంక్రందనము.	ఆ. ౩.	సముఖము వేంకటకృష్ణప్పనాయఁకుఁడు.
9	ఆం. చం.	ఆంధ్రచంద్రాలోకము.		అడిదమునూరకవి.
10	ఆం. భా.	ఆంధ్రభాషార్ణవము(నిఘంటువు)	కాం. ౩.	నుదురుపాటి వేంకనార్యుఁడు.
11	ఆం. శే.	ఆంధ్రనామశేషము(నిఘంటువు)		అడిదము సూరకవి.
12	ఆం. సం.	ఆంధ్రనామసంగ్రహము. (నిఘంటువు)		పైడిపాటి లక్ష్మణకవి.
13	ఆం. పద.	ఆంధ్రపదాకరము.		
		దేవ. దేవవర్గు.		
		మాన. మానవవర్గు.		
		స్థా. స్థావరవర్గు.	వర్గులు. ౫.	
		తి. తిర్యగ్వర్గు.		
		నా. నానార్థవర్గు.		
14	ఆము.	ఆముక్తమాల్యద.	ఆ. ౬.	శ్రీకృష్ణదేవరాయలు.
15	ఇందు.	ఇందుమతీపరిణయము.	ఆ. ౬.	కుమారధూర్జటి.
16	ఇందు. రా.	ఇందు[illegible]	ఆ. [illegible]	తెనాలిరామభద్రకవి.

సంఖ్య.	గ్రంథసంకేతములు.	గ్రంథనామములు.	గ్రంథములయందలి ఆశ్వాసాదుల సంఖ్య.	గ్రంథకర్తలనామములు.
17	ఉ. రా.	ఉత్తరరామాయణము.	ఆ. ౮.	కంకంటిపాపరాజు.
18	ఉ. హరి.	ఉత్తరహరివంశము.	ఆ. ౫.	నాచన సోమనాథుఁడు.
19	ఉ. హరిశ్చ.	ఉత్తరహరిశ్చంద్రోపాఖ్యానము.	ఆ. ౪.	తక్కెళ్లపాటి లింగన.
20	కకు.	కకుత్స్థవిజయము.	ఆ. ౫.	మట్ల అనంతభూపాలుఁడు.
21	కలు. శ.	కలువాయిశతకము.		డబ్బీరు నరసు.
22	కవిక.	కవికర్ణరసాయనము.	ఆ. ౬.	సంకుసాల నృసింహకవి.
23	కవిచౌ. శ.	కవిచౌడప్పశతకము.		కవిచౌడప్ప.
24	కవిజ.	కవిజనరంజనము.	ఆ. ౩.	అడిదము సూరకవి.
25	కవిజనా.	కవిజనాశ్రయము. (లక్షణగ్రంథము.) సంజ్ఞా. సంజ్ఞాధికారము. వృత్తా. వృత్తాధికారము. జాతి. జాత్యధికారము. దోషా. దోషాధికారము.	అధికారములు. ౪.	వేములవాడ భీమకవి.
26	కవిరా.	కవిరాజమనోరంజనము.	ఆ. ౫.	కనుపర్తి అబ్బయామాత్యుఁడు.
27	కవిస.	కవిసర్పగారుడము. (లక్షణగ్రంథము.)	ఆ. ౨.	నాచన బసవన్న.
28	కళా.	కళాపూర్ణోదయము.	ఆ. ౮.	పింగళి సూరన్న.
29	కార్తిక.	కార్తికమాహాత్మ్యము.		కుందుర్తి వేంకటాచలపతి.
30	కావ్యా.	కావ్యాలంకారచూడామణి. (లక్షణగ్రంథము.)	ఉల్లాసములు. ౯.	విన్నకోట పెద్దన్న.
31	కాశీ.	కాశీఖండము.	ఆ. ౭.	శ్రీనాథుఁడు.
32	కాళ.	కాళహస్తిమాహాత్మ్యము.	ఆ. ౮.	ధూర్జటి.
33	కాళ. శ.	కాళహస్తీశ్వరశతకము.		ధూర్జటి.
34	కిరా.	కిరాతార్జునీయము.	ఆ. ౫.	గోపాలుని సింగయ.
35	కుచేల.	కుచేలోపాఖ్యానము.	ఆ. ౩.	గట్టుప్రభువు.
36	కువల.	కువలయాశ్వచరిత్రము.	ఆ. ౫.	సవరము చిననారాయణకవి.
37	కు. సం.	కుమారసంభవము.	ఆ. ౧౨.	నన్నెచోడుఁడు.
38	కృ. క.	కృష్ణకర్ణామృతము.	ఆ. ౩.	వెలఁగపూఁడి వెంగన.
39	కృ. శకుం.	శకుంతలాపరిణయము.	ఆ. ౩.	కృష్ణకవి.
40	కృష్ణ.	కృష్ణరాయవిజయము.	ఆ. ౪.	కుమార ధూర్జటి.
41	కృష్ణ. శ.	కృష్ణశతకము.		నృసింహకవి.
42	కృష్ణా.	కృష్ణాభ్యుదయము.	ఆ. ౫.	గోంకేటి సూరన్న.
43	కేయూర.	కేయూరబాహుచరిత్రము.	ఆ. ౪.	మంచన.
44	క్రీడా.	క్రీడాభిరామము.	ఆ. ౧.	వల్లభరాయకవి.

సంఖ్య	గ్రంథసంకేతములు.	గ్రంథనామములు.	గ్రంథములయందలి ఆశ్వాసాదుల సంఖ్య.	గ్రంథకర్తలనామములు.
45	గంధ.	గంధవహము.	ఆ. ౧.	మంచర్ల వాసుదేవకవి.
46	గాథే.	గాథేయోపాఖ్యానము.		చిత్రకవిఅనంతామాత్యుఁడు.
47	గోపీ. రా.	గోపీనాథరామాయణము.		గోపీనాథ వెంకటకవి.
48	ఘటికా.	ఘటికాచలమాహాత్మ్యము.	ఆ. ౩.	తెనాలి రామకృష్ణుఁడు.
49	చంద్ర.	చంద్రభానుచరిత్రము.	ఆ. ౫.	తరిగొప్పుల మల్లన్న.
50	చంద్ర. వి.	చంద్రరేఖావిలాపము.	ఆ. ౩.	కూచిమంచి జగ్గకవి.
51	చంద్రా.	చంద్రాంగదచరిత్రము.	ఆ. ౬.	పెఁడిమఱ్ఱి వేఁకటపతి.
52	చంద్రి.	చంద్రికాపరిణయము.	ఆ. ౬.	శ్రీసురభిమాధవరాయప్రభువు.
53	చం. రా.	చంపూరామాయణము.	ఆ. ౮.	ఋగ్వేదికవివేంకటాచలపతి.
54	చమ.	చమత్కారమంజరి.	ఆ. ౩.	సింహాద్రి వేంకటాచార్యుఁడు
55	చిత్రభా.	చిత్రభారతము.	ఆ. ౮.	చరికొండ ధర్మన్న.
56	చి. ని.	చిన్నయసూరినిఘంటువు(వ్రాఁతది)		పరవస్తు చిన్నయసూరి.
57	చెన్న.	చెన్నబసవపురాణము.	ఆ. ౫.	అత్తనూరి పాపకవి.
58	జాహ్నవీ.	జాహ్నవీమాహాత్మ్యము.	ఆ. ౪.	ఏనుఁగు లక్ష్మణకవి.
59	జై. భా.	జైమినిభారతము. (అశ్వమేధపర్వము.)	ఆ. ౮.	పిల్లలమఱ్ఱిపినవీరభద్రుఁడు.
60	తపతీ.	తపతీసంవరణోపాఖ్యానము.	ఆ. ౫.	అద్దంకి గంగాధరకవి.
61	దశకు.	దశకుమారచరిత్రము.	ఆ. ౧౨.	కేతన.
62	ద. శా.	దక్షిణహిందూస్థానశాసనము.	సంపుటములు ౬	
63	దశా.	దశావతారచరిత్రము.	ఆ. ౧౦.	ధరణిదేవుల రామయామాత్యుఁడు.
64	దా. శ.	దాశరథిశతకము.		కంచెర్ల గోపన్న.
65	దిలీప.	దిలీపచరిత్రము.	ఆ. ౪.	కొటికలపూడివేంకటకృష్ణకవి
66	ద్వా.	(సింహాసన)ద్వాత్రింశిక.	ఆ. ౧౨.	కొఱవి గోపరాజు.
67	ద్వి.కో. భాగ.	ద్విపదభాగవతము.	స్కం. ౧౨.	కోనేఱునాథుఁడు.
68	ద్వి. తి. సా.	ద్విపదసారంగధరచరిత్రము.	ఆ. ౨.	కూచిమంచి తిమ్మకవి.
69	ద్వి. నల.	ద్విపదనలచరిత్రము.	భా. ౫.	చక్రపురి రాఘవాచార్యులు.
70	ద్వి. పరమ.	ద్విపదపరమయోగివిలాసము.	ఆ. ౮.	తాళ్లపాక తిరువేంగళనాథుఁడు.
71	ద్వి. భార.	ద్విపదభారతము. (విరాటపర్వము-వ్రాఁతప్రతి.)	ఆ. ౫.	తిమ్మన.
72	ద్వి. శ. సా.	ద్విపదసారంగధరచరిత్రము.	ఆ. ౩.	బాణాలశంభుదాసుఁడు.
73	ద్వి. భాగ.	ద్విపదభాగవతము. ([illegible])	స్కం. ౧.	మడికిసింగన్న.

సంఖ్య.	గ్రంథసంకేతములు.	గ్రంథనామములు.	గ్రంథములయందలి ఆశ్వాసాదుల సంఖ్య.	గ్రంథకర్తలనామములు.
74	ద్వి. హరిశ్చ.	ద్విపదహరిశ్చంద్రచరిత్రము.	భా. ౨.	గౌరన.
75	ధనా.	ధనాభిరామము. (వ్రాఁతప్రతి)	ఆ. ౩.	సూరన.
76	ధర్మ.	ధర్మఖండము.	ఆ. ౯.	ఈఁదులపల్లి భవానీశంకరుఁడు.
77	ఆం. ధా.	ఆంధ్రధాతుమాల.		పరవస్తు చిన్నయసూరి.
78	నరస.	నరసభూపాలీయము. లక్షణగ్రంథము.)	ఆ. ౫.	మూర్తికవి.
79	నవ. (నాథ).	నవనాథచరిత్రము (ద్విపద-వ్రాఁతప్రతి)	భా. ౫.	గౌరన.
80	నా. పంచ.	పంచతంత్రము.	ఆ. ౫.	నారాయణకవి.
81	నార.	నారసింహపురాణము. (ఉత్తర భాగము.)	ఆ. ౫.	హరిభట్టు.
82	నిరం.	నిరంకుశోపాఖ్యానము.	ఆ. ౪.	కందుకూరి రుద్రయ.
83	నిర్వ.	నిర్వచనోత్తరరామాయణము.	ఆ. ౧౦.	తిక్కన సోమయాజి.
84	నీతి.	నీతిసీసపద్యశతకము.		తాళ్ళపాక తిమ్మయ.
85	నీలా.	నీలాసుందరీపరిణయము.	ఆ. ౩.	కూచిమంచి తిమ్మకవి.
86	నృసిం.	నృసింహపురాణము.	ఆ. ౫.	ఎఱ్ఱాప్రెగ్గడ.
87	నైష.	శృంగారనైషధము.	ఆ. ౭.	శ్రీనాథుఁడు.
88	పండితా.	పండితారాధ్యచరిత్రము (ద్విపద) దీక్షా. దీక్షాప్రకరణము. పురా. పురాతనప్రకరణము. వాద. వాదప్రకరణము. మహిమ. మహిమప్రకరణము. పర్వ. పర్వతప్రకరణము.	ప్రకరణములు. ౫.	పాలకురికి సోమనాథుఁడు.
89	పద్మ.	పద్మపురాణము. (ఉత్తరఖండము.)	ఆ. ౧౦.	మడికి సింగన్న.
90	పరమ.	పరమయోగివిలాసము.	ఆ. ౫.	తిమ్మ నృపాలుఁడు.
91	పాంచా.	పాంచాలీపరిణయము.	ఆ. ౫.	కాకమాని మూర్తికవి.
92	పాండు.	పాండురంగమాహాత్మ్యము.	ఆ. ౫.	తెనాలి రామకృష్ణుఁడు.
93	పారి.	పారిజాతాపహరణము.	ఆ. ౫.	నంది తిమ్మన.
94	పార్వ.	పార్వతీపరిణయము.	ఆ. ౬.	కోటి శ్రీరాయరఘునాథ తొండమాన్ మహీపాలుఁడు.
95	పి. శకుం.	శకుంతలాపరిణయము.	ఆ. ౪.	పిల్లలమఱ్ఱి పినవీరభద్రుఁడు.
96	పె. శకుం.	శకుంతలాపరిణయము.	ఆ. ౩.	పెద్దాద నాగరాజు.
97	ప్రబంధ.	ప్రబంధరాజవేంకటేశ్వరవిజయవిలాసము.	ఆ. ౧.	గణపవరపు వేంకటకవి.

సంఖ్య.	గ్రంథసంకేతములు.	గ్రంథనామములు.	గ్రంథములయందలి ఆశ్వాసాదుల సంఖ్య.	గ్రంథకర్తలనామములు.
98	ప్రబోధ.	ప్రబోధచంద్రోదయము.	ఆ. ౫.	నందిమల్లయ్య,ఘంటసింగయ.
99	ప్రభా.	ప్రభావతీప్రద్యుమ్నము.	ఆ. ౫.	పింగళి సూరన.
100	ప్రభు. (లిం)	ప్రభులింగలీల. (ద్విపద).	ఆ. ౫. (ఒకొక్క ఆశ్వాసమునకుఅయిదైదుగతులు గలవు.)	పిడుపర్తి సోమయ.
101	ప్ర. మణి.	ప్రబంధమణిభూషణము.		
102	బస. పు.	బసవపురాణము. (ద్విపద)	ఆ. ౭.	పాలకురికి సోమన.
103	బహు.	బహుళాశ్వచరిత్రము.	ఆ. ౫.	దామరలవేంకటనాయకుఁడు
104	బిల్హ.	బిల్హణీయము.	ఆ. ౩.	పండిపెద్ది కృష్ణస్వామి.
105	బ్రహ్మో.	బ్రహ్మోత్తరఖండము.	ఆ. ౫.	శ్రీధరమల్లెవేంకటరామకవి.
106	బ్రౌ.	బ్రౌణ్యనిఘంటువు.		బ్రౌనుదొర.
107	భర్తృ.	భర్తృహరిసుభాషితము.	శతకములు. ౩.	ఏనుఁగు లక్ష్మణకవి.
		నీతి. నీతిశతకము.		
		శృం. శృంగారశతకము.		
		వై. వైరాగ్యశతకము.		
108	భల్లా.	భల్లాణచరిత్రము.	ఆ. ౫.	వాలేశ్వరుఁడు.
109	భాగ.	భాగవతము.	స్కం. ౧౨.	బమ్మెర పోతరాజు.
110	భాను.	భానుమతీపరిణయము.	ఆ. ౪.	కంటూరి రంగరాజు.
111	భార.	భారతము.	పర్వములుగా	కవిత్రయము. (నన్నయ, తిక్కన, ఎఱ్ఱాప్రెగ్గడ.)
		ఆది. ఆదిపర్వము. ఆ. ౮.		
		సభా. పర్వము. ఆ. ౨. సభా.		
		అర. అరణ్యపర్వము. ఆ. ౭.		
		విరా. విరాటపర్వము. ఆ. ౩.		
		ఉద్యో. ఉద్యోగపర్వము. ఆ. ౪.		
		భీష్మ. భీష్మపర్వము. ఆ. ౫.		
		ద్రో. ద్రోణపర్వము. ఆ. ౫.		
		కర్ణ. కర్ణపర్వము. ఆ. ౩.		
		శల్య. శల్యపర్వము. ఆ. ౨.		
		సౌ. సౌప్తికపర్వము. ఆ. ౨.		
		స్త్రీ. స్త్రీపర్వము. ఆ. ౨.		
		శాం. శాంతిపర్వము. ఆ. ౬.		

సంఖ్య.	గ్రంథసంకేతములు.	గ్రంథనామములు.	గ్రంథములయందలి ఆశ్వాసాదుల సంఖ్య.	గ్రంథకర్తలనామములు.
		అను అనుశాసనికపర్వము. ఆ.౫ అశ్వ. అశ్వమేధికపర్వము. ఆ ౪ ఆశ్ర. ఆశ్రమవాసపర్వము. ఆ ౨ మౌ. మౌసలపర్వము. ఆ.౧. మహా. మహాప్రస్థానికపర్వము. ఆ.౧. స్వ. స్వర్గారోహణపర్వము. ఆ.౧.		
107	భా. రా	భాస్కరరామాయణము. (అచ్చతెనుఁగు రామాయణము కడనున్నట్లు దీనికి కాండము లెఱుంగునది)	కాం. ౬	భాస్కరుఁడులోనగువారు.
108	భా. శ.	భాస్కరశతకము.		మారద వెంకయ్య.
109	భీమ.	భీమేశ్వరపురాణము.	ఆ. ౬.	శ్రీనాథుఁడు.
110	భేష	భేషజకల్పము.	ఆ. ౪.	బహుపాద వేంకటాచార్యుఁడు.
111	భోజరా.	భోజరాజీయము.	ఆ. ౭.	అనంతామాత్యుఁడు.
112	భోజసుతా	భోజసుతాపరిణయము.	ఆ ౫	కోటీశ్వరకవి.
113	మనుచ.	మనుచరిత్రము.	ఆ. ౬.	అల్లసాని పెద్దన.
114	మల్ల.	మల్లభూపాలీయము. (భర్తృహరికడనున్నట్లే దీనికి శతకములెఱుంగునది)	శతకములు 3.	ఎలకూచి బాలసరస్వతి.
115	మల్లుపు.	మల్లుపురాణము. (దేవమల్లచరిత్రము-వ్రాఁతప్రతి)	ఆ. ౪.	నుదురుపాటివేంకనార్యుఁడు.
116	మల్హణ.	మల్హణచరిత్ర.	ఆ. 3.	ఎడపాటి ఎఱ్ఱన.
117	మార్క.	మార్కండేయపురాణము.	ఆ. ౮.	మారన.
118	ముకుంద.	ముకుందవిలాసము.	ఆ. 3.	కాణాది పెద్దన.
119	మృ. వి.	మృత్యుంజయవిలాసము.	ఆ. 3.	గోఁగులపాటికూర్మదాసుఁడు.
120	మై.	మైరావణచరిత్రము.	ఆ. 3.	మాడయకవి.
121	మొ. రా.	మొల్లరామాయణము (అచ్చతెనుఁగురామాయణము కడనున్నట్లు దీనికి కాండములెఱుంగునది.)	కాం. ౬.	మొల్ల.
122	యయా.	యయాతిచరిత్రము.	ఆ. ౫.	పొన్నిగంటి తెలగనార్యుఁడు.
123	రంగా.	రంగారాయచరిత్రము.	ఆ. 3.	దిట్టకవి నారాయణకవి.
124	రం. రా.	రంగనాథరామాయణము (ద్విపద)	కాం. ౬	రంగనాథుఁడు.

సంఖ్య.	గ్రంథసంకేతములు.	గ్రంథనామములు	గ్రంథములయందలి ఆశ్వాసాదుల సంఖ్య	గ్రంథకర్తలనామములు
		(అచ్చుతెనుఁగురామాయణముకడనున్నట్లు దీనికి కాండము తెఱుంగునది.)		
125	రం. రా. ఉ.	రంగనాథరామాయణము ఉత్తరకాండము-(ద్విపద)	కాం. ౧.	కాచభూపతి, విట్ఠలరాజు.
126	రఘు.	రఘువంశము.	ఆ. ౧౦.	అవుదూరి కిచ్చయ్య.
127	రఘునా.	రఘునాథాభ్యుదయము. (వ్రాత		విజయరాఘవకవి.
128	రత్న.	రత్నపరీక్ష. ప్రతి)		భైరవకవి.
129	రస.	రసమంజరి (లక్షణగ్రంథము)	గుచ్ఛములు ౩.	సురతాని కోదండపతి.
130	రసా.	రసాభరణము (లక్షణగ్రంథము.)	ఆ. ౪.	అనంతామాత్యుఁడు.
131	రసిక.	రసికజనమనోభిరామము.	ఆ. ౭.	కూచిమంచి తిమ్మకవి
132	రాఘవ.	రాఘవపాండవీయము.	ఆ. ౪	పింగళి సూరన్న.
133	రాజగో.	రాజగోపాలవిలాసము.	ఆ ౫.	కాళయ.
134	రాజ. చ.	రాజశేఖరచరిత్రము.	ఆ ౩.	మాదయగారి మల్లన్న.
135	రాజ. వి. (రాజశేఖరవిలాసము.)	రాజశేఖరవిలాసము.	ఆ. ౩.	కూచిమంచి తిమ్మకవి
136	రాధికా.	రాధికాసాంత్వనము.	ఆ. ౪.	ముద్దుపళని.
137	రామ.	రామరాజీయము	ఆ. ౧.	వెంకయ్య.
138	రామలిం.	రామలింగేశ్వరశతకము.		అడిదము సూరన్న.
139	రామా.	రామాభ్యుదయము.	ఆ. ౮.	అయ్యలరాజు రామభద్రుఁడు
140	రామే.	రామేశ్వరమాహాత్మ్యము.	ఆ. ౫.	ఏనుఁగు లక్ష్మణకవి.
141	రా. వి.	రాజవాహనవిజయము.	ఆ. ౫.	కాకమాని మూర్తికవి.
142	రుక్మా.	రుక్మాంగదచరిత్రము.	ఆ. ౫.	ప్రౌఢకవి మల్లన్న.
143	రుక్మి.	రుక్మిణీపరిణయము.	ఆ. ౫.	కూచిమంచి తిమ్మకవి.
144	ల. వి.	లక్ష్మీవిలాసము.	ఆ. ౫.	రాయసము వేంకటపతి.
145	వరాహ.	వరాహపురాణము	ఆ. ౧౨.	నందిమల్లయ్య, ఘంటసింగన్న
146	వసు.	వసుచరిత్రము.	ఆ. ౬.	రామరాజభూషణుఁడు.
147	వా. రా.	వాసిష్ఠరామాయణము.	ఆ. ౫.	మడికి సింగన.
148	వాల్మీ.	వాల్మీకిచరిత్రము	ఆ. ౩.	రఘునాథభూపాలుఁడు.
149	విక్ర.	విక్రమార్కచరిత్రము.	ఆ ౮.	జక్కన.
150	విజ. వి.	విజయవిలాసము.	ఆ. ౩.	చేమకూర వేంకటకవి.
151	విజ్ఞా.	విజ్ఞానేశ్వరీయము.	కాం. ౩.	కేతన.
152	వి. నం.	విజయనందనవిలాసము.	ఆ. ౩.	మంగళగిరి ఆనందకవి.
153	వి. పు.	విష్ణుపురాణము	[illegible]	వెన్నెలకంటి సూరన.

http://telugutheses.com

సంఖ్య.	గ్రంథసంకేతములు.	గ్రంథనామములు.	గ్రంథములయందలి ఆశ్వాసాదుల సంఖ్య.	గ్రంథకర్తలనామములు.
154	విప్ర.	విప్రనారాయణచరిత్రము.	ఆ. ౫.	చదలవాడ మల్లయ్య.
155	వీథి.	వీథినాటకము.		శ్రీనాథుఁడు?
156	వీర.	వీరభద్రవిజయము.	ఆ. ౪.	బమ్మెర పోతన్న.
157	వేంక.	వేంకటేశాంధ్రము. (నిఘంటువు)	వర్గులు. ౫.	గణపవరపు వేంకటకవి.
158	వేం. పంచ.	పంచతంత్రము.	ఆ. ౫.	వేంకటనాథుఁడు
159	వేం. మా.	వేంకటాచలమాహాత్మ్యము.	ఆ. ౬.	తరిగొండ వెంకమ్మ.
160	వేణు. (వేణుగో. శ.)	వేణుగోపాలశతకము.		
161	వేమన.	వేమనశతకము.	భాగ. 3.	వేమనయోగి.
162	వైజ.	వైజయంతీవిలాసము.	ఆ. ౪.	సారంగు తమ్మయ్య.
163	శ. ర.	శబ్దరత్నాకరము.(నిఘంటువు.)		బహుజనపల్లి సీతారామాచార్యులు.
164	శశాం.	శశాంకవిజయము.	ఆ. ౫.	శేషము వేంకటపతి.
165	శా. ప. మ.	శాసనపద్యమంజరి.		
166	శివధ.	శివధర్మోత్తరము.	ఆ. ౮.	మల్లారెడ్డికవి.
167	శివర.	శివరహస్యఖండము.	ఆ. ౧౦.	కోడూరి వేంకటాచలపతి.
168	శివరా.	శివరాత్రిమాహాత్మ్యము.	ఆ. ౪.	శ్రీనాథుఁడు.
169	శివ. సా.	శివతత్త్వసారము.		మల్లికార్జునపండితారాధ్యుఁడు.
170	శుక.	శుకసప్తతి.	ఆ. ౪.	కదిరీపతినాయకుఁడు.
171	శుక. చ.	శుకచరిత్రము.	ఆ. ౫.	పరశురామపంతుల రామమూర్తికవి.
172	శేష.	శేషధర్మము.	ఆ. ౫.	తామరపల్లి తిమ్మయ.
173	శ్రీరం.	శ్రీరంగమహత్త్వము.	ఆ. ౫.	భైరవకవి.
174	శ్రీరం. మా.	శ్రీరంగమాహాత్మ్యము.	ఆ. ౧౦.	కట్టావరద రాజేంద్రుఁడు.
175	ష. చ.	షట్చక్రవర్తిచరిత్రము.	ఆ.౮.	మల్లారెడ్డికవి.
176	షోడ.	షోడశకుమారచరిత్రము.	ఆ. ౮.	వెన్నెలకంటి అన్నయ
177	సమీర.	సమీరకుమారవిజయము.	ఆ. ౭.	పుష్పగిరి తిమ్మన.
178	సాం. ని.	సాంబనిఘంటువు.	వర్గులు. ౫.	కస్తూరి రంగకవి.
179	సాంబో.	సాంబోపాఖ్యానము.	ఆ. ౫.	రంగప్పరాజు.
180	సానందో.	సానందోపాఖ్యానము.	ఆ. ౫.	శివరామకవి.
181	సారంగ.	సారంగధరచరిత్రము.	ఆ. 3.	చేమకూర వేంకటకవి.
182	సిం. నార.	సింహాద్రినారసింహశతకము.		గోఁగులపాటి కూర్మనాథుఁడు
183	సీతారా.	సీతారామాంజనేయసంవాదము.	ఆ. 3.	పరశురామపంతుల లింగమూర్తి.

సంఖ్య.	గ్రంథసంకేతములు.	గ్రంథనామములు.	గ్రంథముల యందలి ఆశ్వాసాదుల సంఖ్య.	గ్రంథకర్తలనామములు.
184	సీతావి.	సీతావిజయము.(శతకంఠరామాయణము.)	ఆ. ౮.	మద్దనకవి.
185	సీమం.	సీమంతినీకల్యాణము.	ఆ. ౫.	పెనుమల్ల సోమమంత్రి.
186	సుద.	సుదక్షిణాపరిణయము.	ఆ. ౫.	తెనాలి అన్నయ్య.
187	సుదంతా.	సుదంతాపరిణయము(వ్రాఁతప్రతి)	ఆ. ౮.	అళుఘురికవి.
188	సురా.	సురాభాండేశ్వరము.	ఆ. ౧.	గట్టుప్రభువు.
189	సు. శ.	సుమతిశతకము.		బద్దెనకవి.
190	సేతు.	సేతుఖండము·	ఆ. ౬.	వక్కలంక వీరభద్రకవి.
191	హంస.	హంసవింశతి.	ఆ. ౫.	అయ్యలరాజు నారాయణామాత్యుఁడు.
192	హ. న.	హరిశ్చంద్రనలోపాఖ్యానము	ఆ. ౫.	రామరాజభూషణుఁడు.
193	హర.	హరవిలాసము.	ఆ. ౭.	శ్రీనాథుఁడు.
194	హరి.	హరివంశము·		ఎఱ్ఱాప్రెగ్గడ.
		పూ=పూర్వభాగము.	ఆ. ౪.	
		ఉ=ఉత్తరభాగము.	ఆ. ౧౦.	
195	హరిశ్చ.	హరిశ్చంద్రోపాఖ్యానము.	ఆ.౫.	శంకరకవి.
196	హ. వరాహ.	వరాహపురాణము.	ఆ.౫.	హరిభట్టు.

(కడమవి స్పష్టము.)

సంఖ్య.	గ్రంథసంకేతములు.	గ్రంథనామములు.	గ్రంథములందలి సర్గాదుల సంఖ్య.	గ్రంథకర్తలనామములు.
1	ఆ. ని.	ఆప్తునిసంస్కృతాంగ్లనిఘంటువు.		వామనశివరామాప్తుఁడు.
2	ఉ. చ.	ఉత్తర రామచరితము.	అంకములు ౭	భవభూతి.
3	కల్ప.	శబ్దకల్పద్రుమము. (నిఘం		సర్. రాజా రాధాకాంతదేవ బహదరు.
4	కాదం.	కాదంబరీకావ్యము.	భాగములు ౨.	బాణకవియుఁదత్సుతుఁడును.
5	కావ్యాద.	కావ్యాదర్శము.	పరిచ్ఛేదములు ౩.	దండికవి.
6	కే. ని.	నానార్థార్ణవసంక్షేపనిఘంటువు	కాండములు ౬.	కేశవమిశ్రుఁడు.
7	గీత.	భగవద్గీత.	అధ్యాయములు ౧౮.	వ్యాసమహర్షి.
8	గీతగో.	గీతగోవిందము.	సర్గములు ౧౨	జయదేవుఁడు.
9	త్రి. ని.	త్రికాండశేషము. (నిఘంటువు)	కాండములు ౩.	పురుషోత్తముఁడు.
10	పరా.	పరాశరస్మృతి.	కాండములు ౨	పరాశరమహర్షి.
11	భట్టి.	భట్టికావ్యము.	సర్గములు ౨౨.	భట్టి
12	భామినీ.	భామినీవిలాసము.	ఉల్లాసములు ౪.	జగన్నాథపండితరాయలు.
13	మను.	మనుస్మృతి.	అధ్యాయములు. ౧౨.	మనువు.
14	మహా.	మహావీరచరిత్రము.	అంకములు ౭.	భవభూతి.
15	మాలతీ.	మాలతీమాధవము.	అంకములు ౧౦.	భవభూతి.
16	మాళవి.	మాళవికాగ్నిమిత్త్రము.	అంకములు ౫.	కాళిదాసుఁడు.
17	ముద్రా.	ముద్రారాక్షసము.	అంకములు ౭.	విశాఖదత్తుఁడు.
18	మురా.	అనర్ఘరాఘవము.	అంకములు ౭.	మురారి.
19	మృచ్ఛ.	మృచ్ఛకటికము.	అంకములు౧౦.	శూద్రకుఁడు.
20	మే. ని.	మేదినినిఘంటువు.		మేదినికరుఁడు.
21	మేఘ.	మేఘదూతము.	భాగములు ౨.	కాళిదాసుఁడు.
22	యాజ్ఞ.	యాజ్ఞవల్క్యస్మృతి. ఆచా. ఆచారకాండము. ప్రా. ప్రాయశ్చిత్తకాండము. వ్యవ. వ్యవహారకాండము.	కాండములు ౩	యాజ్ఞవల్క్యమహర్షి.
23	రం. ని.	లఘుశబ్దార్థసర్వస్వనిఘంటువు.		మహామహోపాధ్యాయపరవస్తు వేంకటరంగాచార్యులు,
24	రత్నా.	రత్నావళి	అంకములు ౪.	శ్రీహర్షదేవుఁడు.

సంస్కృత గ్రంథసంకేతపట్టిక.

సంఖ్య.	గ్రంథసంకేతములు.	గ్రంథనామములు.	గ్రంథములందలి సర్గాదుల సంఖ్య.	గ్రంథకర్తలనామములు.
25	రస.	రసగంగాధరము.		జగన్నాథపండితరాయలు.
26	రా. ని.	రాజనిఘంటువు.	వర్గములు ౨౧.	నరహరిపండితుఁడు.
27	వాచ.	వాచస్పత్యనిఘంటువు.		తారానాథతర్కవాచస్పతి.
28	విక్రమో.	విక్రమోర్వశీయము.	అంకములు ౫	కాళిదాసుఁడు.
29	వి. ని.	విశ్వనిఘంటువు.		మహేశ్వరసూరి
30	విల్యమ్సు.	విల్యమ్సుసంస్కృతాంగ్ల నిఘంటువు.		సర్. మోనియర్ విల్యమ్సు.
31	వేణీ.	వేణీసంహారము.	అంకములు ౬.	భట్టనారాయణుఁడు.
32	వై. ని.	వైజయంతీనిఘంటువు.	కాండములు ౮.	యాదవప్రకాశుఁడు
33	శాకుం.	అభిజ్ఞానశాకుంతలము.	అంకములు ౭.	కాళిదాసుఁడు.
34	శా. ని.	శాశ్వతనిఘంటువు.		శాశ్వతుఁడు.
35	శిశు.	శిశుపాలవధము.	సర్గములు ౨౦.	మాఘకవి.
36	సం. కిరా.	కిరాతార్జునీయము.	సర్గములు ౧౮.	భారవి.
37	సం కు. సం.	కుమారసంభవము.	సర్గములు ౧౭.	కాళిదాసుఁడు.
38	సం. చం. రా.	చంపూరామాయణము	కాండములు ౬.	భోజరాజు, లక్ష్మణసూరి
39	సం. దశకు.	దశకుమారచరితము.		దండికవి.
40	సం. నైష.	నైషధీయచరితము.	సర్గములు ౨౨.	శ్రీహర్షకవి.
41	సం. పంచ.	పంచతంత్రము.	తంత్రములు ౫	విష్ణుశర్మ.
42	సం. ప్రబోధ.	ప్రబోధచంద్రోదయము.	అంకములు ౬.	కృష్ణమిశ్రకవి.
43	సం. భర్తృ.	భర్తృహరిసుభాషితము.	శతకములు 3.	భర్తృహరి.
44	సం. భాగ.	భాగవతము.	స్కంధములు ౧౨.	వ్యాసమహర్షి.
45	సం. భార.	భారతము.	పర్వములు ౧౮.	వ్యాసమహర్షి.
46	సం. రఘు.	రఘువంశము.	సర్గములు ౧౯	కాళిదాసుఁడు.
47	సం. రామా.	రామాయణము.	కాండములు ౬.	వాల్మీకిమహర్షి.
48	సా. ద.	సాహిత్యదర్పణము.	పరిచ్ఛేదములు ౧౦	విశ్వనాథకవిరాజు.
49	హలా. ని.	అభిధానరత్నమాలానిఘంటువు.	కాండములు ౫	హలాయుధుఁడు.
50	హితో.	హితోపదేశము.	భాగములు ౪.	నారాయణపండితుఁడు.
51	హేమ. ని.	అనేకార్థసంగ్రహము. (నిఘంటువు)	కాండములు ౭.	హేమచంద్రుఁడు.

([illegible])

శ్రీ

సూర్యరాయాంధ్రనిఘంటువు.

క

క. ఉభ. ఒకానొకయక్షరము.

క^{1}. ప్ర. ౧. వ్యతిరేకక్త్వార్థమున వచ్చునది.
ఉదా:- కొట్టక, తిట్టక.
౨. కొన్నిధాతువులకు వచ్చుకృత్ప్రత్యయము.
ఉదా:- అలుక, కినుక, పోక.

క^{2}. ఆక్షేపదార్థమునందు అనుప్రయుక్తమైన 'కొను' ధాతువుయొక్క క్త్వార్థకరూప మగు 'కొని'కి వికల్పముగా వచ్చుఆదేశము. (ఇది కవిత్రయమువారిగ్రంథములందుఁ గానరాదు.)
మ. గరళం బెత్తుక క్రోలఁగాఁ దలఁచితే కష్టాత్మ...భా. రా. అర. ౨.౧౦౨. వై.భా.౭. ౨౩.

క^{3}. ద్రు=కా1. (కొన్నియర్థములందుమాత్రమే)- 'అగు'ధాతువుయొక్క నుబ్యంతరూపము.
(క్రియావిశేషణత్వవివక్షయందు అనుప్రయుక్తమగును.)
ఉదా:- తెన్నగ, న్యాయ్యముగ, బెట్టుగ.

(కలుగునట్లు)

క...తరుణీ విలోలాక్షములందు బాష్పసలిలో,
ద్గమముగఁ దల వాంచి యుండెఁ గడుఁ
గోపమునన్. భార. అర. ౩. ౨౬౪.

(అగునట్లు)

గీ....ఎఱచి యాహారముగ మనునెలుకు లైన.
భార. ఆది. ౫. ౫౩.
(అర్థవిశేషము లేకయే తుమున్నంతముల కనుప్రయుక్తమగును.)

ఉ. భూమికిఁగాఁగఁ బ్రాణములపోకఁ దలంపక ...భార. భీష్మ. ౧. ౧౫. (ఇట్లే:- చూడఁగ, తగఁగ.)

క. సం. వి. అ. పుం. ౧. బ్రహ్మ. ౨. విష్ణువు. ౩. మన్మథుఁడు. ౪. అగ్ని. ౫. గాలి. ౬. యముఁడు. ౭. సూర్యుఁడు. ౮. ఆత్మ. ౯. దక్షప్రజాపతి. ౧౦. రాజు. ౧౧. కామగ్రంథి, కామసూవగ్రంథి. ౧౨. నెమిలి. ౧౩. పక్షి. ౧౪. చిత్తము. ౧౫. దేహము. ౧౬. కాలము. ౧౭. మేఘము. ౧౮. శబ్దము. ౧౯. ప్రకాశము. ౨౦. వెండ్రుక, కేశము. ౨౧. ధనము. ౨౨. పక్షిరాజు, గరుడుఁడు. న. ౧. సుఖము. ౨. తల. ౩. నీరు. ౪. నామము, పేరు. (దీనికిఁ దెనుఁగున వ్యస్తప్రయోగము కనఁబడదు.)

కంక. సం. వి. ఆ. స్త్రీ. ౧. గోశీర్షచందనము. ౨. తామరపువ్వులనుండితీసిన అత్తరువు.

కంకటకము. సం=కంకటము.

కంకటము. సం. వి. అ. పుం. కవచము.

కంకటి=కంగటి. వి. (సం. ఖట్వా, ఖట్టికా.) మంచము.

ఉ.... కేళికా,గారము సొచ్చి చొక్కపుఁ
గంకటిపై నొక మోహనాంగళ్ళుం,గారుని
తోడ దీపకళికల్ వెలుఁగ న్విహరించుచున్న
యా,స్వైరజగంధిఁ జూచి...శుక. ౧.౧౧౫.

సీ. కప్పఁగుత్తుక పట్టకన్ను ముమ్మొనవాలు కం
కటికోడు లేజింకపిల్ల. అచ్చ. రా. యు.
౫౯౮. ఆం. భా. ౨. ౧౬౪.

కంకటీకుఁడు. సం. వి. అ. పుం. శివుఁడు. (వై. ని.)

కంకణము. వి. ౧. జలపక్షివిశేషము, కంకణాయి.

సీ. కాఁజు బెగ్గురు సిరుకాకి కంకణమును గొంగ
డాబయుగుప్పవంగపంతు. యయా. ౨. ౨౪

౨. రాపులుఁగు. ఆం. భా. ౨. ౯౧.

కంకణము. సం. వి. అ. న. ౧. కరభూషణము, చేతి కడియము. ౨. చేతఁగట్టుకొనెడితోరము, హస్తసూత్రము. ౩. భూషణము. ౪. శేఖరము, శిరోభూషణము. పుం. నీటిబొట్టు.

కంకణము కట్టుకొను = దీక్షవహించు.

(వివాహాదికార్యములందు రక్షార్థము కంకణము దాల్చి కార్యము నెఱవేఱునంతకు నది విప్పమి గావున కార్యము నెఱవేర్పశపథము పట్టుటను "కంకణము కట్టుకొనుట" యనువ్యవహారము గలిగెను.)

ఉ. ...గట్టిగా నహం,కారము మీఱఁ గంకణము గట్టుక యుండెడు నిప్పు డర్జునుం, డారణంబు పెండ్లికొడు కంచు నుతించిరి వీరపుంగవుల్. విజ. వి. ౩. ౧౫౪.

కంకణాయి. వి. జలపక్షివిశేషము, కంకణము. (శ. ర.)

కంకణి. సం. విణ. (న. న. న.) కంకణముగలవాఁడు. వి. ఈ. స్త్రీ. చిఱుగంట, కింకిణి, గజ్జె.

కంకణీక. సం. వి. ఆ. స్త్రీ. ౧. కంకణి, గజ్జె. ౨. ప్రతిసరము, హస్తసూత్రము.

కంకతము. సం. వి. అ. పుం. ౧. నాగబల, బీఱ!. ౨. ఇరుపలశిఖండి, దుందుభసర్పము. పుం. న. దువ్వెన.

కంకతి. సం. వి. ఈ. స్త్రీ. ౧. దువ్వెన. ౨. ఆఁడు దుందుభసర్పము.

కంకతిక. సం. వి. ఆ. స్త్రీ. దువ్వెన.

కంకత్రోటము. సం. వి. అ. పుం. ఒకజాతి చేఁప.

కంకత్రోటి. సం. వి. ఇ. పుం. కంకత్రోటము.

కంకపత్త్రము. సం. వి. అ. పుం-రాపులుఁగు ఱెక్కలు కట్టినది-౧. బాణభేదము. (శ. ని.) ౨. బాణము. (హలా. ని) న. రాపులుఁగుఱెక్క.

కంకపత్త్రి. సం. వి. న్. పుం-రాపులుఁగుఱెక్కలుకట్టినది-బాణము.

శ్లో. పునఃప్రస్యహాఽపార్థం హృదయే కంకపత్త్రిభిః. సం. భార. విరా. ౬౦. ౮.

కంకమాల. సం. వి. ఆ. స్త్రీ. కరతాళి, వాద్యవిశేషము.

కంకము. సం. వి. అ. పుం. ౧. రాపులుఁగు. ౨. మహారాజమాతము, పెద్దరాచమామిడి!.

కంకముఖము. సం. వి. అ. పుం-రాపులుఁగుముఖమువంటి ముఖముకలది-కాఁచినలోహము పట్టుకొనెడిసాధనము, పట్టుకారు. న. (వైద్య) శల్యమును వెలికిఁదీయుయంత్రవిశేషము.

(ఇట్లే:-కంకవదనము, మొ.)

కంకర. వి. (సం. కర్కరం.) ౧. గృహాదుల కుపయోగించులేపద్రవ్యవిశేషము.

సీ. కంకర బెందడి గార సోప యనంగ లేపవిశేషమై తోఁపఁబడును. ఆం. భా. ౨. ౧౭.

౨. శిలావిశేషము. (ఉదా: కంకరరాయి. వ్యవ.)

కంకరగాఁడిద-కంచరగాడిద. (శ. ర, బ్రౌ.)

కంకరము. సం. విణ (అ. ఆ. అ.)-సుఖమును త్రోసిపుచ్చునది-కుత్సితమైనది. వి. అ. న. తక్రము, నాలుగవవంతునీళ్లు చేర్చినమజ్జిగ.

కంకరోలము. సం. వి. అ. పుం. ఊడుగుచెట్టు.

కంకలోడ్యము. సం. వి. అ. న. చింబోడమూలము, ఒకానొకచెట్టు.

కంకశత్రువు. సం. వి. ఉ. పుం. పృశ్నిపర్ణి, కోలపొన్న!.

కంకశాయము. సం. వి. అ. పుం-రాపులుఁగువలెఁ బరుండునది-కుక్క.

కంకాళము. సం. వి. అ. పుం. చర్మమాంసరహితమైనయెముకలగూఁడు, అస్థిపంజరము.

కంకి. వి. (క. కంకి) జొన్న లోనగువాని ఎన్ను, వెన్ను.

సీ. కంకుల నొజ్జలే కాలంబు గడపంగ నూఁచ
బియ్యంబు శిష్యులకుఁ గలిగె. రామ.౪.౧౫౫.

గీ ...కంకి యనఁగ, ధాన్యకణిశంబు వెలయును
దైన్యదైన్య. ఆం. భా. ౨. ౨౩౬.

కంకు. స. క్రి. గద్దించు, భర్త్సనము చేయు.
వి. కంకుట.
(వ్యవ) అధికారి రెండుకంకులు కంకినాఁడు.

కంకుఁడు. సం.వి.అ. పుం. ౧. యముఁడు. ౨. క్షత్రియుఁడు. ౩. కపటముచే బ్రాహ్మణవేషము ధరించినపురుషుఁడు; అజ్ఞాతవాసమున ధర్మరాజు పెట్టుకొన్న మారుపేరు. ౪. రాపులుఁగులను చంపి తినెడుబోయ.

శ్లో. కిరాతహూణాంధ్రపుళిందపుల్కసా, ఆభీరకంకా యవనాః ఖసాదయః, యేఽన్యేచ పాపా యదుపాశ్రయాశ్రయా, శుధ్యంతి తస్మై ప్రభవిష్ణవే నమః. భాగ. ౨. ౪. ౧౮.

కంకెడుకాయ. వి. పల్లేరుకొనుబంతినంటిగుండ్రనికాయ.

చ. ఎలమిగఁ జిన్ననాఁడె తను నెత్తుక ముద్దొ
నరించు మన్ననమూఁ, కిలకిలనవ్వి చన్నులను
గంకెడుకాయలు లక్ష్యాండసంబు, ఉలుగ
నొనర్చి యాడినఘనుండు... చమ.౩.౧౧౭.

కంకేషము. సం. వి. అ. న. హిమవత్పర్వతమునందుఁబుట్టెడి యొకదినుసుమన్ను. (అప్పుడుపుట్టిన పిల్లఁగుఱ్ఱపుపేష మని కొందఱు. ఒకానొక ఓషధి యని మఱికొందఱు - ఈయర్థమున 'అభిధానరత్నమాల'లో అకారాంత స్త్రీలింగముగా నీయఁబడినది.)

కంకేరువు. సం. వి. ఉ. పుం. ఒకము, కొంగ.

కంకేల్లము. సం. వి. అ. పుం. వాస్తూకశాకము, చక్రవర్తికూర.

కంకేల్లి. సం. వి. ఇ. పుం. అశోకవృక్షము.

కంకేళి(లి). సం. వి. ఇ. పుం. అశోకము (సుఖముకొఱకు దీనియొద్ద విహరింతురు.)

కంఖాణము. సం. వి. అ. పుం. ౧. గుఱ్ఱము, వాహము.

మ. గజకంఖాణరథాంగపత్తిజనసర్గంబుల్ సమ
గ్రంబులై, భజియింపఁగ. విజ. వి. ౩.౧౭౩.

క. ఏణాక్షి నఘను వెదకిం, గాంచిం గొని యల
సుఁదూపునిపఁ బక్కెరయే, ఖాణముగాఁ
గలిగినకం, ఖాణపుకోరి కింజకించ గాఁడఁగ
నేసెన్. కళా. వి. ౧. ౬౭.

౨. అశ్వభేదము.

సీ. కంఖాణసూరగకంఖాణపుంగవశీఘ్రఘోటివ
ఢౌసనంబు మూఁటగట్టి. పరా. ౫.౨౭.
(ఈశబ్దము తెనుఁగుగ్రంథములయందే కాని
సంస్కృతమున లేదు.)

కంఖాణి. సం. వి. ఈ. స్త్రీ. గోడిగ, ఆఁడుగుఱ్ఱము.

క. పుంఖానుపుంఖరింఖా, సంఖాతవసుంధరార
జములు చదలం, జేంఖాళింపఁగ నంఖ్యా, కం
ఖాణిం జేరి నరగ కామాతురతన్. పరా.
౫. ౯౬.

కంగటి = కంకటి. వి. మంచము.
కంగటికాలు—మంచపుకోడు.

ఉ. శృంగితలంపఁగాఁ బరమశ్రోత్రియుఁడు సర్వ
సఖుల్ వివాదముల్, కంగటికాలు నమ్మఁద
గుర్తైదుపు...లై. భా. ౫. ౧౫.

కంగాణము. వి. (త. కంగాణం) కర్ణమునందలి
కాసర (శ. ర.)

కంగారు. వి.(క. కంగారు=కోపము)౧. యుద్ధము.

సీ. పోరాట పోట్లాట పోరు కయ్యము చివ్వ
కంగారు కంగిస కలను దురము. ఆం. భా.
౨. ౨౨౨.

౨. కలవరము, కలఁత.
(వ్యవ) వానికి అల్పజ్వరమునకే కంగారెక్కువగా నున్నది.
విణ. కలవరపడినది.

క. పంగలిపిత్తయి తిరుగుమఁ, గంగారై చెడక
ముక్తిఁగాంక్షించుసతం, డంగనలతోడ విడు

వని, సంగడములు వదలవలయు జలజాతము
భి. భాగ. ౯. ౫౯౩.

ఉ....కం,గా రయెఁ జిత్త మంతయును...
మొ. రా. కిష్కిం. ౨౪.

కంగిస. వి. యుద్ధము. ఆం. భా. ౨. ౨౨౨.

కంగు¹ వి.(జకీమున్న గువానిలో) నంకరగానేర్పఱచిన కన్ను.

శా. కంగుల్ దీరినపైశిణీఖవిక చక్షట్టంటి రా
ణింపఁగా. విజ. వి. ౨. ౧౫౭. రం. రా.
బాల. ౭౫. షా. ౨. పం.

క. రం గగుముత్యపుమగటా, కంగుల వైమూర్య
పీఠకముపైఁ జమరుం,బంగారపుసింగారపు,
సింగంపుంగద్దియను వసించుచు వేడ్కన్.
ఉ. హరిశ్చ. ౧.౫౯.

కంగు² = క్రంగు, ఖంగు. వి. మ్రోఁగుటయం దగు ధ్వని కనుకరణము.(ఆమ్రేడితము'కంగుకంగు')

ద్వి. కంగుకంగున మ్రోఁగుకంచుమట్టియలు.
పండితా.దీక్షా. ౪౬.షా. భోజరా. ౪.౭౩.
మనుచ. ౪. ౧౦౩.

కంగు³. అ. క్రి. ౧. తప్తమగు.

ఉ. కంగినపైఁడిపండల వకావకలై చనఁజేయఁ
జాలుచ,న్నుంగవ వ్రేఁగునం దనతనూలత య
ల్లల నాడ...రాజ.చ.౩. ౭౯.(ప్రయోగాంతరము కనఁబడలేదు.)

౨. చలించు, కదలు.

(వ్యవ) నీగచ్చకాయ కంగినది కావున నీవు ఆట ఓడిపోయినావు.

కంగుని. సం. వి. ఈ. స్త్రీ. కంగువు, కొఱ్ఱలు.

కంగునీపత్త్రి. సం. వి. ఆ. స్త్రీ. పణ్యాంగ మను తృణము (వాచ)

కంగులము. సం. వి. అ. పుం. హస్తము, చేయి.

కంగువు. సం. వి. ఉ. స్త్రీ. ప్రియంగువు, కొఱ్ఱలు.

కంగుష్ఠము. సం = కంపుష్ఠము.

కంగేళి. వి. (సం. కంకేలిః) అశోకవృక్షము.

సీ. పొగడను గంగేళిఁ దగ విరుల్ గలిగించె నె
మ్మిఁ గల్లుమిసి తన్నియు నొకర్తు. యయా.
౪. ౨౦.

కంగోరు. వి. నిడుపుకాసె. (శర)

జ. కంగోరుపావడ.

కంగోరుపావడ. వి. (√ కంగోరు) పొడుగుకొసలుంచి కుట్టిన గాగర. ఆం. భా. ౨. ౧౫౯.

కంచటము. సం.వి. అ. న. జలతండులీయము,నీటిచిత్తికూర.

కంచడము. సం.వి.అ. పుం. చక్రమర్దనవృక్షము, తగిగస, తంటెము.

కంచము. వి. (సం. కంసమ్.) కంచుతోఁజేసినపాత్రము; భోజనపాత్రము; పళ్లెము.

గీ. తమ్మిపూఁజాలిపునుకకంచంబు సాఁచి,పెట్టి
తనమున బిచ్చము దేహి యనుచు, వాడవా
డల భిక్షించుకూడు గాని, యిట్టివివ్యాన్న
ములు మెచ్చునే శివుండు. హర. ౫. ౧౬.

గీ. తెఱవఁ గని కన్నులాఁకలి దీర్పకుండ, నద
యుఁడై విధి కంచము మొఱటివాని,లేశమం
తయుఁ గృపలేక లేవనెత్తె. పి. శసం. ౨.
౧౬౫.

చ. ఘనగతశంపఁ గంచ మిడి కాటుక దీర్చి...
ఆము. ౨. ౧౬.

కంచెర. వి. (√కంచు) కంచుపని చేసి బ్రతికెడు ఒకజాతి.

ఉదా:-కంచరవాఁడు, కంచరది.

కంచెరగాడిద=కంకరగాడిద. వి. (√కంచెరము) కంచరమునకుఁ బూన్చెడి యొకజాతి గాడిద, అశ్వతరము.

కంచెరము. వి.(సం.చంపరః)రథవిశేషము,గాడి.

జ. కంచరగాడిద.

కంచెరి. వి. (√కంచెర) కంచరవాఁడు. ఆం. భా. ౨. ౨౯౪.

కంచేల = కంచెల^1.

సీ. మంచుపై నెగయు నూఁకించుజక్కవ లనఁ జన్నులు జిలుఁగుఁగంచెలల నఱుమ. భాగ. ౧౦. ఉ. ౮౦౩.

కంచారము. సం.వి. అ. పుం. అర్కము,జిల్లేడు.

కంచారుఁడు. సం. వి. అ. పుం. సూర్యుఁడు.

కంచి. వి. (సం.కాంచీ.ప్రా.కంచీ) కాంచీపురము.

గీ. వడిగ రావమ్మ కంచియే పడుకటిల్లు. విజ. వి. ౩. ౨౦౦. హంస. ౧. ౧౦౮. ఆం. భా. ౨. ౧౧.

కంచంతకాఁపురము (కంచి + అంత + కాఁపురము)=పెద్దకాఁపురము, గొప్పకాఁపురము.

గీ. కాఁపుఁగోడలు కంచంతకాఁపురంబుఁ, బాలవంటికులంబుఁ గీడ్పఱచియుఁటికె.పాండు. ౩. ౮౧. (ఇశ్లే:- కంచంతటికాఁపురము. శశాం. ౩. ౬౬.)

జ. కంచిమేఁక.

కంచిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. చిన్నబొబ్బ, చిన్నకుఱుపు. ౨. వెదురుకొమ్మ.

కంచిమేఁక. వి. (√కంచి) - కంచిపట్టనపుమేఁక - పెద్దపొదుఁగుగల ఒకజాతిమేఁక.

కంచు. వి. (సం.కంసమ్.ప్రా. కంసో. క. కంచు. త. కంచం)లోహభేదము. భార.శాం.౧. ౩౧౪.

జ. కంచర,కంచరి,కంచుకంటు,కంచుకొమ్ము.

కంచుకంటు. వి. (√ కంచు)వేఁచుట కున్నగువాని కుపయోగించుపాత్రవిశేషము, కందువు, బాణలి, ఆం. భా. ౨. ౨౪౩.

కంచుకము. సం. వి. అ. పుం. న. ౧.అవిక. ౨.కుబుసమువలె మేని నంటిపట్టుకొనియుండుచొక్కాయ. ౩. కవచము. ౪. పాముకుబుసము. ౫. పాట్టు. ౬. స్వామికి పుత్త్రాదులు జన్మించినపుడు అతని శరీరమునుండి భృత్యాదులు లాగికొనిన వస్త్రము; వస్త్రము.

కంచుకి. సం. విశ. (న్. నీ. న్.) కంచుకము కలవాఁడు. వి. న్.పుం. ౧.రాజాంతఃపురాధికారి.

శ్లో. అంతఃపురచరో వృద్ధో విప్రో గుణగణాన్వితః,సర్వకార్యార్థకుశలఃకంచుకీత్యభిధీయతే.

౨. పాము. ౩. విటుఁడు. ౪. యవలు. ౫. పెనగలు. ౬. అగరుమ్రాను.

కంచుకితము. సం.విశ.(అ.ఆ.అ.) కంచుకముకలది, కవచము తాల్చినది.

కంచుకొమ్ము. వి. (√కంచు) ఊఁదెడుకొకానొకవాద్యము.

గీ. ముందటను గంచుకొమ్ము మిన్నంది మొరయ. వైజ. ౪. ౭౮.

కంచుమించు^{1}. విశ. అగోచరము.

(మాయామృగము) ద్వి. కంచుమించై పొఱిఁ గ్రమ్మఱఁ జేరు. రం. రా. అర. ౧౭౩. పొ. ౧౬. పం.

సీ. ...నిషధమాగధసింధుమేదినీంద్రులు కంచుమించుగాఁగ. దశా. ౧౧. ౧౧౩.

గీ. కాఁకమించుల వినుమానికంపుడోదు,మంచు గమిఁ గంచుమించు గావించుకరణి. రామా. ౫. ౧౪౫.

కంచుమించు^{2}.౧. శ్యేనభేదము. ఆం భా. ౨ ౯౦.

కంచులి(ళి). సం. వి. ఈ. స్త్రీ. అవిక.

కంచులి(ళి)క. సం. వి. ఆ. స్త్రీ. అవిక.

శ్లో. త్వం ముగ్ధాక్షి వినైవ కంచులికయా ధత్సే మనోహారిణీం,లక్ష్మీం... అమరుకము. ౨౭.

కంచూలము. సం. వి. అ. న. అవిక.

కంచె (చియ). వి.(సం. కక్షః)౧. జెముడు బలుసులోనగువాని చేనేర్పఱుపఁబడినవెలుగు,వృతి.

సా: కంచెయే చేనుమేసిన కాఁ పేమి చేయఁగలఁడు.

౨. దున్ననిభూమి, బీడు.

గీ. కొఱఁ కనంగను బీడు నాఁ గొఱ ననంగఁ,

గంచె యన నప్రహతభూమి కాఖ్యలెసఁగు. ఆం. భా. ౨. ౬.

జ. కంచెకోట, కంచెగోడ.

కంచెకోట. వి. (√కంచె) వెదురు పేము లోనగు వానిచే కోటచుట్టును ఏర్పఱుపఁబడిన ఆవరణము (శ.ర.బ్రా.)

కంచెగోడ. వి. (√కంచె) కంప పాఁతినగోడ. (శ.గ.)

కంచెల^{1} = కంచేల. వి. (సం.కంచులీ) అవిక.

సీ. కుదురు నిండినమించుగుబ్బచన్నులమీఁద జిలుఁగుదువ్వలువకంచెలయుఁ దొడిగి. నైష. ౬. ౨౨.

చ. ..తనువల్లి యుబ్బి కం,చెల తెగిపడ్డఁ గేతనముచీరచెఱంగున మూసెఁ జన్నులన్. మను చ. ౫. ౬౩.

కంచెల^{2}. వి. బీడునేల, కంచె.

సీ. బీడునేలయు నైక నెలయుఁ గంచెల యన. ఆం. భా. ౩. ౪౬.

కంజనుఁడు. సం. వి.అ.పుం-సుఖమును పుట్టించువాఁడు-మన్మథుఁడు. (త్రి. ని.)

కంజము. సం. వి. అ. పుం-తలమీఁద పుట్టునది-వెండ్రుక. న-నీటఁ బుట్టునది-౧. తామర, పద్మము. ౨. అమృతము, సుధ.

కంజరము. సం. వి. అ. పుం. ౧. ఏనుఁగు. ౨. కడుపు, ఉదరము. ౩. జిల్లేడు†.

కంజరుఁడు. సం. వి. అ. పుం. ౧-నీటిని ఇగిరించువాఁడు-సూర్యుఁడు. ౨. బ్రహ్మ.

కంజాతము. సం.వి.అ.న-ఉదకమందుఁబుట్టునది-పద్మము.

కంజారము. సం. విణ. (అ. ఆ. అ.) అశోభనము, అమంగళమైనది. వి.అ.పుం.౧=కంజరము.౨.ఇల్లు. ౩. గుహ్యావయవము. ౪. మణి.

కంజారుఁడు. సం = కంజరుఁడు.

కంజిక. సం. వి. ఆ. స్త్రీ. బ్రాహ్మణయష్టిక, గంటుబారంగి†.

కంజె. వి. (సం. కపింజలః) కౌఁజు. (శ.ర)

కంజుఁడు. సం. వి. అ. పుం. బ్రహ్మ.

కంట^{1}. వి. (√కను) కనుట.

(పొందుట; భాగ్యము పొందుట)

క. ఇంటం దెవులునఁ జచ్చుట,కంటెను బాపంబు లొండు గలనె నృపులకున్, బంటకలను షాలికల నిది,గంట నిధానంబు గంటగాదే మనకున్. భార. భీష్మ. ౧. ౯౯.

క. ఒంటి మెయి నుండఁగా ము,క్కంటికి నాకచ్ఛపంబు గౌరుం బట్టం,గంట యరిది యొకపరి నా,రెంటిం బొదువంగవలయు రే వెరవారన్. భార. అను.౧. ౨౨౩. (ప్రాంత ప్రతి. పా.)

కంట^{2}. వి. నాట్యబంధము.

సీ. కంట యంచనఁగను గట్టఁ మనఁగను నాట్యబంధం బొప్పు...ఆం. భా. ౧. ౧౩౦.

కంటక. సం. వి. ఆ. స్త్రీ. ఒకజాతి కడుఁదుకీఁగ. (వై. ని.)

కంటకద్రుమము. సం. వి. అ. పుం. ౧. ముండ్లచెట్టు. ౨. బూరుగు, శాల్మలి†. (ఇట్లే:-కంటకిద్రుమము, మొ.)

కంటకపుంఖి. సం. వి. ఈ. స్త్రీ. ములువెంపలి†.

కంటకప్రావృత. సం. వి. ఆ. స్త్రీ. ఘృతకుమారి, కలబంద†.

కంటకఫలము. సం. వి.అ. పుం-ముండ్లతో నున్న పండ్లు కలది - ౧. పనసచెట్టు. ౨. గోక్షురము, పల్లేరు†.

కంటకభక్షకము. సం. వి. అ. పుం-ముండ్లనుదినునది- లొట్టియ.

కంటకభుక్కు. సం.వి.జ్.పుం=కంటకభక్షకము.

కంటకము. వి. ౧. ద్వేషము, విరోధము.

ద్వి. తెరువునఁ బడియున్నదీని వీక్షించి,నరులు వెఱతురు పన్నగభీతి ననుచు,వింటికొప్పునఁ బాఱ విసరితిఁ గాని, కంటకంబున వేయఁ గఱకంఠుసాక్షి. నవనాధ. ౪. ౨3౬ పొ. ౨౨ పం.

౨. విరుద్ధవచనము; పరుషవాక్యము.

రగడ. అతిమి ననుఁ జివురునకు నగునె కంటకమాడ. మనుచ. 3. ౮౪. దశా. ౮. ౪౮.

విశే. విరుద్ధము, విపరీతము.

తరళ. కడఁగి బుద్ధిబలంబుఁ దద్దయుఁ గంటకంబుగఁ జేసి యేఁ,బుడమిరాజ్యము సర్వమున్ దగఁ బుచ్చి యిచ్చిన నిమ్ములం,గుడువ నేరక దీని నచ్చటఁ గూలఁ దన్ని శరీరమున్,విడుతుఁగా కని నిశ్చయించెదు నెట్టి వైతె నరేశ్వరా. భార. ఆర. ౬. 3౨. (శ. ర. ప్రాఁతప్రతి. పాఠములు)

శ్లో. మయా హృతాం శ్రియం స్ఫీతాం తాం మోహాదపహాసి కిం,త్వ మబుద్ధ్యా నృపవర ప్రాణా నుత్స్రష్టుమిచ్ఛసి. సం. భార. ఆర. ౨౫౨. 3.

జ. కంటగించు, కంటగింపు, కంటగిలు,

కంటకము. సం. వి. అ. పుం. న. ౧. ముల్లు. ౨.బాణాగ్రము, అలుఁగు.

గీ. కంటకము దూఱి యంగంబు గాఁడి పోవఁ, గ్రూరనారాచ మేసిన స్రుక్కెనతఁడు. భార. ద్రో. ౨. 3౨.

3. సూదిమొన. ౪. చేఁప లోనగువానియెముక. ౫. రోమాంచము. ౬. (జ్యోతి) కేంద్రము. ౭.కార్యస్థానము. ౮. కాకి. పుం. ౧. వెదురు. ౨. దోషము. 3.మకరము, మొసలి.

కంటకవృంతాకి. సం. వి. ఈ. స్త్రీ. నార్తాకి, ములకచెట్టు.

కంటకశ్రేణి. సం. వి. ఇ,ఈ. స్త్రీ. ౧. వాఁకుడు, కంటకారి !. ౨. ముండ్లపంది.

కంటకాగారము. సం. వి. అ. పుం. తొండ.

కంటకారము. సం. వి. అ. పుం. ౧. శాల్మలి, బూరుగు!. ౨. వికంకతము, ములువెలమ!. (పుల్లవెలఁగ-అనికొందఱు)

కంటకారి. సం. వి ఈ. స్త్రీ. వాఁకుడు!.

కంటకారిక. సం. వి. ఆ. స్త్రీ. వాఁకుడు!.

కంటగాలము. సం. వి. అ. పుం. కంటకఫలము, పనస!.

కంటకాలుక. సం. వి. ఆ. స్త్రీ. యవాసవృక్షము, తీఁటకసింద!.

కంటకాశనము. సం = కంటకభక్షకము.

కంటకి. వి. వస్త్రములకు వేసెడిరంగులలో నొకానొకరంగు.

రగడ. కంటకి గుజ్జరి మదుపులు మొదలుగఁ గలిగినపలువన్నెలపుట్టములు. కవిక. 3. ౧౯౫. కంటకివన్నెలు =కంటకిరంగు వేసినవస్త్రములు. ద్వా. 3. ౨౦౬.

కంటకి. సం. విశే. (న్.నీ.న్.) కంటకములు గలది. వి. న్. పుం. ౧. చేఁప. ౨.దుర్గంధముగలచండ్రచెట్టు. 3. ఉమ్మెత్త!. ౪. పల్లేరు!. ౫. వెదురు!. ౬ రేఁగు!. ౭. ముండ్లుగలచెట్టు. (తుమ్మ, మొ) ఈ. స్త్రీ. ములక!.

కంటకితము. సం విశే. (అ.ఆ.అ.)౧. ముండ్లుగలది. ౨. గగురుపాటుకలది.

కంటకిఫలము. సం = కంటకఫలము. (కే.ని.)

కంటకిలత. సం. వి. ఆ. స్త్రీ. ములుదోస!.

కంటకిలము. సం. వి. అ. పుం. ముండ్లుగలయొకజాతి వెదురు!.

కంటకుఁడు. సం. వి. అ. పుం-ముల్లువలె బాధించువాఁడు-క్షుద్రశత్రువు.

కంటకురంటము. సం. వి అ. పుం. పచ్చములుగోరంట!.

కంటగించే. అ. క్రి. (√కంటకము) ౧. ద్వేషము చూపు; కోపపడు.

http://telug8thesis.com

ఉ. ...మాతృసంఘము వసించుసువర్ణగృహంబు లోనికిన్, దారఁడు కావరే యనఁడు తాపము నొందఁడు కంటగింపఁడున్. భాగ ౬. ౧౯౪. కాశీ. ౫. ౫౫.

శా. ...నిష్కారణం బిట్లు నా, పే రన్నన్ మదిఁ గంటగించెదరు పెంపే మీకు న న్నేఁచుటల్. శుక. ౩. ౪౯౪.

౨. కోపించు, కోపపడు.

సీ. పసుపుబొట్టిడి యేల నొసట విభూతిరేఖ యమర్చికొమ్మంచుఁ గంటగించు. శుక. ౨. ౪౫౭.

౩. నొచ్చు.

ద్వి. తరళాక్షు లన్నమా తల కంటగించు, నొరులు సన్నిధి నున్న నొదవు నాగ్రహము. ద్వి. హరిశ్చ. పూ. ౧౮౨౧.

క. తల కంటగించుచుండఁగ, బలిమిని నాపధర సంబు పానము సేయన్, దలకొనురోగార్తి నిక్రియ. నిర్వ. ౧౦. ౬౯.

కంటగింపు. వి. (√కంటగిఁచే) కంటగించుట.

(రోఁతపడుట)

మ. ...వేసటలముంపున్ మాటపై గంటగిం, పునవర్ణ్యక్షితిపాలపాళిపయి నింపు న్నింపమిం దల్పవన్. చంద్రా. ౫. ౧౫౨.

కంటగిలు(ల్లు)=కంటగిఁచే.

(నొచ్చు)

సీ. వనలక్రొందొడిమ యొత్తినఁ గంటగిలుమస్తకం బెట్టు లోర్చెనో కఱకుజడలు. పాండు. ౪. ౩.

కంటతనువు. సం. వి. ఉ. స్త్రీ. వాఁకుడు!.

కంటతల. సం. వి. ఆ. స్త్రీ. కేతకి, మొగలి!.

కంటపత్త్రము. సం. వి. అ. పుం. వికంకతము, ములువెలమ!. ('పుల్లవెలఁగ' అనికొందఱు)

కంటఫల. సం. వి. ఆ. స్త్రీ. దేవతాళిలత, డావరడంగి!.

కంటఫలము. సం. వి. అ. పుం. ౧. పల్లేరు!. ౨. పనస!. ౩. ఉమ్మెత్త!. ౪. లతాకరంజము, గచ్చ!. (ఒకానొకకానుగు-అనికొందఱు) ౫. ఒకజాతి ఆముదపుచెట్టు.

కంటము. సం. వి. అ. పుం. న ముల్లు, కంటకము.

కంటల(ట్ల)ము. వి. (సం కంఠాలః. త. కండాళం. క. కంటలె, కంట్లె) ౧. చిల్లరసరకు లుంచి యెద్దుమొదలగువానిమీఁద వేసెడు బుట్టలు మున్నగువానిజత.

గీ. పలయుము ల్లెల్లఁ దెమ్ము కంటలపు లెడ్ల, నాయితము వేయు... హరి. పూ. ౭. ౨౧.

ఉ. ... కంట్లపెద్దులున్. చెన్నబ. ౩. ౩౩.

౨. తొమ్మిదిమణుఁగులబరువు.

(వ్యవ) ఒకకంట్లము చింతపండు కొన్నాఁడు.

౩. దూదిమూట (శ.ర.)

కంటలము. సం. వి. అ. పుం. తుమ్మ!.

కంటవల్లి. సం. వి. ఈ. స్త్రీ. శ్రీవల్లి యనునొకానొకముఁడ్లచెట్టు.

కంటవృక్షము. సం. వి అ. పుం. తేజఃఫలవృక్షము.

కంటసము. వి. విరోధోక్తి, విప్రలాపము.

గీ. ...కంట, సమ్ము నాఁగనువిప్రలాపమ్ము చెలఁగు. ఆం. భా. ౧. ౧౧౭.

ద్వి కంటకంబుల నొచ్చి కన్నీరు దెచ్చి, కంటసంబులఁ జిక్కి కఱకులఁ బొక్కి. ద్వి. హరిశ్చ. ఉ. ౧౭౯౪.

కంటసరము=కంటసరి. వి. (సం. కంఠసరః) మెడను ధరించెడి యొకానొకసర.

సీ. లాయంబుఁ గంచంబులై యుల్లసిల్లుచేదంటవేల్పునకును గంటసరము. చం.రా. ౩. ౨౩.

(ఈశ్వరునకు కంటసరమైన బ్రహ్మకపాలమాల అశ్వరూపములైనవేదములకు లాయమును అతనికి భోజనపాత్రమును అయినది)

కంటసరి=కంటసరము.

http://sanskritdentral.com/

సీ. నిగిడి జక్కులతోనినెల నల్ల దోఁపఁగాఁ
గలిగినవేల్పురాకంటసరుల. యయా.౪.౮౮.

సీ మందహాసంబులయందంబు హైనరే సరి లేదు
మెడకంటసరికి నెందు.వాల్మీ ౨.౫౦.పారి.
౪.౧౬. ఆం. భా. ౨ ౧౪౭.

కంటార్గళ(ల). సం. వి. ఆ. స్త్రీ. నీలఝింటి, నల్లగోరంటి‡.

కంటాలువు. సం. వి.ఉ. స్త్రీ. ౧.వార్తాకి, ములకి‡. ౨ వంశము, వెదురు‡. ౩ వాఁకుడు‡. ౪.తుమ్మి‡.

కంటాహ్వయము. సం. వి. అ. న. తామరదుంప

కంటి. సం. విశే. (న్.నీ.న్.) ముఁడ్లు గలది. వి.న్. పుం.౧.చంద్రి‡.౨.ఉత్తరేను‡. ౩.పల్లేరు‡.౪.౮. కదనుసుసెనగలు (బటానీలు). ఈ. స్త్రీ. ముల్లు.

కంటిని. సం. వి. ఈ. స్త్రీ. వాపుఁడు‡.

కంటివాలు. వి. (కన్ను, కల్లు+వాలు) చక్రాయుధము.

సీ. ఇదిగదా దుక్కుకైదుప సంకురప తమ్మి కంటి
వాఁడ్ గెలుల బొక్కసము లయ్యె. భద్రా. ౧.
(శ. ర.)

కంటీలు. వి. బ. చెవులకు పెట్టుకొనెడుపోఁగులు.

సీ. అత్తనారిచ్చినయపరంజికంటీలు సంశయిం
పక వేగ చదువఁ బెట్టె. నిరం. ౨. ౧౧౬.
(బ్రా. పా-"ఘుంటీలు" ముద్రి.)

కంటు. వి. ౧. పగ, ద్వేషము, వైరము.

గీ. హాయిగా నీనితంబంబు లంటనీవె, కంటునా
మీఁద నేల వాల్గంటి నీకు. అహ. ౩. ౯౩.

ఉ. కంటున రాఘవేశుఁ డలుగన్ నలుమోము
లవేల్పు నోడు... రామా. ౮.౨౦౪.ఆం.భా.
౩. ౧౭౬.

౨. శత్రువు, పగవాఁడు.

ద్వి. తొలివేలుపుల కెల్ల దొరయైనవాఁడు, కల
వేలుపుల కెల్లఁ గంటైనవాఁడు. రం. రా.
ఆర. ౧౯౨ పా. ౩ పం.

ఉ. తుమ్మెదకంటుపూమొగడతోఁ దులదూఁగు
లతాంగిముక్కు... రామా ౫.౬౬. (తుమ్మెద
కంటుపూ=చంపకపుష్పము.) ఆం. భా. ౨.
౧౭౫.

కంటె¹(టియ). వి. (సం. కంఠికా. ప్రా. కంఠిఆ.)

౧. చక్రాకారమైనకంఠాభరణము.

గీ. పలుఁదపసమాలకంటెయు మలినతనువు.
ఆము. ౬. ౬. ఆం. భా. ౨. ౧౪౭.

౨. మంగళసూత్రము.

సీ. ప్రాణమున్నరొడలు గప్పుడఁ గంటె కట్టిన
ప్పుడు గాని గళయుక్తిఁ బొందరాదు. కు
పల. ౪. ౪౯.

కంటె². ప్ర. ద్రు. (ఇదిఉభయయతులలోనిది.చూ. అప్ప ౩. ౨౩౮.) పంచమీవిభక్తిప్రత్యయము.

సీ.విను కార్తవీర్యుకంటెను వీరుఁ డగుట. భార.
ఆది. ౫. ౧౨౪.

చతుష్కముసకంటె. భాగ. అశ్వ. ౨. ౧౯౬.

రక్షించుకంటె=రక్షించుటకంటె. భార. ఆది. ౭. ౨౯౦.

వచ్చినకంటె=వచ్చినదానికంటె. వరాహ.౧౨. ౩౯.

కంఠకూణిక. సం.వి.ఆ. స్త్రీ-కంఠమువలె ధ్వనించునది-వీణ.

కంఠతలాసిక. సం.వి. ఆ. స్త్రీ. గుఱ్ఱపుమెడకుకట్టు తోలుపట్టె, త్రాడు, మొ.

కంఠదఘ్నము. సం.విశే. (అ.ఈ.అ.)కుత్తుకబంటి.

కంఠనీడకము. సం. వి. అ. పుం. చిల్లము, చీపర పిట్ట, పిన్నగ్రద్ద.

కంఠనీలకము. సం. వి. అ. పుం. మహాదీపము, పెద్ద దివ్వటీ, కసవుమొదలగువానిని పిరిగాఁ జుట్టి వెలిఁగించుదివ్వె.

కంఠపాశము. సం. వి. అ. పుం. ౧. ఏనుఁగుమెడత్రాడు. ౨. పలుపు. ౩. ఉరిత్రాడు.

కంఠము. సం. వి. అ. పుం. ౧. కుత్తుక, గళము; మెడ.

శ్లో. కంఠాశ్లేషప్రణయిని జనే... మేఘ. ౧. ౩.

౨. ఎలుఁగు, కంఠస్వరము. ౩. సమీపము. ౪. హోమకుండముయొక్క అంచునుండి వెలుపల ఒక యాంగుళముకొలఁది గల ప్రదేశము. ౫. మదనము, మంగచెట్టు.

కంఠలత. సం. వి. ఆ. స్త్రీ. ౧. మెడపట్టె. ౨. కంఠాలంకారమగు బంగారుతీఁగ.

కంఠశాలూకము. సం. వి. అ. న. కుత్తుకయందుఁ గలుగు రోగభేదము.

కంఠశుంఠి(డి). సం. వి. ఈ. స్త్రీ. తాలువునందు పుట్టు రోగవిశేషము.

కంఠశోషము. సం. వి. అ. పుం. ౧. గొంతుక ఎండుట. ౨. వ్యర్థసంభాషణమువలన కంఠ మెండుట; వ్యర్థసంభాషణము.

కంఠసూత్రము. సం. వి. అ. న. ౧. కంఠమునఁ గట్టుకొనెడి త్రాడు. ౨. మంగళసూత్రము. ౩. సురతబంధభేదము.

శ్లో. యత్కుర్వతే వక్షసి వల్లభస్య, స్తనాభి
ఘాతం నిబిడోపగూహాత్, పరిశ్రమార్తాశ్శ
నకై ర్విదగ్ధా, స్తత్కంఠసూత్రం ప్రవదన్తి
తజ్జ్ఞాః.

కంఠస్థము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. కంఠమందున్నది. ౨. ఒప్పగించుటకు సిద్ధముగా నున్నది. (పాఠాదికము)

కంఠాగ్ని. సం. వి. ఇ. పుం. పక్షి, పిట్ట. (దీనికి కంఠమునందే పాకాగ్ని కలదు గాన గొంతులోనికిఁ బోఁగానే ఆహారము జీర్ణమగును.)

కంఠాల. సం. వి. ఆ. స్త్రీ. జాలగోణిక, పెరుఁగు మొదలగునవి త్రచ్చెడుకుండ.

కంఠాలము. సం. వి. అ. పుం. ౧. కందగడ్డ, సూరణము. ౨. యుద్ధము. ౩. ఖనిత్రము, గుద్దలి. ౪. లొట్టియ. ౫. కంటలము, ఎద్దు మున్నగువానిమీఁద వేసెడుసరకులమూట.

కంఠి. సం. విశే. (న్. నీ. న్.) కంఠముకలది. వి. ఈ. స్త్రీ. ౧. కుత్తుక, కంఠము. ౨. గుఱ్ఱపుపలుపు.

కంఠిక. సం. వి. ఆ. స్త్రీ. కంటె, కంఠాలంకారవిశేషము.

కంఠీరవము. సం. వి. అ. పుం- కంఠమున ధ్వనికలది- ౧. సింహము. ౨. మదపుటేనుఁగు. ౩. కపోతము, పావురము.

కంఠీరవి. సం. వి. ఈ. స్త్రీ. ౧. వాసకము, అడ్డసరము. ౨. ఆఁడుసింగము. ౩. ఆఁడుమదపుటేనుఁగు. ౪. ఆఁడుపావురము.

కంఠేకాలుఁడు. సం. వి. అ. పుం- కంఠమందు నలుపుగలవాఁడు- శివుఁడు.

కంఠోక్తము. సం. విశే. (అ. ఆ. అ.) నోటితో స్పష్టముగాఁ జెప్పఁబడినది.

కంఠ్యము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. కంఠమున నున్నది. ౨. కంఠమునఁ బుట్టినది. ౩. కంఠమునకు హితమైనది.

కండ^1. వి. (క. కండ) ౧. మాంసము; మాంసపుముక్క.

గీ. ఎండియున్నది యొడ లెల్లఁ గండ లేమ,
నెత్తు రొకబొట్టు పుట్టదు ...శేష. ౨. ౨౧.
ఆం. భా. ౨. ౧౩౧.

గీ. కూర్మిమై నిత్తుఁ గండలు గోసిరైన. భార.
భీష్మ. ౩. ౨౯౪.

చ. గగనతలంబు నెత్తురులు గండలు నెమ్ములు నొ
క్కయుమ్మడిన్, మొగుళులు లేకయుం గు
రిసె... భార. ద్రో. ౧. ౧౩౨.

౨. గుంజు.

వ. కండ గలతింత్రిణీఫలాటుసంఘాతంబులు.
మనుచ. ౪. ౬౦.

జ. కండకావరము, కండచుక్క.

కండ^2. (సం. ఖండః) ౧. ఖండము, తునియ.

సీ. వివిధాస్త్రహతులు పర్వినఁ గండలై వండఁదతి
గిన ట్లుండుపదాతిచయము. భార. ద్రో. ౩.

సీ...జడకుచ్చుమీఁదఁ బచ్చడపుఁగండ. గీ.సంతరించి పదాఱువర్షములవయసుఁ, బచ్చిబాలెంతరాలు తాపసపురంధ్రి. హర. ౨.౯౩.

౨. పులకండము, పటికబెల్లము.

ద్వి. గారెలు బూరెలు కండమండెఁగలు. పవ. ౩. ౨౦౭ పా. ౪౦ పం.

సీ.చింపివల్కము లేమి చేసెడి వసఁ గావు నెఱనైనకండమండెఁగలుగాని.జై.భా.౭.౨౦౪.

౩. కండచక్కెర, కండతుండములు.

కండకావరము. వి. (√కండ¹) క్రొవ్వు,గర్వము.

ఆ. కండకావరమునఁ గానరు మరణంబు.వేమ. ౩. ౧౬౮.

ద్వి. నేనుగా ర మ్మన్న నిష్ఠ పల్కెదవు,కానిమ్ము నీకండకావర మ్మడఁతు. ద్వి.సారంగ.౧.౩౧ పా. ౧౧పం.

ఇట్లే-కండక్రొవ్వు, మొ.

సీ. ఘన మైనకండక్రొవ్వునఁ బాఱు తెంచినయొడ్డని పెనులావు లూడఁదన్ని.జై.భా.౧. ౪౫.

గీ. కండగరువంపుమాటలు గావునమ్మ. మనుచ. ౪. ౩౪.

కండచక్కెర. వి. (√కండ².సం.ఖండశర్కరా) పటికబెల్లము.

సీ.కలికి నీకెమ్మోవి కండచక్కెర యంచు గొడఁగిపాసక మానఁగోరు నొకట. కృ.శకుం.౩.౪౭.

కండచక్కెరదిండి = శుకము,చిలుక. ఆం. భా. ౧. ౪౫.

కండచెక్క. వి. (√కండ¹) కడుపులో కుడిప్రక్కను నల్లగానుండెడుమాంసవిశేషము,కాలఖండము. ఆం. భా. ౨. ౧౩౩.

కండతుండములు. వి. బ. (కండ²+తుండము) ముక్కముక్కలు.

సీ. ఒంటి వచ్చినవాని గెంటిపోవఁగ నీక నఱకుండు కండతుండములుగాఁగ.జై.భా.౭.౯౪.

ఇట్లే:- కండతుండెములు.

గీ. గండభేరుండమును గండతుండెములుగ, నండఁ జనుచుండఁ జెండుజెండాడె నొకఁడు. రా. వి. ౩. ౬౪.

కండనము. సం. వి. అ. న. ౧.దంచుట. ౨.తవుడు, ఊఁక, మొ.

కండని. సం. వి. ఈ. స్త్రీ. ౧. రోలు. ౨. రోఁకలి.

కండర. సం. వి. ఆ. స్త్రీ. మహాస్నాయువు, మహానాడి, పెద్దనరము. (ఇవి దేహమున ౧౬ కలవందురు. వీనివలననే అవయవములు ముడుఁచుట చాఁచుట మొదలగువ్యాపారములు జరుగును.)

కండవడము = గండపడము. (సం. కాండపటః. క. కండపడ, కండపట) యవనిక, తెర.

(గౌరి) చ. ననిచినకల్పవల్లి మదనాగగతి న్నడపాడఁజొచ్చెనో,యనఁ జనుదెంచెఁ గండపడ మల్లన నెల్వడి...కు. సం. ౯.౨౧౯.

చ. బెదరుచు నంతరంగమున భీతికిఁ గండపడంబు నుట్టి ప,ల్కెదు...కు. సం. ౪. ౪౧౫.
(భీతినిమఱుఁగుపఱచి అని భావము.)

కండిక. సం. వి. ఆ. స్త్రీ. వేదైకదేశము,వేదమండలిచిన్నఅంతర్భాగము. (విల్యమ్సు.)

కండితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧.తొలఁగింపఁబడినది. ౨. దంపఁబడినది.

కందుకము. సం=కందుకము.(ఇది సంస్కృతనిఘంటువులలో కానరాదు. అప్పకవి కందుకరూపముతో అప్రశస్త ప్రాసమున కుదాహరణముగా ఈ క్రిందిపద్యమే యిచ్చినాఁడు. చూ. అప్ప. ౩. ౩౭౦.)

ఉ. కందుకకేళిసల్పెడు ప్రకారమునన్ ... పామరభామ లేఁతయీ,రెండ ప్రభాతవేళ రచియించె ... గోమయపిండము లింటిముంగిటన్. క్రీడా. ౭౨.

(విరాడ్రూపము)దండ. హేమగర్భాండభాండంబు[illegible]ండ నీరోమకూపంబులం దండ

గంధంబులై కండుకంబుల్ వలెన్ నిండియూడన్. వాల్మీకి. ౧. ౭౨.

కండుర. సం. వి. ఆ. స్త్రీ. ౧ - తీఁటకలది - దూలగొండి†. ౨. అత్యమ్లపర్ణి†.

కండురము. సం. విశ. (అ. ఆ. అ.) తీఁటకలది. వి. అ. పుం. ౧. కంద†. ౨. కాఁకర†.

కండువా. (హిం. ఖండ్వా.) వి. ౧. ఉత్తరీయము, పైని వేసికొనెడు బట్ట.

సీ. చిటిగోరునెల దాఁటి జీరాడుచులికి పూపచ్చ
యకండువా వల్లెవాటు. బహు. ౫. ౧౭౬.
(వి. సి. పా.)

౨. అష్టమూలము. (శ. ర. - కండువామూలము = అష్టమూలము అని వ్రా.)

కండువు. సం. వి. ఉ, ఊ. స్త్రీ. ఖర్జువు, దురద.

కండూకరి. సం. వి. ఈ. స్త్రీ. శూకశింబి, దూలగొండి†.

కండూఘ్నము. సం. వి. అ. పుం. - తీఁటను పోఁగొట్టునది - ౧. ఆరగ్వధము, రేల†. ౨. సిద్ధార్థము, తెల్లావలు.

కండూతి. సం. వి. ఇ. స్త్రీ. ౧. దురద, తీఁట. ౨. కచ్ఛువు, తీఁటకుఱుపు, గజ్జి. ౩. (దురదపోవుటకై) గోఁకుట.

కండూమక. సం. వి. ఆ. స్త్రీ. కీటభేదము.

కండూయ. సం. వి. ఆ. స్త్రీ. ౧. దురద. ౨. (దురద పోవుటకై) గోఁకుట.

కండూయకుఁడు. సం. వి. అ. పుం. (దురదపోవుటకై) గోఁకువాఁడు.

కండూయనము. సం. విశ. (అ. ఆ. అ.) - తీఁటపోవుటకు - గోఁకునది. వి. అ. న. (తీఁటపోవుటకై) గోఁకుట, రాచుట.

కండూయని. సం. వి. ఈ. స్త్రీ - (దురదపెట్టినప్పుడు) గోఁకుటకు సాధనమైనది - నల్లయిఱ్ఱికొమ్ము, మొ.

కండూయిత. సం. విశ. (ఋ. త్రీ. ఋ.) - దురద పోవుటకై - గోఁకువాఁడు.

కండూయితము. సం. విశ. (అ. ఆ. అ.) - దురద పోవుటకై - గోఁకఁబడినది. వి. అ. న. (దురదపోవుటకై) గోఁకుట.

కండూర. సం. వి. ఆ. స్త్రీ - తీఁటకలది - దూలగొండి, కండుగ†.

కండూరము. సం. వి. అ. పుం - తీఁటకలది - కంద, సూరణము†.

కండూలము. సం = కండూరము.

కండె(డియ) వి. ౧. ఊఁచను చుట్టిననూలిచుట్ట.

చ. ..అన్వేలఁది యోర్పునఁ గండెలు చుట్టునేర్పునన్. హంస. ౨. ౨౩. శుక. ౨. ౪౨౩.

౨. పేనిననూలిచుట్ట (శ. ర.) ౩. జొన్న మున్నగు వానికంకి.

ఉదా: మొక్కజొన్నకండె.

౪ = కండెము.

సీ. కండె దిరిగి యుక్కుఁగంబాలతో మాఱుమల
యు బాహువులయగ్గలికతోడ. పరమ. ౩. ౪౭.

సీ. గుండెలుఁ గండెలు గోళ్లును గీళ్లును బోడలు
ను మెడలుఁ దుత్తుమురు గాఁగ. అచ్చ. రా. యు. ౧౩౫.

కండెము. వి. వ్యాయామముచే గట్టిపడి కండెవలె పుష్టమగు భుజాదులందలి మాంసఖండము.

చ. చనుఁగవ సాముకండెపుఁ బిసాళియురంబున
సారె కానవే, మన సునుచున్.... విజ. వి. ౧. ౧౦౯.

సీ. కండెముల్ దిరిగి బల్ కొండలు దాపించినటు
వలె నెగుబుజా లతిశయిల్ల. సారంగ. ౨. ౪౨.

కండోలము. సం. వి. అ. పుం. ౧. పిటము, గంప. ౨. ఉష్ట్రము, ఒంటె.

కండోలవీణ. సం. వి. ఆ. స్త్రీ. మాలలు వాయించు ఒకవిధమగువీణె, చండాలవల్లకి.

కండోలి. సం. వి. ఈ. స్త్రీ. కండోలవీణ.

కండ్రిక. వి. (సం. ఖండః.) ౧. ముక్క, తునియ.

[illegible] మూఁడుకండ్రికలైతాడుధరఁ

http://telugudthesis.com

గూలఁ దిట్టె మేధావిభట్టు. అప్ప. ౨. ౩౬౯.

౨. భూఖండము. (వా.)

కండ్వోఘము. సం. వి. అ. పుం. శూకకీటము, కంబళిపురుగు, గొంగళిపురుగు. (దీనిని స్పృశించిన మిక్కిలి దురద గలుగును.)

కంత=క్రంత². (గ్రా.) వి. ౧. రంధ్రము.

క. తొమ్మిదికంతలతిత్తిక, నిమ్మగుపొమ్ములును గుల
ము నేటికిఁ జెపుమా, నమ్మక దేహము నా దని
... వేమ. ౧. ౨౯౭.

౨. సందు.

గీ. బాగులే యిట్టివెల్ల నైన ప్రాపు గల్గి, యల్పు
లను గొంగి తిరుగ లే మయ్య మేము, కర్మమూ
మాసి గజ మెక్కి కంతఁ దూఱు. సిం. నార.
౬౬. (సార్థకప్రయోగములు లేవు.)

కంతము. సం. విశే. (అ. ఆ. అ.) సుఖయుక్తము, హాయిగా నుండునది.

కంతి=కణిఁతి. వి. (సం. గ్రంథిః.) ౧. గడ్డవలెఁబుట్టెడురోగవిశేషము.

(ముసలిజంగమయ్యవర్ణనము) సీ. వణఁకెడు
శిరమును బెణఁకెడుగమనంబు భగ్నదంతావళి
పక్క కంతి. చెన్న బ. ౨. ౨౯. ఆం. భా. ౨. ౭౪.

౨. బొప్పి, బుడిపి.

ద్వి. దుడ్డున వీఁపు కంతులు గట్ట మోఁది. ద్వి.
హరిశ్చ. ఉ. ౧౫౦౩.

కంతు. వి. గడువు, నిర్ణీతకాలము. (శ. ర.)

కంతుఁడు. సం. వి. ఉ. పుం. మన్మథుఁడు.

గీ. కంతుఁడును నీ విధుండు నొక్కంతవారు.
నైష. ౮. ౧౭౯.

కంతువు. సం. విశే. (ఉ.) సుఖము కలవాఁడు. వి. ఉ. పుం. ౧. హృదయము. ౨. గాదె. (వై. ని.)

కంథ. సం. వి. ఆ. స్త్రీ. ౧. చింపిగుడ్డలను గూర్చి కుట్టినబొంత. ౨. మట్టిగోడ. ౩. గ్రామము, ఊరు.

కంథటిక. సం. వి. ఆ. స్త్రీ. కంథ, బొంత. (వై. ని.)

కంథరి. సం. వి. ఈ. స్త్రీ. వాఁడిముండ్లు గలయొకానొకవృక్షము.

కంథారి. సం = కంథరి.

కంథావాటము. సం. వి. అ. పుం. ప్రాకారము. (త్రి. ని.)

కంద. వి. (సం. కందః. త. కందై.) కందమొక్క, సూరణము.

గీ. కంద యన సూరణాఖ్యమూ గాశికంద.
ఆం. భా. ౨. ౭౧.

గీ. ... ఉల్లి కంద, పసుపుఁ గొంటులు ... నీలా.
౨. ౫౭.

ఏ. కందదుంప.

గీ. ఇంత బతిమాల మా కేల యెట్టు లైనఁ, గాని
శుభకంద కందను లేనిదూల, బచ్చలికి నేల
గల్గు నోపరమపురుష. సిం. నార. ౫౯.

సీ. కంద పసుపు మొదల్గాఁగలయవి యేకవచన
మై నిజమూలవాచ్యము లగు. ఆం. భా. ౨. ౪౧.

కందఁబాఱు=కందు¹. (కందన్ + పాఱు.)
(నల్లపడు)

సీ. లలితముక్తాహారగుళికాకలాపంబు ఘూర్ణా
నిలంబునఁ గందఁబాఱె. నైష. ౨. ౧౧౯.

కందకము. వి. అగడిత, పరిఖ.

కందగుడూచి. సం. వి. ఈ. స్త్రీ. ఒకదినుసుతిప్పతీఁగ.

కందటము. సం. వి. అ. న. తెల్లకలువ, శ్వేతోత్పలము.

కందనకా(గా)య. వి. గుండెకాయ.

వ... కాలిజముల్ గండనకాయ క్రొవ్వు మొద
లగు మిగుల మెత్తనిపలలభిత్తంబు లందుఁ
గ్రముకొనన్ గ్రుక్కి. మనుచ. ౪. ౬౦.
ఆం. భా. ౨. ౧౩౨. అను. ౪. ౨౩.

కందన(ణ)ము. వి. మల్లబంధవిశేషము, ముప్పదిరెండువిన్నాణములలో నొకటి.

[illegible] ప్రబంధ. ౭౮. ఆం. భా. ౨. ౨౦౯.

కందఫల. సం. వి. ఆ. స్త్రీ. పొట్టికాఁకర, చిలుకాఁకరతీ*.

కందబహుళ. సం. వి. ఆ. స్త్రీ. త్రిపర్ణికావృక్షము.

కందము¹. వి. (సం. స్కంధః. ప్రా. ఖంధో) పశువుల మూఁపు, మూఁపురము.

ఉ. కందము లుప్పళించి తురగంబుల నిండుక నిల్పి... భాగ. దశ. ౫. ౬౯.

(ఇట్టిపోతులు) ఆ. కన్నె సెట్టి నన్నుఁ గందంబు సమముగాఁ, బోలిక పోల్లు గట్టి పోవుచుండె, మూఁపు గాసి పోవు వానిని బొడఁగన్న. మనుచ. ౪. ౨౩. ప్రబంధ. ౧౩౩.

కందము². వి. (చి. స-౦. ౯)- ఇంకను - ఆర్యావృత్తి భేదము - కల్యమ్ము. సం. వి. అ. పుం. - అని శ. ర.) మాత్రాబద్ధపద్యవిశేషము, జాతులలో నొకటి.

క. కందములఁ బ్రాసగణయతు, లందము గాఁగఁ గవి నెందు ఉల్లను గనుఁడీ, కందంబులు రసవస్తు, కందంబులు ... కవిచౌ. ౧౦.

సా. కందము చెప్పినవాఁడు కవి, పందిని బొడిచినవాఁడు బంటు.

కందము. సం. వి. అ. పుం. న. ౧. కందగడ్డ. ౨. గడ్డ. ౩. వెల్లుల్లి. ౪. గ్రంథి, కంతి. ౫. తామరదుంప. పుం. ౧-నీటిని ఇచ్చునది-మేఘము. ౨. యోనిరోగభేదము.

కందమూలము. సం. వి. అ. న. మూలకము, ముల్లంగి*.

కందర. సం. వి. ఆ. స్త్రీ. ౧. గుహ. ౨. గుహవంటి కనుమ.

కందరము. సం. వి. అ. పుం. న. ౧. గుహ. ౨. గుహాకారముగ నుండు కొండనడిమి ప్రదేశము, కనుమ. పుం. అంకుశము. న-ఉదకముచేత నేలఁ జీల్చికొనివచ్చునది-౧. అల్లము. ౨. అంకురము, మొలక.

కందరాకరము. సం. వి. అ. పుం - గుహలకు స్థానము-పర్వతము.

కందరాలము. సం. వి. అ. పుం. ౧. గర్దభాండవృక్షము, గంగరావి*. ౨. ప్లక్షము, జువ్వి*. ౩. కొండగొనుగు*.

కందరి. సం. వి. ఈ. స్త్రీ. =కందర.

కందరీకము. వి. కంఠాభరణము, నర్తకులు కూర్చుండుటకు వేసికొను మంచము. ఆం. భా. ౨. ౨౬౭.

కందరోద్భవ. సం. వి. ఆ. స్త్రీ - గుహలలోఁ బుట్టినది-క్షుద్రపాషాణభేదీ*. ౨. గుహూచీభేదము, ౩. కాకతి తిత్తితీఁగ.

కందరోహిణి. సం. వి. ఈ. స్త్రీ. గుహూచీభేదము*.

కందర్పకూపము. సం. వి. అ. పుం. ఆఁడుగుఱి.

కందర్పజీవము సం. వి. అ. పుం - మన్మథుని కారణముగాఁ జెందునది - వననిట్టు.

కందర్పభోగులు. సం. వి. అ. పుం. బ. ధాన్యభేదము.

వ. సంపగుమ్మడ్లు బొంతమడములు కూటికుప్పలు కాముసంపెఁగలు కందర్పభోగులు గజపతిసాగిలు బొండడీలు. ప్రబంధ. ౧౧౨.

కందర్పము. సం. వి. అ. పుం. (సంగీ.) ధ్రువకభేదము.

శ్లో. త్రయోదశాతినర్ధ్రాంఘ్రి ర్ధ్రువః కందర్పసంజ్ఞకః (కల్పి.)

కందర్పముసలము. సం. వి. అ. పుం. మగగుఱి.

కందర్పశృంఖలము. సం. వి. అ. పుం. ఒకానొక రతిబంధము.

శ్లో. నారీపదద్వయం స్వస్య కాంతస్యోరుద్వయోపరి, కటిం చోల్లోలయేద్దాసు బంధః కందర్పశృంఖలః. (రతిమంజరి.)

కందర్పుఁడు. సం. వి. అ. పుం. మన్మథుఁడు.

కందలత. సం. వి. ఆ. స్త్రీ. వారాహికందము*.

కందళము. వి. ఎద్దుమీఁపుపైవేసెడుగంత. (బ్రౌ. శ. ర.)

కందళ(ల)ము. సం. వి. అ. పుం. న. ౧. నవాంకురము, క్రొత్తమొలక. ౨. అవ్యక్తమధురధ్వని. ౩. ఉపరాగము, సూర్యచంద్రుల గ్రహణము. ౪. అపవాదము, నింద. ౫. కపాలము. ౬. కదళీభేదము, ౭. కా

నొకఅరఁటిచెట్టు.(కల్ప.)పుం.౧.బంగారు.౨.కలహము;వాక్స్పృష్టము.౩.కందగడ్డ.

కందళి(ళీ). సం.వి. ఈ. స్త్రీ. ౧. [illegible]. ౨. [illegible] భేదము, ఒకవిధమైనపొద. ౩. ఒకజాతి లేడి. ౪. నవాంకురము, క్రొత్తమొలక. ౫. అవ్యక్తమధుర ధ్వని. ౬. ఉపరాగము, సూర్యచంద్రుల గ్రహణము. ౭. అపవాదము, సంస. ౮. కపాలము. ౯. తామరగింజ. ౧౦. అరఁటిచెట్టు. (కల్ప.) వి. న. పుం. ఒకజాతిలేడి. (శ్రీనాథ్యము.)

కందళించు. స. అ. క్రి. ౧. అంకురించు, మొలచు. (ప్రా. శ. ప.) ౨. వికాసము నొందు; ఉల్లసించు.

గీ. [illegible] మరి నెంచి తమి పొంచి [illegible]మించి,
కామము బహరించి తెంపరిచి కందళించి, పొంచి
తులకించి పులకించి సొలపుఁ గాంచి, కాంచె
నొకసారి చంద్రుని గాంచినట్లు. వి[illegible]. ౨. ౭౪.

శా. ఎంతే నెంపము కందళించు [illegible]చే ... మ
నుచ. ౨. [illegible].

కందళికము_కందళము.

సీ. గాటపుఁ బెనువల్లఁ గోరకదామ మొత్తంబులఁ గం
దళికముఁ గోరె కముకకో[illegible]. ౫. [illegible].
(శ. ర. పా.)

కందళితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. వికసించిన
ది, విరిసినది. ౨. మొలకెత్తినది; పులకవచ్చినది.

కందళీకుసుమము. సం. వి. అ. న. ౧. శిలీంధ్రము, పుట్టగొడుగు. ౨. అరఁటిపువ్వు.

కందవర్ధనము. సం.వి.అ.పుం.సూరణము,కందగడ్డ.

కందవల్లి. సం. వి. ఈ. స్త్రీ. ఆఁగాఁకర.

కందశాకము. సం.వి.అ.న.మూలకూర.(కంద, మొ.)

కందసారము. సం. వి. అ. న. ఇంద్రునితోఁట, నందనము. (త్రి. ని.)

కందాయము. వి. జ్యేష్ఠమాసము మొదలు నాలుగేసిమాసములకాలము.

సీ. ఆయతి కాను కందాయ మనంగ జ్యేష్ఠాది
మాస చతుష్టయంబు దనరు. ఆం. భా. ౧. ౪౬.

కందారి. వి.ఒకానొకచెట్టు, తీక్ష్ణకంటకి.(శ.ర.)

కందార్హము. సం. వి. అ. పుం. కందగడ్డ.

కందాలువు. సం. వి. ఉ. పుం. ౧. కాసాలువు.
౨. భూమికందము, త్రిపర్ణిక.

కంది. వి. సస్యవిశేషము, తువరి. ఆం. భా. ౨. ౨౩౫.
౨. ధాన్యవిశేషము. భీమ. ౩. ౫౬.

కంది. సం. విణ. (న. నీ. న) గడ్డ కలది. వి. న. పుం. కందగడ్డ. ఈ. స్త్రీ. కంతి, మాంసగ్రంథి.

కందిరి. సం. వి. ఈ. స్త్రీ. సోఁకుడుముడుఁగు మొక్క, అత్తిపత్తి.

కందు¹. అ. క్రి. (క. కందు.) ౧. తప్తమగు; తాపము నొందు.

క. కందు గలపసిఁడి గాఁ దిరుఁ, గంద నివర్ణముయి
పట్లు కొనపుకాయం, బొందఁగ నవర్ణమై కడు,
వందె మనస్తాపహవ్యవహాదాహము[illegible]. భాగ.
సభా. ౨. ౪౯.

క. ...ధృతి చెడి, కంది యునింద్రుడు వానిఁగవ
యం దిగిరెన్. భాగ. ఆది. ౪. ౪౪.

౨. నొచ్చు.

గీ. మాలకరి పుష్పములు గోయుమాడ్కి_ఁ జేఁటి,
పుష్పఁ దేసిముఁ గొనిపోవు పోల్కి_ నెముఁ,
గందకుండఁగఁ గొనునది రాజ్యములు. భాగ.
ఉ[illegible]. ౨. ౫౬.

ఉ. ..అరిం బ్రతిన్, గవఁ గొనుడు .. ఆను.
౨. ౪౦.

౩. వివర్ణత నొందు.

(క) తేజోహీనమగు.

గీ. తనకులంబునఁ బుట్టిన ధార్తరాష్ట్రు, లిద్దఱమ్ము
లతో విగ్రహంబు గొనుట, సమ్మతించి వివ
ర్ణత నొందినట్లు, కంది మొంతయుఁ జెలువేదఁ
జందుకుండు. భాగ. ఉ[illegible]. ౨. ౧౦౭.

(చ) మ్లానమగు, వాడు.

ఆ. అతసీకగతలద్వ్యయామర్దితమ్ములై, కందియును
మహాసుగంధకుసుమ, తతులు తొంటియట్ల
తమకంపువిడుపక, యుండు నతనితేజ మున్న
తంబు. భాగ. అర. ౨. ౧౯౬.

ఉ. అంటినఁ గందు మేను... హరి. ఉ. ౭. ౫౧.

(ట) మలినము.

గీ. కందు వారలనిట్లూర్పు గాడ్పు వేఁడి, ముకుర
ములు చాఁగు మోహనమూర్తి యనఁగఁ, బఱఁగు
దమయంతి చేతిదర్పణముపెక్కు... నైష. ౧. ౬౫.

(త) ఎఱ్ఱపడు.

సీ. గ్రాహదంష్ట్రాటంకికాశిఖాగ్రగ్రము నోఁకి కంది
సజ్జనున భాగంబుతోఁడ. గీ. నవ్వి [illegible] కై
దూ నున్నవానిఁ బుత్త్రుఁ, గాం [illegible] ... కాశీ.
౪. ౬౯.

(వ్యవ) కోపము చేత వాని మొగము కంది కెంపుగడ్డ
యైనది.

౪. క్షీణించు, తగ్గు; కృశించు; పోవు; నశించు.

క. కొసఁగూడుఁ బిత్తృగణంబులు, కొసఁగూడు
బుషిప్రజంబు గురుసమ్మతియుల్, జనియించు
వేల్పులకుఁ గం, దని పెంపున నగుఁడు గో
దానము సేయక. కాశీ. ౨. ౧౯.

గీ. ఇంక నిచ్చోట నుండిన నేమికీడు, పుట్టి
యుండుచోటికిఁ బోవ నలయుఁ, బూఁదియు
ను నీరుఁ గడుఁ బడివోయెఁ బనులు, కందుమ
న్నవి మన కేలయిందునుండ. వి. పు. ౭. ౧౪౫.

గీ. పచ్చతామానికంబులపళ్లెరములఁ, బచ్చగం
దనికూర లేర్పడమిఁ జూచి, పెట్ట రని పెం
డ్లిపెద్దలు పెడమునెట్ట. నైష. ౬. ౧౨౨.

గీ. పచ్చ గందినిపైరుల... దశా. ౧. ౧౧౩.

౫. కోపించు.

చ. అనిమిషనాథుఁ డిట్టిపనికై ననుఁ బంపెఁ
దదీయకార్యమే, యనువునైనఁ జేసి హృద
యంబున సంతస మందఁ గందునో, మునివరు
మోసపుచ్చుటకు ముందఱ నిల్వ నతండు రేఁగి
నె, మ్మనమునఁ గందునో చనుట మానితి నేని
బల్మిరి గందునో. చిత్రభా. ౨. ౧౧౨.
భాగ. ౫. ౩౨౦.

౬. నల్లనిది, కృష్ణవర్ణము కలది.

సీ. చెంగావిపట్టుపంబు చెలువార ధరియించి దళ
ముగా మేన గంధంబుఁ బూసి, కందుదుప్పటి
గప్పి యందియ డాకాలఁ గీలించి... వచ్చె
నొక్కఁడు. ద్వా. ౧౦. ౫౩.

౭. ౧. నల్లమచ్చ, కళంకము.

సీ. ఇందుబింబముపైఁ దికందుచందంబునఁ గురు
లు నెమ్మొగమున నెఱసియుండ. భాగ. పా.
౨. ౧౬౫, ౫౨.

౨. మాలిన్యము; నలుపు.

క. కందు గలవానిఁ జూచినఁ, గందుకొన్నమయి
నట్లు. భా. [illegible] భా. ౨. ౫౯.

శా. నీడ [illegible] మేడలకు [illegible]
ఘట్టనం, [illegible] కందుగా [illegible]
[illegible] . [illegible] ౧. ౪౫. ఆం.
భా. ౧. ౧౨౯.

౩. సంతాపము; దుఃఖము.

క... మది, కందంతయుఁ బాసి ... నా. పంచ.
౪. ౯౯.

శా. ..మదకంబెల్లన్ దగన్ బుచ్చఁగా, నీ
కెంపొక్కజనంబు మెచ్చ ధృతి కున్మేషంబు
గావింపవే. నిర్వ. ౯. ౭౫.

౪. దోషము; లోపము.

గీ... కందు లేని, యెల్లసిరులకు నెల్లయై ... కళా.
౧. ౧౦౭.

గీ. కందు లేనిమనిషి... సీతారా. ౨. ౧౫౦.

చ ... పుష్టి యేమియుం, దనువునఁ గందు చూప
మి... పరమ. ౨. ౧౭౩.

౫. సిగ్గు, కాఁక, తాపము. ఆం. భా. ౧. ౪౯.

జ:- కందఁబాఱు, కందువాఱు.

కందు². (క. కంద.) బిడ్డ, శిశువు; కొదమ, పిల్ల.

క. రాముఁడు తమ్ములతో సం, గ్రామము సేయం

గఁ గలఁడె కందు గదా... మొ. రా. బాల. ౪౬.

గీ. నిసు వనంగను బిల్లనా సిసుఁ గనంగఁ, గూన
యనఁ గందు నాఁగను గొదమ యనఁగఁ,
దిర్యగర్భకములు గాను దెలియవలయు. ఆం. భా. ౨. ౯౯.

కందుఁడు. వి. (సం. స్కందః.) కుమారస్వామి.

గీ... కందుఁడు కొమారసామి, యనఁగ గుహనా
మధేయంబు లమరు సాంబ. సాం. ని. దేవ. ౭.

కందుకము. సం. వి. అ. పుం. న. ౧. చెండు, బంతి. ౨. తలగడ, దిండు.

కందురీఁగ. వి. (కందురు¹ + ఈఁగ)=కంగురు¹. ఆం. భా. ౨. ౯౫.

కందురు¹= కడుఁదురు, కణుఁదురు. (సం. గంధోలీ, గంధోలీ.) ఎఱ్ఱకుమ్మెద, కందురీఁగ. (శ. ర.) జ: కందురీఁగ.

కందురు². వి. తృణవిశేషము. ప్రబంధ. ౨౦౧.

కందువ. వి. ౧. ప్రదేశము, స్థానము.

క.... ఈ, లోకమున నిట్టిచరితం, బేకందువనైనఁ గలదె యెవ్వరికైనన్. నిర్వ. ౧౦. ౮౮.

(క) నివాసస్థానము.

ఉ.... ధర్మముల కెల్లను గందువ ధర్మరాజు ... నైష. ౪. ౩౫.

మ. దయకుం గందువ దానకేళి కిర వంతశ్శుద్ధికిన్ జన్మభూ, మి... రామా. ౧. ౯౨.

(చ) సంకేతస్థలము.

ఉ. కోటలు బొమ్మరిండ్లు మఱి కొండలు తావలు
దివ్యదృష్టికిన్, గాటుకలంధకారములు గాఁ
జని కందువపట్లఁ బాంసులా, పాటలగంధు
లొంది యుపభర్తలతో మణితాదులైనజం,
జాటము లేనికూటముల సాహసకల్పలతా
ఫలంబులన్. కవిక. ౪. ౧౦౩.

(ట) ఏకాంతస్థలము, రహస్యస్థలము.

క. అంచులఁ బగినగృహంబుల, కందువ లన్ని
యును వెదకఁగా నొకచోటన్, జందనపు
మండపంబునఁ, గుందనపుంగిన్నె గాంచి కొ
నిచని దానిన్. వైజ. ౪. ౮౨.

౨. జాడ, ఆనవాలు, గుఱుతు.

(అశ్వత్థామ)ను. పరవీరావళియుండ్లకందువ లెడం దాటించుచుం బోయినన్. భార. సౌ. ౧. ౧౬౧.

వ. అహర్పతి పెద్దలవలనం గందువ యెఱింగి చని తన్ముహూర్తక్రమంబుఁ బ్రవేశించి... కాశీ. ౨. ౪౨.

౩. మర్మము, కీలు.

క. ఛందోలంకారాదుల, సౌందెఱిఁగిన నెద్ద లేక
పొసఁగను కవితా, సుందరత శక్తి యది యా,
కందువ తగ నెఱుఁగువాఁడె కవివరుఁ డెం
దున్. కావ్యా. ౩. ౮౮. కాశీ. ౧. ౮.

౪. తెగ, సంఘము.

లయగ్రాహి.... నిలింపమునిబృందములు... దితి నందనులతోడన్, బొందువడ సంధ యొక చందమునఁ జేసి రయకందువలనారు... సి. పు. ౧. ౧౭౩.

౫. చమత్కారము.

గీ. కలికిచూపుల మాటలకందువలను, జేరిక లొ
నర్చి మేకొనఁజేసి వాని, నెనసి యప్పుడె దే
వరయిల్లు వడుక, యిల్లు గావించె నంతఁ బూ
ర్ణేందువదన. శుక. ౨. ౪౩౧.

ఉ. కాయజుతూపు లమ్ముదురు కందువమాటలఁ
బుష్పలావికల్. విజ. వి. ౧. ౧౪. ఆం. భా. ౩. ౩౨.

౬. ఋతువు, కాలము.

మ. ఇవముంగందువలన్ జలంబునను నట్టెండల్
వెసం గాయువే, నవులన్ బంచమహాగ్నిమ
ధ్యమున... నిల్చి చేసెఁ దపమున్ ... పి. శకుం. ౨. ౧౧౨.

సీ. వాసకందుసను దివారాత్రములు జలధారల
బయలులఁ బడియు చుండి. నిర్వ. ౩. ౬౩.

౨. శపథము, ప్రతిజ్ఞ.

చ...ఋశ్యమూకమునఁ గందువ సేయవె యగ్ని
సాక్షిగా, శపథము చేసి తప్పె ఋట సంతత
దారగతానుభూతి మో,హపడుచున్న వాఁ
డవు...భా. రా. కిష్కి. ౮.౨౫.

౩. కౌశలము, నేర్పు.

వ...సాహిత్యంబు సేయువాఁడు లేమికి విషాదం
బు నొందిన నీకందువసైరంధ్రి చెప్పెదం బ్రి
యం బంది నిన్నుఁ గోర్తేఁ నన్నుఁ బనిచిన
...భాగ. విరా. ౫. ౭౯.

శ్లో. అచక్షే హ యుష్మాసే సైరంధ్రీ కౌశలం
తవ. సం. భాగ. విరా. ౩౨. ౧౧.

కందువచుట్టము_ప్రియబంధువు.

క. కందువచుట్టమనై మది,కందంతయుఁ బాపి
మీఁదఁ గలభాగ్యము నా,కందించి మనుపఁ
దలఁచితి...నా. పంచ. ౮. ౯౯.

కందువదృష్టి_దివ్యదృష్టి.

(చ్యవనుఁడు)స్వ.పొందారఁ గనుతోఁ బూఁ
బోఁడి నెత్తి, కందువదృష్టిని గడఁగి లోఁ
జూచి, ప్రతిపక్షమునుండు ... పుత్రుండు
నీవు, నగుఁగాక కాళింగ యనుచు దీవించె.
రం. రా. బాల. ౨౦ పా. ౨౨ పం.

కందువాఱు=కందు¹.(కందు¹+పాఱు)అ. క్రి.
(మలినమగు)

సీ. కందువాఱినమించుగచ్ఛటచ్ఛమునోలె విధు
మండలము కాంతి వీడుకొనఁగ.హరి.౨.౩౦.
(వివర్ణత నొందు.)

చ. వెలవెలఁబాఱె మేఘమా విందువిరోధియుఁ
గందువాఱె నా,కులపడెఁ గల్పశాఖి ...
నరస. ౨. ౨౦. (కలంకము కలదియగు అని
రెండవయర్థము.)

కందువు. సం. వి. ఉ. పుం. స్త్రీ.

నూలుబంతి. ౩.పాకశాల, వంటయిల్లు. (శే.ని.)

కందుశాల. సం. వి. ఆ. స్త్రీ. వేఁపుడుపని చేయు
శాల.

కందెన,కందియన. వి. బండియిరుసునకుఁ బూసె
డుమసి.

సీ.బండికందెనతోడఁ బ్రతినచ్చుమైచాయ నీలి
పచ్చడముతో మేళవింప. నైష. ౨. ౯౩.

క. ఇరుసునఁ గందెనఁ బెట్టక,పరమేశ్వరుబండి
యైనఁ బాఱదు సుమతీ. సు. ౮. ౩౦.

ఆ. తెఱఁగు లరసి పువ్వుఁదేనెకందెన నెట్టి.పీఠ.
౨. ౯౮.

సీ. ... కందెయునలు పూసి గుజ్జంబులు పూన్చి
మీఁద, నాయుధంబులు నించి ... పు. సం.
౧౨. ౨౬౮.

('బండికన్నులకుఁ బట్టించుచమురు' అని ఆం.
భా. ౨. ౨౦౨.)

కందెఱ. వి.(కన్ను + తెఱ)నేత్రచ్ఛదము,ఱెప్ప.

మ.ముకునాఁ డంధకవృష్టిభోజయదుసామంతా
గ్రణీసేన గం,దెఱగా...కొం,చ అమాత్యాళ్
నునుఁ బట్టి రాసమరె నాస్థానంబునన్ గృ
ష్ణుఁడు...ఉ. హరి. ౨. ౬౮.

కందోటము. సం. వి. అ. పుం. తెల్లగలువ. న.
నల్లగలువ. (కల్ప.)

కందోతము. సం. వి. అ. పుం. కుముదము, తెల్ల
గలువ.

కందోద్భవ. సం. వి. ఆ. స్త్రీ. గుడూచీభేదము,
గడ్డగలతిప్పతీఁగ.

కంధము. సం. వి.అ.పుం.౧. మేఘము.౨.ముస్తె.

కంధర(ము). సం. వి. ఆ. స్త్రీ-శిరస్సును ధరించు
నది- మెడ.

కంధరము. సం. వి. అ. పుం. ౧- నీటిని ధరించు
నది-మబ్బు, మేఘము. ౨. ముస్తె. ౩. మారిష
ము, [illegible]త్రికూరకీ.

కంధ. సం. వి. ఇ. పుం-ఉదకము దీనియందుండునో అది-సముద్రము,కడలి. స్త్రీ-తల దీనిపైనుండునో అది-మెడ.

కంప. వి. పొదము, కంటకాదిభారము.

వ...కంపమండలు త్రోచి...మనుచ. ౪. ౩౭.

సీ. నాటు [illegible] కంపదెలుగు త్రో
యంగ [illegible] త్రోచినారు. శుక. ౧.
౨౯౭. ఆం. భా. ౨. ౩౯.

ఉదా: ప్రత్తికంప, ముండ్లకంప.

కంపగట్టు=కంచెవేయు.

వ...చట్టు వేమలు, కానంబడ [illegible] కంపగట్టిన
[illegible]. విప్ర. ౨. ౧౯.

కంపకోట=చెరుగు మున్నగువానిచే త్రోంట [illegible] వలగువానికి [illegible] మట్టు ఏర్పఱుపఁబడిన ఆవరణము, ప్రాకారము.

కంపగోడ=కంపతో గోడవలె మట్టు ఏర్పఱచిన కంచె. (వా.)

కంపతోడుగు=కంపలకట్ట. (సేద్యగాండ్రు చల్లిన నగింజలు కప్పబడుటకై పొలముపైఁ బెట్టి దీని నీడ్తురు.)

గీ. కంపతోడు గీడ్చిన ట్లైన కానఁ జన్న, [illegible]
[illegible] ..మనుచ. ౪. ౫౪.

కంపపెట్టు – కంపలుగలదిగాఁ జేయు; పాడుపెట్టు.

సీ. పొంచి యొంటియుఁ [illegible] కం
పపెట్టి [illegible]. [illegible]. ౨. ౬౫.

కంప. సం. వి. ఆ. స్త్రీ. కంపము, వణఁకు, కదలిక.

కంపనము. సం. విణ. (అ. ఆ. అ.) ౧.వణఁకునది, కదలునది. ౨. వణఁకించునది, కదలించునది. వి. అ. పుం. ౧. శిశిరఋతువు. ౨. అస్త్రభేదము. ౩. [illegible]విశేషము. న. వణఁకుట.

కంపనీయము. సం. విణ. (అ. ఆ. అ.) కంపింపఁ జేయఁదగినది.

కంపమానము. సం. విణ. (అ. ఆ. అ.) కంపించుచున్నది.

కంపము. సం. వి. అ. పుం. వణఁకు, కదలిక.

కంపరము. వి. భీతి, రోత, అసహ్యానము.

స్ర. [illegible] నేఁడు వచ్చె ... నీ
[illegible], పాపముల్
[illegible]... కంపరంబునని పై
[illegible]. పు. ౫. ౫౨౩ [illegible].

కంపలక్ష్మము. సం. వి. న. పుం. గాలి, వాయువు.

కంపాకము. సం. వి. అ. పుం-చలించునది-గాలి.

కంపించు. సం. అ. క్రి. వణఁకు, చలించు.

మ. [illegible]
[illegible]
[illegible]. ౨. ౬౬.

కంపితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. వణఁకినది, కదలినది. ౨. వణఁకఁజేయఁబడినది, కదలింపఁబడినది. వి. అ. న. ౧. కదలిక, వణఁకు. ౨. వణఁకుట, కదలించుట.

కంపితస్వరము. సం.-కంపనస్వరము.

కంపిరుగుడు. వి. (కంపు+విరుగుడు) [illegible].
(చూ. [illegible]-కంపువిరుగుడు. [illegible].)

కంపిలు(ల్లు). సం. అ. క్రి. వణఁకు, కదలు.

మ. విని దైత్యేంద్రుఁడు మిన్ను ముట్టి సకలాశా
భాగముం [illegible]
ద్రుంచు [illegible]... సీతా. ౩. ౧౧౬.

కంపిల్లము. సం. వి. అ. పుం. [illegible]ఔషధ.
[illegible]. ౧౭౩ [illegible].

శ్లో. కంపిల్లో [illegible]
[illegible]. (వై. ..)

శ్లో. ...కంపిల్లో [illegible] (రాజని.)

కంపు. వి. (క. కంపు.) ౧. గంధము, వాసన.

చ. ..కం [illegible] నాసిక జిహ్వ
యుఁ [illegible] పేను..నేఁ దొడం
గినన్. భార. ఆశ్వ. ౨. ౩౧. (పేను=మనస్సు.)

క. [illegible] ప్రియయగు కంపు... భార. అను. ౫. ౬౭.

౨. సుగంధము, సువాసన.

ఆ. కంపు రూపుఁ దెలుపుఁ గలిగి యకంటక, భూరుహాదులందుఁ బుట్టినట్టి, పుష్పములఁ బ్రియంబుఁ బొంది కైకొంద్రు నిర్జరులు పూజనములఁ గురువరేణ్య. భార. అను. ౪. ౫. బస. పు. ౪. ౨౬౯ పం.

౩. దుర్వాసన, దుర్గంధము. (చూ. కంపుఁదుమ్మ, కంపుటెలుక.)

గీ. కప్పురంపుఁగుడుటఁ గస్తూరియొరపుతో, నుల్లినాటి చందనోదకములఁ, దెంప దాని కున్న కంపు వాయనిభంగి, నెంత యైన నల్వ దింతి మనసు. ద్వా. ౧. ౯౪.

సా: ఎవరికంపు వారి కింపు.

జ: కంపిరుగుడు, కంపుఁదుమ్మ, కంపుటెలుక.

కంపుఁదుమ్మ. వి. (కంపు + తుమ్మ) విట్టుదిమ్మ. (శ. ర.)

కంపుటెలుక. వి. (కంపు + ఎలుక) గంధమూషిక, చుంచు (చి.వి-కంపెలుక. శ. ర.)

కంపె=కుంపె. వి. (క. గంపె-శ. ర. బ్రౌ. లనుబట్టి పరుషాదిగా గ్రహింపఁబడెను.) తాంబూలపాత్రము

సీ. తాంబూలపాత్రంబు తబుకంచపంగను గంపె యంచనఁగను గుంపె యనఁగ. గీ. జాలపల్లిక యనఁగను...ఆం. భా. ౨. ౧౬౬.

కంప్యమానము. సం. విణ. (అ. ఆ. అ.) కంపింపఁజేయఁబడుచున్నది.

కంప్యము. సం=కంపనీయము.

కంప్రము. సం. విణ. (అ. ఆ. అ.) వడఁకునది, కదలునది.

కంబమయ్య. వి. (కంబము + అయ్య)-స్తంభమున వెలసిన అయ్య- నృసింహమూర్తి.

సీ. ఒకటి యాజమునకు నున్నదందురు గాని కారెనుపోతును గాన మెచట, నలకంబమయ్యదా నైనదేమోకాని సింగ మొక్కటియైనసెలల లేదు. యయా. ౧. ౧౦౬.

కంబము. వి. (సం. స్తంభః. ప్రా కంభో. క. కంబం. త. కంబ) ౧. స్తంభము, రాడు.

సీ...పంకంబులోనికంబంబు తర్కము...నైష. ౭. ౭౩. పారి. ౧. ౪౯.

౨. మల్లపరికరవిశేషము.

సీ. తత్సాధనంబులై తగుఁ గంబము కోణత ... ఆం. భా. ౨. ౨౨౭. ప్రబంధ. ౯౨.

జ. కంబమయ్య, కంబమురాయఁడు, కంబపల్లి.

కంబమురాయఁడు. వి. (కంబము + రాయఁడు) కంబమయ్య, నృసింహమూర్తి. యయా. ౧. ౧౨౦.

కంబరము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. సంపృక్తము, కలసినది. ౨. చిత్రవర్ణముకలది. వి. అ. పుం. చిత్రవర్ణము.

కంబళకము. సం. వి. అ. పుం. న. కంబళి, ఉన్ని వస్త్రము.

కంబళపురీషము. సం. వి. అ. న-కంబళికి అంటిన మలమువలె నెంతశోధించినను విడువనిది-ఒకానొక తిట్టు. (తెనుఁగు గ్రంథములందే కనఁబడుచున్నది.)

ద్వి. మటుమాయలాఁడు కంబళపురీషంబు, పటికిరింతలపిల్లి పట్టినదొమ్మ, శుద్ధకష్టం డని చూపఁబు దెగడ. ద్వి. హరిశ్చ. ఉ. ౪౯౪.

కంబళ(ల)ము. సం. వి. అ. పుం. ౧. కంబళి. ౨. (ఉన్నితో నేసిన) ఉత్తరీయము. (పయిని వైచుకొను సాలువు, మొ.) ౩. గంగడోలు. ౪. కంబళిపురుగు. ౫. ఏనుఁగుపక్కెర, ఏనుఁగుమీఁద వేయుచిత్రకంబళము. ౬. ఒకజాతిలేడి. న. నీరు.

కంబళి(డి). వి. (సం. కంబళః. క. కంబళి) కంబళము, గొంగళి.

సీ. ... చనును గంబ. గీ. లంబు గొంగడి యనఁగను గంబళి యన. ఆం. భా. ౨. ౧౫౯.

సీ. పిల్లఁగ్రోవులు నెక్కు-వెట్టినవిండ్లు కంబళ్లుమప్పట్లును వల్లెత్రాళ్లు. శుక. ౨. ౫౪౫.

చ...కంబడిచింపులు...సారంగ. ౧. ౧౧౭.

వ...కఱియకంబళిప్రాంత. ఆము. ౪. ౩౫.

కంబళిపురుగు=కంబళివలె నుండునొకానొక పురుగు, గొంగళిపురుగు. (శ. ర. వా.)

జ: కంబళిపండు.

కంబళి(లి). సం.విణ. (న్. నీ. న్.) కంబళము కలది. వి. న్. పుం. ఎద్దు. ఈ. స్త్రీ. ఒకజాతి యాఁడులేడి.

కంబళి(లి)క. సం. వి. ఆ. స్త్రీ ౧. చిన్నకంబళి. ౨. ఒకజాతి యాఁడులేడి.

కంబళిపండు. వి. (√కంబళి.) పట్టుపురుగు చెట్టుపండు. (శ. ర.)

కంబళీ(లీ)యము. సం. విణ. (అ.ఆ.అ.) కంబళికి సాధనమైనది. (ఉన్ని.)

కంబవల్లి. వి. (√కంబము.) ౧. పసుపుకడపటిదినమునఁ జేయు స్తంభపూజ మున్నగుసంస్కారవిశేషము. (౨. గ-పసుపుకడపటిదినము. అ౧. ఆం. భా. ౨. ౧౭౮.)
౨. వివాహముకడపటిదినమునఁ జేయుసంస్కారవిశేషము.

సీ. యాజ్ఞికుల్ దక్షిణ లర్పింప రాజులై యుల్లసద్గతిఁ గంబవల్లినాఁడు. రా. వి. ౫. ౮౦.

కంబి. సం. వి. ఈ. స్త్రీ. ౧. దర్వి, గరిఁటె; తెడ్డు. ౨. వెదురుకమ్మి.

కంబు. వి. (క. త. కంబు.) సజ్జపైరు, గంటెపైరు. బ. ధాన్యవిశేషము, సజ్జలు, గంటెలు.

కంబు. సం. వి. ఉ. పుం. న. కంబువు, శంఖము.
ఉ. ...శృంగారపువేణి వేణి యొడికంబగుకంబు గళంబు కొమ్మకున్. ప్రబంధ. ౩౧౭.

కంబుక. సం. వి. ఆ. స్త్రీ. ౧. అశ్వగంధ, పెన్నేరు. ౨. కంఠము.

కంబుకంఠ. సం. వి. ఆ. స్త్రీ=కంబుకంఠి.

కంబుకంఠి. సం. వి. ఈ. స్త్రీ. శంఖమువంటికంఠము గల యాఁడుది; ఆఁడుది.

కంబుకము. సం. వి. అ. పుం. ౧. సంకు, శంఖము. ౨. కంఠము.

కంబుకాష్ఠ. సం.వి.ఆ.స్త్రీ.అశ్వగంధ, పెన్నేరు.

కంబుగ్రీవ(ము). సం. వి. ఆ. స్త్రీ. శంఖమువలె మూఁడురేఖలు గలకంఠము.

కంబుపుష్పి. సం. వి. ఈ. స్త్రీ. శంఖపుష్పి.

కంబుమాలిని. సం. వి. ఈ. స్త్రీ శంఖపుష్పి.

కంబువు. సం. విణ. (ఉ) చిత్రవర్ణముకలది, కర్బురము. (ఊ.) పరద్రవ్యాపహారి, దొంగిలించువాఁడు. వి. ఉ. పుం. చిత్రవర్ణము. పుం. న. ౧. శంఖము, సంకు. ౨. కంఠము. ౩. సంకుగాజు, శంఖవలయము. ౪. నత్తగుల్ల. ఉ, ఊ. స్త్రీ. ౧. కంఠము. ౨. గొట్టమువంటియెముక, నలకము.

కంబూకము. సం. వి. అ. పుం. కండనము, తవుడు.

కంబోజము. సం. వి. అ పుం. ౧. శంఖభేదము. ౨. గజభేదము. ౩. దేశభేదము. ౪. పున్నాగము, సురపొన్న.

కంబ్వాతాయి. సం. వి. న్. పుం-శంఖమువలెఁ దెల్లనిపూర్వకాయముగల గ్రద్ద-గరుడపక్షి, బొల్లిగ్రద్ద.

కంభువు. సం. వి. ఉ. న. ఉశీరము, వట్టివేరు, పొరుగడ్డివేరు.

కంయము. సం.విణ. (అ. ఆ. అ.) సుఖాన్వితము, హాయిగా నుండునది.

కంసము. సం.వి. అ.పుం. న. ౧. కంచు. ౨. పానపాత్రము. ౩. ఆఢకము, మానవిశేషము (శే. ని-ద్వ్యాఢకము అని వై. ని.) ౪. హంస. (శే. ని.)

కంసకారుఁడు. సం.వి. అ.పుం. కంచుపనిచేయు ఒకానొకజాతివాఁడు, కంచరి.

కంసారాతి. [illegible]=కంసారి.

కంసారి. సం. వి. ఇ. పుం-కంసుని పగవాఁడు-కృష్ణుఁడు.

కంసాల. వి. స్వర్ణకారజాతి.

ఆ.... కం, సాలజాతివాఁడు చాలఁ గీడు. భోజ రా. ౫. ౩౨౨. (ఇట స్థిరవర్ణమునకు ముందు బిందువు కనఁబడుచున్నది.)

కంసాలి. వి. (క. కంసాళిక.) స్వర్ణకారుఁడు.

సీ. స్వర్ణకారాభిధ పరఁగుఁ బారసి యగసాలి సోనారి కంసాలి యనఁగ. ఆం. భా. ౨. ౨౭౪.

కంసాస్థి. సం. వి. ఇ. న. కంచు, కాంస్యము.

కంసికము. సం. విణ. (అ. ఈ. అ.) కంసమనెడి మానవిశేషముచేఁ గొనఁబడినది.

కంసీయము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కంచునకు సంబంధించినది. ౨. కంచుపాత్రమునకుఁ బనికివచ్చునది.

కంసుఁడు. సం. వి. అ. పుం. కృష్ణుని మేనమామ, ఒకానొక మధురాపురపురాజు.

కకందము. సం. వి. అ. పుం. బంగారు.

కకపాల=కక్కుపాల. (సం. కక్షపాలః. ప్రా. కక్ఖపాల) ౧. బైరాగులు చంకను ధరించెడుసంచి.

సీ. కకపాలవెలిబూది గన్నులలోఁ బ్రాణి బాధంతు గప్పరికపల్లవములు. హర. ౫. ౧౦.

సీ. కకపాల కేదారకటకముద్రితపాణిఁ గులుచలాతాముతోఁ గూర్చిపెట్టి. మనుచ. ౧. ౫౯. ఆం. భా. ౨. ౧౭౮.

౨. మంగలపొది. ఆం. భా. ౨. ౨౦౧.

కకపిక=కకాపిక, కకవిక, కకావిక. విణ. (సం. కాకపికాః. ప్రా. కాకపికా, కకపికా) చెల్లాచెదరు, మిక్కిలి చెదరినది.

ద్వి. పికపికలేలె నిన్నలు లకుముకులు, కకపికలాయెఁ జిక్కక పికవాణి. అ. మ. క. ౨. ౧౧౫ పా. ౨౦ పం.

కకపికపడు=చలించు.

క. ఒకపాటి కలిమిచేతను, గకపికపడ కప్పలేక కనకాభరణాం, శుకముల గరగరికల నిం, పుకప్పును గాక యతఁడు సుఖమున నుండుఁగా. హంస. ౫. ౧౫. (గర్వంబు-అని భావము.)

కకవిక=కకపిక.

విణ. (తాలుమాలు, వ్యత్యస్తము.)

క. ఒకయొయ్యారికి నొకకరణము, నొకతీర్పరి యైనఁ గాక యొగిఁ బెఱుఁగైనన్, గకవికలు గాక యుండునె, సకలంబును... సు. శ. ౨౨.

(క్షోభితము, కలఁత నొందినది.)

చ. ప్రకటనదృష్టి తరుఁ బాగము లేదన నేల నాదుకృపాళికచే గణింతు నసియాద్రి సముద్ధనుమాంచలంబునం, గకపిక చేయఁగాఁ బలఁచి గంతులు వేయఁగలంగ కట్టరాఁ, బకపక నవ్వినట్లు కనుపట్టె వికర్ణసమాకరణప్రభల్. లక్ష్మీ. ౨. ౬.

కకాపిక=కకపిక.

విణ. (చెల్లాచెదరు.)

చ. ఇరువదిచేతుల న్విపినహేతితతుల్ గొని యొక్కపెట్టి కం, కరులపయి న్నిగిడ్చినఁ గకాపిక లైరొకకొందఱు... ఉ. రా. ౩. ౩౩౫.

చ. సొలుపుగ రంగధామునకుఁ బువ్వులతోఁట యొనర్చి తోఁటనా, కలిగినపాతకంబులు కకావికగా విడనాడి బ్రహ్మవేత్తలఁ గని ముక్తిఁ గాంతు... వి. ప్ర. ౨. ౧౬. వరాహ. ౩. ౫౯. రా. వి. ౫. ౧౫.

కకావిక=కకపిక.

విణ. (చెల్లాచెదరు)

ఉ. ఈడిచి శక్తి నంగజగతీశ్వరుసైనికులట్లు చెందుటెఁ, దాడఁగ నాత్మసైనికచయంబు కకావికలై కలంగి యప్రీడతఁ బాఱఁజొచ్చుట... ర. ౫౮.

(క్షుభితము, కలఁత నొందినది.)

గీ. మెల్లనె కళావతీసతి మేలుకాంచి, ప్రక్క-
వేఁపోక్క మగఁడున్న బాగు దెలిసి, యక్క-
యిది యేమి చోద్యమో యనుచు మిట్టిపడి
కకావికయై యొండుకడకుఁ జేరె. శుక. ౧.
౨౨౩.

కకుంజలము. సం. వి. అ. పుం. చాతకపక్షి.

కకుందరము. సం.వి. అ.న. పిఱుఁదుమీఁదిగుంట.

కకుత్తు. సం. వి.ద్. పుం. స్త్రీ.౧. ప్రధానము, శ్రేష్ఠము. ౨. ఎద్దుమూఁపురము. ౩. రాజచిహ్నము. (ఛత్త్రచామరాది.)

కకుత్స్థుఁడు. సం.వి. అ.పుం-అసురులను జయించుటకు వృషభరూపుఁ డగు ఇంద్రుని కకుత్తు (మూఁపు)ను ఎక్కినవాఁడు-శశాదుని పుత్త్రుఁడగు పురంజయుఁడు.

కకుదము. సం. వి. అ. పుం. న. ౧. ప్రధానము, శ్రేష్ఠము. ౨. ఎద్దుమూఁపురము. ౩. రాజచిహ్నము. (చామరాది.) ౪. హస్తిమేఢ్రము.

కకుద్మంతము. సం. విశే. (త్. ద్మతీ. త్.) గొప్ప మూఁపురము గలది. వి. త్. పుం. ఎద్దు.

కకుద్మతి. సం. వి. ఈ. స్త్రీ.౧.పిఱుఁదు.౨. మొల.

కకుద్మి. సం. విశే.(న్.నీ.న్.) మూఁపురముగలది. వి. న్. పుం. ౧. మూఁపురము గలయెద్దు. ౨. రైవతుఁడనురాజు.

కకుద్మికన్య. సం. వి.ఆ. స్త్రీ-రైవతునికూఁతురు-రేవతి.(ఈమె బలరామునిభార్య.)శిశు.౨.౨౦.

కకుప్పు. సం. వి. భ్. స్త్రీ. ౧. దిక్కు. ౨. శోభ, కాంతి. ౩. సంపెఁగదండ, చంపకమాల. ౪. పర్వతశిఖరము. ౫. శాస్త్రము. ౬. ప్రాణము. ౭.వాక్కు.

కకుభ. సం. వి. ఆ. స్త్రీ=కకుప్పు.

కకుభము. సం. వి. అ. పుం. ౧. వీణకు అమరి సొఱకాయ. (వీణాప్రాంతవక్రకాష్ఠ మని కొందఱు-శబ్దగాంభీర్యమునకై వీణాదండముక్రింద నమర్పఁబడిన చర్మావనద్ధదారుభాండము అని మఱికొందఱు.) ౨. ఏఱుమద్ది.

కకుభాదని. సం.వి. ఈ. స్త్రీ. నలి,గువ్వగుత్తి,కపోతాంఘ్రి.

కక్క. వి. (క. కక్క) పినతండ్రి. (వా.)

కక్కపాల=కకపాల.

(యోగులు మున్నగువారు చంకను దాల్చెడుసంచి)

గీ. కక్కపాలయుఁ గక్షభాగమునఁ బూని,...
ధరణిపతిపాలి కేతెంచెఁ దపసి యొకఁడు.
విక్ర. ౨. ౯౨.

కక్కరము. విశే. (సం. కర్కరః) కఠినము, మోటైనది.

ద్వి. ఎక్కుడు ముడిగిబ్బ యెమ్ములు సొమ్ము, కక్క-
రం బగుతోలు కట్టెడువలువ. ద్వి.భాగ. ౪.
(శి. గ.)

జ: కక్కరించు.

కక్కరించు. అ. క్రి. (√కక్కరము) మొఱుఁగు; పెద్దకేకలు వేయు.

(జంగమయ్యను) చ. కనుఁగొని డాయ వచ్చి
శునకంబువిధంబునఁ గక్కరించి యి,ట్లను...
చెన్నబ. ౨. ౩౦. (ప్రయోగాంతరము మృగ్యము.)

కక్కసపె(వె)ట్టు. స. క్రి. (కక్కసము+పెట్టు) బాధపెట్టు.

వ. ఇక్కరణి రక్కసులం గక్కసవెట్టి కాకుత్
స్థుం డొక్కఘటికాచతుష్టయంబున ధను
ష్టంకారఘోరంబుగా శరాసారంబు నిగిడిం
చిన. రామా. ౮. ౧౯౨.

కక్కసము. విశే. (సం. కర్కశః. ప్రా. కక్కసో. త. కక్కచం.) ౧. కఱకు, వాఁడియైనది, తీక్ష్ణము.

[illegible] కగోరులఁ ద్రొక్కిత్రొక్కి, కఱ

కుముక్కున నందంద కలుచికలుచి. పాండు. ౪. ౨౩౯.

౨. కఠినము, మోటైనది.

ఉ. అక్కట ధర్మమే గురునియాత్మజుఁ ఒట్టిగ
మింప నెంచ నీ, కక్కడఁ బుట్టె నీమనః
యిప్పని శుక్రుఁడు విన్నపైఁచు నే, సిక్కము
మోహ మున్న సతనిం గని వేఁడి పరిగ్రహిం
పుమీ, కక్కసపుండనంబు కొలుగా పని సారె
కు బుద్ధి సెప్పినన్. ఉ. రా. ౬. ౩౩౧.

౩. క్రూరము, ఘోరము.

ఉ. వ్రాఁకుసనిద్రదోప నరమర్దనుబంపున వచ్చి
ఘూకముల్, గాకముల న్వధించె నిగి కక్క
సపుంబని నిర్వహించు నె, త్రీఁడ ... వేం.
పంచ. ౩. ౧౧.

౪. ఇఱుకైనది.

ద్వి. కక్కసంబైన యిక్కడ నీవు మేము, నొం
డొరులకు మన మొద్దికై సరదు, కొండము ర
మ్మంచు... ద్వి. పరమ. ౧. ౪౪౫. ౮ పం.

వి. ౧. దుష్కరత్వము.

క. ఒక్కనివిరివికిని దొరల్, పెక్కండ్రే నొ
క్కొకనివెంబడి ననుఁగుల్, పెక్కండ్రు ని
లుపఁ బనులకుఁ, గక్కసమగు దింప నుంపఁ
గాఁ గాకుండున్. ఆము. ౪. ౨౧౪. (వ్రాఁత ప్రతి పా.)

౨. కాఠిన్యము, నిర్బంధము; తైక్ష్ణ్యము.

సీ. చండభానుఁడు కక్కసముఁ జేసి మున్న దా
మహి కిచ్చునప్పులు మరలఁ గొనియె. వైజ.
౧. ౯౬. (రెండర్థములకు నిదే యుదాహరణము.)

వ.... తమ్ము నమ్ముదుసల్లు ముందటికి నూకి యక్కక్క మ్రొక్కవే మనపాలివేలుపని బుజ్జగించియు బొమలుగొని జంకించియు... కక్కసాన నిట్లు మ్రొక్కించి

౩. కళాభేదము, ఒకవిధమైనకొరడా.

చ. అదిగని సైనికుల్ కడుభయంబునఁ జేరి మ
హోపలంబుతో, నదికినరీతి నున్నసపనాశ్వ
ము ధే యని కక్కసంబులన్, సదసదగాఁగ
వ్రేసియును జాటులఁ గట్టియు నేమి చేసి
యున్, గదలుపలేక ... జై. భా. ౪. ౬౬.

జః కక్కసపడు, కక్కసపెట్టు, కక్కసించు, కక్కసిల్లు.

కక్కసించు. స. క్రి. (√కక్కసము) బాధించు, హింసించు.

ఉ. ...జనకపుత్త్రి నడల్పులఁ గక్కసింపఁగాఁ,
బోయొదిరాక్షసీనిచయముం గని క్రమ్మఱఁ
బిల్చి రాఘవ, ప్రేయసికై పిశాచనుని పేరడఁ
గంగలఁ గంటిఁ బోకుఁడీ, యాయమ త్రోవ
నంచుఁ ద్రిజటాహ్వయదానవి మాన్చెఁ ద
త్త్వరల్. రామా. ౮. ౧౬౨.

గీ. కదిసి కురుపీరు లభిమన్యుఁ గక్కసింప, సిక్కు
జిగి నొక్కమొగిఁ బెక్కుకుక్క లొక్క, పి
క్కుప్రక్కయు ..చిక్కించుకొన వ్రక్క
సక్కటియును. రా. వి. ౩. ౮౮.

కక్కసిల్లు. అ. క్రి. (√కక్కసించు.) నిండు, క్రిక్కిఱిసియుండు.

ద్వి....పృథివి యాకసము, కక్కసిల్లఁగ నంతు
గలిగె నచ్చోట. ద్వి. పారంగ. ౧. ౧౫పా.
౭ పం.

కక్కి¹. వి. ముప్పదిరెండువిన్నాణములలో నొకటి.

వ. కక్కి కొక్కిస డొక్కర ... నృసింహంబు
నాది యగుముప్పదిరెండు విన్నాణంబులనా
ణెంబు పరీక్షించి... హంస. ౧. ౨౦౮.

కక్కి². వి. (క. కక్కి.) పినతల్లి. (వా.)

కక్కిత. వి. మల్లులవిన్నాణములలో నొకటి. ప్రబంధ. ౭౬.

కక్కిరిబిక్కిరి. విశ. తాఱుమాఱు. (శ. ర.)

నమోదు సంఖ్య....1813
తేది....27.10.

కక్కు¹ = క్రక్కు. (క. వి. కక్కు) స. క్రి. (కడుపులోనిది) వెలిపుచ్చు; వెడలించు.

ఉ. ... సయించునె కక్కినకూడు క్రమ్మఱన్. వైజ. ౨. ౧౦౦. (సహించు - ముద్ర.)

సీ. ... కవలో నులూఖలి బంచి యాడించినపదు నందనము, కక్కించి ... భార. భీష్మ. ౨. ౩౯౭.

వి. కక్కుట, వాంతి; కక్కినపదార్థము. (వ్యా.)

జ: కక్కుఁదెవులు, కక్కుడు, కక్కువాయి.

కక్కు². వి. (√ కఱకు?) అంపము మొనలగువాని పల్లు.

క. కక్కులకొడవలిపోలెన్. భోజరా. ౪. ౬౦. పి. శకుం. ౪. ౫౬.

కక్కుఁదెవులు. వి. (కక్కు¹ + తెవులు) వాంతిరోగము.

కక్కుడు. వి. (√ కక్కు¹) కక్కుట (వ్యా, శ. ర.)

కక్కుఱితి(ర్తి) = కక్కూఱితి. వి. (క. కక్కుఱితె. త. కక్కుఱితి.) లోభము, ఆశ.

క. పొం కొందు నిపలుకులు పలు, కం దగునే మోడి యకట కక్కుఱితిమెయిన్. హరి. ఉ. ౩. ౨౩౭.

చ. ... కడుపుఁ గక్కుఱితిన్ ... ప్రభా. ౧. ౧౧౫.

చ. కినుకలఁ బెట్టి వీరి నడకించి తొలంగెనమన్న వట్టికక్కుఱితియ కాని దైవ మనుకూలము గాదు ... జై. భా. ౬. ౨౩౪.

కక్కుర్తిపడు = ఆశపడు. శివరా. ౩. ౭౨.

జ: కక్కుఱితికాఁడు.

కక్కుఱితి(ర్తి)కాఁడు = కక్కూఱితికాఁడు విశే. (√ కక్కుఱితి) లోభి.

క. కక్కుఱితికాఁడు కార్యము, చక్కటి యొఱుఁగండు ... నా. పంచ. ౧. ౩౨౦.

కక్కులము. సం. వి. అ. పుం. వకుళము, పొగడచెట్టు.

కక్కువాయి. వి. (√ కక్కు¹) కాసరోగవిశేషము.

గీ. ... మిరియంబుఁ బిప్పలియును, [illegible] వులు గొనఁగ కక్కువాయి, దగ్గు తెల్లను శాంతించు ... చికి. (చి. ని.)

కక్కూఱితి(ర్తి) = కక్కుఱితి. వి. (లోభము, ఆశ.)

క. పల దిటుపడెఁ గక్కూఱితి, పలుకులు పలుకంగ ... సారంగ. ౨. ౧౦౯.

ద్వి. కడుపుఁ గక్కూర్తికిఁ గర్మకాండంబు, తడయక పెట్టుతంత్రంబును గాదు. ప్రభులిం. ౧. ౫. పా. ౨౧. పం.

కక్కూర్తిపడు = ఆశపడు.

సీ. కక్కూర్తిపడుచుండె గాధతపోయోధుఁ డగుమంటకేగానఁ దేవాని. చంద్ర. ౨. ౭౪.

జ: కక్కూఱితికాఁడు.

కక్కూఱితి(ర్తి)కాఁడు. విశే. (√ కక్కూఱితి) లోభి.

ద్వి. కడఁగి పెనుఁగుమీఁదఁ గంచంబు పెట్టి, కుడుపఁగాఁ జూచు కక్కూర్తికాఁడితఁడు. ద్వి. హరిశ్చ. ఉ. ౪౫౨ పం. సుద. ౨. ౬౫.

కక్కెర = క్రక్కెర. వి. (సం. క్రకర. ప్రా. కఅరో) పక్షివిశేషము.

సీ. కొక్కెరల్ కక్కెరల్ గువ్వలు ... దశిక. ౧. ౬౭. (కర్కరేటువు - అని. ఆం. భా. ౨. ౯౨.)

కక్కోలకము. సం. వి. అ. న. ౧. తక్కోలపుచెట్టునుండి కలుగుపరిమళద్రవ్యము. ౨. స్థూలమరీచము, చలువమిరియము.

కక్కోలము. సం. వి. అ. పుం. గంధద్రవ్యము నిచ్చువృక్షవిశేషము, తక్కోలవృక్షము. న. ౧. తక్కోలఫలము. ౨. తక్కోలపుచెట్టునుండి పుట్టినగంధద్రవ్యము.

కక్ఖటము. సం. విశే. (అ. ఆ. అ.) కఠినమైనది.

కక్ఖటి. సం. వి. ఈ. స్త్రీ. కఠిని, బలపము.

కక్త్రి. వి. మల్లబంధవిశేషము, ముప్పదిరెండుపెన్నాణములలో నొకటి.

వ....డొక్కరము నుత్తరడొక్కరము కక్త్రి కొక్కెర కుమ్మరింపు ... మల్లుపు. ౩. ౬౯. ప్రబంధ. ౭౮.

కక్ష. సం. వి. ఆ. స్త్రీ. ౧. చంకయందు పుండ్లు లేచునట్టి యొకరోగము. ౨. ఏనుఁగునడుమను గట్టు మోకు. ౩. కాంచి, మొలనూలు. ౪. కాసె. ౫. గోడ. ౬. నఖము. ౭. ప్రకోష్ఠము, తొట్టికట్టు; ఇంటిలోపలిభాగము, అంతఃపురము. ౮. సామ్యము, సాటి. ౯. చంక. ౧౦. పోటి, స్పర్ధ. ౧౧. (జ్యోతి) సూర్యాదిగ్రహములు సంచరించుమార్గము. ౧౨. వెనుకప్రక్క దోఁపుకొనుచీర మొదలగువానికొంగు, కచ్ఛ. ౧౩. వస్త్రాదులఅంచు. ౧౪. నడికట్టు. ౧౫. నడుమను జట్టి మొదలగునవి కట్టుట, మధ్యబంధనము. ౧౬. పూర్వపక్షసిద్ధాంతములలో నొకపక్షము. ౧౭. స్పర్ధాపదము, వివాదస్థానము. ౧౮. రథభాగము, రథమందలిఅంతస్తు. ౧౯. గురివెందీ.

కక్షధరము. సం. వి. అ. న. మూఁపుయొక్క సంధిస్థానము.

కక్షపము. సం. వి. అ. పుం. ౧. కచ్ఛపము, తాఁబేలు. ౨. కుబేరుని నవనిధులలో నొకటి.

కక్షపాల. సం. వి. ఆ. స్త్రీ. (ఇది సంస్కృతనిఘంటువులందుఁ గానరాదు.) కకపాల, సన్యాసులు చంకను దాల్చుసంచి.

గీ. అక్షమాల సువస్తులకక్షపాల. సారంగ. ౩. ౧౭౧. చెన్నబ. ౨. ౨౯.

కక్షము. సం. వి. అ. పుం. ౧. వెనుకదోఁపుకొనెడి కోకకొంగు, కచ్ఛ. (వై. ని.) ౨. తీఁగ, లత. ౩. గడ్డి, కసవు; ఎండుగడ్డి. ౪. ఎండినయడవి. (త్రి. ని) ౫. చంక. ౬. రాజాంతఃపురము. ౭. ప్రక్క, పార్శ్వము. ౮. ఇంటిగోడ. ౯. నౌకాంగము. ౧౦. కాంచి, మొలనూలు. ౧౧. దున్నపోతు. ౧౨. కచ్ఛము, జలప్రాయప్రదేశము. ౧౩. పాద. ౧౪. పాపము. ౧౫. చొరరానిఅడవి. (కే. ని.)

కక్షరుహా. సం. వి. ఆ. స్త్రీ - జలప్రాయప్రదేశమున మొలచునది - నాగముస్తీ.

కక్షశాయము. సం. వి. అ. పుం- ఎండుగడ్డిమీఁద పరుండునది - కుక్క.

కక్షశాయువు. సం. వి. ఉ. పుం = కక్షశాయము.

కక్షాపటము. సం. వి. అ. పుం. కౌపీనము, గోఁచి.

కక్షావేక్షకుఁడు. సం. వి. అ. పుం. ౧. అంతఃపురపాలకుఁడు. ౨. ఉద్యానపాలకుఁడు. ౩. రంగాజీవుఁడు. (చిత్తరువు వ్రాయువాఁడు; నటుఁడు.) ౪. జారుఁడు, విటకాఁడు. ౫. కవి. ౬. ద్వారపాలకుఁడు.

కక్షోత్థా. సం. వి. ఆ. స్త్రీ. భద్రముస్తీ.

కక్ష్య. సం. వి. ఆ. స్త్రీ. ౧. ప్రకోష్ఠము, తొట్టికట్టు. ౨. ఇంటిలోపలిభాగము. ౩. మేడయొక్క అంతస్తు. ౪. మొలనూలు, కాంచి. ౫. ఏనుఁగునడుమను గాని గుఱ్ఱమునడుమను గాని కట్టెడి మోకు. ౬. వ్రేలు. ౭. ఉత్తరీయము, పైరవాసము.

కగ్గము. వి. (సం. ఖడ్గః. ప్రా. పా. ఖగ్గో) కత్తి, ఖడ్గము.

గీ. కలువనెచ్చెలికానికిఁ గన్నతండ్రి, గట్టుపట్టి
కి దృఢవజ్రకవచ మగుచు, వెలయుఁ బగ్గం
పుఁగగ్గంపువిప్పుఁగంటి, సామినగరంబు ఘన
క్షీరసాగరంబు. ఘటికా. ౧.౭౩. (పగ్గంపుఁ
గగ్గంపువిప్పుఁగంటిసామి = పాశాయుధుఁడ
గుదేవతాశ్రేష్ఠుఁడు, వరుణుఁడు.)

కగ్గు. అ. క్రి. వివర్ణమగు.

(క) నల్లపడు.

(మకరాజు) చ. అరిగి సమోరుహాననసదాంబు
రుహాంబుల ప్రాలితత్తపో, గరిమను పేరు చెప్పి
తనకగిన కైమువు సూపి యుద్ధరా, వరుపయుఁ బో

యి వజ్రమును నమ్మియు దీక్షిం గొఱంగ జేసనీ, వరమున... కను. ౧. ౨౧౦. (చూ. ౨౦౯.)

(చ) కందు.

ఉ. కగ్గినచెక్కులుం జెమట గాఱెడు మోములు
వాడినవత్తులై, తగ్గినమేనులుక్ ... నిప్ర. ౨.
౫౩.

విణ. నిస్తేజమైనది.

ద్వి. నుగ్గునూచంబులై నుఱుములై జడిసి, కగ్గులై
మ్రగ్గులై కకపికలగుచు, నీవిధంబున మాగధేం
ద్రసైన్యంబు. అ.ము.క. ౩. ౧౬౨పా. ౧౫పం.

కచ. సం. వి. ఆ. స్త్రీ. ఆఁడేనుఁగు, హస్తిని.

కచంగనము. సం. వి. అ. న. కరశూన్యహట్టస్థానము, పన్ను లేనిఅంగళ్లుఉండుచోటు. (వాచ.)

కచంగలము. సం. వి. అ. పుం. ౧. సముద్రము. ౨. కచంగనము. (త్రి. ని.)

కచపక్షము. సం. వి. అ. పుం. కేశసమూహము.

కచపాశము. సం.=కచపక్షము.

కచము. సం. వి. అ. పుం. ౧. తలవెండ్రుక, కేశము. ౨. కట్టు, బంధము. ౩. ఎండినపుండు. ౪. మబ్బు. ౫. కసువేరు.

కచహస్తము. సం.=కచపక్షము.

కచాకచి. సం. అవ్య. ఒండొరులజుట్టులు పట్టుకొని చేయునది (యుద్ధము-ఇది తెలుఁగున ఒండొరులజుట్టులు పట్టుకొనుచు అనునర్థమున ద్రుతాంతముగాఁ బ్రయుక్తమై యున్నది. ఇట్లే కేశాకేశి, మొ.)

క. ఆహవము చేసి రంగజ, మోహాంధులు గడిమి
మెఱసి ముష్టీముష్టిన్, బాహాబాహిఁ గచాక
చి, సాహసముఁ జలంబు దివిజసంఘము వొగ
డన్. కాశీ. ౫. ౧౫౦.

కచాచితము. సం. విణ. (అ. ఆ. అ.) వెండ్రుకలు విరియఁ బోసికొన్నది, వికీర్ణకేశము.

కచాటురము. సం. వి. అ. పుం. దాత్యూహము, కూకుడుగుండెపక్షి.

కచామోదము. సం. వి. అ. పుం. వెండ్రుకలకుఁ బూసికొనునొకగంధద్రవ్యము.

కచిక్కు=ఖచిక్కు.

వి. (పొడుచుటయం దగుధ్వనికి అనుకరణము.)

ద్వి. వికటారిఁ గొంది కచిక్కునఁ బొడిచె.
విష్ణు. ఉ. ౪. ఆ. (శ.ర.)

కచుఁడు. సం. వి. అ. పుం. బృహస్పతికొడుకు.

కచువు. సం. వి. ఉ. స్త్రీ. ఒకజాతిదుంప.

కచేలము. సం. వి. అ. న. లేఖ్యపత్త్రములను గట్టెడుసూత్రాదికము, వ్రాఁతప్రతులయాకులను గాని కాగితములను గాని ఒకటిగాఁ గట్టుదారము మొదలగునది.

కచోరము. వి. (సం. కచ్చూరకః) కచ్చూరము. (దీనినే గంధకచోర మందురు.)

కచ్ఛ. వి. (సం. కచ్ఛః) ౧. వెనుకకుఁ బుక్కొనెడు దోవతికొంగు.

ద్వి. నెడనెడఁ దనకచ్ఛ వీడంగఁ బాఱె. ద్వి. హరి
శ్చ. ఉ. ౧౧౦౬.

౨. గోఁచి, గుహ్యాంబరము.

సీ. మొలఁ గచ్ఛకట్టుపై మలఁగినపచ్చనినునుఁ
గొంగు దండుగా నులిచి చుట్టి. హరి. పూ.
౬. ౧౩.

౩. ఒట్టి, కాసె.

ఆ. కచ్ఛ యమరఁ బట్టి కాళ్లును జేతులు, వ్రేల
మత్తగజములీల మెఱయ... మల్లు రెత్తివైచె.
భార. విరా. ౨. ౧౬.

౪. ఉపస్థేంద్రియము.

గీ. ...కచ్ఛ, యన నుపస్థాఖ్య చెలఁగు... ఆం. భా.
౨. ౧౩౭.

జః కచ్ఛకాఁడు, కచ్ఛించు2.

కచ్ఛకాఁడు. వి. (√కచ్ఛ)-కౌపీనవంతుఁడు-

గీ. అలములు లేమి డొక్క వెన్నంటికొనఁగఁ, దెలివి గలకన్నుఁగోయి గుంటలు వడంగ...అచ్చటికి వచ్చె వేలుపుఁగచ్చకాఁడు. కుచేల. ౨. ౪౦.

కచ్చటము. సం. వి. అ. న. గజపిప్పలి.

కచ్చడము¹. వి. (సం. కచ్ఛటికా. క. కచ్చట.) కౌపీనము, గోఁచి.

గీ. జమిలి మొలత్రాట నినుపకచ్చడ మమర్చి. విక్ర. ౨. ౯౨.

గీ. ... ఇనుప, కచ్చడాల్గట్టుకొనుము ముమ్మ వాల్ల. మనుచ. ౨. ౭౩.

కచ్చడము². వి. నూనె లోనగునవి తెచ్చెడి బండి. (శ. ర.)

కచ్చడపుబండి = పెద్దగట్టిబండి. (గ్రా.)

కచ్చరము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. పవిత్రముకానిది. ౨. ముఱికిగలది, మలినమైనది. వి. అ. న. తక్రము, మజ్జిగ.

కచ్చి¹. వి. సాలెవాండ్లు లాకకొయ్యలను పడుగునందుఁ జొప్పించెడు సంచు. (శ. ర.)

కచ్చి². వి. కచ్ఛదేశపుగుఱ్ఱము.

సీ. ... దేశభేదము గూర్పఁగలు కాంభోజ తురకి కచ్చి యనంగఁ దనరుమదుండు. ఆం. భా. ౨. ౧౯౬.

కచ్చించు¹=కచ్చు¹. స. క్రి. గవ్వలాటయున్నగు ఆటలలో కాయల నడపు. (శ. ర.)

కచ్చించు². అ. క్రి. (√కచ్చె) కచ్చకట్టుకొను, కచ్చబిగించుకొను.

క. కచ్చించి మల్లు లిద్దఱు, మచ్చరమున లావు
మెఱయ మత్తకరులు రెం, డిచ్చఁ జనుదెం
చుచాడ్పున, నచ్చటికే తెంచి నిలిచి రధిపతి
యెదుర౯. హరి. పూ. ౯. ౨౭౪.

ద్వి. అచ్చెరు వొంద నేకాంతరామయ్య, కచ్చించుకొని యంకకాఁడును బోలె...ఆర్చి బొబ్బిడి పొంగి... బస. పు. ౬.

కచ్చిక. వి. కాలినపిడుక. ఆం. భా. ౨. ౨౪౨.

కచ్చితము. విణ. (సం. ఖచితః.) హెచ్చుతగ్గులు లేకుండ సరిగా నుండునది.

కచ్చు¹=కచ్చించు¹. స. క్రి. గవ్వలాటమున్నగు ఆటలలో కాయలనడపు. (శ. ర.)

కచ్చు². వి. గర్వము, బింకము.

సీ. అతివింటిములుకచ్చు లడఁగించు జిగి హెచ్చు నాయతం బగుకన్నుఁగోయితోడ. మనుచ. ౬. ౧౦౨.

సీ. ప్రాతేయకిరణబింబంబు నెవ్వాలుఁబోఁటి యప్రాచలంబుపై నత్తమిల్ల, వనితతో నోషధీవల్లీమతల్లులకాంతి తైలవల్లి కచ్చు వదల. గీ. భానుకిరణంబు లొకకొన్ని ప్రాకె ననగ. కాశీ. ౧. ౧౨౨.

బ. వాములు

సీ. గెలుపుసిరాకుఁ బలుగచ్చులును మెండు... వేము. ౪. ౧౮.

(మల్లులు)వ... పెచ్చుమల్లాడియును, గచ్చులుసేసియును. ప్రబంధ. ౭౯.

కచ్చుఁదనము = గర్వము, ఔద్ధత్యము.

గీ. చిలుకమేపరకెలఁకుల్లోపల నెపచ్చి, వినుతుఁడై యుచ్చఁగల కచ్చుఁదనము హెచ్చ, నేమి కార్యంబు సుటియుంచు నెఱుక సేయుఁ, డని న... సమీరా. ౬. ౧౪౧. (చూ. ౧౫౪.)

జ: కచ్చుకొను.

కచ్చు³. వి. ౧. ఈసు, పగసు.

ఉ. ... అల్గుము, ద్రించినఁ జాడఁ దెల్పె సుదతీ మఘవంబు పరిచ్ఛదచ్ఛటా, కంచుకితోత్పలంబుమునుకచ్చునఁ జిక్కి యచంచలాకృతి౯. వసు. ౪. ౧౩౩.

౨. సిగబంతి.

గీ. భానుబింబంబు వొడిచెఁ బ్రభాతలక్ష్మి, కబరిభారంబుమీఁది చెంగల్వకచ్చు. కాశీ. ౩.

కచ్చె^{4}. వి. (సం. కాంక్షా.) అపేక్ష, కోరిక.
(పుండరీకేక్షణుఁడు) సీ. క్షీరోదమధ్యస్థలీరత్న
నగగుహాగర్భనివాసంబుకచ్చ వదలి...గీ. పుండ
రీకునిమానసాంభోజపేటి, నిండతుమ్మెదయై యుం
డు నిందుకొలువు. పాండు. ౨. ౧౧.

కచ్చెకొను. అ. క్రి. (√కచ్చె^{2}) పట్టుపట్టు, పంతముపట్టు.

గీ...పట్టుపట్టె, ననెడిమాటకుఁ దగుఁ గచ్చకొ
నె ననంగ. ఆం. భా. ౩.౧౨౯.

గీ. అమరపతికొల్వునను వచ్చె సుమశరుండు,
పలుకుపాలింట్లగ జ్యాలికలచఁబోంట్ల, యూ
రజపు బేరజపుఁ జేయు లపుకు చూపి, కచ్చ
కొని మాఱు చెప్పంగ నచ్చకరణి. చంద్రా.
౩. ౨౭.

క. ఉచ్చైశ్శ్రవమగుతనవై, కచ్చలపడి నెక్కొనా
తువృష్టిశ్రవుఁడై, హెచ్చెనని వేల్పుతేజిం,
గచ్చకొని హసింపు పీటఁ గల్గుహయంబుల్.
చమ. ౧. ౩౦.

కచ్చెవాసము. వి. ఇండ్లకు వేసెడు పెద్దవాసము. (కకర-మూలములో చొప్పినవాసము. అని బ్రౌ.)

కచ్చె^{1}(చ్చియ). వి. (సం. కక్షా) ౧. కలహము.

చ. మఱియొకయుక్తి రక్కసులు మన్నిగొనంగ
ను వారిలోన నొం, డొరులకుఁ గచ్చెపుట్టు
టకు నొక్కనిచేడియ నొక్కఁ డొందన,
క్కజము జనియింపఁ జేయనగు ... పార్వ.
౨. ౧౨౫.

౨. విప్రలాపము, విరోధోక్తి.

గీ. ...కచ్చె పగటు కంట, సమ్ము నాఁగను విప్ర
లాపమ్ము చెలఁగు. ఆం. భా. ౧. ౧౧౬.

జ: కచ్చెపోతు.

కచ్చె^{2}(చ్చియ). వి. (సం. కచ్ఛ) కచ్ఛభేదము, ఒకవిధమైనబట్టమడత.

సీ...కచ్ఛభేదాభిధాన మెఱుఁగుఁ గాసె కుచ్చెళ్ల
కుచ్చెకచ్చె పింజె, చుంగు రింగు నెఱిక చిం
గు నెఱి యనంగ...ఆం. భా. ౨. ౧౪౩.

కచ్చెపోతు. విశే. (√కచ్చె^{1}) కలహశీలుఁడు.

కచ్ఛ. సం. వి. ఆ. స్త్రీ. ౧. కౌపీనము, గోఁచి.
శ్లో. కచ్ఛా కచ్ఛటికా కక్షా పటీ కౌపీనమిత్యపి.
(త్రి. ని.)
౨. చీరిక, ఈలపురుగు. ౩. వారాహి, సప్తమాతృకలలో నొకతె.

కచ్ఛటిక. సం. వి. ఆ. స్త్రీ. కౌపీనము, గోఁచి. (త్రి. ని.)

కచ్ఛపము. సం. వి. అ. పుం. ౧- ముఖపుటమును శరీరములోఁ జొనుపుకొని రక్షించుకొనునది; కప్పెరవంటి మేనిచిప్పచేత తక్కిన అంగములను రక్షించుకొనునది-తాఁబేలు. ౨. కుబేరునినవనిధులలో నొకటి. ౩. మల్లబంధవిశేషము.

కచ్ఛపి. సం. వి. ఈ. స్త్రీ. ౧. ఆఁడుతాఁబేలు. ౨. సరస్వతియొక్క వీణె. ౩. క్షుద్రరోగభేదము, మొటిమ.

కచ్ఛము. సం. వి. అ. పుం. న-నీటిచేఁ గప్పఁబడినది-కసెసు, జలప్రాయప్రదేశము, అనూపము. పుం. ౧. తటము, దరి. ౨. నౌకాంగము, పడవయొక్క యొకానొకభాగము. ౩. వెనుకదోఁపి కొనెడిపోవతికొంగు, కచ్చ. ౪. కూర్మకర్పరము, తాఁబేటిచిప్ప. (వాచ.) ౫. తున్నకము, నందివృక్షము. ౬. ఒకానొకదేశము. ౭. కూర్మపాదము, తాఁబేటికాలు. (కే. ని.) ౮. ప్రక్క. ౯. గోఁచి. (కే. ని.)

కచ్ఛరుహా. సం. వి. ఆ. స్త్రీ -జలప్రాయప్రదేశమున మొలచునది-దూర్వ, గరికె.

కచ్ఛుఘ్ని. సం. వి. ఈ. స్త్రీ-గజ్జినిపోఁగొట్టునది- ౧. పటోలము, చేఁదుపొట్లి. ౨. హపుషాభేదము, కొతుబోడతరసు. (చూ. కచ్ఛువు.)

కచ్ఛుర. సం. వి. ఆ. స్త్రీ. ౧. గంట్లకచోరము†. ౨. శూకశింబి, దూలగొండి†. ౩. వాఁకుడు†. ౪. దురాలభ, తీఁటకసింద†. ౫. గ్రాహిణీవృక్షము, కడిదూలగొండి†.

కచ్ఛురుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. గజ్జిగలవాఁడు. ౨. జారుఁడు.

కచ్ఛువు. సం. వి. ఊ. స్త్రీ. (ఉకారాంతముకూడ నని-కల్ప, విల్యమ్సు.) విచర్చిక, గజ్జి.

కచ్ఛూమతి. సం. వి. ఈ. స్త్రీ. శూకశింబి, దూలగొండి†.

కచ్ఛూరకము. సం. వి. అ. పుం. గంటకచోరము†.

కచ్ఛోటిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. కచ్చ, వెనుకదోఁపికొనెడిపోవతికొంగు. ౨. బట్టయొక్క-అంచు.

కచ్ఛోరము. సం. వి. అ. న. శటి, గంట్లకచోరము†.

కజము. సం. వి. అ. న.-నీటఁ బుట్టినది-పద్మము, తామరపువ్వు.

కజాతము. సం=కజము. చమ. ౨. ౪౩.

కజాయము=కజ్జెము¹.

శా. ...కజాయంబులిం, దన్నె నున్నని క్రొత్తయట్టికల...పాండు. ౪. ౨౭౬.

కజ్జె=కజ్జెము¹.

క. ...ఒకచకోరిక, కులుకుచు నొకకజ్జె మగనిఁ గుడువం జేసెన్. కకు. ౩. ౧౦౪. (ప్రయోగాంతరములేదు.)

కజ్జెము¹=కజాయము, కజ్జె, కజ్జాయము. వి. (సం. ఖాద్యం. ప్రా. ఖజ్జో) ఖాద్యము, భక్ష్యము; భక్ష్యవిశేషము, అపూపము.

సీ. కజ్జంబులును బండ్లు గంధమాల్యంబులు ధృతరాష్ట్రసుతుఁడు పుత్తెర...భార. ఉద్యో. ౩. ౧౭౦.

మ. కలమాన్నంబును నొల్పుఁబప్పు ఘృతముల్ గజ్జంబులున్ పిండివంటలు... జై. భా. ౬. ౫౨.

గీ. ...అపూపాభిధానమ్ము దనరుఁ గజ్జ, మప్పమప్పచ్చి కజ్జాయ మనఁగ. ఆం. భా. ౨. ౨౫౪.

కజ్జెము²=కర్జము. వి. (సం. కార్యం) కార్యము, పని.

ద్వి. ఒజ్జలు నను వినిపింపంగ నతఁడు, కజ్జ మెంతేనియుఁ గలదు...బస. పు. ౬. ౬౩౬ పం.

కజ్జలధ్వజము. సం. వి. అ. పుం.-కజ్జలము (=మసి) ధ్వజముగాఁగలది-దీపము.

కజ్జలము. సం. వి. అ. న. ౧. కాటుక, అంజనము. ౨. సిరా. ౩. దీపపుమసి. ౪. మేఘము. ౫. ఉత్పలము, కలువ. (కే. ని.)

కజ్జలరోచకము. సం. వి. అ. పుం. న. దీపస్తంభము.

కజ్జలి. సం. వి. ఈ. స్త్రీ. ౧. రసము గంధకము కలిపి నూఱినచూర్ణము. ౨. సిరా. ౩. దీపపుమసి. ౪. ఒకజాతిచేఁప.

కజ్జాయము=కజ్జెము¹.

గీ. బళిరెఁ కజ్జాయ మయ్యారె పాయసములు. రా. వి. ౨. ౧౦౫. ఆం. భా. ౨. ౨౫౪.

కజ్జూరము=కజ్జోరము.

ఉ. ...ఖర్జూరము కజ్జూరంబనఁగ శోభిలు ... ఆం. భా. ౨. ౭౫.

కజ్జోరము=కజ్జూరము. వి. (సం. ఖర్జూరః. ప్రా. ఖజ్జూరో.) ఒకానొకఫలవృక్షము, పేరీఁదు†.

మ. సునాసాన్నల్ కలిగొట్లు చందుగులు కజ్జూరంబు లప్పింపిలున్. యయా. ౫. ౪౮.

కట=అకట. అవ్య. (సం. కష్టం. ప్రా. కట్ఠం.) (సంతాపమును దెలుపును.)

ఉ. జీనముఁ బాయువాఁడఁ గట చిత్తజు బారికి నోర్వ నమ్మనే. విక్ర. ౩. ౪౬. దశకు. ౬. ౫౫.

కటంకటము. సం. వి. అ. పుం. ౧. అగ్ని. ౨. బంగారు. ౩. చిత్రమూలము†.

కటంకటుఁడు. సం. వి. అ. పుం. ౧. విఘ్నేశ్వరుఁడు. ౨. శివుఁడు.

కటంకటేరి. సం. వి. ఈ. స్త్రీ. ౧. పసుపు!. ౨. మ్రానిపసుపు!.

కటంబకుఁడు. సం. విణ. (అ. బికా. అ.) కూరలు వండువాఁడు.

కటంబము. సం. వి. అ. పుం. ౧. వాద్యము. ౨. బాణము.

కటంభర. సం. వి. ఆ. స్త్రీ. ౧. ప్రసారిణి, గొంతెమగోరు!. ౨. కటుకరోహిణి!. ౩. కలంబిక, తీఁగబచ్చలి!. ౪. గలిజేరు, పునర్నవ!. ౫. మూర్వ, చాఁగ!. ౬. హస్తిని, ఆఁడేనుఁగు. ౭. కప్పు. ౮. మణిశిల.

కటంభరము. సం. వి. అ. పుం. ౧. జ్యోతిష్మతి, మానేరు!. ౨. శ్యోనాకవృక్షము, దుండిగము!.

కటకట¹. అవ్య = అకట. ('కట'కు ఆమ్రేడితరూపము.)

(సంతాపమును దెలుపును)

చ. ...కృష్ణుఁడు లేనిపిమ్మటం, బటువంటి దేహాలోభమునఁ బ్రాణము లున్నవి వెంటఁ బోక నేఁ, గటకట పూర్వజన్మమునఁ గర్మము వెట్టి చేసినాఁడనో. భాగ. ౧. ౩౭౩.

వి. ౧. బాధ, కష్టము.

చ. ...అలంత నన్యగుణ్, కటకటఁ జెంది వండవడగాడుపు వీవఁగఁ జొచ్చె హెచ్చుగన్. ధర్మ. ౨. ౧౨౦.

౨. కోపము. (చూ. కటకటపడు.)

జ: కటకటపడు.

కటకట². వి. కొఱుకుట లోనగువానియందలి ధ్వనికి అనుకరణము.

ద్వి. గొటగొట గోండ్రించి కోఱ లొండొంటిఁ, గటకటఁ దాఁకింప గర్భంబు గలఁగి. నవనాథ. ౩. భా. (చూ. ౪. ౭–గోండ్రించు.)

కటకటప(బ)డు. అ. క్రి. (√కటకట¹) ౧. కష్టపడు, బాధపడు, సంతాపపడు.

(కపులు) క. ఇటువలె వెదకియుఁ దమమిత్రి, స్పట గురువిరహితులమంత్రపఠనం బెటు ల,ట్లట మటమై పోఁ జొచ్చినఁ, గటకటపడి ... రామా. ౬. ౬౫.

క. ...మనమున మి,క్కుటమై పెరిఁగెడు వెతలం, గటకటపడి యిట్లనున్ దగన్ దనలోనన్. గణిక. ౪. ౯.

క. ...క్రవ్యాదుల, క్రందున నీపీను లిపుడు కటకటఁబడవే. భార. ద్రో. ౨. ౩౩౫.

౨. కోపపడు.

క. అలయక యుంపఁటుఁ జెప్పం, గలయంతయుఁ జెప్పఁ గలఁడు గటకటఁబడి యా, క్రొ_లువు వెడలిపోవఁ జ,మ్ములు కర్ణుఁడు రాజలోకముం గోనయగన్. భార. ఉద్యో. ౪. ౧౦.

వ. అనుపలుకు లాకర్ణించి కర్ణుండు కటకటంబడి కుంభసంభవున కిట్లనియె... భార. విరా. ౪. ౯౭.

శ్లో. ఇత్యేవంవాదినం ద్రోణం కర్ణః క్రుద్ధోఽభ్యభాషత. సం. భార. ౪౦. ౨౮.

వ. గురుం డప్రీతుండయ్యును గటకటంబడక యాతనితో నిట్లనియె. భార. ద్రో. ౧. ౩౮౯.

కటకటము. సం. వి. అ. న. సముద్రమునఁ బుట్టిన యుప్పు. (వై. ని.)

కటకటా = అకట.

గీ. కటకటా యనునప్పుడ గద్గదిక వొడమె. మనుచ. ౩. ౯౧.

సీ. కట్టా యనంగను గటకటా యనఁగఁ గటా యనంగ బతార్థమై యెసంగు. ఆం. భా. ౩. ౬౭.

కటకటాలు. వి. బ. ఇనుపసూఁచులు లోనగువానిచే ఏర్పఱచెడియడ్డు. (శ. ర.)

కటకము. సం. వి. అ. పుం. ముష్టి, పిడికిలి. పుం. న. ౧. కడియము, వలయము. ౨. పర్వతమధ్యభాగము, కొండనడుము. ౩. హస్తిదంతమండనము, ఏనుఁగు [illegible]. ౪. సముద్రలవణము.

౫. రాజధాని. ౬. శిబిరము,దండు విడియుచోటు. ౭. చాఁప, కటము. ౮. ఓఢ్రదేశపురాజధాని. ౯. సైన్యము.

కటకరము. వి. ఒకానొకమృగము, కడఁతి, గంధర్వము.

సీ....గంధర్వ మాను గడంతి కటకర మంచనఁ
గాను. ఆం. భా. ౨. ౮౫.

కటకసరులు. వి. బ. ధాన్యవిశేషము.

సీ. బంగారుతీఁగలు గంగాజలమ్ములు కస్తూరినిగ
రాలు కటకసరులు. హంస. ౪.౧౨౮. ప్రబంధ. ౧౧౨.

కటకాముఖము. సం. వి. అ. పుం. అభినయహస్తవిశేషము.

శ్లో. తర్జనీమధ్యమామధ్యే పుంఖోంగుష్ఠేన పీడ్య
తే, యస్మిన్నానామికాయోగః సహస్తః కట
కాముఖః. (శృంగారదీపిక.)

కటకారుఁడు. సం. వి. అ. పుం. ఒకసంకీర్ణజాతివాఁడు.

శ్లో. శూద్రాయాం వైశ్యతశ్చౌర్యాత్ కటకారః
ఇతి స్మృతః. ఔశనసస్మృతి. (కటకరుఁడు-
అని. వై. ని.)

కటకోలము. సం. వి. అ. పుం. పతద్గ్రహము, తమ్మపడిగము.

కటఖాదకము. సం. వి. అ. పుం. ౧. గాజుపాత్ర. శవమును తినునది-౨. నక్క. ౩. కాకి.

కటఖాదకుఁడు. సం. విశే. (అ. ది కా. అ)-గడ్డికూడ తినువాఁడు-సర్వభక్షకుఁడు, నియమము లేక అన్నియును తినువాఁడు.

కటపెట. వి. ౧. వానచినుకులు రాలుటయందగు ధ్వనికి అనుకరణము.

క. కటపెట తోటతోట రాలెడు, పాటపాటచి
నుకుల ధరిత్రిపాడ నట్టువడన్, పాటపాట
నాఁకట సోలుచుఁ, దటతటపడు చాతకము
లదైన్యము వాసెన్. వైజ [illegible]

౨. (దంతములు)ఒరయుటయందగుధ్వనికి అనుకరణము.

ద్వి. కఠినోరుదంష్ట్రలు కటపెట నొరయ. ద్వి.
భాగ. ౭. స్కం. (శ. ర.)

కటనము. సం. వి. అ. న. ఇంటికప్పు.

కటప్రువు. సం. విశే. (ఊ.ఊ.ఉ.) ౧.తనయిచ్చవచ్చినట్లు నడచుకొనువాఁడు, కామచారి. ౨. జూదమాడువాఁడు. వి. ఊ. పుం. ౧-నలతృణమున సంచరించునది - కీటభేదము. ౨.శివుఁడు. ౩. రాక్షసుఁడు. ౪. విద్యాధరుఁడు. స్త్రీ. ఖేలగతి, విలాసగమనము. (కే. ని.)

కటప్రోథము. సం. వి. అ. పుం. న. పిఱుఁదునందలియున్నతప్రదేశము.

కటభి. సం. వి. ఈ. స్త్రీ.౧.మానేరు,జ్యోతిష్మతి. ౨. అపరాజిత,సోమిదము.

కటమర. మి.వి.(కటము+మర-'కటుమర'అని. శ.ర.) హనువు,చెక్కిలిమీఁదిభాగము.

సీ. ... హనువు కటమర యంచనఁగా నొప్పు
...ఆం. భా. ౨. ౧౪౩.

సీ. తగుమఁజెక్కులు వెల్లఁదనము మెల్లనఁ దా
ల్చఁ గనరానికటమరల్ పెనుపు నొందె.
చంద్రా. ౧. ౬౮.

సీ. గండభాగంబులఁ గటమరలందును బరియసిఁ
జొనుప నప్పగతుఁ దార్చె. భోజసుతా. ౪.
౧౦౫.

కటమాలిని. సం. వి. ఈ. స్త్రీ. కల్లు,మద్యము.

కటము. సం. వి. అ. పుం. న. ౧-మదజలము కురియునది-ఏనుఁగుచెక్కిలి. ౨.వలయము,కడియము. ౩. నల మనెడితృణము. ౪. చాఁప.౫. కాలకూటవిషము. ౬.గ్రామాదులప్రాంతప్రదేశము. ౭.సమయము. ౮.తృణము,గడ్డి.౯.శవము.౧౦. శవరథము, పాడె. ౧౧. శ్మశానము. ౧౨. జూద[illegible]టయందలి ఛేదము.(మృచ్ఛ.

౨.౯.)౧౩. మొల.౧౪. పిఱుఁదు. ౧౫. చెక్కిన వ్రాను.౧౬.సముద్రలవణము. ౨. సాంటి.(వై.ని)

కటప్రణుఁడు. సం. వి. అ. పుం. భీమసేనుఁడు. (త్రి.ని.)

కటశర్కర. సం.వి ఆ. స్త్రీ. ౧.ఒకానొకయోషధి. ౨. ముక్తాఫలము, ముత్తియము.

కటా=అకట.

మ....కీర్తింపఁగాఁ,దగునీసంగతి కీడునం దొడ
గనే దైవంబు చెయ్యిం గటా. నిర్వ.౫.౧౦౩.
ఆం. భా. ౩. ౬౭.

కటాక్షము. సం. వి. అ. పుం. అపాంగదృష్టి, కడ గంటిచూపు.

కటాక్షించు. సం. స. క్రి. ౧. కడగంటఁ జూచు.

వ....కూర్మిరాణి యైననారాయణిం గటాక్షించి
హీనస్వరంబున....పరాహ. ౨. ౬౫.

౨. అనుగ్రహించు.

(వ్యవ) నన్నుఁ గటాక్షించి వదలిపెట్టినాఁడు.

కటాయనము. సం. వి. అ. న. వీరణమూలము, అవురువేరు.

కటాయించు. స. క్రి. ఎగఁబెట్టు, ఎగవేయు, (ఋణాదులు) అపహరించు.

సీ. పైక మీఁజాలక బాకీ కటాయించి యొఱగొ
డ్డెములఁ బల్కుచుండినామొ. రంగా. ౨. ౧౭౧.

కటారము=కటారి.

(బాఁకు.)

వ. ...గదల నడిచియుఁ గటారంబులఁ బొడిచి
యు...కరవాలంబుల వ్రేసియు. భాగ. ౧౦. ఉ.౪౧౮.(చి.ని.పా_'కుఠారంబుల'ముద్రి.)

కటారి(రు). వి. (సం.కటారః. క.కటారి.)కత్తి; బాఁకు.

క. ఈరేడుజగములం దిఁక, [illegible]
న్నికఁగను నో, యూర్కి తీరగుకులుకుమి,టా
గీ పలుకేని మేల్కటారి నాకి.రసిక.౩.౮౧.

చ....ధర్త్రయుఁ, శరి మొకఁ డేయఁ ద్రెళ్ళక
వెసన్ని గుడక్ నలుకెక్ గటారునక్. ఉ.
రా. ౭. ౪౧౬, ౨౧౧.

జః కటారికత్తియ, కటారికాఁడు.

కటారి(రు)కత్తియ(త్తె). విశే. (√కటారి.) కటారికలది (ఆఁడుది.)

చ...ఒక్కొకతతఱం బువుఁబోండ్లు కటారికత్తి
యల్. కళా. ౧. ౩౧.

కటారి(రు)కాఁడు. విశే. (√కటారి.) కత్తికల వాఁడు.

చ. బిరుదుకటారికాండ్రు...కళా. ౮. ౧౦౧.

ఉ...చంపఁగ వచ్చుకటారుకాసిచం,దాన...
కాళ. ౨. ౧౪౦.

కటారుఁడు. సం. వి. అ. పుం. ౧. కాముకుఁడు. ౨. పట్టణవాసి.

కటాలుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) వికృతమగు చెక్కిళ్లుకలవాఁడు.

కటాహము. సం. వి. అ. పుం. ౧. బూరెలమూఁకుడు మొదలగు మూతి వెడల్పుగలపాత్రము, బాణలి; పెనము. ౨. తలపుఱ్ఱె. ౩. తాఁబేటివెన్నుచిప్ప. ౪. అప్పుడే కొమ్ములువచ్చుచున్న గేదదూడ. ౫. మట్టిదిబ్బ. ౬. చెవులు గలగంగాళము. ౭. చేట. ౮. ఒకానొకదీవి. ౯. నరకభేదము.

కటి. సం. విశే. (న్. నీ. న్.)కటముగలది. వి.న్. పుం. ఏనుఁగు. ఇ, ఈ. స్త్రీ-వస్త్రాదులచేతఁ గప్పఁబడునది-౧. మొల. ౨. పిఱుఁదు. ఈ. స్త్రీ. పిప్పలి.

కటిక^1 వి. ౧=కట్టిక. (చూ. కటికది, కటికవాఁడు^{1}.) ౨. మల్లసాధనవిశేషము. ఆం. భా. ౨. ౨౦౭.

[illegible] కటికవాఁడు^{1}.

కటిక². వి. (సం. ఖట్టికః. క. కటిక.) మాంసవిక్రేత, మాంసమమ్మువాఁడు. (శ. ర.)
విశే. క్రూరము. (చూ. కటికతనము.)
జః కటికతనము.

కటికతనము. వి. (√కటిక²) క్రూరత్వము.
క. ఈకాంతాకుచయుగళముల, నేకాంతము యున్న
వాఁడ విన్నడ నకటా, రీకీప యడుమరోని
నొంప, వీకటికతనంబు మానవే యానికరుణన్.
గీ. ప్రేసికొనసిక పుట్టిన ప్రేము లుపిసె. నా. రా.
౨. ౧౯౩, ౧౯౪.

కటికది. వి. (√కటిక¹) వేత్రహస్త.
సీ. పరిహాసములు సలుప బరుకారంత్రు మొగిగా
లఁ గాచినారి తెల్పుకటికదాని. ఉ. రా.
౪. ౨౨౩.

కటికన. వి. మల్లసాధనవిశేషము.
సీ. తత్పానసంబులై తగుసంబము కొఱకి కటి
కన లోఁడి సంగడము బాఁ. గీ. సంగడము సలి
గోతా మననగఁ గొన్న. ఆం. భా. ౨. ౨౦౭.
(ప్రాఁత ప్రతి, బ్రౌ. పాఠములు.)

కటికమొకము. వి. ఖడ్గమృగము. (చి. గ, శ. ర.)

కటికవాఁడు¹. వి. (√కటిక¹) వేత్రహస్తుఁడు.
వ. బంగారుజలపోఁగ బెత్తంబులంటున ఘుటిల్లఁ
గటికవారు పారెడు బరాబరిసేయుచు సేఁగు
దేర. కళా. ౭. ౬౯. యయా. ౧.౨౦౦. ఆం.
భా. ౨. ౧౮౪.

కటికవాఁడు². వి.=కటిక². మాంసవిక్రేత.
గీ. కటికవాఁడన మాంసికాఖ్యగను జెలఁగు.
ఆం. భా. ౨. ౨౮౬. (ప్రాఁత ప్రతి.)
గీ. కటికవానిల్లు నాఁటికిఁ గన్న పెట్టి. శల్యా. ౧.
ఆ. (శ. ర.)

కటికి. విశే. ౧. అధికము, మిక్కుటము, మితిమీరినది.
ఆ... మేలు, కంపమొంద గనలు గదిరిన కటికిన,
వ్యసనక మెసఁగ నన్ను కిట్టులరిగె. భార. ద్రో.
౨. ౨౫౬.
౨. కఠినము, గట్టిది; క్రూరము.
సీ... కటికిరేలు... భా. ఆది. ౬. ౨౭౮.
గీ. గట్టికటికి యగుచు నన్నట్టు ప్రకృతము. ఆం.
భా. ౩. ౨౩.
చ.... సం, శిరిసిరిమూలునిక్ గటికి డెందమునం
పంకాక్షు దీర్పఁగుల్. హా. ౨. ౧౫౦.
౩. తీక్ష్ణము; సహింపరానిది.
క. మిటమిటనికటికయెండం, బటపటవడఁ బ్రీలి
పాయసపిరిసెముగులక్. చంద్ర. ౧. ౧౫౨.
ఆ. ఏల సాక్షి నసుమ నెల్లవాలు నన్ను, స
న్నుతింతు నసుమ సంతసింపఁ, గాని నను
మసిట్టి కటికిచింపలు పుట్టి, యడకఁ ద్రోమ
రాముఁడనుచు నెఱుఁగ. ఉ. రా. ౬. ౨౫౦.
౪. సాంద్రము, చిక్కమైనది.
గీ.... కటికిచీకటి... సుక. ౨. ౧౯౯.
గీ.... కటికిమబ్బు ..హంస. ౩. ౩౯.
౫. కేవలము.
(వ్యవ) వాఁడు కటికిమొసుపులు తినుచు కాల
క్షేపము చేయుచున్నాఁడు. కటికియుపవా
సము. కటికిలంకణము.

కటిత్రము. సం. వి. అ. న.-కటిని గాపాడునది-
౧. కాంచి, మొలనూలు, ఒడ్డాణము. ౨. మొల
పకట్టుపట్టి.

కటిప్రోథము. సం.=కటప్రోథము.

కటిమాలిక. సం. వి. ఆ. స్త్రీ. మొలనూలు, ఒడ్డాణము.

కటిల్లకము. సం. వి. అ. పుం. కాఁకర.

కటిశృంఖల. సం. వి. ఆ. స్త్రీ. మొలత్రాడు; పటకా.

కటిసూత్రము. సం. వి. అ. న. మొలత్రాడు; ఒడ్డాణము.

కటీతలము. సం. వి. అ. పుం. మొలను దోఁపుకొను చంకకత్తి, హ్రస్వఖడ్గము. (త్రి. సి.)

కటీప్రోథము. సం.=కటప్రోథము.

కటీరము. సం. వి. అ. పుం. న. ౧. గుహ. ౨. జఘనము, స్త్రీల మొలముందటిభాగము. ౩. నితంబము, పిఱుఁదు. ౪. కటి, మొల. (విశ్వ.)

కటుంభర. సం. వి. ఆ. స్త్రీ. కటుకరోహిణి†.

కటుక. సం. వి. ఆ. స్త్రీ. ౧. కటుకరోహిణి†. ౨. తాంబూలి, తమలపుదీఁగ. ౩. రాజిక, నల్లావ†. ౪. చేఁదుసొర†. ౫. కుస్తుంబురువు, కొత్తిమిరి†.

కటుకందము. సం. వి. అ. పుం.—గాటు కలమూలము కలది—శిగ్రువు, మునగ†. పుం. న. ౧. అల్లము†. ౨. తెల్లుల్లి†.

కటుకత్రయము. సం. వి. అ. న. సొంటిపిప్పలిమిరియములు.

కటుకఫలము. సం. వి. అ. పుం. ౧. కక్కోలము, చలువమిరియము†. ౨. కక్కోలపుకాయలనుండి చేయఁబడు పరిమళద్రవ్యవిశేషము.

కటుకము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కారముగలది, గాటైనది. ౨. తీండ్రమైనది, తీక్ష్ణము. ౩. అప్రియము, ఇంపుకానిది. ౪. ఉగ్రము, భయంకరము. ౫. పరుషము, నిష్ఠురము. ౬. నికృష్టము, చెడ్డది. (ఈయర్థమున సమాసాంతముననే యుండును. ఉదా: దధికటుకము=చెడ్డపెరుఁగు. తక్రకటుకము—చెడ్డమజ్జిగ) వి. అ. పుం. ౧. సొట్ల†. ౨. సుగంధతృణము†. ౩. కుటజము, కొండమల్లె†. ౪. జిల్లేడు†. ౫. రాజసర్షపము, నల్లావ†. ౬. కారము. ౭. కటుకత్రయము, సొంటిపిప్పలిమిరియములు.

కటుకరోహిణి. సం. వి. ఈ. స్త్రీ. కషాయాదులందుపయోగింపఁబడు నొకప్రసిద్ధమైన ఓషధి.

కటుకాలాబువు. సం. వి. ఊ. స్త్రీ. ఒకజాతి చేఁదుసొర†.

కటుకీటము. సం. వి. అ. పుం.—గట్టిగా కుట్టునది—దోమ.

కటుకు¹ (కట్కు). వి. కొఱుకుటయందగు ధ్వనికి అనుకరణము.

చ. కటుకునఁ బండ్లచేఁ గొఱుకఁగా నొకరత్నము గింజమాత్రముం, బటా పటలయ్యెఁ ... హంస. ౧౨. ౯.

వ... పంటికిఁ గష్టుఁడఁ గటుకున్‌గఁ గొఱికి ... చంద్రా. ౨. ౧౪.

కటుకు². విణ. క్రూరుఁడు, కటికి.

క. కటుకునకు రక్కసికిఁ గొంగి ... అచ్చ. భా. ౧౪ సా.

కటుక్వాణము. సం. వి. అ. పుం. టిట్టిభము, లకుముకిపిట్ట.

కటుగ్రంథి. సం. వి. ఇ. న. ౧. సొంటి. ౨. పిప్పలీమూలము. (కల్ప.)

కటుచాతుర్జాతకము. సం. వి. అ. న. నాలుగుకారపుద్రవ్యములసముదాయము. (ఏలకులు, ఆకుఁబత్రి, లవంగపుపట్ట, మిరియములు.)

కటుచ్ఛదము. సం. వి. అ. పుం. ౧. గ్రంథితగరము†. ౨. నందివర్ధనము†.

కటుతిక్త. సం. వి. ఆ. స్త్రీ. కటుతుంబి, చేఁదుసొర†.

కటుతిక్తకము. సం. వి. అ. పుం. ౧. భూనింబము, నేలవేము†. ౨. శణము, జనుము†.

కటుతుండి. సం. వి. ఈ. స్త్రీ. ౧. కాకిదొండ†. ౨. చేఁదుబీర†.

కటుతుంబి. సం. వి. ఈ. స్త్రీ. ఇక్ష్వాకువు, చేఁదుసొర†.

కటుత్రయము. సం. వి. అ. న.—మూఁడుకారపుద్రవ్యములు—సొంటిపిప్పలిమిరియములు.

కటుదళ. సం. వి. ఆ. స్త్రీ. కర్కటి, దోస†.

కటునిష్పావము. సం. వి. అ. పుం. ఏటిపాపున పైరగు నొకజాతి అనుము†.

కటుపత్త్రము. సం.వి.అ.పుం. ౧.పర్పాటకము†. ౨. సితార్జకము, తెల్లగగ్గెర†.

కటుపత్త్రిక. సం.వి. ఆ. స్త్రీ.కంటకారి,వాఁకుడు.

కటుఫల. సం. వి. ఆ. స్త్రీ. శ్రీవల్లీవృక్షము.

కటుఫలము. సం. వి. అ. పుం. ౧. చేఁదుపోఁక†. ౨. చలువమిరియము†. ౩. చేఁదుపొట్ల†.

కటుబీజ. సం. వి. ఆ. స్త్రీ. పిప్పలి†.

కటుభంగము. సం. వి. అ. పుం. సొంటి. (కల్ప.)

కటుమంజరిక. సం.వి. ఆ. స్త్రీ. అపామార్గము, ఉత్తరేను†.

కటుమోదము. సం. వి. అ. న. ఒకానొకసుగంధద్రవ్యము,జవ్వాది.

కటురము. సం. వి. అ. న. తక్రము, మజ్జిగ.

కటురవము. సం. విశే. (అ. ఆ. అ.) పరుషధ్వని కలది. వి. అ. పుం. ౧. కప్ప. ౨. పరుషధ్వని.

కటురోహిణి. సం.వి. ఈ. స్త్రీ. కటుకరోహిణి†.

కటువార్తాకి. సం. వి. ఈ. స్త్రీ. శ్వేతకంటకారిక, తెల్లవాఁకుడు†.

కటువు. వి. (సం. ఖాటిః) పాడె. (శ. ర.)

కటువు. సం. విశే. (ఉ. ఉ, ట్వీ. ఉ.) ౧. కారముగలది (రసము). ౨. పరుషము, ఇంపుకానిది, అప్రియము. (మాట.) ౩. సువాసనగలది. ౪. ఉగ్రగంధమైనది, చెడుకంపుకొట్టునది. ౫. మత్సరముగలది, దీర్ఘక్రోధముకలది. ౬. తీవ్రమయినది, వాఁడిమిగలది. వి. ఉ. పుం. ౧. కారము. (షడ్రసములలో నొకటి) ౨. సుగ్గిలము†. ౩. వెల్లుల్లి†. ౪. వెలిగారము. (వై.గి.) స్త్రీ. ౧. కటుకరోహిణి†. ౨. నల్లావ†. ౩. ప్రేంకణము, మోరటి†. న. ౧.అకార్యము. ౨. దూషణము.

కటుస్నేహము. సం. వి. అ. పుం. ౧. గౌరసర్షపము, తెల్లావ†. (రాజ.ని.) ౨. ఆవ, సర్షపము†. (త్రి. సి.)

కటూత్కటకము. సం. వి. అ. న. సొంటి.

కటూత్కటము. సం వి. అ. న. ౧. అల్లము†. ౨. త్రికటుకము, సొంటి పిప్పలి మిరియాలు. (వై. ని.)

కటోదకము. సం. వి. అ.న. తిలోదకము. (సం. భాగ. ౭. ౨.౧౭.వ్యాఖ్య.)

కటోరము. సం. వి. అ. న. పాత్రభేదము.

కటోలము. సం. విశే. (అ. ఆ. అ.) కారమైనది. వి. అ. పుం. కటురసము, కారము.

కటోలవీణ. సం. వి. ఆ. స్త్రీ. మాలలువాయించు వీణె.

కటోలి. సం. వి. ఈ. స్త్రీ. మాలది, చండాలస్త్రీ.

కటోలుఁడు. సం. వి. అ. పుం. చండాలుఁడు, మాలవాఁడు.

కట్ట^1. వి.(√కట్టు.క.కట్టె.)౧.ఒకటిగా చేర్చికట్టినవస్తుసముదాయము; గుంపు.

సీ....దర్భ,కట్టయు జలపూర్ణకలశంబుఁ బువ్వులు మఱచి వచ్చితి నేటిమనుఁగు నోగ.భాగ. అను. ౨. ౪౪౮.

క. కైమువకట్టలు...రా.వి. ౨. ౩౨.

వ....కట్టలుకంగట్టలువడ నేయుకట్టెఁడిమనుని యంపసాలకట్టియల...వసు. ౨. ౧౪౦

౨. చెఱువులోనగువానిగట్టు, ఒడ్డు, తీరము; సేతువు, ఆనకట్ట.

(తటాకఫలశ్రుతి)ఆ....కట్టఁ,దగిననోరువు లిడిన సుగతి గలుగు. భాగ. అను. ౩. ౩౩౧.

ఆ. ... ఎకిమీఁడు,దండుతోడఁ గదలిఁ దత్తియు నరిగి,కట్టఁ గట్టఁ దివురుపట్టునఁ జెలఁగి యు, న్నీరుదుప్పు పొంగి నింగి ముట్టె. అచ్చ. రా. యు. ౭౩.

కట్ట²=అకట. (శ.ర, బ్రా.)

కట్టకడ. వి. (కడ+కడ-క.కట్టకడ) మిక్కిలికడ.
క....నిఖిలాశలకట్టకడలకు...లక్ష్మీ. ౨.౮౯.

కట్టడ. వి. (√కట్టు. త. కట్టళై.) ౧.ధర్మము, విధి.
క.ఇది ధర్మం బసలీనుల, కిది విధి మాతాపితృప్ర
హీణుల కహహా, యిది కట్టడ తిరిపరులకు.
కాశీ. ౭. ౫౨.

౨. నియమము, కట్టుపాటు, ఏర్పాటు.
క.ఏయేకట్టడ లెవ్వరి, కా యాకట్టడలు తప్పకధి
పతి ప్రజలన్, నాయమునఁ బ్రోవ వలయుఁ
గృపాయుతుఁడై తస్కరాదిబాధ లుడుపు
చున్. కళా. ౭. ౨౬౪, ౬. ౧౦౦. ఆం.
భా. ౨. ౧౭౪.

౩. తీరు, విధము.
క. వీరలమునివేషంబుల, కారణమునఁ గాక యొ
డలికట్టడయు ముఖ, శ్రీరామణీయకంబు
మ, హీరమణునియట్లు కాదె యిరువుర కర
యన్. నిర్వ. ౧౦. ౧౨౦.
ద్వి. ఈచక్కఁదనమును నీనేర్పు పెంపు, రాచక
ట్టడ వీఁడె రాజు గానోపు. ద్వి. సిం. భాగ.
౩. ౪౯. పా.

౪. ప్రకృతి, స్వభావము.
చ....ఏఱులు నిండి పాఱినం, గతుకఁగఁ జూ
చుఁ గుక్క తనకట్టడ మీఱక యెందు భాస్క
రా. భా. శ. ౫.

౫. ప్రతిఫలముగా నిచ్చుద్రవ్యము.
సీ. చేతి కై దేసి వేల్ శివరాయలవరాల నెలకట్టడ
లపటాణీల్లకిబ్బ,లు...రా. వి. ౫. ౧౩.
సీ. నిరుపమసమతపఃపరమపుణ్యాంబులు కట్టడ
యైనశృంగారవతులు. ... గీ. వచ్చి రచ్చర
లనిమిషస్వామికడకు. కవిక. ౬. ౪౫.

విశ. నియమితము, ఏర్పాటైనది.
గీ...రాజు, లరికి నిచ్చినకన్నియ లడఁకువలను,
గదిసి కట్టడ యగుచూడిగ ము

సింగంపుగద్దియపైఁ జెలంగె. యయా. ౧.౯౮.

కట్టడచేయు. స. క్రి. (√కట్టడ.) ౧.నియమించు, ఏర్పాటుచేయు; ఆజ్ఞాపించు.
ద్వి....తల్లులవెనుకఁ బోత్తేరఁ, గడఁక వసిష్ఠునిఁ
గట్టడచేసి. రం. రా. అయో. ౧౩౬పా. ౩౧పం.
గీ. అంత నసూర్యారినౌర సుత్త్రియుఁబులఁ జూచి,
తెమ్మని సువేషు దవ్వులదివి కేఁగు, మనుచుఁ
గట్టడసేయఁగా...శుక. ౨. ౨౧౦.

౨. దయచేయు, అనుగ్రహించు.
గీ ...నిన్ను...బహుధనాధీశ్వరత్వంబుఁ బ్రార్థ
నంబు, సేయుచున్నాఁడఁ గట్టడసేయు మ
య్య. ఉ. రా. ౧. ౨౨౫, ౨. ౧౮౫.

కట్టడము. వి. (√కట్టు-క. కట్టడ. స. కట్టడమ్.) ౧. గృహాదికము. (బ్రా, వా.) ౨. కట్టనము, బంధము, కూర్పు.
ఉదా: కట్టడపుఁగాసులపేరు. కట్టడపుముద్దులు.

కట్టడి=కట్టిడి. వి. (√కట్టు.) ౧.నియతి, భాగ్యము.
గీ. అలరుఁ గట్టిడి బవిసి దయ్యంబు బైసి, కట్టడి
యనంగ నియతిగాఁ గాలకంఠ. ఆం. భా.
౧. ౯౯.

౨. ఆజ్ఞ.
గీ. నేను నీసమ్ముఖంబున నిలిచి యున్న, వారిలో
పల నొకఁడ నై వలయుపనికి, నిందు నందును
దిరిగెద నిదియ నాదు, మనవి కట్టడి గావింపు
మనిన నతఁడు. దశా. ౨. ౧౨౩.

౩. (దేవతాప్రసాదరూపమైన) నియమితద్రవ్యము.
చ. లలనగొ యెందు నీకుఁక గులామునకుం జన
పద్దు మాకు ని,చ్చలు పెరుమాళ్ళకో నెలఁ బ్ర
సాదముకట్టడి సాగివచ్చు నా, తళియ ప్రసా
దమీవు సతతంబుఁ బసాపడుము...వైజ. ౨.
౧౨౮.

౪. నియమము, కట్టుపాటు.
...ధర్మము గానఁగ లేక మన్మథుల్,

కాపసఁ గాని యెట్టికడఁ గట్టడిఁ జెప్పఁగ నేరదు...ద్వా. ౧. ౧౬.

కట్టడికట్టు-చెలియలికట్ట, వేల.

చ. కడలిగముల్ గడుం గొనఁగి కట్టడికట్టలు దాఁటి పొంగఁగా...అచ్చ.రా. యు.౧౬౨.

కట్టనము-కట్నము.సం.(√కట్టు-క.కట్టణ, కట్న. త. కట్టణ.) ౧. బంధము, కూర్పు; సుట్టిమము. (చూ.**కట్నము**.)

సీ...ఉక్కుటులుల,రాకట్టఁపు వెడల్ పైకొని నఱకుట...హరి. ఉ. ౨. ౧౬.

౨. వస్త్రము.

గీ. కప్పడమునంగఁ గోక నాఁ గట్టన మన, వస్త్రనామంబు వెలఁగును...ఆం. భా. ౨. ౧౪౪.

౩. కానుక, ఉపాయనము.

సీ...సుత్రామపౌత్రునకు... దుకూలమాల్య,పరిలేపనములు నుపాయనంబుగ నిచ్చి... గాంఢీవికిని మేలుకట్టనంబు లమర్చి ... జై.భా. ౮. ౧౦౫

కట్టరము. వి. నాట్యబంధము.

సీ. కంట యాంచనఁగను గట్టగ మనఁగను నాట్యబంధం బొప్పు...ఆం. భా. ౧. ౧౩౦.

కట్టా=అకట.

క. జెట్టిదపునగలఁ బొగులుచుఁ, గట్టా నీ విట్టుడయ్యెఁ గాఁ దగునె చెలీ. నీలా. ౨. ౯౬.

శా. కట్టా దాయలపంచనుండఁ దగవే కౌరవ్యవంశాగ్రణీ. భాగ.౧.౩౧౧. ఆం.భా.౩.౬౮.

కట్టాణి. వి. (కడు+ఆణి.)మిక్కిలిగుండ్రని ప్రశస్తమౌక్తికవిశేషము.

సీ...కట్టాణిముత్యాలకంఠమాల.భీమ.౧.౧౧౬.

సీ. కట్టాణిచౌకట్లు...ఇందు. ౧. ౮. హంస. ౧. ౨౧౬.

కట్టాయితము. విశే. (కడు+ఆయితము.) సంసిద్ధము, సన్నద్ధము.

గీ. అట్టిగొప్ప సైన్య మెల్లఁ గట్టాయితంబు, చేసి ... ఉ. హరి. ౨. ౨౫.

వి. సన్నద్ధమైనసైన్యము.

సీ. అసిచాస్త్ర దళితంబు నడకించు బొమ్మలు నాత్మసంగవునికట్టాయితంబులు. గీ.నాఁగఁ బోలు పొరు నొకకోటినవిరసము లు. భాగ.౬.౪౪౫.

కట్టాయితుఁడు-సంసిద్ధుఁడు.

క. పట్టుకొని చంప నొంపం, గట్టాయితపడక యాతుఁగాపుఁ నొంపం, జుట్టుపవలెఁ గొని చని పతి,కట్టెదుటం బెట్టి కానికంబులు నిలిచెన్. వేం. పంచ. ౩. ౧౪౯.

కట్టించు. స. క్రి. (√కట్టు.) కట్టఁజేయు.

(గృహతటాకాదులు-నిర్మింపఁజేయు.)

సీ. కట్టింపలేనైతిఁ గమలకాసారంబు నిలుపంగ లేనైతిఁ దులసివనము. కాశీ. ౩. ౯౧.

క...నలుచే సేతువు ప్రియంబునం గట్టించెన్. ఉ. రా. ౧. ౧౨౩.

(బంధింపఁజేయు.)

సీ. కావేరిఁ గట్టించెఁ గార్పాసరాసుల నుబ్బి చోడుఁడు మెచ్చనొక్కటాన. హర. పీఠి. ౧౦.

కట్టిఁడి. విశే. (కట్టు+ఇఁడి.) క్రూరము,నిర్దయము.

క. అట్టేల రాక తక్కెం,గట్టిఁడియే యాలతాంగి కామాతురునన్, బెట్టి యచట దానికి మన,సెట్టు నిలుచుఁ దగవు విడువ నెట్టులు నేర్చెన్. భార. విరా. ౨. ౨౯౮.

ఉ. నెట్టన యూపగాసుతుఁడు నేలకు వ్రాలెననంగ విన్న నా, కట్టిఁడివీను లేమి వినుకాత్రియ కోర్వవు...భార. భీష్మ. ౧. ౬౫.

శా. ... కాసం దెర్వులు గట్టి యేఁగు ప్రజలం గట్టిండియై దోఁచి ... పాండు. ౫. ౮౫.

౨. (త. కట్టాణి.) దిట్ట, ప్రౌఢుఁడు.

క. ఆదికవుల వాల్మీకుల, వేదవ్యాసులఁ దలంచి వివిధాగమసం,వేదితఁ గట్టిఁడి యగుకవి,తా

పక్షవిలాసుఁ గాకొనాసు నుతింతున్. వాల్మీ. ౧. ౯. (ఈపదము ఉత్తరపదిలోఁ జేర్పఁబడెను. కావ్యా. ౭. ౬౯.)

కట్టిక =కటిక 1. వి. (సం. కార్తికః. ప్రా. కత్తిఅ. క. కట్టిగ మున.) వేత్రహస్తుఁడు; వేత్రహస్త.

ద్వి. కోఁతికట్టికలు సాఁగు బళా యనంగ, నేతా గువరాఁ వారుఁ దేతెంచి మ్రొక్కె. రం. రా. కిష్కి. (శ. ర.)

సీ. కటికవాండ్రనఁగను గట్టిక లనఁగను బణిహా రు లనఁగను బరఁగుచుండు, వేత్రసాస్త్రాభిధ ...ఆం. భా. ౨. ౧౦౪.

జ: కట్టికవాఁడు.

కట్టికవాఁడు. వి. (√కట్టిక) =కట్టిక.

ద్వి. దేవ హెచ్చరిక వైతే చూరి యనుచు, శివి మై ముస్ను కట్టికవారు నడువ. అ. మ. క. ౫. ౨౮౧ పా. ౧౨ పం.

కట్టిడి=కట్టడి.

(భాగ్యము, నియతి.)
ఆం. భా. ౧. ౯౯.

కట్టిపెట్టు. స. క్రి. (√కట్టు.) ౧. బంధించు.

(వ్యవ) వాఁడు మూడవు నాటికి కట్టిపెట్టినాఁడు.

౨. విడిచిపెట్టు, చాలించు, మాను.

సీ. సర్వదైవనసమర్చలు గట్టిపెట్టంగఁబడియెఁ బూర్తంబులపసులు సమసె. హరి. పూ. ౧. ౧౦౦.

గీ. ...కాని తలఁపులు గట్టిపెట్టి. జై. భా. ౧. ౬౩.

ఉ. ...నీ, మాటలు గట్టిపెట్టి చనుమా మునువచ్చి నత్రోవచొప్పునన్. రసిక. ౩. ౮౪.

౩. అణఁచు.

సీ. భానుమత్కులవీరభద్రాన్న దేవేంద్రగర్వసంరంభంబుఁ గట్టిపెట్టి. గీ. ...ఏలించెఁ దెలుఁగు భూమిఁ, దననిజస్వామి నల్లాడధరణినాథు, బళిరె యతియేటిలింగనప్రభువకుండు. భీమ. ౧. ౬౨.

౪. కప్పుపుచ్చు, దాఁచు.

క. మునిముస్నా మిరాదే, నిసపని యాటు గట్టిపెట్టి చేకొని యొజ్జాఁ, ననుఁ దనిమితి రిఁక నేమియు, ననపుఁడు నాతోడి కొంగ లైతిరి మీరున్. ప్రభా. ౫. ౮౧.

సీ. మునిపత్ని యనరకిపాల్యసు బట్టఁడే నీదుపహాపాతి యగుపాకశాసనుండు. గీ. ఇట్టివారిన దగలు గట్టిపెట్టి, యమ్మనేఁడెల్ల న్యాయంబు [illegible]దె నౌ. శశాం. ౩. ౮౧.

౫. (ఇల్లు మొదలగునవి) నిర్మించు.

గీ. చప్పరం బొండె గుడి యొండెఁ జవిక యొండెఁ, గలుమలం బొండె నిల్లొండెఁ గట్టిపెట్టి, బ్రహ్మయోగీశ్వరుని యందుభక్తి నెవ్వఁ, డతఁడు మాన్యుండు పూజ్యుండు నగు లితముగ. భీమ. ౬. ౫౪.

(వ్యవ) మునసఁవానికి ఈచిన్నపిల్లను గట్టిపెట్టినారు (=వివాహము చేసినారు.)

కట్టు. స. క్రి. (క. త. కట్టు.) ౧. బంధించు.

ఆ. వాఁడు పదనైనైన శరము ప్రయోగించి, పట్టఁ జేసిరయ్యెఁ గట్టిరయ్యె, వనధి దాఁటు నెట్లు వచ్చెఁబో... భా. రా. యు. ౧౪.

సీ. కరకంబు నైనను బరభసంబునఁ గట్టి మూటకట్టుఁ గట్టు మొక్కలములు. గీ. గలిగి శస్త్రాస్త్రనిపుణు లైక నము మెఱసి. విక్ర. ౧. ౭౭.

క. ...పట్టికి యుపరా, ట్పట్టము గట్టెన్ ధరాధిపతి ... రా. వి. ౨. ౩౨.

౨. (వస్త్రాదులు) ధరించుకొను, కట్టుకొను; కట్టు.

శా. ఎట్టెట్టా మునిజేంద్ర చేలములు మీ కేఁబాడితో మీరలుం, గట్టం బోలుదురే... భాగ. ౧౦. పూ. ౧౨౫౭.

సీ. హారంబాడఁ డెంకూరి బ్రుంగినవలు పూర్చి పలుచనినూత్నవల్కలముఁ గట్టి. గీ. పూఁట పూఁటకు నుపచారములు ఘటింప. జై. భా. ౨. ౯౫.

౩. (ఇంద్రియాదులను) నిరోధించు.

క. పట్టె ననేకవ్రతములు, పెట్టె మహీదేవులకు నభీష్టాన్నంబుల్, కట్టె నుపవాసములచే, మెట్టెన్ బుణ్యస్థలములు మెంఁతలు దానున్. వరాహ. ౨. ౧౭౬.

క. మగవాఁడ ననుచు నున్నా, నగునగు నేఁగడుపు గట్టి యప్పులు మిగులన్, దిగిచి యిటు వండిపెట్టినఁ, బొగులవు మంఘంబుమీఁదిపొట్టెలు క్రియన్. శుక. ౩. ౨౭౯.

౪. ఆరోపించు, మోపు.

క. దోషరహితకన్యకపై, దోషంబులు గట్టి రిత్త దూషించినయా, దూషకుని నూఱుమడుఁగులు, దోషానుగుణముగ భూపతులు గొనవలయున్. విజ్ఞా. ఆచా. ౧౦౮.

క. కనికరము లేక వానిం, గని కరము నిరాపవందఁ గట్టఁ దగునే. సారంగ. ౩. ౫౧.

౫. ఘటిల్లఁజేయు, కలిగించు.

మ. ... తెగువన్ దుర్భాష లిట్లాడి యీ, కొలనా కేటికిఁ గట్టె దమ్మ. సారంగ. ౨. ౧౦౨.

సీ. సిరిగట్టు నాకును సిరిగట్టునెల వప్ప... చంద్రా. ౨. ౪౫.

౬. కూడఁబెట్టు.

క. ...మున్, గట్టినకర్మఫలంబులు, నెట్టన భోగింపకుండ నేర్తురె మనుజుల్. భార. ఆది. ౫. ౫౮.

౭. (దండ, పద్యము, మొ.) కూర్చు.

గీ. వీణ వాయింపఁ బొగడంగ విరులు గట్ట, నేర్చునట్టిది యొకరిత...కాశీ. ౫. ౩౧౬.

క. కరకుశలత మెఱయ మాలికలు గట్టితగన్. విప్ర. ౨. ౩౦.

గీ. కవితముఖమున రగణంబుఁ గట్టునపుడు. కావ్యా. ౭. ౧౩.

ద్వి. ... ముదితసద్భక్తి సమ్మోదంబు మహిమ, పదములుగాఁ గట్టి పాడెడువారు. పండితా. దీక్షా. ౫౫ పా. ౧౦ పం.

౮. (ఇల్లు మొదలగునవి) నిర్మించు.

మ. ... కట్టినతదీయాగారము ... భా. రా. అర. ౧. ౧౧౪.

౯. మూయు, కప్పు.

ఉ. ... వీటికిం, గావలి వెట్టి పౌండ్రవిభుకన్నులు గట్టి ప్రలంబవైరికిన్, సేవ యొనర్చి ... ఉ. హరి. ౨. ౯౮.

౧౦. అడ్డగించు, నిరోధించు.

సీ. ... త్రోవలు గట్టి నరులఁ జంపుచుఁ దద్ధనంబు లెల్ల, సంగ్రహించుచు ... హ. వరాహ. ౩. ౪౦.

సీ. చేతులచేత రేవాతోయములఁ గట్టి యొకయిన్ని యవ్వల కుబుకనీక. దశా. ౬. ౭౦.

౧౧. చెల్లించు.

ఉదా: వాఁడు పరీక్షకు సొమ్ము కట్టినాఁడు.
ఇంటిపన్ను కట్టినాఁడు.

౧౨. విధించు.

ఉదా: అధికారులు పాలకునకు హెచ్చుపన్ను కట్టినారు.

౧౩. మూటకట్టు.

సీ. భక్తిఁ ద్రోవకు సాధ్వి పరికరంబులు వెట్టి కట్టి నపొరివిళంగాయగమియు. ఆము. ౨. ౯౭.

వ. నారంగశృంగిబేరభంగంబులతోఁ గట్టినకలమాన్నంపుఁజల్ది పోఁకపొత్తులం గుడువ ... ఆము. ౪. ౩౫.

అ. క్రి. ౧. అగు, ఏర్పడు.

ఉ. అక్కడ నిక్కడ న్నిలిచి రత్తఱి గుంపులు గట్టి వానరుల్. భా. రా. యు. ౯౧౯. (గుంపులుగట్టి=గుంపులుగా నేర్పడి.)

గీ. జోళ్లు గట్టి పోరుదు ... మనుచ. ౪. ౨౩.

గీ. ... కుంతలములు ... జడలుగట్టె ... హర. ౪. ౧౦.

౨. నిబద్ధమగు.

గీ. కట్టు విణ్మూత్రములు పొంగుఁగడుపు ... మూ [illegible]

http://telugu4thesis.com

నా. ౧. బంధనము, బంధించుట; బంధనసాధనమగు త్రాడు, మొ.

ఉ. కట్టినఁ గట్టుఁగాక మఱి కట్టడ చేసినఁ జేలు
మున్నుగాఁ, గట్టక నక్క నేమిటికిఁ గట్టె
నహాంగవరేణ్యుఁ డిట్టులిం, కెట్టు నమస్క-
రింతు మఱి నే నసికిన్నెల మ్రొక్కుఁ గాని
యనా, కట్టుక కింత్రగ్గియును నకారము నెంచఁ
డు దైన్యుఁ డ త్తఱిన్. దశా. ౫. ౧౧౯.

సీ. ... సత్యంబు బదుకట్టునఁ బగఁ గట్టువడి ...
పారి. ఉ. ౭. ౩౦.

గీ. ... ఇనుపకట్లు త్రానిముంతలు ... శుక. ౨. ౩౬౦.

౨. మిత్తి.

క. ఏడ స్తికోలమింటం, జూడను ముంగురులు
గూడుచుం గొనబున నిల్లీ డేఱి కట్టు దప్పిన,
చేడియ కిఁక నైనఁ బెండ్లి సేయం దగదే. య
యా. ౩. ౧౨౨.

౩. ఆకృతివిశేషము, కూర్పు.

ఉదా: మీసకట్టు, మొ.

ఉ. ... పయ్యెదకొంగు కొంత జారిచ, నక్క
ట్టు లలాటమొందు చునికి న్నులు మూఁటికి విం
దు సేయఁగన్. హరి. ౫. ౭౬.

౪. వస్త్రధారణము.

సీ. కాళ్ళిమొఱ్ఱిపి మాఁదుకట్టు పజ్జ్వలము సేయం
గ... భార. విరా. ౧. ౨౨౮.

౫. తొట్టికట్టు, కక్ష్య, గృహాంతర్భాగము. (శ.ర.)

౬. (దేశకాలముల) భాగము.

ఉదా: సీతుకట్టు.

గీ. గొల్లపడుచులు చని గుంపుగూడి చూడ, తో
లు దా మన త్రాడును తీలతోడ, నిడ్చికొని
వచ్చి దమయింటియెదురుకట్లఁ, బనరుయాము
గొఱ్ఱ్నంబులఁ దగులఁ బెట్టి. వి.పు. ౭.౧౩౭.

చ. ... ఓర్తుఁ దొంగి తెఱపెదు, రక్కట్టున ముంగి
టం గనవు గాంద్రయుఁ బుమ్ముచు ... కాశీ.
౬. ౨౬౨.

౭. ఉడికినకందిపప్పులోనగువానిరాసియు, సమూ
హము.

ఉదా: కందికట్టు, పెసరకట్టు, మొ.

పం. భా. ౨. ౨౫౧.

౮. నిబంధనము, కట్టుపాటు. (శ.ర.)

కట్టిఁది _ గర్భిణి. (స్త్రీపదము)

సీ. ... గర్భిణి చెలువంబుఁ గట్టిఁది ... భా
౨. ౨౬౩.

కట్టుపడుపు = నిర్బంధించిపడుపు, అవశ్యముగ
నంపఁ జేయు.

క. తొలి యజ్ఞ స్తంభమునఁ జేసిన, కొలమును బున్యం
బుఁ గట్టుపడుపక యున్నే. సారంగ. ౨. ౩౩.
నసిక. ౩. ౯౩.

చెవినిల్లుకట్టుకొని చెప్పు(పోరు)=అదేపనిగాఁ జె
ప్పు, ఎప్పుడును వెంటనుండి చెప్పు.

క. న్యాయం బన్యాయం బని, కూయిడి చెవినిల్లు
గట్టుకొని చెప్పంగా, నేయోజ న్వినకుండుట్,
మాయావులమాట పట్టిమహిపతి యైనన్. వేం.
పంచ. ౧. ౫౩౩.

వాడుకలోని ప్రయోగవిశేషములు:–

౧. వాడునాపై కట్టుకట్టెను. ౨. నామందుతో జ్వరము కట్టినది. ౩. పసుపునను పిండికట్టు కట్టెనాఁడు. ౪. ఈబట్టను పిలువ కట్టుము. ౫. ప్రయోగము చేసి వాని నోరు కట్టివేసిరి. ౬. ఆమాటతో వాని నోరు కట్టినది. ౭. ఈకార్యములో వాఁడు నడుముకట్టుకొని పని చేసినాఁడు. ౮. దెబ్బతగిలి తలకు బొప్పికట్టినది. ౯. చేనికి నీరుకట్టుము. ౧౦. అతఁడువానిపైఁ గత్తికట్టెను. ౧౧. నాకీయుపకారము చేసి పుణ్యము కట్టుకొనుము. ౧౨. అంతపాపము కట్టుకొనకుము. ౧౩. చదరంగమున వానియాటకట్టినది. ౧౪. వానికిక్కడ తాటాకులు కట్టిపంపిరి. ౧౫. వానిని బొమ్మకట్టి ఏడుచున్నారు. ౧౬. నీవు ఎక్కడను ప్రయాణము కట్టినావు. [illegible]ండలు కట్టకట్టిరి. ౧౮. మామిడి

హాయ కొంటె కట్టెడి. ౧౯. ఎద్దులు కట్టుగొం డ్లు లుపు నాన్నడు. ౨౦. ఆ అప్పులు రెమ్ము ను కట్టుకొన్నాడు. ౨౧. బండికట్టు ను. ౨౨. అరె విపాటు కుకీర్ కట్టుకట్టెను. ౨౩. గాతిపట్టిగు బాడుపడ కట్టినది.

జ:- కట్టు¹, కట్టడ, కట్టడచేయు, కట్టడము, కట్టడి, కట్టణము, కట్టలము, కట్టంచి, కట్టడి, కట్టదిట్టము, కట్టుంగంబము, కట్టుంగొంగు, కట్టుంగొమ్ము, కట్టుంగొయ్య, కట్టుంగొల్లు, కట్టుంగోక, కట్టుంగోతు, కట్టుకథ, కట్టుకొను, కట్టుగడ, కట్టుగుండు, కట్టుగొల్లె, కట్టుకొన, కట్టుపడు, కట్టుపఱచు, కట్టుపాటు, కట్టుబంది, కట్టుబడి, కట్టుమట్టు, కట్టుమానిడి, కట్టువ్రాత, కట్టువ, కట్టువర్గము, కట్టేడ, కట్టము, కట్లనుదియ, కట్లపెట్టె, కట్లపండ, కట్లపాము, కట్లపురుగు, కట్లవల్లి, కట్లసూరి, కట్ల చంచి, కట్లజరి.

కట్టుంగంబము. వి. √ కట్టు. (ఏనుఁగు మున్నగువాని) బంధించెడి స్తంభము, కట్టుంగొయ్య.

సీ. కట్టుంగంబము డుంఠగంపల్యమునఁ బ్రణవాక్షరము మొ బ్రహ్మాయుతంబు. కాశీ. ౫. ౧౩౫.

వ. ... తోలుపట్టెడలు మెడలు నములం బసుపార్చి కట్టుంగంబములకుం దార్చి బంధించిన... గొగిలంగాలకుం గాంచి... మనుచ. ౪. ౨౭.

కట్టుంగొంగు. వి. (కట్టు + కొంగు) కోకయొక్క కట్టుకొను చెఱఁగు.

చ. ప్రతిదినక్కట్టుఁగొంగు పంచి ... పెరా. ౩. ౮౯.

క. ... గనుఁగొని బాలవు, కట్టుకొనుచునుమంత నిఁడకట్టుఁగొంగునఁ. కు. ... ౨. ౧౭౯.

కట్టుంగొమ్ము. వి. (√కట్టు) ఆవుకట్టు, పసుపు. (శ.ర.)

కట్టుంగొయ్య. వి. (√కట్టు) మేకు, కట్లముఖఁ బసువులను కట్టుటకై పాఁతిన గుంజ; పసువులను గట్టుటకు పాఁతిన గుంజ.

గీ. గుంజ నాఁగను గట్టుఁగొయ్య నాఁగను మేధి... పాం. భా. ౬. ౨౩౪.

సీ. కట్టుంగొయ్యనుఁ దేరి కామధేనువు దప్పెఁ గానవచ్చిన బచ్చిగాన మడఁగె. కాశీ. ౪. ౧౧౧.

కట్టుంగొమ్ము = కట్టుంగొయ్య (శ.ర.)

కట్టుంగోక. వి. (√కట్టు) మొలకు కట్టుకొను వస్త్రము, అంతరీయము.

కట్టుంగోతు. వి. (√కట్టు) దయ్యాలపోతు, ప్రయోగము చేయువాఁడు.

కట్టుక. వి. (పశ్వాదుల) గర్భస్రావము.

సీ. చనును గర్భస్రావసంజ్ఞ కట్టుక యన. పాం. భా. ౨. ౨౬౪.

కట్టుకథ. వి. (√కట్టు) కల్పితకథ.

కట్టుకరవాని. వి. రోగవిశేషము, ఒకవిధ మగుకరవాని.

గీ. మూఁడుదినములు గొన్నను మోహరించుఁ, గట్టుకరవాని మూర్ఛాద్యకరము గాఁగఁ, బోవుఁ బథ్యంబు నుప్పను బులుసుఁ గాదు, అన్నముల వేఁడినీళ్లు నగ్గ మగుచు. (చికి-చి.ని)

గీ. ఉల్లి పసపును నల్లింద యొసఁగఁ గూర్చి, మూమిడంబున వండి యంగాంగలేప, నం బోన ర్న్యంగఁ ద్రావింప నాశ మగుచు, గట్టుకరవాని తన వైనగుట్టు విడిచి. (చికి- చి. ని.)

కట్టుకొను. స. క్రి. (√కట్టు) ౧. బంధించుకొను.

సీ. నిలుచుండి చంకచేతులు కట్టుకొనువాఁడె కొలువరా నేమంచుఁ గెలయ సాగె. పండి. ౨. ౨౫. (చంకచేతులు కట్టుకొను = చంకలలో చేతులు చేర్చికొను, వినయాతిచూపు.)

౨. (వస్త్రాదికము) ధరించు, తాల్చు.

ఉ. ... మాసు మా, మునపలలోనఁ గట్టికొన మంచి పటంబులు లేవు... భాగ. ౧౦. పూ. ౧౨౪౫.

చ...చూచి రా, నెఱకలు గట్టుకొన్నమతి యేండ్లును బూండ్లును బట్టు...మనుచ. ౧. ౭౩.

౩. పెండ్లియాడు.

ఉదా: చూచి చూచి కానిదానిని కట్టుకొన్నాఁడు.

౪. అనుభవించు, (లాభాదులను) పొందు.

ఆ. రాముని వెనుక సకలరాజ్యసంపదలతో, నరుగు మీఁవు మాన్య మైనపురము, నేఁడు [illegible] పాపమ్ము సిద్ధించెఁ, గైక డీన నేమి కట్టుకొనెదొ. భా. రా. అయో. ౬౦.

వ....ఏమిఫలంబుఁ గట్టుకొంటివి...జై. భా. ౭. ౧౭౫.

౫. సంపాదించుకొను; తెచ్చిపెట్టుకొను.

వ....మాన్యశిరంబు గొట్టి కీర్తి గట్టుకొమ్ము ... ప్ర శా. ౬. ౧౫.

గీ...ఊరివారి, కొలము నెడముల కెల్లఁ దా సుమ్ము లేకము, గట్టికొని యుండునట్టులు గాదె పర్వ. భార. శాం. ౬. ౩౨౦.

ఆ. నిష్ఠురంబు లెల్ల నీకొఱకె నోర్తు, గట్టికొంటి ...భా. రా. అయో. ౨౨౮.

కట్టుగడ. విణ. (√కట్టు) కూడఁబెట్టఁబడి, సంచితము. (ధాన్యాది-శ.ర, బ్రౌ.)

కట్టుగడచేయు=నిలువచేయు. (బ్రౌ.)

కట్టుగడసరకులు=నిలువ చేసినసరకులు. (బ్రౌ.)

కట్టుగుండు. వి. (√కట్టు.) ౧. ఱాళ్లను బ్రద్దలుకొట్టుటకై ఉపయోగించుగుండు. (ఇది పిరంగిగుండు వంటిది.)

సీ....కొండ గొట్టెడుకట్టుగుండ్లో ఘనము. పరమ. ౫. ౪౦.

క. సుమదళయుగళీమధ్య, భ్రమరం బది చూడఁ బడఁతి పథకస్వాంతా, హమికోపలహతికై నెఱ, కొమరుండు ఘటించుకట్టుగుండును బోలెన్. చంద్రా. ౪. ౨౧౪.

౨. తూనికఱాయి.

ద్వి. వాకిటఁ గొలువంగ వలసినకొల్వు, కొలిచి నాఁడు కట్టుగాండ్లఁ జూచి. ద్వి. పరమ. ౬. ౪౦. ౫.

కట్టుగోడ. వి. (√కట్టు) వసకై సుంజను కట్టిన గోడ. (బ్రౌ.)

కట్టుగొనసు. వి. (కట్టు+కొన-క. కట్టుకొనె.) కొనేలు, చెలువు.

సీ. ఘనచక్రవాళకంబును [illegible] కట్టు[illegible] నారఁగ. చంద్రా. ౫. ౧౪౭.

కట్టుపకాసు(ము). విశే. కీచుఁడు; [illegible].

చ. [illegible] గట్టు [illegible] [illegible]... భాగ. కృష్ణ. ౨. ౩౮౨.

ఉ. [illegible] ౪. [illegible].

ఉ ..రావణుఁ, గట్టుపకాసుఁడై [illegible] [illegible]. భాగ. శల్య. ౧. ౭౭. హరి. పూ. ౫. ౪౭.

(చి.ని, శ.ర. ఇట్లుపసూపాదిపాఠము గ్రహించెను. బ్రౌ, భా. ల. వ్యా. [illegible] గ్రహించెను. గట్టుపడఁబ్రకాశించువాఁడు, [illegible] రుఁడు అని. భా. ల. వ్యా. [illegible].)

కట్టుప(వ)డు. అ. క్రి. (√కట్టు) ౧. బద్ధమగు.

సీ....సత్యం [illegible] కట్టుపడి...హరి. ఉ. ౭. ౩౦.

ఉ. పల్లభుఁ డిట్టు కట్టుపడు [illegible] [illegible]...కరా. ౫. ౧౨౮.

వ....ప్రాణంగట్టుపడి...మనుచ. ౪. ౨౩.

౨. బద్ధమగు; ఆఁగు, విరమించు.

వ. ఎవ్వరలనను జయింపరాక [illegible] మెండుఁగు ద్రోవలుఁ గట్టుపడియె...హరి. పూ. ౮. ౧౦౨.

సీ....ఖచరులత్రోవలు గట్టుపడియె. ఉ. రా. ౧-

సీ. భస్త్రాంగరాగంబుపవి కట్టువడఁ జేసి కస్తూరి
తోడ శ్రీగంధ మలఁదు. హంస. ౫ ౯.

౩. తక్కువయగు, న్యూనమగు.

క. స్వామిహితు మెప్పఁగను సంగ్రామమునఁ
శరపరంపరలు పయిఁ గురియం, గా మ్మతిఁ
బొందినవాఁడు, భూమీశాతపుఁ బ్రభా
వమునఁ గట్టువడుఁ. భీమ. ౫. ౬౫.

కట్టుప(వ)లుచు. స. క్రి. (√కట్టువడు) కట్టువడఁ జేయు.

(అరకట్టు, నిరోధించు.)

సీ. అహికులాధిపు బ్రాపయంత్రించి పక్షిణగంధ
వాహుని దాక కట్టువఱతు. కవిక. ౩. ౧౦౦.

గీ. మూఁడగాడ్పుఁ గ్రొగాడ్పుతో మేళవించి,
భానుతేజమార్గములు గట్టువఱచి... ప. శతం.
౨. ౧౧౩.

కట్టుపాటు. వి. (√కట్టువడు.) ౧. కట్టువడుట.
౨. ఏర్పాటు, నిబంధనము.

కట్టుబండి. వి. (కట్టు + బండి) సరకులబండి.

ఉ... మొన్న మేరుగిరిపాటినిశాచర నంతచేసె
నేఁ, దేఫురిఁ గట్టుబండి నిడ యుంచఁబు చూ
డఁగ నింతచేసె... వి. పు. ౭. ౧౨౧.

చ. తెలుఁగనిధాన్యముల్ పసులదాఁటులుఁ దోఁ
టలుఁ గట్టుబండులుఁ ... తెప్పరి శూద్రుల
కొప్ప నెప్పుడుఁ. విక్ర. ౧. ౭౬.

కట్టుబడి. వి. (√కట్టు.) సేవచేయుటకై భృత్యులు
మున్నగువారికి శాశ్వతముగా నిచ్చుమాన్యము.

సీ. ఇగురుకై పెరిగెడు కెంపుటాకుల గుజ్జుమావు
మామిడిఁ గట్టుబడిగఁ జేసె. చంద్రా. ౪. ౧౪.

కట్టుబడిపన్ను = నామమాత్రముగఁ జెల్లించుచుండిన
యొకవిధమైనపన్ను. (వా.)

కట్టుముట్టు. వి. (√కట్టు.) ౧. సంబంధము, బం
ధుపోటు.

సీ. కట్టుముట్టులయందికవిశేషించినఁ బలంగుభీకర
సంచాలబృంహితములు.

సీ. కావించె నెన్నంతు కట్టుముట్టుగ హస్తితల
ము సంతతవాహ్యతాసుభికి. ఉదయనోదయ
ము. ౧. ౯౬.

౨. నివాసస్థానము.

(రజతాద్రివర్ణనము.) గీ. కానని మెట్టు మోక్షం
బుకట్టుముట్టు. వరాహ. ౬. ౧౭.

సీ. పాకారిముఖ్యదిక్పాలకనిలయంబు గ్రహతార
కంబులకట్టుముట్టు. భల్లా. ౩. ఆ. (శ. ర.)

౩. కట్టుపాటు, ఏర్పాటు.

వ. ... దుష్టనిగ్రహశిష్టపరిగ్రహంబుగా నప్పట్ట
నంబు సుగ్రీవాజ్ఞ నడపం గట్టుముట్టు చేసి...
రామా. ౫. ౩౨౫. (శ. ర. పా.)

(శేషాద్రివర్ణనము) వ. ...అట్టిమట్టు కైమువజగ
జెట్టికి నడిదిను ట్టైనపెట్టెఁ బెట్టుబెట్టగట్టుకట్టుము
ట్టుదిట్టరనం కట్టి పనిన... రా. ౩. ౧. ౨౭.

కట్టుమామిడి. వి. (√కట్టు.) చిలుకలు మున్నగు
పక్షులు కొఱుకకుండ పండ్లకు బుట్టలు కట్టినమా
మిడి. (శ.ర.- అంటుమామిడి. బ్రౌ.)

కట్టుమ్రాను. వి. జా. (√కట్టు - త. కట్టుమరం.)
తెప్ప, ప్లవము. (శ.ర., బ్రౌ.)

కట్టువ. వి. (√కట్టు) వెలుగు, కంచె.

సీ. ఆటతిప్పలు త్రచ్చి పాటబండులు గూర్చి
కట్టువ లన్నియుఁ గాడుచేసి. అచ్చ. రా.
సుం. ౬౫. (కట్టువ. వా.)

కట్టువర్గము. మి. వి. (√కట్టు) కట్నముగా నిచ్చు
వస్త్రసముదాయము.

చ. ... వజ్రపుం, గడియములుఁ సుహారములచొ
కాటపుఁ జోకళికట్టువర్గముల్, గమఁ బ్రియ
మొప్ప నిచ్చి... శుక. ౧. ౧౩౯.

క. ... మేనక, కనవస్త్రము కట్టువర్గ మాపటు సుక
నా, ఘనిచే నిప్పించి మునిం, ము ... చంద్రా.

కట్టె(ట్టియ). వి. (సం. కాష్ఠం. ప్రా. కట్ఠా. క. కట్టిగె. త. కట్టై)౧. కాష్ఠము, పుడుక, చిదుగు.

గీ. పూవు ముడిచినపుష్పవేణి భూమియందుఁ, గట్టె మోపంగ వలసినకారణమున. భీమ. ౨. ౧౦.

ద్వి. పట్టభద్రుంకూర్మి పట్టికి వెళ్లి, కట్టెలు మోపం గఁ గట్టఁ జేసెను. ద్వి. హరిశ్చ. ఉ. ౧౬౩౪.

క. ఆవేశ్యకు నెల్ల కట్టియలు నే మోతున్. వైజ. ౨. ౨౬. భా. విరా. ౧. ౬౯.

౨. దండము, కఱ్ఱ.

క. కట్టియఁ జేకొని వేగం, బట్టి యుబుసుపోకఁ బోలును మట్టినఁ జాలున్, వొట్టినక్రొవ్వులు గలయవి, చెట్టడిచినఁ జేటెఁ వేమి చెప్పం బులుఁగున్. మను. ౪. ౨౪.

౩. బాణము, అమ్ము.

ఉ. కట్టియ వైచె నెన్నుదురు గాఁడ భవత్తన యుండు మాద్రిజేఁ, బట్టి... భా. శల్య. ౧. ౩౨౬.

వ. హనుమంతు నిరువదిగజకట్టియల గవాక్షున్ బదియులుకుల నొప్పించి... అచ్చ. రా. యు. ౩౭౫. అచలా. ౧. ౨౦.

వా: కట్టెగుఱ్ఱము, కట్టెపండు, కట్టెవిఱుపుమాట.

కట్టెగుఱ్ఱము. వి. (√కట్టె.) కఱ్ఱను గుఱ్ఱముగా భావించి యాడుకొను ఆట, బాలక్రీడావిశేషము.

సీ. కాలికంచెంబును గట్టెగుఱ్ఱము... గీ. నాటి యా పలుచిలుకలు త్రాళ్ళపాము, లకట యిగినాట్ల ప్రాఁతవై యాడుకొనుచు. హంస. ౩. ౧౪౭.

కట్టెడ. వి. (√కట్టు.) ఎడనెడకట్లు గలసర్పవిశేషము, కట్లపాము. (శ. ర.)

కట్టెపండు. వి. (√కట్టె) గింజలుతీయని చింతపండు. (బ్రౌ.)

కట్టెపొఁపరి. వి. ఒకానొకచెట్టు. (శ. ర.)

కట్టెవిఱుపుమాట. వి. (కట్టె + విఱుపు + మాట.) పుల్లవిఱుపుమాట, పరుషవచనము, కఠినోక్తి.

కట్నము = కట్టనము.

(బంధనము, కూర్పు.)

సీ. శ్రీవత్సలక్ష్మంబు చేచేలరాగాతికట్నంబు జగతి పొంకంబు నెఱప. దశా. ౨. ౨౮౧.

(పట్టిమము, నెలకట్టు.)

సీ. పచ్చనాకట్నంబు పచ్చికపట్టు వెడవెడ మునివ్రేళ్ళ నడచిపోవు. దశా. ౧. ౨౬౨.

(కానుక; కానుకగా నిచ్చెడివస్త్రము; వస్త్రము.)

చ. ... ప్రియంబునఁ గట్నము లిచ్చి మాతలం బనిచి ... ప్రబంధ. ౧౬౯.

శా. ... అప్పీఘుం, గానం బోఁతెఁ బాలు నెయ్యి పెరుఁగుల్ గట్నంబులుం గానికల్, మీనే న్నెప్పుఁగఁ గూడఁ బెట్టుఁడు... భాగ. ౧౦. పూ. ౧౨౦౭.

ద్వి. ...జంగము బహుదంచి యసుగ, సెట్టికట్నం బైన నిచ్చి మ్రొక్కుచును, నావస్త్రముల వారలమునగనిచ్చినను, లేనిన కంటిదమ్మిలింగసంపద ను. బస. పు. ౪. ౧౯ పం.

కట్ఫలము. సం. వి. అ. పుం. శ్రీపర్ణిక, దేఁసు.

కట్వ. వి. (సం. ఖట్వా.) ౧. కట్లమంచము, యూప్యాసనము, మంచపుడోలి.

సీ. కట్వ యంచనఁగను గట్వమంచ మనంగ యూప్యనానాభిధ యలరుచుండు. ఆం. భా. ౨. ౨౦౧. (ఈయర్థమున 'కట్లె' అని శ. ర, బ్రౌ.)

౨. ఒకానొకతీఁగ, ఖట్వీ. (శ. ర.)

కట్వంక. వి. గుమ్మట్లపై నుంచెడి మొంటెగుమ్మ. (శ. ర, బ్రౌ.)

కట్వగుదియ. వి. (√కట్టు) ఆయుధవిశేషము, ముసుండి, గొయ్యగుదియ. (శ. ర.)

కట్వచెట్టు. వి. (√కట్టు?) ఒకానొకచెట్టు, శంభిని.

సీ.... వెలఁగు లెంపునకట్లచెట్టులంగ. ఆం. భా. ౨. ౭౨.

కట్వజెట్టి. వి. (√కట్టు) కట్లుగలజెట్టి.

గీ. పట్టు వెడలిన నాభిత్తిఁ బట్టుశక్ర, కార్ముకపు

పెద్దపులున్న కట్లజెట్టి, దైనదచెడుకాళ్లగుం బసఁగ గాలి,కార్చిచ్చని దిగంతముల వానకాళ్లు నడచె. ఆసు. ౪. ౮౯.

కట్లదండ. వి.(√కట్టు) ఎడనెడ బంగారుకట్లుగాని వెండికట్లుగాని కూర్చిన నల్లపూసలసరము.

చ. మినసున లీను మేను నెఱమించులకొంచెపుటం
చుఁ గప్పులుం, గొనబగు సుద్దుమోము సమకొ
న్న మెఱుంగులకట్లదండయుఁ... మంచ...
శుక. ౩. ౧౦౫.

కట్లపాము. వి. (√కట్టు) మేనిపైకట్లవంటి చారలు గలయొకజాతిపాము.

కట్లబల్ల. వి.(కట్లు+బల్ల) కత్తెకాళ్లమంచపుబల్ల. (బ్రౌ,శ.ర.)

కట్లమంచెము=కట్లు. (౧. అర్థము.)

కట్లమారి. విశే. (కట్లు+మారి.) కట్లు (బంధనములు) పొందుస్వభావముకలది.

(స్తనవర్ణనము.) సీ. సంపద గ్రక్కలనముల్ చక్ర
వర్తు లటంచు మొట్లమారులనరి మొనయఁ బ
గునె, కిన్నెరకాయలు వన్నెవాసిని యంచుఁ
గట్లమారుల నుద్దిఁ గట్టఁ బడునె. చంద్రా. ౪.
౧౨౭.

కట్లసంచి. వి. (√కట్టు) చుట్టు అఱలేర్పఱచి కుట్టిననిడుపాటిగుండుసంచి. (శ.ర.)

కట్లసరి. వి.=కట్లదండ.

సీ.... ఉద్దబుడగలు కట్ల సరులు... గీ. అమర,దు
ర్గోనబునఁ దిరుగుగాడు రెడ్డిసాని. హంస.
౪. ౧౩౭.

కట్లె(ట్లియ) వి. (క. కట్లె) బంగారు వెండి మున్నగునవి తూఁచుటకుపయోగించు గురిగింజ, మొ.

సీ.... కట్లెనానఁగుదులామానగుంజాదికములు.
ఆం. భా. ౨. ౩౦౦.

ఆ. కంతుఁ డిరువురందుఁ గలపూర్తి కాకింపంగ,
చూచి కట్లె నైచి తూఁచుకొనఁగ. కళా. ౩.
౧౯౩.

ఉ. మైనపుటంటు పల్వగలమమ్ములచాలోరగ
ల్లు కట్లెలుఁ. శుక. ౧. ౪౨౦. భీమ. ౨. ౭౭.

కట్లెసంచి=కట్లెలుంచుకొనుసంచి.

చ. కమటము కట్లెసంచి యొరగల్లును గత్తెర సుత్తె
చిక్కణముల్,ధమనియు శ్రావణంబు...హంస.
౨. ౧౮౧.

కట్వాంగము. సం. వి. అ. పుం. శ్యోనాకము,దుండిగము†.

కట్వరము. సం. విణ. (అ. ఆ. అ.) నిందితము,తిరస్కరింపఁబడినది. వి. అ. న. ౧. పెరుఁగుమీఁది నీరు. ౨. తక్రము,మజ్జిగ. ౩. వ్యంజనము.(కూర, పచ్చడి, మొ.)

కట్వి. సం. వి. ఈ. స్త్రీ. కటుకరోహిణి†.

కఠమర్దుఁడు. సం. వి. అ.పుం.శివుఁడు. (త్రి.ని.)

కఠము. సం. వి. అ. పుం. ౧. కఠశాఖ, యజుర్వేదమందలియొకభాగము.౨.ఒకానొకయుపనిషత్తు.

కఠరము. సం. విణ.=కఠినము.

కఠశ్రోత్రియుఁడు. సం. వి. అ. పుం.కఠశాఖను అధ్యయనము చేసినవాఁడు.

కఠాకువు. సం. విణ. (ఉ.) పరోత్తాపి, ఇతరములను బాధించునది.వి.ఉ.పుం.౧.సూర్యుఁడు. ౨. అగ్ని. ౩. కపి,కోఁతి. ౪. పక్షి. ౫. శిల్పి. ౬. జిల్లేడు†. ౭. చిత్రమూలము†.

కఠారము. సం.వి.అ.పుం.౧.ఖడ్గము,కత్తి.(కే.ని.) ౨. బాఁకు.

వ. కఠారకుఠారగదాదండభిండివాలకరవాల
శూలముసలముద్గరతోమరచక్రాదినానాయు
ధపరివృతబాహుదండుఁడును. వీర. ౪. ౫౪.
(శ.ర.పా.)

కఠారుఁడు. సం. వి. అ. పుం. శిల్పి. (కే. ని.)

కఠాహకము. సం. వి. అ. పుం. దాత్యూహము, కూకుడుగుండెపక్షి.

కఠి[illegible] స్త్రీ. ౧. కఠశాఖాధ్యయనముచేసిన

స్త్రీ. ౨. కఠశాఖాధ్యయనము చేసిన వాని భార్య.

కఠంజరము. సం. వి. అ. పుం. ౧. నల్లగగ్గెరీ. ౨. తులసీ.

కఠిక. సం. వి. ఆ. స్త్రీ. బలపము, సుద్దముక్క, మొ.

కఠిన. సం. వి. ఆ. స్త్రీ. ౧. స్థాలి, వంటపాత్ర. ౨. పటికబెల్లము.

కఠినపృష్ఠము. సం. వి. అ. పుం. తాఁబేలు.

కఠినము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. గట్టిది. ౨. క్రూరము, దయలేనిది. ౩. నిష్ఠురము, పరుషము. (మాట, మొ.) ౪. మిగులబాధించునది. (రోగము, మొ.) ౫. స్తబ్ధము, కొయ్యవాఱినది. వి. అ. న. స్థాలి, వంటపాత్ర.

కఠిని. సం. వి. ఈ. స్త్రీ. వ్రాఁత కుపయోగించు బలపము, సుద్దముక్క, మొ. (సం. నైష. ౧౦.౭౬.)

కఠిల్లకము. సం.=కటిల్లకము.

కఠిల్లు(ఠీలు) వి. కఠినము లగు పదార్థముల సంఘర్షణమువలనఁ గాని తుపాకి మున్నగునవి ప్రేల్చుట వలనఁ గాని కలుగుధ్వనికి అనుకరణము.

మనుచ. ౪. ౩౬. ప్రబంధ. ౬౭౭.

కఠుఁడు. సం. వి. అ. పుం. ౧. వైశంపాయనుని శిష్యుఁ డగు ఒక ముని. ౨. కఠశాఖను అధ్యయనము చేసినద్విజుఁడు.

కఠేరుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) కష్టజీవి.

కఠోర(ల)ము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. కఠినము, గట్టిది. ౨. క్రూరము, దయలేనిది. ౩. తీక్ష్ణము, వాఁడియైనది. (ఉదా:- కఠోరసూర్యకిరణములు.) ౪. పూర్ణము, నిండు.

శ్లో. కఠోరతారాధిపలాంఛనచ్ఛవిః. శిశు. ౧. ౨౦.

శ్లో. కఠోరగర్భగుర్వీం. ఉ. చ. ౧. ౪౯.

కడ. వి. (సం. కాష్ఠా. ప్రా. కట్ఠా. క. కడె. త. కడై) ౧. దిక్కు, దిశ.

గీ. నిచ్చలంబుగఁ దెల్పెద వచ్చికడల, నెక్కు
వగి...పుడమిలోపల [illegible] ...గుణ న్నిల్వ మదాంధుఁ డండ్రు

[illegible]. సీతా. ౧. ౨౬.

ఉ.... [illegible] నల్గడం, బాఱఁగ నేసి...
ఉ. హరి. ౨. ౧౭.

౨. దిక్కు, గతి, ప్రాపు. (ఉదా. కడచెడు.)

౩. స్థానము, స్థలము, ప్రదేశము.

ఆ... [illegible] మెండుకడను ... భార. ఆది. ౪. ౨౨౭.

ద్వి. కమ[illegible]కడకుఁ [illegible] వేఁగి. రం. రా. బాల. ౩౮. ౭౦.

౪. పార్శ్వము, ప్రక్క; వంక, వైపు, పక్షము.

సీ. హయము క్రొవ్వఱుసగా [illegible] రెండుకడలం
దు నాగెఁ బట్టిరి మత్స్యవత్స్యపశువులు. కళా. ౩. ౬౨.

క. నెల యుంగ నళ్ళ మేనం, బులు వేయును నొక్క
[illegible]ము నిరుగడలం, దుల నిడి తూఁపఁగ
...భార. ఆది. ౪. ౯౪.

ద్వి. కడిమి నప్పుడు కుంభకర్ణుండు రెండు, కడల
వారికిఁ జూడఁ గడు నుగ్రుఁ డగుచు. రం.
రా. ఉ. ౬౬ పొ. ౧ పం.

౫. సమీపము, దగ్గఱ.

క... వివేకహీనుల, [illegible] కంటెఁ
గష్టము గలదే. భార. శాం. ౩. ౧౪౯.

ఆ. కొడుకు [illegible] కొని వచ్చె ధర్మజు, క
[illegible] కడిమి మెఱసి. భార.
ఆది. ౬. [illegible].

౬. అంతము, తుద; అవధి, మితి, మేర.

చ.... శాపమువలనం గడ యెన్నఁడు నాకుఁ జె
ప్పుఁడా. పరా. ౬. [illegible].

గీ. మగని [illegible] గడచేసినదగులు [illegible]దువఁ, గా
మమంజు నొంతయుఁ గళవరించి. విక్ర.
౬. ౧౧౯. సీ. ౨. ౧౦.

౭. మోసము, దప్పు.

కడ నిల్వక మేడకుం డండ్రు ... మల్లభూ. నీతి. ౪౮.

శ్లో. ధృష్టః పార్శ్వే భవతి చ వసన్ దూరతో ప్యప్రగల్భః. సం. భర్తృ. నీతి. ౪౮.

క. కడనుండి పెక్కుమాటలు, నుడువంగా వచ్చుఁగాక నూల్కొనియెడుపల్, కడగండ్లఁ బడఁగ వచ్చునె, నిడుపక రొమ్మునకయిన పలఁదుకలారా. నీలా. ౨. ౧౧౧. (కడనుండి=పైగానుండి,సంబంధము కలిగించుకొనకుండి)

౮. దరి,ఒడ్డు.

సీ. వైరిసైన్యాబ్ధిలో వచ్చుగెల్పులనావఁ గడఁ జేర్చుప్రాఁకుడుఁగడపుఁ జేయి. పారి. ౫. ౨౪.

౯. కాలము,వేళ.

గీ. దివమునను సంజకడ యందు దివ్వె లెత్తు. శుక. ౨. ౫౬౧.

౧౦. మరణము,చావు.

వ. కయ్యంబునఁ బొఱఁబొఱఁ గాయంబు గాయంబు సేసి వెఱవేఁకిఁ గొలిపినకాకళ్తునామధేయచండాలుకరాళవేషంబు గన్నులం గట్టినట్లుండఁ గడఁ గనుట నిట్టికరాళవేషంబు గలిగెఁ గైశికీగానఫలదానంబున దీని మానుపవే... అను. ౬. ౮౬. (వ్రాఁతప్రతి పాఠము.)

౧. ఇది ద్రుతాంతముగా నుండి "అందు,ఎడ,విషయమున,వలన" అనునర్థముల నిచ్చును.

క. చెడుతెరువాకారవ్యల,కడ నిలుచుం గాక మనకుఁ గ్రౌర్యం బేలా. భార. ఉద్యో. ౩. ౯౧.

ద్వి. ... ఇంటికడ విందు గుడిచి ... రం. రా. బాల. ౫౩ పొ. ౧౫ పం. విప్ర. ౩. ౬౧.

చ. ...సుం,దరికడ నాసనేయు నిను ... దశకు. ౯. ౨౧. (సుందరికడ=సుందరియెడ.)

సీ. నాలుగుమొగములవేలుపు మొదలుగ నెవ్వనికడ నుదయించె జగము. హరి. ఉ. ౫. ౧౦౮. (ఎవ్వనికడ=ఎవ్వనివలన.)

విశే. ౧. అంత్యము,చివరది.

ఉదా: కడజాతి,కడసారి, మొ.

౨. అన్యము,ఇతరము.

గీ. అనుచుఁ దక్కటి మొదకడ కడమ తప్పు, వేఱు పెఱ యున నిరోష్ఠ్య మార్గమైరి. ఆం. భా. ౩. ౨౪.

ఆకడ=అవతల,అవ్వల.

క. శాకమహీజము పేరను, శాకద్వీపంబు నాఁగ సన్నుతి కెక్కెన్, లోకస్తుత యాదీవికి,నాకడ దుగ్ధాబ్ధి మెఱయు సంతియ విరివిన్. వి. పు. ౩. ౭౬.

వ. ఉత్తరాభిముఖుండవై చనంజన హిమవంతం బక్కొండ కాకడ బహుహాటకశోభితం బగు హేమకూటం బవ్వల ఋషభాచలంబు ... పొలుచు... భా. రా. యు. ౧౯౧.

కడకుఁ బొమ్మను=మారకుగాఁ బొమ్మను;మించు.

క. కుమ్మెలు దాఁకినబంగరు,బొమ్మరములమెమ్మెఁ గడకుఁ బొమ్మనురేఖా,సమ్మిళితస్తనకుంభత, టమ్ము దిటమ్ముగను జూపి డగ్గుత్తికతోన్. సారంగ. ౨. ౨౩౦.

కడలుద్రొక్కు=వ్యభిచరించు.

గీ. పెనిమిటికి నేల కడలుత్రొక్కెనలతాంగి.కవి రా. ౨. ౩౮.

జ: కట్టుకడ, కడకట్టు,కడకడ, కడకడలి,కడకన్ను,కడకాలము,కడకాలు, కడకుఁబోవు, కడకొంగు, కడకొత్తు,కడకొఱవి, కడగండ్లమారి,కడగండ్లు, కడగట్టు, కడగొట్టు, కడగోరు, కడచను,కడముక్క,కడచెడు,కడచేయు,కడచేరుచు,కడజాతి,కడతల,కడతెగు,కడతేర్చు, కడతేఱు,కడనుంచు,కడపల, కడబంతి,కడముట్టు, కడయేనుఁగు,కడయేలిక,కడరాలు, కడఱెప్ప, కడవన్నె,కడవాఁడు,కడవీను,కడనెళ్లు,కడవోవు,కడవేలు,కడసంజ.

కడంకరము. సం=కడంగరము.

కడంకరీయము. సం=కడంగరీయము.

కడంగము. సం. వి. అ. పుం. ఒకవిధమగుమద్యము.

కడంగరము. సం. వి. అ. పుం. మాషముద్గాదికాష్ఠము. (సిద్ధాంతకౌముది.)

కడంగరీయము. సం. విణ. (అ.ఆ.అ) మాషముద్గాదికాష్ఠమును తినునది. (అపు. గేదె, మొ.)

కడంబము. సం. వి. అ. పుం. ౧. శాకనాడిక, కూర కాఁడ. ౨. అగ్రభాగము, కొన.

కడంబి. సం. వి. ఈ. స్త్రీ. తీఁగబచ్చలి.

కడ(ణ)ఁక. వి. (√కడఁగు.) ౧. పూనిక, యత్నము; ఉత్సాహము.

సీ. ప్రతిబంధదురితంబు వాసి పోకుండినఁ గాళికేఁగెడు నట్టికడఁక లేదు. కాశీ. ౩. ౬౯.

ఉ. శ్రీకలకంఠకంఠియు ధరిత్రియు దక్షిణవామ భాగము, న్గైకొని కొల్వ వారిఁ గడఁక న్గదకన్నులకాంతిఁ దేర్చి.... విజ. వి పీఠి. ౨.

ద్వి. పణిహారులను బిల్వఁ బంచి యాక్షణమె, కణఁకతోఁ గల్యాణకటకంబునందు. పండితా. దీక్ష. ౮౧ పొ. సీలా. ౧. ౪౯.

౨. ధైర్యము; స్థైర్యము.

చ. కరమున నీవు విల్లు గొని కాండముఁ బూనిన మూఁడులోకముల్, కరము భయంబు నొందుఁ గడఁక న్నిను మార్కొన నెవ్వఁ డోపు.... ఉ. రా. ౧. ౧౫౫.

చ. అటమి రమాకుమారుఁ డపుడగ్రతలంబున వచ్చి నిల్చిన, ట్లలిముఖిఁ దోఁచినం గువలయాక్షి వడంకి కడంక దూలి మై, మఱచి.... వసు. ౩. ౧౭౯.

సీ. స్థైర్యయత్నంబులు చనుఁ గడంక యనంగ. ఆం. భా. ౩. ౪౬.

౩. ఉదుటు, ఉద్ధతి, గర్వము.

ఉ. ప్రక్కకు భూమిభృత్కులవిరోధికడంక నడంచి యిమ్మెయిన్, దక్కక హేతిధారి కుచితం బగు కార్యము నిర్వహించి.... రాఘవ. ౨. ౧౧౦.

౪. చేష్ట, వ్యాపారము.

ఆ.... అంతరంగ మపశతఁ బొందిన, కతన నింద్రియములకడఁక దక్కె. భార. విరా. ౫. ౧౧౩.

౫. విధము, రీతి, పోలిక.

శా. ....పైఁ జందురుం డొప్పుగాఁ, గా నెన్ వెన్నెల పిండిచల్లినకడంకం గల్వపూఁబండు వై. యయా. ౫. ౧౦౯.

సీ. జడఁ జిక్కుదయ్యంబుచందంబునను జెట్టు విడిచిన భూతంబుకడఁకతోడ.... గీ. ఎనసి. చరియించు వీట నాహేమరేఖ. హంస. ౧. ౨౨౦.

౬. సంతోషము.

సీ. కైరవకాననోత్కరములు కడుఁ గుందఁ గంజ పుంజంబులు కణఁక నొంద.... గీ. పూర్వపర్వతమెక్కె నపూర్వదీప్తి, మండలం బైనమార్తండమండలంబు. విక్ర. ౨ ౧౦౭.

౭. ఆధిక్యము, అతిశయము.

౮. కాఁవగ దిక్కు లేమిఁ గడఁకన్ మొఱవెట్టఁ డొడంగె వేదముల్. దశా. ౧. ౨౭౫.

కడఁగించు. స. క్రి. (√కడఁగు) కడఁగజేయు.

(ప్రోత్సాహపెట్టు, ప్రేరేఁచు.)

క. సమరమునకుఁ బురికొల్పుచు, మముఁ దలఁచిన నుల్లికుట్టుమాటలఁ దచ్చి, త్తము లుడికించుచుఁ బాండవ, సమితిం గడఁగించువా రచట నెవ్వరొకో. భార. ఉద్యో. ౪. ౨౪౨.

కడ(ణ)ఁగు. అ. క్రి. ౧. ఉద్యమించు. యత్నించు, పూను; ఉత్సహించు.

(దుర్యోధనుఁడు భీమునితో ననినమాటలు)

గీ. .... విప్రులవలనఁ బుట్టి, రైరె సత్క్షత్రియప్ర

భు లవని గావఁ, గడఁగి మీఁజన్మములు నిట్లకావె వినఁగ. భార. ఆది. ౬. ౫౯.

ఉ. మజ్జన మార్పఁ గల్పకుసుమంబులు గూర్పఁ గడంగి రయ్యెడన్. వసు. ౫. ౭౩.

(కీచకుఁడు) తే. చిడిముడిపడుచు నెదురు సనఁ, గడఁగుచు హారములు చక్కఁగాఁ ద్రోయుచు మ,ల్లడిగొనుచు.... భార. విరా. ౨. ౧౧౪.

౨. సాహసించు, తెగు.

క. కిమ్మీరమర్దనుని చే,నిమ్మెయి నోటాఱఁ బెక్కు చేటులు వడి ద,ర్పమ్మెడలి మూర్ఛ మునిఁగియుఁ, గ్రమ్మఱఁ గురునాథుఁ డెల్లు గడఁగెనొ యనికిన్. భీష్మ. ౨. ౪౦౬.

క. కుడువను గట్టను బూయను, దొడువను బోఁబను చుఁ గాక తొలుత మొన సొరం, గొడుకుం బను చుట తెప్పఁడుఁ, గడఁగునె నాయట్టి పాపకర్ముఁడు దక్కన్. భార. ద్రో. ౨. ౧౪౨.

౩. ధైర్యముతో నిలుచు.

మ....పాండవులు మోహాంధులం భీష్ముండు గే,శవ నీవుం గడఁగుండు నాకు నెదురై సంగ్రామరంగంబునన్. భార. సభా. ౨. ౬౩.

గీ. అగ్గలించి నాయెదుర నా హప్పళించి, కడఁగఁ జాలెడు మల్లులఁ గాన నెందు. భార. విరా. ౨. ౭.

౪. కవియు, తలపడు.

క. ....మగధవిభుఁడు కో,డును విల్లుఁ దేరు ఘనకే, తనమును గొని కడఁగె శార్ఙ్గధనుపై నొకఁడున్. హరి. ఉ. ౧. ౧౧౨.

క. కవ్వడి యొక్కఁడ కంటిరె, చివ్వునఁ జేయుద మి తండు సేద్పడఁగా నిం,దెవ్వరుఁ గడంగ రేటివి, త్రెవ్వి పడినధనము తెటిఁగిలిమి లోఁ దెల్లన్. భార. మౌ. ౧౮౧.

౫. అతిశయిల్లు, వర్ధిల్లు. (ఈయర్థమున నిది తఱచు పాదపూరకము)

సీ. మోహంబువలనఁ బై ముసురు లోభంబు లోభావేశమునఁ గామ మగ్గలించుఁ, గామంబు పెంపునఁ గడఁగుఁ గ్రోధంబు క్రోధంబున వైర మెంతయును బెరుఁగు. భార. ఆర. ౪. ౨౮౮.

ఆ. గాజుకుప్పెలోనఁ గడఁగుచు దీపం బ,దెట్టులుండు జ్ఞాన మట్టు లుండుఁ, దెలిసినట్టివారి దేహంబులందును.... వేమన. ౧. ౯.

క. ఘనపాదహతులచేతను, వడఁకి గిరుల్ తరులతోడ వసుధం బడియెన్, గడఁగి వసుంధర గిరులును, ఫణిపతిపైఁ బడియెఁ గమఠపతిపైఁ బడియెన్. వీర. ౪. ౮౧.

౬. ఉపక్రమించు, ప్రారంభించు, తొడఁగు.

క. .... అమృతాబ్ధిన్ మథింపఁ గడఁగిరి కడిమిన్. దశ. ౨. ౧౯౩. పారి. ౧. ౧౦౪.

౭. కడఁక, కడఁగించు.

కడ(ణ)ఁజు. వి. గోకర్ణమృగము, ఒకజాతిదుప్పి.

సీ. ....గోకర్ణనామం బగును గణంజు కడఁజు నా ... ఆం. భా. ౨. ౮౫.

కడ(ణ)ఁత. వి. కడకంటికి ప్రక్కగా నుండుచోటు, శిరఃపార్శ్వము.

గీ. ....క,డంత యనఁగ శిరఃపార్శ్వ మంతకారి. ఆం. భా. ౨. ౧౪౪.

తే. పెనుఁగడఁత దొడ్డయత్తళ,మున వైచిన నతఁడు మూర్ఛ మునిఁగి....భార. శల్య. ౧. ౩౮౧.

ద్వి. కనుఁగొనఁ జెక్కిళ్లఁ గడఁతలఁ గవవ, నెనయు బూదిద మెత్తుకొని....పండితా. దీక్ష. ౪౦. పా.

కడ(ణ)ఁతి. వి. గంధర్వమృగము.

సీ. ....గంధర్వమౌను గడంతి....ఆం. భా. ౨. ౮౫.

మ. పులులం ద్రుంచి కడంతులం దునిమి .... శుక. ౧. ౧౩౬.

చ....దుష్టులు కణఁతుల్కిటు ల్చెవులపోతులు కొర్ణ వగండ్లు భల్లుకంబులు .... ఆదిగాఁగల మృగరాజి....కాశ. ౩. ౪౮.

కడఁబడు. అ. క్రి. (కడమ + పడు-శ. ర.) తగ్గఁబోవు.

క. హరి సూకరరూపంబున, హరిణాదిమృగాకృతుల మహర్షులజంబై, హరిసుతుఁడు పూజ్యుఁడైయుండరె వారలగౌరవము కడంబడియె నౌకో. వేం. పంచ. ౧. ౧౩౬. (శ. ర. పా.)

ద్వి. ఎడపక నను విక్రయించి చెల్లింపు, కడఁబడుఁ గొంతైనఁ గౌశికుఋణము. ద్వి. హరిశ్చ. ఉ. ౨౧౦.

క. పడగలఁ గలరత్నంబులు, గడఁబడ నొద లుడుక దంష్ట్రికలు పొడిపొడిగాఁ, గడుడాములకుఁ లోనై. గడుసరిపాములు తొలంగ .... దశా. ౪. ౧౮౩. (ఇట‘పడిపోవు, రాలిపోవు’ అనిభావము.)

కడక(గ)ట్టు. స. క్రి. (కడ + కట్టు.) ౧. నిర్ణయించు, నిశ్చయించు.

క. మునుమున్నకాదె యార్యులు, వినుతనిజజ్ఞానదృష్టి విధిఁ దిరముగఁ గన్గొని కడగట్టినవారి, తనియా దృశభావచేష్టితము లఖిలములుఁ. హరి. పూ. ౮. ౧౩౮.

వ. ....అద్దేవి యశ్రుపూర్ణనయనయై యిట్టిశోకంబు నాకనుభవింపను మద్గర్భంబులకు నిట్టిపోకలుం బోవను మున్న కడగట్టినతెఱంగు నీ వేమిసేయు దని యుచితంబుగాఁ బలికె.... హరి. పూ. ౫. ౧౩౫.

౨. విధించు. నియమించు.

చ. దిరిసెనపువ్వుకంటె గణుతింపఁగ మెత్తని మేనుఁదీఁగె యీ తరుణికి నిట్టికోమలి లతాతరుసేచన మాచరింపఁగాఁ, గరుణ యొకింత లేక కడగట్టె మునీంద్రుఁడు మాట లేటికిఁ. పి. శకుం. ౨.౬౨

వి. నిర్ణయము, ఏర్పాటు.

వ. .... ఇందులపువ్వులకుం గలపరిమళం బెందుల పువ్వులకుఁ గల దని మునుముట్ట మాయ వెట్టం గడకట్టు చేసికొని యప్పట్టి గదలి యానురపొన్న క్రిందికిం జనుదెంచి .... విక్ర. ౮. ౬౧.

కడకడ. వి. (కడ + కడ) - చివరదిక్కు - ఈశానదిక్కు.

క. కడకడయొడయనిముంగై, కడియపుసొమ్మెత్తఁ బండుగామిడి మన్నుం బడఁతుకకై యిమ్మానిని, యొడలూనినవాఁడుసువ్వె యుక్కు దలిర్పన్. అచ్చ. రా. బాల. ౯౩.

కడకడలి. వి. (కడ + కడలి.) పశ్చిమసముద్రము.

క. వడి నీకీర్తులఁ దోలెకి, కడిమిం దనకందు వెలుపు గావలసిచుమీ. కడకడలిమొదలఁ గ్రుంకును, వెద విల్తునిమామ యోబవిభునరసింహా. నరస. ౫. ౮౩.

క. కడకడలి వేఁగివెలుఁ గను, జనదారి పడి న్మనుంగఁ జని జేగుఱుపచ్చడమూలఁ గట్టె దరిననఁబడమట నెఱసంజ నిండె....యయా. ౨. ౬౯.

కడక(గ)న్ను. వి. దే. (కడ + కన్ను.) అపాంగము, నేత్రాంతము.

క. ....నరుకడకన్నుడుణం బగుటయుఁ ద్రుంచి, పరంపరంబతోన నిగిడె నాణచయుంబుల్. భార. భీష్మ. ౨. ౩౦౫.

గీ. వీని వీక్షింపు కడగంటివీక్షణమున. నైష. ౫.౧౪౦. ఆం. ధా. ౨. ౧౪౪.

కడకము. సం. వి. అ. న. సముద్రలవణము.

కడకాలము. మి. వి. (కడ + కాలము) అంత్యకాలము. మరణసమయము.

ఉ. త్యాగము భోగముఁ సలిపి దైవగతిం గడకాలమైన ఖట్వాగకుఁడై తనూభవుల దగ్గఱ

నల్వురఁ బిల్చి యుట్లనున్. ద్వా. ౯. ౯౮.

చ. కని యదలించి యోసిబెడుగా కడకాలము సేరె నెక్కడం, జనియెదు....వేం. పంచ. ౧. ౨౬౪.

కడకాలు. వి. ఔ. (కడ+కాలు) పాదము: పాదాగ్రము.

ఉ.....దేవకి గన్నయార్పురన్, బరుషవిశాలఘోరశిలపైఁ గడకాళులు పట్టి వ్రేసి యా, సురముగఁ జంపెఁ గంసుఁడు....హరి. పూ. ౫. ౧౦౬.

క. కడకా లొకత్రాఁచుపాము గడిఁకం గఱచెన్. వేం. పంచ. ౧. ౧౧౬.

ఉ. ....అయో మగనిం గడకాళ్లఁ ద్రోచి నేఁ, డీవసుధేశునిం గలయ నెంచితి వెట్లు....శుక. ౧. ౭౦.

(కడకాళ్లఁద్రోచు=నిరసించు.)

కడకుఁబోపు. అ. క్రి. (√కడ.) బహిష్ఠయగు, ముట్టగు.

సీ. మును తాను గడకుఁబోయినదినం బాదిగాఁ బెట్టుక దినమును దినము లెన్ను. దశా. ౬. ౫౩.

ఇట్లే :-కడకేఁగు.

సీ. అంటుగైకొనియె ముట్టయ్యెఁ జెలిఁగుమాసెఁ గడకేఁగె నింటికిఁ గాకపోయె, ననఁగ దూరస్థుఁ డనరు....సాం. ని. మాన. ౨౮.

కడకొంగు. వి. (కడ+కొంగు.) కొంగుచివర, అంచలాగ్రము.

సీ. కట్టిన పులితోలుకడకొంగు సోఁకి యాఁడోతుతత్తడి చిట్టుబుట్టు మనఁగ. హర. ౫. ౧౬.

కడకొత్తు. స. క్రి. (కడపు+ఒత్తు.) దూరీకరించు. నిరసించు.

చ. అడు గడుగంటఁ ద్రొక్కఁ జిగురాకుల బాఁకులఁ గేరు నారు నెన్నడ కడకొత్తు హంసమిథునమ్ములఁ దమ్ముల నోము మోము. చంద్రా. ౪. ౧౪౩. (ఇట ఔపమ్యవాచకము.) పాండు ౪. ౨౨౦.

కడకొఱవి. వి. (కడ+కొఱవి.) ౧. కాలఁగా మిగిలినకట్టె.

ద్వి. పొంత మొల్కలలోనఁ బొడవటి కాలి, కొంత చిక్కిన కడకొఱవులు దెచ్చి, కుఱుప్రోగుగా నిడి కొడుకు నం దుంచి. ద్వి. హరిశ్చ. ఉ. ౨౦౫౬.

౨. కాలఁగా మిగిలి పొగయుకట్టె.

క. జ్ఞాతులు దమకోఁ బొందినఁ, జేతోమోదమున వెలిఁగి వెలువొందుదు ర,స్నితిం బాసిన విగతవి, భూతిం గడకొఱవులట్ల పొగయుదు రధిపా. భార. ఉద్యో. ౨. ౨౮౫.

కడగండ్లమారి. విశ. (కడగండ్లు+మారి.) కష్టశీలుఁడు. (శ. ర.)

కడగండ్లు. వి. బ. (కడ+కండ్లు.శ.ర.-కడ+గండ్లు?) ఇక్కట్లు. ఇడుములు.

సీ. తలగనికడగండ్లఁ దగిలి చక్కైయున్న వాననేదిన నెఱజాణరాయ. అచ్చ. రా. అయో. ౯౩.

ఉ... కానకు రాఘవుండు పోఁ,గా నిపు డింత పుట్టెఁ గడగండ్లనువార్తలు మిన్ను ముట్టి ది,క్తైనగ రెల్ల గొల్లుమన....చం. రా. ౪. ౮౫.

కడగట్టు. వి. (కడ+గట్టు) చక్రవాళపర్వతము.

గీ. తావిగుబ్బలికడగట్టుతావులందు, నప్పసం బుప్పతిల్లుచు మెప్పుఁ గన్న, యట్టికొరవంజు లెల్ల మూసుట్టలయ్యె. ప్రబంధ. ౧౬౦.

కడగొట్టు. అ. క్రి. (కడ+కొట్టు) నశించు, చచ్చు.

మ. కెడ సెం దుప్పులు డింకపేసె నెలుఁగుల్ గిట్టెం బులుల్ సింగముల్, కడగొట్టెన్.... సారంగ. ౧. ౧౦౩.

విశ. కడపటిది, చివరది, చిన్నది.

చ....అందఱకున్ గడగొట్టుచెల్లెలై, మనుజవరేణ్యపుట్టె నొకమానినిరుక్మిణినాఁ బ్రసిద్ధయై. భాగ. ౧౦. పూ ౧౬౮౫.

ద్వి. శివదేవుఁ డన నొక్క శివభక్తియుతుఁడు, ను

విదయుఁ దానుఁ బొర్గూరి కేఁగుచును, యాపించి కడగొట్టుపాపఁ దా రింటి,కావిడి.... ఐస. పు. ౩. ౪౦౭. వం.

కడగొట్టువాఁడు = కడపటివాఁడు, కనిష్ఠ సోదరుఁడు. ఉ. రా. ౭. ౩౨౧.

కడగోరు. వి. ఔ. (కడ + గోరు) కొనగోరు, నఖాగ్రము.

ద్వి. కాటుకకన్నీరు కడగోర దిద్ది. నవ. ౨. ౯౦. పొ. ౧౭ పం.

కడచ(స)ను. అ. క్రి. (కడ + చను) ౧. మరణించు, చచ్చు

సీ. జననాథశల్యుండు సమసె సౌబలుఁడు గీటడఁగె నులూకుండు మడిసె సకల. సంశప్తకులు గడచనిరి....భార. శల్య. ౧. ౯. భార. శాం. ౨ ౪౨౯.

౨. నశించు, పోవు.

ఆ. ....శక్తియెల్లను గడచన్న. నతఁడు నేల వ్రాలె నతిరయమున. భార. అను. ౧. ౯౯.

రగడ. ఎఱుఁగక చేసితి నిపు డపచారము, శరణన్నను గడసనదె విచారము. ఉ. రా. ౩ ౯౨.

౩. కడచు, గతించు.

వ. ....నీవాక్యంబులు నిక్కంబు లగు నైనను గడచనినదానికి శోకం బేల. భా. రా. యు. ౯౮౧.

సీ. సంజప్రొద్దుననుండి నవరేయి కడసన సమ్ముఖంబునఁ గొల్చి సంవసించు. పాండు. ౫. ౨౭౬.

౪. ముగియు, సమాప్తమగు.

క. అనఘా యీయజ్ఞము విధి,సనాథఋత్విక్ప్రయోగ సంపూర్ణంబ,య్యును గడచన నేరదు నడు,మన యుడుగును భూసురోత్తమనిమిత్తమునన్. భార. ఆది. ౨. ౨౦౯.

క. కొడుకులనిధనమునకు నా,కడఁగినహయమేధమఖము కడచనమికి నేఁ, గడుదుఃఖితుండనయ్యెదఁ, దదయక నీ విపుడు దీనిఁ దలఁగుము కడఁకన్. భార. ఆర. ౩. ౬౭.

౫. కొనసాగు, నెఱవేఱు.

క. పూనిక కడచన విష్వ,క్సేనప్రార్థనము సేసి.... విప్ర. ౨. ౧౯.

౬. అపారమగు, అనంతమగు.

సీ. గోత్రాచలము లెత్తుకొని వచ్చి కడచన్నరత్నాకరముఁ గట్టె రాఘవుండు. కు. సం. ౧. ౪౨.

ద్వి. మరఁతి యీతంచె యిమ్మనుజేశుచేతఁ, గడచన్నమన్ననఁ బడసినయతఁడు. బస. పు. ౨. ౯౧.పం. (ప్రాఁత ప్రతిపాఠము.)

స. క్రి. దాఁటు, అతిక్రమించు.

క. వననిధి నవనీలం గడ,చనువాని ప్రసాద మొంది సతులు గృహంబుల్, ధనములు నఖిలసుఖంబులు, మన మారం గాంతు రోలి మర్కటు లెల్లన్. భా. రా. కిష్కిం. ౮౬౬.

సీ. ఏ దేవునిజమాయ నెవ్వాఁడుఁ గడసన నేరఁడు తన మేనినీడఁబోలె. పాండు. ౫. ౫౧.

కడచన్న పసిఁడి = ప్రశస్తమైన బంగారము, మేలిమి బంగారము. (ప్రౌ.)

ద్వి. కడచన్న (వన్నె?) పసిఁడియుఁ గల్లైయుఁ దూఁచు, సద సువర్ణాంతరం బెఱుఁగరాకున్నె. పండితా. వాద. ౧౯౨ పొ.

కడచు. స. క్రి. (త. కడత్తు.) ౧. (నదీసముద్రాదులను) దాఁటు, తరించు.

గీ. అలసుమంతుని వీడ్కొని యర్కవంశ, ఘనులు గంగాతరంగిణిఁ గడచి .... రామా. ౫. ౨౭. భార. ఉద్యో. ౪. ౬౫.

౨. ఉల్లంఘించు, జవదాఁటు; దాఁటు, అతిక్రమించు.

ఆ. వేదవిహితవిధుల నాదరించుట యూర్ధ్వ, గతికిఁ దెరువు విధులఁ గడచి యెందు, నాఁగఁబడినవాని లోఁగక చేయుట, యధమగతి

మార్గ మనిరి మునులు. భార. ఆది. ౩. ౨౨౦.

మ. కొడుకుల్ భక్తివిధేయు లౌదురుగదా కోడండ్రు మీవాక్యముల్, గడవం జాలక యుందు రా.... భాగ. ౧. ౨౬౮.

క. వదిగొని కౌరవు లొండొరుఁ, గడపఁగ మునుచనిరి.... భార. ఆది. ౬. ౬౮.

సీ. కనకంబు పెనుఁగోట వినువీథిఁ గడపంగ.... హరి. ఉ. ౨ ౧౬౨.

గీ. కమలనాభుండు కక్ష్యాంతరములు గడచి. పారి ౧. ౧౦౫.

౩. తొలఁగించుకొను, తప్పించుకొను.

తరువోజ. ఏనును బ్రజలును నీ ధర్మసతియు, నేయుపాయంబున నిబ్బారిఁ గడవఁ,గా నేర్తు మెయ్యది కర్జంబు.... భార. ఆది. ౬. ౨౪౮.

గీ. ....వారి, వారికర్మఫలంబు లవశ్యభుక్తి, కారణంబులు గా కెందుఁగడవ వశమె. వి. పు. ౧. ౨౧.

వ. ....గండంబులం గడచితిమి.... హర. ౨. ౨౮.

౪. మించు, అతిశయించు.

వ. ....సహదేవుం డాశైనేయు నుద్దేశించి మిమ్మును బాంచాలురం గడచినబంధువులు మాకును మమ్మును మిమ్మును మిగిలినబాంధవు లాపాంచాలురకును వారలకంటె మాకంటె నెక్కుడు సుహృజ్జనులు మీకును లేకునికి దెల్లంబు .... భార. ద్రో. ౫. ౩౮౧.

చ. కొఱవులవేఁడిమిం గడచు ఘోరపుఁబల్కులు కర్ణరంధ్రముల్, చుఱచుఱఁ దాఁకి పాటి మదిఁ జూఁచిన....భా. రా. యు. ౬౨౮. భార. శాం. ౧. ౭౫.

అ. క్రి. ౧. చచ్చు, మరణించు.

గీ. కడచినప్పుడు క్రిము లొందెఁ గాకు లొందెఁ, గుక్కలొందేనియును భుక్తిఁ గొనెడు దేహ,మొకఁడు ప్రార్థించి యడిగిన నొసఁగవలదె. కాశీ. ౬. ౭౩.

సీ. ధ్రువ వసిష్ఠారుంధతులఁ దనుచ్ఛాయయుఁ గానని వాఁ డేఁటిలోనఁ గడచు. జై. భా. ౭. ౫౭.

౨. నశించు, పోవు.

సీ. అలివేణివదన చంద్రాతపంబునఁ గాని కడచునే మోహాంధకారభరము. భాను. ౪. ౨౫.

గీ. పోయె నుపదేశకాలంబు పూర్వమునను, కడచె ధైర్యంబు....శివరా. ౩. ౩.

౩. గతించు, జరిగిపోవు.

ఉ. ....త,ప్పారయఁగా బయల్పడనియట్లుగ నుండెడు వత్సరంబునుం, జేరువచేసినం గడచె .... భార. విరా. ౩. ౧౦౬.

వ. ....దినంబులు గడచె వారంబు లరిగెఁ బక్షంబులు చనియె మాసంబులు పోయె....హర ౬. ౧౧.

౪. తొలఁగిపోవు.

గీ. ఇటువలె ననేకగతుల నారటము నొంద, గగనధారతి వానిపైఁ గరుణవొడమి, యడలకు కుమార నీకిది గడవ నేర,దెట్లనినఁ బూర్వవృత్తాంత మెల్ల వినుము. సారంగ. ౩. ౧౨౨.

౫. మేరమీఱు, మితిమీఱు: మర్యాదనతిక్రమించు.

క. కడు ననురక్తియు నేర్పును,గడఁకయుఁ గలవారి నుఱక కడవఁగ నెగ్గుల్, నొడివెడు వివేకశూన్యుల, కడ నుండెడునంతకంటెఁ గష్టముగలదే. భార. ఆది. ౩. ౧౪౫.

సీ. ఆకాంక్షితస్ఫూర్తి యాచరించుచును శాఖాచంక్రమక్రియఁ గడవఁ జనక. ప్రభా. ౨. ౩.

మ....వైదేహి నేఁ,గడవం దెచ్చితిఁ దప్పు గావుమని లంకారాజ్య మొప్పించి .... ఎ,య్యెడకైనం జనుమా .... భా. రా. యు. ౫౦౧.

౬. కడముట్టు, పారమునొందు.

క. కడవం గఱచినవాఁ డీ,పడు చనుచుం బురుటియల్లా పడఁతుక వెతలెఱ్ఱ. మార్క. ౫. ౩౦౪. (కడవం గఱచినవాఁడు = పూర్ణముగా నేర్చినవాఁడు.) విక్ర. ౧. ౨౦.

౬. సుఖముగాఁ గాలము గడపు; మర్యాదతో కాలము గడపు.

క. ని వేమొ కొల యొనర్చితి,వీవగ నది సోఁకు డిగుచు నేఁచఁ దొడంగె, న్వేవేగఁ దత్ప్రతిక్రియ,గావింపక యున్ననెట్లు కడచెద ననినన్. ఉత. ౧. ౨౩౫.

క. ఏ నింతనాఁటినుండియు, మానవతులలోన మిగుల మానవతినినై, యీనాఁటికిఁ గడచితి నిఁక, నానోఁచిననోములే మొనర్పం గలవో. కుశ. ౧. ౫౦.

౭. మనుగడ సుఖముగా సాగు, జీవనము బాగుగా జరుగు; సుఖముగా జరుగు.

(వ్యవ) వానికి పంద్రెండు రూపాయలతో నెట్లు కడచు చున్నదో తెలియదు.

అక్కడఁ గడవకయే యీయూరు వచ్చినాఁడు. పూఁటపూఁట గడవనివాఁడైనను దుర్వ్యయములు మానుట లేదు.

నేను లేకుండ వానికిఁ గడవదా యేమి?

జీతము స్వల్ప మగుటచే వానికి సంసారము కడచుట లేదు.

౮. ఎక్కువగు, హెచ్చగు, మీఱు.

(కృత్రిమహంస నెక్కి అకాశమునఁ బోవురాచకన్నె యొక్క స్వయంవరమునకు వచ్చిన రాజులవర్ణనము)
క. వడి గల్గి హంసగతికిం, గడవఁ బఱచువారు.... భోజరా. ౫. ౨౪. (చూ. ౫ ౧౭)

కడచిచను = కడచు.

వ. ....మన్వంతరంబు లాఱును గడచిచనియె. వి. పు. ౪. ౪.

చూ. కడతెంచు, కడపివుచ్చు, కడపు, కడపుఁజేయు, కడవఁబడు, కడవఁబెట్టు.

కడచుక్క. వి. (కడ + చుక్క) - కడనక్షత్రము - రేవతి. (శ. ర.)

కడచెడు. అ. క్రి. (కడ + చెడు) దిక్కుమాలు, గతిలేకయుండు.

క. విని కినిసి కపిలదేవుఁడు, ఘనహుంకృతి నేసెనంతఁ గడచెడి వారమ్మునికోపభస్మసాత్కృత, తనువై పడి రచట సగరతనయులు వెలుచన్. జాహ్నవీ. ౨. ౭౨.

కడచేయు. స. క్రి. (కడ + చేయు) విడుచు, వదలు.

ద్వి. మ మ్మెల్లఁ దంద్రులమాఱుగా నెన్ని, సమ్మతినలుఁ బ్రాణసఖుఁగా వరించెఁ, గావున నాసలఁ గడచేసి మరల, దేవలోకమున కేతెంచితిమి .... ద్వి. నల. ౨. ౬౨౮.

కడచేరుచు(ర్చు) స. క్రి. (కడ + చేరుచు) = కడతేర్చు.

(-దరిచేర్చు - కృతార్థునిచేయు)

క. ....కౌరవులకు మేటి వీవ కావున నీ వీ, భారంబు పూని మముఁ గడ, చేరుపఁ దగు నెమ్మెయిం బ్రసిద్ధచరిత్రా. భార. ఉద్యో. ౪. ౧౫౫.

కడజాతి. వి (కడ + జాతి) చివరకులము, చండాలజాతి.

ఉ. ఈకడజాతినాతి కిహిహీ మహిదేవుఁడు చిక్కె.... పాండు. ౩. ౮౫. (చూ. ౩. ౭౭.)

(విశ్వామిత్రవర్ణనము) సీ. కడజాతితోనియోగము నిర్వహించినయఘటనఘటనావిహార హరి. చం. రా. ౨. ౫౬.

కడతల. వి. (కడ + తల) చివర ప్రదేశము.

వ. ....కౌరవరాజధాని యైనకరినగరంబుకడతల హలాగ్రంబును జొనిపి యుప్పుటభేదనవిస్తారం బగుగడ్డ భుజాగర్వదుర్వారుండై పెకలించి .... భాగ. ౧౦. ఉ. ౫౭౭.

కడతెంచు. స. క్రి. (కడచు + తెంచు - స్వార్థమున) కడచు, దాఁటు.

ద్వి. అపమాన మైనయయ్యవసన మార్గంబు, విడిచినఁ గడతెంచి వేవేగ గొల్ల,విడిపట్టువదు నందువిడిపట్టు సొచ్చి. అ. మ. క. ౨౨ పే. ౧౩ పం.

కడతెగు. అ. క్రి. (కడ+తెగు) ముగియు, సమాప్తమగు.

క. ఉడుమండలంబు దాఁకను, వడి నేఁగితిఁ గోట దాఁట వచ్చునొ యంచుం, గడతెగక యంతకంతకుఁ, బొడవయ్యెను నాకు దాఁటి పోరాదయ్యెన్. మైరా, ౨. ౧౧.

కడతేర్చు(ఱుచు) స. క్రి. (√కడతేఱు) కడతేఱఁ జేయు.

(చంపు. వధించు)

క. విని గురుతనూభవుఁడు పది, దినములఁ గడతేర్తు ననియె ధీరవిచారా. భార. ఉద్యో. ౪. ౪౧౪. (చూ. ౪. ౪౦౩.)

క. ...దానవు, కపటమకాఁ దెలిసి వానిఁ గడతేర్చుటయున్. జై. భా. ౫. ౧౪౬.

(పోఁగొట్టు)

గీ. వారియగములు గడతేర్చి వాంఛితములఁ, గరుణ నొనగూర్చు.... ఉ. రా. ౪. ౨౫.

(కొనసాగించు, నెరవేర్చు; నిర్వర్తించు.)

సీ. తొడఁగినపని చలం బెడపక యతిదుష్కరంబైనఁ గడతేర్చు ప్రభువులార. భార. విరా. ౩. ౨౧.

గీ. జనసుని ప్రతిజ్ఞఁ గడతేర్తు నని తలంచి. ఉ. రా. ౩. ౧౧౩.

గీ. ....బంతి, తేర్లదొర వేల్మి నెటిఁ గడతేర్చియున్న. అచ్చ.రా.బాల.౮౩.

(కృతార్థతనొందించు)

(కుంతి కృష్ణునితో నన్నమాటలు) చ. అలఘువిచార నాయలఁత యాప్పుము నన్ గడతేర్పు మెమ్మెయిన్. భార. ఉద్యో. ౩. ౨౦౧.

డతేఱు. అ. క్రి. (కడ+తేఱు) ౧. చచ్చు, మరణించు; నశించు.

చ. ...కుంభకర్ణుఁ డా, దిగఁ గలవీరు లెల్లఁ గడతేఱి రనేకులు శూరశూన్య మీ, నగరము.... భా. రా. యు. ౧౧౨౩.

గీ....వారిదేహంబులు నస్మదాది, దేహములఁ బోలెఁ దుదిఁ గడతేఱు....కాశీ. ౬. ౯౬.

౨. పోవు, గతించు.

సీ. పరహితంబులు దానపరతలఁ గడతేఱె సతత వ్రతోపవాసములు పొలిసె. హరి. పూ. ౧. ౧౦౦.

ఉ....అట్లకా, దే విరహజ్వరంబు కడతేఱునె యీచలి మందులందు....భోజరా. ౩. ౨౪౯.

వ.....న్నుంశక్తి కడతేఱె....కాశీ. ౪. ౧౪౨.

౩. నెఱవేఱు, సిద్ధించు.

ఉ. ముందటియట్ల యింకఁ బదుమూఁడుదినంబుల మాత్రకున్ భవ, న్మందిరవాస మియ్యకొనినం గడతేఱు మదీయవాంఛ....భార. విరా. ౩. ౬౨.

క. విను మేను జేయఁబూనిన. పనులం దొకటి గడతేఱెఁ బాపాత్మ సుయో, ధనుఁ దొరిగొని తలఁ దన్నుదు. ననురెండవపనియుఁ దీర్ప నరిగెద నెలమిన్. భార. కర్ణ. ౩. ౨౨౫.

౪. బాగుపడు; వర్థిల్లు; బ్రతుకు.

చ. వలపున స్త్రీలబుద్ధి వినువా రొకరేఁ గడతేఱి నట్టివారలు గలరా....సారంగ. ౩. ౬౬.

చ....ఎవ్వరుం బడనిపాట్లకు లోనయి ప్రత్యయార్థమై, యడరెడుచిచ్చుఁ జొచ్చియతియత్నమునన్ సుఖమింతచెందినం,గడపట జానకీసతికిఁ గాఁపురముం గడతేఱదాయెఁ గా. ఉ. రా. ౬. ౮౨౨.

సీ. అనుపమాకృతిఁ జూచి ఘను చౌ నవిరి గాని కడతేఱఁదని నాఁడె నుడువరైరి....గీ.అంచు రత్నాంగి సుతుఁ జూచి యలమటించు. సారంగ. ౩. ౧౦౨.

ఉ..... చంద్రభాస్కరు లి దేమి యకారణవైర మిట్లు నా,దిక్కునఁ జూపినారు కడతేఱఁగ నిత్తునెయింక వారల, న్మిక్కిలిశక్తి మీఱఁ

దిగ్రమింగెద నంచుఁ బరిప్లవింపఁగన్. దశా. ౨. ౩౮౨. అప్ప రా. యు. ౧౧౫.

౫. కృతార్థతనొందు.

వ. ....ఆర్తజనశరణ్యుండ వగునీనిముత్తంబునఁ గడతేఱఁగలదాన నగుట నాకలతెలం గెఱింగించెద దత్తావధానుండవై యవధరింపుము. విప్ర. ౩. ౧౧.

సీ. ....కడతేఱె ననఁ గృతార్థం బయ్యె ననుట కొప్పు. ఆం. ధా. ౩. ౭౪.

౬. ముగియు, సమాప్తమగు, కడచను.

సీ. ....పూర్ణచంద్రుండు మలినుఁడై కానవచ్చిన నాయుపు సంవత్సరంబునఁ గడతేఱు రాజముఖ్య. ధార. శాం. ౬. ౧౨౭, (శ. ర. ప్రాఁత ప్రతిపాఠములు)

కడనుంచు. స. క్రి. (కడన్ + ఉంచు) పరిత్యజించు, వదలివేయు.

సీ. పంకజాతాసనప్రతిపత్తిఁ గడనుంచి మృగరాజపీఠిపై మే ల్ఘటించి. గీ. రాజవేషంబు గాంచుధారణి యటంద్రు, మల్లనంతమహీనాథు. మతిసనాథు. కకు. ౧. ౧౩.

ఇట్లే :- కడఁద్రోచు.

గీ. రమణ ద్రష్టృత్వనిర్వికారత్వసాక్షి, తాదివిద్యోక్తధర్మజాతమును దొంటి.పగిదిఁ గడఁద్రోచి నీస్వరూపము భజింతు. సీతారా. ౩౩౦. ఉ. హరిశ్చ. ౧. ౬౮.

కడప¹ = గడప. వి. (√కడచు. త. కడప్పు.) ఇంటి గడప, దేహళి.

గీ. కడపమీఁదను మఱి సన్నెకంటిమీఁద, జక్కిమీఁదను గూర్చుండ జాదగాదు. కాశీ. ౨. ౮౫.

కడప² = కడిమి. వి. (సం. కదంబః.) కడిమిచెట్టు,

సీ. కడపపూఁ జేసియుఁ గడుపారఁ గొని మ్రోసి తిరుగుఁదేఁటులతెరలికయును. హరి.పూ. ౭. ౬౯.

గీ. కడిమి కడప యటం చనఁబడుఁ గదంబ, ము.... ఆం. ధా. ౨. ౪౬.

కడపల. వి. ఔ. (√కడ) అంతము, చివర.

వ. .... శతసహస్రసంఖ్యలయేండ్లు చరియించియుం గుక్షిలోఁ గడపల గానఁ దయ్యె. హరి. ఉ. ౭. ౭౯.

గీ. ఏది మొద లేది కడపల యేది మధ్యము.... భీమ. ౬. ౩౪.

గీ. ఇన్నిచేసినఁ గడపట నింటిలోనఁ, ద్రావునకు లేదు పాపంబె తగెఁ గాని. వరాహ. ౮. ౮౬.

విణ. చివరది, కడపటిది.

క. కడపటిభూములు నడు మగు.నడుభూములు కడపలగు.... హరి. ఉ. ౭. ౪౦,

చ. కడపటినాఁడు.... కళా. ౨. ౫౨.

కడపటికొండ = చక్రవాళపర్వతము. వేం. పంచ. ౧. ౮.

కడపలచేరు = అంతమునొందు, పోవు.

సీ. చాతకంబులపిపాసలు కడపలచేరెఁ గాంతారవహ్నుల గర్వ మడఁగె. భాగ. ౧౦. పూ. ౮౫౩.

కడపిపుచ్చు. స. క్రి. (కడపి + పుచ్చు.) ౧. పంపు.

(క) అపాయమునుండి తప్పించి పంపు.

వ. ....నికటప్రదేశంబున నున్న పింగాక్షుండు.... తీవ్రమార్గణంబుల నిగిడించి లుంటాకులం దోలి యోటపడకుండ సార్థవాహులం గడపిపుచ్చి. కాశీ. ౪. ౬౪.

(చ) అభీష్టము నెఱవేర్చక పంపు.

గీ. శరణు సొచ్చిన రక్షింపఁ జాలియుండి, కడపిపుచ్చిన నూర్ధ్వలోకములు దప్పు. భార. ఉద్యో. ౧. ౧౬౧.

౨. (కాలము) వెళ్లఁబుచ్చు.

ఆ. ఆలతాంగియుఁ దన కప్పటి కొక్కింత, గర్భజనన శంక గల దటంచుఁ, జెప్పి సిద్ధసుతుని సిద్ధుని కీక యేఁ,గలయ నస్యు ననుచుఁ గడపిపుచ్చె. కళా. ౫. ౧౨౧.

౭. కప్పిపుచ్చు, మఱుఁగుపఱచు.

వ. అంత నావాగ్దేవి యావిధంబున నొదవినకళా మర్మభేదనసామ్రాజ్యసంపదను భవావస్థ మానలాఘవశంక నప్రకాశంబుగాఁ గడపిపుచ్చుటకు నుపాయంబుఁ జింతించి. కళా. ౫. ౧౭.

డపు. స. క్రి. (√కడచు) ౧. చంపు, వధించు; కూల్చు:

శా. తిన్నం డంతట దేవదేవునకు భక్తిం దృప్తిఁ గావింప నా,సన్నగ్రామమహాటవుల్ దిరిగి దంష్ట్రాటంక కోటీపుట,చ్ఛిన్నక్ష్మాజవరాహము న్గడపి కాల్చెన్. ....కాళ. ౩. ౮౬.

చ. ....ప్రహస్తుఁ డుగ్రుఁడై,కరముసలంబునం గడపె గ్రక్కున వేవురయక్షులన్.... ఉ. రా. ౩. ౩౬.

ద్వి. ముదితరో యాతండు మొగి దోలు దొలిపి, మద్దులఁ గడపినమహితశౌర్యుండు. ద్వి. భాగ. ౩. ౪౯ పొ.

౨. పోఁగొట్టు; తొలఁగించు.

సీ. ...నానాండజముల ప్రాణములు గడపి. కాళ. ౩. ౪౭.

గీ. భువనసంక్షోభకారి యై పుట్టెనొక్క. కడిఁదియుల్పాత మది నీవు గడపవలయు. కాశీ. ౨. ౬౯.

గీ. ....నేఁటియాపద గడపవలయు. నా. పంచ. ౧. ౨౨౦.

౩. (పైకి) పోఁజేయు, ఎక్కించు.

చ. ఒదికముతోఁ బ్రయత్నమున నొక్కమహాశిలఁ గొండమీఁదికిన్, గడపఁగ భార మచ్చటిది గ్రక్కున భూమికి దిగ్గఁ ద్రోవఁ గా,గడుసులభంబు....నా. పంచ. ౧. ౧౦౭.

౪. ఉల్లంఘించు, మీఱు.

ద్వి. గాధేయమునిమాట గడపక శబ్ద, వేధిబాణముల నవ్వేదపూయ నడఁచి. రం. రా. బాల. ౨౭ పొ. ౨౩. పం.

౫. (త. కడత్తు) ఈడుకపొమ్మను; పొమ్మను.

ఉ. పట్టపురాజ నంచు నొడఁబాటులు దప్పను భూజనంబులన్, గట్టియుఁ గొట్టియున్ బహుముఖంబుల నర్థము గూడఁబెట్ట నే,పట్టున నర్థులం గడప.... భోజరా. ౩. ౧౩౭.

క. అడిగినయప్పుడ చెప్పెరఁ,గడపినఁ బోనవ్వయేను గడుదుర్మతివై,పదఁపె నను నిలిపి భిక్షం,బిడక కను నవజ్ఞఁ జేసి తేల మదమునన్. భార. అర. ౫. ౧౩.

గీ. ....నరవరుండు,వేఁడ మణి యీక కడపుట పెట్టి తనము. వరాహ. ౫. ౧౩. కాశీ. ౭. ౧౩౯.

౬. దాఁటించు, తరింపఁజేయు.

గీ. కలుషఘోరపయోరాశిఁ గడపుతరణి. పారి. ౪. ౪౯.

౭. (గట్లుమొదలగువానిని) దాఁటించు, మీఱఁజేయు. (కపటద్యూతవర్ణనము) సీ. .... ఎక్కుడాయంబుల యెడలు గడపి. దశకు. ౫. ౬౪.

౮. నడపు.

క. అమరేంద్రసుతుఁడు తనకుం,గమలాక్షి సుభద్ర రథము గడపఁగ....భార. ఆది. ౮. ౨౦౨

క. ....మత్స్యగంధి యనఁగా ధర్మా,ర్థంబుగఁ దన తండ్రినియో,గంబున నయ్యమున నోడ గడపుచు నుండెన్. భార. ఆది. ౩. ౩౪.

వ. చంద్రసూర్యులం గాలంబు గడప నియోగించి.... భీమ. ౪. ౧౫౧.

౯. జరపు, వెళ్లఁబుచ్చు.

గీ. కడపితే రాత్రి సులభసౌఖ్యంబుగా మ,నం

బు గాఢప్రసన్నమే యంబుజాక్ష. భార. శాం. ౨. ౪.

గీ. దర్పితేల్వలవాతాపిదమన మీఁద, పెక్కుకాలాలు గడపినపెద్దలు....వరాహ. ౬. ౧౩౨.

౧౦. విడిచిపెట్టు, వదలు.

సీ. విరుదులనైనను బిటికివాండ్రనునైనఁ జంపుచోఁ గడఁపడు జముఁడు నేర్పు,లావును ముప్త్యనిచావు మాన్పఁగ లేవు రణ మొనర్చినఁగాని రాదె మరణ,ము....భార. స్త్రీ. ౧. ౨౫.

(కుంతికర్ణునితోనన్నమాటలు.) చ....గొంతిహృదయంబున శోకము నివ్వటిల్ల నిట్లను నిది దైవసంఘటనమక్కట యెట్లును దప్ప నేర్చునే. యనుపమసత్య విస్ఫురణ నాడినమాట మనాఁడుమన్న నీ,యనుజుల నల్వురం గడపుమర్జును చేఁకొనసమ్మతించితిన్. భార. ఉద్యో. ౪. ౭౦.

౧౧. పొఱఁప్రోలు, తఱుము.

గీ. అచటివెలయాండ్రు రంభాదు లైన నొరయఁ, గానె కొంగున వారించి కడపఁ గలదు. మనుచ. ౧. ౫౦.

ద్వి. కనకంపుఁదీఁగెలఁ గడపుబాహువులు, మృదుపల్లవంబుల మిగులుహస్తములు. ద్వి. సల. ౧. ౮౩౩. (ఇట ఔపమ్యద్యోతకము)

కడపుఁజేయి. వి. (కడపు + చేయి) చుక్కాను, అరిత్రము.

సీ. వైరిసైన్యాబ్ధిలో వచ్చుగెల్పునావఁ గడఁజేర్చు ప్రాఁకుడుఁ గడపుఁజేయి. పారి. పీఠి. ౨౪.

కడబంతి. వి. (కడ + బంతి) పంక్తియొక్క చివర.

సా : వడ్డించువాఁడు తనవాఁడైనచో కడబంతిని గూర్చుండినను లోపమురాదు.

కడమ. వి. (త.కడై) ౧. కొఱఁత,వెలితి,లోటు.

సీ. అన్న కుమార నీయట్టి సత్[illegible] మా కేమిటఁ గడమ, చెపుమ. భార. అర. ౫. ౧౧౫.

చ. ....గుణము పద్యస అర్థము శబ్ద మొప్పు నే,కడమయు లేదు మత్కృతికి... ఉత్మాం. ౧. ౨౦.

౨. శేషము, మిగులు.

క. మొదలనె నాకుం గలిగిన,యది శంఖసుదర్శనాంక నాదిపహితమై, పాదపెడిప్రపత్తి యిఁకనడ, పెదఁ గడమయు....పరమ. ౪. ౧౪౦.

(చూ. ౧౩౭. కడమ :- శేషకృత్యముఅనిభావము.)

౩. కడ, అంతము, తుద.

గీ. అనిన సర్వాపరాధి నే నధిపతనయ, నీవు పుణ్యాత్మకుండవు నీకుఁ దప్పు, మోప నే నెంతవాఁడ నా పాపమునకుఁ, గడమ లే దంచుఁ జాఁగిలంబడియెఁ గుంతి. భోజరా. ౫. ౩౧౮.

విశ. ౧. న్యూనము, తక్కువయైనది, కొఱఁతపడినది.

ద్వి. ఒక్కటి కడమగా నొగి నూఱుమాయ, లక్కడి వారిచే నసువుగా నెఱిఁగి. రం. రా. ఉ. ౫౬. పా. ౧. పం.

సీ. రమణీయనూతనరతిరహస్యములకుఁ గామశాస్త్రంబులు గడమ లయ్యె. పి. శకుం. ౩. ౨౧౬.

౨ శేషించినది, మిగిలినది; అన్యము, ఇతరము.

క. కడమకథ నుడువు మనినం, బదఁతికి శుకలోకపట్టభద్రుఁడు తెలిపెన్. శుక. ౧. ౧౨౬.

వ. ....కుంతియును దానిరెండుభాగంబులు చేసి యందొక్కభాగంబు భీమునకుం బెట్టి తక్కినభాగంబు కడమకొడుకులుం దానును గుడుచు. భార. ఆది. ౬. ౨౩౮. ఆం. భా. ౩. ౨౪.

జ : కడఁబడు, కడమపడు, కడమపెట్టు.

కడమప(వ)డు=కడఁబడు. అ. క్రి. ౧. కొఱఁతపడు, న్యూనమగు.

వ. ఒక్కత్రాడు సుట్టిన నది రెండంగుళంబులు కడమపడియె మఱియు నొక్కబంధనంబు

సంధించి వలగొనిన నంతియ కొఱంత యయ్యె. భాగ. ౧౦. పూ. ౩౮౪.

గీ. కడమవడఁ బల్కెఁ బల్కె లాకస్మికముగ, మగువ మదిరారసోన్మాదమహిమవలన. కవిక. ౪. ౧౬౩

క. ఏవెంటఁ గడమపఱుపక, దేవా మము సంతరించి తివి నీపాలం,బా వగుట దమకుఁ దగు నటు,గావున భక్షింపు పనరఁగా నేమిటికిన్. వేం. పంచ. ౧. ౫౨౬.

౨. శేషించు, మిగులు.

గీ. చదిసి రథ్యముల్ వేయింటఁ గడమపడక, యుండఁ జించి....హరి. ఉ. ౭. ౨౧౮.

గీ. అట్లు జైనుల వధియించి యచటఁ గడమ, పడినపస తులు వడఁద్రోచి .... కేయూర. ౨. ౧౦౫.

౩. అసంపూర్ణమగు, ముగియకుండు.

వ. చెఱువు కడమపడియె ననియుఁ బేదగుడులకుఁ బూజ నడువ దనియు....చెప్పి పంప నారాజీవా సంబు గుప్తాగుప్తప్రకారంబులం బంపుద్రవ్యంబు దెచ్చి....ఆము. ౪. ౫౩.

డమపెట్టు. స. క్రి. (√కడమ.) మిగుల్చు.

గీ. ....అపత్త్రికాప్ర,కార మేమియు నీ వింకఁ గడమ పెట్ట,కంతయును నాకు నెఱిఁగింపు .... ప్రభా. ౩. ౧౪౮. ప్రబోధ. ౫. ౪.

డముంత=కడవముంత. (వా. శ. ర.)

డముట్టు. అ. క్రి. (కడ + ముట్టు.) సమాప్తమగు, ముగియు; నిశ్శేషమగు, సంపూర్ణమగు.

సీ. తనసేవగాఁ బురందరుఁడు గట్టించు కెంపుల హజారము కడముట్టెనొక్కొ. కళా. ౩. ౧౩౦.

ద్వి. నేఁటితోఁ గడముట్టెనే కౌశికుండు, గాటంబుగా సల్పు కపటనాటకము. ద్వి. హరిశ్చ. ఉ. ౨౪౫౫.

గీ. శత్రువు ఋణంబుఁ జిచ్చు నెచ్చరికతోడఁ, గడమ పెట్టక కడముట్ట నడఁపవలయు. ప్రబోధ. ౫. ౪.

కడముట్టఁబడు = పారంగతుఁడగు, అవ్వలియొడ్డు చేరు.

గీ. సమధికం బైనసంసారజలధియందు, మునుఁగు చును దేలుచును గడముట్టఁబడని జనుల కెల్లను మత్పాదసరసిజములు, తెప్ప యై యుద్ధరించు నిం దీవరాక్షి. భీమ. ౫. ౧౭౦.

కడయేనుఁగు. వి. (కడ + ఏనుఁగు.) దిగ్గజము. అచ్చ. రా. బాల. ౩౮.

కడయేలిక. వి. (కడ + ఏలిక.) దిక్పాలకుఁడు. అచ్చ రా. అర. ౫౮.

ఇట్లే :- కడయొడయుఁడు. అచ్చ. రా. సుం ౧౫౫.

కడయొత్తు. వి. (కడ + ఒత్తు.) గృహవిశేషముయొక్క చుట్టుగోడయందలి కంబములమీఁది దూలము. (శ.ర.)

కడరాలు. వి. (కడ + ఆలు-ఇది 'పేదరాలు' వంటిది.) కడజాతిస్త్రీ, చండాలస్త్రీ.

ద్వి. వెలయంగఁ బెనిమిటివెనుక నిట్లుండ, వలపదా కడరాలివర్తన మొప్పఁ, గడుసాంగ మయ్యె నీగ రితభక్తియును. పండితా. దీక్షా. ౪౨. పూ.

కడతెప్ప. వి. (కడ + తెప్ప.) కనుతెప్పయొక్క కొన.

సీ. కడతెప్ప లొరయంగఁ గనుదమ్మి లర మోడ్చి.... ....నైష. ౫. ౯.

కడలి. వి. (కడలు + ఇ = అలలుకలది- క త కడల్.) సముద్రము, మున్నీరు.

గీ. కపటమత్స్యంబవై నీవు కడలిచదుమ. నైష. ౭. ౧౨౦.

కడలికూఁతురు. వి. (కడలి + కూఁతురు) లక్ష్మి, సిరి. అం. సం. దేవ. ౧౦.

కడలిరాయఁడు. వి. (కడలి + రాయఁడు) ౧. సముద్రములలో గొప్పది - క్షీరాబ్ధి. పాలసముద్రము.

సీ. ....కడలిరాయలలోఁతుఁ గన్నుఁగవిఁ. గీ....మందరంబు. మనుచ. ౫. ౪౭.

౨. సముద్రప్రభువు - నీటితేఁడు, వరుణుఁడు. ఉ. రా. ౧. ౩౧౬.

కడలివెన్న. వి. (కడలి + వెన్న) చంద్రుఁడు.

రగడ. కడలివెన్నయు వేఁడివేలుపు గాడ్పు నగ్గియు నెల్లగాములు....నీవె....అచ్చ. రా. యు. ౬౪. ఆం. సం. దేవ. ౧౫.

కడలు. వి. (బ. కడళ్లు, కడఖలు) తరంగము, అల.

సీ. తూటెడుపయ్యెద దుఃఖాంబునిధికోనఁ గడలుచందంబునఁ గడలుకొనఁగ. హరి. పూ. ౯. ౧౪౪.

(రావణుఁడు) క....అమరబలమునకుం గీఁడ్పడక నిలిచి మెఱసెను బలు,కడళ్ల కెదురైన బాతికరసేం దిరమై. నిర్వ. ౬. ౧౩౪.

సీ... జలధులు నలిరేఁగి కడఖల నభ మెక్కఁ గడఁగె ననఁగ. హరి. పూ. ౭. ౧౬౩.

జ: కడలి, కడలికూఁతురు, కడలిరాయఁడు, కడలివెన్న, కడలుకొను, కడలుకొలుపు, కడలెత్తు, కడలొత్తు.

కడలుకొ(ల్కొ)ను. అ. క్రి. (కడలు + కొను.)

౧. అతిశయించు.

క. ఉత్తర నలంకరింప ను,దాత్తాభరణాదివస్తుతతి యొసఁగి నరేంద్రోత్తముఁడు నేర్పుగల చేలి,క్షత్రియలం బుచ్చెఁ బ్రీతి గడలుకొనంగన్. భార. విరా. ౫. ౩౮౮.

క. అని ప్రియము గడల్కొనఁ బల్కిన ....సారంగ. ౨. ౮౬.

౨. పొంగు, ఉప్పొంగు.

ఆ. ....కథవినంగ నాకుఁ గౌతుకంబు, మనము నిండి గడలుకొనుచున్నది....భార. ఉద్యో. ౩. ౪౧౨.

౩. వ్యాపించు. (ఈయర్థమున 'కడ + లు + కొను '- అనియుఁ జెప్పవచ్చును.)

మ....గద్దెపొం చెదలి వీఁకం గేసరంబుల్ గడల్కొన....పొల్పొందెం దె నంభోజముల్. భార. ఉద్యో. ౨. ౧౧౦.

౪. కలుగు.

గీ. .... నిద్ర రేపు మాపు,మానియుండిన జాడ్యంబు మేనఁ బొడముఁ,గన్నుఁగవయందు నరుణిమ గడలుకొనును. దశా. ౨. ౧౩౮.

కడలుకొలుపు. స. క్రి. (√ కడలుకొను.) ౧. వ్యాపింపఁజేయు. ఈయర్థమున కడ + లు + కొలుపు - అనియుఁ జెప్పవచ్చును.)

గీ. గఱులు సారించు మీసలు గడలుకొల్పు .... మీన,వేషి పెన్నిట నిగమగవేషి యగుచు. భాగ. ౮. ౭౧౯.

౨. కావించు, కలిగించు.

సీ. రతిదేవినెప్పిఁగురారాపుఁజన్నులు గడకన్నులకు నింపు గడలుకొలుప.... గీ. ఉక్కడీఁ దయి యేతెంచెనుక్క మిగిలి,కలికిగారాబుచెలికాఁడు కలికిమదుఁడు. నైష. ౭. ౪౧.

సీ నడునెత్తి మట్టిపా లిడి తాలిక లొనర్చి కడలుకొల్పిన గొప్పజడలదింపు. శుక. ౨. ౩౨.

కడలెత్తు. అ. క్రి. (కడలు + ఎత్తు) పొంగు, తరంగితమగు.

సీ. పదపల్లవంబునఁ బ్రకటిల్లుచదలేఱు కడలెత్తిధాత్రి వెల్వాడిచి పాఱ. కాశీ. ౫. ౧౧౨.

క. కడలెత్తి మ్రోయ వెఱచును,జలనిధు లినుఁడెండగాయ శంకిలు....భా. రా. బాల. ౧౨౬.

కడలొత్తు. అ. క్రి. (కడలు + ఒత్తు) ౧. తరంగితమగు. పొంగు.

మ. నెలమేఱుల్ గడలొత్తఁ జేయుచును .... కానన మారుతంబు తనకుఁ వాంఛానుహూపఁ

బుగా, వలఘుస్వేదవినోదనం బొసఁగఁగా నాసీనుఁడై....హరి. ఉ. ౧. ౯౭.

ఉ. ....లో,నూనినరోషవార్ధి గడలొత్తఁగ ని ట్లనిపల్కె-భూవరా. భాగ. ౧౦. ఉ. ౩౨౪.

౨. వ్యాపించు. (ఇట-కడ+లు+ఒత్తు. అనియుఁ జెప్పవచ్చును.)

సీ. కరమూలములఁజిగి గడలొత్తి వల్గత్కుచో పాంత కాంతుల నొత్తరింప. హరి. పూ. ౮. ౧౬౮.

డవ. వి. (సం. ఘటః. ప్రా. ఘడో) కుండ, కుంభము.

ఆ. తిండిపోతు నీకు ఖండనం బేటికిఁ,గడవఁజేరిమనసు కాంక్ష దీఱ,నోపుకొలఁది మ్రింగి యూరక నీవింటి, కడవ యుండు మింక నడిచి పడక. భార. ద్రో. ౪. ౨౩౫. (కడవ:-అన్నపుకుండ అనిభావము.)

కడవచెవులపోటరి = కుంభకర్ణుఁడు. అచ్చ. రా. యు. ౨౨౪.

జ: కడముంత, కడవతీటు, కడవముంత, కడవబాయి.

డబఁడు. వి. (క. కణవ, కణబ.) మగగుఱ్ఱము.

క. పంచించి ప్రాణవల్లభ, గొంచక తా నుత్తరకురుకుంభినిఁ బంచా, రించినగోడిగయై వర్తించువిధము యోగదృష్టిఁ దెలిసి కడవఁడై.

క....సంజ్ఞా, కంఖాణిం జేర నరిగి కామాతురతన్. నరాహ. ౯. ౫౯, ౫౬.

డవఁబడు,కడవఁగఁబడు. అ. క్రి. (√కడచు-స్వార్థమున 'పడు') - దాఁటిపోవు - ౧. శేషించు, మిగులు.

క. నడుకట్ట లిసుకతిప్పలు, మడలు దరులు వాఁకలును గ్రమంబున నొకడుం, గడవఁబడకుండఁ గృష్ణుఁడు, పడఁతులకును యమున యాటపట్టుగఁ జేసెన్. హరి. పూ. ౮. ౩౭.

౨. గతించు, కడచు.

క. వెడపనికి నాలిఁ బంపం, గొడుకుఁ బనిచి వచ్చినాఁడఁ గ్రూరత్వమునం, గడవంబడునొకొ పని యని, కడువెసఁ బనుదెంచె నశ్రుకణములు దొరఁగన్. భార. శాం. ౯. ౨౮౧.

గీ. అటుల నిజగృహమున కేఁగి యబ్జవదన, పగలు గడవంగఁబడుటయుఁ బార్థివేంద్రు, కేళిగృహమున కరుగునవ్వేళ....శుక. ౩. ౩.

కడవఁబెట్టు. స. క్రి. (√కడచు) ౧. తొలఁగించు.

క. ఆపదఁగడవంబెట్టఁగ, నోపి శుభం బైనదాని నొడఁగూర్పను మా, కీపుట్టువునకుఁ బాండు, క్ష్మాపాలుఁడు నిన్నుఁ జూపి చనియె మహాత్మా. భార. ఉద్యో. ౩. ౬.

౨. (కష్టాదులనుండి) దాఁటించు.

గీ. ....మీదయాసుకృతాదుల, పెంపు మిమ్ముఁ గడపఁబెట్టకున్నె. భార. ఉద్యో. ౧. ౧౦౬.

కడవడించు = కళవళించు. అ. క్రి. కలఁతపడు.

ద్వి. ఎడనెడఁ గడవఁలోఁ బడఁగడచుచునుఁ, గడపడించుచు భుజంగము విజృంభింప. బస. పు. ౬. ౪౩౦ పం.

కడవతీటు. వి. (√కడవ.) తుడుము, వాద్యవిశేషము. (శ. ర-కడువతీటు అని. చి. ని. బ్రౌ.)

కడవన్నె. వి. (కడ+వన్నె.) ౧. (బంగారముయొక్క) చివరవన్నె, పదియాఱవవన్నె; పదియాఱవవన్నె బంగారము.

సీ. కడవన్నె తళుకుబంగరుకోట....దశా. ౧. ౨౬౨.

సీ. కడవన్నె గిండ్లొకో గజనిమ్మపండ్లొకో సుదతీ లలామ వక్షోరుహములు. ఇందు. ౨. ౧౫౮.

కడవన్నెగుబ్బలి = కనకాద్రి, మేరుపర్వతము. ఉ. రా. ౭. ౧౧౦.

కడవముంత = కడముంత. వి. (కడవ+ముంత) చిన్న మట్టిపాత్రము. హంస. ౯. ౧౧.

కడవబాయి. వి. (కడవ+బాయి.) కుమ్మరి కడవలు చేయుట కుపయోగించెడుబాయి. హంస. ౯. ౫.

కడవసము=కడాసము, కళవసము, కళాసము వి. ధార్యచర్మము, ధరించుటకుపయోగించు తోలు.

క. కడవసములుఁ గోలలుఁ గ,ప్పడములు వీరల ధనంబు....భార. ఆది. ౬. ౨౨౫.

చ. జడలను బెంచుచుం గడవసంబులు గట్టుచు.... భూమి జనించినట్టియా, మృడుఁడను గాను.... పార్వ. ౧. ౧౪.

కడవాఁడు. విశే. (కడ + వాఁడు) ౧-సమీపమందుండు వాఁడు-సేవకుఁడు,

(నకులుఁడు ధర్మరాజుతో నన్నమాట) క....నాలోంటి విధం, బామనుజేశ్వరుఁడడిగిన, నే మీకడవాఁడనందు ....భార. విరా. ౧. ౯౭.

(౨-క - అర్థమునకుఁగూడ నిది యుదాహరణము.)

౨-చివరవాఁడు-(క) కనిష్ఠుఁడు.

సీ. గారాపు మీతల్లి కడవాఁడఁగాని నేగణుతింపఁగడ వాఁడఁ గాఁజుమయ్య. మనుచ. ౫. ౪.

(ఇటసోదరులలోఁ గని ఁడు అని భావము. ఇది ౩. అర్థమునకుఁగూడ నుదాహరణము)

(చ) అంత్యజుఁడు, చండాలుఁడు.

మ. జడుఁడో భిక్షుఁడొ విప్రుఁడో వృషలుఁడో జ్ఞానాఢ్యుఁడో సిద్ధుఁడో, కడవాఁడో యనుచున్.... మల్లభూ. వైరా. ౯౭.

శ్లో. చండాలః కిమయం....సం. భర్తృ. వైరా. ౯౭.

౩ - దూరపువాఁడు-అన్యుఁడు, పెఱవాఁడు. (చూ. ౨. అర్థము.)

కడపీను. వి. (కడ + పీను) చెవితుద.

మ. పదియార్వన్నె పసిండిపట్ట మవనీ పాలావతంసంబునె, న్నుదుటంగట్టె లతాంగి యోర్తు కడపీనుల్ సోఁక నేర్పొప్పఁగా....నైష. ౭. ౫౩.

కడవెళ్లు. స. క్రి. (కడ + వెళ్లు) దాఁటు, తరించు.

గీ. విరహవారిధి నేఁగడవెళ్ల నెపుడు. పారి. ౩. ౧౨౪.

అ. క్రి. సమాప్తమగు. (శ. ర.)

కడవోవు. అ. క్రి. (కడ + పోవు) ఉడిగిపోవు.

క. ....పాయంబొకనాఁ, డుడివోవుట గలిగిన మదిఁ, గడవోదుగదే మనోజగర్వం బెపుడున్. శివయోగ. ఉ. ౩౩ పొ.

కడవ్రేలు. వి. బొ. (కడ + వ్రేలు) చిటికెన వ్రేలు, కనిష్ఠిక.

(శివుఁడు) చ....శీతవసుధాధర కన్యక ముద్దుఁగేలుదా, మరకడవ్రేలు పట్టుకొని మన్ననఁ దిన్ననికిం బ్రసన్నుఁడై. కాశీ. ౩. ౧౨౦.

కడసంజ. వి. (కడ + సంజ.) సాయంసంధ్య, మలుసంజ. కళా. ౮. ౧౦.

కడాని(నీ). వి. ౧. బంగారము, కాంచనము.

ఉ. మేలికడానిడాల్డాయలు మీఱెడు జాబిలి జాల మేడలో. నీలా. ౧. ౧.

క. చిత్తజుఁడను దొమ్మరిలాఁ, గత్తి వడిందూఁటి చనఁగ నిడినకడానీ, బెత్తపు వలయములో యన, బిత్తరి తాటంకయుగము బెడఁగై తోఁచెన్. చం. రా. ౩. ౪౯.

౨. మేలిమి బంగారము.

చ. మినుకుఁగడానిబంగరువుమేడలసోరణగండ్లవెంట. .... నీలా. ౧. ౨౯. ఆంధా. ౨. ౨౬౯.

కడారము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. పింగళ వర్ణము కలది, కపిలవర్ణముకలది. ౨. గర్వించినది. ౩. నిస్సారము. వి. అ. పుం. ౧. పింగళవర్ణము. ౨. రూక్షత్వము. ౩. శూలము. న. జలము.

కడారుఁడు. సం. వి. అ. పుం. భృత్యుఁడు.

కడాసము=కడవసము.

సీ....ధార్యచర్మనామము కడాసము కడవసమన.... ఆం. భా. ౨. ౧౬౬. (ప్రాఁత ప్రతిపాఠము.)

కడి[1]. వి. ౧. కబళము, ముద్ద; (గోమయాది) పిండము.

సీ. కమలజాండము నొక్కకడి చేసికొని మ్రింగ

నరుదెంచుచున్న కాలాంతకుండొ. భా. రా. యు. ౧౪౬౭.

గీ. కదేఁడుమెతుకులకై యింతకష్టపడెదు. కుచేల. ౨. ౧౧౨.

క. కడి మాడ చేయుభోజన,మిడుదుము భిక్షాటనం బి
దేలా నీకు౯. ధర్మ. ౩. ౩౯. (కడిమాడచేయు :- మిక్కిలి విలువగల అనిభావము.) శేష. ౧. ౧౦౦.

(వ్యవ) ఆవు రాత్రి నాలుగుపేఁడకళ్లు వేసినది.

౨. ఆహారము, తిండి.

క. తడి గంట నెపుడుఁ దఱుఁగక,కడి దఱుఁగఁగ
వడియుఁ దటిఁగి గాసి౯ బుదమి౯,బడినఁ గన
రాక మంచపుఁ, దొడుగబ్రై రట్టె డుజలతో నే
మందు౯. మసుచ. ౩. ౧౩౧.

ఓరెంపుఁగళ్లు = అన్నపిండములు.

ఆ. కలఁక మీఱ మిగులఁ గన్నీరు నించుచుఁ, గొంత
దడవు నొగిలి యంత జతన,మొనర నుపులు నీళ్ల
నోరెంపుఁగళ్లను, మొదలుగలుగుచెయ్వులదనఁ
జేసి. అచ్చ. రా. అయో. ౧౧౨.

జ : కడికంచము, కడిగొను, కడిమెత్తు.

కడి². వి. సువాసన, సుగంధము.

సీ. కబళపరీమళక్షత్యర్థములయందుఁ గసుపట్టుచుండు
ను గడి యనంగ. ఆం. భా. ౩. ౬౧.

౨. దుర్గంధము.

(గజవర్ణనము) సీ. కడి వోవ, నొదళులు గడిగి నవా
శ్వత్థవల్కలరసములు వఱలఁ బూసి. కు. సం. ౧. ౯౮.

జ : కడివోవు.

డి³. వి. క్షతి, గాయము. ఆం. భా. ౩. ౬౧.

డిఁది. విశే. (క. త. కడిదు) ౧. గొప్పది, అధికము; పెద్దది.

చ. ....ఉన్మదకరినైన నుగ్రమృగనాథునినైనను గిట్టి
ముట్టి చెట్టిదముగఁ గాలఁ గేలను గడింది
మగంటిమి యుల్లసిల్లఁ బట్టుము .... భార. విరా. ౧. ౮౩.

ఉ. ....కడిందిగ స్రుక్కి....హరి. ఉ. ౨. ౬౭.

సీ. ....కడిఁదితొమ్ము....రామా. ౬. ౧౧౪.

ద్వి. కడిఁదికొమ్ములపోటు .... రం. రా. సుం. ౨౪౪ పొ. ౧౩ పం.

౨. గంభీరము, లోఁతైనది.

(రాముఁడుసముద్రునితోనన్నమాట) ద్వి. కడగానరాని
నీకడిఁది చిత్తంబుఁ, బడయుటకై నేను బడియున్న
వాఁడ. రం. రా. యు. ౩౦౭ పొ. ౬ పం.

ద్వి. కడిఁదిచిత్తంబు చెదరంగ . . రం. రా. యు. ౩౦౩ పొ. ౧౬ పం.

౩. కఠినము, తీక్ష్ణము; దారుణము.

ఉ. భావములో నదంభ యగుభక్తికి సంతస మందు
దొండె నొం,డే విధియింపుఁ డిప్పుడ కడిందిగ దం
డము దప్పు గల్గెనే౯. నైష. ౪. ౧౧౩.

చ....కడిందివేసవి౯. ఆము. ౨. ౬౪.

చ....పుష్పాది నీపదాంబుజం, బెటువలెనోర్చెనమ్మ త
రుణీ తగునమ్మ కడింది చెయ్దముల్. పసు. ౩. ౧౨౧.

౪. అసాధ్యము, అశక్యము.

సీ....అవిచారముఖ్యంబు గాన లోకంబు మెప్పించుట
కడిఁదిగాదె. నిర్వ. ౧౦. ౧౪౨.

ఆ. నవసి పొవసి యనుదినముఁ బరప్రేష్యులై, యునికి
దలఁప నర్థమునకచూపె, యట్టిదుఃఖలబ్ధ మైనయ
య్యర్థంబు, విడుచు టెవ్విధమునఁ గడిఁదిగాదె.
భార. అర. ౬. ౧౧౧.

వి. ౧ కడిమి, శౌర్యము.

సీ....కడిమి యుక్కు కఱకు గట్టి కడిఁది. గీ. నాఁగ
శౌర్యాభిధానంబు గాఁగఁ బెంఁగు. ఆం. భా. ౨. ౨౨౧.

౨. ఆపద, ఇక్కట్టు.

క. వడిఁ బోయి మీర లిప్పటి, కడిఁదికి నేమాంస

మైన గ్రక్కునఁ గొనిరం, డడసేయ కనుచు ననిపిన... నా. పంచ. ౧. ౩౭౬.

కడిఁదిజడదారి = ధూర్జటి, శివుఁడు.

(చంద్రవర్ణనము) గీ. కడిఁదిజడదారిసిగపూవు గళలప్రోవు. కృ. శకుం. ౧. ౨౨.

కడికంచము. వి. (కడి¹ + కంచము) భోజనపాత్రము, అన్నము తినుకంచము.

(శివవర్ణనము) చ. కలుషలరాజు పువ్వు కడికంచము బ్రహ్మకపాలము.... శిర. ౨. ౭౫.

కడికండ(ము)లు. వి. బ. (కండ²లు + కండ²లు - క. కడికణ్డ) ఖండఖండములు, ముక్కముక్కలు.

మ... కురంగాంగముల్, గడికండంబులు చేసి... భాగ. స్కం. ౯. ౧౮౪.

సీ. కడికండలుగ శిరఃకంఠంబు త్రెయ్యుండు గద సాగఁ బట్టినఖడ్గధార. కాశీ. వె. ౧౫౨. కాశీ. ౨. ౯౯.

కడిగొను. స. క్రి. (కడి1 + కొను.) కబళించు, మ్రింగు.

క. చిచ్చుఁ గడిగొనఁగ వచ్చెను, చిచ్చును మాపన్నపడినశివుసమ దక్కన్. భాగ. ౮. ౨౪౬.

కడితము. వి. (సం. ఘట్టితమ్. ప్రా. ఘడిత. క. కడిత. త. కడిదమ్) గుడ్డమీఁద చిగురుతోఁ గలిపిన మసి పూసి నల్లనగిచి అట్టలుగాఁ జేసి వానితో నేర్పఱచిన లెక్కలపుస్తకము. (పలకమీఁదవలె నే యీ యట్టలమీఁద బలపముతో వ్రాయుదురు)

ఉ. దక్కఁగ వ్రాసితి న్మను పటమ్మునయందు సుశర్మపాపముల్, లెక్క మొఱుంగరాదు లవలేశము వానికి నట్టిప్రాంతయం, దక్కజ మిప్పు డొక్కటియు నక్షరరూపము లేదు దేవ నేఁ, దక్కడితంబు గట్టియుడినట్టుల యున్నది కప్పు దేఱుచున్. పాండు. ౫. ౭౦.

సీ. కపణముల్ నానౌము ల్గలకట్టుచుం బిరోతము క్కకడితంబు ... హంస. ౨ ౨౨౬ (రూ. కణితము. బ్రా.)

కడితి = కణితి. వి. గోకర్ణమృగము, కడఁజు.

వ... అడవులు చొరం బాఱుపిడికడితికదుపును దసపికి విఱిగి పడినపిటపిటపంబులన్.... మనుచ. ౪. ౩౭.

మ... మృగేంద్రుక వ్రాతముల్ గదుపుల్ చికొ్క గజాళి చొక్కె... సారంగ. ౧. ౧౦౭.

కడితులము. సం. వి. అ. పుం. ఖడ్గము, కత్తి.

కడిమి¹(మి్రి). వి. (√ కడు—త. కడుమై) ౧. బలము; పరాక్రమము, శౌర్యము.

గ... నాకడిమి వినుము...

ఉ. క్రన్నఱ నొక్కఁడొక్కరుఁడ కాఁడు నురాసుల నెల్ల నొక్కఁడై, వచ్చిన నీవ చూడఁగ నవార్యబలోన్నతిఁ జేసి వారలన్, వ్రచ్చి పఱంచు... భార. ఆది. ౬. ౧౯౭, ౧౯౯.

క. ఆరాజమణిసునాథుఁడు, మారుఁడు సౌందర్యమునఁ గుమారుఁడు కడిమిన్. రసిక. ౧. ౫౩.

మ... సురేశ్వరుని గడ్మిం గిట్టి తున్మాడ నో, పినపుత్రుం దగ నిత్తు నీకు... భా. రా. బాల. ౪౭౬. ఆం. భా. ౨. ౨౨౧.

౨. సంకోపాయము.

గీ. ఏఱు నిలుపఁ గే శ్రాగ్గుట యుచ్చకంబు, మత్తకరిఁ గొరళించుట మాయఁ జేఁగ, కొండ నెత్తించి తగదు డీకొనుట కడిమి, కాన నధముని యెడ మేలు దాన మంత్రు. కవిక. ౨. ౩౭.

౩. ఆధిక్యము, గొప్పతనము; అతిశయము.

చ. నెరవున లావునం గడిమి బీరమునం గొలుపొందు రాచదే, వర... యయా. ౨. ౧౨౫.

గీ. కినిసి నూఁకటికడిమి నయ్యానిలసుతుఁడు. ఉ. రా. ౫. ౧౦౧.

విశే. అధికము, పెద్ద.

నగడ్ కలిగొట్టుఁ ప్రాఁకువేమ్రాలె నీకుఁ దఱ చె

దను, నలినాక్షి కడిమిగండమున కే వెఱచెద
ను. మనుచ. ౩. ౭౪.

కడిమి². వి. (సం. కదంబః) నీపము, కడపచెట్టు.
గీ. కడిమి చిగిరించె...పాండు. ౪. ౨౧.
గీ. కడిమిపూఁదోఁటలో నామగరితోఁ దలఁతు.
అచ్చ. రా. ౧. ౨.

కడిమిడి. విశే. పచ్చికకలది (నేల.)
వ. ... పచ్చనికడిమిడిపట్టునఁ జటాయువుం
దలంచి దర్భపూరంబుగాఁ బిండంబు వెట్టి
...భా. రా. అర. ౨. ౩౬౪.
శ్లో. శయనాయ పరో రామో గమ్యో హరితశా
ద్వలే. సం. రామా. అర. ఉ. ౩౪.

కడియ(ెం)ము. వి. (సం. కటకం. ప్రా. కడఅ. త. కడయమ్. క. కడగ.) ౧. వలయాకారముగా నుండు హస్తభూషావిశేషము; పాదభూషావిశేషము.
సీ. కడియంపుఁబాములు కకపాలలో నున్న భూ
తి మైఁ జికిలిన బుఱ్ఱ సివఁగి. హర. ౫.౧౬.
ఉ. మేలిపసిండిగాజులును మేలిసఁగుచ్చులకీలు-
డెంపు డా, కేలు మెఱుంగుకడ్డియపు క్రేవ
సుఁ దాల్చుచు...విజ. వి. ౧. ౬౫.
సీ. ఇనుపకడెంబులు....శు. హరి. ౪. ౧౫౬.
సీ. కాలికడియ ముమా. పారి. ౪. ౬౨.
౨. భక్ష్యవిశేషము.
వ. ...పచ్చడులుం గచ్చడులును బజ్జులుం గిజ్జు
లును వడియంబులుం గడియంబులును..కాశీ.
౬. ౧౯౫. (చి. ని. పా.)
కడియపుట్టు =కడియమునలె వృత్తాకారమైన
భక్ష్యవిశేషము.
చ. ... నడుఁకక బాల్యచాపలమున న్నవనీమృతి
ప్రేలఁ బొక్కపుఁ, గడియపుట్టుచుఁ
బ్రజగజ్జను లచ్చెరువందె చూడఁగఁ, గృష్ణదపటి
కొండపాంపు లెఱుఁగం బరిలించి కటిందము
హారివై, న్గాడుమ...వేం. పంచ. ౧. ౬.౫౯.
౬. ౯౧.

కడిమెత్తు. అ. క్రి. (√కడి¹)-ముద్దమెత్తు-భోజన
ముచేయు.
క. అత్తదయామతిఁ దనకడ, నత్తమిలక నిద్రవో
వదహరహమందుఁ, బొత్తునఁ గుడువక తాఁ
గడి, యెత్తదు తజ్జనని యింత కేమయ్యెనొకో.
రాజ. చ. ౨. ౩౪. శివ. సా. ౪౬౯.

కడిలము. వి. వృక్షవిశేషము*. (శ. ర.)

కడివోవు. అ. క్రి. (కడి² + పోవు) ౧.-వాసనపో
వు-వాడిపోవు.
క. పడఁతికిఁ గన్యాత్వం, బెడలినఁ గొఱయగు
నె నెండి యెవ్వరికైనం, గడివోయినపువ్వులు
మఱి, ముడుచునె గసిమఁడగు వాఁడ మోహ
వివేకా. భోజరా. ౪. ౨౨౪.
క. కలయఁ గడివోయి యెందుం, జలితములై రా
లె నాకసం బనువ్రానం, గలపుష్పము లనఁ దా
రక, ములు గానఁగరాక యడఁగిపోయెం గో
ర్కెన్. హరి. పూ. ౯. ౧౬౨.
౨ తఱుఁగు, తగ్గు; చెడు.
ద్వి. అలికంబు సెమరింప దలకలు కమర, వెలనవ్వు
గడివోవ దెసఁగదు దప్పి. ద్వి. హరిశ్చ. పూ.
౨౦౧౪.
గీ. సంతసము గడివోని వాసనలు గలుగు, పారిజా
తమహీజపుష్పములు ముడిచి. వి. పు. ౯. ౧౨౨.
చ. పడఁతి కుమారచంద్రుకరపల్లవమున్ దన
చన్నులోయిపై, నిడి పులకించి కన్నుఁగవ
యించుక యించుక మోడ్చి వెండియుం,
జిడిముడిపాటుతో నతని చెక్కులు నొక్కు
చు మోము ద్రెస్సలం, బుడుసుడు నుండెఁ బా
ల్తిగడివోయిన నిండుకలజ్జలావునన్. శు.
హరి. ౫. ౨౦౨. (వీరేశ. పా.)

కడిసెలము. వి. మత్స్యవిశేషము. హంస. ౪. ౧౯౬.

కదు. ప్ర. అవ్య. (వృత్తియందప్పపరమైనపుడు
'దు' 'తు' గామారును- ఉదా: కట్టునుక, కట్టె

త్రి,కట్టెదురు- 'కడునిమ్ముగా' మున్నగుపట్ల 'కడు' వ్యస్తపదముగా గ్రహింపనది.) అత్యంతము, మిక్కిలి.

మధ్యాక్కర. కడునిమ్ముగా దున్ని...భార. ఆర. ౧. ౨౩౫.

క. కడునధికుతోడఁ బోరినఁ, బోడిచిన నోడిచినను బురుషపురుషగుణంబే, కృడుఁగాక హీను నోడుచుట, కడిఁదియె పౌరుషము దానఁ గలుగునె చెపుమా. భార.సభా.౧.౧౨౩.

ఉ....కడుఁగాఁరసంబునన్. పారి. ౧. ౭౭.

చ....పలుదమ్మికెంపులన్,జిగితలుపుల్ గడు స్వఅయముఁ జెన్ను సెరిగ్గఁగఁ బ్రోల నెన్నడన్. నీలా. ౧. ౩౦.

రగడ. కట్టింపము....సుచేల. ౧. ౨౩.

గీ....కట్టుచుఁగు...కాశీ. ౭. ౧౮౧.

ద్వి. కట్టర్థి...పండితా. పురా. ౧౨౩. పా.

క. కట్టులుక...నీలా. ౧. ౭౯.

చ....కట్టెదురు...భార. విరా. ౧. ౧౨౯.
(ఇట్లే ఇతరములు గ్రహింపనది.)

జ. కట్టాణి,కట్టాయితము, కడిమి1, కడుకొను, కడుపేడు.

కదు(దూ)ఁదురు. వి. (సం.గండోలీ.) కందుఁగ.

సి. కదుఁదుకీఁగయుఁబోతె వడిఁ దోఁకీ కలచి యూకస్తూరిదుప్పల గాప్రపట్టు. సారంగ. ౧. ౯౨.

సీ. కదుఁదుర్లనిడుతుట్టెగతిఁ జోంగతోఁ బాండురత ముంచుకపిలకూర్చంబువాని. ఆను. ౬. ౧౯. (ప్రాంతప్రతి. పా.)

వ....దండశూకంబువలనం బరగృహవాసంబును నూర్ణనాభివలన సంసారపరిత్యాగంబును గణుందురువలన లక్ష్యగతజ్ఞానంబు విడువకుండుటయును ననం గలవీనిగుణంబు లెఱింగి... భాగ. ౧౧. ౯౯.

కదుకొను. అ. క్రి. (√కదు) ౧. అతిశయించు, మెండుకొను. (ఈయర్థమునఁ బాదపూరణముగాఁ గూడ నుండును.)

క. నెల యూలిసలపు కదుకో, నెలకు స్వగ లేక వాఁడు నెసఁటీకటులన్, గలవారియిండ్ల చెఱులఁ, గలవార పుసొమ్ము వెరఁజి కైకొనఁ జొచ్చెన్. శేషగ. ర. ఆ. (శ. ర.)

క. పుసమియు రాజ్యము బంధుల,విడిచి మృగావళులఁ గలిసి విపినంబులలోఁ,గదుకొని మాయు క్లేశములఁ,బడినవారలు గలరె యొరులు పదునాల్గేండ్లు. భార. ఆర. ౨. ౬.

౨. కడఁగు, పూను, యత్నించు; ఉపక్రమించు.

చ. ... ఎట్టులుఁ,గదుకొని శత్రులం జెలువఁ గాంచుట కార్యము రాజనీతిమై. భార. ఆది. ౬. ౧౧౯.

క. కదఁగి స్వకోపముఁ దెసుడం,బదఁగి వడిన్ నైవి నానుపానంబునఁ గేఁ,దృప్త వానితోముఁ దాఁకెం,గదుకొని యసురయును దేచి కదు నుద్ధతుఁడై. భార. ఆది. ౬. ౩౦౨.

(పద్యగానున్న మాటలు) చ. కదుకొని కామినీజనులకౌఁగిలి నేమయుండువాఁడ నా,కొడుకుఁ ... స్తనం గుడుపఁ గొంకక యేమని ... పా... ౧. ౧౦౮.

కదుంగు(ఁగు). స. క్రి. (త. కడుపు) క్షాళనము చేయు,శుభ్రము చేయు; ప్రక్షాళించి తొలఁగించు; తొలఁగించు.

గీ. గోత్రమూర్తాదిఁ బట్టదాఁ గడిగినాఁడు. కాశీ. ౩. ౩౦.

చ. అడుగులు గడ్గి...భార. అశ్వ. ౪. ౨౨౩.

(వ్యవ) కాళ్లఁబుఁడు కడిగివేసికొనుము.

సీ. కడుగు నెవ్వనికీర్తి కార్తికీతిథినిశానాథబింబంబు వెన్నెలడిమికందు. నైష. ౭. ౧౦౫- వసు. ౧. ౬౨.

౨. బియ్యము మున్నగునవి కడిగిననీరు, తండుకిణము, కుడితి.

సీ. తండులక్షాళనోదకము రాజిల్లుచు గుడితి య
నంగను గడు గనంగ. ఆం. భా. ౨. ౨౪౧.

కడిగిపెట్టు = కడిగివేసిన ట్లేమియు లేకుండఁ జేయు.

గీ. తులసిపోఁగులు మొదలుగాఁ గడిగిపెట్టి, చి
క్కు బాకీలు పిదప నిశ్శేషపఱిచె. నిగం. ౨. ౧౧౬. ('లడ'లకు ప్రాసము.)

(వ్యవ) వానికి ఇల్లంతయుఁ గడిగిపెట్టినాఁడు= ఇంటిలోనియాస్తి యంతయు వాని కిచ్చి వేసినాఁడు.

జః కడుగుడు.

కడుగుడు. వి. (√కడుగు) ౧. కడుగుట ౨. పదఁగట్టుట, శోధనము.

సీ....పదఁగట్టు గాలింపు కడుగు చేయు. గీ. పఱు
పదఁగ శోధనాభిధ పదఁగుచుండు. ఆం.భా. ౨. ౨౪౨.

కడుజు=కణుజు (శ. ర.)

కడుపు(ప్పు). వి. (సం. గర్భః. ప్రా. గబ్భో) ౧. ఉదరము, కుక్షి, పొట్ట.

క....ఎచ్చోటఁ గడుపుఁ బ్రోచుకొనియెదము౯. భార. విరా. ౧. ౨౬౪.

క....పానీయంబుల౯, గడుపారఁ ద్రావె...వేం. పంచ. ౧. ౩౬౩.

చ....పసుజుప్రేవులు తోఁడుచు గాడ్పుకడ్పు
లో, సుదుకులు కోఁడుదు౯ వదుణుగుండియఁ
దేఁడుచు...కవి. ౫. ౧౨౩.

ఆ...పేదయై, కడుపుకొఱకుఁ బాతకములు చేసి,
రౌరవమునఁ గూలు...కేయూర. ౩. ౨౯౩.
(కడుపుకొఱకు=ఉదరపోషణార్థము.)
హరి. పూ. ౫. ౨౨౧.

౨. గర్భము, చూలు.

ఉ... జారుశశిఁ బొందికటా కడుపేల దెచ్చు
కొం, పెగ్గు దలంపఁగా నలద ... భాగ. ౯. ౩౭౪.

౩. గర్భాశయము.

క...లేడికడుపునఁ బులి పుట్టునె...భార. ఆది. ౬. ౫౪.

(వ్యవ)వాఁడు నన్ను తనకడుపునఁ బుట్టినబిడ్డకంటె ఎక్కువగా చూచుకొనుచున్నాఁడు. (కడుపునఁబుట్టినబిడ్డ=ఔరసుఁడు.)

౪. గర్భస్థపిండము, భ్రూణము.

క. దైతేయకామినీసం, ఘాతముమగ మొలక లై
నకడుపులు డిగ సం, కేతించినట్లు చక్రము,
పాతాళంబునకు నరుగఁ బ్రతిష్ఠ్యాసి౯.
ఉ. హరి. ౩. ౧౫౭.

చ. కడుపులు దింప...ముక. ౨. ౨౮.

గీ. దేవకీదేవి కడుపులోఁ దేజరిల్లు, దీప్తగర్భంబు
మెల్లన తిగిచి యోగ, నిద్ర రోహిణికడుపున
నిలిపి చనియెఁ, గడుపు దిగె నంచుఁ బౌరులు
గలఁగఁబడఁగ. భాగ. ౧౦. పూ. ౬౨.

౫. సంతతి, సంతానము.

(వ్యవ) నీయమ్మకడుపు చల్లఁగా మంచిమాట చెప్పినావు.

గీ. సిరియును నాణియు మొదలైనసుకృపురంధ్రు,
లిట్లు గడుపు చల్లఁగా నభిలషించి, నిగమ
ములఁ గొల్తు రెవ్వని నిత్యకలన, నట్టిభీమేశు
నిమ్ముఁ గొల్తు మహావహంబు. భీమ. ౪. ౭౨.

కడుపంటు=కడుపు (ఆఁకలిచే వెన్నునకు) అంటుకొనిపోవు.

గీ. పెంటపొగ్గళ్లలోఁ గడుపంటి శ్వశ్రు, వలన
ములఁ గ్రుక్కుజీర్ణోత్తుపుల...ఆము. ౬. ౧౩.

కడుపుఁ గక్కుఱితి (కక్కుర్తి) = ఉదరపోషణాశ.

చ. తపములఁబట్టి యేను సతతంబును బోదుము
పానిపిటికి౯, గడు మఱి చాలుమిం గడుపుఁ

గక్కుఱితిరా సురలోకనాథ... ప్రభా. ౧. ౧౧౮.

సీ. కడుపుఁగక్కుఱ్ఱితికిఁ గావికోకలు కట్టి యతుల మంచును భిక్ష లడుగువారు. పలా. ౧౨. ౧౦౬.

కడుపుచల్లకదలకయుండు=శ్రమపడకుండు.

క. మ్రొక్కెదము సామి నీవయ, చెక్కెదవుం బ్రొద్దు పొడుచు టెఱుఁగక నీవే, చెక్కని యుండుము దాయలు, గ్రక్కతిలక గడుపు చల్లకదలకయుండన్. రామా. ౨. ౬.

కడుపుచేటు:-ప్రసవవేదనపడ్డ తల్లికి కన్నందులకు ఫలము లేదనిభావము.

గీ. కోరి గంగాజలంబులు గ్రోలఁ జేసి, కలుగ నేటికిఁ దల్లులకడుపుచేటు. జాహ్నవీ. ౧. ౪౯.

కడుపుఁజిచ్చు=కడుపుమంట, ఆఁకటిబాధ.

వ....ఏ నతనంబుఁ గానక గానకకన్నులుక్కెన్నియన్....కనికరం బుడిగి కడుపుఁజిచ్చునకు వ్రింగం బడుముకొనుచు... మను చ. ౫. ౨౭.

కడుపునిండిన బేరము=అక్కఱలేని బేరము, వేడుక బేరము. (వా.)

కడుపుకూడు=ఆఁకటికి చాలినంతమాత్రము తిండి.

ఆ. ఏను గట్టివాఁడఁ గాన నా కెవ్వరు, కడుపుకూడు వెట్టి కట్టఁ జీర, యిచ్చి నాకతము చేసుదు రట్టివా, గలుగఁ బనులు చేసి ... భార. విరా. ౧. ౨౫౦.

కడుపు(డ్పు)నఁబెట్టు=(శిశువులకు)ఉగ్గుపెట్టు.

సీ. వేఁపాకు గోరంటవిత్తులు గాఁగ నైచుఁ బోసి మాన్పుచుఁ గడుపునఁబెట్టు. ఇందు. ౨. ౧౫.

గీ. మునుమునను గడ్పునఁ బెట్టి మూఁకజిడ్డు, మోమునను మేనఁ జమిరి... హరి. పూ. ౫. ౧౯౪.

(సా) కడుపులోఁజేపట్టి కలఁచినట్లు

ద్వి. కడుపులోఁ జేవెట్టి కలఁచినట్లైనఁ, గడుభయంబునఁ బొంది కన్నీరు దొఁగఁగ. ద్వి. హరిశ్చ. ఉ. ౧౬౨౭.

కడుపుమీఁదఁగొట్టు=వృత్తిచ్ఛేదము చేయు, జీవనాధారముపడఁగొట్టు. (వా.)

కడుపుఁగట్టుకొను=(లోభాదులచే) తిండిమానుకొను. (వా.)

కడుపులోఁబెట్టుకొను=౧. ఆదరించు. ౨. మఱవకుండు, జ్ఞప్తిలోనుంచుకొను. ౩. వెల్లడింపకుండు.

కడుపుకండవిత్తు=కండకొమ్మువలె కడుపు మిక్కిలి ఫలించు, వంశవృద్ధియగు.

క. అడుగఁగ వలసినయది యే, నడుగుదు వినవలయు నమ్మలారా చెక్కిడి యిటుఁ దేక యేటికి, విడిచితి నీకడుపుకండవిత్తుగ వాంఛ. ప్రభా. ౪. ౪౧.

జ: కడుపుబ్బు, కడుపుమంట, కడుపూఁడు.

కడుపుబ్బు. స. (కడుపు+ఉబ్బు.) ౧. కడుపుఉబ్బరించి యొకరోగము, ఆనాహము. (ఇందు మలమూత్రబంధము కలుగును.)

సీ. కడుపుబ్బు నాఁగను నడరు నానాహాఖ్య. శం. భా. ౨. ౧౨౮.

౨. ఈర్ష్య.

ఉదా: నా కు నన్నుతిట్టి నకడుపుబ్బు తీర్చుకొన్నాఁడు.

కడుపుమంట. వి. (√కడుపు.) ౧. కడుపుబాధ; క్షుద్బాధ.

ఉ. అక్కట వోసితోఁట యిది యైనఁ బదియు ఫలంబు లిమ్ము యా, కొక్కమనాఁకఁ గోరితిఁ గడు నన్నుడు చేలను వచ్చి యెవ్వరో, మక్కువచేక నాకడుపుమంటయుఁ బుచ్చికొనంగఁ బూని యు, చక్కెరవంటిపండ్లు తినసాగి రటంచుఁ గృశించు నెంతయున్. శుక. ౩. ౨౭౫.

౨. ఈర్ష్య.

ఉదా: నాకు లాభమువచ్చినదని వానికిఁ గడుపు మంట.

కడుపూఁద. వి. (కడుపు+ఊఁద.) ౧. మలమూత్రములు బంధించి కడుపుబ్బరించెడుపశురోగ విశేషము.

ఆ. నరిడి పుప్పి కప్పనావురు గడుపూఁద, యదు
రుఁద్రిక్క యనఁగ నడరి మఱియుఁ, దెవులు
లెన్నియేనిఁ దవిలి యెంతయు మహో,గ్రం
బులయ్యెఁ బశుగణంబునందు. హరి.పూ. ౬. ౮౫.

౨. కడుపుబ్బు, ఈర్ష్య. (శ. ర.)

కడుపేడు. వి. (కడున్ + పేడు) మేఁదరవాఁడు కట్టుకట్టెడుసన్నని వెదురుపేడు. (శ. ర.)

కడుపు=కడుగు.

గీ. ఆజ్యతైలాభ్యక్తేతభాండానములకు, నీర్లనిసు
లనొండె పేన్నెల్లనొండెఁ, గడున నాఁతఁ గో
మిననొండెఁ గలుగు శుద్ధి. మార్క. ౩. ౨౫౮.

కడ్డాయము. వి. (క. కడ్డాయ. త. కట్టాయం.) బోను, బలాత్కారము. (శ. ర, బ్రౌ.)

కడ్డి(డ్డీ) వి. (సం. ఘటికా. ప్రా. ఖడిఆ. క. కడ్డి. త. కట్టి) ౧. బలపపుఁగోపు, పలకపుల్ల. (శ. ర.)

౨. పాళము, బంగారమున్నగువానికడ్డి, శలాక.

గీ. కడ్డి యనఁగ సలాక నాఁగను శలాక, యమ
రు... ఆం. భా. ౨. ౨౭౫.

కడ్డివత్తి=అగరువత్తి.

క. ధూపంబు కడ్డివత్తులు, దీపంబు నొసంగి... శుక.
౨. ౩౯.

కఢాకు. వి. శస్త్రచాలనభేదము, కత్తివిసరులలో నొకటి.

వ.... కఢాకు ఘాటు దాడు ఝాటు మొదలుప
మనాలుగువిసరులు... ప్రబంధ. ౭౮.

కణ. సం. వి. ఆ. స్త్రీ. ౧. ఒకానొ[illegible] మక్షిక. ౨. పిప్పలి. ౩. జీరకము, తెల్లజీలకఱ్ఱ.

కణఁకు. వి. అగ్గి, నిప్పు.

గీ. సారిది విహరించుకపులోకచోటఁ గూడి, క
డిఁదిచలిచేత మేనులు గడు వడంక, రాత్రి
మిణుఁగురుఖద్యోతరాజిఁ జూచి, కణఁకు
గాఁబోలు నని సీఁకు గాఁచుచుండ. నా. పం
చ. ౧. ౯౯.

కణ(డ)జె(ము). వి. (సం. కంజః. క. కణజ) ౧. ధాన్యాదులు దాఁచుకొనుకొట్టు; గాదె; సోణక.

గీ. ... అరిరసకారులఁ, జూచి గోపురములను పంట
సాలయుఁ గణఁజంబుఁ గట్టించుటను మాన
సమునఁ దలఁచె. పద్మ. ౫. ౭౬.

ద్వి. కణఁజంబు లాడి గాఁ గలుగుసంపదలు, గణు
తింపఁ బోద్యంబు గాఁగ ... నవనాథ. ౨.
౧౫౭. ఆ. శ. ర.

సీ. అఖిలవస్తువుల ధాన్యములకణంజలు... హంస.
౨. ౧౩౭.

సీ. కాయధాన్యంబులకణఁజముల్ ఓయ్యంపు
గంపెలు దినుసులుగలకొటార్లు. హంస. ౨.
౨౨౬.

సీ. ఈగిన్నె యూఁగినఁ బ్రోగైనపంటకు జగము
లన్నియుఁ గణఁజాలు గావె. కవు. ౧. ౧౨౯.

౨. పాఁతర

చ. అలఘుధరాధరేనిలయంబుల నెప్పుడుఁ
గొడుఁబుట్టువుల్, దలకొని యుండఁగా గరి
మలన్ గణఁజంబుల నెత్తరామిచే, నిలిచిన
కప్పకానలికి నిల్పుదు రప్పరిఁ గొంగుబత్తె
పుం, గొలువున కీయఁకొల్పి హాలికుల్ బికిరం
బుపాసంగువేలుపుల్. చంద్రా. ౧. ౨౫.

౩. ద్రవద్రవ్యములు పోసికొనుట కుపయోగించెడుపాత్రము, గంగాళము.

సీ. అమ్మ[illegible]గతే[illegible]యలకణఁజంబులు వనలక్ష్మిసౌ

భాగ్యమునకు నెడలు. గీ. ... అనఁగఁ దగిన యలరుగుంపులు ... ఉ. రా. ౬. ౧౧.

కణగుగ్గులువు. సం. వి. ఉ. పుం. ఒకవిధమగు గుగ్గిలము, మహిషాక్షము. (మహిసాక్షి.)

కణజీరకము. సం. వి. అ. న. క్షుద్రజీరకము, చిన్న జీలకఱ్ఱ.

కణజీరము. సం. వి. అ. పుం. తెల్లజీలకఱ్ఱ.

కణపాయి. సం. వి. న్. పుం=కణయము.

కణభక్షుఁడు. సం. వి. అ. పుం=కణాదుఁడు.

కణభము. సం. వి. అ. పుం. కీటభేదము. (ఇది కుట్టినయెడల మంట పుట్టును.)

కణభుక్కు-(జుఁడు). సం. వి. జ్. పుం=కణాదుఁడు.

కణము. సం. వి. అ. పుం. ౧. గింజ. ౨. నూక. ౩. లేశము, సూక్ష్మాంశము. (ఉదా: సికతాకణము, జలకణము.) ౪. మహిషాక్షము. (మహిసాక్షిగుగ్గిలము.) విణ. అ. పుం. సూక్ష్మమైనది. (అణువు.)

కణయము. వి. వాయుస్కంధము, వాయుపథము.

ద్వి. వెలసిల్లఁగా నందు వివిధమేఘములు, గలుగు నా రెండవకణయంబుఁ గడచి... ఆయేడవకణయంబుఁ గడచి. రం. రా. ఉ. ౬౩ పా. ౧౩, ౧౭ పం.

కణయము. సం. వి. అ. పుం. ౧. శరభేదము, ఆయుధవిశేషము. (కే. ని.)

వ. కణయకంపనముసలముద్గర ... ప్రముఖప్రహరణంబులు. ఉ. హరి. ౪. ౨౧౩.

౨. క్రతుభేదము. (కే. ని.)

కణలాభము. సం. వి. అ. పుం. ౧. సుడిగాలి. ౨. నీటిసుడి.

కణసరము. వి. శ్యేనవిశేషము, ఒకజాతి డేగ.

సీ. కన్నెలేడులమీఁద గాట్లుపుచ్చినపుఁ గణసరంబులఁ జొన్పి గండడంచి. రసిక. ౧. ౧౧౫. ఆం. భా. ౨. ౯౦. (కడసరము అని చి. ని, శ. ర.)

కణాటీనము. సం. వి. అ. పుం. ఖంజనము, కాటుకపిట్ట. (పుందపిచ్చుక అనికొందఱు.)

కణాటీరము. సం=కణాటీనము.

కణాదుఁడు. సం. వి. అ. పుం. వైశేషికసూత్రకర్తయగు నొకఋషి.

కణి. సం. వి. ఈ. స్త్రీ. ౧. వనజీరకము, అడవిజీలకఱ్ఱ. వి. ఇ. పుం. ధ్వని.

కణిఁతి=కంతి.

గీ. ... కంతి కణిఁతి ... అనంగను బొలుఁగు గ్రంథి. ఆం. భా. ౨. ౭౪.

కణిక. వి. (సం. కణికా.) ౧. బలపము. ౨. నిడివియైనముక్క.

ఉదా: అక్షింతలకణిక, సుద్దకణిక.

చెఱకుఁగణిక=చెఱకుముక్క. ద్వి. పరమ. ౧. ౪౪ పా. ౧౬. పం.

కణిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. అణువు, నలుసు, లేశము, అతిసూక్ష్మాంశము. (జలకణిక, మొ.) ౨. సూచి, సూది. ౩. జీలకఱ్ఱ. ౪. గోదుమరవ. ౫. అగ్నిమంథనము, నెల్లి. ౬. తూలిక. ౭. కూణిక, వీణెబిరడ.

కణికము. సం. వి. అ. పుం. ౧. గింజ. ౨. అణువు, నలుసు, ౩. గోదుమరవ. ౪. పటవాసకము, బుక్కా.

కణితము. సం. వి. అ. న. ఆర్తస్వరము, కుయ్యి, మొఱ్ఱ.

కణితి=కణఁతి.

స్రగ్ధ. ఖండించెన్ మన్నుఁబిల్లన్ దునిమెఁ గణుతులన్ ద్రుంచెఁ జివ్వంగిమూఁకన్. యయా. ౨. ౩౨. చంద్రా. ౨. ౧౪.

కణిశము. సం. వి. అ. పుం. న. సస్యమంజరి, ఎన్ను, కంకి.

కణిష్ఠము. సం. విణ. (అ.ఆ.అ.) అత్యంతసూక్ష్మమైనది, సూక్ష్మతమము.

కణీకము. సం. విణ. (అ.ఆ.అ.) చిన్నది, అల్పము.

కణీచి. సం. వి. ఇ. పుం. ౧. నినాదము, ధ్వని. ౨. అశ్వము, గుఱ్ఱము. ఇ, ఈ. స్త్రీ. ౧. పూచినలత. ౨. గురిసెందకీ. ౩. శకటము, బండి. ౪. మనస్సు. ౫. అండుగుఱ్ఱము.

కణీయము. సం. విణ. (స. యసీ. స.) సూక్ష్మతరము.

కణుజు¹_అణుజు, అడుజు. వి. శ్యేనభేదము.

గీ. మృగయు లంతటఁ దెచ్చిరి లగుడు గిద్ద, బా
లె జలకట్టె కణుజు వేసడము డేగ, కురుజా
... అను వేగకోలము. పి. శకుం. ౧. ౧౧౦.

కణుజు². వి. పగడములు తూఁచెడుమానవిశేషము.

గీ. పడఁగను బ్రవాళనామంబు పగడ మనఁగఁ,
బవడ మనఁగ సిరాజి నా వాసిఁగొత్తు, కణు
జనంగను విలసిల్లుఁ బ్రణుతశక్తి, భూరిగణ
ఫంగ శ్రీమాత్ర భూతళిరంగ. ఆం. భా. ౨.
౨౭౭.

కణుదురు. వి. వృక్షవిశేషము. హంస. ౪. ౧౧.

కణేర. సం. వి. ఆ. స్త్రీ. ౧. ఆఁడేనుఁగు. ౨. వేశ్య.

కణేరము. సం. వి. అ. పుం. కర్ణికారము, కొండగోఁగు.

కణేరువు. సం. వి. ఉ. పుం_కణేరము. స్త్రీ. ౧. ఆఁడేనుఁగు. ౨. వేశ్య.

కణ్వము. సం. వి. అ. న. ౧. పాపము. ౨. భూషణము, అలంకారము.

కణ్వుఁడు. సం. వి. అ. పుం. ఒకానొకముని. (శకుంతలను పెంచినవాఁడు.) విణ. (అ.ఆ.అ.) ౧. బధిరుఁడు, చెవిటి. ౨. మేధావి, బుద్ధిమంతుఁడు.

కత=కద². వి. (సం. కథా. ప్రా. కధా. క. కతె. త._కత్తం.) ౧. వృత్తాంతము, సమాచారము, సంగతి.

క. ... కొడుకులకత వినియెద ... భార. ద్రో. ౪. ౨౭౭. రామా. ౮. ౧౮౨.

క. అప్పుడు మనుబోంట్లకతల్, చెప్పఁగ నేమి
టికిఁ గాసికి వేత్రధరుల్, రొప్పఁగఁ జని
యోజ నిలుపక, యప్పరమేష్ఠియును నచటి
కతిమాత్రమునన్. కళా. ౨. ౭౧.

౨. చరిత్రము; కథ; చేష్ట, చర్య.

గీ. ... అచట తెనుఁగు, బాసచే నిప్పుడే నొనర్పఁ
గఁ గొడఁగిన, గిల యనుపేరఁ దేజూన నిప్ప
టిల్లు, నింతిపెండిలికత తెఱఁ గెట్టు లనిన.
శిలా. ౧. ౨౩.

క. కతలుగ మాసంసారస్థితు లెల్లను జెప్పె ...
మారుచ. ౫. ౧౨౮.

గీ. కడమ సన్నియు నిఁక నేల కతకుఁ గాళ్లు,
ముంతయుఁ జెవులుఁ గల్పింప ముజ్జగములఁ,
బసుపుఁజవరాండ్రకును దృణప్రాయ మహా
హా. సుప. ౪. ౨౫.

క. కొడుకుపయి నీకుఁ గడుఁ బ్రే, ముడి గావునఁ
గతకుఁ గాళ్లు ముంతకుఁ జెవు లీ, వడిగొడవు
రాజసి కి, కన్నెడియభిమాన మని పలుకఁ
గాంతుం డలుకన్. సారంగ. ౩. ౧౮.

(నృసింహమూర్తినిచూపి ప్రహ్లాదుఁడు తండ్రితో
ననినమాట.) చ. ... ఇంకనీ, కతలను మాని
యీశ్వరు నగణ్యకృపానిధి నాశ్రయింపు...
నృసింహ. ౫. ౮౬.

౩. లోకోక్తి, సామెత.

గీ. ... పులి పేదపడినఁ బసుల, వాండ్రె యొక్కా
డి రనుకత వచ్చె నాకు. ఉ. హరి. ౪. ౧౦౨.

కతరాజు_కథలు చెప్పుటలో నేర్పరి.

క. ... నీ కిది చెప్పం, గా వలయును ... యొందు ని

గులఁ గతరాజపు నీ,వోవరటారత్నమ ... ప్రభా. ౩. ౭౯.

జ: కతకాఁడు, కతపత్త్రము, కతలకాఁడి.

కతకము. సం=కతము.

కత(ల)కాఁడు. పుం. (కత+కాఁడు.) కథలు చెప్పుటయందు నేర్పరి; నేర్పరి, గడుసరి.

గీ. జనపతిని జేరఁ బోకిక దినముదినము, కతలు చెప్పఁగ సాగి తోఁకతలకాఁడు. హంస. ౫. ౩౨౬.

ఉ. కంతుపతాకయుం గతలకాఁడనఁ బూని విరాజిల్లుటనున్. శుక. ౨. ౨౩౬.

ద్వి. నేఁడైన రెడ్డులు నేరనియట్టి, కట్టుపులు గట్టు కతలకాఁడిడ్డ. ఆ. మ. క. ౧. ౩౮ పా. ౨౩ పం.

కతన. ౩. (క. కత.) కారణము. కతము. (దీనికి సప్తమియందే-తప్ప నైనద్వితీయాంతరూపముగానే-ప్రయోగములు కలవు)

క. ... నీ,కతనన్ సుఖపడితి నూఱుఁ గడిగెఁ గువారం౯. రామా. ౮. ౪౨.

క. అగ్గాదియుఁ బుత్త్ర,స్త్రీసంభాషణము దనపుఁ జెందనికతనం, జేసి దివ్యజ్ఞానవి,కాసంబున నుల్లసిల్లి కాననభూమిన్. వి. పు. ౮. ౨౮౧. భార. విరా. ౩. ౧౯౦.

కతపత్త్రము. యు. వి. (√కత.) ప్రమాణపత్త్రము.

సీ. కతపత్త్ర మిడవచ్చుఁ గలగాంచునపు డైనఁ గోరకఁ బరకాంతఁ గోరఁ డనుచు. పాండు. ౧. ౬౩.

కతము. వి. కారణము, హేతువు.

మ. ... రాజపుడు దీనస్వాంతుఁ డై నత్రిలం,గతమేమి ... చం. రా. ౮. ౩౦.

క. నీకతమున నఖిలధారణీరాజ్యము నా,కేకాధిష్ఠిత మగు... భార. ఆది. ౬. ౧౮౦.

క. క్రమమున నీచేసినప్ర,శ్నములకుఁ బ్రత్యుత్తరంబు సమ్మతి నత్యు,త్తమముఁ జెప్పెఁ డిచ్చు నతనికతమునను శాపాంత మగు బుధస్తుత నీకున్. భాగ. ఆ. ౮. ౧౭౩.

కతమిచ్చు=గుఱుతిచ్చు, సూచించు.

క. రతిపతి హాళాహాళింపన, యతిధైర్యధనంబు కొల్లలాడె నటంచున్, గతమిచ్చుకరణి నిచ్చెన్, బతి యొక తెలనాకుమడుపు ప్రాణేశ్వరికిన్. రామా. ౮. ౧౬౯.

చ. మొగము మొగంబుఁ గూర్చి బలుమచ్చుటఁ బక్షపుటాంతరంబులన్, ఓగియుఁ గవుంగిలించి తనప్రేయసిముంగలఁ జంచుపాళికా, సిగళితనాళిదంష్ట్రమున చేగని రాఁ గరచిచ్చి నోఁగెలో, నాగలుదు నొక్కజక్కవయి నుండు సినం బెడిఫీనవృత్తిమై. వసు. ౮. ౯.

కతము. సం. వి. అ. పుం. చిల్ల, ఇందుగ. న. చిల్లగింజ, ఇందుగకాయ.

కతలకాఁడి. స్త్రీ. (కతలు+కాఁడి.) పెక్కుకథ లెఱిఁగినది.

క. నినుఁ గతలకాఁడి యని నే,న్నెనునావచనంబు నిజ మగు స్వగువా. వేం. పంచ. ౧. ౫౫౪.

కతిపయము. సం. విశే. (అ. ఈ. అ.) కొంత, కొంచెము పరిమాణముగలది; కొన్ని. (ఇది జాతివాచకముతో సమసించునపుడు తఱచు ఉత్తరపదముగా నుండును. ఉదా: బ్రాహ్మణకతిపయులు (=కొందఱు బ్రాహ్మణులు) ఉదశ్విత్కతిపయము (=కొంతమజ్జిగ.) శ్లో. కతిపయసహకారపుష్పరమ్యః. సం. కిరా. ౧౦. ౩౦.-ఇతరముతో సమసించునపుడు పూర్వపదముగానే యుండును. ఉదా: కతిపయప్రయత్నములు. శ్లో....కతిపయదినస్థాయిహంసా దశార్ణాః. మేఘ. ౧. ౨౩.)

కతివిధము. సం. విశే. (అ. ఆ. అ.) ఎన్నివిధములు కలది.

http://telugthesis.com

కతుకు¹=గతుకు¹, గదుకు. స. క్రి. ౧. తిను, భుజించు.

క. కతికిన వతుక దటంబు, న్గతిమంతులు పలుకు పలుకు మాపోఁటులకున్, స్తుతికంటె హెచ్చు... పార్వ. ౫. ౯౭.

౨. కుక్క మొదలగునవి నాలుకతో కొంచెము కొంచెముగా త్రాగు.

చ. ...ఏఱులు నిండిపాఱెనం, గతుకఁగఁ జూచుఁ గుక్క తనకట్టెన మీఱక యెందు భాస్కరా. భా. శ. ౫.

కతుకుక్కు=కటుకుక్కు. వి. కొఱుకుటయందగుధ్వనికి అనుకరణము.

ఆ. ఒక్కొక్క వేళ గతుక్కునఁ గొఱికి తా, న వలఁ జనఁగ నెంటఁ దవిలె బలము. శుక. ౧. ౧౭౭. (శ. ర.)

కత్తరి. విశే. ౧. నానావర్ణములు గలది, శబలము.

ఉదా: కత్తరియావు, కత్తరియెద్దు. (శ. ర.)

౨. వర్ణసాంకర్యము గలది.

క. ఉత్తమసతి శూద్రులతోఁ, జిత్తజసుఖకేళి వాంఛఁ జేసినఁ బ్రాయ, శ్చిత్తమున శుద్ధిఁ బొందును, గత్తరి పురుషునకుఁ బాయు గర్భం బైనన్. విజ్ఞా. ఆచా. ౧౧౨.

జ: కత్తరించు¹, కత్తరిగలయు, కత్తరిల్లు.

కత్తరించు¹. స. క్రి. (√కత్తరి) చలింపఁజేయు, ఆడించు; తొలఁగించు.

ద్వి. మిన్నక చూచును మెడ విప్పుకొనుచుఁ, గన్నులార్చుచుఁ జెవుల్ గత్తరించుచును. పండితా. పర్వ. ౩౭౧. పా.

చ. మఱువఁ గత్తరించి మదమానములం జూఱ వుచ్చి మెచ్చుఁ జా, గఱగొని క్రోధకామముల గండడఁగించి... ఉ. హరి. ౪. ౯౭.

కత్తరించు². స. క్రి. (√కత్తెర¹) కత్తిరించు, ఖండించు.

వ. ఇట్లు మనుసూనుం డేసుసాయకంబులు... చరణంబులు తొలిచియుఁ, జర్మంబు వొలిచియు బాహుదండంబులు గత్తరించియు బయల్లను నొత్తరించియు... ఉ. హరి. ౧. ౧౪౯.

కత్తరిగలయు. అ. క్రి. (√కత్తరి.) మిశ్రమగు, కలసిపోవు; సంకరమగు.

క. ఎఱిఁగింపనున్న ప్రకృతులు, తెలియంగా రాదు నాఁడుఁ బోఁగెలు జడులున్, జలరుహములు మొగములు వలి, కలభంబులుఁ జూపుఁ జాలుఁ గత్తరిగలయన్. రాజ. చ. ౨. ౧౫౯.

క. పెనఁగును వన్నెను గలిసిన, కనఁబడెన్ వర్ణాశ్రమములు కత్తరిగలయన్. జై. భా. ౯. ౨౦౩.

కత్తరిల్లు. అ. క్రి. (√కత్తరి.) చలించు.

గీ. కటము లద్రువంగ మీసాలు గత్తరిల్ల. నైష. ౭. ౪౬.

కత్తలాన=కత్తలాని.

(వర్తితవాజి, కవచము తొడిగినయశ్వము.)

సీ. ... వర్తితవాజి యనఁ గత్తలాని యనంగఁ గత్తలాన యనఁగాను. ఆం. భా. ౨. ౧౯౬.

కత్తలానము=కత్తలాని.

(అశ్వాదివాహనము)

మ. కలుఁగున్నాయుఁడు దేజికిన్ భయము మైఁ గాన్పించు నీశానుసా, మ్యుసుం డమ్మి కత్తలానము నయంబుల్ మీఱ నావించి యూ, రెలసంబన్నునఁ బోవువానిఁ గని గోరీకాంత సారెంగిలా, కిలనవ్వన్ మొనసంతిము ఖునీం గీర్తించి నర్తించె నన్. కుసల. ౧. ౭.

కత్తలాని=కత్తలాన, కత్తలానము, కత్తళఁము, కత్తళా. వి. (√కత్తళము. సం. కర్తలాణః?) వర్తితాశ్వము, కవచముతొడిగినయశ్వము; అశ్వాదివాహనము.

సీ. ...వర్తితవాజి యనఁ గత్తలాని యనంగఁ గత్తలాన యనఁగాను... ఆం. భా. ౨. ౧౯౬.

ఉ. అందఱికత్తలానిగమి... అచ్చ. రా. బాల.

పొత్తాదు సంఖ్య 18131
తేది 27.10.9

౩౭. (ఇట తెల్లఁగొరిజలుఁ దోఁకయు నెండ్రుకలును గలకల్లగుఱ్ఱము అని శ. ర.)

సీ. తెఱగంటికల్కి ముద్దియ లూడిగపుఁజెలు
లిక్కడీఁదిబొబ్బ మెకంబు కత్తలాని. రసిక. ౧. ౨.

కత్తళుఁడు=కత్తలాని. (చి. ని, శ. ర.)

కత్తళ(ల)ము. వి. కవచము.

ఉ. ...పొం,చాలక నెల్లఁ డీక్ష శరజాలములం
బొలయించి కాని భూ,పాలక పుచ్చఁ గత్తళ
ము... భార. శల్య. ౨. ౩౪.

శ్లో. నాహత్వా సర్వపాంచాలాన్ విమోక్ష్యే క
వచం శుభో. సం. భార. శల్య. ౩౨. ౨౩.

ఆ. కత్తళములు మాపురసులు ... అచ్చ. రా.
ఆర. ౭.

జ: కత్తలాన, కత్తలానము, కత్తలాని, కత్తళఁడు, కత్తళా, కత్తళీఁడు.

కత్తళా=కత్తలాని.

(అశ్వాదివాహనము.)

సీ. రమణీయమైనట్టి రాచిల్కకత్తళా పిలిపిల్లడ
గరకాశిమునడగ. గంఫ. ౬.

కత్తళీఁడు. విశే. (√కత్తళము) వర్మితుఁడు, కవచముతొడిగినవాఁడు (చి. ని, శ. ర.)

కత్తి. వి. (సం. కర్త్రి. క. త. కత్తి.) ౧. ఆయుధవిశేషము (ఖడ్గము, ఛురిక, మొ.); ఆయుధము.

వ. ...శూలంబుల ఫాలంబులు వ్రీడివియఁ గ
త్తుల నెత్తులు వగిలించియు బల్లెంబుల నెల్లెం
బులు నొగిలించియు... విక్ర. ౪. ౯౮.

స్రగ్ధర. ఖడ్గిన్ జెండాడు మ్రాఁకుల్ కవుఁగిటి
కొలఁదుల్ కత్తి నొక్కొక్క ఘాతన్. మ
నుచ. ౪. ౮.

గీ. కత్తివాతులతో నూరు గాచి తిరిగి, యాడు
మురుపాశములఁ గాంచె నాలువేల, వాని
లోనిపిశాచముల్ వచ్చి [illegible]
టిఁ దునుకలప్రోవు చేసె. ఉ. హరి. ౧. ౧౪౦.

(కత్తివాతులు = మొనగలకత్తులు, విచ్చుకత్తులు.)

సీ. ...కైదువ యనఁగను గత్తి యనఁగ, నాయు
ధ మొప్పు... ఆం. భా. ౨. ౨౧౧.

౨. ముప్పదిరెండువిన్నాణములలో నొకటి.

సీ. కల్లంబు రాటంబు కత్తి కొక్కెస... గీ. అంజ
మెడపట్టు నాఁగఁ జెన్నలరుచుండు, ముప్ప
దియురెండు విన్నాణములను జెల్లు. ఆం.
భా. ౨. ౨౦౯.

౩. ఒకదినములో ఒకఁడు సస్యము కోయుటకు సరిపడు భూమి అని కొందఱు (బ్రౌ.)

౪. నలుపదియొకరసములపదునాల్గుకుంటలభూమి. (బ్రౌ.)

కత్తులునూఱు నొకలహామునకు కాలుద్రవ్వ.

ఉ. కాయజుఁ డాకపైపసిరిగి కత్తులునూఱుము
నుండు ... కళా. ౭. ౩౪.

జ: కత్తికాను, కత్తిగంటము, కత్తిగొంటు, కత్తిపడిక, కత్తిపీఁట, కత్తిపేరెమెకము, కత్తిముందు, కత్తిమీఁదసాము, కత్తివాతికూపు, కత్తులబోను.

కత్తికాను. వి. (√కత్తి.) వడ్లవానిపనిముట్టు, గీఁతకత్తె. (బ్రౌ, వా.)

కత్తిగంటము. వి. (√కత్తి.)ఒకవైపున కత్తిగాను ఒకవైపున గంటముగాను నుపయోగించు వ్రాఁతపనిముట్టు.

గీ. ముడుకతలపాగయును బాహుమూలమందుఁ,
గవిలె చర్మపుటొరలోనికత్తిగంట, ములఁతి
సిగ్గువిరోవణ లమర గ్రామ,కరణ మే
తెంచి రెడ్డివెంగట వసించె. శుక. ౨. ౪౧౬.

కత్తిగొంటు. విశే. (√కత్తి.)-కత్తివలె తీక్ష్ణమైనది-క్రూరస్వభావము గలది.

ఆ. కత్తిగొంటువైన యత్తగంటు. కు. సం. ౯.
౧౩౪.

కత్తిపిడిక. వి. (√కత్తి.) ఈండ్రవాంకత్తుంబుట్ట. (శ.ర.)

కత్తిపీఁట. వి. (√కత్తి.) కూరలు మొదలగునవి తఱుగుటకు కత్తియమర్చినపీఁట.

కత్తిపేరిమెకము. వి. (√కత్తి.) ఖడ్గమృగము. శు. రా. ౭. ౩౯౦.

కత్తిమందు. వి. (√కత్తి.) ౧. కత్తిగాయమునకుపూయు పర్ణము. (శ.ర.) ౨. కురుపులకు పూయుమందు. (శ.ర.) ౩. పిడిలో కత్తి బిగించుట కుపయోగించు నొకానొక జిగురు. (వా.)

కత్తిమందుచెట్టు-కత్తిమందు చేయుట కుపయోగించుచెట్టు.

కత్తిమీఁదిసాము. వి. (√కత్తి.) మిక్కిలి జాగరూకతతో చేయవలసినపని, అపాయకృత్యము.

క. దొర నమ్మెదనని కోరుము, దరయఁగ జను
లెవ్వరైన నాపెను బెడఁద, ల్పరికింపను దొ
రతనపు, న్నగవు ల్మతి కత్తిమీఁదిసాములు
సుమ్మీ. కుచే. ౪. ౯౨.

కత్తియ(త్తె). అప. మత్వర్థమునను స్వార్థమునను వచ్చు నొకానొక స్త్రీప్రత్యయము.

ఉదా: అందకత్తియ(త్తె)=అందముకలది, సుందరి.

ఉదా: చెలికత్తియ(త్తె)=చెలి.

కత్తియ(త్తె)ము. వి. ౧. అంకెలయొద్దబంతి. (శ.ర.) ౨. బారు, బంతి, వరుస.

సీ. ... ఘనమైనచెఱకుసింగాణిబద్ద, వలనైన
కొదమతేఁటులకత్తెములనారి ... గంధ. ౬.

కత్తిరించు=కత్రించు. స. క్రి. (√కత్తెర¹. క. కత్తరిసు.) కత్తెరతో ఛేదించు; ఛేదించు, ఖండించు.

గీ. కత్తెరల నొడ్డియాణము ల్గత్తిరించి. ప్రబంధ. ౭౬౮.

సీ. నిగిడి పూఁతకు బాగుగఁ గత్తిరించినగడ్డంబు
కొనరొమ్ముఁ గమ్మిరింప. హంస.

గీ. కత్తిఁ గుత్తుకను బిత్తానఁ గత్తిరించి. చంద్రా. ౨. ౯౯.

కత్తిరిల్లు(లు). అ. క్రి. (√కత్తెర¹) ఛిన్నమగు.

గీ. భటుఁ డొకండు వింటఁ జూఱుకొంటఁ బంది
నేయ, మిట్టిపడి మిందుమెఱసినట్టిట్టు తూఁ
టి, యది భయపడుచు ఘోరారావ మడర నరణి,
కంఠము తోడలును వెసఁ గత్తిరిలఁగఁ జంపె.
శుక. ౨. ౧౭౧.

కత్తివాతితూఁపు. వి. (√కత్తి) అర్ధచంద్రబాణము.

క. అంగనుఁ డొట్టులు నొమ్పుటఁ, బంగనలుమ
నిలుపుకొందు మొండతనయ యై, దెంగత్తి
వాతితూపుల, సింగలములు నెఱకఁ ద్రిశిరుఁ
జేసె నది ట్రుంచె౯. భా. రా. యు. ౯౯౮.

ఇట్లే:-కత్తివాతియమ్ము, మొ.

ఆ. వాఁడిమైనకత్తివాతియమ్ము గొని, పగతుశి
రము చెక్కు లెగయ గొట్టెను. భార. ఆర.
౬. ౨౪౦.

శ్లో. ఏవముక్త్వా సటాస్తస్య పంచ చక్రే వృకో
దరః, అర్ధచంద్రేణ బాణేన ... సం. భార.
వన. ౨౭౩. ౧౦.

కత్తులబోను. వి. (√కత్తి) కత్తు లమర్చినయొకవిధమైనబోను.

చ. గడలు గుదెళ్లు పగ్గములు కత్తులబోనులు గ
డ్డపాఱలు౯, వడిఁ గొని మేటిబొమ్మనులు వ
చ్చిరి... చెన్న. ౨. ౨౦౯.

కత్తువ. వి. ౧. నీటిలోని మన్ను కల్లగించెడుగసిక, సేద్యమున నుపయోగించు నొకవిధమైనపనిముట్టు. (శ.ర.) ౨. గరిమ, మడికి చుట్టు నేర్పఱచిన చిన్నకట్ట, సేతువిశేషము. ఆం. భా. ౨. ౮.

కత్త్రణము. సం. వి. అ. న. ౧. నిమ్మగడ్డి, కామంచిగడ్డి. ౨. నాఁచు. ౩. కుటి, గడ్డిగుబ్బ. (కే.వి.)

కత్తెర¹. వి. (సం. కర్తరి. ప్రా. కత్తరి. క. త. కత్తరి.) ... కత్తిరించుట కుపయోగించుసాధనవిశేషము.

పరమ. ౮. ౧౫౪. ఆం. భా. ౨. ౨౯౬.

జః: కత్తిరించు². కత్తిరించు, కత్తిరిల్లు, కత్తెరకాఁడు, కత్తెరకాలు, కత్తెరగడ్డము, కత్తెరచీల, కత్తెరదొంగ, కత్తెరబావిలీ, కత్తెరవాసము, కత్త్రించు.

కత్తెర². వి. (సం. కృత్తికా. ప్రా. కత్తికా.) ౧. కృత్తికానక్షత్రము.

సీ. ప్రాచినకోరవిప్రుఁబొడకింటిచందానఁ గత్తెర యొక్కచోఁ గదలకుండె. గీ. ... మూఁకుటిచెలువు దాల్చి, సాత్తె నొక్క... విశాఖ వింధ్యాద్రియందు. కాశీ. ౧. ౧౩౮.

౨. భరణిమూఁడు నాలుగుపాదములయందును కృత్తికయందును రోహిణి మొదటిపాదమందును సూర్యుఁ డుండుకాలము. (శ. ర.)

కత్తెరకాపు - మొక్కలు కత్తెరలో కాచుకాపు.

జః: కత్తెరవంగ.

కత్తెరకాఁడు. వి. (కత్తెర¹ + కాఁడు - క. కత్తరికళ్ళ = జేబులుకత్తిరించిదొంగతనము చేయువాఁడు) కత్తెరదొంగ; మోసగాఁడు.

సీ. ఎడకానితనములు నడుపుకత్తెరకాండ్ర కిచ్చకంబులు గాఁగ మెచ్చులాసఁగి. ప్రబంధ. ౬౭౪.

కత్తెరకాలు. వి. (√కత్తెర¹.) అందలపుకాళ్లకు అడుగున పోటిగా అమర్చెడు మాప్పకాలు. (శ. ర.)

కత్తెరగడ్డము. వి. (కత్తెర¹ + గడ్డము.) కత్తిరించిన గడ్డము, కత్తెర వేసినగడ్డము.

సీ. కత్తెరగడ్డంబు కటకుఱుంజూలుపిఁజాసములు... శుక. ౨. ౪౧౨.

కత్తెరగాయము. వి. గవాక్షవిశేషము. (శ. ర.)

మ. పురిచుట్టు న్నిశరుండు సాఁగుఁడుము=భోజాంధకు ల్గూడి క,త్తెరగాయంబుల గండ్ల ముంగడలసందిం గొమ్మ... ముగా సావనదీన తెత్తి ... ఉ. హరి. ౨. ౯౮.

కత్తెరచీల. వి. (√కత్తెర¹.) మీటయొక్కయు మనయొక్కయు చీలవదలి రాకుండ దాని చివర రంధ్రమున అడ్డముగా వేసెడుచీల. (శ. ర.)

కత్తెరదొంగ. వి. (√కత్తెర¹.) జేబులు మున్నగునవి కత్తిరించి దొంగతనము చేసెడువాఁడు.

కత్తెరబావిలీ. వి. (√కత్తెర¹.) స్త్రీకర్ణభూషావిశేషము. (బ్రౌ.)

కత్తెరవంగ. వి. (√కత్తెర². సం. కర్తరికా.) ఒకవిధమైనవంగ, పుట్టవంగ.

సీ. ... కత్తెరవంగ యనఁగఁ గర్తరిక దనరుచుండు. ఆం. భా. ౨. ౫౯.

కత్తెరవాసము. వి. (√కత్తెర¹.) ఎదురెదురుగా కత్తెరవలె నుంచెడువాసము. (శ. ర.)

కత్థన. సం. వి. ఆ. స్త్రీ = కత్థనము.

కత్థనము. సం. విణ. (అ. ఆ. అ.) తన్నుఁదాను పొగడుకొనునది. వి. అ. న. తన్నుఁదాను పొగడుకొనుట, ఆత్మశ్లాఘనము.

కత్రి. వి. జక్కిణి అను నాట్యముయొక్క అంగవిశేషము.

సీ. లాఁగు మైపెరియుఁ బల్లటియుఁ గత్రియు బెళ్కు విలసిల్లుజక్కిణివిధ మొకర్తు. ఉ. రా. ౬. ౧౩౯.

కత్రించు = కత్తిరించు (√కత్తెర¹.)

సీ. రేంజాజుపోలికఁ గత్రించుసంచపురేకుబొట్టును నొసలికిఁ బొందుపఱిచి. పార్వ. ౫. ౧౫౫. ౭౦. గా. యూ. ౩౫౧. పా. ౧౮౦.

కత్స్వరము. సం. వి. అ. న. స్కంధము, మూఁపు.

కథ. సం. వి. ఆ. స్త్రీ. ౧. కత; చరితము. ౨. చెప్పుట, కథనము. ౩. ఒకజాతిగద్యగ్రంథము. (కాదంబరి మొ. చూ. ఆఖ్యాయిక.)

శ్లో. కథాయాం సరసం వస్తు గద్యైరేవ వినిర్మితం, క్వచిదత్ర భవేదార్యా క్వచిద్వక్త్రాపవక్త్రకే. ఆదౌ పద్యైర్నమస్కారః ఖలాదేర్వృత్తకీర్తనమ్. సా. ద. ౬. ౩౩౩.

కథంకథికుఁడు. సం. విశే. (అ. ఆ. అ.)-ఏమియేమి అనియడుగువాఁడు-ప్రతివిషయమును గుఱించియు ప్రశ్నించుస్వభావముగలవాఁడు; ప్రష్ట, అడుగువాఁడు. (త్రి. ని.)

కథంభూతము. సం. విశే. (అ. ఆ. అ.) ఎట్టిది, ఎటువంటిది.

కథంవిధము. సం. విశే. (అ. ఆ. అ.) ఎట్టివిధము గలది

కథకుఁడు. సం. విశే. (అ. ధికా. అ.) ౧. వాచకుఁడు, చెప్పువాఁడు. ౨. కథలు చెప్పువాఁడు.

కథనము. సం. వి. అ. న. చెప్పుట.

కథనీయము. సం. విశే. (అ. ఆ. అ) చెప్పఁదగినది.

కథనుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) చెప్పువాఁడు.

కథయత్. సం. శత్ర. చెప్పుచున్న.

కథయమానుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) చెప్పుచున్నవాఁడు.

కథయిత. సం. విశే. (ఋ. త్రీ. ఋ.) కథకుఁడు, చెప్పువాఁడు.

కథయితవ్యము. సం=కథనీయము.

కథానకము. సం. వి. అ. న. పెక్కు-చిన్నకథలు గలగ్రంథము. (బేతాళపంచవింశతి, మొ.)

కథానాయకుఁడు. సం. వి. అ. పుం. ఏపురుషుని గుఱించి ముఖ్యముగా కథ చెప్పఁబడునో వాఁడు, కథలో ప్రధానపురుషుఁడు.

కథాపీఠము. సం. వి. అ. న. కథాప్రస్తావసూచకమగు గ్రంథముఖము, పీఠిక, ఉపోద్ఘాతము.

కథాప్రసంగము. సం. వి. అ. పుం. ౧. కథాసందర్భము. ౨. కథ చెప్పుట.

కథాప్రసంగుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) ౧. జల్పాకుఁడు, వదరుఁబోతు. ౨. విషవైద్యుఁడు.

కథాప్రాణుఁడు. సం. వి. అ. పుం. కథలు చెప్పి జీవనము చేయువాఁడు.

కథాముఖము. సం. వి. అ. న. ప్రస్తావన, పీఠిక.

కథాశేషుఁడు. సం. విశే. (అ. ఆ. అ.)-ప్రజలు తన్ను చెప్పుకొనుటమాత్రమే మిగులుగాఁ గలవాఁడు, కీర్తిశేషుఁడు-మరణించినవాఁడు. (ఇశ్లే-కథావశేషుఁడు.)

కథంమ్. సం. స. క్రి. చెప్పు.

క. అనుటయు వైశంపాయనుఁ,డనఘా చెప్ప కథ యడిగి తమ్యుతసుఫలాం,ధనవామధామమాత్మం,గొనియాడి కథింతు నీదుకోరిక యలరన్. హరి. ఉ. ౫. ౧౦౩.

కథితపదత. సం. వి. ఆ. స్త్రీ. (అలం) పునరుక్తి అనెడి దోషము.

కథితము. సం. విశే. (అ. ఆ. అ.) చెప్పఁబడినది. వి. అ. న. కథనము, చెప్పుట.

కథీకృతము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. కథగా చేయఁబడినది. ౨-కథయందుమాత్రమే నిలిచియున్నది-మృతము, చచ్చినది.

కథేరము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. వంచకము, మోసపుచ్చునది. ౨. కథకము, చెప్పునది. వి. అ. పుం. పక్షి. (కే. ని.)

కథోద్ఘాతము. సం. వి. అ. పుం. నాటకమందలి ప్రస్తావనాభేదము. (ఇందు సూత్రధారునివాక్యము విన్నపిదప ప్రథమపాత్రము రంగమునఁ బ్రవేశించును.)

కథ్యమానము. సం. విశే. (అ. ఆ. అ) చెప్పఁబడుచున్నది.

కథ్యము. సం=కథనీయము.

http://telugutthesis.com

కద్. సం. కుత్సితార్థకమగు "కు" అను అవ్యయమునకు తత్పురుషసమాసమున అజాదిపదములు పరమగునపుడును రథ వద త్రి శబ్దములు పరమగునపుడును వచ్చెడి యాదేశము. (ఉదా: కదభ్యాసము, కదాచారము, కదన్నము, కదగ్ని, కద్రథము, కద్వదుఁడు, కత్త్రివర్గము.)

కద¹ (దా)=కా², కాదా, కాదె, కదె, కదన్న, కదమ్మ, కదయ్య, కదనె, కదరె, కదవయ్య, కదరమ్మ, కదరయ్య, మొ. (√అగు-కాదు+ఆ=కాదా. దీనిలో 'దా' లోపించి 'కా' అను రూపము అయ్యెను. 'కాదా' అనుదానిలో 'కా' పై దీర్ఘము హ్రస్వముగా మారి 'కదా' అయ్యెను. 'కదా' అనుదానిలో తుది దీర్ఘము హ్రస్వమయి 'కద' అని సిద్ధించెను. 'కద' పై 'వు, రు' వర్ణకంబు లేకత్వ బహుత్వంబులఁ గ్రమముగా నగును. వానికి నిత్యముగా ఏకారములను ప్రయుక్తములగును. 'కాదు'నకు ఏకారములను ప్రయుక్తములై 'కాదె, కాదే' మున్నగు రూపములు సిద్ధించును. 'కాదె, కాదే' మొదలగువానినుండి 'కదె, కదే' మొదలగునవి సిద్ధించును. ఇందు 'అమ్మ' స్త్రీవిషయమునను 'అయ్య, అన్న' పుంవిషయమునను వచ్చును.) అవ్య. ఇది సందర్భానుసారముగా ప్రసిద్ధి, నిశ్చయము, సంతాపము, ప్రార్థనము, ప్రశ్న మున్నగువానిని సూచించును. కొన్నిచోట్ల ఊఁతపదముగా నుపయోగింపఁబడును.

(ప్రసిద్ధికి)

చ. ... ఏ,గతి రచియించిరేని సమకాలమువార
లు మెచ్చరే కదా. విజ. వి. ౧. ౧౪౫.

(నిశ్చయమునకు)

గీ. అతివ చిఱునవ్వు వీక్షించునప్పుడు కద, యీ
శరచ్చంద్రచంద్రిక యింపొనర్చు. ఉ. రా.
౪. ౧౭౨.

క. ...నేఁడు గదా మ, న్మందిరము పవిత్రమయ్యె
మాన్యుఁడవ నైతిఁగా. మను. ౧. ౬౧.

(సంతాపమునకు)

క. నైరిమునకుంభిసుంభవి, దానవనాయకకృపాణ
ధారలు పదిపరా, కారములు కంఠమూలో, ద్ధా
రములు వడఁ బాలుపడెఁ గదా నీకరముల్.
హరి. ౭. ౧౮.

(ప్రశ్నమునకు)

క. కనుఁగొని యిది గద మందిర, మని యడిగిన
... పిశా. ౨. ౧౪౮.

ఉ. ...నా,రంగములారా మీకడను రాఁడు గదా
కృష్ణు నున్నఁ జూపరే. భాగ. ౧౦. పూ.
౧౨౧౧.

(ప్రశంసకు)

సీ. అదనుమంటలు గ్రమ్మినట్టున్నయది గదా
వప్రరత్నప్రభావముల చేత...

వ. అనుమ నయ్యాసురపరవృషపురవర సౌభాగ్యం
బు నగ్గించి... రామా. ౬. ౧౦౪, ౧౦౫.

(ఊఁతపదముగా నుండుటకు)

గీ. వేషభీషణదానవవితతిలోనఁ, దిల్లడంబునఁ
బెదవులు దడుపుమన్న, సాధ్వి రఘువీరగే
హినిఁ జక్కఁ జూచి, యవునో కాదో కదా
యని యలసుతుఁడు. రామా. ౬. ౧౩౦.

జ: కదమ్మ, కదయ్య, కదరయ్య, కదరె, కదవ
మ్మ, కదవయ్య, కదనె, మొ.

కద²=కథ.

(వృత్తాంతము.)

క. మొదల నొక వేగువానిం, గద లరయఁగఁ బని
చి పిదపఁ గార్యము సేయం, బదిల మని పలి
కె శరభుఁడు, పదవడి మైందుండు నట్ల ప
లికె... భా. రా. యు. ౧౭౨.

కదంబకము=కదంబము.

విణ. (మిశ్రము.)

చ. ...విసిలికేశముల్, ముడివడకుండఁ దీర్చి వి
రులుం గురువేరుఁ గదంబకంబుగాఁ, జొడ
వుగఁ గొప్పువెట్టి... నా. పంచ. 3. ౨౫౬.

కదంబకము. సం=కదంబము.

కదంబపుష్పి. సం. వి. ఈ. స్త్రీ.-కడిమిపూలవంటి పూలుకలది-ముండికావృక్షము, బోడతరము†.

కదంబము. విణ. (సం. కరంబః. క. కదంబ. త. కదంపం.) మిశ్రము.

సీ. పన్నీటితోఁ గదంబము చేసి పూసినమృగనా
భిఘన రోచనగరు కలుప. ఆము. ౨. ౭౫.

వి. యక్షకర్దమము, కలపము.

సీ. యక్షకర్దమసంజ్ఞ నలరుఁ గదంబమ్ము కలప
ము నాఁగను...ఆం. భా. ౨. ౧౬౩.

ఉ. కమ్మకదంబ మేల చెలిఁ గౌఁగిటఁ గూర్చినఁ
జాలు...రా. వి. ౪. ౯౨. ప్రబంధ. ౧౦.

(వృత్తియందు వైకల్పికముగా అంత్యవర్ణలోపము.)

కదంబకావులు_మిశ్రమైనకావిరంగుగలబట్టలు.

వ. అట్టెచందురుకావులఁ జందనగంధులును జందన
కావులును బట్టెడకావులును జెంగావులును
గదంబకావులును గరకరంబులును బొమ్మంచు
లును...స్వా. ౩. ౨౦౬.

చూ: కదంబకము, కదంబించు.

కదంబము. సం. వి. అ. పుం. ౧. కడిమి†. ౨. తెల్లవి†. (వి. ని.) ౩. ఆవ†. ౪. దేవతాళము, డాపరడొంగి†. ౫. సమూహము.

కదంబి. సం. వి. ఈ. స్త్రీ. దేవతాళము, డాపరడొంగి†.

కదంబించు. అ. క్రి. (√కదంబము.) కూడుకొను, కలియు; అంటుకొను.

సీ. కర్పూరశకలసంగతవీటికాచర్వణములఁ జ
క్కగపానకములవలన, మిసిమితావులఁ గదం
బించుగందంబుల...వి. ప్ర. ౨. ౫౨.

వ....పంకరుహకుముదకువలయకహ్లారషండంబు
లం దండతండంబు లగుతావులఁ గదంబించు
బావులును...వి. శకుం. ౧. ౯౬.

గీ....అప్పసజగంధి, మేనిజవ్వాదిపస గదంబిం
చునోడలు, కడిగికొని వార్చి ప్రవరుఁడు గా
ర్హపత్య, వహ్ని నిట్లని పొగడె ... మనుచ.
౨. ౭౪.

స. క్రి. మిళితముచేయు, కలుపు.

సీ. గంబూర మించఁ గదంబించి కొండలుకలి
కికస్తెయలు బాగా లొసంగ. భాను. ౨.
౯౯.

వ....కుంకుమరసంబునఁ గదంబించినపచ్చిపసు
పుఁబలుంగు సమర్చి...ప్రబంధ. ౫౬౯.

కదకము. సం. వి. అ. న.-(పైని) మేఘమువలె నాఁడునది-వితానము, మేలుకట్టు.

కదధ్వము. సం. వి. న్. పుం. కాపథము, చెడుత్రోవ.

కదనము. సం. వి. అ. న. ౧. వధ, మారణము. ౨. యుద్ధము. ౩. మర్దనము. ౪. విహ్వలత్వము. ౫. పాపము.

కదన్న=కద¹.

శా. ...ముష్ట్రాటవీభూములం, దన్నం గొన్న
గదన్న...భా. రా. యు. ౫౧౪.

కదన్నము. సం. వి. అ. న. తినఁగూడనికూడు.

కదపత్యము. సం. వి. అ. న. దుస్సంతానము, చెడ్డసంతానము.

కదభ్యాసము. సం. వి. అ. పుం. దురభ్యాసము, చెడ్డయలవాటు.

కదము. వి. (సం. స్కంధః. ప్రా. కంద. హిం. ఖదమ్.) అశ్వగతివిశేషము, అస్కందితము.

(వ్యవ) ఆతఁడు గుఱ్ఱముచే బాగుగా కదము త్రొక్కింపఁగలఁడు.

కదము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నీళ్లనిచ్చునది. ౨. సుఖము నిచ్చునది. వి. అ. పుం. మేఘము.

కదమ్ము=కద¹.

(సంతాపమునకు)

ఉ. అంచెలు గట్టి కాలితోడుసై చననీవుగదమ్మ
ప్రోదిరా,యంచలు...మనుచ. ౪. ౬౧.

కదయ్య(య్యా)=కద¹.

(ప్రార్థనకు)

క....కారుణ్యము, నా దెస నుంపంగదయ్య నర
నాథమణీ. దశా. ౧. ౧౫౪.

కదరము. సం. వి. అ. పుం. ౧. అంపము. ౨. ఉల్లోచము, మేల్కట్టు (వై. ని.) ౩. నెరిచంద్ర, శ్వేతఖదిరము!. ౪. పాదముసఁ గలుగు క్షుద్రరోగభేదము. ౫. పాలవిలుగుడు.

కదరమ్మ(మ్మా)=కద¹.

(సంతాపమునకు)

గీ. ...మనలఁ, దలఁచి యమ్మకచెల్ల యవ్వేలఁది
యెంత,వంతనడలెనో కదరమ్మ యింతులార.
రసిక. ౪. ౪౪.

కదరయ్య(య్యా)=కద¹.

(ప్రార్థనమునకు)

గీ...మాపద్మగంధిఁ దోడ్తెచ్చి నన్నుఁ,గూర్పఁ
గదరయ్య మిము వేఁడుకొనెదఁ గాక. సా
రంగ. ౨. ౧౭౦.

కదరె(రే)=కద1.

(సంతాపమునకు)

గీ. ఎంత బడలెనో కదరె యయ్యొమ్మె కాఁడు.
రసిక. ౪. ౧౭౭.

శా. ...ఈ,వ్యాజస్వాంతుఁడు రుక్మి యుబ్బుఁ
గదరే యత్యంతసంతుష్టుఁడై. రుక్మి. ౨.౭౩.

కదర్థన. సం. వి. ఆ. స్త్రీ. ౧. హీనపఱచుట, కీడ్పఱచుట. ౨. పీడించుట.

కదర్థనము. సం. వి. అ. న=కదర్థన.

కదర్థితము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. అధఃకరింపఁబడినది, కీడ్పఱుపఁబడినది.

శ్లో. కదర్థితస్యాపి హి ధైర్యవృత్తేర్న శక్యతే
ధైర్యగుణః ప్రమార్ష్టుమ్. భర్తృ. నీతి. ౭౭.

౨. బాధింపఁబడినది. ౩. దుష్టము, చెడ్డది. ౪. కొఱమాలినది, నిరర్థకము.

కదర్థ్యమానుఁడు. సం. విశే. (అ. ఆ. అ) ౧. హీనపఱుపఁబడుచున్నవాఁడు, కీడ్పఱుపఁబడుచున్నవాఁడు. ౨. పీడింపఁబడుచున్నవాఁడు.

శ్లో. శరైరజస్రం కుసుమాయుధస్య,కదర్థ్యమాన
స్తరుణీత్వదర్థే. సం. నైష. ౮. ౭౫.

కదర్యుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) పిసినిగొట్టు, లోభి.

కదలాడు=కదలు. (√ కదలు.)

(చలించు.)

చ. ... మద్దికాయలు కడుం గదలాడఁగ ముద్దు
గాఱుపొం,దిక జిగిపాలబుగ్గలును... కల్గి
యింపొదవుఁగా సుతుబాల్యము... కవిరా.
౨. ౪౭.

కదలారతిపళ్లెరము. వి. (√కదలు.) ఒకవిధమైన ఆరతిపళ్లెము.

ప....హల్లకినీపల్లవాధరామతల్లికలు పూనినజా
ళువాకదలారతిపళ్లెరంబులసొంపున ... హ
ల్లకస్తోమంబు ఉల్లాసంబు పల్లవింపఁజేయ...
చంద్రికా. ౪. ౬౮. (వివాహాదిశుభసమయ
ములందు వధూవరాదులు ప్రవేశించునెడహ
రిద్రాజలాదులతోఁ గూడిన తట్టలతో నెత్తు
నారతికి'కదలారతి' యని ప్రసిద్ధి-వ్యాఖ్య.)

కదలించే=కదలుచే.

గీ. పట్టెఁ గదలించె నపియార్చెఁ బాఁతగల్చె,
నెత్తె...తాల్చె నవలీల నిట్లు మందరనగంబు.
హర. ౬. ౪౪.

కదలిక. వి. (√కదలు) కదలుట.

(చలనము)

గీ. కదలికల జాలుజిలుఁగుఁబయ్యెదలతోడ. ప
రమ. ౪. ౧౦౧.

http://telugugthesis.com

(యాత్ర, ఏఁగుట, చనుట.)
ఆం. భా. ౨. ౨౧౯.

(యత్నము)

క. ఇది వేళ గాదు చోరఁబడి, వెదకఁగ నని యున్న యతని వెరవు త్రిలోకాభ్యుదయాంకురార్పణం బీ, కదలిక యీ దేర్తు నన్న గతి రవి గ్రుంకెన్. రామా. ౬. ౧౦౬.

కదలు. అ. క్రి. (క. కదలు. త. కదల్) ౧. చలించు; అస్థిరమగు.

వ. ఒయ్యనొయ్యనం గదలుతూఁగుటుయ్యాలలం గన్ను మొగిచియున్న విలాసినీవిలాసులును ...పారి. ౨. ౫౨.

క... కదలనిసిరులం, గేరుచుఁ గుంభకుఁడనియెడి, పేరిటిగొల్లదొర యొకఁడు పేర్మిఁ జెలంగున్. నీలా. ౧. ౪౭.

౨. బయలుదేఱు, ప్రయాణమగు.

మ....మాయాబలం, బున నోడింపఁగ నుత్సహించి కదలెన్ భూరిప్రతాపంబునన్. భా. రా. యు. ౧౨౭౪.

గీ. కాశికాక్షేత్రమున కేఁగఁ గదలిరపుడు, కోర్కులిగుర్కొత్త బృందారకులును మునులు. కాశీ. ౨. ౩౨.

౩. దండెత్తు.

గీ....మిన్నును నేలయు గ్రక్కతిలఁగ, గాటమై యెల్లి వానిపైఁ గదలవలయు. రాజ.చ. ౨. ౫౯.

౪. నడచు.

ఆ. కాలఁ జెప్పు లిడక కదలరాదు. వి. పు. ౨. ౨౪౫.

౫. వెళ్లు, పోవు; పాఱిపోవు.

క. కట్టెఁడి యగుమునుకు నరుఁ, గట్టిడి యొప్పించి యెంతుఁ గదలెద వింకన్. సారంగ. ౨. ౯౭.

గీ. పఱచె వెళ్లెను బయనెత్తె జరిగె నుఱికెఁ గదలె ననఁ బాఱెననుమాట గాఁ జెలంగు. ఆం. భా. ౩. ౮౬.

సీ. వెలవెలఁ బాఱ మోములు లావులు చలింపఁ గదలె దిక్కులకునై గరుడకులము. దశా. ౨. ౬౦.

౬. పోవు, నశించు.

సీ. పఱమొయిల్గప్పినఁ బాడఱినను గాంతి గదలినయమృతాంశుకళ యనంగ. భార. విరా. ౧. ౨౯౪.

౭. యత్నించు.

గీ. నరుఁడు గాండీవమున నొంటు నారిఁ గూర్చి, యతివఁ దెగటార్తు ననుచుఁ గట్టలుకతోడఁ, దీవ్రతరబాణ మొకటి సంధించి యేయఁ, గదలఁ గన్గొని పల్కె నాకాశవాణి. జై. భా. ౫. ౧౨౨.

వి. ౧. కదలిక, చలనము.

గీ. పండ్లు వేర్వాసి కదలు చూపకయ మున్న. కాశీ. ౩. ౮౪.

ఉ....చిత్తరువో కరువో యనంగ గం, డారపు బొమ్మవోలె నచటం గదలింపక లేక యుండఁగన్. ఉ. హరి. ౧. ౬౦.

౨. ప్రయాణము, యాత్ర.

చ. పొదివి నభోవిహారమునఁ బుష్పకము బోలెన లంగకుండ న, మ్మదనసమానుఁ బట్టికొని మానవదానవదేవకోటికిం, గదలెఱుఁగంగనీక చని కాంచె నుషాసతిఁ జిత్రరేఖ యా, ముదితకు రాకపోక లొకమూఁడుముహూర్తము లయ్యె నయ్యెడన్. ఉ. హరి. ౫. ౧౦౯. ఆం. భా. ౨. ౨౧౯.

జ: కదలాడు, కదలారతిపల్లెరము, కదలించు, కదలిక, కదలుచు, కదలుడు, కదలుఫరువడి, కదలుమొన.

కదలుచే(ల్చు)= కదలించే స. క్రి. (√కదలు) కదలఁజేయు.

(చలింపఁజేయు.)

గీ. కరము లంఘ్రులు నల్లార్చి కదలుపుదురు, రామకృష్ణులు శైశవగతులఁ దగిలి. భాగ. ౧౦. పూ. ౨౮౯.

ఉ... లేఁత చే,తం దనరారువీణియఁ గదల్చుచు నల్లన సారె మీటుచున్. జాహ్నవీ.౮.౧౪.

కదలుడు=కదలిక.

(యాత్ర, ప్రయాణము.)

ఆం. భా. ౨. ౨౧౯.

కదలుపరువడి. వి. (√కదలు.) ముప్పదిరెండువిన్నాణములలో నొకటి, మల్లబంధవిశేషము.

వ. ఎడమడుగుపరువడి కుడియడుగుపరువడి కదలుపరువడి ... నృసింహంబును నాది యగు ముప్పదిరెండువిన్నాణంబులనాణెంబు పరీక్షించి. హంస. ౧. ౨౦౬. ప్రబంధ. ౪౭.

కదలుమొన. వి. (√కదలు) మల్లబంధవిశేషము. ప్రబంధ. ౪౭. హంస. ౧. ౨౦౬.

కదళ. సం. వి. ఆ. స్త్రీ. ౧. పృశ్ని, కోలపొన్న🌳. ౨. బూరుగు🌳. ౩. డింబిక, దుండిగము🌳.

కదళకము. సం=కదళము.

కదళము. సం. వి. అ. పుం. ౧. అరఁటిచెట్టు. (వై. ని.) ౨. కోలపొన్న🌳. (మే. ని.)

కదళి. సం. వి. ఈ. స్త్రీ. ౧. అరఁటిచెట్టు. ౨. వైజయంతి, టెక్కెము. (దీనికిఁ గట్టువస్త్రము అరఁటియాకువలె నుండును). ౩. ఒకజాతిలేడి. వి. న్. పుం. ఒకజాతిలేడి. (క్షీరస్వామి.)

కదళిక. సం. వి. ఆ. స్త్రీ=కదళి.

కదళీదండము. సం. వి. అ. పుం. అరఁటిబొందె, అరఁటిదూఁట.

కదవమ్మ(మ్మా)=కద¹.

(సంతాపమునకు)

గీ. కమ్మవిలుకానితూపులఁ గ్రమ్ముకొఁక, ముమరంబయ్యెఁ గదవమ్మ ముద్దుగుమ్మ. ఇందు. ౩. ౯.

కదవయ్య(య్యా)=కద¹.

(ప్రార్థనమునకు)

గీ. కావఁగదవయ్య యర్థార్థికల్పశాఖి. నైష. ౧. ౧౦౪.

మ. అమరుల్ విష్ణునిఁ జేరి పంక్తివదనుం డత్రాసియై గాసిసే,య మరుల్లోకము సంచలించె నిఁక మమ్మాపన్నులం బ్రోవ నా,య మరుల్కి కెదురె జయింపఁగదవయ్యా...ఉ.రా. ౧. ౪౭.

కదవె(వే)=కద¹.

(ప్రార్థనమునకు)

సీ. చెన్నారుచిన్నారివన్నెలక్రొన్నెల నగఁ జాలు చిఱునవ్వు నవ్వఁ గదవె. రసిక.౫.౧౮౨.

శా. ... తెల్పఁగదవే యేతత్పురావృత్తమున్. దశా. ౧. ౨౨౪.

కదించు=కదియించు. (√కదియు.)

(బంధించు, బిగించు; అతుకు.)

చ. తలుపు గదించి సూత్రములు త్రాసునఁ గూర్చుచునున్నవాఁ డిసీ, పలువ మఱెంతనేర్పరని భర్తకుఁ జూపి దురుక్తు లాడినన్. హంస. ౨. ౨౧౮.

ఉ....అరర మ్మొగి మూసి గడెం గదించి మో, దమ్మున రెట్టఁ బట్టికొని దర్పకకేళికి సంభ్రమించినన్. హంస. ౫. ౪౩.

చ. కరఁగను బోఁతఁబోయఁగను గ్రాఁచి కదింపను గమ్మి దీయఁగా...సారిది విచిత్రచిత్రముగ సొమ్ములు సేయ నతండు నేరిచెన్. హంస. ౨. ౧౭౨.

(కట్టుకొను, ధరించు)

ఉ. దిద్దిన నాభినామము కదించినమేల్మడిచీర చీర్ణమూ, నిద్దపుఁబూఁత పుష్పములు నించి ముడించినకొప్పు ... ఒప్పఁగా,ముద్దియ వ

చ్చి హంసమణిముందర నిల్చె ... హంస. ౨. ౧౭౫.

కదింద్రియము. సం. వి. అ. న. పటుత్వములేని యింద్రియము.

కదియఁబడు=కదియు. అ. క్రి. (√కదియు-స్వార్థమున 'పడు'.)

(కలియఁబడు.)

(మాలి) క. పఱతెంచి కదియఁబడి యే, డ్తెఱ వ్రేసిన మోము దాఁకి తిరిగె గరుడి యుత్తేజక్రంబున హరి పెడ, మలి నైదెను దనుజాననుజామస్తకము తెగన్. నిర్వ. ౩. ౨౩.

ఉ. అత్తఱి మాళవుండు గదియంబడి తోమరచక్రరాజి ను, న్మత్తగజేంద్రు నొంచి...పళను. ౧౨. ౬౫.

(కలుగు.)

చ. తపఁబడు మాట గద్గదిక దాఁకొను నిల్చిన చోట నిల్వరా, దడుగులఁ దొట్రుపాటు గదియంబడు ...మరు లెత్తినయాఁటదానికిన్. కువల. ౩. ౧౦౦.

కదియించు=కదించు. స. క్రి. (√కదియు) కదియఁజేయు.

౧. ఘటించు, చేర్చు; ఖచించు; లగ్నముచేయు.

వ. అంజలిపుటంబు నిటలంబునం గదియించి. కాశీ. ౫. ౧౧౫.

ఉ. ఎత్తి దృఖాంకపాళిఁ గదియించి...శుక. ౧. ౧౩౯.

చ. ...తమ్మికెంపులు గదియించినట్టిజిగిపుత్తడిముక్కలిపేఁటమీఁద...నీలా. ౧. ౬౧.

క. ఆవిభుపై నాపాలఁతియు, భావము గదియించె...హరి. ఉ. ౩. ౭.

౨. గ్రహించు, పట్టుకొను.

సీ. కరమునఁ బాలిండ్లు గదియించి కదియించి యధరపల్లవరసం బాని యాని. అని. ౨. ౯౧.

౩. దగ్గఱఁజేర్చు, సమీపింపఁజేయు.

గీ. ఉరగములమొడ్డు వాపి యయ్యుత్పలాక్షి, యానసువ్యులు గదియించి రవనిభుజుల. నైష. ౫. ౩౧.

౪. కట్టు.

చ. ...గాండివం, బలవడ నెక్కు ద్రోచి బిగియం గదియించి నిషంగయుగ్మమున్. భాగ. ౧౦. ఉ. ౧౨౯౨.

౫. రచించు, కూర్చు.

క. మృదుమధురరచనఁ గావ్యము, గదియించిన యట్లు తత్త్వగాఢార్థము చెప్పుము...వాసిష్ఠ. ౧. ౧౪.

౬. బంధించు, బిగించు.

గీ. తలుపు గదియించి రతికేళి సలుపుచుండె. హంస. ౨. ౨౧౬.

కదియు. అ. క్రి. (తె. కది.) ౧. కలియు, కూడు.

(శమీవృక్షవర్ణన.) సీ. కవట లాండొంటితోఁ గదియుచు నెడసులు మ్రింగి ప్రబ్బఁగ సాంపు మిగులుదాని. భార. విరా. ౧. ౧౬౨.

౨. సమీపమునకువచ్చు.

మధ్యా. ఎదురను దవ్వులఁ జూచినపొడవు పెల్లఁ బిత్తణము, కదియఁగా నవ్వి యెంతయును దవ్వయి కనఁబడఁ బిఱుఁద, నిది దినేశ్వరురథమో యనూరుఁడో యిళఁ దంచు నవుడు, హృదయమునను గడువిస్మయం బందె నిక్ష్వాకుకులుఁడు. భాస్క. ఆర. ౨. ౧౬౯.

మ. కదిసె న్లగ్న మటంచు మంత్రులు దొరల్... చనుదెంచి. మనుచ. ౫. ౫౯.

౩. తగులు, తాఁకు, అంటు.

క. మొదలిటియూఁబును సోఁకిన, మృదుపకములఁ గడుగ శుద్ధి మీఁదటియూఁబుం, గదిసిన నీరను గడిగిన, విదితంబుగ శుద్ధి యందు విద్వజ్జనముల్. విజ్ఞా. ఆచా. ౪౩.

సీ. కదియు నాసాశిఖాగ్రమునఁ దర్జని మోపి... నైష. ౫. ౯.

గీ. బాలశైవాలమంజరీ జాలకంబు, లింనుమతి యొత్తు మఱచేతులందుఁ గదియ. నైష. ౨. ౧౪౧. (కదియన్=దృఢస్పర్శము గునట్లుగా, గట్టిగా.)

౪. కలుగు.

క. యదువంశతిలక వీనికి, నిది జయకాలంబు పెనఁగ నేటికి హరిచే, నొదవు నపజయము వీనికిఁ, గదియు శుభము నీకు నచిరకాలమునందున్. అని. ౩. ౧౧౪.

గీ. లేమ చివ్వారి లేఁగౌను లేమి పూన, ననుఁ వక్త్రంబులందు దైన్యంబు గదిసె. వసు. ౨. ౩౦౧.

స. క్రి. ౧. డీకొను, ఎదిరించు.

ఉ. ...నరకాసురుఁ డిట్లనుఁ బాకశాసనుం, డాలములో ననుం గదిసి యంతకపాశనిబద్ధయుక్తుఁడై, తోలుపులంబడెన్. ... ఉ. హరి. ౧. ౬౧.

౨. పొందు, (రతియందు) కూడు.

ద్వి. కామాంధుఁడై తల్లిఁ గదిసినయతఁడు, నుడుగక సుర ద్రాగుచుండెడునతఁడు. ద్వి. హరిశ్చ. ఉ. ౬౯ పం.

౩. చేరు, సమీపించు.

క. కృతనిశ్చయుఁ డగుశేషుని, ధృతవాస్తుం డగుఫణి గదిసి యిట్లను సం, చితవస్తుజాతములలో, వితరణమునకు నొసఁగ రానిదియు లేదె చటన్. జై. భా. ౭. ౮౦.

సీ. వడిఁ బోవుచోఁ బోఁకముడి జాఱ నిలుక శీఘ్రముగ గవాక్షంబు గదిసె నొకతె. ఇందు. ౬. ౫.

జ: కదెంచు, కదియఁబడు, కదియించు, కదుపు.

కదుకొను. అ. క్రి. (కదుకు¹ + కొను?. కదుపు + కొను-అని శ. ర.) అతిశయించు.

(సీత) చ. కదుకొని వేఁడిబాష్పములు గ్రమ్మి పయింబయిఁ బర్వ భీతమై, నదరుచు... భా. రా. యు. ౨౩౪౬.

కదుపు. వి. (√కదియు-సం. కదంబం. త. కదుప్పు)

౧. (సజాతీయపశుపక్ష్యాదుల) సంఘము; గోగణము; పశుసంఘము; సంఘము.

ద్వి. ... మహామృగంబుల ఘనపక్షితతుల, బలువడిఁబుట్టించి పంచిన నవియు నొండొండ గదుపులై యురవడిఁ బఱచి, పండిన చేలెల్ల బయలుగా మేసి. ద్వి. హరిశ్చ పూ. ౪౯౧ పం.

గీ... మంద, కదుపు పదుపు పసఁ జెలఁగు గోగణము. సాం. ని. శిక్ష. ౭౩.

క. కదిసిన బలములు విచ్చినఁ, గదుపులఁ జెదరంగనీక గాండీవి వెసం, బొదివి యట కడచె నవియును, గొదకొని తమపాలను సొచ్చె గోపాలురతోన్. భార. విరా. ౪. ౨౭౧, ౧. ౨౭౯.

గీ. ... సమజము కదుప నన నలరుచుండు. ఆం. భా. ౨. ౧౦౦.

సీ. గమి పౌఁజు మొత్తము గదుపు... బృందాఖ్యయగు. సాం. ని. మాన. ౩౭.

ఎనుపకదుపు. ఆ. ౪. ౧౨౩.

చిల్కకదుపు. ఉ. రా. ౬. ౨౭.

తుమ్మెదకదుపు. నైష. ౯. ౧౪.

పందికదుపు. ఉ. హరి. ౪. ౨౫.

కదుపుకట్టు = మందగాఁ జేరు, గుంపుకూడు.

గీ. కలిగి యన్యోన్యమైత్రి నక్కడఁ జరించు, పులులకూనలు జింకపిల్లలు మృగేంద్ర, పోతకంబులు నాలత్రేపులును గదుపు, గట్టికొని కూడియాడ నక్కజముఁ జెంది. పి. శతం. ౨. ౪౯.

(ఇక్లో-కదుపులుకదుపులుగట్టు.)

క. కదుపులుకదుపులుగట్టుచు, మది లజ్జావరతఁ జనిరి మాంత్రికులధిపా. నిరం. ౪. ౭౩.

కదుము. స. క్రి. (క. కదుబు) ౧. ఆక్రమించు.

చ. వదనము చెంగలింప నిడువాలికకన్నులవాడు
దీఱ సమ్మదమును నుబ్బునుం బెరయ ముత్పు
లకల్ తనువల్లి నిండఁ దగన్, గదిమినపంచసా
యకవికారము లింపుగ కట్టిపెట్టి యస్మద
పతిఁ జేరి యానృపకుమారుఁడు కౌఁగిటఁ
జేర్చి యిట్లనున్. వి. పు. ౬. ౯౩.

౨. అదుము, అణఁచు.

సీ. ఒకరాసుతుఁడె చాలు నుద్వేలశక్తి దిక్పా
లురఁ గదిమి కప్పములుగొనఁగ. దశా. ౧. ౭౯.

క. చదిపెం గాలుబలంబులఁ, గదిమెన్ గుత్తం
పుఁబౌఁజు గగ్గులకాడై, చెదరంగ గంధగజ
ములు, మద మడఁచెం జండవీరమండలిఁ
దాఁకెన్. కాశీ. ౨. ౪౧.

౩. దెబ్బ తగిలినచోట నెత్తురు పేరుకొని వాఁచు వాఁపు, బొప్పి.

గీ. గాద మనఁగను బొప్పినాఁ గదుము నాఁగఁ,
దగును ఘాతభవగ్రంథి...ఆం. భా. ౨. ౧౩౦.

కదురు^{1}. అ. క్రి. ౧. కలుగు.

సీ. ఇచ్చట దిక్కు లే రెవ్వరు నా కనుభయమున
మేనఁ గంపంబు వుట్టెఁ, జేయంగ నేమియు
పాయంబు లేమి నాననమున వెల్లఁదనంబు గ
దుర. భార. విరా. ౨. ౩౩.

క. మేలై వచ్చిన మెత్తును, కాలవశతఁ జేసి కీడు
గదిరిన నతనిం, గేలి యొనర్చుచుఁ జూతురు,
నాలిసతులమాట లంత నమ్మంగలదే. భోజరా.
౪. ౧౪.

౨. అతిశయించు, హెచ్చు.

చ. కినుక మనంబునం గదిరి క్రీడి పితామహు
విల్లు వ్రేల్మిడిం, దునిమి ... భార. విరా. ౫.
౧౮౬. (చూ. ౧౮౨.)

(అర్జునుఁడు) క....ధర్మసుతునివిడి, దల కరిగెను
మోము వెల్లఁదనమునఁ గదురన్. భార. ద్రో.
౨. ౨౩౧.

౩. వ్యాపించు, పర్వు.

క. కెలఁకుల మీఁదను దూరము, పలుమఱుఁ జూ
డంగఁ జనదు పయనంబునఁ గో, డెలకాఁడి
యంత దవ్వాడ, గలుగఁగ ముందఱను దృష్టి
గదురఁగ వలయున్. వి. పు. ౪. ౨౪౬.

సీ. కనుఁగవ మెఱుఁగులు గదిరినముందఱ పు
ష్పోపహారంబు పోలుపు దాల్ప, వేనలికప్పు
పర్వినమీఁదు నీలదుకూలంబు మేల్కట్టుకో
మరు వడయు. భార. విరా. ౧. ౩౦౭.

౪. విజృంభించు.

చ. ప్రిదులనిశౌర్యసంపదలఁ బెట్టినదండలు ద్రె
వ్వకే కడుం, గదురుచు హుంకరించుచును...
ఐదుపది సేయక పోరిరి ... కళా. ౭. ౧౦౦.
(శ. ర. పా.)

జ: కదుకొను, కదురుకొను.

కదురు^{2}. వి. (క. కదురు. త. కదిర్.) నూలువడికెడు సాధనము, తర్కువు, తంత్వాధారసూచిక.

క. వడిదారము చెవులుం ద్రొ, క్కుడుపలకయు
దిండు కదురు గుంజలునుం ద్రొ, క్కుడుబొ
మ్మయునుం ద్రిప్పుడు, పుడుకయునుం గలు
గు రాట్నములు గైకొనుచున్. శుక. ౪.
౪౧౯. ఆం. భా. ౨. ౨౯౪.

కదురుకొను=కదురు^{1}.

(అతిశయించు.)

వ...నిదుర గదియమిఁ గెంజిగిం గదురుకొను క
నుతుడలును...చంద్రి. ౪. ౧౦౮.

(కవియు, పైఁబడు.)

సీ. శాకినీభూతపిశాచబేతాళముల్ కహకహ
హమంచుఁ గదురుకొనిన. దశా. ౪. ౨౧౩.

కదుష్ణము. సం. విణ. (అ. ఆ. అ.) కోష్ణము, నులివెచ్చనిది, ఇంచుక వేఁడికలది. వి. అ. న. నులివెచ్చన, ఇంచుక వేఁడిమి.

కదె(దే)=కద^1.

(ప్రసిద్ధికి)

[illegible]ంది కొడుకులఁ, గనియొనుగద

దేవయాన కణఁ కట్టిదియో. యయా. ౫. ౮౩.
క. లీలమెయిం జూణూయని, కోలెమ్మిశండు వి
డిచి ఘోరధ్వనిజం, ఘూలుండై పంపెఁ గదే,
త్రైలోక్యమునకు మనోజ్ఞతరశుభవార్తన్. హ
రి. ఉ. ౮. ౨౮౨.

(ఆశ్చర్యమునకు)

క. ఇసుమంత గాని లేఁడీ, పసిబాలుఁడు ...
బహుభక్ష్యరాసులు, మెసఁగెడి విసువఁడు
ప్రతుష్టిమేకొనఁడు గదే. పాండు. ౮. ౧౭౦.

కద్ది. వి. (క. కద్ది=కోరిక.) అనురాగము? సంగతి?
ఉ. అద్దముఁ జూచి బొట్టుఁబెట్టు నానతిఁ జేసిన సం
చలించు న, మ్ముద్దియ విశ్వనాథుపయి ముచ్చ
టచేసిన యంతనుండి యి, క్కద్ది నెఱింగి
చందురుని గానఁగనీరు పికంబు గూయ న,
న్నిద్దపుమ్రోఁత మాన్పదురు నెచ్చెలు లిచ్చ
యెఱింగి నిచ్చలున్. కావ్యా. ౧. ౬౭. (ప్ర
యోగాంతరము లేదు.)

కద్దుము. విశే. దట్టము. (శ. ర.)
క. ఎద్దులు మఱుఁగులుగాఁ జని, కద్దుములై చేరు
పెన్నెకంబుల నాలో, నుద్దవిడి నొంచి గలవు
న, నద్దిర యని యయ్యయాతి యబ్బురపడఁ
గన్. యయా. ౨. ౧౭. (శ. ర. పా. "గద్ద
ములై" ముద్రి.)

కద్రథము. సం. వి. అ. పుం. చెడ్డరథము.

కద్రుణము. సం. విశే. (అ. ఆ. అ.) పింగళవర్ణము కలది.

కద్రువ. సం. వి. ఊ. స్త్రీ. కశ్యపునిభార్య, నాగమాత.

కద్రువు. సం. విశే. (ఉ.) పింగళవర్ణము కలది. వి. ఉ. పుం. పింగళవర్ణము.

కద్వదుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) దుర్భాషలాడువాఁడు.

కద్వరము. సం. వి. అ. న. దధిస్నేహము. (త్రి. ని-
పెరుఁగుమీఁదిమీఁగడ? "మజ్జిగతేట" అని
విశ్వము.)

కనఁబడు=కానఁబడు. అ. క్రి. (కనన్+పడు) అగపడు, కనుపట్టు; గోచరించు.
మధ్యా... అవ్వి యెంతయును దవ్వయి కనఁబడఁ
బిఱుఁద.... భాగ. ఆర. ౨. ౧౬౯.
చ.... మేలు కనంబడ వెచ్చనూర్చ న, మ్మనవతి
నాదరించి వసుమంతుఁడు దా నలనాఁటివే
కువన్. శుక. ౧. ౯౯. (మేలుకనంబడన్=
వలపుగోచరించునట్లు.)

కనకక్షారము. సం. వి. అ. పుం. వెలిగారము.

కనకతప్పెట. మి. వి. పటహము. (శ. ర.)

కనకదండము. సం. వి. అ. న. ౧. బంగారుదండము కలరాజచ్ఛత్రము. ౨. బంగారుదండము.

కనకన=గనగన. వి. మండుట ప్రకాశించుట రాలుట మున్నగువానియందగు అనుకరణము.
వ. మండువేసవిం గనకన మండునగ్నిముఖంబు
నడుమన నిలిచి... హర. ౮. ౧౮.
క. కనకన వెలుఁగుమ నిదిగోఁ, గనవయ్యెం గన
కతగిణి గరుడధ్వజమున్. దశా. ౧. ౧౭౨.
క.... కనకనఁ, గనుఁగొనలన్ నిప్పులురులఁగా
... శుక. ౨. ౨౫౨.
కనకనలాడు=కనకనమను. (వా.)
జ: కనకనమను.

కనకనమను. అ. క్రి. (కనకన+అను) ౧. మిక్కిలి మండు.
క. నినుఁ జూడఁ గలిగినప్పటి, యనుమోదం బిం
తలోనె యధికవ్యథయై, కనకనమనఁ జొ
చ్చెఁగదే, మనమున సీతాశిరోగ్రమాణిక్యం
బా. రామా. ౭. ౧౭. (మిక్కిలి బాధించు
అనుభావము.)
౨. మిక్కిలి ప్రకాశించు.
క.. కనుఁగొనఁ దివురు నభీష్టము, కనుఁగొనలం

http://telugutthesis.com

దివురులొత్తఁగా నెక్కి రొగిన్, గవకనగోపమితములై, కనకసమనుసౌధవీథికలకున్ గడఁకన్. లక్ష్మి. ౩. ౬౫.

కనకనికషము. సం. వి. అ. పుం. ఒరగంటిమీఁద గీఁచినబంగారుగీటు. మేఘ. ౧. ౩౭.

కనకపత్త్రము. సం. వి. అ. న. చెవికిఁ బెట్టుకొనెడి ఒకవిధమైనబంగారునగ.

కనకపలము. సం. వి. అ. పుం-బంగారువన్నెగల మాంసముగలది-మత్స్యభేదము. (వాచ.) న. నాలుగుకర్షములయెత్తుబంగారు.

కనకప్రభ. సం. వి. ఆ. స్త్రీ. ౧-బంగారువంటి కాంతిగలది-మహాజ్యోతిష్మతి, పెద్దమానేరుతీఁగ. ౨. బంగారముయొక్క కాంతి.

కనకప్రసవ. సం. వి. ఆ. స్త్రీ. స్వర్ణకేతకి, పచ్చమొగలి!.

కనకమయము. విశే.(అ. ఈ. అ.) బంగారుది, సువర్ణవికారమైనది.

కనకము. సం. వి. అ. న. బంగారు. పుం.౧. సంపెఁగ!. ౨. ఉమ్మెత్త!. ౩. కాంచనాలము!. ౪. కృష్ణాగురువు, నల్లఅగలు. ౫. నాగకేసరము!. ౬. మోదుగు!. ౭. కాసమర్దము, కసింద!. ౮. కడిమి!. ౯. కణగుగ్గులువు, మహిషాక్షము.

కనకరంభ. సం. వి. ఆ. స్త్రీ. స్వర్ణకదళి, పచ్చఅరఁటి!.

కనకాక్షి. సం.వి.ఈ.స్త్రీ.ఆఁడుగుడ్లగూబ. (వై.ని-పైఁడికంటి అని శ. ర.)

కనకాచలము. సం. వి. అ. పుం. బంగారుకొండ, మేరువు. (ఇట్లే: కనకాద్రి, కనకగిరి, కనకశైలము, మొ.)

కనకారము. సం. వి. అ. పుం. కోవిదారము!.

కనకాలుక. సం. వి. ఆ. స్త్రీ. భృంగారము, బంగారుగిండి.

కనకాహ్వము. సం. వి. అ. పుం. ౧. ఉమ్మెత్త!. ౨. నాగకేసరము!.

కనకాహ్వయము. సం=కనకాహ్వము.

కనఖలము. సం. వి. అ. న. గంగాతీరమున హరిద్వారసమీపముననున్న తీర్థవిశేషము; ఆతీర్థము దగ్గఱనున్న ఒకానొకపర్వతము.

కననము. సం. విశే. (అ. ఆ. అ.) కాణము, ఒంటికన్నుగలది.

కనరు. అ. క్రి. కోపపడు.

వ. ...పొరలుచుం దెరలుచు వనరుచుం గనరుచు నొగులుచుం బొగులుచుఁ గసరుచుం గొసరుచు...ప. శకుం. ౩. ౧౯౧.

వి. ౧. కోపము.

సీ. కొల్వు గాచినవానిఁ గూర్మి చూపినవాని సుతునిగా హితునిగాఁ జూడవలయు. గీ. ఇట్టివారలపైఁ బ్రేమ పెట్టుకొక, కనరు పెట్టినమనుజుఁడు గనఁడు కీర్తి. వేణు. ౨౯.

గీ. కనరసంగను గసరనఁ దనరుఁ గోప,ము... ఆం. భా. ౧. ౧౩౫.

౨. (క. కనరు.) వెగటు.

శా. తారుణ్యాతిగచూతనూత్నఫలయుక్తైలాభిఘారస్వన, ద్ధారాధూపితశుష్యదంబుహృతమాత్స్యచ్ఛేదపాకోద్గతో,ద్గారంపుంగన రార్చు భోగులకు సంధ్యావేళలం గేళికాం, తారాభ్యంతరవాలుకాస్థితహిమాంతర్నారికేళాంబువుల్. ఆము. ౨. ౬౮.

౩. (కందగడ్డలోనగువానియందలి) నస, దురద. (శ. ర.)

విశే. వెగటైనది.

(వ్యవ) కూర కనరుగా నున్నది.

కనరెక్కు=వెగటైనదగు.

http://telugutthesis.com

(వ్యవ) వంకాయకూర కనరెక్కినది.

కనరువోవు=కాటువోవు, వెగటగు.

సీ. కనరువోకుండఁ గాఁచినయానవాలతోఁ గడి
సేయవచ్చుమీఁగడలతోడ. పి. శకుం. ౧. ౧౩౫.

కనలించు. స. క్రి. (√కనలు.) కనలఁజేయు. (కోపింపఁజేయు.)

గీ. చూచి యిట్లను భూపాలసుతులతోడ,నన్నుఁ
గనలించి బ్రదుకఁగన్నారు లేరు.ఉ. హరి. ౮. ౬౦.

ఆ. మనసు రాదు నాకు మానినీమణులార ...
పొందు, కాకయున్న నన్నుఁ గనలింప కూ
రక, యుండుఁడు...చంద్రా. ౨. ౧౮౪.

కనలు. వి. (క. కనలు.) కోపము.

చ. ...కన్నులం,గనలునఁ గెంపుపెం పడరఁగా
నసురాధముఁ డాక్షణంబునన్. హరి. ఉ. ౮. ౫౨.

చ. చిలుపనికమ్మఁదేనియలు చిప్పిలి హస్తము
లస్త్రకంబునన్, నిలువక జీరువాఱు నెడ నీ
యతిసాంద్రపరాగముల్గదా,యలరులవింటి
జోదునకు నప్పటి కప్పటి కప్పళించుకోఁ,
గలిగెడునంచు వే కనలు గైకొని మూఁడె
విభుండు కేతకిన్. నైష. ౧. ౯౨.

శ్లో. ధనుర్ధుస్విన్నకరోఽపి భీమజా,పరం ప
రాగైస్తవ ధూళిహస్తయన్,ప్రసూనధన్వా
శరసాత్కరోతి మా,మితి క్రుధాఽకృశ్యత
తేన కేతకమ్. సం. నైష. ౧.౯౧. ఆం. భా.
౧. ౧౩౫.

విణ. మండునది. ('వి. మంట' అని శ. ర.)

సీ. అలుఁగులఁ బొడిపించి యహికోటిఁ గఱపిం
చి కరులచేఁ ద్రొక్కించి కనలుటగ్గిఁ, ద్రో
యించి...నృసిం. ౮. ౧౭౯.

అ. క్రి. ౧. మండు, జ్వలించు.

సీ. అనలకణంబులు గనగనఁ గనలంగ దారుణం
బైనయాకారవంబు. మార్క. ౨. ౮౯.

మ. ...అయ్యుక్షము లీక్షణచ్ఛటల నగ్నిజ్వాల
లొక్కుమ్మడిం,గనలం గన్గొని వానిపైఁ గవి
సెఁ దీక్ష్ణవ్యాఘ్రశృంగంబులై. హరి. పూ. ౬.
౧౮౭.

౨. తపించు.

క. అని మది విరహానలమునఁ, గనలుచు దైన్య
మునఁ బల్కుకామాతురు నమ్మునిముచ్చు
నాదరింపక, కనుఁగవ నదలించి పలికెఁ గా
మిని పెలుచన్. సురా. ౭౭.

సీ. కట్టెండతాఁకునఁ గనలి యంగము చెడి కం
దినను సిచాయ గలుగు మేను. సురా. ౫౭.

౩. కోపించు.

గీ. ధర్మనందనుపలుకులు దనకుహృదయ, తాప
మొనరింప మోమున దైన్య మొంద, నున్న
పాంచాలి యిట్లని యొయ్యఁ బలికెఁ,గనలి
శౌరితో గద్గదకంఠి యగుచు. భార. ఉద్యో.
౩. ౧౦౦.

గీ. కంటికొనఁ గెంపు గదురంగఁ గనలి చూచి,
పదము దిగి పడ శపియించె బాలు సతని.
కాశీ. ౮. ౨౬౬.

జ: కనలించు.

కనాతిగోడ. వి. (హిం. కనాత్.) వసననిర్మితకుడ్యము, బట్టతో నేర్పఱచినగోడ.

గీ. రంజిలుఁ గనాతిగోడ సరాతి యనఁగ,వస
ననిర్మితకుడ్యభావంబు గాను. ఆం. భా. ౨.
౧౫౯. (ప్రాఁతప్రతిపాఠము.)

కనారిలు. అ. క్రి. (త. కనఱల్.) ౧. కోపగించు, క్రోధయుక్తమగు.

చ. యమునకుఁ దానె పెద్దయముఁడై భయ మొం
దక రావణుండు సం,యమునికిఁ బోయె నిం
క నెటు లైనను మంచిది మర్త్యకోటిబ,న్న
ము గడతేఱె నింతటఁ గనారిలి వేల్పులమీఁ
దఁ జూపు విక్రమము... ఉ. రా. ౩. ౩౧౮.

http://telugthesis.com

౨. తపించు.

ఉ. ఇందునిభాస్యఁ గాంచి విను మింతి శతక్ర
తుఁ డిచ్చ నిన్ లతా,నందము లొంది పొం
ద జననం బితఁ డొందుట నేఁ డిఁకన్ లతా,
నందుఁ డనం దనర్చు నిజనందను లందఱు న
న్యజాతు ల,న్నం దలవంపులై మది గనా
రిలెఁ గాన నొకండు పల్కెదన్. సమీర.
౧. ౨౨౦.

కని. గ్రాం. వి. ఈ. స్త్రీ. కన్య. కావ్యాద. ౩. ౧౧౧.

కనికరము. వి. (త. కణికరం.) ౧. కరుణ, దయ.

క. దైవికమున నొక నేరమి,గావించిన నిట్లు వి
డువఁగాఁ దగ వౌనే,సేవకుని నన్ను మును
లా,రా వలదా యింత కనికరంబైన మదిన్.
వరాహ. ౧౦. ౪౩. నీలా. ౧. ౪౩. ఆం. భా.
౧. ౧౩౧.

౨. కరుణము, శోకము.

క. తనకుం దనయులు లేమికిఁ,గనికర మందు
చును...భల్లా. ౩. ఆ. (శ. ర.)

సీ.వలరాచ రాచవాఁ డలికాఖ్యకను వెచ్చఁ గరఁ
గినయలకనికరపుఁజోటు. మనుచ. ౨. ౯.

జ: కనికరించు.

కనికరించే. స. క్రి. అ. క్రి.(√కనికరము) కరుణించు. (చూ. కరుణించు.)

(వ్యవ) వానిని కనికరింపరాదు.కనికరించి నావి
న్నప మాలింపుము.

కనిపట్టు. స. క్రి. (కని+పట్టు-త. కండుపిడి.) వెదకిపట్టు;(క్రొత్తగా) కనుఁగొను, తెలిసికొను.

చ. పరిమెయిఁ బాఱి వానిఁ గనిపట్టి వడిం బెడ
కేలు గట్టి తె,చ్చిరి...భార. శాం. ౩. ౫౦౫.

ఉదా: కొలంబస్సు అమెరికాను కనిపట్టెను.
పాశ్చాత్యులు మొన్నమొన్ననే విమానములను
కనిపట్టినారు. ('కనిపెట్టు' వా.)

కనిపి(న్పి)ంచే=కానిపించు. స. క్రి. (√ కను) కనఁజేయు.

(ప్రసవింపఁజేయు.)

(అప్సరోవర్ణనము.) సీ. పలుకువాల్గములయాఁ
కలి దీర్చుచలుప యేమగువలఁ గనిపించుమం
త్రసాని. చంద్రా. ౩. ౧౦౧.

(పొందఁజేయు, ఘటిల్లఁజేయు.)

మ.తనకర్మంబె శుభాశుభస్థితులు తత్తద్వేళలన్
బ్రాణికిన్, గనిపింపం బరు లెవ్వ రించుల క
నంగా లేక మిథ్యా విమో,హనిరూఢాత్మకు
లై హితాహితమనీషాయత్తభేదప్రక,ల్పన
లం జిక్కెదు రల్పులు...సమీర. ౧.౨౨౪.

(చూపు)

చ.కనుఁగవఁ గట్టినట్టిముడుకం దలఁగించి మృగా
ళి నెల్లఁ గ్ర,న్ననఁ గనిపించి పో విడిచిన
స్వైర వొప్పఁగఁ బాఱి మూఁగిమూఁ,గి నిగిడి
లాఁచి పట్టికొనెఁ గీడ్పడఁగాఁ బెనులేటి
గుంపులన్, వినుతపరాక్రమంబు లగువేఁట
సివంగులు రాజు మెచ్చఁగన్. చిత్రభా.
౩. ౧౫౧.

మ. వినిపించెన్ హరి పాంచజన్యరవ ముద్వేల
ప్రభాచక్రమున్, గనిపించెన్ సురదాన
వావళికి రక్షస్స్వామిమాయాళి లే,దనిపిం
చెన్ క్షణమాత్రలో సమదదేవారాతిరిం
ఛోళి చేఁ, దనిపించెన్ దృణరాజి రాజితభు
జా తేజంబు శోభిల్లఁగన్. దశా. ౨. ౪౦౦.

అ. క్రి. కనఁబడు, అగపడు.

సీ. వినుఁగెంపుఁబతకంబు గనిపింప సుకదీర్ఘి కా
చేలయై మించె గగనలక్ష్మి. ఉ. రా.౧.౧౩౬.

మ. కలలో దేవర చెప్పె రేయి యెదుటం
గన్పించి నెయ్యంబు వా,టిల ... శుక. ౨.
౪౧౫.

కనియు. అ. క్రి. కమియు, పరిపక్వమగు.

చ....ఎట్టి దెప్పుడుం,గనియఁగఁ బండి యుం
డు...భార. ఆర. ౭. ౪౪౫.

క. మును లేతెంచిరి చిత్తము, లనురాగరసాబ్ధి

నోలలాడఁగఁ దపముల్, గనియుంగఁ బండెఁ దమ కని, యనుపమభద్రు బలభద్రుననుజునిఁ జూడఁగన్. హరి. ఉ. ౩. ౧౬౧.

కనిష్ఠ. సం. వి. ఆ. స్త్రీ. ౧. చిటికెనవ్రేలు. ౨. ఒకానొకనాయిక. ౩. తమ్మునిభార్య. ౪. చెల్లెలు.

కనిష్ఠకము. సం. విణ. (అ. ష్ఠికా. అ.) మిక్కిలియల్పమైనది, కడుఁజిన్నది. వి. అ. న. శూకతృణము, గింజలమీఁదముండ్లుగలధాన్యపుమొక్క.

కనిష్ఠము. సం. వి. అ. న. కూప్యమనుభూలవణము. (శే. ని.)

కనిష్ఠిక. సం. వి. ఆ. స్త్రీ. చిటికెనవ్రేలు.

కనిష్ఠుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. అతిహీనుఁడు, మిక్కిలి యల్పుఁడు. ౨. అతితరుణుఁడు, యవిష్ఠుఁడు. వి. అ. పుం. తమ్ముఁడు.

కనీని. సం. వి. ఈ. స్త్రీ.=కనీనిక.

కనీనిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. చిటికెనవ్రేలు. ౨. కంటినల్లగ్రుడ్డు.

కనీయసము. సం. వి. అ. న. రాగి.

కనీయుఁడు. సం. విణ. (స్. యసీ. స్.) ౧. మిక్కిలి యల్పుఁడు. ౨. అతితరుణుఁడు, యవీయుఁడు. వి. స్. పుం. తమ్ముఁడు.

కనీసము. విణ. (సం. కనీయస్.) అధమము. (శ. ర.)

కను. (దీనికి 'కానన్, కానక, కానమి, కానని, కానఁడు' మున్నగు విశేషరూపములుకూడ సిద్ధించును.) స. క్రి. ౧. చూచు.

క. మున్నెన్నఁడు నివ్విధ మేఁ, గన్నది గాదు... భార. ద్రో. ౩. ౧౯౭.

సీ. కానరే కానలలోన లోకోత్తరు నని వ్రాని వ్రానికి నరిగియరిగి. భార. అర. ౨. ౯౪.

౨. ప్రసవించు, (బిడ్డను) కాంచు.

చ. ... ననుం గని కుంతి యొంతయుం, జెడ నది వైచిపోయె... భార. ఉద్యో. ౪. ౩౩.

ఉ. కానక కన్నకూఁతు...దశకు. ౯. ౬౭.

౩. ఎఱుఁగు, తెలియు.

గీ. శారదాదేవివరమున సకలలోక, వర్తనంబులు కానంగ వచ్చుమాకు, భానుమతిమచ్చఁగన్నట్టు భావవీథి. విక్ర. ౩. ౧౨౫.

క. ...అప్పలుకునం, గనియెను దనపలుకు దప్పుగా నతఁడు మదిన్. భార. సౌ. ౨. ౭౪.

వ. క్రమంబునఁ దనచిత్తంబు నలకూబరచింతాయత్తం బగుచుండం దత్సమీపగమనంబున కుపాయంబు గానక బహుకాలంబు గడపి... కళా. ౨. ౪౭.

క. భిన్నాసురాస్త్రములచవిఁ, గన్నమురాహిత శిలీముఖములపు డనిలో, మున్నెఱుఁగనిసురవీరుల, క్రొన్నెత్తురుచవియు నెఱిఁగి క్రోలఁ దొడంగెన్. పారి. ౫. ౬.

ఉ. ...ఓ, కన్నియ నీయెడం గలుగుగౌరవ మే యెడఁ జూచి కాన...పారి. ౧. ౬౫. (చూచి కానను=చూచియెఱుఁగను, చూడలేదు.)

౪. పొందు, పడయు; (భాగ్యమును) పొందు.

గీ. తల్లి నీకులగోత్రసౌందర్యములకుఁ, దగినపతిఁ గంటి దానికిఁ దగఁగ గర్భ, మయ్యె నీదుగర్భమునవాఁ డఖిలభువన, వహనమహనీయుఁ డగుచక్రవర్తి సుమ్ము. భార. ఆది. ౪. ౬౧.

ఆ. ఎక్కలమునఁ బుట్టిరేని బహుసుతుండు నతికృపాన్వితుఁడు వేయునెలలపై, బ్రదికినతఁడుఁ గండ్రు త్రిదశపదము. భార. అను. ౨. ౬౪.

ఆ. రాఘవత్వమందు రణసరోలీలలఁ, గ్రాలుచున్న నిన్నుఁ గన్నులారఁ, జూడఁ గంటి జన్మసుఖ మెల్లఁ బొడగంటి, ముదముతోడఁ జేరి మ్రొక్కఁగంటి. ఉ. హరి. ౬. ౧౧౮.

౫. ఆశ్రయించు, శరణుచొచ్చు.

శా. ...జనకకన్యన్ వేగ యొప్పించి లో,కై

త్రాణుని రామునిం గనుము...భా. రా.సుం. ౪౪౮.

ఉ.ఎట్టు ఘటిల్లు సంధి గడు నెగ్గొనరించినవన్ను సేల చే,పట్టు నతండు నావలదు ప్రాంజలియై తనుఁ గన్నమీఁద ని,ట్టట్టుచువాఁడు గాఁడు శరణాగతవత్సలుఁడు ... భా. రా. యు. ౨౨౮.

విఙ్కన్ను. చూ.

(నేత్రము.)

క. మఱి యైదువేలయేఁడులు, తెఱచినకను మూయ కినుని దెస చూచుచు...ఉ.రా.౨.౧౬౪.

ఉ. వచ్చి లతాగృహంబుతలవాకిలి బోటులు చెప్పి చూపఁ గ,న్విచ్చి ... అచ్చపలాక్షి చూచె లలితాననచంద్రుని మానవేంద్రునిన్. పి. శకుం. ౩. ౨౧౨. భార. ద్రో. ౫. ౧౬.

(చెఱకు లోనగువానిగనుపు,పర్వము. 'పర్వము క్రిందిగుంట' అని శ. ర.)

సీ.కను గలవింటఁ జొక్కపుఁజవుల్ వుట్టించి... వసు. ౩. ౫౩.

విణ. అల్పము. (చూ. కనుచీకటి, మొ.)

కంటవత్తిడుకొను=ఏమఱకుండు, జాగరూకతతోనుండు.

గీ. వట్టికూడును వేన్నీళ్లు పెట్టి యొజ్జ,గలుగువీద్యంబులిప్పించి వలఁతియైన,వెజ్జు నెచరించి యారయించె విప్రసుతుని,గంటవత్తిడుకొని సైరికప్రభుండు. పాండు. ౩. ౫౬.

కంటికిఱెప్పలీల:-మిక్కిలి జాగ్రత్తతో అని భావము.

ఉ....జో,కొట్టిరి జోలవాడి రెపఁ గూర్కినఁ గంటికి ఱెప్పలీల న,ట్టిట్టెడ గాక కాచిరి మహీవరమందిరమందగామినుల్. రామా. ౩. ౧౩౨.

కంటినొప్పి=పీడ.

(నక్కపులితో నన్నమాట.) గీ.ఎలుఁగులకు వేరు విత్తు దుప్పులకు గండ, మేదులకు మిత్తి,లేళ్లకు నెదురుచుక్క, కాసరంబులపాలిటికంటినొప్పి, యసదు గాదుగదా భవదన్వయంబు. శుక. ౨. ౨౮౩.

కంటిలోని నెరసు:-మిక్కిలి బాధించుటకు దెలుపునపు డుపమానముగా నుపయుక్తము.

గీ. నీవు నాదాయతోఁ గూడి నీచబుద్ధి, బుద్ధి సెప్పెదు నాకుఁ దమ్ముఁడవె నీవు,కడఁగి నీమంత్రులును నీవుఁ గంటిలోని, నెరసుసరవిగ నున్నారు నిశ్చయముగ. మొ. రా. యు. ౧. ౨౦.

కంటివింటివజీరు=ఇక్షుధన్వుఁడు, మన్మథుఁడు.

గీ. కంటివింటివజీర ముక్కంటివింటి, వంటిసిరులగు నీమచ్చెకంటిసిరులు, దంటకుచశైలములు నటువంటి వగుట, నంటరాకుము నీజన్మమాఱ మార. ముకుంద. ౩. ౬౯.

కనిపెంచువయసు=సంతానము కనుటకుఁ దగిన వయస్సు.

క. కని పెంచువయసు గాదే,తన కేటికి లేక పోవుఁ దనయుం డిఁక నీ,కునునీజననికియుత్తమ,తనయులు గల్గుటకుఁ జవువు దగఁ గావింతున్. దశా. ౬. ౪౫.

కనుఁగొ(గ్గొ)లికి=కంటికొలికి.

మ. తొలియుక్కల్ పరికింపఁ గన్గొలుకులందున్ నీరు నించున్...ఉ. రా. ౪. ౧౫౮.

కనుఁగో(గ్గో)న=కంటికొన.

మ. ...ఉగ్రమువై కోర్కులు మూఁగి వస్తువులపైఁ గన్గోనలం దంద్ర యొక్కుడు వోఁచెంగమనీయదౌహృదపరిక్షోభంబునన్ బొల్తికిన్. హరి. ఉ. ౩. ౧౮౦.

కనుఁద్రెవ=నేత్రాంతము, క్రేఁగన్ను.

మ....రోషమువసంగీభూతచేతస్కుఁడై, కనుఁద్రెవన్ మిఱుఁగుర్లు సాలఁ బొడమంగా... భాగ. ౩. ౬౬౨.

http://telugythesis.com

కనుఁజాటు=రహస్యము.

ద్వి. ఘనతపోమహిమచేఁ గన్నయాత్మజాని, కనుఁజాటుగా నుండఁగను జాటువెట్టి. రం. రా. ఉ. ౯౨. పా. ౧౫ పం.

క. కనుఁజాటుతిండి నడిపెన, పచులం గండలును బెరిఁగి...శుక. ౨. ౨౦౭.

కనుగట్టు=కన్నుమూయు; మాయ చేయు.

సీ. కనుగట్టి గాంగేయగర్భ డాఁగురుమూఁత లాడించె వస్త్రాపహరణవేళ. పాండు. ౩. ౧౭౮.

కనుచూపుమేర=చూపు ఆనునంతదూరము.

క. కనుచూపుమేర దానిం, గనుఁగొని యమ్మగువ యగునో కాదో యనుచుం, జనుదెంచి ... శుక. ౨. ౫౬౬.

కనుచూఱయొసఁగు=కనుచూఱగా ఇచ్చు, యథేచ్ఛముగా చూడ వీలగునట్లు చేయు.

గీ. చూపఱుల కెల్లఁ దనుఁ గనుచూఱ యొసఁగి, వేగ పఱతెంచి చూచె భూవిభు నొకర్తు. కవిక. ౩. ౧౫౧.

కనుదాఁపురము=కనుఁజాటు, కనుమఱుఁగు.

గీ. అయినయూఱళ్లు నాడికోళ్లయినవమ్మ, కాఁగలట్టిది యే మైనఁగాని కలదు, ఇంక నీకనుదాఁపురం బేల పొమ్ము, అంబుజాతాక్షి పక్వబింబాధరోష్ఠి. గంధ. ౬౭.

జ: కంటు^{1}, కనఁబడు, కనిపట్టు, కనిపించు, కనుఁగడ, కనుఁగాపు, కనుఁగొను, కనుఁద్రావు, కన్నది, కన్నయ్య, కన్నవిటి, కన్నాఁగు, కన్నాకు, కన్ను, మొ.

కనుఁగ(న్గ)డ. వి. (కను+కడ.) కంటికొన, కడకన్ను.

ఉ. ఆనతమౌళియై యటులు ప్రార్థనసేయుమునీంద్రు శాంబరీ, మానుషవేషధారి దయమానమనస్థితి బిగ్గ నవ్వుచున్, వీనులఁ దాఁకుకనడల వేమఱుఁ జూచుచుఁ బల్కుఁ జిల్కుఁ బూఁ, దేనియసోనవెల్లువలఁ దెప్పలఁ దేలెడు మేలి పల్కులన్. పాండు. ౪. ౧౧౨.

కనుఁగాపు. వి. (కను+కాపు.) కనుసంజ్ఞకై కాచుకొనియుండు సేవకుఁడు.

ఉ. ఇట్టివిధంబునన్ విబుధ లెప్పుడును న్గనుఁగాపులట్ల మున్నెట్టియుఁ జేసిచేసియును వేసరి...హర. ౩. ౧౧.

కనుఁగొ(న్గొ)ను. స. క్రి. (కను+కొను.) ౧. చూచు; పరీక్షించు.

మ....పౌత్రుని భూరిశ్రవసుం గనుంగొనుము నింద్రుం గ్రేణిసేయంగ నే, చిన పెం పొప్పఁగ బాహ్లీకుం డరిగె నిశ్చింతంబునన్ బోరికిన్. భార. భీష్మ. ౧. ౯౪.

ఉ. ఎందును నిట్టిచూపు నను లెవ్వరుఁ గాంచిరె నాక కాదు సంక్రందనసూతికిం దగిలి కన్గొనఁజాలదె....భార. విరా. ౨. ౨౬.

వ. ఇట్లిసువుసుం బ్రవర్తించిననర్తవంబులు కనుంగొని విక్రమార్కుం డిట్లనియె. విక్ర. ౨. ౯౨.

౨. తెలిసికొను, ఎఱుఁగు.

సీ. జనునవిశ్వాసంబు కనుఁగొని మెఁగుట విశ్వసనీయుని వేఁపుచుమట. గీ...వలదు పతికి. ఆము. ౪. ౨౫౨.

గీ. తెల్లవాఱుట గన్గొని యొల్లవాయ. నీలా. ౩. ౪౬.

౩. పొందు, పడయు.

చ....దీనిఁ దాల్చి యిప్పడఁతులలోఁ గనుంగొను మపారమహామహిమానుభావమున్. పారి. ౧. ౬౧.

కనుఁబాటు. వి. (కను+పాటు.) ౧. దృష్టి, చూపు.

గీ. శివుని కనుఁబాటు దాఁకనిచిత్తభవుఁడో. విక్ర. ౮. ౫౨.

౨. దృష్టిదోషము.

సీ. సుదతి నీమె చక్కఁ జూచుట కోడెదఁ గనుఁ

http://telugutthesis.com

బాటు వొరయునో యని తలంచి. భార. విరా. ౨. ౪౭.

కనుఁబె(న్బె)ంటి. వి. (√కను.) కాఁగలప్రయోజనమును సూచించు నొకానొకపక్షి, జీలుగుపిట్ట.

వ...గబ్బులుఁగు గాలి కనుంబెంటి పైఁడికంటి లోనగుతిర్యక్కులు భావిప్రయోజనసూచకంబు లై యున్నయవి. ఆను. ౬. ౬౬.

సీ. గింగడి కక్కెర గొక్కెర గొరువంక పూరేడు కనుఁబెంటి నీరుకాకి. హంస. ౩. ౧౨.

సీ. వంగపండును గోరువంక కప్పెట సొట్టిపిట్ట పావురము కన్బెంటి మూఁగ, మొదలుగాఁ గల్గుపులుఁగులు....సుద. ౩. ౧౯౪.

కనుఁబ్రాము, కన్నుఁబ్రాము, కన్ప్రాబము. స. క్రి. (కను+ప్రాము.) కనుపులుము, మోసపుచ్చు.

క. అనుజన్మవధూగమనం, బొనరించినద్రోహి వగుట నోర్వక నిన్నున్, గనుఁబ్రామి సంహరించిన, ననుఁ జెందునె దుష్కృతంబు నగచరతిలకా. రామా. ౫. ౩౧౬.

ఉ. ఆవసుదేవుఁ డెంతయు రయంబున నర్భకు నెత్తుకొంచుఁ దాఁ, గావలియున్నకంసునధికారుల నందఱఁ గన్నుఁబ్రామి దు, స్తావృతగేహమున్ వెడలి....పద్మ. ౯. ౯౩.

శా. శ్రీరత్నాకరకన్యకారమణుఁ డారీతిన్ జగన్మోహనా, కారోదార వధూవిలాసముల రక్షశ్శ్రేణిఁ గన్బ్రామి...దశా. ౫. ౩.

కనుక(న్క). అవ్య. ద్రు. ౧. కావున, కాఁబట్టి.

గీ. తొలుత మాటలుపడి పుల్లసిలినవాఁడు, గనుకఁ గొంకుచు...విప్ర. ౪. ౮౭.

౨. వాక్యాలంకారముగఁ బ్రయోగింపఁబడును.

ఉ. భూసుతకోస మేఁ గనుక బొంకితి నేనియుఁ బెద్దకాలముం, జేసిననాతపంబు రహిఁ జెందక నిష్ఫల మా...ఉ. రా. ౮. ౮౬.

౩. "చుమీ" అనునర్థమిచ్చును.

సీ. తడికాళ్లతోఁ ద్రొక్కుదవుచుమీ యిదె కుశాస్తరణ మాత్మధ్యానసమయ మయ్యె, నెడ లేదు వేష్టువ లిట రమ్ము ముట్టెదు గనుకఁ బ్రాతస్స్నానమునకు వలయు. విప్ర. ౩. ౭౭.

౪. అవధారణార్థకము.

సీ. బింబోష్ఠి నేఁ గన్కుఁ బీతాంబరమ సైన మెఱసియుండుదుఁ గదా మేనినిండ. భాగ. ౧౦. ఉ. ౨౧౨.

కనుకట్టు. వి. (√కను.) ౧. కన్నులకుఁ గట్టెడు కట్టు, గంత.

వ....పద నగ్గలించి కూయుచున్ గడుపు నకనకంబడన్ గనుకట్టుతోడ మోములు మలంచుచు...మనుచ. ౪. ౨౭.

౨. ఇంద్రజాలవిద్యావిశేషము.

సీ. మేఁత లొసంగినఁ బూఁతలు పూసినఁ గనుకట్లొనర్చిన గాత లిడిన, మందులు పెట్టిన ...మంత్రతంత్రములఁ బన్నిన...ప్రబంధ. ౭౩౮.

కనుక(న్క)ని. వి. ౧. సంభ్రమము; వెఱపు, భయము.

చ. ఘనుఁడు వృకోదరుండు దనుఁ గట్టలుకం దలపడ్డకోటికా, స్యునితురగంబులం దునిమి సూతునికంఠముఁ ద్రుంచి వైచి తీవ్రనిశితమైనప్రాసమున వానియురంబుఁ బగిల్చి చంపినం, గనుకనిఁ బాఱె భీతి యొసఁగంగఁ దదీయచమూసమూహముల్. భార. ఆర. ౬. ౨౩౧, అశ్వ. ౪. ౧౨౩.

క. దినదినమున కతివమదిన్, ఘనగరిమన్ మగుఁడు దఱుమఁగా రతులతటిన్, దినదినమునకుఁ గృశించెను, గనుకనియును ద్రపయు నిరవకాశతఁ బోలెన్. కళా. ౭. ౧౫౮. (చూ. ౧౫౫.)

వ. తత్పరిజనంబు లందఱు నశనిపాతంబున బెదరి

చెదరినట్లు గనుకనిం బఱచి రయ్యేక స్తంభ హర్మ్యంబును దక్షకువిషాగ్ని దగ్ధం బయ్యె ...భార.ఆది. ౨. ౨౦౦.

శ్లో. భయాత్పరిత్యజ్య దిశః ప్రపేదిరే. సం. భార. ఆది. ౪౪. ౪.

ఉ. సిగ్గునకుం బికాపికలు...శంకలకుఁ గన్కని ... అగ్గజయానకుం బలికి నయ్యె యభీష్ట రహఃప్రసంగముల్. కవిక. ౩. ౨౨౯. (కన్కని:-భయహేతువు.)

౨. తీవ్రత; అభినివేశము, పట్టుదల.

క. తనకొడుకుఁ బెన్కరథికులు, గనుకని నొప్పింప...చిత్రభా. ౬. ౯౭.

చ. కనుకనిఁ దెల్లవాఱుదనుకన్ రతిగోరెడు పల్లవాళి మే,ల్గనుఁగొని...కువల. ౨. ౧౧౨.

ద్వి. ...మాప్రాణంబులైన, విడుతుముగాక మా మడికూటివృత్తి,విడుతుమే యిది యేటివిపరీతవృత్తి, యనుచు బోయలు లేచి కనుకనిఁ బలుక. బస. పు. ౬. ౫౬౦పం. భా. రా. బాల. ౫౮౭.

౩. జాగరూకత.

చ....ఆత్మపత్నులకుఁ గోర్కిగ నావరపాయసాన్నముం, గనుకని రెండుభాగములుగా నొనరించి తగంగ నందులోన్. భా. రా. బాల. ౧౪౪. (కనుకని:-సరిగాఅనిభావము.)

చ. వనములఁ గొండలన్ గుహల వాఁగుల బావులఁ బల్వలంబులన్, ఘనతృణసీమలన్... పురంబులం,గనుకనిఁ జూచుచున్ వెదకి కానక చెచ్చెర వచ్చి...భా.రా.బాల.౮౨౩.

కనుకను(కన్గను.) వి. ఔ. (కను+కను) ప్రతినేత్రము.

ద్వి. అనుచుండ వాయువు లందంద విసరెఁ,గను కను పెంధూళి గప్పె...రం. రా. బాల. ౬౬ పా. ౨౨ పం. (కనుకను=కంటిని కంటిని=అందఱికన్నులను.)

కనుగ(న్గ)ంటన్=కన్నార, ప్రత్యక్షముగా.

మ.... అంభోజగర్భాదులున్, దముఁ గావన్ హర లెమ్ము లెమ్మనిరివో తాఁ జూచి కన్గంట న,య్యామ ప్రాణేశ్వరు నెట్లు మ్రింగుమనె నయ్యుగ్రానలజ్వాలలన్. భాగ. ౭. ౨౩౯.

చ....ఈ,శ్వరుఁ గనుగంటఁ జూచిరఁట వారమృతాత్ములు గావు డొప్పదే. కు. సం. ౬. ౭౯౪.

ద్వి. కఱకంఠుమూర్తిఁ గన్గంట వీక్షించి. బస. పు. ౪. ౪౦౬పం.

కనుకలి. వి. (కను+కలి). చూపు, దృష్టి.

చ. వినుకలిచేతనే విరహవేదన నామది నింత వర్ధిలెన్, గనుకలి నట్లు చిత్రఫలకంబునఁ గాంచినయింతి నెమ్మనం,బునఁ గడు నింతకెంత పరిపూర్తి వహించునో...ప్రభా. ౩. ౨౫.

క. అనుమాన మేల నిజ మీ,ననఁబోఁడి యెరుక్మబాహునందన యలనా,వినుకలియును గనుకలియును, మనమునఁ దలపోయ నైకమత్యముఁ గాంచెన్. చంద్ర. ౩. ౧౪౫.

కనుకుట్టు. విణ. (√కను)-నేత్రబాధకుఁడు-బాధకుఁడు.

(చంద్రోదయవర్ణనము.)చ....విరాలికల్కిప్రో,గులకనుకుట్టు...రా. వి. ౩. ౭.

కనుకుట్టుఁదనము. వి. (√కనుకుట్టు.) ఈర్ష్య.

వ...అవ్వదినెలు దమమఱఁది ప్రియవాదితనంబు చూచి కనుకుట్టుఁదనంబున నతనిధర్మంబునకు విఘ్నంబు గావింపం దలంచి...భోజరా. ౮. ౧౨౫.

కనుకూ(గూ)ర్కు-(ర్కు). అ. క్రి. (√కను.) [illegible] నిద్రించు.

చ. జరఠ యొకర్తు కుంజగృహచంద్రశిలం గను
గూర్కుచుండ...రామా. ౨. ౯౮.

క. చని తత్కులీగేహం,బున నొకమగనాలికూ
టమునకై కనుగూ,ర్కని యొక్క జారుతో
నిం,పునఁ బొదలుచు నుత్తరంపుమూల రమిం
చెన్. శుక. 3. ౬౧౨. చంద్రా. 3. ౪౯.

కనుకూలి. వి. ధాన్యరూపమైనకూలి. (శ. ర.)

కనుగ(న్గ)లుగు(ల్గు). అ. క్రి. (కను+కలుగు.) జాగరూకుఁడగు, అప్రమత్తుఁడగు.

ఉ. ఏమఱి రక్ష సాలనిమ్మృగేంద్రుని నక్కయుఁ
గోలుపుచ్చు సం,గ్రామములోనఁ గన్గలిగి
కానక తక్కిన నాశిఖండిచే,నీమనుజేంద్రుఁ
గోల్పడమె...భార. భీష్మ. ౧. ౭౦.

గీ. వింత పుట్టినఁ గనుగల్గి చింతసేయ,కుంట ...
వలదు పతికి. ఆము. ౪. ౨౫౨.

కనుగి(న్గి)ఱుపు=కనుగొలుపు.
స. క్రి. (కనుసైగచేయు.)

సీ. అని పల్కి క్రమ్మఱఁ జనఁజూచుచో దీని
కేఁడు జోదులఁ గన్గిఱిపి యనల్పు,టయు
...అచ్చ. రా. యు. ౧౨౫.

కనుగి(న్గి)లుపు=కనుగొలుపు.
అ. క్రి. (కనుసైగచేయు.)

వ...కన్నియ మొఱంగి యచ్చెలులు విభునకుం
గనుగిలిపి యొండొరు లొక్కొక నెపంబున
నొయ్యనొయ్యం జనిరి. రామా. ౪. ౧౫౬.

వి. కంటిని ఒకవిధముగాఁ ద్రిప్పుట.

సీ. కన్గిలు పనఁగను గన్గీటు విలసిల్లు...ఆం. భా.
3. ౨౯.

కనుగీ(న్గీ)టు=కనుగొలుపు.
స. క్రి. (కనుగొలుపు, కనుసైగచేయు.)

సీ. అతఁడు మాండవ్యమహామునిప్రవరుని గను
గీటె నీ వెఱుంగవె యటంచు. హరిశ్చ. ౧.
౧3౧. విప్ర. ౪. ౮౫.

వి. కనుగిలుపు. ఆం. భా. 3. ౨౯.

కనుగుఁజేఁప. వి. మత్స్యవిశేషము. (శ. ర.)

కనుగొ(న్గొ)లుపు(ల్పు)=కనుగిఱుపు,కనుగిలుపు, కనుగీటు. అ. క్రి. స. క్రి. (కను+కొలుపు). కనుసైగచేయు.

వ. నీమది నెఱుంగుదురు గాదె యనునెడ నీవన
మాలిక కనుగొలిపి యొగఁగొలిపినఁ గలవాణి
మఱియు నిట్లనియె. మృ. వి. ౨. ౧౭.

క...తనప్రోలం,గనుపట్టుననుంగుఁబట్టిఁ గనుగొ
ల్పుటయున్....నీలా. ౧. ౭౪.

కనుగ్రుడ్డు. వి. (కను+గ్రుడ్డు.) నేత్రగోళకము.

క. ...మాయగోవు పడుచుం,గనుగ్రుడ్లం దిరుగ
వేసి కాలముచేసెన్...వరాహ. ౧౦. ౪౦.

క. అనినన్ విని తనయిరువది,కనుగ్రుడ్లన్ నిప్పు
లురలఁగాఁ ద్రిప్పుచు న,జ్జనకనృపాలాత్మ
జపై,ననిమిషరిపుఁ డపుడ చంప నలిగియు
నచటన్. రామా. ౬. ౧౬౭.

కనుచీకటి=కనుమబ్బు. వి. (√కను.) సంధ్యాకాలమందలి లేఁజీకటి. (శ. ర, వా.)

కను(న్ను)నీరు,కన్నీరు. వి. (√కను). అశ్రువు.

సీ. కనునీళ్లు పులిమికొంచును బానశాలలో మం
చు గట్టించునమర్త్యకులము. కువల. 3. ౨౦.

శా. తోరం బౌకనునీరు చన్నుఁగవయందున్
జాఱె జాల్వాలఁ గ,న్యారత్నంబు ప్రసూ
నతల్పమునఁ దాపార్తిన్ నెసం దూలెడిన్.
ఇందు. ౨. ౧౮౮.

చ...కన్నునీరు గొ,బ్బున వడలంగ...భోజరా.
౪. ౧౬౮.

వ....అలుక కన్గొనలకెలంకులం దొలంకఁ గన్ని
యు మున్నీరై ప్రవహింప...రామా. ౫. ౧౭౩.

క. కన్నీరొలుకఁగ వగచిన,నన్నరపతు లెల్ల
నేడ్చిరి...భార. ద్రో. ౧. ౨౯.

కనుప(న్ప)ట్టు. అ. క్రి. (√కను.)చూపట్టు,కనఁబడు; గోచరమగు.

ఉ. భానుఁడు పశ్చిమాద్రిఁ గనుపట్టెఁ దలిర్చిన మావిమోకనన్. భార. విరా. 3. ౧౯౨.

మ. ఉడుమార్గం బఖిలంబు నున్నదయి శాణోత్తేజనం బొంది పు,ల్కడుగంబడ్డనిశాతఖడ్గము క్రియం గన్పట్టె నప్పట్టునన్. హర. ౨. ౨౫.

చ. ...పా,యనియనురక్తి నీయెడన యగ్గలమై కనుపట్టు...పారి. ౧. ౧౧౭.

కనుప(న్ప)డు. అ. క్రి. (కను+పడు.)చూపట్టు, కనఁబడు.

క. అని సిద్ధురాలు సెప్పినఁ, బొనపొనగా భ్రమలు చెందఁ బులకలు వొడమెన్, మనసిజశిఖి యొనసినచోఁ,గనుపడుధూమాంకురములగతి నృపుమేనన్. హంస. ౧. ౬౫.

సీ.పొంకంబుగా నూనె పంకించి సవరంబుకుప్ప గన్పడ గొప్పకొప్పు వెట్టు. శుక. 3. 3౫౮.

కనుపా(న్పా)ప, కంటిపాప. వి. (కను+పాప.) నేత్రావయవవిశేషము.(కంటిలోని ప్రతిమ-శ.ర.)

మ. కనుపాపల్ పయి కెప్పలన్ గదియ...మనుచ. ౫. ౭౮.

ఆ. స్థూలము కనుగ్రుడ్డు సూక్ష్మంబు కన్పాప,కంటిపాప నుండుఁ గారణంబు, కారణమున బ్రహ్మకళ వెలుంగఁగవలె, విశ్వ... వేమన. ౧. ౯౮.

కనుపాలవిత్తులు. వి. బ. కులుత్థాంజనము.(శ.ర.)

కనుపు(న్పు)=గనుపు. వి. వెదురు చెఱకు లోనగువానియందు వెడవెడ నేర్పడియుండుగ్రంథి, పర్వము.

సీ...కన్ను కనుపు గంటు గను పంచసఁగఁబర్వ, మమరు...ఆం. భా. ౨. ౪౮.

గీ. జగతి ధర్మార్థకామమోక్షంబు లనఁగ,వఱలు నాలుగుకనుపుల చెఱకుఁ [illegible]

రసంబు మధ్వద్వయంబు, సార మంత్రకుయుక్తి దుర్జనులుగలిగి. దశా. ౧౦. ౯౯.

(అంపలకువర్ణనము.) సీ. శిరసెత్తు మునిప్రేలివరుస కన్నులు గల్గుబలుకొమ్ము మగరాలపనుల పైఁడి,సింహాలలాటంబు...దశా. ౪.౧.౨౯.

కనుపులకిలుకాఁడు = చెఱకువిల్తుఁడు, మన్మథుఁడు.

క.కను మూసినఁ గను విచ్చినఁ,గనుపులవిలుకాని వ్రాయఁ గణఁగిన నేవే,ల్పును దలఁచిన రాపట్టియు,కనుపట్టెడు నెట్టు లోర్వఁగలఁ గల కంఠీ. ౬. పి. ౮. ౨౨.

జ: కనుపుకొట్టు, కనుపులగుండ్లు.

కనుపుకొ(గొ)ట్టు. స. క్రి. (కనుపు+కొట్టు.) ఖండించు; సంహరించు.

వ. ఇవ్విధంబునఁ గురుసేనం గనుపుకొట్టి నవ్వుచున్నకవ్వడిం గనుంగొని. భార. ద్రో. 3. ౧౫౯.

వ. కాలుబలంబులం గనుపుగొట్టినం గాలు చెయితల డొక్కయని యేరుపాటు లేక పండం దఱిగినయట్లున్నయెడలును... భార. భీష్మ. 3. ౨౮౭.

వ...అప్పుడమి ఱేనినుండట నిలిచి పని యేమి పనుపు మనిన నతండు ప్రీతుండై కళ్యపాటులం గనుపుగొట్టు మని పనిచిన నది వారలున్నెడ కేగి పోయె...భార. అను. 3.౨౨౦.

కనుపులగుండ్లు. వి. బ. (కనుపులు+గుండ్లు)మణిమయమైనహస్తభూషావిశేషము. (శ. ర.)

కనుపె(న్పె)ట్టు. స. క్రి. (కను+పెట్టు). ౧.ఆలోచించు, పరిశీలించు.

గీ. పరుఁడ నగునాకు నక్షరపురుషునకును, భేదమేమియు లేదు కన్పెట్టి చూడఁ,గలదె వేఱెంచుకయిన లోకమున ముఖ్య,బింబమునకును దత్ప్రతిబింబమునకు. సీతారా. ౨.

౨. కాచు, రక్షించు.

క. అట్టిశతి విభుఁడు మాలో,నిట్టటు సేయుము నకున్కి నీసొమ్ములు గ,న్పెట్టుకొనియున్న వారము,పట్ట వెఱచి యింక మీకు భారంబని నన్. పరమ. ౩. ౫౩.

అ. క్రి. ఎదురుచూచు, ప్రతీక్షించు.

ఉ....బెట్టు కూ,పెట్టుచు నిట్లు పోరఁ గనుపెట్టుక యొక్కరుఁ డుండి....ఆము. ౬. ౭౦. కళా. ౫. ౧౯౮.

కనుపొట్టలు. వి. బ. (√కను). కంటిఱెప్పలు. (వ్యవ) వానికనుపొట్టలుబ్బినవి.

కనుబడి. వి. (√కను). ౧. రాబడి.

సీ. ఒకచాయఁ గరణకుల్ సకలదేశంబుల కనుబడికవిలెలు వినికి సేయ. భోజసుతా. ౧. ౧౦౪.

౨. ఉత్పత్తి. (శ. ర.)

కనుబేటము. వి. (కను + బేటము - క. కణు=కన్ను, బేటము=వలపు, మోహము.) చక్షుఃప్రీతి, చూచుటవలనఁగలుగు అనురాగము.

మ. కనుబేటంబున గాట మైనహృదయగ్లానిం బయోజాస్య యి,ట్లునికి న్నెచ్చెలు లిచ్చనోర్చి తమలో నూహించి శీతక్రియల్, పొసరింపన్ సమకట్టి... దశకు. ౩. ౧౨౩.

క. ...ప్రియసఖుఁడు దన్నుఁ గొల్వఁగఁ బురికా,వట నరుగుదెంచి యొకచెం,గట నుండెన్ దెలియరాని కనుబేటమునన్. ద్వా. ౧౨. ౩౦. ను. సం. ౧౦. ౩౯౭.

కనుమ. వి. (క. కణవె.) ౧. రెండుకొండలనడిమి సందుత్రోవ; కాంతారము.

ఆ. వలస బెదర నృపతి కలఁగక ప్రజవగ,లార్పఁ బనిచి కనుమలందు నిలువ, వేఱు వేఱ యేర్చి విలుమందిఁ బనిచి...ఆము. ౩. ౨౮.

వ. భల్లుకంబులయాక్రోశంబులం బెదరి గుములు పాసి యుఱుకటంపుఁగనుమతెరువులం బఱచుతతి బలుపలుఁగుకాలొక్కటంబులం గిటలు పగిలి... చాఁపకట్టుగాఁ బడుసారంగంబులకు నిర వైనపట్లును...చంద్రా. ౨. ౭౪.

సీ. ... కనుమ యనఁగాంతారమగు ... ఆం. భా. ౨. ౯.

౨. సందు; బిలము, కన్నము.

వ. ప్రవాహంబు నిజప్రవహణగుణంబు విడువక ప్రవహణద్వారంబు వెదకుచుం జిరకాలంబు నిలిచియేనియుం గనుమ గలిగినఁ బ్రవహించుచందంబున....కవిక. ౪. ౧౨౦.

సీ. కన్న మనంగను గనుమ యనంగను గ్రంత యనందగు...ఆం. భా. ౧. ౧౪౫.

చ. అని నియమించి దానిశిర మంజక యొక్క కరండనిగ్రహం, బనువుగఁజేసి యాఖునక మ్మపుడ పోయె ననంతరంబు లో,చనములు విచ్చి చూచి మది సంతసమున్ వగపుం దలిర్ప నా,కనుమన తాను నేఁగి భుజగం బొకబొక్క వసించి యాత్మలోన్. కేయూర. ౪. ౧౧౦.

కనుమబ్బు=కనుచీకటి. (కను + మబ్బు.)

ఉ. ...పల్లవా,లింగనకాంక్షఁ దన్మహీశ లేఁగనుమబ్బునఁ దక్కుఁ బెట్టి తు,చ్ఛాంగన రథ్య నేఁగె నెదురై పతి కన్నులు గోరగింపఁ గన్. వేం. పంచ. ౧. ౨౪౬.

కనుమ(న్మ)రి=కమ్మరి, కరుమలి. వి. ఇనుపపనివాఁడు, అయస్కారుఁడు.

సీ. కమ్మరి కనుమరి కరుమలి యనఁగాను మీఱుచుండును నయస్కారసంజ్ఞ. ఆం. భా. ౨. ౨౭౪.

ద్వి. మును జీవ మనులోహమునకు జ్ఞానాగ్ని, నొనరఁగఁ బద నిచ్చుకనుమరి యతఁడ. బస. పు. ౪. ౬౬పం.

వ. కన్మరి...దా. శా. ౪. ౧౩౭౪.

కనుముఱుఁగు(వు). వి. (√కను.) ౧. ఆటంకము.

ద్వి. నన్నుఁ గాంచఁ గోరునీనవ్యదృష్టికిని, గను

మఱుఁ గింతయుఁ గలుగదు బసవ. ప్రభు. ౪. ౧౧౨ పా. ౪ పం.

౨. కన్నులకుఁ గట్టెడిగంత.

ఉ. చెంగటఁ బాఱుతేళ్లఁ గని చేతులసన్నల నె
డ్ల నిల్పి సి,వ్వంగులబండ్లు డించి తగ వానికిఁ
గన్మఱుఁగుల్ దెరల్చి యా,ముంగలఁ బాఱఁ
జూపుటయు...యయా. ౨. ౧౬.

కన్మఱువుసేయు=కనఁబడకుండఁజేయు.

ఉ. చేరువవానిఁ గన్మఱువు సేయుచు...చీకు
వాలు పెం,పారె జగంబు బెగ్గలము నచ్చెరు
పాటును బొంద సాంద్రమై. దశకు. ౬.౬౦.

కనుమఱుపడు. అ. క్రి. (కనుమఱుఁగు+పడు) కంటికిచాటగు, దాఁగుకొను.

క. కని కడపిపుచ్చువారును, గనుమఱుపడువా
రుఁ బరులఁ గనుఁగొనువారున్. కు. సం. ౨.
౨౧౫.

కనుమాపు. వి.(కను+మాపు)కొంచెముమాయుట.

కనుమాపుమాయు=కొంచెముమాయు.

ద్వి. కలకల మని పక్షిగణములఱంతు,గలిగెఁ జం
ద్రునికాంతి గనుమాపు మాసె. ద్వి. సారంగ.
౩. ౯౯ పా. ౬ పం.

కనుమాయ. వి. (కను+మాయ) కనుకట్టు.

గీ. రంగమధ్యంబునందుండి రాజుదెసకు,నుఱుకు
కృష్ణు వేగస్ఫూర్తి యొక్కరుండుఁ, గాన లే
కున్కిఁ గనుమాయకరణి యయ్యెఁ, గంసు
ముందర నిలుచుండఁ గనిరి పిదప. హరి. పూ.
౯. ౧౩౫.

కనుము¹. వి. (వృత్తియందు'ము'వర్ణమునకు 'ప' వర్ణమువచ్చును.) శరము, తెల్లుకీ.

సీ....కనుపపూబంతి...శివరా. ౧. ౬౧.

గీ. కనుపపులు వేల్పుఁబడవాలుఁ గన్నచోటు.
మనుచ. ౨. ౯. హంస. ౫. ౪౪.

కనుము². వి. మకరసంక్రమణగ్రహణశవదహనగ్రామదహనశక్త్యుత్సవదినములకు తరువాతిదినము.

కనుమూయు. స. క్రి. (√కను). వంచించు.

సీ. కపురంపుఁబలు కంచుఁ గనుమూసి కటకటా
బూది గప్పినవిప్పఁ బాదుకొల్పి. గీ. ...వె
తలఁ బెట్టంగఁ బని యేమి వెలఁదులార. చం
ద్రా. ౪. ౧౬౭.

కనుమూ(మ్మూ)సిగంత. వి.(√కను.) ౧.కన్నులు కప్పుటకై కట్టెడితోలుబిళ్ల.

సీ. చంద్రికాపాయికంచంబులో పలిరాయి కాశి
కావళికిఁ గన్మూసిగంత. గీ. ...అరుణుఁ డుద
యించె...చమ. ౩. ౪౦.

౨. దాఁగిలిమూఁతలు, కన్నులు గప్పియాడెడు ఒకానొకఆట.

మ. ...ఓ,మనగుంటల్ కనుమూసిగంత నలుగం
బాలాట లోనైనఖే,లనముల్ మీఱఁగ బోట్ల
తో నలరు బాలారత్న మెల్లప్పుడున్. కశా.
౬. ౨౦౨. ఆం. భా. ౨. ౩౦౭.

కనుమొ(మ్మొ)ఱఁగు. స. క్రి.(√కను.) వంచించు.

మ. సిరి నొక్కప్పుడు కన్మొఱంగి హరి ప స్వైరన్
బ్రహర్షించును,ర్వరసన్....ఆము. ౧. ౨.

కనుమోడ్చు(డుమే) = కన్నుమొగుచే.
(√కను.)

(నిద్రించు.)

గీ. పన్నగసగాధ్యుఁ డే నింత కన్ను మోడ్చు,
తజీని గలలోన నెదుటఁ బ్రత్యక్షమయ్యె.
రా. వి. ౧. ౧౫.

కనుమోసము. వి. (√కను.) చూపుతప్పు, దృష్టిప్రమాదము, లక్ష్యము తప్పుట.

క. వాసవనందనుఁ డెంతయు,గాసిలియున్నాఁ
డు మనలఁ గని యించుకయుం,దా నైరణ
సేయఁడు గను,మోసము లే కొక్క మొగిన
మసరఁగవలయున్. భార. విరా. ౪.౨౩౦.

http://telugutthesis.com

కనుఱెప్ప. వి. (కను+ ఱెప్ప.) కంటిఱెప్ప.

సీ. కనుఱెప్ప లిడ నెఱుంగనిచూడ్కిఁ జూచుచు జిగివీఁపుదోఁప బోరగిలఁబడుచు. కవిక. ౧. ౫౫.

కనువిందు. వి. (కను+విందు) నేత్రోత్సవము, కన్నులపండువు.

క. దినముఁ గనువిందు చేయఁగ,మునిగృహముల వన్యభోజ్యములఁ దృప్తుండై,మనుతనయుండు...కకు. ౧. ౧౬౦. శుక. ౧. ౨౭౮.

కనువినికి=కన్నువినుకలి. (కను+వినికి.)

సరసిజవృత్తము. కప్పఁగఁ దోలుక్ గొప్పన జాలుక్ గనువినుకులయొడికములగుసరులుక్. యయా. ౨. ౮౬. అచ్చ. రా. సుం. ౧౭౧.

కనువెచ్చ. వి. (కను+ వెచ్చ) కంటివేఁడిమి.

సీ. వలరాచరాచవాఁ డలికాక్షుకనువెచ్చఁ గరఁగినయాలకనికరపుఁజోటు. మనుచ. ౨. ౯.

విణ. నులివెచ్చ. (శ.ర.)

కనువెలుఁగు. వి. (కను+ వెలుఁగు) కంటికి వెలుఁగు. (కంటికి వెలుఁగువంటిది, మార్గదర్శకము అని భావము.)

క. కనువెలుఁగు నీవు గా నీ,వెనుక భవన్మతమ యూఁది వీరలు నేనుం,జనుదెంచెద మాఱట నెల,కొన వృషభముపజ్జ నడచుగోవులభంగిన్. భార. ద్రో. ౧. ౬౬.

చ. అనిమిషవాహినీతనయుఁ డస్త్రగురుండును నీకు నెప్పుడుం, గనువెలుఁగై చరింతురు వికర్ణుఁడు గర్ణుఁడు దుస్ససేనుఁడున్,నిను నొకయప్డుఁ బాయరు...భార. శల్య. ౨. ౮౦౩.

క. ఆవెలుఁగు గనువెలుంగుగఁ,వా వెలసినపుణ్యమూర్తి ధర్మసుతుం డే,లా వెఱచు రణమునకు...భార. ద్రో. ౧. ౧౦౦.

కనువేఁదుఱు. వి. (కను+ వేఁదుఱు)-కనుపిచ్చి- చూచినమాత్రముననే యావనువుపెఁగలిగినవలపు, వెఱ్ఱివలపు.

ఉ. ....ఇంత కనువేఁదుఱు సెల్లునటమ్మ యింతికిన్. మనుచ. ౩. ౩౩.

కన్చెదరు. అ. క్రి. (కను+ చెదరు). చెల్లాచెదరగు.

మ. చదిసెం దేరులు పాఱె వారణము లశ్వమ్ము ల్ధరం గూలెఁ గ,న్చెదరెన్ సైన్యము వ్రాలె బాహువులు త్రెస్సె న్మాంసముల్ రాలె నం,గడముల్....సువల. ౨. ౧౮౬.

కన్దెఱ. వి. (కను + తెఱపి. ఇది వాతెఱవంటిది.) కనుఱెప్ప.

మ. మఱునాఁ డంధకభోజవృష్ణియదుసామంతాగ్రణీసేనగం,దెఱ గా సాత్యకి రాముఁ డుద్ధవుఁడు హార్దిక్యుండు లో నైనకొం,దఱ మాత్యుల్ దనుఁ జుట్టి రా నమరె నాస్థానంబునం గృష్ణుఁడు ... ఉ. హరి. ౨. ౭౮. (కంటికిఱెప్పవంటిది-రక్షకము అనిభావము.)

విణ. (కను+ తెఱచు) నేత్రములను తెఱచునట్లు చేయువాఁడు, నేత్రోన్మీలకుఁడు.

గీ. అఖిలజగములకన్దెఱ యగుచు జనస,మాజకరపుటహృదయసరోజములకు, ముకుళనంబును జృంభణంబును నొనర్చి,భానుబింబంబు పూర్వాద్రిపై వెలింగె. భార. విరా. ౨. ౨౮౧.

గీ. సృష్టికన్దెఱ తొలుసంజచెలిమికాఁడు...అరుణుఁ డుదయించె ... కాశీ. ౧. ౧౨౧. (చి. ని. పా)

కన్న. ప్ర. ద్రు. (కు+అన్న) కంటె. (ఇది పంచమీవిభక్తి ప్రత్యయము.)

క. నిన్నుఁ జెఱగొన్నహైహయు,కన్నన్ దోర్వీర్య మెక్కు డగుభార్గవులీ,ల న్నిర్జించినరాముని,కన్నను శూరుండు ముజ్జగంబులఁ గలఁడే. చమత్కారరామాయణము. అప్ప. ౩. ౨౩౭.

ఉ. ...చంద్రప్రతికోటి మొగం బెలదేఁటిధాటి కన్నం గడుమేటి వేణి పులినంబులసాటి

http://telugurthesis.com

పిలుం దయూరె...విజ. వి. ౧.౧౪౦. ప్రబో
ధ. ౪. ౩౬. వసు. ౨. ౪౬.

కన్నకొడుకు. వి. ఔరసపుత్రుఁడు. ఆం. భా. ౨. ౧౧౧.

కన్నగాఁడు. వి. (కన్నము+కాఁడు) ఖనకుఁడు, కన్నమువేసిదొంగిలించువాఁడు.

మ.తలపోయం దమపంచతిన్నియలమీఁదన్ జం
గముల్ వోలె ని,చ్చలుఁ దొంగుండెడుకన్న
గాండ్రు విని రాజద్వారముల్ సొచ్చి కా,
పలి కాండ్రం గనుఁద్రొమి. కాశీ. ౮. ౪౨.

సీ. అంకువోయినకాంత బొంక శంకింపనే కత్తి
యేమఱిలునే కన్నగాఁడు. రామలిం.౧౦౧.
ఆం. భా. ౨. ౨౯౧.

కన్నడ^1=కన్నడవు, కన్నడుగు. వి. ఉపేక్ష; అనాదరము, తిరస్కారము.

క. లాలనసేయవు నన్నుం, గేళీసంగతుల బుజ్జగిం
పవు నీపై,హేళిం జిక్కితిఁ గన్నడ,యేలద
యం జూప లాఁతినే మునినాథా. విప్ర. ౩.
౯౯.

కన్నడచేయు, కన్నడయొనర్చు=ఉపేక్షించు; తిరస్కరించు.

ఉ.ఆసరసీరుహాక్షి పయి నాసల నాసరివారు నవ్వ
ను,ద్వాసితధైర్యతన్ విసివి వాసనవింటివజీరు
నమ్ములన్,గాసిలుచున్నవాఁడ ననుఁ గన్నడ
చేసె విధాత యయ్యయో,కోసము గాదొకో
తనకుఁ దొయ్యలి సేయక యిట్టు లేఁచుటల్.
అహ. ౨. ౯౧.

సీ. ఒకనిమాటున వైరి నుక్కడంగించిననుశౌ
ర్య మెన్నఁ గన్నడయొనర్చె.చంద్రా.౧.౨౧.

జ: కన్నడించు^{1}, కన్నడీఁడు^{1}.

కన్నడ^2. వి. (సంగీ) ఇరువదినాలుగుస్త్రీరాగములలో నొకటి.

గీ. ...పూర్వ,గౌళసారంగమంగళకౌశికులును,
గన్నడయుఁ జాయయును [illegible]
ర్వ,మైనభల్లాతకియును నారాయణియును,
గ్రమత నిరువదినాల్గుస్త్రీరాగములును. ప్ర
బంధ. ౯౪. హంస. ౪. ౧౨౩.

కన్నడగౌళ. వి. (√కన్నడ^2 ?)-సంగీ- రాగములలో నొకటి.

ఉ. భైరవి నాట తోడి సిరిపాలి దిశాదిశి దేశి
మాళవా,గౌరి బిళాహుళి లలిత కన్నడగౌళ
ముఖారి దేవగాం,ధారి వరాళి కన్నడ ధనా
సరి ఘూర్జరి పూరి బేగడా, యాంభి రామఖల్లి
మొదలైతగురాగము లింపుమీఱఁగన్. చె
న్న. ౨. ౨౩౬.

కన్నడము. వి. (సం.కర్ణాటః,క.కన్నడవు, త.కన్నడం-వ్యుత్పత్తియందు వైకల్పికముగా ఋవర్ణలోపము.) ౧. కర్ణాటదేశమందలివారు మాటలాడు భాష, కర్ణాటభాష.

గీ....అఱవము తెనుఁగు,కన్నడం బన మఱియి
ట్లు కొన్ని దేశ,భాషలై యొప్పు...ఆం.భా.
౧. ౧౧౦.

౨. కర్ణాటదేశము.

ఉ. కన్నడరాయ యక్కడవఁ గప్ప ప్రియా
పరిభుక్తభాక్కృశన్. ఆము. ౧. ౧౮.

జ: కన్నడించు^{2}, కన్నడీఁడు^{2}.

కన్నడ(ళ)వు=కన్నడుగు. వి. కన్నడ, ఉపేక్ష; తిరస్కారము.

కన్నళవుసేయు = తిరస్కరించు.

గీ. కన్నళవుసేయుఁ గచ్ఛపాకారగరిమఁ,గరిమ
రాశకయూన నీచరణమహిమ. వసు.౮.౯౬.

కన్నడవుచేఁత=ఉపేక్షచేయుట.

మ. మొగమోటంబున నుండఁగాఁ జనదు నం
బుల్ మంచిగే లింత తే,పగిదిన్ వచ్చు సువ
ర్ణపాత్రము గణింప న్వ్రేండ్రచే నాగతిం,
దగఁ దెప్పింపక నీవు కన్నడవుచేఁతం బట్టి
[illegible]న్, మిగులం గెల్లదుఁగాక తాళు

కొనఁజుమ్మీ యన్న భీతాత్ముఁడై. విప్ర. ౫. ౨౧.

కన్నడి. (క.కన్నడిగ.)వి=కన్నడీఁడు2. (శ. ర.)

కన్నడించు^{1}. స. క్రి.(√కన్నడ^1.)ఉపేక్షించు. (శ. ర.)

కన్నడించు^{2}. స.క్రి.(ఇది 'తెలిఁగించు'వంటిది?-√ కన్నడము) కన్నడభాషలోనికి మార్చు. (బ్రౌ.)

కన్నడీఁడు^{1}. విణ. (కన్నడ^1+ఈఁడు.) ఉపేక్ష చేయువాఁడు. (శ. ర.)

కన్నడీఁడు^{2}. వి. (కన్నడము+ఈఁడు.) కన్నడదేశపువాఁడు, కర్ణాటకుఁడు.

సీ. కన్నడీఁ డనఁగను గర్ణాటకుం డొప్పు...అం. భా. ౨. ౧౦౩.

సీ. ఆరెలు గన్నడీ లరవలుం దెలుఁగులుఁ దనబిరుదందియుం దగిలి కొలువ. ద్వా. ౧. ౪౨.

కన్నడుగు(ళువు)=కన్నడవు.

కన్నడుగు(ళువు)సేయు=ఉపేక్షించు; తిరస్కరించు.

క. ఇన్నాళ్లు నన్ను మిక్కిలి, మన్నన గావించి చాల మంచిన నీవే, కన్నడుగుసేసి తే మని, విన్నప మొనరింతు నీకు విబుధాధిపతీ. వాల్మీకి. ౩. ౩౩.

సీ. కరభోరుయుగళ నీకలికి రేఁదొడలు భద్రకరంబు లన నుచితంబులమ్మ. గీ. కంతుచక్కఁదనంబు జయంతుసొగసు, నలవసంతునిపింత యొయారిపంతు, కన్నళువుసేయునారాయ వన్నెకాని, బిగువుకౌఁగిలి నీకు లభించెనేని. చమ. ౨. ౯౭.

కన్నది. వి. (కన్న+అది.) తల్లి, మాత.

సీ....అమ్మ కన్నది తల్లి యవ్వ నా మాత పేళ్లమరు. సాం. ని. మాన. ౩.

కన్నపె(వె)ట్టు. అ. క్రి.(కన్నము+పెట్టు) కన్నము వేయు.

క. మీపీటి మ్రుచ్చు లెవ్వరు, మాపీటం గన్నపెట్టి మణిభూషణముల్, గోవతనంబునఁ దెచ్చిరి. దశకు. ౪. ౨౪.

స.క్రి. కన్నము వేసి దోఁచుకొను; అపహరించు.

ఉ. ... తక్కినట్టినా, నాథనసంపదాఢ్యసదనంబులు నిత్యము కన్నపెట్టుచున్, సాధువిధిం బ్రవర్తిలఁగఁ జల్పె దినంబును వైష్ణవార్చనల్. పరమ. ౪. ౧౯౫.

గీ. ఫాలలోచనఫాలకరాళనేత్ర, కీలికీల లనంగ మిక్కిలి తపోగ్నిఁ, దనరియున్నారు వీరల ధైర్యధనము, కన్నపెట్టఁగఁ జాలఁడు కంతుఁ డనుచు. ఘటికా. ౨. ౧౪౭.

కన్నపోవు. అ. క్రి.(కన్నము+పోవు) కన్నపెట్టఁబడినదియగు.

వ. నాగపట్టనప్రసిద్ధబుద్ధాయతనంబు గన్నపోయె. పరమ. ౫. ౧౫.

కన్నమిడు. స. క్రి. (కన్నము+ఇడు). ౧. కన్నము వేసి దోఁచుకొను.

మ. ఒకనాఁ డేగురుదొంగ లంతికమునం దొప్పారుమందారనా, మక మాదుర్గము లీలనేలెడు మహోత్సాహాలుఁ డౌ జీవర, త్నకుకన్యాసదనంబు కన్నమిడువాంఛన్ వచ్చి...ద్వా. ౧౦. ౧౧౫.

౨. కన్నము కలదానినిగాఁజేయు.

క. మామందిరంబుకుడ్యం, బే మిరువురుఁ గూడి కన్నమిడి యడుగులచొ, ప్పేమియు నెఱుఁగక యుండం, గా మాటితి మప్పు డేను గడు నుత్సుకతన్. దశకు. ౬. ౬౨.

కన్నము. వి. (క. కన్న). రంధ్రము, బిలము; దొంగలు త్రవ్వుసొరంగము.

http://telugutthesis.com

ఉదా: ఎలుకకన్నము.

ద్వి. గడియకన్నంబును గడపకన్నంబు. బస.పు. ౫. ౩౮౦.

జ: కన్నగాఁడు, కన్నపెట్టు, కన్నపోవు, కన్నమిడు.

కన్నయ్య¹. వి. (కన్న+అయ్య.) తండ్రి, జనకుఁడు.

సీ...తండ్రి,యబ్బ కన్నయ్య నాయన యయ్య యప్పన జనకాఖ్యలగు...సాం.ని.మాన.౩.

కన్నయ్య². వి. (సం. కృష్ణః.ప్రా. కణ్హో-కన్నఁడు+అయ్య) కృష్ణుఁడు. (శ. ర.)

కన్నర. వి. (త. కణ్ణరావి=౧. దుఃఖము. ౨. దురవస్థ.) దురవస్థ; దుఃఖము, కష్టము. (కన్నఱ అని చి. ని, శర. కాని తమిళమును బట్టియు 'కన్నరి' క్రిందనీయఁబడిన యనుప్రాసమునుబట్టియు సాధురేఫముతో గ్రహింపఁబడినది.)

ఉ.అన్న మునీంద్రపుత్ర మృగయాక్రియ యింతకుఁ దెచ్చె నన్ను ము,న్నెన్నిట నోమి కాంచిరో సమిద్ధతపఃఫలసార మైనయు,ద్యన్నయశీలు నిన్నుఁ దలిదండ్రులు వారెట నున్నవారో యీ,కన్నర చూడఁ బాలయితిఁగా విధి నేవిధి దూఱ నేరుతున్. రామా. ౨. ౮౧. (కన్నడ-ముద్రి.)

క. మన్నులు రేఁగఁగ నేనుఁగు,మన్నిఁ దడఁబడి యెంసమావులు ద్రావం, గన్నరఁ బఱచుచు నడియా,స న్నొగులుచు వ్రాలి సోలి జాలిం బడుచున్. వాల్మీకి. ౧. ౯౫.

జ: కన్నరి.

కన్నరి. విశే. (√కన్నర) దుఃఖితుఁడు.

(గరుడుఁడు) వ...నిర్జరులు జర్జరులుగా మేఘంబులు మోఘంబులుగాఁ గిన్నరులు గన్నరులుగా భూతంబులు భీతంబులుగా...అరుగునట్టియెడ...ఉ. హరి. ౬. ౨౮.

కన్నవిటి. విశే. (కన్ను+అవిటి.) చీకు,అంధుఁడు.

క. చెవిటికి శంఖధ్వని క,న్నవిటికి దీపంబు షండుఁ డగుపురుషునకున్, యువతియు ఖలునకు నుపకృతి,శవమున కిడుభూషణములు జగతి వృథ యగున్. భల్లా. ౪ ఆ. (శ. ర.)

కన్నాఁగు. అ. క్రి. (కన్ను+ఆఁగు) నిద్రించు.

శా. అన్నా లక్ష్మణ భ్రాతృవత్సల మరంతాయా సఖిన్నుండవ,య్యున్నిద్రారహితుండవై యకట ము న్నగ్రాటవీభూములం,దన్నం గొల్తుగదన్న నేఁడు రణశయ్యన్ భూవిభుం డుండఁగాఁ, గన్నాఁగం దగునయ్య నీనిమరకుం గాలం బమోధ్యంగదా.భా.రా.యు.౫౭౪.

కన్నాకు. వి. (కను+ఆకు-ప్రాథవ్యాకరణము.) తములపాకులకట్టయందు మొదట నుండెడియాకు. (శ. ర.)

విశే. శ్రేష్ఠము; ముఖ్యుఁడు; నాయకుఁడు;అగ్రేసరుఁడు.

సీ. ... కన్నాకు మేల్బంతి ... ఆణి యంచనఁ దనరు శ్రేష్ఠము ...ఆం. భా. ౩. ౧౫.

క. చె న్నొందఁగఁ దనయింటికిఁ,గన్నాకయి మెఱసియుండు గాదిలితనయున్,జన్నములు సేయ నడపిన,యున్నాఁ డని విని దశాస్యుఁ డుద్యోగమునన్. నిర్వ. ౫. ౧౨౮.

క. కన్నాకు మనకు భీష్ముఁడు...భార. భీష్మ. ౧. ౭౬.

సీ. ఎగుమకూఁతలు ముట్టె యెత్తి బిట్టాలించి గమికిఁ గన్నాకయి గాలి యరయు. మనుచ. ౪. ౮౨.

కన్నాత. వి. ముప్పదిరెండువిన్నాణములలో నొకటి.

సీ... మెసలపైఁ గన్నాత లిడి...ప్రబంధ.౭౬.

సీ. కన్నాత చాంగణ కందణంబు...గీ...అంజమెసపట్టు నాఁగఁ జెన్నలరుచుండు,ముప్ప

http://telugthesis.com

దియు రెండు విన్నాణములకుఁ జేర్లు...ఆం. భా. ౨. ౨౦౯.

బ. ౧. రతిబంధవిశేషము.

సీ. కన్నాత లాఁగించి కాఁతుమోము గదించి సారెసారెకు మోవిఁ జప్పరించి. శశాం. ౩. ౯౪.

౨. మల్లవిద్యావిశేషము.

సీ. కన్నాతలు పుటములగ్గస్తాలు మండీలు దాశాలు డింకీలు దండెములును,లాఁగు లనంగను రాజిల్లుఁ దద్భేదనామధేయంబులు... ఆం. భా. ౨. ౨౦౭.

కన్నియ(న్నె)=కన్య. వి.(సం.కన్యా. క. కన్నె.)

౧. కన్యక, వివాహముకానిబాలిక; స్త్రీ.

సీ. కన్యాభిధానంబు కన్నె కన్నియ కన్య యన మూఁడుపేళ్లచే సమరి యుండు. ఆం. భా. ౨. ౧౦౬.

సీ. మునిదత్త మగుమంత్రమున గొంతి కన్నియ నాఁడు వేడుక దిననాథుఁ దనకుఁ,బ్రత్యక్షముగఁ జేసి పడయుట...భార. శాం.౧.౧౬.

క. అచ్చిన్నికన్నెసోయగ, మచ్చెలువుం జిల్వ చెల్వలందును మఱియ, య్యచ్చర చేడియలందును,నిచ్చలుఁ బరికింపఁ గలుగనేర దొకపుడున్. నీలా. ౧. ౫౮.

ఉ. ఇన్నిదినంబులున్ సవతులింపఱలో సలసత్య భామ క,న్నన్నలఁ ద్రిమ్మరున్ హరి వశంవదుఁడై యన విందుఁ గాని యో,కన్నియ నీయెడం గలుగుగౌరవ మెందునుఁ జూచి కాన...పారి. ౧. ౬౪.

౨. కూఁతురు, పుత్రిక.

ఉ. పంచినకోపమున్ సమయసంగభయంబును నగ్గలించి యు,ల్లంబు పెనంగొనంగఁ బతులందగ సభ్యులఁ జూచుమాడ్కి రూ,క్షం బగు చూడ్కి నాద్రుపదుకన్నియ నూచి ... భార. విరా. ౨. ౧౩౯.

ద్వి. కన్నెల నూర్వురఁ గదుమాపవతులఁ,గనియె ... రం. రా. బాల. ౩౩ పా. ౧౦పం.

విశే. ౧. మొదటిది, ప్రథమము. (చూ. కన్నెకయ్యము, మొ.)

౨. లేఁతది.

సీ. చిన్నికొమ్మల మించుకన్నెమామిడిచెట్టుఁ జేర్చి నీకును మెచ్చు సేయఁగలను. విప్ర. ౩. ౧౯.

వ. ఆసమయంబునఁ జెన్నలరుకన్నెవెన్నెలల వెన్నెలపులుఁగు లలముకొన్నచిన్నెల...ఘటికా. ౨. ౧౮౬.

౩. క్రొత్తది.

సీ. ఢళుఢళుక్కున నింగిఁ దాటించెఁ బలుమాఱు నీరాళ్లగొందిఁ గన్నియమెఱుంగు. పాండు. ౪. ౨౧.

క. ...కీర్తివిభవా,న్వితవిను మాకన్నెపాటని యథార్థగతిన్. హ. న. ౨. ౬౭. (హరిశ్చంద్రకథయందు.)

కన్నెకూర్మి=ప్రథమానురాగము.

గీ. మానసీయశశాంకకోమలము లైన, యామినీసమయములుఁ బర్యంకములును, సాత్తులుగ నొందు సలవంత జనవిభుండు,కన్నెకూర్మి ప్రకాశంబు గాకయుండ. నైష. ౧.౭౮.

కన్నియతఱి, కన్నియనాఁడు = కన్యగానున్నపుడు.

సీ. మంత్రబలంబున మార్తాండువరమునఁ గన్నియతఱి గొంతి గన్నవాఁడ,వు ... భార. ఉద్యో. ౮. ౨౯.

సీ. కన్నియనాఁడు భాస్కరుని రావించితి వర మంత్రబలమున వచ్చి యతఁడు,సంప్రీతినొసఁగంగ జన్మించినాఁడవు...భార.ఉద్యో. ౮. ౫౯.

జ: కన్నియలేడి, కన్నెకయ్యము, కన్నెగోరు [illegible]బావి, కన్నెఱికము.

కన్నియ(న్నె)లేడి. వి. (కన్నియ+లేడి)కారండవపక్షి. ఆం.భా. ౨. ౯౬.

ద్వి. కొక్కెర బెగ్గురు కొంగ రాపులుఁగు, కక్కెర యాడేలు కన్నియలేడి. ద్వి. హరిశ్చ. పూ. ౬౩౦.

సీ. కొక్కెర పూరేడు గొరువంక లావుక పాన్నంగి కోవెల కన్నెలేడి. యయా. ౨. ౨౪.

కన్నీరు. వి. (√కన్ను) అశ్రువు.

సీ. అశ్రువు కన్నీ రటంచును రాజిలు ... ఆం. భా. ౨. ౧౪౪.

కన్ను=కను. వి. జౌ. (ఇది హల్లు పర మగునపుడు వైకల్పికముగా 'కను, కన్' అను రూపముల నొందును-√ కను-క. కణ్ణు. త. కణ్.) ౧. నేత్రము; చూపు, దృష్టి.

చ...ఏడుకన్ను దెమ్మనినను దెచ్చువాఁడ... విక్ర. ౧. ౧౬౯.

చ... మొక్కలమున మోకమావిపయిఁ గన్నిడి ...కవిక. ౩. ౧౦౫. రా. వి. ౩. ౮౨.

౨. ఇంగితము, అభిప్రాయము; జాడ.

చ. అమృతకళాంశుతుల్య మగుహారము రాముఁడు సీత కిచ్చె నా,రమణి ధరింప నొల్లక కరంబులఁ దాల్చి నిజేశుఁ జూడ భూ,రమణుఁడు నింతి కన్నెఱిఁగి రాగముతో నగుఁగాక యన్న న,క్కమలదళాక్షి వాయుజాని కంఠమునం దగిలించె వేడుకన్. భా. రా. యు. ౨౬౬౮.

మ. చిగురుంబోఁడియు వానిఁ జూచి తగిలెన్...

క. ఆకన్నెఱింగి యచ్చట, నీకన్నియ నుండనీక యిట తెచ్చితిమి...భోజరా. ౩. ౨౩౫, ౨౩౬.

ఆ....కరితురంగ,రథపదాతిచయము రావించుచున్నయా,కన్నెఱింగి కోపకలితుఁడగుచు. వి. పు. ౭. ౪౧౩.

౩. చెఱకులోనగువానిగనుపు, పర్వము. ('పర్వము క్రిందిగుంట' అని శ. ర.)

సీ...కన్ను కనుపు గంటు గను పంచనఁగఁ బర్వ,మమరు...ఆం. భా. ౨. ౭౪.

చ. నలనిభుఁ డీజయధ్వజుఁడె నావిభుఁ డంచుఁ దలఁచునంతలో, వలపుల తోఁడు కెంపుజిగి పంపుమెఁగంపుఁబటాణి నూకి క,న్నులు గల వింట నప్పుడు వినూత్నశరావళు లేసి యార్చె...శుక. ౧. ౩౧౨.

౪. (వలమున్నగువాని)రంధ్రము.

(వేశ్యామాతృవర్ణనము.) వ. ... ప్రాంతవలయమునుంబోలెఁ గన్నులు చెదరి...కవిక. ౪. ౧౧౩.

చ. కన్నులు కన్నులే వలలకన్నులు గాకవి ... దశా. ౨. ౩౨౧.

సీ. చంద్రకమ్ములును లోచనములు రంధ్రముల్ చెన్నొందుచుండును గన్ను లనఁగ. ఆం. భా. ౩. ౬౧.

౫. (బండి)చక్రము.

(మన్మథరథవర్ణనము.) సీ. పంకరుహంబులు బండికన్నులు చంపకంబులు నొగ లుత్పలంబు లిరుసు. కు. సం. ౪. ౪౩౯.

౬. పంతెనద్వారము. (శ. ర.)

౭. నెమిలిపురికన్ను, చంద్రకము.

సీ. చంద్రకము కన్ననఁగఁ బరఁగు. ఆం. భా. ౨. ౯౬.

౮. మృదంగాదివాద్యములముఖభాగమున నేర్పఱుపఁబడినవృత్తనీలమండలము. (కరణి); కరణివేయుప్రక్క; బోనమువేయుప్రక్క.

వ...ఎందేనియుం గన్ను వేయుట మృదంగాదివాదిత్రంబులయంద...ఆము. ౪. ౧౮౭.

ద్వి....మద్దెల యూడుఫలకంబునందు,సంధించి బంధించి సప్తతాళముల, బంధురగతులుత్త

ప్పకయుండ శ్రుతులు, కూపంగఁబుడిచేతఁ గొట్టుచు ముద్ద,కూడు దాపటికంటఁగూడ హత్తించి. ప్రభులిం. ౨౮. పా. ౧౮ పం.

౯. కపటచేష్ట.

సీ....కన్ననఁ గీలనఁ గపటచేష్ట. ఆం. శే. ౫౫.

కన్నిచ్చకువచ్చు=కంటికింపగు.

వ. భూయిష్ఠంబు లగుమృగంబులం దెగఁ జూచి యేచి కన్నిచ్చకువచ్చు పెక్కునంజుడులు చేవడించక కావడించి ప్రొద్దస్తమించునంతకుఁ బఱతెంచునపుడు...పాండు. ౩. ౭౯.

కన్నుండఁ గంటిపాపఁ గొనునట్లు:- చూచుచుండఁగనే మోసము చేయుటను దెలుపును.

క. కన్నుండఁ గంటిపాపం,గొన్నట్లు మొఱంగి బాలుఁ గొనిపోవుటకున్, అన్నిచు బంధుయుతముగ,మన్నిగొనక యున్న నేటిమాటలు మనకున్. ఉ. హరి. ౫. ౨౭౭.

కన్నుఁగవ=నేత్రద్వంద్వము.

చ. మొలచినకూర్మిఁ గన్నుఁగవ మోడ్చినయప్పుడు...నైష. ౧. ౮౬.

కన్నుగానక=అంధుఁడయి; (గర్వాదులచే) అంధుఁడయి.

గీ. అతనుదర్పాంధకార మంతంతఁ గవియఁ, గన్నుగానక సాధ్వి రాఘవుని దేవి,జనకకన్య జగన్మాన్యఁ జెనక వచ్చి, కన్నుగానక చనెఁ బలుగాకి కాకి. రామా. ౫. ౬౦.

వ. మానసాయుండు రాజ్యగర్వంబునఁ గన్నుగానక...విశకు. ౨. ౪.

(ఇట్లే 'కన్నుగానఁడు, కన్నుగానమి' మొదలగువ్యతిరేకార్థకరూపములు గ్రహించునది.)

క. తా నెటువలెఁ బెట్టెదునో,నానావిధభోజనములు నాకు నసంఖ్యం,బైనమహాసేనకు ని,క్కాననమున పూని గన్నుగానఁడు సుమ్మీ. వరాహ. ౪. ౧౦౧.

వ. దేవా యీవేళ కావజ్రనాభుండు ప్రాభవాభిమానంబునఁ గన్నుగానమిఁ దన్నుఁ దానెఱుంగకున్నవాఁడు ... ప్రభా. ౧. ౧౧౬.

కన్నుమిక్కిలివేల్పు=శివుఁడు.

సీ. విన్నెఱు జడఁ బూను కన్నుమిక్కిలివేల్పు ...అచ్చ. భా. ౫. ౭౬ పా.

కన్నులఁగట్టినట్లుండు = ఎదుటఁ గట్టినట్లుండు, ప్రత్యక్షముగా నగపడుచుండు.

ఉ....దీనిమేనికిన్, గానఁగరాదు సాటి యిది కన్నులఁ గట్టినయట్లు తోఁచెడిన్.చంద్ర. వి. ౧. ౨౬.

కన్నులఁగప్పుకొను=కన్నులనద్దుకొను, గౌరవముతోఁ జూచు.

ఉ. నమ్మినవారు పాండునృపనందను లందఱిలోనఁ బెద్దగా,మిమ్మె గణించు ధర్మజుఁడు మీ రటకున్ విజయంబుసేయ వే,గమ్మెదురేఁగుదెంచి కడుఁ గన్నులఁ గప్పుకొనుం బదం డనం,దమ్మునిమాట యన్న జవదాఁటని యన్న ససంభ్రమంబుగన్.విజ. వి. ౩. ౧౬౨.

కన్నులఁజూపు=కన్నులకుచూపు,కనఁబఱుచు.

ఉ. ఈనవమేఘముల్ ప్రియుల నేటికిఁ గన్నులఁ జూపవయ్యాయో, యానగపంక్తులైన హృదయేశ్వరులం దగ నేల యీయవో,యీనగమంటుగట్లయిన నేటికి వేడుకకాండ్రఁ బంపవో, వానలుఁ బండ్లుఁ బచ్చికలు వైపన వేటికి నాకు దైవమా. గంధ. ౮౭.

కన్నులఁబడు=అగపడు, కనఁబడు.

ఉ. అంతటిలో ఋతుధ్వజనరాధిపుమోహనమూర్తి మున్న గ,న్నంతయుఁ గన్నులంబడిన...కువల. ౩. ౫౯.

కన్నులపండువు, కనుపండువు=నేత్రోత్సవము; ఉత్సవము.

క....అరిగిరి నగరం,బునకుం గన్నులపండువు,జనపదముజనం బొనర్ప జనసంస్తుత్యా. భార. ఆశ్వ. ౨. ౧౪౪.

వ. రెండవకుసుమకోదండుండునుంబోలె విలాసి
నీమండలికిం గన్నులపండువై... నైష. ౧. ౫౨.

చ. పడఁతుకరోమరాజి కనుపండువు నిచ్చు జ
నంబు మూఁడ్కికిఁ. చం. రా. ౩. ౧౬.

కన్నులమ్రొక్కు=నమస్కారవిశేషము.

వ... శ్వేతద్వీపమందలి తారకస్వామికిఁ గన్ను
లమ్రొక్కు బదరీవనమందలి నారాయణునకు
జోతలు... ప్రబంధ. ౧౧౦.

కన్నులార్చు=కనుసంజ్ఞచేయు.

చ. కనుఁగొని తీవ్రరోషమునఁ గన్నుల నిప్పులు
రాల నోరి నా,వనితకుఁ గన్నులార్ప నిటు
వచ్చినవాఁడవె నిన్నుఁ బట్టి చ,య్యన సమ
యింతు...రుక్మా. ౫. ౨౭.

ఉ. ఒక్కవిటోత్తముండు నను నొందఁగఁ జూ
చినకాంతఁ జూచి వే,ఱొక్కఁడు గన్ను
లార్చుటకు నోర్వక కోపము మీఱి...చిత్ర
భా. ౪. ౫౪.

కన్నులుచల్లనగు=నేత్రానందకరమగు.

ఉ. ఎన్నఁడు చూడఁ గల్గెడునొ యిందుకులా
గ్రణి ముద్దుమోము నా,కన్నులు చల్లఁగా...
కవిరా. ౩. ౬౭.

కన్నువిన్కలితిన్నె=శేషాచలము.

గీ. భయదరభసశరభసముదయముఁ బ్రోచు, సా
హసోదారభూదారచక్ర మచట, జాతివై
రంబు లేక... కన్నువిన్కలిదిన్నె తోఁడు
న్నకతన. ప్రబంధ. ౩౪.

కన్ను(ను)వేయు=దృష్టిప్రసరింపఁజేయు; అభి
లాషకలిగియుండు.

గీ. ఇంతిదోయిట సేసఁబ్రాలెత్తుచోట,గుబ్బపా
లిండ్లక్రేవ గ్రక్కున మురారి,కన్నువేయు
టఁ గని లజ్జ గదుర బాహు,లెత్తక కరాగ్ర
ములనపై కెగురఁ జల్లె. ఆము. ౬. ౧౩౩.

గీ. లలితలావణ్య తారుణ్యలక్షణముల,నపరలక్ష్మి
యటంచు నయ్యబలమీఁద, నలిననాభుండు
గనువేసినాఁడు...వరాహ. ౧౧. ౫౭.

ఇట్లే:-కన్ను(ను)వైచు.

సీ. ఇది యధర్మముత్రోవ యిది పథప్రచ్యుతి యి
ది యధోగతిహేతు విది యకృత్య. గీ. మని
విచారింప కవసీసురాధముండు, కల్కిచం
డాలకన్యపైఁ గన్నువైచె. శివరా. ౩. ౬౦.

చ. ... నవయౌవనరూపకళావిలాసభా,స్వరుఁ
డగునట్టియొక్క మగవానిపయిం గనువైచి
తేమొ ... కువల. ౩. ౧౦౨.

కన్ను(ను)సన్న=నేత్రసంజ్ఞ.

గీ. దేవగంధర్వదానవాదికులు భక్తిఁ,గన్నుసన్న
లఁ దన కూడిగములు చేయ, నెపుడు పేరో
లగంబుండు నేమిచెప్ప, నాకురంగాక్షి మ
హిమంబు లసురనాథ. వరాహ. ౧౧. ౪౭.

గీ. అపుడు రుక్మిణికనుసన్న నబ్జముఖులు, రత్న
సింహాసనంబు నారదున కిడిరి. పారి. ౧. ౪౬.

కన్నె(న్నులె)ఱ్ఱచేయు=కోపించు.

సీ. పడ ముహూర్తము దాసెఁ బలిచెంత కని
తెల్పు చేడెపైఁ గన్నెఱ్ఱచేసె దేమి. రసిక.
౫. ౧౬౪.

ఆ. తల్లి పాఱవైచి తరల నన్యులపంచ, బ్రతికె
కూఁతవట్టి కొంకు కీవు, కన్నులెఱ్ఱచేసి యు
న్నులఁ గని కాఱు,కూఁత లఱచె దేమి కో
కిలంబ. రసిక. ౪. ౧౨౦.

ఇట్లే:-కన్నెఱచేయు.

ఉ. ... పాటలముల్ గుసుమోపయంబుచేఁ గ
న్నెఱచేసెఁ దిట్టెఁ గలకంఠరుతంబులఁ జూ
తముల్ వృథా, మున్నుగ నన్నిటం గడచి
మోదుగపూవులు విఱ్ఱవీఁగినన్.కవిక.౪.౨.

కన్నుకట్టు. వి. (√కన్ను) బాలక్రీడావిశేషము.

సీ. వెన్నెలకుప్పలు కన్నుకట్టు... ప్రబంధ.
౬౧౩.

కన్ను(ను)బొమ్మ(మ), కన్బొమ్మ(మ). వి.
(√కన్ను) భ్రూవు.

ఉ. మాఱునివిండ్లసౌరు పలుమాఱును మీఱెడికన్నుబొమ్మలు...ఇందు. ౨. ౧౬౧.

చ. చెలినునువంకకన్నుబొమసింగిణి దిగ్విజయంబుఁ గూర్పఁగాఁ, దొలుతటియించువిల్తుని మితుంటలు చేసి మరుండు ... చంద్రా. ౪. ౧౨౦.

ఉ. పూని ముకుందునాజ్ఞఁ గనుబొమ్మనె కాంచి ... ఆము. ౧. ౪.

క. కడు నవ్వించుచుఁ జెఱఁగులు, ముడివెట్టన్ బేరఁటాండ్రు ముదిత కనుబొమల్, ముడివెట్టె నాలిసిగ్గున ... మనుచ. ౫. ౯౪.

శా. చెండ్లా గుబ్బలు జాళువాతళుకులా చెక్కిళ్లడాల్ సింగిణీ,విండ్లా కన్బొమలు...విజ. వి. ౧. ౧౩౪.

కన్నుమూ(మ్మూ)యు, కనుమూయు, కన్మూయు.
అ. క్రి. (√కన్ను) ౧. నిద్రించు.

సీ. కదనోత్సవత్వరఁ గనుమూయ నెఱుఁగక కోర్కిమై వేఁబోకఁ గోరువాఁడు. కవిక. ౨. ౧౩౨.

౨. దీర్ఘనిద్రఁ జెందు, మరణించు.

గీ. అమ్మ నేఁ జెల్ల యెవతెనో యవల నొక్క,కొమ్మ నాప్రాణవిభు నేలుకొనియె నేమొ,కాకయుండిన ననుఁ జేర రాకయున్నె,యని ప్రలాపించి కనుమూసె నాక్షణంబ. శుక. ౧. ౩౦౬. (చూ. ౩౦౮.)

స. క్రి. కనుగప్పు, వంచించు.

సీ. వన్నె రనుచు నన్ను భ్రమయించి యక్కటా సలసలఁ గ్రాఁగుక్రొంజమురుఁ జల్లి,కపురంపుఁబలు కంచుఁ గనుమూసి కటకటా బూది గప్పినవిప్పఁ జాడుకొల్పి. చంద్రా. ౪. ౧౬౭.

శా. ...నా చేఁ గాదుసుమ్మా వ్రజం,గన్నుల్మూయఁగ. శుక. ౪. ౨౪.

కన్ను(ను)మొగుచు, కన్మొగుచు. అ. క్రి. (√కన్ను.) ౧. కనుమూయు, నిద్రించు.

గీ. ప్రహరిఁ దిరుగుట చాలించి భైరవుండు,గవనిమొగసాలయరుఁగుపైఁ గన్ను మొగిచె. కాశీ. ౩. ౨౩౫.

౨. ముకుళించు.

క. మసమసకనయ్యె దిక్కులు,పసి గ్రేపుఁ దలంచి తిరుగఁబడె గూండ్ల శకుంతసమాజము కలకలము లై,గసె వెసవెసఁ గన్ను మొగిచెఁ గమలవనంబుల్. జై. భా. ౨. ౧౦౧.

కన్ను(ను)మొఱఁగు, కన్మొఱఁగు. స. క్రి. (√కన్ను.) వంచించు, మోసపుచ్చు.

మ. ఎనయం గర్గనకూర్మి భృంగిరిటిఁ గానీ తండుఁ గానీ నికుం,భునిఁ గానీ కయికొండ పట్టుకొని సంభోగేచ్ఛ నంతఃపురాం,గనలం గన్ను మొఱంగి ... భీమేశుఁడు సానివాడ కరుగున్ ధూర్తప్రకారంబునన్. భీమ. ౧. ౧౧౧.

క. అన విని లక్ష్మణుఁ డిట్లను,గనునట్లుగ నెమర నిల్వఁగా లేక మమున్, గను మొఱఁగి పాడి దప్పుచు,నని చేసిన నిన్ను శూరుఁ డంద్రే చెపుమా. భా. రా. యు. ౧౩౪౫.

మ. సిరి నొక్కప్పుడు కన్మొఱంగి హరి దన్ జేరన్ బ్రహర్షించుచు,న్వరమున్...ఆము. ౧. ౨.

కన్ను(ను)మోడ్చు=కన్ను మొగుచు. (నిద్రించు.)

గీ. చల్లచూపులకాంతామతల్లి నాదు, తల్లి యల మేలుమంగకై దండఁ గొనుచుఁ,బన్నగనగాధ్యుఁ డేనింత కన్ను మోడ్చు,తఱిని గలలోన నెదుటఁ బ్రత్యక్షమయ్యె. రా. వి. ౧. ౧౫.

ద్వి. నడురాత్రి యరుదెంచె నరలోకనాథ, కడు డస్సినాఁడవు కను మోడ్తుగాక. రం. రా. బాల. ౩౪ పా. ౨౮ పం.

కన్నుమోడ్పు. వి. (√కన్నుమోడ్చు.) కన్ను మూయుట; నిద్ర.

చ. అనవిని డెందమూఁడిల నయ్యెడ నించుక
సేపు కన్నుమోడ్పు నెఱపి తాఁ గలం గని
యపూర్వతరస్థితి... హ. స. ౨. ౫౩.

కన్నులకచ్చి. వి. (√కన్ను.) బాలక్రీడావిశేషము.

సీ...కన్నులకచ్చి గుడుగుడుగుంచాలు పుంజెనగి
ఆ. హంస. 3.౧౪౬.

కన్నులకలికి(క్కి). వి.(కన్నులు+కలికి)- కన్నులయందు మనోజ్ఞత కలది- స్త్రీ, ఆఁడుది.

క. అలసం బ్రాయపుఁ గన్నుల, కలికికి ముదిమగఁ
డు బూఁచి గావున... వేం. పంచ. 3.౧౯౦.

ఉ. కన్నులకల్కి నీచెలువు కన్నులు చల్లఁగఁ
గాంచఁ గల్గినన్, గన్నులు గల్గినందులకుఁ గ
ల్గు ఫలంబులు గాకయుండినన్, గన్నులు క
న్నులే వలలకన్నులు గాక...దశా.౨.3౨౧.

కన్నులమ్రాను. వి.(√కన్ను.) చెఱకు, ఇక్షువు. (శ. ర.)

కన్నులవింటిజోదు. వి. (√కన్ను.) చెఱకు విల్లు గాఁగలయోధుఁడు, మన్మథుఁడు.

ఉ. కన్నులవింటిజోదుపదకంజము లాన చకోర
లోచనా. దశా. ౨. 3౨౧.

ఇట్లే: కన్నులవింటివాఁడు.

ఉ. కన్నులవింటివాఁడ తిగకన్నులదేవరతోడఁ
బోరి ... నీలా. 3. ౧౯.

కన్నులవినుకలి, కన్నువిన్కలి, కనువినుకలి. వి. (√కన్ను.) చక్షుశ్శ్రవము, పాము.

ద్వి. కన్నులవినుకలి...నవనాథ. ౮. ౧౫౯ పా.
౬ పం. ప్రబంధ. 3౪.

వ. ... ఇది కనువినుకలి నెలవుపుట్టుచే విరివిగాఁ
జెప్పంబడి జగంబు లెఱిఁగిన వగుటంజేసి నీ
కుం గొంచెంబుగాఁ జెప్ప[illegible]
3౯. (కనువినుకలి నెలవుపుట్టు=వాల్మీకి.)

ఇట్లే: కంటివిన్కలి.

వ. కంటివిన్కలిపంట పేరింటిగుంటి మొకిమీఁద.
ప్రబంధ. ౨౧౬.

కన్నులవిలుకు(ల్తు)ఁడు. వి. (√కన్ను.)- చెఱకు విల్లుగలవాఁడు- మన్మథుఁడు. ఆం. భా. ౧. ౮౫. ఆం. సం. దేవ. ౧౮.

ఇట్లే: కంటినింటివజీరు. ముకుంద. 3. ౬౯.

కన్నులవిలుకాఁడు=మన్మథుఁడు.

ద్వి. కన్నులవిలుకాఁడు గ్రాఁచె ధైర్యంబు. విష్ణు.
పూ. 3 ఆ. (శ. ర.)

కన్నెకయ్యము. వి.(√కన్నె.) ప్రథమయుద్ధము.

గీ. ...కన్నెకయ్యం బనఁగఁ బ్రథమయుద్ధాఖ్య
... ఆం. భా. ౨. ౨౨౨.

మ....కన్నెకయ్యంబున,ర్థి భవత్పుత్రులమీఁది
కోపమున నుద్దీపింప నేతెంచి ర, య్యభిమ
న్యుండును ద్రౌపదేయులును మాద్యద్దంతి
యూథాకృతిన్. భార. భీష్మ. ౧. ౧౧౦.

కన్నెకొమర. వి. ఓషధివిశేషము.

సీ. ... గాడిపగడపర కన్నెకొమర... హంస.
౮. ౧౦.

కన్నెగోరుకోఁత. వి. (కన్నె+గోరు+కోఁత.) కన్యకలగోళ్లు తీయుసంస్కారము. (ఈసంస్కారము కన్యను పెండ్లి చేయుటకు పూర్వము చేయుదురు. బ్రాహ్మణవైశ్యేతరవర్ణములందు ఈయాచారము కలదు.)

కన్నెబావి. వి. (కన్నె+బావి.) చిన్న బావి. ('కోనేటివంటి పెద్దబావి అని కొందఱు' అని-శ. ర.)

కన్నెము. వి. కోడిగుండెకాయ. (శ. ర-కోడి యొక్క రెండవజీర్ణాశయము. బ్రౌ.)

కన్నెఱిక(ర్క)ము. వి. (కన్నె+ఱికము.) ౧. క[illegible]

చ. కల్ల యనరాదు రామలకుఁ గాములకూటము
లెన్నిచందముల్, గలవవి యన్నియున్ వె
లసెఁ గన్నెఱికం బిటు వీటఁబోయెఁ బెద్ద
లకును బెద్దయై తనరుతండ్రికిఁ దక్కువపా
టు దెచ్చితిం, గుల మెరియించితిన్...హరి.
ఉ. ౭.౯౧. ఆం.భా. ౨.౧౦.

ద్వి. కన్నెర్క మింతయుఁ గడమ కాకుండ.
ప్రభులిం. ౬౯ పా. ౨౦ పం.

౨. వారకన్యల ప్రథమసంగమము.
(కూఁతులు విరక్తలైనందున వేశ్యామాత చింతించుట.) ఉ. .... మందుల నైన నీశ్వర, జ్ఞానము
మాన్పి కామసుఖసక్తులఁ జేసిరయేని యిత్తుఁ
గా, నైనను బుచ్చుకోక కమలాస్యలకన్నెఱి
కంబు వారికిన్. కాశీ. ౪. ౪౯.

క. అన్నఁగను మాయుట రొద, సన్నగిలుట
కాఁగిలింత సడలుట నేర్పుల్, సున్నగుట
వరూథినిరతి, కన్నెఱికపు రతియుఁబోలెఁ
గడు నింపొసఁగెన్. మను. ౩. ౧౧౭.

ద్వి. కఱపినవాఁడవో కన్నెర్క మిడఁగ. పండి
తా. పురా. ౧౧౫ పా.

కన్నెసరులు. వి. బ. (√కన్నె) ధాన్యవిశేషము.
సీ. సంపంగెపూవడ్లు జాజిరాజనములు గంబూర
రాజనాల్కన్నెసరులు. హంస. ౪. ౧౨౯.

కన్య=కన్నియ.
వి. (వివాహముకానిబాలిక.)
ఆం. భా. ౨. ౧౦౬.
విశే. (ప్రథమము, మొదటిది.)
సీ. ధృతిఁ గుంతిమద్ర భూపతుల నెయ్యపుఁగన్య
కలనన వాలుఁదూపుల జయించి. రాఘవ. ౧.
౭. (రామాయణార్థమున.)

కన్య. సం. వి. ఆ. స్త్రీ. ౧. పెండ్లికానిపడుచు. ౨. పదియేండ్లచిన్నది. ౩. కూఁతురు. ౪. ఆఁడుది ౫. (అలం) ఒకనాయిక. ౬. కన్యారాశి. ౭. దుర్గ. ౮. పెద్దయేలకి. ౯. వారాహీకందము, నేలతాటిగడ్డ. ౧౦. వంధ్యాకర్కటి, గొడ్డుఁగాఁకరకి. ౧౧. కలబందకి. ౧౨. ప్రేంకణముకి.

కన్యక. సం=కన్య.

కన్యస. సం. వి. ఆ. స్త్రీ. ౧. చిటికనవ్రేలు. ౨. కడపటిసోదరి. (వై. ని.)

కన్యసుఁడు. సం. వి. అ. పుం. కడగొట్టుతమ్ముఁడు.

కన్యాకుబ్జము. సం. వి. అ. పుం. ఒకదేశము. న. ఒకపట్టనము. (ఇప్పుడు దీనిని "కనూజ్" అనుచున్నారు.)

కన్యాకుమారి. సం. వి. ఈ. స్త్రీ. దుర్గ.

కన్యాదానము. సం.వి. అ.న. కన్యను వరున కిచ్చి పెండ్లిచేయుట.

కన్యాశుల్కము. సం. వి. అ. న. కన్యకు వెలగా నిచ్చుధనము, ఉంకువ, ఓలి.

కన్యుషము. సం.వి. అ.న. మనికట్టునకు ముందుండుచేయి, పాణి.

కన్రెప్ప=కనుఱెప్ప. (గ్రా)

కన్వేగు. అ. క్రి. (కను+వేగు) కొంచెము తెల్లవాఱు, తెలతెల్లవాఱు.
క. విన వచ్చి దొంగగా యని, యొనరఁగ నొక
బొండకొయ్య నుంచిరి కన్వేఁగినవెనుకఁ
దెలిసికొని యాచ్చని ననుఁ బొమ్మందు రింతె
యది యట్లుండెన్. శుక. ౩. ౨౦౪.

కపటప్రబంధము. సం. వి. అ. పుం. కపటముతోఁ గూడినపన్నుగడ.

కపటము. సం. వి. అ. పుం. న. (కం=బ్రహ్మను గూడ, పటతి = ఆచ్ఛాదించునది.) కైతవము, కవుడు.

కపటలేఖ్యము. సం. వి. అ. న. తప్పుపత్త్రము, సృష్టిపత్త్రము.

కపటి. సం. విశే. (న్. నీ. న్.) కపటము గలవాఁడు.

కపటించు. సం. అ. క్రి. కపటమొందు, మోసము చేయఁదలఁచు.

క. విపరీతపుఁగఱవున నే,యుపద్రవము నొంద
కుండ నోమినమునికిం,గపటింతురె స పితా
య,స్తు పోషక యటన్న మాట చూడఁగ వల
దా. వరాహ. ౧౦. ౩౬. ౪౦. ౯. ౫౪.
౧౫౭ పా. ౧౦ పం.

కపటికుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) కపటము గలవాఁడు.

కపటిని. సం.వి.ఈ. స్త్రీ. ఒకానొకగంధద్రవ్యము.

కపటేశ్వరి. సం. వి. ఈ. స్త్రీ. శ్వేతకంటకారి, తెల్లవాఁకుడు!.

కపము. సం. వి. అ. పుం. పశువు. (వై. ని.)

కపర్దకము. సం=కపర్దము.

కపర్దము. సం. వి. అ. పుం. ౧. గవ్వ. ౨. శివుని జడముడి.

కపర్ది. సం. వి. న్. పుం. శివుఁడు.

కపర్దిక. సం. వి. ఆ. స్త్రీ. గవ్వ, వరాటకము.

కపాటఘ్నుఁడు. సం. విణ. (అ.ఘ్నీ. అ.) తలుపు పగులఁ గొట్టువాఁడు. (దొంగ.)

కపాటము. సం=కవాటము.

కపాటసంధికము. సం.వి.అ.పుం.కర్ణరోగభేదము.

కపాటి. సం=కవాటి.

కపాటోద్ఘాటనము. సం.వి. అ. న ౧. తలుపు తెఱచుట. ౨. కుంచెకోల.

కపాలనాళిక. సం. వి. ఆ. స్త్రీ, దారమువడికెడుకదురు, తర్కువు.

కపాలపాణి. సం. వి. ఇ. పుం-కపాలము చేతియందు కలవాఁడు-శివుఁడు.

కపాలభృత్తు. సం. వి.త్.పుం-కపాలము ధరించువాఁడు-శివుఁడు.

కపాలమాలి. సం. వి. న్. పుం-కపాలమాల కలవాఁడు-శివుఁడు.

కపాలము. సం. వి. అ. పుం.న. ౧-శిరస్సునకాపాడునది-తలపుఱ్ఱె. ౨-నీటిని నిలుపునది-కుండలోనగువాని పెంకు. ౩. యజ్ఞియపురోడాశమును సంస్కరించుమృణ్మయపాత్రవిశేషము. ౪. యతిభిక్షుకాదులభిక్షాపాత్రము,బిచ్చపుకప్పెర. ౫. ఇరుతెగలవారు సమానలాభనష్టములతోఁ జేసికొన్న సంధి.

శ్లో. కపాల ఉపహారశ్చ సంతాన స్సంగత స్తథా,
కపాలసంధి ర్విజ్ఞేయః కేవలం సమసంధితః.
హితో. సంధి. ౧౦౭.

౬. గుంపు. న. ౧. గ్రుడ్డులోనగువానిగుల్లచిప్ప. ౨. కుష్ఠరోగభేదము.

కపాలి. సం. విణ. (న్. నీ. న్.) కపాలము గలిగియున్నవాఁడు. వి. న్. పుం. ౧. శివుఁడు. ౨. బ్రాహ్మణకన్యయందు తీవరునివలనఁ బుట్టినసంకరజాతివాఁడు.

కపాలిక. సం.వి. ఆ. స్త్రీ. ౧. కుండలోనగువాని పెంకు. ౨. దంతరోగభేదము.

కపాలిని. సం. వి. ఈ. స్త్రీ. దుర్గ.

కపాలు. వి. మల్లవిద్యాసంబంధ ముగుపము నాల్గువిసరులలో నొకటి.

వ. ...ఝాటు ధాణు కపాలు... మొదలైనపదు
నాల్గువిసరులు...హంస. ౧. ౨౦౬.

కపి. సం. వి. ఇ.పుం. ౧. కోఁతి,వానరము.౨.పంది, వరాహము. ౩. చిల్లమడ్డి, అందుగుజిగురుతోఁ జేసినధూపద్రవ్యము. ౪. సూర్యుఁడు. ౫. విష్ణువు. ౬. ఉసిరిక!. ౭. కరంజభేదము!. ౮. ఎఱ్ఱచందనము!. ౯. పింగళవర్ణము.౧౦ఏనుఁగు. ఇ,ఈ. స్త్రీ. ౧. ఆఁడుకోఁతి. ౨.ఆఁడుపంది.౩. ఆఁడుఏనుఁగు.

కపింజలము. సం. వి. అ. పుం. ౧. చాతకము, వానకోయిల. ౨. తెల్లతీతువు, శ్వేతతిత్తిరి. ౩. కముఁజు. (చూ. ఆం. భా. ౨. ౯౮.)

కపిక. సం. వి. ఆ. స్త్రీ. నీలసిందువారము, నల్లవావిలి†.

కపికందుకము. సం. వి. అ. న. కపాలము, తలపుఱ్ఱె.

కపికచ్ఛుర. సం. వి. ఆ. స్త్రీ. శూకశింబి, దూలగొండి†.

కపికచ్ఛువు. సం. వి. ఉ. స్త్రీ. దూలగొండి†.

కపికచ్ఛుఫలోపమ. సం. వి. ఆ. స్త్రీ. జతుక, హింగువృక్షము, ఇంగువచెట్టు.

కపికేతనుఁడు. సం. వి. అ. పుం. అర్జునుఁడు. (ఇట్లే: కపిధ్వజుఁడు, మొ.)

కపికోలి. సం. వి. ఇ. పుం. ఒకజాతిరేఁగు, పెద్దరేఁగు†.

కపిచూడ. సం. వి. ఆ. స్త్రీ. ఆమ్రాతకము, అంబాళపుచెట్టు.

కపిచూతము. సం. వి. అ. పుం=కపిచూడ.

కపిజము. సం. వి. అ. పుం. చిల్లమడ్డి, అందుగుజిగురుతోఁ జేసినధూపద్రవ్యము.

కపితైలము. సం. వి. అ. న=కపిజము.

కపిత్థత్వక్కు-(చము). సం. వి. చ్. పుం. ఏలవాలుకము, నాఁగుదోస†.

కపిత్థపర్ణి. సం. వి. ఈ. స్త్రీ. చిత్రపత్త్రిక†.

కపిత్థము. సం. వి. అ. పుం. ౧-కోఁతులుండునది-వెలఁగ†. ౨. అభినయహస్తవిశేషము. (నడిమివ్రేలు మొదలగు మూఁటిని ముడిఁచి బొటనవ్రేలిని చూపుడువ్రేలిని కొనలుకూర్చి పట్టునది.) న. వెలఁగపండు.

కపిత్థాస్యము. సం. వి. అ. పుం. గోలాంగూలము, కొండముచ్చు.

కపినామము. సం. వి. న్. పుం=కపిజము.

కపిపిప్పలి. సం. వి. ఈ. స్త్రీ. ౧. రక్తాపామార్గము, ఎఱ్ఱఉత్తరేను†. ౨. సూర్యావర్తము, ప్రొద్దుతిరుగుడు†.

కపిప్రభ. సం. వి. ఆ. స్త్రీ. దూలగొండి†.

కపిప్రియము. సం. వి. అ. పుం. ౧. ఆమ్రాతకము, అంబాళము†. ౨. వెలఁగ†.

కపిరథుఁడు. సం. వి. అ. పుం. ౧-కపి(హనుమంతుఁడు)వాహనముగాఁ గలవాఁడు-రాముఁడు. ౨-రథమున కపి గలవాఁడు-అర్జునుఁడు.

కపిల. సం. వి. ఆ. స్త్రీ. ౧. కపిలగోవు, పుల్లావు. ౨. ఆగ్నేయదిశయందలి యాఁడేనుఁగు. (ఇది పుండరీకమునకు భార్య.) ౩. రేణుక యనుగంధద్రవ్యము. ౪. ఇరుగుడు†. ౫. కలబంద†. ౬. ఒకజాతి జలజంతువు. ౭. విద్యుత్తు, మెఱపు. ౮. ఒకజాతి ఇత్తడి.

కపిలధార. సం. వి. ఆ. స్త్రీ. ౧. గంగానది. ౨. ఒక పుణ్యక్షేత్రము.

కపిలఫల. సం. వి. ఆ. స్త్రీ. ఒకజాతిద్రాక్ష†.

కపిలము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. పింగళవర్ణము గలది. ౨. కపిలవర్ణపువెంద్రుకలు గలది. (మను. ౩. ౮.) వి. అ. పుం. ౧. కుక్క. ౨. చిల్లమడ్డి, సిహ్లకము. ౩. పింగళవర్ణము. (నీలపీతమిశ్రితవర్ణమని కొందఱు. గోరోచనావర్ణమని కొందఱు.) ౪. పింగళవర్ణము గలవృషభము, పుల్లయెద్దు.

కపిలాక్షి. సం. వి. ఈ. స్త్రీ. ౧. పచ్చపువ్వులయిరుగుడు, శింశుప†. ౨. మృగోర్వారువు, బుడమ†.

కపిలాశ్వుఁడు. సం. వి. అ. పుం. ఇంద్రుఁడు.

కపిలుఁడు. సం. వి. అ. పుం. ౧. అగ్న్యవతారభూతుఁడును నిరీశ్వరసాంఖ్యప్రవర్తకుఁడును అగు ఒకముని. ౨. సేశ్వరసాంఖ్యప్రవర్తకుఁడును

విష్ణ్వవతారమూర్తియును కర్దమప్రజాపతికి దేవహూతియందుఁ బుట్టినవాఁడును అగుఒక ప్రసిద్ధముని, కపిలాచార్యుఁడు. ౩. సూర్యుఁడు. ౪. అగ్ని.

కపిలె. వి. (త. కపిలై.) ౧. ఎడ్లను కట్టి నీ రెత్తెడు యంత్రవిశేషము, మోట. (శ.ర, వా.) ౨. తూనికటాయి.

(అగస్త్యవర్ణనము.) సీ. సరిగా జగత్ప్రపంచము
తోడ నొకవంకఁ దూనికవచ్చినదొడ్డకపిలె.
వరాహ. ౮. ౮౯.

కపిలోమ. సం. వి. న్, ఆ. స్త్రీ. రేణుక అను గంధద్రవ్యము.

కపిలోమఫల. సం. వి. ఆ. స్త్రీ. శూకశింబి, దూలగొండి!.

కపిలోహము. సం. వి. అ. న. ఆరకూటము, ఇత్తడి.

కపివక్త్రుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) కోఁతిముఖమువాఁడు. వి. అ. పుం-శాపముచేత కోఁతిముఖము వచ్చినవాఁడు-నారదుఁడు.

కపివదాన్యము. సం. వి. అ. పుం. ఆమ్రాతకము, అంబాళము!.

కపివల్లి. సం. వి. ఈ. స్త్రీ. గజపిప్పలి!.

కపిశ. సం. వి. ఆ. స్త్రీ. ౧. మాధవి, బండిగురువెంద!. ౨. ఉత్కలదేశమునకు దగ్గఱ నున్నయొకనది. ౩. చిన్నయెఱ్ఱచీమ. ౪. పిశాచమాత, ఒకానొక దేవత.

కపిశము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. నలుపుపసుపు కలిసినవన్నె గలది. ౨. ఎఱుపు నలుపు కలిసిన వన్నె గలది-వి. అ. పుం. ౧. ఎఱుపును నలుపును కలిసినరంగు. ౨. నలుపును పసుపును కలిసినరంగు. ౩. చిల్లమడ్డి, సిహ్లకము-న. ద్రాక్షామద్యము.

కపిశితము. సం. విశే. (అ. ఆ. అ.) కపిశవర్ణము గలదిగాఁ జేయఁబడినది.

కపిశీక. సం. వి. ఆ. స్త్రీ. మద్యము. (త్రి. ని.)

కపిశీర్షకము. సం. వి. అ. న. హింగుళము, ఇంగిలీకము.

కపిశీర్షము. సం. వి. అ. న. ౧. కోఁతితల. ౨. దుర్గప్రాకారశిఖరము, కోటకొమ్మ. ౩. గోడపైకప్పు, మదురు.

కపీజ్యము. సం. వి. అ. పుం. క్షీరిక, పాలచెట్టు.

కపీతనము. సం. వి. అ. పుం. ౧. అంబాళము!. ౨. కలుజువ్వి!. ౩. దిరిసెనము!. ౪. రావి!. ౫. పోఁక!. ౬. బిల్వము!.

కపీష్టము. సం. వి. అ. పుం. ౧. రాజాదనము, పాలచెట్టు. ౨. వెలఁగ, కపిత్థము!.

కపుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) నీరు త్రాగువాఁడు. వి. అ. పుం-నీటినిపాలించువాఁడు-అప్పతి, వరుణుఁడు.

కపురపుటనఁటి. వి. (√కపురము.) సప్తపర్ణము, ఏడాకులనఁటి!.

కపురము=కప్పురము. (చూ.)

గీ. సుదతి యొక్కతె కపురంపుసురఁటి విసరె.
పారి. ౨. ౧౨.

సీ. కపురంపుబరణి నిల్కడఁ గన్నఁ గ్రొమ్మించు ప
గడపుఁదీవ మేల్పసిఁడిబొమ్మ. నీలా. ౨. ౨౭.
ఆం. భా. ౨. ౧౬౨.

కపురపుబాగలు=కపురబాగాలు.

గీ. మల్లెపూఁపందలింపు శోభిల్లఁ బూని, పండు
టాకులు కపురంపుబాగ లూని. రాజ. చ.
౧. ౧౩౪.

కపురబాగాలు=కర్పూరముతోడివక్కపలుకులు

గీ. కేలుదమ్మికిఁ గపురబాగాలుఁ బండు, టాకు
మడుపులు నొసఁగి... శుక. ౧. ౩౨.

కపురవీడెము=కర్పూరముతోడితాంబూలము.

సీ. కపురవీడెము వెల్తిగానియానోరికిఁ గొఱమా
లినట్టియాగొంటువక్క..గీ...అంచు, వృద్ధవే
శ్యల వగపింతురు... ధూర్తవిటులు ... వైజ.
౩. ౭౨.

కపురసిల. వి. (కపురము+సిల) ఒకమందుదినుసు.

సీ. సౌభాగ్యమును నవాసారంబు పెట్లుప్పు కల్లుప్పు పటికయుఁ గపురసిలయు. చికి. ౨. (చి.ని.)

కపురు. వి. సొగసు, శోభ.

సీ. కాసెకట్టిది యేల కపురుగా మైజాఱుచీరఁ దాల్చు మటంచుఁ జిమ్మిరేఁగు. శుక. ౨. ౪౫౬.

ద్వి. కపురంపుఘూషులఁ గమ్మపన్నీటఁ, గపురు మించినయరగనువిచ్చువిరుల. ద్వి. పరమ. ౫. ౩౮౫ పా.

ద్వి. కనలి చూఱలువట్టి కలగుండుపఱుప, నపుడు వకావకలై పాళె మెల్లఁ, గపురు మాయును హల్లకల్లోలమైన. అ. మ. క. ౩. ౧౮౨ పా. ౩ పం.

కపోతకము. సం. వి. అ. పుం. ౧. చిన్నపావురము. ౨. అభినయహస్తవిశేషము, కపోతము. ౩. సౌవీరాంజనము.

కపోతచరణ. సం. వి. ఆ. స్త్రీ. నలియను గంధద్రవ్యము నిచ్చు ఒకమొక్క, గువ్వగుత్తి.

కపోతపాలి. సం. వి. ఈ. స్త్రీ=కపోతపాలిక.

కపోతపాలిక. సం. వి. ఆ. స్త్రీ. కొణిగయంచలి పావురపుగూఁడు, విటంకము.

కపోతబాణ. సం. వి. ఆ. స్త్రీ. నలి యనుగంధద్రవ్యము.

కపోతము. సం. వి. అ. పుం. ౧. గువ్వ. ౨. పావురము. ౩. పక్షి. ౪. అభినయహస్తవిశేషము. (చాఁపఁబడినవ్రేళ్లుగల రెండుచేతులను ప్రక్కలు కూర్చి బోలుగాఁ బట్టినది) ౫. పావురాయివన్నె, బూడిదవన్నె, ధూసరవర్ణము.

కపోతవంక. సం. వి. ఆ. స్త్రీ. బ్రాహ్మి.

కపోతవర్ణి. సం. వి. ఈ. స్త్రీ. చిన్నయేలకి.

కపోతవృత్తి. సం. వి. ఇ. స్త్రీ. కపోతమువలె ముందుకాలమునకుఁ గూడఁబెట్టుకొనక తత్కాలమునకుఁ గావలసినది గడించి జీవించుట, మీఁదికిఁ గూడఁబెట్టుకొనని మనుగడ, సంచయరహితజీవిక.

కపోతవేగ. సం. వి. ఆ. స్త్రీ. బ్రాహ్మి.

కపోతసారము. సం. వి. అ. న. నీలాంజనము, సౌవీరాంజనము.

కపోతాంఘ్రి. సం. వి. ఇ. స్త్రీ. గువ్వగుత్తి.

కపోతాంజనము. సం. వి. అ. న. నీలాంజనము, సౌవీరాంజనము.

కపోతారి. సం. వి. ఇ. పుం. డేగ.

కపోతి. సం. వి. ఈ. స్త్రీ. ౧. ఆఁడుపావురము. ౨. యూపభేదము.

కపోదా. వి. పెద్దవిల్లు, గొప్పవిల్లు. (చి. ని.)

సీ. ...బల్వగువిల్లు దనరియుండును గపోదా యనంగ. ఆం. భా. ౨. ౨౧౨.

కపోలము. సం. వి. అ. పుం. గండము, చెక్కిలి.

కప్ప. వి. (క. కప్పె.) మండూకము, భేకము.

క. ...కప్పలు, గఱరపకట్కురరవరగట్టి యఱచె౯. హర. ౨. ౧౮.

కప్పయొలుఁగుఁబాము=కప్పయఱపు అఱచెడిపాము; పంచకము. (ఇది గోముఖవ్యాఘ్రమువంటిది.)

చ. నిను నవలీల దాఁటి ప్రజ నేలకుఁ గోలకుఁ దెచ్చుచున్నయ,ర్జునుఁ దలయెత్తి యైన నటు సూడవు పాండవపక్షపాతి నీ,మన మటుగాన నెప్పుడును మాదెసఁ గప్పయొలుంగుఁబామవై,యునికి యెఱుంగవచ్చె నటు లూఱటగా వరమిచ్చినాఁడవో. భార. ద్రో. ౩. ౧౦౮.

జ: కప్పకుఱుపు, కప్పచిప్ప, కప్పతాళము, కప్పనాగుడు, కప్పపొక్కు.

కప్పకుఱుపు. వి. (√కప్ప) ఔష్ణ్యముచే అఱ

http://telugutthesis.com

కాలియందు లేచినబొబ్బ, కప్పపొక్కు. (శ. ర, వా.)

కప్పచిప్ప. వి. (కప్ప+చిప్ప-క. కప్పెచిప్పె.) నీటియందలిగుల్ల, శంబూక, ఆల్చిప్ప.

గీ. కప్పచిప్ప యనంగను గాకిచిప్ప, యనఁగ జలశుక్తి దగు...ఆం. భా. ౧. ౧౬౧.

కప్పడము. వి. (సం. కర్పటః. ప్రా. కప్పడ. క. కప్పడ. త. కప్పడం.) చినిఁగినబట్ట; బట్ట.

క. కడవసములుఁ గోలలుఁ గప్పడములు పీఁకల ధనంబు పరికింపఁగ నెక్కుడిదేశికు లని వగవక ... భార. ఆది. ౭. ౨౨౫.

సీ. కప్పఁగప్పడమును గస్తూరియును గాటుకయు నివేదింతుము గాళి నీకు. పారి. ౨. ౩౫.

గీ. సేల యనఁ బుట్ట మనఁగను జీర యనఁగఁ, గప్పడ మనంగఁ గోక నాఁ గట్టన మన, వస్త్రనామంబు చెలఁగును...ఆం. భా. ౨. ౧౫౧.

కప్పతాళము. వి. (కప్ప+తాళము.) ముద్దబీగము.

కప్పనాగు(వు)రు. వి. (కప్ప+నాగురు.) చిఱుకప్పకాటుచేత పసులకుఁ గలిగెడువిరేచనరోగము.

ద్వి. ... కప్పనాగురు. నవనా. ౧. ౮౦ పు. ౨ పం.

ఆ. సరిడి పుప్పి కప్పనావురు కడుపూఁద, యదురుఁద్రిక్కు యనఁగ నడరి...హరి. పూ. ౬. ౮౫.

కప్పపొక్కు=కప్పకుఱుపు. (వా.)

కప్పము. వి. కరము, పన్ను; కానుక.

సీ. ... పరమండలంబులధరణిపతుల, నదిమి కప్పంబుల ముదముతోఁ గొనుచును... భార. ఆది. ౧. ౭.

సీ. ఏఁటేఁటఁ గప్పంబు లిచ్చి వర్తిల్లిరి సౌవీరసౌరాష్ట్రనగరనృపులు. విక్ర. ౮. ౬౦.

మ. గజతాఘోటకహాటకప్రముఖముల్ గప్పంబు లొప్పించుచున్, విజితారాతులు మ్రొక్కు... హరి. పూ. ౧. ౧౬.

కప్పరపడు. అ. క్రి. (కప్పరము+పడు.) తొందరపడు.

క. అప్పుడు చతురంగంబుల, కుప్పలు కులగోత్రగరిమఁ గొంచెపఱుపఁగా, నుప్పొంగి మానసంబులఁ, గప్పరపడి భూతములు జిఘత్సాపేక్షన్. జై. భా. ౫. ౧౯౩.

ఆ. కాశి పోయెద నని కప్పరపడ నేల. వేమన. ౧. ౫౧. (బ్రౌ. పా.)

కప్పరపాటు. వి. (√కప్పరపడు.) సంభ్రమము, తొట్రుపాటు.

ఉ. కప్పరపాటుతో నతనిఁ గన్గొని కన్గొనలందు జాలుగాఁ, జిప్పిలుహర్షబాష్పములచేఁ బదమార్జన మాచరింపుచున్. రంగా. ౧. ౭౦. భాగ. ౬. ౩౩౨, ౧౦. పూ. ౨౮.

కప్పరము. వి. సంభ్రమము, తొట్రుపాటు.

జ: కప్పరపడు, కప్పరపాటు.

కప్పలి. వి. (ప్రా. కప్పర. త. కప్పల్.) నౌక; నౌకాభేదము.

క. చెప్పెడి జేమిఁక నొకచో, డెప్పర మగునుప్పుటేను దిగనైచిన వే, నెప్పకొని కదలకుండెడు, కప్పలితీరునను దేరు గదలక నిలిచెన్. శుక. ౨. ౧౧.

సీ. విరహాంబురాశి దాఁటి రథాంగములు బోరగిలనిడ్డపసిఁడికప్పలి యనంగ. గీ. నేత్రపర్వమయ్యె నిర్జరాధీశదిక్కుండలంబు భానుమండలంబు. పరమ. ౩. ౨౯౦.

మ...కుంకుమరజఃకస్తూరికాద్రవ్యముల్, శరధిం గప్పలిజోగులన్వీరిపిగాసామాన్లఁ దెప్పించు నేర్పరి యా వైశ్యకులోత్తముం డవచితిప్పం డల్పుఁడే యిమ్మహిన్. హర. పీఠి. ౨౭.

కప్పారు. అ. క్రి. (కప్పు^{2}+ఆరు.) నల్లనగు.

ఉ. తోరములయ్యెఁ జన్నుఁగవతోన తొడల్
...కుచాగ్రతలంబులతోన యూరుగ,ప్పారె
... కు. సం. 3. ౨౬౮.

సీ. తీఁగలు కప్పార మూఁగి యాలతి సేయుభృం
గమాలికలకు బెదరిబెదరి. దశకు. ౯. 3౭.

సీ. కప్పారురేణువు గమలాప్తబింబంబు రాహు
మండలమునరమణఁ గప్పఁ, దెల్లనిరజముశో
భిల్లు సంగ్రామరంగమునకుఁ దగుమేలుకట్టు
నట్లు. భార. భీష్మ. ౧. ౨౪౨.

కప్పిడు=కప్పు¹. స. క్రి. (కప్పు¹+ఇడు.)
(దాఁచు.)

క. తప్పేమి లేనిమాన్యుని, నొప్పించెద వెందు
నీవినోదము గలదే,కప్పిడఁగనేల యొప్పమి,
నిప్పుడ యెఱిఁగింపు కలిగెనేని మహాత్మా.
శేష. ౪. 3౭.

కప్పిపుచ్చు. స. క్రి. (కప్పి+పుచ్చు.) మఱుఁగు పఱుచు, దాఁచు.

సీ. జాగరోద్భూతదృగ్రాగంబు మాణిక్యకర్ణకుం
డలదీప్తిఁ గప్పిపుచ్చు. నైష. ౧. ౭౪.

గీ.కల్లతనములు పలుమాఱుఁ గప్పిపుచ్చు,నట్టినా
మీఁదఁ జంపంగ నలుగకున్నె.కాశీ.౪.౯౦.

వ. అప్పాటం బ్రతిభవనంబునఁ బాటిల్లుచీకటిత
ప్పు కప్పిపుచ్చవెరవుపడకుండునట్లుగాఁ బ్ర
కాశించినన్... హర. ౫. ౫౬.

కప్పిరి. వి. (కప్పు².) ౧. నలుపు.

(గర్భిణీవర్ణనము) గీ. కుచుకుచంబులు పైఁ బచ్చ
సెరలు వాసి, తుదలఁ గప్పిరి వొలుపారఁగ
దిసి బలిసె. కు. సం. ౧౦. ౪౦3.

౨. కొంచెపాటిచీకటి. (శ. ర.)

కప్పు¹. స. క్రి. (త. కప్పు.) ౧. ఆచ్ఛాదించు; మఱుఁగుపఱుచు, గోపనముచేయు.

సీ. కరతలయుగళి వక్త్రములు గప్పుక విన్నపంబు
లకొఱకు దిక్పతులు నేర. కాశీ. ౨. ౪

వ. అని కప్పి పల్కుంబోయి బయల్పడఁ బలికి
వెలవెలఁ బాఱుచు...కు. సం. ౫. ౬౦౫.

సీ. ఏచినతలపోఁత దాఁచెద మంటిమా నిట్టూర్పు
గాడ్పులు రట్టుసేయుఁ,గడలేనిప్రేమంబు గ
ప్పెద మంటిమా పులకాంకురంబులు పులుగు
చెప్పు. వరాహ. ౪. ౧౭.

ఉ. చెప్పుము నిర్వికార సరసీరుహగర్భకుమార
యేమియుం,గప్పక నాకు నీకృతయుగంబున
నీకనుఁగొన్నచిత్రముల్. వరాహ. ౧.౯౦.

౨. ఆచ్ఛాదకముగాఁజేయు.

సీ. పులికళాసంబు గప్పుదురు పాఱఁగ మీఁద వి
ద్యాధరాంగనావిటగణంబు. హర. ౫. ౧౦.

3. చుట్టుకొను, పరివేష్టించు.

క. అప్పుడు దెలిసియు మదిలో, ముప్పిరిగొనుపు
త్రమోహమున సకియలు తన్, గప్పుకొని
వెంట రాఁగా, నప్పావనచరిత మహితలాధి
పుకడకున్. సారంగ. 3. ౪3.

౪. బంధించు, మూయు.

క. పలుకఁ డసత్యము దూఱం, బలుకఁడు బెట్టిద
ముగాఁగఁ బలుకఁడు వాదం,బులకుఁ జొరఁ
డు వాణి యనం, గలవాకిలి యట్టిబుధుఁడు
గప్పం జాలున్. భార. శాం. ౫. 3౨౨.

క.కప్పె నన మూసె ననుచుం,జెప్పంబడుఁగవుల
చేత...ఆం. భా. 3. ౧3౧.

అ. క్రి. పర్వు, వ్యాపించు; క్రమ్ము.

ఉ. ఆవనజాస్యహస్తతలజారుణదీప్తులఁ గూడివ
చ్చుపు,ష్పావళిమీఁద నీసుతనుజాములఁగోచు
లు గప్పి యొప్పె సం, ధ్యావిరళోద్గతప్రకటి
తారుణదీప్తులలోనఁ బొల్చుతా,రావళిమీఁ
దఁ బర్వనమృతాంశుకరప్రకరాభిరామమై.
కు. సం. ౫. ౫౦౫.

మహాస్రగ్ధర. అమరేంద్రారాతులిట్లాహవముఖ
మున నేయంగఁ దత్తీక్ష్ణబాణౌ,ఘము ఘో
రంబై సురానీకముపయిఁ బెలుచం గప్పినం
... భార. ఆది. ౨. ౨౨.

వి. ౧. ఆచ్ఛాదనము.
సీ. తొలఁగుపయ్యెదకప్పుదూసియాడెడుచొప్పు
జెడవీడుసెఱిగొప్పువిరులయొప్పు. దశా. ౯. ౩౩.
౨. ఇంటిపైకప్పు.
సీ. కఱవు గేస్తులయిండ్లకప్పు నేఁతలయందు సుడి
వడి కలఁగుటల్లపుఁగులంప. అచ్చ. రా. బాల. ౪౭.
౩. మఱుఁగు, అడ్డపాటు. ఆం. భా. ౧. ౨౬.
కప్పుదేఱినవడపప్పు=పొట్టుతీసినవడపప్పు.
సీ. గోస్తనీమృదుగుళుచ్ఛస్తోమములతోడఁ గప్పు
దేఱినవడపప్పుతోడ. ఆము. ౨. ౭౩.
జ: కప్పిదము, కప్పిపుచ్చు, కప్పుకొను, కప్పడు, కప్పుదెంచు, కప్పుబల్లి.

కప్పు^{2}. వి. (క. కప్పు. త. కఱుప్పు.) ౧. నలుపు.
సీ....కప్పు కం దనఁగను నొప్పుఁ గృష్ణ, వర్ణంబు
... ఆం. భా. ౧. ౧౦౯.
౨. చీకటి.
చ. తనపయి రాజు రా వెసఁ బతంగుఁడు కావల
శార్తి నేఁగుచో, మునుకొని కప్పుమూఁక ను
ను ముట్ట... హ. వ. ౪. ౫.
౩. దంతక్షతము.
చ. అరయ రజోగుణావరణ యయ్యుఁ బ్రియుం
బగ లెల్లఁ గూడి తత్కృతరజసమృద్ధి మీఱ
నది దా నతిరాగిణి యంచుఁ గల్వ లో, నద
యఁగ యోజితాధరదళాంచలయై ముఖము
ద్రుఁ గాంచి తా, మరకొమరాలు మాటె నళి
మండలిపేరిటికప్పులన్నియున్. హ. వ. ౪. ౯.
విణ. నీలము, నల్లనిది.
గీ. ఉప్పరముపేర నొప్పెడుకప్పుటనఁటి, నుప్ప
తిలి చుట్టురాలినకప్పురంపుఁ, గుప్పలో యన
మందారకోరకాభఁ, దారకావళు లంబరస్థ
లిని సెరసె. ఉ. రా. ౪. ౧౫౫.
వ. ... నీలకంఠంబులపింఛంబులయొప్పు తప్పక
చూచి విప్పుగలకప్పుమొగు లనుదిగులున...
ఉ. రా. ౬. ౨౪.
జ: కప్పారు, కప్పిరి, కప్పుఁగుత్తుకపుల్గు, కప్పుఁగుత్తుకవాఁడు, కప్పుఁదెరువుజాణక,ప్పుఁద్రోవరి, కప్పుఁదైదువ, కప్పుమల, కప్పుమేనిగాము, కప్పురా, కప్పెక్కు.

కప్పుఁగుత్తుకపుల్గు(లుగు). వి. (కప్పు^{2} + కుత్తుక + పుల్గు) నీలకంఠము, నెమిలి.
సీ. కప్పుఁగుత్తుకపుల్గుగములపెల్లు దొలంగెఁ దెలి
మొగుల్ సడల నేడ్తెఱఁ జెలంగె. అచ్చ. రా. కిష్కిం. ౬౯.
ఇట్లే:-కప్పుమెడపుల్గు-అచ్చ. రా. బాల. ౧౧౯.

కప్పుఁగుత్తుకవాఁడు. వి. (√కప్పు^{2}) శితికంఠుఁడు, శివుఁడు.
సీ. కప్పుఁగుత్తుకవాఁడు గాలిమేఁతరియందజో
టివాఁ డరమెయిజోటివాఁడు. అచ్చ. రా. బాల. ౧౩.

కప్పుఁదెరువుజాణ. వి. (కప్పు^{2} + తెరువు + జాణ) కృష్ణవర్త్మ, అగ్ని.
గీ. నిప్పుకలు నెట్టి గవులింపఁ గప్పుఁదెరువు, జాణ
మంటలు వెదచల్లఁ జాగె మిగుల. అచ్చ. రా. సుం. ౧౬౬. ఆం. సం. దేవ. ౧౯.
ఇట్లే:-కప్పుఁద్రోవదొర.
ఉ... వేఁడివేల్పు నా, నొప్పెడుకప్పుఁద్రోవదొర
యున్ వలి స్రుక్కి హసంతికాచ్ఛలం, బుప్ప
తిలం గురాళముల నొందెడుపొన్నులక్రింద
వర్తిలున్. సమీర. ౨. ౧౦౫.

కప్పుఁద్రోవరి. వి. (√కప్పు^{2}) కృష్ణవర్త్మ, అగ్ని. సాం. ని. దేవ. ౧౨.
ఇట్లే:- కప్పుఁదెరువరి (శ. ర.)

కప్పుకొను. అ. క్రి. స. క్రి. (√కప్పు^{1}) క్రమ్ము.
గీ. కన్నుఁగవలందుఁ దిమిరంబు గప్పికొనిన.
దశా. ౨. ౬౦.

సీ. పటుదీర్ఘతరజటాపటలంబు ముడివీడి కన్నుల
కడ్డమై కప్పికొనఁగ. దశా. ౧. ౧౭౫.

క. అప్పుడు వారలయొడలం,దొప్పెడుకస్తూరి
గంధ ముర్వీసురులం, గప్పుకొనంగ నొగి
న్వా,రప్పద్మదళాక్షుఁ జూచి యని రీరీతిన్.
వేం. మా. ౧. ౧౮౦.

క. అప్పుడుఁ బరిజనములుఁ దనుఁ,దప్పక కనుఁ
గొనుచునుండఁ దగవేది కరం,బొప్పనితమ
కము చిత్తముఁ, గప్పికొనుట నుత్తలంబుగ
దురఁగ నచ్చోన్. భార. విరా. ౨. ౩౬.

స. క్రి. ఆచ్ఛాదించు; మఱుఁగుపఱచు.

క. అందఱుఁ గృపార్ద్రవీక్షా,మందరుచిం గప్పు
కొని యమానుషమహిమన్, జెంది ముద మం
ది రాజపు,రందరుఁ డతఁ డూరుసేరె రాజీవ
ముఖీ. శుక. ౧. ౨౪౨.

సీ. కప్పుకోఁ జేల బంగారమా పువుబంతు లవి
సువర్ణలతోదయములు సుమ్ము. కవిరా. ౧. ౫౧.

గీ. గరిమ నదు లెన్ని గలిసినఁ గప్పుకొనుచు, జల
ధి గనుపట్టురీతి సంచారిభావ,సంచయము
లెన్ని గలిసిన మించనీక, తాన కనుపట్టుభా
వంబు స్థాయి దలఁప. నరస. ౩. ౯.

కప్పుటైదువ. వి. (కప్పు² + ఐదువ.) కాళి, పార్వతి.

సీ. గెలుపుఁ బేరువజీరుఁ గినిసినకప్పుటైదువరాచ
సెంచు మాదొడ్డివేల్పు. ప్రబంధ. ౧౬౦. (క
ప్పుటైదువరాచసెంచు = శివుఁడు.)

కప్పుడు. వి. (√కప్పు¹.) ఆచ్ఛాదనము. (శ.ర.)

కప్పుదెంచు. అ. క్రి. (√చెప్పు¹ - స్వార్థమున
'తెంచు') క్రమ్ము.

ఉ. ఉఱుముచు నెల్లెడం బిడుగు లుగ్రగతిం బడ
ఘోరమూర్తియై, యఱిముఱిఁ గప్పుదెంచువి
లయాభ్రముచాడ్పున... భార. ద్రో. ౧. ౫౯.

కప్పుబల్ల. వి. (√కప్పు1) ద్వారముమీఁద గొడుగు
బల్లత్స్ను బల్లలకునడుమనుం [illegible]

కప్పుమల. వి. (√కప్పు².) కాటుకకొండ, అంజ
నాద్రి. (శ. ర.)

కప్పుమేనిగాము. వి. (√కప్పు².) శనిగ్రహము.
(శ. ర.)

కప్పురగంది. వి. (√కప్పురము.) కర్పూరమువలె
పరిమళించు శరీరముగలస్త్రీ; స్త్రీ.

ఉ... వేలుపుం, గప్పురగందు లెక్కురి ధగద్ధగితో
న్నతహర్మ్యరేఖలన్. పారి. ౩. ౧౧.

క. అప్పుడు చా శిశిరవిధిన్, నిప్పులఁ బొరలించి
నట్లు నెమ్మదిఁ బొగులన్, ముప్పిరిగొను వేసట
నా, కప్పురగందులను గినుకఁ గనుఁగొని పలి
కెన్. చంద్రా. ౮. ౧౬౬.

('కప్పురగంధులు' అనికొన్నిచోట్లఁ గనఁబడు
చున్నది. అపుడు అది ని. వి. గా గ్రహింపఁ
దగు నని తోఁచుచున్నది.)

కప్పురపుటనఁటి. వి. (√కప్పురము) కర్పూరక
దళి.

వ. ...ఉప్పరంబు నంటుకప్పురంపుటనంటి గు
ప్పు మనన్ గప్పుతావులకుఁ దావలం బగు
తావుల... ఉ. రా. ౬. ౨౮.

ఇశ్లే:-కప్రపుటనఁటి, కప్రపనఁటి.

మ. బలుకప్రంపుటనంటికప్పురపుఁ దిప్ప ల్గప్పి
యుప్పొంగుజా, ల్గలగొజ్జంగలనీరు సజ్జకపుఁ
గేళాకూళికిన్ డిగ్గి... వసు. ౧. ౧౩౯.

క. కప్పంగొప్పులఁ జన్నుం, గప్పుల మొగముల
నొడళ్లఁ గప్పిన మెఱుఁగుం, బుప్పొడి విదిరిచి
కొని మఱి, యప్పడఁతుక లరిగి కప్రపనఁటు
లచెంతన్. యయా. ౮. ౨౫.

కప్పురపుబెండ. వి. (√కప్పురము.) ఒకజాతి
బెండ, గంధమూలము. (శ.ర.)

కప్పురపువంగ. వి. (√కప్పురము). ఒకజాతి
వంగ, కూటవార్తాకి. (శ.ర.)

కప్పురభోగి. వి. (కప్పురము + భోగి) సస్యవిశేషము.

ద్వి. పాలుపు నైకొనక కప్పురబోగి వేఁగె. విష్ణు. పూ. ౩ ఆ. (శ. ర.)

(బ) ధాన్యవిశేషము. (వృత్తియం దేకవచనాంతము.)

ఉ. కప్పురబోగివంటకముఁ గమ్మనితాలుపు సాజ్జెపిండితో, నొప్పఁలుగా భుజించిరి... భీమ. ౨. ౧౩౯.

కప్పురమద్ది. వి. (కప్పురము + మద్ది). ఒకజాతి మద్దిᵢ.

వ. ఇప్ప కప్పురమద్ది గద్దగోరు గోరంట వెలమయులిమిరి... మొదలుగఁ బెక్కు తెఱంగుల మ్రాఁకులు... పి. శకుం. ౨. ౧౪.

కప్పురము=కపురము, కప్రము, గంబుర, గంబురము, గంబురా, గంబూర, గంబూరము. వి. (సం. కర్పూరః. ప్రా. కప్పూరో. క. కప్పుర.) కర్పూరము. (వృత్తియందు హల్లుపరమగుచో వికల్పముగా 'ము' వర్ణలోపము.)

గీ. కప్పురంబు జవాదియుఁ గలిపి యిడ్డ, కలపమలఁదఁగ నెన్నఁడు గలుగునొక్కొ. నీలా. ౧. ౧౦౫. ఆము. ౬. ౬౨.

సీ...కపురము కప్రము కప్పురమ్ము, సిరము గంబూర గంబుర గంబురా గంబురమ్ము గంబూరమ్మన మ్మను ఘన, సారము...ఆం. భా. ౨. ౧౬౨.

కప్పురగందము = కర్పూరముతోఁ గలిపినచందనము.

సీ. మంచిపున్నమచందమామవెన్నెలచంద మొందుకప్పురగంద మొఱపుసెఱప. ఉ. రా. ౮. ౨౫౪.

కప్పురవీడియ(డె)ము=కర్పూరముతోడి తాంబూలము.

చ. కలికివరాటరాజసుప గప్పురవీడెము వెట్టెనవ్వుచు, న్నలునడపంబువానికి ఫణాధరవల్లిదళాంతరంబునన్, బలితపు...

బన్ని... నైష. ౬. ౧౪౧.

ఉ. ...తేనెమోవిపైఁ, గప్పురవీడియంబుజిగి కస్తురిబొట్టును... దశా. ౯. ౨౨౦.

కప్పురబాగలు=కర్పూరముతోడివక్కపలుకులు.

ఉ... భోజనం బిడుచున్, గట్టెఁదు తెల్లనాకులును గప్పురబాగలు నిచ్చు నిచ్చలున్. శశాం. ౨. ౭౦.

కప్పురపుబాగములు = కప్పురబాగలు. శశాం. ౩. ౧౦౫.

జ: కపురపుటనఁటి, కపురము, కపురసిల, కప్పురగంది, కప్పురపుటనఁటి, కప్పురపుబెండ, కప్పురపువంగ, కప్పురబోగి, కప్పురమద్ది, కప్రము.

కప్పురా(రాయి). వి. (√కప్పు².) నీలమణి, ఇంద్రనీలము.

సీ. నిండుచందురునిగ్గు వెండిమేలుందెలు కప్పురాసంతనయొప్పుటోరిజ. ప్రబంధ. ౫౩.

సీ. కప్పురా లనఁగను గనుపట్టు నీలముల్...ఆం. భా. ౨. ౨౮౭.

కప్పెక్కు. అ. క్రి. (కప్పు² + ఎక్కు) నలుపెక్కు.

క. కొప్పును రోమావళియుం, గప్పెక్కును మోవిఁ బాదకమలంబులఁ గెం, పుప్పతిలెఁ బిఱుఁదుఁ గుచములు, నప్పడఁతికి మిగులఁ బొదలె యౌవన మైనన్. వరాహ. ౯. ౧౦౦.

కప్పెట. వి. పక్షివిశేషము.

సీ. వంగపండును గోరువంక కప్పెట పొట్టిపిట్ట పావురము...సుద. ౩. ౧౯౪.

కప్పెర. వి. (సం. కర్పరః. ప్రా. కప్పరో. త. కప్పరై.)

౧. కపాలము, పుఱ్ఱె.

గీ. తనరును గరోటి కప్పెర పునుక పుఱ్ఱె, పుచ్చె యన...ఆం. భా. ౨. ౧౩౩.

చ. కఱచినపీనుఁగు న్వెడఁదకప్పెరయు న్మోలఁ బచ్చితోళులున్...ఉ. హరి. ౨. ౧౨౬.

౨. భిక్షాపాత్రము.

గీ. బిసరుహాసనుపుతియకప్పెర ధరించి. హర. ౫. ౫౫.

చ. కరమునఁ బట్టి భిక్షుఁ గొనుకప్పెర గొప్పది గాదు మానెఁడొ, టరుదు...చెన్న. ౫. ౨౮౯.

సీ. కరమూలముల వ్రేలుకప్పెరల్ జోలెలు భద్రరుద్రాక్షలైపథ్యకములు. కాశీ. ౪. ౫౪.

౩. కుంపటి.

క. మొగమున మసిబొట్టులు కర, యుగమునఁ గప్పెరయుఁ గత్తియున్ వ్రేలునెఱుల్, దిగమ్రింగెద ననుచులుకులుఁ, దగఁ జేరఁగవలయుఁ గేళిధామంబునకున్. శుక. ౨. ౧౭౮.

గీ. అనుచుఁ దద్భూనుకుం డెంచునంతలోన, సురియ నిప్పులురాలుకప్పెరయు మొగము, మీఁద మసిబొట్లు మించ నమ్మెలఁత రాఁగ. శుక. ౨. ౧౯౨.

కప్యాఖ్యము. సం. వి. అ. పుం. చిల్లమడ్డి, అందుగుబంకతోఁజేసిన ధూపద్రవ్యవిశేషము.

కప్రము=కప్పురము. (చూ.)

చ...కప్రపున్, వలపులు మీఱ...ఆము. ౧. ౭౧. నీలా. ౧. ౫౭. ఆం. భా. ౨. ౧౬౨.

కప్రవీడియము=కర్పూరముతోఁగూడిన తాంలము.

గీ. అచ్చరలు నందనంబునఁ దెచ్చుకొనుచు, రాగసుమములు హర్మ్యవాతాయనముల, చెంతఁ గాలూఁది తప్పగ స్త్రీల కొసఁగి, వేఁడి కొని పోవుదురు కప్రవీడియములు. చారుదేష్ణచరిత్రము. (శ. ర.)

జ: కప్రములక.

కప్రములక. వి. (కప్రము + ములక.) కప్పురపువంగి. (శ. ర.)

కఫకూర్చిక. సం. వి. ఆ. స్త్రీ. లాల, చొంగ.

కఫణి. సం. వి. ఇ. పుం. ఇ, ఈ. స్త్రీ. కూర్పరము, మోఁచేయి.

కఫము. సం. వి. అ. పుం. శ్లేష్మము, తెమడ.

కఫవర్ధనము. సం. విణ. (అ. ఈ. అ.) కఫమును పెంచునది. వి. అ. పుం. పిండీతకవృక్షము, మంగి. న. కఫముపెరుఁగుట.

కఫాంతకము. సం. వి. అ. పుం. తుమ్మి.

కఫారి. సం. వి. ఇ. పుం. ౧. సొంటి. ౨. మిరియాలు. (ఇట్లే కఫవిరోధి, మొ.)

కఫి. సం. విణ. (న్. నీ. న్.) కఫరోగముగలవాఁడు.

కఫేలువు. సం. వి. ఊ. పుం. శ్లేష్మాతకము, విరిగి.

కఫోణి. సం.=కఫణి.

కబంధము. సం. వి. అ. పుం. న-ప్రాణవాయువుచే బంధింపఁబడునది-తల తెగినను ప్రాణవాయువులు గలిగి ఆడెడుమొండెము, అట్టి. పుం-నీరుదేనియందుబంధింపఁబడునో అది- ౧. ఉదరము, కడుపు. ౨. మబ్బు. ౩. సముద్రము. న-ప్రాణవాయువుల నిలఁబెట్టునది-జలము.

కబంధుఁడు. సం. వి. అ. పుం. ౧. వనవాససమయమున రామునిచే హతుఁడైనయొకానొకరాక్షసుఁడు. ౨. రాహువు.

కబ(వ)రము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. సంపృక్తము, మిశ్రము, కలిసినది. ౨. నానావర్ణములుగలది, వివిధమైనరంగులుకలది. వి. అ. పుం. న. ౧. ఉప్పు. ౨. ఆమ్లము, పులుసు.

కబ(వ)రి. సం. వి. ఈ. స్త్రీ. ౧. కేశవేశము, కొప్పు. ౨. వాయింట, ఖరపుష్పి.

కబరిక. సం. వి. ఆ. స్త్రీ=కబరి.

కబరీభరము. సం. వి. అ. పుం. దట్టమగుకొప్పు.

కబళనము. సం. వి. అ. న. కబళించుట.

కబళము. సం. వి. అ. పుం. న. ౧. గ్రాసము, కడి, అన్నమున్నగువానిముద్ద. ౨. మత్స్యభేదము.

కబళించే. సం. స. క్రి. ౧. మ్రింగు.

సీ. కైరవాకరములగర్వంబు కబళించి కమలషండములకుఁ గాంతి యొసఁగి. మార్క. ౨. ౧౭౯. (ఇట 'పోఁగొట్టి' అనిభావము.)

౨. గ్రహించు, పట్టుకొను.

ఉ...తొండమున నవ్వలిచక్ గబళింపఁ బోయి ...మనుచ. ౧. ౪.

సీ. అంగుళంబుల నల్ల నలకలు గబళించి కెమ్మోవి యాని యెక్కింతుఁ గాయ్వ్వ. భార. విరా. ౨. ౩౧౦. కాశీ. ౫. ౧౯౩.

కబళితము. సం.విశ. (అ. ఆ. అ.) ౧. మ్రింగఁబడినది. ౨. భుక్తము, తినఁబడినది. ౩. వ్యాప్తము, పర్వినది. ౪. గృహీతము, పట్టుకొనఁబడినది.

కబళితవంతుఁడు. సం. విశ. (త్. వతీ. త్.) కబళించినవాఁడు.(సౌందర్యలహరి. ౨౭.)

కబాడము. వి. ఎడ్లమీఁదవేసితెచ్చెడుకసవులోనగువానిజంటమోపు. (శ. ర.)

కబాయి(యీ)=కబ్బాయి. వి. (హిం. కబా.క. కబాయి. త. కపాయ్.) అంగీ.

సీ. నవపుష్పవనము నానామణుల్ గ్రుచ్చినపచ్చపట్టుఁగబాయిబాగు నెఱప. కళా. ౫. ౧౬౯.

రగడ. చాదరలు పైఠిణులు చక్కనికబాయీలు,నడరుచిళ్లానితేంట్లమరుబూక్నీసులును. హంస. ౮. ౩౮౬. (శ.ర.పా.)

కబురు. వి. (హిం. ఖబర్.) ౧.వృత్తాంతము.౨.దంభము.

సీ. వృత్తాంతదంభము ల్వెలయును గబురన... ఆం. భా. ౩. ౫౩.

కబ్బపుఁగూరువ(ర్ప)రి. వి. (కబ్బము+కూరుపరి.) కావ్యకర్త, కవి.

గీ. బంట్లు కబ్బంపుఁగూర్పరు ల్పాళిగాండ్రు. నీలా. ౨. ౪౯.

ఇట్లే:-కబ్బపుఁజేఁతరి. సాం. ని. మాన. ౬.

కబ్బము. వి. (సం.కావ్యమ్.ప్రా.కబ్బమ్.త.కాప్పియమ్.)కావ్యము, ప్రబంధము.

గీ. మునుపు మా కీవె భల్లాణుఁ డనెడి పేని,కతయు రుక్మిణిపెండిలికతయు బొబ్బ,మెకపుగుబ్బలికతయు మేల్మిఁ నీల,పెండ్లికతయును గబ్బము ల్పేర్మిఁ గూర్చి. అచ్చ. రా. బాల. ౧౬. భీమ. ౧. ౧౨.

జ: కబ్బపుఁగూరుపరి,కబ్బముప్రోయాలు.

కబ్బముప్రోయాలు. వి. (కబ్బము+ప్రోయాలు.) సరస్వతీదేవి.

(యశోవర్ణనము.) సీ. గిబ్బడాల్దొరగుండు కబ్బంబుప్రోయాలు లిబ్బిగుబ్బెతయబ్బ బొబ్బమెకము. అచ్చ. రా. యు. ౫౯౨.

కబ్బాయి=కబాయి.

ద్వి. చెల్లుచీటియు నిచ్చి చేచేత మేలు,కుళ్లాయి కబ్బాయి గొమ్మంచు నొసఁగి. ద్వి. పరమ. ౬. ౪౭౨ పా. ౪ పం.

ద్వి. అసమసాయకుని మోహనతురంగముల, పసమించుపచ్చకబ్బాయి ధరించి. అ. మ.క.౮. ౨౮౯ పా. ౧౯ పం.

కబ్బిలి. వి.శౌండికుఁడు, కల్లుఅమ్మువాఁడు.(శ.ర.)

కమండలువు. సం. వి. ఉ. పుం.న. కరకము, సన్న్యాసులుగాని బ్రహ్మచారులుగాని ఉపయోగించుకొనెడి గిండివంటి జలపాత్రవిశేషము.వి. ఉ. పుం. ౧. జువ్వి. ౨. ఒకానొకచతుష్పాజ్జంతువు.

కమటము=కమ్మటము. వి. అగసాలెవానికుంపటి.

మ. సుమనశ్చాపునిరాణివాసమునకుణ్ సొమ్ముల్ వినిర్మింపయ,న్నమునన్ విచ్చినమెట్టదమ్మికమటం బేసరాంగారమ,ధ్యమునన్ వైచి

http://telugu122thesis.com

నకర్ణికాకనకముం దర్వీరజఃకీలపుం,జము నర్తింపఁ గరంగెడుం గనుము కూజద్భృంగనాడింభమున్. వరాహ. ౩. ౯౧.

గీ. సమయనాడింధమాగ్రణి సాంధ్యరాగ,విమలశిఖి మింటిజాకమటమునఁ గాఁచి, నిశియలంకారమున కత్తి నెలపసిండి, పూదెఁ దొలుగట్టుపట్టెడమీఁద నిడియె. రా. వి. ౪. ౪౨.

కమఠము. సం. విణ. (అ. ఆ. అ.) పొట్టిది. (కే. ని.) వి. అ. పుం. ౧. కూర్మము,తాఁబేలు.౨.వెదురు🌳. ౩. సల్లకి, అందుగు🌳. ౪. కూర్మాస్థి,తాఁబేటియెముక. ౫. మునులభిక్షాపాత్రము. (కే.ని.)

కమఠి. సం. వి. ఈ. స్త్రీ. ఆఁడుతాఁబేలు, ధులి.

కమతకా(గా)ఁడు=కమ్మతకాఁడు. వి.(కమతము+కాఁడు.) హాలికుఁడు, సేద్యగాఁడు.

సీ...కాఁపనఁ గమ్మతకాఁడనంగఁ, గమతగాఁడనఁగను గమ్మతీఁడనఁగను దుక్కిటముచ్చనఁగను దోఁచుచుండు,హాలికాభిధ...ఆం.భా. ౨. ౨౨౯.

కమతము=కమ్మతము. వి. (క. కమత. త. కమత్తోళిల్.) సాగుబడి, సేద్యము, కృషి. (చూ. కమతీఁడు.)

కమతీఁడు=కమ్మతీఁడు. వి. (కమతము+ఈఁడు.) సేద్యగాఁడు, కృషీవలుఁడు, హాలికుఁడు.

సీ. వెదురుచేల్కలుపు దీసి దినంబుఁ గాపాడుకమతీలు మా కేకలములు సుమ్ము. సారంగ. ౧. ౬౩.

కమనచ్ఛదము. సం. వి. అ. పుం. కంకపక్షి, రాపులుఁగు.

కమనము. సం. వి. అ. పుం. అశోకము🌳.

కమనీయము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కామింపఁదగినది, కోరఁదగినది. ౨. మనోహరము, ఇంపయినది.

కమనుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కాముకుఁడు. ౨. ఇచ్ఛగలవాఁడు. ౩. కమనీయుఁడు,అభిరూపుఁడు, అందగాఁడు. వి. అ. పుం. మన్మథుఁడు.

కమరి=కమరు².

సీ...ఒడ్డాణంబు కమరి యొడ్డాణ మనఁ గాంచి వెలయు, మొలనూలనంగ నొప్పును గటినూత్రాఖ్య...ఆం. భా. ౨. ౧౭౦.

కమరు¹. అ. క్రి. (క. కమరు. త. కమఱుదల్.) కాలు, దగ్ధమగు; తాపమునొందు; ఉడుకు.

సీ....తీవ్రాంశుసంతాపమునఁజేసి కమరె నాఱెక్కలు గమరవయ్యె. గీ.ననుజుపక్షములు... భార. ఆర. ౬. ౨౧.(మూ: తతో దగ్ధావిమా పక్షౌ న దగ్ధౌ తు జటాయుషః.)

గీ. తీయవిలు చీమగమి దొల్చి తినియెనేనిఁ,బొదలునావేఁడియూర్పులఁ బువ్వుఁదేరు,కమరెనే బట్టబయలగు గర్వరేఖ,విషమసాయకవిచ్చేయు విడిదలకును. పి. శకుం. ౩. ౧౯౦.

వ....నీవు సకలసామ్రాజ్యవిభవంబు మెఱసి చనియందు నీతేజంబు ఘర్మసమయంబునాఁటితపనుతేజంబై పగతురకన్నులు గమర నతిదుస్సహం బగునట్లుగాఁ జేయుము ... భార. ఆర. ౭. ౩౪౬.

గీ...కంక,ణాదిమణిభూషణోత్కర మపనయించి, యొప్పు పొలివోయి దీనత నుండె బంధుజనులచూడ్కులు కమర నజ్జనవిభుండు.మార్క. ౧. ౧౬౮.

చ. కమరె నశేషకోకనదకైరవపంక్తులు శైవలంబులున్. భార. ఆది. ౮. ౨౬౬.

వి. కాలుపు.

సీ.కమురును నార్తనాదములును బెల్లుగ నఖిలమ్ము

గంబుల నాఁగికొనుచు. గీ...పరఁగ, నద్భుతోద్భవం బైనమహానలంబు. భార. ఆశ్ర. ౨. ౧౫౧.

కమరువలచు=కమరువాసనవేయు, కమరుకంపు గొట్టు.

క...తనతనువు గమరువల,చినఁ బక్షములోన వాఁడు జీవముఁ దొఱఁగున్. వై. భా. ౯. ౧౦౦.

క. అన్నంబు కమరువలచుచు, నున్నది...షోడ. ౫. ౧౧.

జ: కమరుచు.

కమరు^{2}=కమరి, కమ్మరు. వి. (హిం. కమర్=నడుము.) ఒడ్డాణము.

గీ. లజ్జ యెఱుఁగనికటిమండలంబుమీఁద, వలుఁ దవజ్రాలకమరు గర్వంబుసూప. కాశీ. ౩. ౨౮౦.

సీ. వజ్రాలకమరుశేవ విడంబనము చేయు నేకొం డమొలచుట్టు నిందుతనయ. శివరా. ౨. ౩.

కమరుపటా=మొలనూలుపట్టా.

గీ. పసిఁడికమరుపటా యొక్కకిసలయోష్ఠి, మొలను ధరియించె ... రసిక. ౧. ౭౫. (శ. ర. పా. 'కమ్మరుపట' ముద్రి.)

కమరుచు. స. క్రి. (√కమరు^{1}.) కమరఁజేయు. (కాల్చు)

ద్వి. రమణీయగజవాజిరథశాలలోలిఁ, గమరిచి ...రం. రా. సుం. ౨౭౧పా. ౯ పం. (శ.ర. పా.'కమరిచి' ము ద్రి.)

కమల. సం. వి. ఆ. స్త్రీ. ౧. లక్ష్మి. ౨. ఉత్తమస్త్రీ. ౩. ఒకానొకఫలవృక్షము.

కమలచ్ఛదము. సం. వి. అ.పుం. ౧. తామరరేకు. ౨. రావులుఁగు. (కే. ని.)

కమలజన్ముఁడు. సం. వి. న్. పుం=కమలజుఁడు.

కమలజుఁడు. సం. వి. అ. పుం-కమలమునుండి పుట్టినవాఁడు-తమ్మిచూలి, బ్రహ్మ.

కమలము. సం. వి. అ. పుం. న. సారసపక్షి, బెగ్గురుపిట్ట. పుం. ౧. (సంగీ.) ధ్రువకభేదము. ౨. మృగభేదము, ఒకజాతిలేడి. న.౧. తామర; ఎఱ్ఱతామర. ౨. నీరు. ౩. రాగి. ౪. మందు. ౫. క్లోమము, కడుపులో నొకప్రక్కనుండెడి యెఱ్ఱనిమాంసము. ౬. స్థౌణేయమనుగంధద్రవ్యము. ౭. కత్తియొఱ.

కమలాకరము. సం. వి. అ. పుం. తామరకొలను.

కమలాక్షుఁడు. సం. విశే. (అ. ఈ. అ) తామరలవంటికన్నులుగలవాఁడు. వి. అ. పుం.విష్ణువు.

కమలాప్తుఁడు. సం. వి. అ. పుం. ౧. సూర్యుఁడు. ౨. విష్ణువు.

కమలాఫలము. సం. వి. అ. న. ఫలవిశేషము.

కమలాలయ. సం. వి. ఆ. స్త్రీ. తమ్మియింటిగరిత, లక్ష్మి.

కమలాసనుఁడు. సం. వి. అ. పుం-తామరపూవు పీఠముగాఁగలవాఁడు-బ్రహ్మ, నలువ.

కమలిని. సం. వి. ఈ. స్త్రీ. ౧. తామరతీఁగ. ౨. తామరతంపర, పద్మసమూహము. ౩. తామరకొలను.

కమలు. అ. క్రి. కందు, వివర్ణమగు; కాలు, దగ్ధమగు.

గీ. నెచ్చెననఁ గందె ననఁగను వేఁగె ననఁగఁ,గమలె ననఁగను దనరు నేకార్థములు గ. ఆం. భా. ౩. ౯౯.

మ...మోవి నిట్టూర్పులన్,గమలన్ దల్పముఁ జేరుచు న్విభునిరాక గ్గోరుచుం బ్రొద్దు భా,రము నం బుచ్చుచు వర్ధమానవిరహగ్లానిన్ మదిం గుందుచున్. పి. శకుం. ౨. ౧౯౨.

ద్వి.తమతమవారలు తమబంధుజనులు,కమలుటఁ జూచి శోకము నొందువారు. రం. రా.సుం. ౨౭౧ పా. ౨౦ పం.

౨. వైవర్ణ్యము.

సీ. కాళికావిభునిడాకాలితాటింపులకమలు చే
రనినాఁటికిమదహితుఁడు. పి.శకుం.౧.౩౯.

జ: కమలుచు.

కమలుచే(ల్చు), కమలించే. స. క్రి. (√కమలు.) కమలఁజేయు.

(కాల్చు)

సీ. క్రొవ్వినపందులఁ గొన్నిటిఁ గమలిచి కత్తిటా
లను జివ్వి కొచు గడిగి. ప్రబంధ. ౨౧౦.

(కందించు, నల్లపఱుచు.)

సీ. కమలించెఁగాక యంగజవిరోధిశిరోధిఁ దల
కెక్కఁజాలెనే హాలహలంబు. వసు.ర.౨౯.

కమలోత్తరము. సం.వి. అ. న. కుసుంభము, కుసుమపువ్వు.

కమసాలవాఁడు=కంసాలి. వి. లోహకారుఁడు. (శ. ర.)

కమాను. వి. (హిం. కమాన్.) విల్లు, ధనుస్సు.

ఉ. వైరివిఘాలుఁ డైనకసవక్షితిపాలుఁడు వార్ధి
మేఖలా,భారధురంధరత్వమునఁ బ్రాభవచో
రచనన్నుటూపతా,స్ఫారత నెన్న సాటి య
గు బంగరుగట్టుకమానుపాదుషా,నారికిఁ బద్మ
సంభవునినారికి ఫాలవిలోచనారికిన్. చం. రా. ౧. ౫౬.

కమి. వి. (√కముచే?) ౧. కబళనము, మ్రింగుట.

సీ. ... కమి యనఁగా నొప్పుఁ గబళనంబు,కబ
ళంబు కడి యనఁగాఁ జను... ఆం.భా. ౨. ౨౬౦.

౨. కమికిలి, పట్టిలి.

కమియారన్=పట్టిలినిండ; తృప్తితీరునట్లు.

సీ. కాంతాజనంబులు కమియార నిడుదు రేఫ్రర
ములోఁ దత్కాలపుణ్యాభిక్షు. భీమ. ౩. ౪.

ఉ. ముంగిట నాడుపుత్త్రుఁ డతిమోదమునం దను
డాలఁ గాంచి వేడ్కం గరయుగ్మ మెత్తి
చిఱుగంతులతో వెడయేడ్పుతోడ డా,యం
గఁ జెలంగి యెత్తుకొని యక్కునఁ జిక్కఁగఁ
జేర్చి ముద్దుమో,ముం గమియార ముద్దిడుట
ముజ్జగ మేలుటగాకయుండునే. కవిక. ౧. ౮౦.

జ: కమికిలి.

కమికిలి. వి. (√కమి.) పాణివిశేషము, పట్టిలి. ('వంపఁబడినవ్రేళ్లు గలపుడిసిలి' అని శ. ర.)

సీ. ...పాణివిశేషంబు పరఁగును గమి,కిలి కుప్ప
లప్ప పట్టిలి యన ... ఆం. భా. ౨. ౧౮౧.

చ. కమికెఁడుగుబ్బచన్నుఁగవగాసికిఁ బాసిన
జాఱుపయ్యెదల్, గమకపువాలుఁగన్ను లె
సఁగన్ బొసఁగించిరి కేళి బాలికల్. రా.వి. ౩. ౭౭.

ఆ. మూఁడుదినము లయ్యె వేఁడంగ నెచ్చటఁ,
గమికెఁ డన్న మైనఁ గలుగదయ్యె,గ్రాసమా
త్ర మేమి గలిగిన నా కిచ్చి, నన్నుఁ గరుణఁ
బ్రోవు మన్నఁజూ-వి. ద్వా. ౬. ౧౦౧.

గీ. రెండుకమికిళ్ల వేఁపాకు. చికి. ౧. (చి. ని.)

కమిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) కాముకుఁడు.

కమితవ్యము. సం=కామ్యము.

కమియు. అ. క్రి. ౧. కవియు, మీఁదికివచ్చు.

సీ. కమియునుద్ధతవారణముఁ ద్రిప్పు నేసదాచా
రధారేయుహుంకారరవము. భాను. ౧. ౨.

గీ. ఘోరమృగములఁ గమియుంచుకొని ప్రతా
ప, మడర సురియలఁ బొడిచెద మనెడు
వారు. చిత్రభా. ౩. ౧౨౭.

౨. మాఁగు, మిగులఁబండు.

చ. క్రమమునఁ బిందెలుం బసరుఁగాయలుఁ గా
యలు దోరపండులుం,గమిసినపండులుం గె
లలు గట్టి తదున్నతశాఖ లన్నియున్,దమము
యమై తలిర్పఁగ...హరి. పూ. ౬. ౭౨.

౩. అతిశయించు.

చ... ఇంగిలికంబుఛాయచేఁ, గమిసినదాసనంపుఁ
బువుకాంతికి డాసినకూర్మిచుట్ట మా, కొమ
రున సంజ యంబరముకొంగున నూన్చెఁ గు
సుంభరాగమున్. భీమ. ౨. ౨౯.

స. క్రి. ౧. కొలుకు.

క. తలిరాకు మెఱుఁగువాతెఱ, కలకంఠవిటుండు
గమియఁగాఁ జూతలతా, లలన విదిర్చెను గం
టివె, యలికంకణముఖరవిటపహస్తముల సతీ
పారి. ౩. ౪౬.

౨. తిను; త్రాగు.

క. ఇందుభవత్తనువులఁ గల, కందలు నెత్తురును
వేగ కమియంగా నీ, యండజపతి కానంద
ము, ఖండముగా క్షుత్తృషావికారము లడఁ
గన్. మార్క. ౧. ౭౮.

౩. క్రమ్ము, ఆవరించు.

గీ. అతనుదర్పాంధకార మంతంతఁ గమియఁ, గ
న్నుగానక సాధ్వి రాఘవుని దేవి, జనకకన్య
జగన్మాన్యఁ జెనక వచ్చి, కన్నుగానక చనెఁ
బలుగాకి కాకి. రామా. ౪. ౭౦.

కమియన్=బాగుగా, ఎక్కువగా.

చ. కమియఁగ నింగికిన్ నెగసి కన్కని మ్రాఁకులఁ
గూలఁ ద్రోచుచున్ ... భా. రా. సుం. ౪౪౩.

క. కనలి నిశాచరికేలు, క్కనఁ గమియఁగఁ బట్టి
భీతిగొనఁ దిగిచి వడిన్. భా. రా. సు. ౯౮.
('గట్టిగా' అని భావము.)

గీ. అనుభవించఁ దనికి యట మఱి విషయముల్,
విడుతు నని తలంచువెడఁగుఁదలఁపు, లఖిలశి
ఖిశిఖాళియం దింధనాజ్యముల్, గమియ
వైచి యార్పఁ గడఁగునట్లు. కు. సం. ౬.
౭౨౬. ('మిక్కుటముగా' అని భావము.)

గీ. పత్త్రములమీఁద మూఁగినభ్రమరకులము, హ
రవిసర్జనజనితదుర్యశము బోలెఁ, గమియ వి
చ్చినగేదంగికన్నెపువ్వుఁ, గౌతుకము పల్ల
వింపఁగఁ గాంచె విభుఁడు. నైష. ౧. ౯౦.
('పూర్ణముగా' అని భావము.)

మ. ప్రమదోద్దామసుఖానుభూతి గలలోఁ బ్రా
ప్తించుటన్ మున్న చిత్తములం బ్రాపడి యు
న్న యయ్యిరువురుం దద్వేళ వీక్షించుచోఁ,
దమకం బారఁగ వింత గాక సమతం దా
కొన్న యాలోకముల్, గమియం బ్రాఁకెఁ
బరస్పరాంగములపైఁ గౌతూహలోద్యద్గ
తిన్. హరి. ఉ. ౭. ౧౭౪. ('అంతటన్' అని
భావము.)

(ఇట్టి సందర్భానుసారముగా అర్థములు గ్రహిం
చునది.)

జ: కముచు.

కముఁజు=కౌఁజు. వి. (సం. కపింజలః.) కపింజల
పక్షి.

ద్వి. కముఁజులఁ జిలుకలఁ గ్రౌంచపక్షులను.
ద్వి. నల. ౩. ౩౨౩ పం.

కముచు. స. క్రి. (√కమియు.) ౧. గ్రహించు, పట్టు
కొను.

క. చనుఁగవ ఘనమో జఘనము, ఘనమో యని
నడిమిచక్కిఁ గమిచి విధి కరం, బునఁ దూఁ
చె దీనిఁ గాకి, ట్లనువుపడునె వళులపేర నం
గుళిరేఖల్. నైష. ౪. ౧౬.

గీ. కరము రాగిల్లై రజనీముఖంబుఁ గాంచి, తమ
ముఁ దత్కేశభర మని తాల్మి లేక, కముపఁ
గరములు పైఁ జాఁచి కామి యెఱఁగి, వల్ల
నైనట్లు శశి కడు విమల మయ్యె. కు. సం. ౯.
౧౧౩.

గీ. కపివరుఁడు పర్వతంబులు గమిచి తెచ్చి,
కుప్ప లిడురీతిఁ గుండలు కుప్పవెట్టు. హంస.
౪. ౧౦.

౨. కొలుకు.

సీ. తమి దొలంకఁగ సాము గమిచినచిగురాకుఁ
జెలువున కిచ్చుకోయిలవెలంది. చంద్ర. ౩.
౯౨.

౩. నొక్కు.

క. హారపరీక్షామిషమున, భూరమణుఁడు గమిచె నింతిపొంకపుఁజన్నుల్, కూరిమి నేరిమిఁ బులకాంకురంబులు వొడమఁ జిగురుగోరుల కొనలన్. నైష. ౮. ౧౬౬.

౪. ఆను, (అధర) పానము చేయు.

సీ. తెమలించి కురులొయ్యఁ దివియ లేకటమున్న కదిసిన కెమ్మోవి గమిచి కమిచి. ఉ. హరి. ౫. ౨౧౨.

౫. కబళించు, మ్రింగు.

సీ. అమృతాపహరణార్థ మరుగు పక్షిస్వామిగతిఁ బుళిందశ్రేణిఁ గమిచి కమిచి. మనుచ. ౪. ౧౧౩.

గీ. తివిచి నవకంబు దీప్తులు ద్రెంచి యలఁతి, తునియలుగఁ జంచుపుటములఁ ద్రుంచి తల్లు, లాదరంబున నందియీ నఱ్ఱు లెత్తి, ప్రీతిఁ గముచుఁ జకోరంపుఁబిల్లగములు. నిర్వ. ౬. ౪౬.

౬. ఆక్రమించు.

సీ. వరుస మీఁదటి వ్రాలు వ్రాయ నేర్చిననాఁడె కమిచి దిక్కుల జయాంకములు వ్రాసె. పాండు. ౧. ౪౧.

గీ. భోగివశమైన గేదంగిపూవుననుచు, వగచు మదిఁ గొన్ని బంధుజీవకలతాంత, గుచ్ఛములలోన నొకకొన్ని కొలువు సేయుఁ, దేఁటు లఖిలర్తుమయవనీవాటిఁ గమిచి. పాండు. ౧. ౧౭౧.

కమ్మ[1]. వి. (త. కమ్మల్.) ౧. శాకనాళము, కాఁడ; పత్త్రవృంతము, మట్ట.

సీ... శాకనాళము పేరు చనును గమ్మ. గీ. కామకాఁడన... ఆం. భా. ౨. ౨౪౭.

ఉదా: తాటికమ్మ, మొ.

౨. తాళపర్ణము, తాటియాకు.

గీ.... కమ్మనఁ దాళపర్ణ మెసఁగు. ఆం. భా. ౨. ౮౮.

౩. (క. కమ్మ.) పత్త్రిక, లేఖ, జాబు.

గీ. కమ్మ యనఁగను జాబును గర్ణభూష, పొల్చుచుండును... ఆం. భా. ౩. ౫౨.

సీ. మఱుఁ బిల్వఁ బంపు కొమ్మా యని ప్రమథసంఘమ్ములు తమ పేరఁ గమ్మ లనుప. శుక. ౩. ౪౪౩.

గీ. వలఁతిబంటుల నిర్వురఁ బిలిచి మేలి, కమ్మ యొసఁగిన వారొకయమ్మడిఁ జని. అచ్చ. రా. బాల. ౧౭౮.

౪. కర్ణభూషావిశేషము, తాటంకము.

గీ... తాటంకవాచక మగుఁ, గమ్మయనఁ గాను... ఆం. భా. ౨. ౧౪౮.

గీ. కమ్మ తీఁగ పాగడము... చుక్కబొట్టనఁ జిటిపొటిసొమ్ము గలిగి... వేం. పంచ. ౪. ౪౧౬.

సీ. కంపించు బంగారు కమ్మల క్రొమ్మించు నిద్దంపుఁ జెక్కుల నీడ సూప. హర. ౫. ౪౪, ౨౯౩.

జ: కమ్మకట్టు, కమ్మపంజా, కమ్మపువ్వు, కమ్మపోఁజా.

కమ్మ[2]. వి. శూద్రవిశేషము.

సీ. తద్విశేషంబులై తనరుఁ గమ్మని వెల్మ యని రెడ్డి యని గడ్డి యని వచింప. ఆం. భా. ౨. ౨౭౨.

గీ. రాజులును వెలమలుఁ గమ్మప్రజలు ఘనులు, గలుగు రాయలతోఁ బోరి గెలుప మనకు, వశమె ... కృష్ణ. ౩. ౨౬.

వ... అందుఁ బద్మనాయకులన వెలమలనఁ గమ్మలన ..... త్రిమార్గగంగాప్రవాహంబులుం బోలె గోత్రంబు లెన్నియేని జగత్పవిత్రంబులై ప్రవహింపుచుండ... భీమ. ౧. ౩౧.

కమ్మ[3]. విణ. (వృత్తియందు వికల్పముగా నిగాగమము.) ప్రియమైనది.

(క) ఘ్రాణప్రియమైనది, సువాసనగలది.

వ. పుడమిం బొడము కమ్మని నెత్తావి... హర. ౨. ౨౦.

ఉ, కమ్మని తెమ్మ తెమ్మెరలు గ్రమ్మఁగ... నీలా. ౧. ౪.

(చ) జిహ్వకుప్రియమైనది, రుచ్యము; మధురము; పులుసులేనిది.

ఉదా: ఈపులిహోర కమ్మఁగా నున్నది.

మ. మరువాలాయకశరంబులం దొరఁగు కమ్మందేనె
తోఁ గూడి య,య్యరవిందాక్షికిఁ బక్షిపుం
గవగవీహైయంగవీనంబు ని,ర్ఝరహర్షంబు
నొనర్చె మున్ను రుచిసౌరభ్యంబులన్ ...
నైష. ౨. ౯౯.

చ. కనఁ గలిగెన్ విలాసములు కమ్మనిచక్కెర
లొల్కుఁబల్కులన్,వినఁ గలిగెన్ ...దశా.
౨. ౩౦౮.

ఉదా: కమ్మఁగూర.

(ట) నేత్రప్రియమైనది; చక్కనిది.

సీ. కమ్మనిపసిఁడిటంకంబులఁ గరఁగినలాలితనూ
త్నశలాకవోలె. విక్ర. ౬. ౪౪. విజ. వి.
౧. ౭౦.

కమ్మఁగ=కమ్మనగునట్లు.

సీ. కస్తూరివాసనల్ గమ్మంగఁ గ్రమ్మంగ సారంగ
ధరుఁ డని చేరఁబోవు. సారంగ. ౩. ౨౩౮.

కమ్మగాడ్పు=మలయమారుతము.

గీ. అఖిలభువనైకమోహకుం డైనమాధ,వునకు
నీవనవాసిరంజన మయత్న,కార్యలేశమ్ము సు
మ్మంచుఁ గమ్మగాడ్పు,కడిమి మ్రోయించెఁ
గలకంఠకంఠఘంట. హ. న. ౨. ౮.

కమ్మనివింటిజోదు=ఇక్షుధన్వుఁడు,మన్మథుఁడు.

ఉ. తుమ్మెదలేమ లాలతులతో మధురస్ఫుటకో
కిలానినా,దమ్మునఁ బాడుమండెడు లతానవ
డోలల నూఁగియాడుచుం,గమ్మనివింటిజోదు
జయగాథలు పుష్పితభూజవీథులన్. పి. ఆ
కుం. ౨. ౧౨౯.

కమ్మ(ని)విల్తుఁడు=ఇక్షుధన్వుఁడు, మన్మథుఁడు.

సీ. కన్నులవిల్తుఁడు కమ్మవిల్తుఁడు పచ్చవిలుకాఁ
డు చక్కెరవింటిజోదు. సాం. ని. దేవ. ౮.

ఉ. కమ్మనివిల్తుకోపుఁ జెనకం గలచక్కనిమో
హనాంగునిన్,గొమ్మరొ చూడవమ్మ ... ఉ.
హరి. ౪. ౧౧౫.

కమ్మవిల్లు=తియ్యనివిల్లు, చెఱకువిల్లు.

శా. ...కమ్మవిల్వంచి ముం,చె న్నించెన్ నిజశాం
బరీతమును రాజీవధ్వజుం డియ్యెడన్. కవి
రా. ౨. ౧౫౪.

జ: కమ్మకత్తి, కమ్మకసింద, కమ్మన, కమ్మరిమ్మ, కమ్మనీరు, కమ్మమూరియ, కమ్మపిల్లి, కమ్మపూఁత, కమ్మవడ, కమ్మవలచు.

కమ్మకట్టు. వి. (కమ్మ^1 + కట్టు) - వ్రాఁతయొడంబడిక ప్రకారము రాజునకు సాహాయ్యము సేయుసేన - సేనావిశేషము?

చ. దెసమొలవేల్పుసాహిణపుఁదేజీలు పోషక గే
హరక్షకుల్,విసువనికమ్మకట్టు మతి వింతజ
నంబుల బీతు గొల్పక,క్కసమగురక్క
సుల్ వనమృగంబులపాలిటి మృత్యురూప
ముల్,వెసఁ జనుదెంచె నత్తఱిని వేఁటకు గా
టపుసారమేయముల్. కవిరా. ౨. ౮౨.

చ. చెలువగు మైత్రిఁ గోయిలవజీరులఁ దుమ్మెద
కమ్మకట్టుమూఁకల గోరువంకరాదొరల గా
టపుఁజిల్కలకాల్బలంబులన్,నలినకలంబవీ
రబలనాథుఁడు చైత్రుఁడు తద్బలోచితో,
జ్వలలతికాకుటీపటలిఁ జక్కఁగఁ బాళెము
డించె నయ్యెడన్. చంద్రి. ౨. ౭౨.

ఉ. చేరదు కీర్తి గౌరవము చిక్కదు రాదు శు
భంబు పుణ్యముల్,నీఱగుఁ బాప మంటుఁ
బ్రజ నిల్వదు కొల్వదు కమ్మకట్టు వీ,రారులు
లెక్కగాఁ గొన రహర్దివసంబు విపత్పరంప
రా,భారము కొండలై పెరుఁగు బాపురె సత్య
ము లేనిపట్టునన్. వేం. పంచ. ౧. ౫౧౩.

కమ్మకత్తి. వి. (కమ్మ^3 + కత్తి) కుసుమాయుధము, పువ్వుబాఁకు.

ఆ. పెక్కు లేల మరల ముక్కంటిదయ కల్గి,క
మ్మకత్తి మనసుఁ గన్నవెట్టు,గండుదొంగ యె
పుడుఁ గర్పూరతిలక నీ,శివిమేను డెంకిపూ
[illegible] కుమ. ౩. ౭౮.

కమ్మకసింద. వి.(కమ్మ^3+కసింద)ఒకజాతికసింద. (దీనియాకు సువాసనకై కూరలలో వేయుదురు)

వ...కటివేఁపాకుపరిమళంబుతో సంబంధించు కమ్మకసిందగంధంబును గమ్మకసిందగంధంబుతోడం దార్కొను నేలకులసౌరభంబులును ...కాశీ. ౬. ౧౭౫.

కమ్మచ్చు. వి. (కమ్మి+అచ్చు.) అగసాలెవాఁడు బంగారు వెండి లోనగువానితీఁగ తీసెడి పనిముట్టు.

ఉ. హెచ్చినమైత్రిఁ బద్మినులకెల్ల ఘనాత్యయకారకుండు సొమ్ముప్పడంగఁ జేయుటకునై యలక్రౌంచనగంబుపేరికమ్మచ్చున నీడ్చుశర్వగిరియందలివెండిసలాకపిండు నా, వచ్చి మరాళమాలికలు వ్రాలెఁ గొలంకులఁ జక్రఘుంకృతిన్. ఆము. ౪. ౧౪౭.

సీ. తెలివివెన్నెలవెండితీఁగలు నిగిడించుచదలుకమ్మచ్చుబెజ్జము లనంగఁ. గీ...జొక్కులమరె. పారి. ౨. ౩౮.

కమ్మటము=కమటము.

(అగసాలెవానికుంపటి.)

మ. ప్రతిసూర్యుం డనుకమ్మటంబు మఘవద్బాణాసమన్కాఱు గో,హిత మన్పేరిటెయ్యాఁదుఁ గ్రోవి చపలోపేతాంతరాంభోదసం,తతి యస్మచ్చులసంచి కావి రనునిద్రాటీకము న్గన్పడన్, జతసొన్నారిబెడంగున న్దనరె వర్షావేళ విన్నంగడిన్. చంద్రా. ౪. ౧౬.

జ: కమ్మటీఁడు.

కమ్మటీఁడు. వి. (కమ్మటము+ఈఁడు.) అగసాలెవాఁడు, స్వర్ణకారుఁడు. (శ. ర.)

కమ్మతకా(గా)ఁడు=కమతకాఁడు.(కమ్మతము+కాఁడు.)

సీ. దేవాదులకడెంబు డిగిచి కమ్మతగానిపట్టికానికి మొలకట్టుచేసె. శుక. ౩. ౫౦. ఆం.భా. ౨. ౨౨౯.

కమ్మతము=కమతము.

(సేద్యము, సాగు.)

సీ. బేహార మాడింపఁ బెరిఁగినధనమునఁ గమ్మతంబులు పెట్టఁగా ధరిత్రి, నమరినధాన్యంబులమ్మించి...నా. పంచ. ౫. ౧౩.

(పొలము.)

సీ. కమ్మతంబులలోన గనులు ద్రవ్వించి బేహారమాడించి యన్యాయధనము, చౌరనీక...పి. శకుం. ౪. ౧౬౫.

జ: కమ్మతకాఁడు, కమ్మతీఁడు.

కమ్మతీఁడు=కమతీఁడు. (కమ్మతము+ఈఁడు.) (మందరగిరివర్ణనము.) సీ. సురరాజునకుఁ బాండుకరిఁ జేర్చుమరకాఁడు కల్పకంబులపంట కమ్మతీఁడు. మనుచ. ౫. ౪౬.

గీ. నమ్మిక వసంతుఁ డనుపేరికమ్మతీఁడు,నెఱయ నెల్లెడ వలరాజుకఱవు దీఱ,నౌర యామని పచ్చె నాహా యటంచు,జగము తనియంగఁ బుష్పమంజరులు పండె. రామా. ౧. ౧౮౭. ఆం. భా. ౨. ౨౨౯.

కమ్మన. విణ. (√కమ్మ^3-క. కమ్మగ, కమ్మనె.)కమ్మనిది.

లయగ్రాహి. కమ్మనగువిల్లుఁ బువుటమ్ములును బట్టి వెలయ స్మరుఁడు పువ్వులరథమ్ము వెస నెక్కెన్. వీర. ౨. ౨౯.

వి. ౧. కమ్మఁదనము. ౨. మాధుర్యము. ౩. సౌరభము, సువాసన. (శ. ర.)

కమ్మనిమ్మ. వి. (కమ్మ^3+నిమ్మ) నిమ్మపండువంటివర్ణముగలకిత్తిలి, తియ్యనిమ్మ, శర్కరాంకము. (శ. ర.)

కమ్మనీరు. వి. (కమ్మ^3+నీరు) పన్నీరు, హిమాంబువు.(చూ. వసు. ౩. ౧౮౭.)

ఉ.భావము పల్లవింప నొకపంకజలోచన వ్రాసె
నొక్కల,జ్జావతి మించుగుబ్బవలిచన్నులపై
మకరీకలాపముల్, వావిరిఁ గమ్మనీరు మృగ
నాభిరసంబున మేళవించి. నైష. 3. ౧౦౨.
రా. వి. 3. ౭౬.

౨. మకరందము.

మ. ఉరుశక్తిన్ మధుమాసదోగ్ధ పిదుకన్ జ్యో
త్స్నాగవీచంద్రమ, స్స్ఫురదూధః ప్రవిము
క్తమైననిబిడజ్యోత్స్నాపయఃపూరమున్,
విరియంబాఱినగొజ్జెఁగల్ గురియ మున్నీరై
నయక్కొమ్మనీ,రు రహిం గూడిన నేర్పరించు
గములై రోలంబకాదంబముల్. ఆము. ౫.
౧౨౧.

కమ్మనూనియ(నె). వి. (√కమ్మ³) సువాసనతైలము.

ఉ...ముసలమ్మకు సైతము కమ్మనూనె మై,నంటి
నలుంగుతో జలకమార్చి యొసంగిరి ధౌతవ
స్త్రముల్. హర. ౨. ౭౯.

సీ. అతఁడు తైలాభ్యంగ మడిగినఁ బతి కమ్మనూ
నియఁ దెప్పించి మేను శిరము,నభ్యక్తములు
సేయ...భార. అను. ౨. 3౦౭.

కమ్మపంజో=పంజోలకమ్మ. వి. (కమ్మ¹+పంజు)-రత్నములు కూర్చుటచే దివటీవలె వెలిఁగెడుకమ్మ-రత్నములు చెక్కినకమ్మ,రత్నతాటంకము.

వ...బుగ్గలం దగ్గలికనూపుకమ్మపంజులవజ్రపుం
జకచకల నకనకలు వీడుకొలిపి...మిటమి
టం గాయుదట్టంపుఁబండువెన్నెల...మను
చ. 3. ౨౭. రా. వి. 3. ౧౨౮.

కమ్మపిల్లి. వి. (కమ్మ³+పిల్లి) గంధమార్జాలము, పునుఁగుపిల్లి.

గీ. కమ్మపిల్లులపిల్లలు కారుకోళ్లు, కన్ను దెఱవని
కస్తూరిగమిశిశువులు, పులులకూనలు భల్లూక
పోతకములు, నాదిగాఁ దెచ్చి పతి కుపాయ
నము లిచ్చి. పి. శకుం. ౧. ౯౭. ఆం. భా.
౨. ౭౮.

కమ్మపూఁత. వి. (కమ్మ³+పూఁత) పరిమళద్రవ్యలేపము, మైపూఁత, అంగరాగము.

సీ. మోముఁదామరతావి ముద మందుఁ బోక్రొత్త
బొజుఁగుకస్తురిచుక్కబొట్టు తేఁటి, చిన్నా
రిమేన వాసించుఁ బో పొరుగింటికలికిచుట్ట
ముఱొమ్ముకమ్మపూఁత. వేం. పంచ.3.౨౫౯.

కమ్మర. వి. ఇనుపపని చేసి బ్రతికెడుజాతి.

ఉదా: కమ్మరవాఁడు, కమ్మరది.

జ: కమ్మరము, కమ్మరి, కమ్మరీఁడు.

కమ్మరము. వి. (√కమ్మర) ఇనుపపని చేయువాని వృత్తి.

సీ. కమ్మర మన నయస్కారకర్మం బొప్పు...ఆం.
భా. ౨. ౨౭౮.

కమ్మరి. వి. (కమ్మర+ఇ.సం.కర్మారః.ప్రా.కమ్మారో. క.కమ్మఱ. త. కమ్మాళ.) లోహకారుఁడు, కమ్మరవాఁడు.

సీ. కమ్మరి కనుమరి కరుమలి యనఁగాను మీఱు
చుండును నయస్కారసంజ్ఞ. ఆం. భా. ౨.
౨౭౮.

గీ. సరగ మిన్నను కమ్మరి సంజకొలిమి,పెట్టుగాఁ
గాల్చి బంగారుమట్టువాలు, పదను వెట్టఁగఁ
గొనిపోయి పట్ట లేక,విడిచె ననఁ బ్రొద్దు పడ
మటికడలి మునిఁగె. యయా. ౨. ౬౭.

కమ్మరీఁడు=కమ్మరి. (కమ్మరి+ఈఁడు-స్వార్థమున)

ఆ. ఇనుము విఱిగెనేని యినుమాఱు ముమ్మాఱు,
కాఁచి యతుక నేర్చుఁ గమ్మరీఁడు, మనసు
విఱిగెనేని మఱి యంట నేర్చునా. వేమన.
౧. ౫౨.

వ...తెరువరుల గెలువం దరలుమరునకుం దఱి
యనుకమ్మరీఁడు వెరవునంజేసి యునిచినకఱ
కుటమ్ములగుంపులసొంపునం బెంపారుకలువ
క్రొవ్విరులును...నీలా. 3. ౧౦.

కమ్మరు=కమరు². (శ. ర.)

కమ్మరుబొందు. వి. రెండుగాఁడికమ్ములనడిమిబిగి బద్ద. (శ. ర.)

కమ్మరేఁగు=కమ్మరేను. వి. (కమ్మ³+రేఁగు) బదరీ విశేషము.

గీ. ... లకుచాఖ్య కమ్మరేఁ గనఁగ నక్క, రేఁగ నఁగ వెలయును ... ఆం. భా. ౨. ౪౫.(బ్రౌ, ప్రాఁత ప్రతిపాఠములు— ప్రకరణమును బట్టి ఆం. భా. లోని "లకుచ" శబ్దమునకు "బదరీ విశేషము" అనునర్థము చెప్పవలసియున్నది. కాని ఈయర్థము సంస్కృతనిఘంటువుల లోఁ కనఁబడదు.)

కమ్మరేను=కమ్మరేఁగు.(శ. ర.)

కమ్మవడ. వి. (కమ్మ³+వడ) భక్ష్యవిశేషము.

సీ. చక్కెరఁ బొరలించి చాలించురసదాళ్లు కడఁ ద్రుంచి యుంచినకమ్మవడయు. పాంచాలీ. ౪. ౫౯.

కమ్మవలచు. అ. క్రి. (కమ్మ³+వలచు) పరిమళించు, సువాసనగొట్టు.

గీ. ఆపురాణంబు గనఁ దెనుఁ గయ్యె నేనిఁ, జెప్ప నేర్చినకవియుఁ బ్రసిద్ధుఁ డేనిఁ, దెనుఁగును డికారమున మించు గనియె నేనిఁ, గుందనము కమ్మవలచినచంద మగును. జై. భా. ౧. ౧౭.

కమ్మి. వి. ౧. వస్త్రపుఁగమ్మి, బట్టయొక్క అంచు.

గీ. గజచర్మ మెన్నఁడో కాని నిచ్చలు గట్టుఁ బసిఁడికమ్ములపట్టుపచ్చడంబు. భీమ. ౧. ౧౧౫.

సీ. క్రొత్తకమ్ములతోడికూనలమ్మపటంబుఁ గటివి వ్వగా రెండుకట్లు గట్టి. వైజ. ౩. ౧౦౦. ఆం. భా. ౨. ౧౫౩.

౨. బండికంటికడకమ్మి, నేమి.

సీ. ఒకదిక్కు దోరగ ల్లొఱఁగి పైఁబడుదునో లొలఁగి కమ్ములు మ్రోయ ని[illegible] వే పఱతెంచి త్రొక్కుదునో... అని యాత్మఁ దలఁచు. ఆ. శకటులలఁ బెఱింగి ... హరి. పూ. ౫. ౧౬౨. ఆం. భా. ౨. ౨౦౨.

వ. పంద్రెండంచులు నాఱుకమ్ములును మూఁడు తొలులుం గలిగి...భాగ. ౫. ౨. ౭౧.

(మూ:- యస్యైకం చక్రం ద్వాదశారం షణ్నేమి త్రినాభి సంవత్సరాత్మకం సమామనంతి.)

౩. లోహశలాక, కడ్డి; లోహపుఁదీఁగ.

క. నెమ్మి గదా నడ తుమ్మెద, దొమ్మి గదా బెడఁగుఁగురులు తొలకరిమించుం, గమ్మి గదా మెయి మరుదో, దుమ్మి గదా తగినచూపు తొయ్యలికి బళీ. కుచల. ౩. ౨౯.

సీ. కమ్మి య టంచనఁగా లోహలత యొప్ప... ఆం. భా. ౨. ౩౦౦.

౪. నాసికాలంకారవిశేషము.

సీ. కుడిముక్కుఁగమ్ములు గురివెంద పేరులు ... నీలా. ౩. ౪౯.

౫. పేముబొద్దు. (శ. ర.)

కమ్మిఁదీయు=కమ్మచ్చునఁదీయు.

సీ. కమ్మిఁదీసినలీలఁ గనుపట్టునెమ్మేనిమిసమిసల్ గడు మిఱుమిట్లుగొలుప. సారంగ. ౨. ౪౨.

కమ్మితీయు=సన్నగిల్లు.

గీ. అంత మనసిజమంత్రితో యౌవనాఖ్య, రాజవర్యుఁ డుగ్రోజముల్ప్రబలునట్టి, కార్యములవల్ల బాల్యంబు కమ్మితీసె, దుర్గములు లేకయె ట్లొప్పు దొరతనంబు. పార్వ. ౨. ౨౪.

కమ్మినూకు=కమ్మచ్చునఁదీయు.

సీ. కమ్మినూకిన నూత్నకలధౌతమునుబోలెఁ జక్కంగ నిక్కి మైసొక్కుమానె....గీ. కాలకంఠుండు త్రిపురసంతుష్టయ మొనర్ప, నెక్కువెట్టినయపుడు భోగీశ్వరునకు. భీమ. ౪. ౧౩౦.

జ: కమ్మచ్చు, కమ్మిబండి.

కమ్మిబండి. (కమ్మి+బండి) వి. కమ్మివేసినమ్రానిచక్ర

కమ్మిరించు. స. క్రి. (√కమ్ము?) మూయు, కప్పు.

సీ. నిగిడిపూరేకుబాగుగఁ గత్తిరించినగడ్డంబుకో
న ఱొమ్ముఁ గమ్మిరింప. నైష. ౭. ౯౩.

కమ్ము. వి. (√క్రమ్ము?) కప్పు.

సీ. నీకుల్కుఁజెం డ్లేవి పైకమ్ము దప్పించు పైకమ్ము
దప్పనే చేకొనంగ. బిల్హ. ౧. ౮౧.

కమ్మునీరు. వి. చలువచేసినబట్టలుతడుపుటకుపయోగించెడునీలిమందునీరు. (బ్రౌ.)

గీ. కమ్మునీరన నుపజలాఖ్యగఁ జెలంగు. ఆం. భా.
౨. ౩౦౧.

కమ్మెరాకు. వి. (కమ్మెర+ఆకు). కారముగలనల్లతములపాకు. (శ. ర.-కమ్మేరాకు. బ్రౌ.)

కమ్ర. సం. వి. ఆ. స్త్రీ. కళ, చబుకు. (కే. ని.)

కమ్రము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కాముకము, మైథునేచ్ఛగలది. ౨. మనోహరమైనది, ఇంపైనది.

కయి^{1}=కై^{1}.

(చేయి)

మ. ఒకక్రొవ్వాఁడిలకోరి సింగిణి నసం బొప్పా
రఁ గీల్కొల్పి వా,నికయిం గ్రాలెడువిల్లు
ద్రుంచి...అచ్చ. రా. యు. ౮౯౩.

జః కయికట్టు, కయికానుక, కయికోను, మొ.

కయి^{2}=కై^{2}. (కు+అయి.)

(నిమిత్తము.)

చ. గొనకొన నేరఁడయ్యె నినుఁ గూడ సుయో
ధనుఁ బట్టి యట్టిక,ర్ణునకయి నీకు నేటికి మ
నోవ్యథఁ బొండఁగ నిట్లు పుత్రకా. భార.
శాం. ౧. ౩౯.

(షష్ఠ్యర్థకము.)

చ....నీ వీఁకఁబట్టనస్థలం,బునకయి పొమ్ము రా
జానకుఁ బోలునె యాశ్రమవాసఖిన్నతల్.
కువల. ౮. ౯౩.

కయి^{3}=కై^{3}. వి. (సం. కవిః.) కవి.

సీ. కబ్బపునేఁతరి కయి కైసరుఁడు మాటలల్లువాఁ
డను పేళ్లు చెల్లుఁ గవికి. సాం. ని. మాన. ౬.

కయిక=కైక.

కయికట్టు=కైకట్టు. (కయి^{1}+కట్టు.)

కయికలవాఁడు=కైకలవాఁడు. (కయి^{1}+కలవాఁడు.)

కయికానుక(న్క)=కైకానుక. (√కయి^{1}) (రాజాదులఁ జూడఁబోనపుడుకొనిపోయెడు ద్రవ్యము, ఉపాయనము.)

ఉ....విశేషభూషణో,ద్భాసితచిత్రచేలము
పారముగాఁ గయికాన్క చేసి ... శుక. ౬.
౪౦.

కయికానము=కైకానము. (√కయి^{1})

కయికూడు=కైకూడు. అ. క్రి. (√కయి^{1}) సంభవించు.

ద్వి. పురపురఁ బొక్కుచుఁ బుత్రశోకంబు,క
యికూడి భూపాలుగర్భంబునందుఁ, జెయిఁ
జెట్టికలఁచినచేష్టతోడుతను...ద్వి. సారం
గ. ౩. ౧౦౧ పా. ౮ పం.

కయికొను=కైకొను. (√కయి^{1}.)

(పొందు, చెందు.)

ఉ. ఆయుధధార ముంచి రుధిరారుణచందనకర్ద
మంబునఁ, గాయము నించి శాతవిశిఖప్రస
వావళి పై నిగిడ్చి దై,తేయులు శౌరిచేత నతి
తీవ్రముగాఁ గయికొండ్రు ముక్తి స్వా,ధ్యా
యతపోమఖక్రియలు వాల్చినధన్యులకంటె
ముందఱన్. ఉ. రా. ౫. ౧౪౫. పసు. ౩.
౧౬.

(లక్ష్యపెట్టు.)

ఉ. కొండకిరాతుఁ డంచుఁ గయికోక యసంగ

శభాషణంబు లు,ద్దండత నాడితిన్‌... హర. ౭. ౧౦౦.

(చేపట్టు.)

క. కడువేడ్కతోడ నీకుం,గొడు కయ్యెడునంత
కంటెఁ గోర్కియుఁ గలదే, జడుఁ డనక
నన్నుఁ గయికొని, గెడ సేయుము నన్నుఁ
గార్తికేయునితోడన్‌. ఉ. హరి. ౫. ౧౩.

కయికోలుపు=కైకోలుపు. (√కయికొను.)

కయికోల=కైకోల. (కయి^{1}+కోల)

కయిక్కోలు=కైక్కోలు. (√కయికొను.)

కయిచాఁపులు=కైచాఁపులు. (కయి^{1} + చాఁపులు.)

కయిచెఱ=కైచెఱ. (కయి^{1}+చెఱ.)

కయిజా=కైజా.

కయిజామోర=కైజామోర. (కయిజా + మోర.)

కయిజీతగాఁడు=కైజీతగాఁడు. (కయిజీతము+కాఁడు.)

కయిజీతము=కైజీతము. (కయి^{1}+జీతము)

కయిజో=కైజో.

కయిత=కైత. వి. (సం. కవితా. ప్రా. కయిత.) కవిత్వము.

జ: కయితగాఁడు.

కయితగాఁడు=కైతగాఁడు. (కయిత+కాఁడు.)

కయితప్పు=కైతప్పు. వి. (కయి^{1}+తప్పు)

కయిదండ=కైదండ. వి. (కయి^{1}+దండ) హస్తావలంబము, చేయూఁత; ఊఁత.

చ. అలసితి విందుబింబముఖి యక్కటా యంగ
ము చెమ్మరించె గు,బ్బల అవి కేల మాన్పు
కటిభార మిఁకన్‌ గయిదండ గొమ్ము...ఉ.
రా. ౬. ౬౬.

చ...నవ్వుచుఁ దద్బలదైత్య [illegible]

దండ గొంచు గిరిశప్రముఖాఖిలలోకపాల
కుల్‌,క్రమమునఁ జేరి కొల్వ ... పారి. ౩.
౪౦. చంద్రి. ౨. ౫.

చ. చలువలపుట్టినిండ్లు నవసౌరభలక్ష్ముల కంతరం
గముల్‌, మెలఁపులకు న్నివాసములు మెచ్చు
లచేరుగడల్‌ విరక్తతా,కలనల కొత్తుకోళ్లుత
మకంబులకుం గయిదండ లామనిన్‌, మల
యుచు వచ్చె గంధగిరిమంథరబంధురగంధ
వాహముల్‌. కవిక. ౪. ౧౨.

కయిదు=కైదు. వి. కైజు, పక్షివిశేషము.

ఉ. దూఁకము గాఁగ నేఁగుకయిదుం గని డేగట
మీఁదనుండియున్‌,దావునఁ దారి...చంద్రా.
౨. ౧౦౩. (శ. ర. పా.)

కయిదువ(వు)=కైదువ.

కయిప(వ)డు=కైపడు. (కయి^{1}+పడు.)

కయిపదము=కైపదము. (కయి^{1}+పదము.)

కయిపు(వు)=కైపు.

కయిముడి=కైముడి. (కయి^{1}+ముడి.)

కయిమోడుపు(డ్పు)=కైమోడుపు. (కయి^{1}+మోడుపు.)

కయిరఁడు=కైరఁడు.

కయిరవడి=కైరవడి.

కయిలాగు=కైలాగు. (√కయి^{1})

(హస్తావలంబము, చేయూఁత.)

చ....గద్దియ డిగ్గి యందఱు,న్వీడివల కంపి పూర్వ
సరణిన్‌ హరిగల్గుడంగ జెట్లు వెం,బడిఁ
గయిలా గొసంగఁ దెలిపావలు మెట్టి యొయా
ర మేర్పడన్‌. కువల. ౨. ౪౭.

కయిలాట=కైలాట.

జ: కయిలాటకత్తె, కయిలాటకాఁడు.

కయిలాటకత్తె(త్తియ)=కైలాటకత్తె. (√కైలా

http://telugutthesis.com

కయిలాటకము=కైలాటకము.

కయిలాటకాఁడు=కైలాటకాఁడు. (కైలాట+కాఁడు.)

కయిలాటము=కైలాటము. (√కయి^{1})

కయిలాసకి=కైలాసకి.

కయిలు=కైలు.

జ: కయిలుదారుఁడు.

కయిలుదారుఁడు=కైలుదారుఁడు. (√కయిలు)

కయివడి=కైవడి. (కయి^{1}+వడి)

కయివడిముస్తె=కైవడిముస్తె.

కయివసము=కైవసము. (కయి^{1}+వసము)

కయివారపుఁజెయ్యి=కైవారపుఁజెయ్యి. (కయివారము^{1}+చెయ్యి.)

కయివారము^{1}=కైవారము^{1}.

ఉ...దౌ,వారికకోటి దాఁటి కయివారపువారి నదల్చి కిన్నరీ,చారణగానముల్ గలఁచి సమ్ముఖమంది భయంబు నందుచున్. ఘటికా. ౨. ౬౭.

ఉ. వందిజనంబు గ్రమ్మి కయివారముఁ జేయఁగ ...ఉ. హరిశ్చ. ౪. ౧౧౩.

జ: కయివారపుఁజెయ్యి, కయివారి.

కయివారము^{2}=కైవారము^{2}.

కయివారి=కైవారి. (కయివారము^{1}+ఇ)

కయివీఁగు=కైవీఁగు. (కయి^{1}+వీఁగు.)

కయివా(వ్రా)లు=కైవాలు.

(వంగు, ఒఱగు.)

ఉ. వాడినమోముతోడఁ గయివాలినచూపులతోడ...వచ్చెఁ గి,గ్గాడియుఁ బోలెఁగామగవి గాఁడిఁగలయ్యె నృపాలుపీటికిన్. సుద. ౩. ౪.

(పడు)

చ...క్రిం,దికిఁ గయివ్రాలుతత్సలిలనిర్మలధార ...ఆము. ౪. ౨౧.

జ: కయివాలుచు.

కయివా(వ్రా)లుచే(ల్చె)=కైవాలుచే. (√కయివాలు)

కయిసడలు=కైసడలు. (కయి^{1}+సడలు.)

కయిసేఁత=కైసేఁత. (√కయిసేయు.)

క. ఎడ్డెతనపుఁగయిసేఁతల, రడ్డులు నడచిరి పురస్సరద్భార్యముగా. పాండు. ౩. ౭౫.

కయిసేయు=కైసేయు. స. క్రి. (కయి^{1}+చేయు)

(అలంకరించు.)

చ. చెలువలు బాలనిట్లు గయిసేయఁగఁ బైదలి యోర్తు రాగ మం,త్రుల నలరించి ... వసు. ౫. ౧౨౩.

అ. క్రి. (అలంకారములుపెట్టు.)

చ. దినపరిణామలక్ష్మికిఁ బ్రతీచి తగన్ గయిసేయువేడుకన్. పారి. ౨. ౪౩.

కయ్య=క్రయ్య. వి. ౧. కాలువ; ఏఱు, నది.

సీ. కయ్య కాలువ యనఁ గనుపట్టుఁ గుల్య ... ఆం. భా. ౧. ౧౬౪.

(సముద్రుఁడు రామునితోననుమాటలు.) ద్వి. ఉప్పొంగి కయ్యల కొత్తి పెల్వరిసి, తప్పింపసమ్మారుతముఁ జూచి మ్రోయ. రం.రా.యు. ౩౧౦ పా. ౧౯ పం.

౨. కేదారము, పొలము.

సీ. మడి యనఁ గయ్య నానడుఁ గేదారంబు ...ఆం. భా. ౨. ౨౩౦.

కయ్యపుఁగ్రచ్చ, కయ్యాలక్రచ్చ. విశే. (√కయ్యము.) కలహశీలుఁడు.

ద్వి. గొడవగొట్టులు ముడివిడుపులు చాల,గడుసరుల్ కయ్యంపుఁగ్రచ్చలు పసిఁడి,వాఁపులు...వన్నెకత్తెలు వారవనితలు మఱియు.

పండితా. పురా. ౧౧౬ పా.

సీ. కయ్యాలక్రచ్చయి కాలుద్రువ్వుచు సదా
మందువాఁ డతిశాంతిమహితుఁ డయ్యె.
పాండు. ౪. ౨౧౦.

ద్వి. కయ్యాల క్రచ్చలై కడఁగి యీవచ్చు, ద
య్యాలముక్కులు దఱిగి దండింతు. ద్వి. హ
రిశ్చ. పూ. ౨౦౯౨.

కయ్యపుఁదిండి. వి. (కయ్యము + తిండి) కలహాశనుఁడు, నారదుఁడు.

గీ...కయ్యంపుఁదిండి, తపసికన్నాకు కతవిను
తపసిఁ జూచి, యిట్టు లను... అచ్చ. రా.
సుం. ౨. మల్లుపు. ౨. ౯౭.

కయ్యము. వి. (ప్రా. కయ్య.) యుద్ధము, పోరు; జగడము, కలహము.

ఉ. అంగఱు నింతకున్ బెనుకయ్యె మొన లేర్చి
చనంగ నెప్డు సం,క్రందనసూతి డగ్గఱియెఁ
గయ్యము సేయుట కప్పు డిమ్మగున్. భార.
విరా. ౪. ౧౯౪. ఆం. భా. ౨. ౨౨౨.

(వ్యవ)వాఁడు ఇద్దఱికునుకయ్యాలు పెట్టినాఁడు.

కయ్యమునకుఁ గాలుద్రువ్వు (దువ్వు, తాఁచు)=యుద్ధమునకు సిద్ధపడు; పోట్లాటకుసిద్ధమగు.

ఆ. కయ్యమునకు నెపుడుఁ గాలుద్రువ్వుదు కా
ర్య,గతికిఁ జొరవు...భార. విరా. ౪. ౨౦౮.

క. కుయ్యాడక నాయుండఱఁ,గయ్యమునకుఁ గా
లుదువ్వఁ గడఁగెను దీనిన్,దయ్యాలకు బలి
వెట్టెద, ప్రయ్యలుగా నఱికి యెల్లవారును
జూడన్. మొ. రా. సుం. ౮౦.

మ...నా,కమృగీనేత్రలమీఁదఁ గయ్యమునకుం
గాల్దాఁచులాగొప్పెడున్. కశా. ౧. ౪౨.

కయ్యమిచ్చు=పోరాడు.

చ...వే,వెలలుము కయ్యమి మ్మని సవేగసముద్ధ
తసింహనాదసం,కలితము గాఁగఁ బిల్చుట
యు గ్రక్కున వెల్వడియెన్ మహేంద్రుఁ
డున్. హరి. ఉ. ౪. ౧౬.

కయ్యాలగడుసు=యుద్ధమందు నేర్పరి.

క. అయ్యా పంతం బాడిన,యయ్యచ్చర యేమి
చేసె నమరేశ్వరుఁడున్, గయ్యాలగడుసు
తుది నే,మయ్యెం జెపు మన్న నతని కతఁ డి
ట్లనియెన్. కవు. ౧. ౨౦౫.

సండడికయ్యము = దొమ్మియుద్ధము, సంకులయుద్ధము.

వ. ఇవ్విధంబున నుభయబలంబులుం దలపడి సం
డడికయ్యంబునం గదిసి...ఉ. హరి. ౩. ౨౮.

జ: కయ్యపుఁగ్రచ్చ, కయ్యపుఁదిండి.

కయ్యర. వి. హీనజాతిమాత్రికము. (శ. ర.)

కర¹. వి. ౧. తరంగము.

సీ. కర డనఁ గడ లనఁ గర యనంగఁ దరంగ
యనఁదరఁగ యనంగ నల యనంగఁ,దెర య
నంగను వీచి పరఁగును...ఆం. భా. ౧. ౧౫౪.

౨. సేతువిశేషము.

సీ...కత్తువ కర గనిమ యనఁగ, సేతువిశేషంబు
చెలఁగును ... ఆం. భా. ౨. ౯.

౩. (క. కరె. తు. కఱె.) తీరము, దరి, గట్టు.

(శ్వేతద్వీపము) క. హరిభక్తి తేపగా దు,స్తర
సంసారాబ్ధిఁ గడచుసాధుజనులకుం, గరయై
దివిజగణనిరం,తరనిత్యానందమయపదస్థితి నె
సఁగున్. నృసిం. ౧. ౪౨.

కర². విశే. (సం. ఖరః) తీక్ష్ణము. (చూ. కరసాన.)

జ: కరసాన.

కరంకము. సం. వి. అ. పుం. ౧. కొబ్బెరబుఱ్ఱ. ౨. కమండలువు. ౩. కరండము, వక్కలాకుల పెట్టె. ౪. తల;తలపుఱ్ఱ. ౫. ఒకజాతిచెఱకు. ౬. కంకాళము, చర్మమాంసరహిత మగుఒడలి యెముకలగూఁడు. (వై. ని.)

కరంజకము. సం. వి. అ. పుం. కానుగు.

కరంజఫలము. సం. వి. అ. పుం. కపిత్థము.

కరంజము. సం వి. అ. పుం. కానుగు.

కరండము. సం. వి. అ. పుం. ౧. వెదురుమున్నగువానితోఁ జేసినపూలసజ్జ. ౨. కరాటము, బరణి. ౩. మధుకోశము, తేనెపెర. ౪. కత్తి. ౫. కారండవము, ఒకానొకపిట్ట, కన్నెలేడి. ౬. యకృత్తు, కాలఖండము, కారిజము.

కరండి. సం. వి. ఈ. స్త్రీ=కరండిక.

కరండిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. గరిడియ, వెదురు మొదలగువానితోఁ జేసినపూలసజ్జ. ౨. బరణి, కరాటము.

కరంబము. సం. విణ. (అ. ఆ. అ.) మిశ్రితము, కలుపఁబడినది. వి. అ. న. మిశ్రణము, కలుపుట. పుం. కరంభము, దధిమిశ్రితసక్తువు.

కరంబితము. సం. విణ. (అ. ఆ. అ.) మిశ్రితము, కలుపఁబడినది.

కరంభకము. సం=కరంభము.

కరంభము. సం. వి. అ. పుం. ౧. దధిమిశ్రితసక్తువు, పెరుఁగుతోఁ గలిపినపేలపిండి. ౨. వేఁచిన యవలు. ౩. పలువస్తువులు కలియఁగాఁబుట్టు పరిమళము. ౪. ప్రేంకణము, ప్రియంగువృక్షము. ౫. శతావరి, పిల్లపీఁచర.

కరఁగించు=కరఁచు. స. క్రి. (√ కరఁగు) కరఁగఁజేయు.

(మెత్తఁబఱచు.)

ఉ. చుట్టఱికంబునన్ మనసు సొచ్చి ననుం గరఁ
గించి వేఁడినన్, దిట్టతనంబు వోవిడిచి తీవ్ర
రణంబుకడంక దక్కినేఁ, బట్టినయాయుధం
బు పెడఁబాసినఁ గాని వధింపఁ బోలదు...
భార. భీష్మ. ౧. ౧౪౯.

(ద్రవింపఁజేయు.)

ద్వి. పరిపూర్ణచంద్రమః ప్రభ గరఁగించి కడు
నఁ బోసిరో కాక శంకరుని. ప్రభు. ౨. ౧౩
పా. ౧౩ పం.

కరఁగు. అ. క్రి. (క. కరంగు. త. కరై. తు. కరగుని.) ౧. ద్రవమగు, నీరగు; రూపఱు.

క. లోహమయదైత్యనగరీ, గేహంబులు హరశ
రాగ్నికీలాజ్వాలా, దాహమునఁ గరఁగి మూఁ
డు స, మూహములై పెద్దపెద్దముద్దలు న
య్యెన్. భీమ. ౪. ౧౪౧.

గీ. చెప్పకున్నఁ గోపించి యిషీక యెత్తి, చూలు
గరఁగంగ వైవంగఁ జూచె గురుఁడు. కాశీ.
౪. ౨౭.

సీ. వలరాచరాచవాఁ డలికాఱుకనువెచ్చఁ గ
రఁగినయలకనికరపుఁజోటు. మనుచ. ౨. ౯.

౨. (ప్రేమాదులచే) పరవశమగు.

చ. రమణభుజానిపీడనఁ గరంగినకాంతలవిస్ఫు
రన్నితం, బములఁ దలిర్చుసన్నవలిపంబులు
వీడియు జారవయ్యె...నృసిం. ౩. ౭౧.

సీ. మాతాపితృత్వాభిమానులై నీదెసఁ గరఁగుగో
పుఁడు గోపికయు సుకృతులు. హరి. పూ.
౬. ౧౯౮.

స. క్రి. కరఁగించు.

గీ. కుసుమబాణునిబాణముల్ గూడ నైదు, గరఁ
గి నేరమి వాటించి కరువు గట్టి, పోసి చేసి
చైతన్యసంపుటము దగ ఘ, టించిరో కాక
యిట్టిచేడియలు గలరె. భార. విరా. ౨. ౨౭.

ద్వి. రసము చేయఁగవచ్చు రాలు గరంగి. ద్వి.
హరిశ్చ. ఉ. ౧౩౨౦.

వి. కరఁగుట. (చూ. కరఁగుపడు.)

జ: కరఁగించు, కరఁగుపడు, కరఁచు.

కరఁగుపడు. అ. క్రి. (కరఁగు+పడు).

(పొవు, నశించు.)

వ...అంతరంగంబునం జెంగలించుకాతుకాంతరంబు కరఁగుపడ వెఱఁగుపడి యుద్వేగసమన్వితుండై...మనుచ. ౬. ౯.

కరఁచు=కరఁగించు.

(ద్రవింపఁజేయు.)

సీ. నిలిపి మూలాధారనిర్గతనిర్గుణధామంబు షడ్గ్రంథిదళనకారి,యై పోయి పరమాంబరామృతబింబంబు గరఁపఁగఁ దోడన తొరఁగుసోన. హరి. ఉ. ౫. ౧౬౪.

గీ. చెమట కింపురుషస్త్రీలచెక్కులందుఁ,గ్రమ్మి మృగనాభిపత్త్రభంగములు గరఁచె. హర. ౩. ౫౯.

(మెత్తఁబఱచు.)

ఉ. కడుఁ గఠినంబు లద్రులు జగంబున నందున సంభవించి పెం,పడరునినుం గరంప వశమా యని నన్నిపు డంటివేకదా,వడిఁ గనకాద్రిఁ జాపముగ వంచిననీకు హిమాద్రిజాతయా,పడఁతిఁ గరంచు టెంత యనుపార్వతి మెచ్చుశివుం దలంచెదన్. అప్ప. ౧. ౨౦.

(రూపఱఁజేయు.)

చ. కమలశరా నినుం జెఱపఁగా నియమించినఁ జేరి మూఁడుగా,ళ్లముసలికావునం దయలలాటవిలోచనకీలి నిన్ను ని,క్కముగఁ గరంప కుండె నని కాదె గిరీంద్రకుమారికావరుం, డమలినమంత్రదక్షసవనావని నాతనిఁ బాఱఁద్రోలుటల్. కువల. ౪. ౨౭.

(బాధించు.)

చ...బాలికన్,గరఁపఁగరాదె యేల ననుఁ గ్రాఁచెద రీమకరైణలాంఛనుల్. విజ. ౨. ౩. ౯.

కరక. వి. హరీతకి, కరక చెట్టు.

సీ. కరక యం చనఁగను బరఁగు హరీతకి...ఆం. భా. ౨. ౫౦.

గీ. ఆదివైద్యుఁ డతండు దుగ్ధాబ్ధిఁ బుట్టె,నమృతపూర్ణకుంభం బొకహస్తమునను, నంబుచరమును గరకకాయయును నొకటఁ, దాల్చి సాకారమైనశాంతరస మనఁగ. హర. ౮. ౭౩.

జ: కరకంచు, కరక్కాయ.

కరక. సం. వి. ఆ. స్త్రీ. వడగల్లు, కరకము.

కరకంచు. వి. (కరక+అంచు.) ౧. కరక్కాయ నీటితో వ్రాసినయంచు.

సీ. కరకంచువలిపంబు గట్టిగాఁ గాసించి వెలిత్రాడుగాస్పై బలియఁ జుట్టి. ద్వా. ౬. ౪౫. ఆం. భా. ౨. ౧౫౪.

౨. కరకంచువస్త్రము.

సీ. ముత్తేలపందిళ్లు నుత్తరగోగ్రహణంబులు కరకంచు నాఁచువన్నె,నిండువన్నెలు...గీ... మొదలుగా వల్వలు ధరించి ముదిత లపుడు. ప్రబంధ. ౨౬౨.

వ...కదంబకావులును గరకంచులును బొమ్మంచులును ముడుఁగుబొమ్మంచులును ముయ్యంచులును...ద్వా. ౩. ౧౭౭.

కరకంటకము. సం. వి. అ. పుం. చేతిప్రేలిగోరు. (త్రి. ని.)

కరకచము. సం. వి. అ. పుం. (జ్యోతి) యోగభేదము. (శనివారమునందు షష్ఠియు, శుక్రవారమునందు సప్తమియు, గురువారమునందు అష్టమియు, బుధవారమునందు నవమియు, కుజవారమునందు దశమియు, సోమవారమునందు ఏకాదశియు, ఆదివారమునందు ద్వాదశియు, తటస్థించినయోగము-వాచ.)

కరకచ్ఛపిక. సం. వి. ఆ. స్త్రీ. కూర్మముద్ర అను అంగుళిసన్నివేశము.

కరకణీ. వి. వేఁటాడుటకుపయుక్తమగు సాధనవిశేషము.

సీ. బలువిండ్లు బొట్టెకోలలు తోలుమాకులు గొరకత్తళమ్ములు కరకణీలు. గీ. నాదిగా వేఁటలకు యోగ్యమై తనరు,సాధనంబులు సవరించి...రుక్మాం. ౩. ౬౦.

కరకము. సం.వి. అ.పుం.న. ౧. కమండలువు. ౨. కొబ్బెరబుఱ్ఱ. పుం. ౧. కరక, వడగల్లు. ౨.దానిమ్మ¡. ౩. కరంజభేదము¡. ౪. మోదుగు¡. ౫. కోవిదారము¡. ౬. పొగడ, వకుళము¡. ౭. కరీరము, వెణుతురు¡. ౮. మామిడి¡. (వై. ని.)౯. పక్షివిశేషము.

కర(ఱ)కర¹(ఱ). వి. (క. త. కరకర) వ్రాయుట, నమలుట, పండ్లుగీఁటుట,కొఱుకుట మున్నగువానియందగు ననుకరణము.

(వ్యవ)వాఁడు కరకరమని గంటముతో వ్రాయుచున్నాఁడు. వేఁచినవరుగులు వాఁడు కరకర నమలుచున్నాఁడు. నమలునప్పుడు గారెలు కరకరలాడుచున్నవి.

చ. కరకర పండ్లు గీఁటుచుఁ నెగంబడి ముట్టెను
దుంగముస్తెలన్, నెరలిచి మేయుచున్ ...
చెన్న. ౨. ౨౦.

ద్వి. కొఱుక జిల్లన నేయి గురియుచు వేఁగి,కఱ
కఱ మనుచుండుఁ గారవేల్లములు. అ.మ.క.
౧. ౫౧పా. ౨౭ పం.

క. కఱక ఱనఁ బాఁపకుఱుకులఁ,గొఱికెడియొక
దుప్పిమెఱుఁగుఁగోలం గూల్చెన్.సుద. ౩.
౧౮౧.

గీ. అందుల కసూయఁ గరకర మంచు మిగుల,దు
ష్టకపటవిచారవంతుఁడు జయంతుఁ, డంత
కోపముఁ డౌరా సుమంతుఁ డనుచు,నంతకో
పముతో నుండు నాత్మలోన. సారంగ. ౩.
౧౨౭.

కరకరపడు=మండిపడు.

క. కరితురగస్యందనములుఁ, బరివారముఁ దెగిన
పిదపఁ బటురోషమునన్, గరకరపడుచును
నెదిరిన, ఖరకరవంశజుఁడు ద్రుంచె ఖరుని
శిరంబున్. మొ. రా. ఆర. ౧౫.

కర(ఱ)కర²(ఱ). క్రి. విణ. ద్రు. (సం. ఖరః.) తీవ్రముగా; అత్యంతము, మిక్కిలి.

వ. ప్రొద్దు కరకరం బొడిచి రాఁగా ...రామా.
౬. ౨౦౫.

చ. కఱకఱ మండుచున్...సమీర. ౪. ౧౨.

సీ. బిరుదులు పచరించి కరకర నెదిరించి చక్ర
పాతంబుల సమయువారు. హ. వరాహ. ౨.
౨౯ పా.

ద్వి. ఆకేతి బంధువు లాయింతిచూలు,కరఁగునో
యని కరకరఁ బొక్కిరంత. అ. మ. క. ౧.
౧౯ పా. ౬ పం.

చ. కఱటులు భూరుహాశ్మపశుకల్పులు మత్కృ
తిఁ బ్రస్తుతించినన్,గఱకఱఁ బోవనాడినను
గల్గవు నామది మోదఖేదముల్. వేం. పంచ.
౨. ౧౩౭.

క. లోఁగిటికి రానిరూపముఁ,గాఁగిటికిన్ రాని
పొందుఁ గారింపంగా,మూఁగినకుసుమశరం
బుల,చేఁ గఱకఱఁ గంది సతిపచిత్తంబం
తన్. ఉ. హరి. ౫. ౧౦౧.

కరకరి. వి. ౧. చలము, పట్టుదల.

సీ ...కరకరి చలము మచ్చర మనంగ,మాత్సర్య
సంజ్ఞలై మను ... ఆం. భా. ౧. ౧౩౫.

౨. ద్వేషము, స్పర్థ; ఈర్ష్య.

చ.గరిమఁ గళింగజంబు లగుగంధగజంబులకుంభ
రాజితోఁ, గరకరి పుట్టఁగాఁగలదు కామిని
నీవలిచన్నుదోయికిన్. నైష. ౫. ౧౩౨.

ద్వి. కరికరంబులతోడికరకరిం బెరిఁగి, కర మ
ద్భుతంబైనకరభోరుయుగము. ద్వి.సిం. భా
గ. ౩. ౪౭ పా.

చ...అతం డవమానము సేసి యాకృశో,దరి యె
ఱుఁగంగ నొండెడలఁ దత్పరుఁడై విహరిం
చు దానికిం,గరకరిఁ బొందియుండి యవుఁ
గా దన దాయమ గూఢచిత్తయై. దశకు. ౭.
౪౨.

౩. క్రౌర్యము.

చ.కరకరి గూఁటఁ గఱ్ఱ యిడఁగా మొఱవెట్టెడు

లీల బాలభాస్కరకరకాండకందళవిఘట్టన
నించుక వాయివడ్డతా,మర మొఱవెట్టి పెట్టి
పలుమాఱును వాకిలి దాఁటి యాఁగుచున్,
మొరయువిపంచి మీటుగతి మ్రోసి యళుల్
నెఱలెన్ గొలంకులన్. మనుచ. ౩. ౬౦.

కరకరిపడు=ద్వేషపడు.

క. హరిభక్తులై మహేశ్వరుఁ,బరువడి శివభక్తుల
య్యుఁబంకరుహాక్షుం,గరకరిపడి దూషించి
న, నరు లేఁగుదు రుగ్రమైననరకంబునకున్.
పద్మ. ఉ. ౨. ౧౨.

చూ: కరకరించు.

కరకరించు. అ. క్రి. (√కరకరి)స్పర్థవహించు.

గీ. అటుల వాఁడది హెచ్చని యాడుచుండ,
వేఱొకఁడు వచ్చి వానిపైఁ గరకరించి,
యిదియె దొడ్డని పల్కెనే యీగరాను,
నాచెయిని జూడు మటువెన్కఁ దోఁచు నీ
కు. పార్వ. ౬. ౭౦.

కరకనా. విశే. (సం. కర్కశమ్.) కఱకు.

ఉదా: కరకనా నేల. (శ. ర.)

కరకాంభస్సు. సం. వి. స్. పుం.-కరకవలె చల్లని నీరుగలది-నారికేళము, టెంకాయచెట్టు.(త్రి. ని.)

కరకాసారము. సం. వి. అ. పుం. శిలావృష్టి, వడగండ్లవాన.

కరక్కాయ. వి. (√కరక) కరకచెట్టుకాయ. (శ. ర.)

(వ్యవ) వానినోట కరక్కాయ గొట్టినాఁడు.

కరగసము. వి. (సం. క్రకచః. ప్రా.క. కరగస)ఱంపము, క్రకచము (శ.ర, బ్రౌ.)

ద్వి. కరగసంబులఁ ద్రెంచి కత్తులఁ గోసి,గొఱ
పంబులను దుస్సి కొఱవులఁ జూఁడి. రం.
రా. ఉ. ౫౨ పా. ౧ పం. ('కరకసము'ము
ద్రి. పా.)

కరగోడ. వి. వెలుగునాటుటకై పొడిమట్టితో నేర్పఱచినగోడ, కోరడి. (శ. ర.)

కరగ్రహణము. సం. వి. అ. న=కరగ్రహము.

కరగ్రహము. సం. వి. అ. పుం. ౧. పన్నుపుచ్చుకొనుట. ౨. పాణిగ్రహణము, పెండ్లి.

కరఘర్షణము. సం. వి. అ. పుం. కవ్వము,తరిగోల.

కరఘర్షి. సం. వి. న్. పుం=కరఘర్షణము.

కరచ్ఛద. సం. వి. ఆ. స్త్రీ. సింధూరపుష్పి*.(జాఫరాచెట్టు.)

కరచ్ఛదము. సం. వి. అ. పుం. టేఁకుచెట్టు.

కరజము. సం. వి. అ. పుం. ౧. నఖము, గోరు. ౨. కరంజము, కానుగు*. ౩. వ్యాఘ్రనఖము, పులిగోరుచెట్టు.

కరట. సం. వి. ఆ. స్త్రీ. అఱ్ఱి, ప్రయాసముచే పిదుకఁదగినయావు.

కరటము. సం. వి. అ. పుం. ౧. ఏనుఁగుచెక్కిలి. ౨. కుసుంభవృక్షము. ౩. కాకి. ౪. వాద్యవిశేషము. ౫. నవశ్రాద్ధము,ఏకాదశాహాదిశ్రాద్ధము. ౬. బిల్వము, మారేడు*. ౭. కుంకుమపువ్వు. (శే. ని.)

కరటి. సం. వి. న్. పుం-పెద్దగండస్థలములుకలది-ఏనుఁగు.

కరటుఁడు. సం. విశే. (అ.ఆ.అ.) ౧. నాస్తికుఁడు. ౨. నింద్యజీవి.

కరటువు సం. వి. ఉ. పుం. పక్షివిశేషము, పెద్దకొక్కెర.

కరడము. వి. అల, తరంగము, కరడు.

సీ. కాంతాదిసుఖము సైకతవేదికాస్థలి కందర్ప
వికృతులు కరడములును...కాఁగ. గీ. సమ
ధికం బైనసంసారజలధియందు. భీమ. ౫.
౨౧౦

కరడు¹. వి. (బ. కరడులు, కరళులు, కరళ్లు) తరంగము, అల.

సీ. కరడు లేనట్టిసాగరముచందంబున నత్యంత గంభీరమై వెలుంగు. వా. రా. ౨. ౧౦౭. (కరుడు-ముద్రి.)

సీ. గగనంబుతో రాయుకరడులు గలజలం బివురఁబాఱినమహార్ణవము కరణి. భార. ద్రో. ౨. ౧౨౬.

గీ...కరళులఁ దేలి చనుచు. నిర్వ. ౮. ౪౯.

ఉ...కరళ్లచాఁటుతో...వరాహ. ౮. ౧౬.

కరడు². వి. పక్షివిశేషము.

సీ. కూఁకటికువ్వ కుటాకు కళ్కు కరడు...గీ. అనఁగ నిట్లని పక్షిభేదాఖ్య లలరు. ఆం. భా. ౨. ౯౮.

క. ... కలవింకము కంకణంబు కహ్వము కరడున్, గలరవము కనకభుక్కును, గళుకును గంకమును గాకి కక్కెర కైదున్. ప్రబంధ. ౨౩౦. (కరుడు-ముద్రి)

కరణకమ్మలు. వి. బ. ఒకశాఖబ్రాహ్మణులు. (శ. ర.(

కరణత్రాణము. సం. వి. అ. న-హస్తాదీంద్రియములచే రక్షింపఁబడునది; నేత్రాదీంద్రియములను రక్షించునది-తల. (కల్ప.)

కరణము. వి. (సం. కరణః. త. కర్ణమ్.) గ్రామపులెక్కలు వ్రాయువాఁడు, గణకుఁడు, కరణికుఁడు.

క. ధరఁ గవిఘటమాన్యంబుల, హరణము గా లెక్క కవిలె నంటించెడి యా, కరణముపేరు సపిండీ, కరణము గద... కవిచౌ. శ. ౪౫.

వ...కరణాలు...దా. శా. ౪. ౧౧౦౧.

సీ. అలరును గరణ మంచన లెక్కవాఁ డన గణకాభిధానంబు...ఆం. భా. ౨. ౧౮౭.

కరణము. సం. విణ. (అ. ఈ. అ.) చేయునది, చేయుటకు సాధనమైనది. వి. అ. న. ౧. చేత, వ్యాపారము, పని. ౨. వాణిజ్యము. ౩. ఇంద్రియము. ౪. దేహము. ౫. సాధనము. ౬. పరమాత్మ. ౭. (వ్యాక) సాధకతమమైనది. ౮. కారణము. ౯. (సంగీ) గీతభేదము; తాళభేదము. ౧౦. నృత్యభేదము. ౧౧. వ్యవహారనిర్ణయసాధన మగుపత్త్రము సాక్ష్యము, మొ. ౧౨. పూఁత. ౧౩. క్షేత్రము; పొలము. ౧౪. (యోగ) ఆసనము. ౧౫. రతిబంధము. ౧౬. (జ్యోతి) బవాది. (ఇవి ౧౧. బవ, బాలవ, కౌలవ, తైతిల, గరజి, వణిక్కు, భద్ర, శకుని, చతుష్పాత్తు, నాగవము, కింస్తుఘ్నము.) ౧౭. ఒకానొక దేశము.

ఉ. వీఁ డిదె తెల్లనాకులను వీడెముసేయుచు వీథి వచ్చుచు, న్నాఁడు మదించి తిండి తిని నాఁడుచుమీ యిటమీఁద నేడకో, తేఁడఁగఁ బోయెడిం గరణదేశపుజాణగ నుండఁ బోలు నీ, బాఁడు పణోపహారపరిపాటి గనుంగొనవచ్చు వీనిచేన్. క్రీడా. ౧౫౯.

౧౮. కాయస్థుఁడు. (వీనివృత్తి లెక్క వ్రాయుట); లెక్క వ్రాయువాఁడు.

గీ. ముదుకరలపాగయును బాహుమూలమందుఁ, గసిలె చర్మపుటొఱలోనికత్తిగంట, మలఁతినీర్కావిదోవతు లమరఁ గ్రామ, కరణమే తెంచి రెడ్డిచెంగట వసించె. శుక. ౨. ౪౧౬.

కరణాధిపుఁడు. సం. వి. అ. పుం. ౧. జీవుఁడు. ౨. ఇంద్రియాధిష్ఠానదేవత.

కరణి. వి. విధము, రీతి, చందము.

సీ. హయములఁ జెండాడ నరుగుచోట్లను లేళ్ల గమిఁ గిట్టుకోల్పులికరణి యొలయు. గీ... ఆశల్యునందు. భార. శల్య. ౧. ౨౩౨.

క. తరణి వొడిచి తమము నెఱచు, కరణిని లోకమునఁ గల్గుకల్మష మెల్లన్, ధరణిపతి

http://telugthesis.com

ధర్మ మార్మ,స్ఫురణంబునఁ జెలుచు విమల
బోధనచరితా. భార. శాం. ౨. ౧౬౦.

గీ... రెండవవేల్పు తాని,కరణిఁ గొలువున్న దొ
రఁ బొడగాంచి యపుడు. నీలా. ౨. ౫౦.

కరణివోలెఁ=కరణిఁ, విధముగా.

సీ. పూర్వదిక్సతి కతిస్ఫురణతో నుతసుధాకర
రేఖ యుదయించుకరణివోలెఁ, ద్రిదివంబు
నందు సమ్మద మొందఁ గల్పలతాంకుర ముద
యించునట్లువోలె.ఆ... మేనక కుదయించె,
రాజవదన శైలరాజకన్య. కు.సం. ౩.౨౮౨.

కరణికము. వి. కరణముయొక్క పని, గణకవృత్తి.

గీ. బ్రదుకుఁబొద్దుల జనులకు నుదుటూకుఁ,గవి
లెను లిఖింప నేర్చినకరణికంబు, గరిమ నొ
ప్పారు ధాత జగద్విధాత.ఘటికా. ౧.౨౨.
ఆం. భా. ౨. ౧౯౮.

కరణికుఁడు=కరణము.

ద్వి. బిగువుగాఁ జెంపఁ దోఁపినబలపములు, తగ
నలవడఁగ నత్తిటఁ గరణికులు, చను దెంచి
నిలిచి హస్తములు మోడ్చుటయు. ద్వి. పర
మ. ౬. ౫౧౯ పా. ౬ పం.

కరణీయము. సం. విణ. (అ. ఆ. అ.) కర్తవ్యము, చేయఁదగినది.

కరణుఁడు. సం. వి. అ. పుం. శూద్రస్త్రీకిని వైశ్యనకును బుట్టినవాఁడు.

కరతలము. సం. వి. అ. పుం. అఱచేయి.

కరతలామలకము. సం. వి. అ. న. అఱచేతిలోని యుసిరికకాయ. (ఇది ఒకరు తెలుపనక్కఱలేకయే తనంతటనే స్పష్టమగుదానికి ఉపమానముగాఁ జెప్పఁబడును.)

కరతాళము. సం. వి. అ. న. ౧. చప్పట. ౨. చేతులతో వాయించుతాళము, వాద్యవిశేషము.

కరతాళి. సం. వి. ఈ. స్త్రీ. ౧. చప్పట. ౨. చేతులతో వాయించుతాళము.

కరతాళిక. సం. వి. ఆ. స్త్రీ.=కరతాళి.

కరతిత్తి. వి. (సం.కరదృతిః.) తములపాకులుమున్నగునవి యుంచుకొనెడుచేతిసంచి.

ద్వి. అఱువుదోవతియుఁ బంచాంగంబు ముష్టిఁ,
బఱఁగినకరతిత్తి పత్త్రాలసంచి. ద్వి. హరిశ్చ.
ఉ. ౫౦౩పం.

గీ. క్రముకభంగపరంపరాకలిత మయిన, వన్నె
కరతిత్తి మేఖలాపల్లి నిడికి. వేం. పంచ. ర.
౨౦౮. (చి. ని. పా.)

కరతోయ. సం. వి. ఆ. స్త్రీ. సదానీర,ఒకానొకనది.(ఇదిగౌరీవివాహకాలమందు హిమవంతునిచే ఈశ్వరునిహస్తమునఁ విడువఁబడినదానోదకమువలన నేర్పడినది.)

కరదివియ(వె)=కరదివ్వె. (శ. ర, చి. ని.)

కరదివ్వె(వ్వియ)=కరదియ. వి. (సం. కరదీపికా. ప్రా. కరదీవిఆ) కరదీక,దివటీ.

ద్వి. కరమునఁ బూనినఖడ్గ కాళ, మరుదుగాఁ
గరదివ్వెయై త్రోవఁ జ . ద్వి. హరిశ్చ.
పూ. ౧౯౫౬ పం.

కరదీపిక. సం. వి. ఆ. స్త్రీ. దివటీ.

శ్లో: వృద్ధస్య భార్యా కరదీపికేవ.

కరదుఁడు. సం. విణ. (అ.ఆ. అ.) ౧. పన్నుఇచ్చువాఁడు. ౨. చేయూఁతఇచ్చువాఁడు; అభయహస్తమిచ్చువాఁడు.

కరపక్క. వి.(త.కరైప్పోక్కు.)వన్నెతగ్గినకెంపు.

సీ. పద్మరాగాభిధ పరఁగుఁ గెంపన నది వన్నె
తగ్గినఁ గరపక్క యండ్రు.ఆం.భా.౨.౨౮౮.

కరపత్త్రము. సం. వి. అ. న. ౧. క్రకచము, అంపము. ౨. జలక్రీడ.

కరపత్త్రవంతము. సం. వి. త్. పుం. తాటిచెట్టు.

కరపత్త్రిక. సం. వి. ఆ. స్త్రీ. జలక్రీడ, చల్లులాట.

కరపర్ణము. సం. వి. అ. పుం. ౧. భిండావృక్షము, బెండచెట్టు. ౨. ఎఱ్ఱాముదపుచెట్టు.

కరపాని. వి. రోగవిశేషము, ఒకవిధమైన చిడుము. (గ్రా-చూ. కట్టుకరపాని.)

కరపాత్రము. సం. వి. అ. న. జలక్రీడ, చల్లులాట. (కల్ప.)

కరపాలము. సం=కరవాలము.

కరపాలి. సం. వి. ఈ. స్త్రీ. ౧. ఈటె,చిన్నకటారి. (కే. ని.) ౨. హస్తయష్టి, దుడ్డుకఱ్ఱ. (వాచ.)

కరపాలిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. ఈటె, చిన్నకటారి. ౨. చిన్నగదవంటిచేతికఱ్ఱ, దుడ్డుకఱ్ఱ.

కరపీడనము. సం. వి. అ. న. పాణిపీడనము, పెండ్లి.

కరపుచ్ఛె. వి. సోమకర్కటి🌳. (శ. ర.)

కరపుటము. సం. వి. అ. పుం. అంజలి, దోసిలి.

కరపృష్ఠము. సం. వి. అ. న. మీఁజేయి.

కరబదరము. సం.వి. అ.న. చేతిలోనిరేఁగుపండు. (ఇది 'కరతలామలకము'వంటిది.)

శ్లో. ...రామవృత్తం, కరబదరసమానం ప్రేక్ష్య
దృష్ట్వా ప్రతీచ్యాః. సం. చం. రా. బాల.౯.

కరబూజే. వి. (హిం. ఖర్బూజా)ఒకజాతిపండు. (శ.ర.)

కరభప్రియ. సం. వి. ఆ. స్త్రీ. క్షుద్రదురాలభ, తీఁటకసింద🌳.

కరభము. సం. వి. అ. పుం. ౧. మనికట్టుమొదలు చిటికనవ్రేలిమొదటిదాఁకఁ గలచేతివెలుపలిభాగము. ౨. ఒంటెపిల్ల. ౩. ఏనుఁగుగున్న. ౪. ఒంటె. ౫. నఖమనుగంధద్రవ్యము. ౬. గార్దభము, గాడిద.

కరభవల్లభము. సం. వి. అ. పుం. ౧. గోఁగు, పీలువృక్షము. ౨. వెలఁగ🌳.

కరభాదని. సం. వి. ఈ. స్త్రీ-కరభములచే తినఁబడునది-క్షుద్రదురాలభ,తీఁటకసింద🌳.

కరభువు. సం. వి. ఊ. పుం. చేతిగోరు.

కరభూషణము. సం. వి. అ. న. కంకణము, చేతికడియము.

కరమర్టము. సం. వి. అ. పుం.పోఁక🌳. (త్రి.ని.)

కరమరి. సం. వి. న్. పుం. బంది, చెఱసాలలోనున్నజనుఁడు. (వాచ.)

కరమర్దము. సం. వి. అ. పుం. కృష్ణపాకఫలము, కలివె🌳.

కరమర్ది. సం. వి. ఈ స్త్రీ. చిన్నకలివె🌳.

కరమాల. సం. వి. ఆ. స్త్రీ. అంగుళిపర్వమాల.(అనామికనడిమికనుపు ఒకటి, దానిక్రిందికనుపు రెండు, చిటికనవ్రేలిక్రిందికనుపు మూఁడు,దానినడిమికనుపు నాలుగు, దానిపయికనుపు అయిదు, అనామికపయికనుపు ఆఱు, నడిమివ్రేలిపయికనుపు ఏడు-నడిమివ్రేలినడిమికనుపును దానిక్రిందికనుపును మేరువుగా నెంచివిడువఁబడినవి-తర్జనిపయికనుపు ఎనిమిది, దానినడిమికనుపు తొమ్మిది, దానిక్రిందికనుపు పది. ఇట్లు లెక్కించుచు జపముచేయుదురు.)

కరము. అవ్య. (క. కరం) అత్యంతము, మిక్కిలి.

క. కర మిష్టము సేసితి మా,కరిసూదన దీన నీకు
నగు సత్ఫలముల్ ...భార. ఆది. ౧.౧౧౯.

గీ.కడిఁది పేర్గాంచి యాప్రోలు కరము మెఱయు.
అచ్చ. రా. బాల. ౩౨.

ఉ. వాన కరంబు దీఱుటయు ... ఉ. రా. ౧.
౧౦౪. (ఇట 'నిశ్శేషముగా' అని యర్థము.)

(కొన్నిపట్లవృత్తియందు 'ము' వర్ణలోపము వైకల్పికము. చూ. కరవాఁడి, మొ.)

జః కరవాఁడి, కరవేదన.

కరము. సం.విశ. (అ.ఈ.అ)-ఇది సమాసాంతము నందే యుపయుక్తము- చేయునది.(ఉదా:దుఃఖ

కరము, విద్య విత్తకరి.)వి. అ. పుం. ౧. హస్తము, చేయి. ౨. కిరణము. ౩. ఏనుఁగుతొండము. ౪. కప్పము, పన్ను. ౫.కరక,వడగల్లు. ౬.(గణిత) ౨౪ అంగుళములకొలత. ౭. హస్తనక్షత్రము. ౮. శ్వేతశాలి, తెల్లవరి†. ౯.హింస.౧౦.ముద్ర. ౧౧. విక్షేపము, చిమ్ముట. న. ౧.ఇంద్రధనుస్సు. (కే. ని.) ౨. అన్నము.(వై. ని.)

కరముక్తము. సం.వి.అ.న-చేతితో పట్టుకొని విసరి వేయఁబడునది-శక్తి, మొ.ఆయుధము.

కరరుహము. సం. వి. అ. పుం. చేతిగోరు.

కరవటము=కరాటము.వి.(సం.కరండః)బరణి; శీర్ణకరండము, ఒకవిధమైనబరణి?

గీ. పొదలి యొండొండ దివియును భువియు దిశలుఁ, బొదివికొనియెడిచీకటిప్రోవువలన, మిక్కుటంబుగఁ గాటుక గ్రుక్కినట్టి,కరవటంబన జగదండఖండ మమరె. నృసిం. ౩. ౮౦.

చ. దళి మగుచంద్రఖండములు దారలు సాంకవ మొప్పుపాణిపా,టల మగుదంతపుంగరవటంబు శశాంకుఁడు గుంకు మైనచీ,గలజిగి కెంపుగా బయటిరథ్యల నొప్పుదు రిందుకాంత వే,దులపయి సంధ్యయే బహుఁతఁ దోఁచె నసన్బరి గట్టివాల్సతుల్. ఆము. ౨. ౨౩.

సీ...భరణి మీఱును దార్పు బరణి డబ్బి,శీర్ణకరండంబు చెలఁగుఁ గరాటంబు కరవటం బనఁగను ... ఆం. భా. ౨. ౧౬౬.

కరవాఁక. వి. సముద్రపుగట్టునోరనుండెడిచెమ్మనేల. (శ. ర.)

కరవాఁడి. విశే. (కరము+వాఁడి.) మిక్కిలివాఁడియైనది.

గీ. ఔర కరవాఁడిచూపులయాఘుళంబు ...అనఁగ,నేరుపుల మింతు రప్పురివారసతులు. పాండు. ౧. ౧౧౭.

కరవాయి. వి. (క. కరవాయి). లోహకారుఁడు సుత్తెతోఁ బాత్రములను సాఁగఁ గొట్టునపుడు ఒత్తుడుగా వానిలోపలఁ జొప్పించెడి మొనవంపుదిమ్మెమొగపుఇనుపకమ్మి. (శ. ర.)

కరవాలము. సం. వి. అ. పుం. ఖడ్గము, కత్తి.

కరవాలిక. సం. వి. ఆ. స్త్రీ.=కరపాలిక.

కరవాలు. వి. (సం. కరవాలః. క. కరవాల, కరవాళ్. త. కైవాళ్) ఖడ్గము, కత్తి.

క. తివిరి కరవాలు సేకొని,ఱవఱవ లెసఁగంగ నత్తెఱవపైఁ జనుచో. అచ్చ. రా. సుం. ౫౮.

క... అ,వ్వాలుమగఁడు పలకయుఁ గర,వాలుం గొనుటయు నొకండు వడిఁ దునుమాడెన్. మార్క. ౮. ౧౦౮. ఆం. భా. ౨. ౨౧౪.

కరవీర. సం. వి. ఆ. స్త్రీ. మణిసిల. (కే. ని.)

కరవీరకందసంజ్ఞము. సం. వి. అ. పుం. తైలకందము, ఒకజాతికంది†.

కరవీరకము. సం.వి.అ.పుం. ౧. కరవీరము, గన్నేరు†. ౨. ఏఱుమద్ది, అర్జునము†. ౩. ఖడ్గము,కత్తి. ౪. గన్నేరువేరునుండితీయువిషభేదము.

కరవీరభుజ. సం. వి. ఆ. స్త్రీ. ఆఢకి, కంది†.

కరవీరభూష. సం=కరవీరభుజ.

కరవీరము. సం. వి. అ. పుం. ౧. కత్తి. ౨. గన్నేరు†. ౩. శ్మశానము,వల్లకాడు. న.గన్నేరుపూవు.

కరవీరి. సం. వి. ఈ. స్త్రీ. ౧. పుత్రవతియగుస్త్రీ. ౨. అదితి. ౩. మంచియావు.

కరవేదన. మి.వి.(కరము+వేదన)అధికదుఃఖము.

చ. మొదలనె ముద్దరా లగుట మోహభయంబునఁజేసి శ్రద్ధ యే,నదిదరిఁ బుణ్యతాపసవనంబులలోపల డాఁగి యున్నదో,వెదకుద మంతదాఁకఁ గరవేదన మానుము ...ప్రబోధ.

కరశాఖ. సం. వి. ఆ. స్త్రీ. అంగుళి, వ్రేలు.

కరశీకరము. సం. వి. అ. పుం. ఏనుఁగుతొండము నుండి చిమ్మఁబడునీటితుంపర, వమథువు.

కరశూకము. సం. వి. అ. పుం. చేతిగోరు.

కరసాన. వి. (√కర²-సం. ఖరశాణః. క. కరసాణె.) ౧. బాణములు మొనలుదువ్వగునని సానఁ బట్టెడుచక్రాకారమైనసాన.

ఉ. ...మరుసాయకముల్ గరసానఁ బట్టి...నిర్వ. ౬. ౪౩.

గీ. త్వష్ట చనుదెంచి లోకబాంధవుఁ గాంచి,
దేవి సంజ్ఞవిధం బెల్లఁ దెలియఁ జెప్పి, యతని
తీవ్రమయూఖసహస్రకమున, నెనిమిదవపా
లు కరసానఁ దునియఁ బట్టె. వి. పు. ౪. ౩౯.

౨. గంధముతీసికొనెడు చిన్నసాన.

సీ. కరసానఁ దిగిచినకలివెగందపుబొట్టు తిరికట్టు
కొని మోము దిరిగి యుండ. క్రీడా. ౨౨౬.

కరహాటము. సం. వి. అ. పుం. ౧. తామరదుంప. ౨. మంగ, పిండీతకవృక్షము.

కరా=కర². (చూ. కరామురకత్తి, మొ.)

జ: కరామురకత్తి, కరామురి, కరాచూరి, కరాపువు.

కరాంగణము. సం. వి. అ. న. కప్పము వసూలు చేయుచోటు.

కరాంబుకము. సం. వి. అ. పుం. నీటియుసిరిక†.

కరాఘాతము. సం. వి. అ. పుం. చేతిదెబ్బ, చఱపు.

కరామురకత్తి=కరామురి, కరాచూరి, వి. (√కరా-క. కరాచూరి. త. కైచ్చురికై.) ఖడ్గము, కత్తి.

సీ. డాకెలంకున సిరాజీకరామురకత్తి ... మను
చ. ౪. ౨౯.

కరామురి=కరామురకత్తి.

వ. ...కనకమేఖలాఘటితం బగు చేరుకరామురిమ
రకతంపుఁబిడిమెఱుంగులు...మనుచ. ౫. ౭౧.

కరాచూరి=కరామురకత్తి.

క. రాచూరితిమ్మవిభునిక, రాచూరిం దెగి నిరంత
రము నమరమృగీ, లోచనలమదవశాస్త్రా, లో
చనలం దవిలి వర్తిలుదు రభియాతుల్. రా
మా. ౧. ౬౧.

కరాటము=కరవటము.

(బరణి; శీర్ణకరండము, ఒకవిధమగుబరణి ?)

వ. ...మంచులకరాటంబులును...ప్రబంధ. ౭౯.

(కీర్తికాంతావర్ణనము.) సీ. పమ్మకాటుకకరాట
మ్ము ఘోరారిదుష్కీర్తిసంస్కృతగోదసీతలమ్ము.
చంద్రా. ౧. ౪౫.

గీ. బరణియుఁ గరాట మను పేళ్లు భరణి కమరు.
సాం. ని. స్థా. ౬౪.

సీ. శీర్ణకరండంబు చెలఁగుఁ గరాటంబు కరవ
టం బనఁగను...ఆం. భా. ౨. ౧౬౬.

కరాతుఁ. వి. మల్లబంధవిశేషము. మల్లుపు. ౩. ౬౯.

కరాపువు. వి. (√కరా)-కారముగలపువ్వు-లవంగము. (శ. ర.)

కరామర్దము. సం. వి. అ. పుం. కరమర్దము, కలివె†.

కరామ్లకము. సం. వి. అ. పుం. కరమర్దము, కలివె†.

కరారోటము. సం. వి. అ. పుం. అంగుళీయకము, వ్రేలియుంగరము. (త్రి. ని.)

కరాళ. సం. వి. ఆ. స్త్రీ. ౧. దుర్గామూర్తిభేదము. ౨. శారిబ, మామెన, సుగంధిపాల†.

కరాళము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. వెఱపుపుట్టించునది, భయానకము. ౨. ఎత్తయినది, తుంగము. ౩. దంతురము, మిట్టపండ్లుగలది. ౪. విశాలము. (కే. ని.) వి. అ. పుం. ౧. సర్జరసముతోఁ గలసిననూనె. ౨. ఒకానొక దంతరోగము ౩. కస్తూరీమృగము. న. ౧. చమురులో వేఁపఁబడిన సంబారు. ౨. కృష్ణతులసి†.

కరాళి. విణ. (సం. కరాళః.) ౧. దుష్టము, చెడ్డది

ఉ. వాలి ప్రతాపకేళిఁ గడువాలికరాళితనాన
నాన లో, మాలి విరాళి హేళిసుకుమారుని
మోహపుటాలి సైంద్రనీ,లాళిమదాళివేణి జ
వరాలి గ్రహింప...సమీర. ౩.౩. శుక. ౩.
౩౪౯.

౨. భీకరము.

గీ. కాళి యెక్కుకరాళిసింగంబునైన, మరపు
కోఁగల మొకయింతమందు పెట్టి. వరాహ.
౪. ౭౫.

జ: కరాళించు.

కరాళి. సం. వి. ఈ. స్త్రీ. అగ్నిజిహ్వాలలో నొకటి.

కరాళించు. అ. క్రి. (√కరాళి) అఱచు, బొబ్బరించు; గద్దించు; సకిలించు; మొఱుఁగు.

వ. అని భర్జించుచున్న దేవయానిపలుకులు విని
కరాళించి మ్రోఁగుచున్న భుజంగిచందంబున
నిట్టూర్పులు నిగిడించి పెదవులు గొఱుకుచు
శర్మిష్ఠ యిట్లనియె. భాగ. ౯. ౫౨౦.

వ...పయఃపారావారమధ్యంబున నమృతాహర
ణార్థంబు దిరుగుమహామందరంబు తెఱంగున
మహాభీకరంబు గాఁగఁ గలఁచి కరాళించి
...అగ్గణరాజకంఠీరవుండు...వీర.౪.౧౦౭.

ద్వి. కాలకౌశికుఁ డౌడు గఱచి నిప్పుకలు,రాల
వీక్షించి కరాళించి పలికె. ద్వి. హరిశ్చ.
ఉ. ౮౬౮ పం.

ద్వి.ఎక్కిన దైతేయు లిటునటుఁ బడఁగ,లెక్క
సేయక కరాళించుగుఱ్ఱములు.రం.రా. యు.
౪౨౧పా. ౨౬ పం. (శ. ర.పా.)

వ...కరాళించుసారమేయంబులును ... భాగ.
౧౦ పూ. ౧౧౯౬.

స. క్రి. నిందించు, తిరస్కరించు.

(వీరబాహుఁడు నక్షత్రకునితో నన్నమాట)

ద్వి. వక్క సేయనిలేకివాఁ డని నన్ను,లెక్క
సేయక కరాళించె నీరాజా. ద్వి. హరిశ్చ.
ఉ. ౧౪౭౪ పం.

కరాళిక. సం. వి. ఆ. స్త్రీ. దుర్గ. (వై. ని.)

కరాళికము. సం. వి. అ. పుం. ౧. వృక్షము. ౨. కత్తి. (వై. ని.)

కరి. వి. (త. కరి). ౧. నిదర్శనము, దృష్టాంతము.

ద్వి. వెలుపల మూరెఁడు మొలకచ్చతోఁక, వల
య లింగంబులోపలఁ బ్రవేశించె, భంగిగా
మాశివభక్తు లెయ్యెడల,వెంగళివేల్పుల వినఁ
గనొల్లమికి, నరియమ గట్టినయయ్యంబరం
బు,కరి గాదె నేఁడును గానవచ్చెడిని.బస.
పు. ౬. ౭౩౦ పం.

చ. అలమలయాద్రికుంభభవుఁ డన్కతకంబు శ
రత్తు కుండమం,డలిప్రతిబింబకైతవమునం
డమ కిచ్చిన వారిదేవతల్, తొలఁకులకేలఁ
దాప నిడి తోమఁ గలం కడఁగెం దదీయత,
త్ఫలతకు హ్రస్వ మాటె కరి తారక లంబు
వుఁ దేర్చునే యనన్. ఆము. ౪. ౧౪౯.

౨. మేర, హద్దు.

వ. అందఱు హరిణక్రీడనం బను నాటకుం దొ
డంగి ...

క. భాండీరవటము కరిగా,నొండొరులం గడవఁ
జేర్చి యొక్కట హరిణో,చ్చండగతి దాఁ
టుచుం గడుఁ,జండరభసమునఁ గడంగి సరి
సేయంగన్.

వ...ఇట్లు గెలిచినవారి నోటుపడినవారు తమ
తమయఱకట నెక్కించుకొని కరిదాఁకం
బోవలయుట నవ్విధంబొనర్చునప్పుడు.హరి.
పూ. ౭. ౯౨, ౯౩, ౯౪. ఆం. భా.౩.౬౧.

౩. నియమము.

క. ఈతేజోనిధి కర్ణమె,రాతిరి సత్కాంతిఁ
జెందరామి యనుచు ఖ,ద్యోతు రెయి సరు
చిఁ జేయు వి,ధాతకరిం గడచి నీప్రతాపము
శౌరీ. ప్రబంధ. ౧౪౫.

౪. గుఱి, లక్ష్యము.

క. పరు లెఱిఁగిన నాఁడికిం,గరి యగు ననుతలఁ
పు లేక గతధృతి నవనీ,శ్వరసుత విరివేనలి
తోఁ,బురపురఁ బడి యేడ్చుచుండె భూభా
గమునన్. దశకు. ౪. ౬౯.

విణ. సాక్షి.

సీ. సాక్షి యొప్పును సాకి సాకిరి కరి యన ...
ఆం. భా. ౨. ౩౦౪.

ఆ. కరము సాఁచి యగ్ని కరిగాఁగ సఖ్యంబు,
చేసినార మగుటఁ జెలిమి దలఁచి. భా. రా.
కిష్కి. ౧౦౨. భార. ఆది. ౨. ౧౧౯.

జ: కరిగొను.

కరి. సం.వి. న్. పుం. ౧-తొండముగలది-ఏనుఁగు. ౨. ఎనిమిదిఅనుసంఖ్య. ౩. నాగకేసరము†.

కరిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. ఆఁడేనుఁగు. ౨. నఖరేఖ, గోటినొక్కు. శిశు. ౪. ౨౯.

కరికము. సం. వి. అ. పుం. విట్ఖదిరము, దుర్గంధముగలచంద్ర†. (వాచ.)

కరికుసుంభము. సం. వి. అ. పుం. నాగకేసరచూర్ణము. (కల్ప.)

కరిగర్జితము. సం. వి. అ. న. బృంహితము,ఏనుఁగుగీఁక.

కరిగొను. స. క్రి. (√కరి.) సాక్షిగాఁజేసికొను.

క. అరిగిన నుదారకుండును, బరిభూతుఁడపోలె
సాధుభావముతోడన్, దొరల కెఱిఁగించి
వారలఁ, గరిగొని యేతెంచె నింటికడకుఁ
గడంకన్. దశకు. ౬. ౫౬.

కరిజె. వి. భక్ష్యవిశేషము.

వ...కరిజలు పారివిళంగాయలు తిమ్మనంబులు
పాలకాయలు చక్కిలంబులు...మొదలుగాఁ
గలభక్ష్యంబులు...ప్రబంధ. ౧౧౨. హంస.
౧. ౧౦౫.

కరిజెకాయ. వి. భక్ష్యవిశేషము.

వ...ముత్తెపుఁజిప్పలుఁ జంద్రకాంతలుఁ గరిజ
కాయలు...ఆదిగాఁగలభక్ష్యంబులు... హం
స. ౧. ౧౦౫.

గీ. గారె లతిరసలు బొబ్బట్లు కరిజకాయ,లట్లు
బూరెలు జంతికచుట్లు మణుఁగుఁ,బూలు...
చెన్న. ౪. ౩౫౭.

కరిణాలు. వి. బ. సాతెవారిలో నొక తెగవారు. (శ. ర.)

కరిణి. సం. వి. ఈ. స్త్రీ. ఆఁడేనుఁగు.

కరిణె(ణియ). వి. మృదంగముఖచర్మమంపలికృష్ణమండలము. (చి. ని, వా.)

కరి(రీ)త. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) ౧. చిమ్మువాఁడు, చల్లువాఁడు. ౨. హింసించువాఁడు.

కరి(రీ)తవ్యము. సం. విణ. (అ. ఆ. అ.)౧. చిమ్మఁదగినది, చల్లఁదగినది. ౨. హింసింపఁదగినది.

కరిదారకము. సం. వి. అ. పుం-ఏనుఁగునుచీల్చునది-సింహము.

కరిది. వి. చర్మవాద్యవిశేషము.

గీ...ఉరుమ యనఁగఁ గరిడి యనఁగఁ,దప్పెట
యనంగ వాద్యభేదములు చెలఁగు. ఆం. భా.
౧. ౧౨౭.

కరిని. వి. చెవులయొద్ద కంతివలె పుట్టువ్రణవిశేషము.

ఆ. చేఁతరాసియైనఁ జించలంబయినను, గుమ్ము
నందుఁ గ్రుక్కి సమ్మడమునఁ, గట్టఁ బొలిసిపో
వుఁ గరి నపవిత్రంపు,గడ్డలైన నీరు గాఱుచు
న్న. చికి. (చూ.కుమ్ముక్రింది-చి. ని.)

కరిపత్రము. సం. వి. అ. న.తాళీసపత్రము, తాళిసపత్రి†. (రా. ని.)

కరిపోతము. సం. వి. అ. పుం. కలభము, ఏనుఁగుగున్న. (ఇట్లే: కరిశాబకము, కరిశాబము, మొ.)

కరిమాచలము. సం. వి. అ. పుం. సింహము. (త్రి. ని.)

కరిముఖుఁడు. సం. వి. అ. పుం. గజముఖుఁడు, వినాయకుఁడు.

కరిరతము. సం. వి. అ. న. రతిబంధవిశేషము.

శ్లో. భూగత స్తనయుగాస్యమస్తకా, మున్నతస్ఫిజ మధోముఖీం స్త్రియం, క్రామతి స్వకరకృష్టమేహనే వల్లభే కరిరతం తదుచ్యతే. (రతిరహస్యము)

కరిరము. సం. వి. అ. పుం. న. కరీరము, వెణుతురు⚘.

కరివియ=కరివె. (చి. ని.)

కరివె(ర్వె). వి. ఇత్తడిలోనగువానితోఁజేసి వీణాదండమును బొదివికొనియుండునట్లు సొఱకాయపై నమర్చెడుతదంగము. (శ. ర.-'కకుభము' అని ఆం. భా. ౧. ౧౨౬.)

గీ. జీవరత్నంపుమేరువు చికిలికెంపు, బిరడలును గరుడపచ్చలకరివె జీని, ప్రాఁతపూంబట్టుగవుసెన రాణఁ దనరు, వీణె యొకయింతి నిల్పెను వెలఁదియెదుట. వాల్మీ. ౩. ౧౩౨.

ఉ. చెన్నగుజాళువాయొళవు చిన్నరికెంపులమెట్లు నీలపు,న్వన్నియ నొప్పుకాయలు నవంబగువజ్రపుఁగర్వె పచ్చలం,బన్నినయట్టిమేరువును బాగగుతంత్రులు మించ నొప్పమే,ల్కిన్నర చెంతఁ జేరి యొకకిన్నరకంఠి యొసంగనయ్యెడన్. చంద్ర. ౨. ౯౫.

కరివెద. వి. వర్షము కురియుటకు ముందే నేల దున్ని విత్తనములు చల్లుట.

కరిస(ర్స)నము. వి. (సం. కర్షణమ్. ప్రా. త. కరిసనం) కృషి, సేద్యము.

క. కరిసనమును బేహారము, నరసి పసులఁ గూర్చుటయును ననఁగా వృత్తుల్, నరులకు... హరి. పూ. ౭. ౧౩౦.

క. అరులు మిగులఁ గొని రాజులు, నరులకు నెంతయును భయ మొనర్తురు ధరణీ,సురులు గడఁగి వాణిజ్యముఁ, గరిసనమును జేయఁగలరు కలికాలమునన్. భాగ. ఆర. ౮. ౨౯౩.

సీ. గోవు లెక్కుడు ... వినుతహోమముల కెల్లను బాలుఁ బెరుగు నేయును నిచ్చుఁ గర్సనంబునకు నొదవు. భా. అను. ౨. ౩౯౭.

ద్వి. కడఁగి కేదారాదికంబుల నెపుడు, సడలని శక్తిఁ గర్సన మొనరించు. ద్వి. భాగ. ౫. (శ. ర.)

కరిసించు. స. క్రి. (సం. ఘృష్) డీకొను, ఎదిరించు.

సీ. కంఠీరవము నైనఁ గరిసించుటయ కాని యొకసి వెన్నిభటోచ్చయంబు. బహు. ౧. ౧౦౨.

కరిసె. వి. (సం. కర్షః. ప్రా. కరీసం. త. కరిషై) పలములో నాల్గవవంతు, కాలుపలము.

సీ. కరిసె యనంగను గాలుపలం బొప్పు... ఆం. భా. ౨. ౨౬౯.

కరీరము. సం. వి. అ. పుం. న. వెదురుమొలక⚘. పుం. ౧. కుండ. ౨. వెణుతురు⚘. (ఇది మరుభూములందు మొలచును, లొట్టియలకు ప్రియమైనది.)

కరీరి. సం. వి. ఈ. స్త్రీ. ౧. ఏనుఁగుయొక్క దంతమూలము. ౨. ఈలపురుగు, ఝిల్లి, చిమ్మట. ('కరీరా' ఆకారాంత స్త్రీలింగమని కొందఱు.)

కరీషంకషము. సం. విణ. (అ. ఆ. అ.) పేఁడను ఎండించునది. (వాయువు, మొ.)

కరీషము. సం. వి. అ. పుం. న. ౧. ఎఱుపిడుక; పిడుక. ౨. పేఁడ. (హలా. ని.)

శ్లో. కాశ్చిత్ స్త్రియః కరధృతోరుకరీషపిండా, నిర్యాంత్యగారబహిరంగణశోధనాయ. (కాళిదాసప్రహసనము.)

కరుగు^{1}(రువు, ర్వు). వి. (త. కరు). పోఁతపోసెడిఅచ్చు; అచ్చులోఁ బోసినబొమ్మ; కరఁగెడిమూస.

చ. కరుగునఁ బోయుమాడ్కి నొడికంబుగ దాతమలంచుకె వడిన్. చంద్రా. ౨. ౧౨.

చ. కరువునఁ బోసిరో విధునికాంతి సుధాబ్ధిత
రంగఁ దెచ్చి గం,డరు వొనరించిరో...భా
ర. అను. ౧. ౧౭౩.

చ...ఒకచిత్రకారుని మహాలఘుహస్తునిఁ బిల్చి
వ్రాయఁగాఁ, బనిచిన వ్రాసె నత్తరుణీభావ
ము కర్వునఁ బోసినట్లు...విక్ర. ౩. ౫౨.

(ఊర్వశి). ఉ...కొలువల్లఁ జొచ్చి యచ్చె
రువకంబునుం గదిసి చిత్తరువో కరువో య
నంగ గం,డారపుబొమ్మవోలె నచటం గద
లింపక లేక యుండఁగన్. ఉ.హరి.౧.౬౦.

క.కరువునఁ బూరితమై లో,హరసము లోఁ గా
లునట్లు లంగజశోకో,ద్ధురశిఖి రతితను విమ్ము
గఁ,గరఁగియుఁ బొడవఱక లోనఁ గాలు
ము నుండెన్. కు. సం. ౫. ౫౮౭.

కరుగు²(వు). వి. (సం. గర్భః). ౧. వరిపొట్టకఱ్ఱ. (శ. ర.) ౨. గర్భము.

క...అట్లు,య్యిరువురు నుపయోగింపఁగఁ,గరువు
లు తత్తత్ప్రాకారకలితము లయ్యెన్. భార.
అను. ౧. ౧౧౧.

శ్లో.అథ నిర్భావనుప్రాప్తే ఉభే తే నై యుధిష్ఠిర.
సం. భార. అను. ౮. ౩౫.

కరుడు¹. వి.గట్టిపడిన ముద్ద.

ఉదా: అన్నపుఁగరుడు.

(చంద్రవర్ణనము.) సీ. అది చకోరములవిందా
కాదు దుగ్ధాబ్ధికడ జనించినవెన్నకరుడు గా
ని. వేం. పంచ. ౪. ౨౩౭.

గీ.పుల్ల నుండెడు తేనెకరుళ్లు సరయొ,వనిత కడుఁ
దియ్య నానీదువా తెఱకును. సారంగ. ౨.
౨౦౫. (తేనెకరుళ్లు=తేనెపెరలు.)

జ: కరుడుగట్టు.

కరుడు². వి. దినదినము వ్రాసెడిసంక్షిప్తపులెక్క. (శ. ర.)

కరుడుగట్టు. అ. క్రి. (√కరుడు¹) ముద్దగట్టు, పిండమగు.

గీ. కలసి శుక్లశోణితములు కరుడుగట్టి,విను మ
మేధ్యమధ్యమునఁ బ్రవృద్ధిఁ బొందె. భార.
స్త్రీ. ౧. ౩౬.

క. వికచాబ్జవిశాగ్రంబుల,మకరందము కరుడు
గట్టి మఱి జాఱినపో,లికి నున్నసిరా నఖ
యా,లికుచస్తనిమ్నమృదుపదాంగుళినఖపంక్తుల్.
వరాహ. ౩. ౧౧౯.

కరుణ. సం. వి. ఆ. స్త్రీ. కనికరము, దయ.

కరుణామల్లి. సం. వి. ఈ. స్త్రీ. నవమల్లిక.

కరుణము. సం. విణ. (అ. ఆ. అ.) ౧.కరుణగలది, కనికరముగలది. ౨. దీనము, జాలిపుట్టించునది. వి. అ. పుం. ౧. జంబీరము, నిమ్మ. (వా.సా.ని) ౨.(అలం)ఒకరసము. (దీనికి స్థాయి శోకము.) న. దైన్యము. (కే. ని.)

కరుణావిప్రలంభము. సం. వి. అ. పుం. (అలం) విప్రలంభశృంగారరసభేదము. (శృంగారరసము-సంభోగము విప్రలంభము అని ద్వివిధము. విప్రలంభము-పూర్వానురాగ, మాన, ప్రవాస, కరుణములని చతుర్విధము.)

కరుణించు. సం. స. క్రి. ౧. దయతోనిచ్చు.

ఉ. మున్ను విధాత మీకు వరముల్ కరుణించు
టఁ జేసి త్రోయరా,కిన్ని దినంబు లేను క్షమి
యించితి... ఉ. రా. ౨. ౯౬.

౨. కనికరించు.

వ. ఇగ్గురుడుండు...మీకు బాధ యగు నని యి
త్తరుశాఖ విడువనేరకున్నవాఁడు వీనిం గరు
ణించి మా కొండుకడకు నరుగుం డనిన...
భా. ఆది. ౨. ౮౫.

అ. క్రి. కరుణకలవాఁడగు.

వ. విరించి కరుణించి యిట్లనియె. మార్క. ౨.
౧౮౨.

కరుమపుసాకిరి. వి. (కరుమము+సాకిరి.)చెయ్వులసాకిరి, కరసాక్షి, సూర్యుఁడు.

వ...నీయుప్పు దిన్నవారము గావునఁ దారు నీతోడివారము. ఎందు కాకరుమపుసాకిరి. లేకున్న నినువంటి జన్నిగట్టులు సాకిరి యని చెప్ప నేల. ప్రబంధ. ౭౯౯.

కరుమము. వి. (సం. కర్మ.) కర్మము, పని.

జ: కరుమపుసాకిరి.

కరుమల=కమ్మర.

ఉదా: కరుమలవాఁడు, కరుమలది.

జ: కరుమలి.

కరుమలి=కమ్మరి. వి.(కరుమల+ఇ)కమ్మరవాఁడు; కమ్మరది.

సీ. కమ్మరి కనుమరి కరుమలి యనఁగాను మీఱుచుండును నయస్కారసంజ్ఞ. ఆం. భా. ౨. ౨౯౮.

కరువ. వి. (సం. గ్రావా.) కొండ, పర్వతము.

క. మెట్టనఁ గొండన మల యన, గట్టన గుబ్బలి యనంగఁ గరువ యనంగా, గుట్ట యనఁ దిప్ప యనఁ గ, న్పట్టును శైలాఖ్య లార్యభావితచర్యా. ఆం. భా. ౨. ౨౭.

కరువటిల్లు. అ. క్రి. కంపిల్లు, వణఁకు.

చ...వడి మోపియుం గరువటిల్లెడు నీమది నింత దల్లడం, బొదవు డి దేమి గారణమొ యుగ్మలి నా కెఱిఁగింపు మేర్పడన్. కు. సం. ౮. ౮౧౫. (ప్రయోగాంతరము లేదు.)

కరువ(ర్వ)లి. వి. (క. గరువలి). వాయువు, గాలి.

సీ. కరువలిచేఁ దూలుకపిలజటాళియ కరమెప్పుశిఖలుగా...మూఁడగ్నులు ప్రత్యక్షమైనయట్లు, దనమ్రోల శర్మిష్ఠతనయులు గ్రీడించుచుండంగ...భార. ఆది. ౩. ౧౯౨.

సీ. రాత్రుల మిన్ను నిర్మలభావమును బొందె వెలియెండ గాసెఁ గర్వలి దొఱంగె. కాశ. ౩. ౧౮౯.

గీ. గాడ్పు కరువలి వినుచూలి గాలి వలపు, మోపరి చిలువమేఁ తనఁ బొలుచుఁ బవనుఁ,డు ... ఆం. భా. ౧. ౫౯.

కరువలితొలుజేజే=గాలిరక్కసి, తృణావర్తుఁడు.

క. దొరఁకొని తనుఁ బొదివి కడున్, సరగను జదలికిని నొగిని జను బేరజపుం, గరువలితొలుజేజే, నరుదుగ గుదెతాల్పువీటి కని చెం గడిమిన్. నీలా. ౧. ౭౮.

జ: కరువలికుడుపరి, కరువలికొడుకు, కరువలిచుట్టము, కరువలియొర, కరువలిరిక్క.

కరువలికుడుపరి. వి. (కరువలి+కుడుపు+అరి^{3}) పవనాశనము, పాము.

సీ. తెలికడలిని గరుపలికుడుపరిదొరపఱుపుపయి నిదురఁ గొఱలునుటియ. అచ్చ. రా. అర. ౧౧౮.

ఇట్లే: కరువలిమేపరి. అచ్చ. రా. అయో. ౨.

కరువలికొడుకు. వి. (√కరువలి+కొడుకు)

౧. హనుమంతుఁడు.

క. గిరులును నదులును వనములుఁ, బరికింపుచుఁ బట్టనములు బహువిధగతులన్, దిరుగుచు వెదకుచుఁ గానక, కరువలికొడు కాదియైనకపివరు లెదుటన్. మొ. రా. సుం. ౬.

౨. భీముఁడు.

ఇట్లే: కరువలికొమరుఁడు, కరువలిపట్టి, మొ. అచ్చ. రా. కిష్కిం. ౭౭. భార. భీష్మ. ౩. ౨౨౦.

కరువలిచుట్టము. వి. (√కరువలి) వాయుసఖుఁడు, అగ్ని.

వ. ... అక్కరువలిచుట్టంబు మహీవల్లభుం డరుగు తెరువునఁ బ్రబలి...రవులుకొని... హరిశ్చ. ౩. ౧౨౦.

ఇట్లే: కరువలివిందు, మొ. రామా. ౬. ౬౭.

కరువలియొర. వి. (√కరువలి) పవనాశనము, పాము.

సీ. కరువలియొరసెజ్జ మురువుఁదామర బొజ్జ నెసఁగువాఁడు శుభంబు లొసఁగువాఁడు. ప్రబంధ. ౩౩౦.

కరువలిరిక్క. వి. (√కరువలి)-వాయుదేవతాకమగునక్షత్రము-స్వాతీనక్షత్రము. (శ.ర, బ్రౌ.)

కరువాడు. వి. (చి.ని.'కఱువాడు' అని శకటరేఫముతో. శ. ర-త.కఱువాడు.) శుష్కమత్స్యము, ఎండినచేఁప.

సీ. అలరును శుష్కమత్స్యం బుప్పుఁజేఁప నావరుగుఁజేఁ పనఁ గఱువా డనంగ. ఆం. భా. ౧. ౧౬౦.

కరుసు. వి. (సం. ఘర్షః.) నిష్ఠురోక్తి, పరుషవచనము.

సీ. కఱకు కరుసు కాఱు కాఱోడ్డెము పరుసు పరుసన యనఁగ నిష్ఠురము వెలయు. ఆం. భా. ౧. ౧౧౪.

కరూష(శ)ము. సం. వి. అ. పుం. ఒకానొక దేశము.

కరూషు(శు)ఁడు. సం. వి. అ. పుం. ౧. కరూశదేశపురాజు. ౨. కరూశదేశవాసి.

కరేటువు. సం. వి. ఉ. పుం. పెద్దకొక్కెర.

కరేణుభువు. సం. వి. ఊ. పుం. పాలకాప్యుఁడు, గజశాస్త్రప్రవర్తకుఁ డగుఒకముని.

ఇశ్లే:-కరేణుసుతుఁడు, మొ.

కరేణువు. సం. వి. ఉ. పుం. ౧. ఏనుఁగు. ౨. కర్ణికారము†. స్త్రీ. ఆఁడేనుఁగు.

కరేవరము. సం. వి. అ. పుం. తురుష్కనామక గంధద్రవ్యము, అందుగుజిగురుతోఁ జేసినధూపద్రవ్యము.

కరోటము. సం. వి. అ. న. ౧. శిరోస్థి, పుఱ్ఱె. ౨. వస్త్రకోశము, బట్టలపెట్టె. (శే. ని.)

కరోటి. సం. వి. ఇ. స్త్రీ. తలయెముక, పుఱ్ఱె.

కరోటిక. సం. వి. ఆ. స్త్రీ. పులిసినగంజి. (శే. ని, వై. ని.)

కరోటుఁడు. సం. వి. అ. పుం. భృత్యుఁడు, కొలువుకాఁడు. (శే. ని.)

కర్కంధువు. సం. వి. ఊ. పుం. స్త్రీ. ౧. రేఁగు†. ౨. వ్రణము. స్త్రీ. ౧. యుద్ధము. ౨. రథాదులయుగము, కాఁడి. (శే. ని, వై. ని.)

కర్కచిర్భటి. సం. వి. ఈ. స్త్రీ. చిన్నదోస†.

కర్కటకము. సం. వి. అ. పుం. ౧. కుళీరము, ఎండ్రకాయ. ౨. (జ్యోతి) ఒకరాశి. ౩. వృత్తరేఖను గీయుట కుపయోగించుయంత్రభేదము. (కంపసెస్) ౪. ఒకజాతిచెఱకు†. (వాచ)

కర్కటకి. సం. వి. ఈ. స్త్రీ. ౧. ఆఁడుఎండ్రి. ౨. గొడ్డుకాఁకర†.

కర్కటము. సం. వి. అ. పుం. ౧. ఎండ్రి. ౨. కొక్కెర, కొంగ. ('రాపులుఁగు' అనికొందఱు.) ౩. (జ్యోతి.) నాల్గవరాశి. ౪. నూఁగుదోస†. ౫. అభినయహస్తవిశేషము. (రెండుచేతులవ్రేళ్లను ఒకదానియందున నొకటి అదికినట్టుగాఁ గూర్చి పట్టినది.) ౬. తామరదుంప. ౭. ముల్లు. ౮. రతిబంధవిశేషము. ౯. త్రాసుదండముయొక్క వంపయినకొన. ౧౦. అలాబువు, సొఱ†.

కర్కటశృంగి. సం. వి. ఈ. స్త్రీ. ఒకానొకచెట్టు.

కర్కటాంగ. సం. వి. ఆ. స్త్రీ. కర్కటశృంగి†.

కర్కటాక్షము. సం. వి. అ. పుం. కర్కటి, దోస†.

కర్కటాఖ్య. సం. వి. ఆ. స్త్రీ. కర్కటశృంగి†.

కర్కటాహ్వము. సం. వి. అ. పుం. బిల్వము, మారేడు†.

కర్కటి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. ౧. ఆఁడుపీత. ౨. దోస†. ౩. [illegible]బూరుగు†. ౪. సర్పము. ౫. డా

డంగిఁ. ౬. ఘోషికావృక్షము, చేఁదుబీఱఁ. ౭. కర్కటశృంగిఁ.

కర్కటిక. సం. వి. ఆ. స్త్రీ. ఒకజాతిదోస, నూఁగుదోసఁ.

కర్కటిని. సం. వి. ఈ. స్త్రీ. మ్రానిపసుపు, దారుహరిద్రఁ.

కర్కటువు. సం. వి. ఉ. పుం. పెద్దకొక్కెర.

కర్కము. సం. వి. అ. పుం. ౧. కుళీరము, ఎండ్రి. ౨. అద్దము. ౩. కుండ. ౪. తెల్లగుఱ్ఱము. ౫. నిప్పు. ౬. (జ్యోతి) కర్కటరాశి. ౭. నూఁగుదోసఁ. ౮. గుఱ్ఱముయొక్క తెలుపురంగు. (కే.ని.)

కర్కరము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. దృఢము, గట్టిది. ౨. కఠినము. వి. అ. పుం. ౧. ముద్గరము. ౨. అద్దము. ౩. కంకరఱాయి. ౪. ఎముక. (కే.ని.)

కర్కరాంగము. సం. వి. అ. పుం. ఖంజనపక్షి, కాటుకపిట్ట.

కర్కరాంధుకము. సం. వి. అ. పుం. పాడునుయ్యి, అంధకూపము. (త్రి. ని.)

కర్కరాక్షము. సం. వి. అ. పుం. కాటుకపిట్ట.

కర్కరాటుకము. సం. వి. అ. పుం. కర్కరేటువు, పెద్దకొక్కెర.

కర్కరాటువు. సం. వి. ఉ. పుం. ఓరచూపు, కడగంటిచూపు, కటాక్షము.

కర్కరాలము. సం. వి. అ. పుం. అలకము, చూర్ణకుంతలము.

కర్కరి. సం. వి. ఈ. స్త్రీ. ౧. కర్కరిక, కాంతారమను చెఱకుఁ.

సీ. ఘృతపిండనిభకర్కరీఖండములతోడ...ఆము. ౨. ౭౩.

(తెనుఁగున 'దోసఁ.' అనునర్థమున నొకచోఁ ప్రయోగము కనఁబడుచున్నది.—[illegible] ర్కరీఫలామోదధారంధరీవరిష్ఠ, పవనములచేత నాహారభాగ్య మిచట, నబ్బె నని యెంచి కెలని బిట్టడవి విడిసె. శుక. ౩. ౩౮౧. చూ. ౩౮౨.) ౨. గిండివంటిపాత్రము. ౩. పెనమునుండి నేయి మొదలగువానిలో వేఁచినవానిని వెలికిఁదీయు నుపకరణము. (జల్లిగరిఁటె, మొ.)

కర్కరిక. సం. వి. ఆ. స్త్రీ. కర్కరి, కాంతారమను చెఱకుఁ.

శ్లో. కాంతారస్స్యాత్కర్కరికా పౌండ్రకస్తు రసాలకః. (షట్స్వర్థనిఘంటువు.)

కర్కరేటము. సం. వి. అ. పుం. అర్ధచంద్రము, గళహస్తము.

కర్కరేటువు. సం. వి. ఉ. పుం. పెద్దకొక్కెర.

కర్కశ. సం. వి. ఆ. స్త్రీ. వృశ్చికాళీవృక్షము, తేలుకొండిఁ.

కర్కశచ్ఛద. సం. వి. ఆ. స్త్రీ. కోశాతకి, ఆవడ, చేఁదుబీఱఁ.

కర్కశచ్ఛదము. సం. వి. అ. పుం. ౧. శాకోటవృక్షము, బరివెంకఁ. ౨. పటోలము, పొట్లఁ.

కర్కశము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. కఱకయినది, కఠినస్పర్శవంతము. ౨. గట్టిది, కఠినము. (వ్యతి-మృదువు, కోమలము.) ౩. నిర్దయము, కనికరములేనిది. ౪. తెగువగలది, సాహసికము. ౫. దుర్బోధము, తెలియనిది. (శైలి, మొ.) ౬. అత్యంతము, మిక్కిలియైనది. (సం. రఘు. ౯. ౬౪.) ౭. నొప్పించునది, బాధకము. వి. అ. పుం. ౧. కంపిల్లముఁ. ౨. కసిందఁ. ౩. చెఱకుఁ. ౪. కత్తి. ౫. రత్నదోషములలో నొకటి.

వ. మఱియు లశున పటల త్రాస చ్ఛిన్న జర్ఝర కర్కశ నీలంబు లనియెడు దోషంబులు కలవు. వాని తెఱంగెఱింగెద. రత్న. ౧౬.

కర్కశి. సం. వి. ఈ. స్త్రీ. ఒకజాతిరేఁగుఁ.

http://telugthesis.com

కర్కారువు. సం. వి. ఉ. పుం. గుమ్మడి, కూష్మాండము†.

కర్కి. సం. వి. ఇ. పుం. కర్కటరాశి.

కర్కేతనము. సం. వి. అ. పుం.వ. రత్నవిశేషము.

కర్కోటకము. సం=కర్కోటము.

కర్కోటకి. సం. వి. ఈ. స్త్రీ. పీతఘోషావృక్షము, ఆవడ చెట్టు.

కర్కోటము. సం. వి. అ. పుం. ౧. ఒకానొకనాగము. (ఇది అష్టనాగములలో నొకటి–అనన్తో వాసుకిః పద్మో మహాపద్మో పి తక్షకః, కర్కోటః కులిక శ్శఙ్ఖ ఇత్యష్టౌ నాగనాయకాః.) ౨. మారేడు, బిల్వము†.

కర్చూరకము. సం. వి. అ. పుం. ౧. గంధకచోరము†. ౨. పసుపు, హరిద్ర†.

కర్చూరము. సం. వి. అ. పుం. గంధకచోరము†. న. ౧. బంగారు. ౨. హరిదళము.

కర్జకాయ. వి. (√కర్జము².) భక్ష్యవిశేషము. (శ. ర.)

కర్జము¹. వి. (సం. కార్యం. ప్రా. కజ్జ.) కార్యము, పని.

గీ. ముసుసులు దమ కిష్టుగాఁ జదివికొండ్రు,
గాక పతులకు హిత మగుకర్జ మేల, యొలసి
చెప్పుదురు... భాగ. ఆది. ౧. ౩౧, ఉద్యో. ౮. ౨౮౨.

విణ. కర్తవ్యము, చేయఁదగినది.

తరువోజ ... ఏయుపాయంబున నిబ్బారిఁ గడ
వఁ, గా నేర్తు మెయ్యది గర్జ మిం దుండఁ
గా దేఁగుదమ యొండుకడకు... భార. ఆది.
౬. ౨౮౭.

శా. ఉర్వీమూల్యము కోటికోటులు ధనం బొ
ప్పించి విప్రాళిచే, సర్వక్షోణియు నీవు గైకొ
నుట కర్జం బన్న... విక్ర

కర్జము². వి. భక్ష్యవిశేషము.

ఉ. అత్తల మామలన్ మగల నన్నలఁ దమ్ములఁ
దల్లిదండ్రులన్, జిత్తుల దుద్దుపెట్టుచును జీటి
కి మాటికి నన్నె చేరఁగా, వత్తురు మేలుకర్జ
ములు వంతుల కిత్తురు నిండుఁగౌఁగిటం, గ్రు
త్తురు... దశా. ౧. ౩౪౪.

జ: కర్జకాయ.

కర్జూరము. వి. (సం. ఖర్జూరః.) ఖర్జూరవృక్షము.

మ. సురపొన్నల్ కలిగొట్లుఁ జిందుగలు కర్జూ
రంబు లబ్బెందలున్. యయా. ౪. ౮౧.

కర్ణకీటి. సం. వి. ఈ. స్త్రీ–చెవిలోఁ దూఱఁబడుపురుగు–శతపది, జెఱ్ఱి.

కర్ణక్ష్వేడము. సం. వి. అ. పుం. చెవియందెడతెగని మ్రోఁతగలిగించురోగము. (ఇది ధాతుక్షయాదులవలనఁ గలుగును.)

కర్ణగూథము. సం. వి. అ.న. చెవిమలము, గులిమి.

కర్ణగూథకము. సం. వి. అ. పుం. గులిమిగట్టిపడు కర్ణరోగవిశేషము.

కర్ణగ్రాహుఁడు. సం. వి. అ. పుం. కర్ణధారుఁడు, ఓడనడుపువాఁడు.

కర్ణజలూక. సం. వి. ఆ. స్త్రీ–జలగవలెనుండి చెవిలోఁజొచ్చునది– జెఱ్ఱి.

కర్ణజలౌకము. సం. వి. స్. పుం=కర్ణజలూక.

కర్ణజాహము. సం. వి. అ. న. కర్ణమూలము, గూబ.

కర్ణదర్పణము. సం. వి. అ. పుం. తాటంకము, చెవిపోఁగు. (త్రి. ని.)

కర్ణదుందుభి. సం. వి. ఇ. పుం=కర్ణకీటి.

కర్ణధారుఁడు. సం. వి. అ. పుం. ఓడనడపువాఁడు, అరకాటి.

కర్ణపత్త్రకము. సం. వి. అ. పుం. కర్ణపాళి, చెవి [illegible] ౩. ౯౬.

కర్ణపరంపర. సం వి. ఆ. స్త్రీ. వినికివరుస.
ఇట్లే:- శ్రోత్రపరంపర, మొ.

కర్ణపర్వము. సం. వి. న్. న. ౧. మహాభారతమందలి ఎనిమిదవపర్వము. ౨. శ్రోత్రానందము, వీనులవిందు.

కర్ణపాళి. సం.వి.ఇ,ఈ.స్త్రీ. ౧. చెవితమ్మె. ౨.కర్ణాలంకారభేదము.

కర్ణపాశము. సం. వి. అ. పుం. అందమగుచెవి. (వై. ని.)
శ్లో. సైవోష్ఠముద్రా స చ కర్ణపాశః. సం.ఉ.రా. ౬. ౨౭.

కర్ణపుష్పము. సం. వి. అ. పుం. మోరట, చాఁగ✱.

కర్ణపూరకము. సం. ౧=కర్ణపూరము. ౨. కదంబము, కడప✱.

కర్ణపూరము. సం. వి. అ. పుం. ౧. పుష్పాదులచేఁ జేయఁబడినకర్ణభూషణము. ౨.అశోకము, కంకేలి✱. ౩. దిరిసెనము, శిరీషము✱. ౪. తిలకము✱. ౫. నీలోత్పలము, నల్లగలువ. (కే. ని.)

కర్ణప్రణాదము. సం. వి. అ. పుం. కర్ణరోగభేదము. (ఇందు పలువిధములగుధ్వనులు వినఁబడును.)

కర్ణప్రతి(తీ)నాహము. సం. వి. అ. పుం. కర్ణరోగవిశేషము.

కర్ణఫలము. సం. వి. అ. పుం. మత్స్యభేదము.

కర్ణభూష. సం. వి. ఆ స్త్రీ=కర్ణభూషణము.

కర్ణభూషణము. సం. వి. అ. న. చెవినగ.(వాచ.)

కర్ణమలము. సం. వి. అ. న. పింజూషము, గులిమి.

కర్ణము. సం. వి. అ. పుం. ౧. అరిత్రము, చుక్కాను. ౨. చెవి. ౩. త్రిభుజములలో సమకోణమునకు ఎదురుగానున్నరేఖ. ౪. గంగాళము మొదలగువానికిఁ జెవివలె నమర్చినపిడి. విణ. (అ. ఆ. అ.) చెవులులేనిది. (పశువు— కే. ని.)

కర్ణమూలము. సం. వి. అ. న. చెవియొక్క మొదలు, గూబ.

కర్ణమోటి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. శివపరిచారికలలో నొకతె.

కర్ణలత. సం=కర్ణలతిక.

కర్ణలతిక. సం. వి. ఆ. స్త్రీ. చెవితమ్మె.

కర్ణలుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ప్రశస్తమగు శ్రవణశక్తిగలవాఁడు.

కర్ణవర్జితము. సం. విణ. (అ. ఆ. అ.) కర్ణహీనము, చెవిలేనిది. వి. అ. పుం. సర్పము, పాము.

కర్ణవిట్. సం. వి. ష్. స్త్రీ. కర్ణమలము, గులిమి.

కర్ణవిషము. సం. వి. అ. న-కర్ణమునకు విషమువంటిది-కొండెము, దుర్బోధము.

కర్ణవేధని. సం. వి. ఈ. స్త్రీ. ఏనుఁగుయొక్క చెవులుకుట్టుసలాక.

కర్ణవేధనిక. సం. వి. ఆ. స్త్రీ=కర్ణవేధని.

కర్ణవేధము. సం. వి. అ. పుం. (శాస్త్రోక్తవిధానమున) చెవులుకుట్టుట.

కర్ణవేష్టనము. సం. వి. అ. న=కర్ణవేష్టము.

కర్ణవేష్టము. సం. వి. అ. పుం. కర్ణాభరణము, చెవినగ. (కుండలము, పోఁగు, మొ.)

కర్ణశూలము. సం. వి. అ. పుం. న. చెవిపోటు.

కర్ణస్ఫోట. సం.వి.ఆ. స్త్రీ.ఒకానొకతీఁగ.(కల్ప.)

కర్ణహీనము. సం. విణ. (అ. ఆ. అ.) చెవిలేనిది. వి. అ. పుం. సర్పము, పాము.

కర్ణాందువు. సం. వి. ఉ, ఊ. స్త్రీ. ఉత్తిష్ఠికయను చెవినగ.

http://telugudictionary.com

కర్ణాకర్ణి. సం. అవ్య. (ఇది తెలుఁగున విశేష్యముగా 'శ్రవణపరంపర, వినికివరుస' అను నర్థమున ప్రయుక్తము.)

శా. నాకుంజూచి మనంబునం గుటిలుఁడై నాకేశుఁ
డిబ్బాలుఁ దా,నే కొంపోయినవాఁడు వాఁడు దగు
వాఁడే గౌతమస్త్రీరహ, స్స్వీకారాదులు తచ్చరిత్ర
ములు నాచేఁ గొత్తగా నేల కర్ణాకర్ణిం గథలందు
మున్ను వినమే నానాప్రకారంబులన్. ఉ. హరి.
౫. ౨౯౬.

కర్ణాటము. సం. వి. అ. పుం. ఒకానొకదేశము, కన్నడదేశము.

కర్ణాటి. సం. వి. ఈ. స్త్రీ. ౧. కర్ణాటదేశపుస్త్రీ. ౨. హంసపది†. ౩. (సంగీ) స్త్రీరాగములలో నొకటి.

కర్ణార. సం. వి. అ. పుం. స్త్రీ. గజకర్ణవేధని, ఏనుఁగు చెవికుట్టుసాధనము.

కర్ణాస్ఫాలము. సం. వి. అ. పుం. (ఏనుఁగు) చెవులు తటతటలాడించుట. (కల్ప.)

కర్ణి. సం. విణ. (న్. నీ. న్.) కర్ణము కలది. వి. న్. పుం. కర్ణధారుఁడు. న్. ఇ. పుం. ఈ. స్త్రీ. బాణవిశేషము, చిల్లులుగలబాణము. ఈ. స్త్రీ. ౧. చౌర్యశాస్త్రకర్తయగుమూలదేవుఁడనువానితల్లి. ౨. పశువులను గట్టుట కుపయోగించురజ్జువిశేషము. (కే. ని.)

కర్ణిక. సం. వి. అ. స్త్రీ ౧. చెవికమ్మ. ౨. చేతినడిమివ్రేలు. ౩. ఏనుఁగుతొండముచివరను వ్రేలివలెనుండెడి యవయవము. ౪. పద్మబీజకోశము, తామరదుద్దు. ౫. కుంటెనకత్తె. (హేమ. ని.)

కర్ణికము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. పెద్దచెవులుగలది. ౨. చుక్కానుగలది. వి. అ. న. కృష్ణాజినము, తపస్సుచేసికొనుట కుపయోగించునట్టి కృష్ణమృగచర్మము. (వై. ని.)

కర్ణికాచలము. సం. వి. అ. పుం. మేరుపర్వతము.

కర్ణికారము. సం. వి. అ. పుం. ౧. పరివ్యాధము, ఒకానొకచెట్టు. ౨. ఆరగ్వధము, రేల†.

కర్ణికుఁడు. సం వి. అ. పుం. కర్ణధారుఁడు, ఓడనడుపుటకై చుక్కాను పట్టుకొనువాఁడు.

కర్ణిని. సం. వి. ఈ. స్త్రీ. యోనిరోగభేదము.

కర్ణీమంతము. సం. వి. త్. పుం. ఆరగ్వధము, రేల†.

కర్ణీరథము. సం. వి. అ. పుం. ౧. మూఁపున మోచికొనిపోవుపల్లకి మొదలగువాహనము. ౨. మట్టితోఁ జేసినబాలకాదిక్రీడాశకటము.

కర్ణీసుతుఁడు. సం. వి. అ. పుం. మూలదేవుఁ డను పేరుగల చౌర్యశాస్త్రకర్త.

కర్ణుఁడు. సం. వి. అ. పుం. కుంతిమొదటికొడుకు. (ఇతఁడు కుంతియందుఁ గన్యాత్వకాలమున సూర్యునికిఁ బుట్టినవాఁడు.)

కర్ణేందువు. సం = కర్ణాందువు.

కర్ణేజపుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) సూచకుఁడు, కొండెకాఁడు.

కర్ణోత్తంసము. సం. వి. అ. పుం. చెవియందు ధరింపఁబడు ఆభరణము.

కర్ణోర్ణము. సం. వి. అ. పుం. - చెవిలోరోమములు గలది, ఒకజాతిమృగము.

కర్ణ్యము. సం. విణ. (అ. ఆ. అ.) చెవిలోనిది. (గులిమి, మొ.)

కర్త. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) ౧. చేయువాఁడు. ౨. స్వామి, ఒడయఁడు.

మ. ....కన్నడరాయశేఖరుఁడు రాయల్ వన్ను సింహా
సనం,బునకుం గర్తను జేసె .... కృష్ణ. ౨. ౬౮.

[illegible] ఘుండు సురతపరతంత్రుండైమిని

మిసి యనుశబ్దంబు సేయుచుఁ దవ్వాగివెంటం జని యొడంబఱుపం జాలకుండె నంతదానికిఁ గర్తయైన బ్రాహ్మణుండు రోషంబున రతిపమర్థంబు గాకుండ నల్లాడుచుండ భాగవృషణంబులు ద్రెంచివేసిన .... భాగ ౯. ౫౬౨.

౩. (వ్యాక) ధాత్వర్థవ్యాపారాశ్రయము. వి. ఋ. పుం. ౧. పరమేశ్వరుఁడు. ౨. బ్రహ్మ.

కర్తకుఁడు. సం. విణ. (అ. ర్తికా. అ.) కత్తిరించువాఁడు; ఖండించువాఁడు.

కర్తనము. సం. విణ. (అ. ఆ. అ.) చేదించునది; కత్తిరించునది. వి. అ. న. ౧. కత్తిరించుట; ఛేదించుట. ౨. నూలువడుకుట. (కే. ని.) ౩. గుఱ్ఱము ధూళియందు పొర్లాడుట. ౪. సాలెవాఁడు బట్టలు నేయుమగ్గము. పుం. ఒకానొకఛేదనసాధనము. (వై. ని.)

కర్తని. సం. వి. ఈ. స్త్రీ. కత్తెర.

కర్తనీయము. సం. విణ. (అ. ఆ. అ.) కత్తిరింపఁదగినది; ఖండింపఁదగినది.

కర్తరి. సం. వి. ఈ. స్త్రీ. ౧. కత్తెర, కత్తిరించుట కుపయోగించుపనిముట్టు. ౨. (జ్యోతి)యోగభేదము.

శ్లో. క్రూరమధ్యగతశ్చంద్రోలగ్నం వాక్రూరమధ్యగం,
కర్తరీనామయోగోయం కన్యానిధనకారకః.
(కల్ప)

౩. బాణముమొదటిభాగము, పుంఖము. ౪. ఉద్వేగకర్తరి, అడకత్తెర. (వై. ని.)

కర్తరిక. సం. వి. ఆ. స్త్రీ=కర్తరి.

కర్తరీముఖము. సం. వి. అ. పుం. అభినయహస్తవిశేషము. (బొటనవ్రేలిని వంచి చూపుడువ్రేలి మొదటఁ గూర్చి యుంగరపువ్రేలిని వంచి చూపుడునడిమివ్రేళ్లను గత్తెరవలెఁ బట్టినది. శ. ర.)

కర్తలాణము. సం. వి. అ. పుం. తెల్లనిగొరిజలును తోఁకయు వెండ్రుకలును గలనల్లగుఱ్ఱము. కత్తలాని.

శ్లో. పూర్వవత్సర్వశుక్లాఙ్గస్త్వచా కృష్ణోభవేద్యది,వరో
నామ్నాసవిజ్ఞేయః కర్తలాణస్తురఙ్గమః. శివతత్త్వరత్నాకరము.

క. అల్లునికి నిచ్చె ధాత్రీ,పల్లభుఁ డనురక్తి నమరవల్లభు
హరితో,నుల్లస మాడం జాలెడు, తెల్లనియొకకర్త
లాణ తేజోహయమున్. నైష. ౬. ౯౬.

(శ. ర-కాని వావిళ్లవారిప్రతిలోను 'తేజీ'శబ్దముక్రింద శబ్దరత్నాకరములోను 'కత్తలానితేజీహయమున్' అనియు, ఒకతాళపత్త్రగ్రంథములో 'ఖత్తులానితేజోహయమున్' అనియు పాఠభేదములు కలవు. సంస్కృతనిఘంటువులలో ఈపదము కానరాదు. ఇంకను విచార్యము.)

కర్తవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) చేయఁదగినది.

కర్తారు(ఁడు). వి. (హిం. కర్తార్.) ౧. తురుష్కుల దేవుఁడు. (అల్లా.)

శా. స్మర్తల్ తత్త్వమటంచు నెంచఁగ మహాశైవుల్
మనోజద్విష,న్మూర్తింగా నుతియింప వైష్ణవులు
విష్ణుం డంచు నెంచం దగం,గర్తారుండనుచుం దు
రుష్కులు మొదల్గాఁ గొల్వఁ బ్రత్యక్షమై, మార్తాం
డుం డుదయించె నబ్ధితట సీమప్రాంచితౌర్వ్యాకృతిన్.
విప్ర. ౩. ౫౦. యయా. ౧. ౧౬.

సీ. అదె పాండవులగుడి యట దక్షిణంబునఁ గర్తారుఁ
డుండు తుర్కులమసీదు. క్రీడా. ౧౪౯.

౨. సూర్యునకు తురుష్కభాషానామము.

గీ. అబ్జహితుపేరు లవి యెన్ని యైన నుండఁ, బ్రౌఢ
[illegible]బు రూఢి కెక్కెఁ, దిమ్మనృప

ఖడ్గధారావిదీర్ణమత్త, ఖానపుంగవసాంగత్యగరిమ దివిని. కువల. ౧. ౪౦.

కర్తితృ. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) కత్తిరించువాఁడు; ఖండించువాఁడు.

కర్తితవ్యము. సం=కర్తనీయము.

కర్త్రి. సం. వి. ఈ. స్త్రీ. ౧. శస్త్రిక, చురకత్తి. (వాచ) ౨. కర్తరి, కత్తెర. (వై. ని.)

కర్దటము. సం. వి. అ. పుం. ౧. బురద. ౨. తామరదుంప. ౩. పంకారము, నాఁచు†.

కర్దనము. సం. వి. అ. న. ఉదరనాదము, కడుపు నందలి మ్రోఁత.

కర్దమకము. సం. వి. అ. పుం శాలిభేదము, ఒకరకము వరి†. (వాచ.)

కర్దమము. సం. వి. అ. పుం. ౧. పంకము, అడుసు. ౨. పాపము. న. మాంసము, ఎఱచి.

కర్దమాటకము. సం. వి. అ. పుం. మలము మొదలగునవి వైచుతావు.

కర్దముఁడు. సం. వి. అ. పుం. ఒకానొక ప్రజాపతి.

కర్పటము. సం. వి. అ. పుం. చెమటమున్నగునవి తుడుచుకొనుట కుపయోగించు చేతిరుమాలు. (మాలిన్యాదిదుష్టజీర్ణవస్త్రఖండము అనికొందఱు.)

కర్పటి. సం. విణ. (న్ నీ. న్.) కర్పటముగలవాఁడు.

కర్పటికుఁడు. సం. విణ. (అ. ఆ. అ.)=కర్పటి.

కర్పణము. సం. వి. అ. పుం. ఆయుధవిశేషము.

కర్పరము. సం. వి. అ. పుం. ౧. కటాహము, కొప్పెర. ౨. కుండపెంకు. ౩. తలపుఱ్ఱె. ౪. వెన్నెముక. ౫. శస్త్రభేదము. ౬. ఉదుంబరము, మేడి†. ౭. అగ్ని, నిప్పు. (వై. ని.)

కర్పరాలము. సం. వి. అ. పుం. పర్వతపీలువు, కొండగోనుగు†.

కర్పరి. సం. వి ఈ. స్త్రీ. ౧. మ్రానిపసుపువవండిన అంజనవిశేషము. ౨. కబరి. కొప్పు. (వై. ని.)

కర్పాసము. సం. వి. అ. పుం. న ప్రత్తిచెట్టు.

కర్పూర. సం. వి. ఆ. స్త్రీ పచంపచ, మ్రానిపసుపు.

కర్పూరతైలము. సం. వి. అ. న. కర్పూరపరిమళము గలతైలవిశేషము.

కర్పూరనాళిక. సం. వి. ఆ. స్త్రీ. భక్ష్యవిశేషము.

కర్పూరభోగి. సం. వి. న్. న. కప్పురబోగి. (చూ.)

కర్పూరమణి. సం. వి. ఇ. పుం. రత్నభేదము.

కర్పూరము. సం. వి. అ. పుం. న. ఘనసారము, కప్పురము; పచ్చకర్పూరము.

కర్పూరరసము. సం. వి. అ. పుం. రసకర్పూరము.

కర్ఫరము. సం. వి. అ. పుం. దర్పణము, అద్దము.

కర్బుదారకము. సం. వి. అ. పుం. శ్లేష్మాతకము, విరిగి†.

కర్బుదారము. సం. వి. అ. పుం. ౧. కోవిదారము. ఎఱ్ఱకాంచనము†. ౨. నీలఝుంటి, నల్లగోరంట†.

కర్బుర. సం. వి. ఆ. స్త్రీ. ౧. బర్బర, వాయింట†. ౨. పాటల, కలిగొట్టు†. ౩. విషముగల ఒకజాతి జలగ. (శ్లో. యాచ్ఛిన్నోన్నతకుక్షి స్స్యాత్ వర్మిమత్స్యవదాయతా, సవిషాకర్బురా నామ.... కే. ని.) ౪. కర్బురవర్ణముగలగోవు. (కే. ని.)

కర్బురము. సం. విణ. (అ. ఆ. అ.) చిత్రవర్ణముకలది. (అమరము—ఆకుపచ్చనతెలుపుకలిసిన వర్ణముగలది వై. ని. కే. ని.) వి. అ. పుం. ౧. చిత్రవర్ణము. (అమరము— ఆకుపచ్చనతెలుపుకలిసినవర్ణము. వై. ని. కే. ని.) ౨. పాపము. ౩. నాదేయనిష్పావధాన్యము, నదీజలముచేఁ బండునట్టి అనుములు. ౪. శటి, గంట్లకచోరము†. న. ౧. నీరు ౨. బంగారు. ౩. [illegible]మ్మె

కర్బురితము. సం. విణ. (అ. ఆ. అ.) కర్బురవర్ణము గలదిగా చేయఁబడినది.

కర్బురుఁడు. సం. వి. అ. పుం. రాక్షసుఁడు.

కర్బువు. సం. విణ. (ఉ). చిత్రవర్ణముగలది. (యాజ్ఞ. ౩. ౧౬౬.) వి. ఉ. పుం. చిత్రవర్ణము.

కర్మంది. సం. వి. న్. పుం — కర్మందుఁడనుఋషిచే రచింపఁబడినభిక్షుసూత్రముల నధ్యయనముచేయువాఁడు—సన్న్యాసి, మస్కరి.

కర్మకరి. సం. వి. ఈ. స్త్రీ. ౧. మూర్వ, చాఁగ†. ౨. బింబిక,దొండ. (మే. ని.)

కర్మకరుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) వేతనమునకై పనిసేయువాఁడు; కూలివాఁడు. వి. అ. పుం-కర్మానుసారముగా పాపులను హింసించువాఁడు-యముఁడు.

కర్మకాండము. సం. వి. అ. పుం. న. వేదమునందలి యజ్ఞాదికర్మవిషయకమగుభాగము.

కర్మకారి. సం. విణ. (న్. ణీ. న్.) పనిచేయువాఁడు.

కర్మకారుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) ఎప్పటిపనికప్పుడు కూలి పుచ్చుకొనక వెనుక కలిగినఫలమునకుఁగాని రాఁబోవుఫలమునకుఁగాని పనిచేయువాఁడు. (దాసుఁడు, శిష్యుఁడు, మొ.) వి. అ. పుం. లోహకారుఁడు, కమ్మరి.

కర్మకీలకుఁడు. సం. వి. అ. పుం. రజకుఁడు, చాకలి. (త్రి. ని.)

కర్మక్షేత్రము. సం. వి. అ. న. కర్మభూమి, భరతవర్షము.

కర్మగ్రంథి. సం. వి. ఇ. పుం - కర్మబంధహేతువు - అజ్ఞానజన్యవాసనారూప మగుదోషము.

కర్మచండాలుఁడు. సం. వి. అ. పుం. జన్మముచేతఁగాక కార్యములచేత చండాలుఁ డైనవాఁడు.

(కర్మచండాలురు నలుగురు - అసూయకుఁడు, పిశునుఁడు, కృతఘ్నుఁడు, దీర్ఘరోషుఁడు.)

కర్మచాండాలుఁడు. సం = కర్మచండాలుఁడు.

కర్మజము. సం. విణ. (అ.ఆ.అ.) కర్మమువలనఁగలిగినది. (రోగాది) వి. అ. పుం. ౧. కలియుగము. ౨. మఱ్ఱి†.

కర్మఠుఁడు. సం. విణ. (అ.ఆ.అ) = కర్మశూరుఁడు.

కర్మణ్య. సం. వి. ఆ. స్త్రీ. జీతము; కూలి.

కర్మణ్యుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) కర్మసాధువు, కర్మములందునేర్పరి.

కర్మధారయము. సం. వి. అ. పుం. (వ్యాక) సమాసవిశేషము, సమానాధికరణతత్పురుషము. (ఉదా :- తెల్లగుఱ్ఱము, మొ.)

కర్మనిష్ఠుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) విహితకర్మముల నాచరించుటయందు ఆసక్తిగలవాఁడు.

కర్మపథము. సం. వి. అ. పుం. ౧. కార్యముయొక్క పద్ధతి. ౨. విహితకర్మానుష్ఠానమార్గము. (వ్యతి-జ్ఞానమార్గము.)

కర్మపాకము. సం. వి. అ. పుం. పూర్వజన్మమునఁ జేసినకర్మములు పరిపక్వమై ఫలోన్ముఖములగుట.

కర్మఫలము. సం. వి. అ. న. శుభాశుభకర్మములయొక్క సుఖదుఃఖాదిరూప మగుఫలము

కర్మభూమి. సం. వి. ఇ. ఈ. స్త్రీ. భరతవర్షము.

కర్మభోగము. సం. వి. అ. పుం. కర్మజన్యములగు సుఖదుఃఖాదులను అనుభవించుట.

కర్మమీమాంస. సం. వి. ఆ. స్త్రీ. వైదికకర్మప్రతిపాదకమగుశాస్త్రము. (ఇదిజైమినిప్రణీతము. దీనిని పూర్వమీమాంస యనియు నందురు.)

కర్మము. సం. వి. న్. పుం. న. ౧. పని, కార్యము. ౨. విధ్యుక్తకర్మము, నిత్యనైమిత్తికాది. (యజనాదిషట్కర్మములు :- యజనము, యాజనము, అధ్యయనము, అధ్యాపనము, దానము, ప్రతిగ్ర

హము— గర్భాధానాదిషోడశకర్మములు :- గర్భాధానము, పుంసవనము, సీమంతము, జాతకర్మము, నామకరణము, అన్నప్రాశనము, చౌలము, ఉపనయనము, ప్రాజాపత్యము, సౌమ్యము, ఆగ్నేయము, వైశ్వదేవము, గోదానము, సమావర్తనము, వివాహము, అంత్యకర్మము.) ౩. (వ్యాక) కారకవిశేషము. ౪. (వైశేషిక) ఉత్క్షేపణాదిపంచకర్మములు. (ఉత్క్షేపణము, అవక్షేపణము, ఆకుంచనము, ప్రసారణము, గమనము.) ౫. (వైద్య) వమనాదిపంచచికిత్సాకర్మములు. (వమనము, రేచనము, నస్యము, అనువాసనము, నిరూహము.) ౬. (జ్యోతి) జన్మనక్షత్రమునకు పదియవనక్షత్రము. ౭. (జ్యోతి) లగ్నమునకు పదియవస్థానము. ౮. యజ్ఞము. ౯. ద్రవ్యము†. ౧౦. శిల్పము. ౧౧. యాతన. ౧౨. అర్థప్రయోగము, వడ్డి. ౧౩. పాపము. ౧౪. పుణ్యము.

శ్లో.....కర్మశబ్దస్తు పుంనపో:, పుణ్యే పాపే క్రియాశిల్ప
యాతనాసు ద్రుమాంతరే, ద్రవ్యసంజ్ఞే కారకేచ
కర్త్రీప్సితతమాదికే, అర్థప్రయోగే యజ్ఞేచ....(కే. ని.)

కర్మమూలము. సం. వి. అ. న. కుశతృణము†.

కర్మయుగము. సం. వి. అ. న. కలియుగము. (త్రి. ని.)

కర్మయోగము. సం. వి. అ. పుం. నిష్కాముఁడై విహితకర్మముల నాచరించుట. (ఇది మోక్షసాధనములలో నొకటి.)

కర్మరంగము. సం. వి. అ. పుం. న. శిరాలము†.

కర్మరి. సం. వి. ఈ. స్త్రీ. వంశరోచన, తవక్షీరి†.

కర్మవాటి. సం వి. ఈ. స్త్రీ. తిథి. (వై. ని.)

కర్మవిపాకము. సం. వి. అ. పుం. ౧=కర్మపాకము. ౨. కర్మఫలమును వివరించిచెప్పునట్టి యొకానొక గ్రంథము.

కర్మవ్యతిహారము. సం. వి. అ. పుం. ౧. క్రియావినిమయము, ఒకఁ డొకనికి ఒక [illegible] వాఁ డట్టిపనినే వానికి మరల చేయుట. (ఇరువురు ఒకరినొకరు కొట్టుకొనినయెడల వారిద్దఱు కర్మవ్యతిహారముచేసినవారగుదురు.) ౨. ఒకరికి విహితమైనపనిని మఱియొకరుచేయుట. (శూద్రుఁడుచేయవలసినపని బ్రాహ్మణుఁడుచేయుట, మొ.)

కర్మశాల. సం. వి. ఆ. స్త్రీ. శిల్పాదిశాల, కమ్మరిలోనగువారు పనిచేయుగృహము.

కర్మశాలము. సం. వి. అ. న=కర్మశాల.

కర్మశూరుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) పూనినకార్యమును పాటుపడి నెఱవేర్చువాఁడు.

కర్మసచివుఁడు. సం. వి. అ. పుం. ఆలోచనము చెప్పుటయందుతప్ప తక్కిన కార్యములందు రాజునకు సహాయుఁడగుజనుఁడు. (ఆలోచనచెప్పు మంత్రి ధీసచివుఁ డనబడును.)

కర్మసన్న్యాసి. సం. వి. న్. పుం. ౧. ఐహికకర్మములను విధ్యుక్తముగా వదలుకొన్నసన్న్యాసి. ౨. విహితకర్మములను ఫలాపేక్ష లేక అనుష్ఠించుజనుఁడు.

కర్మసాక్షి. సం. విణ. (న్. ఈ. న్.) పనిచేయుచుండఁగాఁ జూచువాఁడు. వి. న్. పుం. సూర్యుఁడు.

కర్మస్థానము. సం. వి. అ. న. ౧. జనులకార్యములు నడుపుకచేరి మొదలగుస్థానము, కార్యస్థానము. ౨. (జ్యోతి) లగ్నమునకు దశమస్థానము.

కర్మాజీవుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) శిల్పాదికర్మములచే జీవనము జరపుకొనువాఁడు.

కర్మాత్ముఁడు. సం. విణ. (న్). క్రియాసక్తచిత్తుఁడు. క్రియలందు మనస్సు తగిలినవాఁడు. వి. న్. పుం. కర్మబద్ధుఁడగుజీవుఁడు.

కర్మాధికారము. సం. వి. అ. పుం. విహితకర్మము [illegible]ర్హత.

కర్మానుష్ఠానము. సం. వి. అ. న. విహితకర్మములను చేయుట.

కర్మారము. సం. వి. అ. పుం. ౧. వెదురు†. ౨. కర్మరంగము†.

కర్మారుఁడు. సం. వి. అ. పుం. కమ్మరవాఁడు.

కర్మి. సం. విశే. (న్. ఈ. న్.) ౧. పనిగలవాఁడు, వ్యాపారయుక్తుఁడు. ౨. ఫలము నుద్దేశించి కర్మములు చేయువాఁడు. వి. న్. పుం. శిల్పి. ఈ. స్త్రీ. ౧. హాటకపుత్రిక, బంగారుబొమ్మ. ౨. శాల. ౩. పలాలము, గింజలురాలిపోయిన వరిమొక్క, మొ. (వై. ని.)

కర్మిష్ఠుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) క్రియయందు సమర్థుఁడు, పనియందు నేర్పరి.

కర్మవు. సం. వి. న్. పుం. న. కర్మము, పని.

కర్మేంద్రియము. సం. వి. అ. న. వాక్పాణిపాదపాయూపస్థములలో నొకటి. (వ్యతి. జ్ఞానేంద్రియము - చక్షురాది.)

కర్వటము. సం. వి. అ. పుం. న. ౧. రెండువందల గ్రామములనడుమ అందముగానుండు పత్తనము.

శ్లో. కర్వటం ద్విశత గ్రామమధ్యేగ్రామో మనోహరః - హారావళి.

౨. దేశభేదము. న. పత్తనము. (కల్ప)

కర్వము. సం. వి. అ. పుం. ఆఖువు, ఎలుక.

కర్వరము. సం. వి. అ. పుం. ౧. వ్యాఘ్రము. బెబ్బులి. ౨. అంజలి, దోసిలి. ౩. పాపము. న. ౧. జలము. ౨. కర్మము. (కే. వి.)

కర్వరి. సం. వి. ఈ. స్త్రీ. ౧. శివ, పార్వతి. ౨. ఇంగువచెట్టుయొక్క ఆకు. (కల్ప) ౩. భూమి. (కే వి.) ౪. ఆఁడుబెబ్బులి. ౫. రాక్షసి.

కర్వరుఁడు. సం. వి. అ. పుం. రాక్షసుఁడు.

కర్వ్యుఁడు. సం. వి. అ. పుం. మనుష్యుఁడు. (కే. వి.)

కర్శకుఁడు. సం. విశే. (అ. ర్శికా. అ.) ౧. కృశించువాఁడు. ౨. కృశింపఁజేయువాఁడు.

కర్శనీయము. సం. విశే. (అ. ఆ. అ.) కృశింపఁజేయఁదగినది.

కర్శయత్. సం. శత్ర. కృశింపఁజేయుచున్న.

కర్శయిత. సం. విశే. (ఋ. త్రీ. ఋ.) కృశింపఁజేయువాఁడు.

కర్శితుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) క్షీణింపఁజేయఁబడినవాఁడు; పీడింపఁబడినవాఁడు. (ఉదా :— వృత్తికర్శితుఁడు, శత్రుకర్శితుఁడు, మొ.)

కర్శ్యము. సం. వి. అ. పుం. కర్పూరము. కచోరము†.

కర్షకుఁడు. సం. విశే. (అ. ర్షికా. అ.) ౧. ఆకర్షించువాఁడు, లాగువాఁడు. ౨. దున్నుకొనిబ్రదుకువాఁడు వి. అ. పుం. కుజుఁడు, అంగారకుఁడు. (వై. ని.)

కర్షణము. సం. విశే. (అ. ఈ. అ.) ౧. ఈడ్చునది, లాగునది. ౨. గీచునది, ఒరయునది. ౩. దున్నునది. వి. అ. న. ౧. ఆకర్షణము, (విల్లులోనగువానిని) లాగుట. ౨. దున్నుట. ౩. ఒరయుట.

కర్షణి. సం. వి. ఈ. స్త్రీ. క్షీరిణీవృక్షము.

కర్షణీయము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. దున్నఁదగినది. ౨. లాగఁదగినది.

కర్షత్. సం. శత్ర. ౧. దున్నుచున్న. ౨. లాగుచున్న.

కర్షఫల. సం. వి. అ. స్త్రీ. ఆమలకి, ఉసిరిక†.

కర్షఫలము. సం. వి. అ. పుం. విభీతకము, తాండ్ర†.

కర్షము. సం. వి. అ. పుం. ౧. ఆకర్షణము. ఈడ్చుట, లాగుట. ౨. ఒరయిక, రాపు, విలేఖనము. ౩. గీఁత. [illegible] ౪. కర్షణము, దున్నుట ౫. విభీ

తకము, తాంద్ర†. పుం. న. పదునాలుగుమాషముల యెత్తు.

కర్షిణి. సం. వి. ఈ. స్త్రీ. ౧. కళ్లెము, కవిక. ౨. క్షీరిణి†.

కర్షితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. లాగింపఁబడినది. ౨. ఒరపెట్టఁబడినది, రాపుపెట్టఁబడినది. ౩. దున్నింపఁబడినది.

కర్షువు. సం. వి. ఊ. స్త్రీ ౧. యజ్ఞార్థము త్రవ్వఁబడిన గర్తము; యజ్ఞార్థపు దున్నిననేల. ౨. నది. ౩. కుల్య. కాలువ. ౪. తుషకోష్ఠము, ఊఁకకొట్టు. (వై.ని.) పుం. ౧. కరీషాగ్ని, పిడుకనిప్పు. ౨. వార్త. (వార్త=సేద్యము అనికొందఱు. జీవనోపాయము అని కొందఱు—కల్ప)

కర్ష్టృ. సం. విణ. (ఋ. స్త్రీ. ఋ.) ౧. లాగువాఁడు. ౨. దున్నువాఁడు.

కర్ష్టవ్యము. సం=క్రష్టవ్యము.

కఱకంఠుఁడు. మి. వి. (√కఱ^1-సం. గరకంఠః, క. కఱెగొరల. త. కఱైక్కణ్డన్.) శ్రీకంఠుఁడు, నీలకంఠుఁడు, శివుఁడు.

క. ఎఱు కని యెఱుఁగక నిన్నుఁ, మఱకువ నెదిరితిని దీని మఱవుము నన్నుం, గఱకంఠా క్షమియింపుము, నెఱి నెవ్వరి కెఱుఁగనగునె నీచరితంబుల్. భార. ఆర. ౧. ౩౨౩.

క. మఱచితి గాక లతాంగీ, కఱకంఠునితోడ నాడుకాత్యాయని నీ.నెఱ నెఱిఁగి నాఁడు చెప్పిన,తెఱఁగిదె సమకూరె నింక దిగు లేమిటికిన్. ఉ. హరి. ౫. ౯౮. (వీరేశ. పా.)

కఱకంఠునిల్లాలు = భవాని, పార్వతి. ఆం. భా. ౧. ౪౦.

కఱకరి. విణ. (కఱకు+అరి—ఇది ఉభయపదులలో విది. చూ. కావ్యా. ౩. ౬౯—సం. కర్కరః.) ౧. కఠినము.

వ. అనిన నత్తెఱవ యక్కఱకరిపలుకుల కులికి .... మనుచ. ౨. ౬౧.

౨. సమర్థుఁడు.

చ. మఱియు నతండు సంయమిసమాజవినిర్మిత జాతకర్ముఁడై, నెఱిఁ బరివర్ధితుండు నుపనీతుఁడునై వివిధాయుధంబులన్, గఱకరియై రణస్థలుల గద్దఱియై నిగమార్థవేదియై, నెఱతనకాఁడునై మెరసె నిర్మలకాంతివిలాసరేఖలన్. మనుచ. ౪. ౩.

కఱకఱి. వి. ౧. కరకరి, ద్వేషము.

సీ. మఱఁదులు గాంచినఁ గఱకఱి నెంతురు వదినె లెఱింగిన వానిచేదును. హంస. ౧. ౧౨౫.

వ. నాకు నిగ్గిరికి నిప్పుడు గొన్నివాసరంబులనుండి యీరసంబు పెరుఁగం గఱకఱి నెట్టుకొని సాగుచున్నది. కాశీ. ౧. ౧౦౦.

క. అఱకాలను విఱిగినములు, కుఱు చైనను నిదపఁ జీము కూరిచెదుగతిన్, దఱిఁ జెఱుపమిఁ గొంచెపుఁబగ, గఱకఱి నరికట్టి పిదపఁ గడు నొప్పించున్. ప్రబోధ. ౨. ౪౯.

౨. బాధ.

(చంద్రోపాలంభనము.) క. తెఱప నపరాధరహితం, గఱకఱి పెట్టెదవు....రా. వి. ౪. ౫౪.

చ. కఱకఱి పెట్టి సౌమ్యుఁడుగుఁ గాని నిజార్తి యెఱుంగ దేమియున్. ఆము. ౫. ౬౧.

కఱకు. విణ. (సం. కర్కశః.) ౧. కఠినము, క్రూరము, పరుషము, బిరుసు, ముదుగు, మోటు.

ఆ. కఱకుదర్పపూరి పఱపుచు భీమన్న, మళన మట్టి వారి నతిముదమున, నాదరించెఁ బ్రీతి నాదిగర్భేశ్వరి. భార. ఆది. ౩. ౨౨౪.

చ. కఱకులు దుష్టవర్తనులు కామమదాదులు....ప్రబోధ. ౪. ౫౪.

క. వనజనయనుఁ డొం దేమియు, వనక నగుచు
నూరకుండె నాదిత్యుల కిట్లను సత్యభామ

భావము, మనమునఁ బెనఁగొనఁగ గఱకుమాటల తోడన్. వి. పు. ౮. ౧౨౮.

సీ. కఱకులై పెరిఁగినకుఱువెంట్రుకలతోడ బట్టయౌదలఁ గావిపాగ యమర. నైష. ౭. ౯౩.

గీ. గాలి రాకుండ వెలుతురుగాక యుండఁ, గఱకుఁగఱ బట్టఁ గన్నపుగండి గప్పి. వేం. పంచ. ౩. ౨౦౦.

౨. తీక్ష్ణమైనది, పదనైనది; భయంకరమైనది.

వ. సురపతి తఱచుమెఱుఁగు లదరుకఱకుబిదురము గొని....పారి. ౨. ౮౭.

క....తక్షకాదిమహాహుల్, కఱకుంగోఱల విషములు, దొరఁగఁగ నీరీతిఁ గఱచి తూలుచునంతన్. దశా. ౪. ౧౮౨.

గీ. కఱకుమిడిగ్రుడ్లు విప్పులు గ్రక్కుదృష్టి....కలుగు వాని....భాగ. ౧౦ ఉ. ౯౩౯.

౩. గాఢము, దట్టము, సాంద్రము.

(అనూరుఁడు.) సీ. జంకించి పరపృథగ్జనకోటి చందానఁ గఱకుఁజీకటి వెన్నుసఱచువాఁడు. కాశీ. ౩. ౨౩౪.

వి. ౧. కాఠిన్యము; బిరుసుఁదనము.

సీ. కోకంబులకుఁ బైఁడికుండలకఱకు మోపంతయు సరసత నబ్బెనేని. హరి. ఉ. ౭. ౧౬౪. (శ. ర. పా.)

క. మొగి విరిసి కఱకు గూడక, పగులక వెడలుపును నిడుపుఁ బసిమియుఁ గలలేఁ, జిగురరఁటాకులు పెట్టిరి, దిగదిగ నద్దేవియాజ్ఞ దివ్యపురంధ్రుల్. భీమ: ౨. ౧౨౮.

౨. శౌర్యము.

సీ....కడిమి యుక్కు కఱకు గట్టి కడిఁది. గీ. నాఁగ శౌర్యాభిధానంబు గాఁగఁ బెలఁగు. ఆం. భా. ౨. ౨౨౧.

(బ). ౧. పరుషవచనములు, కఠినోక్తులు.

ఉ. అవ్వను దాతనుం గఱకు లాడఁగ నేటికి .... కృ. శతకం. ౨. ౨౨౨.

సీ. అతనిచే నున్నట్టియాషాఢదండంబు కఱకులాడుచుఁ బట్టి విఱిచె నొకతె. మూర్తిత్రయోపాఖ్యానము. ౬. ౭౦.

౨. క్రూరకృత్యములు.

గీ. ఓరిపాపాత్మ నన్ను నీ పూర కిల్లు. పోరిగొనుటఁ జేసి కరములుఁ జరణములును, నఱకఁబడియుండుఁ బొమ్ము నీకఱకు లెల్లఁ, జక్కనగు నంతతో నని శాప మిచ్చె. భోజరా. ౫. ౧౦౯.

౩. అంపము మొదలగువానికక్కులు.

సీ....కఱకులకళ్లెంబుగాడ్డ కేల వేణు. శ. ౬౪.

కఱకె(ఱ్కె)క్కు = ౧. కఱకుకలదియగు, గట్టిపడు.

వ. కఱకెక్కినమెడలును పఱుఁదమూఁపురంబులును వెడఁదవీఁపులును దోరంపుగంగడోళ్లునునై క్రాలు వృషభంబుల....హరి. పూ. ౫. ౧౪౨.

౨. అరితేఱు.

క. అఱువదిలక్షలు రావణ, నుఱుబాహుబలంబు వీరు లాగి నాలములం, గఱకెక్కినారు వారం, దఱ మూలబలంబుదొరలు ధరణీనాథా. భా. రా. యు. ౪౩౪.

౩. క్రూరమగు.

సీ. రాహుగ్రహోగ్రదంష్ట్రావిషగ్రాహియై కఱకెక్కిన శశాంకకౌముదియును. కవిక. ౩. ౧౧౦.

౪. పులకించు, గరుపొడుచు.

వ. అని యమ్మునిపతి సురపతికి .... భయంపువార్త చెప్పినవిని యదరిపడి యక్షణంబ వజ్రి....తత్సరోవరంబునకుఁ జనుదెంచి యబ్బాలకుం గనుంగొని మేను కఱకెక్కి వెక్కసంపడి శిరఃకంపంబు సేయుచు....కు. సం. ౧౦. ౪౨౬.

ఉ .... మానములు గిద్పదఁ జెయ్యుల కుచ్చులించి

క,ర్కొ క్కొఁదనూలతల్...శిఖిప్రసంగతిం, జొక్కి మహీసురాంగనలు సోలి రపూర్వరతి ప్రమత్తలై. కు. సం. ౧౦. ౪౦౧.

జ: కఱకరి,కఱకుఁదనము, కఱకుగిలు, కఱకుదుమ్ము, కఱకువరహా,కఱకుసాన,కఱగొను.

కఱకుఁదనము. వి. (√కఱకు) కాఠిన్యము, పారుష్యము; క్రౌర్యము.

గీ. సంతతంబును శ్రీహరిస్మరణ లేక,కఱకుఁదనమున దుర్భాష లఱచెనేని,విధవ పెనిమిటితోఁగూడ వివిధనరక,కూపబాధలఁ బడుఁ గడు గుఱుతు లేక. జై. భా. ౩. ౩౪.

కఱకుగిలు(ల్లు). అ. క్రి. (√కఱకు) బిరుసగు.

వ...నిడుదలైయుండుకఱకుగిలునాసాకేశంబులును. కవిక. ౫. ౧౧౦. (శ. ర. పా.)

కఱ(ఱ)కుట్లు(ట్టులు) = కఱుకుట్లు. వి. బ. (√కఱ²) కాల్చిపక్వము చేయుటకు గసికయందు గ్రుచ్చినమాంసఖండము; శూల్యము, శూలమునకు గ్రుచ్చికాల్చినమాంసఖండము.

గీ. ఇవ్విధంబున వలలోనియుంగలంబు,చల్లఁగా నార్చి కీకటస్వామి పలికె,ఋషికులోత్తమ యిఁక నాకు నిమ్ము నీవు,కైకొనినకేలఁ గఱకుట్లు గాల్పవలయు. వరాహ. ౨. ౨౩.

చ. నిలువుఁడు వేయు నేల తగునే కఱకుట్లను జంకఁబొత్తముల్. ఉ. హరి. ౨. ౧౩౬.

ద్వి. ఎఱచులు కఱకుట్టు లెన్నేని గలవు. బస. పు. ౩. ౭౭౨ పం.

సీ. కఱకుట్లనంగను గనుపట్టు శూల్యంబు...ఆం. భా. ౨. ౨౫౨.

కఱకుదుమ్ము. వి. (కఱకు+దుమ్ము) సికత, ఇసుక.

సీ. మలయానిలముచే దుమారంబు రేఁగుసౌగంధికంబురజంబుకఱకుదుమ్ము, నిండార విరిసిన బొండుమల్లెలనుండి వడియుమరందంబుగుదరసంబు. గీ. తనకు రసవర్షములు గా సుధాకరుండు...బ్రహ్మాండమండ,పంబు వెన్నెల సన్నసున్నంబు సేసె. మనుచ. ౫. ౩౯.

కఱకువరహా. వి. (√కఱకు) నాలుగురూపాయల విలువగలబంగారునాణెము.(పూలవరహా=మూఁడున్నరరూపాయ విలువ గలబంగారునాణెము)

కఱకుసాన. వి.(కఱకు+సాన)పదనుపెట్టెడిసాన.

గీ.కఱకుసానలఁ గెంపు గాఁకలఁ గడాని,చికిలియగుకీలి మెఱసె బాలకునిమేను. దశా. ౪. ౧౬౬.

కఱగొను. అ. క్రి. (కఱకు+కొను) స్థిరపడు.

క. పెఱచోఁ జేసినపాపము,లఱుమక యయోధ్యదనడంగు నవిముక్తమునం,గుఱుకొని చేసినయఘములు,కఱగొని దృఢవజ్రలేపకం బగుఁదరుణీ. పద్మ. ౩. ౯౯.

కఱగొఱ. వి. లోపము, లోటు.

చ. తఱిమి సుశర్మ తమ్ములును దానును నాజికి నన్నుఁ బిల్వ నే,నెఱుఁగనియట్టు లుండుటిది యేపురుషార్థము వారి నెల్ల నే,డ్తెఱను ఱుమాడఁ బంపుము కడిందిగఁ జూడకు నీకు నేమియుం,గఱగొఱ గాదు పోమి కడుఁగష్టము నాకు నుదాత్తమానసా. భార. ద్రో. ౧. ౨౨౩. కకు. ౫. ౩౪, ౩౫.

కఱచు¹. స. క్రి.(త.కఱి)౧.కాటువేయు,కొఱుకు.

గీ. తొఱఁగువోకుండ మేకములు గఱవకుండఁ,బాఁడి దఱుఁగక యుండ నాపాటిగొల్ల,లిచ్చ మెచ్చ నీదృష్టికి నెక్కఁ గదుపు,నరయ నేర్తు న న్నేలుము ధరణినాథ. భార. విరా. ౧. ౨౬౯.

క. జనపతి పంపఁగ సారథి, ఘనవిషకృష్ణోరగములఁ గఱపించె...భార. ఆది. ౫. ౧౬౫.

క.అఱచినఁ బఱచిన వ్రేళులు,గఱచిన నతఁ డించుకయును గరుణింపక యం,దఱ నుఱుము సేసె...భార. సౌ. ౨. ౬.

౨. ఖండించు, ముక్కలుచేయు.

వ. ఇట్లు మధుసూదనుం డేయుసాయకంబులు...
కైదువులఁ గఱచియు...ఉ. హరి.౧.౧౪౭.

క ... అ,క్కఱచినబిసలవవిసరము, తెఱఁగున
వడగండ్లు ధవళదీధితి రాలెన్. ఆము. ౪.
౧౨౧.

౩. నాటు, గ్రుచ్చుకొను; తగులు, అంటు.

క. అఱిసుఱి వ్రేసినఁ బలకం, గఱచినసైంధవుని
యలుఁగుఁ గని నరసుతుఁ డే,త్రైఱ మురిసిన
...భార. ద్రో. ౧. ౧౬౩.

మ...భీ,కరబాణావళిఁ బింజ పింజఁ గఱవంగా
నేసి...భాగ. ౪. ౩౩౪.

వ...గఱిగఱిన్ గఱవఁ గరకరిన్ జెఱకువిలు
కాఁడు పరఁగించు విరిదమ్మిగొఱకలు...మను
చ. ౨. ౮౧.(గఱిగఱిన్‌గఱవన్=పుంఖాను
పుంఖముగా అనిభావము.)

౪. పండ్లుమున్నగువానితోఁ బట్టుకొను; గ్రహించు. (చూ. కఱపించు^{1})

చ. కఱచినపీనుఁగు స్వేదఁదకప్పెరయు న్నోలఁ
బచ్చితోళులున్, బుఱియలపేరులున్ ...
ఉ. హరి. ౨. ౧౨౮.

వ...ఇది భూమిపయిం బడిన నిమ్మునులకు బాధ
యగు నని దానిం గఱచికొని గజకచ్ఛపంబు
లం గరంబుల నిఱికికొని గరుడుండు గగనం
బునం బఱచి...భార. ఆది. ౨. ౬౩.

గీ. చామరంబులు వెనుకకుఁ జనుట నీల,రత్న
ములు పూరిఁ గఱచుట భ్రమరక మని, తేఁటి
బిడ్డపే రిడుట యాతెఱవకుఱుల,యధికనీ
లిమ కోడిసూ హరితనూజ. ప్రభా. ౨.౮౫.

(‘సూదంటుఱాయి ఇనుము నాకర్షించునట్లు ఇంద్రనీలము గడ్డి నాకర్షించుట శాస్త్రప్రసిద్ధము. ఓడిలినని తెల్పుటకు గడ్డి కఱచిన దని రెండవ యర్థము.)

సా: మొఱఁగెడికుక్క కఱవదు.

జ: కఱపించు^{1}, కాటు^{1}, కాటులాడు.

కఱచు^{2}. స. క్రి. నేర్చు, అభ్యసించు; తెలియు.

సీ. వేదంబులును ధనుర్వేదాదివిద్యలుఁ గఱచు
చుఁ గడ లేనియెఱుకఁ దనరు. భార. ఆది.౩.
౧౨.

వ...భాషలు గఱచి...కాశీ. ౩. ౬౯.

క. ఎఱుక గలవారిచరితలు, గఱచుచు సజ్జనుల
గోష్ఠిఁ గదలక...భార. ఆది. ౩. ౨౦౩.

జ: కఱపించు^{2}, కఱపు.

కఱటి. విశే. ౧. కుజనుఁడు, దుష్టుఁడు.

గీ. కఱటి యడిగొట్టు పలువ యేతరి గరాసు,చె
నఁటి చెన్నఁటి కూళ కుచ్చితుఁడు మొండి,
కట్టె నాఁగను కుజనాఖ్యగాఁ జెలంగు. ఆం.
భా. ౩. ౬.

౨. వంచకుఁడు, మోసగాఁడు; వంచకము.

ద్వి. కాదేని రాక్షసక్షయముఁ గావింప,నాదటఁ
జింతించి యబ్జసంభవుఁడు, మెఱుఁగు లెల్లను
గూర్చి మృగముగాఁ జేసి,కఱటియై పుత్తేరఁ
గా వచ్చినదియొ. రం. రా. అర. ౧౬౨ పా.
౨౮ పం.

సీ. మానంబు వీటిఁబో మసఁగి వ్రేతలఁ జిక్కువ
ఱచినయదియె యీకఱటిచూపు. హరి. పూ.
౯. ౨౨౪.

౩. మూర్ఖుఁడు.

క. తెలియనినరుఁ దెలుపఁగ నగుఁ, దెలిసినమాన
వుని వలదు తెలుపఁగ మదిలోఁ, దెలిసియుఁ
దెలియనికఱటికిఁ,గలితన మెఱిఁగింపఁ గమ
లగర్భునివశమే. వేం. పంచ. ౧. ౬౮౮.

వ ... వ్యావహారికసత్యత్వంబు ప్రకటించుప్ర
పంచంబుచేత వంచితు లగునెఱుక లేనికఱ
టులకరణి హరిణంబులు మరీచికావీచికాపా
నవివశంబులై దిశలఁ బరిభ్రమించె.పాండు.
౪. ౧౮. అప్ప. ౨. ౧౮౬.

కఱటితనము=మూర్ఖత్వము.

క. తెఱవా నాడెపుటచ్చర, తెఱవలకున్ లేనిమే
ల్గదియావచ్చునెడన్, జెఱుచుకొనఁ గూడ
దిపుడీ, కఱటితనం బుడిగి నెమ్మిఁ గైకొను
నన్నున్. అచ్చ. రా. సుం. ౮౦.

౮. అభాగ్యుఁడు.

ద్వి. కన్నులు గానని కఱటిచే నద్ద, మున్న చందం
బున మూఁగ నరుంపు, కన్న కలయుఁ బోలె...
ప్రభు. ౮. ౧౦౪ పా. ౭ పం.

కఱతలాఁడు. విణ. (కఱతలు + ఆఁడు) ౧. విజ్ఞుఁడు.

సీ. ప్రణవపంచాక్షరోపనిషత్ప్రపంచంబుఁ గ
డదాఁక నెఱిఁగినకఱతలాని. కాశీ. ౨. ౧౬౦.

౨. పోకిళ్లమారి, దుశ్చేష్టలు చేయువాఁడు.

క. కదలిన మొత్తుదు నెక్కుడఁ, గదలెద వటు
కఱతలాఁడ కదలుమ యేఁజా, చెద ననుచుఁ
బోయి యిమ్ముల, ముదిత నిజకుటుంబకార్య
ములఁ దత్పరయై. హరి. పూ. ౪. ౨౮౨.
(శ. ర. పా.)

కఱతలు. వి. బ. (సం. కృతమ్. ప్రా. కత.) చేష్టలు, చేఁతలు; దుశ్చేష్టలు, పోకిళ్లు.

చ. కఱతలు పెద్ద వీని కిటు కాఱియఁ బెట్టెడు
మాన కేమిటన్, నెఱఁకులు మీటుచుండుఁ
దననీచపుమాటలు వీనిఁ బట్టి క్రొ, చ్చఱఁ బరి
మార్పఁ జేసినయుపాయము లన్నియు గొడ్డు
వోయె నీ, వుఱక వధింపఁగావలయు నుగ్ర
పుమాయల నిద్దురాత్మునిన్. నృసిం. ౮. ౧౩౪.
(కఱదలు. చి. ని. పా.)

సీ. కఱపుట నేర్పుట కఱతలు పోకిళ్లు కఱపలు
బుద్ధులు కఱటి మంకు. అప్ప. ౨. ౧౯౭.

జ: కఱతలాఁడు.

కఱద. వి. ౧. మాట, పలుకు.

గీ...కఱద నాఁ బలుకు నాఁగఁ, బొల్చు భాషిత
మై మాతృభూతలింగ. ఆం. భా. ౧. ౧౧౦.

(బ) ౧. మాయమాటలు.

చ. ఎఱుఁగుదు తథ్య మింత[illegible]
మతి ప్రకాశతన్, గఱదలు మాని చెప్పుము
ఖగత్వము నేమి నిమిత్త మొందితి, వు ...
పద్మ. ౮. ౧౧౬.

౨. బుద్ధులు.

సీ. కఱపుట నేర్పుట కఱతలు పోకిళ్లు కఱదలు
బుద్ధులు కఱటి మంకు. అప్ప. ౨. ౧౯౭.

క. పిఱితిపియక నాముందఱఁ, దెఱవా యిప్ప
గిది నాడఁ దెఱవా మేల్ మేల్, కొఱమాలి
నయుక్తీఁజెడి, కఱదలు నీ కవ్వ రిపుడు కఱ
పిరి చెపుమా. అచ్చ. రా. అయో. ౨౨.

౩. సంకోచములు.

(దశావస్థలు.) సీ. కఱదలు మాని సంకల్పించెఁ
గలకంఠి యెద విలపించె నన్నుదలమిన్న. ప్ర
బంధ. ౪౪౪.

౮. చేష్టలు, కఱతలు.

క. బిఱబిఱ విభుకడ కరుగక, కొఱకొఱ లాడెద
వ దేమిగోరము మేల్మేల్, వెఱఁ గయ్యెడిఁ
గద నీచెడు, కఱదలు గనుఁగొన్న నెన్నఁ గ
న్నెలమిన్నా. రసిక. ౪. ౧౬౩.

౪. చమత్కారములు, వింతలు.

క. కఱదలపులుఁ గిది తానే, మెఱుఁగునొకో
తిరిగి తిరిగి యీఫలకముపైఁ, బఱపెడుఁ జూ
డ్కుల నానా, మెఱుఁగుంబోఁడికి మరాళి
మృదుమధురోక్తిన్. ప్రభా. ౩. ౮౭.

కఱదూపము. వి. (కఱ^{1} + దూపము—సం. కాలధూపః) ధుంధుమారము, గృహధూమము.

గీ. విరహపరితాపవేదన వేఁగుచున్న, చక్రవా
కాంగనలకటాక్షములయగ్గి, నావహిల్లినకఱ
దూప మనఁగ నొప్పు, నుడుగణాధీశబింబం
బునడిమిమచ్చ. భీమ. ౨. ౮౪.

కఱ(ఱ్ఱ)నూనె. వి. (√ కఱ^{2}.) మ్రానితైలము. (శ. ర, వా.)

కఱపడు. అ. క్రి. (కఱవు^{1} + పడు) కొఱఁతప
[illegible]

చ. వెఱఁగు జనింప నత్తెఱఁగు వెంగలిమంగలి
సూచి కన్నుమి,న్నెఱుఁగక యింటి కేఁగి య
టు లేనను భూరినిధుల్ గడింతు నం,చఱిము
ఱిఁ గొంకు లేక లగుడాగ్రము గైకొని య
త్న మేమియుం, గఱపడకుండ నాక్షపణక
త్రితయాగమనంబుఁ గోరఁగన్. వేం. పంచ.
౫. ౫౭. (కరిపడు-ముద్రి.)

కఱపించు¹. స. క్రి. (√కఱచు¹.) కఱవఁజేయు.
(పండ్లుమున్నగువానితోఁబట్టికొనఁజేయు.)

ఆ. నెఱచి తల్లిఁ దోఁకఁ గఱపించుకొని దివిఁ,
బఱచువానిఁ జూచి పార్థుఁ డలిగి, వానితల్లి
శిరముతోన తత్పుచ్ఛంబు,దునిసి యగ్నిశిఖ
లఁ దొరఁగ నేసె. భార. ఆది. ౭. ౨౬౩.
(గ్రహింపఁజేయు, ఆకర్షింపఁజేయు.)

సీ. ఘననీలములఁ బూరిఁ గఱపించు నన వేణి కు
రులమెఱుంగు వాక్రువ్వ నేల. పె. శకుం.
౧. ౭౭. ('కొఱికించు, అనిరెండవయర్థము.)

కఱపించు². స. క్రి. (√కఱపు) కఱపఁజేయు.
(నేర్పించు.)

ఉదా: భీష్ముఁడు ద్రోణునిచే కౌరవపాండవు
లకు విలువిద్య కఱపించెను.

కఱపు. స. క్రి. (√కఱచు²) ౧. నేర్పు, బోధించు.

సీ. ద్రోణగాంగేయులు దురితవిదూరులు నిన్నెద్ది
గఱపిరి నెమ్మితోడ. భార. ఆది. ౭. ౮౩.

క. నిన్నుఁ గొలువంగ వచ్చితిఁ, గన్నియలకు నా
ట గఱపఁగా నోపుదు ... భార. విరా. ౧.
౨౩౩.

వ. సమయోచితంబు లగుభాషణంబులు చెలికత్తె
యకుం గఱపి పుత్తెర...నైష. ౮. ౯౯.

౨. కలిగించు.

సీ. వారక నేకావతారముల్ హరి కురుకల్పంబు
లజానకుఁ గఱపువాని. కు. సం. ౨. ౧౬౩.

వ. అప్పాండవసైనికులు... [illegible]

కృపాణబాణాసనాదిసాధనంబులు వీరయో
ధయూథపతురంగమాతంగంబులం దొరఁగు
రుధిరప్రవాహంబులకు జలగ్రాహంబులయి
అపు గఱప...జై. భా. ౬. ౧౬౫.

వి. బోధనము; దుర్బోధనము.

ద్వి. నెఱవైన పెద్దలు నేరనియట్టి,కఱపులు గఱ
చె నీకతకారిబిడ్డ. అ. మ. క. ౧. ౩౮ పా.
౨౩ పం.

ఆ. శకునికఱపు విని యసన్మార్గవృత్తికిఁ, జొచ్చి
యిట్టియెడరు దెచ్చుకొనియె. భార. భీష్మ.
౧. ౩౦.

క. నీకఱపుల నిక్కురుకుల,మాకుల్యముఁ బొందు
టేమి యాశ్చర్యము సౌ,మ్యాకృతులు గాని
వారల,వాకులు శిక్షలు నుపద్రవంబులు కా
వే. భార. ఆది. ౭. ౮౧.

కఱవ. వి. ఒకానొకమూలిక. (శ. ర.)

కఱవు¹. వి. కాటకము, క్షామము; లేమి.

సీ. వహ్నియు భయమును వఱపును గఱవును నా
దిగాఁ గలయొగ్గు లడఁగెఁ బుడమి. భార.
సభా. ౧. ౨౬౧.

క. కఱవుపయిఁ గఱవు వొరయుచు, వెఱపుప
యిన్ వెఱపు దోఁప...భార. శాం. ౮. ౬౨.

క. కఱవుకుఁ దో డావపంట గలిగినకరణిన్.
కువల. ౧. ౧౦౧.

గీ...చతుర,రతులకఱవునఁ బడినట్టు లతులసౌ
ఖ్య,వారినిధిఁ దేలుచుండిరి వార లంత. శుక.
౨. ౩౮౮.

మ...శూరశ్రేష్ఠు లన్యుల్ జగం,బుల లే రెవ్వరుఁ
గయ్యపున్ గఱవు నన్ బొందెన్ ద్రిలోకేశ
బా,హులు వే యాఱడిమోపులై యెటులు
పోనోపుం దలంకయ్యెడిన్. హరి. ఉ. ౬.
౧౬.

విశే. అలభ్యము.

[illegible] బృహన్నల సారథి యైన దీని వ,వ్వ

ఱె పురిలోన నింత కఱవా రథచోదకు లింత యేటికిన్. భార. విరా. ౪. ౨౦.

క. తగవా మగవారికి నిటు, మగువయొడం దగువఁ జూప మాదృశవీరుల్, జగతిం గఱవా దొరవా, మగఁటిమి గలరాచచందమా యిది యిహీహీ. రామా. ౫. ౧౪౯. నైష. ౧. ౧౦౫.

జ: కఱపడు.

కఱవు². వి. పూరియిండ్లకప్పు నేయునపుడు ఏర్పఱచుకొనుమితి.

సీ. కఱవు గొన్తుబయిండ్లకప్పు నేఁతలయందు సుడివడి కలఁగుటల్ మడుఁగులం డ. అచ్చ. రా. బాల. ౪౭.

కఱి¹=కఱియ, కఱ్ఱి, కఱ్ఱె. విణ. (క. త. కఱి.) నల్లనిది.

చ. దళముగ నందుఁ గోటలతుదన్ దవిలించిన మించుపైఁడిప్రాఁ, తలకఱిటెక్కెముల్ గని ఱొదన్ మెఱుఁగుల్ గలమబ్బులంచు... యయా. ౧. ౭౯.

సీ. అందంపుటాఁబెయ్యమందలోపలఁ జొచ్చి క్రీడించుకఱివన్నెకోడె యనఁగ. బహు. ౨. ౧౯.

వి. కార్ష్ణ్యము, నల్లఁదనము.

సీ. కఱి కఱ్ఱి కాఱియ కఱియ నల్లన నల్పు కప్పు కందనఁగను నొప్పుఁ గృష్ణవర్ణంబు... ఆం. భా. ౧. ౧౦౮.

క. అఱపాలు సంజకెంపున, కిరవై తనరారి కడమ యిరులను సాఁబాల్, కఱిఁ బఱఁగుచుఁ జదలత్తఱిఁ, గఱి గలగురువిందగింజకైవడిఁ దనరెన్. ప్రబంధ. ౬౨.

జ: కఱిజేజేయన్న, కఱిపక్కము, కఱిమానికము, కఱిమెడదొర, కఱియావు, కఱివేము, కఱివేలుపు, కఱివేల్పురిక్క, కఱివేల్పుహజ్జ.

కఱి². వి. పసుమోవి. (శ. ర, శ్రా.)

కఱిజేజేయన్న. వి. (కఱి¹+జేజే+అన్న)-విష్ణునియన్న-ఇంద్రుఁడు. ఆం. భా. ౧. ౪౬.

కఱిపక్కము. వి. (√కఱి¹) కృష్ణపక్షము. (శ. ర.)

కఱిమానికము. వి. (√కఱి¹) ఇంద్రనీలమణి, నీలము.

సీ. కఱిమానికంబులగముల తేటలను గూర్చిన మేలిపట్టంబు రెంటెములును. యయా. ౪. ౧౨౦.

ఇట్లే:-కఱిరతనము.

సీ. కఱిరతనంపుఁ బొక్కపుసిరుల్ తఱుకొత్త... నీలా. ౨. ౪౯.

కఱిమెడదొర. వి. (√కఱి¹). శితికంఠుఁడు, శివుఁడు.

క. రాకొమరులార గుబ్బలి, రాకన్నియమగని యబ్బురపువి ల్లిది ముం, దాకఱిమెడదొర దీనిన్, డాకొని బలుటక్కరుల నడంచెన్ గడిమిన్. అచ్చ. రా. బాల. ౧౭౦.

కఱియ(ఱె)=కఱి¹.

(నల్లనిది)

ఆ. కఱియజీలకఱ్ఱ గఱివేము గురుజ యిం, గువ ప్రవర్జనీయకోటి యగుట. భార. అను. ౩. ౧౮౯. (కఱియజీలకఱ్ఱ=నల్లజీలకఱ్ఱ.)

సీ. కఱియరేవడిఁ బదాగ్రములు జిఱ్ఱన జాఱఁ బ్రాంతభూజము లూఁతపట్టువారు. చంద్ర. ౫. ౩౯.

వి. కార్ష్ణ్యము, నల్లఁదనము. ఆం. భా. ౧. ౧౦౮.

కఱెవాఁక=యమునానది.

ముకుంద. ౧. ౩౪ పా. ౨. పం.

కఱియావు. వి. (√కఱి¹) నల్లావు, కపిలధేనువు.

ద్వి. కమ్మగాఁ గాఁచినకఱియాలనెయ్యి, తెమ్మలుగాఁ దెచ్చి దించువారలును. ప్రభు. ౫. ౨౫౧ పా. ౩ పం. (చి. ని. పా-'గంగావునేయి' ముద్రి. పా.)

http://telugutthesis.com

కఱివేము. వి. (√కఱి^{1}) కృష్ణనింబము.

వ...కుస్తుంబరీకిసలయవాసనలతోడం బిసాళించుకఱివేఁపాకుపరిమళంబును ... కాశీ. ౭. ౧౮౫.

ఆ. కఱియజీలకఱ్ఱ గఱివేము గురుజ యుం, గువప్రవర్జనీయకోటి యగుట. భార. అను. ౩. ౧౮౯.

సీ. కఱివేము నాఁగ నమరుఁ గృష్ణనింబము... ఆం. భా. ౨. ౫౦.

కఱివేలుపు(ల్పు). వి. (√కఱి^{1}) విష్ణువు. నీలా. ౧. ౬౬.

ఇశ్లే: కఱివన్నెవేల్పు. సమీర. ౭. ౭౯.

కఱివేల్పురిక్క. వి. (√కఱి^{1}) విష్ణుదేవతాకమైననక్షత్రము, శ్రవణనక్షత్రము. (శ. ర.)

కఱివేల్పుపజ్జ. వి. (√కఱి^{1}) ౧. విష్ణుదేవునిపాదము. ౨. విష్ణుపదము, ఆకాశము.

సీ. వినుద్రిమ్మరులు కఱివేల్పుపజ్జను బూజ సలిపినక్రొత్తచెంగలువ లనఁగ. గీ... సంజకెంజాయ లమరె. అచ్చ. రా. అయో. ౧౩.

కఱుకు. స. క్రి. రాచు.

గీ. కఱకుటంఘ్రుల నిఱికించి గజ్జె గదలఁ, గఱికి నెఱినెఱిఁ గోలెమ్మకయును విఱుగ, విఱిచె వడిఁ కైజా నొకపెద్దవేసడంబు. మనుచ. ౪. ౫౮.

వి. (సం. క్షారః. క. కఱుకు. త. కఱుక్కు.) భస్మవిశేషము. ('మూలికాదులు కాల్చి చేసినభస్మము. ఇది మందుగా నుపయోగించును' అని బ్రౌ.)

సీ. భస్మవిశేషంబు పరఁగును గఱుకన...ఆం. భా. ౨. ౨౪౩.

కఱు(ఱ్ఱు)కుట్లు=కఱకుట్లు. (√కఱ్ఱు)

క. కాలవొ క్రొవ్వవొ మాఁడం, గాలెనొ చవిగావొ కమ్మగావో నీకున్, జాలవొ యలవడవో తిన, వేలా కఱుకుట్లు పార్వతీశ్వర చెపుమా. కాశ. ౩. ౮౮.

సీ. నీరు వెళ్లఁగ నొత్తి నిప్పుల నందంద కమ్మఁగాఁగాల్చినకఱ్ఱుకుట్లు. రుక్మాం. ౩. ౨౨౬. (శ. ర. పా. 'కఱ్ఱుకుట్లు' అని ముద్రి.)

కఱుక్కు(కు). వి. నఱకుట మొదలగువానియందగు ధ్వనికనుకరణము. (దీనిఆమ్రేడితరూపము కఱుకుకఱుక్కు--కు)

వ...తలలు కఱుక్కునన్ దెగ నఱుకుసురవీరులును...ఉ. రా. ౪. ౨౯౧.

చ. శయజలజాతవిస్ఫురితచక్రముచే మధుకైటభారి దు,ర్నయుఁ డగుసైంహికేయునిశిరంబు గఱుక్కునఁ ద్రుంచునంతలో ... దశా. ౨. ౩౬౯. చంద్రా. ౩. ౫౬.

చ. కఱుకుకఱుక్కున న్నఱకి ... రంగా. ౩. ౧౨౩.

క. చెఱకులు నఱికినచాడ్పునఁ, గఱుకుకఱుక్కనఁగ నాత్మకరములు వాల్గుం, దఱిగికొనునంతలోనన్. చెన్న. ౫. ౨౬౮.

వ...దుప్పులు కుప్పించి తత్కోటరకుటీరంబుల నున్నపన్నగంబులఁ గొమ్ములం గ్రుమ్మి తిగిచి కఱుకుకఱుక్కనం జెఱకుఁ గొఱికినతెఱంగునఁ గొఱికి...చంద్రా. ౨. ౮౪.

గీ. కఱుకుకఱుకునఁ గుత్తుకఁ గఱచి విఱిచి. వేం. పంచ. ౪. ౫౭౭.

కఱ్ఱుగోల. వి. (కఱ్ఱు^{1}+కోల) వాఁత వేసెడియినుపకమ్మి, చూఁడుఁగోడుపు. (శ. ర.)

కఱుదులాఁడు. విణ. (కఱుదులు+ఆఁడు) నేర్పరి.

సీ. కఱుదులాఁ డగుచక్రి కపటంపుటనువునఁ దను మోసపుచ్చిన...హరి. ఉ. ౭. ౩౦.

కఱుదులు. వి. బ. (క. కరుహు, కరుబు.) నేర్పులు.

క. కఱుదులమాటల మమ్ముం, గుఱుచవడుగ యేలయింతగొసెక్కింపన్, నెఱయఁగ నీయిష్ట

http://telugulthesis.com

ము మా, కౌఱఁగింపుము వేడ్క నిత్తు మెయ్యా
ది రైనన్. హరి. ఉ. ౧౦. ౨౮౨.

వ...దీనికఱుదు లెంతయరుదులు చూచితే యం
చు నాయంచపై నాదరాహ్లాదమేదురనిరీక్ష
ణంబుల నీక్షించి. ప్రభా. ౩. ౫౨.

జ: కఱుదులాఁడు.

కఱ్ఱ¹(అ). విశే. (సం. కాలః. త. కఱై.) నల్లనిది.

గీ. కిఱ్ఱుఁజెప్పులు దొడి నున్నగఱ్ఱతడుపు, లెలమి
తోఁ గట్టి...హరి. పూ. ౫. ౨౫౨.

ఉ. దట్టపువన్నెగుడ్డ కఱదట్టిపొరన్ సవరించి
...రా. వి. ౨. ౫౫.

వి. ౧. కళంకము; మచ్చ; మఱక, డాగు.

క. తనసుతుఁ డగుశశిమెయికఱఁ, గని చెచ్చె
రఁ గడిగిపుచ్చఁగా నని దుగ్ధాం,బునిధి న
భంబున కెగసెనో, యనఁ జంద్రిక పర్వె...
కు. సం. ౭. ౧౧౬.

మ...దివ్యప్రభావంబునన్, గఱయున్ మాఁగు
ను లేక పుట్టినశుభాంగం బద్భుతాపాదియై,
నెఱయం గన్నులు విచ్చి చూచుతనయున్
వీక్షించి మోదంబునన్. హరి. పూ. ౫. ౧౧౯.

చ. ప్రమదమదాతిరేకమునఁ బాళివిలాసవతీక
దంబకం, బుమిసినతమ్ములంపుఁగఱయో యన
...సంజ యంబరముకొంగున నూన్చెఁ గుసుం
భరాగమున్. భీమ. ౨. ౨౯.

౨. అపకీర్తి, దూఱు.

చ. కని కర మేది బిడ్డని నకారణ మూరక యిప్పు
డయ్యెయో, కనికర మేది యాజ్ఞయిడేఁ గా
తనబుద్ధికళాలసద్వివే, కనికర మేది మున్
వినుతగౌరవకీర్తి వహించి యింక నిం, కని
కఱ మేదినీవిభుఁడు గాంచెను నేఁ డని పొ
క్కెరందఱున్. సారంగ. ౩. ౨౨౦.

జ: కఱమాపము.

కఱ్ఱ²(అ). వి. ౧. కొయ్య. (ఉదా: కఱ్ఱపెట్టె.)
౨. దండము; పుల్ల, పుడుక;

వానిదుబ్బు, సస్యగుచ్ఛము.

సా: కఱ్ఱలేనివానిని గొఱ్ఱె కఱచును.

చ...గూఁటికఱ్ఱసగ మొత్తుచు...ఆము. ౮. ౧౧౭.

సీ... సస్యగుచ్ఛమెప్పు, గంట కఱ్ఱయనంగ ...
ఆం. భా. ౨. ౨౩౬.

౩. చాఱ; రేఖ.

గీ. కూర్మిసతి పెట్టెలోఁ దాఁచికొన్ననల్ల, గఱల
పందుగుచీరఁ బైఁ గప్పుకొనుచు, నతనుఁ డె
సకొల్ప దేవాలయంబుఁ జేరి, ప్రొద్దు గ్రుంకక
మున్నె సొంపులు జనింప. శుక. ౨. ౮౭౬.

క. అని యిట్లు చిలుక పలుకన్, విని మిక్కిలి వె
ఱఁగు చెంది వెస నంతటిలోఁ, దన చేలికఱలు
కనఁబడఁ, జనియెఁ బ్రభావతి రహస్యసదనం
బునకున్. శుక. ౮. ౭౭.

కఱ్ఱతేనె=ఒకవిధమగు తేనె.

వ...పూఁదేనె జుంటితేనె పుట్టతేనె పెరతేనె
కఱ్ఱతేనె కుసుజాతేనె...ప్రబంధ. ౧౧౨.

జ: కఱకుట్లు, కఱనూనె, కఱ్ఱజవ్వాది, కఱ్ఱమడ.

కఱ్ఱజెవ్వాది(జి). వి. (√కఱ్ఱ²)-కఱ్ఱకు నంటుకొ
నియుండుజవ్వాది-పరిమళద్రవ్యవిశేషము, ప్ర
శస్తమైనసంకుమదము.

వ... హిమసలిలములు... కఱ్ఱజవ్వాదికలయికలఁ
గలనిగ్గుల నగ్గలంబులై...వసు. ౨. ౧౧.

కఱ్ఱమడ. వి. (√కఱ్ఱ²) త్రవ్వుట కుపయోగించు
నొకపనిముట్టు.

గీ. గడ్డపాఱలఁ బాఱలఁ గఱ్ఱమడల, వెడఁదగుద్దం
డ్ల నాపుట్ట విరియఁ ద్రవ్వ, నందు నిద్రించు
చున్నకాలాహి గెరలి, తూలి పాఱంగఁ గొం
దఱఁ దోలి తోలి. నా. పంచ. ౧. ౨౮౦.
(శ. ర. పా.)

కఱ్ఱి=కఱి¹

(నల్లనిది)

గీ...వారిలోనఁ, దెల్లదామరఱేకుల ట్టుల్లసిల్లు,
నొప్పారెడుకఱ్ఱియాతఁ, డొకఁ

http://telugythesis.com

డు వెసఁ బుచ్చుకొనియె విల్లాక్కశేల. హరి. పూ. ౯. ౪౫.

సీ. కఱ్ఱి శ్రీడాశూన్యకటి గోపురద్వారపరిరక్షకుఁడు కాలభైరవుండు. కాశీ. ౧. ౨.

౨. అర్జునుఁడు.

సీ...గాండీవ మనునొకవిల్లెప్పుడును వహించు.

ఆ. కఱ్ఱివిక్రమంబు గాల్పనే యిట్లు బన్నములు పడినధర్మనందనుండు, నేను రాజరాజాపీనుంగుఁ గన్నారఁ, గానఁ బడయమైతిమేని కృష్ణ. భార. ఉద్యో. ౩. ౧౧౬.

జ: కఱ్ఱినేస్తి.

కఱ్ఱినేస్తి. వి. (√కఱ్ఱి)-అర్జునునకు మిత్త్రుఁడు-కృష్ణుఁడు.

వ. కఱ్ఱినేస్తి తరిమలమోపరి తమ్మికంటి... ప్రబంధ. ౨౧౮.

ఇష్టే:-కఱ్ఱినెచ్చెలి. ఆం. సం. దేవ. ౬.

కఱ్ఱు¹. వి. నాఁగటిదుంపయం దమర్చెడియినుపపాళము, కృషకము.

జ: కఱ్ఱుగోల, కఱ్ఱుగుద్దలి.

కఱ్ఱు². వి. ౧. తలుపు తీయునప్పుడు కలిగెడుధ్వని కనుకరణము.

ద్వి. గడియ గ్రక్కునఁ బుచ్చి కఱ్ఱునఁ దలుపు, గడుఁబాఱఁ దెఱచుడు... పండితా. దీక్షా. ౪౪ పా.

౨. కాకధ్వనివిశేషమున కనుకరణము.

గీ. కాకి కఱ్ఱనెఁ దోడనె గాలి పలికెఁ, బొలిచె నట్టింటఁ గుమ్మరపుర్వు మెలఁగి, యిన్నియును గల్ల గాకుండ నేఁగుదెంచె, హృదయనాయకుఁ డోయన్న యిదియె చాలు. శుక. ౨. ౨౨౯.

౩. దగ్గుటయం దగుధ్వని కనుకరణము.

సీ. శ్లేష్మంబు కుత్తుక జిఱ్ఱుబుఱ్ఱనఁ గఱ్ఱుకఱ్ఱను దగ్గు లగ్గలముగాఁగ. శుక. ౩. ౩౦.

కఱ్ఱుగుద్దలి. వి. (√కఱ్ఱు¹) తొల్లిక.

సీ. త్రవ్వటంబులతటిఁ ద్రవ్వటంబులు వెట్టఁ దగినట్టికఱ్ఱుగుద్దలి గడించి. కళా. ౪. ౬౯.

కఱ్ఱె(ఱ్ఱియ)=కఱ్ఱి¹.

సీ. పల్లచీమల వక్రభల్లాతకియుఁ బోలె నెఱ్ఱదుప్పటి నొప్పుకఱ్ఱెవాని. ఆను. ౮. ౧౯.

కల¹. వి. (క. తు. కన. త. కనా.) స్వప్నము.

సీ... సాంగవేదవేది. గీ. యర్థిఁ గల వచ్చి వాత్సల్య మతిశయిల్ల, నస్మదీయప్రణామంబు నాదరించి, తుష్టి దీవించి కరుణార్ద్రదృష్టిఁ జూచి, యెలమి నిట్లని యానతియిచ్చె నాకు. భార. విరా. ౧. ౧౦.

చ ... చక్కనిచిగురాకుఁబోండ్ల బిగికౌఁగిలియుం గల నైన లేదు...భర్తృ. ౩. ౪౬.

కల². అవ. (√కలుగు) ౧. భవిష్యదర్థకము.

వ. దేవకీదేవి కయ్యెడు నెనిమిదవచూలు నీకు మృత్యువు గాఁగలయది నిశ్చయంబు...హరి. పూ. ౫. ౭౪.

ద్వి... చెడిపోవఁగలవారు ... రం. రా. అర. ౧౭౩ పా. ౧౩ పం.

చ...ఉండఁగలాఁడ...భార. అశ్వ. ౪. ౧౯౨.

క...భస్మము గాఁగలారు ... భా. రా. బాల. ౪౧౨.

౨. (క) విధ్యర్థకము. (వలసిన అనునర్థమును దెల్పును.)

గీ. పృథునరేశ్వరుఁ డిటమీఁదఁ జేర్మి యొసఁగఁ, జేయఁగలకార్యములు సవిశేషకృతులు, నాత్మదృష్టిమైఁ గని...హరి. పూ. ౧. ౧౧౯.

వ. వీనిలోన దామక అమరెబోయుండు ఎంథ దేనుగొటియలం జేకొని ఆచంద్రాక్కము గాం దనపుత్త్రానుపౌత్త్రికమున నిత్యమానెం డునేసి సేయి వోయంగలవాండు...అమరావతి. శా. ౧౧౦౯.

(చ) సమర్థతను దెలుపును.

ఉ. ...నీతమ్ములం, దెవ్వరు సూచినఁ జగము లిన్నియు గెల్వఁగలారు... భార. భీష్మ. ౨. ౧౧.

గీ. నిర్జితేంద్రియు లైనట్టినియమపరుల, నంగనా యంబు లేమి సేయంగఁగలవు. హర. ౩. ౬౩.

మ. కల నిక్కం బగునే యటన్న నిఁక నొఁగా డంమ మాటాడఁగాఁ, గలనా ...శుక. ౪. ౮౧.

(ట) ఉద్దేశమును దెలుపును.

వ. సౌవర్ణం బిటమీఁద సప్తమమనుభావంబు భజియింపంగలవాఁడై మేరుశిఖరంబున గరిష్ఠ యగుశాణోపస్థ వసియించి యుండె. హరి. భా. ౧. ౧౯౧.

(త) అర్హతను దెలుపును.

గీ. సొగసుచిన్నెలవాఁడు సోఁకఁగలవాఁడు, సందములకెల్ల సోకయంద మైనవాఁడు, నాదు తెనుఁగుమూర్తి గోపాలచక్రవర్తి. సుదంశా. ౧. ౭౭.

గీ. చూడఁగలవాఁడు మేలైన సొబగువాఁడు ... అర్జునుండు పరాక్రమోపాస్తుండు. విజ. వి. ౨. ౧౬౮.

౩. అస్త్యర్థకము 'కలుగు' ధాతువునకు వర్తమానార్థమందు (లట్టుపరమగునపుడు) వచ్చు ఆదేశము. ఇది భూతార్థమందును గానఁబడుచున్నది.

ఉదా:- కలఁడు, కలదు, మొ.

గీ. ... యున్న కలరబ్జనాభునకును, మహిషు లెనమండ్రు సమతాభిమానవతులు. పారి. ౧. ౩౭.

ఆ. లెక్కకెక్కుడైనరొక్కంబు దుఱుఁగని, కొలుచుఁ గలదు ప్రోలికోమటులకు. నీలా. ౧. ౩౪.

గీ. భామ పదరకు తెలవాఱ జాము గలదు. దశా. ౪. ౧౮౮.

మ. ...ఇట్టిదిం, గలదే... భార. ఉద్యో. ౩. ౯౫.

మ. కలదే యిమ్మెయిపౌరుషంబు జగతిం గారుణ్యామే పాగని, శ్వలుఁ గిట్లిచ్చునె మేను... భార. శాం. ౩. ౩౨౫.

క. నొచ్చినవారికి నాపద, వచ్చిన నది పరిహరింపవాని ప్రభుత్వం, బెచ్చౌను గాని మఱి పోఁద, బొచ్చెము గావించినఁ బ్రభుత్వము గలదే. దశా. ౨. ౨౧౪.

(ఈక్రింది ప్రయోగములు క్వాచిత్కములు.)

మ. పసి మొక్కంత గలానొ లేనొ...మల్లభూ. నీతి. ౨౨.

ఉ. అక్కట లక్ష్మిఁ బాసి కృశ మైనను నేను వియోగవేదనం, జిక్కఁ గలాను...దశా. ౨. ౭౮.

శా. ఔరా లెండా యిటువంటిభాండము లెన్నైనం గలావు...దశా. ౩. ౬౬.

('కలదు'నకు 'కల్దు, కద్దు' అనురూపములు ఈ క్రిందిప్రయోగములందుఁ గనఁబడుచున్నవి.)

చ. ... కల్దు లేదు నా, ననయము సూ[illegible]ముగ నజ్జలజాననకొనుఁ దుంచి [illegible]. ౨. ౭౨.

క. పిద్దలమే తెఱుఁగనినరుఁ, డెద్దేగా [illegible] డి దద్దాపనులం, దద్దుకుఁ గొంత [illegible], గద్దప్పనుండవరపుఁగవిహా దశా [illegible] ౧౯.

విణ. ఉన్న.

చ. మనగజరాజసంఘముల మచ్చరికించు మృగోజసంఘముల్, గనసి కలంగ మేఁకయును దైకొనియున్నవి ... వైష. ౭. ౬౫.

గీ. ఎంతయేనియుఁ దగ బుద్ధిమంతుఁ డయ్యు, మెఱయ నయవిధి దప్పక మెలఁగి చేయు, నేర్పుగలఁ డయ్యుఁ జెడువేళ నిహతమతికిఁ, దఱిలి సద్బుద్ధి చెప్పియుఁ జెవులఁ జొరవు. భా. రా. యు. ౧౮౪౮.

సీ. నీపాలశాంబకీగోపాలుఁడు గలఁడు పరమ వైష్ణవధర్మపరత మెలఁగు. పాండు. ౫. ౮౮.

క. అన విని ముని దరహసితా, ననమున సురలోక

నాథ నానాదిశలం, జని భువిని జిత్ర మొ
క్కటి, గని వచ్చితి మీకుఁ దెలుపఁగాఁ బని
గలనై. నిరం. ౪. ౨౯. (పనిగలనై=పనికల
వాఁడనై.)

కలకాలము=ఎల్లకాలము.

మ. లలనా యేటికిఁ దెల్లవాఱె రవి యేలా తోఁ
చెఁ బూర్వాద్రిపైఁ, గలకాలంబు నహంబు
గాక నిసిగాఁ గల్పింపఁ డా బ్రహ్మ...భాగ.
౧౦ పూ. ౧౧౨౯.

కలతెఱఁగు=యథార్థస్థితి.

సీ. ఈమేపురకుఁ గూఁతు నిచ్చి వివాహంబుఁ
గావింపు మఱి దీనికలతెఱంగు...
గీ. వినఁగ నిష్టమేని వినుము ... భార. ఆది. ౬.
౨౫౪.

క. తలవరులు వానిఁ గొని చని, తలపొలమునఁ గొ
ఱుతఁ దివ్వఁ దమకించుతఱిన్, గలతెఱఁగుఁ
జెప్పి భిక్షుకుఁ, డలమంగలి నిరపరాధుఁ డని
[illegible]పించెన్. వేం. పంచ. ౧. ౨౬౬.

[illegible]లపాటిన్=ఉన్నదానితో, కలిగినపదార్థము
[illegible].

సీ. [illegible]లిమిని విఱ్ఱవీఁగఁడు లేమిఁ గుందఁడు కల
[illegible]పాటి దినసులు గడపిపుచ్చు. రాజ. చ. ౩.
[illegible]౧౦.

కలయిండ్లు=ధనముగలయిండ్లు.

సీ. కలయిండ్ల కరిగెడుకన్నంపుదొంగల...కవిక.
౪. ౯౦.

కలరూపు=యాథార్థ్యము.

వ. మీకలరూపు వెఱింగి కాని యిక్కన్యవివాహం
బు సేయ నేరము...భార. ఆది. ౮. ౨౩౫.

కలవాఁడు=౧. ఉన్నవాఁడు, ధనికుఁడు; కుబేరుఁడు.

క. కలవానిసుతుల మనుచును, గలకంతులతోడఁ
గూడి కానరు పరులన్. భాగ. ౧౦ పూ.
౩౯౬. ఆం. భా. ౩. ౩.

(సముద్రవర్ణనము.) సీ. మనుముద్దరాలికి మగఱా
లమొలనూలు కలవానిచెలికాని కలరుఁదోఁ
ట. చం. రా. ౨. ౩.

౨. అయినవాఁడు, ఆప్తుఁడు.

ఉ. శాంతనవుండు సర్వకురుసంతతికిం గలవాఁ
డు గాఁడె యత్యంతహితంబు లీపలుకులు
...భార. ఉద్యో. ౨. ౧౬౫.

౩. శక్తుఁడు, సమర్థుఁడు.

చ...అంతలం, తలుపడి వాని నీఁగ వలదా విను
మాపని కెల్లఁ బాండుపుత్త్రులె కలవారు నీ
కెటులు దోఁచిన నట్టులు సేయువారు ...
భార. ఉద్యో. ౩. ౨౦౧.

కల(ళ)ంకము. సం. వి. అ. పుం. ౧. గుఱుతు, చిహ్నము; కఱ, మఱక. ౨. దూఱు, అపవాదము.

౩. దోషము, తప్పు.

శ్లో. విద్యా నాధిగతా కలంకరహితా. సం. భర్తృ.
వైరా. ౪౭.

౪. ఇనుపచిట్టెము.

కలంకారి. హిం. వి. (హిం. కలంకారీ.) ౧. వస్త్రములపై వేసెడుఅద్దకము.

ద్వి. అలరారునవ్వసంతాగమవేళ... పల్లవకుసు
మ, సరసకుంజంబులు స్మరుకలంకారి, పనిగు
డారు లనంగ భాసిల్లె నపుడు. మృ. వి. ౨. ౫.

౨. ప్రాఁతపనివస్త్రము. (శ. ర, బ్రౌ. మిశ్రనిఘంటువు.)

కలంకురము. సం. వి. అ. పుం. నీటిసుడి.

కలంజము. సం. వి. అ. పుం. ౧. (విషము పూసిన బాణముచేఁ జంపఁబడిన) మృగాదికము.

౨. పొగాకు.

(శ్లో. కలంజసంవేష్టన ధూమపానా, త్స్యాద్దంత
శుద్ధిర్ముఖరోగహానిః, కఫఘ్నమామజ్వరహాని
కృచ్చ, గాన్ధర్వవిద్యాప్రవణైకసేవ్యమ్.
కల్ప.)

కలందరుఁడు. సం. వి. అ. పుం. ఒకానొకసంకర
[illegible]

కలందాను. హిం. వి. (హిం. కలందాన్.) కలములుంచుకొనుపెట్టె.

సీ. నడికట్టులో మొల నిడినకలందాను హస్తాగ్రమున వ్రేలు దస్తరంబు. హంస. ౨. ౨౮.

సీ. ... కలందాన్పెట్టెలును ... వేణు. ౬౦.

కలంబము. సం. వి. అ. పుం. ౧. బాణము. ౨. కడపచెట్టు. ౩. శాకనాడిక, కూరనార. ౪. బృందము, గుంపు. (త్రి. ని.)

కలంబి. సం. వి. ఈ. స్త్రీ. తీఁగబచ్చలి.

కలంబిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. గ్రీవాపశ్చాద్భాగస్థనాడి, మెడయందలినరము. ౨. తీఁగబచ్చలి.

కలంబుటము. సం.వి.అ.న. ౧. హైయంగవీనము, సద్యోఘృతము. ౨. నవనీతము.

కలంబువు. సం. వి. ఉ. ఊ. స్త్రీ. హిలమోచిక, చిలుకకూర.

కలఁక=కలఁకు². వి. (√కలఁగు-క. కలకు. త. కలక్కమ్.) ౧. వ్యాకులత, క్షోభము.

గీ. పుత్రశోకాపహంబును బుణ్యతమము, నైనయాఖ్యానమున నాదుమానసంబు, కలఁకయంతయుఁ బాసె నిష్కల్మషుండ, నైతి... భార. ద్రో. ౨. ౨౧౭.

సీ. చక్రవాకంబు లబ్జకుడుంగములు దూఱెఁ గామినీకాంతులకలఁక దేఱె. మనుచ. ౩. ౨౩.

౨. ఆవిలత, కాలుష్యము.

సీ. రాగహీనత మనోగ్రంథిఁ ద్రెంపఁగ నీళ్లకలఁక నిందువు రాచి తెలుచుభంగి, విజ్ఞానవశమున వెలయుస్వభావంబు నిత్యప్రసన్నమై నెగడుచుండు. వాసిష్ఠ. ౩. ౩౨.

౩. కలంకము, దూఱు.

సీ. కడుఁ గళానిధిఁ దమోగ్రస్తుఁ జేసినదూఱు ఘనుల వివర్ణతఁ గలుపుకలఁక. బిల్హ. ౧.౩౭.

౪. పాపము.

చ. వికలచరిత్రుఁడైన ముదివెంగలి యైనఁ గురూపియైనను, త్రికరణశుద్ధిగా మగఁడె దేవుఁ డటంచని నిశ్చయించి యొం,డొకఁడెటువంటివాఁ డయిన నొప్పదు కోరఁగ సాధ్వి యిట్లెఱుం,గక మదిఁ దప్పె నేని కలఁకన్నిరయంబు రయంబున న్గనున్. శశాం. ౩. ౭౬.

౫. కామవికారము.

సీ...ఎందాఁక గుట్టు. ఆ. జరిపె దనుచుఁ దిరిగితిరిగి పైకొనుకోర్కి, నతని నతనిమదవదసమవిశిఖ, దళితహృదయ యగుచుఁ దలచి యందు నొకింత, గలఁకలేమి చూచి నెలఁత గనలె. రాఘవ. ౩. ౭౩.

౬. భయము, జంకు.

సీ. బంధుల కగపడ్డఁ బాయు నన్వయ మనుకలఁకమైఁ జెమటలు గ్రమ్ముదేర. భార. విరా. ౨. ౭౦.

చ...మనంబుకలంకలు దేర్చి జా[illegible] సమయస్థలంబులకుఁ దార్చిరి దూ[illegible]వెన్నెలన్. పారి. ౨. ౫౧.

౭. నేత్రరోగవిశేషము. (శ. ర.)

ఉదా:-అతనికంటికలఁక యింకను [illegible]

కలఁకనీరు, కలకజలము = కలఁగిననీరు; [illegible]తేకినీరు.

సీ. అద టేది కలఁకనీ రాని తమ్ములు ఘనకాలమహిమచేత నోలిఁ బొలియ. రాఘవ. ౩.౧౨౬. (రామాయణార్థమున-వర్షాకాలవర్ణనము.)

గీ...గర్భమండపిఁ గడిగినకలఁకజలము...ఆము. ౬. ౮.

కలఁకదేఱు. అ. క్రి. (కలఁక+తేఱు) ప్రసన్నతనొందు, అవ్యాకులమగు.

క. అనవుడు నప్పలుకులు విని, తనచిత్తము కలఁకదేఱి ధర్మతనూజుం, డనుజన్ముల దెసఁ జూచిన, ననిలసుతుం డిట్టు లనియె నాతనితోడన్. భార. విరా. ౧. ౫౫.

మ. అని బోధింపఁ గలంక దేఱి రఘువంశాంభోధిచంద్రుండు త,మ్మునినెమ్మోము ప్రసన్నదృష్టిఁ గని ... ఉ. రా. ౬. ౩౫౧.

కలఁకపాటు. వి. (√కలఁక.) కలఁకనొందుట, వ్యాకులత.

వ. ...ఇక్కలంకపాటు తక్కినభయంబునకుఁ గాదు సుండు మిమ్ము నెప్పుడు గురుభావన నారాధింపుచుండతేమికిం గాని ... కళా. ౪. ౧౭౭.

కలఁకపాఱు. అ. క్రి. (కలఁక+పాఱు.) వివర్ణముగు, పాలిపోవు.

సీ. పౌండరీకసమృద్ధిఁ బాపఁగా శశికీర్తు మలఁగెనా వెన్నెలల్ కలఁకపాఱె. ఉ. రా. ౪. ౨౪౨.

కలఁకు¹=కలను. (చూ.)

(ప్రదేశము.)

[illegible]శమ్ములు చెలఁగుఁ గలంకన ... ఆం. భా. ౩. ౫౧.

[illegible]ఁకు². వి. (√కలఁగు)=కలఁక.

(కలుషము, కాలుష్యము.)

[illegible] అలమలయాద్రికుంభభవుఁ డగస్త్యకంబు శరత్తు కుండమం,దలిప్రతిబింబకైతవమునందము కిచ్చిన వారిదేవత, త్రోలఁపలకేలఁ దా పనిడి తోమఁ గలంకడఁగెం బడియుత,త్ఫలతను హ్రస్వ మూటె కరితారక లంబువుఁ దేర్చునే యనన్. ఆము. ౪. ౧౪౬.

సీ. ఇటు నిండు పేటిపాలిటికలంకులు దీర్చు గేస్తు గుబ్బలిఁ దిలకించినాఁడ. ప్రబంధ. ౧౪౯. ఆం. భా. ౩. ౫౧.

కలఁకువ. వి. (√కలఁగు-క. కలంకు. త. కలక్కం) కలఁత, సంక్షోభము.

ఉ. ... వాసనఁ బాయ నిస్పృహా,చారత సర్వకర్మములుఁ జల్పుము పెక్కు కలంకువల్ మదిం, గూరిన నైన... వాసిష్ఠ. ౫. ౬౯.

(పంపాసరోవరవర్ణనము.) గీ. నింగి కుప్పొంగు రంగత్తరంగసంచ,యములు నిందిందిరలసిత విమలవారి, మత్స్యకచ్ఛపోరగశింశుమారచటుల,జలచరమ్ములకలఁకువల్ గలుగుదాని. భా. రా. ఆర. ౨. ౪౨౨.

కలఁగఁబడు. అ. క్రి. (√కలఁగు - స్వార్థమున 'పడు') చెదరు; తాఱుమాఱగు.

క. ఆకఠినపుఁగోల్తలకుం,గాక కలంగఁబడి నాల్గుకడలకు విచ్చెం,జీకాకుపడుచు నంగమ,హీకాంతునిసేన లెల్ల నెంతయు భీతిన్. కళా. ౮. ౬౦.

క. శరములవేగంబున గద,పరుసఁదనంబునను గలఁగఁబడి చేడ్పడ నా,కరులం గోలెను భీముఁడు... భార. భీష్మ. ౨. ౨౧౫.

గీ. కాలములకీడుకతమునఁ గలఁగఁబడిన, వేదముల నీవు నాఁడును విమలబుద్ధి,నంచితవ్యాస మొందించి యఖిలదివిజ,మునిగణముల కొనర్తు సమ్మోద మనఘ భార. శాం. ౬. ౫౨౭.

కలఁగఁబాఱు. అ. క్రి. (కలఁగన్+పాఱు)=కలఁగు.

(చెదరు)

మ. కలు ద్రావం బనిపూనుయాదవులు ఖడ్గాఖడ్గిఁ బాటింతు రే,కలఁగం బాఱుట గాక పంతములకుం గంసారి సైరించినం,గలనం బ్రాణముతోన పట్టువడు నింకన్ సాత్యకిన్ గీత్యకిన్, బలభద్రున్ గిలభద్రు నాయెదురఁ జెప్పం జొప్ప దప్పం జుమీ. ఉ. హరి. ౪. ౧౩౨. (వీరేశ. పా.)

(వ్యాకులమగు, క్షోభపడు.)

గీ. అడరుకాకవిగ్రామసింహములు గవియఁ,బతులు నిజవచోదండసంహతుల బెదరు,పఱుపకుండిన ధారణీపాలసభలఁ,గలఁగఁబాఱి సుకవులు మెలఁగు టెట్లు. చంద్రా. ౧. ౧౬.

(కలుషమగు, ఆవిలమగు.)

సీ. కమలాకరం బెల్లఁ గలఁగఁబాఱిన నొల్లక చను దెంచుకొదమరాయంచ లనఁగ. దశా. ౨. ౨౩౯.

(చలించు; పోవు, నశించు.)

(ముక్తుఁడు) చ... ఎయ్యది యెట్లయినం బ్రశాంతిసం,పద నొకయింతయుం గలఁగఁబాఱక యుండఁడె నిర్వికారుఁడై ... భార. శాం. ౬. ౨౦౨.

చ. కలఁగఁగఁబాఱె నాతనియఘంబులు పంచహృషీకసంభవం,బులు బహుకాలసంకలితము ల్దవవహ్నిచిటచ్చిటధ్వనిం, గలఁగఁగఁబాఱుపక్షులప్రకారమునం దొలుజాముప్రాజకై, బలుపటుహుమ్మహుమ్మనుచు భర్గునిగేహమునందు మ్రోసినన్. శివరా. ౪. ౪౨.

కలఁగించు=కలఁచు.

(చలింపఁజేయు)

సీ. ఘనవలాహకశక్తిఁ గలఁగించె నెవ్వాఁడు రుతముచే వేగవాయుతతుచేత. చంద్రి. ౧. ౯.

(ఆవిలము చేయు, కలుషము చేయు.)

సీ. సింధునాయకునంగము సేయఁబోయెడితరంగిణి మహేశము గలఁగించినట్టి... ఉ. రా. ౪. ౨౨౦.

కలఁగు. అ. క్రి. (త. కలంగు.) ౧. చెదరు; చలించు.

క. నడిపింపఁగఁ బొడిపింపఁగ, నెడమడువై కలఁగినవ్వ డెప్పింపఁగ నేఁ,గడు నేర్తుఁ జేర్చునాడగు, కడిమియ నీసైన్యమునకు గానన గాదే. భార. ఉద్యో. ౪. ౨౧౪.

ద్వి. ... హరిశ్చంద్రుఁ డామునిచంద్రుఁ, గనుఁగొని ధైర్యంబు గలఁగక పలికె. ద్వి. హరిశ్చ. పూ. ౧౬౩౩.

౨. వ్యాకులమగు, క్షోభపడు.

వ. ప్రియావాప్తివిఘాతంబున హృదయంబు గలంగిన ... నైష. ౪. ౯

చ. ఎడఁద గలంగ రాముఁ డొకయించుక సేపు మఱేమి మాటయున్, నొడువక మౌనమూని వెత నూర్పుల నివ్వెఱఁగంది... ఉ. రా. ౬. ౨౦౩.

౩. కలుషమగు, ఆవిలమగు.

క. కలఁగిన పెద్దమడువు విను, తెలివిఁ బొరయు నెట్లు దాన ధీయుం డట్ల,గ్గలము లయినదురితంబులఁ, గలఁగియుఁ దనయంతఁ దేఱు గౌరవమొప్పన్. భాగ. శాం. ౩. ౩౪.

మ. కలఁగెం బయోధిసప్తకంబు గిరివర్గం బెల్ల నూటాడె... భార. విరా. ౪. ౧౭౨.

౪. (కన్ను) కలఁకనొందు కలదియగు.

(వ్యవ) వానికన్నులు రెండును కలఁగినవి.

౫. భీతిల్లు, భయపడు.

చ. జలరుహమిత్రుఁ డాత్మరుచిసంపదఁ జీకటి బందెకానికిం,గలఁగుచు వీనిలోన నిడికైకొనె నమ్మికకాఁపులంచుఁ జుక్కలదొరయొండదాడి విని గ్రక్కునఁ దాఁచెను [illegible] వీనిలో,పల నెలకొల్పె నాఁ బలుక [illegible] అని శాంతనిశాంతదీపముల్. పారి. [illegible]

చ. గజపతి వచ్చె నంచు నొకగ [illegible] గుఱించి యొక్కఁడ,క్కజపడి [illegible] న్ వెఱచి కాననభూమికి వీటఁబాఱి [illegible],రి జనులు నిద్రలోఁ గలవరింప నిజోక్తియ నేర్చి కీరముల్, గజపతి వచ్చె నా విని కలంగుదు రాతనిశాత్రు లచ్చటన్. నైష. ౫. ౧౩౩.

౬. కామవికారమునొందు.

చ. పనివడి నారికేళఫలపాకమునం జవియైనభట్టహర్షునికవితానుగుంభములు సోమరిపోతులు కొంద ఱయ్యలౌ,నని కొనియాడ నేరరది యట్టిద లేజవరాలు చెక్కుగీఁటిన వసవల్చుబాలకుఁడు డెందమునం గలఁగంగ నేర్చునే. నైష. ౧. ౧౭.

౭. కలఁక, కలఁకదేఱు, కలఁకపాటు, కలఁక

పాఱు, కలఁకు^{2}, కలఁకువ, కలఁగఁబడు, కలఁగఁబాఱు, కలఁగించు, కలఁచియాడు, కలఁచు, కలఁత, కలఁతపడు, కలగొను^{1}.

కలఁచియాడు. స. క్రి. (కలఁచి+ఆడు-స్వార్థమున) కలఁచు, క్షోభపెట్టు.

గీ. ఇట్లు కౌరవానీకంబు నెల్లఁ గలఁచి,యాడి
భీష్మునిదెసఁ బోవుక్రీడిఁ దాఁకె. భార. విరా. ౫. ౧౫౮.

కలఁచు. స. క్రి. (√కలఁగు) కలఁగఁజేయు.

(వ్యాకులపఱుచు, క్షోభపెట్టు.)

క. పదునొకఁ డక్షోహిణులను,జదురున నడిపింతు నెదిరి సైన్యముఁ గలఁతున్. భార. ఉద్యో. ౪. ౪౦౯.

గీ. అడియుఁ గాక వేఱొక్కండు మదిఁ గలంచు,చున్నయది దాని నేర్పడ విన్నవింతు. భార. శాం. ౧. ౬.

([illegible]పువికారము గలవానినిగాఁ జేయు.)

శ్లీ [illegible]. సవలయధ్వని గాఁగ సారె వ్రేయునవల్వ యతి సైన గుండె జల్లనఁ గలంప. ఆను. ౧. ౫౯.

శా. [illegible] కలంచునే సతులమాయల్ ధీరచిత్తంబు [illegible]లన్. మనుచ. ౨. ౬౮.

కలఁత=కలఁక. వి. (√కలఁచు) క్షోభము. (శ. ర.)

కలఁతపడు. అ. క్రి. (√కలఁత.) కలఁగు, సంక్షోభించు. (శ. ర.)

కలఁబడు. అ. క్రి. (కలయన్+పడు) కలయఁబడు, (కలహమునకు) డీకొను.

క. ఆలంకి యాడు కైవడిఁ, గోలాటం బేయుమాడ్కిఁ గొదుకక కవలై,యాలమునఁ జిడుగుడాడెదు, పోలిక నిరువాఁగు జగడమునఁ గలఁబడియెన్. చంద్రా. ౬. ౭౪.

క. చనుఁగవయును జఘనంబును,ఘనతకునై పోరుచుండఁగాఁ గలఁబడ[illegible]

నడుమను ద్రవ్వినఖాత మనంగ నాభివివరము పొల్చెన్. చిత్రభా. ౩. ౫౫.

కలకంఠము. సం. విణ. (అ. ఈ, ఆ. అ.) మధురమగు కంఠధ్వని గలది, ఇం పయినయెలుఁగు గలది. వి. అ. పుం. ౧. ఇం పైనకంఠధ్వని. ౨. కోకిలము. ౩. పావురము. ౪. హంస.

కలకండ=కలకండము. (బ్రా, వా.)

కలకం(ల్కం)డము. వి. శర్కరా భేదము.

వ. ... చక్కెర కండచక్కెర జీనిచక్కెర కల్కండంబు పుల్కండంబు ద్వీపద్రాక్ష పనసకదళీచూతఖర్జూర నారికేళాది ఫలంబులు. .. ప్రబంధ. ౧౧౨.

కలకము. సం. వి. అ. పుం. శకులమత్స్యము, బేడిసచేఁప.

కలకల. వి. ౧. నవ్వుటయం దగుధ్వనికి అనుకరణము.

క...ఎవ్వరొకో యీ,పిఱికితన మింత యలవడఁ, గఱపినవా రనుచు శౌరి కలకల నవ్వెన్. భార. ఉద్యో. ౩. ౫౭.

గీ. కలకలను నవ్వి యాకలకంఠి కలరవమునఁ దనప్రాణసఖి గారవమునఁ బలికె. చిత్రభా. ౫. ౧౩౩.

ఉ...కలకల న్నగుచుండెడిసవ్యసాచి ... విజ. వి. ౧. ౬౩.

౨. పక్షులు కూయుటయం దగుధ్వని కనుకరణము.

క...పులుఁగులు, కలకలఁ బలుకంగ...పద్మ. ౩. ౩౫.

క. తెలతెల నయ్యెను దిక్కులు,పలపల నుడుగణము మాయఁబాఱెను బక్షుల్, కలకలను గూయఁ జొచ్చెను...హంస. ౧. ౧౩౮.

క. కలకల మని పలికెఁ బక్షిగణ మెల్లెడలన్. [illegible]. ౧౦౦౨.

౩. పలుకుటయం దగుననుకరణము.

క. మును గడియారంబునఁ గట్టిన పెనుజేగంటరవము శే యనునెడ గ్రక్కున భోజుం డదు గెత్తినఁ గని నిలునిలు మనుచు బొమ్మ కలకలఁ బలికెన్. ద్వా. ౨. ౧౭.

సీ. కలకలఁ బల్కు చిల్కలకొల్కిఁ దమజాతి గాఁబోలు నని చిల్క కసుపు పొదువ. ఉ. రా. ౬. ౨౭.

౪. నొప్పిగలిగించుటయం దగుననుకరణము.

చ ... కాయజునమ్ములగాయము ల్మదిం, గలకల నొంప యామములు కల్పములై చెలి యుండె ఖిన్నతన్. అని. ౨. ౨౯.

కలకలలాడు=వికాసము కలదియగు.

ఉదా:- వాని మొగము కలకలలాడుచున్నది.

కలకలము. సం. వి. అ. పుం. ౧. గుంపునందు పుట్టిన పెద్దమ్రోఁత, అలబలము.

ఆ. వారు సంభ్రమించి వడిఁ గోలదివియలు, గొనుచు నులివు మిగులఁ గూడఁబాఱి, నృత్తశాలఁ జొచ్చి రత్తఱి నాకల, కల మెఱింగి కీచకవ్రజంబు. భార. విరా. ౩. ౪.

౨. వీణాదులధ్వని.

క. తలిరాకుఁబోఁడి యొక్కతి, జలకమునకు వేళ యనుచు శౌరికి వీణా, కలకలములఁ గలకల నగు, పలుకుల మేలపొలయ విన్నపముఁ గావించెన్. పారి. ౨. ౫.

౩. సజ్జరసము, నల్లమద్దిజిగురు, ధూపద్రవ్యవిశేషము.

కలకూజిక. సం. వి. ఆ. స్త్రీ. కులట, ఱంకుటాలు.

శ్లో. ... లంజనీ తు స్యా ల్లంజికా కలకూజికా. (త్రి. ని. 'కలతూలికా' అని పాఠాంతరము.)

కలక్వాణము. సం. వి. అ. పుం. ౧. దాత్యూహము, కూకురుగుండెపిట్ట. ౨. అళి, తుమ్మెద. (కే. ని.)

కలగర. వి. భృంగరాజము, గుంటకలగరి. ఆం. భా. ౨. ౬౯. ('గలగర' అని బ్రౌ. చి. ని.)

కలగలపు(ల్పు). వి. (కలపు+కలపు.) ౧. కలుపుఁగోలుతనము.

సీ. పలువికారంబులఁ గలగల్పుఁజూపుల రాకపోకల బయల్ ప్రాఁకఁజేయు. పాండు. ౩. ౬౨.

౨. కొన్నికూరగాయలు కలిపివండినకూర.

సీ. ఒకకొన్నికలగల్పు లొకకొన్నిబజ్జులు ... పాండు. ౪. ౧౭౪.

కలగలపు(ల్పు) నెయ్యి=నూనె మొదలగునవి కలుపుటచే స్వచ్ఛము కాని నేయి. (వా.)

కలగుండు^{1}. వి. (కలఁగు ధాతువుయొక్క భావార్థకరూప మగు 'కలఁగుడు' అనునది వర్ణవ్యత్యయముచేత నీరూపము నొందియుండు[illegible].) కలఁత, క్షోభము.

కలగుండుగొను=క్షోభపడు, కలఁత[illegible]

ఆ. చేదిమగధకేకయాది సేన, లెల్ల బెదరఁ ద[illegible]లఁ దల్లడపడఁ గల, గుండుగొనఁగఁ [illegible]ంధజాండు. భార. ద్రో. ౧. ౨౯౩.

సీ. జలరాసు లేదును గలగుండుగొని [illegible] పై దొరగడలు దొడర. హరి. ఉ. [illegible]

కలగుండగు=క్షోభపడు, కలఁతనొందు.

మ. కలగుండై నెల వేది యిట్లు వరటా[illegible] వాదిద్విజావళి ఘోషించుటకన్న మున్న ... వసు. ౨. ౧౪౨.

కలగుండిడు, కలగుండుచేయు, కలగుండు(డ్లు) వెట్టు=క్షోభపెట్టు, కలఁచు.

క. సొలవక నిలువక మఱియును, గలదిక్కుల నెల్ల లంకఁ గలగుండిడి... భా. రా. సుం. ౧౧౫. ('వెదకుటచేత కలఁతనొందించు' అని భావము.)

చ... కొన్నిదినము లేఁగ భీకరవనీకిటి యొక్కటి పక్కణంబులో, మదమునఁ జొచ్చి యందుఁ గలమానవులన్ గలగుండు సేయుచున్. చెన్న. ౨. ౭౭.

సీ. సాత్యకి యేచి ధృష్టద్యుమ్నుఁడును దాను

గురుసైన్యములఁ గలగుండువెట్ట. భార.భీష్మ. ౩. ౬౮.

వ.... సురాసురం బైనజగంబు విసతంతుగుణం బైనకోదండంబునం గలగుండ్లువెట్టునిట్టిజగజెట్టియుం గలండే. హర. ౩. ౯౩.

కలగుండువ(ప)డు=కలఁగు, క్షోభపడు.

క. నిజసింహనాదమున నగ్గజములు గుండియలు వగిలి కలగుండువడన్, విజయాగ్రజుఁ డిల్లేచి... భార. భీష్మ. ౨. ౨౦౭.

వ...గుటగుటార్భటుల ఘటులం గలగుండుపఱచి...రా. వి. ౩. ౬౫.

కలగుండు². వి. గండశైలము, కొండనుండి జాఱి పడ్డ పెద్దఱాయి.

కలగుండుప(వ)డు=కలగుండ్లుకలదియగు.

సీ.కలగుండువడి పుండెఁ గులమహీధరపంక్తు లా కు[illegible]పా టొందె నఖిలతరులు. గామా. ౫. ౩౧౨.

సీ. సకియురోజములసాటికి గప్వారిపుఁ బూని కుధరపాళిక కలగుండుపడియె. చంద్రి. ౩. ౧౫.

కల[illegible]టులు. వి. బ. (క.కల=కలిసిన. గుండ=సేవకుఁడు)వివిధసేవకులు. (ఈయర్థ మింకను విచార్యము.)

సీ. కలగూటు లొక్కవంకను దొలంగుచునుండ గొండ్లికాండ్రును గెలంకుల నటింప. క్రీ. ౫. ౧౦.

కలగూర. వి. (కలపు+కూర.) కలిసియున్న పలురకములఆకుకూర, మిశ్రితనానావిధపత్త్రశాకము. (చి. ని.)

ఉ.కూలికి నూనె లంటి కలగూరలకై పొలమెల్లఁ జుట్టి ... వ్రాలుడుప్రొద్దుతోడ గృహవాటికిఁ జేరు నతండు నిత్యమున్. శుక. ౨. ౩౬౩.

జ: కలగూరగంప.

కలగూరగంప. వి. (కలగూర+గంప.) విషయసాంకర్యము.

సీ...అత్రిపూని. గీ. శాస్త్రసాహిత్యములు మాకె చాల జితము, టుంచుఁ గలగూరగంప సేయకుము బాదరాయణ కవిత్వసందర్భరసము నిలుపు, మనుచు దౌవారికస్వా మపుడు దాఁటి. బహు. ౧. ౧౧౦.

కలగొను¹=కలఁగు. అ. క్రి. (కలఁక+కొను.) క్షోభించు, వ్యాకులపడు.

గీ. పక్షిమృగజాతు లెల్లను భ్రమసి యిట్టు, నట్టుఁ గలగొని చెదరె...భార.విరా.౪.౧౬౯. (శ. ర. సా.)

కలగొను². అ. క్రి. (కలపు+కొను) వ్యాపించు, క్రమ్ము.

మ. కలుషంబుతోడ లోకములు గాల్పుమహాప్రళయానలంబుపైఁ, గలగొని సప్తవారిధులు గప్పినభంగి మహోగ్రవీర్య మగ్గలముగ నమ్మహోదయుని గ్రక్కున ముంచిన నాఁడె ... కు. సం. ౧౦. ౩౭౩.

మ. ... ఎక్కువిస్తృతశోక లోపలం, గలగొనె నాగటంబు పులకంబులతోఁ బొడతెంచెఁ గంపమున్. ఉ. హరి. ౫. ౧౧౨. (శ. ర, పీఠి.పాఠములు.)

స. క్రి. కలియు, కూడు.

క. అలనాఁటినుండి ద్విజులం, గలగొని యిట రాక యుండెఁగా దానికి నా, యిలవేల్పె యిలువేలుపు, బలభేదిన స్వామి చెప్పఁ బనియున్న దిఁకన్. నిరం. ర. ౩౧.

సీ. ఎలమావిలతలపైఁ గలగొనఁ దారుచుఁ జెలఁగుచిల్కలకల్కిపలుకులకును. మార్క. ౫. ౭.

కలగొనన్=౧. బాగుగా, చక్కఁగా.

క. నెల నిండుటయును దనయుష్టుల కన్నము పెట్టి పుణ్యుఁ డురుతరజన్మం, బులఁ బొందక [illegible], గలగొన బహుకల్పశతము

గాఁపురముండున్. పద్మ. ౧౧. ౫౦. నవ. ౧. ౧౨ పా. ౪. పం.

౨. అంతటను; నద్దైనలకు.

అ. కదుపులోన నుండి కలఁగొనఁ బాపెదు, విబుధ వైరిగురుఁడు వెడలకుండు, నట్లు గాఁగఁ దెసువు లన్నియు మూని....అంగజన్మరిపుఁడు. భార. శాం. ౫. ౪౮౨.

చ. చెలువలు మజ్జిమ్రానిపయిఁ జిల్కలు మూవిరమింప వానిము,క్కులు గని మజ్జిపండులని కోయఁగఁ బోయిన వారిహస్తముల్, దలిరులు సావి కీరములు దండడిఁ గుట్టిన ముగ్ధలందఱున్, గలఁగొనఁ బాఱి హో యిదియ కాటులమ్రా ననుచున్ భయంబునన్. కు. సం. ౯. ౩౧౬.

కలఘోషము. సం. విణ. (అ. ఆ. అ.) అవ్యక్త మధురధ్వని గలది. వి. అ. పుం. ౧. కోయిల. ౨. అవ్యక్తమధురధ్వని.

కలజువ్వి. = కలుజువ్వి.

సీ. పతిమేన మకరికల్ వ్రాయనివేళ్లను వేళ్లతే కలజువ్వి వేళ్లగాక. అహ. ౩. ౨౯.

వ....కలజువ్వి నెమ్మి జమ్మి మొదలగుతరుల....ఇందు. ౨. ౬౦.

కలటము. సం. వి. అ. న. ఇంటికప్పు.

కలధౌతము. సం. వి. అ. న. ౧. వెండి. ౨. బంగారు. ౩. ఇంపైనస్వరము. (ఈయర్థమున 'కలధౌతం కలధ్వనౌ' అని వి. ని. లో నపుంసకలింగముగాను 'కలధౌతం రౌప్యహేమ్నోష్షండస్త్రీస్తు కలధ్వనౌ' అని వై. ని. లో స్త్రీలింగముగాను కనఁబడుచున్నది.)

కలధ్వని. సం. విణ. (ఇ) అవ్యక్తమధురధ్వని కలది. వి. ఇ. పుం. ౧. అవ్యక్తమధురధ్వని. ౨. పావురము. ౩. నెమలి. ౪. కోకిలము.

కలన. సం. వి. అ. స్త్రీ. ౧. గ్రహణము, పట్టుకొనుట. ౨. జ్ఞానము. ౩. ఆదానము, స్వీకరించుట. ౪. ఆమోచనము, తొడుగుట, ధరించుట. ౫. అవమోచనము, సడల్చుట (వాచ) ౬. చేఁత, పని. (విల్యమ్సు)

కలనము. సం. వి. అ. పుం. వేతసము, ప్రబ్బలి†. న. ౧. చిహ్నము. ౨. దోషము. ౩. గ్రహణము, పట్టుకొనుట. ౪. గ్రాసము, కబళించుట. ౫. జ్ఞానము. (వాచ)

కలనాదము. సం. విణ. (అ. ఆ. అ.) కలధ్వని కలది. వి. అ. పుం. ౧. రాజహంస. ౨. కలధ్వని.

కలనితబిసి. వి. (√ కలను) – కలహప్రియుఁడైన ముని - నారదుఁడు.

కలనితబిసితల్లి = నారదునితల్లి. సరస్వతి.

క. పలుకుఁజెలి లచ్చికోడలు. కలనితబిసితల్లి తూఁటి గాసపుఁదేజీ, గలబోటి యనఁగ భాషా, జలజాతికిఁ బేరులౌ....అం. భా. ౧. ౪౨

కలను = కలఁకు¹. వి బొ. (బ. కలఁకులు-దీని 'ను' వర్ణమునకు ఏకవచనమందు వికల్పముగాను బహువచనమందు నిత్యముగాను బిందుపూర్వక 'కు' వర్ణము ఆదేశముగా వచ్చును. ఇట్లే: కెలను, కొలను, కొఱను, మొ.) ౧. (సం. ఖలమ్.) స్థానము, ప్రదేశము.

క. ఇంతం దెవులునఁ జచ్చుట, కంటెను బాపంబు లొండు గలవె నృపులకున్, బంటకలను పొలికల నిది,గంట నిధానంబు గంట గాదే మనకున్. భార. భీష్మ. ౧. ౯౯.

ఆ. ఏబలంబు దనకు నెక్కుడు గలిగె న,బ్బలము నేల బోరుకలను గాఁగ, నినుఁడు పీతుగాలి వెనుకగా మొన నడ,పించి పొడువ సంభవించు జయము. భార. శాం. ౩. ౬.

క. దురమునకు న్మథురయుఁ బు,ష్కరముఁ బ్రయాగంబుఁ దగిన కలఁకులు మీ కే, దురవగు నది గాను సునె హరి. .... ఉ. హరి. ౪. ౨౦౩.

http://telugutthesis.com

౨. (సం. ఖలమ్.) కళ్లము. మార్క. ౪. ౧౦౨.

క. పొల మిల్లు తోఁట గ్రామము, కలను పసులు మేయుకొఱను గాల్చిన నృపకాం, తలతో సంగము చేసినఁ, గలయం బిరి సుట్టి వానిఁ గాల్పఁగ వలయున్. విజ్ఞా. ప్రా. ౧౦౪.

శ్లో. క్షేత్రవేశ్మవనగ్రామవివీతఖలదాహకాః, రాజపత్న్యభిగామీ చ దగ్ధవ్యాస్తు కటాగ్నినా. యాజ్ఞ. వ్యవ. ౨౮౨.

౩. (సం. ఖలః.) యుద్ధము.

క. పలభుక్కుల కన్యవన్యఫలభుక్కులకున్, గలనయ్యె .... రామా. ౮. ౫౪.

క. అరద మిదె వచ్చె వచ్చిరి, దురమునకుం గడఁకఁ గదలి దోర్బలగర్వ, త్వరితు లగుచు నిదె నక్తంచరవీరులు గలని కరుగ సమయం బనినన్. భా. రా. అర. ౧. ౧౮౦. అం. భా. ౨. ౨౨౨.

కలనినక్క = పోరిలోనిజంబుకమువలె అశుభమును గోరువాఁడు.

గీ. కలనిన క్కైనయధికారి గలనృపతికి, నేడు దీవులు గొన్న సమృద్ధిలేదు. ఆము. ౪. ౨౩౬.

కలనుచెప్పు = యుద్ధమును ప్రకటించు, ఉభయపక్షములవారును యుద్ధము చేయుద మని చెప్పుకొను.

వ. కలనుచెప్పి మొనలఁ దీర్చి కదిసినసమయంబున ....దశకు. ౨. ౧౦.

వ. రెండు తెలుంగులవారునుం గలనుచెప్పి .... దశకు. ౧౨. ౫౩.

జ: కలనితబిసి, కలనుదిండితపసి.

కలనుదిండితపసి. వి. (√కలను)-కలహాశనముని - నారదుఁడు.

గీ. అప్పనం బుగ నానేర్చున ట్లొనర్పఁ, గడఁగు నిప్పున్నియపుబలుకబ్బమునకుఁ, గతతెలుంగెట్టు లన్నము గ్గలనుదిండి, తపసిఁ గని కల్గు కానుపుతపసి వలికె. అచ్చ. రా. బాల. ౨౬.

కలప. వి. ౧. నాఁగలి.

సీ. కలప యనంగను హాల మొప్పు.... అం. భా. ౨. ౨౩౧.

౨. ఇల్లు కట్టుకొనుట వంట చేసికొనుట మున్నగు ప్రయోజనముల కుపయోగించుదారుసామగ్రి. (వా.)

జ: కలపతాల్పు.

కలపడము. వి. (√కలయు) ఒకటితో నొకటి కలయుట, మిశ్రణము; మిశ్రితపదార్థము.

రగడ. కలపడంబులు గలయ వీచొక్కంపుఁగస్తురి రస్తుపీణెలు. శుక. ౧. ౧౩౩. (శ. ర. పా.)

కలపతాల్పు. వి. (√కలప) - హలధరుఁడు- ౧. బలరాముఁడు. ౨. శూద్రుఁడు, కాఁపు. (శ. ర.)

కలపస. వి. (√కలపు.) ౧. కలపుట, మిశ్రణము.

ద్వి. కలయంగఁ బన్నీటఁ గపురంబుతోడఁ, గలపన సేసినకలపంబు మెత్తి. ద్వి. పరమ. ౫. ౪౧౬ పా. ౧ పం. (కలపనసేయు = కలపు.)

౨. కలహము. (చూ. కలపనగంప.)

కలపనఁబిండి. వి. (కలపడము + పిండి) క్షోభము.

క. కల నెదఁ బతి నతఁ డిచ్చుట, మెలఁగుట మాతండ్రి విన్న మేలగునే ప్రే,వులలోన సురియఁ ద్రిప్పిన, కలపనఁబిం డైనఁ జెలిమికత్తెలు నగరే. ఉ. హరి. ౫. ౧౭౩. (శ. ర.)

కలపనగంప. విణ. (√కలపన.) కలహాశీలుఁడు.

చ. కలపనగంప యీతపసి కాలును నోరును బాదుగాన కె,వ్వలనఁ బరిభ్రమించుచు నుపాయపుఁ బ్రేలరిమాట లాడి ధీ,రులమది త్తైన నూరక విరోధమొనర్చుచునుండు....హరి. పూ. ౫. ౯౨.

కలపము. వి. (√కలపు-త.కలప్పు.) ౧. కలపుట.

సీ. సచ్చందనముకంటెఁ జందనంబునఁ గలపంబుచేసిన కప్పురంబుకంటె. పి. శకుం. ౪. ౧౪౭. కలపంబు చేయు = కలపు.)

క. తలయంటె నొకతె తేనికిఁ, గలపంబునఁ జేసి
తావి గల్గిననూనెఁ. యయా. ౪. ౯౫.

౨. యక్షకర్దమము, లేపనద్రవ్యవిశేషము.

సీ. కలపంబు లభినవగంధ - బులుగఁ గూర్చి తనువున
నలఁదుదు ననువు గాఁగ. భార. విరా. ౧. ౧౦౫.

సీ. యక్షకర్దమసంజ్ఞ యలరుఁ గదంబమ్ము కలపము
నాఁగను....ఆం. భా. ౨. ౧౬౩.

కలపు=కలుపు. స. క్రి. (√ కలయు) చేర్చు. ఏకీభవింపఁజేయు.

సీ. గోధూమసేవికాగుచ్ఛంబు లల్లార్చి ఖండశర్కరల
తోఁ గలపి కలపి. నైష. ౬. ౧౨౦.

కలపికొను=కలయునట్లు చేసికొను.

గీ....అహితులఁ గలపికొనుట, ధర్మ వని రిది నయ
విరుద్ధంబు గాదె. భార. ఆది. ౮. ౩౮.

వ....అని యనేకప్రకారంబుల .... గిరిపతి నమ్మని
పతులు యథోచితవచనంబులం గలపికొని .... కు.
సం. ౭. ౯౬. ('లోఁబఱుచుకొని' అని
భావము.

వి. కలయిక.

ఆ....ఇరువురమనముల, కలపు పూర్వసుకృతఫలము
సుమ్మి. మార్క. ౫. ౭౨.

కలబంద. వి. ఘృతకుమారి, ఒకానొకమందుమొక్క. (శ. ర. వా.)

సీ. ....వెల్లికుందెన మంచికుందెన కలబంద గువ్వ
గుత్తి. హంస. ౪. ౧౦.

('కల్లుబంద' అని ఆం. భా. ౨. ౬౫. చి. ని.)

కలభము. సం. వి. అ. పుం. ౧. కరిశాబకము, ఏనుఁగుపిల్ల. (అమరము—ఐదేండ్లయీడుగల యేనుఁగుపిల్ల అని వాచ. ముప్పదియేండ్లయీడుగల యేనుఁగు. వై. ని.) ౨. ధుత్తూరము, ఉమ్మెత్త†.

కలమము. సం. వి. అ. పుం. ౧. ఒక జాతివరిపైరు. (ఇది జ్యేష్ఠమాసమున విత్తఁబడి మార్గశీర్షపుష్యములందుఁ గోయఁబడును.) ౨. లేఖిని, వ్రాసెడు కలము. ౩. అంకురము, మొలక. (వై. ని.)

కలమరి. విణ. (కలము¹+అరి) ఓడ యెక్కి పోవువాఁడు.

గీ. రథికునకుఁ గలమరికి సారథియుఁ గర్ణధారుఁడును
బోలె .... భార. శాం. ౫. ౫౮౮.

కలము¹. వి. (త. సు. కలమ్) నావ, ఓడ. పోతము.

సీ. కలముపైఁ గిలించి గాలి కెత్తినచాఁపవోలెమిన్నం
తయు బూరటిల్లె. భార. ఉద్యో. ౪. ౧౧౬.

క. తులువలు గొందఱు నిన్మదిఁ, దలఁపరు నెఱదంట
లెల్లఁ దమి నీయడుగుం, గలమునఁ బుట్టువుమున్నీ,
రలరఁ గదిరి మట్టఁ గడతు రన్నిట తేఁడా. అచ్చ.
రా. యు. ౬౩. ఆం. భా. ౧. ౧౫౭.

జ: కలమరి.

కలము². వి. (త. కలమ్.) పంద్రెండుతూముల పరిమాణము.

గీ. అంత నారాజగోవిందుఁ డధికభక్తి నల్లునకు నాఁడు
బిడ్డకు నరణ మిచ్చె, ముదముతోడ మున్నూటఱు
వదికలముల, హేమతండులములు జనులెల్లఁ బొగ
డ. పరమ. ౩. ౧౫౬.

కలము³. వి. (సం. కలమః. హిం. కలమ్.) లేఖని, వ్రాఁతకుపయోగించుసాధనము.

సీ. ....కలమము కలము నాఁగను దనరుచు. ఆం.
భా. ౨. ౧౮౯.

కలపకట్టియ=(కలము+కట్టియ) వ్రాసెడుకలము. (శ. ర.)

కలము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. అజీర్ణము, అఱుగనిది. (పదార్థము) ౨. అవ్యక్తమధురము. (ధ్వని)

వి. అ. పుం. ౧. కోలి, రేఁగు†. ౨. పాలము, మద్ది†. న. రేతస్సు.

కలముఁడు. సం. వి. అ. పుం. చోరుఁడు, దొంగ.

కలయ. అవ్య. ద్రు. (√కలయు.) ౧. అంతటను; బాగుగా, పూర్ణముగా; మిక్కిలి, అధికముగా.

వ. అని పలికి కొలువుఁ గలయం గనుంగొని ....భార. ఉద్యో. ౪. ౨౩౫.

చ. కలయఁగ దుర్నిమిత్తములు గానఁగ నయ్యె మదీయచిత్తముం, గలఁగెడు .... భార. ద్రో. ౨. ౨౨౬.

వ. నారదుం డమ్మహాపీయద్విజాలం గలయం గనుంగొని....భార. శాం. ౧. ౨.

గీ. బాలుఁ డొక్కఁడు కొండొకకోల నేతఁ, బట్టుకొని యేను రక్కసిఁ గిట్టి చంపి, చులుకఁగా వత్తు మీ[illegible]వ్వ వలవ దనుచుఁ, గలయనూార్చెఁ దనతొక్కఁబలుకు లొప్ప. భార. ఆది. ౬. ౨౬౦.

ద్వి. కను మూసి తల వంచి కలయ లజ్జించి, ఘనతర శోకాశ్రుకలితాస్యఁ డగుచు. బస. పు. ౩. ౧౧౪౮ పం.

కలయంపి=కలాఁపి. వి. ౧. స్థలశుద్ధికై గోమయముతోఁ గలిపి చల్లెడునీరు; కస్తూరిమున్నగునవి కలిపి చల్లెడునీరు.

సీ. వరుస నేనుంగులు గురిపినదానధారావళి దగుకలయంపి గాఁగ. భార. విరా. ౩. ౯౪.

సీ. లక్ష్మి కెంగేలిలీలారవిందమ్మునఁ గలయంపి చిలికించుఁ గమ్మఁదేనె. భీమ. ౩. ౬౨.

క. కలపడగ లెత్తి కస్తురి, కలయంపులు చల్లియాణిగల ముత్తెపుముగ్గులు వెట్టి పీదిపీదులఁ, గలయంగా మేలుకట్లు గట్టిరి వేడ్కన్. యయా. ౪. ౧౫౨.

౨. గోముఖము, అలుకుట.

సీ. కలపడంబు కలాఁపి కలయంపి [illegible] యన గోముఖాఖ్య లై యలరుచుండు. ఆం. భా. ౨. ౨౩.

కలయఁబడు. అ. క్రి. (కలయన్+పడు-స్వార్థమున) ౧. కలియు, కూడు; ఎడము లేకుండ కూడు.

గీ. మధురగాననినాదముల్ మయిలక్రోళ్ల, వెలయఁ బూరించునాదముల్ గలయఁబడఁగ. భా. రా. బాల. ౬౮౯.

గీ. కలయఁబడి మూఁపు మూఁపునఁ దలఁగఁద్రోయ, రానిసందడి నడుచుపౌరవ్రజంబు, నరయుచు .... జై. భా. ౩. ౬౨.

౨. కలఁబడు, కవియు.

క. కలయఁబడి పోరఁ బొడఁగిరి, జలరిపువృత్రులకు వారు పాటి యనంగన్. భా. రా. యు. ౯౫౫.

కలయిక. వి. (√కలయు-త. కలప్పు.) కూడిక, సంబంధము; సంగమము, కూటమి.

క. అడవుల నవయుతపస్వికిఁ, గడుసౌఖ్యమె కోరుసతికిఁ గలయిక తగునే. పాండు. ౫. ౧౮౩.

గీ.... అమ్మోహనాంగి, జాతివారాంబుజేక్షణల్ వైతమింత, నేర రనిపించెఁ గలయిక యారజముల. శుక. ౪. ౨౬. ఆం. భా. ౨. ౧౯౮.

కలయు=కలియు. స. క్రి. ౧. చేరు, కూడు.

వ. నీలాంబరుండు .... పేరోలగంబున నున్ననీలవర్ణుం గలసె. ఉ. హరి. ౩. ౧౦౮.

౨. పొందు.

సీ. తల్లిదండ్రులఁ జంపి ధన మెత్తికొని పోయి చెలఁగి తొత్తులపొత్తు గలయువారు. దశా. ౧౦. ౧౦౫.

౩. (రతియందు) కూడు, రమించు.

గీ. వలపు గలిగిననిండుజవ్వనిని వనిని, గలయుకంటెను సౌఖ్యంబు గలదె వేఱె దశా. ౩. ౨౪.

చ. అనుపాలునిం. గలయఁ దలంచి మేనన

యగారము గిల్కొనఁ జేసి .... శుక. ౧. ౨౫౪.

అ. క్రి. (త. కల.) ఏక మగు, ఏకీభవించు.

క. అన్నరపాలుఁడు దానుగా, జన్నమునకు వచ్చినట్టి జగతీశులు భక్తి న్నమ్రములైరి దేహములు న్నెలయు ముదము మనములం గలయంగా. భార. శాం. ౨. ౨౪౩.

క. ఇత్తెఱఁగున నయ్యిరువుర, చిత్తములగతి నొదలు గలసి సిద్ధాంతపరా, యత్తులగుమునులయెఱుకకు, విత్తై చెలువారె జమిలివే ల్పని తెలుపగా. ఉ. హరి. ౨. ౧౭౮.

(వ్యవ)వారితోఁ గలసి నీవును నన్ను బాధింపకు.

కలసిమెలసి = ౧. స్నేహముతోఁ గూడి.

క. తగుమాటలఁ జిత్తంబులు, నిగురొత్తఁగఁ గలసిమెలసి చెన్నగుగోష్ఠిగా, నొగియించునెడముకుందుని, మగువకు శచి యిట్టులనియె మంజులఫణితిగా. హరి. ఉ. ౪. ౧౫౨.

వ.... పరస్పరసమేతంబు లగుపౌరజానపదజనంబులు కలసి మెలసి నడచునెడ....ఆము. ౪. ౩౫.

౨. రతియందుఁ గూడి.

వ....కలికితనంబునగా గలసి మెలసి రతాంతంబునం బరిశ్రాంతి యడంగ నంగణంబుల నిలిచి .... మను చ. ౩. ౨౮.

జ: కలఁబడు, కలగలపు, కలగూర, కలగూరగంప, కలగొను౽, కలపడము, కలపన, కలపనఁబిండి, కలపనగంప, కలపము, కలపు, కలయ, కలయఁబడు, కలయిక, కలవంటకము, కలవడు.

కలరవము. సం. వి. అ. పుం. ౧. అవ్యక్తమధురధ్వని. ౨. పావురము. ౩. కోకిలము.

కలంజము. సం. వి. అ. పుం. రాళము, సజ్జరసము.

కలలము. సం. వి. అ. పుం. న. ౧. గర్భపిండము; గర్భాధానము పిదప ఏకరాత్రకాలపాకము నొందినగర్భభూతరేతోవికారము. ౨. మావి, గర్భవేష్టనచర్మము. ౩. తామ్రకలశము. ౪. కిట్టము. ౫. లోహమలము. న. ౧. ఎముక. ౨. తోలుసంచి (కే. వి.)

కలవ. వి. (√కలయు?) ౧. కలయుట. (శ.ర.) ౨. కలసినయిసుకయు సున్నమును. (శ. ర.) విణ. కలసినది. (శ. ర.)

కలపంటకము. వి. (కలపు + వంటకము) పెక్కుపదార్థములు కలిపి చేసినవంటకము, మిశ్రాన్నము. (పులియోగిరము, దధ్యోదనము, మొ.)

గీ. అమరెఁ బుప్పొడి దిప్ప లైయంతనంత, మెట్టదామరపాకులమీఁద జాటి, పైఁడిచూలాలి వేవిళ్లవాయఁ దోఁట, కలిమిచెలి వెట్టుకల వంటకంబు లనఁగ. యయా. ౪. ౫.

సీ. కలవంటకం బనఁగాను మిశ్రాన్నంబు.... అం. భా. ౨. ౨౫౭.

సీ. మీఁదిమీఁగడ మాత్రమే గ్రహించినదధ్న్యుంటి వైచినకలవంటకములు. గీ. కొటికి విడిచినయూర్గాయ....పాంచా. ౪ ౫౫. ఆము. ౫. ౧౪౩.

కలవడము. వి. గోముఖము, అలుకుట.

సీ. కలవడంబు కలాఁపి కలయంపి చానపి యన గోముఖాఖ్య లైయలరుచుండు. అం. భా. ౨. ౨౩. (బ్రౌ. ప్రాఁతప్రతి. పా.)

కలవడు. అ. క్రి. (కలుపు + పడు.) కలయు.

క. కలవడి మాటలఁ బ్రియముల, నలయింపక యీవులందు నాదరణమునగా, గలకాలంబు పదాతుల, నలవున వశగతులఁ జేయ నగు నరపతికిగా. రుక్మా. ౩. ౬౪. (శ. ర.)

కలవరపడు. అ. క్రి. (కలవరము + పడు.) కలఁతపడు.

ద్వి. కలవరపడి పొర్లి కన్నులు దెఱచి, తలవర్లఁ గానక తల్లడించుచును. ద్వి. సారంగ. ౨. ౭౩౯. ౫ పం.

కలవరపాటు. వి. (√కలవరపడు) ౧. క్షోభపడుట, కలఁత. ౨. చాంచల్యము.

క. జలచరములు తలచూపక, కలవరపాటునఁ జెలంగుఁ గన్నులసమతఁగా. విప్ర. ౨. ౪౪.

(రెండర్థములకు నిదే యుదాహరణము.)

కలవరపోవు. అ. క్రి. (కలవరము+పోవు) కలవరపడు. (శ. ర.)

కలవరము. వి. (త. కలవరం.) ౧. కలఁత, క్షోభము. ౨. చింత. (శ. ర.) ౩. స్వప్నభాషణము, కలవరింత.

సీ....కలవరిం పనఁగను గలవరింత యనంగఁ గలవర మనఁగను గళవళ మన, స్వప్నభాషణముగా జరుగుచుండును....ఆం. భా. ౧. ౧౪౨.

జ : కలవరపడు, కలవరపాటు, కలవరపోవు, కలవరించు. కలవరింత, కలవరింపు.

కలవరించు. అ. క్రి. (√కలవరము.) ౧. కలఁత నొంది క్షోభపడు.

(దివాంధము) గీ. కంతఘూత్కారముల దిశల్ గలవరింప, గర్వదుర్లోకమునకుఁ గాకమునకనియె. వేం. పంచ. ౩. ౧౩౪.

గీ. ఒదిఁగి యలమందసములోన నున్నరాజ, కన్యకామణి మేల్కాంచి కలవరించి, బహువిధంబుల విలపించె....శుక. ౧ ౩౮౪.

౨. (నిద్రామోహాదులచే) మైమఱచి పలుకు.

గీ. కలవరించియుఁ గృష్ణాఖ్య తెలిసియున్న, యపుడుఁ గృష్ణాఖ్య యేమఱినట్టివేళ, యందు గృష్ణాఖ్య దక్కంగ వంగనలకు, రాదు వేఱొకవాక్యంబు రసనతుదికి. హరి. పూ. ౮. ౨౦.

చ. గజపతి వచ్చె నంచు నొకగంధగజంబు గుఱించి యొక్కఁ డ,క్కజపడి పల్కిన న్వెఱచి కాననభూమికి వీటఁబాఱి దా,రి జడత నిద్రలోఁ గలవరింప నిజోక్తియ నేర్చి కీరము,ల్గజపతి వచ్చె నావిని కలంగుదు రీతని శత్రు లచ్చటన్. నైష. ౫. ౧౩౩.

సీ. చెలరేఁగి రాయంచ చేకువ మెలఁగుచోఁ గలికినెన్నడ లంచుఁ గలవరించు. అచ్చ. రా. అర. ౯౫. (శ. ర. పా.)

కలవ(ల్వ)రించుకొను = కలవరించు - (స్వార్థమున 'కొను').

(కుంభకర్ణునినిద్రావర్ణనము.) సీ. కిన్నరాదులఁ గిట్టి గెలుచునాందోళంబు మించఁ బల్కుచుఁ గల్వరించుకొనుచు. ఉ. రా. ౨. ౨౯౫.

కలవరింత. వి. (√కలవరించు) కలవరించుట.

(-నిద్రామోహాదులచే-మైమఱచి పలుకుట; మైమఱచి పలికినపలుకు.)

వ....భవదీయ వదనవర్ణనాసంబంధికథలయందు నాకుఁ గలవరింతలు సంతతంబును గలుగుట నిజంబైనయది....కళా. ౫. ౫౩.

గీ. తనరుపులకలు కలవరింతలును మాట,వీడుపాటులు చెలులకు వెఱఁ గొనర్ప. కళా. ౬. ౨౧౪.

గీ. ఉద్వహనకేళిఁ జింతింపుచునికిఁ జేసి,పలుకు నిద్దురలోఁ బెండ్లికలవరింత. శుక. ౨. ౧౬౧.

వ. ఇది యే మయ్యా వెందియు మదాళయుండును మధురలాలసయును గళాపూర్ణుండు నంచుఁ బలుకుచున్నవారు దేవరకు నిప్పుడు నవియు కలవరింతలై యున్నవి. కళా. ౫. ౫౩. ఆం. భా. ౧. ౧౪౨.

కలవరింపు=కలవరింత.

(స్వప్నభాషణము.)
ఆం. భా. ౧. ౧౪౨.

కలవింకము. సం. వి. అ. పుం. ౧. చటకము, పిచ్చుక. ౨. కూఁకటిమూఁగ అనుపక్షి. ౩. కళంకము, కఱ. ౪. కళింగవృక్షము, నెమిలియడుగు†.

కలశ(స)జన్ముఁడు. సం. వి. న. పుం-కలశమందు బుట్టినవాఁడు-అగస్త్యుఁడు.

కలశ(స)ము. సం. వి. అ. పుం. న. ౧. ఘటము, కుండ. (వై. ని- 'కలశాబ్ధి' మున్నగుచోట్ల 'తిరికుండ' యనియర్థము). ౨. గుడిమీఁద నుండుకలశాకారశిఖ

రము. (విల్వమ్ము). పుం. ద్రోణము. పరిమాణవిశేషము. (కే. ని)

కలశా(సా)బ్ధి. సం. వి. ఇ. పుం-అమృతమధనకాలమున తరికుండగా నుపయోగింపఁబడినసముద్రము-పాలసముద్రము.

కలశి(సి). సం. వి. ఇ. ఈ. స్త్రీ. ౧. పెరుఁగుఁ జిలుకు కుండ. (కే. ని.) ౨. కలశము, కుండ. (వై. ని.) ౩. పృశ్నిపర్ణి, కోలపొన్న†.

కలహంస(ము). సం. వి. అ. పుం. ౧. ధూసరవర్ణము లయిన ఱెక్కలు గలిగినహంస. (హలా. ని.) ౨. రాజహంస. (కే. ని.)

కలహంసుఁడు. సం. వి. అ. పుం. శ్రేష్ఠుఁడైనరాజు. (కే. ని.)

కలహకారి. సం. విణ. (న్. జీ. న్.) జగడగొండి. (ఇట్లేః కలహకారుఁడు, కలహకృత్తు. మొ.)

కలహప్రియ. సం. వి. ఆ. స్త్రీ. శారిక, గోరువంక.

కలహప్రియుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) కలహమందు ప్రీతి గలవాఁడు. వి. అ. పుం. నారదుఁడు.

కలహము. సం. వి. అ. పుం. ౧. జగడము, వివాదము. ౨. యుద్ధము. ౩. కత్తియొఱ. (కే. ని.)

కలహాంతరిత. సం. వి. ఆ. స్త్రీ. ముందు కోపముచే ప్రియుని విడనాడి వెనుక పరితాపమునొందునాయిక.

కలహాశనుఁడు. సం. వి. అ. పుం-కలహభోజనుఁడు నారదుఁడు.

కలహించు. సం. అ. క్రి. జగడమాడు.

క. కులకాంతతోడ నెప్పుడుఁ, గలహింపకు....సు. శ. ౩౭. వరాహ. ౩. ఛా.

కలాంకురము. సం. వి అ. పుం. సారసము, బెగ్గురుపక్షి. (త్రి. ని.)

కలాఁపి=కలయంపి. (కలఁత + ఆఁపు - సంధినివర్ణలోపవర్ణవికారములు. శ. ర.) అం. భా. ౨. ౨౩.

కలాకులము. సం. వి. అ. న-కొంచెముగా త్రాగినను వ్యాకులపెట్టునది - హాలాహలవిషము. (వాచ.)

కలాచి. సం. వి. ఈ. స్త్రీ. ముంజేయి మొదలు మోఁచేతివఱకు నుండుప్రదేశము, ప్రకోష్ఠము.

కలాచిక. సం. వి. ఆ. స్త్రీ=కలాచి.

కలా(శా)దుఁడు. సం. వి. అ. పుం. స్వర్ణకారుఁడు, కమసాలి.

కలానునాది. సం. వి. న్. పుం. ౧. చటకము, పిచ్చుక. ౨. తుమ్మెద. ౩. కపింజలము, జముఁజు. ౪. చాతకము, వానకోయిల.

ముం గశ్

కలాపకము. సం. వి. అ. పుం. ౧=కలాపము. ౨. ఏనుఁగుమెడత్రాడు, ఏనుఁగుమెడసంకెల. న. ౧. ఏకవాక్యముగా నున్నశ్లోకచతుష్టయము. ౨. నెమిళ్లు పురివిచ్చుకాలమున చెల్లింపఁదగు ఋణము. ౩. బొంటి. ౪. స్వాదుకటుతిక్తకషాయమిశ్రితమైనరుచి. (వై.ని.)

కలాపన=కలాపము. వి. కలఁత. (శ. ర- 'కలహము జగడము' అని చి. ని.)

కలాపము=కలాపన. (శ. ర. చి. ని)

కలాపము. సం. వి. అ. పుం. ౧. సమూహము, గుంపు. ౨. మయూరపింఛము, నెమిలిపురి. ౩. భూషణము. ౪. తూణము, అమ్ములపొది. ౫. వ్యాకరణభేదము, కాతంత్రము. ౬. మొలనూలు, కాంచి. (మే.ని.)

కలాపి. సం. విణ. (న్. నీ. న్.) కలాపము కలది. వి. న్. పుం. ౧. నెమిలి. ౨. మహాదేవుఁడు, ఈశ్వరుఁడు. (కే. ని.) ౩. ప్లక్షము, జువ్వి†. ౪. నెమిళ్లు పురి విచ్చుకాలము.

http://telugthesis.com

కలాపుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) విదగ్ధుఁడు. ప్రౌఢ. వి. చంద్రుఁడు. (మే. ని.)

కలాయనుఁడు. సం. వి. అ. పుం. నర్తకుఁడు. (కల్ప.)

కలాయము. సం. వి. అ. పుం. గుండ్రనిసెనగలు. (బటానీలు.)

కలాలాపము. సం. వి. అ. పుం. తుమ్మెద.

కలాలి. వి. (హిం. కలాల్) కల్లుసారాయు అమ్మువాఁడు. (శ. ర.)

కలా(శా)వంతుఁడు. సం. విణ. (త్. వతీ. త్.) అఱువదినాలుగు కళలు తెలిసినవాఁడు. వి. త్. పుం. చంద్రుఁడు.

కలా(శా)వతి. సం. వి. ఈ. స్త్రీ. తుంబురునివీణ. నా(ౕ[illegible])

కలావికము. సం. వి. అ. పుం. కోడి. (త్రి. ని.)

కలావికలము. సం. వి. అ. పుం. చటకము, పిచ్చుక.

కలాహకము. సం. వి. అ. పుం. కాహళము, (బాకా)

కలి. వి. పులియఁబెట్టినకడుగు.

సీ. కూరాడు కలి వాఁగ మీఱు ధాన్యామ్లము .... ఆం. భా. ౨. ౨౫౦.

గీ. సీరినడుము దెంప .... కలియుఁ ద్రచ్చివెన్న గొనఁగ....కు. సం. ౮. ౧౩౫.

క. కలియును నూనెయు బలె మును, కలయక క్షీరోదకములకరణిం గొంతే,యులుఁ గౌరవులిపు డెనసి స, కలనృపులను గూర్చినారు కరినగరమునన్. చిత్రభా. ౬. ౪౩.

చ....కఱవుకాల మెఱుంగక పూసబొట్టు లం,బలి కలి నీళ్లఁ బందవపుమానికఁ గొల్చినమాళ్లగల్గి కో,ళిలు దురు రెడ్డిబిడ్డలు కుబేరునిపిల్లలనంగ నచ్చటన్. శుక. ౨. ౪౦౬. (కలినీళ్లు=కలి.)

సా : కలి పోసి నాన్చినగ్రచ్చ కాయలు.

పీ. కలి వోసి నాప్చినగ్రచ్చకాయలతంగిఁ గొఱమాలి నట్టిదృగ్గోళకములు. కాశీ. ౩. ౧౩౮.

సా : కలి పోసినవెనుక నుట్లు గనుఁగొనుట.

-కలి పోసినప్పటికిని పెరుఁగు పోయుదు రనువట్టి యాసతో ఉట్టివంక చూచుట-కార్యము మించినతరువాతఁగూడ వట్టియాస పెట్టుకొని యుండుట.

క. అలయింపఁగలంతయు న, న్నలయించితి చాలు మందరాద్రికిఁ జని య,మ్మలహరుఁ గొలిచెద నేలా, కలి పోసినవెనుక నుట్లు గనుఁగొనఁగ నృపా. రుక్మా. ౪. ౭౫. సారంగ. ౨. ౧౨౨.

కలి. సం. వి. ఇ. పుం. ౧. కృతాదిచతుర్యుగములలో తుదియుగము. ౨. జగడము, కలహము. ౩. యుద్ధము. ౪. విభీతకము, తాండ్ర†. ౫. పాచిక ప్రక్కలలో ఒక్కచుక్కయున్న ప్రక్క. ౬. శూరుఁడు. ౭. కలిపురుషుఁడు. స్త్రీ. కళిక, మొగ్గ.

కలింగలు. వి. (త. కలిజ్గల్) అలుఁగు, పరీవాహము. చెఱువు లోనగువానిలో నెక్కువగా నుండునీరు పోవుటకు నేర్పఱచినదారి. (శ. ర.)

కలింజము. సం. వి. అ. పుం. కిలింజకము, చాఁప.

కలిక. సం. వి. అ. స్త్రీ. ౧. మొగ్గ. ౨. వీణామూలము. ౩. కళ.

కలికము. వి. శైత్యనివారణార్థము కంటికి వేసెడుమందు. (శ. ర.)

సా : ఆప్రాంతమున బియ్యము కలికమునకైనను దొరకవు. (కొంచెమైనను దొరకవు అని భావము.)

విణ. స్వల్పము, తక్కువది.

క. కలికపుమానిసి యని నీ,తలఁపున నిపు డల్లనేలతాలుపుమిన్నన్, జాలుకఁగఁ జూచెదవతనిన్, గెలువఁగ నీవంటివారికిం దర మగునే. అచ్చ. రా. యు. ౨౧.

కలికారకము. సం. వి. అ. పుం. ౧. పూతికము, నెమిలియడుగుకీ. (వై. ని.) ౨. ఘూమ్యాటము, కూఁకటిమూఁగపిట్ట.

కలికారకుఁడు. సం. విణ. (అ. రికా. అ.) కలహకారకుఁడు, కలహము కలిగించువాఁడు. వి. అ. పుం. నారదుఁడు.

కలికారము. సం=కలికారకము.

కలికారుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) కలహము కలిగించువాఁడు, జగడగొండి. వి. అ. పుం. నారదుఁడు.

కలికి(ల్కి). వి. ౧. మనోజ్ఞురాలగుఆఁడుది; ఆఁడుది.

గీ... కలికి యనఁగఁ, గొంగతలయీఁక దంటయుఁ గోమలియును, బోలుచును... ఆం. భా. ౩. ౬౨.

వ. అని పలికి యక్కలికి తేనియ లొలుకుపూములుకుల జనకుఁ బుట్టించునించువిలుతు నుద్దేశించి... మనుచ. ౩. ౪౫.

సీ. ప్రాఁబల్కుఁ గల్కి పాపటపసిందూరమై యెవ్వానిపదకాంతి యెసక మెసఁగు. గీ... అట్టి హరి వీవె... ఉ. రా. ౫. ౬౯.

౨. కొంగతలయీఁక. ఆం. భా. ౩. ౬౨.

విణ. ౧. మనోజ్ఞము, అందమైనది.

సీ. దనుజశుద్ధాంతకాంతాకటాక్షములతోఁ గలికికాటుకలకుఁ గానివావి. గీ. చేసి ... ఉ. హరి. ౩. ౧౪౭.

చ. చిలుకలకొల్కి కల్కి యొకచేడియ... మనుచ. ౫. ౬౩.

౨. దంట, నేర్పరి. ఆం. భా. ౩. ౬౨.

కలికితురాయి = కొంగతలయీఁకలతో చేసిన శిరోభూషావిశేషము.

సీ. కనకపుష్పముల నొప్పినకుసుంబాపాగ రాణింపఁ గల్కితురాయి మెఱయ. వేం. మా. ౧. ౧౩౪.

జ: కలికితనము.

కలికితనము. వి. (√కలికి)

(దిట్టతనము, నేర్పు.)

గీ. అత్తెఱంగునరేఖయు నవ్విధంబు, గఱువచందంబు నమ్మెయికలికితనము, నట్టిచెన్నును నైరంధ్రియందె కాక, కలనె యొరులకు... భార. విరా. ౨. ౬౭.

సీ. ఉత్తరప్రత్యుత్తరోక్తినైపుణశక్తి గర్వంబు సూపిన కలికితనము. నైష. ౭. ౧౬౦.

కలిగి(ల్గి)ంచు. స. క్రి. (√కలుగు) కలుగఁజేయు.

(ఉండఁజేయు; నిలుపు)

చ. అడఁగఁగనీక శంతనునియన్వయముం గలిగించి తీవ... భార. ఉద్యో. ౧. ౩౭౩.

గీ... భార్య లిత్తెఱువునందు, నడవరే యోర్చి నీదుమనమున నింత, యొసఁగి కలిగింపు వసువేయు నేలతల్లి. భార. అశ్వ. ౪. ౬౯.

(ఇట 'బ్రతికింపుము' అని భావము.)

(వ్యక్తపఱుచు)

సీ... జనియించి యాబ్రహ్మ సకలసృష్టి, కాదిభూతములుగ వేదముల్ నాలుగు గలిగించెనపుడు... భార. శాం. ౬. ౪౭౯.

(పుట్టించు, సృజించు)

ద్వి. వివిధభంగుల విందు వేడ్కఁ గాంచ, వలయుఁ గావున నీవు వలయువస్తువులు, గలిగింపు మనవుడుఁ గామధేనువును. రం. రా. బాల. ౫౩ పొ. ౧౯ పం.

(లభింపఁజేయు)

సీ. వలసినవస్తు లవ్వారిగా శిబిరంబునందె కల్గించుమహావిభూతి. ఉ. రా. ౪. ౧౪౬.

కలిగొట్టు. వి. పాటలీ.

రగడ. కలిగొట్టు ప్రాఁకు వేడ్కలె నీకుఁ దఱచె

దను, నలినాక్షికడిమిగంధమునకే వెఱచెదను. మనుచ. ౩. ౮౪.

(నిదాఘదినవర్ణనము) సీ. కలిగొట్టుచెట్టుగుంపుల కింటిముట్టంబు గాలిమేపరికి వాకట్టుముండు. చంద్రా. ౨. ౧౬. ఆం. భా. ౨. ౪౮.

కలితనము. వి. (సం. కలిత్వమ్. క. కలితన - ఇది ‘రాజుతనము’వలె మిశ్రపద మనియుఁ జెప్పవచ్చును.) ౧. శూరత్వము, పరాక్రమము.

క. అనిలజునియుత్సాహముఁ గూ,ల్చినయప్పుడు శల్యునిం గలితనము మెఱయుం, దనయంపవెల్లిచేముం, చె నకులుతమ్ముండు నీదుసేన దలంకన్. భార. శల్య. ౧. ౧౬౨.

గీ. చెలులు పగతుర నెవ్వని చెలితనంబు, కలితనంబుఁ గీర్తింతురు కడఁగి యెపుడు. మార్క. ౨. ౨౬౯.

౨. సామర్థ్యము.

చ. తలఁప రసాతలాంతరగతక్షితిఁ గ్రమ్మఱ నిల్పినట్టినీ, కలితన మెన్న విస్మయము గాదు ... భాగ. ౩. ౪౩౩.

౩. చాతుర్యము, నేర్పు.

క. కలితనమునఁ జని యలనా, పలుకుంబంతంబు చెల్లుబడిగా రెడ్డిన్, గలసి యొకముసుపుఁ గైకొని, పిలిచిన నీ కిత్తు నేరపెట్టుము మగనిన్. వేం. పంచ. ౪. ౪౯౪. కృ. శకుం. ౨. ౧౧౫.

కలితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. విదితము, తెలియఁబడినది. ౨. పొందఁబడినది. ౩. భేదింపఁబడినది. ౪. సంఖ్యాతము, లెక్కింపఁబడినది. ౫. గృహీతము, పట్టుకొనఁబడినది. ౬. ఉక్తము, చెప్పఁబడినది. ౭. విచారితము, అరయఁబడినది. ౮. బద్ధము, కట్టఁబడినది. ౯. మిశ్రితము, కలిసినది. ౧౦. సంపన్నము, (ధనాదులతో)కూడినది.

కలితి(ల్తి). హిం. వి. స్వచ్ఛము కానిది, మిశ్రితము. (శ. ర.)

కలిద్రుమము. సం. వి. అ. పుం. విభీతకము, తాండ్ర♣.

కలిపొత్తి. వి. గాయములు మున్నగునవి కాఁచుట కుపయోగించుగుడ్డముక్క.

మ. మకరాంకానలతప్యమానకుచకుంభద్వంద్వమధ్యస్థల, ప్రకటస్వేదజలప్లుతాంబుజదళవ్రాతంబు లొప్పారె ద,ర్పకశస్త్రంబుల గాఁడిపాఱునవలాభావంపుబల్ గాయ మా,దుకగాఁపంగఁ జెలుల్ ఘటించుకలిపొత్తుల్ వోలెనప్పట్టునన్. చంద్రా. ౪. ౧౭౬.

కలిమము. వి. మాంసము.

వ. ...తిత్తొలిచి గాలి గొన వైచినకుక్క కలిమంబుఁ గనుంగొని... భార. శాం. ౩. ౨౮౫. (శ.ర, ప్రాఁతప్రతిపా-‘కడిమము’ముద్రి.)

కలిమారకము. సం. వి. అ. పుం. పూతికము, నెమిలియడుగు♣.

కలిమాలకము. సం=కలిమారకము.

కలిమాల్యము. సం=కలిమారకము.

కలిమి(ల్మి). వి.(√కలుగు) ౧.కలుగుట;ఉండుట.

క. మృతుఁ డయి క్రమ్మఱ సంజీ,వితుఁ డయ్యెని తండు కరము విస్మయ మిది భూ,నుత యిట్టి మహిమకలిమికిఁ,గత మెయ్యది యాన తిమ్ము కారుణ్యమునన్. భార. అర. ౪. ౧౮౯.

సీ. మిముఁగన్నమాత్రన విమలాత్మబోధంబుకలిమి నాతొంటిభాగ్యంబు గాదె. మార్క. ౩. ౩౬౨.

గీ. శాస్త్ర మను పేరియధికలోచనము కలిమి. నైష. ౧. ౪౭.

సీ. సతికల్మి లేములు సన నిశ్చయింపక సంశయంబునఁ బోవఁ జాలఁ గినిసి,పొండని వెనకం

గఁ బుత్తెంచుఁ గ్రమ్మఱ...భా.రా.కిష్కిం. ౭౮౪.

౨. సంపద, ఐశ్వర్యము, సిరి.

క. కలిమియ చుట్టలఁ జేర్చుం, గలిమియ చెలులను ఘటించు...భార. శాం. ౧. ౫౧, విరా. ౧. ౧౪౦. ఆం. భా. ౨. ౨౧౦.

(ఇంద్రునిమాటలు.) చ...నా,కలిమి నిజోదరైకభృతికార్యకదర్యతఁ జిన్నఁబోయెదున్. నైష. ౩. ౧౩.

సా: కలిమిలేములు కావడికుండలు.

౩. పుట్టుక.

ఉ. పౌరులు మానవేంద్రునకుఁ బౌత్రుఁడు గల్మికి మిన్ను మోసి సొం,పారఁగఁ జేసి రుత్సవములు...మార్క. ౮. ౨౦౬.

౪. తటస్థించుట.

చ...నీ, వనఁగ జనార్దనుం డనఁగ నారయ భేదము లేదు కావునన్, విను వినిపింతు మాపనియు నీదుప్రసంగముమున్ను కల్మియున్. ప్రభా. ౨. ౫౦.

౫. అగుట.

క. ఆఋషియాగమనం బపు,డారసి చని చెప్పి రంబుజాక్షునకు బహి,శ్చారిణు లగుపరిచారిక, లాకీతిని జెప్ప నతనియానతికల్మిన్. కళా. ౨. ౧౪.

కలిమిగలవాఁడు=౧. ధనికుఁడు. ౨. కుబేరుఁడు. వరాహ. ౬. ౮౯.

కలిమికొండ. వి. (కలిమి+కొండ) శ్రీశైలము.

గీ. కలిమికొండకు నేతెంచి నిలిచి తనుచు,వింటి ముక్కంటి నినుఁ గనుఁగొంటి మంటి. ద్వా. ౮. ౧౫౨.

కలిమిచెలి. వి. (√కలిమి) లక్ష్మి.

గీ. అమరెఁ బుష్పాడికుప్పలై యంతనంత,మెట్ట దామరపాకులమీఁద జాతి, పైఁడిచూలాలి వేవిళ్లు వాయఁ దోఁట,కలిమిచెలి పెట్టుకల వంటకంబులనఁగ. యయా. ౪. ౯. (తోఁటకలిమిచెలి=వనలక్ష్మి.)

ఇట్లే: కలిమిగుబ్బెత, మొ. దశా. ౧. ౧౬౪.

కలిమితొయ్యలి. చంద్రి. ౨. ౩౪.

కలుములనవలా. అచ్చ. రా. బాల. ౬౩.

కలిమిచూపులపూఁబోఁడి=కటాక్షప్రసారముచేత సంపదల నిచ్చుస్త్రీ, లక్ష్మి.

గీ. కలిమిచూపులపూఁబోఁడి కలశజలధి, నర్థిఁ గొలువుండె రత్నసింహాసనమున. హర. ౬. ౭౮.

కలుములచెలి=లక్ష్మి. ఆం. భా. ౧. ౪౧.

కలుములదొర=విత్తేశుఁడు, కుబేరుఁడు. అచ్చ. భా. ౩. ౩౬.

కలిమిదండుగ. వి.(కలిమి+దండుగ.) నేరము లేకున్నను ధనవంతునియొద్ద రాజు పుచ్చుకొనెడి ధనము. (శ.ర.)

కలియు=కలయు.

అ. క్రి.(-బంధుత్వ మైత్ర్యాదులచే-ఏకమగు; చేరు.)

సీ. ఈరాజబింబాస్య కారణంబుగ నద్రికులము దేవకులంబుఁ గలియుఁ గాక. హరి.౪.౬౪.

గీ.కలిసి యొకకొంతసేపు శృంగాటకముల,నగరిదెసఁ జూచుచును మంతనంబు లాడి,చనిరి విద్వాంసు లిండ్లకు...ఆసు. ౪. ౮.

(వ్యవ) వారు ఒకరితో నొకరు కలిసి వెళ్లుచున్నారు.

స. క్రి. (రతియందు కూడు.)

క. ఎక్కువకులం బతనికిని, నిక్కపుటాలైన దాని నీచకులుం డీ,సెక్కఁగ బలిమిం గలిసినఁ,డక్కొని చంపుటయె రాజధర్మం బెందున్. విజ్ఞా. ప్రా. ౧౦౭.

నేలఁగలియు=నశించు, ధ్వస్తమగు.

ఆ. యాగకర్త లేనియాగంబు చెల్లునే, కలయు గర్వ మెంత గలిగి యున్న, శిరము లేనితను

http://telugutthesis.com

వు చెలరేఁగి యాడునే, పాలియుఁ గాక నేలఁగలియుఁ గాక. వీర. ౪. ౧౩.

(ఇశ్లే: అడవిఁ గలియు, కాటఁ గలియు, గంగబోఁ గలియు, మొ.)

జ: కలుపు^1, కలుపుఁగోలు, కలుపుఁగోలుతనము.

కలియుగమహిమలు. సం. వి. న. పుం. బ. ధాన్యవిశేషము.

వ ... జొన్నఁబ్రాలు చిన్నిచుక్కలు కళింగలు వంగవడులు జగన్నాథప్రియములు రామలక్ష్మణులు కలియుగమహిమలు కాసరలు... అనుమూటనాలుగువగలపైరులు ...ప్రబంధ. ౧౧౨.

కలిలము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. గహనము, చొరరానిది ౨. మిశ్రము, కలిసినది. వి. అ.న. ౧. కాలుష్యము. ౨. సమూహము. ౩. శరీరము. ౪. పాపము. ౫. గాంభీర్యము. ౬. జీవాధిష్ఠితమగు శుక్రశోణితములముద్ద. (శే. ని.)

కలివ(ల్వ)డగ. వి. ఉత్సవసమయములం దెత్తెడు ధ్వజము, జెండా.

క. కలధౌతహర్మ్యములపైఁ, గలివడగలు గలయ నెగసి క్రాలె...కు. సం. ౮. ౪౩.

సీ. సితలోచనద్యుతుల్ సెదరి దిక్కులయందుఁ బొలయుకల్వడగలపొలుపు గాఁగ. కు. సం. ౧౨. ౯౮౫.

కలివి=కలివె.

వ.... నేరేళ్ల మారేళ్లఁ గలువుల బలువులఁ గొడిసెల నొడిసెల నంముగుల నింముగుల ... పి. శకుం. ౨. ౧౪.

కలివిరి. వి. వృక్షవిశేషము.

సీ. కలివిరి గుండ్రయు గ్రచ్చ...హంస. ౪. ౯.

కలివె(ల్వె). వి. కరమర్దము, ఓఁకి.

సీ.... కలివె,పండులుఁ దొడివెందపండ్లుఁ మమికిపండ్లు జానపండులు గంగరేనుపండ్లు. కాశీ. ౩. ౬౯.

ద్వి.... వెలఁగ, కాయలు రేమిడికాయలు గలివె, కాయలు...పండితా. పర్వ. ౩౪౮ పా.

సీ. ... కలివె నాఁ గృష్ణపాకఫల మమరు. ఆం. భా. ౨. ౫౧.

ద్వి. దేవదారువు కల్వె దేవకాంచనము. ద్వి. సారంగ. ౨. ౭౯ పా. ౨౦ పం.

(రూ. కలివియ-చి. ని.)

కలిహారి. సం. వి. ఈ. స్త్రీ. లాంగలి, తరిగొట్టి.

కలు^1=కల్లు^1. వి. (ఇది 'ఇలు' శబ్దమువంటిది-చూ. ఇల్లు^1-సం. కల్యా. ప్రా. కల్లా. క. కళ్, కళ్లు.) మద్యము, సుర.

క. పలువురకుఁ బుట్టి నిచ్చలు, గలు ద్రావుచుఁ బెరిఁగి యెట్లు గఱతురు శీలం,బులు...భార. కర్ణ. ౨. ౪౮.

మ. కలు ద్రావం,బని పూనుయాదవులు ఖడ్గాఖడ్గిఁ బాటింతురే, కలఁగంబాఱుట గాక ... ఉ. హరి. ౪. ౧౩౨. రామా. ౨. ౯౭.

కలు^2=కల్లు^2. వి. (ఇది 'ఇలు' శబ్దమువంటిది. చూ. ఇల్లు^1-క. కల్, కల్లు. త. కల్.) ౧. శిల, ఱాయి.

ఉ. అల్పపుబుద్ధితోడ నకటా కలుకోటులమాత్రకేను సం,కల్పము మున్నొనర్చితిని గాని మణీమయముల్ రచింప సం,కల్ప మొనర్చినం దిరముగా నెఱవేర్తునె కా ... పరమ. ౫. ౯౬.

సీ. ఇందుబింబముఁ జూచి చెందుప్పగలు సావియఱు లెత్తి నాకంగ నాసపడిన. కాశీ. ౩. ౧౨.

సీ. ఏను గ్రేఁగంట నొక్కించుక చూచినఁ గలుడెంద మైనను గరఁగు ననిన. నృసిం. ౨. ౫౬ (శ. ర. పా.)

౨. బండిచక్రము.

సీ. ఆది మనోమయం బగునొక్కచక్రంబుఁ గల్పించె బ్రహ్మ జగద్ధితముగఁ, గల్పించి యా

బండికలు వొల్చె సత్యలోకంబుననుండియా కమలగర్భుఁడు...కాశీ. ౧. ౮౭.

కలుగుండు=ఱాతిగుండు. ఆము. ౧. ౬౯.

జ: కలుఁగానుగు, కలుక్రాంత, కలుగచ్చ, కలుగానుఁగ, కలుజువ్వి.

కలుఁగానుగు. వి.(కలు^{2}+కానుగు)త్రాయంతీ. (శ. ర.)

కలుఁగు(ల్గు). వి. ౧. రంధ్రము, కన్నము.

గీ... పల్మీకజంబు,నొకకలుఁగుది గానిమన్నెమకి పట్టి,యురుగునది శౌచ మొనరింప ననని సురుఁడు. కాశీ. ౫. ౧౯౩.

౨. గుహ; గుహవలెఁ దొలిచినరంధ్రము, సొరంగము.

క. కడువడి నక్కలుఁగు మొగం, బడు కొక్కటి ద్రోచి వెనుకపను లాతని కే,ర్పడఁ జేసివీడు సేరినఁ,గడఁకం బజ లెల్ల నన్నుఁ గనుఁగొని యెలమిన్. అచ్చ. రా. కిష్కిం. ౨౭. (శ. ర. పా.)

క. తమవారిం బిలిచిన వై,శమ చని వారందఱుం బొలసుమేపరిక,ల్గుమొగం దాపిన పెను ఱా,యి మొగిం బఱఁదన్ని లోనికేఁగి కడంకన్. అచ్చ. రా. యు. ౪౪౫.

కలుఁగు(ల్గు)కానుపుతపసి = పల్మీకసంభవుఁడు, వాల్మీకిముని. అచ్చ. రా. బాల. ౨౭.

కలుఁగులా(ల్లా)యపుఁదేజి = మూషకవాహనము. శశాం. ౫. ౯౦, కువల. ౧. ౭.

కలుఁజో. వి. ౧. ఱాకట్టు, శిలాబంధము. (చి. ని.)

సీ. కలుఁజొఱాకట్టు నాఁగను శిలాబంధమా... ఆం.భా.౧.౧౬౨. (శిలాబద్ధమా. ముద్రి.)

(చెఱువు లోనగువానినీరు పోవుటకు ఱాతితోఁ గట్టినమార్గము. శ. ర.)

౨. నూతిగోడ.

గీ. ఓరఁ గలుఁజొలు వడి తాప లూడి ప్రాఁచి, బూరటిలి నీరు గననీక పూరి మొలచు,బావులును గల్గు నచట భూపాలసుతులు, చేరి యొకచోట నలఁత వసించునంత. చంద్ర. ౩. ౪౯.

కలుక్కు. వి. మనస్సు నొవ్వుటయందలియనుకరణము.

చ. కఱుకుఁదనంబుతోడఁ గనుఁ గందనియాత్మఁ దలంప వైతి వి,త్తెఱఁగు వినం గలుక్కు మనదే పగవారిమనంబు...సారంగ. ౩. ౫౦.

కలుక్రాంత. వి. (కలు^{2}+క్రాంత) త్రాయంతీలత, కలుఁగానుగు. (శ. ర, చి. ని.)

కలుగ(గ్గ)చ్చ. వి.(కలు^{2}+గచ్చ)ఒకవిధమైన గచ్చ. (శ. ర.)

కలుగానుఁగ(గు). వి. (కలు^{2}+గానుఁగ) ఱాతిగానుఁగు.

క. చెఱకొకటి గలుగఁగా మరు,చెఱకున్ లోనైతి మనుచుఁ జెఱకులగమి నే,తతిఁ గలుగానుఁగ లాడుదు,రెటేఁగి ప్రజల్ సుగుణులన్నరేంద్రునివీటన్. రామా. ౧. ౧౨౮.

కలుగు(ల్గు),కలువు. అ. క్రి. (దీనికి 'కల,లే' అనురూపములగు నని యెఱుంగునది.)౧.అగు.

ఆ. ఏను జాల వృద్ధ నెవ్వఁడు నా కిష్ట, గన్య నిచ్చు నెట్లు గలుగుఁ బెండ్లి. మార్క.౭.౧౯.

క. అని చెప్పినఁ గలదు కలదు, నిను నట్ల వచించియందు నిలిపితి నని యా, యనిమిషవిభుండు చాయని, ననుపుచుఁ బిలిపించె రంభ నచటికి వేగన్. కళా.౨.౧౬౭. (కలదుకలదు=ఔనౌను.)

౨. ఉండు; నిలుచు.

ఆ. ఏను గలుగ వెఱవ నేటికి సేనలఁ, గాతు నీవు మెచ్చఁ గౌరవేంద్ర. భార. ఉద్యో. ౪. ౨౧౩.

ఉ. ... నీ, కేఁ గలుగంగ సంపదల కేల విచారము పద్మగంధి...ఉ. హరి. ౧. ౬౪.

వ. ... పలుదెసలనుండి వచ్చి కూడినవాహినులు
మూఁ డక్షౌహిణులకుం గలిగె ... భార.
ఉద్యో. ౧.౨౨౫.(కలిగె=చాలి యున్నవి.)

ఉ. చిత్తజుఁ డల్గి తూపు మొనచేసినఁ జేయఁగ
నిమ్ము పై ధ్వజం,బెత్తిన నెత్త నిమ్ము వచియిం
చెదఁ గల్గినమాట గట్టిగా...విజ. వి.౩.౧౫.
(కల్గినమాట=ఉన్నమాట, నిజమైనమాట.)

(పరిక్షిజ్జననము.) వ. ఇట్లు పుండరీకాక్షుండు
పాండవసంతానంబు కలిగించె...భార.అశ్వ.
౩.౨౦౧.(కలిగించెన్=నిలిపెను)

౩. చాలు, ఓపు, సమర్థమగు.

చ.విరటుఁడు సూచుచుండ నిను వేవురముందట
నట్లు ద్రోవ నొ,క్కరుఁడును గాదు గూడ
దనఁ గల్గెనె...భార. విరా. ౨. ౨౫౭.

సీ. ఏకాండశిఖరాగ్ర మీక్షించినంతన భవబంధ
ములఁ బెడఁబాపఁ గల్గు. విక్ర. ౧. ౧౯౭.

౪. పుట్టు.

క. ఆదంపతులకు సుకృత,ప్రాదుర్భావమున మం
త్రి భాస్కరుఁడు దయా,పాదితబాంధవనికర
మ,హోదయుఁ డగుజన్నమంత్రియును గల్గి
రొగిన్. విక్ర. ౧. ౩౯.

క. నేసి మఱి తాన క్రమ్మఱ,గ్రాసము గొనునేఁత
పురువుగతి నీకలుగం, జేసిన యీవిశ్వమును
ర,మాసఖ మ్రింగుదువు నీవ మరలన్ లీలన్.
కవిక. ౬. ౧౭౨.

ఉ.అన్నవపట్టినిన్ గనినయన్న వసుంధర సిం
ధుజాతిలో, వన్నియ కెక్క నీవు గలువన్
నియతోన్నతిఁ గాంచెఁ దండ్రియున్. వ
సు. ౫. ౧౫.

౫. కలది యగు; కలవాఁ డగు.

ఆ...ధరామరేంద్ర,వరులఁ దనుపు మఖిలవసుమ
తీప్రజ కెల్లఁ, గరుణ కలుగుమమ్మ క్షమలనే
త్ర. భార. ఆది. ౮. ౪.

సీ. ఆరాధనముసేయు మత్తమామల నెప్డుఁ బరిజ
నంబులమీఁదఁ గరుణ గలుగు. నైష. ౭. ౯.

శా. నామీఁదం గృప యెప్డుఁ జాలఁ గల వన్నా
యేను శోకాగ్నియం,దీమాడ్కిం బడఁగా
నుపేక్ష దగునే...హరి. పూ. ౭. ౩౮.

౬. సంభవించు; లభించు, ప్రాప్తించు, దొరకు.

మ. బహుబాధల్ బడఁ గల్గు నంచుఁ దమలో
భాషింపఁగా...హర. ౨. ౧౯.

సీ. దండపాణిని ఢుంఢి దక్షిణామూర్తిని గాలభై
రవుఁ గొల్వఁ గలుగదయ్యో. కాశీ. ౫. ౬౮.

క. పరఁ బెఁడురసంబు గలుగం, గరయంత్రం
బాడ నెన్నిగడలు వలయు న,న్నిరసాలకాం
డకంబుల్ ...హర. ౨. ౧౦.

ఆ. తలిరుఁబోఁడి మంచిదానవు గలిగితి, ట్లుపగు
దెంతు రమ్మ యధిపుమనసు, విరస మయ్యోనే
ని వెర వెద్ది మఱి చక్కఁ,జేయ నీవ చింతచే
సి చూడు. ప్రభా. ౫. ౧౯.

౭. అర్హమగు, తగు.

క. ఈయునికి వారకాంతకు, నాయమె యిది
యాఁడుతొడుసు నాఁటికి నాయం, బాయె
నిఁకం గలకాలము,పాయక యత్తపసిగొడవఁ
బడఁగాఁ గలదే. విప్ర. ౪. ౧౭.

ఉ. సిరినొక్కప్పుడు కన్మొఱఁగిహరి దన్ జేరన్
బ్రహర్షించును, ర్వరకు న్వంచనఁ గూడఁగాఁ
గలుగుభాస్వచ్చంద్రశాలాపరం,పర లయ్యెన్
బఱ పైనయెవ్వనిఫణాపంక్తుల్... ఆము.౧.౨.

౮. కడచు, గతించు.

క. అనుటయు నమ్ముని యిట్లను,వనజాయతనేత్ర
నీవు వచ్చి ముహూర్తం,బును లేదు పోవఁ
దమకిం,చిన నేమని నీకుఁ బ్రియము చెప్ప
దు గరిమన్. వి. పు. ౨. ౨౮.

స. క్రి. పొందు.

సీ. శ్రమమునకై యేను సకలాంబకములు నెక్క
డు వెస నేయ నయ్యోడకు నొక్క, యాఁబె
య్యా యుఱికి నాయజ్ఞానమున నంపతాఁకునఁ

గూలుము దానిఁ గలుగు, బ్రాహ్మణుం డధిక
కోపంబున నిది హోమధేనువత్సం బిట్లు దీని
శల్య,నిహతంబుఁ జేసితి నీవు నావచనశల్యం
బున నిహతుండ వగుము... భార. కర్ణ. ౨.
౯౦.

శా. కానం గానిశరీరముం గలమహోగ్రగ్రాహ
మున్...భార. ఆది. ౫. ౨౫౪.

(ఈ క్రిందిపరశురామపంతులవారి కవిత్వమునం
దు ఈధాతువు సబిందుకము గాఁ గన్పట్టుచున్న
ది.కాని దానిసాధుత్వము చింత్యము.)

లయగ్రాహి. సంగముచు భంగముఁ గలుంగ కొక
భంగిని వెలుంగుచును నే నని కనుంగొనుచు
పత్నా. సీతారా. ౨. ౧౩౩.

ఉ...ఆ,లీల ననేకజీవులు గలింగి జగంబులు
నిండి యుండిరి ...మనోహరశతకము. ౭.

ఉ...నీ,పాలఁ గలుంగు మోక్షము...మనోహర
శతకము. ౩౧.

సుగంధివృత్తము. రామ రామ రామ రామ రా
మ రామ యంచుఁ ద,న్నామకీర్తనంబుఁ జే
సినన్ గలుంగు మోక్షమున్. సీతారా. ౧.
౬౭.

ఉ. వీనులకంటిజన్నిదము వ్రేలెడుబొజ్జ గలుం
గుగుజ్జువాఁ,డే నొనరించు కావ్యమున కెప్పు
డవిఘ్నము సేయుఁగావుతన్. శుకచ. ౧.
౧౫.

జ: కలిగించు, కలిమి, కలిమికొండ, కలిమిచెలి,
కలిమిదండుగ.

కలుచే. వి. (సం. కలుషమ్. ప్రా. కలుస.) ౧.కలఁత,
క్షోభము. (చూ. కలుచపడు.)

౨. దోషము.

క. కలుగుం దోఁపమి యమవసఁ,గలుగునె యం
తటనె యమృతకరునకు నాశం,బలఘుపరవ
స్తువునకుం, గలదె యభావంబు మనసు గాన
నికలుచన్. భార. శాం. ౮. ౧౯౩.

౩. క్రోధము.

మ. కలుచం గోశబిలంబు వెల్వడి యవఃఖడ్గాహి
పై వచ్చుచోఁ, జలనం బించుక లేక యాతని
రిపుక్ష్మాపాలసంఘాత మో,చెల హస్తాంబుజ
హాంగుళీమయమహాసిద్ధౌషధీపల్లవాం,చలము
త్తేసి భజించు జాంగలికతన్ సంగ్రామరం
గంబులన్. నైష. ౫. ౧౫౭.

జ: కలుచపడు.

కలుచేపడు. అ. క్రి. (√కలుచే) కలఁతపడు.

వ. ...తద్వ్యథోపాయంబున నుపాయం బూహిం
చి యొద్దియుం గానక కలుచపడి పెలుచనం
తిపురంబు వెలువడి కొలువుకూటంబునకు వ
చ్చి...నృసిం. ౫. ౮.

గీ. అంబునిధితీరమునఁ గులాయం బమర్చి,కొని
కలంగుచుఁ డిట్టిభి గ్రుడ్లఁ బెట్టి, పొదిగి నే
మచిపాటులే కదనఁ బదనఁ,గలుచపడకుండ
నొండొంటిఁ గలసికొనుచు. వేం. పంచ. ౧.
౬౨౦.

కలుచే(ల్చే). స. క్రి. మోహించు,వలచు.

చ. కలువక కల్చినట్లు తమకం బెద లేకయుఁ
గల్గినట్లు...తా నొరుఁ గల్వమి నేర్పు వేశ్య
కున్. ఖ. సం. ౪. ౧౮౨.

గీ. ...కలిచె నా నలరు వలచె, ననుట...ఆం.
భా. ౩. ౯౬. ('కలచె' అపముద్రితము.)

జ: కలుపు^{2}.

కలుజొ(ల్జొ)వ్వి=కలజొవ్వి. వి. (కలు^{2} + జువ్వి.)
కూటపర్కటి, కొండజువ్వి.

గీ... ప్లక్షసంజ్ఞ,నివ్వటిలు జువ్వి యనఁ గలుజు
వ్వి యనఁగఁ, గూటపర్కటి యగుచు ...
ఆం. భా. ౨. ౮౮.

ఉ. ...నో,ళ్లువ్విళులూరఁ ద్రేల్చి చము రుట్టి
పడం గలుకుట్లు గాల్చి క,ల్జువ్వులనీడ నొ
క్కపరిశుద్ధశిలాతలభూమి నందఱున్. కాశీ.
౩. ౫౦.

సీ. కలుజువ్వి వావిలి గండువావిలి యేలుమద్ది మద్దియును...హంస. ౪. ౧౧.

కలుపు¹(ల్పు). స. క్రి. (√ కలియు) చేర్చు, కూర్చు.

గీ. అఖిలలోకైకనాథ నీయట్టిరూప, విక్రమౌదార్యశౌర్యవివేకనిలయు, నొకకుమారుని దయచేసి యుర్విలోనఁ, గడుపు చల్లనికాంతలఁ గలుపు నన్ను. ఉ.హరి. ౨. ౭౫.

సీ. సంప్రణయక్రోధజంపతినివహంబుఁ గలుప వచ్చినచెలికాఁ డనంగ. గీ...వ,సంత మేతెంచె సంతతోత్సవ మెలర్ప. విక్ర. ౫. ౩.

వి. ౧. కలయిక.

సీ. సితభానుఁ డాచార్యుచిగురాకుఁబోఁడిపైఁ గన్నువైచిన కన్నెకలుపుమరులు. నైష. ౭. ౧౫౧.(కన్నెకలుపు=ప్రథమసంగమము.)

౨. పైరుమున్నగువానిలోఁ గలిసి మొలచినగడ్డి, మొ.

గీ. మెలపుతోఁ జెట్లపాదులకలుపు దీయు, నెమ్మి దోహదధూపధూమమ్ము లిడును. వైజ. ౨. ౧౨౧.

సీ. పైరు మునుఁగ గాద బలిసినచేలలోఁ దెరలక కలుపులు దీసి తీసి. ఉ. హరిశ్చ. ౪. ౧౩.

సీ. ... కలుపు నాఁ బెఱుఁగుము గాద మొప్ప. ఆం. భా. ౩. ౫౧.

౩. దధి, పెరుఁగు; మిశ్రదధి.

క. కలు పనఁ జేరగు దధికిన్. ఆం.సం.నానా. ౧.

గీ...కలు పన, మిశ్రదధి యొప్పు... ఆం. భా. ౨. ౨౫౯.

కలిపికొను=చేర్చుకొను.

వ. ...ధర్మంబులు దేటపడ ననుగ్రహించుచుం బయిలోట వాపి నన్నుం గలిపికొని కృపకు భాజనంబుగాఁ జేయుటం జేసి కొంకక యింకను నడిగెదను...భార. [illegible]

కలుపు²(ల్పు). వి. (√కలుచే) మోహము,వలపు.

సీ. కరమర్థి నినుఁ జూచి కనుకలిఁ గలిచినపడఁతులకల్పు నిష్ఫలము గాఁగ. కు. సం. ౫. ౫౫౩.

కలుపు(ల్పు)ఁగోలు. వి.(√కలుపు¹) మైత్రి,ఐకమత్యము.

మ. నవపుంజుట్టము లెందఱేని గలరింటన్ వారు మాకై చలంబునఁ బోరాడుదు రట్టివారలకుఁ గల్పుంగోలుఁ బుట్టింప నిం,పున మన్నింపవె నిత్యవైరము మృగంబు ల్మాని మేల్పొంద మ,న్ననఁ గావించినమంత్రమైన మణియైనన్ మూలికైన న్మనీ.చంద్రా.౩.౧౦౯.

కలుపుఁగోలుతనము. వి.(√కలుపుఁగోలు) ఐకమత్యము.

వ. ... నటత్తటిద్వల్లీమతల్లియుంబోలె నుల్లసిల్లి యల్లిబిల్లిఁ దెచ్చికోలువలపు దెలుపుకలుపుఁగోలుతనంబులు సలుపుచు నిట్లనియె. రామా. ౫.౧౩౪.(ఐకమత్యపుఁజేష్టలు అని భావము)

కలుము. వి. కలుషగంధము.

ఆ. కలుము నాఁగఁ గలుషగంధ మభవ.ఆం.భా. ౧. ౧౦౬.

కలువ(ల్వ). వి. (సం. కైరవమ్. క.కలువె.) ఉత్పలము, కువలయము.

సీ. సొగసువాలు మెఱుంగుఁజూపులాశావీథికలఁ గల్వపిరిమేలుక ట్లమర్ప. ఉ. రా. ౨.౧౨౪. నైష. ౩. ౧౬౬. ఆం. భా. ౧. ౧౬౪.

జ: కలువకంటి, కలువగొంగ, కలువచెలి, కలువడము, కలువఱేకు, కలువలదొర, కలువవిందు, కలుపవిల్తుఁడు.

కలువ(ల్వ)కంటి. వి. (√కలువ.) కలువలవంటి కన్నులు గలయాఁడుది, కువలయాక్షి; స్త్రీ.

సీ. చెవిలోనఁ బాఱంగఁ జిమ్మె గొజ్జఁగనీటఁ గా [illegible] కలువకంటి. భీమ. ౫.౧౧౩.

గీ. పురమిలోపల మగవాఁడు పూని తనకుఁ గోర్కియగు కల్వకంటిఁ గైకొనుచు నుండు. సీలా ౨. ౩౩.

కలువగొంగ. వి. (కలువ + గొంగ) - కలువలకు శత్రువు - సూర్యుఁడు.

సీ. కలువగొంగకు లేనిబలువగం గనుజీనివలువ రింగులు పైని గలుగువాని. ప్రబంధ. ౮౦౨.

ఇట్లే : కలువ(ల)దాయ, మొ.

సీ.....కలువదాయ, కూనతూ పేసి....అచ్చ. రా. యు. ౨౪౮. (కలువదాయకూనతూపు = యామ్యాస్త్రము.) అచ్చ. రా. యు. ౬౯.

కలువచెలి. వి. (కలువ + చెలి.) కుముదబాంధవుఁడు, చంద్రుఁడు.

గీ. కలువచెలియును బూవుదండలును మంచి, గంధమును గేశిసౌధంబుఁ గలికిమోముఁ, గాముకునకు వికారంబు గలుగఁజేయు. భర్తృ. ౨. ౮౯.

ఇట్లే : కలువలయనుఁగు, మొ.

గీ. కలువల యనుంగు దూర్పుగుబ్బలిని బొడమె. అచ్చ. రా. అయో. ౧౮.

గీ. ....కల్వలయనుంగు, అచ్చ. రా. బాల. ౯౪.

కలువలచెలిరేక = చంద్రరేఖ.

ద్వి. కలువలచెలిరేక కనకశలాక, తలిరులేమొక్క మేల్తళుకులచుక్క. మృ. వి. ౨. ౭౩.

కలువ(ల్వ)డము¹. వి. (కలువ + వడము - సం. కైరవవటః. త. కలువటమ్.) ఉత్సవాములందు ధ్వజస్తంభాదులకు వ్రేలఁ గట్టెడుకలువపూదండ, ప్రాలంబమాలిక.

ద్వి. విరులచప్పరములు విరచించువారు, పురవీథిఁ గేతనంబులు నిల్పువారు, కలువడంబులు మేలుగాఁ గట్టువారు. రం. రా. అయో. ౮౮ ౫.

ద్వి. కలువడంబులు గట్టి కాంచనదండ, కలితపతాకలు గ్రందుగా నెత్తి. ద్వి. హరిశ్చ. ౨౮౪౯ పం.

కలువ(ల్వ)డము². వి. వితానము, మేలుకట్టు.

గీ. కలువడను చందువా మేలుకట్టనంగ, నతిశయిల్లు వితానాహ్వయములు సాంబ. సాం. ని. మాన. ౧౯.

కలువ(ల్వ)ము. వి. మందు నూతెడిరాయి. (శ. ర.)

కలువ(ల్వ)తేకు. వి. (√కలువ) కువలయదళము.

సీ. కలువతేకులయేపు ఖంజనంబులరూపు నిరసించువాల్చూపునీటుదాని. ఉ. రా. ౨. ౨౭౭.

(బ) పిఱుఁదులమీఁది నఖక్షతములు, ఉత్పలపత్త్రములు.

సీ. ....పిఱుందుపైఁ గానుపించిన యవి కల్వతేకు, లనఁగ నెసఁగు....వేంక. మాన. ౬౩.

కలువలదొర. వి. (కలువలు + దొర) చంద్రుఁడు.

క. కనికరము లేక తనచక్కనికరముల గానిఁబెట్టెఁ గలువలదొర....రా. వి. ౪. ౪౪.

ఇట్లే :- కలువలరాయఁడు, మొ. ఉ. రా. ౬. ౩౩౭.

కలువతేఁడు. దశా. ౨. ౩౦౨.

కల్వలసామి. ముకుంద. ౨. ౧౮౩.

కలువలతేనితోడు = లక్ష్మి. అం. భా. ౧. ౪౧.

కల్వరారాయి = చంద్రకాంతశిల. అచ్చ. రా. బాల. ౨౧౪.

కలువ(ల)విందు. వి. కలువ + విందు) కుముద బాంధవుఁడు, చంద్రుఁడు.

గీ. గరముతోఁబుట్టు వగుటనో కలువవిందు, కందు దనయందుఁ దాల్చె లక్ష్మణకుమార. రామా. ౭. ౩౦. విక్ర. ౬. ౧౦౨.

కలువవిల్తుఁడు. వి. (√కలువ) పుష్పధన్వుఁడు, మన్మథుఁడు. సానందో. ౫. ౯౧౫.

కలుషము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ఆవిలము, కలఁగఁబాఱినది. ౨. మలినము. ౩. గర్హితము, నిందితము. ౪. అసమర్థము, చాలనిది. ౫. కృష్ణము, నల్ల

నిధి. వి. అ. పుం. ౧. మహిషము, దున్నపోతు. ౨. నలుపు. (కే. వి.) న. ౧. ములికి, మాలిన్యము. ౨. పాపము.

కలుషించు. సం. అ. క్రి. కలఁగఁబాఱు, కలఁతనొందు; కోపించు.

సీ. ....బ్రహ్మఋషుల నేడ్వుర సృజియించి వారిఁ,
గవి నన్నుఁబూజింపుఁ డనిన నాపంయము లాత్మ
లోపలఁ బరమాత్ముఁ గొలువఁ, గలుషించి వైకారిక
స్వరూపుఁడు పద్మజన్ముండు మద్వ్యభిచారకారు.
గీ. లారకాన దురాచారులారకాన, కితవకృత్యంబు
లిట్లు చేసితిరి మీరు, బ్రహ్మవిజ్ఞానగర్వంబు పదటి
పాలు, గావలయు నంచు ఘోరంబుగా శపించె.
వరాహ. ౫. ౫౨.

కలుషితము. సం. విణ. (అ. అ. అ.) ౧. కలఁగఁబాఱినది, కలఁగినది. ౨. పాపయుక్తము.

కలుసుఁగూర. వి. (కలుసు + కూర) అనుకుగా వండినకూర.

సీ. కలుసుఁగూరలుఁ బజ్జులును దియ్యచేరులుఁ బంచదా
రలు నానవాలు జున్ను. జై. భా. ౩. ౫౦. (శ. ర.
పా. 'పులుసుఁగూర' ముద్రి. పా.)

కల్కనము. సం. వి. అ. న. శఠత్వము.

కల్కఫలము. సం. వి. అ. పుం. దానిమ్మ†.

కల్కము. సం. విణ. (అ. అ. అ.) పాపి, దుష్టము. వి. అ. పుం. న. ౧. దంభము, కపటము. ౨. పాపము. ౩. విష్ఠ, పురీషము. ౪. కిట్టము, గులిమి మొదలగుదేహమలము. ౫. నెయ్యినూనె లోనగువానిని కాఁచి పక్వము చేయునపుడు వానియందు వైచెడుఓషధిద్రవ్యవిశేషము; నెయ్యి నూనెలోనగువానియందు అడుగున నిలిచినమడ్డి. ౬. ములికి. ౭. తురుష్కమనెడు గంధద్రవ్యము. ౮. చూర్ణము, పొడి. ౯. విభీతకము, తాండ్ర†.

కల్కి. సం. విణ. (న్. నీ. న్.) కల్కముకలది. వి. న్. ౧. పుం. విష్ణుదేవునిపదియవయవతారము.

కల్జు. వి. కంసాలి, వడ్రంగి, మొ.

సీ. వ్యాపారివిత్తంబు వారకాంతలపాలు కల్జువిత్తము
రుంజకానిపాలు. రామలిం. ౨౩.

కల్పకము. సం. వి. అ. పుం. ౧ = కల్పము. ౨. కర్చూరము, కచోరము†. ౩. కల్పవృక్షము.

కల్పకారుఁడు. సం. వి. అ. పుం. ౧. కల్పసూత్రకారుఁడు (కాత్యాయనాశ్వలాయనాది). ౨. మంగలి. (వాచ.)

కల్పకుఁడు. సం. విణ. (అ. ల్పికా. అ.) ౧. కల్పించువాఁడు, రచించువాఁడు. ౨. ఆరోపించువాఁడు. వి. అ. పుం. మంగలి, నాపితుఁడు.

కల్పన. సం. వి. ఆ. స్త్రీ. ౧. నిర్ణయము, ఏర్పాటు. ౨. రచన; చేఁత, చేయుట. ౩. కైసేఁత, అలంకరించుట. ౪. ఆరోపణము, లేనిది మోపుట. ౫. లేనిది నిర్మించుట, క్రొత్తగాఁ గలిగించుట. ౬. ఊహ, భావన. ౭. (న్యాయ) వ్యతిరేకవ్యాప్తిజ్ఞానాధీన మగుఅనుమాన భేదము. ౮. (మీమాంస) అర్థాపత్తి యనుప్రమాణ విశేషము. ౯. ఎక్కుటకై ఏనుఁగు నాయితముచేయుట.

కల్పనము. వి. కలాఁపి, కలయంపి.

సీ. పూనీరు కలువపుప్పొళ్లను దంపించి నుసుపు మీ
ఱంగఁ గల్పనముఁ జల్లి. అ. వి. ౫. ౨౨.

కల్పనము. సం. వి. అ. న. ౧. ఏర్పాటు, నిర్ణయము. ౨. రచన; చేఁత, చేయుట. ౩. ఛేదనము, కత్తిరించుట. ౪. ఆరోపము, లేనిది మోపుట. ౫. సాలెవాని మగ్గము. (వై. ని.)

కల్పని. సం. వి. ఈ. స్త్రీ - కత్తిరించుసాధనము - కత్తెర.

కల్పనీయము. సం. = కల్ప్యము.

కల్పనుఁడు. సం. వి. అ. పుం. ప్రపౌత్రునియొక్క ప్రపౌత్రుఁడు. (వై. ని.)

కల్పపాలుఁడు, సం. వి. అ. పుం. శౌండికుఁడు, గవుండ్లవాఁడు. (హలా. ని.)

కల్పమానము. సం. విణ. (అ. ఆ. అ.) కల్పించుచున్నది.

కల్పము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ఉచితము, తగినది. ౨. సమర్థము, ఓపినది, చాలినది. ౩. ఈషదసమాప్తిని సూచించును. (ఉదా: విద్వత్కల్పుఁడు = పూర్ణముగా విద్వాంసుఁడు కానివాఁడు. ప్రభాతకల్పము. దీపకల్పము, మొ- ఇది యీయర్థమున ప్రత్యయము.) వి. అ. పుం. ౧. న్యాయము. ౨. వికల్పము, పక్షాంతరము. ౩. విధి. ౪. వైదికవిధానములను దెలుపుశాస్త్రభేదము. (ఇది ఆశ్వలాయనాపస్తంబబోధాయనకాత్యాయనాది సూత్రరూపముగా నుండునొక వేదాంగము.) ౫. సంకల్పము, ఉద్దేశము. ౬. ప్రళయము. ౭. బ్రహ్మదినము. (మనుష్యమానమున నాలుగుయుగములును వేయిమాఱులు తిరిగి వచ్చినచో బ్రహ్మకొకపగలు అగును. బ్రహ్మయొక్క దివాభాగమున జగత్తు చేష్టాయుక్తమగును. అతని రాత్రిభాగమున జగత్తు నిశ్చేష్టమై యుండును.) ౮. విభీతకము, తాండ్ర†. ౯. కల్పవృక్షము. ౧౦. మత్స్యవిశేషము.

కల్పయత్. సం. శత్ర. కల్పించుచున్న.

కల్పయిత. సం. = కల్పిత.

కల్పయితవ్యము. సం = కల్పితవ్యము.

కల్పలత. సం. వి. ఆ. స్త్రీ. కల్పవృక్షము.

కల్పవృక్షము. సం. వి. అ. పుం. ౧. కోరినవస్తువులిచ్చెడి దేవవృక్షసామాన్యము, వేల్పుమ్రాను.

శ్లో. .... కల్పద్రుమాణామివ పారిజాతః. సం. రఘు. ౬. ౬.

౨. దేవవృక్షవిశేషము (ఇవి అయిదు:- మందారము, పారిజాతము, సంతానము, కల్పవృక్షము, హరిచందనము) - ఇట్లే: కల్పతరువు, మొ.

కల్పాంతము, సం. వి. అ. పుం. ప్రళయము, త్రుంగుడు.

కల్పి. సం. విణ. (న్. నీ. న్.) ౧. రచించువాఁడు. ౨. ఆరోపించువాఁడు. వి. న్. పుం. మంగలవాఁడు.

కల్పించు. సం. స. క్రి. ౧. సృజించు.

గీ. బహుళజలమధ్యమునఁ బెనుఁబాఁపపాన్పు, పై రజ
శ్శక్తి గైకొని పవ్వళించి, లీల నఖిలలోకములు గ
ల్పించు వినయ, ధుర్య నారాయణాఖ్యచతుర్థమూర్తి.
మార్క. ౧. ౧౧౫.

౨. రచించు. (శ. ర) ౩. (లేనిది) కలిగించు, పుట్టించు.

(వ్యవ) ఇది కల్పించినకథ కాని నిజమైనదికాదు.

కల్పిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ) = కల్పకుఁడు.

కల్పితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. రచితము; చేయఁబడినది. ౨. వ్యంజితము, స్ఫుటపఱుపఁబడినది. ౩. ఆరోపింపఁబడినది, కల్పనచేయఁబడినది. వి. అ. పుం. ఎక్కుటకు ఆయత్తము చేయఁబడినయేనుఁగు.

కల్పితవ్యము. సం = కల్ప్యము.

కల్ప్యమానము. సం. విణ. (అ. ఆ. అ.) కల్పింపఁబడుచున్నది.

కల్ప్యము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. రచింపఁదగినది. ౨. ఆరోపింపఁదగినది. ౩. అనుష్ఠింపఁదగినది.

కల్మషము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. పాపముగలది. ౨. మలినము, మురికి గలది. వి. అ. పుం. న. ౧. పాపము. ౨. హస్తపుచ్ఛము, మణికట్టుక్రిందిచేయి. ౩. మాలిన్యము. ౪. మడ్డి మొదలగుమలినపదార్థము. పుం. నరకభేదము.

కల్మాషకంఠుఁడు. సం. వి. అ. పుం. ఈశ్వరుఁడు.

కల్మాషపాదుఁడు. సం. వి. అ. పుం. ఒకరాజు.

కల్మాషము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. చిత్రవర్ణముకలది. (అమరము - నలుపుతెలుపు కలిసినవన్నెగలది. వై. వి.) ౨. నల్లనిది. వి. అ. పుం. ౧. చిత్రవర్ణము. (అమరము-నలుపు కలిసినతెలుపు. వై. వి.) ౨. నలుపు. ౩. గంధశాలి, ఒకజాతివరి†.

కల్మాషి. సం. వి. ఈ. స్త్రీ - నల్లనిది - యమునానది.

కల్మాషుఁడు. సం. వి. అ. పుం. రాక్షసుఁడు.

కల్యా. సం. వి. ఆ. స్త్రీ. ౧. సుర, మద్యము. ౨. హరీతకి, కరక†.

కల్యజగ్ధి. సం. వి. ఇ. స్త్రీ. ౧. ప్రాతఃకాలమున భుజించుట. ౨. ప్రాతరాశము, చలిది.
ఇట్లే:- కల్యాశము, మొ.

కల్యము. సం. విణ. (అ. అ. అ.) ౧. రోగము లేనిది, నిరామయము. ౨. సజ్జము, ఆయిత మైనది, సిద్ధమైనది. ౩. సమర్థము, నేర్పరి. ౪. ఉపాయము కలది. (మాట) ౫. శుభమైనది. (మాట ౬. ఏడమూకము, చెవిటిమూఁగ. వి. అ. న. ౧. ప్రత్యూషము, వేకువ. ౨. నిన్న. (కే. వి.) ౩. (జ్యోతి)లగ్నము. ౪. మధువు, కల్లు.

కల్యవర్తము. సం. వి. అ. పుం. ప్రాతరాశము.(త్రిని)

కల్యాణబీజము. సం. వి. అ. న. మసూరము, చిఱుసెనగ†. (రాజని.)

కల్యాణము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. అక్షయము. నాశము లేనిది. ౨. శుభయుక్తము; శుభకరము. వి. అ. న. ౧. ఉత్సవము, పండుగ. ౨. బంగారు. ౩. శుభము, మంగళము; వివాహము.

శా. ....రుక్మిణీకల్యాణంబు వినంగ నాకు మదిలోఁ
గౌతూహలం బయ్యెడిన్. భాగ. ౧౦ పూ. ౧౬౮౨.
(రుక్మిణీకల్యాణంబు = రుక్మిణీవివాహకథ అని భావము.)

కల్యాణ మగు = పెండ్లియగు.
గీ. అంబమాంబికఁ గల్యాణ మైనవాఁడె, వాసిగలకీర్తి
లక్ష్మికి సేసవెట్టె. పాండు. ౧. ౪౧.

కల్యాణి. సం. విణ. (న్. ఈ. న్.) కల్యాణము గలది. వి. స్త్రీ. ౧ మాషపర్ణి, కారుమినుము†. ౨. గోవు. ౩ (సంగీ)రాగభేదము. ౪. భూమి, ౫. పార్వతి.

కల్యాణిక. సం. వి. ఆ. స్త్రీ. మనశ్శిల, మణిశిల.

కల్యాణిని. సం. వి. ఈ. స్త్రీ. బల, ముత్తవపులగము†.

కల్యా(ల్య)పాలుఁడు. సం వి. అ. పుం. శౌండికుఁడు, గవుండ్లవాఁడు.

కల్ల. వి. (క. కళ్. త. కళ్లమ్) ౧ అసత్యము, అనృతవచనము.

ఆ.వె. జల్లి బురుడ బొంకు పొల్లు దబ్బఱ కల్ల, దబ్బు
తక్కుటక్కు తవశి తవశి, తసుకు నసుకు దుద్దు
తటవట తవతవ, సట హుళిక్కి నా నసత్య మభవ.
ఆం. భా. ౧. ౧౧౬.

౨. తప్పు, నేరము, అపరాధము.

మత్తకోకిల. కల్లసే దని విన్నవించుట గాదు వల్లభ
యూతనిం, బ్రల్లదుం దెగఁ జూచి తేని....మా, తల్లి
దండ్రులు పుత్రశోకము దాల్చి చిక్కుదు రీశ్వరా.
భాగ. ౧౦. పూ. ౧౩౬౩.

గీ. కాశికాపత్తనద్రోహిఁ గావు మభవ, విశ్వపతి దూషి
తునిఁ బ్రోవు విశ్వనాథ, కల్ల చేసితి రక్షింపు కాల
కంఠ, యనుచుఁ బ్రార్థించు భీమనాయకునిఁ దపసి.
భీమ. ౩. ౧౫౩.

౩. పరుషవచనము.

సీ. తనతల్లి విసివి విన్నను గొన్ని కల్ల లాడుటయు నే
వెళ్లిపోవుటయుఁ గలదు. పరమ. ౩. ౨౫౩.

౪. భంగము, హాని.

వ. ఈధర్మానకు ఎవ్వరు కల్ల తలంచినాను పంచ మ
హాపాతకాలు చేసినదోషమును పొందుదురు.
౧౨౫౩. గు. జీ. అమీనాబాదుశాసనము.

(యముఁడు తనకింకరులతో నన్నమాట.) గీ. కేశి
నాశ గిరీశ లక్ష్మిపతి త్రిపు, రారి వసుదేవసూ

http://telugutthesis.com

నుఁడ ప్రత్యక్ష యనుచు. జపము సేయుదు రెవ్వ రావి
పులపుణ్య, ఘనులఁ గదిసినప్పుడ మీకుఁ గల్ల వ
చ్చు. కాశీ. ౩. ౧౬౧.

౫. తోఁట లోనగువానివెలుఁగు, కట్టువ.

సీ. ....ప్రాచీనసంజ్ఞలు పరఁగుచుండు. గీ. వెలుఁగు
కల్ల యనంగను....అం. భా. ౨. ౧౨.

విణ. ౧. అసత్య మైనది, అనృత మైనది.

మ. గుణమా సెప్ప వివేకమా నహి మనోగూఢత్వమా
లేదు భాషణమా కల్ల విచారమా తవశి వంశాచారమా
నాస్తి....హంస. ౫. ౧౧౧.

సీ. పాలు పిండనిగొడ్డుబట్టె కార్పులుమెంపు కల్లపసిం
డికిఁ గాంతి మెండు. వేణు. ౧౭.

౨. పరుషము. (శ. ర.) ౩. మాయాకల్పితము;
మాయావి.

ఆ. పునుకతాల్పువిల్లు దునిమెఁ దాటకఁ జంపె, ఖరునిఁ
బేర్చె వాలిఁ గడవఁబనిచెఁ, గల్లజింకఁ ద్రుంచె
గండగొడ్డలితాల్పు, గరువ మడఁచె నతనికడిమి
యసదె. అచ్చ. రా. యు. ౫౭.

క. విను మేము కల్లసారెలు, గొని కపటపునెత్తమాడు
కుశలతఁ గా దొప్పనివారి నేపడంచుట, ఘనబాహు
స్వైరకేళిఁ గాని దురాత్మా. భార. శల్య. ౨. ౨౮౧.

ఆ. అపుడు మొసలి వేల్పుటతివయై తనతొంటి, కతయు
నచట నున్నకల్లతపసి, దెలుఁగు నతనితోడ
నెఱిఁగించి పసిఁడితే,రెక్క వేల్పు ప్రోలి కేఁగె
నంత. అచ్చ. రా. యు. ౪౧౮.

కల్లవెల్లి యగు = చెల్లాచెదరగు.

(రతివిలాపము.) గీ. అరితికాఁ డైనపూవిల్తు నట్టె కొట్టి.
కల్లవెల్లిగఁ జేసె నాకాఁపురంబు. పార్వ. ౩. ౧౧౭.

ద్వి. ఎదురను బసి గుబ్బ మేనుంగు బండి, యదియేమి
సోద్దెమో కదియంగ వెఱచు, నల్లంతఁ బొద
గని చల్లన నవసి, కల్ల వెల్లై పాఱు ....
బస. పు. ౪. ౩౪. పం.

జ : కల్లతనము, కల్లరి, కల్లరితనము, కల్లరీఁడు, కల్లరుజు, కల్లవాఁపు, కల్లవాటు, కల్లనేయు.

కల్లతనము. వి. (కల్ల+తనము) ౧. వంచన, మోసము.

ఉ. కల్లతనంబు గాక పొదగట్టినపూర్వపురీతి నేఁడు
నా,యుల్లమునందు నుండుము.... భాగ. ౬. ౫.

ఉ. గట్టివచేఁతలుం బసలుఁ గల్లతనంబులు నీవు పుట్టఁ
గాఁ, బుట్టినవి....పారి. ౧.౧౨౭.

౨. నేరము, తప్పు, అపరాధము.

గీ. అధిప సంకల్పవైషమ్య మగుటఁ జేసి, హోతకల్ల
తనంబున నువిద గలిగె, నైనఁగలిగింతు నీకుఁ
బ్రియాత్మజునిని, నీవు మెచ్చంగఁ జూడు నానేర్పు
బలిమి. భాగ. ౯. ౧౪.

ద్వి. నృపునితో నొండును రెండుగాఁ జెప్పి, కపట
మేర్పడఁ బెట్టి కల్లతనంబు, నీమీఁద మోపుట
నిక్కంబు....నవనాథ. ౧. ౫౫౯. ౧౭. పం.

౩. దుశ్చేష్ట, చెడుతనము.

గీ. అన్న మీతండ్రి కోపగాఁ డౌనొ కాఁడొ, యీవు
పొనరించుదుర్వృత్త మెఱిఁగె నేని, కల్లతనములు
పలుమాఱుఁ గప్పిపుచ్చి, నట్టి నామీఁదఁ జంపఁగ
నలుగకున్నె. కాశీ. ౪. ౯౦.

(మూలము :- అచ్ఛాదయామి తేనిత్యం పత్యు రగ్రే
కుచేష్టితమ్.)

క. అల్లుంద్రఁ గూఁతు లందఱుఁ, బొల్లమతిం బిలిచి
తెచ్చి పూజన లిడుచున్, గల్లతనంబున దక్షుఁడు,
చెల్లింపఁ దొణంగెఁ గ్రతువు శివరహితముగన్.
వీర. ౧. ౯౭.

కల్లము. వి. ముప్పదిరెండువిన్నాణములలో నొకటి,
మల్లబంధవిశేషము; రతిబంధవిశేషము.

సీ. కల్లంబు రాటంబు కత్తి కొక్కెన .... గీ ....నాఁగఁ
జెన్ను లరుచుండు, ముప్పదియు రెం

డు విన్నాణములకుఁ బేర్లు. ఆం. భా. ౨. ౨౦౯. ప్రబంధ.౭౭.(కల్లము అపముద్రి.)

సీ. మల్లవల్లభులట్ల మరుసాధనలపట్లఁ గల్లకుమ్మలకు వచ్చి కలిసి కలిసి. రాధికా. ౩.౧౩౬.

కల్లరి = కల్లరీఁడు. విణ. (కల్ల + అరి-త. కళ్లన్) ౧. అసత్యమాడునది.

సీ. తచ్చనగొండి పోతరకత్తె కల్లరి.... చెన్న.౨.౨౪.

౨. అసత్యమైనది.

సీ. దొరలు గద్దింపఁ గల్లరివార్త నిజముగా నిర్వహింపని దేటిసీటుకత్తె. శుక. ౧. ౫౫

౩. వంచకుఁడు; మాయలాడు.

క. కల్లరితొలువేలుపుతేఁ, డల్లనఁ జెఱువట్టి కొనుచు నఱుగుచు నున్నాఁ,డు....అచ్చ. రా. అర.౬౬.

క. వల్లభునిఁ ద్రోచరతిగతి, నెల్లప్పుడు ఱొమ్ము డించకెంతయుఁ దమి న,ప్పల్లవమృదుపద పెనుపఁగఁ, గల్లరికృష్ణుండు దానిఁ గని మఱిసొక్కెన్. దశా. ౭.౧౭౯.

౪. దుష్టుఁడు; దుష్టురాలు.

ఆ. మంచివారి కెల్ల మంగళప్రద లయ్యుఁ, గల్లపులకు మేలు గానియట్టి, తనువు లెన్నియైనఁ దాల్చి....భాగ. ౧౦. పూ. ౯౩.

క. అల్లవె తాటక యనియెడు, కల్లరిరాకాసి పొగరు గదురఁగ వచ్చెన్ ....అచ్చ. రా. బాల. ౧౧౨.

౫. తప్పు చేసినవాఁడు, అపరాధి.

చ. నృపతికుమార లోకమున నీసరిచక్కనివారులేరు సీ, విపు డటు పోయినప్పుడె పయిఁబడి నిన్నుల వంతఁ బట్టు న, చ్చపలమృగాక్షి నీ వది పొసంగక వచ్చితి వేని రాజుతోఁ, గపటము గాఁగఁ జెప్పి నినుఁ గల్లరిఁ జేయుఁ జుమీ నిజంబుగన్. సారంగ. ౨. ౧౫.

గీ. తల్లి నామీఁద నటు లేనితప్పు మోపె, నంట యలయనుంగుఁదండ్రిదా నదియనిశ్చ, యంబునే నెనఁబ యిఁకఁ గాదన్నఁ బోనె, యేరినన నేల కల్లరి నేనె యగుదు. సారంగ. ౨.౨౬౩.

౬. గద్దరి, దిట్ట.

ఉ. మెల్లన వేఁటవేఁపులగమిం బడి సల్గులఁ జంప నేర్పితిం, గల్లరి యయ్యె నిప్పు డిది కానలఁబందుల వేరువిత్తనన్. చంద్రా. ౨. ౬౪.

కల్లరితనము. వి. (√కల్లరి) కల్లరియొక్కభావము. (సాహసకృత్యము.)

సీ. కుంజరేంద్రంబుపైఁ గుప్పించుసింగంబుఁ జెల్లరే చని పండ్లు డుల్లఁ దన్ను. గీ. అధిప దే వరబంటు గన్నట్టిపట్టి, నిన్న పున్నమ కైదండ్లనిసువు సామి. వానికల్లరితనము లీశ్వరుఁడెఱుంగు, వీరు తటకాపడుదు రొక్కయింత గనిన. రా. వి. ౩. ౪౫.

కల్లరీఁడు = కల్లరి. (కల్లరి + ఈఁడు-స్వార్థమున) వి. (దొంగ.)

సీ. .... కల్లరీఁడు. గీ.... తవళ మోసరి యనఁజెల్లుఁ దస్కరునకు. సాం. ని. పూన. ౧౨.

కల్లరుజు. వి. (కల్ల + అడుజు) మత్స్యవిశేషము.

సీ. మిసి కల్లరుజు తేలుమీను....హంస. ౪.౧౭౬. (బ్రౌ. శ. ర. పాఠములు.)

కల్లవాఁపు. వి. (కల్ల + వాఁపు) నొప్పి లేనివాఁపు. రోగవిశేషము.

ఆ. కల్లవాఁపు పసికిఁ గడు వచ్చె నేనియుఁ, జుట్టువాఁతపెట్టు మట్టు గాను, కాఁగుగంజి పాలుఁ గలియంగఁ బోసియుఁ, బూయ వాఁపు మానిపోవుఁ బసికి. పశువైద్యశాస్త్రము. ౯౯.

కల్లవాటు. వి. (కల్ల + పాటు) కలఁత, కళవళము.

[illegible] ంతుల బెదరి యాపిట్ట, కల్లవాట

ధర నాకాశంబు ముట్టె. ద్వి. సారంగ. ౧. ౧౧ పొ. ౧౬. పం. (ప్రయోగాంతరము లేదు.)

కల్లసేయు. స.క్రి. (కల్ల + చేయు) మోసపుచ్చు.

ద్వి. మాయకాఁ దేతెంచి మనలను గల్ల, సేయుచున్నాఁ డెడసేయక వీనిఁ. దెగటార్చుము....ద్వి. హరిశ్చ. పూ. ౧౯౫౩.

కల్లు¹ = కలు¹. వి. (సం. కల్యమ్. ప్రా. కల్లం. క. కళ్లు. త. కళ్.) ౧. మద్యము, సుర.

ఉ. ఉత్పలగంధి నన్నుడుగు మొల్లను బంపుము కల్లుఁ డేర....భార. విరా. ౨.౯౩.

సీ. కల్లనంగ సురాఖ్య చెల్లును గైపు సారాయి సారా నాఁగ రహిఁదనర్చుఁ. గీ.దద్విశేషంబు....ఆం.భా. ౨. ౩౦౩.

౨. మద్యవిశేషము.

ద్వి. సారాయి యొకయేఱు సరవిని దాఁటెఁ,దాటెఁ గల్లును నొక్కపావనతటిని. రం. రా. అయో. (శ. ర)

కల్లటిక = సురాభాండము, కల్లుకుండ.

ఆ. కల్లటికకు భూతి గట్టిగాఁ బెట్టిన,నందులోని గదుప లడఁగనట్లు, మెడను ద్రాడు వేయ మెఱపుతో ద్విజుఁ డౌనె, విశ్వ....వేమన. ౩.౧౮౦.

జః కల్లుపెంట, కల్లువెల్లి.

కల్లు² = కలు². వి. దే, అనా. (చూ. బడిగల్లు, సన్నికల్లు) ౧. రాయి

గీ. గగనహరినీలశైలశృంగంబునుండి,దొర్లిపడెఁ బ్రొద్దు జేగుఱుఁగల్లువోలె. నైష. ౮. ౧౫౨. ఆం. భా. ౨.౨౯.

౨. (బండి) కన్ను, (బండి) చక్రము.

వ. పరశురామదత్తం బయినభార్గవాస్త్రం బసుపేరిటి మహనీయసాధనం బప్పుడు రాధేయునకుం బ్రతిభాసింపకుండె దాపటికల్లు గ్రుంగినఁ దేరు ఘూర్ణిల్లె....భార. కర్ణ. ౩.౩౪౧.

క. శకటము హరి దన్నిన దివిఁ,బ్రకటంబై యెగసి యురుసుభరమునఁ గల్లుల్. వికటంబుగ నేలం బడె....భాగ. ౧౦. పూ. ౨౫౧.

జః కల్లుగాస్గు, కల్లుప్పు, కల్లువడు. కల్లెలు.

కల్లుగాస్గు = కలుగానుఁగ. వి. (√కల్లు²) గాతిగానుఁగు.

సీ. కొందఱఁ గల్లుగాస్గులఁబెట్టి రక్తముల్ బోరుకి పెడ లంగఁ బొంక మఱఁచి. సానందో. ౩. ౫౩ పొ.

కల్లుపెంట. వి. (√కల్లు¹) కల్లు అమ్మెడుచోటు. (శ. ర.)

కల్లుప్పు. వి. (కల్లు² + ఉప్పు) డాలియుప్పు, సైంధవలవణము.

క. భల్లాతపురక్తముతోఁ,గల్లుప్పును ఘంటిపొడుముగబ్బ దూపంబుగా, నల్లనిమేఁకల మూత్రము, తెల్లమ్ముగఁ బట్ట దొమ్మతెవులును మానుగా. పశువైద్యశాస్త్రము. ౯.

కల్లువడు. అ. క్రి (కల్లు² + పడు) స్తంభించు, డాపడు.

వ. ....గుండె జల్లుమని కల్లువడి మునితల్లజుపదపల్లవంబులం ద్రెళ్లి యిట్లంటి....మనుచ. ౫. ౧౯.

క. భల్లం బొక్కటి వింటను, మెల్లన సంధించి నిలిచి మే వెంచి కిటిం, బె ల్లులికిపడఁగ నేసినఁ, గల్లువడగా లేచి యంతఁ గడువడితోడన్. భల్లా. ౨౪. (ఇందు 'కల్లువడన్' అనుదానికి కర్తృత స్పష్టమైనదో య-శ.ర.)

కల్లువెల్లి. వి. (√కల్లు¹) సురాసముద్రము. (చి. ని)

కల్లెడ. వి. తరంగము.

వ. గండశైలంబు లొండొండ గుభులు గుభు ల్లనం దొల్లురభసంబున నభశ్చరులు తల్లడిల్ల నెల్లెడలం బెల్లెగయుకల్లెడలును....శ్రీరం. ౧. ౧౩౨. (ప్రయోగాంతరము కనఁబడలేదు.)

కల్లెడు=కల్లేడు. వి. ఔ. ఒకానొకపిట్ట.

సీ. క్రైఁచ కక్కెర గువ్వ కల్లెడు కేరజ పూడెలు తొగ గిజిగాఁడు కొరఁడు. సుద. ౩. ౧౯౪.

కల్లెలుక(ల్క). వి. మూషికవిశేషము. (పొలములలో కలుఁగులయం దుండెడుఎలుక - శ. ర.)

గీ. ఉడుము గరిమిడి కొక్కు దండడియు వెల్ల. యెలుక కల్లెల్క తఱచును నేమిచెప్ప. మనుచ. ౪. ౨౫.

సీ. ....ఎలుక నా మూషకసామాన్యముగఁ జెలంగుఁ, గల్లెల్క యనఁగను వెల్లెలుక యనంగఁ జిట్టెల్క యనఁగను జెలఁగు నిట్లు. కొన్నితద్భేదముల్.... ఆం. భా. ౨. ౮౬.

కల్లేడు=కల్లెడు. వి. ఔ. ఒకానొకపిట్ట.

సీ. గిజిగాఁడు లావుక కేర్జంబు పూరెడు కల్లేడు పొన్నంగి కౌఁజు పికిలి....పార్వ. ౬. ౭౩.

సీ. జెక్కుతాఁకున స్రుక్కి నిక్కి ప్రక్కలు నొక్కె నులుకక కల్లేటి నొక్కొరణంబు. మనుచ. ౪. ౫౮.

కల్లేఱు. వి. ఔ. (కల్లు^{2} + ఏఱు^{2}) వీరభద్రపర్వత పాదమూలమున పాఱెడియొకనది.

సీ. పాఱె నేశైలంబుపాదమూలంబునఁ గల్లేటితో వృద్ధ గంగవారి. కాశీ. ౩. ౨౮.

కల్లోలము. సం. వి. అ. పుం. ౧. పెద్దయల. ౨. సంతోషము.

కల్లోలిని. సం. వి. ఈ. స్త్రీ - కల్లోలములు కలది - నది, ఏఱు.

సీ. గగనకల్లోలినీకల్లోలమాలికాహల్లీసకములతో సవ ఘళించి. నైష. ౧. ౩౭.

కల్లోలుఁడు. సం. విణ. (అ. అ. అ.) శత్రువు. పగవాఁడు.

కళ. వి. మూర్ఛ.

గీ. ధరము నీమీఁద నిధి వార్థిఁ దరుచునపుడు, హరునిమెడ గందె హరియురం బందెఁ గెంపు. నమరసంఘము కళ నొందె నహహ తెలిసె ఘనజగత్కృతి వగుటఁగా కమఠవర్య. చంద్రా. ౧.౭౪.

క. అలుగువగ చూపువేళం, దలతల మను నింత సోఁకిన మృగవానిం, గళ దాఁకఁ బెనఁగు నొకమొక్కలపుదొరకరాని సీటుకత్తియ యగుటన్. కువల. ౨. ౧౩౯.

కళపట్టు=౧. మూర్ఛనొందు. సొమ్మసిల్లు.

వ. దనుజునిశిరోరుహంబులు వామహస్తంబునం జుట్టి పట్టి చరణంబులఁ గంఠంబు బిగియించినం గళ పట్టి గ్రుడ్లు వెలికుటికి కదల నేరకయున్న సమయంబున....వి. పు. ౭. ౨౧౦.

క. కళవట్టి పడినభీముఁడు, దెలిసెన్ హరికరుణనంత దేవుఁడ నిన్నున్, దెలియక పోరితి నేరము,గలదనఁగా భీము సీరి గౌఁగిటఁ జేర్చెన్. దశా. ౯. ౧౬౦.

కళవాఱు=అళపడు.

సీ. మొగమోట యుడిగి సొమ్ములమీఁదఁ గళవాఱి వదలక యార్జించువారిఁ జూచి. విప్ర. ౪. ౧౬. (ప్రయోగాంతరము లేదు.)

కళ(ల). సం. వి. ఆ. స్త్రీ. ౧. భాగము,పాలు,అంశము. ౨. చంద్రునిలోఁ బదునాఱవభాగము. ౩. ముప్పది కాష్ఠలకాలము. (కాష్ఠ = ౧౮ ఱెప్పపాట్లకాలము.) ౪. రాశిచక్రమునందు ౨౧౬౦౦ భాగము. రాశిలో ౧౮౦౦ భాగము. ౫. శరీరమందలిసప్తధాతువులలో నేదే నొకటి. ౬. (ఛంద) ఏకమాత్రాత్మక మగులఘువర్ణము. ౭. మూలధనముమీఁద వచ్చువడ్డి. ౮. స్త్రీరజస్సు. ౯. నౌక, ఓడ. ౧౦. కపటము. ౧౧. గీతవాద్యాదిచతుష్షష్టికళలలో నేదే నొకటి. ౧౨. శిల్పము. ౧౩. మణిపిల. ౧౪. సంఖ్యానము, లెక్కించుట. ౧౫. (ఆంధ్రవ్యాక) ద్రుతప్రకృతికము కానిపదము. (ఉదా :- ఊరక, రాముఁడు, మొ.)

కళం(లం)కితము. సం.విణ. (అ.ఆ.అ.) కలంకము కలదిగాఁ జేయఁబడినది.

కళ(ల)త్రము. సం.వి.అ.న.౧. పెండ్లాము. ౨. శ్రోణి. ౩. దుర్గస్థానము, కోట. ౪. భగము, ఆఁడుగుఱి. (త్రి.ని.) ౫. (జ్యోతి) లగ్నమునకు ఏడవస్థానము.

కళపెళ. వి. ౧. నీరు మొదలగునవి కాఁగుట ఉడుకుట యందగుధ్వని కనుకరణము.

సీ. కాండముల్ చండమార్తాండతీవ్రకరాతపోద్వృత్తిఁ గళపెళ నుడుకుచుండ. శివధ. ౫. ౯౮.

సీ. కళపెళ నుడుకుచక్కనినూనియలు మీఁదఁ జిల్కఁ జెల్లునె మీకుఁ జెలియలార. నీలా. ౩. ౩౪.

౨. అఱచుటయందగుధ్వని కనుకరణము.

ద్వి. కాలాభ్రభూతముల్ కళపెళ నార్చు,పోలిక గర్జితంబులు మింటఁ బొదలె. అ.మ.క. ౨. ౭౦ పా. ౨౦ పం.

కళవరము. వి. మల్లబంధవిశేషము.

గీ. కళవరానకుఁ జొచ్చి డొక్కరము హత్తి. ఉ.హరి. ౩. ౬౯. (శ.ర, చి.ని, పీ.రేళ. పాఠములు)

కళవళపడు. అ.క్రి. (√కళవళము) ౧. కలఁతపడు, క్షోభపడు.

క. ... నిక్కం,బీవిన్నప మన రామ,క్ష్మావల్లభుఁడాత్మలోనఁ గళవళపడుమన్. జై.భా. ౬. ౧౫౧.

౨. తొట్రుపడు.

క. వరబలుఁ డగుమనుమచుమని, శరసంభిన్నాంగు లగుచు సమరవిముఖులై, హరిరాజముఁ గని పఱచెడు, కరిబృందము వోలెఁ జనిరి కళవళపడుచున్. భాగ. ౪. ౩౩౯.

క. లలితప్రియసంభోగా, కులవేషము చక్కదిద్దుకొన నెడ లేమిం,గళవళపడుచుఁ బ్రభావతి,యలుక నతర్క్యగతి [illegible] వురున్. ప్ర.భా. ౫. ౬౮.

కళవళపాటు. వి. (√కళవళపడు) కలఁత; తొట్రుపాటు.

చ. కళవళపాటుతోఁ జెలిమికత్తెల దూఱుచు ...నీలా. ౩. ౧౪.

చ. ... పంచితివే రఘురామచంద్ర మా,స్థలములకంచు మాధులవిధంబున నేడ్చుచుఁ బోయి రంతయున్, గళవళపాటుతోఁ గరుణ గల్గినరాజును బాయఁ గూడునే. ఉ.రా. ౫. ౩౦౮.

కళవళమగు=కళవళపడు. అ.క్రి. (√కళవళము) (సంక్షోభించు, కలఁతపడు)

క. కులశైలంబులు వడఁకెను, గలఁగెఁ బయోధులు పయోజగర్భుఁడు సురలున్, దలఁకిరి మునులమనంబులు, గళవళమయ్యెన్ దదీయగర్వోద్ధతికిన్. నృసిం. ౪. ౧౩౯.

కళవళము,కలవలము. వి. (క.కళవళ.) ౧. వ్యాకులత్వము, క్షోభము.

గీ. ఇట్లు వర్తించియును నాతఁ డేమియుందుఁ, గళవళముఁ జెందెఁ గూడుఁ గోకయునులేక. శుక. ౩. ౩౭౫.

క. అని యెంచ రానికోర్కులు,మనమునఁ దలపోసి భావమగ్నతచేతం, గనుమూయుఁ గలిసినట్టులు,గని సంతస మందుఁ దెలిసి కళవళ మందున్. విజ. వి. ౩. ౨౪.

చ. అలవిరివింటిదంట తదిలాధిపమోహము నెమ్మనంబునన్, గలవలమానభేదిమణికైశికఁ గెందలిరాకుముల్కులన్, గలవల మాన నూన్చెనలుకన్ నవసంగరముద్ర నిల్చె మం,గలవల మానమీనతిలకధ్వజశోభిమరుద్రథంబునన్. చంద్రి. ౪. ౧౫. చెన్న. ౨. ౬౧.

౨. సంభ్రమము, తొందర; తొట్రుపాటు.

క. పిలిచి ప్రతివచన మొదవమిఁ, గళవళమున [illegible] నవచరు న,న్నెలవునఁ గావక

వైశ్యుఁడు, నలుమూలలు వెదకి సొమ్మనము
దలఁ గొంధక్. కాశీ. ౫. ౬౬.

వ...నవ్వుటాలకు వెనుకపాటునం గదిసి మునుం
గు లెడలింప బెగడి కళవళంపుఁజూపుల వల్ల
భులం జూచి... మనుచ. ౩. ౨౭.

౩. నిద్ర మోహము మొదలగువానిచేఁ గలుగుకల
వరింత.

సీ. కలవరిం పనఁగను గలవరింత యనంగఁ గలవర
మనఁగను గళవళ మన,స్వప్న భాషణము గా
జరుగుచుండును...ఆం. భా. ౧. ౧౪౨.

గీ. విరహవిభ్రాంతి నొక్కొక్క వేళయందుఁ, గ
ళవళపువింతభాషల్కతన నప్పు, డెవ్వఁడో
యొక్క మాయావి యేఁగుదెంచె, వంతిపుర
మున కని లోఁగి రబ్జముఖులు. నైష.౩.౮౬.

జ: కళవళపడు, కళవళపాటు,కళవళమగు, కళ
వళించు.

కళవళించు. అ. క్రి. (√కళవళము.) ౧. కలఁత
పడు.

చ...నెట్టన తెగ నగ్గలించు నచటన్ జనులం
బరికించు బుద్ధి మ్రాలిన వెస నెంతయుం గళ
వళించు మనోజవికారమగ్నుఁడై. భార. వి
రా, ౨. ౩౧.

వ. కళవళించు డెందమ్ములతో నందఱుఁ దరతర
మ్ములై కూడి గోవిందుపిఱుందం దగిలి ...
హరి. పూ. ౭. ౧౭౫.

౨. తొట్రుపాటు నొందు.

గీ. ముద్దుమోము లల్లాడ్చుచో మూఁపులందుఁ,
గర్ణభూషణజాలంబు కళవళింప,మార్చి మా
ర్చి చేతులవ్రేళ్ల మడఁచికొనుచు,నింక నెట్ల
మ్మ యంచు నయ్యింతు లేడ్వ. ఉ. హరి. ౫.
౨౬౬ (ఇట 'చలించు' అని భావము.)

౩. (కలఁతపడి) అఱచు.

సీ.... వానికాలివ్రే లొకనియంగంబు దాఁకెఁ,
దాఁకిన వాఁడు దత్త[illegible]

ముచ్చ్రముచ్చంచుఁ గళవళించె. కాశీ. ౪.
౧౨౪.

కళవసము=కళాసము. వి. తోలు,చర్మము.

గీ. కళవసం బూడ జలకమండలువు వీడ,జడలు
ముడి జీర జపమాలసరము జాఱ, దర్భముడి
వ్రేల...కువల. ౨. ౩౫.

కళాంజి=కాళాంజి.వి. తమ్మపడిగము,తమ్మయుమి సె
డుపాత్రము.

చ. ... ఖాలునుం, బలుక కళాంజి కుంచె యప
పం బొకకొందఱు పూని కొల్వఁగన్.అహ.
౧. ౫౯.

కళాచిక. వి. తమ్మపడిగము, పతద్గ్రహము.

సీ. ... పరఁగుఁ గళాచిక పడిగ మనఁగఁ, గా
ళాంజి యనఁ బతద్గ్రాహిణి...ఆం. భా. ౨.
౧౬౭.

కళా(లా)దుఁడు. సం.వి.అ.పుం. ౧-నగలకొఱకి
చ్చినబంగారములో కొంతభాగము నపహరిం
చువాఁడు-స్వర్ణకారుఁడు,కమసాలి.(అమరము)

౨-దేవతలకు కళల నిచ్చువాఁడు-చంద్రుఁడు.

శా. ఈ పజ్జుండవు నీటఁ బుట్టితి సుమీ యే నంచు
మోమోటపుం, ద్రోవ ల్సెప్పఁగ సిగ్గు గాదె
మఱి నీతోఁబుట్టు శ్రీదేవిలీ,లావాసంబుసిరు
ల్హారింతు వనుచో నయ్యో కళాదుండు చే,
తోవీథిన్ సహజాధనాపహరణోద్యోగంబు
నెగ్గించునే. వసు. ౪. ౩౪. (ఇది రెండర్థము
లకు నుదాహరణము.)

కళా(లా)ధరుఁడు. సం.వి.అ.పుం. చంద్రుఁడు.

ఇట్లే:- కళానిధి, మొ.

కళాయి. వి. (సం. కటాహః. క. కడాయి.) ౧.నీలి
మందు మొదలైనవి కాఁచెడుగంగాళము.

ఉదా: నీలిమందుకళాయి, తులసుకళాయి.

౨.ఇత్తడిపాత్రలు లోనగువానికి పూసెడుతగర
[illegible]నిపూఁత.

ఉదా: మాయింట వాలుగుగిన్నెలకు కళాయి పెట్టించితిమి.

కళాసము=కళవసము.

ఉ. లాలనఁ గ్రొత్తబెబ్బులికళాసము నెట్టెర యాసనంబుగా. నైష. ౬. ౧౧౫.

గీ. పులికళాసము కకపాల బూదిపూఁత, జడలుఁ బొత్తంబు రుదురక్కసరులు కావి, పుట్టములు లాతమును జోగిపట్టెయయును, దనర నయ్యింతిఁ జేరి దీవన లిడుటయు. అచ్చ. రా. ఆర. ౫౩.

కళాసి1. వి. నాట్యవిశేషము.

శ్రీరంగ. ౪. ౧౬౨.

జ: కళాసించు, కళాసిక.

కళా(లా)సి2. వి. (హిం. ఖలాస్సి). ఓడమీఁదిపనివాఁడు. (శ. ర, వా.)

కళాసించు. అ. క్రి. (√ కళాసి1). ౧. కళాసిక చేయు.

వ...మత్తవనమయూరమత్తకాశిని సకలమధురకంఠకేకాగీతికావసానంబునం గళాసించె... కాశీ. ౩. ౨౩.

ద్వి. అలమహానటుఁడు సంధ్యాతాండవంబు, లలినటియించి కళాసించుగతిని. నవ. ౧౦౯పా. (బ్రౌ.)

౨. అలయు.

గీ. తొడల బెడఁగారు నునువల్వతోడ నపుడు, రతిఁ గళాసించి వచ్చినరమణ మెఱయఁ, గొలని వెలువడి వచ్చి రాజలజముఖులు, వసుమతీనాయకానంగవతుల బలసి. విక్ర. ౫. ౬౧, ౪. ౨౨౬.

మ. తెలివిం గైకొని యూర్తసాంగముగ నర్తించుచున్ గళాసించుచు, గ్మలియో ర్తొక్కతెవ్రాలు సోలములతోఁ గాదంబరీగోష్ఠిచేన్. కావ్యా. ౩. ౧౨౦.

కళాసిక. వి. (√ కళాసి1.) తాండవాదులచివరఁ గావించుకృత్యవిశేషము?

వ...విచ్ఛిన్నహారమండలం బగుసురతతాండవంబునకుం గళాసిక యగుహారవళ్యంబునం గుసుమకార్ముకనర్మకర్మకాండకేళీసమాపనాశర్మసారంబు సమసంవిభాగంబుగాఁ బంచికొని యనుభవించుచు... నైష. ౮. ౧౯౮.

సీ. శిఖి తాండవముకళాసికఁ జేసి సడలించెఁ గఱకుటేఁకలపేరికాసెబిగువు. పాండు. ౪. ౩౮.

కళి(లి)ంగ. సం. వి. ఆ. స్త్రీ. ఆఁడుది. (మే. ని.)

కళి(లి)ంగము. సం. వి. అ. పుం. ౧. ఒకానొకదేశము. ౨. ధూమ్యాటము, కూఁకటిమూఁగ యనెడుపక్షి. ౩. పూతికరంజము, నెమిలియడుగు†. ౪. కుటజము, కొండమల్లె†. ౫. శిరీషము, దిరిసెనము†. ౬. ప్లక్షము, జువ్వి†. ౭. కుటజఫలము, ఇంద్రయవము, కొడిసెకాయ.

(బ. కళింగలు) ఒకజాతివడ్లు.

వ. ... ఏడాకుమొలకలు గుజ్జరులు బిరుసులు జొన్నఁబ్రాలు చిన్నిచుక్కలు కళింగలు వంగవరులు జగన్నాథప్రియములు... ప్రబంధ. ౧౧౨.

కళింగుఁడు. సం. వి. అ. పుం. కళింగదేశపువాఁడు.

కళిందకన్య. సం. వి. ఆ. స్త్రీ.-కళిందపర్వతమునకు కన్యవంటిది, కళిందపర్వతమునఁ బుట్టినది - యమునానది.

ఇట్లే:- కళిందసుత, కళిందగిరిజ, మొ.

కళిందము. సం. వి. అ. పుం. ౧. యమునానది పుట్టినపర్వతము. ౨. విభీతకము, తాండ్ర, తాఁడి†.

కళుకు(ళ్కు). విణ. ప్రకాశము గలది, తళుకు గలది.

సీ. తలచూపి మోసులై త్రాసులై తళుకెక్కి నిక్కి వక్కలవలె నెరసి బెరసి, గొలుకట్టి కళుకులై కరలి పోఁకంతలై వింతలై తెంతల విరివిఁ జెంది. నరస. ౫. ౧౧౩.

సీ. పాలిండ్లు కెంగేలఁ బట్టనిచ్చిన మేటికళుకు బంగరుగిండ్లు కానుకిత్తు. రసిక. ౫. ౧౭౨.

చ. కళుకుమెఱుంగుఁ గ్రొంబసిఁడికాంచికరైయె కటిమించఁ జాలు...అనఁ గట్టెరి దివ్యదుకూలమింతికిన్. వసు. ౫. ౧౧౩.

వి. ౧. కాంతి.

సీ. చిఱుతనవ్వులడాలు చేనున్నవలమురిఁ గలమురిపెమునకుఁ గళుకు నించ. ఘటికా. ౧. ౧౨౬.

క. పనిచిసఁ గొందఱు నెలఁతలు, ననిచినసంతసముతోడ నగవు దొలంకన్, జని యుదిరిపైఁడికళుకుల, పని మెఱవడి నలరుగరుడపచ్చల చవికెన్. యాయా. ౪. ౬౮.

౨. కిరణము.

సీ. మినుపతళుకు నిగ్గు మించు కళుకనంగఁ గిరణనామంబులై కెరలుచుండు. ఆం. భా. ౧. ౬౨.

౩. పక్షిభేదము.

సీ. కూఁకటిపువ్వె కుటాక కళ్కు కరము నల్లచ్చి కాఁదును జల్లపిట్ట. గీ. యనఁగ నిట్లు పక్షిభేదాఖ్య లలరు. ఆం. భా. ౨. ౯౬.

౪. పొడి.

లయనిభాతి...తళ్కుం,గలమెఱుపుం బసిఁడికళుకును నీ డగుమ వెలయఁగఁ బరాగములు.... కళా. ౧. ౧౦. (శ. ర. పా.)

కళేబర. సం. వి.ఆ. స్త్రీ. శివశక్తులు తొమ్మండ్రలో నొకతె. (కే. ని.)

కళే(లే)బరము. సం. వి. అ. న. ౧. దేహము, మేను. ౨. శవము. (కే. ని.)

కళ్యము=కల్లెము.

సీ. కళ్యాలఁ, బదిలంబు గానిగుత్తంబులఁ గ్రొత్తముట్టున కియ్యకొలుపువెరవు. భార. విరా. ౧. ౯౫.

సీ. కళ్యాలఁ దెగినసృక్వముల క్రొన్నెత్తురు లాననంబులకుఁ గెంపావహింప. కాశీ. ౩. ౧౧.

కళ్ల=కల్లె. (చి. ని, శ. ర.)

గీ. పొగడమ్రాఁకుల మొదలను బుష్పరసము,వొరఁగి నెత్తావియందుచు నెరయ నొప్పెఁ,బూచుకొఱకునై మున్నయింపులు దలిర్పఁ,గడఁగి వనలక్ష్మి యుమిసినకళ్ల యనఁగ. నృసిం. ౨. ౮౯.

కళ్లము=కళ్లాము. వి. (సం. ఖలః. ప్రా. ఖలో. త. కళం) ధాన్యము నూర్చెడుచోటు.

గీ...కళ్ల మనంగ ఖలాఖ్య వెలయు. ఆం.భా. ౨. ౨౩౩.

క. మినుకళ్లము తారలు చి,క్కినగింజలు పూర్ణతుహినకిరణుఁడు తూర్పె,త్తినకొలుచురాశిగా లాం,ఛనము మషీరచితముద్రచందము దాల్చెన్. వరాహ. ౪. ౧౪౬.

గీ. సమ్మదదిదృక్షుఖస్థరక్షఃపిశాచ,పుంజమహీభుక్పతత్త్రిప్రభంజనములు,సోఁక వెఱఁబాఱెఁ గళ్లాన పూర్వవాత, ఘట్టవలఁ బాఱుపెనుఁ బొల్లకట్టు వోలె. ఆము. ౪. ౧౩.

కళ్లాము=కళ్లము. (శ. ర.)

కళ్లి. వి. (ప్రా,చి.ని-క.త.కళ్లి.) జెముడు.

ఉ. మామిడితోఁపునన్ దనరుమల్లిని భిల్లుఁడు కళ్లిఁ జేర్చిన,ట్లామిషబుద్ధి వేఁపి యమరాలయమాల్యము గాడు దార్చిన, ట్లాముఘువారి యాత్మపురి కాశ్రమధారణినుండి తెచ్చెదు, ప్క్రమత నిల్పినట్టిమహికన్యను జూచె నభూషణాకృతిన్. చం. రా. ౭. ౩౩.

శ్లో.మల్లీం చూతవనాదివ స్నుహీవనే మ్లేచ్ఛేన సంస్థాపితాం. సం. చం. రా. సుం. ౧౭.

కళ్లియము=కల్లెము.

ఉ.కత్తులకళ్లియం బొరయఁగా సెలవుల్ దెగి క్ర

మ్మునెత్తుటన్, జొత్తిలి నోర జొల్లలర ... కవిక. ౨. ౬౨. (శ. ర. పా.)

కల్లె(ల్లియ). వి. (ఇట్లు ఎడంతముగా బ్రా, చి. ని, వా.) శైత్యముచే గట్టిపడినయుమ్మి.

సీ...శ్లేష్మంబు వెలయుఁ గల్లెయనంగ... ఆం భా. ౨. ౧౩౧.

సీ. కొమరొందు తెలినువ్వులు మియుకల్లెలు గాఁగ...అచ్చ. రా. కిష్కిం. ౮౮.

కల్లెము=కల్లియము, కళ్యము. వి. (సం. ఖలీనం. ప్రా. ఖలీణం.) ఖలీనము.

సీ.ముక్కున నసియాడుముసుఁదామతూఁడు ముత్యాలకల్లెంబుముసవు నెపప. దశా. ౨. ౮౮. ఉ. రా. ౨. ౩౩౧.

కవ. వి. ౧. జోడు, యుగళము.

ఉ...పైపయి విస్తరిల్లుక,న్నుంగవ యాక్రమించుకొనునో ముఖచంద్రునటంచు...మనుచ. ౨. ౩౨. హర. ౩. ౯.

౨. జత, మిథునము.

క. హాటకకలశంబులకుచు, బాటి యగువఘాటిమెఱుఁగుఁబొలిండ్లు నిరా,ఘాటస్ఫురణప్రభ యను,నేటికిఁ జక్కవలకవ యయి విరాజిల్లెన్. నైష. ౨. ౧౬.

సీ. కలికిజక్కవపిట్టకవఁ గూర్ప విప్పంగఁ దరమైనకనువోయి దయఁ దలిర్ప. గీ.అమరమాతకు శౌరి ప్రత్యక్షమయ్యె. వసు. ౪. ౯౮. ఆం. భా. ౨. ౧౦౦.

౩. యమళము, ఒకతల్లి కించుమించుగా సమకాలమున జనించినశిశుద్వయము.

సీ. సల్లలితాశోకపల్లవంబులుఁ బాదపల్లవంబులు నొక్కతల్లిప్రజలో, ప్రణయాతిశయమునఁ బాయనిజక్కవకవయు నెవ్వలిసన్నుఁగవయుఁ గవయొ. కు. సం. ౫. ౧౨.

(బ) ౧. నకులసహదేవులు.

మ. ... మేదినీ,ధవసందోహము ప్రీతిఁ బొంద మహిమోదాత్తోగ్రయానంబులన్,గవ లేతెంచిరి వేడ్క నొండొరులకుం గయ్యంబుః మైఁ జెప్పుచున్. భార. భీష్మ. ౧. ౧౦౫.

గీ. నకులసహదేవు లలఘుసుకవ లనఁగ.ఆం.భా. ౨. ౧౭౨.

౨. కుశలవులు.

గీ. కవలు కవవీణె లూని ద్రాక్షాఫలోప, మానమానితవాల్మీకిమునిరచిత,చారురామాయణశ్లోకసమితి గాన,లీలఁబఠియింప శత్రుఘ్నుఁడాలకించి. ఉ. రా. ౬. ౧౮౯.

విశే. రెండు.

చ. కవదొన చేలపూనుకొని కవ్వడి నా వలను ... భార. విరా. ౪. ౯౪.

గీ. కనలు కవవీణె లూని...ఉ. రా. ౬. ౧౮౯.

కవలవారు=౧. ఒకతల్లి కించుమించుగా సమకాలమున జనించినశిశువులు.

సీ. కాశిరాజనువానిగాదిలికూఁతులఁ గవలవారల నతికాంతిమతుల. భార.సభా. ౧.౧౩౪.

౨. నకులసహదేవులు.

గీ. కవలవారు సూర్యేందుప్రకాశతేజు,లు ... భార. ఆది. ౪. ౧౩౩.

౩. కుశలవులు.

జః కవగూడు, కవగొను, కవపిట్ట, కవవాయు, కవ్వడి.

కవకము. సం. వి. అ. పుం. గ్రాసము, కబళము.

న. పుట్టగొడుగు.

కవకవ. వి.౧.నవ్వుటయం దగుధ్వని కనుకరణము.

ద్వి. కవకవ నగకు జక్కవకవ బెదరు,నవలివారల్లన నంది పట్టెదరు. ఆ. మ. క. ౨. ౧౧౪ పా. ౧౭ పం. ఉ. హరి. ౧. ౫౦.

౨.పక్షులు కూయుటయందలిధ్వని కనుకరణము.

ద్వి. కపటంపుఁబక్షులు కవకవ మనుచు, విపుశేఖముందళ్ల వెఱవక వ్రాలె. ద్వి. నల. ౩.

౯౬౯.(వ్రాలుటయందగుధ్వనికనుకరణము -అని శ.ర.)

కవకివ. వి. పావురములధ్వని కనుకరణము.

రగడ. ఇట్టులపురతివేళఁ గవకివ లెసఁగు నీబక దారిపిట్టలు. శుక. ౧. ౧౩౩.

సీ. బకదారికవకివ లోకదారిమైఁ జూపి తమిఁ గూడరా యంచు దరికి నేఁగు. హంస. ౨. ౧౦౪.

కవగూడు. అ. క్రి. (√కవ) జతగాఁ గూడు.

సీ. స్తనయుగచక్రముల్ జలజాతముకుళముల్ కవగూడి మొనచూపి కలహ మంద. ఇందు. ౩. ౫౬. (కవగూడి:-రెండుకక్షలుగా నేర్పడి అని భావము.)

కవగొను. స. క్రి. (√కవ)జతగూడు, కలియు.

క. అది మొదలు వానిఁ గవగొని,మదవతి యారామమధ్యమందిరమున నిం,పొదవఁగ రమింపఁ దొడఁగెను,మదముఁడు విల్లెక్కుడించి మరలి చనంగన్. హంస. ౫. ౩౦౭.

కవచపత్త్రము. సం. వి. అ. పుం - స్తోత్రరూపమగుకవచమును వ్రాయుట కుపయోగించుపత్త్రమువంటిపట్ట కలది-భూర్జపత్త్రవృక్షము.

కవచము. సం. వి. అ. పుం. న. ౧. బొందళము, (యుద్ధకాలమందు తొడుగుకొను)ఇనుపచొక్కాయ. ౨.(తంత్ర)మంత్రసాధనాంగ మగుస్తోత్రవిశేషము.పుం.౧.పటహము,తప్పెట.౨.గర్దభాండము,కలుజువ్వి. ౩. నందివృక్షము.

కవచహరుఁడు. సం.విశే.(అ.ఆ.అ.)కవచము తాల్పఁదగినవయస్సు వచ్చినవాఁడు.(తరుణుఁడు)

కవట[1]**.** విశే. లేఁతది.

ఉదా: కసటాకు. (శ.ర.)

వి. (త.కవట్టై.)స్కంధశాఖ, పెద్దకొమ్మ.

(శఖీవృక్షవర్ణనము) సీ.కవట [illegible] గదియుచు నెడములు ప్రింగి ప్రబ్బఁగ సొంపు మిగులుదాని. భార.విరా. ౧. ౧౬౨.

కవట[2]**.** వి. ఉసురోగవిశేషము.

ద్వి. మొలవిడి సెలతెవ్వుల్ మూకుబంతి కవట... ఆదిగా నెన్నఁ, గలపసరాలరోగములకు నెల్ల. నవ. ౧. ౪౧ పా. ౪ పం.

కవటము. సం.వి.అ.న.౧.ఉచ్ఛిష్టపదార్థము. ౨.అన్నము. (కే.ని.)

కవటి. సం.వి.ఈ.స్త్రీ.కవాటము,తలుపు.(కల్ప.)

కవటుఁడు. సం.వి.అ.పుం. పుల్కసియందు శూద్రునికిఁ బుట్టినసంకరజాతివాఁడు. (కే.ని.)

కవడె. వి. (త. కవుడి.) వాద్యవిశేషము.

గీ. కవడె యన నురుమ యనఁగఁ గరిది యనఁగఁ, దప్పెట యనంగ వాద్యభేదములు చెలఁగు. ఆం. భా. ౧. ౧౨౭.

కవణకాఁడు. వి. మల్లగమనవేది, మల్లయుద్ధపునడక తెలిసినవాఁడు.

సీ. కవణకాఁ డన మీఱు గమనవేది. ఆం. భా. ౨. ౨౦౭.

గీ. కవులు బుధులను గాయకుల్ గవణకాండ్రు, హాంతకారులు దసువందు లుండ నండ. మల్లుపు. ౧. ౧౩.

కవణము[1]**.** వి. (సం. కబళమ్.) గుఱ్ఱము మొదలగువానికిఁ బెట్టు ఉలవలు లోనుగాఁ గలభక్ష్యము, దాణ; ఆహారము.

ఆ.బియ్యములును నేయుఁ బెరుఁగును గూరగాయలును వంటకట్టియలును గడ్డి, కవణములును జెల్లుగా నొడఁగూర్చి ని,గూఢవృత్తిఁ దానుఁ గూడ నడచె. భార. ఉద్యో. ౧. ౯౩.

గీ...కవణ,మన హయాహార భేదమైధను మహే [illegible] ౨. ౧౯౯. (ప్రాంత వృత్తి పా.)

సీ...కవణ మంథన గజాదిగ్రాస మమరుచుండు. ఆం. భా. ౨. ౨౬౦.

(వసంతఋతువర్ణనము.) సీ.చిదుకులేఁజిగురాకుఁ జేరుడుబియ్యాలకవణంపుమేచుంగుగములు గదల. ఉ. హరిశ్చ. ౩. ౧౨.

క. గాలికవణంపుమేపుకు,చాలుపులం బోలి తరకసంబున నోఱపూ,స్నేలియపరంజిపింజల, వాలారందూపు లుఱక వామిగ నేసెన్. అచ్చ. రా. యు. ౨౯౩.

కవణము². వి. చికిత్సార్థము కన్నులకుఁ గట్టిన కట్టు.

ద్వి. కన్నులఁ గట్టినకవణంబు వుచ్చి. బస. పు. ౬. ౪౯౦. (ప్రయోగాంతరము లేదు.'కవళంబు, కమలంబు' అని పాఠాంతరములు.)

కవను. వి. (త. కవణై.) గడ్డి.

సీ... గడ్డి గాదము గవతము కసవు కవను, పుల్లు పూరి యనంగఁ జెల్లును దృణసంజ్ఞ ... ఆం. భా. ౨. ౭౬.

కవపిట్ట. వి. (కవ+పిట్ట) చక్రవాకము.

చ. జలనిధిముద్దఁగంము పెలుచం గవపిట్టల పెట్టు మందు...సువంతా. ౨. ౧౫౧.

కవయి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. మత్స్యభేదము.

కవయు. స. క్రి. (రతియందు) కూడు, రమించు.

క. అంతఁ దనదృష్టి నాటుడుఁ, గందర్పనిశాత సాయకంబులు పెలుచన్, డెందముఁ గాఁడి న ధృతిసెడి,కంది మునీంద్రుండు దానిఁ గవయం దివిరెన్. భార. ఆది. ౪. ౪౪.

క. దినమున సురతం బెయ్యడఁ, జనదు చెడిపఁ గన్యఁ గవయఁ జనదు...భార.అను.౪.౧౧౫.

క. గవయుం గవ యాడైతమిఁ,గవయుం గవయం బు. కృ.శకుం. ౧. ౬౬. ఆం.భా. ౨. ౧౭౯.

కవఱలు. వి. బ. పాచికలు.

సీ. కవఱలనం బాచిక లనంగ నక్షముల్ ...ఆం. భా. ౫౫.

గీ. కవఱ లుంకించి వైన ... పాత్రాలి నెత్తమాడు. అను. ౧. ౫౯.

కవలు. వి. వేదాదిపఠనమునందు కొంతసామ్యముచే ఒకటి విడఁబడి మఱియొకటి వచ్చి కలియుట.

క. పదవర్ణసామ్యవోన్నతి, యొకపఁగ రు వ్విచ్చి యిచ్చి యొక్కెడను గవ,ల్గొదయింపకుండ గుఱుతులు,మదిఁ బట్టఁగఁ దెల్పుచును సమంచితబుద్ధిన్. పరమ. ౨. ౧౦౯.

సీ.ఎడనెడలఁ గవల్గఁ దడఁబడకుండఁగ గుఱుతులు మదిఁ బాదుకొలిపి కొలిపి. కళా.౪.౪౧.

కవలుకొను=కవలుపోవు.

గీ. కమలజుని వేదపఠనంబు కవలుకొని మె.విక్ర. ౪. ౫౦. (శ. ర. పా. 'కవలుపోయె' ముద్రి. పా.)

కవలుపోవు = వేదాదిపఠనమునందు కొంతసామ్యముచే ఒకటి విడఁబడి మఱియొకటి వచ్చి కలియు.

గీ. పాఠ మొనరించుతఱిఁ దోమపడు గురునకుఁ, గవలుపోకుండఁ బుత్త్రుఁ డోకలుపఠంటి.పాండు. ౨. ౧౯.

కవవాయు. అ. క్రి.(కవ+పాయు)-జతవిడుచు-వియోగ మొందు.

సీ. కవవాసి యలఁమురకలహంసరుతము నా నాక్రందనారావ మతిశయిల్ల.కు.సం.౨.౨౧.

కవసము. సం.వి.అ.పుం. కవచము.

కవాటము. సం.వి.అ.పుం.న. తలుపు.

కవాటి. సం.వి.ఈ.స్త్రీ.తలుపు.

కవాడము. వి.(త.కవాడమ్.)ఎద్దుల మోయు(గడ్డి కట్టెలు మున్నగువాని)బరువు. (శ.ర.)

కవి. వి.(√కవియు?) పెట్టు, మొగి.(ఒకశబ్దపూర్వకము గాఁ బ్రయోగములందుఁ గన్పట్టుచున్నది.)

క.తారకుకింకరు లుగ్రా,కారులు శతకోటు లొక్కకవిఁ గవిసిరి...కు. సం. ౧౨. ౯౯౨.

క. తారకుననుజులు ఘోరా,కారులు పదివేవు రొక్కకవిఁ గవిసిరి...కు. సం. ౧౨. ౭౯౪, ౨. ౨౧౦.

కవి. సం. విణ. (ఇ. ఇ, ఈ. ఇ.) ౧. కవిత్వము చెప్పువాఁడు. ౨. పండితుఁడు. (కే. ని)-వి. ఇ. పుం. ౧. శుక్రుఁడు. ౨. వాల్మీకి. ౩. జలపక్షి. ౪. పండితుఁడు. ౫. కావ్యకర్త. (మే. ని.) ౬. బ్రహ్మ. ఇ, ఈ. స్త్రీ. ౧. ఖలీనము, కళ్లెము. ౨. అంగుళిత్రము, అత్రైము, గోధ. (కే. ని.)

కవిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. కళ్లెము. ౨. మత్స్యవిశేషము.

కవిగొను. అ. క్రి. (√కవి?) కవియు,వ్యాపించు.

చ. కవిగొను దానియూర్పులసికన్ గసుగందె వసంబుపువ్వులున్. కవిక. ౪. ౩౦.

కవిచేయు. అ. క్రి. (√కవి?) సహగమనముచేయు.

గీ. తోడఁ గవిచేయుదురు వానితో రమించు, కాంత లందఱు...జై. భా. ౫. ౧౦౯. (శ. ర. పా-గతిచేయు ముద్రి.)

కవిజ్యేష్ఠుఁడు. సం. వి. అ. పుం. వాల్మీకి.

కవిత. సం. వి. ఆ. స్త్రీ. కవిత్వము,కైత.

కవిత్వము. సం. వి. అ. న=కవిత.

కవిదల. వి. (√కవియు) తాఁకు.

వ. ఇట్లతిభీషణశాసను లైనగణాధీశ్వరులకవిదల కబ్బగింపక...కు. సం. ౨. ౨౦౨.

(ఇక్ష్వాకుఁడు.)వ. జంభాసురేంద్రుం గిట్టి ముట్టి మూదలించిన నతనికవిదల కబ్బగింపక గుండ్రించి జంభాసురేంద్రుఁ డెరల నెత్తి...కు. సం. ౧౨. ౭౪౫.

కవియము. సం. వి. అ. పుం. న. కళ్లెము.

కవియించు, కవించు. స. క్రి. (√కవియు) కవియఁజేయు.

౧. పఱపు, ప్రయోగించు.

క. కవిసినఁ గడంగి యేనును, గవియించితి నంపవెల్లిఁ గడుఁ గ్రూరత...భార. ఉద్యో. ౪. ౩౪౨.

౨. పైకొల్పు.

చ. అలుక సహించి మత్తకరి నట్టె పయిం గవియించి యార్చుచున్. ఉ. రా. ౫. ౧౦౫.

ద్వి. అనఘు వసిష్ఠు మహామునిసింహుఁ, గలఁచి నా దెస కేల కవియించుకొంటి. ద్వి. హరిశ్చ. ఉ. ౨౮౦౭ పం.

చ. జటమొదలంటఁగాఁ బెఱికి చక్కన దానవకృత్య నాయుధో, త్కటవరశూలహస్తయుతఁగా నొనరించి కవించె రాజుపైన్. భాగ. ౯. ౧౦౨.

క. అరదము లయ్యును మత్త,ద్విరదము లగుకీరములఁ గవింతురె చెలిపై. ల. వి. ౪. ౮౧.

౩. పడవైచు.

ద్వి. పవనుఁడు మీతండ్రి పరికించి నన్ను,నవలీల నీలవణాంబుధిలోనఁ, గవియించి పక్షముల్గాచి రక్షించె. రం. రా. కిష్కిం. ౨౩౮ పా. ౧౨ పం.

౪. ఘటిల్లఁజేయు, కలిగించు.

ఉ. ఏలొకో మాగృహంబునకు నిప్పుడు రారు మునీంద్ర భద్రశుం, డాలసమాను లైనవరసాధతనూజులు మోముఁదమ్ములన్, వాలికపోటుగంట్లు చెలువంబు గవింపగఁ బేరురంబులన్, గ్రాలఁగ లీలమై దివిజకాంతలు వైచినపుష్పమాలికల్. నైష. ౩. ౧౦.

కవియు. అ. క్రి. (క. త. కవి.) ౧. పర్వు, వ్యాపించు.

క. ...భూసురాహుతిమంత్రో,ద్భవదారుణదహనశిఖల్, గవిసిన నెద్దియును జేయఁగా నెడ గలదే. భార. ఆది. ౨. ౧౩౨.

క. తిమిరము గవిసినఁ బాండవ,సమితియుఁ గౌరవులు రణము సాలించి నివా,సములకుఁ ద[illegible] భార. భీష్మ. ౩. ౧౬౪.

౨. పైపడు, పైకొను; పడు; ఉఱుకు.

క. ఇదె యేను గూడ వచ్చితిఁ, బదిలుఁడవై పోరు మింక బకమర్దన యీ, కదిసినవీరుల నెల్లం, గుదియించెద ననుచుఁ గవిసెఁ గురుపతితతిపయిన్. భార. భీష్మ. ౨. ౩౭౧.

క. రవిబింబము రాహువు పయిఁ, గవిసినఁ బాసి నను దోఁపకయుఁ దోఁచియు నుం, డువిధమ యజ్ఞానంబున, యవిరతివిరతులయధీనుఁ డగు నాత్మునకున్. భార. శాం. ౪. ౧౬౪.

సీ. క్రతురక్షకులఁ దాఁకి కనుకనిఁ బోఁదోలి ...వడి జన్నసాలనివాసంబు గొని వేదికలు గ్రొచ్చి గుండముల్ గవియఁ ద్రోచి. కు. సం. ౨. ౨౦౦.

ఆ. మదము మిగిలి కేతుమంతుఁడు గాంగేయు, పైకిఁ గవిసి యతనిబాణశిఖల, మ్రందిపోయెఁ గడఁగి మంటలో నుఱికిన, మిడుతవోలె ... భార. భీష్మ. ౨. ౬౨.

౩. కలుగు, సంభవించు.

సీ. పితృకార్యవిధి సమీపించినఁ గడపని కడపని ముట్టంటు గవిసె నేని. గీ...ఎట్లు, గడపెనింటెంట నీకాశికాపురమునఁ, బుణ్యగేహిని ...కాశీ. ౭. ౧౩౯.

స. క్రి. ౧. ఎదుర్కొను, మార్కొను.

చ... వి,చ్చలవిడి భూవిభుం గవిసె సామజమున్ వెస నేయఁ డంచు జో, దులకును జేయి వీచి మును దోలె నతండు రథంబు బల్విడిన్. భార. భీష్మ. ౨. ౨౫౦.

౨. చేరు, సమీపించు.

గీ...డాసెను గదిసెఁ గవిసెఁ, జేరె డగ్గఱె ననఁ దారసించె ననఁగ, వెలయు...ఆం. భా. ౩. ౧౨౪.

౩. పొదువు, క్రమ్ము.

గీ. పొదివెఁ గవిసెను గ్రమ్మె నాఁ బొలుచు నావ, రించె ననుమాట గాను... ఆం. భా. ౩. ౧౨౭.

జ: కవిదల, కవియించు, కవియుదెంచు.

కవియుదెంచు-కవియు. అ. క్రి. (కవియు + తెంచు - స్వార్థమున.)

(పైకొన వచ్చు, మార్కొనుటకు వచ్చు.)

క. రక్కసుఁడును దనమదిలో, నక్కపివీరులను జీరికైనఁ గొనక శే, రుక్కున రఘుకులవీరుల, దిక్కునకుం గవియుదెంచెఁ దీవ్రస్ఫురణన్. భార. ఆర. ౭. ౯౭.

వ. అట్టిమాయాసైన్యంబున కగ్రేసరుండై కవియుదెంచుధేనుకుం గని సంకర్షణుండు... హరి. పూ. ౬. ౬౫.

(కూడవచ్చు, కలిసివచ్చు)

గీ. హస్తిపురిఁ జేరు గలమదహస్తి నెక్కి, క్రాలు కావలిరథములు గవియుదేర, నభ్రగజముపైఁ బర్జన్యుఁ డనఁగ నంప, వాన పరఁగ వికర్ణుండు వచ్చి తాఁకె. భార. విరా. ౫. ౧౯౨.

(పర్వు, వ్యాపించు.)

గీ. జలరుహంబులు పాండవసైనికులమొ, గంబు లట్టుల విన్ననై కాంతి దఱిఁగె, వారిమనముల భీత్యంధకార మడరు, కరణిఁ జీకటి యొడ నెడఁ గవియుదెంచె. భార. భీష్మ. ౧. ౩౦౦.

కవిరి. వి. పోఁకచెక్కలు కాఁపఁగా అడుగునకు దిగినపదార్థము. (బ్రా.)

కవిరియుండ. వి. వీడియముతో సేవించుటకు చేసిన తావియుండ, ఖాదిరఘుటిక.

గీ. ఖదిరకర్పూరకస్తూరికాపటీర, వల్కముల చూర్ణములు సమభాగములుగఁ, గూర్చి పదనిడి చేసినఘుటిక లొప్పుఁ, గవిరియుండలు నా వీటికలను గూర్ప. (చి. ని.)

కవిల. విణ. (సం. కపిలం. ప్రా. కవిలం. క. కవిల.) కపిలవర్ణము గలది.

మధ్యా. అవసరజ్ఞుం డయివ్యాసుఁడే తెంచె నంత నత్తపసి, కవిలగడ్డంబును గవిలజడలును గవిల కన్నులును... భార. ఆది. ౪. ౨౫౩.

http://telugthesis.com

కవిలసంచి. వి. బంగారువర్తకుఁడు మచ్చుముక్కలు ఒరపిడిరాయి మొదలగునవి వేసికొనెడు సంచి.

క. అకరులమచ్చులగుది క,ర్ణికానువర్ణంబు మ
ధుపనికషము గలత,మ్మికవిలసంచి దివస్వై,
శ్యకులాగ్రణి వాయిగట్టె సంధ్యావేళన్.
వరాహ. ౪. ౧౩౭.

కవిలె(లియ). వి. ౧. ఘట్టించిననీలపటపుచర్గు లెక్కపుస్తకము, కడితము; తాటాకులలెక్కపుస్తకము. (శ. ర.) ధనాగమవ్యయాదులలెక్కలు నానాఁడు వ్రాసి చేర్చినపత్త్రములకట్ట. (చి. ని.)

గీ. పలుమొగంబులవాఁడు వేల్పులకు ఱేఁడు,
బ్రదుకుఁబ్రొద్దుల జనులకు నుదుటుటాకుఁ,గవి
లెను లిఖింప నేర్చినకరణికంబు,గరిమ నొ
ప్పారు ధాత జగద్విధాత. ఘటికా. ౧. ౨౨.

సీ. కవిలెలో నున్నప్రకారంబు ప్రజపాపపుణ్య
ముల్ చిత్రగుప్తుండు తెలుప. ఉ. రా. ౩.
౩౧౬.

చ. కవిలియ విప్పి చూచి యనఘా యితఁ డన్వ
యధర్మకర్మముల్, దవిలి యొనర్చెఁ గాని
మఱి దానము లెవ్వియుఁ జేయఁడు...భోజ
రా. ౩. ౫౫. పాండు. ౫. ౭౨.

౨. అయిదరఁటాకులబొత్తి. (వా)

కవుఁగిలి=కౌఁగిలి. వి. దే. (√కవుఁగిలు.) ౧. భుజాంతరము, క్రోడము.

చ.... ఎ,క్కుడుకమకంబుతోడఁ దల గ్రుచ్చి
కవుంగిటఁ గూర్చె నత్తఱిన్. కళా. ౪. ౯౯.

౨. ఆలింగనము.

గీ. ... కౌఁగిలి యనఁ, గవుఁగి లనఁగ నాలింగ
నాఖ్య లగుసాంబ. సాం. ని. స్థా. ౫౧.

కవుఁగిలించే=కౌఁగిలించే. స. క్రి. (√కవుఁగిలు) ఆలింగనము చేయు.

చ. తిగిచి కవుంగిలించి జగతీవిభుఁ డక్కమలా
యతాక్షి నె,మ్మొగము మొగంబునం గదియ
మోపు...భార. విరా. ౧. ౨౪౬.

చ ... మేఘనాదునిన్, బిగియఁ గవుంగిలించి
కడుఁ బ్రీతి వహించి దశాస్యుఁ డిట్లనున్.
ఉ. రా. ౪. ౩౫౬, ౩. ౬౭.

కవుఁగిలింత=కౌఁగిలింత. వి. (√కవుఁగిలించే) ఆలింగనము.

ఉ. తానుఁ గుమారజంగమసుధాకరమాళియుఁ
గూడిమాడి యిం,పైనరతిప్రసంగముల నర్ధ
నిమీలితనేత్రపద్మముల్,మాననిచుంబనంబు
లును మాటలచొక్కులు వీడి వీడిపో,నీనిక
వుంగిలింతలు ననేకవిలాసములున్ జెలంగఁ
గన్. కాశీ. ౧. ౪౨.

కవుఁగిలింపు=కౌఁగిలింపు. (√కవుఁగిలించు.)

కవుఁగిలు=కౌఁగిలు. స. క్రి. కౌఁగిలించు.

చ...నవ్వ సురపొన్న ముఖాంబుజ మెత్తఁ జం
పకం,బు నెఱిఁ గవుంగిలం గొరవి మూర్కొ
న వావిలి దన్న వంజాళం,బు నుసువ గోఁగు
నై తరుణి పూచు సురద్రుమ మన్నిపువ్వు
లన్. పారి. ౪. ౧౦.

జ: కవుఁగిలి, కవుఁగిలించు, కవుఁగిలింత, కవుఁగిలింపు.

కవుఁజే=కౌఁజే.

కవుచే=కాచే. వి. (క. కవుచు. త. కవిచ్చు.) ౧. ఆమమాంసగంధము,మాఁగుడుపాలకంపు.(చి.ని)

గీ. కవుచుగాలి వాఱగవిఁ బాసి వెలువడి,వరుస
మీలఁ దినుచు వచ్చి వచ్చి,పాముఁ జంపి పా
దపముఁ బ్రాఁకి బకశిశు,ప్రకరభుక్తిఁ దనిసి
నకుల మరిగె. వేం. పంచ. ౧. ౬౫౧.

సీ.ఏవీటిసతులపాలిండ్లపైగంబూర నవహారముల
చివ్వకవుచు మాన్చు. ఆము. ౨. ౩.

http://telugulthesis.com

సీ...నంజుడు పాల రోఁఱచి కవుచు పాలను కం
డ. గీ. చియ్యా యంచన మాంసంబు చెలఁగు
...ఆం. భా. ౨. ౧౩౧.

కవుడీలు=కాడీలు.

కవుడు=కాడు. వి. (త. కవడు) ౧. కపటము.

సీ...కపటాఖ్య విలసిల్లు గబ్బి గారు, గబుసు
కైపు కిటుకు కాడు డబ్బు కవుడు డంబనం
గ...ఆం. భా. ౧. ౧౩౭.

౨. ప్రమాదము, తప్పు.

చ. శ్రుతి గవు డొందినన్ గమలనూతికి నైనను
దీర్చి చెప్ప నేరుతురు...అప్పరివిప్రసత్త
ముల్. పి. శకుం. ౧. ౬౮. (కవలొందు?
-చూ. కవలుకొను.)

కవుడువు=కాడువు.

కవును¹=కాను¹. వి. (వృత్తియందిది పూర్వపదంబగునపుడు నువర్ణమునకు వికల్పముగ లోపంబగు. ఉదా: కవుఁదీఁగ, మొ. ఉత్తరపద మగునపుడు అంత్యోకారమునకు లోపము గొందఱు చెప్పియున్నారు. నూదిజగాకవున్, లేఁగుట్రునునుంగవున్-శర.) ౧. మధ్యము, నడుము.

మ. బెళుకుం జూపులు సన్న పుంగవును శోభి
ల్లన్...దశా. ౨. ౨౯౪.

సీ...జిగిలేఁగవునుఁదీవ మొగులుత్రోవ. నీలా. ౧.
౫౮.

౨. లస్తకము, వింటినడుము. (చూ. కాను¹)

కవును²=కాను². వి. పాదరక్షావిశేషము, ఒకవిధమగుచెప్పు.

సీ. పాదరక్షాభిధ పరఁగును జెప్పన మలకడ
మ్మనఁగ సమ్మాళి యనఁగఁ, దద్విశేషమ్ములు త
గుఁ బాయపోసు పాపో నూడు పుద్దము ము
చ్చెమెట్టు,కవును మోజా యనఁగా...ఆం.
భా. ౨. ౨౯౭.

కవురు=కారు.¹ వి. ముదురురంగు? (వర్ణాధిక్యము-శ. ర.)

క. చివురా వాతెఱ నల్లని,కవురా నునుసోగవెం
డ్రుకలు పుత్తడి మేల్,సవురా దేహము ము
ద్దుల,దవురా యని జనులు పొగడ నాబిడ
యమరున్. హంస. ౩. ౧౯౩.

వ...తొడిగినట్టిసరిగకంగులకూరుపుఁబనికవురు
పరకాళాయొంటిపారఁబిగువునిడుదకాసెల...
ప్రబంధ. ౬౭.

కవులు=కౌలు. (చూ) వి. (హిం. ఖవుల్) రాజులు లోనగువారు ప్రజలు లోనగువారి కిచ్చునట్టియొడంబడిక.(శ.ర.)

కవేరజ=కావేరి. సం. వి. ఆ. స్త్రీ. దక్షిణహిందూస్థానమందలియొకనది. వైజ. ౧. ౭౨.
(ఇట్లే: కవేరకన్య, కవేరసుత, మొ.)

కవేరుఁడు. సం. వి. అ. పుం. ఒకానొకఋషి. (కిటెల్)

మ...కవేరునిప్రియాత్మజ మత్ప్రతిబింబ మొ
క్కుచో,ననువుగ నిల్పి భక్తి నెఱపార భజిం
చిన మెచ్చి యిచ్చెదం, గొనుము వరంబు నీ
కనినఁ గోమలి గోరెఁ ద్వదీయపాదసం,జనన
ఘనప్రతాప యగు జాహ్నవి మీఱుమహా
మహత్త్వమున్. శ్రీరం. మ. ౨. ౩౯౬.
(కవేరునిప్రియాత్మజ=కావేరి.)

కవేలము. సం. వి. అ. న. కువలయము, కలువ. (కల్ప.)

కవోష్ణము. సం. విణ. (అ. ఆ. అ) ఇంచుక వేఁడిగలది, నులివెచ్చనిది. వి. అ. న. ఇంచుకవేఁడిమి.

కవ్యము. సం. వి. అ. న. (వ్యతి-హవ్యము.) పితృదేవతల కియ్యఁ దగినఅన్నము.

కవ్యవాలము. సం. వి.అ.పుం. ౧. అగ్ని. ౨. పితృ

http://telugutthesis.com

కవ్యవాహనుఁడు. సం. వి. అ. పుం-పితృదేవతలకు కవ్యమును గొనిపోవువాఁడు-అగ్ని.

కవ్వడి. వి. (కవ + పడి)-రెండుచేతులయందును వడి గలవాఁడు-అర్జునుఁడు.

తరల...చెచ్చెరన్ ధరణీశులన్, విడిచిపుచ్చు
మ యేను గృష్ణుఁడ వీఁడు భీముఁడు వాఁడు
గ,వ్వడి...భార. సభా. ౧. ౧౯౨.ఆం.భా.
౨. ౧౭౨.

విణ. రెండుచేతులయందును పడి గలవాఁడు.

సీ. ఉత్తుంగఘనవిశాలోరస్కుఁ డనియును గవ్వ
డి యనియును గరము వేడ్క,వివ్వచ్చు నె
ప్పుడు వినియెదునది...భార.ఆది.౭.౧౭౫.

కవ్వపుగట్టు. వి. (కవ్వము + గట్టు)- కవ్వమైన కొండ-మందరపర్వతము,మంథాద్రి.

దండకము... మేటితా మేటిపై యెత్తి మవ్వం
పుఁగవ్వంపుగట్టేపున స్వేఁపునం దాల్పవా
...నీలా. ౨. ౮౧. అచ్చ. రా. యు. ౧౬౧.

ఇట్లే: కవ్వపుఁగొండ, మొ.

గీ. భద్రజాతియేనుంగు లప్పట్టనమునఁ,బ్రకటి
తస్ఫూర్తి నొప్పుసిబ్బములతోడ, విమలవా
రాశిఫేనఖండములతోడి,కవ్వపుంగొండబం
ధులో కాక యనఁగ. శివరా. ౨. ౧౦.ఆం.
భా. ౨. ౨౭. వరాహ. ౧౧. ౩౧.

కవ్వము. వి. మంథానము, పెరుఁగుచిలికెడు సాధనము.

క. తరిత్రాడు చేతికవ్వము, దిరుగక యుండంగ
బిట్టు తెమ్మని తినుమన్,బోరఁబోరి గనయం
బునముడి,విరియ వలువచెఱఁగు వట్టె వ్రేతల
నీడ్చున్. హరి. పూ. ౫. ౧౯౬. ఆం. భా.
౨. ౨౬౮.

జ: కవ్వపుగట్టు.

కవ్వు. స. క్రి. (త. కవ్వు.) ౧. కబళించు. (శ.ర.) ౨. అపహరించు. (శ.ర.)

కవ్వుకొను=౧.ఆదుకొను.౨.ఆక్రమించు.(బ్రౌ.)

కశ. సం.వి.ఆ.స్త్రీ. ౧. గుఱ్ఱములోనగువానిని కొట్టుచబుకు. ౨. మాంసరోహిణిక.

కశము. సం. వి. అ. పుం. కుచ్చుతోఁక గలముంగి. (వై. ని.)

కశిపువు. సం. వి. ఉ. పుం. న. ౧. సెజ్జ, శయ్య.౨. అన్నము. ౩. వస్త్రము. ద్వి. అన్నవస్త్రములు. (వై.ని.)

కశేరుక. సం. వి. ఆ. స్త్రీ. వెన్నెముక.

కశేరుకము. సం. వి. అ. న. తృణకందము, ఒకజాతిగడ్డిదుంప.

కశేరువు. సం. వి. ఉ, ఊ. స్త్రీ. ఉ. పుం.న. తృణకందము, ఒకజాతిగడ్డిదుంప.ఉ.పుం. న. వెన్నెముక. పుం.జంబూద్వీపముయొక్క తొమ్మిదిఖండములలో నొకటి.

కశ్మలము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. మలినము. ౨.నింద్యము.వి.అ.న. ౧.మూర్ఛ. ౨. మోహము. ౩.పాపము.

కశ్మీరజము. సం. వి. అ. పుం. న. కుంకుమపూవు. (ఇట్లే: కశ్మీరజన్మము, మొ.)

కశ్మీరము. సం.వి.అ.పుం.కాశ్మీరదేశము. (ఇది శారదామఠము మొదలు కుంకుమాద్రివఱకుఁ గల దేశము.)

కశ్యపము. సం.వి.అ.న. ౧.తాఁబేలు.౨.మత్స్యభేదము. ౩.మృగభేదము, ఒకజాతిలేడి.

కశ్యపుఁడు. సం.విణ. (అ.ఆ.అ.)శ్యావదంతుఁడు, నల్లనిదంతములు గలవాఁడు. వి. అ. పుం. అదితికిని దితికిని భర్తయు బ్రహ్మమానసపుత్రుఁడు నగునొక ప్రజాపతి.

కశ్యము. సం.విణ.(అ.ఆ.అ.)కశతోఁ గొట్టఁ దగినది. వి.అ. న. ౧. మద్యము. ౨. గుఱ్ఱముయొక్కనడుము.

కషణము. సం. విణ. (అ.ఆ.అ.) పక్వము కానిది. వి.అ.న. ఘర్షణము, ఒరయుట, గీఁచుట; కండూయనము, గోఁకుట.

కషపట్టిక. సం.వి.ఆ.స్త్రీ. నికషము, ఒరగల్లు.

కషము. సం.విణ. (అ.ఆ.అ.) రాయునది, ఒరయునది, గీఁచునది. వి.అ.పుం. ౧.రాయుట. ౨. ఒరగల్లు, నికషము. ('కత్తి సున్నగునవి పదనుపెట్టు సాన'అని కొందఱు.)

కషాకువు. సం.వి.ఉ.పుం.౧.అగ్ని.౨.సూర్యుఁడు.

కషాయ. సం.వి.ఆ.స్త్రీ. క్షుద్రదురాలభ,ఒకజాతి తీఁటకసింద‡.

కషాయము. సం.విణ.(అ.ఆ.అ.) ౧.ఒగరు గలది. ౨. సురభి, సువాసన గలది. ౩.లోహితము, ఎఱ్ఱనిది. ౪. అనురాగము గలది. ౫. ఇంపైనధ్వని గలది.(ఉదా:-కషాయకంఠము.)౬.ఎఱుపు పసుపు కలిసినది. వి.అ.పుం.న. ౧. ఒగరు. ౨. రాగము, ఎఱుపు. ౩. క్వాథము, ఓషధులు వేసి కాఁచిననీరు. ౪. నిర్యాసము,చెట్టుబంక. ౫. అనురాగము, విషయాభిలాష. ౬.విలేపనము, చందనాదులపూఁత. ౭.అంగరాగము, పూసికొనెడు చందనము, మొ. ౮. ఎఱుపు కలిసినపసుపు. పుం. ౧.శ్యోనాకము, దుండిగము‡. ౨. ధవము‡. ౩. పోఁకచెట్టు. ౪. కలియుగము.

కషాయి. సం.విణ.(న్.ఈ.న్.)-కషాయముకలది- ౧.బంక నిచ్చునది. ౨.ఒగరు గలది. ౩.ఎఱ్ఱరంగు గలది. ౪. విషయాభిలాషము గలది. వి.న్.పుం. ౧.సాలవృక్షము,మద్ది‡. ౨.ఖర్జూరవృక్షము. ౩. లకుచము‡.

కషాయితము. సం.విణ.(అ.ఆ.అ.) ౧.ఎఱ్ఱవాఱినది. ౨. ఎఱ్ఱగాఁ జేయఁబడినది. ౩.కలుషితము. ఉదా:- రోషకషాయితమనస్కుఁడు, మొ.

కషి. సం.విణ.(ఇ) హింసకమైనది.

కషిక. సం.వి.ఆ.స్త్రీ.౧.సస్యము‡.౨.మక్షిక, ఈఁగ. (వై.ని.)

కషితము. సం.విణ. (అ.ఆ.అ.) ౧.రాపిడి పెట్టఁబడినది. ౨. బాధితము, పీడితము.

కషుఁడు. సం.వి.అ.పుం.సానపెట్టుట లోనగుపనులచే జీవించెడువొకనికృష్టపుజాతివాఁడు.

శ్లో. కిరాతహూణాంధ్రపుళిందపుల్కసా, ఆభీ
రకంకా యవనాః కషాదయః, యేన్యే చ పా
పా యదుపాశ్రయాశ్రయా, శ్శుధ్యంతి త
స్మైప్రభవిష్ణవే నమః.సం.భాగ.౧౦స్కం.

కష్ట(ము)పడు. ని. అ. క్రి. ౧. దుఃఖపడు.

క. నీవును ద్రోణుఁడుఁ గలుగం, గా వైరులచేత
నేను గష్టపడితిఁ గా, దే...భార. భీష్మ. ౩.
౧౩౭.

౨. శ్రమపడు.

(వ్యవ) వాఁడు పరీక్షకు కష్టపడి చదువుచున్నాఁడు.

కష్టప(ఱ)ఱుచు. ని.స.క్రి. కష్టపడఁజేయు.

ఆ. ఋణము నీఁగుపొంటె నిప్పుడ యీజరా,సం
ధుఁ గిట్టి పట్టి సమదబాహు,బల మెలర్పఁ గ
ష్టపఱచెద నీకు మె,చ్చు గనొనర్చువాఁడఁ
జూడు నన్ను. హరి.ఉ. ౧.౯౩.

కష్టపాటు. ని. వి. కష్టపడుట.

(భంగము, చెఱుపు.)

గీ. నందనమ్మునకును వజ్రనాభదైత్యుఁ, డపుడు
చేసినకష్టపాటబ్జనాభ,యిపుడుఁ దలఁపునఁ
బాఱిన హృదయమునకు, నధికతర మైనపరి
తాప మావహిల్లు. ప్రభా. ౧. ౭౩.

కష్టపుఁబాటు. ని. వి. కష్టపడుట, ఇడుములు పడుట.

చ. కౌరవకోటిచేత మనకష్టపుఁబాటు దలంపు
వచ్చినం, గ్రూరవిచేష్టితంబునకు గొంతి యొ

http://telugutthesis.com

డంబడె బంధువర్గముల్, ఘోరముగా వధించుటకుఁ గోల్కొనకున్నది బుద్ధి మీరు నిర్ధారణసేయుఁడా హితము ధర్మము వయ్యెదువృత్త మెట్టిదో. భార. ఉద్యో. ౪.౯౦.

కష్టము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. దుష్టము, చెడ్డది. ౨. దుఃఖము గలది, పీడ గలది. ౩. పీడించునది. ౪. కష్టసాధ్యము, ప్రయాసపడి సాధింపఁ దగినది.(శత్రురోగాది.)వి. అ. న. ౧.సెబ్బర, కీడు, చెఱుపు. ౨. దుఃఖము, పీడ. ౩. పాపము. ౪. కస్తి, శ్రమము, ప్రయాసము.

కష్టముపాటు. మి.వి. కష్టపడుట, ఇడుమల నొందుట.

ఉ. ఎందును నెవ్వరుం బడనియొంతయుఁ గష్టముపాటు వచ్చినన్.భార.ఉద్యో.౨ ౧౨౯.

కష్టించు. సం. అ. క్రి. కష్టపడు.

ఆ. మగనికాలమందు మగువ కష్టించిన, సుతుల కాలమందు సుఖముఁ బొందు. వేమన. ౧. ౧౨౩.

కస¹. వి. (సం. కశా.) గుఱ్ఱము మొదలగువానిని గొట్టెడుచబుకు, కొరడా.

సీ... వర్గములు చతుస్స్వరములు ప్రణవంబు గసగోల బ్రహ్మసూతుఁడు... కు. సం. ౨. ౧౬౦. (కసగోల=కొరడాకఱ్ఱ.)

కస². వి.(సం.కషాయమ్. ప్రా.కసాఅమ్. క.కస.)౧. రంజకద్రవ్యములు మున్నగువానిసారము.
ఉదా: పట్టుబట్ట తడుపఁగా రంగుకస దిగిపోయినది.

౨. కసటు, మాలిన్యము.
ఉదా: నువ్వులు కస పోవుదాఁక కడుగవలెను. కంద కస పోవునట్లు కడుగకున్న దురద పెట్టును.

కసటు. వి. (సం. కష్టమ్. త. కసడు) ౧. అపరిశుద్ధి.

ఆ. అవతరించి కంసుఁడాదిగాఁ గలదేవశత్రుకోటి నెల్ల సమయఁజేసి, భరతకులముకసటు వాపి సంశుద్ధప్రతిష్ఠఁ గూర్చి యరుగుదెంచితీశ. భార. మౌ. ౮౭.

౨. మలినపదార్థము.

సీ. కడు సంభ్రమమున నక్కడకు నేతెంచి యింపెసఁగ మైనుండినకసటుఁ దుడిచి. మనుచ. ౬. ౪౧.

ద్వి. మున్నుగా వగ లనుమున్నీట మునిఁగి, కన్నీట నాసొమ్ముకస నెల్లఁ గడిగి. రం. రా. కిష్కిం.౨౦౨ పా. ౧౭ పం.

సీ. కాఁకలు దేరుబంగరుసలాక యనంగఁ గసటు వాసినచంద్రకళ యనంగ. అని. ౩.౬౨. (ఇట కళంకము అనిభావము.)

సీ. కన్నియవదనంబు కమలంబు బోల్తమా కమలంబు పుట్టుచోఁ గసటు గలదు. వీర. ౩. ౬౬. (ఇట బురద అనిభావము.)

౩. పాపము.

సీ. దోస మనంగను దోసఁగు దోసంగు నాఁ గసటు నాఁ బాపంబు గాఁ దనర్చు. ఆం.భా.౧. ౯౮.

సీ. దురితంబు లెన్నండుఁ బొరయక వెలుఁగొందుకమలాప్తకులమునఁ గసటు గలిపి. భార. అర. ౬. ౩౦౭.

౪. నిష్ఠురత్వము, పారుష్యము.

ద్వి. పాప్మన్న విని మొగంబునఁ జిఱునవ్వు,గ్రమ్మ మాటల నొందు కసటు లేకుండ. రం.రా. అయో. ౯౭ పా. ౨ పం.

౫. వెగటు, అరుచి.

గీ. విసము మెసవిననాఁటియక్కసటు వోవ.(శ్రీనాథునిచాటువు.)

౬. విషాదము, ఖేదము, దుఃఖము.

౭. పార్థున కుపనిషదర్థజాతం బవగతంబు సేసి మ

ననుకసటు వాపి వివేకంబునకుం జేవ గలిగించి కృష్ణుండు...భార. భీష్మ. ౧. ౨౨౩.

౨. మలినము.

సీ. కలువపుష్పాళ్లచేఁ గస లైనవెన్నెల వలిపవెన్నెలలోన వడిచి తేర్చి. పారి. ౨. ౪౭.

కసనము. సం. వి. అ. పుం. కాసరోగము.

కసనోత్పాటనము. సం. వి. అ. పుం. వాసకవృక్షము, అడ్డసరము.

కసబెస. వి. బాగుగా నూఱుట మున్నగువానియందగు ననుకరణము.

ద్వి. కలిపి రసంబులఁ గల్వంబులందుఁ, గసబెసగా నూఱి...నవ. ౫. ౨౧౧ పా. ౨౦ పం.

కసమస. వి. ౧. వేగము, తొందర.

చ... నీప్రకటప్రతాపముం, గసమస దాఁటఁబోయి యతిఖంజత నొందె సహస్రపాముఁడుఁ. నైష. ౩. ౯౨.

క. ముసిముసినవ్వులు నవ్వుచు, మిసిమింతుఁడు గాక యొక్కమిఱుత నిలిచి యుక్కునుమళరహరుఁడు తపసులు, కసమసఁ దనుఁ బట్టుకొనఁగఁ గడఁగినఁ బెలుచ౯. హర. ౫. ౫౯.

౨. తొట్రుపాటు, సంభ్రమము.

క. అంతట నిద్దఱమనసులు, కంతునిపనఁ గలసి వింతకసమస లొలయ౯, మంతనములఁ బెదవుల నిసి, చింతలు వాఱంగ నగవు చెప్పలు గోర౯. విక్ర. ౭. ౭౯.

౩. తినుట మున్నగువానియందలియనుకరణము.

ద్వి. బుద్ధివచ్చినమృగంబులమాంస మెల్ల, గద్దకుత్తుకపడఁ గసమస మెసఁగి. నవ. ౧. ౪౯ పా. ౧౧ పం.

కసరు¹. అ. క్రి. ౧. కోపపడు; విసుగుకొను.

గీ....ఓతండ్రి యాకోడియలనుబట్టి, గట్టిచేసెద నిఁక నింత కసర వలవ, దు...నీలా. ౨. ౬౨.

క. పెసరుంబ ప్పేమిటి కని, ...నఁడు పండుగను గొయ్యగూరే, కొసరుక౯... బహు. ౫. ౭.

సీ. కసరి యొంగిలిచేతఁ గాకి వేయనివాఁడు సత్తాన్నదానప్రశస్తుఁ డయ్యె. పాండు. ౪. ౨౧౦.

౨. విజృంభించు, హెచ్చు.

సీ. జలరేఖ లంబరస్థలి విశాలము లయ్యెఁ గసరుచుఁ దమ్మెరల్ విసరఁ జొచ్చె. ఇందు. ౩. ౧౦౬.

గీ. కసరి యెవ్వానికంఠహుంకారరవము, కొండ చిలువలకులము లోఁ గూర్చె నహుషు, నట్టిపరమమహాశైవు ననఘుతేజు, వెదకి రానందవనములో విబుధమునులు. కాశీ. ౨. ౪౦.

౩. చలించు.

ద్వి. పసిఁడిసలాక సుపాణిముత్తియము, కసరక నిలుచుక్రొక్కారు మెఱుంగు. ద్వి. భాగ. ౮. (శ. ర.)

స. క్రి. ఉపాలంభించు, తిట్టు. (చి. ని, ధాతుమాల)

క. అంపఁ దగువారిఁ గసరుచు, నంపి...మనుచ. ౫. ౨౩.

కసరికొట్టు=తిట్టు. చంద్ర. వి. ౧. ౬౨.

వి. ౧. కోపము.

గీ. అలఁతఁ బానుపుపైఁ బొరలాట తెలుపఁ, తెగువ లోలోననే నవ్వునగవు తెలుపఁ, గలఁక మామీఁదిపని లేనికసరు తెలుపఁ, బొలఁతి రేలు నీయున్కియే పులుగు గాదె. ఆము. ౫. ౬౦.

సీ. పసులగోడలు వాన్ని వసుధపైఁ గూల్పనిము సురువానలమీఁదఁ గసరుఁ జూపు. శుక. ౨. ౫౦౪.

౨. పొగరు, గర్వము.

ద్వి. కసరెక్కి యంత ముష్కరము సేయంగఁ, బొసఁగించి యొగవేయు బొంకనీ కెంత, ముంగల దొంగను మూఁడులోకముల, నంగవ నీ

http://telugutthesis.com

యంతయాఁడుది లేదు. ద్వి. సారంగ. ౩. ౧౦౫ పా.

౩. గాలివాన.

వ.... పెల్లడరునిట్టూర్పుగాడ్పువిసరులన్ గసరెత్తి... పొంగి చింతాసాగరంబు వేగిరంబ వెల్లివొడిచె నన...మనుచ.౩.౯. (కసరెత్తి=తుపాను కలిగి.)

గీ. బిట్టు కసరెత్తి మున్నీటినట్టనడిమి, కరుగఁ గా జీను వైచినతరణి యనఁగఁ,జక్క సాగి నరశ్మిచేఁ జుక్కఱేఁడు, సమయవశమున గగనమధ్యమున నిలిచె. రా. వి. ౩. ౧౯.

౪. విజృంభణము, అతిశయము.

క. అసురుసు రని సొలయున్ రా,జసురేంద్రుఁడు మలయపవనుచలికసరునకున్.కవిరా.౫. ౨౬౫.

౫. దోషము.

క. ఈరత్నమునకుఁ బ్రిప్పియు, గారయుఁ గర్కశత యనఁగఁ గసరులు మూఁడే,పారునవి యెల్లఁ దెలియక, వారక ధరియింప జగతి వల దివ్వరికిన్. రత్న. ౨౯.

జ: కసరుఁదనము, కసరుకొను.

కసరు²=కసురు.

గీ.కాయ గస రేతికొని తించుఁ గానలోన,ఘోరదుఃఖముల్ గుడువంగఁ గోర నేల. భా. రా. సుం. ౧౭౯.

జ: కసరుఁగాయ.

కసరుఁగాయ. వి.(కసరు² + కాయ) లేఁతకాయ.

ద్వి. రసరసాన్నములను మెసవెడువాఁడు, కసరుఁగాయలఁ బ్రొద్దు కడపుచున్నాఁడు. రం. రా. అయో. ౧౩౭ పా. ౧౨ పం.

కసరుఁదనము. వి. (కసరు¹ + తనము.) దోషము.

సీ. కులగోత్రముల కాదికొన్నచిన్నతనంబు విసములో నుదయించు కసరుఁదనము.కృ.శకుం. పీఠి. ౫౬.

కసరుకొను. అ. క్రి.(కసరు1 + కొను-స్వార్థమున) =కసరు¹.

(౧. ఘోషించు, శబ్దించు. ౨. కోపపడు.)

సీ. జలదంబుగతి నిచ్చి వెలవెలఁబాఱక కలశాంబునిధిరీతిఁ గసరుకొనక. నరస. ౫. ౧౯.

కసవు(స్వు). వి. (సం. ఘాసః. ప్రా. కస్సో. క. కసవు.) ౧. గడ్డి, తృణము.

మ...నానాదివౌ,కసు లాస్థానము గూడి యాడుదురు శ్రీకాశీప్రదేశంబునన్, గసవై పుట్టెడుభాగ్యమైన మనకున్ గల్పింప దాదైవ మీ,కసుమాలం బగునాక మేల యని యుత్కంఠాతిరేకంబునన్. కాశీ. ౭. ౨౦౬.

క.... మెచ్చెన్ బశువిసర మెసఁగి మెసవుకసవులన్. కృ. శకుం. ౧. ౪౩.

ద్వి. సద సత్ర నలి సత్ర సరి గస్వు గత్ర, వెదకియుఁ గానక మది విచారించి. బస. పు. ౩. ౫౩౨పం.

౨. పెంట.

సీ. గల్లుగల్లని రత్నకంకణంబులు మ్రోయ గంధవాహునియాలు కసవు నూడ్చు. భీమ. ౩. ౬౨.

కసవుఁగుప్ప=౧.గడ్డిమేటి. (శ. ర.)

౨. పెంటకుప్ప. (శ. ర.)

కసవుపోఁచ=గడ్డిపరక.

సీ. కసవుపోఁచలు కసిగాట్లుగాఁ గొఱుకుచు వివృతాస్యమున జాఱ విడుచుకొనుచు.హరిశ్చ. ౨. ౪౯.

కసాయి. వి. (హిం.కసాయీ.) కటికవాఁడు,సౌనికుఁడు. (శ.ర.)

కసి¹. వి. ౧. తీఁట, దురద.

క. చేతులు దలలును బహువిధ,హేతులఁ దునియలుగఁ జేసి యిలఁ దొరఁగించెన్,జేతులకసివోవంగ న,రాతులు బెగ్గిలఁగఁ గ్రీడి ప్రకటస్ఫురణన్. భార. కర్ణ. ౨. ౩౦౦.

క. చేతులకసి వోఁ గయ్యము, సేతవి లెడుఁబట్టివిధము చింతింపు... హరి. ఉ. ౭. ౧౮. ఆం. భా. ౨. ౧౨౯.

౨. తమి, అపేక్ష.

క. కన్నులకసివోఁ జూచితి, నెన్నఁడు నెచ్చోటఁ బోరు లిట్టి వెఱుఁగ నో, యన్న... హరి. ఉ. ౮. ౩౪.

ద్వి. బసవా యనిన బాలబసవఁ డోయనుచుఁ, గసి వోవ నడుగుల నొసఁ లిడి రాచు. పండితా. పురా. ౧౬౬ పొ.

౩. కోపము.

(వ్యవ) వానిని కసి తీఱఁ గొట్టితిని.

జ: కసిమసఁగు, కసిమిరి.

కసి²=అసి. విణ. అల్పము. (వృత్తియందు 'కసఁడి' శబ్దముయొక్క తుదివర్ణము లోపింపఁగా మిగిలినరూపము.) ఉదా: కసిగాటు, మొ.

క్రి. విణ. ఇంచుక. (చూ. కసిగందు.)

కసింద. వి. (క. కసింద.) కాసమర్దము.

(దీని భేదములు:—ఒట్టికసింద, కమ్మకసింద, కొండకసింద, తీఁటకసింద.)

సీ. ఇడిసినయిదుపులయెడలఁ బొత్రే నుత్తరేను గసింపకోరిండసాడల. ఆము. ౬. ౧౩.

కసఁడి. విణ. అల్పము. (వృత్తియందు దీనికి వికల్పముగా అంత్యవర్ణలోపము. (చూ. కసికోఁత, కసఁడికోఁత.)

జ: కసి², కసఁడికోఁత, కసికోఁత, గసిగందు, కసిగాటు.

కసఁడికోఁత=కసికోఁత, కసినికోఁత. వి. (కసఁడి + కోఁత) - చిన్నచిన్నముక్కలుగాఁ గోయు కోఁత - సంతతము పెట్టెడు బాధ.

శా. తంద్రీ సారెకు రువ్వ నాగ్రహముమీఁదం గన్నదే గాతి గా, గుండ్రాలం గొని దాయగాక యిది నాకుం దల్లి[illegible] పీండ్రం జూచినజాడ నన్ను యమునన్ వీక్షింప దంతంతకుం, బిండ్రం బయ్యెఁ గసిండికోఁత వలదా మీకు న్విచారింపఁగన్. వరాహ. ౫. ౯౩.

(పతివ్రతావర్ణనము.) సీ. కలహాళనుండు తర్కక్రియాకుశలుండు సంగతోన్మాదోత్తమాంగకుండు. గీ. నగునయేనియు నటువంటిమగని తోడఁ, గాఁపురము సేయు సతి దొడ్డగతిత యగుచుఁ, గసఁడికోఁతల నోర్చి లో విసిగికొనక, ధాత మూఱక తండ్రిసేఁతకు వగపక. పాండు. ౪. ౧౪౫.

కసికోఁత=కసఁడికోఁత. (కసి2 + కోఁత.)

గీ. చెలువ యీ బాము లనుభవించినను గాని, తెలియదే ప్రేగులో పలితీఁటవంటి, వలపుకసికోఁత లివి పగవారి కైన, వలదుగా దీని కిపుడేల వచ్చె నమ్మ. కువల. ౩. ౯౯.

కసిక్కు. వి. ముండ్లు లోనగునవి నాటుటయుం దగు ననుకరణము.

చ. చిటచిట మండుమంటలుఁ గసిక్కున నాటెడు ముండ్లత్రోవలున్. సానందో. ౨. ౫.

కసిగందు. అ. క్రి. (కసి² + కందు) కొంచె మైనను కందు. (దీనికి వ్యతిరేకమందే ప్రయోగము)

చ. అతఁడు మదీయసఖ్యపరుఁ డక్కట యేఁ గసిగందకుండ నా, క్షితిపతి యిమ్మెయిం బరుల చేతఁ బరాభవ మొందె... భార. సౌ. ౧. ౭౦. (కరాల ప్రతిపాఠము.)

మ. అసురాధీశసమర్పితంబు లగులీలారామకల్పద్రుమ, ప్రసవంబుల్ కసిగంద వయ్యె... భీమ. ౪. ౧౪౬.

చ... తపో,ధన ముడివోనిపూనిక వితాన మొనర్పఁ గడంగినాఁడు నీ, మనుకులకీర్తికామినికి మై కసిగందనిచాయ సంధిలన్. చం. రా. [illegible]

కసిగా(కా)టు. విణ. (కసి^{2} + కాటు) ౧. చిన్న కాటులు గలది; అల్పము, కొంచెము.

గీ. భావ మొకకేలిఁ దత్తఱపడ హితంబు, గా దటం
చును గసిగాటుగా భుజించి, వేగ ఘనసార
మధికంబుఁ గాఁగ నపుడు, చేసెఁ దాంబూల
మారాజశేఖరుండు. దిలీప. ౩. ౨౧౩.

గీ. మనసు దీరఁగ నొకనాఁటియునికి లేక, మో
సపోయితిఁ గసికాటుముచ్చటలనె, యింత
లోననె నన్ను నీ వింత సేయు, టెఱుఁగ నేర
నికతనఁ బూర్ణేందువదన. ప్రబంధ. ౭౪౦. పాండు. ౩. ౭౨.

వి. కొంచెపుపంటికాటు.

గీ. ఒఱలి తూఁడులు కసిగాట్లఁ గొఱికి నిలుచు,
నిలిచి పెనఁగొన్న నాఁచుతీఁగలను డాఁగు,
... కోక మొకటి. ప్రబంధ. ౪౯.

గీ. కృష్ణననుమతి రుక్మిణీకీరవాణి, వచ్చి భోజన
మిడఁ దలవంచి యగ్గ,లం బయినచింత వలసి
యొల్లమి నతండు, సొగటులను బోయి కసి
కాటులు గ భుజించె. విజ. వి. ౩.౮.

ఉ. కామిని నీదుమోవిఁ గసికాటులు చెక్కుల
గోటినొక్కులున్, మోమునఁ జెమ్మరించుట
లు ముంగురు లెంతయుఁ జిక్కు లొందు
టల్. సురా. ౧౨౯. (కసికాటులు=దంతక్షతములు.)

కసికాట్లు చేయు=కొంచెముగాఁ గఱచు, కొంచెముగాఁ గొఱుకు.

ద్వి. మునుపు గాచినపాము మురియుచు వచ్చి,
ఘనమైనయూపందు గసికాట్లు చేసి. ద్వి. సారంగ. ౨. ౬౭ పా. ౩౭౮పం.

కసిని=కసిఁడి(చూ. కసినికోఁత.)

జ: కసినికోఁత.

కసినికోఁత=కసిఁడికోఁత. (కసిని + కోఁత)

గీ. తనకు ననుకూల యగునొక [illegible]
లిమి యొనర్చుకొని యించిముంచి పెట్టె, దాని
తో నొక్కనాఁడు మంతనమునందు, నింటి
వారలకసినికోఁ తెల్ల నుడివి. శుక. ౩. ౨౯౭.

కసినికోఁతలు కోసి కారించు=మర్మస్పృశములైనమాటలు మున్నగువానిచేత సంతతము బాధించు.

సీ. కసినికోఁతలుగోసి గారింతు రని బూతు తెలి
యఁగా వది నెలఁ దిట్టువారు. శుక. ౩. ౧౨౧.

కసిబిసి. విణ. నలఁగినది.

వ. ...ముసలంబుల మోఁదులం గసిబిసి యగువా
రును... భా. రా. యు. ౧౮౩౨.

వి. ౧. క్రోధము. ద్వి. భాగ. ౬. ౧౨౧. (బ్రౌ)

౨. బాగుగా నలఁగునట్లు నమలుటయం దగుననుకరణము.

చ. కసిబిసి నమ్మకంబునకుఁ గానివి చోళ్లు నమ
ల్పాలంతితో... పాంచాలీ. ౧. ౭౯.

కసిమస. వి. తొందరగా తినుటయం దగుననుకరణము.

క. కసిమస నాఁకట ఫలముల్, మెసవుచుఁ జలి
విడిచి మేడిమీఁదన్ మోవం, బెసఁగ నటి
యించువానరు, మసలక వీక్షించుశింశుమా
రుం డనియెన్. వేం. పంచ. ౮. ౯౪.

కసిమసఁగు. అ. క్రి. (కసి^{1} + మసఁగు) ౧. విజృంభించు, చెలరేఁగు; అతిశయించు.

గీ... మెఱయుఁగసిమ, సంగెఁ జెలరేఁగె నాఁగ
ను సముములుగను. ఆం. భా. ౩. ౯౭.

క. వారల నందఱ రౌద్రా, కారుండై కసిమసంగి
గాంగేయుఁడు దు, ర్వారపటుబాణనిహతి
ని, వీరాహవరంగమునకు విముఖులఁ జేసెన్.
భార. ఆది. ౮. ౨౦౧.

క. వెసఁ బెక్కమ్ములు మనపై, ముసుఁగువడం బ
ఱపి యతఁడు మురభంజన సం, తస మందెడు
నింతన యేఁ, గసిమసఁగెదఁ జూడు నన్ను
[illegible]ఖున్. భార. కర్ణ. ౨. ౨౯౮.

లయవిభాతి...ప్రాణి,ప్రసరములు నొండొకటి
మెసఁగఁ దొడఁగెన్ గలవు గసిమసఁగె వి
శ్వమున...వరాహ. ౧౦. ౨౭.

౨. నిపుణుఁడగు, ఆరితేఱు.

గీ....గడితేఱె ననఁగఁ, గసిమసంగె ననంగ నా
ఖ్యలు దనర్చు,నిపుణుఁడయ్యె న టంటకు...
ఆం. శే. ౩౫.

స. క్రి. ౧. చంపు, సంహరించు.

క. అసురుల మాయోపాయులఁ,గసిమసఁగఁగనఁ
ట మఖంబుఁ గావఁగనఁట తా,పసుఁ డొకఁ
డఁట సిసువులఁ గ్రొ,న్నిసువుల నడిగెనఁట
మునులు నిర్మోహులు గా. రామా. ౪. ౯.

లయగ్రాహి. సింగము కురంగసమితిం గసిమసం
గెడు తెఱంగున నభంగజయసంగతిఁ జెలం
గెన్. శకాం. ౫. ౩౯.

౩. నఱకు, ఖండించు.

క. నావుడుఁ గల్పాంతఫణి,గ్రైవేయకజాగ్ర
దుగ్రగతిఁ గదిసి దశ,గ్రీవుఁ డసిఁ గసిమ
సంగిన,లావరి యగుపులుఁగు ఱేఁడు లావతి
పడియెన్. రామా. ౫. ౨౦౩.

కసిమిరి. వి. (√కసి1) తీఁట, దురద.

శా. దేవా కయ్యముతోడి వేడుక మదిం దిట్టాడు
మర్త్యుండు నే,త్రోవం జేతులతీఁట వుత్తు నని
కోరున్ దానవుం డైనన్, కీవే చేతులు చేసి
తీకసిమిరిం కట్లోర్తు...ఉ. హరి. ౫. ౨౧.

కసివెంద=కసింద, కాసమర్దము. ఆం.భా. ౨.౬౩.

కసీదు. వి. (హిం.కసీద్)వస్త్రముమీఁద జరీ మున్నగువానితోఁ బువ్వులు మొదలగునవి కుట్టుపని, బుటాపని.

సీ. మును చెవిచాయ జాతినయోరసికను గసీదు
రుమాలు భాసిల్లఁ గట్టి. ప్రబంధ. ౧౭౯.

కసీసము. వి. (సం. కాసీసమ్. ప్రా. కసీసం.) ౧. అన్నభేది. (బ్రా.) ౨. నల్లబట్ట.

సీ. జరబాజు నేరాజు బురుసా తగటి యనఁ గల
ధాతవస్త్రము లెచ్చలఁగుచుండు, నవి నల్లచా
యచే నలరుచున్నను గసీసం బనఁగాఁ దగు
...ఆం. భా. ౨. ౧౫౫.

విశే. నల్లనిది.

సీ. ఒక్కనాఁడు భవాని యుబుసుపోకకుఁ బైఁ
డి జలపోసనముకసీసంపుఁబట్టు,బంతి ... ఆ
స్ఫాలనము చేయు చాడుచుండ. కాశీ. ౬.
౧౬౧.

ఉ. ఇంగిలికంబునం దడిపి యెత్తుకసీసపురెంటె
మో యనన్, నింగి గరుత్పరంపరలనిగ్గున
లేఁదొగ రెక్క...ఆము. ౪. ౧౦. మను చ.
౫. ౪౫.

కసు. విశే. ('కసుకు'శబ్దమునకు వృత్తియందు మిగిలినరూపము.) లేఁత; అల్పము.

కసుఁగాయ=లేఁతకాయ.

క. ఏఱకుమీ కసుఁగాయలు, దూఱకుమీ బంధు
జనుల దోషము సుమ్మీ. సు. శ. ౨౧.

కసుఁగౌను=సన్ననినడుము.

ఉ. మో మఖిలంబుఁ గన్నుఁగవ ముచ్చట మీ
ఱఁగ వక్షమంతయున్, గామిడిచన్నుదో
యి కసుఁగౌను సమస్తము మిన్న. బిల్హ. ౧.
౬౭.

కసుఁగందు. వి. (కసుకు+కందు.) ౧. లేఁతబిడ్డ, పసికూన.

దండ. ... నీ వంతలోఁ గావుకా వంచు నేడ్పు
ల్దలిర్పం గసుంగందవై ...పారి. ౩. ౩౭.

ద్వి. కసుఁగందునకు నేమి గాని ప్రాయమున,వస
ముదప్పిననింద వచ్చె నేఁ జెల్ల.ద్వి.సారంగ.
౨. ౫౭ పా. ౧౩ పం. ('కసిగందు' అపముద్రితము.)

౨. కందు, నలుపు.

ఉ. ... కసుఁగం దొకయించుక లేక తిన్నవై,

పున్నమచంద్రునొప్పిదముఁ బోలెడుమోము ననవ్వు దేఱఁగన్. మై. ౧. ౧౩౪.

కసుగందు. అ. క్రి.(కందు+కందు-శ.ర.)మిక్కిలివాడు; బాధపడు.

వ. ... పొలుపు లేనియంగరాగంబుతోఁ దలఁపరానిదీనభావంబుతోఁ గసుగందినబాహులతలతో...ఉ.రా.౪.౨౨౧.

క. కుసుమాయుధుబాణంబులఁ,గసుగంది భవద్వియోగకలుషత నర్చావసరంబుల నర్చకులిడు,కుసుమములకు వెఱచు వహ్ని కువలయనేత్రా. నైష. ౪. ౩౪.

కసుగందులుగందు=మిక్కిలి వాడు.

క. కసుగందులుగందిననవ,కుసుమలతికవోలె మిగులఁ గోమలి యొప్పెన్. కళా. ౪. ౧౦౩.

కసుగు. అ. క్రి. సణుగు, గొణఁగు.

ద్వి. విసిగినఁ గసిగిన... మెఱుఁగులు గ్రమ్మనామేటిఖడ్గమునఁ, దఱిగి రక్తము గాఱఁ దనతల ద్రెంచి, నీపాదములమీఁద నిలుపుదు... ద్వి. హరిశ్చ. ఉ. ౧౯౪౧.

స. క్రి. అట్టిట్టు ఊఁపు, ఆడించు.

ద్వి... చెవులఁ,గనలుశూలము నాటి కసిగిన శైలన,నుల్లంబు కలఁగి బిట్టులికి...నవ.౨.౧౪౮ పా. ౧౨ పం.

కసుమాలము. వి.(సం. కశ్మలమ్. త.కసుమాలమ్. మ. కసమాల్.) మలినపదార్థము.

క. దేవా యీకసుమాలము, దేవెడుకేల్దోయి నీదుదేహం బంటం,గా వెఱ పయ్యెడు... కాశీ. ౩. ౯౬.

విశే. ౧. రోఁత కలిగించునది.

మ...నానాదివౌ,కసు లాస్థానముగూడి యాడుదుర శ్రీకాశీప్రదేశంబునన్,గసవై పుట్టెడుభాగ్య మైన మనకున్ గల్పింప దాదైవమో,కసుమాలం బగునాక మేల యనియుత్కంఠాతిరేకంబునన్. కాశీ.౬.౨౦౭.

౨. పాపిష్ఠము.

చ...దానధర్మముల్,గ్రతువు లొనర్చనో యిపు డకారణ మెట్లు విమాన మెక్క సమ్మతముగ నర్హమయ్యెఁ గసుమాలపుమాలకు దుష్టశీలకున్. బ్రహ్మో. ౨. ౬౯.

౩. క్రూరము.

క. పసిపాపఁ డనక నాసుతుఁ, గసుమాలపుఁజెడుగుఁబురుగు కఱచెను దీనన్, ముసుఁగువడుపాపమున నది, చెసలం జరియించుఁగాత దీనతతోడన్. నా. పంచ. ౩. ౩౨౩.

కసురు. వి.(దీనికి ప్రకృతియం దంత్యవర్ణలోపమును లేఁత యనునర్థమును గలుగును. ఉదా: కసుఁగందు, మొ.) లేఁతకాయ, పిందె.

చ...పెం,పెనసినపండు కాయ కసు రేమియునైనను నేఱి తించు...భా.రా.యు.౧౧౬౯. (శ. ర. పా.)

చ. ఒసఁగిన నిక్కమారు లవి యొల్లక పల్కిరి మాకుఁ గాయలుం,గసురులు వేళ్లు వెల్లకులుఁ గాక సముజ్జ్వలభూషణంబులుం, బసిఁడియు నేల యుక్తమె తపస్విజనంబులకుం బరిగ్రహం,బసమభవద్గుణస్తుతికథైకపరత్వవిభూతి సాలదే. నిర్వ. ౧౦. ౧౨౨.

జ: కసు, కసుఁగందు.

కసె(స్సె)ము. వి. (సం.కచ్ఛః.త. కసివు)జలప్రాయప్రదేశము.(నీళ్లు చిదచిద యనెడునేల, చెమ్మనేల. శ.ర-కసెము=ఊటగుంట. చి.ని,బ్రౌ.)

కసేరుక. సం=కశేరుక.

కసేరువు. సం=కశేరువు.

కస్తి. వి. (సం. కష్టం.శ.కస్తి.) ౧. కష్టము,శ్రమము.

మ. నను మన్నించెద వేని నీ విపుడు రా నావెంట రాకుండినన్, నిను నేఁ బాసి చనంగ

నోప నిచట న్నీతోడిదే లోకమ్మై,మనువాఁ
డం గనువాఁడ నీకరుణ నీమానంబు చిత్తంబు
వచ్చినచో మానుదు గాని నిన్నిపుడు కస్తిం
బెట్ట నా కేటికిఁ. కాశీ. ౩.౭౨.

చ...డెందములోనికస్తి మం,తనమునఁ దెల్ప...
నీలా. ౨. ౧౧౭.

సీ. గాధినూనుఁ డొనర్చుకస్తికి నోర్వఁడే సతి
యుఁ దానును హరిశ్చంద్రనృపతి.రంగా.౨.
౨౩౨.

౨. శోకము, దుఃఖము.

ద్వి. కన్నవా రెల్లను గటకటా యనుచుఁ, గన్నీ
ళ్లు గ్రుక్కుచుఁ గస్తి పొందఁగను.ద్వి.సారం
గ. ౨. ౫౮పా. ౨౨ పం. ఆం.భా. ౧. ౧౩౫.

౩. విపత్తు.

క. ఇడుమ వెత కస్తి యంగద,కడగం డ్లనఁ జను
విపత్తు...ఆం.సం. మాన.౫౯.

జ: కస్తిపడు.

కస్తిపడు. అ. క్రి. (√కస్తి) దుఃఖపడు.

గీ. పారలి యేడ్చుచు నుండ నబ్బోటు లేల,కస్తి
పడెదమ్మ యని యెత్తి కుస్తరింప. సారంగ.
౩. ౪౨.

ఉ...మానసికవ్యథల్ రుజలు మాన్పఁగ నోపిన
పుణ్యరాశి గం,గానదిఁ జేరి యుండియును
గస్తిపడం దగునయ్య...ఉ. రా. ౬.౨౫౧.

గీ. కామసమ్మోహితక్రౌంచఘాతమునకు, వగచి
నీచాటుకవి చెంచువానిఁ గినిసెఁ,గామమో
హిత యగునింతిఁ గస్తిపఱుప, ననుజుఁ బురి
కొల్పితిది నీకుఁ జనునె రామ. నైష. ౮.
౧౩౦.

కస్తురి. వి. (సం. కస్తూరీ. ప్రా. కత్థూరి. క. కస్తురి.)

౧. మృగమదము,ఒకవిధ మైనపరిమళ ద్రవ్యము.

ఉ. సంకుమదంబుఁ గస్తురియుఁ జాఁదుఁ బటీర
రము...నైష. ౭. ౧౧.

సీ. సొగసు గా నొసలఁ గస్తురిబొట్టు సవరించి...
నీలా. ౧. ౮౧.

౨. కస్తూరీమృగము.

గీ. కన్ను దెఱవని కస్తురిగమిశిశువులు. పి. శకుం.
౧. ౯౮.

౩. ఒకానొక చెట్టు.

సీ. గొజ్జంగి యుజ్జాజిపజ్జం గిసల మొందునెలకొ
కస్తురియు గన్నెరయుఁ బూచె. బహు. ౨.
౨౧.

జ: కస్తురిపట్టియలు,కస్తురిపసుపు,కస్తురి మెకము,
కస్తురివీణియ.

కస్తురిపట్టియ(ట్టె)లు. వి. బ. (√కస్తురి.) ౧. ధాన్యవిశేషము. ౨. పుష్పవిశేషము.

గీ. పచ్చగన్నెరు కస్తురిపట్టియలును,గుత్తిమల్లె
లుఁ బ్రాఢి గాఁ గూర్చి మఱియు, సకలజాతు
లఁ బోషింప శక్తి కలిగి, హాలికులు చైత్రుఁ
దెగడుదు రప్పురమున. భాను. ౧. ౯. (శ.
ర. పా. రెం డర్థములకును నిదియే యుదాహ
రణము.)

కస్తురిపసుపు. వి. (√కస్తురి)గంధహరిద్ర.(శ.ర.)

కస్తురిమెకము. వి. (√కస్తురి) కస్తూరీమృగము.

సీ. ఆహా పరాకు విదేహునికాను కీసాబగైనయ
ట్టికస్తురిమెకంబు. యయా. ౧. ౨౮.

కస్తురివీణియ(ణె). వి. (√కస్తురి)కస్తూరీమృగము
యొక్క బొడ్డుకాయ. (ఇందు కస్తూరి యుండు
ను.)

వ. ... కస్తురివీణియలును బిల్లిగడ్డలును...భల్లా.
౩ ఆ. (శ.ర.)

కస్తూరి. సం.వి.ఈ.స్త్రీ. కస్తురి, మృగమదము.

కస్తూరినిగరాలు. మి. వి. బ. ధాన్యవిశేషము.

సీ. బంగారుతీఁగెలు గంగాజలమ్ములు కస్తూరినిగ
రాలు కటకసరులు. హంస. ౪.౧౨౮. ప్రబం
ధ. ౧౧౨.

కస్తూరిపట్టియ(ట్టె)లు. మి.వి.బ.=కస్తురిపట్టియలు.

(ధాన్యవిశేషము)

సీ. కుసుమపూరాజనా ల్గుత్తిబల్గుత్తులు కస్తూరిప
ట్టెలు గంధసరులు. హంస. ౪. ౧౨౭.

కస్తూరిమల్లు. ఏ. వి. బ. స్త్రీలు కట్టుకొనెడుఒకవిధమైనగళ్లచీర.

గీ. చిన్నికస్తూరిమల్లును జిలుకచాళ్ల, వన్నియలు
మంచిబొమ్మంచువన్నియలును, మొదలు గాఁ
గలచీరలు ముడముతోడ. ధనా. ౩. ౩౭.

కస్తూరివీణియ(గొ). ఏ. వి.=కస్తురివీణియ.

సీ. కస్తూరివీణెలఁ గానుక గాఁ దెచ్చుకోయకు
జీతంబు గొప్పచేయు. పార్వ. ౧. ౬౨.

కస్తూరీమృగము. సం. వి. అ. పుం. కస్తురి బొడ్డునందుఁ గలయొకజాతిలేడి, గంధమృగము.

కస్స్వరము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. పోవునది. ౨. పీడించునది.

కహాకహా, కహాకహాకహా. వి. పెద్దనవ్వు నవ్వునపుడును వీరులు గర్జించునప్పుడును కలుగు ధ్వనికి అనుకరణము.

చ. కహాకహ నవ్వె ... శితికంఠుఁడు ...కాశీ.
౮. ౩౦. హంస. ౧. ౨౪౨.

సీ. కహాకహాకహ నవ్వుకతినాట్టహాసంబు సురలఁ
గాంతాశ్లేషసుఖులఁ జేయు. సమీర. ౪. ౪౪.

వ. తేరును వీరరసంబు దేరుచుం బోరు గోరుచుం
గహాకహాధ్వనుల గర్జించుచుండె...కను. ౨.
౩౫.

కహ్లారము. సం. వి. అ. న. ఇంచుక యెఱుపు తెలుపును గలిగి మిక్కిలి పరిమళించుకలువ, సౌగంధికము.

శ్లో...అహ్లాదికహ్లారసమీరణా హి తే. శిశు. ౧౨.
౬౬.

కహ్వము. సం. వి. అ. పుం. బకము, పక్కికొంగ.

కా

కా¹=క³. (కొన్నియర్థములయందు మాత్రమే)-అవ్య. ద్రు. అగుధాతువుయొక్క నుజ్యంతరూపము.

౧. అగుటకు, అగునట్లు మొదలగునర్థములను దెలుపును.

సీ. ధర్మాభివృద్ధి గాఁ దగువడువునకు నీ నిల్లడ బ్ర
హ్మచే నిడఁగఁబడిన, యిక్కన్య యతిబాల...
భార. ఆది. ౬. ౨౪౭.

౨. అర్థవిశేషము లేకయే తుమున్నంతములకు అనుప్రయుక్తమగును.

శా. పాపాత్ముండు మదాంధుఁ డాతులువ నీపం పె
ట్లునుం జేయఁగా, నోపండు... భార. ఉద్యో.
౩. ౪౫, ఆది. ౬. ౨౪౮.

౩. హేతువును దెలుపు 'కి,కు' లకు అనుప్రయుక్తమగును.

క. ఆచపలాక్షికిఁ గా మన, కీచకులందఱను రా
త్రి గీటడఁచె...భీముఁడు...భార. విరా. ౫
౩౩౧.

గీ. బాడబము హాలహలము నీతోడఁగూడఁ, బడ
సె నోచంద్ర యెన్నఁడు నడల లేదు, కడలి
వానికిఁ గా నిన్నుఁ గన్నకతన, జడధియ
య్యెను భంగముల్ చాలఁ గాంచి. ఇందు.
౪. ౪౨.

౪. అయి. (ప్రయోజనమును దెలుపు 'కి,కు'లకు అనుప్రయుక్తమగును.)

వ. ఇది యేమి సాహసంబు సేసితి రొడ్లకొడుకు
లకుం గాఁ దమకొడుకుల విడుచుదుర్బుద్ధు
లునుం గలరె. భార. ఆది. ౬. ౨౮౮.

సీ...వర మెద్దియైన, నడుగుము నీకుఁ గా వని సే
యు టొక్కటి దక్కంగ... భార. భీష్మ. ౧.
౧౫౮.

౫. అనుసరించి, పట్టి-అనువర్థమిచ్చును.

చ....ఉపన్యసించిన వచనామృతంబు శ్రుతిసీ

మలఁ గా దిగి బోధభూజసేచన మొనరిం చుటకె...పాండు. ౨. ౧౬౧.

గీ. ... ఒకనాఁడు కాక మొకటి, ప్రాప్త గ్రం కినవచటు గాఁ బోయిపోయి. కేయూర. ౩. ౩౫.

(వ్యవ) వాఁ డావాళి గా వెళ్లెను.

౬. 'అని' అనునవ్యయమువలె పూర్వోక్తవిష యమును సూచించును. (ఇది యీయర్థమున తఱచుగా ఏవార్థక మగు 'అ' కారమునకు తరువాతఁ గనఁబడుచున్నది.)

వ. భీమార్జునులు ద్రౌపదీసహితు లయిచనుదెంచి మ్రొక్కి మే మొక్కభిక్ష దెచ్చితి మని తల్లికి నివేదించిన నెఱుంగక యెప్పటియట్ల కావగచి కుంతీదేవి...భార. ఆది. ౭. ౨౦౯.

వ. ఇట్లభిమన్యుండు మడిసెన కాఁ దలంచి దుర్యోధనుండు సంతోషింప ... భార. ద్రో. ౨. ౯౫. (మడిసెనకా=మడిసెనే అని-నిశ్చయముగా మడిసెను అని.)

వ...అది తనసైన్యాపరాధంబుగ నయ్యెఁ గా వగచి...భార. ఆర. ౩. ౧౬౯.

౭. విధేయవిశేషణములకును క్రియావిశేషణములకును అనుప్రయుక్తమయి 'అగునట్లు' మొ. అర్థముల నిచ్చును.

ఉ... ఎవ్వనిం, బ్రాకటధర్మతత్త్వవిదు బ్రాహ్మణముఖ్యుఁ బురోహితుండు గాఁ, జేకొనువారము...భార. ఆది. ౭. ౧౫౫.

శా...కృష్ణద్వైపాయను నీ వెఱుంగుము విభుఁ నారాయణుం గా ...భార. శాం. ౬. ౪౭౬.

(వ్యవ) ఆమె మెల్లగా నడచును. వ్యర్థముగా మాటాడకుము.

కా^{2}=కద^1.

(నిశ్చయమునకు)

సీ. కేఁడు గా మా కనిందితసర్వసామగ్రి సవరించె నీరాక కుచలయేళ. వసు. ౩. ౫౫.

ఉ...పూర్వపక్షపుం,గంతులు కేసి చూచెదవు గా తుదినీబహుగాత్రి తేవముల్. వసు. ౪. ౨౯.

చ. ఉడుపతి ... నాఁడు పాల్కడలి జనించినప్పుడు దళంబుగ నంటినమేనిజిడ్డువోఁ, గడుగుకొనంగ నబ్బె నని కా శివునౌదలయేట... ఈఁదులాడెడిన్. జై. భా. ౧. ౨౯.

కా^{3}. ప్ర. (ఇది పెక్కునామవాచకములకు మహత్త్వవాచ్యం బగునపుడు మత్వర్థమందు వచ్చును. కొన్నిటికి స్వార్థమందును వచ్చును. కొన్నిపట్ల తిర్యగ్వాచకములందును గనఁబడుచున్నది. కొన్నియెడల దీనికి 'గా' నిత్యముగా నాదేశమగును.)

ఉదా: ఆటకాఁడు, చెలికాఁడు, బట్టికాఁడు, అందగాఁడు, మొ.

కాంక్ష. సం. వి. ఆ. స్త్రీ. ఇచ్ఛ, కోరిక.

కాంక్షకుఁడు. సం. విశే. (అ. క్షికా. అ.) కాంక్షించువాఁడు.

కాంక్షణీయము. సం=కాంక్షితవ్యము.

కాంక్షత్. సం. (శతృ) కాంక్షించుచున్న.

కాంక్షించు. సం. స. క్రి. కోరు.

మ. కలకాలంబును నన్నదాన మొసఁగం గాంక్షించి యామంబులో, పలనే సస్యము విత్తఁ బండనితపఃప్రాధాన్య మేధాన్యము...వరాహ. ౧౦. ౬౪.

కాంక్షిత. సం. విశే. (బు. త్రీ. బు)=కాంక్షకుఁడు.

కాంక్షితము. సం. విశే. (అ. ఆ. అ.) కోరఁబడినది. వి. అ. న. అభిలాష, కోరిక.

కాంక్షితవ్యము. సం. విశే. (అ. ఆ. అ.) కాంక్షింపఁదగినది.

కాంక్ష్యమాణము. సం. విణ. (అ. ఆ. అ.) కాంక్షింపఁబడుచున్నది.

కాంక్ష్యము. సం=కాంక్షితవ్యము.

కాంగ. సం. వి. ఆ. స్త్రీ. వచ, వస!.

కాంచనకదళి. సం. వి. ఈ. స్త్రీ. స్వర్ణకదళి, ఒకజాతియరఁటి!.

కాంచనకము. సం. వి. అ. పుం. కోవిదారవృక్షము. న. హరితాళము, అరిదళము.

కాంచనకారిణి. సం. వి. ఈ. స్త్రీ. శతమూలి, పిల్లపీఁచర!.

కాంచనక్షీరి. సం. వి. ఈ. స్త్రీ. క్షీరిణి, రక్కస!.

కాంచనగిరి. సం. వి. ఇ. పుం. బంగారుకొండ, మేరుపర్వతము.

కాంచనపుష్పి. సం. వి. ఈ. స్త్రీ. గణికారి, నెల్లి!.

కాంచేనము. వి. (సం. కాంచనః) కోవిదారము! (శ. ర.)

కాంచనము. సం. విణ. (అ. ఈ. అ.) సువర్ణమయము, బంగారుది.

శ్లో...కాంచనీ వాసయష్టిః. మేఘ. ౨. ౧౬.

వి. అ. న. ౧. బంగారు. ౨. దీప్తి, కాంతి. ౩. పద్మకేసరము, తామరపూవులోని అకరువు. ౪. నాగకేసరపుష్పము. ౫. ధనము. ౬. హరిదళము. ౭. బంధనము, కట్టుట. పుం. ౧. ఉమ్మెత్త!. ౨. చంపకము, సంపెఁగ!. ౩. ఉదుంబరము, మేడి!. ౪. నాగకేసరము!. ౫. కోవిదారము, కాంచనము!. ౬. పున్నాగము, పొన్న!. ౭. మల్లె!.

కాంచనసంధి. సం. వి. ఇ. పుం - బంగారమువంటి (శ్రేష్ఠమైన) సంధి - పదునాఱుసంధులలో నొకటి యగు సంగతసంధి, యావజ్జీవమును సంపత్తునందుఁ గాని విపత్తునందుఁ గాని భేదము లేకుండ సమానఫలము నొందుపద్ధతిని ఇరుతెగలవారు చేసికొనినసంధి.

కాంచనార(ల)ము. సం. వి. అ. పుం. కోవిదారము, పచ్చనిపూవులకాంచనము!.

కాంచని. సం. వి. ఈ. స్త్రీ. ౧. హరిద్ర, పసుపు. ౨. గోరోజనము.

కాంచనీయ. సం. వి. ఆ. స్త్రీ. గోరోజనము.

కాంచనీయము. సం. విణ. (అ. ఆ. అ.) బంగారుది, బంగారుతోఁ జేసినది.

కాంచి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. ౧. రశన, అఁదుదానియొంటిపేటమొలనూలు. ౨. హిందూదేశదక్షిణభాగమందలి యొకానొకపట్టనము. (ఇది మోక్షప్రదము లగునేడుపురములలో నొకటి.)

శ్లో. అయోధ్యా మధురా మాయా కాశీ కాంచి
రవంతికా, పురీ ద్వారవతీ చైవ సప్తైతా మో
క్షదాయికాః.

కాంచికము. సం. వి. అ. న. ఆరనాళము, కలి.

కాంచు=కానను. స. క్రి. ౧. దర్శించు, చూచు.

చ...యా, దవకులజారిజాతమును...కాంచి రా
యతి, ప్రవరులు...ఉ. హరి. ౪. ౭౧.

సీ. గాంగేయధామశృంగవిటంకముల నీలకంధ
రోజ్జ్వలగతు ల్గాంచికొనుచు. పసు. ౬. ౯౭.

౨. (బిడ్డను) కను.

గీ. అతనియర్ధాంగలక్ష్మి శ్రీయన్నమాంబ, గాం
చెఁ దనయుల నర్థార్థికల్పతరుల. కాశీ. ౧.
౨౪.

క. అంత ననుఁ గాంచి యది విపి, నాంతరమునఁ
బాఱవైచి యరిగె...మనుచ. ౬. ౩౭.

౩. పొందు; (భాగ్యమును) పొందు.

ఉ...జగ, న్నాటకసూత్రి చేతఁ గృతినాథుఁడు
గాంచుఁ జిరాయురున్నతుల్. నైష. ౧. ౩.

సీ. నగరిందిరాదేవి నడుమఁ బూనినకాంచికొ
మరు గాంచినపైఁడికోట గలుగ. ఉ. రా.
౧. ౨౩౩.

క. ఎంతతపం బొనరించియు, సంతానము లేని వారు సద్గతిఁ బొందం, గాంచరె ... భార. ఆది. ౮. ౨౯౮. (సద్గతిఁ బొందుట యను భాగ్యమును బొందుదురె-అని యర్థము.)

చ...భవదీయదివ్యవచనామృత పాని యనోగ చిత్తతం,గని కృతకృత్యతం బొరయఁ గాంచితి...భార. శాం. ౬. ౩౨౧.

౪. ఆశ్రయించు. (చూ. కను. ౫. అర్థము.)

ఉ...మున్ను సురాసురాదులం,జేపలడంచి లావునఁ బ్రసిద్ధికి నెక్కినవేను లోకపా,లావళి సర్వ సర్వచరాశ్రితు నేగతిఁ గాంతు మానవుల్. భా. రా. యు. ౭౮౨.

౫. తలఁచు, ఎంచు.

గీ. రాజవర రాజుదెసఁ బ్రతిగ్రహము విషముఁ, గల్లుఁగాఁ జూతు మిట్టులు గాంచి యున్న, యట్టిమాకు నీవిచ్చెద ననుట మాని,ధంబె లుంగమి యింతియ తప్పగాదు. భార. అను. ౩. ౨౧౫.

గీ. కాళిదాసు మనంబులోఁ గాంచి మ్రొక్కి. నైష. ౧. ౭.

౬. గ్రహించు; కనిపట్టు.

ఉ. పూని ముకుందునాజ్ఞఁ గనుబొమ్మనె కాంచి ...ఆము. ౧. ౪.

క. నావుడు భూసురుఁ డిట్లను, దేవర యూనతియు నస్మదీయనియమముల్, భావించి యుభయసమ్మతి, గావించు నుపాయ మొకటి గాంచితి వినుఁడీ. విక్ర. ౧. ౧౫౪.

కాంజి. సం. వి. ఈ. స్త్రీ. ౧. కాంజికము, కలి. ౨. పెద్దతుమ్మిచెట్టు.

కాంజిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. ఆరనాళము, కలి. ౨. జీవంతీలత. ౩. పలాశిలత.

కాంజికము. సం. వి. అ. న. ఆరనాళము, కలి.

కాండకటుకము. సం. వి. అ. పుం. కారవేల్లము, కాఁకర!.

కాండకారము. సం. వి. అ. న. గువాకము, పోఁక చెట్టు.

కాండకీలకము. సం. వి. అ. పుం. లోధ్రము, లొద్దుగు!. (రా. ని.)

కాండతిక్తము. సం. వి. అ. పుం. భూనింబము, నేలవేము!.

కాండపటము. సం. వి. అ. పుం. తిరస్కరిణి, తెర.

కాండపుష్పా. సం. వి. ఆ. స్త్రీ. తుమ్మి!. (వాచ)

కాండపృష్ఠము. సం. వి. అ. పుం. జలము, నీరు. (వై. ని.)

కాండపృష్ఠుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) శస్త్రాజీవుఁడు, ఆయుధములచేత బ్రదుకువాఁడు. వి. అ. పుం. ౧. కొనఁబడినకొడుకు, క్రీతపుత్రుఁడు. ౨. దత్తపుత్రుఁడు. ౩. శూద్రాసుతుఁడు. (వై. ని.)

కాండము. సం. వి. అ. పుం. న. ౧. గ్రంథపరిచ్ఛేదము. (ఉదా: బాలకాండము, ప్రథమకాండము) ౨. అంకోలవృక్షము, ఊడుగు!. ౩. వర్గము, గుంపు, సమూహము. ౪. బాణము. ౫. జలము. ౬. అవసరము, సమయము. ౭. ఆకులు లోనగువాని యీనె. ౮. తామర లోనగువానికాఁడ, నాళము. ౯. వరి లోనగువానిపోఁచ. ౧౦. గుబ్బ, స్తంబము. ౧౧. దండము, కఱ్ఱ. ౧౨. వృక్షస్కంధము. ౧౩. పర్వము, గనుపు. ౧౪. గుఱ్ఱము. ౧౫. నిర్జనప్రదేశము. ౧౬. శరము, జెల్లి!. (కల్ప.) ౧౭. శ్లాఘ, పొగడ్త. ౧౮. సంధియందువిడిపోయి ఏకఖండముగా నున్నయెముక. ౧౯. పదియాఱు మూరలకొలత. ౨౦. నిందను తెలుపును. (ఈయర్థమున తత్పురుషసమాసమున ఉత్తరపదముగానే ఉండును. ఉదా: ప్రజాకాండము = కుత్సిత ప్రజ.)

కాండరుహా. సం. వి. ఆ. స్త్రీ. కటుకరోహిణి!.

కాండవీణ. సం. వి. ఆ. స్త్రీ. మాలవీణె, కండోలవీణ.

కాండస్పృష్టుఁడు. సం. విణ. (అ. ఆ. అ) - గ్రహింపఁబడినబాణములు కలవాఁడు-శస్త్రజీవుఁడు, ఆయుధములచేత బ్రతుకువాఁడు.(సైనికాది)

కాండహీనము. సం. వి. అ.న. భద్రముస్తకము.

కాండిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. లంక యనెడుధాన్యభేదము. ౨. వాలుకి యనెడునొకజాతి దోస. (కల్ప.)

కాండీరము. సం వి. అ. పుం. ౧. ఉత్తరేణు, అపామార్గము. ౨. గజపిప్పలి. (శే. ని.)

కాండీరి. సం. వి. ఈ. స్త్రీ. మంజిష్ఠ.

కాండీరుఁడు. సం. విణ. (అ. ఆ అ)-బాణములు ధరించువాఁడు-విలుకాఁడు.

కాండేక్షువు. సం. వి. ఉ. పుం. ౧ కోకిలాక్షము, గొబ్బి. ౨. కాశతృణము.

కాండేరి. సం. వి. ఈ. స్త్రీ. నాగదంతీవృక్షము.

కాండేరుహా. సం. వి. ఆ. స్త్రీ. కాండరుహా, కటుకరోహిణి.

కాండ్ర. వి. ఒకవిధ మగుగడ్డి.(శ.ర.)

ఉ. ...కృపాగుణ మొప్ప లతాంగి త్రేపెను, కట్టున ముంగిటం గనవుఁ గాండ్రయుఁ బుచ్చుచుఁ జేతిచీఁపురుం, గట్టయుఁ దానుఁ జొచ్చెఁ గఱకంఠుని నోంకృతినాదదేవుని౯. కాశీ. ౬. ౨౬౨.

సీ. అచ్చోటఁ గనవుఁ గాండ్రంతయుఁ బుచ్చి యత్నంబున దివసత్రయంబు వెదక. వాసిష్ఠ. ౫. ౧౩౮.

కాండ్రించు. అ. క్రి. (√కాండ్రు) క్రాఁచు, ఉమియుటకు పూర్వము శ్లేష్మమును కంఠములోనికి తెచ్చుకొనుటకై 'కాండ్రు' అను ధ్వనిని చేయు.

కాండ్రు. వి. ఉమియుటకుఁ బూర్వము చేయుధ్వని కనుకరణము. (చూ. కాండ్రించు.)
జ: కాండ్రించు.

కాంత. సం. వి. ఆ. స్త్రీ. ౧. కోరఁదగినదాఁడుది; ఆఁడుది. ౨. పత్ని, పెండ్లము. ౩. ప్రియంగువు, ప్రేంకణము. ౪. పెద్దయేలకి. ౫. రేణుక అనెడి ఓషధి. ౬. నాగరముస్తె. ౭ (ఛంద)వృత్త భేదము.

కాంతపక్షి. సం. వి. ఇ. పుం-కుమారస్వామికి వాహన మైనపక్షి-నెమలి.

కాంతపుష్పము. సం. వి. అ. పుం. కోవిదారము, కాంచనము.

కాంతము. సం. విణ. (అ.ఆ.అ.) ౧. అభీష్టము, కోరఁబడినది. ౨. మనోజ్ఞము, ఇంపయినది. వి. అ. పుం. ౧. వసంతఋతువు. ౨.(చంద్రసూర్యాయశ్శబ్దములకును తత్పర్యాయశబ్దములకును తరువాత వచ్చినపుడు) ఱాయి. (ఉదా: చంద్రకాంతము, ఇందుకాంతము, సూర్యకాంతము, అయస్కాంతము.) ౩. హిజ్జలవృక్షము, ఎఱ్ఱగన్నేరు. న. ౧. కుంకుమము. ౨. లోహభేదము, సూదంటుఱాతినుండి పుట్టినఇనుము.

కాంతలకము. సం. వి. అ. పుం. తున్నవృక్షము, నందివృక్షము.

కాంతలోహము. సం. వి. అ. న. సూదంటుఱాయి. (రా. ని)

కాంతాయసము. సం.=కాంతలోహము.

కాంతారకము. సం. వి. అ. పుం. ఒకజాతి చెఱకు.

కాంతారము. సం. వి. అ. పుం. న. ౧. మహారణ్యము, పెరడవి. ౨. దుర్గమ మగుపథము, పోరాని త్రోవ. ౩. ఛిద్రము, రంధ్రము. వి. అ. పుం. ౧. కోవిదారము, కాంచనము. ౨. ఒకజాతి చెఱకు. ౩. వంశము, వెదురు.

కాంతారి. సం. వి. ఈ. స్త్రీ. ఒకజాతి చెఱకు.

కాంతాళ(ల)పడు. అ. క్రి. (కాంతాళము + పడు) కాంతాళము నొందు.

(అధైర్యపడు.)

సీ. తాళవృంతానిలోత్తాలవేదన కోడి తాళక
మిగులఁ గాంతాళపడుచు,సారసౌరభగంధ
సారచర్చలఁ జేయుసారసావనల వేసారి వి
నుచు. చంద్రా. ౪. ౨౭౫.

(ఈర్ష్యపడు)

రగడ. తాల మెక్కుడ తాల కిటు కాంతాలప
డుపంతాలదానవు. చంద్రా. ౪. ౨౩౪.

కాంతాళ(ల)ము=కాతాళము. వి. ౧. కోపము.

సీ.అలుక యనంగఁ జిం దనఁగఁ గాంతాళ మనఁ
గ దోస మనఁగఁ జిందఱ యనంగఁ. గీ. గన
రనంగను గస రనఁ దనరుఁ గోప,ము...ఆం.
భా. ౧. ౧౩౫.

ద్వి. కాంతాళమునఁ జేతికలశంబు గొట్టి. ద్వి.
పరమ. ౯. ౬౦౭ పా. ౯ పం.

ఉ ... శ్రీయలమేలుమంగకాం,తాళము దీర్చి
యొమ్మనను దాల్చినవేంకటభర్తఁ గొల్చె
దన్. భాను. పీఠి. ౧.

౨. తాలిమిలేమి, అధైర్యము.

క. అని యువ్విళ్లూరుచు మది,ననయముఁ జలపో
యు నుస్సురనుఁ గాంతాళం,బునఁ బొరలు
నిట్లు విరహం,బున కోర్వక యవ్వధూటి
పోటిం బలికెన్. ప్రభా. ౩. ౪౨.

౩. ఈర్ష్య.

రగడ. ఇంతి దివితో నొరసి నిదిగో హింతాళం
బు,లింత విరవాదివిరి కేలకాంతాళంబు. ఉ.
రా. ౬. ౬౧.

ద్వి. అంతట నిలువక హరిదిక్కుఁ జూచి, కాం
తాళమునఁ బల్కెఁ గ్రమ్మఱఁ గనలి. విష్ణు.
పూ. ౨. (శ. ర.)

జ: కాంతాళపడు.

కాంతి. సం. వి. ఇ. స్త్రీ. ౧ జిగి, దీప్తి. ౨. ఒప్పిదము, అందము. ౩. ఇచ్ఛ, కోరిక. ౪. స్త్రీలకు శృంగారమువలనఁ గలుగు సౌందర్యగుణవిశేషము. ౫. చంద్రుని కళలలో ఒకటి.

కాంతిద. సం.వి.ఆ. స్త్రీ. సోమరాజి, కారుగచ్చీ.

కాంతిదము. సం.విణ. (అ. ఆ. అ.) కాంతి నిచ్చునది. వి. అ. న. ౧. పిత్తము. ౨. నేయి.

కాంతిదాయకము. సం.విణ. (అ.యి.కా.అ.) కాంతి నిచ్చునది. వి.అ.న. కాలేయక మనుగంధద్రవ్యము, నల్లఅగలు. (ఇట్లే: కాంతిదాయి.)

కాంతిలు(ల్లు). సం.అ. క్రి. ప్రకాశించు.

చ. కలువలతేనిమండలము కాంతిలుచున్నది
తూర్పుఁగొండపై. బిల్హ. ౨. ౫౨.

కాంతుఁడు. సం.వి.అ.పుం. ౧. ప్రియుఁడు, చెలువుఁడు; మగఁడు. ౨. చంద్రుఁడు. ౩. కుమారస్వామి.

కాందర్పికము. సం. వి. అ. న. కామవృద్ధికి సాధనమైనవిధానవిశేషము.

కాందవము. సం.వి.అ.న. కందువునందు (పెనమందు) కాల్చినభక్ష్యము.

కాందవికుఁడు. సం.విణ. (అ. ఈ. అ.) పిండివంట లమ్మువాఁడు.

కాందారిమాందారిప్రొద్దు=కాఁదారిప్రొద్దు, కాఁదారిమాఁదారిప్రొద్దు. వి. నిశీథము, నడిరేయి.

సీ....నడిరాతిరి యన, నడిరేయి యనఁగఁ గాం
దారిమాందారిప్రొద్దన సరిప్రొద్దన సద్దమణి
యి. గీ. యన నిశీథాఖ్య దగు... ఆం.భా.౧.
౯౪.

ఇట్లే: కాందారిమాందారివేళ.

మ. ... శివశివా కాశీపతీ యంచు నుత్కనినా
దంబుల దిగ్గనం బలుకుచున్ గాందారిమాం
దారివేళను ధన్యుల్విహరింతు రా సురభిమ
ల్లా...మల్ల. వై. ౯౫.

కాందిగ్భూతుఁడు. సం.విణ.(అ.ఆ.అ.) ఏదిక్కునకుఁ బాఱిపోదునని వ్యాకులపడువాఁడు.(కల్ప)

కాందిశీకుఁడు. సం.విణ.(అ.ఆ.అ)-ఏదిక్కునకుఁ బోదు నని అనుకొనువాఁడు-భయద్రుతుఁడు,పలాయితుఁడు.

కాంపిల్యము. సం.వి.అ.పుం. ౧.ఒకానొక దేశము. ౨. ఒకానొకపట్టనము. ౩. కంపిల్లముీ.

కాంపిల్లము. సం.వి.అ.పుం. కంపిల్లము,గోచనిీ.

కాంబలము. సం.విణ. (అ.ఈ.అ.)కంబలసంబంధమైనది. వి. అ. పుం. కంబళితోఁ గప్పఁబడినరథము.

కాంబవికుఁడు. సం.వి.అ.పుం. ౧.శంఖకారుఁడు, శంఖములతో నగలు చేసిఅమ్మువాఁడు. ౨. శంఖమూఁదువాఁడు.

కాంబుక. సం. వి. ఆ. స్త్రీ. అశ్వగంధ,పెన్నేరుీ.

కాంబో(భో)జము. సం. వి. అ. పుం. ౧. కంబోజదేశపుగుఱ్ఱము. ౨. పున్నాగము, పొన్నఁ. ౩. శ్వేతఖదిరము, వెలిచంద్రీ.(కే.ని.)

కాంబో(భో)జి. సం. వి. ఈ. స్త్రీ. ౧. శ్వేతఖదిరము, వెలిచంద్రీ. ౨. మాషపర్ణి,కారుమినుముీ. ౩.గుంజ, గురివెందీ. ౪. వాకుచి, కారుగచ్చఁ. ౫. రాగవిశేషము.

క...రాగంబులలో, గాంభీర్యము గలరాగము,
కాంభోజియె కుందవరపుఁ గవిచౌడప్పా.
కవిచౌ. ౪. ౨౩. హంస. ౫. ౧౨౪.

౬. ధాన్యవిశేషము.

సీ. చంద్రవంకలు జీనిసరులు కాంభోజులు వంగాకుబొడమలు పొంగుఁబ్రాలు. తే...ఆదియగు పేరు గలుగువడ్లకనియింట,నుండు... హంస. ౪. ౧౨౮.

కాంబో(భో)జుఁడు. సం. వి. అ. పుం. ౧. కంబోజదేశనివాసి. ౨. కంబోజదేశపురాజు.

కాంబోది. వి. సస్యవిశేషము.

ద్వి. వీఁగెఁ గాంబోది వావిరివంక డొంక.విప్ర.
పూ. ౩. ఆ. (శ. ర.)

కాంస్యకారుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) కంచరవాఁడు.

కాంస్యనీలము. సం. వి. అ. పుం. అంజనభేదము.

కాంస్యము. సం. విణ. (అ. ఆ. అ.) కంచుది. వి. అ. న. కంచు. పుం. న. కంచుపాత్రము.

కాఁక=క్రాఁక. వి. (√కాఁగు.) ౧. తాపము; బాధ. ఆం. భా. ౧. ౪౯.

ఉ...వలవంత నత్రువుల్, జాలు గ నాల్గుజాలు నిఁకఁ జాలు భవం బనునంతకాఁకకుణ్, బాలయి రాత్రి పంచశరుబారికిఁ జిక్కితి నీకు డిక్కితిన్. మనుచ. ౩. ౯౩.

సీ. మలతాల్పు మెయిచాయమబ్బులు గ్రమ్మక యొదకాఁక పెన్నెండ వదలఁ గలదె.నీలా.౧. ౧౦౩.

ఉ...ఇంక నన్, గాఁకలఁ బెట్టకే విను ముఖాముఖిఁ బల్కెద దాఁపనేటికిన్. శకాం. ౩. ౭౧.

౨. కోపము.

ఉ. కాఁక నెదిర్చి సంగరముఖంబున హెచ్చినరాజవంశముం, గూఁకటివేళ్లతోఁ బెఱికి గోత్రపథంబును జేసినట్టియా, వ్రేఁకపుఁగీడు... జై. భా. ౧. ౭౪.

సీ. కాఁకచేఁ బొరుగిల్లు గాల్చి రావచ్చును దనయిల్లు గామకోఁ దరము గాదు. రామలిం. ౨౯. సుక్తాం. ౪. ౯౯.

౩. తపస్సు. (శ.ర.)

ఉ. ఇంతిమ్రుమాక్తిమాధురికి నిక్షురసం బెనవోలఁ జాల కా,ద్యంతము నోడి మధ్యమగుణాశ్రయమై నెఱకాఁక నెన్ని జ,న్మాంతరముల్ వహించియు...వసు. ౨. ౪౭.

౪. జ్వరము. (శ.ర.)

విణ. ఉష్ణము. (చూ. కాఁకవెలుఁగు.)

కాఁకదేలు-తప్తమగు.

సీ. నిగమసూటబులాటనేత్రానలజ్వాలఁ గాఁక దేఱినకాముకాండములువు. కవిరా. ౩. ౧౧౦.

కాఁకలనుదేఱు=ఆఱి తేఱు, గడుసుపాఱు.

గీ. వాఁడు నానాఁటి కభివృద్ధి వఱలఁ బెరిఁగి, కాఁకలనుదేఱి గడిమీఱి గట్టిపాఱి, రాలు గాయతనాన బేరజపుదారి, నారితేఱియు బలుగుంటమారి యయ్యె. హంస. ౫. ౧౧౦.

కాఁకర. వి. (సం. కారవేల్లః.) కారవేల్లము. (దీని భేదములు:- అడవికాఁకర, కొమ్ముకాఁకర, గొడ్డుఁగాఁకర, పొట్టికాఁకర.)

క. గోఁకలికైదువవారతో, డాఁకలిదప్పులు హరించె నంచుం గన్నం, గాఁకఱ బోట్లు హరింగని, కాఁకర పాట్లాదిగాఁగఁ గదియించి చెడన్. బహు. ౪. ౧౪. ఆం. భా. ౨. ౬౦.

జ: కాఁకరవత్తి.

కాఁకరవత్తి. వి. (√కాఁకర) బాణసంచువిశేషము. (శ.ర.-కాఁకరపూవత్తి. వా.)

కాఁకరా. వి. (కాఁక+రా) వెలుఁగులఱేఁడు, త్విషాంపతి, సూర్యుఁడు.

వ. ... తెల్లదీవిరాజ సుడివాలు కేలను దనరిన యొడయు కాఁకరావెన్నెలగుత్తికన్దోయిమన్నీఁడ... ప్రబంధ. ౨౧౯, ౧౫౩.

కాఁకపడు. అ. క్రి. (కాఁక+పడు) తప్తమగు, కాలు.

సీ. కప్పురేణుకణవహ్నికణవర్షములచేతఁ గసుబంతములు పెక్కు కాఁకపడఁగ. గంధ. ౨౦.

కాఁకవెలుఁగు. వి. (√కాఁక) ఉష్ణరశ్మి, సూర్యుఁడు.

క. చుక్కలరా జొక్కఁడ కాఁ, డక్కాఁకవెలుంగు హృదయమందు జనించెన్, నిక్కమని తెల్పు క్రియ నెవఁ, జక్కన్ గౌస్తుభముఁ దాల్చి శౌరి దలిర్చన్. రామా. ౩. ౫౨. సుద. ౫. ౧౫౫.

కాఁగడా. వి. (కాఁగు+గడ) కరదీపిక, చేతిదివ్వటీ.

మ... కాఁగడాలు ... పగలొత్తు ద్దివటీలు... అగ్నిజ్యోతులుకా వెల్గఁగన్. హంస. ౩. ౨౭.

కాఁగా(గ). అవ్య. ద్రు. (కాన్+కాన్) కనుక, కాఁబట్టి.

సీ. నీకుఁ గాఁగాఁ జేడె చేకూరినది గాక కొంచెగానికి సమకూడు నెట్లు. బహు. ౫. ౧౦౭.

గీ... కానఁగాఁగఁ, గావున ననంగ నన్నియే కార్థములగు. ఆం. భా. ౩. ౬౦.

కాఁగాని. విణ. (కాన్+కాని) కూడని, కాని, తగని.

సీ. గారాపుఁగూఁతుపైఁ గాఁగానిపనిఁ బూనువనజసంభవుని నెమ్మనము వెలితి. నైష. ౬. ౧౫౧.

సీ. కాఁగానిచెలుల దగ్గఱి చరింపకు మమ్మ యుత్తమస్త్రీలపాం మడుగకమ్మ. వేం. పంచ. ౪. ౩౭౧.

కాఁగు=క్రాఁగు. అ. క్రి. (క. త. కాయ్) ౧. కాలు, తప్తమగు; బాధపడు.

గీ. అంపమున వీనికంఠంబు ద్రెంపి విడుఁడు, మడమతాఁపుల వీనిమర్మముల నొంపుఁ, డెత్తిగానగ్నిఁ గాఁగినయినుపయినుకఁ, గులికి పోయుఁడు వీనిముక్కునను జెవుల. కాశీ. ౩. ౧౫౨.

క. కాఁగెఁడుగుబ్బచనుంగవ, కాఁగెఁడువిరితేనె గుఱియఁ గలవాతెఱయున్, గాఁగెడు కుందనపుందళు, కాఁగెడు మెయిసోయగము నొయారి కయారే. బహు. ౫. ౫౬.

గీ. నిలిచి పెనఁగొన్న నాఁచుఁదీఁగలను డాఁగు, డాఁగి విరహాభరమ్మునఁ గాఁగి కుందు. ప్రబంధ. ౫౭.

౨. కోపించు.

గీ. అనినఁ బులిఁ గోల ద్రేసినయట్లు లేఁగి, కాఁగి హుమ్మని యసుర యంగంబు వడఁక...ఎ

లుఁగు నింగిఁ బొంగారంగ నిట్టు లనియె. నృసిం. ౪. ౧౩౦.

ద్వి. కాఁగి వస్త్రము లేనికపిపుత్త్రిఁ బట్టి, లోఁగక యొకనూతిలోఁ బడద్రొబ్బి...ద్వి. భాగ. ౯. (శ. ర.)

౨. పెద్దబాన.

ఉ. అసలత్త్రంపి కట్టి హృదయం బనుకాఁగున యోగవాసనా, భ్యాసపునీరు గాఁచుటకు నాగమపావకముం డగిల్చి. ఉ. హరి. ౪. ౭౬.

చ...కాఁగేఁడు పెన్బొదుఁగు...దశా. ౨. ౨౨౪. పాండు. ౪. ౨౧౧.

జ: కాఁక, కాఁకరా, కాఁకపడు, కాఁక నెలుఁగు, కాఁగడా, కాఁగుడు, కాఁచు¹, కాఁపించు, కాఁపు³, కాఁపుడు.

కాఁగుడు. వి. (√కాఁగు) తపించుట, తపనము. (శ. ర.)

కాఁచేర=కాసర. వి. కాసరి.

గీ. ... కాసర యనఁ గాఁచ, ర యనఁ గాశాదనీ సమాహ్వయ మగు ధవ. ఆం. భా. ౨. ౮౦.

కాఁచి. వి. (సం. కాకమాచీ) కాకమాచి, ఓషధివిశేషము.

సీ. కామ జిలుగు మెట్టదామర నెత్తిసినగ జంబిరము కాఁచి నల్లకాఁచి. హంస. ౪. ౧౦. ఆం. భా. ౨. ౮౦.

కాఁచు¹=క్రాఁచు. స. క్రి. (√ కాఁగు) కాఁగఁజేయు.

(తపింపఁజేయు; కాలునట్లు చేయు.)

సీ. గుజ్జుగాఁ గాఁచినగోక్షీరపూరంబు జమిలి మండెఁగలపైఁ జల్లి చల్లి. నైష. ౬. ౧౨౦.

గీ. చటకళత్త్రంబుకుచకుంభపాళియందు, నఖము దివిచినపాపాత్మునక్షుమునందు, కెఱ్ఱగా నగ్నిఁ గాఁచినయినుపనూదు, లుగ్రదృష్టిని జొన్పుఁ డత్యుగ్రహమున. కాశీ. ౩. ౧౫౩. కేలా. ౩. ౩.

చలిగాఁచుకొను=నిప్పుదగ్గఱ నుండి శరీరమును వెచ్చపఱుచుకొని చలి పోఁగొట్టుకొను. (వా)

కాఁచు². వి. ఖాదిరము, కవిరి.

సీ. ...వెలయు ఖాది, రమ్ము కాఁచు వన...ఆం. భా. ౨. ౧౬౨.

కాఁచువడియము=కవిరియుండ.

గీ. కాఁచువడియంబు లనఁగను గైరవ శ్లనంగ ఖాదిరఘుటికలు...ఆం. శే. ౫౫.

కాఁజేయు. స. క్రి. (√అగు) ౧. అగునట్లు చేయు, కావించు, కలుగఁజేయు.

ద్వి. ఎక్కు తలంచిన నేరూపమైన, గ్రక్కున నప్పుడ కాఁజేయుగిరులు. బస. పు. ౩. ౧౦౦౧. పం.

౨. పోఁగొట్టు.

(వ్యవ) వాఁడు పిత్రార్జిత మంతయు కాఁజేసినాఁడు.

౩. అపహరించు.

(వ్యవ) నాసొమ్ము వాఁడు కాఁజేసినాఁడు.

౪. సమాప్తముచేయు, ముగించు.

(వ్యవ) ఆపని కాఁజేసికొని త్వరితముగా రమ్ము.

కాఁడ. వి. కూరాకు లోనగువానికామ.

సీ... శాకనాళము పేరు చనును గమ్మ, కామ కాఁడన...ఆం. భా. ౨. ౨౪౭.

కాఁడి¹. వి. (త. కాడి) ౧. (రథము బండి నాఁగలి మొదలగువాని) యుగము, ఎద్దు మొదలగువాని మెడపై నుంచెడుకఱ్ఱ.

క. పలుపులుఁ గాఁడ్లుం బగ్గం, బులుఁ దనయుస్త్రం బు లడరి పాడిసేసిన వి, చ్చలవిడిఁ బాఱెడు రథ్యం, బుల నేయఁడు దివిజరాజపుత్త్రుఁడు గృపతోన్. భార. విరా. ౫. ౫౩.

చ. పవనజచాపముక్త హరులకగ్గములుం దునుమాడి కాఁడితో, నవి పెనఁగాడఁగా వెడఁదయమ్మునఁ గేతువు గూల్చి ... భార. ద్రో. ౪. ౨౩౩.

౨. యుగమువంటి ఆయుధవిశేషము.

వ...కాఁడి దంశిణి సబల యూఁటె చెలికట్టై... మల్లుపు. ౩. ౬౯.

చూ: కాఁడిగట్టు.

కాఁడి². వి. కాఁపుమగంజి.

సీ...ఉష్ణిక కాఁడి నా నొప్పుచుండు. ఆం. భా. ౨. ౨౫౦.

కాఁడిగట్టు. వి. (√ కాఁడి¹) రెండుపొలములకు నడుమ నున్నగనిమ, చిన్నగట్టు. (బ్రా.)

కాఁడిగట్టువ్యవసాయము=నడుమఁ జిన్నగట్టు మాత్రము వ్యవధానముగా నున్న రెండుపొలములలో నిరువురు వేఱుగాఁ జేయు సేద్యము. (వా.)

కాఁడు. స. క్రి. నాటు, గ్రుచ్చుకొను.

గీ. కంకటము దూఱి యంగంబు గాఁడి పోవఁ,
క్రూరనారాచ మేసిన స్రుక్కి నరుఁడు. భార. ద్రో. ౨. ౩౨.

గీ. ఈసుఁ దలఁచుమహాత్ములహృదయములును,
గాఁడ నోపనిమృదుపుష్పకాండనికర, మరని
భేదింప నోపునే యంగజన్మ. కు. సం. ౪. ౪౨౯.

గీ. చెవు నురంబు గాఁడి వీఁపున వెడలె న, య్యాశుగంబు...హరి. ఉ. ౬. ౬౧.

అ. క్రి. నాటుకొను, గ్రుచ్చుకొను; స్థిరపడు.

గీ. మరునిపూఁదూపు లిందాఁకఁ గెరలి వెలికిఁ,
గానరాకుండ నెదలోనఁ గాఁడుఁ గాని, క
డఁగి యిప్పు డేమి మే నెల్లఁ గాఁడఁ జొగ,
ననుఁగ యని సోలెఁ బై రాలునవల వులికి. రసిక. ౩. ౧౭౬.

ఉ. పాఁడియుఁ బంటయుం గలిగి పంకవిహీన
మనోహరాంబువుల్, వేఁడిన నెల్లచోటఁ
బ్రభవింపఁగ భానుఁడు శీతభానుఁడున్,
గాఁడినమేఘకాళిమవికారము దూరముసే
య నెంతయున్, నాఁడెము చూపె శారద
దినంబులు నిర్మలమూర్తికాకృతిన్. పాండు. ౪. ౪౩.

కాఁడఁబాఱు, కాఁడఁగఁబాఱు=కాఁడు.

ఉ. కామము క్రోధము న్మదము గాఁడఁగఁబా
ఱుట మాన్చి యింద్రియస్తోమవిమార్గవర్తన
ము ద్రుంచుచు...భార. శాం. ౧. ౧౪౭.

కాఁదారిప్రొద్దు=కాందారిమాందారి ప్రొద్దు. వి. అర్ధరాత్రము, నడురేయి.

మ. ...సంభోగేచ్ఛ నంతఃపురాం, గనలం గన్ను
మొఱంగి యప్పురమునం గన్నెలు కాఁదారి
ప్రొద్దున భీముఁడు సానివాడ కరుగున్
ఘూర్ణప్రకారంబునన్. భీమ. ౧. ౧౧౧.

ప్రయోగాంతరము లేదు‐ 'కాందారిమాందారి ప్రొద్దున' అనియుఁ జనవచ్చును)

కాఁదారిమాఁదారిప్రొద్దు= కాందారిమాందారి ప్రొద్దు.

గీ. పడివడిం జని పట్టి యోవాలుఁగంటి, నీదుపే
రేమి యెవ్వఁడు నీదుమగఁడు, పూని కాఁదా
రిమాఁదారిప్రొద్దుకడను, నెందు వోయెదు తలి
దండ్రు లెవ్వరనిన. యయా. ౨. ౮౯. (ఇట 'కాందారిమాందారిప్రొద్దు' అనియు ననవచ్చును.)

కాఁపించు. స. క్రి. (√ కాఁచు¹) కాఁచునట్లు చేయు.

ద్వి. ప్రియములఁ బేర్వేర్వఁ బిలిచి ధేనువులఁ, బిదికి
కుండలపాలు బిందెలఁ బోసి, కాఁపించి నగ
రికిఁ గావళ్లఁ బనిపె. నవ. ౧. ౩౯పా. ౯ పం.

కాఁపు¹. వి. ౧. శూద్రుఁడు; కర్షకుఁడు, సేద్యకాఁడు.

క. ఓకాఁప యిందు రమ్మని, సాకతమునఁ జేరఁ
బిలిచి శకునవిధిజ్ఞుం, డాకసవుకట్టడించి య,
నాకులమతి విచ్చి చూడ నప్పుడు నడుమన్.
భోజరా. ౪. ౫౯.

సీ. శూద్రనామంబులు శోభిలు నాలవకొలము

వార లని కాఁపు లని పల్కు. ఆం. భా. ౨. ౨౯౨.

ఆ. కాఁపు లావు నెరవు గల్గి కర్సనమునే, యుం
గ వృష్టి దగినయట్లు గలుగ, ఫలము గల్గు...
భార. సౌ. ౧. ౩౧.

సీ...కాఁ పనఁ గమ్మతకాఁ డనంగఁ, గమతకాఁ
డనఁగను గమ్మతీఁ డనఁగను దుక్కిముచ్చ
నఁగను దోఁచుచుండు, హాలికాభిధ... ఆం.
భా. ౨. ౨౨౯.

౨. శూద్రజాతి, పంటకులము.

మ...పాల మంబళ్మోయుచుం బట్టి పెన్మసురం
డీఁగెడుకాఁపుగుబ్బెతల...ఆము. ౪. ౧౩౩.

జ: కాఁపుది, కాఁపువాఁడు.

కాఁపు². వి.౧.కాఁపురము, నివాసము.

క. ఇక్కడ నిను వీఁ డెవ్వఁడొ, యిక్కరణిన్
మోసపుచ్చి యేలుకొనంగా, నక్కట వలసని
శంకల, నక్కడనే పాడుకాఁపు లాగతి నుం
టిన్. కళా. ౩. ౨౬౦.

౨. గృహస్థు.

సీ. కలఁకుల నున్నతంగటిజున్ను గృహమేధ...
దొడ్డిఁ బెట్టినవేల్పుగిడ్డి కాఁపు. మనుచ. ౧.
౬౬.

ఆ. తోలుతిత్తి వడసి తోరంపుఁగాఁపనై, నీవు
చిలుమనేల నేఁటిరాత్రి, కంటఁ బిడుకప్రా
మి గర్వంబు గిర్వంబు, నుడుపనైతి నేని నొ
ట్టు వెట్టు. దశకు. ౬. ౫౪.

కాఁపుండు, కాఁపులుండు=కాఁపురముండు, ని
వాసముండు.

గీ. కనకమయహట్టకుట్టిమకాంత మగుచు, వివిధ
మణిసౌధములును వస్తువులుఁ గల్గు, నిష్పరం
బునఁ గాఁపుండ కితర మైన, పురమునం దేల
నిల్చె నిర్జరవిభుండు. హర.౭. ౧౭౭. ఆము.
౧. ౧౦.

క. ఆపదలు గాఁపులుండవు, చూపులకుఁ గులా
ప్రియట్లు చుట్టుకొనుఁ దుదిన్, రూపేది
విరిసిపోవు మ, హాపవనాహతపయోధరావళి
భంగిన్. భోజరా. ౫. ౧౪౭.

కాఁపువచ్చు, కాఁపులువచ్చు = కాఁపురముమువ
చ్చు, నివసించుటకు వచ్చు.

గీ...నాకంబు వేడ్క, నయ్యెడకుఁ గాఁపువచ్చి
నయట్టు లుండె. భార. అను. ౨. ౩౧౯.

క. విచ్చెం దిమిరము గాఁపులు, వచ్చె మధుపకు
లము లబ్జవనములకు...భార. విరా.౨.౨౩౭.

కాఁపుపోవు, కాఁపులుపోవు=కాఁపురము వెళ్లు,
నివసించుటకుఁ బోవు.

వ. పటగృహంబులు మొదలుగా వలయుసమస్త
వస్తువు లాడఁ గూర్చి వెడలినదండు పఱపై
సముద్రంబు గాఁపుపోవుచందం బయ్యె. భా
ర. ఉద్యో. ౪. ౧౩౦.

ఉ. చిత్రము కృష్ణరాయనృపశేఖర నీదగుధాటి
కోడి సర్వత్ర నిలింపకామినులవాడకుఁ గాఁ
పులుపోదు రుత్కల, క్షత్రియపాత్రు లెల్ల...
ఆము. ౧. ౩౭.

కాఁపైయుండు=కాఁపురముండు, నివసించు.

మ. ధరకెంధూళులు కృష్ణరాయలచమూధాటీగ
తిన్ వింధ్యగ,హ్వారముల్ దూఱఁగఁ జూచి
తా రచటఁ గాఁపైయుండుటన్ జాలన,
చ్చెరువై యెట్టివింతచీకటులు వచ్చెన్
జూడరే యంచు వే, సారిదిన్ జూతురు వీర
రుద్రగజరాట్ఛుద్ధాంతముగ్ధాంగనల్. మను
చ. ౧. ౩౭.

జ: కాఁపురము, కాఁపురించు.

కాఁపు³. వి. (√కాఁచే¹) కాఁచుట.

ఉదా: నాలుగువేడినీళ్లకాఁపులతో నొప్పి తగ్గి
నది.

కాఁపుడు. వి. (√కాఁచే¹) కాఁచుట. (శ.ర.)

కాఁపు(ప)ది. వి. (కాఁపు+అది) శూద్రజాతిస్త్రీ.
(వ్యవ) ఆకాఁపుది చాల యోగ్యురాలు.

క. కాఁపది యానఁ దగునా యది, కాఁ పదియార్వన్నె నలరుకనకముఁ బుటముల్, కాఁప దిగిన దాల్ప్రతిమ... ఉ. హరిశ్చ. ౪. ౩౩.

కాఁపురము. వి. (√కాఁపు²) ౧. నివాసము; నివాసస్థానము.

క. కాఁపురముసేయ కిఁక లం, కాపుర మెడఁబాయ పలసెఁ గా యను... ఉ. రా. ౨. ౨౪౨.

ద్వి. బంగారుఁబోఁడులపాలిండ్లఁబోలు, బంగారు కుండలపస మించి మింటి, కాఁపురంబులవారు కని సన్నుతించు, గోపురంబులు ... ద్వి. పరమ. ౧. ౩౩౩ పా.

సీ. ... లాఁగలఁ గ్రుస్సి యడవకాఁపురముండు నాఖుతతుల. ఆము. ౬. ౧౩.

క. పుర మల్లది యద్భుతగో, పుర మై వరణమిషల సితపుణ్యస్త్రీనూ, పుర మై విభవములకుఁ గాఁ, పుర మై శోభిలెడు నగ్రమునఁ గనుఁగొంటే. కళా. ౫. ౧౦౦.

౨. సంసారము.

సీ. ఏమేటియుడుగుఁగొందామర బల్గాఁపురపుటేర్లఱోని క్రొంపుఁదెప్ప. అచ్చ. రా. పీఠి. ౧౧.

ఉ. ...సుఖులై తలిదండ్రులు గూడి దేపియున్, దేపరవోలె నుండి యిలు దీర్పఁగఁ గాఁపుర మొప్పు వానికిన్. మనుచ. ౧. ౫౩.

వ. మగలతోఁ గలిసి కాఁపురంబులు సేయుమహాపురంధ్రుల... ఉ. రా. ౪. ౯౪. నీలా. ౧. ౬౫.

కంచంతటికాఁపురము, కంచంతకాఁపురము = పెద్దకాఁపురము, గొప్పకాఁపురము. (చూ. కంచి.)

కాఁపురించు. అ. క్రి. (√ కాఁపురము) కాఁపురము చేయు.

(సంసారము చేయు)

మ... ప్రియం, బెదుగన్ మర్త్యుఁడు కాఁపురింపఁ దగు లేదే యోగి యై యొక్కఁడై, లదరిం జేరి కానం దగున్... మల్లభూ. వై. ౬౬.

కాఁపువాఁడు. వి. (కాఁపు¹ + వాఁడు) శూద్రుఁడు.

ఆ. పాలవంటివారు పన్నువెట్టెడువారు, వాళ ఱుఁగరు కాఁపువారు వేమ. వేమన. ౨. ౩౨౫.

కాఁబట్టి. అవ్య. (కాన్ + పట్టి) కనుక, కావున.

ఉ... సూతుఁడు తద్విదుండు కాఁ, బట్టి... కాశీ. ౧. ౭౬. ఆం. భా. ౩. ౭౦.

కాఁబడు. అ. క్రి. (కాన్ + పడు - స్వార్థమున) అగు.

చ... నీవు న, న్నఁదముఁ బుచ్చుకొమ్మనెద వంది న వండిన కాదె మీఁద సం, గరము ఘటిల్లునే చెలిమి గాఁబడుఁగా కిటు మాటలాడినన్. జై. భా. ౨. ౬౧.

కాఁబోలు, కాఁగఁబోలు. అవ్య. ద్రు. (కాన్ + పోలు) ఔనేమో.

(ఊహను దెలుపును)

సీ. గంగాప్రవాహంబు గాఁబోలు నని సనిష్ఠాదులనుష్ఠాన మాచరింప, నమృతంబువెల్లువ యని నిలింపాదులు మునుకొని దోసిళ్ల ముంచి త్రోలఁ. గీ. దలఁప ... ఇట్టులంబుగ వెన్నెల నిట్టవోడిచె. విక్ర. ౬. ౬౮.

గీ. కయ్యమిచ్చువాఁడును వీఁడె కాఁగఁబోలు. హరి. ఉ. ౭. ౧౦౭.

కాక. అవ్య. (అగుధాతువుయొక్క వ్యతిరేకక్త్వార్థకరూపము) ౧. కలుగక సంభవింపక చాలక మొదలగు నర్థముల నిచ్చును. (చూ. అగు.)

౨. వికల్పమును (పక్షాంతరమును) దెలుపును.

క. దాకొని ఖడ్గాఖడ్గినో, కాక కచాకచినో బాణకాళలమునవో, నీ కెద్ది యిష్టము... రామా. ౫. ౧౪౯.

పీ. ... కాక యనఁగ నుతార్థ మొసఁగు. ఆం. భా. ౩. ౭౨.

౩. 'కాని' అనునర్థము నిచ్చును.

మ...పురావిహితకర్మంబెట్టిదో కాక ల,క్షణకాలుష్యము రాజయక్ష్మమును జక్కంబెట్ట లేఁడయ్యెడుఁగా. నైష. ౮. ౧౮౫.

౪. 'అంతమాత్రమేకాని' అనుఅర్థమును [illegible]లుపును.

సీ.కమలించెఁ గాక యంగజవిరోధిశిరోధిఁ దలకెక్కఁ జాలెనే హాలహలంబు,క్రాఁచెఁగాక పయోధికాండప్రకాండంబుఁ బైకిఁ [illegible]ంగించెనే బాడబంబు. వసు. ౪. ౨౯.

౫. 'తక్క' అనుఅర్థమును దెలుపును.

క. నిర్బంధము దుర్మానము,దుర్బుద్ధికిఁ గాక తగునె దుర్యోధన...భార. ఉద్యో. ౩. ౩౨౩.

గీ. నీవు నలునకుఁ జేర్మితో దేవి వైనఁ,గాక నీస ముజ్జ్వలరూప... లక్షణావళు లవి సఫలంబు లగునె. భార. అర. ౨. ౨౦.

ఉ. ... నేనె కా,కెవ్వరు నీకుఁ బ్రాణపద మేటికి దాఁచెదవే తలోదరీ. విజ. వి. ౩. ౩౧.

౬. ఆశీర్వాదమును దెలుపును.

క. ... ఓ,కుటిలాలక నీకు మగఁడు కోరినకోర్కుల్,ఘటియించుఁ గాక...పారి. ౨. ౨౬.

౭. 'కానిమ్ము' అను నర్థము నిచ్చును.

ఆ. అనిన నట్లకాక యని సర్వసేనాధిపత్యభారపట్టబంధమునకు,నియ్యకొనియె భీష్ముఁడు... భార. ఉద్యో. ౪. ౧౫౫.

౮. శాపమును దెలుపును.

(వ్యవ) వాఁడు చచ్చుఁగాక.

౯. ప్రతిజ్ఞానిశ్చయాదులను దెలుపును.

గీ...ఆతండు మూల మీపోని కెల్లఁ,గాన నాతని సాధింతుఁ గాక యేను. భార. ఉద్యో. ౪. ౨౮౪.

క...సంధ్యాసమయం,బింతట నేఁటికి నని సా,లింతముగా కింకఁ బోర రెప్పెన యుచ్చే. భార. భీష్మ. ౨. ౩౪౦.

౧౦. కామచారానుజ్ఞను దెలుపును.

గీ. ప్రౌఢిఁ బరికింప సంస్కృతభాష యండ్రు,పలుకునుడికారమున నాంధ్రభాష యందు,రెవ్వ రే మన్న నండ్రుగా కేల కొఱఁత,నాకవిత్వంబు నిజము కర్ణాటభాష. భీమ. ౧. ౧౫.

సీ...ఇట్లుయించుట చాలక యింక నిలిపి,వానినే మడిగె దెవ్వఁడు గాక నీ కేమి యిది కాకదంతపరీక్ష సుమ్ము. కళా. ౩. ౨౭౨. (ఎవ్వఁడు గాక=ఎవ్వఁడైన నగుఁగాక.)

జ: కాకున్నె, కాపేం.

కాక. సం. వి. ఆ. స్త్రీ. ౧. కాకనాస,కాకిదొండతీ. ౨. కాకోలి, కాకుకొల్లితీ. ౩.కాఁచి,కాకమాచితీ ౪. కాకోదుంబరిక, తుక్కమేడితీ. ౫. వెలమసంది, కాకజంఘుతీ. ౬. గుంజ, గురివెందతీ.

కాకకల. సం. వి. ఆ. స్త్రీ. కాకిదొండతీ.

కాకఘ్ని. సం. వి. ఈ. స్త్రీ. పెద్దకానుగుతీ.

కాకచించ. సం. వి. ఆ. స్త్రీ. గుంజ, గురివెందతీ.

కాకచించి. సం. వి. ఇ, ఈ. స్త్రీ=కాకచించ.

కాకచ్ఛదము. సం. వి. అ. పుం. ౧-కాకిఱెక్కలవంటి ఱెక్కలు కలది- ఖంజనపక్షి, కాటుకపిట్ట. ౨. కాకిఱెక్క.

కాకజంఘు. సం. వి. ఆ. స్త్రీ. ౧. కాకిదొండతీ. ౨. వెలమసందితీ.

కాకజంబుక. సం. వి. ఆ. స్త్రీ. జలజంబువు, కాకినేరేడుతీ.

కాకజంబుకము. సం. వి. అ. పుం. భూమిజంబువు, నేలనేరేడుతీ.

కాకజంబువు. సం. వి. ఉ. స్త్రీ. భూమిజంబువు, నేలనేరేడుతీ. ఊ. స్త్రీ.జలజంబువుతీ. (వాచ.)

కాకజాతము. సం. వి. అ. పుం. ౧. కోయిల. (విల్యమ్సు) ౨. కాకులగుంపు.

కాకణము. సం. వి. అ. న. మహాకుష్ఠభేదము.

కాకణి. సం. వి. ఈ. స్త్రీ. ౧. ఏకకపర్దము, ఒక్క

గవ్వ. ౨ ఇరువదిగవ్వలవిలువ గలనాణెము. ౩.పణములో నాల్గవభాగము. ౪. మాషమునందు నాల్గవభాగము. ౫. మానదండమునందు నాల్గవభాగము. ౬.పాదుక.(శ.ని,వై.ని.) ౭.మానదండము, కొలతకఱ్ఱ. (మే. ని.)

కాకతాళీయము. సం.విణ. (అ. ఆ. అ.) ఆకస్మిక సంభవము, అవితర్కితముగా కలిగినది. వి.అ. న. ఒకానొక న్యాయము. (చూ. న్యాయము.)

కాకతిందుకము. సం.వి.అ.పుం. కాకితుమికి, నల్లతుమికి.

కాకతిక్త. సం. వి. ఆ. స్త్రీ. ౧.కాకిదొండి. ౨.గుంజ, గురివెంది.

కాకతుండఫల. సం.వి.ఆ.స్త్రీ. కాకిదొండి.

కాకతుండము. సం.వి. అ.పుం. ౧.కాలాగురువు. ౨.కాకాళము, బాకా. ౩. బాణవిశేషము.

కాకతుండి సం. వి. ఈ. స్త్రీ. ౧. రాజరీతి, ఒకవిధమగు ఇత్తడి. ౨. కాకిదొండి.

కాకతుండిక. సం.వి.ఆ.స్త్రీ. గుంజ, గురివెంది.

కాకదంతగవేషణము. సం. వి. అ. న. ఒకానొక న్యాయము. (చూ. న్యాయము.)

కాకధ్వజము. సం.వి.అ.పుం.బడబాగ్ని.(త్రి.ని.)

కాకనామము. సం. వి. న్. పుం. బకవృక్షము.

కాకనాస. సం.వి.ఆ. స్త్రీ. కాకిదొండి.

కాకనాసము. సం.వి.అ.పుం. వికంటకము, ఒకజాతిదూలగొండి.

కాకనాసిక. సం.వి.ఆ స్త్రీ. ౧.కాకిదొండి.౨.రక్తత్రివృత్తు, ఎఱ్ఱతెగడి.

కాకనిద్ర. సం. వి. ఆ. స్త్రీ. స్వల్పనిద్ర, గాఢముకానినిద్ర.

కాకనీల. సం. వి. ఆ. స్త్రీ. జలజంబువు.

కాకపక్షము సం.వి.అ.పుం. ౧. కాకిఱెక్క. ౨. పిల్లలకుండెడిజుట్టు, బాలశిఖ. (హలా. ని, వై. ని - కాకిఱెక్కవలెనుండుకర్ణపార్శ్వస్థకేశభేదము, జుల్ఫా - వాచ.)

కాకపదము. సం.వి.అ.పుం రతిబంధభేదము.వ.౧. కాకియడుగుకొలఁది, కాకపదతుల్యపరిమాణము. (కాకపదమాత్రపుశిఖ యుంచుకొనవలయు నని స్మృతులందు విహితము) ౨. గ్రంథములు వ్రాయునపుడు బంతినడుమ విడిచినదానిని సూచించునట్టికాకపదాకార మగుగుఱుతు. (ఇది హంసపాదమువంటిది - వాచ.) ౩. వజ్రదోషము.

ఆ. నడుమ నడ్డనిడుపునల్లనిరేఖలు,గలిగె నేని వది
యుఁ గాకపదము, వలదు విలువ నిట్టివజ్రం
బుఁ దాల్చిన,జముఁడుఁ దిట్టినట్లు చచ్చు నిజ
ము. రత్న. ౨౬, ౨౭.

కాకపర్ణి. సం. వి. ఈ. స్త్రీ. ముద్గపర్ణి,పిల్లపెసరి.

కాకపాణి. సం. వి. ఇ. న. మౌక్తికమణిదోషము.

సీ. పొరలు పైమూఁ దున్న నరయఁ ద్రివృత్తం
బు ఘననీలవర్ణంబు కాకపాణి. రత్న. ౫౦.

కాకపీలుకము. సం. వి. అ. పుం. కాకెందువు, కాకితుమికి.

కాకపుచ్ఛము. సం. వి. అ. పుం- కాకితోఁకవంటితోఁక కలది - కోకిలము.

కాకపుష్టము. సం. వి. అ.పుం.(-కాకులచేఁ బోషింపఁబడునది - ఆఁడుకోయిల తనగ్రుడ్లను బొదుగుకొనలేక కాకిగూఁటిలో నున్నగ్రుడ్లను దీసివేసి తనగ్రుడ్లను ఆగూఁటిలో నుంచి కాకిచే పొదిగించును) కోకిలము.

కాకపుష్పము. సం. వి. అ. న. గంధపర్ణము.

కాకపేయము. సం. విణ. (అ. ఆ. అ) ౧-కాకి త్రాగఁ దగినది - పూర్ణోదకముచేత ప్రశస్తమైనది. (నద్యాది) ౨-కాకులే త్రాగఁ దగినది - స్వల్పోదకము కలది. (నద్యాది)

కాకఫలము. సం. వి. అ. పుం-కాకులకు ప్రియమైనపండ్లు కలది-నింబవృక్షము, వేముఁ.

కాకబలి. సం. వి. ఇ. పుం. కాకులకు ఇడునట్టిఅన్నాదిబలి.

కాకభాండి. సం. వి. ఈ. స్త్రీ. మహాకరంజము, నిప్పువన్నెకానుగుఁ.

కాకభీరువు. సం. వి. ఉ. పుం-కాకులకు భయపడునది-పేచకము, గ్రుడ్లగూబ.

కాకమద్గువు. సం. వి. ఉ. పుం. దాత్యూహము, కూకుడుగుండెపక్షి.

కాకమర్దము. సం. వి. అ. పుం. మహాకాలవృక్షము.

కాకమల్లి. సం. వి. ఈ. స్త్రీ. అడవిమల్లెఁ.

కాకమాచి. సం. వి. ఈ. స్త్రీ. కాఁచిఁ.

కాకమాత. సం. వి. ఋ. స్త్రీ. కాకమాచి, కాఁచిఁ.

కాకము. సం. వి. అ. పుం. ౧. కాకి. ౨. శిరోవక్షాళనము, (కాకివలె) తలనుమాత్రము నీట ముంచి చేయుస్నానము. ౩. మానభేదము. ౪. ఒకద్వీపము. న. ౧. కాకులసమూహము. ౨. సురతబంధవిశేషము. ౩. ఇంచుకజలము.

కాకముద్గ. సం. వి. ఆ. స్త్రీ. ముద్గపర్ణి, కాకిపెసర, పిల్లపెసరఁ.

కాకయవలు. సం. వి. అ. పుం. బ. నిష్ఫలతృణధాన్యము, తండులశూన్యధాన్యము.

కాకరుహా. సం. వి. ఆ. స్త్రీ. వందావృక్షము.

కాకరూకము. సం. వి. అ. పుం. ౧. గ్రుడ్లగూబ. ౨. కపటము, దంభము.

కాకరూకుఁడు. సం. విశే. (అ. ఆ. అ) ౧. భీరువు, పిఱికివాఁడు. ౨. దిగంబరుఁడు, దిసమొలవాఁడు. ౩. దరిద్రుఁడు, బీదవాఁడు. వి. అ. పుం. స్త్రీజితుఁడు, భార్యకు వసుఁడైనమగఁడు.

కాకలకము. సం. వి. అ. పుం. గొంతుకపోఁక, గొంతుముడి. (కల్ప)

ఉదా: ఓష్ఠప్రభృతికాకలకపర్యంతం. (వ్యాక)

కాకలము. సం. వి. అ. పుం. ద్రోణకాకము, మాలకాకి. న. గొంతుముడి. (త్రి. ని.)

కాకలి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. ౧. సూక్ష్మమును మధురమును అస్ఫుటమును అగుధ్వని. ౨. మనుష్యులు నిద్రించుటను నిద్రింపమిని దెలిసికొనుటకై దొంగ లుపయోగించుసన్ననిరవళి గలవాద్యవిశేషము. (విల్యమ్సు.) ౩. గుంజ, గురివెందఁ. (వాచ)

కాకలీద్రాక్ష. సం. వి. ఆ. స్త్రీ. లఘుద్రాక్ష, చిన్నద్రాక్ష, కిసిమిసిఁ.

కాకలీరవము. సం. వి. అ. పుం-సన్ననిఅవ్యక్తమధుర మైనధ్వని కలది-కోయిల.

కాకవంధ్య. సం. వి. ఆ. స్త్రీ. (కాకివలె) ఒకమాఱే ప్రసవించి పిదప గొడ్డురా లయినస్త్రీ.

కాకవల్లభ. సం. వి. ఆ. స్త్రీ. జంబూభేదము.

కాకశింబి. సం. వి. ఈ. స్త్రీ. కాకితుండి, కాకిదొండఁ.

కాకశీర్షము. సం. వి. అ. పుం. బకవృక్షము.

కాకస్త్రీ. సం. వి. ఈ. స్త్రీ. బకవృక్షము. (వాచ)

కాకస్ఫూర్జము. సం. వి. అ. పుం. కాకతిందుకము, కాకితుమికిఁ.

కాకాంగి. సం. వి. ఈ. స్త్రీ. కాకజంఘ, కాకిదొండఁ.

కాకాంచి. సం. వి. ఈ. స్త్రీ. కాకజంఘ, కాకిదొండఁ.

కాకాండము. సం. వి. అ. పుం. మహానింబము, పెద్దవేముఁ.

కాకాండి. సం. వి. ఈ. స్త్రీ. మహాజ్యోతిష్మతి, పెద్దమాలెఁ.

కాకాండోల. సం.వి.ఆ.స్త్రీ. కోలశింబి, దూలగొండి†.

కాకాక్షిగోళకన్యాయము. సం. వి.అ. పుం. ౨ కాకాక్షన్యాయము. (చూ. న్యాయము.)

కాకాదని. సం.వి.ఈ.స్త్రీ. ౧. గుంజ, గురివెంద†. ౨. శ్వేతగుంజ, తెల్లగురివెంద†.

కాకారి. సం.వి.ఇ.పుం. గ్రుడ్లగూబ.

కాకి. వి. (సం.కాకః. క. కాకి. త. కాక్కై.) వాయసము, కాకము.

గీ. పండ్లు వేర్వాసి కదలు చూపకయమున్న, కాకి
కడకంటిపైచూపు రాకమున్న, కాలు సే
యాడుశతియంద కదలవలయుఁ, దీర్ఘసేవకు
దేహ మస్థిరము గాన. కాశీ. ౩. ౭౪.

సీ. కాకిపిట్టకుఁ జాలఁ గడ లేనిబ్రదుకిడి ...
నీలా. ౧. ౧౧౧.

సీ. ... వాయసంబు కాకి నాఁ దగు. ఆం.భా. ౨. ౯౩.

విణ. నీచము, అల్పము. (ఉదా: కాకిబంగారు, మొ-బ్రా)

జ: కాకికలువ, కాకిచావు, కాకిచిప్ప, కాకిచెఱకు, కాకితీపు, కాకితుమ్మికి, కాకితూకి, కాకిదొండ, కాకినేరేడు, కాకిపెంపుడు, కాకిపెసర, కాకిబంగారు, కాకిబాతు, కాకిబేగడ, కాకిమేడి, కాకిఱెక్కలు, కాకిఱెల్లు, కాకివెదురు, కాకిసామ్ము.

కాకి. సం.వి.ఈ.స్త్రీ. ౧. ఆఁడుకాకి. ౨. వాయసీలత. ౩. కాకోలి, కాయకొల్లి†.

కాకికలువ. వి. (√కాకి) అల్లిపువ్వు, కాకోత్పలము†. (శ.ర.)

కాకిచావు. వి. (√కాకి-క.కాకిసావు) దిక్కుమాలినచావు, అగతికమరణము. ('అకస్మికమరణము' శ. ర, బ్రా.)

కాకిచిప్ప. వి.(√కాకి) శంబూక, నీటిగుల్ల, కప్పచిప్ప.

క. అప్పుడు చూచిన నేమని, చెప్పుదు నక్కడలి
కాకిచిప్పలు నినుముం, గుప్పలుఁ దెప్పలుఁ
జిప్పలుఁ, గప్పలుఁ జొక్కంగ దుమ్ము గ్రమ్ము
చు నుండెన్. యయా. ౩. ౨౯. ఆం.భా. ౧.
౧౬౧. హంస. ౪. ౧౭౬.

కాకిచెఱకు. వి. (√కాకి) శరము, తృణవిశేషము.

సీ. కాకిచెఱకనంగఁ గను మన శర మగు ...
ఆం. భా. ౨. ౬౫.

కాకిణి. సం.=కాకణి. (కల్ప, వాద, విల్క్యమ్స.)

కాకితము=కాగితము, కాగిదము. వి. (సం. కాగదమ్. క. కాగద. త. కాకితం. హిం. కాగజ్.) వ్రాయుట కుపయోగించుపత్త్రవిశేషము.

ఉ. ...పారసిభాష వ్రాసినం, గన్నులపండువై
యమరుఁ గాకితమందలివర్ణపద్ధతుల్. భీమ.
౧. ౬౩.

సీ. ఘుట్టితపటంబు వెలయును గడిత మనఁగ, వెల
యుఁ గాకిత మనఁగఁ దద్భేదసంజ్ఞ. ఆం.భా.
౨. ౧౭౭.

కాకితీపు. వి. (√కాకి) మూర్ఛావిశేషము, అపస్మారము, కాకిసామ్ము. (శ. ర, చి. ని.)

కాకితుమ్మి(మి)కి. వి. (√కాకి) నల్లతుమికి, కాకతిందుకము†. (శ. ర.)

కాకితూకి=కాకితుమ్మికి.

సీ. కాకితూకందుగు కానుగు వరగోఁగు...హం
స. ౪. ౧౧.

కాకిదొండ. వి. (√కాకి) కాకతుండి†.

గీ. కాకిదొండ యనం జనుఁ గాకబింబి. ఆం.
భా. ౨. ౬౦.

కాకినేరేడు. వి. (√కాకి) నేలనేరేడు, కాకజంబువు†.

సీ...కాకి, నేరే డనఁగ నక్కనేరే డనఁగ నేల
నేరే డనఁగ జన్ను నారహిఁ గను, భూజం
బునామంబు...ఆం. భా. ౨. ౪౬.

కాకిపెంపుడు. వి. (కాకి + పెంపుడు) పరభృత ము, కోయిల.

ద్వి. కలకుఁ బెంజెలకువిల్కాని డాకలకు, మొల కుఁబల్గాకిపెంపుడులకూఁకలకు. ద్వి.తి. సా. ౧. ౧౨ పా. ౬ పం.

కాకిపెసరు(ర). వి. (√ కాకి) పిల్లపెసర, కాక ముద్గీ.

గీ. పిల్లపెసరనఁగాఁ గాకిపెసరనఁ దగుఁ గాక ముద్గాఖ్య...అం. భా. ౨. ౫౯.

బ. (కాకిపెసలు.) క్షుద్రముద్గములు, పిల్లపెసలు.

సీ. కాకిపెసరు నాఁగఁ గనుపట్టు క్షుద్రముద్గము ...అం. భా. ౨. ౨౩౫.

కాకిబంగారు. వి. (√ కాకి) అభ్రకము.(పీతాభ్ర కము-శ. ర.)

గీ. కాకిబంగారనంగ బేగడ యనంగ, నభ్రక ము దోఁచు...అం. భా. ౨. ౨౭౮.

కాకిబాతు. వి. (√ కాకి) ఒకవిధమైనఅడవిబా తు. (శ. ర.)

కాకిబేగడ=కాకిబంగారు.

ద్వి. కాకిబేగడబొట్టు కంచుమట్టియలు, నైకడ సంకుటుంగరమును గలిగి. ద్వి. పరమ. ౪. ౩౨౩ పా. ౧౪ పం.

కాకిమేడి. వి. (√ కాకి) కాకోదుంబరిక, బమ్మ మేడీ. అం. భా. ౨. ౪౨.

కాకిరెక్కలు. వి. బ. (√ కాకి) ధాన్యవిశేషము.

సీ. రెక్కపాలలు కాకిరెక్కలు పుష్పమంజ రులు సీతాభోగసరులు గౌరి,కుంకుమలు... హంస. ౪. ౧౨౯.

కాకిరెల్లు. వి. (√ కాకి) ఒకజాతిరెల్లుగడ్డి. (దీని పుల్లలను చెక్కి వ్రాయుట కుపయోగింతురు.)

కాకివెదురు. వి. తృణవిశేషము. హంస. ౫. ౪౪.

కాకిసొమ్ము=కాకితీపు (శ. ర.)

కాకు. విణ. ౧. వ్యర్థము.

మత్త...నిను వేఁడుకార్యముఁ గాకు చేయక చేయుమీ. మైరా. ౧. ౭౨.

౨. చెల్లాచెదరు, చిందఱవందఱ.

క. ఆకులునై కాకులవలెఁ,గాకై చనఁ జొచ్చి రెల్లకడలకు నసురుల్. రామా. ౬. ౨౫౧.

౩. కళాహీనము.

ద్వి. వైకుంఠనగరంబు వనజారికరము, సోఁకని కుముదంబుఁజోఁకఁ గాకయ్యె. విష్ణు. పూ. ౨. ఆ. (శ. ర.)

వి. ౧. గాసి, బాధ.

క. కాకులలోఁ గోకిలములు, కాకులఁ బడ లేక గులముఁ గలయఁగఁ బవనుం,డాకులపా టొ నరింపఁగ, నాకులపా టయ్యె విరహు లగు లోకులకున్. ద్వా. ౭. ౯.

౨. నింద; అవమానము. (చూ. కాకుచేయు.)

జ: కాకుఁదనము, కాకుచేయు, కాకుపడు.

కాకుఁడు. సం. వి. అ. పుం. ౧. అతిధృష్టుఁడు. (కల్ప) ౨. కుంటివాఁడు. (విల్సన్సు.)

కాకుఁదనము. వి. (√ కాకు) దుశ్చేష్ట, దుండ గము.

ఉ...తల్లి బాష్పకలికాతరళీకృతలోచనాంతయై, కాకుఁదనంబు సేసెఁ గొడుకా యిఁక నేమ న నేర్తుఁ గోడలిన్. వేం. పంచ. ౪. ౪౨౯.

కాకుచే(సే)యు. స. క్రి. (√ కాకు) ౧. నిం దించు; అవమానపఱుచు.

క. పరతత్త్వ మెఱుఁగ కూరక, పరమర్షులతోడ నేన పరముఁడ ననుచున్, సుర లెల్లఁ గాకు సేయఁగ, దురహంకృతిఁ బలుకఁ దగునె తో యజగర్భ. కాశీ. ౫. ౭౭.

గీ. పిటికిప్రాణులఁ బొరిగొనుబిరుదుమగఁడ, వ గుదు నీ పని యెంచంద మొగముమీఁదఁ, జ ప్పటలు వట్టి యాతఁడు జమునిలాఘు, చేవ

యును బొల్లు గాఁ గాకుచేసి విడిచె. హరి. పూ. ౪. ౧౫౫.

సీ. బిగువుఁజన్నులయొప్పు పృథులాబ్జకోరకకరి
కుంభములనైనఁ గాకుసేయు. పరమ. ౨. ౩౭.
(ఇట ఔపమ్యవాచకము.)

౨. అణఁచు.

సీ. కాదంబనికురుంబకలితమై ప్రవహించుకాళిం
దిగర్వంబుఁ గాకుసేసి. మనుచ. ౩. ౧౯.

సీ. ఒక టిచ్చి తోన వేఱొకటిఁ గోరినయట్టి
కానీనుగర్వంబుఁ గాకుచేసి. చంద్రా. ౧. ౨౧.

౩. బాధించు; హింసించు.

ద్వి. కలికి పైఁబడి తద్దఁ గరఁగించునిన్నుఁ, గాకున్న నెన్నైనఁ గల్లలు గూర్చి, కాకుచేయును రాజుగారితోఁ జెప్పి, నీవు నెమ్మనితో నిలిచితి వేని, పావురాయులు లక్ష పదివేలు గలవు. ద్వి. తి. సా. ౧. ౬ పా. ౧౨ పం.

కాకుత్స్థుఁడు. సం. వి. అ. పుం. కకుత్స్థవంశపు రాజు.

కాకుదము. సం. వి. అ. న. తాలువు, దవుడ.

కాకున్నె. అవ్య. (కాక + ఉన్నె) నిశ్చయమును దెలుపును.

ఆ. అడవిఁ దన్నుఁ బాసి యరిగిన నలిగి కా,కున్నె యిట్లు సేయ నువిద గడఁగె. భార. అర. ౨. ౧౬౪. (అలిగి కాకున్నె = అలిగియే.)

కాకుపడు. అ. క్రి. (√ కాకు) వ్యాకులపడు, కలఁత నొందు.

క. చీకటికాటుకపిట్టలు, కాకుపడన్ భాస్కరుండు కరజాలకము,ల్వ్రేఁక నిగిడింపఁ దారలు, వ్యాకులతం దారె ఖగము లగుటన్ ధీరిన్. కళా. ౪. ౧౨౭.

సీ. మొల్లనినగవుల మేనులు మఱపించి కడుజాణ
మాటలఁ గాకుపఱచి. భాగ. ౮. ౩౧౮.

కాకుభము. సం. విణ. (అ. ఈ. అ) దిక్కునకు సంబంధించినది.

కాకువు. సం. వి. ఉ. స్త్రీ. ౧. శోకభయాదులచేత కలిగెడు ధ్వనివికారము. ౨. జిహ్వ, నాలుక. (కల్ప)

కాకేందువు. సం. వి. ఉ. పుం. కాకితుమికి.

కాకేక్షువు. సం. వి. ఉ. పుం. కాశముకి. (త్రి. ని, నా. ని.)

కాకేమి. అవ్య. (కాక + ఏమి) మఱియొకదాని లేమిని దెలుపును, ఏవకారార్థకము.

వ. అవ్వృషభగోమయభక్షణంబున నైనయశుచి
భావంబునం గాకేమి యప్పరమపవిత్రత
మదీయదృష్టిగోచర గాకున్నదయ్యె. భార.
ఆది. ౧. ౯౭. (అశుచిభావంబునం గాకేమి = అశుచిభావముననే.)

కాకేష్టము. సం. వి. అ. పుం. కాకులకు ఇష్టమైనది-నింబము, వేముకి.

కాకోదరము. సం. వి. అ. పుం. ఉదరముతో కుటిలముగా నడచునది-పాము.

కాకోదుంబరము. సం. వి. అ. పుం. కాకిమేడి, బమ్మమేడికి.

కాకోదుంబరిక. సం. వి. ఆ. స్త్రీ. = కాకోదుంబరము.

కాకోలము. సం. వి. అ. పుం. ౧. ద్రోణకాకము, మాలకాకి. ౨. సర్పము. ౩. అడవిపంది. పుం. న. విషభేదము. న. నరకభేదము.

కాకోలి. సం. వి. ఈ. స్త్రీ. కాయకొల్లికి.

కాకోలుఁడు. సం. వి. అ. పుం. కుమ్మరి. (వాచ)

కాకోలూకిక. సం. వి. ఆ. స్త్రీ. కాకికిని గ్రుడ్లగూబకును గలసహజవైరము.

కాక్షము. సం. వి. అ. న. (కోపాదులవలని) కుచ్చితపుచూపు. పుం. కడకంటిచూపు.

కాక్షి. సం. వి. ఈ. స్త్రీ. ౧. తువరిక, తొగరికి. ౨. సౌరాష్ట్రమృత్తిక, తొగరిమన్ను. (మే. ని-

ఇది పరిమళించును. దీనిని గోపీచందన మందురు.)

కాగదము. సం. వి. అ. న. కాగితము.

శ్లో. భూర్జే వా వసనే రక్తే క్షౌమే వా తాల
పత్రకే, కాగదే వాష్టగంధేన... విలిఖ్యధా
రయేన్నరః. (మంత్రకల్పద్రుమము.)

కాగము. సం. వి. అ. పుం-కా అనిధ్వనిచేయునది-కాకము, కాకి.

కాగితము=కాకితము.

గీ. ప్రాణనాయక యిదె చూడు పతులఁ గూడి,
పాయకుఁ డటంచు సతులకుఁ బల్కుఁ దేజి,
పాదుషా హుళికా చేసి పంపుకాగి,తంపుఫర
మానువోలె సుధాకరుండు. దశా. ౩.౪౫.
ఇందు. ౫. ౯.

కాగిదము=కాకితము. (చి. సి, శ్రా.)

కాగిన. వి. మత్స్యవిశేషము. (శ. ర, శ్రా.)

కాచనకి. సం. వి. న్. పుం. వ్రాఁతప్రతి.

కాచనము. సం. వి. అ. న. కచేలము, వ్రాసినకాగితములను గాని వ్రాఁతప్రతులయాకులను గాని బంధించెడు దారము మొదలైనపుస్తకాదిబంధనము. (విల్యమ్సు.)

కాచమణి. సం. వి. ఇ. పుం. గాజుపూస.

కాచమలము. సం=కాచలవణము.

కాచము. సం. వి. అ. పుం. ౧. గాజుమన్ను. ౨. గాజుపూస. ౩. శిక్యము, కావడియుట్టి. ౪. త్రాసుచివరను దారములతో కట్టుఉట్టి. ౫. నేత్రరోగవిశేషము. ౬. కాను, అత్యల్పమగువిలువ గలఒకానొక నాణెము.

శ్లో. కాచాయ నీచం కమనీయవాచా, మోచా
ఫలస్వాదుముచా న యాచే, దయాకుచేలే
ధవదత్కుచేలే,స్థితేకుచేలే శ్రితయాకుచేలే.

న. గాజుప్పు, చౌటియుప్పు.

కాచలవణము. సం. వి. అ. న. గాజుప్పు, సౌవర్చలవణము, చౌటియుప్పు.

కాచసంభవము. సం. విశే. (అ. ఆ. అ.) గాజువలనఁ బుట్టినది. వి. అ. న=కాచలవణము.

కాచస్థాలి. సం. వి. ఈ. స్త్రీ. ౧. గాజుపాత్ర. ౨. ఫలేరుహా, కలిగొట్టుకి.

కాచాక్షము. సం. వి. అ. పుం. బకభేదము, ఒకజాతికొంగ.

కాచి(చే)కోలు. వి. (√ కాచుకొను) కాచికొనుట, రక్షించుకొనుట.

చ. ఇది దగ దంచు నడ్డపడునంతకు నేరక సభ్యు
లందఱుఁ,మది మది నున్నయట్టియెడ మాని
నికిం దనుఁ దాన కాచికో, లొదవినదానఁ
జేసి సభ నొచ్చెము దక్కెనఁ బాండునంద
నుల్,బ్రదికిరి గాకయయ్యెడరు రాచకొమా
రుల కోర్చునట్టిదే. భార. ఉద్యో.౧.౩౪౯.
(చి. ని. పా.) భార. ద్రో. ౪. ౧౬౬.

కాచిఘము. సం. వి. అ. పుం. ౧. ఎలుక. ౨. బంగారు. (మే. ని.)

కాచిఘుఁడు. సం. వి.అ.పుం. ఛేమండుఁడు, తలిదండ్రులు లేనిబిడ్డఁడు. (మే. ని.)

కాచితము. సం. విశే. (అ. ఆ. అ.) కావడియుట్టియందుంపఁ బడినది. (కుండ లోనగునది.)

కాచు^{1}. అ. క్రి. ప్రతీక్షించు, ఎదురుచూచు.

ఉ. ...అశచీ,కాంతుఁడు గాచినాఁడు కుతుకం
బున నీదుకటాక్షవీక్షకున్. దశా. ౭. ౭౬.

(కాచినాఁడు:-కాచుకొనియున్నాఁడని భావము.)

స. క్రి. (త. క. కా.) ౧. కాపాడు, రక్షించు.

ఆ. గాడ్పుచూలి పిఱుఁదు గావంగ నర్జును,నొర్వ
నమరులైన నోవ రాజ. భార.ఆది. ౯.౨౩.

ఆ. ఏను గలుగ నెఱవ సేటికి సేనలఁ,గాతు నీవు
మెచ్చఁ గౌరవేంద్ర. భార. ఉద్యో. ౪.
౨౧౩.

క...మముఁ, గావుము ప్రోవుము...హరి. పూ. ౯. ౨౩౭.

౨. మన్నించు, క్షమించు.

ఉ...దూతలు సేరక యాడినప్పుడుం, గాతురు దప్పు విశ్వనయకార్యధురంధరు లైనభూపతుల్. కాశీ. ౬. ౨౨౩.

క. ఆచోళనృపవరేణ్యుఁడు, వాచంయమవరునిఁ జేర వచ్చి మునీంద్రా, నాచేసినయపరాధము, గాచి ననుం గావవయ్య కరుణాజలధీ. వి. ప్ర. ౫. ౭౧.

౩. ఆఁపు.

ఉ. ద్రోవది ... మనంబునఁ బొంగువిషాదరోషముల్, గావఁగ లేక బాష్పములు గ్రమ్మఁగ దిగ్గన లేచి యార్తయై. భార.ఉద్యో.౩.౧౧౪.

ఉ. కట్టకుఁ గాపుగా నిదుర గావఁగఁ జాలెడివారిఁ గొండఱం, బెట్టుచు...భా. రా. యు. ౨౫౭.

నోరుకాచు=౧. రహస్యముగా నుంచు, (రహస్య విషయము) చెప్పకుండ నుండు.

ద్వి. చేరి నీ కొకమాటఁ జెప్పవచ్చితిని, నోరు గాచెద నన్న నుడువుదు నీకు. ద్వి.హరిశ్చ. ఉ. ౧౦౩౨ పం.

౨. పథ్యము చేయు.

ఉదా:-నోరుకాచినఁ గాని వ్యాధి కుదురదు.

జ: కాచికోలు, కాచుకొను, కాపరి, కాపాడు, కాపించు, కాపు^{1}, కాపుకాఁడు, కాపుగడ, కాపెట్టు, కావలి, కావలికాఁడు, కావలివాఁడు.

కాచు^{2}. అ. క్రి. ౧. (కాయ కిణము, మొ.)పుట్టు, బయలుదేఱు.

(వ్యవ) ఆచెట్టున పదికాయలు కాచినవి.

ఆ మెకడుపున నాలుగు కాయలు కాచినవి.

రాపిడిచే చేతిమీఁద నొకకాయ కాచినది.

౨. బయలుదేఱినకాయలు గలది యగు.

మానిని. కాచి బెడంగుగఁ బండినయాసహకారములం గదళీఫలములం, జూచుచు...భార.ఆది. ౪. ౨౦.

౩. (ఎండ, మొ.) ప్రసరించు.

క. తలఁచిన డెందము గందుచు, బలికిన నోరెల్లఁ బొక్కఁ బ్రభ సూచిన కన్నులు గమురు నవఁగఁ బటుతర, విలయానలభాతి నెండ వేసవిఁ గాచెన్. కు. సం. ౬. ౯౭౨.

ఉ...హరియె కావలె నంచుఁ దపించె దూరకే, కన్నెతీఁగెంబు కాఱడవిఁ గాచినవెన్నెల సేసి యయ్యయో, నిన్నును ముంచె నీజనకునిం గుదియించినవెట్టి యిర్యోదన్. ఉ. రా. ౩. ౧౧౬.

స. క్రి. ౧. (కాయ కిణము మొదలగువానిని) కాంచు.

(వ్యవ) ఆచెట్టు పదికాయలు కాచినది.

వ...పెక్కువిధంబులఁ దమతమకై యొదవడని కావటిమోపులకతనం గంది కాయలు కాచి వంగినవలుఁదమూఁపులును...హరి. పూ. ౫. ౧౪౨.

(వ్యవ) నీ వెప్పుడు వత్తువో యని చూచి చూచి నాకన్నులు కాయలు కాచినవి.

౨. (ఎండ, మొ) కాయు, ప్రసరింపఁజేయు.

గీ. నిడుదత్రాళ్ళని బయల నెప్పుడుఁ దిరుగుచుఁ, బొసఁగ ముప్పొద్దు మువ్వేసములఁ జలఁగుచు, వెలుఁగు లెల్లెడఁ గాచుచు నలయునిర్ల, వేఁటకాఁ డప్పు డెంతయుఁ జేట మీఱె. అచ్చ. రా. అయో. ౪౨.

జ: కాపు^{2}.

కాచు(చి)కొను=కాచు^{1}.

అ. క్రి. (ప్రతీక్షించు)

వ. నలకూబరుశాపానుభవంబునకుం గాచుకొనియుండువానికి నీదుష్కర్మంబున సాధించినరాజ్యవైభవం బేమి కీర్తిసుకృతంబులకు సాధకం బయ్యెడు...కళా. ౪. ౧౬౬.

స. క్రి. (కాపాడు, రక్షించు.)

గీ. దోసమును నపకీర్తియుఁ దొలఁగఁబెట్టి,నాఁడు గురుఁ గాచుకొంటివి...విక్ర. 3.౧౨౯.

కాచూకము. సం. వి. అ. పుం. ౧. కోడి. ౨. చక్రవాకము, జక్కవ.

కాజలము. సం. వి. అ. న. ఇంచుకనీరు.

కాజి. వి. ఒకానొక చెట్టు.

సీ. యువజనరాగపయోరాసు లుప్పొంగ వెలిదమ్మికాజిపువ్వులు ముడుంగ. పారి. ౨. ౪౯. (శ. ర. పా-జాజిపువ్వులు. ముద్రి.)

కాట. వి. పులిసినయంబలి?

చ. కని సతిఁ బిల్చి యిక్కటిని గామిని చూచితె యెన్నఁ డిప్పురి,న్గనుఁగొనుపంది గా దిది దినంబును గంజియుఁ గాట వోసి పెం,చిన నిట నుండు నంచుఁ బతి చెప్పిన సంతస మంది దాని నొ,య్యన దరిఁజేరఁ బిల్చి పులియంబలి యించుక వోసె మూఁకుటన్. చెన్నబ. ౨. ౨౬.

కాటకము. వి. కఱవు, క్షామము. (శ. ర.)

కాటము. సం. వి. అ. పుం. కూపము, నూయి.

కాటా. వి. (హిం. ఖాటా) పెద్దత్రాసు. (శ. ర.)

కాటికాఁడు. వి. పక్షివిశేషము.

సీ.వంగపండు పికిలి వామనపాలుకాఁ డుల్లంకి కాటికాఁడు పగడంపు, జట్ట... గీ. అనఁగ నిట్లని పక్షిభేదాఖ్య లలరు. ఆం. భా. ౨. ౯౭.

కాటిపాపఁడు. వి. (కాడు¹ + పాపఁడు) ౧. గొల్లవాఁడు.

ద్వి. కాటిపాపఁడు పసిఁ గాచుచు నుండె. బస. పు. ౪. ౩౧౭ పం.

౨. శ్మశానపుఁగావలివాఁడు.

ద్వి. నీ కింక గలిగిన నిష్ఠదలించి, మాకుఁ గైకొన రాదు మాదకు మిగులఁ, కాటలగంధి నీపలు కియ్యకొనఁగఁ,గాటిపాపని కేల కరుణ నీమీఁద. ద్వి. హరిశ్చ. ఉ. ౨౧౭౪ పం.

కాటిపాపలవాండ్రు. వి. బ. (√కాఁడు¹) జాలవిద్య చేసెడిఆటవికజనవిశేషము. (శ. ర, బ్రౌ.)

కాటిజే(ఱే)ఁడు. వి. (కాడు¹ + ఱేఁడు) మృగయులు మున్నగువారు కొలిచెడిశివరూపదేవత.

ఉ.అమ్మృగయుల్ వినోదగతి నందఱు నయ్యెడఁ గాటిఱేనికిన్,సమ్మతితోడఁ బూజ లిడి... ఇందు. ౨. ౬౧.

సీ. కాట్రేఁడ మెకములకదుపురాఁజేయుమీ జంక నొక్కటి నీకుఁ జేతి కిత్తు. యయా. ౨. ౩. (చండాలిమాట.) ఉ. నేఁడు కృతార్థులైరి జననీజనకుల్ ఫలియించెఁ బుణ్యముల్, నేఁడు పురాకృతంబు లవనీరుహమూలనివాసి యైన కా,ట్రేఁ డిలువేలు పొచు నొనరించె మనోరథసిద్ధిసంపదల్. శివరా. ౩. ౭౩.

కాటు¹. వి. (√కఱచు-క. కాటు. త.కడి) దంశము, కఱచుట; కఱచుటవలనఁ గలిగినగాయము, గంటి.

చ. చెలువలు మజ్జిమ్రానిపయిఁ జిల్కలు మూవిరమింప వానిము,క్కులు గని మజ్జిపండులని కోయఁగఁ బోయిన వారిహస్తముల్,దలిరులు సావి కీరములు దండడిఁ గుట్టిన ముగ్ధలందఱున్,గలగొని బాతి రోయివియు గాటుల మ్రానుచున్ భయంబునన్. కు. సం. ౯. ౩౧౬.

చ. ... మా,కఱచినకాట్లకున్ శిశువు కాయము తోలును నుగ్గదయ్యె...నృసిం. ౪. ౪౩.(శ. ర. పా.)

కాటు². వి. మాఁడువాసన.

సీ. మంటలకంకణంబున కద్దమేటికిఁ దంగేటి జుంటికిఁ దావ యేల,వెలికాటు గ్రమ్ముకూర

ల రుచుల్ గొన నేల పరు లెన్న నేల స్వభార్యగుణము. రామలిం. ౫౫.

కాటునీళ్లు = మాఁడిచినఓమము మున్నగువానిలో పోసిపొంగించిననీళ్లు.

(వ్యవ) ఓమపుకాటునీళ్లతో అజీర్ణవిరేచనములు కట్టును.

కాటుపో(వో)వు=కాటువాసన గలది యగు.

(వ్యవ) పాలు కాటువోయినవి.

కాటుక. వి. కజ్జలము, కంటి కుపయోగించు లేపన ద్రవ్యము.

ఉ. మంకెనపువ్వుమీఁదియళిమాడ్కి నృపాధ
రపల్లవోదరా,లంకృతి యైనదంతపదలాంఛ
నముం గని కన్నుఁగోనలం, దంకురితంబు లై
నదరహాసలవంబులు పద్మనేత్ర యి,ట్టింకులు
సేసెఁ బత్మములయీఱమిఁ గాటుకచిమ్మఁ
జీకటిన్. నైష. ౭. ౧౯౩.

చ. ఘనగతశంపఁ గంచ మిడి కాటుక దీర్చి...
ఆము. ౨. ౧౬.

కాటుకబరణి=అంజనకరండము. ప్రబంధ. ౬౪.

జ: కాటుకకొండ, కాటుకపట్టు, కాటుకపిట్ట, కాటుకరేకులు, కాటుకఱాయి, కాటుకతేకులపాము.

కాటుకకొండ. వి.(√కాటుక)అంజనాద్రి.

ఉ. కాటుకకొండఁ బోలు మెయికాంతి...దశా.
౩. ౧౭౫.

కాటుకపట్టు. అ. క్రి. (√కాటుక)నలుపుపాఱు, నల్లఁబడు.

క. బహుళజలప్లవమాన, ద్రుహిణాండము చెమ్మ
యుఁటికి రూక్షార్కవిభా,రహితతఁ గాటుక
పట్టెను,రవి చెడి యన వంధతమసరాసులు
బెరసెన్. మనుచ. ౩. ౧౭.

కాటుకపిట్ట. వి. (√ కాటుక) ఖంజనపక్షి, ఖంజరీటము. (కాటుకపిట్టలు సంభోగముకొఱకు ప్రాలివభూమిలో ధన ముండు నని ప్రసిద్ధి—చూ. వసు. ౩. ౧౦౭.)

సీ...కాటుకపిట్ట రువ్వాఫులుఁ గనఁ దనరు,ఖంజ
రీటాభిధ. ఆం. భా. ౨. ౯౧.

కాటుకరేకులు. వి. బ. (√ కాటుక) ధాన్యవిశేషము. ప్రబంధ. ౧౧౨.

కాటుకఱాయి. వి. (√ కాటుక) సౌవీరాంజనము. (శ. ర.)

కాటుకతేకులపాము. వి. (√ కాటుక) కాటుకవలె నల్ల నగుపొడలు గలయొకానొకపాము, పులిపెంజెర. (శ. ర.)

కాటులాడు. అ. క్రి. (√కాటు¹) కలహించు.

సీ. అసుఖదం బైనరాజ్యామిషంబునకుఁ గుక్క
లభంగిఁ దమలోనఁ గాటులాడి. భార. శాం.
౧. ౪౫.

కాట్రగడ. వి. కంపకోట. (శ. ర.)

కాఠిన్యము. సం. వి. అ. న. ౧. కఠినభావము, గట్టిగా నుండుట. ౨. దయలేమి, క్రూరత్వము. ౩. నైష్ఠుర్యము.

కాడు¹. వి. దే. (క. త. కాడు) ౧. అడవి, కాన.

సీ.నిరుపాధినిస్సీమనిర్నిబంధనవృత్తిగలమహాప్ర
తిభ యేకాటఁ గలసె. శివరా. ౨. ౧౦౯.

(ఏకాటఁగలసె=ఏయడవిలో కలసినది,ఏమైపోయినది.) హర. ౭. ౫౨.

౨. శ్మశానము, వల్లకాడు.

క. పొదపై నుండఁగ వారలు,పదుండ్రుచుం జూ
చి దాని భక్షింపంగా, మదిఁ గోరి చేరి చు
ట్టుం, బొదివినసమయమునఁ గాటిపొంతలె
రువునన్. భార. అను. ౩. ౨౧౦.

క. ఎంత గడించినఁ గూటికి, గెంకటివాఁ డైనఁ
గాటి కిందునిభాస్యా. కుచేల. ౧. ౭౭. ఆం.
భా. ౨. ౨౨౫.

౩. నాశము; చేటు, కీడు.

ఉ. ఏడుదినంబు లన్నమున కెడ్డము పుట్టినయంత మాత్రలో, నేడుచు చున్నవాఁడవు మునీశ్వర యేఁడును నీదుధీరతల్, పాడఱిపోయె నే శివునిభార్యకుఁ గాశికిఁ బుణ్యరాశికిం, గాడొనరింపఁ జూచెదవు కంతపుఁ గ్రోధము పెచ్చు రెచ్చఁగన్. భీమ. ౨. ౧౧౬. (కాడ యొనర్పఁ. చి. ని. పా- కాడు నొనర్ప. ముద్రి. పా.)

కాటికిఁ గాళ్లుచాఁచు = చావునకు సిద్ధముగా నుండు. ద్వి. హరిశ్చ. ఉ. ౧౦౫౭ పం.

జ: కాటిపాపఁడు, కాటిపాపలవాండ్రు, కాటిఱేఁడు, కాడుచేయు, కాడుపడు, కాడుపఱుచు, కాడుపాటు.

కాడు². అ. క్రి. కాఱు ?

ఉ. వాడినవక్త్రపంకజము...కాడినకన్నునీరు... కు. సం. ౧౧. ౬౨౬.

కాడుచేయు. స. క్రి. (√ కాడు¹) చీకాకుపఱుచు.

గీ. ఒక్కనదిపొంత గార్హస్థ్యయుక్తమైన, పుణ్యతప మాచరించుచుఁ బుణ్యజనులు, తారు బంధులుఁ దామరతంపరగుచుఁ, గూడియుండంగ నెంతయుఁ గాడుచేసి.

గీ. ఋషులవెంబడి సంరంభ మెసఁగ వచ్చి, తటిని నడుమ్రోవ వనములోఁ దపము సేయు, దైత్యమునులపుణ్యాశ్రమస్థలము సొచ్చి, పఱదఁ గొనిపోయె నింముసర్వస్వములును. భీమ. ౪. ౧౮౦, ౧౮౧.

కాడుప(డ్డ)డు. అ. క్రి. (√కాడు¹- త. కాడు పడు) ౧. నశించు; కనఁబడకపోవు.

చ. కరులు హయుల్ రథంబులును గాడ్పడెఁ జేడ్పడి కల్లసైనికుల్. ఉ. రా. ౨. ౪౬.

గీ. ఘనబిడాలంబుచేఁ బడి కాడుపడిన, యపుడు తనకుటుంబునయందుఁ గలుగు, వంత గలుగునె మది మమత్వంబు లేని, యెలుక యందుఁ బిచ్చుకయందు నించుకైన. మార్క. ౩. ౩౦౧.

గీ. కటకటా మీవివేకంబు గాడుపడఁగ. భీమ. ౪. ౫౩.

చ. తనయుఁ డొకండు వాఁడు గుణధాముఁడు క్రీడనవాంఛ సాంద్రకాననమున కేఁగి కాడుపడినం దడవం జనుదెంచి యెందుఁ గా, నన మది యాశ ద్రిప్పకొనినన్ వెగడొందుచు వచ్చినాఁడ... భార. శాం. ౩. ౧౫౮.

౨. క్షోభపడు, వ్యాకుల మగు.

ఉ. వృత్రునిఁ జంపినప్పుడె సురేంద్రుని మేకొనె బ్రహ్మహత్య త, ద్గాత్రము కంప మొందె మది గాడ్పడియెన్... ఉ. రా. ౭. ౩౬౭.

ఆ. మగలుఁ దీఁగె మెట్టె యిరు లన్న నో యని, యెడుతమిస్రఁ గాడుపడి పొలంబు, లెల్లఁ దిరిగి... ఆము. ౬. ౧౨. (కాడుపడు:-దిగ్భ్రమచెందు అనిభావము.) ఉ. రా. ౧. ౧౨౬.

౩. చెడ్డది యగు, దుష్టమగు.

క. కూడమ్మికొండ్రు జనములు, బాడబు లాగమము లమ్మి బ్రతుకుదు రెంతుం, జేడియ లమ్ముదు రచ్చోటు, గాడుపడినకలియుగమున గౌరవముఖ్యా. హరి. ఉ. ౯. ౩౭.

కాడుపడిపోవు=కనఁబడకపోవు.

(గోరూపము దాల్చినరాక్షసస్త్రీలు) వ...అంభారవంబుల నొఱలుచుఁ బఱచి దూరం బగు కాంతారంబు దాఁటి కాడుపడిపోయె నంత. హరి. పూ. ౬. ౮౯.

కాడుప(డ్డ)ఱు(ఱ)మే. స. క్రి. (√ కాడుపడు) కాడుపడఁజేయు.

(క్షోభపెట్టు, వ్యాకులపెట్టు.)

గీ. అబలఁ గడు నెడ యెఱుఁగని యాఁటదాన, మెలఁత నతిభీత నన్ను నమ్మించి తెచ్చి, కాననంబులోఁ గన్నులు కట్టి కాడు, పఱిచి నీ కి

ట్లు పోఁ జన్నె భావజన్మ. కు.సం.౫.౫౪౪.

సీ. మముఁ జావఁ గాలుండు మాయాకురంగమై
పరుపాటవులఁ గాడుపఱిచె నకట. భా. రా.
సుం. ౨౧౯.

(నశింపఁజేయు, చంపు; పాడు చేయు)

సీ ... ప్రియంవదకొడుకులఁ గాంతారభూమి
లోఁ గాడుపఱిచి. దశకు. ౭. ౬౮.

గీ. కాపుఁగోడలు కంచంకాఁపురంబుఁ, బాల
వంటికులంబుఁ గాడ్పఱిచి యుక్తిక, మగని
నటు వెట్టి రెంకవమగనివెంట. పాండు. ౩.
౮౧.

(భగ్నముచేయు.)

వ...నీవు నన్ను వరించునప్పు డన్యకాంతాసంగ
మంబు సేయకుండుటకును నన్ను వదలకుండు
టకునుం జేసినశపథంబు గాడుపఱిచితి పా
పకర్ముఁడా...భోజరా. ౭. ౧౭౦.

సీ. ఫాలకీలితహస్తవాలఖిల్యాస్తవాకర్ణనోల్లాసం
బుఁ గాడుపఱిచి.గీ...కవియ నేతెంచె మ
దిరాక్షిఁ గర్మసాక్షి. సమీర. ౧. ౧౯౬.

(అవమానపఱుచు.)

ద్వి. వీఁడు వో విష్ణుని విధిఁ గాడుపఱిచి, నాఁ
డురలింగమై నలినున్నవాఁడు. పండితా.
దీక్షా. ౫౩. పా.

కాడుపా(డ్పా)టు. వి.(√కాడుపడు)క్షోభము, కలఁత.

క. ఆనిసిఁ బసియును నొండొక,మానిసియుం బ
డఁడు దృష్టిమార్గంబున న,ట్లేను గాడ్పా
టువఁ జనఁ,గా నొకచో నుపరిభరము కంప
లఁ దవిలెఁ. వేం. పంచ. ౧.౪౮౨.

కాణ. సం. వి. ఆ. స్త్రీ. ౧. మూస. ౨. శబ్దము. ౩.గమనము. ౪. నిమీలనము. (శే. ని.)

కాణము. వి. (సం. ఖాదనం) గుఱ్ఱాదికమైన యవ్యాదిగ్రాసము, గుఱ్ఱము మొదలగువానికిఁ బెట్టెడు ఉలవలు లోనగుభక్ష్యము, దాణ.

ఆ. బియ్యములును నేయి పెరుఁగును గూరగా,
యలును వంటకట్టెలును గడ్డి,కాణములు
ను బెల్లుగా నొడఁగూర్చె ని,గూఢవృత్తి
దానుఁ గూడ నడచె. భార. ఉద్యో. ౧.
౯౩. (శ. ర. పా.-'ఖాణము, కవణము' ము
ద్రితపాఠములు.)

కాణము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ఒంటికన్ను గలది. ౨. తూఁటుపడినది, చిల్లిపడినది. (ఉదా:కాణవరాటకము=చిల్లిగవ్వ.సం.భర్తృ. ౩. ౪. ఆ. ని.) వి. అ. పుం. కాకి.

కాణయాచి=కాణాచి. విణ. (క. కాణాచి. త. కాణియాట్చి.) వంశపరంపరాగతము.

గీ...కాళాంబ కపురంపుఁ బేటి గిండి,యతప
ములు మోచి మునులు నాబడిని గాణ,యా
చిబంటులువోలె రా నరుగుచెంతు.ఘటికా.
౨. ౯౪.

క.శ్రీకాళహస్తిపతిపద,కోకనదారాధనంబె కు
లధర్మము త,ల్లోకవ్యాపకచిద్వి,ద్యాకార
స్ఫూర్తియె కాణయాచి మదంబా. కాళ. ౪.
౩౭.

వి. చిరకాలవాసస్థానము.

క. తెరువున జఘనపయోధర,భరమున నడుగల
సి యుడుఁగఁ బతియూఁతగ నై,కర మిచ్చు
నాకు నవ్వలి,కర మది నీకాణయాచి గా
యుంగరమా. రామా. ౬. ౧౯౩.

కాణాచి=కాణయాచి. విణ.వంశపరంపరాగతము; చిరకాలానుభూతము.

గీ. అనిన గజగజ వణఁకుచు నయ్యు రంగ,ధాము
కొ విల మున్న తాతలతరంబు, నాఁటనుండి
యు మాకుఁ గాణాచి గాదె, యున్నిగుండె
యగలనయ్య యింతపనికి. విప్ర. ౫. ౧౭.

http://telu…hesis.com

క. ...తెకతేరగ నీ,కగవిడిచి పోయెదవొ ప్రా,
వగ వాకాణాచి యైనవలపులవంటన్. కళా. ౩. ౧౯౧.

వి. ౧. చిరకాలవాసస్థానము.

(అజాతశత్రుఁడు.) శా. దేవబ్రాహ్మణభక్తిప్రోవు ప్రియవక్తృత్వంబుకాణాచి వి,ద్యావైదుష్య ముదిక్కు ధర్మమునకుం దార్కాణ మర్యాదకున్, తావు...విజ. వి. ౧. ౨౦.

౨. వంశాచారము.

మ. వెలయాం ద్రందలు సన్నుతించిరి ననున్, వేన్నోళ్లఁ గాణాచికిన్, కలిగెన్ దిక్కని మీరు పుట్టినపుడే గారాము నా కింక ని,వ్వల మైఁ బోఁ గులధర్మము ల్వదలఁగా భావ్యంబె యోయక్కలా,ర...కాశీ. ౪. ౨౫.

జ: కాణాచికాఁడు.

కాణాచికాఁడు. విణ. (కాణాచి + కాఁడు.) ౧. చిరకాలానుభవము కలవాఁడు.

సీ. సచరాచర ప్రపంచమ్మును పాలించురాచఱికమ్ముకాణాచికాఁడు. వరాహ. ౧౧. ౧౪.

౨. చిరకాలనివాసి.

వ. ... చావంచదుగకొండలకాణాచికాఁడా. ప్రబంధ. ౨౧౬.

కాణాదము. సం.వి.అ.పుం. కణాదఋషిప్రోక్తమగు తర్కశాస్త్రము.

కాణూకము. సం.వి.అ.పుం. ౧. కాకి. ౨. కోడి. ౩. ఒకజాతిబాతు. ౪. చెట్లకొమ్మలయందు వ్రేలాడు గూండ్లను కట్టునొకజాతిపక్షి, గిజిగాఁడు.

కాణేయుఁడు. సం.విణ. (అ.ఈ.అ.) ఒంటికంటిదానికొడుకు.

కాణేరుఁడు. సం.విణ.(అ.అ.అ)=కాణేయుఁడు.

కాణేలి. సం.వి.ఈ.స్త్రీ. ౧.కన్య, పెండ్లికానిస్త్రీ. ౨. కులట, ఱంకుటాలు.

వ. కాణేలీమాతః వామత స్సస్వ పారవాహస్య గృహమ్. మృచ్ఛ. ౧. ౩౬ పా.

కాత=కావుత. (√అగు)
(ఆశీరర్థకము)

గీ. కల్కిననఁబోఁడి జానకుపల్కులిడుచుఁ,
గనికరం బెచ్చ మము నిచ్చఁ గాచుఁగాత. అచ్చ. రా. బాల. ౬.

(కాక అనుటకు మాఱుగాఁ గూడ నొకచోఁ గలదు.)

ఉ. జాతి తొలంగుఁగాత గుణశక్తి రసాతలసీమకుం జనుం, గాత ... బహుభంగుల విత్తమె మాకు మేలు వి,ఖ్యాతగుణంబు లెల్లఁ దృణకల్పము లొక్కధనంబులేవడిన్. భర్తృ. ౧. ౩౨.

కాతంత్రము. సం. వి. అ.న. కాలాపకవ్యాకరణము. (ఇది కార్త్తికేయప్రసాదమున సర్వవర్మచే రచింపఁబడినది.)

శ్లో. తతోంతః ప్రభుణా తేన స్కందేన మమ దర్శనం,దత్తం...అథాబ్రవీత్స దేవో మాం... అధునా స్వల్పతంత్రత్వాత్కాతంత్రాఖ్యంభవిష్యతి, మద్వాహనకలాపస్య నామ్నా కాలాపకం తథా. (వాచ)

కాతరము. సం.విణ.(అ.ఆ.అ.)౧.అధీరము,పిఱికి. ౨. భీతము,వెఱచినది. ౩. వివశము,వ్యాకులము, చెదరినది. (మనస్సు,మొ.) ౪.చంచలము, బెళుకు గలది. (ఉదా:కాతరాక్షి.) వి. అ. పుం-జలమందు తేలునది-౧. ఉడుపము. ౨. ఒకజాతి పెద్దచేఁప,కాతలమత్స్యము.

కాతరిల్లు. అ.క్రి. (క. కాతరిసు)ఉత్సహించు.

ఆ. ... కరిణులుఁ దారును, నభినవంబుగా మదాంధగంధ,సింధురములు మెఱయ శృంగారములు చేసి, కామకేళి సలుపఁ గాతరిల్లి. కు. సం. ౧. ౯౫.

కాతర్యము. సం.వి.అ.న. ౧. వ్యాకులత. ౨.పిఱికితనము. ౩. భయము. ౪. చాంచల్యము.

http://telugutthesis.com

కాతలము. సం. వి. అ. పుం. ఒకజాతి పెద్దచేఁప.

కాతా. వి. (హిం.ఖాతా)వ్యాపారములో సంబంధము, లెక్క. (శ. ర.)

కాతాళము=కాంతాళము. వి. ౧. కోపము.

క. మాతంగరథభటాశ్వప,రీతుఁ డగుచుఁ ద్రోవ
పుండరీకుఁడు చూపన్, గాతాళంబున నిలు
వక, పాతాళంబునకుఁ బోయి పాఁజులునే
యన్. కై. భా. ౭. ౯౪.

౨. సామ్యము, పోలిక ?

క. కోఁత నినువంటిమానిసి, క్రోఁతికి నామగనిఁ
బేరుకొనఁ జక్కరకున్, జేఁతికిఁ గలవాని
సుమీ, కాతాళము గాదు నీకు ఘనుఁ డాత
నికిన్. వేం. పంచ.౩.౨౯౧. (ఈ ప్రయోగ
మును బట్టి ఈశబ్దము సబిందుక మన రాదు.
ఈకవి కట్టినియమము లేదు.)

జ: కాతాళించు.

కాతాళించు. అ. క్రి. (√కాతాళము)కోపించు.

సీ. తనుఁ దిట్టికొనక కాతాళించి గొణఁగక మ్రు
చ్చిలింపక పాపమునకుఁ జొరక. నీతి. ౩౨.

కాతీయుఁడు. సం. విణ. (అ.ఆ.అ.) కాత్యాయనునకు సంబంధించినవాఁడు. (ఛాత్రాది-రూ. కాత్యాయనీయుఁడు.)

కాత్యాయని. సం.వి.ఈ.స్త్రీ.౧.కాత్యాయనఋషిపత్ని. ౨.కాషాయవస్త్రములు ధరించినదియు సగమువయసు చెల్లినదియు నగువితంతువు.౩.యాజ్ఞవల్క్యఋషిపత్నులలో నొకతె. ౪. పార్వతి.

కాత్యాయనుఁడు. సం.వి. అ.పుం. ౧.పాణినిసూత్రములకు వార్త్తికములు రచించినముని,వరరుచి. ౨. ఒకానొకధర్మసూత్రగ్రంథకర్త.

కాథంచిత్కము. సం. విణ. (అ. ఈ. అ) కష్టముచేత నిర్వర్తింపఁబడినది.

కాథికుఁడు. సం.వి.అ.పుం.కథలు రచించువాఁడు.

కాదంబకము. సం. వి. అ. పుం. బాణము.

కాదంబము. సం.విణ. (అ. ఈ. అ.) ౧. గుంపునకు సంబంధించినది. ౨. కడిమిచెట్టునకు సంబంధించినది. (పూవు,కాయ, మొ.) వి.అ. పుం. ౧.కలహంస,ధూమ్రవర్ణములైన ముక్కు-కాళ్లు రెక్కలు గలహంస. ౨. బాణము.౩. చెఱకు. ౪. కడిమిచెట్టు.

కాదంబరము. సం.వి.అ.న.కదంబపుష్పములనుండి తీసినమద్యము.

కాదంబరి. సం. వి. ఈ. స్త్రీ. ౧. కదంబపుష్పములనుండి తీసినమద్యము. ౨.మద్యము,సారాయి.౩. ఏనుఁగుచెక్కిలిమదము. ౪. సరస్వతి. ౫.ఆఁడుకోయిల. ౬.గోరువంక,శారిక. ౭.బాణుఁడు చేసినసంస్కృతవచనకావ్యము.

కాదంబిని. సం.వి.ఈ.స్త్రీ. మేఘపంక్తి.

కాదా=కద^{1}.

శా. ...నుయి దాఁటేవానికిం జింతయా,కంతై
నం గడ మేనియుం గడమ గాదా యంచు
నూహించుచున్. పాండు. ౪. ౨౭౫.

కాదాచిత్కము. సం.విణ.(అ.ఈ.అ.) ఎప్పుడో యొకప్పుడు కలుగునది,తఱచుగా సంభవింపనిది.

కాదు. అగుధాతువుయొక్క వ్యతిరేకార్థకరూపము. (దీనికి ఒకయర్థ మీక్రిందఁ జూపఁబడినది. మిగిలినవి 'అగు'ధాతువునుబట్టి యూహించుకొనునది. ఇట్లే: 'కాఁడు' మొ.)

(తగదు, కూడదు.)

ఉ. ... భీ,ష్మాములసన్నిధానమున నమ్మెయిఁ బ
ల్కినపల్కు దప్పఁగాఁ, గా దని ధర్మనంద
నుఁడు గ్రమ్మతిచెన్ యదువీరకోపముల్.
భార. అర. ౩. ౧౭౦.

గీ. ఘనుఁడు మన కాశ్రయం బయి మనిచె మ
త్స్య,దేశపతి గాఁడె సేనాపతిత్వమునకు.
భార. ఉద్యో. ౪. ౯౭.

కాదను=నిరాకరించు.

శా. గంగానందనుపోటు మెచ్చక గురుం గాదంచు రాధాతనూజుం గిడాడుచు ... భార. శల్య. ౧. ౭౬.

కాదుఁగూడదు, కాదుగూడదు:- ఎంతమాత్రము కాదు అను నర్థము తెలుపును.

క. కాదుంగూడ దటన్నను, వాదునకుఁ బిడుము వన్ను వారి... పరమ. ౫. ౬౬.

చ. విరటుఁడు నూచుచుండ నిను వేపురముండట నట్లు ద్రోవ నో, కౄరుఁడును గాదుగూడ దనఁగద్దెనె... భార. విరా. ౨. ౨౫౨.

కాదుకాదు:- నఞర్థకము, ఎంతమాత్రము కాదు.

సీ. ... లేదులే దనఁగను గాదుకాదు నాఁగను నఞర్థ. గీ. మొప్పచుండును... ఆం. భా. ౩. ౬౪.

కాదె(దే)=కద¹.

చ. వినుము తమోమయం బయినవిశ్వము దావెలిఁగించు నీశ్వరుం, డన నొకరుండు వర్ణతతి నాశ్రమకోటిని వాఁడు గాదె చే, సె ... భార. శాం. ౧. ౬౯.

క. ఏ నేమి తప్పు చేసితి, నోనళినదళాక్ష నీనియోగంబునఁ గా, దే నాఁడు జలధి నుండుట, మాని యిటకు వచ్చినాఁడ మగుపలుఁ దానున్. వి. పు. ౬. ౧౭౪.

కాద్రవేయుఁడు. సం. వి. అ. పుం.- కద్రువకొడుకు- పడగయుఁ దోఁకయుఁ గలిగి నరాకారముతో నుండుసర్పభేదము. (అమరసుధ.)

కాన¹=కోన. వి. (సం. కాననం. త. కానం) అడవి.

సీ. ...నలుఁ బ్రీతితోడఁ, గానరే కానలలోన లోకోత్తరు నని మ్రానిమ్రానికి నరిగి యరిగి. భార. అర. ౨. ౯౪. ఆం. భా. ౨. ౩౪.

కానసిరి=వనలక్ష్మి.

సీ. అమునితోడ నయ్యాటవి యచ్చోటి క ... రుగు ... వా ... ౨. డించికకానసిరి యనంగ. యయా. ౩. ౪౧.

కాన². అవ్య. సంబోధనమున వను ప్రయుక్తమై ప్రేమక్రోధాదులను సూచించును.

గీ. పలుక నేటికిఁ జిలుకలకొలికికాన. నైష. ౭. ౫౦.

సీ. కలుషించి వైకారికస్వరూపుఁడు పద్మజన్ముండు మద్వ్యభిచారకారు. గీ. లారకాన దురాచారులారకాన, కితవకృత్యంబు లిట్లు చేసితిరి మీరు, బ్రహ్మవిజ్ఞానగర్వంబు పదటిపాలు, గావలయు నంచు ఘోరంబుగా శపించె. వరాహ. ౫. ౫౨.

గీ... మునిముచ్చుకాన.. విప్ర. ౪. ౩౧.

గీ... ఓరి నీచుకాన... ప్రబోధ. ౩. ౩౭.

ఉ. ఓసి గయాళికాన... శుక. ౨. ౩౬౩.

గీ. ధర్మ మేమఱకుండుమీ తల్లికాన. నైష. ౬. ౯.

గీ...పాటెడుబండ్లకెదురు, కాళ్లు సాఁతురె యొవెఱ్ఱికాన... కువల. ౨. ౩౭.

కాన³. అవ్య. ద్రు[illegible]=కావున. (√అగు-ఇద్ధి[illegible] వునన్" అను[illegible]దానిలో 'వు' లోపింపఁగా మిగిలినరూపము. [illegible] కాని భారతమునందలి యొకనిర్ధారకప్రయోగ[illegible]ములో కళగాఁ గాన్పించుచున్నది.)

కాఁబ[illegible], కనుక.

మ. ప[illegible] డఁతీ యీజనుఁ డంధుఁడుం బధిరుఁడున్ [illegible]దింగుండు మూఁకుండునై, పాదమున్ బో[illegible] కుఁచుఁ దల్లిదండ్రులిచటన్ బోవైవ నాయునికిన్, బదునై యుండెడువీని మాని యని జంభద్వేషి ఖీతిల్లె సం, దడిఁ గన్ విచ్చెడె మాని యేని యటు గానన్ మాని గాఁడారయన్. చంద్రా. ౩. ౧౧౫.

క. రసవత్ప్రియము లూర్జ, స్విసమాహితములు ను నిచట వివరింపఁగ లే, దసమరసప్రకరణమున, రసభావాద్యుపనిబద్ధరసములు గానన్. నరస. ౫. ౨౩౦.

మ. ధృతరాష్ట్రుండును బుత్త్రులుఁ వనము గుం
తీనందనుల్ సింహముల్, మఱి నూహింపన
సింహ మైనవనముఁ మర్దింతు రెందుఁ వ
నా,వృతవృత్తంబులు గానిసింహములకుఁ వే
గంబ చే టొందుఁ గా,న తగం బొందుట
కార్య మీయుభయము న్సంతుష్టిమై నుక్కి
కిఁ. భార. ఉద్యో. ౧. ౩౫౭.

గీ. కనుకఁ గనుకను గాఁబట్టి కానఁ గాఁగఁ,గా
వున ననంగ నన్ని యేకార్థము లగు. ఆం. భా.
౩. ౭౦.

కానఁబట్టు. అ. క్రి. (కానన్ + పట్టు) కనఁబడు.

శా... భూ, నాకం బప్సర మేకొఅంతయును గా
నంబట్ట జెప్పట్టునన్. భా. రా. యు. ౧౫.

కానఁబడు, కానఁగఁబడు. అ. క్రి. (√ కను) కనఁబడు, చూపట్టు.

క. స్వానుభవంబునఁ దత్త్వము, గానంబడు ...
కాశీ. ౧. ౮౦.

సీ... ప్రతిబింబములు గానఁబడుటకతన. నైష.
౩. ౯౫.

క. ఘనుఁడు మహోత్సవుఁడు నానఁ గానఁగఁబడి
యెన్. హరి. ఉ. ౬. ౬౩.

కానక. అవ్య. (కనుధాతువునకు వ్యతిరేకక్త్వార్థకము-రూ. కనక.)

(ప్రసవింపక)

సీ. కానక కన్నసంతానంబు శిశువులు... నైష.
౧. ౧౦౭. (కానకకన్నసంతానము=లేక లేక పుట్టినసంతతి.)

సీ. కానక కన్నసంతానంబు గావునఁ గానక క
న్నసంతాన మయ్యె. రామా. ౫. ౧౨.

(ఆలోచింపక)

శుక. ౪. ౫౪. (చూ. కానిపోని.)

కాననగు. అ. క్రి. (√కను) అగపడు, కనఁబడు.

గీ. అభవ నీకంఠమూలంబునందుఁ దెలిసి, కానన
య్యెడు నిది యేమి కప్పు పెద్దు వార [illegible]

కాననము. సం. వి. అ. న. ౧. అడవి. ౨. బ్రహ్మముఖము. ౩. ఇల్లు. (మే. ని.)

కాననాగ్ని. సం. వి. ఇ. పుం. అడవినిప్పు, కారుచిచ్చు.

కాననివాఁడు. విశే. (√కను) అంధుఁడు.

ఉ. కానని వాని నూఁతగొని కాననివాఁడు విశిష్ట
వస్తువుల్, కాననిభంగిఁ గర్మములు గైకొని
కొందఱు కర్మబద్ధులై, కానరు విష్ణు... భాగ.
౭. ౧౮౨.

కాననౌకసము. సం. వి. స. పుం. కోఁతి.

కాననౌకసుఁడు. సం. విశే. (స.) అడవిలో నుండువాఁడు. (రూ. కాననౌకుఁడు).

కానమి. వి. (కనుధాతువుయొక్క వ్యతిరేకభావార్థకము-రూ. కనమి.)

(అజ్ఞానము.)

ద్వి. దానవానీకంబు తలఁపులో నున్న, కానమి
యెల్ల నొక్కట వెల్లవిరిసె, ననఁగఁ జీకటి
కడు నగ్గలం బగుచు, వినువీథనడుమెల్ల విప్ర
లమై నిండె. రం. రా. యు. ౩౫౮ పం. ౧౯
౫౦.

కానరానిమెక్క. వి. (√ కను) అభిజిన్నక్షత్రము. (శ. ర.)

కానవచ్చు, కానన్ వచ్చు. అ. క్రి. (√ కను) అగపడు, కనఁబడు.

శా. క్షోణీనాథుఁడు తీర్థవారిపయి వక్షోజస్ఫుర
త్కాంచన,స్థూణాశృంగము గానవచ్చుట
యు మెచ్చు ల్లీలఁగాఁ జొచ్చి త,త్ప్రాణికో
జ్జ్వాలశిఖ మెక్క...విక్ర. ౨. ౧౦౮.

ఆ. తాలలోనఁ గానరాకుండ డాఁగి...దశా. ౧.
౨౬౬.

శా... పెక్కు పడల్, గానవ్వచ్చె...వి. పు. ౨.
౧౦౬.

కాని^{1}(ణి). వి. (సం. కాకణీ) రూపాయలో అ
[illegible]తువిలువ గలరాగినాణెము.

క. కానివ్యయం బెన్నఁడు నొక, కానియుఁ జే
యంగఁ దగదు కార్యము గలచో, మానక ధ
నంబుఁ దృణముగ, మానవపతి చేయునది స
మగ్రవిభూతిన్. రుక్మా. ౩. ౪౫.

సీ. కాణి యనంగను గాకణి విలసిల్లు. ఆం. భా. ౨. ౨౬౨.

కానికిఁగొను, కానికిఁగైకొను = లక్ష్యముసేయు.
(దీనికి వ్యతిరేకముననే ప్రయోగము.)

క. ఏనుఁగులు సుట్టిరాఁ బే, రేనుఁగుపై మణిమ
యంపుటెల్లులు మెఱయం, గా నీవే తెంతువు
మముఁ, గానికిఁ గొన వవ్వ డిపుడు గాడిద
వైతే. భార. శాం. ౪. ౩౭౬.

శా. ఆసీలుండు వరూథినీపరివృతుండై పోయి తే
జోనిధిన్, మానిం గానికి నైనఁ గైకొనక...
వరాహ. ౫. ౧౯. హరి. ఉ. ౬. ౩౧.

కాని². (అగుధాతువుయొక్క వ్యతిరేకార్థకవిశేష
ణరూపము) విణ. సంభవింపని తగని మొదలగు
నర్థములను దెలుపును.

ఉదా: కానిపని, కానికులము, కానిమాట, కానిత్రోవ, కానితలఁపు, కానివావి.

కానిబ్రదుకు = తగనిబ్రదుకు; కష్టజీవనము. భీమ. ౨. ౧౫౭.

అవ్య. ౧. తక్క అనునర్థమును దెలుపును. (దీనికి తర్వాత వచ్చుక్రియ వ్యతిరేకార్థకముగ నుండును.)

గీ...అన్నరవరాను, వినవు నిన్నుఁబో కాని లేవ
నిమొహాకులు. భార. ఉద్యో. ౩. ౩౧౪.

చ...చక్రఘోషమున నించుక యించుక గాని
యంత నేస్పడ విన నైతి...నైష. ౨. ౫౭.
భార. ఉద్యో. ౨. ౧౩౬.

౨. కొన్నిచోట్ల అర్థవిశేషము లేకయే ఊఁతపదముగా నుండును.

క...రమ్మా చూతము గాని నీగమనవేగంబున్.
భార. విరా. ౨. ౭౯.

వ. నన్ననిచి వత్తువు గాని రమ్మని కరంబు సాఁచి చెయి వట్టి... భార. ఉద్యో. ౪. ౧౯.

గీ. ప్రాఁతఫల మేమియో కాని వనజగంధి. హంస.
౩. ౧౫౦.

౩. పూర్వోత్తరము లగువాక్యార్థములకుఁ గలభేదమును సూచించును.

చ. ప్రియములు పల్కి నన్ననుసరింపఁగఁ బా
ర్థుఁడు గాఁడు సుమ్ము దుర్జయభుజశక్తినిర్మ
థితశత్రుఁడు భీముఁడు గాని... భార. ద్రో.
౪. ౧౪౭.

గీ. జలధికాళిమఁ బాపంగఁ జాలెఁ గాని, సహజ
కాళిమఁ బాపంగఁ జాలదయ్యె. నైష. ౭.
౧౭౬.

౪ = కాని.

(క) బెదరించుటను దెలుపును.

ద్వి. ఆనందముకులకాంత యదుదెంచి కాంచి, కాని
కానీ పోదు గాని లెమ్మనుచు, నొఱ పైనతన
కేల నొకకోలఁ బూని, తఱుచు బిత్తరము త
త్తఱము రెట్టింప. అ. మ. క. ౧. ౩౯ పా.
౧౬ పం.

(చ) వికల్పార్థము దెలుపును.

(వ్యవ) వాఁడు నేఁడు గాని రేపు గాని వచ్చును.

కానిక = కానుక.

సీ...అరవిందభవుఁడు, నమరులుఁ జనుదెంచి ప్రా
ర్థించి వృషముఁ గానిక యిచ్చి కరుణ జనిం
పఁ బలికి. భార. అను. ౪. ౪౩౩.

సీ. కానుక కానిక...ఉపాయనసంజ్ఞ. ఆం. భా.
౨. ౧౯౩.

రగడ. కానిక పూవిలుకానిక యీఁ దగు. య
యా. ౪. ౨౮.

కానిపిం(న్పిం)చే = కనిపించే. స. క్రి. (√కాను
చే) చూపు, చూపించు, దర్శింపఁజేయు.

క. వానిం దోడ్కొని చని యా, భూనాథునిఁ
గానిపించి పొందుగఁ దత్క, ర్యానుష్ఠానవి

శేషము, దా నెఱిఁగించుటయు విభుఁడు దద్దయు నలరెన్. భార. అర. ౭. ౭.

క. ఆసమయమునఁ గుమారిం, గై సేసి తదీయజననిఁ గాన్పించి చకోరీసుదతి సుప్రయాణ, శ్రీసూచన చేసి ప్రణతి సేయించుటయున్. విక్ర. ౪. ౧౯౨.

మ. హరి తానే బలవంతుఁ డైన మును మీయయ్యన్ విరోధించి యొక్కరుఁ డుగ్రాసి వధింప నడ్డపడి సోర్గ్యంబు గాన్పించెనే. ఉ. రా. ౩. ౧౧౭. (ఇట ప్రకటించు అని భావము.)

వ. అప్పూర్వాలోకనకుతూహలంబునం జనుదెంచినయమాత్యులం గానిపించుకొని. దశకు. ౭. ౧౫౪. (అమాత్యులకు దర్శన మిచ్చి అని భావము.)

అ. క్రి. కన్పడు; ప్రత్యక్షమగు.

సీ. జిలుఁగుఁబయ్యంటలోఁ గులుకుగుబ్బలు చూచి కనులఁ గాన్పింపనికొనుఁ జూచి. దశా. ౨. ౩౦౪.

సీ. అపరంజిపసిఁడిచాయలఁ గుల్కుతనువల్లికలయందు బడలికల్ గానిపించె. కవిరా. ౪. ౯౩.

శా. ఈచందంబునఁ బంక్తికంఠునకు వాణీశుండు గాన్పించి... ఉ. రా. ౨. ౧౭౯.

కానిపోని. విణ. (√అగు) లేనిపోని, అసత్యమైన.

ఉ. ...యామినీ, కాంతముఖీ యరుంధతివి కానక నీవయిఁ గానిపోనియీ, పింత ఘటించినట్టి యఁగ వేణులనోరికి శాస్తి సేసి యత్యంతయశంబు నిల్పితి కదా... శుక. ౪. ౫౪.

కానివాఁడు. విణ. (√అగు) ౧. పనికిమాలినవాఁడు, అసమర్థుఁడు.

క. నరు వద్దనఁ గలవారిని, గురుబలముబ్బ పెడఁబొగడి కొలకొల గాఁగన్, గురుని గురుతనయు మద్రేశ్వరు నను [illegible] రిం జేయన్. భాగ. ద్రో. ౫. ౧౦౫.

౨. అనిష్టుఁడు. (ప్రా) ౩. అనర్హుఁడు. ౪. సంబంధింపనివాఁడు.

వ ... దేవాసురగంధర్వయక్షాదులకు దుర్జయులైనయవ్వీరుల నిట్లు సేసి నీవు కానివాఁడవపోలెం గొలంగి యున్నవాఁడవు... భార. అర. ౭. ౪౧౬.

కానిష్ఠినేయుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) కనిష్ఠురాలికొడుకు.

కానీ. అవ్య. (√అగు-కాన్+ఈ-ఇది ప్రార్థనాద్యర్థకక్రియ యైనను క్రమముగా అవ్యయముగా మాఱినది.) ౧. కానిమ్ము. (అంగీకారమును దెలుపును.)

క. ఏకాంతంబునఁ గదిసిన, నాకాంతుం డలవసిష్ఠుఁ డైనం గానీ, యాకాంత సీత గానీ, వేకరఁగరె యగ్గిపొంత వెన్నయుఁ బోలెన్. విక్ర. ౩. ౬౧.

౨=కాని^{2}.

(క) వికల్పమును తెలుపును.

మ. అకటా యేమని మాఱుదాన మిము నాథా వేగుజా మయ్యెఁ బోం, దికఁ గాఁ బాడను బోత్తమ్మనుట గాని యొంటి యేమో కదా, నికటక్షోణికి నేఁగుదమ్మనుట గానీ కొంత సేయ్యంపుఁబూ, నికతోఁ గన్నులు విచ్చి చూచుటయొ కానీ లేద యొక్కింతయున్. కళా. ౪. ౧౧౨. కాశీ. ౨. ౯.

(చ) బెదరించునపుడుపయుక్తము.

శా. ...ఆ, హా వేదంబులు యాగభాగము లమర్త్యశ్రేణికే కాని మా, కేసంకం బని లేక యుండునటుగా నేర్పాటు గావించెఁ గా, నీవేగంబ హరించి తద్భృత్తులు భగ్నీభూతముల్ సేసెదన్. దశా. ౧. ౨౪౩.

కానీనుఁడు. సం. వి. అ. పుం. ౧. కన్యకకొడుకు. [illegible] ౩. కర్ణుఁడు.

కాను. వి. నీరు కలియనిమజ్జిగ, మథితము.

గీ... కానన మీఁఱు మథితము. ఆం. భా. ౨. ౨౪౯.

ఉ. వెన్నెలకాను జొబ్బుకొని వీథులయందుఁ జకోరదంపతుల్, మిన్నులుముట్టి వెన్నెలలు మేపుచుఁ బిల్లలుఁ దాము నాడఁగన్. కాశీ. ౪. ౯౩.

కానుక(న్క)=కానిక. వి. (స. కాణిక, కాణిక్య. త. కాణిక్కై) దేవుఁడు గురువు రాజులోనగు వారికి గౌరవార్థముగా నిచ్చెడుద్రవ్యము, ఉపాయనము.

క... రత్నహయధనవస్త్ర, ప్రకరంబులు మొదలగు కానుక లందుకొనెన్ సుయోధనుని నియమించెన్. భాగ. ౧౦ ఉ. ౭౭౦.

సీ. రాజమార్గచిరత్నరత్నసౌధశ్రీలు గనుఁ రక్తిఁ గుంకుమ కాన్కసేయ. ఉ. రా. ౧. ౨౩౫.

కానుగు(న్గ). వి. కరంజము. (దీనిభేదములు:- గంట్లకానుగు, తీఁగెకానుగు, నిప్పువన్నెగుత్తులకానుగు.)

సీ. [illegible]ట్టు మోదుగు కానుగు గజుగు వావిలి [illegible] నేరేడు సెలసు బలుసు. వేం. పంచ. ౪. ౫౨౨.

గీ... కాన్గు నన్న, విరిగి సోమింప... మొదలుగాఁ గల్గుబహువిధభూరుహములు ... హంస. ౪. ౧౧. అచ్చ. రా. యు. ౪౩౮. ఆం. భా. ౨. ౪౭.

కానుచే(న్చు.)=కాంచు. స. క్రి.

(చూచు, వీక్షించు.)

క. మానంబుతోడ వర్ష, స్నానం బొనరించుచున్నసాత్త్వవతేయుం, గానిచి యష్టాని యనుష్ఠానాంతమునందు నడుగఁ జనుఁ బను లనుచున్. వి. పు. ౭. ౩౦౯.

(కనిపట్టు)

ఉ... అప్పహాత్ముల కరిష్టము లేమిట నెందు నేల పా, టిల్లదు వారిఁ గా[illegible] మహానుభావతన్. భార. విరా. ౩. ౯౯.

(ఆశ్రయించు)

ఉ... భార్గవరాము నాశ్రిత, శ్రీకరుఁ గాన్పు మాపదలు పొందఁగనీఁ డతఁ డాశ్రయించినన్. భార. ఉద్యో. ౪. ౨౭౯.

జ: కానుపు, కాన్క.

కానుపు(న్పు). వి. (√కానుచే) కాంచుట.

(దర్శనము; దృష్టి.)

ఉ. చిత్తము మెచ్చి నావలనఁ జిక్కెఁగ వెండియు నాలతాంగి య, చ్చొత్తినయట్లు నాకుఁ దనయుల్లము దెల్లముసేయ కున్క దా, నత్తఱిఁ గ్రొత్తకాన్పగుట నష్టము సొచ్చెనొ సిగ్గు పెంపున, న్నుత్తలమందఁజేయుటకునో తలపోసియెఱుంగ నయ్యెడున్. భార. విరా. ౨. ౭౪.

క. ఏనును బెద్దలచే మును, వీను లలరఁ దరతరంబ విన్నవిధంబున్, మానసమున నున్న తెఱఁగుఁ, గానుపువం గన్నక్రమముఁ గథన మొనర్తున్. నృసిం. ౧. ౨౪.

(భావించుట; జ్ఞానము.)

గీ... కానఁ దనయట్లయెదిరిని గాన్పు కాన్పు, జీవులనఁ దారతమ్యంబు సెప్పఁ దగదు. కాశీ. ౬. ౭౮.

(తలఁపు, అభిప్రాయము.)

క. ఇరువదినాల్గనువారలు, నరసి మనశ్శుద్ధి బుద్ధియనుకాన్పున న, ప్పురుసునఁ బలికెద రేఁగను, తెఱవున విను తత్త్వవిధము దేవస్తుత్యా. భార. అను. ౪. ౧౭౫.

(ప్రాప్తి, పొందుట; భాగ్యమును పొందుట.)

క... కా నేరదు మోక్షపదము, కానుపు దృఢనిశ్చయుండు గాకున్ననిన్. భార. శాం. ౬. ౨౯౦.

ఆ. బ్రాహ్మణులకుఁ బ్రియము పాయక చేయంగఁ, గాన్ప చూవె పుణ్యకర్మఫలము. భార. ఆది. [illegible]

సీ...కూఁతులఁ గన్న ఫలము దగిన,వరులకు సద్ధర్మచరితుల కీఁగాన్ప కాదె నావుడు సూర్యుఁడాదరించి. భార. ఆది. ౬. ౮౭.

(ప్రసూతి, ప్రసవించుట.)

గీ. ఘనతఁ జొచ్చినయిండ్లను దనయులుండి,కాన్పునకుఁ బుట్టిని శ్చేరుక్రమము గనమె. ఆము. ౪. ౬౮.

సీ.బహువాసరములయందు బహువస్తువులు గాంచి కలశపాథోరాశి కానుపుడిగె. హర. ౭. ౧౨౯. ఆం. భా. ౨. ౧౦౯.

(సంతానము)

ఉ. అంచలతేరుఁ బల్కుజవరాలును బొక్కిలి తమ్మిరచ్చక్రొ, మ్మించుల నీను మేను నునుమిన్కుపాగద్దయుఁ జివ్వబోన మా,సించినకాన్పు ముజ్జగము చేసిననేర్పును జన్నిదంబుఁదీ,వంచమొగంబులుం గలుగువాఁడు చెలంగును వేల్పుఁబెద్దయై. విప్ర. ౧. ౨౩.

సీ. ననవిల్తుతల్లియై తనకు నెల్లను గూర్మిగాన్పుగాఁ గాంచినకడిఁదిపడఁతి. అచ్చ. భా. ౧. ౧౫.

కానోపు=కాఁబోలు.

సీ. ఏకారణంబున నేమయ్యెనో వానయేపునఁ దగియెఁ గానోపు నకట. భారం. శాం.౩.౩౧౦. కకు. ౧. ౧౪౩.

కాన్క(నికి). వి. (√కానుచే) చూపు.

చ. హరునకుఁ జూడఁగా మహిఁ జరాచరరూపము లెల్ల సమ్మతిన్,గిరిసుతరూప మై విరతభేదముఁ జెప్పఁ దొడంగె నట్లకా,కరయఁగ నాదిశక్తి సచరాచరరూపమ కావునన్ మహా, పురుషులకన్నకాన్క యనపోహమ కావు డి దేమి చోద్యమో. కు. సం. ౭. ౮౨౧. (ప్రయోగాంతరము లేదు.)

కాన్యకుబ్జము. సం=కన్యాకుబ్జము.

కాపంతము. వి. కుక్కమెడకుఁ గట్టెడికఱ్ఱ,శ్వగళకాష్ఠము.

గీ. శ్వగళకాష్ఠంబు వెలయుఁ గాపంత మనఁగ ఆం. భా. ౨. ౨౯౦.

కాపటికుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) కపటవ్యవహారము గలవాఁడు, వంచకుఁడు, మోసగాఁడు. వి. అ. పుం. రాజుయొక్క పంచవిధచారవర్గములో నొకఁడు. (కాపటికుఁడు, ఉదాస్థితుఁడు, గృహపతి, వైదేహికుఁడు, తాపసవ్యంజనుఁడు అను నేవురు పంచవర్గ మనఁబడుదురు.అందు పరమర్మజ్ఞుఁడును ప్రగల్భుఁడు నగుఛాత్రుఁడు కాపటికుఁ డనఁబడును.)

కాపట్యము. సం. వి. అ. న. కపటము, మోసము.

కాపథము. సం. వి. అ. పుం. కుత్సితపుత్రోవ.

కాపరి. విణ. (కాపు¹+అరి) రక్షకుఁడు, కాచువాఁడు.

ఉ. కాపరి లేనిగొఱ్ఱియలకైనడిఁ గంటకచోరకోటిచే,సేపతి యున్న దీభువన మీశుఁడు కృష్ణుఁడు లేమి...భాగ. ౧. ౪౮౨. నీలా. ౧. ౩౯.

కాపాడు. స. క్రి. (కాపు¹+ఆడు) కాచు ,రక్షించు.

క. మీపాడినహరిచందము, లేపాడిగఁ దలఁప వచ్చునితఁ డేసతులం, గాపాడినవాఁ డనుఁగై,త్రోపాడినఁ దన్ను వలచి తొయ్యలులా. రా. ఆము. ౫. ౪౦.

కాపాలి. సం. వి. ఈ. స్త్రీ. వాయువిళంగము.

కాపాలికుఁడు. సం. వి. అ. పుం. ౧. ఒకానొక సంకరజాతివాఁడు. ౨=కాపాలుఁడు.

కాపాలుఁడు. సం. వి. అ. పుం. కపాలధారి యగు శైవమతస్థుఁడు.(ఈమతస్థులు శ్మశానమందుండి పుఱ్ఱెలమాలలు ధరించి పుఱ్ఱెలలో భుజింతురు.)

కాపించే. స. క్రి. (√కాచే¹) కావఁజేయు.

(రక్షింపఁజేయు.)

సీ. [illegible] దక్షత లేమి నూరూర జం

దెలఁ బడిపోయెఁ బశుగణంబు. మనుచ. ౩. ౧౨౯.

కాపికము. సం. విణ. (అ. ఈ. అ.) రూపమందుఁ గాని చేష్టలందుఁ గాని కోఁతివంటిది.

కాపిలము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. కపిలప్రోక్త మైనది. ౨. కపిలునకు సంబంధించినది. వి. అ. పుం. పింగళవర్ణము. న. ౧. సాంఖ్యశాస్త్రము. ౨. ఒకానొకఉపపురాణము.

కాపిలుఁడు. సం. వి. అ. పుం. సాంఖ్యశాస్త్రజ్ఞుఁడు.

కాపిశము. సం. వి. అ. న. కపిశా(=పువ్వులగురివెంద) పుష్పములనుండి తీయఁబడుమద్యము.

కాపిశాయనము. సం. వి. అ. న. మద్యము, కల్లు.

కాపిశేయము. సం. వి. అ. పుం-కపిశయొక్క అపత్యము-పిశాచము. (కల్ప)

కాపు¹. వి. (√కాచు¹) రక్షణము.

ఆ. విను మహీంస విప్రజనులకు నెల్లభం, గులను
వలయుఁ బ్రజలవలనఁ గరుణ, గలిగి వారిఁ
గీడు గదురకయుండంగఁ, గాపు పతి కహింస
కత్వ మనఘ. భార. శాం. ౫. ౨౯౯.

విణ. రక్షకుఁడు, కావలివాఁడు.

రగడ. అతివ మరుశరములకు నళిభటావళి కాపు,
ప్రతి లేనివనసస్యపాళి కామని కాపు. ఉ. రా. ౬. ౬౧.

గీ. రాజముఖి కొంతవడికిఁ దారావధూటి, సాగ
సునెమ్మోముఁ దప్పక చూచి పేర్మి, నుపిడ సీ
వెంత కొంచెకత్తెవె జయంతుఁ, గాపుఁ జేసి
నగరితవు కావె నీవు. కువల. ౪. ౧౭౩. (కాపు:-విడువక కనుపెట్టుకొని యుండువాఁడు; వశుఁడు అని భావము.)

కాపువెట్టు=కావలియుండు.

సీ. ఈవిభీషణుఁ గొల్చి యేమఱ కీలంకఁ గావఁ
గాఁ దగునేనఁ గాపువెట్టు. ఉ. రా. ౪. ౧౩౦.
విక్ర. ౧. ౮౬.

ఇక్లే:-కాపిడు.

ద్వి. ...కడగొట్టుపాపఁ దా రింటఁ, గాపిడి యిట
నటఁ గదలకు మమ్ము...అని యప్పగించుచు
నరిగిన...బస. పు. ౩. ౪౦౭ పం. (ప్రాఁత ప్రతిపా.)

కాపు². వి. (√కాచు²) కాయలు కాచుట.

(వ్యవ) ఈచెట్టు సంవత్సరమునకు రెండుకాపులు కాచును. ఈచెట్టునకు కాపు ఉడిగినది. ఈ చెట్టు కాపునకు వచ్చినది.

కాపుకాఁడు=కాపరి. (కాపు¹+కాఁడు.)

గీ. కడిఁది జడదారిజన్నంపుఁ గాపుకాఁడ, యింక
నెన రొప్ప మాతప్పు లెల్ల సైఁచి, గట్లు
చెట్లును దెప్పించి కట్టగట్టి, వేగిరమ దాఁటి
చెడుతొలివేల్పుఁ బొడువు. అచ్చ. రా. యు. ౭౯.

కాపుగడ. వి. (√కాపు¹) రక్షణము.

ద్వి. అన్యాయములు చేసి యర్థము ల్గొనక, మా
న్యతఁ బ్రోతువే మఱి కాపుగడల. రం. రా. అయో. ౧౩౭ పా. ౯ పం. (వ్రా.ర-మఱికాపు జనుల-ముద్రి.పా.)

కాపురుషుఁడు. సం. వి. అ. పుం. కుత్సితపురుషుఁడు.

కాపెట్టు. స. క్రి. (కాపు¹+పెట్టు) కనుపెట్టుకొను, కాచుకొను.

క. చలి విడిచి జారశేఖరు, కలయికచవి మరగి
తెరువు కాపెట్టుక ని, చ్చలు లేనిపనుల నె
న్నే, నలవఱుచుక యుండు విరహా మగ్గల మై
నక్. హంస. ౨. ౧౧౦.

కాపేయము. సం. వి. అ. న. ౧. కపిత్వము. ౨. కపికృత్యము, కోఁతిచేష్ట.

కాపోతము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. కపోతమునకు సంబంధించినది. ౨. బూడిదరంగు కలది. వి. అ. న. ౧. కపోతములసమూహము. ౨. సౌవీరాంజనము. పుం. ౧. బూడిదరంగు. ౨. సర్జికా

క్షారము, రుచకము. ౩. ఒకసంవత్సరమునకు సరిపడినవన్యాహారమును నిలువఁజేసికొనువానప్రస్థుఁడు. (వై. ని.)

కాపోతాంజనము. సం. వి. అ. న. సౌవీరాంజనము.

కాప్యకరుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) తాఁ జేసినపాపముల నితరులకుఁ జెప్పువాఁడు.

కాప్యకారము. సం. వి. అ. పుం. తాఁ జేసినపాపముల నితరులకుఁ జెప్పుట.

కాప్యకారుఁడు. సం=కాప్యకరుఁడు.

కాఫలము. సం. వి. అ. పుం. కట్ఫలము, ఓఁకుళీ.

కామ. వి. (క. కావు, కామ్పు. త. కాంపు. తు. కావు. మ. కాంబు.) ౧. ఛత్త్రము ధ్వజము మున్నగువానిదండము.

చ. గొడుగుగఁ జేసె...నగంబు...హస్త మనుకామ తిరంబుగఁ దాల్చి పొల్చుటన్. హరి. పూ. ౭. ౧౭౮.

ఆ. సిడముకామ సూడు వడఁకెడు... భార. కర్ణ. ౨. ౧౧౮.

సీ. అలఁతిదంతంపుఁగామలపీలిసురఁటులు శోధించి వడిచినజుంటి తేనె. పి. శకుం. ౧. ౯౮.

ఉ. బంగరుకామకుం జెలువు... ప్రభా. ౧. ౨౫.

చ. కనకపుఁగామతో మరము గర్వ మెలర్పఁగ నెత్తి... భార. కర్ణ. ౧. ౧౬౯.

౨. కలువ తామర మున్నగువానికాఁడ.

గీ. కఱకు టెంకఁ దాఁకినతొగకామభంగిఁ, బాఁపఁడేని మే నెంతయు బలుసు తఱిఁగి, స్రుక్క... హరి. పూ. ౭. ౫౧.

గీ. కామఁ బాసినకమలంబుకరణి... భార. కర్ణ. ౩. ౩౭౧.

గీ...కుమారి, గోఁగుకామవిధంబునఁ గొంత యొదిగె. పాంచా. ౧. ౫౮.

సీ. పువ్వులతొడిమలు పుచ్చునయుంబునఁ జివుళులకామలు సిదుము... [illegible]

౩. కూరకాఁడ, శాకనాళము.

సీ...శాకనాళము పేరు జనును గమ్మ. గీ. కామకాఁడన... ఆం. భా. ౨. ౨౪౮.

వ. చల్లయుఁ గామలకూరయు మునగాకుచేరుచు గందికట్టును... చికి. ౨. (చి. ని.)

౪. మగుడె.

సీ. సైంధవలవణంబు సరిగాఁగ మర్దించి కామఁ బూసినవృద్ధి గలుగుచుండు. కళాశాస్త్రము. ౩. ౬౪, ౬౨.

కామంగామి. సం=కామగామి.

కామ(వ)ంచి. వి. (క. కామంచి) తృణవిశేషము, కత్తృణము, నిమ్మగడ్డి.

సీ...కామంచి కావంచి యనఁ దగుఁ గత్తృణంబు. ఆం. భా. ౨. ౭౬.

కామంధమి. సం. వి. న. పుం. కాంస్యకారుఁడు, కంచరవాఁడు. (కల్ప)

కామకళ. సం. వి. ఆ. స్త్రీ. రతిదేవి.

కామకారము. సం. విణ. (అ. ఈ. అ.) తనయిచ్చచొప్పునఁ జేయునది. వి. అ. పుం. బుద్ధిపూర్వకముగాఁ జేయుట.

కామకూటము. సం. వి. అ. పుం. వేశ్యావిభ్రమము, వేశ్యావిలాసము. (మే. ని.)

కామకూటుఁడు. సం. వి. అ. పుం-కామమే ప్రధానముగాఁ గలవాఁడు- వేశ్యాప్రియుఁడు, విటుఁడు. (మే. ని.)

కామకేళి. సం. విణ. (ఇ) కాముకుఁడు. వి. ఇ. పుం. సురతము, మరుకేళి.

కామక్రీడ. సం. వి. ఆ. స్త్రీ. ౧. సురతము. ౨. (ఛంద) ఒకానొకవృత్తము.

కామగ. సం. వి. ఆ. స్త్రీ. కులట, ఱంకులాడి.

కామగతి. సం. విణ. (ఇ) కోరినచోటికిఁ బోవఁ [illegible]వాఁడు.

కామగము. సం. విణ. (అ. ఆ. అ.) ఎక్కినవాని యిచ్ఛచొప్పున కోరినచోటికి తనంతట పోవునది. (పుష్పకవిమానాది)

కామగామి. సం. విణ. (న్. నీ. న్.) ౧. యథేష్టముగా స్త్రీగామి యగువాఁడు, యుక్తాయుక్తవివేకము లేక విచ్చలవిడిని స్త్రీలను బొందువాఁడు. ౨. కామగమనము గలవాఁడు, ఇచ్ఛ వచ్చినచోటికి వెళ్లువాఁడు.

కామగుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) యథేష్టముగా స్త్రీగామి యగువాఁడు, విచ్చలవిడిని స్త్రీలను బొందువాఁడు.

కామగుణము. సం. వి. అ. పుం. ౧. రాగము, కోరిక. ౨. విషయము, ఇంద్రియార్థము. 3. ఆభోగము, పరిపూర్ణత. (మే. ని.)

కామచరుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) ౧. విచ్చలవిడిగాఁ ద్రిమ్మరువాఁడు, త్రిమ్మరీఁడు. ౨. ఇష్టము వచ్చినట్లు నడచువాఁడు.

కామచారము. సం. వి. అ. పుం. ౧. తనయిచ్ఛచొప్పున తిరుగుట. ౨. బుద్ధిపూర్వకముగా చేయుట, కావలయు నని చేయుట. 3. ఇంద్రియలోలత్వము, కామవశత.

కామచారి. సం. విణ. (న్. నీ. న్.) ౧. విచ్చలవిడిగాఁ దిరుగువాఁడు; తనయిచ్ఛచొప్పునఁ బ్రవర్తించువాఁడు. ౨. కాముకుఁడు, కామి. వి. న్. పుం. ౧. గరుడుఁడు. ౨. చటకము, పిచ్చుక. (ఇది అతికామము గలది.)

కామచారుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) విచ్చలవిడిగాఁ దిరుగువాఁడు, ఇచ్ఛచొప్పునఁ ద్రిమ్మరువాఁడు; యథేచ్ఛముగాఁ బ్రవర్తించువాఁడు.

కామజానము. సం. వి. అ. పుం- కామవికారమును గలిగించునది- కోకిలము.

కామజిత్తు. సం. విణ. (త్) కామమును జయించువాఁడు. వి. త్. పుం. ౧-మన్మథుని గెలిచినవాఁడు-శివుఁడు. ౨-రూపముచే మన్మథుని జయించినవాఁడు-కుమారస్వామి. 3. జినదేవుఁడు.

కామతాలము. సం. వి. అ. పుం. పికము, కోయిల.

కామతిథి. సం. వి. ఇ. పుం. స్త్రీ. త్రయోదశి.

కామద. సం. వి. ఆ. స్త్రీ. కామధేనువు. (మే. ని.)

కామదార్లు. మి. వి. బ. ధాన్యవిశేషము.

సీ. గొబ్బికాయలు బలుగుత్తులు పాలమీఁగడలు
శ్రీరంగాలు కామదార్లు. హంస. ౪. ౧౨౭.

కామదుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) కామములను (=కోరికలను) ఇచ్చువాఁడు.

కామదుఘ. సం. వి. ఆ. స్త్రీ. వేల్పుటావు, కామధేనువు.

కామదుఘుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) అభీష్టములను పిదుకువాఁడు, కోరికల నెల్ల నొసఁగువాఁడు.

కామదుహము. సం. వి. హ. స్త్రీ. కామధేనువు. (చూ. కామధుక్కు.)

కామదూతి. సం. వి. ఈ. స్త్రీ. ౧. పాటల, కలిగొట్టు. ౨. ఆఁడుకోయిల.

కామదూతిక. సం. వి. ఆ. స్త్రీ=కామదూతి.

కామదేవుఁడు. సం. వి. అ. పుం. మన్మథుఁడు.

కామధేనువు. సం. వి. ఉ. స్త్రీ- కోరినవస్తువుల నిచ్చెడియావు- వేల్పుటావు.

కామన. సం. వి. ఆ. స్త్రీ. ఇచ్ఛ, కోరిక.

కామనీయకము. సం. వి. అ. న. రమణీయత.

కామనుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ఇచ్ఛగలవాఁడు, కామించువాఁడు, కాముకుఁడు.

కామపాలుఁడు. సం. వి. అ. పుం. బలరాముఁడు.

కామఫలము. సం. వి. అ. పుం. మహారాజామ్రవృక్షము, ఒకజాతిమామిడి. (కల్ప)

కామము. సం. వి. అ. పుం. ౧. ఇచ్ఛ, కోరిక. ౨. కామితార్థము, కోరఁబడినవస్తువు. (శ్లో. సర్వాన్కామాన్సమశ్నుతే. మను. ౨. ౫.) ౩. వలపు, ప్రేమ. ౪. ఒకపురుషార్థము ౫. మహారాజామ్రము, ఒకజాతిమామిడి. ౬. రేతస్సు.
(ఈశబ్దము ఉ.మున్నంతములతో సమసించినపుడు విశేషణమై పూర్వపదాంతానుస్వారలోపముకలదియగును. ఉదా: గంతుకామము=పోఁగోరునది.)

కామయమానుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) కామించుచున్నవాఁడు; కాముకుఁడు.

కామయానుఁడు. సం=కామయమానుఁడు.
శ్లో. కామయానసమవస్థయా తులాం. రఘు. ౧౯. ౫౦.

కామయిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) కోరువాఁడు; కాముకుఁడు.

కామయితవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) కోరఁదగినది.

కామరసికుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) కాముకుఁడు.

కామరూపము. సం. వి. అ. పుం. ౧. ఒకదేశము. (ఇది అస్సాముయొక్క పడమటిభాగము.) ౨. కోరినరూపము.

కామరూపి. సం. విణ. (న్. ణీ. న్.) ౧. కోరినరూపమును గైకొనువాఁడు. ౨. సుందరుఁడు, చక్కనివాఁడు, రూపరి. వి. న్. పుం. ౧. విద్యాధరుఁడు. (త్రి. ని.) ౨. అడవిపంది. (వై. ని.)

కామరూపుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కోరినరూపమును గైకొనువాఁడు. ౨. సుందరుఁడు.

కామరేఖ. సం. వి. ఆ. స్త్రీ. వేశ్య. (వాచ.)

కామల. సం. వి. ఆ. స్త్రీ. కామాల యను రోగము.

కామలత. సం. వి. ఆ. స్త్రీ. మగగుఱి. (వాచ.)

కామలము. సం. వి. అ. పుం. ౧. వసంతఋతువు. ౨. మరుభూమి, నిర్జలప్రదేశము. ౩. పిత్తప్రకోపాదువలనఁ గలుగురోగభేదము, కామెర.

కామలి. సం. విణ. (న్. నీ. న్.) కామలారోగము గలవాఁడు.

కామలుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) కాముకుఁడు.

కామవతి. సం. వి. ఈ. స్త్రీ. దారుహరిద్ర, మ్రానిపసుపు.

కామవరములు. సం. వి. అ. న. బ. వస్త్రవిశేషము.
వ... పూజాబంధంబులును జలపంజరంబులును గామవరంబులును సూరవరంబులును దారామండలంబులును... అనుపేళ్లు గలపుట్టంబులు గట్టుకొని...ద్వా. ౩. ౧౮౮.

కామవల్లభ. సం. వి. ఆ. స్త్రీ. చంద్రిక, వెన్నెల.

కామవల్లభము. సం. వి. అ. పుం. ౧. వసంతఋతువు. ౨. మామిడిచెట్టు.

కామవల్లభుఁడు. సం. వి. అ. పుం. చంద్రుఁడు.

కామవాదము. సం. వి. అ. పుం. ఇచ్ఛవచ్చినట్లు ఏదేని చెప్పుట, వదరుట.

కామవృంత. సం. వి. ఆ. స్త్రీ. పాటల, కలిగొట్టు.

కామవృక్షము. సం. వి. అ. పుం. వృక్షాదని, వృక్షరుహ, బదనిక. (రా. ని.)

కామవృత్తి. సం. విణ. (ఇ) తనయిచ్ఛచొప్పున వర్తించుట, స్వేచ్ఛాసంచారము.

కామవృత్తుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) విషయములందు విచ్చలవిడిగా వర్తించువాఁడు, యథేష్టసంచారి.

కామశరము. సం. వి. అ. పుం. ౧. మన్మథునిబాణము. ౨. మామిడి.

http://telugutheesis.com

కామశాస్త్రము. సం. వి. అ. న. రతిశాస్త్రము.

కామసఖము. సం. వి. అ. పుం. ౧. వసంతఋతువు. ౨. చైత్రమాసము. ౩. మామిడిచెట్టు.

కామసువు. సం. విశే. (ఊ) కోరికల నీనునది. వి. ఊ. పుం. వాసుదేవుఁడు. స్త్రీ. రుక్మిణి.

కామసూత్రము. సం. వి. అ. న. కామవ్యాపార బోధక మగుశాస్త్రవిశేషము. (ఇది వాత్స్యాయనప్రణీతము.)

కామాంకుశము. సం. వి. అ. పుం. ౧. నఖము, గోరు. ౨. మగగుఱి.

కామాంగము. సం. వి. అ. పుం. మామిడిచెట్టు.

కామాంధ. సం. వి. ఆ. స్త్రీ. కస్తూరి.

కామాంధము. సం. విశే. (అ. ఆ. అ.) కామము చేత గ్రుడ్డి యైనది, మరులుచేత కన్నుగాననిది. వి. అ. పుం. కోయిల.

కామాక్షి. సం. వి. ఈ. స్త్రీ. ౧. దేవీమూర్తిభేదము. ౨. వాద్యవిశేషము.

వ. ... కామాక్షులు ముఖవీణలు పిల్లఁగ్రోవులు
దండెలు డక్కలు... ప్రబంధ. ౬౦౫.

౩. యోగులు ధరించు ఆభరణవిశేషము.

సీ. అపరంజిపసిఁడికామాక్షులు డామూఁపుపై
గొండ్లి గావించుయోగపట్టె. వేం. పంచ.
౮. ౧౦౧. (౨, ౩. అర్థములు తెనుఁగుననే కాన్పించుచున్నవి. ఇది ౩. వ అర్థమున అచ్చతెనుఁగుప్రబంధమునను గనఁబడుచున్నది.)

సీ. కడునొప్పుసంకులు కామాక్షికవ గాఁగ...
యయా. ౩. ౫౬.

కామాటము. వి. (క. కామాట) మోటపని, కూలిపని.

మ... భానుపుత్రాదులకై, వినుమీ చంపక పట్టి
తెచ్చి దినము న్నీయింటికామాటపుం, బనికిం
జొచ్చెద మన్నదాఁక నిద చెంపల్ వైతు
మత్యుద్ధతిక్. రామా. ౮. ౧౮౫.

జ: కామాటి.

కామాటి. విశే. (కామాటము + ఇ-త. కామాట్టి. క. కామాటి) మోటపని చేయువాఁడు, కూలిపని చేయువాఁడు.

కామాతురుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) కామార్తుఁడు, విరాళి గొన్నవాఁడు.

కామాత్మజుఁడు. సం. వి. అ. పుం. ప్రద్యుమ్నుని కొడుకు, అనిరుద్ధుఁడు.

కామాధిష్ఠానము. సం. వి. అ. న-కామమున కధిష్ఠానము-ఇంద్రియమనోబుద్ధులు.

కామాయుధము. సం. వి. అ. న. ౧. మన్మథునికైదువు. ౨. మగగుఱి. పుం. మామిడిచెట్టు.

కామాయువు. సం. వి. స్. పుం. గరుడుఁడు. (త్రి. ని.)

కామారి. సం. వి. ఇ. పుం. ౧. శివుఁడు. ౨. విటమాక్షిక ధాతువు.

కామాల=కామెర. వి. (సం. కామలా. త. కామాలై) కన్నులు పచ్చనగురోగవిశేషము.

సీ... పసరిక యనఁ, గామాల యనఁగను గామలా
భిధ మీఱు...ఆం. భా. ౨. ౧౨౭.

కామాలిక. సం. వి. ఆ. స్త్రీ-కామోద్రేకమును గలిగించునది-సుర, మద్యము. (వాచ.)

కామాలు(ఘు)వు. సం. వి. ఉ. పుం. రక్తకాంచనముచెట్టు.

కామి. వి. (అగుధాతువుయొక్క వ్యతిరేకభావార్థకరూపము.)

(కాకపోవుట)

ఉ. చీటికిమాటి కేకపథసీమ మెలంగఁగఁ బాటిగామి శృం, గాటకవీథి కేఁగ ... నైష. ౩. ౯౩.

(తగకుండుట.)

క. విను హవ్యకవ్యములు మజ్జనభోజనములును
విప్రజాతివనిత దాఁ, బనిసేయ నడపునది
యప్పనులకుఁ బెఱసతులు గామి బ్రాహ్మణుఁ
డు నృపా. భార. అను. ౨. ౨౪౦.

కామి. సం. విణ. (న్. నీ. న్.) ౧. కాముకుఁడు, మిక్కిలి మరులు గలవాఁడు. ౨. కోరిక గలవాఁడు. వి. ఈ. స్త్రీ. రతిదేవి. న్. పుం. ౧. స్త్రీకి వశుఁ డగుమగఁడు. ౨. సారసము, బెగ్గురుపక్షి. ౩. పావురము. ౪. చక్రవాకము, జక్కవ. ౫. చటకము, పిచ్చుక. ౬. ఋషభము అనుఓషధి.

కామించు. సం. స. క్రి. ౧. మోహించు, వలచు.

వ... తొల్లి యక్కామినిం గామించి దానిచేత
నిరాకృతుం డైనవాఁడు కలి యనునొక్క
గంధర్వుండు... మార్క. ౫. ౧౦.

౨. కోరు.

(శ్రీరంగపురవర్ణనము.) సీ. కామించు దేవర్షిగ
ణము లేపెనుఁబ్రోల శ్వపచపక్షిమృగాదిజం
తువృత్తి. వైజ. ౧. ౪౨.

కామిని. సం. వి. ఈ. స్త్రీ. ౧. ఆఁడుది. ౨. మిక్కిలి వలపు గలస్త్రీ, ప్రియసంగమమునందు మిక్కిలి యాస గలయాఁడుది. ౩. సుందరి, అందకత్తె. ౪. భీరువు, పిఱికియాఁడుది. ౫. మ్రానిపసుపు. ౬. వంద, బదనిక. ౭. ఆఁడుజక్కవ. ౮. ఆఁడు పావురము. ౯. ఆఁడుబెగ్గురుపక్షి. ౧౦. మద్యము, సుర.

కామినీశము. సం. వి. అ. పుం. శోభాంజనవృక్షము, మునగ. (కల్ప.)

కామీనము. సం. వి. అ. పుం. రామపూగము, నిడుపుతొడిమ గలపోఁక.

కామీలము. సం=కామీనము.

కాముఁడు. సం. వి. అ. పుం. మన్మథుఁడు.

కాముకకాంత. సం. వి. ఆ. స్త్రీ. మాధవీలత, పువ్వులగురివెంద.

కాముకము. సం. వి. అ. పుం. ౧. పిచ్చుక. ౨. అశోకవృక్షము. ౩. శింశుప, ఇరుగుడు. ౪. తినాసము, నెమ్మి. ౫. మాధవీలత, పువ్వులగురివెంద.

కాముకుఁడు. సం. విణ. (అ. ఆ. అ.)-ధనాదులందు-ఇచ్ఛ గలవాఁడు. (అ. ఈ. అ.) మైథునేచ్ఛ గలవాఁడు.

కామెర=కామాల.

ఉ. కన్నులు వాఁచి తోయములు గాఱెడు నేని
మఱీచిఁ బిప్పలిన్, సన్నగ నూఱి పెట్టనొక
నొప్పియుఁ బుట్టదు కామెరైనయా, కన్నుల
గుంటలన్ రసము కాటుకపట్టుచుఁ దద్రసం
బుతోఁ, గన్నులఁ బెట్టఁ గామెరలు గ్రక్కు
నఁ దీఱు దినాష్టకంబునన్. సహదేవశిక్ష. ౧.
౧౦౨. (చి. ని.)

కామేశ్వరి. సం. వి. ఈ. స్త్రీ. దుర్గాభేదము.

కామేశ్వరుఁడు. సం. వి. అ. పుం. పరమేశ్వరుఁడు.

కామ్యకర్మము. సం. వి. న్. న. స్వర్గాదికామ్యవిషయములను గోరువాఁడు చేయఁ దగుకర్మము. (జ్యోతిష్టోమాది.)

కామ్యమానము. సం. విణ. (అ. ఆ. అ.) కోరఁబడుచున్నది.

కామ్యము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కోరఁ దగినది. ౨. కోరికతోఁ జేయఁబడునది, ఐచ్ఛికము. (వ్యతి- నిత్యనైమిత్తికములు) ౩. కమనీయము, సుందరము, చక్కనిది. (కల్ప.) వి. అ. న. ౧. అశ్వమేధాదికామ్యకర్మము. ౨. రాగి, తామ్రము. (వై. ని.)

కామ్లము. సం. విణ. (అ. ఆ. అ.) ఇంచుక పుల్లనిది.
[illegible] పులుసు.

కాయ. వి. (√కాయు. త. క. కాయ్. తు. కాయి. కు. కావు.) ౧. చెట్టు తీఁగ మున్నగునవి కాచెడు కాయ; శలాటువు, పచ్చికాయ.

శా... గుమ్మడికాయయంత యగుముత్తెం బై... ఆము. ౪. ౨౧౩.

ఉ. పాయక వేరు వెల్లఁకియుఁ బందులు నొందులు గూరగాయలుం, గోయుచు... కు.సం. ౬. ౬౯౨.

సీ. ... శలాటు వగుచు, గాయన ... ఆం. భా. ౨. ౩౯.

౨. వీణ కమర్చినసొఱకాయ.

సీ. వీణెలగవుసెనల్ వెడలించి చెఱఁగుల మెఱుఁగు రాఁ గాయలమీఁదఁ గుడిచి. హరిశ్చ. ౨ ౧౦౬.

సీ. శశికాంతమణిపీఠి జాజావాఱఁగఁ గాయలు త్తుంగకుచపాళి నత్తమిల్ల. మనుచ. ౨. ౨౭.

౩. కిణము, రాపిడివలన శరీరమునం దేర్పడిన కాయ.

ఉ. కన్నులసన్నలం బనులు గైకొని వారక చేయుచుండుటన్, మున్నటు లున్నపాణితలముల్ బలుగాయలు గాచెఁ జూచితే. భార. విరా. ౨. ౨౨౧.

వ. ... ఎడపనికావటిమోపులకతనం గంది కాయలు కాచి వంగినవలుదమూఁపులును ... హరి. పూ. ౫. ౧౪౨.

౪. శిశువు, బిడ్డ. (ఈయర్థ మాలంకారికము.)

ఉ... నాలు గేన్, గాయలు గాయ వచ్చెలువ గర్భమునం దెటువంటిపాపమో. వేం. పంచ. ౧. ౫౮౮.

౫. నేత్రరోగవిశేషము.

ద్వి. పల్లమీసములు నేర్పడుకాయకన్నుఁ, బిల్లిగడ్డంబును నల్లనిమేను. బస. పు. ౩. ౧౧౧౬వం.

౬. చెడిపోయినధాన్యము.

(వ్యవ) కాయయు పొల్లును లేని వడ్లు.

౭. జూదము, మొ. ఆడునపు డుపయోగించుసారె లోనగునది. (శ. ర.)

కాయధాన్యము = కాయనుండి పుట్టుధాన్యము. (మినుములు పెసలు, మొ—వడ్లు వరగలు మున్నగునవి గడ్డిధాన్యములు.)

సీ. సెనగలు గోదుమల్ మినుములుఁ దిలలు ముద్గములు మున్నుగఁ గలకాయధాన్యములు... ఉ. రా. ౮. ౧౬. శుక. ౩. ౪౮౧.

కాయోపండో(డొ) = సఫలమో విఫలమో.

క... కాయోపండో, కలయూపు చెప్పు మనవుడు, ఫలియించును గోర్కె పాఱఁగొట్టుము వగలన్. భోజరా. ౩. ౨౫౯.

సీ. పొలఁతి కాయోపండొ పోయినపని యన్నఁ జిలుకమాటపు నవ్వుసోలపుఁ దేట. విజ. వి. ౨. ౧౪౧.

(వ్యవ) నీకొఱకు చూచి చూచి నాకన్నులు కాయలు కాచినవి.

కాయపెండలము = పెండలపుకాయ, పెండలపుతీఁగయొక్క కాయ.

(చెంపకాయ తలకాయ పిల్లకాయ మొట్టికాయ మున్నగునవి యాయాస్థలములందుఁ జూచునది.)

జ: కాయకంటి, కాయకన్ను.

కాయకంటి. వి. (కాయ+కన్ను) కుబేరుఁడు. (శ. ర.)

కాయకన్ను. వి. (√కాయ) కాయకాచినకన్ను. (శ. ర.)

కాయకము. వి. (క. కాయక. సం. కాయకమ్.) జీవనోపాయము, జీవనవ్యాపారము; వ్యాపారము, వృత్తి.

ద్వి. కాయకంబులు పెక్కుగఱచుటఁ జేసి, వేయివిధంబుల విత్త మార్జించి. బస. పు. ౫. ౯వం.

గీ. అనఘుఁ డొకనాఁడు తొల్లిటియట్ల నేఁగి, లింగ మెప్పటిపాద నుంచి లీలఁ గాయకంబు సేయుచునుండంగఁ గష్టకర్మ, చిత్తు లొకకొం

http://telugthesis.com

దఱది చూచి చెలఁగి నగుచు. చెన్న. ౩. ౨౦౨, ౧౯౫.

ఉ. కానకు సంపత ప్పెఱుఁగుగబ్బి మెకంబులు
సేరఁ గాయపో, తేనుఁగుదాయ యెల్గు పులి
యేసినయే టుసివోయెఁ బోయిన, స్మానితి ని
స్సిగో యనుచు మాకులకాయక మైనవేఁట...
కకు. ౪. ౫౭.

కాయక్లేశము. సం. వి. అ. పుం. ౧. దేహమునకుఁ గలుగుబాధ. ౨. దేహపరిశ్రమము.

కాయజలము. సం. వి. అ. న. మూత్రము.

కాయజుఁడు. సం. వి. అ. పుం. మన్మథుఁడు, మరుఁడు.

కాయబంధనము. సం. వి. అ. న. ౧. మొలదట్టి, నడుముకాసె. ౨. చేతనాధిష్ఠితమై దేహారంభహేతు వగుశుక్లశోణితసంయోగవిశేషము.

కాయమానము. సం. వి. అ. న. ౧. దేహపుఁగొలఁది, దేహపరిమాణము. ౨. పర్ణకుటీరము, ఆకుటిల్లు. ౩. పందిరి. ౪. వేశ్యాగృహము. ౫. కేళీగృహము. (వై. ని.)

కాయము. వి. బాలెంతలకిచ్చెడుమందు.

చ. చెలువకు బిడ్డపుట్లు విలసిల్లఁగ భిల్లపురంధ్రు
లంతలోఁ, బిలువరె మంత్రసానిఁ దలపెట్టరె
కాయముఁ గూర్ప లేమకున్, జలకము గాఁ
పరే కొలను చయ్యనఁ ద్రవ్వరె మందగామి
నిన్, నిలువఁగనీకురే యనుచు నేర్పరులై
కడు సంభ్రమింపఁగన్. కాళ. ౩. ౨౬. ఇం
దు. ౨. ౫.

కాయము. సం. విశ. (అ. ఆ. అ.) ప్రజాపతిదేవతాకమైనది. (హవిరాది) వి. అ. పుం. న. ౧. దేహము. ౨. స్కంధము, చెట్టుబోదె. ౩. సమూహము. ౪. మూలధనము, మొదలు, అసలు. ౫. స్వభావము. ౬. గృహము. ౭. లక్ష్యము, గుఱి. ౮. తంతులు తప్ప తక్కినవీణాభాగము. ౯. కనిష్ఠాంగుళిమూలస్థానము. (దీనిని ప్రజాపతితీర్థ మందురు.) పుం. ప్రాజాపత్య మనెడివివాహభేదము.

కాయవలనము. సం. వి. అ. న-కాయమును గప్పునది-కవచము.

కాయస్థ. సం. వి. ఆ. స్త్రీ. ౧. ధాత్రి, ఉసిరిక🌳. ౨. హరీతకి, కరక🌳. ౩. కాకోలి, కాకొల్లి🌳. ౪. ఏలకి🌳. ౫. తులసి🌳.

కాయస్థుఁడు. సం. వి. అ. పుం. ౧. పరమాత్ముఁడు. (హేమ. ని.) ౨. కరణము, లెక్కలు వ్రాయునతఁడు. (పరశురాముఁడు క్షత్రియవంశసంహారమును జేసినపుడు గర్భిణి యయియున్నయొకక్షత్రియస్త్రీ దాల్భ్యుని శరణుచొచ్చి యతనియాశ్రమములో దాఁగుకొనెను. అతనికిని పరశురామునకును జరిగినసంభాషణముపిదప ఆమెగర్భమందున్నశిశువును రక్షించుటకు పరశురాముఁడంగీకరించెను. ఆశిశువు చిత్రగుప్తవంశమందలివారిచేఁ బెంపఁబడి వారివృత్తియైనలెక్కలు వ్రాయుపని వృత్తిగాఁ గైకొనెను. ఆశిశువుయొక్కవంశ్యు లప్పటినుండియు కాయస్థు లని చెప్పఁబడుచున్నారు.)

కాయాగ్ని. సం. వి. ఇ. పుం. జీర్ణశక్తిని గలిగించుజఠరాగ్ని.

కాయిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. ప్రత్యహవృద్ధి, గోజావడ్డి. (శే. ని.) ౨. తాకట్టు పెట్టినఎద్దులు ఆవులు మున్నగువాని నుపయోగించుకొని ఆరూపమునఁ బుచ్చుకొనువడ్డి.

కాయికము. సం. విశ. (అ. ఈ. అ.) శరీరమునకు సంబంధించినది. (పాపాది)

కాయు^{1}. స. క్రి. (త. క. కాయ్.) ప్రసరింపఁజేయు.

వ.... చందురుండు కందర్పదిగ్విజయకీర్తిస్ఫూర్తియుం బోనియచ్చవెన్నెల విచ్చలవిడిం గాయం దొడంగె. కాశీ. ౩. ౨౩.

క. ఇనుఁ డెండ గాయ శంకిలు. భా.రా.బాల. ౧౨౬. వరాహ. ౪. ౨౯.

అ. క్రి. (ఎండ, వెన్నెల) ప్రసరించు.

సీ...ఒకదివిఁ జేరెండ యుబ్బి కాయు. కాశీ. ౧. ౧౨౯.

ఆ. పిండిఁ జల్లినట్లు పండువెన్నెలలు గా,యంగఁ దొడఁగెఁ జెలువ మమర నంత.కళా.౮. ౧౬.

కాయు^{2}=కాచు^{1} స. క్రి. రక్షించు.

గీ. ధీయుతుఁ డటంచు నలువ దీర్ఘాయు వొసఁగి,కాయు రఘునాథవిభు వజ్రకాయుఁ గాఁగ. విజ. వి. ౧. ౪.

మ...హయమేధంబుల్ ఘటింపం దలం,చి విసంఖ్యాధ్వజినీ పరంపర నుదీచీప్రాచ్యవాచీప్రతీ,చ్యవధిక్షోణిశ యజ్ఞముక్తహరిఁ గాయం బంపి...వరాహ. ౧. ౧౨౯.

కాయు^{3}=కాచు^{2}. స. క్రి. (కాయలు, మొ.) కాచు.

(వ్యవ) ఆచెట్టు వేయికాయలు కాసినది.

శా. కాయం జొచ్చె రసాలముల్ విరహులాకంపింపఁ గాఁ గోయిలల్,గూయం జొచ్చె మనోజదిగ్విజయ మాఘోషించుచుం దుమ్మెదల్,మ్రోయం జొచ్చె. ద్వా. ౭. ౧౨.

అ. క్రి. (కాయలు, మొ.) పుట్టు, బయలుదేఱు.

ఉ....నాలు గేల్,గాయలు కాయ వచ్చెలువ గర్భమునం దెటువంటిపాపమో. శేం.పంచ. ౧. ౫౮౮.

(వ్యవ) ఆచెట్టున నాలుగుకాయలు కాసినవి.

కాయువు(య్వు). వి. కాంక్ష, ఇచ్ఛ; అనురాగము, కామము.

సీ. ఇచ్ఛ కాయువు కోర్కి యేఁకట కోరిక యాస యం చనఁగఁ జెన్నలరుఁ గాంక్ష. ఆం. భా. ౧. ౧౩౭.

చ. కర మనురాగ ముల్లమునఁ గ్రమ్మఁగ నమ్మృగిపుచ్ఛమూలము, న్గరమున నంటుచు న్నృపతి కామవికారము నొందె పీఁకఁ ద,త్పరమతియై తనుం దివుచుపార్థివుచిత్త మెఱింగి యేల నీ,కరమునఁ బుచ్ఛమూల మిటు కాయ్వునఁ బట్టెదు మేదినీశ్వరా.మార్క. ౫.౨౩౨.

సీ. అంగుళంబుల నల్ల నలకలు గబళించి కమ్మోవి యాని యొక్కింతుఁ గాయ్వు. భార. విరా. ౨. ౩౧౦.

సీ. రాగోత్కటమున సైరణ లేక మానినిఁ గాయ్వునఁ బైపడి కవయఁ దలఁచు. కు. సం. ౫. ౫౨౪.

కార. వి. కాసమర్ద్దము.

సీ...బలును కార కసినెంద యన నొప్పు కాసమర్దంబు...ఆం. భా. ౨. ౬౩.

కార. సం. వి. ఆ. స్త్రీ. ౧. చెఱ, బంధనము. ౨. చెఱసాల. ౩. వీణకరివె, ప్రసేవకము. ౪. దూతిక. ౫. స్వర్ణము. ౬. కారిక, శ్లోకరూప మగు సూత్రము. (వి.ని.)౭.పీడ,కాఱియ.(త్రి.ని.)

కారంజము. సం. విణ. (అ. ఈ. అ.) కరంజవృక్షసంబంధ మైనది, కానుగుచెట్టునకు సంబంధినది (ఫలతైలాది)

కారండవము. సం. వి. అ. పుం. కన్నెలేడిపిట్ట.

కారంధమి. సం. వి. న్. పుం. ౧. కంచుపనివాఁడు. ౨. ధాతువాదరతుఁడు. (మే. ని.)

కారంభ. సం. వి. ఆ. స్త్రీ. ప్రియంగువు, ప్రేంకణము.

కారకము. సం. విణ. (అ. రికా. అ-సమాసాంతములందే) కర్త, చేయునది.(ఉదా: శాంతికారక

ము, మొ.) వి. అ. న. ౧. (వ్యాక) క్రియానిష్పాదక మగుకర్తృకర్మాదిషట్కము. (ఇవి కర్త, కర్మము, కరణము, సంప్రదానము, అపాదానము, అధికరణము అని ఆఱు.) ౨. కర్త్రాదులను గూర్చి చెప్పువ్యాకరణభాగము. ౩. కరకాజలము, వడగండ్లనీరు.

కారకవిభక్తి. సం. వి. ఇ. స్త్రీ. (వ్యాక) కర్త్రాది బోధక మగువిభక్తిభేదము.

కారకహేతువు. సం. వి. ఉ. పుం. కారకరూప మగుహేతువు, ఉత్పాదకహేతువు. (కుండకు మట్టివలె-వ్యతి. జ్ఞాపకహేతువు. నిప్పునకు పొగవలె)

కారగ్గి. వి. (కారు^{3}+అగ్గి.) కార్చిచ్చు, దవానలము.

గీ. ఎగ్గతంబునఁ దాను గారగ్గిఁ గాలె, నటె...
భార. ఆశ్ర. ౨. ౧౬౩.

ఉ. వెగ్గల మైనకూర్మి నరవిందదళాయతనేత్ర
కొండకా, రగ్గి పటీరకాష్ఠములయందు రవు
ల్కొనఁ జేసి...కాశీ. ౫. ౧౫౯.

కారడుగు. వి. (కారు^{1}+అడుగు) రెండవపంట. (బ్రౌ.)

కారణ. సం. వి. ఆ. స్త్రీ. ౧. యాతన, తీవ్రవేదన. ౨. ప్రేరణ, పురికొలుపుట.

కారణకారణము. సం. వి. అ. న. ౧. కారణమునకుఁ గారణము, మూలకారణము. (ఘటమునకు కులాలునితండ్రివంటిది) ౨. పరమేశ్వరుఁడు. ౩. పరమాణువు. సం. కిరా. ౧౭. ౩౫.

కారణమాల. సం. వి. ఆ. స్త్రీ. ఒకఅర్థాలంకారము. (ఇందు పూర్వపూర్వములకు ఉత్తరోత్తరములు గాని ఉత్తరోత్తరములకు పూర్వపూర్వములు గాని హేతువులుగా నుండును- ఉదా: నరకము పాపమువలనఁ గలుగును. పాపము దారిద్ర్యమువలనఁ గలుగును-నీతిచే ఐశ్వర్యము కలుగును. ఐశ్వర్యముచే ఈవి కలుగును.)

కారణము. సం. వి. అ. న. ౧. (క్రియానిష్పాదక మగు) హేతువు. ౨. వధము. ౩. సాధనము, కరణము. ౪. ఇంద్రియము. (కల్ప.)

కారణశరీరము. సం. వి. అ. న. (వేదాంత) అజ్ఞానరూప మగుశరీరము; స్థూలసూక్ష్మశరీరములకు లోపల నున్నదై దేహాంతరమును గలిగించుటకుఁ గారణ మగుశరీరము.

కారణికుఁడు. సం. విణ. (అ. ఈ. అ)-కారణములను గొని విచారించువాఁడు-పరీక్షకుఁడు.

కారణోత్తరము. సం. వి. అ. న. వాది యుపన్యసించినవిషయమును సత్యముగా నంగీకరించి దానికిఁ బ్రాతికూల్యమును సాధించుకారణములను జెప్పు ఉత్తరము.

కారపుఁజెక్క. వి. (కారము^{1}+చెక్క) ద్రాక్షత్వక్కు. (శ. ర-దాల్చినిచెక్క?)

కారపుఁబడుగు. వి. (కారము^{1}+పడుగు) గట్టినూలిపడుగు. (శ. ర.)

సీ. కారంపుఁబడుగులు కండెలకప్పెర...హంస.
౨. ౧౧.

కారపుఁబూస. వి. (కారము^{1}+పూస.) సెనగపిండిలో కారము కలిపి చమురులో వేఁచి చేయుభక్ష్యవిశేషము.

కారము^{1}. వి. (సం. క్షారః. ప్రా. కారం. క. కారవు. త. కారమ్) ౧. షడ్రసములలో నొకటి, కటువు.

క. తరుణికి ధాత్రీపతికిని, బరిచుంబనవేళ దంత
పరిపీడన మి, క్షురసంపుఁ బానకములో, మి
రియపుఁ గారంబు వోలె మెచ్చొనరించెన్.
నైష. ౭. ౧౭౦.

౨. చాడు.

చ. ...బుద్ధితోఁ, బొరయనిపాతకంబులు సబుద్ధిక
పుణ్యములన్ నశించు నం,బరమునఁ బట్టినట్టి
మలపంకము గారములోన నద్దఁగా, విరిసిన
యట్లు నమ్ము మిది వేదము సెప్పిన నేను జె
ప్పితిన్. భార. శాం. ౩. ౩౬౪.

౩. నూలు తడిసెడునొకానొక ద్రవద్రవ్యవిశేషము. (శ. ర.) ౪. ఓడ్డలకుఁ బోసెడునొకానొక మందు.

సీ. బలుబూటకపుఁదల్లిప్రాణంబు లుగ్గుగా నెమ్మి
తోఁ జిటిబొజ్జ నిండఁ ద్రావి, పసిఁ దహ
తహసెట్ట ముసరెడుకార్చిచ్చుఁ గారంపు
మందుగా నారగించి. చమ. ౧. ౩౨.

విణ. కటువైనది.

చ. వలపులు గ్రమ్మఁగాఁ బొగచి వండినకార
పుఁగాయగూర ల,ప్పళములు ... అర్కపు
త్రము,ఖ్యులు రఘురాముబంతిఁ బ్రియ మొ
ప్ప భుజించి సుఖించి రెంతయున్. ఉ. రా.
౫. ౨౮౮.

కారపుమన్ను=సౌడు. ఆం. భా. ౨. ౫.

జ: కారపుఁజెక్క, కారపుఁబడుగు, కారపుఁబూస.

కారము^{2}. ఒకానొక తద్ధితప్రత్యయము.

ఉదా: నుడికారము, కొలగారము.

కారము. సం. వి. అ. పుం. ౧. చేఁత, పని, కార్యము. (ఉదా: పురుషకారము) ౨. యత్నము, పూనిక. (శిశు. ౧౯. ౨౭.) ౩. బలము. ౪. సురతము, రతి. ౫. వధము. ౬. నిశ్చయము. ౭. పూజోపహారము, బలి. ౮. హిమాచలము. ౯. సుంకము, పన్ను. ౧౦. ఒకధ్వనిని గాని వర్ణమును గాని చెప్పునప్పుడు వచ్చుప్రత్యయము. (ఉదా: అకారము, ఫూత్కారము.)

కారయిత. సం. విణ. (ఋ. త్రి. ఋ.) చేయించువాఁడు.

కారయితవ్యము. సం. విణ. (అ.ఆ.అ.) చేయింపఁ దగినది.

కారయిల్లు. మి. వి. ఔ. (కార + ఇల్లు) కారాగృహము, చెఱసాల.

తరలము. ఖలుఁడు గంసుఁడు పెద్దకాలము కార
యింట నడంచె... భాగ. ౧౦. పూ. ౧౩౦.

కారవము. సం. వి. అ. పుం-'కా' అని కూయునది-కాకి. (త్రి. ని.)

కారవల్లి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. కారవేల్లము, కాఁకర🌳. (వాచ.)

కారవి. సం. వి. ఈ. స్త్రీ. ౧. శతపుష్ప, సదాప🌳. ౨. రుద్రజట🌳. ౩. ఇంగుపమ్రానియాకు. (నై. ని.) ౪. నల్లజీలకఱ్ఱ. ౫. దీప్యము, ఓమము. ౬. క్షుద్రకారవేల్లము, పొట్టికాఁకర🌳. ౭. ఆఁడుకాకి.

కారవేల్లము. సం. వి. అ. పుం. కాఁకర🌳.

కారస్కరము. సం. వి. అ. పుం- చావును గలిగించునది-విషముష్టి, ముసిఁడి🌳.

కారస్కరాటిక. సం. వి. ఆ. స్త్రీ. కర్ణజలౌకము, చెవి దూఱుపాము, చిన్నజెఱ్ఱి. (త్రి. ని.)

కారాకు. వి. (కారు^{1} + ఆకు) జీర్ణపర్ణము, పండుటాకు.

క. వైరమున నలిచి త్రెంపక, కారాకులు డుల్లి
నట్లు కర్మము లెల్లం, దార పెడఁబాయ వల
యుట, సాఁకృపం దెలియఁ జెప్పె శౌరి య
తనికిన్. భార. భీష్మ. ౧. ౨౦౪.

ద్వి. కారాకు సుడిగాలి గడువడిఁ ద్రిప్పు, తీరున
నాఁని దిర్దిర మింటఁ ద్రిప్పి. రం. రా. సుం.
౨౬౨ పొ. ౧౪ పం.

కారాకూరము. విణ. క్షుభితము, కలఁత నొందినది.

క. ఆకీతిఁ బారునము పో, సారంగధరుండు తోడి
[illegible]ల్, సారెకుఁ గేకలు వేయఁగఁ,

గారాకూర మయి మనసు కళవళపడఁగన్. సారంగ. ౨. ౩.

స్రగ్ధర. కారాకూరంబులై రాక్షసులహృదయముల్ గాడ్పడన్ రామునాజ్ఞన్. ఉ. రా. ౧. ౧౨౬.

వి. నిర్బంధము; క్షోభము.

శా...కా,రాకూరంబులు చేసినం గదలి నే రానిచ్చుటన్ బ్రాణముల్,శోకార్తుం దుది నాదువేలుపునకై బొంక న్నిజం బింతయున్. కాశీ. ౩. ౭౨.

మ...ఏకడ నినున్ వీక్షింపలే కున్కి మా,రదశన్ వేఁగెడుకాంత నింత పెనుఁగారాకూరముల్ సేసె నీ,మదిపగ్గు...పరమ. ౩. ౨౯౧.

(పెనుఁగారాకూరముల్ సేసెన్=ఎక్కువక్షోభ పెట్టెను.)

కారాగారము. సం. వి. అ. న. చెఱసాల.

(ఇట్లే కారాగృహము, మొ.)

కారాగుప్తుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) చెఱఁబెట్టఁబడినవాఁడు, బంది.

కారాటు. వి. వ్యాపనము. (శ. ర.)

కారాడు. స. క్రి. తోలు, నడపు.

గీ. హైమరథములఁ దోలి గంధాంధభద్ర,కరులఁ గారాడి దుముదారుగా హయాళిఁ,జేరువకు నూకి భటులకుఁ జేయి వీచి,యభ్యమిత్రీయుఁడై పసైన్యంబు గదిసి. దశా. ౨. ౩౭౭. (ప్రయోగాంతరము లేదు.)

కారాపాలుఁడు. సం. వి. అ. పుం. చెఱసాలయధికారి.

కారామణులు. మి. వి. బ. (√కారు^{4}?) వల్లబొబ్బరలు. (బ్రౌ)

కారాయిక. సం.వి.ఆ.స్త్రీ.బలాక, ఆఁడుకొక్కెర.

కారావరుఁడు. సం. వి. అ. పుం. ఒకసంకీర్ణజాతివాఁడు, నిషాదునకు వైదేహస్త్రీయందు పుట్టినవాఁడు.

కారావు. వి. (కారు^{3}+ఆవు) అడవియావు.(బ్రౌ)

కారి. ఒకానొకతద్ధితప్రత్యయము.

ఉదా: మాటకారి,చలవకారి,కతలకారి.

కారి. సం. విణ. (న. ఈ. న.) చేయువాఁడు. (ఈయర్థమున నిది సమాసాంతముననే యుండును. ఉదా: కార్యకారి.)-ఇ-శిల్పి, కారువు. (మే. ని.) వి. ఇ. స్త్రీ. క్రియ, పని.

కారించు. సం. స. క్రి. బాధించు, పీడించు.

సీ. కొంచక నీరిలో ముంచుచు నెత్తుచుఁ గారించి తీరంబు సేరఁ బెట్టు. భార.ఆది.౫.౧౬౬. (ప్రాఁతప్రతిపా.)

ఉ. ...నీ వడియాసల వచ్చి రిత్త గా,రింపక మాను మాతనిచరిత్రము నీకును మాకు వింతయే. భార. ఉద్యో. ౧. ౩౧౪. భాగ. ౧౦ ఉ. ౫౪౯.

కారిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. క్రియ, చేయుట. ౨. శిల్పము. ౩. శ్లోకరూపమగుసూత్రము. ౪. హింస, యాతన. ౫. నటునిపెండ్లాము, నటమోహ. ౬. ఒకవిధమైనవడ్డీ, వృద్ధిభేదము, కారిత.

కారికము. విణ. (క. కారిక. త. కారిక్కమ్.) అనాహతము, చలువ చేయనిది, క్రొత్తది. (వస్త్రము-శ. ర, బ్రౌ.)

కారిజము. వి. (సం. కాలేయమ్) కడుపులో కుడిప్రక్క నుండెడుమాంసఖండవిశేషము, కాలఖండము.

ఆ...సన్నగూర కారిజంబు క్రొవ్వు,పొదలుమూరిషములు పాసఁగుకజ్జంబులు,నంబుజాతగంధులనువుపఱచి. రుక్మా. ౩. ౨౬.(శ.ర.పా.)

వ...ఎఱచిలో మేలేటి కారిజమున్ గందనకాయ క్రొవ్వు మొదలగుమిగులమెత్తనిపలలభిత్తం

బు లందుఁ గ్రందుకొనం గ్రుక్కి...మనుచ. ౪. ౬౦.

కారిత. సం. వి. ఆ. స్త్రీ. అప్పు పుచ్చుకొన్నవాఁడు తనయక్కఱకొలఁదిని స్వయముగా ఏర్పఱచుకొన్న ఎక్కువవడ్డి, ఒడఁబాటువడ్డి. (శ్లో. ఋణికేన తు యా వృద్ధి రధికా సంప్రకీర్తితా, ఆపత్కాలే కృతా నిత్యం సా తు స్యాత్కారితా మతా. వాచ.)

కారితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. చేయింపఁబడినది. ౨. హింసింపఁబడినది. ౩. చెఱఁబెట్టఁబడినది.

కారిసము. వి. (సం. కార్శ్యం) బాధ.

గీ. ఓతపస్విని సుకృతసంయుతచరిత్ర, వినుము
కడునార్త యగుదీనిఁ గనికరంబు, దొఱఁగి
యే మివ్విధమున నత్యుగ్రభంగిఁ, గారిసంబు
లఁ బెట్టెడికారణంబు. శ్రీరం. ౪. ౭౭౭.
(ప్రయోగాంతరము లేదు.)

కారీరము. సం. విణ. (అ. ఈ. అ.) కరీరసంబంధమైనది.

కారీరి. సం. వి. ఈ. స్త్రీ. వర్షముకొఱకు చేయు ఇష్టిభేదము.

కారీషము. సం. వి. అ. న. ఏఱుపిడుకలప్రోగు.

కారు^{1}. వి. (సం. కాలః. క. కారు.) ౧. కాలము, సమయము.

సీ. ఎచ్చోటఁ దీర్ఘంబు లేకారు జనుల కిచ్ఛామా
త్ర భోగమోక్షప్రదములు. భీమ. ౩. ౬౫.

ఉదా:- ననకారు.

౨. (త. కార్. క. కారు.) వర్షాకాలము.

సీ. కారు చిత్తడి తొలుకారు తొలుకరి నా వర్షర్తు
సంజ్ఞలై పరఁగుచుండు. ఆం. భా. ౧. ౯౬.

క. కారనువీరుఁడు మెఱుఁగను, దోరసిఁ బాం
థు లమరిపులఁ దునిమినఁ దదే, ధారుణబిందు
లు దొరిఁగెనొ, ధారణి నన నింద్రగోపతతి
విలసిల్లెన్. కు. సం. ౬. ౭౫౯.

క. దొరసినక్రొక్కారున భాసురశాద్వలతలము
లొలిఁ జూడఁగ నొప్పెన్, మరకతమణిగణ
ములు భాస్వరముగఁ దాపించియున్న జగతి
యుఁ బోలెన్. భా. రా. కిష్కిం. ౩౯౪.

౩. జ్యేష్ఠాదిమాసచతుష్టయము, కందాయము.

సీ. ఆయతి కారు కందాయ మనంగ జ్యేష్ఠాదిమాస
చతుష్టయంబు దనరు. ఆం. భా. ౧. ౯౬.

మ... సారసారణులు తత్కేదారకోదారస,స్య
ము ముక్కారును బండఁజేయు ... వసు. ౧.
౧౧౦.

౪. ఎండకాలమందు చల్లెడువరిధాన్యము.

ఉదా: కారువడ్లు. (శ. ర.)

౫. జీర్ణము, పండినది. (చూ. కారాకు.)

౬. వయసు.

ఉదా: వారందఱు నొకకారువారు. (శ. ర.)

౭. ఏఁడు, సంవత్సరము.

(వ్యవ) ఇది నాలుగుకారులగిత్త.

జ: కారడుగు, కారాకు, కారుమెఱుఁగు, కారుమొగులు.

కారు^{2}. వి. ౧. ఒగరు. ౨. ఉప్పు.

(వ్యవ) నూతినీళ్లు కారెక్కినవి.

విణ. ౧. ఒగరైనది.

ద్వి. కసుగాయ గ్రెంచినఁ గారగుఁ గాక. (ప్రౌ)

౨. ఉప్పనిది.

ఉదా: కారునీళ్లు.

జ: కారుకొను^{1}.

కారు^{3}. వి. కాను, అడవి.

చ. అదియును గాక కోలుపులి నైనను గారెను
పోతు నైన ను,న్మదకరి నైన నుగ్రమృగనా
థుని నైనను గిట్టి ముట్టి పట్టును ... భార.
విరా. ౧. ౯౩.

http://telugutthesis.com

విశే. దున్ననిది. (పొలము.)

సీ...తఱిమ వాన,కారుపొలంబునఁ గల్గె నేని
యుఁ గొల్చు గావింప నేర్చునే యేవిధమున,
వల నేర్పడఁగ దున్నఁ బొలములో నైనవ
ర్షంబు లేకున్న ధాన్యంబు లగునె ... భార.
సౌ. ౧. ౩౧.

జ: కారగ్గి, కారావు, కారుకంది, కారుకొను2, కారుకొమ్ముమెకము, కారుకొల్లి^{2},కారుకోడి,కారుక్రమ్ము^{2},కారుగచ్చు,కారుగోఁగు,కారుచిచ్చు, కారుజనము, కారుదున్న,కారునూవు,కారుపసరము, కారుపెసర, కారుపోఁక, కారుపోతు, కారుబుడమ, కారుమినుము, కారుమునగ, కారుసంపెఁగలు, కారూటి, కారూరు,కారెనుము, కారేలకి.

కారు^{4}. వి. (క. కారు. త. కాల్) ౧. నలుపు. (చూ. కారుకొను3) ౨. తాంబూలము వేసికొనుటవలన పట్టెడుగార.

సీ. కోరమీసముతీరు నోర వీడెపుఁగారు నోరచూ
పులసౌరు నొఱపు దనర. చెన్న. ౪. ౨౬౪.

కారుపాఱు=నలుపెక్కు.

ద్వి. పడఁతివీనులచెల్వుపడయుంగ రామి, నుదు
ర కెంతయు వ్రేఁగుచుండె శష్కులులు, తె
ఱవ మెఱుంగు వాతెఱనోక గాక, తఱి దప్పి
చివురు లెంతయుఁ గారుపాఱె. ద్వి. తి.సా.
౧. ౭ పా. ౨౬ పం.

జ: కారుకొను^{2}, కారుక్రమ్ము.

కారుండి. సం. వి. ఈ. స్త్రీ. జలౌకసము, జలగ.

కారుండిక. సం. వి. ఆ. స్త్రీ=కారుండి.

కారుఁడు. సం. విశే. (అ. ఈ.అ-ఇది సమాసాంతమందే ఉండును.) చేయువాఁడు.

ఉదా: గ్రంథకారుఁడు, కుంభకారుఁడు, మొ.

వి. అ. పుం. ౧. శిల్పి. ౨. యతి, సన్న్యాసి. (శా.ని.)

కారుకంది. వి.(√కారు^{3})వనతువరి,అడవికందిశీ.

గీ. వనతువరి గోఁచుఁ గారుకందనఁగ...ఆం.
భా. ౨. ౬౪.

కారుకొ(క్రొ)ను^{1}. అ. క్రి. (√కారు^{2}) ఒగరెక్కు.

సీ. తమ్మికెంపులకు నెత్తావి గూర్పనితప్పు చివురు
లు గాక్రొనఁ జేయుఅవ్వ. అచ్చ. రా. ఆర.
౨౧.

కారుకొ(క్రొ)ను^{2}. అ. క్రి.(√కారు^{3}-కాఱుకొను అని శ. ర. కాని దానికి నిర్ధారకప్రయోగములు లేవు) ౧. అతిశయించు.

మ. మదభృంగాలకకాంతి కారుకొన శుంభద్గుచ్ఛ
వక్షోజసం,పద రాణింపఁగ...జాహ్నవీ. ౨.
౧౦౯.

౨. విజృంభించు;వ్యాపించు, క్రమ్ము.

క. కరితురగసమితిఁ గాక్రొని, కురువీరులమొన
లు మొగులుకొమరునఁ గవియన్, శరవేగం
బున నరుఁ డు,ద్ధురమారుతచండభంగి దోఁ
పఁ దెరల్చెన్. భార.విరా. ౪. ౨౭౦.

క. కారుకొని మేఘమాలా,కారంబునఁ జాలనొ
ప్పెఁ గౌరవసైన్యం,బారూఢవీరరసవి, స్ఫా
రంబై యంతఁ దోఁచెఁ బాండవబలమున్.
భార. భీష్మ. ౨. ౧౬౯.

కారుకొ(క్రొ)ను^{3}. అ. క్రి. (√ కారు^{4}) నల్లవాఱు.

గీ. గర్భగోళస్థితుం డైనకాలకంఠు,కంఠహాలహ
లచ్ఛాయకాళిమంబు, నాభిబిలమున వెడలి
కన్నట్టినట్లు, కమలపత్త్రేక్షణకు నారు గారు
కొనియె. కాశీ. ౪. ౪.

కారుకొమ్ముమెకము. వి. (√కారు^{3})దుప్పి. (శ. ర.)

కాఱుకొఱ్ఱి=కారుకొల్లి^{1}. (శ. ర.)

కారుకొల్లి^{1}. వి. (సం. కాకోలీ)కలిగొట్టుశీ.(బ్రా, శ. ర.)

http://telugutthesis.com

కారుకొల్లి^{2}. వి. (√కారు3) అడవియులవ, వనకుళుత్థము*.

గీ ...తప్పెట కారుకొల్లి,మాడి యనఁగ వనకుళుత్థ మగు మహేళ. ఆం. భా. ౨. ౫౮.

కారుకో(రో)డి. వి. (√కారు^{3}) వనకుక్కుటము, అడవికోడి.

గీ.... కారుకోళ్లు,కన్ను దెఱ్ఱవనికస్తురిగమిశిశువులు ... ఆదిగాఁ దెచ్చి పతి కుపాయనములిచ్చి. పి.శకుం. ౧.౯౮.

క. కుక్కలలో శబరులలోఁ, గక్కురచిమ్మటలలోనఁ గాగోక్కులలోఁ, బక్కణముగుడి సెనడుమను, గుక్కిపయిం జచ్చె నతఁడు ఘోరవ్యాధిన్. శివరా. ౪. ౪౬. ఆం.భా. ౨. ౯౨.

కారుక్రమ్ము^{1}. అ. క్రి. (√కారు^{4}) కారొక్కను, నల్లనగు.

సీ. గరళంపుఁగప్పనఁ గారుక్రమ్ముచు నున్నయుత ముత్తెపుఁగంటసరి యమర్చి. జాహ్నవీ. ౧. ౧౩౧.

కారుక్రమ్ము^{2}. అ. క్రి. (√కారు^{3}) దట్టముగా వ్యాపించు.

సీ.నిగిడి యీగులకెంపుసెలకట్టు గలచోటఁ గల్వ కావిరి కారుక్రమ్ముచోట. పాండు. ౩. ౧౫౮.

కారుగచ్చ. వి. (√కారు^{3}) వాగుజి, బావంజి*.

సీ. కారుగచ్చనఁగను గ్రాలు వాకుచియును... ఆం. భా. ౨. ౫౫.

కారుగోఁగు. వి. (√కారు^{3}) కొండగోఁగు*.

వ... నిమ్మపండ్లయచ్చపుఁబచ్చడాలు చాల స్త్రీఱుచుం గారుగోఁగులపైఁ బర్వ...యయా. ౪. ౧౩.

కారుచి(ర్చి)చ్చు. వి. (కారు^{3}+చిచ్చు) అడవిలో చెట్లు ఒండొంటితో రాచుకొనుటవలనఁ గలిగిననిప్పు, దవానలము.

చ. ... అక్కొలఁది నుదారసారరణకోవిదబాహులు లోకపాలకుల్, గలసిరి కారుచిచ్చునకు గాడ్పులు దోడగుచంద మొందఁగన్. ఉ. హరి. ౧. ౨౨.

క. కార్చిచ్చు గవిసి మృగతతి, నేర్చుకరణి ... భార. భీష్మ. ౩. ౨౭౮.

కారుచే(ర్చు). స. క్రి. (√కాఁడు)కాఁడించు, నాటించు.

చ. కవవటు డించి యే గునుకఁగా సురెగొంసులఁ గార్చి...ఆము. ౬. ౮౧. (శ. ర,ప్రాఁత ప్రతి పా- తార్చి అని ముద్రి. పా.)

కారుజేనము. వి. (√ కారు^{3}) శణపుష్పిక, గిలకచెట్టు.

కారుజము. సం. వి. అ. పుం. ౧. కలభము, ఏనుఁగుపిల్ల. ౨. వల్మీకము, పుట్ట. ౩. నాగకేసరము*. ౪. గైరికధాతువు. ౫. నురుఁగు. ౬.కారునువ్వు, అడవినువ్వు*. (హేమ. ని.) న. శిల్పిచిత్రము, శిల్పక్రియ. (చెక్కుట చిత్తరువువ్రాయుట లోనగుపని.)

కారుణికుఁడు. సం. విశ. (అ. ఈ. అ.) కనికరము గలవాఁడు, కృపాళువు.

కారుణ్యము. సం. వి. అ. న. దయ, కనికరము.

కారుణ్యముసేయు. మి.స. క్రి.దయసేయు, ఇచ్చు.

మ... ఈనరేంద్రసుతుం డొండొకభార్య నొల్లక ఫణీంద్రా యున్నవాఁ డమ్మనా,లసఁ గారుణ్యముసేయు మీతనికి నుల్లాసంబు సంధిల్లఁగన్. మార్క. ౩. ౮.

కారుమన్ను. వి. (√కారు^{3}) అడవిమన్నుపోతు,వనమహిషము.

సీ. కారెనుపోతనఁ గారుమన్ను యనంగ వనమహిషం బొప్పు...ఆం. భా. ౨. ౮౩.

కారునూవు. వి. (√ కారు^{3}) అడవినువ్వు, జత్తిలము*.

కారుప(ర్ప)సరము. వి. (కారు³ + పసరము.) అడవిపశువు.

చ...కాఁకల నిండి పొంగుకా,ర్పసరపుఁబొలచే నివురఁ బాతిననివ్వరిమోగిరంబుతో,మసలు వెలుంగురాచలుపమంటలఁ గాల్కఱకుట్లనం జుడుల్, మెసవి...చంద్రా. ౨. ౪౬.

కారుపెసర. వి. (√ కారు³) అడవిపెసర, ముద్గపర్ణి♣. అం. భా. ౨. ౨౩౫.

కారుపోఁక. వి. (√ కారు³) అడవిపోఁక, శైలపూగము♣.

కారుపో(ర్పో)తు. వి. (√ కారు³) వనమహిషము, అడవిదున్న.

మ. పులులున్ సింగములు న్మదేభములుఁ గార్పోతుల్...ఇందు. ౨. ౫౧.

ద్వి...పోరాడెడికారుపోతులును. నవ. ౧. ౪౮ పా. ౬౯౦.

కారుబుడమ. వి. (√ కారు³) అడవిబుడమ, తీవ్రగంధము♣.

కారుమినుము. వి. (√ కారు³) మాషపర్ణి♣. అం. భా. ౨. ౬౭.

కారుమునగ. వి. (√ కారు³) అడవిమునగ, వనశిగ్రువు♣. అం. భా. ౨. ౪౪.

కారుమె(ర్మె)ఱుఁగు. వి. (√ కారు¹) వర్షాకాలపు మెఱుపు.

క. కారుమెఱుం గన మరుదే,వేరియుఁ దా ననఁగఁ బైఁడివిరిదం డన బం,గారపుబొమ్మనఁగా సిం,గారంబున దేవయాన కడుఁ జెలువొందెన్. యయా. ౪. ౯౧.

సీ. కార్మెఱుంగున కిట్టికళ గలదే...ఉ. రా. ౪. ౧౭౯.

కారుమొ(ర్మొ)గులు. వి. (కారు¹ + మొగులు) వర్షాకాలమేఘము.

వ...ఉప్పరంబునన్ గప్పుకొని మిగుల మెఱయు కారుమొగుళులవలన దిగునగణితజలధారలతీరునన్...ఉ. రా. ౨. ౬౧.

వ. కార్మొగులు తెగలను గని...వసు. ౨. ౧౧.

కారువు. సం. విణ. (ఉ.ఉ,స్త్రీ.ఉ.) ౧. చేయువాఁడు. (హేమ. ని.) ౨. శిల్పి. వి. ఉ. పుం. ౧. విశ్వకర్మ. ౨. ఇంద్రుఁడు. (శే. ని.) ౩. శిల్పము. (హేమ. ని.)

కారుసంపెఁగలు. వి. బ. (√ కారు³) ధాన్యభేదము. ప్రబంధ. ౧౧౨.

కారూటి. వి. (కారు³ + ఊటి.) వన్యవృక్షవిశేషము. (దీనిపండ్లు నిమ్మకాయలంతలై నల్లనై యుండును. ఇవి యభక్ష్యములు. దీనివ్రేరు మూలములు మొదలగువాని కుపయోగించుచు. చి. ని.)

కారూరు. వి. దే. (కారు³ + ఊరు-క. కారూరు) అడవిపల్లె.

వ. ...వల్లియలు వైచి కోడెలం బట్టి పెనఁచి కారూళ్ల జట్టికాఱులకు వశంబు సేయుబరవసం బెసంగఁ గ్రమ్మరువారును ... హరి. పూ. ౫. ౧౪౨.

కారె. వి. క్షారతృణము, ఒకవిధ మగుగడ్డి♣.

సీ. క్షారతృణం బగుఁ గారె నా ... అం. భా. ౨. ౮౬.

కారెనుము. వి. (√ కారు³) వనమహిషము.

వ. ఉపరిప్రదేశంబులఁ గారెనుపపెంటపట్ల నీరాఱు నేఱుపిడుకలదాళ్లిడి. మనుచ. ౪. ౬౦.

కారెనుపోతు = కారెనుము. అం. భా. ౨. ౭౩.

కారెము. వి. నీరుతోఁడుట కుపయోగించునొక సాధనము. ద్వి. పరమ. ౪. ౨౬౫ పా.

కారెమెత్తు = కారెముతో నీళ్లు తోఁడు.

చ. బడలినవార లిందనుకఁ బాదులు త్రవ్వియుఁ గారె మెత్తియున్, మడవలు దీర్చియుం బిద

ప మార్చియుఁ గాలువ లేర్పరించియుఁన్.
విప్ర. ౩. ౭౪.

కారేణవము. సం. విణ. (అ.ఈ.అ.) కరేణువునకు సంబంధించినది. (పాలు, మొ.)

కారేలకి. వి. (కారు³ + ఏలకి) ఏలాపర్ణి.(శ.ర.)

కారోత్తరము. సం. వి. అ. పుం. సురామండము, కల్లుతేట. (రూ. కారోత్తమము.)

కార్కరకము. సం. వి. అ. పుం. పాలనురుఁగు.

కార్కవాకవము. సం. విణ. (అ. ఈ. అ.) కృకవాకువునకు (=కోడికి) సంబంధించినది.

కార్కశ్యము. సం. వి. అ. న. ౧. కర్కశభావము, కఱకుఁదనము, కఠినత్వము. ౨. నిర్దయత్వము, క్రూరత్వము.

కార్చు(ఱుచు). స. క్రి. (√కాఱు¹) కాఱఁజేయు, స్రవింపఁజేయు.

చ. అలికులవేణి యూర్ధ్వకనిహస్తముల న్ముఖమజ్జనాంబువుల్, గలఁతియ యెత్తిపోయ నవి గార్చుచు నుండె నతండు దోయిటన్. నైష. ౬. ౧౧౨.

సీ. కనుదోయి బాష్పముల్ గార్పఁ బోదు. గంధ. ౯౬.

కార్జము=కారిజెము. (శ. ర.)

కార్ణము. సం. విణ. (అ. ఈ. అ.) కర్ణమునకు సంబంధించినది. వి. అ. న. ౧. చెవిగులిమి. ౨. చెవిపోఁగు.

కార్తయుగము. సం. విణ. (అ. ఈ. అ.) కృతయుగమునకు సంబంధించినది.

కార్తవీర్యుఁడు. సం. వి. అ. పుం-కృతవీర్యుని కొడుకు-కార్తవీర్యార్జునుఁడు. (ఇతఁడు హైహయదేశపురాజు. జమదగ్ని కామధేనువును బలవంతముగా హరించుటచే నతనికొడుకగు పరశురామునిచే హతుఁడయ్యెను.)

కార్తస్వరము. సం. వి. అ. న. ౧-కృతస్వర మను గనిలోఁ బుట్టినది-స్వర్ణము, బంగారు. ౨. ఉమ్మెత్త.

కార్తాంతికుఁడు. సం. వి. అ. పుం-కృతాంతమును (=సిద్ధాంతమును) ఎఱిఁగినవాఁడు-జ్యోతిషికుఁడు, జోస్యుఁడు.

కార్తికము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. కృత్తికా నక్షత్రమునకు సంబంధించినది. ౨. కార్తికమాసమునకు సంబంధించినది. వి. అ. పుం. ఒకానొక మాసము.

కార్తికి. సం. వి. ఈ. స్త్రీ. కార్తికపూర్ణిమ.

కార్తికికము. సం. వి. అ. పుం. కార్తికమాసము.

కార్తికేయుఁడు. సం. వి. అ. పుం-కృత్తికాపత్యము-కుమారస్వామి, కందుఁడు.

కార్తె. వి. (సం. కృత్తికా) ౧. కృత్తికానక్షత్రము.

సీ. కార్తెఁ బాయసమబ్జగర్భునితార మాషములు... భార. అను. ౨. ౩౮౭.

౨. (సం. క్రాంతిః=సంక్రాంతి) సూర్యుఁ డుండు నక్షత్రము; అందు సూర్యుఁ డుండు కాలము.

ఉదా: చిత్తకార్తె, మొ.

కార్త్స్న్యము. సం. వి. అ. న. కృత్స్నభావము, సాకల్యము.

కార్దమము. సం. విణ. (అ.ఈ.అ.) కర్దముచేత వర్ణాంతరమును పొందినది. (వస్త్రాది)

కార్దమికము. సం=కార్దమము.

కార్పటము. సం. వి. అ. పుం. ౧. కర్పటము, చినిఁగినవస్త్రము. ౨. జతువు, లక్క.

కార్పటికుఁడు. సం.వి.అ. పుం. ౧-చింపికావిగుడ్డ గట్టుకొని తిరిగెడివాఁడు-తైర్థికుఁడు. ౨. తీర్థము మోసికొని తెచ్చి యిచ్చుటచేత బ్రతికెడువాఁడు. ౩. తీర్థము మోసికొనిపోయెడు బాటసారి. ౪. కోమటి.

శ్లో. ద్విత్ర్యాణ్యాహాని సంభ్రామ్య స కార్పటికసత్త
మః. కాశీఖండము. ౩౦. అధ్యా. (శ.ర.)

కార్పటుఁడు. సం. వి. అ. పుం-జీర్ణవస్త్రము కట్టుకొని యాచించువాఁడు-అర్థి, యాచకుఁడు.

కార్పణ్యము. సం.వి.అ.న-కృపణభావము-౧. పేదఱికము. ౨. పిసినిగొట్టుతనము. ౩. దీనత్వము.

కార్పాసనాసిక. సం. వి. ఆ. స్త్రీ. తర్కువు, నూలు వడికెడుకదురు.

కార్పాసము. సం.విణ. (అ. ఈ. అ)-ప్రత్తికి సంబంధించినది-నూలు, చీర, మొ. వి.అ.పుం. న. ౧. ప్రత్తికాయ. ౨. ప్రత్తి. ౩. నూలు. ౪. వస్త్రము. ౫. కాగితము.

కార్పాససౌత్రికము. సం. విణ. (అ.ఈ.అ.) ప్రత్తినూలిచేతఁ జేయఁబడినది. (వస్త్రాది.)

కార్పాసాస్థి. సం.వి.ఇ.న. ప్రత్తిగింజ.

కార్పాసి. సం.వి.ఈ.స్త్రీ. ప్రత్తిచెట్టు.

కార్పాసిక. సం. వి. ఆ. స్త్రీ. ప్రత్తిచెట్టు.

కార్పాసికము. సం. విణ. (అ.ఈ.అ.) ప్రత్తితో చేయఁబడినది. (నూలిబట్ట, మొ.)

కార్మణము. సం.విణ. (అ.ఈ.అ.) ౧. పనియందు సమర్థమైనది. ౨. నెఱవేఱుదాఁక పనిచేయునది. ౩. కర్మసంబంధమైనది. వి.అ.న. ఓషధ్యాదులచేత చేసెడియుచ్చాటనాదిక్రియ, చిల్లంగి.

కార్మారకము. సం.వి.అ.న. కమ్మరిపని.

కార్మారుఁడు. సం.వి.అ.పుం. శిల్పి, కర్మకారుఁడు; కమ్మరి.

కార్మికము. సం. విణ. (అ. ఈ. అ) చిత్రసూత్రములచే నిర్మింపఁబడినచక్రస్వస్తికాదిచిత్రములు కలది. (వస్త్రము.)

శ్లో. కార్మికే రోమబద్ధే చ త్రింశద్భాగః క్షయో
మతః. యాజ్ఞ. వ్యవ. ౧౮౦. (కార్మికం కరణా చిత్రేణ నిర్మితమ్. యత్ర నిష్పన్నే పటే చక్రస్వస్తికాదికం చిత్రం సూత్రైః క్రియతే తత్కార్మికమిత్యుచ్యతే. మితాక్షర.)

కార్ముఁడు. సం. విణ. (అ. ఈ. అ.) కర్మశీలుఁడు, కర్మముచేయుస్వభావముగలవాఁడు.

కార్ముకము. సం. విణ. (అ. ఆ. అ.) పనియందు నేర్పరి. (మే. ని.) వి. అ. పుం. ౧. మహానింబము, పెద్దవేము!. ౨. వెదురు!. ౩. శ్వేతఖదిరము, వెలిచండ్ర!. ౪. హిజ్జలము, ఎఱ్ఱగన్నేరు!. న. ౧. విల్లు. ౨. (జ్యోతి) ధనూరాశి. ౩. తూలస్ఫోటనము, దూది యేకెడివిల్లు.

కార్యా. సం. వి. ఆ. స్త్రీ. కాకేన్వృక్షము, వాకుఁడు!.

కార్యకరము. సం. విణ. (అ.ఈ.అ.) పని చేయునది.

కార్యకాఁడు. మి. విణ. (కార్యము+కాఁడు) కార్యము నెఱవేర్చుకొనువాఁడు.

ఆ. ప్రతిన వలదు వైరిపట్టున నృపతికి, దండు వె
డలఁ దీరకుండుఁ దీరుఁ, గాక యుండి యుం
డి కాలాంతరమున నౌఁ, గార్యకాఁడౌ యం
శకాఁడౌ నృపుఁడు. ఆము. ౪. ౨౬౩.

కార్యకారణభావము. సం. వి. అ. పుం. ఒకటి కార్యముగాను మఱియొకటి కారణముగాను ఉండెడిసంబంధము.

కార్యదర్శి. సం. విణ. (న్. నీ. న్.) పని నిర్వహించువాఁడు.

కార్యపుటుఁడు. సం. వి. అ. పుం. ౧. క్షపణకుఁడు. ౨. ఉన్మత్తుఁడు, పిచ్చివాఁడు. ౩. అనర్థకరుఁడు. (వి. ని, మే. ని.)

కార్యము. సం. విణ. (అ. ఆ. అ.) కర్తవ్యము, చేయఁదగినది. వి. అ. న. ౧. కర్మము, వ్యాపారము, పని. ౨. ప్రయోజనము. ౩. ఆవశ్యకత, అ

క్కఱ. ౪. వ్యాజ్యము, అభియోగము. ౫. హేతువు. (హేమ. ని.) ౬. జన్యము, పుట్టినది. (వ్యతి. కారణము.) ౭. (జ్యోతి) జన్మలగ్నమునకు దశమస్థానము. ౮. (నాటక) కథతేల్చుట, కథాపర్యవసానము.

కార్యశబ్దికుఁడు. సం. వి. అ. పుం-శబ్దము నిత్యము కాదు జన్యమని వాదించువాఁడు-నైయాయికుఁడు. (వాచ.)

కార్యస్థానము. సం. వి. అ. న. కార్యము నడపుచోటు, కచేరి.

కార్యి. సం. విణ. (న్. ఈ. న్.) ౧. పనికలవాఁడు, ఉద్యోగి. ౨. కార్యార్థి, ఒకప్రయోజనమును గోరువాఁడు. ౩. వాజ్యమునం దున్నవాఁడు, వివాదయుక్తుఁడు. ౪. (వ్యాక) స్థాని, దేనికి ఆదేశము వచ్చునో అది.

కార్యికుఁడు. సం. విణ. (అ. ఆ. అ) కార్యి, వ్యాజ్యమునం దున్నవాఁడు. (వాది లేక ప్రతివాది.) మను. ౭. ౧౨౪.

కార్వాకు. వి. క్షుద్రతృణవిశేషము. హంస. ౫. ౪౫.

కార్శానవము. సం. విణ. (అ. ఈ. అ.) కృశానుసంబంధమైనది. (జ్వాల, వేఁడి, మొ.)

కార్శ్యము. సం. వి. అ. న-కృశత్వము-౧. బక్కతనము. ౨. తగ్గుదల. ౩. సన్నఁదనము, సూక్ష్మత్వము. పుం. ౧. సాలవృక్షము, మద్ది†. ౨. లకుచము†. ౩. కచోరము†.

కార్షకుఁడు. సం. విణ. (అ.ర్షికా. అ) దున్నుకొని బ్రతుకువాఁడు, కాఁపువాఁడు, కృషీవలుఁడు.

కార్షాపణము. సం. వి. అ. పుం. న. ౧. పదియాఱుపణములయెత్తు. ౨. కర్షమెత్తువెండిటంకము. న. ధనము.

కార్షాపణికము. సం. విణ. (అ. ఈ. ఆ.)-కార్షాపణ మిచ్చి కొనినది.

కార్షి. సం. వి. ఈ. స్త్రీ. సుకందరాలత, ప్రాఁచితీఁగ, నాఁచు†.

కార్షికము. సం. విణ. (అ. ఈ. ఆ.) ౧. ఒకకర్షమునకుఁ గొనఁబడినది. ౨. కర్షమెత్తు గలది. ౩. కర్షణమునకు (=దున్నుటకు) అర్హమైనది. వి. అ. పుం. కార్షాపణము, కర్షమెత్తువెండిటంకము.

కార్షికుఁడు. సం. విణ. (అ. ఈ. అ.)=కార్షకుఁడు.

కార్షుఁడు. సం. విణ. (అ. ఈ. అ.)=కార్షకుఁడు.

కార్ష్ట్యము. సం. వి. అ. న. కృష్టత్వము, దున్నఁబడియుండుట.

కార్ష్ణము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. కృష్ణునకు సంబంధించినది. ౨. వ్యాసునకు సంబంధించినది. ౩. కృష్ణమృగమునకు సంబంధించినది. ౪. కృష్ణదేవతాకమైనది. (హవిరాది.)

కార్ష్ణి. సం. వి. ఇ. పుం-కృష్ణునిఅపత్యము-౧. మన్మథుఁడు, ప్రద్యుమ్నుఁడు. ౨. శుకుఁడు. ఈ. స్త్రీ. శతావరి, పిల్లపీఁచర†.

కార్ష్ణ్యము. సం. వి. అ. న. కృష్ణత్వము, నల్లఁదనము.

కాఱియ¹. వి. (సం. కారికా. ప్రా. కారి ఆ.) బాధ, కష్టము.

క. వేఱొకవిలు గొని విమతుఁడు, దూఱఁగ వా
రిమేన నాపైఁ దొమ్మిదియమ్ముల్, మాఱెను
బదింటఁ బొదివెం, గాఱియగా మఱియుఁ
బఱపె గమికొనఁ దూపుల్. హరి. ఉ. ౧.
౧౭౩.

ఉ. పాఱినఁ జూచి కౌరవనృపాలుఁడు సూతత
నూజాతోడ నీ, కాఱియ మద్బలంబునకుఁ
గాఁడగునే వివిధాస్త్రసంపదల్, మీఱిననీవ
నూడఁగ...భార. కర్ణ. ౩. ౧౦.

క. కాఱియలఁ బడుచు... రసిక. ౩. ౧౧౦. కే
యూర. ౩. ౨౬౪.

జ: కాఱియపడు, కాఱియపెట్టు.

కాఱియ². వి. నలుపు.

సీ. కృతి కట్టి కాఱియు కటియ నల్లన నల్పు కప్పఁ
కిం దనఁగను నొప్పుఁ గృష్ణ,వర్ణంబు...అం.
భా. ౧. ౧౦౭.

విణ. నల్లనిది.

కాఱియవ(ప)డు. అ. క్రి.(√కాఱియ1) బాధ
పడు.

క. మనుజా వరింపక మనుజాం,గన మనుజాళను
వరించి కాఱియపడునే. భా. రా. సుం. ౨౨౨.

కాఱియవె(పె,బె)ట్టు. స. క్రి. (కాఱియ¹+
పెట్టు.) బాధపెట్టు.

ఉ... మేన్, గాఱియవెట్టి రైన నొడికంబుగ
వందుదు నెల్లకూరలున్. భార. విరా. ౧.
౫౫.

చ. కటికితనంబు మాన్చి చటుకాకువిడంబముఁ
గూర్చి లజ్జ సం,కటపడఁ జేసి యర్థిఁ గడుఁ
గాఱియపెట్టినపాతకంబు... నైష. ౩. ౪౮.

వ...కాఱియంబెట్టు...మనుచ. ౩. ౯.

కాఱు¹. అ. క్రి. (సం. క్షర్.) ౧. స్రవించు.

శా. మోముల్ వెల్వెలఁబాఱఁ గన్నుఁగవ నా
మోదాశ్రువుల్ గాఱ...కన్గొనిరి దైత్యుల్
దంభనారాయణిన్. దశా. ౨. ౨౯౯.

చ...చెక్కులను దద్దయు ముద్దులు గాఱు మో
మున,న్వల పలరారు...నీలా. ౨. ౧౯.

౨. రాలు.

ఉ...నయనకోణములన్ దహనస్ఫులింగముల్,
గాఱఁగ...హరి.పూ. ౮. ౧౮౮. కేయూర.
౧. ౬౦.

జ: కార్చు.

కాఱు². వి. (త. కార్.) అజ్ఞానము.

క. వేఱుగఁ గనిసం బ్రకృతికిఁ, జూఱ విడిచిన
ట్లతనదుసుజ్ఞానము న,క్కాఱు విడిచి తన
కంటెను,మీఱ నొకటి లేమి గాన్పు మెయి
కొనవలయున్. భార. అను. ౮. ౨౦౨.
(ప్రయోగాంతరము కనఁబడ లేదు.)

బ. ౧. పరుషోక్తులు, కఠినోక్తులు.

ఉ. ఆఱడిపోకయున్ ఫలము నందుటయున్ గని
పల్కనేరమిన్, మాఱటనోరిదాన నయి
మాటలు చిత్తమునందు నిల్పకేఁ,గాఱులు
ప్రేలెదన్...భార. ఉద్యో. ౩. ౧౦౫.

క. కడు నుడికి మదంబ కొన్ని కాఱులు పలికెన్.
పరమ. ౩. ౨౯౮.

౨. అసత్యవచనములు.

ఆ. ఇవమునూడుకొలపుటేలికల్ ము న్నెందుఁ,
గాఱు లాడి రనినకత యెఱుంగ. అచ్చరా.
అమో. ౩౦.

విణ. ౧. నీచము, దూష్యము, నింద్యము; క్రూర
ము, పరుషము.

గీ. అతఁ డెఱుఁగఁడు గాక యీయద్రిభేది,
గౌతమునియింటఁ జేసినకాఱుగోష్ఠి. హర.
౫. ౨౧.

సీ. ...ఇట్లు. గీ. గా పనెడివారి వేదముల్ గాఱు
వేద,ములు మతంబు లసమ్మతంబులు...అని
గేలిగొందురు విమలమతులు. వరాహ. ౯.
౪౭.

ఆ. తల్లి పాఱవైచి తరల నన్న్యులపంచ,బ్రతికి
కూఁతపట్టి కొతుక కీవు, కన్న తెఱ్ఱచేసి య
న్నలఁ గని కాఱు,కూఁత లఱచె దేమి కోకి
లము. రసిక. ౮. ౧౫౦.

౨. వ్యర్థము.

(వైకుంఠవర్ణనము.) సీ. ఘటమంచుఁ బటమంచుఁ గాఱుయుక్తులఁ దెంచుమస్తతార్కికులకు దూర మగుచు. కళా. ౮. ౨౨౦.

జ: కాఱోడ్డెము, కాఱోడ్డెకాఁడు.

కాఱు³. వి.౧. సందంశకము, పట్టుకాఱు.

మ. ప్రతిసూర్యుం డనుకమ్మటంబు మసువద్భాణాసమనాక్కాఱు రోహిత మన్వేరిటిసూఁదుఁ గ్రోవి... జతసాన్నారిబెడంగున న్దనరె వర్షావేళ విన్నుంగడిన్. చంద్రా. ౪. ౧౬.

గీ. మీఱు సందంశకము పేరు కాఱనంగ. ఆం. భా. ౨. ౨౯౮.

కాఱు⁴. విశే. దట్టమైనది, సాంద్రము.

క. కాఱడవిఁ బఱచుమృగముల... భా. ఆది. ౪. ౧౯.

(శివవర్ణనము.) సీ. తోలుకడతాటాపసలు గెబ్బ నర్తిఁ జేఁ దెద్దడిగుబుఱుకాఱిర్లప్రొద్దు. అచ్చ. రా. బాల. ౮.

కాఱోడ్డెకాఁడు. విశే. (కాఱోడ్డెము+కాఁడు) పరుషవచనము లాడువాఁడు.

క. చాఱఁడు కొండీఁడు మఱా, నాతి కృతఘ్నుండు నింద సలిపెడువాఁడున్, గాఱోడ్డెకాఁడు ఋణియును, బాఁము ముట్టంగ రేపు బహుదుఃఖములన్. శేష. ౩. ౨౬౯.

కాఱోడ్డెము. వి. (√కాఱు²) పరుషోక్తి.

సీ... కాఱోడ్డెము పరుసు పరుసన యనఁగ నిష్ఠురము వెలయు. ఆం.భా. ౧.౧౧౬.

శా. కన్నుంగ్రేవలఁ గెంపు దోఁప నదిరా కాఱోడ్డెమా నేను జెప్ప న్నీవిప్పని కొప్పుకోమి యిది నీపాండిత్యమో... చం.రా. ౫.౬౧. (ఇట 'ఎదురాడుట' అని భావము.)

కాల. సం. వి. ఆ. స్త్రీ. ౧. దుర్గ. ౨. నీలిచెట్టు. ౩. సుషేణిక, నల్లతెగడ! ౪. సుషవి, నల్లజీలకఱ్ఱ! ౫. మంజిష్ఠ! ౬. అశ్వగంధ, పెన్నేరు!

కాలంజరము. సం. వి. అ. పుం. ౧. పర్వతభేదము. ౨. యోగిచక్రమేళకము, యోగులు సమావేశమగుచోటు. (విల్సన్.)

కాలంజరి. సం. వి. ఈ. స్త్రీ. చండి, పార్వతి.

కాలంజరుఁడు. సం. వి. అ. పుం. ౧. శివుఁడు. ౨. భైరవుఁడు.

కాలక. సం. వి. ఆ. స్త్రీ. కాలకేయు లనుఅసురుల యొక్కమాత, దక్షునికూఁతురు.

కాలకంజము. సం. వి. అ. న. నీలోత్పలము, నల్లకలువ.

కాలకంటకము. సం. వి. అ. పుం. ౧. ఒకానొకపక్షి, దాత్యూహము, కూకురుగుండె. ౨. పీతసారము, వేఁగిస!

కాలకంఠకము. సం. వి. అ. పుం. ఒకానొకపక్షి, దాత్యూహము, కూకురుగుండె.

కాలకంఠము. సం. విశే. (అ. ఆ, ఈ. అ.) నల్లనికంఠము కలది. వి. అ. పుం. ౧. నెమిలి. ౨. కలవింకము, పిచ్చుక. ౩. దాత్యూహము, కూకురుగుండె. ౪. ఖంజనము, కాటుకపిట్ట. ౫. పీతసారము, వేఁగిస!

కాలకంఠుఁడు. సం. వి. అ. పుం-విషము త్రాగుటచే నల్లనికంఠము కలవాఁడు-శివుఁడు.

కాలకందకము. సం. వి. అ. పుం. నీరుపాము.

కాలకచువు. సం. వి. ఉ. స్త్రీ. నల్లకంద!

కాలకము. సం. విశే. (అ. లికా. అ.) నల్లనిది. వి. అ. పుం. ౧. పుట్టుమచ్చ. ౨. అలగర్దము, నీటిపాము. ౩. జతుకము, లక్క. ౪. కంటినల్లగ్రుడ్డు. ౫. (బీజగ) అవ్యక్తరాశిసంజ్ఞాభేదము. న. ౧. యకృత్తు, కారిజము. ౨. కాలశాకము, కటిచేము!

కాలకర్ణి. సం. వి. ఈ. స్త్రీ. అలక్ష్మి, పెద్దమ్మ.

కాలకలాయము. సం. వి. అ. పుం. నల్లనిగుండ్రని సెనగలు, నల్లబటానీలు.

కాలకాలుఁడు. సం. వి. అ. పుం. శివుఁడు.

కాలకీలము. సం. వి. అ. పుం. కోలాహలము, కలకలము. (వాచ.)

కాలకుంతుఁడు. సం. వి. అ. పుం. యముఁడు.

కాలకూటము. సం. వి. అ. పుం. న. పాలసముద్రమున పుట్టి శివునిచే త్రాగఁబడినహాలాహలవిషము.

కాలకృతుఁడు. సం. వి. అ. పుం-కృతకాలుఁడు-సూర్యుఁడు.

కాలకృత్తు. సం. వి. త్. పుం. సూర్యుఁడు. (త్రి. ని.)

కాలకేయులు. సం. వి. అ. పుం. బ. కాలకాపుత్రులగురాక్షసులు.

కాలక్షేపము. సం. వి. అ. పుం. ౧. కాలము వెళ్లఁబుచ్చుట, ఉబుసుపోక. ౨. విలంబము, జాగు.

కాలఖంజనము. సం. వి. అ. న. కారిజము.

కాలఖండము. సం=కాలఖంజనము.

కాలగ్రంథి. సం. వి. ఇ. పుం. సంవత్సరము.

కాలఘాతి. సం. విణ. (న్. నీ. న్.) కాలక్రమమున చంపునది. (విషము, మొ-విల్యమ్ము.)

కాలచక్రము. సం. వి. అ. న. చక్రాకారముగా తిరుగుచుండుకాలము.

కాలచింతకుఁడు. సం. వి. అ. పుం-కాలము నాలోచించువాఁడు-దైవజ్ఞుఁడు, జోస్యుఁడు.

కాలజ్ఞము. సం. వి. అ. పుం. ౧. కోడి. ౨. కోయిల.

కాలజ్ఞానము. సం. వి. అ. న. ౧. జ్యోతిశ్శాస్త్రము. ౨. యుక్తకాలము నెఱుఁగుట. 3. మృత్యువును తెలుపుచిహ్నభేదము.

కాలజ్ఞుఁడు. సం. విణ. (అ. [illegible] యమును తెలిసినవాఁడు. వి. అ. పుం. జోస్యుఁడు.

కాలటుక. వి. (కాలు² + అటుక) కుండ లుంచుటకై రెండుమొనలు ఇరుప్రక్కలగోడలయందు పొదిగి యూఁతగా కాళ్లుంచి అడ్డముగా నమర్చినవ్రాను. (శ. ర.)

కాలతాలము. సం. వి. అ. పుం. తమాలము, చీకటిచెట్టు†.

కాలతిందుకము. సం. వి. అ. పుం. కాకితుమికి†.

కాలత్రయము. సం. వి. అ. న. భూతభవిష్యద్వర్తమానము లనుమూఁడుకాలములు.

కాలధర్మము. సం. వి. అ. పుం. ౧. మృతి, మరణము. ౨. కాలముయొక్కస్వభావము.

కాలనేమి. సం. వి. ఇ. పుం. ౧. (హనుమంతునిచేత హతుఁడైన) ఒకానొకరాక్షసుఁడు. ౨. (విష్ణువుచేత హతుఁడైన) ఒకానొకరాక్షసుఁడు.

కాలపక్వము. సం. విణ. (అ. ఆ. అ.) కాలముచేతనే పరిపాకము నొందినది. (ఫలము, మొ.) మను. ౬. ౨౧.

కాలపర్ణము. సం. వి. అ. పుం. తగరవృక్షము, నందివర్ధనము†.

కాలపర్ణి. సం. వి. ఈ. స్త్రీ. [illegible], విదారిగంధ†.

కాలపాలకము. సం. వి. అ. న. కంకుష్ఠమృత్తిక.

కాలపాశము. సం. వి. అ. పుం. ౧. యమునిపాశాయుధము. ౨. ఉరిత్రాడు.

కాలపాశికుఁడు. సం. వి. అ. పుం. ౧. యముఁడు. ౨. ఉరితీయువాఁడు.

కాలపీలువు. సం. వి. ఉ. పుం. కాకితుమికి†.

కాలపృష్ఠము. సం. వి. అ. పుం. ౧. ఒకజాతిఇఱ్ఱి. ౨. రాపులుఁగు. న. ౧. కర్ణునివిల్లు. ౨. విల్లు.

http://telugutthesis.com

కాలపేషి. సం. వి. ఈ. స్త్రీ. శ్యామాలత, ప్రేంకణము♣.

కాలప్రభాతము. సం. వి. అ. న. శరదృతువు. (త్రి. ని.)

కాలభాండిక. సం. వి. ఆ. స్త్రీ. మంజిష్ఠ♣.

కాలభైరవుఁడు. సం. వి. అ. పుం. శివాంశమున పుట్టి కాశియందున్న ఒకానొక దేవత.

కాలమానము. సం. వి. అ. పుం. ౧. కృష్ణార్జకము, నల్లగగ్గెర♣. ౨. కృష్ణతులసి♣. (వాచ) న. కాలపరిమాణము, కాలముయొక్క కొలఁది.

కాలమాలకము. సం. వి. అ. పుం. కృష్ణార్జకము, నల్లగగ్గెర♣.

కాలము. సం. విశ. (అ. ఈ. అ.) నల్లనిది. (అ. ఆ. అ.) క్రూరము. వి. అ. పుం. ౧. నలుపు. ౨. వేళ, తఱి, ప్రొద్దు. ౩ కంటినల్లగ్రుడ్డు. ౪. కోయిల. ౫. (సంగీత.) ఒకకాలమానము, తాలప్రమాణవిశేషము. ౬. మరణము, చావు. ౭. ఎఱ్ఱచిత్రమూలము♣. ౮. తాటిచెట్టు. ౯. కాసమర్దము, కసింద♣. ౧౦. మూఁడు అను సంఖ్య. ౧౧. రాలను, మద్దిచెట్టుజిగురు. న. ౧. ఇనుము. ౨. కాలీయకమను గంధద్రవ్యము. ౩. కక్కోలకము, తక్కోలము♣.

కాలగోచరుఁడగు=మృతి నొందు.

ఆ. అట్లు తపము సేసి యద్దేవువరమునఁ, బుత్రదళ
కలబ్ధిఁ బొంది కొంత, కాలమునకు వారు కాల
గోచరులైన...వాసిష్ఠ. ౨. ౧౫౧.

కాలముఖము. సం. వి. అ. పుం- నల్లనిముఖము కలది-కొండమ్రుచ్చు.

కాలముచేయు. మి. అ. క్రి. (కాలము + చేయు) కాలధర్మము నొందు, చచ్చు.

క. అని నిశ్చయించి హస్తం, బున జలములు పూని
తల్లి పాష్మని ప్రోక్షిం, చిన మాయగోవు పదు
చుం, గను గ్రుడ్లం దిరుగవేసి కాలము చేసెన్.
వరాహ. ౧౦. ౪౦.

కాలమూలము. సం. వి. అ. పుం. ఎఱ్ఱచిత్రమూలము♣.

కాలమేషి. సం. వి. ఈ. స్త్రీ. ౧. మంజిష్ఠ, మంజిటితీఁగ. ౨. సుషేణిక, నల్లతెగడ♣. ౩. సోమరాజి, కారుగచ్చ♣.

కాలమేషిక. సం. వి. ఆ. స్త్రీ=కాలమేషి.

కాలయవనుఁడు. సం. వి. అ. పుం. ఒకానొక యవనరాజు. (ఇతఁడు కృష్ణునితఱుముకొని వెళ్లి ఒకగుహలో నిద్రించుచున్న ముచుకుందుని కృష్ణుఁడనుభ్రాంతిచే కాలితో తన్ని అతఁడు కనువిచ్చి చూచుటచేత దగ్ధుఁడయ్యెను.)

కాలయాపనము. సం. వి. అ. న. ౧. కాలవిలంబము, జాగు. ౨. కాలము గడపుట, ఊబుసుపోక.

కాలయోగము. సం. వి. అ. పుం. ౧. కాలముయొక్క కూడిక, కాలసంబంధము. ౨. విధి, దైవము.

కాలరాత్రి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. ౧. ప్రళయకాలము. ౨. చీకటిరేయి. ౩. దుర్గామూర్తిభేదము. ౪. భీమరథి అనెడునది. ౫. యమునిభగిని. ౬. దీపావళ్యమావాస్య. ౭. మనుష్యునియాయువున డెబ్బదియేడవసంవత్సరమునందు ఏడవమాసములో ఏడవనాఁటిరాత్రి.

కాలరి. వి. (కాలు² + అరి) ౧. పదాతి, కాలిబంటు.

సీ. చేగల మెకములఁ జెండుబెండొనరించి కా
లరిపాఁజుల నేలఁ జమరి. అచ్చ. రా. సుం.
౧౦౮.

౨. దూత, వార్తాహరుఁడు.

వ...మనము వెసగలకాలరుల వేగం బుచ్చి శల్య
కేకయజరాసంధతనయధృష్టకేతుప్రభృతు
లయినభూపతులకును వారివారిబంధుమిత్ర

జనంబులకు నెఱిఁగించుట కార్యంబు. భార. ఉద్యో. ౧. ౩౭.

శ్లో. శల్యస్య ధృష్టకేతోశ్చ జయత్సేనస్య వా
విభో, కేకయానాం చ సర్వేషాం దూతా గ
చ్ఛంతు శీఘ్రగాః. సం. భార. ఉద్యో. ౪. ౮.
ప్రబోధ. ౨. ౫౧.

౩. పథికుఁ డిచ్చునమ్ము, అనుపు.

సీ... కాలరి నాఁగ ననుపు నాఁగ, నభిగంతృభా
గధేయము చెలంగును... ఆం. భా. ౨. ౧౯౨.

కాలరుద్రుఁడు. సం. వి. అ. పుం-కాలరూపుఁడగు రుద్రుఁడు-కాలాగ్నిరుద్రుఁడు (కల్ప.) కాలరూప ప్రళయాగ్నిరూపరుద్రభేదము. (వాచ.)

కాలలవణము. సం. వి. అ. న. బిడాలవణము.

కాలలుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) కాలకము కలవాఁడు, పుట్టుమచ్చ గలవాఁడు.

కాలలో(లా)హము. సం. వి. అ. న. ఇనుము; ఉక్కు.

కాలవృంతము. సం. వి. అ. పుం. కులుత్థము, ఉలవ!.

కాలవృంతి. సం. వి. ఈ. స్త్రీ. పాటలి, కలిగొట్టు!.

కాలశాకము. సం. వి. అ. పుం. కృష్ణనింబము, కఱివేము!.

కాలశేయము. సం. వి. అ. న-కలశమునందుండునది-మజ్జిగ.

కాలసర్పము. సం. వి. అ. పుం. నల్లత్రాఁచు.

కాలసారము. సం. వి. అ. పుం. కృష్ణసారము, నల్లఇఱ్ఱి. న. పీతచందనము, పచ్చగంధపుమ్రాను!.

కాలసూత్రము. సం. వి. అ. న. ౧. నరకభేదము. ౨. మృత్యుహేతువగు సూత్రము. (ఉరిత్రాడు, మొ.)

కాలస్కంధము. సం. వి. అ పుం. ౧. తమాలము, చీకటిమ్రాను!. ౨. తిందుకము, తుమికి!. ౩. వకుళము, పొగడ!. ౪. జీవకము, వేఁగిస!. ౫. ఉదుంబరము, మేడి!.

కాలస్థాలి. సం. వి. ఈ. స్త్రీ. పాటలి, కలిగొట్టు!.

కాలహరణము. సం. వి. అ. న. విలంబము, జాగు.

కాలహాని. సం. వి. ఇ. స్త్రీ=కాలహరణము.

కాలహీనము. సం. వి. అ. పుం. లోధ్రము, లొద్దుగు!.

కాలాంజనము. సం. వి. అ. న. మిక్కిలి నల్లనిదగువొక యంజనవిశేషము.

కాలాంజని. సం. వి. ఈ. స్త్రీ. రేచని, తెల్లతెగడ!. (ఇది విరేచనకారి.)

కాలాండజము. సం. వి. అ. పుం-మిక్కిలి నల్లని పిట్ట-కోయిల.

కాలాంతకుఁడు. సం. వి. అ. పుం. శివుఁడు.

కాలాంతరము. సం. వి. అ. న. ౧. మఱియొకకాలము. ౨. కాలమునకు కాలమునకు నడుమనుండు వ్యవధానము.

కాలాంతరవిషము. సం. వి. అ. పుం-కోపకాలమునందుమాత్రము విషముగలది-మూషికాది.

కాలాగ(గు)రువు. సం. వి. ఉ. న. కృష్ణాగరువు, నల్లఅగలు!.

కాలాగ్ని. సం. వి. ఇ. పుం. ౧. ప్రళయాగ్ని. ౨. పంచముఖరుద్రాక్షము.

కాలాతిక్రమము. సం. వి. అ. పుం. యుక్తకాలము కడచిపోవుట.
(ఇట్లే కాలాతిక్రమణము, కాలాతిపాతము, కాలాత్యయము, కాలాతిరేకము, మొ.)

కాలాతీతము. సం. విశే. (అ. ఆ. అ.) కడచిన యుక్తకాలము కలది, యుక్తకాలము దాఁటినది. (కృషి, మొ.) వి. అ. న. కాలాతిక్రమము.

శ్లో. కాలాతీతే వృథాసంధ్యా వంధ్యస్త్రీమైథునం యథా. (వాచ.)

కాలాత్ముఁడు(త్మ). సం. వి. న్. పుం-కాలరూపుఁడు-పరమేశ్వరుఁడు.

కాలానునాది. సం. వి. న్. పుం. ౧. తుమ్మెద. ౨. చటకము, పిచ్చుక. ౩. కపింజలము, కవుఁజు. ౪. చాతకము, వానకోయిల.

కాలానుసారకము. సం. విణ. (అ. రికా. అ.) కాలము ననుసరించి పోవునది. వి. అ. న. ౧. తగరము, నందివర్ధనము!. ౨. పీతచందనము!.

కాలానుసారి. సం. విణ. (న్. ణీ. న్.) కాలము ననుసరించి వెళ్లువాఁడు. వి. న్. న. ౧. శైలజము, ఱాతిపువ్వు, సిలాజిత్తు. ౨. సరళద్రవము, దేవదారునిర్యాసముతో చేసినధూపద్రవ్యము.

కాలానుసార్యకము. సం =కాలానుసార్యము.

కాలానుసార్యము. సం. వి. అ. న. ౧. శైలేయము, ఱాతిపువ్వు, సిలాజిత్తు. ౨. శింశుప, ఇరుగుడు!. ౩. తగరము, నందివర్ధనము!. ౪. సుగంధిద్రవ్యవిశేషము.

కాలాపము. సం. వి. అ. పుం. సర్పభోగము, పాముయొక్క పడగ.

కాలాయసము. సం. వి. అ. న. ఇనుము.

కాలావధి. సం. వి. ఇ. పుం. గడువు, మితి పెట్టిన కాలము.

కాలి(ళి). సం. వి. ఈ. స్త్రీ. ౧. క్షీరకీటము, పాలలోఁ బుట్టుపురుగు. ౨. నల్లసిరా. ౩. పార్వతి. ౪. నల్లనిక్రొత్తమబ్బు, కృష్ణనవమేఘము. ౫. నల్లనియాఁడుది. ౬. సత్యవతి. (వ్యాసునితల్లి.) ౭. రాత్రి. ౮. అగ్నియొక్క సప్తజిహ్వాలలో నొకటి. ౯. కాలరాత్రి. (యమునిచెల్లెలు.) ౧౦. నింద, దూఱు. ౧౧. బొగ్గు. ౧౨. వృశ్చికాళి, తేలుకొండి!. ౧౩. ఉపోదకి, దుంపబచ్చలి!. ౧౪. కారవి, నల్లజీలకఱ్ఱ!. ౧౫. తువరి, తొగరిమన్ను. (వై. ని.) ౧౬. తొమ్మండ్రు శివశక్తులలో నొకతె. ౧౭. భ్రూకుటి, బొమముడి. ౧౮. సప్తమాతృకలలో నొకతె. ౧౯. పిప్పలి!. న్. పుం. సూర్యుఁడు.

కాలిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. పార్వతి. ౨. ద్రౌపది. ౩. ఆఁడుకాకి. ౪. బొగ్గు. ౫. నలుపు. ౬. నూఁగారు, గోమావళి. ౭. మేఘావళి, మబ్బులగుంపు. ౮. వానమబ్బు; క్రొత్తమబ్బు. ౯. (తామ్రలోహములకూడికవలనఁ గలిగిన)బంగారునందలిదోషము. ౧౦. సుర, మద్యము. (కల్ప.) ౧౧. నెలనెలకు ఈయవలసినవడ్డి. ౧౨. జటామాంసి!. ౧౩. పటోలశాఖ, పొట్లకొమ్మ. ౧౪. కరక, హరీతకి!. ౧౫. కాకోలి, కారుకొల్లి!. ౧౬. (క్రమముగా వాయిదాలమీఁద)ఇయ్యఁదగినవస్తువువెల. ౧౭. శ్యామాపక్షి, నల్లపిచ్చుక. ౧౮. క్షీరకీటము, పాలలోఁ బుట్టుపురుగు. ౧౯. హిమసంహతి. (త్రి. ని.) ౨౦. ఇంచుకనలుపుచాయ గలవస్త్రాది. ౨౧. నల్లసిరా. ౨౨. కుబ్జ, మఱుగుజ్జుకన్య. ౨౩. అశ్వదంతరేఖ. ౨౪. సూక్ష్మజీరకము, సన్నజీలకఱ్ఱ!. ౨౫. (లజ్జాదులచేత) వెలవెలఁబోవుట, వివర్ణత. ౨౬. చిక్రోడము, ఉడుత. ౨౭. తువరి, తొగరిమన్ను. ౨౮. వృశ్చికపత్రము, తేలుకొండి!.

కాలికంచెము. వి. (√ కాలు^{2}) బాలక్రీడావిశేషము, ఇసుకలో కాలితో కంచమువలె వలయములు చేసి యాడుకొను నొకయాట.

సీ. కాలికంచంబును గట్టెగుఱ్ఱము ... గీ. అకట
యగచాట్లప్రాఁతనై యాడుకొనుచు. హంస.
౩. ౧౪౬.

కాలికము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. కాలముచేతఁ జేయఁబడినది. ౨. కాలభవము, కాలమువలనఁ బుట్టినది. ౩. కాలమునకుఁదగినది. వి. అ. పుం.

౧. క్రౌంచపక్షి. ౨. బొగ్గు. న. ౧. కృష్ణచందనము. ౨. వైరము, పగ.

కాలిడు. అ. క్రి. (కాలు² + ఇడు) చొచ్చు, ప్రవేశించు.

(ద్యూతవర్ణన.) ఉ. నట్టులు రెండుఁ దాన జతనంబునఁ జేకొని యున్నయిండులం, గట్టి నృపాలుసారెలకుఁ గాలిడ నెందును జోటు లేక ...భోజరా. ౬. ౧౩౦.

కాలిత్రోవ, కాల్ద్రోవ. వి. (కాలు² + త్రోవ) -ఒకఁడుమాత్రము నడచిపోవుటకు వీలైనమార్గము - నడకమార్గము.

సీ...కాలిత్రోవ యన నేకపది...ఆం.భా. ౨.౯.

స్రగ్విణి. దండకారణ్యమధ్యంబుకాల్ద్రోవలో, గుండ నేఁ గవ్వపుంగొండకుం బోవ...ప్రబోధ. ౫. ౯౮.

కాలి(ళి)దాసుఁడు. సం. వి. అ. పుం. ఒకానొక సుప్రసిద్ధసంస్కృతకవి.

కాలినడ. వి. (కాలు² + నడ.) పాదచారము. (శ. ర.)

కాలిని. సం. వి. ఈ. స్త్రీ. ఆర్ద్రానక్షత్రము.

కాలిపుట్టువు. వి. (కాలు² + పుట్టువు) పాదజుఁడు, శూద్రుఁడు. (శ. ర.)

కాలిబంటు. వి. (కాలు² + బంటు) పదాతి. (శ. ర.)

కాలిబోను. వి. (కాలు² + బోను) మృగములకాళ్లు తగులుకొనుటకు ఒడ్డియుండెడియురితో సంతనపఱచిన మ్రానియంత్రము.

వ...మృగయుండు బిస యొడ్డి సంఘటించినకాలి బోనులం బడి బెగడక యద్దారు వీడ్చుకొని యూరములఁ దఱియంబడి...మనుచ. ౪. ౩౬.

కాలిమ. సం. వి. న్. పుం. ౧. నలుపు. ౨. వివర్ణత. (రూ. కాలిమము.)

కాలిముల్లు. వి. (కాలు² + ముల్లు) కాలిలో గ్రుచ్చుకొన్నముల్లు.

గీ. అనిమిషులకుండెలో గాల మఖిలలోక, శేత్రమున నాటి వేధించునెరసు గాలి, కాలిముల్లు కుభృత్పాలిపాలిపిడుగు, రావణుఁడు డిందె భువనముల్ రక్తిఁ జెందె. ఉ. రా. ౧. ౧౪౯. (కాలిముల్లు:- కాలిముల్లువంటివాఁడు, బాధకుఁడు అని భావము.)

కాలిమూఁక=కాలుబలము. (√కాలు².)

సీ. నూటి కొక్కఁడె చాలి మేటిమగంటిమిఁ గాలు ద్రవ్వుచు నుండుకాలిమూఁక. రంగా. ౧. ౧౩౬.

కాలియ. వి. పిశాచము.

ఉ. కాలియ పట్టినట్లు గడుఁ గంది కృశుం డయి వీడి వెండ్రుకల్దూలఁగ లాంఛనధ్వజములో లగుడంబు తగ న్ధరించి ప్రేతాలయ మెల్లఁ ద్రిమ్మరుచు నాయతు లన్నియుఁ గొంచు రాజు పెన్నాలతనంబు నొందెఁ గొఱ మాలిన దైవము చెయ్ది నక్కటా. మార్క. ౧. ౨౩౮.

కాలీకము. సం. వి. అ. పుం. క్రౌంచపక్షి.

కాలీచి. సం. వి. ఈ. స్త్రీ. యమునివిచారణస్థానము, యముఁడు పాపుల విచారణ సేయుపట్టు. (వై. ని. త్రి. ని.)

కాలీయకము. సం. వి. అ. న. సుగంధిద్రవ్యవిశేషము. పుం. దారుహరిద్ర, మ్రానిపసుపు.

కాలు¹. అ. క్రి. ౧. మండు, ప్రజ్వలించు.

గీ. సతివియోగాగ్ని మనములో సంతసంబుఁ, దగిలికొని కాల దానికిఁ దనువు సేయఁ, దలఁచియో...హిమగిరికి నీశ్వరుఁడు వచ్చె. కు. సం. ౩. ౩౩౦.

౨. దగ్ధమగు; తప్తమగు.

చ. అడపొడ గాన రాక తెగటారియుఁ గాలిన యట్టిప్రోదుకై, వడి...మనుచ. ౩. ౪౮.

ఉ. కాన ననర్థమూల మగుకాలినసీమ మతావికా
రముల్, మానుట మేలు... ప్రబోధ. ౫. ౨౫.
(ఇట నిందాసూచకము.)

ఆ. అధిపుఁ జెట్టలాడె నని దత్తుఁ గని సతి, కడ
రుకోపవహ్ని నొడలు గాలె, వగవ నట్లె యె
ట్టివారికిఁ బ్రియనిరా, కరులఁ గాంచి యొడ
లు గాల కున్నె. కు. సం. ౨. ౧౭౯.

కాల్వడి=తుపాకులు ప్రేల్చుటయందలి వేగము.

మ... తుపాకిమంది యెదురెక్కం బాఱి వేట్లాడి
కా, ల్వడి మీఱంగ ఢమంఢమంఢిమిఢిమి
ధ్వానంబు మిన్నంటఁగన్. చంద్రా. ౬. ౭౩.

జ: కాలుకొను¹, కాలుకొల్పు, కాలుచు, కాల్పు.

కాలు². వి. దే. (క. కాలు. త. కాల్. కు. కాడు.)

౧. పాదము, అడుగు.

ఆ. పాతులోని కుటికి జనముల నున్నద, లీల నేలఁ
జెట్టి కాలఁ జమర. భార. శాం. ౩. ౪౭౪.

చ... అందినన్ సిగయు నందక యుండినఁ గా
ళ్లు పట్టుకొం, దువు... విజ. వి. ౩. ౫౧.

ఉ... కాళులు గడ్డి... హంస. ౩. ౧౦౬.

౨. వాల్గవపంతు, పాతిక.

ఉదా: ముక్కాలు.

గీ... నారి కుడయించెఁ దనయ యోర్తు, మూల
నక్షత్రమునయందు మొదటికాలఁ, గేంద్ర
మున నాంగిరసుఁ డుండఁ జంద్రవదన. కా
శీ. ౫. ౩౨౬.

౩. మంచము మున్నగువానికోడు.

ఉ. భృంగి దలంపఁగాఁ బరమభృత్యుఁడు నర్మ
సఖుల్ పిశాచముల్, కంగటికాలు నమ్మఁ
దగు నైదువు... హై. భా. ౫. ౮౫.

౪. పద్యచరణము.

సీ... ఈమూఁటి కక్షరంబులు సమం బన్నికాళ్ల.
అప్ప. ౪. ౧౮౧, ౨౨౫.

కాలుకొన్నంత=కాలితో నడవఁగలిగినంత.

సీ. కాలుకొన్నంతయుఁ గడు వేగమునఁ బాఱి
కనుకని దెసలందుఁ గాడుపడియు. నిర్వ. ౪
౭౬.

వ. అష్మేటి జోటియుం దానును ఘోటకంబునుఁ
దత్కాలోచితాహారంబులం దృప్తి సలిపి కా
లుకొన్నయంత నేల యరిగి. విక్ర. ౬. ౧౦౦.

కాలుతక్కువవాఁడు=వడిగా నడువ లేనివాఁడు.

గీ. కాలు తక్కువవారలు గలయఁ జెదరి, వెనుకఁ
బడి పోవు చెడఁ దన్నుఁ గని భయమునఁ,
బ్రాణదానంబు వేఁడినఁ బార్థుఁ డభయ, హ
స్త మిచ్చుచు దయ పెనుపారఁ బలుకు. భార.
విరా. ౫. ౨౨౫.

కాలాఁగు=కాలునిలుపు, ఉండు, విశ్రమించు.

గీ... మధ్యాహ్న మయ్యెను దేవ యిచట, నేఁడు
కాలాఁగి మామండపాఁడి చూచి, గోరసముఁ
బాయసంబులు నారగించి, నిగ్రహం బయి
న మము మన్నింపవలయు. పి. శకుం. ౧. ౧౨౩.

జ: కాలటుక, కాలరి, కాలికంచము, కాలిదు,
కాలిత్రోవ, కాలినడ, కాలిపుట్టువు, కాలిబంటు,
కాలిబోను, కాలిముల్లు, కాలిమూఁక, కాలుకొను²,
కాలుమ్చు, కాలుదివియ, కాలుద్రవ్వ, కాలు
ద్రొక్కు, కాలుపలము, కాలుబలము, కాలుమడుఁ
చు, కాలుమానిసి, కాలురి, కాలువల, కాలుసాఁ
చు, కాలూఁదు, కాల్కడ, కాల్కడియము, కా
ల్గజ్జ, మొ.

కాలుఁడు. సం. వి. అ. పుం. ౧. శివుఁడు. ౨. య
ముఁడు. ౩. విశ్వేదేవవిశేషము. ౪. శని.

కాలుకొను¹. అ. క్రి. (√కాలు¹) కాలు. (చూ.
కాలుకొల్పు.)

కాలుకొ(ల్కొ)ను². అ. క్రి. (కాలు² + కొను)
కాలుమోపు; నెలకొను.

వ... విష్ణునిమాయవలన నెందును గాల్కొని ని
లువ సంబళింపక శతసహస్రసంఖ్యలయేండ్లు
చరియించి... హరి. ఉ. ౯. ౯౮.

http://telugu281thesis.com

గీ. అంత కంతకు నెక్కుచు సంతమసముఁ, గాలు
కొనసీక చంద్రుండు గ్రాలె నధిప. భార.
ద్రో. ౫. ౨౬౫.

గీ. కాలుఁ దాదిగ దేవసంఘుంబు నెల్లఁ, గాలు
కొనకుండ నెగుచు విక్రమధనుండుఁ, గాల
వశమున నిజబాహుగర్వ ముడిగి, కాలగోచ
రుఁ డయ్యె నక్కాలనేమి. కు. సం. ౧౨.
౭౭౦.

కాలుకొల్పు. స. క్రి. (√ కాలుకొను¹) కాలుకొనఁ జేయు.

(మండించు)

మ. జలజాప్తోగ్రమయూఖపుంజకుముకిన్ స
ప్తాశ్వకాంతోపల,మ్ముల సోఁకించి తదుద్గతా
గ్నిలవమున్ బోధించి వాత్యానసా, నిలవే
గంబునఁ గాలుకొల్పి పతగానీకంబు పాకం
బుగా, వలరించెన్ సమయాఖ్యపాచకుఁడు
భూతాహారసంప్రాప్తికిన్. శుక. ౩. ౪౪౯.

కాలుచే(ల్చు). స. క్రి. (√కాలు¹) కాలఁజేయు.

(దహించు)

చ... భూరిశిఖావళి ఖాండవంబున, ల్గడఁ గడుఁ
బర్వఁగాఁ బెఱిగి కాల్పఁ దొడంగె హుతా
శనుండు... భార. ఆది. ౭. ౨౫౯.

క... బ్రహ్మబలము బల మిలఁ, గనుగొన నీక్షత్త్రబ
లము గాల్పనె యనుచున్. భా. రా. బాల.
౫౬౬. (ఇట నిందాసూచకము)

గీ. బ్రహ్మవిజ్ఞానమును నట్ల ప్రజ్వరిల్లి, శుభము న
శుభము నొకటిగా సుడిసి కాల్చు. భీమ. ౫.
౧౭౭. (ఇట 'నశింపఁజేయు' అని భావము.)

కాలుచ్చు. వి. (కాలు² + ఉచ్చు) ఒకవేఁటసాధనము, పశుపక్ష్యాదులకాళ్లు తగులుకొనునట్లొగ్గు ఉరి.

క. మిడిబోనులఁ గాలుచ్చులఁ, బడఁదోలియు...
శేళ్లన్, వడి గలజింకల నెల్లన్, బొడిచిరి క
డుఁ జెంచులు ... యయా. ౨. ౧౯.

కాలుదివియ. వి. (కాలు² + దివియ) నడచువారికి దారి చూపుటకై యుపయోగించుకాఁగడా; కాఁగడా.

ఆ. వారు సంభ్రమించి వడిఁ గాలుదివియలు,
గొనుచు...నృత్తశాలఁ జొచ్చిరి ... భార.
విరా. ౩. ౪.(ప్రాఁత ప్రతి. చి.ని. పా.)

కాలుద్ర(ల్ద్రి)వ్వు. అ. క్రి. (కాలు² + త్రవ్వు) -వృషభాదులు దర్పాదులచే - కాలితో నేలను త్రవ్వు; కారణము లేకయే (కలహమునకు) సిద్ధపడు.

ఆ. అధికదర్పయుక్తమై బలీవర్దంబు,నగముదరి
విదారణంబుసేయఁ, గాలుద్రవ్వునట్లు గడు
బలాఢ్యులతోడ, నేచి వీఁడు విగ్రహింపఁ
దొడఁగె. భార. సభా. ౨. ౧౭౩.

గీ...వ్యాఘ్రము...కాలుద్రవ్వుచు నుండెఁ ద
త్సాలమూల,మున...విక్ర. ౩. ౭౦.

ఆ. కయ్యమునకు వలదు కాల్ద్రివ్వ నధిప సా,మ
మున భేదమునను మార్తమనము, మెత్తఁ జేసి
వెఱుచు మెయివడిఁ దప్పించు, కొను తెఱం
గెఱింగికొనుట మేలు. భార.శాం.౨.౨౭౨.

క...ముట్టినపగఱసొంపు వడఁచుట యొప్పున్,
విను కయ్యమునకుఁ గాల్ద్రి,వ్వినఁ బాటిలు
దురిత మెట్టివిభునకునైనన్.భార. శాం. ౩.
౧౫.

కాలుద్రొ(ల్ద్రొ)క్కు. స. క్రి. (కాలు² + త్రొక్కు) ౧. పెండ్లియాడు. (పెండ్లిలో వధూవరు లొకరికొకరు త్రొక్కుట యాచారము. ఈ యాచార మిప్పుడు శూద్రులలోఁ దఱచు కాన్పించుచున్నది.)

సీ. దివివెలయాలికై తెగువన్నదమ్ముం దగ్రజుఁ
గాల్ద్రొక్కినట్టిజంత. చం. రా. ౨. ౬౪.

ఇట్లే: చరణముత్రొక్కు.

(గంగావర్ణనము) సీ. సకలరత్నాకరస్థానమై యు

ప్పాంగునంబుధీసుని జరణంబుద్రొక్కి.(అడిదము సూరకవిచాటువు.)

౨. వెంబడించు.

గీ. చెలువ నిను రాజకీరంబు చెట్టపట్టెఁ, గలికి నిను రాజహంసంబు కాలుద్రొక్కె,మంచిశకునంబు లివిగో నామాట చూడు,కన్నె యీ లోనఁ బెండ్లి గాఁ గలదు నీకు. విజ. వి. ౨. ౧౫౯.

అ. క్రి. కాలూఁదు, నిలిచియుండు.

గీ. పూసపాటిమహాస్థానభూమియందుఁ, గాలు ద్రొక్కెంగ నోడుఁ జండాలుఁ డైనఁ, గదలు మిట మాని దివిజగంగాన్వాని. (అడిదము సూరకవిచాటువు.)

వి. వివాహము, పెండిలి.

గీ...వివాహనామంబు పెండ్లి చేపట్టు కాలు, ద్రొక్కు పెండిలి యనఁగ ... ఆం. భా. ౨. ౧౬౬.

కాలుపలము. మి.వి.(కాలు² + పలము)పలములో నాల్గవభాగము.

సీ. కరిసె యనంగను గాలుపలం బొప్ప...ఆం. భా. ౨. ౨౭౯.

కాలుబ(ల్బ)లము. మి. వి. (కాలు² + బలము-క. కాలుబల) కాలితో నడచెడిసేన, పదాతిబలము.

ఆ. చదిసెఁ గాలుబలము చామరచ్ఛత్రకే,తువులు నాయుధములుఁ దునియ లయ్యె. భార. భీష్మ. ౨. ౧౭౫.

సీ ... కాల్బలముల గీటడంచి ... మార్క. ౯. ౧౦౮. హరి. పూ. ౮. ౯౬.

కాలుమ(ల్మ)డుఁచు. అ. క్రి. (√కాలు²)మూత్రవిసర్జనము చేయు. (శ.ర.)

కాలుమానిసి. వి. (కాలు² + మానిసి) పాదచారియైనమనుష్యుఁడు; పదాతి.

వ. ఆకాతుఁడు వీఁడు గాలుమానిసి యగుటం జేసి మనకు నొప్పింప వెరవు గాదయ్యెడు నను దుర్విచారంబున. భార. భీష్మ. ౩. ౯౬.

సీ... మొగ్గనేయుంగుఁ బడుకాలుమానిసియును. భార. ద్రో. ౩. ౮౯.

కాలురి=కాలుచ్చు. (కాలు² + ఉరి.)

క. వెలివాడను గాలురులను, వలలుఁ దెరలు దీమములను ... వేఁట కాండ్రుఁ బెనుపఁగ౯. ఉ. హరి. ౮. ౨౨.

కాలువ(ల్వ). వి. (సం. కుల్యా. క. కాలువె. త. కాల్వాయ్.) ౧.అల్పమైనకృత్రిమనది, కుల్య; కుల్య పాఱుటకు త్రవ్వినమార్గము.

గీ.లోనితాతొట్టి నిండి కాలువగఁ జాఁగి.అము. ౭. ౯.

ద్వి. శ్రీరాముకార్యంబు సేయంగఁ బూని,వారిధి పిల్లకాల్వయుఁ బోలె దాఁటె. రం. రా. సుం. ౨౪౦ పా. ౧ పం.

(వ్యవ)నీరు వచ్చుటకై కాలువ త్రవ్వుచున్నారు.

౨. పరంపర.

సీ. అలిగి యజ్ఞుఁడు వాలంపకాలువ లోలి నడరించుటయు...భార. భీష్మ. ౩. ౨౩౮.

కాలువ(లు)గట్టు= కాలువవలె నెడతెగక ప్రసరించు.

వ. ఇట్లు మధుసూదనుం డేయుసాయకంబులు గాలువలుగట్టి గట్టిమెయిమనువులు చించియు...ఉ. హరి. ౧. ౧౮౯.

కాలువల. వి. (కాలు² + వల) పశుపక్ష్యాదులకాళ్లకుఁ దగులుకొనుటకై వేఁటకాండ్రు పన్నెడు వల.

వ...కాలువలల నురుల బోనుల దీమంబులం జిక్కుఁగండెల వేయించి సారమేయంబుల విడిపించిన...పి. శకుం. ౨. ౧౮. వరాహ. ౮. ౬౫.

కాలుష్యము. సం. వి. అ. న. ౧.(కోపాదులవలన

మనస్సునకుఁ గలుగు) కలఁక, అప్రసన్నత. ౨. (బురద లోనగువానివలన జలాదులకుఁ గలుగు) మాలిన్యము.

కాలుసా(చో)ఁచు, కాల్సా(ల్చో)ఁచు. అ. క్రి. (కాలు² + చాఁచు) ౧. ప్రయాణమగు.

(కైటభాసురుఁడు) మ. వరుణున్ గుహ్యకనాథుఁ గెల్చి తనకున్ వారిచ్చుకైకానుకల్, కరుణం గైకొని బ్రహ్మపట్టనముపైఁ గాల్సాఁచి యద్దిక్కునన్.

ప. రాజర్షిగణసేవితుండై యున్నధాతకు నమస్కరించి... శేష. ౪. ౯౦, ౯౧.

౨. యత్నించు; సిద్ధపడు.

సీ. ఎవ్వండు నీచిత్త మెరియించుచున్నాఁడు కైవల్యపదవికై కాలుసాఁచి. గీ. అనతిమ్ము మహేంద్ర...హర. ౩. ౪౪.

సీ. పాపాత్మునకుఁ బారుపత్తె మియ్యఁగ రాదు చాలనిపనికిఁ గాల్చాఁప రాదు. రామలిం. ౫౧.

కాటికిఁ గాళ్లు చాఁచుకొని యుండు=చావ సిద్ధముగా నుండు.

(వ్యవ) కాటికి కాళ్లు చాఁచుకొని యుండి వాఁడు మరల పెండ్లిచేసికొన్నాఁడు.

కాలూఁదు. అ. క్రి. (కాలు² + ఊఁదు) ౧. కాలుపెట్టు, కాలుమోపు.

వ... సౌధాగ్రంబునందు నటియించుకేతనపటాంచలంబునం జలంబు గొని యొక్కకాకి గాహనమునకై కాకారవంబుతోడం గాలూఁదఁ దలంచి యనువు గాక చీకాకుపడుచున్నయది. నైష. ౫. ౧౨౭.

౨. ఆఁగు, ఎక్కువకాల ముండు.

క... ఏ,పట్టునఁ గాలూఁదక నిజ,పట్టమున కరుగుదెంచి పార్థివుఁ గాంచెన్. విక్ర. ౨. ౨౨౬.

౩. ప్రవేశించు, చొచ్చు.

౪. బాలత్వ మెడలి తరుణిమ, కాలూఁదఁగఁ జిత్తభవవికారంబులు మైఁ, గీలుకొని త్రుళ్ళఁజేయఁగఁ, బాలసుఁడై దురితవితతి పాల్పడి పోవున్. వాసిష్ఠ. ౧. ౧౧౪.

కాలేయకము. సం. వి. అ. పుం. ౧. దారుహరిద్ర, మ్రానిపసుపు. ౨. నల్లఅగలు. (వాచ.) న. పీతచందనము, పీతవర్ణసుగంధికాష్ఠము. (కల్ప.)

కాలేయము. సం. విణ. (అ. ఆ. అ.) కలియుగమునకు సంబంధించినది. న. ౧. యకృత్తు, కాలిజము. ౨. నల్లఅగలు. ౩. పీతచందనము, పీతవర్ణసుగంధికాష్ఠము. (వి.ని. కల్ప.)

కాలేయుఁడు. సం. వి. అ. పుం. దైత్యభేదము, కాలకేయుఁడు.

కాల్క(ల్గ)డ, కాలికడ. వి. (కాలు² + కడ) కాళ్లకడ, పండుకొనునప్పుడు కాళ్లుంచుకొను శయ్యాభాగము.

గీ. అతఁడు పవడింప మును కౌరవాధినాథుఁ, డరిగి తలయంపిదెస నున్నతాసనమున, నుండెఁ బదపడి కాల్కడయొద్ద కల్లఁ, జని వినమ్రుఁడై నిలుచుండె సవ్యసాచి. భార. ఉద్యో. ౧. ౬౫.

చ. అడుగులయందు శౌచవిధి యాత్మ నొనర్పఁ దలంప కీవు కాల్గడ దలయంపి గా నిదుర గైకొన...హరి. పూ. ౧. ౮౭.

కాల్క(లిక)డియము. వి. (కాలు² + కడియము) పాదవలయము, అందె.

క. అని చీనీచీనాంబర, ఘనమణిహారములు మేలుకాల్కడియంబు,ల్గొనబున్ మెఱుఁగుంగరములు, చన వమరఁగ నిచ్చి పసుప సముచితరీతిన్. హంస. ౧. ౭౯.

కాల్గ(లిక)ట్టు. వి. (కాలు² + కట్టు) అడిగట్టు, పాదుక.

ద్వి. సరణార్తి సరణార్తి సరణార్తి యనుచుఁ, గర మర్థి వారిచేఁ గాల్గట్టు గొనుచు. పండితా. దీక్షా. ౪౧ పా.

కాల్ద(లుద)న్ను. అ. క్రి. (కాలు²+తన్ను) -కాలు నిలుపు-కదలక నిలుచు.

సీ. అచటికి వేగంబ యరుగక యిచటఁ గాల్దన్ని
యుండెడుకట్టిధైర్య మెందుఁ,గలదు...భార. మూ. ౯౭.

కాల్న(లిన)డ. వి. (కాలు²+నడ) కాలినడక, పదసంచారము.

సీ. ఏ మెల్ల నుండ నీ విట్లొంటిఁ గాల్నడ నేఁగు
చున్కికిఁ గత మెద్దియొక్కొ. భార. భీష్మ. ౧. ౧౫౪.

విశే. కాలితో నడచి పోవుటకు వీ లయినది.

చ...సూర్యునిదీప్తికి వాఁడి మించెఁ గా,ల్నడ
లయి యేఱు లింకె విపినంబు దహించె దవా
గ్ను లత్తఱిన్. జాహ్నవీ. ౨. ౧౨౩.

కాల్పకము. సం. వి. అ. పుం. కర్చూరము, కచోరము!.

కాల్ప(లుప)డు. అ. క్రి. (కాలు²+పడు) చిక్కుకొను.

ఆ. జ్ఞానుల మని యెంచి చపలాత్ము లగువారు, తె
లివిలేక తమ్ముఁ దెలియలేరు, కష్టగహనమం
దుఁ గాల్పడి యున్నారు,విశ్వ... వేమన. ౩.
౯౩. (ప్రయోగాంతరము లేదు.)

కాల్పనికము. సం. విశే. (అ. ఈ. అ.) ౧. కల్పితము, కల్పనచే పుట్టినది. ౨. ఆరోపితము, అసత్యము.

కాల్పము. సం. వి. అ. పుం. కర్చూరము!.

కాల్బ(లిబ)ందము. వి. (కాలు²+బంధము) -చెట్టెక్కుటకై-కాలికి వేయుబంధము, బంధపుత్రాడు.

(ఈడిగవానివర్ణనము.) మ...కట్లొచ్చిన పిఱుం
దం గొమ్ము కాల్బందమున్. చెన్న. ౫.౨౫౨.

కాల్మ(లిమ)డి. వి. (కాలు²+మడి) కాలుముడుఁచుకొని విడుచునది-మూత్రము, ఉచ్చ.

సీ. మనువులు పసులకాల్మడిఁ బ్రుచ్చె ... హరి.
పూ. ౬. ౫.

సీ. కలిగొట్టువే రావుకాల్మడిచే నూతి విడెము
లోఁ దగిలింప వెలఁది చిక్క. హంస. ౫.
౧౩౦.

కాల్య. సం. వి. ఆ. స్త్రీ. ఎసపదను గలగోవు.

కాల్యకము. సం. వి. అ. పుం. కచోరము!.

కాల్యము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. ప్రాప్తకాలము, దేనికి యుక్తమైనకాలము వచ్చినదో అది. (శీతాది) ౨. కాలభవము, కాలమున కలుగునది. న. ప్రాతఃకాలము,కల్యము, వేకువ. (కల్ప.)

కాల్పు(లుపు). వి. (√కాల్చు) కాల్చుట.

క. ఈకోఁతల కీగోఁతల,కీకాల్పుల కీయవస్థ కే
మోపుదు మే,మీకన్న బిడ్డలము మా,కీ కాలము
దిక్కు మీరె యిఁకఁ బ్రోవఁ దగున్. సానం
దో. ౪. ౧౭.

గీ. జననిజఠరాగ్ని కాల్పులఁ దనువు దూలి. సా
నందో. ౪. ౬౨.

కాల్పువడు=కాల్పఁబడు, కాల్పును బొందు.

చ. చిరముగ నొల్పు వడ్డనరసింహునికంటెను బె
ద్దవే... కాల్పువడ్డజముకంటెను బెద్దవె నీవు
...ను. సం. ౪. ౪౩౨.

కాల్వురు. వి. బ. (√కాలు²) పదాతులు, కాలిబంట్లు.

సీ.వరరథ మొక్కండు వారణ మొక్కండు తు
రగముల్ మూఁడు కాల్వురును నేవు,ను...
భార. ఆది. ౧. ౭౦.

వ. రథికులు రథికులం బొదివి కయ్యంబు సేయఁ
గాల్వురు కాల్వురం బెరసి పోట్లాడ సందడి
నొండొండ యొదవు పెంపూలు రెగసి. హరి.
ఉ. ౬. ౧౨౪.

కాల్దెరువు, కాలితెరువు. వి. (కాలు²+తెరువు)= కాలిత్రో

ఉ... యూపసం,ఘంబులసంవడి న్నదువఁ గా
ద్దెరు వైనను లేక సాఘుర,మ్యంబును శత్రుభీ
షణము నై పుర మొప్పుచు నుండు నెప్పు
డుఁ. జై. భా. ౨. ౫.

కాళ=కాళె.

సీ. కాళె కాళ యనంగఁ గాహళి విలసిల్లు. ఆం. భా. ౧. ౧౨౯.

ద్వి. తాళముల్ తాళముల్ దండడిగొనఁగఁ, గాళలుఁ గాళలుఁ గలసి ఘూర్ణిల్ల. పండితా. పర్వ. ౩౫౮ పా.

కాళం(ళాం)జి=కాళంజిక. వి. (సం. కలాచీ. క. కాళంజి, కాళాంజి. త. కాళాంజి) తమ్మపడిగము, తమ్మ యుమియుపాత్రము.

సీ. కాళింది వేడ్కతోఁ గాళంజిఁ దాల్ప జాంబవతి తములపాకు మడిఁచి యొసఁగ. ప్రభా. ౨. ౧౪.

సీ. కాళాంజి పట్టునిక్కలికి గాడేంద్రనందన దీని లెస్సగా మనుపవమ్మ. రాజ. చ. ౩. ౨౦౨. ఆం. భా. ౨. ౧౬౮. రా. వి. ౨. ౬౦.

కాళఁజిక=కాళంజి.

వ. వన్నెలాఁడులు చిన్నారికెంగేలుఁజిగురులఁ గనకకలశంబులుఁ గాళంజికలు... మున్నైనవి ధరించి. ఉ. రా. ౮. ౩౧౩.

కాళ(ల)యుక్తము. సం. వి. అ. పుం. ఒకసంవత్సరము. (వాచ. విల్యమ్సు)

కాళి(లి)ంగము. సం. విశే. (అ. ఈ. అ.) కళింగదేశమునకు సంబంధించినది. వి. అ. పుం. ౧. నేలగుమ్మడితీ. ౨. గజము, ఏనుఁగు. ౩. సర్పము, పాము. న. కరబూజాతీ.

కాళి(లి)ంగి. సం. వి. ఈ. స్త్రీ. రాజకర్కటి, పెద్దదోసతీ.

కాళి(లి)ంగిక. సం. వి. ఆ. స్త్రీ. త్రివృత్తు, తెగడతీ.

కాళి(లి)ంగుఁడు. సం. వి. అ. పుం. ౧. కళింగదేశస్థుఁడు. ౨. కళింగదేశపురాజు.

కాళి(లి)ందము. సం. విశే. (అ. ఈ. అ.) ౧. కళిందపర్వతసంబంధమైనది. ౨. కాళిందీనదికి సంబంధించినది. వి. అ. న. కాళింగము, కరబూజాతీ.

కాళి(లి)ంది. సం. వి. ఈ. స్త్రీ. ౧. యమునానది. ౨. ఎఱ్ఱతెగడతీ. ౩. కృష్ణునిఅష్టభార్యలలో నొకతె.

కాళి(లి)ందీభేదనుఁడు. సం. వి. అ. పుం. బలరాముఁడు.

కాళి(లి)ందీసువు. సం. వి. ఊ. స్త్రీ-కాళిందిని(=యమునను)కన్నది-సంజ్ఞాదేవి, సూర్యునిభార్య. పుం-కాళిందిని కన్నవాఁడు-సూర్యుఁడు.

కాళిక. సం. వి. ఆ. స్త్రీ. కాలిక, పార్వతి.

కాళి(లి)యుఁడు. సం. వి. అ. పుం. సర్పవిశేషము. (పడగలమీఁద నాట్యము చేసి శ్రీకృష్ణుఁడు దీని పొగరడఁచెను.)

కాళె(ళియ)=కాళ. వి. (సం. కాహళికా. క. కహళె. త. కాళమ్.) బూరగొమ్ము, వాద్యవిశేషము.

క. పాలఁతుక చిఱుతొడలం గా, ళెలు వోలమి ...యయా. ౮. ౫౦.

ద్వి. కనకతప్పెటఁ జిత్రగతుల వాయింపఁ, గాళెలు మించుహెగ్గాళెలు సన్న, గాళెలు రాతు లగ్గలముగా మొరయ. అ. మ. క. ౮. ౧౯౮ పా. ౨౨ పం.

కాళ్లజెజ్జి. వి. (√కాలు^{2}) కర్ణజలూక. ఆం. భా. ౨. ౮౮.

కావచికము. సం. వి. అ. న. కవచము దొడిగినవారిసమూహము.

కావచ్చు. అ. క్రి. (√అగు) ౧. అగుటకు సిద్ధమగు.

క. ఈవంశము విచ్ఛేదము, గావచ్చినఁ గులము నిలుపఁగా సత్యవతీ, దేవివచనమున సంతతిఁ,

గావించెను వ్యాసుఁ డనుజగత్కర్త దయన్. భార. ఆది. ౫. ౮. ఆము. ౬. ౬౬.

(వ్యవ) సూర్యోదయము కావచ్చినది.

౨. కానోపు.

(వ్యవ) ఆదొంగ వీఁడే కావచ్చును.

కావడి. వి. జా. అసా. (ప్రా. కావడీ. తు. క. త. కావడి.) నీళ్లు లోనగునవి మోయుటకై రెండుకొనలను ఉట్లమర్చినవెదురుబద్ద, వీవధము.

ఆ...కావళ్లెత్తించి...భార. మౌ. ౧౭౫.

సీ...బలుగావళులును...భార. మౌ. ౨౯.

వ...కావడుల నుంచియు...మనుచ. ౪. ౬౦.

ఉ...అతి,శ్రాంతుని నన్నుఁ గావట దిసంతులు గొట్టుచు మోచు కేఁగుచో. ఆము. ౬. ౮౪.

గీ...ఉదర,పోషణంబునకై యూరిపొంత దోస, తోఁటఁ గావించెఁ గావడిపాటు పడుచు. శుక. ౩. ౩౭౬.

ఉదా: కావడిపట్లు.

జ: కావడించు.

కావడించు. స. క్రి. (√కావడి) కావడిలోఁ బెట్టు.

వ. భూయిష్ఠంబు లగుమృగములఁ దెగఁజూచి యేచి కన్నిచ్చకు వచ్చుపెక్కుసంబాడులు చేవ డించక కావడించి ప్రొద్దస్తమించునంతకు నిజనిశాంతంబునకుఁ బఱతెంచునపుడు. పాండు. ౩. ౮౯.

గీ. ఒకఁడు కుంతానఁ బగవానియురము గ్రుమ్మ, వెంటనే యాతఁ డీఁటెచే వెళ్లఁ బొడుప,నెలసె నిద్దఱు నిలిచిననిలుపు కడన,కాళికై కావడించినకాను కనఁగ. కువల. ౨. ౧౩౬.

కావరము=కావలము.

వి. (గర్వము, మదము.)

క. గోవింద యతఁడు మంత్రులుఁ, గావరమునఁ జక్క వినరు కార్యవచనముల్. భార. ఉద్యో. ౩. ౨౮. (ప్రాఁతప్రతి పా-కావరములు. ముద్రి. భాల. వ్యా.)

క. అంబుధిజలంబు కణమా,త్రం బైనం గైటభుండు దనకేల్పాతా,ళంబున నిడి పయి వామక,రం బునిచి ధరిత్రి కావరంబున మోచెన్. సిద్ధశేషధర్మము. ౪ ఆ. (చి. ని.)

గీ. కిన్నరస్త్రీలఁ జూచి లంఘింపఁ బాఱుఁ,గావరం బెత్తి యుద్దామకామవికృతి,వాయుజవములు రవితేరివారువములు. కాశీ. ౩. ౧౦. అం. భా. ౧. ౧౩౩.

జ: కావరి, కావరించు, కావరుఁడు.

కావరి=కావరుఁడు. (కావరము+ఇ)

(ధూర్తుఁడు.)

సీ. చెడుగు గావరి నీచు చెరికి కేడ ములుచ,బేరజ మన ధూర్తుపేరు వెలయు. అం. భా. ౩. ౭.

కావరించు. అ. క్రి. (√ కావరము) కావరముగలవాఁ డగు, గర్వించు.

గీ. అంత నక్కాంత నింతంత యనఁగ రాని,తమకమున నవ్విభుండు గాంధర్వసంజ్ఞ,మగు వివాహంబుచేత నిం పావహిల్లఁ,గా వరించె మనోజుండు గావరించె. పరమ. ౨. ౩౯.

వ...యుద్ధంబు సేయుకోలాహలంబు కౌతూహలంబుఁ గల్పింపఁ గావరించి విరించిపట్టి విపంచి పట్టి,బెట్టుగాఁ బుట్టుగీతంబులం దలపెట్టె. ఉ. రా. ౨. ౬౧.

కావరుఁడు=కావలుఁడు. విణ. (√కావరము) కావరము గలవాఁడు.

గీ. శతముఖుం డనుఘోరరాక్షసవరేణ్యుఁ,డప్రతిద్వంద్వదోర్బలుఁడై సరోజ,గర్భవరములఁ జేసి లోకములఁ గలఁచెఁ, గావరుండు ప్రతాపలంకావరుండు. సీతావి. ౧. ౬౨. భార. అర. ౬. ౬౨.

కావలము=కావరము. వి. ౧. దురాచారము.

ఉ. నావుడు దానవేశ్వరుఁడు నందనుఁ జూచి గురుండు చెప్పిన,ట్టీవు పఠింతు గాని యిఁక

తెన్నఁడు నాకు విరోధి యైనల,క్ష్మీవిభుఁ బ్రస్తుతించెదు సుమీ మనవంశములోన లేని యీ,కావల మేల నామహిమకంటెను వాని మహత్త్వ మెక్కుడే. వి. పు. ౨. ౨౮౬.

౨. పాపము.

గీ. దేవపూజలఁ బొలివోనికావలములు, బ్రాహ్మణోపాస్తిఁ జెడిపోనిపాపచయము, లచ్యుతానంత గోవింద హరి మురారి, యని తలంచిన యప్పుడే యడఁగిపోవు. వి. పు. ౩. ౧౩౫. నైష. ౮. ౧౮౬.

౩. మదము.

విణ. మదించినది, కావరము.(ఇది 'బల్లిదము'వంటిది.)

కావలయు. అ. క్రి. (√అగు-కాన్ + వలయు.)

౧=వలయు. (ఇట "కాన్" అనుదానికి విశేషార్థము లేదు.)

(క) ఇష్టమగు.

క. కావలసినవర మిచ్చెద...విప్ర. ౫. ౭౨.

(చ) ఆవశ్యకమగు.

గీ...కాపు కావలయు నెడల. ఇందు. ౨. ౫.

౨. అగు, సంబంధము కలిగియుండు.

సీ. జనకుండు సుతుఁడును జన్మంబు సేసిన వనితవా రేమి కావలయు నీకు. గీ.వావివరుసలు గణియింప వచ్చితేని,వనిత మాతోడ మాటాడవశమె నీకు. ఉ. రా. ౪. ౨౧౬. (ఏమి కావలయు=ఎట్టిబంధువు లగుదురు.)

౩. గర్హణమును దెలుపుట.

క. మాతాపితృవర్జితుఁడగు, నీతని కే నెట్లు బిడ్డనిచ్చితి నకటా,నాతప్పు గాక యిది దా,నీతనితప్పెట్లు నాకు నిటు కావలయున్. కాశీ. ౭. ౪౮.

అవ్య. ద్రు. కాఁబోలు.

(ఊహను దెలుపును.)

వ. కచుండు ... నిహతుం డయ్యెం గావలయు. భార. ఆది. ౩. ౧౧౫.

కావలి. వి. (√కాచు¹-క. త. తు. కావల్) రక్షణము, కాపు. (ప్రా.)

విణ. రక్షకుఁడు.

క. వెలిదుంపుఁ డిచ్చటికిఁ గా,వలి నే నుండంగఁ జొమ్ము వారుం గలరే. ఉ.హరి. ౨. ౧౩౮.

వ...ద్వారదేశంబులచావళ్లం గావళ్లుండి ప్రొద్దు వోక రక్కసులవేల్పులకయ్యంబులు నెయ్యంబులం జెప్పికొనుచున్న... మహాద్వారపాలకవీరులును...భాగ. ౮. ౪౪౭.

కావలియగు=రక్షకుఁడగు; రక్షకులగు.

వ. మీ రెల్లను వలయు నెడల నిలిచి భీష్మునికిఁ గావలి గావలయు ననిన. భార. భీష్మ. ౧. ౧౭౪.

కావలియుండు=రక్షకుఁడుగా నుండు; రక్షకులుగా నుండు. మై. ౨. ౧౫౬.

కావలివె(పె)ట్టు=౧. రక్షకునిగా నుంచు; రక్షకులనుగా నుంచు.

వ.నీతమ్ముండు పెద్దమొగసాలం జాలుమానుసులం గావలివెట్టి యభ్యంతరంబు ప్రవేశించి యుండె. భార. శల్య. ౨. ౨౬.

౨. బంధించు.

శా. వ్రేలుంగొమ్మలు నేల దారసిలినన్ వెళ్లంగరాకుండఁగా,లోలోఁ ద్రిమ్మరునాలిగాడ్పులు పగళ్లున్ రేలుఁ బూఁదావులన్,జాలన్ ముచ్చిలిపోవఁ బట్టుకొని వజ్జన్ బచ్చగండార్లలో,సోలన్ గావలిపెట్టె నామని యనన్ జూపట్టె లేఁదోఁటలన్. యయా. ౪. ౮. (ప్రయోగాంతరము కనఁబడలేదు.)

కావళులు వె(పె)ట్టు=రక్షకులనుగా ఉంచు.

గీ. పదిలముగఁ గావళులు పెట్టి...నిరం. ౪. ౭౦.

కావలికాఁడు. విణ. (కావలి+కాఁడు-క. కావలిగాఱ) రక్షకుఁడు, కాచువాఁడు.

చ...రాజరత్నము పరమేశ్వరుండు వటునాథుఁడు కావలికాఁడు ...కాళ. ౧. ౬౩.

మ...కన్నగాండ్రు విని రాజద్వారముల్ సొచ్చి కా,వలికాండ్రం గనుఁబ్రామి ... కాశీ. ౪. ౫౨.

కావలివాఁడు=కావలికాఁడు.(కావలి+వాఁడు.)

ఉ. కావలివారిఁ దోలి యొసకంబున గోవులఁ బట్టికొంటి నం,చీవడమాట లేల ... భార. విరా. ౪. ౧౯౨.

కావలుఁడు= కావరుఁడు. విశే. కావలము గలవాఁడు.

(మదము గలవాఁడు, గర్వి.)

ఉత్సా. పోరి చూచి సత్తికన్ను బొత్తికన్ను నింగితా,కారముల నెఱుంగు దీవు కావలుండవై యహం,కారవృత్తి నీకునల్కకన్నెఱింగి తప్పఁబో,నేర వైతి...కు. సం. ౫. ౫౫౯.

ద్వి. రావణుఁ డట ఘోరరణకళాకేళిఁ, గావలుఁ డగుచు దిక్పాలుర నెల్లఁ, బఱచినతొల్లింటిభంగముల్... రం. రా. సుం. ౨౬౧. పా.౧౫. పం.

ఉ. కావలుఁ డైనవీఁడు తగుకార్యముపట్టునె వీనికెమ్మెయిం,జావు నిజంబు...భార. విరా. ౨.౬౯.(ప్రాఁతప్రతి పా-కావలమైన.ముద్రి. భాల. వ్యా.)

కావలె=కావలయు. (చూ.వలె.)

(ఆవశ్యక మగు.)

(వ్యవ) ఆపుస్తకము నాకుఁ గావలెను. ఇమ్ము.

(గర్హణమును దెలుపును)

ఉ... భవిష్యదర్థముల్, గాననినా మనంబునకుఁ గావలె నిట్టివిషాదవేదనల్. నరస. ౨. ౪౬.

కావా. వి. (హిం. కావా) అశ్వములమండలాకారగతి.

క. ఆపనములఁ గీరావలి,యావలితగతిన్ భ్రమించుచునుండం బలుకన్,గావా తిరిగెడుమారుని, మావులు నాసపుడు నికటమండలగతులన్.

పెద్దనభద్రాపరిణయము. ౧. ౪౧ పా.(ప్రాఁతప్రతి.)

కావారము. సం. వి. అ. న. శైవాలము,నాఁచు.

కావారి. సం. వి. ఈ. స్త్రీ. గడ్డి మున్నగువానిచే నిర్మింపఁబడినగొడుగు. (త్రి. ని.)

కావి. వి. (క. త. తు. కావి) ౧. ఎఱుపు.

గీ. కావి జాజెఱ్ఱన యెఱుపు జేవురు తొవ,రనఁ గరక్తాఖ్య నెలయు...ఆం. భా. ౧. ౧౦౯.

౨. కాషాయవస్త్రము, ఎఱ్ఱబట్ట.

సీ. కావి యంచనఁగను గాషాయమై యొప్పు... ఆం. భా. ౨. ౧౫౪.

(వేశ్య) సీ. కమలాతనూజరాగరసంపువడబావి జలజాస్త్రుటెక్కెంపుసన్నకావి. వైజ. ౧. ౧౦౨.

ఉ. ఇందునిభాస్య మైలొడవు లేల ధరింపవు నున్నకావు లీ,వెందును మాన లేవు దలు పేటికిఁ గట్టితి...పారి. ౧. ౧౧౫.

విశే. ఎఱ్ఱనిది, అరుణము.

గీ...పోటులఁ దొరఁగురక్తాంబుధార,లంగ మెల్లను గప్పిన నప్పు డొప్పెఁ, గావిసెలయేఱులెల్లెడఁ గలయఁ బర్వఁ,బొలుచుకులపర్వతంబుచాడ్పున నతండు. భార. శల్య. ౨.౧౦౧.

వ...కావి యగుమోవియు...హర. ౩. ౨౩. విక్ర. ౧. ౧౩౭.

జ: కావిగోను, కావిగోఁచిదారి, కావితాలుపు, కావిటోయి.

కావించు. స. క్రి. (√అగు) కాఁజేయు,అగునట్లు చేయు.

౧. కలిగించు, లభింపఁజేయు.

క. సేవితమై జనులకు నది,గావించు ననూనధర్మకామార్థంబుల్. భార. అర. ౨. ౨౫౩.

౨. చేయు, చలుపు.

క. దురితము కావించి తొలఁగుదురె పరమునకున్. ఆము. ౩. ౪౬.

గీ. చంద్రగుప్తుండు గావించె సరసగోష్ఠి, వట్టి మ్రాఁకులఁ జిగురులు వుట్టునట్టు. విక్ర. ౧. ౧౧౨.

౩. సిద్ధము చేయు.

గీ. ఓగిరంబులు గావించు నొవ్వ గాఁగ. కాశీ. ౩. ౨౧౨.

౪. సృజించు; నిర్మించు; రచించు.

సీ. ప్రళయకాలంబున జలముల విష్ణుండు యోగనిద్రారతి నొంది మేలు,కాంచి లోకంబులు గావింపఁ దలఁచ నహంకార మెసఁగె...భార. శాం. ౬. ౪౭౯.

సీ. పెలుచ నల్లిండ్లు నిల్పెద నన్న నదలించుఁ జెఱువు గావింప నెంచినను గసరు. విప్ర. ౩. ౧౫.

క. నీ విప్పు డాంధ్రభాషం, గావించుచు నున్న చంపుకావ్యమ్ము...వి. పు. పీఠి. ౨౫.

౫. నెఱవేర్చు, సఫలము చేయు.

మ...భవదిష్టం బేను గావింతు...పారి. ౪. ౧౨.

౬. ఆరోపించు.

గీ. మిత్త్రభేదంబు సేయ నమిత్త్రుఁ డెవ్వఁ,డట్లు సౌమిత్త్రికిని గోప మదర నన్ను, నహితుఁ గాఁ జెప్పినాఁడొ నాయందు దోష, మొండు గావించి యాతండు మండువాఁడొ. భా. రా. కిష్కిం. ౪౫౩.

కావిగొను. అ. క్రి. (కావి+కొను) ఎఱ్ఱనగు, ఎఱ్ఱపడు.

క. ఈవిధమున నతికరుణము,గా వనరుహనేత్ర కన్నుఁగవధవళరుచుల్,గావిగొన నేడ్చి... మనుచ. ౨. ౭౧.

కావిగోఁచిదారి=కావితాలుపు. వి. (కావి+గోఁచి+దారి) సన్న్యాసి. ఆం. భా. ౨. ౧౭౬.

ఇట్లే:-కావిపుట్టగోఁచులసామి. ఆం. సం. మాన. ౨.

కావితాలుపు(ల్పు). (కావి + తాలుపు) సన్న్యాసి, కాషాయధారి. (శ. ర.)

కావిరి. వి. ౧. నలుపు, కృష్ణవర్ణము.

ఉ. నావుడు రోషవహ్నివలనం బొగ రేఁగినభంగి మోమునం, గావిరి పర్వ నంగమునఁ గంపము నివ్వటిలంగ...ఉ. హరి. ౫. ౨౧౬.

౨. పొగవంటి నల్లనిపదార్థము. (ఇది ఉత్పాతములలో నొకటి.)

ద్వి. కప్పు మీఱినయట్టికావిరి విరిసెఁ,గప్పె నల్గడలఁ జీకట్లు సాంద్రముగ. ద్వి. పరమ. ౨. ౧౧౫. పా. ౯పం. (చి. ని. పా.)

సీ. తేరివాజులు మ్రొగ్గ దెసలఁ గావిరి గప్పె బహుచిత్రమేఘముల్ బయల నిండె. భా. రా. అర. ౧. ౧౮౨.

తోటకము. మొరసెన్ సురగోముఖవాద్యతతుల్, నెరసెన్ మలయానిలలోలగతుల్, విరిసెన్ బలుకావిరి నల్దెసలన్, గురిసెన్ విరులగ్గురులగ్నమునన్. సమీర. ౨. ౧౨౨.

విణ. నల్లనిది.

ద్వి. కావిరిచీకటుల్ గవిసె లోకముల. విష్ణు. పురా. ౩ ఆ. (శ. ర.)

కావిరిబొట్టు. వి. (కావిరి + బొట్టు) పీడాపరిహారార్థము శిశువులకు పెట్టెడునల్లనిబొట్టు.

సీ. ఫాలభాగంబుపైఁ బరఁగుకావిరిబొట్టు కామిని గెల్చినకన్ను గాఁగ. ఆ... బాలలీలఁ బ్రౌఢబాలకుండు, శివునిపగిది నొప్పె శివునికిఁ దనకును, వేఱు లేమిఁ దెల్ప వెలయు నట్లు. భాగ. ౧౦. పూ. ౨౯౭. ("కావలిబొట్టు" పాఠాంతరము అని శ. ర-అప్పుడు కావలిగా నుంచుబొట్టు అని వ్యుత్పత్తి.)

కావిటాయి. వి. (కావి+టాయి) ఎఱ్ఱనిసుద్దటాయి, జేగురుటాయి. (శ. ర.)

కావిళము. వి. చేఁప? మొసలి?

సీ. రమణీయ మైనట్టిరాచిల్క కత్తళా విలసిల్లుడ గరకావిళముపడగ. గంధ. ౧. ౬. (డగరకావిళము=మగకావిళము.)

కావు¹. వి. ౧. రోదనధ్వని కనుకరణము.

క...చంటిపాపఁడు, కాటుకకన్నీరు దొరుఁగఁ గావున నేడ్చెన్. వేం. పంచ. ౪. ౪౪౪.

ఉ. ఎత్తిరి కావుకావురని యేడ్చి తపోయపమో ధరాగ్రముల్, కుత్తుకదాఁకఁ బిల్చికొని... హరి. పూ. ౫. ౧౫౦.

కావు². వి. ౧. తిలకవిశేషము.

(క) దొంగలు తా మితరులకుఁ గనఁబడకుండుటకై పెట్టుకొనెడుతిలకము.

సీ...కావుబొట్టు, జిలుఁగుఁగన్నుఁగత్తి బలపంబు... వేం. పంచ. ౩. ౧౯౯.

గీ. కావు ములుబంతి కముల్లు గద్దగోరు...ధరించి. ప్రబంధ. ౭౫౯.

(చ) దయ్యాల విడిపించుమాంత్రికులు ధరించెడుతిలకము.

క. కందుబలుకావుఁ బెట్టుక, చెందొవరామాంత్రికుండు చీకటిదయ్యాలం దఱుమ బూదిఁ జల్లిన,పాండిక వెన్నెల చెలంగె బుధులు నుతింపన్. ప్రబంధ. ౭౨.

-ట-(తె.కావు)పిల్లలకు రక్షార్థము పెట్టుతిలకము.

సీ. కనువోయిఁ దిన్నగాఁ గాటుక దీరిచి నుదుటిపై నునుఁగావు కుమురుకొల్పి. చంద్రా. ౨. ౩.

౨. బొట్టు, తిలకము.

సీ. తెల్లజిల్లెడువేరు పిల్లారిదిరెనూఁడు గాజుటద్దము కావుకరవటంబు. బహు. ౫. ౧౨౯. (కావుకరవటము=బొట్టుపెట్టె, స్త్రీలు తిలకాది సామగ్రి యుంచుకొనెడుపెట్టె.)

౩. వశీకరణమునకై పెట్టుకొనెడియంజనము.

శా...చెలి నేత్రాబ్జంబుల న్వశ్యలక్ష్మీమూలం బగు కావు నించె నన నుంచెం గజ్జలం బింతికిన్. వసు. ౫. ౧౧౯.

కావు³. వి. పాఁతఱ లోనగువాని పైకప్పు.

వ... ఎసరుగాఁ దేట లగులేటినల్లలు గుమ్మరించి లవణకణసంచయంబు నించి లావుగాఁ గావుఁ గప్పి. మనుచ. ౪. ౬౦.

క. ఇందుండి పోఁగువాఱుం,డందందు న్వాలల నొడ్డుఁ డవ్వలియోదా,లం దుండి కావు గప్పఁడు,ముండటఁ గెలఁకులను నిలిచి మున్నరకమెయిన్. కళా. ౪. ౭౨.

కావువేయు=గాలి చొరకుండ గడ్డి మున్నగునవి కప్పి పచ్చికాయలు పండవేయు.

(వ్యవ) వేయిమామిడికాయలు కావు వేసినారు.

కావుపచ్చు=కావువేయుటచే పండు.

(వ్యవ) బుట్టలో పండ్లు కావుపచ్చినవి [illegible] తీయవచ్చును.

కావుట=కావుడు. (√అగు) వి.అగుట. (ఇది అగుధాతువుయొక్క భావార్థకరూపము.)

చ...ఇది సిద్ధము గావు టెఱింగి భక్తి నెప్పుడు ధరణీసురోత్తములఁ బూజలఁ దన్పుదు నల్గ నోడుదున్. భార. ఆది. ౧. ౧౩౯.

క. జీవుఁడు మత్స్యమవేతుఁడు, గావు టెఱుఁగ వలయు దృఢముగా...భార. శాం. ౬. ౩౯౫.

కావుడు=కావుట.

చ...వారమృతాత్ములు గావు డొప్ప దే.కు.సం. ౭. ౯౯౪.

కావుత=కాత. ద్రు. అగుధాతువుయొక్క ఆశీరాద్యర్థకప్రత్యయాంతరూపము.(ఇది ప్రాయికముగా ఆశీరర్థమున తద్ధర్మార్థకక్రియలకు అనుప్రయుక్తమగును.) ఆశీరర్థకము.

ఉ... అంబ కృతిప్రభుఁ బ్రోచుఁగావుతన్. శశాం. ౧. ౧౫.

ఉ...శాంబరి,భిల్లుఁడు కృష్ణరాయల కభీష్టశుభప్రతిపాది గావుతన్. మనుచ. ౧. ౨.

కావున=కాన. అవ్య. ద్రు. (√అగు) హేతువును

http://telugudthesis.com

ఉ. పోరితమైన నింతకును బుట్టు మహాపద గా
వునన్ ధరిత్రీరమణాగ్రగణ్య గణుతించి
యవశ్యము పొందొనర్పవే. భార. ఉద్యో.
౩. ౨౬౨.

కావృకము. సం. వి. అ. పుం. ౧. కోడి. ౨. చక్రవాకము, జక్కవ. ౩. పీతమస్తకపక్షి, పచ్చతల గలయొకజాతిపిట్ట. (కల్ప)

కావేరము. సం. వి. అ. న. కుంకుమము†.

కావేరి. సం. వి. ఈ. స్త్రీ. ౧-కవేరపుత్రి-దక్షిణ హిందూస్థానమందలి యొకనది. ౨. వెలయాలు, వేశ్య. ౩. పసుపు†.

కావ్య. సం. వి. ఆ. స్త్రీ. ౧. పూతన, ఒకరాక్షసి. ౨. బుద్ధి. (మే. ని.)

కావ్యము. సం. వి. అ. న. ౧. కవికృతమగుగ్రంథము, కబ్బము. ౨. సుఖము.

కావ్యలింగము. సం. వి. అ. న. ఒకానొకఅర్థాలంకారము.

కావ్యార్థాపత్తి. సం. వి. ఇ. స్త్రీ. ఒకానొకయర్థాలంకారము.

కావ్యుఁడు. సం. వి. అ. పుం. శుక్రుఁడు.

కాశకము. సం. విణ. (అ. శికా. అ.) ౧. ప్రకాశించునది. ౨. ప్రకాశింపఁజేయునది. వి. అ. పుం. కాశము, ఱెల్లు†. (కల్ప)

కాశగర్భము. సం. వి. అ. పుం. అశ్వవాలకతృణము, ఒకవిధమగుఱెల్లు†.

కాశము. సం. వి. అ. పుం. న. ఱెల్లు†. న. ఱెల్లుపువ్వు. పుం. ౧. ప్రభ. ౨. తుమ్ము. ౩. కాసము, దగ్గు.

కాశాదని. సం. వి. ఈ. స్త్రీ. కాసర†. ఆం. భా. ౨. ౭౦. (ఇది సంస్కృతనిఘంటువులలోఁ గానరాదు.)

కాశాల్మలి. సం. వి. ఇ. స్త్రీ. కూటశాల్మలి, కొండబూరుగు†. (కల్ప.)

కాశి. సం. విణ. (న్. నీ. న్.) ౧. ప్రకాశశీలుఁడు, ప్రకాశించువాఁడు. (ఈయర్థమున సమాసాంతమున నుండును.) ౨. కాసరోగము గలవాఁడు. వి. ఇ, ఈ. స్త్రీ. వారాణసి, గంగాతీరమందలి ఒకప్రసిద్ధనగరము. ఇ. పుం. ౧. సూర్యుఁడు. ౨. ప్రకాశము.

కాశిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. కాశి. ౨. పాణినిసూత్రములకు వామనజయాదిత్యులు చేసినవృత్తివిశేషము.

కాశికము. సం. విణ. (అ. ఆ, ఈ. అ.) కాశియందు పుట్టినది, మొ.

కాశీనాథుఁడు. సం. వి. అ. పుం. విశ్వేశ్వరుఁడు, శివుఁడు.

కాశీప్రయాగలు. సం. వి. అ. పుం. బ. ధాన్యభేదము. ప్రబంధ. ౧౧౨.

కాశీస(శ)ము. సం=కాసీసము. (వాచ.)

కాశు(సు)వు. సం. వి. ఊ. స్త్రీ. ౧. శక్తిరూపమైనఅస్త్రము. ౨. వికలమగువాక్కు, స్పష్టముకానిమాట. ౩. రోగము. ౪. బుద్ధి. ౫. దీప్తి, కాంతి.

కాశూ(సూ)కారము. సం. వి. అ. పుం-కాసువు(=వికలవాక్కును) కలిగించునది-గువాకము, పోఁక†.

కాశూల. సం. వి. ఆ. స్త్రీ. వేశ్య.

కాశ్మద్వీపము. సం. వి. అ. పుం. గంభారి, గుమ్ముడు†.

కాశ్మరి. సం. వి. ఈ. స్త్రీ. గంభారి, గుమ్ముడు†.

కాశ్మర్యము. సం. వి. అ. పుం=కాశ్మరి.

కాశ్మీరజన్మము. సం. వి. న్. న. కుంకుమపువ్వు.

కాశ్మీరము. సం. విణ. (అ. ఈ. అ.) కాశ్మీరదేశసంబంధమైనది. వి. అ. పుం. ఒకానొకదేశము. న. ౧. కుంకుమపువ్వు. ౨. టంకము, కాసియులి.

కాశ్మీరి. సం. వి. ఈ. స్త్రీ. ౧. గుమ్ముడు🌳. ౨. కపిలద్రాక్ష🌳. (రాజ. ని)

కాశ్మీర్యము. సం. విణ. (అ. ఆ. అ.) కాశ్మీరదేశమందున్నది; కాశ్మీరదేశమందు కలిగినది. వి. అ. న. కుంకుమపువ్వు.

కాశ్యపము. సం. వి. అ. న. మాంసము.

కాశ్యపి. సం. వి. ఇ. పుం. ౧. అనూరుఁడు. ౨. గరుడుఁడు. ఈ. స్త్రీ. భూమి.

కాశ్యపుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) కశ్యపునకు సంబంధించినవాఁడు. వి. అ. పుం. ౧. ఒకానొక ఋషి. ౨. కణాదుఁడనుముని.

కాశ్యపేయుఁడు. సం. వి. అ. పుం. ౧. సూర్యుఁడు. ౨. గరుడుఁడు. ౩. వేల్పు, త్రిదశుఁడు. ౪. రాక్షసుఁడు.

కాశ్యము. సం. వి. అ. న. మద్యము.

కాషము. సం. వి. అ. పుం. ఒరగల్లు.

కాషాయము. సం. విణ. (అ. ఈ. అ.) కషాయవర్ణము గలది, ఎఱ్ఱనిది, కావివన్నె గలది. వి. అ. పుం. కషాయవస్త్రము, కావిబట్ట.

కాష్ఠ. సం. వి. ఆ. స్త్రీ. ౧. దిక్కు. ౨. పదునెనిమిది ఱెప్పపాట్లకాలము. ౩. సీమ, అవధి, మేర. ౪. స్థితి, ఉనికి. ౫. ఉత్కృష్టము, అతిశయము. ౬. మ్రానిపసుపు🌳. ౭. కశ్యపుని భార్యలలో నొకతె.

కాష్ఠకదళి. సం. వి. ఈ. స్త్రీ. అడవియరఁటి🌳.

కాష్ఠకము. సం. వి. అ. న. అగరువు, అగులు🌳.

కాష్ఠకీటము. సం. వి. అ. పుం. జీర్ణమగు మ్రానియందు కనఁబడు నొకపురుగు, మ్రాను తొలుచు పురుగు, ఘుణము.

కాష్ఠకుట్టము. సం. వి. అ. పుం. పక్షిభేదము, వడ్రంగిపిట్ట, మ్రానిపోటుపులుఁగు.

కాష్ఠకుద్దాలము. సం. వి. అ. పుం. ఓడలోని ముత్తికి గోఁకుటకై కట్టితో చేసినగుద్దలి.

కాష్ఠజంబువు. సం. వి. ఊ. స్త్రీ. నేలనేరేడు🌳.

కాష్ఠతంతువు. సం. వి. ఉ. పుం. మ్రానియందు కనుపట్టుచున్ననితంతువువంటిపురుగు.

కాష్ఠతక్షకుఁడు. సం. వి. అ. పుం. వడ్రంగి.

కాష్ఠదారువు. సం. వి. ఉ. పుం. దేవదారువు🌳.

కాష్ఠద్రువు. సం. వి. ఉ. పుం. పలాశము, మోదుగు🌳.

కాష్ఠపాటల. సం. వి. ఆ. స్త్రీ. సితపాటలి, తెల్లకలిగొట్టు🌳.

కాష్ఠపాటలి. సం. వి. ఈ. స్త్రీ.=కాష్ఠపాటల.

కాష్ఠమఠి. సం. వి. ఈ. స్త్రీ. చితి, సొద.

కాష్ఠమల్లము. సం. వి. అ. పుం. శవయానము, పాడె.

కాష్ఠము. సం. వి. అ. న. కట్టె.

కాష్ఠమౌనము. సం. వి. అ. న. సంజ్ఞలచేతనైనను స్వాభిప్రాయమును దెలుపని మౌనము.

కాష్ఠలేఖకము. సం. వి. అ. పుం. కాష్ఠకీటము, మ్రానుతొలుచుపురుగు.

కాష్ఠలోహి. సం. వి. న్. పుం. ఇనుము మున్నగు లోహములపొన్నుతో కూడినమ్రానిగుదియ.

కాష్ఠవల్లిక. సం. వి. ఆ. స్త్రీ. కటుక, కటుకరోహిణి🌳.

కాష్ఠశారిబ. సం.వి. ఆ. స్త్రీ. తెల్లసుగంధిపాల, తెల్లపాల.

కాష్ఠాంబువాహిని. సం. వి. ఈ. స్త్రీ. ఓడలో చొచ్చిననీళ్లను వెలికి పాఱఁబోసెడుదొన్నె వంటిమ్రానిబొక్కెన.

కాష్ఠి. సం. విశ. (న్. నీ. న్.) బహుకాష్ఠయుక్తుఁడు, కట్టెలు మిక్కుటముగాఁ గలవాఁడు.

కాష్ఠిక. సం. వి. ఆ. స్త్రీ. చిన్నకట్టె, చిదుగు.

కాష్ఠికుఁడు. సం. విశ. (అ. ఆ. అ)=కాష్ఠి. వి. అ. పుం. కట్టెలమోపరి.

కాష్ఠీల. సం. వి. ఆ. స్త్రీ. కదళి, అరఁటి!.

కాష్ఠీలము. సం. వి. అ. పుం. రాజార్కము, రాచజిల్లేడు!.

కాష్ఠోదుంబరిక. సం. వి. ఆ. స్త్రీ. కాకోదుంబరిక, కాకిమేడి!.

కాస=కాసె^{1}.

గీ. బొమిడికంబులు వెట్టి జోళ్లమరఁ దాల్చి, చల్లడంబులు దొడిగి కాసలు బిగించి, జముదళంబులు చెక్కి బల్లెములు పూని, వెడలి రప్పుడు పెక్కండ్రు వేఁటకాండ్రు. కవిరా. ౨. ౮౧.

శా. చల్లాడంబులమీఁదటన్ బిగువుకాసల్ కట్టి ...అని. ౪. ౩౪. (శ. ర. పా.)

జ: కాసించు.

కాసందీవటిక. సం. వి. ఆ. స్త్రీ. వేశవారభేదము, ఒకవిధ మగువంటసంబారము.

కాసఘ్నము. సం. విశ. (అ. ఈ. అ.) కాసమును హరించునది.

కాసఘ్ని. సం. వి. ఈ. స్త్రీ. కంటకారి, వాకుఁడు!.

కాసజిత్తు. సం. వి. త్. స్త్రీ. భార్గి, బారంగి!.

కాసనాశిని. సం. వి. ఈ. స్త్రీ. కర్కటశృంగి!.

కాసమర్దకము. సం. వి. అ. పుం. కసింద!.

కాసమర్దనము. సం. వి. అ. పుం. పటోలము, చేఁదుపొట్ల!.

కాసమర్దము. సం. వి. అ. పుం. పీతపుష్పి, కసింద!.

కాసము. సం. వి. అ. పుం. క్షవథువు, దగ్గు.

కాసర=కాఁచర. వి. కాశాదరి!.

గీ...కాసర యనఁ గాఁచర యనఁ గాశాదనీస మాహ్వయ మగు భవ. ఆం. భా. ౨. ౭౦.

వ...ఱెల్లుల్లసిల్లెఁ గాసర గాచె నోస దోరగిలంబాఱె...కాశీ. ౩. ౨౩.

కాసరము. సం. వి. అ. పుం. మహిషము, ఎనుపోతు.

కాసరలు. వి. బ. శాలిధాన్యవిశేషము. ప్రబంధ. ౧౧౨.

కాసలనా(ల్నా)డు. వి. దే. (సం. కోసలః?) ఒకానొక దేశము. (ఇందుండి వచ్చినబ్రాహ్మణులను కాసలనాటివా రందురు.)

ఉ...ఆ, కాసలనాటివారికనకాంగిని జూచితి నీళ్లరేవునన్. వీథి. ౧౪.

క. కాసల్నాటను శ్రేష్ఠుఁడు, మీసాలప్పయ్య గారిమేనల్లుఁడు...క్రీడా. ౪౪.

కాసా. వి. దాసీసంతతి.

సీ. సాదువిశ్వేశ్వరశర్మమాన్యంబుల నెలమిఁ గాసాలంజె కిచ్చినావు. చంద్ర. వి. ౧. ౩౨.

కాసారము. సం. వి. అ. పుం. సరస్సు, కొలను.

కాసారి. సం. వి. ఇ. పుం. కాసమర్దము, కసింద!.

కాసాలువు. సం. వి. ఉ. పుం. కాసకందము, కోంకణదేశప్రసిద్ధమగుఆలుకభేదము, ఒకజాతిగెనసుదుంప.

కాసి. సం. విశ. (న్. నీ. న్.) కాసరోగి, దగ్గు కలవాఁడు.

కాసించు. స. క్రి. (√కాస) కాసెగా కట్టు; కట్టు, ధరించు.

సీ. కరకంచువలిపెంబు గట్టిగాఁ గాసించి వెలిత్రాడు కాసెపై బలియఁ జుట్టి. ద్వా. ౭. ౪౫.

సీ. పులితోలు పచ్చడంబుగ మొలఁ గాసించి స
ర్వాంగములను భస్మంబుఁ బూసి. ద్వా. ౭. ౧౦౪.

కాసీడు. వి. (కాసె² + ఈఁడు) కాసెవాఁడు, జాతిపనివాఁడు.

ద్వి. సున్నంబు నిటిక రాసులుగఁ బెట్టించి, పను
లు సేయంగ నుప్పరలఁ గాసీల. ప్రభు. ౩. ౭౨పా. ౧౩ పం.

గీ...ఒక్క, నాఁడు కాసీల కిట్లను నయము మీ
ఱ. పరమ. ౫. ౪౭.

కాసీసము. సం. వి. అ. న. కాశీసము, ఉపధాతుభేదము, అన్నభేది. (వాచ)

కాసు. వి. ౧. పదునొకండుఅణాల యెత్తు గలబంగారపు నాణెము.

ఉదా: కాసులపేరు.

౨. (సం. కాచః. క. త. కాసు) దుగ్గాణిలో పదియవపాలు, దమ్మిడిలో నైదవవంతు. (దుగ్గానిలో నాల్గవభాగము. శ. ర)

గీ...తనకుఁ దా నచ్చినట్టి, కాసు పదివేలనిష్క
ముల్ గాఁ దలంచి. భాగ. ౧౦ ఉ. ౯౮౫.

ద్వి. మరగి చొచ్చినయట్లు మత్తపోవనము, సు
రుఁగక చొచ్చి కాసుగ నన్నుఁ గొనక. ద్వి. హరిశ్చ. పూ. ౧౧౯౭. (కాసుగఁగొనక:- అణుమాత్ర మైనను లక్ష్యముసేయక.)

గీ. తావు గాసంతె చాలు...రా. వి. ౨. ౬౦. (కాసంత=కొంచెము.)

౩. పైకము, ధనము.

గీ. చల్లఁగాఁ జేతికా సెల్లఁ దుల్లి ... నిరం. ౨. ౧౨౭.

కాసె¹(సియ)=కాస. వి. (సం. కచ్ఛా) ౧. కాసెకోక, దట్టి.

మ. జిగిమైసొంపును దమ్మిమైమలువు డాచేఁ గ
ల్వచేకత్తియుఁ, సిగఁ బూమొగ్గలతాయెతుల్
చిగురుకాసెం జెక్కినం జాలఁ బొల్పగుచు
న్గేదఁగిరేకువంకియును జాయల్ మీఱఁ
గాఁ బూవుఁదీఁ,గెగుదెం దా వలరాచరౌతుం
టరి కడుం గేరించుచుం జిమ్మినన్. యయా. ౫. ౬౪.

క... కట్టె బిగియం, దనకాసియ వారిరాశి దాఁ
కెడు తెగువన్. రామా. ౮. ౭౩.

౨. కచ్ఛభేదము, కుచ్చెల.

సీ...కచ్ఛభేదాభిధాన మెసంగుఁ గాసె కుచ్చెల
కుచ్చె...అనంగ... ఆం. భా. ౨. ౧౫౩.

జ: కాసెనిలుకడ, కాసెపోయు.

కాసె². వి. ౧. జాతిపనివాఁడు.

సీ. గ్రావకారుఁడు కాసె కాసెవాఁ డనఁదగు ..
ఆం. భా. ౨. ౨౭౪.

౨. రాయి తొలిచెడుపని. (శ. ర.)

జ: కాసీఁడు, కాసెయులి, కాసెవాఁడు.

కాసెనిలుక(ల్క)డ. వి. (√కాసె¹) మల్లబంధవిశేషము, ముప్పదిరెండువిన్నాణములలో నొకటి.

వ...గళకత్తెరయు నృసింహంబును గాసెనిలుకడయు ననుముప్పదిరెండువిన్నాణములును ...ప్రబంధ. ౬౭. హంస. ౧. ౨౦౮.

సీ. కాసెనిల్కడ గళకత్తెర జోడింపు నరసింగ
ము...గీ. అంజమెడపట్టు నాఁగఁ జెన్నలరు
చుండు, ముప్పదియు రెండు విన్నాణముల
కుఁ బేళ్లు. ఆం. భా. ౨. ౨౦౯.

కాసెయులి. వి. (కాసె² + ఉలి.) టంకము, ఱాయి తొలుచుట కుపయోగించుపనిముట్టు.

ఆ. గట్టుఱాలఁ దెచ్చి కాళ్లఁ జేతులఁ ద్రొక్క,
కాసెయులులచేత గాసిచేసి, మొరపఱాల
కెఱఁగుమొప్పెల నే మందు, విశ్వ...వేమన. ౩. ౨౩౭.

గీ...టంక మొప్పగును గాసెయులి యనఁగ
ఆం. భా. ౨. ౩౦౦.

కాసెవాఁడు=కాసీఁడు. (√కాసె^{2}.)

సీ. గ్రావకాయఁడు కాసె కాసెవాఁ డనఁ దగు...
ఆం. భా. ౨. ౨౮౪.

కాసెవోయు. అ. క్రి. (కాసె^{1}+పోయు)-వస్త్రము-గోఁచివలె వెనుక చెక్కు. (శ. ర.)

కాస్మర్యము. సం. వి. అ. పుం. గంభారి, గుమ్ముడు†.

కాహల. సం. వి. ఆ. స్త్రీ. కాహళవాద్యము, బాకా.

కాహలా(ళా)పుష్పము. సం వి. అ. పుం. దుత్తూరము, ఉమ్మెత్త†.

కాహళ(ల)ము. సం. విశ.(అ.ఆ.అ.) ౧. అసభ్యము, పామరము. (మాట.) ౨. శుష్కము, ఎండినది. ౩. ఖలము, చెడ్డది. ౪. భృశము, పెల్లయినది. వి. అ. పుం. ౧. పిల్లి. ౨. కోడి. ౩. శబ్దము, సద్దు. న. ౧. అవ్యక్తవాక్యము. ౨. బాకా.

కాహళ(ల). సం. వి. ఆ. స్త్రీ. ౧. పెద్దఢక్క. ౨. బాకా. (వై. ని.)

కాహళి(లి). సం. వి. ఇ. పుం. శివుఁడు. ఈ. స్త్రీ. ౧. కాహళ, బాకా. ౨. జవ్వని, యువతి, తరుణి.

కాహళి(లి)క. సం. వి. ఆ. స్త్రీ. కాహళి, బాకా.

కాహళి(లి)కుఁడు. సం. వి. అ. పుం. కాహళి యూఁదువాఁడు.

క. త్రికవులకుఁ జతుష్కవులకుఁ, బ్రకటంబుగ
నెందు నీవ రాజ వనుచుఁ గౌ,తుకమునఁ
గాహళికునిసో,లికఁ దాఁ దచ్చెరుదకాహళి
క పూరించెదె. పరమ. ౫. ౯౧.

కాహి. సం. వి. ఈ. స్త్రీ. కుటజము, కొడిసెచెట్టు.

కి

కి=ష. ప్ర. ద్రు. (షష్ఠీవిభక్తియందు 'ఇ, ఈ, ఐ, లకు తరువాత ప్రాయికముగా 'కి' యును మిగిలినయచ్చులతరువాత 'కు'ను వచ్చును. ఉదా: హరికి, స్త్రీకి, పైకి-ప్రాయికమనుటచే 'నీకు, ఈకు, మీకు' ఇత్యాదులయందు రాదు.)

౧. సంబంధసామాన్యమును తెలుపును. (ఈయర్థమున క్రియతో నన్వయముండదు.)

క...కరుణా,నిపుణుఁడ వై నీమఱఁదికి, నపరాధశతంబు సైఁపు మయ్యుపేంద్రా.భార. సభా. ౨.౫౯. (మఱఁదికి=మఱఁదియొక్క)

౨. సంబంధవిశేషమును దెలుపును.

(క) స్వస్వామిభావసంబంధము.

(వ్యవ) వాని కైదు మేడ లున్నవి.

(చ) అవయవావయవిభావసంబంధము.

(వ్యవ) పక్షికి ఱెక్కలు రెండుండును.

(ట) జన్యజనకభావసంబంధము.

(వ్యవ) అతని కిద్దఱు కొడుకులు గలరు.

(త) తృతీయావిభక్త్యర్థకము.

చ...బుక్కభూ,పతికి సముండు లేఁడు తలఁపఁ భువనంబున నేగుణంబులఁ. కళా. పీఠి. ౨౧. (భూపతికి=భూపతితో.)

మ. సిరికిఁ జెప్పఁడు...భాగ. ౮. ౯౬. (సిరికి=సిరితో.)

క...అతఁడు సంస్తుఁ డండు గవనీపతికిఁ.భార. అను. ౪. ౧౩౬. (అవనీపతికి=అవనీపతిచేత.)

(ప) చతుర్థీవిభక్త్యర్థకము. ఆము. ౫.౧౪౩.

(వ్యవ) ఇది తలనొప్పికి మంచిమందు.

(తలనొప్పికి=తలనొప్పి పోవుటకొఱకు.)

(య) పంచమీ విభక్త్యర్థకము.

క...దాని కధికము గలదే.భార.శాం.౬.౫౯౯. (దానికి=దానికంటె.)

క. ధర్మసుతుఁ డోడ్డె శకుని క,ధర్మస్థితి నోటువడియె...భార. సభా. ౨. ౨౭౯. (శకునికి=శకునివలన)

(శ) సప్తమీవిభక్త్యర్థకము.

గీ. ఎఱుక విలువిద్యకలిమికి హీనుఁ డయ్యెఁ,

బార్థునకు...భార. ఆది. ౫. ౨౪౪. (విలువిద్య కలిమికి=ధనుర్విద్యాసంపద్విషయమున.)

(డ) నిర్ధారణార్థకము, లోపల.

గీ. అన్నదానంబు ధర్మంబు లన్నిటికిని, ముఖ్యము...భార. అను. ౪. ౨౭౬.

(ద) పైకి, మీఁదికి; పైని, మీఁద.

గీ. కరికి లంఘించుసింహంబుకరణి మెఱసి. భాగ. ౧. ౨౨౨.

గీ...ఇది చాల నబల దీని,కలుగఁ జనదు...భార. ఆది. ౬. ౨౧౭.

మఱికొన్ని ప్రయోగవిశేషములు.

ఆయూరి కీయూరు అయిదు కోసులు.

వానికి వీఁ డెంతో వీనికి వాఁడును అంతే.

మాటిమాటికి లేచిపోకుము.

కింక=కినుక. వి. (√కినియు^{1}) ౧. కోపము.

ఉ. పంకజనాభ మాపడినపాటులు రాజ్యము గోలుపోకయుం,గింకకు మూలమై...భార. ద్రో. ౩. ౧౩. భాగ. ౧౦ ఉ. ౨౬౫.

౨. బాధ, పీడ.

ఉ. పంకరుహాంబకుండు మదిఁ బాయక లో వెతఁ బెట్ట నాత్మప,ర్యంకలతాంతకోరకము లాతనిక్రొమ్మెఱుఁగారుతూపులై, కింకలఁ బెట్టఁగా...వి. నం. ౨. ౨౦.

౩. రోగము, తెగులు. ('పసులను మేఁకలను చంపెడురోగవిశేషము' అని శ. ర. 'మారిమొదలైన అంటురోగము' అని బ్రౌ.)

గీ... తెవులు, కింక నా రోగసంజ్ఞయై కెరలుచుండు. ఆం. భా. ౨. ౧౨౪.

కింకపట్టు=పోరుపెట్టు.

(వ్యవ)పిల్లవాఁడు కింకపట్టి యేడ్చుచున్నాఁడు

కింకనీళ్లుతీయు=పిల్లలు పోరుపెట్టుట మానుటకై ఎఱ్ఱనీళ్లు దిగఁదుడిచి పాఱఁబోయు.

(వ్యవ)పిల్లయేడ్చుచున్నది. కింకనీళ్లుతీయుము.

కింకరి. సం. వి. ఈ. స్త్రీ. కింకరునిభార్య.

కింకరుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) పరిచారకుఁడు, సేవకుఁడు, దాసుఁడు.

కింకిణి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. ౧. క్షుద్రఘంటిక, చిఱుగంట; గజ్జె. ౨. వికంకతవృక్షము, పుల్లవెలఁగకీ. ౩. ఘంటారవ, గిలకచెట్టు, గిలిగిచ్చకీ. ౪. పుల్లద్రాక్షకీ.

కింకిణీకము. సం. వి. అ. పుం. చిఱుగంట; గజ్జె. (శ్లో. కింకిణీకవిభూషితాన్. హరివంశము.)

కింకిర. సం. వి. ఆ. స్త్రీ. రక్తము, నెత్తురు.

కింకిరము. సం. విణ. (అ. ఆ. అ.) ఎఱ్ఱనిది. వి. అ. పుం. ౧. గుఱ్ఱము. ౨. కోయిల. ౩. తుమ్మెద. ౪. ఎఱుపు, రక్తవర్ణము. ౫. ఏనుఁగుకుంభస్థలము.

కింకిరాటము. సం=కింకిరాతము.

కింకిరాతము. సం. వి. అ. పుం. ౧. చిలుక. ౨. కోయిల. ౩. అశోకవృక్షము.

కింకిరాతు(టు)ఁడు. సం.వి.అ.పుం. మన్మథుఁడు.

కింకిరాలము. సం.వి. అ.పుం. బర్బూరము,తుమ్మకీ.

కింకిరి. వి. (√కింక ?) ౧. కోపము, కింక. (చూ. కింకిరిపడు.) ౨. ఏవ, రోఁత; రోఁతపని.

ఉ. పంకజముల్ దొలంగి తదుపాంతచరన్మధుపప్రసక్తికిన్,గొంకిరుపాదిరూపములకున్ జనునాథునివింతయుక్కుపైఁ, గింకిరి గాఁగ లచ్చి తిలకించి యజస్రము నుండుఁగాత ని,శ్శంకఁ జళుక్యవిశ్వమనుజప్రభుపుణ్యకటాక్షదృష్టులన్. కావ్యా. ౧. ౨.

ద్వి. అప్పుడు నందనుఁ డాయోగివరుని,చీరపైఁ గింకిరి చేయు గోరక్షుఁ, జేర రమ్మని పిల్చి చేతికిఁ బుత్త్ర, నిచ్చి గోరక్షక యూరోఁతఁ గడిగి, తెచ్చి యిమ్మనుటయు ... నవ. ౪. ౧౩౯ పా. ౪ పం.(కింకిరిచేయు:-విష్ఠించు, మలవిసర్జనముచేయు అనిభావము.)

జ: కింకిరిపడు, కింకిరిపాటు.

కింకిరిపడు. అ. క్రి. (కింకిరి+పడు.)౧.కోపించు.

క. అతఁ డెంత కేఁగి తిట్టిన,మతిఁ గింకిరిపడక యపుడు మా టాడక యా,సత యగుచు న ప్పతివ్రత,యతని నతిశ్రేష్ఠుఁగాఁగ నాత్మఁ దలఁచుచున్. మార్క. ౨. ౧౫౮.

ద్వి. భరతుఁడు నాకంటె భక్తుండు మీకు, నత నిఁ బట్టముగట్టుఁ డాత్మఁ గైకేయి, కృత కంబులకు నింకఁ గింకిరిపడకు. రం. రా. అయో. ౧౧౪ పా. ౧౭ పం.

౨. అసూయపడు.

ద్వి. జగతిలోపల హరిశ్చంద్రభూవిభుఁడు,పా గడొందె నేమి తాఁ బొగడొందఁ డేమి, బొంక కుండిన నేమి బొంకిన నేమి, కింకిరి పడి పరికింప నా కేల. ద్వి. హరిశ్చ. ఉ. ౨౭౧౩ పం.

౩. గోఁతపడు, ఏవగించు.

ద్వి. అడరుదుర్గంధాన కణుమాత్రమైనఁ, గింకిరి పడక శంకింపక ధైర్య,మింకక చండాలు నింటికి నేఁగి. ద్వి. హరిశ్చ. ఉ.౧౫౮౪పం.

కింకిరిపాటు. వి. (√కింకిరిపడు) కింకిరిపడుట. (కోపపడుట, కోపము.)

సీ. నగుమొగంబుల కాని నాతి నీదెస నెప్డుఁ బతులకుఁ గింకిరిపాటు లేదు. భార. ఆర. ౫. ౨౯౧. ఉ. హరి. ౩. ౧౪.

కింకిరుఁడు. సం. వి. అ. పుం. మన్మథుఁడు. (విల్యమ్సు.)

కింక్షణుఁడు. సం. విణ. (అ. ఆ. అ)-ఒకక్షణము పోయిన నేమి యని యనుకొనువాఁడు, కాలము విలువ తెలియనివాఁడు-సోమరి, అలసుఁడు.

కింగళింపు. వి. మల్లవిద్యాసంబంధ మగుషోడశోపవీతములలో నొకటి. హంస. ౧. ౨౦౬.

కింగాణి. వి. కొఱగానిపని.

ద్వి. కింగాణి ముసు చేయ దంగన చూడు. ద్వి. భాగ. ౪. ౧౧౦౪. (బ్రౌ.)

కింగిరి. విణ. అల్పము. (శ. ర.)

కించే. వి. మనోవ్యథ.

ఉ...ఈతని కుత్తరంబు నే,నెవ్వగ నిత్తుఁ జిత్తమున కేమియుఁ దోఁపదు కించ పుట్టె...సానందో. ౩. ౩౯.

కించిజ్ఞుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) కొంచెము తెలిసినవాఁడు, అల్పజ్ఞానము గలవాఁడు.

కించిత్కరము. సం. విణ. (అ. ఈ. అ.) కొంచెము చేయునది, కొంచెము ఉపయోగించునది.

కించిత్తు. సం.అవ్య.అల్పము, ఇంచుక;అల్పముగా.

(వ్యవ) ఇందు లాభము కించిత్తయినను లేదు.

క. కొంచక వేఁడుము తగ న,ర్పించెద నిపు డెద్ది నీయభీష్టము నాకున్,గించిత్తయిన మనోధ న,వంచన మిచ్చోట లేదవశ్యం బనినన్. జై. భా. ౭. ౨౦౯.

క. కించిత్తు నల్లి కుట్టిన, మంచమునకుఁ బెట్లు వచ్చు మహిలో సుమతీ. సు. శ. ౩౯.

గీ.ఏల కించిత్తు నన్నెంచఁ డితఁ డటంచు.దశా. ౬. ౧౧౧.

కించిన్మాత్రము. సం. విణ. (అ. ఆ. అ.) కొంచెపాటిది.

కించిలికము. సం=కించులుకము. (కల్ప)

కించే=క్రించే. విణ. (సం. కించిత్. ప్రా. కించి.) అల్పము, నీచము.

వ...ఆజ్ఞాభంగంబు గావించునక్రించు నొక్రించుకంతయు విచారింపక పట్టుకొనిపోయి మత్పురోహితులముందఱం బెట్టి రండు... జై. భా. ౪. ౧౨౨. ఉ. రా. ౪. ౧౬౩.

కించులుకము. సం. వి. అ. పుం. మహీలత, ఎఱ్ఱి, వానపాము.

కింజము. సం. వి. అ. న. కింజల్కము, అకరువు.

కింజలము. సం. వి. అ. పుం=కింజము.

కింజల్కము. సం. వి. అ. పుం. కేసరము, అకరువు. న. ౧. ఆకాశము. (వై. ని.) ౨. నాగకేసరపుష్పము. (కల్ప)

కింతుఘ్నము. సం. వి. అ. పుం. బవాదికరణములలో నొకటి. (చూ. కింస్తుఘ్నము. విల్యమ్సు.)

కిందముఁడు. సం. వి. అ. పుం. పాండురాజును శపించినయొకానొక ఋషి.

కిందాసుఁడు. సం. వి. అ. పుం. కుత్సితుఁ డగుదాసుఁడు.

కింద=క్రింద. (క. త. మ. కీఴ.)

(వశము, అధీనత.)

ద్వి. చేకొని నామాటఁ జేసితి గాన,నీకింద రాజ్యంబు నిత్యమై యుండు,నను మ నాపూరుని నభిషిక్తుఁ జేసి. రం. రా. ఉ. ౧౩౩ పా.

కింపచానుఁడు. సం=కింపచుఁడు.

కింపచుఁడు. సం. విశే. (అ. ఆ. అ.)-కొంచెము వండుకొనువాఁడు-లోభి, పిసినిగొట్టు.

కింపాకము. సం. వి. అ. పుం ౧. విషముష్టి, ముసిఁడి చె. ౨. మహాకాలము చె.

కింపాకుఁడు. సం. విశే. (అ. ఆ. అ.)-కుత్సితమనఃపరిపాకము గలవాఁడు-మూఢుఁడు.

కింపురుషము. సం. వి. అ. పుం. భారతాదివర్షములలో నొకటి.

కింపు(పూ)రుషుఁడు. సం. ౧=కిన్నరుఁడు. ౧. అర్థము. (శే. ని.)

శ్లో. పుష్పాసవాఘూర్ణితనేత్రశోభి, ప్రియాముఖం కింపురుషశ్చుచుంబ. సం. కు. సం. ౩. ౩౮.

౨. దేవయోనివిశేషము.

శ్లో. గంధర్వకింపూరుషకిన్నరా జగుః. సం. భాగ. ౫. ౨౦. ౨౦.

కింపురుషేశ్వరుఁడు. సం. వి అ. పుం. కుబేరుఁడు.

కింప్రభువు. సం. వి. ఉ. పుం. కుత్సితప్రభువు.

కింభర. సం. వి. ఆ. స్త్రీ. నలి యనుగంధద్రవ్యము, గువ్వగుత్తుక చె.

కింరాజము. సం. విశే. (న్. న్, ఆ, క్లీ. న్.) కుత్సితరాజు గలది. (దేశము.)

కింరాజు. సం. వి. న్. పుం. కుత్సితరాజు.

కింవదంతి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. జనశ్రుతి, లోకప్రవాదము. (కల్ప)

కింవరాటకుఁడు. సం. వి. అ. పుం-ఒకగవ్వ పోయిన నేమి అనుకొనువాఁడు, డబ్బు విలువ తెలియవాఁడు-అతివ్యయము చేయువాఁడు.

శ్లో. నృపతే కింక్షణో మూర్ఖో దరిద్రః కింవరాటకః. హితో. ౨. ౮౧.

కింశారువు. సం. వి. ఉ. పుం. ౧. సస్యశూకము, వరిమున్నగువానిముల్లు, యవాద్యగ్రము. ౨. బాణము. ౩. రాపులుఁగు.

కింశుక. సం. వి. ఆ. స్త్రీ. జ్యోతిష్మతి, మానేరు, ఎక్కుడుతీఁగ చె.

కింశుకము. సం. వి. అ. పుం. ౧-చిలుకముక్కువంటి పువ్వులు గలది-మోదుగు చె. ౨. నందివృక్షము.

కింశులుకము. సం. వి. అ. పుం. మోదుగు, పలాశము చె.

కిక(కా)కిక. వి. నవ్వుటయం దగుధ్వని కనుకరణము.

చ. కికకికనవ్వి...భల్లా. ౨ఆ. (శ. ర.) చంద్రా. ౨. ౧౨౭, ౩. ౬.

చ...మఱుంగున నష్టు సుగ్రహుం,డునికి యెఱుంగమిన్నగియె నుండఁగ లే కితఁడుం గికాకికన్. కళా. ౯. ౧౭౧.

కికి. సం. వి. ఇ. పుం. కొబ్బరచెట్టు. ఇ, న్. పుం. ఈ. స్త్రీ. పాలపిట్ట.

కికిదివము. సం. వి. అ. పుం=కికీదివి. (రూ. కికీదివము. కల్ప)

కికీదివి. సం. వి. ఇ. పుం. చాషము, పాలపిట్ట. (రూ. కికిదివి, కికిదీవి, కికీదీవి.)

కికురించే=కిక్కురించే. స. క్రి. (√ కికురు) ౧. మోసపుచ్చు, వంచించు.

ఆ. కృష్ణుఁ జూడు మనుచుఁ గికురించి పరుప్రోలి, మేలిభక్ష్యరాశి మెసఁగు నొకఁడు. భాగ. ౧౦ పూ. ౪౮౬.

సీ. కికురించి రిచ్చ పుచ్చుకొనుచోటులనార లాఁకకు లోను గా కప్ప లీక. మనుచ. ౩. ౧౨౮.

సారంగ. ౨. ౧౧౩.

౨. పోఁగొట్టు, హరించు.

సీ. చెలువవేనలి చిమ్మఁజీకటిఁ గికురింపఁ జంద్రసూర్యుల నుంచెఁ జామ యోర్తు. వసు. ౫ ౧౧౬.

అ. క్రి. తప్పించుకొని తిరుగు, నక్కినక్కి తిరుగు.

క. తీపు గలకజ్జ మన్యాఁడు, గోపింపఁగ నొడిసి పుచ్చుకొని త్రోపాడం, బైపడి యది గొని యొక్కఁడు, క్రేపులలో నిట్టు నట్టుఁ గికురించు నృపా. భాగ. ౧౦ పూ. ౪౫౯.

కికురింత=కికురింపు. వి. (√ కికురించే) ౧. మోసము చేయుట; మోసము.

గీ...కికురింపు కికురింత యనఁగఁ జెల్లు, వంచన కరణ మగుచు...ఆం. భా. ౨. ౨౮౨.

౨. దాఁగుట. (చూ. కికురింతలాట.)

కికురింతలాట. వి. (కికురింతలు + ఆట) దాఁగిలిమూఁతలాట.

సీ. స్వర్భాల లాచెట్లశాఖలచాటున సంతరింతువ కికురింతలాట,లు... చెన్న. ౫. ౩౭౯.

కికురింపు=కికురింత. ఆం. భా. ౨. ౨౮౨.

కికురు=కిక్కురు^{1}. వి. వంచన, మోసము.

సీ...వంచన మెసంగు. గీ. జూడుఁగు క్రుక్కు కికురు పిక్కు జాణుఁగు మొఱఁగు, డనఁగ... ఆం. భా. ౨. ౨౮౨.

జ: కికురించు, కికురింత, కికురింతలాట, కికురింపు, కికురువెట్టు, కికురువొడుచు.

కికురువె(పె)ట్టు. స. క్రి. (√కికురు). కికురించు, వంచించు; త్రోసివేయు.

గీ. దశరథకుమార నీవిడుతప్పటడుగు, లుల్లమున నమ్మఁగాఁ జాల మొండు రెండు,తప్పటడుగుల మును జగత్త్రయముఁ గొంటి,బలిఁ గికురువెట్టి యని బుధుల్ పలికి రపుడు. రామా. ౩. ౧౪౫.

ఆ. అతని చేత నున్న యమృతకుంభము సూచి,కరలు వొడిచి సురలఁ గికురువెట్టి,పుచ్చుకొనిరి యసురపుంగవు లెల్లను, మాఱు లేనిబలిమి మానవేంద్ర...భాగ. ౯. ౨౮౫.

కికురువొ(పొ)డుచే=కికురించే.

స. క్రి. (వంచించు.)

క. పోరుదురు కికురువొడుచుచుఁ, దూఱుదురు భయంబు లేక తోరపుటిరవుల్, జాఱుదురు ఘనశిలాతటి,మీఱుదు రెన్నంగ రాని మెలఁకువల నృపా. భాగ. ౧౦ పూ. ౪౩౧.

కిక్కస. వి. క్రోవివంటి తృణవిశేషము, నలము.

సీ. కిక్కస యనఁగఁ బెంపెక్కును నలసంజ్ఞ... ఆం. భా. ౨. ౭౫.

కిక్కిశము. సం. వి. అ. పుం. క్రిమివిశేషము. (ఇది కేశనఖదంతములకు హాని కలిగించును.)

కిక్కురించే=కికురించే. స. క్రి. (√ కిక్కురు^{1}). వంచించు, మోసపుచ్చు.

ఆ. చేతికొండ యొకని చే నిచ్చి తలనున్న, కొండదొంతి కుదురుకొన నమర్చి, మగుడ నడుగ వాఁడు నగచరుల్ నగ వానిఁ, గిక్కురించి పోయి వెక్కిరించు. భా. రా. యు. ౨౭౮.

ద్వి. కిన్నర బ్రహ్మయ్యఁ గిక్కురించితివొ, కన్నడ బ్రహ్మయ్యఁ గను మొఱఁగితివొ. పండితా. మహిమ. ౩౦౭ పా.

కిక్కురింత=కికురింత. (√కిక్కురించు)

కిక్కురు¹=కికురు. వి. మోసము, వంచన. (చూ. కిక్కురువెట్టు.)

జ: కిక్కురించు, కిక్కురింత, కిక్కురువెట్టు.

కిక్కురు². వి. అల్పమైనకంఠధ్వని కనుకరణము.

కిక్కురుమనక=నిశ్శబ్దముగా.

క. కిక్కురు మన కమృతంబుం, గ్రుక్కలు పెట్టుదురు సురలు... హార. ౭. ౧౨౨. వేమన. ౩. ౧౦౫.

కిక్కురువెట్టు=కికురువెట్టు. స. క్రి. (కిక్కురు¹+పెట్టు) వంచించు, మోసపుచ్చు.

ఉ. చక్కఁదనంబు జవ్వనము జాణతనంబును గల్గితీవిఁ బెం, పెక్కనదాననంచు నొకయించుక గర్వము పర్వ నన్నిటుల్, గిక్కురువెట్టఁ జూచెదు చెలీ పదమా ముదమూర నింక నా, చక్కెరవింటిదంటనుచుఁ జాయలకోరుల నేమి యయ్యెనో. రసిక. ౩. ౯౦.

కిక్కెస. అవ్య. ద్రు. గట్టిగా, బిగియునట్లు.

దండకము... భయభ్రాంతుఁడై పాఱ నుంకించు నక్కంచుఁ గంసుం ద్రిలోకీనృశంసు న్నియుద్ధక్రియాపద్ధతిం గిక్కెసన్ గొంతు క్రొల్లొక్కి... పారి. ౩. ౩౯. (ప్రయోగాంతరము లేదు. వి. మిక్కిలి కదియుక అని శ.ర.)

కిఖి. సం. వి. ఇ. పుం. కోఁతి. (త్రి.ని.) స్త్రీ. సృగాలిక, కొంకనక్క, చిన్న [illegible]

కిగ్గాడి. విశే. (సం. కీకటః. క. కిగ్గ=అల్పము.) అల్పము; నీచము; పనికిమాలినది, అప్రయోజకము.

గీ. పూని కర్ణాత్మజుఁడు వృషసేనుఁ డాత్మ, హయము దాఁటించినట్టివాఁ గల్లయదిగొ, నాఁటికది యబ్బురము గాని వీటిలోని, నేఁటికిగ్గాడిగుఱ్ఱాలు దాఁటుచుండు. కళా. ౯. ౧౩౩.

ఉ... కీ, లూడినయందె తోడ బిగియూడినతాలిమితోడ వచ్చెఁ గి, గ్గాడియుఁ బోలెఁ గాముగవి గాఁడిఁ గలయ్య నృపాలువీటికిన్. సుద. ౩. ౮.

సీ. తవనిడివెకి రంభ నసుపనైతని తిట్టుకిగ్గాడి యను గసుఁ గేలు మొగిచి. ప్రభా. ౧. ౪౯.

సీ. అప్రయోజకసంజ్ఞ యలరుచుండును గొఱగానివాఁ డనఁగఁ గిగ్గాడి యనఁగ. ఆం. భా. ౩. ౨౪.

జ: కిగ్గాడికాఁడు.

కిగ్గాడికాఁడు=కిగ్గాడి. (కిగ్గాడి+కాఁడు-స్వార్థము) (అప్రయోజకుఁడు.)

క. కిగ్గాడికాండ్రె యెపుడుం, దగ్గనిసంపదలఁ బొదలఁ దా మది యకటా, బగ్గున మండెడు ...శుక. ౩. ౨౯౦.

కిచే. వి. ౧. (పక్షులు కోఁతులు లోనగువాని) కూఁతయందగుధ్వని కనుకరణము. (దీని యామ్రేడితరూపము కిచకిచ.)

ద్వి. అచలంబుపైకి గుండనక చెట్టనక, కిచకిచధ్వనులతోఁ గిచకొట్టుకొనుచు, నెగఁ బ్రాఁకి యెక్కుచో... రం. రా. కిష్కిం. ౧౯౯ పా. ౨౫ పం.

౨. చక్కిలిగింత.

ఉదా: వీఁడు నాకు కిచకిచలు పెట్టుచున్నాఁడు.

౩. చక్కిలిగింతవలనఁ గలుగు జలదరము.

(వ్యవ) చక్కిలిగింత పెట్టినచో పిల్ల కెంతో కిచ

http://telugthesis.com

కిచకిచలాడు, కిచకిచమను=కిచకొట్టు.

జ: కిచకొట్టు.

కిచేకొట్టు. అ. క్రి. (కిచ + కొట్టు). కిచకిచమని ధ్వని చేయు.

ద్వి. కిచకిచ ధ్వనులతోఁ గిచకొట్టుకొను మ.రం. రా. కిష్కిం. ౧౯౭ పా. ౨౫ పం.

సీ. పూవుగుత్తులవంటిపూపచన్నులు గోళ్ల నదిమినఁ గిచకొట్టునట్టివేళ. శుక. ౧. ౨౧౧.

కిచుకు. వి. ధ్వనివిశేషమున కనుకరణము. (ఆమ్రేడితరూపము 'కిచుకుకిచుకు')

(పాము.) వ...నీరంబున ననర్గళ ప్రచారంబునఁ జేరెంబులు వాలుచు నొడిసి యొడిసి బడలుపడం గఱచి కిచుకుకిచుకు రనక కతిపయదినంబులకు జలపాదావశేషంబుగా నిఖిలభేకంబులన్ భక్షించి...వేం. పంచ. 3.3౬౦.

కిచ్చడి. వి. (క. త. కిచ్చడి. హిం. కిచిడీ.) నానావస్తువులు చేర్చివండుచిత్రాన్నవిశేషము.

వ...చారులుఁ దియ్యగూరలుఁ బచ్చడులుం గిచ్చడులును బజ్జులుం గిజ్జులును... కాశీ. ౬. ౧౭౫.

సీ. సద్యోఘృతంబులుఁ జక్కెరలుక్కెఱల్ పచ్చళ్లు కిచ్చళ్లు పాయసములు. ఉ. రా. ౮. ౧౨౨.

కిచ్చిలి. వి. (క. కిచిలి. త. కిచ్చిలి.) ఒకజాతినారింజకీ. (బ్రౌ)

కిటకిట. వి. (త. కిఱుకిఱు) పండ్లుకొఱుకుట మున్నగువానియందగుధ్వని కనుకరణము.

వ...జటిలుండు గిటకిటం బండ్లు గొఱికి హుమ్మని...మనుచ. ౫. ౧౯.

సీ. శ్రుతులు విజ్జోడైనచోఁ దంత్రి బిగువుగాఁ బీడించి కిటకిట బిరడఁ ద్రిప్పు. వైజ. ౧. ౧౧౭. దశా. ౨. ౨౮.

క. అటు నిటును జాణిఁగి [illegible]ని మేను వడఁకఁ గికురించి కుభృ,త్కటకతటవిటపినిటప,చ్ఛటమలుఁగున శేఁగి డాఁగి శంకరుఁ డంతటన్. పార్వ. ౪. ౧౨౪.

కిటకిటమను=కిటకిటయనుధ్వనిచేయు.

క. కిటకిటమన రదనపటలి గీఁటుచుఁ బలికెన్. దశా. ౮. ౭౨.

కిటకిటలాడు = క్రిక్కిఱియు, సమ్మర్దముగానుండు.

(వ్యవ) అక్కడ జనులు కిటకిటలాడుచున్నారు. అతనియిల్లు బిడ్డలతో ఎప్పుడును కిటకిటలాడుచుండును.

కిటి. సం. వి. ఇ. పుం. సూకరము, పంది.

కిటికి. వి. (హిం. ఖిడ్కీ.) గవాక్షము, సోరణము. (శ.ర, వా)

కిటిభము. సం. వి. అ. పుం-పందివలె నల్లగా నుండునది-౧. శేశకీటము, పేను. ౨. నల్లి. న. పాముకాటువలనియుపద్రవవిశేషము.

కిటుకు. వి. ౧. అకార్యము, దుష్కృత్యము.

చ. కటకట మిమ్మువంటిగుణగణ్యులఁ బుణ్యులఁ జెప్పరానిసం,కటములఁ బెట్టి యొట్టికొఱగాములు చేసితిఁ బెక్కు నాకు నీ,కిటుకున నేమి మేలు కలిగెన్...వి. పు. ౬. ౯౪.

౨. కపటము.

సీ...కపటాఖ్య విలసిల్లు గబ్బి గొఱు,గబుసు లైపు కిటుకు కాదు డబ్బు కవుడు డంబనంగ... ఆం. భా. ౧. ౧౩౭.

3. మర్మము, రహస్యము.

(వ్యవ) రామునకు విభీషణుఁడు లంకలోనికిటుకు లన్నియును చెప్పెను.

౪. చిక్కు.

ద్వి. కపటనాటకుఁ డైనకాశికుఁ డాత్మఁ, గృపమాలి నినుఁ బట్టి కిటుకులు వెట్టె. ద్వి. హరి [illegible]౭ ౬౨ పం.

కిట్టకము. సం= కిట్టము.

కిట్టము. సం. వి. అ. పుం. న. (వై.ని.) మలసామాన్యము.

(క) దేహమలము.

శ్లో. వసా శుక్ర మసృజ్మజ్జా కర్ణవిణ్మూత్రవిణ్ణఖాః,
శ్లేష్మాశ్రుదూషికాస్స్వేదో ద్వాదశైతే నృణాం మలాః. (అమరసుధ.)

(చ) లోహాదిధాతుమలము, చిట్టెము.

(ట) నూనె మొదలగువానియడుగుమడ్డి.

కిట్టవర్జితము. సం. వి. అ. న. శుక్లము, రేతస్సు.

కిట్టాలము. సం. వి. అ. పుం. ౧. తామ్రకలశము, రాగిపాత్ర. ౨. లోహమలము, ఇనుపత్రుప్పు.

కిట్టికోల. వి. ఇటికించుటకుఁగా నొకతట్టు కొనలఁ జేర్చికట్టి చిన్నకోలలతోఁ జేర్పఁబడినసాధనము. (శ. ర.)

కిట్టిమము. సం. వి. అ. న. క్షారోదకము, ఉప్పునీరు.

కిట్టు. స. క్రి. ౧. చంపు.

ఉ. కిట్టుదుఁ గర్ణశల్యు లనుకీటములం గరతాడ
నంబులం, బెట్టుదు నేలఁ గౌరవులఁ బీనుఁగు
పెంటలు గాఁగ...భార. కర్ణ. ౩. ౨౬౧.

౨. సమీపించు, కదియు.

చ...ఉగ్రమృగనాథుని నైనను గిట్టి ముట్టి బె,
ట్టిదముగఁ గాలఁ గేలను గడించివుగంటిమి
యుల్లసిల్లఁ బట్టుదు...భార. విరా.౧.౮౩.

గీ...కిట్టెను డాసెను గదిసెఁ గవిసెఁ, జేర దగ్గ
ఱె ననఁ దారసించె ననఁగ, వెలయు...
ఆం. భా. ౩. ౧౨౪.

సక్రి. అక్రి. కవియు, తాఁకు.

మ. మురదైత్యుండు... దేవవ్రాతముం గిట్టి ము,
ష్కరుఁడై కుండలముల్ హరించె... ఉ.హ
రి. ౧. ౮౫.

(దుర్యోధనుఁడు ద్రోణునితో నన్నమాట.)

మ...భీమాగ్రజుం డాజిఁ గి,ట్టినఁ బట్టం గడు
నగ్గమైనయెడఁ గ్రేడింతెప్డు...భార. ద్రో.
౧. ౩౮౮.

సీ. ఉద్భటప్రతిభటవ్యూహంబుపైఁ గిట్టి యస్త్ర
శస్త్రముల నూటాడఁ గోరు. కృ. శకుం. ౩.
౮౩.

కిట్టుకొను=చేరుకొను.

క. కుఱుమూఁకలు గూడఁ గిట్టికొని తమలోనన్.

వ. మదీయవృత్తాంతంబు చెప్పికొనుచున్నంత.
దశకు. ౬. ౧౧౦, ౧౧౧.

కిణము. సం. వి. అ. పుం. ౧. కఠినవస్తుస్పర్శముచే హస్తాదులందు కాచెడికాయ. ౨. శుష్కవ్రణము, ఎండినపుండు, గాయపుకాయ. ౩. మాంసపుగ్రంథి, కంతి.

కిణి. సం. వి. ఇ. స్త్రీ. అపామార్గము, ఉత్తరేను†.

కిణిహి. సం. వి. ఈ. స్త్రీ. ౧. అపామార్గము, ఉత్తరేను†. ౨. కటభి,నల్లగినియ†. ౩. తెల్లగినియ†.

కిణ్వము. సం. వి. అ. పుం. న. సురాబీజము†.

న. ౧. పాపము. ౨. మద్యము చేయుట కుపయోగించు నానావస్తుసముదాయము. ౩. పిణ్యాకము, తెలికపిండి.

కిత. వి. దేవతార్పణముకై కళ్లమున నొకదెసను బోసెడుమూఁడుదోసిళ్లధాన్యరాశి. (శ. ర.)

కితవము. సం. వి. అ. పుం. దుత్తూరము, ఉన్మత్త†.

కితవుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. వంచకుఁడు, మోసగాఁడు. ౨. ఖలుఁడు, దుష్టుఁడు. ౩. ఉన్మత్తుఁడు,పిచ్చివాఁడు. వి. అ. పుం. జూదరి.

కిత్తనార. వి. చాఁగనార.

కిత్తలి. వి. (క. కిత్తళె. తు. కిత్తలి) కిచ్చిలి†.
(బ్రా)

కిత్తి [illegible] (శ. [illegible] ని.)

సీ. అలికనేత్రముకిత్తి యారజ్యమానమై ఱెప్ప
లసందుల నిప్పు లుమిసె. హర. ౭. ౭౯.

కిత్తు. వి. (ప్రా-క. త. కిచ్చు.) అగ్గి, నిప్పు.

సీ. నీటిబిడ్డఁడు కిత్తు నిప్పు...సాం.ని. దేవ.౧౨.
వేంక. దేవ. ౧౮. ఆం. భా. ౧. ౮౯.

కిదుకు. అ. క్రి. మూలుగు.

సీ. మేలొక్కన్ను తెఱఁగున మెల్లనఁ గను విచ్చి
క్రేఁగంటఁ జూచుచుఁ గిదికి నీల్గి. భాగ.
౧౦ పూ. ౨౨౫.

క. నిదురించినశిశు వాఁకొని,కిదుకుచుఁ జను గో
రికొరలి కిసలయవిలస,న్మృదుచక్రచాపరే
ఖా,స్పదపదమునఁ దన్నె నొక్కబండిన్
దండిన్. భాగ. ౧౦ పూ. ౨౫౦.

ద్వి. వత్తు నేనును నన్ను వదలక తిగిచి, యొత్తు
కొ మ్మనుచుఁ బెల్లెసఁగు దైన్యమునఁ, గిదు
కుచుఁ జిన్నికెంగేలఁ బైకొంగుఁ, గదియిం
చి బుడిబుడికన్నీరు దెచ్చి. ద్వి. హరిశ్చ.
పూ. ౨౩౮౨ పం.

కినియు¹. స. క్రి. అ. క్రి.(క. కినిసు).౧. కోపించు.

గీ. అనిన ధృతరాష్ట్రుఁ డాపగాతనయు భక్తి,నను
నయించి రాధేయునిఁ గినిసి ప్రియము, దోఁ
పఁ దా నిట్టు లనియె...భార. ఉద్యో. ౧.
౨౫౫.

ఉ. అత్తఱి భీష్మముఖ్యు లగునచ్చటివృద్ధజనంబు
లెల్ల నో,రెత్తక యూరకుండిరి మహీశ్వరు
చిత్త మెఱుంగ కుక్కఁ దా,నొత్తి కుమారు
లం గినియ నోపఁడ ... భార. ఉద్యో. ౧.
౩౮౬.

చ. అనిమిషనాథ ముఖ్య బదరికాశ్రమతాపస
పంక్తిముండటన్,గినిసి ప్రతిజ్ఞ చేసి రణకే
ళికి నప్పుడ పోవువాఁడనై, పనివడి నేఁ ద
లంచితి సుపర్ణుని...ఉ. హరి. ౧. ౧౩౭.

చ...భవ, త్తనయుఁడు గంధసింధురవితానము పై
నడరించి భీమసే,నుని గినియించె...భార.
ద్రో. ౧. ౩౧౦.

సీ. కినిసి బిడౌజుఁ డాగ్నేయాస్త్ర మడరింప నది
శార్ఙ్గి తేజంబునందు డిందె. పారి. ౫. ౩౦. వ
రాహ. ౧౧. ౧౦.

౨. ద్వేషించు.

గీ. అఖిలవిషయానభిస్నేహుఁ డగుచు శుభము,
నొంది మురియక యశుభంబు నొంది కినియ,
కుండు నెవ్వాఁడు సమత నప్పండితుండు,
సంస్థితప్రజ్ఞుఁ డగు సూరిజనవరేణ్యా. సీతా
రా. ౩. ౧౮౨.

శ్లో. యస్సర్వత్రానభిస్నేహస్తత్తత్ప్రాప్య శుభా
శుభమ్, నాభినన్దతి న ద్వేష్టి తస్య ప్రజ్ఞా ప్ర
తిష్ఠితా. గీత. ౨. ౫౭.

జ: కింక, కినుక¹,కినుకకాఁడు,కినుపు,కినువడు.

కినియు². స. క్రి. సమీపించు. (ప్రా, శ. ర.)

గీ. కినిసి పాణినాళీకంబు సానుపుటయును,నంత
లోఁబడ కదియు మోహప్రకటన,మాని త
న్నునిచినయతిమానతుంగ,తరు నెనసి తోన
గ్రహణగోచరతఁ దొఱఁగె.హ. న. ౨. ౮౭.
(నలపక్షమున)

జ: కినుక².

కినుక¹(న్క)=కింక.

వి. (కోపము, అలుక, కనలు)

చ. కినుక మనంబునం గదిరి క్రీడి పితామహు
విల్లు వ్రేల్మిడిం, దునిమి...భార. విరా. ౫.
౧౭౬.

గీ. అనిన విని కిన్కఁ బూనినయలఁతినగవు,చె
లువు మొగమున కొకక్రొత్తపోలు పొనర్పఁ,
బుండరీకాక్షుఁ డగు వెల్లఁ బోయి యప్పు,
డరుణకమలాక్షుఁ డగుచు మురాంతకుండు.
భార. ఉద్యో. ౩. ౩౬౮.

సీ...కినుక యనంగను గిన్క యనఁగ...గీ...త
నరఁ గోప,ము...ఆం. భా. ౧. ౧౩౫.

కినుక². వి. (√కినియు²) అట్టాడుట.

చ...అవ్వికచపంకజలోచన పాంథ యిందు ర,
మ్మనుటయు నిల్లు చేకొనెద వద్దిర మత్పతి వ
చ్చువేళ నీ,కినుకలు సాగ విచ్చుట జగే యన
నాతఁడు భీతచిత్తుఁడై. శుక.౩.౧౯౬.(చూ.
౧౯౫.)

కినుకకాఁడు. విణ. (√కినుక¹) కోపము గలవాఁడు, కోపశీలుఁడు. (శ. ర.)

కినుపు. వి. (√కినియు¹) కోపము.

క. అని సామంతులపంతపుఁ,బెనుగాడ్పులఁ దరత
రంబు పెరిఁగెడునసురే,శునికినుపుఁగడలి మొ
రసెనో, యనఁ దగి ప్రస్థానభేరి యంతట
మ్రోసెన్. కవిక. ౨. ౧౪౩.కాశీ.౪. ౧౪౭.

కినువ(న్వ)డు. అ. క్రి. (కినుపు + పడు) కోపపడు.

క. జన్నములు సేయునెడఁ బ,క్వాన్నంబులు
గుడుచు చుండు మధిపతి నిన్నున్, జన్నియ
విడిచె రణముతటి, మిన్నక కినువడక సొమ్ము
మీగృహమునకున్. భార. విరా. ౪.౨౧౭.

చ. జనకునిఁ గన్నఁ గిన్వడుదు సఖ్యుల బంధులఁ
గాంచినం గడున్, గనలుదుఁ దల్లిదిక్కునను
గౌరవబుద్ధి యొకింత లేదు నా,కు ... హరి.
పూ. ౯. ౭౧.

కిన్నర. సం. వి.ఆ.స్త్రీ.ఒకజాతివీణె. (విల్యమ్సు.)

ఈ...మే,ల్కిన్నరఁ జెంతఁ జేరి యొకకిన్నర
కంఠి యొసంగ నయ్యెడన్. చంద్రికా. ౨.
౯౫.

కిన్నరకంఠ. సం. వి. ఆ. స్త్రీ=కిన్నకంఠి.

కిన్నరకంఠి. సం. వి. ఈ. స్త్రీ-కిన్నరులకంఠస్వరమువంటికంఠస్వరము గలది-మధురకంఠముగల స్త్రీ; స్త్రీ.

శ్లో. కిమిదం కిన్నరకంఠి సుప్యతే. సం. రఘు
౭. ౬౪.

కిన్నరము. సం. వి. అ. న. భారతాదివర్షములలో నొకటి.

కిన్నరి. సం. వి. ఈ. స్త్రీ. ౧. వీణాభేదము. (కే.ని, వై. ని.) ౨. కిన్నరస్త్రీ.

సీ. తతవాదకసమీరహతకిన్నరీరుతుల్ కిన్నరీరు
తులు నేకీభవించె. వసు. ౧. ౧౪౯.

కిన్నరుఁడు. సం. వి. అ. పుం. ౧. నరముఖమును అశ్వశరీరమును గలదేవయోనివిశేషము.

శ్లో. బింబోష్ఠం బహుమనుతే తురంగవక్త్ర,శ్చుం
బంతం ముఖమిహకిన్నరం ప్రియాయాః.శిశు.
౪. ౩౭.

౨. దేవయోనివిశేషము.

శ్లో. గంధర్వకింపూరుషకిన్నరా జగుః. సం.భాగ.
౭. ౨౦. ౨౦.

కిన్నరేశుఁడు. సం. వి. అ. పుం. కుబేరుఁడు.

కిన్నెర. వి. (సం. కిన్నరా) వీణావిశేషము.

(సరస్వతీవర్ణనము.) సీ. శృంగారకుసుమంబు
చిన్నిచుక్కలరాజు పసిఁడికిన్నెరవీణ పలు
కుఁదోడు. నైష. ౧. ౫.

సీ. వదరుపల్కులు గాక తుది సాటివచ్చునే కి
న్నెరకాయ లీచన్నుఁగవకు.హంస.౧.౨౧౦.

కిప్యము. సం. వి. అ. పుం. పురీషమున పుట్టు క్రిమిభేదము.

కిమిచ్ఛకుఁడు. సం. విణ. (అ. చ్ఛికా. అ)-భోజనాదిసమయములందు-ఏమికావలెను ఏమికావలెను అని అడుగువాఁడు.

శ్లో. సుమనోమోదకై రత్నైర్హిరణ్యేన చ భూ
రిణా,గోభిర్వస్త్రైశ్చ రాజేన్ద్ర వివిధైశ్చ కిమి
చ్ఛకైః. సం. భార. శాం. ౩౮.౧౮.(కిమిచ్ఛ
సి కిమిచ్ఛసి ఇతి పృచ్ఛద్భిః-వ్యాఖ్యా.)

కిముకా(ఖా)బు. వి. (హిం.కంఖ్వాబ్) బంగారు పువ్వులతోఁ గాని వెండిపువ్వులతోఁ గాని కుట్టినవిలువ గలయొకవిధమైనపట్టుబట్ట.

చ. కటుకుఁబసిండికట్ల పుజగాపయితాణి మెఱుంగుఁగండెపూ,వులకిముకాబుజంటిహరువుల్ బడఁగొట్టువెడందపావడల్ ... మల్హణ ౪. ౧౭.

సీ. పుణితోలుసరిగపూవులహెచ్చుకిముఖాబు గొప్పతమాసుగా నొప్పఁజేసి. పార్వ. ౫. ౧౪౯.

కిముడు. విణ. కొంచెము, అల్పము.

సీ. స్తోకంబు కొంచెము సన్నంబు తోడెము చిఱుకిము డసదు లే చిఱుత లేఁత. గీ. కొద్దియన్న వనంగను గొఱలు వల్ప,ము... ఆం. భా. ౩. ౧౬.

కిమ్మను. మి. అ. క్రి - ప్రశ్న వేయు - నోరెత్తు, మాటాడు. (దీనికి వ్యతిరేకమందే ప్రయోగము.)

సీ. కళలు వెచ్చము గాని కలువనెచ్చెలికాని మురువుఁ గిమ్మననీనిమోమువాని. సారంగ. ౩. ౧౦౭.

ఉ... ఇందుబింబముల్, గిమ్మననీదు మోము... మనుచ. ౩. ౬. (ఇట నౌపమ్యవాచకము.)

కిమ్మీరము. సం. విణ. (అ. ఆ. అ.) చిత్రవర్ణము గలది, నానావర్ణములు కలది. వి. అ. పుం. ౧. చిత్రవర్ణము. ౨. నాగరంగము, నారింజ*.

కిమ్మీరుఁడు. సం. వి. అ. పుం. ఒకానొక రాక్షసుఁడు. (వీఁడు భీముని చే హతుఁ డయ్యెను.)

కిమ్ము=ఇమ్ము[1]. (౧. అర్థము. చూ.) ప్రీతి.

ఉ. కమ్మనిజున్ను మంచివెయి గట్టిది మీఁగడతోఁ బెరుంగు చొ,క్కమ్మగుజున్నుఁబాలు చిలుకల్ మిసి దీసినవెన్నముద్ద వె,చ్చమ్ముల కైదునాల్గుదివసాలకు మాడలముల్లె లిమ్మెయిం, గిమ్ములఁ దెచ్చి యిచ్చు రతికిం బతిమాలుచుఁ బిల్చి నిచ్చలున్. హంస. ౨. ౧౧౧.

కియాహము. సం. వి. అ. పుం. ఎఱ్ఱగుఱ్ఱము. (వై. ని.)

కియ్య. వి. (కిందు+య) అక్షరముక్రింద వ్రాయు యకారము.

గీ... కియ్య యనఁగ, నడరును యకారనామంబు... ఆం. భా. ౨. ౧౭౮.

కియ్యవడి=కియ్య. వి. అక్షరము క్రిందియకారము. (శ. ర.)

కిరకము. సం. వి. అ. పుం. పందిపిల్ల.

కిరకుఁడు. సం. వి. అ. పుం. లేఖకుఁడు, లేకరి. (వాచ.)

కిరడు. వి. బెస్తలు సవారి మోయునపుడు నడచునడకలలో నొకటి. ప్రబంధ. ౬౦౫.

కిరణమాలి. సం. వి. న్. పుం. సూర్యుఁడు.

కిరణము. సం. వి. అ. పుం. మయూఖము, వెలుఁగు.

కిరత్. సం. శత్రు. ౧. కప్పుచున్న. ౨. చిమ్ముచున్న, చల్లుచున్న. ౩. హింసించుచున్న.

కిరము. సం. విణ. (అ. ఆ. అ.) విక్షేపకము, చల్లునది. వి. అ. పుం. ౧. పంది. ౨. పిష్టాదులు విసర్జించుప్రదేశము, మఱుఁగుదొడ్డి.

కిరాటిక. సం. వి. ఆ. స్త్రీ. శారిక, గోరువంక.

కిరాటుఁడు. సం. వి. అ. పుం. ౧. వైశ్యుఁడు, కోమటి. ౨. మ్లేచ్ఛుఁడు.

శ్లో... ద్వే తు కిరాటస్స్యాన్మ్లేచ్ఛే వణిజి చాపి. (కే. ని.)

కిరాతకము. సం. వి. అ. పుం. నేలవేము*.

కిరాతతిక్తము. సం. వి. అ. పుం. నేలవేము*.

కిరాతము. సం. వి. అ. పుం. ౧. ఒకానొక దేశము. ౨. ఒకజాతి చేఁప. ౩. భూనింబము, నేలవేము*.

కిరాతి. సం. వి. ఇ. స్త్రీ. గంగ. ఈ. స్త్రీ. ౧. కిరాత

స్త్రీ, బోయత. ౨. కుంటెనకత్తె. ౩. దుర్గ. ౪. గంగ.

కిరాతిని. సం. వి. ఈ. స్త్రీ. జటామాంసి †.

కిరాతుఁడు. సం. విశ. (అ. ఆ. అ) పొట్టివాఁడు. వి. అ. పుం. ౧. నెమిలిపించెము ధరించి యడవియందు తిరిగెడిబోయ, ఎఱుకు. ౨. మ్లేచ్ఛుఁడు.

కిరి. సం. వి. ఇ. పుం. ౧-నేలను త్రవ్వునది-పంది. ౨-నీళ్లను చిమ్మునది-మేఘము. స్త్రీ. ఆటని, ధనుష్కోటి (వై. ని.)

కిరీటము. సం. వి. అ. పుం. న. మకుటము, రాజులు తలను దాల్చు భూషణవిశేషము.

సా: కిరీటముపెట్టినతలకు సుళ్లుముగ నేల.

క. చెలులార మీదువిద్యా, విలసనములమహిమ నేఁడు వింతగఁ జూడన్, వలెనె కిరీటము వెట్టిన, తలకున్ సుళ్లుముగఁ బోవఁ దగునే యెందున్. వాల్మీకి. ౩. ౬౮.

కిరీటి. సం. విశ. (న్. నీ. న్.) కిరీటము దాల్చినవాఁడు. వి. న్. పుం. ౧. ఏనుఁగుయొక్క దంతమూలము. (వై. ని.) ౨. అర్జునుఁడు.

కిరీటిక. సం. వి. ఆ. స్త్రీ. జీవక మనెడిగంధద్రవ్యము †.

కిరీటిపచ్చ. వి. (కిరీటి + పచ్చ - కిరీటిశబ్దము గారుడశబ్దభవము అని శ.ర.) గరుడపచ్చ, మరకతము.

సీ. గోమేదకంబులకుట్టిమంబులతోఁ గిరీటిపచ్చలవితర్దికలతోడ. వరాహ. ౪. ౧౧౧. ద్వి.పరమ. ౩. ౨౪౪ పా.

కిరుదెస. వి. (సం. గృధ్రసీ.) రొండియందు కలుగు నొకవాతరోగము.

సీ. గృధ్రసి పేరఁగుఁ గిరుదెస యనఁగను...ఆం. భా. ౨. ౧౨౬.

కిరుసు. వి. (త. కిరుచు.) ఇరుప్రక్కల వాయి గలిగి వాట మగునొకవిధమైనకత్తి.

గీ. అనుచుఁ జెల్వపుఁజెంగల్వయరిదికిరుసు, దురుసుమాస్టిని బదరి యయ్యారుసుపట్టి, గురుసుమద్యోతనుని దూఱి గరుసు మీఱి, పేరెములు వాఱెడుమరుత్కుమారు ననియె. కువల. ౪. ౩౧. (చెంగల్వయరిదికిరుసుమురుసుమాస్టిఁడు= చెంగల్వకత్తిగాఁగల మొనగాఁడు, మన్మథుఁడు.)

గీ. విరహినెత్తుట జొత్తిల్లుకిరుసు లనఁగ, నరుణతరుణప్రవాళంబు లచటచటఁ, గ్రమ్మ బుతురాజు నిండోలగంబుచేసె, మదనసేనాధిపత్యసంపదలఁ బొదలి. కార్తిక. ౪. ౫౮౯.

కిరుసుఁగత్తి=కిరుసు. కళా. ౭. ౧౨.

కిరుసుఁ బైగెదువు=కిరుసు. చంద్రా. ౨. ౭౫.

కిర్మి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. ౧. పలాలము, గింజలేనివరిపోఁచ, మొ. ౨. గృహము. ౩. స్వర్ణపుత్త్రిక, బంగారుబొమ్మ (మే.ని.)

కిర్మీరత్వక్కు-(చము). సం. వి. చ్. పుం. నాగరంగము, నారింజ †.

కిర్మీరము. సం=కిమ్మీరము.

కిర్మీరితము. సం. విశ. (అ. ఆ. అ.) చిత్రవర్ణము గలదిగాఁ జేయఁబడినది.

కిర్మీరుఁడు. సం. వి. అ. పుం=కిమ్మీరుఁడు. (వాచ)

కిఱకిఱ. వి. రథనేమిధ్వన్యనుకరణము. (శ.ర.)

కిఱు¹=కిఱ్ఱు. (చూ)

జా: కిఱుఁజెప్పు.

కిఱు²=చిఱు. విశ. (క. కిఱు) అల్పము. (దీనికి వ్యస్తప్రయోగము లేదు.)

సీ. నూఁగారు వొదలుమేనులతోడ నెరకునై కిఱుకూఁత లిడ నాలకింప లేదు. వేం. పంచ. ౧. ౨౮౭.

ద్వి... మోవి, కెందలిరాకుమైఁ గిఱునవ్వు నెఱ

http://telugutthesis.com

యా. ద్వి. పరమ. ౨. ౭౮ పా. ౧౫ పం.(చి. ని.పా.)

కిఱుఁజెప్పు=కిఱ్ఱుఁజెప్పు. వి.(కిఱు^{1} + చెప్పు.)కిఱ్ఱు మని ధ్వని చేయు చెప్పు.

మ. తతి నాక్రాంతసమస్తలోక బలిదైత్యధ్వంసి
యో దేవ నీ,యఱకా లుద్ధతి రాహుమండల
ము బ్రహ్మాండంబుతో నొత్తి నం,గుఱుగుఱ్ఱం
చెడసంది బిట్టొఱలునఘోరాహి నీయంఘ్రి
కిన్,గిఱుఁజె ప్పైనవిధంబు నామనములోఁ
గీలించినట్లయ్యెడున్. నైష. ౭. ౧౨౫. చెన్న. ౩. ౩౧.

కిఱుకు = కిఱ్ఱు. వి. చెప్పులు మున్నగువానిధ్వని కనుకరణము.

ద్వి. కిఱుకుఁజెప్పులు...అ. మ. క. ౧. ౮౯ పా. ౧౪ పం.

క. అన విని వారిది యగునని, చనుటయు నా
నాఁటిరేయి శయ్యపయి న్నా,థుని ప్రక్క
నుండి తమిరేఁ,గినఁ జిత్తిని చనియెఁ దలుపు
గిఱు కనకుండన్. శుక. ౨. ౧౨౮.

కిఱుదు. విశే. (క. కిఱుదు) న్యూనము, తక్కువ.

గీ. ఒకట నుదయాద్రి కస్తాద్రి కొక్కజంగ,
దాఁటఁ జాలియుఁ గిఱుదుగా దాఁటి యోడె, దానవుఁడు...దశా. ౭. ౧౮.

చ. యతివరులార నీలనిషధాద్రులు తక్కినవర్ష
భూధర,ప్రతతులలోన మిక్కిలియుఁ బ్ర
స్తుతి గన్నవి లక్షయోజనా,యతములు వీనిఁ
గూర్చి కిఱుదైనవి చాఁపున హేమకూటప,
ర్వతమును మంచుఁగొండయును ద్వాదశవిం
శతియోజనంబులన్. వరాహ. ౧౦. ౧౦౭.

జ: కిఱుదుకట్లు.

కిఱుదుకట్లు. వి. బ. (√ కిఱుదు) కుమ్మరవాఁడు కుండలపై చేయునొకవిధమైనపని. హంస. ౫. ౧౩.

కిఱ్ఱు. వి. చెప్పులు మున్నగువానిధ్వని కనుకరణము. (వృత్తియందు వికల్పముగా ద్విత్వలోపము- చూ. కిఱుఁజెప్పు, కిఱ్ఱుఁజెప్పు.)

సీ. గద్దమా కుచ్చులయుద్దాలు గిఱ్ఱని మ్రోయఁగా
నల్లాసమునఁ జెలంగి. ద్వా. ౧౦. ౭౩.

గీ. పాదములఁ గిఱ్ఱుకిఱ్ఱని పలుకుచుండు కుచ్చు
లుద్దాలు...హంస. ౩. ౯౦. శుక. ౩. ౮౫౩.

గీ. గమనజవమున నఱ్ఱాడు కావ డదరి,కిఱ్ఱుకిఱ్ఱ
ని భుజమునఁ గేలి సల్ప. హంస. ౧. ౧౪౨.

సీ. తలుపు కిఱ్ఱనకుండ...కాశీ. ౮. ౧౦౧.

జ: కిఱ్ఱుఁజెప్పు, కిఱ్ఱుఁబాగాలు, కిఱ్ఱుగానుఁగత్రిప్పళ్లు.

కిఱ్ఱుఁజెప్పు=కిఱుఁజెప్పు.(కిఱ్ఱు + చెప్పు)

ఇశ్లే:- కిఱ్ఱుమెట్టు. (శ.ర.)

కిఱ్ఱుఁబాగాలు. వి. బ. (కిఱ్ఱు+పాగాలు) కిఱ్ఱు పావుకోళ్లు. వైజ. ౨. ౮౫.

కిఱ్ఱుగానుఁగత్రిప్పళ్లు. వి. బ. (కిఱ్ఱు + గానుఁగ + త్రిప్పళ్లు.) బాలక్రీడావిశేషము.

సీ. గచ్చకాయలు కిఱ్ఱుగానుఁగత్రిప్పళ్లు గుఱ్ఱె
క్కుడు మంటిగూండ్లు...హంస. ౩. ౧౮౬.

కిలకించితము. సం. వి. అ. న. (కిల=అలీకేన. కిం=ఈషత్. చితం=సంచితం. కల్ప) స్త్రీలశృంగారచేష్టావిశేషము, అభీష్టసమసంగమమువలని యుబ్బుచేఁ గలుగు స్మితాదులకూడిక.

శ్లో. స్మితశుష్కరుదిత హసితత్రాసక్రోధశ్రమాదీ
నామ్, సాంకర్యం కిలకించితమభీష్టతమసం
గమాదిజాద్ధర్షాత్. సా. ద. ౩. ౧౦౧.

కిలకిల=కిలాకిల. వి. (క. కిలకిలా) నవ్వుట మున్నగువానియందగుధ్వని కనుకరణము. (ఇది 'కిల' కు ఆమ్రేడితరూపము.)

క. కలువలు కిలకిల నవ్వెన్. సారంగ. ౨. ౧౬౨.

చ...బల్, సకినలకూఁకలన్ గిలకిల న్నగుమో
హనశయ్య నున్నెడన్...వసు. ౬. ౪౮.

సీ. వలసినయొడకుఁ గమ్మలు వ్రాయువ్రాయుసంబు
లవారిగంటాలకిలకిలలును. కువల. ౨.౧౧౦.

చ...గ్రక్కున బాహువు లప్పళించుచుఁ, గిల
కిల నార్చుచుఁ జెలఁగి కేరుచు...ఉ. రా. ౭.౧౩౦.

సీ. చెలఁగుచుఁ గిలకిలల్ గులుకుకో వెలలకు... యయా. ౮. ౧౫, ౫. ౯౧.

జ: కిలకిలమను, కిలకిలలాడు, కిలకొట్టు, కిలారించు, కిలారుచు.

కిలకిల. సం. వి. ఆ. స్త్రీ. ౧. హర్షధ్వని. ౨. వీరుని సింహనాదము.

కిలకిలమను=కిలకిలలాడు. (కిలకిల+అను-వా)

కిలకిలలాడు. అ. క్రి. (కిలకిలలు+ఆడు) కిలకిలమనిధ్వని చేయు.

చ...సారెసారెకుం,గిలకిలలాడుచు న్నిగులఁ గేకలు గొట్టుచు రింతె కాని...నీలా. ౨. ౯౧.

చ...దీనితోఁ,గిలకిలలాడుచుఁ మదనకేళిఁ బెనంగెడిభాగ్య మెన్నఁడో.మృ.వి.౨.౬౨.

కిలకొట్టు. అ. క్రి. (కిలకిల+కొట్టు.) కిలకిలధ్వని చేయు.

ద్వి. చెలికత్తియలపింపుఁ జేరఁ జీరుచును, గిల
కొట్టి యంతలోఁ గేరి నవ్వుచును. ద్వి. పరమ. ౨. ౫౯ పా. ౧౮ పం.

సీ...కిలకొట్టి నవ్వి నవ్వొలయఁజేసి. చంద్రా. ౨. ౫. ఘటికా. ౨. ౧౧౮.

కిలము. సం. వి. అ. పుం. ఆట, క్రీడ.

కిలరము=కిలారము. వి. పసువులమంద.

వ... శ్రీభీమేశ్వరమహాదేవరకిలరమున చామియబోయువంటియును ... కొమ్మబోలతల్లియును బెరసినబోలవసమునం బెట్టిన ఎడ్లు ౫౦... ద.శా. ౮. ౧౦౧౨.

వ. ... శ్రీభీమేశ్వరమహాదేవరకిలరమున...బెట్టిన ఇన్నఎడ్లు౫౦ ...ద.శా. ౮.౧౦౧౭.

కిలాకిల=కిలకిల.

(నవ్వుటయం దగుధ్వని కనుకరణము.)

మ ... గౌరీకాంత సారెం గిలా,కిల నవ్వ న్మదమొందుదంతిముఖునిం గీర్తించి నర్తించెదన్.
కువల. ౧. ౭.

చ... నలకూబరుఁ డేమి నేరమే, పలుకవె యంచు బొమ్మచెయి వట్టిన రంభ నగుం గిలాకిలన్. దశా. ౧. ౯౫.

కిలాటము. సం. వి. అ. పుం. ఇగురుఁ గాఁగి గడ్డకట్టినపాలు.

కిలాటి. సం. వి. న్. పుం. వెదురు. ఈ. స్త్రీ=కిలాటము.

కిలాతము. వి. గుజ్జము.

ఉ. విన్నన నేఁగుతామరలవిందు కిలాతపుసీడ లెప్పుడుఁ, వెన్నెలరాచటాలఁ గని వెక్కనీళ్ల మునింగి యున్న వీ,మన్న లటంచుఁ జెంచెతలు మాటికి నమ్ము నేసి నాటమిన్, మిన్నక సిగ్గునం గదలి మెల్లనఁ బోవుదురిండ్లపట్లనన్. యయా. ౨. ౩౯.

కిలారము=కిలరము, కీలరము, కీలరు, కీలారము. వి. పసువులమంద.

సీ...అడవు గోవు,లమ్ము మంద యనఁ గిలారమ్మునా...ఆం.భా. ౨.౨౬౧. ద.శా.౮.౧౦౧౦.

జ: కిలారి.

కిలారి=కీలారి. వి. (కిలారము+ఇ) గొల్లవాఁడు.

సీ...గోపాలకుం డొప్ప గొల్లవాఁడు, గొల్లఁడు కీలారి గొల్ల కిలారి పసులగాపరి యనంగ... ఆం. భా. ౨. ౨౬౧.

కిలారించు=కిలారుచు.అ.క్రి. (√ కిలకిల)౧.కిలకిలమనిధ్వని చేయు. (శ.ర.)౨.బొబ్బరించు.

వ...పండ్లు గొఱుకుచు నార్భటించుచుం గిలారించుచు దక్షిణోత్తరసముద్రంబు లుప్పొంగి

ఘోషించుచు వచ్చుభంగిఁ బోయమండ ...
వేం. మా. ౩. ౪౨.

కిలారుపే(ర్చు)=కిలారించే.
(బొబ్బరించు)

ఉ. సింగము గాలివెంబడిన చేరి కురంగముఁ బట్టు
నట్లు చంద్రాంగదు జీవముల్ గొని కిలార్చెద
బెట్టుగ నిన్నుఁ దీర్చెదన్. చంద్రా. ౬. ౧౦౨.

సీ. దేవతల్ దయ్యంగ దిక్కులు వ్రయ్యంగ న
ప్పటప్పటికిఁ గిలార్చుకొనుచు ... ఉ. రా.
౭. ౧౨౦.

కిలాసఘ్నము. సం. వి. అ. పుం - కిలాసరోగమును పోఁగొట్టునది - ఆఁగాకరతీగ.

కిలాసము. సం. వి. అ. న. క్షుద్రకుష్ఠరోగము, సోబె.

కిలాసి. సం. విణ. (న్. సీ. న్.) సిధ్మలుఁడు, సోబెరోగము గలవాఁడు.

కిలింజకము. సం=కిలింజము.

కిలింజము. సం. వి. అ. పుం. ౧. చాఁప, కటము.
౨. కాశాదిరజ్జువు, తెల్లు మున్నగువానితో పేనిన త్రాడు. ౩. సూక్ష్మదారువు. (త్రి. ని.)

కిలిమము. సం. వి. అ. న. దేవదారువుచెట్టు.

కిలు(ల)ము=చిలుము. (బ్రా, వా-క. కిలుబు, కిలబు.)

కిల్బిషము. సం. వి. అ. న. ౧. పాపము. ౨. అపరాధము, తప్పు. ౩. రోగము. (హేమ. ని.)

కిల్లా. వి. (హిం. ఖిల్లా. క. కిల్లె.) కోట.
శా. లాహూఖానుకుమంద మొక్కుఁడె కిల్లా లెల్ల లగ్గల్ గొనెన్. రంగా. ౨. ౪౪.
క. హల్లాసేయుదు బొబ్బిలి, కిల్లా తజ్జయము నీకుఁ గీలొక్కల్పుదు...రంగా. ౨. ౯౪.

కిల్లాకు. వి. (కిల్లా+ఆకు? కిల్ల+ఆకు. శ. ర-త. కిళ్లాక్కు.) ఖండపత్త్రిక, చీటి, పుర్జీ; ఆజ్ఞాపత్త్రము.
సీ...కిల్లాకు చీటి, యన ఖండపత్త్రిక యలరును...
ఆం. భా. ౨. ౧౫౫.
ఉ...మనువంశచంద్రు కిల్లాకునఁ బంపు సేతురు
మహామహురానురలోకపాలకుల్. ఉ. హరి
శ్చ. ౪. ౨౧౫.
సీ. మకుపులు చుట్టి యేర్పడఁగ గోయలు వెట్టి
లలి మీటు మకుటి కిల్లాకు లనుచు. శశాం. ౨.
౫౬.
క. ముల్లోకంబుల నేలుదు, బల్లిదుఁడను గింకరు
లు సుపర్వులు నాకుం, గిల్లాకుపంపు సేయన్.
రామా. ౯. ౧౭౭.

కిల్లి. వి. మల్లబంధవిశేషము, ముప్పదిరెండువిన్నాణములలో నొకటి, ఒకవిధమైన జెట్టిపట్టు.
సీ...సరిబిత్తరము కిల్లి. గీ. చాగు సమసీసము తడకాల్ సందుసీస, మంజమెడపట్టు నాఁగఁ
జెన్నలరుచుండు, ముప్పదియురెండువిన్నా
ణములకుఁ బేళ్లు. ఆం. భా. ౨. ౨౦౫. ('కిర్లి'
బ్రా, శ. ర. పా.)
వ...చేవయుఁ గందనంబును గిల్లియుఁ దుట్టును బ
రిపోటును...మల్లుపు. ౩. ౬౫. ప్రబంధ. ౭౫.

కివకివ. వి. కోకిల పావురము మున్నగుపక్షులధ్వని కనుకరణము.
వ...కివకివఁ గూయు కోయిలలయూరజంబులను...కుచల. ౧. ౧౭.
సీ. కిచకొట్టు బకదారి కివకివల్ చెవిఁ గుల్కు...
శుక. ౧. ౨౧౪.

కివ్వు. అ. క్రి. మఱియు, చచ్చు. (బ్రా)

కిశ(స)రము. సం. వి. అ. పుం. న. సుగంధద్రవ్యభేదము.

కిశోరము. సం. వి. అ. పుం. ౧. గుఱ్ఱపుపిల్ల; శిశువు, శాబకము. (ఉదా:- సింహకిశోరము, మార్జాలకిశోరము.) ౨. తైలపర్ణియనుఓషధి.

కిశోరుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) పదునొకండేడ్లకు పదునైదేండ్లకు నడుమనుండువయసు కలవాఁడు. (వాచ.) వి. అ. పుం. సూర్యుఁడు.

కిష్కింధ. సం. వి. ఆ. స్త్రీ. వానరరాజధాని.

కిష్కుపర్వము. సం. వి. న్. న- కిష్కువు ఎడము గలకణుపులు గలది-౧. చెఱకు. ౨. వెదురు. ౩. పోటగళ్లము, కిక్కసకసవు.

కిష్కువు. సం. విశ. (ఉ.) కుత్సితుఁడు. వి. ఉ. పుం. స్త్రీ. ౧. జేన, వితస్తి. ౨. నలువదిరెం డంగుళములకొలఁది. ౩. మూర. ౪. ప్రకోష్ఠము, ముంజేయి. (మే. ని, వై. ని.)

కిసమస. వి. వ్యథ, బాధ.

క. గుసగుసలువోయి వలపుల, కిసమస లని తెలిసి రసికకిసలయపాణుల్, బిసకిసలకుసుమవిసరము, వెస మసలక తెచ్చి శిశిరవిధిలాలసలై. విజ. వి. ౩. ౩౬.

కిసరు. వి. (క. కిసరు.) దృష్టిదోషము.

చ. కిసలయపాణి లేఁతనునుఁ గెంజిగురాకు మెఱుంగు మోవికిన్, గిసరు దొలంగిపోవలసి కేళివనాంతరలక్ష్మి బోటియై, మసిఁ జిటిబొట్టు పెట్టె ననుమాడ్కిఁ దదాననవాససంపదన్, భసలకిశోరకంబు గనుపట్టెడు నల్లద పల్లవాధరా. రాజ. చ. ౨. ౧౪౪.

ద్వి. ఎన్నిక శాస్త్రంబు లింతియ కాని, యన్నిశాస్త్రములు రావా మీకు ననుచుఁ, జదివింప వచ్చినశాస్త్రుల నెల్లఁ, జదివింపఁగాఁ జూచి సతియును బతియుఁ, గిసరు దాఁకకయుండఁ గించిత్తు నొసల, మసిబొట్టుఁ బెట్టి ముద్దాఱుఁ దూపాడువ. ప్రభు. ౨. ౪౨ పా. ౨౩ పం.

కన్నిసరు=ఒకరికలిమిని చూచి సహింపలేమి, చూపోపమి.

క. ఒసఁగి రగస్త్యార్ఘ్యములం, గొసరి జను లబ్ధినీరు గ్రోలితి వీనిన్, పసికై మా కిమ్మనిక, న్నిసరుడుగం గావ నప్పగించెదుమాడ్కిన్. అము. ౪. ౧౬౫.

కిస(శ)లము. సం. వి. అ. న. పల్లవము, చిగురాకు. (త్రి. ని.)

కిస(శ)లయము. సం.=కిసలము.

కిసాలము. సం. వి. అ. న.=కిసలయము.

సీ. తరుణారుణాంశుబంధురరసాలకిసాలపటలి వక్షఃకౌస్తుభంబు గాఁగ. ఇందు. ౨. ౪౨.

కిసాలు. వి. నవ్వుటయం దగుధ్వని కనుకరణము. (బ్రౌ)

సీ. కౌనుపై నలరారునూనూఁగునూఁగారు నసదుఁ గస్తురిరేఖ యనుచుఁ దుడుచుఁ, దరుణులతో నాటతమిఁ గిసాలున నవ్వి చెలి చల్లువిరు లని చేతు లొడ్డు. మృ. వి. ౧. ౮.

కిసిమిసి. వి. (హిం. కిష్మిష్) లఘుద్రాక్ష.

వ... తిన్ననిసురపొన్నగున్నలనీడలజాడలఁ గిసిమిసితీవలత్రోవల నెత్తమ్మికొలంకులకెలంకుల వచ్చివచ్చి... మృ. వి. ౨. ౫౫.

కిసుక. వి. (సం. కృషిః) కృషి, సేద్యము.

సీ... కృషిసంజ్ఞ మీఱుఁ గిసుక దుక్కి యన... ఆం. భా. ౨. ౨౩౩. (ప్రమాణాంతరము కనఁబడలేదు.)

కీ

కీఁచే. వి. (కోఁతులు మున్నగువాని) ధ్వని కనుకరణము. (దీనికి ఆమ్రేడితరూపము 'కీఁచుకీఁచు')

చ... వేడనన్, వనచరకాంత బెట్టులికి నాథుని కౌఁగిలి వాసి కీఁచుకీఁ, చని కడు బమ్మరించుచు... భోజరా. ౫. ౮౪.

జః కీఁచుబిల్ల, కీఁచుబుఱ్ఱ, కీఁచురాయి.

కీఁచేబిల్ల. వి. (√కీఁచే.) అదిమినపుడు కీఁచుకీఁచనునట్లు లోపల ఈల్లుపెట్టి కుట్టిన బటువుతలగడ. (శ. ర.)

కీఁచేబుఱ్ఱ(అ). వి. (√కీఁచే)అదిమినప్పుడు కీఁచుకీఁచని ధ్వని చేయుతలగడ.

వ... గిలుకుచప్పరకోళ్లమంచపుహళహాళులును
దలిపక్కి-టెక్కి-దూదిమెత్తలో నత్తమిల్లు
కీఁచుబుఱ్ఱలకూఁతలును...రాధికా. ౪. ౯౬.

బ. బాల్యక్రీడావిశేషము.

సీ...గిలకలు చిటికలు కీఁచుబుఱలు...గీ. అక
టయగచాట్లప్రాఁత నై యాడుకొనుచు.హం
స. ౩. ౧౪౬.

కీఁచేరాయి. వి. (√కీఁచే). ఝిల్లి, ఇలకోడి, చిమ్మట. (బ్రా,వా.)

కీఁచేలాడు. అ. క్రి. (కీఁచేలు + ఆడు.) వాదులాడు, కలహించు. (బ్రా.)

(వ్యవ) అత్తకోడండ్రు ఇద్దఱును ఎప్పుడును కీఁచులాడుకొనుచుందురు.

కీకటము. సం. వి. అ. పుం. ౧. దేశవిశేషము. ౨. గుఱ్ఱము.

కీకటుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నిర్ధనుఁడు, బీద. ౨. అతిలోభి, పిసినిగొట్టు.

కీకశుఁడు. సం. వి. అ. పుం. చండాలుఁడు, మాలవాఁడు.

కీకసము. సం. విణ. (అ. ఆ. అ.) కఠినము. వి. అ. పుం. నులిపురుగు. న. అస్థి, ఎముక.

కీకసాస్యము. సం. వి. అ. పుం. పక్షి.

(ఇశ్లే: కీకసముఖము, మొ.)

కీచకము. సం. వి. అ. పుం. బొంగువెదురు, గాలి పోసికొని మ్రోఁగెడివెదురు.

కీచకుఁడు. సం.వి. అ.పుం. సింహబలుఁడు. (వీఁడు విరాటుని బావమఱఁది. భీమునిచే చంపఁ బడెను.)

కీటకము. సం. విణ. (అ. ఆ. అ.) కఠినము, నిష్ఠురము. వి. అ. పుం. క్రిమి.

కీటకుఁడు. సం. వి. అ. పుం. మాగధుఁడు, వంశవీర్యాదులను స్తోత్రముచేసి జీవించువాఁడు.

కీటఘ్నము. సం. వి. అ. పుం-పురుగులను చంపునది-గంధకము.

కీటజ. సం. వి. ఆ. స్త్రీ. ౧. లాక్ష, లక్క. ౨. మాచికాయ.

కీటజము. సం. వి. అ. న-క్రిమికోశోద్భవము-పట్టు, కౌశేయము.

కీటపాదిక. సం వి. ఆ. స్త్రీ. హంసపదిక.

కీటమణి. సం. వి. ఇ. పుం. ఖద్యోతము, మిడుఁగురుఁబురుగు. (వాచ.)

కీటమాత. సం. వి. ఋ. స్త్రీ. హంసపదిక.

కీటమారి. సం. వి. ఈ. స్త్రీ. హంసపదిక.

కీటము. సం. వి. అ. పుం. పురుగు. విణ. అ. పుం. నీచము. (చూ. ఋషభము.)

ఉదా: పక్షికీటము, ద్విపకీటము, మొ.

కీటరాజము. సం. వి. అ. పుం. పృథుకంఠము, కుమ్మరపురుగు.

కీటు. వి. గోడ పెట్టునప్పుడు ఒకతడవ వేయుమట్టిముద్దలవరుస, మట్టిగోడయొక్క ఖండము.

(కిరాతుఁడు రాజుతో నన్నమాట) సీ. కీటు దిద్దడుచోటఁ గేవలమృగనాభి మనుముద్దసరి
సుమ్ము మనుజనాథ... రా. వి. ౩. ౪౦.

కీడాడు. స. క్రి.(కీడు+ఆడు) నిందించు,దూఱు.

మ...నను దోర్నీలాసమగ్రుండ వై,యనిలో ని
ల్వఁగ లేనినీ విటులు కీడాడంగ నర్హుండవే.
భార.కర్ణ. ౩. ౫౬.

ఆ...గురునిఁ గీ,డాడుటయు వధించు టగుటఁ
జేసి. భార. కర్ణ. ౩. ౧౦౦. (ప్రాఁత ప్రతి
పా.) మనుచ. ౪. ౫౯.

కీడు. వి. (బ. కీడులు, కీఁడులు, కీళ్లు-క. కీట్. త. కీళ్. తు.కీడ్.) ౧. అశుభము.

క. కర్మములు మేలు నిచ్చును,గర్మంబులు కీడు
నిచ్చు...భాగ. ౧౦. పూ. ౩౨.

సా: కీడెంచి మేలెంచు మన్నాఁడు.

౨. అకార్యము, దుష్కృత్యము.

గీ. అడవిగోవులకై కాల్చు టధ్వరమునఁ, బసువుఁ జంపుటయును... కీడులు గావు వత్స. భార. శాం. ౧. ౩౦౨.

(చంద్రమతిని తెగవ్రేయ వలసివపుడు హరిశ్చంద్రుఁ డనుమాట) ద్వి...నాకేలు సాఁగ, దీకీడుఁ గావింప నిది తప్పత్రోవ,యేక్రియ గలదింక నేమి సేయుదును. ద్వి. హరిశ్చ. ఉ. ౨౩౫ పా. ౨౪౬౭ పం.

౩. నాశము; చేటు, హాని.

క. మనుసహితు లైన మునులం, గనుఁగొని యమ్మాను గరము గారవమున ని,ట్లనుఁ బ్రళయంబునకీడునఁ, జనకుండఁగ మీరు రక్షసలిపితిఁ గరుణన్. భార. ఆర. ౪. ౨౩౧.

తరువోజ... మీఁదు పరికింపకున్నఁ గీ డ్పాటిల్లకున్నె. భార. స్త్రీ. ౨. ౫౯.

గీ. ఇంత పల్దు వాద మీకాకి యొక్కటి,యొక్కరాతి రిచట నున్నమాత్రఁ, గీడు సేరు ననుచుఁ గీనువగొట్టుట, యిద్ది వెఱపు గాక యెఱుక యగునె. కేయూర. ౩. ౪౧.

౪. అపకారము, సెబ్బర, చెడుగు.

సీ. పూజానమస్కారములకుఁ బాత్రములు బ్రాహ్మణులు వారలకుఁ గీ డాచరించి, వాసవుండును జెడు...భార. అను. ౫. ౩౩౬.

మ. గురుభీష్మాదులు నూచుచుండ సభ మీకుం గీడు నాఁ డట్లు ము,ప్కరులై చేసిరి యంత సేసియును బశ్చాత్తాపముం బొంది నో,పరు ...భార. ఉద్యో. ౩. ౩౬.

౫. తప్పు, నేరము, అపరాధము.

గీ. కృష్ణ కృష్ణ యనంత యేకీడు లేదు, వీరిదాసవృత్తులై వీరు తారు తమకుఁ,దీర్ప రానియాపెనుఁజిచ్చుఁ దెచ్చుకొనిరి,కరుణ నీవిప్రవర్యులఁ గావ వలయు. నృసిం. ౪. ౧౧౯. పాండు. ౫. ౨౧౯.

౬. కసటు, మాలిన్యము.

గీ. తామ్ర మాదిఁగఁ గలయట్టిధాతుచయముఁ, గొలిమి నిడి యూఁదఁ గీ డెల్లఁ బాలియునట్లు,ప్రాణపవననిగ్రహమునఁ గ్రాఁగిపోవు,ననఘ యింద్రియజనితదోషాదు లెల్ల. మార్క. ౩. ౩౧౫.

౭. పాపము, దురితము.

సీ. అధ్యాత్మవిధులచే నడఁగనిదురితంబు దానము శ్చేసినఁ బోనికీడు. వి. పు. ౩. ౧౩౫.

క. అది పాపము దానికి నా,మది నెప్పుడు వగతు విమలమానస యక్కీ,డు దొలంగునట్లుగా సత్పదార్థదానములు సేయు తాత్పర్యమునన్. భార. ఆశ్ర. ౧. ౧౫౩.

విశే. ౧. దుష్టము, చెడ్డది.

క. తొమ్మిదిచిల్లులబొందిన్, గ్రమ్మెడుమలములను గీడుకంపులుఁ జెడుఁ బు,ణ్యమ్ము గలుగుఁ బ్రాతస్స్నా,న మ్మెప్పుడుఁ జేయుఁబుధజనంబుల కెల్లన్. విజ్ఞా. ఆచా. ౪౮. (కీడుకంపు = దుర్వాసన.)

ఉ. అక్కట ధర్మనందనునియాస్యమునం దొకనాఁడుఁ గీడుప, ల్కొక్కఁడు లేదు... భార. ఉద్యో. ౨. ౬౩.

౨. అధమము, తక్కువది.

సీ... సర్వప్రస్థనలఘుధర్మంబు నేమియుఁ బోల దీయశ్వమేధ మనిన. గీ...నీ వేమిట నిమ్మహాధ్వ,రంబుఁ గీ డంటి చెప్పుమ ప్రస్ఫుటముగ. భార. అశ్వ. ౪. ౨౧౯.

ద్వి. త్రిపురారిఁ గొల్వనిద్విజముఖ్యుఁ డైన,శ్వపచాధములకంటెఁ జాలంగఁ గీడు. బస. పు. ౭. ౨౯౬ పం. కు. సం. ౩. ౨౫౧.

౩. హానికరము, అనర్థకరము.

(భీష్ముఁడు అర్జునునితో అన్నమాట) ఉ...నీవల నిర్వైరము గీ డని చెప్పఁ జెప్ప నీ,కౌరవరాజు మానఁడు... భార. భీష్మ. ౩. ౪౩౩.

శా...కోమలి యోర్వలేక వలవంతం బద్దినీజాతికిం,గీడౌనుగ్రశిఖామణిం బలికె నక్షీణానులాపంబులన్. వసు. ౪. ౨౬.

గీ. సురలయాఁకటికూడు మ్రుచ్చులకుఁ గీడు,రిక్కలకు ఱేఁడు వెలుఁగులయిక్కజోడు.క విజ. ౩. ౭౯. దశా. ౨.౧౧౪.

౪. అనర్హము, అనుచితము, తగనిది.

గీ. కాన సత్క్షత్రియులకు భైక్షంబు కీడు. అను. ౩. ౬౨.

జ: కీడాడు,కీడుపడు,కీడుపఱుచు,కీడుపాటు, కీడ్పాటు.

కీడుప(వ,డ్ప,డ్వ)డు. అ. క్రి. (కీడు+పడు) ౧. తక్కువపడు, లొజ్జగు.

క.తనకు నెడ రైవతటి మా,లనికం బెం గీడువడు నలజ్జత నది వా,సినయపుడ మఱచి కుజనుఁడు,దనుఁ బట్టపురాజుగాఁగఁ దలఁచు మన మునన్. కేయూర. ౩. ౨౮. (కీడువడు:-తక్కువ యని యనుకొను అని భావము.)

క...భీమునకు నం,దొఱుఁ గీడ్పడఁ దొడఁగి రుద్ధతులు రాజసుతుల్. భార. ఆది. ౫.౧౬౪.

౨. వశమగు, లొంగు.

(భగవద్వర్ణన) మ...కాలంబుఁ గర్తంబు నా,తనికిం గీడ్వడియుండుఁ గావున నచింత్యంబుల్ తదాకారముల్. హరి. ఉ. ౯. ౯౨.

౩. దైన్యమునొందు.

సీ. మనమున భీష్ముఁ డిట్లని వితర్కించుఁ బాండవుల నాయొక్కవింటన కడంగి, గెలువనే వీరికిఁ గృష్ణుండు ప్రాపు గాకున్న నింకది యట్టు లుండనిమ్ము, కృష్ణుఁ దోడుగఁ గొని కీడ్పడి వీరలు వచ్చినఁ జెప్పితి వధవిధంబు. భార. భీష్మ. ౩. ౩౯౬.

౪. అణఁగు, డాఁగు.

ఉ. బాహులచాయయున్ గమనభంగియు నర్జునునట్ల దీన సం,దేహము లే దితండు తనతేజము డాఁపఁగ మత్స్యభూమిభృ,ద్గేహమునందుఁ బేడి యనఁ గీడ్పడి యుండెనొ కాక యీకురు,వ్యూహముతోడికయ్యమున కొండొకరుం డిటు లొంటి వచ్చునే. భార. విరా. ౪. ౭౬.

౫. ఓడు, పరాజితుఁడగు.

సీ. ఉమగోమరాజితో నొరసి కీడ్పడినచందమున భూపాలులు తలలు వంప. వరాహ. ౬. ౪౬.

౬. చిన్నఁబోవు.

క. నకులసహదేవనయశా,స్త్రకళావేదిత్వమునకు జను లనురాగా,ధికులై మిమ్ముం గొనియా,టకు నాతఁడు మనసు గీడ్పడం జింతిల్లున్. భార. శాం. ౧. ౧౭.

౭. క్రుంగు.

చ. కినిసితి నేని యిద్ధరణిఁ గీడ్పడఁ ద్రొక్కుదు నంఘ్రులన్ దివం,బును దిశలుం బగుల్తు... హరి. పూ. ౫. ౯౦.

౮. చచ్చు, నశించు.

శా. స్వర్ఘంటాపథసీమ నిల్చి యమరుల్ సంతోష మందన్ మహో,నిర్ఘాతోగ్రరఘూత్తమాస్త్రనిహతి న్నికేటికిన్ గీడ్వడన్, దీర్ఘక్రోధము మాని మానిని ధరిత్రీపుత్రి నిమ్మా...రామా. ౭. ౨౦౩.

కీడుప(డ్ప)ఱు(ఱ)చు. స. క్రి. (√ కీడుపడు) కీడుపడఁజేయు.

(లొంగఁదీయు.)

గీ.అట్లు వచ్చునాగడఁ గని యచటియోధు,లలికితమతమమీఁదన యడరు ననియుఁ, దలఁచి యొదిఁగిరి రారాజుఁ దలఁపరైరి,ప్రాణభయమెట్టివారిఁ గీడ్పఱుపకున్నె. భార. భీష్మ. ౩. ౫౮.

(పోఁగొట్టు.)

ద్వి. తెరువులు దొలఁగించి ధృతులు గీడ్పఱచి. ద్వి. హరిశ్చ. పూ. ౧౬౬౦ పం.

సీ. పట్టెనామంబుఁ గీడ్వఱచి నూతనవిభూతిని
త్రిపుండ్రంబులు దీర్పవచ్చు. శుక.౩.౭౯.
(ఇట 'తుడిచివేయు' అని భావము.)

(అణఁచు, అణఁగఁద్రొక్కు.)

క. వెఱపింపఁ బోయి వెఱచిన, తెఱఁగునఁ దా
వేఁడికొనఁ బలి స్వెనుకొనియెం, దెఱప తన
యల్క కడుఁ గీడ్వఱచి విజృంభించువిరహ
పరితాపము చేతన్. ప్రభా. ౫. ౧౪౨.

క. శరనిధనినాదనిభ మగు,పురఘోషము గీడుప
ఱిచి పొలుపుగఁ గడు న,ప్పురవరమునను మ
హీసుర, వరవేదాధ్యయనరవ మవారిత మ
య్యెన్. భార.ఆది.౭.౬౫.(ప్రాఁత ప్రతిపా.)

(-స్త్రీని- చెఱచు.)

చ. చెఱగొనిపోయి యాత్మపురిఁ జేర్చి దశాననుఁ
డేసరేఁగి కీ,డ్పఱచినసీతఁ దెచ్చుకొని భా
వజు త్రిక్కుల కౌగ్గి యొగ్గుసి,గ్గెఱుఁగక కూ
డినాఁ డినకులేశ్వరుఁ డక్కట క్షత్త్రధర్మ
ముల్, మఱచెనో యంచు నన్నుఁ బ్రజ మా
టికి దూఱెడు నేమి దెల్పుదున్. ఉ. రా.
౬. ౨౧౦.

కీడుపా(డ్పా)టు. వి. (√కీడుపడు) కీడుపడుట.

(తక్కువతనము, హైన్యము.)

క. మేలొనరింపఁగ దొరకొను,మేలిమి గలచా
య కీడు మెయికొని చేయున్, లోలత్వరహి
త చాయకుఁ,జాలం గీడ్పాటు వొలయుచం
దము వచ్చున్. భార. శాం. ౫. ౪౧౫.

(కష్టము, శ్రమము.)

చ.ఇది గడుముద్దరాలు పను లేమియుఁ జేయఁగ
నేర దంతయున్,మృదు వొకకీడుపాటునకు
మేకొనఁ జాలదు...భార. విరా. ౧. ౧౦౩.

(ఓటు, అపజయము.)

క. దనుజులకు మేలు చేయును, ననిమిషులకుఁ గీ
డుపాటు నగుచుండుట న్నెమ్మనమున నూ
హించి తలఁకి,ధనదుండు దొలంగె నా ఘతతి
యుం దానున్. హరి. ఉ. ౧౦. ౧౪౬. (మే
లు+చే+ఉను=గెలుపును.)

(చేటు, హాని.)

మ. క్రియ గోల్పోయి తపంబు పెద్దఱికమున్ గీ
డ్పాటునం బొంది యన్యాయముం గంది క
లంగి ... నిన్ భక్తైకరక్షాస్ఫుర,ద్దయు దేవే
శు నుపాశ్రయించితిమి...హరి.ఉ.౪.౭౦.

(దైన్యము.)

సీ. ఎలుఁగు గద్గదికఁ దొట్రిల నేడ్చి విడు మని
ప్రార్థించు మాటఁ గీడ్పాటు దోఁప. భార.వి
రా. ౪. ౭౦.

(పరాభవము, అవమానము.)

శా. గంగానందనుఁ డాది గాఁగఁ గురుసంఘం
బెల్ల సంగ్రామధా,త్రిం గూలెం బలియు
క్కరుండుఁ బటుకాంతేయప్రతాపంబుపే,
ర్మిం గీడ్పాటున కోర్చి పాఱె విధి నామేఁ
బ్రాణముల్ నిల్పె...భార. శల్య. ౨. ౨౧.

(అశుభము.)

గీ. చేటు చేట్పాటు గీడ్పాటు చెట్ట కీడు, నేగి
చెడిది సిలుగు నాఁగఁ జెలఁగు నశుభ,ము...
ఆం. భా. ౧. ౯౯.

కీడేరము. సం. వి. అ. పుం. తండులీయశాకము, చి
ఱ్ఱికూరాకు.

కీడ్పె(డువె)ట్టు. స. క్రి. (కీడు+పెట్టు) = కీడ్ప
ఱుచు.

(తక్కువఁజేయు, అధఃకరించు)

సీ. విక్రమక్రమమున విప్పచ్చుతోఁ బ్రతివెట్టి
న బలిమిఁ గీడ్వెట్టువాఁడు. దశకు. ౧. ౬౫.

కీత. విశే. (క. కీతు=చిన్నముక్క.)తక్కువ,నికృ
ష్టము. (ఉదా:-కీతనేల, కీతకుంచము.)

కీదృక్కు. సం. విశే. (శ్) ఎటువంటిది.

కీదృశము. సం.విశే. (అ.ఈ.అ.)=కీదృక్కు.

కీనము. సం.వి.అ.న. మాంసము. (వై.ని.)

కీనాశము. సం. వి. అ. పుం. ౧. వానరము, కోఁతి. ౨. అగ్ని.

కీనాశుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కర్షకుఁడు, దున్నెడువాఁడు. ౨. పిసినిగొట్టు, లోభి. ౩. భృతకుఁడు, కూలివాఁడు. (శే. ని.) ౪. రహస్యముగాఁ జంపెడువాఁడు. ౫. కృతఘ్నుఁడు. ౬. క్షుద్రుఁడు. వి. అ. పుం. ౧. రాక్షసుఁడు. ౨. యముఁడు.

కీరకము. సం. వి. అ. పుం. ౧. వృక్షవిశేషము. ౨. చిలుకపిల్ల.

కీరకుఁడు. సం. వి. అ. పుం. క్షపణకుఁడు, బౌద్ధసన్న్యాసి. (విల్యమ్సు.)

కీరము. సం. వి. అ. పుం. చిలుక. బ. కాశ్మీరదేశము.

కీరితి. వి. (సం. కీర్తిః.) యశము.

సీ. ఎవనికీరితి కుభృద్ధవకుభృద్ధరబుధకరిసైంధవస
మిద్ధహరిణరుచిర, ము...హంస. ౧. ౧౫.

కీరేష్టము. సం. వి. అ. పుం - చిలుకలకుఁ బ్రియమైనది - ౧. మామిడి ♣. ౨. అక్షోటవృక్షము, కొండగోఁగు ♣. ౩. జలమధూకము, నీటియిప్ప ♣.

కీర్ణము. సం. విణ. (అ. ఆ. అ) ౧. ఆచ్ఛన్నము, కప్పఁబడినది. ౨. విక్షిప్తము, చిమ్మఁబడినది. ౩. హింసితము, నొప్పింపఁబడినది. ౪. చెదరినది.

కీర్ణి. సం. వి. ఇ. స్త్రీ. ౧. విక్షేపము, చిమ్ముట. ౨. చెదరుట. ౩. కప్పుట. ౪. హింసించుట.

కీర్తకుఁడు. సం. విణ. (అ. త్రికా. అ.) కీర్తించువాఁడు.

కీర్తన. సం. వి. ఆ. స్త్రీ. ౧. కథనము, చెప్పుట. ౨. పొగడిక. ౩. యశస్సు, కీర్తి.

కీర్తనము. సం. వి. అ. న. ౧. కథనము, చెప్పుట. ౨. స్తుతి, పొగడిక.

కీర్తనీయము. సం. విణ. (అ. ఆ. అ.) కీర్తింపఁదగినది.

కీర్తయత్. సం. శత్రు. కీర్తించుచున్న.

కీర్తయిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ)=కీర్తకుఁడు.

కీర్తి. సం. వి. ఇ. స్త్రీ. ౧. ఖ్యాతి. ౨. ప్రసాదము, అనుగ్రహము. ౩. నైర్మల్యము, తేట. ౪. కర్దమము, బురద. ౫. విస్తారము, విరివి. ౬. దీప్తి, జిగి. ౭. ధ్వని. ౮. కథనము, చెప్పుట.

కీర్తించు. సం. స. క్రి. స్తుతించు, పొగడు.

గీ. చెలులు పగతురు నెవ్వని చెలితనంబు, కలిత
నంబుఁ గీర్తింతురు కడఁగి యెపుడు, నట్టిపు
త్రునిచే సుగుణాఢ్యులార, పుత్రవంతుఁడు
వాఁ డెంపుఁ బొందుఁ దండ్రి. మార్క. ౨.
౨౬౮.

కీర్తితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. చెప్పఁబడినది. ౨. స్తుతింపఁబడినది. ౩. ఖ్యాతము, ఖ్యాతినొందినది.

కీర్తితవ్యము. సం=కీర్తనీయము.

కీర్తిభాక్కు-(జుఁడు). సం. విణ. (జ్). ఖ్యాతినొందినవాఁడు. వి. జ్. పుం. ద్రోణుఁడు. (కల్ప)

కీర్తిశేషము. సం. విణ. (అ. ఆ. అ)-కీర్తియే శేషముగా కలది-మరణించినది. వి. అ. పుం. మరణము. (కల్ప.)

కీర్త్యమానుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) కీర్తింపఁబడుచున్నాఁడు.

కీర్త్యము. సం=కీర్తనీయము.

కీర్యమాణము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. చిమ్మఁబడుచున్నది. ౨. హింసింపఁబడుచున్నది.

కీల. సం. వి. ఆ. స్త్రీ=కీలము.

కీలక. సం. వి. అ. పుం. ప్రభవాదిసంవత్సరములలో నొకటి.

కీలకము. వి. కీలు, మర్మము. (శర, వా)

కీలకము. సం.వి.అ.పుం. ౧. స్తంభము. ౨. పసులఁగట్టెడుకొయ్య, గుంజ. ౩. విస్ఫోటము, పొక్కు. (వై.ని.) ౪. మంత్రాంగములలో నొకటి. (మంత్రాంగములు మూఁడు:- బీజము, శక్తి, కీలకము.) ౫. చీల.

కీలకుఁడు. సం. విణ. (అ.లికా.అ.) కీలించువాఁడు.

కీలత్. సం. శత్రు. కీలించుచున్న.

కీలనము. సం.వి.అ.న. కీలించుట.

కీలనీయము. సం=కీలితవ్యము.

కీలము. సం.వి.అ.పుం. ౧. మంట, అగ్నిశిఖ. ౨. కఫోణి, మోఁచేయి. ౩. మేకు, గసిక, శంకువు. ౪. స్తంభము. ౫. లేశము. ౬. బాహువు, చేయి.

కీలరము=కీలారము.

సీ. అమరారి తన పేరియమ్ములు వెట్టించి సురధేనుసమితిఁ గీలరముసేసె. కు. సం. ౪. ౩౬౭.

(కీలరము చేయు=మందగాఁ జేయు.)

కీలరి. విణ. (కీలు+అరి) కీలెఱిఁగినవాఁడు (శ.ర.)

కీలరు=కీలారము.

ద్వి. కీలరుఁ బొడగాంచి కినియుచు దొడ్డి, పలుగాఁడి నిడి... బస.పు. ౭. ౮౧౫ పం.

కీలరువాఁడు=కీలారి, పసులకాపరి.

ద్వి. ఏలేసు కేశయ్య కీలరువాఁడో, మోళిగమారయ్య మూలబండరువొ. పండితా. పురా. ౧౫౬ పొ.

కీలారము=కిలారము. వి. (సం. కీలాలః=పసువు. క. కీలార.) పసువులమంద.

గీ. నాటె మందారతరువులు తోఁటలందు, వలఁతిసురభులఁ గీలారములకు నిచ్చె. భీమ. ౫. ౮౭.

క. ఆరా జొకనాఁడు డాకీ,లారముపసిఁ జూడవచ్చి లావణ్యతను, శ్రీరుచుల నొప్పి సింహకి, శోరము క్రియ నున్న క్రేపుఁ జూచి ముదమునన్. భోజరా. ౬. ౩౧౩.

జ: కీలారి.

కీలారి=కిలారి. వి. (కీలారము+ఇ) గొల్లవాఁడు.

సీ. ... గోపాలకుం డొప్ప గొల్లవాఁడు, గొల్లఁడు కీలారి గొల్ల కిలారి పసులకాపరి యనంగఁ జెలఁగుచుండు. ఆం. భా. ౨. ౨౬౧.

క. కీలారితనమునకు నేఁ, జాలుదు నని కొలిచి మత్స్యజనపాలుకడన్, మే లగునడవడిఁ దంత్రీ, పాలుం డను పేరితోడఁ బరఁగుదు నధిపా. భార. విరా. ౧. ౧౦౦.

సీ. కీలార్లు పెరుఁగునుం బాలు మందలనుండి వడి రేపు మాపుఁ గావడులఁ దేర. చంద్ర. ౨. ౧౧౫.

కీలాలజము. సం. వి. అ. న. మాంసము.

కీలాలపుఁడు. సం. వి. అ. పుం- రక్తముత్రాగువాఁడు- రాక్షసుఁడు.

కీలాలము. సం.వి.అ.పుం. పసువు. (కల్ప). న. ౧. నెత్తురు. ౨. నీళ్లు. ౩. అన్నము. ౪. అమృతము. (కే.ని.)

కీలి. సం. విణ. (న్. నీ. న్.) కీలించువాఁడు.

కీలించు. సం. స. క్రి. (ఇది 'కీల' అను సంస్కృతధాతువునుబట్టి తత్సమముగా గ్రహింపఁబడెను. కాని ఆం. భా. యయాతి. గ్రంథములలో నుండుటఁ బట్టి తెలుఁగుగా కూడ కనఁబడుచున్నది.) ౧. తగిలించు. (శ. ర.) ౨. పట్టుకొను.

వ. కుఱ్ఱకుమారయుగళంబును... గళనిగళనియమితంబుగఁ గేలఁ గీలించి... పాండు. ౩. ౮౯.

౩. కదియఁబట్టు, దగ్గఱగాఁ జేర్చు.

మ. కటిచేలంబు బిగించి పింఛమునఁ జక్కఁ గొప్పు బంధించి దోః, స్తటసంస్ఫాలన మాచరించి చరణద్వంద్వంబుఁ గీలించి తత్కుటశాఖాగ్రముమీఁదనుండి యుఱికెన్ గోపాల

సింహంబు ది,క్తటముల్ మ్రోయ ప్రాదంబులో గుభగుభధ్వానం బనూనంబుగన్. భాగ. ౧౦ పూ. ౬౩౭.

౪. ఘటిల్లఁజేయు, కూర్చు; పెట్టు.

సీ...కమ్మచెంగలువవిరుల,తో మాలె లలకలు దువ్వి...గీ...ధమ్మిల్లవలయంబునడుగునందుఁ, గొంతసే పర్థిఁ గీలించి...ఆము. ౫. ౩౮.

సీ. ముత్యాలపేరులు మొగపుఁదీఁగెయు బన్నసరములు గీలించె జాణ యోర్తు. యయా. ౪. ౯౦.

సీ. కేళియం దనురక్తిఁ గీలించుఁ గూర్మినెచ్చెలికత్తె యనఁగ నేలలితగాత్రి. చం. రా. ౬. ౧౦.

గీ. పెట్టెఁ గీలించె నాఁగను వెలయుచుండు,నుంచె ననుపల్కు నకు...ఆం. భా. ౩. ౧౩౦.

క. ఆలలన యొక్కదినమునఁ, దాలవనంబునకుఁ బోవఁ దమకించి తలం,గీలించె మధుఘటము తన, నీలాలకబంధమునకు నెఱపుగ నెసఁగన్. సురా. ౩౩.

కీలిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ)=కీలకుఁడు.

కీలితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. బద్ధము, కట్టఁబడినది. ౨. మేకు గొట్టి బిగింపఁబడినది; జాతకీలము, మేకులు గలది. ౩. శూలప్రోతము, కొఱ్ఱవేయఁబడినది. ౪. స్థాపితము, నాటఁబడినది. (స్తంభాది) వి. అ. న. బంధము.

కీలితవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) కీలింపఁదగినది.

కీలు. వి. (క. కీలు. ద. కీల్.) ౧. సంధి, అతుకు; మర్మస్థానము.

ఉదా: వానికి కీళ్లు పడిపోయినవి. ఇది కీళ్లనొప్పులకు మంచిమందు.

సీ. సడలుఛత్త్రములు కీలెడలుగాత్రములు మ్రగ్గెడుకరములు తునిఁగెడుశిరములు. ఉ. రా. ౪. ౩౩౨.

ద్వి. కీళ్లెల్లఁ దప్పి మ్రగ్గినరథంబులును. రం. రా. ౪౨౨ పా. ౬ పం.

సీ. తేరిని మావులఁ దగటార్చి మఱియును నెతేఁ గీలు నో నేయ ... అచ్చ. రా. యు. ౩౧౭.

౨. కీలకము, గుట్టు, కిటుకు, మర్మము.

వ. ఒక్కశాఖాగ్రంబు రెండుగాఁ జీరివైచి వాని నట్ల చీరి చంపు మని సంజ్ఞగాఁ జూపిన నతండు నాకీలు దెలిసి యవక్రపరాక్రముండై మాగధుం బడఁ ద్రొచి... భాగ. ౧౦ ఉ. ౭౪౨.

క. లోకంబున నాకీటం, బాకైటభవైరి యొల్ల యాత్మలకు నఖిల,ప్రాకాంక్ష యొక్క చందమ, యీకీ లెఱుఁగంగ వలదె హృదయములోనన్. నైష. ౩. ౧౩౯.

౩. కపటచేష్ట.

సీ....కన్ననఁ గీలనఁ గపటచేష్ట. ఆం. శే. ౫౫.

ఉ. కీలెఱుఁగున్ ఘటించి పరికింపక పందుకయుండి పల్కె యా,త్రాలసదుర్విచారులము రాత్రి జనించిన నేఁడు తావకీ,నాలయమందు మే మిది సుఖాప్తిని సుప్తి యొనర్చి రేపుషః,కాలమునందుఁ బోయెదము కారుణికోత్తమ పండనీయవే. హంస. ౪. ౨౩౪. (కీలెఱుఁగు=కృత్రిమస్వరము.)

౪. శీల.

క. మనపెద్దతోఁటలోనికిఁ, జని యయ్యెడ మెలఁగఁ గీలు జరిగిన నచ్చో,టన పడియె నొక్కయందియ. దశకు. ౧౦. ౧౫౯, ౧౬౩.

౫. మర.

మ. ఒకమాణిక్యపుబొమ్మ యొట్టివగకీలో జాఘవాజాలవ,ల్లిక బాగాల్ కపురంపుటాకుమడుపుల్...అందీయ నతండు... కైకొనియె ...విజ. వి. ౧. ౧౦౬.

౬. ఉపాయము.

క. విని నృపకన్యారత్నము, తనమదిఁ దలపోసి

చూచి దానికి నొకకీల్, గనియెను బుద్ధిచతుర్గుణ, మనుట సతులయందు నిశ్చితార్థమనంగన్. భోజరా. ౯. ౧౦౩.

క. లాలనము సేయుచుం దన, యాలయమున కెత్తికొని రయంబునఁ జని యే, కీలున నెవ్వరు నెఱుఁగం, జాలనియెడ డాఁచి దుఃఖోద్భవనుండెన్. కేయూర. ౩. ౧౭౮.

౬. రీతి, విధము.

ఉ. కిన్నరకంఠి యొట్టిడినకీలునఁ గాశిపురంబునందు భి, క్షాన్నము లేదు నీయడుగులాన నిజంబుగ విన్నవించెదన్. కాశీ. ౬. ౧౬౮.

౭. ముడి.

(కృష్ణుఁడు) గీ. ఒకత వలువకీ లెడలించి యొత్తకడకుఁ, గొనుచుఁ బోయి యుల్లాస మింపారఁ గొఱలు. హరి. పూ. ౭. ౩౧.

౮. మ్రానులోనగువానిపై పూసెడియొకానొక ద్రవద్రవ్యము.

ఉదా: తాటిపట్టెలకు కీలుపూసినారా. (శ. ర.)

జ: కీలరి, కీలుఁగొప్పు, కీలుకత్తి, కీలుకాఁడు, కీలుకొను, కీలుకొలుపు, కీలుగంటు, కీలుచు, కీలుజడ, కీలుటోడ, కీలుబొమ్మ, కీలుబొమ్మరము, కీలుముడి.

కీలుఁగొ(గ్గొ)ప్పు. వి. (కీలు+కొప్పు) కేశబంధవిశేషము.

సీ. కీలుఁగొప్పు... నైష. ౭. ౧౧౨.

గీ. శ్రవణకహ్లారముకుళంబు జాఱకుండ, విరులకీల్గొప్పు వదిలి కై పెక్కకుండ, నెత్తె శృంగారకందుకం బెత్తినట్లు, కైటభారాతి మందరక్ష్మాధరంబు. హర. ౯. ౪౫.

సీ. సొగసుగాఁ బూదండ చొన్పినకీల్గొప్పు జాఱఁగా నొకచేత సరదుకొనుచు. వీథి. ౨౫.

కీలుకత్తి. వి. (కీలు+కత్తి) మరకత్తి, మడతకత్తి. (గ్రా.)

కీలుకాఁడు. వి. (√కీలు) మర త్రిప్పువాఁడు.

సీ. కీలుకాఁ డెడలింపఁ గడసినబొమ్మలకై వడిఁ బటుతురంగవ్రజంబు. గీ. వికటముగఁ ద్రెళ్లె... భార. ద్రో. ౩. ౯౨.

కీలుకొ(ల్కొ)ను. అ. క్రి. (కీలు+కొను) ౧. తగులుకొను, చిక్కుకొను, అంటియుండు.

క. తోలు దిగవిడిచి నాగము, లీలఁ బొలుచు మాడ్కిఁ గర్మలేపముఁ దనతోఁ, గీలుకొన నీక వెలుఁగు ని, రాలంబనబోధఘనుఁడు... భార. శాం. ౪. ౩౫౭.

(ఆదివరాహవర్ణనము.) సీ. ఖురపుటంబునఁ గీలుకొని మేరుధరంబు మువ్వలోపలిజాతిమురువు వడయ. శివరా. ౧. ౯౧.

చ... చంచువునఁ గీల్కొనుచిల్వ ఖలీనమైతగన్. దశా. ౨. ౧౬౪.

౨. గ్రుచ్చుకొను, నాటు.

క. వాలికమెఱుంగుఁదూపులు, నాళీకాసనుఁడు గినుక నారాయణుపైఁ, గీలుకొనఁ జేసి యార్చెను... శివరా. ౧. ౭౯.

గీ. బాహ్యమునఁ గొంత కొంత యభ్యంతరమునఁ, గీలుకొని యున్నమదనబాణాళివోలె. నైష. ౯. ౫.

౩. కూడుకొను, అతుకుకొను, కలిసికొను.

ఆ. సత్యతపునివ్రేలు సమిధలతోఁ గూడఁ, దగినవిధము భస్మమెగయువిధము, ధరణిఁ బడ్డతునుక తనుదానె కీల్కొన్న, విధముఁ దెలియ విన్నవించుటయును. వరాహ. ౧౨. ౨౮.

౪. ముడివడు.

చ. జనితరతిత్వరం జెలులసన్నిధిఁ బయ్యెద యంటుభర్తపైఁ, గినిసి యదల్పుమై బొమలు గీల్కొనఁ జేసి... కవిక. ౪. ౧౬౯.

౫. ఒప్పు; ఉండు.

క. వైతాళికులప్పుడు మృదు, గీతామృతవచనరచన గీలుకొన యశో, దాతనయు మేల్కొ

ఉపఁ బ్రా,భాతికరమణీయరాగఫణితులు సెలఁగెన్. పారి. ౨. ౫౪.

గీ. మొలకచిగురులు మొగ్గలు పూలు తేనె,పింది
యల్ గాయలు ఫలంబు లెందు వనులఁ,గీలు
కొనెఁ బికభృంగముల్ కీరతతులు, మొద
లుగాఁ గల్గుద్విజరాజి ముదముఁ జెంద. ఇందు. ౨. ౪౧.

గీ. నృపతిచేతికి మీఁదుగా నెలఁతచేయి, గీలు
కొనఁజేసె నొకపేరఁటాలపడఁతి. నైష. ౬. ౮౦, ౭. ౧౭౧.

కీలుకొ(ల్కొ)లుపు. స. క్రి. (√ కీలుకొను). కీలుకొనఁజేయు.

౧. లగ్నముచేయు, తగులుకొనఁజేయు; బంధించు.

శా. ...కౌతుకపరీతాలోకజాలంబులన్, బాలా
రత్నము కీలుకొల్పె ముద మొప్పన్ విశ్వ
భూపాలుపై. కావ్యా. ౪. ౫౭.

చ. కలికి యొకర్తు...కటిఁ బూని మేఖలా,వలయ
ము గీలుకొల్ప మఱవన్ ... రామా. ౪. ౧౪౯.

౨. నాటుకొనఁజేయు.

క. వాలికతూపులు మేనం,గీలుకొలిపి నొంప...
భార. కర్ణ. ౨. ౨౪౨. జై. భా. ౫. ౧౯౦.

౩. పెట్టు; ఘటించు, కూర్చు.

గీ. ఒకతె ముంగరముత్తె మీ నొక్కయతివ,
యందుకొని కేలికెంజాయ నరుణమైనఁ,
గాంచి దాడిమబీజశంకను గరాగ్ర,కేళికా
కీరముఖమునఁగీలుకొల్పె. రామా. ౪. ౧౪౮.

సీ. కీలుగంటిది యేల పోలఁగా నునుఁగొప్పుఁ గీ
ల్కొల్పుకొ మ్మంచు గీజాపోరు. శుక. ౨. ౪౫౬. నైష. ౫. ౨౪.

౪. నిలుపు.

గీ. అతనివామాంకమున రతి నావహించి, మ్రోల
నుడురాజు ఋతురాజుఁ గీలుకొల్పి. వసు. ౩. ౧౬౮.

చ. గురువుల నాత్మఁ గీల్కొలిపి ఘోరతపోని
యమానుషక్తుఁడై...వరాహ. ౭. ౮౫.

౫. తాల్చు, వహించు.

సీ. పసిడిదిండి మెకపురక్కసితోలు మొలఁ జుట్టి
కేల ముమ్మొనవాలు గీలుకొలిపి. నీలా. ౧. ౧౩.

వ. త్రిశూలంబు కేలం గీలుకొల్పి. భీమ. ౫. ౯.

౬. అమర్చు.

సీ. నీలికాసెలమీఁదఁ గీలుకొల్పినయట్టి సెలవం
క కత్తులతళుకు లెసఁగ. చిత్ర. భా. ౩. ౧౨౯. చం. రా. ౬. ౩.

౭. కలిగించు.

శా. కీ డొక్కింతయుఁ జెందనీక ప్రియముల్ గీ
ల్కొల్పుచున్ వచ్చెదన్...హరి. పూ. ౭. ౨౪౦.

క. హల్లాచేయుము బొబ్బిలి, కిల్లా తజ్జయము
నీకుఁ గీల్కొల్పుదు...రంగా. ౨. ౫౪.

కీలుగం(ల్గం)టు. వి. (√ కీలు). కేశబంధవిశేషము, దూముడి, జాఱుముడి.

చ...కేశపా,శముఁ దడియొత్తికొంచుఁ గటిసం
ధి నటింపఁగఁ గీలుగంటు లం,పముగ నమర్చి
...కాశ. ౪. ౧౧౯.

సీ. వాల్గంటి కీల్గంటు వైచి వచ్చినచెల్వ జడ య
ల్లుకొనునాఁటిసౌరు జౌరు. విజ. వి. ౩. ౧౩. ఆం. భా. ౨. ౧౪౫.

కీలుమే(ల్చె). స. క్రి. (√కీలు)=కీలించే.
(ధరించు, తాల్చు.)

(సిద్ధునివర్ణన) సీ. చిఱుతకెంజడలఁ గీల్చినజాతి
పటికంబు గళమున రుద్రాక్షకంఠమాల. వేం. పంచ. ౪. ౧౦౧.

ద్వి. అసమానవదనచంద్రాంకురం బనఁగఁ, బసని
ముత్తియపుఁబావట చేయు గీల్చి. ద్వి. పరమ. ౫. ౪౨౮ పా.

కీలుజే(ల్జే)డ. వి. (√కీలు) స్త్రీలు వేసికొనునొకవిధమైనజడ.

చ...నీదుహృదయేశుఁడు వచ్చె నటంచు విన్న నెక్కుడు నెన రొందఁ గీలుజడఁ గోసి నివాళి యొనర్పుము...శుక. ౨. ౨౩౨.

సీ...సత్యకీల్జడకుఁ బూసరులు చుట్టి. ఉ. రా. ౧. ౪౪.

కీలుటోడ. వి. (√కీలు). యంత్రములచే నడిచెడి పడవ, నౌకావిశేషము.

వ...తురంగంబులు తరంగంబులుగా ... పల్లకీలు కీలుటోడలుగాఁ బాలసముద్రంబు...తరలివచ్చినట్లుండె. మృ.వి. ౩. ౪౩, ౩౭ పా.

కీలుపడు. అ. క్రి. తగులు. (చూ. కీలుపఱచు-శ. ర.)

కీలుపఱ(ఱు)చు. స. క్రి. తగులఁజేయు.

గీ...యౌవనలీలావిలాసహాస, హేలనాదులఁ జిత్తంబు గీలుపఱచి. భాగ.౫. ౧. ఆ. (శ.ర.)

కీలుబొ(ల్బొ)మ్మ. వి. (√కీలు.) మరబొమ్మ, జంత్రపుబొమ్మ.

చ. తెలిమగటాలకంబములఁ దీరినబంగరుకీలుబొమ్మ. ఉ. రా. ౧. ౩౧౭.

(రుక్మిణీవర్ణన.) సీ. హరినీలమణిమనోహరమందిర స్తంభముల వినోదించుకీల్బొమ్మవోలె. ఉ. హరి. ౨. ౭౩.

కీలుబొ(ల్బొ)మ్మరము. వి. (√కీలు.) మరబొంగరము.

సీ. కీల్బొమ్మరము జాలె గిఱ్ఱునఁ ద్రిమ్మరుతెఱఁగున...ప్రబంధ. ౧౦౯, ౧౧౧.

కీలుము(ల్ము)డి. వి. (√కీలు.) కీలుగంటు, జాలుముడి.

సీ...కేశబంధము వేళ్లు కీల్ముడి క్రొమ్ముడి కీలుగంటు. గీ. నూనెముడి వెన్నుగంటన...సాం. ని. మాన. ౧౪.

కీల్యమానము. సం. విశ. (అ. ఆ. అ.) కీలింపఁబడుచున్నది.

కీల్యము. సం=కీలితవ్యము.

కీశపర్ణము. సం. వి. అ. పుం. అపామార్గము, ఉత్తరేను [illegible].

కీశపర్ణి. సం. వి. ఈ. స్త్రీ=కీశపర్ణము.

కీశము. సం. విశ. (అ. ఆ. అ.) నగ్నము, దిసమొలది. వి. అ. పుం. కోఁతి.

కీశవల్లి. సం=కీశపర్ణి.

కీశుఁడు. సం. వి. అ. పుం. సూర్యుఁడు.

కీస. విశ. (క. కీసు.) తక్కువ, అల్పము.

ఉదా: కీసయరఁటి, కీసపాలు.

అవ్య. కొంచెము, కించిత్తు.

గీ. రత్నపుర మని గల దొకరాజధాని, కిన్నరాధీశు నగరికిఁ గీస వెలితి. శివరా. ౨. ౩.

గీ...సంధ్య వార్వనిబ్రాహ్మణుండు, కీస తక్కువ శూద్రుండు కేవలంబు. కాశీ. ౫. ౨౧౪. రామా. ౩. ౧౩౮.

కీసర వి. తిత్తి లోనగువానిలోపలిపొర. (శ. ర.)

చ. ముదుకరుమాలుగుడ్డ భుజమూలమునం గడితంబు మీఁదఁ బ్రాఁ, తది యగుదుప్పటంబు మొలఁ ద్రాసును గీసర యుండుతిత్తి సన్నది నెలవంకనామము...హంస. ౪. ౧౫౬.

విశ. అల్పము. (ఉదా: కీసరపాలు, మొ-శ.ర.)

కు

కు=కి.౧.(చూ.)సంబంధసామాన్యమును దెలుపును. (ఈయర్థమున క్రియతో నన్వయ ముండదు.)

శా. నాకుం దమ్ముఁడు మీకు నెచ్చెలి ... హిరణ్యాక్షుండు... భాగ. ౭. ౩౦. (నాకు=నాయొక్క.)

౨. సంబంధవిశేషమును దెలుపును.

(క) స్వస్వామిభావసంబంధము.

ఉదా: నాకు పదివేలరథము లున్నవి.

(చ) అవయవావయవిభావసంబంధము.

ఉదా: అండజమునకు పక్షములు రెండు

(ట) జన్యజనకభావసంబంధము

ఉ. ధన్యుల కాసుభద్రకు శతక్రతుపుత్రున కు
ద్భవించె స,మ్మాన్యయశుండు పుత్రుఁ డభిమ
న్యుఁడు...భార. ఆది. ౭. ౨౨౪.

(త) ద్వితీయార్థకము.

చ. చిరముగ బ్రహ్మకుం దపము సేసి యనంతుఁ
డనంతధారణీ,భరగురుకార్యసక్తుఁ డయి...
భార. ఆది. ౨. ౧౨౭. (బ్రహ్మకు=బ్రహ్మను
గూర్చి, బ్రహ్మనుద్దేశించి)

(ప) తృతీయార్థకము.

క...ఆంధ్రకవితా,పితామహుఁడ వెవ్వ రీడు
పేర్కొన నీకున్. హనుచ. ౧. ౧౫. (నీకు=
నీతో.)

చ... దేవకీ,తనయుఁడు పారిజాతవసుధారుహ
ముం దనరాజధానికిం,గొని చనఁ బూని యా
తరువు కూఁకటివేళ్లకుఁ బెల్లగించి కై,కొని
బలమున్ జలంబు నొడఁగూడఁగఁ బోవఁగ
నున్నయత్తఱిన్. వి. పు. ౭. ౧౨౫. (వేళ్ల
కు=వేళ్లతోఁ గూడ)

క. శాంతనవుఁడు భీష్ముండు ప్ర,శాంతుఁడు ద
త్క్రతువు నూచి సంతుష్టుండై, యంతకత
నూజునకు ధృతి,మంతున కత్యంతధర్మమతి
కిట్లనియెన్. భార.సభా. ౨. ౩. (తనూజున
కు=తనూజునితో)

(వ్యవ) ఆచేను ఎండకు ఎండుచున్నది. (ఎండ
కు=ఎండచేత)

(గ) చతుర్థ్యర్థకము.

చ. కురువిభురాజసూయమునకున్ ధన మిచ్చిరి
రాజు లెల్ల...భార. సభా. ౧. ౨౯౨.(రాజ
సూయమునకు=రాజసూయమునిమిత్తము.)

సీ. జాతినిద్దంపువజ్రాలకమ్మలడాలు గండపాండి
మకుఁ గైదండ యొసఁగ. దశా. ౨. ౨౬౩.

(జ) పంచమ్యర్థకము.

క...నాక కాదీ,త్రిలోకముల కధికుఁ జూచి
తిమి యొకయెలుకున్.భార.ఆది.౫.౨౩౭.
(నాకు=నాకంటె.)

క. నన్ను మును పీవు గాచితి,నిన్నుం జెఱ కేను
బాపి నిలిపితి నాకై,మున్ను గలకరుణ మఱ
వక, మన్నింపుము నాకు నంతమానమ చా
లున్. కేయూర. ౪. ౧౧౬. (చెఱకు=చెఱ
నుండి)

(డ) సప్తమ్యర్థకము.

శా. ఈపాండిత్యము నీకుఁ దక్క మఱి యొందేఁ
గంటిమే...మనుచ. ౨. ౯౪. (నీకు=నీయం
దు.)

చ...కోమలి నీ కనురక్త...భార.ఆర.౨.౨౧౯.
(నీకు=నీయెడల)

(ద) పైని, మీఁద.

క. గొఱియలపిండునకుఁ గవియుకోల్పులి క్రియ
...భార. భీష్మ. ౧. ౨౭౯.

క. నీకడుపున జన్మించుట, నాకుం గొడుకయ్యె
నితఁడు నాసుతునకు సు,శ్లోకా యలుగంద
గునే,నీకు...భార. శాం. ౫. ౪౬౪.

(బ) మాఱుగా, బదులుగా.

చ. కనకము ధేనువుల్ మణినికాయము లిచ్చెద
నేవి యైనఁ ద,క్కును మది కిష్ట మైనయది
గోరుము గోవునకుం జేరి...భార. అను.
౨ ౪౨౭.

మఱికొన్ని ప్రయోగవిశేషములు.

ఇంతకును వాఁడు వచ్చెనఁ గదా పెండ్లి యగుట.

అంత కింత యైనది యింత కెంత కానున్నదో.

కు. సం. అవ్య.వృత్తియందు ఉండి పాపనిందాల్పా
ద్యర్థముల నిచ్చును.

ఉదా: కుజనుఁడు, కుతర్కము, కుగ్రామము, మొ.

అజాదిపదములకును రథవదశబ్దములకును సముదాయముచేత జాతి వాచ్యమగునపుడు తృణశబ్దమునకును ముందున్న దీనికి కదాదేశమువచ్చును.

ఉదా: కదశ్వము, కదుష్ణము, కద్రథము, కద్వదుఁడు, కత్తృణము, మొ.

సందర్భానుసారముగా నొకానొకప్పుడు దీనికి కాకవాదేశములును వచ్చును.

ఉదా: కాపురుషుఁడు, (చూ. కుపురుషుఁడు) కోష్ణము, కవోష్ణము, కాక్షము, కాపథము, మొ.

వి. ఉ. స్త్రీ. భూమి. (దీనికి తెలుఁగున వ్యస్త ప్రయోగము లేదు. ఉదా: కుజము, కుతలము, కుధరము, మొ.)

కుంక. వి. ౧. బాలవిధవ. (చి. ని, శ.ర - చూ. కుంకముండ.) ౨. విధవ.

ఆ. కాంత కుంక యైనఁ గానివులం బైనఁ, బాయ
లేక విటుఁడు భ్రమసి యుండు. వేమన. ౨.
౧౫౦. సాం. ని. మాన. ౩౪.

౩. నిందావాచకముగా నుపయోగింపఁబడును.

(వ్యవ) ఓరికుంకా నీవు నన్నేమి చేయఁగలవు. అప్పుత్తుకుంకలు అల్లరి చేయుచున్నారు.

జ: కుంకముండ.

కుంకటి=కూఁకటి. వి. ౧. జుట్టు. ౨. పిల్లజుట్టు. (శ. ర.)

విణ. ప్రధానము.

ఉదా: కుంకటివేరు. (శ. ర)

కుంకముండ. వి. (√కుంక.) బాల్యమునందే వైధవ్యము ప్రాప్తించిన స్త్రీ.

ఉత్సా. కన్నవారివంకవారిఁ గానఁ బ్రాణనా
థుఁడున్, మున్నె చచ్చె నేను కుంకముండ
నెట్టు లేఁగుదున్. వెం. పంచ. ౪. ౪౪.

కుంకుడు. వి. ఫేనిలము. (దీనికాయలతో తలరుద్దుకొందురు.)

సీ... కుంకుడన ఫేనిలసంజ్ఞ యా... ఆం. భా.
౨. ౪౪.

గీ. ... కుంకుడుపండులును వనంగఁ, బలపలని
పాండురాంబుదపంక్తు లమరె. ఆము. ౪.
౧౫౭.

జ: కుంకుఁడుబురుగు.

కుంకుడుఁబురుగు(పు). వి. (కుంకుడు + పురుగు) కుంకుడుకాయలకు పట్టెడు నొకానొకయెఱ్ఱని పురుగు.

కుంకుని. వి. = కుంకుమి. (వాచ)

కుంకుమ. వి. (సం. కుంకుమమ్. క. కుంకుమ. త. కుంకుమం.) ఘుసృణము, లేపద్రవ్యవిశేషము; బొట్టు పెట్టుకొను రాగద్రవ్యవిశేషము.

ఉ. గుబ్బలిపట్టిగబ్బివలిగుబ్బల జొబ్బిలుతావి
కుంకుమన్, గబ్బుకొనంగఁ జాలునెదఁ గప్పి
నబెబ్బులివన్నెపచ్చడం, బబ్బురమై తనర్పఁ
బ్రమథావలి యుబ్బుచు వెంట నంటఁగా, గి
బ్బనయూరితేజి దుమికించుచు వచ్చె మహే
శుఁ డత్తఱిన్. దశా. ౨. ౬౯.

చ. ఉరమున నున్నకుంకుమ మదుజ్జ్వలఘోషక
పాయువీక్షణ, స్ఫురదరుణాంశుపుంజ మని
పొంకిలి... వరస. ౨. ౧౩.

గీ... ఘుసృణంబు దనరుచుండుఁ, గుంకుమ య
నంగ... ఆం. భా. ౨. ౧౬౦.

మ. పురసౌధోన్నతకేతుపట్టనల వంశోజాలప
ద్మాప్తులం, దిగవై కప్పు దలిర్పఁ బద్మవదనల్
హేలాగతి న్నిత్తుఁడం, చు రవి స్తంకుమ నిం
పఁగా నరుణుఁడై చూపట్టెఁ గాదేని భా,
స్వరబింబంబునఁ గందు చెందునె గదా జా
బిల్లియందు న్వలెన్. చంద్రా. ౧. ౧౭.

(శ. ర. 'కుంకుము' అను ఉదంతరూపమును గ్రహించి యీపద్యము నుదాహరించెను. కాని యి

టి‘కుంకుమ’అనియూ ననవచ్చును.అదంత మనుటకు ఆం. భా. యూ, కుంకుమపువ్వు అనుపదమును నిర్ధారకములుగా నుండుటచే అదంతరూపమే గ్రహింపఁబడెను.)

జ: కుంకుమపువ్వు.

కుంకుమపూవు(పువ్వు). వి. (కుంకుమ+పువ్వు) కాశ్మీరజన్మము.

సీ. ... కుంకుమపూ వనఁ గుంకుమ మగు...ఆం. భా. ౨. ౧౬౧.

ఉ. సంకుమదంబుఁ గస్తురియుఁ జాఁదుఁ బటీరముఁ గప్పురంబునుం, గుంకుమపువ్వునుం బునుఁగు గొజ్జఁగనీరు...నైష. ౬. ౧౧.

వ. ... పగడపుఁగోళ్లపట్టెమంచంబులు వఱపు గలకుంకుమపూఁబఱపులు...దశా.౧.౧౪.

కుంకుమము. సం.వి.అ.న. కుంకుమపువ్వు!.

కుంకుమాద్రి. సం.వి. ఇ.పుం. కాశ్మీరదేశములో నుండునొకానొకపర్వతము.

కుంకుమి. సం. వి. ఈ. స్త్రీ-కుంకుమవర్ణము గలది-మహాజ్యోతిష్మతీలత, పెద్దమానేరుతీఁగ!.

కుంగు=క్రుంగు. అ. క్రి.వంగు;తగ్గు. (చూ.కుంచు)

జ: కుంగు.

కుంచత్. సం. శత్రు. వంగుచున్న.

కుంచనము. సం. వి. అ. న. ౧. సంకోచము, ముడుఁగుట; ముడుఁచుట. ౨. వంగుట; వంచుట. ౩. వక్రత్వము, వంకర. ౪. నేత్రరోగవిశేషము.

కుంచనీయము. సం=కుంచయితవ్యము.

కుంచఫల. సం.వి.ఆ.స్త్రీ. కూశ్మాండి, గుమ్మడి!.

కుంచెము. వి. (త.కుంజం) ప్రస్థము, నాలుగుమానికలప్రమాణము గలకొలతపాత్రము.

సీ. ప్రస్థనామంబుగాఁ బరఁగుఁ గుంచ మనంగ ... ఆం. భా. ౨. ౨౬౦.

క. విను మొకకుంచెఁడుధాన్యము, దన కాయితి గల్గునతఁడు దాని నొసఁగినన్,ధనకోటి గల్గువాఁ డర్థన మొసఁగిన నొక్కరూప తత్తత్ఫలముల్. భార. అను. ౫. ౨౧౧.

కుంచయత్. సం. శత్రు. వంచుచున్న.

కుంచయిత. సం. విశే. (ఋ. స్త్రీ. ఋ.) వంచువాఁడు.

కుంచయితవ్యము. సం. విశే. (అ. ఆ. అ.)వంపఁదగినది.

కుంచి. సం. వి. ఇ. పుం. అష్టముష్టిప్రమాణము, ఎనిమిదిపిడికిళ్లపరిమితి గలమానము.

కుంచిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. కుంచెకోల, బీగముతీసెడివంకరయినుపకమ్మి. ౨. గురిజ, గుంజ!. ౩. వంశశాఖ, వెదురుకొమ్మ. ౪. మహీలత, ఎఱ్ఱ. ౫. కృష్ణజీరకము, నల్లజీలకఱ్ఱ!. ౬. మెంథి, మెంతిచెట్టు.

కుంచిత. సం. విశే. (ఋ.స్త్రీ.ఋ.) వంగువాఁడు.

కుంచితము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. ముడిఁగింపఁబడినది.౨.ముడిఁగినది.౩.వక్రము,వంకరైనది. వి. అ. న. ౧. తగరపుష్పము, నందివర్ధనపుష్పము.

కుంచియ(చె). వి. (సం. గుచ్ఛః? క. కుంచ. త. కుంజం.) ౧. కుచ్చు.

గీ. పలికుంచెతలాటంబు పేరోజంబు,మణుల మొగముట్టు వన్ని సాహిణి యొకండు, కర్త యెదుటికిఁ గొనివచ్చె గంధవాహ, బాంధవం బగునొకమహాసైంధవంబు. మనుచ. ౪. ౨౪. (పేరోజములోని శ. ర. పా.)

వ... కొడమట్టువగుంపుకాలికొలందికి వ్రేలు లాలుకుంచెలు గీలించినగవ్వదండలగంటల నలంకరించి...ఆము. ౪. ౩౫.

౨. (సం. కుంచికా. ప్రా. కుంచి ఆ) చామరము; ఈఁగలుమున్నగువానిని తోలుకొనుసాధనము.

చ. అతులితభక్తిఁ బూర్వదిశయందు ననుగ్రహయజ్ఞవధూటి దాఁ, గుతుకము మీఱఁగాఁ

బసిఁడికుంచియ వైచుచుఁ గొల్వుసేయు... కళా. ౪. ౨౩౦.

ద్వి. పాలసుకై జాష్మనిపాలయుముక్షికలఁ, గుంచియతోఁ జోఁపుకొనుచు...ద్వి. హరిశ్చ. ఉ. ౧౩౪౯పం.

౩. గుత్తిగాఁ గట్టిననెమిలిపురికట్ట.

సీ. లావణ్యాలహరి కళానిధి కనకాంగి మదకురంగి మరాళి మణిశలాక, కాలంజి యడపంబు తాళవృంతము గిండి కుంచె పింజామరఁ గొంచు నడువ. రా. వి. ౨. ౬౩.

చ...తనకుంచెనుఁ గృష్ణమృగాజినంబునున్, బలుసుఖ వీచుచుం గలహబంధుఁడు నారదుఁ డాడె వేడుకన్. భార. సభా. ౨. ౩౧. దశా. ౨. ౨౬౦.

౪. సాలెవాఁడు పడుగు సరిచేయుసాధనము.

సీ. కుంచె మగ్గపుగుంజె నూటంబు పగ్గంబు పడఁకెట్రొక్కుడుపట్టె పలక దోనె. హంస. ౨. ౧౧.

సీ. అనువోసెడుదానిహస్తంబుకేలిని గుంచెవీసెడుదానికొమరు మిగుల. హంస. ౧. ౨౨౦.

సీ. ...కుంచిక తనయను గుంచె యనఁగ. ఆం. భా. ౨. ౨౯౬.

౫. చిత్రపుపులు వ్రాయుతూలిక. (శ. ర.)

౬. పచ్చెళ్లు పెట్టినవస్త్రము.

ద్వి. స్థిరచిత్రానందపరిచికఁ బోలుకుంచె, మణి మొక భుజమున మార్గ లయుంగ. విష్ణు. ఉ. ౫. ౨. (శ. ర.)

౭. గోడకు వెల్లవేయుట కుపయోగించుసాధనము, మట్టి. (శ. ర.)

౮. కుంచెకోల.

కుంచే=క్రుంచే. స. క్రి. (√కుంగు) కుంగఁజేయు. (వంచు) (తగ్గించు.)

ఉ. కొంచెముగా నిజాంగకము కుంచి ధరిత్రికి నంతయంత లం,ఘించిన లేమవంతిఁ బలికించుజనంబులు...కవిక. ౨. ౧౦౧.

చ. అనవిని వజ్రమండిపడి యానవు నారద... దానికి నేన గర్వముం, బెనిచితి నిన్నినాళ్లు నీకఁ బెద్దతికం బొకయింత కుంచెదన్. నిరం. ౪. ౩౫.

సీ. కులగోత్రములవారి చెలువుఁ గుంచఁ డొకింత ప్రాజ్యసామ్రాజ్యభారము వహించి. పె. శ కుం. ౧. ౧౩.

ఈ... మాపులన్, మించులఁ గుంచు... రా. వి. ౪. ౯౦. (ఇట నౌపమ్యద్యోతకము.)

కుంచెకోల. వి. (√ కుంచె) ౧. కుంచిక, తలుపులోపలిగడియ తీయుటకు వేయుటకు నుపయోగించు ఇనుపవంకరకోల.

ఆ. కొడవలనెడుకుంచెకోలచే వక్షఃక,వాట మిపుడు తెఱచి వామదేవు,గర్భగేహమందుఁ గానంగఁ జేసితి, వౌర యెంతఘనుఁడ వాత్మదేవ. చెన్న. ౩. ౪౩౬.

సీ. ఏదేవుకనుదోయి హిమధామసోదరీకుటీకాకవాటంబుకుంచెకోల. రా. వి. ౧. ౨౪.

౨. ఒకవిధమగుబాణసంచు.

గీ. రోదసీసరసీజాలపాదపద్మ, కుసుమపరాపములై కుంచెకోలగములు, చెలఁగ బిరుసులు పగలువత్తులును నమరఁ, బరఁగుబహుచిత్రబాణవైభవము గనుమి. ప్రబంధ. ౭౭.

కుంచ్యమానము. సం. విశే. (అ. ఆ. అ.) వంపఁబడుచున్నది.

కుంచ్యము. సం. కుంచయితవ్యము.

కుంజము. సం. వి. అ. పుం. న. ౧. నికుంజము, పొదరిల్లు. ౨. గజదంతము, ఏనుఁగుకొమ్ము. ౩. గజహనువు, ఏనుఁగుకటుమర.

కుంజర. సం. వి. ఆ. స్త్రీ. ౧. ధాతకి, ఆరె?. ౨. పాటల, కలిగొట్టు?.

కుంజరచ్ఛాయము. సం. వి. అ. న. యోగభేదము.

(కృష్ణపక్షత్రయోదశినాఁడు సూర్యుఁడు హస్తయందును చంద్రుఁడు మఘయందు నుండుట.)

కుంజరము. సం.వి.అ.పుం. ౧-ప్రశస్తమైన హనువులును దంతములును గలది-ఏనుఁగు. ౨. కేశము, వెండ్రుక. ౩. -ఏనుఁగుతొండమువలె నుండునది-హస్తనక్షత్రము. విశే. అ. పుం. శ్రేష్ఠము. (ఈయర్థమున సమాసపూర్వపదముగా నుండదు)

కుంజరాలుకము. సం.వి.అ.న.ఆలుకవిశేషము,ఒకజాతిగెనసు.

కుంజరాశనము. సం.వి.అ.పుం. అశ్వత్థము,రావి.

కుంజరాసనము. సం. వి. అ. న. (యోగ) ఆసనభేదము.

కుంజరి. సం.వి.ఈ.స్త్రీ. హస్తిని, ఆఁడేనుఁగు.

కుంజలము. సం.వి.అ.న. కాంజికము, పులియఁబెట్టిన కడుగునీరు.

కుంజవల్లరి. సం.వి.ఈ.స్త్రీ. నికుంజికామ్లవృక్షము.

కుంట=గుంట. వి. (సం. కుండమ్. క. కుంటె. త. కుంటం.) ౧. అల్పతటాకము,నీరు నిలుచుపల్లము.

గీ. కుంట గుంట యనంగఁ జేర్కొనఁగ వచ్చు,
నల్పమైనతటాకము...ఆం.భా. ౧.౧౬౨.

ఉ. ... ఎందు మం,దాకిని నిర్ఝరాకృతి నుదా
రగతిం జనుదెంచు నెల్లర,తాఁకరుఁ బొం
దఁ గాక యహహా చన నేర్చునె చౌటికుం
టనుక్. పి. శకుం. ౩. ౬౪.

౨. కొలను. (శ.ర.) ౩. చెఱువు. (శ.ర.)

ఆ. ఇంట నుండఁ గూడ దిప్పుడ కొని చని, గుం
ట నైనఁ బెద్దకుంట నైనఁ, బెంట నైన వైచి
యింటికి నరుగుదెం, దనఁగ నద్దురక్త బాల
కించి. వేం. పంచ. ౫. ౪౨.

౪. భూపరిమాణవిశేషము. (శ.ర, బ్రౌ.)

కుంటకుఁడు. సం. విశే. (అ.టికా.అ.) స్థూలుఁడు, బలుపు గలవాఁడు.

కుంటమాలము=గుంటమాలము. వి.కడదూలమునకును గోడకును అడ్డముగా నుంచుచిన్నదూలము. (శ. ర.)

కుంటముక్కు. వి. మత్స్యభేదము.

ద్వా. ౧. ౨౨౧. హంస. ౪. ౧౯౭.

కుంటి=కుంటు. విశే. పాదవికలుఁడు;పాదరహితుఁడు.

సీ. ఖంజుఁడు కుంటి నాఁగ...ఆం.భా. ౨.౧౨౨.

గీ. నీ ప్రతాపంబు చనవలె నిఖిలతమము,నడఁచఁ
గా లేదొ తా నేల యరుగుదెంచుఁ, గుంటి
సారథితో నల్లకుముదవైరి. నరస. ౫. ౧౭౯.

కుంటికుఱుపు=కుంటి, పంగువు.

గీ. కుంటికుఱుపు లశక్తులు కుష్ఠరోగు,లంధులును
వృద్ధులును బాలు రాదిగాఁగఁ,గాశి కరుగం
గ లేనిబికారు లెల్ల,మోక్షమును బొందుదురు
గాక దక్షవాటి. భీమ. ౫. ౨౧.

శ్లో. అశక్తాః కాశికాం గంతుం పంగవోంధాశ్చ
కుష్ఠినః. సం. భీమ.

ఉ. దేవత లెల్లఁ దక్కుఁగలదీవులకుక్ దివి కేఁ
గునట్టిచోఁ, బోవఁగ లేక కుంటికుఱుపుంజీ
ము వేల్పులు దైత్యదానవుల్, సేవకులై మహీ
విభునిచే నధికారనియోగవృత్తికై, జీవిత
మంది నిల్చిరి త్యజింపఁగఁ జాలక జన్మదేశ
ముల్. కాశీ. ౫. ౨౯౧.

గీ. అపుడు జంబూతరుద్వీపవిపులయందు, వాని
కెక్కినయద్దివోదాసునాజ్ఞ, గొంది సందిని
నొకకుంటికుఱుపుఁ జేవ,యనవ భూతంబు
నుండనీరైరి భటులు. కాశీ. ౫. ౨౭౭.

జ: కుంటిగాము.

కుంటిగాము. వి. (కుంటి + గాము) శనిగ్రహము. (చి. ని, శ. ర.)

కుంటు. అ. క్రి. (సం. కుంట్. క. కుంటు) ౧. పాదవైకల్యముచేత వక్రముగా నడచు.

(వ్యవ) మల్లు విఱిఁగినదా యేమి అట్లు కుంటుచున్నావు.

౨-కుంఠితమగు-పోవు.

చ. తొలఁగెఁ గడంక ప్రీలె ధృతి దూలె వివేక
మడంగె బుద్ధి బెగ్గిలె నభిమాన మేఁగెఁ ద్రప
గంకె నయంబు భయంబు గుంటె గాసిలె
బిగి తారె మేర కులశీలము గ్రుంగె...చంద్రా.
౪. ౧౭౦.

వి. కుంటుతనము.

సీ. ధర్మము నాల్గుపాదంబులఁ జరియించు నేయు
గంబునఁ గుంటొకింత లేక. దశా. ౭. ౮౦.

గీ. గుంటికా లొందుధర్మువుకుంటు మాన్ప. కను.
౧. ౬౦.

విణ. పాదవికలుఁడు; పాదరహితుఁడు.

క. వింటి కదా సీతనయుని, కొంటెతనము వీరి
మాని కుటిలాలక నక్కుంటునకు నిత్తు రఁట
యిటు, వంటివి పో పెక్కునోళ్ల వారలమా
టల్. భోజరా. ౫. ౩౧.

గీ. కుంటు వినతామహాదేవికొడుకుఁ గుట్టి, సవిత్రు
సారథి కట్టెఱచాయఁ దెలుప, నరుణుఁ డు
దయించెఁ బ్రాగ్దిశాభ్యంతరమున. కాశీ. ౧.
౧౨౧.

జ: కుంటుగించు, కుంటుపఱుచు, కుంటుపిచ్చుక,
కుంటువడు, కుంటువాఱు.

కుంటుగించు. అ. క్రి. (√కుంటు) కుంటు. (శ.ర)

కుంటుపఱుచు. స. క్రి. (√ కుంటుపడు) కుంటు పడఁజేయు.

(చెఱచు, పాడుచేయు.)

సీ. బ్రహ్మచర్యము గుంటుపఱుచుమాణవకుండు
పాడి దప్పినధరాపాలకుండు. శివధ. ౪. ౭౮.

సీ...పెనుఁగొండ సాధించెఁ గోవెలనెల్లూరు గుం
టుపఱిచెఁ, గుందాణి విదళించె గొడుగుచిం
త జయించె బాగూరు. పంచముపాడుచేసె.
వరాహ. ౧. ౩౦.

కుంటుపిచ్చుక=పిచ్చుకకుంటు, పిచ్చికుంటు. విణ. (కుంటు + పిచ్చుక) పాదరహితుఁడు, పంగువు.

సీ. తాపస నెద్ది యాధార మూ దివిఁ బ్రాఁకుపి
తృవర్యులకుఁ గుంటుపిచ్చుకలకు. గీ. నట్టిగృ
హమేధిధర్మంబునందు...పాండు. ౫. ౨౬౧.

కుంటువ(ప)డు. అ. క్రి. (√కుంటు) ౧. కుంటి యగు, నడుపలేని దగు.

క. అరయఁగ నాలుగువిధములఁ, బరఁగుఁ జతు
ష్పాదవృత్తిఁ బరఁగినగోవుల్, దొరయుచు
నం దొకఁ డెడలిన, నరవర సద్ధర్మవర్తనము
గుంటువడున్. భార. అను. ౪. ౨౭౫. (గో
పక్షమున.)

ఉ. వాలిక మించుఁ గన్గొనలవాకిట నల్లన సంచ
రింపనుం, జాలక చాలఁ గుంటువడెఁ జారు
నిరీక్షణఖంజకీటముల్. నైష. ౨. ౧౧౨.

శ్లో. అజని పంగురపాంగనిజాంగణ, భ్రమికణేపి
తదీక్షణఖంజనః. సం. నైష. ౪. ౪.

౨. ఆఁగు, నిరుద్ధమగు.

(గంగావతరణము.) వ...కమఠపతివీఁపుచిప్పఁ
దాఁకి యుప్పరం బెగసి జగదండకర్పరం
బునఁ గుంటువడి మగుడువేగం బడరఁ బుడ
మికి డిగి నలుగడల నెల్లవిరిసి...చం. రా. ౩.
౨౫.

౩. తగ్గు, క్షీణించు, కుంఠిత మగు.

మ. గుఱుదగ్వోద్ధతి నిట్లు మర్మములు గీలొక్క నే
యఁగా శౌర్యవిస్ఫురణాహంకరణంబు కుం
టువడి యచ్చో నేదుచందంబునన్, శరసం
వేధితదేహుఁడై నిలిచె విష్వక్సేనసూనుండు
...జై. భా. ౫. ౧౭౮.

క. తొంటినడ గుంటువడినం, బంటుతనము గుం
టుపడక పరుషధ్వనితోన్, మింటికి నిమ్ముగ
నంగిటి, గుంటదనుక నోరు దెఱచికొని యు
న్ముఖుఁడై. రామా. ౭. ౧౫౫.

౪. చెడు, భగ్నమగు.

మ. అపు డుద్దాలకుఁ డాగ్రహించి నిజభార్యం
జూచి నిర్భాగ్యురా,ల పవిత్రం బగుపార్వ
ణంబు నవలీలం బెంటపై వైచి కుం,టుపడం
జేసితి శ్రాద్ధకర్మము...శై. భా. ౪. ౧౦౧.

సీ. ఉలపాంకురము లేర్చి యులుపవట్టెడుపూ
న్కిఁ గుళపల్లవాహృతి గుంటువడియె.పాం
డు. ౫. ౨౩౮.

౫. తెగు, ఖండితమగు.

గీ.ఘనభుజుండు సుమిత్రనందనుఁడు జిష్ణుఁ,డరిఁ
గరము గుంటువడ నేయ నను జాగెలుపు,గాం
చి మోదించె నరత నటించుచక్రి. రాఘవ.
౪. ౧౬౯. (భారతార్థమున.)

కుంటువాఱు. అ. క్రి. (కుంటు + వాఱు) మొక్కపోవు, బలహీన మగు.

సీ. గుదియఁ జేకొనెఁ దద్దఁ గుంటువాఱి జముం
డు కుదిరె రక్కసుఁడు సోఁకుడుఁదనమున.
అచ్చ. రా. బాల. ౬౮. (శ. ర. పా.)

కుంటెన. విణ. (సం. కుట్టనీ.) నాయికానాయకులను గూర్చువాఁడు; కూర్చునది. (చూ. కుంటెనతనము.)

వి. తార్చుట,తార్పు,నాయికానాయకులనడుమ చేయుదూతకృత్యము.

చ. తనసరిచాకెతల్ తనకు దాపుగ వారల కెల్లఁ
దాను గుం,టెనలు వహించుకొంచు నెఱకె
క్కులు నిండి విడెంపుఁజొక్కులన్...క
నఁబడ నవ్వఘూటి పతికన్నులు మూసి చరిం
చు నిచ్చలున్. శుక. ౩. ౧౦౯.

చ. నెలకొను జూటసౌరతటినీనవకైరవిణీవఘూ
టితో, లలితసుధాంసుఁ గూర్చినతలంబునఁ
బార్వతిఁ గూడి యబ్ధికిం, గలయికకుంటె
నల్ నడుచుఁగాఁ బని పూనినయాశపాలకుం,
డల శివుఁ డిమ్చుఁగావుతఁ జిరాయువు నార
నభూపమాళికిన్. కువల. ౧. ౩.

కుంటెననడచు=కుంటెనగాఁ బ్రవరించు, నాయికానాయకులకు దూతకృత్యము నడపు.

సీ. గుఱు తంటిమా నీవు గుఱు తెక్కడిది భక్తి
నంబికిఁ గుంటెననడచినావు. నిరం. ౩. ౨౯.

కుంటెనపంపు, కుంటెనయంపు = కుంటెనగాఁ బంపు.

ఉ...నీచుపాత్తునన్,బ్రాఁతి మెసంగి తీవు మును
భర్తుఁడు కుంటెనపంపఁ బోతి...కాళ. ౩.
౧౦౦.

సీ...కుంటెన నిన్నంపెఁ గోర్కె నొకఁడు.రా.
వి. ౨. ౬౦.

కుంటెనపో(వో)వు=కుంటెననడచు.

ద్వి. వేయేసిమాడలు వెల యొసంగుచును, గుం
టెనవోవుచుఁ గొలిచి యాలంజె,యింటికి
నంపెన్న యేఁగఁ దా నేఁగు,చు...పండితా.
మహిమ. ౨౮౧ పా.

ద్వి. ఎడపక ముప్పది యేండ్లు నిచ్చలును, గొన
కొని నంబికిఁ గుంటెనపోవు,చును వచ్చుచు
ను సముత్సుకత మైనడచు. పండితా. మహి
మ. ౨౮౨ పా.

జ: కుంటెనకత్తె, కుంటెనకాఁడు, కుంటెనకుచ్చులు, కుంటెనతనము, కుంటెనపని, కుంటెనముడి, కుంటెనీఁడు.

కుంటెనకత్తె(త్తియ). విణ.(కుంటెన+కత్తె) తార్పుకత్తె.

సీ. ... కుట్టనీనామధేయంబు తాపికత్తియ యన
నెసఁ,కత్తియ యనఁ బొంతకత్తియ యనఁగఁ
గుంటెనకత్తియ యనఁగఁ దనరు ... ఆం.
భా. ౨. ౧౧౦.

కుంటెనకాఁడు. విణ.(కుంటెన+కాఁడు) తార్పుకాఁడు.

క. మనసిజుఁ డిద్దఱకును గుం,టెనకానితనంబు
చేసెడిన్...విక్ర. ౮. ౫౪.

సీ. సిగ్గింతయును లేక చెల్లెలికై దాను గుంటె
నకాఁ డైనకొంటె యితఁడు. కలు. ౯. ౮౩.

కుంటెనకుచ్చెలు. వి. బ. (√కుంటెన?) ఈడ్పులనెడుకర్ణభూషావిశేషము. (శ. ర.)

కుంటెనతనము. వి. (కుంటెన + తనము) నాయికానాయకులను దార్చుపని.

వ...ఏ నయ్యంగనం గోరి వరియింపం బోవుచున్నాఁడ నమ్మచ్చెకంటికిం గుంటెనతనం బెట్లు సేయ నేర్తు...నైష. ౩. ౬౬.

కుంటెనపని=కుంటెనతనము.

క. అరయ సమయోచితవా,చారచనప్రౌఢి మిగుల నడిసన్నది కా,వేరియ కుంటెనపని కదిగడి,చేటినయది పంపవలయు దీనినె యనుచుక్. వైజ. ౪. ౨౯. అని. ౩. ౯౭.

కుంటెనముడి. వి. (√కుంటెన) తాటాకులపుస్తకముదారమునడుమ నుండెడుముడి. (శ. ర.)

కుంటెనీఁడు=కుంటెనకాఁడు.(కుంటెన+ఈఁడు)

సీ. కుంటెనీలకు నిచ్చి కోడిగీలకు నిచ్చి మిన్నకవారకామినుల కిచ్చి. విక్ర. ౭. ౧౨౪.

కుంటెళ్లు. వి. బ. స్త్రీకర్ణభూషావిశేషము.

సీ. కడియాలు కుంటెళ్లు గంటలొడ్డాణంబు ...

గీ. మొదలు గలసొమ్ములను దాల్చి మురిపె మమర. చంద్ర. వి. ౨. ౨౦.

కుంఠకుఁడు. సం. విణ. (అ. తికా. అ.) ౧. క్రియామందుఁడు, పనిచులుకుఁదనము లేనివాఁడు,సోమరి. ౨. మూర్ఖుఁడు.

కుంఠత్. సం. శత్రు. మొక్కపోవుచున్న.

కుంఠన. సం. వి. ఆ. స్త్రీ=కుంఠనము.

కుంఠనము. సం. వి. అ. న. ౧. మొక్కపోవుట. ౨. మొక్కపోవునట్లుచేయుట.

కుంఠము. సం. వి. అ. న. మొక్కవోయిన ఆయుధము, మొనపోయినఆయుధము.

కుంఠయత్. సం. శత్రు. మొక్కపోఁగొట్టుచున్న.

కుంఠి. సం. విణ. (న్. నీ. న్)=కుంఠకుఁడు.

కుంఠిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ)=కుంఠకుఁడు.

కుంఠితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. మొక్కపోయినది, వాఁడి తగ్గినది. ౨. మూర్ఖము, మూఢము.

కుంఠుఁడు. సం. విణ. (అ. ఆ. అ) ౧. సోమరి, క్రియామందుఁడు. ౨. మూర్ఖుఁడు, మూఢుడు.

కుంఠ్యమానము. సం. విణ. (అ. ఆ. అ.) మొక్కపోఁగొట్టఁబడుచున్నది.

కుండ. వి. (సం. కుండమ్. క. కుండ. త. కుండం.) ౧. మృదాదిభాండము, మట్టి మున్నగువానితోఁ జేసినపాత్ర.

ఆ. కుండ పగిలెనేని క్రొత్తది కొన వచ్చు,భూతలంబునందుఁ బొందుగాను,గూలఁబడిననరుఁడు కుదురుట యరుదయా. వేమన. ౧. ౭౪.

సీ...కుండ నాఁగ మృదాదిభాండ మెసఁగు.ఆం. భా. ౨. ౨౪౫.

క...పూఁ,జెండులపసయును బంగరు,కుండల మెఱుఁగు న్నెలందిగుబ్బల కడఁగుఁగ్.నీలా.౨. ౨౪.

౨. వర్తులమైనభాండము.

గీ...వర్తులభాండ మెసఁగుఁ, గుండ యన... ఆం. భా. ౨. ౨౪౬.

౩. మేడలు మున్నగువానిమీఁద ఎత్తెడు కలశాకారము గలయలంకారవిశేషము.

సీ. కంబాలఁ జీని-చీనాంబరంబులు చుట్టి గోపురంబులఁ బైఁడికుండ లెత్తి.విక్ర.౪.౧౩౬.

౪. ఇరుసు తగిలించెడుబండిచక్రమునడిమిగుబ్బ.

వ...మున్ను కొండొక క్రుంగినచక్రంబు కుండ మునుంగం దిగఁబడిన... భార.కర్ణ.౩.౩౫౦.

(బ) ఏనుఁగుకుంభములు.

http://telugugthesis.com

సీ. కుండలు దాల్చి కన్గొవల నీరొలుకఁ జేతులఁ జాఁపుకడయేనుఁగులను]గోసి. గీ. పుడమి చెలి సేర సిరులఁ బెంపడరి యరిది,తేజ గాంచినయాచాల్పు తేర్లదొరను. అచ్చ.రా. బాల. ౪౬.

కుండకడుపు = బానకడుపు, కుండవలె గుండ్రముగా నుండుకడుపు.

మ. నిడుమోముం గుఱుగేలుఁ గుండకడుపు న్నీలత్వమున్...మార్క. ౧. ౨౨౪.

జ: కుండగోఁకరి, కుండప్రోఁగులు, కుండబంతి, కుండమార్చు, కుండమార్పు, కుండవీనులజోదు, కుండానుగు, కుండెరుఁగు.

కుండంగము. సం.వి.అ.పుం.కుడుంగము, పొదరిల్లు.

కుండకీటుఁడు. సం.వి.అ.పుం. ౧.పతితబ్రాహ్మణీపుత్త్రుఁడు, చెడిపోయినబ్రాహ్మణస్త్రీకొడుకు.౨.దాసిని కామించినవాఁడు. ౩. చార్వాకమతము ననుసరించువాఁడు, నాస్తికుఁడు.

కుండకీలుఁడు. సం. వి. అ.పుం. నీచుఁడు,అధముఁడు.

కుండగోఁకరి. విశే. (కుండ+గోఁకరి.) వంటవాఁడు, ఔదనికుఁడు.

ద్వి. కుండగోఁకరిఁ జేసి కువలయేశులకు,వండిపెట్టఁగఁ జేసి ... ద్వి. నల. ౨. ౭౦౦ పం.

కుండగోళకము. సం.వి.అ.న. ౧.కాంజికము,కలి. ౨. కుండగోళకులసముదాయము.

కుండగోళము. సం.వి.అ.న.కాంజికము,కలి.(విల్సన్.)

కుండపాయ్యము. సం.వి.అ.పుం-దీనియందు కుండలో సోమపానము చేయుదురు-ఒకానొకయాగము.

కుండప్రోఁగులు. వి. బ. (√కుండ)ఒకవిధమైన చెవిపోఁగులు.

సీ. కుండప్రోఁగులు చిప్పగొడ్డండ్లు సెలగోలలొప్పారుకలువంకయుంగరములు. గీ. కలికి... మొల్లముగఁ జేరి రచటికి గొల్ల లెల్ల. నీలా. ౩. ౪౯.

కుండబంతి. వి. (కుండ+బంతి) కందుకక్రీడావిశేషము,చెండు ఎత్తుకాలమీఁద ఒకకఱ్ఱయుంచి దానిని బంతితో కొట్టుచు ఆడెడియాట. (వా)

కుండమార్చు. స.క్రి. ఒకటి నిచ్చి మఱియొకటిని బుచ్చుకొను. (శ. ర.)

కుండమార్పు. వి. (√ కుండమార్చు.) ఒకటి యిచ్చి మఱియొకటి పుచ్చుకొనుట, వినిమయము.

సీ.చండాంశుసుతుపోల్కిఁ గుండమార్పులు గాక వాసవమణిభాతిఁ ద్రాస మంద. గీ. కొసఁగ నేర్తువు యాచకవ్యూహమునకు. నరస. ౫. ౧౯.

కుండము. సం.వి.అ.న. ౧.కుండ,మట్టి మున్నగువానితో చేసినపాత్రము.౨.నిప్పులగుండము. ౩. దేవఖాత మగుజలాశయము. (ఇది తఱచు దేవాలయములకు సంబంధించియుండును. ఉదా: అగస్త్యకుండము, మొ.) ౪. మానభేదము.

కుండలన. సం. వి. ఆ.స్త్రీ. సున్న చుట్టుట. సం. నైష. ౧. ౧౪.

కుండలము. సం.వి.అ.పుం. న. ౧. కర్ణభూషణము. ౨.పాశము,త్రాడు. ౩.వలయము,గుండ్రన.(మే. ని.)

కుండలి. సం.విశే.(న్.నీ.న్) ౧. పోఁగులు గలవాఁడు. ౨. గుండ్రనిది, వలయాకారము గలది. వి. న్. పుం. ౧.పాము.౨.నెమిలి.౩.చిత్రమృగము, చాఱలదుప్పి. ౪. వరుణుఁడు. ౫.కోవిదారము, కాంచనము†. ఈ.స్త్రీ.౧.గుడూచి,తిప్పతీఁగ†. ౨. తీక్ష్ణపత్త్ర,ఉప్పి†. ౩.(యోగ)కుండలీశక్తి. ౪. కుండలాకారనృత్యము,గొండ్లి.

గీ. కుండలాష్టకవిధమును గుండలియును,బ్రెక్క

ణంబు లెఱుంగును శరణంబు. భార.విరా.౧. ౨౪౦.

కుండలించు. సం. స. క్రి. ౧. సున్నచుట్టు.

గీ. అతనికీర్తిప్రతాపంబు లవనిఁ గలుగ, నేల
యివి యంచు మదిలోన నెపుడు దలఁచు, న
పుడ పరివేషమిషమున నబ్జసూర్య,మండల
ముల విధాత్ర్యంకు గుండలించు. నైష.౧.౫౬.

క. పురకాంతలకానులకున్, సరిపడ దని బ్రహ్మ
యాకసము నారసి వే,సరి దానిఁ గుండలించి
న,సరణిన్ దివి ముట్టి యచటిసాలం బమ
రున్. చంద్రా. ౧. ౩.

౨. వలయాకార మగునట్లు వంచు.

గీ. కోపమునఁ జాపముం గొని కుండలించె. చం. రా. ౮. ౧౨౪.

కుండలిని. సం. వి. ఈ. స్త్రీ. ౧. గుండ్రనిభక్ష్యవిశేషము. (జిలేబి) ౨. గుమాచి,తిప్పతీఁగె.(కల్ప)౩.మూలాధారమందలి షట్చక్రములనడుమనున్న దేవీభేదము.

కుండలీకరణము. సం. వి. అ. న. సున్నచుట్టుట.

కుండవర్ధనము. సం. వి. అ. న. ఒకానొకపుష్పజాతి.

ద్వి. పొన్నలు బొగడలు బొండుమల్లియలు,కుండ
వర్ధనములు కొండగోఁగులును, బండిగురివెం
దలు పారిజాతములు. ప్రభు. ౨. ౧౮ పా. ౮ పం.

కుండపీనులజోదు. వి. (√కుండ) కుంభకర్ణుఁడు.

క. గుఱువెట్టుచుఁ గొండవలె,న్వ్రాఁ గొప్పఁగ
నున్నకుండపీనులజోదున్. అచ్చ. రా. యు. ౨౨౫.

కుండానుగు. వి. (కుండ+అనుగు) కుండవంటిగుండ్రనికాయలు కాచుఅనుగు, గోరక్షతుంబికీ.

కుండాశి. సం. విణ. (న్. నీ. న్.) కుండగోళకులయన్నముచే బ్రతుకువాఁడు.

శ్లో. అమృతే జారజః కుండో మృతే భర్తరి గోళ
కః, యస్తయోరన్నమశ్నాతి స కుండాశీతి
కథ్యతే. (వాచ)

వి. న్. పుం. ధృతరాష్ట్రపుత్త్రులలో నొకఁడు.

కుండి. సం.వి.ఈ.స్త్రీ. ౧. కమండలువు, గిండి. ౨. స్థాలి.

కుండిక. సం.వి.ఆ.స్త్రీ. ౧.పిఠరము, స్థాలి. ౨. కమండలువు, గిండి.

కుండినము. సం. వి. అ.న.విదర్భదేశపురాజధాని.

కుండీరుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) బలవంతుఁడు. వి. అ. పుం. మనుష్యుఁడు.(కల్ప.)

కుండు. వి. ౧. మొక్కలు వేయుట కుపయోగించు మట్టిపాత్రము.

మ. అలమాకందము కుండ్ల దింపఁదగు నియ్యం
ట్లొక్కచో వేయఁగా,వలె సంపంగికిఁ ద్ర
వ్యటం బిడవలెన్...విప్ర. ౨. ౬౯.

౨. పాదుము మొదలైనవి నూఱుట కుపయోగించుపాత్రము. ౩. నీరు నిలువచేసి యుంచుటకు కట్టినచిన్నకుండము.

కుండుఁడు. సం. వి. అ. పుం. మగఁడు బ్రదికియుండఁగా జారునకు పుట్టినకొడుకు.

కుండ్రపాచి. సం. వి. ఈ. స్త్రీ. ౧. తెల్లబల్లి. ౨. ఒకజాతిపక్షి. (వై. ని.)

కుండోధ్ని. సం. వి. ఈ. స్త్రీ. కుండవలె పెద్దపొదుఁగు గలయావు.

కుంతము. సం. వి. అ. పుం. ౧. ప్రాసము, ఈఁటె; బల్లెము. ౨.గవేధుక,అడవిగోదుమకీ. ౩. మత్కుణము, నల్లి. ౪. ఉగ్రత,కోపస్వభావము.(వి.ని.)

కుంతలపక్షము. సం. వి. అ. పుం. కేశసమూహము.

కుంతలము. సం. వి. అ. పుం. ౧. కేశము, వెండ్రుక. ౨. చషకము, పానపాత్రము. ౩. లాంగలము, నాఁగలి. ౪. యవలు. ౫. హ్రీబేరము, కురువేరుకీ. ౬. (సంగీ) ధ్రువకతాళభేదము. ౭. ౧.

వింధ్యపర్వతమునకు దక్షిణమునను౦డు నొకానొక దేశము. ౨. మధ్యదేశమునందలి యొక దేశము. (శే. ని, వై. ని.)

కుంతలవర్ధనము. సం. వి. అ. పుం. భృంగరాజము, గుంటగలగరి♣.

కుంతలిక. సం. వి. ఆ. స్త్రీ. పెరుఁగు వెన్న లోనగువానిని కోయుకత్తి, ఛురిక. ౨. వాల మను గంధద్రవ్యము, కురువేరు♣.

కుంతలోశీరము. సం. వి. అ. న. వాల మను ఓషధి, కురువేరు♣. (వాచ)

కుంతి. సం. వి. ఇ. పుం. ౧. ఒకానొక దేశము. ౨. క్రథునికొడుకగు ఒకరాజు. ఈ. స్త్రీ. ౧. పృథ, పాండురాజుభార్య. ౨. రేణుకయనుగంధద్రవ్యము♣. ౩. గుగ్గిలపుచెట్టు. ౪. సల్లకి, అందుగు♣.

కుంతిభోజుఁడు. సం. వి. అ. పుం. ఒకయాదవరాజు, కుంతిని పెంచుకొన్నతండ్రి.

కుంద. వి. (క. కుండ) స్తంభము. (శ. ర, బ్రౌ.)

కుందకము. వి. (క. కుండక. త. కుండకమ్) ౧. అభ్యంతరము, అడ్డు. ౨. లోపము. (శ. ర, బ్రౌ.) ౩. సేద్యము చేయక విడిచిపెట్టినభూమి. (బ్రౌ.)

కుందకము. సం. వి. అ. పుం. ౧. కుందము, మొల్ల♣ ౨. సంబరేణు. ♣.

కుందటీల. వి. పక్షివిశేషము.

సీ. ...సాళ్వము డేగ గూడ బా తుల్లంగి కుండ
టీల...ఆ....ఆది యైనపక్షు లతఁడు దీర్చె.
హంస. ౩. ౧౩.

కుందనము. వి. (క. కుందణ. త. కుందనమ్.) అపరంజి, పరిశుద్ధమైనబంగారము.

సీ. ...పరిశుద్ధచామీకరాఖ్యలు చనుఁగదాని,
మేలిమి యపరంజి జాళువా కుందనం బుదిరి
నా...ఆం. భా. ౨. ౨౭.

గీ. సకలతాత్ముఁడు దొడుగుకుందనపుఁ బైఁడి, కం
కటముఁ బోలు...నైష. ౭. ౧౮౭. ఆం. సం.
స్థా. ౩౫. నాం. ని. స్థా. ౭౭.

కుందమము. సం. వి. అ. పుం. విడాలము, పిల్లి. (త్రి. ని.)

కుందము. సం. వి. అ. పుం. న. మొల్ల♣. న. మొల్లపూవు. పుం. ౧. కుబేరునినవనిధులలో నొకటి. ౨. ఒకానొకగంధద్రవ్యము♣. ౩. కరవీరము, గన్నేరు♣. ౪. శస్త్రమార్జకయంత్రము, ఆయుధములు సానఁ బెట్టుయంత్రము.

కుంది. వి. (త. కుందాణి) ౧. దంచునప్పుడు ధాన్యము చెదరిపోకుండ గుంటమట్టు నమర్చుఱాతికుదురు. (శ. ర, బ్రౌ.) ౨. కుందెన, ధాన్యము దంపుకొను ఱోలు.

గీ. కుంది కుందెన యనఁగను గొట్టలు వ్రీహ్యు,
లూఖలము...ఆం. భా. ౨. ౨౩౯.

౩. ఒకవిధమగుదీపపాత్రము. (వా)

కుందించు. స. క్రి. (√కుందు) కుందఁజేయు.

౧. బాధపెట్టు.

వ...రేలును బగళ్లును బాయక నిరంతరపథప
రిశ్రాంతులం గుందించియు క్షుత్పిపాసాపర
వశత్వంబు నొందించియు...హరిశ్చ. ౩. ౨౮.

వ... బాదరాయణుండు కాలోచితకృత్యంబు
లు నిర్వర్తించి గమనోన్ముఖుండై కాశీవియో
గజనితవేదనాభరంబు దుస్సహంబై యంత
రంగంబుఁ గుందింప నెట్టకేలకు నేటి కెదు
రీఁదువిధంబున శిష్యులుం దానును...చను
వాఁడై...భీమ. ౨. ౫౦.

౨. తక్కువపఱచు, న్యూనపఱచు.

శా. పాపాత్ముండు మదాంధుఁ డాతులువ నీపం
పెల్లనుం జేయఁగా, నోపం డడ్డము సెప్ప
రెవ్వరును మానోద్రేకముఁ గర్వముం, గో
పంబుం దనుఁ ద్రిప్ప నాత్మజనులం గుందిం
చుటం బోయిన, ట్లే పోనిత్తురు... భార. ఉ
ద్యో. ౩. ౪౫.

౩. తపింపఁజేయు.

శా. క్రోధం బప్రతికారమై హృదయముం గుందింప...భార. విరా. ౨. ౨౬౫.

కుందిక. వి. (కుందు + ఇక - ఇది 'పొందిక' వంటిది.) కలఁత, క్షోభము.

సీ. కలశపయోరాశి చిలుకవ్వపుఁ గాముకుంది కబ్బనినాఁడు మందరంబు. పి. శకుం. ౧. ౩౯.

కుందికట్టు=కుందికాళ్లు. వి. (√కుందు) బాల్యక్రీడావిశేషము.

సీ. పసిఁడిసోపనములపైఁ గుందికట్టుకై కముసుద్దు లైనజక్కులకవలు. యయా. ౩. ౫౫.

కుందికాళ్లు=కుందికట్టు. వి. బ. బాల్యక్రీడావిశేషము.

సీ. కోలక్రోఁతులుఁ బిల్లఁగ్రోల్లుఁ దూరనఁగోలలందలంబులు మఱి కుందికాళ్లు. గీ. ఆదిగా శైశవక్రీడ లాడి రపుడు, రామకృష్ణులు గోపదారకులఁ గూడి. వి. పు. ౬. ౨౧౨.

కుందిల్లు(లు). అ. క్రి. (√కుందు) కుందు నొందు. (క్రుంగిపోవు, డిల్లపడు.)

మ... ఆమునీంద్రాంగనా,కుల మత్యాకులవృత్తి నుండె వనటం గుందిల్లి చింతించుచున్. పం. సం. ౧౦. ౪౦౬.

కుందు. అ. క్రి. (క. కుందు) ౧. చింతించు; శోకించు, ఏడ్చు.

గీ. ఏకమై యట్లు మువ్వురహృదయములును, గుందకానందవారిధియందుఁ దేలె. హర. ౨. ౧౧౫.

ఆ. బ్రహ్మచర్యమునఁ దపంబున నుత్తమ,దానములను బడయఁ దలఁచునట్టి, గతులకంటె సౌఖ్యకారిణి యగుగతిఁ, బొందు నీకుఁ గుంద నేల. భార. ద్రో. ౨. ౨౩౪. (చూ. ౩౨౧.)

౨. తపించు, ఉడుకు.

గీ. అట్లు దమలోనఁ దగుమాట లాడి యాడి, కోపరసవేగమునఁ గుంది కుంది వగలఁ, బొంది పొంది పురందరనందనుండు, నచ్యుతుండు నారాత్రి యెట్లైకి చెపుము. భార. ద్రో. ౨. ౩౧౯.

సీ. ...ముం దెంత పెనువంతఁ గుందెనో పిల్లఁగ్రోవి. నీలా. ౧. ౧౦౯.

౩. బాధపడు, నొగులు.

క. బలవంతుఁడు పైనెత్తిన,బలహీనుఁడు ధనము గోలుపడినయతఁడు ముచ్చిల వేగువాఁడుఁ గామా,తురచిత్తుఁడు నిద్రలేక కుందుదు రధిపా. భార. ఉద్యో. ౨. ౨౧.

మ. నిఖిలస్తుత్యభుజప్రతాపనిధి వాసిమీఁద దండెత్తిన,చ్చె ఖిలుం డైనదశాననుం డశనితో సిద్ధంబు యుద్ధం బగున్, శిఖిన్ మేషము దాఁకి కుందుగతి నీచే వందురున్ ... ఉ. రా. ౩. ౩౧౭.

౪. తగ్గు, క్షీణించు.

గీ. అలుక బొంకు క్రూరత శుచితాపగమము, గురువిరోధ మాయువుఁ గడుఁ గుందఁజేయు. భార. అను. ౫. ౧౩౦.

సీ. పెనుమంచు మీఁదఁ బర్విన వికాసము దప్పి చెలువు గుందినసరోజినివిధమున. భార. విరా. ౧. ౨౯౪.

౫. క్రుంగు.

చ. సురవిశిఖప్రయోగములు సూపఁ దొడంగిన నేల దిర్దిరం, దిరిగెఁ బయోనిధుల్ గలఁగె దిగ్గజముల్ మద మేది గుంద ... భార. ఆర. ౪. ౯౪.

౬. కాంతిహీనమగు.

సీ. కైరవకాననోత్కరములు కడుఁ గుందఁ గంజపుంజంబులు కళఁక నొంద. విక్ర. ౨. ౧౦౬.

గీ. రసికశేఖరుఁ డారాజు రాజవదన, కందికుం

దినసెమ్మోముకళ లెఱింగి, కదుఁ బ్రియమెలర్పఁ గౌఁగిట నిముడుకొని సు,ఖానుభవలీలఁ బవళించె నంబుజాక్షి. శుక. ౧. ౨౧౬.

౮. కాలు చక్కఁగా నేల నానించక నడచు. (శ. ర, వా.)

వి. ౧. దుఃఖము.

గీ. ఉదయగిరిదుర్గమునఁ దమోభ్యుదయబలము, గూల్పఁగా నొడ్డినఫిరంగిగుం డనంగ, గుండుఁబుల్గులమదికుందు చెందుమందు, తోఁచె నెత్తమ్మివిరివిందు తూర్పునందు. రా. వి. ౩. ౨౯.

గీ. కలువలకు విందు తామరగములకుందు, దీధితులసీమ రోహిణీదేవిప్రేమ, లోకహితకారి యాచక్రవాకవైరి. చిత్రభా. ౪. ౧౧౮. (కుందు:-దుఃఖకారి అని భావము.)

౨. న్యూనత, తక్కువ; క్షీణత.

ఉ. వెచ్చము వెట్టుమన్నఁ బదివేలకు నుద్దరువొల్ల రర్థముల్, దెచ్చిన శేషునాదలలదివ్యమణుల్ వలె నన్న విల్వలకన్, హెచ్చును గుందు నాడుకొన కిత్తురు లాభము కోరక న్నఁగా, నెచ్చటఁ గోటికిం బడగ యెత్తిని వైశ్యులు గల్గ రప్పురిన్. పి. శకుం. ౧. ౮౭.

ఉ. వచ్చినవాఁడు ఫల్గునుఁ డవశ్యము గెల్తు మనంగ రాదు రా,లచ్చికినై పెనంగిన బలంబులు రెండును గెల్వ నేర్చునే, హెచ్చుగుఁ గుం దగుం...భార. విరా. ౪. ౨౩౪. (కుందు:-అపజయము అని భావము.)

క. కావున వారలనటనా,ప్రావీణ్యము హెచ్చుఁ గుందుఁ బ్రకటించుటకై, దేవరఁ దోడ్కొని రమ్మని, దేవేంద్రుఁడు పనిచె...విక్ర. ౨. ౮౭.

ఉ. కందును గుందు లేనిశశికాంతి వహించిన నెమ్మొగంబులోఁ, జెందొవ తేకువం జులుక చేయుజటావళితో...భో...

విణ. ౧. న్యూనము.

గీ. తక్కువ కొఱంత పొచ్చెము తగ్గు కుందు, కొదవ లొచ్చు కొదుక యనఁ బొదలు న్యూన, ము...ఆం. భా. ౩. ౨౪.

౨. పొట్టి.

గీ. పొఱటివీఁపు నీఁచవోయిన చేతులుఁ, గుదియఁ బడ్డ మెడయుఁ గుందుకాళ్లు, గుజ్జుపాదవు నైనకోమలి నొక్కతె, గంధపాత్రహస్తఁ గాంచె నెదుర. పద్మ. ౯. ౨౯౭.

జ: కుందించు, కుందిక, కుందికట్టు, కుందికాళ్లు, కుందిల్లు, కుందుకొను, కుందువడు, కుందెనగిత్తి, కుందెనగుడి.

కుందుఁడు. సం. వి. అ. పుం. వెన్నుఁడు, విష్ణువు. (కల్ప.)

కుందు(ది)కొను. అ. క్రి.=కుందు. (కుందు+కొను-స్వార్థమున.)

(చింతిల్లు)

సీ. ఇంక నాల్గావంబు లిడనైతిఁగా యంచుఁ గుములి నెమ్మదిఁ గుందికొనఁగఁ, గుడుము మూకల కిల్లఁ గొననైతిఁగా యంచు వేరె తీఱని యూరివేర మంద. శుక. ౨. ౫౬౩.

కుందురము. సం. వి. అ. పుం. ఒకానొకగంధద్రవ్యము.

కుందురు. వి. తృణవిశేషము.

గీ. కనుము కుందురు గరిమిడి గఱిక ... మొదలుగాఁ బూరి రవళింపఁ బొదలు వెసలు. ప్రబంధ. ౨౦౧. హంస. ౫. ౪౫.

కుందురుకము. సం.=కుందురువు.

కుందురుకి. సం. వి. ఈ. స్త్రీ. అందుగు, సల్లకి.

కుందురువు. సం. వి. ఉ. పుం. స్త్రీ. ఒకానొకగంధద్రవ్యము, కుందురము.

కుందుఱాలు. వి. (√కుందు) కాళము. (శ్రా)

కుందువడు. అ. క్రి. (కుందు + పడు) కుందునొందు. (డిల్లపడు)

వ... కొండఱు దుష్టమతులు లేమిఁ గుందుపడిన భర్త నధికకార్పణ్యంబు పచరించి సర్పిర్లవణతైలతండులాదులకై సిబ్బితివఱుతురు... కాశీ. ౨. ౮౯.

(బాధపడు, పీడ నొందు.)

సీ. కలికిగుబ్బలపెంపుఁ గనఁ జాలఁ దమి గాంచి కోకముల్ రాజుచేఁ గుందువడియె. చంద్రి. ౩. ౧౫.

కుందువు. సం. వి. ఉ. పుం. మూషికము. స్త్రీ. ఒకానొకగంధద్రవ్యము, కుందురువు†. (కల్ప)

కుందె(దియ)న. వి. ౧. ఉలూఖలభేదము, ధాన్యము దంపెడుఱోలు, కుంది.

ఉ. భాసురరక్తిమైఁ గలమపాళికఁ గుందెన నించి కంకణో, ఘాసమనిస్వనాళి వెలయంగ నయోగ్రము లూని సువ్వి సు, వ్వీ సువి సువ్వి లాలి యని వింతగఁ బాడుచు దంచి పుణ్యగో, త్రాసురకామినుల్ సతిశిరంబున సుంకులు చల్లిరత్తటిన్. చంద్రి. ౬. ౧౬.

ఉ. విప్పగుతమ్మికుందెనల వేడుక నర్కకరప్రభాంగనల్, పుప్పొడిరాజనాలు వలపుల్ వెదచల్లఁగ నించి సారెఁ జాల్, దప్పక దంపనెత్తుముసలచ్ఛటలో యనఁ జూడ వింతయై, యొప్పెఁ దదంతరాళపతదుత్పతదుద్ధతషట్పదావళుల్. ల. వి. ౪. ౧౨౮.

గీ. కుంది కుందెన యనఁగను గొఱలు వ్రీహ్యు, లూఖలము... ఆం. భా. ౨. ౨౩౯.

౨. కూర్చుండ లేనిపసిబిడ్డలు కూర్చుండుటకై యేర్పఱచు నొకవిధ మగుతొట్టె.

సీ. పసిఁడికుందియనలోపలఁ బట్టుపొత్తులయొత్తు వనొఱగి కూర్చుండ నేర్చె. వి. పు. ౪. ౧౨౫.

౩. ఒకానొకచెట్టు. (శ. ర.)

కుందెనగిఱి. వి. (√ కుందు) కుందెనగుడి; బాలక్రీడావిశేషము.

సీ. ... గుడుగుడుగుంచాలు కుందెనగిఱి. హంస. ౩. ౧౪౬.

కుందెనగుడి. వి. (√ కుందు.) కుందెనగిఱి, బాలక్రీడావిశేషము.

సీ. చిట్లపొట్లాకాయ సిరిసింగణావత్తి గుడుగుడుగుంచాలు కుందెనగుడి. కాశీ. ౩. ౩౩.

కుందెలు=కుందేలు. వి. జా. (చూ. కుందేటికొమ్ము) శశము, చెవులపిల్లి.

ఉ... వంటయిల్, కుందెలు సొచ్చె ... భార. ఆది. ౬. ౧౭౬.

ఆ. వేఁటకానియిల్లు వెఱపక కుందెలు, సొచ్చినట్టు లెదిరి వచ్చి తీవు. కు. సం. ౧౨. ౭౬౮.

జ: కుందెవల.

కుందెవల=కుందేటివల. వి. (కుందెలు + వల)

క. మెడవల సన్నపువల త్రో, పుడువల డొంకవల మింటముక్కిడివల దాఁ, టుడువల సింగితమనుకువ, లెడవల కుందెవల లాదు లెసఁగెడివలలున్. హంస. ౪. ౧౭౫.

కుందే(దె)టికొమ్ము. వి. (కుందేలు + కొమ్ము.) ౧. శశశృంగము†.

గీ... కుందేటికొమ్మనంగఁ, బరఁగు శశశృంగనామంబు గరళకంఠ. ఆం. భా. ౨. ౬౬.

౨. శశవిషాణము, చెవులపిల్లికొమ్ము; చెవులపిల్లికొమ్మువంటిది. (అసంభవమును దెలుపును.)

గీ. తిరిగి కుందేటికొమ్ము సాధింప వచ్చుఁ, జేరి మూర్ఖులమనసు రంజింప రాదు. భర్తృ. నీతి. ౫.

మ. వసుధన్ గుందెటికొమ్ము దెచ్చుకొనఁగా వచ్చుం బ్రయత్నంబునన్. మల్లభూ. నీతి. ౫.

గీ. ఆచకోరాక్షి నిలువెల్ల సాభిలాషఁ, దివిరి

వీక్షింపఁ గలిమి కుందేటికొమ్ము. తపతీ. ౨. ౬౦.

కుందేటితాల్పు. వి. (√ కుందేలు) శశధరుఁడు, చంద్రుఁడు.

గీ. వచ్చి యవ్వేఁడివేలుపు వంగడంపు, నేల మొలత్రాటి నిండుఁ గుందేటితాల్పు, మ్రోల నిల్చి కరంబు ప్రేముడి దలిర్ప, వెరవుతోఁ బల్కెఁ గేలుఁదామరలు మొగిచి. అచ్చ.రా. యు.౧౮౮, ౮౧౦.

కుందేటివల. వి. (కుందేలు + వల). కుందేళ్లను పట్టుకొనుట కుపయోగించువల.

వ...దొడ్డివల లేటివల కుందేటివల పందివల... మొదలుగా వలయూవలలును...కాశీ.౩.౪౬.

కుందేలు. వి=కుంచెలు.

గీ. జనకుఁ డగు ముగ్ధవార్ధి కుచ్చైశ్శ్రవంబు, గలిగె నైరావణంబును గలిగె నట్టి, తనకు గారాబుఁ బట్టికి వనజవైరి, కొక్క కుందేలు గలుగుట యువిద యరుదె. నైష. ౭. ౧౭౯.

గీ. ... చెవుల, పోతు కుందే లనంగను ఖ్యాతి గాంచు, శశసమాఖ్యలు...ఆం.భా.౨.౭౮.

గీ... కుందేళ్ల నుందురువుల...మనుచ.౪. ౮౧.

జ: కుందేటికొమ్ము, కుందేటితాల్పు, కుందేటివల.

కుంపటి. వి. (క.కుంపటి. త.కుంపిడుసట్టి) అంగారధాని, నిప్పు లుంచెడుపాత్రము.

క. నీమగని తేజమున ను,ద్దామశమనమగ్రుఁ డనఁ గఁ దగి కుంపటిలోఁ, దామర మొలచిన క్రియఁ ద,న్నీముని నిభుఁ డైనసుతుఁడు నీ కుదయించున్. నృసిం. ౩. ౧౨౯.

క. ... కుంపటిలోఁ, దామరలుం బోలె నట్టికతి నొప్పారెన్. ఆము. ౨. ౬౫. ఆం. భా. ౨. ౨౪౧.

కుంపె=కంపె. వి. తాంబూలపాత్రము.

సీ. తాంబూలపాత్రంబు తబు కంచనంగను గంపె యంచనఁగను గుంపె యనఁగ. ఆం.భా. ౨. ౧౬౬.

కుంపెన. వి. కర్ణభూషావిశేషము.

సీ. చెవులపువ్వు బొగడ బవిరె రారేక కుంపెన రావిరేక ముర్వనఁగఁ గర్ణ,భూషావిశేషము ల్పొల్చు...ఆం.భా. ౨. ౧౪౭.

కుంపెరుఁగు. వి. (కుండ+పెరుఁగు- శ. ర.) ద్రప్సము, దధిభేదము.

గీ. కుంపెరుఁగు నాఁగ ద్రప్స మగును... ఆం. భా. ౨. ౨౮౫.

కుంబ. సం.వి.ఆ.స్త్రీ. ౧. యజ్ఞభూమికి చుట్టునిడిన కంచె. ౨. ముదుగయినశాటిక.

కుంభ. సం. వి. ఆ. స్త్రీ. వేశ్య.

కుంభకము. సం. వి. అ. పుం.౧. ఊపిరి బిగఁబట్టుట. (ప్రాణాయామమున కిది యొకయంగము.) ౨. స్థాలి, కుండ.

కుంభకర్ణుఁడు. సం. వి. అ. పుం-కుండలవంటి చెవులు కలవాఁడు-ఒకానొకరాక్షసుఁడు, రావణునితమ్ముఁడు.

కుంభకామల. సం. వి. ఆ. స్త్రీ. ఒకజాతికామాలరోగము.

కుంభకారము. సం. వి. అ. పుం. కుక్కుభము, గంపపులుఁగు, అడవికోడి.

కుంభకారి. సం. వి. ఈ. స్త్రీ. ౧. కుమ్మరిపెండ్లాము; కుమ్మగది. ౨. కుళత్థిక, అడవిఉలవ. ౩. కుళత్థాంజనము. ౪. మణిసిల.

కుంభకారిక. సం. వి. ఆ. స్త్రీ=కుంభకారి.

కుంభకారుఁడు. సం. వి. అ. పుం-కుండలు చేయువాఁడు-కులాలుఁడు, కుమ్మరి.

కుంభఘోణము. సం. వి. అ. పుం.తంజాపురమండలమందలి యొక ప్రసిద్ధపట్టనము. (ఆ. ని.)

కుంభచక్రము. సం. వి. అ. న. (జ్యోతి) చక్రభేదము, కుంభాకారచక్రము. (ఇది ప్రయాణమందలి శుభాశుభములను దెలుపును.)

కుంభతుంబి. సం. వి. ఈ. స్త్రీ. అలాబూభేదము, ఒకజాతిసొఱĪ.

కుంభదాసి. సం. వి. ఈ. స్త్రీ. ౧. కుంభిక, తిఁగపాఁచి, నాఁచుĪ. ౨. కుట్టని, కుంటెనకత్తె.

కుంభపాదుఁడు. సం. విశ. (అ. పదీ. అ.) శ్లీపదరోగి, ఏనుఁగుకాలివాఁడు.

కుంభము. సం. వి. అ. పుం. ౧. ఘటము, కుండ. ౨. ఏనుఁగుకుంభస్థలము. ౩. (జ్యోతి) ఒకానొకరాశి. ౪. ఇరువదిద్రోణములకొలత. ౫. (యోగ) ప్రాణాయామముయొక్క అంగవిశేషము, కుంభకము. (దీనియందుశ్వాసము నిరోధింపఁబడును.) ౬. హృదయరోగవిశేషము. ౭. ౧. గుగ్గిలపుచెట్టు. ౨. త్రివృత్తు, తెల్లతెగడĪ. (కల్ప.)

కుంభముద్ర. సం. వి. ఆ. స్త్రీ. (యోగ) ఒకానొకముద్ర.

శ్లో. దక్షాఙ్గుష్ఠం పరాఙ్గుష్ఠే క్షిప్త్వా హస్తద్వయేన
తు, సావకాశామేకముష్టిం కుర్యాత్సా కుంభ
ముద్రికా. (వాచ)

కుంభయోని. సం. వి. ఇ. పుం-కుండయందు పుట్టినవాఁడు-౧. అగస్త్యుఁడు. ౨. ద్రోణుఁడు. ౩. వశిష్ఠుఁడు. (కల్ప)

కుంభల. సం. వి. ఆ. స్త్రీ. బోడతరముĪ.

కుంభసంధి. సం. వి. ఇ. పుం. ఏనుఁగుకుంభస్థలముల నడిమిసందు, విదువు. (త్రి. ని.)

కుంభాండము. సం. వి. అ. న. గుమ్మడిĪ.

కుంభాండి. సం. వి. ఈ. స్త్రీ. బూడిదగుమ్మడి, తెల్లగుమ్మడిĪ.

కుంభాధిపుఁడు. సం. వి. [illegible]

కుంభాభిషేకము. సం. వి. అ. పుం. క్రొత్తగా గుడికట్టించి యందు ప్రతిష్ఠచేసినవిగ్రహమునకు కుంభమునం దుదకము నిండుగఁ బోసి మంత్రపూత మయినయాయుదకముచేత చేయించెడు స్నానము.

కుంభి. సం. విశ. (న్. నీ. న్.) కుంభము కలది. వి. న్. పుం. ౧. ఏనుఁగు. ౨. కుంభీరము, మొసలి. ౩. కులాలుఁడు, కుమ్మరవాఁడు. ౪. గుగ్గిలముĪ. ౫. విషక్రిమిభేదము. ఈ. స్త్రీ. ౧. ఉఖ, వంటకుండ. ౨. భూపాటలి, నేలకలిగొట్టు; కలిగొట్టుĪ. ౩. కుంభిక, తిఁగపాఁచి, నాఁచుĪ. ౪. కట్ఫలము, పినగుమ్ముడుĪ. ౫. పర్పటము, పాపటĪ. ౬. పరివ్యాధము, నీటిప్రబ్బĪ.

కుంభించు. సం. స. క్రి. (ఊపిరి) బిగఁబట్టు, ఆఁపు.

వ... మఱియు నిడయందుఁ బూరించి కుంభించి పింగళనాడిని విడిచి మరలఁ బింగళనాడిని బూరించి కుంభించి యిడయందు విడువ వలయును... వేం. మా. ౩.౯౪.

కుంభిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. తిఁగపాఁచి, నాఁచుĪ. ౨. పాటల, కలిగొట్టుĪ. ౩. ద్రోణపుష్పి, తుమ్మిĪ. ౪. ఒకానొకనేత్రరోగము. ౫. వేశ్య. ౬. కట్ఫలము, పినగుమ్ముడుĪ.

కుంభిని. సం. వి. ఈ. స్త్రీ. ౧. భూమి, నేల. ౨. కరిణి, ఆఁడేనుఁగు. ౩. జయపాలవృక్షము, భద్రదంతిĪ.

కుంభిపాకి. సం. వి. ఈ. స్త్రీ. కట్ఫలము, పినగుమ్ముడుĪ. (కల్ప)

కుంభిలుఁడు. సం. వి. అ. పుం. ౧. దొంగ. ౨. శ్లోకార్థమును దొంగిలించువాఁడు. ౩. శాలమత్స్యము, వేగముగా పోవునొకజాతిచేఁప. ౪. శ్యాలుఁడు, పెండ్లాముతోడఁబుట్టినవాఁడు.

కుంభీకము. సం. వి. అ. పుం. ౧. పున్నాగముĪ. ౨. కుంభిక, తిఁగపాఁచి, నాఁచుĪ.

కుంభీకుఁడు. సం. వి. అ. పుం. నపుంసకభేదము.

కుంభీధాన్యకుఁడు. సం. వి. అ. పుం=కుంభీధాన్యుఁడు.

కుంభీధాన్యము. సం. వి. అ. న. సంవత్సరమునకు చాలునంత కుండలలో నిలువచేసుకొన్నధాన్యము.

కుంభీధాన్యుఁడు. సం. వి. అ. పుం. సంవత్సరమునకు కావలయునంత ధాన్యము కుండలలో నిలువ చేసికొనుగృహస్థుఁడు.

కుంభీనసము. సం. వి. అ. పుం. పాము.

కుంభీనసి. సం. వి. ఈ. స్త్రీ. ౧. రావణునిపినతల్లికూఁతురు.(లవణాసురునితల్లి.) ౨.ఆఁడుపాము.

కుంభీపాకము. సం. వి. అ. పుం. నరకవిశేషము. (ఇందు ఆవమందలికుండలవలె పాపులు కాల్పఁబడుదురు.)

కుంభీరకుఁడు. సం. వి.అ.పుం.చోరుఁడు,దొంగ.

కుంభీరమక్షిక. సం. వి. ఆ. స్త్రీ. ఒకజాతిఈఁగ.

కుంభీరము. సం. వి. అ. పుం. నక్రము, మొసలి.

కుంభీరాసనము. సం. వి. అ. న. (యోగ)ఆసనభేదము.

శ్లో.పాదోపరి పదం దత్త్వా శీర్షోపరి కరద్వయమ్,
తిష్ఠేద్దణ్డాకృతిర్భూమౌ కుమ్భీరాసనముచ్యతే. (వాచ.)

కుంభీరుఁడు. సం. వి. అ. పుం. చోరుఁడు,దొంగ.

కుంభీలకుఁడు. సం=కుంభీరకుఁడు.

కుంభీలము. సం=కుంభీరము.

కుంభీలుఁడు. సం.వి.అ.పుం.౧. కుంభిలుఁడు, దొంగ.౨.శ్లోకార్థమును దొంగిలించువాఁడు.(వై.ని.)

కుంభుఁడు. సం. వి.అ.పుం.౧.వేశ్యాపతి,విటుఁడు. (వై. ని) ౨. కుంభకర్ణునికొడుకు.

కుకభము. సం. వి. అ. న. మద్యము. (కల్ప)

కుకరుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) కుణి, ఈచవోయినచేతులు కలవాఁడు.

కుకీలము. సం.వి. అ. పుం-భూమికి మేకువంటిది-పర్వతము, కొండ. (త్రి. ని.)

కుకుందరము. సం. వి. అ. న. స్త్రీలపిఱుఁదిమీఁదిగుంట. పుం. కుక్కపొగాకు!.

కుకుటము. సం. వి. అ. పుం. బూరుగు, శాల్మలి!.

కుకురము. సం. వి. అ.పుం.౧.కుక్కురము,కుక్క. ౨. గ్రంథిపర్ణము, గండివనము!. ౩. దశార్హదేశము.

కుకూటి. సం. వి. ఈ. స్త్రీ, న్. పుం. శాల్మలి, బూరుగు!.

కుకూలము. సం. వి. అ. పుం. తుషానలము, కుప్పు, ఉముకనిప్పు. న. ౧. గసిక నాటినగుంట. ౨.కవచము.

కుకోలము. సం. వి. అ. పుం. కోలి, రేఁగు!.

కుక్క వి. (సం. కుక్కురః. ప్రా. కుక్కుర. త. కుక్కన్, కుక్కల్.) వేఁపి, శునకము.

క. వెడగోఁతల నెత్తురొలుకఁ, బడఁద్రోచిన వ
చ్చి కుక్కపదుపు వెనుకకుఁ, జడిసెఁ గబ
ళింప నొల్లక...భార. శాం. ౩. ౪౦౭.

గీ...కంకటి మైలచీరఁ, బఱచి విడె మొల్లరే
యంచుఁ బలుకరింపఁ, గుక్కకూఁతుర వల
దంచు వెక్కిరించు. శుక. ౨. ౭౪౭. (ఇట
నిందావాచకము.) ఆం.భా. ౨. ౨౯౦.

ఇట్లే:-కుక్కలకొడుకు.

సా: కుక్కతోఁక పట్టుకొని గోదావరి యీఁదినట్లు.

విశే. అల్పము, నీచము. (ఇది 'కాకి'వంటిది)

ఉదా: కుక్కపొగాకు.

జ: కుక్కగొడుగు, కుక్కగొఱ్ఱె, కుక్కచ్చు, కుక్కతొలసి, కుక్కపాల, కుక్కబూరుగు, కుక్కమూతిపిందె, కుక్కమేడి, కుక్కలకట్టు, కుక్కల్లి, కుక్కవాయింట.

కుక్కగొడుగు. వి. (√కుక్క) ఛత్త్రాకము, పుట్టగొడుగుI. (శర, వా.)

కుక్కగొఱ్ఱె. వి. (√కుక్క) అడవిగొఱ్ఱె. (బ్రౌ.)

కుక్కచ్చు, కుక్కయచ్చు. వి. (కుక్క + అచ్చు) కుక్కయాకృతి గలవాఁతె, కుక్కముద్ర.

క. చంపినవానిని సరిగాఁ, జంపుట తగు విప్రుఁ
డైనఁ జంపక పతి త,త్సంపదఁ గొని తలగొ
ఱిగి వ,డంపడి కుక్కచ్చు వేసి దండింపఁ ద
గున్. విజ్ఞా. ప్రా. ౬౪.

గీ. కల్లజూదరి మెడఁ బాసికలు దగిల్చి, కుక్క
యచ్చిడి దండుగఁ గొనుట నీతి. విజ్ఞా. ప్రా.
౪౧.

కుక్కతొలసి. వి. (√ కుక్క) ఫణిర్జకము, మరువముI.

ఆ. తొలసి కుక్కతొలసి తోరపువాఁడును, గల
గరయును గుంటగలగరయును. చికి. ౨. (చి.
ని - కుక్కతొళసి. శ.ర.)

కుక్కపాల. వి. (√ కుక్క) వటపత్త్రిI. (వన్యలతావిశేషము. ఇది పాలతీఁగను బోలియుండును ఆకులు మాత్రము సోగవత్త్రువలె యుండును. చి. ని.)

సీ. ... కుక్కపాలన వటపత్త్ర పరఁగుచుండు.
ఆం. భా. ౨. ౬౬.

కుక్కబూరుగు. వి. (√కుక్క) ఒకజాతిబూరుగుI. హంస. ౪. ౧౧.

కుక్కముల్లు. వి. దద్రురోగవిశేషము. (బ్రౌ.)

కుక్కమూతిపిందె. వి. (√కుక్క) కాపుడిగినపుడు కలిగెడు కుక్కమూతివంటిమూతి గలపిందె. (శ. ర.)

ఉదా: చెట్టు చెడుకాలమునకు కుక్కమూతిపిందెలు పుట్టును.

కుక్కమేడి. వి. (√కుక్క) కాకోదుంబరిక, కాకిమేడిI. (శ. ర.)

కుక్కలకట్టు. వి. (√ కుక్క) చోరసాధనవిశేషము, కుక్కలు మొఱుఁగకుండఁ జేయువస్తువిశేషము. చెన్న. ౩. ౨౯౪.

కుక్కల్లి. వి. (కుక్క + అల్లి) వన్యవృక్షవిశేషము. (చి. ని.)

కుక్కవాయింట. వి. (√ కుక్క) శ్వానబర్బరముI.

గీ. కుక్కవాయింట నాఁగఁ బెంపెక్కు శ్వాన,
బర్బరాభిధ... ఆం. భా. ౨. ౨౬౭. (బ్రౌ.
పా.)

కుక్కి. వి. త్రాళ్లు వదులై పల్లముపడినమంచము; అల్పఖట్వ.

ఉ. ...నీవు ని,స్తేజము నొంది యల్పనిగళిం గొ
ఱమాలినకుక్కిమీఁద నీ,వోజ నవాఘుపా
టువడ నోగిత మైతె మదీయవల్లభా. భోజ
రా. ౫. ౨౭౭.

క. కుక్కలలో శబరులలోఁ, గక్కురచిమ్మటుల
లోనఁ గాకోకులలోఁ, బక్కణముగుడి
సెనములను, గుక్కిపయిం జచ్చె నతఁడు
ఘోరవ్యాధిన్. శివరా. ౪. ౪౬. పు. హరిశ్చ.
౪. ౧౩.

సీ. ...రాజిలు నల్పఖట్వ కుక్కియనంగ...ఆం.
భా. ౨. ౧౬౪.

విణ. నిమ్నము, లోఁతైనది.

ద్వి. ఆకుక్కినూతిలో నాకిటి నున్న, యాకవిను
తఁ గాంచి యద్భుతం బంది. ద్వి. భాగ. ౯
సం. ౧. (శ.ర.)

జ: కుక్కివడు.

కుక్కిదము. విశే. (క్రుక్కు?) క్రిక్కిఱిసినది; దట్టము, సాంద్రము.

ఆ. ఉవిదమానసమున నుప్పొంగి వలరసం, బొక్కపెట్టతఱిమి కుక్కిదంబు, గాఁగ నిండి తాల్మికట్టవిసెనో యన, వెడలె నశ్రువారి వెల్లిగొనుచు. కు. సం. ౫. ౬౦౬.

ఉ. తారకుఁడుగ్ర భుజాబలమదంబున షణ్ముఖు మీఁద నేసె నా,నారుచిరాస్త్రసంహతి రణంబునఁ గ్రిక్కొని కుక్కిదంబు గాన్.కు.సం. ౧౨. ౯౧౫.

కుక్కివడు. అ. క్రి. (కుక్కి + పడు) కుక్కియగు, నేఁతసడలి పల్లమగు, దిగఁబడు.

ఆ. కుక్కివడిన మిగులఁ గొంగోడువోయినఁ, గుఱుచయైన విఱిగి కొంచె మైన, మలిన మైన నేఁత పలుచ నైనను నల్లు,లున్న నుల్కమంచ మొప్ప దండ్రు. వి. పు. ౮. ౨౧౫.

కుక్కుటకము. సం=కుక్కుటము.

కుక్కుటకుఁడు. సం. వి. అ. పుం. ఒకసంకీర్ణజాతివాఁడు, నిషాదస్త్రీయందు శూద్రునకుఁ బుట్టినవాఁడు.

కుక్కుటధ్వజుఁడు. సం. వి. అ. పుం-కోడిపడగవాఁడు-కుమారస్వామి.

కుక్కుటమండపము. సం. వి. అ. పుం. (కాశియందున్న) ముక్తిమండపము.

కుక్కుటమస్తకము. సం. వి. అ. పుం. చవ్యము!.

కుక్కుటము. సం. వి. అ. పుం. ౧. కోడి. ౨. కుక్కుభము, అడవికోడి. (వాచ)

కుక్కుటవ్రతము. సం. వి. అ. న. భాద్రపదశుక్లసప్తమియందు చేయువ్ర[illegible] (ఇది సంతానార్థము స్త్రీలు చేయుదురు. దీనినే లలితాసప్తమీవ్రతము అనియు అందురు.)

కుక్కుటశిఖము. సం. వి. అ. పుం. కుసుంభవృక్షము, కుసుమచెట్టు.

కుక్కుటాండము. సం.వి.అ.న.కోడిగ్రుడ్డు.

కుక్కుటాసనము. సం. వి. అ. న. (యోగ)ఆసనభేదము.

శ్లో. నిజహస్తద్వయం భూమా పాతయిత్వా జితేన్ద్రియః,పద్మాఖ్యం బద్ధం యత్కరోతి కూర్పరద్వయమధ్యగం, సవ్యాపసవ్యయుగళం కుక్కుటాసనముచ్యతే.(రుద్రయామళము-వాచ.)

కుక్కుటి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. దంభచర్య, కపటపునడవడి. ఈ. స్త్రీ. ౧. ఆఁడుకోడి. ౨. శాల్మలి, బూరుగు!.

కుక్కుటీవ్రతము. సం=కుక్కుటవ్రతము.

కుక్కుభము. సం.వి.అ.పుం.అలజము,గంపపులుఁగు, అడవికోడి.

కుక్కురము. సం.వి. అ.పుం. కుక్క. న. గ్రంథిపర్ణి, గండివనము!.

కుక్కురవాక్కు. సం.వి.చ్.పుం-కుక్కవలె ధ్వనిచేయునది-సారంగమృగము, ఒకజాతిలేడి.

కుక్కురి. సం.వి.ఈ.స్త్రీ. ఆఁడుకుక్క.

కుక్షము. సం.వి.అ.పుం. ఉదరము,కడుపు. (కౌముది.)

కుక్షి. సం.వి.ఇ.పుం. ౧.జఠరము, కడుపు.౨.మధ్యభాగము. 3. కత్తియొఱ.

కుక్షింభరి. సం.విశే.(ఇ) ఆత్మంభరి,స్వోదరమాత్రపూరకుఁడు.

కుక్షిరంధ్రము. సం.వి.అ.పుం. నలము, కిక్కిస[illegible]

కుక్షిశూలము. సం.వి.అ.పుం.న.కడుపులోఁ గలిగెడురోగవిశేషము. (వాచ)

కుఖనకము. సం.వి. అ.పుం-భూమిని త్రవ్వునది-౧. ఎలుక. ౨. పంది.

కుగ్రామము. సం.వి. అ. పుం. పల్లెటూరు. (రాజు గాని ఆహితాగ్ని గాని వైద్యుఁడు గాని ధనికుఁడు గాని నది గాని లేనియూరు-విల్యమ్సు.)

కుచండి. సం.వి.ఈ.స్త్రీ. మూర్వాలత, చాఁగ.

కుచందనము. సం. వి. అ.న.౧-వాసన లేనిచందనము-ఎఱ్ఱగంధము,రక్తచందనము. ౨. కుంకుమపువ్వు. ౩. పత్త్రాంగము, రక్తచందనమువలె నుండు కాష్ఠవిశేషము.

కుచఫలము. సం.వి.అ.పుం. దానిమ్మ.

కుచము. సం.వి.అ.పుం. స్తనము, చన్ను.

కుచరుఁడు. సం.విణ.(అ.ఆ.అ.) పరులదోషములను చెప్పువాఁడు.

కుచాంగేరి. సం.వి.ఈ.స్త్రీ.చుక్కకూర.

కుచాగ్రము. సం. వి. అ. న. చూచుకము, చనుమొన.

కుచితము. సం.విణ.(అ.ఆ.అ) పరిమితము,కొలఁదిపాటిది.

కుచేల. సం. వి. ఆ. స్త్రీ. విద్ధకర్ణి, చిలుబొద్ది.

కుచేలము. సం. వి. అ. న. ౧-భూమికి వస్త్రమైనది-సముద్రము.

శ్లో. కాచాయ నీచం కమనీయవాచా, మోచా
ఫలస్వాదుముచా న యాచే, దయాళుచేలే ధ
నదత్కుచేలే,స్థితేఽకుచేలే శ్రితమాకుచేలే.

౨. కుత్సితచేలము.

కుచేలుఁడు. సం. విణ. (అ. ఆ. అ.)మాసినట్టిగాని చినిఁగినట్టిగాని వస్త్రములు కట్టువాఁడు. వి. అ. పుం. ఒకానొకఋషి, శ్రీ[illegible]

కుచ్చెల=కంచెల.

చ. కలువలు కొప్పున న్నగుమొగంబునఁ గస్తురి
బొట్టు పట్టుకుచ్చెలయును జంద్రకావిబురు
సాపనివల్వయు మై రహింపఁగా. శుక. ౧.
౫౪.

కుచ్చెలి=కుచ్చెలి. వి. కోలి, రేఁగు.

సీ. కుచ్చెలి యంచనఁ గుచ్చెలి యనఁగను గోలి
యటన్నను గోలి యొప్పు. ఆం. భా. ౨.౭౮.
హంస. ౮. ౧౩౨.

కుచ్చెలిగంత. వి. యోగులును యోగినులును ధరించెడుబొంత.

ఉ. ....వెలివన్నెపట్టునూలుక్కుచ్చులు గల్గి యొ
ప్పుతనకుచ్చెలిగంతయుఁ గక్షపాలలో,నచ్చ
పురత్నపేటి నిడినట్టి మహాఘుటికాప్రకాం
డముల్. పరమ. ౧. ౧౫౧.

సీ...గుబ్బ,చనుదోయి వన్నెకుచ్చెలిగంత డావ
లికరమునందు విభూతికక్షపాల. రాజ.చ.౨.
౯౮.

కుచ్చెలిబొంత=కుచ్చెలిగంత.

సీ. నలు వగుకలువమొగ్గలు జడల్గా నాఁచు పాలు
పైనకుచ్చెలిబొంత గాఁగ. గీ. జోగురాలును
బోలెను సొబగు మీఱు,కొలను గాంచిరి మ
దిలోనికోర్కు లలర. యయా. ౩. ౪౬. పర
మ. ౧. ౧౫౪.

కుచ్చితము. విణ. (సం. కుత్సితః. ప్రా. కుచ్ఛితో. క.కుచ్చిత. త.కుచ్చితమ్.) నీచము, అల్పము, కుత్సితము.

ఆ. వలయుపదవియందు నిలిచి సారాజ్యమం,త
యును జక్కఁబెట్టి నయము విక్రమంబు న
డపునంతమానిసి నై యుండి, కుచ్చితంపుబ్ర
దుకు కోరఁ దగునె. భార. విరా. ౧.౨౫౨.

సీ. ... అధిప నీపలికినయట్లు కరముఁ, గుచ్చితం
[illegible] మటికులమున జన్మింపు మీ వని శా

వ మిచ్చి. మార్క. ౪. ౨౩౬. ఉ. హరి. ౫. ౩౦౧.

౨. నీచత్వము, కుత్సితత్వము.

ఉ. కుచ్చిత మేమి గూడు సమకూడినరాజ్యము
వీటిఁబుచ్చఁగా, వచ్చిన లాభ మేమి... వేం.
పంచ. ౩. ౧౩౪.

కుచ్చితుఁడు. విశే. కుజనుఁడు, దుష్టుఁడు.

గీ. కఱటి యడిగొట్టు పలువ యేతరి గరాసు, చె
నఁటి చెన్నఁటి కూళ కుచ్చితుఁడు మొండి,
కట్టె నాఁగను గుజనాఖ్యగాఁ జెలంగు. ఆం.
భా. ౩. ౪.

ఉ. అచ్చటఁ దొల్లి పార్వతి వయస్యలతో జల
కేళిఁ దేలఁగాఁ, గుచ్చితు లైన రక్కసులు
కొందఱు కాము లై జలంబులోఁ, జొచ్చిన
నిందుఁ జొచ్చి పురుషుల్ నిజ మిట్టు లె యా
దు రంచు లో, హెచ్చినకిన్క నట్లు శపియిం
చి తిరోహిత యయ్యె నయ్యెడన్. ఉ. రా. ౫.
౧౬౩.

కుచ్చిళ్లు. వి. బ. (కుచ్చెళ్లు. శ. ర - కుచ్చిలి. చి. ని.) బాలికాక్రీడావిశేషము. (ఇదియే గూఢమణిక్రీడ యంద్రు అని చి. ని.)

మ. దినముల్ కొన్ని చనంగ నంతఁ గడు వర్ధిం బొ
మ్మపెండిండ్లు గు, జ్జెనగూళ్లు చ్చనగండ్లు పింపి
ళులు కుచ్చిళ్ గిరనంగెంజ లో, మనగుంటల్
కనుమూసిగంత నలుగంబాలాట లో నైనఖే,
లనముల్ ... కళా. ౬. ౨౦౨.

కుచ్చు. వి. (సం. గుచ్ఛః. ప్రా. కుచ్ఛ. క. త. మ. కుచ్చు. తు. కుచ్చి.) ౧. పువ్వులు మొదలగువానిగుత్తి.

సీ. ...కుచ్చన గుత్తి యన గుది యనఁగ గుచ్ఛా
ఖ్య దనరు. ఆం. భా. ౨. ౮౦.

౨. పట్టు మున్నగువానికుచ్చు.

ఉదా: పాలకీకుచ్చు, కుచ్చు

(బ) ౧. స్త్రీలు జడయందు చేర్చి అల్లుకొనెడిభూషణవిశేషము. (శ. ర.)

సీ. బటువుముత్యములపాపటబొట్టు రాకిడి జడ
బిళ్లలును గుచ్చు లడరి వెలుఁగ. వేం. మా. ౧.
౧౩౦.

౨. కొనచెవి నుంచుకొనెడిభూషావిశేషము. (శ. ర.)

జ: కుచ్చుమీను, కుచ్చులమెకము.

కుచ్చుమీను. వి. (√కుచ్చు) పెద్దతోఁకగలచేఁప. (చి. ని, శ. ర.)

కుచ్చులమెకము. వి. (కుచ్చులు + మెకము) చమరీమృగము. (శ. ర.)

కుచ్చె. వి. ౧. కుచ్చెల, పింజె, మడత.

సీ. ...కచ్ఛభేదాభిధాన మెసంగుఁ గాసె కుచ్చె
ల కుచ్చె కచ్చె పింజె, చుంగు రింగు నెఱిక
చింగు నెఱి యనంగ... ఆం. భా. ౨. ౧౫౩.

౨. కెంపువని.

సీ. ...కెంపువని కుచ్చె యనఁగ వెలయు. ఆం.
భా. ౨. ౨౪౪.

కుచ్చెతీయు. స. క్రి. (రత్నములను) సానఁబట్టు. (శ. ర.)

కుచ్చెల. వి. (బ. కుచ్చెలలు, కుచ్చెళ్లు - సం. కచ్ఛః.) ౧. కుచ్చె, పింజె, మడత.

చ. ...సరిగంచుచప్వకు, చ్చెల లపరంజి మెట్టియ
ల జీరఁగ నందెలు మ్రోయ సోయగం, బొలు
కఁగ వచ్చె నత్తఱి రఘూత్తముచిత్తము తత్త
ఱింపఁగన్. ఉ. రా. ౬. ౧౬౧.

మ. తళుకుంగుబ్బలఁ బైఁట వేయు మని కాంతల్
దూఱి హేలామదా, కులితస్వాంత యొకర్తు వే
గ జెలుఁగుంగుచ్చెళ్లకొం గొత్తి గు, బ్బలపైఁ గ
ప్పిన బైలువడ్డజఘనప్రాంతంబు వీక్షించి ...
దశా. ౮. ౧౨౩. ఆం. భా. ౨. ౧౫౩.

౨. [illegible] గర.

సీ. మెఱుఁగుఁగుచ్చెలమీఁద జరతాఱుపని మీఱు చెంగావిరంగారుచీరఁ గట్టి. హంస. ౧. ౧౨౦.

౩. పిడుకలు చొప్ప మొదలగువాని ప్రోఁగు, రాశి.

గీ. ... రుబ్బు, ట్రోలు పిడుకలకుచ్చెల దాలిగుంత, దనర నిరతంబు వెలయు నాతనిగృహంబు. శుక. ౨. ౪౦౫. (పిడుకలకుచ్చెల=పిడుకల గూడు.)

సీ. ...కుచ్చెల యన రాశి కొలుచుండు. ఆం. భా. ౨. ౨౩౦.

౪. ఎనిమిదిగొఱ్ఱులకొలఁది, భూపరిమాణవిశేషము. (బ్రౌ.)

కుచ్చెలి=కుచ్చేలి. ఆం. భా. ౨. ౭౪.

కుచ్ఛము. సం. వి. అ. న. కుముదము, తెల్లగలువ. (వాచ.)

కుజంభ(భి)లుఁడు. సం. వి. అ. పుం. కన్నపుదొంగ, సంధిచోరుఁడు.

కుజనుఁడు. సం. వి. అ. పుం. కుత్సితపురుషుఁడు.

కుజప్రియము. సం. వి. అ. పుం-కుజగ్రహమునకిష్టమైనది-విద్రుమము, పగడము.

కుజము. సం. వి. అ. పుం-భూమినుండిపుట్టునది-చెట్టు.

కుజలము. సం. వి. అ. న. పులికడుగు.

కుజవారము. సం. వి. అ. పుం. మంగళవారము.

కుజుఁడు. సం. వి. అ. పుం-భూపుత్త్రుఁడు-౧. నరకాసురుఁడు. ౨. అంగారకుఁడు.

కుజ్ఝటి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. పొగమంచు. (విల్యమ్సు)

కుటంకము. సం. వి. అ. పుం. ఇంటికప్పునకుపయోగించుగడ్డిలోనగునది.

కుటంగకము. సం. వి. అ. పుం. ౧. ఛది, పటలము, ఇంటికప్పు. ౨. ఆకులు లోనగువానిచే ఆచ్ఛాదితమైనగృహభేదము.

కుటచము. సం. వి. అ. పుం. కుటజము, కొండమల్లెల్. (వాచ.)

కుటజము. సం. వి. అ. పుం. ౧. కొండమల్లె, కొడిసెచెట్టు. ౨. అగస్త్యవృక్షము, అవిసెల్.

కుటజుఁడు. సం. వి. అ. పుం-కుండయందు పుట్టినవాఁడు-౧. అగస్త్యుఁడు. ౨. ద్రోణుఁడు. ౩. వశిష్ఠుఁడు.

కుటన్నటము. సం. వి. అ. పుం. శ్యోనాకము, దుండిగముల్. న. కైవర్తీముస్తకము, కైవడిముస్తెల్.

కుటపము. సం. వి. అ. పుం. ౧. ఇంటితోఁట. ౨. ధాన్యమానవిశేషము, కుడవము. న. పద్మము.

కుటపుఁడు. సం. వి. అ. పుం. ముని.

కుటము. సం. వి. అ. పుం. న. కలశము, కుండ. పుం. ౧. దుర్గము, కోట. (కల్ప.) ౨. చెట్టు. ౩. గృహము; క్షుద్రగృహము, గుడిసె. (శే. ని.) ౪. కొండ.

కుటరము. సం. వి. అ. పుం. తరిగంబము, చల్లరాడు.

కుటరుణ. సం. వి. ఆ. స్త్రీ. త్రివృత్తు, తెగడల్.

కుటరువు. సం. వి. ఉ. పుం. ౧. పటగృహము, డేరా. ౨. ఒకజాతిసింహము. (వై. ని.)

కుటలము. సం. వి. అ. న. పటలము, ఇంటికప్పు.

కుటహారిక. సం. వి. ఆ. స్త్రీ. దాసి, పనికత్తె.

కుటాక. వి. పక్షివిశేషము.

సీ. కూఁకటికువ్వె కుటాక కర్కు కరడు నల్లచిప్పకాఁడును జల్లపిట్ట. గీ. యనఁగ నిట్లని పక్షిభేదాఖ్య లలరు. ఆం. భా. ౨. ౯౫.

కుటి. సం. విశే. (ఇ) కౌటిల్యము కలవాఁడు. (వై. ని.) వి. ఇ. పుం. ౧. దేహము. ౨. చెట్టు. ఇ, ఈ. స్త్రీ. ౧. కౌటిల్యము, వంకర. ౨. గుడిసె. ఈ. స్త్రీ. ౧. కుంభదాసి, నీళ్లు మోయుపనికత్తె. ౨. మురయనుగంధద్రవ్యముల్. ౩. మద్యము. (హే[illegible] చిత్రగుచ్ఛము, పలురంగులు గల

పూలగుత్తి. ౫. ఇనుము. (వై. ని.)

కుటిచరము. సం. వి. అ. పుం-(జలములో) వంకరగా నడుచునది-జలసూకరము. (వాచ.)

కుటితము. సం. విణ. (అ. ఆ. అ.) కుటిలము, వంకరైనది.

కుటిరము. సం. వి. అ. న. కుటీరము, క్షుద్రగృహము. (కల్ప)

కుటిల. సం. వి. ఆ. స్త్రీ. ౧. నది.(హేమ. ని.) ౨. స్పృక్క-యనుగంధద్రవ్యము. (మే. ని.)

కుటిలము. సం. విణ. (అ. ఆ. అ.) ౧.వంకరైనది; మెలికలు తిరిగినది. ౨. ఋజువు కానిది, కపటము కలది. (ఉదా: కుటిలహృదయుఁడు, మొ.) వి. అ. న. తగరపుష్పము, నందివర్ధనపుపూవు.

కుటీచకుఁడు. సం.వి. అ. పుం-గుడిసెలో నుండుటచేతనే తృప్తి నొందువాఁడు - సన్న్యాసిభేదము. (కుటీచకుఁడు బహూదకుఁడు హంసుఁడు పరమహంసుఁడు అని సన్న్యాసులు నలువురు.)

కుటీరము. సం. వి. అ. పుం. గుడిసె.

కుటుంగకము. సం=కుటంగకము.

కుటుంబము. సం. వి. అ. పుం. న. ౧. పోష్యవర్గము, పెండ్లాము బిడ్డలు లోనగువారు. ౨. బంధువు, చుట్టము. ౩. జ్ఞాతి. ౪. సంతతి, సంతానము. ౫. నామము, పేరు. (వాచ.) ౬. వర్గము, సమూహము.

కుటుంబి. సం.విణ. (న్. నీ. న్)కర్షకుఁడు, దున్నుకొని బ్రదుకువాఁడు.(కల్ప.) వి. న్. పుం.గృహస్థుఁడు. (కల్ప.)

కుటుంబిని. సం. వి. ఈ. స్త్రీ. ౧. మగఁడును బిడ్డలును గలస్త్రీ. ౨. కుటుంబములసమూహము.

కుటుఁడు. సం.వి.అ.పుం. శిలాకుట్టకుఁడు,తాలుమలుచువాఁడు. (శే.ని.)

కుట్టకము. సం.వి. అ. పుం. (గణిత) గుణకాంకవిశేషము.

కుట్టకుఁడు. సం.విణ. (అ.ట్టికా.అ.) భేదించువాఁడు.

కుట్టడము. వి. (√కుట్టు.) కుట్టుపని.

సీ. అవికకుట్టడపుఁదోరపునిగ్గుజంటీలు తనులతాద్యుతికిఁ గైదండ యొసఁగ. శుక. ౧. ౨౦౦. (శ.ర.పా.)

కుట్టన. సం.వి.ఆ. స్త్రీ=కుట్టనము.

కుట్టనము. సం.ప.అ.న.౧.భేదనము. (చెక్కుట,మలుచుట,మొ) ౨.కుత్సనము, నిందించుట. ౩.ప్రతాపనము, కాఁచుట, వెచ్చచేయుట. ౪. గుణనము,గుణించుట.

కుట్టని. సం.వి.ఈ.స్త్రీ. ౧. కుట్టిని, కుంటెనకత్తె. ౨. భేదనసాధన మగుకత్తిపీట,మొ.

శ్లో. కుట్టనీ పేషణీ చుల్లీ ఉదకుంభీ చ మార్జనీ, పంచసూనా ఇతి ఖ్యాతాస్తాభి స్స్వర్గం న గచ్ఛతి.

కుట్టనీయము. సం=కుట్టయితవ్యము.

కుట్టమితము. సం. వి. అ. న. దంతపీడనాదులచే కోపభావ మభినయించినను లోపల మిక్కిలియానందము పొందునట్టిస్త్రీలయొక్క శృంగారచేష్టావిశేషము.

శ్లో. కేశస్తనాధరాదీనాం గ్రహే హర్షేపి సంభ్రమాత్, ప్రాహుః కుట్టమితం నామ శిరఃకరవిధూననమ్. సా. ద. ౩. ౧౧౧.

కుట్టయత్. సం. శత్రు. భేదించుచున్న.

కుట్టయమానము. సం. విణ.(అ. ఆ. అ.) భేదించుచున్నది.

కుట్టయితృ. సం. విణ. (ఋ. త్రీ. ఋ)=కుట్టకుఁడు.

కుట్టయితవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) భేదింపఁదగినది.

కుట్టహారిక. సం. వి. ఆ. స్త్రీ. దాసి, పనికత్తె.(హలా. ని.)

కుట్టాకము. సం. విశ. (అ. ఈ. అ.) ఛేదించునది.

కుట్టారము. సం. వి. అ. పుం. కొండ. వ. ౧. రతి. ౨. కంబళము.

కుట్టారుగ. వి.(కుఱు+ఆరుగ)క్షుద్రకోద్రవము?. (బ) ధాన్యవిశేషము.

మ. గురుగుం జెంచలిఁ దుమ్మిఁజేఁదగిరిసాకుం దిం
త్రిణీపల్లవో,త్కరముం గూడఁ బొరంటి
నూనియలతోఁ గట్టావికుట్టారుగో,గిరముల్
మెక్కి...ఆము. ౪. ౧౩౪.

కుట్టావలు. వి. బ. (కుఱు + అవలు) సర్షపవిశేషము. (శ. ర.)

కుట్టితము. సం. విశ. (అ. ఆ. అ.) ఛేదింపఁబడినది.

కుట్టిని. సం=కుట్టని.

కుట్టిమము. సం. వి. అ. పుం. వ. ౧. శిలారత్నాది నిబద్ధభూమి, నెలకట్టు. ౨. కుటీరము, గుడిసె. పుం. దానిమ్మ?.(రా.ని.)

కుట్టీరము. సం. విశ. (అ. ఆ. అ.) ఛేదకము. వి. అ. పుం. కొండ.

కుట్టు. స. క్రి.(త.కుత్తు.)౧. (వస్త్రపర్ణాదులు)కుట్టు.

వ. ...మూరకొక్కండును జేనకొక్కండును
గాఁ గుట్టినడొల్లుటుల్లారు లుల్లసిల్లఁ బల్లించి
నపల్లంబులపై...ఆము. ౪. ౩౫.

సీ. నునుఁబోఁకపాత్తిఁ గుట్టినదొప్పగమితోడ
...ఆము. ౧. ౭౬.

౨. (చీమ,తేలు, తుమ్మెద,మొ.) కుట్టు.

గీ. మధువుఁ గొన నుత్సహించినమనుజుఁ బట్టి,
కుట్టి నిర్జించుమధుకరకులమునట్లు. భార.ఆర.
౧. ౨౫౧.

౩. గ్రుచ్చు.

వ. ...పిశితఖండంబు లొండొండ యుద్వృత్తుగా
నాకుఁబొత్తరలం గట్టియు గుదులు గుట్టియు
...మనుచ. ౪. ౬౦.

౪. (చెవులు, మొ.) కుట్టు.

ఉదా: ఆపిల్లవానికి చెవులు కుట్టినారు.

౫. (అంకురము మున్నగువానిని) పొడుచు.

చ. గుమురులు గట్టి యీరికలు గుట్టి ప్రవాళము
వట్టి కింకతో,నములక మ్రింగి... ఆమనిని శే
యుఁబవల్ వడిఁ గూయుఁ గోవెలల్. కు.
సం. ౪. ౪౬౩.

వి. ౧. సీవనము, కుట్టుట; కుట్టినదారము.

సీ. జంటనుత్తెపుఁగుట్టుజంటిసైకల నంటి బిగి
గుబ్బచన్నులు పిక్కటిల్ల. ఉ. రా. ౬. ౧౩౧.

ఉ. గుత్తపుఁదాపితాఅవికకుట్టు పటుక్కన వి
చ్చె రంభకున్. కృ.శకుం. పీఠి. ౧.౨౦.

౨. (కడుపులో పుట్టెడు) నొప్పి,బాధ.

క. అడుకులు దిన్నట్లగునే,కడుపునఁ గుట్టెత్తిన
పుడు గడుఁ బఱచితి నాఁ,డొడ లెఱుఁగక
పాండుసుతుల, నుడిగి మడుఁగవలనె నిప్పు
డొకసాత్యకిచేన్. భార. ద్రో. ౪. ౨౯.

క. తలనొప్పి కడుపుఁగుట్టుం,బలుగుఱుపుం గాళ్ల
తీపు పాటించుచు...శుక. ౨. ౨౦౫.

౩. ప్రొయ్యిలో క్రిక్కిఱిసియుండుబూడిద లోనగునది. (శ. ర.)

౪. కుట్టఁగా ఏర్పడినరంధ్రము.

(వ్యవ) చెవికుట్లు మూసికొనిపోయినవి.

జ: కుట్టపము, కుట్టుకాఁడ, కుట్టుచేఁదు, కుట్టుడాకు, కుట్టుడు, కుట్టుతేలు, కుట్టుపోయు, కుట్టునూల.

కుట్టుకాఁడ. వి. (√కుట్టు) కుట్టుపోఁగు. (శ. ర.)

కుట్టుచేఁదు. వి. (√కుట్టు) కొరడా ?

చ: గురుసతిఁ గూడురట్టునకుఁ గొంకనివాఁడు
వియోగినీసము,త్కరములకీడు చూచుటకు
దర్పకుశేఁపెడుకుట్టుచేఁదు తె,మ్మెరలకుఁ
దోడు చిత్రగతి మిన్నులఁ బాఁకెడుమాయ

లాఁడు పెన్నిరు లనుపోడు కాలుకొని యేర్చువెలుంగులవీడు వీఁడువో. వరాహ. ౮. ౨౮.

కుట్టుడాకు. వి. (కుట్టుడు+ఆకు) కుట్టినవిస్తరాకు.

కుట్టుడు. వి. (√ కుట్టు) కుట్టుట. (శ.ర)

కుట్టుతేలు. వి. (కుట్టు + తేలు) ౧. క్షుద్రుఁడు. ౨. కంటకము, ముల్లు.

గీ. కుట్టుతే లనఁ గంటకక్షుద్రు లగుదు,రు... ఆం. భా. 3. ౮౬. (ప్రాఁతప్రతిపా.)

కుట్టుపోఁగులు. వి. బ. (√ కుట్టు) చెవులకు పెట్టుకొనుఉంగరమువంటి వట్టిపోఁగులు. (శ. ర.)

కుట్టుపోయు. స. క్రి. (కుట్టు + పోయు) కుట్టు. (శ. ర.)

కుట్టుసురు. వి. (కుఱు+ఉసురు) కొంచెము మిగిలియున్నప్రాణము. (శ. ర.)

కుట్టూరుపు(ర్పు). వి.(కుఱు+ఊరుపు) కొంచెము మిగిలియున్నయూర్పు, కొనయూపిరి.

కుట్టె(ట్టియ). వి. గుదస్థానము. (శ. ర.)

కుట్మ(డ్మ)లము. సం. విణ. (అ. ఆ. అ.) విరియునది,వికసించునది.వి. అ. పుం. ౧.మొగ్గ; అరవిరిమొగ్గ. ౨. మొగ్గవంటిబాణపుములికి. ౩.నరకవిశేషము. (ఇందలివారు యంత్రరజ్జువులచే పీడితు లగుదురు-వాచ)

కుట్మ(డ్మ)లితము. సం.విణ.(అ.ఆ.అ.)జాతకుట్మలము, మొగ్గలుకలది;సగమువిరిసినమొగ్గలుకలది. (వాచ)

కుట్యమానము. సం. విణ. (అ. ఆ. అ) ఛేదింపఁబడుచున్నది.

కుట్యము. సం=కుట్టయితవ్యము.

కుట్ర. విణ. అల్పము.

ఉ. ... విడంబ సోగయై,వట్రిలుకన్నుదోయి నిడువాలుఁగుచుల్ బటువుంబిఱుందు లేఁ,గుట్రసుమంగవుఁ గలుగుకోమలి యై యది వ్రాల నిర్భ్యనన్. విజ. వి. ౨. ౮౬.

౨. భయంకరము, ఘోరము.

శా. ఓసామీ యిటువంటికొండదరిలో నొంటిం బులుల్ సింగముల్, గాసిం బెట్టెడుకుట్రనట్టడవిలోఁ గల్జువ్యాక్రీనీడ నే,యూసం గట్టితి వేటిగడ్డ నిలు ... కాశీ. 3. ౬౫.

వి. మాయపన్నుగడ, ద్రోహబుద్ధితో చేసెడుపన్నిక. (బ్రౌ.)

ఉదా:- వారందఱును కలిసి వానిపై కుట్ర పన్నుచున్నారు.

కుట్రపువాఁడు. వి. కుట్టుపని చేయువాఁడు, సౌచికుఁడు. (శ.ర, బ్రౌ.)

కుఠరము. సం.వి.అ.పుం. ౧.కుటరము,శరిగంబము. ౨. తుంగముస్తె.

కుఠాకువు. సం.వి.ఉ.పుం. దార్వాఘాటము,వడ్రంగిపిట్ట.

కుఠాటంక. సం.వి.ఆ.స్త్రీ.=కుఠాటంకము.

కుఠాటంకము. సం.వి.అ.పుం. కుఠారము,గొడ్డలి.

కుఠారకము. సం.వి. అ.పుం. చిన్నగొడ్డలి.

కుఠారము. సం.వి.అ.పుం. ౧.పరశువు, గండగొడ్డలి; గొడ్డలి. ౨. చెట్టు. (కల్ప)

కుఠారి. సం.వి.ఈ.స్త్రీ. గండగొడ్డలి. ౨.పుం-గండగొడ్డలి కలవాఁడు-పరశురాముఁడు.

కుఠారువు. సం.వి.ఉ.పుం. ౧.చెట్టు. ౨.కోఁతి. 3. శస్త్రకారుఁడు,కైదువులు చేయువాఁడు.(వాచ)

కుఠి. సం.వి.ఇ.పుం. ౧. చెట్టు. ౨. కొండ.

కుఠికము. సం.వి.అ.పుం.కుష్ఠము, చెంగల్వకోస్టు.

కుఠేరకము. సం.వి.అ.పుం.౧.నందివృక్షము.౨.శ్వేతతులసి. 3. పర్ణాసము, నల్లగగ్గెర.

కుతేరజము. సం. వి.అ.పుం. శ్వేతతులసి.(కల్ప)

కుతేరము. సం.వి.అ.పుం. ౧. అగ్ని. ౨.పర్ణాసము, నల్లగగ్గెర. ౩. శ్వేతతులసి.

కుతేరువు. సం.వి.ఉ.పుం. చామరవాతము, వింజామర వీచుటవలన పుట్టుగాలి.

కుడంగము. సం.వి.అ.పుం.న.పొదరిల్లు.(వై.ని.)

కుడతా. హిం.వి.చొక్కా. (శ.ర-కుడితిని.వా.)

కుడవము. సం.వి.అ.పుం.ధాన్యమానవిశేషము,మానిక. (ఇది ప్రస్థములో నాల్గవవంతు-చూ. కుడపము.)

కుడి. వి. (√కుడుచు-క. త. మ. కుడి.) ౧.కుడుపు, ఆహారపదార్థము. (చూ. కుడిముట్టు.)

క. కడుపున కందియునంపని, కుడి... నా.పంచ. ౮.౧౦౦.(శ.ర.పా-కుడుపుల.ముద్రి.)

౨. కుడిభాగము.

క. వేదండముతొండముసరి, కోదండముఁ దివియు నెడమఁ గుడి నిబిడజ్యా,నాదము రోదసి నిండఁగ, భేదించుచుఁ గండశిలలఁ బృథుబాణములన్. మనుచ. ౮. ౯.

గీ. తొడరి బడిబడి వెడవింటఁ గుడియెడమల, నదరి వడి నేయుకతివేల్పుకొమరు ... నీలా. ౩. ౧౪.

విశే. వామేతరము, దక్షిణము, వలపలది.

ఉదా:-కుడిచేయి, కుడికాలు, కుడివైపు, మొ.

సీ.తామరపగవాఁడు దయితుండుఁ గూడి నీకుడిచూపుఁ గుడిచూపుఁ బరిఢవింప. ఉ. హరి. ౧.౧౧౯. భీమ. ౬. ౬౭.

కుడి. సం.వి.ఇ.పుం. దేహము.

కుడితి. వి.బియ్యము లోనగువానికడుగు నీరు.

సీ. తండులక్షాళనోదకము రాజిల్లును గుడితి యనంగను గడు గనంగ. ఆం. భా. ౨. ౨౪౦.

సీ. వలఁ బడ్డమీను కైవడి నిప్పు ద్రొక్కినకోఁతి భాతిని వెత్తిగొన్నకుక్క ... బడినమూషికమట్లు శ్లేష్మంబులో నీఁగలీల... చంద్ర. వి. ౧. ౯౨.

ఉదా:-మినుపకుడితి, మొ.

కుడినీరు. వి. (కుడి+నీరు) త్రావఁదగినజలము, పానీయము.

ద్వి. ఎడనీరు నెడనెడ నింపుసొంపైన, కుడినీరు వరుసఁ జేకొనుచు వర్తింప. అ. మ. క. ౪. ౨౮౯ పా. ౪ పం. దశా. ౭. ౨౭౫.

చ.తెలుకుఁబసిండిమోవరులు దంతపుఁజావడులర్చనాగృహం,బులు గుడినీరుమేడలును భోజనశాలలు...దాఁటి...వసు. ౮. ౭౨.

కుడిపి. విశే.(సం.కుహూపి)కుహూపి,అంగవికలుఁడు.

క. గ్రక్కున వెలువడి తనచేఁ,జిక్కులగుదివోలె నున్న సురుచిరహారం, బక్కుడిపియుతవైచుచుఁ,దక్కక చేతంద్రుఁ బ్రాలు తలపైఁ బోసెన్. భోజరా. ౪. ౩౮౧.

కుడిపించు. స. క్రి=కుడుపు. (√కుడుచు)

(తినిపించు)

గీ. హరిణవత్సంబులకు మీరు కరుణతోడఁ,బాయసాన్నంబు గుడిపింప భక్తిఁ జూచి.హర. ౧. ౭.

కుడిమివాఁడు. వి. ౧. పాములవాఁడు. ౨. విషవైద్యుఁడు. (బ్రౌ.)

కుడిముట్టు. వి. (కుడి+ముట్టు) భోజనపాత్రము, కంచము.

క. తొడవులు చివికినయెమ్ములు, గుడిముట్టు కపాల మిల్లు గుడి ముడియెద్దొక్కఁడు ... కు. సం.౭.౫౭౧.

కుడియమగుపరువడి. వి. (√ కుడి) పంద్రెండు పరువములలో నొకటి. ('పదునాల్గువిసరులలో నొకటి' అని హంస.౧. ౨౦౬.)

... గుపరువడి కుడియమగుపరువడి...

మొదలుగాఁ గలపదిరెండుపరుపడులును... ప్రబంధ. ౨౯.

కుడియోరభృంగి. మి. వి. (√కుడి) పంద్రెండు దండలలో నొకటి.

వ...ఎడమయోరభృంగి కుడియోరభృంగి భృంగపటలము... మొదలుగాఁ గలపదిరెండుదండలును... ప్రబంధ. ౨౯.

కుడిశము. సం. వి. అ. పుం. మత్స్యవిశేషము.

కుడుక. వి. (త.కుడుక్కై.) ౧.పాత్రము (గిన్నె, మొ.)

క. కుడిచేత మాంసఖండము, నెడకేలను మద్యరససహిత మగుకంచము, గుడుకయు ధరించి ముదమున,వడవణఁకులు గొనుచు నతఁడు వచ్చెం గుడికిన్. శివరా. ౮. ౩౨.

ద్వి. కడుపారఁ జనుఁబాలు గుడిపి పసిండి,కుడుకతో వెండియుఁ గొన్ని చే నిచ్చె.బస.పు. ౬. ౧౨౦ పం.

క. చాలఁగ నిచ్చలు వెన్నయుఁ,బాలుం గుడుకగొని తల్లి పట్టికి నెలవిన్, వ్రేలిడి యింతింతియకాఁ, గ్రోలించును వెరవుతోడ రుచి గొలుపు క్రియన్. హరి.పూ.౫.౧౯౩.('గుడక' శ.ర.పా.)

౨. తక్కెడతట్ట, తక్కెడసిబ్బె.

గీ. గువ్వ యున్నట్టికుడుక యొక్కెడుగఁ దూఁగ, మాంసఖండంబు కుడుకలో మఱియు నించి, మఱియు నల్లైన నీక్షించి మదిఁ జెలంగి, త్రాసుపై నిల్చెఁ దాన యద్ధరణివిభుఁడు. శేష. ౨. ౨౬.

కుడుచు(డ్చు). స.క్రి.(క.మ.త. కుడి)౧.తిను,భుజించు.

సీ....భీమ,దవ్వులఁ జూచి నిత్యము నాకు నియమించి కొనివచ్చుకూడేల కుడిచె దీవు. భార. ఆది. ౬. ౨౯౨.

సీ. పల్లెరంబులఁ గుడ్చుబ్రాహ్మణులతిపుణ్యు లెనిమిదివేలు సమిద్ధమతులు. భార.ఆర.౫.౩౦౬.

ఆ. మెసనెఁ దినియెఁ గుడిచె మెక్కె బోసెసను, నమలె నారగించె నా భుజించె, ననుటకాఖ్యలగుచు నలరారుచుండును. ఆం. భా. ౩. ౧౧౯.

౨. త్రాగు, పానముచేయు.

ద్వి. మంచి గోవైపెనక మండలువునను, గొంచకయుంచి తాఁ గుడుమనాపాలు, వాచేరఁ బట్టి భూవరకుమారునకు, వాచవిగా సిద్ధవరుఁడు ద్రాగించి. ద్వి. సారంగ.౨.౯౨పా. ౧౬ పం.

సీ. మును మహీధేనువుచను వత్సమై కుడ్చె వస్తుసంపూర్ణమై వఱలువాఁడు. కు.సం.౨.౯౬౫.

చ...పాలు తమకిచ్చునె యెచ్చట నైన లేఁగలన్,గుడువఁగ నీనిచోఁ గెరలి గోవులు తన్నును గాక భాస్కరా. భా.౪.౮.

౩. (సుఖదుఃఖాదులు) అనుభవించు; పొందు, చెందు.

గీ.క ర్మఫలములు గుడిచినఁ గాని పోవ,వంటివానిఁ బ్రాయశ్చిత్త మపహరించు. భార. అను. ౫. ౧౧౬.

గీ. ...తొంటి,యట్ల యిడుమలఁ గుడువఁ బోవడువ పలయు. భార. విరా. ౩. ౯౦.

వ...పితృధనం బగు రాజ్యంబు ... ఈరెండుదఅంగులవారికిం బంచి కుడువం బగుటయు... భార. ఉద్యో. ౧. ౧౨.

సీ. మేదినీనృపతి...క్రూరుఁ డగునేని లోకంబు బెగడు గుడుచు. భార. శాం. ౨. ౧౨౯.

వ...మరులు గుడిచినపోల్కి...కాశీ.౨.౧౩౯.

కుడిచికూర్చుండి=తినికూర్చుండి, నిర్వ్యాపారముగా, పనిలేక, నిర్నిమిత్తముగా; పొగరెక్కి.

గీ. కుడిచికూర్చుండి క్రొవ్వునఁ బుడమిఱేని,

పడఁతిఁ దెచ్చుట నిట్టిచేడ్పాటు లొదవె. అచ్చ. రా. యు. ౪౫౨.

గీ. ఆగడంబున బ్రహ్మస్వ మపహరించి, తెచ్చి
పుణ్యంబు సేయంగఁ దివురు టెల్లఁ, గుడిచి
కూర్చుండి శిలఁ దెప్పకొయ్యఁ జేసి, జలధి
లో నీఁదులాడంగఁ దలఁచినట్లు. శై. భా.
౧. ౬౭.

గీ. కుడిచి కూర్చుండి నేతఁ దెచ్చికొంటి మొక
టి, యొన్న నెక్కు హర్యారక యొక్కుడిగడ,
సాంబు నవి విన్నఁ జెనుచేటు స్వామి చేత,
వసుధులకుఁ బగవీ డఁట యూపురంబు. ప్ర
భా. ౪. ౧౬.

జ: కుడి, కుడినీరు, కుడిపించు, కుడియుట్టు, కుడియుడుగుపడువడి, కుడిమోకఫృంగి, కుడుపరి, కుడుపు.

కుడుపరి. విణ. (కుడుపు + అరి) కుడుచువాఁడు.
(తినువాఁడు, భుజించువాఁడు)

సీ. తెలికదలిని గరుచలికుడుపరి వౌరపణుపుపయి
నిదురఁ గొఅలునుతియ అచ్చ. రా. అర. ౧౧౪.

కుడుపు(ద్పు). స. క్రి. (√కుడుచే.) కుడువఁ జేయు, కుడిపించు.
(అనుభవింపఁజేయు.)

క. ... అతులపుణ్యవతిఁ గృష్ణను మీ, నా రెల్లఁ
జూడఁ బఱిచిన, క్రూరపుఁ బాపము ఫలంబు
గుడుపక యున్నే. భార. ద్రో. ౫. 30.

వి. (తె. కుడిప్పు) ౧. భోజనము; భోజనపదార్థము.

గీ. కన్యయందుఁ ద్రిరాత్రంబు గుడుపు దక్కి,
శౌచి యై యఘమర్షణజపముఁ జేసి, యశ్వ
మేధఫలముఁ బొందు ననఘ నరుఁడు. భార.
అను. ౨. ౭౭.

క. కడుపునఁ బుట్టినకూరిమి, కొడుకుల నుకుమా
రమూర్తిఁ గులవర్ధనునిన్, మెడఁ గోసి చంపి
వంజాడు, గుడుపుల జోగులకుఁ బెట్టుకూరలు
గలరే. హర. ౨. ౭౫.

క. బడబాగ్న్యవలాగస్త్యులు, కుడిచినకుడుపఱు
గఁ జేసి కుశలప్రదుల, య్యేడు మాకు ననుచు
వలచేఁ, గడుపు నిమిరి చదువ గట్టికండ్లుం గ
మరున్. విజ్ఞా. ఆచా. ౭౨.

వ... గనగననినిప్పులం జముడు చిప్పిలం గాల్చిన
కమ్మకఱకుట్లుం జట్రాతిపయి గాత్రేనికిం గు
డుపు వెట్టి... మనుచ. ౪. ౬౦. (ఇట నైవేద్య
ము అని భావము.)

౨. అనుభవించుట, భుక్తి.

గీ. కొంచె మైనను దగఁ బంచి కుడుపు మేలు. భా
ర. ఉద్యో. ౨. ౪౭.

క. కుడుపుం బత్త్రము సాక్షియుఁ, గడుమేల్ రెం
డైన మే లొకటియైనను మే, లొడఁబడ నివి
లేకున్నను, జెడ విడువక సత్యమర్థిఁ జేయిం
పఁదగున్. విజ్ఞా. వ్యవ. 3౨.

గీ... మెసవుట యారగింత, యారగింపు కుడుపు
నాఁగ నలరు భుక్తి. ఆం. భా. ౨. ౨౬౦.

3. జీవిక, జీవనోపాయము.

వ... గంధచర్చావీటీచర్వణభూషణాంబరధా
రణం బెల్ల నన్యునికొఱకుఁ గాని యాత్మార్థం
బు గాదు పడపు గుడుపు గాఁ బరఁగుపడం
తుల కిది మర్యాద... జాహ్నవీ. ౪. ౫౪.

కట్టికుడుపు = బంధించి అనుభవింపఁజేయు, తప్పకుండ అనుభవింపఁజేయు.

క. తొలుజన్మంబునఁ జేసిన, కొలయును బుణ్యం
బుఁ గట్టికుడుపక యున్నే. సారంగ. ౨. 33.

కుడుపుడుగుట = పస్తు, ఉపవాసము.

ఆ. దైన్యమునకుఁ ద్రోవ దలఁప నస్తైన్యంబు, కుక్షి
వంచనంబు గుడుపుడుగుట, బుద్ధి యైనయట్ల
భోగింప నేర్చుట, సార మైనబోధిసత్త్వమ
తము. నైష. ౭. ౭౫.

కుడుము. వి. (క. కుడుబు, కుడుంబు) మోదకము, భక్ష్యవిశేషము.

క. ఎదిరిం దమయట్టుల కా,మదిఁ దలఁచినఁ బోసఁగుఁ గాక మాకుం గుడుమిం,డిదె మీరు వ్రక్కఁ గొనుఁ డని, చదురడిచిన మనసు పొందు చక్కంబఱునే. భార. ఉద్యో. ౧. ౩౧౨.

సీ...కుడు మన మోదకం బడరు...ఆం. భా. ౨. ౨౫౭.

కుడుముల తిండికాఁడు = మోదకభక్షకుఁడు, వినాయకుఁడు. ఆం. సం. దేవ. ౧౨.

కుడ్యమత్స్యము. సం. వి. అ. పుం. గృహగోధిక, బల్లి. (కల్ప)

కుడ్యము. సం.వి.అ.న. ౧.భిత్తి,గోడ.౨.లేపనము, పూఁత. ౩.కౌతూహలము. (మే. ని.)

కుణంజము. సం. వి. అ. పుం. వనవాస్తూకము?. (వాచ.)

కుణంజరము. సం.వి.అ.పుం. చక్రవర్తికూర?.

కుణకము. సం.వి.అ.పుం. పిల్ల.

వ...మఱియు నాభరతుండు నిత్యనైమిత్తికక్రియాకలాపంబు నిర్వర్తించునెడ నంతనంత లేచి హరిణకుణకంబుం జూచుచు... భాగ. ౫. ౧. ౧౦౫.

వ. ... తస్య హవా వైణకుణక ఉచ్చైస్తరాం తస్మిన్ కృతనిజాభిమానస్య. సం. భాగ. ౫. ౮. ౫.

కుణపము. సం.విణ.(అ.ఆ.అ) ౧.కుత్సితము, చెడ్డది. ౨. పూతిగంధి, కంపుగొట్టునది. వి. అ. పుం. ౧. శవము,పీనుఁగు. ౨.అస్త్రవిశేషము. ౩.కృమి, పురుగు. న. పూయము, చీము. (మే.ని.)

కుణపి. సం.వి.ఈ.స్త్రీ. విట్కారిక, పీతిగోరువంక.

కుణము. సం.వి.అ.పుం. కాకి.

కుణి. సం.విణ.(ఇ)కుకరుఁడు, ఈచవోయిన చేతులు గలవాఁడు. వి. ఇ. పుం. ౧.నందివృక్షము. ౨. వికలహస్తము, ఈచవోయినచేయి. (కే. ని.)

కుణిందము. సం.వి.అ.పుం. శబ్దము.

కుతకుత. వి. ఉడుకుట మొదలగువానియందలిధ్వని కనుకరణము.

(వ్యవ) అన్నము కుతకుత ఉడుకుచున్నది.
వేసఁగిలో శరీరము కుతకుత లాడును.

కుతగుఁడు. విణ. దుష్టుఁడు ?

ద్వి. వ్రతతత్పరతఁ బ్రీతి వర్తింపుచుండఁ, గుతగులైన జైనులు గూడి యాయూర, నక్కుఁ డొక్కఁ డితనిఁ బొలియఁగఁ బోలు,యుక్తులెట్లని పెక్కు లూహించి చూచి. బస. పు. ౬. ౨౩౩ పం.

కుతనువు. సం. విణ. (ఉ.) కురూపి, వికృతదేహము గలది. వి. ఉ. పుం. కుబేరుఁడు.

కుతపము. సం. వి. అ. పుం. ౧. ఎద్దు. ౨.నువ్వులు. పుం. న. ౧. వాద్యవాదకసామగ్రి. (వై.ని.) ౨. మేఁకబొచ్చుతో నేసినకంబళి. ౩. దర్భ. ౪. పగటియొక్క పదునేనుభాగములలో నెనిమిదవ భాగము. ౫. దేహళి, కడప. (కే.ని.)

కుతపుఁడు. సం. వి. అ. పుం. ౧. బ్రాహ్మణుఁడు. ౨. సూర్యుఁడు. ౩. అగ్ని. ౪. భాగినేయుఁడు,తోఁడఁబుట్టినదానికొడుకు. ౫. అతిథి.(కే.ని.)

కుతి. వి. (క. కుది) శోకము, దుఃఖము.

సీ...మమ్ము కుతి జాలి యూఁకురు కస్తి నా శోక మొప్ప. ఆం. భా. ౧. ౧౩౫. (ప్రాఁతప్రతి, ప్రాఁతప్రతి పా.)

కుతిక=కుసుక, కుత్తిక, కుత్తుక. వి. కంఠము, గొంతు.

ఆ. కుతికఁ బిసికి చంపె గురువు ప్రాణముఁ గొని, యావు నఱికి భ్రూణహత్య చేసి, నట్టినరులు ఘోరమగు నరకంబునఁ, బడుదురవధి లేని పాపములను. వి. పు. ౩. ౧౧౨.

క...కుతికబంటిలోయములు... శేష. ౪.౯౪.

గీ. కుతిక మోయుఁగ నెత్తురుల్ గ్రోలి క్రోలి. దశా. ౨. ౪౩౫.

జ: కుతికంటు.

కుతికంటు=కుత్తుకంటు. వి. (కుతిక+అంటు) నాగవల్లినాఁడు పెండ్లికొమార్తకు మెడను గట్టెడి యాభరణవిశేషము.

సీ. ఉల్లిపూసలపేరు హురుముంజిముత్యాల కుతికంటుదాపునఁ గొమరుమిగుల. కవిరా. ౨. ౧౮౨.

సీ...కంఠభూషావిశేష. గీ. మాను గుతికంటు... ఆం. భా. ౨. ౧౪౮.

కుతికిలఁబడు=కుదికిలఁబడు. అ. క్రి. (కుతికిలన్+పడు) క్రుంగఁబడు, కూలఁబడు.

వ...మేర మీఱన్ దిన్నయొరల నన్నుకొని యరగన్ను వెట్టి బోరకడన్ బొటమరింపన్ గూరుకుచున్ గుతికిలం బడునవియును... మనుచ. ౪. ౨౬.

ద్వి. మసలక యాతనిమణికట్టు పట్టి, కుదియఁ దాఁకించినఁ గుతికిలఁబడియె. పల్నాటివీరచరిత్రము. ౨౫౧. (బ్రౌ.)

కుతికిలు=కుదికిలు. (చూ. కుతికిలఁబడు.)

జ: కుతికిలఁబడు.

కుతినీ=కుత్తిని. వి. (హిం. ఖుతినీ.) ఒకవిధ మగు పట్టుబట్ట.

సీ. కుతినీగుడారు తళుక్కుఁబసిండికుండలు జరబాజుచందువా...రసిక. ౩. ౧౪౧.

సీ. చందువా ముత్యాలజాలీలు కుతినీతలాడ దంతపుఁబావజోడు...రసిక. ౪. ౪. ప్రబంధ. ౬౦౫.

కుతిల(ము)=కుదిల. వి. బాధ, దుఃఖము.

సీ. విను నృపాలక యాళ్లవెంబడి దేవరగుళ్లపంచలఁ జేరి కుతిల గుడిచి. హరిశ్చ. ౪. ౧౯౧.

ఆ. అనుచు వెచ్చనూర్పు నయ్యింతిలోఁ బుట్టు, మతము లుగ్గడించుఁ గుతిల కుడుచు, మరలి పోవఁ జూచి విరహాగ్ని శిఖలచేఁ, దిరుగు మరులుకొనుచు దివిజవిభుఁడు. పద్మ. ౩. ౨౧.

చ. అతఁడును బుత్రపౌత్రవిలయంబునఁ బుట్టిన శోకవహ్నిచే, వెతవడి ప్రాణముల్ విడువ వేఁడుచు నుండె నటన్న వానికిన్, మతి నిజమయ్యె నేని మనమన్కిత మంతయుఁ దీఱు నాత్మకున్, గుతిలము మాను నాఖులునకున్ మృతి గల్గదు గాని యేమిటన్. ప్రబోధ. ౫. ౫.

ఉ. ధీరుల నింద్రముఖ్యు లగుదిక్పతులం గుతిలాలఁ బెట్టున,వ్వీరుఁడు బాణుఁ డేమిటికి వియ్యపుటిచ్చకుఁ దెచ్చు మర్త్యులన్. ఉ. హరి. ౫. ౧౫౮.

జ: కుతిలగొను, కుతిలపడు, కుతిలపఱుచు, కుతిలపాటు, కుతిలవెట్టు.

కుతిలగొను. అ. క్రి. (కుతిల+కొను) కుతిలపడు, బాధపడు, దుఃఖపడు.

ఆ...దైత్యరాజతనయ, దొడరి దేవయానిఁ ద్రోపించె వలు వీక, క్రుంగి నూతిలోనఁ గుతిలగొనఁగ. భాగ. ౯. ౫౨౩.

కుతిలపడు=కుదిలపడు. అ. క్రి. (కుతిల+పడు) బాధపడు, దుఃఖపడు.

క. మితి గడచిన ఋణదాతలు, వెతవెట్టఁగ నూరుచొరక వెలివెలిఁ దిరుగన్, దతిఁ గూడు లేక యాఁకటఁ, గుతిలపడు నతండు గువ్వకుత్తుకతోడన్. పాండు. ౩. ౨౦.

క. అనుగక యున్నను నాలిం, గొడుకుల రక్షింపలేక కుతిలపడుచు నెప్పుడుఁ బేదతనము గలనను, నెడ యడుపఁగ వలయు ... భార. అను. ౨. ౩౪౦.

సీ...అద్దేవదేవుఁడు పోషకుఁడు నువ్వె మది నేల కుతిలపడఁగ. వేం. పంచ. ౨. ౧౬౮.

కుతిలపఱుచు. స. క్రి. (√కుతిలపడు.) బాధపడఁజేయు, బాధించు.

క. పాపంబు లేని కులసతిఁ, గోపంబునఁ గుతిలప

బుచుకుత్సితునకుఁ ద,త్పాపంబులు బహు
తరపరి, తాపం బిహపరములందు దరికొల్పు
నృపా. హరి. ఉ. ౯.౭౭.వరాహ.౮.౧౭.

కుతిలపాటు. వి. (√కుతిలపడు) బాధ.

సీ. ఎఱుఁగఁడు మత్తల్లి పరఁటిపుట్టువు క్రొక్క
గొనినయప్పుడు గలకుతిలపాటు. యయా.
౧. ౨౩.

కుతిలవె(పె)ట్టు. స. క్రి. (కుతిల + పెట్టు) పీడించు, బాధపెట్టు.

ఆ... అరాజకత్వ,దోషజాత మైనయరిత బాహు
ళ్యంబు, కుతిలపెట్ట భూమి యతలమునకుఁ,
బోవ ...భార. శాం. ౨. ౫౯.

సీ. కయ్యాన జక్కులగమి కాని ముక్కంటిఁ గు
తిలవెట్టుటయు నీకతనఁ గాదె. యయా. ౩.
౯౩.

కుతుక = కుతిక.

సీ. చేత ముమ్మొనవాలు చిలువనూడిగములు నొ
సల మిక్కిలికన్ను విసపుఁగుతుక. రాజ. వి.
౩. ౧౯౦.

కుతుకము. సం. వి. అ. న = కౌతుకము.

కుతుపము. సం. వి. అ. పుం. చేతిసిద్దె. పుం. న. కుతపకాలము. (కల్ప.)

కుతువు. సం. వి. ఊ. స్త్రీ. సిద్దె.

కుతూణకము. సం. వి. అ. పుం. బాలుర నేత్రరోగవిశేషము.

కుతూహలము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ప్రశస్తము, శ్రేష్ఠము. ౨. ఆశ్చర్యకరము, అబ్బురము. వి. అ. న. ౧. కుతుకము, అనుభవింపనిద్రవ్యమునందలియభిలాష. ౨. (అలం) నాయికకు మనోజ్ఞవస్తువును జూచుటయందుఁగల లోలత్వము. ౩. సంతోషము. ఉ. చ. ౧. ౨౦.

కుతూహలి. సం. విణ. (న్. నీ. న్.) కుతూహలము గలవాఁడు.

కుతూహలితుఁడు. సం. విణ. (అ. ఆ. అ) = కుతూహలి.

కుతృణము. సం. వి. అ. న. కుంభి, నాఁచు.

కుత్కీలము. సం. వి. అ. పుం. కుకీలము, కొండ.

ఉ. వీలక కాంజిత్ప్రముఖవీరులు మున్న కుశా
షుగాహతిన్, గూలిరి రక్తనాగలు బుగుల్లొ
న లక్ష్మణుమ్రోల ధాతుస,త్కీలము నాల్గుసం
కల నతిశ్వాసమాణసమీరవ గ్రసో, న్మూలితసం
ప్రఫుల్లసుమనోధరకింసుక వాటి కైవడిన్.
జై. భా. ౬. ౧౭౭. అప్ప. ౩. ౧౨౬.

కుత్తిక = కుతిక. (క. కుత్తిగె.)

గీ. హత్తి మిత్తిచందంబున హత్తి వెసఁప, కత్తిఁ
గుత్తికను బిఱానఁ గత్తిరించి, సత్తి మత్తిల్ల
బలిచేసె సత్తి నొక్కఁ, డవనిపతి యిచ్చు
మేలు మే లనుచు మెచ్చ. చంద్రా. ౨. ౫౫.

కుత్తిని = కుతిని. వి. (త. కుత్తిని.) ఒకరకముపట్టుబట్ట.

సీ. రత్నకంబళ్లు సూరత్తుకుత్తినిపట్టుదిండ్లు నే
మంతిపూఁదెండ్లు గంద,వొడులు ధూపములు
పుష్పాదులు... సానందో. ౧. ౧౫ పా.

కుత్తుక(ము) = కుతిక. వి. కంఠము.

క. ... శోకము,గూరన్ గద్గదిక నెలుఁగు గుత్తు
కఁ దగులన్. భార. భీష్మ. ౨. ౩౬౮.

లయగ్రాహి... కుత్తుకలబంటి మురునెత్తురులు దో
యిఁగుల, నెత్తి చవిఁ గ్రోలుచును... భార. స్త్రీ.
౧. ౫.

ఉ. ఒత్తుగ మాంసము న్తమఁగుచోగిరమున్ ఘృ
తశర్కరాదులున్, గుత్తుకబంటిగా మెసఁగి
... హరిశ్చ. ౧. ౧౮౦.

సీ. నిరసనకాష్ఠసన్నిభకరంబులతోడఁ గమఁబొ
డు వా కుత్తుకములతోడ. శ్రీరం. మా. ౧౦.
౨౦. అం. భా. ౨. ౧౮౧.

ఒక్కకుత్తుకగు. (చూ. ఒక.)

జ: కుత్తుకంటు.

కుత్తుకంటు=కుతికంటు. (కుత్తుక+అంటు)

(అగడ్తవర్ణన) సీ. ధర కుంకుమాంకకంధరఁ డాల్చికొన్నకట్టాణిపూసలకుత్తుకం టనంగ. రా. వి. ౧. ౬౨.

కుత్స. సం.వి.ఆ.స్త్రీ. నింద, దూఱు.

కుత్సకుఁడు. సం. విణ. (అ.త్సికా. అ.) నిందించువాఁడు.

కుత్సన. సం.వి.ఆ.స్త్రీ.నిందించుట,దూఱుట.

కుత్సనము. సం. విణ (అ.ఆ.అ.) నిందించునది. వి. అ. న. నింద, దూఱు; నిందించుట, దూఱుట.

కుత్సనీయము. సం.విణ. (అ.ఆ.అ.) నిందింపఁదగినది.

కుత్సయమానము. సం. విణ. (అ. ఆ. అ.) నిందించుచున్నది.

కుత్సయితృ. సం.విణ.(ఋ.త్రీ.ఋ)=కుత్సకుఁడు.

కుత్సల. సం. వి. ఆ. స్త్రీ. నీలిచెట్టు.

కుత్సించే. సం. అ. క్రి. రోఁతపడు.

సీ. కుత్సింపకుం డెట్టు లుత్సర్గవిణ్మూత్రలాలాద్రవశ్లేష్మజాలమునకు. కాశీ. ౪. ౧౫.

స. క్రి. దూఱు. (బ్రౌ, శ. ర.)

కుత్సితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నిందితము, దూఱఁబడినది. ౨. నికృష్టము, కీడ్పడినది. వి. అ. న. ౧. నింద, దూఱు. ౨. కుష్ఠము, చెంగల్వకోష్టు. ౩. ఋణము, అప్పు. (శే. ని.)

కుత్సితవ్యము. సం=కుత్సనీయము.

కుత్స్యమానము. సం. విణ. (అ. ఆ. అ.) నిందింపఁబడుచున్నది.

కుత్స్యము. పం=కుత్సనీయము.

కుథ. సం. వి. ఆ. స్త్రీ. కుథము, ఏనుగుమీఁదఁ బఱచెడిచిత్రకంబళము,

కుథము. సం. వి. అ. పుం. దర్భః. పుం. న. ఏనుఁగుమీఁదఁ బఱచెడిచిత్రకంబళము.

కుథాకువు. సం. విణ. (ఉ) పరోత్తాపి, ఇతరులను తపింపఁజేయువాఁడు. వి. ఉ. పుం. ౧. కోఁతి. ౨. సూర్యుఁడు.

కుదప. వి. రొంపిదుక్కి. (శ. ర.)

కుదరము. సం. వి. అ. పుం. గుజ్జము. (వై. ని.)

కుదాలము. సం. వి. అ.పుం- భూమిని చీల్చునది- కుద్దాలము, గుద్దలి.

కుదికిలఁబడు=కుతికిలఁబడు. అ. క్రి. చదికిలఁబడు, పిఱ్ఱలు నేల నానునట్లు కూలఁబడు.

ద్వి. తలకొన్నకోపమంతట నిల్వ లేక, వెఱచి వాపోవుచు వెసఁ బాఱి తండ్రి, మఱుఁగు చొచ్చినసుకుమారుఁ గుమారుఁ, గుదికిలఁబడ రెట్టఁ గుదియించి తిగిచి. ద్వి.హరిశ్చ.ఉ. ౯౦౧ పం. పండితా. పురా. ౯౩ పా.

కుదికిలు=కుతికిలు. అ. క్రి. పిఱ్ఱలు నేల నానునట్లు కూలఁబడు.

వ...అచ్చెరవకు వాసుదేవుండు సీసకంబునం బొడిచిన శైనేయుండు కుదికిలి గదను డాకేలఁ దాపించిన...ఉ. హరి. ౩. ౬౪. (వీరేశ. పా.)

ద్వి. ఒక్కఁడు గుదికిల నుర్విపైఁ ద్రోచె. ద్వి. హరిశ్చ. ఉ. ౯౪౯ పం.

జ: కుదికిలఁబడు.

కుదినము. సం. వి. అ. న. ౧- భూభ్రమణముచేతఁ గలుగుదినము - సావనదినము, సూర్యోదయము మొదలుకొని మరల సూర్యోదయమువఱకు పట్టు కాలము. ౨. చెడ్డదినము.

కుదియి(ది)ంచే=కుదుచే. స. క్రి.(√కుదియు) కుదియఁజేయు.

౧. అదుము, నొక్కు.

సీ. కుచము లురంబునఁ గుదియించి క్రమమున నిఱిసినకౌఁగిట నింపొనర్తు. భార. విరా. ౨. ౩౧౦.

౨. తగ్గించు.

క. అన్యతభయము నాజిజయముఁ, గొనియెడుత మకంబు పెంపు గుదియింపఁగఁ బాం, డునరేంద్రునగ్రతనయుం, డనుమానము వాయఁ బెట్టె యస్త్రగురునితోన్. భార. ద్రో. ౫. ౩౧౪.

ఆ. మొదలఁ బెనిచి పిదపఁ గుదియింప నెవ్వాఁడుఁ, దనదుతొంటిహీనదశఁ దలంపఁ, డలుగుఁ గాన శీల మరయుచుఁ గ్రమవృద్ధిఁ, బెనిచి వేళవేళఁ బనులు గొనుము. అను. ౪. ౨౦౮.

౩. అడ్డగించు, ఆఁపు.

క. నదిరయము వారణేంద్రుఁడు, గుదియించినయట్లపోలెఁ గురువర దైన్యా, స్పద మగువిషయోల్లాసముఁ, గుదియించుచు యోగసిద్ధిగురు హృద్బలుఁడున్. భార. శాం. ౫. ౫౮౨.

శ్లో. తదేవచ మహాస్రోతో విష్టమ్భయతి వారణః, తద్వద్యోగబలం లబ్ధ్వా వ్యూహతే విషయాన్ బహూన్. సం. భార. శాం. ౩౦౬. ౨౩.

క. శరవర్షము నామీఁదం, గురిసిన నే నాకసమునఁ గుదియించితి నా, యరదంబుపొంతకును న, చ్చెరువుగ నొకబాణ మైనఁ జేరకయుండన్. భార. ఉద్యో. ౪. ౩౧౬.

సీ. కుదియించునది నెట్టుకొని యింద్రియవ్యాప్తి మనసుచాంచల్యంబు మాన్చునదియు. కాశీ. ౭. ౧౧౯.

౪. నియమించు, లోఁగఁజేయు, వశపఱచు.

క. ... మనసు దూలకయుండన్, మృడ వినుము బుద్ధిఁ గొని యొక్కడునిష్ఠను వలయు దానిఁ గుదియింపంగన్. భార. అను. ౪. ౨౦౮.

గీ. అనఘ శబ్దాదివిషయంబులందుఁ దగిలి, యిచ్చఁ జరియించు నెప్పుడు నింద్రియములు, బుధుఁడు దత్స్వభావముఁ దనబుద్ధి నెఱిఁగి, యేమఱక దానిఁ దగఁ గుదియింప వలయు. భార. ఆర. ౫. ౮౮.

శ్లో. ఇంద్రియాణాం ప్రసంగేన దోషమృచ్ఛత్యసంశయమ్, సంనియమ్య తు తాన్యేవ తతస్సిద్ధిమవాప్నుయాత్. సం. భార. ఆర. ౨౧౫. ౨౧.

౫. ఓగించు, బిగఁబట్టు.

ఉ. ఇంచుక కేలవాగె గుదియించిన సంద్రము దాఁటుచున్ జమూ, యించిన నేల గ్రక్కదల నిట్టటుగా వడిఁ ద్రొక్కుచున్ దువా, ళించినగట్టు గుట్టనక లెక్కకు మిక్కిలి దవ్వు వాఱుచున్, మించినవారువంబు లట మీఱుచుఁ ద్రిమ్మరు నెన్నియేనియున్. యయా. ౧. ౧౦.

శా. నానావీథిగతిప్రభేదవిహృతిన్ సంతృప్తుఁడై కాంతుఁ డిం, పూనన్ వాగె గుదించినన్ బురుషక ప్రోన్నమ్రపూర్వాంగమై, కాసంగాఁ బడిమోన్ మనుజ్జవన మాగంధర్వ మర్కాశ్వసం, తానస్పర్ధను మిన్ను ద్రాఁకెను క్రియన్ దానెంతయుం జూడ్కికిన్. ప్రభా. ౨. ౩౭.

౬. మరలించు, త్రిప్పు.

సీ. ...ఏ నెట్లు పలికితి నది యట్లు కాక తప్పదు మహీశ, యెన్నఁడుఁ గావున నిచ్చినశాపంబు కుదియింప నెమ్మెయిఁ గొలఁది గాదు. మార్క. ౭. ౨౦౪.

౭. దుఃఖపెట్టు.

ద్వి. పగ్గెల నిచ్చలు బాములఁ బెట్టి, యిడుమలఁ గుదియించి యించుకసేపు, నెడపక పనులు సేయించుచు నుండె. ద్వి. హరిశ్చ. ఉ. ౧౨౦౯ పం.

౮. అణఁచు.

క. ... కోపోద్దీపితులై వారలయా,టోపముఁ గుదియించి రతిపటుప్రదరములన్. భార. భీష్మ. ౩. ౧౩౦.

సీ. అలసతఁ జూపుకొయ్యారంపునడపులు వనమయూరములగర్వముఁ గుదింప. జై. భా. ౮. ౭౩.

కుదియు. అ. క్రి. ౧. క్రుంగు, దిగఁబడు.

ఆ. ...కడును వ్రేఁగు,గలుగునట్టివంటకట్టియ మోపట్టు, గుదియ మోచి తెచ్చెఁ గురువరేణ్యా. భార. అశ్వ. ౩. ౭౨.

సీ. తనయున్నగిరి బెట్టు తాఁచి బిట్టెగసిన నది శేషుపడగలఁ గుదియ నదుమ. భా.రా.అర. ౨. ౧౧౮.

౨. ఆఁగిపోవు; ఉపశమిల్లు.

సీ. మది నిగిర్చినమాట మగువ నీపెంపునఁ గుదిసినా నాలుకతుదికి రాదు. భార.విరా.౨.౪౭.

క. మరుదస్త్రమేయ గుహ్యాక,శరమున వారించె నతఁడు సరభసముగ న,ద్ధురశిఖిబాణం బేసిన,గురుఁడు వరుణవిశిఖనిహతిఁ గుదియం జేసెన్. భార. ఉద్యో. ౪. ౩౨౫.

౩. వెనుదీయు, జంకు.

ద్వి. తెంపు మీఱఁగ నాశ దెగఁ గోసి దీనిఁ,గొంపలోపల నల్లఁ గొట్టుదు ననుచుఁ, గుదియక కరతిత్తి గొని దాని వ్రేయ, నది చెడిపోవననందింప మోఁదె. ద్వి. హరిశ్చ. ఉ. ౧౧౨౮ పం.

౪. తగ్గు.

ద్వి. కుదియనికడకతోఁ గోరి యాకాశ,నది నాడఁ బోయిననాగకన్యకలు,చని చని మగుడ రసాతలంబునకుఁ, జనుదెంచుగతి వర్ష జలధార లమరె. రం.రా.కిష్కిం. ౨౧౯ పా. ౨౯ పం, అయో. ౧౨౩ పా. ౮ పం.

౫. చెడు, పాడగు.

సీ. నెట్టెంబు పుట్టిన నెమ్మి[illegible]

యొక్కింత కుదియకుండ. హర. ౬. ౪౫.

౬. నశించు, పోవు.

ద్వి. ... చన్నులమీఁదఁ,గాఱెడుకన్నీరుఁ గరపల్లవమునఁ, గదిసినచెక్కును గలికిలేనవ్వు, గుదిసినచూపును ...ద్వి.హరిశ్చ.ఉ.౨౦౮౦ పం.

౭. వ్యర్థమగు, పనికిమాలినదగు.

(వజ్రాయుధము) క. అది యొకఁడుఁ జేయఁజాలక, విదళితశైలమగుతనదువిలసన మచటం,గుదియుట తనకుం దెలిసిన, మద మఱి గిరిభేదికడకు మగుడం జనియెన్. భార. అను. ౧. ౨౫౮.

౮. కుందు, దుఃఖించు.

(చంద్రోపాలంభనము.) చ. ...పాంథకోటి నా,పదఁ గుదియంగఁ జేయునది పౌరుషరేఖ యటంచు నెంచవే. కళా. ౩. ౧౧౬.

౯. సంకుచితమగు, ముడుఁగు.

ద్వి. పవనుఁడు కోపంబు పట్టలేకప్పు,డవయవంబులఁ జొచ్చి యాతలోదరులఁ, గుదియంగఁ దిగిచినఁ గుబ్జలై...రం. రా. బాల. ౩౩ పా. ౨౮ పం.

గీ. ...దృష్టి చక్కఁగా నిలిపి పిడికి,లించి కరములు తాఁ గుదియించి గునుకు,పరువునను దాఁటె బలుఁడు తొంబదియడుగులు. దశా. ౯. ౧౩.

కుదియఁబట్టు,కుదియఁగఁబట్టు=బిగియఁబట్టు.

గీ. కూర్చి వాలంబు మెడఁజుట్టి కుదియఁబట్టి, జక్షభూమికి బలి ద్రిప్పి సకలభూత,కోటి వినుతింపఁ బెల్లార్చి కూఁకలిడఁగ,విసరివైచిన హతుఁ డయ్యె విహ్వలించి. మైరా. ౩.౬౩.

ఆ. మేఁకఁ గుదియఁబట్టి మెడచన్ను గుడిచిన, నాఁక లేల దీఱు నాశ గాక. వేమన. ౧౨౨.

వ. ... తచ్ఛ్రమూసామజంబులం జూచి యేచిన వెఱం బౌటుతమయెక్కి రింత లెక్కకొని వాగె లిరుగేలం గుదియఁబట్టిన నిలువ కయ్యుత్సవం బీక్షింప వచ్చిన ప్రజలం ద్రొక్కుచుం బోవ...ఆము. ౪. ౩౫.

చ. ...మానసం,బనుతురగంబు బోధమహితాత్మవివేకపునారిత్రాట నల్లన కుదియంగఁ బట్టను దలంచుచు ... భాగ. ౧౦ ఉ. ౧౨౨౬.

కుదియఁబడు=దిగఁబడు, కూలఁబడు.

(వార్ధకవర్ణనము.) సీ.యౌవనస్తంభహైన్యంబున దేహంబు గుమిలి గుడారు నాఁ గుదియఁబడఁగ. దశా. ౨.౧౩౯. (దుర్బలమగు అని భావము.)

ఆ. పొఱటిపీఁపు నీఁచవోయినచేతులుఁ,గుదియఁబడ్డమెడయుఁ గుందుకాళ్లు, గుజ్జుపాదవు నైనకోమలి నొక్కతె, గంధపాత్రహస్తఁగాంచె నెదుర.పద్మ.౯.౨౯౭.(కుదియఁబడ్డమెడ=పొట్టిమెడ.)

కుదియఁబెట్టు=క్రుంగఁజేయు, కూల్చు.

సీ. జముదాడి నడుగక జముదాడి యుడిపించి గుదియ నేఱుల తోనిఁ గుదియఁబెట్టె. అచ్చ. రా. యు. ౪౭౪.

జ: కుదియించు.

కుదిర. వి. (సం. కుదరః. క. కుదిరె.త.కుదిరై. తు. కుదురె. మ. కుతిర.) గుఱ్ఱము.

సీ. వెలిపట్టునిద్దంపుఁదళుకులపుట్టంబు మెలపారు పులుఁగుభంజళులకుదిర.కవిస. ౧ ఆ. (శ.ర.)

కుదిరిక. వి. (√కుదురు) ౧. అమరిక, పొందిక. ౨. నిలుకడ. ౩. నెమ్మది, స్వస్థత.

ఉదా: వాఁడు కుదిరిక లేనివాఁడు.

కుదిరిక లేనివానికి చదువురాదు.

మనస్సునకు అణుమాత్రపుఁగుదిరికయు లేదు.

కుదిల=కుతిల. (చూ. కుదిలపడు, మొ.)

జ: కుదిలపడు, కుదిలపఱచు.

కుదిలపడు=కుతిలపడు. (చూ.కుదిలపఱచు.)

కుదిలపఱ(ఱు)చు=కుతిలపఱచు.(√కుదిలపడు)

(బాధపెట్టు.)

సీ. నృపతిపై మఱి యామినీచరపతి యెనుబదిచిల్కు లడరించి కుదిలపఱిచె. రసిక. ౬.౩౪.

సీ. బ్రహ్మాదులకుఁ జేయరానికైంకర్యంబు లీడేఱునిట్లు రంగేశ్వరునకు, నొనరించి బుద్ధిమంతులు గాక వీరలు కూలికై నన్నిట్లు కుదిలపఱచు,చున్నారు...పరమ. ౫. ౪౭.

కుదిలించు. స. క్రి. (√కుదులు) విదుర్చు.

వ ..పాదపాద మని పావిదల్లులు హస్తపల్లంబులు పట్టి తివిచిన నప్పంకజాక్షి కంకణఝుణఝుణత్కారంబుగాఁ గెంగేలు కుదిలించి తివిచికొని...కాశీ. ౬. ౨౨౭.

కుదిలిక. వి. (√ కుదులు) కుదులుట. (శ. ర.)

కుదుకనగోలు. క్రి. విశే. అన్యాయ్యముగా?(వి. వంచన-శ. ర.)

(హరిశ్చంద్రుఁడు నక్షత్రకునితో నన్నమాటలు.)

ద్వి...ఇంకనైనఁ, గుదుకనగోలు గైకొనక నా ధనము వదలుము...ద్వి.హరిశ్చ.ఉ.౧౨౭౬.

ద్వి. ఆలిని బుత్రుని నంగడిఁ బెట్టి, కాలకౌశికుఁ డనుకష్టునకమ్మి,కూర్చినధన మెల్లఁ గుదుకనగోలు, నేర్పునఁ గైకొంటి. ద్వి.హరిశ్చ.ఉ. ౧౩౨౭ పం.

కుదుచు=కుదియించు.

(అణఁచు, పోఁగొట్టు.)

సీ. నాకాధిపతియైననహుషుని తేజంబు గుదిచి పాముగ భూమిఁ గూలవైచె. భా. రా. అర. ౧. ౭౬.

(బిగఁబట్టు;నొక్కు.)

గీ. తోఁకఁ ద్రొక్కినభుజగేంద్రుపోఁక సటలు,గుదిచి పెఱికినసింగంబుకొదమమాడ్కి, దండ

తాడనకుపితోగ్ర పుండరీక, భంగిఁ గృష్ణుండు
గోషించి పలికె నిట్లు. చిత్రభా. ౬. ౧౬౫.

సీ. ఖలభేదికరి దోడ్కొ పట్టఁ జే సాఁచుడు శివు
నూతి వెనఁచి చే సేతఁ బట్టి, కుదిచి రాఁ దిగు
చుడు... కు.సం.౧౦.౪౩౧. యయా.౨.౨౪.
(బంధించు)

క. నాపాదంబులు గుదిచిన, పాపంబున...దశకు.
౩. ౧౧౨. (చూ. ౩. ౧౩.)

కుదుముకొను=పిలవిలఁ గొట్టుకొను, తన్నుకొను.

ఆ. చేతఁ దొడికి క్రిందికెలికి కేలను బట్టి, యనము
లీల ముష్టి విసరి పొడువఁ, గుళికనిహతిఁ గూ
లుకొండకైవడి నిలఁ, గూలి కాళ్లు గుదుము
కొనుచుఁ జచ్చె. పద్మ. ౯. ౧౯౩.

కుదుప¹. వి. వంచన, మోసము.

చ. ఎఱుఁగనియట్ల యున్న నసురేశ్వరుఁ డప్పుడు
గాలుఁ జేయు లా, వతి రభసంబునం గుదుప న
క్కడ నిక్కడ నూడఁ జూచి మై, గిఱువఁగ
నవ్విశక్తి యొత్తెఁ గించుట నెమ్మదిఁ గోరి వా
నిమై, సుఱసుఱ స్రుక్క నొక్క బలసూదన
సూనుఁడు ప్రక్కదాపునన్. నిర్వ. ౭. ౧౫౪.
(శ.ర.)

కుదుప². వి. (నెత్తుకు, పెరుఁగు, మొ.) పేరుకొన్న ముద్ద. (చిన్నముద్ద. చి. ని-దుగ్ధాంశఖండము. శ. ర-సూ. కుదప. బ్రా, నా.)

క. అత్తఱి వెన్నెలచేఁ దస, కొత్తునజాంచెయున
ఋక్షయుక్చంద్రుఁడు భా, స్వత్తక్ర కలశిఁగు
దుపల, మొత్తముతోఁ దేలువెన్నముద్దం బో
లెన్. బహు. ౩. ౫౭.

కుదుపు. (బ్రా, నా.) స. క్రి. కదలించు.

ఉదా: బండి కుదుపుచున్నది.

పొగపులో వేసి కూర కుదిపినారు.

వి. కదలిక, చలనము.

ఉదా: బండికుదుపుచే నడుము నొప్పిపెట్టినది.

కుదుము. వి. కందు, పాప.

క...తలసాసు(సి?) వోని నెత్తురుకుదుముల్, నే
నానిఁ జేసి రజ్ఞన, దానవపతిమీఁద నడవఁద
గునే నీకున్. కు. సం. ౧౦. ౫౩౦. ('ముద్ద' అని వ్యాఖ్య. ప్రయోగాంతరము లేదు. 'కందున్' అనియు ననవచ్చును.)

కుదురు. అ. క్రి. (క. కుదురు. త. కుదిర్.) ౧. కుదురుపడు, నెలకొను.

సీ. గుబ్బపాలిండ్లకు గుదిరెఁ గ్రొంజెమటలు తీరై
న చెక్కుల్ తెలివి దప్పె. గంధ. ౨౧౨, ౧౪౭.

౨. సరిపడు, పొసఁగు.

ఉదా: వానికిని వీనికిని సంధి కుదుర లేదు. వీనితో బేరము కుదురదు. ఆమె మెడకు ఈపట్టెడ కుదుర లేదు. వైశ్వదేవమునకును వారపుభోజనమునకును కుదురదు. ముసలిమగనికిని పడుచుపెండ్లామునకు నెట్లు కుదురును.

౩. స్థిరపడు.

ఉదా: మొన్ననే వానికి పెండ్లి కుదిరినది.

౪. లభ్యమగు, దొరకు.

ఉదా: వానికి ఇంతవఱకును ఇల్లు కుదిరినది కాదు.
ఆవిద్యార్థికింకను వారములు కుదుర లేదు.

౫. చక్కఁబడు, బాగుపడు.

ఉదా: వానికి వ్రాఁత యింతవఱకు కుదుర లేదు.

౬. ఉపశమిల్లు, మాను.

క. మందు దినఁ గుదురు రోగము. వేమన. ౧. ౬౦.

సీ. అతని పేరురమున నంటి కుమ్మక గాని గుబ్బల
పొగ రెట్లు గుదురు నమ్మ. కలు. శ. ౧౯.

వి. దే, అనా. ౧. పాదు, ఆలవాలము.

క. పెరుఁగుదుట నిడిన చూతం, బును నవమాలిక
యుఁబోలెఁ బొలుపొంది రతం, దురు నష్ట
గ్ధయు నేకా, సనమున నున్న పురుషు నూత్న సౌ
భాగ్యమునన్. భార. విరా. ౫. ౪౦౨.

సీ. ఈనీరజానన దాన కుదురు చేసి వలయుబీజ
ము లెల్ల మొలవఁ బెట్టె. కు. సం. ౭ ౧౫౦.

http://telugutthesis.com

సీ. క్రొవ్వారుజవ్వాదికుదురునఁ బెరిఁగిన చేమంతి యన్న దే కోమలాంగి. విక్ర. ౫. ౧౯.

౨. మొదలు, మూలము.

సీ. కులపర్వతంబులు కుదురులు కదలి సంధులు వాసి తటములు దునిసి పడఁగ. హరి. ఉ. ౯. ౨౨౦.

సీ. కుదురు నిండినచిన్నిగుబ్బచన్నులమీఁద ముత్యాలత్రిసరంబు ముసుపుఁ జూప. భీమ. ౧. ౧౦౪.

3. వంశము. (బ్రౌ)

(వ్యవ) వారందఱును ఒక్కకుదుటిలోనివారే.

౪. ఆస్పదము, స్థానము; ఆశ్రయము, ఆధారము.

ఉదా: ఇంతసేపటికి నాప్రాణములు కుదుటఁబడినవి.

గీ. ఓపి ధర్మార్థకామంబు లొకటి నొకటి, నాశమొందింపకుండంగ నడపవలయుఁ, గాక ధర్మంబు సెడ నర్థకామములను, గోరుపురుషుండు నిందకుఁ గుదురు గాఁడె. భార. శల్య. ౨. ౩౦౨.

క. ఆ నెలఁత భాగ్య మెట్టిదొ, కాని ప్రవాసైకవృత్తిఁ గాంతుఁడు చనినం, దా నుండెఁ బుట్టినింట మ,నోనిగ్రహమునకు నెల్లనుం గుదురగుచున్. భోజరా. ౩. ౬౫.

క. కోపము గల్గినచోటను, బాపము వర్తిల్లుఁ బాపపరులకుఁ గోప,వ్యాపారంబులె తోఁచును, గోపము పాపంబు నొక్కకుదురై నడచున్. వి. పు. ౧. ౧౯.

క. కరితురగరథసమితిఁ బొం,పిరివోయెడు నామలక్ష్మి పెంపున కెల్లన్, సరసిరుహానదన నీవ కు,దురుగా నొనరించెదం గుతూహల మెసఁగన్. భార. విరా. ౨. ౧౨౨.

౫. నెలవు, ఉనికిపట్టు.

ద్వి. కే యేల తగ బసవా యనఁ బరఁగు, నీయక్షరత్రయం బిటు లొక్కమాటు, చదువ నెవ్వం డేని ముదముతో నతని, వదనంబు శివునకుఁ గుదురు తాను...బస. పు. ౧. ౧౦౩ పం.

చ. అలఘువినూత్నరత్నముల కన్నిటికిం గుదురై నగోహణా, చలపతి కెల్ల నీ వఖిలసద్గుణరాసుల కాలవాలమై...విక్ర. ౪. ౧౪.

౬. అగసాలెవానిసంపటి.

గీ. బొమ్మయును పేరియగసాలె ప్రాఁత చెలిని, గోరి యలరింపుటకుఁ జవల్కుముటఁ గాఁచి, నీట ముంచిన మేటివన్నియపసిండి, ప్రాదె యనఁ గ్రుంక కడలిలోఁ బ్రొద్దు వ్రాలె. నీలా. ౩. ౩

౭. ముట్టుకుదురు. (బ్రౌ.)

౮. నిలుకడ, స్థైర్యము, వ్యవస్థ.

ఉదా: వానిమనసున కొంతమాత్రమును కుదురు లేదు.

౯. కుదిరిక, పొందిక.

మ. ... ఈమేనిలోఁ, గుదు రీకన్నులబెళ్కు లీ తళుకుఁ గీల్గొప్పున్న శృంగారము...ఉ. రా. ౪. ౧౯౦.

౧౦. వయసు.

క. అరచందమామ నేలిన, దొరగా నెన్నుదురు నెన్నుదురు బిత్తరికిన్, బరువంపుమొల్లమొగ్గల, దొరగాఁ బల్కుడుపుఁ బల్కుదురు జవ్వనికిన్. విజ.వి. ౨. ౭౮.

విశే. ౧. స్థిరము, కదలనిది.

క. కుడితొడపై వామపదం, బిడి యితరము మీఁద నితర మిడి నిశ్చలతం, గడుఁ గుదురై కూర్చుండుట, పుడమి న్వీరాసనాఖ్యఁ బొలుచు మహాత్మా. కళా. ౫. ౧౫౪.

ఉదా:- వాఁడొకచోట కుదురుగాఁ గూర్చుండఁడు.

జ: కుదిరిక, కుదురుకొను, కుదురుకోలుపు, కుదురుచు, కుదురుపడు, కుదురుపఱుచు, కుదురుపాటు, కుదురుసేయు.

కుదురుకొ(ర్కొ)ను. అ. క్రి. (√కుదురు) ౧. నెలకొను, ఉండు; ప్రవర్తిల్లు.

సీ. కేతకీతతిఁ గల్గుకృతవికాసస్ఫూర్తి కుందవాటి కలపైఁ గుదురుకొనియె. కవిక. ౨. ౬౧.

క. ఉదరము లోకంబులకును, సదనం బగు టెఱఁగి శివుఁడు చటులవిషాగ్నిం, గుదురుకొనఁ గంఠబిలమునఁ, బదిలంబుగ నిలిపె సూక్ష్మఫలరసముక్రియన్. భాగ. ౮. ౨౪౫.

ఉ. వన్నియ మీఱ నన్నగరివాడలమేడలఁ గ్రీడలం గుదు,ర్కొన్న మెఱుంగుమిన్నలతకూనలకుం జెలు లై నిలింపవి, ద్యున్నిభదేవాలిత్తు రళితుండవియుక్తవితీర్ణిభూరుహో,త్పన్నసమగ్రసౌరభనితాంతలతాంతగుళుచ్ఛకచ్ఛటల్. వేం. పంచ. ౧. ౫౨.

౨. స్థిరపడు, పాదుకొను; స్వస్థమగు.

చ. కుదురుకొనెన్ గిరీంద్రములు కూర్మకులాగ్రణి జీవనస్థితిం, బొదలె...విక్ర. ౨.౭౦.
(రెండర్థములకును ఇదియే యుదాహరణము.)

౩. నిలుచు, నిలుకడ గలిగియుండు.

సీ. అడవిలోఁ గడుపడి యుడుగనియడుగులు కదలక యీచాయఁ గుదురుకొనెనె. వాల్మీ. ౨. ౧౨౧.

౪. కలుగు.

గీ. అధ్వగులు కోడిగములకై యాకు లెల్లఁ, ద్రెంచి శాఖావితానము ద్రుంచి వైవ, మోడువడి యుండె నది నిల్వ నీడ పట్టుఁ, గొమ్మయును లేమి తనయందుఁ గుదురుకొనఁగ. శుక. ౩. ౪౩౯.

కుదురుకొలుపు(ల్పు). స. క్రి. (√కుదురుకొను) నిలుపు, నెలకొల్పు.

గీ. తురగమేధంబుఁ జేసి కౌతుకముతోడఁ, గురుకులంబున సత్కీర్తి గుదురుకొలుపు. జై. భా. ౧. ౬౧.

గీ. మానసాంబుజకర్ణికామధ్యమునను, 'గొన్ని దినములు శశిమౌళిఁ గుదురుకొల్పి, మీఁదిగాడ్పుఁ గ్రీఁగాడ్పుతో మేళవించి, భానుశశిమార్గములు గట్టువఱపి తగను. పి. శకుం. ౨. ౧౧౩.

సీ. కనుదోయిఁ దిన్నగాఁ గాటుక దీరిచి నుదుటిపైనునుఁగావు కుదురుకొల్పి. చంద్రా. ౨. ౩.

కుదురుచే(ర్చు). స. క్రి. (√కుదురు) కుదురఁ జేయు.

(ఉపశమిల్లఁజేయు, మానుపు.)

ఉదా: ఆవైద్యుఁడు మూఁడుదినములలో వానికి వ్యాధి కుదిర్చినాఁడు.

కుదురుప(ర్ప)డు. అ. క్రి. (కుదురు+పడు) ౧. స్థిరపడు.

సీ. మత్పాదభక్తి యాత్మను జనించినమాత్రఁ గొనసాగి జ్ఞానంబు గుదురుపడును. దశా. ౧. ౨౨౨.

౨. కట్టుపడు.

గీ. పరమమునిమానసాలానబంధనమునఁ, గుదురుపడ కుండు మదవకుంజరంబు. పారి. ౫. ౮౦.

౩. తేఱు, స్వస్థమగు.

చ. వెలలి హజార మానృపతి వేల్పులు దవ్వగుదాఁకఁ జూచి మూ,ర్ఛిలి సచివోపచారములఁ జేసి కుదుర్పడి...కకు. ౪. ౧౬౧.

౪. నెలకొను.

సీ. కుదురుపడెను నెలకొనెను డెక్కొనె నన నేకార్థములు గాఁగ నెసఁగుచుండు. ఆం. భా. ౩. ౯౯.

కుదురుప(ర్ప)ఱు(ఱ)చే. స. క్రి. (√కుదురుపడు.) ౧. నెలకొల్పు, నిలుపు.

సీ. భూభృదుద్ధరణవిస్ఫూర్తి నాఁడును నేఁడు గోరక్షణఖ్యాతిఁ గుదురుపఱిచె. పారి. పీఠి. ౧౮.

క. అన విని కిరీటి కర్ణను, తునిమస్తము రథముపైఁ

గుదుర్పఱచి మదిం, గనలుచు...జై. భా. ౩. ౩౮. (ఇట 'పెట్టుకొను' అని భావము.)

గీ...ఎదఁ దాల్తి గుదురుపఱుపఁ, జాల కసురులు పఱచి రిష్వాకులతిలక. ఉ.రా. ౩.౩౪౭.

౨. ధరించు, తాల్చు; పెట్టు, అమర్చు.

సీ....ఎదఁ బున్కసరములు కుదురుపఱిచి. నీలా. ౧. ౧౩.

సీ. కీలుఁగొప్పునఁ బైఁడి గేదంగి రేకులు గొనలు గానంగ రాఁ గుదురుపఱిచి. నైష. ౮. ౧౧౨.

౩. కలిగించు, ఘటించు.

సీ. పసివాఁడు దేరియున్న సరోజరాజికిఁ గుముద సౌభాగ్యంబుఁ గుదురుపఱిచి. కవిరా. ౫. ౨౧౮.

కుదురుపాటు. వి. (√కుదురుపడు) స్థైర్యము, నిలుకడ.

గీ. కొసర నెఱుఁగనికూరిమి కుదురుపాటె, ఱుఁగనిదిట్టంబు నిలుక డెఱుఁగనిమనము, నై పతికిఁ దమి రేఁచె నత్యధికలీల, నంగనామణి నూతనసంగమంబు. చంద్రా. ౬. ౧౪౮.

కుదురుసే(చే)యు. స. క్రి. (√కుదురు) చక్కఁజేయు, బాగుపఱుచు.

సీ. వ్రేలివంకరమాత్ర వీఁగ నొత్తఁగ లేఁడు కుదురుసేయఁ గలండె గూనువీఁపు. రామలిం. ౭౩.

కుదులు. అ. క్రి. ౧. (నిద్రనుండి మేలుకొనునపుడు) కదలు.

ద్వి. నాపతి భూపతి నాపాటుఁ జూడ, నోపక నాచీర నొకసాము చించి, యది కట్టి నను విడనాడి పోయినను, గుదులుచు నే మేలుకొని లేచి విభుని, గానక యేడ్చుచు...ద్వి. నల. ౪. ౨౨౨.

౨. అదురు, చలించు. (శ. ర.)

జః కుదిలించు, కుదిలిక, కు[illegible]

కుదులుకొను. అ. క్రి. (√కుదులు-స్వార్థమున 'కొను') ౧. కంపించు, వడఁకు.

క. అది యత్తెఱఁగున నతనిం, గదియంబడనిచ్చి వెఱపు గలదానిగతిన్, గుదులుకొను నేల బుసకొ, ట్టెద నను నే నెట్లు చేపడితి నను నడలున్. వేం. పంచ. ౪. ౫౦౨.

౨. విలవిలఁగొట్టుకొను ?

ద్వి ... బాలుఁ, బడవైచి కుదులుకోఁ బదముల నూఁది, మెడ ద్రొక్కి...నవ. ౪. ౧౩౯ పా. ౧౧ పం.

చ...వెలంగద్రునితోఁ, జదియఁగ నొక్కపెట్టు గొని చంపెఁ గుమారుఁడు వేఁగ రక్కసుం, గుదులుకొనంగ బాలకులు కో యని యార్వ నఖర్వలీలతోన్. భాగ. ౧౦ పూ. ౪౩౫.

కుదువ. వి. (త. కుదువై.) ౧. తాకట్టు, ఆధి.

సీ. తాకట్టు కుదువ యుద్ధర వారకం బీడనంగ ను నాధి చెలంగుచుండు. ఆం. భా. ౨. ౨౨౯.

సీ. ధననారములు చోరతతులపా లయ్యెను సొమ్ములు కుదువను సొగసి చనియె. శుక. ౨. ౩౬౦.

౨. న్యాసము, దాఁచుకొన్న ధనము.

గీ. కుదువ యనఁగను సుపనిధి పొదలు శర్వ. ఆం. భా. ౨. ౨౬౭.

కుదువపెట్టు = తాకట్టుపెట్టు, ఆధివెట్టు.

సీ. విత్తంబు చాలనివిభవంబు కొఱగాదు కుదువ పెట్టఁగ రాదు కుండనంబు. రామలిం. ౪౯.

కుదృష్టి. సం. విశే. (ఇ) కుదృష్టికలవాఁడు. వి. ఇ. స్త్రీ. ౧. దుర్బలమగుచూపు. ౨. దృష్టిదోషము, కనుఁబాటు. ౩. పాషండాదిదర్శనము, అవైదికసిద్ధాంతము.

కుదేహుఁడు. సం. విశే. (అ. ఆ. అ) కుత్సితదేహము గలవాఁడు. వి. అ. పుం. కుదేహుఁడు.

కుద్దాల(ర)ము. సం. వి. అ. పుం-భూమిని చీల్చు [illegible] ౨. కోవిదారము, కాంచనము.

కుద్రంక(గ)ము. సం. వి. అ.పుం. ౧. కావలి కాచుటకై మంచెమీఁదఁ గట్టినయిల్లు.

కుద్రవము. సం. వి. అ. పుం. కోద్రవము, ఆరుగలు, ఆళ్లు.

కుధరము. సం. వి. అ. పుం- భూమిని ధరించునది- కొండ.

కుధాన్యము. సం. వి. అ. న. కుత్సితధాన్యము. (ఆళ్లు, చామలు, కొఱ్ఱలు, మొ.)

కుధ్రము. సం.వి. అ. పుం- భూమిని ధరించునది- కొండ.

కునఖము. సం.వి.అ.పుం. గోళ్లకు పుప్పి కలిగించెడి రోగవిశేషము.

కునఖి. సం. విశే. (న్. నీ. న్.) కునఖరోగము గలవాఁడు.

కునటము. సం. వి. అ.పుం. శ్యోనాక భేదము, ఒక విధమగు దుండిగము🌳.

కునటి. సం. వి. ఈ. స్త్రీ. ౧. మణిసిల. (నేపాలదేశపుమణిసిల. వై. ని.) ౨. ధన్యాకము, దనియాలు. ౩. నైపుణ్యములేని ఆటకత్తె. (కల్ప.)

కునదిక. సం. వి. ఆ. స్త్రీ. చిన్నయేఱు. సం.పంచ. ౧. ౨౬.

కునలి. సం. వి. న్. పుం.అగస్త్యవృక్షము,అవిసె🌳 (త్రి. ని.)

కునాభి. సం. వి. ఇ. పుం. ౧. వాత్య, సుడిగాలి. (త్రి. ని, వాచ.) ౨. నిధి భేదము.

కునాశకము. సం. వి. అ. పుం. యాసము, తీఁటకసింద🌳.

కునాళిక. సం. వి. ఆ. స్త్రీ. పక్షిశాల. (వై.ని.)

కునికిపడు. అ. క్రి. నిద్రచే తూఁగిపడు. (చూ. కునికిపాటు.)

కునికిపాటు. వి. (√కునికిపడు) నిద్రచే తూఁగిపడుట, ప్రమీల, తంద్ర.

(వ్యవ) కూర్చుండి వాఁడు కునికిపాట్లు పడుచున్నాఁడు.

కునిష్టి. విశే. కుంటివాఁడు.

సీ. ఖంజాఁడు కుంటి వాఁగఁ గునిష్టి వాఁగఁ
దోఁచును...ఆం. భా. ౨. ౧౨౨.

కునుకు(న్కు). అ. క్రి. ౧. నిద్రచే తూఁగు, తూలు.

ఉదా: వాఁడు కూర్చుండి కునుకుచున్నాఁడు.

౨. తగ్గు, నిస్తేజమగు.

ఉదా:- దీపము కునుకుచున్నది ఎగసఁద్రోయుము.

వి. అల్పనిద్ర.

సీ. ధన మున్న నృపవహ్నితస్కరభయచింతఁ
గునుకు కంటికి రాక కుందుచుండు. రామలిం. ౭.

ఆ. ఈతఁ డనెడుమాట లెల్ల బూటకములు, కూ
లి సేయుచుండి కునుకఁ జెందె. చెన్న. ౩. ౮౨౯.

(దుర్జనవర్ణనము) సీ. చోర సేమఱించి ముంచు
కొను ప్రవాహంబు కునుకుపట్టినఁ జుట్టుకొను
దవాగ్ని. రామలిం. ౩౧.

జః: కునికిపడు, కునికిపాటు.

కున్న=కున్నె, కూన. వి. (సం.కుణకః. క.కున్ని.త. కుంచు. తు. కిన్ని.) బుడుతఁడు, శిశువు.

క. నిన్నింతవానిఁ జేసిన, యన్నాలుగుమోముల
తఁడు హరిపాక్కటియం, దున్నవెలిదమ్మి
యూనిన, కున్నయగుట తెలిసి విడువు కోప
ము తండ్రీ. నృసిం. ౪. ౨౭.

ద్వి. పున్నెంబు సేసినపాలఁతులు సెలల, సెన్నఁ
దొమ్మిది మోచి కున్నలఁ గంద్రు. బస. పు.
౧. ౩౪౯ పా.

http://telugudthesis.com

జ: కున్నఁడు.

కున్నఁడు. వి. (√ కున్న) బాలుఁడు, బిడ్డఁడు. (బ్రౌ, శ. ర.)

కున్నె=కున్న.

ఉ. వెన్నెలవన్నెలాఁడి సెలవి న్నెలకొల్పెడు
నవ్వుఁబువ్వుచాల్, క్రొన్నెలకున్నెలాగునఁ
దళుక్కను నిక్కినయున్ననెన్నొసల్, పె
న్నెలమన్నెలంపమును బేర్కొను బిత్తరిమో
ముఁదమ్మియున్, మి న్నెలమి న్నెలంతలమి
న్నమిటారపుఁగౌనుదీఁగయున్. రా. వి.
౮. ౯౧.

కుపకము. వి. శకటభేదము.

ద్వి. కొల్లారుబండ్లును గుపకపుబండ్లు,గొల్లెనలం
దు నెక్కొనుచాఁపబండ్లుఁ, గర మర్థితో నె
క్కి...ద్వి. భాగ. ౨. ౩౨ పా.

వ... ద్రౌపదీప్రముఖవధూజనంబులనుం దక్క
నుం గలభరతభార్యల నందలంబులను గుపకం
బుబండ్లను నిడికొని...భార. ఆశ్ర. ౨. ౨౭.
(ప్రాఁతప్రతులపాఠము.)

కుపథము. సం. వి. అ. పుం. కానిత్రోవ, చెడ్డదారి.

కుపసము=కుప్పసము.

(అవిక)

సీ. గురుపత్ని నా కొక్కకుపసంబుఁ గుట్టుము చ
లిగాలి యొడలిపైఁ బొలయకుండ. కాశీ. ౬.
౮౦.

(పాముకూసము)

ద్వి. తనరారునాయంపతండంబుఁ జూడు, కుప
సంబు లూడ్చినక్రూరసర్పముల, నుపమింప న
నువులై యొడియు రాఘవుని. రం. రా. యు.
౩౭౮ పా. ౯ పం.

కుపితుఁడు. సం.విణ.(అ.ఆ.అ) కోపించినవాఁడు.

కుపిని. సం. వి. న్. పుం. కైవర్తుఁడు, జాలరి, చేఁపలవాఁడు. (త్రి. ని.) ఈ. స్త్రీ. చిన్నచేఁపలను పట్టువల, మావు. (విల్సను)

కుపీలువు. సం. వి. ఉ. పుం. కాకేందువు, కాకితుమికి.

కుపూయుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) కుత్సితుఁడు, అధముఁడు, నిందితుఁడు.

కుప్ప^1. వి. (క. కుప్ప. త. కుప్పై) ౧. (ధాన్యము మన్ను మున్నగునాని) రాశి, ప్రోగు.

ఉదా: వడ్లకుప్ప, మట్టికుప్ప, పేఁడకుప్ప, మొ.

సీ. చక్రవాకంబులచందంబు గొనివచ్చి కుప్పలు
సేసిన ట్లొప్పు మెఱసి. భార. విరా. ౨. ౫౨.

గీ. ప్రోక యనఁ బ్రోవనంగను బ్రోగు నాఁగఁ, గు
ప్ప యన రాసి యనఁగను గువ్వ యనఁగ, రా
శి యగు...ఆం. భా. ౨. ౧౦౧.

ఉ. పప్పును బిండివంటలును బాయసముల్ ఘృ
తముల్ గుడంబులుం, గుప్పలు గాఁగఁ బొట్టు
నను గూర్పఁగ...భీమ. ౨. ౧౩౯.

కుప్పలుగట్టు=కుప్పలుగా నేర్పడు, ప్రోవులుగా నేర్పడు.

ఉ...పెక్కులు దొడ్డిఁ బీనుఁగుల్,కండలుఁ ద్రే
వులుం గలిసి కాలువలై యొసలారె నెత్తురుల్,
కుండలచాయమస్తములు కుప్పలుగట్టెఁ బుకం
బుభీగులన్. శే. మూ. ౨. ౧౦౬.

కుప్పలుగొను=కుప్పలగు, రాసులగు.

ద్వి...రాక్షసులఁ, జప్పుడ్లు తఱుముగా సంగ్రామ
భూమిఁ, గుప్పలుగొన సురల్ గూల్చుటఁ
జూచి. రం. రా. ఉ. ౬౭ పా. ౧౦ పం.

కుప్పతెప్పలుగా=ప్రోగుప్రోగులుగా.

గీ. కప్పురపుగంది వనిలోనఁ గలయ మొలఁగుఁ,
గప్పురపుటంటిబోదెలు నుప్పతిల్లి, కుప్పతె
ప్పలుగా రాలుకప్పురంబుఁ,దనవగపుఁగప్పు
రంబును దడఁబడంగ. మృ. వి. ౨. ౧౫.

కుప్పలుఱుకు=కుప్పలుకుప్పలుగా ఉఱుకు; మిక్కిలి వ్యాపించు.

సీ. తాటంకమణిభానుధాళధళ్యంబులు చెక్కు

టద్దములపైఁ జిందులాడ,నవ్యహారప్రభా సైగనిగ్యంబులు కుచపర్వతంబులఁ గుప్పలుబుక. చిత్రభా. ౨. ౭౬.

జ: కుప్పఁగూర, కుప్పకోలుగొను, కుప్పగూలు, కుప్పగూల్చు, కుప్పతించు, కుప్పతిలు, కుప్పనఁగూర, కుప్పనఁగూరు, కుప్పవడు.

కుప్ప². వి. (ఇది ప్రతు లన్నిటియందును పరుషాదిగాఁ గనఁబడుచున్నది.గుప్ప?) పాణివిశేషము. (ఇది 'పుడిసిలి,కమికిలి'వంటి మానవిశేషము.)

సీ ...పాణివిశేషంబు పరఁగును గమి,కిలి కుప్ప లప్ప పట్టిలి యన...ఆం. భా. ౨. ౧౪౧.

కుప్పఁగూర(లు)=కుప్పనఁగూర. క్రి.విణ. (√కుప్ప¹). కుప్పకుప్పలుగా,ప్రోగుప్రోగులుగా.

చ. ఎడగని యబ్బలంబు గడు నేడ్తెఱఁ గిట్టి మహాస్త్రశస్త్రముల్, గడువడిఁ గుప్పఁగూరగఁ జలంబునఁ బైఁ దొరఁగింప ... భార. ద్రో. ౩. ౧౫౨.

గీ. నీవు భీష్మునకలికినఁ బోవ దేను, గలుగ వెఱపేల యతనిపైఁ గవియు మెయిది,కొని మదీయబాణంబులఁ గుప్పఁగూర, పఱపి కూల్చెద నీతనిఁ బటురయమున. భార. భీష్మ. ౩. ౩౩౫.

మ. ...సముద్యద్వేగుఁడై తోలి తొ,ప్పఱఁ బెట్టెన్ శరజాలమున్ బిఱుఁదఁ గుప్పంగూర నాటించుచున్. నిర్వ. ౫. ౧౧.

చ. హిమగిరిసానుదేశమున నెక్కుడువైభవముల్లసిల్ల య,జ్ఞము దగఁ జేసి భూమిసురసంఘము లెల్లను దృప్తిఁ బొంద హే,మ మొసఁగఁ గుప్పఁగూరలు సమగ్రకుతూహలుఁడై కనత్సువ,ర్ణమయగృహక్రియోపకరణప్రకరంబులు నిచ్చె భక్తితోన్. భార. అశ్వ. ౧. ౩౧.

కుప్పకోలుగొను. అ. క్రి. (√కుప్ప¹) నిండుకొను, మెండగు.

వ... ఆర్తరవంబులు కుప్పకోలుగొన గర్జించు తెఱంగు లెఱింగికొని ... కంచివీరశరభకవికృతహరిశ్చంద్రోపాఖ్యానము. ౩.౬౧.(బ్రా)

కుప్పగూలు. అ. క్రి. (కుప్ప¹+కూలు) కుప్పగా కూలు, ప్రోగుగా పడు.

సీ. అస్తోకతరతారకస్తోమములతోన గోపురంబులమరుల్ గుప్పగూల. భా.రా.యు.౪౯౧.

ఉ. వాహనసూతయోధరథవర్గము లొక్కటఁ గుప్పగూల నా,గోహకపాతముల్ బెరయ మ్రోయుచు దంతులు మ్రొగ్గ...భా. రా.యు. ౫౩౧.

సీ. మీఱుచు నేట్లాముకాయపోతులకొమ్ముచప్పుళ్లఁ బులుఁగులు కుప్పగూల. యయా. ౧. ౪౪.

కుప్పగూల్చు. స. క్రి. (√కుప్పగూలు) కుప్పలుగాఁ బడవేయు, రాసులుగాఁ గూల్చు.

గీ. నిరతిశయముగ నాప్పలు నింగి ముట్టఁ, గుప్పగూల్చె నిశాచరకోటి నవుడు. భా.రా.యు. ౧౯౬౫.

ద్వి. సేనాసమేతుఁడై చెలఁగి ప్రేరేఁప, వానినాతనిసేన వడిఁ గుప్పగూల్చె. రం. రా. ఉ. ౭౪ పా. ౨౪ పం.

కుప్పట. వి. ఒకవిధమైనకూలి? (ఇది 'కూలి'శబ్దమునకు అనుప్రయుక్తమై కన్పట్టుచున్నది.)

క. ఆయిండ్లఁ గూలి కుప్పట, లాయముగా నొరు నధీనరై మనునొకవ,ర్షీయసి వేఁగినమది లోఁ, బాయనితమి మ్రొక్కి నిలువఁబడి యిట్లనియెన్. వేం. పంచ. ౫. ౪౩.

కుప్పటగురిగింజ. వి. బాలక్రీడావిశేషము.

సీ. దాఁగిలిమూఁతలు తనుబిల్ల యాలంకి కుప్పటగురిగింజ కొండకోఁతి. హంస. ౩. ౧౪౬. (బ్రా. పా. 'గుబ్బటగురిగింజ' ముద్రి. పా.)

కుప్పతించు. స. క్రి. (√కుప్ప¹) కుప్పలుగా పడఁజేయు.

మ. ...క,న్గొలుకుల్ నిప్పులఁ గుప్పతిల్లఁగ... సమీర. ౭. ౧౨౭.

కుప్పతిలు(ల్లు). అ. క్రి. (√కుప్ప¹) కుప్పలుగాఁ బడు, ప్రోగుగాఁ బడు.

క. అప్పుడు కన్నుల నిప్పులు, గుప్పతిలఁగఁ గెరలి పండ్లు గొఱుకుచు వాఁడా, చొప్పున వచ్చిన న్నిటఁ, దప్పక వీక్షించి ప్రల్లదంబునఁ బలికెన్. వేం. పంచ. ౧. ౬౦౭.

కుప్పతిలఁబడు=కుప్పతిలు.

ఉ. కూలినభద్రనాగములు కుప్పతిలంబడు తేరులున్ ధరన్, వ్రాలెడుఘోటకంబులు నవారణ మ్రగ్గెడువీరయోధులున్... జై. భా. ౫. ౫౭.

కుప్పనఁగూర(లు)=కుప్పఁగూర. క్రి. విణ. కుప్పకుప్పలుగా, ప్రోగుప్రోగులుగా.

క. అప్పుడు గురుతనయాద్రిం, గప్పఁగ వజ్రోపమానకాండములు వెసం, గుప్పనఁగూర వఱపనరుఁ, డప్పరుసఁదనమున కోర్చి యతఁడు పెనంగెన్. భార. కర్ణ. ౨. ౨౯౮.

క. అప్పుడు సలిలము బలియము, నొప్పుగ సమదృష్టి నుండి రుచితాసములై, కుప్పనఁగూరలుగా మరుఁ, డప్పువ్వులకోల లేయ నదనయ్యెనన్. భోజరా. ౭. ౧౨౫.

కుప్పనఁగూరు. స. క్రి. (√కుప్ప¹) గుంపుగూడు.

ఉ. అప్పుడు శౌరిఁ జూచు ప్రమదాతిశయంబు హృదంతరంబులం, జిప్పిల సంభ్రమించి కయిసేయుతెఱం గయథాతథంబుగాఁ, గుప్పనఁగూరి యొండొరులఁ గూడఁగ నీక కడంగి వేలుపుం, గప్పురగంధు లెక్కిరి ధగద్ధగితోన్నతహర్మ్యరేఖలన్. పారి. ౩. ౧౧.

కుప్పము. వి. (క. కొప్ప. త. కుప్పమ్.) ౧. గ్రామము, ఊరు.

సీ. ఊరు కుప్పము గ్రామ మొప్పు ... ఆం. భా. ౨. ౨౩.

౨. పల్లెవాండ్రగూడెము, బెస్తపల్లె. (శ. ర.)

కుప్ప(లు)వడు. అ. క్రి. (√కుప్ప¹) ౧. కుప్పగాఁ గూడు, ప్రోగగు, పుంజీభవించు.

క. వరపతి గని యరు వందఁగ, ధరఁ బ్రేవులు గుప్పవడఁగఁ దనుఁ గొట్టినమ, ల్లరముకులిక గఱచుక తా, సరిచావుగఁ జచ్చె నొక్కజాగిలమచటన్. చంద్రా. ౨. ౯౪.

క. అప్పుడు తపసులు తమలో, డెప్పరమా తీఱె నేమిటికి నిఁక నిచటం, గుప్పలువడి నిలువఁగ రం, డెప్పటితావులకె పోద మిందఱ మనుచున్. వరాహ. ౧౦. ౩౪. అచ్చ. రా. యు. ౯౦.

౨. స్తంభించు.

సీ. కాళ్లు కుప్పవడంగఁ గదలఁజాలక యట్టె నిదుర ముసుంగిడి శయనించు చెలువ. దశా. ౪. ౪౫.

కుప్పసము=కుపసము, కుబుసము¹, కూసము. వి. (సం. కూర్పాసః. ప్రా. కుప్పాసో. క. కుప్పస. త. కుప్పాయమ్.) ౧. కంచుకము.

(శ) చొక్కా.

సీ. తనుకుఁ గ్రొవ్వాఁడి బెబ్బులితోలు చేయమ్ము గుత్తంపు టెలుఁగుతో లుక్కుప్పసంబు. చంద్రా. ౨. ౩౯.

క. తొడిగినకుప్పస మూడ్చిన, వడువున నారాజుమేన వసియించినయా, కడిఁదిరుజ లెల్లఁ బాసిన, నొడలొప్పె సువర్ణభాతి నుజ్జ్వల మగుచున్. భోజరా. ౧. ౧౩౭.

ఉ. వెన్నెలకుప్పసం బిడినవింతవిలాసము వాసికెక్కఁగాఁ, గిన్నరకంఠి యొత్తు మరుకీర్తియుఁ బోనిపటీరపంకము, న్వెన్నను వొప్పఁగా నలఁదె నిద్దపుఁజాయ మెఱుంగునం బదా, ర్వన్నెపసిండితోడ నొరవచ్చు నృపాలునియంగకంబులన్. నైష. ౬. ౫౦. (వెన్నెలకుప్పసము = వెన్నెలవంటి సన్నని తెల్లచొక్కా.)

(వ) అంగీ.

ఉ. కుప్పసము ల్వదల్చి వలిగుబ్బల నొత్తిరి...అధిపు...కామినుల్. ఆము. ౫. ౧౦౪. రా. వి. ౫. ౭౫.

౨. పాముకూసము.

క. మంగళచరిత్ర యగుసీ,తాంగన నపహావళీతుఁ డగునాకుఁ ద్యజిం,పంగ నగు నేఁడు దుష్టభు,జంగము తనప్రాఁతకుప్పసం బూడ్చ్యగలన్. జై. భా. ౬. ౪౨. విప్ర. ౧. ౭౫. ఆం. భా. ౧. ౧౪౮.

కుప్పి¹. వి. అహాస్పుష్పి, సదాపి.

ఆ. కుప్పిఁయూసు నూఱ గొంటు పోఁకంతేసి, మూఁడుదినము లియ్య ముఖచయుచున, చలువవేఁకి దీలు ఛర్ది గాకున్నను, నిది విచిత్ర మనుచు నెల్లరనఁగ. చికి. (చి. ని.) హంస. ౪. ౧౦.

కుప్పి²=కుప్పె.

సీ...కాచము విలసిల్లు గా జనంగఁ, బింగాణి కుప్పికుప్పియ కుప్పె యనఁగను దత్కృతిచషకాఖ్య తనరుచుండు. ఆం. భా. ౨. ౨౮౦.

కుప్పించు. అ. క్రి. (క. కుప్పుసు.) ౧. దూఁకుటకు ముందు కాళ్లు కదియఁబట్టి నేల నదుము.

సీ. బిట్టూని కుప్పించుపృథుపాదములవడి శేషాహిఫణములు సెదరిపా... భా. రా. సుం. ౫౧౮.

(మా కూపరంగము) సీ. చందమునిత్తితో సమరంబునకు నేఁగుపగిదిఁ గుప్పించి యుప్పర మెగయును. భా. రా. అర. ౨. ౫౩.

సీ. కుప్పించి యెగసినఁ గుండలంబులకాంతి గగనభాగం బెల్లఁ గప్పికొనఁగ. భాగ. ౧. ౨౨౨.

౨. దుముకు, దూఁకు.

మ...అంఘ్రు లిఱియంగాఁ బెట్టి బిట్టూఁది గ్ర,క్కున నక్కొండ యడంగఁ ద్రొక్కి పయికిం గుప్పించి లంఘించుచోన్. రామా. ౬. ౯౩.

వ...అప్పాలదిండియొడయఁడు కొండపైనుండి కుప్పించుకొదమసింగంబు తెఱంగునఁ బుడమి కుఱికి...అచ్చ. రా. యు. ౩౮౫.

సీ. ఉప్పరం బెగసి వే కుప్పించి రథరథ్యరథికులఁ దుముకుగా రాచివైచు. రాజ. చ. ౨. ౭౫.

కుప్పిగంతు. వి. (√కుప్పించు?) చిన్నదుముకు, చిన్నగంతు.

శా...ఈవీటఁ బోరాడుటల్, వ్రేతల్ సూడఁగఁ గుప్పిగంతు లిడుటే వీక్షింపు గోపార్భకా. భాగ. ౧౦ పూ. ౧౩౩౭.

సీ. అబ్ధి లంఘించినహనుమంతుముందఱ గణనకెక్కెనె కుప్పగంతు లెల్ల. హరిశ్చ. ౧. ౧౪౬.

(బ) బాలక్రీడావిశేషము.

సీ. కుప్పగంతులు పిడిగ్రుద్దులాటలు పిల్లదీవులు గొబ్బిళ్లు గూవనాలు. గీ. ఆదిగా శైశవక్రీడ లాడిరపుడు, రామకృష్ణులు గోపదారకులఁ గూడి. వి. పు. ౭. ౨౦౨.

జ: కుప్పగంతుగొను.

కుప్పిగంతుగొను. అ. క్రి. (కుప్పిగంతు + కొను) దుముకు, గంతు వేయు.

ఆ. వ్యోమకేశుజడలనుండి యవ్వాహిని, కుప్పిగంతు గొనినఁ గ్రుంగె ధరణి. భోజరా. ౭. ౩౯.

కుప్పీలు. వి. బ. బాలికాక్రీడావిశేషము. (శ. ర.)

కుప్పె(ప్పియ)=కుప్పి². వి. (సం. కూపీ. క. త. కుప్పి.) ౧. కాచాదిపాత్రవిశేషము.

గీ. గాజుకుప్పెలఁ గస్తూరికాజలంబు, కర్ణికారాంబుపై నించెఁ గర్ణమోటి. భీమ. ౫. ౧౧౫.

వ. ...కప్పురంపుఁగుప్పెలం గొప్పరించినసరసమధురసంబులు...పారి. ౨. ౫౨.

ఆ. గాజుకుప్పెలోనఁ గడఁగుచు దీపం బ, దెట్టులుండు జ్ఞాన మట్టు లుండుఁ, దెలిసినట్టివారి దేహంబులందును...వేమన. ౧. ౯.

౨. గిండి లోనగువానిమీఁదిమూఁత.

క. చాలఁగ నమృతము బాలుఁడు, గ్రోలుటకై నినిచి కనకకుంభంబులపైఁ, నీలపుఁగుప్పెలు నిలిపిన,పోలికఁ జను మొనలఁ గప్పు పాలఁతికి నొప్పెన్. నృసిం. ౩. ౧౩౨.

౩. సవరమునకు మొదట నుండు గ్రంథి.

గీ. అడర బెడఁగైననిడువాలుజడ సడల్చి,కుప్పెగన్పడ సవరంపుఁగొప్పుఁ బెట్టి, మరియు ముంగిట నిలుమండి మొలకనగవు, లెసఁగ విటభాగ్యరేఖ యాహేమరేఖ. హంస. ౧. ౨౧౬.

గీ. కడియములు కెంపురవలయుంగరము వెండి, కుప్పెసవరంబు కుఱుమాపుకూనలమ్మ,చీర... శుక. ౨. ౪౧౧.

౪. గొడుగుమీఁదిగుబ్బ, బొగడ.

ద్వి. పెదపెద్దపసిఁడికుప్పెలు మీఁద నొప్పఁ,బ్రవిమలం బగునెనుబది వేలసంఖ్య,ధవళాతపత్రముల్ దనుజాలు పట్ట. రం.రా.యు.౩౪౯ పా. ౨౨ పం.

౫. ఇత్తడి లోనగువానితోఁ జేసి యెద్దుకొమ్ముకొనఁ దగిల్చెడితొడుగు. (శ. ర.)

౬. కత్తియొఱకు చివర నమర్చుతొడుగు.

సీ. కోశాంతకోశాదిగుప్తిభూషలు కుప్పె యన నరడాయన నగుఁ గ్రమముగ. ఆం.భా. ౨. ౨౧౫.

౭. (ఔషధముయొక్క) ఉంప.

(వ్యవ) వసంతకుసుమాకరము కుప్పెలుకట్టియిమ్ముచున్నారు.

జ: కుప్పెకోల.

కుప్పెంట. వి. హరితమంజరి, మూయకొండీ. (శ. ర, వా.)

కుప్పెకోల. వి. (కుప్పె+కోల.) బాణవిశేషము, క్షుద్రకము. ('అలుఁగు లేని బాణము' అని బ్రౌ.)

సీ. కవిసిన నతఁడు వికర్ణుం... యాతనిపయిఁ గుప్పెకోల,లిరువది నాటింప ...భార. భీష్మ. ౨. ౩౯౩.

వ...సాత్యకి తతిమి మనమొన నుఱుము చేయం దొడంగిన ద్రోణుండు మార్కొని యిరువదేనుకుప్పెకోలల నతని చేత నేటులువడి ... భార. ద్రో. ౩. ౨౭౦.

శ్లో. సాత్యకిః పంచవింశత్యా క్షుద్రకాణాం సమార్పయత్. సం. భార. ద్రో. (శ. ర.)

ద్వి. అప్పటనుండి యాయచనుండు నృపునిఁ, గుప్పుచున్నాఁడు పూఁగుప్పెకోలలను. ప్రభు. ౬౬ పా. ౨౦ పం.

కుప్యత్. సం. శత్రు. కోపగించుచున్న.

కుప్యము. సం. వి. అ. న. వెండి బంగారు కాక తక్కినలోహము.

కుప్యశాల. సం. వి. ఆ. స్త్రీ. వెండి బంగారు కాక తక్కినధాతువులచే పాత్రాదులు చేయుకొట్టు, కాంస్యాదిపాత్రనిర్మాణశాల.

కుప్రియము. సం. విణ. (అ. ఆ. అ.) జఘన్యము, అధమము, నింద్యము. (హలా. ని.)

కుప్లవము. సం. వి. అ. పుం. తృణాదులచే నిర్మితమగు తెప్ప.

కుబుసము¹=కుప్పసము.

(చొక్కా.)

ఆ. పుణ్యపాపకర్మపుంజనిబద్ధమై, తొడిగినకుబుసంబువడువు దాల్చి, జీర్ణమగుచు నుండు చెనఁటిదేహంబున,యందు నీవు మమతఁ బొందవలదు. మార్క. ౩. ౧౦౪.

(నిలువుటంగీ.)

గీ. కావికుబుసంబు జలకుండికయును బూని. మనుచ. ౧. ౫౯.

(పాముయొక్కకూసము; చర్మము.)

సీ. కుప్పస మనఁగను కుబుసం బనంగను గంచుకంబు నాఁ జెలంగు. ఆం.భా. ౧.౧౪౯.

సీ. కుబుసంబు విడిచినకొదమనాగము లేవ దోన వెడల్చినపువ్వుఁదూపుసరణి. పరమ. ౨. ౩౧.

(వాసుకివర్ణనము) సీ. పగిలి బీఁటలువాఱి తగడెత్తెఁ గుబుసంబు తోరంపువెల్లుల్లికునుకలట్ల. భీమ. ౪. ౧౩౦.

ఉ. ... మహా,భీలముగాఁగ వ్యాళవిభుఁ బెన్బలుఁ గీడ్చినమాడ్కి నీడ్చె న,బ్బాలకుఁ గాల భైరవుఁడు పైకుబుసం బొకపోఁకవత్తుఁగఁగా. పాండు. ౪. ౨౯౪.

కుబుసము². వి. తలుపునకు క్రిందుమీఁదుల నుంచెడికూఁచము. (శ.ర-తలుపు ఉతక. అని శ్రా.)

కుబేరకము. సం. వి. అ. న. కుత్సితదేహము, కురూపము. (వై.ని.) పుం. నందివృక్షము.

కుబేరాక్షము. సం. వి. అ. పుం. బాలక్రీడావిశేషము.

సీ. క్రీడించు నొకవేళఁ దోడిబాలురఁ గూడి యక్షిణగతిఁ గుబేరాక్షకేళి. పాండు. ౪. ౧౩౪. ('వెన్నెలకుప్పలయాట' అని వ్యాఖ్య)

కుబేరాక్షి. సం.వి.ఈ.స్త్రీ.పాటల, కలిగొట్టు?.

కుబేరాద్రి. సం.వి.ఇ.పుం. కైలాసము.
(ఇట్లే: కుబేరగిరి, మొ.)

కుబేరుఁడు. సం.విణ.(అ. ఆ. ఆ.) కుత్సితదేహము గలవాఁడు. వి.అ.పుం.ధనదుఁడు, పైఁడిఱేఁడు. (ఇతఁడు విశ్రవసునకు ఇలబిలయందుఁ బుట్టినవాఁడు. రావణునకు సవతితల్లికొడుకు. మూఁడుకాళ్లును ఎనిమిదిపండ్లును మెల్లకన్నును గలవికృతదేహమువాఁడు-కల్ప)

కుబ్జ. సం.వి.ఆ.స్త్రీ. కంసునిగట్టువాలు, కంసునినగరిసైరంధ్రి.

కుబ్జకంటకము. సం. వి. అ.పుం. శ్వేతఖదిరము, వెలిచండ్ర?. (రా. ని.)

కుబ్జకము. సం. వి. అ. పుం. ౧. తినిశము, సెమ్మి?. ౨. మిక్కిలి పరిమళము గలపుష్పములతోఁ గూడినవృక్షవిశేషము, గొజ్జఁగ?. (ఇదియే 'గులాబి' అని యొకరు.)

కుబ్జము. సం. వి. అ. పుం. ౧. గూను. ౨. వంపుకత్తి. ౩. అపామార్గము, ఉత్తరేను?.

కుబ్జిక. సం. వి. ఆ. స్త్రీ. ఎనిమిదేండ్లయీడు గల కన్య.

కుబ్జుఁడు. సం. విణ. (అ. ఆ. అ) గడులుఁడు, గూనువాఁడు.

కుబ్రము. సం. వి. అ. న. ౧. వనము, అడవి. ౨. హోమకుండము. ౩. కుండలము. ౪. తంతువు. ౫. శకటము, బండి. ౬. గృహము.

కుబ్రహ్మ. సం. వి. న్. పుం=కుబ్రహ్ముఁడు.

కుబ్రహ్ముఁడు. సం. వి. అ. పుం. కుత్సితబ్రాహ్మణుఁడు.

కుభృత్తు. సం. వి. త్. పుం. ౧-భూమిని భరించువాఁడు-రాజు. ౨-భూమిని భరించునది-కొండ.

కుమారకము. సం. వి. అ. పుం. తిక్తశాకము, ఉలిమిరిచెట్టు.

కుమారజీవము. సం. వి. అ. పుం. పుత్రజీవకవృక్షము.

కుమారపాలనుఁడు. సం.విణ. (అ. ఆ. అ.) పిల్లలను రక్షించువాఁడు. వి. అ. పుం-పిల్లవాఁడుగా నుండి ప్రజాపాలనము చేసినవాఁడు-శాలివాహనుఁడు.

కుమారభృత్య. సం. వి. ఆ. స్త్రీ. (వైద్య) కుమారరక్షణోపాయము, బాలకులను పెంచువెరవు.

కుమారము. సం. వి. అ. పుం. ౧. చిలుక. ౨. వరుణవృక్షము, ఉలిమిరి?. ౩. సింధునదము. ౪. బాలగ్రహభేదము. ౫. శుద్ధసువర్ణము, చొక్కపుబంగారు.

కుమారయువు. సం. వి. ఉ. పుం. యువరాజు.

కుమారవాహి. సం. వి. న్. పుం. నెమలి.

కుమారవ్రతము. సం. వి. అ. న. నిత్యబ్రహ్మచర్యము, మరణపర్యంత ముండుబ్రహ్మచర్యనియమము.

కుమారసువు. సం. వి. ఊ. స్త్రీ-కుమారస్వామిని కన్నది-౧. పార్వతి. ౨. గంగ. పుం. అగ్ని.

కుమారి. సం. విణ. (న్. ణీ. న్) =కుమారులుగలవాఁడు. వి. ఈ. స్త్రీ. ౧. కూఁతురు. ౨. కన్య, పెండ్లి కానిపడుచు. ౩. ఆఁడు లేడి. (వై. ని.) ౪. పార్వతి. ౫. నదీభేదము. ౬. శ్యామాపక్షి. (రా. ని.) ౭. జంబూద్వీపముయొక్క అంశ మగుకుమారికాఖండము. (కన్యాకుమారి. హేమ. ని.) ౮. నవమాలిక, విరజాజి♣. ౯. ఘృతకుమారి, కలబంద♣. ౧౦. అపరాజిత, విష్ణుక్రాంతి♣. ౧౧. పిన్నగోరంట♣. ౧౨. పీతసహ, పచ్చగోరంట♣. ౧౩. పెద్దయేలకి♣. ౧౪. కుస్తుంబురువు, కొత్తిమిరి♣. (కే. ని.)

కుమారిక. సం. వి. ఆ. స్త్రీ=కుమారి. వి.

కుమారిలు(ల్లు). అ. క్రి. ౧. కుములు, రాఁజు.

ఆ. జ్ఞాతికులము నూర్చి నూతఁ బోయక నాదు,
డెంద మించుకైన డిందుపడదు, కానరాదు
గాని లోనఁ గుమారిలు,చున్న దిపుడు రోష
హుతవహంబు. ప్రబోధ. ౨. ౬౮.

౨. (లోలోపల) తపించు, ఉడుకు.

క. మానవతి యిట్లు మానని, మానక్రోధములచేఁ
గుమారిలి చింతా,దీనగతి నుండ...పారి. ౧.
౧౧౪.

ఉ. మాను దురంతవేదనఁ గుమారిల నేల పసిండి
కొండవి,లాక్కనివర ప్రసాదమునఁ గల్గినవా
నికి హాని వచ్చునా. సారంగ. ౩. ౨౨౬.
ప్రభా. ౩. ౧౨౪.

కుమారుఁడు. సం. విణ. (అ. ఈ. అ)-అందమున మన్మథుని క్రిందుపఱచువాఁడు- సుందరుఁడు. వి. అ. పుం. ౧. కొడుకు. [illegible]

దు) యువరాజు. ౩. స్కందుఁడు, కొమరసామి. ౪. అయిదేండ్లలోపలిబాలుఁడు. ౫. అశ్వవారకుఁడు, గుఱ్ఱపువాఁడు.

కుమారోపవాహము. సం. వి. అ. పుం-కుమారస్వామి రెండవవాహనము-కుక్కుటము, కోడి.

కుమాలకము. సం. వి. అ. పుం. సౌవీరదేశము.

కుమి=కుమ్మి. వి. కుసూలవిశేషము, ధాన్యాదులుంచుకొను నొకవిధమగుపాణక.

సీ...కుసూలాభిధ గాదె యనంగను గరిసె యనఁ
గఁ. గీ. దద్విశేషసమాఖ్యలు దనరుచుండుఁ,
గొట్టు కూటు పాడక కుమి బొట్ట యనఁగ.
ఆం. భా. ౨. ౨౪౦.

కుమిలించు. స. క్రి. (√కుములు) కుములఁజేయు. (ఉడికించు.)

సీ. చలిపాదములఁ బెట్టి చిగురులు గుమిలించి
ఘనభీతిఁ గనెఁ బికకంఠి యొకతె. చంద్రా.
౪. ౧౬౫.

కుముఖము. సం. వి. అ. పుం. సూకరము, పంది. (వై. ని.)

కుముటు. వి. ౧. కాసభేదము.

గీ...కాసంబు పేరు దనర్చుచుండు,నుబ్బస మనం
గ దగ్గన నుక్కస మనఁ,గాసభేదము కుము
టు నాఁగను దనర్చు. ఆం. భా. ౨. ౧౨౬.

౨. వాంతికి ముందు కంఠబిలమున నెత్తువికారము. (శ. ర.)

అ. క్రి. వాంతికి ముందు కంఠమున వికార మెత్తు. (శ. ర.)

కుముద. సం. వి. ఆ. స్త్రీ. ౧. గంభారి, పెదగుమ్ముడు♣. ౨. కుంభిక, నాఁచు♣. ౩. సాలపర్ణి, ముయ్యాకుపొన్న♣. ౪. కట్ఫలము, పినగుమ్ముడు♣. ౫. ధాతకి, ఆరె♣.

కుముదఖండము. సం. వి. అ. న. ౧. కుముదషం[illegible] తెల్లగలువతంపర. ౨. తెల్లగలువతునుక.

కుముదఘ్ని. సం. వి. ఈ. స్త్రీ-కలువలను చంపునది-ఒకానొకవిషక్షీరవృక్షము.

కుముదబాంధవుఁడు. సం. వి. అ. పుం. చంద్రుఁడు.

కుముదము. సం. వి. అ. పుం. న. (కే. ని.) ౧. కైరవము, తెల్లగలువ. ౨. రక్తపద్మము, ఎఱ్ఱదామర. ౩. రూప్యము, వెండి. ౪. దమనకము, బ్రహ్మజట యనెడియోషధి. పుం. ౧. నిరృతిదిక్కునందలి యేనుఁగు. ౨. కర్పూరము. ౩. శివునిశంఖము.

కుముదాకరము. సం. వి. అ. పుం. కలువ లుండుచోటు. (సరస్సు, మొ.)

కుముదాభిఖ్యము. సం. వి. అ. న. వెండి.

కుముది. సం. వి. ఈ. స్త్రీ. కట్ఫలము, పినగుమ్ముడు.

కుముదిక. సం. వి. ఆ. స్త్రీ=కుముది.

కుముదికము. సం. విణ. (అ. ఆ. అ) కుముదములు గలది. (సరస్సు, మొ.)

కుముదిని. సం. వి. ఈ. స్త్రీ. ౧. తెల్లగలువతీఁగ. ౨. తెల్లగలువ లుండుచోటు. (కొలను, మొ.) ౩. తెల్లగలువతంపర, కుముదసమూహము.

కుముదినీనాయకుఁడు. సం. వి. అ. పుం. చంద్రుఁడు, కలువలఱేఁడు.

కుముదుఁడు. సం. విణ. (ద్). ౧. సంతోషహీనుఁడు. ౨. కృపణుఁడు, లోభి. వి. అ. పుం. ౧. ఒకానొకవానరుఁడు. ౨. ఒకానొకనాగుఁడు. (వీనిచెల్లెలు కుముద్వతి రామపుత్త్రుఁడగుకుశునిభార్య.) ౩. ఒకానొకదైత్యుఁడు.

కుముద్వంతము. సం. విణ. (త్. ద్వతీ. త్.) చాల కుముదములు గలది. (సరస్సు, మొ.)

కుముద్వతి. సం. వి. ఈ. స్త్రీ. ౧. తెల్లగలువతీఁగ. ౨. తెల్లగలువలసమూహము. ౩. తెల్లగలువ లుండుచోటు (సరస్సు, మొ.) ౪. ఒకానొకనది. ౫. కుశునిభార్య. (కుముదనాగునిచెల్లెలు.)

కుములు. అ. క్రి. ౧. రాఁజు, రవులు.

సీ. పూరజంబని చాల బొంకించి యమ్మొకు
మిలి నిగ్గులు దేఱకుమ్ము గుప్పి. చంద్రా. ౪. ౧౬౭.

౨. (లోలోపల) తపించు, ఉడుకు.

గీ. సవతి యాడినమాటలు సారెఁ దలఁచి, కొను
చుఁ బేర్చినదుఃఖాగ్నిఁ గుములుచుండె. భాగ. ౪. ౨౨౬.

ద్వి. వాలుఁగన్నుల నీళ్లు వఱదలై పాఱఁ, గోడు
కున్నచందంబుఁ గుములుచుఁ జూచి. ద్వి. సారంగ. ౨. ౭౨ పా. ౧౬ పం.

క. అని బుజ్జగించి యొయ్యన, నెన రంటినమన
ముతోడ నెచ్చెలి పలుకన్,దనలోఁ గుము
లుచు సీమం,తిని పై నిగనిగ వెలుంగునెలఁ
గని పలికెన్. చంద్రా. ౫. ౭౨.

౩. సడలు, బిగివీడు.

సీ. యాపనస్తంభహైన్యంబున దేహంబు కుమిలి
గుడారు నాఁ గుదియఁబడఁగ. దశా. ౨. ౧౩౯.

కుమ్మకు. వి. (హిం. కుమ్మక్.) సహాయము, తోడు. (శ.ర-'కుమ్మక్కు' అని వా.)

కుమ్మర. వి. కుండలు మున్నగునవి చేసి జీవించెడి జాతి, కులాలజాతి.

ఉదా: కుమ్మరవాఁడు, కుమ్మరది, మొ.

విణ. నలుపు, నల్లనిది.

ఉదా: కుమ్మరగువ్వ, కుమ్మరపానిక, మొ.

కుమ్మరస్వరూపములు = కుమ్మరి చేయుకుండలు మున్నగుపాత్రములు. (బ్రౌ)

జ: కుమ్మరగువ్వ, కుమ్మరచెట్టు, కుమ్మరత, కుమ్మరపురుగు, కుమ్మరపానిక, కుమ్మరపోలిక, కుమ్మరసాన, కుమ్మరసారె, కుమ్మరసారెచుక్క, కుమ్మరావము, కుమ్మరి.

కుమ్మరగువ్వ. వి.(కుమ్మర+గువ్వ.)పక్షివిశేషము, ఖంజకీటము. (శ. ర.)

కుమ్మరచెట్టు. వి. (√కుమ్మర) ఒకానొకచెట్టు.(శ. ర, బ్రౌ.)

కుమ్మరత. వి. (కుమ్మర+త) కుమ్మరది, కులాలస్త్రీ. (శ. ర, బ్రౌ.)

కుమ్మరపురుగు(రువు, ర్వు). వి. (√ కుమ్మర) కుమ్మరవానివలె ఎల్లప్పుడు మట్టిలో నుండుపురుగు, యమకీటము.

ఉ. కుట్టకయున్న వృశ్చికముఁ గుమ్మరపు ర్వని
యందురే కదా. (భట్టుమూర్తిచాటువు.)

కుమ్మరపౌనిక. వి. (కుమ్మర+పౌనిక) కృష్ణముంజము.

సీ...కుమ్మరపౌనిక నాఁగను గృష్ణముంజ మొప్పు.
ఆం. భా. ౨. ౬౪.

కుమ్మరపోలికి(ల్కి). వి. (కుమ్మరపోలిక-శ. ర.) వృక్షవిశేషము.

సీ...గుమ్ముడు మోవి తపసియుఁ గుమ్మరపోల్కి
గుగ్గిల మెఱ్ఱపోల్కి వేగి. హంస. ౪. ౧౧.

కుమ్మర(రి)సాన=కుమ్మరసారె. వి.(కుమ్మర+సాన) కులాలచక్రము. (బ్రౌ)

సీ. ఘనవర్తులావర్తగర్తభాగముల దిర్దిరను గుమ్మ
రసానచీలఁ దిరుగు. దశా. ౧. ౧౯౫.

కుమ్మర(రి)సారె=కుమ్మరసాన. వి.(కుమ్మర+సారె) కులాలచక్రము, కుమ్మరవాఁడు కుండలు చేయుట కుపయోగించుచక్రము.

గీ. ధాత్రి కుమ్మరిసారెవిధమునఁ దిరిగె. భార.
ఉద్యో. ౪. ౧౧౬.

చ. ... అత్తురగ ముల్మశచక్రనయావలంబిరై,
తిరుగురయంబుచేత నెడ త్రివ్వక కుమ్మరిసా
రెచాడ్పునం, బఱఁగె... ప్రభా. ౨. ౩౪.

ఉ. కుంభిని దిర్దిరం దిరిగెఁ గుమ్మరిసారెవిధంబు
నన్ ...పారిజా. ౧. ౧౭౧.

(బ) బాలక్రీడావిశేషము.

సీ. తుమ్మెదరేఁపుల్లు కుమ్మరసారెలు బందారుబస
వన్న పత్తికాయ. గీ...ఆడుకొనుచు.హంస.
౩.౧౪౬.

కుమ్మరసారెచుక్క. వి-కులాలచక్రాకృతి గలనక్షత్రము-విశాఖానక్షత్రము. (బ్రౌ, శ.ర)

కుమ్మరావము. వి.(కుమ్మర+ఆవము)కుమ్మరి కాల్చుట కేర్పఱచినకుండలు లోనగువానిదొంతర.

గీ. చక్రి పాదమంగఁ బార్థివస్థానమయ్యె, నోరి
మీవంశమందుఁ దాఁ గోర్వఁ జాలు, వారిఁ
జూపుము కుమ్మరావమున రాగి,ముంత లేఱం
గఁ గలవె నీ కింత యేల. ఉ. హరి. ౩. ౪౭.
రా. వి. ౫. ౯౯.

కుమ్మరి. వి.(కుమ్మర+ఇ-సం.కుంభకారః. ప్రా. కుంభఆరో, కుంభారో. క. కుంబఱ, కుంబాఱ) కుంభకారుఁడు, కుమ్మరవాఁడు.

సీ. ఇంక నాల్గావంబు లిడనైతిఁగా యంచుఁ గు
మ్మరి నెమ్మదిఁ గుందికొనఁగ. శుక. ౨. ౫౬౩.
ఆం. భా. ౨. ౨౭౨.

కుమ్మరి కొకయేఁడు గుదె కొకపెట్టు=కుమ్మరి యొకయేఁడు పడినశ్రమము ఒక్కకఱ్ఱదెబ్బతో వ్యర్థమగును.

క. ఇది పెక్కేఁడులు పట్టెన్, సదనంబులు గట్ట
నాకు శంభునికొఱకున్, దుదిఁ గుమ్మరి కొక
యేఁడును,గుదె కొక పెట్టన్న మాటకున్ సరి
వచ్చెన్. కాశీ. ౨.౯౯.

కుమ్మరి కొకయేఁడు గుదియ కొకనాఁడు=కుమ్మరి యొకయేఁడు చేసినపని కఱ్ఱ ఒక్కనాఁడు చెఱుపఁ గలదు.

ఆ. గతము చేసినట్టికర్మబంధము లన్ని,విరిసిపోవు
సత్యగురునివలన,కుమ్మరి కొకయేఁడు గుదియ
కు నొకనాఁడు. వేమన. ౨. ౧౨౮.

కుమరించు=క్రుమ్మరించు స. క్రి-కుమ్మరిలఁ జేయు-

కుండ మున్నగువానినుండి జలాదిపదార్థములను అధికముగా వెలువఱుచు; మిక్కుటముగా వెలువఱుచు.

మ. తనతోయంబినరశ్మి లెత్తి నిల వాత్యారేణు
మూర్తి న్మహేం,ద్రునకుం జెప్పఁగ ముప్పుఁ
బట్టదివమందు న్విఘటింపన్ భయం,బునఁ
దద్రశ్మిసహస్రము న్వెసడిగెంబో డాఁగి
వే గుమ్మరిం,పననధారలు దోఁచె మించు
వెలిఁగింప న్మబ్బులన్వ్రాల్లిపై. ఆము. ౪.౮౩.
(వ్రాఁతప్రతి పా.)

వ... గంపపాడిపాలుపును గుమ్మరించుచున్న మల్లి
కాహల్లకవాసంతికాజాతికేతకీకుందకుసుమ
గంధంబులును...భీమ. ౧.౧౧౬.

సీ. గ్రుచ్చి చేతుల మేను ముచ్చట్లు రాఁ జుట్టి
దొమ్మియూర్పులతావి గుమ్మరించి. కవిక. ౪.
౧౭౭.

(వ్యవ) బిండెలోని అన్న మంతయు చాఁపలో కుమ్మరించినాఁడు. వర్షము కుండలతో కుమ్మరించినట్లు కురియుచున్నది. పండినకూర యంతయు వానికే కుమ్మరించినాఁడు.

జ: కుమ్మరింపు, కుమ్మరిలు.

కుమ్మరింపు. వి. (√కుమ్మరించు) ౧. కుమ్మరించుట. (బ్రౌ.) ౨. మల్లబంధవిశేషము, ముప్పదిరెండువిన్నాణములలో నొకటి. హంస. ౧. ౨౦౭. ఆం. భా. ౨. ౨౦౯.

కుమ్మరిలు(ల్లు)=క్రుమ్మరిలు. అ. క్రి. (√కుమ్మరించు) కుండలు లోనగువానినుండి జలాదులు ఒక్కసారి గాపడు; రాలు. (శ.ర.)

సీ. ... మిడిగ్రుడ్ల నిప్పులు కుమ్మరిలఁగ. హరి.
పూ. ౫. ౧౪౯. (శ. ర. పా.)

కుమ్మి=కుమి. వి. కుసూలవిశేషము, ఒకవిధ మగుపాణక.

(లోభివర్ణనము) సీ. మూసి ముల్లడిచి కుమ్ములకో
బ్బిపై మెత్తు లూడ్చఁడు వస్త్రైన నుండుఁ
గాని. పాండు. ౪. ౧౪౯.

చ. పడఁతికొ నిత్యమైమగురుభక్తుల కన్న మొ
సంగి కాని వే,కుడువవు నీగృహంబునను గు
మ్ములు గాదెలు లేవు...చెన్న. ౪. ౯౯. పండి
తా. దీక్షా. ౪౪ పా.

కుమ్ము[1]=క్రుమ్ము. స క్రి. (క. త. కుమ్ము.) ౧. వలఁగఁ గొట్టు; దంచు.

సీ. గోడలు పూయఁగఁ గుమ్మిగండంబున మేదిం
చినట్టిజన్నాదియూడును. యయా. ౧. ౪౬.

గీ. భూసురక్షేత్రము హరించుబుద్ధి నెవ్వఁ, డడ్డ
పెట్టుచు వానిని యమునిమాత్ర, లినుపత్రోళ్ల
ను బడవైచి యినుము గాఁగఁ, గుమ్ముచుందు
రు సతతంబు గోడు కుడుప. శేష. ౩. ౩౬.

క. తమ్మాకు రెండుపట్టలు, కుమ్మి యజాక్షీరములను
గూర్చి వడిచి చా,రొమ్ముగఁ ద్రిదినంబులు
గొనఁ, బమ్మినరేచీక పెల్లఁ బాయున్ వేగన్.
చికి. (చి. ని.)

౨. పొడుచు.

సీ. ఈవంకి నావంక నేవంకవోకుండఁ గోటా
నఁగోటులు గుమ్మినాను. ష. చ. ౨. ౫౯.

ఉదా: ఆవు నన్ను కుమ్మినది.

వి=కుమ్మె. పోటు, దెబ్బ.

సీ. గుబ్బకుమ్ముల నెడల్ గుమ్మెలుపోఁ గ్రుమ్మి గట్టి
గా బిగియారఁ గౌఁగిలించి. ఘటికా. ౨.
౧౧౭.

గీ. ప్రతిబలము వ్రేయుతిరుగుకుశాల్లకతనఁ, గు
మ్ములానినబంగారుగోడలు...కువల. ౩.౧౮.

జ: కుమ్ముపురువు, కుమ్ములాట.

కుమ్ము[2]. వి. పొట్టునిప్పు, కుకూలము.

సీ. పూరజంబని చాల బొంకించి యమ్మకో కుమి
లి నిగ్గులుదేరకుమ్ము నుప్పి. చంద్రా. ౪. ౧౭౬.

ఆ. చేఁతరాసియయునఁ జించలం బయినను, గు
మ్మునడము గ్రుక్క సమ్మదమునఁ, గట్టఁ బొలిసి

http://telugudthesis.com

పోవుఁ గరి నపవిత్రంపు,గడ్డ లైన నీరు గాఉచున్న.చికి. (చి. ని.) ఆం. భా. ౨.౨౪౨

కుమ్ముగాఁచు=కుమ్ముదగ్గఱ చలి పోవుటకై శరీరము కాఁచుకొను.

గీ.అత్తయును గోడలును గుమ్ములాడుఁ గుమ్ము,గాఁచుచోటికి మకరసంక్రాంతి వేళ. శివరా. ౪. ౨౭.

కుమ్ముపురువు(గు). వి. (√ కుమ్ము1.) ఒకజాతిపురుగు.

గీ. కుమ్ముపురువు చిక్కుపురువు గుంతపురువు. ప్రబంధ. ౧౩౦.

కుమ్ములాడు=క్రుమ్ములాడు. అ. క్రి. (కుమ్ము^{1}లు+ఆడు) పోట్లాడు, పోరు.

గీ.అత్తయును గోడలును గుమ్ములాడుఁ గుమ్ము,కాఁచుచోటికి మకరసంక్రాంతి వేళ. శివరా. ౪. ౨౭.

సీ. కూలె నొక్కమ్మడిఁ గొమ్ముకత్తులకొద్దిఁ గుమ్ములాడి మదాంధకుంజరములు. చంద్రా. ౬. ౭౫.

కుమ్ముసుద్ది. వి.సంకేతవృత్తాంతము,గూఢార్థము గలవృత్తాంతము. (శ.ర, బ్రౌ.)

కుమ్మె=కుమ్ము^{1}. వి. పోటు, పొడుపు; నొక్కు.

క. కుమ్మెలు దాఁకినబంగరు,బొమ్మరములయొమ్మెఁ గడకుఁ బొమ్మనురేఖా,సమ్మిళితస్తనకుంభత, టమ్ము దెటమ్ముగను జూపి దగ్గుత్తికతోఁ. సారంగ. ౨. ౨౩౦.

ఉ. క్రమ్మి చతుష్ఖురిం జమురు కాలువలై ప్రవహింప రోమపుం,గుమ్మెలఁ బార్శ్వభూజములు గూకులు వత్తులు గా ముఖంబునం,దుమ్ములు రేఁగ మై మఱచి దున్నుచు నుస్తలఁ జచ్చి కుంజముల్,గొమ్ములఁ జిమ్ముదాని నొక ఘోరవరాహముఁ గాంచి యార్తలోఁ. వేం. పంచ. ౨. ౧౦౫.

సీ. క్రొవ్వాఁడికొనగోటికుమ్మెలు బిగియించు చెంపపెట్టు కపోలసీమ వెలుఁగ. చంద్రా. ౩. ౨౭.

కుమ్మెలుపోవు=నొక్కులుపడు; గంటులువడు.

సీ. బిగువుఁ గౌఁగిళ్లచేఁ బ్రియుబాహుపురులొత్తి కుమ్మెలువోయినకుచతటములు. ప్రభా. ౫. ౬౨.

సీ. గుబ్బకుమ్ముల నెదల్ గుమ్మెలువోఁ గ్రుమ్మి గట్టిగా బిగియూరఁ గౌఁగిలించి. ఘటికా. ౨. ౧౧౬.

చ. ఎఱుఁగదు లేఁతమోవిచిగు రెంతయుఁ గుమ్మెలువోవ నొక్కుటల్. శశాం. ౩. ౯౬.

కుయి=కూయి. వి. మొఱ.

ఆ. ఎట్లు బ్రదుకువార మెందుఁ జేరెదువార,మధిప వినఁగఁ దగదె యాదుకుయులు. భాగ. ౧౦ పూ. ౯౯౫. కృ. శసం. ౩. ౧౪౭.

విశే. రక్షకము. (చూ. కుయిపోవు.)

జ: కుయిపోవు, కుయోమొఱ్ఱో.

కుయిపోవు. అ. క్రి.(కుయి + పోవు) రక్షకముగాపోవు.

సీ. పసులకై కుయిపోయి పరులశస్త్రములచే ననిలోన సమసినయట్టివాఁడు. గీ. దినకరాత్మజనీపురంబునకు రాఁడు. రుక్మా. ౨. ౧౦౧.

కుయోమొఱ్ఱో=కుయ్యోమొఱ్ఱో.

ద్వి. రక్కసిపలెనె గారణి పిక్కటిల్ల, మొక్కలంబునఁ గుయోమొఱ్ఱో యనంగ. ద్వి.సారంగ. ౩. ౧౫౯ పం.

కుయ్యి=కూయి.

(మొఱ, ఆర్తధ్వని.)

ఆ. అనదనైతి నిచట నాలికుయ్యాలింపుఁ, దకట మీరు గలుగ నాక్రమించి, నన్నుఁ గట్టి నూతనందను లిమ్మెయి,వెఱపు లేక భంగపఱచువారు. భార.విరా.౩.౧౯.

(దీనాలాపము; అల్పవచనము.)

క. కుయ్యాడక నాముందఱఁ, గయ్యమునకుఁ గాలుదువ్వఁ గడఁగెను దీనిన్, దయ్యాలకు బలివెట్టెద, ప్రయ్యాలుగా నఱికి యెల్లవారును జూడన్. మొ. రా. సుం. ౨౦.

క. ఇయ్యడవి వీని నేబలు, దయ్యంబులు ప్రేసినొక్కొ తరలక యుండన్, దయ్యఁ డొకింతయు మనతోఁ, గుయ్యన నొల్లండు కన్నుఁగొన తెఱవంగన్. వాల్మీ. ౨. ౧౨౦.

జ: కుయ్యిడు, కుయ్యోమొఱ్ఱో.

కుయ్యిడు=కూయిడు. అ. క్రి. (కుయ్యి+ఇడు.) -కోపాములచే - కేకలువేయు, అఱచు; మొఱపెట్టు.

ద్వి.అంత్యజుఁ డంత్యజుఁ డనుచుఁ గుయ్యిడెద, రంత్యజునకుఁ జొర నది యెట్లు వచ్చు.పండి తా. దీక్షా. ౪౩ పా.

మ. అవు బావా యమృతంబు ముందు మనదైత్యశ్రేణికిం బంతునో,దివిజుల్ కుయ్యిడకుండముం దొసఁగి యందే కొంత తర్వాత దా,నవదైత్యాసురరాక్షసావళులకున్ వడ్డింతునో ... దశా. ౨. ౩౫౪.

ఉ. కుయ్యిడ శక్తి లే దుదరగోళములోపల నున్నవాఁడ ది, క్కెయ్యది...భాగ. ౧. ౨౭౦.

స. క్రి. మొఱపెట్టి యడుగు.

క. ఆఁకట మలమల మాఁడుచుఁ, దేఁకువ చెడి చేతు లొగ్గి దీనత్వమునన్, గాకముగతి వాపోవుచు, గోకర్ణక్షేత్రజనులఁ గుయ్యిడఁ దొడఁగెన్. బ్రహ్మో. ౨. ౬౪.

కుయ్యోమొఱ్ఱో(ఱో)=కుయోమొఱ్ఱో. వి. (భయదుఃఖాదులందు చేయు) ఆర్తధ్వనియొక్క అనుకరణము.

ఉదా: కొట్టక పోయినను వాఁడు కుయ్యోమొఱ్ఱో యనుచున్నాఁడు.

మ... ఈ,శునిదౌవారికు లడ్డపడఁ దల మంచుం జొచ్చి కుయ్యోమొఱో,విను మాలింపుము చిత్తగింపుము దయన్ వీక్షింపు మం చంబుజాసనముఖ్యుల్ గని రార్తరక్షణకళాసంరంభునిన్ శంభునిన్. భాగ. ౮. ౨౧౯.

కురంక(కు)రము. సం. వి. అ. పుం. సారసపక్షి, జెగ్గురుపిట్ట.

కురంగకము. సం=కురంగము.

కురంగనాభి. సం. వి. ఇ. పుం.మృగనాభి,కస్తూరి.

కురంగమము. సం. వి. అ. పుం.కురంగము,జింక.

కురంగము. సం. వి. అ. పుం. ౧. జింక. ౨. ఇంచుకంత యెఱుపువన్నె గలపెద్దయిఱ్ఱి.

శ్లో. కురంగ ఈషత్తామ్రస్స్యాద్ధరిణాకృతికో మహాన్.(ఆ. ని)

౩. కొఁతి. న. ౧. వెండి. ౨. తీర్థభేదము.

కురంగాక్షి. సం. వి. ఈ. స్త్రీ. లేడికన్నులవంటి కన్నులు గలస్త్రీ; స్త్రీ.

కురంగి. సం. వి. ఈ. స్త్రీ. ఆఁడులేడి.

కురంగిక. సం. వి. ఆ. స్త్రీ. ముద్గపర్ణి, పిల్లపెసర.

కురంజి. వి. ఇరువదినాలుగుస్త్రీరాగములలో నొకటి.

సీ... సలలి,త బిలాహరి కురంజి ధన్యాసి...హంస. ౫. ౧౨౩. ప్రబంధ. ౯౫.

కురంజియోమము. వి. ఒకానొకయోమము.(బ్రా, వా.)

కురంటకము. సం=కురంటము.

కురంటము. సం.వి.అ.పుం.పీతఝింటి,పచ్చపువ్వులగోరంట.

కురంటిక. సం.వి.ఆ.స్త్రీ. పచ్చపువ్వులగోరంట.

కురండము. సం.వి.అ.పుం.౧. సాకరుండవృక్షము. ౨. అండవృద్ధి, బుడ్డ.

కురర. సం.వి.ఆ.స్త్రీ. సల్లకి,అందుగు.

కురచిల్లము. సం.వి.అ.పుం. కర్కటము, ఎండ్రి.

http://telugthesis.com http://sanskritcentral.com/

కురటుఁడు. సం.వి.అ.పుం. చర్మకారుఁడు, మాదిగవాఁడు.

కురము¹=కురుము¹. వి. పశువులకుఁ గలుగుశీతరోగము. (శ.ర.)

కురరము. సం.వి.అ పుం. ఉత్క్రోశము, పక్షివిశేషము. (లకుముకిపిట్ట అని కొందఱు. పెన్నడపులుఁగు అని కొందఱు.)

కురరాంఘ్రి. సం.వి.ఇ.పుం. దేవసర్షపము†.

కురరి. సం.వి.ఈ.స్త్రీ. ౧. స్త్రీపక్షివిశేషము. (ఆఁడులకుముకి అని కొందఱు. ఆఁడుపెన్నడపులుఁగు అని కొందఱు.) ౨. మేషి, ఆఁడుగొఱ్ఱె. (వై.ని.)

కురవకము. సం.వి.అ.పుం. ౧. ఎఱ్ఱగోరంట†. ౨. ఎఱ్ఱచేమంతి†.

కురస. సం. వి. ఆ. స్త్రీ. గోజిహ్వా, బెండ†.

కురసము. సం.విణ. (అ.ఆ.అ.) చెడ్డరసము గలది. వి.అ.పుం. ౧. మద్యవిశేషము. ౨. చెడ్డరసము.

కురాడ(ళ)ము. వి. మంచపుపందిరిగుడ్డ.

ఉ. పట్టుతలాడయున్ బాళఁదిపచ్చనునుంబఱి
పింద్రగోపపుం, బట్టుకురాడముం ...కన్న
యానృపతిమంచముపై సతు లుంచి రచ్చె
లిన్. పాంచా. ౫. ౧౦.

చ. బటువులు తాపితాపఱపుపట్టుతలాడయు
మీఁదఁ జల్వదుప్పటి పయిఁ జప్పరంపుజిగి
బంగరువ్రాఁతకురాళముం గుఱుం,గటఁ బడి
గంబుఁ గంచుదివెగంబముఁ గల్గినపట్టెమంచ
ము,త్కటరుచి నించ మించురతిధామముఁ
జేరితి నిర్భయంబునన్. శుక. ౪. ౨౨. చం
ద్రా. ౪. ౭౦.

కురాసాని. వి. ఒకానొకదేశము.

మ. అలుకన్ ఘోటకధట్టికాఖురపుటీహల్యన్
గురాసాని పుచ్చలువో దున్ని చలచ్చమూ
గజమదాసారప్లుతిం గిరి పుష్కలసస్యం బి
డి యేకధాటి బళిరా కట్టించి తా దృప్తిచే,
దులఖానోగ్రకపాల మర్థపహారిమ్యాభజాంగ
లశ్రేణికన్. ఆము. ౧. ౪౨.

కురాసానిగండవాడి = కురాసానిదేశసంబంధమైనబుక్కా.

ఉ. ఆనగరంబుగంధవహుఁ డంగడివీథుల నా
డుచుం గురాసానిపిసాళిగండవాడి సన్న
పుఁగుంకుమపూవుఁబోఁచ లే, మేనియుఁ
జొచ్చి యెత్తికొని యిచ్చకు వచ్చినత్రోవఁ
బోవఁగా, నా వని కట్టి పెట్టి యొకఁ డైన మ
ఱుంగిడఁ డెంత ముద్దొకో. కకు. ౧.౧౩౯.

కురాసానియోమము=కురాసానిదేశములోఁ బుట్టుఓమము.

గీ. చనుఁ గురాసానియోమ మంచన యవాని,
కాభిధ...ఆం.భా.౨.౫౭.ప్రబంధ.౬౪౦.

కురాహము. సం. వి. అ. పుం. నల్లనిపిక్కలును ఇంచుక తెల్లనివన్నెయుఁ గలగుఱ్ఱము. (కల్ప.)

కురి. సం. వి. ఈ. స్త్రీ. తృణధాన్యభేదము.

కురిచీ(ర్చి). వి. (క. త. కుర్చి. హిం. కుర్సీ.) కూర్చుండుట కుపయోగించునున్నతపీఠవిశేషము.

సీ...వట్టివేళ్లసురఁటీలు మేల్పైఁడికురిచీలు...
రసిక. ౧. ౬౧.

కురిచీపీఁట=కురిచీవలె ఎత్తుకాళ్లు గలపీఁట. మృ.వి. ౩. ౭౫.

కురిడి. వి. లోపల నీ రింకినకొబ్బెర. (శ. ర, బ్రౌ. 'కురిడీ' చూడుక.)

కురిమింద. వి. ఒకవిధమగునత్తుగుల్ల, శంబూకవిశేషము.

సీ...నత్తగుల్ల చుట్టుముగుల్ల కురిమింద నాఁచు
దుగవ్వ ముఱుండము కాఁచిప్ప. హంస.౪.
౧౮౬.

కురిమిడి. వి. మడిచుట్టు వేసినకట్ట, గనిమ. (శ.ర, బ్రౌ.)

http://telugutheesis.com

కురియించు,కురించు. స. క్రి. (√ కురియు. ఇది కుదియించు,కుదించు-కదియించు, కదించు వంటిది.) ౧. వర్షింపఁజేయు, కురియఁజేయు.

మధ్యా. భూమి కనావృష్టి యైన... తనదివ్యప్రభుసాయకముల,సామజావలి నేయునట్లు మేఘసంచయముల నేసి, భూమికిఁ గురియించె వర్షములు సస్యముల్ వృద్ధిఁ బొంద. భార.అర. ౩.౨౦౬.

చ. ...వేలుపుం, గొమిరెలు కల్పభూజనవకోరకముల్ గురియించిరో యనన్. విక్ర. ౮. ౨౦౪.

క. పరుసఁదనముమెయి నరి గొనఁ, జొరఁ దగదది పొదుఁగు గోయుచొప్పగు విను పాల్గురియించుకొనఁ దలంచిన, నరయ వలదె గోవుఁ బ్రజయు నట్టిద యధిపా. భార. శాం.౨. ౨౯౯. (ఇట 'పుష్కలముగా నిచ్చునట్లు చేయు' అని భావము.)

ఉ. అంతఁ బతివ్రతాగుణమహత్త్వముఁ జూచి సురల్ ప్రమోదితస్వాంతత యొప్పఁ గ్రొవ్విరులవానఁ గురించిరి భూమిమీఁద ... భోజరా. ౫. ౩౨౩.

చ. ... దేవతలెల్ల వారిపై,సుకరముగాఁ గురించి రతిచోద్యముగా నమృతంపువర్షముల్. సీతా. వి. ౮. ౧౫౦.

కురియు(ర్యు). అ. క్రి. ౧. వర్షించు.

సీ. వలసినయప్పుడ వానలు కురియుట సస్యసమృద్ధి ప్రశస్త మయ్యె. భార.ఆది. ౫.౩.

క. మినుమినుకుమినుకు మనియెం, బెనుమిణుకుల బరణి ధరణి బిట్టూటాడెన్,వననిధులు పిరిసెఁ గురిసెన్, గనగనగన మనుచు నిప్పుకలు గుప్పలుగన్. పాండు. ౫. ౧౭౭.

మ. చెవికిం గేలివసంతకోత్పలదళశ్రీలై కపోలంబులన్, నవకాలాగురుపత్త్రరేఖలయి మేనం గమ్మకస్తూరియై, ధవళాంభోరుహనేత్రపైఁ గురిసె నుద్యల్లీల సీమంతపున్, సవనాజ్యాహుతిహోమసంప్రభవచంచద్వహ్ని ధూమచ్ఛటల్. శివరా. ౨. ౫౭. (ఇట 'అధికముగా వ్యాపించు' అని భావము.)

చ. ఉఱుమగక యేడురాత్రులు మహోద్ధతి వానలు గుర్యఁ జూచి... పద్మ. ౯. ౨౩౧.

ద్వి. శివదుందుభులు మ్రోయ దివిఁ బుష్పవృష్టి, యవిరళంబై కుర్య నంత భర్గుండు. పండితా. దీక్షా. ౮౭ పా.

౨. (జీర్ణమైనగృహాదులు) ఉఱియు.

ఉదా: ఆయింటి పెణక కురియుచున్నది.

స. క్రి. వర్షింపఁజేయు, కురియించు.

వ. నందినియు...అంగవిక్షేపంబున నంగారవృష్టిఁ గురియుచు...భార. ఆది. ౬. ౧౦౬.

చ...వాఁ,డుపలమహోగ్రవర్షము సముద్ధతిమైఁ గురిసెన్ గుమారుపై. నిర్వ. ౧౦. ౨౬.

సీ. పలుకంగ నేర్తురు పాటలాధరముల మొల్కలేనగవులు ముద్దు గురియ. భీమ. ౧. ౯౮. (ఇట 'అధికముగా కలిగించు'అని భావము.)

వ...విశ్వామిత్త్రు నతిప్రీతిం బూజించి వానికిని వాని సేనకును నభిమతంబులైనయాహారంబులు గురియ నందిని యనుతనహోమధేనువుం బంచిన...భార.ఆది. ౬. ౯౫. (ఇట 'అధికముగా నిచ్చు' అనిభావము.)

చ. సురలకుఁ గల్పభూరుహముచొప్పునఁ గోరినకోర్కు లన్నియుం,గురియుదు వీవు నీతపమగోచర మిట్టిదనంగ...హరి.ఉ.౨.౧౫౬.

(ఇట 'అభీష్టార్థములను పుష్కలముగా నిత్తువు' అని భావము.)

మహాస్రగ్ధర... రుష నయ్యామరాగ్రేసరుం డంపప్రబ్బుల్,ధృతిమై ఱాల్వానఁ గుర్యన్ ...అప్ప. ౮. ౨౩౩ పా.

జ: కురియించు.

కురీరము. సం. వి. అ. న. మైథునము.

కురుంటకము. సం.వి.అ.పుం. కురంటకము, పచ్చగోరంటి.

కురుంటము. సం=కురంటము.

కురుంటి. సం.వి.ఈ.స్త్రీ. ౧. దారుపుత్త్రలిక, కఱ్ఱబొమ్మ. ౨. బ్రాహ్మణి, బ్రాహ్మణునిభార్య. (విల్యమ్సు)

కురుండము. సం=కురుంటము.

కురుంబ. సం.వి.ఆ.స్త్రీ. ద్రోణపుష్పి, ఏనుఁగుతుమ్మి.

కురుంబము. సం.వి.అ.న. జంబీరభేదము. (వాచ.)

కురుంబి. సం.వి.ఈ.స్త్రీ. సైంహళీవృక్షము, సింహళపిప్పలి.

కురుంబిక. సం.వి.ఆ.స్త్రీ. ౧. సైంహలి, సంహళపిప్పలి. ౨. ద్రోణపుష్పి, ఏనుఁగుతుమ్మి.

కురుజు. వి. ౧. దూలముమీఁదిగుజ్జు.

చ. ...మదనచేతులచాతురి నెయ్యపుంగురుం, జావిదలు దార్చ విష్ణుపద మొత్తుఁ బురిన్ గృహలక్ష్మి నూత్నతన్. ఆము. ౨. ౧౭.

౨. (క. కురుజు) స్థిరరథము, రథమువలె ఎత్తుగా కట్టినయొకవిధమైనకట్టడము. (మంచె-శ.ర)

సీ. ...కురుజు నా స్థిరరథ మగు. ఆంభా. ౨. ౧౬.

చ. పసిఁడికురుంజులన్ మెలఁగుబంగరుబొమ్మలఁ జూచు దేవతా, ప్రసవసుగంధులన్ ధ్వజపరంపరఁ బిల్చి వివాహవీటికా; విసర మొసంగ ... వసు. ౫. ౬౬.

చ. అరుదటు చూడఁగా నమరె నంములఁ గ్రందుగఁ గుందనంపుఁ బెన్, గురుఁజులమీఁదఁ దార్కొనిన క్రొత్తగుపుత్తడిబొమ్మ లెల్లెడన్, సొరిదిని తోనిసోబనపుసొంపు గనుంగొన వచ్చినట్టియు, చ్చరపువుఁబోండ్లచందమునఁ జక్కఁదనంబులసొంపు పెంపునన్. యయా. ౮. ౧౫౩.

సీ. శృంగారము లెసంగ బంగారపు

బోండ్లు కురుఁజులపై గొండ్లి సలుప. సారంగ. ౨. ౧౯౦.

ఉ. అప్పుడ వారు తీర్పరుల నందులకున్ సమకూర్ప జాగువా, యొప్పులకుప్పలై మెఱయుచుండెడుమేరువులున్ గురుంజులున్, జప్పరముల్ వితానములు సర్వము నాయితపెట్టి ... విజ. వి. ౨. ౮౯.

విశే. (క. కుబుజు) వామనుఁడు, గుజ్జు, పొట్టివాఁడు.

సీ. కుబుచ కొట్ర కురుఁజు కొటిక ... తింగణా యనఁగను వామనాఖ్య దనరు. ఆం. భా. ౨. ౧౨౩. (బ్రౌ. పా.)

కురుకందకము సం. వి. అ. న. మూలకము, ముల్లంగి.

కురుకు=కూరుకు. వి. నిద్ర.

గీ. ...కూర్కొన నిదుర నా నిద్దు రనఁగఁ, గురుకనఁగ నిద్ర ... ఆం. భా. ౧. ౧౮౧. (బ్రౌ. పా.)

కురుక్షేత్రము. సం. వి. అ. న. ఒకపుణ్యక్షేత్రము. (ఇది ఇప్పటిఢిల్లిప్రాంతమున నున్నది. ఇందే భారతయుద్ధము జరిగెను.)

కురుక్షేత్రయోగము. సం.వి.అ.పుం. ౧. (జ్యోతి) యోగభేదము. (ఒకపావనదినమందు తిథిత్రయము నక్షత్రత్రయము యోగత్రయము కూడి యుండుట.) ౨. కురుక్షేత్రమందు మృత్యువు కలుగు నని సూచించు గ్రహయోగభేదము.

కురుచిల్లము. సం. వి. అ. పుం. కుళీరము, పీత, ఎండ్రి.

కురుజాంగలము. సం=కురుక్షేత్రము. (వాచ)

కురుజీ. వి. చిన్నకంట్లము. (శ. ర.)

కురుజు. వి. ౧. ఒకజాతి డేగ.

గీ. మృగయు లంతటఁ దెచ్చిరి లగుడు గిద్దు, జా కణుజు వేసడము శైరి, కురుజు

నోరణ మనుడేగకొలముసాళు,వములఁ బిలుపుకు వేఁటకు వచ్చువాని. పి.శకుం.౧.౧౧౦.

౨. ఈఁకలు రాల్చినపక్షి.

గీ. గూఁటిగు వ్వన నణు జనఁ గురు జనంగ,నీఁకరాల్చినపక్షి యా నిందుమాళి. ఆం. భా. ౨. ౯౭.

3. ఒకవిధమైనబాణసంచు.

వ...కురుజాలు కుండబిఱుసులు సంపెంగపూల బిఱుసులు... మొదలైనబాణవిద్యలపై ఖురులు ...హంస. 3. ౨౯.

కురుజేతేనె. వి. ఒకరకపుతేనె.(స్వచ్ఛ మైనతేనె. బ్రౌ.)

గీ. కురుజాతేనెయుఁ గా దిది కుసుమరసము. శశాం .3. ౮౩.

వ. ... ముసురుతేనె పూఁదేనె జుంటితేనె పుట్టతేనె కజ్జతేనె కురుజాతేనె...ప్రబంధ.౧౧౨.

కురుటి. సం. వి.న్. పుం. గుజ్జు.

కురుడి. వి. (సంగీ) స్వరస్థాయిభేదము.

ద్వి. కురుడి మోడామోడి పారి రవాళంబు...ఆదిగా సాగయుతాయములు... బస. పు. 3. ౯౮౨ పం. ('కురడ మోడామోడి పారి ధువాలంబు' ప్రాఁతప్రతి.౬౧ పొ. ౧౮ పం.)

కురుత. వి. ఒకవిధ మైనచేఁప. (బ్రౌ)

కురుతము. సం. వి. అ. పుం. ౧. పెద్దవెదురుగంప.

౨. చెడ్డధ్వని.

కురునదిక. సం.వి.ఆ.స్త్రీ. చిన్నయేఱు.

కురుప. వి. అజాజీవుఁడు,మేకలవాఁడు.

గీ. ... కురుప యనఁగఁ,దగును మేఁకలవానిపేరు...ఆం. భా. ౨. ౨౭౮.

కురుపిశంగిల. సం.వి.ఆ.స్త్రీ.గోధ,ఉడుము.

కురుబిల్వము. సం. వి. అ. పుం. పద్మరాగమణి, కెంపు.

కురుమ^1=కురుము. వి.పశురోగవిశేషము. నవ. ౧-౮౧ పొ. ౧ పం.

కురుమ^2. వి. (క.కుఱుంబ,కుఱుబ.) ౧. గొఱ్ఱెబొచ్చుతో కంబళ్లు నేయుగొల్లజాతి.

ఉదా: కురుమవాఁడు. (శ. ర.)

౨. నిడుపైన గొఱ్ఱెబొచ్చు. (బ్రౌ)

కురుమపొట్టేలు = దేహమునందు నిడుదబొచ్చు గలమగగొఱ్ఱె. ప్రబంధ. ౧33.

కురుమము. సం.వి.అ.పుం. ౧. శిల్పి.౨.భాజనము, పాత్రము. (కే.ని.)

కురుమగొఱ్ఱె=దేహమునందు నిడుదబొచ్చు గల గొఱ్ఱె. (చి.ని,బ్రౌ-కురుపగొఱ్ఱె-శ.ర.)

కురురాజు. సం.వి.అ.పుం. దుర్యోధనుఁడు.

కురురాట్టు. సం.వి.జ్.పుం.దుర్యోధనుఁడు.

కురులము. సం.వి. అ.పుం. ఫాలస్థితచూర్ణకుంతలము, ముంగురులు.

శ్లో. తే లలాటే భ్రమరకాః కురులా భ్రమరాలకాః. వై. ని. కే. ని.)

కురులి. సం.వి.ఈ. స్త్రీ.లక్ష్యవేధము,(విలుకాండ్రు) బాణములతో లక్ష్యమును గుఱిచూచి కొట్టుట. (కే.ని.)

కురులు. వి.బ.(సం.కురులః.ప్రా.కురిలో.క.కురుల్. త.కుఱుళ్.) ౧.అలకములు;శిరోజములు,తలవెండ్రుకలు.

సీ. అలకలు కురు లన నలరును బహుత చే...ఆం. భా. ౨. ౧౮౫.

సీ. ఇందుబింబముమీఁదికందుచందంబునఁ గురులు నెమ్మొగమున నెరసియుండ. భార. విరా. ౨. ౧౩౭, ౧౫౬.

సీ ...కొదమతేఁటులఁ గేరుకురులవాఁడు.నీలా. ౧. 33.

సీ. కొప్పు మెల్లన విచ్చి కురులు చిక్కుడలించి తల యంటె నేర్పులోఁ బోలఁతి యోర్తు. [illegible]౮. ౯౯.

http://telugutthesis.com

జ: కురువేరు.

కురువ. వి. (క.కుఱువ=కొండ.) మెరక, ఉన్నత స్థలము? (కొండమీఁద నేర్పడినకాలిత్రోవ. శ. ర, బ్రా.)

ద్వి. మెల్లన సాగుచు మెట్టుమెట్టుచును, గొల్ల
మల్ డిగ్గుచుఁ గురువ లెక్కుచును.పండితా.
పర్వ. ౩౪౮ పా.

కురువకము. సం=కురవకము. (వాచ)

కురువడములు. వి. బ. ధాన్యవిశేషము.

సీ. నివ్వరుల్... కురువడాల్ కంటసరులు.హంస.
౪. ౧౨౮.

కురువర్షము. సం.వి.అ.న.ఉత్తరకురుభూమి.(నవవర్షములలో నొకటి.)

కురువిందము. సం.వి.అ.పుం.౧.కోలతుంగముస్తె, నిడుముస్తె. ౨.మాషము,మినుములు. ౩. దర్పణము, అద్దము. ౪.హింగుళము,ఇంగిలీకము. ౫. వ్రీహివిశేషము. ౬.పద్మరాగమణి.

సీ. సలలితముత్తకోకిలలోచనద్యుతి నలరారుఁ గు
రువింద మనెడికెంపు. రత్నపరీక్ష. ౧౧.

కురువి(బి)స్తము. సం. వి. అ. పుం. పలమెత్తుస్వర్ణము, నాలుగుకర్షములయెత్తుబంగారము.

కురువు. సం. వి. ఉ. పుం. ౧. అజమీఢునిమనుమఁడగు నొకచంద్రవంశపురాజు. ౨. ఒకానొకఋత్విక్కు. ౩. జంబూద్వీపమందలినవవర్షములలో నొకటి. ౪. అన్నము. ౫. కంటకారిక, వాఁకుడు. ౬. ఒకదేశము. (కే. ని-ఇది డిల్లిప్రాంతమున నున్నది.)

కురువృద్ధుఁడు. సం.వి. అ.పుం. భీష్ముఁడు.

కురువేరు. వి. (కురులు+వేరు-క. కుఱువేఱు.) కేశము, హ్రీబేరము.

గీ. ... హ్రీబేరవాచకముగఁ, బొసఁగుఁ గురువే
రనంగ...ఆం.భా.౨.

సీ. కల్హారకులమిద్దెఁ గావించి యామట్టుఁ గురు
వేరువడి గట్టి విరుల తేనెఁ,బూసి...యయా.
౫. ౯౮. ఉ.రా. ౩. ౨౦౧.

కురూపము. సం.విశే. (అ. ఆ. అ.) వికృతరూపము గలది. వి.అ.న. వికృతరూపము.

కురూప్యము. సం.వి.అ.న. రంగము, తగరము.

కురుక్కుటము. సం. వి. అ.పుం.కుక్కుటము,కోడి.

కుర్కురము. సం.వి.అ.పుం. కుక్క.

కుర్ణజము. సం.వి.అ.పుం. కులంజనవృక్షము,దుంపరాష్ట్రము.

కుర్దనము. సం=కూర్దనము.

కుర్పరము. సం. వి. అ. పుం. ౧.కూర్పరము,మోఁచేయి. ౨. జానువు, మోఁకాలు. (మే.ని.)

కుర్వత్. సం. శత్రు. చేయుచున్న.

కుర్వాణుఁడు. సం. విశే. (అ. ఆ. అ) చేయుచున్నవాఁడు. వి. అ. పుం. భృత్యుఁడు, పనిచేయువాఁడు.

కుఱుఁగలి. వి. దే. సమీపము, చేరువ.

వ. అనిన గంధర్వుండు పెద్దయుం బ్రొద్దు విచారిం
చి యిచ్చోటికిఁ గుఱుంగట నుత్కచం బను
పుణ్యతీర్థంబునం దపంబు సేయుచున్నవాని
ధౌమ్యుం డను బ్రాహ్మణుని...భార. ఆది. ౭.
౧౫౬.

చ...అ,క్కుఱుఁగట శోకజాస్రువులఁ గోయ
ను నేడ్పులు నుప్పతిల్లెడున్. జై.భా.౧.౫౭.

విశే. సమీపస్థము, చేరువైనది.

వ...ప్రభాసం బనుతీర్థంబునకుఁ జని యందు
లకు ద్వారావతిపురంబు కుఱుంగలి యని వి
ని...భార. ఆది. ౮. ౧౬౩.

క. చాలఁ గుఱుంగటిమనుఁగుల, గాలాపున్వేఁట
లాడఁగా దొరకినబ, ల్లీలు చవిఁ దేల్చె నపు
[illegible]బునడిగినబక్క బంట్రౌతులనున్.

కువల. ౨. ౧౦౯.

కుఱకుఱ. విణ. (√ కుట్టి) అత్యల్పము, మిక్కిలి తక్కువైనది.

క. కుఱకుఱవేలుపుఁ దెఱవలఁ, జెఱవట్టినయటులె తెలివి చెడి రామునితో, నుఱక పగ దెచ్చుకొంటివి, కొఱవిం దల గోఁకుకొనఁగఁ గోరెదుకరణిన్. అచ్చ. రా. సుం. ౫౦.

క. ఈకవితాదోషోత్కర, మేకడ నీ వోసఁగు మాడ్కి నియ్యక ఖలులతో, నాకుఱకుఱదాతలకు మ, హాకుకవు లొనర్చుకృతులయందు వసించున్. నరస. ౮. ౪.

క. పఱతెంచి వనము వెఱుకుచు, కుఱకుఱరక్కసుల నొక్కకొందఱఁ గెలన్, విఱుమట యిటు చిక్కట ని, న్నెఱుకపడం జూచుటకుఁ జుమీ దనుజేశా. రామా. ౭. ౨౩౮.

కుఱు. విణ. (క. త. కుఱు-వృత్తియందు 'కుఱుచ' శబ్దముయొక్క అంత్యవర్ణము లోపింపఁగా మిగిలినరూపము. అచ్చులు పరమగునపుడు 'ఱ' వర్ణమునకు 'ద్విరుక్తటకారము' ఆదేశమగును. ఉదా: కుఱుమొల్ల, కుట్టుసురు, మొ.) పొట్టి.

సీ...అరుణాయతాక్షుఁడై కుఱుగద్దెబిల్లఁ బ్రకోష్ఠమునిచి. ఆము. ౪. ౫౯.

సీ. దూడలు పెనుమావకోడెలు కుఱుగాఁడిగిత్తలు...శుక. ౨. ౪౦౯.

క్రి. విణ. కొంచెముగా.

ద్వి. ముఱముఱమని పట్టుఁబుట్టంబు విడిచి, కుఱుమాసి యున్నట్టికోకను గట్టి. ద్వి. సారంగ. ౩౫ పా. ౬౨౨ పం.

కుఱుమాపు(డు)=కొంచెముగా మాసినది.

సీ. నిసువుపై పసుపునూనియజిడ్డు లంటినచిటికమ్మికుఱుమాపుఁజీరతోడ. శుక. ౪. ౩౯.

క. పలపలిదిక్కున కించుక, మలఁగంగాఁ దుఱిమిడి కుఱుమాపుడుఁబుట్టం, బలవడఁ గట్టి జరఠవ,ల్కలమున నెవ్వఁ [illegible] తగన్. భార. విరా. ౧. ౨౯౧.

వ... సంధ్యాకాలంబున మసకమసకచీకటిం గుఱుమాపుడుంబుట్టంబు ముసుంగువెట్టుకొని ...నైష. ౬. ౧౪౧.

కుఱుకు. వి. ప్రోగు, రాశి.

మ. కుఱుకుల్ గట్టె భటాంగకంబులు రణక్షోణిం బ్రవాహంబులై, పఱచెన్ నెత్తురు భూతకోటి విహరింపన్ బ్రస్తుతింపన్ సురల్. భార. ద్రో. ౪. ౯౩.

ద్వి. కొఱఁతులు మాని పక్షులు గూండ్లు సేరెఁ, గుఱుపులు గట్టి చీమరువాయు లడరె. ద్వి. హరిశ్చ. పూ. ౧౯౪౨ పం. భార. స్త్రీ. ౨. ౩.

కుఱుకొను. అ. క్రి. త్వరపడు. (ఆంధ్రధాతుమాల.)

సీ. ...కుఱుకొని కుఱుఁగలి కుఱుపు ప్రణము... అప్ప. ౨. ౧౯౬.

కుఱుగడ. వి. (కుఱు+గడ) ఒకానొకయుద్ధసాధనము.

వ. ... విఱిగి పడినకుఱుగడలును... జై. భా. ౫. ౨౦.

కుఱుచే. వి. (క. కుఱుమ.) ౧. అచిరకాలము, అల్పకాలము.

వ.... ప్రాణభయంబు మనుష్యుల మగువారికి నేఁడైన మీఁకు మఱునాఁడైన నవలినాఁడైనఁ దుద యుగాంతంబునందైన నిడుపుకుఱుచల నెప్పుడుఁ దప్ప దంతవత్త్వంబునకుఁ దారతమ్యం బేమి...ఆను. ౭. ౩౧.

౨. హ్రస్వమైనయచ్చు.

క. కుఱుచలపైయరబిందులు, నెఱయఁగ నూఁదినను జెల్లు... ఆంధ్రభాషాభూషణము. ౫౬.

౩. అశ్వగతిభేదము.

చ. పతి యలతేజి నెక్కి నరపాలుఁడు గొల్వ హయాధిరోహపాం, డితి సరిదాఁట్లు జోడనలు [illegible]ముల్ రవగాలు వేడెముల్, జతనము

http://telugthesis.com

మీఱఁ జూపి కుఱుచక్ వడి నూకి మలంచి
వైచుచున్, జతురులు మెచ్చఁగాఁ జనియె
శైలనివాసులు త్రోవ సూపఁగన్. చంద్రా.
౨. ౭౦.

సీ. ఇలమీఁదఁ దనయాజ్ఞ చెలియలికట్టగా నిలిపి
నగరిఁ గుఱుచలను మలఁచి. ప్రబంధ. ౧౮౫.

౪. న్యూనత, కొదవ.

సీ. ... లొచ్చు కొద కడమ, కుఱుచ యొచ్చెము
తగ్గు కొంచెము తక్కువ కుందు కొదవ లో
ను కొద్ది యనఁగ, మెఱయు న్యూనత పేళ్లు...
సాం. ని. మాన. ౪౦.

విశే. (వృత్తియందు దీనికి కొన్నియెడల అంత్య వర్ణలోపము - చూ. కుఱు.) ౧. హ్రస్వము, పొట్టిది; చిన్నది; లఘువు, చులుకనిది.

సీ. కుఱుచ చేతులు మిడిగ్రుడ్లును గడుకొన్నతఱ
టులు మఱి చుంచుతలలు నమర. భార. అర.
౧. ౩౦౦.

సీ. కుఱుచ కొట్ర కురుఁజా... గీ... అనఁగను వా
మనాఖ్య దనరు. ఆం. భా. ౨. ౧౨౩. సాం.
ని. మాన. ౫.

ద్వి. కుఱుచమంటల జీబుకొని యున్నకసవు,
చుఱచుఱఁ గమరంగ ... ద్వి. హరిశ్చ. పూ.
౨౨౩౧ పం.

ద్వి. నిను విచారింపక నీపుత్రినైన, ననుఁ గుఱు
చగఁ జేసె నరనాథుఁ డనిన. రం. రా. ఉ.
౧౩౨ పా. ౫ పం.

కుఱుచలు ద్రొక్కు = చిందులు ద్రొక్కు, నర్తించు.

చ... హారముల్, కుఱుచలు ద్రొక్క ముంగురులు
గ్రొంజెమటన్ బడసెక్క వేలుపుం, దెఱవ
యొకర్తు చేదిజగతీపతికిన్ శిరసంటె వేసు
కన్. వసు. ౫. ౭౫.

కుఱుచసేయు, కుఱుచకావించు = తక్కువపఱుచు.

వ... నీవును నాపలుకులు గుఱుచసేయక నీపెం
పునుం బ్రకటంబుగా [illegible] నకు రథంబు గడప నియ్యకొని ... భార. వి
రా. ౪. ౨౯.

ఉ. సత్తుగ నోఁచ నెట్లుఁ బతిసంగతికిం బ్రతి
రూపమేని నా, చిత్తముపూనికిం గుఱుచసే
సినసోఁకుతో డినన్ బ్రియో, ద్వృత్తవిశాల
వక్షమునఁ దేఱెడునట్లుగ వ్రాసి చూపి నా,
యుత్తలపాటు మాన్పు మది నూఱడి వెన్నె
లచిచ్చు చొచ్చెదన్. కవిక. ౩. ౧౦౭. విక్ర.
౨. ౩౫.

శా... ఈబుడుతెంత నన్గుఱుచకావింపన్ దను
న్నెత్తురే. అను. ౬. ౧౦౯.

జ: కుట్టారిక, కుట్టుసురు, కుట్టూరుపు, కుఱుగడ, కుఱుచపడు, కుఱుచపఱుచు, కుఱునువ్వు, కుఱుపంది, కుఱుమట్టము, కుఱుమాఁడు, కుఱుముష్టి, కుఱుమొల్ల.

కుఱుచేపడు. అ. క్రి. (√కుఱుచే) తగ్గు. (శ. ర.)

కుఱుచపఱుచు. స. క్రి. (√కుఱుచేపడు) కుఱుచపడఁజేయు.

(తగ్గించు)

గీ. వివృతవక్త్రంబు సూప నవ్వీరవరుఁడు, మఱి
పమోదముగతి మేను కుఱుచపఱిచి. భా.
రా. సుం. ౪౮.

కుఱునువ్వు. వి. (√కుఱు) తిలసస్య భేదము, చిన్నజాతినువ్వు. హంస. ౪. ౧౨౭.

కుఱుపంది. వి. (కుఱు + పంది) వనవరాహ భేదము, ఒకజాతి అడవిపంది. (ఇది జేనెఁడు పొడవై పిడి వెల్తి మూరెఁడు నిడుదయై యుండును. పచ్చికమాత్రము మేయును. చి. ని - 'ఒకవిధమైన లేడి' అని శ్రా.)

కుఱుపు. వి. (క. కురు. త. కురుప్పు.) అల్పవ్రణము.

గీ. పఱలుఁ గుఱు పనఁగాను నల్పవ్రణంబు. ఆం.
భా. ౨. ౧౨౯.

కుఱుమట్టము. విశే. (√కుఱు) పొట్టిగాను పుష్టి

http://telugutthesis.com

గాను ఉన్నది ('కుదివట్టము' అని వా.)

క. వెఱచుచు వంగుచు వ్రాలుచు ... కుఱుమట్టపుఁ బొట్టివడుగు కొంత నటించెన్. భాగ. ౭. ౫౩౭.

మహాస్రగ్ధర. మెఱుఁగారుంగోరఁ జిమ్మన్ మిడుఁగుఱు లెగయన్ మేదినీభృద్దృషత్తుల్, కుఱుమట్టంబైనతోఁకం గొని విసరు వెసం గూలఁగా సాలపంక్తుల్ ... వరాహ. ౧౨. ౩౨.

ద్వి. ఉన్మత్తవేషంబు నొప్పఁగాఁ దాల్చి, కుఱుమట్టపంగంబు కుంటిపాదంబు, పరికిమీసంబులు పల్లవెండ్రుకలు... ప్రభు. ౪.౧౪౪ పా. ౧౨ పం.

కుఱుమాఁడు. వి. (కుఱు+మాఁడు) ఇంటిమూలకప్పు. (శ. ర, బ్రౌ.)

కుఱుముష్టి. మి. వి.(√కుఱు) చిన్నజాతిముసిఁడిచెట్టు. ద్వి. సారంగ. ౨. ౭౦ పా. ౨ పం.

కుఱుమొల్ల. వి.(కుఱు+మొల్ల)ఒకజాతిమొల్లి.

సీ. ఘనసారగుణ యిదే కర్పూరపేటిక కుఱుమొల్లవిరులివే కుందరదన. ఇందు.౬.౧౨౦.

కుఱువు. వి. ఊరువు, తొడ.

గీ. కుఱువు తొడ యన నూరువు పరఁగుచుండు. ఆం. భా. ౨. ౧౩౫.

వ...మఱియదియునుం గాక స్త్రీభాగం బైనడాపలికుఱు వెక్కక పురుషభాగంబై పుత్త్రారోహణయోగ్యం బైననావలపలికుఱు వెక్కితి గావున నాపుత్త్రునకు భార్య వగు మనిన... భార. ఆది. ౪. ౧౩౭.

గీ. పాణిపుటశీధుపాత్రంబుఁ బాఱవైచి, కుఱువుపై నున్నకిన్నర నుఱుకఁ ద్రోచి. పాండు. ౫. ౧౩౬.

కుఱ్ఱ. విణ. ౧. చిన్నది, లేఁతవయస్సు గలది.

ఉదా: కుఱ్ఱవాఁడు, కుఱ్ఱది, [illegible] న్నాఁడికుఱ్ఱలు నీఁడె వీనికిఁ

సమాసోత్తరపదముగా నుపయోగింపఁ బడినది. చూ. అల్లుఁగుఱ్ఱ, కొడుకుఁగుఱ్ఱ, మొ.)

వి. ౧. బాలుఁడు, పిల్లవాఁడు. ఆం.భా.౨.౧౧౭.

ఆ. కోరు మెద్దియైనఁ గుఱ్ఱ నీవు. భాగ.౮.౩౮౦.

౨. కొడుకు.

గీ. ఎన్నఁ గొమరులు కల్గక యున్నవారి, కింపు నందును నెమ్మది పొందదనుచుఁ, బుడమివేలుపుఁ బెద్దలు నుడువుచుందు, రట్లగుటఁ గుఱ్ఱ లేఁక నాకు నబ్బ వలయు. అచ్చ.రా. బాల.౫౧.

ద్వి. మాకుఱ్ఱఁ జూడక మముఁ గొని కాలు, శోకాగ్నులాఱవు చూపవే వాని. రం.రా.అయో. ౧౨౫ పా. ౨౯ పం.

జ: కుఱకుఱ.

కుఱ్ఱఁడు. వి. బాలుఁడు, పిల్లవాఁడు.

క. గుఱ్ఱముఁ గొనిపో బుద్ధుల, కుఱ్ఱఁడ మీతాత యొద్దకున్ నీతండ్రుల్, వెఱ్ఱులు నీకై రదె యీ, మిఱ్ఱున గంగాజలంబు మెలఁగ శుభమగున్. భాగ. ౯. ౨౧౫.

క. తొఱ్ఱులఁగాచిననందుని, కుఱ్ఱనిచరితామృతంబు గొనకొని చెవులం, జుఱ్ఱంగఁ దనివి గలుగునె. భాగ. ౧౦పూ. ౬౩౩.

విణ. చిన్నవాఁడు, లేఁతవయసువాఁడు. (చూ. కుఱ్ఱ. విణ.)

సీ. కొడుకుఁగుఱ్ఱఁడు చన్ను గుడువ కట్టుంటవిచారించి మేదరసాని, యపుడు. పరమ. ౧. ౧౩౯.

కుఱ్ఱి. వి. గోవు, ఆవు.

చ. ... రాజ్యముం, గొన నగునయ్య యిచ్చెడిపి కుఱ్ఱికి...భార.ఆది.౮.౧౦౧.

సీ. జగములు మూఁడును సంతోషమును బొందెఁ గుఱ్ఱులు చన్నులఁ గురిసెఁ బాలు. భాగ.౧౦ పూ. ౯౫౦.

బాలు ద్రావుచు నుండఁగాన్. భార. ఆది. ౫. ౨౧౮.

గీ...గోవు కుఱ్ఱి,యావు నాఁగను ... ఆం. భా. ౨. ౨౬౨.

వలపులకుఱ్ఱి=కామధేనువు.

క. వనచరులనుజూచుచు నటఁ,జని జనపతి కాంచె నొక్కచక్కనియిఱ్ఱిన్, మునిపతి పెంపుడుబుఱ్ఱిని,వనమునఁ జరియించువేళ వలపుల కుఱ్ఱిన్. పి. శకుం. ౨. ౧౮.

కుఱ్ఱు. అ. క్రి. (త. కుఱ్ఱు) కూయు, అఱచు. (శ. ర, బ్రౌ.) వి. కూఁత.

సీ. పెల్లుగాఁ బోలుచుపూరేళ్లకుఱ్ఱులసద్దు దొడ్డ యాబెళగువ్వ లోడ్డురవళి. చంద్రా. ౨ ౮౧.

కులంజనము. సం=కులంజము.

కులంజము. సం. వి. అ. పుం. దుంపరాష్ట్రము.

కులంభరు(లు)ఁడు. సం. వి. అ. పుం. చోరుఁడు, కన్నపుదొంగ. (వాచ.)

కులకంటకుఁడు. సం. వి. అ. పుం. వంశమునకు కంటకమువలె బాధహేతువైనవాఁడు.

కులకము. సం. వి. అ. న. ౧. నాలుగింటికి పైఁగా నుండి ఒకక్రియతో ముగిసెడు పద్యసమూహము. ౨. పటోలలత, చేఁదుపొట్ల. 3. సమూహము. ౪. అల్ప సమాసములు గలగద్యబంధము. పుం. ౧. కాకేందువు, కాకితుమికి. ౨. వల్మీకము, పుట్ట. 3. మరువకము, మరువము.

కులకరుఁడు. సం.వి. అ. పుం. కులమునకు మూలపురుషుఁడు.

కులకర్కటి. సం.వి.ఈ.స్త్రీ. చిత్రకూటప్రాంతమందలి యొకజాతిదోస.

కులకుండలి. సం=కులకుండలిని.

కులకుండలిని. సం.వి.ఈ.స్త్రీ. (తంత్ర)మూలాధారమందు ఆఁడుపామువలె ను[illegible]

కులకుఁడు. సం.విశ.(అ.ఆ.అ) ౧.కులశ్రేష్ఠుఁడు.౨. శిల్పికులప్రధానుఁడు, పనివాండ్రలో పెద్ద.

కులకుల. వి. క్షుద్రక్రిములబాహుళ్యమును సూచించుటయందుపయోగింపఁబడుఅనుకరణము. (వ్యవ) వానితలనిండ పేలు కులకులలాడుచున్నవి. ఈపుచ్చుపండ్లలో పురుగులు కులకులలాడుచున్నవి.

కులక్కము. సం.వి.అ.పుం.కరతాళి,తాళమువేసెడి కంచువాద్యము.

కులక్షయ. సం.వి.ఆ.స్త్రీ.సూకశింబి,మాలగొండి.

కులగిరి. సం.వి.ఇ.పుం.కులాచలము,కులపర్వతము.

కులగురువు. సం. వి. ఉ. పుం. కులాచార్యుఁడు.

కులఘ్నుఁడు. సం.విశ.(అ.ఆ.అ.) వంశఘాతకుఁడు, వంశమును నాశముచేయువాఁడు. (మనుష్యుఁడు)

కులజము. సం.విశ.(అ.ఆ.అ.) ౧.గొప్పకులమునఁ బుట్టినది,గొప్పకులముది.౨.కులక్రమమునఁ గలిగినది,వంశపరంపరలచే లభించినది.

కులట. సం.వి. ఆ.స్త్రీ.౧-కులము విడిచి పోవునది-అసతి, ఱంకుటాలు. ౨. పతివ్రతయగుభిక్షుకి.

కులటి. సం.వి.ఈ.స్త్రీ. మనశ్శిల. (కల్ప)

కులటుఁడు. సం.వి. అ.పుం-ఒకకుటుంబమునుండి మఱియొకకుటుంబమునకు వెళ్లువాఁడు- దత్తపుత్రుఁడు.

కులతంతువు. సం. వి. ఉ. పుం. వంశవర్ధకుఁడు, వంశమందుఁ బుట్టి సంతానముచే ఆకులమును వర్ధిల్లఁజేయువాఁడు.

కులతిథి. సం. వి. ఇ. పుం. స్త్రీ. చతుర్థి,అష్టమి,ద్వాదశి, చతుర్దశి-వీనిలో నేదేనియొకతిథి.(తిథులు కులము లనియు అకులము లనియు కులాకులము [illegible]విధములు. ద్వితీయాదశమీషష్ఠు

http://telugubhesis.com

లు తప్ప తక్కినసరితిథులు కులతిథులు. పాడ్యమి మున్నగు బేసితిథులు అకులతిథులు. ద్వితీయాదశమీషష్ఠులు కులాకులతిథులు.)

కుల(ళ)త్థ. సం. వి. ఆ. స్త్రీ. వనకులత్థము, అడవియులవలు. (పాఠాంతరము. కుళుత్థ.)

కుల(ళ)త్థము. సం. వి. అ. పుం. ఉలవలు. (పాఠాంతరము. కుళుత్థము.)

కుల(ళ)త్థిక. సం. వి. ఆ. స్త్రీ. (పాఠాంతరము. కుళుత్థికా.) ౧. చక్షుష్య, కులత్థాంజనము. ౨. వనకులత్థము, అడవియులవలు. ౩. ఉలవగింజవలెనుండుకాటుకఱాయి.

కులదీపకుఁడు. సం. విశే. (అ. పికా. ఆ.) కులమును ప్రకాశింపఁజేయువాఁడు, కులమునకు వన్నె తెచ్చువాఁడు.

కులదేవత. సం. వి. ఆ. స్త్రీ. ఇలువేల్పు, కులక్రమముగా నుపాసింపఁబడుదేవత.

కులద్రుమము. సం. వి. అ. పుం. శ్లేష్మాతకము మొదలగువానిలో నొకటి.

శ్లో. శ్లేష్మాతకః కరఞ్జశ్చ బిల్వాశ్వత్థకదమ్బకాః,
నిమ్బో వటోదుమ్బరౌ చ ధాత్రీ చిఞ్చా
దశ స్మృతాః. (వాచ.)

కులనక్షత్రము. సం. వి. అ. న. శతతార, ఆర్ద్ర, మూల, అభిజిత్తు - ఇవి తక్క మిగిలినవానిలోని సరినక్షత్రములలో నొకటి. (నక్షత్రములు కులము లనియు అకులము లనియు కులాకులము లనియు మూఁడువిధములు. భరణి, రోహిణి, పుష్యము, మఘ, ఉత్తర, చిత్త, విశాఖ, జ్యేష్ఠ, పూర్వాషాఢ, శ్రవణము, ఉత్తరభద్రపద ఈ పదునొకండును కులనక్షత్రములు. అశ్విని, కృత్తిక, మృగశీర్షము, పునర్వసువు, ఆశ్లేష, పుబ్బ, హస్త, స్వాతి, అనూరాధ, ఉత్తరాషాఢ, ధనిష్ఠ, పూర్వభద్రపద, రేవతి ఈ పదుమూడును అకులనక్షత్రములు. ఆర్ద్ర, మూల, అభిజిత్తు, శతతార ఈనాలుగును కులాకులనక్షత్రములు.)

కులనాశము. సం. వి. అ. పుం. ౧. వంశముయొక్క నాశము. ౨. లొట్టియ, ఉష్ట్రము. (వాచ)

కులపతి. సం. వి. ఇ. పుం. ౧. వంశశ్రేష్ఠుఁడు. ౨. పదివేలశిష్యులను అన్నదానాదులచేఁ బోషించి యధ్యయనము చేయించు బ్రహ్మర్షి.

శ్లో. మునీనాం దశసాహస్రం యోఽన్నదానా
దిపోషణాత్, అధ్యాపయతి విప్రర్షిరసౌ కు
లపతిః స్మృతః. (వాచ.)

కులపత్రము. సం. వి. అ. పుం. దమనకము, దవనము.

కులపరంపర. సం. వి. ఆ. స్త్రీ. వంశక్రమము.

కులపర్వతము. సం. వి. అ. పుం. కులగిరి. (ఇవి యేడు)

శ్లో. మహేన్ద్రో మలయస్సహ్యశ్శుక్తిమా౯ గన్ధ
మాదనః, విన్ధ్యశ్చ పారియాత్రశ్చ సప్తైతే కు
లపర్వతాః. (త్రి.ని.)

కులపాలకము. సం. వి. అ. పుం. ఒకజాతినారింజ, కమలాఫలము.

కులపాలకుఁడు. సం. విశే. (అ. లికా. అ.) వంశపాలకుఁడు.

కులపాలి. సం. వి. ఈ. స్త్రీ. కులవతి, కులస్త్రీ, మంచికులమును శీలమును గలయాఁడుది.

కులపాలిక. సం. వి. ఆ. స్త్రీ.=కులపాలి.

కులపుత్త్రుఁడు. సం. వి. అ. పుం. వంశోద్ధారకుఁడగుపుత్త్రుఁడు.

కులపురుషుఁడు. సం. వి. అ. పుం. ౧. కులీనుఁడు, మంచికులమువాఁడు. ౨. కులమునకు మూలపురుషుఁడు.

కులభార్య. సం. వి. ఆ. స్త్రీ. సాధ్వి యగుపెండ్లము.

కులభృత్య. సం. వి. ఆ. స్త్రీ. ౧. గర్భిణికి చేయు పరిచర్య. ౨. వంశమును పోషించుట.

కులము. సం. విణ. (అ. ఆ. అ.) తిలకకుసుమపరిమళము గలది. (వై. ని.) వి. అ. న. ౧. వంశము, అన్వయము. ౨. సజాతీయప్రాణిసమూహము, తెగ. (ఉదా: విప్రకులము, పక్షికులము.) ౩. గృహము, ఇల్లు. ౪. జనపదము. ౫. దేహము. ౬. ఋషులకు చేయుజలతర్పణము. పుం. ౧. తిలకపుష్పపరిమళము. (వై. ని.) ౨. మార్జాలము, పిల్లి. (కే. ని.)

కులవంతుఁడు. సం. విణ. (త్. వతీ. త్.) కులీనుఁడు, గొప్పకులమువాఁడు.

కులవారము. సం. వి. అ. పుం. మంగళవారశుక్రవారములలో నేదేనియొకటి. (వారములు అకులవారము లనియు కులవారము లనియు కులాకులవారము లనియు మూఁడువిధములు. ఆది సోమ, గురు, శని వారములు అకులవారములు. మంగళ,శుక్రవారములు కులవారములు. బుధవారము కులాకులవారము.)

కులవిద్య. సం. వి. ఆ. స్త్రీ. వంశక్రమాగత మగు విద్య.

కులవిప్రుఁడు. సం. వి. అ. పుం.వంశక్రమముగా వచ్చినపురోహితుఁడు. (ఇట్లే: కులబ్రాహ్మణుఁడు, మొ.)

కులవృద్ధుఁడు. సం. వి. అ. పుం. కుటుంబమునందు పెద్దవాఁడు.

కులవ్రతము. సం. వి. అ. పుం. న. వంశపరంపరగా ఆచరింపఁబడువ్రతము.

కులశ్రేష్ఠి. సం. వి. న్. పుం. శిల్పికులప్రధానుఁడు, పనివాండ్రలో పెద్ద. (అమరము)

కులసంభవుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) మంచి వంశమందుఁ బుట్టినవాఁడు, కులీనుఁడు.

కులసత్త్రము. సం. వి. అ. న. పిత్రాదిక్రమముగా సహస్రవర్షము లనుష్ఠింపఁ దగుయాగవిశేషము.

కులసౌరభము. సం. వి. అ. న. మరువకము, మరువము.

కులస్త్రీ. సం=కులపాలి.

కులహం(హుం)డకము. సం. వి. అ. పుం. జలావర్తము, నీటిసుడి.

కులాంకురము. సం. వి. అ. పుం. కులముయొక్క ఉత్తరాభివృద్ధికి హేతువైనసంతానము.

కులాంగన. సం. వి. ఆ. స్త్రీ=కులస్త్రీ.

కులాంగారుఁడు. సం. వి. అ. పుం - కులమునకు బొగ్గువంటివాఁడు- వంశదూషకుఁడు, వంశమునకు అపకీర్తి తెచ్చువాఁడు.

కులాయము. సం. వి. అ. పుం. ౧. నీడము, పక్షిగూఁడు. ౨.గృహము, ఇల్లు.౩.స్థానము,చోటు.

కులాయిక. సం.వి. ఆ.స్త్రీ-గూండ్లు కలది-పక్షిశాల, పక్షు లుండుటకు కట్టినశాల.

కులాలము. సం.వి.అ.పుం. ౧ కుక్కుభము,గంపపులుఁగు, అడవికోడి. ౨. కౌశికము, గుడ్లగూబ. (హేమ. ని.)

కులాలి. సం.వి.ఈ.స్త్రీ.౧.తుత్థవిశేషము. (అమరసుధ.) ౨. వనకులత్థము,అడవియులవలు. (రా.ని.) ౩. కుమ్మరవానిభార్య. ౪. కుమ్మరది.

కులాలిక. సం.వి.ఆ.స్త్రీ.౧.కుమ్మరిపెండ్లాము. ౨.కుమ్మరది.

కులాలుఁడు. సం.వి.అ.పుం. కుంభకారుఁడు,కుమ్మరవాఁడు.

కులాహము. సం. వి. అ. పుం. ౧.ఇంచుక పసుపువన్నెయు నల్లనిమోఁకాళ్లును గలఅశ్వము. ౨.కృకలాసము, తొండ. ౩. శాకభేదము.

కులి. సం. విణ. (న్.నీ.న్.) మంచికులమువాఁడు.

వి.స్.పుం.కొండ.(వాచ)ఇ. పుం. చేయి. (శ్లో. కులిర్హస్తో భుజాదళః.త్రి.ని.)ఇ,ఈ. స్త్రీ. కంటకారిక,వాఁకుడు†. ఈ. స్త్రీ. పత్నియొక్క జ్యేష్ఠభగిని, వదినె. (వై. ని.)

కులింగదృక్కు. సం.వి.శ్.స్త్రీ. యక్షాక్షి,గచ్చచెట్టు.

కులికము. సం.వి.అ.పుం. ౧.ఒకానొక చెట్టు. ౨.అష్టమహానాగములలో నొకటి.౩.రవ్యాదివారములందు వచ్చుదుష్టకాలము.

ఉదా: కులికవేళ, కులికకాలము.

కులికి(ల్కి)ంచే. స.క్రి. (√కులుకు.) కులుకఁజేయు.

(ఒయ్యారముగాఁ గదల్చు.)

మ....గుబ్బచన్నులు గుల్కించు మెలంతలున్
...మల్లభూ. వైరా. ౫౬.

కులికుఁడు. సం.విణ. (అ.ఆ.అ.) కులశ్రేష్ఠుఁడు.

వి. అ. పుం. ౧. శిల్పికులప్రధానుఁడు, పనివాండ్రలో పెద్ద. ౨. సమానవంశమునఁ బుట్టినవాఁడు, జ్ఞాతి.

కులిరు. వి. (క. కుళిర్) చల్లఁదనము.

కులిరుగొను=శీతలమగు, చల్లఁబడు.

క. కొలవేఁగులు నెలదూఁడులుఁ,దలిరులు నీహార
వారిఁ దడిపి నయమునన్, గులిరుగొన మేన
నొత్తిరి,లలనలు పార్వతికి శీతలక్రియ లెల
యన్. కు. సం. ౫. ౬౨౯. (ప్రయోగాంతరము లేదు)

కులిశద్రుమము. సం. వి. అ. పుం. స్నుహి, జెముడు†.

కులిశధరుఁడు. సం. వి. అ.పుం-వజ్రమును ధరించినవాఁడు-ఇంద్రుఁడు.

కులిశనాయకము. సం. వి. అ. పుం. సురతబంధభేదము. (కులిశనామకము అని కొందఱు.)

కులిశము. సం. వి. అ. పుం. న-ఇంద్రుని చేతియందుండునది; పర్వతములను పగులఁగొట్టునది-వజ్రాయుధము. పుం. ౧. మత్స్యవిశేషము. ౨. అస్థిసంహారవృక్షము, నల్లేరు†.

కులీనకము. సం. వి. అ. పుం. వనముద్గము, అడవిపెసర†.

కులీనసము. సం. వి. అ. న. నీరు. (వై.ని.)

కులీనుఁడు. సం.విణ. (అ.ఆ.అ.) ఉత్తమకులమునఁ బుట్టినవాఁడు.

కులుఁడు. సం.వి.అ.పుం.కులికుఁడు,శిల్పికులప్రధానుఁడు, పనివాండ్రలో పెద్ద. (కల్ప)

కులుకము. సం. వి. అ. న. జిహ్వామలము, నాలుకపాఁచి. (త్రి. ని.)

కులుకు(ల్కు). అ. క్రి.(క.కులుకు.త. కులుక్కు) ౧. శృంగారముగా కుదులు, నీటుగా కదలు, గునియు.

వ. ... చెదరినముంగురులు చక్కదువ్వుచు నల్ల
నల్లనం గులుకుచు...శశాం.౩.౨౧.

చ. బలువగపారువాపలుకు పల్కఁగ వచ్చునో
కుల్కవచ్చునో, చెలువునిచెంగటం బరుని
చెంగటఁ బోలెఁ గురంగలోచనా. శుక. ౧.
౮౮౦. ఇందు. ౫. ౧౦౩.

౨. మురియు.

క. కొండయనుఁగుఁగూఁతుఁ గలిసి కులికెడుదొ
రకున్. అచ్చ. రా. బాల. ౨౩. వేం. మా.
౧. ౬౯.

౩. ప్రకటమగు.

గీ. వాసుకి ననంతశక్తినివాసుఁ బిల్వ,నంపి యిట్ల
ని పలికెఁ బ్రియంబు గులుక.దశా.౨.౧౭౯.

గీ. అనుచు నఖిలాంగశృంగార మభినుతించు,
గతిఁ దులాకోటిమణికోటికాంచిదామ, కిం
కిణీగణకంకణాకీర్ణకలక,లారవమ్ములు గులు
క నొయ్యారమొలుక. సారంగ. ౨. ౮౪.

౪. ఒప్పు, ప్రకాశించు.

వ. ... సంక్రందనచందనగంధ్యాలికఫలకంబునం గులుకుకర్పూరతిలకంబుతోఁ దులఁదూఁగి ...ఉ. రా. ౪. ౧౬౩.

దరువు. ఉరమున వల్లకి గుల్క, నదియు హరినామమే పరుసఁ బల్క. మృ. వి. ౧. ౧౩.

స. క్రి. ౧. వెదచల్లు, చిమ్ము; బయలుపఱుచు, ప్రకటించు.

(నరసింహస్వామి) చ...ద్విజవేషముతోడ వచ్చె నా, గరదధిగంధముల్ గులుకుకట్టు ప్రసాదపుమాటలోడుతన్. పరమ. ౪.౨౨౭. (శ. ర. పా.)

సీ. కొదలుమాటలు తేనె గులుకుచుఁ బలుకుచో మోహనం బగువింతముద్దుఁ జెలువు. గీ. కలిగి ... కళా.౬.౧౯౬.

చ...చీకటుల్, గులికెడునీలిడట్టి... కువల. ౪. ౨౦౨.

సీ. వలపులు గులుకుచెంగలువ క్రొవ్విరుల తేకులు గానరా సేసకొప్పు ముడిఁచి. వరాహ. ౩. ౧౧౧.

ఉ. భూవరముఖ్యసన్నిధికిఁ బోయెడుమామిడిపండ్లపుట్టికల్, మోవఁగఁ గూలిఁ బుచ్చుకొని మూఁకతఁ గుల్కెడుగ్రామ్యచేష్టితం, బావహిలంగ నేఁగి...కళా. ౬. ౧౫౮.

౨. పోయు; వేయు.

సీ. గొజ్జంగపూఁదేనె కులికి మేదించినకమ్మఁగస్తురి మేనఁ గలయ నలఁదు. కాశీ. ౩. ౧౧౮. క్రీడా. ౪౩.

క. గంబూర కులికి...పన్నిటన్, బింబోష్ఠి యతనిపాదాబ్జంబులు గడిగించెఁ గూర్మిసకియలచేతన్. సారంగ. ౨. ౫౪. విక్ర. ౮.౯౬.

౩. కదలించు.

సీ. ఉబ్బుబుగ్గల నొక్కి యొయ్యనొయ్యనఁ గేలఁ గెమ్మోవిఁ గులికి సీత్కృతులు సలిపి. చంద్రా. ౨. ౫.

గీ. ఎట్టిగా నగ్నిఁ గాఁగినయినుపయినుకఁ, గులికి పోయుఁడు వీనిముక్కునను జెవుల. కాశీ. ౩. ౧౫౨.

౪. గంగరించు.

గీ. పల్మఱును దేఁటిచిన్నిపాపలకుఁ గులికి, పువ్వుఁదేనియ నుగ్గులు పోసి పోసి. యయా. ౪. ౨౫.

౫. పూయు.

చ. అలఘుతరోయఖేయముల నాడెడునన్నులగుబ్బచన్నులన్, గులికినయేణనాభినవకుంకుమసంకుమదాంకపంకసం, కలితవిలేపము ల్గరఁగి గమ్మని కమ్మనితావు లీన...హ. న. ౧. ౧౦.

౬. తాఁకించు ?

క. తల దలతోఁ దాఁకించినఁ, దల మీఱుం గాలు గాలఁ దాఁకించిన మి, క్కిలికాలు గలుగుఁ జేతులఁ, గులికినఁ దనచేయి మీఁ దగున్ వ్రేటునకున్. ఉ. హరి. ౬. ౧౦౬.

వి. ౧. శృంగారపుఁగుదిలిక.

గీ. దానితిన్నని నునుఁబల్కు దానికుల్కు, దానియొయ్యారమును మెచ్చి తాల్మి నిలుప, లేకవరుణుండుగూడ స్ఖలించెఁ దేజ, మదియు మునుపటిఘటమందె యలిప యుంచె. ఉ. రా. ౬. ౩౮౪.

వ. ... మేలి మైనకులుకుల రసికజనంబులమనంబుల మరులుకొలుపన్ జాలి... మనుచ. ౫. ౧౦౧.

౨. విలాసము; అందము, ఒప్పు.

సీ. బిత్తరము కులుకు బెడఁగు...హొయలనఁగ విలాస మొప్పుచుండు. ఆం. భా. ౧. ౧౩౯.

సీ. ఫలభంగములు సేయుపనిఁ బూనెదరు గదా కులుకులా యివి మీకుఁ జిలుకలార. కృ. శకుం. ౨. ౨౦౯.

మ...ఏరా యధరామృతం బొసఁగిన న్నన్నింపరా యంచు దైన్యరసం బుప్పతిల న్నెలంత వలవంతం గుల్కులం జిల్కుపాం,దరగండ చ్యుతబాష్పధార కొనగోటన్ మీటుచుం బల్కఁగన్. సారంగ. ౨. ౧౨౯.

చ...కులుకు చల్లెడు చూపులు...కవిరా. ౪.౩౧.

(బ) కుమ్మరి కుండలపై చేయుశిల్పము. (ఒకవిధ మగునకిష్కిపని) హంస. ౪. ౧౩.

విణ. ౧. శృంగారపుఁగుదిలిక గలది.

సీ. గుత్తంపుఱవిక దా హత్తకుండఁగఁ జేసి కలపంబు కులుకుగుబ్బలను బూయు. హంస. ౧. ౧౨౬.

వ. కొంపలు కులుకులాఁడులు తమకులుకుగుబ్బలం బోలకున్న నీళ్లు మోయించిరనఁ జాలు జాళువాగిండ్లు పూని కెలంకులం గొలువు సేయ...ఉ. రా. ౪. ౨౮౫.

సీ. వసివాళ్లు వాడెడుపవనాబ్జములతోడ వలపుఁ దెల్పెడుకుల్కు టెలుఁగుతోడ. పరమ. ౮. ౧౦౧.

౨. మనోజ్ఞము, ఒప్పిదము, అందమైనది.

సీ. కులుకుఁబాయపురాచతలిరాకుఁబోఁడులు... నీలా. ౧. ౨౭.

సీ. నగుముద్దుమోమున మృగనాభితిలకంబు కులుకుడాల్ సిరులు ముంగురుల నొరయ.దశా.౧. ౭౧.

కుల్కుఁదనము=అందము.

గీ. కుందనముఁ గేరు చెక్కుకుల్కుందనంబు, పల్లవము నవ్వుచరణసంపల్లవంబు. చంద్రా.౪. ౧౨౪.

జ: కులికించు, కులుకులాఁడి.

కులుకు(ల్కు)లాఁడి. వి.(√కులుకు) విలాసములు గలస్త్రీ; స్త్రీ.

గీ. ... సింగార మొలుక ముద్దుఁ,జిలుకకడనిల్చెఁ గోమటికులుకులాఁడి. శుక.౧.౧౮౫.

వ. ... చిలుకలవలెఁ బలుక నేర్చిన కొందలు కులుకులాఁడులు...ఉ.రా.౪.౨౮౫.

చ. ... అ,ప్పలుకులకుల్కులాఁడి నను భవ్యకవిత్వధురీణుఁ జేయుతన్. భోజసుతా. ౧. ౬.

(పలుకులకుల్కులాఁడి=పలుకులవెలంది, సరస్వతి.)

కులుక్కగుంజ. సం.వి.ఆ.స్త్రీ. ఉల్కాగ్ని,కొఱవినిప్పు. (కల్ప)

కులుప. వి. (త. కుసుప్పై=వాఁపు.) శోఫవ్యాధి, వాఁపు.

(వేశ్యామాతృవర్ణనము.)

ద్వి. వెలికుఱికినకండ్లు వ్రేలుచన్నులును, గులుపవట్టినమేను కోఁతిమొగంబు. ద్వి. పరమ.౮. ౨౯౫ పా.

కుల్మాషము. సం.విణ. (అ. ఆ. అ)శబలము, చిత్రవర్ణము గలది. (కే.ని.) వి.అ.న. కాంజికము, పులియఁబెట్టిన కడుగునీరు. పుం. ౧. అలసందెలు,బొబ్బరలు. ౨. మినుములు లోనగువానిగుగ్గిళ్లు. ౩. కురువిందమణి. ౮.యవపిష్టము. ౪.సూపభక్తము, పులగము. ౬. శబలము,చిత్రవర్ణము. (కే.ని.)

కుల్యా. సం.వి.ఆ.స్త్రీ. ౧.కృత్రిమసరిత్తు,కాలువ. ౨. జలప్రణాళి, తూముకాలువ. ౩. జీవంతిక, తిప్పతీఁగె. ౮. నది,ఏఱు. (వై.ని.) ౪. సాధ్వి, క్రొత్తడి. (హలా. ని.)

కుల్యము. సం. విణ. (అ. ఆ, అ.) ౧. సత్కులమునఁ బుట్టినది. ౨. మాన్యము, గొప్పది. ౩. కులమునకు హితమైనది. వి. అ. న. ౧. అస్థి,ఎముక. ౨. మాంసము. ౩. శూర్పము, చేట. ౮. అష్టద్రోణపరిమాణము.

కుల్లిమి=కుల్లెము. వి.ఒకజాతిమలుఁగుపాము, పాఁపమీను. (బ్రా.)

కుల్లెము=కుల్లిమి. (బ్రా.)

కుళము. వి.(త.కుళమ్=చెఱువు)కొలను, చెఱువు.

సీ. ఇవి [illegible] లివి జ్యోతు లివి మతంబు, లివి

య మణిమయపుందంతు లివి కుళంబు,లివి సువర్ణాక్షసముదయం బివి తటంబు, లనుచుఁ జేర్వేరఁజూపుచు నరిగి యంత. చెన్న. ౩. ౮౫.

కుళాయ=కుళ్లాయి.

మ. తలహొంబట్టుకుళాయలుం దళుకునిద్దాయొంట్లు...దశా. ౭. ౧. ౩౩. ఉ. రా. ౫. ౨౭౦.

కుళాయి=కుళ్లాయి.

గీ. పొత్తములు మేల్కుళాయి పల్ముత్తియంపుఁ,బోఁగులును ... కర్గి ముంగిటికి వచ్చి, నిలిచె వడి నొక్కనాఁడెంపు నేలవేల్పు. నీలా. ౧. ౬౦. ఆం. భా. ౨. ౧౫౫. భాను. ౮. ౬౦.

కుళి(లి)ంగము. సం. వి. అ. పుం. చటకము, పిచ్చుక.

కుళి(లి)ంగి. సం. వి. ఈ. స్త్రీ. కర్కటశృంగి.

కుళిరము. సం. వి. అ. పుం. ౧.కర్కటము,ఎండ్రి. ౨. (జ్యోతి) కర్కటరాశి.

కుళీరము. సం=కుళిరము.

కుళుపు. వి. రాజావర్తమనుమణివిశేషము. (బ్రౌ.) ఉంగరమునకు పొదిగెడువిశాల మగుమణివిశేషము. (శ. ర.)

చ. సరసిజసంభవుండు పురసారసగేహినికిన్ రచించున,చ్చెరు వగునీలపుంగుళుపు చెక్కన మేలిపసిండిముద్దుటుం,గర మన మింటితో నొరయికన్ గనుపట్టెడు గోపురస్ఫుర,ద్గురుతరశాతకుంభరుచిగుంభితసాలము వీట మిటుగన్. చంద్రా. ౧. ౪.

కుళ్లా(ల్లా)=కుళ్లాయి.

లయగ్రాహి...దోర,త్నాంగదము కుంకుమతరంగముల గుప్ప జిగి వొంగుబురుసాపనిభెడంగు గలకుళ్లా, నింగికిఁ దళత్తళ లొసంగ ... రా. వి. ౨. ౩౯.

శా. కుల్లా నెట్టితిఁ గోక సుట్టితి మహాకూర్పాసముం దొడ్గితిన్ ... తల్లీ కన్నడరాజ్యలక్ష్మి దయ లేదా నేను శ్రీనాథుఁడన్.(శ్రీనాథుని చాటువు.)

గీ. ప్రబలు వస్త్రముకుటము కుల్లా కుళాయి,యనఁగ...ఆం.భా. ౨. ౧౫౫.

కుళ్లాయి=కుళాయ, కుళాయి, కుళ్లా, కుళ్లాయ. వి. (సం. ఖోలకః. క.కుల్లాయి.త.కుల్లా)చిన్నటోపి.

సీ. పరిజనంబులు వీఁచుసురఁటి తెమ్మెరల బంగరు వ్రాఁతకుళ్లాయికళలు గదల.చంద్ర.౨.౯౩.

ద్వి. తల యున్నఁ గుళ్లాయి తగిలింపవచ్చు. ద్వి. సారంగ. ౧. ౧౯ పా. ౧౨ పం.

కుళ్లాయ=కుళ్లాయి.

క. తల గలిగినఁ గుళ్లాయలు, గల వేవగనైన నీవు గలిగినఁ దాదృక్కులరవము లెన్నియైనం, గలిగెడుఁ బోకు మని యడ్డకాల్వేయంగన్. సారంగ. ౨. ౧౬. (శ.ర. పా-కుళ్లాయులు. ముద్రి.)

కుళ్లు=క్రుళ్లు. అ. క్రి. ౧. (కాలాతిక్రమణముచే ఫలాదులు) చెడు, పాడగు.

ఉదా: మామిడిపండు కుళ్లినది.

గీ. రాజముఖులార వరముఖాంభోజలార,చారు బిసబాహులార రంభోరులార, కందఁగా నేల ముడుఁగుచుఁ గుంద నేల,కుళ్లఁగా నేల తలవంపుగొళ్లవేల. చంద్రా. ౮. ౨౫౪. (రెండవయర్థమునకుఁ గూడ ఇది యుదాహరణము.)

౨. (మనస్సులో) దుఃఖించు, తపించు.

ఆ. కొండదాళ్లు దెచ్చి కోరికఁ గట్టిన,గుళ్లలోనఁ దిరిగి కుళ్ల నేల,పాయ రానిశివుఁడు ప్రాణిగై యుండంగ. వేమన. ౨. ౧౪౯.

వి. ౧. చింత, అంతస్తాపము.

(వ్యవ) ఆకుళ్లుతో వాఁడు సగమయి పోయినాఁడు.

౨. కాపట్యము, కాలుష్యము.

ఉదా: వాఁడు మనస్సులో కుళ్లు పెట్టుకొని మాటలాడుచున్నాఁడు.

౩. కుళ్లినపదార్థము; మాలిన్యము.

(వ్యవ) ఆతూములో కుళ్లు అంతయు తీసివేయుము. ఒడలికుళ్లు. బట్టలకుళ్లు.

విణ. కుళ్లినది, చెడిపోయినది.

గీ. కుళ్లుఁదిత్తికిఁ గవిసినకుక్క వోలె. రామలిం. ౭-౩.

కుళ్లుకుళ్లు. వి. దగ్గునప్పుడు కలుగుధ్వనియొక్క అనుకరణము.

గీ. ...కుళ్లుకుళ్లున దగ్గుకొనుచు,నుండు మనుజుండు
జర తన్ను నిండ ముంప. శివధ. ౫. ౬౭.

కుళ్లుకొను=క్రుళ్లుకొను. అ. క్రి. (√కుళ్లు-స్వార్థమున 'కొను') కుళ్లు,(మనస్సులో)దుఃఖించు,పరితపించు.

సీ. గొంటియమందల నించుకొనసైతిఁగా యంచు
గొల్లవాఁ డూరకే కుళ్లుకొనఁగ. శుక. ౨. ౫౬౩.

కుళ్లుపోతు=క్రుళ్లుపోతు. విణ. దుఃఖశీలుఁడు,మనస్సులో నెప్పుడును తపించువాఁడు. (శ. ర.)

కువ=కువ్వ. వి. (త. కువై.) ౧. కుప్ప, రాశి.

క. వివిధాస్త్రకోవిదుఁడు వా,సవి వానిరథంబుఁ
బార్ణి సారథుల మహిం,గువలుపడ జేసె...
భార. ఆది. ౬. ౭౨.

౨. పాఁతఱ. (బ్రౌ.)

కువంగము. సం.వి.అ.న. సీసము.

కువకాలుక. సం. వి. ఆ. స్త్రీ. ఘోలీశాకము, చేఁతరాసికీ.

కువకువ. వి. కోకిలధ్వన్యనుకరణము.

చ. నునుఁజిగురాకు మేయుతతి నోరికెలంకులఁ
దేఁటి గుట్టినన్, వనతరుశాఖలన్ గువకువ
ధ్వనిఁ బాఱు పికాంగనన్ బికం, బనునయ
మొప్ప మాన్పగతి నాత్మముఖంబు ముఖం
బుఁ జేర్చి చుం,బన మొనరించె...మనుచ.
౩. ౭౨.

కువజ్రము. సం.వి.అ.న. వైక్రాంతమణి.

కువము. సం.వి.అ.న. ౧.ఉత్పలము,కలువ.

కువరము. సం.విణ. (అ.ఆ.అ.) ఒగరు గలది.వి.అ.పుం. తువరము, ఒగరు.

కువలము. సం.వి.అ.న. ౧.ఉత్పలము, కలువ.

౨. బదరీఫలము,రేఁగుపండు. ౩.ముత్యము.(మే. ని.) ౪. జలము. ౫.సర్పోదరము, పాముకడుపు. (వాచ.)

కువలయము. సం. వి. అ. న. ౧. ఉత్పలము,కలువ.

౨. నల్లగలువ. పుం. న. భూమండలము.

కువలయాపీడము. సం.వి.అ.పుం. ఒకయేనుఁగు. (ఇది కృష్ణునిచే చంపఁబడిన కంసునియేనుఁగు.)

కువలయాశ్వుఁడు. సం.వి. అ.పుం. ధుంధుమారుఁడను రాజు.

కువలయిని. సం.వి. ఈ. స్త్రీ.నల్లగలువతీఁగకీ. ౨.కువలయసమూహము.

కువలయేశుఁడు. సం.వి.అ.పుం.౧.కలువలఱేఁడు, చంద్రుఁడు. ౨.భూమండలాధిపతి,రాజు.

కువలి. సం. వి. ఈ. స్త్రీ. రేఁగుకీ.

కువలేశయుఁడు. సం. వి. అ. పుం-నీటియందుఁ బరుండువాఁడు-విష్ణువు.

కువాటము. సం. వి. అ. పుం. తలుపు, కవాటము. (వై. ని.)

కువాడము=కువ్వాడము, కువాళము1. వి. ౧. కపటచేష్ట.

ద్వి. లోకంబులో లేనిలోటతాఁటకత్తె, నీకువాడమ్ము లన్నియు మాకుఁ దెలియుఁ, గైకొని మేఁకలఁ గాచిరా పొమ్ము, నీకంటె మిక్కిలి నెఱజాణ నేను. ద్వి. హరిశ్చ. ఉ. ౧౯౦౪ పం.

౨. కాపట్యము.

ఆ. నీకువాడ మెల్ల నిన్న రాతిరి గంటి, నమ్మ చెల్ల నిన్ను నమ్మరాదు, నవ్వు గాదు లేయి నాప్రక్కలోనుండి, కలవరింప లేదె చెలుల నెల్ల. శృంగారరాధామాధవసంవాదము. ౧. ౪౧.

కువాడి=కువాళి. (కువాడము+ఇ.)

ద్వి. క్రచ్చఱ ద్వీపాంతరంబుననుండి, వచ్చిన యట్టికువాడివద్రంగి, యవగడం బైనయీ యాలయం బిట్లు, సవరించె నని సవసవ గాఁగ వింటి. ద్వి. పరమ. ౬. ౫౨౩ పా.

కువాదుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. పరులదోషమును ప్రకటించువాఁడు. ౨. దుర్భాషలాడువాఁడు. ౩. కుత్సితవాదము చేయువాఁడు.

కువాళము^{1}=కువాడము. వి. కపటచేష్ట.

చ. తెలిసితి హో యి దంతయును దేవరపట్టపుదేవి కైతవం, బలసుతుఁ బాడి దప్పినను నాజ్ఞయొనర్పఁగ లంచ మిచ్చి వే, పిలిచి తలార్లచేత ననిపించిన దిట్టుల నీకువాళముల్, దెలియక వెఱ్ఱిరాజ యిది లెస్స నిజం బని నమ్మినాఁడవే. సారంగ. ౩. ౨౦౬.

విణ. కపటి, కుత్సితుఁడు.

గీ. తాడిమ్రానుక్కు మీఱంగ నూడఁ బెఱికి, యక్కువాళంపురక్కసుఁ డెక్కుకొన్న, యరద మఱిపఱ లోనరింప నలిగి వాఁడు, వానిపెన్నొసలుఱిక నొవ్వంగ నేసె. అచ్చ. రా. సుం. ౧౧౯.

జ: కువాళి.

కువాళము^{2}. వి. వాహనము లోనగువానిగాసెన.

సీ... వాహనాద్యాచ్ఛాద్యవస్త్రసంజ్ఞ, తనరుఁ గువాళ మంచనఁగ... ఆం. భా. ౨. ౧౫౯.

జ: కువాళించు.

కువాళి=కువాడి. విణ. (కువాళము^{1}+ఇ) మోసగాఁడు.

చ... వేడ్కకాఁ డగుచు నక్కట యీకొఱగామిచే మనుం, జెఱుప నుపాయ మెంచి యిలు చేర్చెను దేవరసొమ్ముఁ దెచ్చి యీ, యఱనకువాళి యింత యురి యౌ నని కానక మోసపోయితిన్. వై జ. ౪. ౯౫.

కువాళించు. స. క్రి. (√ కువాళము^{2})- గాసిన గాఁజేయు-కప్పు.

మ. ప్రకటస్నేహ మెలర్ప నాతనిపయిం బద్మావతీకాంత వా, లికక్రొవ్వాఁడి మెఱుంగుఁ జూపుల నివాళించెన్ గువాళించుచున్. విక్ర. ౧. ౨౪.

కువాహలము. సం. వి. అ. పుం. లొట్టియ.

కువిందుఁడు. సం. వి. అ. పుం. తంతువాయుఁడు, సాలెవాఁడు.

కువిచిలు. వి. మృత్పాత్రవిశేషము. (బ్రౌ). హంస. ౫. ౧౨.

కువృత్తి. సం. వి. ఇ. స్త్రీ. చెడ్డనడవడి.

కువృత్తికృత్తు. సం. విణ. (త్) కువృత్తిని చేయువాఁడు. వి. త్. పుం. పూతికరంజము, నెమిలడుగు.

కువేణి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. మత్స్యధాని, చేఁపలబుట్ట.

కువేలము. సం. వి. అ. న. కువలయము, కలువ. (కే. ని.)

కువ్వా=కువ. వి. ౧. రాశి, ప్రోగు.

వ... వెన్నెలఁ జెన్నలరువెన్నెలకువ్వలమువ్వంబున నివ్వటిల్లు తెల్లజల్లుల నుల్లసిల్లుబల్లిదంపుజలి మొకంబులును... ప్రబంధ. ౧౯౭.

గీ. ప్రోక యనఁ బ్రోవనంగను బ్రోగు నాఁగఁ, గుప్ప యన రాసి యనఁగను గువ్వ యనఁగ, రాశి యగు... ఆం. భా. ౨. ౧౦౧. అ. మ. క. ౫. ౨౨౨ పా. ౨౪ పం.

౨. పాఁతఱ. (బ్రౌ)

కువ్వాడము=కువాడము. (శ. ర, బ్రౌ.)

కుశ. సం. వి. అ. పుం. న. దర్భ. ఆ. స్త్రీ. ౧. గుఱ్ఱపుకళ్లెము, వాగె. ౨. అరణి. (వై. ని.) ౩. రజ్జువు, త్రాడు.

కుశపము. సం.వి.అ.పుం-దీనితో నీరు త్రాగుదురు-పానపాత్రము.

కుశము. సం.వి.అ.పుం. ౧ ఒకద్వీపము. ౨. యోక్త్రము, పలుపు. న. ౧. జలము. ౨. హ్రీబేరము, కురువేరు. (కే. ని.)

కుశలప్రశ్నము. సం.వి. అ. పుం. క్షేమము నడుగుట.

కుశలము. సం.విణ.(అ.ఆ.అ) ౧.చతురము, నేర్పుగలది. ౨. క్షేమము గలది. ౩. శుభమైనది. ౪. పుణ్యమైనది. వి. అ. న. ౧. క్షేమము. ౨. శుభము. ౩. పుణ్యము. ౪. పర్యాప్తి, సమృద్ధి, పూర్ణత.

కుశలి. సం.విణ.(న్.నీ.న్.) కుశలము గలవాఁడు.

కుశస్థలము. సం.వి. అ.న. కన్యాకుబ్జదేశము.

కుశస్థలి. సం.వి.ఈ.స్త్రీ. ద్వారక.

కుశాంగుళీయము. సం.వి.అ.పుం.పవిత్రము,దర్భలతో చేసినయుంగరము.

కుశాక్షము. సం.వి.అ.పుం. కోఁతి. (వాచ.)

కుశాగ్రబుద్ధి. సం.విణ.(ఇ)-కుశాగ్రమువంటిబుద్ధిగలవాఁడు-చుఱుకైనబుద్ధి గలవాఁడు.

కుశాగ్రము. సం. వి. అ. న. దర్భమొన.

కుశాగ్రీయము. సం.విణ. (అ.ఆ.అ) కుశాగ్రమువంటిది, వాఁడి యైనది. (బుద్ధి, మొ.)

కుశాననము. సం. వి. అ. న. [illegible]

కుశి. సం.వి.ఈ.స్త్రీ. ౧. ఫాలము, నాఁగటికఱ్ఱు. ౨. ఇనుముతో చేసినవస్తువు. (కే.ని.) ౩. భగ్నాస్థిబంధము, విఱిగినయెముకలు అతుకుకొనుటకు కట్టినకట్టు. (వై. ని.)

కుశిక. సం.వి.ఆ.స్త్రీ.౧.ఫాలము,నాఁగటికఱ్ఱు. ౨.గవేధుక, అడవిగోదుమ†.

కుశికము. సం.వి.అ.పుం. ౧. నూనె మొదలగువాని మడ్డి. ౨. అక్షము, తాండ్ర†. ౩. సర్జవృక్షము, మద్ది†.

కుశికుఁడు. సం.విణ.(అ.ఆ.అ.) మెల్లకంటివాఁడు. వి. అ. పుం. ఒకానొకఋషి. (ఇతఁడు విశ్వామిత్రుని తాత. వాచ)

కుశీదము. సం. వి. అ. న. ౧. కుసీదము, ధనము వడ్డి కిచ్చి బ్రతుకువృత్తి. ౨. రక్తచందనము†.

కుశీలవుఁడు. సం. వి. అ. పుం. ౧. నటుఁడు. ౨. వంది, బట్టువాఁడు. ౩. గాయకుఁడు. ౪. యాచకుఁడు. ౫. వాల్మీకి.

కుశుఁడు. సం. విణ. (అ. ఆ. అ) ౧. పాపిష్ఠుఁడు, కుత్సితకర్మము చేయువాఁడు. ౨. మత్తుఁడు, మదించినవాఁడు. వి.అ.పుం.రాముని పెద్దకొడుకు.

కుశేశయము. సం. వి. అ. న- నీటియం దుండునది-పద్మము, తామర. పుం. ౧. సారసపక్షి. ౨. కర్ణికారము†.

కుషాకువు. సం. వి. ఉ. పుం. ౧.కోఁతి. ౨.అగ్ని. ౩. సూర్యుఁడు.

కుషితము. సం. విణ. (అ. ఆ. అ.)జలమిశ్రితము, నీటితో కలపఁబడినది.

కుష్ఠకేతువు. సం. వి. ఉ. పుం. మార్కండిక, నేలతంగేడు†.

కుష్ఠగంధి. సం. వి. ఇ. న. ఏలావాలుకము, నూఁ

కుష్ఠగంధిని. సం. వి. ఈ. స్త్రీ. అశ్వగంధ, పెన్నేరు!.

కుష్ఠఘ్నము. సం. విణ. (అ. ఈ. అ.) కుష్ఠవ్యాధిని పోఁగొట్టునది. (ఔషధము.) వి. అ. పుం. ౧. హితావలి!. ౨. ఖదిరము, చండ్ర!. చేఁతిపాట్లి!.

కుష్ఠఘ్ని. సం. వి. ఈ. స్త్రీ. ౧. వాయువిళంగము!. ౨. కాకోదుంబరిక!. ౩. వాకుచి, కారుగచ్చ!.

కుష్ఠనాశిని. సం. వి. ఈ. స్త్రీ. సోమరాజి, కారుగచ్చ!.

కుష్ఠనుత్తు(దము). సం. వి. ద్. స్త్రీ. భారద్వాజి, అడవి ప్రత్తిచెట్టు.

కుష్ఠము. సం. విణ. (అ. ఆ. అ.) భూమియందుండునది. వి. అ. పుం. న. ౧. వ్యాధివిశేషము. (ఇది పదునెనిమిదివిధములు గలది.) ౨. చెంగల్వకోష్టు!. (శే. ని.)

కుష్ఠసూదనము. సం. వి. అ. పుం. ఆరగ్వధము, రేల!.

కుష్ఠహంత. సం. వి. ఋ. పుం. హస్తికందము, ఒకవిధ మగుకంద!.

కుష్ఠహంత్రి. సం. వి. ఈ. స్త్రీ. వాకుచి, కారుగచ్చ!.

కుష్ఠహృత్తు. సం. వి. ద్. పుం. విట్ఖదిరము, దుర్గంధము గలచండ్ర!. (వెలితుమ్మ. అనికొందఱు.)

కుష్ఠారి. సం. వి. ఇ. పుం.-కుష్ఠమును పోఁగొట్టునది-౧. గంధకము. ౨. విట్ఖదిరము, దుర్గంధము గలచండ్ర!. (వెలితుమ్మ అనికొందఱు.) ౩. చేఁతిపాట్లి!. ౪. ఖదిరము, చండ్ర!.

కుష్ఠి. సం.విణ.(న్.నీ.న్) కుష్ఠరోగము గలవాఁడు.

కుష్ఠితుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) కుష్ఠరోగము గలవాఁడు.

కుష్మలము. సం. వి. అ. న. ౧. ఛేదనము, కోఁత. ౨. ఛాదనము, కప్పుట. ౩. వికాసము, విరియుట.

కుష్మాండము. సం. వి. అ. పుం. ౧. కర్కారువు, గుమ్మడి!. ౨. దేవతాగణవిశేషము. ౩. భ్రూణము, గర్భపిండము.

కుష్మాండి. సం. వి. ఈ. స్త్రీ. ౧. కర్కారువు, గుమ్మడి!. ౨. ఉమ, నల్లఅగిసె!.

కుసి. వి. (క. కుసి.) మంచపుకోడు మున్నగువానిరంధ్రములలోఁ జొనుపుటకు సన్నముగా చెక్కినపట్టె మున్నగువానిచివర, పట్టికాగ్రము; అవయవములసంధి.

సీ...కుసి కూచ మనఁ బట్టికాగ్రమై యలరుచుండు. ఆం. భా. ౨. ౧౬౪.

సీ. పసిబాలుఁ డగునాఁడ బండిరూపముదైత్యవీరునిఁ గుసులకు విఱుగఁ దన్నె. చిత్రభా. ౫. ౧౭౨.

క. కసరి పొదరిల్లు వెడలఁగ, నొస లొకతలిరాకు దాఁకె ననుగాడ్పునకున్, భసలగుణ మెక్కువెట్టఁగఁ, గుసుమశరాసనునివిల్లు కుసుల కువిఱిగెన్. కకు. ౧. ౧౭౯.

గీ. కొమ్ముతాఁకులఁ గుసులుకుఁ గూల మబ్బులు... చిక్కువడక చరించు నం దొక్కకరటి. రా. వి. ౩. ౪౯.

కుసిగుంపు. వి. (√కుసి?) శ్రమము, బాధ.

ద్వి. అని తనకొంగు చయ్యనఁ జుట్టి పట్టి, కొని పోకు మని కుసిగుంపు గావింప. ద్వి. పరమ. ౭. ౫౪౫ పా. ౪ పం.

చ...నాకు నీ, కొలు విఁకఁ జాలు నన్నఁ గుసిగుంపులఁ బెట్టు వధింపఁ జూచుఁ గే, వలనరకంబు గా కొలుచువారికి దుష్ప్రభుసంశ్రయం బిసీ. వేం. పంచ. ౧. ౪౨౯.

క. రుసివంటిదాన నన్నీ, కుసిగుం పొనరించి యేమి కుడిచెదు పాపం, బసివోలెఁ దాఁకు నిను

నే,నుసురన్నం జాలుఁ జాలు నోహో యను
డుఁ. వేం. పంచ. ౧. ౨౫౨. (కుసిగుంపాన
రించు=బాధపెట్టు.)

కుసిగుంపునడక=అలసగమనము, మందగమనము.
ద్వి. కుసిగుంపునడకలకో డెబాఁపతలు,అసమాన
గతి వచ్చి...అ. మ. క. ౫. ౨౩౬ పా. ౨౪
పం.

కుసితము. సం. వి. అ. పుం. జనపదము, దేశము.

కుసితాయి. సం. వి. ఈ. స్త్రీ=కుసిదాయి.

కుసితుఁడు. సం. వి. అ. పుం. వడ్డివ్యాపారమువలన బ్రదుకువాఁడు.

కుసిదము. సం=కుసీదము.

కుసిదాయి. సం. వి. ఈ. స్త్రీ. కుసిదుని పెండ్లాము.

కుసీదుఁడు. సం=కుసీదుఁడు.

కుసిలించే=కుసులు. అ. క్రి. (√కుసులు) అతృప్తిచే ఖేదపడు, మనోవ్యాకులత నొందు. (శ. ర, బ్రా.)

కుసిలింత. వి. (√ కుసిలించే) అతృప్తిచేఁ గలిగిన ఖేదము, మనోవ్యథ. (శ. ర, బ్రా.)

కుసీద. సం. వి. ఆ. స్త్రీ. ధనము వడ్డికిచ్చి బ్రదుకు స్త్రీ.

కుసీదము. సం. వి. అ. న. వడ్డివ్యాపారమువలన జీవించుట.

కుసీది. సం. విణ. (న్. సీ. న్)=కుసీదుఁడు.

కుసీదికుఁడు. సం. విణ. (అ. ఆ. అ)=కుసీది.

కుసీదుఁడు. సం. విణ. (అ. ఆ. అ) వృద్ధిజీవి, వడ్డిచేత బ్రతుకువాఁడు.

కుసుంబా. వి. (సం. కుసుంభః. త. కుసుంబా.) కుసుంభవర్ణము, ఎఱుపు మించినపసుపువన్నె.

సీ. కనకపుష్పముల నొప్పినకుసుంబాపాగ రా
ణింపఁ గల్కితురాయి మెఱయ. వేం. మా.
౧. ౧౩౪.

ద్వి. పసిమి గుల్కెడుకుసుంబాపాగఁ జుట్టి,వెస
బంగరపురంగువిరులంగి దొడిగి. మృ. వి. ౧.
౩౨.

కుసుంభము. సం. వి. అ. పుం. ౧. మహారజనవృక్షము, కుంకుమచెట్టు. ౨. కమండలువు. న. ౧. కుంకుమపువ్వు. ౨. బంగారు.

కుసుంభరాగము. సం. వి. అ. పుం. ౧. కుంకుమపూవుయొక్క ఎఱుపు. ౨. కుంకుమపూవువలనఁ గలిగినయెఱుపు. ౩. కుంకుమపూవువంటి యెఱుపు. ౪. నాయికానాయకులపూర్వానురాగభేదము, కుసుమపూవువన్నెవలె పైకి శోభించినను హృదయమున గాఢముగా లేక తుదకు వీడిపోవు అనురాగము. (నాయికానాయకులపూర్వానురాగము త్రివిధము:-౧. నీలీరాగము=పైకి మిగుల శోభింపకున్నను హృదయమున గాఢముగానుండి ఎన్నటికిని చెడనియనురాగము. ౨. మంజిష్ఠారాగము=పైకి మిగుల శోభించునదియు ఎన్నటికిని చెడనిదియు నగునను రాగము. ౩. కుసుంభరాగము. చూ. ౪.అర్థము.)

కుసుని. విణ. వామనుఁడు.

సీ. కుఱుచ కొట్ర కురుఁజు కొటిక కుసుని...
వామనాఖ్య దనరు. ఆం.భా. ౨.౧౨౩.(బ్రా.
పా-కుసులి. ముద్రి. పా.)

కుసుమ=కుసుమము. వి. (క. కుసుమ్బె.త. కుసుంబం.) ౧.ఒకజాతిపూలమొక్క. (బ్రా-ఒకజాతి చెట్టు. శ. ర.) ౨. సస్యవిశేషము. బ. ధాన్యవిశేషము.

సీ. గోదుమ పెదనువ్వు కుఱునువ్వు తెలినువ్వు
కుసుమ వెల్లగిసెయు గోఁగు జనము. హంస.
౪. ౧౨౭.

౩. సస్యకుసుమము, సుంకు.

సీ. సస్యకుసుమసంజ్ఞ చను సుంకనంగను గుసుమ
[illegible]..ఆం. భా. ౨. ౨౩౭.

౪. (సం. కుసుంభః) కుసుంభపర్ణము, ఎఱుపు మించినపసుపువన్నె.

మ. కుసుమం బెట్టినచీరకొంగు వొలయం గ్రొ
వ్వారుపాలిండ్లపైఁ, ద్రిసరంబుల్ పొలుపార
...క్రీడా. ౮౬.

గీ. కుముదకేదారమునసుండి క్రొత్తకిరియు, కమ
లపండంబులకు వేడ్కఁగాఁ బువచ్చు, కొద
మతుమ్మెదకడ లెక్కఁ గుసుమ వెట్టె, నభిన
వం బైన ప్రథమసంధ్యాగమంబు. నైష. ౮. ౫.

౫. పుండునందలి మొలక. (బ్రౌ.)

కుసుమపూవు=కుసుంభపుష్పము.

సీ. కంకేళిచిగురాకు గర్ణపూరముఁ జేసి కుసుమ
పూవులధూళి కురులఁ దాల్చి. ౫ ౩౭.

సీ. కుసుమపూ వనఁగఁ దగును గుసుంభాభిధ...
ఆం. భా. ౨. ౧౬౧.

జ: కుసుమపూరాజనాలు.

కుసుమధన్వుఁడు. సం. వి. న్. పుం. మన్మథుఁడు, పూవిలుతుఁడు.

కుసుమపురము. సం. వి. అ. న. పాటలీపుత్రమను పట్టనము.

కుసుమపూరాజనాలు. వి. బ (కుసుమపూ+రాజనాలు.) ధాన్యవిశేషము. హంస. ౪. ౧౨౮. ప్రబంధ. ౧౧౨.

కుసుమము=కుసుమ.

(ఎఱ్ఱరంగు.)

క. కుసుమం బద్దినవిధమునఁ, బసుపున హత్తించి
నట్లు బంగారమునం, బసనిచ్చినగతి సంధ్యా,
వసరంబున నింగి యరుణవర్ణం బయ్యెన్. నై
ష. ౮. ౧౫౭.

చ. అలకనిజీబులోఁ గుసుమ మద్దినపావడ దోఁ
ప...మనుచ. ౬. ౩౧.

(బ) ధాన్యవిశేషము.

సీ. బలుతీఁగెమల్లె లుపార్జించి [illegible]
ముముల్ చులుకఁగాఁ గూర్ప లేమె. కవిజ.
౧. ౧౩. ఆము. ౧. ౬౬.

కుసుమము. సం. వి. అ. పుం. న. ౧. పువ్వు. ౨. స్త్రీరజస్సు. ౩. ఫలము, పండు. ౪. నేత్రరోగవిశేషము, కంటిలోవేయు పూవు. (శే. ని.)

కుసుమాంజనము. సం. వి. అ. న. ఇత్తడిమలము నుండి తీయఁబడిపుష్పాకారముగనుండుకాటుక.

కుసుమాకరము. సం. వి. అ. పుం. ౧. తోఁట. ౨. పూగుత్తి. ౩. వసంతర్తువు.

కుసుమాగమము. సం. వి. అ. పుం. వసంతర్తువు, ఆమని.

కుసుమాధిపము. సం. వి. అ. పుం. చంపకము, సంపెఁగ.

కుసుమాలుఁడు. సం. వి. అ. పుం. దొంగ. (కల్ప)

కుసుమాస్త్రుఁడు. సం. వి. అ. పుం. మన్మథుఁడు, పూవిలుతుఁడు.

(ఇట్లే: కుసుమాయుధుఁడు, కుసుమబాణుఁడు, కుసుమశరుఁడు, మొ.)

కుసుమించే. సం. అ. క్రి. పుష్పించు. (బ్రౌ.)

కుసుమితము. సం. విణ. (అ. ఆ. అ.) జాతకుసుమము, పువ్వులు పూచినది.

కుసుమేషువు. సం. వి. ఉ. పుం. మన్మథుఁడు, పుష్పబాణుఁడు.

కుసురుకొను. అ. క్రి. (త. కుసూర్=ఉపేక్ష, అలక్ష్యము.) ఉపేక్ష వహించు?

వ. అని తత్తిమి యడుగుచున్నరతిముఖవికారం
బు గని మనసిజుండు మనంబునం గుసురుకొ
నుచుఁ జిఱునవ్వు నవ్వుచు నిట్లనియె. కు. సం.
౪. ౪౧౪.

కుసులు=కుసిలించే. అ. క్రి. అతృప్తిచే ఖేదపడు, [illegible]నొందు. (శ. ర, బ్రా.)

http://telugutthesis.com

జ: కుసిలించు, కుసిలింత.

కుసుళ్లు. వి.బ. దండకడియములు, స్త్రీభుజాలంకారములు. (బ్రౌ.)

సీ. అలికభాగమునఁ జింతాకువెడల్పుగఁ బొసఁగించుకొన్న విభూతిరేఖ, సందిట నిరువంకనొందు పైఁడికుసుళ్ల నందంబు నొందురుద్రాక్షపూస. గీ. అమర జంగమురాలయ్యె నఖిలపల్ల,వావశీకృతసమ్మోహ యలయకోప. శుక. ౨. ౩౨.

కుసువు. సం.వి.ఊ.పుం. గండూపదము, ఎఱ్ఱ, వానపాము.

కుసూలము. సం. వి. అ. పుం. ధాన్యముపోసెడు గాదె; సాణక, మొ.

కుసృతి. సం.విణ. (ఇ) దుర్వృత్తి కలవాఁడు, చెడ్డనడవడి గలవాఁడు. వి. ఇ. స్త్రీ. ౧. చెడ్డనడవడి, శాఠ్యము. ౨. ఇంద్రజాలము. (కల్ప)

కుస్టు. కుష్ఠరోగము.

సీ. ... కుష్ఠ్యములు మనఁ గుస్టఁ బులు మన విలసిల్లు... ఆం.భా. ౨.౧౨౮.(ప్రాఁతప్రతిపా)

కుస్తరించు. స. క్రి. ౧. లాలించు, బుజ్జగించు.

గీ. సహ్యకన్యాతటోద్యానచందనద్రు,కుంజముల నీలకంఠాలఁ గుస్తరించి, కంతుసామ్రాజ్యమేలించి... ఆము. ౬. ౧౩౫.

వ. ... కందంబుఁ జఱచి మొగంబు ముడిచి ప్రస్తుతులఁ గుస్తరించి... మనుచ. ౪. ౧౧౫.

౨. ఊఱడించు, అనునయించు, ఓదార్చు.

గీ. కూఁతు రొంపోక చందానఁ గుస్తరించి, యూర్తి వారించి... వేం. పంచ. ౪. ౩౩౩.

గీ. పారలి యేడ్చుచునుండ నబ్బోటు శేల,కస్తి పడెదమ్మ యని యెత్తి కుస్తరింప. సారంగ. ౩. ౪౨. రం.రా. ఉ. ౧౩౨పా. ౭ పం.

౩. శాంతిపఱుచు.

ఉ. ఇంచుక ప్రొద్దుపోకయను నొప్పి [illegible] మి చెప్పదుం, బంచశరవ్యథం దలఁకుభావము నేగతిఁ గుస్తరింతు...విక్ర. ౬. ౩౮.

౪. సమాధానపఱుచు,ఒప్పించు.

గీ. సమ్మదంబున వసుమంతుఁ డుమ్మలించి, కూర్మిబంధుల నందఱఁ గుస్తరించి, గోలయూఁ బతివ్రతాధర్మశీల యగుచుఁ, బ్రాణపద మైన యిల్లాలిపజ్జఁ జేరి. శుక. ౧. ౯౮.

ఆ. దానిఁ బట్టఁ బూనుతజిబీజా గనుఁగొని,సాని నిట్లు సేయఁ జనదు నాకుఁ, గూర్మి మీఱ మీరు కుస్తరించిటు తోడి, తెచ్చి కూర్పవలయు నిచ్చలముగ. చంద్ర. వి. ౩. ౩౨.

౫. (లాలనార్థము) చఱచు, చేతితో తట్టు.

చ. కనఁదగు తెల్లమానికపుఁగప్పుల నొప్పెడుచప్పరాలలోఁ,దవహాడ వైనసెఁగని తాళకయేచుఁ గటంచుఁ గొమ్ములన్, జెనకఁగ వచ్చి కోటపయిఁ జేసినముత్తెపుసింగపుంగమిన్, గనుఁగొని తాఱు వేల్పుదొరగారతఁ డౌదలఁ గుస్తరింపఁగన్. యయా. ౧. ౭౭. (శ. ర. పా.)

గీ. మస్తకము దువ్వి పలుమాఱుఁ గుస్తరించి,సమరసముఁ జూపి మెల్లనె సముతుపఱచి, వాగె బిగియించి తమ్మిచూల్ వాగె సడలి,పన్నెసోఁకిన ముందఱఁ బఱవ దయ్యె. చంద్రా. ౩. ౬౬.

౬. సేవించు.

గీ. కోటిపల్లీశుకోమలాంఘ్రులకు మ్రొక్కి, కుండలాముఖతీర్థంబుఁ గుస్తరించి, భీమమండలి దాపలఁ బెట్టుకొనుచు, గౌతమీగంగ లవణాబ్ధిఁ గౌఁగిలించె. భీమ. ౧. ౨౧.

౭. తాల్చు.

రగడ. కుటిలాలకములమీఁదఁ జిన్నిపువుఁ గుస్తరించు నమ్మగ మణికర్ణిక. కాశీ. ౬. ౧౨౬.

సీ. సీమంతపథమునఁ జేఁద్రుక్క సవరించి కురుల పైఁ జిన్నిపూ గుస్తరించి. కాశీ. ౭. ౧౪౭.

[illegible] చేయు, రప్ప.

సీ. హురుమంజిముత్యాలయొర గుపాగ మెఱుంగు
నొసలిచిత్తరిబొట్టు ముసుఁగు వేయ, జాతినీల
పుఁదాళిచాకచక్యప్రభల్ కస్తూరి నెఱిపూఁ
తఁ గుస్తరింప. సారంగ. ౧. ౭౯.

౯. ఉల్లాసపెట్టు, సంతోషపెట్టు. (చూ. కుస్తరింపు.)

౧౦. ఆజ్ఞాపించు.

సీ. ఓరుదుపస్తాదులఁ జేర్వ్ర నాడాడ ముస్తాదు
గా నిల్వఁ గుస్తరించి. రంగా. ౨.౧౯౮.

జ: కుస్తరింపు.

కుస్తరింపు. వి.(√కుస్తరిఁచే.) ఉల్లాసము.

ఉ. మారునిమాయపంపు దినమానము మేల్ సడలిం
పు జారిణీ, జారులకుస్తరింపు జలజంబులకుం
డలవంపు...కనఁగాఁదగఁ జీకటిగుంపు పెం
పుగాన్. ల. వి. ౪. ౪౧.

కుస్తుంబరి. సం.వి.ఈ.స్త్రీ.ధాన్యాకము, కొత్తిమిరి.

కుస్తుంబురువు. సం. వి. ఉ. న=కుస్తుంబరి.

కుస్తుభుఁడు. సం. వి. అ. పుం. ౧. విష్ణువు. ౨. సముద్రుఁడు.

కుహా. సం.వి. ఆ. స్త్రీ. కటుకరోహిణి.

కుహకజీవి. సం. విణ. (న్.నీ.న్) మాయాజీవి.

కుహకము. సం. వి. అ. న-ఆశ్చర్యమును కలిగించునది-౧. ఇంద్రజాలము, మాయ. ౨. వంచన, మోసము.

కుహకస్వనము. సం.వి.అ.పుం-ఆశ్చర్యకరమగు ధ్వని కలది-కుక్కుటము, కోడి.

(ఇట్లే: కుహకస్వరము.)

కుహకుఁడు. సం. విణ. (అ.ఆ.అ.) ౧. ఇంద్రజాలికుఁడు. ౨. వంచకుఁడు, మాయకాఁడు.(వాచ.)

కుహన. సం.వి.ఆ.స్త్రీ. కపటచర్య, దంభచర్య. (దంభముచే కావించుధ్యానమౌనాది.)

కుహనము. సం.విణ.(అ.ఆ.అ.) ౧. ఈర్ష్య గలది. ౨. మాయ గలది, వంచకము. వి. అ. పుం. ౧. ఎలుక. ౨. వల్మీకము, ఘట్ట. న. ౧. ఒకరకము మట్టికుండ. ౨. కాచభాజనము, గాజుపాత్ర. (మే. ని.) ౩. మాయ.

కుహరము. సం. వి. అ. న. ౧. రంధ్రము, బెజ్జము. ౨. గుహ. ౩. కోటరము, తొఱ్ఱ. ౪. కంఠము, గళము. ౫. కంఠధ్వని, ఎలుఁగు. ౬. చెవి. ౭. సామీప్యము. (కల్ప.)

కుహరితము. సం. వి. అ. న. ౧. శబ్దము. ౨. పికాలాపము, కోయిలకూఁత. ౩. రతికూజితము.

కుహలి. సం. వి. ఇ. పుం. ౧. పూగపుష్పిక, వివాహాదులందు ఈయఁబడు తాంబూలము, మొ.(విల్యమ్సు)

కుహళ. సం. వి. ఆ. స్త్రీ. కాహళి, బాకా.

శ్లో. కాహళీ తు కుహళా స్యాత్. అ. పా. ప్ర.
నాట్య. (శ. ర.)

కుహికుహి. సం. వి. ఇ. పుం. కాసరోగులు దగ్గునపుడు పుట్టెడుధ్వనియొక్క అనుకరణము.

గీ. ఘూకరవములచాడ్పున ఘోరవృత్తిఁ, దనరు
ఘనకాసకుహికుహిధ్వనులవలన, భావజుఁడు
వెళ్లిపోయినపాడుమేడ, పగిదిఁ గాన్పించు
ముదుసలిపడఁతి యొకతె. కళా. ౩.౮౩.

కుహుఁడు. సం. వి. అ. పుం. కుబేరుఁడు.

కుహువు. సం. వి. ఊ. స్త్రీ. ౧. చంద్రకళ కానరాని యమావాస్య. ౨. కోకిలధ్వని. ౩. హిమవత్పర్వతజాతనదీవిశేషము.

కుహూకంఠము. సం. వి. అ. పుం-కుహూ అనెడి ధ్వని కంఠమునఁ గలది-కోకిల.

(ఇట్లే: కుహూముఖము, మొ.)

కుహూలము. సం. వి. అ. న. సశల్యభూమిచ్ఛిద్రము, గనికలు నాటినగుంట. (వాచ)

కుహేళి. సం. వి. ఈ. స్త్రీ. దట్టమైనమంచు, మూడమంచు.

కూ

కూ=కూయి.

(మొఱ్ఱ)

ఆ. అకట యాఁడుకూయు నాలకూయును లాఁతి, వారికైన నరయ వలయు ననిన, నన్నుఁ గీచకుండు దన్నంగ నెట్టుటు, సూడ నేర్చె ధర్మసూనుఁ డపుడు. భార. విరా. ౨. ౧౭౭.

జ: కూపెట్టు, కూయిడు.

కూఁక. వి. ౧. కూఁత.

ఉ. క్రొవ్వునఁ గూయుకోయిలలకూఁకలు శారికలాడుమాటలున్. శుక. చ. ౨. ౧౯. యయా. ౪. ౧౨.

౨. అఱపు, బొబ్బరింత.

గీ. తోఁక యల్లార్చి కేవునఁ గూఁకఁ బెట్టి, దోరణము డిగ్గి పోరికిఁ దొడరు నెడల. అచ్చ. రా. సుం. ౧౦౭.

౩. ఆర్తధ్వని.

సీ. ఒకమూల దాఁగి మేడకులకూఁకలు విని కలఁగి పయ్యెద మేనిఁ గప్పు వెలఁది. దశా. ౪. ౪౫.

(౪) చీవాట్లు. (చూ. కూఁకలువేయు.)

అరగూఁకపెట్టు=అర్ధక్రోశప్రమాణము.

గీ. ఇంక మాణిశైలమునకు వైకుంఠమునకు, నడుమ బిల్వవనం బంతి నిడుపు వెడలుపునను గను పట్టుఁ బంకజవనము దాని, చెట్టులకు నెల్ల నరగూఁకపెట్టు పొడువు. వరాహ. ౧౦. ౧౨౬.

కూఁక(లు)పెట్టు=౧. అఱచు, బొబ్బపెట్టు.

క. ఆఁకట మలమలమాడుదుమఁ, గూఁకలు వెట్టుచును బయటఁ గువలయసుముల, త్రాఁకల నుండఁగ నీకీ, పీఁకన్ భుజియింపఁ దగునె విప్రవరేణ్యా. శేష. ౧ ఆ. (శ. ౪).

ఉ. ... దిశల్ వడఁ గూఁక వెట్టుచున్. రామా. ౬. ౧౦౯.

౨. కూయు.

క. సురగాలి యెదురు వీచెను, వఱ డొక్కటఁ గూఁకవెట్టె వసుమతి వణఁకెన్, ఉరగంబులు పొడచూపెను, హరిణసమూహంబు త్రోవ కడ్డము దాఁటెన్. మై. ౨. ౩.

కూఁకలిడు=౧. కూయు.

గీ. తలిరుఁబోఁడులు డెందము ల్తల్లడిల్లఁ, గూఁకలిడుకొంచు నెంతయుఁ గొఱఁత లేక, యూగడంబునఁ బురి విచ్చి యాడె దేమి, యక్కటా నెమ్మి నీమాట యుడపిఁ గలయ. నీలా. ౩. ౨౭.

౨. కేకలువేయు.

క. నాకొడుకును నాకోడలు, నేకతమునఁ బెనఁగఁ బాము నీతఁడు వైచెం, గోక లెఱుంగక పాటినఁ, గూఁకలిడెన్ నీసుతుండు గుణమెగుణాఢ్యా. భాగ. ౧౦ పూ. ౩౨౫.

కూఁకలువేయు=౧. (పిలుచుటకు) కేకలు వేయు.

సీ. తెరువడ్డుకట్టంగ మరునికింకరులకుఁ గూఁకలు వేయునో కోకిలంబు. పి. శకుం. ౩. ౩౫.

౨. చీవాట్లుపెట్టు.

ఉదా: వానిని నేను కూఁకలువేయుదును లే.

జ: కూఁకరించు, కూఁకవేటు.

కూఁకటి=కుంకటి. వి. (సం. కూటకః) ౧. శిఖ, జుట్టు.

ఆ. వాఁడి యైనకత్తివాతియమ్మునఁ గోసి, పగతు శిరము చెక్కు లెగయ గొఱిగి, నరుల కెల్లఁ జూడ నవ్వగునట్లు గాఁ, గలయ నైదుగూఁకటుల నొనర్చె. భార. ఆర. ౬. ౨౫౦. (చూ. సం. భార. ఆర. ౨౭౩. ౧౦, ౧౯.)

ఉ. ముద్దులమాటలున్ జిలుఁగుమోమున నున్ననిలేఁతచెక్కులున్, గొద్దిగ నున్న నెన్నడుముఁ గూఁకటి కందకఫాలపట్టికన్, విద్దెము సేయు ముంగురులు విప్పగు ఱెప్పలగొప్పకన్నులున్, బ్రొద్దొక వింతయై యమరెఁ బుప్పసగంధికి బాల్యవేళలన్. అని. ౨. ౨౧.

౨. [illegible], చూడ.

http://telugutthesis.com

సీ. పురి యనఁ బింఛంబు మెఱయును జుట్టు సిక
మంచు సిగ కూఁక టన నుల్లసిలును శిఖ. ఆం.
భా. ౨. ౯౬.

౩. జుట్టువెండ్రుకలు, శిరోజములు.

సీ. జడలయల్లిక యొండ్రి సంపెంగనూనియఁ
బిన్నకూఁకట్ల జొబ్బిలఁగ నంటి. హర. ౨.
౧౦౭.

౪. కాకపక్షము, జుల్పా.

సీ. ఉదకబిందుకలాప ముట్టియుట్టిపడంగఁ గ
ర మొప్పుముద్దుకూఁకట్లతోడ. కాశీ. ౪.
౬౯.

శ్లో. తోయార్ద్రకాకపక్షాగ్రమ్. సం. కాశీ.

సీ. కూఁకటి యనఁ జిప్పకూఁకటి యనఁ గాక
పక్షంబు...ఆం. భా. ౨. ౧౪౫.

౫. కూఁకటివేరు, తల్లివేరు.

ఉ. ఇత్తరళాక్షి మేనిజిగి యేలిక మేలిక దానిపైఁ
డి కీ, గుత్తపుగుబ్బలాఁడిజడ కూఁకటి చీఁక
టిమూలదుంప కీ, పుత్తడిబొమ్మకన్నుఁగవ
పోలిక వాలికగండుమీల కీ, బిత్తరిముద్దునె
మ్మొగము పిన్నమ పున్నమచందమామకున్.
విజ. వి. ౨. ౧౦౮.

విశే. ప్రధానము. (చూ. కూఁకటివేరు.)

కూఁకటిప్రాయము = పిల్లజుట్టువయసు, లేఁబ్రాయము.

క. ఈరీతి మనిరి క్రమమున, నారఘుకులతిలకు
లనుదినాభ్యుదయతనూ, చారిమఁ గూఁకటి
ప్రాయము, వారై గురుమాతృభక్తివశమాన
సులై. రామా. ౩. ౧౪౭.

కూఁకటిరత్నము = చూడామణి, తలమానికము.

ఉ. చీఁకటికాఁ చిచ్చు భవుచేలకుసుంభము తూ
ర్పుఁగొండకున్, గూఁకటిరత్నమబ్జరమకూరి
మిపంట చకోరరాజిపే, రాఁకటిమంట శో
ణకిరణావళిగంట రథాంగకేళికిన్, దేఁకువ
వెంట మింటఁ జనుదెంచె దినేంద్రుఁడు
కాలఘంటయై. కాశీ. ౪.

కూఁకటివేళ్లతోఁ బెఱుకు = నిర్మూలము చేయు.

ఉ. కాఁక నెదిర్చి సంగరముఖంబున హెచ్చిన
రాజవంశముం, గూఁకటివేళ్లతోఁ బెఱికి...
జై. భా. ౧. ౬౪.

కూఁకటుల్ గొలిచి చేయుట = జుట్లు (= తలలు) కొలిచి పెండ్లి చేయుట, వధూవరులు ఈడుజోడుగా నుండునట్లు చూచి పెండ్లి సేయుట.

ఉ. ...కమనీయకౌతుక, శ్రీవిధిఁ గూఁకటుల్
గొలిచి చేసినకూరిమిసోమిదమ్మ సా, ఖ్యావ
హయై భజింప...మనుచ. ౧. ౫౩.

జ: కూఁకటికువ్వ, కూఁకటిమువ్వ, కూఁకటి
మూఁగ, కూఁకటివేరు.

కూఁకటికువ్వ. (శ. ర - కూఁకటిగువ్వ. ప్రా.) వి. (√ కూఁకటి) ఒకానొకపక్షి.

సీ. కూకటికువ్వ కుటాకకళ్కు...గీ. అనఁగ ని
ట్లని పక్షిభేదాఖ్య లలరు. ఆం. భా. ౨. ౯౮.
(కూఁకటిగువ్వ - ప్రాఁత ప్రతిపా.)

కూఁకటిమువ్వ. వి. (√ కూఁకటి) ఒకానొకపక్షి, ధూమ్యాటము.

సీ. ... ధూమ్యాట మెసఁగును గూఁకటిమువ్వ
నాఁ గూఁకటిమూఁగ యనఁగ. ఆం. భా. ౨.
౯౧.

క. గువ్వలు కాఁజులు కూఁకటి, మువ్వలు లావుక
లు కోళ్లు పూరేళ్లు మొదల్, క్రొవ్విన పులుఁ
గులగమి నో, ళ్లువ్విళ్లూరంగ నప్పు డుర్విన్
వ్రాలెన్. ఇందు. ౨. ౭౦.

కూఁకటిమూఁగ. వి. ౧ = కూఁకటిమువ్వ. ఆం. భా. ౨. ౯౧. ౨. భరద్వాజపక్షి. ఆం. సం. తిర్య. ౧౫.

కూఁకటివేరు. వి. (√ కూఁకటి) కుంకటివేరు, తల్లివేరు.

క. ... మోహముఁ బట్టి తునుమాడక యీ, పిల్లలఁ
దునుముట కూఁకటి, వేళ్లుండఁగన్ మునీఁదికొ
నలు విఱుచుట గాదే. ప్రబోధ. ౫. ౩. పండి
[illegible] ౩౧౨ పా.

కూఁకరించు. స. క్రి. (√కూఁక) కూఁకలు వేయు, చీవాట్లు పెట్టు.

సీ... రేఁచి వారలఁ గూఁకరించి పోవు. సత్యభామాసాంత్వనము. ౪. ౫౯.

కూఁకవేటు. వి. (√కూఁక) ఒకజాతిపాము.

సీ. కూఁకవేటులు చిల్వగులియలు త్రాఁచులు పెరజాలు గుఱ్ఱుపుఁబెరజా లచటఁ. గీ. గలవు తక్కినజెఱ్ఱిపోతులును ... ద్వా. ౯. ౭౯. (కూటబెట్టు-బ్రా. పా.)

కూఁకు=క్రుంకు. అ. క్రి. అస్తమించు.

సీ. ... కూఁకె నాఁ గనుపట్టుఁ గ్రుంకె ననుట ఆం. భా. 3. ౭౬.

ఆ. మూఁక గూడి ప్రొద్దు గూఁకుదాఁక. ష. చ. 3. ౧౨౫. ఉ. హరిశ్చ. ౪. ౧౩.

కూఁకుడు=కుంకుడు. వి. (క. కూగటి.) కుంకుడు చెట్టు. (చి. ని.)

సీ. ... చీకిరేను కూఁకుడు నెమ్మి ప్రేంకణమ్ము. హంస. ౪. ౧౧.

కూఁత. వి. (√కూయు) ౧. అఱపు, కేఁక.

సీ. మొన్నఁ బారాశర్యముని కోట రాఁ గూఁత లెగయించి వెరవేఁకి యెత్తఁజేసె. కువల. ౨. ౯౦.

సీ. పాటఁ బాటిగఁ బాడి పరభృతమ్ముల రేఁచి కూఁతలు వేయించెఁ గొమ్మ యొకతె. చంద్రా. 3. ౭౬.

౨. మొఱ, ఆర్తధ్వని.

వ...అట్లు కూఁత ముట్టి పట్టుకొని...కళా. 3. ౧౫౩. (కూఁతముట్టి = కూఁతననుసరించి వచ్చి.)

గీ. మొఱ్ఱ యన మొఱ యనఁగ వాపోక యనఁగఁ, గూయి నాఁ గూఁత నాఁగ నాక్రోశ మొప్పు. ఆం. భా. ౧. ౧౧.

౩. ప్రలాపము, ప్రేలుడు.

చ. తలఁకక యోని యేమిటికొఁ దలపెట్టినదాన విచ్చుటం, దెలియము [illegible] ద్రిమ్మరికూఁతలదాసవే కదా. కళా. ౫. ౫౦.

గీ. ఇచ్చినను నేమి వినయోక్తు లెఱుఁగ వలయు, గడుసుఁగూఁతల సత్కీర్తి గలుగఁబోదు. వేణు. ౫౬.

పోటుకూఁత=పీరాలాపము.

క. అని పలుక మఱియు నాతఁడు, మన సీయక యున్నఁ జూచి మంచిది పతిచే, నినుఁ దునిమించెద ననుఁ గనుఁ,గొనరా యని బోటి పోటుకూఁతలు నెట్టెన్. శుక. ౨. ౫౩౨.

సా: ఇతఁడు కూఁతకరణము గాని వ్రాఁతకరణము గాఁడు:- మాటలప్రోగు గాని పనిచేయ లేఁడని భావము.

కూఁతలిడు=కూయు.

వ...దుంపదూండ్లు మెసవి విసువక కూఁతలిడు క్రొదమరాయంచలును... నీలా. 3. ౧౦.

కూఁతలువెట్టు=కేఁకలు వేయు, అఱచు.

ఉ. బందులఁ బట్టి చోరకులు బాధ యొనర్పఁగ ధారణీసురుల్, గుంది సమస్తసంపదలు గోల్పడి కానలలోన నుండఁగాఁ, గొంద ఱెఱింగి కట్టి వెసఁ గొట్టుచు భంగము సెల్లఁ జేయఁగాఁ, గొందల మంది యేడ్చుచును గూఁతలు వెట్టెద రాలకింపుఁడీ. వి. పు. ౨. ౧౩౦.

కూఁతకైదువు. వి. (√కూఁత) శంఖము. (శ. ర.)

కూఁతనేల. వి. (√కూఁత) కూఁతవేటుమేర, కోసునేల, క్రోశము.

సీ. ... కూఁతపట్టునేల యనంగఁ గూఁతనేల యనంగఁ గ్రోశము...ఆం. భా. ౨. ౭.

కూఁతపట్టు. వి. (√కూఁత.) కూఁతవేటుమేర. (శ. ర.)

కూఁతపట్టునేల. వి. (√కూఁత) కూఁతనేల, క్రోశము. ఆం. భా. ౨. ౭.

కూఁతవేటుమేర. వి. (√కూఁత)-కూఁతవేసిన [illegible]నంతదూరము-కోసుదూరము.

http://telugthesis.com

సీ. బ్రహ్మర్షు లధివసింపఁగఁ గోరుకొనుచోట వీటికోటకుఁ గూఁతవేటు మేర. గీ. విరివినగరు వినిర్మించె విశ్వకర్మ. కకు. ౨. ౯.

ఇట్లే: కూఁతవేటుదూరము.

సీ. విను మిచ్చటికిఁ గూఁతవేటు మూరంబునఁ గల దొక్క హ్రదము నిర్మలజలంబు. హరిశ్చ. ౩. ౬౫

కూఁతు=కూఁతురు. వి. (ఈశబ్దమునకు మొదట 'ఆఁడుశిశువు' అనునర్థమే యుండి కాలక్రమమున 'పుత్రిక' అనులాక్షణికార్థము కలిగినట్లు కనఁబడుచున్నది. ఇట్లే 'కొడుకు' శబ్దమునకు మొదట 'బాలుఁడు' అనునర్థమే యుండి పిదప 'పుత్రుఁడు' అనులాక్షణికార్థము కలిగినట్లు కనఁబడుచున్నది. ఈరెండుశబ్దములకుఁ గలరెండర్థములును భట్టారకుని కవిత్వమందే కానవచ్చుచున్నవి. ఇటీవల వీనిలాక్షణికార్థములే ప్రచారములోనికి వచ్చినవి.) ౧. ఆఁడుశిశువు, బాలిక.

వ. అంత నేము శిష్యగణంబులతోడ ... చని యమ్మాలినీపులినతలంబున శకుంతరక్షితయైన కూఁతును... ఎత్తికొని వచ్చి శకుంతరక్షిత యగుటంజేసి శకుంతల యనునామం బిడి కరంబు గారవంబునఁ బెనిచితిమి. భార. ఆది. ౪. ౪౭.

౨. పుత్రిక, కొమార్త.

సీ. వడసిరి పలువురఁ గొడుకులఁ గూఁతుల... భార. ఆది. ౩. ౫౧.

మ. వినుమీ మానవనాథుకూఁతునకు నువ్విళ్లూరు నీరాజనం, దనుఁడు...దశకు. ౪. ౪౩.

సీ...గంధర్వనాథులకూఁతులు...హరి. ఉ.౪. ౧౭౯. ఆం. భా. ౨. ౧౧౧.

కూఁతురు=కూఁతు. చూ. (ప్రాచీనశాసనములు పెక్కింటిలో నీశబ్దము గురురేఫయుతముగా నున్నది.) వి. ఔ. ౧. ఆఁడుశిశువు, బాలిక.

(చెలికత్తెలు సుగాత్రితో [illegible])

ఆ. నలినవదన యెన్నినాళ్లైనఁ జిన్నికూఁ,తురవుగావు నీవు తొడఁగి పలికెఁ, దగినసేవ సేయ కగునె...కళా. ౪. ౬౭.

౨. పుత్రిక, కొమార్త.

సీ...పుత్రికాహ్వాయ మొప్పఁ గూఁతు కొమారిత కూఁతు రనఁగ. ఆం. భా. ౨. ౧౧౧.

గీ. ఆతనూజాల కందఱ కనుజ యైల, తాంగి దుశ్శల యనుకూఁతు రమరఁ బుట్టె. భార. ఆది. ౫. ౧౦౯.

ఉ...నీ,కూఁతురి నీయఁ జూడఁ గలుగుం గద... పార్వ. ౫. ౭౨.

చ...ఇత్తు నీ,తనియనుజత్రయంబునకుఁ దక్కినకూఁతురులన్ భవత్కృపన్. రామా. ౪. ౯౬. (చి. ని. పా.)

౩. స్త్రీ, ఆఁడుది.

ఆ. కొడుకుఁ గాంచు రాచకూఁతు రెద్దానికి, నట్టిపనికి నుచితమైనసమయ, మొదవెఁ దడయు టింక నొప్పదు...భార. ఉద్యో. ౩. ౧౯౯.

సా: కూఁతుళ్లఁ గన్నమ్మకు కుర్చీపీఁటలు కొడుకులఁ గన్నమ్మకు గోడపంచలు.

పెండ్లికూఁతురు=వధువు, పెండ్లికొమార్త.

మ... పెండ్లికూఁ,తురిఁ గావించిరి పేరటాండ్రు మహీభృత్పుత్రిన్ బ్రమోదంబునన్. కులశేఖరమాహాత్మ్యము. ౪ ఆ. (చి. ని.)

జ: కూఁతురుబుడమ.

కూఁతురు(రి)బుడమ. వి. (కూఁతురు+బుడమ) ఏలావాలుకము, నూఁగుదోసకి.

సీ... తెలియంగఁ దగును నూదోస రేణుకలు కూఁతురుబుడమన. గీ. వాలుకమ్మని...ఆం. భా. ౨. ౬౧.

గీ. బొల్లిపూసరయును సోమవల్లి చేఁతి, పొట్లబిల్వంబు కూఁతురిబుడమ పెసలు, గాఁచి గుడమున లేహ్యపాకముగఁ జేసి, ఘృతయుతం బై [illegible] క్రిందుపడును. చిక. (చి.ని.)

కూకి(కీ). వి. ౧. పారావతము, పావురము.

గీ. కూకివగపల్కు పల్కు బెళ్కుమను గుల్కు, నట్టె మెయి వ్రాలు సుఖపులావారిని సోలు, ముద్దులను బెట్టు దబ్బఱమోడి పెట్టు, నంత మెల్లఁగ గడిదేరి యాయొయారి. మల్లుపు. ౪. ౯౨.

గీ. పరఁగు నొడ్డీలు కూకీలు పల్లటీలు, పావురాలును బకదార్లు పావురములు, నాఁగఁ గలరవ పక్షిబృందముల పేళ్లు. ఆం. సం. తిర్య. ౧౩. అహ. ౩. ౧౯. వేంక. తిర్య. ౯౭.

౨. పారావతవిశేషము.

క. మేలైనలకోరీ లొడ్డీలున్...బకదార్లును గూకీలు ననెడు పేరులం దగినపార్వములన్. సారంగ. ౧. ౧౧౬.

సీ. పారావతంబగుఁ బావురాయి యనంగ ... తద్భేదములుగాను దనరుచుండును...ఒడ్డీకూకి బకదారిదూరబారు లనంగ...ఆం. భా. ౨. ౭౯.

కూకిపల్కులు=మణితధ్వనులు, రతికూజితములు.

సీ. మణితవాచకము లై మనుఁ బావురాపల్కు లనఁగఁ గూకీపల్కు లనఁగ...ఆం. భా. ౨. ౧౭౦.

కూకు. వి. ఆమిక్ష, పాలవిఱుగు.

సీ. ... ఆమిక్షసంజ్ఞ లై యలరుఁ గూకు, పాలవిఱుగు నాఁగ ... ఆం. భా. ౨. ౧౬౨.

జ: కూకులువత్తులగు.

కూకుదుఁడు. సం. వి. అ. పుం. అలంకృతురాలగు కన్యను వరునకు సత్కారపూర్వకముగా దానము సేయువాఁడు.

కూకురుగుండఁగి= కూకురుగుండె. (శ. ర, బ్రౌ, చి. ని.)

కూకురుగుండె. వి. దాత్యూహము, పక్షివిశేషము.

సీ. దాత్యూహసంజ్ఞ లై తనరు గూకురుగుండె నాఁగ...ఆం. భా. ౨. ౯౩.

కూకులువత్తులగు. అ. క్రి. (కూకులు+వత్తులు+అగు). తుత్తునియలగు; చెదరు.

ఉ. క్రమ్మి చతుష్కరిం జనుసు కాలువ లై ప్రవహింప గోమపుం, గుమ్మెలఁ బార్శ్వభూజములు గూకులువత్తులుగా ముఖంబునన్, దుమ్ములు రేఁగ మై మఱచి దున్నుచు ముస్తలఁ దేల్చి కుంజముల్, గొమ్ములఁ జిమ్ముదాని నొక ఘోరవరాహముఁ గాంచి యాత్మలోన్. వేం. పంచ. ౨. ౧౦౫.

ఉ. కుంభిరదప్రహారములఁ గూకులు వత్తులునైన మిన్ను...వేం. పంచ. ౧. ౪౯. (చి.ని.పా.)

ద్వి. గట్టన నిష్ఠలు నిలిపెడుబుషుల, గుట్టు లన్నియును గూకులువత్తు లయ్యె, నిట్టి దుర్దశరాక కేమికారణము. ప్రభులిం. ౧. ౩. ౨౦పా. ౨౦ పం.

క. చిలువదళవాయి లప్పుడు, తలబీకనకాయ లై యథాయథ లై కూకులువత్తులు నై మొనతల, నిలువక శేషాహికడకు నెఱి చెడి పాఱన్. జై. భా. ౬. ౧౦౨.

కూగు. వి. (క. కూగు=కూఁత) కూఁతవేటుదూరము, క్రోసు?

ద్వి. కూగంట నొక్కొక్కకూటంబు గలదు, యోగీంద్రసిద్ధనియుక్తంబు లవియు. పండితా. పర్వ. ౩౭౪పా.

కూచేము. వి. (క. కూచ.) ౧. గుంజ, స్తంభము.

సీ. గండంపుఁగూచముల్ పొందించి కుఱువేళ్లనల వగాఁ గట్టినయట్టిమహిమ. రా. వి. ౩. ౭౧.

౨. కుసి, మంచము మున్నగువానిపట్టెయొక్క సన్ననిచివర, పట్టికాగ్రము.

సీ. పట్టె యంచనఁ దగుఁ బట్టిక కుసి కూచ మనఁ బట్టికాగ్రమై యలరుచుండు. ఆం. భా. ౨. ౯౪.

కూచము. సం. వి. అ. పుం. ౧. కుచము, స్తనము. (కల్ప) ౨. హస్తి, ఏనుఁగు. (కే.ని.)

కూచి[1]. విణ. (క. కూచి.) ౧. విరిసినది, వికసించినది.

గీ. నల్లప్రజపై నరగ దండు వెళ్లఁ దలఁచి, రాజు
వేయించు వెలిగుడారం బనంగఁ, దోఁచెఁ
బాండిమ ప్రాచిఁ దోడ్తోన యందుఁ, గువల
యదళమ్ము లప్పుడు గూచి యయ్యె. సారంగ. ౨. ౧౬౧.

వి=కూచీ. (హిం. కూచ్) దండయాత్ర. (చూ. కూచి చేయు.)

జ: కూచి చేయు.

కూచి[2]. విణ. (త. కూచ్చు) వాఁడియైనది, నిశితము.

ఉ. చూచుతఱి న్మనోభవుఁడు చొచ్చి పరస్పర
వీక్షణంబు లన్, గూచి మెఱుంగుబల్లెలుకుఁ
గోలలపాలయి నొచ్చియుండు నా, హా చన
లేనియూనరపరాత్తజాలం జిగురాకుఁగత్తి చేఁ,
గామట లేక యప్డు నటుక న్దొడఁగె న్వడి నజ్జ
నజ్జగన్. చంద్రా. ౨. ౧౩౯.

వి. వాఁడిమి, శౌర్యము.

శా. జౌనే తార సెబాసు మెచ్చవలె నాహా నీ
గుణం బింకిటన్, వానిం జూచిన నీకు ని
ష్టుఁ గనుఁగొన్న న్వానికిన్ శోకసం, ధా
నం బొందఁగఁ జేసినప్పుడు గదా నాకూచి
లేకున్నచో, నేనే రంభనె యచ్చరల్ వా
గడఁగా నీపేరునం బిల్వవే. కువల. ౪. ౮౭.

కూచి. సం.వి.ఈ.స్త్రీ.౧.కూచిక, తూలిక. (కౌముది) ౨. స్త్రీ. ౩. ఆఁడేనుఁగు. (కే.ని.)

కూచిక. సం.వి.ఆ.స్త్రీ.౧.తూలిక, చిత్తరువు వ్రాయువాగఱ. ౨. తాళపుఁజెవి.

కూచి(చీ)చేయు. అ. క్రి. (√కూచి[1]) దండువెడలు.

వ. ... అపు డుభయపార్శ్వ[illegible]
కొలిచి యున్న చంద్రాదుల విలోకించి వసు
సంతైరండు పాండని పంచి కూచిసేయని
యమించి యంతఃపురంబుఁ బ్రవేశించి ...
చంద్రా. ౩. ౪౨.

సీ. కూచిసేయింపఁగాఁ జూచె నందమొ యేల
వైద్యుఁ డెఱుంగఁడే శార్ఙ్గలతిక, వెలిగుడా
రంబుల నిలిపె నందమొ యేల బాణుఁ డె
ఱుంగఁడే బంధురగద. చంద్ర. ౪. ౧౨౪.

శా. రాచక్రంబున మేలుబంతి యనఁగా రాజి
ల్లునారాజు కూ,చీచేయించి సమంచితాత్త
బలసత్సేనాసమేతంబుగా. రంగా. ౨. ౪౯.

ఇట్లే:-కూచిగావించు.

గీ...కూచిగావింప...రా. వి. ౨. ౬౭

కూచిమతము. వి. సాతాని మతములలో నొకమతము. (బ్రౌ.)

సీ. తసది కూచిమతంబు తమ్ముఁడు బౌద్ధుండు సర్వే
శ్వరమతంబు షడ్ధసునిది. వే.ఖ. ౬౯.

కూచిమారము. వి. పోకిరితనము. (బ్రౌ)

ద్వి. కుటిలకుత్సితములు కూచిమారములు, మటు
మాయతనములు మందుమ్రాఁకులును, నటమ
టంబులును సున్నైన చెద్దములు. ప్రభులిం.
౨. ౪౦ పా. ౭ పం.

కూచిమారుఁడు. సం. వి. అ. పుం. ౧. పురుషజాతులు నాల్గింటిలో నొకజాతివాఁడు.

సీ. మన సీక మందుల మాయల మరగించి కొఱిం
చునాకూచిమారు నొల్ల. కు. సం. ౭. ౧౮౪.

౨. కామశాస్త్రగ్రంథకర్తలలో నొకఁడు.

మ. స్మరవాత్స్యాయనకూచిమారకృతశాస్త్రగ్రం
థసందర్భముల్, పరిశీలించినవాఁడ...నైష.
౨. ౪౬.

కూచీ=కూచి[1]. (చూ. కూచి చేయు)

కూజనము. సం=కూజితము. (వై.ని.)

కూజము. సం. వి. అ. పుం=కూజితము.

కూజా. వి.(హిం.కూజా) పాత్రవిశేషము. (శ.ర)

కూజితము. సం. వి. అ. న. అవ్యక్తధ్వని.

కూటకము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కపటమైనది. ౨. కల్లయైనది, నిజముకానిది. వి. అ. పుం. ౧. సురయను గంధద్రవ్యము. ౨. కలికి, కొప్పు. న.౧. నాఁగటిదుంప, గొడగ, ఏఁడికోల లేనినాఁగలి. ౨. ఫాలము, కఱ్ఱు.

కూటకృత్తు. సం. విణ. (త్) ౧. కపటము పన్నువాఁడు, వంచకుఁడు. ౨. తప్పుపత్త్రము తప్పునాణెము లోనగు నవి కల్పించువాఁడు. వి.త్. పుం. ౧. కాయస్థుఁడు. ౨. శివుఁడు.

కూటఖడ్గము. సం.వి. అ. పుం. లోపలఖడ్గము గల కఱ్ఱ, కఱ్ఱకత్తి.

కూటజము. సం. వి. అ. పుం. కుటజము, కొండమల్లె.

కూటపాకలము. సం. వి. అ. పుం. ఏనుఁగులకు వచ్చెడి ఒకవిధమగు జ్వరము.

శ్లో. అభిహన్తి హన్త కథమేష మాధవం, సుకుమారకాయ మనవగ్రహ స్మరః. అచిరేణ వైకృతవివర్తదారుణః, కలభం కఠోర ఇవ కూటపాకలః. మాలతీ. ౧. ౪౨.

కూటపాలకము. సం. వి. అ. పుం. కుమ్మరి ఆవము. (వాచ)

కూటపాలకుఁడు. సం.వి.అ.పుం. కుమ్మరి. (వాచ)

కూటపాశము. సం.=కూటబంధము.

కూటబంధము. సం. వి. అ. పుం. బోను; వల; గాలము.

కూటమానము. సం.వి.అ.పుం. ౧.తప్పుతూనిక; తప్పుకొలత. ౨. తప్పుమానము. (తప్పుతూనిక త్రాయి, తప్పుమానిక, మొ.)

కూటమి. వి. (√ కూడు^{2} - క. కూటత. కూటం.) ౧. కూడిక, చేరిక; స్నేహము, చెలిమి.

సీ. ఎలమిఁ బాల్యపుయూథికలకు సంతలకూటములకును మఱి విచ్చుమొగ్గ లాదవె. ఆము. ౪. ౧౨౩.

మ. ...ప్రకృతి నచ్ఛంబైనసన్మార్గ మెన్నఁటికిన్ గూటమివంకవచ్చువికృతిన్ మగ్నుండుగా నేర్చునే. మనుచ. ౩. ౨౪. దశా. ౨. ౧౫౫.

౨. స్త్రీపురుషులకలయిక, సంభోగము.

గీ. చంద్రముఖితోడికూటమి జన్మఫలము. విక్ర. ౩. ౪౮.

చ. సరివల పైనకూటమికి సాటికి లేదు గదా తలంపఁగన్. సారంగ. ౩. ౧౫౦.

గీ. కొఱలుఁ గనయుట కూడిక కూటమి కలయిక యనన్ రతి... ఆం. భా. ౨. ౧౭౮.

కూటము. (కూ. కూటాము. అని శ. ర, బ్రౌ). వి. (√కూడు^{2}) ౧. చావడి.

క. ...భూభృ,త్తిలకము వచ్చెన్ హితనృప,కులకముతో భోజనంపుఁగూటంబునకున్. రా. వి. ౨. ౯౬.

క. చని యది వడ్డింపఁగ భో,జనకృత్యము దీర్చి యంత జలబాష్పుఁడు గ్రుం,కిన దానికన్నుసన్నం,గని కూటములో వసించెఁ గంకటిమీఁదన్. శుక. ౨. ౫౨౪.

౨. కొలువుకూటము, సభాభవనము.

క. అలుకుఁడు మృగమదమున ముగ్గులు వెట్టుఁడు గప్పురమునఁ గుంకుమమున గో,డలు పూయుఁడు మణిదామక,ములు గట్టుఁడు పెద్దకూటమున సొంపారన్. భార. ఉద్యో. ౩. ౧౫౨.

౩. కూటమి, స్త్రీపురుషులకలయిక, సంగమము.

క. చని తత్కేళీగేహం,బున నొకమగవాలికూటమునకై కనుగూ,ర్కనియొక్కజారుతో నిం,పునఁ బొదలుచు నుత్తరంపుమూల రమించెన్. శుక. ౩. ౬౧౨.

కూటము. సం. విణ. (అ. ఆ. అ) ౧. మిథ్యాభూతము, అసత్యము, కల్లయైనది; కృత్రిమమైనది. ౨. కపటము గలది. ౩. నిశ్చలము, చలింపనిది. ౪. నిందితము, తుచ్ఛము. ౫. కొమ్ములు విఱిగినది. (పశువు-శే.ని). వి. అ. పుం. న. ౧. కపటము, కైతవము. ౨. అసత్యము, బొంకు. ౩. దంభము, డాబు. ౪. మాయ, గారడము. ౫. పాపము. (శే.ని) ౬. పర్వతశృంగము, కొండకొమ్ము. ౭. (అన్నాదుల) ప్రోగు, రాశి. (ఉదా: అన్నకూటము, అభ్రకూటము, మృత్యుకూటము, మొ.) ౮. కట్టు, ఘాతము. (శే. ని). ౯. లేళ్లు లోనగువానిని పట్టుయంత్రభేదము, బోను. ౧౦. పురద్వారము, గవను. ౧౧. దాగలి. ౧౨. సమ్మెట. ౧౩. ఆకాశము. (శే. ని.) ౧౪. ఒకవిధమగు బాణము. ౧౫. అగ్రము, కొన. ౧౬. పుంజము, సమూహము. సం. భాగ. ౧౧. ౬౩. పుం. ౧. ఇల్లు. ౨. కాసెయులి.

కూటముత్యము. మి. వి. (కూటము + ముత్యము.) కృత్రిమమౌక్తికము, చేతముత్యము. (బ్రౌ- కూటిముత్యము. శ. ర.)

కూటయుద్ధము. సం. వి. అ. న. ౧. వినోదార్థము చేసెడియుద్ధము. ౨. అధర్మయుద్ధము.

కూటశాల్మలి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. ఇ. పుం. కృష్ణశాల్మలి, కొండబూరుగు.

కూటసాక్షి. సం. వి. న. పుం. తప్పుసాక్ష్యము చెప్పువాఁడు.

కూటస్థము. సం. విణ. (అ. ఆ. అ)-కూటమువలె నిర్వికారముగా నుండునది-ఎల్లకాలము పరిణామాదులు లేక యేకరూపముగా నుండునది. వి. అ. న. వ్యాఘ్రనఖమనుగంధద్రవ్యము, పులిగోరు.

కూటస్థుఁడు. సం. వి. అ. పుం. ౧-కూటమందు(=అగ్రమందు) ఉండువాఁడు - వంశమునకు మూలపురుషుఁడు. ౨-కూటమువలె నిర్వికారముగా నుండువాఁడు-పరమాత్మ.

కూటాఖ్యానము. సం. వి. అ. న. ౧. కల్పనాకథ. ౨. అసత్యము చెప్పుట.

కూటాగారము. సం. వి. అ. న. ౧. మేడమీఁది యిల్లు, చంద్రశాల. ౨. క్రీడాగృహము. ౩. కపటగృహము, కల్లయిల్లు. (వాచ.)

కూటాయువు(స్సు). సం. వి. స. పుం. గుగ్గిలపుఁజెట్టు.

కూటార్థభాష. సం. వి. ఆ. స్త్రీ. కల్పనాకథ. (వాచ.)

కూటార్థము. సం. వి. అ. పుం. ౧. లోపల మఱియొకయర్థము గలిగియున్న బాహ్యార్థము. ౨. కల్పితార్థము.

కూటికుప్పలు. వి. బ. (√ కూడు¹) ధాన్యవిశేషము.

వ... ఏఱుమల్లెలు మునిమనోహరాలు వెండిగుండ్లు బొంతమడమలు కూటికుప్పలు కారుసంపెఁగలు ... ప్రబంధ. ౧౧౨.

కూటినీళ్లు. వి. బ. (√కూడు1) పుల్లనీళ్లు, ఆరనాళకము. (శ. ర, బ్రౌ.)

కూటు. వి. ధాన్యము పోయుటకు వెంటితో నేర్పఱచినగాదె, పురి. (శ. ర.)

సీ. ... తగుఁ గుసూలాభిధ గాదె యనంగను గ
రిసె యనఁగఁ. గీ. దద్విశేషసమాఖ్యలు దనరు
మండుఁ, గొట్టు కూటు పాదక కుమి గొట్ట
యనఁగ. ఆం. భా. ౨. ౨౪౦.

కూటువ. వి. (√కూడు²-సం. కూట॰) ౧. గుంపు; ప్రోగు, రాశి.

క. తోఁపలార కొదమజక్కువ, కవలార కడింది
సోయగపుఁదుమ్మెదకూ,టువలార మీరిపు
డు మా,నపలారతనంబుఁ జూచినారే చెపుఁ
డా. అచ్చ. రా. అర. ౬౭.

క. తులువతోలువేల్పుకూటువ, బలితపుఁబెన్మొగు
లుఁజాలుపయ్యెరకుఁ దగన్. నీలా. ౧. ౨౦.

ద్వి. గుగ్గులుతరువులకూటువ లరసి, యగ్గలంబుగ మహిషాక్షి సాధించి. పండితా. పురా. ౧౨౬ పా.

క. వీటీపాటీరాగరు, హాటకతాటంకమణిమయాభరణంబుల్, గూటువలుగ నిడియెద నీకఁ, జోటీ మాటాడి ముద్దు చూపంగదవే. రసిక. ౩. ౭౦.

౨. సాంగత్యము, కూటమి.

(వెన్నెల) వ. ... చుంబనం బిడఁబోయి కెంగేల నదరంట వాటువడుకాముకుల వెలవెలపాటుకూటువం గోటికిఁ బడగ లెత్తి ...మనుచ. ౩. ౨౭.

కూటువలుగొను, కూటువలుగూడు = గుంపులుగూడు.

క. వీటఁ గలచేడె లెల్లను, హాటకమణిఘటితతుంగహర్మ్యాగ్రములం, గూటువలుగొనుచుఁ జూచిరి, పాటించి విశాలవక్షుఁ బద్మదళాక్షున్. భాగ. ౧౦ పూ. ౧౨౪౭.

మ. ...ష్టాదేవతాముఖ్యు లెల్లను మోదంబున నవ్యభూవరుల మ్రోలం గూటువల్గూడి డా, కొని సర్వే మునయస్సురా గ్రహయుతాః కుర్వంతు వామ్మంగళ, మ్మని లగ్నాష్టకము ల్పఠించిరి...రసిక. ౬. ౧౯౭.

కూటువమూఁక. వి. (కూటువ + మూఁక) ప్రోత్సాహపఱచి యక్కడక్కడ వెదకి తెచ్చినపిఱికిబలము.

చ. అడవులఁ గొండలం బడి మహాపద రూపఱి చన్నవారి ని,ప్పుడు గొనివచ్చి గృష్ణుఁ డొక ప్రోవుగఁ గూటువమూఁకఁ గూర్చినం, బోడుతురె పాండునందనులు భూవర యేటికి నింత భీతి...భార. ఉద్యో. ౨. ౨౦౭.

ద్వి. కూటువమూఁకలు పాటి యై కూడఁ, జాటించి తెచ్చినసభలును సభలె. పండితా. వాద. ౧౮౬ పా.

కూటువసరులు. వి. బ. (√కూటువ) ఒకవిధమగుహారము.

ద్వి. కాటుక చెదరి కన్గవనీరు జాఱఁ, గూటువసరులఁ జిక్కువడ హారములు, జమిలిముత్యపు బొట్టు సరి దూలి చెదర. పద్మ. ౩. ౨౧. (బ్రౌ)

కూటువు=కూటువ.

(గుంపు.)

సీ. చవులతోఁ జెంగావపువులతో నసులుఁబొట్టువులతోఁ జిలుకకూటువులతోడ. అచ్చ. రా. అర. ౨౬.

(స్త్రీపురుషులసాంగత్యము)

కళాశాస్త్రము. ౧. ౯.

కూడ. అవ్య. ద్రు. (కూడుధాతువుయొక్క తుమున్నాద్యర్థకరూపము - త. కూడ. క. కూడె.) ౧. సహార్థకము.

క. భీమునిఁ దత్సోదరులను, భూమీశ్వర యిపుడ పట్టి పొరివుచ్చెదను, ద్దామత త్రింగెదఁ గృష్ణుని, తో మిత్రగణంబుతో సుతులతోఁ గూడన్. భార. ద్రో. ౪. ౨౧౧. ఆం. భా. ౩. ౮౦.

౨. సముచ్చయార్థకము.

గీ. తారకాధీశ్వరుండుఁ జింతామణియును, కూడ దుగ్ధాంబునిధిలోనఁ గూడుఁగాక. హర. ౬. ౨౪.

క. మదిరాక్షి యేతత్కథ, కొదవ యగుట తగదు కడమ గూడఁ బలికెద, న్మదమున విని హామ్మని...శుక. ౧. ౨౩౭.

౩. సైతము, ఏనియు, ఐనను.

(క) అపకర్షమునకు.

ఉదా: ఉండ నిల్లు కూడ లేదు. వారు త్రాగుటకు మంచినీళ్లు కూడ నీయరు.

(చ) ఉత్కర్షమునకు.

ఉదా: వాఁడు రాజును గూడ ధిక్కరించినా

టలాడును. జ్ఞానులు స్వర్గభోగమును గూడ రెక్కసేయరు.

కూడఁబడు. అ. క్రి. (కూడన్ + పడు-స్వార్థమున) ౧. కూడు, చేరు.

క. అభిమన్యువివాహమునకుఁ, బ్రభువర్గం బెల్లఁ
గూడఁబడి యుండఁగ నా,సభ నీకై యేఁ
బలికితి...భార. ఉద్యో. ౧. ౮౯.

క. ఇత్తెఱఁగున సభలోపలఁ, దత్తఱమునఁ గూ
డఁబడినదర్పితసామం, తోత్తములలో నవివ
దుఁడు,మత్తద్విపలీల మనసు మండ నిటు ల
నున్. ఉ. హరి. ౫. ౨౭౬.

౨. ముడుఁగఁబాఱు, ముడుఁగు.

గీ. కొన్ని దేశంబు లీఁవచేఁ గూడఁబడియె. కాశీ. ౧. ౧౩౮.

౩. స్వస్థమగు, కుదురుపడు.

వ...తండ్రి యాదాదిమాటకుం జెవి యొగ్గి చెదరినచిత్తంబు కూడంబడ నచ్చెరువడి యుపలక్షించుచు నుండె...దశకు. ౩. ౫౨.

కూడఁబాఱు. అ. క్రి. (కూడన్ + పాఱు-స్వార్థమున) కలిసికొను, ఏకమగు.

ఆ. వారు సంభ్రమించి వడిఁ గాలుదివియలు, గొ
నుచు నులివు మిగులఁ గూడఁబాఱి,నృత్తశా
లఁ జొచ్చిరి... భార. విరా. ౩. ౪. (ప్రాఁత ప్రతి. చి. ని. పా.) ఉద్యో. ౧. ౧౪౨.

కూడఁబెట్టు. స. క్రి. (కూడన్ + పెట్టు-త. కూట్టివై.) ౧. సమావేశముచేయు, ఒకచోఁగూర్చు.

చ. అని తనవంగడం బగుధరాధిపమంత్రిపదాతి
వర్గముం,బనివడి కూడఁబెట్టి...ఉ. హరి. ౩. ౫.

సీ...పజలు, మిసుక నవ్వెంద్రుకయుకుగులదొర
యొల్లనాడెంపుఁబాఱులఁ గూడఁబెట్టి.అచ్చ. రా. బాల. ౫౪.

౨. నిలువచేయు.

క. కట్టక కుడుపక యొఱపలకు [illegible]
డ్రి గూడఁబెట్టినసిరి...విక్ర. ౨. ౧౬౩.

ద్వి...కొలుచులు గూడఁబెట్టు...అ. మ.క. ౧. ౭ పా. ౧౨ పం.

సీ...కుశపవిత్రంబులు గూడఁబెట్టు. హర. ౩. ౩౬.

౩. సంధానముచేయు, కలుపు, తార్చు.

(వేశ్యామాతృవర్ణనము)వ...తగవు గోరియుంబోలెఁ గూడఁబెట్టుచు...కవిక. ౪. ౧౧౩.

కూడముట్టు. స. క్రి. (√కూడు^{2})-తఱిమి-కలిసికొను.

ఆ. ఆత్మజవము నచ్చి హరిణంబు డిగి భీతిఁ, బా
ఱఁ గాల్లు రాక పవనుఁ డసుర, తెగిచి కూడ
ముట్ట నెకిరింతయుటినోరి,గతిక దిగిచి నోరఁ
గఱచుకొనియె. కవిక. ౨. ౧౨౦.

వ. ... హేమాంగదుండు చనినజాడ యరసి యతిత్వరితగతిం జని కూడముట్టిన నాఖిలంబైన యాకలకలం బాలించి...విక్ర. ౬. ౮౭.

కూడలి. వి. (త. కూట్టల్. క. కూడల్.) ౧. నద్యాదులు కలసినచోటు.

సీ. కయ్య కాలువ యనఁ గనుపట్టుఁ గుల్య కూడ
లి యన సంభేవ మలరుచుండు. ఆం.భా. ౧. ౧౬౪.

ద్వి. వినియె నంతయు నట సనియెఁ గూడలికిఁ,
గనియె సద్గురువు సంగయదేవు నచట. బస. ఫు. ౮. ౯౨౩ పం, ౧. ౬౨౨, ౫౭౧ పం.

౨. ఎల్ల, అవధి. (చూ. కూడలిఱాయి.)

జ: కూడలిఱాయి, కూడలివాయి.

కూడలిఱాయి. వి.(కూడలి+ఱాయి)ఎల్లఱాయి, సరిహద్దుఱాయి. (శ. ర.)

కూడలివాయి. వి. (కూడలి+వాయి)రెండుపంచలు కలిసినమూలయం దేర్పఱచిననీటిదారి. (శ. ర.)

కూడిక. వి. (√కూడు^{2}-త. కూడుతై) కూడుట.

(సాందిక.)

క. ...మాఱెటి,పండులసోయగము జక్కవలకూడిక...వెలఁదిగుబ్బల కడఁగుఁ. నీలా. ౨. ౨౪.

(రతి, సంభోగము.)

గీ. కొఱలుఁ గవయుట కూడిక కూటమి కల,యిక యనఁ రతి...ఆం.భా. ౨.౧౭౯.

కూడిమాడు. అ. క్రి. (√కూడు²) కలసిమెలసి యుండు, అనఁగి పెనఁగి యుండు.

గీ. ...మృగేంద్ర, పోతకంబులు నాలక్రేపులు ను గడుపుఁ,గట్టికొని కూడిమాడ వక్కజము చెంది. పా. శకుం. ౨.౪౯.

చ. తలఁపఁగ రాజశేఖరుఁ డతండు తలోదరి సర్వమంగళా, కలితవు నీవు మీఁద లోకగాత్రము కైవడిఁ గూడిమాడుమఁ, జెలఁగుట యొప్పుఁ గాఁ గలుగఁ జెల్లునె నీకు...వసు. ౩.౧౪౭.

సీ. తోడికన్నెలు దానుఁ గూడిమాడి చరించు సురసౌన్నిడలఁ జూచిచూచి...గీ. హృదయపీఠిక నెట్లు ధరింపవాఁడ. రా. చ. ౨. ౩౫.

స. క్రి. కలియు, కూడు.

సీ. కలధన మెల్లఁ బోకడఁ బెట్టి నాస్యకై యొచ్చెమెత్తనియు గ్రజాంఘ. గీ. లేఁడు ధర లోన రతిసేనఁ గూడిమాడి, యున్నపిటులందు...హాంస. ౫. ౧౨౦.

కూడివచ్చు. అ. క్రి. (√కూడు²) లాభము కలుగు, కలిసివచ్చు.

ఉదా:- నాని కావ్యపఠనములో నాలుగువేలు కూడివచ్చినవి.

కూడు¹. వి. జా. (√ కుడుచు-క. త. కూళు) అన్నము, తిండి.

గీ. కుడుచు నెడ నానిపెనువ్రేలు కూటిలోనఁ, దునిసిపడి యున్న...భార. ఆది. ౭. ౨౫౬.

క. పేరు పలలుండు గూడుం,జీరయు నిడి పాకతంబు సేసినఁ జాలుఁ. భార. విరా. ౧. ౨౧౯. ఆం. భా. ౨. ౨౫౭.

సా: కూటికి తక్కువ యైన కులమునకుఁ దక్కువయగునా? కానికూడు తిన్నను కడుపు నిండదు.

కూటిపే(పీ)ద = తిండిలేనిది; తిండిలేనివాఁడు. (ఇది 'పాలపీద' వంటిది.)

సీ. రతుల నేరుపులేని రామ జారయుఁ జోరకుమతి యెలనాఁగ కూటిపేద. గీ. యైనమృగనేత్ర... రతి యొనర్పఁగఁ గొఱగాదు రసికులకును. వి. పు. ౪. ౨౨౦.

చ. పడమర నెట్టునయ్యెడుకుఁ బ్రాశన మొల్లక కూటిపేదలై, బడలిక నూడునచ్చిలుప వ్రగ్గుములఁ...ఆము. ౨. ౪౯.

క. అంతట మగనికి సన్నం, బింత యిడక వండి సట్టి దిల్లను జారో,పాంతములఁ జేర్ప నాతఁడ,నంతవ్యథఁ గూటిపీద యై నెవ్వగలఁ. శుక. ౩. ౩౫౫.

జ: కూటికుప్పలు, కూటినీళ్లు, కూడునీరు.

కూడు². అ. క్రి. (క.త.కూడు) ౧. గుమిగాఁజేరు, సంఘటించు.

వ. ...ఆకస్మాడినపాషండషండంబు తలపంచుకొని పోయిన...ఆము. ౪. ౭౫.

౨. కలిసియుండు.

వ. ...దివ్యాభరణంబులతోడం గూడి పార్వతి సర్వలోకనయనోత్సవకర యయ్యె...హర. ౪. ౭౩.

౩. కలుగు, సంభవించు.

ఉ. ఆరసపాను లై గరిమ నచ్చటఁ ద్రిమ్మరుచున్నవారికిం, జేరవు రోగముల్ చెమట చెందదు మేనులఁ బూతిగంధముఁ,ఘోరజరాదిదోషములుఁ గూడవు...వి.పు. ౩. ౩౦.

సీ. కుహనాకిటికి లక్ష్మికుచకుంభములమీఁదికుంకు

మంబున నుసుల్ కొనంగఁ గూడె. భీమ. ౧. ౩౮.

౪. సమకూడు, లభించు.

చ. బలము లపారముల్ ధరణిభర్తయుఁ బర్యటనంబువంక నాఁ,కలిఁగొనినాఁడు వేగిర మెకావలె భోజన మెట్లు కూడు... వరాహ. ౪. ౧౦౩.

౫. శక్యమగు, సాధ్యమగు.

గీ. వచ్చి యరరనిరోధంబువలనఁ జూచి, కాంతుచేష్ట మొఱంగి చేగడియ విడియఁ, గూడ దత్తఁగ రా దింకఁ గోరివచ్చు, చెనఁటిచుట్టాలచేత బడీత నగుదు. శుక. ౨. ౧౨౭.

మ... సహింపం గూడునే యింద్రజిద్బల మవ్వీరుఁడు సచ్చె నీకు హిత మాపాదించు సౌమిత్రిచేన్. ఉ. రా. ౧. ౧౫౭.

౬. యుక్తమగు, తగు.

పద్మకము. కొడుకుపల్కు విని కూడదు నాక దురాత్ముఁడై, కడఁగి మీకు నపకారము సేసి ధరిత్రి నె,ల్వడఁగఁ బంచెఁ గడుఁ బాపమతిన్ ధృతరాష్ట్రుఁ డె,య్యెడల మర్జునుల నేమఱి నమ్మఁగఁ బోలునే. భార. ఆది. ౬. ౨౨౭.

ఉ. రాజగృహంబుకంటె నభిరామముగా నిలుగట్టఁ గూడ,దు... భార. విరా. ౧. ౧౨౩.

క... కూడునె యిల్లాలి నన్నుఁ గొట్టం దిట్టన్. వేం. పంచ. ౪. ౪౨౯.

౭. చాలు, సమర్థమగు.

వ... గుట్టు చెడి యిట్టట్టు మెదలం గూడక తట్టిం బడినపులుఁగులగతిఁ గొట్టుమిట్టాడి ... కృష్ణ. ౩. ౩౭.

వ... నిప్పు ద్రొక్కినచందంబున మిట్టిపడి... ఇట్టట్టు తరలి పోఁ గూడక యావ ద్రావిడవాని గతి వారటించుచున్న... సారంగ. ౩. ౨౯.

౮. సంబంధించు.

ఉదా: అది నలుగురతోఁ గూడినపని గాని యొకనిపని గాదు. ఇది పెద్దవారితోఁ గూడినవ్యవహారము.

స. క్రి. ౧. పొందు, చెందు.

క. వాడక వ్రాలక తెవులులఁ, గూడక తగ నల్లగెలలు కొని నవకము లై, చూడఁగ భద్రము లగుచును, వీడెన్ సస్యంబు లిడుమ వీడెం బ్రజకున్. భాగ. ౧౧ పూ. ౭౫౭.

చ... నేఁడు నా,సుకృతుల మెల్లఁ బావనతఁ గూడె నిజం బని కౌఁగిలించినన్. జై. భా. ౮. ౧౩౧. ఆం. భా. ౩. ౧౧౯.

౨. కలుపు, సంకలితము చేయు.

సీ. లఘువుల క్రింది వెల్లను గూడి వెండియు నొక్కటి గలుపుక యుగ్గళింప. గీ. నైనసంఖ్య వృత్తము... అప్ప. ౪. ౧౪౯.

ఉదా: ఈమూఁడంకెలను కూడి మొత్తము చెప్పు.

స. క్రి. అ. క్రి. ౧. చేరు; కలియు.

గీ. త్రుంకఁ బాలసహస్రాంశుఁ గూడ లేక, వెనుకఁ జిక్కినజరదంశువితతి వోలె. నైష. ౨. ౪౦.

మ. మరునాలారుశరంబులం దొరఁగుకమ్మందేనెతోఁ గూడి య,య్యరవిందాక్షికిఁ బక్షిపుంగవగవీహైయంగవీనంబు ని,ర్ఝరహర్షంబు నొనర్చె మున్ను రుచిసౌరభ్యంబులం బిమ్మటన్, మఱియం ద్రోయుచు నించె నెమ్మనమునన్ మూర్ఛాఖ్యముచ్ఛాయమున్. నైష. ౨. ౯౯.

౨. రమించు, సంభోగించు.

క... లోపాముద్రం, జూచి మునీంద్రుఁడు మన్మథ,గోచరుఁడై దానిఁ బ్రీతిఁ గూడఁగఁ దివిరెన్. భార. అర. ౨. ౩౩౧.

గీ. పిడుతలో నాయకుఁడు దాఁచిపెట్టినట్టి, మూఁడ లర్పించి వానితోఁ గూడి మెలఁగె. కుక. ౩. ౧౩౧.

జ: కూటమి, కూటము, కూటువ, కూటువమూఁక, కూటువసరులు, కూటువు, కూడ, కూడఁబడు, కూడఁబాఱు, కూడఁబెట్టు, కూడముట్టు, కూడిక, కూడిమాడు, కూడివచ్చు, కూడుకొను, కూడుదల, కూరిచి, కూరిమి, కూరిమికత్తియ, కూరిమికాఁడు, కూరుచు, కూరుచుండఁబడు, కూరుచుండఁబెట్టు, కూరుచుండు, కూరుచుకొను, కూరుచుకోలు, కూరుపరి, కూరుపు, కూర్పించు.

కూడుకొ(ఁగొ)ను=కూడు.

స. క్రి. (కూడు, చేరు; స్నేహితునిగాఁ జేసికొను.)

వ...అనిలనందనుం డొక్కమడువున మధురశిశిరజలంబులఁ బానంబుసేసి యుల్లసిల్లి యాద్రుపదపుత్రుం గూడుకొనియె...భార. భీష్మ. ౨. ౩౭౩. ద్వా. ౧. ౧౬౬.

గీ...నిహీనులఁ గూడుకొంట,వ్యసనియై యుంట చల ముంట వలదు పతికి. ఆము. ర. ౨౫౨.
(రమించు)

ఆ. అతని కేమి కొఱఁత పతిహితంబునఁ బ్రాణ, మిచ్చినాఁడు దివికి నేఁగినాఁడు, రమణుఁడగుచు నచట రంభాదిసతులఁ గూ,డుకొను సతమున్న నన్నుఁగూడ ననుపు. ద్వా. ౧౧. ౧౫౧.

కూడుదల. వి. (√కూడు2-క. కూడువళె. త.కూడుదల్.) లాభము.

క. వేడు కలర భూదేవికిఁ, బ్రోదాకారంబుఁ జూపి పులికినుహారికిం, గ్రొదాచల మొప్పిన చోఁ, గూడుదలయ గాదె యటకుఁ గొని చో మ్మింకనే. వేం. మా. ౧. ౬౮.

కూడునీరు. వి. (√కూడు1) గంజి.శుక. ౩.౧౦౩.

కూడ్యము. సం=కుడ్యము.

కూణి. సం. విశే. (ఇ) కుణి, ఈడవోయినచేతులవాఁడు.

కూణిక. సం. వి. ఆ. స్త్రీ. వీణకొరడ. (వై.ని.)

కూణితము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. మూయఁబడినది. ౨. ముడువఁబడినది.

కూణితేక్షణము. సం. వి. అ. పుం-మూయఁబడిన కన్నులు గలది-శ్యేనము, డేగ.

కూదరుఁడు. సం. వి. అ. పుం-కుత్సితజన్మము గలవాఁడు-జాతివిశేషము. (ముట్టుత యగు బ్రాహ్మణస్త్రీకి మొదటిదినమున ఋషిసంగమమువలనఁ బుట్టినవాఁడు-కల్ప.)

కూద్దాలము. సం. వి. అ. పుం. కుద్దాలవృక్షము, కాంచనము.

కూన1=కున్న. వి. (చూ. కొంచెము-సం. కుణకః.)

౧. పశుపక్ష్యాదుల శిశువు; శిశువు.

గీ. సిసు వనఁగను బిల్ల నా నిసుఁగనంగఁ, గూనయనఁ గందు నాఁగను గొడమ యనఁగఁ, డింభగర్భకములుగాను దెలియవలయు, నాపచారిక మన్యాఖ్య లౌట శర్వ. ఆం. భా. ౨. ౯౯.

ద్వి. ...పులులను వాని,కూనలకును జన్నుఁగుడిపెదు రెల్లు. ద్వి. హరిశ్చ. పూ. ౭౪౩ పం.

సీ. పందిపెంటికి నైదు పదియుఁ గూనల నిచ్చి ... సిలా. ౧. ౧౧౧.

ద్వి. గట్టిగా భాగ్యంబు గలవధూమణికిఁ, బుట్టకనా కేల పుట్టితి కూన. ద్వి. హరిశ్చ. ఉ. ౧౭౩౬ పం.

క. కూనలఁ గానలకుఁ బసుపుకొన నేరుతునే. అచ్చ. రా. బాల. ౧౦౨.

క...తొలఁగి పోవ రాదా యెట కే,నో కూన... కళా. ౩. ౯౬. వాసిష్ఠ. ౨. ౧౨౦.

విశే. చిన్నది, లేఁతది.

నెలకూన=బాలచంద్రుఁడు.

గీ. పగడ మిగురాకు నిలఁజట్టుఁ బసఁటులఁ గరి, కుంభములఁ గమ్మి నెల నెలకూనఁ గపుర,ము

బ్జముల మీల మొగులుఁ గాలాహిఁ బసిఁడి,
సంపెఁగలఁ గూర్చి నలువ నిర్మింపఁబోలు. వసు. ౨. ౩౩.

లతకూన=౧. లేఁడీఁగ.

సీ. కనుఁగొంటి లతకూన నని డాయుఁ గాకున్న
నభినవతరలతాప్తిఁ దెలుపు. వసు. ౩. ౮౨.

(మూఁడవయర్థమునకును నిదియే యుదాహరణము)

౨. తీఁగ.

గీ. తీఁగ తీఁగియ లతకూన తీఁగె యనఁగఁ, దనరు
లతపేరు... సాం.ని. స్థా. ౫౮.

౩. కన్నెపడుచు.

జ: కూనగుంత, కూనరాగము, కూనలమ్మ, కూనలమ్మచీర.

కూన². వి. కంటిలో పెరుఁగుదుర్మాంసవిశేషము.

(వ్యవ) వానిరెండుకన్నులలోను కూనలు పెరిఁగినవి.

కూనగుంత. వి. (√ కూన¹) మీటమొదలు అనెడుపల్లము. (శ. ర.)

గీ. మ్రాను మీటుగ నెగయ గోమాయు వప్పు, డే
కతాళ ప్రమాణ మల్లెగసి కూన, గుంతలోఁ
బడి గ్రుడ్లు వెల్కుఱుక నాల్కఁ, నదుము గఱచుక
యఱచుచు బెడిసి మడిసె. హంస. ౧. ౧౯౩.

కూనరాగము. వి. (√కూన1) లోలోపల మెల్లఁగా పాడుకొను రాగము.

(వ్యవ) కూనరాగము తీయలేనిమగవాఁడును కుదుములు వండలేనియాఁడుదియును ఉండరు.

కూనలమ్మ. వి. (కూన¹లు+అమ్మ=సంతతి నిచ్చుదేవత.) ఒకానొకగ్రామదేవత. (చూ. కూనలమ్మచీర.)

కూనలమ్మచీర. వి. (కూనలమ్మ+చీర) కూనలమ్మకు ఇష్టమైనచీర, గళ్లు గలఒకవిధమగుచీర.

గీ. ... కుఱుమాపుకూనలమ్మ, చీర కుడిపైఁటలో
వలిసిస్తుఱవిక, యొసఁగఁ జరియించు నిట్టు ల
య్యామ్మెలాఁడి. శుక. ౨. ౪౧౧.

ఇట్లే:- కూనలమ్మపటము.

సీ. క్రొత్తకమ్ములతోడి కూనలమ్మపటంబుఁ గటివి
ప్పంగా రెండు కట్లు కట్టి. వైజ. ౩. ౧౦౦.

కూపకచ్ఛపము. సం=కూపకూర్మము.

కూపకము. సం.వి.అ. పుం. ౧. చెలమ. ౨. గుంత; పిఁదిమీఁదిగుంత, కుకుందరము. (హేమ. ని.) ౩. తెరచాఁపకొయ్య. ౪. చితి, శవమును దహనము చేయుటకు పేర్చినకట్టెలప్రోగు. ౫. నూనెసిద్ద.

కూపకూర్మము. సం. వి. అ. పుం. ౧. నూతిలోని తాఁబేలు. ౨- నూతిలోని తాఁబేలు తా నుండు నూయి తప్ప ఇతర ప్రపంచ మెఱుఁగనట్లు తా నుండుతావు తప్ప ఇతర ప్రపంచము నెఱుఁగనివాఁడు-అల్పవిషయాభిజ్ఞుఁడు. (వాచ.)

కూపమండూకము. సం.వి.అ.పుం. ౧. నూతిలోని కప్ప. ౨- నూతిలోని కప్ప తా నుండు నూయి తప్ప ఇతర ప్రపంచ మెఱుఁగనట్లు తా నుండు తావు తప్ప ఇతర ప్రపంచము నెఱుఁగనివాఁడు-అల్పవిషయాభిజ్ఞుఁడు.

కూపము. సం.వి. అ. పుం. ౧. నూయి. ౨. గుంట. ౩. గుణవృక్షకము, ఓడతెరచాఁపకొయ్య. ౪. దానము చేయుటకు నలంకరించినకన్య, పెండ్లికూఁతురు. (కే. ని, వై. ని.)

కూపయంత్రఘటి. సం. వి. ఈ. స్త్రీ. గిరకకు సంబంధించిన చేఁద, కుండ, బొక్కెన, మొ.

కూపయంత్రఘటిక. సం. వి. ఆ. స్త్రీ=కూపయంత్రఘటి.

కూపయంత్రఘటికాన్యాయము. సం. వి. అ. పుం. న్యాయవిశేషము. (చూ. న్యాయము.)

కూపయంత్రము. సం. వి. అ. న. నూతిగిరక ఏతము, మోట.

కూపాం(గ)కము. సం. వి. అ. పుం. రోమాంచము, గగురు. (వాచ)

కూపా(వా)రము. సం. వి. అ. పుం. సముద్రము. (కల్ప.)

కూపి. సం. వి. ఈ. స్త్రీ. ౧. పాత్రవిశేషము, కుప్పె. (కల్ప.) ౨. అల్పకూపము. (కే. ని.)

కూపిక. సం. వి. ఆ. స్త్రీ. జలమధ్యస్థితశిల. (మే. ని.)

కూపెట్టు. అ. క్రి. (కూ + పెట్టు) ౧. (భయదుఃఖాదులచే) అఱచు.

క. తాపించె ధనదువదనముఁ, గూపెట్టఁగఁ గాలకంఠుకొడు కుత్తుగవే, దీపాషాణాంచలమున ...కాశీ. ౭. ౯౦.

శా. కూపెట్టంగ మహీసుపర్వుల మొసల్ గోసెంబరస్త్రీరతిం, బ్రాపించెన్... నీపితామహుఁడు...వరాహ. ౨. ౯౮.

౨. మొఱపెట్టు.

క...విపన్నుల్, కూపెట్టిన విని తీర్పను... ఆము. ౪. ౨౦౪.

క. చుట్టాలకుఁ దెల్పుదు మదిఁ, దొట్టినకినుకం దలార్లతోఁ జెప్పుదుఁ గూ, పెట్టుదు దొరముందర ననుఁ, బట్టకు మని పఱవ నతఁడు బసువగుభీతిన్. శుక. ౧. ౪౫౨.

స. క్రి. ౧. (బిగ్గరగా) పిలుచు.

క. తలుపు సడలింపు మనుచుం, గులభామను మాంత్రికుండు కూపెట్టినచోఁ, దలఁకెడివ్యాపారిమన, శ్చలనము పోవీఁపుఁ జఱచి సంభ్రమ మొదవన్. హంస. ౩. ౧౦౫.

౨. (స్తుత్యాదులు బిగ్గరగా) చేయు.

ఉ...పద్మజుఁ గూర్చి యేఁగి కూ, పెట్టిరి హస్తముల్ మొగిచి పెద్దయెలుంగునఁ దద్గుణస్తుతుల్. హర. ౩. ౧౧.

కూప్యము. సం. విణ. (అ. ఆ. అ.) నూతియందలిది; నూతిలో పుట్టినది. వి. అ. పుం. పాంసులవణము.

కూబరము. సం. విణ. (అ. ఆ. అ.) రమ్యము, సుందరము. వి. అ. పుం. న. ౧. యుగంధరము, నొగ. ౨. గంత్రి. కంబలావృతరథము. (వై. ని, కే. ని.)

కూబరి. సం. వి. న్. పుం. రథము; బండి. ఈ. స్త్రీ. కంబలావృతరథము. (హలా. ని.)

కూమము. సం. వి. అ. న. కొలను, సరస్సు.

కూయి=కుయి, కుయ్యి, కూ. వి. (√కూయు). ౧. కూఁత, అఱపు.

ఉ. కూయఱఁ జంపి యేనుఁగులకొమ్ములు నెమ్ములు గొంచు...కు. సం. ౬. ౬౮౨. (కూయఱన్=కూఁత రాకుండునట్లు.)

౨. మొఱ, ఆర్తధ్వని.

గీ. మమ్ము రక్షింపు మని పలుమాఱుఁ గూయి, నాఁడుకూయి వీతెంచిన నానరవరుఁ, డోడకోడకుఁ డేనుండ నొకఁడు మిమ్ము, నకట యన్యాయవృత్తిమై నలఁపఁగలఁడె. మార్క. ౧. ౧౪౬. ఆం. భా. ౧. ౧౧౫.

౩. ఆర్తిసందేశము, భయవార్త.

వ... నేఁడు కౌరవులు పసులం బట్టిరని కూయి వచ్చిన...భార. విరా. ౪. ౨౭.

ఉ. ఇక్కడఁ గూయి చెప్పుటకు నెంతయు దూరపుఁజొప్పు మార్చి పో, నిక్కడ వైపు నట్టడవి యిక్కడఁ జేరువ నూరుపల్లె లే, దు... కాశీ. ౪. ౬౬.

విణ. రక్షకము, కుయి.

చ. అసమున మీఁదెఱుంగక మహోగ్రహవృత్తిఁ గడంగి చెచ్చెరం, బసులకుఁ గూయిగాఁ జనియెఁ బాపఁడు ... భార. విరా. ౫. ౨౩౪.

కూయివచ్చినవారు = ఆర్తిసందేశమును దెచ్చినవారు.

వ. అక్కుమారపుంగవుం డెక్కడెక్కడ యు

... ని యక్కూయి వచ్చినవారు తెరువుపెట్టనతి త్వరితంబుగ నరిగె...హరి. పూ. ౬. ౨౯.

కూయిడు. అ. క్రి. (కూ + ఇడు)-భయదుఃఖాదులచే-అఱచు; మొఱపెట్టు.

క. ఆయెడ సఖు లాకఁ డొక్కఁడు, కూయిడి జతగూడ కడసి గునుకుపరువులం, బోయిరి చెంగటియూరుల, కాయూరవ్యూఁడు హిరణ్యుఁడ ట్లిగిరితోన్. హంస. ౪. ౨౨౨.

ఉ...జయ, శ్రీకమనీయ హార రఘువరేణ్య త్రిలోకశరణ్య నాయెడన్, నీకుఁ బరాకు సేయఁ దగునే యని యాపికవాణి కూయిడన్. చం. రా. ౫. ౬౧.

ఉ. కూయిడఁ జొచ్చె మన్మథునకుం గలకంఠమదాళిదంపతుల్, కో యని...రామా. ౧. ౧౯౬.

కూయు. అ. క్రి. (క. కూగు. త. కూవు.) ౧. అఱచు.

చ. తెరువరు లైనయట్టిపరదేశమహీసురు లర్థవాంఛఁ దత్పురమున కేఁగుదేర వెడదోస్యములం బచరించి వారు ని,ర్భరగతి నోడఁ గూయుఁ దమబాపఁడె గెల్చె నటంచుఁ గాఁపుల,చ్చెరువడ నాదుకంటికి దిసింతురె వీరని యాతఁ డుబ్బునన్. శుక. ౨. ౪౩౭.

క. మూసె నభోమణి నక్కలు, గూసెన్...భార. విరా. ౪. ౭౮.

గీ. కొక్కరోకో యటంచును గోళ్లు గూసె. హర. ౬. ౧౩౬.

సా: కూసెడుగాడిద వచ్చి మేసెడు గాడిదను చెఱచినది.

౨. మొఱపెట్టు.

గీ. తలలు దఱిగి పూజించినదర్పలీల, సెసఁగువీరుఁడు నీశైల మెత్తఁబోయి, బాహు లిఱుకంగఁ దాల్మిని బాసి కూసె. హరి. ఉ. ౮. ౯. హంస. ౩. ౧౪౪.

౩. వదరు, ప్రేలు.

గీ. సూనృతము కాని వాలుక[illegible] యకాగ్రణి దబ్బఱ ల్గూయ సాగె. నిరం. ౪. ౮౬.

(వ్యవ) ఇప్పుడు కూసినకూఁతలు మరలఁ గూయుము.

జ: కూఁత, కూఁతకైదువు, కూఁతనేల, కూఁతపట్టు, కూఁతపట్టునేల, కూఁతవేటుమేర.

కూర. వి. (త. కఱి.) ౧. తోఁటకూర వంకాయ మొదలగు అపక్వశాకపదార్థము. (దీని భేదములు:- ఆకుఁగూరలు, పూవుఁగూరలు, కాయకూరలు, దుంపకూరలు.)

సీ. ఆకు పువ్వును గాయ లాదిగా నివి యెల్లఁ గూర యంచనఁగను మీఱుచుండు. ఆం. భా. ౨. ౮౬.

ఉ...కూరగాయలుం, గోయుచు...కు. సం. ౮. ౮౮౨.

గీ. కూరగాయ కట్టియ విల్చికొనఁగ వలసి, యునికి...హరి. పూ. ౮. ౫. జై. భా. ౪. ౯౮.

౨. వండినశాకము, పక్వశాకము.

మ...కూరలు చల్లనారవె మహాత్మా యోగిచూడామణీ. హర. ౨. ౧౩౧.

చ...ఓరి మనుజాధమ నిచ్చలుఁ దెచ్చువంటకం, బును నులివేఁడికూరలు నపూపములున్ గొని రా కహంకృతిన్. విక్ర. ౫. ౨౧౯.

కూటికూరకు చంద్రహాసము పూనుట=అల్పకార్యముకై యధికసాధన ముపయోగించుట.

గీ. ఒండు విలు పూని యతిదర్ప మొలయ నగ్ర, జన్ముఁ గని కూటికూరకుఁ జంద్రహాస, మలవుమైఁ బూనఁబడె నంచు నళనికల్ప, మగుశరం బేసి యార్చె నయ్యసురవరుఁడు. రుక్మా. ౫. ౨౮.

కూరాకుచేయు=వధించు, చంపు.

గీ. పులులఁ బట్టలుచీరి దుప్పులను శేళ్ల, నేకలమ్ములఁ గ్రుమ్మి కూరాకుసేసి, యమరఁ జమరులఁ బట్టి పాలార్తు మిపుడు, సామి చూడుము నీ [illegible]పనుచు. సారంగ. ౧. ౯౦.

కూరాకైయుడుకు=కూరాకువలె నుడుకు, తపించు.

క. ఈరీతిఁ గడుపునొప్పిం, గూరాకైయుడికి
గోడు గుడుముచు శుండా, లారి యొకనాఁడు
నిజగ, త్కారససంఘటకు ఘటకుఁ గనుఁగొని
పలికెన్. వేం. పంచ. ౪. ౫౬౦.

జ: కూరపసుపు.

కూరట. వి. పొరలుట. (శ. ర, బ్రా.)

కూరపసుపు. వి. (√ కూర) కూరలలోఁ జేర్చెడు పసుపు. (శ. ర.)

కూరము. సం. వి. అ. పుం. న. అన్నము.

కూరముక్కు. వి. మత్స్యవిశేషము. హంస. ౪. ౧౮౭.

కూరాడు. వి. జా. ధాన్యామ్లము, కలి, పులియఁ బెట్టినకడుఁగునీరు.

సీ. కూరాడు కలి నాఁగ మీఱు ధాన్యామ్లము...
ఆం. భా. ౨. ౨౫౦.

గీ. తేరు లన్నియుఁ గూరాటితేరులుగను, గుఱ్ఱ
ముల నెల్లఁ గావేరిగుఱ్ఱములుగ, నేనుఁగుల
నెల్ల వెడయూపుటేనుఁగులుగ, దళము లన్ని
యు మఱి హారదళము గాఁగ.

వ. ఇట్లు సహాయింపం జూచి బలంబుపైకుఱికి
... మొ. రా. సుం. ౧౭౪, ౧౭౫.

కూరిచి(ర్చి)=గుఱిచి, గుఱించి. అవ్య. ('కూరుచు' ధాతువునకు క్త్వార్థకరూపము. ఇది ద్వితీయావిభక్తిపై చేరియుండును.) గుఱించి, ఉద్దేశించి.

క. వనజాక్షుఁ గూర్చి జన్నము, లొనరించిన
సుగతి గలుగు...దశా. ౩. ౧౭౮.

క. అమ్మనుచ పలుఁ గూరచి, యమ్మా భువి నాఁట
దానవైన న్నీవే, యమ్మహితసాహసము నా,
కిమ్మా నాకోర్కు లెల్ల నీడేఱుటకున్. శుక.
౩. ౫౯౩.

(ఈక్రింది ప్రయోగమునందు వ్యవహితముగాఁ గూడఁ గానిపించుచున్నది.)

క. జనవినుతముగాఁ బెక్కుస, వనములు దనుఁ
దాన కూర్చి వైదికయుక్తిం, బొనరించుచు
ననురాగము, మనమునఁ దఘకొత్తదైత్యమర్ద
నుఁ డెలమిన్. భాగ. ౧౦. ఉ. ౧౩౨౦.

కూరిమి(ర్మి). (√కూర్మి-క. కూర్మె.) ౧. ప్రేమ, స్నేహము; వాత్సల్యము.

సీ. నెయ్యము నెయ్యమి నెమ్మి నేస్తము నెనరె
లమి మే ల్కూరిమి చెలిమి యరితి. గీ...
అనఁ బ్రేమ దోఁచును...ఆం. భా. ౧.
౧౩౬.

క. కూరిమి గలదినములలో, నేరము లెన్నఁడు
ను గలుగ నేరవు మఱి యా, కూరిమి విరసం
బైనను, నేరములే తోఁచుచుండు...సు. శ.
౩౮.

ఆ. బుజ్జగించి కూర్మి పొంపిరివోవఁగ, హితమితో
క్తిఁ బుత్రి కిట్టు లనియె. హర. ౪. ౫.

౨. స్త్రీకి పురుషునిమీఁదఁ గాని పురుషునకు స్త్రీ మీఁదఁ గాని యుండు ననురాగము, వలపు.

క. వారిజలోచన నీపైఁ, గూరిమి గలమగని వె
దకికొను మొకు ననఁడే. భార. ఉద్యో. ౧.
౩౫౦.

విణ. కూరిమి గలది, ప్రియము.

గీ. కూర్మియనుజన్మహృదయంబుకోర్కి యెఱిఁగి.
కాశీ. ౧. ౧౨.

ఉ. ... మా, యమ్మ భవాని సంయమికులాగ్రణి
కూరిమిబిడ్డ నిచ్చె రా, పొమ్మన వచ్చితిన్
...రాజ. చ. ౨. ౯౫.

కూరిమి(ర్మి) కత్తియ(త్తె). విణ. (√కూరిమి) కూర్మి గలది.

క. అటువంటికూర్మికత్తియ, కుటిలాలక నెడప
నేమొకో యది విధిసం, ఘటనము గావలె...
[illegible] ౬౫.

http://telugutthesis.com

కూరిమి(ర్మి)కాఁడు. విణ. (√ కూరిమి) కూర్మి గలవాఁడు.

(ప్రియుఁడు)

చ. అడుగుల నంటి యూరువుల నాని నితంబము లంది నాభినిం, బుడికి వళుల్ స్పృశించి కుచముల్ వడి ముట్టి సరోవతంస మా,ప్పడఁతు లఁ గూర్మికానివలె బంధురకంకణకర్ణికావళిం,దడవుము నిల్పి కైకొనియెఁ దన్మయతం బ్రతిబంధనైపుణిన్. కృ. శకుం. ౨. ౧౬౭.

కూరు¹. అ. క్రి. ౧. కలుగు.

క. ...శోకము,గూరన్ గద్గదిక నెలుఁగు గుత్తుకఁ దగులన్. భార. భీష్మ. ౨. ౩౬౪.

క. ...వగ మనమునఁ గూర... నిర్వ. ౩. ౧౦౪.

౨. మునుఁగు, నిమగ్నమగు.

ఉ. దారుణపాశబంధనవిధానములన్ నరకార్ణవంబులోఁ, గూరిననన్ను నేఁడు పెడకుండ నొనర్చనపుణ్యమూర్తులన్. భాగ. ౬.౧౪౨.

౩. క్రుంగు, అడఁగు

క. ఓరమణి యిట్టు లేటికి,హారమణీభూష లిడక యసురుసు రనుచున్, దీఱనిచింతాభరమునఁ, గూరెద వి త్తెఱఁగు పేరుకొనుమా తెలియన్. ప్రబంధ. ౭౩౩.

౪. చొచ్చు, తూఱు.

సీ. ఎమ్ములఁ గూరి మూత్రమ్ములలో నూరి ప్రేవులలో నక్కి మావిఁ జిక్కి గీ. తల్లిగర్భంబులోఁ బ్రాణి తల్లడిల్లు. శివధ. ౫. ౧౨.

ఉ. ...కడు నొప్పెడు మేనులు వాఁడికైదువుల్, గూరఁగ నాటినం బుడమిఁ గూలుట కక్కట యోర్వ వచ్చునే. భార. ఉద్యో. ౩. ౨౬౭.

స. క్రి. ౧. పొందు.

చ. ...కైకొను మన్న నతండు ప్రీతి నె,క్కొన భుజియించి వెండియును గూరఁడ తృప్తి... భార. అశ్వ. ౪. ౨౩౩.

క. ...కుజనులు వృద్ధిం,గూరుదురు సాధుజనులకు, దారుణదుర్దశలు పొందు... హరి. ఉ. ౯. ౩౯.

౨. (మందు మొదలగువానిని) గట్టించు, దిట్టముగా నొక్కు; క్రుక్కు.

ఉదా: పిరంగిలో మందు కూరినారు. తల్లి బిడ్డకు కూరికూరి అన్నము పెట్టినది.

జ: కూరుకొను.

కూరు²=కూరుకు. అ. క్రి. నిద్రించు

లయగ్రాహి. ...కా,శ్మగకృతసేతువులదారిఁ జనుచో నచటఁ గూరుకలహంస లగడై కొదలు సేయున్. వసు. ౨. ౨౨.

కూరుమొన=నిద్రించుసేన.

గీ. కూరుమొన పెట్టినట్టులు గొంద నుజ్జ్వ,లాయుధములు గంకటములు నమర నున్నఁ, జూచి చావనివా రని చూడు చేర, నరుగకున్నవి కంకగృధ్రాదు లలికి. భార. స్త్రీ. ౨. ౨౦. (క్రూరమొన=వాఁడియైనమొన అని శ. ర.-'కూరుకుచునున్నయట్టులు' అని కరాల,భా.ల. వ్యా.పా.)

జ: కూరుకు, కూరుకుపాటు, కూర్కువాఁడు.

కూరుకు(ర్కు)=కూరు². అ. క్రి. ౧. నిద్రించు; కునుకు, కాంతిమాంద్యము నొందు.

మ. అదె నాబిడ్డలఁ బట్టి దొంగలు మహాహంకారులై కొంచు ను,న్మదులై పోయెద రడ్డపాటునకు సామర్థ్యంబునన్ హీనుఁడై, కడలం డీమగపంద కూరుకుగతిం గన్మూసి గుర్వెట్టుచున్. భాగ. ౯. ౪౦౫.

చ. కుడుచుచుఁ బవ్వళించుచును గూర్కుచు మేల్కనుచున్ రమించుచున్, బడుచును లేచుచు న్నరుఁడు భావమునం దవిముక్తిసీమ సం,గడిఁ బ్రవహించు శ్రీగగనగంగఁ దలంచి త్యజించుఁ బాపముల్. కాశీ. ౫. ౪౦.

ఉ. ...ఘృత మతిమాత్ర వోసినం, గూరికిగూర్కు యాత్మణము గొబ్బున మండినదీపమో యనన్. నైష. ౩. ౧౧౬. (శ. ర. పా.)

౨. మూఁతపడు; నిమీలితమగు.

గీ. ఆదిగర్భేశ్వరుం డైనయవ్విభునకు, గ్రాను వడి మేను బహుతరగ్లాని నొంది, కన్ను గూర్కెడునంత వగ్గహనభాగ, మేలుచేతా ళుఁ డలిదుర్నిరీక్షుఁ డగుచు. శుక. ౧. ౧౯౦.

వి. నిద్ర.

క. కంటికిఁ గూరుకు రాదాఁ, కంటికిఁ దుది లేదు చిక్కకరయె యెట్లుందు౯. శుక. ౩. ౪౧౧.

సీ. నగఘర్షకండూయనము సౌఖ్యమునఁ గూర్కు వట్టుకూర్మము గుఱుపెట్టె ననఁగ. వరాహ. ౮. ౬౧. ఆం. భా. ౧. ౧౪౧.

కూరుకి(ర్కి)డు=కన్నుమూఁతవేయు.

చ. వనిఁ జరియించి యిచ్చటికి వచ్చి ముదంబునఁ బువ్వుసెజ్జ నిం, పున శయనించి యుండు తటిఁ బొందుగఁ గూర్కిడినంతలో వల౯.

చ. ఒకకలఁ గంటి...బిల్హ. ౨. ౩౬, ౩౮.

కూరుకు(ర్కు)పాటు. వి. (√ కూరు²) కునికిపాటు, తంద్ర.

సీ. శత్రులఁ దలయూఁచి జంకించుటలు మాని కూర్కుపాటులఁ దూఁగి కూరువారు. వరాహ. ౧౧. ౧౨౬.

కూరుకొ(ర్కొ)ను. అ. క్రి. (√కూరు¹-స్వార్థమున 'కొను'-త. కూఱుకొళ్.) ౧. కలుగు.

మ...కూర్కుల్ కూర్కొనె౯ గంట వె,ల్వలఁబాఱె౯ ముఖచంద్రమండలము పా ల్పె౯ నోరు మృద్గంధగం,ధిలమై కోసలకన్యకు౯...రామా. ౩. ౯౩.

౨. దిగఁబడు, దించుకొని పోవు.

ఉదా: వానికాలు ఇసుకలో కూరుకొని పోయినది. బండిచక్రములు ఊబిలో కూరుకొని పోయినవి.

స. క్రి. క్రుక్కు.

సీ. ఏగురార్గుకచల్లు లెలమిఁ [illegible] కూర్కొని కూర్కొని కుడుచు నొక్కఁడు... భాగ. ౧౦ పూ. ౪౯౬.

ఉ...శకుంతలాధరపుటామృతపూరము లూర్పు పుచ్చకేఁ, గుత్తుకబంటిగాఁ గడఁగి కూర్కొని కూర్కొని త్రావకుండిన౯. పి. శకుం. ౩. ౧౬౪.

సీ...ఏను శంతనుసుతుండు, గురుఁడును విదురుండుఁ గూర్కొని కూర్కొని చెవులఁ బోయమె సవిశేషకార్య. గీ. వచనములు...భార. స్త్రీ. ౧. ౧౪౨.

కూరుచే(ర్చే). స. క్రి. (√కూడు²) ౧. చేర్చు; కలుపు.

చ...ఉద్ధుర, ధ్వనిఁ బఠియింపఁ జొచ్చెఁ బ్రణవంబునఁ గూర్చినమంత్రరాజము౯. కాశీ. ౨. ౧౪౮.

చ...ఎక్కుడుతమకంబుతోడఁ దల గ్రుచ్చి కవుంగిటఁ గూర్చె నత్తటి౯. కళా. ౪. ౯౯.

సీ. భసిత మెన్నఁడొ కాని ప్రతిదినంబు నలందు మలయజంబు కురంగమదముఁ గూర్చి. భీమ. ౧. ౧౧౫.

౨. సంధానము చేయు, సంఘటన చేయు.

(సుదేష్ణ కీచకునితో నన్నమాట.) ఆ. ఇంత దలర నేల యెమ్మెయినైనను, గొమ్మ నలవరించి కూర్చుటరుదె. భార. విరా. ౨. ౭౦.

గీ. నలుని దమయంతితోఁ గూర్పఁ దలఁచియున్న, ధాత...నైష. ౧. ౭౦.

౩. మిత్రులుగాఁ జేయు, మైత్రిచేఁ గలుపు.

ఉ. కాననభూమికిం జనుట కారుణికోత్తమ నీ వెఱుంగవే, కాన సహించి పాండవులఁ గౌరవులం దగఁ గూర్పఁ జేర్పన౯. భార. ఉద్యో. ౩. ౮౫.

౪. అదుకు; ఏకముచేయు.

క. తనుమధ్యవళీభంగము, లను గూర్పఁగ వది [illegible] దక్కులముల యగుటఁ గం, తునియిడి

నవత్తికే కనఁ, జనునొడ్డాణమున నడుము
చామకు నమరున్. ఆము. ౫. ౨౭.

సీ. చందురునుఁగాంతి కం దేర్చి కూర్చి బాగు
నకుఁ దెచ్చినయట్లు గొమరు మిగిలి. భార.
విరా. ౨. ౫౨.

౫. అంటించు; (వింట) సంధించు; లగ్నము చేయు.

గీ. వస్త్రములు తైలమున ముంచి వహ్నిఁ గూర్చి.
హర. ౨. ౩౦.

ఉ. భావజుఁ డప్పు డున్మదనబాణము తియ్యనివిం
టఁ గూర్చుచో. నైష. ౧. ౭౯.

ఉ. ...షడక్షరమంత్రము జిహ్వఁ గూర్చివా, చా
టత సత్యసత్త్వుఁ డగుశాంభవయోగివరేణ్యుఁ
డు... భీమ. ౬. ౨౬.

౬. (అలంకారముగా) పెట్టు.

(శివు నలంకరించుట) సీ... మాహేశ రుద్రాక్ష
మాలఁ గూర్చె. హర. ౪. ౮౭.

ఉ. ...సురాంగనాజనం, బజ్జగతీమహేంద్రశిర
సంట నలుం గిడ బుజ్జవంబునన్, మజ్జనమూ
ర్పఁ గల్పకుసుమంబులు గూర్పఁ గడంగి ర
య్యెడన్. వసు. ౫. ౭౩.

౭. కూడఁబెట్టు, నిలువచేయు.

గీ. కొంద ఱర్థము వారికి కూర్చి యిచ్చి, కి....
భార. ఆది. ౭. ౧౩౨.

క. మీపెద్దలు కూర్చిననిక్షేప మొకటి... ఆము.
౪. ౧౯౮.

౮. పొందించు; చెందఁజేయు.

గీ. దండ్యు దండింపకుండు టదండ్యు దండ, నంబు
గూర్చుట విప్రమనంబు నొచ్చు, నట్టిపని సేఁ
త... నూహింప ధరణిపతికి. భార. అను.
౫. ౬౬.

ఉ. చెప్పెడి దేమి నాకుఁ గలజీవన మంతయు
నీకె కూర్చి యెల్లప్పుడు నిన్నుఁ బాయక
ప్రియాచరణం బొనరించ నేర్తు... వసు. ౨.
౧౩౦.

౯. సమావేశము చేయు, ప్రోగుచేయు.

గీ. రయముతో వారు వాత్మీయ ఋషిసమిత్ర,
బంధుపరివారతతిఁ గూర్చి ప్రౌఢి మెఱయ.
రాఘవ. ౪. ౭౭.

క. మన కిదియే సమయం బిఁక, నని నవ్యనిశాట
కోటి నణఁగింప నటం, చును వజ్రి కుమారు
నిఁ జూ, చిన మంచిదె యనుచు నతఁడు సేవ
లు గూర్చెన్. దశా. ౪. ౩౬.

౧౦. (కార్యమును) సంఘటన చేయు, ఒడఁగూర్చు.

గీ. బుద్ధిమంతుండు పోకలఁ బోయినాఁడు, కూ
ర్ప విప్పంగ నోపు నాకొడుకుఁ గుఱ్ఱ. కాశీ.
౬. ౫౬.

౧౧. రచించు; కల్పించు.

సీ. శ్రుతిపురాణోపసంహిత లేర్చి కూర్చితి సక
లకథాసారసంగ్రహంబు. ఆము. ౧. ౧౩.

సీ. పటుచమత్కారగుంఫన మొప్ప ద్రౌపదీపరి
ణయం బేజాణ ప్రౌఢిఁ గూర్చె. జాహ్నవి.
౧. ౧౬.

క... కన్గవ, తళుకులు వేఱొక్క పుష్పదామముఁ
గూర్పన్. దశా. ౨. ౧౪.

౧౨. కలిగించు; కావించు, చేయు.

క. అఱకాలను విఱిగినములు, కుఱుచైనను బిడ
పఁ జీము గూరిచెడుగతిన్. ప్రబోధ. ౨.
౪౯.

సీ. కువలయానందంబు గూర్చుచల్లనిరాజు ...
వసు. ౧. ౨౧.

సీ. కలశంబు లభినవగంధంబులుగఁ గూర్చి తను
వున నలఁదును ననువు గాఁగ. భార. విరా.
౧. ౧౦౭.

ఉ. కొందల మేల బాల మనకూర్చు సపర్యకు
మెచ్చి యిందిరా, నందనుఁ డిందు సన్నిధి
యొనర్చెఁ జామీ... వసు. ౩. ౧౮౪.

౧౩. ([illegible])/కట్టు.

ద్వి. ఇంతవానికి నీకు నిట నూదిఁ బూని, గంత బొంతయుఁ గూర్పఁ గారణం బేమి. ద్వి. పరమ. ౨. ౭౪ పా. ౪ పం.

అ. క్రి. ౧. ఇష్టుఁడగు; ప్రియపడు.

క. కౌరవులకుఁ బాండవులకు, నారయ నీ వొక్కరూప యసదృశధర్మా, చారుండవు రాజునకుం, గూరుతు కత మేమి యిట్లగుటకుం జెపుమా. భార. ఉద్యో. ౩. ౨౧౬.

క. ధనలుబ్ధుల మ్రుచ్చులఁ గూ, ర్పనివారలఁ బగఱవలనివారల ధృతి చా, లనివారల దుర్జనులం, బనుపవుగా రాజకార్యభారము దాల్పన్. భార. సభా. ౧. ౪౦.

మ. హరి మేనల్లుఁడు గొంతికూర్చుమనుమం డస్మత్తనూజుండు...భార. ద్రో. ౨. ౨౩౮.

గీ. వాఁడు నాకూర్చిరక్షింపవలయువాఁడు. భాగ. ౭. ౮౮౧. (నాకూర్చిరక్షింపవలయువాఁడు=నేను ప్రియపడి రక్షింపవలసినవాఁడు.)

౨. కూడికగావించు, సంఘటన చేయు.

ఉ. కూర్చుట నూత్నరత్నమునకుం గనకంబునకుం దగున్ జనా, ధ్యర్చిత మైనభారత మపారకృపాపరతంత్రవృత్తిమైఁ, జేర్చినదేవదేవునకుఁ బ్రీతిగ నిచ్చుట సర్వసిద్ధి నా, నేర్చినభంగిఁ జెప్పి వరణీయుఁడ నయ్యెద భక్తకోటికిన్. భార. విరా. ౧. ౨౭.

కూరుచే(ర్చ)ండఁబడు. ఆ. క్రి. (√ కూరుచేండు-స్వార్థమున 'పడు') కూలఁబడు, చతికిలఁబడు.

ఆ. పలుఁదనారసంబు పక్షంబు దూఱంగ, నేయుటయును బాండవేయుఁ డార్తిఁ, గూరి నిలువలేక కూర్చుండఁబడి మూతు, నరద మెరుపు తొలఁగ ననియె నధిప. భార. కర్ణ. ౨. ౩౭౧.

గీ. ఇంత పాపంబు సేయంగ నెత్తికొందు, మయ్య రాజ్యలోభంబున నఖిలబంధు, జనుల వధియింపఁ దొడఁగితి మని రథంబు, మీఁదఁ గూర్చుండఁబడియెఁ జే యూఁదికొనుచు. భార. భీష్మ. ౧. ౧౭౭.

కూరుచే(ర్చ)ండఁబెట్టు. స. క్రి. (√ కూరుచేండు) కూర్చుండఁజేయు.

గీ. అప్పు డొక బోటి నృపునిపాదాంతికమున, ఱెండుసందిళ్లు పట్టి కూర్చుండఁబెట్టె. కళా. ౬. ౧౪౫.

ఇట్లే: కూర్చుండఁగఁ బెట్టు.

మ... అనేకరత్నఖచితస్వర్ణాగ్రసింహాసనం, బున్నఁ గూర్చుండఁగఁ బెట్టి భక్తిపరతం బూజించి రవ్యగ్రులై. భీమ. ౪. ౭౯.

కూరుచే(ర్చ)ండు. అ. క్రి. (√కూరుచే) ఉపవిష్టుఁడగు, ఆసీనుఁడగు.

చ. నడచుచుఁ గూరుచుండుచును...కాశీ. ౫. ౪౦.

క. చని ధర్మసుతుఁడు సింహా, సనమున భీమాదులాత్మసముచితరుచిరా, సనముల సభాస్థలిం గయు, కొని పంచాగ్నులును బోలెఁ గూర్చున్నంతన్. భార. విరా. ౫. ౩౧౮.

గీ...జన్నయసిద్ధమంత్రి, కొలువు గూర్చుండి నను వేడ్కఁ బిలువఁ బంచి. విక్ర. ౧. ౧౯.

కూరుచే(ర్చ)కొను. స. క్రి. (√కూరుచే) ౧. సంపాదించు.

సీ. మెఱుఁగుఁజుక్కలచాయ మించు నీతెల్లని గురువెంద నేఁ డెందుఁ గూర్చుకొంటి. జై. భా. ౩. ౬౪.

౨. సమావేశముచేసికొను, ప్రోగుచేసికొను.

వ. అచ్యుతుండు సురాసురులం గూర్చుకొని మందరాచలంబు పెఱికి తెచ్చునది...హర. ౮. ౪౦.

౩. మిత్త్రునిగాఁ జేసికొను.

క. బలవంతులైన దైత్యులు, గొలువఁగ నున్నాఁడు బలిని గూర్చుక కలశీ,జలధి మథియింపుఁడు...దశా. ౨. ౮౭.

౪. అనుగ్రహపాత్రునిగాఁ జేసికొను.

క. నేరిచిన నేరకున్నను, గూరుచుకొని రాక మీరె కోపించిన నె,వ్వారిఁక మాకు శరణ్యులు. దశా. ౨. ౩౭.

౫. వెంటఁబెట్టుకొను.

వ. ... అవలినాసనుండు వెన్నునిం గూర్చుకొని మాసమీపమునకు వచ్చి మమ్మిట్లు సన్నుతించె. హర. ౬. ౩౨.

కూరుచే(ర్చే)కోలు, కూరిచి(ర్చి)కోలు. వి. (√కూరుచేకొను.) కూర్చుకొనుట.

(కలియఁగట్టుకొనుట)

చ. నరవరుఁ డేమి సంగరమునం బడకున్కి యొఱుంగఁ డక్కటా, బరవస మేది వచ్చెఁ బిదపన్ వినియున్ మముఁ గూర్చికోలు దు,స్తర మనుబుద్ధి నిప్పటికి శత్రులఁ గన్గొనఁగం దలంచి యీ, వెరవున డాఁగె సర్వపృథివీపతి దుర్దశ నిట్లు పొందునే. భార. శల్య. ౨.౧౭.

కూరుప(ర్ప)రి. విశే. (కూరుపు + అరి) కూర్చువాఁడు.

(రచయిత)

క. అని యెల్లవేల్పులం బే,ర్కొని కబ్బము కూరుపరుల గురునిఁ గడంకం, గొనియాడి యచ్చతెలుఁగునఁ, బనివడి కబ్బంబుఁ గూరుపన్ గడఁగునెడన్. అచ్చ.రా.బాల.౧౨.

వి. మౌర్వీమధ్యతంతుబంధము, నారియందు బాణము సంధించెడుచోటు. ఆం.భా.౨.౨౧౧.

కూరుపు(ర్పు). వి. (√కూరుచే) కూరుచుట.

(కుట్టు)

వ. ... తొడిగినట్టిసరిగకంగులకూరుపుఁ బనికవురుపరకాశాయొంటిసారెబిగువునిడుపుఁ గాసెల... ప్రబంధ. ౭౮.

కూర్కు(రుకు)వాఁడు. విశే. (కూర్కు+వాఁడు) నిద్రాళువు, నిదురపోతు.

గీ. ...కూర్కు,వాఁ డనంగను నిద్రావర్తి పేరు. ఆం. భా. ౩. ౧౧.

కూర్చము. సం.విశే. (అ. ఆ. అ.) కఠిన మైనది.

వి.అ.పుం.న. ౧.కుశముష్టి,పిడికెఁడుదర్భలు. ౨. మయూరకపుచ్ఛము. ౩. భ్రూమధ్యము, కనుబొమలనడిమిభాగము. ౪. కనుబొమలనడిమివెండ్రుకలు.౫.శ్మశ్రువు,పెరిఁగినగడ్డము మీసమును. ౬. తల. ౭. కైతవము, మిష. ౮. దంభము, దంబము. ౯. వికత్థనము,పొగడికొనుట.౧౦.ముత్తికి తుడిచివేయుటకై పట్టివేళ్లు వెండ్రుకలు లోనగువానితో ఏర్పఱిచినకుంచె.

కూర్చలుఁడు. సం.విశే.(అ.ఆ.అ.) మీసమును గడ్డమును గలవాఁడు.

కూర్చశిరస్సు. సం.వి. స్. న. ౧.పాదస్కంధము, మీఁగాలు. ౨. కరస్కంధము, మీఁజేయి. (విల్యము)

కూర్చశీర్షము. సం.వి.అ.పుం. ౧. నారికేళము,కొబ్బరి. ౨. జీవక మనుగంధద్రవ్యము.

కూర్చశేఖరము. సం. వి. అ. పుం. నారికేళము, కొబ్బరి.

కూర్చిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. కుట్మలము, మొగ్గ. (మే. ని.) ౨. కుంచెకోల. ౩. చిత్తరువువ్రాసెడి తూలిక. ౪. నూచి, సూది. ౫. మస్తుపిండము, గడ్డకట్టినమీఁగడ.

శ్లో. కూర్చికా మస్తుపిండే స్యాత్సూచి తూలిక యోరపి, కవాటస్యాంకుశే చాపి. (కే.ని.)

కూర్దనము. సం.వి.అ.న. ఖేల, క్రీడ.

కూర్దని. సం.వి. ఈ. స్త్రీ. చైత్రపూర్ణిమ.(ఆనాఁడు

http://telugutheses.com

జనులు కామదేవోత్సవము చేయుదురు.)

కూర్పము. సం.వి. అ. పుం. కనుబొమలనడిమిభాగము.

కూర్పరము. సం.వి.అ.పుం.౧. మోఁచేయి.౨. మోఁకాలు.

కూర్పాసకము. సం. వి. అ. పుం. ౧.అవిక.౨.అరచట్ట,పొట్టిచొక్కా.

కూర్పాసము. సం.వి.అ.పుం. ౧.కంచుకము, అవిక. ౨. అరచట్ట,పొట్టిచొక్కా.౩.వారవాణము, కవచము.

కూర్పించు. స.క్రి.(√కూర్చు) కూర్పఁజేయు. (నిర్మింపఁజేయు.)

సీ. మలిపించె బంగారముల దేవగృహములు కూ
ర్పించె నట్టిండ్లు కుందనమున. భీమ. ౫. ౭౮.

కూర్నిసాతు. వి.(హిం. కూర్ణిశాత్.) సలాము, వందనము.

గీ. గుడిగుడీధూమపానవిఘూర్ణమాన, చకితదృగ
పాంగు హైదరుజంగుఁ గాంచి, నజరుగుజ
రానుపఱచె సౌన్నాకడాని,జాలె మాతఁడు
కూర్నిసాతు చేసి. రంగా. ౨. ౭౫.

కూర్మపృష్ఠము. సం. వి. అ. పుం. అమ్లానము, తెల్లపెద్దగోరంటకి. (చేమంతికి.అని కొందఱు.) న. ౧. శరావము, మూఁకుడు. ౨. తాఁబేటివీఁపుచిప్ప.

కూర్మము. సం. వి. అ. పుం. ౧-మందమైననడక గలది-కచ్ఛపము, తాఁబేలు. ౨. ఒక ఉపవాయువు. ౩. విష్ణునిద్వితీయావతారము. ౪. (మంత్ర) ఒకానొకముద్ర. ౫. (నాట్య) అభినయహస్తవిశేషము. ౬. గొలుసు మున్నగువాని చేత కట్టుపీనుఁగుపాదముయొక్క భాగము.

శ్లో. కూర్మస్సందానభాగస్స్యాత్. (వై. ని.)

కూర్మి. సం. వి. ఈ. స్త్రీ. ఆఁడుతాఁబేలు.

కూలంకష. సం. వి. ఆ. స్త్రీ-ఒడ్డును ఒరయునది-నది, ఏఱు.

కూలంకషము. సం. విశ. (అ. ఆ. అ.) ఒడ్డును ఒరయునది.(వెల్లువ, నది, మొ.)—('కూలంకషప్రజ్ఞ' మొదలగుచోట్ల కూలంకషశబ్దము లక్షణచే పూర్ణార్థకము.) వి. సముద్రము. (త్రి.ని.)

కూలఁబడు. అ. క్రి. (కూలన్ + పడు) కూలు. (విఱిగిపడు.)

ఉ. కూలఁబడెన్ దిశల్ పుష్కరకూటము లుర్వికి
రాలె నేల పా,త్రాళము వ్రాఁక వ్రీలె...రా
మా. ౭. ౬౧.

సీ. ఆజానులంబివక్షోజతాడనములఁ గులభూధ
రంబులు కూలఁబడఁగ. దశా. ౪. ౨౦౨.

(చదికిలఁబడు)

మ. అలరెం దత్తనువుల్ ధరం బడుట భూతాజ్ఞ
ప్తిచే వెట్టిమో,పులు నేలం బడవైచి కూలఁ
బడు కాపు ల్పోలె నప్పట్టునన్. కువల. ౨.
౧౪౧.

(చచ్చు)

చ. పలుకఁ దొడంగి రప్పుడమిపట్టిఁ గనుంగొని
నీకి దేటికిం, జలమునఁ జావ నీమగనిసత్త్వ
యూపాలిమేరఁ జొచ్చి రాఁ,గలదని చూచి
తో ఖరుఁడు గాఁడటు గూలఁబడంగ శంక
గో, జ్వలరజతాచలోత్థనశాతశిఖోన్నఖ
రుండు మానినీ. రామా. ౬. ౧౩౯.

కూలము. సం.వి.అ.న.౧.గట్టు,ఒడ్డు.౨.ప్రాంతము, సమీపప్రదేశము. ౩.తటాకము, చెఱువు. ౪.సేనయొక్క వెనుకటిభాగము. ౫. స్తూపము, మట్టిలోనగువాని దిబ్బ.

కూలముద్రుజము. సం. విశ. (అ.ఆ.అ.) ఒడ్డును భేదించునది. (నదీగజాదికము)

కూలముద్వహము. సం.విశ.(అ.ఆ.అ.)గట్లనంటి ప్రవహించునది. (నద్యాది)

కూలమ్ము. వి. (కూలు² + అమ్ము) బాణవిశేషము.

క. కూలమ్మున నొకఁడు సరి,తూక్కలమ్మున ఖడ్గి నే
సి కో యని యార్చెన్. చంద్ర. ౨.౪౧.

కూలవతి. సం. వి. ఈ. స్త్రీ. నది, ఏఱు.

కూలార్చు. స. క్రి. (√కూలు¹.)కూల్చు, చంపు.

ద్వి. కుటిలు గజాసురుఁ గూలార్చి వ్రచ్చి, నట
నకుఁ జొచ్చుట నాల్గవలీల. పండితా. వాద.
౨౨౫ పా.

కూలి. వి. (క.త.మ.తు.కూలి)౧.చేసినపనికి ప్రతిఫలముగా నిచ్చెడుధనము, భృతి, జీతము.

ఉ.కూలికి నూనె లంటి కలగూరలకై పాలమెల్లఁ
జొట్టి...శుక. ౨. ౩౬౩.

చ. చదువులు చెప్పి చూచి మఱి సారెకుఁ గూలి
కి లెక్క వ్రాసి చూ,చి...హంస.౪.౩౦.

సీ. బాడిగ కూలి సంబళము జీత మనంగ వేతన
సంజ్ఞయై ఖ్యాతిఁ జెందు. ఆం.భా.౨.౩౦౩.

౨. పన్ను.

గీ. నీవు మాధర్మములలోన నృపవరేణ్య, కూలి
యాఱవభాగంబు గొనుచు మమ్ముఁ, గావఁ
బూనిసకతమునఁ గాదె యొండు,చింత యె
ఱుఁగక రేలు నిద్రింతు మేము. మార్క.౫.
౧౩౮.

కూలిచదువుచెప్పువాఁడు = డబ్బు పుచ్చుకొని విద్య గఱపువాఁడు, భృతకోపాధ్యాయుఁడు.

గీ. ...గ్రామయాజ,కుండు పరపూర్వపెనిమిటి
కూలిచదువు,చెప్పువాఁడును శ్రాద్ధవర్జితులు
సుమ్ము. వరాహ. ౫. ౫౫.

కూలిపని=కూలికి చేయుపని, భృతకవృత్తి.

సీ. కూలిపనులు చేయ హాలికవృత్తికి నోపుదు వీ
కృత్య ముచిత మగునె. హరిశ్చ. ౪. ౧౦౭.

కూలిపనివాఁడు=కూలికిఁ బనిచేయువాఁడు,భృతకుఁడు.

క. దాసుఁడు భృత్యుఁడు కెంతయు వాసిగఁ
బనిచేయువారు వారలలోనన్, దాసుఁడు
విఱిచినఘటుఁ డు,ద్భాసితభృత్యుండు కూలి
పనివాఁ డెందున్. విజ్ఞా. ప్రా. ౩౬.

(వ్యవ) వాఁడు కూలి నాలి చేసికొని బ్రదుకుచున్నాఁడు.

జ: కూలికాఁడు, కూలియాలు, కూలివాఁడు.

కూలి. సం. విణ. (న్. నీ. న్.) కూలములు గలది. (నదము, మొ.)

కూలించు=కూలుచు.

(దుల్చు, రాల్చు.)

సీ. ఆశరముఖనిభం బాశర మటు దాఁకఁ బవనా
భిహతిఁ దూలుబంధుజీవ,కుంజంబుపువ్వులఁ
గూలించువిధమున నవనవక్షతజబిందువులు
దొరఁగఁ, జేయుచు...పాండు. ౫. ౧౭.

కూలికాఁడు. వి. (√కూలి-క. కూలికాఱ) కూలి పని చేయువాఁడు, కూలివాఁడు.

చ...ఘాసము లూడ్చుకూలికాం,డ్రకు...వేం.
పంచ. ౧. ౬౮౧.

కూలిని. సం. వి. ఈ. స్త్రీ. ౧. నది. ౨. సౌవీరాంజనము.

కూలియాలు. వి. ఔ. (కూలి+ఆలు)వెలయాలు, వేశ్య.

చ...రొక్క మీఁ గలుగువాఁడె మనోజుఁడు
కూలియాలికిన్. కు. సం. ౮. ౧౪౩.

కూలివాఁడు. వి. (√కూలి.) కూలిపనిచేయువాఁడు, జీతగాఁడు.

సీ. వైతనికుండు సంబళకాఁ డనఁగ జీతగాఁడ
నంగను గూలివాఁ డనఁదగు. ఆం. భా. ౨.
౨౮౮.

కూలు¹. అ. క్రి. ౧. పడు.

మ. ...వామాక్షి తత్సూతు సు,ద్ధతి సేసెన్ దల
నేలఁ గూల నొకటన్...ఉ.హరి. ౧.౧౬౭.

గీ. పక్షపాతులు నరకకూపానఁ గూలు,దురు... వరాహ. ౧౦. ౬౮.

క. ...వెనఁ గోఁజూచుఁ గీ,లాలము ముక్కున వాతం, గూల నతఁడు గూలి తన్నికొనుచుం జచ్చెన్. భా. రా. యు. ౯౯౧. (కూలు:-కాలు అని భావము.)

౨. భగ్నమగు, విఱుగు.

ఉ. అన్నలు దమ్ములైనయు నందఱు నొక్కవిధంబునం గృపన్, మన్ననసేయ వేల యనినన్ వను నూరక తిట్టెఁ దిట్టినన్, దన్నితిఁ దన్నినన్ పనపదంబులు గూల శపించె నిట్టికో, పోన్నతి బుద్ధిఁ బల్లులకు యుక్తమె పుత్రకులన్ శపింతురే. వి. పు. ౪. ౩౨.

౩. ధ్వస్తమగు, పాడగు.

గీ. వెడలిపోయితి నిర్విఘ్నవెంట నరుగు, పెండ్లివారలఁ జూడ నాపిన్నతనము, గూల నింతటిలో వట్టికోప మెత్తి, తలుపు బిగియించె మగఁడేమి తలఁచినాఁడొ. శుక. ౨. ౧౩౧, ౨౮౮.

౪. చచ్చు, మరణించు.

ఉ. కూలెదువారె పాండవులు ఘోరపుఁబోరనొకం డొకండయి, చాలెదువార లెల్లమును చావఁ గ్రమంబున సేన లన్నియుం, గూలఁగఁ గౌరవుల్ పిదపఁ గూలుదురు... భార. ఉద్యో. ౨. ౨౬౧.

ఉ. బాలకులార రండు మనప్రాయపు బాలురు గొంద ఱుర్విపైఁ, గూలుట గంటిరే గుఱుఁడు క్రూరుఁ డసర్థచయంబునందు దు,శ్శీలత నర్థకల్పనము చేసె... భాగ. ౬. ౨౧౨.

జ: కూలఁబడు, కూలార్చు, కూలించు, కూలుచు.

కూలు^{2}. వి. లవిత్రమూలము; పిడిలో నమర్చెడు కత్తిలోనగువాని మొదటిభాగము.

సీ. ...కూలు నాఁగ లవిత్రమూల మొప్పు. ఆం. భా. ౨. ౨౩౧.

(వ్యవ) బల్లెము కూలులోనికి [illegible]

జ: కూలమ్ము.

కూలుచు(ల్చు)=కూలించు. స. క్రి. (√కూలు^{1}) కూలఁజేయు.

(పడఁగొట్టు)

క. వాలమ్ములు పది మేనం, గీలించిన నాతఁడత నికేతనము ధరం, గూలిచి చాపము ద్రుంచిన. భార. ద్రో. ౧. ౧౯౬.

సీ. ...పక్వఫలాగతతులఁ గూల్చు. ఉ. రా. ౨. ౧౪౮.

(త్రోయు, పడవేయు.)

సీ. ... పరిపాటికొంపలోఁ గూల్పక యీమర్గమునఁ ద్రోయనేల యనుచు. శుక. ౩. ౫౨౮.

(భగ్నముచేయు; ధ్వస్తమొనర్చు; చెఱచు, పాడుచేయు.)

గీ. నందకము గూల్చి యూదవు నందకంబుఁ, బాంచజన్యంబుచేతఁ దత్పాంచజన్య, మడఁగు శార్ఙ్గంబుచేఁ జెడు నతనిశార్ఙ్గ, మిసుముసేయదె గద గోపుఁ డెత్తుగదను. ఉ. హరి. ౩. ౬.

సీ. ...జల్లిపల్లె సమగ్రశక్తిఁ గూల్చె. పారి. పీఠి. ౨౩.

గీ. ...ఎన్ని, కాఁపురంబులు కూల్చితో కద యటంచుఁ, బలుక... శుక. ౩. ౨౦౧.

(పోఁగొట్టు, అడఁచు, శమింపఁజేయు.)

గీ. ఇతనియధరామృతంబు నాయిచ్చ దీరఁ, గ్రోలఁగాఁ గాని తాపంబుఁ గూల్పఁజాల. బిల్హ. ౨. ౧౨౫.

(చంపు, వధించు.)

ఆ. ...బొంకుమాట లాడి గురునిఁ, గూల్ప నేర్చినట్టిక్రూరాత్ముఁ డేగతిఁ, బోవువాఁడు సెప్పుము బుధవరేణ్య. భార. శాం. ౧. ౧౯౯.

క. మండెడుబలునారసమున, గుండియ వగులంగ నేసి కూల్చితి దీనిన్. హర. ౬. ౫౩.

కూల్యము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కూలభవము, గ[illegible] ౨. కూలజాతము, గట్టునపుట్టినది.

కూళ=కూళఁడు. విణ. (సం. క్రూరః. క. కూళ. త. కూళై.) ౧. క్రూరుఁడు.

చ. ...పూ, విలుతుఁడు కూళ వాఁ డిడెడు వేదన
కోరువఁ జాల... రసిక. ౩. ౭౯.

సీ. కూళతొ త్వేలుపుఁగూటువగాటంపుటడవుల
మేటిపయ్యెర యనుంగు. అచ్చ. రా. బాల. ౬౩.

౨. కుజనుఁడు, చెనఁటి, కుత్సితుఁడు.

మ. ...వక్త్రఁ బ్రల్లదుఁ డనున్ దేజస్వి గర్వాధి
కుం, డనుఁ గూళెవ్వరి మేలనున్ సుగభిమ
ల్లా... మల్లభూ. నీతి. ౪౩.

శ్లో. తత్కో నామ గుణో భవేత్స గుణినాం
యో దుర్జనైర్నాంకితః. సం. భర్తృ. నీతి
౪౩.

గీ. కఱటి యడిగొట్టు పలువ యేతరి గరాసు, చె
నఁటి చెన్నఁటి కూళ కుచ్చితుఁడు మొండి,
కట్టె నాఁగను గుజనాఖ్యగాఁ జెలంగు. ఆం.
భా. ౩. ౭. హంస. ౫. ౧౧౩.

౩. మూఢుఁడు, అవివేకి.

గీ. పాణియాహారకబళంబు పాఱవైచి, కూర్పర
ము నాకు పెనువెఱ్ఱికూళ వోలె. కాశీ. ౨.
౧౧౦.

క. లోలత విటుఁ డైనం దా, నేలా తల్లుల సృ
జించు నిటు వేశ్యలకుం, గీ లెఱుఁగక చెఱి
చెను విధి, కూళయి గొడ్రాలు బిడ్డకుట్టే మె
ఱుఁగున్. వైజ. ౩. ౧౨౬.

౪. దీనుఁడు, కృపణుఁడు, దరిద్రుఁడు.

ఉ. కూలికి నూనెలంటి కలగూరలకై పొల మె
ల్లఁ జొట్టి ప్రా,ల్మాలక యాత్మబంధుజనులం ద
ఱియం జని ప్రాఁతబట్టకై, కూళతనంబునం
బ్రభులకుం దనుమర్దన మాచరించియున్, వ్రా
లుడు ప్రొద్దుతోడ గృహవాటికిఁ జేరు నతం
డు నిత్యమున్. శుక. ౨. ౩౬౩.

జ: కూళఁడు, కూళమారి.

కూళఁడు=కూళ. (√ కూళ [illegible] కొన్ని ముద్రితపాఠములందు కలదు. చి. ని, శ. ర. లందును కొన్ని ముద్రితపాఠములందును ఉన్మధ్యముగాఁ గలదు. దేనికిని నిర్ధారకప్రయోగములు కనఁబడవు.) విణ. ౧. అవివేకి, మూఢుఁడు.

మ. చతురుం డంచు నిలింపసంయమి దెసన్ స
స్నేహమై యుండు మా, మతి మున్నెప్పుడుఁ
గూళఁడయ్యె నకటా మాపోఁటింత్వాఖ్యు
లం, దతిహాస్యంబుగ నిట్లు పల్కఁ దగునే...
హరి. పూ. ౫. ౭౭. (ప్రాఁతప్రతి. పా.)

ఉ. లాలితరూపయౌవనవిలాసమనోహరయైన తన
ర్చునీ, లాలక నిద్రవోవఁ గని యూదటఁ గాఁ
గిట మేలుకన్పఁగాఁ, జాలక యాత్మఁ డెక్క
నవిచారము లొందఁగ నూరకుండునా, కూ
ళఁడు కామరాజ్యమునకున్ వెలి గాఁడె
తలంచి చూడఁగన్. షోడ. ౨. ౫౧.

౨. లుబ్ధుఁడు, పిసినిగొట్టు.

క. పండుగ పబ్బం బైనను, గొం డని యొకకా
సు నీనికూళుని సీసీ, లందును వెడలఁగఁ దోలు
ము, బండాటము వీనివలపు పనికా దిచటన్.
భల్లా. ౫ఆ. (శ. ర.)

కూళమారి. విణ. (√ కూళ.) దుష్టశీలుఁడు.

గీ. కూళమారి విధాత చేకూర్చె నిటుల. ప్రబంధ.
౬౫౫.

కూవరము. సం=కూబరము.

కూష్మా(శ్మా)ండము. సం. వి. అ. పుం. ౧. పిశాచభేదము. ౨. గుమ్మడి. ౩. గర్భస్థపిండవిశేషము.

కూసము=కుప్పసము.

(నిర్మోకము, పాముయొక్క పైతోలు.)

ఉ. బచ్చెన లూడి ధూసరవిభాపరిభాసురలీలఁ
గన్గొనన్, మెచ్చు ఘటింప లేనిరమణీయపుఁ
గంబములన్ దనర్చును, ద్యచ్ఛపలేక్షణా ప్ర
[illegible] సడల్చినపాముకూసముల్, గ్రచ్ఛ

http://telugudhesis.com

ఱ నుత్తరీయతను గాంచుచు నున్నవి తత్కుచోపరిన్. రఘు. ౯. ౧౧.

(చొక్కా.)

ఆ. పాగ పచ్చడంబు పైకిఁ గూసంబును, పోఁగు లుంగరములు బొజ్జకడుపు, గలిగినట్టివానిఁ గందురు చుట్టముల్. వేమన. ౨. ౨౧.

కూహా. సం. వి. ఆ. స్త్రీ. కుజ్ఝటి, మంచు.

కూహాకుఁడు. సం=కుహకుఁడు.

కూహాన. సం=కుహన.

కృ

కృంతత్. సం. శత్రు. కత్తిరించుచున్న; ఖండించుచున్న.

కృంతత్రము. సం.వి.అ.న. లాంగలము,నాఁగలి.

కృకణము. సం. వి.అ.పుం. ౧. క్రకరము,కక్కెరపక్షి. ౨. క్రిమి. ౩. కృకరము, దేహమందలివాయుభేదము.

కృకము. సం. వి. అ. పుం. కంఠము, కుత్తుక.

కృకరము. సం. వి. అ. పుం. ౧. కక్కెరపక్షి. ౨. తుమ్ము గలిగించుదేహస్థవాయువిశేషము. ౩. చవ్యము ♣. ౪.కరవీరము, గన్నేరు ♣. (వై.ని.)

కృకల. సం. వి. ఆ. స్త్రీ. పిప్పలి ♣.

కృకలాస(శ)ము. సం. వి. అ. పుం. సరటము, తొండ; ఊసరవెల్లి.

కృకవాకువు. సం. వి. ఉ. పుం. ౧. కోడి. ౨. నెమిలి. ౩. సరటము, తొండ;చిత్రబింబము, ఊసరవెల్లి.

కృకాటిక. సం. వి. ఆ. స్త్రీ. కంఠపశ్చాద్భాగము, మెడయందలి ఎత్తైనప్రదేశము.('ఘాట,ముచ్చిలిగుంట' అని కొందఱు.)

కృకూలాసము. సం=కృకలాసము.

కృచ్ఛ్రప్రాణుఁడు. సం. విశ. (అ. ఆ. అ) ౧. ప్రాణాపాయములో నున్నవాఁడు. ౨. కష్టపడి జీవించువాఁడు. (విల్యమ్సు)

కృచ్ఛ్రము. సం. విశ. (అ. ఆ. అ) ౧. కష్టమైనది. ౨. పాపయుక్తము. వి. అ. పుం. న. ౧. సాంతపనాదివ్రతము. ౨. కష్టము,దుఃఖము; బాధ, పీడ. పుం. మూత్రకృచ్ఛ్రరోగము. న.పాపము.

కృచ్ఛ్రారి. సం. వి. ఇ పుం. బిల్వభేదము, ఒకజాతిమారేడు ♣.

కృచ్ఛ్రార్ధము. సం. వి. అ. పుం. ఆఱుదినములు చేయఁదగినవ్రతవిశేషము.

శ్లో. సాయం ప్రాత స్తథైకైకం దినద్వయమయాచితం, దినద్వయం చ నాశ్నీయాత్ కృచ్ఛ్రార్ధస్సోభిధీయతే. (కల్ప.)

కృణువు. సం. వి. ఉ. పుం. చిత్రకరజాతి, ముచ్చిజాతి.

కృతకము. సం. విశ. (అ. ఆ. అ.) ౧. కృత్రిమము, కల్పితమైనది. (ఉదా:కృతకపుత్రుఁడు=కల్పితపుత్రుఁడు,పెంపుడుకొడుకు.) ౨. నిజముకానిది, కపటమైనది.

కృతకాద్రి. సం.వి. ఇ. పుం-క్రీడించుటకొఱకు నిర్మింపఁబడినపర్వతము-చేఁతగట్టు.

కృతకాముఁడు. సం. విశ. (అ. ఆ. అ.) అవాప్తకాముఁడు, కోరికలు నెఱవేఱినవాఁడు.

కృతకృత్యుఁడు. సం. విశ. (అ. ఆ. అ.) విహితకృత్యమును చేసినవాఁడు, కృతార్థుఁడు. (ఇట్లే: కృతక్రియుఁడు, కృతకార్యుఁడు.)

కృతక్షణుఁడు. సం. విశ. (అ. ఆ. అ.) ౧. లబ్ధావకాశుఁడు, సమయము దొరకినవాఁడు. ౨. నియతసమయముకొఱకు తహతహతో నెదురుచూచువాఁడు.

http://telugutheesis.com

వ. వయం సర్వే సోత్సుకాః కృతక్షణా స్తిష్ఠామః. సం. పంచ. ౧.

కృతఘ్నుఁడు. సం. విణ. (అ.ఆ.అ.) చేసినమేలు మఱచువాఁడు.

కృతచ్ఛిద్ర. సం. వి. ఆ. స్త్రీ-లోపల రంధ్రము గలది-కోశాతకి, బీఱ†.

కృతజ్ఞము. సం. వి. అ. పుం-చేసినమేలు మఱవనిది-కుక్క. (మే. ని.)

కృతజ్ఞుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) చేసినమేలు స్మృతియం దుంచుకొనువాఁడు.

కృతత్ర. సం. వి. ఆ. స్త్రీ. త్రాయమాణలత, కలుఁగానుగు†.

కృతదాసుఁడు. సం. వి. అ. పుం. నియతకాలము వఱకు దాసుఁడనుగా నుందు నని చేరినవాఁడు.

కృతనిశ్చయుఁడు. సం. విణ. (అ. ఆ. అ)-చేయఁబడిన నిశ్చయము గలవాఁడు-నిశ్చయము చేసికొన్నవాఁడు.

కృతపడు. మి. అ. క్రి. (కృతము + పడు) గతించు, కడచు.

వ... దేవా వినుము వగచినం గృతపడినకార్యం
బు గ్రమ్మఱం బొడము నే డెందంబు గుందు
నంతియ కాక... భార. కర్ణ. ౧. ౨౨౬.

కృతపుంఖుఁడు. సం. విణ. (అ.ఆ.అ.) శరాభ్యాసమందు నిపుణుఁడు, విలువిద్యయందు నేర్పరియైనవాఁడు.

కృతపూర్వము. సం. విణ. (అ. ఆ. అ) పూర్వకృతము, పూర్వము చేయఁబడినది.

కృతపూర్వి. సం. విణ. (న్. ఈ. న్.) పూర్వము చేసినవాఁడు.

కృతప్రతిజ్ఞుఁడు. సం. విణ. (అ. ఆ. అ) ప్రతిజ్ఞ చేసినవాఁడు.

కృతఫల. సం. వి. ఆ. స్త్రీ. కోలశింబి, ఒకానొకలత†. (విల్యమ్సు)

కృతఫలము. సం. వి. అ. న. కక్కోలము†. (వాచ)

కృతబుద్ధి. సం. విణ. (ఇ) ౧. శిక్షితమైనబుద్ధి గలవాఁడు, పండితుఁడు, ప్రాజ్ఞుఁడు. ౨. స్థిరచిత్తుఁడు. వి. ఇ. స్త్రీ. ౧. శిక్షితమైనబుద్ధి. ౨. స్థిరచిత్తము.

కృతమతి. సం. విణ. (ఇ) ౧. నిశ్చితమనస్కుఁడు. ౨. విద్వాంసుఁడు.

కృతమాలము. సం. వి. అ. పుం. ఆరగ్వధము, రేల†.

కృతము. సం. విణ. (అ.ఆ.అ) ౧. చేయఁబడినది. ౨. సంపాదింపఁబడినది. ౩. జనితము, పుట్టింపఁబడినది. ౪. అభ్యస్తము, అలవాటు చేయఁబడినది. (ఉదా: కృతాస్త్రుఁడు.) ౫. సిద్ధము చేయఁబడినది, పక్వము. (ఉదా: కృతాన్నము) ౬. హింసితము, నొప్పింపఁబడినది. ౭. పర్యాప్తము, చాలినది. ౮. నియమితము. (ఉదా: కృతకాలము.) వి. అ. పుం. న. కృతయుగము. న. ౧. ఉపకారము, చేసినమేలు. ౨. ఫలము. ౩. కృత్యము, చేఁత, పని. ౪. అన్నాదిరూపహవ్యము. (వై. ని.)

కృతముఖుఁడు. సం. విణ. (అ. ఈ, ఆ. అ.) ౧. పండితుఁడు. ౨. నిపుణుఁడు, నేర్పరి.

కృతలక్షణుఁడు. సం. విణ. (అ. ఆ. అ) ౧. గుణములచేత ప్రసిద్ధి చెందినవాఁడు. ౨. కృతయుగలక్షణములు గలవాఁడు.

ఉ. కోప మొకింత లేదు బుధకోటికిఁ గొంగుఁ
బసిండి సత్యమా,రూపము తారతమ్యము తె
లుంగు స్వతంత్రుఁడు నూతనప్రియా,టోప
[illegible]లుఁ డిటుల్ కృతలక్షణుఁడై

చెలంగఁగా, ద్వాపరలక్షణుం డనఁగ వచ్చు నొకో యలధర్మనందనుఁ. విజ. వి. ౧. ౨౩. (ఇది పైరెండర్థములకు నుదాహరణము.) ౩. కృతచిహ్నుఁడు, గుఱుతిడఁబడ్డవాఁడు.

కృతవర్మ(ర్ముఁడు). సం. వి. న్. పుం. యదువంశ్యుఁడగు ఒకానొక క్షత్రియుఁడు.

కృతవిద్యుఁడు. సం. విణ. (అ. ఆ. అ) అభ్యస్తవిద్యుఁడు, విద్య నభ్యసించినవాఁడు, పండితుఁడు.

కృతవీర్యుఁడు. సం. విణ. (అ. ఆ. అ) వీర్యవంతుఁడు. వి. అ. పుం. చంద్రవంశ్యుఁ డగునొక రాజు, కార్తవీర్యార్జునితండ్రి.

కృతవేతనుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) చేసిన పనికి కూలి పుచ్చుకొనువాఁడు. (దాసాది) ఇట్లే: కృతభృతికుఁడు.

కృతవేది. సం. విణ. (న్. నీ. న్) చేసినమే లెఱిఁగినవాఁడు, కృతజ్ఞుఁడు.

కృతవేధకము. సం. వి. అ. పుం. శ్వేతకోశాతకి, తెల్లబీఱకి.

కృతవేధన. సం. వి. ఆ. స్త్రీ. కోశాతకి, బీఱకి.

కృతశిల్పుఁడు. సం. విణ. (అ. ఆ. అ) అభ్యసింపఁబడినశిల్పవిద్య గలవాఁడు; శిల్పమునందు నేర్పరి.

కృతశ్రముఁడు. సం. విణ. (అ. ఆ. అ) -శాస్త్రశిల్పాదులందు- పరిశ్రమము చేసినవాఁడు.

కృతసాపత్నిక. సం. వి. ఆ. స్త్రీ. అధివిన్న, తాను బ్రతికియుండఁగా మరల పెండ్లాడినభర్త గలస్త్రీ.

కృతహస్తుఁడు. సం.విణ. (అ. ఆ. అ) గుఱితప్పక యేయువాఁడు, విలువిద్యయందు నేర్పరి; నేర్పరి.

కృతాంజలి. సం. విణ. (ఇ) చేమోడ్చినవాఁడు. వి. ఇ. పుం. ౧. లజ్జాలువు, సోఁకుడుముడుఁగు [illegible] ౨. కూర్చినదోసిలి.

కృతాంతము. సం. విణ. (అ. ఆ. అ) - చేయఁబడిన అంతము గలది- ౧. ముగింపఁబడినది. ౨. నశింపఁజేయఁబడినది. వి. అ. పుం. ౧. సిద్ధాంతము. ౨. పాపము, అశుభము. ౩. దైవము, భాగ్యము, అదృష్టము. ౪. శనివారము. ౫. భరణీనక్షత్రము.

కృతాంతుఁడు. సం. వి. అ. పుం. ౧. యముఁడు. ౨. శని.

కృతాత్ముఁడు. సం. విణ. (న్. ఆ, న్. న్) ౧. శిక్షిత మగుమనస్సు గలవాఁడు, మనస్సును లోఁబఱుచుకొన్నవాఁడు. ౨. శుద్ధాంతఃకరణుఁడు, నిర్మల మగుమనస్సు గలవాఁడు.

కృతాయాసుఁడు. సం. విణ. (అ. ఆ. అ) ఆయాసము నొందినవాఁడు.

కృతార్థుఁడు. సం. విణ. (అ. ఆ. అ) - నెఱవేర్చుకొన్న పని గలవాఁడు- కృతకృత్యుఁడు.

కృతాలయము. సం. విణ. (అ. ఆ. అ) వాసస్థానము నేర్పఱచుకొన్నది. వి. అ. పుం. కప్ప.

కృతావధానుఁడు. సం. విణ. (అ. ఆ. అ) సావధానుఁడు, ఎచ్చరిక గలవాఁడు.

కృతాస్త్రుఁడు. సం. విణ. (అ. ఆ. అ) అస్త్రములందు శిక్షితుఁ డైనవాఁడు, అస్త్రవిద్యయందు నేర్పు గలవాఁడు.

కృతాహారుఁడు. సం. విణ. (అ. ఆ. అ) ఆరగించినవాఁడు, భోజనము చేసినవాఁడు.

కృతి. సం. విణ. (న్. నీ. న్) ౧- నెఱవేర్చుకొనిన పని గలవాఁడు- ధన్యుఁడు. ౨. కుశలుఁడు, నేర్పరి. ౩. పండితుఁడు. వి. ఇ. స్త్రీ. ౧. చేయుట. ౨. క్రియ, పని. ౩. ప్రబంధము, గ్రంథము. ౪. ప్రయత్నము. ౫. హింస. ౬. ఇర్వాది యను సంఖ్య. (ఉదా: కృతికరుఁడు=ఇరువది చేతులు గలవాఁడు, రావణుఁడు.) ౭. (ఛంద) ఒక్కొక్క

పాదమునకు ఇరువది యక్షరములు గల ఒకానొక ఛందస్సు.

కృతుఁడు. సం. వి.అ. పుం. కూటికి పని సేయుదాసుఁడు. (వై. ని.)

కృతోదకుఁడు. సం. విణ. (అ. ఆ. అ) ౧. స్నానము చేసినవాఁడు. ౨. ఉదకకర్మ మాచరించినవాఁడు, తర్పణము విడిచినవాఁడు.

కృత్తము. సం. విణ. (అ. ఆ. అ) ఛేదింపఁబడినది.

కృత్తి. సం. వి. ఇ. స్త్రీ. ౧. (మృగాదుల) తోలు, చర్మము. ౨. భూర్జపత్త్రము, బుజపత్త్రి. ౩. చెట్టుపట్ట. ౪. కృత్తికానక్షత్త్రము. (మే. ని.) ౫. కత్తిరించుట, ఖండించుట.

కృత్తిక. సం. వి. ఆ. స్త్రీ. అశ్విన్యాదులయందు మూఁడవనక్షత్త్రము. (వాచ-ఇది నిత్యబహువచనాంతమని వై. ని.)

కృత్తికాభవుఁడు. సం. వి. అ. పుం. కార్త్తికేయుఁడు, కుమారస్వామి.

కృత్తివాసుఁడు. సం. వి. స్, అ. పుం. తోలుదాలుపు, శివుఁడు. (సకారాంతమైనపుడు రూ. కృత్తివాససుఁడు.)

కృత్తు. సం. విణ. (త్) చేయువాఁడు. (ఈయర్థమున సమాసాంతమునందే యుండును. ఉదా: పుణ్యకృత్తు, మొ.) వి. త్. పుం. (వ్యాక) విశేష్యవిశేషణరూపములు ఏర్పడుటకై క్రియలపై వచ్చు ప్రత్యయము. (కృదంతములు=క్రియాజన్య విశేష్యవిశేషణరూపములు. ఉదా: మొలక, వాలిక, గమనము, బంధకుఁడు, మొ.)

కృత్య. సం. వి. ఆ. స్త్రీ. ౧. క్రియ, పని. ౨. అభిచారక్రియవలనఁ బుట్టిన దేవతామూర్త్తిభేదము.

కృత్యము. సం. విణ. (అ. ఆ. అ) ౧. చేయఁదగినది. ౨. క్రుద్ధము, కోపగించినది. ౩. లుబ్ధము, లోభయుక్తము. ౪. భీతము, జడిసినది. ౫. విద్విష్టము. ౬. అవమానితము, పరాభవింపఁబడినది. ౭. ఛేదింపఁదగినది. (కే. ని.) వి. అ. న. కార్యము, పని; ప్రయోజనము. (కల్ప) పుం. (వ్యాక) తవ్యదాదిప్రత్యయము.

కృత్త్రిమధూపకము. సం. వి. అ. పుం. అనేకపరిమళవస్తువులు కూర్చి చేసిన ధూపద్రవ్యము.

కృత్త్రిమపుత్త్రకము. సం. వి. అ. పుం. వస్త్రాదులచేత చేయఁబడినబొమ్మ.

కృత్త్రిమపుత్త్రుఁడు. సం.వి. అ. పుం. ధనక్షేత్త్రాదులందు ఆశ కలిగించి పెంచుకొన్న మాతాపితృవిహీనపుత్త్రుఁడు.

ఇట్లే: కృత్త్రిమసుతుఁడు, మొ.

కృత్త్రిమము. సం. విణ. (అ.ఆ.అ) స్వాభావికము కానిది, కల్పితము. (ఉదా: కృత్త్రిమమైత్త్రి.) వి. అ. పుం. సిహ్లాకము, చిల్లమడ్డి. న. ౧. బిడలవణము, ఒకరకముఉప్పు. ౨. కాచలవణము, గాజుప్పు. ౩. రసాంజనము.

కృత్సము. సం.వి. అ.న. ౧. నీరు. ౨. సమూహము. (వాచ)

కృత్స్నము. సం.విణ. (అ.ఆ.అ.) సమస్తము, అంతయు. వి. అ. న. ౧. నీరు. ౨. కుక్షి, కడుపు.

కృదంతము. సం.వి. అ. పుం. కృత్ప్రత్యయము కడపటఁ గలపదము. (చూ. కృత్తు.)

కృదరము. సం. వి. అ. పుం. కునూలము. (పాణక, గాద, మొ.)

కృప. సం. వి. ఆ. స్త్రీ. ప్రత్యుపకారమును గోరక పరులదుఃఖమును బోఁగొట్టవలెనని యిచ్ఛ, దయ, కనికరము.

కృపణము. సం. వి. అ. పుం. క్రిమి, పురుగు. న. దైన్యము.

శ్లో. వక్తుం నత్యాహముత్సహే సకృపణం దేహీతి
దీనం వచః. (వాచ)

కృపణుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నిర్ధనుఁడు, బీద. ౨. లోభి, పిసినిగొట్టు. ౩. కుత్సితుఁడు. ౪. మందుఁడు, వివేకము లేనివాఁడు.

కృపవాఁడు. మి. విణ. దయను బొందినవాఁడు, అనుగ్రహపాత్రుఁడు.

ఉ. ఎవ్వనిమూర్తి నార్తి యొకయించుక లేదు స
భాంతరంబులం, దెవ్వఁడు పూజ్యుఁడై మెఱ
యు నీజను లెల్ల సదా విధేయులై, యెవ్వని
నాశ్రయింపుదు రహీనవచోవిభవాభిరాముఁ
డై, యెవ్వఁడు తేజరిల్లు నతఁ డెప్పుడు నీ
కృపవాఁడు భార్గవీ. వి. పు. ౧. ౨౦౩.

కృపసే(చే)యు. మి. స. క్రి. దయచేయు, దయతో నిచ్చు.

చ. ...అమ్ముకుందుఁడే, తనయుఁగ నాయ నీశువుఁ
డాఁ గృపసేసె నటంచు హృష్టుఁడై. ఆము.
౫. ౫.

౨. దయతో నుపదేశించు.

సీ. మ్రొక్క నా కైహికాముష్మికసౌఖ్యప్రదాయి
మంత్రము కృపచేయవలయు. వరాహ. ౧౨.
౪౬.

కృపాణము. సం. వి. అ. న.-కృపను పోఁగొట్టునది-ఖడ్గము, కత్తి.

కృపాణి. సం. వి. ఈ. స్త్రీ. ౧. కర్తరి, కత్తెర. ౨. ఛురిక, చురకత్తి.

కృపాణిక. సం. వి. ఆ. స్త్రీ. ఛురిక, చూరకత్తి.

కృపాళు(వు)ఁడు. సం. విణ. (ఉ) కనికరము గలవాఁడు.

కృపి. సం. వి. ఈ. స్త్రీ. కృపాచార్యుని చెల్లెలు, ద్రోణుని భార్య.

కృపీటపాలము. సం. వి. అ. పుం. ౧. కేనిపాతము, ఓడతెడ్డు. ౨. సముద్రము. ౩. వాయువు.

కృపీటము. సం. వి. అ. న. ౧. ఉదరము, కడుపు. ౨. జలము. ౩. ఇంధనము, కట్టియ, సమిధ.

కృపీటయోని. సం. వి. ఇ. పుం. అగ్ని, నిప్పు.

కృపుఁడు. సం. వి. అ. పుం. కృపాచార్యుఁడు. (అశ్వత్థామకు మేనమామ, చిరంజీవులలో నొకఁడు.)

కృమి. సం. వి. ఇ. పుం. ౧. క్రిమి, పురుగు. ౨. కడుపులో నులిపురుగులు పుట్టెడురోగము. ౩. గాడిద. ౪. లక్క.

కృమికంటకము. సం. వి. అ. న. ౧. వాయువిడంగము†. ౨. ఉదుంబరము, మేడి†.

కృమికము. సం. వి. అ. పుం. చిన్నక్రిమి.

కృమికర్ణము. సం. వి. అ. పుం. చెవిలో క్రిములు పుట్టురోగము.

కృమికోశము. సం. వి. అ. పుం. పట్టుకాయ.

కృమికోశోత్థము. సం. వి. అ. న. కౌశేయము, పట్టుబట్ట.

కృమిఘ్న. సం. వి. ఆ. స్త్రీ. హారిద్ర, పసుపు. (కల్ప)

కృమిఘ్నము. సం. విణ. (అ. ఈ. అ) క్రిములను చంపునది. (మనుష్యేతరము—మనుష్యకర్తృకమైనపుడు-అ. ఆ. అ.) వి. అ. పుం. ౧. వాయువిడంగము†. ౨. పలాండువు†. ౩. కోలకందము, ఒకజాతిదుంప†. ౪. పారిభద్రము, వేము†. ౫. భల్లాతకము, నల్లజీడి†.

కృమిఘ్ని. సం. వి. ఈ. స్త్రీ. ౧. ధూమపత్ర, పొగాకు†. ౨. విడంగము†.

కృమిజ. సం. వి. ఆ. స్త్రీ. లాక్ష, లక్క.

కృమిజగ్ధము. సం. వి. అ. న. అగురువు, అగలు.

కృమిజము. సం=కృమిజగ్ధము.

కృమిజలజము. సం=కృమిశంఖము. (రా. ని.) (ఇక్లే: కృమివారిరుహము. రా. ని.)

కృమిణము. సం. విణ. (అ. ఆ. అ.) క్రిములు గలది.

కృమిదంతకము. సం.వి.అ.పుం. పంటిలో క్రిములు గలిగించురోగము, దంతరోగభేదము.

కృమిపర్వతము. సం. వి. అ. పుం. పుట్ట.

కృమిఫలము. సం.వి.అ.పుం. ఉదుంబరము, మేడిచె. న. మేడిపండు.

కృమిరిపువు. సం.వి.ఉ.పుం. వాయువిళంగముచె. ఇట్లే: కృమిశత్రువు.

కృమిల. సం. వి. ఆ. స్త్రీ. బహుప్రసవయగుస్త్రీ, పెక్కుబిడ్డలు గన్నయాఁడుది.

కృమిలము. సం=కృమిణము.

కృమిలిక. సం.వి.ఆ.స్త్రీ. ఎఱ్ఱరంగు వేసిననారబట్ట.

కృమిశంఖము. సం. వి. అ. పుం. శంఖభేదము.

కృమిశుక్తి. సం. వి. ఇ. స్త్రీ. జలశుక్తి, నీటియందలి గుల్ల, శంబూక.

కృమిూలకము. సం.వి. అ.పుం. వనముద్గము, అడవిపెసరచె.

కృశము. సం. విణ. (అ.ఆ.అ.) ౧. బక్కది, చిక్కినది. ౨. సూక్ష్మము, సన్నము. ౩. అల్పము, కొంచెపాటిది, చిన్నది. ౪. క్షీణదశలో నున్నది.

కృశర. సం. వి. ఆ. స్త్రీ=కృశరము. (కల్ప)

కృశ(స)రము. సం.వి.అ.పుం. నూవులు బియ్యము కలిపి వండినపక్వాన్నము.

కృశల. సం. వి. ఆ. స్త్రీ. కేశము, వెండ్రుక.

కృశశాఖము. సం. వి. అ. పుం. పర్పటము, పాపటచెట్టు.

కృశాంగము. సం. విణ. (అ. ఈ, ఆ. అ.) కృశించిన అంగములు కలది.

కృశాంగి. సం. వి. ఈ. స్త్రీ. ప్రేంకణము, ప్రియంగులతచె.

కృశానురేతసుఁడు. సం. వి. స్. పుం-అగ్నియందు రేతస్సును వైచినవాఁడు- శివుఁడు. (రూ. కృశానురేతుఁడు.)

కృశానువు. సం. వి. ఉ. పుం. ౧. అగ్ని, నిప్పు. ౨. చిత్రమూలముచె.

కృశాశ్వి. సం.వి.న్. పుం-కృశాశ్వుఁ డనువానిచే రచింపఁబడిననటసూత్రము అధ్యయనముచేసినవాఁడు-నటుఁడు, నట్టువుఁడు.

కృశి(యి)ంచు. సం. అ.క్రి. క్షీణించు, సన్నగిల్లు.

మ... కృశించె మే నరుచి యాలో మించె నా
రుల్లసించె నురుశ్రాంతి జనించె గర్భము ర
హించె న్మించె నిట్టూరుపుల్. ఉ. రా. ౧. ౧౮౧.

గీ. తనువు కృశియింప శాంతితోఁ దపము సేయు. ఉ. రా. ౫. ౧౮౩.

స. క్రి. కృశింపఁజేయు, క్షీణింపఁజేయు.

(యమునిమాట) క. హరిపాదభక్తులై యీశ్వర
నిందయు శంభుచరణసంసేవకులై, హరినింద
యుఁ గావించిన, దురితాత్ముల రేదు దప్పిలోఁ
గృశియింపన్. రుక్మా. ౨.౨౬, ౨౭.

కృశిక. సం. వి. ఆ. స్త్రీ. ఆఖుకర్ణిలత, ఎలుకచెవిచె.

కృశోదరము. సం. విణ. (అ. ఆ, ఈ. అ.) సన్నని నడుము కలది.

కృశ్యత్. సం. శత్రు. కృశించుచున్న.

కృషకము. సం. వి. అ. పుం. ౧ వృషభము, ఎద్దు. ౨. ఫాలము, నాఁగటికఱ్ఱు. (మే. ని.)

కృషకుఁడు. సం. విణ. (అ. షికా. అ.) కర్షకుఁడు, దున్నువాఁడు. (మే. ని.)

కృషత్. సం=కర్షత్.

కృషాణుఁడు. సం. వి. అ. పుం. సేద్యగాఁడు, కర్షకుఁడు. (వాచ.)

కృషి. సం. వి. ఇ. స్త్రీ. కరిసనము, సేద్యము.

కృషికము. సం.వి.అ.పుం. ఫాలము, నాఁగటికఱ్ఱు.

కృషికుఁడు. సం. విణ.(అ.ఆ.అ.) సేద్యకాఁడు.

కృషీవలుఁడు. సం=కృషికుఁడు.

కృష్టపచ్యము. సం. విణ. (అ ఆ.అ.) దున్నినపొలమునందు పండునది. (ధాన్యాది.)

కృష్టపాక్యము. సం. విణ. (అ.ఆ.అ.) దున్నినపొలమున పండింపఁబడునది. (ధాన్యాది)

కృష్టము. సం. విణ. (అ.ఆ.అ) ౧. ఆకర్షింపఁబడినది, ఈడ్వఁబడినది. ౨. దున్నఁబడినది. (నేల) వి. అ. న. ౧. కర్షణము, దున్నుట. ౨. లాగుట. ౩. కృశించుట.

కృష్టి. సం. వి. ఇ. పుం. పండితుఁడు. స్త్రీ. ౧. ఆకర్షణము, ఈడ్చుట, లాగుట. ౨. దున్నుట. ౩. కృశించుట.

కృష్ణ. సం. వి. ఆ. స్త్రీ. ౧. కృష్ణానది. ౨. ద్రౌపది. ౩. యమునానది. ౪. దుర్గ. ౫. అగ్నిజిహ్వాభేదము. ౬. ద్రాక్షI. ౭. నీలిI. ౮. పిప్పలిI. ౯. నల్లగలిజేరుI. ౧౦. నల్లజీలకఱ్ఱI. ౧౧. గుమ్మడిI. ౧౨. కటుకరోహిణిI. ౧౩. శారిబాభేదము, ఒకజాతిమామెనI. ౧౪. రాజసర్షపముI. ౧౫. పర్పటిI. ౧౬. కాకోలి, కారుకొల్లిI. ౧౭. సోమరాజి, కారుగచ్చI. ౧౮. కృష్ణతులసిI. ౧౯. అతివిష, అతివసI. (కే. ని.)

కృష్ణకందము. సం. వి. అ. న-నల్లనిదుంప గలది-ఎఱ్ఱగలువI.

కృష్ణకము. సం. వి. అ. న. నల్లయిఱ్ఱితోలు.

కృష్ణకర్ముఁడు. సం. విణ. (న్) దురాచారవంతుఁడు, పాపకర్ముఁడు.

కృష్ణకాకము. సం. వి. అ. పుం. మాలకాకి, బొంతకాకి.

కృష్ణకాయము. సం. విణ. (అ.ఆ.అ.) నల్లనిదేహము గలది. వి. అ. పుం. ౧. మహిషము, దున్న. ౨. నల్లనిదేహము.

కృష్ణకాష్ఠము. సం. వి. అ. న. కాలాగురువు, నల్లనియగరు.

కృష్ణకోహలుఁడు. సం. వి. అ. పుం. జూదరి. (త్రి. ని.)

కృష్ణగంగ. సం. వి. ఆ. స్త్రీ. కృష్ణానది. (రా. ని.)

కృష్ణగంధ. సం. వి. ఆ స్త్రీ. శోభాంజనము, మునగI.

కృష్ణగతి. సం. విణ. (ఇ) దురాచారుఁడు. వి. ఇ. పుం. కృష్ణవర్త్మ, అగ్ని.

కృష్ణగర్భము. సం. వి. అ. పుం. కట్ఫలము, పినగుమ్ముడుI.

కృష్ణచంచుకము. సం. వి. అ. పుం-నల్లనిముక్కుగలది-చణకము, సెనగI.

కృష్ణచూడిక. సం. వి. ఆ. స్త్రీ-నల్లనిఅగ్రము గలది-గురిజ, గురివెందI.

కృష్ణచూర్ణము. సం. వి. అ. న. లోహమలము, ఇనుపత్రుప్పు.

కృష్ణజట. సం. వి. ఆ. స్త్రీ. జటామాంసిI.

కృష్ణజీరకము. సం. వి. అ. పుం. నల్లజీలకఱ్ఱI.

కృష్ణతండుల. సం. వి. ఆ. స్త్రీ. కర్ణస్ఫోటాలత.

కృష్ణతామ్రము. సం. వి. అ. న. గోశీర్షచందనము, నల్లగాను ఎఱ్ఱగాను నుండుచందనము.

కృష్ణతారము. సం. విణ. (అ. ఆ. అ) నల్లనికనుగ్రుడ్డు గలది. వి. అ. పుం. హరిణము, ఇఱ్ఱి.

కృష్ణత్రివృత. సం. వి. ఆ. స్త్రీ. నల్లతెగడI.

కృష్ణదంత. సం. వి. ఆ. స్త్రీ. కాశ్మరీవృక్షము, గుమ్ముడుI.

కృష్ణదేహము. సం. విణ. (అ. ఆ. అ.) నల్లనిదేహము గలది. వి. అ. పుం. ౧. తుమ్మెద. ౨. నల్లనిదేహము.

కృష్ణద్వైపాయనుఁడు. సం. వి. అ. పుం. వ్యాసుఁడు.

కృష్ణధ(ధు)త్తూరము. సం. వి. అ. పుం. నల్లయుమ్మెత్త!.

కృష్ణధనము. సం. వి. అ. న. ద్యూతాదిదుర్వ్యాపారములచే గడించినధనము.

కృష్ణనింబము. సం. వి. అ. పుం. సురభిచ్ఛదము, కఱివేఁపచెట్టు.

శ్లో. కృష్ణనింబః కాలశాకః కైడర్యః సురభిచ్ఛదః. (షట్స్కంధనిఘంటువు.)

కృష్ణనీలా(లము)లు. సం. వి. అ. పుం. బ.ధాన్యవిశేషము.

సీ.మందిగంద్రలు నాగమల్లెలు తీఁగెమల్లెలు కృ
  ష్ణనీలాలు వెలువడాలు. హంస. ౪. ౧౨౮.

కృష్ణపర్ణము. సం. వి. అ. పుం. మహాపిండీతకము, పెద్దమంగ!.

కృష్ణపర్ణి. సం. వి. ఈ. స్త్రీ. కృష్ణతులసి, నల్లతులసి!.

కృష్ణపాకఫలము. సం. వి. అ. పుం. కరమర్దము, కలివ!.

కృష్ణపాకము. సం=కృష్ణపాకఫలము.

కృష్ణపుష్పము. సం.విణ.(అ.ఆ.అ.)నల్లనిపువ్వులుగలది. వి. అ. పుం. నల్లయుమ్మెత్త!.

కృష్ణపుష్పి. సం. వి. ఈ. స్త్రీ. ప్రియంగువు!.

కృష్ణఫల. సం.వి.ఆ.స్త్రీ. సోమరాజి, కాయగచ్చ!.

కృష్ణభూమము. సం. వి. అ. పుం. నల్లరేగడనేలగలదేశము.

కృష్ణభేద. సం.వి.ఆ.స్త్రీ. కటుకరోహిణి!.

కృష్ణభేది. సం. వి. ఈ. స్త్రీ=కృష్ణభేద.

కృష్ణము. సం.విణ. (అ.ఆ.అ.) ౧. నల్లనిది. ౨. భీతము, వెఱచినది. ౩. అశుభము. వి. అ. పుం. ౧. నలుపు. ౨. కా!. ౩. కోయిల. ౪. కలివచెట్టు. ౫. అగ్ని. ౬. బహుళపక్షము. ౭. వ్రీహిభేదము. ౮. మేఘము. ౯. కలియుగము. ౧౦. నల్లత్రాఁచు. ౧౧. నల్లయిఱ్ఱి. ౧౨. ఒకజాతియెలుక. న. ౧. మరిచము, మిరియము. ౨. ఇనుము. ౩. నీలాంజనము, సౌవీరాంజనము. (రా. ని.) ౪. కాలాగురువు, నల్లఅగలు. (కల్ప) ౫. సీసము. ౬. పాపము. (కే. ని.)

కృష్ణముఖము. సం.విణ. (అ.ఆ, ఈ.అ.) నల్లనిముఖము గలది. వి.అ.పుం. కొండముచ్చు.

కృష్ణమూలి. సం.వి.ఈ.స్త్రీ. శారిబావిశేషము, ఒకజాతిమామెన!.

కృష్ణయజుర్వేదము. సం.వి. అ.పుం. తైత్తిరీయకయజుర్వేదము.

కృష్ణరక్తిక. సం.వి.ఆ.స్త్రీ. గుంజ, గురివెంద!.

కృష్ణరాయఁడు. సం. వి. అ. పుం. విజయనగరాధీశుఁడగు ఒకప్రభువు.

మ. ...దీర్ఘాయువు నిచ్చుఁగావుత గుణాంభోరా
  శికిం కృష్ణరా,యనికిన్ వారణరాజవక్త్రుఁడు
  కృపాయత్తైకచిత్తాబ్జుఁడై. పారి. ౧. ౩.

గీ. ...అచ్యుతాంశసంభవుఁ గృష్ణరాయక్షితీం
  ద్రు. మనుచ. ౧. ౩౧.

మ. అలపోత్రిప్రభుదంష్ట్ర భోగివరభోగాగ్రా
  ళిరా లుద్భటా,చలకూటోపలకోటిరూపుచె
  డ నిచ్చల్ రాయఁగా నైనమో, క్ష్మాలు
  భూకాంతకు నున్న నయ్యె నరసక్ష్మాపాలు
  శ్రీకృష్ణరా,యలబాహామృగనాభిసంకుమద
  సాంద్రాలేపపంకంబునన్. మనుచ. ౧. ౩౫.

కృష్ణల. సం. వి. ఆ. స్త్రీ. గురివెంద!.

కృష్ణలవణము. సం.వి.అ.న. ౧.గాజుప్పు.౨.సౌవర్చలవణము.

కృష్ణలోహము. సం. వి. అ. న. అయస్కాంతము, సూదంటుఱాయి.

కృష్ణలోహితము. సం. వి. అ. పుం. నలుపును ఎఱుపును కలసినరంగు, ధూమ్రవర్ణము, బూడిదరంగు.

కృష్ణవర్త్మ. సం. విశే. (న్. న్, ఆ. న్) ౧. దుష్టవర్తనము గలవాఁడు, చెడ్డనడవడిగలవాఁడు. వి. న్. పుం. ౧-నల్లనిమార్గము గలవాఁడు-అగ్ని. ౨. రాహువు. ౩. చిత్రమూలము, చిత్రకము!.

కృష్ణవల్లి. సం. వి. ఈ. స్త్రీ. ౧. కృష్ణతులసి!. ౨. కర్కటి, దోస!. ౩. శారిబాభేదము, ఒకజాతి మామెన!. ౪. ఒకజాతిదూడపాల!.

కృష్ణవల్లిక. సం. వి. ఆ. స్త్రీ.జతుకాలత,కోరింద!.

కృష్ణవానరము. సం. వి.అ.పుం. కొండముచ్చు.

కృష్ణవృంత. సం. వి. ఆ. స్త్రీ. ౧. కుబేరాక్షి, కలిగొట్టు!. ౨. మాషపర్ణి, కారుమినుము!.

కృష్ణవేణ(ణ్ణ). సం. వి. ఆ. స్త్రీ=కృష్ణవేణి. రా. ని. కాశికావృత్తి. ౨. ౧. ౨౧.

కృష్ణవేణి. సం. వి. ఈ. స్త్రీ. కృష్ణానది. సం. భాగ. ౫. ౧౯. ౧౮. సం. భార. సభా. ౯. ౨౪.

కృష్ణశకుని. సం. వి. ఇ. పుం. ౧. కాకి. ౨. నల్లనిపక్షి.

కృష్ణశృంగము. సం. వి. అ. పుం. దున్నపోతు.

కృష్ణసఖము. సం. వి. అ. పుం. అర్జునవృక్షము, మద్ది!.

కృష్ణసఖి. సం. వి. ఈ. స్త్రీ. నల్లజీలకఱ్ఱ!.

కృష్ణసఖుఁడు. సం. వి. అ. పుం. అర్జునుఁడు.

కృష్ణసర్షపము. సం. వి. అ. పుం. నల్లావ!.

కృష్ణసార. సం. వి. ఆ. స్త్రీ. శింశుప, ఇరుగుడు!.

కృష్ణసా(శా)రము. సం. వి. అ. పుం. ౧. నల్లయిఱ్ఱి. ౨. ఇరుగుడు, శింశుప!. ౩. జెముడు!.

కృష్ణస్కంధము. సం. వి. అ. పుం. తమాలము, చీకటిమ్రాను.

కృష్ణాంజని. సం. వి. ఈ. స్త్రీ. కాలాంజనీవృక్షము, అడవిప్రత్తి!.

కృష్ణాగురువు. సం. వి. ఉ. న. నల్లయగలు.

కృష్ణాచలము. సం. వి. అ.పుం-కృష్ణునకు ప్రియమగుకొండ-రైవతకపర్వతము. (కల్ప)

కృష్ణాజినము. సం. వి. అ. న. నల్లయిఱ్ఱితోలు.

కృష్ణాధ్వుఁడు. సం. వి. న్. పుం. కృష్ణవర్త్మ, అగ్ని.

కృష్ణాభ. సం. వి. ఆ. స్త్రీ. కాలాంజని, అడవిప్రత్తి!.

కృష్ణామిషము. సం. వి. అ. న-రంగునందు కృష్ణునితో స్పర్ధగలది-ఇనుము.

కృష్ణాయసము. సం. వి. అ. న. ఇనుము.

కృష్ణార్జకము. సం. వి. అ. పుం. ౧. నల్లగగ్గెర!. ౨. నల్లతులసి!.

కృష్ణాలువు. సం. వి. ఉ. పుం. కాలాలువు, నల్లగెనసు!.

కృష్ణావాసము. సం. వి. అ. పుం-కృష్ణునినివాసస్థానము-అశ్వత్థము, రావి!.

కృష్ణాష్టమి. సం. వి. ఈ. స్త్రీ. శ్రావణకృష్ణపక్షాష్టమి, గోకులాష్టమి.

కృష్ణిక. సం. వి. ఆ. స్త్రీ. నల్లావ!.

కృష్ణిమ(ము). సం.వి.న్.పుం. నల్లఁదనము.

కృష్ణుఁడు. సం.వి.అ.పుం. ౧. దేవకీవసుదేవులకొడుకు. ౨. వేదవ్యాసుఁడు. ౩.అర్జునుఁడు. ౪.పర

మార్త్మ. ౫.శూద్రుఁడు. (శే.ని.)

కృష్ణేక్షువు. సం.వి.ఉ.పుం. నల్లచెఱకు.

కృష్ణోదుంబరిక. సం.వి.ఆ.స్త్రీ. కాకోదుంబరి, కాకిమేడి.

కృష్యమాణము. సం.విణ.(అ.ఇ.అ) ౧.దున్నఁబడుచున్నది. ౨.లాగఁబడుచున్నది.

కృష్యము. సం=కర్షణీయము.

క్లృ

క్లృప్తకీల. సం.వి.ఆ. స్త్రీ. వ్యవస్థాపత్త్రము, నియమపత్త్రము. (దస్తావేజు, మొ.)

క్లృప్తధూపము. సం.వి.అ.పుం. సిహ్లకము, చిల్లమడ్డి.

క్లృప్తము. సం.విణ.(అ.ఆ.అ.) ౧. రచితము, నిర్మితము. ౨. సమర్థము. ౩. ఛిన్నము, ఖండింపఁబడినది.

శ్లో. క్లృప్తకేశనఖశ్మశ్రుః...మను. ౪. ౩౫.

క్లృప్తి. సం. వి. ఇ. స్త్రీ. ౧. కల్పనము, రచించుట. ౨. అవధారణము, నిశ్చయము. ౩. ఏర్పాటు.

క్లృప్తికము. సం. విణ. (అ. ఆ. అ) ప్రక్రయము, కొనుట. (వాలా. ని.)

కె

కె. విణ. వృత్తియందు 'కెంపు' శబ్దముయొక్క లుప్తశేషము. (చూ. కెంపు. విణ.)

కెంగట. (చి. ని.) వి. తాటిటెంక.

సీ...కెంగటంచనఁగఁ జెలంగుఁ దాళ, బీజాభిధానంబు...ఆం. భా. ౨. ౭౮.

కెంచేము. విణ. దిట్ట?

క. కాంచిన నవసానాగడ, కెంచపుమాస్టీఁడు బెట్టు గెరలుచుఁ జెలిఁ బై, కొంచు నెదఁ దటాయించన్, గొంచించక మొగలితొకుకు మ్మితిఁ జిమ్మెన్. ఉ. హరి. ౪. ౧౧౪.

వ. వారాంగనలకటాక్షమార్గం బపేక్షించుచుబిరుదుకెంచపుమాస్టీలచాలును ...ప్రబంధ. ౭౮.

కెందమ్మి. వి. (కెంపు+తమ్మి.) ఎఱ్ఱదామర, రక్తోత్పలము.

సీ. కెందమ్మి చెందమ్మి కెందామర యన రక్తోత్పలసంజ్ఞ లై యొప్పుచుండు. ఆం. భా. ౧. ౧౬౪. పారి. ౩. ౨౪.

కెందామర=కెందమ్మి. నైష. ౮. ౭౧. ఆం. భా. ౧. ౧౬౪.

కెందొగ(వ). వి. (కెంపు + తొగ) ఎఱ్ఱకలువ, హల్లకము. ఉ. రా. ౬. ౬౧.

కెంపు. వి. ౧. పద్మరాగమణి.

సీ. మృగనేత్రపెదవితో సాగనుఁ బూనఁ గడంగి కెంపు నీరసము చెక్కించుకొనియె. వసు. ౨. ౪౫.

సీ. పద్మరాగాభిధ పరఁగుఁ గెంపన...ఆం. భా. ౨. ౨౭౭. కాం. ౩. ౪౩.

౨. రక్తిమ, ఎఱుపు.

క. వెండియు నుడుగక రవిసుతుఁ, డొండొండ నిశాతసాయకోత్కరము సముద్దండతఁ బై నించిన నా, ఖండలనందనుఁడు గెంపు గనుఁగవఁ గదురన్. భార. విరా. ౫.౧౦౬.

సీ. కెంజడల్ పై వ్రాలి కెంపు లీన విపంచి మొరయించునారదముని యనంగ. రా. వి. ౩. ౯.

౩. దంతక్షతము.

చ....విడికెంపుకెంపు మీ, ఱు మెఱుఁగు మోవి పైఁ జూఱుచుఱుక్కను కెంపులకుం దలంకఁగన్. దశా. ౭. ౧౫౬.

సీ.దంతక్షతంబు రత్నం బగుఁ గెంపు నాన్... ఆం. భా. ౩. ౫౪.

విణ. (క.త. కెమ్పు. మ. కెంబు—వృత్తియందు మీఁదివర్ణములు వైకల్పికముగా లోపించి 'కె' యనునది మిగులును. దానికి కొన్ని

యెడల నుమాగమమును, కొన్నియెడల పరమగుహల్లునకు ద్విత్వమును వచ్చును. ఉదా: కెంగేలు, కెంజడ, కెంధూళి, కెన్నురువు, కెమ్మోవి, మొ.) ఎఱ్ఱనిది.

చ... మేటివిల్లు వే, కొని కనుదోయి గెంపుగ న
కుంఠితవిక్రమ మొప్పఁ ద్రుంచె నా, తని
ఘనకార్ముకంబు...భార. కర్ణ. ౩. ౧౬౩.
(కెంపుగన్=ఎఱ్ఱనిదికాఁగా.)

సీ. తెలిదమ్మివిరియింటితెలిగంటికెంపువాతెర
సొంపె పవడంపుఁదీఁగెగుంపు. దశా. ౧. ౧౬౪.

కెంగుచ్చు. ఆము. ౪. ౯౨.

కెంగేలు. భార. విరా. ౨. ౩౧౦.

కెంజడ. మనుచ. ౧. ౫౯.

కెంజాయ. భార. భీష్మ. ౨. ౨౨.

కెంజిగు(వు)రు. ఉ. రా. ౬. ౧౭. శుక. ౫.౫౫.

కెంపారు=ఎఱ్ఱనగు.

మ. ఘనరౌద్రోద్ధతి భద్రకాళిక కటాక్షజ్యో
త్స్న గెంపార నుష్ణాని వక్త్రంబు బిగించి
యాఁడుటయు...కాశీ. ౬. ౨౨౭.

కెంపెక్కు=కెంపారు.

ఉ... నేల కెం, పెక్కుచు వచ్చె...భార. వి
రా. ౨. ౩౧౯.

కెంబువ్వు. అచ్చ. రా. యు. ౩౨౩. బిల్హ. ౨. ౧౯.

కెన్నురువు. ఆము. ౪. ౧౦౦.

కెమ్మోము. దశా. ౩. ౧౦౪.

కెమ్మోవి. నైష. ౨. ౨౬.

జ: కెందమ్మి, కెందామర, కెందొగ, కెంపుకంటి, కెంపుగాము, కెంపుసవతు, కెంబసుపు.

కెంపుకంటి. వి. (కెంపు + కన్ను)-ఎఱ్ఱనికన్నులు గలది-కోయిల. (శ. ర, బ్రౌ.)

కెంపుగాము. వి. (కెంపు + గాము)- ఎఱ్ఱనిగ్రహము-కుజుఁడు, అంగారకుఁడు. (శ. ర, బ్రౌ.)

కెంపుసవతు. వి. (కెంపు+సవతు)-కెంపుతో సమానమైనది-స్వాతీనక్షత్రము. (శ. ర.)

కెంబసుపు. వి. (కెంపు+పసుపు) కుంకుమము.

సీ. నునుపుగా దువ్వి తీర్చినకెంపుబాలేందుపస
మీఱునొసటికెంబసుపుబొట్టు. శుక. ౨. ౪౨౩.

కెకరించు. అ. క్రి. అభిలషించు, కోరు. (బ్రౌ.)

ద్వి. లోలత నఱచేతిలో నిమ్మపండు, లీలఁ బో
షింప లాలితవైభవమున, సుకసుకంబున
నుండి స్రుక్కక చావఁ, గెకరించెదవు విధి
గెలువ నీవశమె. నవ. ౧. ౬౮పా. ౧౬పం.

కెచ్చెలితనము. వి. అల్లరి, దొమ్మి, (బ్రౌ.)

కెడ=కడ. వి. (ఇట్లు పరుషాది గా శ. ర—గెడ? చూ. అగ్గెడ.) ౧. పార్శ్వము, ప్రక్క.

గీ. కృపుఁడు వృషసేనుఁడును వారికెడన కూడి,
పార్థతనువునఁ దూపులు పఱపిరి...భార.
ద్రో. ౪. ౩౦౩. (శ. ర, ప్రాఁత ప్రతులపాఠము. 'గెడన' అని వావిళ్ల ప్రతిపాఠము.)

గీ. లలితకలకంఠకోలాహలంబు లెసఁగ, దళ
ముకొని రెండుగెడలఁ గాదంబకోటి, గొ
ల్వ రాచిల్క-సాంబ్రాణిగుఱ్ఱ మెక్కి, దర్ప
కుఁడు పాంథజనులపై దండువెడలె. ఉ. రా.
౪. ౧౫౬.

సీ...పార్శ్వసంజ్ఞ, కెల ననఁ గెలఁ కనఁ గెడ
యన బగి యనఁ బ్రక్కయనంగఁ గన్ప
ట్టు...ఆం. భా. ౨.౧౩౭. (ప్రాఁతప్రతిపా)

౨. దిక్కు.

సీ. ఇటు వల్లెత్రాటిమిక్కుటపుఁ డెక్కురికిబు కెడ
గొప్పతిప్ప వీక్షించినాఁడ. ప్రబంధ. ౧౪౯.

జ: కెడగూడు.

కెడగూడు. అ. క్రి. (√ కెడ) ౧. కూడు, గుంపగు.

ద్వి. గుడికి నేతెంచునయ్యెడఁ బురజనులు, గడ
గూడి తన్నిరుగెలఁకులఁ గొలువ. బస. పు.
౪. ౭౦౯ పం.

౨. ప్రక్కనుండు.

సీ. వెలి లేక నీతోడునీడ యై గడగూడి పరఁగి
నన్నింత యొరవు సేసి. కు. సం. ౫. ౬౦౨.

కెడపు. స. క్రి. (√ కెడయు-త. కెడప్పు) కెడయఁ
జేయు.

౧. పడఁజేయు, పడవేయు, కూల్చు.

చ. మిడుక మదగ్రజన్ముఁ గుళమీఁదికిఁ గట్టుక
పోయి బావిలోఁ, గడపితి వట్టి నిన్నిపుడు
గిటుణఁగింపక పోవ నిత్తునే. జై. భా. ౩.
౧౦౯.

(చంద్రకిరణములు) సీ. కెరలి చీకటిమ్రాను గడ
పంగ నిక్కినసమయగజంబుదంతము లనంగ.
పారి. ౨. ౩౬

౨. విసరివేయు, త్రోయు.

క. ఒకతూపున రఘువీరుఁడు, మకరాకరమధ్య
సీమ మారీచు సురాం,తకుఁ బడఁ గడపి సు
బాహున్, బ్రకటశిలీముఖముఖాగ్ని భస్మ
ము చేసెన్. రామా. ౪. ౫౦.

౩. చంపు.

క. తొడిగిననాపటుబాణము, కడుఘోర మమో
ఘ మంతకర మగుటను నే, విడువను దొడిఁ
బడ నెవ్వనిఁ, గడపునో యని సంశయమున
గిరిచరవర్యా. భా. రా. కిష్కిం. ౧౯౩.

క. ఈహరిణనయనఁ గడపిన, స్త్రీహత్యయుఁ గ
డప కున్నఁ జెచ్చెర స్వామి, ద్రోహంబును
బాటిల్లెడు, నూహించిన నాకు నెద్ది యుచి
తము చేయన్. హరిశ్చ. ౫. ౧౪౩.

౪. పాడుచేయు, నాశనముచేయు.

స్రగ్ధర. చించెం జెండాడె మట్టెం జిదిమె విఱి
చెఁ గ్రొచ్చెన్ విఘట్టించె దంచెన్, ద్రుంచెం
జక్కాడె మోఁదెం దొడ [illegible]
ద్ధతిం గాశికాపూః, పంచక్రోశీధరిత్రీపరిధిఁ
గరిసురప్రత్యనీకుండు హేలా, సంచాలోద
గ్రభంగిన్ జలముకొని వనీసౌధవప్రాట్టవీ
థుల్. కాశీ. ౬. ౧౭౬.

౫. హరించు, పోఁగొట్టు.

గీ. అచ్యుత యనంత గోవింద యనెడు నామ, కీర్త
నం బౌషధం బౌచుఁ గడపఁ జాలు, రోగజా
లంబు నెల్ల నారుధిగాఁగఁ, దథ్య మీమాట
దప్పదు ధర్మపుత్ర. శేష. ౧. ౫౧.

కెడయాడు. అ. క్రి. (కెడ+ఆడు.) నడయాడు,
సంచరించు.

సీ. ఈహంసయానంబు నింతయొప్పయి యున్న
యతివ యిక్కడఁ గడయాడె నేని. షోడ.
౨. ౩౯.

కెడయిక. వి. (√ కెడయు) ౧. పాటు, పతనము.
(శ. ర.) ౨. చావు, మరణము. (శ. ర.)

కెడయు. అ. క్రి. (క. త. కెడు) ౧. విఱిగిపడు;
పడు, కూలు.

క. కూలెడుగుఱ్ఱంబులు ధగ, వ్రాలెడు నేనుఁగులుఁ
గడయురథములు నై ... భార. భీష్మ. ౩.
౩౫౩.

ద్వి. ఉత్తరుఁడును మూర్ఛ నొరగ వాపురము,
నెత్తు లేకను నప్పుడిలమీఁదఁ బడియెఁ, గడ
పిన వీక్షించి క్రీడి యేతెంచి, కడు వేగ హ
రులవాగలు పట్టి యొత్తి. ద్వి. భార. విరా.
౨. ౪౪ పా.

క. రక్కసకుఁ దాను నెక్కుడు, రక్కసయై
కృష్ణుఁ డిట్లు క్రౌర్యావేశం, బక్కజముగఁ
బచరింపఁగ, నక్కుటిలాసురియుఁ గడపె
హో యనుచు భువిన్. హరి. పూ. ౫. ౧౫౧.

౨. ఛిన్నమగు, తెగు.

సీ. వరములు వడయుంగ శిరములు గడయంగఁ
బంక్తికంఠుఁడు శిరిపాలఁ గనిరొ. ఉ. హరి.
[illegible]

౩. చచ్చు, మరణించు.

మ. కెడసెన్ దుప్పులు డింకవేసె నెలుఁగుల్ గి
ట్టెన్ బులుల్ సింగముల్, కడగొట్టెన్ ...
సారంగ. ౧. ౧౦౭.

క. అంగిరసుఁడ నీకేటికి, సంగరము తపస్వివరు
లసవనముహుతముల్, మ్రింగినలా వకటయి
చటికిం గొఱయే తొలఁగు మెదిరి కెడయుక
నాచేన్. హరి. ఉ. ౮. ౭౯.

౪(=ఎడయు.)పాయు, ఎడమగు.

గీ. ఎడసెఁ బురివిచ్చె నెడమయ్యెఁ గెడసెఁ జెం
గెఁ, బాసెఁ గేడించె నాఁగను బరఁగుచుండు,
వీడె ననుటకు...ఆం. భా. ౩. ౮౫.

జ: కెడపు, కెడయుక, కెడవు, కెడ్బెరసు.

కెడవు. వి. (√కెడయు) పాటు, పతనము. (శ. ర, బ్రా.)విణ. ప్రక్కకు పడినది, ఒఱిగినది. (చూ. ఒడ్డగెడవు.)

క. విడువిడుఁ డని ఫణి పలుకఁగఁ,గడుభరమున
మొదలఁ గుదురు గలుగమిఁ గెడవై,బుడబుడ
రవమున నఖిలము, వడవడ వడఁకఁగ మహా
ద్రి వనధి మునింగెన్. భాగ. ౮. ౧౯౯.

తలకెడవుగన్=తలక్రిందుగా.

వ. భగ్నచరణంబులై తలకెడవుగం ద్రెళ్లినతు
రంగకళేబరంబులం గవుంగిలించుకొని ...
పారి. ౫. ౧౩.

కెడ్బెరసు. విణ. (కెడ+బెరయు=కెడగూడు?-క. బెరసు=కూడిక, కలయుక.) సంకీర్ణము, కలసినది.

క. దురమున మెడ వొడ దల మొల,బఱ శిర ము
ర ముక్క ప్రక్క... కె,డ్బెరసై యేప్పడ
కలితీ,కర మయ్యె జముండు కుడిచి క్రక్కి
నభంగిన్. కు. సం. ౧౧. ౭౬౦, ౬౯౪.

కెరగొట్టు. అ. క్రి. (కెరలు+కొట్టు. శ. ర.) కిలకిలఁ బలుకు.

సీ...కెరగొట్టె ననఁగను గిలకిలఁబలి, కెనసెడి
మాట యా...ఆం. భా. ౩. ౯౭.

కెరలించు=కెరలుచు.

(ప్రకోపింపఁజేయు, ఉద్రేకింపఁజేయు.)

గీ. సోయగము గాంచి తిలకించి సొబగుమించి,
మరులు గెరలించి కెరలించి మదిఁ గరంచి,
యఱమరలు దీఱ లాలించి యామతించి,కలి
కితొలికూటమి విభుండు తులకరించె. కృ.
శకుం. ౩. ౫౦.

సీ. కొనగోరు నాటించి కూర్మి పాటించి నాతమ
కంబుఁ గెరలించుతలిరుఁబోఁడి. శశాం. ౪.
౫౯.

(కోపింపఁజేయు.)

ఉ. ఇంకిటు నిన్ను నమ్మ నను నేమిటికిం గెరలిం
చె దెంతయుం,బొంకము గానియీవలని బొం
కులు మాచవి గావు రుక్మిణీ,పంకజపత్త్రనే
త్రకును బ్రాణపదంబులు గాని వల్లవీ,కింకర
చాలుఁ జాలు నడికింపకు నింపకు లేనికూయ
ముల్. పారి. ౧. ౧౨౬.

(బాధించు.)

క. రాచిలుకా కోమలిదెసఁ, జూచితె శ్రుతికటు
వులనెడు శుకనామము నీ,కేచాడ్పునఁ ద
గు వల దిఁక, మాచెలిఁ గెరలించి తేని మాట
లు వచ్చున్. విజ. వి. ౩. ౫౮.

గీ. కేలిఁ గబళించి యాత్మిచూలి మించి, శూ
లిఁ గెరలించి యుగ్రగ్రహాలి నొంచి, యొం
దు నున్నను దెత్తు నీయిందువదన,వదన నసుఁ
జూడు మదవద వదలి యధిప. రామా. ౫.
౨౭౭.

కెరలియాడు. అ. క్రి. (కెరలి+ఆడు) ఉత్సహించు.

గీ...బాణాసురుండు,దనుజసుందరీసహితుఁడై
మనసులోనఁ, గెరలియాడుచు మధుపానకే
ళిఁ దేలి,యాహవముఁ గోరుచుండె...ఉ.
హరి. ౪. ౨.

http://telugothesis.com

కెరలు(ర్లు). అ. క్రి. (క. కెరళు) ౧. ప్రకోపించు; అతిశయించు; పొంగు.

గీ. కుడుపుపైఁ గుడ్చు దివనిద్రఁ గూరు సురత, పరత నొందుఁ జెల్లాయాసపడు విమూఢుఁ, డతని బాధించు దోషత్రయంబు గెరలి. భార. అశ్వ. ౧. ౧౧౬.

గీ...అన్వధూటిఁ, బర్ణశాలాంతరముఁ జేర్చి బ్రాహ్మణుండు, కెరలుకోర్కులఁ గందర్పకేళిఁ దేలె. మనుచ. ౬. ౩౫.

చ. కెరలు స్రవంతి...ఆము. ౪. ౧౫౦.

(వ్యవ) పసరు కెర్లి వాంతిరూపముగాఁ బైకి వచ్చినది.

౨. విజృంభించు, చెలరేఁగు.

సీ. ఒండొరులసరోషహుంకృతిఁ గెరలుచుఁ గెరలి తూపులవాన గురిసి కురిసి. రాఘవ. ౪. ౨౨౫, ౨౩౧.

గీ. గొంటుగాఁ గోయిలలు రేఁగి కుమ్ములాడు, మొనసి వలితెమ్మెరలు కెర్లి పెనఁగులాడు. కువల. ౩. ౯౫.

౩. కోపించు, చిరాకుపడు.

చ...మాంసముల్, నెరపుచు యజ్ఞవిఘ్న మవలీల నొనర్తురు సారెసారెకుం, గెరలి శపింప వారిఁ బరికించి తపోవ్యయ మోర్వలేమి చేన్. భా. రా. బాల. ౧౭౩.

గీ. అనఘచారిత్ర యెవ్వ రేమన నొకింత, కెరలని సుశీల సంపన్న గేస్తురాలు. సారంగ. ౩. ౪౬.

పంచచామరము...మ జిట్ల వచ్చి సారెసారె నన్నుఁ గెర్లఁ జేయ రాక పామ్మిఁకన్. విప్ర. ౪. ౫౯.

౪. సంభ్రమించు, తత్తఱపడు.

చ. కెరలక క్రమ్మఱింప నడుగెంటనె నిల్చె నొకింత నూకినన్, శరనిధు లేడు దాఁటు మెయి చాఁచి చివుక్కున ను[illegible]రమున గాయ మైనపతిఁ గాచుఁ జలింపక తత్పురీహరుల్...పాండు. ౧. ౧౧౪.

ద్వి. వరకపీంద్రులు మహావంశవర్ధనులు, కెరలి పొఱుదురె ప్రాకృతులచందమున. రం. రా. యు. ౪౦౮ పా. ౬ పం.

౫. ఒలుకు.

క...ఇనో,దమ్మగుకథ వినియొడ యని, కమ్మనిచక్కెరలు కెరలఁగా నిట్లనియెన్. శుక. ౪. ౧౦౭.

౬. వ్యాపించు, ప్రసరించు.

గీ. నియతిచేతఁ గదర్థితుండయిన ధైర్యపరుని ధైర్యగుణంబు మాన్పంగఁ దరమె, క్రిందు సేయంగఁబడినట్టికృష్ణపథుని, కీల లెందైన మీఁదుగాఁ గెరలుఁ గాదె. భర్తృ. ౧. ౭౭.

౭. భ్రమించు, తిరుగు, దొర్లు.

చ. పరిమిళితప్రవాళనవపట్టపటధ్వజమాకనూతనస్మరరథరాజముల్ భ్రమరజాలగుణాంచితపాంసుచక్రముల్, గెరల మహాబలంబు దరలింప లతావనితాళి యువ్వలే, మనసు బంతులట్ల శుకమండలి గూడెడిఁ గంటె పైపయిన్. వసు. ౩. ౧౩౫.

౮. కూయు, రుతముచేయు.

గీ. ప్రమదమునఁ దేఁటు లెలుఁగెత్తి పాడుచోట, శారిక లనంగశాస్త్రముల్ చదువుచోటఁ, గీరకలకంఠములు క్రొవ్వి కెరలుచోటఁ, బావురములారజంబులు పలుకుచోట. మనుచ. ౩. ౧౧౧. (శ. ర. పా-'కేయు' ముద్రి.)

జ: కెరగొట్టు, కెరలించు, కెరలియాడు, కెరలుకొను, కెరలుచు, కెరలువోడుము.

కెరలు(ర్లు)కొను. అ. క్రి. (కెరలు+కొను.) చెలరేఁగు.

గీ. పలుల దిక్కుల నెంచి దుర్వార మైన, కీడు [illegible]చుఁ గేకలిడుచుఁ, గెర్లికొను

చుచు దనపేరు కేరికొనుచు, వచ్చె నచటికి దుబుడక్కవాఁడొకండు. హంస. ౨. ౨౭.

కెరలుచు(ల్చు)=కెరలించు. స. క్రి. (√కెరలు) కెరలఁజేయు.

౧. ఎగయఁజేయు.

సీ. విరహచింతాగ్ని నివ్విధిఁ గెరల్పుదు నన్నప గిదిఁ బద్మపరాగ మెగయఁగొట్టి. గీ... విహరింపఁ దొడఁగె మందానిలంబు. వరాహ. ౩. ౭౫.

౨. వ్యాపింపఁజేయు.

ఉ... ధైర్యముం జెదరి చెంత సఖీమణిఁ గాంచి పింటివే, తమ్ములదాయమూపు నెఱితావిఁ గెరల్చువసంతు నేపు నా, కమ్మనివిల్తుకోపుఁ జెనకం గలచక్కనిమోహనాంగునిన్, గొమ్మకొ చూడవమ్మ నలకూబరుఁడా యితఁ డంబుజాననా ఉ. హరిశ్చ. ౪. ౧౧౫.

౩. ఉత్సాహపెట్టు.

ఉ... పృథుభీషణబాహుల సాహసంబులన్, దడవి కెరల్చుచున్ జనిరి నాథుని మ్రోల నృపాలనందనుల్. మనుచ. ౪. ౩౦.

౪. తమకింపఁజేయు.

ఉ. ఆమధురంపుసొంపు కడు నాత్మఁ గెరల్ప... కళా. ౬. ౧౨౪.

౫. కోపింపఁజేయు.

చ. హరి నరయన్ గుఱుం ఘనున నత్తఱి సాగరు లుర్వి రోసి వే, సరి ధరఁ ద్రవ్వి త్రవ్వి బలిసద్మగులై హరిబుద్ధి దక్కఁచి, క్రూర మునిముచ్చ టంచు గమకింపులచేఁ గపిలుం గెరల్చి తద్గురుతరకోపదీపమునకున్ శలభాకృతిఁ జెంది రందఱున్. చం. రా. ౩. ౧౪.

కెరలువోవు. అ. క్రి. (కెరలు+పోవు) ౧. విజృంభించు.

ఆ. అతని చేత నున్న యమృతకుంభము నూఁది, కెరలువోడిచి సురలఁ గి[illegible] యసురపుంగవు లెల్లను, మూఁకలు తెనిబలిమి మానవేంద్ర. భాగ. ౮. ౨౯౫.

౨. వర్ధిల్లు, పెరుఁగు (శ. ర.)

(తేడిపిల్ల) గీ. గరిమ నీగతి మెల్లనఁ గెరలువోడిచి, చెలఁగి యాడంగ భరతుండు చిత్తమందు, సంతసిల్లుచు నుండె... భాగ. ౫. ౧. ౧౦౭.

కెలఁకు. స. క్రి. ౧. కదలించు, రేఁపు.

వ... ఇందులకుం బొందుపడు ప్రత్యుత్తరంబుల వీనిఁ గెలఁకిన బుద్ధిక్షోభంబుగా నింతకంటె నేమి యబద్ధంబు వినంబడునో... ఆము. ౬. ౩౬.

ద్వి... ఆడినపుండ్లు గోలలను, గెలఁకిన క్రియ... పండితా. మహిమ. ౨౯౧ పొ.

ద్వి... కెలఁకెదు సుతుచావు... పండితా. మహిమ. ౨౯౧ పొ. (ఇట 'స్మృతికిఁ దెమ్ము' అని భావము.)

౨. ఊడఁబెఱుకు, పీఁకు.

వ... భగునికన్నులు కెలఁకి పూషుపండ్లు వెఱికి... కాశీ. ౭. ౯౫. (శ. ర. పా-'కలికి' ముద్రి.)

సీ. పరదారదర్శనాపరము లౌనికనుల్ కెలఁకఁ గఁ గాని నాకినుక పోదు. మల్లుపు. ౩. ౩౫.

కెలను. వి. జొ. (దీని 'ను' వర్ణమునకు ఏకత్వమున వికల్పముగాను బహుత్వమున నిత్యముగాను బిందుపూర్వక 'కు' వర్ణము వచ్చును.) ౧. పార్శ్వము, ప్రక్క.

సీ... పార్శ్వసంజ్ఞ, కెలనఁ గెలఁకన... కన్పట్టు... ఆం. భా. ౨. ౧౩౮. (ప్రాఁత ప్రతిపా.)

క. కెలఁకులఁ బిఱిందిదెసయుం, గలయం బరికించి... భార. విరా. ౨. ౩౨౭.

క. బలఁగము గలభూపాలుఁడు, గెలనిమహీశ్వరులబుద్ధికిని వ్రేఁగగుచున్. భార. శాం. ౨. ౩౫౮.

మ. తనుకున్ ముత్తెపుఁగొల్వుకూటమున నిద్రాసం[illegible]సైఁ, గొలువై యుండె సురా 'సురా

http://sanskritcentral.org

దులు కెలంకులన్ చేరి సేవింపఁగా ... దశా. ౫. ౨౯.

౨. దాపు, సమీపము.

గీ. కెలను దా వంజ దగ్గఱ క్రేవ పొంత, యంచ
యొద్ద నా నికటాఖ్య లగు మహేళ. ఆం. భా. ౩. ౨౧.

గీ. ... కెలన నున్న, చిన్నముద్దులసిరియాళసెట్టి క
నియె. హర. ౨. ౬౩.

౩. దిక్కు, దెస.

చ. కురిసెఁ బ్రచండవృష్టి ఘనఘోషము లెల్లకె
లంకులన్ భయం,కరములుగా...భార. అర. ౩. ౨౯౬.

విశే. ౧. సమీపస్థుఁడు.

ఆ. ఆవులింత తుమ్ము హాసంబు నిష్ఠీవ,నంబు గుప్త
వర్తనములు గాఁగఁ, జలుప వలయు నృపతి
గొలు వున్నయెడల బా,హిరము లైనఁ గెలని
కగ్గలగుట. భార. విరా. ౧. ౧౩౬.

౨. ఎదుటివాఁడు, పోటిగాఁడు.

గీ. కెలని నోడించువిధముఁ దా గెలుచువిధముఁ,
దలఁచుకొనుచును రాజ్యతంత్రంబు చాగు,
రీతిఁ గోల్పడి యంచితఖ్యాతిఁ బాయు, నెర
ను నొప్పదు జూదంబు నృపకుమార.పి.శకుం. ౪. ౧౭౪.

కెలయు. అ. క్రి. ౧. కేను, చెలరేఁగు.

సీ ... కట్టుకొంగు. గీ. తొలఁగి జఘనంబు కని
పింపఁ గెలసి నవ్వు. దశా. ౮. ౧౯౦.

క. జగతాఁగ యొకతె దిట్టుమ, మగువా నాస
రికి నీఁదుమా యన నదియున్, మొగ మెగఁ
జేయుట కెలయుట,తగినది గద యీఁతనీళ్లఁ
దగుసతి కనియెన్. రా. వి. ౩. ౧౨౦.

౨. వేడుకపడు, ఉత్సాహము నొందు.

గీ. కెలసి కెలపుల్గుగములు గ్రుక్కిళ్లు మ్రింగఁ,
గ్రమ్ముకొని వచ్చువెన్నెలచెమ్మ యనఁగఁ,
దొలుకెలుపు దోఁచెఁ దూర్పునఁ ద్రుళ్లుమ
బ్బ,నునురునకుఁ బెట్టుబలితంపు బెసరువో
లె. చంద్రా. ౫. ౫౩.

౩. విఱ్ఱవీఁగు, గర్వించు, నిక్కు.

సీ. నిలుచుండి చంకచేతులు కట్టుకొనువాఁడె
కొలువ రా రే మంచుఁ గెలయ సాగె. కువల. ౨. ౨౪.

ద్వి. కెలయుచు నిను నీవె కీర్తించుకొనెదు, కుల
జుండు తనుఁదానె కొనియాడుకొనునె.రం. రా. అర. ౧౭౭ పా. ౧౫ పం.

౪. కసరుకొను, కోపపడు.

సీ. స్త్రీలఁగా నందఱ సృష్టింపరైతి రంచును నుప
ధాతలఁ జూచి కెలయు. దశా. ౪. ౧౧౯.

కెలవు. వి. అనురాగము, వలపు.

క. పలువురకొక భామినిపైఁ,దలఁపును నొకవా
రసతికిఁ దగఁ బలువురపై, వలపును మృగవి
హగాదుల, కెలవు రసాభాసమయ్యె క్షితి
నెట్లన్నన్. వరస. ౩. ౧౪౪.

క. గుఱిచేసి గిన్నెఁ బంపిన, తనవాతను మళ్లి
పంపఁ దగ దంపినచో, మఱి మిమ్ముఁ గొదవ
చేసిన,తెఱఁ గగుఁ గెలవులను మీమదిం
గడు నెడయున్. విప్ర. ౪. ౬౩.

కెలసము. వి. (క. కెలస) ౧. పని, కృత్యము.

వ. పాండవులం బరిమార్చుపని నేఁడ చేయక మ
ఱి చేసిన రారాజు నిర్గతప్రాణుం డైన నాకె
లసం బెవ్వరి కెక్కుడు ... భార. సౌ. ౧. ౨౪.

వ. నాకుం దగిన కెలసంబు గంటి దీని కింతకు మై
కొంటిఁ దాంబూలంబు దయసేయుము...కు. సం. ౪. ౪౧౦.

క. చిక్కనలగుసంబునఁ దల,ప్రక్కలుగా మోఁ
ది చంపి వైచిరి మఱియుం, బెక్కుఝషంబు
లఁ బట్టిరి, యక్కెలసము మాని తనిసిరి ...
వేం. పంచ. ౧. ౭౧౯.

౨. అక్కఱ, కావలసినపని, అభీష్టకృత్యము.

ఉ...ఏను నీ,చుట్టమ నై భుజాబలముసొంపున నీకెలసంబు దీర్చెదం,జట్టన నన్నుఁ బంపుము భృశంబుగ నెయ్యది కార్య మిత్తఱిన్.భార. ఆర. ౫. ౨౨౮.

చ...భవచ్చరణంబులఁ గొల్వ వచ్చితిం, గెలసము దీనికంటెఁ బరికింపఁగ నెయ్యది నాకుఁ జెప్పుమా. వేం. పంచ. ౧. ౧౬౬.

౩. నిమిత్తము, హేతువు.

చ.బలుసెగ నించువిల్లడుగుఁబట్టినదే యిపు డాకుబూదిగెం,పులఁ ద్రిరుచిత్వ మూఁది మరుముష్టిబిగిం దివిఁ గ్రాయుమాక్తికం,బుల జడిజొమ్మనం దొరఁగుఁబో యిదియింద్రుని దేనిపుట్టరాఁ,గెలసమొ నాఁగఁ బోల్వలుజిగింగరకాస్రుతి నొప్పె మేఘముల్. ఆము. ౪. ౯౬.(కెలసమొ=హేతువేమి.)

౪. సేవ, ఉపచారము.

సీ...దివిజగణంబులు నెరపులై యీశుండు పురము లేయఁ. గీ.దలఁచినంతన బోరనఁ దమకుఁ దార,వచ్చి కెలసంబు సేసినవారె కారె. కు. సం. ౨. ౧౬౦.

ద్వి. ఏకాంతమున హాటకేశ్వరం బేఁగి,యాకాంతుఁ గెలసంబు లర్పించువారు. పండితా. పర్వ. ౩౬౨ పా.

కెల్లగించు. స. క్రి. ౧. పెల్లగించు. (శ. ర.) ౨. రేఁచు. (శ. ర.)

కెల్లుమలఁగు. అ. క్రి. పరాఙ్ముఖమగు, పెడమొగముపెట్టు.

గీ. శైలసుతయును... కేకరాలోకనంబులఁ గెల్లుమలఁగి. హర. ౩. ౮౧.

కెళకుళి=కేళాకూళి.

(క్రీడాసరస్సు).

సీ. ఈకెళకుళిలోన నెలనాఁగ ప్రోదిరాయంచలకవల నిందించియాడె. షోడ. ౮. ౩౮.(శ. ర.పా.)

కెళవు. వి. ౧. ప్రక్క, పార్శ్వము.

చ. అని వినిపింప నప్పు డమరాధిపసూనుఁడు వచ్చి ధర్మనం,దనునకు నమ్రుఁడై కెళవునన్ భజియింప ముదశ్రుపూరలో,చన యయి కుంతి...జై. భా. ౮. ౧౨౩.

గీ. ఊరు పాడైనఁ గెళవులయూళ్ల కుటికి, మెసవ దొరఁకొంటెఁ బ్రజ మారి మసఁగినట్లు. మనుచ. ౫. ౨౬.

౨. దూరము.

క.అనఘుఁడు సత్త్వమె రూపై,జనియించినవాఁడు వీఁ డసాధ్యుం డీవే,శను బ్రద్యుమ్నాదుల నిట,నునిచి మనము కెళవు తొలఁగి యుండుద మనుచున్.జై.భా.౫.౫౩.(చూ. ౫౪.)

కెళాకుళి=కేళాకూళి.

(క్రీడాసరస్సు.)

సీ. ఈకెళాకుళిచెంత రాకేందుబింబాస్య తివిరి యంచకు నడ ల్దిద్దుచుండె. రసిక. ౩. ౧౧౭.

కెళాకూళి=కేళాకూళి.

(క్రీడాసరస్సు)

గీ. తావితమ్మికెళాకూళిదండ నొప్పు, గొప్పవన్నెటికాల్వకు నుప్పరిగకు, నతులజలసూత్రమిడినట్టియద్భుతంబుఁ, గాంచి రాజన్యమూర్ధన్యకన్యఁ బొగడె. రా. వి. ౩. ౮౧.

కెళ్లుకొను. స. క్రి. (త. కెళ్లు=తిను.) నోటవైచుకొను.

వ. వెండియు నొండెడలం గుంభముక్తముక్తాఫలశర్కరిలంబు లగు నేనికమెదళ్లు కెళ్లుకొనియు నమలి చవిగొన లేక మరల వెడలఁ గ్రక్కు డాకినీగణంబులును...కవిక.౨.౧౯౭.

కెవనిబంటు. వి. (త. కెవుని=గవను, కోటగుమ్మము.) గవనిబంటు, కోటగుమ్మము కాచువాఁడు, ద్వా[illegible]శేషము.

వ... రాయబారులు ముగ్రాణంపుఁదగలు కవని బంటులు వేశ్యాజనంబు లనియెడుడెబ్బది రెండు వినియోగంబులవారలు నలుచెఱఁగు లఁ గొలిచి రాఁగన్... ప్రబంధ. ౭౦.

కెవ్వు. వి. ఆర్భటయుం దగునుల్లాసాదిసూచకధ్వని కనుకరణము.

గీ. శంకరుఁడు నందిపై నెక్కి హుంకరించి,యు
తిశయార్భటిఁ గెవ్వన నార్చి పేర్చి. ఆని.
౮. ౮౬. (బ్రౌ, ముద్రి. పా. 'క్రేవు' శ.ర. పా.)

వ...ఉఱుము లురముఖబృంహితంబు లనియు
రేసి యేసగాఁ దివిసి తడవిండ్ల నేసి కెవ్వు
నం గూసి డాసి...వసు. ౨.౧౧. ('క్రెవ్వు' ముద్రి. పా.)

కే

కే. వి. ఉత్సాహమును దెలుపుధ్వనికనుకరణము.

క. ... నీప్రియతనయుం,డోయమ్మ కడవ లన్ని
యుఁ,గే యని బోరగిలఁ ద్రోచి కేరుచు వ
చ్చెన్. హరి. పూ. ౫. ౨౧౨.

ఉ...భస్మము మేన నలంది కెంజడల్,భూమిని
వ్రాల శూలమును బూనుక కే యని గంతు
లేయునా, స్వామినిఁ జూచు నెచ్చెలికిఁ బై
నెవ రావెఱవేఁకిఁ దీర్పఁగన్. పార్వ. ౮.
౯౮.

కేందుకము. సం. వి. అ. పుం. గాలవవృక్షము, లొద్దుగు.

కేందువు. సం. వి. ఉ. పుం. తిందుకము, నల్లతుమికి.

కేంద్రము. సం. వి. అ. న. (జ్యోతి) ౧. వృత్తక్షేత్రముయొక్క మధ్యస్థానము. ౨. లగ్నమును దానికి చతుర్థసప్తమదశమస్థానములును.

కేఁగో. వి. నెమిలికూఁతకు అనుకరణము.

క. కేఁగోదమునెమిలి పల్కెడుఁ, గేఁగో యని
వైశ్య మనకు గెలు పగుఁ జుమ్మీ. క్రీడా.
౫౨.

కేక. వి. (సం. ప్రా. కేకా. క. కేక.) ౧. నెమిలికూఁత.

సీ... కేక కేక యనంగను దనరు... ఆం. భా. ౨.
౯౬.

౨. అఱపు, పెద్దకూఁత.

క. ఆకేతిఁ బాదపము పో,సారంగధరుండు తో
డిజననాథసుతుల్, సారెకుఁ గేకలు వేయఁ
గఁ, గారాకూర మయి మనసు గళవళపడఁ
గన్. సారంగ. ౨. ౩.

జ: కేకరించు, కేకరింత, కేకించు.

కేక. సం. వి. ఆ. స్త్రీ. నెమిలికూఁత.

కేకటగెమ్మటలు. వి. బ. వేళాకోళములు.

ద్వి. కర మనురక్తియు కారణంబుగను, గిరిజేశుఁ
గేకటగెమ్మట లాడి,యును సరసము చేసి
యును గేలి చేసి,యును...పండితా. మహిమ.
౨౭౩ పా.

కేకయము. సం. వి. అ. పుం. ఒకదేశము.

కేకయి. సం. వి. ఈ. స్త్రీ. కేకయదేశాధిపతికూఁతురు; కైక. (దశరథుని భార్యలలో నొకతె. భరతునితల్లి.)

కేకరము. సం. వి. అ. న. మెల్లకన్ను. (వాచ.)

కేకరాక్షి. సం. వి. ఇ. న. మెల్లకన్ను; కడకన్ను.

శా. మానిక్రోధవిధూతపత్త్రముల మామాతో స
పత్త్రల్గదా, కానీ రం డని కేకరాక్షిరుచి
మొక్కల్ ప్రక్కలన్ శార్ఙ్గతూ,ణానల్పా
హిపకల్పకాండతతులం దారం బురిం బొ
ల్చునా,జానేయంబులు ఫేనహాస మిడి కై
జాహొర లల్లాడ్చుచున్. ఆము. ౨. ౨౬.

కేకరాక్షుఁడు. సం. విణ. (అ. ఈ. అ) మెల్లకంటివాఁడు.

కేకరించు. అ. క్రి. (√ కేక - క. కేకరిసు.) ౧. కేకలు వేయు.

ద్వి. క్రీడించి మలయుచుఁ గేకరించుచును. నవ. ౩ భా. (శ. ర.)

౨. గొంతుక సవరించుకొనుచు సకిలించునట్లు ధ్వని చేయు.

ఆ. వచ్చి మదికి మెచ్చువచ్చునచ్చెలిబడా, వగలఁ జూచి వింతపదము వాడి, కేకరించి కొన్నిపోకలు పోయి య,చ్చెడెచూపు దన్నుఁ జేరకునికి. శుక. ౧. ౪౨౭. ప్రబంధ. ౭౮౮.

స. క్రి. గద్దించు, అదలించు.

సీ. ఇంచునీటిని గేకరించుచల్లనిమాట జాబిల్లితోఁ బొందుఁ జలుపుమోము. గంధ. ౧౯౯. (ఇట ఔపమ్యమును దెలుపును.)

కేకరించు. సం. అ. క్రి. కడగన్నుపెట్టు.

గీ. కనియుఁ గానని విధమున ననఘతేజుఁ, డెఱిఁగియును నెఱుంగనిభంగి నింద్రుదిక్కుఁ, గేకరించియుఁ జూడక కృష్ణుఁ డంచి, తాననుం డయి యుండె ననాదరమున. హరి. పూ. ౭. ౧౯౬. (శ. ర. పా.)

కేకరింత. వి. (√ కేకరించు). ౧. కేకలు వేయుట. (శ. ర.) ౨. గొంతు సరి చేసికొనునపుడు కలుగుశబ్దము.

సీ. ఒదవెడు గాద్గద్య మదిరిపాటునఁ బల్కరింపఁ బుట్టెడు కేకరింత దెలుప. ఆము. ౫. ౬౦.

కేకరుఁడు. సం. విణ. (అ. ఆ. అ) మెల్లకంటివాఁడు. (వాచ.)

కేకాలి. సం. = కేకావలము. (వై. ని.)

కేకావలము. సం. వి. అ. పుం. - కేకలుగలది - నెమిలి.

కేకి. సం. వి. న్. పుం. = కేకావలము.

కేకించు. అ. క్రి. (√ కేక) కేకలు వేయు, (మయూరము) ధ్వని చేయు.

గీ. మెఱసి క్రొవ్వేణి వెంటిపై నెఱసి పాలయు, నడలు దరికొని వావిరి సఱమచుండెఁ, గాన నెల్లఁ జెలంగ గ్రక్కదల మదము, దగిలి కేకించుపురినమ్మిపగిదివోలె. కు. సం. ౫. ౫౬౫.

కేకి(క)సలు. వి. బ. ౧. పరిహాసము చేయునపుడు కేకలు వేయుచు కొట్టుచప్పటలు.

మత్తకోకిల... దొడ్డక్రొవ్విరిబంతులన్, వాలిరువ్వుచు లీల నవ్వుచు వారివారికి వారిలోఁ, గేలిఁ దేలుచుఁ జాలఁ బ్రేలుచుఁ గేకసల్ వడిఁ గొట్టుచున్. రాజ. చ. ౨. ౧౬౦.

౨. నమస్కారములు, మ్రొక్కులు.

రగడ. శ్వేతాద్రిస్థలి సింహాలోచనున కెలమిని గేకిస లిచ్చుచు భక్తిని. హంస. ౪. ౨౦౩.

గీ. విరుల కేటికిఁ జేరెద విఱులతరులఁ, గిసలయాల కేల యింత కేకిసల మసలఁ, బొగడ దండజయాన యీపొగడపండ, దవన మవనంబునవరింప దవనతాంగి. బహు. ౨. ౪౧.

కేకి(క)సగొట్టు, కేకి(క)సలుగొ(ల్గొ)ట్టు = పరిహాసము చేయునపుడు కేకలు వేయుచు చప్పటలు కొట్టు; కేకలు వేయుచు చప్పటలు గొట్టి నవ్వు.

ఉ. కేకిసగొట్టి యోర్తు గిలిగించిన నొక్కవిలోలనేత్ర లీ,లాకలకంఠకూజితముల న్నగ... చంద్ర. ౪. ౧౭.

చ. వనిత యొకర్తు మున్నొకని గవాక్షతలంబున నింతు లుండుటం, గనుఁగొనఁ జోటు తేమి నొకకార్యముపేరిట బాల నోర్తు వం, చనఁ దొలఁగంగఁ బిల్చి రభసంబునఁ దత్పతిజాలకంబు చేకొని హరిఁ జూచెఁ గేకిసలుగొట్టుచు బోటులు దాని నవ్వఁగన్. పారి. ౩. ౧౨. ('కేకసలుగొట్టు' ప్రా. పా.)

వ. ఆకసంబుఁ గేకసల్గొట్టి కాకుసేయుట [illegible]లు... ప్రబంధ. ౪౦.

http://telugutthesis.com

సీ. ...కేకసల్గొట్టె నాఁ గేకలువేయుచుఁ గేలు దట్టి. గీ. నవ్వుట చెలంగు ... ఆం. భా. ౩. ౯౮.

కేకి(క)సలాడు=కేకిసలుగొట్టు.

గీ. వృష్ణిభోజాంధకులు కురువీర యిట్లు, రేఁగి మద్యపానం బొనరించి ముదముఁ, బొంది కేకిసలాడుచుఁ బోఁదువడని, పలుకు లెసఁగంగఁ దిరిగి నవ్వులు సెలంగ. భార. మా. ౪౧.

ఉ. కాక మదీయవాక్యములు గైకొన నొల్లక మోరత్రోపునన్, గేకసలాడుచుం జనినఁ గింకరసైన్యముతోడఁ గూడి యేఁ, జేకొని మిమ్ము గెల్చి యతిచిత్రమహాఘనమేతుఁ డైనయా, లోకవినిందితున్ నరకలోకముఁ జేర్చెదఁ బంత మొప్పఁగన్. మత్స్యపురాణము. ౩. ౯౭.

కేటత్రాడు. వి. ఔ. యమపాశము.

క. పితరదొర కేటత్రాటం, జతనంబునఁ దివియ మిగుల జదుపున సెదలో, వెత కుడుమతపసి బిడ్డని, బ్రతికించి యసంబు గన్నబల్లిదున కొగిన్. నీలా. ౧. ౨౨.

కేటాయించే=ఖేటాయించే. స. క్రి. వేఱుపఱుచు. (శ. ర, వా.)

కేడ. విణ. (త. కేడన్.) ధూర్తుఁడు.

సీ. చెడుగు గావరి నీచు చెరికి కేడ ములుచ బేరజ మన ధూర్తుపేరు వెలయు. ఆం. భా. ౩. ౮.

కేడించే=క్రేడించే. స. క్రి. ౧. తొలఁగించు.

గీ. లేచి మెలపునఁ దాను గీలించియున్న, మెట్టు సడలించి వాకిటఁ బెట్టినట్టి, తడకఁ గేడించి పొదరునఁ దార్చిభూమి, సురశిఖామణి యటు లొంగి చూచునపుడు. విప్ర. ౩. ౬౭.

ద్వి. క్రిందటిగాలిగాఁ గేడించి రథము, నందు పాటునఁ దోలు మనుచుఁ దోలించి. ద్వి. హరిశ్చ. పూ. ౬౯౫పం.

౨. అలక్ష్యముసేయు, సరకుగొనకుండు.

వ...బాణుండు సాత్యకిం గేడించి ప్రళయాగ్నియుం బోలె విజృంభించి ... భాగ. ౧౦. ఉ. ౪౧౭.

శా. శృంగారాదిరసోదయంబునకు సంసిద్ధాస్పదం బైనత, ద్రంగన్నాయకనాయికానిచయముం దత్తద్గుణశ్రేణిచేఁ, బొంగార న్వివరింతు నేర్పడ సముద్భూతప్రబోధాత్తు లెల్లం గేడింపక యాదరింపుఁడు దృఢోల్లాసంబు శోభిల్లెడున్. కావ్యా. ౩. ౨.

అ. క్రి. ౧. తొలఁగు, అపసరిల్లు; యుద్ధమునుండి తొలఁగు.

సీ. కట్టరా దీతనిపరు వగ్గలం బని భావింపఁగా సమీపమున నిలుచు, నదరి పార్శ్వంబుల కడ్డంబు వచ్చినఁ గేడించి యిట్టటుఁ గికురువెట్టు. భాగ. ౧౦ పూ. ౧౬౨౮.

సీ. ఘృతశుద్ధి గావించి కేడింపఁజేయక కులటను సతిగఁ గైకొనెడునాను. పార్వ. ౨. ౧౨౩.

(కేడింపఁజేయక:-బహిష్కరింపక.)

(చాణూరుఁడు కృష్ణునితో నన్నమాటలు)

సీ. కేడించి కుంభినిక్రిందికిఁ బోరాదు మనుజసింహుఁడ నని మలయ రాదు. భాగ. ౧౦ పూ. ౧౩౪౦.

సీ. మొన పేర్చి వైరులు మోహరించినవేళఁ గేడింప కప్పుడె గెలుచుటొండె. నా. పంచ. ౧. ౨౯౧.

జ: కేడించుకొను.

కేడించేకొను= కేడించే. (కేడించే + కొను - స్వార్థమున.)

(పాఱిపోవు.)

సీ. జోడించినసివంగి కేడించుకొనునిత్తి వెనుకగాఁ గుట్టూర్పు విడిచి త్రెళ్ల. గీ...ఒకమహానినద మెగసె. శుక. ౪. ౯౭.

కేడువాఱు. అ. క్రి. (క. త. కేడు=నాశనము.) నశించు, చచ్చు.

గీ. సారథులు వ్రాలఁ గొమ్ములు చదిసి కూలఁ, బ
క్కెరలు వ్రీలఁ గరవాలపటలి తూలఁ, గే
డువాఱంగ నవి పోరు ఖేచరాళి, హర్షమునఁ
జూడఁగాఁ బొమ్మ లాడినట్లు. కుచల. ౨.
౧౪౫. (కేడివాఱు-ముద్రి)

కేడెము=కేడము. వి. (సం. ఖేటకమ్. ప్రా. కేడ అం. త. కేడయం.) ఖేటకము, డాలు, పలక.

సీ. తలబొమిడికము కత్తళము కేడెము కత్తి యా
దిగాఁ గలవి ముస్తీ దొనర్ప. ఉ. రా. ౪.
౨౭౮.

సీ... ఖేటక మెసఁగును గేడె మనఁగ... ఆం.
భా. ౨. ౨౧౬.

కేణిక. సం. వి. ఆ. స్త్రీ. పటకుటి, గుడారము.

కేతకము. సం. వి. అ. పుం. ౧. మొగలి†. ౨. ధ్వజము, జెండా. న. మొగలిపువ్వు.

కేతకి. సం. వి. ఈ. స్త్రీ. ౧. పచ్చపూమొగలి, గేదఁగి†. ౨. గేదఁగిపూవు. ౩. మాలతి, జాజి†. ౪. నదీవిశేషము, సువర్ణముఖి.

శా. మాలూరచ్ఛదనోత్పలాబ్జసితపద్మశ్రేణిభారం
బు కుం, డాలగ్నం బొనరించి హస్తి శశిజూ
టప్రాంతమం దుంచి త, త్కాళన్యస్తమణుల్
పడం దుడిచి కేతక్యాపగం గ్రుంకుచున్, గే
లన్నీరముఁ దెచ్చి మై దొడసి భక్తిం బూ
జనల్ సేయఁగన్. కాశీ ౪. ౧౭౩.

ఉ. ఆతఁడు కేతకీతటినియందు నిజాంగము దోఁ
చి తత్పయో, ధాతసమస్తదేహుఁ గలధౌత
మహీధరగేహు నర్చనో, పేతునిఁ జేయు ...
కాశీ. ౪. ౧౫౦.

కేతనము. సం. వి. అ. న. ౧. గృహము, ఇల్లు. ౨. నిమంత్రణము, శ్రాద్ధాదులందు భోజనమునకు పిలుచుట. ౩. ధ్వజము. ౪. చిహ్నము. ౫. కృత్యము, కర్జము. ౬. చాపము, విల్లు. (కే. వి.)

కేతుతార. సం. వి. ఆ. స్త్రీ. ధూమకేతువు, తోఁక చుక్క.

కేతుభము. సం. వి. అ. పుం. మేఘము.

కేతుమాలము. సం. వి. అ. పుం. న. నవవర్షములలో నొకటి. (కల్ప.)

కేతురత్నము. సం. వి. అ. న. వైడూర్యమణి.

కేతువు. సం. వి. ఉ. పుం. ౧. నవగ్రహములలో నొకటి (ఇది ఛాయాగ్రహము.) ౨. టెక్కెము, జెండా. ౩. చిహ్నము. గుఱుతు. ౪. కాంతి. ౫. ధూమకేతువు. ౬. అగ్ని. ౭. కిరణము ౮. రోగ విశేషము. ౯. శత్రువు. ౧౦. తక్కిలిచెట్టు, వైజయంతిక†. విణ. ఉ. పుం. శ్రేష్ఠుఁడు. (విలమ్స)

శ్లో. మనువంశకేతుం. సం. రఘు. ౨. ౩౩.

కేదరము. సం. వి. అ. పుం. ఒకానొకవృక్షము. (కల్ప.)

కేదరుఁడు. సం. విణ. (అ. ఆ. అ) కేకరుఁడు, మెల్లకంటివాఁడు. (అమరసుధ.)

కేదారకటుక. సం. వి. ఆ. స్త్రీ. ఒకజాతికటుకరోహిణి†.

కేదారకము. సం. వి. అ. పుం. ఒకజాతివడ్లు.

కేదారగౌళ. సం. వి. ఆ. స్త్రీ. ముప్పదిరెండునపుంసకరాగములలో నొకటి.

సీ. కాంభోజి కేదారగౌళ శోకవరాళి పున్నాగ
గుమ్మకాంభోజి ... హంస. ౫. ౧౨౪.

కేదారజము. సం. వి. అ. న. ౧. ఒకజాతివడ్లు. ౨. పద్మకాష్ఠము, ఓషధివిశేషము†.

కేదారము. సం. వి. అ. పుం. న. వరిమడి. పుం. ౧. హిమవత్పర్వతప్రాంతమం దున్నఒకానొక కొండ. ౨. ఆలవాలము, పాదు. ౩. ఒకానొకపుణ్యక్షేత్రము.

కేదారుఁడు. సం. వి. అ. పుం. - భార్య తలయందు గలవాఁడు - గంగాధరుఁడు, శివుఁడు.

కేనము. వి. ౧. మాయ, వంచన.

వ. నిజనందనలం బుజ్జగించి వెలయాలి కేనంబు లలవడ నోజగొల్పుచు...కు. సం. ౭.౧౪౧.

ద్వి. కేన మేటికిఁ గందిగింజనుగాఁపు, వానిని వేఁప కవ్వలఁ జవి గాద, యనుమాట నిజమయ్యె...ద్వి. పరమ. ౫౩౨ పా. ౧౧ పం.

౨. (క. కీన=అల్పము.) న్యూనత, కొఱఁత.

ఉ...గాం, గేయుఁడుఁ దారకాసురుఁడుఁ గేనము లేకని సేసి కీసునన్.కు.సం.౧౨.౯౨౫.

కేనారము. సం. వి. అ. పుం. ౧. తల. ౨. కపోలము, చెక్కిలి. ౩. సంధి, కీలు. ౪. కుంభినరకము. (మే.ని.)

కేనిపాతకము. సం=కేనిపాతము.

కేనిపాతము. సం. వి. అ. పుం- పడవ నడిపించునపుడు నీటియందు వేయఁబడునది-అరిత్రము, ఓడత్రెడ్డు.

కేమద్రుమము. సం. వి. అ. పుం. ఒకానొక జాతకయోగము. (చంద్రునకు ధనవ్యయస్థానములయందు గ్రహములు లేకుండుట.)

కేయూరము. సం. వి. అ. న - భుజశిరస్సున నుండునది-అంగదము, భుజకీర్తి. పుం. రతిబంధవిశేషము.

కేరజే(ర్జే)ము=కేరిజే. వి. పక్షివిశేషము.

గీ. కారుకోళ్లును గాఁజాలుఁ గక్కెరలును, బారువములుఁ బూరేళ్లును గేరజములు, గువ్వలును మొదలుగ లెక్కకొలఁది మీఱఁ, గలవు పులుఁగులు సేతులు గ్రక్కఁ గ్రొవ్వి. చిత్రభా. ౩. ౧౨౨.

గీ. అంచలు నెమిళ్లు కేర్జము ల్పంచవన్నె, చిలుకలు పికాదిశకునము ల్గలసి పలుక. హంస. ౫. ౧౪౩.

సీ. గిజిగాఁడు పూరేడు కేర్జంబు పొన్నంగి ....

గీ. అనఁగ నిట్లని పక్షిభేదా[illegible] ౨. ౯౭.

కేరడము. వి. (√ కేరు.) ౧. వక్రోక్తి, వంకరమాట; పరిహాసము, గేలి.

గీ. తప్పు గలభర్తమ్రోల సోత్ప్రాసఫణితిఁ, గేరడము లాడుసతి మధ్యధీర...నరస. ౨. ౨౯.

శ్లో. ప్రియం సోత్ప్రాసవక్రోక్త్యా మధ్యా ధీరా దహేద్రుషా. సా. ద. ౩. ౬౧.

గీ. క్రేణి యనఁ దచ్చన యనంగఁ గేరడ మన, గేలి యన మేల మన మందె మేల మనఁగ, నాట యనఁ ద్రస్తరి యనఁగ హాళి యనఁగఁ, బొలుచుఁ బరిహాసములు ... ఆం. భా. ౧. ౧౩౯.

చ ... నెచ్చెలుల్, పకపక నవ్వి కేరడపుఁబల్కులు పల్కఁగ నెట్టకేలకున్...చంద్రా. ౨. ౧౪౫.

౨. చతురోక్తి, చమత్కారపుమాట.

గీ. ఇటుల వజ్జారశేఖరుఁ డేలఁ బట్టి, యింటిలో నున్నవస్తువు లెదురువెట్టి, వలపులకుఁ జిక్కి కేరడములకుఁ జొక్కి, సంగమసుఖంబు కొన్నాళ్లు జరిపెఁ గన్నె. హంస. ౨. ౧౧౨.

౪. తిరస్కారము,

సీ. యదుపుంగవున కింత యపకార మొనరించి దేవతావిభుఁ డైన దిగులు చొరఁడె ... అద్దేవుమనుమని నద్దిరా యెటు చూతు ననక కేరడ మెవ్వఁ డలవరించె. ఉ. హరి. ౫. ౨౭౨.

౫. తిరస్కారపుమాట.

ఉ. బాడబశూరునిం జెనకుపార్థివు లెవ్వ రటంచుఁ గేరడం, బాడ బలాయి దేటిమద మంచు భృగూద్వహగర్వవార్ధికిన్, బాడబ మాప్రతాపము గనంబడఁజేసి... ఉ. రా. ౧. ౯౦.

క. అనవుడు నడుగక మిక్కిలి, కినుకం గేరడము లాడ గేలిగఁ గొనుచున్, విని విని వేసరి

యోర్వక, యొనసినవగతోడఁ గూడ నీపడు చనియెన్. యయా. ౩. ౭౮.

గీ. ఇతని కెక్కుడిసామ్రాజ్య మేడ బ్రదుకు, చెడి యెఁ దెక తేర యనుచుఁ గేరడము లాడె. వేం. పంచ. ౧. ౩౬౯.

(పావురము) లయగ్రాహి. పేరెములు వాఱుచు సమీరునిహుటాహుటినిఁ గేరడము లాడుచు మహారయముతో న,య్యారె యన మీఱి ...సారంగ. ౧. ౧౨౧.(ఇట ఔపమ్యద్యోతకము)

కేరడము చేయు=తిరస్కరించు.

సీ. అయ్యింతి తనపాపలందు మిక్కిలి కూర్మి బెరయ సంజ్ఞాదేవిబిడ్డ లయిన. గీ. ముప్పురను గేరడము సేయ నవ్విధంబు, సైఁప లేక యొకప్పుడు శమనుఁ డలిగి, చరణ మెత్తియు దల్లి పైఁ జాఁచెఁ దన్న. హరి. పూ. ౧. ౧౭౭.

కేరడించు. స. క్రి.(√కేరడము) కేరడము చేయు. (వక్రార్థము కలదానిని గాఁ జేయు; పరిహసించు.)

సీ. కడు మెఱయింపకే కటకంబు లన ప్రాయఁ గటకము ల్లుభయత్నగరిమ ననుచుఁ. గీ. జెలి పలుకుఁ గేరడించుచు...వసు. ౫. ౭౬.

సీ. తక్షకసముదగ్రదంష్ట్రాగళద్విషకీలకీలాక్రీడఁ గేరడించి. గీ. యబ్ధి నావిర్భవించి యాహర విరించి, మఘవదమరాళరవరాళిమదికి జాలి, గ్రుచ్చె...హాలాహలంబు. లక్ష్మీ. ౧. ౧౨౮. (ఇట ఔపమ్యద్యోతకము.)

కేరళము. సం. వి. అ. పుం. దేశవిశేషము.

కేరళి. సం. వి. ఈ. స్త్రీ. ౧. కేరళ స్త్రీ. ౨. జ్యోతిర్గ్రంథవిశేషము. ౩. హోర, రాశిలో సగము భాగము.

కేరళుఁడు. సం. వి. అ. పుం. కేరళ దేశస్థుఁడు.

కేరించు. అ. క్రి.(√కేరు) విజృంభించు, చెలరేఁగు.

మ...పూవుఁదీఁ,గగుదెం దావలరాచయొంటరి కడుం గేరించుచుం జి[illegible] ౭౮. (శ. ర. పా.)

కేరింత. వి. (√కేరించు) నవ్వు.

గీ. నగవు నవ్వు కేరింత నాఁ దగును హాస,ము ...ఆం. భా. ౧. ౧౩౧.

కేరింతలుగొట్టు=ఉత్సాహముతోఁ గూడిన కేకలు వేయు.

(వ్యవ) వాఁ డూరక కేరింతలుగొట్టుచున్నాఁడు.

కేరిజె=కేరజము.

సీ. పిచ్చుక కేరిజ బెగ్గురు వడ్రంగి...ప్రబంధ. ౨౩౮.

కేరు. అ. క్రి. ౧. ఉత్సాహపడు.

క. భృత్యులఁ దీర్పరు లైనయ,మాత్యులఁ గన్గొని ప్రమోదమతి నఖిలజన,స్తుత్యముగ మంగళోచిత,కృత్యము లొనరింపుఁ డనినఁ గేరుచు వారున్. రుక్మి. ౨. ౧౬.

౨. ఉల్లాసముతో నుండు.

సీ. కోరి కాంతులతోఁ జకోరికల్ రతిఁ గేరె... మనుచ. ౩. ౨౩.

క. పొంగుచు మూఁడు జగంబులు, రంగనఁగఁగ నేలుచుండి ప్రాలినబలుదీ,వింగేరెదు నీకిపుడా,బంగరుఁజిటిపాప చెలిమి పాటిల వలదే. అచ్చ. రా. అర. ౩౨.

౩. ఉల్లాసముతో పలుకు; ఉల్లాసముతో కూయు.

చ...కుచంబు లోరగా,వెలువడఁ బైఁట వేయు నెఱవింతగఁ గేరు మరులొక్కనంగ బె,ళ్కులు గొనఁ జూచు లేనివగలుం గొని మాటికిఁ గుల్కు గోటిచి,మ్ములు నొనరించు నవ్వెలఁది మోహపుఁబాయము వానిఁ జూచినన్. హంస. ౧. ౨౧౭.

గీ. కీరకలకంఠములు క్రొవ్వి కేరుచోట. మనుచ. ౩. ౧౧౧.

౪. [illegible]పడు, తమిగొను.

http://telugutthesis.com

చ... ఉ,గ్మలి మఱియొత్తు వేవలిని గంధము మెత్తి మిటారిగుబ్బలన్, గలయఁ బ్రసూనమాలికలు గట్టి హారింగనఁ జేరెఁ గేరుమన్. రుక్మి. ౫. ౨౬.

౫. చెలరేఁగు.

చ... కువలయాధిపుపాటలు పాడినం గరం, బలరుచుఁ గేరి కేరి నగు నన్యులపాటలు పాడినం గరం, బఱయుచు నేడ్చు లోకు లవురా పతిభక్తి యటంచు నవ్వఁగన్. కళా. ౬. ౧౯౫.

చ... నీ, కిల నొకరుండు సాటి గలఁడే యన బెట్టుగఁ గేరి నవ్వుచున్. ఉ. రా. ౫. ౧౯౯.

స. క్రి. ౧. ఎగతాళిచేయు.

వ... సంగడీలం జీరువారును సంగరధీరులం గేరువారును ...పారి. ౮. ౬౬.

ఉ. ఊరక చుట్టుకొన్నఁ గమలోత్పలపంక్తులు వాడు నంచునో, యేలను గూర్చి చుట్టితివ యెంతటిజాణవు మేలుమేలు నీ, నేరుపు మెచ్చవచ్చు నని నిచ్చలు మచ్చిక శంభుఁ గేరు నీ, హారగిరీంద్రకన్యక దయామతిఁ గోర్కులు మా కొసంగుతన్. ఉ. రా. ౧. ౮.

౨. నిందించు, దూషించు.

శా. మారుం బేర్కొని దూఱు గంధవహుఁ బల్తుఱుం దుటారించి వే, సారుం జైత్రునిఁ గేరు ... శుక. ౧. ౩౧౮.

౩. చులుకఁజేయు, లాఘవపఱచు, తిరస్కరించు.

గీ. వారకన్యక యని నీవు కేరవలదు, దీనితో నాకు నేస్తంబు పూని కూర్చెఁ, గడఁకమై మిత్రవరుఁడు సంకరమనీషి. చంద్ర. వి. ౧. ౨౩.

క. రంగుగ నెన్నడుమున ని, న్నుం గేరె నటంచుఁ గినుక నూల్కొన గరితన్, మ్రింగితివో నిక్కంబుగ, సింగము కలచంద మెల్లఁ జెపుమా సరగన్. అచ్చ. రా. ఆర. ౯౧.

చ... క్రొమ్మొగులువన్నియఁ గేరుచు గొప్పతీరహో...నీలా. ౨. ౧౯. (ఇట ఔ౦పమ్యదో

తకము.)

౨. శిశురోదనధ్వన్యనుకరణము.

ఉదా: పాలు లేక పసివాఁడు కేరుకేరు మని ఏడ్చుచున్నాఁడు. కుక్కను జూచినతోడనే పిల్లవాఁడు కేరుమన్నాఁడు.

జ: కేరడము, కేరడించు, కేరించు, కేరింత, కేరుకొను, కేరుచు, కేరుపు.

కేరుకొను. స. క్రి. (√ కేరు) ఉత్సాహముతో చెప్పుకొను.

గీ... కీడుమేలును దెల్పుచుఁ గేక లిడుచుఁ, గల్లికొనుచును దనపేరు కేరికొనుచు, వచ్చె నచటికి డుబుడక్కవాఁ డొకండు. హంస. ౨. ౨౭.

అ. క్రి. ఉత్సహించు.

వ... ఒండొరులఁ గడవం గేరికొను బేతాళబాలికాజనంబులవలనను... పారి. ౫. ౧౩.

కేరుచే=కేరు. (చూ. కేరుపు.)

కేరుపు. వి. (√కేరుచే) కేరుట, విజృంభణము.

క. గారాబునఁ బెరిఁగినకళ్యం, గారాంబుధి గాని గడుసు గా దొకనాఁడున్, గేరుపుల గాసిఁ బెట్టెదు, నూరాసుత చూడ నూననుకుమార సుమీ. పాంచా. ౫. ౧౫. (శ. ర. పా.)

కేలకుఁడు. సం. వి. అ. పుం. ప్లవకుఁడు, కత్తివాదరమున్నగువానిపై నాట్యముచేయు నర్తకుఁడు. (కల్ప.)

కేలాసము. సం. వి. అ. పుం. స్ఫటికము. (వాచ.)

కేలికుంచిక. సం. వి. ఆ. స్త్రీ. భార్యానుజ, స్యాలిక, మఱఁదలు. (వై. ని.)

కేలు. వి. ఔ. అనా. (సం. కులిః.) ౧. హస్తము, చేయి.

సీ. నడు మింత యని కేలఁ దోడికి పట్టినధాతయంగుళిరేఖలజ్జాస్యవళులు. నైష. ౨. ౧౫.

చ. అన విని నవ్వి యవ్వికసితాంబుజలోచన

పైఁటకొంగు కే,లున నులివెట్టుచుం దళుతళుక్కనుచూపులఁ జూచి...శుక. ౨. ౪౬౯.

గీ. కట్టినాఁడఁ గేలఁ గంకణంబు. పాండు. ౪. ౧౦౫.

క ... ఇరు,గేలులఁ గనుపట్టు నతనికిని దివ్యములై ... వి. పు. ౩. ౧౦౧.

మ. తళుకొత్తుఁ ... కేల్గింతికిఁ. ఆము. ౫. ౨౦. కళా. ౧. ౩.

౨. తొండము.

(గజవర్ణనము). సీ. చలువచే ద్వార వేదు లెత్తింగి నిల్చి తజ్జనజిఘృక్షుకుఁ గేలు సాఁచి సాఁచి. ఆము. ౨. ౨౪. వసు. ౧. ౧౦౭.

జ: కేలుదండ, కేలుమెకము, కేలుమొగుచు, కేలుమొగ్గ, కేలుమోడుచు, కేలుమోడ్పు, కేలువిడుచు, కేలుసాఁచు, కేలొసఁగు.

కేలుదండ= కైదండ. వి. (√కేలు) (హస్తావలంబము.)

చ... రఘూద్వహుం డతిరయంబున లక్ష్మణుకేలుదండతో ...

సీ...అందలం బెక్క... దశా. ౭. ౨౮, ౨౯.

కేలుమెకము. వి.(కేలు + మెకము) ఏనుఁగు,హస్తి.

గీ. పద్మరాగంపుబోదెలపడుకటింటి, సన్నసున్నంపుఁదిన్నియచందుచుట్టు, మెట్టికలనీలపుంగేలుమెకముదోయి, పరఁగి యొప్పారుగొప్పయుప్పరిగ కరిగి. రా. వి. ౫. ౮౫.

కేలుమొగుచు. అ. క్రి. (√కేలు)నమస్కరించు.

గీ. ... ఉత్పలాక్షి, కృష్ణవర్త్మకు భక్తిమైఁ గేలు మొగిచి. హరిశ్చ. ౩. ౧౩౦.

కేలుమొగ్గ. వి. (కేలు+ మొగ్గ) అంజలిబంధము, చేమోడ్పు. (శ. ర, బ్రౌ.)

కేలుమో(ల్మో)డుచు(డ్చు). అ. క్రి. (√కేలు) కేలుమొగుచు, నమస్కరించు.

గీ. కప్పురము దబ్బపండులు నిప్పుపువ్వు, మొదలుగాఁ గానుకలు పెట్టి మ్రోల నిలిచి, పలికి రిట్లని కేల్మోడ్చి ప్రభునిఁ గూర్చి. రసిక. ౧. ౬౪, ౨. ౧౦౬.

కేలుమో(ల్మో)డ్పు. వి. (కేలు+మోడ్పు) నమస్కారము. ఆం. భా. ౨. ౧౭౫.

కేలువిడుచు. అ. క్రి. (√కేలు)-హస్తసంజ్ఞచేత అనుజ్ఞయిచ్చు-ఆజ్ఞాపించు.

ఆ. పన్ని వేగిరించుపరనిజధ్వజినులఁ,జూచి కోప మేచి త్రోచి యపుడు, పోర నొండొకంటిఁ బొడుచుట కవనీశ,విబుధరిపులు గేలు విడుచుటయును. కవిక. ౨. ౧౫౧.

కేలుసాఁచు. అ. క్రి. (కేలు + చాఁచు.) యాచనార్థము చేయి చాఁచు.

సీ. శ్రీకాంత దా నయ్యుఁ బ్రియు నిరోధింపదు క్రిందై విరోధికిఁ గేలుసాఁప. వసు. ౧. ౬౫.

కేలొసఁగు. అ. క్రి. (కేలు+ఒసఁగు.) కేలుమోడ్పొసఁగు, నమస్కరించు.

రగడ. వ్యాఘ్రపురస్థలియందు మహాబాహుస్వామికిఁ గేలొసఁగెద హితముగ. హంస. ౪. ౨౧౩.

కేళకుళి=కేళాకూళి.

గీ. కేళికాగారములపొంతఁ గేళకుళులఁ, జారవెఱచుజోటి యెట్టులిచ్చోటిమేటి, తేటగాజంగపూనీటియేటికాల్వ, దాఁట నోపెనా కపరమ్మ బోటులార. రసిక. ౪. ౪౪.

కేళకూళి=కేళాకూళి.

సీ. కుక్కుటేశ్వర కేళకూళి నుద్భవ మైనమణికర్ణిక నొనర్చి మజ్జనంబు. భీమ. ౩. ౧౮౯.

కేళాకుళి=కేళాకూళి.

సీ ... క్రీడాఖాతమై కనుపట్టుఁ గేళాకూళి యనఁగఁ గేళాకుళి యన. ఆం. భా. ౧. ౧౬౩.

కేళాకూళి=కేళాకుళి, కేళకూళి, కేళకుళి, కేళా

కుళి, కేళాకూళి, కేళకుళి. వి. క్రీడాఖాతము, క్రీడాసరస్సు.

శా. ఆకద్రుంపుటనంటిమూఁకనడిచాయన్ మిం
చుపన్నిటికే,ళాకూళిన్ దిలకించి యావరిని
జెల్వం బైనచెంగల్వరా, జాకట్టుం దెలిచల్వ
దిన్నె గని యారా యెంత సౌఖ్యప్రదం, బై
కన్పట్టిన దీస్థ్యం బనుచ దైత్యస్వామి యం
దుండఁగన్. ఉ. రా. ౪. ౧౬౬.

కేళి. సం. వి. ఇ. పుం. ఇ,ఈ. స్త్రీ. ౧. ఆట,క్రీడ.. ౨. స్త్రీపురుషులవిహారక్రీడ. ౩. పరిహాసము. ఇ. స్త్రీ. భూమి. (వాచ.)

కేళిక. వి. (శ. ర. ను బట్టి యిది తెనుఁగుగా గ్రహింపఁబడినది-సం. కేళికా. త. కేళిక్కై.) నృత్యము, నాట్యము.

చ... జక్కిణికొరవంజి మేళములఁ గేళిక సల్పి
రి... రామా. ౨. ౧౩౧. (శ. ర. పా.)

ద్వి. చాఁగు బళా యనుశబ్దముల్ మ్రోయఁ,గాఁ
గేళికలతోడఁ గర మర్థి నేఁగి. ఖస. పు. ౭. ౧౫౪.

కేళిక. సం. వి. ఆ. స్త్రీ=కేళి.

కేళికము. సం. వి. అ. పుం. అశోకము.

కేళికల. సం. వి. ఆ. స్త్రీ. ౧. సరస్వతివీణె,కచ్ఛపి. (వాచ)

కేళికిల. సం. ఆ. స్త్రీ. రతి,కామునిపత్ని.

కేళికిలుఁడు. సం. విణ. (అ. ఆ. అ) పరిహాసము చేయువాఁడు. వి. అ. పుం. (నాటక) విదూషకుఁడు.

కేళికీర్ణము. సం. వి. అ. పుం. లొట్టియ,ఉష్ట్రము.

కేళినాగరుఁడు. సం. వి. అ. పుం. భోగప్రధానుఁడగునాగరనాయకుఁడు.

కేళిముఖము. సం. వి. అ. పుం. పరిహాసము. (త్రి. ని.)

కేళివృక్షము. సం. వి. అ. పుం. కదంబవృక్షవిశేషము. (కల్ప.)

కేళిశీలుఁడు. సం. విణ. (అ. ఆ. అ) పరిహాసకుఁడు, పరియాచకము చేయుస్వభావము గలవాఁడు.

కేళిశుషి. సం. వి. ఇ. స్త్రీ. భూమి.

కేళిసచివుఁడు. సం. వి. అ. పుం. ఆటచెలికాఁడు, నర్మసఖుఁడు. (విదూషకుఁడు, మొ.)

కేవడము. వి. ఒకవిధమైనడాలు, ఖేటకభేదము.

సీ... ఖేటక మెసఁగును గేడె మనఁగఁ, దద్భేద
నామమై తనరును జిల్లోటి కేవడ మంచన
...ఆం. భా. ౨. ౨౧౬.

సీ. మిహిపసిండిపరుంజామొహదా కేలంకుల
తావు గుజ్జరినేఁతకేవడంబు. మను. ౪.
౨౮.

కేవరి. విణ. (కేవు^{2} + అరి) కేవు పుచ్చుకొను వాఁడు. (బ్రౌ.)

కేవర్తుఁడు. సం. వి. అ. పుం- నీటియందు వర్తించువాఁడు-కైవర్తుఁడు, జాలరి. (కల్ప)

కేవలద్రవ్యము. సం. వి. అ. న. మరీచము, మిరియము.

కేవలము. సం. విణ. (అ. ఆ. అ) ౧. కృత్స్నము, సమస్తము. ౨. ఏకము, అద్వితీయము; అసహాయము. ౩. అచ్చము, మఱియొకదానితోఁగూడనిది.

శ్లో. కాతర్యం కేవలా నీతిః శౌర్యం శ్వాపదచేష్టి
తం. సం. రఘు. ౧౭. ౪౭.

వి. అ. న. అవధారణము, నిర్ణయము.

కేవలుఁడు. సం. విణ. (అ.ఆ.అ) సామాన్యుఁడు, సాధారణుఁడు.

క. ఈమత్స్యపతి సహాయము, గా మాకుం దీర్ప రానికార్యము గలదే, సామాద్యుపాయపరుఁడు, ద్దామభుజాబలయుతుం డితఁడు కేవలుఁడే. భార. ఉద్యో. ౧. ౩౦.

క... సాత్యకియు... కృష్ణాసోదరులుఁ దలఁపఁ గేవలురె నృపా. భార. ఉద్యో. ౨. ౧౭౮.

కేవ్రు¹=కవ్వు. వి. ఆర్చుటయం దగుఉల్లాసాదిసూచకధ్వని కనుకరణము.

ఉ. ఆవలరాయరాహుతుఁ డహంకృతిఁ బచ్చని కెక్కుపక్కెరన్, కీవి సహింపుతేజిని వడిం దుమికింపుచు నుగ్రమూర్తియై, కేవ్రున నార్చి తూఁటి నటికెన్ యతిహృద్ధృతి ఖండఖండముల్, గా వరకేతకీకుసుమగర్భదళోజ్జ్వలఖడ్గధారచేన్. కవిరా. ౪. ౧౨౬. అచ్చ. రా. యు. ౨౭౪.

కేవ్రు². వి. (హిం. కేవు) ఓడకూలి. (శ.ర, బ్రౌ, వా.)
జ: కేవరి.

కేశకారము. సం. వి. అ. పుం. ౧. గుఱ్ఱమువెండ్రుకలను కత్తిరించుకత్తెర. (వై.ని.) ౨. ఇక్షుభేదము, ఒకజాతిచెఱకు†.

కేశకీటము. సం. వి. అ. పుం. పేను.

కేశగర్భము. సం.వి.అ.పుం. కబరి, కొప్పు.

కేశఘ్నము. సం. వి.అ.న-వెండ్రుకలు పోఁగొట్టునది-ఇంద్రలుప్తకము, బట్టతల; పేనుకొఱుకుట.

కేశచ్ఛిత్తు. సం.వి.ద్.పుం. మంగలి. (యా. కేశచ్ఛిదుఁడు.)

కేశచ్ఛిదుఁడు. సం.వి.అ.పుం. మంగలి. (వాచ)

కేశజాహము. సం.వి.అ.న. కేశమూలము, వెండ్రుకకుదురు.

కేశటము. సం. వి. అ. పుం. ౧. ఛాగము, మేఁక. ౨. పేను. 3. మన్మథునిశోషణబాణము. ౪. శోణకవృక్షము, దుండిగము†.

కేశటుఁడు. సం.వి.అ.పుం. ౧. భ్రాత. ౨. విష్ణువు.

కేశనామము. సం. వి. న్. న. హ్రీబేరము, కురువేరు†.

కేశపక్షము. సం.వి.అ.పుం. కేశసమూహము.

కేశపర్ణి. సం.వి.ఈ.స్త్రీ. అపామార్గము, ఉత్తరేను†.

కేశపాశము. సం=కేశపక్షము.

కేశపాశి. సం.వి.ఈ.స్త్రీ. సిగ.

కేశబంధము. సం.వి.అ.పుం. ౧. క్రొమ్ముడి, కొప్పు, కీలుగంటు, జడ, మొ. ౨. కేశములను బంధించు సాధనము. (త్రాడు, మొ.)

కేశభారము. సం=కేశపక్షము.

కేశమథని. సం.వి.ఈ.స్త్రీ. శమి, జమ్మి†.

కేశమార్జకము. సం. వి. అ.న -కేశములను దువ్వునది-దువ్వెన.

కేశమార్జనము. సం.వి.అ.పుం. కంకతిక, దువ్వెన.

కేశము. సం.వి.అ.పుం. ౧. తలవెండ్రుక. ౨. గుఱ్ఱము సింగము లోనగువాని మెడవెండ్రుక, జూలు. 3. కిరణము. ౪. యోని, ఆఁడుగుఱి. పుం.న. హ్రీబేరము, కురువేరు†. (కే.ని, మే.ని.)

కేశముష్టి. సం. వి. ఇ. పుం. మహానింబము, పెద్దవేము†.

కేశరంజనము. సం.వి.అ.పుం. భృంగరాజము, గుంటగలగర†.

కేశరచన. సం.వి. ఆ. స్త్రీ. వెండ్రుకలు దువ్వి కొప్పు మొదలగువానిని పెట్టుట.

కేశరచనము. సం.వి. అ.న=కేశరచన.

కేశరాజము. సం.వి.అ.పుం. భృంగరాజము, గుంటగలగర†.

కేశరుహా. సం.వి.ఆ.స్త్రీ. ఒకజాతిదంతీవృక్షము†.

కేశవము. సం.వి.అ.పుం. పొన్న. (కల్ప)

కేశవర్ధని. సం.వి.ఈ.స్త్రీ. సహదేవీలత.

కేశవాలయము. సం.వి.అ.పుం.అశ్వత్థము, రావి.

కేశవావాసము. సం=కేశవాలయము.

కేశవుఁడు. సం. విణ. (అ.ఆ.అ.) ప్రశస్తమైనకేశములు గలవాఁడు. వి. అ. పుం-కేశియనురాక్షసుని చంపినవాఁడు-విష్ణువు. (వాచ)

కేశవేశము. సం.వి.అ.పుం. కేశబంధము. (కొప్పు, సిగ, ముడి, జడ, మొ.)

కేశహంతృఫల. సం. వి. ఆ. స్త్రీ-రోమములను పోఁగొట్టుపండ్లు గలది-శమి, జమ్మి.

కేశహస్తము. సం=కేశపక్షము.

కేశాంతము. సం. వి. అ. పుం. కేశచ్ఛేదనకర్మము, గోదానము. (ఇది బ్రాహ్మణులకు పదియాఱవయేఁటను క్షత్రియులకు ఇరువదిరెండవయేఁటను వైశ్యులకు ఇరువదినాలుగవయేఁటను చేయుకేశచ్ఛేదనసంస్కారము.) మను. ౨. ౬౫.

కేశాంతికము. సం. విణ. (అ.ఆ.అ.) వెండ్రుకలవఱకు నుండునది, తలయెత్తుపొడుగు గలది.

కేశాకేశి. సం. అవ్య. ఒండొరులవెండ్రుకలు పట్టుకొని చేయునది. (యుద్ధము-చూ. కచాకచి.)

కేశారుహా. సం. వి. ఆ. స్త్రీ. సహదేవీలత. (వాచ)

కేశార్హా. సం.వి.ఆ.స్త్రీ. మహానీలి, పెద్దనీలి.

కేశి. సం.విణ. (న్. నీ. న్.) మంచివెండ్రుకలు గలవాఁడు. వి. న్. పుం. ౧. కృష్ణునిచే చంపఁబడిన ఒకరాక్షసుఁడు. ౨. సింహము. ఈ. స్త్రీ. ౧. నీలి. ౨. భూతకేశి. ౩. అజలోమ.(కల్ప.) ౪. చూడ, సిగ. (వై. ని.)

కేశిక. సం.వి.ఆ.స్త్రీ.శతావరి,పిల్లపీచర,చల్లగడ్డ.

కేశికుఁడు. సం.విణ. (అ.ఆ.అ.) మంచివెండ్రుకలు గలవాఁడు.

కేశిని. సం.వి.ఈ.స్త్రీ. ౧. మంచివెండ్రుకలు గలస్త్రీ. ౨. ఒకరాక్షసి, కైకసి. (రావణకుంభకర్ణాదుల తల్లి.) ౩. దుర్గ. ౪. చోరపుష్పి, కడిలము. ౫. జటామాంసి. (కల్ప.)

కేశుఁడు. సం.వి.అ.పుం. ౧. వరుణుఁడు. (హేమ. ని.) ౨. విష్ణువు.

కేశ్యము. సం.విణ.(అ.ఆ.అ.) కేశములకు హితమైనది, వెండ్రుకలకు నలుపు లోనగువానిని గలిగించునది. వి. అ. పుం. భృంగరాజము, గుంటగలగర. న. కృష్ణాగురువు, నల్లఅగలు.

కేసర. సం. వి. ఆ. స్త్రీ. కార్పాసము, ప్రత్తిచెట్టు. (కే. ని.)

కేసరము. సం. వి. అ. పుం. న. ౧. సింహములోనగువాని మెడమీఁదిజూలు. ౨. కింజల్కము. పుం. ౧. నాగకేసరము. ౨. పున్నాగము, పొన్న. ౩. వకుళము, పొగడ. (కే.ని.) న. ౧. ఇంగువ. ౨. బంగారు. ౩. కాసీసము, అన్నభేది. (కల్ప.)

కేసరపూరకము. సం.వి.అ.పుం. మాతులుంగము, మాదిఫలము.

కేసరాచలము. సం. వి. అ. పుం. మేరుపర్వతము. (వాచ)

కేసరామ్లము. సం.వి.అ. పుం. మాతులుంగము, మాదిఫలము.

కేసరి^{1}. వి. మృగవిశేషము, ఖేచరము.

సీ. ... కేసరియన ఖేచర మగు...ఆం. భా. ౨. ౯౫. (బ్రౌ, శ. ర. పా- కేసరి. ప్రాఁతప్రతి వ్రాఁతప్రతులపాఠము.)

కేసరి^{2}. వి. ఒకవిధ మగువరిపైరు.

(బ. కేసరులు-ర్లు-) ఒకజాతి ఎఱ్ఱవడ్లు. (శ్రా.)

వ. ...కస్తూరినిగరాలు ముత్తెసరు లేనుఁగుకొమ్ము
లు గంగాజలములు కేసరులు చంద్రవంకలు
...ప్రబంధ. ౧౧౨.

సీ. సన్నసూములు పచ్చగన్నేర్లు గోదండరామ
ము ల్కేసర్లు రాయసర్లు. హంస. ౪. ౧౨౭.

కేసరి. సం. వి. న్. పుం. ౧. హనుమంతునితండ్రి. ౨. సింహము. ౩. గుఱ్ఱము. ౪. పొన్న♣. ౫. నాగకేసరము♣. ౬. రక్తశిగ్రువు, ఎఱ్ఱమునగ♣. ౭. బీజపూరము, మాదిఫలము♣. విశే. న్. పుం. శ్రేష్ఠుఁడు. (ఈయర్థమున సమాసపూర్వపదముగా నుండదు. చూ. ఋషభుఁడు.)

కై

కై^{1}=కయి^{1}. వి. (క. కై, కయి. త. కై.) హస్తము, చేయి.

మ. ...చిలుకన్ గై నుంచకే చిల్కుప,ల్కులో
నీపల్కులో కాంచ లేము ... ఉ. రా. ౬.
౫౬.

క. కైకా నీపూనినపని, కై కా కై కందినట్టియనుఁ
గుంగొడుకి,ట్లై కానల కేఁగెడు ... అచ్చ.
రా. అయో. ౯౪. ఆం. భా. ౨. ౧౩౭.

౨. తొండము. (చూ. కేలు, చేయి.)

జ: కైకట్టు, కైకలవాఁడు, కైకానుక, కైకాసము, కైకూఁను, కైకొను, కైకొలుపు, కైకోల, కైకోలు, కైచాఁపులు, కైచెఱ, కైజీతగాఁడు, కైజీతము, కైతప్పు, కైదండ, కైపను, కైపసము, కైముడి, కైమోడుపు, కైలాగు, కైలాటము, కైవడి, కైవసము, కైవీఁగు, కైసన్నలు, కైసాటిమక్కు, కైసేఁత, కైసేయు.

కై^{2}=కయి^{2}. ప్ర. (కు+ఐ-ఇది ఉభయయుతుల లోనిది)-చతుర్థీవిభక్తిప్రత్యయము-కొఱకు.

(క) ప్రయోజనమును తెలుపును.

క. కమలాపతిఁ గొల్తు ముక్తికై విభు ననఁగన్.
నరస. ౪. ౨౪.

గీ. అనఘ మామామ శకుని నాకై కడంగి, జూద
మాడెడు నీతోడ...భార. సభా. ౨. ౧౭౪.

గీ. అమరతటినీతనూజుపై యలుకఁ జేసి, యనికిఁ
జొరవపెట యట్లైన నతఁడు సచ్చు, నంతదాఁ
కఁ బాండవులకై కొంత సమర, కేలి వేడుకఁ
జలుపుట వోలదొక్కొ. భార. భీష్మ. ౧.
౧౬౩. (ఇట ‘పక్షమున’ అని భావము)

(చ) హేత్వర్థకము.

గీ. అదియుఁ గాక మరుత్తుండు యజ్ఞవేళ, నుచిత
దక్షిణ లర్పించి యున్నధనముఁ, గొల్లవిడిచి
న బ్రాహ్మణు లెల్లఁ దనిసి, విడిచి రర్థంబు దీని
కై వెఱవ నేల. జై. భా. ౧. ౭౩.

(ట) దెసకు, వైపునకు.

ఉ ... అ,త్యంతముఁ దత్తఱిల్లఁగఁ దదాననముం
దనకై మరల్చుచున్. కళా. ౫. ౧౪.

కై^{3}=కయి^{3}.

కైంకర్యము. సం. వి. అ. న. సేవ, ఊడిగము.

కైక=కయిక. వి. (సం. కైకేయీ.) దశరథునిభార్యలలో నొకతె.

క. కైకా నీపూనినపని, కై కా కై కందినట్టియ
నుఁగుంగొడుకి,ట్లై కానల కేఁగెడు నిఁక, నే
కడ నీవంటితులువ లేరే పుడమిన్. అచ్చ.
రా. అయో. ౯౪.

సీ. ... కైకేయి వెలయును గైక యనఁగ. ఆం.
భా. ౨. ౧౦౫.

కైకట్టు=కయికట్టు. వి. (కై^{1}+కట్టు) సందర్భము.

సీ. సందర్భసంజ్ఞయై చనును గైకట్టన ... ఆం.
భా. ౧. ౧౧౨.

కైకయి. సం. వి. ఈ. స్త్రీ. కేకయరాజకూఁతురు; కైక, కైకేయి.

కైకయుఁడు. సం.వి.అ.పుం. కేకయదేశపురాజు. (రూ. కేకయుఁడు.)

కైకలవాఁడు=కయికలవాఁడు.వి.(√కై¹.) తంతువాయభేదము.

సీ. తంతువాయాభిధ డనరు మగ్గరి యన...తద్భేదము ల్తొగటవాఁ డనఁగను సాలీఁ డనంగను సాలె యనఁగ ... కైకలవాఁ డనఁగను ... ఆం. భా. ౨. ౨౮౩.

కైకసి. సం.వి.ఈ.స్త్రీ. రావణాదులమాత, కేశిని.

కైకానుక(న్క)=కయికానుక.(కై¹+కానుక-త. కైక్కాణి.)

(రాజాదులఁ జూడఁ బోవునపుడు కొనిపోయెడుద్రవ్యము, ఉపాయనము.)

మ. పులిగోరుల్ పెరతేనె కస్తురి మెకంబుల్ పున్గుజవ్వాజిపిల్లులు... సెలవిండ్లున్ బాణవాతంపకట్టులుఁ గైకానుక లిచ్చి బోయదొరబిడ్డల్ గాంచి రాభూవిభున్. రామా. ౨. ౫.

గీ. నీకుఁ గైకాన్కఁ జేసెద నేఁడు దానిఁ, దత్తనూజులకంఠరక్తంబు గ్రోలు. శుక. ౨. ౨౮౯.

(బహుమానము; లంచము.)

గీ. గుండ్లపేరును గైకాన్క కోరి సేతు, నమ్మనా విన్నపంబు నీ వాలకించి, వాని ననుఁ గూర్పనేర్పు పూని మెఱసి. హంస. ౨. ౩౭.

కైకాసము=కయికాసము. వి.(√కై¹) రాయిడి, బాధ.

క. చేసెదువలరాయనికై, కాసములకుఁ గాక జడిసెఁ గాఁపుంగొడుకున్, లో సుదతిఁ దెచ్చుటకు ని, ద్రాసక్తుని మీటెఁ జన్నుద్రావెడుకొడుకున్. వేం. పంచ. ౪. ౪౮౮. (ప్రయోగాంతరము లేదు.)

కైకూడు=కయికూడు. (√కై¹)

కైకేయి. సం.వి.ఈ.స్త్రీ.కేకయరాజకూఁతురు; కైక, దశరథునిమూఁడవభార్య, భరతునితల్లి.

కైకేయుఁడు. సం.వి.అ.పుం. కేకయదేశపురాజు.

కైకొను=కయికొను. స. క్రి. (√కై¹. త. కైక్కొళ్.) ౧. ధరించు; స్వీకరించు, పుచ్చుకొను; పట్టుకొను, గ్రహించు.

శా. శ్రీకంఠా నిను నీవు నేమఱకుమీ చిత్తంబు రంజించెదన్, నాకద్వేషుల డాఁగురించుటకునై నాఁ డేను గైకొన్న కాం, తాకారంబు జగన్నిమజ్జనము నీకై చూచెదేఁ జూపెదన్ ...భాగ. ౮ ౩౯౧.

చ. పాదువుగ నెల్లయంగడులఁ బ్రోవులువోసిన నూత్నరత్నముల్, కడఁక ననేకవేషములు గైకొని వచ్చినయర్థికోటికిన్, బిడికిప లాదిగాఁగ బలివెట్టుదు రెప్పుడు వైశ్యభామినుల్...విక్ర. ౧. ౭౪.

గీ. కైకొనుము దీని నని యిచ్చె నాకవనిత, పూర్ణచంద్రనిభాస్య కప్పూవుదండ. నైష. ౩. ౧౨౦.

చ. ... ప్రదక్షిణార్చియై, యకలుషలీలఁ గైకొనియె హవ్యవహుండు హవిర్విభాగమున్. భీమ. ౫. ౩౯.

ఉ. ...తా గురుజనంబులు కుంకుమ సంకుపాంకముం, బోలెడుచల్వయుం బసుపుముద్దయుఁ గైకొని తోడ రా మహా, కేళిరథాంగయైన నదికిం జని మజ్జనమాడి వేడుకన్. శుక. ౧. ౪౨౨.

చ. అనవుడు బోయ యిట్లను శుకాంగనతో వడలంగ నేల నీ, తనయులఁ జంప నేను బిసితంబులు బ్రాఁతియె నాకు వీనిఁ గై, కొని వెలవెట్టువారికడకుం జని యమ్ముదు... కేయూర. ౪. ౬౭.

౨-పాణిగ్రహణముచేయు-వివాహమగు, పెండ్లియాడు.

చ. భవదనుజాత్మజ న్వసునృపాలుఁడు గైకొను
నెల్లి నేఁట...వసు. ౪. ౪.

ఆ. తనకు సదృశుఁ డైనతరుణునిఁ గైకొంట,రా
జసుతకుఁ దగవు రాజవదన. భాగ. ౯. ౬౨౦.
విక్ర. ౪. ౫౪.

౩. భావించు, ఎంచు.

గీ. ... గెల్పు గెల్పుగ మదీ జూ,బుద్ధి గైకొనద
య్యెదు సిద్ధముఖ్య. భార. శాం. ౧. ౬.

సీ. అఖిలసైన్యములు సహాయులు గూడంగఁ గృ
ష్ణుచే నపజయక్లేశ మొంది, యే మని తనవీటి
కేఁగి నమ్మగధేశుఁ డకట యిమ్మెయిఁ దన
యంత మేటి, యవనీపతుల కెల్ల నగ్రణి య
నిఁ బాతిపోక కర్జంబుగఁ గైకొనంగఁ, జను
నె...హరి. ఉ. ౨. ౩.

౪. ధ్యానించు.

శా. ... శృం,గారాగారము మంగళాచలపతిం
గైకొందుఁ జిత్తంబునన్. గంధ. ౧.

౫. లక్ష్యపెట్టు,సరకుగొను,పాటించు;ఆదరించు.

క. తనకొలఁది నుపాయంబులు, పొనరిచి ధనవం
తుఁ డగుట భూపగుణము ని,ర్ధనుని నిజప్రజ
యును గై,కొనదు విరోధులును సరకుగొనరు
కుమారా. భార. శాం. ౩. ౧౭౩.

మ. దయ నాయాడినమాట గైకొనవు సంతాపం
బుఁ దెచ్చెం జుమీ. భార.ఉద్యో.౪.౪౭.

క. ఏకాధివాసమైత్త్రిం, జేకొను మేఖలకు హితము
చెప్పుతలఁపున్నం,బోకుము నీ వెన్నఁడు నది,
కైకొనదు హితోక్తి తెలియఁగా లేదు మ
దిన్. కేయూర. ౩. ౨౬౪.

గీ. తప్పు సేసితి రిట్టులు దగునె వీర,లేమిగతిఁ బ
ల్కినను నది యెల్ల మనము,గైకొన వలయుఁ
గా కిట్లు గాదుగూడ,దని నిషేధించు టొ
ప్పునె మనుజనాథ. భార. విరా. ౫. ౨౭౫.

౬. అంగీకరించు, ఒప్పుకొను.

క. ఆకుహనాభూసురుఁ డపు, డాకాంతలనరస
సమ్మదాలాపములన్, గైకొనుచు ముదితహృ
దయుం,డై కేళీవనము వెడలి యరిగి కుటిఁగ
టన్. మనుచ. ౩. ౧౧౦.

క. తగుమాట లాంబికేయుం,డగు నని కైకొను నె
యెన్నఁ డైనను ..భార. ఉద్యో. ౧. ౩౧౫.

౭. ఆక్రమించు, వశపఱచుకొను.

చ. మదగజరాజకుంభముల మచ్చరికించు చుకో
జకుంభముల్,కదిసి కలంత మేరయుఁ గై
కొని యున్నవి యెల్లవారికిన్,విదితము గాఁ
గ నిట్టితతి నీచెలి డెందమునందు నేమియుం,
గదలక మాకు నుండ నవకాశము లేదు గదే
కళావతీ. నైష. ౮. ౬౫.

వ...వారి ప్రధానులు స్వామిద్రోహంబులు చేసి
రాజ్యంబులు గైకొని యేలం గలవారు...వి.
పు. ౬. ౩౯౫.

మ. కొనియెం గంచుకముల్ సముద్భటనటద్ఘోటీ
భటప్రౌఢిఁ గై,కొనియె న్వేదుక జిడికోట
యహితక్షోణీశు లల్లాడ...కాశీ. ౧. ౩౩.

౮. అవలంబించు, పూను.

సీ. ఏఁడుగాలం బయ్యె నేను నిరాహారఘోర
వ్రతంబుఁ గైకొన్నవాఁడ. హర. ౨. ౫౩.

౯. పొందు, చెందు.

చ. అనుగులయందు శౌచవిధి యాత్మ నొనర్పఁ
దలంప కీవు కా,ల్గడ దలయింపి గా నిదుర
గైకొన నేనది యంతరంబు గాఁ, గడఁగి మ
దంతపోతు వగుగర్భము నొంచితి...హరి.
పూ. ౧. ౮౭.

మ...కాశీశ్వర నీలకంఠ యనుచున్ మ్రాఁగన్ను
వాటిల్లఁ ద,త్కులశీసూనుఁడు మూర్ఛఁ గై
కొనుఁ గ్రమత్తామాతురోల్లాసియై. కాశీ.
౨. ౧౫౪.

౧౦. అనుభవించు.

చ. అదియును గాక పూర్వకృత మైనయఘంబు

లు వ్యాధిరూపమై,పాదివినఁ దాను గైకొనక
పోవునె... భోజరా. ౧. ౧౦౬.

సీ. ప్రాణేశ పతికి మున్నరలోక మరిగెడు చెలువ
లేతపములు చేసిరొక్కొ,వల్లభ చూచితే వై
ధవ్య మొక్కింతపడియైనఁ గైకొన వలసె
నాకు. భా. రా. యు. ౩౯౨.

గీ. అసమసింహాసనస్థుఁడై యఖిలరాజ్య,వైభవం
బులు గైకొంచు వఱలువాఁడు, నియతిమై
గాలిఁ గ్రోలెడు నేఁడు నహహా, యధిప య
తఁడు మహాభోగి యగుట నిజము.కవిక. ౬.
౩౯.

౧౧. భక్షించు, తిను.

ఉ. కల్లరిత్రాఁచు నిప్పకలు గైకొనుకేకిచకోర
పాళికిం,జెల్లినఁ జెల్లుఁ గాక సరసీజబిసంబు
లిగుళ్లు మేసి భా,సిల్లెడుమీ కయో విషము
చిల్కఁగ వేఁడిమి గుల్కఁ బల్కఁగాఁ,
జెల్లునె యోమరాళపిక శేఖరులార వచింపుఁ
డింపుగ౯. విజ. ౨. ౩. ౫౭.

ఉ ... వాడుమోములుం, బొందువడంగ సాం
ద్రతర భూరుహపంక్తులచల్లనీడలం, గంధఫ
లాదిఖాద్యములు గైకొని కొండొక నిల్చి
వెండియు౯. భా. రా. యు. ౨౭౧. శుక.
౧. ౮౨౩.

౧౨. పట్టు, అనుసరించు.

వ. మాధవుండు ... కరివగరంబు పెందెరువు గై
కొని... చనిచని... భార. ఉద్యో. ౩. ౧౮౫.

మ. చరమాశాంతరవీథిఁ గైకొని సరోజాతప్రి
యుం డేఁగఁగా... విక్ర. ౨. ౧౧౫.

అ. క్రి. ౧. పూను, ఉద్యమించు.

క. మాకుం బుణ్యము సాలమి,గా కేమి జగత్ర
యంబుఁ గావం బ్రోవం,గైకొన్ననీవు సకల
వి,వేకివి మాదుఃఖ మెఱుఁగవే మధుమథనా.
ఉ. హరి. ౮. ౯౬.

౨. కలుగు ?

క. ఏకరి దనకు నపాయము, గైకొనఁగాఁ దనదు
మూర్ధకంపము సేయక౯, లోకమున కపుడు
సకలమ,హాకంపము పుట్టు నట్టియిభరాజం
బు౯. భా. రా. బాల. ౮౨౦.

కైకొలుపు=కయికొలుపు. స. క్రి. (√ కైకొను) కైకొనఁజేయు.

(సమ్మతింపఁజేయు)

క. నావుడు మానవనాథుఁడు,గేవలపురుషుండె
వాఁడు కీడొందుపను౯, గావించునె మది
బెదరం,గా వల దని చెప్పి దొరలు గైకొలు
పుటయు౯. భోజరా. ౮. ౭౮. (చూ. ౭౩.)

కైకోల=కయికోల. వి. (కై¹ + కోల-త. కైక్కోళన్.) గుడ్డలు నేసికొని బ్రతికెడు ఒకానొకజాతి. (ఉదా: కైకోలవాఁడు, కైకోలది. శ. ర.)

కైకోలు=కయికోలు. వి. (√ కైకొను). కైకొనుట.

(అంగీకారము)

సీ. నీవ కా కెవ్వరు నేర్తు రీపని కియ్యకో మ్మని
యతని కైకోలు వడసి. భాగ. ౭. ౧౯౨.

(గ్రహణము, గ్రహించుట)

శా. గంగం దాల్చితి వుత్తమాంగమున నక్కై
కోలుగావించిత,ర్థాంగీకారము...నరస. ౧.
౫. (శ. ర. పా- కైకోలుగావించు = గ్రహించు.)

(ప్రతిజ్ఞ)

క. నేలయు నుదకముఁ దేజము, గాలియు నాక
సము నెఱుఁగఁ గాచితి నాకై ,కో లిది రెం
డాడఁగ నా,నాలుక మీకులమువారినాలుక
యటుకే. ద్వా. ౫. ౧౯౭.

కైచోఁపులు. వి. బ. (కై¹ + చాఁపులు) నమస్కృతి. (శ. ర.)

రగడ...నిబిడస్థలిలో నిబిడాకార, స్వామికి మ
తిఁ గైచాఁపు లొసంగుచు. హంస. ౪.
౨౧౩.

కైచెఱ=కయిచెఱ. విణ. (కై^{1}+చెఱ) చేతిలో బందియైనది.

క. ఏచినతననిడువాలువి,లోచనముల చెలువమున
కు లోఁగి జలజముల్, కైచెఱయిచ్చెన
వం గే,లీచాలితనలిన మాకలికి ధరియిం
చున్. వరాహ. ౧౧. ౫౦.

కైజో=కయిజో. వి. (పార్సీ. ఖైజ్.) వాఁగెను వెనుక కీడ్చి కట్టుట. (శ. ర)

క. ఆకోలాహల మరు దని, యాకర్ణింపుచు వి
భుండు హయము డిగి హుసా,రై కైజా చేసి
మహా,నోకహతలమున నిలిచి కనుంగొనుచుం
డన్. చంద్రా. ౨. ౧౧౧.

శా. కైజా చేసినబొండుమల్లెవిరిబల్లండాజగా
జోదు తే,జీజాడం దల వాంచి బోటిచెఱఁ
గుం జే గట్టిగాఁ జట్టి ను,గ్రాజాంగంబుమచా
టున న్నిలిచి క్రేఁగంట న్ననుం జూచునం,
భోజాతాక్షిని సిజ్జకుం దిగుచు నేర్పుల్ గ
ల్గు నే మీఁదటన్. కువల. ౪. ౯౯.

సీ. లాయంబులోనిలులాయంబుపైఁ గాలుఁ డె
క్కుడునరునిపై రక్కసుండు, కైజా యము
ర్చినక్రంబుపై వరుణుండు... శ్రీరం. మా.
౪. ౯౧.

జ: కైజామోర.

కైజామోర=కయిజామోర. వి. (కైజా + మోర.) ౧. హయశీర్షకంపనము.

సీ...కైజామోర యన హయశీర్షకంపనము వెల
యు...ఆం. భా. ౨. ౨౦౦.

౨. కళ్లెముతో వెనుకకు బిగించినమూతి.

సీ. హయనాథుఁ డంపినహరులు కైజామోర లా
ర్చుచుఁ బతికి జోహారుసేయ. వసు. ౧.౧౫.

సీ. అనికి వేలుపుఁదేజి సలరు కైజామోరయల్లా
ర్చుచేఁ జీరుహయకులముల. చంద్రి. ౬.
౭౫.

శా... పురిం బొల్చు నా,జానేయంబులు ఫేన
హాస మిడి కైజామోరలల్లార్చుచున్. ఆము.
౨. ౨౬.

కైజీతగాఁడు=కయిజీతగాఁడు. విణ. (కైజీతము + కాఁడు) భృతకుఁడు; భృతకయోధుఁడు.

ఆ. కానవంబుబలముఁ గైజీతగాండ్రును, నైన
యట్టిబలము లాఱు వరసి. భార. ఆశ్ర. ౧.
౮౩.

కైజీతము=కయిజీతము. వి. (కై^{1}+ జీతము) ఎప్పటి కప్పు డిచ్చుజీతము.

గీ. ఒకని నొకఁ డెచ్చరించుచుఁ జికిలియొఱలు,
పాఱవైచుచు వడిఁ జొరఁ బాఱువారు,నగు
చుఁ గైజీతములవార లనికి నిగిడి. కువల. ౨.
౧౪౩.

సీ.అఖిలసీమామూల మైనదుర్గమ్ము లుంబళికలు గల
కమ్మవెలమదొరలు, చేతి కైదేసివేల్ శివరా
యలవరాలనెలకట్టుపలపటాణీల్ గకీబు, లూ
ళ్లాయములమీఁద హారపుత్తురువు గన్నరా
య కైజీతంబురాయవారు... రా. వి.౫.౧౩.

విణ. శపథాయుధనిషేవి, వెనుకకు తిరుగ నని యొట్టుపెట్టుకొని యుద్ధము చేయువాఁడు, సంశప్తకుఁడు.

సీ. శపథాయుధనిషేవి చనుచు గైజీత మంచనఁ
గను...ఆం. భా. ౨. ౧౭౫.

మ...బోయల్ దాయలై పాయక,ప్పురవీథిన్ బ
రవీరుల న్గదుమ గుంపుల్ గూడి కైజీతముల్,
దఱుమన్ బర్విడి స్వామిపుష్కరిణితీర్థం
బందు వే గ్రుంకినన్. ప్రబంధ. ౮౯౮.

కైజో=కయిజో, కైదు, కయిదు. వి. కపింజలము, కాఁజు.

సీ. కాఁ జనఁ గై జనఁగాఁ గపింజల మొప్పు... ఆం. భా. ౨. ౯౪. సుద. ౩. ౧౯౪.

గీ. కఱకుటంఘ్రుల నిఱికించి గజ్జె గదలఁ, గఱికి నెఱిసెఱికో లెమ్ముకయును విఱుగ, విఱిచె వడిఁ గైజా నొకపెద్దవేపడంబు. మనుచ. ౪. ౫౭.

కైటభ. సం. వి. ఆ. స్త్రీ. దుర్గ. (త్రి. ని.)

కైటభారి. సం. వి. ఇ. పుం. విష్ణువు, వెన్నుఁడు.

కైటభి. సం. వి. ఈ. స్త్రీ=కైటభ. (త్రి. ని.)

కైటభుఁడు. సం. వి. అ. పుం. ఒకరాక్షసుఁడు. (విష్ణుదేవుఁడు నిదురించుచుండఁగా నతనికర్ణములనుండి కైటభుఁడును మధుఁడును పుట్టి బ్రహ్మదేవుని చంపఁ బోవఁగా విష్ణువు వారిని సంహరించెను.)

కైటర్యము. సం. వి. అ. పుం. ౧. భూనింబము, నేలవేము ‡. ౨. కట్ఫలము, పినగుమ్ముడు ‡. ౩. పూతికరంజము, నెమిలియడుగు ‡. ౪. మదనవృక్షము, ఉమ్మెత్త ‡.

కైడర్యము. సం. వి.అ. పుం. ౧=కైటర్యము. ౨. కృష్ణనింబము, కఱివేము ‡.

శ్లో. కృష్ణనింబః కాలశాకః కైడర్యః సురభిచ్ఛదః. షట్స్కంధనిఘంటువు.

కైత=కయిత.

ఉ. ప్రాఁత మెఱుంగులుం బసరుఁ బూపబెడంగులు చూపునట్టి వా, కైతలు...(పెద్దనచాటువు)

జ: కైతగాఁడు.

కైతకము. సం. విణ. (అ. ఈ. అ) మొగలిసంబంధమైనది. (పువ్వు, మొ.)

కైతగాఁడు=కయితగాఁడు. వి. (కైత+కాఁడు.) కవిత్వము చెప్పువాఁడు, కవి. వేణు. ౨౨.

కైతప్పు=కయితప్పు. వి. (కై¹+తప్పు). చేతిపొరపాటు; పొరపాటు, ప్రమాదము.

సీ. కంగుకంగున నేలఁ గైతప్పుగాఁ బడు వేఁటమ్ము లేఱక దాఁటి దాఁటి. మనుచ. ౪. ౧౦౩.

ఉ. అప్పుడ మౌక్తికాంజలిఁ బ్రియంబునఁ జేయుచు దేవ నిన్న కై, తప్పునఁ జేరె నీహయము తండ్రికి నోర్వక పోదు బిడ్డఁడే, యొప్పమిఁ జేసెనేనియు ననూనకృపామతి నన్నుఁ జూచి యీ, తప్పు సహింపు మంచు వసుధాస్థలిఁ జాఁగిలి మ్రొక్కెఁ గ్రమ్మఱన్. జై. భా. ౫. ౧౬౭.

కైతవము. సం. వి. అ. పుం. ధుత్తూరము, ఉమ్మెత్త ‡. న. ౧. వైడూర్యమణి.-కైతవునిధర్మము-౨. జూదము. ౩. పందెము, పణము. ౪. కపటము.

కైతవుఁడు. సం. వి. అ. పుం. ౧. జూదరి. ౨. మోసగాఁడు. (వాచ.)

కైదండ=కయిదండ. (కై¹+దండ.)

(హస్తావలంబము, చేయూఁత; ఊఁత.)

సీ. అర్ధరాత్రంబున నల్లాడనాథుండు దానె యొవ్వనికిఁ గైదండ యొసఁగె. హర. ౧. ౧౫.

సీ. కైదండ లిచ్చి రాకలువరాయనిఁ దెచ్చియందు మీఁదట నుంచె నతివ యోర్తు. యయా. ౪. ౯౩.

సీ. గంధేభఘుంటికాఘణఘణల్ ఘనబృంహితధ్వానములకుఁ గైదండ యొసఁగ. దశా. ౨. ౩౬౬. (ఇట 'బృంహితములను హెచ్చుచేయు' అని భావము.)

కైదారకము సం. వి. అ. న. కేదారసమూహము.

కైదారికము. సం=కైదారకము.

కైదార్యము. సం=కైదారకము.

కైదు=కయిదు. వి. కైజా.

క. కఱుకును గంకము గాకి కక్కుర కైదుక్. ప్రబంధ. ౨౩౦.

కైదువ(వు)=కయిదువ. వి. ౧. ఆయుధము.

సీ...కైదువ యనఁగను గత్తి యనఁగ, నాయు
ధ మొప్ప...ఆం. భా. ౨. ౨౧౧.

చ. కరమున శైలభేది యగుకైదువ యున్నశచీ
కళత్రుఁడో...హరిశ్చ. ౪. ౭౧.

క. ...పొరి మిడుఁగుఱు లెగసి కైదువులపొడి
రాలెన్. భార. ద్రో. ౫. ౫౧.

క. పొడిచినకైదువునకుఁ జము,రిడఁగా వలదు
...మనుచ. ౪. ౧౯.

ఉ...తెల్లనిమోముగుజ్జును తెల్లనిమామయుఁ
దెల్లకైదువున్, దెల్లనికోడలుం గలుగుతెల్ల
నికూఁతురితండ్రిఁ గొల్చెదన్. రుక్మా. ౧.
౬౦.

౨. వాఁడి యైనఅంచు.

చ. జిలిబిలిపాలు జాలుకొను చెక్కుల టెక్కును
మద్దికాయలున్, గళుకులరావిరేక చిఱుగజ్జి
య లందియ లైదుకైదువల్, గలయపరంజి
బిళ్ల తుది గన్ బులిగోరును బుట్టువెండ్రు
కల్, చెలఁగెడుపట్టె పండువులు చేసెఁ ద
గన్ దలిదండ్రికంటికిన్. రా. వి. ౨. ౨౧.

౩. శ్యేనవిశేషము, ఒకజాతిడేగ ?

సీ. ఈమించుకైదు వాల్లెన్ని గల్గినదైనఁ దిత్తి
దీసినమాడ్కిఁ ద్రెంచి పట్టు. చంద్రా. ౨.
౭౭.

పిడుగుకైదువు=వజ్రాయుధము. వసు. ౫. ౩౬.

కైప(వ)డు=కయిపడు. అ. క్రి. (కై¹ + పడు)
కైవ్రాలు, క్రిందికొఱగు.

వ ... ఒకయింటిమచ్చెకంటి పంచాళద్వర్ష దేశీ
య వలితసారం బైనవేణికాభరంబు కైవడ...
కలమధురవీణాక్వాణపాణింధమం బైనయెలుం
గత్తు ... చేరం బిలిచిన ... భీమ. ౨. ౧౧౦.

కైపదము=కయిపదము. వి. (కై¹ + పదము - ప్రా. కయిపద.) కవితాశక్తిని పరీక్షించుటకై
పూరింప నిచ్చెడిపద్యాంశము, సమస్య.

ఉ. కైపద మిచ్చువారలును గ్రక్కునఁ బద్య
ము చెప్పువారలున్, రూపితసంస్కృతాది
పదరూఢి యెలర్ప మహాప్రబంధముల్, పే
పొసఁగంగఁ బల్కి పృథివిం బ్రథితంబుగఁ
జేయువారు ధా, రాపురమందె కాక కలరా
మఱి తక్కువపట్టనంబులన్. భోజరా. ౨. ౫౦.

కైపు=కయిపు. వి. (త. కయిప్పు)౧. మత్తు, మైక
ము, లాహిరి.

గీ. విరహకాలంబు మరుబాణవితతిఁ గొన్న,గం
టు లన్నియుఁ బ్రియుఁ గూడి కైపు మిగిలి,
పెనఁగునెడ నెట్టవిరిసె నా వనితమేనఁ, గ
లయ నవనఖదంతవిక్షతము లదరె.కు.సం.౮.
౧౭౮. రా. వి. ౨. ౨౭.

౨. సురాభేదము, సారాయి.

సీ. కల్లనంగ సురాఖ్య చెల్లును గైపు సారాయి
సారా నాఁగ రహిఁ దనర్చుఁ, దద్విశేషం
బు...ఆం. భా. ౨. ౩౦౩.

౩. కపటము.

సీ...కపటాఖ్య విలసిల్లు గబ్బి గౌరు, గబును
కైపు కిటుకు కాడు డబ్బు కవుడు డంబనం
గ...ఆం. భా. ౧. ౧౩౮.

౪. ఉద్రేకము, విజృంభణము.

క. దీప మణఁగఁ జీకటియును, గోప ముడుగ
శాంతిగుణముఁ గోల్కొను క్రియ నా,టో
పోద్భటముగ వేసవి, కైపు సడలఁ దోఁచెఁ
గారుకాలము దళమై. పాండు. ౪. ౧౯.

చ...తేఁకువ వచ్చువిరోధిసేనలన్, మరలఁగఁ
దోలుచో నిలిచి మార్కొనువీరులఁ దాఁకి
వీఁక జర్జరితముగాఁ బడం బొడిచి చంపక
చిత్తముకైపు వోవునే. కు.సం. ౧౧.౬౧౯.
(ఇట 'కోపోద్రేకము' అని భావము)

౫. అందము, సౌందర్యము, ఒప్పిదము.

ఉ. కారుమొఱుంగులం దెగడుకైపున నొప్పుచె
లంత లంత బం,గారపుఁబళ్లెరంబుల వగన్

సునుముత్తెపుముగ్గులోన నిం, పారెదుకెంపు
దివ్వియల నందపుఁగెందొడవుల్ చెలంగఁ
గా,నారతు లిచ్చి రప్పుడు యయాతికి లేనగ
వొప్ప నర్తికిలన్. యయా. ౪. ౧౦౩.

సీ. పేరోలగంబున్నఁ జేర్చుకైపులతోడ నచ్చర
పూఁబోఁడు లరుగుదేర. యయా. ౫.౧౫౫.

ఉ. ఎల్లరు నంత మేలుకొని యిందుముఖుల్ముఖ
మజ్జనాదికం,బల్లనఁ దీర్చి కైపుగఁ దులాంబ
రముల్ మణిభూషణావళుల్, మల్లెసరంబు
లున్ బరిమళంబులుఁ దాలిచి...రామా. ౨.
౧౦౮.

౬. విధము.

సీ. పొళ్లు గావించుకైపున రథుల్ రథముల నడిపి
నుగ్గాడిరి కడఁకఁ గరుల. చంద్రా. ౬. ౧౦౦.

గీ. రావణునిఁ జెట్టపట్టినరాజ్యలక్ష్మి,కైపుతోఁ
పించులంకపొంకంబు గాంచి. రామా. ౬.
౧౦౩.

కైపెక్కు= ౧. మత్తిల్లు; అలసుఁడగు, సోమరి
యగు.

ఉదా: వాఁడు కైపెక్కి యున్నాఁడు.

గీ. జనులు మున్న కైపెక్కి యశక్య మని మ,నం
బులోపల నుక్కి కార్యంబునందుఁ, బూని
యుద్యోగ మొనరింపలేని రీట్లు,దానిసఫల
తాఫలతలు దారు గంద్రు. మార్క. ౩. ౪౮.

౨. వీడు, వదలు; చెదరు.

సీ. కబరికాభారంబు కైపెక్కి విరులతో నవటు
భాగంబుపై నత్తమిల్ల. కాశీ. ౧. ౩.

గీ. శ్రవణకహ్లారముకుళంబు జాఱకుండ, విరుల
కీల్గొప్పు వదలి కైపెక్కకుండ, నెత్తె శృం
గారకందుకం బెత్తినట్లు, కైటభారాతి మం
దరత్నాధరంబు. పార. ౬. ౪౫.

కైముడి=కయిముడి. వి. (కై¹ + ముడి) వాద్యవి
శేషము, తాళము.

గీ. తనరుఁ జాయ్యంబ కైము[illegible]

ము...ఆం. భా. ౧. ౧౨౭.

సీ. గాలికొమ్ములు డోళ్లు కైముళ్లు దుంజలు ...
మొ. రా. యు. ౩. ౨౬.

కైముతికన్యాయము. సం=కైముత్యన్యాయము.

కైముత్యన్యాయము. సం. వి. అ. పుం. ఒకా
నొకన్యాయము. (చూ. న్యాయము.)

కైమోడుపు(ద్పు)=కయిమోడుపు. వి. (కై¹
+ మోడుపు.) నమస్కారము.

రగడ. మాహురమం దసమానత విడిసినకాలమే
ఘునకుఁ గైమోడుపు లని. హంస. ౪. ౨౧౩.

కైరఁడు=కయిరఁడు. వి. (క. కయిర) అశ్వవిశే
షము. (శ. ర.)

మ...మాహేంద్రచాపంబు మోహనరత్నంబుల
వాగెత్రాడు వడగం డ్లాస్యస్రవత్ఫేన మైత
నరం దజ్జలదంబు కైరఁ డెగయున్ ధారావి
హారంబులన్. వరాహ. ౧౦.౭౩.

గీ. బిగువుపదిలంబు చూచి గంభీరవృత్తి,మ్రొక్కి
పొన్నంకపన్నియ ద్రొక్కి నిక్కి,సరవిఁ గై
రని నెక్కి యుత్సాహలీల, పిక్కటిల్లఁగఁ
ద్రొక్కించి యెక్కువగను. ప్రబంధ. ౧౯౪.

కైరవడి=కయిరవడి. వి. (సం. ఖాదిరవటీ.) తాం
బూలముతోఁ గూడ నుపయోగించుకొనుటకు
కాఁచు లోనగువస్తువులు చేర్చి చేసినయుండ,
కాఁచువడియము, ఖాదిరఘుటిక.

సీ...ఖాదిరవట మొప్పను గైరవడి యన ...
ఆం. భా. ౨. ౧౬౮.

సీ. కప్పురగందంబు కైరవళ్ పట్టీలు తట్టుపునుం
గును...ప్రబంధ. ౫౮.

గీ. కాఁచువడియంబు లనఁగను గైరవళ్ల,నంగ
ఖాదిరఘుటిక లనంగదమున. ఆం. శే. ౫౫.

కైరవము. సం. వి. అ. న. తెల్లగలువ.

కైరవి. సం. వి. న్. పుం. చంద్రుఁడు. ఈ. స్త్రీ.

http://telugthesis.com

కైరవిణి. సం. వి. ఈ. స్త్రీ. ౧. తెల్లగలువతీఁగ. ౨. తెల్లగలువలసమూహము. ౩. తెల్లగలువ లున్న కొలను.

కైరవుఁడు. సం. వి. అ. పుం. ౧. కితవుఁడు, జూదరి. ౨. శత్రువు. (మే. ని.)

కైరాతము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. కిరాతసంబంధమైనది. ౨. కిరాతదేశభవము. వి.అ.న. ౧. ఒకజాతిచందనపుమ్రాను. ౨. భూనింబము, నేలవేము.

కైరాతుఁడు. సం. వి. అ. పుం. బలవంతుఁ డగు పురుషుఁడు. (కల్ప.)

కైలాగు=కయిలాగు. వి. (√కై¹-త. కైలాగు.) హస్తావలంబము, చేయూఁత; ఊఁత.

క. మునుకలు గంగానదిలో, నొనరించుటకన్న భాగ్యమున్నదె యనుచున్, మును కలుగంగా దిగి పరిజనములు కైలా గొసంగ స్నానోన్ముఖుఁడై. విజ. వి. ౧. ౫౫.

మ. అని సంతోషితచిత్తుఁడై బహువిధవ్యాపారమాధుర్యలీ,ల నుతింపం దనపాణిపల్లవము కైలా గిచ్చి యమ్మానిఁ ద,ద్ఘనగేహప్రతిహారగేహళిఁ జొరంగాఁ బంపి తా నాత్మర,మ్యనిశాంతంబున నుండె రంగపతి పద్మాదిప్రియాసక్తుఁడై. విప్ర. ౪. ౭౬.

కైలాట(ము)=కయిలాట. వి. ౧. మాయోపాయము; మాయ, మోసము.

ఉ. ...తానును గజాస్యుఁడు లక్ష్మియుఁ జేసినట్టి కై,లాటమునన్ ఘటిల్లె సకలార్థము దేవర యాజ్ఞపెంపునన్. కాశీ. ౬. ౧౪౧.

ఉ. ...కై,లాటము చేసి జెట్టికి బళా పికమా యిఁక మాను ... వేం. పంచ. ౪. ౧౯౨.

మ. కని చిల్కం దన పెంటిగాఁ దలఁచి యా కైలాటపుంబుల్గు గ్ర,క్కున మిన్నందిన మేడ మీఁదికిఁ దళుక్కుంగాంతితో జాతి ... సారంగ. ౧. ౧౨౯.

వ. అవ్వోయవ్వ కడుపుకూటికి దబ్బఱాడితి వని తలంచి యుండావే అది కల్ల గాదు కైలాట గాదు తరకటబరకట గాదు తబ్బిబ్బు గాదు...వేం. మా. ౫. ౩౭.

౨. కీడు.

గీ. చూడక మొగంబు త్రిప్పి మాటాడ కిపుడు, చే దిగిచి పట్టుక పరాకు చేసినపుడె,యేమి పుట్టునో కైలాట మింక మీఁద, మగువ దయ లేక విడనాడఁ దగునె నీకు. విజ. వి. ౨. ౧౯౭.

జ: కైలాటకత్తె, కైలాటకము, కైలాటకాఁడు.

కైలాటకత్తె(త్తియ)=కయిలాటకత్తె. విణ. (√కైలాట) మాయలాడి, మాయావిని.

కైలాటకము=కయిలాటకము. వి. (√కైలాట) మాయోపాయము; మాయ, మోసము.

సీ. పనిలేనిపనికైనఁ బాతి కైలాటకంబులు సేయుమునిఁ గన్నప్రోడవేల్పు. చిత్రభా. ౪. ౧౨౦. ప్రబంధ. ౫౨.

కైలాటకాఁడు=కయిలాటకాఁడు. విణ. (కైలాట + కాఁడు) మాయాశీలుఁడు, మాయావి; దుష్టుఁడు.

సీ.... తపలికాఁ డనఁగఁ గైలాటకాఁ డనఁగను డక్కరి యనఁ. గీ. డంకనంగను మాయావి పొంక మగును. ఆం. భా. ౨. ౨౭౬.

గీ. కల్లరియు గొంటు కైలాటకాఁడు చెనకు, ...కూళ గడుసన వర్తిల్లుఁ గుజను పేళ్లు. ఆం. సం. మాన. ౧౧.

కైలాటము=కయిలాటము. వి. (√కై¹) నమస్కారము.

రగడ. ఉత్తలతలమున నుత్తమహారికిని ఘనతరభక్తిని గైలాటము లని. హంస. ౪. ౨౧౩.

కైలాసకి=కయిలాసకి. వి. నాట్యవిశేషము.

ఉ. ...కైలాసకి పేరణీవిధము లాఁగులు జక్కిణి చిందుకోల్వెణుల్, బాసలు కోపుఁజాపులును బాట పదాభినయంబు లేకయున్, వాసికి మీఱ నాట్యకలనన్ బ్రకటించెను హావభావముల్. శ్రీరం. మా. ౪. ౧౬౨.

కైలాసము. సం. వి. అ. పుం-కేలాసము(=స్ఫటికము)వలెఁ బ్రకాశించునది-వెండికొండ.(ఇది శివునకును కుబేరునకును ఉనికిపట్టు.)

కైలు=కయిలు. వి. (హిం. కైల్) పండినధాన్యము కొలత. (శ. ర.)

జ: కైలుదారుఁడు.

కైలుదారుఁడు=కయిలుదారుఁడు. వి.(√కైలు) కైలు చేయించెడియధికారి.

కైళము. సం. వి. అ. న. ౧. వేడుక, వినోదము. ౨. కేళీసమూహము.

కైవడి=కయివడి. వి. (కై^{1}+వడి) ౧.కరజవము, చేతివడి, చేతిచుఱుకు.

గీ. కైవడి యనంగఁ దగు రీతి కరజవంబు. ఆం. భా. ౩. ౫౨.

క. కైవడి మొకములఁ గ్రుమ్మెడి, కైవడి మాయావ చేవ కనఁబోయెదు గా, దేవర మాదేవరవలె, వేవేగమె సామి వేఁట విచ్చేయవయా. సారంగ. ౧. ౭౬.

౨. ప్రకారము, రీతి; పోలిక, సామ్యము.

క. ... మొకములఁ గ్రుమ్మెడి, కైవడి... సారంగ. ౧. ౭౬. ఆం. భా. ౩. ౫౨.

చ. ...పాలలోఁ బడినబల్లులకైవడి సెల్లవెంటలన్, జెడితిమి వేయు నేల సరసీరుహసంభవ దుష్టదైత్యుచేన్. హర. ౩. ౧౫.

క. విను మలుక వోడమి మిక్కిలి, కను దెఱచిన త్రిపురవైరికైవడి యీయర్జునునందుఁ దోఁచుచున్నది.... భార. భీష్మ. ౨. ౯౩.

ఆం. భా. ౨. ౩౦౨.

కైవడిముస్తె=కయివడిముస్తె. వి.(సం. కైవర్తముస్తా.) తుంగముస్తె.(శ. ర.)

కైవర్తకుఁడు. సం. వి. అ. పుం=కైవర్తుఁడు.

కైవర్తము. సం. వి. అ. న. కైవడిముస్తె, తుంగముస్తె.

కైవర్తి. సం. వి. ఈ. స్త్రీ. కైవడిముస్తె. (కల్ప)

కైవర్తుఁడు. సం. వి. అ. పుం-నీటియందు వర్తించువాఁడు-చేఁపలఁ బట్టువాఁడు, జాలరి.

కైవల్యము. సం. వి. అ. న-కేవలత్వము, ఐక్యము-౧.ఒంటరి యగుట, ఏకాకిత్వము. ౨.(రెండు పదార్థములు) ఒకటిగా అగుట. ౩. నిర్వాణము, మోక్షము.

కైవలి=కైవడి.

(ఉపమ, పోలిక.)

సీ. కైవడి కైవలి కయివడి కాదువు ... పోలిక యనఁగఁ బొల్పొందు నుపమపేరు. ఆం. భా. ౨. ౩౦౨.

కైవసము=కయివసము. విణ. (కై^{1}+వసము) -హస్తగతము-వశము, స్వాధీనము.

క. కావేరిని స్మరియించినఁ, గావేరిని దీర్థమాడి కావేరినదిన్, సేవించిన వారలకున్, కైవసమగుఁ గ్రతుఫలంబుఁ గైవల్యంబున్. శేష. ౪. ౧౮౨.

సీ. వరుఁడు కైవస మైనవనిత స్వాధీనభర్తృక ... నరస. ౨. ౪౦.

కైవారపుఁజెయ్యి=కయివారపుఁజెయ్యి. వి. (కైవారము^{1}+చెయ్యి) నమస్కారవిశేషము.

రగడ. తనరుశరణ్యస్థలముశరణ్యస్వామికి నిడ కైవారపుఁజెయ్యని. హంస. ౪. ౨౧౩.

కైవారము^{1}=కయివారము^{1}. వి.(క. కైవారమ్.) స్తోత్రము, పొగడ్త.

వ...హరసఖవీరభటహరిణశార్దూలుండును సురరాజకూరచరివారవారివాహపవనుండును వనుకైవారంబులు సెలంగ నరకాసురుఁడు... ఉ. హరి. ౧. ౪౯.

సీ. కైవార మనఁగఁ బొగడ్త యనఁగఁ. గీ. బొగడిత యనంగఁ బొగడు నాఁ బొగడిక యన, మెప్పు నా మెచ్చు నాఁగను మీఱు వినుతి. ఆం.భా. ౧. ౧౧౪.

సీ. మొనలకైదువవాఁడు మినుకుఁగైవారముల్ మెచ్చువాఁ డని బీర మెచ్చువాఁడు. అచ్చ. రా. బాల. ౧౩.

గీ. అనుచుఁ గైవార మొనరించునవ్వలంతి, మన్నవేలుపు మేల్బంతి మదికి మీఱ, వేడ్కలోనఁగూర్చి పనిచి ... నీలా. ౨. ౪౨.

మ. బలభిద్వహ్నియమప్రచేతసులకున్ బ్రహ్మేయు వే మెల్లనుం, గలిభూపాలునియొద్దిపాతకుల మీకైవారదుర్భాషణం, బులకుం గాని యతండు మెచ్చఁడు దయాబుద్ధిం బరాధీనవృత్తుల నిశ్చేదల మమ్ముఁ గావఁ దగు నీద్రోహంబు లేకుండఁగన్. నైష. ౭. ౮౯.

(ఈ ప్రయోగముతో శ.ర. దీనిని తత్సమమునుగా గ్రహించెను. కాని శ్రీనాథునకు సంస్కృత సమాసమున సంస్కృతేతరపదములఁ జేర్చునలవాటు గలదు. ఇట్లే 'హేరాళ' పదమును కూడఁ బ్రయోగించినాఁడు.

క... వసియించున్, హేరాళక్రీడాసం, చారిణి నూకాంబ భక్తజనరక్షణకై. భీమ. ౧. ౧౦౦.

'కయివారము' అను రూపాంతర ముండుటచేతను అచ్చ తెనుఁగు గ్రంథములలో నుండుటచేతను సంస్కృతనిఘంటువులలో లేకపోవుటచేతను దీనిని ఆచ్ఛికముగా గ్రహించుటయే యుక్తము)

కైవారముచే(సే)యు=స్తుతించు, పొగడు.

క. నావుడు నిది యా సంజయ, కైవారము సేసెదీవు కాంతేయుల... భార. ఉద్యో. ౨. ౨౭.

క. మీవారెల్లను బెలుచం, గైవారము సేసి రతని కౌరవనాథా. భార. ద్రో. ౩. ౧౩౬.

జ: కైవారపుఁజెయ్యి, కైవారి.

కైవారము²=కయివారము². వి. చుట్టుసుంకుకొలఁది. (చి.ని.) పరిధి, గుండ్రనివానిచుట్టుకొలఁది. (ప్రా) ఉదా: నూతికైవారము, ప్రహరికైవారము, మొ.

కైవారి=కయివారి. వి. (కైవారము¹ + ఇ - ఇది ఒయారివంటిది.) స్తోత్రపాఠకుఁడు, కైవారముచేయువాఁడు, వంది.

మ. కమలాక్షస్మరఘస్మరాబ్జభవులుం గైవారులంభోధిపూరములుం బుక్కిటిసాము గోత్రగిరివర్గమ్ముం గనత్కందుకా, ఘము...హరి. పూ. ౧. ౪.

సీ. సారిది సంజాతుఁడై నూతుండు నాఁ జనుమునియుఁ దన్మఖకాలమునన జనన, మొంది మాగధుఁడు నా నొప్పుసంయమియు నయ్యాజానాజ్ఞఁ గైవారులై దివిజాల, నలరించుపని నున్కి...హరి. పూ. ౧. ౧౧౯.

కైవా(వ్రా)లు=కయివాలు. అ. క్రి. ౧. వంగు, ఒఱగు.

ఉ...బలుసుఁబండులచాయఁ దనర్చి పండి కైవ్రాలినరాజనంబులకు వచ్చుశుకంబులఁ జేరనీక...విక్ర. ౪. ౩౯.

గీ. ప్రొద్దు కైవాలుదాఁక నప్పాలఁతు లుండి, యేమొ సర్వేశ్వరుం డిట్లు తామసించె, ననుచుఁ జింతించుచున్న ... శుక. ౩. ౯౩.

౨. పక్ష్యాదులు క్రిందికి దిగు, వ్రాలు.

సీ. నఖపాళి బెడఁగు మాన్పకు మంచు నుడులు గైవ్రాలె నా స్ఫటికాక్షమాలిక దగ. ఉ. రా. ౩. ౧౦౩.

౩. పడు.

శా. కంఠేకాలపదారవిందములపైఁ గైవ్రాలి లోలాక్షున్, ఢుంఢిను న్వినుతించి భైరవుని

మోడ్పుంగేలుతోఁ దాపి వై,కుంఠస్వామికిఁ
జాఁగి మ్రొక్కి ... చంద్ర. ౩. ౭౨.

వ... పన్నీరు నించిన యన్నీరుతిత్తు లొత్త వియ
త్తలంబునం బాఱి కైవ్రాలుధారల వాద్యంబు
లు దడిసిన ... ఆము. ౪. ౩౫.

౪. గతించు, కడచు.

గీ. ప్రాయ మింతకు మిగులఁ గైవ్రాలకుండఁ, గా
శికాఖండ మనుమహాగ్రంథ మేను, దెనుఁగు
చేసెద ... కాశీ. ౧. ౭.

౫. మ్లానమగు, వాడు.

క. వ్రాలిన ఱెప్పలు వెతఁ గై,వ్రాలినహృదయాం
బుజంబు వసుమతిమీఁదన్, వ్రాలినచూపులు
మొగమున, వ్రేలంగను ముక్కుమీఁది వ్రేలుం
దనరన్. సారంగ. ౨. ౨౫౫.

౬: కైవాలుచు.

కైవా(వ్రా)లుచే(ల్చే)= కయివాలుచే.
స. క్రి. (√కైవాలు) కైవ్రాలఁ జేయు. (శ.ర, శ్రా.)

కైవీఁగు=కయివీఁగు. అ. క్రి. (కై^{1}+వీఁగు.)
చేయుచున్నపని నుండిమరలు, పనిమాను.

వ. అంత నుభయబలంబులుం గైవీఁగి నిజశిబిరం
బుల కరుగునవసరంబున...కు.సం.౧౧.౭౭౩.

('ఇట 'యుద్ధకృత్యము మాని' అని భావము.)

కైవు=కయివు. వి. కైపు, మత్తు.

కైవెక్కు=మత్తిల్లు.

క. నావుడు మురారి నవ్వుచు, నావేఁదుఱు నూ
ఱడించి యనుచితము మహీ,దేవునిఁ జంపుట
యనుచుం, గైవెక్కినవానిమేను కరమున ని
మిరెన్. ఉ. హరి. ౨. ౧౫౦.

కైశికము. సం. వి. అ. న. వెండ్రుకలసమూహము.
(కొప్పు, సిగ, మొ.)

కైశికి. సం. వి. ఈ. స్త్రీ. ౧. శృంగారకరుణరసాను
కూలమగునొకకావ్యవృత్తి. ౨. దుర్గ.

కైశోరము. సం. విణ. (అ. ఈ. అ) కిశోరసంబం
ధమైనది. వి. అ. న. వయోవిశేషము. (పదునా
కండు మొదలు పదునేనేండ్లవఱకు ఉండువయ
స్సు అని కొందఱు. పదునొకండు మొదలు ఇరువ
దియేండ్లవఱకును ఉండువయస్సు అని కొందఱు.
పండ్లు వచ్చినది మొదలు మూఁడుసంవత్సరముల
వఱకును ఉండువయస్సు అని మఱికొందఱు.)

కైశ్యము. సం=కైశికము.

కైసడలు=కయిసడలు. అ. క్రి. (కై^{1}+సడలు)
కైవ్రాలు, ఒఱగు, వంగు.

ఈ. వేసవి పాటపాటనర నెండ్రుకతోఁ దిలతండు
లాన్వయ, శ్రీ నటియింపఁ గైసడలి వ్రేఁకని
చన్నులు పాలవంకలై, కా సనియూర్ప... కా
శీ. ౭. ౧౫౯.

కైసరుఁడు. వి. (సం. కవీశ్వరః.) కవి.

సీ. కబ్బపుఁజేఁతరి కయి కైసరుఁడు మాటలల్లు
వాఁ డనుపేళ్లు చెల్లుఁ గవికి. సాం. ని. మాన. ౬.

కైసాటిచుక్క=కయిసాటిచుక్క. వి. (కై^{1}+
సాటి+చుక్క)-చేతియాకృతి గలనక్షత్రము-
హస్తనక్షత్రము. (శ. ర.)

కైసేఁత=కయిసేఁత. వి. (√కైసేయు) అలంకరిం
చుట.

క. గరిత లలంకృతి సేయఁగ, గరువపుమురు వపుడు
హెచ్చి కన్నియ దనరెం, బరియణపుం గైసేఁ
తల, నరపతి యొఱపతిశయిల్లునటనఁ జెలం
గన్. విజ. వి. ౨. ౧౩. అం. భా. ౨. ౧౪౬.

కైసేయు=కయిసేయు. స. క్రి. (కై^{1}+చేయు.)

౧. అలంకరించు.

క. ఆసమయమునఁ గుమారిం, గైసేసి తదీయజన
నిఁ గాన్పించి చకో,రీసుదతి సుప్రయాణ,
శ్రీనూతన చేసి ప్రణతి సేయించుటయున్.
విక్ర. ౪. ౧౯౨.

http://telugthesis.com

ఉ. ...కై,సేసికొనం గడంగె... విక్ర. ౬ ౬౨.

ద్వి. పురము కై సేయించి... అ.మ. ౪. ౫. ౨౫౩ పా. ౨. పం.

౨. పూజించు, అర్చించు.

మ. తనకుం దాన ప్రతిష్ఠితుం డయినయాదక్షా
ధ్వరధ్వంసి నే,మును పూజించితిఁ బిమ్మటన్
హరియు నంభోజాతగర్భుండునుం, గని కై సే
సిరి యంతమీఁద సురలున్ గంధర్వులుం జే
రి య,ర్చనముల్ సేసిరి మీరు చేయుఁడు
తగన్ సమ్యక్సమారాధనల్. భీమ. ౪. ౨౦౩.

కొ

కొంకనక్క. వి. (కొంకు + నక్క=పిఱికినక్క - గ్రా.) క్షుద్రజంబుకము, చిన్న జాతినక్క.

ఉ. చీమలుఁ గాకులుం గ్రిములు జింకలు నక్క
లుఁ గొంకనక్కలున్. భార. అశ్వ. ౨. ౧౧౬.

గీ. ...కొంకనక్క యనఁగ, క్షుద్రజంబుక మం
చు నెంచుకొనఁ దగును. ఆం. భా. ౨. ౯౩.

ఆ. కొంకనక్క చావ గొఱ్ఱె లేమిటి కేడ్చు. వే
మన. ౨. ౫౯.

కొంకర. వి. (క. కొక్క) వంకర, వంపు, వక్రత్వము. (చూ. కొంకరలుపోవు.)

విణ. వక్రము, వంకరయైనది.

క. ఎక్కడిమొఁగ మెక్కడిపాదు, వెక్కడిరూ
పేదగమన మెక్కడికంఠం, బెక్కడ విన
ము కనుంగొన, మికొ్కంకర మెకము ననుచు
నేడ్తెఱ దానిన్. వేం. పంచ. ౧. ౪౬౬.

వంకరకొంకరమాటలు=అడ్డదిడ్డపుమాటలు.

వ. ...ఈ బ్రహ్మచారి శంకరునిగుఱించి యింకను వంకరకొంకరమాట లాడ నుంకించుచున్నవాఁడ ... హర. ౪. ౩౩.

జ: కొంకరలుపోవు, కొంగోడు, కొంగోడుపడు, కొంగోడుపోవు.

కొంకరలుపోవు. అ. క్రి. (√ కొంకర.) శైత్యాదులచే వంకర యగు, మెలికలుతిరుగు.

చ. నినుఁ దనచంక వైచుకొని నీరనిధానచతుష్ట
యంబునన్, జని చని సాంధ్యకృత్యములు స
ల్పెడునంతకుఁ ద్రిప్పి తెచ్చి పెం,పున నట
వైచి కొంకరలుపోయిననీ మెయి చక్క నొ
క్క పో, ననిచిన వాలినందనుఁడ నంగదుఁ
డన్ దశకంఠ వింటివే. రామా. ౬. ౨౫౯.

కొంకరవంకరలుపోవు=కొంకరలుపోవు.

ద్వి ... ఈశ్వరుని, పదు మటు వీఁగి యున్నది
యొక్కదెసకు, వారక కొంకరవంకరల్వో
యి, గౌరీశు చేతులు పూరించినవియు. బస. పు. ౩. ౫౬౩. పం.

కొంకి=క్రొంకి. వి. (క. కొంకి) ౧. వస్తువును లాగికొన నుపయోగించునట్లు వెదురు మున్నగువానికి చివరఁ గట్టుపుల్ల, మొ.

వ. ఇవ్విధంబున వెడలం దిగిచి బ్రదికించి కొంకి గలనిడుపువెదురునం జేఁద పుచ్చి నీరు దిగిచి యబ్బాలునిదప్పి దీర్చి... దశకు. ౧౧. ౬౯.

౨. అందనిపండ్లులోనగువానిఁ గోయుటకు ఉపయుక్తముగా వంకరచిల్లదోఁపినకోల, దోఁటి. (శ. ర.)

౩. చోరసాధనవిశేషము; యుద్ధసాధనవిశేషము.

ఉ. కత్తియు నీలిచీరయును గంకటి రజ్జువు నా
రసంబు ముల్, గుత్తియు వాటురా లినుము
గొంకియు నక్షత లొక్కబూదియున్. చె
న్న. ౩. ౨౯౪. బస. పు. ౫. ౩౩౯ పం.

వ. ...పౌండ్రభూపాలుండు యదువీరునగరంబు కలుఁగోట వికటంబుగా వలుఁదటంకంబుల నఱికించియు దంపపుగుండ్లం బడవైచియుఁ గొంకి క్రమ్ముడు దగరు మొదలుగాఁ గలసాధనంబులచేఁ జీకాకు పఱిచియు... ఉ.హరి. ౩. ౩

౪. వంపుచీల. (శ. ర.)

౫. కాలిమడమపైభాగము.

సీ. మడమ యంచనఁగను మనుఁ బార్ష్ణి కొంకి నాఁ దదుపరి దేశమై తనరుచుండు. ఆం. భా. ౨. ౧౩౫.

చ. కవపటు డించి యే గుసుకఁగా నురెఁ గొంకులఁ దార్చి కూలుడు,న్నవిడినబొజ్జపై మిగులునిద్దపుదోవతిపట్టి డొల్లి రాఁ, దివిచి పెనంగ పల్లువముఁ ద్రెంచి యనంతునిగంట్ల కూనపుం, జెవులు గ గౌద కట్టు గసె చేసుల పెక్కుయు దోఁపు నొల్చి పోక్. ఆము. ౬. ౮౧.

(బ) ౧. ముచ్చిలిగుంటకు ప్రక్క నుండెడియెముకలు. (ఉదా: మెడకొంకులు. శ. ర, బ్రౌ.)

౨. మోఁకాలిచిప్పకు లోతట్టు రెండుప్రక్కల నుండెడియెముకలు. (శ. ర.)

కొంకిగోరు=కొంకివంటిగోరు, వంకరగోరు.

సీ. బూరుగుకాయఁ బోల్ బోరలు లవిటులకొన కత్తెరలకట్లు కొంకిగోళ్లు. ప్రబంధ. ౧౩౦.

ఇట్లే: కొంకివ్రేళ్లు.

సీ. బొక్కబొమ్మలు లోఁతుఁబొట్టలు మిడిగ్రుడ్లు గూనివీఁపులు నిడుఁగొంకివ్రేళ్లు. ఉ. హరి. ౨. ౧౨౨.

కొంకిసిగ=కొంకివలె వంకరగా నుండుసిగ.

వ... చెవులసందులు లోవంకభుజాబులు కొంకిసిగలు గావిదుప్పటులు నొప్ప... ఆము. ౪. ౩౫.

కాలికొంకులు=డేగ మొదలగుపక్షులకాళ్లయందలి కొంకివంటివంకరగోళ్లు. (బ్రౌ.)

కొంకి(కు)కొను. అ. క్రి.=కొంకు. (√కొంకు-స్వార్థమున 'కొను')

(వెనుదీయు)

ఉ...అనుమానముతో నొకకొంత గొంకికొం, చక్కట నీ కొకందులకు నచ్చిక లేక మెలంగ విష్ణుదా, పెక్కడిభర్త గాఁగ సృజియించెన జుం డని హేల నవ్వుచుక్. హంస. ౧. ౮౯.

కొంకు. అ. క్రి. ౧. భయపడు, జడియు, ఉలుకు.

గీ. వచ్చి యుచ్చండశర్మ తా వాకిటికడ, నిలిచి తనయుగ్రమహిషినిఁ బిలువఁగానె, గుండె జల్లని చతురుండు కొంకుచుండ, నతని నెట్లింతి యిలు వెళ్లననుప వలయు. హంస. ౩. ౧౨౪.

గీ. కుచభరంబున నడుము కొంకుచు వడంక, నూలు దోఁడును వేడ్క నవ్వాలుఁగంటి. హంస. ౨. ౨౨.

క.... కాననాంతమున మ్రుచ్చులకుం, గొంకి యపహాయతను నే, వంకకు నరిగితివో ... విక్ర. ౭. ౧౨౭.

౨. సంకోచించు; వెనుదీయు.

ఉ. ఇట్టిది క్రూరకర్మ మని యించుక కొంకక లక్కయింటఁ జి, చ్చొట్టితి మాయజూదమున నుత్తము ధర్మజుఁ దూలఁబుచ్చితి ... భార. శల్య. ౨. ౧౩౪.

శా...ఆచిర్త్రాండనంబీశ్వరుం, దేమిక్ గొంకక పెట్టు జంగములకుక్ హేరాళ మిష్టాన్నముల్. హర. ౨. ౨౮.

క. క్రుంకె నెల మఱఁదు వేఁటకుఁ, గొంకె నుషాచ్ఛయము డొంకెఁ గుముదంబులడా, లింకెఁ దిమిరోత్కరంబు త, లంకె రవిచ్ఛవియు దివిఁ దొలంకెఁ గడంకక్. బహు. ౨. ౧౦.

వి. ౧. భయము, జడుపు, బెదరు.

ఆ. తలఁకు పుట్టెఁ గొంకు గొలఁదికి మీఱె వె, న్నాటు దోఁచె ముట్టుపాటు దొడరె. భార. విరా. ౨. ౧౦౬.

ఆ. ఓరి దోసకారి యూసుగనిక్రొవ్వునఁ, బెల్లు మీఱి జగముతల్లి యైన, ప్రొద్దుఁగోలపుసామిముద్దియ నిటు లేల, కొంచుఁ బోయె దిపుడు కొంకు లేక. అచ్చ. రా. అర. ౬౯.

౨. సంకోచము.

క. తెఱవ యొడఁబాటుమాటం, బఱివోయిన కొంకుతోడ బ్రాహ్మణుఁ గొని క,న్యయుఁ గగు నెడకు నరిగె...భార. అను. ౧. ౭౪.

చ ... మానక వే చని మంతనంబున, న్వనితలు కొంకుతో భయమునన్ వినిపించిరి యేమి మాయయొ, మనుజవరాగ్రగణ్య మణిమాలిక గర్భముఁదాల్చె వింతగన్. ఉ.హరిశ్చం. ౨. ౯౪.

౩. వంకర, కొంకర. (చూ. కొంకువోవు)

చ. పదములకొంకువోఁ బిసికి ప్రక్కలస్రుక్కడలించి దంశవం,శదమనవృత్తి నిం పొసఁగి పొన్న నఖంబుల దువ్వి నెత్తురుల్, చిదికెడు గండ్ల భూరజముచిల్క...పాండు. ౫. ౨౩౬.

కొంకుకొసరు=సంకోచము;జంకు. (ఈరెండుపదములును సమానార్థకములు. చూ. కొసరు. ౪. అర్థము.)

గీ. సింహబలుఁ డత్యుదగ్రుఁడై చిగురుఁబోఁడి, పజ్జఁ గడు వడిఁ దగిలి కోపంబు గదుర, నొడిసి తల పట్టి తిగిచి మహోగ్రవృత్తిఁ, గొంకుకొసరించుకయు లేక కూలఁ దాఁచె. భార. విరా. ౨. ౧౨౮.

గీ. గోత్రపరిపంథితోఁ గొంకుకొసరు లేక. కుపల. ౪. ౬౬.

క. అని రంభ సిగ్గువడఁ బ,ల్కిన దానికిఁ గొంకుకొసరు లేక దశముఖుం, డనుమానింపక యిట్లను...నిర్వ. ౬. ౬౮. విక్ర. ౩. ౯౭.

జ: కొంకనక్క, కొంకికొను, కొంకుపడు, కొంకుపాటు, కొంకువోవు.

కొంకుప(వ)డు. (గ్రా.)అ. క్రి. (√కొంకు)భయపడు; సంకోచించు; వెనుదీయు.

కొంకుపాటు. వి. (√కొంకుపడు)౧.భయపడుట; భయము.

సీ. పరులు తిట్టినచోటఁ బ్రత్యుత్తరము లేక ప్రాణహానికిఁ గొంకుపాటు లేక.గీ...అపుడ విద్వత్ప్రబంధంబు ననుకరించె,జారిణీజారనవరహస్సంగమములు. కవిక. ౪. ౧౦౭. (శ. ర. పా.)

౨. సంకోచపడుట; సంకోచము.

చ...వాని చెంతకున్, గుతుక మెలర్పఁగాఁ జని శకుంగని కోమలి కొంకుపాటుతోఁ, గొతుకుచుఁ బల్కె...హంస. ౩. ౨౨౦.

కొంకు(లు)వోవు. అ. క్రి. (√కొంకు). ౧. (శీతబాధాదులచే) కొంకరలుపోవు, వంకర యగు.

గీ. కొన్ని దేశంబు లిమముచేఁ గొంకువోయె. శశి.౧.౧౩౭. (దేశములు=దేశములోని ప్రాణులు.)

చ...ఆపదం, బొరయకయుండఁ జేయుము ప్రభూతపుసీతునఁ గొంకువోయెడున్. భార. శాం. ౩. ౩౧౩. (ఈతఁడు అనుకర్తృపదము అధ్యాహార్యము.)

ద్వి. కొంకులువోక లోవంకలు గాక,పొంకంబు దప్పక పొందులు చెడక ...అక్కజం బగుచుఁ, బాదము ల్తొల్లింటిభాతిని నమర. పండితా. పురా. ౯౩. పా.

కొంగ. వి. (సం. క్రుఞ్.) ౧. క్రౌంచపక్షి.

గీ. కొంచ కొంగ యనంగను గ్రౌంచ మెసఁగు. ఆం. భా. ౨. ౯౩.

౨. బకము.

సీ. కొక్కరా లనఁగను గొక్కు లనంగను గొక్కెర లనఁగను గొంగ లనఁగఁ, బరఁగు నభిఖ్యలు బకవిహంగములకు...ఆం. సం. తిర్య. ౧౨.

గీ...కొంగ యన బకంబు. సాం. ని. తిర్య. ౭౯.

(గేలుకొంగ, గుడికొంగ, పినిగలకొంగ, పూఁగొంగ, సంకుబుద్ధికొంగ, దోసికొంగ-ఇవి కొంగలలోని భేదములు అని క్రొత్తప్రా.)

కొంగమెడ=పొడుగుమెడ.

కొంగకాళ్లవాఁడు = ఎత్తైనపొడుఁగాళ్లు గలవాఁడు, ఊర్ధ్వజానువు.

http://telugucthesis.com

క. తమమొనలు కరము గొంచెము, లమేయము
లు పగఱమూఁకలు...హరి. ఉ. ౨. ౧౯.

గీ. చింత యేటికి మన కింక నెంతకార్య, మైనఁ
బవమానసూనుఁడు పూనుకొన్న, సులభత వ
హించు నితఁడె కావలయు నన్న, గొప్పదము
కంటె మున్నిది కొంచియుంబు. చం. రా.
౬. ౯౨.

౨. సుకరము, తేలిక యైనది, చులుకనిది.

క... అ,మ్మానినితోఁ బొందు కొంచెమా యొన
గూడన్. శుక. ౪. ౧౬.

క. తెలిసిన నేఁగుము తెలియని, యలవైనం బో
కు కొంచెమా పరపురుషుం, గలయుటలు...
శుక. ౧. ౪౪౭.

వి. ౧. న్యూనత, కొఱఁత, లోటు.

ఉ...నీకు నీ, కొంచెము వచ్చె నెల్ల హరిఁ గోరి
నుతింపమి నార్యపూజితా. భాగ. ౧. ౯౫.

ఉ...నూఱులన్, గాంచనివారు సద్గతులు గాం
చ రటంచు శ్రుతుల్ వచించు నా, కొంచె
ము దీసివేసి సుతుఁ గోవిదు నిచ్చి కృతార్థుఁ
జేయవే. శేష. ౪. ౨౧. వి. పు. ౧. ౬౫.

౨. అల్పకాలము, అచిరకాలము.

ఉ. మేరుగిరీంద్రచాపుని యమేయకృపారసపూ
ర్ణదృష్టి నీ, కూరిమి పట్టెపైఁ గలదు కొంచెము
లోనని కాయసిద్ధికిం, గారణ మున్న దాత
నికిఁగా మదిఁ గుందకుఁడీ...సారంగ. ౩.
౨౫౧.

౩. సంక్షేపము, సంగ్రహరూపము.

క. అని మన్వాదులు విస్తర, మునఁ జెప్పినమర్మ
ధర్మములు గొంచెమునన్, వినిపించిన ... వ
రాహ. ౯. ౧౩౧.

కొంచెపువాఁడు=అల్పుఁడు.

క. వీరితలం పెఱిఁగిన గాం, ధారీతనయుఁడు సు
హృద్విభావముఁ గూర్చం, బోరఁబరిమార్తుఁ
గొంచెపు, వారై యున్నాఁడన యని యవశ్య
మూఁగడఁకన్. భార. ఉద్యో. ౧. ౧౪.

ఉ. వంచన నన్యకాంతఁ గొనివచ్చినతుచ్ఛుని మీ
దశాననుం, గొంచెపువానిఁగాఁ దలఁచుకొ
మ్మిట నల్పులు లేరు...భా. రా. యు. ౧౦౩౭.

జ: కొంచెకత్తె, కొంచెకాఁడు, కొంచెతనము,
కొంచెపడు, కొంచెపఱచు, కొంచెముచే
యు, కొంత, కొందఱు, కొందాఁక, కొని,
కొన్నాళ్లు, కొన్ని, మొ.

కొంచె(చియ)ముచేయు. స. క్రి. (కొంచెము+
చేయు.) ౧. తక్కువపఱుచు, అవమానించు.

సీ. క్ష్యామోదయము కొంచియము చేయ నేతెంచి
క్ష్యామోదయమును హెచ్చఁగఁ దనర్చె. చం
ద్రి. ౪. ౪౫.

౨. వంచించు, మోసపుచ్చు.

ఉ... ఈమమున్, గొంచెము చేసి త్రాడ్గొతికికోఁ
దలపోసెదు మెచ్చితి న్నినున్. ఆను. ౬. ౪౦.

కొంజే=కొంచే. అ. క్రి. భయపడు; సంకోచించు.

క. కంజదళాక్షుఁడు వెదకెను, గొంజక శేఁగల
నపారగురుతృణవనికా, పుంజంబుల...భాగ.
౧౦ పూ. ౫౦౫.

క. అంజక బాలకుఁ డనియును, గొంజక దయ
మాలి రాజకుంజర యంతన్, గుంజరమును
డీకొలిపెను, గుంజరపాలకుఁడు గోపకుంజరు
మీఁదన్. భాగ. ౧౦ పూ. ౧౩౧౮.

కొంట. వి. (√ కొను) కొనుట. (అనుప్రయుక్త
మైన 'కొను' ధాతువునకును రూప మిట్లుండుం
గునది. ఉదా: కనుఁగొంట, కైకొంట, పైకొంట,
మొ. శ. ర)

కొంటె. విణ. (త. కొండి.) అకార్యకరణశీలుఁడు,
దుష్టుఁడు, ధూర్తుఁడు.

క. కొంటెవి మాహృదయంబులు, గొంటెవి మానం
బులజఁ గొంటెవి పలుకుల్, గొంటె వీఁక నెటు

నీ సెదొ, కొంటెవు గద నిన్ను నెఱింగి కొంటిమి కృష్ణా. భాగ. ౧౦ పూ. ౭౨౨. హంస. ౫. ౧౧౩.

జ: కొంటెతనము.

కొంటెతనము. వి.(√కొంటె) దౌష్ట్యము, ధార్ష్ట్యము, అకార్యము.

ఉ. తుంటఁట కార్ముకంబు కఱదొట్టినతేంట్లఁట
వింటినారి చే,యంటిన వాడుతూపు లఁట...
కాయము లేదఁట నీకు లోకముల్, కొంటె
తనంబునన్ గెలిచికోలిది యచ్చెరియంబు
మన్మథా. కృ. శతం. ౨. ౧౬౯.

క. వింటి కదా నీతనయుని, కొంటెతనము వీరి
మాని కుటిలాలక న,క్కంటునకు నిత్తు రఁట
యిటు, వంటివి పో పెక్కనోళ్లవారలమా
టల్. భోజరా. ౫. ౩౩౧.

కొండ. వి. (క. కొండ) ౧. పర్వతము.

సీ. ఏకొండశిఖరాగ్ర మీక్షించినంతన భవబం
ధములఁ బెడఁబాపఁ గల్గు. విక్ర. ౧. ౧౯౭.

౨. ఆకాశము.

(వ్యవ) కొండమీఁదిచుక్కలు. కొండంతయు ఎఱుపెక్కినది.

౩. ఘనకార్యము, గొప్పపని.

క. కొండ ధరించుట నాకొక, కొండా ...హరి.
పూ. ౭. ౧౮౯.

క. దండిని బ్రహ్మాండంబులు, చెండులక్రియఁ బట్టి
యెగురఁ జిమ్మెడువారికిన్, గొండఁ బెకలించి
యెత్తుట, కొండొకపని గాక యొక్కకొం
డా తలఁపన్. భాగ. ౧౦ పూ. ౯౧౪.

విణ. గొప్పది, ఘనము.

గీ. తా నెఱింగియు నీజాతి గానిదాని, మాటలెల్ల
ను గొండగా మదిఁ దలంచి, యల్ల నడురేయి
గిన్నె యిట్లుంప నేల, కుడిచి కూర్చుండి నను
బాఱి గొలుప నేల. విక్ర. ౪. ౬౬.

కొండఁ ద్రవ్వి యెలుకను బట్టు (కొను)=స్వల్పఫలమునకై యెక్కుడుశ్రమ నొందు.

ఉత్సా. ... ఇప్పు డీవు చెప్పినట్టికష్టపాటెంత
దానదైన ఘుటిక నినుము పసిఁడి యూటదా,
నెంత వినుము కొండఁ ద్రవ్వి యెలుకఁ బట్టు
టిది సుమీ. పరమ. ౧. ౧౮౭.

గీ. ఎంతదవ్వులనుండియో యేఁగుదెంచి, కడెఁడు
మెతుకులకై యింత కష్టపడెదుఁ, గటకటా
యమ్మహీసురాగ్రణివిధంబు, కొండఁ ద్రవ్వి
యు నెలుకను గొనుట యయ్యె. కుచేల. ౨.
౧౧౨.

గోరంతలు కొండం (డలం) తలు చేయు = అల్పవిషయమును అధికముగాఁ జేయు.

(వ్యవ) వాఁడు గోరంతలు కొండంతలుచేయును.

ఉ. ... గో,రంతలు కొండలంత లగునట్లుగఁ జే
సితి మంచు...అము. ౫. ౬౬.

కొండఁజేయు=పెద్దచేయు.

సీ. ఈకొండ మణికాంచనాకారరుచి గాంచెఁ
గొండ లెల్లను దనుఁ గొండఁజేయ. విక్ర. ౨.
౧౫.

కొండపట్టు=పర్వతములకుఁ బాఱిపోవు.

ఉ. గద్దియ డిగ్గి కశ్యపుని గాదిలినూనుఁడు గొం
డపట్టినన్ ...కాశీ. ౬. ౨౧.

సా: కొండ తలక్రిందఁ బెట్టుకొని తాలకొఱకు
వెదకినట్లు.

జ: కొండంగి, కొండఁజేయు, కొండకంది, కొండకాకి, కొండకాలువ, కొండకోఁతి, కొండగుమ్ముడు, కొండగుఱుతు, కొండగోనుగు, కొండగోష్ఠి, మొ.

కొండంగి. వి. (√కొండ) కొండముచ్చు, గోలాంగూలము.

సీ. కొండముచ్చనఁగను గొండంగి యనఁగ గో
లాంగూల పెసఁగును...ఆం. భా. ౨. ౭౩.

ద్వి. కటకటా కాటికిఁ గాళ్లు సాఁచియును, విటతనంబులజాడ విడువఁ డీటునుఁ, గొండంగి వీని పెక్కు-రుఁ దలదఱుగ. ద్వి. హరిశ్చ. ఉ. ౧౦౫౯. ('కొండెంగ' శ.ర. పా.)

కొండకంది. వి. (√కొండ) సస్యవిశేషము, ఒకజాతికంది‡. (బ్రౌ, శ. ర.)

కొండకాకి. వి. (√కొండ) ఒకజాతికాకి, అద్రికాకము. ('మాలకాకి' అని చి. ని.)

కొండకాలువ. వి. (√కొండ) సెలయేఱు, ఝురము.

కొండకోఁతి. వి. (√కొండ) బాలక్రీడావిశేషము.

సీ. దాఁగిలిమూఁతలు తనుబిల్ల యాలంకి గుబ్బట గురిగింజ కొండకోఁతి. హంస. ౩. ౧౪౬.

కొండగుమ్ము(ము)డు. వి. (√కొండ) ఒకజాతిగుమ్ముడు‡. హంస. ౪. ౧౧.

గీ. మూఁడువేళ లపామార్గమూలములును, గుండలీమూలరజమును గొండగుముడు, వేఁడినీళ్లను సేవింప వికృత మైన, కఠినశూలలు పాలిపోవు గ్రంథు లణఁగు. (చికి-చి. ని.)

కొండగుఱుతు. వి. (√కొండ) సాధారణ మైనగుఱుతు. (శ.ర, వా.)

కొండగోనుగు. వి. (√కొండ) వృక్షవిశేషము, అక్షోటము‡. (శ. ర.)

కొండగొఱ్ఱె (ఱ్ఱియ, ఱె, ఱియ.) వి. (కొండ+ గొఱ్ఱె.) రోహిషము, కొండలయం దుండెడు ఒకజాతిగొఱ్ఱె.

సీ...కొండగొఱ్ఱెలు మన్నిగొనియెఁ గొన్ని. పి. శకుం. ౨. ౧౫.

సీ. కొండగొఱియ నాఁ దగుచు రోహిషాభిధ... ఆం. భా. ౨. ౭౫.

గీ. కోఁతితో మైత్రి వాటించుఁ గొండగొఱియ, యార్యశేయునిపుణ్యాశ్రమాంతరమున. కాశీ. ౨. ౪౩.

స్రగ్ధర. చెండాడెన్ గొండగొర్లన్ బెలగబెలుఁగుబన్ ... యయా. ౨. ౩౨. (ఇందలి 'గొర్లు' అను రూపము చింత్యము.)

కొండగోఁ(ఁగు)ను. వి. (√కొండ-బ. కొండగోఁగులు.) ౧. కర్ణికారము, ఒకానొకచెట్టు. (చూ. వసు. ౩. ౧౪౬, ౧౪౭.)

సీ. కొసరి వావిలిఁ గొండగోఁగును ననిపించె మూర్కొని మాటాడి ముదిత యోర్తు. యయా. ౪. ౧౯.

౨. కందరాళము‡.

గీ. కందరాళము కొండగోఁ గనఁగఁ గొండ, గోనవఁగఁ బరఁగు...ఆం.భా. ౨. ౪౩.

కొండచిలువ. వి. (కొండ + చిలువ.) కొండపాము, గోనసము.

వ ... యాతుధానుం డనుకొండచిలువ నొడియ ...మనుచ. ౪. ౧౧౫.

సీ. కొండచిలువ యన గోనసం బగు...ఆం.భా. ౧. ౧౪౭.

కొండచీమ. వి. (√కొండ) ఒకజాతిచీమ. (శ.ర.)

కొండచూలి. వి. (కొండ+చూలి.) హిమవత్పుత్రి, పార్వతి. వేమన. ౨. ౨౨౨.

ఇట్లే: కొండరాచూలి: వీర. ౧. ౧.

కొండపట్టి. ద్వి. హరిశ్చ. ఉ. ౨౬౭౩ పం.

కొండజువ్వి. వి. (√కొండ) ఒకజాతిజువ్వి, కలుజువ్వి‡.

ద్వి. గుడి గొన్న జువ్వులు కొండజువ్వులును, ముదిరినమోదుగుల్ ములుమోదుగులును. ద్వి. పరమ. ౨. ౫౪ పా. ౭ పం.

కొండజెఱ్ఱి. వి. (√కొండ) ఒకజాతిపెద్దజెఱ్ఱి. (ఇది మూఁడుమూళ్లనిడుద యై యొళ్లునల్లకట్లు గలిగి అరజేనకొలఁది కాళ్లు గలిగి యుండును. ఇది జంతువులను దఱిమి కఱచును, దీనివిషముచే జంతువు మేను బద్దలై చచ్చును.-చి. ని.)

http://telugumthesis.com

కొండజొన్న. వి. (√ కొండ) ఒకవిధ మగుజొన్న†. (శ. ర.)

కొండతంగే(గి)డు. వి. (√ కొండ) ఒకజాతితంగేడు†. (శ. ర.)

కొండత్రిమ్మరి. వి. (కొండ + త్రిమ్మరి) కోఁతి. ఇట్లే: తిప్పత్రిమ్మరి, మలత్రిమ్మరి, మొ. (బ్రౌ, శ. ర.)

కొండదాసరి. వి. (కొండ + దాసరి) ముష్టి యెత్తుకొని జీవించు ఒకజాతి దాసరి.

గీ. తనదు చెల్లెలి దొడ్డభూధవున కిచ్చి, యతనివలనను సిరి గాంచునంతకంటె, సారమై తోఁచుఁ గొండదాసరితనంబు. రామలిం. ౭౪.

కొండనాలుక(ల్క). వి. (కొండ + నాలుక) -పైనుండు నాలుక - ఉపజిహ్వక, ఘంటిక.

సీ. ఎచ్చోట ముచ్చిచ్చు నేఁడేపి నాల్కలు కొండనాల్కలదాఁకఁ గోఁతపడియె. భీమ. ౩. ౩౭.

కొండపగతుఁడు. వి. (√ కొండ) ఇంద్రుఁడు.

సీ. కొండపగతు పట్టికోడలి నిండు వేఁకటిఁ గాచి నట్టి చేకత్తివాఁడు. రా. వి. ౧. ౭౧. (శ. ర. పా.)

కొండపలుకు. వి. (కొండ + పలుకు) పర్వతగుహయందలి ప్రతిధ్వని.

గీ. కొమరుఁ బిల్వని యలపల్కు కొండపల్కు, పట్టిఁ జూడనినును గ్రుడ్లు పెట్టుగ్రుడ్లు. చంద్రా. ౧. ౫౩.

కొండపిరడి. వి. (√ కొండ) పిండికొండచెట్టు. (దీని యాకులు రాలను పిండి చేయును.)

సీ. కొండపిండి యనంగఁ బిండికొండ యనంగ నగభేదిసంజ్ఞ గా నలరుచుండు. ఆం. భా. ౨. ౬౫.

కొండపిచ్చుక. వి. (కొండ + పిచ్చుక) ఒకజాతి పిచ్చుక.

సీ... కొండపిచ్చుక వానకోయిలయును. హంస. ౩. ౧౨.

కొండప్రత్తి. వి. (√ కొండ) ఒకజాతి ప్రత్తి†. (శ. ర.)

కొండబరిగె(వరగ?) వి. (√ కొండ) సస్యవిశేషము†.

సీ. జడకొఱ్ఱ కొఱ్ఱలు చామలు వెలిచామ కట్టారికారికె కొండబరిగె, బరిగె ... హంస. ౮. ౧౨౭.

కొండబూరుగ. వి (కొండ + బూరుగ.) కూటశాల్మలి†.

వ... కొండబూరుగ మ్రాని చేవకొఱడుల ద్రిప్పుడులును పూలతురాయీల రాణించు చేకత్తుల గిలగిలలును ... ప్రబంధ. ౭౪.

గీ... కొండబూరుగ యనఁ, గాను జనుఁ గూటశాల్మలి ... ఆం. భా. ౨. ౮౭.

కొండబెండ. వి. (√ కొండ.) ఒకజాతి బెండ†. (బ్రౌ.)

కొండమల్లయ్య. వి. (కొండ + మల్లయ్య.) శ్రీశైలమల్లికార్జునుఁడు, శివుఁడు.

సీ. కొండమల్లయ్యచే నుండు నందుకు గాని జింకను గాన మేవంక నైన. యయా. ౧. ౧౦౬.

కొండమల్లె(ల్లియ). వి. (√ కొండ) ఒకజాతి మల్లె, గిరిమల్లిక†. (శ. ర.)

కొండమామిడి. వి. (√ కొండ) ఒకజాతి మామిడి, కోశామ్రము†. (శ. ర.)

కొండమారేడు. వి. (√ కొండ) ఒకజాతి మారేడు†. (శ. ర.)

జః కొంగగొడ్డలి, కొంగవాలు.

కొంగగొడ్డలి. వి. (కొంగ+గొడ్డలి) త్రవ్వుడుసాధనవిశేషము. (దీనిచివర కొంగముక్కువలె నుండును. బ్రా.)

కొంగవాలు. వి. (√కొంగ) మాలమాదిగలు ధరించెడికత్తి; ఒకవిధమైనకత్తి.

క. సురియాలుచేతికత్తికి,నరు లందఱు పేరుపెట్టినారు ధరిత్రిన్,మఱి కొంగవా లనంగను,దిరుమలపై నుండుదేవదేవ ముకుందా. (దేశ్యనామార్థకోశము.)

సీ. మాతంగుఁ డగువానిచేత నుండెడికత్తి కొంగవా లనఁగఁ జెలంగుచుండు. ఆం. భా. ౨. ౨౭౯.

(పందివేఁట) ఉ. కుక్కల నొంపఁ జూచి మఱి కొందఱు కొన్నిటిఁ గొంగవాలులన్,బక్కలు సించినన్...యయా. ౨. ౧౦.

సీ. పంకిలిబ్బిదొరలా పంకిలి నొందించి కొంగవాలున గట్లగొంగ గెలిచి.అచ్చ.రా.యు. ౪౭౪.

(వేశ్యావర్ణనము) వ...మదనుముద్గరంబు లనశంబరారికతారంబు లన నంగభవుకొంగవాలు లన...భీమ. ౧. ౧౧౮.

కొంగు. వి. చెఱఁగు, చేలాంచలము.

గీ. అట్టికర్ణునిఁ గొంగున నగ్ని డాఁచి,నట్టు లెమ్మెయి డాఁచితోయమ్మ చెఱుమ. భార. స్త్రీ. ౨. ౧౮౭.

ద్వి. పొంగి చిమ్ముటకంగఁ బోవుచుఁ జీర,కొంగోసరించుపెన్వొంగలియట్ల. బస. పు. ౩. ౧౧౪౦ పం. ఆం. భా. ౨. ౧౫౨.

సా: కొంగు తగిలినను కొంత వాసియే.

కొంగుపసిఁడి,కొంగుబంగ(గా)రము=-కొంగునఁ గట్టినబంగారము-ఇది ఒకరు ఈయ నక్కఱలేకుండ తనకు తానే లభించు ఉత్తమపదార్థమునకు ఉపమానముగా ఉపయోగింపఁబడును.

క. తనుఁ గన్నతండ్రి సెప్పిన, పని సేసిన సుగతి కొంగుపసిఁడియ కాదే.భాగ. ౯.౫౫౮.

చ. విటులకుఁ గొంగుబంగరము వేడుకకాండ్రకుఁ బట్టుఁగొమ్మ యయ్యు,త్కటతరమన్మథార్తులకుఁ గల్పకుజంబు...హంస. ౧. ౨౧౫.

క. రామానుజయ్యదాన, ప్రామాణికముద్ర కొంగుబంగార మగున్. పాండు. ౧. ౬౫.

కొంగుబత్తెము = కొంగున ముడుఁచుకొనుబత్తెము,ధాన్యరూపమైనకాపుకూలి.(దీనిని వినాయకునిచేట యందురు)

చ...నిలిచినకుప్పకావలికి నిల్పుదు రప్పురిఁగొంగుబత్తెపుం, గొలువున కీయకొల్పి హాలికుల్ బికిరంబు పొసంగువేలుపున్. చంద్రా. ౧. ౨౫.

కొంగుముడి= ౧. భార్యాభర్తలు నద్యాదులందు స్నానము చేయునపుడు ఇరువురబట్టలకొంగులు కలిపి వేయుముడి.

చ. తిరుమలకంచిపుష్పగిరితీర్థములుం జని కొంగుముళ్లతో, వరములు దంపతుల్వడయ వారక కాన్కలు వైచి...హంస. ౨. ౭౫.

౨-కొంగున వేసికొనినముడి-ఇది సిద్ధముగా నున్నపదార్థమునకు ఉపమానముగా ఉపయోగింపఁబడును.

ఉ. అంగన నాకుఁ గొంగుముడియై తగు నీ విభుఁడిచ్చునీవి త,న్వంగి భవన్మనోజ్ఞమధురాధరకాంచనకాంచికాస్థలుల్,తంగెటిజున్ను ముంగిటినిధానము నా నటు గానఁ బాయరే, నంగజానన నాదుహృదయం బెఱుఁగున్ వలపంబుజాననా. రామా. ౪. ౧౬౨.

చ...శుభప్రసంగ మం,గనకు నొసంగఁ గొంగుముడి గాదె భవద్వచనంబు నావుడున్.వసు. ౩. ౪౩.

కొంగుముడి వేసికొను=నిశ్చయ మని యెంచుకొను.

క. మది తహతహ విడిచి యిఁకఁ, ముదమున సతులార కొంగుముడి వేసికొనుం, డిద నేఁటి మాటటికిఁ గూ,ర్చెద వాలాయముగ నేను బ్రియులను మిమ్ముఁ., ప్రభా. ౫. ౮౫.

జ: కొంగుపఱచు, కొంగుమాయు.

కొంగుపఱ(ఱు)చు. అ. క్రి. (√కొంగు) రతికి సిద్ధ మగు; సిద్ధ మగు.

గీ. వార లెల్లను బంగారువంటినిన్నుఁ, బాసి పలు గాకులకుఁ గొంగుపఱచు చెలుల, నంటి వర్తింప వాని కేమాయె...శుక. ౨. ౧౨౦.

గీ. గుట్టు నానయు విడనాడి కొంగుపఱిచి, యగడుపడి పడిచి పడసినట్టిపసిఁడి, కటకటా యేమిటికి నెక్కు గడనవంక, నేమి గంటిని దొడుసు నా కేమి యనుచు. విప్ర. ౩. ౭౧.

గీ. కవుల కిఁగలజాతి యొక్కటియు లేదు, వితరణము వైశ్యులకుఁ బెండ్లివేళఁ గలదు, కొంగుపఱచిరి నృపతు లాకూటికొఱకు. రామలిం. ౨౩.

ఇట్లే:- కొంగొడ్డు.

గీ ... కాసువీసములకై యాబ్బినట్టి, పురుషులకు నెల్లఁ గొంగొడ్డి పొట్టపోసి, కొనెడి వెలయాలి బ్రదు కిట్టి దనఁగ నేల. పరమ. ౩. ౨౦౭.

కొంగుమాయు. అ. క్రి. (√ కొంగు) చెఱఁగు మాయు, బహిష్ఠ యగు. (శ. ర.)

కొంగొంగు. వి. కొంగలు చేయుధ్వనికి అనుకరణము.

సీ...కొంగలు చెలఁగి కొంగొంగు రనఁగ. పార. ౫. ౧౬.

కొంగోడువడు=కొంగోడుపోవు.

(ఒడ్డగిల్లు, ఒఱగు.)

సీ. కలఁగి వారిధులపంకము [illegible] కులపర్వతములు కొంగోడువడియె. హై. ౨. ౩౪.

కొంగోడుపోవు=కొంగోడువడు. అ. క్రి. (కొంగోడు+పోవు) కోడు విషమముగా నుండుటచే మంచము మున్నగునవి యొఱగు.

ఆ. కుక్కవడిన మిగులఁ గొంగోడుపోయినఁ, గుఱుచ యైన మిగులఁ గొంచె మైన, మలినమైన నేఁత పలుచనైనను నల్లు,లున్న నుల్కమంచ మొప్ప దండ్రు. వి. పు. ౩. ౨౧౫.

కొంచె=క్రౌంచె. వి. (సం. క్రౌంచః. ప్రా. కొంచో. క. కొంచ.) క్రౌంచపక్షి.

సీ. పసిఁడికీల్బొమ్మ మాపజ్జ నేఁగదు గదా కొంచెలార కొలంకుటంచలార. అచ్చ. రా. అర. ౮౬. ఆం. భా. ౨. ౯౩.

కొంచగట్టు=క్రౌంచపర్వతము. అచ్చ. రా. యు. ౨౦౯.

ఇట్లే: కొంచగుబ్బలి. ఆం. సం. దేవ. ౧౩.

కొంచదీవి=క్రౌంచద్వీపము. (శ. ర)

కొంచమొగ్గరము=క్రౌంచవ్యూహము. (శ. ర)

కొంచసారము=(క్రౌంచపక్షిధ్వనివంటిధ్వని గలది.) సప్తస్వరములలో నాల్గవది, మధ్యమస్వరము. (శ. ర)

కొంచించు=కొంచు అ. క్రి. (√కొంచు-స్వార్థమున 'ఇంచు') సంకోచించు,

క. కొంచింపక పడిఁ బెన్నిధిఁ, గాంచిన పేదయునుబోలె ఘనతరహర్షో, దంచితమానసుఁడై యా, పంచాననమధ్యఁ జేరి పలికెన్ బ్రేమన్. రసిక. ౫. ౧౩౯.

మ ... పుత్త్రుం డటం,చును గొంచింపక నీని నొంచుఁ డిపుడు...దశా. ౪. ౧౭౧.

కొంచు=కొంచించు, కొఁచు అ. క్రి (సం. కుఞ్చ్) [illegible] సంకోచించు.

http://telugutthesis.com

లయగ్రాహి....వలెన్ ప్రా,ర్థించుచు జలేభులకుఁ గొంచుచు ఖగాళి బెదరించుచుఁ జెలంగిరి హసించుచు లతాంగుల్. ఉ. రా. ౩. ౨౧౪.

క. క్రోధుఁడు హింసను గని దు,స్సాధాటోపమున మల్లచఱచుచు వినుమా, యోధర్మపత్ని నీ వను, సాధనమున నెట్టివారిఁ జంపుదుఁ గొంచన్. ప్రబోధ. ౨. ౬౬.

రగడ. కొమ్మ యిది నిజంబు పలుకఁ గొంచెఁ గొంచెపఱచి ప్రేమ. వరాహ. ౩. ౯౨.

ఉ. కొంచక యంబుధిం బడినకొండలపత్త్రము లూడ్చదయ్యె నూ,అంచులకత్తి...వసు. ౩. ౧౦౭.

౨. మందగించు.

మ. కనుఁగొన్నంతనె కన్యకామణికి లేఁగా నింతగాన్పించెఁ జ,న్మొనలన్ నీలిమ యావరించె ముఖపాండుశ్రీ మిటారించెఁ గు,ల్కు నడల్ గొంచె...ఉ. రా. ౧. ౧౮౧.

వి. ౧. కొంకు, సందేహము.

ఆ. ఓరి దోసకారి కూరిమిసైదోడ,వనుచు నిన్ను నమ్మి యకట పగతు,తోడఁ బోరొనర్పఁ దొడఁగినచోఁ గికు,రించి రాఁగఁ జనునె కొంచు లేక. అచ్చ. రా. కిష్కిం. ౨౯.

౨. తక్కువ, లోపము.

గీ. వేలుపుల ఱేఁడు దన క్రొకవెల్లమొదవె,గలదనుచు నిక్కు నింతియు కాని యిట్లు,గలవె పలువన్నియలగిడ్డికదుపు లంచు, నెంచుచుండు నతం డెందుఁ గొంచు లేక. నీలా. ౧. ౪౮.

౩. మదము, గర్వము.

మ. మదితల్ కొందఱు కెంపురాబురటకొమ్ముల్ పూని యేలేర నీ,ట దళత్పంకజనేత్ర యూర్ధ్వ తనసీదన్ జూచి యా[illegible]

ర్పన్ జెలి యొప్పతో పగలు వంజాల్ మించ నేతెంచె నే,నిదిగో దాని జయింతు నంచు దుమికెన్ హేలావతుల్ నవ్వఁగన్. చంద్రా. ౪. ౨౪౫.

౪. ముఱికిచెమట.

సీ...పరఁగుఁ గొం చనఁగను ముఱికిచెమట.ఆం. భా. ౧. ౧౪౦.

విణ. తక్కువ, అల్పము.

ఆ. అట్లు పఱచువారిఁ బొట్లము గా మర,లించి సోఁకుఱేఁడు గొంచు గాని,కినుకతోడ నతనిఁ గనుఁగొని బొమముడు,లదర నిట్టు లనుచు నుడరి పలికె. అచ్చ. రా. యు. ౧౦౦.

జ: కొంచించు, కొంచుఁడు.

కొంచేఁడు. విణ. (√ కొంచె) అల్పుఁడు, కించు.

శా ... ప్రత్యర్థిసంహారుఁ డా,భల్లూకేంద్రుఁడు జాంబవంతుఁడు తలంపన్ గొంచుఁడే ... సీతావి. ౧. ౧౦౫.

కొంచెకత్తె. విణ. (కొంచెము + కత్తె.) అమాయికురాలు.

గీ. రాజముఖి కొంతవడికిఁ దారావధూటి, సాగసునెమ్మోముఁ దప్పక చూచి పేర్మి, నువిద నీ వెంతకొంచెకత్తెవె జయంతుఁ,గాపునేసి నగరితవు కావె నీవు. కుశల. ౪. ౧౭౩. (ఇట వ్యతిరేకలక్షణచే 'జాణ, నేర్పరి' అని భావము.)

కొంచెకా(గా)ఁడు. విణ. (కొంచెము + కాఁడు) అల్పుఁడు, సామాన్యుఁడు.

వ... కించిజ్జ్ఞనై జడమతి నన్నుం గొంచెగానింగాఁ దలంచి సీతం జూడఁబోవఁ దెరువైన నొసంగవైతివి...ఉ. రా. ౮. ౧౧౨.

సీ. నీకుఁగాఁగాఁ దెడ చేకూరినదిగాక కొంచెగానికి సమకూడు టెట్లు. ఖహ. ౫. ౧౦౮.

[illegible] ౫.

కొంచెతనము. వి. (కొంచెము+తనము) తక్కువతనము, సూక్ష్మత్వము.

ఆ. కలికికురులనిడుపు కన్నులవెడలుపు, గుబ్బ
దోయిపెంపు గొనబుఁగాను, కొంచెతనము
పిఱుఁదుఁగౌను బొక్కిలి, లోఁతు నెన్న
నెన గలుగుట యరిది. అచ్చ. రా. అర. ౨౩.

కొంచెతనముసేయు=అవమానపఱచు.

గీ. అలిక మరచందురునితోడఁ జెలిమిచేయుఁ,
దియ్యపలుకులుఁ దేనెలు వియ్యమంద, నడ
పు లంచలఁ గొంచెతనంబుచేయుఁ, గమలగం
ధిమనోహరాకార మలరె. కేయూర. ౪.
౧౩౫.

కొంచెపడు. అ. క్రి. (కొంచెము+పడు) ౧. తక్కువయగు, కొఱఁత నొందు.

వ. తండ్రీ నీప్రసాదంబున నన్నియు సమకూరె
దుంగాక కొంచెపడియెడునే... భోజరా.
౬. ౧౯౧.

౨. సన్నగిల్లు, కృశించు.

సీ. కడునొడ్డకటికటి కడుఁ గొంచెపడియుండె
నతనాభి యొకటి యున్నతి వహించె. చం
ద్రా. ౧. ౯౭.

౩. లాఘవము నొందు, తేలికయగు.

క. ఒరునొద్ద కేఁగి దైన్యము, పరికింపక వేఁడి
కొంచెపడియెడుకన్నన్, మరణం బుత్కృ
ష్టంబు... శివర. ౫. ౯౪.

గీ. నీపరమపతివ్రతానియతి కెదిరి, కొంచె
పడెఁ దారకలలోనఁ గాంచు మనెడి, కరణి
నిజపత్నితోన భూవరసుతుండు, తగ నొన
ర్చె నరుంధతీదర్శనంబు. ఇందు. ౬. ౬౨.

౪. తగ్గిపోవు, క్షీణించు.

గీ. క్రూరసంతతి వెలయునే కొంచెపడక, విరివి
గా ధర్మసంతతి వెలసినట్లు. నీతి. ౫౯.

౫. వ్యర్థమగు, నిష్ఫలమగు.

గీ. తరుణి నీచేత మదనతంత్రంబు తెలుఁ
గోరి యున్నాఁడ నాయాస కొంచెపడ
యుండ సురతసుఖాంభోధి నోలలార్చి, యి
పు సొంపార నన్ను మన్నింప వలయు. వి.
౨. ౨౧౭.

కొంచెపఱుచు. స. క్రి. (√కొంచెపడు) కొంచెపడఁజేయు.

(తగ్గించు, తక్కువచేయు)

క. అప్పుడు చతురంగంబులు, కుప్పలు కులగో
గరిమఁ గొంచెపఱుపఁగా, సుప్పాంగి మా
సంబులఁ, గప్పరపడి భూతములు జిగుతా
పేర్మిన్. జై. భా. ౫. ౧౯౩.

(తక్కువపఱచు, లాఘవపఱచు; చెఱచు, పాడుచేయు.)

సీ. భూభరణక్రియాస్ఫురణఁ గుంభీనసక్రోడే
ములనైనఁ గొంచెపఱుచు. వి. పు. ౫. ౬

గీ. మానసంబున ధర్మ మేమఱకుమమ్మ, నుతికి
క్కువనీసరిసతులలోన, వాసి గనుమమ్మ కు
శీలవర్తనములు, కొంచెపఱుపక మును విచా
రించుమమ్మ. వరాహ. ౨. ౧౨౪.

కొంచె(చియ)ము. విశే. (కొంచెము, కొంచిక, కొంచుక, కొండొక, కొంత, కొంచఱు, కొన్ని అను శబ్దములలోని పూర్వభాగ మైన 'కొన్' అనునది కించిదర్థక మగుఒకానొకశబ్దముయొక్క లుప్తశేషరూప మనియు, అందలి కకారముమీఁది ఒకారము ఉకారముగా మాఱి 'కుంచు' శబ్దమందును, ఊకారముగా మాఱి 'కూఁతు, కూఁతురు, కూన' శబ్దములందును, చేరినట్లును ఊహింపఁదగి యున్నది - సం. కించిత్. క. కొంచ, కొంజం. త. కొచ్చె.) ౧. (ప్రమాణమునందు) అల్పము, తక్కువది.

సీ. కొంచెపుటశనంబు గొనుచు సంగంబులఁ బా
సి యింద్రియములపజ్జఁ జనమి. భాగ. కాం.
౫౯.

కొండము. వి. (ఇట్లే పరుషాదిగా. బ్రా- సం. కుండక్. ప్రా. కొండమ్. త. కుండం.) గుండము.

గీ. ...కుండాఖ్య నెలయు,చుండు గుండ మనంగ
ను గొండ మనఁగ. ఆం. భా. ౨. ౨౪౧.

కొండముక్కిడి. వి. (√ కొండ) ఒకజాతిముక్కిడి, వృక్షవిశేషము. హంస. ౮. ౧౧, ౧౩౫.

కొండముసువ. వి. (√ కొండ.) కొండమ్రుచ్చు. (చి. ని, శ. ర)

కొండమ్రు(ము)చ్చు. వి. (కొండ + మ్రుచ్చు.) నల్లనిముఖము గలపెద్దకోఁతి, గోలాంగూలము.

వ. ...నేల యీనినటుల మున్నీరు వెల్లివిరసినవై
ఖరిఁ బుట్టియున్నట్లు కరణిఁ గాకులవోకఁ గొం
డమ్రుచ్చులబాగున... ప్రబంధ. ౬౮౭.

ఆ. కోఁతిఁ బట్టి తెచ్చి కొత్తపుట్టము గట్టి, కొండ
ముచ్చు లెల్లఁ గొల్చినట్టు, నీతిహీనులొద్ద
నిర్భాగ్యు లుందురు... వేమన. ౨. ౬౮.

కొండయల్లుఁడు. వి.(√కొండ)-హిమవంతునియల్లుఁడు-శివుఁడు. చిత్రభా. ౫. ౧౦.

కొండయిప్ప. వి. (√కొండ) గిరిమధూకము‡. (చి. ని.)

కొండయెక్కు, కొండెక్కు. అ. క్రి. (కొండ + ఎక్కు) ౧. ఉన్నతస్థితికి వచ్చు, అతిశయము నొందు.

ద్వి. బ్రహ్మచారిని లోకపావనాత్ముండ, బ్రాహ్మణుఁడ
ను బీదబాపఁడఁ గాను, హరికృపఁ గల్గు సర్వై
శ్వర్యములును, గొఱఁత లే దిప్పుడే కొండయె
క్కెదవు, ఇపు డేమి చెప్పెదు నీమేను నీది, తప
ము చాలెమ్ము నాతరుణిపై గమ్ము. వృ. ౯. ౨. ౬౭.

౨. మిఱ్ఱెక్కు, గర్వముచే ఒఱ్ఱబిగియు.

గీ. కరుణ జగములఁ బ్రోచుటో తురగ మెక్కి, ఘన
రిపులఁ గొట్టుటో తురుష్కవధ యెంత, కొండ
యెక్కెదు బలిమాలుకోనినకొలఁది. సిం. నార.
౧౭.

౩. (వ్యతిరేకలక్షణచే) ఆఱు, ఆఱిపోవు.
(వ్యప) దీపము కొండెక్కినది.

కొండరాగి. వి. (√ కొండ) ఒకజాతిరావిచెట్టు. (ఇది ఫుల్లమామిడివంటిది. దీనికాయలు ఉప్పున ఊరఁబెట్టి అన్నములో నంజుకొందురు -చి. ని.)

కొండరాయఁడు. వి. (√కొండ) పర్వతరాజు, హిమవంతుఁడు. వీర. ౩. ౧౦౭.

కొండరావి=కొండరాగి. (√ కొండ) హంస. ౮. ౧౧.

కొండరి. వి. (కొండ + అరి) పర్వతీయుఁడు, కొండవాఁడు, కిరాతుఁడు, బోయ.

చ. నెఱపక యున్నవార లిట నెఱ్ఱితనం బిది గాద
కొండరుల్ చుఱు కొకయింత లేక మనుజాం
దమదేవత కిందు నిత్యముఁ, జెఱు పొనరింతు
రప్పఁ డది సేగి విదేసులఁ బట్టుచున్నవా, రె
ఱుఁగఁగఁ జెప్పితి న్వెడలి యేఁగుఁడు ప్రాణ
ముసడ్డ గల్గినన్. ద్వా. ౧౧. ౧౯, ౨౬.

కొండఱేఁడు. వి. (కొండ + ఱేఁడు) హిమవంతుఁడు.

ఆ. కొండఱేనికూఁతు కుసుమాపచయకేళిఁ, బో
వుఁ బ్రతిదినంబు... భోజరా. ౫. ౧౯౧. వే
మన. ౨. ౨౨౨.

కొండలరాయఁడు. వి. (√కొండ)-ఏడుకొండలకధిపతి-వేంకటేశ్వరుఁడు.

సీ. కొండలరాయనిఁ గొలుమకవులకు బంగారం
బుముడుపు మోఁకాళ్లముడుపు. ప్రబంధ. ౨౪.

కొండల్లము. వి. (√కొండ) ఒకజాతిఅల్లము, తృణపుష్పిక‡. (శ. ర.)

కొండవంగ. వి. (√కొండ) ఒకజాతివంగ‡. (బ్రౌ)

కొండవాఁడు. వి. (√కొండ) పర్వతీయుఁడు, కిరాతుఁడు, బోయ. ('కొండవారు' అని శ. ర.)

కొండవీడు. వి. జా. (కొండ+వీడు) ౧. కైలాసపట్టనము.

గీ. కొండవీ డేలువేలుపుఁ గూడి పాల,కడలినడు
చక్కి బలుమానికములవీడిఁ, బుడుకుమ్రాఁకులు
మారేళ్లు వొదలి పొదలు,కడిమిపూఁదోఁటలో
నాడుగరితఁ దలఁతు. అచ్చ.రా. ౧.౨.

౨. ఆంధ్రదేశములోని ఒకపట్టనము.

సీ. మఱి కొండవీ డెక్కి మాకొక్కని నలి యైనయ
లకసవాపాత్రు నంటి రాఁజె. ఆము. ౧. ౩౬.

కొండవీటిచేఁత్రాడు = కొండవీటిలోని లోఁతునూతులనీరు తోఁడుట కుపయోగించుచేఁత్రాడు. (ఇది అతిదీర్ఘవిషయమునకు ఉపమానముగా వాడఁబడును)

ఉదా: ఈకథ ఎప్పటికిని తెగక కొండవీటిచేఁత్రాడువలె నున్నది.

కొండసంపెఁగ. వి. (√కొఁడ)ఒకజాతిసంపెఁగకి. హంస. ౪. ౧౧.

కొండసూడు. వి. (కొండ + సూడు) గోత్రవైరి, దేవేంద్రుఁడు. అచ్చ. రా. కిష్కిం. ౨౪.

కొండాట^1(ము). వి. (√ కొండాడు^{1}) ౧.స్తుతి, పొగడిక.

శా... ఉన్నపురముల్ గొండాటకర్జంబులే.కా
శ. ౧. ౧౫.

వ. వృథా కొండాటములు మాని శౌర్యంబులు పూ
ని యనిఁ జేసినఁ గాని పోనీయ మనువారను
... ల. వి. ౧. ౭౬.

౨. అన్యచింత లేక ఒకదానియందు మనస్సు లగ్నముచేయుట, వ్యాసంగము.

ద్వి. ...తదంగ,సౌకుమార్యంబు లోచనపర్వ మొ
దవఁ, గైకొని చూడవు గాని చూచినను, నది
యె కొండాటమూ నన్నియు మఱచి. నవ. ౮.
౧౩౬ పా. ౧౮ పం.

గీ. హరునితోడిద కొండాటమై లతాంగి, యుగ
తాపంబు సైరింపకున్నఁ జూచి. వీర. ౪.
౧౫౪.

కొండాట^2(ము). వి. (√కొండాడు^{2})కలహము, పోరు.

క. అని కెలసి పులుసుపులుకునఁ, దనుఁ జూడం
జూడఁ బట్టి తన్నెం గొట్టెన్,దనివి సనఁ దిట్టె
ననలుం, గొనలుగ రొద మగనిఁ దగనికొండా
టమునన్. వేం. పంచ. ౮. ౮౬౫.

౨. బాధకము.

శా... చూడు నేఁ, డీకొండాటపు టెల్కి యుం
క్కెలుఁగ క్లేపార భక్షించెడిన్. వేం.పం
చ. ౨. ౯౦.

కొండాడు^{1}=కొనియాడు. స. క్రి. (√ కొను-తె. కొండాడు.) పొగడు, స్తుతించు.

ఉ. చేడియ యీనృపాలకులశేఖరు సంతతదానకే
లుఁ గొం, డాడఁగ వేయి నోళ్లు వలె నంచు వ
చించితి నప్పుడు ... రాజ. చ. ౩. ౧౩౩.

సీ. కొనియాడెఁ బొగడెను గొండాడె నగ్గించె న
నఁగను వినుతించె ననుట దోఁచు. ఆం. భా.
౩. ౧౨౮.

కొండాడు^{2}=కోరాడు. అ. క్రి. ౧. కొట్లాడు, జగడమాడు. (చూ. కొండాట^2)

(వ్యవ) నీ పెండ్లికోసము నేను నెలదినములనుండి
వానితోఁ గొండాడుచు నే యున్నాను.

౨. దుమ్మురేగఁజేయు.

సీ. కోరాడెఁ జిరిమెను గొండాడె నాఁగను దు
మ్మురేఁచె నటంచుఁ దోఁచుచుండు. ఆం. భా.
౩. ౧౩౨.

జ: కొండాట^2.

కొండి. వి. ౧. తేలుకోఁక.

సీ ... తేలనఁగను వృశ్చికంబు ... తత్పుచ్ఛనా
మమై తనరుఁ గొండి యనంగ ... ఆం. భా.౨.
౫౫.

http://telugguthesis.com

౨. తేలుతోఁకచివర నుండుముల్లు. (బ్రా.)

౩. పీతడెక్క.

క. అక్కర్కటముండఁగ నల, కొక్కెరదత్తరస మొలిచికొని తినుసదిరై, ముక్కెత్తి చూచు నాలో, నొక్కుఁకుసఁ గొండ్ల నిజికి యొత్తెన్ గళమున్. వేం. పంచ. ౧. ౩౨౬.

౪. కొక్కెతలుప్రసంచులయం దమర్చు తేలుతోఁకవంటియినుపగొండ్లెము. (శ. ర.)

కొండిక=కొండొక. (చూ. కొంచెము.) విణ. (ప్రమాణవయోభాగ్యాదులందు) కొంచెము, అల్పము.

క. దండితబలినై జగములు, నిండఁ జెరుఁగుచున్న వేళ నీయడుగున భూ, మండల మతిసూక్ష్మాకృతిఁ, గొండికమచ్చయును బోలెఁ గొమరొందు హరీ. పాండు. ౨. ౬౦.

సీ. మెండుగా బలిసి భూమండలాఖండల కొండిక కుండిక నుండఁగూడ. గీ. దింత నిర్బంధమైనచో నెటుల నోర్తు. దశా. ౧. ౧౪౧.

సీ. మాతండ్రియింట నేఁ బ్రీతిఁ గొండికనాఁడు చెలులతో నాడుచు ... మార్క. ౫. ౨౪౦.

క. కొండికప్రాయంబు ... వరాహ. ౪. ౧౩౫.

క. కొండికలము మన కెంతటి, దండి గలుగు నధిక పస్తుతతి హరి కొసఁగన్, గొండంత దేవునకు మఱి, కొండంతయుఁ బత్రి యిడెదుకుశలులు గలరే. కుచేల. ౧. ౧౧౦.

వి. బాలుఁడు; బాలిక.

సీ. దొరదాల్చురవణముల్ తొడుగఁడే భృత్యుండు కొండిక వ్రాయఁడే గురుఁడు వ్రాయ. రామలిం. ౩౫.

క. ఒండుకొఁద లేదు తూరుపుఁ, గొండపయిం బ్రొద్దు పొడిచెఁ గొమ్మా యిఁక నేఁ, డెండఁ బడకుండఁ గూఁతుం, గొండిక యన కంపవలయుఁ గూరిమి ననుడున్. యయా. ౪. ౧౨౬.

కొండికనగవు=మందహాసము. వరాహ. ౧౦. ౭౪.

కొండికవాఁడు=చిన్నవాఁడు, బాలుఁడు.

ఉ. ... ఇప్పుడీ, కొండికవాని నమ్మి పగగోలిది కార్యమె మీకు శౌర్యమే. కు. సం. ౧౦. ౫౨౭.

కొండియుఁడు. వి. (√ కొండియము.) కొండెము చెప్పువాఁడు.

ఉ. క్రూరుఁడు లోభియున్ శఠుఁడుఁ గొండియుఁడున్ జడుఁడున్ గృతఘ్నుఁడున్, నేరని వాఁడు బొంకరియు నిందకు నోర్చునతండుఁ బందయున్, ధీరత లేమి దుర్నయ మతివ్యసనత్వముఁ గల్గువారలుం, జేరుప నున్కి భూపతికిఁ జెట్ట యొనర్చు నరేశ్వరోత్తమా. భార. శాం. ౩. ౮౬౭.

సీ. కొండెకాఁడనఁగను గొండెగీఁడనఁగను గొండియుఁడనఁ బిశునుండు వెలయు. ఆం. భా. ౩. ౧౩. ప్రబంధ. ౬౭౩.

కొండీ. వి. కొక్కెము. (బ్రా.)

కొండీఁడు. విణ. (కొండెము+ఈఁడు-క. కొండెగ. త. కొండుణి.) కొండెము చెప్పువాఁడు.

సీ. కొండీనినాలుక రెండుగాఁ జీరెదునలఘుగంబులఁ జూడు మవనినాథ. మార్క. ౨. ౯౫.

గీ. అనృతవాదుల కొండీల యన్యమందిరాన్నభోక్తల మర్యాద నడఁచువారి, విశ్వసించినచోఁ ద్రుంచివేయునట్టి, ఖలుల జిహ్వాలు గోతురు కాలభటులు. శేష. ౩. ౩౩.

ద్వి. పికలుండు గొండీఁడు నెదకిన నైన, నొకఁడు మందున కైన నూరిలో లేఁడు. బస. పు. ౧. ౫౮౯ పం.

కొండుక=కొండొక. (చూ. కొంచెము.)

విణ. (చిన్న; చిన్నవాఁడు.)

వ. ... అర్జునుకొండుకనాఁటిపరాక్రమగుణసంపదలు వైశంపాయనుండు జనమేజయునకుం జెప్పె... భార. ఆది. ౫. ౨౫౯.

వ. ... చిత్రాంగదుండు బాల్యంబున గంధర్వనిహ

తుం డయిన వానికిం గొండుకవాని విచిత్రవీర్యు రాజ్యాభిషిక్తుం జేసి ... భార. ఆది. ౮. ౧౧౩.

ఆ. ... వారిలోఁ, బరశురాముఁ డాదిపురుషమూర్తి, దండితాహితుండు గొండుక యయ్యును, దద్గుణములందుఁ బెద్ద యయ్యె. భార. ఆది. ౩. ౭౦.

కొండె(డియ). వి. స్త్రీ పురుషులు తలయొక్క ప్రాగ్భాగమున వేసికొనెడుసిగ, ముందుసిగ.

చ. ... కొం, డెలపయి కమ్మ గ్రామ్యతరుణీతతి డించిన పేఁపగంపలం, దళ మగు మన్న చెంగలువదండల ... ఆము. ౧. ౭౫.

గీ. కురులు సవరించి విరులతోఁ గొండెఁ గట్టి, మేలుచందురకావిరుమాలు చుట్టి, సరిగెజిగివల్వ మేన మెచ్చంగఁ దాల్చి, మెఱయుభూషల నొడలిపై మెఱయఁజేసి. వేం. మా. ౮. ౨౮౫.

సీ. చందురులో నున్నకందుఁ దా మణఁగింప తేవఁ జెందలలకొండియలు చెలఁగ. విప్ర. ౧. ౬౫.

గీ. కేశబంధవిశేషాఖ్య గేయఁ గ్రొమ్ముడి యన వెద యన నూనెముడి యనఁ గొండె, యనఁగఁ గీల్గంటనఁగఁ జొల్లె మనఁగ నఘన. ఆం. భా. ౨. ౧౮౫. రా. వి. ౧. ౬౨.

కొండెఁడు. విణ. (కొండెము+వాఁడు) కొండెము చెప్పువాఁడు, చాడీ చెప్పువాఁడు.

క. ధరఁ గాఁపు కొండెఁడైనను, గరణాలకు బ్రతుకు లేదు గదరా సుమతీ. సు శ. ౮౫. వేమన. ౩. ౧౮౯.

కొండెకత్తె(త్తియ). విణ. (కొండెము + కత్తె) చాడీలు చెప్పునది. (ఆఁడుది-శ. ర.)

కొండెకా(గా)ఁడు. విణ (కొండెము+కాఁడు) చాడీలమారి, కొండెములు చెప్పువాఁడు.

సీ. కుమతియుఁ జుట్టంబుఁ గొండెకాఁడు ప్రియుండు కరుణావిహీనుండు కార్యదక్షుఁడు ... రామలిం. ౧౧.

ఆ. కొండెగాఁడు చావఁ గొంపదనుకఁ బోవ, వంతు కింతె గాని వగపు లేదు, కొంకనక్క చావ గొఱ్ఱె లేమిటి కేడ్చు... వేమన. ౨.౫౭. ఆం. భా. ౩. ౧౩.

కొండెగీఁడు. విణ. (√కొండెము-క.కొండెగ.) కొండెము చెప్పువాఁడు.

సీ. కొండెకాఁ డనఁగను గొండెగీఁ డనఁగను గొండియుఁ డనఁ బిశునుండు వెలయు. ఆం. భా. ౩. ౧౩.

కొండె(డియ)ము. వి. (క.కొండె.త.కొండియమ్) చాడీ, ఇతరులపై లేనిపోని నేరములు చెప్పుట, పైశున్యము.

సీ. ... గురుజనంబుల, నిందించు టాగమనింద తదీయవిక్రయవిధి తద్విలేఖనము గొండి,యము ...గీ...ఆర్యకోటి, నిరయహేతువులుగఁ జెప్పు నృపవరేణ్యా. భార. అను. ౨. ౬౧.

గీ. విను మరక్షితమంత్రంబు విరిసిపోవుఁ, గొండియంబున సఖ్యంబు గ్రుంగిపోవు. నా. పంచ. ౧. ౧౮౮.

సీ విసఁగోరఁ డొకనాఁడు వీనుల కింపుగాఁ గొలువువారలమోఁదికొండెములను. మొ. రా. బాల. ౨౧.

సీ. అత్తమామల కెదురాడుమశ్చారిణి వావివర్తన లేనివాడవదె, కొండేలఁ గొంపలు గూల్చు పాతకురాలు బలి భిక్ష మిడనినిర్భాగ్యురాలు. శ్రీరం. మా. ౫. ౩౮.

ఉ. ఓనృప నాపఁ జూడ నలయుగ్మలి నీసుతు నిజ మనోహరా, నూనవిలాసుఁ జూచి నిలుపోపక పట్టిన లోను గామి నెం, తే నెగులూని వానిఁ బొలియింపఁగ మాయలు పన్ని నిట్లు కొం, డేనను ధర్మరాజులను నిక్కముగా మిముఁ జెప్ప నేటికిన్. సారంగ. ౨. ౨౮౭.

కొండెపుఁగొఱవి=కొండెములమారి.

ద్వి. మిండతలల్కొత్తికి మిగిలినగొంట్లు, కొండెపుఁగొఱవులు... పండితా. పురా. ౧౧౬ పా.

కొండెపుఁదపసి=(కొండెములు చెప్పుముని) నారదుఁడు.

సీ. చలిగొండవెలిగట్టుచాయల గిలుబాడి కొండెంపుఁదపసిఁ గైకొనక చెలఁగి. గీ ... పాఁపరాయఁడు సెగడె నీప్రాంతమందు. చిత్రభా. ౫. ౧౦.

జ: కొండియుఁడు, కొండీఁడు, కొండెఁడు, కొండెకత్తె, కొండెకాఁడు, కొండెగీఁడు, కొండెలమారి.

కొండెవల. వి. చేఁపలు పట్టుటకు ఒక్కఁడే వేసెడు వల. (శ. ర.)

కొండేలమారి. విణ. (√కొండెము.) చాడీగొట్టు.

సీ. కడకుఁ బోయిన నొక్కకడఁ బరుండఁగ రాదు మఱఁదలు కొండేలమారిబసివి. ఆహ. ౩. ౪౩.

కొండొక=కొండిక, కొండుక. విణ. (చూ. కొంచెము-సం. కుణకః.) ౧. చిన్నవాఁడు; చిన్నది.

క. అకటకట యుత్తరుఁడు కొం,డొక కాంభోజుండునుం గడున్ బాలుఁడు... భార. స్త్రీ. ౨. ౭౪.

సీ. ఇవ్విధంబునఁ గాంచి హృదయేశుమన్ననఁ బెనుచుచు నుండ నబ్బిసరుహాక్షి, కొండొకసవతియు గురుతరధర్మరక్షణశీలతన్ననుగుణవిధేయ. రాఘవ. ౪. ౬౪.

౨. కొంచెము, అల్పము.

క. ద్యూతజ్ఞులఁ దనఁ గొండొక, ప్రీతియుఁ గలదు ...భార. విరా. ౧. ౨౦౬.

వ. ... కొండొకయు నుపేక్ష లేక ... భార. విరా. ౩. ౭౬.

క. దంతిని బ్రహ్మాండంబులు, [illegible]

యెగురఁ జిమ్మెడుహరికిన్, గొండఁ బెకలించి యెత్తుట, కొండొకపని గాక యొక్కకొండా తలఁపన్. భాగ. ౧౦ పూ. ౯౧౪.

౩. పొట్టి, హ్రస్వము.

గీ. బాలుఁ డొక్కండు కొండొకకోల నేతఁ, బట్టుకొని ... భార. ఆది. ౬. ౨౬౦.

ఉ. కొండొకవాలమున్ గుఱుచకొమ్ములు నన్నువలైనవీనులున్ ...క్రాలఁగాఁ, దొండము లేని భద్రకరితో నెనయైనవసీవరాహమున్. విక్ర. ౩. ౬౫.

క్రి. విణ=ఒండొకఁ. ౧. ఇంచుక, కొంచెము.

క. ద్యూతక్రీడకుఁ గొండొక, నేతుం గపటమున నొవ్వనిజనంబులు నా, చేతిధన మెల్లఁ గొని చరి, భూతి యొనర్చిన విరక్తి పుట్టి వెడలితిన్. భార. విరా. ౧. ౧౯౬.

వ. కౌంతేయాగ్రజుఁడు గురుబలంబు గనుంగొని కొండొక విన్ననై వివ్వచ్చు నాలోకించి... భార. భీష్మ. ౧. ౧౨౪.

౨. కొంచెముసేపు; కొంచెముదూరము.

వ. ...తొలంగఁ ద్రోవ రానిలేమికి నొండొకయుపాయంబు మదిం దోఁపమికిం గొండొక చింతించి...విక్ర. ౨. ౧౭౭.

వ. ఏను భక్తిమయం బగుసాష్టాంగదండప్రణామం బాచరించి కొండొక దొలంగి... భార. విరా. ౧. ౧౩.

కొండొకనవ్వు=చిఱునవ్వు, మందహాసము.

గీ. అనినఁ గొండొకనవ్వొలయంగఁ జూచి, యింద్రనందనుఁ డాతని కిట్టు లనియె, నేను గలుగంగ నీ కేమి...భార. విరా. ౫. ౧౧౪.

కొండ్ర. వి. ఒకసారి చాలు చుట్టినకొలఁది గలపొలము, చుట్టుదున్నినచాలునడిమినేల; పొలము.

క. కురియు నెల మూఁడువానలు, సురభులు చన్నవిసి పితుకు సుకృతముజరుగున్, ధరఁ గొండ్ర [illegible]ను, బరఁగుం బురుహాయుషంబు

ప్రజలకు నెల్లన్. కాశీ. ౮. ౨౯౯.

గీ. వఱుపుదోసంబు వాయంగ వాన గురియఁ, గొం
డ్రలం బందు నారంభకోటు లెల్ల. భీమ. ౩. ౧౮౨. రా. వి. ౫. ౭౨. ఆం. భా. ౨. ౨౩౩.

ఒకకొండ్రయెత్తు=ఒకచాలుదున్ను.

సీ. ఓర్చునాఁగలి గూర్చి యొకకొండ్రయెత్తిన ఫ
ణిరాజుతలగుట్టు బయలుపడ ద.కకు.౧.౧౨౯.

జ: కొండ్రకైదువు.

కొండ్రకైదువు. వి. (కొండ్ర+కైదువు)హలము, నాఁగలి.

గీ. కొండ్రకైదువుబల్లిదుకూర్మితోడు. రా.వి. ౧. ౪౧. (శ.ర.పా.)

కొంత. స. (చూ. కొంచెము- కొంచెము + అంత) ఇంచుకంత.

క. కౌంతేయులబారిం బడ, నింతియ సిరి చాలు
రాజ్య మెల్లను దాకై, సొంత సనుఁ బెట్టుకొని
యొక, కొంత యొసఁగి రేని నట్టికూ డేమిటి
కిన్. భార. శల్యా. ౨. ౧౩.

గీ. క్రూరబుద్ధియై తొడఁగినఁ గొంత కొంత, విని
యు వినమి ... దశకు. ౧౧. ౧౩౬.

వ. అమ్మంత్రిమాటను గొంత గాఁ బ్రసంగించి యిట్లనియె. దశకు. ౧౧. ౭౭.

కొంతము. వి. (సం. కుంతః. ప్రా. కొంతో. క. కొంత. త. కుందం.) ఈఁటె, బల్లెము.

క. ఎంత జితేంద్రియు లైనను, నెంత సదాచారు
లైన నేకాంతమునం, గాంతలసంగతి నుండినఁ,
గంతునికొంతాలపాలు గా కుండుదురే. విక్ర. ౩. ౬౦.

క. గొంతాన నొకఁడు బెబ్బులిఁ, గొంతానం జి
దిమి మెచ్చికొనఁ జేసినచో ... శుక. ౧. ౧౪౨. కు.సం.౧౧.౬౯౬.

కొంతపుమొగ్గరము = కుంతాకారముగా నుండు వ్యూహము.

సీ. పాలుపొందఁగా జెల్లు పూచినవిధమున మును
కొని కొంతంపుమొగ్గరంబు. కు. సం. ౧౧. ౬౬౦.

విరికొంతపువేల్పు=పుష్పాయుధుఁడు,మన్మథుఁడు.

క. అంతట నొకనాఁ డింతులు, సంతసమునఁ గొ
ల్వఁ బైఁడిజగ్గిలెపైఁ జే,మంతులమాడువులో
విరి, కొంతపువే ల్పనఁగ రాజు కొలువున్నయె
డన్. యయా. ౫ ౮౫.

కొందఱు. స. బ. (చూ. కొంచెము- 'కొంత' శబ్దమునకు మహన్మహత్వ్యర్థకరూపము) కొంతసంఖ్యగలవారు.

మ. మును నీవెన్నితి విక్రమాఢ్యు లని మమ్ముం గొం
దఱన్ ... భార. ద్రో. ౨. ౨౯౭.

చ. ... చిట్టకంపుఁద్రా,గుడు గని సన్నల న్నగిరి
కొందఱు పాంథుఁ బ్రపాప్రపాలికల్. ఆము. ౨. ౫౯.

గీ. అంద ఱిందఱు కొందఱు ముందఱ యన... శక
టరేఫంబు లుడురాజ శకలపూళి. సర్వలక్షణసారసంగ్రహము.

కొందలపడు. అ. క్రి. (కొందలము+పడు) ౧. కలఁతపడు, సంక్షోభించు.

(సైంధవునిమాటలు) క. పెదవులు దడుపుచుఁ గా
ళ్లున్, గుదివడ వడఁకుచు మనంబు గొందలప
డఁగా, నిది యేటిమాట లాడెదఁ, దుదిఁ బా
ర్థుఁడు గాసకుండఁ దొలఁగన వలయున్. భార. ద్రో. ౨. ౨౯౨.

చ. నలువురు గుప్పుగుప్పసను నాలుగుమూలలనుం
డి దూఁకి పి,చ్చలవిడిఁ బాఱసాగినను సాహస
మొప్పఁగఁ దద్విభుండు గొం,దలపడి చూచి
వీ రెవరు దాఁచక చెప్పుము చెప్పకున్న న,గ్గ
లమున ని న్వధింతు నని కత్తిని దా నొఱ దూ
సి పల్కెనన్. హంస. ౩. ౧౧౦.

౨. దుఃఖించు, శోకించు.

చ. అలఘుఁడు వాలి రామవసుధాధిపుఘోరశిలీ

ముఖంబుచే, నిలిగినవేఁడిమాట విని యెంతయు
నుల్లము జల్లనంగఁ గొం,దలపడి తార యంగ
దుఁడుఁ దాను మహీస్థలి వ్రాలి...భా. రా. కి
ష్కిం. ౨౮౮.

క. అందులకుఁ జాల భయపడి, యందఱు మడుగుల
కు వ్రాలి యతిదీనతతోఁ, గొందలపడ నపు
డాతని, డెందము గైకొనియె నక్కటికపుం
దెంపున్. విజ. వి. ౨. ౫౬.

కొందలపఱుచు. స. క్రి. (√ కొందలపడు) కలఁత
పెట్టు.

క. ...విభుం డమానుషతేజో,ధనుఁ డగుసహదేవుఁ
గనుం,గొని యిట్లను వగలు మిగిలి కొందలప
ఱుపన్. భార. విరా. ౧. ౯౬.

కొందలపాటు. వి. (√ కొందలపడు.) కలఁత, సం
క్షోభము.

సీ. అందంద కదిరెడుకొందలపాటుచేఁ దలఁకుచు
నునికికి నిలుకడయును. భార. విరా. ౨. ౩౧౫.

చ. ముదిపాలదిండిచేటు తమమూఁకల కొందలపా
టు వేల్పుమ,న్నెదొరలగెల్పునీటు గని...ఉ.
రా. ౪. ౩౦౮.

కొందలపెట్టు. స. క్రి. (కొందలము + పెట్టు.) ౧.
కలఁత నొందించు, కలవరపెట్టు.

సీ. రాజ్యాంగములయందు రమణ మమత్వంబు ప్ర
బలమై పాటునఁ బడఁగ నీక, డెందంబు నెవ్వ
గఁ గొందలపెట్టెడు నకట ... మార్కం. ౮.
౨౨.

క. మీవెంట వత్తు నే నై, రావణనాగంబు నెక్కి
రయ మొప్పంగా, దేవగణంబులతోడను, గో
విందునిమంద లెల్లఁ గొందలపెట్టన్. భాగ.
౧౦ పూ. ౯౦౩.

౨. బాధపెట్టు.

చ. ...నీ,వలన వరంబు లిట్లు గని వాలినదైత్యుఁ
డు మమ్ము నింక నే,కొలఁదుల నైఁచునే కర
ము కొందలపెట్టక యెట్లుఁ గావునం, దల్లఁపు

మొకింత శాత్రవవధంబువిధంబు త్రిలోకనా
యకా. హరి. పూ. ౪. ౨౨.

కొందలము. వి. (త. కొందళం.) ౧. క్షోభము,
కలఁత.

మ. కలఁగెం దోయధిసప్తకంబు గిరివర్గం బెల్ల నూ
టాడె సం, చలతం బొందె వసుంధరావలయ
మాశాచక్ర మల్లాడెఁ గొం,దల మందెం ద్రిద
శేంద్రుపట్టనము పాతాళంబు ఘూర్ణిల్లె ...
భార. విరా. ౫. ౧౬౨.

ఉ. ఎందును నెవ్వరుం బడనియెంతయుఁ గష్టము
పాటు వచ్చినం, గొందల మంది పాండువిభు
కోడలు దవ్వుల నున్ననన్ను గో,విందుఁడ కా
వు మంచుఁ బలవించుట యోఁగఁగ రానియ
ప్పు వో, లెందలపోయ ద్రేఁ గయి చలింపక
యున్నది యెప్పుడున్ మదిన్. భార. ఉద్యో.
౨. ౧౨౯.

౨. సంతాపము, విచారము.

చ. కలఁగుచు నేయుపాయమును గానక నిన్నును
నీతనూజుఁ గొం,దలమున విక్రయించు వసు
ధాధవుఁ డెవ్వరి కైనఁ జెచ్చెరన్. హరిశ్చ. ౩.
౨౫౭.

౩. బాధ.

చ. ... తనకుఁ దోడ్పడువారలు లేక నన్ మదిం,
దలఁపఁడె యత్తఱిన్ రిపువధంబున కెద్దియుము
తండ్రి యేను గొం,దలమునఁ బొందకుండ నని
తాఁ బలుమాఱును జీర కుండునే. భార. ద్రో.
౨. ౨౪౬.

సీ. ... కొందలంబు, సలుపు నోవి యనంగఁ జను
వ్యథ...ఆం. భా. ౧. ౧౫౦.

౪. సందియము, సంశయము.

క. కొందఱు గలఁ డందురు నినుఁ, గొందఱు లేఁ
డందు రతఁడు గుణి గాఁ డనుచుం, గొందఱు
గలఁ డని లేఁ డని, కొందల మందుదురు నిన్ను
గూర్చి మహాత్మా. భాగ. ౭. ౨౨౫.

జ: కొందలపడు, కొఁదలపఱుచు, కొందలపాటు, కొందలపెట్టు, కొందలించు.

కొందలించు=కొందలపడు. (√ కొఁదలము.) (కలఁతపడు.)

వ. అప్పుడు పందికదుపులవెనువెంటం దవిలి కొందలింపం జిందఱవందఱగాఁ జేసి యేసి యట చనఁ జన...ఉ. హరి. ౪. ౨౫.

కొందాఁక. అవ్య. ద్రు. (కొంత+దాఁక) కొంతపర్యంతము, కొఁతవఱకు.

మ. కులకాంతాకరసంగమంబు మఱియుం గొందాఁక నాకాంక్షసే,యులలాటాక్షుని ... వరాహ. ౬. ౨౭.

కొందు. స. క్రి. (త. కొందు=పొడుచు) పొడుచు. ('నఱ్ఱుగా నఱకె,నలినలిగాఁ గొట్టు' శ.ర, బ్రౌ.)

గీ. పొదమున నైదుతూపులపాదుసాహి, తమ్మిదోదుమ్మిఁ గొంది డెందమ్ము గ్రుమ్మి, క్రమ్ముకొని దొమ్మి సేసిన సొమ్మసిల్లి, యమ్మహామహుఁ డిట్లను నెమ్మనమున. ఉ. రా. ౭. ౪౫౬.

కొంప. వి. లొంప, అల్పగృహము, బీదయిల్లు; ఇల్లు.

సీ. ... అల్పగృహము, కొంప లొం పనఁ దగు... ఆం. భా. ౨. ౧౪.

సీ. అరిభయంకరలంక యం బేదకొంపయే కోపించుకొనిపోయి కొఱవిఁ జూఁడ. రామా. ౭. ౭.

శా. కొంపం బోరుదయించి రావు గద నాకుం జెప్పుమా నీకథల్. వేం. పంచ. ౪. ౪౨౫.

(వ్యవ.) ఇంతపని చేయుటకు నీకొం పేమి మునిఁగినది. వాఁడు దానికొంప తీసినాఁడు.

జ: కొంపచెఱుపు.

కొంపచెఱుపు. విణ. (√ కొంప)-కొంప చెఱుచువాఁడు-పలుగాకి, దుష్టుఁడు.

గీ. కొంటె కనుమూలమును దూబ కొంపచెఱుపు. హంస. ౫. ౧౧౩.

కొకిబికి. విణ. వికృత మైనది.

సీ. కొకిబికి వేసంపుఁగూనిమూఁపులమీఁద మూఁడు పంగలయీఁటె మోపినాఁడు. మనుచ. ౪. ౭౩.

ప. ... కొకిబికిమొకంబునఁ జికిబికినెండ్రుకలు జుంజుఱుఁగొప్పునం జెదరి యుప్పరం బెగయ...విప్ర. ౪. ౨౪. జాహ్నవీ. పీఠి. ౨౦.

కొకిబికికాలు=తప్పటడుగు, తప్పునాట్యము.

క. తకిట తకతక యటం చని, యొకజతి యేడక్షరాల నున్నది యది యా,దికి సరిపడ నటియింపము, గొకిబికిగా నైన బిరుదు గొనుమా వెన్కన్. పార్వ. ౫. ౧౯౯.

కొక్కరాయి. వి. (త. కొక్కు) బలాక, కొక్కెర.

సీ. పొటిపిట్ట యుల్లంకి పొన్నంగి తీతువు గున్నంగి యేట్రింత కొక్కరాయి. ప్రబంధ. ౨౩౪.

సీ. ... బలాక కొక్కెర యనంగఁ,గొక్కరాయి యనఁ జెం పెక్కను...ఆం. భా. ౨. ౯౪.

కొక్కరించు. స. క్రి. (క. కొక్కరిసు=౧. పరిహాసము చేయు. ౨. బెదరించు.) ౧. (కోఁతులు) వెక్కిరించు; వెక్కిరించు.

(వానరవర్ణనము.) ద్వి. కొనచెవుల్ చిక్కించి కొక్కరించుచును...రం.రా.సుం. ౨౭౪పా. ౫పం.

(నటవర్ణనము) ద్వి. మోఁకాళ్లు దొడలును ముడివర్చుకొనుచుఁ, గూఁకటి గిలుపుచుఁ గొక్కరించుచును. పండితా. పర్వ. ౩౭౧ పా.

౨. బెదరించు, జడిపించు.

చ. మనుకులచంద్రుఁ డట్టియెడ మాతలి దెచ్చినవాసవీయకాం,చనరథ మెక్కి యొక్కిడినచాపముతోఁ బ్రతిఘాచలద్విలో,చనములతో యుగాంతయమశాసను కైవడి మించువేల్పులన్, గనుఁగొని కొక్కరించుదశకంఠు డెదుర్పడి పోరునయ్యెడన్. దశా. ౭. ౨. ౧౫౧.

౩. (పక్షులు) కాళ్లతో కెల్లగించు.

గీ. కుళ్ళులై యున్నయీరు వెల్లఁ గొక్కరించి. నా. పంచ. ౩. ౨౭౧. (శ. ర. పా.)

జ: కొక్కరింత.

కొక్కరింత. వి. (√కొక్కరించు.) కొక్కరించుట. (శ. ర.)

కొక్కి=గొగ్గి. విశే. ఎచ్చుతగ్గులు గలది.

సీ. కాంతరో నీతావి కావివా విటు వానికొక్కి దంతంబుల నొక్కఁ దగునె. హంస. ౧. ౯౧.

వి. విషమస్థితి.

చ. ...ఫణిపుంగవుఁ జేఁదు దలంగ మట్టి దిక్కులు పగిలించి బ్రహ్మ నాకకొక్కికిఁ దచ్చెద మీక్షణంబునన్. మై. ౩. ౩౬.

కొక్కిరిబిక్కిరి. వి. చీకిలిమాకిలి, వంకరటింకర.

ఉదా: వాని వ్రాఁత కొక్కిరిబిక్కిరిగా నుండును.

కొక్కిస=కొక్కెస^1. వి. మల్లబంధవిశేషము.

వ. ...కక్కి కొక్కిస డొక్కర... ఆది యగు ముప్పదిరెండువిన్నాణంబులనాణెంబు పరీక్షించి... హంస. ౧. ౨౦౬. ఆం. భా. ౨. ౨౦౯. ప్రబంధ. ౮౯౦.

కొక్కు^{1}. వి. పందికొక్కు.

సీ. ...కొక్కన గరిమిడికొక్కనంగను బందికొక్కనంగ. గీ. మూషికాభిధ లగు... ఆం. భా. ౨. ౭౬. రం. రా. సుం. ౨౬౪ పొ. ౨౮ పం.

ఆ. కొక్కు తిండియాసఁ జిక్కి చచ్చినయట్లు. వేమన. ౧. ౨౦౧.

జ: కొక్కురాతు.

కొక్కు^{2}. వి. ఒకానొకయాట. (వా.)

కొక్కురో(రొ)కో=కొకొక్కరోకో, కొకొక్కొ, కొకొక్కకో. వి. కోడికూఁతయొక్క అనుకరణము.

గీ. అప్సరస్త్రీనికేతనాభ్యంతరములఁ, గొక్కురో కో యటంచును గోళ్లు గూసె. హర. ౮.౧౩౮.

క. ఱెక్కలు విదిల్చి లావులు ముక్కు, కొనందు క్కి మోదమునఁ గంధరముల్, మిక్కిలి దిక్కుగనుంగొనఁ, గొక్కురోకో యనుచుఁ గోళ్లు కూయం దొడఁగెన్. శుక. ౧. ౧౪౫. నైష. ౭. ౮౯.

కొక్కురాతు, కొక్కుహాజోమాదు. వి. (√కొక్కు.) మూషకవాహనుఁడు, విఘ్నేశ్వరుఁడు.

గీ. గుజ్జువేలుపు పిళ్లారి కొక్కురాతు ... అన వినాయకునకుఁ బేళ్లొప్పును సుగంధికుంతలే శ. ఆం. భా. ౧. ౪౩. అచ్చ. రా. బాల. ౨౧.

కొక్కెర. వి. పెద్దకొంగ, మహాబకము; బలాక.

వ. ఒక్క మహాబకంబు వచ్చె. అది పద్మభవునకుం బ్రసాదపాత్రం బగుద. నాళీజంఘుండును రాజధర్ముండు నను పేళ్లం బరఁగు. ఆకొక్కెరకు సమ్మత్రి నివాసంబై యుండు... భార. శాం. ౩. ౪౮౭.

ద్వి. కొక్కెర బెగ్గురు కొంగ రాపులుఁగు, కక్కెర యాడెలు కన్నియలేడి, నెలిచె లావుక యాదివేర్వేఱు జాతి, పులుఁగు లన్నిటిఁ బొరివుచ్చి ...ద్వి. హరిశ్చ. పూ. ౬౨౯.

సీ. ...బలాక కొక్కెర యనంగఁ, గొక్కరాయి యనఁ బెంపెక్కును... ఆం. భా. ౨. ౯౪.

కొక్కెస^1=కొక్కిస. వి. మల్లబంధవిశేషము.

సీ. కలియక తాఁబుమాఱుల డింకి దొరలించి మిసిమినుద్దాడలఁ గొక్కెస ఘటించి. కటివేల్పు శతకము. ౫౮. (చి. ని.) మల్లుపు. ౩. ౬౯. ప్రబంధ. ౭౮ పం.

కొక్కెస^2. వి. ఒకానొక చెట్టు. (శ. ర.)

కొకొక్కకొక్క=కొక్కురోకో.

క. ...కొకొక్కకొక్క యనుచుఁ గోడి కూయఁ దొడంగెన్. వరాహ. ౪. ౧౬౪.

కొకొక్కరో(రొ)కో=కొక్కురోకో.

ఉ. ...కొకొక్కరో,కో యని కుక్కుటస్ఫుర

http://telugthesis.com

దకుంఠితకంఠకఠోరనాదముల్. విక్ర. ౯. ౬౩.

సీ. కొక్కొరోకో యని కుక్కుటంబులు కూసె. కాశీ. ౩. ౨౩౫. (శ. ర. పా.)

కొక్కోకో=కొక్కురోకో.

శా. కొక్కోకో యని కుక్కుటచ్ఛటలెలుంగుల్ రెచ్చె నల్దిక్కులన్. బహు. ౩. ౮౪.

కొజ్జా. వి. (హిం. ఖోజా.) షండుఁడు, రాణివాసపుఁగావలివాఁడు.

సీ. వీథులఁ దిరుగంగ వెసఁ దలారులు పట్టి కొజ్జను జేసిరో... భోజరా. ౪. ౩౧౮. వేంక. మాన. ౩౧. (ఖొజ్జా. ముద్రి.)

కొటారము=కొటారు.

(కళ్లము)

క. వింటె యిటువంటి త్రిమ్మరి, పంటకొలంబున నెకాదు పాటింపఁగ వ్యాల్గంటులఁ గలదా సొబగుల, పంటకొటారంబు కళలపంజర మనఘా. ఉ. హరిశ్చ. ౪. ౬.

గీ. తోఁట చేను కొటారంబు దొడ్డి యనెడు, వాసలన్నియు నిసుమంత లయ్యె... వసు. ౨. ౧౪౮.

జ: కొటారి.

కొటారి. వి. (కొటారము+ఇ) ఉగ్రాణపువాఁడు, కోష్ఠాధికారి. (శ. ర.)

కొటారు=కొటారము, కొట్టరువు. వి. (సం. కోష్ఠాగారమ్. క. కొట్టార. త. కొట్టారమ్.) ౧. కొట్టు.

సీ. ... కొటారు. గీ. కొట్టమని పల్కఁగాఁ దగుఁ గోష్ఠగృహము. ఆం. భా. ౨. ౧౫.

సీ. కాయధాన్యంబులకణఁజముల్ బియ్యాలుపుగరిసెలు దినుసులు గలకొటార్లు. హంస. ౨. ౨౯.

౨. ఉప్పు మొదలగునవి రాసులుగా నుండెడు చోటు, కళ్లము.

ఉదా: ఉప్పుకొటారు, మొ.

ఉ. చూతమె డాసి పక్వతరశుక్తిపుటాంతరదృశ్యమౌక్తిక, వ్రాతములై వెలుంగుగరువంపుఁ గొటారుల నొప్పు తామ్రపర్ణీతటమట్లు శీర్ణదళబృందసమావృతపాండురప్రసూ, నాతిమకోష్ఠమూలముల నర్థి నెసంగుమధూకసాలముల్. మనుచ. ౩. ౭౦. వసు. ౧. ౮౪.

౩. ఆస్పదము, స్థానము.

సీ... జాదరి యెప్పెరాసె గాతలకొటారు, మగని కంటి నెరసు... చెన్న. ౨. ౨౪.

చ... ప్రాయపుం గలిమి కొటారిదే కద జగాజిగి హైఁడిపెటారి మారుచే, నలుకకటారి యంచు శశికటారి నుతించు మిటారి మించుగన్. ముకుంద. ౩. ౨౦౯.

కొటి(ట్టి)క¹. వి. (సం. కుటీ. త. కుడి). గ్రామము; పట్టనము.

గీ. పల్లె కొట్టిక కొటిక కుప్పమ్ము నాఁగ, నూరనఁగ గ్రామనామంబు లొప్పుచుండు. ఆం. సం. స్థా. ౪.

సీ. నిటలాక్షుగుడి లేని కొటిక నున్న యతండు నిల్లడధన మీక యేఁచునతఁడు. జై. భా. ౧. ౭౯.

ద్వి. ఈకొట్టికకు విప్రుఁ డెట్లు చేరడిని, నైకొని బ్రతుకనేగతి గలదింక. ద్వి. హరిశ్చ. ఉ. ౫౨౬ పం.

సీ. జక్కులరాయిక్కఁ జొక్కునెక్కటియుద్దికడిఁదిముక్కొటికసోఁకుడులవెగులు. అచ్చ. రా. బాల. ౭. (ముక్కొటికసోఁకుడులు=త్రిపురాసురులు.)

కొటిక². విణ. వామనుఁడు, పొట్టివాఁడు.

సీ. కుఱుచ కొట్ర కురుఁజా కొటిక కుసుని... అవఁగను వామనాఖ్య దనరు. ఆం. భా. ౨. ౧౨౩.

కొటికాఁడు=కొట్టికాఁడు. (√కొటి)

(వధ చేయుకింకరుఁడు.)

ఉ... కుమారుఁడు కోరి నెమ్మదిన్, గట్టిగ నిల్పనప్డు గొటికాండ్రు కృపన్ వలకాలిపిల్లవ్రేల్, ముట్టఁగఁ గోసి మంత్రపదముం దటుఁ బెట్టి కృతప్రణాములై. జై. భా. ౭. ౪౧. (శ. ర. పా.)

http://telugudthesis.com

కొట్టకొన. వి. (√కొన) అన్నిటికి కొన. (శ. ర.)

కొట్టడి(డీ). వి. (సం. కోష్ఠః. ప్రా. కొట్ఠ. త. కొట్టడి.) సరకు లుంచెడుగది, కొట్టు.

చ. పరఁగడఁరస్తకొట్టడులు భద్రముగా నొగి బీగముద్రలన్, గరిమ నొసర్చి ... హంస. ౧. ౧౧౯.

సీ. గౌళముల్ పచ్చాకు కచ్చూరములు చాల నించినకొట్టడీ ల్మించి యేఁగి. హంస. ౧. ౮౧.

కొట్టము=కొట్టాము. వి. (సం.గోష్ఠమ్.ప్రా. గొట్ఠం) ౧. గోవులు ఏనుఁగులు గుఱ్ఱములు మొదలగువానినుంచెడిసాల, పశుశాల; శాల, చావడి.

ఉ. ఏ నిఁక నేమి సెప్పిన మహీపతి బొంకుగ నెంచు నెందు రాజానుమతంబు ధర్మమని యంద్రు గదా బుధు లైన నేమి యొద్దినె నటన్నఁ గొట్టమున నేర్పడఁ గట్టు మటన్న చంద మే,కానఁగ నయ్యె... సారంగ. ౨. ౨౭౬.

సీ. పాడు వైనముప్పొంచఁ బొలుమనట్లుగ నేనుఁగులకు గుఱ్ఱములకుఁ గొట్టములును. భార. ఉద్యో. ౧. ౯౩.

గీ. ... తగు శాల కొట్ట మంచనఁగ నభవ. ఆం.భా. ౨. ౧౩.

గీ. ముమ్మర మ్మైనయూరివేరమ్ము మదిక్రీఁ,బుట్టి యతఁడేఁగెఁ దలవరికొట్టమునకు. వైజ. ౪. ౬౬.

౨. కొట్టు, సరకు లుంచెడిగది.

గీ. కొట్ట మని పల్కఁగాఁ దగుఁ గోష్ఠగృహము. ఆం. భా. ౨. ౧౫.

కొట్టరువు=కొటారు. వి. ధాన్యాదు లుంచెడికొట్టు.

ద్వి. బోరన మ్రోయుచప్పుడు వినఁబడఁగ, సౌరాష్ట్రనాథుఁ డాశ్చర్యం బెలర్పఁ, దివిరి కొట్టరువుగాదియ ప్రచ్చికొనుచు, భువిఁ బ్రతిష్ఠం దన్ను... బస. పు. ౬. ౬౭౧ పం.

ద్వి. ... సోమేశుఁ డాదివముతో ల్లాన్నదు, మడఁకుశేఖరయు నందిపడగయూ [illegible] రిక్రియఁ బట్టపగలె యేతెంచి, కొట్టరువునఁ బల్లు గొల్పించుచుండ. బస.పు. ౬. ౬౪౭ పం.

కొట్టాము=కొట్టము.

(పశుశాల)

క. సానులకు గబ్బె బెబ్బులి,పూని కనుంగొనిన వాఁడు పోనీఁడు గడే,హాని యొనరించు హాలత, కూన సరగఁ బాతిపొమ్ము కొట్టామునకున్. చంద్ర. వి. ౨. ౬౪.

కొట్టి(టి)=కోటి². (చూ. కొట్టికాఁడు, కొటికాఁడు.)

జ: కొటికాఁడు, కొట్టికత్తె, కొట్టికాఁడు.

కొట్టికత్తె. స్త్రీ. (√ కొట్టి) పరిచారిక, సేవకురాలు.

వ...గుత్తులమొడచిగుళ్లు వలవంత వేఁడిమిం బొరలుకాంతలయిగురుఁబాన్పులకుఁ గొట్టికత్తెలు పుడికినన్...పూచినయశోకభూజాతపోతంబులును... కేయూర. ౪. ౫౦.

కొట్టికాఁడు=కొటికాఁడు. వి. (√ కొట్టి) వేగులవాఁడు, చారుఁడు.

క. హరిణాజినోత్తరీయుఁడు, నిరాయుధుఁడు నగుచు నతని నెల వగునడవిన్,జొరఁ గొట్టికాండ్రు డెక్కమ్మఁ, బరికించి యెఱింగి కలమఁబడి కూఁతలిడన్. ఆము. ౩. ౨౬. ('కోటికాఁడు' పాఠాంతరమని శ. ర.)

వ...మృగములు నెలువకుటకు హరిచ్ఛదచ్ఛటావృతశిరఃకటిధనుష్కాటులై కొట్టికానిం జూపెట్టుకొని యెదురుమాటులు గాకుండ నుండి... మనుచ. ౪. ౩౭.

కొట్టించు. స. క్రి. (√కొట్టు¹) కొట్టఁజేయు.

(పడఁగొట్టించు.)

సీ. నట్టింట దేవళ్ల పెట్టెఁ బెట్టినతిన్నఁ గొట్టించివెసఁ బందిగూఁడు చేసె. శుక. ౩. ౫౦.

(మ్రోఁగింపఁజేయు)

[illegible]ంగదుందుభి ప్రముఖతూర్యంబులం

గొట్టించియుఁ గావళులు పట్టించియు...మను
చ. ౪. ౩౭.

కొట్టివేయు. స. క్రి. (√కొట్టు¹) ౧. పడఁగొట్టు, కూల్చు.

క. దళవాయితోడఁ గోటకు, వెలుపటియిల్లిల్లు గొ
ట్టివేయించి పిరం,గులు లగ్గంబులమీఁద, న్నిలి
పింపఁగఁ బనిచి నిగుడు నెవ్వగతోడన్. కువల.
౩. ౩.

౨. తగ్గించు, తీసివేయు.

(వ్యవ) వడ్డి కొట్టివేసి నాయొద్దనుండి మూలధనము మాత్రమే పుచ్చుకొన్నాఁడు.

౩. (గణిత) వ్యవకలనము చేయు.

ఉదా: ఎనిమిదిలోనుండి మూఁడు కొట్టివేయఁగా అయిదు మిగులును.

౪. అననుకూలముగా పరిష్కరించు.

ఉదా: వ్యాజ్యము కొట్టివేసినాఁడు.

కొట్టు¹. స. క్రి. (త. కొట్టు) ౧. తాడించు, ప్రహరించు.

క. జననాథ యేమి చెప్పుదుఁ,గనలుచు నవ్వ్యగ్రుతప
సి కటము లదరఁగాఁ, దనచేతి నాగబెత్తముఁ,
గొని పసరముఁ గొట్టినట్లు గొట్టె నదయుఁడై.
మనుచ. ౪. ౮౫.

వ...సముల్లోలకల్లోలహల్లీసక ప్రభూతఘుంఘూ
నిలంబులు చఱచి కొట్టినం గూలువారును ...
వరాహ. ౭. ౫౮.

(క) చఱచు.

చ. పాలమరు లందుఁ గూఁత లిడ భూసురు లన్నది
వార్చి వార్చి మ్రాఁకులతుద లెక్కి చప్పటులు
గొట్టి యదల్పఁగ...ఆము. ౩. ౨౨.

(చ)-కొట్టి-వాయించు, మ్రోఁగించు.

ఉదా: డంకాకొట్టు, డప్పుకొట్టు, జేగంటకొట్టు.

౨. (కొట్టి) చంపు.

ఉ. ...దైత్యుల నూఁచముట్టు [illegible]
ధుర్యునకుఁ గోసలరాజతనూజనెయ్యపుం బట్టి
కి రామభద్రునకుఁ బైపయిఁ జేకుఱుఁగాక భ
ద్రముల్. జై. భా. ౬. ౫౫.

గీ. ... పోయి యమునను, నిందిరను గూడియుంటి
వీ వింటికన్న, గుడి పదిల మంచు యవనులఁ
గొట్టవయ్యె. సిం. నార. ౨.

౩. కూల్చు, పాడుచేయు.

గీ...చుట్టు,ముట్టి బెట్టుగఁ దురకలపట్టనములు,
గొట్టి సాధించ వలయు గగ్గోలుపడఁగ. కృష్ణ.
౨. ౮౬.

౪. వెళ్లఁగొట్టు, పోఁద్రోలు.

క. పెట్టితిరి చిచ్చు గృహమునఁ, బట్టితిరి తదీయ
భార్యఁ బాడవులకుం, గొట్టితిరి వారు మను
పఁగ,నెట్టన భరియింప వలెనె యీప్రాణము
లన్. భాగ. ౧. ౩౧౨.

గీ. ఇటుల నయ్యంబ మనసులో నీకుఁ బెట్టి, యాఁ
కలిని గట్టి దప్పుల నవలఁ దట్టి, నిద్దురను గొట్టి
వైరాగ్యనియతిఁ బట్టి, యుగ్రతపమును జే
యుచు నుండె నచట. పార్వ. ౪. ౪౨.

౫. పగులఁగొట్టు, బ్రద్దలుగొట్టు.

సీ. నీళ్లు వెల్లువగట్టె నికటాగ్రహారధరాసురు ల్నా
రికేరములు గొట్ట. శుక. ౩. ౪౪౨.

౬. కొఱికివేయు.

చ ... అవ్వని నేమఱి నిద్రవోవఁగా, నెలుకలు
గొట్టె నే మొసిగలు...కకు. ౫. ౧౭.

(వ్యవ) పుస్తకము లన్నియు చెదలు కొట్టినవి. చిమ్మట చీర కొట్టివేసినది.

౭. చేయు, కావించు.

మ. భరమై తోఁచుకుటుంబరక్షణముఁ గాఁ బ్రాల్మా
లి చింతన్ నిరం,తరతాళీదళసంపుటప్రకర
కాంతారంబునం దర్థపున్, దనువాటుల్ ద
గి కొట్టి తజ్జ్ఞపరిషద్వ్యాఖ్యాతచార్యక్రియా, విర
సుండై కొఱంతంబునన్ గుకవి పృథ్వీభృత్స
[illegible]. మనుచ. ౧. ౮.

ఉ. ...వనిఁ దెరువాటులు గొట్టి కొట్టి మే,న్వెంచి విరక్తి దాసరివి నిన్నఁ గదా యయినాఁడవు... ఆము. ౬. ౪౦.

౮. ఛేదించు.

ఉదా: పూలతోను కాయలతోను ఉన్న చెట్టు కొట్టఁగూడదు.

౯. ఇది ప్రేరణార్థమందు 'చేయు' ధాతువువలె కొన్నితుమున్నర్థకముల కనుప్రయుక్తమగును.

ఉదా: చెడఁగొట్టు, పోఁగొట్టు, చెదరఁగొట్టు, విడఁగొట్టు, మొ.

౧౦. అనుకరణశబ్దముల కనుప్రయుక్తమై 'ఉచ్చరించు, అను, పలుకు' అనెడియర్థము నిచ్చును. (చూ. రాకొట్టు, చీకొట్టు, కిలకొట్టు, కిచకొట్టు, బుసకొట్టు, ఊఁకొట్టు, మొ.)

౧౧. ఆడు, తిట్టు.

ద్వి. ఈసొన్నలాపురి యిటు గాలకుండఁ, జేసిన
వాఁడె పో శివయోగివర్యుఁ,డనుచు వీతెఁడిగొ
ట్టు లందఱుఁ గొట్ట, వినుచుండె రామయ్య వి
న్నఁ దనమున. ప్రభు. ౩. ౮౩ పా. ౨ పం.
(చూ. పద్య ప్రభు. ౩. ౪౧ పా.)

అ. క్రి. ౧. తగులు, తాఁకు.

తరల. అరిగి తత్కపటంపుధేనువు నల్లనల్లన మళ్ల
లోఁ, దిరుగుచున్ వడి గాలి గొట్టినఁ ద్రెళ్లు
చున్ మఱి లేచుచున్. వరాహ. ౧౦. ౩౮.

(వ్యవ) వానికి వడ గొట్టినది, ఎండ కొట్టినది, బిడ్డకు సందు కొట్టినది, మొ.

౨. ఎక్కువగా కలుగు.

సీ. ... పార్థివేంద్ర, యాఁకలి గొట్టి నే నడిగిన
యన్నంబుఁ బెట్టింపుము ... దశా. ౬. ౭౧.

వి. ౧. దెబ్బ, ప్రహారము; తాఁకుట.

గీ. ఇట్లు కొట్టినకొట్టున నెత్తివాఱి, పుష్కలామలధవ
ళకపోలతలము, కరుణ పుట్టించె రాహువు గ
ఱచి విడువఁ, దొరఁగునెత్తురుతోడిచందురునిబ
గిది. వరాహ. ౨. ౧౩౪.

గీ. కలికిచందోయి నెదిరెడికతన నేమొ, గంధగజ
కుంభపాళికిఁ గలిగెఁ బెట్లు, కలిగె బంగారు
బొంగరమ్ములకుఁ గట్లు, కలశముల కెల్ల ముసు
మున్నె గలిగెఁ గొట్లు. ఇందు. ౨. ౧౮౯.

చ. మిడిమిడియెండ కొట్టునను మేనులు పెట్లుచు
నుంప నేలపై,నసుగుల దుమ్ము కుమ్మువలె నంటు
కొనన్ ...వాల్మీకి. ౨. ౯౦.

౨. దండోపాయము.

సీ. ...కొఱలు నవలఁ,జతురుపాయంబులసంజ్ఞమై
మం చీగి వేఱు కొట్టిన నాల్గు వేఱువేఱు. ఆం.
భా. ౨. ౧౯౦.

కంపుకొట్టు = వాసనవేయు.

దారులుకొట్టు = దారిదోఁపిడి చేయు.

అచ్చుకొట్టు = ముద్రించు.

సున్నముకొట్టు = వెల్లవేయు.

డాబులుకొట్టు = బడాయులుకొట్టు, బడాయిమాటలాడు.

ఈఁతకొట్టు = ఈఁదు.

ఊరుకొట్టు = ఊరు దోఁచుకొను.

వానినోటిలో మన్ను గొట్టినాఁడు = వానిజీవికకు భంగము కలిగించినాఁడు.

కొట్టినపిండి = బాగుగఁ దెలిసినది, అతిపరిచితమైనది.

ఉ. కోమలి నాకు నెట్టియెడఁ గొట్టినపిండి సమస్త
లోకముల్, నీమది కింపులైనయవి నిర్భరశ
క్తిని దే సమర్థుఁడన్. కళా. ౬. ౩౬.

ఉదా: రామాయణము వానికి కొట్టినపిండి.

జ: కొట్టించు, కొట్టివేయు, కొట్టుకొను, కొట్టుపడు, కొట్టుమిట్టాడు, కొట్టుమిట్టిపడు, కొట్టులాట, కొట్టులాడు, కొట్లమారి.

కొట్టు². వి. (సం. కోష్ఠః) సామగ్రులుంచెడుగది.

సీ. కొట్లు బేహారులగోనబుటంగడులంద తఱచు
గా గొందెముల్తలుపులంద. అచ్చ. రా. బా

కొట్టు^{3}. వి. ఒకానొక కట్టు.

వ...కొడిసెల నొడిసెల నందుగుల నిందుగులఁ గలుగొట్లఁ గొట్ల...పి. శకుం. ౨. ౧౪.

కొట్టుకొను. అ. క్రి. (√కొట్టు^{1}) ౧. సంచలించు, కదలు.

(వ్యవ) గాలిలో బట్ట కొట్టుకొనుచున్నది.

౨. ఆందోళించు, డోలాయమానమగు.

(వ్యవ) కొడుకేమగునో యని వానిప్రాణాలు కొట్టుకొనుచున్నవి.

౩. శ్రమపడి పనిచేయు.

(వ్యవ) నీ వెంత కొట్టుకొనినను ఇంతకంటె నెక్కువ ధనము రాదు. కొట్టుకొని కొట్టుకొని వచ్చినాఁడు గనుక పండుకొనినవెంటనే వానికి నిద్ర పట్టినది.

౪. బాధపడు.

(వ్యవ) వంట కొంచెమాలస్యమైనయెడల పిల్లలు ఆఁకలిచే కొట్టుకొందురు.

సా: బుఱ్ఱ కొట్టుకొనిపోవుచుండఁగా సోఁగులకేడ్చినట్లు.

(వాడుకలోని విశేషప్రయోగములు.)

వాఁడు వాకిటఁ గొట్టుకొనుచున్నాఁడు కొంచెము బిచ్చము వేసి పంపుము. వారును వీరును కొట్టుకొనుచున్నారు. ఉప్పెనచే ఊళ్లు కొట్టుకొనిపోయినవి. పేలపిండి గాలికి కొట్టుకొనిపోవుచున్నది. ప్రవాహములోఁబడి వాఁడు కొట్టుకొనిపోవుచున్నాఁడు.

కొట్టుప(వ)డు. అ. క్రి. (కొట్టు^{1} + పడు) ౧. దెబ్బలుపడు, తాడితమగు.

ఉ. కూలినచోటఁ గొట్టుపడి కుందినచోట... విష్ణుభవదూరునిఁ జేర్కొనికేని మీఁద న, క్కాలుని యాతనాతతిఁ గానరు పూనరు దుఃఖభారముల్. భాగ. ౮. ౧౨౩.

క. కొట్టుపడి యటకు మునుపే తిట్టుంబడి యేడు వాదు కనఁగని మదిలోఁ, గట్టలుక వొడమి నాసఖు, లిట్టనిరి మునీంద్రుతోడ నెత్తినపాలు చన్. మనుచ. ౪. ౭౮. వేం. పంచ. ౪. ౪౬౩.

౨. బాధపడు, పీడితమగు.

క. అట్టిమహాదారిద్ర్యము, దొట్టిన హరిశర్మ ధృతియుఁ దూలక తృష్ణం, గొట్టుపడకుండఁగాఁ దన, పట్టపుటిల్లాలిఁ గష్టపడి పోషించెన్. హంస. ౨. ౧౫౧.

౩. వ్యయమగు. (శ. ర.)

కొట్టుమిట్టాడు. అ. క్రి. (కొట్టు^{1} + మిట్టి + ఆడు) అతిశయించు; నిరంకుశముగా మిట్టాడు, స్వేచ్ఛగా సంచరించు.

సీ... ఆఁకలి కొట్టుమిట్టాడంగ... భాగ. ౯. ౧౦౧.

క. రక్కసులు వేడబంబుల, మిక్కిలి నాముకొని కొట్టుమిట్టాడంగా, నక్కట యొకమొకమునకై, యిక్కసల నొంటిఁ దిరుగు టిది తగవగునే. యయా. ౨. ౫౬.

కొట్టుమిట్టిపడు=కొట్టుమిట్టాడు. అ. క్రి. ఎగిరిపడు, మిడిసిపడు.

ఉ. దిగ్గన లేచి నిబ్బరము దీటుకుచంబుల నాఁచలేక తాఁ, బగ్గకుఁ గొట్టుమిట్టిపడు పైఁటచెఱంగు నేల జాఱఁగన్. ఉ. హరిశ్చ. ౪. ౨౮.

కొట్టులా(ట్లా)ట. వి. (√కొట్టులాడు) కలహము, జగడము.

క. నీ కేమి యాతఁ డాతఁడుఁ, బైకొని మార్కొనిన నిన్నుఁ బ్రార్థించిరటో, యీ కొట్లాటలు దీర్పఁగఁ, నాకాధిపతనయ యనుచు నారదుఁ డనియెన్. అహ. ౧. ౧౦౫.

గీ. పికిలిపిట్టలఁ గొట్లాటఁ బెట్టి చూచు. కువల. ౫. ౯.

కొట్టులా(ట్లా)డు, కొట్టాడు. అ. క్రి. (√కొట్టు^{1}) ౧. కలహించుకొను; జగడమాడు, పోట్లాడు.

రగడ. జలజనాళములు విశాలసరసిలఁ గొట్టుఁగా
డి. రా. వి. ౩. ౧౨౧.

సీ. అంత కంతకు నంకురాది సకర్తృక మనుమఁ
గొట్లాడువేదాంతికులును. రా. వి. ౨. ౧౫.

గీ. చుట్టములలోన నొప్పమి పుట్టినప్పు, డడ్డపడి
వారితోడఁ గొట్లాడిరైన, దాని నడుపంగఁ
జొరకున్నవానిఁ గ్రూర,కర్ముఁ డని చెప్పుదు
రు కర్మకాండవిదులు. భార. ఉద్యో. ౩. ౨౮౨.

౨. బాధపడు.

క. కట్టా త్రికరణ మెఱుఁగఁగఁ,బుట్టినదురితముల
నపుడ పాలియింపనియా,కట్టెఁడి దేహం బుడి
గినఁ,గొట్టాడును బిట్టు నరకకూపంబులలోన్.
భాగ. ౬. ౮౩.

కొట్టె. వి. (త. కొట్టు.) ఒకవిధమైనగాదె.

సీ...తగుఁ గునూలాభిధ గాదె యనంగను గరిసె
యనఁగఁ. గీ. దత్త్వశేషసమాఖ్యలు తనరుచుం
డుఁ, గొట్టె కూటు పాడక కుమి బొట్ట యనఁ
గ...ఆం. భా. ౨. ౨౮౦.

కొట్నము. వి.(ఇది 'కట్టు' ధాతువునకు 'కట్నము' వంటిది. √ కొట్టు¹-క. కొట్టణ, కొట్ట.) ౧. వడ్లుమున్నగువానియొక్క-దంపు.

ద్వి...తేఁ డాదిగా మీఱు గూడి, చని వీరబా
హునిసదనంబునందు, వెట్టెఁ గొట్నము నీళ్లు వె
లయంగఁగనవు,కట్టెలు నివి యావిగాఁ గలప
నులు, పగ లెల్లఁజేసి ... ద్వి. హరిశ్చ. ఉ.
౧౬౬౧ పం.

మ. సొలపుం దమ్మిరసాగతేఁదలిరుమోసుల్ పూర
జం బెంతయున్,గలయం బర్వఁగఁ దావిక్రొ
వ్విరిఁ గడంకన్ వ్రాలుమన్ దేలుమన్, వెల
పెన్ మాధవకాననేందిరలపెండ్లిం దీవపూఁ
బోఁడులు,తక్కెకన్ గొట్నము లేఁటిపాట
లెసఁగంగా దంచుకీలిం జెలీ. చంద్రా. ౮.
౨౧౫.

౨. ఊడిగము. (శ. ర.)

శా. ఇట్టట్టెందును బోవ రాక వగతో నెల్లప్పు
డున్ వేలుపుల్,వెట్టిం గొట్నముఁ జేయ...
యయా. ౨. ౬౩.

క. అనవుడు భూతంబులు మా,కును మీకృపఁ జే
య వెట్లు కొట్నంబుల మ,మ్మును బట్టె నొప్పు సే
యవి, యని పదముల కెఱఁగి పలికి రంతయుఁ
దెలియన్. మై. ౩. ౨౯.

కొట్నములపాటలు=పెండ్లిలో కొట్నములుదంచు
నపుడుపాడుపాటలు.

వ. అప్పుడు కప్పురగంధులు పెండ్లికొట్నంబులపా
టలు పాడి రఁట యొటువలెను. మృ. వి. ౩.
౫౯.

కొట్నము(లు)దంచు = పెండ్లిలో స్త్రీలు పలురక
ములవడ్లు కలిపి పాటలు పాడుచు దంచు.

పాట. చెలియ రావె చేడె రావె చిన్ని రావె పొ
న్న రావె, వెలఁది రావె కొట్నములు వేగ దం
చుము॥ గరుడవాహనములు మంచి గౌరికుంకు
మములు రత్న,సరులు పచ్చకన్నెరులు సన్నది
నుసులు, కలయఁ గూర్చి ... దంచిరి. మృ. వి.
౩. ౬౦.

కొట్ర¹. వి.పిండి లోనగువాని నడుమఁ బెట్టుటకు పెట్టినయొసరు.

వ...కీచకతండులంబులం బిండికొట్టి కొట్రఁ బో
సి యుప్పి గొప్పలుగాఁ జేసి యావించినకుడు
ములబానలు...కాశి. ౩. ౩౬.

కొట్ర². విణ. వామనుఁడు.

సీ. కుఱుచ కొట్ర కురుఁజు...గీ...అనఁగను వా
మనాఖ్యదనరు...ఆం. భా. ౨. ౧౨౩.

కొట్ల(ట్టుల)మారి. విణ. (√కొట్టు¹) కొట్లుపడుస్వభావము గలవాఁడు, దెబ్బలు తినుస్వభావము గలవాఁడు.

సీ. తాళముల్ చూడఁ గీర్తనపాత్రము లటంచుఁ
గొట్లమారుల జోడుగూర్పఁ దగునె. గీ...గ
[illegible]గవకు. చంద్రా. ౮. ౧౨౪.

కొడతము=కొణతము 1. వి. కుక్క మున్నగువాని మెడకుఁ గట్టి పట్టుకొనుకట్టి.

క. కొడతములు విచ్చి కుక్కల, విడుచుచుఁ బెను
వలల నిగుడ విప్పుచుఁ గడఁకన్, నెడనెడ నా
ర్చుచు నటియుతేఁ, గనువడి వలవేఁటకాండ్రు
గవిసిరి పెలుచన్. పద్మ. ౧. ౧౧౩.

కొడమ. వి. ముఖభాగమునందు కట్టు లేక నడుమ వలవలె నల్లిక గలయూఁతవంటి మత్స్యగ్రహణసాధనవిశేషము.

గీ. కొడమ లి అడ్డకొడమ ద్రొబ్బుడుపటంబు, చాఁ
ప రొయిత్తెల గూడయు... హంస. ౪. ౧౮౪.

క. వలలం గాలంబులఁ గొడ, మల నూఁదులఁ జువ్వ
లను గ్రమంబున... ప్రబంధ. ౧౯౪.

కొడవలి. వి. జై. అసా. (బ. కొడవలులు, కొడవళులు, కొడవళ్లు, కొడవండులు, కొడవండ్లు) లవిత్రము, కక్కులు గలిగి వక్రాకారమై గడ్డి మున్నగునవి కోయుట కుపయోగించునొకానొక పనిముట్టు.

క. కడునియతిఁ దపముచేయుచు, నడవికి నొకది
నమునందు నరిగి సమిత్తుల్, కొడవంటఁ గో
యునురవడిఁ, దడఁబడి తనవామహస్తతర్జని తె
గినన్. వరాహ. ౧౨. ౨౪.

గీ...సత్త్వమును రజస్సును దమస్సు, ననఁగ గుణ
ములు...ఒందుమెయిఁ దగ విట్టలముగ, నొ
లయువైరాగ్య మనుకొడవలిన కాని. భార.
శాం. ౪. ౧౯౨. ఆం. భా. ౨. ౨౩౧.

కొడస=కొడిసె. వి. (సం. కుటజః) కుటజము, కొండమల్లెకి.

గీ...కొడస, కొడిసె యనఁ గుటజం బగు...ఆం.
భా. ౨. ౫౦.

కొడి. వి. (సం. కోటిః. ప్రా. కోడి. క. కుడి) ౧. దీపశిఖ; దానినుండి వెడలుపొగ.

సీ. కొడిఁ బుట్టుకాళిమాంకురపుమేఘములకు మె
ఱుఁగులై మాపుఁ గ్రొమ్మించు లలర...గీ. ఆరతు
లొసంగుదివ్యకన్యకలు ధన్య, మతులు గ్రీడిం
తు రయ్యుత్తమస్థలమున. పాండు. ౨. ౧౨౬.

క. శ్రీకమలగృహము మోము వి, లోకింపఁగ దీప
కళికలు కనుంగవ యా, నాకొడి వాటినసన్న
పు, రేకలు నా బొమలు సుందరికిఁ జెలువొం
దున్. పి. శకుం. ౨. ౧౬౯.

౨. దీపపువత్తి మున్నగువానియొక్క దగ్ధాగ్రము, కాలినచివర.

ఉదా: దీపపుకొడి, పొగచుట్టకొడి.

(వ్యవ) కొడి కత్తిరించుటచేత దీపము బాగుగా వెలుఁగుచున్నది.

౩. లక్షణము, చిహ్నము.

ఉదా: చవుటికొడినేల. (బ్రా.)

౪. జెండా ?

ఉదా: కొడిస్తంభము=ధ్వజస్తంభము. (బ్రా)

కొడివేయు=జెండాయెత్తు. (బ్రా)

జ: కొడివడు.

కొడిగ(గె)=కొణిగ. వి. ముంజూరు, చూరుముందుభాగము.

ద్వి. అది మీఱఁగానీక యుపరంజికొడిగ, ముదు
రుఁగెంపులపాళముగ నెండ గాయ. రం. రా.
సుం. (చి. ని.)

సీ. పొడిమగజాచందుకొడిగె నంటినజాతిరేఖోత్థ
ఱాగోడజాజూటాకు. ఘటికా. ౨. ౬౬.

కొడిద=కొడిదిలి. వి. బొట్టనవ్రేలు కాక తక్కిననాలుగువ్రేళ్లను వంపఁగా నేర్పడినచేర.

గీ. భాసిలు నికుబ్జచతురంగుళీసమాఖ్య, కొడిద కొ
డిదిలి యనఁగ రత్నోవిదారి. ఆం. భా. ౨. ౧౪౦.

కొడిది(డ్డి). వి. ఒకానొక చెట్టు. (శ. ర, బ్రా.)

సీ. కొడిదిపూసల నంటుకొలిపినమొలత్రాడు తల
దుడ్డు చీరణంబులహాదియును. అ... అమర
నాకస్మికంబుగా, మందనుండి యింటిమాఁ
డు వచ్చె. వేం. పంచ. ౧. ౫౯౪.

సీ. సిగులు గప్పనిచంద్రనిప్పుకైవడి నున్న దీకొ
డ్డిపూసనీ కివ్వఁ డిచ్చె. జై. భా. ౩. ౭౪.

కోడిదిలి=కోడిద, కోణిద¹, కోణిదిలి. వి. ౧. బొట్టనవ్రేలు కాక తక్కిననాల్గువ్రేళ్లను వంపఁగా నేర్పడినచేర.

గీ. భాసిలు నికుబ్జచతురంగుళీసమాఖ్య, కోడిద
కోడిదిలి యనఁగ రక్షోవిదారి. ఆం. భా. ౨. ౧౪౦.

చ. పుడమిని రాచయిండ్ల మఱి పుట్టునె యీవగ
కొమ్మ యమ్మరో, కోడిదెఁడు నెమ్మొగంబు
తళుకుందెలికన్నులు చేరఁడేసి గా... బహు. ౪. ౧౦౬. చంద్రా. ౧. ౭౯.

కోడిమె¹. వి. ౧. అపనింద.

సీ... అయ్యబ్జముఖియయా. గీ. మిగుల వెఱఁగంది
యంతట నగుచు మీరు, సృష్టికర్తలెట్టైనను
జేయఁగలరు, మదికి వలసినయట్ల చేయుదురుగాని, పట్టికోడిమెలు నాకును గట్టఁ జనదు. కళా. ౫. ౫౬.

౨. అనృతము, అసత్యము.

సీ. బూతు నా బూమె నా బూకి నా బూటక
మ్మనఁగను వేసబ మనఁగఁ గోడిమె. గీ. యనఁ
గను నబద్ధసంజ్ఞయై యలరుచుండు. ఆం. భా. ౧. ౧౧౭.

౩. పాపము, దోషము.

క. కడు నరుడుగ నీయెడ నీ, యడుగుంగొన యం
త సోఁకినంతనె చెడుగుం, గోడిమెలు విడి
చని క్రమ్మఱ, మడఁతితనం బోదవె నాకు
మానిసిమిన్నా. అచ్చ. రా. బాల. ౧౪౯.

జ: కోడిమెలాఁడు.

కోడిమె². వి. చేఁపలబుట్ట, కువేణి.

సీ...కువేణి చెలంగుఁ గోడిమె యంచనఁగను...
ఆం. భా. ౧. ౧౫౯.

కోడిమెలాఁడు. విణ. (కోడిమె¹లు + ఆఁడు.) పాపాత్ముఁడు. (శ. ర, బ్రౌ.)

కోడివడు. అ. క్రి.(√ కోడి) కృంగు ?

సీ ... దృష్టికధిక గోచరంబు. ఆ. గాఁగఁ బన్ని
నిలిచెఁ గాయుర్వతో దానవ, కులబలంబు సే
లకోడివడంగ. కు. సం. ౧౧. ౬౪౯. (ప్రయోగాంతరము లేదు. ఇంకను విచార్యము.)

కోడిసె¹=కోడస.

గీ. కోడిసెవిరులకమ్మఁదనంబు గొఱలి కొండ,సె
లల జాఱుతుంపురు మోఁచి మెలఁగుచున్న,
గాడ్పుమురిపంబు నెందును గలిగి యెల్ల,వా
రిమనసులు వేడ్కల మూరిఁబోయె. హరి. పూ. ౯. ౬౭.

గీ... కోడస, కోడిసె యనఁ గుటజం బగు ...
ఆం. భా. ౨. ౫౦.

జ: కోడిసెపాల.

కోడిసె². వి. మత్స్యవిశేషము, ఒకవిధ మగుచేఁప.

సీ. కొఱ్ఱమీలను దండ్రికొలువు లెంకల కిచ్చె వా
లుగలను సంగడీల కిచ్చె ...కోడిసెలఁ బరిహా
సకులకు నిచ్చె. ద్వా. ౧. ౨౪౦.

కోడిసెపాల. వి. (√కోడిసె¹)కోడిసెకాయ, ఇంద్రయవము.

గీ...కోడిసెపాల, నాఁగ నింద్రయవము దోఁచు
నాగభూష. ఆం. భా. ౨. ౫౦.

కోడుఁగురు=కొణుఁగురు. వి. ౧. దీపముయొక్క చిట్టెము, దీపకిట్టము. (చి. ని, శ.ర.)

౨. (శైత్యాదులచే శరీరమునకుఁ గలుగు)వంకర. (చూ. కోడుఁగురువోవు)

జ: కోడుఁగురువోవు.

కోడుఁగురువోవు=కొణుఁగురువోవు. అ. క్రి.

(కొడుఁగుఱు+పోవు) - కైత్యాదులచే-సంకరపోవు, మెరికలుతిరుగు.

(గిజిగాఁడు) వ... సీతునం, గొడుఁగుఱుపోయి యున్నసఖుఁ గ్రోఁతిఁ గనుంగొని చాలఁ గుందుచున్. కేయూర. ౩. ౨౭౦.

కొడుకఁడు=కొడుకు. వి. బిడ్డఁడు, కొడుకు.

క. కొడుకఁడు నాపాదిగిటికోఁ, జెడి పోయిన నాఁటనుండి చెలియా తెలియం, బడ దేవార్తయు నతఁడే,నడువున యెచ్చోట నిలిచి వర్తించెడినో. భాగ. ౧౦ ఉ. ౩౨.

కొడుకు=కొడుకఁడు. వి. (చూ. కూఁతు.) ౧. మగశిశువు, బాలుఁడు.

ఆ. ఘనభుజుండు రాధ యనుదానిపతి యొక్క, నూఁడు దఱుగుదెంచి చూచి రత్న, పుంజభరిత మయినమంజసలో నున్న, కొడుకు దాని తోన కొనుచు వచ్చె. భార. ఆది. ౫. ౩౧.

వ ... సాత్యకియు నబ్బాలు బలదేవుచేతికి నెత్తుకొన నిచ్చి తదనంతరంబ నారాయణు చేతికి నిచ్చిన.

క. అక్కొడుకు నబ్జనాభుం, డక్కజముగ నెత్తికొనుచు నందఱుఁ జూడన్, గ్రక్కున నొక్కట నడఁగెను, మిక్కిలిచేతులును వానిమిక్కిలికన్నన్. భార. సభా. ౨. ౫౬, ౫.. ఆం. భా. ౨. ౧౧౭.

౨. పుత్త్రుఁడు.

క. పాడువునఁ బ్రాయంబునఁ గడుఁ, గడిఁదిబలంబునను జూడఁగా నసదృశు నీ,కొడు కని యాతని నెంతయు, నెడమడుఁగుగఁ జూపఁ దత్తె యిందఱు నగఁగాన్. భార.ఆది. ౪. ౧౦౦.

గీ. కూఁతురై పుట్టి పదపడి కొడుకుఁదనము,గాంచి భీష్ముని నాజిరంగమునఁ జంపు, నట్టియుజ్జ్వలాపత్యంబు వుట్టు నీకుఁ, దప్ప దిది యని రుద్రుండు చెప్పె ననియె. భార. ఉద్యో.౪. ౩౭౦.

౩. పురుషుఁడు, మగవాఁడు.

క. చేపకువలరాయునికై, కాసములకుఁ గాక జడిసెఁ గాఁపుఁగొడుకా,లో నుదతిఁ దచ్చుటకని,ద్రాసక్తుని మాటెఁ జన్నుఁ ద్రావదుకొడుకున్. వేం. పంచ. ౪. ౪౭౭.

కొడుకుఁగుఱ్ఱ=కుఱ్ఱవాఁడైనకొడుకు.

గీ. ధర్మతనయాదు లైననీతమ్ములకును, ధార్తరాష్ట్రులకును నీవ తగువిభుండ, వేలు మాలోక మెల్ల నీ కేల రాధ, కొడు కితం డనుతక్కువ కొడుకుఁగుఱ్ఱ. భార. ఉద్యో. ౪. ౫౯.

క. కొడుకుంగుఱ్ఱకుఁ జనుఁబా,లిడి ... వేం. పంచ. ౪. ౪౯౧.

సా. కొడుకు బ్రదికియుండవలె కోడలు ముండమోయవలె నన్నట్లు.

జ: కోటరము, కోటవికము, కోడంత్రము, కోడంత్రికము, కోడవికము,కోడలితనము, కోడలు.

కొడుపు. వి. డంకా జేగంట మున్నగువానిని వాయించుకోల, కోణము.

గీ. క్రొమ్మెఱుఁగుఁదీఁగె తళుకుఁబకమ్మ పసిఁడి,కొడుపుతాఁకుల ఘూర్ణిల్లె ఘోరభంగి,దర్పకోద్దండదండయాత్రకును బోలె, భూరితరమేఘమాలిక పేరిభేరి. రామా. ౬. ౭.

సీ. మసిబొట్టుబోనాన నసలుకొల్పినకన్ను గొడుపుచేఁ దాటించు నెడపఁదడప. క్రీడా. ౧౩౬.

ఉ. అంగదఁ దత్స్వయంవరమహోమహావైభవకేళిహాళికిన్,గ్రంగన ఘంటపైఁ గొడుపు వ్రాలుట యెన్నఁడొ నాఁటనుండియున్, సంగరమున్ గరఁబుగ మనంబున భావన సేయ రైరి యా,మంగళకార్యనిష్ఠు లయి మధ్యమలోకమున న్మహీపతుల్. నైష. ౩. ౨౫.

౨. బలపము లోనగువానికడ్డి.

వ. ఈబలపపుఁగొడుపున వలసినయన్ని లెక్క

http://telugethesis.com

లోడ్డి వ్రాసి యీలాతపుఁగోల సవ్యహస్తంబునఁ బట్టి మట్టించిన నన్నియు నీవు దలంచినప్రాణులై నిల్చి నీవు చెప్పినపని చేయు ...ద్వా. ౮. ౧౧౩. ఆము. ౨. ౫౪.

౩. తంబుఱ వీణె మున్నగుతంత్రీవాద్యములు వాయించుటకు వ్రేలికిఁ దగుల్చుకొనులోహపు గోరు. (శ. ర, బ్రౌ.)

౪. జంతికలు చేయుగొట్టము (బ్రౌ.)

౫. అప్పడాలు మున్నగునవి ఒత్తుగుండ్రనికఱ్ఱ. (బ్రౌ)

ప్రత్తికోడుపు=ప్రత్తికాయలోనిజడ, విడి.

సీ. శయనించె నొకచోట శ్రవణనక్షత్రంబు గుంటిమీఁదటి ప్రత్తికోడుపువోలె. కాశీ. ౧. ౧౩౮.

జమ్ముకోడుపు=జమ్ముకండె, జమ్ముకంకి, జమ్ముపెన్ను. (బ్రౌ.)

కోడుము. వి. తీర్థపుబిందె.

క. కోడు మెత్తుకొఱకు గుడికిన్, నడుచున్ వెలపడుచు నాభినామునునుం గ్రొమ్ముడిసౌరున్నడి చేరు, న్నడి జాఱుంబైఁట వింతవగఁ గనిపింపన్. శుక. ౩. ౧౯. ('కోడుమెత్తుకొఱకున్=తిరుమజ్జనపుసేవయందు తీర్థపుబిందె నెత్తునప్పుడు కావించునుత్సవమునకు' అని కథాసందర్భమును బట్టి తోఁచుచున్నది.)

కోణజేము=కోణజో. (బ్రౌ.)

కోణజో. వి. వాకిటికావలియిల్లు, ద్వారమును మాత్రము సంరక్షణముచేయుపంచ. (బ్రౌ, శ. ర. "కొంజా" అనిపాఠుక.)

కోణతము¹=కోడతము.

సీ. విరుదు గల్గినయింటఁ బెరిఁగినం గోణతంబు విప్పినంతనె కుక్క వెదకుఁ జెప్పు. వేను. ౩౬.

కోణతము², కోణాత. వి. మల్లసాధనవిశేషము.

మ. అమరం గ్రొవ్వరితేజిరాజులకోణాతా లందంద లాగించి పొం,కముగం బుష్పాడిమట్టిలోఁ బొరలి పోఁకన్ బోఁకపూమొఁగ్గగో,తములం ద్రొబ్బి సమీరవల్లిఁ దనువొందన్ మావి పూలోడిఁ ద్రిప్పమెయిన్ గోకిలబాలుఁ డెంచికొను సొంపుల్ గుల్కువాదంబులన్. కళా. ౨. ౧౧౬.

సీ. మనుమ జెట్టి యనంగ మల్లాభిధానంబు...తత్సాధనంబులై తగుఁ గంబము కోణత...ఆం. భా. ౨. ౨౦౬. ప్రబంధ. ౮౨.

కోణిఁగె. వి. దిబ్బ, కుప్ప.

వ...మగరాలగోడలనీడలం దుఱంగలించుక్రీడాపులినంపుఁగోణింగెలఁ జెలంగురంగుల మెలంగుపెలుంగులు...కృష్ణ. ౧. ౨౦.

కోణిగ(గె)=కోడిగ. వి. ముంజూరు, చూరుముందటిభాగము.

సీ. పగడాలకోణిగలనిగనిగల్వజ్రంపుజగతిశ్రీవల నెఱజాజా నింప. వసు. ౨. ౨౩.

సీ. నెలవులై చెలువారునిలువుల విలసిల్లి కోణిగఁ బారావతకులము వదర. మనుచ. ౬. ౩.

ద్వి. గోమేదకంబులకోణిగెలఁబవిరి,గా మల్చి పైవజ్రగార యొసంగె. రం. రా. బాల. ౯౩పా. ౮పం.

చ. చెదరి కపోతముల్ గోణిగ చేరక తారకవీథిఁ బాఱఁగా...వసు. ౪. ౬౩.

కోణిగచూరు=కోణిగ.

సీ. దోఁపుచూరనఁగను దోఁచు నంతశ్ఛది కోణిగచూరనఁగ నగు వ్యలీక,ము...ఆం. భా. ౨. ౨౧.

కోణిగె. వి. నమస్కారము.

http://telugutthesis.com

రగడ. గోవర్ధనమునఁ గొలువై గన్పడు, గోపవేషునకుఁ గొణిగె లొనర్చుచు ... హంస. ౪. ౨౧౩.

వ...తులసీవనమువలిగ రాఘవునకుః గొణిగె... ప్రబంధ. ౫౫౦.

కొణిద¹=కొడిద. (బ్రౌ.)

కొణిద². వి. మనుష్యజాతివిశేషము. (శ. ర, బ్రౌ.)

కొణిదిలి=కొడిదిలి.

ద్వి. ఎనయు నిద్ధర నెల్ల నేలినన్పృపులు, గొనిపోయిరే నేలఁ గొణిదెఁడం బైన. ద్వి.హరిశ్చ. పూ. ౧౪౨౮ పం. భా. శ. ౫.

కొణుఁగురు=కొడుఁగురు. వి. ౧. దీపముయొక్క చిట్టెము. (శ. ర.) ౨. (శైత్యాదులచే శరీరమునకుఁ గలుగు) వంకర. (చూ. కొడుఁగురుపోవు.)

కొణుజో=కొనుజో. వి. పిడుఁజు, పశువులదేహమందు చేరి రక్తము పీల్చెడిజంతువిశేషము. (శ. ర, బ్రౌ.)

కొతి(త్తి)మిరి. వి. (సం. కుస్తుంబరీ. ప్రా. కొత్థుంబరి. త. కొత్తమల్లి. క. కొత్తుంబరి.) దనియపుమొక్క, ధాన్యాకము.

సీ...కుస్తుంబరి దనర్చుఁ గొతిమిరి యన. అం. భా. ౨. ౨౪౯. అ. మ. శ. ౫. ౨౪౫ పా. ౧౮ పం.

జ: కొతిమిరిపురుగు.

కొతిమిరిపురుగు. వి. (√ కొతిమిరి) దీపములోఁ బడి చచ్చునొకవిధమైనపురుగు. (ఇది దీపములోఁ బడికాలునప్పుడు కొత్తిమిరివాసన కొట్టును గనుక ఇట్టిపేరు వచ్చినది. బ్రౌ.)

కొతుకు=కొదుకు. అ. క్రి. ౧. జంకు, వెనుదీయు.

ఆ. తల్లి పాలువైచి తరల నవ్వులచంచ, బ్రతికి కూఁతపట్టి కొతుక కీవు, కన్ను లెఱ్ఱచేసి యన్నులఁ గని కొలుఁ,కూఁత లఱచె దేమి కోకిలంబ. రసిక. ౪. ౧౭౦.

చ. అతితరమారఘోరవిశిఖాగ్నిశిఖాపరితాపభీతి న,య్యతివలమిన్న నిన్నిచటికంపెడిచో మతి యేమి పల్కెనీ,మతిఁ గొతుకంగ నేల చెపుమా...శుకమారయంబునన్. రసిక. ౫. ౪౮.

౨. వర్ణలోపముగా మాటాడు, మాటలునమలు. (శ. ర.)

వి. సంకోచము, జంకు. (శ. ర.)

విణ. వర్ణలోపము గాని పదలోపము గాని కలది, గ్రస్తము. (౧. పదము. ౨. వాక్యము.)

సీ. గచ్చు కొతుకు నాఁగ గ్రస్తాఖ్య విలసిల్లు. ...అం. భా. ౧. ౧౧౫.

జ: కొతుకుపడు.

కొతుకుపడు. అ. క్రి. (కొతుకు+పడు) ౧. (మాట) లుప్తవర్ణము గాని లుప్తపదము గాని అగు. (శ. ర.)

౨. తగ్గు, తక్కువ యగు.

క. అతనికి మంజుల యనఁగా, సతి యొక్కతె గలదు దానిసరి యెన్నటకుం, గొతుకుపడు రతికిఁ జతురత, యితరల నీఁక నెన్న నేల యిందునిభాస్యా. హంస. ౨. ౫౦.

కొత్తడ(ళ)ము=క్రొత్తడము. వి. (త. కొత్తళమ్. క. కొత్తళ.) కోటబురుజు.

ద్వి. తఱు చైనయట్టికొత్తడములతోడ, నిరవైన ముందఱియుట్టికకోట,పసమటివాకి లేర్పడఁ గాచి యుందు, రెడపక రాక్షసు లెనుబదికోట్లు. రం. రా. యు. ౩౦౩ పా. ౧౫ పం.

చ. తలఁకునఁ గోటనగ్గడలఁ దల్పులు వేల్పులు మూసి డాసి కొ,త్తళములపై నలంగములఁ దార్కొని మార్కొని...ఉ. రా. ౪. ౨౭౨.

సీ...సాలావయవాఖ్య కొత్త,ళ మ్మన...అం.భా ౨. ౧౨.

http://telugutheses.com

కొత్తెము. వి. తాటిపండునందు విత్తు లేనికండ. (శ. ర.)

కొత్తెమ్మ(మ). వి. యోగిని, యోగాభ్యాసము చేయుచుండునది. (బ్రౌ.)

కొత్తెమసాని=యోగిని యగు స్త్రీ.

వ... ప్రత్యక్షీకృత మోక్షలక్ష్మీవిశేషంబులం బోని యనశనవ్రతశుష్కీభూతంబు లగు మేనులుం గలకొత్తెమసానులును ... వి.ప్ర. ౨. ౧౪.

కొత్వాలు. వి. (హిం. కోత్వాల్) పోలీసుఅధికారి. (శ. ర.)

గీ. ఎఱుక గలవారికరబడి వేఁగునపుడు, కరముల సిఖాలు చేసి ముష్కరతురుష్క, లవలఁ బొమ్మని కొత్వాలు కప్పగింతు, రచ్చటికిఁ జేరఁ బరులకు నలవి కాదు. కృష్ణ. ౨. ౧౨౩.

కొద=కొదవ. వి. (√కొదవ) ౧. కొఱఁత, లోపము, న్యూనత.

సీ. కూడుసీరకు నింటఁ గొద లేక యుండునే ... హర. ౨. ౫౧.

క. చదలేటినీటఁ దడుపక, కొద లేటికిఁ దీఱు సగరుకొమరుల కని ప్రేమ దిగంతచరుఁడు గరుడుఁడు, మది వంత యడంప నంశుమంతుం డంతన్. చం. రా. ౩. ౧౬.

౨. అక్కఱ, గమి, ఆశ.

క. ఇది గాంధర్వవివాహము, సుదతీ మన కిపుడు సాక్షి సూర్యుఁడె యగునో, ముదుకఁడ నీకొద తీఱిన, వదలెద వే నొల్లననుఁ బ్రవాళాధరయున్. భోజరా. ౭. ౧౧౫.

వ... జాఱినపయ్యెదలు దాఱినపేరెదలు కొలఁది గడచినసద్దులు కొద దీఱనిసుద్దులు గలిగి యయ్యెడ ... సమీర. ౩. ౧౭౯.

౩. సంకోచము, జంకు.

చ. ఎదఁ గొద లేక మ్రుచ్చులని యెట్లు వచించితి కల్లధర్మసం, పదలకు మూల మైనహరిభక్తులకొప్పడ కాదు వారికిం, దుద [illegible] లదు దొంగతనం బని యేను బాస చేసెద ... పరమ. ౩. ౭౧.

౪. శేషము, మిగులు.

గీ. అనిన లాఁతుగఁ గోల్పోక నతఁడు రాజ, రడ్డగను నని కొదయుఁ దీర్పంగ మగిడి, యంతఁ బరియును శైప్రజ కలికి పాఱి, పోవ వాఁడును నెడపోట్లు పొడిచి చనియె. ఆము. ౬. ౯౩. (శ. ర. పా.)

కొదమ. వి. తిర్యగర్భకము, పశుపక్ష్యాదులపిల్ల; శిశువు.

గీ. నిసువనంగను బిల్ల నా నిసుఁగనంగఁ, గూన యనఁ గందు నాఁగను గొదమ యనఁగఁ, దిర్యగర్భకములు గాను దెలియవలయు, నాపచారిక మన్యాఖ్య లౌట శర్వ. ఆం. భా. ౨. ౮౮.

సీ. త్రాళ్లఁ బట్టింపంగఁ దతిరైనకొదమల సంచులెఱింగి శిక్షించుపేర్పు. భార. విరా. ౧. ౮౫.

పులికొదమ. భార. ద్రో. ౨. ౯౮.

అంచకొదమ. నైష. ౬. ౨౨.

లేఁటికొదమ. పారి. ౨. ౬౩.

లేడికొదమ. హర. ౫. ౫౫.

వేఁడివేలుపుఁగొదమ = సూర్యశిశువు.

చ ... వేఁడివేలుపుం, గొదమలు దావపావకునికుఱ్ఱలు ... వానరవీరులు ... రామా. ౭. ౧౯౦.

విశే. ౧. తరుణము, పసుమది. (పశుపక్ష్యాదికము)

సీ. గోడిగజాతిలోఁ గొదమపెంటుల చేర్చి మావుల హత్తించుమార్గంబు. భార. విరా. ౧. ౮౫.

కొదమతుమ్మెద. నైష. ౯. ౫.

కొదమపులి. కళా. ౧. ౧౨౭.

[illegible] ఘటికా. ౨. ౨౬.

౨. బలిష్ఠము, దృఢము.

సీ. కొదమగుబ్బలదానిఁ గ్రొమ్మించుఁ గ్రమ్మించు
నెమ్మేనినిగనిగన్నిగలదాని. దశా. ౨. ౧౦.

౩. లేఁత; పిన్న, చిన్న.

సీ. సౌరభోల్లాసముల్ జాతి గ్రుంగఁగఁ జేర
వలరాచకొదమక్రోవులను నెలను. ఆము. ౫. ౧౩౯.

సీ. ధుంఢివిఘ్నేశునిష్ఠురకంఠవేదిపైఁ గొదమచు
క్కలరాజుఁ గస్తరించు. భీమ. ౨. ౪౪.

ఉ. సోరణగండ్ల రాఁ గొదమచుక్కలు పట్టస
తుల్కువాటముల్, చేరుప ... ఆము. ౨. ౧౩.

కొదమతనము = చిన్నతనము, లేఁబ్రాయము.

గీ. కొదమతనమున నొప్పారి పిదప గండు, మెఱసి
పొదలెడుమృగనాథుతెఱఁగు దోఁప. హరి. పూ. ౬. ౧౮౫.

కొదమయెండ = ఈరెండ, లేఁతయెండ.

గీ. కొమరుఁబ్రాయంపునూఁగుఁ గొదమయెండ,
ప్రాచి కభినవమాణిక్యపదక మయ్యె. కాశీ. ౧. ౧౨౩.

కొదమపిడుగు = తీక్ష్ణమైనపిడుగు. (బ్రా.)

పిడుగుఁగొదమ = కొదమపిడుగు.

ఆ. కొడుకుపాటుఁ జూచి కోపించి కాళింగ, ప
తి రయమునఁ దేరు వఱపి భీముఁ, బొదివి పి
డుగుఁగొదమబోనినారసము బి,ట్టేసె నది
యతండు వేసెఁ దునియ. భార. భీష్మ. ౨. ౬౫.

జ: కొదమరి.

కొదమరి. విణ. (కొదమ + అరి) పిల్లలు గలది.

ద్వి. మద మత్తి ధృతి మాలి మదగజేంద్రంబు, కొద
మరిపందిచన్గుడుచునే దేవ. పండితా. మహి
మ. ౨౬౦ పా.

కొదరు. అ. క్రి. ౧. అతిశయించు.

(ఉపాకవ్యవర్ణనము) సీ. కోర్కులతమకంబు కొ
దరియుఁ దాలిమిపొందున నందంద క్రిందువ
డఁగ. హరి. ఉ. ౮. ౧౮౩.

౨. చెదరు. (శ.ర.) ౩. రేఁగు (శ.ర.) ౪. ప్రా
డికలమునుండి సిరావలె చిందు. (బ్రా.)

కొదలించు. స. క్రి. (√కొదలు) కుదించు, తగ్గిం
చు, సంకుచితముచేయు.

సీ. వెడతొక్కుఁబలుకుల వినిపించుఁ గొదలించుఁ
గలయ వల్లభుపల్కుపలుకుపొంత. కు.సం. ౯.
౩౪౬.

కొదలు. విణ. (క. కొదలు.) ౧. మందము, అల
సము.

గీ... సారెఁ జెల్లుబ్బయువజనశ్రమజలాబ్ధి, నిను
డుకొన దక్షిణము వాసి యేఁగుచుండెఁ, గొద
లునడతోడఁ బవమానకుంభజుండు. చంద్ర.
౩. ౧౦౮.

౨. అవ్యక్తము, అస్ఫుటము.

సీ. కొదలుమాటలు తేనె గులుకుచుఁ బలుకుచో
మోహనం బగువింతముద్దుఁ జెలువు. కళా. ౬.
౧౯౬.

గీ. సుకవిసంస్తుత్యు శంభుదాసుని నుతింప, నేర్తు
నే రైన నేను వర్ణింతు నతని, చిన్నిమనుమఁ
డఁ గావునఁ జిఱుతవాండ్ర, కొదలుపలుకులు
ముద్దుసేయుదురు గాదె. విప్ర. ౧. ౧౨.

జ: కొదలించు, కొదలుపడు.

కొదలువ(ల్ప)డు. అ. క్రి. (కొదలు + పడు) =
కొదపడు.

(న్యూనత నొందు, కొఱఁతపడు)

ఉ. ఇమ్ములఁ దోడ నాడుచెలు లేమను చుండు
దురొక్కొ యిప్డు నా, తమ్మునిముద్దుమాటలు
గొదల్పడఁ బల్కెడుచిల్కబోద ని,త్యమ్మును
బొత్తునం గుడుచునత్తిలి చేడ్పడు ... నిర్వ.
౫. ౧౦౫.

కొదవ = కొద. వి. ౧. కొఱఁత, లోపము.

గీ. నేను మీదాన నగుట మీగానకథలు, వడివ

నవ్వేళఁ గొదవలు దడవ రేమొ. కళా. ౨. ౪౩.

గీ. ఇది యెఱుంగక యున్న నా లేమి కొదవ, నీకుఁ దెలియక యుండుట నీతిగాదు. శుక. ౩. ౨౭౩.

౨. లేమి, దారిద్ర్యము.

సీ. ఉదరపోషణమున కుర్వీశులను వేఁడి కొదవచేఁ గుందుచుఁ గొన్నినాళ్లు. వేణు. ౩౩.

౩. తక్కువపాటు, న్యూనత, అవమానము.

ద్వి. ఇది నాదుముఖభంగ మీక్షింపు నాదు, కొదవ నీకొదవగాఁ గోర్కి భావింపు. రం. రా. అర. ౧౬౯ పా. ౪ పం.

గీ... ఆర్తశరణ్య నీప్రాపు గలిగి, యుండఁగా నిట్టి కొవ మా కొదవ లేల. రామా. ౩. ౬౫.

౪. సంశయము, సందేహము.

గీ... అతని, తీర్థయాత్రయుఁ దపమును దేటపఱుప, నొదవినపుడు గదా మదికొదవ దీఱు. కళా. ౨. ౧౫౭. (చూ. ౧౫౬)

౫. అపరాధము, నేరము, తప్పు.

గీ. బుజముపై నొక్కరోఁకలి పూని పట్టి, వదరుకొనుచును గసరుచుఁ బెదవు లదరఁ, గొదవ లెన్నుచుఁ దాఁ గన్నకూఁతు రున్న, తావునకు వచ్చె నలదేవదేవితల్లి. విప్ర. ౪. ౧౯.

చ. అన విని యంత యేమిటికి నానతి యిచ్చెద రిన్నినాళ్లుఁ దద్దను జూని నొంచి మీపద ముదారముదాకృతి నొందఁజేయకుం, డినయది నాకు నేరమవునే కద యీకొదవన్ సహించిన, న్ననుపుఁడు వానిఁ బట్టి నుఱుమాడెద నొద్దికఁ జెల్లఁజేసెదన్. కువల. ౨. ౮౧.

౬. న్యూనము.

గీ. తక్కువ కొఱంత పొచ్చెము తగ్గు కుందు, కొదవ లొచ్చు కొదుక యనఁ బొదలు న్యూన,ము... అం. భా. ౩. ౨౪.

చూ: కొద, కొదవచేయు, కొదవడు, కొదవపడు.

కొదవచేయు. స. క్రి. (కొదవ + చేయు) చిన్నఁబుచ్చు, అవమానించు.

క. గుఱిచేసి గిన్నెఁ బంపిన, తరువాతను మల్లి పంపఁదగ దంపినచో, మఱి నిన్నుఁ గొదవచేసిన, తెఱఁ గగుఁ గెలవులును మీమదిం గడు నెడయున్. విప్ర. ౪. ౭౩.

కొదవ(ప)డు. అ. క్రి. (కొద + పడు) ౧. న్యూనత నొందు, కొఱఁతపడు.

క. యాగము కొదవడకుండఁగ, సాగింపుఁడు యుష్మదీయసవనానలకుం, డాగతవినీలఘూమస, మాగమున దనుజమశకమండలి మ్రగ్గున్. అ. శకుం. ౩. ౧౦౬.

౨. తగ్గు, క్షీణించు; ఎత్తువడు.

సీ. ముదిమిచే లా వెల్లఁ గొదవడ్డఖరుని ద్రుంపుటయు నీళ్లకు నడ్డువోయుటయును. అచ్చ. రా. యు. ౨౫౫.

క. కదలు రదనములు పదములు, గుదివడు జవసత్త్వమింకఁ గొదవడుఁ జూపుల్, వదనంబు స్రుక్కుఁ జిక్కున్, ముదిమి సుమీ రోఁత ... సుద. ౨. ౧౩౬.

సీ...కొదవడ్డయేనుఁగుఁగొదమవోలె. దశకు. ౩. ౪.

౩. విచ్ఛిన్నమగు, ఎడతెగు.

సీ. కొదవడ్డకౌరవక్షోణిపాలవతంసవంశంబు నిలిచె నెవ్వానివలన. వరాహ. ౧. ౯.

౪. మిగులు, శేషించు.

క. కలయం ద్రిమ్మరి మేదినిఁ, గలవీరుల నోర్చి జయముఁ గైకొంటి మను,ష్యులు నీ కెదురే యింకం, గలదే కొదవడ్డచో టఖండితశౌర్యా. నిర్వ. ౫. ౩౯.

కొదవపడు=కొదపడు. అ. క్రి. (√కొదవ)

(కొఱఁతపడు, తక్కువపడు)

సీ...తత్ప్రతిమ యంతయు మన కబ్బినఁ బను లన్నియుఁ గొదవపడక సాగు. పరమ. ౫. ౧౪.

క. రంగద్విలాసకుబ్జా,లింగనతోషిత మదీయాలీ
లాసేవా, సాంగత్యవచనరచనల,భంగుల చే
మైనఁ గొదవపడెనో యుపేంద్రా. విప్ర. ౪.
౩౭.

(భంగమగు, చెడు.)

క. కొదవపడియెఁ బని యనుచు, న్మది జాలిం దూ
లి వర్ధమానుఁడు దానిన్, వదినుండి మనుచు
నందుల,కు దయాపరతంత్రుఁ డగుచుఁ గొం
డఱ నిలిపెన్. వేం. పంచ. ౧. ౯౬.

కొదుక. విశే. న్యూనము, తక్కువ.

గీ. తక్కువ కొఱంత పొచ్చము తగ్గు కుందు, కొ
దవ లొచ్చు కొదుక యనఁ బొదలు న్యూన,
ము...అం. భా. ౩. ౨౪.

కొదుకు=కొతుకు. అ. క్రి. ౧. జంకు, భయపడు;
వెనుదీయు.

క. అలంకి యాడుకైవడిఁ, గోలాటం బేయుమా
డ్కిఁ గొదుకక కవలై, యాలమునఁ జెడుగు
డాడెదు,పోలిక నిరువాఁగు జగడమునఁ గ
లఁబడియెన్. చంద్రా. ౬. ౭౪.

క. తనకు ననిష్టం బగునో, యని కొదుకుట శంక
...నరస. ౩. ౫౭.

సీ. అడిగినఁ గొదుకక పుడమివేల్పులకు నిచ్చు
లుఁ బాఁడిమొదవులఁ జాల నొసఁగు. నీలా.
౧. ౪౯.

ద్వి. ఇది యడుగఁగ వచ్చు నివి రా దటంచుఁ,
గొదుకక వర మేఁడికొను మిత్తు ననిన. ద్వి.
పరమ. ౨. ౧౦౦ పా. ౨౦ పం.

౨. వర్ణలోపముగా మాటాడు, మాటనములు.

క. బ్రదికినబలిదైత్యేంద్రుం, డెదఁ దనయపజయ
ముఁ దలఁచి యెంతయు వెతచేఁ, గొదుకుచు
నిట్లని పలికెన్, త్రిదశాహితగురుని న్యాయ
నిష్ఠురఫణితిన్. దశా. ౫. ౫.

జ: కొదుకుకొను.

కొదుకుకొను. అ. క్రి. (కొదుకు+కొను- స్వార్థ
మున.)

(జంకు, భయపడు.)

గీ. అల్లనల్లన హరి హరి హరి యటంచు, గోఁడు
నబోలె నొదుఁగుచుఁ గొదికికొనుచు, ని
పదభక్తి మూర్తిభవించె ననఁగఁ, జకితహ
ణాక్షి దాసరసాని యయ్యె. విప్ర. ౩. ౩.

కొదుపు. స. క్రి. (త. కుదప్పు) ఏదేని నోట వే
కొని మ్రింగకుండ ఊరక నములు. (శ. ర-ఊ
చు.బ్రా.)

కొద్ది=కొలఁది.

వి. (పరిమితి, పరిమాణము.)

ద్వి. ఇలువేల్పులకుఁ బూజ లిచ్చెడువారు, కఁ
కొద్ది దానముల్ గావించువారు. రం. రా.
అయో. ౭౭ పా. ౧౯ పం.

ఉ. ముద్దియమోహ మెంతటిదొ మోహనరూపవి
లాస వింటె యే,సుద్దుల నొల్ల దెవ్వరినిఁ జా
డఁగ నొల్లదు సొమ్ము లొల్ల దే,ప్రొద్దు విడెంబు
చల్వలును భోజన మొల్లదు నిద్ర యొల్ల దీ,
కొద్దికిఁ బచ్చవిల్తునిలకోరుల నేమగుచున్న
దో కదా. కళాం. ౪. ౧౦౬.

సీ. తమికొద్ది నధరబింబము గంటిపడనీక మొన
పంటి నొక్కింత మోపు మనుచు. అని. ౩. ౧౬.
జాహ్నవీ. ౩. ౯౬. దశా. ౫. ౨౭.

(శక్తి)

గీ. పైచి సరగునఁ గ్రమ్మఱ వచ్చి తలుపు, మూసి
గడె పెట్టి యిఁక మునిముచ్చు కాన, యిటు
మొగం బైన నాకొద్ది యెఱిఁగె దనుచు,నింటి
కిని వచ్చె నవ్విటకంటకియును. విప్ర. ౪. ౩౧.

వ...రాళ్ల నొడిసెలలఁ బెట్టి చేకొద్దిఁ ద్రిప్పి తి
వ్వటివ్వన ఱువ్వుచు...సానం. ౨. ౨౪
పా.

సీ. మొలవంకికొద్ది బెబ్బులిని గెల్చిననాఁడు గలి
గె నీముంజేతిగవ్వదండ. చంప్రా. ౨. ౫౮.

విశే. (అల్పము, కొంచెము.)

ద్వి. కొద్దిగా ముత్తెఁపుగొనబువస్త్రాల, మద్దికాయ

లడాలుమలయఁ జెక్కుళ్ల. రం. రా. బాల. ౨౦ పా. ౩౦ షం.

(పాటిది, ప్రమాణము కలది.)

సీ. తాళములంతలై తగ నిమ్మకండులకొద్దులై బొంగరాలుద్ది గాంచి. ప్రబంధ. ౭౧౦.

(వ్యవ) కొద్దివారు గొప్పవారు. కొద్దిమంది.

జ: కొద్దికాఁడు.

కొద్దికాఁడు. విశే. (కొద్ది+కాఁడు.) క్షుద్రుఁడు, అల్పుఁడు.

సీ. కొద్దికాఁడనఁగను క్షుద్రుండు తగు ... ఆం. భా. ౩. ౧౩.

కొన. వి. (క. కొనె. త. కొనై.) ౧. చివర, కొస.

ఆ. వెలరువాఱుదీవియల సల్లసల్లార్చు, సోర్ణగండ్ల యందుఁ జొచ్చి సుడిసి, తిరిగి వేగఁబోకతెమ్మెర లలవిఁగ, కొనలవంక లొత్తు సనలఁ ద్రోచు. భార. ఉద్యో. ౨. ౧౧౨.

ద్వి. కని బాద్ధఁడంత నుత్కటకోపవహ్ని, కొనలను దనుదాన గొని కాలుచుండ. పండితా. వాద. ౧౭౬ పా. (వహ్నికొన=అగ్నిశిఖ.)

క. కొసఁగననిపాపకర్ముఁడు, తను నాహారాదివిధులఁ దనుపఁడు మేయన్, జనసిఁడు కాలుగట్టున్, మనుటయుఁ జచ్చుటయుఁ గాదు మద్విధ మనఘా. వేం. పంచ. ౪. ౫౬౫.

౨. వృక్షాదులచివరకొమ్మ, అగ్రశాఖ.

చ. భయమనుతొల్లికన్ విమలభావవసుంధరఁ బెల్లగించి భక్తి యనెడువిత్తుఁ బెట్టి ప్రతధీనది సమ్మదవారిఁ జల్లఁగా, నయమున నంకురించుచు ననల్ గొనలై యొలమిం జెలంగి తన్మయముగఁ బ్రాఁకె సంచనఁగ నారులమైపులకంబు లేర్పడెన్. కాశీ. ౪. ౧౨౨.

చ. ... ఉగ్రత మహాబలురాకకు నోర్వఁ జాలక న్నాతని నొకభంగి గెల్తునని తాఁ దలపోసి హరించె నాశులుం, గొనలు [illegible]

దళోష్ఠములు రేయగుడున్ రయంబునన్. భార. శాం. ౩. ౩౯౪.

౩. గుఱ్ఱపుజూలు, కేసరము.

సీ. తేజినా నున్నతవాజియై విలసిల్లు... గీ. కొనయనఁగఁ గేసరం బొప్పు... ఆం. భా. ౨. ౧౯౭.

కొనచీకటి=వేకువ నుండు లేఁజీకటి.

గీ. అంతఁ దొలుకోడి గూయ నయ్యార్యపాదుఁ, డాత్మశిష్యులఁ దెలుపుచు నరిగె నదికి, నింద్రుఁడును గొనచీకటి నింతియిల్లు, సొచ్చి నెమ్మేను బుణుకంగ సుందరియును. జాహ్నవీ. ౪. ౭౬.

నడుకొన=నడిమిప్రదేశము.

క. అనుచు నొడఁబాటు లేక, న్నను సమ్యుత్తరుని నొగలనడుకొన నిడి తా, నను రథమెక్కి రథికుఁడయి, చనియె నరుఁడు జమ్మి కేర సమ్మదలీలన్. భార. విరా. ౪. ౭౮.

వ. ...సకలచతురంగంబులం బూఁచున ట్లొనర్చి యొక్క మోహరంబుగా నమర్చి యందగ్రభాగంబునం దాను నిలిచి యిరుగెలంకుల నశ్వత్థామసౌబలుల నునిచి నడుకొన శల్యు నిలిపి యన్నరేంద్రుండు వెన్నుదన్ని నిల్చునట్లు సేసె ... భార. ద్రో. ౫. ౧౪౨.

సీ. కుతలంబునడుకొనఁ గొలకొండగా నిల్పి శరనిధి గ్రొచ్చిరి సగరసుతులు. కు. సం. ౧. ౫౨.

కొనరిక్క = రేవతీనక్షత్రము.

క. కొనరిక్క వేరిపాలఁతుక, పెనిమిటివై నాఁగలియును బెనుఁదాటినెడం, గాను బూని తవలికాండ్రన్, దునిమి పుడమిపనఁతి వ్రేఁగు ద్రోయుదువు గదా. అచ్చ. రా. బాల. ౧౫౯.

కొనగోరు=గోటికొన, నఖాగ్రము. భీమ. ౧. ౧౧౦. రాజ. చ. ౨. ౧౦౭.

కొనముక్కు=నాసికాగ్రము. వైజ. ౪. ౬౭.

కొనరెట్ట=హస్తాగ్రము. రం. రా. అయో. ౭౯ [illegible]సం.

కొనబావిలీ = చెవికొనయందు ధరించెడి భూషావిశేషము. (వా)

జ: కొట్టకొన, కొనలిడు, కొనలునిగుడు, కొనలువాఱు, కొనలుసాగు, కొనలొత్తు, కొనసాగించు, కొనసాగు.

కొనటి, కొనటివాఁడు. విణ. కురూపి.

గీ... రూపవిహీనులు దారు రూపు, గలిగి తోలు మేనఁ గొనటులఁ బలికినారు. భార. అను. ౫. ౯౩.

గీ. ...కన్యఁ, గులజ నైనను రోగిణిఁ గొనటిఁ జెనఁటిఁ, బరిణయంబగు టొప్పదు...మార్క. ౩. ౨౩౯.

గీ. బుద్ధిమంతునివలన దుర్బుద్ధు లధికు, వలన హీనులు రూపసివలనఁ గొనటి, వారసూయలు సేయుదు రిరసమున... భార. శాం. ౩. ౬౦.

కొనకొనఁగోడి. వి. బొల్లికోడి, జలకుక్కుటము.

గీ. కొనకొనంగోడి యేట్రింత కొంకనక్క, నమలి యీనాలుగిటిదర్శనంబు లెస్స. క్రీడా. ౫౨.

సీ. చక్రస్తనప్రకాశమునకు ఫేనంపుఁగొం గిడి కొనకొనఁగోళ్ల గొణఁగి. ఆము. ౮. ౧౭౩. సుద. ౩. ౧౯౪.

కొనలిడు. అ. క్రి. (కొనలు + ఇడు) వర్ధిల్లు, అతిశయించు.

క. ... క్రుయ్యి దోకయించు కైనన్, దయ్యాదు కొనలిడియెఁ దృష్ణ... భాగ. ౯. ౫౬౬.

కొనలునిగుడు. అ. క్రి. (కొనలు + నిగుడు.) కొనలొత్తు, వర్ధిల్లు, అతిశయించు.

ఆ. వాఁడు నతనిరాక పోఁడిగ నిజబుద్ధి, నెఱిఁగి యతనియున్నయెడకు వచ్చి, పరమభక్తి మ్రొక్కి ధరణీసురేశ్వరుఁ, గుశల మడిగి ప్రియము గొనలునిగుడ. భార. ఆర. ౫. ౨౭.

క. అర్థులకు మ్రొక్కి తక్కటి, క్షోత్రియులందఱకుఁ బ్రియము గొనలునిగుడఁ గ్గాన తతిఁ దిలకించె వరవ, ఘూర్ణమరైరె సత్యభామ యుజ్జ్వలగతి మఱి. హరి. ఉ. ౮. ౨౨౧.

కొనలువాఱు. అ. క్రి. (కొనలు + పాఱు) వ్యాపించు, ప్రసరించు.

వ...నిజగరుత్కనకరేఖామయూఖంబు లాఖండ లారిదిక్కునకు నక్కజంపు టెలమిం గొనలువాఱి యుద్దీపించు ప్రద్యుమ్నప్రతాపవైభవంబునుంబోలెఁ జాల నాలోకనీయంబు లగుచుండ. ప్రభా. ౨. ౧౦౫.

కొనలుసాగు. అ. క్రి. (కొనలు + సాఁగు?) ౧. కొనసాగు, వర్ధిల్లు.

గీ. గోపకాంతలయాసలు కొనలుసాగు, చందమునఁ గోర్కె లెంతయు సందడించెఁ, గడుపులోన లసర్వలోకములు నిడిన, బాలకునితల్లి రైన యప్పద్మముఖికి. వి. పు. ౬. ౮౬.

గీ. ఇవ్విధంబున బ్రాహ్మణుం డెఱిఁగియెఱిఁగి, తిరుగుమండఁగఁ బెక్కువత్సరము లరుగఁ, గలుగుదురు పుత్త్రు లిద్ద ఱకాలమునకుఁ, గుండగోళకవంశంబు కొనలుసాగ. కాశీ. ౬. ౨౩౮.

౨. వ్యాపించు, ప్రసరించు.

వ. ... అనవుడుఁ గనుంగొనలఁ గొనలుసాగుకనలున కనుకూలం బైనహృదయంబు సదయంబుగా నొనరించి... కాళ. ౧. ౫౬.

కొనలొత్తు. అ. క్రి. (కొనలు + ఒత్తు) వర్ధిల్లు.

ద్వి. కొనిపోయి వేడ్కలు కొనలొత్త నపుడు, వినుతార్ఘ్యపాద్యాదివిధులఁ బూజించి. రం. రా. బాల. ౨౫ పా. ౨౦ పం.

కొనసాగించు. స. క్రి. (√కొనసాగు) కొనసాఁగఁ జేయు.

(వృద్ధిచేయు, పెంచు.)

మ. ధన మార్జింపుము నార్జితం బయినతద్ద్రవ్యంబు పేరంబుచేఁ, గొనసాగింపుదు వడ్డివాసివలనన్ గూర్తున్ మఱిం గొంత... ప్రబోధ. ౮. ౩౩.

కొనసాగు. అ. క్రి. (కొన + సాఁగు?) ౧. ప్రసరించు, వ్యాపించు; ప్రవహించు.

గీ. కాలమను కువిందుఁడు చంద్రికాపటంబుఁ, జే
యఁ బన్నినమగ్గ మొకో యనంగ, నవమయూ
ఖాళి గొనసాగి మిన్నుల నొప్పె, విధుఁ డమర
వానిగృహభిత్తి వివర మనఁగ. కళా. ౮. ౧౫.

చ. నొసలను ముంగురుల్ చెదర నూల్కొని ము
క్కరడాలు మోవిపై, మెసఁ గొనసాగ ...
జాహ్నవీ. ౧. ౧౮౬.

సీ. ముజ్జగమ్ముఁ బవిత్రముగఁ జేయుతీర్థమ్ముఁ గొన
సాగఁ జేసినయనఘమూర్తి. విజ. వి. ౧.౧౨౭.

౨. వర్ధిల్లు, పెరుఁగు, అతిశయించు.

ఆ. కొడుకుఁ గన్నవేడ్క గొనసాగ రోహిణిఁ,
జీరఁ బంచి చిత్రచేలములను, మండనముల
నిచ్చి మన్నించె నందుండు. భాగ. ౧౦ పూ.
౧౯౭.

వ. నాబంధువర్గంబు బంధువర్గపుఁడీఁగయుంబో
లెఁ గొనసాగి బ్రదుకుం గాక యని యాశీర్వ
దించి ... కాశీ. ౫. ౧౬౯.

సీ. మత్పాదభక్తి యాత్మకు జనించినమాత్రఁ గొన
సాగి జ్ఞానంబు గుదురుపడును. దశా. ౧.౨౨౨

౩. పూర్తియగు; నెఱవేఱు, సఫలమగు.

గీ. అమ్మహాపూజ గొనసాగినట్టులైన, సంగరం
బున గెల్చె శత్రు నైన, విఘ్న మొందిన
నోడు నవ్విధము మత్త, చిత్తుఁ డౌట గణింపక
చేయఁ దొడఁగె. ఉ. రా. ౩. ౨౦౫.

గీ. ...అశక్తులైన, వారిచేఁతలు కొనసాగి వచ్చు
నెట్లు. వరాహ. ౧౧. ౨౮.

గీ. వేలుపులవేల్పు మామొఱ యాలకించి, కనికర
పుఁజూడ్కిఁ గనుఁగొని గాట మగుచు, నెద
లఁ బొదలెడునలు కల్లఁ బ్రిదిలపఱిచి, సాఁ
కవే కోర్కు లిఁకఁ గొనసాగఁ జేసి. అచ్చ.
రా. బాల. ౬౯.

కొని—కొన్ని.

క. మనుజపతి యివ్విధంబునఁ, దనచెలియింటికిని
బ్రుచ్చుఁ దప్పన నొప్పిం,చినయట్టుల మదిని
సరకు, గొనక మఱచి యున్నయెడను గొనిదిన
ములకున్. నిర్వ. ౭.౬౩.

(హల్లు పర మగుచో 'ఇ'కారము లోపించుటయుఁ గలదు)

ఉ. కొన్ని గొణంగి కొన్గినిసి కొన్ని తుటారము
లాడి...పాండు. ౮. ౧౮౭.

కొనితెచ్చు. స. క్రి. (కొని + తెచ్చు) తీసికొనివచ్చు.

వ. భగీరథుం డనురాజన్యుండు కపిలముని ప్రదీప్త
కోపానలదగ్ధు లగుసాగరుల నిరయంబువలన
నుద్ధరించుటకై తపోవిశేషంబున మందాకినిం
గొనితేర...కాశీ. ౫. ౨౮.

క. తోరపులత్తుకచాయల,వారువములు గట్టి మహి
షవరకేతువు నె,ల్వార సమకట్టి తే రా,సార
థి గొనితేర నెక్కి సంరంభమునన్. ఉ. రా.
౩. ౩౮౩.

చ. ఇతరులు రాకమున్న యది యెక్కడఁ బెట్టిన
దానవో సుశీ,ఘ్రమతఁ గొనితెమ్ము తల్లిఖుతుఁ
గన్నులఁ జూచినదాఁక నామనం,బతిముదితం
బు గాదు...ప్రభా. ౧. ౧౩౬.

కొనిపించు. స. క్రి. (√ కొను) కొనఁజేయు.

(విలువకు పుచ్చుకొనఁజేయు.)

ఉదా: మగనిచే ఆమె జరీచీర కొనిపించినది.

కొనిపెట్టు. స. క్రి. (కొని + పెట్టు) కొనియిచ్చు, విలిచియిచ్చు.

సీ. మురువుతో నావేలిముసుఁగు దీసినవేళఁ గొని
పెట్టు మందునో కుప్పసంబు. గంధ. ౧౩౧.

కొనిపోవు, కొంపోవు. స. క్రి. (కొని + పోవు) అపహరించు; తీసికొనిపోవు.

క. నాచిన్నిముద్దుఁగూఁతురు, నాచక్కనితల్లి వీ
థి నడయాడఁగ న,న్నిచు కొనిపోయె పాళ్వ
ము, రాచిలుకం గొంచుఁ బోవు క్రమమునఁ
దండ్రీ. రాజ. చ. ౨. ౩౧.

క. చంపినఁ జంపుము నన్నటు, గొంపోకుండినను జాలు కొసర కదయకన్, జంపిన నన్నొకటిన మతి, కొంపోయిన నెంద నెట్లగుదుకో యెఱుఁగన్. ప్రభా. ౩. ౧౪౩.

ఇట్లే: కొనిచను, కొంచుఁజను, కొంచేఁగు, కొంచుఁబోవు.

క. శౌరి యిచె పారిజాతము, గోరికఁ గొనిచనుచు మనలఁ గొనిపోఁడని లోఁ, గూరిన నెవ్వగఁ దక్కిన, భూరుహములు మధురసాశ్రుపూరము నించెన్. పారి. ౪. ౫౨.

చ. భామినితోడ నిట్లనియెఁ బద్మదళాక్షునిఁ గానఁ బోయెదన్, గోమలి బల్దరిద్రులము కొంచుఁ జనన్ మన యొద్ది వస్తు వా, స్వామికి నిష్టమైన యది సంగతియే చన రిక్తచేతులన్, భూమిపులొద్దకున్ సతులపొందులకున్ గురు లున్నచోటికిన్. కుచేల. ౧. ౧౦౩.

శా. ... వ్రాకుం గాంతాజనులం దగంగఁ బురికిం గొంచేఁగు టర్హం బగున్. భార. శల్య. ౨. ౨౧.

క... రాచిలుకం గొంచుఁబోవు... రాజ. చ. ౨. ౩౧.

కొనియాట. వి. (√కొనియాడు) కొనియాడుట.

(శ్లాఘనము)

ఉ. ... అత్యాదరవృత్తి మీరు విజయాశ ననుం గొనియాటఁ జేసి యాఁ, గాదన కియ్యకొంటి ... భార. ద్రో. ౧. ౭౩.

క. నకులసహదేవనయశా, స్త్రకళావేదిత్వమునకు జను లనురాగా, ధికులై మిమ్ముం గొనియా, టకు నాతఁడు మనసు గిప్పుడం జింతిల్లున్. భార. శాం. ౧. ౧౭.

(ఆచరించుట)

సీ. తలఁపంగ నాద్యమై తనరుధర్మమ యొప్పఁ గొనియాట నాస్తికగోష్ఠిఁ జనమి... గీ...ఇన్నియును శిష్టచరితంబు లిద్ధచరిత. భార. ఆర. ౫. ౪౪.

(కొలుచుట)

క. కడుఁ గ్రొత్తలు నీ విటు నను, బడుగుం బాటించి మిన్ను ప్రాఁకించెదు నీ, యడుగులఁ గొనియాటకుఁ బను, పడి నారము నీకు మమ్ముఁ బాడియె పొగడన్. హరి. ఉ. ౯. ౫౨.

కొనియాడు=కొండాడు. స. క్రి. (కొని+ఆడు.)

౧. మెచ్చు, పొగడు, స్తుతించు.

క. తనపలుకు లోక మెల్లను, గొనియాడఁగఁ దగిన లోకగురుఁడు... భార. ఆది. ౭. ౨౪౬.

చ. హరుఁ జెడనాడి వీరిఁ గొనియాడెదు పెద్దయు నీవు... కు. సం. ౨. ౧౬౬.

౨. గౌరవించు, ఆదరించు; పాటించు, లక్ష్యపెట్టు.

చ. ... నీగురువుఁ బొల్తి తగం గొనియాడు మెట్లు నె, ప్పినటుల భక్తిమై నడవు... భార. విరా. ౧. ౨౫౨.

సీ. కుంతీమహాదేవికోడండ్రలోపల నగ్గలంబుగఁ గొనియాడఁ బరఁగి. భార. విరా. ౨. ౨౧౬.

క. అనినఁ బితృదేవతలు మా, కును నీకును నరకగతి యగుం జుమ్మీ నీ, మనమున మావచనంబులు, కొనియాడక విడిచితేని కులజలధిశశీ. మార్క. ౭. ౧౯.

౩. భజించు, సేవించు, కొలుచు.

క. ... నీవు నివ్విధములజనములం, గొనియాడుము వారలు శో, భనము లొసంగుదు రఘంబుఁ బాపుదురు కృపన్. భార. అను. ౨. ౧౩౬.

సీ. స్వర్గకాములు పితృవర్గంబుఁ గొనియాడి యిహలోకసుఖలీల లెల్లఁ గాంచి. హరి. పూ. ౨. ౧౩౦.

౪. కాపాడు, రక్షించు, పోషించు.

గీ. ...అతనిపుత్త్రకులు దాని, నెంగిసులు పెట్టి కొనియాడ నెలమిఁ బెరిఁగి. భార. కర్ణ. ౨. ౫౪.

క. విను మగ్గోవిందుఁడు సఖుఁడును బంధుఁడుఁ గార్యకర్తుఁడునై నిన్నుం, గొనియాడుచుండ దురితం, బను పేరును గలదె నీకు ననఘచరిత్రా. భార. శాం. ౩. ౪౯.

క. విను భక్తియు వెలుపుఁ గలిగి, యనుజన్ముల పె

ద్దవాని నారాధింపన్, జనవర యతండు తమ్ము
లఁ,గొనియాడన్ సిరికిఁ బట్టగుదు రుజ్జ్వలులై.
భార. అను. ౪. ౧౩౨.

మూ: సర్వేషాం వృత్తిదాతా స్యాత్సచైతాన్ ప్రతిపాలయేత్, కనిష్ఠాస్తం నమస్యేరన్ సర్వే ఛందానువర్తినః. సం. భార. అను. ౧౬౨. ౧. ౪౦.రా. కిష్కి. ౨౧౬ షా. ౨౩ పం.

౫. అవలంబించు; ఆచరించు.

చ. ఇది శతవృద్ధ మాజనని యిప్పుడు మృత్యువుఁ
బొందె నిట్లు నే,యడుగు కులప్రయుక్త మ
గుచున్న సనాతనధర్మ మిత్తెఱం,గ దహనకర్మ
మొల్ల మది గానిదిగా మును నిశ్చయించి మా,
మొదలిటివా రొనర్చువిధముం గొనియాడితి
మేము నియ్యెడన్. భార. విరా. ౧. ౧౭౯.

క. విను రాజు లెట్టిధర్మము, గొనియాడుదు రట్ల
నడచు గుఱుకొని ధాత్రీ, జనము ... హరి. పూ.
౨. ౯౭.

క. అనిన నతఁ డిట్టిధర్మము, కొనియాడక వ్రతము
లొండు గోరి నడపఁ గాఁ,బని యేమి... భార.
శాం. ౬. ౫౦౪.

౬. తలపోయు.

క. విధివశమునవచ్చినకీ,షథములు గొనియాడి వ్రేఁ
గులై విప్రులభవాం, బుధి మునుఁగుదురు ...
భార. అను. ౧. ౯.

శ్లో. కోహ్యాత్మానం గురుం కుర్యాత్ ప్రాప్తవ్యే సతి చింతయన్, ప్లవంతే ధర్మలఘవో లోకేంభసి యథా ప్లవాః, మజ్జంతి పాపగురవః శస్త్రం స్కన్నమివోదకే. సం. భార. అను. ౧. ౨౨, ౨౩.

కొనివచ్చు. స. క్రి. (కొని + వచ్చు) తెచ్చు. (తీసికొనివచ్చు)

గీ. ...సాహిణి యొకండు, కర్తయెదుటికిఁ గొనివ
చ్చె గంధవాహా, బాంధవం బగు కోకమహోత్సెం
ధవంబు. మనుచ. ౪. ౨౮.

(పైఁడిచేఁప) సీ. తనసంతతికి మేఁతఁ గొనివచ్చు
రీతి దిక్కరిశరీరంబులగరుల వాను. దశా. ౧.
౨౭౯.

కొను. స. క్రి. (త. కొళ్.) ౧. గ్రహించు.

(క) పట్టుకొను.

తరళము...ఏను తీర్థము లీసము ద్రతటంబునన...
వీని నెన్నఁడు నాడనో,డుదుర సన్మను లిందుఁ
గోల్మాసడుల్ గొనున్ వడిఁ జొచ్చుదున్.భా
ర. ఆది. ౭. ౧౪౭.

సీ. గంధర్వకామినీకాముకవ్రాతంబు లాతాలఁ గొ
ని మోఁది లజ్జఁ గొండ్రు. హర. ౫. ౧౦.

ఉ. ముందల వట్టినట్లు తనముఖ్యతరాస్త్రము గొన్న
దేవకీ,నందనుఁ జూచి... పారి. ౫. ౩౭.

(చ) తీసికొను; తీసికొనిపోవు.

ఆ. ... అతివపిండుఁ, గరులఁ దురగములను నరదం
బులను గొని, యరుగుడెంచె ... భార. మూ.
౧౧౫.

క. చని సంప్రార్థించి యతనిఁ,గొని రుద్రునిఁ గాం
చి నీసఖుం డీతఁడు వ,చ్చినకార్యము కృపతో
డను,విను మని దండంబు తెఱఁగు వినిపించెఁ ద
గన్. భార. శాం. ౩. ౧౧౭.

(ట)-ధనాదులు-ప్రతిగ్రహించు; పరిగ్రహించు, స్వీకరించు.

గీ. కపిల యిచ్చినవానిన కాదు నిజము, కొన్నవా
నిని బుణ్యాత్ముఁడుగఁ జేయు. భార. అను.
౩. ౧౦౩.

క. విను మిచ్చెద నని యీమియుఁ, గొనియెద నని
పలికి ఒదపఁ గొనకునికియు న,త్యనృతంబులు
సత్యవ్రత,మునకుం దొలఁగంగ మనకు భూవర
తగునే. భార. శాం. ౪. ౧౫౦.

క. కాకేమి తన్నుఁ దిట్టెనె, కోకిల తన కేమి ధన
ము కొ కొమ్మనెనే,లోకము పగ యగుఁ బరు
సని, వాకునఁ జుట్టమగు మధురవాక్యములు
[illegible] ౨. ౭.

http://telugunthesis.com

క, శ్రే కందమూలఫలములు, కోకొం డని యొసఁగ నందికొని నమలి కపుల్ భా. రా. కిష్కిం. ౬౫౫.

(త) లోఁగొను, ఇముడ్చుకొను.

గీ....సముద్రంబులోన బుజ్జ, నైవఁ గొన్నంత గొనఁ గాక...భార. భీష్మ. ౨. ౨౭౨.

౨. అపహరించు; హరించు.

క. ఆమిష మని దానిం గొనఁ,గా మది సమకట్టి యొక్క ఖగ మాఖగముల్, వ్యోమమునఁ దాఁక...భార. ఆది. ౩. ౨౯.

గీ. ... బ్రాహ్మణధనంబు గొనుట ధర్మంబు గాదు, మనుజపతులకుఁ దగియొడిమానికంబు, గాన విడుచుట నీతిమార్గంబు గాదు. వరాహ. ౫. ౫.

క. ఉన్నఁ గని యప్పడఁతి యో,యన్న విడువు భుజగనాథు ననవుడు నతఁ డీ,పిన్నాతని ప్రాణంబులు, గొన్నది యిది దీనియసువుఁ గొని యొద ననియెన్. భార. అను. ౧. ౭.

౩. ఆధారముగాఁ జేసికొను; అనుసరించు.

గీ. ... ఎవ్వరిఁ గొని యతండు, కౌరవులమీఁద నెత్తి రాఁ గలుగువాఁడు. భార. ఉద్యో. ౨ ౧౬౯.

క. తమతమదేశంబులకై, మిముఁ గొని పాండవుల గెలుచు మెయికోలున భూ,రమణులు గొందఱు వచ్చిరి... భార. భీష్మ. ౧. ౩౧.

గీ. పురము వెడలి గోమతి యను పుణ్యతటిని,నడుముకొని చని యారాజనందనుండు, దీనియావల దసనోకో ద్విజకుమార,వరులయూ రని యడుగంగ వారు సేరి. మార్క. ౩. ౬౬.

౪. కావించు, చేయు.

క. వడి దొవఁ దిగుచుట దొడుగుట,వెడలం దెగ గొనుట శరము విడుచుట గానం,బడక విలు గుదునువడుటయు,నఁ దుగక రక్కసులు పడుటయును గానఁబడున్. భా. రా. అర. ౧. ౨౭౪. (తెగగొను=జ్యాకృష్టి చేయు.)

చ. ధనువుల విల్లు బాణములు-దారుణలీల సమర్థ బద్దెగల్,గొని నిగిడించ... భా. రా. అర. ౨ ౨౭౪.

౫. పొందు, ప్రాపించు. (ఇది పెక్కు పట్ల విశేష్యముల కనుప్రయుక్తమై ఈయర్థముతో శబ్దపల్లక్రియగా ఏర్పడుచున్నది. ఉదా: తెవులుగొను, భయముగొను, మఱులుకొను.)

గీ.కుసుమధనువున నెవ్వండు గొను విజయము.భాగ. ౧౦ ఉ. ౧౦.

ఉ. ... సురేశ్వరాదులం, బన్నములాడి నీమగని పక్షము పల్కఁడు గాక చేల నీ,కొన్న మరుజ్జగజ్జనులు గొందురె వ్రాత్యులఁ బూజ్యు లందురే. కు. సం. ౨. ౧౬౯.

క....ఈతటినిం,గనుఁగొనుపుణ్యుఁడు మిక్కిలి, కను గొను నెన్నుదుట నెన్నఁగాఁదర మగునే. దశా. ౧. ౧౨౩. పాండు. ౧. ౭౧.

౬. లక్ష్యముగాఁ జేయు, గుఱిగాఁ జేయు.

ద్వి. ... ఇంద్రజిత్తు, పసిఁడిపింజల నొప్పుబాణముల్దొడిగి, గోముఖుం డనువానిఁ గొని కాఁడ నేసె. రం. రా. ఉ. ౭౫ పా. ౧౭ పం.

౭. లక్ష్యపెట్టు, సరకుసేయు.

క. కొనరు బుధులమాట నాస్తికులు వినయనిధీ. భార. శాం. ౬. ౨౨౫.

చ. ... భుజశక్తి నెవ్వరిం,గొనక కరంగి రజ్జువలు కుల్ గడుఁ జెక్కులు వల్కు దప్ప నీ,వు ... భార.మహా.౪౪. భార.ద్రో. ౫.౩౨౭.నృసిం. ౪. ౨౧.

౮. వశపఱచుకొను, ఆక్రమించు, స్వాధీనపఱుచుకొను.

సీ.అభయంబు వేఁడిన నందఱఁ గృపఁ గాచి యేచి యీపెన్నెలయెల్లఁ దాన,కొని యధ్వరములు పెక్కొనరించి ... భార. శాం. ౧. ౨౩౭.

చ.బలిమిఁ దదీయు లప్పుడు సభామునిముఖ్యుల కటఁ బట్టి యా,తలఁ బడవైచుచుం దమతుఁ దా

http://telugothesis.com

మె యవారణఁ దత్తదాసనం,బులు గొని కూరుచుండిరి ... ప్రభా. ౧. ౮౨.

గీ. ఇందు ర మ్మన్నచోట ని ల్లెల్లఁ గొనుట. కువల. ౨. ౨౩.

౯. తాల్చు, ధరించు.

క. నలువదితొమ్మిది రూపం,బులు గొనియుం బుష్పగంధములు మోవఁగ లే, కలసియుఁ దమ్మిరలానుం,బలుమఱు యువజనము మేనిపలుచని చెమటల్. పాండు. ౧. ౧౮౫.

సీ. కొమ్ముకత్తులమెఱుంగులనెల్ల పావడల్ గొనునది మస్తేనుఁగులచయంబు. కువల. ౨. ౧౨౭.

౧౦. పూను.

క. విను మప్పులుకులు పాటిగఁ,గొని దుర్యోధనుని తోడఁ గొంటిని బగ...భార. కర్ణ. ౩. ౬౦.

ఆ. హితజనంబు లెదుర నీతని కడ రైనఁ, బ్రాణమిత్తు ననుచుఁ బ్రతినఁ గొంటి. జై. భా. ౮. ౯౦.

౧౧. కలియు, కూడు, చేరు.

సీ. కమలకాననమధ్యకలహంసవిభుభాతిఁ గూర్మి నెచ్చెలిపిండు గొని చెలఁగుచు. పాండు. ౨. ౩౧. కేయూర. ౪. ౧౬౫.

౧౨. తలఁచు, ఎంచు.

క. అది రవి గ్రుంకుటగాఁ గొని,మద మెసకం బెసఁగ నార్చి మనసైన్యంబుల్, వొదలె...భార. ద్రో. ౪. ౩౧౬.

ఆ. దనుజుఁ డనుము మనుట తప్పుగాఁ గొనకుమీ. రుక్మా. ౫. ౧౬.

క. కటకట మనవారిది దుర్ఘటముగఁ గొని యెంతె చింతఁ గావించెద రిప్పటి కింక నేమ మేమెం,తటిపగయును దీర్ప లేమె తమయాజ్ఞవసన్. ప్రభా. ౨. ౫౫.

౧౩. నెఱవేర్చు, సాధించు.

క. రాణింపఁ బల్కు తనపని, జాణై కొను ... ఆము. ౪. ౨౬౯.

ద్వి. పెనుపొందఁగా సామభేదదానములఁ,గొన రానికార్యంబు గొనకొన కేని,మఱిగదా దండంబు. రం. రా. యు. అర్గాపా. ౧ పం.

౧౪. తెచ్చుకొను, తెచ్చిపెట్టుకొను.

చ. కిలకిల నవ్వు మోవిపలుగెంటుల దీటుఁ గుచంబు లొరగా, వెలువడఁ బైఁటవేయు నెఱవింతగఁ గేరు మరుల్కొనంగ బెళుకులు గొనఁ జూచు లేనివగలుం గొని మాటికిఁ గుల్కు... హంస. ౧. ౨౧౭.

౧౫. చేరనిచ్చు.

వ. ... క్రేపులం గొననియావులం దొలఁగం గట్టి పిల్లు పెట్టియు మందులు సల్లియుం జాల దుఃఖపఱిచి చేఁ పెఱింగించువారును. హరి. పూ. ౫. ౧౪౨.

౧౬. (నృత్తాదులను) ప్రయోగించు.

క. మద్దెలసద్దున నీతని, నిద్దురమబ్బెల్లఁ బోవ నేర్పు మెఱయ నే,నిద్దముగ దేశిఁ గొనియెద,నొద్దికగా నుండుఁ డనుచు నొవరిచి సఖులన్. వాల్మీకి. ౩. ౧౨౨.

౧౭. భుజించు, తిను.

క. విను మధురాహారంబులు, గొనుటయుఁ జెక్కుంద్రు నిద్రగూరినయెడ మేల్కొనియునికియుఁ గార్యాలో,చనముఁ దెరువు నడచుటయును జన దొక్కనికిన్. భార. ఉద్యో. ౨. ౩౮.

క. తనుయాత్రకుఁగా నశనము, గొనుఁ బూర్ణముగాఁ గొనండు...భార. శాం. ౫. ౩౨౧.

౧౮. త్రాగు.

క. శ్రీపాదంబులు గడిగెను, శ్రీపాదోదకము గొనియె...హర. ౨. ౧౨౪.

క. ఎనుబదియేఁడులవార్ధక,మునఁ బ్రాప్తవశక్తి యుడిగిపో దాతనికిన్, దినియెడిది పెద్దమాంసము, గొనియెడియది కల్లు మనసు ప్రవ్వట్టుడుగున్. శివరా. ౪. ౧౫.

చ... అన్న మేమియుం, గుడువదు నీరముం గొనదు...భాగ. ౧౦ పూ. ౧౭౨౯.

౧౯. నెలకుఁదీసికొను, నిలుచు.

క. ఏ మన్మీఁద మనినఁ బృథివి, యో మనుజాధీశ కొనుట యొప్పెడు తెరు విం, దేమియును నెగ్గు లేదీ, భూమిసురులకోర్కి దీర్చి పుచ్చుము ప్రీతిన్. భార. అశ్వ. ౪. ౧౯౫.

సీ... అమ్మీఁద నూఱుగోవుల కివ్వరేఁ గొనుఁడు... హరి. పూ. ౨. ౪౦.

౨౦. ఖండించు, నఱకు.

చ... ఎక్కుడు నెన రాహుమస్తకముఁ గొన్నసుదర్శనదేవుఁ గొల్చెదన్. ఆము. ౧. ౯.

౨౧. కొట్టు, వ్రేయు.

సీ. కొనె మాఱెఁ జదిపె నాఁగను గొట్టె నని తోఁచు...ఆం. భా. ౩. ౧౩౨.

మ ...భీమపార్థులును గోకొమ్మంచు నొక్కుమ్మడిన్, గనియన్ ... భార. భీష్మ. ౩. ౩౧౯. మార్క. ౧. ౧౩౫.

౨౨. నాటు, కాఁడు.

చ. ఒకబలుకూ పురంబు గొని యుబ్బిచసం గరమర్గి యేయుఁడున్. భార. ద్రో. ౫. ౧౭౩.

చ. హలధరుఁ డేకలవ్యహృదయంబు గొనన్ ఘనశక్తి వైచినన్. ఉ. హరి. ౩. ౧౦౬.

ద్వి. చరతేర నొకకొయ్య యరకాలు గొన్నఁ, జారచుర నరములు స్రుక్కఁ దివుచుడు. పండితా. పురా. ౧౩౨. పొ.

అ. క్రి. ౧. నెలకొను, ఉండు.

చ. మనమునఁ గొన్న నెవ్వగలు మాన్పి ఘటింతురు కావ్యసమ్మదం, బనఘకథాముఖంబున హితాహితబోధ మొనర్తు రింపుగాఁ, గనుఁగొనుకంటె నద్భుతముగా నెఱిఁగింతు రతీంద్రియార్థముల్, ఘనమతు లెల్లవారికి నకారణమిత్రులు గారె సత్కవుల్. కవిక. పీఠి. ౮.

౨. పనికివచ్చు, చెల్లు, సాగు.

ఆ. కుటిలబుద్ధు లిచటఁ గొనవు నెట్టన ఘన, దోర్బలంబు మెఱసి తోడర ఫలయు, సతఁడు గాఁడివమున నడ్డపాళులు వైవఁ, డుఱుల నంపవాన గురియఁ గాని. భార. విరా. ౪. ౧౯౭.

మ. అనినం గ్రోధకషాయితాత్ముఁడయి మిథ్యాజల్ప నివాఁడుముల్, గొన నిచ్చె నని మండలీకృతరణలోకదండనిర్ముక్తశస్త్రనికాయంబుల నేసలన్ గడపి... జై. భా. ౫. ౧౦.

౩. అతిశయించు, విజృంభించు; వ్యాపించు.

సీ. పరితాపశిఖిశిఖ లదరికొని వనములోఁ గార్చిచ్చులై కొని కాలుచుండు. కు.సం. ౫. ౬౫౧.

చ. గనగన నెల్ల ప్రొద్దుఁ గొని క్రాలెడు వేఁడిమిఁ బేర్చుభర్త మే, నెనయను దగ్గఱన్ సయిఁప కింతయు భీతి నొదుంగుచున్ ... హరి. పూ. ౧. ౧౬౭.

౪. ఆగు, ఏర్పడు.

ద్వి. గుంపులుగుంపులుగొని తన్ను దూఱ, సాంపేది రామునిసుద్ది చెప్పచును. రం. రా. అయో. ౧౨౧పొ. ౨౯పం. (గుంపులుగుంపులుగొను= గుంపులుగుంపులుగా ఏర్పడు.)

౫. ఇది సకర్మకక్రియలకు ఆత్మనేపదార్థమునందును అకర్మకక్రియలకు స్వార్థమందును అనుప్రయుక్తమగును.

ఉదా: చంపికొను, కొట్టుకొను, దాఁగుకొను, పండుకొను, మొ.

చంపికొను:-

చ. ... భీష్ముని నెసకొల్పి సేనలకు ముఖ్యుఁడ వీవని యుబ్బఁజేసి యీసునఁ దలపెట్టి చంపికొనఁ జూచె సుయోధనుఁ డింత నేమగున్. భార. ఉద్యో. ౪. ౨౦౭.

రవులుకొను:-

సీ. ...అవుల నాసాట్లున్నరు రవులు కొనియె. ఆము. ౧. ౩౬.

(కోన్, కోఁగన్, కోఁగాన్, కొంచు, కొన్న, కోక, కోని, కొందుకు, కొంద్రు, కొందురు, కొంద్రు, కొమ్ము, కో, కోకొమ్ము, కోవయ్య మొదలగు

http://telugu...esis.com

విశేషరూపములు వ్యాకరణములనుబట్టియు ప్రయోగములనుబట్టియు గ్రహింపవలయును. కొన్ని ప్రయోగము లీక్రింద ఈయఁబడినవి.

చూచికొండము=చూచికొందము.

ఆ. ... చూచి,కొండ మెల్లపనియు రండు వేగ. భార. మౌ. ౧౭౩.

కొండ్రు=కొందురు.

సీ. ... మీలయట్టుల బలవంతు లల్పులఁ దమకు నాహారములుగఁ.గీ.గొండ్రు భూపతి లేకున్న మండ్రె జనము,లు...భార.శాం. ౨. ౨౫౫.

కొండు=కొనుఁడు.

ఉ. కొండని వేడ్కతోఁ బసిఁడికొండ ధనార్థుల కెల్లఁ బంచి యీ,కుండుట...నైష. ౧.౫౧.

కొంద్రు=కొనుదురు.

శా. స్వామిద్రోహము వాపికొంద్ర చట... కాశీ. ౬. ౩౭.

చవిగొను=౧. రుచిచూచు, ఆస్వాదించు.

సీ.ఏమి దాఁ జవిగొన్న హృదయేశు కెమ్మోవి దోఁచక యది మున్న దోఁపకుండె. కళా. ౬. ౨౧౮.

౨. తిను; అనుభవించు.

మ. వివిధాజ్యాహుతిధూపదీపములు నైవేద్యంబు నీయగ్ని మున్,జవిగొన్ బిమ్మట భుక్తిముక్తులు నవశ్యప్రీతిగా నెవ్వఁడున్,జవిగొండ్రం బురుహాసనాచ్యుతమహేశానాదిబృందారక, ప్రవరుల్...కాశీ. ౩. ౨౦౬.

తెవులుగొను, తెవుళులుగొను=రుగ్ణమగు, వ్యాధిగ్రస్తమగు. భార. ఆది. ౫. ౫౩, అను.౫.౨౧౮.

భయముగొను=భయపడు. భార. అర. ౨.౭౮.

భుక్తిగొను=భుజించు. కాశీ. ౨. ౭౫.

జ: కొంటు,కొండాట^1,కొండాడు^{1},కొనితెచ్చు, కొనిపించు, కొనిపెట్టు, కొనిపోవు,కొనియాడు,కొనివచ్చు, కొనుగోలు^{1},కొనుబడి, కొనుమొదలు, కొలువు^{4}, కో^{2}, మొ.

కొనుగోలు^{1}. వి. (√కొను) కొనుట, క్రయము. (శ. ర.)

కొనుగోలు^{2}. వి. నాట్యయోగ్యతద్ధిత్తాదిశబ్దోచ్చారణము.

మ. ఏకతాళంబున వీరమర్దళరవం బేకంబుగా నట్టువుల్,ధికతోంతత్తకఝుంకుఝుంకుకిణతోంధిత్తాంకియల్లోధకు,ద్ధికుకే త్తైయ్యధిమికుక్తకుక్కధిగుతాంధిత్తాత్తతాళంబులన్, గకుబంతంబులు మాఱుపల్కకొనుగోల్గన్పట్ట నప్పట్టునన్. ప్రబంధ. ౯౮.

కొనుజో=కొఱుజో. వి. పిడుఁజు, పసులదేహమందు చేరి రక్తము పీల్చెడిజంతువిశేషము.

సీ.ఎరువు తిప్పలుగొని యెల్లమందలు గొనుజెక్కమేపులచోటు ద్రొక్కఁబడియె. హరి. పూ. ౬. ౫ (శ. ర. ప్రాఁత ప్రతిపా-కొనుజెక్క=కొనుజాలుపట్టి.)

కొనుబడి. వి. (√కొను) కొనుగోలు, క్రయము. (శ. ర.)

కొనుమొదలు. వి. (√కొను) క్రయధనము,కొనుటకిచ్చినసొమ్ము. (శ.ర, బ్రౌ.)

కొన్నాళ్లు. వి. బ. (కొన్ని+నాళ్లు) కొన్ని నాళ్లు, కొన్నిదినములు, కొంతకాలము.

గీ. మున్ను కొన్నాళ్లు పలుగాకిమూఁకలోనఁ, గలసి మెలఁగిన తెఱఁ గెల్లఁ గానిపింపఁ,జేడియలమీఁద గ్రుడ్లిడిసేయ రాకు,కోయిలా యింక నీయిల్లు గూలిపోను. నీలా. ౩. ౨౫.వసు. ౧. ౧౨౩.

కొన్ని=కొని. స. ఔ. (చూ. కొంచెము-'కొంత' శబ్దమునకు అమదర్థకబహువచనరూపము) కతిపయార్థము.

http://telugothesis.com

సీ. బాగాలు వేసనొక్క పద్మాక్షి యొసఁగిన వెగ్గలం బని కొన్ని వెడల నుమిసి. మనుచ. ౩. ౭౭.

ఉ. కొన్నిటిఁ బార్శ్వముల్ నలియఁ గొన్నిటి వీపులు పిండిపిండిగా,నన్నిటి భీముఁ డుద్భటగదాహతి నేనికవేఁటలాడఁగన్. భార.భీష్మ. ౨. ౨౧౧. (ప్రాఁతప్రతులపాఠము.)

ద్వి. ... మఱికొన్ని వేల్పులు...బస.పు.౪.౩౧౩. (ఇట మహన్మహాత్యర్థకముగా నుపయోగింపఁబడినది.)

కొపురు. వి. (సం. గోపురమ్.) ౧. శిఖరము.

క. దాఁటుటయుఁ గొండకొపురులు, బీఁటలువాఱెం గడిందిభీతున జేజే,దాఁటు పడంకం బాఱెను,గాటపుఁబయ్యెరల మొగులు గడలకుఁ బాఱెన్. అచ్చ. రా. కిష్కిం ౧౦౨.

౨. ఉన్నతి.

ఆ. ... గొనబుఁగొను,గొంచెతనముఁ బిఱుఁదుఁ గొపురును బొక్కిలి,లోఁతు సన్న నెనగలుగుట యరిది. అచ్చ.రా.అర.౨౩. (శ.ర.పా)

కొపెర=కొప్పెర. వి. పెద్దమూతి గలపాత్రము.

సీ. సారాయికొపెరగంజాపొడుల్ దిమ్మంమహారిణితోఁ గడు నెగ్గులాడి రనుచు.కువల.౧. ౪౧.

కొప్పరము=కొప్రము. వి. ౧. శిఖరము, అగ్రము. (శ. ర.) ౨. మూఁపు.

గీ. కొప్పరము మూఁపటంచన నొప్పు నంస,ము ... ఆంభా. ౨. ౧౩౮.

క. అప్పుడు భయవిస్మయములు, ముప్పిరిగొన నశ్వశిరుఁడు ముందటఁ బైపై,నుప్పరము లెగయుగరుడుని,కొప్పరమున నున్నకపటగోవిందునకున్. వరాహ. ౧. ౧౪౨. ఉ. హరి. ౭. ౧౦౯.

విశ. విజృంభితము, ముమ్మరము.

ఉ. ... రోగముల్,కొప్పర మైనచో...దా.శ. ౧౭.

జ: కొప్పరించు, కొప్పరింత.

కొప్పరించు. అ. క్రి.(√కొప్పరము) ౧. విజృంభించు; అతిశయించు.

వ. ...అడిదంబులు జళిపించిన ఝణఝణఝంకారంబులుం దదీయపరస్పరఘర్షణక్రేంకారంబులుం ఉహుహుంకారంబులును ముప్పిరిగొనం గొప్పరించియు... అదలించియుం గదలించియుఁ బోరునవసరంబున... అవ్వీరద్వయంబుం గనుంగొని...ఉ. హరి. ౪. ౨౫౭.

వ. రేవెలుంగురాచిప్పలం గప్పురంపుఁగుప్పెలం గొప్పరించినసరసమఘసంబులు నించి ... పారి. ౨. ౫౨.

౨. (కోపాదులచే) రోమాంచము కలది యగు.

సీ. కొప్పరించఁగ మింటఁ గ్రొవ్వాఁడి రోమముల్ చొచ్చి వచ్చినతోలు ల్బుక్కగుంపు. చంద్రా. ౧. ౮౫.

సీ. గాలి సోఁకిననైనఁ గనలి మైఁగొప్పరించి తటాన నట బయల్ సెలసికొనుచు. చంద్రా. ౨. ౯౨. ఉ. రా. ౮. ౪౧౩.

౩. పండ్లిగిలించు. (బ్రౌ)

ద్వి. కొప్పరింపుమఁ బండుకోఁతి యై యుండె. అభిమన్యుచరిత్ర. ౧౮౪.

స. క్రి. నిండుగాఁ బోయు.

సీ. దైవతైర్థికులు మందాకినీతోయముల్ గొప్పరించిన గాజుకుప్పె లనఁగ...గీ...కనుపట్టెఁ దారకాసముదయంబు. విప్ర. ౩. ౨౯.

కొప్పరింత. వి. (√ కొప్పరించు) అతిశయము; విజృంభణము. (శ. ర.)

కొప్పు¹. వి. (త. కొప్పు.) ౧. స్త్రీధమ్మిల్లము,కబరి, వేనలి.

ఉ....మోమునకు, న్వల పలరారఁ గ్రొమ్మొగులువ

న్నియఁ గేరును గొప్పుతీ రహి,చిలుకలకొల్కి సౌరు నెత్తిఁ జెప్పఁగ నల్వకున్నైనఁ దీరదే. నీలా. ౨. ౧౯. దశా. ౬. ౩౪.

౨. మగవానిసిగ, జుట్టుముడి.

ఉ. అగ్ని దాహభీతి నంగారపర్ణుండు,బమ్మరిల్లి నేలఁ బడిన వానిఁ, గొప్పు వట్టి యీడ్చుకొని వచ్చె ధర్మజా, కడకు నింద్రసుతుఁడు కడిమి మెఱసి. భార. ఆది. ౭. ౪౪.

౩. ఇంటికప్పుయొక్కయూర్ధ్వభాగము; ఉన్నతస్థానము.

గీ. చని యధిశ్రయణిని వహ్నిసంగ్రహించి,యింటినడికొప్పు తగిలించి యెఱుఁగనట్లు, ముంగిటికిఁ బోయి... శుక. ౩. ౩౧౪.

క. లలిఁ గొప్పెక్కించితి మధు,పుల శుకుల నడుగుపఱచితి పుష్పాస్త్రా మా,లలకును మంచంబులు బాఁ,పలకును బీఁట లనుమాట బళి నిజమయ్యెన్. చంద్రా. ౫. ౯౧.

౪. (వింటి) కొన, గనయము, కోపు.

చ. తెగువ మనోభవుండు తియతియ్యనిసింగిణివింటికొప్పునన్, దగిలిచె దత్తువాటిపనితాచి కుసుంబులఁ బోలుశింజినిన్. భీమ. ౫. ౯౫.

సీ. కబరియు శిఖయును గాత్మకాగ్రంబును గొప్పని పల్కఁగా నొప్పు[illegible]ండు. ఆం. భా. ౩. ౬౧.

జ: కొప్పుగొలుసులు, కొప్పువల.

కొప్పు². వి. నాట్యవిశేషము, కోపు.

గీ. పెక్కువగజక్కిణీ కొప్పు ద్రొక్కి నొక్క, చక్కనిమిటారి వరపతు లొసక్కి చూడ. దశా. ౭. ౧. ౨౯౭. (‘కోపు’ అనియును చదువవచ్చును.)

కొప్పుగొలుసులు. వి. బ. (√ కొప్పు¹) కొప్పునకు నుభయపార్శ్వములయందు పెట్టుకొనుగొలుసులు, ఆభరణవిశేషము. (వా)

కొప్పువల. వి. (కొప్పు¹ + వల) వాలపాశ్యావిశేషము. (‘తలవెండ్రుకలను బంధించునట్టిముత్యాలసరము’ బ్రౌ.)

సీ.... తవరును వాలపాశ్యావిశేషములు నూసకతురాయి, ముత్యాలకుచ్చు కొప్పువల పాపటబొట్టు జిలిబిలి జల్లియుఁ జేరుచుక్క, యనఁగ... ఆం. భా. ౨. ౧౪౭.

గీ. చెవులపూవులు బవిరలు చేరుచుక్క, కొప్పువలయును సవరించి కొప్పు పిఱు,భూషణములకుఁ దా నొకభూషణ మయి, పడఁతి యప్పు డొప్పెఁ గన్నులపండు వగుచు. కళా. ౭. ౬౬.

గీ. బవిరలును గొప్పువలయును బసఁడి యొర్తు, దిద్ద.. యయా. ౪. ౯౯.

కొప్పెర=కొప్పెఱ. వి (సం. కర్పరః.) ౧. కటాహము, కాఁగు; వెడల్పుమూతి గలచిన్నపాత్రము.

గీ. ఇట్టిసేవలతో నమ్మహీశ్వరుండు, వెడలుచును శంఖలిఖితు లనెడిపురోహితుల నియోగించి రానివారలను వైవఁ,దరసి కాఁగినచమురుఁ గొప్పెరలలోన. జై. భా. ౮. ౧౧౦.

సీ. ధనముకొప్పెరఁ దండఁ బెనుభూత మున్నట్లు గంగదరిని మొసలి గాచినట్లు. వైజ. ౩. ౧౨౫.

గీ. పసిఁడికొప్పెర లాతంబు పచ్చకోల, జోగపట్టియు కకపాల జోలెనంచి, కలికికాటుక గీర్బొట్టు పలుఁగుపేరు, జాతి గాఁ బాల్చి వెఱ మించజంగ మగుచు. హంస. ౫. ౮౦.

౨. తలపుర్రె.

క. అప్పుడు విడువక ప్రేసెం, గుప్పున నడునెత్తి పగులఁ గొట్టఁగ వెడలెం, గొప్పెర నెత్తుఱు భీమున, కప్పాండవలోచనముల నశ్రులు గాఱన్. దశా. ౯. ౧౫౭.

కొప్రము=కొప్పరము. వి. శిఖరము.

ఉ. పున్నమచందురుం దెగడుపొంకపుమోముల రాచకన్నియల్, గ్రొన్నలతాలమేలివనికొప్రపుమేడల నాటలాడ... నీలా. ౧. ౨౯.

కొబ్బెర=కొబ్బర. వి. ౧. నారికేళము.

ఉదా: కొబ్బెరకాయ, కొబ్బెరపండు.

సీ. కోఁతి కొబ్బెరకాయ కొన నెక్కి పడఁద్రో
యు దానిజలంబులు ద్రావఁగలదె. రామలిం. ౧౭.

ఉ. మ్రొక్కు లొసర్తు...చక్కెర కొబ్బెరపండు
లుండ్రముల్, మెక్కెడుపాఁపజందెముల మే
టికి...నీలా. ౧. ౭.

౨. కొబ్బెరకాయలోనిభోజ్యపదార్థము, పేశము.

గీ. చాఱపప్పును గసగసాల్ జాజికాయ, సెనగ
లనుములు పత్రియు మునగపువ్వు, కొబ్బెర
యు మందపాలతోఁ గూర్చి త్రావి, యుబ్బుద
బ్బరకాఁడు నీ కబ్బు టగునె. ప్రబంధ. ౬౪౧.

సీ. ... కొబ్బెరనఁ గొబ్బెర యటం చనఁగఁ ద
త్పేశ మెసఁగు...ఆం. భా. ౨. ౭౮.

క. తరణిదళరసమునను గొబ్బెర నింపక్ రాచి
రాచి పెట్టిన డళవా,సరములకు మస్తకీటక,
మురలి సుకేశములు మొలచు మొదలిటనిచు
తిక్. చికి. (చి. ని.)

జ: కొబ్బెరపూవు, కొబ్బెరయుండ.

కొబ్బెరపూవు. వి.(√కొబ్బెర) మొక్క మొలచిన కొబ్బెరకాయలో ఉండవలె నుండు మెత్తనిపదార్థము. (బ్రౌ)

కొబ్బెరయుండ. వి. (√కొబ్బెర.) భక్ష్యవిశేషము, మూంపము. (శ. ర.)

కొమ¹=కొమ్మ¹. వి. శాఖ. (శ. ర.)

కొమ²=కొమ్మ².

(ఆఁడుది, స్త్రీ.)

క. కమలముల నుజ్జగించుం, గుముదంబుల బుజ్జగిం
చుఁ గొమమాపులు పున్నమచందమామవె
లుఁగుల, కొమరంతయుఁ బణికి పుచ్చుకొనఁ
బోలుఁ జామీ. విజ. వి. ౧.

క. కొమ నామము మీఱఁ బైకొని, సుమనారాచం
బు లేసి స్రుక్కించకు... మదకీరగమన లంబ
రదమనా. రసిక. ౪. ౧౬౬.

కొమరసామి. వి. (చి.ని,శ.ర-సం.కుమారస్వామి) కుమారస్వామి.

లయగ్రాహి. హైమవతిపట్టి నఖిలామరశరణ్యు
నతకామితకరుక్ గొమరసామి భజియిం
చెక్. కాశీ. ౪. ౩౦౨.

సీ. కొక్కొరోకో యని కొమరసామిరథంబు కం
ఠంబు సాఁచి క్రేంకార మిచ్చె. భీమ. ౨. ౨౮.

సీ. ... అల్లదె కొమరసామయ్యనగరు. క్రీడా.
౧౪౯. ('కొమరుసామయ్య' ముద్రి.)

కొమరాలు. వి.జా. (కొమరు+ఆలు) ౧.యువతి, జవరాలు; స్త్రీ.

సీ.కొమరాలిసిబ్బెంపుగుబ్బపొందమ్మిమొగ్గలు చే
రెదకుఁ జేర్పఁ గలిగెనేని. పె. శకుం. ౨. ౯౭.

గీ. ... మిత్రమోహార్తిఖిన్న, తమ్మికొమరాలు వ
క్త్రనేత్రములు మోడ్చె. వేం. పంచ. ౪.
౨౩౪.

౨. సుందరి, అందము గలస్త్రీ.

ఆ. చాల ముద్దరాలు జవరాలు కొమరాలు. భాగ.
౯. ౭౨.

క. అలవు బాలవు గముఁ గొమ, రాలవు గోమలివి
ముద్దరాలవు...కు. సం. ౬. ౬౭౨.

కొమరిత=కొమారి,కొమారిత, కొమార్త. వి. (సం.కుమారీ. త. కుమరి)కూఁతురు, దుహిత.

గీ...అతనునారాచమైన, రాచకొమరితఁ బాం
చాలిఁ జూచునపుడు. పాంచా. ౨. ౩౧.

కొమరు¹. వి. (సం. కూబరః. త.కొమ్మై.) ౧.మనో స్పదము.

ఆ. సోయగంబు సొబగు జోక మొర్వు కొమరు, చెలువు తీరు సొగసు పొలుపు చెన్ను, చక్కఁదన మనంగ సౌందర్య మొప్పను...ఆం. భా. ౩. ౪౧.

సీ. వదనంబుకొమరు భావనఁజేసి వేఱుగా నుదుటి పెం పలకలఁ బొదువఁబడఁగ. భార. విరా. ౧. ౨౭. ఉ. రా. ౧. ౨౧౦.

౨. విధము.

క. కరితురగసమితి గాఁడ్కొని, కురువీరుల మొనలు మొగులుకొమరునఁ గవియన్. భార. విరా. ౪. ౨౬౦.

ద్వి. రెండుహస్తము లెత్తి రెక్కలతోడి, కొండ తివ్వన వచ్చుకొమరు దీపింప. రం. రా. బాల. ౨౬ పా. ౯ పం.

విశే. ౧. మనోహరము, మనోజ్ఞము, చక్కనిది.

క...హయరత్నము త,ద్వ్యమలోదధితీరంబునఁ, గొమరుగ నీకతమ యిచ్చఁ గ్రుమ్మరుచున్నన్. భార. ఆది. ౨. ౨౬.

గీ. చిఱుచెమటఁ బేర్చువింత క్రొమ్మెఱుఁగుతోడఁ, గొమరుమే నొప్ప...కళా. ౪. ౯౬.

౨. (సం. కుమారః) పడుచువాఁడు; పడుచుది.

గీ. పాటితూముగ రసము దైవాఱఁ గొలిచి, కొమరుజంగమునకు నిచ్చెఁ గోర్కి తీఱ. హర. ౧. ౨౩.

లయగ్రాహి. లేనికొమరుందనము లేని చెలువంబును...కళా. ౪.౪౯. (కొమరుందనము=యౌవనము.)

కొమరుమిగులు=అందగించు, ఒప్పు, చెన్నొందు.

సీ. చందురునుఁ గాంతికం దెచ్చి కూర్చి బాగునకుఁ దెచ్చినయట్లు గొమరుమిగిలి. భార. విరా. ౨. ౫౨.

సీ. రమణీయమౌక్తికరత్నహారంబులు పదకుంభములమీఁదఁ గొమరుమిగులు. విక్ర. ౧. ౯.

కొమరారు=కొమరుమిగులు.

(సూర్యోదయవర్ణనము) సీ. చక్రవాకద్వయసంతతి యొఱకలకొమరారు కెంజాయఁ గ్రొత్తఁ జేసి. భార. ఉద్యో. ౨. ౧౧౪.

సీ. కొండంతకల్మిచేఁ గొమరారియుండియు నుదవాసమున నుండె నువిదకుచము,లు...చంద్రా. ౨. ౧౨౩.

కొమరొందు=కొమరుమిగులు.

క. కొమరుం బ్రాయము మిక్కిలి, కొమరొందెను దినముఁ గ్రొత్తక్రొత్తగ నెలమిన్. కళా. ౪. ౪౬.

సీ. సర్వపర్వతకులసార్వభౌముం డనఁ గొమరొందుపడమటికొండదండ. విక్ర. ౨. ౧౦౨.

జ: కొమరుఁదనము, కొమరుఁబ్రాయము.

కొమరు^{2}. వి. (చూ. కొమరేఖ-సం. కుమారః.) కుమారస్వామి.

క. కొమరు సామన సేనాని కొమరుమిగులు ... ఆం. సం. దేవ. ౧౩. సాం. ని. దేవ. ౬.

కొమరుఁడు^{1}=కొమారుఁడు. (సం. కుమారః. ప్రా. కుమారో.) ౧. పుత్త్రుఁడు, కొడుకు.

సీ. ... కన్నకొడుకు కొమారుఁడు కొమరుఁ డనఁగఁ బుత్త్రాభిధానంబు...ఆం. భా. ౨. ౧౧౧.

ద్వి. అమలకీర్తులఁ బుణ్యుఁ డగువిభాండకుని, కొమరుండ ఋశ్యశృంగుండు నా పేరు. రం. రా. బాల. ౧౨ పా. ౨౪ పం.

౨. పురుషుఁడు, మగవాఁడు.

ఉ. కొండొకసేపు నిల్చి చనుకోరిక రాకొమరుండు...విక్ర. ౩. ౬౭.

౩. కొమారవయస్సువాఁడు, యౌవనమునకు పూర్వవయస్సువాఁడు. ఆం. భా. ౨. ౧౧౭.

కొమరుఁడు^{2}. వి. (సం. కుమారః) కుమారస్వామి.

క. కొమరుఁడు సామి కొంచముల గొట్టినజాణ,

డు...బారకో,క్లమరినవాఁడు వా నగు గుహా ఖ్యలు...ఆం. భా. ౧. ౪౪.

కొమరుఁదనము. వి. (√కొమరు^{1}) యౌవనము.
లయగ్రాహి ... తోఁచుక, లేనికొమరుండనము లేనిచెలువంబు...కళా. ౪. ౪౯.

కొమరుఁబాయము. వి. (కొమరు+పాయము.) యౌవనము, పడుచుఁదనము.
వ. ... గాటంపుమరువాటలకుం దివురుకొమరుఁ బాయంపుండుటారికత్తియలును...నీలా. ౩. ౧౦.
ఇట్లు: కొమరువాఁడు, కొమరుఁబ్రాయము.
మ. ...కొమరువాఁడే చెల్లె మా హైఖరుల్. కకు. ౪. ౨౬.
క. ... కొమరుంబ్రాయము మిక్కిలి, గొమరొం దెడు...కళా. ౪. ౪౬.

కొమరులు. వి. బ. మేలుదూలముమీఁదిగుజ్జులు. (శ. ర, బ్రౌ-కొమరలు అని వాడుక.)

కొమరేఱు. వి. దే. (√కొమరు^{2}.) పిఠికాపురసమీపమునందు కుమారారామగ్రామమున నుండుదివ్యవాహిని, స్వామిపుష్కరిణి.
సీ. కొమరేటికల్యాణకమలషండంబుల సౌరభ్య భారంబు సంతరించి. భీమ. ౨. ౬౨, ౬౩.

కొమారి=కొమరిత.

(స్త్రీ)

గీ. ఆకొమిరెప్రాయపుమిటారిరాకొమారి,యడుగులను వ్రాలి ... చంద్రా. ౪. ౧౯౧.

కొమారిత=కొమరిత.

(పుత్రిక, కూఁతురు.)

క. చెలువంబు గలకొమారిత,గలిగినయందులకు ఫలము గాదే విభవో,జ్జ్వలమతిబలధృతిలీలా, కలితుఁడ వగునీకు నొసఁగఁ గాంచుట లనఁ గన్. సమీర. ౨. ౫౩.
ఉ. ... బోటి వచ్చె యా,పల్లవపాణి నిన్బిలువఁ బంపిరి వన్నిట రాజాగారనం,బల్లకి యొక్కయాదొరకొమారిత...పాంచా. ౨. ౧౦.

కొమారుఁడు. వి. (బ. కొమారులు, కొమార్లు) ౧. కుమారుఁడు, పుత్రుఁడు.
సీ....కన్నకొడుకు కొమారుఁడు కొమరుఁ డనఁ గఁ, బుత్త్రాభిధానంబు... ఆం. భా. ౨. ౧౧౧.
మ ...తల్లిదండ్రుల్ మనం,బు విరాజిల్లఁగఁ గూడఁబెట్టినధనంబుల్ లోకమందుఁ గొమా,ర్లు విగా కెవ్వరి పమ్మ...సారంగ. ౨. ౧౫.
౨. పురుషుఁడు, మగవాఁడు.
గీ. కన్య దనకంటె కింపైనధన్యు నొకనిఁ, గోరికొనుఁ గాక రాచకొమారులందు. భోజనుతా. ౨. ౫౨. కళా. ౩. ౧౩౦.

కొమార్త=కొమరిత.

(కన్య)

చ. చెలువలచెంతకుం జనియె సిగ్గుల పెండ్లికొమార్తయుంబలెన్. కువల. ౨. ౨౭.

కొమిరె. వి. (సం. కుమారీ) ౧. కౌమారవయస్సున నున్నస్త్రీ, యౌవనమునకుఁ బూర్వవయస్సున నున్నస్త్రీ. ఆం. భా. ౨. ౧౦౬.
౨. యువతి, యౌవనము గలస్త్రీ.
క. అమరావతిఁ గలవేలుపుఁ,గొమిరెలలో నెల్ల రూపగుణశీలములం, గొమరారుదు...విక్ర. ౨. ౨౪౫.
ఉ. కొమిరెలు నీకు లేరె పది కోటులు పత్తురు కోరితేని...ఉ. రా. ౪. ౨౧౦.
౩. కూఁతురు, పుత్త్రిక.
చ. కొమిరె మనోవ్యథం బొగుల గ్రుచ్చి కవుంగిటఁ జేర్చె తల్లి...వసు. ౩. ౧౦౫.
౪. స్త్రీ.
గీ. మాను మీమోహ మని తెల్పి మానవేంద్రు, చిత్త మొగ్గించి యొకమాటఁజేసి రాచ,కొ

మిరె నిదురించుతఱి మందసమున నుంచి, వీడు వెడలించుకొని తెచ్చువేళ నెదుట. శుక. ౧. ౩౭౫.

విణ. యౌవనముగలది. (స్త్రీ)

వ... కొమిరెహరిణలోచనలచలితకంకణసంకుల క్రేంకారంబు లానవామోదమేదురాళిఝుంకారంబులబింకంబు లడంప... ఆము. ౪.౩౫.

కొమ్మ¹=కొమ¹. వి.(త.కొంబు, కొంబర్.) ౧.శాఖ.

సీ. అభ్రంకషాభోగ మగుమఱ్ఱికొమ్మను గట్టినవ్రేలెడునుట్టి యెక్కి. విక్ర. ౨. ౪౪.

మ. హరిశౌర్యుం డగురామభూవిభునితీవ్రాటోపవద్వాహినీ, శరవేగంబున నాత్మమూలబలముల్లాఖాన్ దళాడంబరం, బరుగం గొమ్మలు వోవ లాపతి నిజామూదుల్ వజీరు ల్భజిం, తురు నమ్రత్వముఁ గానలో ముసలిమాను ల్గావితర్కింపఁగన్. పసు. ౧. ౯౫. ('పుత్రపౌత్రాదులు' అని ధ్వని.)

౨. (కోట గోపురము మున్నగువాని) శిఖరము, శృంగము.

సీ. చీలలు చెదరి బచ్చెన చిట్లి వానలఁ గూలు కొమ్మలతోడిగోపురములు. చంద్ర. ౩. ౪౮.

సీ. శ్రీకలితానూనచిత్రరేఖాయుక్తి కొమ్మలందును గోటకొమ్మలందు. విక్ర. ౬. ౧౩౩.

లయగ్రాహి. అన్నగముపై జరఠపన్నగపతిస్ఫటలన న్నెగసి కోటతుదల న్నెగడుకొమ్మల్. మనుచ. ౫. ౩౦.

జ: కొమ్మత్రిమ్మరి, కొమ్మదాసరి, కొమ్మమెకము, కొమ్మలువోవు.

కొమ్మ²=కొమ². వి. ఆఁడుది, స్త్రీ; భార్య.

క. ఆమ్మేటివిద్య నాచే, నిమ్ముగ నంతయు నెఱింగి నృప నన్ను వివాహమ్మగు మనవుడు రెండవ, కొమ్మ మదిన్ బ్రేమ గడలుకొన నిట్లనియెన్. మనుచ. ౬. ౧౮.

గీ. సేవకులపాలిసురశాఖిపూవుఁగొమ్మ, కోమలార్ధేందుధరుకొమ్మ గోఁగులమ్మ. భీమ. ౧. ౯౮.

కొమ్మచెట్టు. వి. (√కొమ్మ¹?) వృక్షవిశేషము. (దీని కఱ్ఱ కాఁగడావలె వెలుఁగును - బ్రౌ.)

కొమ్మత్రిమ్మరి. వి. (కొమ్మ¹ + త్రిమ్మరి) వానరము, కోఁతి.

గీ. మమ్ముఁ గొలువుము సుగ్రీవు మడిపి నీకుఁ, గొమ్మత్రిమ్మరివా డౌనగూడఁజేతు. అచ్చ. రా. యు. ౧౨౩. (శ. ర. పా.)

కొమ్మదాసరి. వి. (కొమ్మ¹ + దాసరి) ఊరినడిమిచెట్టెక్కి బిచ్చముకొఱకుఁ గేకలువేయు ఒకజాతి దాసరివాఁడు. (వా)

కొమ్మనగొట్టపిండిచెట్టు. వి. పూతికః. (శ. ర.)

కొమ్మనగొలిమిడి. వి. మూలఫలః. (శ. ర.)

కొమ్మనగోర. వి. వృక్షవిశేషము. (శ. ర-ఉపలభేదకము, కొండపిండిచెట్టు. బ్రౌ)

కొమ్మనఁటి=కొమ్మనరఁటి. వి.(√కొమ్ము)-కొమ్ములవలె నుండుకాయలు గలఅనఁటి-కదళీవిశేషః.

గీ. పనసపండ్లీడపండ్లు కొమ్మనఁటిపండ్లు, కప్పురపుడబ్బపండులు నిప్పపువ్వు, మొదలుగాఁ గానుకలు పెట్టి మ్రోల నిలిచి, పలికిరి...రసిక. ౧. ౬౪.

కొమ్మ్మనరఁటి=కొమ్మనఁటి. వి. (ఇది 'కొమ్మనగోర, కొమ్మనగులిమిడి' వంటిది.) కదళీవిశేషః.

ఆ. తొలఁగఁబెట్టె రోషకలికించితంబులోఁ, గొమ్మనరఁటిపండ్లు గూర్మిమఱఁది. నైష. ౬. ౧౩౮.

కొమ్మమెకము. వి. (కొమ్మ + మెకము.) శాఖామృగము, వానరము, కోఁతి.

క. అనిన విని రాముతమ్ముఁడు, పెన రోదవఁగ నత చెప్పనఁ బలికెన్, విను కొమ్మమె

కపుబలియుఁడ, గొనకొని మాచంద పెల్లగుఱు తెఱఁగింతుఁ. అచ్చ. రా. కిష్కిం. ౮.

కొమ్మలువోవు. అ. క్రి. (కొమ్మలు^{1} + పోవు.) అతిశయిల్లు.

చ. ... రతికోర్కులు గొమ్మలువోవ... విభుండును వారిజపత్త్రనేత్రయుఁ, గడపల లేనికేళితమకంబున నుల్లము లుల్లసిల్లఁగాఁ. నిర్వ. ౮. ౭౩.

కొమ్మి. వి. అడవిలో పెరుఁగునొకవిధమైనఫలవృక్షము. (దీనిపూవులు సువాసన గలవిగను ఆకులు కఱకు గలవిగను ఉండును. బ్రౌ)

గీ. కొమ్మిపం డ్లీఁతపండ్లును గొంజిపండ్లు, మేడిపండ్లును మొదలుగాఁ గూడిమాడి, చెంచెతలు దెత్తు రిత్తు విచ్చేయుమయ్య. కళా.3. ౬౯.

సీ. మామిడికాయయు మారేడుకాయయుఁ గొండముక్కిడికాయ కొమ్మికాయ. గీ. ... అది, రైనయూరుఁగాయలు గల వతనియింట. హంస. ౪. ౧౩౫.

కొమ్ము. వి. (క. త. కొంబు) ౧. పశుశృంగము, విషాణము.

ఉ. కొమ్ములఁ గ్రుమ్ములాడు మదఘోరవృషంబుల మాడ్కిఁ బోరుచో ... ఉ. రా. 3. ౨౫౦.

క. పొడ చెదరి బూది చలిచిన, యొడళ్లతో నాల్గు రెండు నొకటియుఁ బ్రంగల్, వెడలినకొమ్ములబరువున, నడుగిడఁగా లేవు బలిసి యందలిదుప్పుల్. మను. ౪. ౨౧.

సీ. ...శృంగంబు కొమ్మనఁ జెలఁగుచుండు. ఆం. భా. ౨. ౨౬౨.

౨. ఏనుఁగుదంతము.

ఉ. కొమ్ములు ద్రుంపఁబడ్డనవకుంభివిధంబునఁ గూలెఁ గుంభినిఁ. భా. రా. అర. ౧. ౨౨౪.

సీ. మదహస్తి నయినను చెదిరి కొమ్ములు పట్టి చదిలఁబడఁ ద్రోచుసత్త్వములును. [illegible]

3. పందికోఱ, వరాహదంష్ట్ర.

సీ. నీటిలో మునిఁగిన నేలచేడియఁ గొమ్ముకొన నుబ్బ నెత్తినఘోణి వీవ. పారి. ౧. ౪౯.

౪. చోఱ మున్నగు చేఁపలముఖభాగమున అంచుమువలె నుండుఅవయవము.

సీ. తిమితిమింగిలముఖ్యదీర్ఘమత్స్యంబులఁ గొమ్మనగుములుగా గ్రుచ్చి యెత్తు. దశా. ౧. ౨౪౯.

సీ. బిరుదువజ్రపుగండపెండారమై మీఱఁ గొమ్మన శేషాహిఁ గ్రుచ్చి యెత్తు. దశా. ౧. ౨౨౫.

౫. బాలచంద్రరేఖయందలి రెండుకొనలలో నొకటి.

సీ. వర్షగర్భము నడపకపోయె విదియలఁ గుముదాప్తుదారణకొమ్ము దట్టెఁగ. కాశీ.3.౧౪౯. (దారణకొమ్ము = వెలహెచ్చుతగ్గులను సూచించుకొన.)

౬. (ఇల్లు కావడిబద్ద తక్కడదండె మున్నగువాని) కొన.

క. మృడుఁడు కనకాద్రిచాపము, గుడుసువడందివియఁ గూడి కుశలప్రశ్నం, బడిగిరి యొండొరులను గని, కడకొమ్ముల నున్నయదితికద్రూతనయుల్. భీమ. ౪. ౧౩౪.

సీ. ధనువు క్రిందటికొమ్ము ధరణిపై మోపి మీఁదటికొమ్ము వామహస్తమునఁ బట్టి. భోజరా. ౫. ౨౭.

సీ. పెల్లులోహండికావళ్లకొమ్ముల వ్రేలుగిడ్డిముత్తము నేతిలడ్డిగలును. ఆము. ౨. ౯౭.

౭. పసుపు లోనగువానినిడు పైనదుంప.

ఉదా: చాయపసుపుఁగొమ్ము, అల్లపుఁగొమ్ము, సొంటికొమ్ము, మొ.

౮. చిమ్మనగ్రోవి.

గీ. అనుమ నొకదిక్కు చేరి లావునను మీఱి, కొమ్ముదగఁ బూని యుదుపాలిఁ గోర్కి నాని, చలము దొరలంగ నాడు పెచ్చెలులఁ గదిసి, సఖులు సరసత జలకేళి సల్పి రపుడు. చంద్రా. ౪. ౨౪౭.

http://telugutthesis.com

చ...జీవితేశసమితి గొమ్ములం గరఁచి చల్ల... ఆము. ౫.౧౧౩.

౯. (పర్వత) శిఖరము.

క. గుబ్బలికొమ్మెక్కటి గడు,నిబ్బరమునఁ బెఱికి యాతనిఁ జైచిన వాఁ,డుబ్బు పెడక మలద్రిమ్మరి,జెబ్బలిపై మొనలవాలు పేర్మిఁ జైచెన్. అచ్చ. రా. యు. ౨౪౧.

౧౦. కోటశృంగము, కోటకొమ్మ.

క. ఇమ్ముల నప్పురివప్రము,కొమ్ములపై నుండి పురముకొమ్మలు వేడ్కన్, దమ్ములచుట్టముపదజల,జమ్ములఁ బూజింతు రొగి నజస్రముఁ బ్రీతిన్. మొ. రా. బాల. ౪.

సీ...వరణశృంగ మ్మగుఁ గొమ్ము నా... ఆం. భా. ౨. ౧౨.

౧౧. కొమ్మ, వృక్షశాఖ.

ఉ. అం దొకకొండచేరువ సితాబ్జవనంబులతీరభూమి మా,కందముకొమ్మునన్ బిగియఁ గాళులు రెండుఁ దగిల్చి వ్రేలుచున్, గ్రింద హుతాశనార్చుల నఖేదమునం గబళించి మ్రింగుచు,న్డెందము కాంతి నొంద మహానియతపంబొకఁ డాచరింపఁగన్. నిర్వ. ౧౦. ౭౧.

సీ. కలఁడుఁ బున్నాగంబు లలుఁగొమ్ముల మహోన్నతి గలయనధికమతుల నైన. హ.న.౨.౧౬. (నలార్థమున)

౧౨. చెలువుకొన, కలుఁజు, మరిగొమ్ము

వ. సుకుమారుండు చెలువుకొమ్ముదావలం బట్టుకొని విపినషండంబునడుము గాఁ బక్కణంబునకు దక్షిణంబుగా నొరసికొని పోయి ...శివ రా. ౩. ౧౦౨.

గీ. చరమగర్వోన్నతము లురభ్రములు రెండు,చెలువుకొమ్మునఁ గయ్యంబు సేయుచుండె. వేం. పంచ. ౧. ౨౩౨.

౧౩. ఆందోళికాదండము, పల్లకి మున్నగువానికి ముందువెనుకల నుండుదండె.

సీ. అపరంజి మొసలివాయనుసులశిరసులోఁ గనుపులు తొమ్మిది గలుగుకొమ్ము,నలసూర్యపటముపొన్నెలంపుసరిగమేల్కట్టువనులహెచ్చుపట్టుఁగుచ్చు. రా. వి. ౨. ౮౩.

గీ...ఆందోళికకు సంజ్ఞ యందల మనఁ, గొఱలుఁ దదుభయదండంబు కొమ్మనంగ. ఆం. భా. ౨. ౨౦౧.

(వ్యవ) ఆనవారి ముఁదుకొమ్ము ముగ్గురును వెనుకకొమ్ము ఇద్దఱును పట్టి మోయుచున్నారు.

గీ. ఈచెలువ నన్నుఁ జేరన నింక నెపుడుఁ, గొమ్ముదించకయుండు నుడమ్ము మీఱ. దశా. ౨. ౨౭౪. (కొమ్ముదించకయుండుట=ఎప్పుడును అందలములోఁ బెట్టి మోయుచునే యుండును.)

౧౪. ఊఁదెడివాద్యవిశేషము.

మ...వేణుస్వనంబులు గావించుచుఁ గొమ్ము లూఁదుచు...భాగ. ౧౦పూ. ౭౨౫.

క. కొమ్ములనినదమ్ములు శంఖమ్ములశబ్దములు...రా. వి. ౫. ౬౦.

సీ. కొమ్ము నా వాద్యభేదమ్మును శృంగ మా...ఆం. భా. ౩. ౫౨.

౧౫. గాండ్లవాఁడు బండము తగిలించుకొనుటకై నడికట్టునకు అమర్చినవంకరకొయ్య. (వా.)

౧౬. బలము, సేన.

క. కొమ్మా దానవనాథుని, కొమ్మాహవమునకుఁ దోలఁగ గురువిజయము గై,కొమ్మా మెచ్చితి నిచ్చెదఁ,గొమ్మాభరణములు నీవు కోరిన నెల్లన్. భాగ. ౧౦ ఉ. ౧౮౭.

౧౭. ఉత్సాహము.

ఆ. అంత గోపసింహుఁ డసురకొమ్ములు పట్టి,ధరణిఁ ద్రొబ్బి త్రొక్కి దైత్యభటుల, కొమ్ము వీడ సురలకొమ్ము వర్ధిల వాని,కొమ్ము పెఱికి మొత్తి కూల్చె నధిప. భాగ. ౧౦ పూ. ౧౧౪౪.

[illegible] ‘ఉ’కారచిహ్నము.

గీ. కొమ్ముక్రారలు మఱి ద్వివర్ణమ్ము లగుట, వానియొ
డమది గురువులు వట్రుసుడులు, ప్రాణములు గా
న వానిదాపలను గల్గు, నక్కారము లెల్ల లఘు
వులు నిక్కముగను. అప్ప. ౪. ౪౯.

వాఁడు కొమ్ములు తిరిగినపండితుఁడు = వాఁడు గొప్పపండితుఁడు, పాండిత్యప్రౌఢి గలవాఁడు.

వానికి కొమ్ములు వచ్చినవి = వానికి పొగరెక్కువైనది.

ఉదా: ఇప్పుడు వానికి కొమ్ములు వచ్చినవి మనతో వాఁడు మాటలాడునా.

చెఱకుఁగొమ్ము = మరల మొక్క యగుటకు నాటెడు చెఱకుముక్క. (వా.)

జ: కొమ్మనఁటి, కొమ్ముకాఁకర, కొమ్ముకాఁడు, కొమ్ముచేఁప, కొమ్ముచోఱ, కొమ్ముటుడుము, కొమ్ముటేనుఁగు, కొమ్ముతేజి, కొమ్ముపెసర, కొమ్ముమాచకమ్మ, కొమ్ములుగలవేలుపు, కొమ్ములనూపు, కొమ్మువాఁడు.

కొమ్ముకాఁకర. వి. (√ కొమ్ము) ఒకజాతికాఁకర, కారవెల్లవిశేషము. (శ. ర, బ్రౌ.)

కొమ్ముకాఁడు. వి. (కొమ్ము + కాఁడు) ౧. అగసాలెవాఁడు, కంసాలవాఁడు. ౨. వరాహము, పంది.

సీ. నరకహేతుహిరణ్యహరణవృత్తిఁ జరించుకొ
మ్ముకాని భజించుకొదవ లెల్ల. వసు. ౧. ౬౨.

(పైరెండర్థములకుఁగూడ నిది యుదాహరణము.)

క. ఆకొమ్ముకాఁడు తొల్లిటి, యేకలమో కాక య
ముఁడో... ద్వా. ౮. ౧౯. (చూ. ౧౭.)

౩. కొమ్మూఁదెడువాఁడు, మాతంగసదృశుఁ డగు నొకజాతి వాఁడు.

సీ. మాతంగసదృశుఁ డౌమనుజుండు తగు బోయఁ
డనఁగను గొమ్ముకాఁ డనఁగ... ఆం. భా. ౨.
౫౯. (శ. ర, బ్రౌ. పా.)

కొమ్ముచేఁప. వి. (√ కొమ్ము) ఒకానొకయాఁడు మత్స్యము, శృంగి. (శ. ర.)

కొమ్ముచోఱ. వి. (√ కొమ్ము) ముఖభాగమందు ఱంపమువంటికొమ్ము గలచోఱమీను.

క. కరములు ద్రవ్వినఁ బండులఁ, గరాసి గఱచు
కొని కాద్రగతి నని మేషోత్కరముఁ దగఁ బ
ఱచె నొక్కఁడు, సురవాహినిఁ దత్తియుఁ గొ
మ్ముచోఱయుఁ బోలెన్. కు. సం. ౧౧. ౭౨౬.

కొమ్ముటుడుము, కొమ్ములయుడుము. వి. (కొమ్ము + ఉడుము) కొమ్ము గలయుడుము, గోధికావిశేషము.

ఆ. కాలు ద్రవ్వి యునికిఁ గని కొమ్ముటుడుములఁ,
గఱచి తిగిచెఁ గొన్ని మొఱసడములు. చంద్ర.
౨. ౪౫.

క. ఒడలుబ్బ నిక్కి ముందత్తి, యడుగులు ధర నూఁ
ది చిందునలబలమునకున్, జడియ కొకగబ్బిగం
డ, డక్కుడుకడిమిన్ దివిచెఁ గ్రుంగి కొమ్ముల
యుడుమున్. మనుచ. ౪. ౫౩.

కొమ్ముటేనుఁగు. వి. (కొమ్ము + ఏనుఁగు) పురుషగజము, మగయేనుఁగు.

గీ. కొమ్ముటేనుంగు మొగమైనకొడుకుఁ గుఱ్ఱ. హర.
౩. ౨౫.

చ. మునుకొని దంష్ట్రికారుచులు ముందటిచీఁకటి
నెల్లఁ బాపఁగా, వెనుకఁ దమాలనీలనిజవిగ్ర
హదీప్తులు చిమ్మఁజీకటిం, బెనుపఁగఁ గొమ్ము
టేనుఁగు విభీషణతం జనుదెంచు నైవడిన్, దను
జవరుండు వచ్చె... విక్ర. ౫. ౧౯౭.

ఉదా: పండితులలోఁ గొమ్ముటేనుఁగులు సభకు వచ్చిరి. (కొమ్ముటేనుఁగులు = కొమ్ముటేనుఁగులవంటివారు, గొప్పవారు.)

కొమ్ముతేజి. వి. (కొమ్ము + తేజి = కొమ్ములు గలవాహనము) ఎద్దు, వృషభము.

సీ. పులితోలుపొంబట్టుఁబుట్టముల్ గలవారు కొ
మ్ముతేజుల నెక్కుఁగునియువారు. గీ... ప్రమథ
వీరులు గొల్చి రాబాహులేయు. పాండు. ౧.
౨౦.

కొమ్ముపెసర. వి. (√కొమ్ము) ఒకజాతిపెసర. (శ. ర.)

కొమ్ముమాచేకమ్మ. వి. (√కొమ్ము) కొమ్ములుగల మాచకమ్మ. (శ.ర.- స్తనములు వచ్చియు ముట్టురానిది. బ్రౌ.)

కొమ్ములుగలవేలుపు(ల్పు). వి. (√కొమ్ము) విఘ్నేశ్వరుఁడు.

చ.... కొమ్ములు గలవేల్పు విఘ్నతరుమూలములం
జెకలించుబల్లిదుం, డలగణభర్త యప్పసచివా
గ్రణి కీవుత మీప్సితార్థముల్. రాజ.చ.౧.౫.

కొమ్ములుసూపు. అ. క్రి. (కొమ్ములు + చూపు)
౧. కొమ్ములువేయు. ౨. ఎదిరించి మార్కొను.

సీ. కుంభోదకముఁ జోసి యంభోజముఖి వెంపఁ
జాతంబు కొమ్ములుసూపఁ దొణఁగె. విక్ర. ౪.
౧౫౬ (ఇది రెండర్థములకుఁ గూడ నుదాహరణము.)

కొమ్మువాఁడు. వి. (√కొమ్ము) =కొమ్ముకాఁడు. (శ. ర.)

కొయగూర=కొయ్యగూర. వి. (కొయుగూర- శ. ర.) కొయ్యతోఁటకూర.

క. పెసరుంబప్పేమిటికని, కసరు న్నెయిగొనఁ
డు పండుగను గొయగూరే, కొసరుం బలుచని
చల్లయె, మెసరుం గనఁ డతనిలోభమున కే
మందుఁ౯. బహులా. ౫. ౭.

గీ... కొయ్యగూర చక్రవర్తము చిల్కకూర గో
ళి, కూర... హంస. ౪. ౧౩౩.

కొయ్య. వి. (√కోయు?) ౧. కఱ్ఱ, దారువు.

వ... వెల్లికొయ్యలు ద్రచ్చి నుచ్చు లంటించినఁ౯
జెచ్చువెఱఁగుచిచ్చు లాత్రంపులఁ౯ దవిలిం
చి చిమడ నుడికిన వెలువరించి... మను చ.౪.
౬౦.

సీ. తనరుఁ గొయ్య యనంగ దారుసమాఖ్యయై...
ఆం. భా. ౨. ౩౭.

ఆ. కొయ్యబొమ్మ దెచ్చి కొట్టిన గుణి యౌనె...
వేమన. ౨. ౧౩.

౨. స్తంభము, గుంజ.

ఉదా: ఓడకొయ్య, కట్టుఁగొయ్య, మొ.

౩. (=కొయ్యకాలు) కోఁతకోసినవరి మున్నగు సస్యములమోడు.

గీ. వాడఁ బాఱినయవి వక్త్రవనరుహములు, భాజ
నంబులలోన నిప్పచ్చరంబు, పిరాకు భిక్షాన్న
ములు లేమి నాకఁ దలిగెఁ, జేలపంటలఁ గొ
య్యలే చెప్పఁ గాదె. కాశీ. ౭. ౧౪౩.

౪. దంతము, పల్లు. (ఈయర్థము పాములవాడుకలోనిది-అని బ్రౌ.)

గీ. కొయ్య లూడినపెండ్లికొడుకుకుఁ జెలినవ్వు విభ
వమండలిఁ గాయునెన్ని లయ్యె. వేం. పంచ.
౩. ౧౭౫.

౫. మొద్దు, మూర్ఖుఁడు.

ఆ. అలుబిడ్డ లేనియట్టి త్రిపురి యగు, కొయ్య
గాక కుడుటఁ గూడునెట్టి, కుడుమ వార లెట్టి
క్రొవ్విదంబులు సేయఁ, జొచ్చు టెచ్చగించి
చూతు రయ్య. భార. ఉద్యో. ౨. ౯.

ద్వి. మాయలు పన్నక మాదిగకొయ్యఁ, జూపుము
చూపు మెచ్చోట డాఁచితివో. పండితా. దీ
క్షా. ౪౫ పొ.

వినుపరానికొయ్య=వినిపింపరాని మొద్దు, చెప్పిన మాట విననికఠినహృదయుఁడు. (వా)

కొఱుకరానికొయ్య=కఠినహృదయుఁడు. (వా)

విఱుగఁబాటుకొయ్య=గర్వశీలుఁడు. (వా.)

గుండగొయ్య=దుష్టుఁడు. (శ.ర- మొండివాఁడు, మూర్ఖుఁడు. బ్రౌ.)

జ: కొయ్యకాలు, కొయ్యగండ, కొయ్యగూర, కొయ్యతోడు, కొయ్యతనము, కొయ్యనగాఁడు.

కొయ్యకా(గా)లు. వి. (కొయ్య+కాలు) కో

న్న వరి మున్నగుసస్యములు కోయఁగా మిగిలిన మ్రోడు.

సీ... చేలపంటలు కొయ్యకాలె తెలుపు. రామ
లిం. ౫౩.

కొయ్య(య)గండ. వి. (కొయ్య+కండ) కన్నులు మున్నగువానియందు పెరుఁగుదుర్మాంసము. (వా.)

కొయ్యగూర, కొయ్యతోఁటకూర = కొయగూర. వి. (కొయ్య+కూర=ఒకవిధ మగుతోఁటకూర. బ్రా. కోయు+కూర=కొయ్యగూర. శ.ర.)

ఆ. కొయ్యగూరవేళ్లు కొమరు మించినపాట్లు, వేళ్లు
వేఱువేఱ వేఁడినీళ్ల, నూఱి... చికి. ౨. (చి.ని.)

సా: కొయ్యతోఁటకూరకును సిగ్గులేదు కొడవటికిని సిగ్గులేదు. (కలహించుకొనినమనుష్యులు మరలఁ గలసికొన్నప్పుడు ఆక్షేపార్థ ముపయోగింపఁబడుసామెత.)

కొయ్యజోడు. వి. (కొయ్య+జోడు) బొంద, ద్రుపదము. (బ్రా.)

కొయ్యతనము. వి. (√ కొయ్య) ౧. ధార్త్యము, దాష్ట్యము.

గీ. గోపికలఁ గృష్ణుఁ డలయించుకొయ్యతనము.
ధనా. ౨. ౮౬.

గీ. కొయ్యతనమునఁ గోపించుఁ గొంతతడవు. వ
రాహ. ౧౧. ౭౬.

౨. దుష్టచేష్ట, కొంటెపని.

గీ. పట్టనములోన నీవు దర్పమునఁ జేయు, కొయ్య
తనములు వీక్షించి కూర్మితనయ, నవ్వుదురు
నిన్ను మొదల నానావిధముల, నవ్వుదురు దీక్షి
తుని ననంతరమ జనులు. కాశీ. ౪. ౯౪.

కొయ్యనగాఁడు=కొయ్య. విశ. (√కొయ్య.)
(మూఢుఁడు)

ద్వి. కొఱగానిజఱభులకొయ్యనగాండ్ర, గొఱియల
వార్తలు గూడునే త్రవ్వ. బస. పు. ౫. ౯౧
వం.

కొరటబండి. వి. సివ్వంగులను దెచ్చెడుబండి.

ఉ. పన్నిననన్నపుం గొరటబండ్లపయిం గొనివ
చ్చుసివ్వఁగుల్. ఉదయకోదయము. ౩. ౭౩.

కొరడా. హిం. వి. చబుకు, జాటి.

క. రూకలకోమటికొడుకా, పోకలఁ బోయెదవ
దేల పోరా పోరా, నీకుం గత్తె కొరడా, చే
కొని కొట్టింతుఁ గొంటె చెనఁటి గరాసా. అ
హ. ౧. ౧౦౦.

కొరదు[1]. వి. (క. కొఱదు, కొరదు) వంకరగాఁగాక ఋజువుగా నుండుఇంద్రధనుస్సు, రోహితము.

గీ. గుండెలవియ మింటఁ గొరదు నోఁచె. మై. ౨.
౪. ఆం. భా. ౧. ౭౨.

కొరదు[2]. వి. పక్షివిశేషము. ('గ్రుడ్లగూబ' అని శ. ర.)

సీ... ఆడెలు తొగ గిజిగాఁడు కొరదు. సుప.
౩. ౧౯౪.

కొరద. వి. మత్స్యవిశేషము.

సీ. కొరదయుఁ గడిసె పాపర మల్గు మచ్చంగి...
వేం. పంచ. ౧. ౨౯౪.

సీ. కొరద దాసరికొయ్య కొఱ్ఱమీను లసనె మచ్చంగి
బేడిస జెల్ల చాఱమీను. హంస. ౪. ౯౭౭.
(శ. ర. పా.)

కొరనాసిగండు=కొర్నవగండు. వి. క్రూరమృగవిశేషము, దుమ్ములగొండి. (శ. ర, బ్రా.)

కొరవంజి. వి. (ఇట్లు దీనిని లఘురేఫముతో చి. ని, శ. ర - √ కొఱవ ?. క. కొఱవంజి=కొఱవజాతి స్త్రీ. త. కుఱవంజి=కొఱవజాతి స్త్రీ.) ౧. ఎఱుకుసాని; ఎఱుకువాఁడు, కిరాతుఁడు.

శా. ఏయేభూములు చూచినావె కొరవంజీ రూప
లావణ్యశోభాయుక్తిం దగుకొమ్మ లెందుఁ గ
లరిక్ష్మామండలిన్... కుక. ౧. ౧౬.

గీ. నేయు నేటికిఁ దరిమలవెండికొండ, తావిగుబ్బ

కెడగట్టు కావులందు, నప్పసం బుప్పతిల్లుచు
మెప్పుఁ గన్న, యట్టి కొరవంజా కెల్ల మానుట్ట
లయ్యె. ప్రబంధ. ౧౬౦.

క. పొదనుండి గొప్ప బెబ్బులి, కోదమం జేయిచ్చి
పిలిచి కొరవంజి యొకం, డదరక కను చెదరక
మది, బెదరక పదరక యకుఱుచపిడెమునఁ గెడ
పెన్. చంద్రా. ౨. ౯౦.

౨. ఎఱుకులు చేయునాట్యము; నాట్యవిశేషము.

క. ఎఱుకో యెఱుక యటంచుం, గొరవంజి నటిం
చె నొక్కఁ గుఱుకుచ చంకన్, బుఱుకుఁడు బం
గరుబుట్టియు, సారిదిం గొల్లాపురమ్మసుద్దులు
వెలయన్. దశా. ౮. ౧. ౨౭.

సీ. చలుపుచున్నది ప్రోషజాషలఁ గొరవంజి యలతి
లోత్తమ నృత్యనిలయపీమ. కవిరా. ౩. ౭౭.

కొరవి. వి. (సం. కురవకః) ఎఱ్ఱగోరంట, కురవకము.

సీ... కొరవి నాఁ గ్రోవి నాఁ గ్రొమ్మి నాఁగఁ, గుర
వక నామ మా... ఆం. భా. ౨. ౫౩. పి. శకుం.
౨. ౧౩౭. కాశీ. ౧. ౧౩౭.

కొర్నవగండు=కోర్ణగండు, కొరనాసిగండు. వి. క్రూరమృగవిశేషము, దుమ్ములగొండి.

చ... చెవులపోతులు కొర్నవగండ్లు... కస్తురిపిల్లు
లాదిగాఁ, గలమృగరాజి ... కానుక లంపెఁ
దండ్రికిన్. కాశీ. ౩. ౪౭.

కొఱ[1]=కొఱఁత. వి. (త. కుఱై) ౧ కొఱఁత, తక్కువ, లోపము, న్యూనత.

సీ. ... కొఱ యన నొప్పు తక్కువ చెలంగు. ఆం.
భా. ౩. ౪౬.

౨. శేషము, మిగులు.

క. ముఱిముఱిచీకటిలో నం, దఱు రాజులు సమర
ముడిగి తగ నెల్లిటికిం, గొఱ గలకల నగు నడు
వుఁడు, నెఱ వగు గోవర్ధనాద్రి నేలకు నను
చున్. ఉ. హరి. ౪. ౨౮౨.

విశే. (చూ. కొఱయగు) ౧. చిన్నది; తక్కువదైనది, అల్పము.

సీ. మునులభార్యల నోఁచుకొని పుక్కోడాళంబు నెం
క్కి వేదులు గొఱచక్కులాడి. వరాహ. ౫.
౧౧౫. (కొఱచక్కులాడి=చిన్నచిన్న మొక్క
లు చేసి.)

రగడ. కొఱవివేక మగుఁ గొరవిన్ నన గొన. ఇందు.
౩. ౩౫. ప్రబోధ. ౫. ౧౭.

కొఱనెల=అర్ధచంద్రుఁడు, బాలచంద్రుఁడు. నవనాథ. ౨. ౮౯పా. ౧౧ పం.

కొఱనెలతూపు=అర్ధచంద్రబాణము.

చ. ... మఘదైత్యవహుండు మహేంద్రుశింజినిం,
గొఱనెలతూపునం దునిమి... పారి. ౫. ౩౧.

కొఱనోము=అల్పవ్రతము.

కొఱనోమునోఁచు=అల్పసుకృతము చేయు, తక్కువపుణ్యము చేయు.

గీ. జగతిఁ గొఱనోమునోఁచిన జలజముఖుల, కూరిమి
గణించి యతఁ డేల గారవించు. వసు. ౪. ౧౧౧.

జ: కొఱనవ్వు, కొఱప్రాణము, కొఱపోవు, కొఱసంది.

కొఱ[2]. వి. ౧. శ్రేయస్సు, మంచి, మేలు.

క...ఏ, మోయి యిది నీకు మంచిదో, కో యాఁడుది
యనురుమన్నఁ గొఱ గాదు సుమీ. సారంగ.
౨. ౧౨౩.

క... పెం, గట్టడవి కయిన వెడలం, గొట్టింపుము చే
యవేని గొఱ గాదు సుమీ. నీలా. ౨. ౬౦.

౨. వ్యాపారము, చేష్ట.

ద్వి. కంతునికొఱ రోసి కన్నులు మూసి, చింత లో
క్కటిచేసి శివుఁ దలపోసి. ద్వి. హరిశ్చ. ఉ.
౬౩ పం.

౩. ప్రయోజనము, పని.

సీ. ... కొఱ యనఁగాఁ బని... అచ్చ. ఉ౧౯౮.

(చూ. కొఱమాలు, కొఱముట్టు, మొ.)

౪. శిల్పము. (శ. ర.)

సీ. కొఱ మించు మగడం పుగుండ్రగంబంబులు ...
అధ్య. రా. అయో. ౪. ౪.

౫. అందము, ఒప్పిదము.

మణిగణనికరము. కలువలదొర కొఱగలతలవిరిగా
...మలయుచు జగముల మనుచునొడయఁడా.
అచ్చ. రా. అయో. ౧౧౯. ఆం.భా. ౩.౪౬.

విణ. ౧. ప్రయోజనకారి, ఉపయోగకరము, పనికి వచ్చునది.

క. జవ్వనముం గలపుడు చెల, పువ్వుంబోడులకు ద్ర
వ్యములుగా కకటా, యెవ్వారికిఁ గొఱ యగు
దురె, దవ్వై ప్రాయంబు చనినతఱి వెలపడఁ
తుల్. పరమ. ౩. ౨౪౮.

క. అంధునకుఁ గొఱయె వెన్నెల. మనుచ. ౨.౫౬.

౨. ప్రియము, మనోహరము.

క. ... నీకున్, మడవక మాయట్టివారిమాటలు కొ
ఱయే. భార. సభా. ౨. ౧౯౦.

క. తమ్ములదొర వైరవజా, తమ్ములచెఱ చక్రసంయు
తమ్ములకొఱ... తపనుఁడు పొడమెన్. రా.వి.
౧.౭౦.

మ. ... గుబ్బచన్నులు గుల్కించు మెలంతలున్
సాగనుకాండ్రున్ గూడ నానాటపాటలవాం
డ్రుం గొఱ గాక రాజులకు నిష్ఠావంతు లౌత
జ్ఞు లేల... మల్లభూ. ౩.౫౬.

౩. శ్రేయస్కరము.

వ. ...గురుభృత్యసామంతకాంత లగమ్యలు విష్ణుం
డు సర్వలోకగురుండు తత్పత్నీహరణప్రయ
త్నంబు కొఱ గాదు... వరాహ. ౧౧. ౫౮.

క. తఱచుగ మొకములఁ బొరిగొను, మఱపున వచ్చి
తిమి దవ్వు మనషాల మిటకి, త్తఱి నగునిమి
త్తములు నృప, కొఱ గా విద మనకుఁ బెద్దగొ
డవగు ననినన్. మనుచ. ౪. ౬౩.

౪. అర్హము, యుక్తము.

క. చెలిమియు సంభాషణమును, బలిమి వివాహం
బుఁ ద్రోపుఁ బాడియుఁ దమయం, తలవారితో
నతగు నధి, కులహీనులతోడ నైనఁ గొఱ గా
దధిపా. భార. ఉద్యో. [illegible]

క. ఈరీతిని మద్వల్లభుఁ, గోరిక మెడఁ గౌఁగిలిం
చుకొని నీ వుండన్, పైరించుట కొఱ గా దిది,
రా రమ్మిఁక నోర్వఁ జామ్మ రావే యనుచున్.
కళా. ౩. ౧౯౨. శుక. ౨. ౫౨౯.

౫. సమర్థము, చాలినది.

చ. ఒకఋషిచేత నాయుధసముత్కర మెల్లను స
ప్రయోగమం, త్రకముగ నభ్యసించి సమరం
బునకుం గొఱ యైనవాఁడ... భార. విరా. ౩.
౧౫౦.

మ. సకియా నీమదిలోనికోరిక ఘటించన్ లేక
మోహాబ్ధిపే, లకుఁ జేరం గొఱ గాక పంచవటిఁ
జాట్లం జెట్టునా మీఁదికి, న్నకు నీకున్ సమ
యంబె... చం. రా. ౫.౭౦.

కొఱగానివాఁడు=అప్రయోజకుఁడు.

సీ. అప్రయోజకసంజ్ఞ యలరుచుండును గొఱగాని
వాఁ డనఁగఁ గిగ్గాడి యనఁగ. ఆం.భా. ౨.౨౮.

జ: కొఱకు, కొఱగామి, కొఱమాలు, కొఱముట్టు.

కొఱటి=కొఱ్ఱ². వి. పాఠీనము, ఒకజాతిచేఁప.

సీ. కొఱ కొఱ్ఱ యనఁగను బరఁగుఁ బాఠీనంబు...
ఆం. భా. ౧. ౧౬౦.

కొఱఁకు=కొఱను. వి. కీడు, విపరీతము.

గీ... కొఱఁ కనంగను కీడు నాఁ గొఱ ననంగఁ,
గంచె యన నప్రహతభూమి కాఖ్య లెసఁగు.
ఆం. భా. ౨. ౬.

కొఱఁత¹=కొఱ¹. వి. (త. కుఱై) తక్కువ, లోపము.

ఆ. ఎల్లచుట్టములును దల్లియుఁ దోడును, జెలియుఁ
బరిజనంబుఁ గొలువ నీకు, గురువ యింక నొక్క
కొఱఁతయు లే దిందుఁ, జేరి బ్రదుకు బుద్ధిగా
రవమున. భార. విరా. ౧. ౨౫౩.

సీ. ఎక్కువదక్కువ లెన్నండు నొందక నిర్గుణ
త్వంబున నెఱయుఘనుఁడు, గురుతయుఁ గొ
ఱఁతయు గుణసంగతి వహించు మనుకేళ చౌ

ద్యశమే మత్స్య మగుట. భాగ. ౭. ౬౯౩. ఆం. భా. ౩. ౨౪.

౨. అవమానము, అగౌరవము.

సీ. పారయఁ గల్గెనె పాండుపుత్రులసతి దుస్ససే నుండు సభను జేసినకొఱంత. విప్ర. ౪. ౪౯.

మ...తజ్జ్ఞపరిషద్విజ్ఞాతచార్యక్రియా, విరసుండై కొఱఁతంబడుం గుకవి పృథ్వీభృత్సమీపక్షితిన్. మనుచ. ౧. ౯.

౩. దోషము, తప్పు.

గీ. అనిన సంజయుఁ డిట్లను నకట కొడుకు, మీఁదఁ దప్పు పెట్టెదవు నీమీఁదికొఱఁత, నీకుఁ గానంగ వచ్చునె...భార. ఉద్యో. ౪. ౧౭౬.

క. నీకొడుకు నీకు నిచ్చితిఁ, గైకొనుము విరించి చిట్టకాలకు లోనై, నాకుఁ బగ యగుట నంగము, లేకున్నాఁ డతఁడు కొఱఁత లే దతనిచయిన్. ఉ. హరి. ౨. ౧౭౪.

౪. తరువాయి, శేషము.

వ. నియమాచరణంబునకు నొక్కసంవత్సరంబు గొఱంత గలదు...భార. విరా. ౧. ౩౧౩.

సీ...అన్న నీ వింతేల యడలెదు కాలపర్యయము నడుప, వశమె యెవ్వరికిని వార్తలకొఱఁతఁ జెప్పుము మాకు...భార. మౌ. ౧౯౮.

విశే. ౧. తక్కువ, న్యూనము, అల్పము.

గీ...కరలి పంద్రెండువాలమ్ము లేసి, పద్మనాభుని నొప్పించి పార్థు నొకటి, కొఱఁతగా నూఱుశరముల నఱక నొంచె. భార. కర్ణ. ౩. ౩౨౧.

గీ. శౌరి మేము కులస్థానపౌరుషముల, నేమిటఁ గొఱంత తెల్పుమా...దశా. ౨. ౧౯౦. ఆం. సం. మాన. ౮౩.

౨. మిగిలినది, శేషించినది.

క. కావింపు కొఱఁతకార్యము...దశకు. ౬. ౧౨౮.

ఇ: కొఱఁతపఱచు, కొఱఁతపడు, కొఱఁతవోవు.

కొఱఁత². వి. కొఱ్ఱు, శూలము.

సీ... కొఱఁత వాఁ దక్కువ కొఱ్ఱు వెలయు. ఆం. భా. ౩. ౪౬.

సీ...కొఱ్ఱుకుఁ గడమ కాఁ గొఱఁత యనఁగ. సాం. ని. వా. వా. ౭౬.

మ. భరమై తోఁచుకుటుంబరక్షణకుఁ గాఁ బ్రాల్మాలి చింత న్నిరం, తరతాళీదళసంపుటప్రకరకాంతారంబునం దర్థపుం, దెరువాటుల్ దగి కొట్టి తజ్జ్ఞపరిషద్విజ్ఞాతచార్యక్రియా, విరసుండై కొఱఁతంబడుం గుకవి పృథ్వీభృత్సమీపక్షితిన్. మనుచ. ౧. ౯. (పైమూఁడు ప్రయోగములు నిర్ధారకములుగా నున్నను రూప మింకను విచార్యము.)

కొఱఁతప(వ)ఱచు. స. క్రి. (√కొఱఁతపడు) తక్కువపఱచు, న్యూనము చేయు.

సీ. కమలాక్షినిడువాలుఁగన్నులు కుసుమాస్త్రక్రొవ్వాఁడితూపులఁ గొఱఁతపఱుప. వి. పు. ౨. ౧౯౬.

కొఱఁతవ(ప)డు. అ. క్రి. (కొఱఁత¹ + పడు) తక్కువపడు, న్యూనమగు, హీనమగు.

క...విక్రమశీలం, గొఱఁతవడనీక కర్ణుఁడు, హెఱఁగు లడరుశక్తి సురలు మెచ్చఁగ వైచెన్. భార. విరా. ౫. ౧౦౦.

సీ...తద్వృత్త మొకటి కొఱఁత, వడకుండఁ బ్రత్యక్షపరిచితం బైనది గాదె నీబుద్ధికి...హరి. పూ. ౧. ౪౭.

కొఱఁతవోవు అ. క్రి. (కొఱఁత¹ + పోవు) తక్కువపడు, న్యూనమగు. (ఒకపట్టున నిది వ్యవహితముగాఁగూడఁ గనుపట్టుచున్నది)

ఉ...విదిశాపురి మించు నందు నే, వెంటఁ గొఱంతవోనివిభృథివీసురుఁ డొక్కఁడు సోమశర్మ పే, రింట నెసంగు...శుక. ౨. ౧౪౪.

సీ. ఏమని మాటాడ నెన్నంగఁ దోఁచెనే పోయెనే తన వ్రతంబులు కొఱంత. విప్ర. ౨. ౮౪.

కొఱకచ్చు. వి. (క. కొఱ.) కొఱవి, అలాతము, ఉల్కము.

చ. అలమరునాజ్ఞ శీతకరు నవ్వల రమ్మని చెప్పి గుంపులై, యలిబలముల్ వియోగిహృదయంబులు చూడఁగఁ దెచ్చినట్టిపెన్నెలకొఱకచ్చులో యనఁగ నిండినచీకటిమీఁద నింగిఁ జుక్కలు గనుపట్టె వచ్చి పొడకట్టె శశాంకుఁడు నంతఁ దూర్పునన్. రామా. ౨. ౯౪.

సీ. ...దర్పాంధ మద్దివాంధంబు గనలి. గీ. పసుపుజే గుఱుకొఱకచ్చు మిసిమి దేఱు, మిట్టకను గ్రుడ్లు మిడిమిట్లు మిడిసిపడఁగఁ, గంఠఘూత్కారముల దిశల్ గలవరింప, గర్వదుర్లోకమునకుఁ గాకమున కనియె. వేం. పంచ. ౩. ౧౩౪.

కొఱకు. ద్రు. (కొఱ² + కు-చతుర్థీవిభక్తియందు వచ్చు ప్రత్యయము.) ౧. కై, కోసము. (ఉద్దేశనిమిత్తాద్యర్థములను దెలుపును.)

చ. ...మాకొఱకుఁగాఁ జనుదెంచి... భాగ. ౧౦౮. ౧౦౦౪.

సీ. పరిభవంబునకునై ప్రతికారముగ వైరిఁ గూల్చితిఁ గాని నీకొఱకుఁ గాదు. భార. అర. ౭. ౧౫౭. రం. రా. బాల. ౧౦పా. ౨౭ పం.

క. ...భవార్తి యడఁచెదుకొఱకై. కాశ. ౧. ౯౭.

౨. సంప్రదానార్థకము.

క. వేదోక్తవిధిని మేమా, యాదివిజులకొఱకె యిత్తు మధ్వరభాగం, బు... దశా. ౧. ౨౪౨.

కొఱకొఱ. వి. ౧. కోపము.

క. తెఱవలకడుపులలో నే, ర్తొఱఁ బెరిఁగెడు ప్రోడ కేయి ద్రిమ్మరిదొరపైఁ, గొఱకొఱ నూర్పులు నిగుడుచు, తెఱఁగున గాటంపుటూర్పుఁ దమ్మిర లడఁకన్. అచ్చ. రా. బాల. ౯౨.

క. పిటికితనంబును జలమును, గొఱకొఱ యూలేని గొనము... ఎఱుఁగఁ డతం డించుకయున నెల్లెడలందున్. నీలా. ౧. ౪౪.

౨. ద్వేషము, విరోధము.

వ. ...ఆమహాయోగిని విష్ణుభక్తి యది సదా మాతోడికొఱకొఱ మానదు కటకటా దాని నెన్నండును సాధింపలేక పోయితిమి ... ప్రబోధ. ౨. ౪౯.

౩. కొఱకొఱ కలవాఁడు.

ఆ. ... పారిజాతంబు గొనునెడఁ, దొడరి వృత్రభేది నొడిచి తతఁడు, గొంత మనసునందుఁ గొఱకొఱ గాకున్నె, యోట పైఁచునే మహోన్నతుండు. హరి. ఉ. ౯. ౧౯.

ద్వి. కురునాయకునికొఱకొఱమాటలకును, హరిమేనబావను నాత్మఁ గైకొనక. అ. మ. క. ౫. ౨౫౫ పా. ౨ పం.

జ: కొఱకొఱలాడు.

కొఱకొఱలాడు. అ. క్రి. (కొఱకొఱలు + ఆడు) చిరాకుపడు, విసుగుకొను.

క. బిఱబిఱ విభుకడ కరుగక, కొఱకొఱలాడెదవ దేమి గోరము మేల్తేల్, వెఱఁ గయ్యెడిఁ గద నీచెడు, కఱదలు గనుఁగొన్న నెన్నఁ గన్నెలమిన్నా. రసిక. ౫. ౧౬౩.

ద్వి. కొఱకొఱలాడుచుఁ గోపంబుతోడఁ, బరువిడి చనుదోయిబరువున నడుము, గడగడ వడఁకంగఁ గచభృంగపాళి, ముడివిడి యడుగుఁదమ్ముల మీఁదఁ గపియ. మృ. వి. ౩. ౯౨.

కొఱగామి. వి. (√ కొఱ²) ౧. అప్రయోజకత్వము, పనికిమాలినతనము.

క. కొఱ గానికొడుకు పుట్టినఁ, గొఱగామియ కాదు తండ్రి గుణములుఁ జెఱుచున్... సు. శ. ౪౧.

౨. అకార్యము, దుష్టకృత్యము, చెడ్డపని; కొంటెచేష్ట.

సీ. ధార్తరాష్ట్రులకీడు దలఁపక సైంధవుకొఱగాము చెల్లను మఱచి తండ్రి, లేనియాఁకువపై మానితం బైననీయక్కటికంపుఁజూపు బడరఁజేయుము... భార. అశ్వ. ౪. ౪౭.

http://telugu01thesis.com

క. ఏఱవకు కలలోఁ జేసిన, కొఱగామికి వగచు
చోట గుణరత్నము చే,కుఱె నీకు నలిగి త
న్నినఁ, బఱపుపయిం బడినయట్లు పద్మదళా
క్షీ. ఉ. హరి. ౫. ౧౫౩.

క. పఱువాత లేచి నీదగు,కొఱగాములు దక్కఁ
ద్రోచికొనఁ బోయె దినం,బు ... హరి. పూ.
౫. ౨౩౯.

౩. దౌష్ట్యము, చెడ్డతనము.

క. ఎఱుఁగుదు నేను సుయోధను, కొఱగామి
యు నతనితోడఁ గూడినన్నృపు లం,దఱుఁ బ
గ మనమున నిడికొని,యుఱుముటయును సం
ధి పొసఁగ దనియు మహాత్మా. భార. ఉద్యో.
౩. ౨౩౭.

శ్లో. దౌరాత్మ్యం ధార్తరాష్ట్రస్య క్షత్రియాణాం
చ వైరితాం, సర్వమేతదహం జానన్ క్షత్తః
ప్రాప్తోద్య కౌరవాన్. సం. భార. ఉద్యో.
౯౩. ౫.

సీ. చూచితే లక్ష్మణ సుగ్రీవుకొఱగామి యమ్మె
యిఁ దనపగ యడఁచి మనసు, కపిరాజ్య
మిచ్చినఁ గైకొని యింద్రియసుఖముల నెం
తయుఁ జొక్కి నేఁడు, మనదిక్కు దలఁపఁ
డు...భార. అర. ౭. ౩.

౪. దోషము, లోపము; తప్పు, నేరము.

క. ఇక్కొఱగాములలోపల, నొక్కటి నీచిత్త
వృత్తి నొందదొ...భార. ఉద్యో. ౨.౨౧.

శ్లో. కచ్చిదేతైర్మహాదోషైర్న స్పృష్టోసి నరా
ధిప. సం. భార. ఉద్యో. ౩౩. ౧౫.

సీ. ...కొఱగాము లెన్నియో యున్న ... దళకు.
౪. ౮౨. కాశీ. ౩. ౨౧౬.

౫. అపాయము, హాని, విపత్తు.

క...నన్నుఁ బ్రభావతి చూచి గుఱుతెఱింగె
నేని చంద్రవతీగుణపతులకు నేమి కొఱగా
మి సంఘటిల్లునో యని తలంకెద...ప్రభా.
౪. ౨౨.

వ. ... శారదానందగురుం డొక్కరుండునుం ద
క్క నిక్కొఱగామి నక్కఁజేయ నెక్కడి
వాఁడునుం గొఱగాఁడ...విక్ర. ౩. ౧౦౬.

౬. దుర్నిమిత్తము, దుశ్శకునము.

క. ఆకొఱగాములఁ గనుఁగొని ... మనుచ. ౪.
౬౨. (చూ. ౬౧.)

ఉ. శాకునికప్రసంగ మిది సాహసికాదరణీయ
మౌనె చీ, కాకయి యూరకే యొగదిగం ద
లపోయుచు నున్నవారికిన్, గాక సదా మ
నోజయము గల్గనర్థులకున్ భయంబు లే,దే
కొఱగాము లైన మము నింత యొఱుంగక
మించి వచ్చునే. రామా. ౭. ౬౯.

కొఱడు. వి. జౌ. (త. కుఱడు) ౧. మ్రానిమ్రోడు,
స్థాణువు.

ద్వి. ఈకొఱటన పత్తి నీగొడ్డునంద,ప్రాకటంబు
గఁ బాలు వడయుదు నను చుఁ,గుండ వేగ
మె కడ్గికొని వచ్చి పిదుకఁ,గుండ నిండఁగఁ
బాలు గురిసె నాగొడ్డు,కొఱటనె పత్రి యం
కురతమై పరఁగె ... బస. పు. ౨. ౪౪౭,
౪౪౯ పం.

ద్వి. అంకింప నీదుష్పృణావిలోకనత, నంకురింప
డె కొఱ డైన నాకుణమ...పండితా. పురా.
౧౫౮.

౨. స్తంభము ?

సీ. ఒకచోఁ దగుల్పడె నుపకార్యకొఱటికిఁ
దర మైనరోహిణీతారకంబు. కాశీ. ౧.౧౩౮.

౩. ఆయుధవిశేషము, కొఱడుకోల.

ఉ. భూరిధృతిం బసిండిజలపోఁతకర్రూర్లఁ గొఱ
ళ్లఁ బూని యు,వ్వీరవరుల్ ...కళా. ౮. ౯౯.

పిణ-స్థాణువువంటివాఁడు-మూర్ఖుఁడు.

క. ఎఱిఁగి యొఱిఁగి నీముందఱ,నఱగొడ్డెము చేసి
పోయి రది గైకొన నీ,తెఱఁ గయినహంసడి
భకులు, కొఱవిం దల బఱికొన్నకొఱడులు
[illegible] హరి. ౪. ౧౦౬.

జ: కొఱడుకోల, కొఱడుపాఱు, కొఱడువడు.

కొఱడుకోల. వి. (కొఱడు + కోల.) ఆయుధవిశేషము, కొఱడు.

చ. కొనలు మొనల్పడం గొఱడుకోలవిధంబున దూయఁ జెక్కుచు,క్కునికులుమట్టపుంజిలుత కట్టియు నోరికొసంగి కొట్ట నెత్తినమునికాళ్ల గోళ్లు వడిఁ ద్రెంచి తటాలునఁ జుక్కుపట్టైసం,గొని పులిఁ గట్టి చట్టై నృపకుంజరు చెంగట నొక్కుఁ డుద్ధతిన్. చంద్రా. ౨. ౯౫.

కొఱడుపాఱు=కొఱడువడు. అ. క్రి. (కొఱడు + పాఱు=కొఱడువలె నగు) కొయ్యపాఱు, చైతన్యహీన మగు. (శ. ర, బ్రౌ.)

ఇట్లే 'కొయ్యపాఱు, మొ. (వా)

కొఱడువడు. అ. క్రి. (కొఱడు + పడు) మ్రాన్పడు, నిశ్చేష్ట మగు.

సీ...కొఱడువడుట...అప్ప. ౨. ౧౯౭.

కొఱనవ్వు. వి. (√కొఱ^1) చిఱునవ్వు, మందహాసము.

సీ. కొఱనవ్వు కపురంపుఁగ్రోవి యానన నేల గొనబువెన్నెలరాశి యనఁగ రాదె. బహు. ౫. ౫౨.

కొఱను=కొఱఁకు. వి. దే. (చూ. కలను) దున్నకుండ పసువుల మేఁతకై విడిచిపెట్టినచేల, బీడు, వివీతము; అడవి.

గీ...కొఱఁకనంగను బీడు నాఁ గొఱ వనంగఁ, గంచె యన నప్రహతభూమి కాఖ్య లెసఁగు. ఆం. భా. ౨. ౬.

క. కొఱనుగ నాఁగినపొలమును, నెఱయం గరిసనము గల్గునేలయు సరి...విజ్ఞా. ప్రా. ౧౫.

క. సరసీరుహసంభవుచే, నరకుం దేవరము వడసి నమ్మినవాఁడో, పురములు గైకొని కొఱఁకుల, తెరువులఁ బట్టించె నన్ను దిక్పాలకులన్. ఉ. హరి. ౧. ౧౨౯.

కొఱపము=గొఱపము. వి. (సం. క్షురప్రః. ప్రా. ఖురప్ప) గుఱ్ఱములను తోమెడుసాధనవిశేషము.

గీ. కొఱప మనఁగ క్షురప్రము పరఁగు :.. ఆం. భా. ౨. ౧౯౯. హంస. ౫. ౮౧.

కొఱప్రాణము. వి. (√కొఱ^1) కొనయూపిరి, కుట్టుసురు.

క...అఱితియొఱపిన యూర్పుల్, పఱవ మిడిగ్రుడ్లు వడఁకఁగఁ, గొఱప్రాణముతోడఁ దన్నికొనునమ్మొదవున్. ఆము. ౩. ౨౩.

ద్వి. అఱిమి కొందఱు చచ్చి రాహవక్షోణిఁ, గొఱప్రాణములతోడఁ గొందఱు పడిరి. రం. రా. ఉ. ౭౭ పా. ౧౨ పం.

కొఱమాలు. అ. క్రి. (కొఱ^2 + మాలు) ౧. పనికిమాలినదగు, నిరుపయోగమగు.

క. ఎఱిఁగినవారల మనుచును, గొఱమాలినయొఱుక లెఱిఁగి కొందఱు నీచే, రెఱిఁగియుఁ దలపఁగ నొల్లరు, పఱుతు రథోగతులజాడఁ బద్ధదశాక్షా. భాగ. ౧౦ పూ. ౯౮.

(శీతకాలవర్ణనము) క. నెఱసురఁటి విశ్రమింపం, దఱి యై నెఱి మించుమంచుతాఁకుల జిగివా, తెఱ పిల్లగ్రోవిఁ బూనం, గొఱమాలెన్ వెలమిటారికూఁతురి తెగకున్. చం. రా. ౫. ౨౫.

౨. నీచమగు.

సీ. కొఱమాలి విస మిడ్డకఱకురక్కసిఁ జెండి పఱపు మీఱెడిబండి విఱుగఁద్రొక్కి. నీలా. ౧. ౩.

౩. వికృతమగు.

(పిశాచవర్ణనము) సీ. కలి వోసి నాన్చినగ్రచ్చకాయలభంగిఁ గొఱమాలినట్టివృగ్గోళకములు. కాశి. ౩. ౧౩౮.

కొఱముట్టు. వి. (√ కొఱ^2) పనిముట్టు, ఉపకరణము. (శ. ర, వా.)

http://telugutthesis.com

కొఱలు. అ. క్రి. ౧. కోపించు, రోషించు.

క. పిఱుఁదం గురుధరణీపతి, నఱచేతం బ్రాణములు ఘనారాతిబలం, బుఱని తెగువ ముఁదటఁ జె,న్గొఱలుట చిత్తమునఁ బెట్టికొని విహరించెన్. భార. స్త్రీ. ౨. ౭౮.

౨. ఉండు, వసించు.

గీ. తపసిజాటిల్లిజవరాంద్రదండ నుండఁ, బుడమిపట్టికి మదిఁ గోర్కి పుట్టు టెఱిఁగి, వేడ్క నొకపర్ణశాల గావించి యుచటఁ, గొఱలె నారాచసింగంపుఁగొదమకోయి. రామా. ౫. ౬౫.

౩. వెలుఁగు, ప్రకాశించు.

సీ. క్రుంకుగుబ్బలిఁ బుట్టి కొఱలుచుఁ గడలవెంబడిఁ బ్రాఁకు నెరగలిమంటలనఁగ. అచ్చ. రా. అయో. ౧౩.

చ. కొఱలెడి తేజుచేఁ బసిఁడిగుబ్బలియున్ మఱి వెండికొండయున్, గరఁగు నటంచు సంద్రములు కాఁకల నింకు నటంచు...యయా. ౩. ౧౫౯.

౪. అతిశయించు, మించు.

సీ...కొఱలురజస్తమోగుణములందు, వర్తించునీపాపవర్తికి నేకేలి మాధవుపదభక్తి మది వసించె. భాగ. ౬. ౪౪౦.

రగడ. కుఱుచ లైనను నిచ్చ మదమునఁ గొఱలునీయేనుంగుగున్నలు, దొరయ నొకపరిపాటి దొరలకు దొరకవు...శుక. ౧. ౧౩౩.

౫. ఒప్పు.

ద్వి. కొఱలుమనోమయకోశంబులోన, మఱితోఁచు విజ్ఞానమయకోశ మదియు. పండితా. వాద. ౧౯౭ పా.

సీ. తవణిల్లెఁ గొఱలె నడరెను...చెనె నలరె ననంగ నొప్పె నన్నాటగాఁ జెప్పఁబడును. అం. భా. ౩. ౭౩. రాఘవ. ౧. ౧౨.

౬. నిండు, పూర్ణమగు.

సీ. కొఱ యనఁగాఁ బని కొఱలుట నిండుట. అప్ప. ౨. ౧౯౮.

స. క్రి. ౧. పొందు, పడయు.

క...బిడ్డ లీమువ్వురకున్, నెఱసినగారా మేమియుఁ, గొఱఁతవడకయుండ నడపి కొఱలుము శుభమున్. హరి. పూ. ౧. ౧౮౧.

సీ ... కాంతిఁ గొఱలి విప్ర. గీ. కులము దైవస్వరూపం బగుట మనంబు, నందు దృఢముగ నిల్పి తదాశ్రయమున, నెలయువాఁడ నైనను మేలు...భార. అను. ౫. ౩౫౩.

౨. కోరు, అభిలషించు.

క. ఎఱిఁగెడువారికి నైనను, గఱపక తక్కు రుచి తప్రకారము శుభముం, గొఱలుహితు లట్లగుట నం,దఱకును జెప్పంగ వలయుఁ దగియెడు బుద్ధుల్. భార. విరా. ౧. ౧౧౬.

చ....సనా, తన మగుమోక్షముం గొఱలి తా విడుచున్ గృహధర్మవర్గమున్. భార. శాం. ౫. ౩౧౦.

కొఱలుకొను = కొఱలు, ఒప్పు.

సీ. కలయంగఁ గుముదినీకుల మెల్ల నభినవకోశ సంపత్తిచేఁ గొఱలుకొనఁగ. కవిక. ౪. ౧౯౮.

కొఱవ. వి. ఒకానొక కొండజాతి.

ఉదా: కొఱవవాఁడు, కొఱవది. (శ. ర, ప్రా.)

జ: కొఱవత.

కొఱవత. వి. (కొఱవ + త) కొఱవజాతి స్త్రీ, కొఱవది. (శ. ర.)

కొఱవి. వి. కొఱకచ్చు, అలాతము, ఉల్ముకము.

గీ. కొఱవి ద్రిప్పినయొప్పున మెఱసెఁ బార్థు, గాండివము ...భార. అర. ౬. ౨౨౬.

గీ. కోఁతిఁ దెచ్చితి ననఁ బోయి కొఱవిఁ దెచ్చి, పాఁడ నవపుడు ముక్కులు నలుచుకొనిరి, కొలువువారెల్ల నపుడు పక్కున నగుచు. దశా. ౮. ౨. ౯౭. అం. భా. ౨. ౨౪౨.

కొఱవితోఁ దలగోఁకుకొను, కొఱవితోఁ దలబరికికొను = బుద్ధిపూర్వకముగా కీడు తెచ్చుకొను.

గీ. ధరణి మఱియును పెక్కువిధంబులందు, బ్రహ్మవిదులైనబ్రాహ్మణప్రభులమహిమ, వినమె యెఱిఁగి యెఱింగి సద్వ్రతచరిత, కొఱవిగొని వెఱ్ఱిసేతల గోఁకికొనఁగ. భార. అర. ౫. ౨౦.

క. ఎఱిఁగి యెఱిఁగి నీముందఱ, నఱగొడ్డెము చేసిపోయి రది గైకొన సి, తెఱఁగయినహంసడిభకులు, కొఱవిం దల బరికికొన్నకొఱఁకులు గాకే. ఉ. హరి. ౪. ౧౨౭.

జ: కొఱవికోల, కొఱవిచీమ, కొఱవిదయ్యము.

కొఱవి(ర్వి)కోల. వి. (√ కొఱవి) ఆగ్నేయాస్త్రము.

చ. చెలఁగి చెలంగి మానసము చిల్లులువోవఁగ నేసె బాలికన్, వలపులరాచజోదు ప్రసవంబులపేరిటికొర్వికోలలన్. పి. శకుం. ౩. ౧౬౯.

కొఱవిచీమ. వి. (కొఱవి+చీమ) పెద్దయెఱ్ఱచీమ. (శ. ర-ఇది కుట్టినయెడల కొఱవితో అంటించినట్లు మంట పెట్టును.)

కొఱవిదయ్యము. వి. (కొఱవి+దయ్యము) పిశాచభేదము.

గీ. గగన మనుద్రభూమి నేకతమ తిరుగు, నదరులుమిసెడికొఱవిదయ్యాలు వీఁడె. నైష. ౨. ౧౨౨. హరిశ్చ. ౫. ౧౦౧.

కొఱవోవు. అ. క్రి. (కొఱ¹+పోవు) డిల్లపోవు, సత్త్వహీనమగు..

వ. ... బ్రహ్మాటకుం గొఱవోయినవాణి యేమిటం దేఱె నని యడిగిన బ్రాహ్మణుం డిట్లనియె.

క. ప్రాణాపానంబులయెడ, వాణి నిలుచుఁ గానఁ బ్రాణవాయు వొదవి తత్, క్షీణత్వ ముడిపి ... భార. అశ్వ. ౨. ౨౨, ౨౩.

కొఱసంది. వి. (కొఱ¹+సంది) ఆయువు, జీవస్థానము.

క. వఱతెంచి కరి మదము నే, త్రెఱఁ దొండం బెత్తి వ్రేయ దెప్పతికమునన్, గొఱసంది తాఁకి నేలకు, నొఱగినసింగంపుఁ గొదమ యొప్పమరంగన్. నిర్వ. ౧౦. ౨౯.

క...పిడికిటఁ గొఱసందిఁ గడు బెడిదముగఁ బొడిచెం, బగతుఁడు గను మిడిసి నేలఁ బడి తన్నికొనన్. భార. విరా. ౨. ౩౫౧.

కొఱుకు. స. క్రి. (క. కొఱుకు. త. కొఱి.) కఱచు, దంశనము చేయు.

గీ. పటపటఁ గపాలపంక్తులఁ బగులఁ గొఱికి, బలము నెల్లను గడియలోపలను మ్రింగె. మనుచ. ౪. ౧౧౩.

వి. ౧. ఆహారము, ఎర, మేఁత; తినుట.

సీ. వడి సావియెఱుక విన్ బడిగంట బఱుమబ్బుఁ గొక్కుగుంపుల కిడ్డకొఱుకులనఁగ. గీ...చుక్కలు వెలింగె. చంద్రా. ౫. ౫౨.

గీ. కొఱుకునకుఁ బోయి బడిగంటఁ గూలుకరణి. సీత. ౧౩. ('కొఱఁకు' ముద్రి.)

ఉ...కొఱుకు చూపుచు నొడ్డినబోను మేలుగా, బోనని కాన కాసపడి పోవుచుఁ గూలదె కొక్కు భాస్కరా. భా. శ. ౩౦. ('కొఱఁకు' ముద్రి.)

(కలభాషిణిమాటలు) గీ... ఆకొఱ్క సాధించు చింతఁ దక్కు, చింత యెఱుఁగక యేఁగుదెంచితిఁ గొఱుకుకుఁ, బోవ బడిగల్లు వడియె నోపాలఁతి...కళా. ౩. ౯౭. ('కొరక' ముద్రి)

గీ. కొఱుకునకు లేక మూషకకోటి చేర, కునికి... శుక. ౩. ౨౪౫.

౨. మేహరోగవిశేషము. (శ. ర)

ఉదా: కొఱుకుసవాయి.

పండ్లుకొఱుకు = కోపముచే పండ్లు పటపటలాడించు.

క. నేటుకొని పండ్లుకొఱుకుచుఁ, జీటికిమాటికిని గసరు చిలుకం బలుకా, బోటుల నలయించెదు...నీలా. ౩. ౨౬.

సీ. కలలోనిదిక్పాలకులమీఁదఁ జని మాఱుకొను వారిఁ గని పండ్లుగొఱికికొనుము. ఉ. రా. ౨. ౨౯౫.

(వ్యవ) దబ్బిమ్మని కుఱ్ఱవాఁడు నాప్రాణాలు కొఱుకుచున్నాఁడు. నన్ను వాఁడు కొఱుకుకొని తినుచున్నాఁడు(=మిక్కిలి బాధించుచున్నాఁడు.)

కొఱుతనుఱుకు. అ. క్రి. (√కొఱ్ఱు) సాహసకృత్యముచేయు.

ఆ. కొఱుతనుఱుకుఁ గాని కొడుకన్నఁడును గార్య,తంత్రమునకుఁ జొరఁడు... భార. స్త్రీ. ౧. ౧౭.

వ...కృష్ణుఁ డెప్పుడుం గొఱుతనుఱుకుఁ జిన్నవాఁడునుం జిన్నకొలందులం బోయెడువాఁడు కాఁ డనువారును...హరి. పూ. ౭. ౨౯.

విశే. ౧. సాహసికుఁడు.

వ...నీచెప్పెడిధర్మంబులు కౌరవులకుం జెప్ప వలవదా వారలుగదా మీఁ దెఱుంగక కొఱుతనుఱుకులై చెడుతెరువునం బోయెడువారు...భార. ఉద్యో. ౧. ౩౪౩.

గీ. చుఱుకుఁజూపునఁ గాలినకొఱుతనుఱుకు, నుఱుకుఁజూపులఁ బుట్టించు నెఱుకువారి,యుఱుకుపలిగుబ్బపాలిండ్లయిగురుఁబోండ్ల, సేవ కిచ్చెద నీకు విచ్చేయవయ్య. కాశీ. ౩.౭౧. (చుఱుకుఁజూపునఁగాలినకొఱుతనుఱుకఁ=మన్మథుని.)

౨. క్రూరుఁడు.

గీ. ముక్కు లేనిబోసిమొగమున వెడలెడి, నిడుదయూర్పుతోడ నెత్తు రొలుకఁ, జెలువ మగని దిక్కు చేసన్నఁ జూపి యా,కొఱుతనుఱుకు ముక్కు గోసె ననియె. విక్ర. ౭. ౧౬౦.

కొఱ్ఱ¹. వి. సస్యవిశేషము, ప్రియంగువు.

ఆ. కొఱ్ఱగింజ నోరఁ గొఱికియు నొకప్రొద్దు, చెఱుచుకొన్నవిధము కొఱఁత లైన, సిరులు నమ్మి నీదుశ్రీపాదచింతన, [illegible] మందమతిని. కుచేల. ౩. ౫౨.

గీ. కొఱులుమంచుఁ బ్రియంగువు కొఱ్ఱ యనఁగ. ఆం. భా. ౨. ౨౩౪

బ. ప్రియంగుధాన్యము.

సీ...కొఱ్ఱలు చామలు...హంస. ౪. ౧౨౭.

కొఱ్ఱ²=కొఱ³. వి. (త.కుఱవై) మత్స్యవిశేషము.

సీ. కొఱ కొఱ్ఱ యనఁగను బరఁగుఁ బాఠీనంబు... ఆం. భా. ౧. ౧౬౦.

కొఱ్ఱమీను=కొఱ్ఱచేఁప.

సీ. కొందు దాసరికొయ్య కొఱ్ఱమీ నులస ముచ్చంగి బేడిస జెల్ల చాఱమీను. హంస. ౪. ౧౮౭. ప్రబంధ. ౧౯౫.

కొఱ్ఱు. వి. దే. (కొఱ్ఱులు, కొఱులు, కొర్లు, కొఱతిన్,కొర్తిన్,కొఱుతన్,కొర్తన్, మొ.దీని రూపములు.చూ. అఱ్ఱు.శ.కొఘ.) ౧. ముల్లు; ఇనుపముల్లు.

క. సాలయుక తూనిఁగలం గొ,ఱ్ఱులఁ బెట్టితి నీవు నీచిఱుతకాలము...భార. ఆది. ౪. ౨౭౦.

సీ. తికుచావళికి వృత్తలీల చెన్నగుఁ గాక బొంగరంబులఁ గొర్తఁ బూన్ప వలదె...గీ. తెఱవపాలిండ్లతోడ వాదించె నేని ... పె. శకుం. ౨. ౭౫.

౨. మేకు, శల్యము.

చ...ముల్లు వుచ్చి కొఱ్ఱపిడిచంద మయ్యె... మను. ౩. ౩౪.

౩. శూలము, వధసాధనవిశేషము.

గీ. పాతకులకొఱ్ఱు నట్టువపాలియదుకుఁ, గ్రోవి భరతంపుటయగారి గుండెదివులు...శుక. ౩. ౨౦.

సీ ... యదువృష్ణిభోజాంధకవీరవరులఁ, గొఱ్ఱుల నిడుఁడు...వి. పు. ౭. ౪౧౩.

క. నెఱి మాలి బందెపట్టిన,నతిముఱిఁ జంపినను గజము నశ్వము మ్రుచ్చె,చఱిగొనిన వట్టివారలఁ, గొఱులఁ దిగిచి చంపు టొప్పుఁ గువలయపతి [illegible] ప్రా. ౧౦౪.

ద్వి. పశువరించుచుఁ గొర్లపాలు సేయుచును. బస. పు. ౬. ౨౨౪ పం.

ఆ. కొర్త వేయ దొంగ కోరినచంద మా. వేమన. ౨. ౩౧౩.

సీ. కొర్తిమీఁదను గొంతుకూర్చుండుకొనినట్లు ...వేణు. ౫౦.

కొర్తఁబడు=శూలప్రోతుఁడగు.

ద్వి. చంపి మాండవ్యుండు సరి గొర్తఁ బడియె. బస. పు. ౯. ౩౭౨ పం.

జ: కొఱుతనుఱుకు.

కొల¹. వి. (√కొలుచే¹) కొలత, (ధాన్యాదులను) కొలుచుట.

(వ్యవ) ధాన్యమును చౌకగానే యిచ్చును గాని వాఁడు కొలలో మోసము చేయును.

(సా) అంబటియేఱు వచ్చుచున్నది అత్తగారా యన కొలబుఱ్ఱ నాచేతిలోనే యున్నది కోడలా యన్నట్లు.

కొల². వి. (క. కొలె. త. కొలై.) ౧. హింస, వధ.

చ. మనసిజ దోస మాఁడుకొల మానఁగదయ్య తలంచి మ్రొక్కెదన్. చంద్ర. ౪. ౭౪.

౨. దోషము, పాపము.

క. తొలుజన్మంబునఁ జేసిన, కొలయును బుణ్యంబుఁ గట్టికుడుపక యున్నే. సారంగ. ౨. ౩౩.

క. కొల యన దురితంబు పేరు ... ఆం. శే. ౨౧. శకాం. ౩. ౭౭.

౩. పగ, వైరము.

ద్వి. వనచరాధమ యోరి వాలికి నీవు, తనయుండవై లేని దశరథాత్మజుని, గొలిచితి బంటవై కొల యీఁగ వైతి, చలమున నీతండ్రిఁ జంపి నాఁడతఁడు. రం. రా. యు. ౩౪౮ పా. ౧ పం.

కొలఁకు=కొలను.

(చెఱువు, సరస్సు)

సీ...కొలను, కొలఁకు నాఁగ సరసి వెలయును... ఆం. భా. ౧. ౧౬౩.

చ... కమ్మనితమ్మికొలంకుతెమ్మెరల్, వొలయఁగ ...పారి. ౧. ౮౨.

కొలఁకువు=కొలను. వి. చెఱువు.

శా...వచ్చి నీటన్ గుభుల్, గుంభధ్వానముతోఁ గొలంకువు గలంకం బొందఁగాఁ జొచ్చి:.. భాగ. ౭. ౧౧౧.

ఉ...ఒకతమ్మికొలంకువుఁ గాంచి యచ్చటన్. కృ. శకుం. ౨. ౧౬౬.

కొలఁది=కొల్ది, కొద్ది. వి. ౧. పరిమాణము, మితి.

వ. జంబూద్వీపవిష్కంభంబుకొలఁది యెనుబది వేలు నాలునూఱుయోజనంబులు ... భార. భీష్మ. ౧. ౨౮.

క...అకవిబోధము, కొలఁది పరీక్షింపఁ దనకుఁ గోర్కె వొడమినన్. భార. శాం. ౬. ౧౮౧.

ఆ. నిద్ర పెంపు నిద్ర నిగ్రహించుటయును, గొలఁది మీఱుకుడుపుఁ గుడువమియును. భార. అను. ౫. ౨౬౩.

గీ...కొలఁది కెక్కు, దైనరిపుసైన్యకోటితో... హరి. ఉ. ౩. ౧౧౨.

సీ. పన్నిరి మేరువు ల్బహుసంఖ్యలకొలందిఁ జంద్రసూర్యాకల్పశతముతోడ. వసు. ౫. ౬౪.

క. తలవెండ్రుక లెగఁగట్టెడు, కొలఁదిని నానృపకుమారకుఁడు కడిమి మెయిన్, వలుదెసలకరులగండ, స్థలఫలకములన్ లిఖించె జయశాసనముల్. నైష. ౧. ౬౨. (ఇట వయఃపరిమాణము.)

౨. అవధి, మేర.

క. తలఁపఁగ రిపులకు నిమ్మగు, కొలఁది గడచి వచ్చితిమి యకుంఠితశాహో, బలము సెఱవఁ దటి యయ్యెను...భార. విరా. ౪. ౯౩.

గీ. లస్తకంబునకొలఁదికి లక్ష్మణుండు, వెడఁదయమ్మున నభిమన్యువిల్లు దునియ, జేసి యార్చిన... భార. భీష్మ. ౨. ౭౫.

౩. శక్తి, సామర్థ్యము; శక్తితారతమ్యము; మహిమ, మహత్త్వము.

ఆ. ఇట్లు దొరలు నొవ్వ నేడ్తెఱఁ దనచేతి, కొలఁది నూపి క్రీడి వెలఁగి...భార. విరా. ౭. ౬౬.

ఆ. ఆఁడుదాన నబల నైననే నించుక, యులికి చూచుదును భయమునఁ దలరు, దుగ్రుగ్రలోచనోద్భూతవహ్నికి, నెదిరి నిలువ నీకు నెంత కొలఁది. కు. సం. ౪. ౪౩౦.

క. కొలఁది యెఱుంగక కృష్ణులఁ, గలన గెలుతు ననియెదవు...భార. కర్ణ. ౨. ౩౫.

చ. కొలఁది యెఱుంగ కిట్టిపలుకుల్ వలుకం దగుఁ గాదు నాక...భార. ఆది. ౫. ౨౦౩.

క. వెలకొని వేసవిఁ జలువయుఁ, జలివేళల నుష్ణగుణము సముచితభంగిం, గలిగించునీలతాంతము, కొలఁదులు చెప్పంగ నిచ్చ క్రొత్తలు సుమ్మీ. పారి. ౧. ౬౩.

౪. స్థితి, అవస్థ.

వ...హయదైత్యుఁడు...కుత్తుక యదరఁ దోఁక యెత్తి శకృన్మూత్రంబులు విడుచుచు వడిచి పడి యునుఱు విడుచుకొలందికిఁ జేరి చేష్టఁ దక్కి...హరి. పూ. ౯. ౧౧౩.

౫. విధము, తెఱఁగు, రీతి.

క. నాకొడుకు లెక్కుడిబ్రదు, కేకొలఁదిఁ దలంప నిప్పు డెన్నినవీరా, నీకంబు నోర్వ వచ్చునె, యీకూడినసైనికులకు నే మనువాఁడక్. భార. ఉద్యో. ౨. ౨౩౭.

సీ. వెదత్రోవ మును చెప్పి వడి నవ్వఁ దిరుగునధ్వగుకొలందినె యపత్రపయు మరల. ఆము. ౪. ౧౬౩.

విశే. ౧. పరిమాణము గలది.

క. మెడ యొఱఁగఁ జేతికైదువు, వడ నిను నీ వెఱఁగకున్నభంగి గనియెఁ గ, వ్వాఁడి యారకుంఠునవొ చె, ప్పెడుకొలఁదియె వానికరుణపెంపు కుమారా. భార. విరా. ౫. ౨౧౬.

స్రగ్ధర. ఖడ్గక్ జెండాడు మ్రాఁకుల్ కవుఁగిటికొలఁదుల్ శక్తి నొక్కొక్క ఘాతక్. మనుచ. ౪. ౯.

౨. సాటి, సమానము.

చ...గు,బ్బలసిరు లన్నఁ జోద్యములు భవ్యతరాగ్రత నొప్పునవ్వియే, కొలఁదులు వాని కింక నొనగూడునె యున్నవి యెన్నియేనియుక్. చమ. ౨. ౭౧.

గీ. కొమ్మ నామాత్యతిక్కనికొలఁదిపదివుఁ, డింక నొక్కరుఁ డెన్నంగ నెందుఁ గలఁడు. దశకు. ౧. ౯౨.

౩. అల్పము, కొంచెము, తక్కువది; అల్పసంఖ్యాకము.

క...గంగాస్నానంబునఁ, దొలఁగం గలపాతకము చతుర్దశభువనం,బులఁ గూడి చేయఁ జాలవు, కొలఁదిరె గంగాతిశయము గుణరత్ననిధీ. జాహ్నవీ. ౩. ౮౨.

ద్వి. ఉన్నతస్తనకుంభయుగళభారమున, నన్నువు కౌఁదీఁగె యుసియాట కులికి, చెలువున నేమంబు చింతించె ననఁగఁ, గొలఁదిభూషణములు కొమరారఁ బూని. రం. రా. ఉ. ౮౦ పా. ౧౧ పం.

౪. శక్యము, సాధ్యము, తరము.

చ. దళితవిరోధి యిట్టి దని దాని తెఱం గెఱుఁగంగ బ్రహ్మకుం, గొలఁదియె తా నవాఙ్మనసగోచర మద్భుతరూపము...భార. సభా. ౧. ౮౯.

గీ. కుండములసంఖ్య లెక్కించఁ గొలఁది కాదు, వాపికలసంఖ్య లెక్కింప వలను గాదు, పద్మలోచన కాశికాపట్టణమున. కాశీ. ౮. ౨౦౫.

గీ. వలదు చాటితి నతఁడు నీకొలఁది గాఁడు, చేటుతతి గాన నీ కిట్లు చెడ్డబుద్ధి, పొదముచు

న్నది...భా. రా. యు. ౧౪౩. (నీకొలఁది= నీకు సాధ్యుఁడు.)

కొలఁదికిడాయు=దగ్గఱకువచ్చు.

చ. నిలువక మెల్లఁ దాఁటు నటు నిల్చిన మెల్పు నటించుఁ బట్టఁ జే,యలఁతికిఁ జేరినం జెదిమినట్టులు దూరము దాఁటుఁ గ్రమ్మఱం,గొలఁదికి డాసినం బొదలు గొందులు సొచ్చు నడంగి నన్న న,న్వలఁ బొడసూపు మాటు గొని వచ్చిన పెండియు నందు నొండెడన్. భా. రా. అర. ౨. ౪౬.

నోరికొలఁదులు=నోటికివచ్చినమాటలు.

సీ. తోడఁబడి సొమ్మసోబడి యెఱుంగక నోరికొలఁదు లొక్కనిఁ జూచి పలికి రేని. పి. ప్ర. ౫. ౪౦.

ద్వి. ఈరీతి సాధింప నెవ్వరివశము, నోరికొలందుల నుడువంగ నేల. ద్వి. ప్రభు. ౧౧౫పా. ౨౦ పం.

వేలకొలఁదులు=సమయానుకూలములు.

చ. శివుఁ డిటు రమ్మటంచు దయచేసినచోఁ దలకెక్కు తుగ్రనై,భవమునఁ జూచుచో నడుగు వట్టితి వే మనవచ్చు నీగుణం, బవు నవు నందిన న్నిగయు నందక యున్నను గాల్లఁ బట్టుకొం,దువు హరిణాంక వేలకొలఁదు ల్గన నీ నడకల్ దలంపఁగన్. విజ. వి. ౩. ౫౧.

ఆకొలఁదులవాఁడు=అట్టివాఁడు.

క. అక్కట తప్పఁ దలంచితి, నక్కొలఁదులవాఁడె కృష్ణునల్లుఁడు పోరన్, ద్రుక్కునె బాహాగర్వము, దక్కునె నాకొడుకు మిన్ను దలపైఁ బడినన్. భార. ద్రో. ౨. ౨౪౭. (సామాన్యుఁడు అని భావము.)

ఏకొలఁదులవాఁడు=ఎట్టివాఁడు.

క. బలవంతులబలములు న,గ్గల మగుబల మెదురఁ గలుగఁగాఁ దీర్పదు నే, కొలఁదులవారికి గర్వము,నిలుచునె నయమార్గవృత్తి నిలిచినభంగిన్. భార. ఉద్యో. ౩. ౩౦౩. (ఏకొలఁదుల వారికి=ఎంతగొప్పవారికిని.)

మాకొలఁదులు=మావంటివారు.

క. ఏ నొక్కటి యడిగెదఁ జెపు,మా నలినదళాక్షి యనుడు మాకొలఁదులప,ల్కైన సదుత్తర మిచ్చెద, నానతి యిమ్మనియె నది ప్రియం బెసఁగంగన్. భార. అను. ౨. ౧౬౭. (మాకొలఁదులపలుకు = మావంటివారు చెప్పఁదగినపలుకు.)

ఎడకొలఁదిన్=అవకాశమునుబట్టి.

గీ. అసుర వధసాధనము గోయునపుడు గ్రుద్ది, తాఁచి తిరిగినఁ గృతముష్టి దండ నిలిచి,యెడకొలఁది వెన్కవడ నొయ్య నడచి నడచి... ఆము. ౬. ౨౨.

శక్తికొలఁదిన్=శక్త్యనుసారముగా.

వ...శక్తికొలఁది శ్రుతదృష్టంబు లుపేక్షింపక రక్షణశిక్షణంబు లాచరించుచు ... ఆము. ౪. ౨౭౫.

సా: క్షేత్రముకొలఁది వైభవము. పిండికొలఁది రొట్టె.

జ: కొలఁదియిడు, కొలఁదిపెట్టు, కొలఁదివేయు, కొలవేయు.

కొలఁదియిడు=కొలఁదిపెట్టు.

(లెక్కించు, గణించు)

క. కొలఁదియిడ రానిశరతతిఁ, బొలివోవక దేవశిల్పిఁ బొదివిన...హరి. ఉ. ౧౦. ౬౬.

కొలఁదిపెట్టు. స. క్రి. (కొలఁది+పెట్టు) ౧. ఎంచు, గణించు, లెక్కించు.

ఆ. వర్షధార లెన్న వచ్చు గంగావాలు, కలు గణింపవచ్చు గగనవీథి, వెలుఁగుతారకములఁ గొలఁదిపెట్టఁగ వచ్చుఁ, గాని సతుల మనసు గానరాదు. భోజ. రా. ౪. ౨౪౭.

వ. కౌరవులున్నచక్కటికిం గట్టెదురుగా నిలిచి యెల్లవారిసైన్యంబులుం గ్రమంబునఁ గొలంది పెట్టుకొనుచు నందఱకు సంజ్ఞలు నడియాలంబులుం గల్పించి...భార. భీష్మ. ౧. ౧౨౨.

http://telugutesis.com

సీ. కొలఁదిపెట్టఁగ రానికోలలు హరిమీఁద నేసె దిగ్భాగంబు లెల్లఁ గప్ప. హరి. ఉ. ౮. ౧౮౫.

౨. పరిమితముచేయు, కొంచెపఱచు.

సీ. పాడవుల సడిసన్న యొడళుల ఱెక్కయమ్ముల పెంపు గగనంబు గొలఁదిపెట్టె. భార. విరా. ౩ ౧౬౭. (ప్రాఁత ప్రతి పా.)

ాలఁదివేరు=కొలవేరు. వి. (కొలఁది + వేరు) వట్టివేరు?

సీ... అరఁటి, మోసుల వీజనంబులు సేయు కొలఁదివేళ్లిరవుగాఁ గూర్చి చామరలు సేయు. కు. సం. ౫. ౬౧౯.

ొలకొండ. వి. (కొల¹ + కొండ) త్రవ్విన నేలలోఁతు తెలిసికొనుటకై నడుమ త్రవ్వకుండ వదలిపెట్టెడుమిట్ట.

సీ. కుతలంబు వడుకొనఁ గొలకొండగా నిల్పి శరనిధి ద్రొచ్చిరి సగరసుతులు. కు. సం. ౧. ౫౨.

కొలకొల=గొలగొల. వి. (సం. కలకలః) (పక్షులు మున్నగువానిధ్వనికి అనుకరణము.)

చ. కొలకొలఁ గూయు... కోకదంపతుల్. మను చ. ౩. ౬౨.

చ. అలరుఁ బురంబునన్... నీరుకో, కొలకొల మంచుఁ గ్రుంకుమెడగుంపులవంపులు దోఁప... పొల్చుపురాతనతీర్థకుండముల్. ఆము. ౧. ౪౧.

చ. కొలకొల మంచు మేఁతలకు గూఁడుల నెల్వడు పక్షిరావముల్. పారి. ౨. ౬౯.

సీ. సందడించుచు దశాక్షౌహిణీసైన్యంబు లనిశంబుఁ గొలకొల మనుచు నుండు. జై. భా. ౧. ౯౮.

చ. కొలకొల మంచు నుండు సితకోకనదప్రభవప్రసూత నా, కోలు విది తొంటినాఁ డతిథికోటులసందడి... నైష. ౩. ౧౩.

కొలగాఁడు. వి. (కొల¹ + కాఁడు) ధాన్యాదులు కొలుచువాఁడు.

కొలగారము. వి. (√కొల¹) ౧. ధాన్యాదులు కొలిచినందుల కిచ్చుకూలి. (శ. ర, బ్రౌ.) ౨. కొలుచుట, కొలత. (బ్రౌ.)

కొలత. వి. (√ కొలుచు¹) ౧. పరిమాణము. (శ.ర.) ౨. (ధాన్యాదులను) కొలుచుట. (శ.ర.)

కొలనాడు. అ. క్రి. (కొలను + ఆడు.) తీర్థమాడు, స్నానముచేయు.

గీ. మేలితేనియ నిండినమెట్టదమ్మిఁ, జేరి కొలనాడి పుష్పాడి పేరిరక్షు, హాసఁగ నవ్వలిక్రొవ్విరి పురుటియిల్లు, వింతగాఁ జెందుఁ దేఁటిబాలెంత కంటె. కువల. ౩. ౧౨౫.

సీ. పితృవనంబునదాఁకఁ బతివిమానము వెంటఁ గైసేసి కొలనాడఁ గదలుభంగి. గీ... చిచ్చులుకఁ బోవుపికచరాతీవనేత్ర, కళ్యమేధంబు ఫలము తథ్యంబు గలుగు. కాశీ. ౨. ౯౬.

కొలను(లు్న)=కొలఁకు, కొలఁకువు. వి. దే. (సం. కూలం. త. కుళమ్. క. కొళ - మా. కలను.) ౧. చెఱువు, సరస్సు.

సీ. మరకతశైవలోత్కరముల విలసిల్లఁ గొల నని స్తణిస్థలము సూచి. భార. సభా. ౧. ౧౨.

ఉ. వీటికి నాల్గువంకలను వెన్నెలతేటలఁ బోలు నీళ్లతో, హాటకపద్మమండితము లైనకొలంకులు చూడ నొప్పుగున్. భీమ. ౧. ౯౬.

చ. పరిఖ నిజాశ్రయంబు పరిపాటిఁ దలిర్పఁ బదాబ్జవన్నిబం, గరువున నైనరాజ్యగృహకల్పన కర్ణికగాఁగ గంధసిం, ధురములు తేఁటులై మొరయఁ దోరపుఁగొమ్మలు కేసరంబులుగా, ధర యనుకొల్నిలో మెలఁగు తామరపూవసఁ గోట మీటగున్. పాండు. ౧. ౧౦౬.

గీ. కొలనఁ గరిడంపతులు పద్మకళికలొకట, కొకటి యీనెత్తి మకరంద మొలుక నమున్నె, సలిలరత్నపద్మనిలయకు నెలమితోడఁ, గపగ సభిషేకమున కెత్తుకడవ లనఁగ. ఆము. ౮. ౧౪౩.

౨. పుట్టినశిశువును స్నానము చేయించునపుడు ఆ స్నానోదకము పడుటకై కొలనివలె త్రవ్వినచిన్న గుంట.

సీ. కాయ మొనరింప జలకంబుఁ గాఁపఁ గలనఁ, గొలను ద్రవ్వింపఁ గాపు కావలయు నెడల, నరసి వేఁపాకు పురుటింట నెరయఁ జెక్కి, హెచ్చరిక గ్గియుంపరే యింతులార. ఇందు. ౨. ౫.

ద్వి...అతివ యొకర్తు...కొలనిచక్కటిఁ బాదు కొనుగద్దెపీఁట, నాసీనయై చరణాబ్జముల్ సాఁచి...ఆ.ము.క. ౨౪హా. ౧౦ పం.

వేలుపుఁగొలను=సురదీర్ఘిక, ఆకాశగంగ.

సీ. కాంచి చేరంగఁ జని మధుకైటభారి, రత్నసోపానకలితమార్గముల డిగ్గి, కులసతియుఁ దాను వేలుపుఁగొలను దఱిసె. పారి. ౪. ౨౭.

జ: కొలనాడు.

కొలపగ. వి. (కొలము + పగ) జాతివైరము.

చ. కొలపగ దీర్చుకోఁ దలఁచి...శుక. ౨ ౫౪. వేం. పంచ. ౩. ౧౯౫.

కొలపగతుఁడు. వి. (కొలము + పగతుఁడు) సహజశత్రువు

క. తల లెత్తి చూడ వెఱతురు, వెలవెలనై మాఱు పలుక నఱతురు నెఱయన్, జలియించి పఱతు రిస్సీ, కొలపగతురు గారె యాచకులు లోభులకున్. వేం. పంచ. ౨. ౧౪౧.

కొలపెట్టు. స. క్రి. (కొల^{1} + పెట్టు) కొలత వేయు, కొలుచు.

వ...శేషవాసుకిముఖ్యమహానాగంబుల ముళ్లు వేసి చుట్టినం గాని దీని మొదలివలయు కొలపెట్ట రాదు...వరాహ. ౧౨. ౪౩.

కొలము. వి. (సం. కులమ్.) ౧. వంశము, అన్వయము. (వృత్తియందు వికల్పముగా అంత్యవర్ణలోపము-చూ. కొలసామి, మొ.)

ఉ. పుట్టువు నన్వవాయమును బుద్ధి నెఱుంగము రాకొలంబునన్, బుట్టినవాఁడొ...కిరా. ౨. ౪౯. (రాకొలము=క్షత్రియవంశము.)

గీ. మానికంబపు గద కూచిమంచికొలము, నందరయ...నీలా. ౧. ౧౫.

౨. సజాతీయప్రాణిసముదాయము.

గీ. సడలువడనికడిందివాసఁగుగయాళి, బోరప్రాఁకుడుఁగొలములపులుఁగుఱేఁడ. అచ్చ. రా. బాల. ౬౩.

సీ. కలకలఁ బల్కుచిల్కలకొలంబులఁ జాల నలరు పొన్నల మూఁగి యలరు లాఁగి. యయా. ౪. ౧౫.

జ: కొలపగ, కొలపగతుఁడు, కొలసామి.

కొలవేరు=కొలఁదివేరు. (√కొలఁది)

క. కొలవేరులు నెలమాఁడులు, దలియలు నీహారవారిఁ దడిపి నయమునన్...కు. సం. ౯. ౬౭.

కొలసామి, కొలముసామి. వి. (కొలము + సామి.) కులస్వామి, కులశ్రేష్ఠుఁడు.

క. అది యొక నాఁ డంబరమునఁ, బది వేలు బకాది వారిపక్షులు సనఁగా, నదె నాకొలసాములు వో, యెదరని యడ్డముగఁ బాఱి... కేయూర. ౩. ౧౫౦.

క. జాలము నఱికి విహంగమ, జాలము బ్రదికించి కొలముసాముల హేలా, లీలం గలపుట గనుఁ గొని, యాలఘుపతనకుఁడు మూషకాగ్రణి కనియెన్. వేం. పంచ. ౨. ౪౩.

కొలారకము. వి. (√ కొల^{1}) కొలత.

గీ. కొలువడి కొలారకం బనఁ గొలుమట కగు. వేంక. మాన. ౬౭. (శ.ర.పా.)

కొలారము=కొల్లారు. (√ కొలారు-శ. ర.)

కొలారికము. వి. (√ కొల^{1}) ద్వంద్వయుద్ధము చేయ నున్నమల్లురకు కొలత చూచి తయిదువు తేర్పు అమట.

గీ. ఒంటిపోట్లాటఁ గోరుచు నున్నయట్టి, మానటీ
లకుఁ గైదువు లట్టుఁ జూచి, యేరుపఱచుట
వెలయుఁ గోలారిక మన. ఆం. భా. ౨. ౨౦౬.

కోలారికమంపు=ద్వంద్వయుద్ధమునకై రమ్మని(క టారిని) పంపు.

ఉ. పంద గులామ నీవు నొకబంటవె కెంటనికిన్క
తోడఁ బ్రాఁ,కందరి చిక్కటారిని గోలారికమం
పిననాఁటి కెచ్చటఁగా, బొందుగ దాఁగి యుం
టివిర...అహ. ౧. ౧౦౨.

కోలారు=కొల్లారు. (శ. ర.)

జ: కోలారము, కోలారుబండి.

కోలారుబండి=కొల్లారుబండి. (√కోలారు)

సీ.తండోపతండమై గండోపలము లుండుపథము
లందుఁ గోలారుబండ్ల నాఁగి. శుక. ౧. ౧౭౨.

కోలి. వి. బిల్లగోడు ఆడునపుడు బిల్లఁ బెట్టి కొట్టుటకుఁ ద్రవ్వినచిన్న పల్లము. (శ. ర.)

ఆ. కూడి గిరులఁ దరులు గొల్లంబుఁ బల్లంబు, నర
సి మిట్ట పుట్ట లడవిఁ దడవి, యోపి తోలుఁ
గోలులు నోలంబు సాలంబు,నూచి క్రంత గుం
త చొచ్చి వచ్చి. ఉ. హరి. ౫. ౩౧౧. (శ. ర.
పా.)

కోలికి(ల్కి). వి. ౧. కంటికొన. ('ముక్కు నంటిన కంటిమూల' అని శ. ర.-కాని బసవపురాణమును బట్టి కంటియావలితుద ఆవలితుద కూడ నర్థ మగుచున్నది.)

ద్వి. కొలుకులు రెండు నంగుళముల నడుమఁ, గల
యఁగఁ గన్నెల్లఁ గొలుకులై కాఁగ, నక్క
న్నుఁగొలుకులు నరచేత మూయఁ, బక్కిళ్లఁ
బింబించి పాఱంగఁ దొడఁగె. బస. పు. ౩.
౭౭౫పం.(చూ. బస. పు. ౮౦౭ పం.)

ఉ. కోఱలు చప్పరించి కనుఁగొల్కుల నిప్పుక
లొల్క నల్కమై, బోరున రొప్పి పైఁబడిన
పోతరపుంగిటి...శుక. ౧. ౧౭౯.

౨. కొక్కెము, హారాదులకు ముఖభాగమున వంపుగా నుండుబంధనసాధనము; బంధము.

సీ. ఘనకిరీటంబులు గట్టిగా సవరించి కలితకుండల
ములకొలుకు లదిమి. దశా. ౨. ౧౭౩.

(ఉదా: తాపళపుఁగొలికి, పలుపుఁగొలికి.)

క. పలుకుల నగవుల నడపుల, నలుకల నవలోకన
ముల నాభీరవధూ, కులములమనములతాలిమి,
కొలుకులు వదలించుఘనునిఁ గొలిచెద మదిఁ
లోఁగా. భాగ. ౧. ౨౨౪.

౩. కంఠము, గొంతుక.

గీ. గొంతు గొంతుక కుత్తుక కొలికి బొండు, గనఁ
గఁ గంఠంబు చెలఁగును...ఆం. భా. ౨. ౧౪౧.

కొలికికిఁ దెచ్చు=లొంగఁదీయు.

ద్వి. అలవి మీఱినముత్తియంబుల నొక్క, కొలికి
కిఁ దెచ్చు నీకొమ్మపల్వరుస. అ. మ. క. ౨. ౯౭
పా. ౨ పం.

కొలికికివచ్చు=౧. ఫలోన్ముఖమగు.

వ. ఇద్దఱకు నీడయి యున్నది కార్యంబును గొలికికివచ్చినది శుభస్య శీఘ్ర మ్మని పెద్దలు పలుకుదురు గావున దీనికిఁ దడయ నేల. వీర. ౩. ౫౪.

౨. లొంగు.

ద్వి. నిను నేఁడు ముఖమున నెత్తురు ప్రామి, కొని
గుల్లపఱుపక కొలికికిరావు. ద్వి. హరిశ్చ. ఉ.
౧౬౭ పం.

జ: కొలికిచెప్పు, కొలికిపూస, కొలికిముడి.

కొలికిచెప్పు. వి. (కొలికి + చెప్పు) కొలికి గలపాదరక్ష, పాదరక్షాభేదము.

సీ...కొలికిచెప్పులు జమ్ముగూడ లలఁతి, పిల్లఁగ్రోవు
లు...శుక. ౨. ౫౪౫.

కొలికి(ల్కి)పూస. వి. (√ కొలికి) కొలికికిఁ దగిలించెడుపూస.

మ. పొలుపారఁగా శరదంగనాతిలక మంభోజాక
రంపుంజోకా, కొలికిఁగా దామరకొల్కిపూస
వెసఁ గీల్కొఁజేసి క్రౌంచాద్రిఁ ద్రాఁ,రలతీ

లం దగు రెండుదార్లఁ జెలువారన్ వచ్చురాయంచబో, దలపేరన్ ధరియించి...చంద్రా. ౮. ౩౨.

కొలికిముడి. వి. (√ కొలికి) జారుముడి,వదులుముడి. (శ. ర, బ్రౌ.)

కొలి(ల్పి)పించు¹. స. క్రి. (√ కొలుచు¹)-ధాన్యాదికము-కొలువఁజేయు.

(వ్యవ) వాఁడు నాకు పుట్టెఁడుధాన్యము కొలిపించినాఁడు.

కొలి(ల్పి)పించు². స. క్రి. (√ కొలుచు²) కొలువఁజేయు.

(సేవింపఁజేయు.)

వ...కులగురుం డగునమ్మందాకినీనందనుండు వారి నభినందించి కొలిపించుకొని యుండె...భార. భీష్మ. ౩. ౪౨౦.

వ... ఇవ్విధంబున సుఖిం జేసి నను గొల్పించుకొని మఱియు దవ్వ సని యాకాశంబున కెగసిన...భార. అను. ౧. ౩౬౯.

కొలి(ల్పి)పించు³. అ. క్రి. (√ కొలుపు³) నాట్యయోగ్యతద్ధిత్తాదిశబ్దముల నుచ్చరించు.

కొలిమి(ల్మి). వి. (క. కొలిమె.) కమ్మరి మున్నగువారు లోహములు కాల్చుటకు నిప్పుంచెడిగుంట.

సీ. కోపంబు గదిరినఁ గొలుముల కెన యైనకన్నుల నిప్పులు గడలుకొనఁగ. భా. రా. యు. ౧౩౨౫.

సీ. వనమహీస్థలి కొల్మి ఘనకింశుకప్రసూనంబు లంగారవారంబులు...ప్రబంధ. ౪౪.

గీ. తామ్ర మాదిగఁ గలయట్టిధాతుచయముఁ, గొలిమి నిడి యూఁదఁ గీ డెల్లఁ బొలియునట్లు, ప్రాణపవననిగ్రహమునఁ గ్రాఁగిపోవు, ననఘ యింద్రియజనితదోషాలి యెల్ల. మార్క. ౩. ౩౧౫. ఆం. భా. ౨. ౨౯౯.

జ: కొలిమితిత్తి.

కొలిమితిత్తి. వి. (√ కొలిమి) కొలిమి యూఁదెడి తిత్తి, భస్త్రి.

గీ. కొలిమితిత్తి యనంగను జెలఁగు భస్త్రి. ఆం. భా. ౨. ౨౯౯.

కొలుచు¹(ల్చు). స. క్రి. కొలతవేయు.

గీ. పాటితూమున రసము దైవాఱఁ గొలిచి. హర. ౧. ౨౩.

మ...త్రైవిక్రమ,స్ఫురణన్ మించఁ బదాంబుజం బాకటిచే క్షోణీస్థలిం గొల్చి...దశా. ౫. ౧౧౪.

ఉ...అవ్వధూటిక్రొ,ల్గన్నులు చేరలం గొలువ కైవడి...నైష. ౭. ౩౯.

చ.... చందనపుమానికఁ గొల్చినమాళ్లు గల్గి శో, భిలుదురు రెడ్డిబిడ్డలు...శుక. ౨. ౮౦౬.

వి. ౧. ధాన్యము; వరిధాన్యము.

క. కొలు చపహరించునన్నరుఁ, డెలుకయుఁ బంది యును నైనయీదుర్జననం,బులఁ బొందు ... భార. అను. ౮. ౨౬౧.

గీ. నెట్టుకొని కొల్చు పోఁకకుఁ బుట్టెఁ డమ్మె, శ్రీరఘుస్వామి రాజ్యంబు సేయునపుడు. ఉ. రా. ౭. ౧౪౧.

సీ. దవసంబు కొలుచు నా ధాన్యంబు రాజిల్లు... ఆం. భా. ౨. ౨౩౬.

క. కొలుచు యవలు సెనగలు మినుములు తిల లావలు కుసుత్థములు మ్రుచ్చిలినన్. మార్క. ౨. ౧౧౪.

జ: కొల¹, కొలకొండ, కొలగాఁడు, కొలగారము, కొలత, కొలపెట్టు, కొలారకము, కొలారికము, కొలిపించు¹, కొలువడి.

కొలుచు²(ల్చు). స. క్రి. ౧. ఉపాసించు, ధ్యానించు.

ఉ ... సూరిచే,తోయచిరాబ్జబోధనరతుం డగుదివ్యవరాశరాత్మజాం,భోరుహమిత్రుఁ గొల్చి... భార. ఆది. ౧. ౨౨.

క. ...నా,రాయణుఁడె వరంబు కొల్వ మతని నటంచుకన్. ఆము. ౪. ౮౪.

౨. సేవించు, ఓలగించు.

ఆ. గురుని గురుతనూజుఁ గొలిచి యయ్యిరువుర,నెమ్మి వడసెఁ దనదు నేర్పు పేర్మి. భార. ఆది. ౩. ౧౧౦.

క. శైలసుతాపతి భక్తుల,పాలిటిపెన్నిధి వసించు భక్తిం గొలుమీ. కాళ. ౩. ౫౭.

౩. నమస్కరించు.

గీ. ...కేల్మొగిచెఁ గొలిచె, సెఱఁగెఁ జేమోడ్చె నన నమస్కృతి యొనర్చె, ననుట...ఆం. సం. మాన. ౩౧.

జ: కొలిపించు^{2}, కొలుపు^{2}, కొలువు, కొలువుకాఁడు, కొలువుడుకాఁడు.

కొలుపు^{1}(ల్పు). అ. క్రి. ౧. ఇష్టపడు, సమ్మతించు.

క. ఈయనతో రణ మిప్పుడు, సేయఁగ మది గొల్పదస్త్రశిఖరికిఁ జేరం, దోయజమిత్త్రుఁడు నేఁటికిఁ, బోయి మనము వత్త మెల్లిప్రొద్దున ననికిన్. భార. భీష్మ. ౨. ౨౫౨.

క. కావున నినుఁ బెడఁబాయఁగ, నో విహగవరేణ్య కొలుప దుల్లంబు...కళా. ౨. ౧౮౯.

౨. సమ్మత మగు, ఇష్ట మగు.

క. ఈ వేదమాట లెల్లను, గోపవివశుఁ డైననాకుఁ గొలుపవు... భార. అను. ౧. ౧౧.

ఉ. ...మత్స్వరో,దీరణమెత్తి కోలునకు నీడుగఁ బల్కెడువీణ లేద యొం,దారసి చూచినం గొలుప దాత్మకు దానను బాట మిక్కిలిన్. కళా. ౮. ౧౯౭.

౩. పనికివచ్చు, చెల్లు, సాగు.

ద్వి. తక్కువ నీవట్టితానకంబులును, గొలుపవు మాయెడఁ గుటిలవిచార. ద్వి. హరిశ్చ. పూ. ౧౭౮.

ఉ. మాయలు గల్గుదుష్టులకు మాయపుభంగులె మందు గాక ని,ర్మాయత నుల్లసిల్లెడుపరాక్రమశీలు గొల్పునెట్లు...భార. శల్య. ౨. ౫౨.

కొలుపు^{2}(ల్పు). వి. (√ కొలుచు^{2}) ౧. సేవ.

ఆ. ... జంగమమల్లికా,ర్జునునికొలుపు మొసరు మనుఁగఁ గొనుట. కు. సం. ౧. ౧౨.

గీ. హరి యొకండ జగత్కర్త యఖిలభర్త, విశ్వసంహర్త భోక్త వివేకయోక్త, తలఁపుబలుపును గొలుపును దెలుపు నతని, దనర కావింప నగు నొండుదిక్కు వోక. నృసిం. ౪. ౧౦౩.

౨. నమస్కారము.

సీ. జోత చాఁగిలి కొల్పు జోహారు గిడిగిడి మోడుపు చేకూర్పు మ్రొక్కు మొగుపు...అమరు దండము పేల్లు...సాం. ని. మాన. ౨౫.

వ. ...ద్వారవతియందలియాదవేంద్రునకుఁ గొలుపు వ్రజస్థానమందలిగోపీజనప్రియునకు గొల్పిళ్లు...ప్రబంధ. ౭౭౦.

౩. గ్రామశక్తికి చేసెడియుత్సవవిశేషము.

గీ. ...తద్విశేషంబు లొప్ప...జాతర కొలు పన...ఆం. భా. ౧. ౧౪౩. (వ్రాతప్రతి పా.)

కొలుపు^{3}(ల్పు). అ. క్రి. (శ. ర.) నాట్యయోగ్యతద్ధిత్తాదిశబ్దముల నుచ్చరించు.

వి. కొనుగోలు, నాట్యయోగ్యతద్ధిత్తాదిశబ్దోచ్చారణము.

వ. కలమధురకిన్నరీనిక్వాణంబులరాణం ద్రాణఁ జెలుచువిన్నాణంపుఁగొల్పు టెలుంగులును... మనుచ. ౫. ౮౧.

జ: కొలిపించు^{3}.

కొలుపు^{4}. స. క్రి. కొను ధాతువునకు ప్రేరణరూపము.

(పురికొల్పు.)

క. అలిగి దశార్ణాధీశుఁడు, కొలిపెను భగదత్తుమీఁదఁ గ్రూరగజము...భార. భీష్మ. ౩. ౧౫౧.

ఆ. పోరు వడపె దృఢమనోరథహరికుంజ, రోగ్రబలము గొలిపి యాగ్రహమున. రాఘవ. ౪. ౧౨౧.

(పుట్టించు, కలిగించు.)

క. చాలఁగ నిచ్చలు వెన్నయుఁ, బాలుం గుడుకగొని తల్లి పట్టికి వెలవిన్, వ్రేలిడి యింతింతి యకాఁ, గ్రోలించును వెరవుతోడ రుచి గొలుపు క్రియన్. హరి. పూ. ౫. ౧౯౩.

మ...అగ్గలికన్ దారొక్కని తీవ్రబాణతతి యాకాశంబునన్ జీకటుల్, గొలుపన్ నిల్చి పెనంగి రయ్యాహితులన్ ఘోరప్రకారంబులన్. హరి. ఉ. ౩. ౧౧౦.

చ...రామభద్ర చెవికిన్ జవి గొల్పు భవత్కవిత్వముల్. రామా. ౧. ౧౩౦.

(-కను-గీఁటు, గిలుపు.)

చూ. కనుగొలుపు.

(వ్యాపింపఁజేయు, ప్రసరింపఁజేయు.)

ఉ. ఏటి గుణించి పల్కు వినుమ వేటికి నీభయమోహభంగి రయొ, ప్పాట భవత్సమాన మగుపాటి సరిన్నికరంబు లేదు వా, పాటవ మొప్పు మత్పదముపైఁ బ్రవహింపు మదాజ్ఞ నన్నన, చ్చోట సపాటమై కదలిపోటియుఁ గొల్పె నిజప్రవాహమున్. పాండు. ౨. ౧౩౫.

కాటుకొల్పు=కాటుకొనఁ జేయు, కలవఁజేయు, ఉసికొల్పు.

సీ. ఇవి కాటుకొల్పిన వృద్ధకూర్మమువీపుచి పైపైన నెఱచిక్కై చింపఁ జాలు. మనుచ. ౪. ౩౧.

కొల్పుడుచేతులు = చేమోడ్పులు, నమస్కారములు.

రగడ. చైత్రకూటమున సరసతఁ గొల్వగు, గోవిందునకును గొల్పుడు చేతులు. హంస. ౪. ౨౧౩.

కొలువడి. వి. (√ కొలుచే¹) కొలత.

సీ. కొలువడి కొలారకం బనఁ గొలుచుట కగు. వేంక. మాన. ౬౮.

కొలువాసములు. వి. ఒకవిధ మగుచేఁప, రాజీవము. (శ. ర.)

కొలువు(ల్వు). వి. (√కొలుచే²-త. కొలు) ౧. సేవ, పరిచర్య.

చ...ఏ, వప్పఁగొలువైన నాకు నిలువన్ మది గొల్పదు గాన నిన్ను భూ, మిపతులలోన సాధుజనమిత్త్రుఁడు నా విని కొల్వ వచ్చితిన్. భార. విరా. ౧. ౧౯౬.

సీ. కొలువటం చనఁగను వెలయు సేవావృత్తి... ఆం. భా. ౨. ౨౨౮.

౨. ఆస్థానము, రాజసభ.

క. అలయక యందఱుఁ జెప్పం, గలయంతయుఁ జెప్పి రతఁడు గటకటఁబడి యక్కొలువు వెడలి పోయెన్...భార. ఉద్యో. ౪. ౮౦.

చ...కొల్వున కేఁగుదెంచి మన్ననఁ బ్రజవిన్నపంబులు వినంగదవయ్య...విక్ర. ౩. ౪౪.

సీ...ఆస్థానసంజ్ఞయై యలరు నోల. గీ. గమ్మి కొలువన...ఆం. భా. ౨. ౧౬౧.

౩. ఆస్పదము, స్థానము.

క. ఈవసిపాపని నిచ్చట, నీపెనుఁబామునకు నిట్టులెర సేసిన యీ, యాపదకుఁ గొలువుగాఁ గల, యీపాటున కేమి పాప మేఁ జేసితినో. హరి. పూ. ౬. ౩౨.

క. పొలఁతి సుపుత్త్రయు నిదుమకుఁ, గొలువుగ వట్టడవిలోనఁ గొడుకుం గాంచెన్. దశకు. ౨. ౯౦.

కొలువగు=సభ కలవాఁడగు, సభచేయు. (చూ. అగు. ౧౫ అర్థము.)

మ. ఖుసి మీఱన్ సురధాణ నిండుకొలువై కూర్చున్నచో...హర. పీఠి. ౨౨.

శా...సనకాదిసంయములు శశ్వద్వేదవేదాంతవిద్యావేదుల్ ప్రమదంబునం గొలువఁ గొల్వై యున్నయద్దేవునిన్. వి: పు. ౧. ౧౭౫.

కొలువిచ్చు, కొలువొసఁగు=కొలువగు, సభచేయు.

వ. విరాటుండును వెడలి వచ్చి బయలికొలువిచ్చుటం జేసి తదాస్థానంబు సేరం బోవునప్పుడు. భార. విరా. ౧. ౧౭౪. (బయలికొలువిచ్చు=బహిరంగసభచేయు.)

సీ. మిసిమిదువ్వలువ బన్నసరంబు మొగలి రేకులుఁ
దాల్చి జామెక్కి కొలువోసంగి. ఆము. ౪.
౧౩౫.

కొలువుకూటము, కొలువుసాల, కొలువుహజారము = ఆస్థానమండపము, సభామందిరము.

క... కురురాజే తెంచెఁ గొలువుకూటంబునకున్. భార. ఉద్యో. ౪. ౧౩౭.

ఆ. భావములు దలిర్ప సేవించియుండ న,క్కొలువుసాల యొప్పెఁ గురువరేణ్య. భార. శాం. ౧. ౩౭౨.

చ. అలరులపాన్పు పచ్చడము నై నవరత్నమయాతపత్రమై, కొలువుహజారమై యలముకుందుని యిచ్చకు వచ్చినట్లనే, యలరుననంతకుండలి సహస్రముఖంబుల నాకు సూక్తిమం,డలి కృప చేసి ప్రోచుఁ గృతినాయకు గొబ్బరినారసింహునిన్. రామా. ౧. ౪.

కొలువుగూర్చుండు = కొలువునందుఁ గూర్చుండు, సభాసీనుఁ డగు.

గీ... జన్నయసిద్ధమంత్రి, కొలువుగూర్చుండి నను వేడ్కఁ బిలువఁ బంచి. విక్ర. ౧. ౧౯.

కొలువుసేసికొను = కొలువు కుదుర్చుకొను, సేవ సంపాదించుకొను.

క. కని కొలువుసేసికొని మా,లిని నాఁ జని సాధ్వి యిది మలీమసవృత్తం, బునపొంతఁ బోవ దన్నఁడు, నను వ్రేఁకఁదనంబు దోఁచునట్లు చరింతున్. భార. విరా. ౧. ౧౦౬.

కొలువుదీర్చు = సభచేయు.

చ... పెద్దకొల్వుదీ,ర్చె వలువ యంచు నెంచి... దశా. ౧. ౨౬౩.

కొలువుమ్రొక్కు = సభతీర్చియున్న రాజాదులకు మ్రొక్కెడిమ్రొక్కు; మ్రొక్కు.

గీ. చేరి వేర్వేఱ బారులు తీరి కొల్వు, మ్రొక్కు మ్రొక్కిన వారలముఖముఁ జూచి. దశా. ౨. ౩౯౧.

వ. ధర్మపురియందలియోగానందునకుఁ గొల్వుమ్రొక్కు శ్రీకాకుళమందలి తెలుఁగురాయనికి దండము.... ప్రబంధ ౯౯౦.

కొలువువిరియు = సభచాలించు.

గీ. కార్య మొక్కఁడు గనిన మాత్సర్యమున నొ,కండు గాదని ఖండించుఁ గన్నెఱింగి, యిరువురను గాదనక కొల్వువిరిసి మీఁద, నల్లవాఁ డెన్ననది సేయ నగు శుభంబు. ఆము. ౪. ౨౨౭.

కొలువుసింగారమగు = కొలువుండుటకై (రాజాదులు) అలంకరించుకొను.

గీ. పొసఁగఁ గుంకుమగంధపుఁబూఁత రత్న,హారములు గానరా ముత్తియంపుటంగి, రహిఁ దొడిగి పెద్దపీతాంబరంబు వెలయఁ, గొలువుసింగారమయ్యె రఘుప్రభుండు. ఉ. రా. ౫. ౨౪౭.

కొలువుసేయు = సభచేయు; నివసించు.

గీ. భోగివశమైన గేదంగిపూవునకును, వగచు మదిఁ గొన్ని బంధుజీవకలతాంత, గుచ్ఛములలోన నొకకొన్ని కొలువుసేయుఁ, దేఁటు లఖిలర్తుమయవనీవాటిఁ గమిచి. పాండు. ౧. ౧౯౧.

క్రొలువుకాఁడు = కొలువుడుకాఁడు. వి. సేవకుఁడు. (శ. ర.)

క్రొలువు(ల్వు)డుకాఁడు = కొలువుకాఁడు.

గీ... సేవకాఖ్య లగు జీత,గాఁడు కొల్వుడుకాఁడనఁగాను... ఆం. భా. ౨. ౧౯౪.

క్రొలె = కొలె. అవ్య. ద్రు.

(మొదలుకొని.)

శా... భూపాలుఁ డా,రామక్షోణికిఁ జన్ననాఁటఁగొలె నిద్రాసౌఖ్యము ల్మానినాఁ,డేహా యంచు వచింప వింటిఁ దములో సీకాంతలీలాగతిన్. వసు. ౪. ౭౬.

(ఉండి-పంచమ్యర్థకము)

[illegible] మెక్కువాళ్లఁగొలె నిన్నుఁ గనుంగొ

నకున్నయట్టి మా,తపములు పండె ... భాగ.
౯. ౩౧౯.(వ్రాఁతప్రతి. పా)

కొల్ది=కొలఁది.

(విధము, రీతి.)

స్రగ్విణి... ఓపుత్ర నీవార్త దంభోళిధారా,కూలఁ
గాత్రయ కీకొల్ది నన్నెట్టికిన్, జాలినొందిం
చె నాజాడ యింకెట్టిదో, తూలుమీతల్లికిన్
దుఃఖ మెట్లా యునో. భాగ. ౬. ౪౫౩.

(పరిమితి, పరిమాణము)

ఉ... తమ్మిపె,న్గడెము చాటు చేసి తొవసేజము
కొల్దికిఁ గ్రమ్మి దిక్కు ల్లల్లాడఁగ జాజిపూస
ఖళ మంది ఘనధ్వని మీఱ నార్చుచున్. చం
ద్ర. ౨. ౧౫౯. (తొవసేజముకొల్దికిన్=క
లువబాఁకు అంతయును శరీరములోనికిఁ దూ
ఱునట్లు.)

(శక్తి, బలము.)

మ... మేలుకున్నన్ బోసి తెచ్చినదుడ్లన్ గుది
కోలలం దఱుముచున్ జేకొల్దులన్ మోఁది
...శ్రీరం. మా. ౩. ౯౯.

మ. వెడవింట న్ననువాఁడిపూములుకు లోలిం
గూర్చి బిట్టార్చి నెవ్వడిఁ జేకొల్దిగఁ దీసి...
నీలా. ౩. ౧౩. (చేకొల్దిగన్ = చేతియొక్క
యావచ్ఛక్తితోడను.)

కొల్ల. వి. (త. కొళ్లై. క. కొళ్లె) దోఁపుడు.

ద్వి. ఏచి కొల్లకుఁ బోయి యెదు రెదు ర్గాను, బై
చీర గోల్పడ్డభావన దోఁచు. బస. పు. ౭. ౫౯౯
పం.

సీ. చెఱయుఁ గొల్లయు లూటి సీమలో లేకుండ
దండెత్తవలయు శాత్రవులమీఁద. నీతి. ౩౦.
ఆం. భా. ౨. ౨౨౩.

విణ. అతిమాత్రము, సమృద్ధము, పుష్కలము.

ఉ... ఫలియించెను గోరిక లెల్లఁ గొల్లగా. దశా.
౨. ౧౫.

క. ఎల్లరు మెచ్చనిమక్కళి తుల్యంబున మెచ్చుఁ
గాక యొకఁ డుష్ప్రకులం, బొల్లనిపల్లవితామ్ర
ము, గొల్లలుగాఁ బొగడ నొక్క కోయిల కే
దే. కవిక. పీఠి. ౨౦.

ఉదా: పదిరూపాయలు నాకు కొల్లకొల్ల (శ్రా)

కొల్లలుఁగొమ్ములువోవు=అధికమగు,అతిశయించు.

ఉ. ఇమ్మెయి సేమిటం గొఱఁత యించుక లేక చ
రించు చున్కికిన్, సమ్మద మంది నాదుగృహ
సంపద పొంపిరివోవనీక ముఖ్యమ్ముగ నిర్వ
హింపు మని యైహికభూరిసుఖంబు గొల్లలుం,
గొమ్ములువోవఁగాఁ బనిచె గోమిని శక్తికుమా
రుఁ డర్థితోన్. దశకు. ౧౦. ౧౧౧.

కొల్లవట్టు=దోఁచు.

మ... ఈశ్వరభూభర్త బెడందకోటయుపనాశ్వ
వ్రాతమున్ భీమసంగరరంగంబునఁ గొల్లవ
ట్టుకొని వీఁకం గందుకూరిపురాం, తరసీమం
బునఁ జక్కఁగా నఱికె దుర్గాంతారిసంతాన
మున్. వరాహ. ౧. ౩౧.

జ: కొల్లకత్తె, కొల్లకాఁడు, కొల్లగొట్టు, కొల్లగొ
ను, కొల్లపడు, కొల్లపఱుచు, కొల్లపుచ్చు,
కొల్లపెట్టు, కొల్లరి,కొల్లవిడుచు,కొల్లవోవు,
కొల్లాడు.

కొల్లకత్తె. విణ. (√కొల్ల) కొల్లపెట్టునది(ఆఁడుది-
శ. ర.)

కొల్లకాఁడు. విణ. (√కొల్ల)కొల్లపెట్టువాఁడు.

గీ. బల్లిదుండయి చీకటికొల్లకాఁ డవక్రవిక్ర
మగతి దిశ లాక్రమింప. ఘటికా. ౨. ౧౪౦.
(చీకటికొల్లకాఁడు=చంద్రుఁడు)

కొల్లకొట్టు. స. క్రి. (√కొల్ల) ౧. కొల్లపెట్టు,
దోఁచుకొను. ౨ కొల్లగా సంపాదించు. (శ. ర,
వై.)

కొల్లగొను. స. క్రి. (కొల్ల + కొను) కొల్లపెట్టు,
దోఁచుకొను; పుష్కలముగా పడయు.

మ. అపనీతతిదశేంద్రుచూపుబరి కన్యాగండపా

తిద్వయీ, నవలావణ్యరసంబుఁ గొల్లగొని
యంతన్ జెంత ఘాలంపురా,జు విలోకించి
చలించి కైకొనినయాసామ్మెల్లఘర్మాంబుకై,
తన మొప్పన్ వెసడించి తూలెఁ గబరీతా
పింఛకుంజాంతమున్. మనుచ. ౫. ౮౨.

గీ. ఇవ్విధంబున నిశ్శంక నేసరేఁగి, యెల్లవారును
మోక్షంబుఁ గొల్లగొనఁగఁ, జూడఁ జాలక
యింద్రాదిసురలు గూడి, కదలి వైకుంఠపతి
సమ్ముఖమున కరిగి. వరాహ. ౧౦. ౧౩,౨. ౭౬.

కొల్లపడు. అ. క్రి. (√ కొల్ల) కొల్లవోవు, అపహృతమగు. (చూ. కొల్లపఱచు.)

కొల్లపఱ(ఱు)చు. స. క్రి. (√కొల్లపడు) కొల్లపెట్టు, దోఁచుకొను.

గీ. ఆఫిరంగులరవళికి నానృపాలు, శిబిర మెల్లఁ
జికాకయి చెదరఁ దొణఁగె, నపు డరాజక
మైన తదావసథముఁ, గొల్లపఱచిరి కొల్లసు ల్గొ
ల్లగాను. రంగా. ౩. ౨౬౫.

కొల్లపుచ్చు. స. క్రి. (చూ. కొల్లవోవు-√ కొల్లపోవు) ౧. చూఱగొను, అపహరించు.

గీ. ధవలకాంచనరత్నాదివివిధవస్తు, కోటి నెల్ల
ను నందంద కొల్లపుచ్చి, ప్రజలఁ జెఱపట్టి
... భాగ. ౧౦ ఉ. ౮౩౮.

౨. చెఱచు, భ్రష్టము చేయు.

గీ. స్త్రీలు దుర్జనగోష్ఠి వర్జించి కులము, శీలమును
గొల్లపుచ్చక యాలి భర్తృ,వశత వర్తించిరే
ని వైవస్వతాల,యంబుఁ జొరక ప్రవేశింతు
రమరపురిని. జాహ్నవీ. ౩. ౭౯.

కొల్లపె(వె)ట్టు. స. క్రి. (√కొల్ల) ౧. దొంగిలించు; దోఁచుకొను, కొల్లకొట్టు.

మ...ఏరా కృష్ణ వ్రేపల్లెలో, నను బాల్వెన్నలు
కొల్లపెట్టితని యన్నన్ ...దశా. ౯. ౧౯౬.

మత్తకోకిల. ప్రల్లదంబున వేల్పు లుద్ధతిఁ బాఱి
రాజనివాసముం, గొల్లవెట్టి సమస్తవిత్తముఁ
గ్రూరతం గొనిపోవఁగా. [illegible]

౨. పుష్కలముగా పడయు, అధికముగా సంపాదించు.

చ. దురితము లెన్ని చేసితినొ తొల్లిటిజన్మమునం
దుఁ గాశికా,పురమున సర్వజంతువులు భూ
రివిముక్తులు గొల్లవెట్టఁగా, హరహర నెత్తిఁ
జేతు లిడి యశ్రులు గన్నుల నుప్పతిల్లఁగాఁ,
గరినిభయానతో నిద పాకాలెద మిన్నులు
వడ్డచోటికిన్. కాశీ. ౨. ౧౫౬.

కొల్లరి. విణ. (కొల్ల + అరి-ఇది 'కల్లరి'వంటిది) కొల్లగొనువాఁడు, దోఁపుడుకాఁడు.

గీ. కొల్లపఱచిరి కొల్లసు ల్గొల్లగాను రంగా. ౩.
౨౬౫.

కొల్లవిడుచు. స. క్రి. (√కొల్ల)-కొల్లగాఁ గొన విడిచిపెట్టు- ౧. యథేచ్ఛముగా ననుభవింపనిచ్చు; పుష్కలముగా నొసఁగు.

గీ. అదియుఁ గాక మరుత్తుండు యజ్ఞవేళ,నుచిత
దక్షిణ లర్పించి యున్న ధనముఁ, గొల్లవిడిచిన
బ్రాహ్మణు లెల్లఁ దనిసి,విడిచి రర్థంబు...జై.
భా. ౧. ౭౩.

గీ. కుమ్మరావంబు కడవలు కొల్లవిడుచు, బాలురకుఁ
దియ్యపండులు పంచియిచ్చుఁ, జెలులుఁ దా
నును వ్రతములు సలుపుచుండుఁ, దామరసనే
త్ర పుత్రసంతానకాంక్ష. శివరా. ౨. ౮౦.

౨. వశపఱచు, అధీనము చేయు.

గీ. కుంది తలపోఁతలకు మదిఁ గొల్లవిడుచు,విడిచి
దరి దాపు లేమిఁ బెన్వేతల మునుఁగు,మునిఁగి
యెవ్వరు పిలిచినఁ గినియు మిగుల,హరిసుతుం
డు ప్రభావతీవిరహవశత. ప్రభా. ౨.౧౧౧.

కొల్లవో(పో)వు. అ. క్రి. (శ.ర. కాని కాశీ.లోని సాధకప్రయోగమునుబట్టి 'కొల్లఁబోవు' అని గ్రహించుట యుక్తము-కొల్ల+పోవు) ౧. చూఱపోవు, అపహృతమగు.

సీ. వాడకంబులు గొన్నవార లేఁగిరి తోఁట లె
ల్ల [illegible] చేఁ గొల్లవోయె. శుక. ౨. ౩౬౦.

౨. చెడు, భగ్నమగు.

మ...నా, దివృథాజన్మము గాదె నాతపము భక్తిం బాడు గాకున్నె యే,ల విచారింపఁగ నెల్లియున్ వ్రతము కొల్లంబోయినన్ జాచెదన్. కాశీ. ౨. ౧౧౪.

కొల్వణి. వి. నాట్యవిశేషము.

ఉ. దేశివిధంబు రట్టణము దివ్యకళాపియుఁ గోలచారి కై,లాసకి పేరణీవిధము లాఁగులు జక్కిణి చిందుకొల్వణుల్, బాసలు కోపుఁ జాపులును బాట పదాభినయంబు లేకయున్, వానికి మీఱి నాట్యకలనం బ్రకటించెను హావభావముల్. శ్రీరం. మా. ౪. ౧౬౨.

కొల్లాడు, కొల్లలాడు. స. క్రి. (కొల్ల+ఆడు)

౧. దొంగిలించు; దోఁచుకొను; హరించు.

గీ. మహిమ దీపింప విటవిటీమానధనము, కలికితనమునఁ గొల్లాడుకన్నగాఁడు. ధనా. ౧. ౩౪.

సీ. ఉపవీతములు ద్రెంచి యుర్వీసురుల నొంచి యగ్రహారములు కొల్లాడి కాల్చి. ఉ. హరిశ్చ. ౪. ౭౪.

మ...గొల్లగుబ్బెతలమానం బెల్లఁ గొల్లాడఁడే. దశా. ౧౦. ౭౦.

సీ. నల్లగల్వలచెల్వు కొల్లలాడుచు రూఢి కెక్కుచొక్కపుమేనిచక్కఁదనము. పరమ. ౩. ౭౦. (ఇట ఔపమ్యద్యోతకము.)

ద్వి. గోవిందుచీరంబుఁ గొల్లలాడింతు. ద్వి. హరిశ్చ. పూ. ౧౨౪౦. (ఇట 'ఉడిగించు, పోఁగొట్టు' అని తాత్పర్యము.)

౨. కొల్లగా సంపాదించు, యథేచ్ఛముగాఁ బడయు.

క...కొ,ల్లాడిరి కైవల్యలక్ష్మి నమరులు మునులున్. కాశీ. ౨. ౩౮.

౩. యథేచ్ఛముగా ననుభవించు.

గీ. ఎనపెఁ గదవమ్మ నీమనోభీష్ట మితని, యలయఁ బ్రాయంబు కొల్లాడు మనుమఁ బలికె. శుక. ౪. ౨౩.

కొల్లాబండి=కొల్లారుబండి. (శ. ర.)

కొల్లాయపంచె. వి. చిన్నయంగవస్త్రము.(శ.ర.) ఇట్టే 'కొల్లాయగుడ్డ' (వా.)

కొల్లారము=కొల్లారు. (√కొల్లారు-శ. ర.)

కొల్లారు=కొల్లారము, కొలారము, కొలారు. వి. చతుశ్శాలము, నాలుగిండ్లబవంతి, నడుమ బయలును నాలుగుప్రక్కల కట్టడమును గలయిల్లు. (శ. ర, బ్రౌ.)

జ: కొల్లాబండి, కొల్లారుబండి, కొల్లారము.

కొల్లారుబ(ర్బ)ండి=కొలారుబండి, కొల్లాబండి. వి.(కొల్లారు+బండి-క.కొల్లారు. త.కులారి.) కంబళివాహ్యకము,కంబళిచేఁ గప్పఁబడినబండి.

గీ. పావలటు మీటి కొల్లారుబండి యెక్కి, దురదురన రంభయింటికి నరిగి తనకు,పయనమెఱిఁగించి సమ్మనపడనిదానిఁ, గుస్తరించుచు ననిపించుకొని యతండు. కువల. ౪. ౨౧౩.

సీ. కంబళివాహ్యకాఖ్య లగుఁ గొల్లార్బండి పాటబండి హొరాయిబండి యనఁగ. ఆం. భా. ౨. ౨౦౧.

కొల్లి. వి. ఒకానొకచెట్టు. (శ. ర, బ్రౌ.)

కొల్లు, కొల్లుకట్ట, కొల్లుగుంట. వి. నీళ్లగుంట. (బ్రౌ.)

కొళ్లు^{1}. వి. దగ్గుటయం దగుధ్వని కనుకరణము. (ఆమ్రేడితమున 'కొళ్లుకొళ్లు')

సీ. గుత్తుగుత్తని కొళ్లుకొళ్లున దగ్గుచోఁ దవిలిన చెవ్వులు చిందఱ్లుపోవ. విప్ర. ౪. ౧౯.

కొళ్లు^{2}. వి. బ. (సం. కుళుత్థః. త. కొళ్లు) ఉలవలు. (బ్రౌ.)

సీ. రవయుప్పు నీరుల్లిరసము నించినకొళ్లగంజి

కాఁగులగుంపు కడు రహింప. గీ...పానీయశాల యొప్పె. హంస. ౨. ౧౫౯.

సీ. కలదండిపసిఁ బిండి కాఁచి చేమిరివెట్టి యొ
ఱఁగకుండఁగఁ బట్టి యుట్టి నొట్టి,కొల్లపంకటి
తోడఁ గూడునీళ్లిడి జాగు నెరపక బంటు
బానిసలఁ బనిచి. వేం. పంచ. ౪. ౪౫౫.

కొవ్వెర=కొబ్బెర. వి. కొబ్బెరకాయయందలి పేసము, గుంజు.

సీ...కొబ్బెరసఁ గొవ్వెర యటంచనఁగఁ దత్పె
శ మెసఁగు. ఆం. భా. ౨. ౭౯.

కొస. వి. ౧. కొన, అగ్రము, చివర.

సీ. కొసవెండ్రుకలఁ బట్టి కూలెట్ట సింగంబుఁ బ
ట్టి తేకున్న నీబంటఁ గాను. వేం. పంచ. ౨. ౧౯౪. (కొసవెండ్రుకలు=వెండ్రుకలకొనలు)

౨. కొంగు.

గీ. కట్టి తోడి పూసి కైసేసి కౌతుకమునఁ,గొస
దిగఁగ నీలిపుట్టంబు మునుఁగువెట్టి,గాజు లెగఁ
ద్రోసి చప్పుడు గాకయుండ,వచ్చె నూర్వశి
యర్జునావాసమునకు. హర. ౭. ౧౧౯.

విణ. కడపటిది, చివరది.

గీ. నిన్నుఁ జంపఁగఁ దలపోసి నీదుమంత్రి,వరు
లు గాచుచు నున్నారు వలదు గోత్ర,కలహ
మీచెడుబుద్ధి యేకరణి నబ్బె,నన్న యింకొ
క్కకొసమాట యాలకింపు. మొ. రా. యు. ౧. ౨౩.

జ: కొసగలముత్తెము.

కొసగలముత్తెము. వి. (√ కొస) ముంతమామిడిపండువలె నుండుముత్యము. (ఈజాతిముత్తెము చాల విలువ గలది. బ్రౌ.)

కొసరు. అ. క్రి. ౧. మాటిమాటికి కూయు. (చూ. వి. ౧. అర్థము.)

సీ. పారిజాతకలతాపల్లవంబులు మేసి కొసరె ను
ద్యానపుంస్కోకిలములు. హర. ౭. ౨౩౫.

గీ. కోకిలము పంచమశ్రుతిఁ గొసరినట్లు. క్రీడా. ౧౦౧.

౨. విజృంభించు.

చ. కొసరి వసంతకాలమునఁ గోయిల గ్రోల్చినభం
గి నేడ్చె న,బ్బిసరుహనేత్ర ... కాశీ. ౫. ౧౬౯.

గీ. కల్పతరుపల్లవంబులు గమిచి మేసి, కోకిలం
బెప్డు గూయునో కొసరి యనుచు. నైష. ౪. ౨౦.

౩. సంకోచించు; జంకు.

క. బోరనఁ బ్రత్యక్షంబై,కోరినవర మేమి యైనఁ
గొసరక యిత్తున్. భాగ. ౧౦ ఉ. ౭౩౪.

ద్వి. అసమంజసుం డనువగ్రనందనునిఁ, గొసరక
పురి వెళ్లఁగొట్టఁగా లేదె. రం. రా. అయో. ౧౧౦ పొ. ౧౩ పం.

గీ. అనుచు హరిణాంకమూర్తి తీవ్రాంశుఁబోలెఁ,
గొసర కగ్నిఁ బ్రవేశించెఁ గువలయాక్షి. కాశీ. ౫. ౧౭౦.

స. క్రి. (క. కొసరు) ౧. అపేక్షించు,కోరు; ప్రార్థించు, వేఁడు.

క. పెసరుంబప్పేమిటికని,కసరు న్నెయి గొనఁ
డు పండుగను గొయకూరే,కొసరున్...బహు. ౫ ౭.

సీ. ధవుఁ గూర్మి కొసరుచున్నవిపోలె ముఖరాళివ
నరుహాస్యములఁ బద్మినులు తెఱచె. మనుచ. ౫. ౪౦.

సీ. చెలికత్తెవలె లెస్స పలుకుచున్నది మావి నలచి
ల్కఁ బట్టి యిమ్మనుమఁ గొసరు. దశా. ౭. ౯౭.

౨. (కొనువాఁడు) తా నిచ్చిన వెలకు సరిపడినసరకుకంటె ఎక్కువగా నడుగు.

ఉ. ఎత్తులరొప్పకంటె సర మెత్తుట యొప్పఁగఁ
జొక్కి విల్వకా,ఱొత్తిడిఁ బుప్పముల్ కొస
రి కూరక యుక్కికి నల్ల నవ్వుచున్,విత్తము

తోన చిత్తములు వేగ హరింతురు పేర్పు మీ
ఱఁగా...పుష్పలావికల్. విక్ర. ౧. ౮౩.

౩. ఆస్వాదించు, అనుభవించు.

(తుష్మిదలు) గీ...సతిమోముతావిఁ గొసర ...
కాంచె నని యున్నరను మహీకాంతుఁ డ
పుడు. వసు. ౩. ౮౫. (ప్రయోగాంతరము
లేదు.)

వి. ౧. అనులాపము, మాటిమాటికి పలుకుట.

గీ. కొసరు నా ననులాప ముల్లసిలుచుండు. ఆం.
భా. ౧. ౧౧౫.

౨. వాంఛ, కోరిక; ప్రార్థనము.

చ. కిసలయపత్త్రికన్ మకరకేతననూతనవార్త ల
న్నియుం,బొసఁగ లిఖించి యందుఁ దలపూవు
లఁ దమ్మియు నాసచేయునా,కొసరు తెఱం గె
ఱింగి కుచకుంభములం బతిఁ దాల్చు నన్న
సంతసమున వ్రాసి యిచ్చినఁ గదా చెలికత్తె
ల కేను మ్రొక్కెదన్. ఉ. హరి. ౫. ౧౨౫.

ఉ. మ్రొక్కులు పల్కుమోడి విసరు ల్కసరు
ల్కొసరుల్ సెలంగ...శశాం. ౩. ౯౭.

గీ...ఆత్మవిటులు, కొసరుఁబల్కులతో గ్రుచ్చి
గ్రుచ్చి యడుగ...కువల. ౫. ౧౦, ౩౭.

౩. సరకులు కొనువానికి అమ్మువాఁ డిచ్చుపెచ్చు.
(శ. ర, వా.)

౪. సంకోచము; జంకు. (ఈయర్థమునఁ బ్రాయిక
ముగాఁ బ్రయోగములందు 'కొంకు' పదముతోఁ
గూడి కన్పట్టుచున్నది - చూ. కొంకు.)

ఆ. వరుణదేవ నాకు వరవీరగుణముల,కొడుకు వు
ట్టెనేని గొడుకుఁ బట్టి,పశువుఁ జేసి నీవు పరి
ణమింపఁగ వేల్తుఁ,గొడుకు నీఁగదయ్యె కొస
రు లేక. భాగ. ౯. ౧౯౪.

౫. సంశయము, సందేహము.

ద్వి. బసవనసుజ్ఞానభక్తిమార్గముల,కొసరులు దీర్ప
మాకును వశ మగునె. ప్రభులిం. ౪. ౧౦౫
పా. ౧౮ పం.

౬. విజృంభణము.

(కోడిపందెమువర్ణనము.) సీ ... ఒంటితెన్నునఁ
గొసరుడిపి యుడిపి. దశకు. ౯. ౩౩.

క్రొన్నె. వి. (సం. కుశః) దర్భ.

గీ. కొన్నె దబ్బన దర్భ లనఁగ మహిక. ఆం.
భా. ౨. ౭౫. (ప్రాఁతప్రతిప్రాఁత ప్రతులపాఠ
ము.)

క్రో

క్రో¹. వి. ౧. (యుద్ధముఖమున) ఉత్సాహసూచక
ముగా చేయుఅఱపునకు అనుకరణము. (దీనిఆమ్రే
డితరూపము 'కోకో')

క. ఏయుఁడు పాడువుం డనువుఁడు, వ్రేయుఁ
డనుచు వారు జాహ్నవీతనయుఁ గదున్, దా
యును మనసైనికులున్,గో యని తలపడ్డఁ
బోరు ఘోరం బయ్యెన్. భార. భీష్మ. ౩.
౪౦౯.

సీ. కో యని యార్చుచుఁ గుప్పించి దాఁటుచు నీ
లలు వాడుచు నీల లిడుచు. అచ్చ. రా. యు.
౯౦.

౨. ఏడ్పునందగుధ్వనికి అనుకరణము.

చ...అ,క్కఱఁగట శోకజాత్రువులఁ గో య
ను నేడ్పులు నుప్పతిల్లెడున్. జై. భా. ౧. ౫౭.

క. అనుచుఁ దనూజాల నిద్దఱఁ, గొనగొటం గిల్లి
వాను కో యని యేడ్వన్. శుక. ౨. ౨౫౭.

ఉ...కో,కో యని కూయఁగాఁ గుతిక కోసిన
లోకమువారు తిట్టరే. వి. పు. ౭. ౧౧.

౩. భయంకరముగా అఱచుటయందలిధ్వనికి అను
కరణము.

క. పని గల్గి నీరపాత్రము,గొని సుంగిటి కేఁగు
దెంచి కో యనుకూఁతల్,విని చేరిన వికృతా
కృతిఁ, గని యున్నాఁ డన్న యేమికతమో
యెఱుఁగన్. శుక. ౨. ౫౩౭.

౪. కోయిలకూఁతయందగుధ్వనికి అనుకరణము.

క. కోయిల లంతయుఁ గనుఁగొని,కో యని కూ

యంగఁ జిలుకగుంపులు కినుకం, బాయనిచెమ్మొగములఁ గెం,జాయలు దులకింప వెక్కసంబుగఁ బల్కెన్. చిత్రభా. ౩. ౩౭.

౫. ఘోషకుఁడు (=చాటించువాఁడు) అఱచుచు చేయుధ్వనికి అనుకరణము.

ఉ...అంబుజబాంధవుఁ డస్తసీమకున్, బోయినఁ జూచి వేచినతమోవిభుఁ డంప దినాంతయోధుఁ డీ,చాయఁ దదీయపత్నిఁ బిలుచం బడనీడిచికొంచుఁ బోయెడుం,గో యనుమాడ్కి నంతట శకుంతరవంబు సెలంగె నెల్లెడన్. పారి. ౨. ౩౦.

కో². (√కొను) కొన్నిపట్ల కొనుధాతువునకు ఆదేశముగా వచ్చునది. (ఉదా: కోవయ్య, కోకొమ్ము, కోరు, కోను, కోము, కోక, కోన్, మొ-చూ. కొను.)

ఉ. పద్మినరక్తిచే సెనయుపల్లవకోటుల దూఱి నేల కో,కొమ్మని కూడి క్రొవ్వలపుఁ గూర్చె బళీ సుమనస్సమూహముల్. కృ. శకుం. ౧. ౭౩.

మ...కన్గోఁ జాలక...వసు. ౨. ౪౧.

ఉ...సద్గురుఁడు ముందుగఁ గైకొన కేను గోనటం, చాజగతీశచంద్రుఁడు మహానియమం బొనరించె మించుగన్. చెన్న. ౨. ౨౦౨.

కోంకణ. సం. వి. ఆ. స్త్రీ. రేణుక, జమదగ్నిభార్య, పరశురామునితల్లి.

కోంకణము. సం. వి. అ. పుం. ఒకానొక దేశము. (ఇది సహ్యాద్రికిని సముద్రమునకును నడుమ నున్నది.)

కోంకృతి. సం. వి. ఇ. స్త్రీ. (కోడియొక్క) కోం అనుకూఁత.

ఉ. కోంకృతి పట్టనాంగణనికుంజకుటీకృకవాకురాజిచే...వినంబడెన్. రామా. ౨.౧౦౪.

క...కుక్కుటములు పక్కణమునఁ గోంకృతి సలిపెన్. రామా. ౨. ౧౦౩.

కోఁగు. స. క్రి. గొఱుగు. (శ. ర, బ్రౌ)

సీ...ముండనసంజ్ఞ యలరుచు నుండును గోఁగుట బోడింపు గొఱుగుట యన. ఆం. భా. ౨. ౧౭౭.

కోఁచే. విశ. (త. కోశై.) పిఱికి, భీరువు.

ఆ. ఓరి కోఁచబంట యొక్కించు కేనియు, మగతనంబు లేక పగతుఁ జేరి,కొలుచుచుండి వాలికొడుకు నంచిటువలెఁ, జెప్పుకొనఁగ నీకు సిగ్గు గాద. అచ్చ. రా. యు. ౧౨౦.

క. అని తమవారల దూఱె సుధన,దుని మారీచప్రహస్తధూమ్రాక్షసుకా, ద్యనిమిషరిపుమంత్రులు మా,ర్కొని నిలువఁగ లేక చనిరి కోఁచతనమునన్. ఉ. రా. ౩. ౪౯. ఆం. భా. ౨. ౨౨౧. వేంక. మాన. ౫౭.

౨. పిఱికితనము, భయము.

గీ.... ఉద్ధతులముల్క, గారిసందర్శన మొనర్చె గారవమునఁ, గోఁచ యొక్కింత లేక యారాచపట్టి. రంగా. ౧. ౧౬౭.

జ: కోఁచవాఱు.

కోఁచేవాఱు. అ. క్రి. (కోఁచ+పాఱు) భయపడు, భీతిల్లు.

గీ...ఒకవానరంబు...ఆడెడుఁ దనుఁ జూచి కోఁచవాఱు;రక్కసుల నొక్కతోరణం బెక్కనగుచు. రామా. ౬. ౨౦౩.

గీ... వేల్పు,రాచవారలు నాకత్తిఁ గోఁచవాఱ, నితఁ డనఁగ నెంత బలహంత యేల వంత. చంద్రా. ౩. ౩౩.

చ. భిదురధరుండుఁ జక్రియును బెట్టుగ దీర్ఘవిచార మింత చే,యుదురఁట దైత్యుఁ డెంత బలియుండొ కదా యని కోఁచవాఱి కి,ట్లుదుటున వానిఁ ద్రుంతు నను నొక్కనిఁ బంపిన నంటి చాలదే, యిది నెర వైనబంటుతన మిట్టిది నీక తగున్ గుమారకా. ప్రభా. ౨.

కోఁడు. స. క్రి. బియ్యము మొదలగువానిని చేటలోఁ బోసి ప్రక్కవాటుగా ఇటు నటు త్రిప్పు.

చ...కపర్దికౌసలు చూఁడుచుం దనుజాప్త్రవులు దోఁడుచు గాడ్పుకడ్పులో, గునుకులు గోఁడుచు న్వరుణుగుండియుఁ దేఁడుచు...కకు. ౫. ౧౨౩. (గునుకులు=ధాన్యవిశేషము. గునుకులుగోఁడుచుఁ:-బాధ కలిగించుచు.)

కోఁత. వి. (√కోయు.) ఛేదనము, ఖండనము;హింస, బాధ.

క.పెడగోఁతల నెత్తురొలుకఁ,బడఁ ద్రోచిన వచ్చి కుక్కపదుపు వెనుకకుఁ, జడిసెఁ గబళింపనొల్లక...భార. శాం 3. ౪౦౭.

ద్వి. కమలాక్షి తుచ్ఛభోగముల కాసించి,యమునిచేఁ గోఁతల కమ్మ నే నోర్వ. ద్వి. సారం గ. ౧. ౨౭ పా. ౨౨ పం.

(వ్యవ) అత్తగారికోఁతలు ఆమె పడలేకున్నది.

కోఁతపట్టు=కోఁతకోయ నారంభించు.

(వ్యవ) వారిచేను మొన్ననే కోఁతపట్టినారు.

కోఁతకువచ్చు=కోసెడిపదనికి వచ్చు.

(వ్యవ) ఇంక నెలకుఁ గాని యీచేను కోఁతకు రాదు.

కోఁతప(వ)డు. అ. క్రి. (కోఁత+పడు) ౧. ఖండితమగు, నఱకఁబడు.

సీ. ఎచ్చోట ముచ్చిచ్చునేదేసినాల్కలు కొండనాల్కలదాఁకఁ గోఁతవడియె. భీమ. 3.3౬.

క. ఏయంగము గొని శూద్రుఁడు,పాయక విప్రునకుఁ దాను బాధకుఁ డగు వాఁ, డాయంగము కోఁతపడక,పోయెద నన రాదు తనకు భూపతిచేతఁ. విజ్ఞా. ప్రా. ౮౬.

౨. హింస నొందు, బాధితమగు.

గీ. కుపితమానసుఁడై వృథా కోయఁ బనిచె,నకట యిటువంటికువిభుఁ డెందైనఁ గలఁడె, కాలుచేఁ గోఁతపడలేక కడ [illegible] లు చేఁ గోఁతపడఁజేసె నాలతాంగి. సారం గ. 3. ౧౨౦.

కోఁతి=క్రోఁతి. వి. (క. కోతి. త. కోంది) ౧. మర్కటము, వానరము.

సీ. కోఁతికి జలతారుకుళ్లాయి యేటికి విరజాజిపూదండ విధవ కేల. రామలిం. 33.

సీ. కోఁతి కొబ్బెరకాయ కొన కెక్క పడఁద్రోయు దానిజలంబులు ద్రావఁ గలదె. రామలిం. ౧౬.

ఉ...అకట కోఁతికి మానిక మేల...దశా. ౧. ౨౯౪.

సా: కులమింటికోఁతినైనను పెండ్లాడుట మంచిది(:-అందము లేకపోయినను కులీనురాలిని పెండ్లాడుట శ్రేష్ఠము.) తాఁ జెడ్డకోఁతి వన మెల్లఁ జెఱచినట్లు(:-తాను చెడుటయే కాక తక్కిన వారిని కూడ చెఱచుటను దెలుపును.) కోఁతిపుండు బ్రహ్మరాక్షసి యైనట్లు(:-చిన్నకష్టము పెద్ద కష్టముగా పరిణమించుటను దెలుపును.) కోఁతికి కొబ్బరకాయ దొరకినట్లు(:-అనుభవింప లేనివానికి అనుభవయోగ్య మగుపదార్థము దొరకుటను దెలుపును.) నిప్పు ద్రొక్కనకోఁతికి సివ మెత్తినట్లు(:-స్వభావముచే చపలుఁడైనవానికి మఱియొకచాపల్యకారణము గలుగుటను దెలుపును.)

చ...నిప్పు ద్రొక్కుకోఁ,తికి సివ మెత్తుచందమది త్రిప్పుట కెరితరంబు భూవరా. రంగా. ౨. ౨౨౮.

జ: కోఁతికొమ్మంచి, కోఁతిగుమ్మకత్తి, కోఁతిపుల్లలు, కోఁతిమామిడి.

కోఁతికొమ్మంచి. వి. (√కోఁతి) బాలురాడెడి యొకయాట. (బ్రా, వా.)

కోఁతిగుమ్మకత్తి=కోఁతికొమ్మంచి. (బ్రా.)

కోఁతిపుల్లలు. వి.బ. (√కోఁతి) మగ్గపుచులకదార [illegible] దగిల్చెడిపుల్లలు.(శ. ర, బ్రా.)

కోఁతిమామిడి. వి. (√ కోఁతి) కపీతనము, అంబాళము. (దీనిపండ్లు కోఁతికి ప్రియములు.)

కోఁదాము. వి. జా. తాళవృక్షవిశేషము.

సీ. ముక్కు-దాడిమబీజ మొంగలింగ కోఁదాము
...హంస. ౮. ౧౧.

సా: ఈఁదా దన్నచో కోఁదా దనుట=ఎమరెత్తుగా ప్రవర్తించుట. (చూ. ఈఁదాము.)

కోక. వి. వస్త్రము, బట్ట (వాడుకయందు స్త్రీవస్త్రపర్యాయమై యున్నది.)

ద్వి. కోక లుమకుచుఁ జాకి క్రొవ్వి...బస. పు. ౮. ౧౦౧ పా. ౮౦ పం.

గీ. ఇట్లు వర్తించియును నాతఁ డేమియందుఁ,
గళవళముఁ జెందఁ గూడుఁ గోకయును లేక. శుక. ౩. ౩౬౫.

గీ. అపుడు గురుభామ చిత్రాంగి యలమి బలిమి,
నొడిసి పట్టినఁ బైకోక విడిచి చనియె. సారంగ. ౨. ౧౩౨.

సీ. కులటలఁ గూడదు తొలఁగనీయదు పైఁట
మీఁగాళ్లపైఁ గోక మెలఁగనీదు. దశా. ౧౦. ౧౦౯.

కోకదేవము. సం. వి. అ. పుం. పావురము. (రా. ని.)

కోకనదము. సం. వి. అ. న. ౧-చక్రవాకములను కూయునట్లు చేయునది-చెంగలువ, ఎఱ్ఱకలువపూవు. ౨. చెందమ్మి, ఎఱ్ఱతామరపూవు. (మే. ని.)

కోకము. సం. వి. అ. పుం. ౧. జక్కువ, చక్రవాకము. ౨. తోఁడేలు. ౩. కప్ప. ౮. ఈఁతచెట్టు.

కోకిలము. సం. వి. అ. పుం. ౧. పికము, కోయిల. (నైష. ౮. ౨౦.) ౨. కొఱవి. ౩. ఛందోవిశేషము.

కోకిలాక్షము. సం. వి. అ. పుం. ములుగొలిమిడి.

కోకిలావాసము. సం. వి. అ. పుం. మామిడిచెట్టు.

కోకిలేక్షువు. సం. వి. ఉ. పుం. నల్లచెఱకు.

కోకిలోత్సవము. సం=కోకిలావాసము.

కోఁగెల=కోయిల², కోవెల². వి. (సం. కోకిలః. తు. కోగిల్) పికము, వనప్రియము. (చి. ని, శ. ర.)

కోచము. సం. విశ. (అ. ఆ. అ.) ౧. సంకుచితమగునది, ముడుఁగునది. ౨. సంకోచింపఁ జేయునది, ముడుఁగఁ జేయునది. వి. అ. పుం. సంకోచము, ముడుఁగుట.

కోచే. వి. జలజంతువిశేషము. హంస. ౮. ౧౯౭.

కోచుఁడు. సం. వి. అ. పుం. జాలరివానికి కటికదానియందు పుట్టినసంకీర్ణజాతివాఁడు.

కోజాగరము. సం. వి. అ. పుం. ఆశ్వయుజపూర్ణిమ. (కోజాగర్తి=ఎవఁడు మేలుకొని యున్నాఁడు? అని లక్ష్మి ఆనాఁటిరాత్రి ప్రశ్నించును-కల్ప)

కోట. వి. (సం. కోటః. ప్రా. కొట్ట, కోట. క. కోటె.) ౧. దుర్గప్రాకారము, రాజధానిచుట్టునుండు ప్రహరి.

గీ. అమరు హాటకమయకవాటములతోడ, గురుతరం బైనయవ్వీటికోటగవను. నైష. ౨. ౮౨.

సీ...ప్రాకార మగుఁ గోట యన ... ఆం. భా. ౨. ౧౨.

౨. చుట్టును ప్రాకారము కలిగి రాజవాసస్థానమగుపురము.

సీ. కోట యేమఱి కప్డఁ బాటించి గడ్డియు ఖాణంబు గొల్చను గట్టియలును, నేయి నూనెయును నానాయుధమ్ములు నౌషధములు నాళీలయంత్రములుఁ గూపములు లోనుగా నందు వలయువాని సమగ్రములుగ సంపాదించి...భార. శాం. ౨. ౨౮.

పెట్టనికోట=కట్టక యేర్పడినకోటవంటిది, అయత్నముగా లభించినరక్షణసాధనము.

ఉ. పెట్టనికోట నీకు హరి....భార. ఉద్యో. ౧.

తరల. వినుము కౌరవకోటికిం దనవిల్లు పెట్టని
కోటగా, నని యొనర్చి...భార. స్త్రీ. ౨.
౧౭౮.

కోటకొమ్మ=దుర్గప్రాకారశిఖరము.

గీ...సాల్వుఁ జూడఁ, బట్టనముకోటకొమ్మలపం
క్తి గగన, మండలశ్రీకి సంపంగిదండవోలె.
ఆము. ౨. ౫.

గీ...చెలఁగి కోట, కొమ్మలం దాడుతెఱఁగంటికొ
మ్మ లిడెదు, వేల్పుదొరమానికములు నవ్వ్రేటఁ
దనరు. నీలా. ౧. ౩౧.

కోటఁడు. వి. (త. కోట్టాన్.) గ్రుడ్లగూబ.

క...కోటఁడు, పావకకీలాళిఁ గాలి భస్మం బ
య్యెన్. వేం. పంచ. ౩. ౩౮౧.

ఉ. ఘుక్కని మాటిమాటికిని గోటఁడు బల్కెడు
వామదిక్కునం, జొక్కటమై ఫలించు మన
శోభనకార్యము లెల్లఁ డిట్టిభా. క్రీడా. ౫౧.
ఆం. భా. ౨. ౯౧.

కోటకుఁడు. సం. వి. అ. పుం. ఒకానొకసంకీర్ణజాతివాఁడు. (వీనికి గృహకారకత్వము వృత్తి.)

కోటము. సం. వి. అ. పుం. ౧. దుర్గము, కోట. (కల్ప.) ౨. కౌటిల్యము, కుటిలత.

కోటర(ట్ర)ము=కోడంట్రికము. వి. (√ కోడలు.) కోడలితనము.

(స్నుషాత్వము, కోడంట్రికము.)

చ. అనయమిఁ జేసి కోడలన కప్పుడు దాసిగఁ
జేసె నమ్మహా, పురుషునిపాలికిన్ బతులు వో
వఁగ వీరలతోన యేను జె, చ్చెరఁ జని కో
టరంబు దగఁ జేయుదునో యటుగాక పాడి
మై, వరవుడ మోపి చేయుదునో వారికి మా
ధవ నిశ్చయింపుమా. భార. ఉద్యో. ౩.
౧౧౨.

సీ. వైవాహికక్రియావ్యసనంబు గొన్నేండ్లు గొ
న్నేండ్లు కోడంద్రకోట్రములును. వి. పు.
౫. ౯౭.

ఉ. రాయిడికత్తెలైనపెనుఁబ్రామిడియత్తలయిం
డ్లఁ గోట్రముల్, సేయువిలాసిను ల్మునుకు
సెందఁగ...విక్ర. ౬. ౭౩.

కోటరము. సం. వి. అ. పుం. న. నిష్కుహము, చెట్టుతొఱ్ఱ.

కోటరావణము. సం. వి. అ. న. తొఱ్ఱలున్నచెట్లు గలయడవి.

కోటరించు=కోరాడు.

(పంది ముట్టితో నేల కెల్లగించు.)

సీ. చిఱుతయై గురుతరస్థితి రొప్పి కుప్పించుఁ
గోలమై లీలమైఁ గోటరించు. ల.వి.౨.౧౦౨.

కోటత్రికము=కోడంట్రికము. వి. (√ కోడలు.)

(కోడంట్రికము, స్నుషాత్వము.)

చ. పలుకుఁబడంతి యేయువిదపజ్జలఁ గోటత్రికం
బు సేయు. రామా. ౧. ౨. (శ.ర.పా)

కోటవి. సం. వి. ఈ. స్త్రీ. ౧. దిసమొలగలయాఁడుది, నగ్నిక. ౨. దుర్గాదేవి. (కల్ప)

కోటానఁగోటులు. వి. బ. (కోటులు + కోటులు-శ. ర.) పెక్కుకోటులు.

క. కాటుకకొండలకైవడిఁ, గోటానంగోట్లు మిం
ట ఘూర్ణిల్లుచు సం, స్ఫోటించు మేఘగణములు,
గాటంబుగ వృష్టి గురియఁ గరఁగి జగంబుల్.
మత్స్యపురాణము. ౨. ౩౧.

క. హాటకములు దక్షిణగాఁ, గోటానంగోటు లొ
సఁగి కుంభిని యెల్లం, బాటించి ధారవోసె
ను, హాటకగర్భప్రభావుఁ డగువరరుచికిన్.
విక్ర. ౫. ౧౩౦.

సీ. కొండలు వ్రాఁకుచుఁ గోటానఁగోటులు వృథి
వి డీఁటుచువాఱఁ బెఱుకువాఱు. భా. రా. యు.
౨౬౩.

కోటి౧. వి. (సం. కోటిః.) నూఱులక్షలసంఖ్య.

(ఈక్రిందిప్రయోగమునుబట్టి తెనుఁగుపదముగా గ్రహింపఁబడినది.)

క. తడవఁగ వసమా యందుల, గాడపనిసిరు లేరికైన గెలుఁగఁగ వచ్చున్, నొడువక కోటికి నెత్తిన, పడగలచేఁ గోమటిండ్లబంగరుమళిగల్. యయా. ౧. ౮౮.

కోటికిఁబడగయెత్తు = కోటీశ్వరుఁ డైనట్లు జెండా యెత్తుకొను, ధనాఢ్యుఁ డగు; ఘనుఁ డగు.

క. అన నిట్టిపలువయాఱుపుల, కును గోటికిఁబడగయెత్తి గుజ్జి యగుపెద్దన్, నిను నమ్మ రాదుగా కట్లొనరిచితే నిట్టిలంచ మొసఁగెనె సీకున్. కళా. ౭. ౨౭.

కోటి². వి. వేగు, చారుఁడు.

కోటియిడు = చారుల నియమించు.

క. చెడ విఱిగి యడవిఁ బడి యెడ, నెడ గట్టులతుదలఁ గోటియిడి లోఁగడకున్, దడుకు వొడిపించి యాకుల, గుడిసెల వసియించె మంత్రి గురుభటయుతుఁడై. ఆము. 3.౧౭.(శ.ర.పా.)

జ: కోటికాఁడు.

కోటి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. ౧. కోణము, అంచు. ౨. అగ్రభాగము, చివర. 3. చాపాగ్రము, వింటికొప్పు. ౪. అతిశయము, పెంపు. ౫. సంఖ్యావిశేషము, నూఱులక్షలు. ౬. వర్గము, సముదాయము. (ఉదా: మనుష్యకోటి, ప్రాణికోటి, మొ.) ౭. వాదమునందు ఒకపక్షము. (ఉదా: పూర్వపక్షకోటి. కల్ప.) ౮. (గణిత.) భుజకర్ణభిన్న మగుక్షేత్రావయవరేఖాభేదము.

కోటికాఁడు. వి. (కోటి² + కాఁడు - స్వార్థమున.) వేగువాఁడు, చారుఁడు. (శ. ర.)

కోటిజిత్తు. సం. వి. త్. పుం - పండితకోటిని జయించినవాఁడు - కాళిదాసకవి.

కోటిపాత్రము. సం. వి. అ. న. కేనిపాతము, త్రెడ్డు.

కోటిరము. సం. వి. అ. పుం. ౧. జటాజూటము, ఋషులు తలపై కొమ్మువలె వేసికొనుజడలముడి (ఆ.ని.) ౨. నకులము, ముంగిస. 3. ఇంద్రగోపకీటము, ఆరుద్రపురుగు.

కోటిరుఁడు. సం. వి. అ. పుం. ఇంద్రుఁడు.

కోటివర్ష. సం. వి. ఆ. స్త్రీ. స్పృక్క యనుగంధద్రవ్యము.

కోటిశము. సం. వి. అ. పుం. మట్టిగడ్డలు పగులఁగొట్టెడికొయ్య, లోష్టభేదనము.

కోటీరము. సం. వి. అ. పుం. ౧. కిరీటము, బొమిడికము. ౨. ఋషులు శిరసున కొమ్మువలె వేసికొను జడలముడి, జటాజూటము.

శ్లో. పాణౌ ఫణీ భజతి కంకణభూయమైశే, సోయం మనోహరమణీః మణీయుముచ్చైః, కోటీరబంధనధనుర్గుణయోగపట్ట, వ్యాపారపారగ మముం భజ భూతభర్తుః. సం. నైష. ౧౧. ౧౮.

కోటీశము. సం = కోటిశము.

కోటేరు. వి. విపరీతబద్ధలాంగలము, దుక్కికి పోవునపుడు గాని దుక్కియై మరలివచ్చునపుడు గాని పణత మీఁదుగా కాఁడికి తగిలించిన నాఁగలి. (దీనిని కవులు చక్కనిసోగముక్కున కుపమానముగా గ్రహింతురు.)

సీ. కోటేరనంగను గొఱలు విపర్యయబద్ధలాంగల సంజ్ఞ... ఆం. భా. ౨. ౨౩౨.

ద్వి. మీఁదైనయెద్దులమెడకాఁడిమీఁదఁ, గోటేరు వైచి... పరమ. ౭. ౫౩౧ పా.

క. కోటేరు పెట్టిన ట్లా, పాటీరసుగంధినాస భాసిలు ననఘా. ఇందు. ౨. ౧౬౪.

సీ. మీ పేరుపడి మంచికోటేరు పెట్టినమురువు చూపట్టెడుముక్కు చెక్కు. వాల్మీకి. 3. ౧౧౭.

కోట్టము. సం. వి. అ. పుం. దుర్గపురము. (అమరసుధ.)

కోట్టారము. సం. వి. అ. న. ౧. దుర్గపురము. ౨. [illegible] మెట్టు. 3. నూయి. (విల్యమ్సు.)

కోరము. సం. వి. అ. పుం. మండలాకార మైనమచ్చలు కలిగెడు ఒకజాతికుష్ఠరోగము.

కోరరము. సం. వి. అ. పుం. అంకోలము, ఊడుగుచె.

కోరరపుష్పి. సం. వి. ఈ. స్త్రీ. వృద్ధదారకము, బొద్దిచె.

కోడ. వి. ఒకవిధమగునాటు.

సీ. నా ఱటించనఁగను మీఱు వాప్యాంకురావళి
కోడయవఁగను బొలుచుఁ దద్వి, శేషనామం
బు....ఆం. భా. ౨. ౩౫. (బ్రౌ. పా.)

కోడంగి=కోణాంగి. (క. కోడంగి.)

ద్వి. కోడంగిగతి బాలుఁ డాడు మనంగ, వేడుక
మతిఁ దోలఁ కాడంగ నాడు. పండితా. పురా.
౧౬౬ పొ.

కోడంత్రము=కోడంత్రికము. వి. (√ కోడలు.) (కోడత్రికము, కోడలితనము, స్నుషాత్వము.)

క...ఓ, రమణీమణి నీకోడంత్రము నెఱుఁగరు
వారు యోగరసనిశ్చలతన్. కళా. ౮. ౭౯.
ఆం. భా. ౨. ౧౧౧.

కోడంట్రికము=కోడంత్రము, కోడత్రికము, కోటత్రికము, కోటరము. వి.(√ కోడలు) ౧. కోడలితనము, స్నుషాత్వము.

క...సకి నాతనుజానకు నీవు సతివై కోడంట్రిక
మెపుడు చేసితివి నీ, మొకమే నే నెఱుఁగఁ
జెల్పుము నిజంబు...ఉ. రా. ౪. ౨౦౬.

౨. కోడలిని అత్తవారు పెట్టుబాధ. (వా.)

కోడబడి. వి. భక్ష్యవిశేషము. హంస. ౧. ౧౦౫.
(ముద్రి, బ్రౌ. పా-కోడిబడి. శ. ర. పా.)

కోడత్రికము=కోడంట్రికము. (కోడలు+త్రికము) వి. (కోడంట్రికము, స్నుషాత్వము.)

సీ...కోడంట్ర మనఁగఁ గోడత్రిక మంచన స్ను
షాత్వ మలరును...ఆం. భా. ౨. ౧౧౧.

కోడలితనము. వి. (√ కోడలు.) స్నుషాత్వము, కోండట్రము.

సీ. అత్తగారని బత్తి నడుగు లొత్తుచు శచీవన
జాక్షి కోడలితనము నెఱప. దశా. ౩. ౪౯.

కోడలు. వి. తె. (కొడుకు+ఆలు-శ. ర.) కొడుకుయొక్క భార్య, స్నుష.

క. సుందరి నాకోడంట్రుర, యం దభ్యర్హితవు నీవు
...భార. సభా. ౨. ౨౫౮.

క. లలితాంగిఁ బడసెఁ దనకో, డలిరూపముకం
టెఁ గడు జెడం గగురూపో, జ్జ్వలకాంతి గ
లుగుదానిన్...భార. ఆర. ౩. ౨౬౬.

సీ. అక్కటా హింసాదు లైనకోడంద్రార యొక్క
డనున్నారు...ప్రబోధ. ౫. ౭.

క. కల దాహూద్రవసతి శశి, కల దా ననఁ జాలు
నొకవికారపుఁగోడల్, చలదాలోలకటాక్షాం,
చలదామనిబద్ధతరుణజనఖంజననై. పాంచు. ౩.
౬౦. ఆం. భా. ౨. ౧౧౧.

సా. కోడలు నలుపైనఁ గో కుల మెల్ల నలుపు. కొడుకు బ్రదితికియుండ వలెను కోడలు ముండ మోయ వలెను.

కోడాడు=క్రోడాడు, కోరాడు. స. క్రి. ౧. కొమ్ములతో పొడుచు.

వ. ఇవ్విధంబున నవ్వేవంచంబు లొండొండ చం
డక్రీడన్ గోడాడుచుండ. నృసిం. ౪. ౪౮.

౨. అపహరించు.

మ...అష్టాని శూలంబు చేకొని నారాయణుప్రా
ణముల్ రణములోఁ గోడాడఁ జూడన్...
ఉ. హరి. ౬. ౭౫.

కోడి. వి. (సం. కుక్కుటః. ప్రా. కుక్కుడో. క. కోటి) కుక్కుటము, అజ్జవాలు.

గీ. కొక్కురోకో యటంచును గోళ్లు కూసె. హర.
౮. ౧౩౮.

సీ. ద్రవిణము పైపన్నిదము లొడ్డి మాత్సర్యగతిఁ
గోడిపందెము లట్టువారు. వైజ. ౩. ౬౯.
ఆం. భా. ౨. ౯౨.

జ: కోడిపెంట, కోడిజెప్పు, కోడిపోరు.

కోడిగ=కోడీ. వి. (త. కోడి=హారము) ౧. హారము,

సరము ?. (రత్నములు వస్త్రములు మున్నగువాని యొక్క ఇరువదింటిసమూహము. బ్రా. రత్నముల యిరువదింటిసంజ్ఞ. శ. ర.)

సీ. కోయచేడెకుఁ గెంపుకోడిగల నొసంగి గురిగింజలను దీసి సరము గూర్చు. పార్వ. ౨.౨౩.

కోడిగము. వి. ౧. వంచన.

గీ. ...ఉర్వి చేరె, నడుగుచూపరిజడదారియొడయనింటి, కోడి కోడిగములవేల్పుప్రోడ యపుడు. దశా. ౫. ౨౬.

క. వీడక యిట్టుల నాగ్లై, దేఁడులు విహరించ గర్భమిరవుగ నిలిచెన్, ప్రీడాపతికిని నాహరి, కోడిగ మే మనుచుఁ దల్ప గుణరత్ననిధీ. ఉ. హరిశ్చ. ౨. ౯౧.

౨. విలాసచేష్ట, శృంగారచేష్ట.

సీ. కడఁకఁ జేసినకోడిగముల కల్లను బ్రతి చెనకుట లాకకొన్నిదినములందు. అని. ౧. ౧౧౯.

ఉ ... ఈ, కోఁతివిటుండు చేయునెడకోడిగముల్గని మాటి వత్తురే. భల్లా. ౫. (శ. ర.)

ఉ. కుక్కయుఁ బోలె వెంటఁబడి కోడిగ మాడక భావజార్తిచే, నిక్కడ నిల్వఁగాఁ దరమె ...చంద్ర. వి. ౧. ౭౦.

౩. కేళి, పరిహాసము.

సీ. అతులితవేదవేదాంతచర్చల బ్రహ్మనైనఁ గోడిగ మాడుహంసతతులు. చెన్న. ౧. ౨.

౪. కొంటెతనము.

గీ. అధ్వగులు కోడిగములకై యాకు లెల్లఁ, ద్రుంచి శాఖావితానము లుద్ధరించి వైవ, మోడుపడియుండె...శుక. ౩. ౪౩౯.

ద్వి. కినిసి బ్రాహ్మణుని శిక్షింప లే రనుచుఁ, జెనఁటి కోడిగములు సేసి పోయెదవా. ద్వి. హరిశ్చ. ఉ. ౮౫౫ పం.

విణ. దుష్టము.

గీ. కోడిగపుఁగంతుయాతన కోడి వడ్రి, కోడిరై కూసెఁ గొక్కొరోకో [illegible]

చ. ఇననిభుఁడైన గౌతమమునీంద్రు వివేకము వీటఁబుచ్చి యా, యనఘునిధర్మపత్నికి నహల్యకు నాఁడిడి దేఁ దలంచి వం, చనగతిఁ గూయు కోడిగపుజాతి...విప్ర. ౩. ౪౭.

౨. వ్యర్థము, నిరుపయోగము.

చ. పని మఱి లేనికోడిగపుబాఁపని నీ వొకప్రోదిసేసి పే, ర్కొని ముదు నావిలాసగుణరూఢి నెఱుంగనియట్లు పన్నిదం, బని కడు మించ నాడితి? యాడినమాటకుఁ దారసిల్లినన్, వెనుకకుఁ బోకు మంచుఁ జెలి వెండియు జంకెన లుల్లసిల్లఁగన్. హ. ప్ర. ౨. ౭౩.

వ. అతం డొక్కనాఁడు ... దాసీజనంబులు తన కాచరించునూడిగంబులఁ గోడిగంబులం జేసి కూడుసిల్లకుం బాసి గాసిపడుసమయంబున... వేం. పంచ. ౩. ౧౭౮.

జ: కోడిగించు, కోడిగీఁడు.

కోడిగించే. అ. క్రి. (√ కోడిగము.) శృంగారచేష్టలు చేయు.

సీ. గొల్లయిల్లాండ్రతోఁ గోడిగించుటఁ జేసి పరకామినీసహోదరతఁ జూప...గీ. కోరి తొలుమేనఁ దనకైనకొదువ లెల్ల, మాన్చుకొనవచ్చి భువనైకమాన్యలీల, నవతరించినకృష్ణుఁడౌ ననఁగ మించె, నరసవిభుకృష్ణరాయభూనాయకుండు. పారి. పీఠి. ౧౮.

స. క్రి. కోడిగముచేయు, పరిహసించు.

సీ. మందువేసవినాఁటిమార్తాండబింబంబు గోడిగించుపసిండిగుబ్బతోడ. కాశీ. ౪. ౨౯౪.

కోడిగీఁడు. విణ. (కోడిగము + ఈఁడు) కోడిగము చేయువాఁడు.

(కొంటెవాఁడు.)

సీ. తనరథంబునకు మాధవసత్యభామల గుఱ్ఱాలఁ జేసినకోడిగీఁడు. వరాహ. ౨. ౧౭౦.

గీ. వాల్కపై నవ్వగింకైన నాననట్టె, యారివే [illegible] కయ్యంబు కడుపు, కూడుగాఁ

జేసి మెలఁగెడుకోడిగీఁడు...చిత్రభా.౫.౪౩.
(శృంగారచేష్టాపరుఁడు, విలాసవంతుఁడు.)

సీ. కుంటెనీలకు నిచ్చి కోడిగీలకు నిచ్చి మిన్నక
వారకామినుల కిచ్చి. విక్ర. ౭. ౧౨౪.

కోడిపీఁట. వి. (కోడి+పీఁట) బండిపోలుగఱ్ఱచివర క్రింద ఎత్తుగా నుంచెడుమోపుడుకొయ్య, అనుకర్షము.

సీ. పంకరుహాంబులు బండికన్నులు ... అశోకము
ల్గోడిపీఁట...కు. సం. ౪. ౪౩౯.

కోడిపోరు. వి. (√కోడి) కుక్కుటకలహము, ద్యూతభేదము. ఆం. భా. ౨. ౩౦౬.

కోడియ=కోడె.

వి. (కోడెదూడ, గిత్త, వత్సతరము.)

గీ. తలఁకి యోతండ్రి యాకోడియలను బట్టి.నీలా.
౨. ౬౨.

చ. గొఱియలమంద యాఁబసులగుంపు ... తఱుపు
లగాడి కోడియలదామెన గాదెలఁ గొల్చ
గల్గి యే,కొఱఁతయు లేక యుండు నొకగొల్ల
త...వేం. పంచ. ౧. ౫౮౬.

కోడిఱె(డ్రె)ప్ప. వి.(కోడి+ఱెప్ప.)కనుఱెప్పల యందు కలుగురోగవిశేషము.

ద్వి. చెప్పఁ జిత్రము గోడిఱెప్ప వెర్గినదొ,తప్ప
వోనోపునో తడికంటివిధమొ. బస. పు. ౩.
౭౮౮ పం.

ద్వి. గ్రుడ్డికన్నారకన్ను కోడ్రెప్పుకన్ను. పండి
తా. మహిమ. ౨౭౩. పా.

కోడీ=కోడిగ. (శ. ర.)

కోడు¹. వి. జా. (మంచములు మున్నగువాని) కాలు.

వ... పగడపుఁగోళ్లపట్టెమంచములు...దశా. ౧.
౧౪.

సీ....కోడనఁగ ఖట్వాంగ మెసఁగు.ఆం.భా.౨.
౧౬౪.

కోడు². వి. జా. ఊరివరినీటిపల్లము. (శ. ర, వాకుల్యావిశేషము. చి. ని.)

ఉ...కాల మెవ చేసిన నేతము లెత్తి కాల్వలుం,బా
యలు కోళ్లు నూతులును బావులు రాట్నములుం
జలార్థమై,చేయఁగ నాయెఁ గాక మఱి చేయ
నినాఁడవి తామె పుట్టునే. ద్వా. ౬. ౭౦. ఫి
మ. ౩. ౨౨.

ఉదా: ఏళ్లును కోళ్లును ఏక మగునట్లుగా వర్షము కురిసినది.

కోడు³. వి. రేఖ, గీఁత.

సీ. ఖట్వాంగరేఖలు గనుపట్టుఁ గోడు నా...ఆం.
భా. ౩. ౫౩.

కోడుతాఱు. అ. క్రి. పండినపైరు మిక్కిలి యెండు. (శ. ర, బ్రా.)

కోడె=కోడియ. వి. ౧.కాఁడికి మరపఁ దగినమగదూడ, గిత్త. (శ. ర.) ౨.గోవుమున్నగువానిమగదూడ; ఎద్దు, వృషభము.

సీ... కోడె యనఁగఁ బెయ్య యనఁగ. గీ. గో
ప్రభృతి పుంస్త్ర్యపత్యముల్ ... ఆం. భా.
౨. ౨౬౨.

సీ. ఆదిశాక్వరము పిహారంబు సలుపు నీకొండచెం
పల గోవుకోడెవో లె. వరాహ. ౬. ౮౭.

ఉ...శూలపాణికిం, గా లొక టేమొ కుంటి
వఱెఁ గన్పడుచున్నది లేక కోడె నే,వేళల నె
క్కుచుం దిరుగ నెట్టియొ... పార్వ. ౪.౯౨.

౩. విటుఁడు.

గీ. అడిగినంతయు రో యిచ్చినట్టికొత్త, కోడెఁ
జేకాని తను వెళ్లఁ గొట్టుటయును,బ్రాఁతిఁ దన
వల్పులంజియఁ బాయలేక, వ్రీడ యించుక
లేనిచేబోడిబాజాఁగు. కవిక. ౪. ౯౯.

విణ. తరుణము, పడుచుది.

క. మద మొదవుకోడెవిటులకు, హృదయపుటాం
తరములోన హూమాహూమిక, బడిబేలమున్న

ఘులు పుట్టుదు రాసీమాటికుచపటుత్వము గ
న్నన్. హంస. ౧. ౨౧౨.

శా. కామాంధల్ వెలనాటికోడెవిధవల్... క్రీ
డా. ౨౦౯.

సీ. కోడెజక్కవగబ్బిగుబ్బచన్నులమీఁదఁ దరఁగ
పయ్యెదకొంగు పొరలి పడఁగ. దశా. ౯.
౧౩౦.

౨. మగడి.

గీ...ఎవరి, నెదిరి కొమ్ములఁ గ్రుమ్ముచుఁ గదిసి కో
డె, తఱపులను బొడ్చుచు...నీలా. ౨. ౪౩.

(వ్యవ) ఆయావునకు పుట్టినది కోడెదూడా?
పెయ్యదూడా?

కోడెపాయము=తారుణ్యము, యౌవనము.

మత్తకోకిల. కోడెపాయపుగబ్బిగుబ్బెతఁ గూర్చి
వేలుపుఁబ్రోడ దాఁ,గోడియై యొక రేయి కూ
యిడ...సమీర. ౧. ౨౧౪.

జ: కోడెకాఁడు, కోడెకొండ, కోడెగాడ్పు, కో
డెతనము, కోఁడెత్రాఁచు, కోడెరాతు.

కోడెకాఁడు. వి. (√కోడె) ౧. యువకుఁడు, త
రుణుఁడు, పడుచువాఁడు.

ఆ. కోడెకాఁ డనంగ గోవాళ్లు నాఁగను, యువజ
నాఖ్య లొప్పచుండు రెండు. ఆం. సం. మాన.
౮.

గీ...మించుఁబోండ్లఁ,గూడి జలకేళిఁ గావించు
కోడెకానిఁ, దలిరువిల్కాని నగుచక్కఁదన
మువాని. దశా. ౬. ౭౪.

౨. యౌవనమునకు పూర్వదశయం దున్నవాఁడు.

గీ. కోడెకాఁడు కొమరుఁ డనఁ గొండికనఁగఁ,
దగుఁ గుమారుఁడు తరుణుఁడు దనరు వయసు,
వాఁ డనుచుఁ బలుకంగ...ఆం.భా.౨.౧౧౮.

౩. విటుఁడు, పల్లవుఁడు.

ఉ. ఎన్నఁడుఁ గాను పీస మొక టిచ్చినవాఁడవు
గావు పీట నీ,వన్నియకోడెకాండ్రు తగ వార
వధూటులకై యొసంగు [illegible]
చూచియు నినీ తల వంపఁగ నేర వన్నిటన్,
చిన్నతనంబు దాల్చితివి పెద్దగ నిన్నిఁక నా
డ నేటికిన్. విప్ర. ౨. ౨౭.

సీ...గోవాళ్లు బొజుఁగు నాఁ గోడెకాఁడు. గీ. వె
చ్చకాఁడు నసుపుకాఁడు వేడ్కకాఁడు,లం
జెకాఁడు మిండఁ డనఁ బల్లవుఁడు దనరు. సాం.
ని. మాన. ౮.

కోడెకొండ. వి. (కోడె+కొండ) హిమాలయపర్వ
తము. (పృథుచక్రవర్తి భూమిని ధేనువునుగాను
హిమవంతమును దూడనుగను జేసి రత్నములు నో
షధులును పిదికె నని పురాణప్రసిద్ధి.)

ఉ. ఎన్నఁటిమాట నీ వెఱుఁగుదే తుహినాచల
పూట మేనకం, గన్నులఁ జూపి యంపనెగఁ
గ్రాఁచినకాఁకకుఁ జల్లఁజల్లఁ దా,ర్కొన్న
విరాళి నాఁటివలిగొజ్జఁగనీటఁ జామయ్యె ధా
త్రికిం, బన్నినకోడెకొండ యొడఁబాటునఁ
దాల్చెఁ దదంక మిప్పుడున్. కకు. ౧.౧౯౪.

కోడెగాడ్పు. వి. (√కోడె) లేగాలి, మందమారు
తము.

సీ. నుఱుప కే లున్నవి నెఱయ ధైర్యంబును గం
దంపుమలకోడెగాడ్పుగములు. ప్రభా. ౫.
౧౭౪.

కోడెతనము. వి. (√కోడె) ౧. పడుచుఁదనము. ౨.
విటత్వము.

ఉ. వచ్చి పురంబువాకిట రువారపుఁగోడెతనం
బు తోడఁ గ,న్నిచ్చకు వచ్చు చేడియల నెచ్చరి
కించుచు...విక్ర. ౮. ౮.

౩. జాణతనము, ప్రౌఢి.

(సీతారాముల కేళీవర్ణనము.) సీ. సకులు చిక్కులు
దీర్చి జవ్వాజి కస్తూరి కులుకుగుబ్బలఁ బూయు
కోడెతనము. ఉ. రా. ౬. ౧౬౮.

కోడెత్రాఁచు. వి. (√కోడె.) పడుచుత్రాఁచు

సీ. మంగలకత్తిపై నంగ ముంచినయట్లు కోడెత్రాఁచును ముద్దులాడినట్లు. వేణు. ౫౦.

(ఇట్లే కోడెపాము, కోడెనాగు.)

ద్వి. ఘన మైనయాపండు గసికాట్లుచేసి, యాడుచు మునుపటియవిధి పోనాడి, కోడెపామై యాడుకొనుచుండె నంత. ద్వి. శ. సా. ౨. ౬౬ పా. ౧౦ పం.

సీ. తమి నీలకంఠకంఠముల హారంబులబాగుఁ జూపెడుఁ గోడెనాగు లీడ. వాల్మీకి. ౩. ౧౪౩.

కోడెరాతు. వి. (√ కోడె) వృషభవాహనుఁడు, శివుఁడు.

సీ. ఇటు కోడెరౌతు మై నిడ్డపాముల మేఁతసొంపు లీనెడుకొండఁ జూచినాఁడ. నరస. ౫. ౨౨.

(ఇట్లే కోడెవయాళివజీరుఁడు.)

చ. అలవి యెఱుంగ కొక్కపులి కల్గినవాఁడయి ఖ్యాతిఁ జెంది యాకొక్కెపగఁ దీర్చుకోఁదలఁచి కోడెవయాళివజీరుఁ డెప్పుడున్, మెలఁగెడు వ్యాఘ్రచర్మ మనుమీనెఱడాగు ధరించి శూరతాకలన భవత్కులంబునకుఁ గల్గదు జోడు మృగాన్వయంబునన్. శుక. ౨. ౨౮౪.

కోణంగి=కోడంగి. వి. (త. కోణంగి.) అంగములను వికారముగా చూపి జనులను నవ్వించుచు బిచ్చమెత్తుదాసరి.

ఉదా: కోణంగిచేష్టలు, కోణంగియాటలు.

సీ. ఆశించు నెపుడు సత్యాసక్తి నమ్మహానటుఁడు నేనగరిఁ గోణంగి యగుట. వైజ. ౧. ౪౨.

వ... గోవింద లిడుచు నెద్దులపైఁ దమ్మటమ్ములు తిడిమి తిడిమని మ్రోయ వ్రేయుచు వచ్చుకోణంగిదాసరులగంతులు గని. ప్రబంధ. ౭౮. హంస. ౩. ౨౯.

జ: కోణంగితనము.

కోణంగితనము. వి. (√ కోణంగి) కోణంగిచేష్ట, ఎక్కిరింత. (బ్రౌ.)

కోణకుణము. సం. వి. అ. పుం.-మంచపుమూలలఁ దిరుగునది-మత్కుణము, నల్లి.

కోణపుఁడు. సం. వి. అ. పుం.-విదిక్కు పాలించువాఁడు-నైరృతుఁడు, మూలఱేఁడు.

కోణము. సం. వి. అ. పుం. ౧. ఇల్లు లోనగువాని మూల. ౨. (క్షేత్రగ) రెండురేఖలు కలియుచోటు. ౩. విదిక్కు, మూల. ౪. వీణ మొదలగువాద్యముల వాయించుకొంటివంటిసాధనము (కమానుమొ); గంట లోనగువాని వాయించెడుకోడుపు. ౫. అంచు, మొన. ౬. కుజగ్రహము. ౭. లగుడము, దుడ్డుఁగఱ్ఱ. ౮. వాద్యభేదము. (కల్ప) ౯. శనిగ్రహము.

కోణాఘాతము. సం. వి. అ. పుం. ౧. కమాను మొదలగువాదనసాధనములతో సారంగి మొదలగువానిని వాయించుట. ౨. బహుఢక్కలను బహుభేరులను ఒక్కసారిగా వాయించుట.

శ్లో. ఢక్కాశతసహస్రాణి భేరీశతశతానిచ, ఏకదా యత్ర హన్యన్తే కోణాఘాత స్స ఉచ్యతే. (భరతుఁడు.)

కోణాలగొంది. మి. వి. మిక్కిలి యిఱుకైనచీకటిమూల

మత్తకోకిల. జాలి దక్కి మతాంతరాళవిశాలవేదులయందుఁ గోణాలగొందిఁ దపంబు సల్పుజనంబు తాల్ములు దూలుఁ దద్బాలికాకులనిస్తులస్తనపాళికామృగనాభివాతూలికాహతిఁ బక్వశాల్మలితూలికాశకలాకృతిన్. పాండు. ౫. ౨౯౬. (కోనాలగొంది. ముద్రి - ప్రయోగాంతరము లేదు.)

కోణిగి. వి. నతి, నమస్కారము.

వ... తులసీవనమందలిగదాధరునకుఁ గోణిగి కృతశౌచమందలి పాపహారునకుఁ దెలుపుట... ప్రబంధ. ౮౮౦.

కోణే. వి. (క. కోణే.) అంతఃపురము.

శా. కోణేవాకిట వారి నిల్పి కులుకుంగుత్తంపుఁజన్గుబ్బలే, జాణల్ కొందఱు కుంచెగెండియడపాల్పాగింప...నృపాలుఁ డంతిపురముం జేరెం బ్రమోదంబునన్. కుచల. ౨. ౪౭.

కోథము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. మథితము, తరువఁబడినది. ౨. గళితము, జాఱినది. వి. అ. పుం. ౧. నేత్రరోగభేదము. ౨. భగందరరోగవిశేషము. ౩. జాఱుట. ౪. మథించుట, చిలుకుట.

కోదండము. వి. (త. కోదండం. క. కోదండ.) బాలదండనసాధనము, నేరము చేసినబాలురు పట్టుకొని వ్రేలాడుటకై మీఁదఁ గట్టినత్రాడు.

గీ. తొడలు వడిపెట్టి కోదండ మహరఁ గట్టి, రెట్ట
లెగఁబెట్టఁ బట్టించు రేపు మాపు. హంస. ౩. ౧౪౧.

కోదండము. సం. వి. అ. న. ౧. విల్లు, ధనుస్సు. ౨. ధనూరాశి. పుం. ౧. కనుబొమ్మ. ౨. ఒకానొక దేశము.

కోదండి. సం. విణ. (న్. నీ. న్.) విల్లు కలవాఁడు, విలుకాఁడు.

కోదండరామములు. సం. వి. అ. పుం. బ. ఒకజాతివడ్లు.

సీ. సన్ననూదులు పచ్చగన్నేర్లు గోదండరామము
లెక్కసర్లు రాయసర్లు. హంస. ౪. ౧౨౭.

కోదారము. సం. వి. అ. పుం. ఒకజాతిధాన్యము.

కోద్రంగము. సం. వి. అ. పుం. మంచె.

శ్లో. కోద్రంగస్తు తమంగస్స్యాత్. అమరపదపారిజాతము. (శ.ర.)

కోద్రవము. సం. వి. అ. పుం. కొఱదూషము, అళ్లు.

కోన¹=కాన¹. వి. ౧. అడవి; తోఁట.

ఆ. గోల యిట్టికాఱుఁగోనలో నిన్నాంటి, డించి
చనఁగఁ జనునె...అచ్చ. రా. అర. ౪౮.

చ...తిన్ననికన్నెమావిగుం, పునఁ దెనఁగొన్నమల్లియలు పూచినకోనలు గాంచి యొక్కచోన్. వసు. ౨. ౨౦.

౨. కోన యనుదేశవిశేషము.

సీ. కోన బిట్టేర్చెఁ గొట్టానఁ దగిలె ... మనుచ. ౧. ౩౬.

జ: కోనతెంకి, కోనత్రిమ్మరి, కోనమునికిపట్టు, కోనమెకము.

కోన². వి. (సం. కోణః. క. కోణె. త. కోణమ్.)

౧. మూల.

ఉ...ఇందులకందున కేఁగి గొందులుం, గోనలుఁ
జూచునంత...దశకు. ౫. ౬౧.

సీ. క్రొంజీకటులు గ్రమ్ముకోనలకోనల ఘనమైన
యోగిపుంగవులగవుల. సారంగ. ౩. ౨౩౨.
ఆంభా. ౨. ౩౦.

౨. లోయ, కొండసందు.

సీ. మందరశైలంబునందు నొకానొకకోనలోఁగా
నలో గుముఱు గాఁగ, బలసినవెదురుజొంపము
క్రింద...దశా. ౪. ౬౭.

వ...కారుపోతులకోలాహలంబులం బ్రతిశబ్దంబులీనుకోనలును...మనుచ. ౪. ౩౬.

౩. కొన, అగ్రము.

గీ... తెలికన్నుఁగోనలయెక్కిరింత, నెక్కి బలు
కొండఁ దూఁటువో నేయు మేటి. పాండు. ౧. ౧౬౧. (తెలికన్నుఁగోనలయెక్కిరింత=శుక్లాపాంగ-మయూర-వాహనము)

ద్వి. తోన శ్రీరంగనాథుఁడు తెలిగన్నుఁ, గోనల
నమృతంబు గురియ నిట్లనియె. ద్వి. పరమ. ౫. ౪౨౫ పా.

జ: కోనచూఁడు.

కోన³. వి. గోసమూహము.

క... గో, బృందాహ్వయంబు లలరన్, మందనఁ
గోన యన. ఆం. శే. ౩౨.

కోనతె(టె)ంకి=కోనమునికిపట్టు.

క...రక్కసుఁ, డరు దందుచు...ఒకయినుపద్రుడ్డునఁ, బరిగొని యక్కోన కెంకిబంట్లఁ జదుముచుఁ. అచ్చ. రా. యు. ౨౪౪.

కోనత్రిమ్మరి. వి. (√ కోన¹) వనచరము, కోఁతి.
గీ. మంచి మెడకోనత్రిమ్మరిమన్న గాని, కత యెటింగింప...అచ్చ. రా. కిష్కిం. ౯. (మంచి మెడకోనత్రిమ్మరి=సుగ్రీవుఁడు.)

కోనమనికిపట్టు. వి. (√ కోన¹)వనౌకము, కోఁతి.
గీ ... కేసరి యనుకోనమనికిపట్టు,కలికి యంజన యనునది గన్నవాఁడ. అచ్చ. రా. కిష్కిం. ౧౧.

కోనమలహరి. మి. వి. (సంగీ) రాగవిశేషము. ప్రబంధ. ౯౭.

కోనమెకము. వి. (√కోన¹) వానరము, కోఁతి.
సీ...మొసలి, కన్నులరాకాసిమిన్న కోనమెకంపుగుంపులఁ దార్కొని యంపవాన, గురిసె ...అచ్చ. రా. యు. ౩౧౧.

కోనఱేఁడు. వి.(కోన² + ఱేఁడు.) కోణపుఁడు, నైరృతుఁడు. (శ. ర.)

కోనాలకము, సం. వి. అ. పుం. న. సంఘసంచారియై నల్లతోఁకయు తెల్లకడుపును గలఒకజాతిజలపక్షి.

కోనాలక, సం. వి. ఆ. స్త్రీ=కోనాలకము.

కోనాలి. సం.వి.ఇ పుం.ఇ,ఈ.స్త్రీ=కోనాలకము.

కోనెఱు=కోనేఱు.
క...చెఱువు మడువు లొండు కుంట చెలమ పడియ కోనెఱు బుగ్గ వాఁగు...హంస.౪.౨౧౦.

కోనేఱు=కోనెఱు. వి. దే. (కోన¹ + ఏఱు-త.క. కోకేరి) చుట్టు మెట్లు కట్టినసలుచదరపుఁ జెఱువు, పుష్కరిణి.
సీ. కొనగడుఁ బుష్కరిణి కోనే ఱనఁగ...ఆం.భా. ౧. ౧౭౨.

కోపకత్తె. మి. విశే. (కోపము+కత్తె.) కోపము గలది (స్త్రీ.)
సీ. సుక్షత్రియకులంబు నిక్షత్రముగఁ జేయుకొడుకుఁ గాంచినయట్టికోపకత్తె. క్రీడా. ౧౨౯.

కోపకుఁడు. సం. విశే. (అ. పికా. అ.) కోపించువాఁడు.

కోపగాఁడు. మి. విశే. (కోపము+కాఁడు) కోపము గలవాఁడు.
గీ. నినుఁ గలయుభర్త కోపగాఁ డనఁగ నేల. సారంగ. ౨. ౧౧౫.
క. ద్వైపాయనముని వెడలం, ద్రోపించినకోపగాఁడు ధూర్జటి...భీమ. ౪. ౧౩.
గీ. అన్న మీతండ్రి కోపగాఁ డౌనొ కాఁడొ. కాశీ. ౪.౯౦.

కోపగించె. అ. క్రి. (సం.కోపః-ఇది 'చిత్తగించు' వంటిది.) కోపించు, కోపపడు.
సీ. మధుపసంగతిఁ గూడిమాడి నిద్రింపఁ గాఁ గినుకఁ బద్మిని కోపగించె ననఁగ.తపతీ.౪.౨౧.
గీ...ఆపడంతుక దెల్పినఁ గోపగించి. సారంగ. ౨. ౨౭౦.

కోపగిలు(ల్లు). అ.క్రి.(సం. కోపః) కోపగించు.
సీ. వేగ మూహింపుమీ విధుబింబముఖి కోపగిలిన భావము సమ్మతిలినభావ. గీ. మనుచుఁ దను నెచ్చరింప...చంద్రా. ౩. ౮౬.

కోపన. సం. వి. ఆ. స్త్రీ. కోపము గలయాఁడుది, భామిని.

కోపనకము. సం. వి. అ. న. చోరక మనుగంధద్రవ్యము ?.

కోపనుఁడు. సం. విశే. (అ. నికా. అ.) కోపశీలుఁడు, కోపము గలవాఁడు.

కోపనము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. కోపశీలము, మండిపడునది. ౨. కోపము గలిగించునది. ౩. వాతాదిదోషములను మిక్కుటముగా జేయునది. ౪. [illegible]ంచుట.

కోపనీయము. సం = కోపయితవ్యము.

కోపము. సం. వి. అ. పుం. ౧. క్రోధము, కినుక. ౨ దేహమందలివాతాదిదోషములలో నేదేని మిక్కుటమగుట, ప్రకోపము. (ఉదా : పిత్తకోపము, వాతకోపము.)

కోపయిత. సం. విణ (ఋ త్రీ. ఋ) కోపింపఁజేయువాఁడు.

కోపయితవ్యము. సం. విణ (అ ఆ. అ) కోపింపఁజేయఁ దగినది.

కోపలత. సం. వి. ఆ స్త్రీ కర్ణస్ఫోటాలత.

కోపి. సం. విణ (న్. నీ. న్) ౧ మిక్కుటమగు కోపము గలవాఁడు. ౨ కోపము గలిగించువాఁడు ౩. వాతాదులను రేఁచునది. వి. న్. పుం జలపారావతము, నీటిపావురాయి (కల్ప)

కోపించు. సం. అ. క్రి కోపగించు

క రక్కసులరాజు సీతో,మిక్కిలి కోపించినాఁడు.... భా. రా. యు ౧౫౨.

ఆ కొడుకుపాటు చూచి కోపించి కాళింగ, పతిరయమునఁ దేరు వఱపి భార. భీష్మ ౨ ౬౫.

స క్రి కినియు.

మ. గురుశాస్త్రార్థగరిష్ఠులైనబుధులఁ గోపింపఁగా రాదు మల్లభూ. నీతి. ౧౩

క ఆపదవాలను దమభటుఁ,గోపించుచుఁ గవులఁ బాతకుల బారుల నా,లోపలఁ గూర్చుండఁగ నిడి, యాపాది తగంగఁ దీర్పుఁ డని నియమించెన్. ద్వా. ౬. ౩౩.

కోపిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) = కోపకుఁడు.

కోపితము. సం. విణ. (అ. ఆ. అ.) కోపింపఁజేయఁబడినది. ౨. మిక్కుటముగా రేఁపఁబడినది. (వాతాది)

కోపు. వి. (క. కోపు త. కొప్పు.) ౧. నాట్యముతీర్పు. నాట్యగతిభేదము.

మ....నాలిగా, ద్రుపుంపేరం గలనట్టువ ల్గలవఁ గోపుల్ చూపులేఁదీవసా, త్రల తియ్యామని పూవుముత్తెపు సరు ల్తాల్పంగ నిచ్చెంగడున్ యయా. ౪. ౧౨౨.

గీ. లాస్య మొనరించె నక్కమలాస్య యపుడు, కోపు కోపున దార వెల్ల హోఁపు దొసఁగ. వైజ. ౧౨౯. ౬. రా. ౪ ౧౩౫ అం. భా. ౧. ౧౩౦.

౨ సౌందర్యము, అందము, చక్కఁదనము.

ఉ. కమ్మవిలుకోపుఁ జెనకం గలచక్కనిమోహనాంగునిన్, గొమ్మరొ చూడవమ్మ నలకూబరుఁడా యితఁ డంబుజాననా. ఉ. హరిశ్చ. ౪. ౧౧౫.

గీ. చిత్తజానులయేపు మేల్కట్టుకోపు, మదురుగోడలమెఱపు వాల్మగలయొఱపు రసిక. ౧. ౩౬. చంద్రా ౩ ౨౮

౩ బలము, శక్తి, సామర్థ్యము

దండకము. మందరాగింబుఁ బెన్గోపున న్మూఁపునం దాల్పవా కృత్తకుం. ౩ ౧౫౩.

గీ. పలికలవెంట వెస నంట నేపు రేఁగి, కోపు మీఱ జనోద్వృత్తిఁ గూడఁ బొంచి, యెందుఁ జొచ్చినఁ జొరసీయ కిచ్చి తెచ్చి, పలుగులను గూల్చెనొక కొన్నిజాగిలములు శుక. ౧. ౧౬౦

౪. నిమిత్తము, ప్రయోజనము.

చ.. నే నహుషుబిడ్డఁడఁ జేరు యయాతి వేఁట కో,పున నవరించినన్ దెరలు బోనులు గైకొన కొక్కయిల్లి వ,చ్చినఁ జనుదెంచినాఁడ.. యయా. ౨. ౫౫

౫. కడ, దిక్కు; పార్శ్వము, ప్రక్క.

ద్వి. భూపాల యీకొండపొంతపశ్చిమపుఁ, గోపున నొక మఱ్ఱి కొమ రొందుచుండు. రం రా. అయో. ౧౨౪ పౌ ౧౭. పం

సీ. కరకంకణంబులు గల్లనఁ జేలు లిరుకోపులఁ జేరి పిహోపు లిడఁగ, శశాం. ౪. ౧౪౨.

http://telugutthesis.com

౬. విధము, రీతి.

ఉ. క్రోధము మూర్తిఁ గైకొనినకోపునఁ గాంచనవేష్టనోజ్జ్వలో, శ్వేధగదాధరుం డగుచుఁ జెచ్చెర రావణుమీఁది కేఁగఁగన్. ఉ. రా. ౩. ౨౪౧, ౮. ౧౧౨.

౭. పలకమీఁద వ్రాసెడికడ్డి, బలపము; కడ్డి. (శ. ర.)

౮. (వింటియొక్క) కొప్పు, కొన, కోటి.

సీ. ధనురగ్రమధ్యనృత్తావయవమ్ములు గొలుచు నుండును గోపు నాఁగ. ఆం. భా. ౩. ౬౨.

సీ.... కోపు కొప్పు, నాఁ జను ధనురగ్రనామంబులు.... సాం. ని. మాన. ౪౫.

చ.... మృతసర్పము నొక్కటి వింటికోపునం, బని వడి తెచ్చి వైచెనటు బ్రహ్మమునీంద్రునియంస వేదికన్. భాగ. ౧. ౪౬౩. (శ. ర. పా.)

౯. మద్యము.

సీ.... మద్యమ్ము పేళ్లు. గీ. తనరు సారాయి కోప న.... వేంక. ౫౦. (శ. ర. పా.)

సీ.... కోపు, సారాయి యనఁ జెల్లు వారుణీనామముల్ .... సాం. ని. మాన. ౪౭.

౧౦. నమయము. (శ. ర, బ్రౌ.)

౧౧. చేఁపలను గ్రుచ్చెడిసూది. (శ. ర. బ్రౌ.)

౧౨. దుకాణము. (బ్రౌ. చూ-కోపుదారుఁడు.)

౧౩. నిడివి, పొడుగు.

సీ. అష్టదిఙ్ముఖములం దష్టాంగములు మించఁ గోపు గాంచినవజ్రకూబరములు. దశా. ౫. ౧౫.

౧౪. (త. కూప్పుదల్.) నమస్కారములు.

వ.... పినాకి నీకు నమస్కారంబు కైలాసనిలయా నీకుఁ గోపులు పశ్వల్లలాటా నీకు నేటికోళ్లు.... భీమ. ౩ ౨౧౧.

౧౫. మనోహరము.

ద్వి. దాఁపుర మేల బృందావనమందుఁ, గో పైన చెంగల్వకొలనిలోపలను. ద్వి. శ. సా. ౧. ౨౬ పొ. ౧ పం.

చెఱువుకోపు = అలుఁగు, తటాకజలనిర్గమనమార్గము.

సీ. మల్కికిఁ జెఱువుకోపునకు నల్గనఁ బొల్పు.... సాం. ని. నానా. ౮౮.

జ : కోపుదారుఁడు, కోపుపరువడి, కోపువాఱు.

కోపుగారుఁడు. వి. (√ కోపు) దుకాణముపెట్టువాఁడు. (పైనుండి సరకులను తెచ్చి యమ్మెడివాఁడు. శ. ర- వర్తకుఁడు. చి. ని.)

కోపుపరువడి. వి. (కోపు + పరువడి.) పంద్రెండు పరువడులలో నొకటి. (పదునాల్గుపరువడులలో నొకటి- అని హంస. ౧. ౨౦౬)

వ ... ఎడమముగుపరువడి కుడియడుగుపరువడి కదలు పరువడి దాఁటడుగుపరువడి కోపుపరువడి.... మొదలుగాఁగలపదిరెండు పరువడులును. ప్రబంధ. ౫౮.

కోపువాఱు. అ. క్రి. (√ కోపు) అందగించు, రమ్యమగు. (శ. ర. బ్రౌ.)

కోప్యము. సం = కోపయితవ్యము.

కోమ[1]. వి. వల్మీకాగ్రము, పుట్టచివర.

సీ.... పుట్టన వల్మీక మెప్పుచుండుఁ. గీ. గోమయనఁ దదగ్రభూమి యౌ.... ఆం. భా. ౨. ౮. ద్వి. హరిశ్చ. పూ. ౧౯౬౨ పం.

కోమ[2] = కొమ్మ. వి. స్త్రీ. ఆఁడుది.

ఉ. మాయనుఁగుంజెలీ వెదకుమా యను నొప్పుఁదుటారి చిల్కలే, మా యను .... గద్దటికామినింక కో.మా యను.... అచ్చ. రా. అర. ౯౬. (శ. ర. పా - ప్రయోగాంతరములేదు.)

కోమటి. వి. (సం. కార్పటికః. క. కోమటి. త. కోమట్టి.) వైశ్యుఁడు.

సీ. కోమట్లు మూఁడవకులము వా రవ పేరు లన వైశ్య [illegible] నభవ. ఆం. పం. మూవ. ౨.

చ. కొనుఁడు పరార్థ్యరత్నములు గోరినవానిన యిత్తుమన్తెఱం, గునఁ బచరింతు రంగడులఁ గోమటులప్పురి సిద్ధరత్నముల్. భార. ఆది. ౮. ౭౩.

జ: కోమటీఁడు.

కోమటీఁడు=కోమటి. వి. (కోమటి + ఈఁడు-స్వార్థమున.) వైశ్యుఁడు.

సీ....సంచిమూల్యము పిచ్చి పడి కోర్చి త్రైపక్షికుల
జంటఁ దిరుగనికోమటీఁడు....గీ. లేఁడు ధరలోన
రతిసేనఁ గూడి మాడి, యున్నవిటులందు....హం
స. ౩ ౧౨౦.

కోమలకము. సం. వి. అ. న. తామరతూఁడు.

కోమలము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. మృదువు, మెత్తనిది. ౨. అందమైనది, సొగసైనది. ౩. ఇంపైనది, మనోజ్ఞము. వి. అ. న. ౧. నీరు. ౨. పగడమునందలి యొకానొకదోషము; కోమలదోషము గలపగడము.

వ. మఱియు జర్జరంబును గోమలంబును మలినంబును బ్రుప్పియు ననంబడునాలుగుదోషంబులు గల పవి యెఱింగించెద. రత్న. ౭౩.

చ. బుడుపులు గల్గుజర్జరముఁ బూనినఁ బ్రాణము లుత్తరించు లే,మిడి నొదవించు వేదనలు మీఱఁగఁ గోమలనామవిద్రుమం, బెడపక....రత్న. ౭౬.

కోమలి. వి. (సం కోమలా. క. కోమలె.) చక్కఁదనము గలఆఁడుది; ఆఁడుది.

ఉ. తామరకెంపు లంతటను దాచినముక్కలిపీఁటమీఁద టన్, గోమలు లంతఁ బెండ్లికొడుకుండగ నుంచిన....యయా. ౪. ౧౦౪.

క....ఇత్తెఱఁగునఁ బలికిన నాలకించి కోమలి మిగులన్. నీలా. ౨. ౯౩.

సీ. ఎలనాగ కోమలి యింతి చెలువ చెలి వెలఁదుక మెలఁతుక వెలఁది మెలఁత....గీ....అనస్త్రీనమాఖ్యలు....ఆం. భా. ౨. ౧౦౪.

జ: కోమలికము.

కోమలికము. వి. (√ కోమలి.) సౌందర్యము. చక్కఁదనము.

క. ఈముక్కీచెవు లీమొగ,మీమేలిమిపాలుపుగన్బడె యేచెలువకు నీ.కోమలిక మెఱుఁగుటకునై, రాముఁడు మెలఁగించి చూచె రమణీ నిన్నున్. భా. రా. అర. ౧. ౧౪౮.

సీ. మెఱుఁగాఱుమంజియు మేనికోమలికంబుఁ గడుదిట్టగుణము గుల్కెడుమొగంబు. కళా. ౪. ౪౪.

కోయ. వి. ఒకజాతికిరాతుఁడు, అటవిక భేదము.ఒకజాతి బోయ.

గీ. బోయ నాఁగఁ గిరాతుఁ డౌఁ గోయ చెంచు, పరికియేనాది... అనఁ దద్భేదములగుఁ, బొల్లను వివంగ....ఆం. భా. ౨. ౨౮౬.

క. ఒదయా నీపేరిటీయా, బుడుతని కెన గానఁ గానఁ బురుడింపఁగ ని,క్కడిబోయలలో మఱి యె,క్కుడువాయలమలల మెలఁగుకోయలలోనన్. చంద్రా. ౨. ౪౩.

జ: కోయత.

కోయత. వి. (కోయ + త.) కోయజాతిస్త్రీ.

గీ....కోయతల్ చెప్పుకొనఁగ, సకలమును విన్నవారము....ప్రబంధ. ౧౭౪.

కోయష్టి. సం. వి. ఇ. పుం. నీటిగంపపులుఁగు, నీటిబెళగువ్వ.

కోయష్టికము. సం. వి. అ. పుం. చీకుఁగొక్కెర, గ్రుడ్డికొంగ.

కోయిల¹=కోవెల¹. వి. (త. కోయిల్) ౧. దేవాలయము, గుడి.

ఉ... జైనుఁడున్, గొంచక యోరి సొగసుఁడ కోయిలతొత్తులమారికానమా, మంచిమతంబు గైకొనుము మామము నీమత మన్న బొద్దుఁడున్. ప్రబోధ. ౩. ౨౮. (కోయిలతొత్తుల

http://telugthesis.com

మారి = వేశ్యాలంపటుఁడు.)

౨. ఒకానొకదివ్యస్థలము.

క. కోయిలఁ దిరుమలఁ బెరుమా, కోయిలఁ దిరుపతులఁ గుంభకోణాదికపుణ్యాయతనంబుల మాయం, బై యెక్కడఁ బోయెనొకొ పురాంతకుప్రతిమల్. కాశీ. ౫. ౨౬౭.

కోయిల² = కోవెల². కొగెల. వి. (సం. కోకిలః. ప్రా. కోఇల. త. కుయిల్. క. కుకిల్.) పికము.

చ. అలరులు గోసి కోసినవయస్యలఁ బల్మఱుఁ గౌఁగిలించి కోయిలలయెలుంగు లోలిఁ గొని....దాఁగురిం, తఱి హరితోడ నాడుదురు తద్వనవీథులయందు గోపికల్. హరి. పూ. ౬. ౩౫.

క. తలిరాకుగుత్తిఁ దమిఁ గో, యిల చంచునఁ జించి క్రోల్చె నీరీతి విమో, గులగుండియ లవియింపుదు, బలుబిడి నని మునియెదుటఁ బచరించె నవ౯. పారి. ౩. ౪౯.

కోయు. స. క్రి. (క. త. కొయ్.) ౧. ఖండించు. ఛేదించు, నఱుకు.

గీ. అపుడు మెడ గోయ మని రోఁజు టాలకించి. మనుచ. ౬. ౫౧.

ఉ. కానకుఁ గొంచుఁ బో యిపుడు కాళ్లను జేతులఁ గోయుఁ డంచు లో, నూనినకిన్క రాజుముదుటుం గర మిచ్చెను....సారంగ. ౩. ౩౬.

గీ. అన లన్నియు మొదలంటఁ గోసియున్న, గోఁచి కట్టున కటువంటిగొడవ గడవ, రాక మెడఁ జుట్టుకొనియె....పాండు. ౫. ౨౩౭.

౨. (పువ్వులు కాయలు ఆకులు మున్నగునవి) త్రుంచు.

రగడ. చనకుఁ డిఁక దవ్వులకు సఖులార పువ్వులకు, ననుచు నలరులు గోసి రతివ లల్లన దాచి. మనుచ. ౩. ౭౪.

వ....అందన్నిమాఁకులపండ్లు గోయం దలంచెద .... నైష. ౨. ౬౩.

ఉ. అంటులు గట్టి చెల్కలకు నొందుడుము విడలుఁ గూరఁ గోయఁ బో....ఆము. ౩. ౩౩.

కోసికొని (నుక) తిను = మరణబాధపెట్టు, మిక్కిలి బాధించు.

ఉ... సీగలము రాట్నమునం బిగియించి యుంతునో, కోసుకతిందునో యనినఁ గోమలి నిశ్చలధైర్యధుర్యయై. శుక. ౨. ౩౭౩.

కోఁతలుకోయు. సొఱకాయకోఁతలుకోయు = ప్రజ్ఞలు పల్కు. బడాయిమాట లాడు. (వా)

జ : కోఁత. కోఁతపడు.

కోర. వి. (త. కోరం.) ౧. మద్యము మున్నగునవి త్రాగుపాత్రము; పాత్రము.

ఉ....కాంతయుఁ దాను నొక్కకోరం దనుపార దివ్యమది రామధురామృతపానకేళి యం,దంద యొనర్పఁగా .... నృసిం. ౩. ౯౪. భార. మౌ. ౩౯.

సీ. సురవరు లమృతంబు వరుసఁ గ్రోలెడుకోరకాముకశ్రేణికి ఖడ్గధార. చిత్రభా. ౪. ౧౧౦.

సీ. చంద్రకాంతపుఁగోరఁ జల్లనిపన్నీరఁ దొరఁగెడు కన్నీరు తుడిచి తుడిచి. విక్ర. ౪. ౧౬౨. వి. పు. ౭. ౩౬౭.

౨. పళ్లెము.

గీ. లాస్య మొనరించె నక్కమలాస్య యపుడు. కోపుకోపున దొర లెల్ల దోఁపు లొసఁగ, నాయకుఁడు బాపురే బాపురే యటంచుఁ, గట్నములు పైఁడికోర బాగాలునంప. వైజ. ౧. ౧౨౯.

ఉ. కూరిమిమంత్రితోడ నలకూబరుఁ దేకతమాడి పెద్దబం, గారపుఁగోరఁ గల్పవనికాజనికాంతముతైనవీరలు౯, హారవిభూషణావళియు నమ్మిథునంబునకుం బ్రియంబుతో, నారదమౌనిచేత నదవం జదివించెఁ గుబేరుపేరుగా౯. మనుచ. ౫. ౯౬.

విశ. పెద్ద. (ముద్దుగోర.)

(మఱికొన్ని యర్థములకు-చూ. కోరపాడ, కోరసిగ, మొ.)

జ : కోరకావడి, కోరకొండె, కోరకొమ్ము, కోరగొను, కోరచూపు, కోరదౌడ, కోరపాగ, కోరమీసము, కోరవాయి, కోరవాలు, కోరవోవు, కోరసిగ.

కోరంగి. సం. వి. ఈ. స్త్రీ. ౧. చిట్టేలకి†. ౨. పిప్పలి†.

కోరకము. సం. వి. అ. పుం. న. ౧. మొగ్గ. ౨. తామరతూఁడు. ౩. తక్కోలము†. ౪. చోర మను గంధద్రవ్యము.†

కోరకావడి. వి. (కోర + కావడి.) కొనలు పైకి వంగి ధనురాకారముగ నుండుకావడిబద్ద. (వా)

కోరకితము. సం. విణ. (అ. ఆ. అ.) సంజాతకుట్మలము, మొగ్గతొడిగినది. (లత, మొ.)

కోరకొండె=కోరసిగ. వి. బిడ్డలు లోనగువారికి ముఖపార్శ్వమున వేసెడుకొండె. (శ. ర.)

కోరకొమ్ము. వి. (√ కోర) వాఁడియైనకొమ్ము. (బ్రౌ)

సీ. హోమకుండములపై కుటికి కొంకరకోరకొమ్ములఁ గోరాడుఁ గొంతతడవు. వరాహ. ౧౧. ౮౬.

కోరగించు. అ. క్రి. (ఇది 'కోపగించు' వంటిది- సం. కోరః.) ౧. మొగ్గతొడుగు, కోరకిత మగు.

సీ. జలదానిలంబునఁ బులకించెనో యనఁ గుటజ భూజంబులు కోరగించె. విక్ర. ౪. ౩౧. హర. ౨. ౨౦.

౨. ఉదయించు, పొడుచు.

శా. నాళీకాప్తుఁడు గోరగించునటమున్ బ్రత్యూషకాలంబునన్ .... శృంగారపుం, గేళాకూళిని దీర్ఘమాడి ....తపతీ. ౩. ౬.

౩. (కోపముచే) ఎఱ్ఱవాఱు ఎఱ్ఱనగు.

ఉ. నా విని కోరగింప నయనంబులు విస్ఫురితాధరోష్ఠయై, యావెడమాయలాఁడి .... వేం. పంచ. ౪. ౪౬౬. (చూ. ౪౬౮, ౪౬౯.)

౪. (క. కోరయిసు=మిఱుమిట్లుగొను.) మిఱుమిట్లుగొను, మిక్కిలిబెదరు.

సీ. మించుకన్నులు కోరగించురాజాన్నంబు నుపమింప రానిసద్యోఘృతంబు. విక్ర. ౪. ౧౮౮.

చ. కనుఁగవ గోరగింపఁ బొదకట్టె సముజ్జ్వల సాంధ్యరాగముల్. పారి. ౨. ౩౧.

౫. ముడుఁగు, ముకుళిత మగు.

గీ. కోరగించినకడకంటికొలికిఁ జూచి,వాఁడివాలికపూఁదూపునంక దీర్చు, చొరగి రతిదేవి పాలిండ్ల నొత్తగిలిన, యించువిలుకాని వ్రాసినా రిదుపునందు. నైష. ౮. ౧౫౦. (చూ :- వ .... కోరకితనేత్రత్రిభాగుండై .... హర. ౫. ౩౯.)

౬. ఏప్పు? (స. క్రి. బాధించు?)

గీ. కలిమిలేము లెఱుంగక గడుసువగల, బిడ్డలింపైన వస్తువు లడ్డులేక, కొంటెతనమునఁ దెమ్మంచుఁ గోరగింపఁ, దల్లి యేమియు నన లేక తల్లడించె. కుచేల. ౧. ౩౯.

కోరగొను=కోరవోవు. (కోర + కొను.)

(హేమంతర్తువునందు) ఉ .... కాళ్లు నేలపైఁ, ద్రొక్కఁగ రాక కోరగొని తొట్రుపడంగ .... పద్మ. ౩. ౬౯.

కోరచూపు. వి. (√ కోర.) క్రూరదృష్టి.

(కిరాతవర్ణనము.) సీ. కోరచూపులయెఱ్ఱచేరుగ్రుడ్డుల వాఁడు ....వరాహ. ౨. ౪౫.

కోరడి. వి. ఆవరణముగా వేసినపొదిమట్టిగోడ, కరగోడ. (శ. ర.)

కోరదూషము. సం. వి. అ. పుం. కోద్రవము, అరిక†.

కోరదౌడ. వి. (√ కోర.) చప్పిదౌడ, లోని కణఁగిన దౌడ. (బ్రౌ.)

సీ. ఆరేఱు గల నెల్లవారును గోరదౌడలును వల్లనిమేను గలనెలంత, యొక్కొత యిలు సొచ్చియువిదల [illegible]వ.... కవిరి. భార. మౌ. ౨౫.

వ.... కోరదౌదలును బల్లమీసంబులును గుబురచేతులును....గలయొక్క బ్రహ్మరాక్షసుండు....కాహ్న పీ. ౪. ౨౦.

కోరపాగ(గా). వి. (√కోర) ఒక చెంత కొరగునట్లు చుట్టినతలపాగా. (వా)

కోరమీస(ము). వి. (√కోర.) పెద్దమీసము.(కొర-సూక్ష్మాగ్రము గల మీసము. బ్రౌ)

ఉ. మనుజరక్తవిక్తతనువును గోరమీ. సములు వృత్తలోచనములు....భార. అశ్వ. ౩. ౯౬.

గీ. కోరమీస మిడిగ్రుడ్లు....కలిగి. నైష. ౬. ౯౩.

కోరము. వి. (√కోరు².) కొబ్బెర మున్నగునవి కోరుటకు ఉపయోగించుసాధనము. (వా)

కోరము. సం. వి. అ. పుం. ౧. అవయవాస్థిసంధివిశేషము. (వాచ) ౨. కోరకము, మొగ్గ. ౩. వృక్షాంకురము, చెట్టు మొలక. (కే.ని.)

కోరవాయి. వి. (కోర+వాయి) కోష్ఠమునందును శిరస్సునందును పుట్టువాతరోగము.

గీ....కోర, వాయి యనఁ గోష్ఠశీర్షస్థవాయు వొప్పు.... అం. భా. ౨. ౧౨౫.

కోరవాఱు. అ. క్రి. (కోర+పాఱు) - కోపముచే-ఎఱ్ఱవాఱు, ఎఱ్ఱనగు.

స్రగ్ధర. అసుద్యుమ్నాగ్రజన్ముండు .... నేత్రాంతముల్ కోరవాఱన్, మీసంబుల్ దీటి పళ్కొన్ మృగపరివృఢగంభీరనాదంబుతోడన్. వరాహ. ౩. ౨౦.

కోరవోవు. అ. క్రి. (కోర+పోవు) కొంకరలుపోవు.

ఉ....కేదారజలంబు లర్థిమెయిఁద్రావి శరీరము కోరవోవఁగా, నాఱడి వొంద నేల....విక్ర. ౧. ౨౦౦.

గీ....ప్రత్యుద్గమాభివందనము లెలమి, నడపకుండిన మానవీ నన్నుఁ గన్న, నోరిమాటకుఁ దవకేమి గోరవోయె. భాగ. ౪. ౪౨.

కోరసిగ=కోరకొండె. వి. (√కోర) ఓరసిగ, ముఖపార్శ్వమున వేసెడుజుట్టుముడి.

(వేశ్యలు బుశ్యశృంగుని గూర్చి యనుకొను మాటలు) గీ. కోరసిగ వేయుచోటనే కొమ్ము పుట్టె.చెఱచివది....రామా. ౨. ౧౧౦.

(దండనాయకవర్ణనము) సీ. చెవిచెంత కొరగ వేసిన కోరసిగనందు తెల్లచెఁగులబట్ట వెల్లఁ గట్టి. వైజ. ౪ ౬౬.

కోరా. విశే. సంస్కరింపనిది, బాగుచేయనిది. (వస్త్రము లోహము. మొ.)

మ. తలఁ గోరా ముడిగుడ్డయున్ దనరఁ బ్రాతఃకాలమం దెప్పుడున్. చెన్న. ౫. ౨౫౨.

జ: కోరాబంగారు.

కోరాడు=క్రోరాడు. స. క్రి. (కోరు²+ఆడు.) ౧. (ఏనుఁగులు క్రీడార్థము దంతములతో గట్టు మున్నగువానిని) క్రుమ్ము.

క. జేగురుఁ గోరాడినమద, నాగంబులరీతి....జై. భా. ౬. ౧౬౬.

(కరులు) సీ. దిక్కూలములు మోచి రెక్కొందమని సుమీ యలదరుల్ దాము గోరాడుచుండు. సారంగ. ౧. ౬౨.

౨. (ఎద్దులు దున్నలు మొదలగునవి మదోత్సాహముల చేతఁ గొమ్ములతో) కొట్టు.

సీ. ఈకొండ నెలయేఱు లీశ్వరువృషభంబు గోరాడు కూలముల్ గూడి యొప్పు. హరి. ఉ. ౬. ౯.

సీ. కొమ్ముల నుదకమ్ము గోరాడి వే చల్లి కలఁచి క్రీడింపసీ కాసరముల. పి. శకుం. ౩. ౪.

సీ. హోమకుండములపై కుఱికి కొంకరకోరకొమ్ములఁ గోరాడుఁ గొంతతడవు. వరాహ. ౧౧. ౩౬.

౩. (పంది ముట్టెతో నేల మున్నగువవి) కెల్లగించు.

http://telugugthesis.com

సీ. అవనీతలము మోర నలపోకఁ గోరాడుఁ ద్రోవ గట్టినఁ దప్పుద్రోవ నుఱుకు....గీ....అమ్మహాకోల మవనిగహ్వరము చొచ్చె. విక్ర. ౨. ౧౩౫. రామ. ౩౮౭.

౪. (ఎలుఁగులు, మొ నఖాదులతో) చీరు, చీల్చు.

వ....ఎలుఁగులు గులగులం బుట్టలు నిశితనిజనఖర కులిశకోటులం గోరాడ....మనుచ. ౪. ౩౭.

౫ (దుమ్ము లేవగు వానిని) రేఁగఁజేయు.

గీ. ప్రాభవంబున దోర్దండబలము మెఱసి. గ్రొచ్చి కోరాడి త్రవ్విరి కుతల మెల్ల. భాగ. ౯. ౨౦౫.

ఉ....క్రేళ్లదాఁటెడుమదాళులతోఁ దెలిదమ్మిధూళి గో. రాడిరి... లతాంగులు రాగరసైకమగ్నలై. రామా. ౧. ౨౦౬. అం. భా. ౩. ౧౩౨.

౬. పాడుచేయు.

(ద్వివిదుఁ డనువానరుఁడు) సీ. సరిదుపవనసోవరములఁ గోరాడి మందలఁ గొందల ముదఁ జేసి. భాగ ౧౦. ఉ ౫౪౦.

కోరాబంగారు. వి. (√ కోరా) అపరిశుద్ధమైన బంగారము, ఇతరలోహములతో కలసి వన్నె తగ్గిన బంగారము. (బ్రౌ. శ. ర.)

కోరింద వి. లక్కగలిగెడి యొకానొకతీగతీఁగ. (శ.ర.)

సీ. ఇడిసినయిడుపులయెడలఁ బొట్రేనుత్తరేనుగ సిందకోరిందపొదల. అము. ౬. ౧౩.

సీ. ఎడ నెడఁ బికిలిపూ లిడినసంకుల పేర్లు కోరింద పూసలఁ గూడఁ దాల్చి. యయా. ౧. ౩౦.

కోరిక = కోరికి, కోరికె, వి. (√కోరు¹. త. కోరిక్కై. క. కోఱికె.) ౧. కోరుట; ఇచ్ఛ, వాంఛ, కామము.

క. కోరికయు నొల్లమియు లే.కేరూపున భూతములకు నెగ్గగు తెఱఁగుం, జేరక యకామవృత్తిఁ దపోరతి మున్నతఁడు బ్రహ్మముం బ్రాపించుఁగా. భార. శాం. ౬. ౨౮౪.

క. ఈకథ యెవ్వరు చదివినఁ,గైకొన్నను విన్నఁగోరిక[illegible]ను వ్రాసిన వా. రేకాలము శంభువిశ్రుప, సాకల్యము గందు రైహికాముష్మికముల్. శల్లా. [illegible] (శ. ర.)

క....మీర లిచ్చుట మనికిఁగా, సారెకుఁ గొల్వఁగ వత్తును, గోరికతోఁ గంసహర ముకుంద మురారీ. పారి. ౧. ౫౧.

౨. అభీష్టార్థము, వాంఛితార్థము; వరము.

ఉ. ఎక్కుడుభక్తితోఁ గొలువ నిచ్చెదఁ గోరినవారికోరికల్. దశా. ౧. ౨౫౫.

క... నీకు నెయ్యది. కోరిక యేతెంచినాఁడ గురుదక్షిణయా, భూరమణ వేఁడుము....అము. ౩. ౫౪.

గీ. నలువ కోరిక లొసఁగెడినాఁడు .... అచ్చ. రా. యు. ౮.

కోరికి(ర్కి) = కోరిక. వి. (√కోరు¹) ౧. వాంఛ ఇచ్ఛ, అభిలాషము.

క. నీకోరిక యప్రతిహత. మేకార్యము గోరి వచ్చి తెఱఁగింపుము... భార. ద్రో. ౨. ౧౬౧.

చ....ఇత్తెఱంగుగో, ర్కికిఁ గత మేమి పాండవుల గెల్చి దరణ్ పగ మీఁ దలంచితే. భార. ద్రో. ౧. ౧౦౯.

౨. వాంఛితార్థము, అభీష్టార్థము.

క. నా కోర్కి విదపఁ జెప్పెద. లోకనుతా యొకటి యడుగ లోలత్వము చిత్రాకలిత మయ్యె....భార. శాం. ౬. ౫౯౬.

క. కొలిచినబఁటులకోర్కులు, పొలు పొనరఁగఁ బిడు కువేలుపున్నొదవునకుఁగా. నీలా. ౧. ౨౧. హరి. ఉ. ౨. ౧౫౬.

౩. చిత్తము, మనస్సు, ఇచ్ఛ.

ద్వి. ఇదె నాదుముఖభంగ మీక్షింపు నాదు, కొదవ నీ కొదవఁగాఁ గోర్కి భావింపు, మనిన నచ్చె[illegible] [illegible] యాత్మ భావించి. దమఘాదినాథుఁ

దాదానవి కనియె. రం. రా. అర. ౧౯ పా. ౪. ౫౦.

కోర్కులపంట = వాంఛితముల నిచ్చునది.

ఉ....ముం, గొంగుపసిండి భక్తులకుఁ గోర్కులపంట జగంబులందు మా, మంగళశైలవల్లభుసమంబగు దైవము లేదు చూడఁగన్. అని. ౧. ౪౨.

కోరికపడు = అపేక్షపడు, తమకించు.

మ. విని వీక్షించినదాఁక ముచ్చటపడున్ వీక్షించి గాఢోపగూ, హనలాభం బగుదాఁకఁ గోరికపడున్.... మల్లభూ. శృం. ౨౨.

కోరికె = కోరిక.

(ఇచ్ఛ, వాంఛ)

క. కేదారశ్రీగురువర. పాదాంభోజాతమునకుఁ బ్రణుతి యొనర్తున్, మేదిని మామకమానస, కేదారము లందుఁ గోరికెలు ఫలియింపన్ తపతీ. ౧. ౭.

కోరితము. సం. విణ. (అ. ఆ. అ.) కోరకితము, మొగ్గ తొడిగినది.

కోరు¹. స. క్రి (క. త. మ. తు. కోరు.) ౧. వాంఛించు, కామించు; వరించు.

క. కోరినవంటకములు నా, నేరిమిఁ దగ నెఱపి కొలుతు నిశ్చలభక్తిన్. భార. విరా. ౧. ౨౧౯.

ఉ .... పరదారధనాదులఁ గోరనేని .... మనుచ. ౨. ౮౬.

ఉ. ఔర యి దేటిమోజన మృగాయతలోచన నన్నుఁ గోరునో, కోరదొ....దశా. ౨. ౩౧౩.

౨. ప్రతీక్షించు. నిరీక్షించు, ఎదురుచూచు.

గీ....కొంత ధైర్య, శాలినై యుంటిఁ దన్ని దర్శనముఁ గోరి. దశా. ౧. ౧౬౫.

చూ : కోరిక, కోరికి, కోరికె.

కోరు². స. క్రి. చీరు; గీఱు.

సీ. తోరంపుఁగొమ్ములఁ గో [illegible]

దిఁదిచిచ్చునఁ బ్రోచి కాల్చుచోట. నృసిం. ౪. ౧౨౧.

(వ్యవ) కొబ్బెరకాయలు కోరి కూరవండుదురు. వి. కామదండము, మగగుఱి.

గీ. గురునిసతి దాదియు ననంగఁ బరఁగువారిఁ, గవయు కష్టుండు గురుతల్పగామి వాఁడు. ఉత్తమబ్రాహ్మణుఁడుగాక యుండెనేని, చంపకాతనికోరును ద్రెంప వలయు. విజ్ఞా. ప్రా. ౧౦౯. (ఇట 'కోలను' అనియు చదువ వచ్చును.)

శ్లో. ఆచార్యపత్నీం స్వసుతాం గచ్ఛంస్తు గురుతల్పగః. లింగం ఛిత్త్వా వధస్తస్య....యాజ్ఞ. ప్రా. ౨౩౩.

౨. గీఱినకొబ్బెర మున్నగుపదార్థము.

(వ్యవ) కొబ్బెరకోరుపూరణముపెట్టి బూరెలు వండినారు.

౩ (క. కోఱు)-పంట మున్నగువానియందలి-భాగము. పాలు, వంతు.

క. కోరనఁ బాలన వంశం, బు....అం. శే. ౪౫.

ఉ. వైరులఁ జంపి భూప్రజకు వర్ధనముం గలిగించి పాడిమైఁ, గోరరి గొంచు సద్వ్యయముగోరి యొనర్చుట రాజధర్మవి, స్తారముగా బలారికి వచస్పతి చెప్పుట యప్రసిద్ధమే. భార. భీష్మ. ౩. ౩౦౯.

క. దున నియ్యకొన్న కృషికుఁడు, దునకయ యున్నెవి యొకని దున్నింపఁ దగున్, దునక దునసీయ కాఁగినఁ, గొనఁగా నగుఁ జేనియరియుఁ గోరు నతని చేన్. విజ్ఞా. వ్యవ. ౧౫౧.

సంగోరు = సగముపాలు.

మేటికోరు = పెద్దభాగము. (రైతునకు వెట్లభాగము. బ్రౌ.)

౪. (సం. కారః.) రాజాదుల కిచ్చుధనేతరవస్తురూపమైనకప్పము.

చ. అరులకుఁ గోరువెట్టితిఁ గదా వినుఁ దమ్ముఁడ [illegible]పి మె, వ్వరివలమూఁపుమీఁద విలు

నైతు నయోధ్యకు నెట్లు పోవుదు౯, మఱలి సుమిత్ర నన్నడిగినం దలవంచుట యుత్తరంబె... రామా. ౭. ౩౭.

జ: కోరము, కోరాడు.

కోరురాజేనాలు. వి. బ. ధాన్యవిశేషము. (బ్రౌ)

సీ... జిలకఱరాజనా ల్చింతపువ్వులు గోరురాజనా ల్బుదపోల్ రాజనాలు. హంస. ౪. ౧౨౭.

కోర్ణగండు=కొర్నవగండు వి. క్రూరమృగవిశేషము, దుమ్ములగొండి.

మ.... కోర్ణగండ్లు గుఱుపోతు ల్కొండగొఱ్ఱె ల్కారంగులు నెందెందుఁ గనుంగొనంగ వనిలోఁ గోటానఁగోటుల్ నృపా. ఇందు. ౨. ౫౧.

కోఱ. వి. (సం. ఖురః. త. కోరప్పల్.) ౧. పల్లు, దంష్ట్ర.

చ. తమలముకెంపున న్మెఱుఁగు దాఁకినచెందిర కావికోఱలు౯... ఒప్పమిండజంగము చనుదెంచె... హర. ౧. ౧౫.

సీ. మెఱుఁగుఁగోఱలు దుల్ల మృత్యుదేవత నోరు దట్టించి యంతకాలఁ దన్నినాఁడు. భీమ. ౧. ౧౧౦.

(కాలనేమి) ఉ. కోఱలు దీటుచు౯ నయనకోణముల౯ దహనస్ఫులింగముల్, కాఱఁగ... హరి. పూ. ౪. ౧౪౪.

గీ... వాసుకికోఱలు వెఱుక... భార. విరా. ౪. ౨౧౩.

చ. బరవస మొప్ప గాలితడఁబాటు మెయి౯ గవి దూఱి యొక్కరుఁకు, దుక్కరము తమంబులో వెరఁజి కోఱలచేఁ గబళించి పొట్టపెం, జెరసుదు మంచుఁ దెచ్చి కని చేవ దొఱంగఁ ద్రుంచి వైచె... మనుచ. ౪. ౫౨.

కోఱలుతీసినపాము = కోఱలు తీసినపామువంటిది. (వా.)

కోఱకైదువ=దంష్ట్రాయుధము, పాము.

గీ. చలువ గలమఱ్ఱితొఱ్ఱక్రిఁజట్టుమీఁద, నిలువ నందఱితోఁ గూడఁ బొలసు మెసఁగ, కోఱకైదువదునెదారిగుఱుతుగట్టు, సామి సంతోసమున నున్న సమయమునను. ప్రబం. ౨౧౦. (కోఱకైదువదునెదారి=సర్పరాజు, శేషుఁడు.)

జ: కోఱకొమ్ము, కోఱపల్లు.

కోఱకొమ్ము. వి. (కోఱ+కొమ్ము) సూదికొమ్ము, వాఁడి మొన గలకొమ్ము. (బ్రౌ)

సీ. మీఁజీసక్రొవ్వాఁడికోఱకొమ్ములఁ బుట్ట ప్రాఁకు కాంతను గోరాడి యాడి. [illegible]. పు. ౮ ౩౦౪.

కోఱడము. వి. ౧. క్రోధము, కోపము.

చ. వడిగొని కాలకేయభటవర్గము ద్రోచినఁ దాను సేనలుం, గడఁగి నిశాచరేశ్వరుఁడు గ్రందుగఁ దాఁకి రణంబుసందడిం, దొడిఁబడ వ్రేసెఁ దీవ్రతరపోరశనిం దయ నీడఁబోక కోఱడమున బిట్టు గిట్టినమునంది నెఱుంగక దుర్మదాంధుఁడై. నిర్వ. ౫. ౮౮. (మా. ౮౬.)

౨. క్రౌర్యము.

గీ. బాలకునిఁ జంపఁ దలఁచుట పాప మనక, కోఱడంబున నొండొరు మీఱఁ బాఱి, వేఱువేఱై యుపాయముల్ వెదకి వెదకి, కలయఁ బల్కుకిరాతులఁ గాంచి యచట. దశకు. ౨. ౮౧.

3. ప్రతికూలవచనము.

చ. ధనదునియొద్దకేఁగి యుచితంబుగఁ బల్కు పురంబుఁ బాసి పొమ్మని మును చెప్పు కోఱడము లాడిన మద్భుజశక్తి యంబుజా, సనవర శక్తి మూలబలశక్తి యెఱుంగఁగఁ జాటి చెప్పి ర,మ్మని చతురాతిభాషణుఁ బ్రహస్తునిఁ బుచ్చె సురారి లంకకు౯. నిర్వ. ౩. ౯౯.

ఉ. జీజికకల్లు ద్రావి మదసింధురగామిను లన్ని శౌరియ,ల్వాఱుచు గాఁడుగీతములు పాడుచుఁ బొల్పుగఁ గ్రాలి యాడుచు౯, గోఱడమాడు

చుం బతులకు న్వాకవస్త్రలు గాక మేరకున్, మీఱుచు వన్యకాంతలు రమింతురు తద్విపినాంతరంబునన్. కు. సం. ౬. ౭౦౨. (ప్రాక్తప్రతిపాఠము.)

కోఱపల్లు. వి. ఔ. (√కోఱ) మృగదంష్ట్రవలె వాఁడి మొన గలిగి పలువరుసలో ప్రక్క నుండుపల్లు.

(వ్యవ) పిల్లవానికి ముందఱిపండ్లు వచ్చినవి కాని కోఱపండ్లు రాలేదు.

సీ. దేవేంద్రమదభేది తెలిచాయ గలకోఱపంటి మొనల్ సానఁబట్టుకొమ్ము. కువల. ౨. ౧౦౨.

కోల. వి. (క. త. మ. కోల్.) ౧. చేతికఱ్ఱ; కఱ్ఱ; బెత్తము.

గీ. బాలుఁ డొక్కరుండు కొండొకకోల నేతఁ, బట్టుకొని... భార. ఆది. ౬. ౨౬౦.

చ. కలికిపిసాళినవ్వు లెసఁగన్ వటుమూర్తులు కొంద ఱొండొరుం, దలకొన నెచ్చరించి తమదండపుఁగోలల నున్నమాఱుగోఁ, చులు వెసఁ బుచ్చి వైచి... ప్రభా. ౧. ౧౦౨. (దండపుఁగోల=దండముగా నుపయోగించుకఱ్ఱ.)

గీ... హెగ్గడికత్తె లరిది, పైఁడికోలలు పూని వేపదఁ డటంచుఁ, బల్లకీముందఱను బరాబరులు సేయ. యయా. ౪. ౧౫౯.

౨. (చెఱకు) గడ. (చూ. చెఱకుఁగోల.)

౩. (గొడుగు మున్నగువాని) కామ, దండము.

చ. గొడుగుల గాలిఁ గూల్చి మఱి కోలలతో డనపాఱనాన్చెఁ జే,ద్వడ జడి మేఘుఁ డట్లకట పాంథులపైఁ దన కెంత వైరమో. ఆము. ౪. ౧౨౯.

౪. పుల్ల, పుడుక.

క. వాలికపూములుకులఁ ద,త్కాలంబునఁ దొంటి యంపగంట్లును రేఁగెన్, జాలఁగ నురిసినపుండులు, కోలలఁ గాలఁకు టని యాశకుంతల కయ్యెన్. పి. శకుం. ౩. ౧౭౦.

౫. బాణము.

క. విందునిసారథి నొకకో,లం దునిమిన వాహములు గలంగంబడి... భార. భీష్మ. ౩. ౩౩.

ఆ. కుండనీరు ముంప ఘుమఘుమధ్వని విని, కుంభినివదబుద్ధిఁ గోలఁ దొడిఁగి, కడిమి సేయు... భా. రా. అయో. ౧౭౬.

౬. కత్తికట్లుకాల్చుట కుపయోగపడుశూలము, ఇనుపసలాక.

సీ. చట్టువం బొకచేతఁ బట్టి ఖడ్గము సంకఁ దగిలించి సురియతో బిగియఁ ద్రిండు, గట్టినను నుఁజేలక ప్పెంతయును జెన్ను సేయంగ దాపలిచేతియందు, బెడిదంపుఁగోలలు బెడఁగొంద... భార. విరా. ౧. ౨౧౧.

౭. శిశ్నము, మగగుఱి.

గీ. గుదమునం దేనుమాఱులుఁ గోల నొక్క, మాఱు దాపలిచేఁ బదిమార్లు రెండు, చేతులను నేడుమాఱులుఁ బ్రీతి మన్ను, చమిరి శౌచంబు చేయుట చదువుఁదనము. విజ్ఞా. ఆచా. ౩౯.

విణ. దీర్ఘవృత్తము. (వ్యతి. గుండ్రము.)

ఉదా: కోలమొగము, కోలనిమ్మ, మొ.

కోలమూఁపు=ఎత్తైనమూఁపు.

సీ. బూరకాసులు నీచవోయిన చేతులఁ గోలమూఁపులు గుదిగొన్నతొడలు. ఉ. హరి. ౨. ౧౨౨.

నేలకుఁగోలకుఁ దెచ్చు=(కొందఱను నేలఁ బడవైచు కొందఱను బాణములతో కొట్టు) పలువిధముల క్షోభపెట్టు. (క్రిందుమీఁదుచేయు. శ. ర, బ్రౌ.)

క. నకులుఁడు సహదేవుండును, బ్రకటభుజాస్ఫురణమున నరాతిబలము నే,లకుఁగోలకుఁ దెత్తురనో,రికివచ్చినయట్టు లాడికే యిబ్భంగిన్. భార. కర్ణ. ౩. ౮౮.

గీ. కోలుమసఁగి గురుండు పాంచాలసేన, నేలకును గోలకును దెచ్చె... భార. ద్రో. ౫. ౩౦౧.

కోలకుఁ దెచ్చు=బాణమునకు గుఱిసేయు.

(శ్రీరామావతారమున) గీ. కడలిఁ గోలకుఁ దెచ్చి నగల్చిన. పారి. ౧. ౪౯.

http://telugithesis.com

పా: కోల లేనికొట్టు, త్రాఁడు లేనికట్టు. (బ్రౌ)

జ: కోలకాఁడు, కోలక్రోఁతులు, కోలగగ్గర, కోలజొన్న, కోలజెముడు, కోలదబ్బ, కోలదివియ, కోలదివ్వె, కోలనిమ్మ, కోలపాల, కోలపొన్న, కోలమెఱుఁగు, కోలలవారు, కోలవస, కోలాకుపొన్న, కోలాట, కోలాటపుఁగమ్మ, కోలెమ్మ.

కోల. సం. వి. ఆ. స్త్రీ. ౧. చవ్య మనుగంధద్రవ్యము †. ౨. పిప్పలి †.

కోలంబకము. సం. వి. అ. పుం. వీణాశరీరము, వీణయొక్క సర్వాంగము.

కోలకందము. సం. వి. అ. పుం. కృమిఘ్నము, ఒకజాతిదుంప †. (రా. ని.)

కోలకము. సం. వి. అ. న. ౧. తక్కోలపుఁజెట్టు. ౨. మిరియము †. పుం. ౧. అంకోలము, ఊడుగు †. ౨. బహువారకము, విరిగి †.

కోలకాఁడు. విశే. (కోల+కాఁడు.) వేత్రధరుఁడు, చోపుదారుఁడు.

ద్వి. వెడనవ్వు గదుర భూవిభుని డాయుటయుఁ, గడు రయంబునఁ గోలకాండ్రదలింప, వడి వ్రేయవచ్చినవారి వారించి, పుడమిఱేఁడా తనిపోలిక దెలిసి. నవనాథ. ౪. ౧౩౧ పా. ౧౩ పం.

సీ. అఖిలజీవుల నేర్పుచయముఁడు నాముందఱఁ గోలకాఁడై యుండు వేళ యెఱిఁగి. సీతావి. ౪. ౧౦౧.

కోలక్రోఁతులు. వి. బ. (కోల+క్రోఁతులు) బాలక్రీడావిశేషము, కోఁతికొమ్మంచి.

సీ. కోలక్రోఁతులు బిల్లగోళ్లు దూరనగోల లందలంబులు మత్తి కుందికాళ్లు...గీ...ఆదిగా శైశవక్రీడ లాడి రచట, రామకృష్ణులు గోపదారకులఁ గూడి. వి. పు. ౭. ౨౦౨.

కోలగగ్గర. వి. (√ కోల) కాళ్లకు త్రాడు తగిలించి ఎద్దులను మూటకట్టుగా కట్టి పడవేయుట.

గీ. ఎద్దులను గాళ్లు గట్టి క్రిం దేయు టొప్పఁ, గోలగగ్గర యనఁగ...ఆం. భా. ౩. ౩౨.

గీ. అసియుఁ బాత్రయుఁ జేఁ బంపి యాంత్రవల్లిఁ, గోలగగ్గర ద్రోయఁ దక్కుజముతోడ, నొరగి రక్కసుతో దైన్యవిరహితముగ, ధర్మ మెఱిఁగించుసూక్తి నాతఁడు వలికె. ఆము. ౬. ౭౭. (శ. ర, బ్రౌ. పా- కోలగగ్గరద్రోయఁగా= పసరమును కట్టి పడవేయునట్లు పడవేయఁగా)

కోలచారి. వి. నాట్యవిశేషము

ఉ. దేశిపథంబు రట్టణము దివ్యకళాసియుఁ గోలచారి... శ్రీరం. మా. ౪. ౧౬౨.

కోలజొన్న. వి. (√ కోల.) ఒకరకముతేనె, ఔద్దాలకము. (శ. ర)

కోలజెముడు. వి. (కోల+జెముడు) ఒకవిధమగు జెముడు, సింహుండభేదము †.

గీ. వేలతీఁటకసిందయుఁ గోలజెముడు ... మొదలు, గాఁ గలుగునట్టిచిఱుచెట్లఁ గాంచి యంత. హంస. ౪. ౧౦.

కోలదబ్బ. వి. (√ కోల.) ఒకజాతిదబ్బ †. (శ. ర.)

కోలదలము. సం. వి. అ. న. నఖ మనుగంధద్రవ్యము †.

కోలదివియ. వి. (√ కోల) కాఁగడా.

గీ. కోలదివియలవెలుఁగు దిక్కులకు నిగిడి, తొడరి పురవీథిఁ జీకటిఁ దోలఁగఁ దోల. దశకు. ౫. ౯౦.

కోలదివ్వె(వ్వియ)=కోలదివియ.

ద్వి...తలవరులు, కోలదివ్వెలవారిఁ గొంచు నవీథిఁ, బదపదఁ డిది దొంగపదపంక్తి చొప్పు, వదలకుం డని రాఁగ...ద్వి. హరిశ్చ. ఉ. ౨౩౧౯ పం.

కోలనిమ్మ. వి. (√ కోల) నిడుపుగా నుండుకాయలు గలయొకజాతినిమ్మ †. (శ. ర.)

http://telugusthesis.com

కోలపాల. వి. (√ కోల.) అర్కపుష్పిక ఇ. (శ. ర.)

కోలపుచ్ఛము. సం. వి. అ. పుం. - పందితోఁకవంటి తోఁక గలది - రాపులుఁగు.

కోలపొన్న=కోలాకుపొన్న. (కోల+పొన్న.)

సీ. కోలపొన్న యనంగఁ గొమరారుఁ బృశ్నిపర్ణి
యః...ఆం. భా. ౨. ౫౫.

కోలము. వి. (త. కోలమ్=ఆట.) నాట్యభేదము. (బ్రా.)

సీ. గగనరంగస్థలంబున మిగులఁ బ్రౌఢి, మమునఁ
గాళిక నిల్చి కోలము నటింపఁ, బొరి మొగం
బున రాలునిప్పక లనంగ, గుంపులై రాలె మ
హి నింద్రగోపతతులు. ఆము. ౪. ౯౮.

కోలము. సం. విణ. (అ. ఆ. అ.) ఖంజము, కుంటిది.
వి. అ. పుం. ౧. పంది. ౨. తెప్ప. ౩. శనిగ్రహము. ౪. ఒడి. ౫. కౌఁగిలి. ౬. మూషికము, ఎలుక. న. ౧. అర్ధకర్ష మెత్తు. ౨. తక్కోలము ఇ. ౩. రేఁగుఁ బండు. ౪. త్రికటుకము. ౫. సంతి, సొంటి.

కోలమెఱుఁగు. వి. (కోల+మెఱుఁగు) నిలువుమెఱుపు, ఐరావతి.

సీ. శివుదిక్కునందు వేకువఁ గోలమెఱుఁగులు మె
ఱసె...హరి. పూ. ౭. ౧౬౦.

వ. కోలమెఱుంగుల తెఱంగున రంగు మీఱుబం
గారుజలపోఁత బెత్తంబులనటన ఘటిల్ల ...క
ళా. ౭. ౬౯.

కోలలవారు. వి. బ. (√ కోల) వేత్రధరులు, చోపుదారులు.

వ. సైనికులం బేరుకొని వాసి యొక్కించి పురికొ
లుపు కోలలవారియెలుంగులును... ఉ. హరి. ౩.
౨౭.

కోలవల్లి. సం. వి. ఈ. స్త్రీ. గజపిప్పలి ఇ.

కోలవస. వి. (√ కోల) జటిల ఇ. (శ. ర.)

కోలశింబి. సం. వి. ఈ. స్త్రీ. ఖట్వా, కంబళిచిక్కుడు ఇ.

కోలాకుపొన్న. వి. (కోల+ఆకు+పొన్న) పృశ్నిపర్ణి, అంఘ్రిపర్ణిక ఇ.

సి...చిత్రమూలము నల్లతీఁగ కోలాకుపొన్న...
హంస. ౪. ౧౦.

కోలాట(ము). వి. (కోల+ఆట-త. కోలాట్టం.) హల్లీసకము, స్త్రీలు చేతికోలలతో తాళము వేయుచు పాడుచు చుట్టును తిరిగి ఆడెడు ఒకవిధమగు ఆట.

సీ ..కోలాట మనఁగ హల్లీసకం బలరుచుండు.
ఆం. భా. ౧. ౧౩౦.

గీ...నిష్ఠంపు వేశ్యకుఁ దవిలి కోలాట మాడు గంధర్వ
సతుల. చంద్రి. ౨. ౨౦.

వ... మోహనాంగు లపారశృంగారంబులు నెఱ
పుచుఁ గోలాటలాడ. ల వి. ౫. ౭౪.

(ఈ క్రింది ప్రయోగమున పురుషుల ఆటగా కూడ కనఁబడుచున్నది.)

సీ. కోలాటములు పిల్లఁగ్రోవులు గుమ్మడిక్రోవికూఁ
తలు నూఁదుఁగ్రోవులు...గీ...ఆడుకొనుచుఁ,
జనువుపై సంధ్యపై నాస్థ చాల లేక, పొలఁతి
యాకీలి నేఁ బ్రొద్దుపుచ్చుచుండ. హంస. ౩.
౧౪౬.

కోలాటమువైచు=కోలాటమువేయు.

శా. గీర్వాణబాలామణుల్ ...పాడుచుం, గోలా
టంబులువైచి రాయతి శముం గూర్తింగటా
క్షింపఁగన్. చంద్ర. ౨. ౧౩౯.

కోలాటపుఁగమ్మ. వి. (కోలాటము+కమ్మ) ఒకవిధమైననగ, కర్ణాభరణవిశేషము.

సీ. కడియాలుఁ బెక్కుజోకలయుంగరములు ముం
గరయుఁ గోలాటంపుఁగమ్మజోడు. కళా. ౭.
౬౬. (ముంగరయును గోలాట కమ్మజోడు.
పాఠాంతరము-శ. ర.)

కోలారికము = కోలారకము. చూ. (త. కోలారిక్కమ్.)

కోలారికమంపు=ద్వంద్వయుద్ధమునకు రమ్మని (కటారిని) పంపు.

క. నూరెలను నింద్రజుఁడు కో, లారికమంపిన నతండు లలితోల్లాసం, బారంగఁ గొదవపడెనా, యారీతియు మంచి దని ప్రియంబునఁ బలికెన్. కువల. ౫. ౫౫.

కోలాస. వి. (కోలు² + ఆస.) పేరాస, అత్యాశ.

ద్వి. కనుకనిఁ బ్రాణలింగప్రసాదంబుఁ, గొన నిత్తురే మీకుఁ గుటిలాత్ములార, కోలాస లేల పైఁ గొసరఁ గుంచంబు, గూలబడ్డట్లగు...బస. పు. ౭. ౫౭౯.

సీ...దర్శనములు కోలాసఁ గొనక...పి.శకుం. ౪. ౧౭౫.

కోలాసకత్తియ(త్తె). వి. (√ కోలాస) అత్యాశగలయాఁడుది.

ద్వి. పుట్టినప్పుడ నేర్చుబుద్ధులపోక, కోలాసకత్తియ...అలంజెతల్లి. పండితా. పురా. ౧౨౨ పా.

కోలాహలము. సం. వి. అ. పుం. కలకలము, అలబలము, పెద్దరొద.

కోలి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. ౧. రేఁగు🌳. ౨.గంగరేఁగు🌳.

కోలు¹. వి. (√ కొను) ౧. అనుప్రయుక్తమైన కొనుధాతువునకు భావార్థకరూపము.

గీ. తమి నెమక్కోలుసేయు మాతల్లి చెలుల. కశా. ౭. ౭౨.

సీ. పొంగారుమైఁ దోఁచుశృంగారచేష్టలతమిఁ దెచ్చికోలుమార్గ్యమున డాఁచి మనుచ. ౩. ౯౭.

౨. కొల్ల.

క. మున్నను నేఁ గారణముగ, నన్నియిడుముల నుభవించి రనుజులు వీరిం, గన్నారఁ జూతుఁ గాని జగన్నుత భీష్మునకుఁ గోలుగా నీఁ జాలన్. భార. భీష్మ. ౩. ౨౮౧.

జ: కోలుపడు, కోలుపుచ్చు, కోలుపోక, కోలుపోవు, కోల్పాటు.

కోలు². క్రి. విణ. (క. కోల్) మిక్కిలి. (చూ. కోలుమసఁగు.)

విణ. పెద్ద. (ఈయర్థమునఁ గొన్నిముద్రితప్రతులలో 'క్రోలు' అని గలదు.)

ఉదా: కోల్పులి, కోలుమొసలి, మొ.

జ: కోలాస, కోలాసకత్తియ, కోలుకాఁడు, కోలుకొను, కోలుకొలుపు, కోలుతల, కోలుపులి, కోలుమసఁగు, కోలుముందు, కోలుమొసలి.

కోలు³=కోలె². అవ్య. మొదలుకొని, ఉండి.

గీ. ఇప్పు డేఁడాదిగోల్ సామి యేఁగుదేమి, నేలయానిన తెఱఁగున నోలి నెపుడుఁ, గడిమి నెడయాక తిరుగు మెకంబు లడవి. యయా. ౧. ౧౦౬.

కోలుకాఁడు. వి. (శ.ర.- √కోలు²?- క. కోలుగాఱ=బంటు. కోలకాఁడు?) ౧. సుంకరి క్రింది బంటు.

(సంతవర్ణనము) సీ. పెనుఁగోలుకాండ్రకు జనసమూహంబులగణుతి చూపెడునాయకప్రభుండు. హంస. ౨. ౪౮.

౨. కావలివాఁడు, కాపరి.

క. కనుఁగొనినమాత్ర నొండొరు, మనములు నొడఁబడిన వారి మతియొక్కడకుం, జనకుండ నడ్డుపెట్టఁగ, మనసిజుఁ డనుకోలుకాఁడు మాటికిఁ దటిమెన్. విక్ర. ౮. ౨౫.

౩. నియమించెడియధికారి.

క. పురి కోలుకాఁడు గావున, నలయక వరుసఁ దిరిగి వాని ననుపఁగ నొకనాఁ, డొలసి రోజు [illegible]తుకుఁ, గలయఁగ నీవరుస యను

http://telugutthesis.com

చు గ్రక్కునఁ జెప్పెన్. నా. పంచ. ౧. ౨౪౬.

కోలుఁడు. సం. వి. అ. పుం. ఒకసంకీర్ణజాతివాఁడు.

కోలుకొ(ల్కొ)ను. అ. క్రి. (√ కోలు^{2}.) ౧. ఉత్సహించు.

ఉ. ...నీకటాక్షదృ, క్కోణముప్రాపున న్మరుఁడు గోల్కొని పంత మెలర్పఁగాఁ గొనెన్, బాణదశార్ధపాతమునఁ బావకుభూరిమనోభిమానమున్. నైష. ౪. ౩౧.

సీ. భద్రేభములు పీడుపడఁ దాఁకఁ గోల్కొని గుండెలు వగులంగఁ గ్రుమ్మి క్రుమ్మి. గీ...రణంబులో నేపు చూపె, భట్టి జగజెట్టి డీకొల్పు భద్రగజము. విక్ర. ౪. ౧౧౧.

౨. వర్ధిల్లు, వృద్ధినొందు.

క. దీపమణఁగఁ జీకటియును, గోపముడుగ శాంతిగుణముఁ గోల్కొనుక్రియ నా,టోపోద్భటమగువేసవి, కైపుసడలఁ దోఁచెఁ గారుకాలము దళమై. పాండు. ౪. ౧౯.

చ. తనయుదరంబునం బొడమి తామ్రరుచిచ్ఛటలుల్లసిల్లఁ గో,ల్కొనుధరణీజసంతతికి...ఆము. ౫. ౧౧౬.

౩. (మూర్ఛాదిబాధలనుండి) తేఱుకొను, స్వస్థతనొందు.

క. నరనూను నపుడు కర్ణజుఁ, డిరుమూఁడుశిలీముఖంబు లెద నించిన నొ,చ్చి రయంబునఁ గోల్కొని వా,నరదముఁ దునిమెన్ సకేతుహయనూతముగాన్. జై. భా. ౮. ౧౯.

క. దనుజేంద్రుఁడు గోల్కొనసీ,కనికముఁ బోఁ ద్రోలుచుండు నమరగణంబున్. కు. సం. ౪. ౩౬౯.

గీ. కొంతమాత్రపుటీవి గాకింత లేసి, తలము తప్పినయావులు తగుకొ యియ్యా,నిచ్చి మఱి కోలుకొనలేక యేపు దఱిఁగి, పోవఁ దెగడరె జనులు దుర్బుద్ధి యనుచు మ. హరిశ్చ. ౪. ౭౩.

కోలుకొలుపు. స. క్రి. (√ కోలుకొను) కోలుకొనఁజేయు. (ఉత్సహింపఁజేయు, ప్రోత్సాహపఱుచు.)

సీ. రవిఁ దత్తుమే నీకు రమణుఁడు గా నలకూబరుఁ దత్తుమే కోలుకొలిపి. కు. సం. ౬. ౬౮౪.

కోలుకోలన్నలు. వి. బ. బాలికాక్రీడావిశేషము.

సీ. గుజ్జెనగూడులు కోలుకోలన్నలు గీరనగింజలు ...హంస. ౫. ౧౫౫.

కోలుత(ల్త)ల. వి. (కోలు^{2} + తల-త. కోలుదల్.) ఎదుట నిలిచి చేయుయుద్ధము; యుద్ధము; దెబ్బ.

వ. శకుని కడంగి యోధవరులతో మీరు కోల్తల సేయుం డేను బెడముట్టునఁ దాఁకి ధర్మనందనాదుల సమయించెద నంచు సముద్ధతిం గదిసె. భార. శల్య. ౧. ౩౩౮.

శ్లో. యుధ్యధ్వమగ్రతో యావత్ పృష్ఠతో హన్మి పాండవాన్. సం. భార. శల్య. ౨౨. ౨౬.

ఆ. అతఁడు పడిన నెండి యాసేనఁ గోల్తల, సేయ నొకఁడు లేమి సిద్ధము...భార. ఉద్యో. ౨. ౨౧౯.

శ్లో. భీమసేనే చ నిహతే కోన్యో యుధ్యేత భారత, పరేషాం తన్మమాచక్ష్వ యది వేత్థ పరంతప. సం. భార. ఉద్యో. ౫౫. ౬౧.

మ...దనుజేంద్రుం డాత్మఁ జింతించి కో,ల్తల నేఁ జేసి జయింతు వైరి నని యాత్రాభేరి వ్రేయించినన్. రామా. ౭. ౬౦.

క. భూరిబలఘోరమగు నా, భూరమణునికోలుతలకుఁ బోవక భీష్మ, స్ఫారబలము ద్రోణునిదో,స్సారంబును వచ్చి నీదుసైన్యము పెనఁగెన్. భార. భీష్మ. ౨. ౧౦౯.

చ. గురుఁ డనుతీవ్రమారుతముకోల్తల కోర్వక ధర్మపుత్రబలం, ధురబలవారిదోత్కరము దూలుడు...భార. ద్రో. ౧. ౨౬౯.

క. అకటినపుఁగోల్తలకుం, గాక కలంగఁబడి వాల్గగడలకు విచ్చెం, జీకాఁకుపడుచు నంగము, హీ, కాంతునిసేన లెల్ల నెంతయు భీతిన్. కళా.

కోలుత(ల్త)లసేయు = ౧. యుద్ధసన్నాహము చేయు; (యుద్ధమునకు) సన్నాహముచేయు.

గీ. మోహరించెను దండెత్తె మొనసె దాడి, చేసెఁ
బోటాగ్గఁ గోల్తలచేసె ... అనఁగఁ బేర్కొన
రుచుండు, నాహవోద్యోగ మొనరించె ననుట
కు...ఆం. శే. ౧౩.

వ. సుశర్మతమ్ముండు సంగతంబుగాఁ గోల్తలసేసి రథసమూహంబుతో విరాటవ్యూహంబు నెదురుకొని...భార. విరా. ౩. ౧౭౨.

మ. అనికిం గోల్తలసేయ వార్నడచుచో ... అచ్చ. రా. యు. ౨౩౯.

౨. యుద్ధము చేయుటకు ప్రోత్సహించు.

గీ. ఉన్నచోటన కదలక యున్నద్రోణ, భీష్ములును
గోలుతలసేయఁ బెఱిగి సేన, చంద్రుఁ డుద
యింపఁ బెరిఁగినశరధియట్లు, తోడుతోడుతఁ
బొంగారి చూడ నొప్పె. భార. భీష్మ. ౨.
౧౧౯.

౩. (సేనలను) నడపు.

క. సమరథుఁడు బిరుదు లక్ష్మణ, కుమారకుం డేచి
మొనలఁ గోల్తలసేయున్, మిము నెల్ల మిగు
లుభుజగ,ర్వము మదముం గలఁడు కొనఁ డ
రాతుల నధిపా. భార. ఉద్యో. ౪. ౨౨౪.

శ్లో. లక్ష్మణస్తవ పుత్రశ్చ తథా దుశ్శాసనస్య చ.
యుద్ధానాం చ విశేషజ్ఞౌ ప్రణేతారౌ చ స
ర్వశః. సం. భార. ఉద్యో. ౧౬౬.౧౪, ౧౫.

కోలుప(ల్ప)డు. అ. క్రి.(కోలు^{1}+పడు) ౧. క్షీణించు, తగ్గు.

క. అలకాఁపువగలచిలుకల, కొలికికిఁ దమి యిం
త యైనఁ గోల్పడక మదం, బలరారి యుండ
...హంస. ౪. ౧౫౫.

౨. హింసింపఁబడు.

క. ద్రోణాచార్యునియుగ్రపు, బాణంబుల కోర్చి
యతఁడు వసునంతకు న,క్షీణవృత్తి నసమసమ
ర, క్షోణి నిలిచి కర్ణుచేతఁ గోల్పడియెఁ గడే.
భార. కర్ణ. ౩. ౨౪. (క.ర.పా.)

మ. అడవిం గోల్పడు ప్రాణి యొయ్యదియు లే కా
టోప మేపారన, చ్చెడుగం డుగ్రతఁ దద్ర్వ
జంబు దెసకున్ శీఘ్రంబ యేతెంచె ... హరి.
పూ. ౭. ౧౦౪.

౩. అపహృతమగు.

క. హరిభార్యలు బోయలచేఁ, బరిభవమునఁ బొం
ది కోలుపడి రని మదిలోఁ, బరితాప మొంద
కుము భూ,సురశాపము మున్ను గలదు సూ
వారలకున్. వి. పు. ౭. ౨౭౩.

స. క్రి=కోలుపోవు.

(పోఁగొట్టుకొను.)

చ...నిన్నునుం, బుడమిని దమ్ముఁ గోల్పడిరి పార్తి
భవత్పుతు లైనపాండవుల్. భార. సభా. ౨.
౧౪.

చ...కోల్పడి తీవును నీదుశీలమున్. భార. శాం.
౩. ౧౪౫.

క. బలవంతుఁడు పై నెత్తిన, బలహీనుఁడు ధనము
గోలుపడినయతఁడు మ్రు,చ్చిల వేఁచువాఁడు
గామా,కులచిత్తుఁడు నిద్ర లేక కుందుదు ర
ధిపా. భార. ఉద్యో. ౨. ౨౧.

ఆ. ఆలికొఱకు ననుజుఁ గోలుపడితి. భా. రా.
యు. ౫౭౪. భార. భీష్మ. ౧. ౭౦.

కోలుపుచ్చు. స. క్రి.(√కోలుపోవు.)కోలుపోవఁజేయు.

(పోఁగొట్టు; చంపు.)

చ. అనవుడుఁ గీచకుండు హృదయంబునఁ బొంగి
లతాంగితోడ ని,ట్లను ధృతి గోలుపుచ్చెఁ గు
సుమాయుధుఁ డేటివిచార మిట్టు వేఁ,ప నగు
నె...భార. విరా. ౨. ౨౬౩.

ఉ. ఏమఱి రక్షపాలనిమృగేంద్రుని నక్కయుఁ
గోలుపుచ్చు సం,గ్రామములోనఁ గ న్గలిగి కా
నక తక్కిన నాశిఖండిచే, నీమనుజేంద్రుఁ గో

ల్పడమె...భార. భీష్మ. ౧. ౮౦.

చ...పూ,రుఁ గురుని రంతి రాఘవు మరుత్తునిఁ గాలము కోలుపుచ్చదే. అను. ౨. ౮౦.

కోలుపు(ల్పు)లి. వి. (కోలు² + పులి) పెద్దపులి, వ్యాఘ్రము.

చ. అదియును గాక కోలుపులినైనను గారెనుపోతునైన నున్మదకరినైన నుగ్రమృగనాథునినైనను గిట్టి ముట్టి...పట్టుదు ... భార. విరా. ౧. ౮౩.

క... గొఱియలఁ బెండునకుఁ గవియుకోల్పులిక్రియ...భార. భీష్మ. ౧. ౨౯౬.

కోలుపోక. వి. (√కోలుపోవు) పోఁగొట్టుకొనుట.

సీ...అధిక,గుణుని సౌభద్రునిఁ గులభూషణంబుఁ బాంచాలితనూజపంచకముఁ గోలు. గీ.పోకఁ జేసియు గెల్పు గెల్పుగ మదియ,బుద్ధి నైకొన దయ్యె...భార. శాం. ౧. ౬.

సీ. భూసుర దేవార్థములు పుచ్చికొనుట యర్థము గోలుపోక బాంధవులచావు...గీ...పీన నొకటఁ, గార్శ్యపాండురత్వంబులు గలుగు సనఘ. భార. అను. ౪. ౩౮౬.

కోలుపో(ల్పో)వు=కోలుపడు. స. క్రి. (కోలు¹ + పోవు) పోఁగొట్టుకొను.

గీ... తొల్లిటిరాజవరులు, కాలవశమున నాయువుల్ గోలుపోయి...భాగ. ౧౨. ౧౭.

గీ...జంభారియెదురఁ, గాంతిసంపద గోల్పోయి కలియుగంబు, సాధ్వసాతిరేకంబున జలదరించె. నైష. ౭. ౯౫.

సీ. తాతలచేఁ బాలితం బైనమత్పురం బిటు కోలుపోదునే హీనవృత్తి. మార్క. ౬. ౧౧.

అ. క్రి. చెడు.

గీ. ఇట్లు లగుట యెఱిఁగి యెల్లభంగుల రహస్యంబు కోలుపోనియట్లు గాఁగ,నడరునీదుకోర్కి కనురూప మెట్టిది,యట్టిభోగభంగి ననుభవింపు. భార. విరా. ౨. ౭౬. (రహస్యము కోలుపోనియట్లు:-రహస్యము బయల్పడకుండునట్లు.)

చ. కినియుట మాను మేలె మునికిన్ గుపితత్వము శాంతవృత్తి నా,యనునయ మాదరింపు వినుమల్పతపంబుల చేతఁ గోలుపోఁ,దునె మఱి యట్లు గాక యతిదుష్కర మైనతపంబు సంచితం, బనఁ దగు బ్రహ్మచర్యమును నాఱడిపోవఁ గటా శపించినన్. భార. అశ్వ. ౩. ౩౫.

శ్లో. న చ మాం తపసాల్పేన శక్తోభిభవితుం పుమాన్. సం. భార. అశ్వ. ౫౩. ౨౪.

౨. మోసపోవు.

సీ. కోలుపోయె ననంగ జేలుపోయె ననంగ మోసపోయె ననుట పోలుమ...ఆం. భా. ౩. ౯౭.

కోలుమ(ల్మ)సఁగు. అ. క్రి. (కోలు² + మసఁగు) కసిమసఁగు, మిక్కిలి విజృంభించు;అతిశయించు.

చ. కుపితయుగాంతరుద్రుగతిఁ గోలుమసంగినవాఁడు భీష్ముఁ డేఁచి పటుభుజాబలంబు విలసిల్లఁగ మార్కొనకున్కి యొప్పనే. భార. భీష్మ. ౨. ౧౩౮.

చ...అదిసూ,కరములు పోలెఁ గోల్మసఁగి కైపునఁ గొన్ని మదాంధగంధసిం,ధురములు...కు. సం. ౧౧. ౭౨౩.

సీ. కోలుమసంగెడుకోర్కులవెనువెంటఁ బాఱుచు నునికికి నూఱటయును. ఆ. లేమిఁ దాల్మి గొనఁగ లేక యలంపురి...భార. విరా. ౨. ౩౧౫.

స. క్రి. చంపు, కసిమసఁగు.

సీ. తండ్రి యధ్వరవిఘాతకు బారిసమరినఁ గొడుకు శంఖనఖాఖ్యుఁ గోలుమసఁగె. కకు. ౨. ౧౧౮.

కోలుముందు. వి. (కోలు² + ముందు) మిక్కిలిముందు, మున్ముందు.

గీ. లలితలావణ్యతారుణ్యలక్షణముల, నవరలక్ష్మి [illegible] నయ్యాబలమీఁద, నలినవాభుండు

కనువేసినాఁడు గానఁ,గోలుముందుగ నీవ చేకొనఁగ వలయు. వరాహ. ౧౧. ౫౨.

కోలుమొ(ల్మొ)సడి, కోలుమొ(ల్మొ)సలి. వి. (కోలు+మొసడి) పెద్దమొసలి.

తరలము...వీన నెన్నఁడు నాడనో,దుదురు సన్నులిందుఁ గోల్మొసడుల్ గొను న్వడిఁ జొచ్చుడుఁ. భార. ఆది. ౮. ౧౪౮.

సీ. మునుఁగుచో నడుమఁ గోల్మొసలి మ్రింగె... కళా. ౪. ౧౪౨.

కోలె^{1}. వి. కొయ్యకాలు, పెన్నుకోసినకాఁడ. (శ. ర, బ్రౌ.)

కోలె^{2} = కొలె. అవ్య. ద్రు. మొదలుకొని,ఉండి.

సీ. జననుత దానివత్సంబు నిన్నటఁగోలె నుడుగక యఱచుచు నున్నయదియు. భార. ఆది. ౮. ౧౧౮.

సీ. గోగ్రహణంబునఁ గోలె....భార. ఉద్యో. ౩. ౯౨.

క. నినుఁ గనినప్పటఁ గోలె...భా. రా. అర. ౧. ౧౪౯.

గీ...పుట్టినకోలెను...భార. విరా. ౧. ౭౪.

(పుట్టినకోలెను=పుట్టినది మొదలుకొని.)

కోలెమ్ము, కోలెమ్ముక, కోలెముక. వి. (కోల + ఎమ్ము) కశేరుక, వెన్నెముక.

ఆ. నేలఁ బెట్టి వానికోలెమ్ము బల్లన, విఱిచి నడుము ద్రుంచి వీచి వైచె. భార. ఆది. ౬. ౨౧౫.

గీ. కఱకుటంఘ్రుల నిఱికించి గజ్జె గదలఁ, గఱికి నెఱినెఱిఁ గోలెమ్ముకయును విఱుగ, విఱిచె వడిఁ గైజా నొకపెద్దవేసడంబు. మనుచ. ౪. ౫౮.

ఉ. కొన్నిటి నప్పళించుకొని కోలెముకల్ నుఱుమాడు నిట్టు ల,య్యన్నిటి నయ్యులూకము రయం బెసఁగ న్వధియించె భూవరా. భార. సౌ. ౧. ౧౮.

కోల్పా(లుపా)టు. వి. (√ కోలుపడు) కోలుపడుట.

(భంగము, చేటు.)

శా. కుంతీసూనుని చేతఁ గర్ణున, కనిం గోల్పాటు వాటిల్లునే. భార. కర్ణ. ౩. ౨౭౫.

శ్లో. న చార్జునో జేష్యతి కర్ణమాహవే. సం. భార. కర్ణ. ౯౪. ౪౪.

(పోఁగొట్టుకొనుట.)

గీ. ధరణిరాజ్యము గోల్పాటుఁ దండ్రిచావు. నిష్టబంధువియోగంబు ... భా. రా. అర. ౧. ౨౧.

కోల్య. సం. వి. ఆ. స్త్రీ. పిప్పలి †.

కోళము. వి. (క. కోళ) బొండ, ద్రుపదము.

ద్వి. నూలిసంకెలఁ బాఱనూఁకి బంగారు, కోళంబులోఁ గాలు గ్రుచ్చిన ట్లయ్యోఁ, జిన్నసంసారంబు చీ యని రోసి, పన్నుగాఁ బెట్టెఁ గాబాహ్యలంపటము. ప్రభులిం. ౩. ౮౩ పా. ౬ పం.

కోళిగ. వి. నతివిశేషము, నమస్కారభేదము.

వ...మా యూస్థలమందలిమఘుమూనునవకుఁ గోళిగ...ప్రబంధ. ౮౮౦.

కోళె. విణ. వెఱఁగుపడువాఁడు, విస్మితుఁడు.

సీ. కోళె నాఁగను వెఱఁగుపడువాఁ డనఁగను విస్మయాన్వితసంజ్ఞ నెలయుచుండు. ఆం. భా. ౩. ౯.

కోవ = క్రోవ. వి. ౧. (ముత్తెములు మున్నగువాని) సరము, హారము; పేటు.

ఉ. క్రొత్తమెఱుంగుముత్తియపుఁ గోవయు వాలుమెఱుంగుఁదీవయో...మను. ౪. ౬౨.

సీ. అతిభోగభాగ్యంబు లను ముత్తియంబులసరులఁ గూర్చినకోవ శంభుసేవ. రాజశే. ౧. ౬౭.

౨. బిడ్డలకు గొంతుకయందుఁ గలిగెడు రోగవిశేషము.

ద్వి. అతిమిరయో కోవయో యంగిటిముల్లో. బస. ౩. [illegible] పం.

3. కోవు, గోపురాకారముగా నుండుపుట్టదివర. (శ.ర.) ౮. వంశానుక్రమము.

ఉదా: ఆపిల్లకోవ మంచిది కాదు. (క్రా.)

కోవలుపడవ్రాయు=ప్రాస గ్రుచ్చినట్లు లిఖించు.

క. ఆవృషలీపతి యావజ్జీవంబుగ నంతనంతఁ జేసిననానాంహోవిసరంబులు పటమునఁ గోవలుపడ వ్రాసి చిత్రగుప్తుఁడు దాఁచెన్. పాండు. ౫. ౭౮.

కోవరము. విణ. గాఢము, అధికము.

క. ...వానిమాటలకు లో,లో వెషవెడ నగుచు నింటిలోపలి కలయి,చ్ఛాపతి పోయెం బోయినఁ, గోవరపుం బ్రేమఁ గాఁపుఁగోడుక వ్వేళన్.

ఉ. కేలఁగరించి పట్టి రతికిం బిఱుపీఁకులు సేయ ...వేం. పంచ. ౮. ౮౯౭, ౮౯౬.

కోవి. వి. జాడు, క్షీణసస్యము.

సీ. కోవి యనఁగను గ్రోవి యనఁగ జాడనంగను క్షీణసస్యంబు దగును. ఆం. భా. ౨. ౨౩౭.

కోవిదారము. సం. వి.అ. పుం. ఎఱ్ఱకాంచనము 🌳.

కోవిదుఁడు. సం.విణ. (అ. ఆ. అ) పండితుఁడు, విద్వాంసుఁడు.

కోవు. వి. ఆర్పుటయందగుధ్వనికి అనుకరణము.

ఉ. కో వని యార్చినం దెసలఁ గుంజరముల్ సెదరెన్... కాళ. ౨. ౩౫.

ఉ. ...కంతుఁడు గ్రుడ్డై, కో వని యార్చి లేఁ జిగురుఁగుంతముఁ గైకొని యుద్ధగించునో. పి. శకుం. ౩. ౩౮.

ఉ. కోవున నార్చి ... శకు. ౨. ౯౧.

కోవురము. వి.౧. ఉక్కళము, శత్రువులరాకను దెలిసికొనుటకై ఉన్నతస్థలములందు ఉంచుకావలి. (శత్రువును పట్టుకొనుటకై పొంచెడిపొంచు. శ. ర, క్రా.)

గీ. ఉదయగిరిమీఁదఁ గోపురంబుండి నిగుడు,నహితరవిరశ్మిచే బద్ధుఁ డగుచుఁ వోడి,బలగ మైనట్టిచుక్కలవలస గ్రోవఁ, జూవ నేతెంచె నన వేగుఁజుక్క పొడిచె. మనుచ. ౩. ౫౮.

౨. చెట్లపై కెక్కి వైరులను చూచుట.

సీ. కోపురం బనఁ జెట్లకొన కెక్కి వైరులఁ జూచుట యర్థమై తోఁచియుండు. ఆం. భా. ౩. ౨౯.

కోవెల^{1}=కోయిల^{1}. వి. గుడి, దేవాలయము.

మ. అలచట్టుం దలచుట్టుఁగన్గలికిఁ జేయం జాలు రావేల్పుఁ గో,వెలచుట్టున్ సుమనోవతంససరణిన్ వేంచేయఁగాఁ జేసి... బహు. ౫. ౬౦.

ఉ. కోవెలపారుపత్తెమునకుం బనిఁ బూనియు నేను సాహసం, నేవయు దీనపోషణముఁ జేసితిఁ గావున నీధనంబునన్, భూవర జాతిసంస్మరణము స్వాహియించితి ... ఉ. రా. ౭. ౨౬.

క. దేవాలయాహ్వయంబులు, కోవెల యన దేవళంబు గుడి నా వెలయున్. ఆం.సం. దేవ. ౨౬.

కోవెల^{2}=కోగిల, కోయిల^{2}. వి. పికము.

సీ. తులకించుమూఁడవతోలిపల్లురవలి కోవెలకూఁతలకు నొక్కవింత నెఱప. యయా. ౨. ౫౦.

సీ. కోవెల చిగురాకుఁ గొఱికిన సాధునియధరంబు గంటుసేయఁగ నెంచు. దశా. ౩. ౧౭.

కోశకారము. సం. వి. అ. పుం. ౧. పట్టుకాయలోనిపురుగు, పట్టుపురుగు. ౨. ఒకజాతి చెఱకు🌳.

కోశకారుఁడు. సం.వి.అ.పుం. ౧. కత్తి యొఱలు చేయువాఁడు. ౨. నిఘంటువు చేయువాఁడు.

కోశకృత్తు. సం. వి. త్. పుం. ౧=కోశకారుఁడు. ౨=కోశకారము.

కోశచంచువు. సం.వి.ఉ.పుం. సారసపక్షి, బెగ్గురు

కోశపాలుఁడు. సం.వి.అ.పుం. కోశరక్షకుఁడు, బొక్కసముపై అధికారి. (వాచ)
(ఇట్లే: కోశపాలకుఁడు, కోశనాయకుఁడు, మొ.)

కోశఫల. సం.వి.ఆ.స్త్రీ. మహాకోశాతకి, పెద్దబీఱకి.

కోశఫలము. సం. వి. అ. న. కక్కోలక మనుగంధద్రవ్యము. (కల్ప.)

కోశము. సం.వి.అ.పుం.న.౧.పాత్రము; పానపాత్రము. ౨.మందస, పెట్టె. ౩.కత్తియొఱ. ౪.కప్పు, ఆచ్ఛాదనము. ౫. కింబ, మినుములు మొదలగువాని పొట్టు. ౬. సమూహము, రాశి. ౭.ఉగ్రాణము, కొట్టు. ౮.భాండాగారము, బొక్కసము ఉండు చోటు. ౯.బొక్కసము, ధనౌఘము. ౧౦.వెండిబంగారములు. ౧౧. నిఘంటువు. ౧౨.పుస్తకము. ౧౩. మొగ్గ. ౧౪. జాజికాయ. ౧౫. జాజికాయ మున్నగువానిపైబరడు. ౧౬.పట్టుకాయ. ౧౭.ఆఁడుగుజి. ౧౮. ముష్కము, వృషణము. ౧౯. గ్రుడ్డు. ౨౦. (వేదాంత)పంచకోశములలోనేదే నొకటి.(అన్నమయము, ప్రాణమయము, మనోమయము, విజ్ఞానమయము, ఆనందమయము – ఇవి పంచకోశములు) ౨౧. ఇల్లు. ౨౨. ఆశయము, తిత్తి. (శ్వాసకోశము, మొ.) ౨౩. దివ్యములలో నొకటి, స్నానము చేసి తడిబట్టలతో ఉగ్రదేవతలను పూజించి దేవతలను స్నానము చేయించినయుదకము త్రావుచు చేయుప్రమాణము. ౨౪. మామిడికాయ మున్నగువానిలో నుండు టెంక. న. మేఘము, మబ్బు. (కే.ని.)

కోశలికము. సం.వి.అ.న. కౌశలికము, లంచము.

కోశాగారము. సం.వి.అ.పుం.న. భాండాగారము, బొక్కసము.

కోశాతకి. సం.వి.ఈ.స్త్రీ.౧.ఆవడకి. ౨.పొట్లకి.౩. బీఱకి.

కోశాధ్యక్షుఁడు. సం.వి.అ.పుం. ౧. బొక్కసముపై అధికారి. ౨. కుబేరుఁడు.

కోశామ్రము. సం. వి. అ. పుం. కొండమామిడి.

కోశి. సం.వి.ఈ.స్త్రీ. పాదుక, చెప్పు.

కోషము. సం=కోశము.

కోషి. సం=కోశి.

కోష్ఠపాలుడు. సం. వి. అ. పుం. ౧. ఉగ్రాణముపై అధికారి, కొట్టున కధికారి. ౨. కొట్టుకావలివాఁడు.

కోష్ఠము. సం.వి.అ.పుం. ౧. ఉదరమధ్యము, కడుపులోనిభాగము. ౨. గృహమధ్యము, ఇంటిలోపలిభాగము. ౩. సామగ్రు లుంచెడుకొట్టు. ౪. గాదె, పాణక, మొ.

కోష్ఠాగారము. సం. వి. అ. న. సామగ్రు లుంచు కొట్టు.

కోష్ఠాగారికుఁడు. సం. వి. అ. పుం. సామగ్రులకొట్టుపైఅధికారి.

కోష్ఠాగ్ని. సం. వి. ఇ. పుం. జఠరాగ్ని.

కోష్ణము. సం. విశే. (అ. ఆ. అ.) ఇంచుక వేఁడిగలది, నులివెచ్చనిది. వి. అ. న. ఇంచుక వేఁడి, నులివెచ్చన.

కోసము=కోసరము. అవ్య. ౧. కొఱకు, నిమిత్తము.

ఉ. భూసుతకోస మేఁగనుక బొంకితి నేనియుఁ
బెద్దకాలముం, జేసిననాతపంబు రహిఁ జెందక
నిష్ఫల మౌ... ఉ. రా. ౮. ౮౬.

సీ. వలరాజుకోసమై యలవసంతుఁడు గుంపుసేసి
నచిలుక తేజీ లనంగ. ఉ. రా. ౧. ౧౬౯.

ద్వి. కోరికతో దీనికోస మిందులకు, సారంగధ
రుఁడు రా సం దారౌ నేఁడు. ద్వి. శ. సా.
౧. ౧౪ పా. ౨౨ పం.

౨. కారణముచేత.

క. పొదివచ్చియు సేనను బన్నిదమాడినకోస

మీతనిం దచ్చితి నా, కొదవపని దీఱె ...
వైజ. 3. ౯౬.

కోసరము=కోసము. (క. కోసర.)
(నిమిత్తము, కొఱకు.)

సీ. కూటికోసరము నేఁ గొఱగాని జనులచేఁ బలు
గద్దరింపులు పడఁగవలసె. నరసింహశతకము.
౫౨.

సీ. ముక్తికోసరము నేమ్రొక్కి వేఁడెదఁగాని దం
డిభాగ్యమునిమిత్తంబు గాదు. నరసింహశతక
ము. ౭.

కోసల. సం. వి. ఆ. స్త్రీ. అయోధ్యాపురము.

కోస(శ)లము. సం. వి. అ. పుం. ఒకానొక దేశము.

కోస(శ)లుఁడు. సం. వి. అ. పుం. ౧. కోసలదేశవా
సి. ౨. కోసలదేశాధిపతి.

కోసు¹=క్రోసు. వి. (సం. క్రోశః. ప్రా. కోసో.) క్రోశ
ము.

గీ. ఎట్టు పాసితి వాత్సల్యమేను కోసు,లు... భీమ.
౨. ౮౮.

కోసు². విణ. దీర్ఘము, పొడుగైనది.

ఉదా: కోసుముత్తెము. ఇల్లు కోసుగాఁ గట్టినా
రు. (బ్రౌ)

కోస్టు. వి. (సం. కుష్ఠమ్.) చెంగల్వకోస్టు, ఒకానొక
మందుచెట్టు, పారిభాష్యము.

కోహళము. సం. వి. అ. పుం. ౧. కాహళ మను వాద్య
ము. ౨. ఒకజాతి మద్యము.

కోహళుఁడు. సం. వి. అ. పుం. నాట్యశాస్త్రప్రవ
ర్తకుఁడైన యొకముని.

కోహో. వి. పరిహాసము చేయుటయందగు ధ్వనికను
కరణము.

వ. ... కేలు చఱచి కోహో యని గేలిసేయుఁగణి
కాకదంబంబులచప్పటులు... ఆము. ౪. ౩౫.

కౌ

కౌంకణము. సం. వి. అ. పుం. కొంకణదేశము.

కౌంకణుఁడు. సం. వి. అ. పుం. ౧. కొంకణదేశాధిపతి.
౨. కొంకణదేశవాసి.

కౌంతి. సం. వి. ఈ. స్త్రీ. కుంతిదేశమున నుండునది-
రేణుక యను గంధద్రవ్యము.

కౌంతికుఁడు. సం. వి. అ. పుం. ఈఁటెకాఁడు, కుంత
మను ఆయుధము గా పట్టువాఁడు.

కౌంతేయుఁడు. సం. వి. అ. పుం. కుంతికొడుకు.

కౌంభకారి. సం. వి. ఇ. పుం. కుమ్మరవానికొడుకు.

కౌఁగిలి=కవుఁగిలి. వి. ౧. భుజాంతరము, క్రో
డము.

సీ. ఇటరమ్ము నన్నుఁ గౌఁగిటఁ జేర్పు కొడుక
... భార. శల్య. ౧. ౧౮.

మ. పొలఁతుల్ గౌఁగిట గ్రుచ్చియెత్తి తలఁబ్రా
లోప్పొయించునవ్వేళ... పారి. పీఠి. ౪.

ఉ. కౌఁగిటి కాన చేసి నొడికారితనంబున ని
న్నుఁ దేల్చి రా, రాఁ గొఱగానివాఁడ నయి
... హరి. ౧. ౬౪.

౨. ఆలింగనము.

ఉ. మోమటు ద్రిప్ప నేమి యొకము ద్దిదరాద
లతాంగి ప్రేమమై, వేమఱుఁ గౌఁగి లియ్యఁ
గదవే బిగిచన్గవ బ్రామ్ముఁ గ్రుమ్ముమా. ఇందు.
౬. ౧౩౫.

జ: కౌఁగిలింపు, కౌఁగిలింత, కౌఁగిలింపు.

కౌఁగిలించు=కవుఁగిలించు. స. క్రి. (√కౌఁగిలి.)
౧. ఆలింగనము చేయు.

గీ. ఇష్టమానస మైనయామోముఖగము, నలుని
మానసమానందజలధియందుఁ, గర్ణశష్కులి
కలశంబుఁ గౌఁగిలించి, యాఁదఁజేయుచు మృ
దుభాష నిట్టు లనియె. నైష. ౨. ౭.

సీ. తరళతాటంకరత్నప్రభారింఛోళి గండస్థలం

http://telugothesis.com

బులఁ గౌఁగిలించు. కాశీ. ౧.౩. (ఇట 'ఆవరించు' అని భావము.)

కౌఁగిలింత=కవుఁగిలింత. వి.(√కౌఁగిలించే)ఆలింగనము.

చ. హృదయము లెప్పుడుం గదియుకే తఱచౌ వెడకౌఁగిలింతలన్. ఆము. ౨. ౬౨.

చ. ... వేమఱుఁ గౌఁగిలింత చేన్, గలయుకయున్నఁ దాళఁ గలనా...చంద్రి. ౪. ౪.

కౌఁగిలింపు=కవుఁగిలింపు. వి. (√కౌఁగిలించే.) ఆలింగనము.

సీ. ... కరఁగింప నేరనికౌఁగిలింపు. చంద్రా. ౫. ౧౪౫.

కౌఁజు=కవుఁజు. వి. (సం. కపింజలః) కపింజలము, పక్షివిశేషము.

ఆ. కారుకోడి కౌఁజు కక్కెర పూరేడు...పిట్ట లెల్ల గూండ్ల బిట్టు చెలఁగ. యయా. ౧. ౧౧౩. హంస. ౩. ౧౨.

కౌఁగిలు=కవుఁగిలు.

కౌకృత్యము. సం. వి. అ. న. ౧. అకార్యము చేయుట. ౨. పశ్చాత్తాపపడుట. (మే. ని.)

కౌకౌ. వి. కాకధ్వని కనుకరణము.

శా. ప్రాతఃకాలము వాయసంబు పణినాపత్యోక్త శాస్త్రంబులోఁ, దాతర్థ్యమ్ము చెప్పఁ డెవ్వ యనుచందం బొప్పఁ గౌ కౌ యనం, జాతుర్యం బలరార నుత్తరము విస్పష్టంబుగాఁ గోకిల, వ్రాతం బిచ్చెఁ దుహీ తుహీ యని గృహారామప్రదేశంబులన్. నైష. ౫. ౧౫.

కౌక్కుటము. సం. విణ. (అ.ఈ.అ.) కుక్కుటసంబంధమైనది.

కౌక్కుటికుఁడు. సం. వి. అ. పుం. ౧. (పురుగులు మొదలగువానిని త్రొక్కకుండుటకై) కుక్కుటమువలె క్రిందికిఁ జూచుచు నడచునట్టియతి. ౨. కపటము కలవాఁడు, వంచకుఁడు, దాంభికుఁడు.

కౌక్షము. సం. విణ. (అ.ఈ.అ.) కుక్షిసంబంధమైనది.

కౌక్షింభర్యము. సం. వి. అ. న. కుక్షింభరిత్వము, పొట్టపోసికొనుట.

కౌక్షేయకము. సం. వి. అ. పుం-కుక్షికి దగ్గఱగా నుంచుకొనఁబడినది-ఖడ్గము,కత్తి.

కౌచే=కవుచే.

(చేఁపమీఁదిపొలుసు, శల్కము; జంతువులచర్మముపొట్టు.)

మ. దివిజద్వేషి నుదారవారిచరమూర్తిం ద్రుంచి చాతుర్య మొప్ప వడిం జౌకవుఁదల్లకౌచు గమిదంభం బొంద మైఁ దాల్చివే,దవిశుద్ధాక్షరపంక్తి ... ఆము.౪.౧౭.

సీ. క్రొవ్వినపందులఁ గొన్నిటిఁ గమలిచి కత్తితాలను జివ్వి కౌచు గడిగి. ప్రబంధ. ౨౧౦.

(మాంసము.)

మ. ... కౌచుదో,బ్బగుదుల్ చన్నులు హేమకుంభములె...మల్లభూ. వై. ౧౬.

శ్లో. స్తనౌ మాంసగ్రంథీ కనకకలశావిత్యుపమితౌ. సం. భర్తృ. వై. ౧౬.

(దుర్గంధము)

సీ. ఏరాజువివిధపుష్పారాధనమున గంగాధరుతలమీఁదికౌచు మాసె. నరస. ౧. ౩౫.

కౌచుమేపరి=మాంసము తినువాఁడు.

సీ...పలలాశి కౌచుమేపరి యనఁదగు. ఆం. భా. ౩. ౬.

కౌటకికుఁడు. సం. వి. అ. పుం. మృగపక్ష్యాదులను చంపి మాంసమును విక్రయించి జీవించుకసాయివాఁడు.

కౌటతక్షుఁడు. సం.వి.అ.పుం. తనయింటనే యుండి పని చేయువడ్రంగి, స్వతంత్రుఁడైనవడ్రంగి. (వ్యతి. గ్రామతక్షుఁడు.)

కౌటికుఁడు. సం.విణ. (అ.ఈ.అ.) ౧. వలతో తిరుగువాఁడు. ౨. కపటముతో వర్తించువాఁడు. వి. అ. పుం. మృగపక్ష్యాదులను చంపి విక్రయించి జీవించుకసాయివాఁడు.

కౌటిలికుఁడు. సం. వి. అ. పుం. ౧-కుటిలగతిచే మృగములఁ బట్టువాఁడు-వేఁటకాఁడు.౨-కాఱుతో నిప్పులను గ్రహించువాఁడు-కమ్మరి.

కౌటిల్యము. సం.వి.అ.న. ౧.వంకర.౨.కపటము.

కౌటిల్యుఁడు. సం. వి. అ. పుం-కుటిలుఁడు-చాణక్యుఁడు.

కౌటుంబము. సం.విణ.(అ. ఈ.అ.) ౧. కుటుంబమునకు కావలయునది. (ద్రవ్యము,మొ.) ౨. కుటుంబసంబంధమైనది.

కౌటుంబికుఁడు. సం. విణ.(అ.ఈ.అ.) ౧.కుటుంబభరణము చేయువాఁడు. (ఇంటిపెద్ద, యజమానుఁడు.) ౨. కుటుంబములోనివాఁడు.

కౌటుఁడు. సం.విణ. (అ.ఈ.అ.)౧.సొంతయింటవసించునది; స్వతంత్రమైనది,స్వేచ్ఛ గలది. ౨.ఇంటఁ జెరిఁగినది, పెంపుడైనది.౩.కపటముతో కూడినది. ౪. బోనులో నున్నది.

కౌడీలు=కవుడీలు. వి. బహు. నమస్కారము.

వ. ...భక్తులో చనమందలిభవఘ్నస్వామికిఁ గౌడీలు గోమంతపర్వతమందలిశౌరికి మొడ్పుఁగేలు...ప్రబంధ. ౭౭౦.

కౌడు=కవుడు.

(కపటము)
ఆం. భా. ౧. ౧౩౭.

కౌడువు=కవుడువు. వి. మాదిరి, కైవడి.

సీ. కైవడి కైవలి కయివడి కౌడువు మాదిరి పోలిక మాడ్కి పురుడు, పోలిక యనఁగఁ బోల్పొందు నుపమపేరు...ఆం.భా. ౨. ౩౦౨.

కౌణపదంతుఁడు. సం.వి. అ.పుం. శాంతనవుఁడు, భీష్ముఁడు. (త్రి.ని.)

కౌణపుఁడు. సం.వి.అ. పుం-శవములను తినువాఁడు-రాక్షసుఁడు, రక్కసి.౨-కోణమును పాలించువాఁడు-నైరృతుఁడు,మూలఱేఁడు.

కౌణ్యము. సం.వి.అ.న. చేతులు ఈచవోవుట.

కౌతుకము. సం.వి.అ.పుం. ౧. అనుభవింపనిద్రవ్యమును గూర్చినయాశ, తహతహ. ౨. పెండ్లియందు చేతఁ గట్టుకొనెడితోరము. ౩. ఉత్సవము, పండుగ. ౪. సంతోషము. ౫. వేడుక,వినోదము. ౬. వరుసగా వచ్చినమేలు, కల్యాణపరంపర. ౭. ఇచ్ఛ, కోరిక.

కౌతుకాగారము. సం.వి.అ.న. క్రీడాగృహము.

కౌతుకి. సం. విణ. (న్. నీ. న్.) కౌతుకము గలవాఁడు.

కౌతుకితుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) కౌతుకము గలవాఁడు, తమి గలవాఁడు.

కౌతూహలము. సం=కుతూహలము.

కౌదాలికుఁడు. సం. వి. అ. పుం. ఒకసంకీర్ణజాతివాఁడు.(జాలరివానికి చాకలదానియందు పుట్టినవాఁడు-కల్ప.)

కౌద్దాలికుఁడు. సం. విణ. (అ. ఈ. అ) గుద్దలితో త్రవ్వుకొని జీవించువాఁడు.

ఉ. ...సత్కృపుల్, హాలికులైన నేమి గహనాంతరసీమలఁ గందమూలకౌద్దాలికులైన నేమి నిజదారసుతోదరపోషణార్థమై. భాగ.పీఠి.

కౌద్రవికము. సం. వి. అ. న. సౌవర్చలవణము.

కౌద్రవీణము. సం.వి.అ.న. అల్లు పండుభూమి.

కౌను¹=కవును¹. (చూ.) వి. ౧. నడుము,మధ్యము.

ఉ. ...ఇందుబింబముకా,గి ష్మనసీదు మోము గిరిక్రేపులు మూఁపులు కౌను గానరా,దమ్మక చెల్లవానివికచాంబకముల్ శతపత్రమైత్రముల్. [illegible]౬.

సీ. అన్నవకౌఁదీఁగయందంబు మది నిల్పి జఘన
చక్రంబుపైఁ జలుపు దృష్టి. భార. ఆది. ౩. ౩౮.

చ. అను వగకౌనుఁదీఁగె లసియాడఁ బయోధర
ముల్వణంకఁగా. భీమ. ౫. ౧౦౩.

౫. లస్తకము, ధనుర్మధ్యము, వింటినడుము.

చ. పిడికెఁడుకౌనుఁ గొప్పఁ గని ప్రేమఁ ద్రివక్ర సమాంగిఁ జేసి తేఁ, బిడికెఁడుకౌనుఁ గొప్పఁ బయి పెచ్చుగుణంబును గంటి నందు నేర్పడఁగ నిజత్రివక్రతయుఁ బాపఁగ మ్రొక్కుడు నాసుమాలిపై, జడిగొన నమ్ము లీను హరిశార్ఙ్గధనుర్లత గామఁ గావుతన్. ఆము. ౧. ౮.

కౌను^{2}=కవును^{2}.

కౌపము. సం. విణ. (అ.ఈ.అ) కూపసంబంధమైనది. (జలము, మొ.)

కౌపీనము. సం. వి.అ.న. ౧. అకార్యము, పాపము. ౨. గుహ్యాంగము. ౩. గోఁచి.

కౌబేరము. సం. విణ. (అ. ఈ.అ.) కుబేరసంబంధమైనది. (దిక్కు, మొ.) వి. అ. న. ౧. చెంగల్వకోష్టు. ౨. ఒకదినుసుపిండివంట.

కౌబేరి. సం. వి. ఈ. స్త్రీ. కుబేరుఁ డున్నదిక్కు, ఉత్తరదిక్కు.

కౌబ్జము. సం.విణ. (అ. ఈ.అ.) కుబ్జునకు సంబంధించినది.

కౌంభకార్య. సం. వి. ఆ. స్త్రీ. కుమ్మరవానికూఁతురు.

కౌమారకము. సం.వి.అ.న.వయోవస్థాభేదము, కౌమారము.

కౌమారము. సం. విణ. (అ.ఈ.అ.) ౧. కుమారునకు సంబంధించినది. ౨. కుమారస్వామికి సంబంధించినది. వి.అ.న. ౧. అయిదేండ్లవఱకు నుండు వయస్సు. (మూఁడవసంవత్సరము మొదలు ఎనిమిదవసంవత్సరమువఱకు నుండు వయస్సు అని కొందఱు. పదునాఱు సంవత్సరములవఱకునుండు వయస్సు అని కొందఱు. ముప్పది సంవత్సరములవఱకు నుండువయస్సు అని మఱికొందఱు.)

కౌమారి. సం. వి. ఈ. స్త్రీ. ౧. బ్రహ్మచర్యమున నుండువానిని పెండ్లియాడిన స్త్రీ. ౨. సప్తమాతృకలలో ఒకతె.

కౌమారికేయుఁడు. సం. వి. అ.పుం. కానీనుఁడు, పెండ్లికానిదానికి పుట్టినకొడుకు.

కౌమారుఁడు. సం.వి.అ.పుం. అవివాహితకన్యను పెండ్లియాడినపురుషుఁడు.

కౌముదము. సం.వి.అ.పుం. కార్తికమాసము.

కౌముది. సం.వి. ఈ.స్త్రీ. ౧-కుముదములను ప్రకాశింపఁజేయునది-వెన్నెల.-భూజనులను సంతోషపెట్టునది-౨. కార్తికపూర్ణిమ. ౩. ఆశ్వయుజపూర్ణిమ. ౪. ఉత్సవము, పండుగు. ౫. కార్తికోత్సవము. (త్రి. ని) ౬. దీపోత్సవతిథి.

కౌముదీవృక్షము. సం.వి.అ.పుం. దీపపుసెమ్మె, దీపస్తంభము.
(ఇట్లే: కౌముదీద్రుమము, మొ.)

కౌమోదకి. సం.వి.ఈ.స్త్రీ. విష్ణుని గద.

కౌరవము. సం.విణ. (అ. ఈ.అ.) కురువులకు సంబంధించినది.

కౌరవుఁడు. సం.వి. అ. పుం. కురువంశపువాఁడు.

కౌరవ్యుఁడు. సం.వి.అ.పుం.౧. కురువంశపువాఁడు. ౨. కురుదేశపురాజు.

కౌరు=కవురు.

కౌర్ప్యము. సం.వి.అ.పుం. వృశ్చికలగ్నము.

కౌలటినేయుఁడు. సం.వి.అ.పుం. భిక్షుకియు పతివ్రతయు ఐనదానికొడుకు.

కౌలటేయుఁడు. సం. ౧=కౌలటినేయుఁడు. ౨=కౌలటేరుఁడు.

కౌలటేరుఁడు. సం. వి. అ. పుం. కులటాపుత్త్రుఁడు, అంకుటాలికొడుకు.

కౌలము. సం. విణ. (అ. ఈ. అ.) కులమునకు సంబంధించినది. (ఆస్తి, మొ.) వి. అ. న. శాక్తేయమతము; శాక్తేయమతగ్రంథము.

కౌలవ. సం. వి. అ. పుం. (జ్యోతి.) బవాదికరణములలో ఒకటి. (చూ. కరణము.)

కౌలాలకము. సం. విణ. (అ.ఆ.అ) కుమ్మరిచే చేయఁబడినది. (మూఁకుడు, మొ.)

కౌలికము. సం. విణ. (అ.ఈ.అ.) వంశపరంపరగా వచ్చినది. (ఆచారము, మొ.)

కౌలికుఁడు. సం. వి. అ. పుం. కౌలుఁడు, పాషండుఁడు.

కౌలీనము. సం. విణ. (అ.ఆ.అ.) కులక్రమాగతము, వంశపరంపరగా వచ్చినది. (ఆచారము, మొ.) వి. అ. న. ౧. నింద, అపవాదము. ౨. కుకార్యము, నిందింపఁదగినపని. ౩. పశుపక్షిసర్పములపోట్లాట. ౪. యుద్ధము, జగడము. ౫. కులీనత్వము, గొప్పవంశమునందలిపుట్టుక. ౬. గుహ్యావయవము.

కౌలు=కవులు. వి. (హిం. ఖౌల్. క. కవులు, కౌలు. త. కవుల్.) ౧. రాజాదులు ప్రజలు మున్నగువారికిచ్చునొడంబడిక, అభయపత్త్రము.

సీ. ..కౌలన నభయపత్త్రాభిధ యలరుచుండు. ఆం. భా. ౨. ౧౭౭.

గీ. సాహెబును బావు నీవను జంకు వొడమి, కౌలు గావలె ననుటయే కంటకంబె. రంగా. ౨. ౧౮౧, ౧౫౫.

క. మేలైన సరకులాతని, కౌలున దిగు మాట నిజము కలవాఁ డగుటన్. శుక. ౧. ౭౮.

కౌలుఁడు. సం. వి. అ. పుం. ౧. శాక్తేయమతావలంబి. ౨. శాక్తేయమతాచారము నెఱిఁగినవాఁడు. ౩. సత్కులమున పుట్టినవాఁడు. (వాచ.)

కౌలేయకము. సం. విణ. (అ. ఆ. అ.) మంచికులమున పుట్టినది. (మే.ని) వి. అ. పుం. కుక్క.

కౌళ(ళు)త్థము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. ఉలవలకు సంబంధించినది. ౨. ఉలవలతో చేయఁబడినది. (భక్ష్యాది.)

కౌళ(ళు)త్థీనము. సం. వి. అ. న. ఉలవలు పండు భూమి.

కౌశలము. సం. వి. అ. న. ౧. క్షేమము, సుఖస్థితి. ౨. నేర్పరితనము.

కౌశలి. సం. వి. ఈ. స్త్రీ. ౧. కుశలప్రశ్నము, క్షేమాదుల నడుగుట. ౨. కానుక.

కౌశల్యము. సం=కౌశలము.

కౌశాంబి. సం. వి. ఈ. స్త్రీ-కుశాంబుఁ డనువానిచే నిర్మింపఁబడినది-ఒకపట్టనము.

కౌశిక. సం. వి. ఆ. స్త్రీ. పానపాత్త్రము. (వాచ)

కౌశికఫలము. సం. వి. అ. పుం-కోశమం దున్న ఫలము కలది-నారికేళము, కొబ్బరచెట్టు.

కౌశికము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. ఒఱయం దుంపఁబడినది. ౨. గ్రుడ్లగూబకు సంబంధించినది. ౩. కుశికవంశమున పుట్టినది. వి. అ. పుం. ౧. గ్రుడ్లగూబ. ౨. గుగ్గిలపుఁజెట్టు. ౩. ముంగిస. ౪. మజ్జ, నెనడు. ౫. శృంగారరసము. (త్రి.ని)

కౌశికి. సం. వి. ఈ. స్త్రీ. ౧. ఒకనది. ౨. దుర్గ.

కౌశికుఁడు. సం. వి. అ. పుం. ౧. విశ్వామిత్త్రుఁడు. ౨. పాములవాఁడు. ౩. ఇంద్రుఁడు. ౪. కోశాధ్యక్షుఁడు. ౫. నిఘంటువు తెలిసినవాఁడు. (హేమ.ని.)

కౌశేయము. సం. వి. అ. న. ౧-పట్టుకాయనుండి బయలుదేఱినది-పట్టు. ౨. పట్టుబట్ట. (రూ. కౌశేయము.)

కౌసలేయుఁడు. సం. వి.అ.పుం-కౌసల్యకొడుకు-రాముఁడు. (కల్ప)

కౌసల్య. సం. వి. ఆ. స్త్రీ. కోసలదేశపురాజుకూఁతురు, దశరథునిజ్యేష్ఠపత్ని, రామునితల్లి.

కౌసల్యాయని. సం. వి. ఇ. పుం. రాముఁడు, కౌసల్యకొడుకు.

కౌసీదము. సం. విశే. (అ. ఈ. అ) కుసీదసంబంధమైనది.

కౌసీద్యము. సం. వి. అ. న. ౧. కుసీదభావము, వడ్డిజీవనము. ౨. ఆలస్యము. ౩. తంద్ర, కునికిపాటు.

కౌసుంభము. సం. విశే. (అ. ఈ. అ) ౧. కుంకుమపూవుతో చేయఁబడినది. ౨. కుంకుమపూరంగు వేయఁబడినది.వి.అ.పుం.అరణ్యకుసుంభము.(రా.ని)

కౌసుమము. సం. విశే.(అ.ఈ.అ.) కుసుమసంబంధమైనది. వి. అ. న. ౧. మకరందము, పూఁదేనె.౨. పుష్పపరాగము, పుప్పొడి. ౩. పుష్పాంజనము,ఒకవిధమైనకాటుక.

కౌసృతికుఁడు. సం. వి. అ. పుం -కుమార్గమున పోవువాఁడు-తవలికాఁడు,వంచకుఁడు,మోసకాఁడు.

కౌస్తుభము. సం. వి. అ. పుం. ౧-కుస్తుభమందు(=సముద్రమునందు) పుట్టినది- విష్ణువక్షస్థలమునందలి మణి. ౨. ఒకజాతినూనె. ౩.(తంత్ర.) వ్రేళ్లతో పట్టునొకవిధముగుముద్ర.

క్ర

క్రంగు=కంగు౨. వి. (త. కఱంగు=మ్రోఁగు) గంట మొదలగువానిధ్వని కనుకరణము.

ఉ. అంగదఁ దత్స్వయంవరమహామహావైభవకేళిహూతికిన్, గ్రంగన గంటపైఁ గొడుపు వ్రాలుట యొన్నఁడొ నాఁటనుండియున్. నైష. ౩. ౨౫.

ద్వి. క్రంగున వజ్రంబు గదిసినకొండ, భంగి శబ
ము పుట్టఁ బ్రభు విట్టు లనియె. ప్రభు. ౪. ౧౨౫ పా. ౨౦ పం.

చ...క్రం,గనఁ దనుదాన మ్రోయుజయఘంటిక ...పి.క్ర. ౫. ౧౨౫.

క్రంచేఱ=క్రచ్చేఱ. క్రి. విశే. ద్రు. (క్రంచు+అఱన్)

(శీఘ్రముగా)

క...ఉమేశాస్త్రమునం, గ్రంచఱ నంతకుపురికేఁగ, గించితిఁ బౌలోమకాలకేయానుజులన్. భార. ఆర. ౪. ౭౬.

(ఎడతెగకుండ)

సీ. క్రంచఱ నీరిలో ముంచుచు నెత్తుచుఁ గారించి తీరంబు సేరఁ బెట్టు. భార. ఆది. ౫. ౧౬౬.

క్రంత^{1}. వి. పెండ్లికొడుకువారు పెండ్లికూఁతునకుఁ దీసికొనుపోవు ప్రధానద్రవ్యము.(కంత-వా.)

వ...అభిమన్యునకు శృంగారంబు సేయించి...మణిగణంబులు నంబరనికరంబులుఁ బుష్పపుంజంబులు ఫలప్రచయంబులు లోనుగాఁ గల యోగ్యవస్తువుల విస్తరిల్లిన క్రంత నడవ... భార. విరా. ౫. ౩౭౯.

గీ. దగ్గఱె ముహూర్తవేళ యోదశరథేంద్ర,యేల యాలస్య మని పూను లెచ్చరింప, మహితమణిహేమవస్తుసామగ్రి మెఱయఁ, గ్రంత నడిపించి తామును గదలి రపుడు. రామా. ౪. ౧౧౪.

ద్వి. క్రంతలు గొని పుణ్యకాంతలు నడువ. రం. రా. బాల. ౮౫ పా. ౨౧ పం. నైష. ౬.౬౭.

క్రంత^{2}=కంత. వి. (సం. గర్తః) ౧. సందుత్రోవ; త్రోవ; రథ్య, రాజవీథి.

సీ. రచ్చలు క్రంతలు రాజమార్గంబులు విపణిదేశంబులు విశదములుగఁ, జేసిరి... భాగ. ౧౦ పూ. ౧౮౧౮.

చ. చోరనిబిలంబులున్ వడలఁ జాడని క్రంతలుఁ గాలు రాపడం, దిరుగనిత్రోవలున్ ...చ

ఱుఁగనిచీరలుం గలవె చేరినయీసురకోటికచ్యుతా. ఉ. హరి. ౧. ౧౩౧.

ఉ. అంతట లంకలోనఁ దగ నక్కడ నక్కడ వాడవాడలం, గ్రంతలఁ గ్రంతల న్నిలిచి క్రచ్చఱ మూఁకలు గట్టి... భా. రా.యు. ౧౪౬౧.

వ... ఈమహోత్సవంబులలో నిట్టిగలబలు సేయుదురే మీయట్టి బలుబంట్లను సందిక్రంతలజగడంబులు వలదని తోడ్కొని చని... ద్వా. ౫. ౩౦. (సందిక్రంతలజగడములు:-అల్పకలహములు అని భావము.)

మ. ప్రజ యెల్లం బురిఁ గ్రంతక్రంతల మహోపాఘంబుగాఁ బక్కెడున్. హర. ౨. ౫౯.

సీ... క్రంతలఁ బన్నీరు గలయఁ జల్లి. నీలా. ౩. ౪౯.

౨. రంధ్రము, చిల్లి.

మ. ఇనజుం డేకశరాసుఁ డయ్యుఁ బదివే లేసెన్ శితాస్త్రంబు లం,దున మేనంతయుఁ గ్రంతలైన దశవక్త్రుం డంత మూర్ఛిల్లి... ఉ. రా. ౩. ౩౭౩.

ఉ... నృపాలదేహమున్, గ్రంతలు చేసి చొచ్చె విశిఖంబులు... జై. భా. ౨.౬౯.

చ... కనుఁగ్రంతల ముంతలఁ బోసినట్లు బో,రనఁ గడు బాష్పపూరములు గ్రమ్మఁగ నేడ్చుచు ...పాండు. ౩.౯౧.

౩. రచ్చ, సభ.

ద్వి. తనజాడ తెలిసి క్రంతకుఁ దీసి కేని,మనమున బెదరక మానంబు విడిచి,కట్టుఁ గొట్టును బడి...ద్వి. హరిశ్చ. ఉ. ౬౪౩ పం.

క్రందకుఁడు. సం. విణ. (అ.దికా.అ) ౧. ఏడ్చువాఁడు. ౨. ఏడ్పించువాఁడు.

క్రందత్. సం. శత్రు. ౧ స్పర్ధచే యోధులు యుద్ధమునకుఁ బిలుచుకొనుచున్న. ౨. ఏడ్చుచున్న.

క్రందనము. సం. వి. అ. పుం. పిల్లి. (వాచ.) వ. ౧. రోదనము, ఏడ్పు. ౨. ధ్వని. (వై. ని.) ౩. స్పర్ధచేత యోధులు యుద్ధమునకు పిలుచుకొనుట (అమరసుధ.)

క్రందనీయము. సం.=క్రందితవ్యము.

క్రందయత్. సం. శత్రు. ఏడ్పించుచున్న.

క్రందయిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ) ఏడ్పించువాఁడు.

క్రందిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ) ఏడ్చువాఁడు.

క్రందితము. సం. వి. అ. న.=క్రందనము.

క్రందితవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) స్పర్ధచే యోధులు యుద్ధమునకుఁ బిలువఁ దగినది.

క్రందిల్లు(లు). అ. క్రి. (√ క్రందు) ౧. మ్రోఁగు

క. అందముగ వీరకాహళ, దుందుభినిస్సాణశంఖతూర్యంబు లొగిన్, గ్రందిల్లె ... వీర. ౪. ౧౬౧.

౨. కేకలు వేయు.

క. స్కందగణేశులు దోడై, క్రందిలి యిరుదెసలఁ దఱుము గణనాథబలం, బందంబు చెలఁగి యార్పుల, సందడి మిన్నంది కృష్ణసైన్యముఁ దాఁకెన్. పద్మ. ౧౦. ౧౬౩.

క్రందు. అ. క్రి. (సం. క్రంద్) ౧. మ్రోఁగు (చూ. క్రందిల్లు) ౨. విలపించు.

గీ ... కృతఘ్ను నుగ్రకంటకసముదయము మీఁదఁ, గ్రంద నదిమియు మఱియు దుఃఖములఁ బెట్టు, తెఱఁగు లెన్ని యన్నింటను బఱుకు రధిప. భార. అను. ౪. ౨౬౩.

వి. ౧. క్రందనము, మొఱ్ఱ.

సీ...క్రందనఁ గాఁ దగుఁ గ్రందనంబు. ఆం. భా. ౨. ౨౨౩.

౨. అతిదారుణమైనధ్వని.

సీ. సిరిఁ బాసియును నొక్కచింతయు లేక వీచుల

http://telugthesis.com

క్రందడంగిన జలధివోలె. భార. శాం. ౪. ౪౧౨.

సీ...అతిదారుణధ్వని ఱంకన ఱంతన ఱంపి య
నఁగఁ గ్రందన విలసిల్లు...ఆం.భా.౧.౧౨౧.
భార. ద్రో. ౨. ౩౩౫.

౩. సందడి, సమ్మర్దము.

సీ. ఉత్సవసందర్శనోత్సకు లై పోయి కడుఁబెద్ద
ప్రొద్దయ్యెఁ గొడుకు లేల, మసలిరో కార
వుల్ వినువక వైరంబు గావించుపాపస్వభా
వు లెటేఁగి, క్రందునఁ జంపిరో...భార.ఆది.
౬. ౨౦౬.

ఉ. కామవిలోభకస్పృహాల గర్వపరంపర క్రందు
వాసి హృ,త్తామరసస్థితుం డగుసదాశివుఁగాం
చి...హరి. పూ. ౧. ౧౦.

౪. ఉపద్రవము.

గీ. బహువిధంబులఁ బగతుర బరవసమున, నిత్తె
ఱంగునఁ గలుగు క్రందెల్ల నోర్చి,నిల్చి గెల్చి
న సత్కీర్తి నెగడుఁ గాక. భార. విరా. ౪.
౮౨.

గీ. ఏల ప్రేవల్లెపెద్దవా రిట్లు వెట్టి,గొనిరి కృష్ణుఁ
బోనిచ్చినఁ గ్రూరు లైన, రక్కసులు లోను
గాఁ జేయు క్రందు లెల్ల, నుడుపఁ దమకు ది
క్కైనవాఁ డొరుఁడు గలఁడె. హరి. పూ. ౭.
౧౭౧.

ద్వి.కలహంబు గానోపుఁ గ్రందు గానోపుఁ,బ్రళ
యంబు గానోపుఁ బ్రజలకు నింక. పండితా.
మహిమ. ౨౫౯ పా.

౫. అతిశయము.

చ. ... చూడ్కు లా,కులపడి చూపువందువులు
గోరఁగఁ గోర్కుల క్రందు చేష్టితం,బులఁ ద
డఁబెట్ట భావములప్రాఁకు బయల్పడ వారి నిద్ద
ఱన్, బలసి మరుండు తుల్యరసపాకముతీపులు
గ్రోల్చె విన్కలిన్. హరి. ఉ. ౩. ౭.

క. ... భ్ర,స్పుందితపాకకరవముల క్రందున ద
ర్తజుఁడు వేఁలుకనిరి నరేంద్రా. భార. ద్రో.
౩. ౮.

క్రందుగన్=౧. అధికముగా.

వ. ... ఆఁదంద క్రందుగా మందుచేదివియలు
చెందొవలును గా...మనుచ. ౫. ౬౧.

౨. ఒక్కుమ్మడిగా.

సీ. విందానువిందులు గ్రందుగ నెసఁ గుంతిభోజుని
నాతనిపుత్త్రుఁ దాఁకి,రి...భార. భీష్మ. ౧.
౨౮౮.

క్రందగు=గుంపగు.

మ...గుభాలునన్ లకుముకుల్ క్రందై పడున్
లేచు...ఆము. ౧. ౫౬.

క్రందుసేయు=భేదముపుట్టించు.

ఆ. సూతపుత్త్ర యితఁడు నాతలఁ బెద్దమో, పెత్తి
నమ్మియున్నయిట్టిచోటఁ, గ్రందు సేయ నా
కుఁ గాదని సైరించి,యున్న బ్రతికితింక నూ
రకుఁడు. భార. ఉద్యో.౪.౨౫౧.

శ్లో. సముద్యతోయం భారోమే సుమహాన్ సా
గరోపమః, మిథో భేదో నమే కార్యస్తేన
జీవసి సూతజ. సం. భార. ఉద్యో.౧౬౭.౩౧.

క్రందొనరించు=విరోధించు.

ఉ... వారి త్రిప్పలం,గ్రందొనరించి... దశకు.
౯. ౪౫.

జః క్రందిల్లు, క్రందుకయ్యము, క్రందుకోను,
క్రందుపఱుచు, క్రందుపాటు, క్రందువడు.

క్రందుకయ్యము.వి. (√క్రందు) సంకులయుద్ధ
ము, దొమ్మిజగడము.

చ. అనవుడుఁ గ్రందుకయ్యమున నప్పటికిన్
మనవారు లాఁతివా,రని మది నేర్పరింప వస
మమ్మ...నిర్వ. ౫. ౧౨౪.

వ... ఉభయబలంబులు నురవడించి కలయన్
బెరసినం గ్రందుకయ్యం బయ్యె ... భార.
కర్ణ. ౧. ౧౭౮.

క. వడిఁ గదియ రెండు మొనలకుఁ, గడు నచ్చెరు
వముగ క్రందుకయ్యం బయ్యెన్. భా. రా. యు. ౬౫౧.

క్రందుకొను. అ. క్రి. (క్రందు + కొను) ౧. అతిశయించు; బహుళ మగు, తఱచగు.

చ. కని వినయంబు గ్రందుకొనఁగాఁ బ్రణమిల్లి
...జై. భా. ౭. ౭౪.

సీ. భీషణోత్తమహాయహేషావిఘోషంబు గరి
బృంహితస్ఫూర్తిఁ గ్రందుకొలుప. భాగ. ౬. ౩౬౯.

వ. సమయసముత్థానంబునం గ్రందుకొను రాజనందనులయందియల మొరపంబులతోడ గడ బెరసి. నైష. ౬. ౨౯.

గీ. సంతతరిరంసపరమహంస ప్రవాహ, కారణమ
పావికస్వరకమలచక్ర, పూర్ణసదమలసరసు రే
పురమునందుఁ, గ్రందుకొనుచుండు నాచిదా
నందనగరి. ప్రబోధ. ౧. ౩౯.

౨. నిండు.

ఉ. ... ఎల్లచోటులుఁ, గ్రిక్కిఱియంగఁ గ్రం
దుకొని కీశబలంబులు ... భా. రా. కిష్కిం. ౫౧౩.

సీ. చూడ్కికి ప్రేంకమై సురవిమానములచే గగన
మార్గం బెల్లఁ గ్రందుకొనియె. పారి. ౫. ౬౭.

౩. మూఁగు, గుమిగూడు.

చ. పొడగన వేళ యబ్బె నని పొంగి కళింగశకాం
గముఖ్యుల,య్యెడ నెడ యాక క్రందుకొని
యెల్లెడల న్వెడలంగ...వసు. ౧. ౧౪౭.

వ. ద్రవ్యంబుఁ దెచ్చి యిచ్చుచుమస ళ్లగువర్షధరులచేతులకుం గ్రందుకొని చేసాఁచిన ... ఆము. ౪. ౫౩.

క్రందుపఱుచు. స. క్రి. (√ క్రందుపడు) కప్పు.

సీ. తులసీదళాళిమంజులదామకంబులు గౌస్తుభప
దకంబుఁ గ్రందుపఱుప. కాశి. ౫. ౧౧౨.

క్రందుపాటు. వి. (√ క్రందుపడు) సమ్మర్దము, క్రందు.

గీ. ఇవ్విధంబునఁ గ్రందుపాటింత యైన, భీష్ముక
డఁక నీసైన్యంబు భీమబలిమిఁ,జేసి యాసేన
యొడు నష్ట సిక్కువడక, పోరె నే మని చెప్పు
దుఁ గౌరవేంద్ర. భార. భీష్మ. ౨. ౧౦౩.

క్రందువ(ప)డు. అ. క్రి. (క్రందు + పడు) ౧. సంకులము గాఁ బడు, గుంపు గాఁ బడు.

సీ. ధరణీతలంబు పాతాళంబునకుఁ గ్రుంగ నడువ
నింగికి నెత్త నతఁడె చాలు, గ్రహతారకౌఘం
బు మ్రాఁ గ్రందువడ రాల్ప నవి పొందువడ
నిల్ప నతఁడె చాలు. భా. రా. అర. ౧. ౨౪౯.

౨. మూఁగు, గుంపగు.

క. ఇలఁ గోలఁ దట్టుమన్ సంబళి సంబళి యను
చుఁ గ్రందుపడుజనములకున్, దొలఁగుమ నొ
దుఁగుచు నాభూతలపతికడ కరుగుదెంచి తా
నిట్లనియెన్. మార్క. ౧. ౨౨౫.

క్రంద్యమానము. సం. విణ. (అ.ఆ.అ.) ౧. యుద్ధమునకుఁ బిలువఁబడుచున్నది. ౨. ఏడ్పింపఁబడుచున్నది.

క్రంద్యము. సం.=క్రందితవ్యము.

క్రంప=కంప.

చ. కడఁక యొలర్ప గొడ్లకును గ్రంపలు వైచియు
...హరి. పూ. ౬. ౨౫. భార. అను. ౩. ౨౩౫.

క్రకచ. సం. వి. ఆ. స్త్రీ. కేతకి, మొగలి. (త్రి.ని.)

క్రకచచ్ఛదము. సం. వి. అ. పుం.-ఱంపమువంటి ఆకులు గలది-మొగలి.

క్రకణము. సం. వి. అ. పుం. కక్కెరపక్షి. (కల్ప)

క్రకచపత్త్రము. సం. వి. అ. పుం. ౧. శాకవృక్షము, టేఁకు (రా.ని.) ౨. మొగలి (వాచ)

క్రకచపాత్తు. సం. వి. ద్. పుం.-ఱంపమువంటిపా

దములు గలది-కూసరవెల్లి; తొండ.

క్రకచము. సం. వి. అ. పుం. న. ఱంపము. పుం. వెణుతురు.

క్రకరము. సం. విశే. (అ. ఆ. అ.) దీనము. వి. అ. పుం. ౧. కక్కరపక్షి. ౨. ఱంపము. ౩. వెణుతురు.

క్రక్కస=కక్కసము. విశే.

(కఠినము)

ఉ. ... తామరచూలిదేవి యా,క్రక్కసజవ్వనింగరము గారవ మొప్పగఁ జూచి యిట్లనున్. నైష. ౫. ౧౧౬.

జ: క్రక్కసపడు.

క్రక్కసపడు=కక్కసపడు. అ. క్రి. (క్రక్కస + పడు.)

(కఠినమగు)

క. తక్కనయాదనుజాంతకు,లక్కడఁ బడియున్న శవము లటు ద్రొక్కుచుఁ బో, నిక్కుచుఁ జని గంధర్వులు, గ్రక్కసపడి కొట్టి రమితగదలం దలలన్. వేం. మా. ౩. ౧౧.

క్రక్కించు. స. క్రి. (√ క్రక్కు) క్రక్కఁజేయు.

(కడుపులోనిది వెలిపుచ్చు; వెడలించు)

ఉ. ...బాధించి మనుష్యమాంసములు దించుచు గ్రొవ్వితి వాని నెల్లఁ గ్ర,క్కించెద... భార. ఆది. ౬. ౨౯౪.

ద్వి. ఈప్రొద్దు వానిఁ గుయ్యెడ సిగఁబట్టి, వీపుతీఁటంతయు విడిపించి యెదుట,దక్కించి పోయి నధన మెల్ల మగుడఁ,గ్రక్కింపకున్న నే కలహకంఠికనె. ద్వి. హరిశ్చ. ఉ. ౧౨౭౦ పం.

మ. ...భవద్గర్వంబు గ్రక్కింతు... ఉ. హరి. ౪. ౨౬౫. (పోఁగొట్టు అని భావము)

క్రక్కు=కక్కు¹. స. క్రి. కడుపులోనిది వెలిపుచ్చు; వెడలించు.

క. నలుఁ దొల్లి యాక్రమించిన, కలి కర్కోటక విషంబు గ్రక్కుచు నొడలన్, వెలువడి నలునకు విహితాం, జలియై తన్నెఱుఁగఁ జెప్పెఁ జంచలుఁ డగుచున్. భార. అర. ౨. ౧౪౮.

గీ. కఱకుమిడిగ్రుడ్లు నిప్పులు గ్రక్కుదృష్టి. భాగ. ౧౦ ఉ. ౯౩౯.

మ. గద లన్యోన్యసమాహతిన్ మిడుఁగుఱుల్ గ్రక్కంగ సారించుచున్. భార. ద్రో. ౧. ౧౮౫.

వి. వ్యాధివిశేషము, ప్రచ్ఛర్దిక.

గీ. ...క్రక్కనఁ జరిది యంచనఁగఁ దనరు, చుండుఁ బ్రచ్ఛర్దిక... ఆం. భా. ౨. ౧౨౭.

జ: క్రక్కించు, క్రక్కుపడు.

క్రక్కుప(వ)డు. అ. క్రి. (√ క్రక్కు) స్ఖలితమగు, తొట్రుపడు.

సీ. ఆక్రోశపరిదేవనాక్షరవ్రాతంబు కంఠగద్గదికఁ జేఁ గ్రక్కువడఁగ. హర. ౩. ౯౨.

క్రక్కెర=కక్కెర. (శ. ర)

క్రచ్చఱ=క్రంచెఱ. క్రి. విశే. ద్రు. (క్రచ్చు + అఱన్-ఇది ఉభయపదములలోనిది. చూ. కావ్యా. ౭. ౬౯) ౧. అమోఘముగా, నిష్ఫలము గాకుండ.

ఉ. ఇచ్చెద శక్తి నీకు విను మేర్పడ నాజి మదీయ శత్రులం, గ్రచ్చఱఁ జంపి చంపి యది గ్రమ్మతి చేతికి వచ్చుచుండు... భార. అర. ౭. ౩౬౯.

౨. స్పష్టముగా.

చ. అహిపతికంకణుండు తనయల్లుఁడు గా మదిఁ గోరి నిష్ఠతోఁ, దుహినధరాధరేంద్రుఁడు చతుర్దశదివ్యమహాబ్దముల్ సుము, స్వహముగఁ జేసె నక్కొయ్యెడఁ బ్రచండతపం బచటన్ శివుం డను, గ్రహమున నుద్భవించె నని క్రచ్చఱఁ బల్కఁ బురాణసంహితల్. భీమ. ౩. ౧౬౦.

౩. ఎల్లప్పుడు, సతతము.

చ. ఎఱిఁగితి నేను నిన్ను విబుధేంద్రుఁడ నీవు జగత్త్రయంబు గ్ర, చ్చఱ భవదీయరక్షణమునం దవెలుంగుచునుండు... భార. అర. ౭. ౩౬౬.

౪. శీఘ్రముగా.

చ. తతియగునంతకున్ రిపునదగ్రత పైఁచుట నీతి నీవు నా, కలిపినయట్ల చేయుము తగం జని యాతనిఁ గాంచి నన్ను నే, తెఱఁగున నైనఁ బొందఁగ మదిం దలపోఁతయకర్గ జేని క్ర, చ్చఱమునివర్గవాహనుఁడవై చనుదె మ్మను మంతఁ దీఱెదున్. భార. ఉద్యో. ౧.౧౭౬.

చ... క్ర,చ్చఱఁ దనక్రేవ నున్నఘనచాపముఁ దాల్చి...భా. రా. యు. ౧౪౪౧. ఆం.భా. ౩. ౭౧.

౫. అనాలోచితముగా.

చ. చిఱుతతనంబునం దగవు చిత్తమునం దలపో యలేక ముం,దఱ నటు వోవనిచ్చితిఁ బితామహుఁడున్ జనకుండు నింకఁ గ్ర,చ్చఱ నిలఁ బంచి చక్కసగ మక్కడ నెవ్వరి కేని మద్బలం, బెఱుఁగక యీఁదలంచినను నే నది యేటికి సమ్మతించెదన్. భార.ఉద్యో. ౩. ౩౬౧.

౬. ఇది సందర్భమునుబట్టి సవిలాసముగా మున్నగునర్థముల నిచ్చును.

ఉ. క్రచ్చఱ వేఁట వచ్చి యిట కణ్వమహామునిఁ జూచి పోవఁగా, వచ్చితిమి ... భార. ఆది. ౪. ౨౭.

క్రచ్చె. వి. ౧. ధాన్యాదులం దలిపనికిమాలినపదార్థము. (పొల్లు, మొ.)

గీ. గూనివాఁడును బిచ్చుకకుంటు గుజ్జుఁ,గొలుచులమ్ముచోఁ గ్రచ్చులు గలిపి...పూర్వభవమున లాభఁబుఁ బొందినారు. భార.అను.౫.౧౦౪.

౨. పేనినత్రాడు లోనగువానియం దుపయుక్తము కానితృణాదులయంశము. (శ. ర)

౩. కోపము.

క. వచ్చుటయుఁ గాక నోరికి, వచ్చినయ ట్లేపురేఁగి వదరుచుఁ జూడ్కిన్, గ్రచ్చెగయఁ బోవుచున్నాఁ, డచ్చెరు విది తెలియఁ జెప్పుమా నాకనుడున్. వేం. పంచ. [illegible]

౪(=కచ్చు^{4}.) కాంక్ష, కోరిక.

గీ. పెట్టవాల్పెట్టరావేనిదిట్టవేల్పు, క్రచ్చ లొండఁగూర్చి మము నిచ్చ గాచుఁ గాత. అచ్చ. రా. బాల. ౮.

సీ. కటివేల్పుచూడ్కి జక్కర లుబ్బిపాఱక బలుగ్రచ్చుఁ బైరులు పండఁ గలవె. నీలా.౧.౧౦౩.

స. క్రి. చుట్టుకొను.

వ...మచ్చరం బిచ్చం జెచ్చుపెరుఁగం జెచ్చెరం జొచ్చి క్రచ్చి...పులుఁగు కలగుండువఱచి చఱచినం గనలి దనుజుండు ... రామా. ౫. ౧౯౯.

జ: క్రచ్చఱ, క్రచ్చుకొను.

క్రచ్చుకొను. స క్రి. (√ క్రచ్చె) ౧. చుట్టుకొను; ఆక్రమించు, ఆవరించు.

క. వచ్చి వసురాజశేఖరుఁ,డిచ్చినముద్రిక లతాంగి యెదుట నిడి చెలుల్, గ్రచ్చుకొని యడుగ నిట్లను, నచ్చేడియ దనయుదంత మాద్యంతము గన్. వసు. ౪. ౫౭.

ఉ. వచ్చసువర్ణగౌరి జనవశ్యసుమూరి విలోచనంబులన్, గ్రచ్చుక పట్టి యచ్చటిధరాపతిసూనునికాయ మయ్యెడ, న్మెచ్చి నుతించె...చంద్రి. ౫. ౩౬, ౪. ౧౦౭.

౨. కదియు, చేరు.

వ...పెచ్చుపెరుఁగునచ్చపుఁబచ్చలచాయలు మెచ్చులుసేయఁ బచ్చికల మచ్చికల విచ్చలవిడిఁ గ్రచ్చుకొని మెసవ నుంకించునంకంపురాజింక జంకించి...వసు. ౨. ౧౧.

క్రతుద్రుహుఁడు. సం. వి. హ. పుం.-క్రతువులను పాడుచేయువాఁడు-రాక్షసుఁడు.

క్రతుధ్రుక్కు. సం=క్రతుద్రుహుఁడు.

క్రతుధ్రుట్టు. సం=క్రతుద్రుహుఁడు.

క్రతుధ్వంసి. సం. వి. న్. పుం.-దక్షయజ్ఞమును ధ్వంసముచేసినవాఁడు-శివుఁడు, జన్నపుగొంగ.

http://telugudthesis.com

క్రతుపతి. సం. వి. ఇ. పుం. యజ్ఞకర్త, యజమానుఁడు.

క్రతుభు(క్కు)జుఁడు. సం. వి. జ్. పుం. దేవత, జన్నపుఁదిండి.

క్రతురాజము. సం. వి. అ. పుం. ౧. రాజసూయము. ౨. అశ్వమేధము.

క్రతురాట్టు(టు). సం. వి. జ్. పుం=క్రతురాజము.

క్రతువిక్రయి. సం. విణ. (న్. ఈ. న్) ధనమును దీసికొని క్రతుఫలమును ఇతరులకు ధారపోయువాఁడు.

క్రతువు. సం. వి. ఉ. పుం. ౧. యజ్ఞము. ౨. విష్ణువు. ౩. ఒకానొక ప్రజాపతి.

క్రథత్. సం. శత్ర. హింసించుచున్న.

క్రథనము. సం. వి. అ. న. ౧. హింస. ౨. ఛేదనము, నఱకుట.

క్రథనీయము. సం=క్రథితవ్యము.

క్రథిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ.)=క్రాథకుఁడు.

క్రథితవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) హింసింపఁదగినది.

క్రథ్యమానుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) హింసింపఁబడుచున్నవాఁడు.

క్రథ్యము. సం=క్రథితవ్యము.

క్రన్న=క్రన్నన. క్రి. విణ. ద్రు. ౧. శీఘ్రముగా.

తరల. తరుణి ద్రౌపది యిట్లు పాండవధార్తరాష్ట్రుల
దైనఖీ,కరపరస్పరకోపవేగము క్రన్నఁ బా
చి విపత్తిసా,గరనిమగ్నుల నుద్ధరించె...నిజే
శుల...భార. సభా. ౨. ౨౬౮.

౨. పిమ్మట.

గీ...మున్న తన్నోటు,పడియెనో నన్ను మున్నో
టువడి విభుండు, క్రన్న [illegible]
నో యన్న నాకు, తెలుఁగఁ జెప్పుము దీని నీ
వెఱుఁగుదేని. భార. సభా. ౨. ౨౦౯.

౩. మరల.

ఆ. ఇన్నరేంద్రుచేత మున్న గృహీతమై, యున్న
నాకరంబు క్రన్న నింక, నొరుల కర్హ మగు
నె...భార. ఆది. ౩. ౧౬౮.

క్రన్నన=క్రన్న.

(శీఘ్రముగా, చయ్యన.)

గీ... క్రన్నన నన,నప్పళి మన బిరాన నానొ
వ్వుచుండు, ఝుడితిపదతుల్యములు గాను జిం
ద్రపూళి. ఆం. భా. ౩. ౭౧.

(పిమ్మట)

మానిని. కన్నుల నిప్పులు రాలఁగ నిట్లను గర్వమున
న్నివాగాధమ నీ,యన్నకు మృత్యువు నన్నుఁ దె
ఱుంగవె ప్రాణము లిప్పుడు వ్రాల్చెద నం,చు
న్నతశాతకృపాణము ద్రిప్పుచు నుగ్రతఁ దాఁ
కిన నిద్దఱకున్, గ్రన్నన శక్రసువర్ణులకయ్య
ము దైవడి ఘోరరణం బొదవెన్. మార్క. ౧.
౩౭.

క్రమకము. సం. విణ. (అ. మికా. అ) ౧. సక్రమము, క్రమము కలది. ౨. పోవునది, వెళ్లునది.

క్రమకుఁడు. సం. వి. అ. పుం. ౧. వేదమందలి క్రమపాఠమును దెలిసినవాఁడు. ౨. వేదమందలి క్రమపాఠమును జదువుచున్నవాఁడు. (కల్ప)

క్రమణము. సం. వి. అ. పుం. గుఱ్ఱము. న. ౧. పాదము. ౨. పాదవిక్షేపము, అడుగిడుట. (శే. ని.)

క్రమము. సం. వి. అ. పుం. ౧. అడుగిడుట, పాదవిక్షేపము. ౨. అడుగు. (శే. ని.) ౩. జరుగుట. (ఉదా: కాలక్రమము) ౪. వరుస. ౫. అనుష్ఠానము, ఆచరణము. (శిశు. ౧౪. ౫౩. వితతక్రమే—విస్తృతానుష్ఠానే-మల్లి. వ్యా.) ౬. కల్పము, విధి. (మే. ని-శే. ని.) ౭. అణుముట, ఆక్రమించుట. ౮. బలిమి, శక్తి, సామర్థ్యము. (వి. ని.)

౯. పద్ధతి, ప్రకారము, విధము.
(శేణు:౪) శ్లో. నేత్రక్రమేణోపరురోధ సూర్యమ్. సం.రఘు.౭.౩౯.(నేత్రక్రమేణ=బట్టవిధమున)

సీ. వల్లఁబు పోనాడువైశ్యునికేవను గాలు గాలి
నపిల్లిక్రమము దోఁప... గీ. ఎవని చరియిం
చు వీట నాహేమరేఖ. హంస. ౧. ౨౨౦.

౧౦. ఒకవిధ మగువేదపాఠము. ౧౧. విన్యాసము. (వాచ.) ౧౨. కంపము, వణఁకు. (వి. ని.)

క్రమించే=క్రమియఁచే. సం. స. క్రి. ౧. అతిక్రమించు, దాఁటు.

శా. మందాక్షాంచలము ల్గ్రమించి కులధర్మస్రోత
సుల్ దాఁటి త,న్నిందాభీతిమహాటవు ల్గడచి
పొందెన్ బుంశ్చలీకోటి ని,స్సందేహాస్ఫురణ
న్భుజంగనివసత్సాంకేతికస్థానముల్, కంద
ర్పుం డనుమంత్రదేవత సమాకర్షింపఁగా న
య్యేడన్. అని. ౩. ౧౪.

౨. చంపు.

సీ...ఆచక్రధరుని,జర యనురాక్షసి నెరవునఁ
బట్టి క్రమింపఁ బొం డని చెప్పి ... భార.
మౌ. ౧౦.

౩. కడపు, వెళ్లఁబుచ్చు.

మ. ఘననిష్ఠన్ జలపాయులై పటుతటిత్కాంతి
చ్ఛటన్ జెంజడల్,దనరన్ మించె సహస్ర
వర్షము లనంతక్షాంతివాతాశనం,బున వేయేం
డ్లు క్రమించె మే నచలమున్ బోలన్నిరా
హారుఁడై,తను వాశింపక యేండ్లు వేయుఁ గ
డపెన్ త్రైలోక్య మౌరా యనన్ .ఉ.రా.
౧. ౨౧౭.

ఉ. చిత్తము వంచుటో హరి భజించుటొ బంధ
ము లూడ్వ ధైర్యపుం,గత్తి ధరించుటో నియ
తి గైకొని మించుటొ యాత్మఁ గాంచుటో,
చిత్రజరోగముల్ పెనుచు నీ కనుమాలపుఁ
దోలుబొమ్మతో,హత్తుట [illegible]
ష్ములు మూఁడు ఏతా క్రమించితిన్. సమీర.
౩. ౨౪౯.

క్రమికము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. క్రమముగా వచ్చినది. ౨. వంశపరంపరగా వచ్చినది. (వాచ.)
(క్రమిత,క్రామత్ మొదలగురూపములు 'అతిక్రమిత, అతిక్రామత్' మొదలగురూపములవలె గ్రహించునది.)

క్రమియించే=క్రమిఁచే. సం. స. క్రి.

(అతిక్రమించు, దాఁటు.)

ఉ...అ,వ్వీరుఁడు ద్వారషట్క మతివేగమునన్
గ్రమియించి సప్తమ,ద్వారము సేరఁగాఁ
జని ప్రధానుఁడు డెల్పినయట్ల యచ్చటన్.
ఉ. రా. ౪. ౯.

(కడపు, వెళ్లఁబుచ్చు.)

చ...ఇంచుకయుఁ గంటికిఁ గూరుకు రాక శయ్య
పైఁ, బొరలుచు లేచుచున్ మరలఁ బొందు
చుఁ గూర్కొక భంగి నవ్విభా,వరిఁ గ్రమి
యించె రావణుఁ డవారితశోకసమాకులాత్ముఁ
డై. భా. రా. యు. ౭౩౦.

క్రముకము. సం. వి. అ.పుం. ౧. గువాకము,పోఁకచెట్టు. ౨. ఎఱ్ఱలొద్దుగు చె. ౩. గంగరావి చె. ౪. నాగముస్తె చె. ౫. ప్రత్తిచెట్టు. ౬. పోఁకకాయ.

క్రముఁవు. సం. వి. ఉ. పుం. పోఁకచెట్టు.(వాచ).

క్రమేలకము. సం=క్రమేలము.

క్రమేలము. సం. వి. అ.పుం. ఉష్ట్రము, ఒంటె.

క్రమ్మన=గ్రమ్మన. అవ్య. దృ. శీఘ్రముగా.

గీ...పుడమి పగులఁ, బెల్లగిలి కూలెఁ దరువులు
గొల్ల లెల్లఁ, గూడఁబడి రభ్భ కొందఱు గో
పసతులు, చూచి క్రమ్మనఁ బాతి యశోద
[illegible] పూ.౫. ౨౪౩.

http://telugothesis.com

క. తమ్ములతో నపు డాస్థా,నమ్మునఁ గొలువుండి ధర్మనందనుఁడు ప్రేమ,న్దమ్మునఁ దమ్ముఁడ రమ్మని, క్రమ్మఱఁ గదియంగ భీముఁ గౌఁగిటఁ జేర్చెన్. జై. భా. ౩.౫.

చ. చనునెడ దాని మన్మథపిశాచము సోఁకిన నొచ్చె నంచుఁ దూ,యని కలఁకూఱుఁ దూపాడిచి యల్లనఁ బుప్పొడి రక్షవెట్టి క్రమ్మఱ నధరామృతంపుఁబలుమం దొకయించుక యిచ్చి మించులం, బొనరినచూపులం బడిసిపోనటు వైచుచుఁ గౌఁగిలించుచున్. విక్ర. ౮. ౫౯.

క్రమ్మఱ, క్రమ్మఱఁగ. అవ్య. ద్రు. (√ క్రమ్మఱు) ౧. పునరర్థకము, మరల.

క. క్రమ్మఱ రథ మెక్కి బలి,ష్ఠమ్మగుచాపంబు దాల్చి సంకర్షణుఁ డ,స్త్రమ్ములు వఱఁగించి రణా,గ్రమ్మునఁ బలువుర వధించెఁ గాశ్యులఁ గడిమిన్. హరి. ఉ. ౩. ౧౨౫.

క. ... వచ్చి క్రమ్మఱఁ,బుట్టినచందమున... నైష. ౨.౪. ఆం. భా. ౩. ౬౯.

౨. వాక్యాలంకారము.

క. ...సురముని, క్రమ్మఱ నాకస్మికమ్ముగా నచ్చటికిన్.

క. చనుదెంచి యమ్మురారికి...ఒక్కదివ్యకుసుమమ్మొసఁగెన్. పారి. ౧.౭౫, ౭౬.

క్రమ్మఱి. అవ్య. (√ క్రమ్మఱు) పునరర్థకము, క్రమ్మఱ, మరల.

గీ. మగుడఁ గ్రమ్మఱఁ గ్రమ్మఱి మరల సారె, వెండి మాటికిఁ దిరుగ నా వెలయును బున,రర్థకముగ...ఆం. భా. ౩. ౬౯.

క్రమ్మఱించు=క్రమ్మఱుచు. స. క్రి. (√ క్రమ్మఱు.) మరలించు, త్రిప్పు.

ఉ. ... విప్రుఁ డోపు నో,పం దతికాంతుఁ డయ్యె నరపాలుఁడు శాపము గ్రమ్మఱింపఁగన్. భార. ఆది. ౧. ౧౦

చ. అనిలజవంబునం బఱచునమ్మదనాగ మెదిర్చి క్రమ్మఱిం,చినవరికాఁడపోలెఁ గురుసింహవరూథము నిట్లు గ్రమ్మఱిం,చుటె యిటఁ డంచునుం దగిలి చూపఱు సాళ్వమహీశువిక్రమం, బొనరఁగ నల్గడం బొగడుచుండిరి విస్మయాసక్తచిత్తులై. భార. ఆది. ౪. ౨౦౬.

సీ. పులినోరికండయ్యి పోయినమనభానుమతిఁ గ్రమ్మఱించినయతఁ డితండు. రాజ. చ. ౨.౧౧౨.

సీ. రోషారుణాక్షులరుచులును సింధూరకాంతియు రవిదీప్తిఁ గ్రమ్మఱింప. భార. విరా. ౩. ౧౬౭. (ఇట ఔపమ్యద్యోతకము.)

క్రమ్మఱిల్లు(లు)=క్రమ్మఱు. (√ క్రమ్మఱు) (మరలు; మరలివచ్చు.)

చ. పఱచిన దేవకీసుతుఁడు పక్కన నవ్వినఁ గ్రమ్మఱిల్లి మైఁ,దఱచుగ రోమహర్షణ ముదంచితభక్తిభరాకులత్వ మే,ర్పఱచుచుఁ గేల్మోడ్చి పలుపల్కులక్కులసన్నవెన్నెలన్, బఱపుచుఁ బ్రస్తుతించె మునిబంధవిభంజను భక్తరంజనున్. పాండు. ౪. ౮౦.

ఉ. గౌరి వివాహమై కుసుమకార్ముకుఁ గ్రమ్మఱిలంగఁ జేసి బృం,దారకవర్గము న్నిజపథంబున కన్పి హిమాచలంబుపైఁ,బారిషదవ్రజంబు దను భక్తి భజింపఁగ నాదరించె సం,సారసుఖంబు శంకరుఁడు...హర. ౫. ౩.

వ. అతిపరుషపవనసంపాతాహతం బైన దీపంబునుంబోలె నీపరమమిత్త్రుండు క్రమ్మఱిలండు సుమ్మీ. హర. ౩. ౯౩. (పై రెం డుదాహరణములందును 'పునర్జీవితుఁ డగు' అని భావము.)

క్రమ్మఱు. అ. క్రి. నివర్తిల్లు, మరలు; మరలివచ్చు; మరలిపోవు.

మ. పఱచున్ దవ్వుగఁ జేయలంతి నిలుచుం బట్టీక యాసాసలం, బిఱువోవున్ ... క్రమ్మఱి చూచుం జెవి దార్చి నిల్చు...మాయామృగం[illegible]. భార. అర. ౬. ౩౨౭.

http://telugthesis.com

ఉ. అమ్మైన సొచ్చుచొప్పు తెలియక్ విసె నం
తియుకాని యిమ్ములం, గ్రమ్మఱుభంగి వాఁడు
వినఁగానఁడు...భార. ద్రో. ౨. ౨౩౫.

క. ఈవేళ బలియు నతనిం, బోవిడిచితి పొమ్ము
పాడిఁ బోయినరాజ్యం, బేవిధిఁ గ్రమ్మఱు
నా వెర, వీ వెర వని వ్రేలు మడఁచి యేర్పడఁ
జెపుమా. ఆము. ౩. ౪౪.

గీ. ఎలమి నెవ్వనిగృహమున కేఁగుదెంచి, యఫలి
తాశుఁడై క్రమ్మఱు నట్టిశుతిథి, తనదుదుష్కృ
త మాగృహస్థునకు నిచ్చి, యతనిసుకృత మం
తయుఁ గొని యరుగుఁ బుత్ర. మార్క. ౩.
౧౫౯.

మ. ... నీకు నెంతటివాఁడైన నెదిర్చి ప్రాణము
లతోఁ దాఁ గ్రమ్మఱ్ లేమి ప్రస్ఫుట
మోభూప యరాతిచేష్టలు భవద్భ్రూభంగప
ర్యంతముల్. రాఘవ. ౩. ౧౦౯.

జ: క్రమ్మఱు, క్రమ్మఱి, క్రమ్మఱించు, క్రమ్మఱిల్లు,
క్రమ్మఱుచు.

క్రమ్మఱుచే=క్రమ్మఱించే.
(మరలించు, త్రిప్పు.)

చ. అక్కజ మైనచెల్వమున నాత్మకు వ్రేఁగయి
పొల్చుపాల్రిత్తపై, నెక్కొనుచూడ్కిఁ గ్రమ్మ
ఱుప నేరక యూరక నిల్చె...భార. విరా.
౨. ౨౩.

గీ. అనుటయును వార లామాట లాదరించి, క్రమ్మ
ఱుప రాదు పలు కమోఘమ్ము మాకు. భీమ.
౪. ౧౭౯.

ఉ. ...ధర్మనందనుఁడు గ్రమ్మఱిచెన్ యదువీర
కోపముల్. భార. అర. ౩. ౧౮౦. (ఉపశమి
ల్లఁజేయు అని భావము.)

క్రమ్మించే. స. క్రి. క్రమ్మఁజేయు. (√క్రమ్ము)
(వ్యాపింపఁజేయు.)

సీ. కొదమగుబ్బలదానిఁ గ్రొమ్మించుఁ గ్రమ్మించునె
మ్మేనినిగనిగన్నిగలదాని. [illegible]

సీ. వెలిడాలు గ్రమ్మించువిచ్చుకత్తులవేల్పు మూఁ
క లెల్లెడలఁ గ్రమ్ముకొని నడువ. దశా. ౨. ౧౯.

క్రమ్ము. అ. క్రి. ౧. వ్యాపించు, ప్రసరించు; ప్రవ
హించు; కాఱు.

చ. కరమున నున్నశూలమునఁ గ్రుమ్ము మెఱుంగు
లు శత్రుసైన్యభీ,కరములు గా...భార. భీష్మ.
౩. ౧౦౭.

ఉ.. రక్తజలంబు పైపయిం, గ్రమ్మఁగఁ గూలె
...భా. రా. అర. ౨. ౩౯౧.

క. గ్రమ్మన నెత్తురుటేఱులు, గ్రమ్మ నఖండప్ర
చండకాలానలకీ,లమ్ములఁ దెగడు మెఱుఁగువా,
లమ్ముల నక్షౌహిణీత్రయము మడియించెన్.
జై. భా. ౮. ౧౬౧.

గీ. రమణి పొరిఁబొరిఁ గన్నీరు క్రమ్మఁ జొట్టు, మె
లఁగి కాకుల గ్రద్దలఁ దోలఁగ నడుచు, చున్న
యది...భార. స్త్రీ. ౨. ౬౪.

౨. కవియు, పైఁబడు; పడు.

క. పతి పురికొలిపిన నమవస, నతిశయముగఁ బొం
గుజలధి యనఁ గ్రమ్మినయు,ద్ధతబలము నిలిపె
నమ్మా,రుతి సెలియలికట్టక్రియ నిరూఢస్థితి
రై. భార. భీష్మ. ౨. ౨౧౮.

ఉ. తోరపుటుక్కునారిపులు దొమ్మిగఁ బైపయిఁ
గ్రమ్మ వారి లీ,లారణవృత్తిఁ గిట్టె...రాఘవ.
౨. ౨౧.

౩. ఉబుకు.

గీ. అరమాకాంతమూపరేఖాతిశయముఁ, గాంచు
వారి కప్పు డంతరంగమున నిండి, వెలిఁకిఁ గ్ర
మ్మినయనురాగజల మనంగ, స్వేద మానంద
బాష్పముల్ చెలువమయ్యె. దశా. ౨. ౨౬౩.

౪. అతిశయించు, అధిక మగు.

క. గొనయంబు నెక్కఁ ద్రోచిన, గనయంబున [illegible]
క్కకున్నఁ గ్రమ్మినతమకం, బున విల్లు విడిచి
వేఁడొంక, యనిమిషభటుఁ డనికి వెడలె నడిద
[illegible]చున్. పారి. ౪. ౮౧.

౫. కలుగు, పుట్టు.

సీ. ఒకసింహ ముగ్రమై యుటికి గుబ్బమ్ము నాతనిఁ జంపి బలుకండ యనుతలంపు, గ్రమ్మ రత్నము నోరఁ గబళించునంతలో నేతెంచి మృగపతి నెలుఁగుఱేఁడు, జాంబవంతుఁడు మహాసత్త్వుండు వధియించి...హరి. పూ. ౩. ౧౭౭.

చ. మలయసమీరణాభిహతి మ్రాఁకుల నాకులు డుల్లి డుల్లి...కు,ట్మలములు గ్రమ్మి క్రమ్మి...కు. సం. ౪. ౪౪౩.

స. క్రి. ౧. కలియు, కూడు.

మ. మఱిఁ గ్రీడారతి గగ్గెనేని సకలక్ష్మాపుణ్యదేశాళి గాం,చి తపస్స్ఫూర్తి మెయిం గృశించి వనరాశిం జెందుమాబోంట్ల ను,ద్ధతిచేఁ గ్రమ్మఁగ నేల నీకుఁ గఱవే తారుణ్యలావణ్యజృం,భితరంభాదినిలింపభామ లన భూభృన్మాళి రాగాంధుఁడై. వసు. ౨. ౧౩౮.

౨. (పక్షులు ఱెక్కలతో గ్రుడ్లను) కప్పు, పొదుగు.

ఉ. తమ్మి పతంగపత్ని తమిఁ దాల్చినపాండురకోరకాండముల్, గ్రమ్మి నిమీలితచ్ఛదపరంపరచేఁ బ్రసవాప్తివేళ రా, నిమ్ముగ వాని నొయ్య విరియించిన హేతుగుణాప్తిఁ బాంధవ,ర్గమ్ముల నేఁచుతేఁటిపిలుక ల్వెడలెన్ సహజాసితచ్ఛవిన్. వసు. ౪. ౧౩౪.

౩. ఆవరించు, చుట్టుకొను.

గీ. పొదివెఁ గవిసెను గ్రమ్మెనాఁ బొలుచు నావరించె ననుమాట గాను...ఆం. భా. ౩. ౧౧౭.

౪. చుట్టు.

(రథవర్ణనము) సీ. జత గూర్చి తారవజ్రాలఁ బమ్మి నకమ్మి గ్రమ్మినమణిరథాంగములగములు. వసు. ౧. ౧౪౪.

జ: క్రమ్మించు, క్రమ్ముకొను, క్రమ్ముదల, క్రమ్ముదెంచు, క్రమ్మువడు.

క్రమ్ముకొను. అ. క్రి. (క్రమ్ము + కొను-స్వార్థమున.)

(మూఁగు)

సీ. దర్పకునెఱకౌతుఁదనముపేర్మికిఁ గ్రమ్ముకొను సతేజఃకీర్తిఘనము లనఁగ... గీ...జలదపథమున నుండి భూస్థలికి డిగ్గు,హంసములు వర్ణనాసీమ నలంకరించె. ప్రభా. ౨. ౪౧.

క్రమ్ముదల. వి. (√క్రమ్ము) ౧. క్రమ్ముట. (శ. ర.)

౨. కప్పుట, మఱుఁగుపఱచుట. (బ్రౌ.)

క్రమ్ముదెంచు. అ. క్రి. (క్రమ్ము+తెంచు- స్వార్థమున) క్రమ్ము.

(వ్యాపించు.)

(నృసింహవర్ణనము) సీ. ప్రళయాభ్రచంచలాప్రతిమభాస్వరములై ఖరనఖకోటులు గ్రమ్ముదేర. భాగ. ౭. ౨౯౧.

(త్రోసికొనివచ్చు.)

చ. కనుఁగొని దర్పమంథరముగా నతఁ డిట్లనుఁ బాండవాగ్రజ,న్మునకు వడిం బెనంగఁగ ననుం బవనాత్మజుఁ జూచువేడ్క ని,జ్జనతతి యంతకంత కిటు సందడిగాఁ దనయిచ్చఁ గ్రమ్ముదెం,చునో యుపవేశనిశ్చలతఁ జూచిన మే లఖిలప్రియంబుగన్. భార. శల్య. ౨. ౨౩౧.

(ఉబుకు)

గీ. గాఢసంస్పర్శభంగులు గలుగునట్టి, హోమసమయకృత్యంబుల నొడవి సౌఖ్య,రసము పెన్నిట్టి పొరిఁబొరిఁ గ్రమ్ముదేర,సమ్మదాంబుధిఁ దేలిరి సతియుఁ బతియు. భార. విరా. ౫. ౪౦౨.

(వెడలు, ఉద్గత మగు)

చ. బెగడక శూల మెత్తికొని భీమతరంబుగ నోర మంటలుం, బొగలును గ్రమ్ముదేర మును బోరన మృత్యువు వచ్చి ... భా. రా. యు. ౧౪౯౨.

క్రమ్మువడు. అ. క్రి. (క్రమ్ము+పడు.)

(మూఁతపడు.)

గీ. ఘనుఁడు గృహమేధి పెరటిలోఁ గ్రంతఁ జూచి, క్రమ్మువడ మంచి దొకశేఁగుకొమ్మ వే [illegible] భృత్యునిఁ బలుకంగ నంబుజా

ష్టి,వానిగొడ్డలి నడబావిలోన వైచె. గంధ. ౬౬.

క్రయణము. సం. వి. అ. న. కొనుట, విలుచుట.

క్రయణీయము. సం=క్రేయము.

క్రయపత్త్రము. సం=క్రయలేఖ్యము.

క్రయపెట్టు. మి. స. క్రి. (క్రయము+పెట్టు) వెలకు పెట్టు, అమ్మఁజూపు.

సీ. పొరుగూళ్లఁ గలమాన్యభూముల ధాన్యంబుఁ
గ్రయపెట్టి విడుచు...నిరం. ౨. ౨౬.

క్రయము. సం. వి. అ. పుం. ౧. వెల. ౨. (వెలయిచ్చి) కొనుట, కొనుగోలు.

క్రయలేఖ్యము. సం. వి. అ. న. క్రయమును సూచించుపత్త్రము.

క్రయవిక్రయికుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) క్రయవిక్రయములచే జీవించువాఁడు.

క్రయారోహము. సం. వి. అ. పుం-కొనుటకు వచ్చుచోటు-హట్టము, అంగడివీథి.

క్రయించు. సం. స. క్రి. (సరకును వెలయిచ్చి) కొను, విలుచు. (శ.ర)

క్రయికుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) (సరకును వెలయిచ్చి) కొనువాఁడు, విలువకాఁడు. (వై. ని.)

క్రయ్య=కయ్య.

(కుల్య, కాలువ)

ఉ. ...కృత్తవానరశిరశ్చరణాదులు నేమిఘట్టనం, గ్రయ్యలు గట్టి యున్నరుధిరస్థలులుం బతితాస్త్రపంక్తులుం, గయ్యపుసేల నుగ్రగతిఁ గానఁబడం దఱుచయ్యె నెంతయున్. భా. రా. యు. ౬౯౭.

ఆ. అధికబలము గెల్చి యవనీపతులు గొంద, ఱతివిహీనరిపులయాక్రమమున, మడిసి రకట జలధి వెడలి సన్నపుఁగ్రయ్య, మునిఁగి రూపడంగుజనులమాడ్కి. భార. సౌ. ౨. ౧౮.

క్రయ్యాట=కాలువయూట, కాలువనీరు.

ద్వి. ఇందులక్రయ్యాట లీప్సితార్థంబు, లందిచ్చురసరసాయనసుధావారి. పండితా. పర్వ. ౩౧౩ పు.

క్రయ్యఁబడు. అ. క్రి. (క్రయ్యన్+పడు-స్వార్థమున) ౧. కలియఁబడు; చొరఁబడు.

క. నెయ్యమున నడిగిపుచ్చుట, యియ్యకొనక యర్థి మీక యీర్ష్యాపరుఁడై, కయ్యమున గెలిచి కన్యకఁ, గ్రయ్యంబడి చేసికొనిన రాక్షసమయ్యెన్. విజ్ఞా. ఆచా. ౧౦౦. (బలాత్కారము గా అని భావము.)

క. ఒంటి చరింపకు పొలమున, నింటికిఁ గడుఁ బ్రొద్దు గలుగ నేతెంచుచు రా, వెంటఁబడి పొడుచుగోవుల, జంటఁ జనకు క్రయ్యఁబడకు సందడి యగుచోన్. భోజరా. ౬. ౩౨.

౨. కలియు, కూడు.

క. వెయ్యేండ్లయ్యెను నీతోఁ, గ్రయ్యంబడి యున్నవాఁడ...భాగ. ౯. ౪౭౭.

క్రయ్యఁబాఱు. అ. క్రి. (క్రయ్యన్+పాఱు) కలయఁబాఱు.

(గంగ) వ... మానిని యన లోఁతు సూపక గరిత యన సడిచప్పుడు సేయక ముగుద యన బయలుపడక ప్రమద యనఁ గ్రయ్యంబాఱుచుఁ బతివ్రత యన నిట్టట్టు చనక...ప్రవహించి. భాగ. ౯. ౨౩౦.

క్రయ్యము. సం. విణ. (అ. ఆ. అ) కొనుటకు అంగడియందు సిద్ధపఱుపఁబడినది.

క్రయ్యు. అ. క్రి. కలియు.

(గంగావర్ణనము) వ ... ముద్దుఁజందురుతోడ నెయ్యంబునఁ గ్రయ్యు నడరి చొప్పు దప్పక సాగి చనుదెంచుసుధార్ణవంబుకైవడిఁ బెంపు గలిగి...భాగ. ౯. ౨౩౦.

జ: క్రయ్యఁబడు, క్రయ్యఁబాఱు.

క్రల్లపడు. అ. క్రి. దగ్ధమగు, కాలు.

క. తరు లెల్లఁ గ్రల్లపడఁగా, విరళములై నీడ లు
న్నవిధ మెప్పె నహస్కరరుచులతోడఁ దల
పడి,యరవరలై తుమురుతుమురులై పడిన క్రి
యన్. హరి. పూ. ౭. ౩౭. (శ. ర. పా.)

క్రవ్యఘాతనము. సం. వి. అ. పుం-మాంసముకొఱకు చంపఁబడునది-లేడి, జింక.

క్రవ్యము. సం. వి. అ. న. మాంసము, పొల.

క్రవ్యాత్తు. సం. విణ. (ద్) మాంసమును తినువాఁడు. వి. ద్. పుం. ౧. రాక్షసుఁడు. ౨. మాంసమును తినుజంతువు. (పులి, గ్రద్ద, మొ.)

క్రవ్యాదము. సం. వి. అ. పుం. ౧. మాంసమును తినుజంతువు (పులి, గ్రద్ద, మొ.) ౨. రురువు, నల్లచాఱలు గలదుప్పి. (కల్ప.)

క్రవ్యాదుఁడు. సం. విణ. (అ. ఆ. అ) మాంసమును తినువాఁడు. వి. అ. పుం. రాక్షసుఁడు.

క్రవ్యాశి. సం. విణ. (న్. నీ. న్.) వి. న్. పుం=క్రవ్యాత్తు.

క్రశితము. సం. విణ. (అ. ఆ. అ.) కృశీకృతము, కృశింపఁజేయఁబడినది.

క్రశిమ(ము). సం. వి. న్. పుం. కృశత్వము, బక్కటిల్లుట.

క్రష్ట. సం. విణ. (ఋ. ష్ట్రీ. ఋ.) ౧. కృశించువాఁడు. ౨. లాగువాఁడు. ౩. దున్నువాఁడు.

క్రష్టవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. దున్నఁ దగినది. ౨. లాగఁ దగినది.

క్రా

క్రాంతదర్శి. సం. విణ. (న్. నీ. న్.) ఇంద్రియాతీతవిషయజ్ఞానము కలవాఁడు, సర్వజ్ఞుఁడు.

క్రాంతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. పోయినది, వెళ్లినది. ౨. ఆక్రాంతము, వ్యాప్తము. శకు. ౪. ౩. వి. అ. పుం. గుఱ్ఱము. న. ౧. పోవుట, వెళ్లుట. ౨. అడుగు, చరణము. ౩. (జ్యోతి) ఏకనక్షత్రమున చంద్రునితో మఱియొక గ్రహము కలియుట.

క్రాంతి. సం. వి. ఈ. స్త్రీ. ౧. పోవుట. ౨. అడుగిడుట, పాదవిక్షేపము. ౩. మీఱుట, అతిశయించుట. ౪. అఱుముట, ఆక్రమించుట. ౫. ఖగోళమండలిసూర్యమార్గము.

క్రాంతికక్షము. సం. వి. అ. పుం. ఖగోళమండలి సూర్యమార్గము.

క్రాంతిమండలము. సం. వి. అ. న=క్రాంతికక్షము.

క్రాంతివలయము. సం. వి. అ. న. పుం=క్రాంతికక్షము.

క్రాంతివృత్తము. సం. వి. అ. న=క్రాంతికక్షము.

క్రాఁక=కాఁక. (√క్రాఁగు-శ. ర.)

క్రాఁగు=కాఁగు. అ. క్రి. ౧. దగ్ధమగు, కాలు; తపించు, మండు; పరితాపమొందు.

ఉ. కౌరవకోటి దర్పమునఁ గానక నిన్నుఁ బరా
భవించి దుర్వారభవత్ప్రతాపశిఖిఁ గ్రాఁగ
మదిన్ వగ పేల దీనికిన్. భార. శాం. ౧. ౯౩.

క. ఈగంగాదికతీర్థము, లీఁగంగా నీవు తమసమి
ద్ధాంబువులం, దోఁగెడువారల గనగనఁ, గ్రాఁ
గెడునంగారసింధుకల్లోలములన్. పాండు.
౧. ౧౫౦.

సీ. పరదేసులై భూమిఁ దిరిగెడివారును గతి లేక
యాఁకటఁ గ్రాఁగువారు. వి. పు. ౪. ౧౫౪.

౨. పోవు, నశించు.

ఆ. కడుఁ బ్రసిద్ధ మిదియుఁ గర్కోటకుని దమ,
యంతిఁ బుణ్యమూర్తి యైననలుని, నుతచరి
త్రుఁ డైనఋతుపర్ణుఁ గీర్తింపఁ, గలిభయం
బు లెల్లఁ గ్రాఁగు నధిప. భార. అర. ౨. ౨౩౦.

[illegible]నపాపంబు గ్రాఁగ వలయుఁ,గడఁ

గి నాకును సద్గతి గలుగ వలయు. భార. ఆర. ౨. ౨౬౨.

సీ. ఘనతపోనియతిఁ గ్రాఁగనికలుషంబులు జపము సేసిన నశించనియఘంబు,లు... గీ. అచ్యుతానంత గోవింద హరి మురారి,యని తలంచినయప్పుడే యడఁగిపోవు. వి. పు. ౩. ౧౩౫.

వి. కాఁగు, పెద్దబాన.

సీ...క్రాలుఁ గటాహంబు క్రాఁ గనంగ. ఆం. భా. ౨. ౨౪౫.

గీ. క్రాఁగుపై మ్రొగ్గు తెలినిగ్గుఁ గ్రాఁగి పొంగ,సాగు పాలని పై నీరు చల్లి చల్లి, యల్లుకొనునట్టి వెన్నెల నల్లుకొన్న, యన్నుమిన్నలు విహరించి రన్నివగల. రా. వి. ౩. ౧౩.

క్రాఁగిపోవు=క్రాఁగు.

(నశించు.)

గీ. తామ్ర మాదిగఁ గలయట్టిధాతుచయము,గాలిమి నిడి యూఁదఁ గీ డెల్లఁ బొలియునట్లు, ప్రాణపవననిగ్రహమునఁ గ్రాఁగిపోవు,నవఘ యింద్రియజనితదోషాదు లెల్ల. మార్క. ౩. ౩౧౫.

జ: క్రాఁక, క్రాఁగుడు, క్రాఁచు.

క్రాఁగుడు=కాఁగుడు. వి. (√క్రాఁగు) తపించుట, తపనము. (శ. ర.)

క్రాఁచు=కాఁచు. స. క్రి. (√క్రాఁగు) ౧. కాల్చు; కరఁగించు; తపింపఁజేయు.

సీ. పటుతరం బగుచటచ్చటరవం బెసఁగంగ ప్రాఁకులుఁ బొదలును గ్రాఁచికొనుచు...గీ...పరఁగె, నద్భుతోద్భవం బైనమహానలంబు. భార. ఆశ్ర. ౨. ౧౫౧.

చ...త్రిజగంబులకన్నల బ్రహ్మవిష్ణురుద్రమహిమ లొక్కటై కలయఁ గ్రాఁచినయుండ త్రివేదమూలకంద మని నుతింప నొప్పెసఁగెఁ దామరసప్రియబింబ మత్తటిన్. నిర్వ. ౬. ౭౭.

గీ. తపనతపనీయ మాతపతాపవహ్నిఁ, గ్రాఁచుకాలకళాదుష్ప్రాత్కారచయము, నాఁగఁ దగెఁ బశ్చిమానిలోగ్రాగమంబు. కృ. శకుం. ౧. ౩౦.

వ...వాద్యంబులు తడిసిన విద్యోపజీవులు పుష్కరంబులు గ్రాఁప నగ్గి రోయుచుండ...ఆము. ౪. ౩౫.

సీ. కనకగిరిస్ఫూర్తిఁ గరఁచె గౌతమిఁ గ్రాఁచె...

గీ ... కృష్ణ,రాయబాహుప్రతాపజాగ్రన్మహాగ్ని. మనుచ. ౧. ౩౮.

౨. నశింపఁజేయు, పోఁగొట్టు; చంపు.

క. నను నీస్తవమున నెవ్వం, డనుదినమును భక్తితో సమాహితమతియై, వినుతించు నతనియాపద,లనయంబును నే నసంశయంబుగఁ గ్రాఁతున్. మార్క. ౬. ౨౩౧.

గీ. విప్రకడుపులో నున్నయవ్వీరు ననుజుఁ, బిలిచె రమ్మని వాతాపి ప్రియముతోడ,జీవితుండయివాఁడు నెచ్చెరను విప్రు,కడుపు వ్రచ్చుచు వెలువడి క్రాఁచె విప్రు. భార. ఆర. ౨. ౩౨౦.

౩. పీడించు.

శా. ఆచారంబు జితేంద్రియత్వము విధేయత్వంబు లజ్జాగుణ, ప్రామర్యంబును నామనష్టము లగున్ బత్మాంకితంబుల్ దృఢ,భ్రూచాపచ్యుతముల్ శ్రవఃపథగతంబుల్ తన్విదృగ్బాణముల్, క్రాఁచ న్జాగినయంతలో నురభిమల్లా...మల్లభూ. శృం. ౮౪.

క్రాఁచిపుచ్చు=క్రాఁచు, నశింపఁజేయు.

గీ. సప్తగోదావరమునీట జలకమార్చి, పుష్పగంధాక్షతంబులఁ బూజసేసి, కలిభవం బైనకలుషంబుఁ గ్రాఁచిపుచ్చి, మర్త్యుఁ డొందును వేగం బమర్త్యపదవి. భీమ. ౩. ౧౧౫.

క్రాకచికుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) అంపపుఁగోఁతగాఁడు.

క్రాథకుఁడు. సం. విణ. (అ. థికా. అ.) హింసించువాఁడు.

క్రాథము. సం. వి. అ. పుం. హింస, వధము.

క్రాయకుఁడు. సం. విణ. (అ. యి. కా. అ.) క్రేత, కొనువాఁడు.

క్రాయు. అ. క్రి. కాండ్రించు.

సీ. ధవళలాంగూలపల్లవచాలనంబులు గా ముదీ
చ్ఛాయలఁ గ్రాసి యూమియు. కాశీ. ౪. ౨౬౯.

సీ. ధర్మరాజు లటన్న దబ్బరలే తిట్టుఁ గంబము
య్యా యటన్నఁ గ్రాసి యూమియు. శుక. ౩. ౪౯.

స. క్రి. ౧. కక్కు.

ఉ. మ్రింగియుఁ గ్రాయు నచ్చెలువ మెల్త విధుం
గనుగందకుండఁగన్. నైష. ౬. ౧౭౩.

క. కొలఁది యెఱుంగక తిని కో, కిలకామిని వెడ
లఁ గ్రాసెఁ గిసలయఖండం, బులు... వరాహ. ౩. ౬౬.

౨. ఊమియు.

ఉ... నెత్తురు చవిచూచుఁ గండలు తుఘూయ
ని క్రాయు... పిశాచవిభుండు ... ఉ. హరి. ౨. ౧౨౪. అచలా. ౨. ౬౧.

క్రార=క్రారవడి. వి. (క్రమ్యు+ర-శ. ర.) జడ్డయై ఒకయక్షరముతోఁ గలియురేఫము.

గీ. కొమ్ముక్రారలు మఱి ద్వివర్ణమ్ములగుట, వాని
యెడమవి గురువులు వట్రుసుడులు, ప్రాణము
లు గాన వాని డాపలను గల్గు, నక్కారము లెల్ల
లఘువులు నిక్కముగను. అప్ప. ౪. ౪౯.

గీ... క్రార, గిలక యన రేఫ మెసఁగును... ఆం.
భా. ౨. ౧౬౭.

క్రారవడి=క్రార. వి. (క్రార + వడి-స్వార్థమున) జడ్డయై ఒకయక్షరముతోఁ గలియురేఫము. (శ. ర, బ్రౌ.)

క్రాలు. అ. క్రి. ౧. చలించు, కదలు.

ఉ. అలియుఁబోలె నివ్వడు [illegible]
జరించుని, న్నోలలితాంగి కా దనుచు నున్నది
మందసమీరణంబులం, గ్రాలు ప్రవాళమంజరు
లు క్రమ్మకరంబులవిభ్రంబు గా, బాలరసాల
పుష్పరసపాయివనప్రియకంఠహుంకృతిన్.
నైష. ౨. ౪౬.

వ... ఈరాజానీరాజనకరణంబులకు రం డనుచు
నమరకాంతలఁ బిలుచు నోజం గ్రాలునూతన
కేతనంబులును... భా. రా. అయో. ౧౦.

౨. సంచరించు, తిరుగు.

క. నేలకు నల్లెఁడు పాడువునఁ, గ్రాలుచు మును
మెఱయు గురునిరథచక్రము ల, క్కాలంబున
సమరజయ, శ్రీలోపము దెలియ నంటసిలఁ
బడియె నృపా. భార. ద్రో. ౫. ౩౧౭.

గీ. అలజాలంబు నీరిపై నాముజాడ, గాలిపడగ
యాకసమునఁ గ్రాలుత్రోవ, నిదురలోపలఁ
గలఁ దోఁచునీడ పిదపఁ, గానవచ్చునె యప్పు
డ కన్నఁగాక. ఉ. హరి. ౫. ౧౧౦.

౩. ప్రవర్తిల్లు; వర్తిల్లు.

చ. గుణ మిది దోష మిట్టి దని కొంత యెఱింగినఁ
గాక యిట్లు ని, ర్గుణతయు వట్టి క్రాలుతమ
కుం దగువారలు సెప్పు సౌమ్యభా, షణము నిర
ర్థకంబు... నిర్వ. ౮. ౮.

క. కైలాసనగమునందును, గ్రాలెడు ప్రావృట్పయో
ధరము చందమునన్, లాలితకటిభాగంబున, నీ
లాంబర మమరు రాముని బొడగాంచెన్. వి.
పు. ౭. ౩౩౯.

సీ. మడుఁగులోపలఁ జొచ్చి కడుపార నుదకం
బు గ్రోలంగ దిగ నందుఁ గ్రాలు మొసలి, పా
దముల్ కబళించి పట్టిన ... మొ. రా. యు.
౨. ౭౪.

౪. చెదరు.

ఉ. కాలము నాఁటిమృత్యువుముఖంబునఁ బోలె
ను విస్ఫులింగముల్, గ్రాలఁగ దేవసంఘము
[illegible] నొంద... భాగ. ౮. ౪౨౫.

http://telugutthesis.com

౫. క్రమ్ము.

గీ. గళితశృంఖల లయ్యు వశాలనిద్ర, గనుఁగవలఁ
గ్రాలఁ దమయంతిఁ గదల వయ్యె, దారుణా
ధోరణ ప్రయత్న మునఁ గాని, నముచిమథనుని
వీట శుండాలఘటలు. పారి. ౪. ౬౭.

౬. అతిశయించు; విజృంభించు.

గీ. దేవలోకజిగీష చేఁ ద్రిపురహంతు, కామకా
మాంతకోద్భటాకారు లగుచు, లంక విడిచి మ
నోవీథి శంక విడిచి, యసురు లుత్సాహములు
గ్రాల నరుగువేళ. ఉ. రా. ౨. ౩౦.

క...అతఁడు బలువిలు గొని, క్రాలుచు నాభీమ
ముఖ్యరథికుల నొంచెన్. భార. ద్రో. ౪.
౨౯.

౭. సంచలించు, క్షోభపడు.

ద్వి. ఏలె వధూమణి యెన్నిచందములఁ, గ్రాలు
చున్నాఁడఁ గటకటా యనవు. రం. రా.
అర. ౧౮౭ పా. ౧౩ పం.

౮. ఒప్పు.

శా. ప్రాలేయాంశుమరీచినిర్మలతనూభాగంబుఁ
గృష్ణాజిన, వ్యాలోలామలయజ్ఞసూత్రములు
నంసాసక్తవీణాలతా, లాలిత్యంబు లలాటి
కారుచులఁ గ్రాల న్నారదుం డిచ్చలం, గై
లాసంబుననుండి వచ్చె...ఉ. హరి. ౩. ౯.

సీ...క్రాలెను వలలెఁ దులంగలించె ... అనంగ
నొప్పె నస్మాటగాఁ జెప్పఁబడును. ఆం. భా.
౩. ౮౩.

జ: క్రాలుఁగన్ను, క్రాలుకొను, క్రాల్గంటి.

క్రాలుఁగ(ల్గ)న్ను. వి. ఔ. ౧. చంచలేక్షణము, లోలనేత్రము.

శా...లోలోపల వేడుకల్ నిగుడ సిగ్గుల్ దేలు
నొయ్యారపుం, గ్రాలుంగన్నులఁ గ్రొమ్మెఱుం
గులు దొలంకన్ మందయానంబుతో, నాలీ
లానిలయంబు చేరుదురొకో నాళీకపత్త్రేక్ష
ణల్. వరాహ. ౪. ౮.

సీ. ఇందీవరంబుల నీను క్రాల్గన్నులశరదిందుముఖు
లు చామరము లిడఁగ. మనుచ. ౧. ౧౨.

౨. రోగవిశేషయుక్తమైన నేత్రము.

ద్వి...ప్రంగుడుకన్ను, క్రాలుఁగన్నును నీరు గా
ఱెడికన్ను. పండితా. మహిమ. ౨౭౩ పా.

క్రాలుకొను. అ. క్రి. (క్రాలు + కొను - స్వార్థమున) =క్రాలు.

(ప్రకాశించు)

వ...కరంగుకురంగధరకాంతికందళంబులజలజలని
తెలినీటిజాలునం గ్రాలుకొనుచు నచ్చవెన్నెల
విచ్చలవిడిఁ జెచ్చుపెరిఁగి...వసు. ౪. ౨౩.

క్రాల్గంటి. వి. (రూ. క్రాలుఁగంటి - క్రాలు + కన్ను) తరళాక్షి, చంచలాక్షి; స్త్రీ.

క...కోర్కుల్, బిట్టొదవెఁ బిఱుఁదులుం జను,
కట్టులుఁ గడు బలిసె నపుడు క్రాల్గంటుల
కున్. అచ్చ. రా. బాల. ౭౬.

ఆ...వలపుఁ, గాఁక బలిత మయ్యెఁ గ్రాల్గంటి
కి...నీలా. ౩. ౩౬.

క్రి

క్రి = క్రీ. విణ. క్రిందిది. (చూ. క్రిందు. విణ)
ఉదా: క్రిందల, క్రియ్యాట.

క్రించే = కించే. విణ. ౧. అల్పుఁడు, నీచుఁడు; అల్పము, నీచము.

ఉ. వంచన రాముదేవిఁ గొనివచ్చినయట్టులు గా
దు రోరి న, క్తంచర నన్ను నాహవముఖంబు
న డాయుట లన్న నయ్యరే, క్రించ సహోద
రుం గరము గీడ్పడి మానవు చేతఁ బొంది యే,
యించుట గాదు లే...భా. రా. యు. ౪౮౪.

క. క్రించా మూఢుని నినుఁద, క్కించుట యన నెం
త సింధుకీలాలమునన్, వంచింపఁబడదె ము
న్నొక, వంచక మభిజాతక మతవల్లభు చేతన్.
[illegible] ౪. ౫౧.

గీ. పాడిమానిసు లండ్రు నిస్పాలు నొకనిఁ, బోడివిరిస్సిరో యెక్కుడ్రు ప్రోడ లిదియు, మగఁటిమిరొ క్రించువని కిట్లు దగినయవ్వ, దుల్లములు వారలకు సెట్టు లుండెనొక్కొ. భార. స్త్రీ. ౨. ౭౬.

౨. దుష్టుఁడు.

ఉ. వారలు వాలిపంపునన వచ్చినవా రనుశంక నామదిన్, వారక నాటి యున్నయది వాలియు నాయెడఁ గ్రించు రాజు లే, పార ననేక మార్గముల నప్రియులం దగఁ జూతురు ... భా. రా. కిష్కిం. ౧౧.

ఉ. కాన లెఱుంగ పీవు బలుగాములఁ బాములఁ గ్రించు చెంచులున్, దానవమాయలుం గలఘంబులు... భా. రా. అయో. ౪౩.

జ: క్రించుఁడు, క్రించుఁదనము.

క్రించేఁడు=క్రించే, కించే. విణ. (√క్రించే) నీచుఁడు, అల్పుఁడు.

మ ... నిన్నుఁ గఠినస్వాంతంబుతోఁ గాననంబునఁ ద్రోయించినతప్పు చాలక జగంబుల్ చూచి శోకింపఁ గ్రించునిచందంబున రచ్చఁ బెట్టితి నటంచున్ డాఁగి పో నేల...నీనగు మొగంబుం జూపవే జానకీ. ఉ.రా.౭.౯౬.

క్రించేఁదనము. వి. (క్రించు+తనము.) అల్పత్వము, నైచ్యము.

క...కమనీయగుణ, స్తోమ నిజభామ నొల్లక, ధామమున నటించెఁ గ్రించుఁదనమున జడుఁడై. భాగ. ౬. ౧౦౬.

ఉ...నీ, ప్రేమకు వచ్చుదానులకుఁ గ్రించుఁదనంబున నెగ్గు చేసితిన్. భాగ. ౯. ౧౧౬.

క్రిందంటు=అడుగంటు. (క్రిందు + అంటు) (నశించు.)

ఉ. మంటకుఁ జేరి కామిడుతమాడ్కి నశింపక మత్కుమారి మే, నంటియు నింటి కేఁగి చదలంటినదుర్మతి సేవతోఁ గ్రిందంటఁగ వం

టివాన గురియుం గల దేడుదినంబులు ... ఉ. రా. ౭. ౩౩౭.

క్రిందల. వి. (క్రిందు+తల) క్రిందగుతల.

సీ. మోముఁదమ్మికిఁ దేఁటిమొత్తమై పొగ పర్వ వ్రేలుఁ గ్రిందల గాఁగ వృక్షశాఖ. పాండు. ౨. ౨౯. (క్రిందలగాఁగ=తలక్రిందుగా, అధోముఖముగా.)

క్రిందు. వి. దే. ౧. అధోభాగము, దిగువ.

గీ. నాభికందంబు క్రిందట నలినగంధి, కుండలీశక్తి దేవత యుండు నెలవు. కాశీ. ౨. ౧౨౫, ౧౨౭.

క. ఊఁడుకొనఁబడుమధూళిక, యోడికలకుఁ గ్రిందఁ గ్రమ్మియుండెడు తేంట్లన్, నీడలు తిరిగియుఁ దిరుగని, జాడఁ దరుల్వ్రాలిచె నవ్వసంతపువేళన్. ఆము. ౫. ౧౩౭.

దండకము. చాగంపుబల్రక్కసుం గ్రిందికిం ద్రొక్కవా. నీలా. ౨. ౪౧. (క్రిందికిన్:-పాతాళలోకమునకు అని భావము.)

౨. పూర్వకాలము.

(నరకంబులను) వ. అతనితోడఁ గ్రిందటఁ బదితరంబులవారును ముందటఁ బదితరంబులవారును బొందుదురు. భాగ. ౧౦ ఉ. ౪౯౧.

౩-అధస్థితి-వశము.

సీ. తాను రుక్మిణి యయ్యుఁ దగ దన దాత్మ నాయకుఁ డొకనను క్రింద వారులఁ బట్ట. వసు. ౧. ౬౫.

ఉదా: అతని క్రిందఁ బని చేయుట కష్టము.

విణ. (వృత్తియందు వికల్పముగా 'ందు' లోపించును. అట్టియెడల కొన్నిపట్లను గాగమును, కొన్నిపట్ల మీఁదివర్ణమునకు ద్విత్వమును, కొన్నిపట్ల లుప్తశేషమునకు దీర్ఘమును వచ్చును.)

ఉదా: క్రిందల, క్రీఁగడుపు, క్రియ్యాట, క్రీనీడ.

౧. అధోభాగమం దున్నది.

సీ. క్రిందటి వ్రయ్య భువియు మీఁది, వ్రయ్య

దివియును...హరి.పూ. ౧. ౫౩.

సీ. చరమాంగపీఠికాస్థాపితశేషుండు కితవకచ్ఛప
రాజు క్రిందిమట్టు. హర. ౭. ౮౦.

గీ. చచ్చిపోయినవారికై చాల వగల, దుఃఖపడు
దురు మఱునాఁడు తొడరి చనరొ, తాము
బ్రదుకుట లేది తథ్యంబు తడవ, వనిత క్రిం
దాకుమీఁదాకువాసి గాదె. కుచేల. ౧. ౯౦.

౨. తక్కువ.

సీ. శ్రీకాంత దానయ్యఁ బ్రియు నిరోధింపదు
క్రిందై.విరోధికిఁ గేలు సాఁప. వను. ౧.
౭౫.

సీ.అజసమాగమనవిఖ్యాతి వచింపవే యంచలనడక
క్రిం దౌను గాని, చక్రీశ్వరకథాప్రసక్తిఁ గ
ణింపవే మలయమారుతధాటి నిలుచుఁ గాని.
ఇందు. ౩. ౨౮.

౩. కడచినది.

ఉదా: క్రిందటియేఁడు, క్రిందటినెల.

(వ్యవ) మంచి చెడ్డక్రిందఁ బరిణమించినది. (చెడ్డ క్రింద=చెడ్డగా)

జ: క్రిందంటు, క్రిందల, క్రిఁదుపడు, క్రిందుపఱుచు, క్రిందుసేయు, క్రిగ్గాలి, క్రియ్యాట, క్రీఁగడుపు, క్రీఁదొడ, క్రీఁబడు, క్రీగాడ్పు, క్రీగోరు, క్రీనీడ, క్రీనీరునేల, క్రీవాడ.

క్రిందుప(వ)డు. అ. క్రి. (√ క్రిందు) ౧. తక్కువయగు, తగ్గు.

సీ. బ్రతుకుభాగ్యము క్రిందుపడఁగఁ బాఁపన
యిండ్లకరిగి యాఁకటికిఁ గూడడిగె ననుచు.
శుక. ౨. ౫౮౬.

ఆ. వెల్లివిరిసెఁ బెంటివిద్యలు మగవిద్య, లడుగువ
ట్టెఁ గ్రిందువడిరి బుధులు, హీనజాతిపురుషు
లెచ్చిరి...వేం. పంచ. ౨. ౧౩౨.

ఉ. అంతట లజ్జ క్రిందుపడ నత్యధికంబుగ మించి
మానసా, భ్యంతరపూర్ణ [illegible]
నఁ దల్లిమాట యొక్కింతయుఁ దాను గైకొన
క...కళా. ౮. ౯౮.

౨. లోఁబడు, లొంగు.

చ. పగవాఁడైనను వచ్చి క్రిందుపడి తాఁ బ్రా
ర్థించినన్ వానికిం, దగుసంభావన లిచ్చి ప్రు
చ్చుటకాదె పో ధర్మంబు...వి. పు. ౭. ౧౭౦.
మనుచ. ౩. ౫౦.

౩. ఓడు.

సీ. బిరుదంటివమ్మ నీకు బిరుదక్కడిది పాండునృప
కుమారునకుఁ గ్రిందుపడినావు. నిరం. ౩. ౨౯.

సీ. పలుచందములఁ జిందములఁ గ్రిందుపడఁజేసి
నెలతాల్పుబలువేల్పు చెలువు నవ్వి. గీ ... తన
యసం బెల్లకడల, వెలుఁగ...నీలా. ౧. ౮౫.
(ఇట ఔపమ్యద్యోతకము) హర. ౪. ౧౬౯.

క్రిందుపఱు(ఱ)చు. స. క్రి. (√ క్రిందుపడు) క్రిందుపడఁజేయు.

౧. అధస్థితముగాఁ జేయు.

మ...లం,ఘనచాతుర్యము నింగి క్రిందుపఱుపం
గా వానరానీకముం, గినుకం బొంగుచు ...
భా.రా.యు. ౧౮౨౬.

౨. భంగపఱుచు, అవమానపఱుచు.

సీ. అఘదైత్యుఁ బొరిగొని నడరి వత్సకుఁ ద్రుంచె
గిరి యెత్తి దేవేంద్రుఁ గ్రిందుపఱిచె. భాగ.
౧౦ పూ. ౧౩౨౯.

౩. ఓడించు.

సీ. బ్రష్టమధ్యస్థుఁడై పరికింపఁ గుండలీశ్వరుఁ
గ్రిందుపఱిచినశాబ్దికుండు. వరాహ. ౯. ౮౩.

సీ. విమలధైర్యంబున హిమమహీధరమేరుమందరా
ద్రుల నైనఁ గ్రిందుపఱుచు. వి. పు. ౫. ౭౫.
(ఇట ఔపమ్యద్యోతకము)

క్రిందుసే(చే)యు. స. క్రి. (క్రిందు + చేయు) క్రిందుగాఁజేయు.

(అధోముఖముగఁ జేయు)

గీ. నియతిచేతఁ గదర్థితుం డయినధైర్య,ధరునిధైర్యగుణంబు మాన్పంగఁ దరమె, క్రిందుసేయంగఁబడినట్టికృష్ణపథుని, కీల లెంతైన మీఁదుగాఁ గెరలుఁ గాదె. భర్తృ. ౧. ౬౬.

(తక్కువపఱచు)

చ. అనుడు నగస్త్యుఁ డిట్లనియె హైమవతీసుతుతోడఁ దోడిస,న్మును లలరంగ నోయనఘమూర్తి సమస్తముఁ గ్రిందుచేసి మిం,చినబలువేల్పుఁ దీర్థమును క్షేత్రము నొక్కెడఁ గూడియుండె నే,ని నిరుపమాద్భుతిం దెలిపి నీవు మముం గరుణింపఁగాఁ దగున్. పాండు. ౧. ౧౫౨.

క్రిక్క. వి. వంది, బట్టు.

గీ...బట్లు, క్రిక్క లనఁ బాఠకాఖ్యలు గేరుచుండు. ఆం. భా. ౨. ౧౮౭.

మ...అభ్రవిభ్రమము నేలా సర్వలోకాశ్రయ, క్షమతం బేర్చుచపుష్యపిశ్వవిభుశశ్వద్దానధారాజలా, ఘనుతో సాటికిఁ బాటిసేసెదవు క్రిక్కా చక్కఁ దర్కింపుమా. కావ్యా. ౬. ౭౩.

సీ. పసిఁడిజీరాపట్టెపనికీలుటందియ లడుగుఁదమ్ములఁ గ్రిక్కలట్ల తనర. మల్లుపు. ౪. ౫౬. వేంక. ౩౦.

క్రిక్కటిల్లు(లు). అ. క్రి. కంపించు.

శా. శ్రోణీచక్రము గ్రిక్కటిల్లఁగ దిశల్ ఘూర్ణిల్ల దట్టించుచున్, జానూరుం దతిభీషణస్ఫురణతో శార్ఙ్గిన్ వెసం దాఁకి ... పద్మ. ౯. ౩౨౧.

క్రిక్కిఱి. విణ. (ఇది వృత్తియందే కనఁబడుచున్నది- √ క్రిక్కిఱియు.) మిక్కిలి యిఱుకైనది, కొంచెమైన ఎడము లేక యుండునది.

ఉ. క్రిక్కిఱిచన్నుదోయియిరుగ్రేవలకాంతియుఁ బంచబాణుఁ గ్రొ,వ్వెక్కఁగఁజేయ హస్తయుగ మెత్తి ... వైజ. ౬. ౧౯౪.

క్రిక్కిఱించు. స. క్రి. (√ క్రిక్కిఱియు-చూ. ఇఱించు) క్రిక్కిఱియఁజేయు.

(ఎడము లేకుండఁ జేయు)

క. పలుకు పెడఁ బార్థసేనా,కలకలములు నిజపుగోపకంఠసరణిది,క్కులఁ గ్రిక్కిఱింప ... జై. భా. ౮. ౧౨౬. (శ. ర. పా.-'నిండించు' అని భావము)

వ. ...నడిపెక్కఁ గ్రిక్కిఱించుచు నొక్కయెడం గాలువొడిచి ముక్కున నక్కంఠహారతరళంబు నొక్కుచు ... పాండు. ౪. ౨౩౬. ('ముడుఁచు' అని భావము)

క్రిక్కిఱియు. అ. క్రి. (క్రిక్కు+ఇఱియు. శ.ర.-ఇది ఉభయయతులలోనిది. మా.కావ్యా.౬.౭౯)

౧. ఎడము లేకయుండు, నిండు.

ఉ. దిక్కులు నాకసంబు జగతీతలభాగము నెల్లచోటులుం, గ్రిక్కిఱియంగఁ గ్రందుకొని కీశబలంబులు వెన్క ముందటం, బెక్కువిధంబులన్ నడువ భీకరభంగులఁ గ్రొవ్వు లారఁగా, నక్కజ మంద వచ్చి ప్లవగాధిపుపట్టనమెల్ల ముంచినన్. భా. రా. కిష్కిం. ౫౧౩.

క. క్రిక్కిఱిసినశరములలో ... కు. సం. ౧౧. ౬౪౩.

చ. తఱిమి సుశర్మఁ గిట్టి యతిదారుణభంగి రణంబు సేయ వాఁ, డుఱక నిశాతసాయకము లొక్కమొగిం బది మేనియందుఁ గ్రిక్కిఱియఁగఁ జేసి నాలుగిట నేసెఁ దురంగములన్... భార. విరా. ౩. ౨౧౫. కవిజ. ౩. ౧౬. కు.సం. ౮. ౯౭.

౨. చేరు, కూడు.

సీ...కూడ బెరసెఁ గ్రిక్కిఱిసెను బెనఁగ దొ[illegible] గదిసెఁ జేరె నవనంబె ననితోఁ

చు...ఆం. భా. ౩. ౧౧౯.

క్రుక్కు=కెలుకు². వి. త్రవ్వు. (శ. ర)
జ: క్రుక్కటి, క్రుక్కటించు, క్రుక్కటియు, క్రుక్కొను.

క్రుక్కొను=క్రుక్కటియు. అ. క్రి. (క్రుక్కు+కొను.)

(నిండు)

సీ. తళుకొత్తుమిన్నేటితరఁగలఁ గ్రుమ్ముక్రొన్నురు
వులఁ గురులపై విరులఁ బెనుప, మెఱుఁగులఁ
గ్రుక్కొనుకొఱనెలఁ గేతకిదళములతో వేణి
నెలవు కొలుప. కు.సం. ౩. ౨౬౯.

క. మృదుబలము లుక్కఁ గ్రుక్కొన, విడిసిన...కు. సం. ౮. ౮౭.

క్రుగ్గాలి. వి. (క్రిందు+గాలి) తూర్పుగాలి. (బ్రౌ)

ద్వి. పరఁగిన పెనుగాలిబలుపునఁ జేసి, చిరిఁగిన కే
తకులఛిద్రపువ్వములు, క్రుగ్గాలి దూలఁ దాఁకి
నఁ బొంగి తుదలు, బుగ్గరించినయట్టిమొగ్గపు
వ్వములు...కావని వర్జించి ... బస. పు. ౪.
౧౨౫ పం.

క్రితము. వి. పూర్వము, మునుపు.

ద్వి. క్రితము నీప్రాణపరిత్యాగమునకు, మతి మె
చ్చి యవసరోచిత మిచ్చి నన్ను. బస. పు. ౭.
౯౩౭ పం.

చ. ఇట క్రిత మెన్నితోయముల నిందుముఖీవ ఖ
శేషమద్యముల్, గుటుకునఁ గ్రోల నీకుటిలకుం
తలయొంగిటిమాధ్విఁ గల్గువి, స్ఫుటమధురత్వ
వాసనలు చూడవు గాక దివౌకసుల్ సుధా,
ఘుటికలలోని చెలువు మఱి కోరుదు రే యివి క్రో
లఁ గల్గినన్. ప్రబోధ. ౩. ౫౬.

(వ్యవ) ఈపని నాలుగునెలల క్రితము జరిగినది.
ఇంతకుఁ గ్రితము వానిని నేను చూడ లేదు.

క్రిమి. సం. వి. ఇ. పుం=కృమి.

క్రిమిఘ్న. సం. వి. ఆ. స్త్రీ. [illegible]

క్రిమిఘ్నము. సం. వి. అ. పుం. వాయువిళంగము [illegible].

క్రిమిఘ్ని. సం. వి. ఈ. స్త్రీ. సోమరాజి, కాయగచ్చ [illegible].

క్రిమిజ. సం. వి. ఆ. స్త్రీ. లాక్ష, లక్క.

క్రిమిజము. సం. వి. అ. న. అగురువు, అగలు [illegible].

క్రిమిజాతము. సం. వి. అ. న. ౧. లత్తుక. ౨. లక్క.

క్రిమిజాపము. సం. వి. అ. పుం. అగురువు, అగలు [illegible].

క్రిమిశత్రువు. సం. వి. ఉ. పుం. బాడిదచెట్టు.

క్రిమిశాత్రవము. సం. వి. అ. పుం. దుర్గంధము గలచంద్ర [illegible]. (వెలితుమ్మ అని కొందఱు)

క్రిమిశైలము. సం. వి. అ. పుం. వల్మీకము, పుట్ట.

క్రియ. సం. వి. ఆ. స్త్రీ ౧. ధాత్వర్థము. ౨. చేయుట. ౩. చేష్ట, వ్యాపారము, పని. ౪. శిక్ష, విద్యాభ్యాసము. ౫. నిష్కృతి, ప్రాయశ్చిత్తము. ౬. పూజ. ౭. చికిత్స. ౮. వ్యవహారసాధనము అగుసాక్షిలిఖితపత్త్రాది. ౯. ఉపాయము. ౧౦. సాధనము, ఉపకరణము. ౧౧. ఆరంభము. ౧౨. విధము. (ఈయర్థము తెనుఁగుననే కలదు.)

సీ. అలికిడి మేల్కనునతని దృష్టద్యుమ్నుఁ బట్టిన
క్రియఁ దలపట్టి యీడ్చి. భార. సౌ. ౧. ౧౬౮.

క్రియగొను. మి. అ. క్రి. ౧. కలుగు, ఒనగూడు.

క. ఉడుగక మే మహితముఁ బలి, కెడువారము
నీవు హితవు క్రియగొనఁ గాఁ బలె, క్కుడువాఁ
డవు...భార. ఆది. ౮. ౪౦.

౨. పూను.

ద్వి. ఒకర ముందర శిరం బుంచ మోఁకాలి, కిని
నేస వెట్టంగఁ గ్రియగొనినట్లు. పండితా. దీ
క్షా. ౬౯ పా.

క్రియము. సం. వి. అ. పుం. (జ్యోతి) మేషరాశి.

క్రియాకారుఁడు. సం. విశే. (అ. ఈ. అ) పని చేయువాఁడు. వి. అ. పుం. క్రొత్తశిష్యుఁడు. (త్రి.ని.)

క్రియాకారము. సం. వి. అ. పుం. ప్రతిజ్ఞ.

క్రియాద్వేషి. సం. విశే. (న్. ణీ. న్) వ్యవహారమందు సాక్షిలిఖితపత్త్రాదులకు వ్యతిరేకముగాఁ జెప్పు ప్రతివాది.

శ్లో. అన్యవాదీ క్రియాద్వేషీ నోపస్థాతా నిరుత్తరః, ఆహూతప్రపలాయీ చ హీనః పంచవిధః స్మృతః. (వాచ.)

క్రియాపవర్గము. సం. వి. అ. పుం. కార్యసమాప్తి, పూనినకార్యముయొక్క ముగియుట. సం. కిరా. ౧. ౧౪.

క్రియాపాదము. సం. వి. అ. పుం. వ్యవహారాంగములు నాల్గింటిలో మూఁడవది.

క్రియాభ్యుపగమము. సం. వి. అ. పుం. సేద్యము మున్నగువానియందు భూస్వామియు రయితు మున్నగువారును చేసికొనెడిఒడంబడిక.

క్రియావంతుఁడు. సం. విశే. (త్.వతీ.త్) పనియందు పూనిక గలవాఁడు, క్రియాసక్తుఁడు.

క్రియావసన్నుఁడు. సం. విశే. (అ. ఆ. అ) సాక్ష్యములు మొదలగువానిమూలమున వ్యాజ్యమునందు ఓడినవాఁడు.

క్రియావిశేషణము. సం. వి. అ. న. క్రియతో అన్వయించువిశేషణము.

క్రియాసమభిహారము. సం. వి. అ. పుం. ౧. పని మరలమరల చేయుట. ౨. పని అధికముగా చేయుట. ౩. పనిని మరల మరల అధికముగా చేయుట. శిశు. ౨. ౪౩.

క్రియ్యు=క్రయ్యు. అ. క్రి. కృశించు.

క. క్రొక్కారు మొలుఁగు మేనులుఁ, గ్రిక్కిరిసిన చన్నుఁగవలుఁ గ్రిస్సినవడుముల్. భాగ. ౮. ౨౬౫.

సీ. ఒడిసి భక్షించిన నున్నమీనము లెల్ల భిన్నంబులై వగఁ గ్రిస్సియున్న. భాగ. ౧౦ పూ. ౭౦౭.

క్రియ్యాట. వి. (క్రిందు+ఊట) క్రిందియూట.

గీ. ఏకమై కాలువలు గట్టి యేకహేలఁ, బఱవ నందలి క్రియ్యాటపసిమి తేటఁ, బండు నవ్వీట ముక్కారుఁ బసిఁడిగాఱు,సరసధాన్యంబు మంచిరాజనపుఁ జేల. పాండు. ౧. ౧౧౮.

క్రీ

క్రీ. విశే. క్రిందిది. (చూ. క్రిందు. విశే.)

క్రీఁగడుపు. వి. (క్రిందు+కడుపు) వస్తి, పొత్తికడుపు.

సీ...పొత్తి,కడుపు క్రీఁగడుపు నాఁగను వస్తి చన్నొందు...ఆం. భా. ౨. ౧౩౬.

క్రీఁదొడ. వి. (క్రిందు+తొడ) క్రిందితొడ, తొడఅడుగుభాగము.

గీ. కర్ణునుత్సంగమున మస్తకంబుఁ జేర్చి, గురుఁడు నిద్రింప వికృతాతిఘోరరూప, మళక మనియెడునొకకీట మద్దినేంద్ర,తనయు క్రీఁదొడఁ దొలిచె సత్వరముగాఁగ. భార. శాం. ౧. ౨౧.

క్రీఁబడు. అ. క్రి. (క్రిందు + పడు) తక్కువయగు.

సీ. సురకరి యీయద్రిఁ జరియించునేనుంగుఁగొదములఁ గ్రీఁబడ్డకొదమయొక్క. మార్క. ౧. ౯౭. (కృతపడు-శ.ర.పా)

క్రీగాడ్పు. వి. (క్రిందు+గాడ్పు)-క్రిందిగాలి-అపానము.

గీ. మానసాంబుజకర్ణికామధ్యమునను, గొన్నిదిన

http://telugutthesis.com

ములు శశిమాళిఁ గుదురుకొల్పి, మీఁది గాడ్పుఁ గ్రిగాడ్పుతో మేళవించి, భానుశశిమార్గములు గట్టువఱపి తగను. పి. శకుం. ౨. ౧౧౩.

క్రీఁగోరు. వి. ఔ. (క్రిందు + గోరు)-క్రిందనున్నగోరు-కాలిగోరు.

శా. చేటం బేటముగా నిభంబు కరిణిం బ్రేమంబుతోఁ జేరి...క్రీఁగోటస్త్రే యొరయున్ ... కు. సం. ౧. ౧౦౦.

క్రీడ. సం. వి. ఆ. స్త్రీ. ౧. బంతులు మున్నగువానితో ఆడుఆట. ౨. ప్రియులు మున్నగువారు చేయుపరిహాసము. ౩. అవజ్ఞ, అనాదరము. (మే. ని) ౪. విహారము.

క్రీడత్. సం. శత్రు. క్రీడించుచున్న.

క్రీడనకము. సం. వి. అ. న. క్రీడాసాధనము. (ఆటబొమ్మ, మొ.)

క్రీడనము. సం. వి. అ. న. ౧. ఆట. ౨. ఆటబొమ్మ.

క్రీడనీయకము. సం= క్రీడనకము.

క్రీడము. సం. వి. అ. పుం. పరిహాసము. (కల్ప.)

క్రీడాగృహము. సం. వి. అ. న. కేళీగృహము. ఇట్లే క్రీడామందిరము, మొ.

క్రీడానారి. సం. వి. ఈ. స్త్రీ. వేశ్య, ఆటవెలఁది.

క్రీడారత్నము. సం. వి. అ. న. ౧-ఆటలలో శ్రేష్ఠమైనది-రతి, సంభోగము. ౨. క్రీడార్థమైనరత్నము.

క్రీడావనము. సం. వి. అ. న. ఉద్యానము, ఆటతోఁట.

ఇట్లే క్రీడాకాననము, మొ.

క్రీడి. వి. (సం. కిరీటీ. ప్రా. కిరీడి) అర్జునుఁడు.

సీ...వేగంటికొమరుఁడు వెన్నునంటు, వెన్నుమచ్చదునీఁడు వివ్వచ్చు కవ్వడి గెలుపుపేరుగలాఁడు క్రీడి యనఁగ, వ[illegible]

...పాం. ని. దేవ. ౧౮. భార. విరా. ౪. ౧౫.

క్రీడించు. సం. అ. క్రి. ౧. విహరించు.

సీ. ఏకాంతమునఁ దనయిచ్చఁ గ్రీడింప దర్పకుఁ బాసి వచ్చినరతి యనంగ. మార్క. ౨. ౨౯౪.

౨. రమించు.

మ...ఎలమిం గ్రీడింపు నాతో మనోహరకేళీగతి నొందుఁ బోకుము సుహృద్వ్యామోహ ముప్పొంగఁగన్. మార్క. ౪. ౨౪౦.

క్రీడిత. సం. విణ. (ఋ. త్రి. ఋ) క్రీడించువాఁడు, విహరించువాఁడు.

క్రీడితము. సం. వి. అ. న. క్రీడ.

క్రీణత్. సం. శత్రు. కొనుచున్న.

క్రీణానుఁడు. సం. విణ. (అ. ఆ. అ) కొనుచున్నవాఁడు.

క్రీతకుఁడు. సం. వి. అ. పుం. ధన మిచ్చి కొన్న కొడుకు, క్రీతుఁడు.

క్రీతము. సం. విణ. (అ. ఆ. అ.) వెల యిచ్చి కొనఁబడినది, విలువఁబడినది.

క్రీతి. సం. వి. ఇ. స్త్రీ. కొనుట.

క్రీతుఁడు. సం. వి. అ. పుం. తల్లిదండ్రులనుండి కొనఁబడినపుత్త్రుఁడు. (వీఁడు పన్నిద్దఱుపుత్త్రులలో నొకఁడు.)

క్రీనీడ. వి. (క్రిందు+నీడ) క్రిందినీడ.

గీ. లతలక్రీనీడఁ దిలతండులితము లగుచుఁ, గాంతయీనిండుకేళీనికరము లమరు. నైష. ౮. ౧౭౪.

క్రీనీరునేల. వి. (క్రిందు+నీరు+నేల) అనూపము, జలప్రాయదేశము.

గీ. నీరుముం పవఁ గ్రీనీరునేల యనఁగ, ఖ్యాతి గాంచు ననూపంబు మాతృభూత. అం. భా.

క్రియమాణము. సం. విణ. (అ. ఆ. అ) కొనఁబడుచున్నది.

క్రివాడ. వి. (క్రిందు + వాడ.) పాటిపాలము. (శ. ర)

క్రు

క్రుంకించు. స. క్రి. (√క్రుంకు) క్రుంకఁజేయు. (అస్తమింపఁజేయు)

గీ. అనుచుఁ గ్రుంకింప రానిప్రొద్దరసి యరసి. భార. విరా. ౨. ౩౧౪.

క్రుంకు. అ. క్రి. ౧. మునుఁగు; స్నానముచేయు.

చ. ఇటు తగునే సుయోధన...ఏమిటికిఁ గ్రుంకితి నీళ్లను జావు దప్పునే. భార. శల్య. ౨. ౫౪.

గీ. కణఁకఁ గాంతేయమున వృద్ధగంగఁ గ్రుంకి. కాశీ. ౩. ౧౬.

౨. అస్తమించు.

సీ...కూఁకె నాఁ గనుపట్టుఁ గ్రుంకె ననుట. ఆం. భా. ౩. ౯౭.

క. మాయురవి యేల క్రుంకఁడో, కో యను నిట్టేల తడసెనో యను...భార. విరా. ౨. ౩౧౨.

గీ...ప్రొద్దు గ్రుంకెడుదాఁకఁ బోరు జరుపు, చున్న విజయహాని జనింప కున్నె...రాఘవ. ౪. ౧౭౪.

౩. చచ్చు, మృతి నొందు.

శా. శంకాకీర్ణమనస్కు-దానవరిపుల్ చక్రాయుధుం డింతతోఁ, గ్రుంకెం బో యని భీతు లైరి యచటన్...ఉ. హరి. ౬. ౧౮౦.

వ. దనుజులు మనుజులం జుట్టుముట్టి బలిమి నలమి యలిగి యఱుఁగులతోడం గూడ మ్రింగినఁ గ్రుంకక. రాజ. చ. ౨. ౭౪.

సీ. క్రుంకె సేఁగను బోయె డింకవేసెను మ్రగ్గ ననఁ జచ్చె ననుమాట కాఖ్య లయ్యె. ఆం. భా. ౩. ౮౭.

౪. గ్రుచ్చుకొను.

ఉ. కోలలసంధి సెంపములు గ్రుంకిన సంతదిన క్రమంబునన్, మీఱినవొవ్వి భుక్తిఁ గొన సేరక యాననగహ్వరంబునన్, గాఱెడులాలతోడఁ బులి గ్రచ్చఱి లోఁబడి యుండ మ్రానిపైఁ, గూఱినవంత నొక్క-ద్రుమకుట్టవిహంగము దానికిట్లనున్. కేయూర. ౩. ౧౧౫.

౫. అడుగునకుఁబోవు.

మ...రవిదీప్తిం గ్రుంకి పాతాళగహ్వరముం దూఱినవాని...ఆము. ౨. ౬౬.

వి. అస్తమయము.

సీ. తమియును మత్సరము డెందమున నంతంతకుఁ బొడమి కానఁడు ప్రొద్దుపొడుపుఁ గ్రుంకు. పి. శకుం. ౪. ౧౬౪.

క్రుంకిడు, క్రుంకులిడు=స్నానముచేయు.

శా. ఏయేతీర్థములందుఁ గ్రుంకిడితిరి...మనుచ. ౧. ౬౮.

సీ. తెల్లవాఱె నటంచుఁ దివిరి యజ్జన్నిగట్టేటి పొంతకుఁ గ్రుంకులిడఁగఁ జన్న. అచ్చ. రా. బాల. ౧౪౬.

క్రుంకువెట్టు, క్రుంకులువెట్టు=౧. క్రుంకిడు, స్నానముచేయు.

ఉ. చొచ్చి చనంగ భోగవతిచొప్పున నొప్పు స్రవంతి యుండఁగా, నచ్చటఁ గ్రుంకువెట్టి వెస నవ్వలి కేఁగి...భోజరా. ౫. ౨౨౨.

సీ. యజ్ఞతటాకంబునందుఁ గ్రుంకులు వెట్టి బ్రహ్మర్షిపితృతృప్తిఁ బ్రస్తరించి. భీమ. ౩. ౧౧౭.

౨. క్రిందికి వంగు.

గీ. ఎట్లు గ్రుంకులువెట్టుచు నేచి పట్టు, నీక యొట పాఱెనేనిఁ బోనీక శరము, పాలువడఁ జేసి తెమ్ము భూపాల యొప్పు, జారుతర మైనయీ మృగచర్మ మైన. భా. రా. అర. ౨. ౩౭.

తప్పఁగ్రుంకు=తప్పించుకొను.

సీ. [illegible] కైలాసయానంబు పేరఁ, గొంత

కాల మస్మెయిఁ దప్పఁ గ్రుంకిపోయి, తీవు లేకున్నఁ జూచె మహావిభూతి, మెఱయ వచ్చి యు నీయూరు సెలువసైతి. హరి. ఉ. ౬. ౨౦౭.

గీ. తప్పఁ గ్రుంకెడువేర వాత్మఁ దలఁచి తలఁచి. దశకు. ౫. ౯౧.

జ: క్రుంకించు, క్రుంకుఁగడలి, క్రుంకుగట్టు, క్రుంకుడు, క్రుంకుడుగట్టు.

క్రుంకుఁగడలి. వి. (క్రుంకు + కడలి) పశ్చిమసముద్రము.

గీ. నీట ముంచినమేలివన్నెయపసిండి, పూఁద య నఁ గ్రుంకుఁగడలిలోఁ బ్రొద్దు వ్రాలె. నీలా. ౩. ౩.

క్రుంకుగట్టు=క్రుంకుడుగట్టు. వి. అస్తపర్వతము, పడమటికొండ.

క. ఈవిధమున నయ్యామవ, తీవైభవ మొప్పమిగుల దృష్టించుచు ని, ద్రావశత శయ్యాకుం జను, వైపడి రేరాజు గ్రుంకుగట్టున కరిగెన్. వైజ. ౧. ౧౧౦.

చ. పెనిమిటి యైనవెన్నుఁ డొగిఁ బ్రేముడి నిచ్చినఁ బుట్టుగ్రుంకుగ, ట్టనుదనరెండుచేతుల నొయారము మీఱఁగ నేలకొమ్మ దాల్చినపవడంపుఁజుట్టలుఁగుఁ జెందమునుంబలెఁ జూడ నొప్పెనం, తను దగఁ దూర్పునన్ వెనుకఁ దమ్ముల విందును జందమామయున్. యయా. ౫. ౩౦.

ఇట్లే క్రుంకుగుబ్బలి, మొ.

సీ. క్రుంకుగుబ్బలి...అచ్చ. రా. అయో. ౧౩.

సీ. క్రుంకుమల...ప్రబంధ. ౧౬౧.

సీ. క్రుంకుమెట్టు...యయా. ౨. ౭౦.

చ...క్రుంకుమెట్ట...పారి. ౨. ౩౨.

సీ...అస్తాద్రి పడమటికొండ, క్రుంకుఁగొండ యన నగు...ఆం. భా. ౨. ౨౮.

క్రుంకుడు. వి. (√ క్రుంకు) (అస్తమయము.) చూ. క్రుంకుడుగట్టు.

క్రుంకుడుగట్టు=క్రుంకుగట్టు. వి. అస్తాద్రి.

సీ. నెలతాల్పుదేవర యలిగినఁ బని గాదు వెండి గుబ్బలి దేక యుండనిండు...వలి రేయుఁ బగలును నడక గానఁగ రాదు పుట్టుగ్రుంకుడుగట్లు వెట్టి రండు. యయా. ౩. ౩౮.

క్రుంగఁబడు=క్రుంగు. అ. క్రి. (క్రుంగన్ + పడు-స్వార్థమున) దిగఁబడు, క్రిందికి పోవు.

ఆ. ధరణి గ్రుంగఁబడఁగఁ ద్వరతోడ దవ్వఁగాఁ, దుంగభంగి నిడుదచెంగ లిడుచు. భా. రా. కిష్కిం. ౮౩౧.

క్రుంగిలు(ల్లు)=క్రుంగు. (√ క్రుంగు) ముడుఁగు, సంకుచితావయ మగు.

ఉ. ఇగ్గడు పన్కుకుం బయికి నీడ్చినఁ బైఁట దొలంగఁజేయఁ గే, లొగ్గడు రెమ్మి పోఁకముడి యూడ్చినఁ గ్రుంగిలి రెండుకొంగులుం, బిగ్గ నడంచుచున్ విడిచిపెట్టదు బాల ననం బనేమి యా, సిగ్గుకు సిగ్గ లే దిటులు సేసినపిమ్మట నుండ వచ్చునే. విజ. వి. ౨. ౩౦.

క్రుంగు. అ. క్రి. ౧. దిగఁబడు.

సీ. ఆకాశవాహినీసైకతంబుల ఖురాంచలటంకములు గ్రుంగ జడనుపడిన. కాశీ. ౩. ౧౨.

౨. అడఁగు.

సీ. క్రుద్ధకుంభోద్భవభ్రూలతాకౌటిల్యవికృతిఁ గ్రుంగనినాఁటివింధ్యశిఖరి. నైష. ౧. ౩౫. దశా. ౧. ౨౬౧.

౩. తగ్గు; నశించు; మరణించు.

ఉ. కోపము పొంగుఁ గ్రుంగు నొకకొన్నిదినంబులు...దశకు. ౫. ౨౩. ఆం. భా. ౩. ౧౮.

సీ. పరమసాధుజనంబుభావంబు లుప్పొంగెఁ గలుషచారిత్రులబలిమి గ్రుంగె. కళా. ౮. ౧౨౩.

శా. కాశీదేవనదీజలంబులను గ్రుంకం గ్రుంకు ప[illegible]. సురా. ౨౦.

సీ. సమయుట యీల్గుట చావు చక్కఁడఁగుట క్రుంగుట త్రుంగుట కూలుట...మిత్తి పెన్నిదుర నా మీఱును మరణము. ఆం. భా. ౨. ౨౨౫.

౪. వంగు, క్రింది కొదుఁగు; పొట్టిదగు.

(మల్లయుద్ధవర్ణనము) సీ...బలువిడి వాఁడు పైపడరిన జరగక యవనిఁ గ్రుంగి, నిలుచు... భార. విరా. ౨. ౧౫.

మ. చరమాశాంతరవీథిఁ గైకొని సరోజాతప్రియుం డేఁగఁగా, సరి నంతంతకుఁ గ్రుంగి క్రుంగి కనకస్తంభంబు చిత్రంబుగా, సరసీపూరసమస్థితం బగుటయున్ సర్వంసహాధీశుఁ డున్, వెరవారం దిగి వచ్చి యప్పురిని దావిశ్రాంతచేతస్కుఁడై. విక్ర. ౨. ౧౧౮.

క్రుంగిపోవు=క్రుంగు.

(నశించు)

గీ. కొండియంబున సఖ్యంబు గ్రుంగిపోవుఁ, గతి నభాషలఁ బడిపోవుఁ గాతరుండు. నా. పంచ. ౧. ౧౪౪.

(హీనసత్త్వుఁ డగు.)

(వా) వాఁడు కష్టములచేత క్రుంగిపోయినాఁడు.

జ: క్రుంగఁబడు, క్రుంగిలు.

క్రుంచ. సం. వి. ఆ. స్త్రీ. ౧. ఆఁడుకొంచ, ఒకవిధమైనఆఁడుకొంగ. ౨. ఆఁడుహంస.

క్రుంచము. సం. వి. చ్. పుం. ౧. క్రొంచము, కొంచ, ఒకవిధమైనకొంగ. ౨. హంస, అంచ.

అ. పుం. ౧. కొంచపిట్ట, ఒకవిధమైన కొంగ. ౨. ఒకవిధమైనవీణె. ౩. క్రొంచపర్వతము, కొంచగుబ్బలి.

క్రుక్కించు. స. క్రి. (√ క్రుక్కు) క్రుక్కఁజేయు.

(అదిమించు, కూరించు)

వ...కేదారపంకంబులోనఁ [illegible] సువర్ణమయంబైనచేరంబుఁ గ్రుక్కించి... పరమ. ౫. ౨౭.

క్రుక్కిదము. విణ. (√ క్రుక్కు) ౧. నిండినది.

ఉ. అక్కజమై మహార్థనివహంబు సదుక్తులు మెచ్చఁ జూచినన్, గ్రుక్కిదమైనసత్కృతి ...కు. సం. ౧. ౩౯.

౨. పూడినది.

ద్వి. గ్రుక్కన భస్మంబు గాఉరంధ్రంబు, గ్రుక్కిదంబై కట్టుకొని కీలుకొనుడు. పండితా. పురా. ౧౩౪ పా.

క్రుక్కు. స. క్రి. (క. కుక్కు) ౧. (పేను మొదలగువానిని) బొటనవ్రేలిగోటితో నొక్కు.

గీ. ఎలయుసీత్కారములతోడ నీళ్లు గ్రుక్కి, యంటుసొంటులు పరికించి యంట్లఁ బొడిచె, గోరుముక్కుల దిగమువ్వి తూరుపెత్తి, నెలులఁ గలిగినపేల నన్నింటెఁ దిగిచె. పాండు. ౩. ౩౦.

సీ. కన్నగాండ్రగుమ నగళ్లు ప్రవేశించి యందు నెంతటివార లడ్డమైనఁ. ఆ. జక్కఁడఁచుచుఁ బేను గ్రుక్కినపాటిగా, నిష్ఠమైన యర్థ మెల్లఁ బడసి. ప్రభా. ౧. ౧౦౯.

(పేను గ్రుక్కినపాటిగా:-కొంచెమైన నితరులకు తెలియకుండ, చప్పుడు లేకుండ)

౨. అడఁచు.

వ...కార్యచ్ఛం గన్నీరు గ్రుక్కుకొని...ఆము. ౬. ౬౬.

సీ. పాడమురసావేశమున వచ్చువగ్గోక్తు లొడవి నాలుకకు రాకుండఁ గ్రుక్కి. మనుచ. ౩. ౯౭. వరస. ౧. ౬౪.

౩. అదుము, కూరు.

ఉదా: పిల్లలకు అన్నము క్రుక్కి క్రుక్కి పెట్టఁగూడదు.

౪. తూర్చు, చొప్పించు.

ఉ. అక్కమలాయతాక్షుఁడు భయంకరబాహు

వు దైత్యుకుక్షిలోఁ, గ్రుక్కినఁ దద్దయుఁ బలిసి రోగముపేక్షలచేత మేరికిన్, వెక్కసమైనచందమున విహ్వలభావముఁ జేసి దేహమున్, వ్రక్కలు వాపి చంపె...వి. పు. ౭. ౩౨౮.

వి. వంచన, మోసము.

సీ...వంచన మెసంగు. గీ. జూడుఁగు క్రుక్కు కికుసు పిక్కు జూఱుఁగు మొఱఁగు, డనఁగ... ఆం. భా. ౨. ౨౯౨.

జ: క్రుక్కించు, క్రుక్కిడము, క్రుక్కుడు.

క్రుక్కుడు. వి. (√క్రుక్కు) ౧. క్రుక్కుట. (శ. ర.) ౨. పీడనము, అదుముట.

సీ...క్రుక్కుడదుము డొత్తు,డ మ్మొత్తు నాఁ బీడనమ్ము విరాజిల్లు...ఆం. భా. ౧. ౧౫౦.

క్రుచ్చే=కూర్చె. స. క్రి. (చూ. వాక్రుచ్చు)

క్రుత్తు. సం. వి. ధ్. స్త్రీ=క్రుధ.

క్రుధ. సం. వి. ఆ. స్త్రీ. కోపము, కినుక.

క్రుద్ధము. సం. విశే. (అ. ఆ. అ) కుపితము, కోపము నొందినది. వి. అ. న. కోపము.

క్రుధ్యత్. సం. శత్రు. కోపపడుచున్న.

క్రుమ్మరించే=కుమ్మరించే. స. క్రి. క్రుమ్మరిలఁ జేయు.

(అధికముగా ప్రసరింపఁజేయు.)

గీ. కమ్మనిపిసాళివలపులు గ్రుమ్మరించు, కమ్మజవ్వాదిఁ దలయంటెఁ గలికి యొకతె. వసు. ౫. ౧౦౯.

(అధికముగా వెలువఱుచు)

సీ. క్రోధపావకుఁ డుండుకుండంబులన నేత్రగోళముల్ మంటలు గ్రుమ్మరింప. ఉ. రా. ౩. ౩౮౫.

(కుండలు లోనగువానినుండి యొక్కసారిగా జలాదులను పడఁజేయు.)

గీ. కడవలను గ్రుమ్మరించినవడువున [illegible] యుమండంగ వఱదల గ్రుంతమిట్టి, లొక్క కొలఁదిగఁ బాఱె నీళ్లక్కజముగ. ద్వా. ౧౦. ౮౮.

జ: క్రుమ్మరిల్లు.

క్రుమ్మరిల్లు(లు)=కుమ్మరిలు. అ. క్రి. (√క్రుమ్మరించే) కుండ లోనగువానినుండి యొక్కసారిగా జలాదులు పడు; పడు.

క. భృంగీసంగీతస్వన, మాంగళ్యసుగంధకుసుమమంజరుల బయల్, పొంగుమరందముసెవమున, శృంగారరసంబు గ్రుమ్మరిలుపాదరింటన్. కవిరా. ౨. ౧౬౧.

వ...చూర్ణంబులైనకర్ణంబులును వ్రక్కలైన ప్రక్కలును మురిసినశస్త్రంబులును విరిసిన జోళ్లును గ్రుమ్మరిల్లినబొమ్మిడికమ్ములును గుంపులుగొనుపడగలును...పద్మ. ౧౦. ౨౯.

క్రుమ్మరు. అ. క్రి. ౧. తిరుగు, సంచరించు.

ఆ. క్రూరవనమృగములు గ్రుమ్మరుచున్నయీ, విజనవిషమశైలవిపినభూమి. భార. ఆది. ౭. ౭౫.

క. ఇమ్మడుపు మీనములతో, నిమ్ములఁ గూడాడి పెరిఁగి యిన్నాళ్లును బ్రేమమ్మున నుండితి నొంటిగఁ, గ్రుమ్మరలే నింక నన్నుఁ గొనిపోవఁగదే. నా. పంచ. ౧. ౨౨౬.

౨. విహరించు.

ఉ. ఈయెలదోఁట నుండఁ దగ దింకొకచక్కి వసింప నేఁగుఁడో, ధీయుతులార పాండ్యవరదేవతనూభవ కేళికాగృహ, ప్రాయత నిందు నెప్డు నిరపాయమున న్విహరించుచుండు నేఁ, డాయెలనాఁగ గ్రుమ్మరుటకై యట వచ్చెఁ దలంగుఁ డిత్తఱిన్. శుక. ౧. ౩౨౮.

వ...సుకన్య యనునది యిష్టసఖులతోఁ గ్రుమ్మరుచున్న...భార. ఆర. ౩. ౧౭౬.

౩. ప్రవర్తించు.

క. ఉరులింగము బోధించిన, కరణిన్ గ్రుమ్మరుచు [illegible] లోకమో, పరుసుగ వారలకే

పావరణములో బయలనుండి వైచుచు నుండెన్. చెన్న. ౫. ౨౨౪.

క్రుమ్ము=కుమ్ము¹. స. క్రి. పొడుచు.

వ. ఇట్లు మధుసూదనుం డేయుసాయకంబులు... నొసళ్లు గ్రుమ్మియు...ఉ. హరి. ౧. ౧౪౭.

సీ. కంసారి ఓగియారఁ గౌఁగిటఁ జేర్చిన గుబ్బలఁ గసిదీఱఁ గ్రుమ్మెఁ గొమ్మ. రాధికా. ౨. ౧౩౬.

దండకము. మన్నంతయుం గొంచు బల్పాఁపరాయిక్కకుం బ్రాఁకు బంగారపుంగంటికేద్రిమ్మరిం జన్నపుంబందివై చెండి వాల్గొమ్మునం గ్రుమ్మవా ... అచ్చ. రా. యు. ౧౬౧. ఉ. రా. ౧. ౬౭.

వి. పోటు, పొడుపు.

సీ.కలుకుగుబ్బల జొమ్ముఁ గ్రుమ్ము లేర్పడ గ్రుచ్చి తనివారఁ గౌఁగిట నవఁగి పెనఁగి. ఉ. హరిశ్చ. ౪. ౧౩౨.

క్రుమ్మడఁగించు=అడఁచు.

సీ. దయ పిఱిందికి వైచి నయము క్రుమ్మడఁగించి శాంభవం బురివి పాపమునఁ బొదలి. దశకు. ౩. ౯.

క్రుమ్మెసలాడు=కుమ్ములాడు, పొడుచు.

మ... రాచబిడ్డలును వెల్మదొర లుద్ధమ్మునకు నొడ్డారించి క్రొవ్వాఁడిబాఁకులతోఁ గ్రుమ్మెసలాడ సాగి రలుకన్ గోవిందశబ్దార్భటిన్. రంగా. ౩. ౨౧౭.

జ: క్రుమ్ముడు, క్రుమ్ముడుపడు, క్రుమ్ములాడు.

క్రుమ్ముడు. వి. (√క్రుమ్ము) పోటు, పొడుపు. (శ. ర.)

క్రుమ్ముడుపడు. అ. క్రి. (√ క్రుమ్ముడు) పోటుపడు. (శ. ర.)

క్రుమ్ములాడు=కుమ్ములాడు. అ. క్రి. (క్రుమ్ములు+ఆడు) పోట్లాడు.

గీ. కొసర కాఁబోతు నాఁబోతు క్రుమ్ములాడ నడిమియాఁజెయ్యాగతి వచ్చె నాకు నిపుడు. కాశీ. ౨. ౧౦౪.

ఉ. కొమ్మ బెడంగు సొంపుఁ గనుఁగొన్న కనుంగవ దత్తఱింపఁగా, నమ్ముని యాఁప నోప కపుడల్లన తెప్పలు విచ్చుఁ గ్రమ్మఱం, గ్రమ్మఱఁ గృష్ణ కృష్ణ యని గ్రక్కున మోడ్చు మగుడ్చుఁ గ్రమ్మఱం, గ్రమ్మఱ మూయు మన్మథ వికారము ధైర్యముఁ గ్రుమ్ములాడఁగన్. శశా. ౩. ౧౯.

క్రుయ్యఁబాఱు=క్రుయ్యు. (క్రుయ్యన్+పాఱు-స్వార్థమున.)

(కృశించు)

సీ. పలికి యెంతయుఁ గ్రుయ్యఁబాఱిన నునుఁజెక్కు లందంద తడిపెడు నశ్రువారి. హరి. ఉ. ౩. ౪౭. (వావిళ్లప్రతిపా.)

క్రుయ్యు. అ. క్రి. (సం. కృశ్.) ౧. కృశించు; తగ్గు, క్షీణించు.

మ. మలినుండై కడు డస్సి క్రుస్సి...కు.సం.౧౦. ౪౫౬.

చ...తలల్ దిగవైచి నోరఁ డ్రేఁగుడు దొరఁగంగ నెంతయును గ్రుస్సి ఖురంబులు ప్రస్సి పుర్వు లుగ్గడువుగఁ బాఱఁ డద్దయును గాఱియఁ బొందె ప్రజంబునన్ బసుల్. హరి. పూ. ౬. ౪౩.

క. వెయ్యేం డ్లయ్యును నీతోఁ, గ్రుయ్యంబడి యున్నవాఁడఁ గామసుఖములం, గ్రుయ్యు దొకయించు కైసన్, డయ్యాదు కొనలిడియెఁ దృష్ణ నవపద్మముఖీ. భాగ. ౯. ౫౭౭.

మ. నినుఁ జింతించిన విన్నఁ బేరుకొనినన్ నిర్మూలమై క్రుస్సి పాపనికాయంబు వినష్టమౌనఁట... భాగ. ౧౦ పూ. ౧౧౧౭.

౨. వెనుదీయు; వెనుకపడు.

ఉ. ఎయ్యెడఁ గయ్యముల్ గలవొ యెవ్వరు చి[illegible]ంతురో, క్రుయ్యక యుంమఁ

గోరి వెసఁ గ్రుమ్మరుచుండుము కొందు నేను ...హరి. పూ. ౪. ౧౧౬.

వ.... తరుణతరుణీజనంబులు...వినోదంబుల నదటుఁ విూటి కడచి చనం బంగ్వాంధజరత్ప్రముఖులు క్రుస్సి యోలాకుపడ నెపనెడం గా పలియై తగువారు నడిపింప...హరి. పూ. ౬. ౨౨.

జ: క్రుయ్యఁబాఱు.

క్రుళ్లగించే. అ. క్రి. (√ క్రుళ్లు)-మనస్సులో-దుఃఖించు. (శ.ర)

క్రుళ్లగింత. వి. (√ క్రుళ్లగించే) -మనస్సులో-దుఃఖించుట. (శ.ర)

క్రుళ్లు=కుళ్లు. అ. క్రి.

(అవియు, పగులు)

గీ. గుండియయు గ్రుళ్లఁ దన్నినఁ గ్రుక్కుమిక్కు,
రనక యాతనికినుక చల్లారనిచ్చె. శుక. ౩. ౬౩౩.

(-మనస్సులో-దుఃఖించు)

సీ. కోపశోకంబులఁ గ్రుళ్లుచుఁ దనలోన మండు
చు దితి సాల మఱుఁగఁ దొడఁగె. భాగ. ౬. ౫౦౯.

జ: క్రుళ్లగించు, క్రుళ్లగింత, క్రుళ్లుపోతు.

క్రుళ్లుపోతు=కుళ్లుపోతు. విశే. (√ క్రుళ్లు.) క్రుళ్లగించుస్వభావము కలవాఁడు. (శ. ర)

క్రుశ్యమానుఁడు. సం. విశే. (అ.ఆ.అ) ౧. తిట్టఁబడుచున్నవాఁడు. ౨.పిలువఁబడుచున్నవాఁడు.

క్రుశ్వము. సం. వి. న్. పుం. ౧. నక్క. ౨. కొంగ. (శే. ని.)

క్రుశ్వరి. సం. వి. ఈ. స్త్రీ. ౧. ఆఁడునక్క. ౨.ఆఁడుకొంగ. (శే. ని.)

క్రుష్టము. సం. విశే. (అ. ఆ. అ) ౧. అఱచినది. ౨. యుద్ధాదులకు పిలువఁబడినది. ౩. తిట్టఁబడినది. ౪. ఏడ్చినది. వి. అ. న. ౧. కూఁత, అఱపు. ౨. ఏడ్పు. ౩. చప్పుడు, ధ్వని.

క్రూ

క్రూర. సం. వి. ఆ. స్త్రీ. ౧. రక్తపునర్నవ, ఎఱ్ఱగలిజేరు చె. ౨. బదరి, రేఁగు చె. ౩. కంటకారి, వాఁకుడు చె.

క్రూరకోష్ఠుఁడు. సం. విశే. (అ. ఆ. అ)-క్రూరమైనకోష్ఠము కలవాఁడు-బద్ధకోష్ఠుఁడు, మలబంధము గలవాఁడు.

క్రూరగంధము. సం. వి. అ. పుం-చెడ్డకంపు కొట్టునది-గంధకము.

క్రూరదృక్కు. సం. విశే. (శ్) క్రూరమైనచూపు కలవాఁడు. వి. పుం. ౧. పిశునుఁడు, దుష్టుఁడు ౨. శని. ౩. అంగారకుఁడు. స్త్రీ. క్రూరదృష్టి, క్రూరమైనచూపు.

క్రూరధూర్తము. సం. వి. అ.పుం. నల్లఉమ్మెత్త చె.

క్రూరము. సం. విశే. (అ. ఆ. అ) ౧. కనికరము లేనిది. ౨. పరుసనిది, కఠినము. ౩. ఉగ్రము, భయంకరము. ౪. హింసకము, నాశము సేయునది. ౫. ఉష్ణము, వేండ్రము కలది. ౬. కఱైనది. ౭. దరిద్రము, ధనము లేనిది. వి. అ. పుం. ౧. డేగ. ౨. కంకము, రాపులుఁగు. (రా. ని) ౩. (జ్యోతి) మేషాదిరాసులలో బేసిరాశి. ౮. అస్థి, ఎముక. (శే.ని)

క్రూరరావి. సం. వి. న్. పుం. ద్రోణకాకము, మాలకాకి. (రా. ని)

క్రే

క్రే. (వృత్తియందు 'క్రేవ' శబ్దమునకు తుదివర్ణము లోపింపఁగా మిగిలినరూపము.)

ఉదా: క్రేఁగన్ను, మొ.

http://telugothesis.com

క్రేంకారము. సం. వి. అ. పుం=క్రేంకృతి. (రథనేమియొక్క ధ్వని.) వ... తక్కినదండనాథులం దానును రథనేమిక్రేంకారభేరీభాంకారశింజినీటంకారవీరభటహుంకారంబులన్ వియత్తలంబు నొంది యెదుర్చుటయు ...శల్యం. ౫. ౨౧.

క్రేంకారమిచ్చు=ధ్వని చేయు, కూయు.

సీ. కొక్కొరోకో యని కొమరసామిరథంబు కంఠంబు సాఁచి క్రేంకారమిచ్చె. భీమ. ౨. ౨౭. (క్రొక్కారమిచ్చె. శ. ర. పా.)

క్రేంకృతి. సం. వి. ఇ. స్త్రీ=క్రేంకారము. ౧. శారికాదిధ్వని.

ఉ. ...కలారవ, క్రేంకృతి శారికాపికశుకీవిహగాదులచే వినంబడెన్. రామా. ౨. ౧౦౪.

చ. కలయఁగ వారిదేవతలు గాంచుసరోవరదంభదర్పణంబులపయి దట్టపుంజిలుము వోవఁగఁదా రలకంచు గీయఁగా, బలె నలువంకలం గలయఁ బాయక తేలుచుఁ బద్మరేణువుల్, కలఁకులఁ బాసి పోఁ జెలఁగెఁ గ్రేంకృతు లిచ్చు మరాళమాలికల్. ఆము. ౪. ౧౭౦.

౨. నూపురాదిధ్వని.

చ... అందియల క్రేంకృతి గంకణమేఖలాధ్వనిం, బ్రకటము సేయ...కాశీ. ౪. ౧౫౪.

క్రేఁగన్ను. వి. దే. (క్రేవ+కన్ను) నేత్రాంచలము; కటాక్షము.

సీ... కడకన్నునంగఁ గ్రేఁగన్నునంగ. గీ. నగునపాంగంబు...అం. భా. ౨. ౧౪౪.

గీ. కడలికడనుండి మగిడి క్రేఁగంటిదృష్టి, యిడుచుఁ బాఱుచు జడదారియొడయు లపుడు. దశా. ౧. ౧౬౭.

సీ. క్రేఁగంటనైన వీక్షింపవు ... వరాహ. ౨. ౫౬. కాశీ. ౪. ౧౪౭.

క్రేఁగయి. వి. (క్రేవ+కయి) [illegible]

చ. మంతపుఁ గోడుతాలుపరిమన్కి బిడారపు మెట్టుఁ గ్రేఁగయిం, గొంచక యెత్తివట్టి నిను... అచ్చ. రా. యు. ౧౩. (క్రేగయి-శ. ర. పా.)

క్రేఁటు. అ. క్రి. ౧. గొంతు సవరించుకొనుటకై ఒకవిధమగుధ్వని చేయు, సకిలించు. (శ. ర.)

వ. ఉష్మలిక యింత యేటి కనుటయు నబ్బోటి గ్రేఁటుచు నిట్లనియె. మనుచ. ౬. ౯.

౨. తొట్రుపడు.

ఉ...అమాసచీకటిం, గ్రేఁటుచు నేఁగుదెంచె నదు రేయిని జోరుఁడు కన్నపెట్టఁగన్. భల్లా. ౧. (శ. ర.)

వి. గద్గదకంఠమును బాగుచేసికొనుటకై చేసెడి ధ్వని, సకిలింత.

సీ. తత్సాధుకృద్ధ్వని దనరును గ్రేఁటన...అం. భా. ౧. ౧౨౨. (గ్రేఁటు-అని. బ్రౌ)

జ: క్రేఁటుకొను.

క్రేఁటుకొను=క్రేఁటు. అ. క్రి. (క్రేఁటు+కొను-స్వార్థమున) (గొంతు సవరించుకొనుటకై యొకవిధమగుశబ్దము చేయు)

క...గండఫలకభాగఁబులపైఁ, గాటుకకన్నీరొలుకఁగ, కూట వెడలఁ గ్రేఁటుకొనుచు మానిని పలికెన్. మనుచ. ౩. ౯౨.

(వరూథిని) క...అతనిఁ జాఱమఱఁ, గోపమునం జూచి గ్రేఁటుకొనుచుం బలికెన్. మనుచ. ౨. ౬౯.

క్రేఁదొట్టు. అ. క్రి. (క్రేవ+తొట్టు) గట్టూరయు.

వ. ఇరువురగదలును మసకంబునం బెనంగుపాములపగిదిం దాళించుపాసికలపోలికఁ గ్రేఁదొట్టు కరళ్లకైవడిఁ గలయఁబెరయ...ఉ. హరి. ౩. ౬౪. (కైతొట్టు. ముద్రి-క్రేతొట్టు. శ. ర. పా.)

క్రేఁగాలి. వి. (క్రేవ+గాలి) ప్రక్కగాలి.

ద్వి. సంపంగక్రేగాలిఁ జలియించుతేఁటి, గుంపులగతి...అ. మ. క. ౨. ౬౭. ౨౩ పం.

క్రేడి^{1}. వి. సంబావుతోఁ గలసినకారు లోనగు ఎత్తువడ్లు. (శ. ర.)

క్రేడి^{2}=క్రేణి.

(పరిహాసము-చూ. క్రేడిసేయు.)

జ: క్రేడించు, క్రేడిసేయు.

క్రేడించే=క్రేణించే, కేడించే. స. క్రి. (√క్రేడి^{2}.) ఉపేక్షించు, అలక్ష్యముచేయు.

గీ. తమ్ము వరియింపకునికి దీర్ఘమ్ము రోఁజు,నహులఁ
గ్రేడించి నడచిరి యానధరులు. నైష. ౫. ౩౦.

అ. క్రి. తొలఁగు.

క... విప్రుతోడ మెయికొని పోరి,ట్లమ్ముపడ
నేటి కని వి,వ్వచ్చుఁడు గ్రేడించి యొండు
వలనికి నడచెన్. భార. భీష్మ. ౨. ౩౦౭.

క. ఓడితిమె మేము రణమునఁ, గ్రీడికిఁ గ్రేడించి రాక గెలుపే యతఁడే,చ్చోఁ డాఁగి పోయెనొకో మా,తోడిబవర మిట్లు తాను దొలఁగినఁ దగునే. భార. ద్రో. ౧. ౩౭౪. ప్రభా. ౩. ౩౮.

క్రేడిసేయు=క్రేణిసేయు. స. క్రి. (క్రేడి^{2} + చేయు) పరిహాసముచేయు.

వ...విలయమార్తాండమండలంబు వేఁడిమిం గ్రేడిసేయు మూఁడవబాణంబు తూణంబునం దిగుచునప్పుడు. జై. భా. ౫. ౪౨. (శ. ర. పా- ఔపమ్యద్యోతకము.)

క్రేణి=క్రేడి^{2}. వి. ౧. ఉన్నతపదము, పెద్దయధికారము.

క. మించి ధనమాసఁ బ్రజ పెరి,యించుచు రాత్ములకుఁ గ్రేణి యిచ్చుట పతి కూ,హించిన నిండిన సొలు వవి,యుంచి శకులకులము సంక్ర[illegible] ట గాదే. కవిక. ౨. ౧౯.

౨. పరిహాసము.

ఉ. నారి యొకర్తు చొక్కపుననల్ గలచక్క చిన్నపొన్నకుం, జేరి ప్రసూనగుచ్ఛము లశేషము గోసియుఁ గ్రేణి నొర్తు నీ,భూరుహమెక్కు మన్న నగి పూఁచఁగఁ జేయుదు నాకి దెంతయున్,మేరువు గాదు నా నది నమేరు వనం దగి పూచెఁ గ్రమ్మఱన్. చమ. ౧. ౬౮. (శ. ర. పా.)

క్రేణివట్టు=పొందు ?

గీ. పరమకళ్యాణి యాపగాంభస్త్రివేణి, రాజశేఖావతంసుగారాపురాణి, సమధికప్రీతిఁ దేలి యాసత్యవాణి, సేవలత్వాశుభశ్రేణి గ్రేణివట్టె. కాశీ. ౩. ౯౦.

జ: క్రేణించు, క్రేణిసేయు.

క్రేణి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. ౧. (వెలయిచ్చి)కొనుట. (విల్యము) ౨. భూమి మున్నగునవి ఇంతకాలమునకు ఇంతద్రవ్యము ఇచ్చెద మని ఫలభోగమునకై పరిగ్రహించుట. (కే.ని.)

క్రేణించే=క్రేడించే. స. క్రి. (√క్రేణి.) అలక్ష్యము చేయు, తిరస్కరించు.

సీ. ప్రాఁబోఁడి యిపుడు నాపూబంతు లింక నీపాలింటి వనుచు డాపంగఁ దగునె, కమల మొక్కటి నేను గానుకఁగా నిచ్చినఁ గనుసన్నఁ గ్రేణింపఁ జనునె సకియ. గీ. యనుచు విభుప్రోల మేలంబు లాడుకొనుచు, నంగసౌందర్యసంసూచనాభిరామ, చాటువాచాచమత్క్రియాసరణి మీఱి, గిల్లి రవ్వడు సతులు రాగిల్లి విరులు. రామా. ౧. ౧౮౮.

క్రేణిసేయు=క్రేడిసేయు. స. క్రి. (√క్రేణి.) పరిహసించు, తిరస్కరించు.

ఉ. ...కాంచనహర్మ్యతుంగశృం,గమ్ములరశ్మిశేఖలు ప్రకాశములై కడఁ బర్వ. తత్సమీ,పమ్మున [illegible]చున్నఘనపంక్తులయం దచిర

http://telugothesis.com

ద్యుతిప్రతానమ్ములఁ గ్రేణిసేయుచు నవారతముగా విలసిల్లుఁ దత్పురిన్. భార. ఆది. ౭. ౮౧. (ఇట ఔపమ్యద్యోతకము.)

ఉ. కాయజుఁ గ్రేణిసేయు ననఁ గాశికు మీఱు ననంగ విభ్రమశ్రీయును బెంపునుం గలుగఁ జేసి విధాతృఁడు పేడిఁ జేసెనే. భార. విరా. ౧. ౨౩౪.

ఇట్లే: క్రేణియొనర్చు.

ఉ. ... మేనకఁ గ్రేణియొనర్చుప్రాయపుం, జేడియ లబ్బురం బయినచెంగలువల్ తగఁ జల్లిరందఱున్. యయా. ౪. ౧౫౬. (ఇట ఔపమ్యద్యోతకము.)

క్రేత. సం. విణ. (ఋ. త్రి. ఋ.) వెలయిచ్చి కొనువాఁడు, విలువకాఁడు.

క్రేతవ్యము. సం=క్రేయము.

క్రేపు. వి. ౧. దూడ, వత్సము.

సీ. దూడ నాఁ గ్రేపు నాఁ దోఁచును వత్సంబు... ఆం. భా. ౨. ౨౬౨.

క. అరి మిగులఁ గొనుట క్రేపులు, పొరిమాలం బిదికినట్ల భూవర...భార. శాం. ౨. ౩౭౯.

క... క్రేపులరూపముల నేఁ జరించెద ననుచున్. భాగ. ౧౦ పూ. ౫౧౦.

౨. (పర్వత) శిఖరము.

ఉ. ...ఇందుబింబమున్, గిమ్మననీదు మోము గిరిక్రేపులు మూఁపులు కౌను గానరాను ... మనుచ. ౩. ౬.

జ: క్రేపుఁగుఱ్ఱ.

క్రేపుఁగుఱ్ఱ. వి. (√ క్రేపు) చిన్నదూడ.

సీ. ధారిణీగవికి రత్నమహౌషధంబులు చేఁపు పుట్టించిన క్రేపుఁగుఱ్ఱ. వరాహ. ౧౦. ౪౭.

క్రేయము. సం. విణ. (అ. ఆ. అ.) కొనఁదగినది. (సరకు)

క్రేరో. వి. పశులఁగొట్టుటయం దగుధ్వని కనుకరణము.

శా. ... ఈ,రోషిద్వాదములన్ ధనంబుఁ గొని క్రేరో యంచు మర్త్యాళి దు,ర్వాభవల్యల్కఁ బురంబులో వెడలఁ బంపం బాడి ... భల్లా. ౩ ఆ. (శ. ర.)

క్రేళ్లు. వి. బ. ౧. బాహుళ్యము, అతిశయము.

సీ. రోహణాద్రియుఁ బెక్కురూపు లై యున్నట్లు క్రీడాచలంబుల క్రేళ్లు గలిగి. భా. రా. యు. ౨౨౮౧.

౨. గంతులు; పర్వులు. (చూ. క్రేళ్లుదాఁటు, క్రేళ్లుదోలు, మొ.)

క్రేళ్లుచూ(సూ)చు=క్రేళ్లువాఱఁజూచు, చంచలముగాఁ జూచు.

ఉ. ...సత్యసంతతుల్, వెచ్చపుఁగూరుముల్ పరిఢవింపఁగ నేరరు నేర రబ్జసం,పచ్చటులంబులై వెఱయుబచ్చెనచూపులఁ గ్రేళ్లుచూడఁగన్. పి. శకుం. ౨. ౧౬౦.

సీ. అచిరాంశురుచు లేమి యని వానిదెసఁ దప్పఁజూచుభావనఁ గ్రేళ్లుసూచు నలివ. కు. సం. ౭. ౬.

క్రేళ్లుచూపులు=చంచలదృష్టులు.

సీ. క్రేళ్లుచూపులకలికితనంబుపస నేర్చె...కళా. ౬. ౨౦౦.

క్రేళ్లుత్రుళ్లు=క్రేళ్లుఱుకు.

సీ. తల వాంచి బెళుకుఁజూపులు క్రేళ్లుత్రుళ్లఁగఁ దెఱమఱుంగున నిల్చునోఅపుఁ జూచి. కువల. ౪. ౭౧.

జ: క్రేళ్లుదాఁటు, క్రేళ్లుదోలు, క్రేళ్లుద్రిప్పు, క్రేళ్లుబ్బు, క్రేళ్లుఱుకు, క్రేళ్లువాఱు, క్రేళ్లుసను, క్రేళ్లెగయు.

క్రేళ్లుదాఁటు. అ. క్రి. (క్రేళ్లు+దాఁటు) ౧. ఎగిరిపడు.

ద్వి. ...మీలు, క్రేళ్లుదాఁటుచు మాటికిని సముల్లోల,కల్లోలములఁ దేలు క్రమముఁ గన్గొంటె. విష్ణుపు. ౧ ఆ. (శ.ర.)

http://telugthesis.com

౨. గంతులిడు; దుముకు.

చ....కపీంద్రులు దిక్కు లార్పులం,బటియలు సేయుచున్ బ్రమరి పాఱుచుఁ గేరుచుఁ గ్రేళ్లు దాఁటుచున్. భా. రా. యు. ౨౫౩.

సీ. అడ్డంబునిడుపుటాఁబడ్డలగతి మనుఁబిళ్లు డొంకలనుండి క్రేళ్లుదాఁట. మనుచ. ౨.౭. రాజ. చ. ౩. ౧౭౧. ప్రబోధ. ౧. ౯౯.

ఇట్లే: క్రేళ్లుగదాఁటు.

ఉ. ... ఉదగ్రశిలాచలభూరిశృంగముల్, గేల ధరించి నల్గడలఁ గ్రేళ్లుగదాఁటుచు నార్పులం దసల్, వ్రీలఁగఁ జేయుచున్...భా. రా. కిష్కిం. ౫౮౨.

క్రేళ్లుదోలు. స. క్రి. (క్రేళ్లు+తోలు) పరుగులెత్తించు.

వ. అని పలికి సమరప్రకారంబునం దేరు క్రేళ్లుదోలి పాంచాలబలంబులపయి నడరె. భార. భీష్మ. ౩. ౩౬౮.

క్రేళ్లుద్రిప్పు. స. క్రి. (క్రేళ్లు+త్రిప్పు.) గంతులువేయించు.

మ... కోర్కులు క్రేళ్లుద్రిప్ప...మనుచ. ౨. ౩౦.

క్రేళ్లుబ్బు. అ. క్రి. (క్రేళ్లు+ఉబ్బు) అతిశయించు.

సీ. అలజలంబులు ధాత్రి నవఘళింపక మున్నె క్రేళ్లుబ్బు వారియకీర్తి పంక,మాపంకసంకరం బంకురింపక మున్నె పాడము నసత్కీర్తి పుండరీక,ము...నరస. ౫. ౧౦౨.

క్రేళ్లుఱుకు. అ. క్రి. (క్రేళ్లు+ఉఱుకు).౧.ఉఱుకు, దూఁకు.

క. చటినుండి తొలఁగ నుఱికెడు, సెలసింగపుఁ గొడమ వోలె నిబ్బరముగఁ గ్రేళ్లుఱికెం దొలఁగం బగతుని, యాఱుకటనుండి భువిమీఁది కబ్బలియుండుచున్. హరి.

క. ఆలోనం గుచధరణీ, పాలుఁ డడరి వ్రేయుటయును బవనసుతునిపై, సోలె నది గానఁ డావలి, కేలీవిభ్రమము దోఁపఁ గ్రేళ్లుఱికె నృపా. భార. శల్య. ౨. ౨౬౫.

౨. ఎగిరిపడు, మిడిసిపడు; గంతులిడు.

వ. చకితకురంగశాబంబుకరణిం గ్రేళ్లుఱుకుచేడి సమీలకరణిం బ్రేత్కుణప్రభాజాలంబులు నలుగడలం గడలుకొన...కృ. శకుం. ౨. ౮౦.

సీ. కేలిమై నొక్కట లీలఁ గ్రేళ్లుఱికెడువాలుగ సోగలమేలు డించి. భార. విరా. ౨. ౯౩. (శ. ర. పా)

సీ. హాయము క్రేళ్లుఱుకునో యని రెండుగడలందు నాగఁ బట్టిరి మత్స్యవత్సపతులు. కళా. ౭. ౭౨.

క్రేళ్లువాఱు. అ. క్రి. (క్రేళ్లు+పాఱు) గంతులువేయు.

ద్వి. బల్లిమల్ మాశివభక్తులే యనుచుఁ, గ్రేళ్లువాఱుచు నాడు క్రియఁ బాడి యాడు. బస.పు. ౧. ౮౨౦.

ఉ...లోచనప్రభా,జాలము క్రేళ్లువాఱఁగఁ గుచద్వితయంబు చలింపఁ జొక్కుచున్, సోలుచు సారెకు న్మరలి చూచుచుఁ జేరె నికుంజగేహమున్. కృ. శకుం. ౨. ౮౯.

గీ. మలఁగి గజకంధరము ద్రుంచి తొలఁగ నుఱికి, కెంపు దళుకొత్త వాలుతోఁ గ్రేళ్లువాఱు, నావృకోదరుపైఁ గవియంగఁ జేయి,వీచె సేనకుఁ గాళింగవిభుఁడు గడఁగి. భార. భీష్మ. ౨. ౭౦.

క్రేళ్లుసను. అ. క్రి. (క్రేళ్లు+చను) క్రేళ్లుదాఁటు, ఎగిరిపడు.

సీ. హస్తులగదురున కడరి నిల్వక క్రేళ్లుసనుహయంబులమణిస్యందనములు. భా. రా. యు.

క్రేళ్లెగయు. అ. క్రి. (క్రేళ్లు+ఎగయు) మీఁది కెగురు, పై కెగురు.

క. ...కే లాగిఁ దగి యలుఁగులోన క్రేళ్లెగసి వడిం, దూలె...కు. సం. ౧౧. ౭౨౪.

క్రేవ. వి. ౧. ప్రక్క, పార్శ్వము. (వృత్తియందు దంత్యవర్ణలోపము. చూ. క్రే.)

వ. కయ్యంబు కలహా పంతమునఁ గనుఁగొనుటకు మింటిక్రేవ నున్న దెరవు గా దనుపరుసున సవిత్రుండు చక్కనిమింటికిం జనుదెంచె. భార. భీష్మ. ౩. ౩౪౬.

క. క్రేవల నేకాంగులు రా...ఆము. ౨. ౯౬.

క. ఇరుక్రేవల నందకశార్ఙ్గరథాంగగదాయుధములు రాఁ దొడఁగె...పారి. ౨. ౭౭.

౨. సమీపప్రదేశము, దగ్గఱ.

గీ. ...క్రేవ ప్రాంత, యంచ యొద్ద నానికటాఖ్యయగు...ఆం. భా. ౩. ౨౧.

౩. ప్రదేశము, చోటు.

చ. అలకలఁ జిన్నిపూ వలికినంతన మోము చెమర్చుఁ జన్నుఁగ్రేవల మృదుపత్త్రభంగములు వ్రాయుడుఁ గా నసియాడు ... కోమలి మరు ప్రసవాస్త్రహతిం జలింపదే. కు. సం. ౫. ౬౧౨.

ఉ. తాళఁగ లేక తాల్మి చెడి తల్లడమందుచు లేచి నేలపై, వ్రాలుచు...కే లెడఁ జేర్చుచుం జలువక్రేవల కేఁగుచు నీరు ద్రావుచున్. చెన్న. ౪. ౧౩.

కన్నుఁగ్రేవ, కంటిక్రేవ=కంటిపార్శ్వము, కంటికొన.

శా. కన్నుంగ్రేవలఁ గెంపు దోఁప ... చం. రా. ౫. ౬౧.

ఉ...కంటిక్రేవ...భార. భీష్మ. ౨. ౩౦.

జ: క్రే, క్రేఁగన్ను, క్రేఁగయి, క్రేఁదొట్టు, క్రేగాలి, మొ.

క్రై

క్రైలు. వి. ధాన్యము నుఱిచి కొలుచుట, ఒబ్బిడి.

వ...క్రైలుగ నఱికి పగఱం జిట్టుముట్టాడు సహజసాహసులును...ఉ. హరి. ౪. ౨౨౯. (ఇక్కడ క్రైలుగ ననఁగా సర్వనాశముగ ననియర్థము. గ్రంథములయం దిట్లు రేఫసహితముగా నిది కానఁబడుచున్నది-శ. ర.)

జ: క్రైలుదారి.

క్రైలువారి. వి. (√క్రైలు) క్రైలు చేయించెడి యధికారి. (శ. ర.)

క్రొ

క్రొ. విణ. (వృత్తియందు క్రొత్తశబ్దముయొక్క లుప్తశేషము. చూ. క్రొత్త.)

క్రొంకి=కొంకి.

(యుద్ధసాధనవిశేషము.)

గీ. పాశము ల్వెట్టి క్రొంకుల బద్ధపఱుచుఁ, గత్తి గొంతంబు లాడి సెల్లుఁ గత్తళములు, నారసములును సిందులు నగరిలోనఁ, బెట్టి ... ఉ. హరి. ౨. ౯౨.

(చోరసాధనవిశేషము)

చ...కొయ్యయు నురి క్రొంకి నారసము...దశకు. ౫. ౭౨.

మత్తకోకిల...గ్రద్దగోరును గ్రొంకియున్. ద్వా. ౧౦. ౧౧౮.

క్రొంచే=కొంచే (సం. క్రౌంచః. ప్రా. కొంచ) క్రౌంచపక్షి.

ఉ. ఱెక్కలు సించి కంఠమున ఱేకులు వాపి శిరంబు ద్రచ్చి పేరుక్కునఁ గ్రొంచచందమగునొడ్డు గలంగఁగఁ జేసి... భార. భీష్మ. ౨. ౩౦.

క్రొంజాయ. వి. (క్రొత్త+చాయ) నూతనకాంతి.

సీ.రంజిల్లునపరంజి క్రొంజాయకమ్మడాల్తసుకుఁ జె
క్కుఁలమీఁదఁ దాండవింప. ఇందు. ౫. ౧౭౩.

క్రొంజిగురు. వి. (క్రొత్త+చిగురు) లేఁతచిగురు.

సీ. పావనవైజయంతీవనమాలిక క్రొంజిగురొత్తిన
గుజ్జుమావి... గీ. అనఁగఁ జూపట్టె జలధిక
న్యాలలామ, పద్మనాభునిఘనభుజాభ్యంతర
మున. దశా. ౨. ౨౮౨.

క్రొంజగురులవిల్కాఁడు. వి. (√క్రొత్త)-లేఁ
జిగురువిల్తుఁడు-మన్మథుఁడు. ఆం.భా. ౧. ౪౫.

క్రొంజిలుఁగుఁజేల్వ. వి. (క్రొత్త + జిలుగు + చ
ల్వ) క్రొత్తదియైన సన్నపువస్త్రము.

చ. జలకములాడి క్రొంజిలుఁగుఁజల్వలు దాలిచి పు
ణ్యవేదిపై, నెలకొని సంధ్య వార్చి జపనిష్ఠలు
దీర్చి కృతాగ్నిహోత్రుఁడై. ఉ.రా. ౫. ౨౪౬.

క్రొఁజీకటి. వి. (క్రొత్త + చీకటి) మునిచీకటి, మ
సకచీకటి.

మ. నటదీశానశిరస్తటత్రుటితరత్నచ్ఛాయఁ గల్లోలి
నీ, విటమధ్యంబున వ్రాలె నభ్రమణి తద్వేగా
భిపాతోన్నమ, త్పటుపాథోలవధారఁదార లై
గనెం దద్బిందుసందానితో, త్కటసంధ్యానల
ధూమకందళములై కన్పట్టెఁ గ్రొంజీకటుల్.
వసు. ౪. ౧౦.

క్రొందమ్మి=క్రొత్తమ్మి. (శ.ర.)

క్రొందావి=క్రొత్తావి. వి. (క్రొత్త + తావి) నూత
నపరిమళము.

క. కుందనపు టిందియల హరి, చందనతరుఖండవ
హ్నిసంతప్తం బై, క్రొందావు లొల్కఁపన్నీ,
టం దగ జలకంబొనర్చి...హంస. ౫. ౩౬౬.

క్రొంబట్టు. వి. (క్రొత్త + పట్టు) క్రొత్తపట్టు.

సీ. బెడఁగుఁ జెంగావిచల్లడముపై బిగియించి కట్టి
న క్రొంబట్టుదట్టి దనర. దశా. ౭. ౨౭.

క్రొంబని. వి. (క్రొత్త + పని) [illegible]
అపూర్వశిల్పము. ఇందు. ౬. ౧౩౧.

క్రొంబూవిలుకాఁడు. వి. (క్రొత్త+పూ+ విలు
కాఁడు) మన్మథుఁడు, పుష్పధన్వుఁడు.

ఉ...క్రొం, బూవిలుకానిసాహిణపుఁ బ్రోపరి యా
మని వచ్చె నత్తఱిన్. కృ. శకుం. ౧. ౭౨.

క్రొంబెరుఁగు. వి. (క్రొత్త+పెరుఁగు) నూతనదధి.

సీ. పెక్కులాగులఁ గదంబించుజున్నులతోడఁ బే
రి దాఁకొన్న క్రొంబెరుఁగుతోడ. పి.శకుం. ౧.
౧౩౫.

క్రొంబొగ. వి. (క్రొత్త + పొగ) నూతనధూమము.
భా. రా. యు. ౨౧౯.

క్రొక్కారము. వి. కోడికూఁత.

సీ. కార్కోడిగముల క్రొక్కారంబుసందడి...చం
ద్రా. ౨. ౮౧. (శ. ర. పా-క్రొక్కారము. చి.
ని. పా-కోకారము. ముద్రి. పా)

క్రొక్కారు. వి. (క్రొత్త+కారు) వర్షాకాలము.
కవిక. ౬. ౧౯.

క్రొక్కారుమెఱుఁగు=వర్షాకాలపుమెఱుపు. భా
ర. విరా. ౨. ౮౩. నైష. ౩. ౮౮.

క్రొగ్గంటి. వి. (క్రొత్త+గంటి) క్రొత్తగాఁ బడిన
గాయము.

సీ. బసులపైఁ గ్రమ్మెడునసృణధారలు దమమేని క్రొ
గ్గంటులలోనఁ జొచ్చి. కు. సం. ౧౧. ౭౦౨.

వ...ఆపాదచూడంబుగా నొదవిన క్రొగ్గంట్లనుసు
గక నెడలు క్రొన్నెత్తుట జొత్తిల్లి...కవిక. ౨.
౧౯౭.

క్రొత్త. (వృత్తియందు మీఁదివర్ణములు వికల్పముగా
లోపించి 'క్రొ' అనునది మిగులును. దీనికి కొన్ని
యెడల నుమాగమమును కొన్నియెడల పర మగుహ
ల్లునకు ద్విత్వమును వచ్చును. ఉదా: క్రొంబసిఁడి,
క్రొంబులకలు, క్రొక్కారు, క్రొగ్గంటి, క్రొగ్గండి,
క్రొన్నెల, క్రొమ్మేఘము, మొ.) విశే. అపూర్వము;

క. ...తద్ధారుణశలలీవృష్టి మిగులఁ గ్రొత్త యగుచు వీక్షణముల కత్యద్భుతకారణ మై తనరార...

ఆ. చెలువ యీయపూర్వశలలీప్రవర్ష మెక్కడిది...కళా. ౬. ౯, ౧౦.

ఉ. వారివిహారవేళఁ జెలువా చెలువారెడునీచనుంగవన్, సారపుఁదారహారములచందముఁ గైకొనుఁగావుతం జమత్కారము క్రొత్తయై మెఱయ...అంబుపృషత్కదంబముల్. నైష. ౫. ౧౦౪.

గీ. ...క్రొత్త మిహి హాస యనఁగ మీఱును నవంబు...ఆం. భా. ౩. ౨౩.

శా. ...అవి వినంగాఁ గ్రొత్త లౌ చుండు...భాగ. ౧౦ పూ. ౧౬౪౨.

క్రి. విణ. క్రొత్తగా.

సీ. క్రొత్త దోమినదంతకోరకంబులయందుఁ దాంబూలరాగంబు తఱుకు గూర్చి. క్రీడా. ౧౩౮.

వి. అపూర్వత.

ఉ. ఆఱురసంబులం జవులయందుల క్రొత్తలు పుట్టనిచ్చలున్, వే ఱొకభంగిఁ బాకములు విన్నను వొప్పుఁగఁ జేసిచేసి నన్నీఱుఁగ బానిసీని నొకనిన్ బురిఁగాననియట్లు గాఁగ మేన్, గాటియవెట్టి యైన నొడికంబున వండుదు నెల్లగూరలున్. భార. విరా. ౧. ౭౭.

సీ... ప్రబంధంబులు గ్రొత్తలు పుట్టించుకొని లిఖింప. విక్ర. ౧. ౨౦.

క్రొత్తచేయు = అలవాటు లేమిచే వికృతి గలిగించు.

క. తపతపలాడుచుఁ బాఁడెదు, క్షపణకునిం జూచి బుద్ధసంయమి సిద్ధాధిప మధురసపానం బీ, చపలునికిం గ్రొత్తచేసి సంకటపఱిచెన్. ప్రబోధ. ౩. ౬౦.

జ: క్రొ, క్రొంజాయ, క్రొంజిగురు, క్రొంజిగురులవిల్కాఁడు, క్రొంజిలుఁగుఁజల్వ, క్రొందమ్మి, క్రొందావి, క్రొంబట్టు, క్రొంబని, క్రొంబూవిలుకాఁడు, క్రొంబెరుఁగు, క్రొంబొగ, క్రొక్కారు, క్రొగ్గంటి, క్రొత్తపడు, క్రొత్తమగఁడు, క్రొత్తనుట్టు, క్రొత్తమ్మి, క్రొత్తపఱుచు, క్రొత్తావి, క్రొన్నన, క్రొన్నురుఁగు, క్రొన్నెత్తురు, క్రొన్నెల, క్రొమ్మావి, క్రొమ్మించు, క్రొమ్ముడి, క్రొమ్మెఱుఁగు, క్రొమ్మేఘము, క్రొవ్వాఁడి, క్రొవ్విరి, క్రొవ్వెడ, మొ.

క్రొత్తడ(ళ)ము = కొత్తడము. వి. కోటబురుజు.

సీ. ... క్రొత్తడంబులతోడఁ గోట దీర్చి ... పి. శకుం. ౮. ౧౭౭.

సీ. క్రొత్తడంబులకెంపు క్రొత్తడంబులరంగు నింగికిఁ బోఁపువన్నియలు నింప. యయా. ౧. ౩.

సీ. మండసంబులు దేవి మాడువుల్ సొడగని క్రొత్తడంబులు చూచి కోటగవఁకు, లారసి ... అచ్చ. రా. సుం. ౪.

క్రొత్తడి. వి. ౧. సాధ్వి, పతివ్రత.

సీ. ... సాధ్వి తనరుచుండుఁ గ్రొత్తడి యనంగ. ఆం. భా. ౨. ౧౧౬.

౨. మగనాలు, పతివత్ని.

క. అత్తలకు మ్రొక్కి తక్కటి, క్రొత్తడు లందఱకుఁ బ్రియము గొనలునిగుడఁగా, సత్తఱిఁ దిలకించె వరవధూత్తమ యై సత్యభామ యుజ్జ్వలగరిమన్. హరి. ఉ. ౮. ౨౨౦.

చ. ... అది పుణ్యచరిత్ర కులాగ్రగణ్య క్రొత్తడి సకలంబుఁ జూడ సభ దైన్యముఁ బొందుటఁ జూచి సొక్కితిన్. భార. ఉద్యో. ౩. ౧౪౭.

సా: రంకుటాలికిఁ గ్రొత్తడిసుద్దులు పెచ్చు. (క్రొత్తడిసుద్దులు=పతివ్రత చెప్పునట్టిమాటలు.)

క్రొత్తప(వ)డు. అ. క్రి. (క్రొత్త + పడు) క్రొత్త యగు. (చూ. క్రొత్తవఱుచు.)

క్రొత్తమగఁడు. వి. (క్రొత్త + మగఁడు) జారుఁడు.

ఆ. కొల్లమూయ దుద్దుగొంగడి పఱచిన, మంచమునఁ గ్రొత్తమగనిఁ గొనుచుఁ, గులుకునడలన

ఒఱగి కూర్చుండె దానిక్రిం,దింటిమగఁడు దాఁగు తెఱుఁగ లేక. వేం. పంచ. ౩. ౨౭౨.

క్రొత్తముట్టు. వి. (క్రొత్త+ముట్టు) ౧. నూలిపోఁగు. (వడుక నారంభించినపుడు ఏకుననుండి పురి లేక సాఁగఁదీసి కదురున కంటించెడు నూలు-శ.ర.)

గీ. క్రొత్తముట్టన నూలుపోఁగును సమర్త, పాలు
చును...ఆం. భా. ౩. ౪౭.

సీ. కత్యాలఁ బదిలంబు గానిగుఱ్ఱంబులఁ గ్రొత్తము
ట్టున కియ్యకొలుపువరవు భార. విరా. ౧. ౯౫.

౨. సమర్త. ఆం. భా. ౩. ౪౭.

క్రొత్తమ్మి. వి. (క్రొత్త+తమ్మి.) క్రొత్తగా వికసించినపద్మము. పి. శకుం. ౩. ౧౭౫.

క్రొత్తన(ప)ఱుచు. స. క్రి. (√క్రొత్తపడు) క్రొత్తపడఁజేయు.

(నూతనముగాఁ జేయు.)

మ. ప్రమదం బానవకాంతిఁ గ్రొత్తపఱుపం బా
దాతిభూయిష్ఠసైన్యముతో భీముఁడు...సమ
రక్రీడకు వచ్చె...భార. భీష్మ. ౧. ౧౦౫.

క్రొత్తావి=క్రొందావి.

సీ. పరువంపుగుత్తులఁ బ్రన్ననిపాలిండ్లు మవ్వం
బుఁ జెమలోన మార్చికొనఁగఁ, జిందుతేనియ
లును జెమటచిత్తడియును గ్రొత్తావి తమలోన
ఓత్తరింప. పి. శకుం. ౨. ౬౧.

క్రొన్నన. వి. (క్రొత్త+నన) క్రొత్తనన.

(క్రొత్తమొగ్గ)

ఉ...వనిఁ దోఁచెఁ గ్రొన్ననల్. ఆము. ౫. ౧౧౪.

క్రొన్ననలొత్తు=పల్లవించు, చిగుర్చు.

ఉ. కుంతల నొంద కెంతయును గ్రొన్ననలొత్తుని
జావలోకనో,త్కంఠ నతిప్రయత్నమునఁ ద
త్కృతి నిట్లు పఠింప...పరమ. ౫. ౧౧౪.

క్రొన్ననఁబోఁడి=ననఁబోఁడి, స్త్రీ. నీలా. ౧. ౧౧౬.

క్రొన్ననవింటివాఁడు=పూవిల్తుఁడు, మన్మథుఁడు. విక్ర. ౧. ౧౦౭.

క్రొన్నురుఁగు. వి. (క్రొత్త+నురుఁగు) నూతనఫేనము. పరమ. ౧. ౬౩.

క్రొన్నెత్తురు. వి. పా. (క్రొత్త+నెత్తురు) క్రొత్తనెత్తురు.

వ...క్రొగ్గంట్లు నురుగక వెడలుక్రొన్నెత్తుట జొ
త్తిల్లి....కవిక. ౨. ౧౯౭.

క్రొన్నెల. వి. (క్రొత్త+నెల) బాలచంద్రుఁడు, ఒక్కకళగలచంద్రుఁడు. దశా. ౩. ౪౬.

౨. చెక్కిళ్లయందును పొడలయందును మీఁదేతులందును గావించెడునఖక్షతములు.

గీ...మీఁదెయిఁ జెక్కిటను దొడకడ,నిలుమనవి
క్రొన్నెల లనఁగఁ జెలఁగుచుండు. వేంక. ౭౫.

క్రొన్నెలతాలుపు=చంద్రశేఖరుఁడు, శివుఁడు. రాజ. వ. ౧. ౫.

క్రొమ్మావి. వి. (క్రొత్త+మావి) క్రొత్తమామిడిచెట్టు. ఉ. రా. ౩. ౬౬.

క్రొమ్మి. వి. ఎఱ్ఱగోరంట ?.

సీ...కొరవి నాఁ గ్రోవి నాఁ గ్రొమ్మి నాఁగఁ, గుర
వక నామ యూ...ఆం. భా. ౨. ౫౩.

క్రొమ్మించు. వి. (క్రొత్త+మించు) ౧. నూత్నకాంతి. హర. ౫. ౪౪.

౨. క్రొత్తమెఱపు. నీలా. ౨. ౨౭.

క్రొమ్ముడి. వి. (క్రొత్త+ముడి. శ. ర-కురులు+ముడి=క్రుమ్ముడి అని కొందఱు) కేశబంధవిశేషము.

ఉ. ద్రోవది బంధురం బయినక్రొమ్ముడి గ్రమ్మన వి
డ్చి...భార. ఉద్యో. ౩. ౧౧౪.

గీ. కేశబంధవిశేషాఖ్య గేరుఁ గ్రొమ్ముడి యన...
ఆం. భా. ౨. ౧౪౫.

క్రొమ్మెఱుఁగు. వి. (క్రొత్త+మెఱుఁగు) ౧. క్రొత్తమెఱపు, తొలకరిమెఱపు.

క. తెఱు ముత్తెమి మూలగాడ్పులు, చఱచి విసరఁ

జొచ్చె మదనసంహారుఁడనఁ గ్రొ, మ్మెఱుంగు ద్భ
వించె...హార. ౨. ౧౨.

చ. పవడపుఁదీవలో తళుకుబంగరుబొమ్మలో క్రొ
మ్మెఱుంగులో...నీలా. ౧. ౪౦.

౨. క్రొత్తకాంతి.

గీ. ఇంక నొకవింత యాదానవేంద్రుకడిఁది, మేనఁ
బుట్టినపుట్టఁ గ్రొమ్మెఱుంగుగోళ్ల, గ్రొచ్చి తేని
యఁ గైకొనునిచ్చ నిచ్చ, యచ్ఛభల్లంబు ల
చ్చట నచ్చుపడఁగ. దశా. ౪. ౨౯.

క్రొమ్మేఘము. వి. (క్రొత్త + మేఘము) క్రొత్తమేఘము.

సీ. పుష్కలావర్తకంబులు లోనుగాఁ గలక్రొమ్మే
ఘములు వృష్టి గురియకుండ. భీమ. ౩. ౭౨.

ద్వి... క్రొమ్మేఘంబు గర్జిల్లి కురియ. రం. రా. ఉ.
౩౯ పా. ౧౨ పం.

క్రొయిపు=కైపు ?. (చూ. క్రొయిపెక్కు)

జ: క్రొయిపెక్కు.

క్రొయిపెక్కు. అ. క్రి. కైపెక్కు, వదలు, వీడు.

సీ. క్రొయిపెక్కి జాఱినక్రొమ్ముడిలోపలివిరులు
తుమ్మెదలకు విందుపెట్ట. కాశీ. ౫. ౧౧౯. (చి.
ని. పా.)

క్రొళ్లు=కొళ్లు. వి. దగ్గుటయం దగుధ్వని కనుకరణము.

చ. గుదియను గేల నూనుకొని క్రొళ్లున దగ్గుచు నొ
టిఱుంపుకుల్, చెదరఁ గ్రమంబుఁ జెప్పుచు
ను శీతనగాత్మజఁ జేర ... పార్వ. ౪. ౬౨.
(ప్రయోగాంతరము లేదు)

క్రొవ్వాఁడి. విశే. (క్రొత్త + వాఁడి) మిక్కిలి వాఁడి యైనది.

శా. ప్రారంభం బొకయింత లేకయుఁ దృణప్రా
యంబు నట్లొందఁగాఁ, గ్రూరాసిం దెగ వేసె
నో నటికనో క్రొవ్వాఁడియంపంబుచే ... హ
ర. ౨. ౬౯.

వి. మిక్కిలివాఁడిమి, తీక్ష్ణత.

ద్వి. బెదరక వదలక పిదపిద గాక, క్రొవ్వాఁడి నూ
పక క్రూరత లేక. పండితా. దీక్షా. ౬౧ పా.

క్రొవ్వారు. అ. క్రి. (క్రొవ్వు + ఆరు) బలియు; అతిశయించు; సారవంతమగు.

శా. క్రొవ్వారుంజనుదోయి వ్రేఁగునకు నాగోరం
తకా నంతయుఁ, జవ్వాడంగ... భాను. ౪.
౪౪.

గీ. విరిసెఁ గ్రొవ్వారి నాగకేసరపుఁబువ్వు, మీఁది
ధూపంబుభంగిఁ దుమ్మెదలు వెడలె. భీమ. ౫.
౯౬.

సీ. క్రొవ్వారుజవ్వాదికుమ్మునఁ బెరిఁగినచేమంతి
యున్నదే కోమలాంగి. విక్ర. ౫. ౧౯.

క్రొవ్విదము. వి. (క్రొవ్వు + ఇదము) ౧. దుష్కార్యము, దుశ్చేష్ట.

ఆ. ఆలు బిడ్డ లేనియట్టి త్రిమ్మరి యగు, కొయ్య గా
క కుదుటఁ గూడు వెట్టి, కుడుచువార లిట్టిక్రొ
వ్విదంబులు సేయఁ, జొచ్చు టిచ్చగించి చూతు
రయ్య. భార. ఉద్యో. ౨. ౯.

చ... క్రొ, వ్విదములు దక్కు మీపలుక విష్ణుఁడు
లక్ష్మియు విన్న మెత్తురే. కు. సం. ౪. ౪౨౧.

౨. బలియుట, బలుపు.

ఉ. చన్నుల క్రొవ్విదంబుఁ గటిచక్రపుఁ బెంపును
మోవికెంపు... పద్మ. ౩. ౭.

విశే. పరువమునకు వచ్చినది, పరిపాకదశకు వచ్చినది.

సీ. విరియ నూఁకించు క్రొవ్విదపుమల్లియ మొగ్గ లెల
తావిఁ జొక్కించునిక్కలందు... గీ. తిరిగి తి
రిగి... నృసిం. ౩. ౨౫.

క్రొవ్విరి. వి. (క్రొత్త + విరి) క్రొత్త పువ్వు. నైష.
౭. ౧౬౧.

క్రొవ్వు. అ. క్రి. ౧. గర్వించు, మదించు.

సీ. వినుము దంభోద్భవుం డను రాజా దన కెదు రెవ్వ

http://telugutthesis.com

రు శరంబుఁ గ్రొవ్వి ... భార. ఉద్యో. ౩. ౨౮౭.

గీ. గొబ్బె క్రొవ్వియు సెలకట్టెఁ గొఱికినట్లు, కటకటా మీవివేకంబు గాడుపడఁగ. భీమ. ౪. ౫౩.

౨. వాఁడియగు, తీక్ష్ణమగు.

ఉ... తదీయమస్త్రముం, గ్రొవ్వినమచ్ఛరంబునన కూల్చెద...ఉ. హరి. ౩. ౪౩.

౩. బలియు; అతిశయించు.

ఉ. క్రొవ్వినగట్టినిబ్బరపుగుబ్బచనుంగవలున్ ... హరిశ్చ. ౧. ౧౦౨.

చ... నిర్మలసౌధసువర్ణజాలకం,బుల వెడలుం గికీశగళమూలహాలాహలకాంతిఁ బోలి గు,గ్గులుమహిషాక్షవాసనలఁ గ్రొవ్వినమంగళధూపధూమముల్. కాశీ. ౧. ౪౯.

వి. ౧. శరీరమందలిధాతువులలో నొకటి.

గీ...వస చెలఁగుఁ గ్రొవ్వు నా ... ఆం. భా. ౨. ౧౩౨.

గీ...వాయు వంగంబులందు దుర్వ్యాప్తిఁ గదిరి,నొవ్వుఁ దవులును బుట్టించుఁ గ్రొవ్వు సెఱచు. భార. అశ్వ. ౧. ౧౭౬.

ఆ...ఆఁ,కొని ముసిండి దినినఁ గ్రొవ్వు లావుఁ, గలుగునయ్య...భార. ఉద్యో. ౩. ౩౩౩.

౨. మదము, గర్వము.

క. ఇవ్విధమున శినివీరుని, క్రొవ్వు చెఱచి పాండుపుత్త్రకులబాణంబుల్, నివ్వటిలఁ గ నలువుర, నవ్వీరుఁడు నొవ్వ నేసె నద్భుతభంగిన్. భార. శల్య. ౧. ౨౨౮.

ఉ...భూసురుఁడ నేఁ బ్రవరాఖ్యుఁడఁ ద్రోవ దప్పితిన్, గ్రొవ్వున నిన్నగాగ్రమునకుం జనుదెంచి...మనుచ. ౨. ౩౯. ఆం. భా. ౧. ౧౩౩.

౩. సారము, నిగ్గు.

సీ. వనజాక్షిచూపులు వల[illegible]క్రొ

వెన్నెలలోని క్రొవ్వు నవ్వు. విక్ర. ౧. ౧౧౯.

సీ. పూవుబంతులు రువ్వుపొలఁతుల తెలినవ్వు కలికివెన్నెల క్రొవ్వు గనుట యొకటి. కువల. ౪. ౧౩౨.

౪. పుష్టి, బలుపు.

ఉ. కోమలతామ్రచూళికల క్రొవ్వాఱ సంజకుఁ బ్రోదివెట్ట ని,స్సీమకఠోరతారరుతిఁ జెట్టుపలాఱ్చుచు నఱ్ఱులెత్తి వి,శ్రామముపోలెఁ గూసె ఫలస్ఫురదచలకూటపక్కణ,గ్రామటికాపటీరశిఖరంబులఁ గుక్కుటచక్రవాళముల్. నైష. ౮. ౧౫౩.

బ. మహోక్తులు, పొగరుఁబోతుమాటలు.

చ. జలజభవాచ్యుతాదిసురసంఘము లెల్లను భక్తియుక్తులై, కొలుచుమహేశు నీచపలకుత్సితవిప్రుఁడు వచ్చి నోరఁ గ్రొ,వ్వులు పలుకంగ ...కు. సం. ౭. ౮౮౬.

క్రొవ్వడఁగించు=మద ముడుగఁ జేయు.

ఉ...అని నాకు నశక్యమె కర్ణశల్యులం, గ్రొవ్వడఁగించుట...భార. కర్ణ. ౩. ౨౬౨.

క్రొవ్వెక్కు=మదించు, గర్వించు.

ఉ. క్రిక్కిఱి చన్నుఁగోయియిరుక్రేవలకాంతియుఁ బంచబాణుఁ గ్రొ,వ్వెక్కఁగఁ జేయ హస్తయుగ మెత్తి... కొప్పు వెట్టుచోఁ, జొక్కులఁ బెట్టె భూవరునిచూపులఁ గోమలిబాహుమూలముల్. నైష. ౭. ౧౯౪.

జ: క్రొవ్వారు, క్రొవ్విదము, క్రొవ్వుగొను, క్రొవ్వెద.

క్రొవ్వుగొను. అ. క్రి. (క్రొవ్వు+కొను) మదించు.

సీ. పరువంపుఁ జినుకులపసఁ గ్రొవ్వుగొని తేలగిలఁ బడువానకోయిలలయొప్పు. హరి. పూ. ౯. ౬౮.

క్రొవ్వెద. వి. (క్రొవ్వు+వెద) కబరి, కొప్పు.

సీ...కబరికిఁ దుఱుము. గీ. కొప్పు క్రొవ్వెద మూల నా నొప్పుఁ బేళ్లు. ఆం. భా. ౨. ౧౪౫.

గీ. [illegible]లు చంద్రికలు నా నెఱికలనఁగఁ,

గొవ్వ తుఱు మన వేనలి క్రొవ్వెద యనఁ, గే
శధమ్మిల్లములు మించు...ఆం. సం. మాన. ౧౬.

క...చెం,గలువలు క్రొవ్వెదకు వే యోకర్తు ఘటిం
చెన్. ఆము. ౬. ౧౨౯.

క్రో

క్రోంచము. సం. వి. అ. పుం. క్రౌంచపర్వతము.(వాచ.)

క్రోఁతి=కోఁతి. వి. (క. తు. కోతి. త. కోది) వానరము, కోఁతి.

ద్వి. ఆక్రూరతకుఁ గాక యగచరుల్ పఱవ,నో క్రోఁ
తులార మీ కులుక నేమిటికి,నాజిలో ఖరుని
నుక్కడఁచినయట్టి, రాజు మీఁదనె కాని రా
దునాయమ్ము...ఇది మహాకాయుండ నేతెం
చినాఁడ. రం. రా. యు. ౩౭౬పా. ౨౩ పం.

సీ. వలఁ బడ్డమీనుకై వడి నిప్పు ద్రొక్కిన క్రోఁతి
భాతిని నెట్టిగొన్న కుక్క,పద్ధతి...చంద్ర. వి.
౧. ౯౨. ఉ. రా. ౩. ౨౭౬.

క్రోఁతిని బ్రహ్మరాక్షసుని జేయుట:-కొలఁదిదానిని గొప్పగాఁ జేయుట.

ఆ. వీరధర్మ మిట్లు విడిచి విభీషణ,రాజు నెదుట
దాశరథులఁ బొగడఁ, బాడి యగునె క్రోఁతి
బ్రహ్మరాక్షసుఁ జేయ, వచ్చినాఁడ వెంతవా
రు వారు. భా. రా. యు. ౧౧౯.

క్రోడ. సం. వి. ఆ. స్త్రీ. ౧. రొమ్ము. ౨. ఒడి. ౩. గుఱ్ఱపురొమ్ము.

క్రోడపాదము. సం. వి. అ. పుం. తాఁబేలు.

క్రోడము. సం. వి. అ. పుం. ౧. పంది. ౨. కోటరము, చెట్టుతొఱ్ఱ. (వాచ) న. ౧. రొమ్ము. ౨. ఒడి. ౩. గుఱ్ఱపురొమ్ము. ౪. లోపలిభాగము.

మ...నాభిపం, కరుహక్రోడమిళిందబృందము...
ఆము. ౧. ౫.

మహాస్రగ్ధర.గళగర్తక్రోడనిర్యత్కృపాకహానివదో
ద్గాఢహాసంబు...మనుచ. ౪. ౯౫.

క్రోడాడు=కోరాడు.

(-ఏనుఁగు, వృషభము మొదలగునవి-కొమ్ములతోఁ బొడుచు)

క. ఏడాకుపొన్నకొమ్మలు, గ్రోడాడెడునడవిగో
రుకోదమలు మోద, క్రీడఁ దనరుచాడ్పునఁ
బై,నోడికలయి పువ్వుఁదేనె లురలఁగ నొ
ప్పెన్. హరి. పూ. ౭.౧౧౭.

వ. నెదయావులవెనుకం దగిలి యొండొంటిం జేర
నీక బలియుఱంకలం బొదివి కాలుద్రవ్వి క్రో
డాడుచు...హరి. పూ. ౫. ౧౪౨.

సీ. గోడలఁ గ్రోడాడి కోవెలల్ నుగ్గాడి ... సీ
లా. ౩. ౫౫.

(-పంది ముట్టెతో నేల-కల్లగించు)

వ. మహాదేహంబు లగువరాహంబులు చొచ్చి
ఘోషంబుల నెల్లచోట్లుం గ్రోడాడం దొ
డంగె. హరి. పూ. ౬. ౧౦.

క్రోడించు. సం. స. క్రి.(సం. క్రుడ?=నిమజ్జనే) మథించు.

గీ. నవమతిస్ఫూర్తిఁ గ్రోడించినాఁడ వఖిల,కావ్య
లక్షణలక్ష్యసాగరము నెరయ,నిన్ను వేర్వేఱ
యింక వర్ణింప నేల,ప్రౌఢ వన్నిట సర్వాయమా
డనుకవి. మై. ౧. ౧౨.

క్రోడీకరణము. సం. వి. అ. న. ఆలింగనము.

శ్లో. ఆలిఙ్గనముపగూహన,మాహుః పరిరంభణం ప
రిష్వంగం, ఆశ్లేషమంకపాలీం,క్రోడీకరణం చ
తుల్యార్థమ్.(హలా. ని.)

క్రోడీకరించు. సం. స. క్రి. ౧. ఒకటిగాఁ జేర్చు. (శ. ర.) ౨. గ్రహించు, తెలిసికొను.

వ. ఇట్లు యౌవనప్రాదుర్భావంబై తేజరిల్లి శా
స్త్రంబులు క్రోడీకరించి పురాణంబులు హృద్గ

తంబులు గావించి నీతులు విస్తరంబుగాఁ దెలిపి... సారంగ. ౧. ౫౩.

క్రోడీకృతి. సం. వి. ఇ. స్త్రీ=క్రోడీకరణము.

క్రోడుఁడు. సం. వి. అ. పుం. శని. (మే. ని.)

క్రోధకుఁడు. సం. విశే. (అ. ధికా. అ.) ౧. కోపించువాఁడు. ౨. కోపముఁ గలిగించువాఁడు.

క్రోధన. సం. వి. అ. పుం. ఒకానొక సంవత్సరము. ఆ. స్త్రీ. కోపవతి, కోపము గలయాఁడుది.

క్రోధనము. సం. వి. అ. న. కోపించుట; కోపము.

క్రోధనీయుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) కోపింపఁజేయఁ దగినవాఁడు.

క్రోధనుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) కోపము గలవాఁడు.

క్రోధము. సం. వి. అ. పుం. ౧. కోపము, కినుక. ౨. (అలం) రౌద్రరసముయొక్క స్థాయిభావము.

క్రోధమూర్ఛితము. సం. వి. అ. పుం. చోర మను గంధద్రవ్యము.

క్రోధమూర్ఛితుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) కోపముచేత ఒడలెఱుంగనివాఁడు.

క్రోధయిత. సం. విశే. (ఋ. త్రీ. ఋ.) కోపింపఁజేయువాఁడు.

క్రోధయితవ్యుఁడు. సం=క్రోధనీయుఁడు.

క్రోధాళువు. సం. విశే. (ఉ.) కోపశీలుఁడు, కోపించుస్వభావముగలవాఁడు. (వాచ, విల్యమ్సు)

క్రోధి. సం. విశే. (న్. నీ. న్.) కోపము గలవాఁడు. వి. న్. పుం. ౧. ఒకానొకసంవత్సరము. ౨. మహిషము, దున్నపోతు. ౩. కుక్క.

క్రోధించె. సం. అ. క్రి. కోపగిల్లు.

సీ. క్రోధించి నూత్నాపరాధంబునకు నైనఁ గావింతు రెప్పుడు జీవహింస. [illegible]

క్రోద్ధ. సం. విశే. (ఋ. ద్రీ. ఋ) కోపించువాఁడు.

క్రోయు. స. క్రి. (సర్పము, పక్షి, మొ. జిహ్వలు) చాఁచు.

క. నాలుకలు గ్రోయుచు విష,జ్వాలలు నిగుడం
గను గ్రసర్పద్వయ మా,భీలాకృతి నుండఁగ
...భార. ద్రో. ౨. ౩౭౧.

ద్వి. వాసుకి మెచ్చక వాలు నాలుకలు, గ్రోసెడు
సన్నట్టిఘోరసర్పంబు. బస. పు. ౬. ౪౨౪ పం.

(కృష్ణుఁడు కుంతితో నన్నమాట) గీ. నాలుకలు
గ్రోయు నర్జునానలము దఱిసి, యొరగొనం గని
సంతృప్తి యొసక మెసఁగు. భార. ఉద్యో. ౪.
౧౨.

క్రోలించె=క్రోల్చె^{1}. స. క్రి. (√ క్రోలు) క్రోలఁజేయు.

(త్రాగించు.)

సీ. హఱులపగ్గము లూడ్చి యంబువుల్ గ్రోలించి
సారథి దరిఁ దరుచ్ఛాయ నిలుప. చం. రా. ౪.
౬౭. హరి. పూ. ౫. ౧౯౩.

క్రోలు. స. క్రి. ౧. త్రాగు, పానముచేయు.

మ... మే లైనమద్యం బుదగ్రగతిం గ్రోలి ...
రామా. ౭. ౧౪౩.

ఉ. ఎత్తిలి కావుకావు రని యేడ్చి తదీయపయో
ధరాగ్రముల్, కుత్తుకదాఁకఁ బీల్చికొని క్రో
లెఁ గ్రమంబునఁ జన్నుఁబాలతో, నెత్తురు
మున్నుగాఁగ గణనీయము లైచనుసప్తధాతు
వుల్. హరి. పూ. ౫. ౧౫౦.

గీ. మావికడ నిల్చి విరులనెత్తావిఁ గ్రోలు. మను
చ. ౩. ౩౧. (ఇట 'ఆఘ్రాణించు' అని భావ
ము.)

చ... తియ్యనినీరు గ్రోలి... హర. ౩. ౩౨.

చ... క్రోలెఁ బెదవిఁ మదవిహ్వలితాంతరంగ
[illegible]. ౩. ౭౯.

చ. పొలఁతుకకాంతి యింత పొలివోవఁగనీక నలారుతారని,శ్చలతఁ గడంగి క్రోలికొనఁ జాలుటఁ గీచకముఖ్యలోచనం,బులు నయనంప్రధాన మనుపూర్వవచస్థితి దప్పకుండఁగా, నెలమి వహించెఁ దక్కఁగలయింద్రియవర్గము ధిక్కరించుచున్. భార. విరా. ౨. ౩౫. (ఇట 'అత్యాదరముతో చూచు' అని భావము.)

౨. భక్షించు, తిను.

క. నాలుకలు రెండు నిన్నుం, గ్రోలనె కల్పించె నలువ ఘోరాహికి న,న్నాళిగ్రహ మపుడు తెగఁదినఁ,జాలదు మృదుపవన విరహిజనదురితమునన్. మను చ. ౩. ౫౧.

క. తలిరాకుగుత్తిఁ దమిఁ గో,యిల చంచునఁ జించి క్రోలె నీకీలి వియో,గులగుండియ లవియింపుదు,ఒలువిడి నని మరునియెదుటఁ బచరించె నన్. పారి. ౩. ౪౯.

౩. మ్రింగు.

(మత్స్యావతారము) సీ. ఉగ్రసత్త్వాహార ముపశమించుటకు నా బడబానలముఁ గ్రోలి పొలి విడుచు. దశా. ౧. ౨౪౯.

వి. ౧. పద్మాదినాళము; క్రోవి, గొట్టము.

సీ. క్రోవి యనంగను గ్రోలు నా నాళ మా...ఆం. భా. ౧. ౧౬౫.

ఉ. బెబ్బులి గొంతు క్రోల్ గఱచి ... ఆము. ౩. ౨౦.

క. అమలగతిఁ గరముఁ గ్రోలుగ, నమరిచి మాని తతపోమయాధికశక్తిన్, ధమనక్రియ నొనరించిన, నమితగుణా చెప్పఁ జిట్ట లయ్యోను దానన్. భార. అశ్వ. ౧. ౨౧. (చూ. ౨౨, ౨౩.)

సీ. కనకంపుఁ గ్రోళులు గొని ముంచి కాశ్మీరజలము లొండొరులపైఁ జల్లువారు. కు. సం. ౯. ౨౫౦. (క్రోళులు=చిమ్మనగ్రోవులు)

౨. జాడు, క్షీణసస్యము.

సీ. ...క్రోవి యనంగను గ్రోలనంగ, జాదనంగను క్షీణసస్యంబు దగును ... ఆం. భా. ౨. ౨౩౭.

జ: క్రోలించు, క్రోలుకసవు, క్రోలుచు.

క్రోలుకసవు. వి. (√ క్రోలు) తృణవిశేషము, నడము ౯. (శ. ర.)

క్రోలుచు^{1}**(ల్చు)**=క్రోలించు. స. క్రి. క్రోలఁజేయు.

(త్రాగించు)

ఉ. వీనులతేనెలై కురియ నింతగఁ గావ్యరసంబుఁ గ్రోల్చి యన్నానవకోటికిం బసుపమానత మానఁగఁ జేసె...నృసిం. పీఠి ౭. (శ.ర.పా.)

క్రోలుచు^{2}**(ల్చు).** స. క్రి. ౧. పఠించు; అభ్యసించు.

శా. ఆసాయంబుగ నానిశాత్యయముగా నామ్నాయముల్ క్రోల్చుచో, నాసీనప్రచలాయితంబయిన లే దాహా వితర్కింపఁగన్. పాండు. ౫. ౧౭౧

గీ. క్రోల్చె యోగంబు...శివరా. ౨ ౮౨.

౨. (కోకిల మున్నగునవి) పాడు, గానము చేయు.

ఉ. కోయిల పంచమస్వరము క్రోల్చినభంగిని విద్ధరించిరా,మాయణ మాలుకాండములు నచ్యుతజాగరవేళఁ బాడు నా,రాయవిశంకు రత్నము...క్రీడా. ౧౭౦.

౩. క్రి. (కోకిల, మొ.) కూయు.

చ. కొసరి వసంతకాలమునఁ గోయిల క్రోల్చిన భంగి నేడ్చె న,బ్జసరుహనేత్ర...కాశీ. ౫. ౧౬౭.

ఉ. మానక యుబ్బి గబ్బిలుఁగు మాటికిమాటికిఁ గ్రోల్చెఁ గొమ్మపై ... హర. ౨. ౧౮. (క్రోల్చె-ముద్రి.)

క్రోవ=కోవ. వి. ౧ సరము.

సీ. అన్నులతలమిన్న యాణిముత్తెపుఁగ్రోవ ... నీలా. ౨. ౨౭.

ఉ... సురాంతకు భాగ్యరత్నపుం,గ్రోవ యనం దనర్చిన త్రికూటము నుమ్మికి లక్ష్మణాగ్రజా. రామా. ౭. ౧౪౦. (శ. ర. పా)

౨. రోగవిశేషము, దర్పామయము.

సీ... క్రోవ యనఁగ దర్పామయంబు చెలంగు... ఆం. భా. ౨. ౧౨౮.

క్రోవి¹. వి. (క. తు. కోవి) ౧. గొట్టము; పద్మాదుల నాళము.

గీ. తియ్యపూఁదేనియలక్రోవి దీనిమోవి. నైష. ౩. ౧౭౦.

మ. రతులన్ సీధురసంబుక్రోవు లగువారస్త్రీలకెమ్మోవులన్, మఱి నుప్పొంగుచుఁ గ్రోలి... ప్రబోధ. ౨. ౩.

సీ. క్రోవి యనంగను గ్రోలు నా నాళమా ... ఆం. భా. ౧. ౧౬౫.

౨. అనుపోసెడిగొట్టము.

సీ. పరిపరి యచ్చులు చరికుండ యూడిత చీడు డబ్బులు దండె నాడె క్రోవి. హంస. ౨. ౧౧.

౩. తుపాకి.

సీ. చేతిక్రోవులు వైచి బీతు చెయ్యేలఁ బాఱె బగ్గుపాడై తుపాకిమూఁక. రా. వి. ౫. ౧౫.

ద్వి. క్రోవులు జబురుజంగులు పిరంగులును. అ. మ. క. ౩. ౧౭౧ పా. ౧౪ పం.

౪. భూమిలోపల నీళ్లు వచ్చుట కేర్పఱచినమార్గము. (శ. ర)

చ. కొలఁకుల వాఁగులన్ నదులఁ గ్రోవుల బావుల నిర్ఝరంబులన్, గలయఁగ రోసి రోసి ... భార. అర. ౪. ౩౩౨.

౫. బుడ్డి; బరణి.

సీ. కపురంపుబరణి చిల్కులదివ్వెకంబంబు నిల్వుటద్దంబు పన్నీటిక్రోవి. నీలా. ౩. ౯౦.

ద్వి. కులికి కస్తురిబిసెఁ గోసినకరణిఁ, [illegible]రపుఁగ్రోవి తెఱవినకరణి. అ. మ. క. ౧౯ పా. ౭ పం.

సీ. తలిరుతేమావిక్రొత్తజవాదిబలుఁగ్రోవి వలపు లదీవి చెంగలువబావి. అచ్చ. రా. బాల. ౧౩౬.

౬. మూస, లోహములు కరఁగెడిపాత్రము.

క. వనరాసు లేడు నుప్పరి, పెనమున నీరులును బోలెఁ బెల్లున నుడిగెన్, గనకాద్రి క్రోవిలోపలి, కనకంబునుబోలె నీరుగాఁ గరఁగె వడిన్. కు. సం. ౬. ౮౧౨.

ఉ. కాలకళాదుఁ డెంత యనుకాంచనరేణువు ప్రత్యగాశ నాఁ, గ్రాలెడుక్రోవిఁ గూర్చి కరఁగంగ...కళా. ౮. ౯.

౭. కంఠనాళము.

గీ. కొంద ఱినతనూజామలక్రోవిలోనఁ, బ్రాణములు గల్గఁ దెలియుండి బ్రతికెద మన, నీలగజముఖ్యబల మదె నిగిడి పొదివె, శాత్రవుని నంచుఁ గొందఱు సంతసిలఁగ. రాఘవ. ౪. ౧౫౫.

౮. రంధ్రము.

సీ. చెదలుఁబ్రువ్వు లతనిఁ బొదుగఁ బుట్టలు వెట్టెఁ బుట్టక్రోవులలోనఁ బుట్టెఁ జెట్లు. వాల్మీకి. ౩. ౧౪౦.

క్రోవి². వి. (సం. కురవకః) కురవకము, ఎఱ్ఱగోరంటి.

సీ...కొరవి నాఁ గ్రోవి నాఁ గ్రొమ్మి నాఁగఁ, గురవకనామ మూ...ఆం. భా. ౨. ౫౩.

మానిని. ఏచి తనర్చి తలిర్చిన క్రోవుల...భార. ఆది. ౪. ౨౦.

మ. విను మింతు ల్తిలకంబుఁ జంపకముఁ గ్రోవి న్నిందువారంబు ... ఊహించి కన్గొన మోమెత్తఁగఁ గౌఁగిలించుకొన మూర్కొ...ననుచున్...పారి. ౪. ౯.

క్రోశకుఁడు. సం. విణ. (అ. శకా. అ.) ఆక్రోశించువాఁడు.

క్రోశత్. సం. శతృ. ఆక్రోశించుచున్న.

క్రోశతాళము. సం. వి. అ. పుం-క్రోసుపఱకు వినిపించుధ్వని కలది-ఒకరకముపెద్దభేరి.

క్రోశధ్వని. సం. వి. ఇ. పుం=క్రోశతాళము.

క్రోశనము. సం. విశే. (అ. ఆ. అ.) అఱచునది, కూయునది. (అ. ఈ. అ.) అఱచుటకు సాధనమైనది, కూయుటకు సాధనమైనది. వి. అ. న. కూఁత, అఱపు.

క్రోశనీయము. సం=క్రోష్టవ్యము.

క్రోశము. సం. వి. అ. పుం. ౧. ఏడ్పు, రోదనము. ౨. ఆహ్వానము, పిలుపు. ౩-కూఁత వినిపించునంత దూరము-వేయిదండముల పరిమితి; రెండువేలదండముల పరిమితి.

శ్లో. చతుర్హస్తో ధనుర్దండో నాలికా తద్యుగేన
చ, క్రోశో ధనుస్సహస్రేణ...(వాచ.)

శ్లో. హస్తైశ్చతుర్భిర్భవతీహ దండః, క్రోశస్సహ
స్రద్వితయేన తేషాం. (లీలావతి.)

క్రోశ్యము. సం=క్రోష్టవ్యము.

క్రోష్ట. సం. విశే. (ఋ. స్త్రీ. ఋ)=క్రోశకుఁడు.

క్రోష్టవ్యము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. తిట్టఁదగినది. ౨. పిలువఁదగినది.

క్రోష్టుపుచ్ఛిక. సం. వి. ఆ. స్త్రీ. కోలపొన్న †.

క్రోష్టువిన్న. సం. వి. ఆ. స్త్రీ. నక్కతోఁకపొన్న †.

క్రోష్టువు. సం. వి. ఉ. పుం. జంబుకము, నక్క.

క్రోష్ట్రి. సం. వి. ఈ. స్త్రీ. ౧. ఆఁడునక్క. ౨. నల్లనేలగుమ్మడి †. ('తెల్లనేలగుమ్మడి' అని కొందఱు) ౩. లాంగలి, నీరుపిప్పలి †.

క్రోసు=కోసు. వి. (సం. క్రోశః) క్రోశము. (౩. అర్థము. చూ.)

గీ. అపుడు వారాణసీక్షేత్ర మైదుక్రోసు, లంత
మేర యుపద్రవం బందకుండు. కాశీ. ౨. ౫౧.

క్రౌ

క్రౌంచదారణుఁడు. సం. వి. అ. పుం. ౧. గుహుఁడు, కుమారస్వామి. ౨. పరశురాముఁడు. (కుమారస్వామియు పరశురాముఁడును దీనికి తూఁటు పొడిచిరని పురాణకథ.)

క్రౌంచము. సం. వి. అ. పుం. ౧. కొంచపిట్ట, ఒకవిధ మగుకొంగ. ౨. ఒకానొకపర్వతము, కొంచగుబ్బలి. ౩. ఒకానొకద్వీపము.

క్రౌంచాదనము. సం. వి. అ. న-క్రౌంచములచే తినఁబడునది-౧. తామరదూఁడు. ౨. చించోటకమను తృణము. ౩. పిప్పలి †. (మే. ని.)

క్రౌంచాదని. సం. వి. ఈ. స్త్రీ. పద్మబీజము, తామరపూవులోనిగింజ. (రా. ని.)

క్రౌర్యము. సం. వి. అ. న. క్రూరభావము, క్రూరత్వము.

క్రౌశశతికుఁడు. సం. వి. అ. పుం. ౧. నూఱుక్రోసులు నడచువాఁడు. ౨. నూఱుక్రోసులదూరమునుండి వచ్చి కలసికొనఁదగినవాఁడు. (ఉపాధ్యాయుఁడు, మొ.)

క్ల

క్లమకము. సం. విశే. (అ. మికా. అ.) ౧. బడలునది. ౨. బడలించునది.

క్లమథము. సం=క్లమము.

క్లమము. సం. వి. అ. పుం. బడలిక, శ్రమము.

క్లమి. సం. విశే. (న్. నీ. న్.) బడలినది.

క్లమిత. సం. విశే. (ఋ. త్రీ. ఋ) బడలువాఁడు.

క్లా

క్లాంతము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. బడలినది. ౨. వాడినది, పడలినది. శాకుం. ౩. ౨౮.

క్లాంతి. సం. వి. ఇ. స్త్రీ. శ్రమము, బడలిక.

క్లామ్యత్. సం. శత్రు. బడలుచున్న.

క్లి

క్లిందత్. సం. శత్రు. ఏడ్చుచున్న.

క్లిందమానుఁడు. సం. విణ. (అ. ఆ. అ) ఏడ్చుచున్నవాఁడు.

క్లిందయత్. సం. శత్రు. ఏడ్పించుచున్న.

క్లిందయమానుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ఏడ్పించుచున్నవాఁడు.

క్లిద్యత్. సం. శత్రు. తడియుచున్న.

క్లిన్నము. సం. విణ. (అ. ఆ. అ.) ఆర్ద్రము, తడిసినది.

క్లిన్నవర్త్మము. సం. వి. న్. న. నీరు క్రమ్ముట దురదపెట్టుట మొదలగుగుణములు గలకంటిరోగము.

క్లిశితము. సం. = క్లిష్టము. విణ.

క్లిశ్యత్. సం. శత్రు. క్లేశపడుచున్న.

క్లిశ్యమానము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. క్లేశము నొందుచున్నది. ౨. క్లేశపెట్టఁబడుచున్నది.

క్లిష్టము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. క్లేశము చెందినది, నొప్పి నొందినది; దారిద్ర్యాదులచేత బాధనొందినది. ౨. క్షీణించునది, మందమైనది.

శ్లో. హిమక్లిష్టప్రకాశాని జ్యోతీంషీవ ముఖాని
వః. సం. కు. సం. ౨. ౧౯.

౩. చెదరినది.

శ్లో. అర్ధపీతస్తనం మాతురామర్దక్లిష్టకేసరం, ప్ర
క్రీడితుం సింహశిశుం బలాత్కారేణ కర్ష
తి. శాకుం. ౭. ౧౪.

౪. వాడినది, చెడినది.

శ్లో. ఇదముపనతమేవంరూపమక్లిష్టకాంతి. శాకుం.
౫. ౧౯.

౫. అత్యల్పము.

శ్లో. స్వప్నో ను మాయా ను మతిభ్రమో ను, క్లిష్టం
ను తావత్ఫలమేవ పుణ్యం. శాకుం. ౬. ౧౦.

వి. అ. న. ౧. పూర్వోత్తరవిరుద్ధమైనవాక్యము.
ఉదా: నాతల్లి గొడ్డురాలు.

౨. దూరమైనయర్థము కలవాక్యము.

క. దూరార్థము క్లిష్టం బగు, ధారుణిఁ బవనాశనేం
ద్రధరమకుటాలం, కారమణి జనకవరపు, త్రీ
రమణకుమారరూపదీపితుఁ డనఁగన్. నరస. ౪.
౧౭.

క్లిష్టి. సం. వి. ఇ. స్త్రీ. ౧. నొప్పి, బాధ, వేదన. ౨. కొలువు, సేవ.

క్లీ

క్లీతకము. సం. వి. అ. న. అతిమధురము. (కల్ప)

క్లీతకిక. సం. వి. ఆ. స్త్రీ. నీలిచెట్టు.

క్లీబము. సం. వి. అ. న. నపుంసకలింగము.

క్లీబుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. పుంస్త్వము లేనివాఁడు, మగతనము లేనివాఁడు. ౨. విక్రమము లేనివాఁడు, పౌరుషము లేనివాఁడు; పిఱికి. వి. అ. పుం. నపుంసకుఁడు.

క్లే

క్లేదకము. సం. విణ. (అ. దికా. అ.) తడుపునది. వి. అ. పుం. కఫము.

క్లేదనము. సం. విణ. (అ. ఆ. అ.) తడుపునది. (అ. ఈ. అ.) తడుపుటకు సాధనమైనది. వి. అ. పుం. కఫము. న. తడుపుట.

క్లేదనీయము. సం. = క్లేదితవ్యము.

క్లేదము. సం. వి. అ. పుం. ౧. ఆర్ద్రత, తడి. ౨. ఉపద్రవము, నొగులు. ౩. పుంటినుండి కాఱురసి.

క్లేదయత్. సం. శతృ. తడుపుచున్న.

క్లేదయమానుఁడు. సం. విణ. (అ. ఆ. అ) తడుపుచున్నవాఁడు.

క్లేదిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ)=క్లేపకము. విణ.

క్లేదితవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) తడుపఁదగినది.

క్లేదువు. సం. వి. ఉ. పుం. ౧. చంద్రుఁడు. ౨. క్షేత్రము. ౩. శరీరము. ౪. భంగము. (కే. ని.)

క్లేద్యము. సం=క్లేదితవ్యము.

క్లేశకుఁడు. సం. విణ. (అ. శికా. అ.) బాధపెట్టువాఁడు.

క్లేశనీయము. సం=క్లేశితవ్యము.

క్లేశము. సం. వి. అ. పుం. ౧. దుఃఖము. (కల్ప) ౨. కోపము. ౩. వ్యవసాయము, ప్రయత్నము. ౪. సేవ. ౫. (యోగ) పంచక్లేశములలో నొకటి. (౧. అవిద్య. ౨. అస్మిత. ౩. రాగము. ౪. ద్వేషము. ౫. మరణభయము–ఇవి పంచక్లేశములు. కల్ప)

క్లేశిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ)=క్లేశకుఁడు.

క్లేశితము. సం. విణ. (అ. ఆ. అ.) నొప్పింపఁబడినది, బాధితము, పీడితము.

క్లేశితవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) క్లేశపెట్టఁదగినది.

క్లేశ్యము. సం=క్లేశితవ్యము.

క్లై

క్లైతికికము. సం. వి. అ. న. మద్యము.

క్లైబ్యము. సం. వి. అ. న. ౧. నపుంసకత్వము, పేడితనము. ౨. విక్రమములేమి, పిఱికితనము.

క్లో

క్లోమము. సం. వి. అ, న్. న. నీరుతిత్తి. (చూ. శం. భా. ౨. ౧౩౨.)

క్వ

క్వంగువు. సం. వి. ఉ. పుం. కంగువు, కొఱ్ఱలు.

క్వణత్. సం. శతృ. ధ్వనిసేయుచున్న.

క్వణనము. సం. వి. అ. న=క్వాణము.

క్వణము. సం. వి. అ. పుం=క్వాణము.

క్వణిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) ధ్వనిచేయునది.

క్వణితము. సం. వి. అ. న=క్వాణము.

క్వథత్. సం. శతృ. కాఁచుచున్న.

క్వథనము. సం. వి. అ. న. (నీరు, మొ.) కాఁచుట.

క్వథనీయము. సం=క్వథితవ్యము.

క్వథిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ) క్వాథకుఁడు.

క్వథితము. సం. విణ. (అ. ఆ. అ.) చక్కఁగా కాఁచఁబడినది.

క్వథితవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) కాఁచఁదగినది.

క్వథ్యమానము. సం. విణ. (అ. ఆ. అ.) కాఁచఁబడుచున్నది.

క్వా

క్వాచిత్కము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. క్వాచిద్భవము, అక్కడక్కడ సంభవించునది. ౨. కాదాచిత్కము, అప్పుడప్పుడు కలుగునది.

క్వాణకము. సం. విణ. (అ. ణికా. అ.) ౧. మ్రోగునది. ౨. మ్రోఁగించునది.

క్వాణనీయము. సం=క్వాణితవ్యము.

క్వాణము. సం. వి. అ. పుం. వీణాభూషణఘంటాదులమ్రోఁత; మ్రోఁత.

క్వాణయత్. సం. శతృ. మ్రోఁగించుచున్న.

క్వాణయమానము. సం. విణ. (అ. ఆ. అ.) మ్రోఁగించుచున్నది.

క్వాణయిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) మ్రోఁగించువాఁడు.

క్వాణితవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) మ్రోఁగింపఁ దగినది.

క్వాణ్యమానము. సం. విణ. (అ. ఆ. అ.) మ్రోఁగింపఁబడుచున్నది.

క్వాణ్యము. సం=క్వాణితవ్యము.

క్వాథకుఁడు. సం. విణ. (అ. థికా. అ.) కాఁచువాఁడు.

క్వాథము. సం. వి. అ. పుం. ౧. (వైద్య) కషాయము. ౨. బాధ.

క్వాథోద్భవము. సం. వి. అ. న. దార్వీక, అంజనవిశేషము.

క్వాథ్యము. సం=క్వథితవ్యము.

క్ష

క్షంత. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) క్షమిత, ఓర్పరి, సహిష్ణుఁడు.

క్షంతవ్యము. సం. విణ. (అ. ఆ. అ) ౧. ఓర్వఁదగినది. ౨. మన్నింపఁ దగినది.

క్షణద. సం. వి. ఆ. స్త్రీ. ౧-ప్రజలకు తీఱిక నిచ్చునది; యువజనులకు ఉత్సవము నిచ్చునది-రాత్రి. ౨. పసుపు.

క్షణదము. సం. వి. అ. న. నీరు. (వాచ)

క్షణదుఁడు. సం. వి. అ. పుం. [illegible] జోస్యుఁడు. (మే. ని.)

క్షణద్యుతి. సం. వి. ఇ. స్త్రీ. మెఱుపు.

క్షణనము. సం. వి. అ. న. ౧. వధము, కొల. ౨. గాయపఱుచుట.

క్షణనిశ్శ్వాసము. సం. వి. అ. పుం. సముద్రములోని ఒకవిధమైన పెద్దచేఁప.

క్షణప్రకాశ. సం=క్షణప్రభ.

క్షణప్రభ. సం. వి. ఆ. స్త్రీ. తటిత్తు, మెఱుపు.

క్షణభంగురము. సం. విణ. (అ. ఆ. అ.) క్షణమాత్రములో నశించునది.

క్షణము. సం. వి. అ. పుం. ౧. అత్యల్పకాలము. ౨. ముహూర్తము. ౩. గడియలో ఆఱవపాలు. ౪. నిర్వ్యాపారత్వము, తీఱిక, తీఱుబడి. ౫. తఱి, అవసరము. ౬. ఉత్సవము. ౭. అస్వతంత్రత, పరాధీనత. (కే. ని.) ౮. పున్నమ మొదలగుపర్వము. (మే.ని.)

క్షణరామి. సం. వి. న్. పుం. పావురము. (కల్ప)

క్షణవిధ్వంసి. సం. విణ. (న్. నీ న్) క్షణములో నశించునది. వి. న్. పుం. సృష్టియందేదియును ఎప్పుడును ఏకరూపముగా నుండదనియు జగత్తు ప్రతిక్షణము నశించి పుట్టుచుండు ననియు చెప్పెడి యొక తెగనాస్తికుఁడు.

క్షణి. సం. విణ. (న్. నీ. న్.) ౧. అవకాశము కలది, తెఱపి కలది. ౨. క్షణికము, క్షణమాత్ర ముండునది. ౩. ఉత్సవము కలది.

క్షణించు. సం. స. క్రి=క్షణియించు. (శ. ర.)

క్షణిక. సం. వి. ఆ. స్త్రీ. మెఱుపు.

క్షణికము. సం. విణ. (అ. ఆ. అ.) నశ్వరము, క్షణకాల ముండునది.

క్షణితువు. సం. వి. ఉ. పుం. వ్రణము; గంటి. (వై. ని.)

[illegible] ఈ. స్త్రీ=క్షణద. (వాచ.)

ణియించు. సం. స. క్రి. (భోజనమునకు రమ్మని) ప్రార్థించు.

వ. అయ్యా నీ వతిథివి మాయింటం గృతభోజనుఁడ వై పొమ్మని క్షణియించిన. భార. ఆది. ౧. ౯౯.

తజము. సం. వి. అ. న-గాయమునుండి పుట్టినది- ౧. నెత్తురు, రక్తము. ౨. చీము, పూయము. (కల్ప.)

తము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. గాయపడినది. ౨. చింపఁబడినది; చీల్పఁబడినది. ౩. క్షీణించినది, నాశము నొందినది. ౪. బాధింపఁబడినది. ౫. కొట్టఁబడినది. వి. అ. న. ౧. గాయము, గంటి. ౨. అపాయము, ఆపద. ౩. విదారణము, చీల్చుట. ౪. దెబ్బ. ౫. బాధ, నొగులు. ౬. (జ్యోతి) లగ్నమునకు ఆఱవరాశి.

తయోని. సం. వి. ఇ. స్త్రీ. కన్యాత్వము చెడిన స్త్రీ.

తహారము. సం. వి. అ. న-గాయములను మాన్పునది-అగలు, అగరువు †.

క్షతి. సం. వి. ఇ. స్త్రీ. ౧. గాయము, గంటి. ౨. ఛేదించుట, ౩. నష్టి, నాశము. ౪. క్షీణత్వము, తగ్గుట.

క్షతోదరము. సం. వి. అ. న. గ్రహణీరోగము.

క్షత్త. సం. వి. ఋ. పుం. ౧. ద్వారపాలకుఁడు. ౨. సారథి. ౩. శూద్రస్త్రీయందు క్షత్రియునకుఁ బుట్టినవాఁడు. (పారశైనుకుఁడు, క్షత్రియస్త్రీయందు శూద్రునకుఁ బుట్టినవాఁడు అని కొందఱు. ఆయోగవుఁడు, వైశ్యస్త్రీయందు శూద్రునకు పుట్టినవాఁడు అని కొందఱు. పారశవుఁడు, శూద్రస్త్రీయందు బ్రాహ్మణునకు పుట్టినవాఁడు అని కొందఱు) ౪. దాసీపుత్రుఁడు. (విదురుఁడు, మొ.) ౫. బ్రహ్మ. ౬. చేఁప. ౭. దూత, రాయబారి. ౮. ముసలము, రోఁకలి. ౯. రుద్రుఁడు, శివుఁడు. విణ. (ఋ. త్రీ. ఋ) ౧. మృతుఁడు. ౨. అవినీతుఁడు. (శే. ని.)

క్షత్తు. సం. వి. త్. స్త్రీ. ౧. చంపుట, ౨. చింపుట; చీల్చుట. ౩. నొప్పించుట, బాధించుట. ౪. గాయము.

క్షత్రబంధువు. సం. వి. ఉ. పుం. నీచక్షత్రియుఁడు; క్షత్రియుఁడు. మను. ౨. ౩౮, ౧౨౭.

క్షత్రము. సం. వి. అ. న. ౧. క్షత్రియవర్ణము, రాచకులము. ౨. ధనము. ౩. నీరు. ౪. మేను, శరీరము. (కల్ప)

క్షత్రి. సం. వి. న్. పుం. రాచకొలమువాఁడు, రాచవాఁడు (విల్యమ్సు). ఈ. స్త్రీ. క్షత్రియస్త్రీ, రాచది.

క్షత్రియ. సం. వి. ఆ. స్త్రీ. క్షత్రియజాతిస్త్రీ, రాచది.

క్షత్రియ(యి)క. సం. వి. ఆ. స్త్రీ.=క్షత్రియ.

క్షత్రియాణి. సం. వి. ఈ. స్త్రీ. క్షత్రియస్త్రీ, రాచది.

క్షత్రియి. సం. వి. ఈ. స్త్రీ. క్షత్రియుని అసవర్ణభార్య.

క్షత్రియుఁడు. సం. వి. అ. పుం. క్షత్రియజాతియందుఁ బుట్టినవాఁడు, రాచవాఁడు.

క్షత్త్రుఁడు. సం. వి. అ. పుం. క్షత్రియుఁడు, రాచవాఁడు. (శే. ని.)

క్షప. నం. వి. ఆ. స్త్రీ. ౧-వ్యాపారముల నాఁపివేయునది-రాత్రి, రేయి. ౨. పసుపు.

క్షపణకుఁడు. సం. వి. అ. పుం. బౌద్ధసన్న్యాసి. ౨. విక్రమాదిత్యుని యాస్థానమున నుండెడినవరత్నములలో నొకఁడు.

శ్లో. ధన్వంతరిక్షపణకామరసింహశంకు, వేతాళ
భట్టఘటకర్పరకాళిదాసాః, ఖ్యాతో వరాహ
మిహిరో నృపతేస్సభాయాం, రత్నాని వై వ
రరుచిర్నవ విక్రమస్య. (కల్ప)

క్షపణము. సం. వి. అ. న. ఉపవాసము. మను. ౪. ౨౨౨.

క్షపణుఁడు. సం. వి.అ.పుం. బౌద్ధసన్న్యాసి.(కల్ప) విణ. (అ. ఆ. అ) నిర్లజ్జుఁడు. (త్రి. ని)

క్షపణ్యువు. సం. వి. ఉ. పుం. తప్పిదము, దోషము.

క్షపము. సం. వి. అ. పుం. నీరు. (వాచ.)

క్షపాకరము. సం. వి. అ. పుం. కర్పూరము.

క్షపాకరుఁడు. సం. వి. అ. పుం-రాత్రిని చేయువాఁడు-చంద్రుఁడు.

క్షపాటుఁడు. సం. విణ. (అ.ఆ.అ) రాత్రి సంచరించువాఁడు. వి. అ. పుం. రాక్షసుఁడు.

క్షపానాథుఁడు, సం. వి. అ. పుం. రేఱేఁడు, చంద్రుఁడు.

క్షమ. సం. వి. ఆ. స్త్రీ. ౧. ఓర్పు. ౨. మన్నింపు. ౩. నేల, భూమి.

క్షముకుఁడు. సం. విణ. (అ. మికా. అ.) క్షమించువాఁడు.

క్షమణీయము. సం=క్షంతవ్యము.

క్షమమాణుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) క్షమించుచున్నవాఁడు.

క్షమాపణ. సం. వి. ఆ. స్త్రీ=క్షమాపణము.

క్షమాపణము. సం. వి. అ. న. క్షమింప వేఁడుకొనుట.

శ్లో.క్షమాప నైకపదయోః పదయోః పతతి ప్రియే,
శేముస్సరోజయునానయునారుణకాంతయః. ర
స. ౧౦౫. పా.

శ్లో. బ్రహ్మంస్త్వం గచ్ఛ భద్రం తే నాభాగతన
యం నృపం,క్షమాపయ మహాభాగ తతశ్శాం
తిర్భవిష్యతి. సం. భాగ. ౯. ౪. ౬౪.

క్షమి, సం. విణ. (న్. నీ. న్.) ౧. సహిష్ణువు, ఓర్పరి. ౨. మన్నించువాఁడు. ౩. శక్తుఁడు, చాలినవాఁడు.

క్షమించు. సం. స. క్రి=క్షమియించు.

(మన్నించు)

గీ. అన్న నీమాట జవదాఁటి యాడితి మని,యలు
క సేయక ప్రతివాదములు క్షమించి, యనుమ
తి యొసంగు మిపుడె మదాంధు లగుసు, ధాం
ధుల జయించి వచ్చెద మనుచుఁ బలికె. ఉ.
రా. ౨. ౨౫.

క్షమిత. సం=క్షంత.

క్షమితము. సం. విణ. (అ. ఆ. అ.) క్షమింపఁబడినది.

క్షమితవ్యము. సం=క్షంతవ్యము.

క్షమియించు. సం. స. క్రి. ౧. సహించు, ఓర్చు.

క. క్షమియించువారిఁ గని చా,లమి పెట్టుదురై
నను దలంప ననూన,క్షమయ కడు మెఱయు
తోడ వృత్తమరూపము గోరువారు దాల్తు
రు దానిన్. భార. ఉద్యో. ౨. ౪౦.

౨. మన్నించు.

క. ఎఱుకని యెఱుఁగక నిన్నున్,మఱునవ నెది
రితిని దీని మఱవుము నన్నుం, గఱకంఠా
క్షమియింపుము,నెఱి నెవ్వరి కెఱుఁగ నగునె
నీచరితంబుల్. భార. ఆర. ౧. ౩౨౬.

౩. శమింపఁజేయు, అడఁచు.

క. అలయక నిమిత్తజం బగు,నలుకను క్షమియిం
చి శాంతుఁ డగుపురుషుం డిమ్ముల రక్షింపఁగ
నోపునె,పొలుపుగ ధర్మార్థకామములు సమము
లుగాన్. భార. ఆది. ౬. ౧౪౩.

క్షముఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. సహించువాఁడు, ఓర్పరి. ౨. శక్తుఁడు, సమర్థుఁడు, చాలినవాఁడు. (ఉదా: కార్యక్షముఁడు,నిర్మూలనక్షముఁడు) ౩. అర్హుఁడు, తగినవాఁడు. (ఉదా: స్పర, క్షముఁడు, నిందాక్షముఁడు,స్తుతిక్షముఁడు,మొ. ౪. హితుఁడు.

http://telugthesis.com

క్షమ్యమాణుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) క్షమింపఁబడుచున్నవాఁడు.

క్షయ. సం. వి. అ. పుం. ప్రభవాదిసంవత్సరములలో కడపటిది. (వాచ)

క్షయకాసము. సం. వి. అ. పుం. క్షయరోగపు దగ్గు.

క్షయణము. సం. విశే. (అ. ఆ. అ.) క్షీణింపఁజేయునది. (అ.ఈ.అ.) క్షయింపఁజేయ సాధనమైనది. వి. అ. న. వాసస్థానము, ఉనికిపట్టు.

క్షయత్. సం. శత్రు. క్షయించుచున్న.

క్షయము. సం. వి. అ. పుం. ౧. అపచయము, తగ్గుదల. ౨. ప్రళయము. ౩. క్షయరోగము, అఱుఁదెవులు. ౪. ఇల్లు. ౫. హింస. ౬. గమనము. ౭. నివసించుట, ఉండుట. (కే. ని.)

క్షయి. సం. విశే. (న్. ఈ. న్.) ౧. నశించునది; తగ్గునది. ౨. క్షయరోగము గలది. వి. న్. పుం. చంద్రుఁడు.

క్షయించు. సం. అ. క్రి. క్షీణించు.

వ. అతనితపంబు భిన్నభాండగతంబైనక్షీరంబు చందంబున క్షయించు. భాగ. ౪. ౪౩౨.

క్షయిష్ణువు. సం. విశే. (ఉ) ౧. నశించునది. ౨. తఱుఁగునది.

క్షయ్యము. సం. విశే. (అ. ఆ. అ.) క్షయింపఁజేయ శక్యమైనది, నశింపఁజేయ శక్యమైనది.

క్షరణము. సం. వి. అ. న. ౧. స్రవించుట, కాఱుట. ౨. స్వేదనము, చెమర్చుట. ౩. నశించుట.

క్షరత్. సం. శత్రు. ౧. స్రవించుచున్న. ౨. నశించుచున్న.

క్షరము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. స్రవించునది, కాఱునది. ౨. నశించునది. వి. అ. పుం. మేఘము, మబ్బు. న. నీరు.

క్షరి. సం. విశే. (న్. ఈ. న్.) [illegible] ల్వు) వి. న్. పుం. వానకారు, వర్షాకాలము.

క్షరించు. సం=క్షరియించు.

క్షరిత. సం. విశే. (ఋ. త్రీ. ఋ)=క్షారకము.

క్షరితము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. స్రవించినది, కాఱినది. ౨. నశించినది. వి. అ. న. ౧. కాఱుట. ౨. నశించుట.

క్షరియించు. సం. అ. క్రి. ౧. నశించు. ౨. స్రవించు, కాఱు. ౩. పుట్టు.

క. క్షరమందు దానివలనను, క్షరియించినతత్త్వములను...భార. శాం. ౬. ౬.

క్షవకము. సం. వి. అ. పుం. ౧. రాజిక, నల్లావ‡. ౨. అపామార్గము, ఉత్తరేణు‡.

క్షవథువు. సం. వి. ఉ. పుం. ౧. తుమ్ము. ౨. దగ్గు.

క్షవము. సం. వి. అ. పుం. ౧ తుమ్ము. ౨. దగ్గు. ౩. నల్లావ‡.

క్షవిక. సం. వి. ఆ. స్త్రీ. ఒకజాతివాఁకుడు‡.

క్షా

క్షాంతము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. సహిష్ణువు, సహనస్వభావము కలది. ౨. మన్నింపఁబడినది; సైఁపఁబడినది.

క్షాంతి. సం. వి. ఇ. స్త్రీ. ౧. ఓర్పు, క్షమ. ౨. మన్నించుట. ౩. భూమి, నేల. (నై. ని.)

క్షాంతువు. సం. విశే. (ఉ) ఓర్పుగలవాఁడు, సైఁచువాఁడు. వి. ఉ. పుం. తండ్రి.

క్షాత్త్రము. సం. విశే. (అ. ఈ. అ.) క్షత్త్రియునకు సంబంధించినది. వి. అ. న. ౧. క్షత్త్రియసమూహము. ౨. క్షత్త్రియధర్మము.

క్షాత్త్రి. సం. వి. ఇ. పుం. క్షత్త్రియునకు ఇతరవర్ణస్త్రీయందుఁ బుట్టినవాఁడు.

క్షామము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. కృశము, స [illegible] నది. ౨. అల్పము, చిన్నది, అస

ము. వి. అ. న. ౧. కఱవు. ౨. నాశము.

క్షామ్యత్. సం. శతృ. క్షమించుచున్న.

క్షామ్యము. సం=క్షంతవ్యము.

క్షాయకము. సం. విణ. (అ. యికా. అ.) క్షయించునది.

క్షాయమాణము. సం. విణ. (అ. ఆ. అ) క్షయింపఁజేయుచున్నది.

క్షాయయత్. సం. శతృ. క్షయింపఁజేయుచున్న.

క్షాయ్యమాణము. సం. విణ. (అ.ఆ.అ) క్షయింపఁజేయఁబడుచున్నది.

క్షారకము. సం. విణ. (అ. రికా. అ) ౧. స్రవించునది. ౨. నశించునది. వి. అ. పుం. ౧. పసరుమొగ్గ. ౨. (పక్షులు మత్స్యములు మున్నగువానిని వేసెడి) బుట్ట.

క్షారకుఁడు. సం వి. అ. పుం-క్షారకము (=బట్టలకు పెట్టుకారము) ఉపయోగించువాఁడు-చాఁకలవాఁడు. (వాచ.)

క్షారణము. సం. విణ. (అ. ఆ. అ) ౧. స్రవింపఁజేయునది. ౨. నశింపఁజేయునది. వి. అ. న. ౧. మద్యాదులు బట్టిఁబట్టితీయుట. ౨. స్రవింపఁజేయుట. ౩. నశింపఁజేయుట. ౪. గర్హణము, నింద. (వై. ని.)

క్షారము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. స్రవించునది, కాఱునది. (వాచ.) ౨. తిక్తలవణరసమిశ్రణముచేతఁ గలిగినరసము గలది. వి. అ. పుం. ౧. క్షరణము, కాఱుట. ౨. బూడిద. ౩. బెల్లము, గుడము. ౪. గాజు, ఒకవిధమగుమన్ను. ౫. సర్జికాక్షారము, సజ్జాకారము. ౬. యవక్షారము. ౭. తిక్తలవణరసమిశ్రణముచేతఁ గలిగినరసము. (శ. ని.) ౮. ఉప్పు. (మే. ని.) ౯. కారము, కటువు. (త్రిరాత్రముభయోరధశ్శయ్యా బ్రహ్మచర్యం క్షారలవణవర్జనం చ-ఆపస్తంబసూత్రము.) ౧౦. టంకణము, వెలిగారము. ౧౧. బిడలవణము. (వాచ)

క్షారయత్. సం. శతృ. ౧. స్రవింపఁజేయుచున్న. ౨. నశింపఁజేయుచున్న.

క్షారాచ్ఛము. సం. వి. అ. న. సాముద్రలవణము, సముద్రపుటుప్పు.

క్షారిక. సం. వి. ఆ. స్త్రీ. ఆఁకలి.

క్షారితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ఉప్పునుండి యావిరిరూపమునఁ దీయఁబడినది. ౨. స్రవింపఁజేయఁబడినది. ౩. నశింపఁజేయఁబడినది. ౪. అపవాదగ్రస్తము, మోపఁబడిననింద కలది.

క్షారోదము. సం. వి. అ. పుం. ఉప్పుసముద్రము.

క్షార్యమాణము. సం. విణ. (అ. ఆ. అ) ౧. స్రవింపఁజేయఁబడుచున్నది. ౨. నశింపఁజేయఁబడుచున్నది.

క్షాళకుఁడు. సం. విణ. (అ. ళికా. అ) కడుగువాఁడు; శుద్ధి చేయువాఁడు.

క్షాళన. సం. వి. ఆ. స్త్రీ. కడుగుట; శుద్ధిచేయుట.

క్షాళనము. సం. విణ. (అ. ఆ. అ.) కడుగునది. (అ. ఈ. అ.) శుద్ధి చేయుటకు సాధనమైనది. వి. అ. న. కడుగుట. పుం. యూపవిశేషము. (వై. ని.)

క్షాళనీయము. సం=క్షాళయితవ్యము.

క్షాళము. సం. విణ. (అ. ఆ. అ.) కడుగునది; శుద్ధి చేయునది.

క్షాళయత్. సం. శతృ. కడుగుచున్న; శుద్ధిచేయుచున్న.

క్షాళయమానము. సం. విణ. (అ. ఆ. అ.) కడుగుచున్నది; శుద్ధిచేయుచున్నది.

క్షాళయితృ. సం. విణ. (ఋ. త్రీ. ఋ)=క్షాళకుఁడు.

క్షాళయితవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) కడుగఁదగినది; శుద్ధిచేయఁదగినది.

క్షాళితము. సం. విణ. (అ. ఆ. అ.) కడుగఁబడినది; శుద్ధిచేయఁబడినది.

క్షాళ్యమానము. సం. విశే. (అ. ఆ. అ.) కడుగఁబడుచున్నది; శుద్ధిచేయఁబడుచున్నది.

క్షాళ్యము. సం=క్షాళయితవ్యము.

క్షి

క్షితము. సం. విశే. (అ. ఆ. అ) ౧. క్షయము నొందినది, నశించినది. ౨. హింసింపఁబడినది. వి. అ. న. ౧. నాశము. ౨. హింస.

క్షితి. సం. వి. ఇ. స్త్రీ. ౧. భూమి, నేల. ౨. ఉనికిపట్టు, ఇల్లు. ౩. నాశము. ౪. ప్రళయము. ౫. క్షయము, తగ్గుదల.

క్షితిధరము. సం. వి. అ. పుం. పర్వతము, నేలతాలుపు.

క్షితిపతి. సం. వి. ఇ. పుం. రాజు, నేలఱేఁడు.

క్షితివ్యుదాసము. సం. వి. అ. పుం. సారంగము, నేలమాలె.

క్షిద్రము. సం. వి. అ. పుం. ౧. తెవులు. ౨. పశ్వాదులకొమ్ము (వాచ)

క్షిద్రుఁడు. సం. వి. అ. పుం. సూర్యుఁడు. (వాచ)

క్షిప. సం. వి. ఆ. స్త్రీ. క్షేపణము, చిమ్ముట, విసరివైచుట.

క్షిపకుఁడు. సం. విశే. (అ. పకా. అ.) ౧. చిమ్మువాఁడు, విసరువాఁడు. ౨. నిరాకరించువాఁడు. వి. అ. పుం. విలుకాఁడు.

క్షిపణువు. సం. వి. ఉ. పుం. గాడ్పు.

క్షిపణ్యువు. సం. విశే. (ఉ) ౧. మంచిపరిమళము గలది. ౨. వ్యాపించునది, వెలయునది. వి. ఉ. పుం. ౧. శరీరము, మేను. ౨. వసంతర్తువు. ౩. మంచిపరిమళము.

క్షిపత్. సం=క్షిప్యత్.

క్షిప్తము. సం. విశే. (అ ఆ. అ.) ౧. త్రోయఁబడినది; విసరివైవఁబడినది. ౨. విడువఁబడినది. ౩. అలక్ష్యముసేయఁబడినది, తిరస్కరింపఁబడినది. ౪. ఉంపఁబడినది. ౫. కలఁగినది, వ్యాకులము. (మనస్సు)

క్షిప్తి. సం. వి. ఇ. స్త్రీ. ౧. త్రోయుట; విసరివైచుట. ౨. నిరాకరించుట. ౩. (గూఢార్థములు) బయలుపఱచుట.

క్షిప్నువు. సం. విశే. (ఉ) ౧. త్రోయువాఁడు; విసరివైచువాఁడు. ౨. తిరస్కరించువాఁడు, నిరాకరించువాఁడు.

క్షిప్యత్. సం. శత్రు. ౧. చిమ్ముచున్న, త్రోసివేయుచున్న. ౨. నిరసించుచున్న. ౩. (కాలమును) కడపుచున్న. ౪. కదల్చుచున్న.

క్షిప్యమాణము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. చిమ్మఁబడుచున్నది, త్రోసివేయఁబడుచున్నది. ౨. నిరసింపఁబడుచున్నది. ౩. కడపఁబడుచున్నది. (కాలము) ౪. కదల్పఁబడుచున్నది.

క్షిప్రము. సం. విశే. (అ. ఆ. అ.) వేగవంతము, వడిగలది. వి. అ. న. ౧. ముహూర్తమునందు పదునైదవపాలు. ౨. బొటనవ్రేలికిని చూపుడువ్రేలికిని నడిమిభాగము. క్రి. విశే. అ. న. శీఘ్రము.

క్షిప్రశ్యేనము. సం. వి. అ. పుం. భారద్వాజపక్షి, ఏట్రింత.

క్షియ. సం. వి. ఆ. స్త్రీ. ౧. క్షయము, తగ్గుదల. ౨. ధర్మవ్యతిక్రమము.

క్షీ

క్షీణము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. తఱిఁగినది. ౨. కృశించినది, సన్నగిలినది. ౩. నశించినది. ౪. అల్పము, కొంచెమైనది.

క్షీణవాసి. సం. వి. న్. పుం-పాడుపడినయిండ్లలో నివసించునది-పావురము.

క్షీణించు. సం. అ. క్రి. ౧. తఱుఁగు. ౨. కృశించు, సన్నగిల్లు. ౩. నశించు.

క్షీబుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) మద్యాదులచే మత్తునొందినవాఁడు, మత్తిల్లినవాఁడు.

క్షీరకంఠుఁడు. సం. విణ. (అ. ఆ, ఈ. అ.) పాలు కంఠమునఁ గలవాఁడు. వి. అ. పుం. పాలు త్రావు పసిబిడ్డఁడు.

క్షీరగ్రాహి. సం. వి. న్. పుం. ఇంద్రనీలమణిభేదము.

క. పారం బగునీలము గో,క్షీరములం దిడఁగ నది
యుఁగృష్ణము నైనన్, క్షీరగ్రాహి యనంబ
డు, నారత్నోత్తమము దాల్ప నమరుల కమ
రున్. రత్న. ౬౭.

క్షీరద్రుమము. సం. వి. అ. పుం. ౧. పాలుగలచెట్టు. ౨. అశ్వత్థము, రావి‡.

క్షీరధాత్రి. సం. వి. ఈ. స్త్రీ. పాలిచ్చుదాది.

క్షీరనీరన్యాయము. సం = క్షీరోదకన్యాయము. (చూ. న్యాయము.)

క్షీరనీరము. సం. వి. అ. న. ౧. క్షీరనీరములసముదాయము. ౨-క్షీరనీరములవలె కలియునది-గాఢాలింగనము, బిగికౌఁగిలి.

క్షీరపాణ(న)ము. సం. వి. అ. న. పాలుత్రావుట. (కల్ప)

క్షీరపాణి(ని). సం. వి. ఈ. స్త్రీ. పాలుత్రాగెడిపాత్రము. (కల్ప)

క్షీరపాణుఁడు. సం. వి. అ. పుం. ఉశీనరదేశస్థుఁడు. (ఈదేశస్థులు తఱచు పాలు త్రాగుదురు.)

క్షీరము. సం. వి. అ. పుం. న. ౧. దుగ్ధము, పాలు. ౨. చెట్లు మొదలగువానినుండి కాఱు తెల్లని ద్రవము. ౩. నీరు. (శే. ని.)

క్షీరమోరట. సం. వి. ఆ. స్త్రీ. చేకొణవ‡.

క్షీరవికృతి. సం. వి. ఇ. స్త్రీ. ౧. కూర్చిక, పాలవిఱుగుడు. ౨. జున్ను.

క్షీరవిదారి. సం. వి. ఈ. స్త్రీ. నల్లనేలగుమ్మడు‡. (కల్ప)

క్షీరవృక్షము. సం. వి. అ. పుం. ౧.పాలుగలచెట్టు. ౨. న్యగ్రోధము, మఱ్ఱి‡. ౩. ఉదుంబరము, అత్తి‡ ౪. అశ్వత్థము, రావి‡. ౫. మధూకము, ఇప్ప‡.

క్షీరశరము. సం. వి. అ. పుం. ఆమిక్ష, పాలవిఱుగుడు, కూకు.

క్షీరశుక్ల. సం. వి. ఆ. స్త్రీ = క్షీరవిదారి. (కల్ప)

క్షీరాబ్ధి. సం. వి. ఇ. పుం. పాలసముద్రము.

క్షీరావి. సం. వి. ఈ. స్త్రీ. దుగ్ధిక, చిఱుపాల‡.

క్షీరాశము. సం. విణ. (అ. ఆ. అ.) పాలు త్రాగునది. వి. అ. పుం-పాలును నీరును కలిసి యుండునపుడు పాలు విభజించి త్రాగునది-హంస.

క్షీరాహ్వము. సం. వి. అ. పుం. సరళవృక్షము.

క్షీరి. సం. విణ. (న్. ణీ. న్.) పాలు గలది.

క్షీరిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. పాలచెట్టు. ౨. పాలతో వండినవంటకము, పరమాన్నము.

క్షీరిణి. సం. వి. ఈ. స్త్రీ. ౧. పీతదుగ్ధ‡. ౨. వరాహక్రాంత‡. ౩. దుగ్ధిక‡. (కల్ప)

క్షీరేయి. సం. వి. ఈ. స్త్రీ. పాలు బియ్యమును చక్కెరయును కలిపిచేసినవంటకము, పరమాన్నము.

క్షీరోదకన్యాయము. సం. వి. అ. పుం. న్యాయములలోనొకటి. (చూ. న్యాయము.)

క్షీరోదము. సం. వి. అ. పుం. పాలసముద్రము.

క్షు

క్షుందత్. సం. శత్రు. పాడిచేయుచున్న.

క్షుందానము. సం. విణ. (అ. ఆ. అ.) పొడిచేయుచున్నది.

క్షుణ్ణము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. పొడిసేయఁబడినది; నలఁగఁగొట్టఁబడినది. ౨. నలఁగినది. (మార్గము, మొ.) ౩. అభ్యస్తము, అలవాటుపడినది.

క్షుణ్ణుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) వ్యుత్పన్నుఁడు, (శాస్త్రాదులందు) నిరూఢప్రజ్ఞుఁడు.

క్షుతము. సం. వి. అ. న. తుమ్ము.

క్షుతాభిజననము. సం. వి. అ. పుం. - గాటు చే తుమ్ములు కలిగించునది-నల్లావ †.

క్షుతి. సం. వి. ఇ. స్త్రీ. తుమ్ము.

క్షుత్తు. సం. వి. ద్. స్త్రీ. పొడిసేయుట. ధ్. స్త్రీ. బుభుక్ష, ఆఁకలి. త్. స్త్రీ. తుమ్ము.

క్షుద్యమానము. సం. విణ. (అ. ఆ. అ.) పొడిచేయఁబడుచున్నది.

క్షుద్ర. సం. వి. ఆ. స్త్రీ. ౧. ఈఁగ. ౨. తేనెటీఁగ. ౩. అంగహీనయగుఆఁడుది. ౪. వేశ్య. ౫. జగడమాడుస్త్రీ, గయాళి. ౬. చాంగేరి, పులిచింత †. ౭. వాఁకుడు †. ౮. అడవిగోదుమ †.

క్షుద్రకము. సం. వి. అ. పుం. బాణవిశేషము, కుప్పెకోల.

శ్లో. అథైనం పంచవింశత్యా క్షుద్రకాణాం సమాచినోత్. సం. భార. భీష్మ. (శ. ర.)

శ్లో. సాత్యకిః పంచవింశత్యా క్షుద్రకాణాం సమార్పయత్. సం. భార. ద్రో. (శ. ర.)

క్షుద్రకులిశము. సం. వి. అ. పుం. వైక్రాంతమణి

క్షుద్రఘంటిక. సం. వి. ఆ. స్త్రీ. చిఱుగంట; గజ్జె.

క్షుద్రచందనము. సం. వి. అ. న. రక్తచందనము, ఎఱ్ఱచందనము †.

క్షుద్రదంశిక. సం. వి. ఆ. స్త్రీ. చిన్నయడవియీఁగ.

క్షుద్రమూలకము. సం. వి. అ. న. పిన్నముల్లంగి †.

క్షుద్రశంఖము. సం. వి. అ. పుం. నత్తగుల్ల.

క్షుద్రిక. సం. వి. ఆ. స్త్రీ. చిన్నజోరీఁగ.

క్షుద్రుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నీచుఁడు, అధముఁడు. ౨. క్రూరుఁడు, హింసించువాఁడు. ౩. దరిద్రుఁడు, బీదవాఁడు. ౪. కృపణుఁడు, లోభి.

క్షుధ. సం. వి. ఆ. స్త్రీ. ఆఁకలి.

క్షుధాభిజననము. సం. వి. అ. పుం-ఆఁకలి పుట్టించునది-నల్లావ †.

క్షుధితము. సం. విణ. (అ. ఆ. అ.) ఆఁకలిగొన్నది.

క్షుధునము. సం. వి. అ. పుం. ఒకానొకమ్లేచ్ఛజాతి.

క్షుధ్యత్. సం. శత్రు. ఆఁకొనుచున్న, ఆఁకలిగొనుచున్న.

క్షుపము. సం. వి. అ. పుం. కుఱుచకొమ్మలును ఊడలును గలచెట్టు.

క్షుబ్ధము. సం. విణ=క్షుభితము. వి. అ. పుం. ౧. కవ్వము. ౨. ఒకానొకరతిబంధము. (కల్ప)

క్షుభము. సం. విణ. (అ. ఆ. అ.) కలఁతపెట్టునది, క్షోభపెట్టునది.

క్షుభితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కలఁగినది, వ్యాకులము. ౨. భయపడినది.

క్షుభ్నత్. సం. శత్రు. క్షోభ మొందుచున్న.

క్షుభ్యత్. సం=క్షుభ్నత్.

క్షుభ్యమాణుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) క్షోభపెట్టఁబడుచున్నవాఁడు.

క్షుమ. సం. వి. ఆ. స్త్రీ. ౧. నీలిచెట్టు. ౨. అతసి, అగిసె †. ౩. శణము, జనము †.

క్షురకము. సం. వి. అ. పుం. ౧. గొలిమిడి †. ౨. పల్లేరు †. ౩. బొట్టుగు †.

క్షురకర్మము. సం. వి. న్. న. క్షౌరము, గొఱుగుట.

క్షురధానము. సం. వి. అ. న. మంగలపొది.

క్షురప్రము. సం. వి. అ. పుం. ౧. గుఱ్ఱపులాడము వలె అర్ధచంద్రాకార మగుఅలుఁగు గలబాణము, అర్ధచంద్రబాణము. ౨. కొడవలి, లవిత్రము.

క్షురభాండము. సం=క్షురధానము.

క్షురమర్ది. సం. వి. న్. పుం. నాపితుఁడు, మంగలి.

క్షురము. సం. వి. అ. పుం. ౧. మంగలకత్తి. ౨. గొరిజ, డెక్క. ౩. బాణము ౪. గొలిమిడి ?. ౫. పల్లేరు ?.

క్షురముండి. సం=క్షురమర్ది.

క్షురి. సం. వి. న్. పుం. మంగలి. ఈ. స్త్రీ. ౧. కత్తి, సురియ; చూరకత్తి. ౨. మంగలకత్తి.

క్షురిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. కత్తి; చూరకత్తి. ౨. మంగలకత్తి.

క్షురిణి. సం. వి. ఈ. స్త్రీ. మంగలది.

క్షుల్లకము. సం. విశ. (అ. ఆ. అ.) ౧. అల్పము, స్వల్పము. ౨. నీచము. ౩. పామరము, మూఢము. ౪. చిన్నది, కనిష్ఠము. ౫. పేద. వి. అ. పుం. నత్తగుల్ల.

క్షే

క్షేత. సం. విశ (ఋ. త్రీ. ఋ.)=క్షాయకము.

క్షేత్రకరుఁడు. సం. విశ. (అ. ఈ. అ.) క్షేత్రాజీవుఁడు, పొలమువలనజీవించువాఁడు.

క్షేత్రకృత్తు. సం. విశ (త్)=క్షేత్రకరుఁడు.

క్షేత్రజుఁడు. సం. వి. అ. పుం. ద్వాదశపుత్రులలో నొకఁడు, భర్తయనుజ్ఞచేత భార్యకు మఱియొకనివలనఁ బుట్టినవాఁడు.

క్షేత్రజ్ఞుఁడు. సం. విశ (అ. ఆ. అ.) నేర్పరి. వి. అ. పుం. ౧. జీవుఁడు. ౨. పరమాత్మ. ౩. సేద్యకాఁడు. ౪. వటుకభైరవమూర్తి, ఒకదేవతామూర్తి.

క్షేత్రపాలుఁడు. సం. విశ. (అ. ఆ. అ.)-క్షేత్రమును పాలించువాఁడు-౧. పొలముకాపరి. ౨. పుణ్యక్షేత్రమును కాచువాఁడు. (భైరవుఁడు, మాధవుఁడు, మొ.)

క్షేత్రఫలము. సం. వి. అ. న. (గణిత) క్షేత్రముయొక్క చదరపుకొలత.

క్షేత్రము. సం. వి. అ. న. ౧. వరిమడి. ౨. నేల. ౩. స్థానము, ఉనికిపట్టు. ౪. పుణ్యస్థలము, యాత్రాస్థానము. ౫. పెండ్లాము. ౬. యోని, భగము. ౭. శరీరము. ౮. ఆకాశము. ౯. గృహము. ౧౦. (గణిత) త్రికోణము చతుష్కోణము మున్నగురేఖారూపము. ౧౧. (జ్యోతి) రాశి. ౧౨. బృందము, సమూహము. ౧౩. నక్షత్రము. (కే. ని.) ౧౪. పట్టణము. (వై. ని)

క్షేత్రాజీవి. సం. విశ. (న్. నీ. న్.)=క్షేత్రాజీవుఁడు.

క్షేత్రాజీవుఁడు. సం. వి. అ. పుం. పొలమువలన బ్రతుకువాఁడు, సేద్యకాఁడు.

క్షేత్రి. సం. విశ. (న్. ణీ. న్.) క్షేత్రము కలవాఁడు. వి. న్. పుం. ౧. సేద్యకాఁడు. ౨. పెనిమిటి. ౩. జీవుఁడు. ౪. పరమాత్మ.

క్షేత్రికుఁడు. సం. విశ. (అ. ఆ. అ) వి. అ. పుం=క్షేత్రి.

క్షేత్రియము. సం. విశ. (అ. ఆ. అ.) ౧. క్షేత్రమునకు సంబంధించినది. ౨. మడియందుఁ బుట్టితీసివేయఁదగినది. (కలుపు.) ౩-దేహాంతరమున కుదుర్పఁదగినది-కుదుర్పరానిది. (రోగము, మొ.)

క్షేత్రియుఁడు. సం. వి. అ. పుం. పరదారరతుఁడు, పరస్త్రీసక్తుఁడు.

క్షేపకము. సం. విశ. (అ. ఇకా. అ.) ౧. త్రోయునది, వైచునది; విసరునది, ఉవ్వునది. ౨. కదల్చునది. ౩. దూఱునది. ౪. నిరసించునది. ౫. ప్రక్షిప్తము, నడుమఁ జొప్పింపఁబడినది. (వాక్యము,

గ్రంథభాగము, మొ.) ౬. (గణిత) సంకలనీయ సంఖ్యావిశేషము.

శ్లో. భాజ్యో హారః క్షేపకశ్చాపవర్త్యః కేనా
ప్యాదౌ సంభవే కుట్టకార్థమ్. (లీలావతి.)

క్షేపణము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. చిమ్మునది, త్రోయునది. ౨. కదల్చునది. ౩. నిరసించునది. (అ. ఈ. అ.) క్షేపణసాధన మైనది. వి. అ. న. ౧. త్రోయుట, వైచుట; విసరుట, ఉవ్వుట. ౨. (కాలము) కడపుట, జరుపుట. ౩. నిరసించుట. ౪. దూఱుట.

క్షేపణి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. ౧. తెడ్డు. ౨. చేఁపవల. ౩. ఒడిసెల.

క్షేపణీయము. సం. విణ. (అ. ఆ. అ) ౧. చిమ్మఁదగినది, త్రోయఁదగినది. ౨. కదల్పఁదగినది. ౩. జరుపఁదగినది. (కాలము.) ౪. నిరసింపఁదగినది. వి. అ. న. భిండిపాలము, విడిచివాటుగుదియ.

క్షేపము. సం. వి. అ. పుం. ౧. చిమ్ముట, త్రోయుట; ఏయుట. ౨. (కనుబొమ, మొ. వానిని) కదల్చుట, అల్లార్చుట. ౩. ప్రేరించుట. ౪. గర్వము, శావరము. ౫. మీఱుట, ఉల్లంఘించుట. ౬. విలంబము. ౭. దూఱు. ౮. నిరసనము, అనాదరము. ౯. లేపనము, పూఁత. ౧౦. పూలగుత్తి. (త్రి. ని.)

క్షేపిమము. సం. వి. న్. పుం. మిక్కిలివడి. (చూ. క్షేపిమ.)

క్షేపిష్ఠము. సం. విణ. (అ. ఆ. అ) క్షిప్రతమము, మిగుల వడి గలది.

క్షేపీయము. సం. విణ. (స్. యసీ. స్.) క్షిప్రతరము, ఒకదానికంటె ఎక్కువవడి గలది.

క్షేప్తృ. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) ౧. త్రోయునది, వైచునది; విసరునది, ఉవ్వునది. ౨. కదల్చునది. ౩. దూఱునది. ౪. నిరసించునది.

క్షేప్తవ్యము. సం. విణ.=క్షేపణీయము.

క్షేప్యము. సం. విణ.=క్షేపణీయము.

క్షేమ. సం. వి. ఆ. స్త్రీ. దుర్గ, పార్వతి.

క్షేమంకరుఁడు. విణ. (అ. ఆ. అ.)= క్షేమకరుఁడు.

క్షేమకరుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) క్షేమము చేయువాఁడు.

క్షేమకారి. సం. విణ. (న్. ణీ. న్.) క్షేమము కలిగించువాఁడు. వి. న్. పుం. గరుత్మంతుఁడు. (బ్రా)
ఆ. క్షేమకారి దీర్చెఁ జెలరేఁగి యనుకూల, మారు
తంబు వీచె...అని. ౪. ౩౬. (ఈయర్థము సంస్కృతనిఘంటువులలో లేదు.)

క్షేమకారుఁడు. సం. విణ. (అ. ఈ. అ)=క్షేమకరుఁడు.

క్షేమకృత్తు. సం. విణ. (త్) క్షేమము చేయువాఁడు.

క్షేమతండులములు. సం. వి. అ. పుం. బ. ప్రయాణకాలమందు వట్టిచేతులతోఁ బోక యింటినుండి కొలఁదిగాఁ గట్టికొనిపోయెడిబియ్యము.

సీ...శాలిక్షేమతండులములు. ఆము. ౨. ౯౭.

క్షేమము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. క్షేమమును కూర్చునది. ౨. క్షేమము గలది. వి. అ. పుం. న. ౧. కుశలము. ౨. కలిగినది రక్షించుకొనుట. (లేనిది సంపాదించుట యోగము అనఁబడును.) ౩. మోక్షము. ౪. చోరమనుగంధద్రవ్యము.

క్షేమ్యము. సం. విణ. (అ. ఆ. అ.) కుశలయోగ్యము, సేమమునకు తగినది.

క్షై

క్షైణ్యము. సం. వి. అ. న. క్షీణత్వము, క్షీణమగుట.

క్షైత్రజ్ఞము. సం. విణ. (అ. ఈ. అ.) క్షేత్రజ్ఞసంబంధ మైనది. వి. అ. న. ఆత్మస్వరూపజ్ఞానము.

క్షైత్రము. సం. విణ. (అ. ఈ. అ.) క్షేత్రసంబంధమైనది. వి. అ. న. ౧. క్షైత్రము. ౨. క్షేత్రముల సమూహము.

క్షైప్రము. సం. వి. అ. న. క్షిప్రత్వము, శీఘ్రత, త్వర.

క్షైరేయము. సం. విణ. (అ. ఈ. అ.) క్షీరముతో సంస్కరింపఁబడినది, పాలతో వండఁబడినది.

క్షో

క్షోడము. సం. వి. అ. పుం. ౧. ఆలానము, ఏనుఁగును కట్టుకంబము. (కల్ప). ౨. ధామార్గవము, ఆవడలి. (వై. ని.)

క్షోణి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. ౧. భూమి, నేల. ౨. (గణిత) ఒకటి అనుసంఖ్య. ౩. మౌంజి, ముంజతృణముతో నల్లిన బ్రహ్మచారిమొలత్రాడు.

క్షోత్తృ. సం. విణ (ఋ. త్రీ. ఋ.) పిండిచేయువాఁడు; పొడిచేయువాఁడు. వి. ఋ. పుం. రోఁకలి, మొ.

క్షోత్తవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) పొడిచేయఁదగినది; పిండిచేయఁదగినది.

క్షోదకము. సం. విణ. (అ. దికా. అ.) పొడిచేయునది; పిండిచేయునది.

క్షోదక్షమము. సం. విణ. (అ ఆ. అ.) ౧. పొడిసేయుటకుఁ దగినది; పిండిచేయఁదగినది. ౨. సూక్ష్మపరీక్షణమునకు తగినది.

క్షోదనీయము. సం=క్షోత్తవ్యము.

క్షోదము. సం. వి. అ. పుం. ౧. పొడిసేయుట; పిండిచేయుట. ౨. పొడి; పిండి.

క్షోదితము. సం. విణ (అ. ఆ. అ.) పొడిసేయఁబడినది; పిండిచేయఁబడినది. వి. అ. న. పొడి; పిండి.

క్షోదిమము. సం. వి. న్. పుం. క్షుద్రత, సూక్ష్మత్వము. (రూ. క్షోదిమ.)

క్షోదిష్ఠము. సం. విణ. (అ. ఆ. అ.) క్షుద్రతమము, మిక్కిలిక్షుద్రము.

క్షోదీయము. సం. విణ. (స్. యసీ. స్.) క్షుద్రతరము.

క్షోద్యము. సం=క్షోత్తవ్యము.

క్షోధకుఁడు. సం. విణ. (అ. ధికా. అ.) ఆఁకొన్నవాఁడు.

క్షోద్ధృ. సం. విణ. (ఋ. ద్ధ్రీ. ఋ.)=క్షోధకుఁడు.

క్షోభకుఁడు. సం. విణ. (అ. భికా. అ.) ౧. క్షోభపెట్టువాఁడు. ౨. క్షోభపడువాఁడు.

క్షోభణము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. క్షోభపెట్టునది. ౨. క్షోభపడునది. (అ. ఈ. అ.) క్షోభమునకు సాధనమైనది. వి. అ. న. కలఁచుట, వ్యాకులపెట్టుట. పుం. మన్మథునిపంచబాణములలో నొకటి.

క్షోభణీయము. సం=క్షోభయితవ్యము.

క్షోభమాణుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) క్షోభించుచున్నవాఁడు.

క్షోభము. సం. వి. అ. పుం. ౧. చలనము, కదలుట; కదలిక. ౨. వ్యాకులత, కలఁత. ౩. కదల్చుట, రేఁపుట.

శ్లో. జ్వలతి చలితేంధనోగ్నిర్విప్రకృతః పన్నగః
ఫణాం కురుతే, ప్రాయస్స్వం మహిమానం
క్షోభాత్ప్రతిపద్యతే జంతుః. శాకుం. ౬. ౩౧.

క్షోభయత్. సం. శత్రం. క్షోభపెట్టుచున్న.

క్షోభయమాణము. సం. విణ. (అ. ఆ. అ.) క్షోభపెట్టుచున్నది.

క్షోభయిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) క్షోభపెట్టువాఁడు.

క్షోభయితవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) క్షోభపెట్టఁదగినది.

క్షోభించు. సం. అ. క్రి. కలఁతపడు (శ.ర.)

క్షోభిత. సం. విశ. (ఋ. త్రీ. ఋ.) క్షోభపడువాఁడు.

క్షోభితము. సం. విశ. (అ. ఆ. అ.) కలఁతపెట్టఁబడినది.

క్షోభ్యము. సం.=క్షోభయితవ్యము.

క్షౌ

క్షౌద్రజము. సం. వి. అ. న.-తేనెవలనఁబుట్టినది-మైనము.

క్షౌద్రము. సం. విశ. (అ. ఈ. అ.) ౧. క్షుద్రునకు సంబంధించినది. ౨. తేనెటీఁగలకు సంబంధించినది. వి. అ. పుం. చంపకము, సంపెంగ. న. ౧. అల్పత్వము. ౨. నీచత్వము. ౩. తేనె. ౪. నీరు. ౫. ధూళి, పాంసువు.

క్షౌద్రమేహము. సం. వి. అ. పుం. మధుమేహమనురోగము.

క్షౌద్రేయము. సం. వి. అ. న. సిక్థకము, మైనము. (రా. ని.)

క్షౌమము. సం. విశ. (అ. ఈ. అ.) అగిసెసంబంధమైనది (బట్ట.) వి. అ. పుం. న. ౧. పట్టువస్త్రము. ౨. మేడ మున్నగువానిమీఁదిగది. న. నారచీర.

క్షౌరము. సం. వి. అ. న. ముండనము, వపనము.

క్షౌరి. సం. వి. ఈ. స్త్రీ. మంగలకత్తి.

క్షౌరికుఁడు. సం. వి. అ. పుం. మంగలి.

క్ష్ణు

క్ష్ణుతము. సం. విశ. (అ. ఆ. అ.) వాఁడిచేయఁబడినది, సానఁబట్టఁబడినది.

క్ష్మా

క్ష్మా. సం. వి. ఆ. స్త్రీ. ౧. నేల. ౨. (గణిత.) ఒకటి యనుసంఖ్య.

క్ష్మాజము. సం. వి. అ. పుం. చెట్టు.

క్ష్మాజుఁడు. సం. వి అ. పుం-భూపుత్త్రుఁడు-౧. నరకాసురుఁడు. ౨. అంగారకుఁడు.

క్ష్మాతము. సం. విశ. (అ. ఆ. అ.) కంపించినది, వణఁకినది.

క్ష్మాపితము. సం. విశ. (అ. ఆ. అ.) కంపింపఁజేయఁబడినది, వణఁకింపఁబడినది.

క్ష్మాభృత్తు. సం. వి. త్. పుం. ౧. కొండ. ౨. రాజు.

క్ష్మాయిత. సం. విశ. (ఋ. త్రీ. ఋ.) కంపించువాఁడు, వణఁకువాఁడు.

క్ష్వి

క్ష్వింకము. సం. వి. అ. పుం. ఎఱ్ఱని మొగము గల కోఁతి. (వై. ని)

క్ష్విణ్ణము. సం విశ. (అ. ఆ. అ.) ౧. జిడ్డుగలది. ౨. ముక్తము, విడువఁబడినది.

క్ష్వే

క్ష్వేడ. సం. వి. ఆ. స్త్రీ. ౧. సింహనాదము, యుద్ధమందు వీరుని పెడబొబ్బ. ౨. వెదురుసలాక, వెదురుగసిక.

క్ష్వేడనము. సం. వి. అ. న. సింహనాదము, యుద్ధవీరుని పెడబొబ్బ.

క్ష్వేడము. సం. విశ. (అ. ఆ. అ.) ౧. కుటిలము, వంకరైనది. ౨. దురాసదము, పొందరానిది. వి. అ. న. ౧. ఆవడపువ్వు, చేఁదుబీఱపూవు. ౨. ఎఱ్ఱజిల్లేడుకాయ. పుం. ౧. ధ్వని, మ్రోఁత. ౨. విషము. ౩. ఒకానొకకర్ణరోగము. (వై. ని.)

క్ష్వేడితము. సం.=క్ష్వేడనము.

క్ష్వేళ. సం. వి. ఆ. స్త్రీ. ౧. క్రీడ. (కల్ప) ౨. సింహనాదము, యుద్ధవీరుని పెడబొబ్బ.

క్ష్వేళము. సం. వి. అ. పుం. విషము.

క్ష్వేళి. సం. వి. ఈ. స్త్రీ=క్ష్వేళ.

క్ష్వేళిక. సం=క్ష్వేళ.

క్ష్వేళితము. సం. వి. అ. న=క్ష్వేళ.

ఖ

ఖ. సం. ఒకానొకయక్షరము. వి. అ. పుం. సూర్యుఁడు. న. ౧. ఆకాశము. ౨. స్వర్గము. ౩. ఇంద్రియము. ౪. క్షేత్రము, పొలము. ౫. నక్షత్రము. ౬. (క్షేత్రగ) బిందువు, బొట్టు. ౭. సుఖము. ౮. జ్ఞానము. ౯. బ్రహ్మము. ౧౦. (గణిత) శూన్యము, సున్న. (మే. ని.) ౧౧. పట్టనము. ౧౨. ఛిద్రము, కన్నము. ౧౩. గృహము, ఇల్లు. (శే. ని.) ౧౪. లగ్నమునకు పదియవరాశి. (కల్ప) ౧౫. అభ్రకము. (రా. ని.)

('ఆకాశము' అనునర్థమునఁ దక్క మిగిలినయర్థములందుఁ దెలుఁగున వ్యస్తప్రయోగము గనఁబడదు.)

ఉ. ఖంబు గదే కవుఁగ శ్రుతిసుఖంబు గదే సుడి
షట్పదీమయూ, ఖంబు గదే కచంబు విశిఖం
బు గదే నిడువాలుఁజూపు శం, ఖంబు గదే గ
ళంబు...రుక్మి. ౫. ౬౦.

ఖంకరము. సం. వి. అ. పుం. ముంగురులు. (కల్ప)

ఖంగు=కంగు². వి.౧. గంట మ్రోఁగుట తుపాకి ప్రేలుట మున్నగువానియందగుధ్వనికి అనుకరణము. (దీనిఆమ్రేడితరూపము. 'ఖంగుఖంగు')

గీ. ఘంట ఖం గని మ్రోయు...హంస. ౨. ౪౮.

వ... పెట్లుఁగ్రోవులవరుసలఖంగు పెకిల్ ధిమిరింగుకకిల్ ఢమాల్ ఢాంగుఖణిల్... ఢాంఢంకరణశబ్దంబు లబ్దంబులగర్జితంబులఁ దర్జించి ...ప్రబంధ. ౭౮౮.

ఉ. కచ్ఛపరాజువెన్నముక ఖంగునఁ దాఁకని
గట్టు లేదు...రామా. ౭. ౧౩౨.

గీ. కంచు గిచిన లెంకఁగున ఖంగు రనఁగఁ, జేడియ
లు గూడి ధవళముల్ పాడుచుండ. శశి. ౩.
౯౦.

సీ. ఒండొంటిఁ గొట్టుచో ఖండాలు ఖంగుఖంగు
నఁ దాఁకి పెనుమిణుఁగురులు గ్రక్క. క
ళా. ౮. ౬౬.

సీ. ఎప్పుడు చూచిన వెడపక ఖంగుఖం గనుచు
కుక్కుటులులమహాస్వనంబు. పరమ. ౫. ౪౦.
ఉ. రా. ౪. ౫౦. వరాహ. ౯. ౧౪౭.

ఖంగుఖంగు. వి. ఆయుధము మున్నగుకఠినపదార్థము లొకదానితో నొకటి తాఁకినపుడు కలుగు ధ్వనికి అనుకరణము.

ఉత్సా...వాద్యఘోషభీషణంబుగా, నిబ్బరంపు
టార్భటిక జనించెనంత నెల్లచో, దబ్బుదు
బ్బుఖంగుఖింగుతంగుతింగు మర్దనముల్. కళా.
౮. ౧౦౯.

ఖంగుచింగు. వి. చిన్నపిరంగులధ్వనికి అనుకరణము.

వ... పిరంగులధింధిమ్ములు జబురుజంగులఖంగుచింగులు గుంటిక్రోవులదబ్బుదుబ్బులు... ప్రబంధ. ౭౮౮.

ఖంజ. సం. వి. ఆ. స్త్రీ. ఛందోవిశేషము.

ఖంజఖేటము. సం. వి. అ. పుం. ఖంజరీటము, కాటుకపిట్ట.

ఖంజఖేలము. సం=ఖంజఖేటము. (త్రి. ని.)

ఖంజన. సం. వి. ఆ. స్త్రీ. సర్షపి, ఖంజనాకారస్త్రీపక్షివిశేషము. (వాచ, కల్ప.)

ఖంజనము. సం. వి. అ. పుం. కాటుకపిట్ట.

ఖంజనిక. సం=ఖంజన.

ఖంజపాదము. సం. వి. అ. పుం. శాలక్రీడావిశేషము, గంజనగాలు.

ఖంజము. సం. విశే. (అ. ఆ. అ.) ఒకకాలు కుంటిదైనది, ఏకపాదవికలమైనది.

ంజరి. సం. వి. ఈ. స్త్రీ. వాద్యవిశేషము. (ఈపద మీక్రిందియుదాహరణమునమాత్రమే కాన్పించుచున్నది.)
సీ. కాహళదుందుభిఖంజరీమర్దళభేరిరవంబులు
బోరుకలఁగ. భాను. ౪. ౧౪.

ంజరీట(క)ము. సం. వి. అ. పుం. కాటుకపిట్ట.

ఖండ. సం. వి. అ. పుం. గర్భాధానాదివిధిప్రతిపాదకగ్రంథము. (ఇది దర్భాదులలోఁ జేర్పఁదగును.)
ఉ... శ్రోతులఁ దప్పవట్టుదున్, ఖండల ముష్టి వి
ప్పఁగని నవ్వుదు రెండి ప్రయోక్తలన్...
ఆము. ౧. ౧౭.

ఖండకథ. సం. వి. ఆ. స్త్రీ. చిన్నకథ.

ఖండకర్ణము. సం. వి. అ. పుం. రక్తాళువు, ఎఱ్ఱదుంప, తియ్యగెనును[illegible].

ఖండకావ్యము. సం. వి. అ. న. చిన్నకావ్యము, మహాకావ్యలక్షణము లన్నియు లేనికావ్యము.
శ్లో. ఖణ్డకావ్యం భవేత్కావ్యస్యైకదేశానుసారి
చ. యథా మేఘదూతాది. సా. ద. ౬. ౩౨౯.

ఖండకాళువు. సం. వి. ఉ. న. రక్తాళువు, ఎఱ్ఱదుంప[illegible].

ఖండకుఁడు. సం. విణ. (అ. డికా. అ) ఖండించువాఁడు. వి. అ. పుం. గోళ్లు లేనివాఁడు.

ఖండజము. సం. వి. అ. పుం. ఒకదినుసుచక్కెర.

ఖండధార. సం. వి. ఆ. స్త్రీ- ఒకదళమునందే వాఁడికలది-కత్తెర.

ఖండనము. సం. విణ. (అ. ఆ. అ)-ఖండించునది- ౧. త్రుంచునది. ౨. విఱుచునది. ౩. (వాదాదులను) నిరాకరించునది. ౪. నాశము సేయునది. (అ. ఈ. అ.) ఖండనసాధనమైనది. వి. అ. న. ౧. ఛేదించుట. ౨. విఱుచుట. ౩. కఱచుట, కొఱుకుట. (ఉదా: అధరోష్ఠఖండనము.) ౪. యుక్తులచే (వాదము మొదలగువానిని) నిరాకరించుట. ౫. భంగము, విచ్ఛిత్తి. ౬. ఒకానొకగ్రంథము, వితండాగ్రంథము. (ఇందు సర్వమతములును ఖండింపఁబడును.)

ఖండనీయము. సం.=ఖండితవ్యము.

ఖండపరశువు. సం.=ఖండపర్శువు.

ఖండపర్శువు. సం. వి. ఉ. పుం. ౧. దంతములు విఱిగినఏనుఁగు. ౨. రాహువు. ౩. సున్నముపూయువాఁడు. ౪. ఖండామలక మనెడుమందు. ౫. పరశురాముఁడు. ౬. శివుఁడు. (మే. ని.) ౭. గండగొడ్డలి.

ఖండప్రళయము. సం. వి. అ. పుం. చిన్నప్రళయము, స్వర్గమునకుఁ గాక భూమ్యాదిలోకములకు మాత్రము కలుగుప్రళయము.

ఖండమానము. సం. విణ. (అ. ఆ. అ) ఖండించుచున్నది.

ఖండము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ఖండించునది. ౨. ఖండింపఁబడినది. ౩. కొఱవడినది, తక్కువపడినది, అసంపూర్ణము. (విల్యమ్సు) వి. అ. పుం. న. ౧. అర్ధము, సగము. ౨. భాగము, ఏకదేశము; తునుక, ముక్క. పుం. ౧. పులకండము, కండచక్కెర. ౨. రత్నదోషము. న. ౧. ఒకజాతిఉప్పు. ౨. ఒకజాతిచెఱకు [illegible]. (విల్యమ్సు)

ఖండమోదకము. సం. వి. అ. పుం. ఒకజాతిచక్కెర.

ఖండయత్. సం. శత్రు. ఖండించుచున్న.

ఖండయమానము. సం.=ఖండమానము.

ఖండయిత. సం.=ఖండిత. విణ.

ఖండయితవ్యము. సం.=ఖండితవ్యము.

ఖండలవణము. సం. వి. అ. న. ఒకజాతిఉప్పు.

ఖండవికారము. సం. వి. అ. పుం. చక్కెర.

http://telugutthesis.com

ఖండశర్కర. సం. వి. ఆ. స్త్రీ. కండచక్కెర, పులకండము.

ఖండసరులు. మి. వి. బ. వస్త్రవిశేషము.

సీ. జాళీలు చెఱఁగులు సామంతవిధులును గావులు దసిలీలు ఖండసరులు. ధనా. ౩. ౩౮.

ఖండా. వి. (చి.ని, శ.ర-సం. కరండః.) పెద్దకత్తి.

క...కడు నుద్దండతరచండమతియై, ఖండా యొఱ దుస్సివైచి కర మెత్తుటయున్. శుక. ౧. ౧౨౦.

ఉ. లేఁజిగురాకునిద్దపుగలీబున నుండినతమ్మిరేకు ఖండా జళిపించి మారుఁడు ... దశా. ౭. ౨౧౧.

సీ. ఒండొంటిఁ గొట్టుచోఁ ఖండాలు ఖంగు ఖంగునఁ దాఁకి పెనుమిణుఁగుఱులు గ్రక్క. కళా. ౮. ౬౬.

ఖండాభ్రము. సం. వి. అ. న. ౧. చెదరినమబ్బు. ౨. దంతక్షతవిశేషము. (మే. ని)

ఖండించే. సం. స. క్రి. ౧. ఖండములు చేయు.

శా. చండక్రోధ మెలర్పఁ జండిక వెస న్శస్త్రాస్త్రవర్షంబున, న్ఖండించె న్దనుజాస్త్రశస్త్రములు ...మార్క. ౬. ౯౦.

౨. (వాదాదికము) నిరాకరించు.

ఖండిక. వి. ౧. చిన్నపల్లె. (శ.ర-ఇది శ్రీనాథునిచే సంస్కృతపదముగా ప్రయోగింపఁబడినది)

సీ...గ్రామఖండిక...భీమ. ౫. ౮౦.

౨. పన్నులేకుండ గుత్తకిచ్చినభూఖండము. (బ్రౌ)

ఖండికము. సం. వి. అ. పుం. ౧. కలాయము, బటానిగింజ. ౨. కక్షము, చంక.

ఖండిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ) ఖండించువాఁడు. వి. ఆ. స్త్రీ. ౧. నాయకుఁడు రాత్రి మఱియొకదానియింటికిఁ బోయి సంభోగచిహ్నములతో రాఁగాఁ జూచి కోపము నొందిననాయిక. (ఇది ఎనమండ్రునాయికలలో నొకతె.

శ్లో. పార్శ్వమేతి ప్రియో యస్యా అన్యసంభోగచిహ్నితః, సా ఖణ్డితేతి కథితా ధీరైరీర్ష్యాకషాయితా. సా. ద. ౩. ౭౫.

ఖండితము. సం. విణ (అ. ఆ. అ)-ఖండింపఁబడినది-౧. నఱకఁబడినది; విఱువఁబడినది. ౨. పోఁగొట్టఁబడినది, నశింపఁజేయఁబడినది. ౩. (యుక్తులచే) నిరాకరింపఁబడినది. (వాదము)

ఖండితవ్యము. సం. విణ. (అ. ఆ. అ) ఖండింపఁదగినది.

ఖండిని. సం. వి. ఈ. స్త్రీ-నవఖండములు గలది - భూమి.

ఖండీ. వి. (హిం. ఖండీ) పుట్టి. (శ. ర.)

ఖండీరము. సం. వి. అ. పుం. పీతముద్గము, పచ్చపెసలు.

ఖండ్యమానము. సం. విణ. (అ. ఆ. అ) ఖండింపఁబడుచున్నది.

ఖండ్యము. సం=ఖండితవ్యము.

ఖండ్రిక=ఖండిక.

(పన్నులేకుండ గుత్తకిచ్చినభూఖండము.)

క. ఏనాఁటి యగ్రహారమొ, మానాఁటికి మాన్యమాయె మాపని దీరన్, మీనాఁట ఖండ్రి కాయెను, నానాఁటికిఁ దీసికట్టు నాగంభట్టూ. (చాటువు)

ఖక్ఖటము. సం. విణ. (అ. ఆ. అ.) కఠిన మైనది, గట్టిది. (విల్యమ్సు.)

ఖగమనము. సం. విణ. (అ. ఆ. అ.) ఆకాశగమనము గలది, ఆకాశమునఁ బోవునది. వి. అ. న. ఆకాశగమనము. పుం. ౧. పక్షి. ౨. బాణము.

ఖగమము. సం=ఖగము.

ఖగము. సం. విణ. (అ. ఆ. అ) ఆకాశమునఁ బోవునది. వి. అ. పుం. ౧. పక్షి. ౨. గాలి. ౩. సూర్యాదిగ్రహము. ౪. బాణము.

http://telugutthesis.com

ఖగుఁడు. సం. వి. అ. పుం. ౧. సూర్యుఁడు. ౨. వేలుపు, దేవత.

ఖగోళము. సం. వి. అ. పుం. ఆకాశగోళము.

ఖగోళవిద్య. సం. వి. ఆ. స్త్రీ.-ఆకాశగోళమును గుఱించి తెలుపువిద్య-జ్యోతిశ్శాస్త్రము.

ఖగ్గడము. సం. వి. అ. పుం. ఒకజాతితృణము.

ఖచకుఁడు. సం. విణ. (అ. చికా. అ.) ఖచించువాఁడు.

ఖచనము. సం. విణ. (అ. ఈ. అ)ఖచించుటకు సాధనమైనది. వి. అ. న. ఖచించుట.

ఖచనీయము. సం.=ఖచితవ్యము.

ఖచమసుఁడు. సం.వి.అ.పుం.చంద్రుఁడు.(త్రి.ని.)

ఖచరము. సం. విణ. (అ. ఈ. అ.) ఆకాశమందు సంచరించునది. వి. అ. పుం. ౧. పక్షి. ౨.మబ్బు. ౩.గాలి. ౪. సూర్యాదిగ్రహము. ౫.పాదరసము.

ఖచరి. సం. వి. ఈ. స్త్రీ. ౧. రాక్షసస్త్రీ. ౨. దుర్గ. ౩. ఖేచరీముద్ర, యోగశాస్త్రప్రసిద్ధమగు ముద్రావిశేషము.

ఖచరుఁడు. సం. వి. అ. పుం. ౧. సూర్యుఁడు. ౨. వేలుపు. (గంధర్వుఁడు, విద్యాధరుఁడు, మొ.) ౩. రాక్షసుఁడు.

ఖచించు. సం.=ఖచియించు.

వ...బంగరువుపల్లసంబులపైఁ జెల్లు ఖచించిన నానావిధ నూత్నరత్నప్రభాపటలంబులతోడం జౌకళింపుచు నింద్రాయుధంబులతోడం దోడుచూపుచు గంగాతరంగంబుల తెఱంగు దాల్చువారువంబులును...ఉ.హరి. ౪.౨౧౩.

ఖచిక్కు=కచిక్కు. వి. ౧.చిలుకలు మొదలగునవి కొఱుకుటయందగుధ్వనికి అనుకరణము. (ఆమ్రేడితరూపము 'ఖచిఖచిక్కు')

ఉ. జిలిబిలి తెక్కలార్చుచు ఖచిక్కున ముక్కునఁ బక్వదాడిమీ,ఫల[illegible] కబాలకుకంబురకంబుఁ జూచి వా, బలిమి నడల్చుచు న్విరులబంతి తెలంతుక దానిఁ జేసె...కృ. శకుం. ౨. ౩౩.

౨. కుమ్ముటయందగుధ్వనికి అనుకరణము.

ఉ. కేరఁగ రాదు నవ్వఁ గిలిగింతలు వెట్టఁగ రాదు చెక్కులం, జీరఁగ రాదు గుబ్బలు ఖచిక్కునఁ గ్రుమ్మఁగ రాదు...హంస. ౧. ౯౪.

౩. బాణాదులు నాటుటయందగుధ్వని కనుకరణము.

ఉ...అ,ప్పాటరినిన్ ఖచిక్కురని పూములుకుల్పది నాట జేసి నీ,నాటకశాలబోట్లచరణంబులఁ జాఁగిలి మ్రొక్కఁ జేసెదన్. పార్వ. ౨ ౧౩౧.

సీ. ఖచిఖచి క్కంచని...మల్లుపు. ౧. ౫౯.

ఖచిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ)=ఖచకుఁడు.

ఖచితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. చెక్కఁబడినది, పొదుగఁబడినది, తాపఁబడినది. ౨. సంయుక్తము, కూడినది. ౩. వ్యాప్తము.

ఖచితవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) ఖచింపఁదగినది.

ఖచియించు. సం. స. క్రి. చెక్కు, పొదుగు, తాచు.

క. ఖచియించినవజ్రంబుల,రుచులను బొలుపారు సీవిరులు శెరయంగన్. భార. ఉద్యో. ౪. ౧౨౩.

ఖచ్షత్. సం. శత్రు. ఖచించుచున్న.

ఖచ్యమానము. సం. విణ. (అ. ఆ. అ) ఖచింపఁబడుచున్నది.

ఖజ. సం. వి. ఆ. స్త్రీ. ౧. కవ్వము. ౨. వ్రేళ్లు చాఁపినచేయి. ౩. [illegible] ౪. చిలుకుట్ను [illegible] ౬. యుద్ధము.

ఖజకము. సం. వి. అ. పుం. కవ్వము.

ఖజపము. సం. వి. అ. న. నెయ్యి.

ఖజము. సం. వి. అ. పుం. ౧. కవ్వము. ౨. చిలుకుట, మథించుట. ౩. తెడ్డు, దర్వి.

ఖజాక. సం. వి. ఆ. స్త్రీ. ౧. తెడ్డు, గరిఁటె. ౨. అసతి, ఱంకుటాలు.

ఖజాకము. సం. వి. అ. పుం. ౧. పక్షి. ౨. వైశాఖము, చల్లకవ్వము. న. ౧. ఆకాశము. ౨. శరీరము.

ఖజానా. వి. (హిం. ఖజానా) ధనాగారము.

మ. తరువుల్ పాలనసేయుచుండుకొడలన్ ధర్మ
ప్రకారంబునుం, దరమై పర్వఁగ నచ్చటచ్చ
ట జమీన్దారుల్ దివాణాన కొ,ప్పరులై
క్షుప్మర సీమ తెల్ల ఖిరదాబాదాను గావింపు
చున్, సరకారర్థము దస్తుసేయుఁడు ఖజానా
నింపుఁ డింపొందఁగన్. రంగా. ౧. ౧౪౧.

ఖజిక. సం. వి. ఆ. స్త్రీ. తెడ్డు, గరిఁటె; మిల్లి.

ఖజ్యోతి. సం. వి. స. పుం.=ఖద్యోతము. (కల్ప)

ఖటకటాహకము. సం. వి. అ. పుం.-ఉమియుపాత్రము-తమ్మపడిగము.

ఖటకము. సం. వి. అ. పుం. పిడికిలి.

ఖటకాముఖము. సం. వి. అ. పుం. చూపుడువ్రేలికిని నడిమివ్రేలికిని నడుమ నున్న బాణముయొక్క పిడిని బొటనవ్రేలితోను ఉంగరపువ్రేలితోను బిగియఁబట్టునట్టిహస్తవిన్యాసవిశేషము.

శ్లో. జ్యాకృష్టిబద్ధఖటకాముఖపాణిపృష్ఠ, ప్రేంఖ
న్నఖాంశుచయసంవలితోంబికాయాః, త్వాం
పాతు...కటాక్షః. అమరుకము. ౧. (వాచ-
'కటకాముఖ' పాఠాంతరము.)

ఖటకుఁడు. సం. వి. అ. పుం. ఘటకుఁడు, పెండ్లి సంధానములు చేయువాఁడు. (విల్యమ్సు)

ఖటక్కిక. సం. వి. ఆ. స్త్రీ. పక్షద్వారము, ప్రక్కనుండుద్వారము, దిడ్డివాకిలి. (విల్యమ్సు)

ఖటము. సం. విశే. (అ. ఆ. అ) కఠినము. వి. అ. పుం. ౧. శ్లేష్మము, తెమడ. ౨. అంధకూపము, పాడునూయి. ౩. ఆయుధవిశేషము. ౪. టంకము, ఉలి. ౫. నాఁగలి. ౬. పచ్చిక, గడ్డి. ౭. కాఠిన్యము.

ఖటి. సం=ఖటిని. (వై. ని.) వి. ఇ. పుం. పాడె, శవవాహనము. (త్రి. ని.)

ఖటిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. బలపము, సుద్దముక్క. ౨. కర్ణరంధ్రము. ౩. వీరణము, అవురుగడ్డి.

ఖటికము. సం. వి. అ. పుం. ముష్టి, పిడికిలి.

ఖటిని. సం. వి. ఈ. స్త్రీ. బలపము, సుద్దముక్క, కఠిని. (రా. ని.)

ఖట్ట. సం. వి. ఆ. స్త్రీ. ఖట్వ, మంచము. (కల్ప)

ఖట్టాశము. సం=ఖట్టాసము.

ఖట్టాసము. సం. వి. అ. పుం. గంధమార్జాలము, పునుఁగుపిల్లి.

ఖట్టి. సం. వి. ఇ. పుం. స్త్రీ. పాడె, శవవాహనము.

ఖట్టిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. క్షుద్రఖట్వ, చిన్నమంచము. ౨. గద్దె. ౩. శవవాహనము, పాడె. (కల్ప)

ఖట్టికుఁడు. సం. వి. అ. పుం. వేఁటకాఁడు; పిట్టలవేఁటకాఁడు.

ఖట్టేరకుఁడు. సం. విశే. (అ. ఆ. అ) ఖర్వుఁడు, పొట్టివాఁడు.

ఖట్వ. సం. వి. ఆ. స్త్రీ. ౧. పర్యంకము, మంచము. ౨. (వైద్య) ఖట్వాకారము గల వ్రణబంధము. ౩. కోలశింబి, కంబళిచిక్కుడుకా.

ఖట్వాంగధరుఁడు. సం. వి. అ. పుం. శివుఁడు.

ఖట్వాంగము. సం. వి. అ. పుం. శివునియాయుధవిశేషము.

ఖట్వాంగి. సం. వి. న్. పుం. శివుఁడు.

ఖట్వాప్లుతుఁడు. సం=ఖట్వారూఢుఁడు.

ఖట్వారూఢుఁడు. సం. విణ. (అ. ఆ. అ)-మంచమెక్కినవాఁడు- ౧. జాల్ముఁడు, దుర్వినీతుఁడు. ౨. మూఢుఁడు.

ఖట్వికా. సం. వి. ఆ. స్త్రీ. మంచము; చిన్న మంచము.

ఖడి. సం. వి. ఈ. స్త్రీ. బలపము, సుద్దముక్క.

ఖడిక. సం. వి. ఆ. స్త్రీ=ఖడి.

ఖడువు. సం. వి. ఉ, ఊ. స్త్రీ. పాడె, శవవాహనము.

ఖడ్గకోశము. సం. వి. అ. పుం. కత్తిఒఱ.

ఖడ్గధేనువు. సం. వి. ఉ. స్త్రీ. ౧. చూరకత్తి, చిన్నకత్తి. ౨. ఆఁడుఖడ్గమృగము.

ఖడ్గపత్త్రము. సం. వి. అ. న. కత్తివాదర. పుం. నరకమందలియొక చెట్టు, అసిపత్త్రము. (దీనియాకులు కత్తులవలె నుండును.)

ఖడ్గపిధానము. సం. వి. అ. న. కత్తిఒఱ. (హలా. ని.)

ఖడ్గపుత్త్రిక. సం. వి. ఆ. స్త్రీ. అసిపుత్త్రి, చూరకత్తి, చిన్నకత్తి.

ఖడ్గఫలము. సం. వి. అ. న. కత్తివావర.

ఖడ్గబంధము. సం. వి. అ. పుం. ఒకజాతిచిత్త్రకవిత్వబంధము. (దీనియందు శబ్దములు ఖడ్గరూపముగా ఏర్పఱుపఁబడును.)

ఖడ్గము. సం. వి. అ. పుం. ౧. కత్తి. ౨. ఒకానొకమృగము. ౩. ఖడ్గమృగముకొమ్ము. న. ఇనుము.

ఖడ్గారీటము. సం. వి. అ. పుం. కేడెము, డాలు.

ఖడ్గారీటుఁడు. సం. వి. అ. పుం. అసిధారావ్రతము పూనినవాఁడు.

ఖడ్గాహ్వము. సం. వి. అ. పుం. ఖడ్గమృగము.

ఖడ్గి. సం. విణ. (న్. నీ. న్) కత్తి గలవాఁడు. వి. న్. పుం. ఖడ్గమృగము.

ఖడ్గికుఁడు. సం. వి. అ. పుం. ౧. ఖడ్గధారి, కత్తి చేతఁ బట్టువాఁడు. ౨. కటికవాఁడు.

ఖడ్గీకము. సం. వి. అ. న. కొడవలి.

ఖణి. వి. మ్రోఁగుటయం దగుధ్వనికి అనుకరణము. (ఆమ్రేడితరూపము. 'ఖణిఖణి')

ద్వి. వడి మీట ఖణిఖణి వాఁగుమ గిరుల, బెడఁగు గైకొనుజిగిబిగిచన్నుఁగవల... మెఱుఁగుఁబోణులు సంభ్రమించి యంతంత. ఆ. మ. క. ౫. ౨౬౭ పా. ౧౦ పం.

ఖణిల్లు(లు). వి. (చూ. ఖణీలుఖణిలు). ఎద్దు ఱంకె వేయుట ఖడ్గాదులు విఱుగుట మొన్నగువానియం దగుధ్వనికి అనుకరణము. (ఆమ్రేడితరూపములు-ఖణిల్ ఖణిల్లు, ఖణిఖణిల్లు.)

సీ. అలవోకవలె ఖణి ల్లని ఱంకె వైచిన రోదసీకుహరంబు వ్రేదిలంగ. భాగ. ౧౦ ఉ. ౮౦౩.

ద్వి. వెస ఖణి ల్లని ఱంకె వేసి కుప్పించు, బసవరాయని నెక్కి...ద్వి. హరిశ్చం. ఉ. ౨౯౬

సీ. అడిదంబు జళిపించి మెడమీఁద వైచిన వది ఖణి ల్లనుచు రెండయ్యె నపుడు. దశా. ౮. ౧౪౪.

ఉ. ఆఁటది నేర్పుతో పగలయందముఁ జందముఁ జూపఁ బూని కో,లాటము వేయు వైవడిని లాలితదృక్తరళ ప్రభావళుల్, పాటిగఁ బోఁగు వెంబడినిఁ బార్శ్వములం జరియించు వస్త్రముల్, ధాటిగ నేయునప్పులకతట్టున వెట్టు ఖణిల్ఖణి ల్లనన్. హంస. ౨. ౧౩.

గీ. మినమినల్కుంకుమపురేఖ మించు లొల్కు, ఖణిఖణి ల్లని మెట్టియ ల్కడు రవళింప. హంస. ౫. ౩౪౦.

ఖణీలు=ఖణిల్లు.

(తుపాకులు ప్రేలుటయందగుధ్వనికి అనుకరణము) ప్రబంధ. ౭౮౮.

జః ఖణీలుఖణిలు.

ఖణీలుఖణిలు. వి. (ఖణీలు+ఖణిలు) ఎద్దు అంకె వేయుట మొదలగువానియం దగుధ్వనికి అనుకరణము.

చ. ఫణిపతిహారభావభవభస్మసుధాకరభూషితా
ళికే, తృణధవళప్రభాకలిత సానుచరద్వృష
భాధిపుఁడు ఖణీల్, ఖణిలున అంకెవేయు కె
ఱుఁగఁడు సమకూడదు చూడ నన్నగా, గణి
తరుచిప్రసారము జగత్త్రయగాహకమై వెలుం
గఁగన్. కాశీ. ౪. ౧౫౩.

ఖతమాలము. సం.వి అ.పుం. ౧. పొగ. ౨. మబ్బు.

ఖత్తు. వి. (హిం. ఖత్తు.) ౧. రీతి. ౨. ఉత్తరము. (శ.ర)

ఖదత్. సం. శత్రు. ౧. తినుచున్న. ౨. హింసించుచున్న.

ఖదికలు. సం. వి. ఆ. స్త్రీ. బ. లాజలు, పేలాలు.

ఖదిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ) ౧. భక్షించువాఁడు. ౨. హింసించువాఁడు.

ఖదిర. సం. వి. ఆ. స్త్రీ. ౧. లజ్జాలువు, అత్తపత్తి 🌳. ౨. ముషుఁగుఁదామర 🌳.

ఖదిరపత్రి. సం. వి. ఈ. స్త్రీ. సోఁకుడుముడుఁగు, లజ్జాలువు, అత్తపత్తి 🌳.

ఖదిరము. సం. వి. అ. పుం. ౧. గాయత్రి, చంద్ర 🌳. ౨. ఒకజాతితేలు. (శే. ని-దీనివిషమునకు చికిత్స లేదు.)

ఖదిరసారము. సం. వి. అ. పుం. కాఁచు, కవిరి.

ఖదిరుఁడు. సం. వి. అ. పుం. ౧. ఇంద్రుఁడు. ౨. చంద్రుఁడు.

ఖద్ది. వి. (క. కద్ది=కోరిక?-కిటిలు) బలము

స్రగ్ధర. ఖద్దిన్ ఖండాడుఁ బ్రాకుల్ కవుఁగిటి
కౌలఁదుల్ కత్తి నొక్కొక్క గాతన్. మను
౬. ౪. ౯. (గ్రద్ధన్ = గ్రద్దన్-అని ప్రా.
వ్యా-ప్రయోగాంతరము లేదు)

ఖద్యోతనుఁడు. సం. వి. అ. పుం. సూర్యుఁడు.

ఖద్యోతము. సం. వి. అ. పుం. మిడుఁగుఱుఁబురుగు.

ఖద్యోతుఁడు. సం. వి. అ. పుం. సూర్యుఁడు.

ఖధూపము. సం. వి. అ. పుం. పయి కెగురవేసెడిబాణసంచు.

ఖనకము. సం. వి. అ. పుం. ఎలుక.

ఖనకుఁడు. సం. విణ. (అ. నిశా. అ) ౧. త్రవ్వెడువాఁడు. ౨. భూమివిత్తజ్ఞుఁడు, భూమియందలి పాఁతులు నిధులు కనిపెట్టువాఁడు. (శే. ని)-వి. అ. పుం. ౧. కన్నపుదొంగ. ౨. క్షత్రియస్త్రీయందు మాగధునివలనఁ బుట్టినవాఁడు. (శే. ని)

ఖనత్. సం. శత్రు. త్రవ్వుచున్న.

ఖననము. సం. వి. అ. న. ౧. త్రవ్వుట. ౨. పూడ్చుట, పాఁతిపెట్టుట.

ఖననీయము. సం=ఖనితవ్యము.

ఖనమానము. సం. విణ. (అ. ఆ. అ) త్రవ్వుచున్నది.

ఖని. సం. వి. ఇ, ఈ. స్త్రీ రత్నములు పుట్టెడుచోటు, గని.

ఖనిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ)=ఖనకుఁడు. విణ.

ఖనితవ్యము. సం. విణ. (అ. ఆ. అ) త్రవ్వఁదగినది.

ఖనిత్రకము. సం=ఖనిత్రము.

ఖనిత్రము. సం. వి. అ. న. ౧. గడ్డపాఱ. ౨. గుద్దలి.

న్యమానము. సం. విణ. (అ. ఆ. అ) త్రవ్వఁబడుచున్నది.

పరాగము. సం. వి. అ. పుం. చీకటి.

పుటుఁడు. సం. వి. అ. పుం. అన్నము ఆకులోఁ బెట్టుకొనక చేతఁ బెట్టుకొని భుజించు వ్రతము గలవాఁడు. (నై. ని.)

పురము. సం. విణ. (అ. ఆ. అ) అలసము, సోమరియయినది. వి. అ. పుం. ౧. పూగపట్టము, పోఁకపట్ట. ౨. పోఁకచెట్టు. ౩. ప్రానిబంక. ౪. భద్రముస్తము ?. ౫. బాలము, కురువేరు?. ౬. గంధర్వనగరము. (ఇది ఆకాశమునఁ గనఁబడినపుడు అశుభము కలుగును.) ౭. దైత్యపురభేదము. న. ౧. ఘటము, కుండ. (హేమ. ని.) ౨. పోఁకకాయ. (కే. ని.)

ఖపుష్పము. సం. వి. అ. న. ఆకాశపుష్పము. (శశవిషాణాదులవలె నిది అసంభవవస్తువునకు ఉపమానముగా గ్రహింపఁబడును.)

ఇట్లే: ఖకుసుమము, మొ.

ఖభము. సం. వి. అ. న. గ్రహము. (విల్యమ్సు)

ఖర. సం. వి. అ. పుం. ప్రభవాదులలో ఒకానొక సంవత్సరము. ఆ. స్త్రీ. దావరడంగి ?.

ఖరకరుఁడు. సం. వి. అ. పుం. చండాంశువు, సూర్యుఁడు

ఖరకుటి. సం. వి. ఈ. స్త్రీ. ౧. గాడిదలకొట్టము. ౨. వాఁడి గలకత్తు లుండుచోటు, క్షౌరశాల.

ఖరకోణము. సం. వి. అ. పుం. తిత్తిరిపక్షి, తీతువుపిట్ట.

ఖరణసుఁడు. సం. విణ. (-స్-అ.ఆ.అ) వాఁడియైనముక్కు గలవాఁడు, గద్దముక్కువాఁడు.

ఖరదళ. సం. వి. ఆ. స్త్రీ. మేడి ?.

ఖరదూషణము. సం. వి. అ. పుం. ఉమ్మెత్త ?.

ఖరనాళము. సం. వి. అ. న.-గఱుకైనకాఁడ గలది-తామర, పద్మము.

ఖరపాత్రము. సం. వి. అ. న. ఇనుపపాత్రము.

ఖరపాదాఢ్యము. సం. వి. అ. పుం. వెలఁగ ?.

ఖరపుష్ప. సం. వి. ఆ. స్త్రీ. వాయింట ?.

ఖరపుష్పము. సం. వి. అ. పుం. మరువము ?.

ఖరప్రియము. సం. వి. అ. పుం. కఠినవస్తువులయం దిష్టము గలది-పావురము. (ఇది ఱాలు తినుట సుప్రసిద్ధము.)

ఖరమంజరి. సం. వి. ఈ. స్త్రీ-వాఁడియైనయెన్నులు గలది-ఉత్తరేను ?.

ఖరము. సం. విణ. (అ. ఆ. అ) ౧. గట్టిది, పరుసనిది, బిరుసైనది. ౨. వాఁడిమి గలది. ౩. వేఁడిమి గలది, వేండ్రమయినది; తీక్ష్ణము, చుఱుకు గలది. ౪. క్రూరమయినది. వి. అ. పుం. ౧. గాడిద; వేసడము, కంచరగాడిద. ౨. కంకపక్షి, రాబందు. ౩. కాకి. ౪. కురరపక్షి. న. ౧. వేఁడిమి. ౨. వాఁడిమి.

ఖరాబు. విణ. (హిం. ఖరాబ్) చెడ్డవాఁడు.

సీ....ఖరాబు కూళ బందెలమారి సుండటిపాపా
లముద్ద ధగిడి. హంస. ౫. ౧౧౩.

ఖరాబ్దాంకురకము. సం. వి. అ. పుం-మేఘములు తీవ్రముగా ఉఱిమినపుడు పుట్టునది-వైడూర్యమణి.

ఖరాలికము. సం. వి. అ. పుం. ౧. మంగలపాది. ౨. ఇనుపబాణము. ౩. తలాఁపి, తలగడ.

ఖరాలికుఁడు. సం. వి. అ. పుం. మంగలి.

ఖరాశ్వ. సం. వి. ఆ. స్త్రీ. ఓమము ?.

ఖరింధముఁడు. సం. విణ. (అ. ఆ. అ) =ఖరింధయుఁడు. (అ. ని.)

ఖరింధయుఁడు. సం. విణ. (అ. ఈ. అ) గాడిదపాలు త్రాగువాఁడు.

ఖరిక. సం. వి. ఆ. స్త్రీ. పొడి చేసిన ఒకానొక కస్తూరి.

ఖరీదు. వి. (హిం. ఖరీద్.) వెల. (శ. ర.)

ఖరీవృషము. సం. వి. అ. పుం. ఖరము, మగగాడిద. (కాశికావృత్తి. ౬. ౨. ౧౪౪.)

ఖరుఁడు. సం. వి. అ. పుం. ఒకరక్కసుఁడు.

ఖరువు. సం. విశే. (ఉ.) ౧. దురాచారుఁడు, నిషిద్ధకార్యములఁ జేయువాఁడు. ౨. తెల్లనిది. ౩. క్రూరము. ౪. తీక్ష్ణము. వి. ఉ. స్త్రీ. భర్తను వరించు కన్య. పుం. ౧. దర్పము. ౨. మన్మథుఁడు. ౩. ఈశ్వరుఁడు. ౪. గుఱ్ఱము, హయము. ౫. దంతము, పల్లు. ౬. నరుఁడు, పురుషుఁడు. ౭. (సంగీ) గీతభేదము. ౮. నారి, స్త్రీ. ౯. తెలుపు.

ఖర్చు. వి. (హిం. ఖర్చ్) వ్యయము. (శ. ర, వా)

ఖర్జనము. సం. వి. అ. న. గోఁకుట.

ఖర్జిక. సం. వి. ఆ. స్త్రీ. కొఱుకురోగము, ఉపదంశరోగము.

ఖర్జురము. సం. వి. అ. న. రజతము, వెండి.

ఖర్జువు. సం. వి. ఊ. స్త్రీ. ౧. తీఁట. ౨. చిట్టీఁదు ♣. ౩. ఒకానొకపురుగు.

ఖర్జూరకము. సం. వి. అ. పుం. వృశ్చికము, తేలు. (విల్యమ్సు)

ఖర్జూరము. సం. వి. అ. పుం. ౧. ఖర్జూరపుచెట్టు. ౨. తేలు. న. ౧. వెండి. ౨. ఖర్జూరపుపండు. ౩. హరిదళము. ౪. ఖలము. (మే. ని.)

ఖర్జూరి. సం. వి. ఈ. స్త్రీ. ఈఁత ♣. (చూ. అం. భా. ౨. ౭౯.)

ఖర్పరము. సం. వి. అ. పుం. ౧. బిచ్చమెత్తెడు చిప్ప. ౨. తలపుఱ్ఱె. ౩. కుండపెంకు. న. పాలతుత్తము.

ఖర్పరి. సం. వి. ఈ. స్త్రీ. పాలుతుత్తము.

ఖర్పరుఁడు. సం. వి. అ. పుం. ౧. దొంగ. ౨. మోసకాఁడు, వంచకుఁడు

ఖర్బూజము. సం. వి. అ. న. కరబూజా, ఫలభేదము. (కల్ప, విల్యమ్సు)

ఖర్వటము. సం. వి. అ. పుం. న. ౧. ఒకప్రక్క గ్రామమును నొకప్రక్క నగరమును గలదిగాను నదిగిరిసమాశ్రయము గలదిగాను నుండుగ్రామభేదము. ౨. చతుశ్శతగ్రామమధ్యస్థలము. (కల్ప)

ఖర్వము. సం. విశే. (అ. ఆ. అ) ౧. పొట్టిది. ౨. అధమము. వి. అ. పుం. న. ౧. సంఖ్యావిశేషము. (౧౦,౦౦౦,౦౦౦,౦౦౦.) పుం. కుబేరునినిధులలో నొకటి.

ఖలకము. సం. వి. అ. పుం. కుండ. (వాచ)

ఖలతి. సం. విశే. (ఇ. ఇ, ఈ. ఇ) బట్టతలవాఁడు.

ఖలతికము. సం. వి. అ. పుం. ఒకానొకకొండ.

ఖలపువు. సం. విశే. (ఊ. ఊ ఉ.) కళ్లమూడ్చువాఁడు.

ఖలము. సం. వి. అ. న. ౧. నేల, భూమి. ౨. చోటు. ౩. తక్రవిశేషము. ౪. కల్కము, చమురు మున్నగునవి తీసివేసిన తెలికపిండి, మొ. పుం. ౧. ధుత్తూరము, ఉమ్మెత్త ♣. ౨. తమాలము ♣. ౩. వెదురు ♣. ౪. కల్వము. ౫. యుద్ధము. పుం. న. కళ్లము. (కే. ని)

ఖలమూర్తి. సం. వి. ఇ. పుం. పాదరసము.

ఖలి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. నూనె మొదలగువానియడుగుమడ్డి, కల్కము.

శ్లో. స్థాల్యాం వైడూర్యమయ్యాం పచతి తిలఖలీం చాందనైరింధనాద్యైః. సం. భర్తృ. నీతి. ౯౭.

ఖలినము. సం=ఖలీనము. (కల్ప)

ఖలిని. సం. వి. ఈ. స్త్రీ. ౧. కళ్లములసమూహము. ౨. ఖలులసమూహము. ౩. తాలమూలిక. (కల్ప)

ఖలీకారము. సం. వి. అ. పుం. ౧. అపకారము. ౨. బాధించుట, నొప్పించుట. ౩. పరిభవించుట, అనాదరము చేయుట. ౪. భర్త్సనము, బెదరించుట.

ఖలీకృతి. సం. వి. ఇ. స్త్రీ=ఖలీకారము.

ఖలీనము. సం. వి. అ. పుం. న. గుఱ్ఱపుకళ్లెము.

ఖలుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. అధముఁడు. ౨. క్రూరుఁడు, దుర్జనుఁడు. ౩. నీచుఁడు. వి. అ. పుం. సూర్యుఁడు.

ఖలూ(ఖూ)రిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. శస్త్రాభ్యాసము, గరిడీ.

చ.. మంటికై, పోరల రథీశుఁ డీ కమలబుద్ధి ఖలూరికఁ దక్క వజ్రదోః, పరిఘవశీకృతాన్యనరపాలకు లప్పురి రాకుమారకుల్. ఆము. ౨. ౩౪.

౨. శస్త్రాభ్యాసప్రదేశము, గరిడీసాల.

సీ. ఒకయంఘ్రి గగనగంగకు ఖలూరిక నొక్కయడుగు వేదములకు పిడిదిఁ జూప. ప్రబంధ. ౫౧౨.

ఖల్య. సం. వి. ఆ. స్త్రీ. ౧. కళ్లములసమూహము. ౨. ఖలులసమూహము.

ఖల్లము. సం. వి. అ. పుం. ౧. ఱాతికల్వము. ౨. పల్లము, గొయ్యి. ౩. తోలు. ౪. తోలుతిత్తి. ౫. చాతకము, వానకోయిల. ౬. కాలువ, కయ్య. ౭. వస్త్రవిశేషము.

ఖల్లి. సం. వి. ఈ. స్త్రీ. కాలుసేతులందు పోట్లు గలిగించునొకానొకరోగము.

ఖల్లిక. సం. వి. ఆ. స్త్రీ. మంగలము, వేఁపుడుచట్టి.

ఖల్లీటుఁడు. సం. విణ. (అ. ఆ. అ) బట్టతలవాఁడు. (విల్యమ్సు)

ఖల్వాటుఁడు. సం. విణ. (అ. ఆ. అ) ౧. ఇంద్రలుప్తము గలవాఁడు, బట్టతలవాఁడు. (విల్యమ్సు)

ఖళిఖెళి. వి. పిరఁగు వాయించుటయం దగుధ్వనికనుకరణము.

సీ. ఖెళఖెళపిరఁగా ల్ఖళిఖెళి వాయించి... హంస. ౨. ౪౯.

ఖళీఖెళి. వి. కోడిపుంజులు తన్నుకొనునపు డగుధ్వనికనుకరణము.

చ... చిక్కె వేసి సల్లిరి మఱి పో యటంచును ఖళీఖెళిఁ బుంజులు దన్నులాడఁగన్. హంస. ౩. ౨౧౬.

ఖశము. సం. వి. అ. పుం. హిందూదేశమునం దుత్తరమున నున్న పర్వతమయదేశము.

ఖశయము. సం. విణ. (అ. ఆ. అ.) ఆకాశమునం దుండునది.

ఖశీరము. సం. వి. అ. పుం. హిందూదేశమున ఉత్తరమునందలియొకానొక దేశము.

ఖశీరుఁడు. సం. వి. అ. పుం. ౧. ఖశీరదేశాధిపతి. ౨. ఖశీరదేశవాసి.

ఖశ్వాసము. సం. వి. అ. పుం-ఆకాశమునకు ఊపిరివంటిది- గాలి.

ఖష్పము. సం. వి. అ. పుం. ౧. కోపము. ౨. బలాత్కారము.

ఖసతిలము. సం. వి. అ. పుం. గసగసక.

ఖసము. సం. వి. అ. పుం. ౧. తీఁట, గజ్జి. ౨=ఖశము. ౩. గసగసక.

ఖసూచి. సం. విణ. (ఇ)-అడిగినప్రశ్నమును మఱపించుటకు ఆకాశమును చూపువాఁడు; సమాధానము చెప్పలేక ఆకాశమును చూచువాఁడు- ప్రతిభలేనివాఁడు. (ఉదా: వైయాకరణఖసూచి= చెడ్డవైయాకరణుఁడు, వ్యాకరణమును మఱచిపోయినవాఁడు.)

ఖస్కసము. సం. వి. అ. పుం. గసగసః. వ. గసగసలు.

ఖస్కసరసము. సం. వి. అ. పుం. అహిఫేనము, నల్లమందు.

ఖస్ఫటికము. సం. వి. అ. పుం. ౧. సూర్యకాంతమణి. ౨. చంద్రకాంతము, చలువఱాయి.

ఖా

ఖాండవప్రస్థము. సం. వి. అ. పుం. పాండవులు హస్తినాపురమునుండి వెడలినతరువాత నివసించిన చోటు.

క. నెమ్మిఁ జని ఖాండవప్రస్థమ్ము నివాసమ్ముఁ జేసి
...భార. ఆది. ౮. ౬౨.

ఖాండవము. సం. వి. అ. పుం. ౧. పులకండము, పటికబెల్లము. ౨. (మిఠాయి మున్నగు) భక్ష్యపదార్థము, తినుబండము. వ. ఇంద్రునియొక్క యొకానొకవనము. (ఇది కురుక్షేత్రమందలిది. దీనిని కృష్ణార్జునులసాహాయ్యమున అగ్ని దహించె నని భారతకథ.)

ఖాండవికుఁడు. సం. వి. అ. పుం. పిండివంటలు చేయువాఁడు, మిఠాయి మున్నగునవి చేయువాఁడు.

ఖాండికుఁడు. సం=ఖాండవికుఁడు.

ఖాచకుఁడు. సం. విణ. (అ. చికా. అ.) ఖచించువాఁడు.

ఖాచ్యము. సం=ఖచితవ్యము.

ఖాజికము. సం. వి. అ. పుం. లాజలు, పేలాలు.

ఖాట. సం. వి. ఆ. స్త్రీ. శవవాహనము, పాడె.

ఖాటము. సం. వి. అ. పుం=ఖాట.

ఖాటి. సం. వి. ఇ. స్త్రీ. ౧. శవవాహనము, పాడె. ౨. అసద్గ్రాహము, పెంకెపట్టు. ౩. కిణము, కాయ. (చే. వి.)

ఖాటిక. సం=ఖాటి.

ఖాణము=ఖాణా. వి. (సం. ఖాదనం. హిం. ఖానా.) అశ్వాదులకుఁ బెట్టెడి యులవలు లోనుగాఁ గలభక్ష్యము, దాణా.

సీ. బంగారుకోన బెక్కచక్కర నెత్తమ్మి కూఁడు
లఖాణంపుఁదురికి నడుమ. ఉ. హరిశ్చ. ౩. ౧౩౧.

క. ఏణాక్షి నపుడు వెడసిం, గాణిం గొని యలరుఁ
దూపుగమిఁ జక్కరయే, ఖాణముగాఁ గలి
గినకం, ఖాణపుదొర పింజ పింజఁ గాఁడఁగ నే
సెన్. విజ. వి. ౧. ౬౨.

ఖాణా=ఖాణము.

మ. ...లేగుజ్జుపో, న్నలు పున్నాగము లై వనిన్
జిగురుఖాణా మేటికిన్ మెచ్చుగాన్. కళా.
౨. ౧౧౪.

ఖాతకము. సం. వి. అ. న. అగడ్త.

ఖాతకుఁడు. సం. వి. అ. పుం. అధమర్ణుఁడు, అప్పుపడినవాఁడు.

ఖాతభువు. సం. వి. ఊ. స్త్రీ-త్రవ్వుటవలన నేర్పడినది-అగడ్త.

ఖాతము. సం. విణ. (అ. ఆ. అ) త్రవ్వఁబడినది. వి. అ. న. ౧. గోయి. ౨. అగడ్త. ౩. పుష్కరిణి, కోనేఱు. ౪. గుహ. ౫. త్రవ్వుట.

ఖాతి. సం. వి. ఇ. స్త్రీ. త్రవ్వుట.

ఖాతీరు. వి. లక్ష్యము.

శా. రంగారాయఁడు మామొలాజుమతుకై రా
కేటికిం జిక్కనా, బంగాళాపురగౌతమీత
టనటద్బంహిష్ఠధాత్రీశు లెల్లం గూర్మిన్
మదనుజ్ఞఁ జెంది హితలీల న్వమ్మునిష్ఠాప్తిఁ
జొ,క్కం గానండొకొ వెల్లబిడ్డ మములం
ఖాతీరుకుం దేఁడొకో. రంగా. ౨. ౮౮.

ఖాత్రము. సం. వి. అ. న. ౧. గుద్దలి. ౨. కోనే[illegible] ౩. [illegible]ము. ౪. అడవి.

ఖాదకుఁడు. సం. విణ. (అ. దికా. అ) ౧. తినువాఁడు. ౨. తినిపించువాఁడు. వి. అ. పుం. అప్పు పుచ్చుకొనువాఁడు.

ఖాదత్. సం. శతృ. తినుచున్న.

ఖాదతమోదతా. సం. వి. ఆ. స్త్రీ. తినుఁడు సంతోషింపుఁడు అని ప్రేరేఁచుట. (వాచ)

ఖాదనము. సం. వి. అ. పుం. పల్లు. న. ౧. తినుట. ౨. ఆహారము, తిండి.

ఖాదము. సం. విణ. (అ. ఆ. అ) తినునది. వి.అ. పుం. ౧. తినుట. ౨. ఆహారము, తిండి.

ఖాదయిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ) తినిపించువాఁడు.

ఖాదిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ) తినువాఁడు.

ఖాదితము. సం. విణ. (అ. ఆ. అ.) తినఁబడినది.

ఖాదిరము. సం. విణ. (అ. ఈ. అ.) ఖదిరవృక్షమునకు సంబంధించినది. వి. అ. పుం. రంగదము, కవిరి, కాఁచు.

ఖాదుకము. సం. విణ. (అ. ఆ. అ) హింసాశీలము, హాని చేయునది.

ఖాద్యము. సం. విణ. (అ. ఆ. అ) తినఁ దగినది. వి. అ. న. మిఠాయి మొదలగుతినుబండము.

ఖానకము. సం=ఖనకము.

ఖానకుఁడు. సం=ఖనకుఁడు.

ఖానము. సం. వి. అ. న. తినుట. (వాచ)

ఖాని. సం=ఖని.

ఖానికము. సం. వి. అ. పుం. న. గోడకన్నము.

ఖానిలుఁడు. సం. వి. అ. పుం. కన్నపుదొంగ.

ఖానుఁడు, ఖాను, ఖాన. వి. (హిం. ఖాన్.) ౧. తురుష్కప్రభువు.

గా. ఆమాటల్ విని ఖానుఁ డర్థకృత మానశౌర్య
దీపింపఁగా. రంగా. ౨. ౪౮.

సీ. ఉడుగనివి భ్రాంతిఁ దడగాల్లుబడ నిల్చుఖాను
లు డాఁగఁ జీకటులు చేసె. వసు. ౧. ౪౭.

సీ. అభిభూతఖానమల్కావిష్కృతాయశోధ్వాం
తసంతతి కాత్మ సంతసిల్లి. నరస. ౨. ౨౦.

౨. ఇది ఒకతెగతురుష్కులపేర్లతుదఁ జేర్పఁబడును.

క...అమీనుఖానుసింగంబునకున్. యయా. ౧.
౪౪.

క. వెరయునమీన్ఖాన సింగిణీసుల్తానా. య
యా. ౩. ౧.

గీ. మేలుసిరు లందునట్టియమీనుఖాన, యొడయఁ
డొకనాఁడు నిండుఁ జేరోలగమున. యయా.
౧. ౭.

ఖానోదకము. సం. వి. అ. పుం-త్రాగుట కుపయోగించునీరు కలది-కొబ్బరచెట్టు. (త్రి. ని)

ఖాయము. విణ. (హిం. ఖాయం) స్థిరము, శాశ్వతము. (శ. ర, వా.)

ఖారము. సం. వి. అ. పుం=ఖారి.

ఖారి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. పుట్టి, పరిమాణవిశేషము. (ప్రాఁతలెక్కలలో పుట్టి యనుటకు 'ఖ' అను గురుతుకలదు.)

ఖారింపచము. సం. విణ. (అ. ఆ. అ) పుట్టి పరిమితి గలబియ్యము మున్నగునవి వండెడునది. (పాత్రము.)

ఖారికము. సం. విణ. (అ. ఈ. అ)=ఖారీకము. వి. అ. న. మహాపారేవతము, పెద్ద ఈడీ.

ఖారీకము. సం. విణ. (అ. ఆ. అ) పుట్టెఁడువిత్తులు విత్తఁ దగినది. (పొలము)

ఖారీవాపము. సం=ఖారీకము.

ఖారీవాపుఁడు. సం. విణ. (అ. ఆ. అ) పుట్టెఁడువిత్తనములు చల్లువాఁడు.

http://telugutthesis.com

ఖార్కారము. సం. వి. అ. పుం. గాడిదయోండ్ర.

ఖార్వ. సం. వి. ఆ. స్త్రీ. త్రేతాయుగము. (విల్యమ్సు)

ఖాలత్యము. సం. వి. అ. న. ఇంద్రలుప్తరోగము, బట్టతల.

ఖాలీ(ళీ). విశే. (హిం. ఖాలీ) ఉత్తది.

గీ. అట్టిపలు కాలకించి దమ్మన్న యనియెఁ, గోట
ఖాలీయొనర్పుట కేటిసబబు. రంగా. ౨. ౧౪౯.

(వ్యవ) వాఁడు ఖాళీస్థలము కొన్నాఁడు.

ఆయుద్యోగము ఇపుడు ఖాళీగా నున్నది.

ఖామందు=ఖావందు. (శ. ర.)

ఖావందు. వి. (హిం. ఖావంద్.) ప్రభువు, నాయకుఁడు, యజమానుఁడు.

శా... మేల్గడీ, ఖాలీచేసి యథేచ్ఛ నేఁగు మని
మీ ఖావందుకుఁజ వ్రాయుమీ. రంగా. ౨. ౧౪౭.

మ. అధికారంబు నహించి వచ్చినసుబా వామీఁ
ద ఖావందవు... రంగా. ౨. ౧౭౪.

ఖాసా. విశే. (హిం. ఖాస్) సొంతమైన. (శ. ర)

ఖిందానము. సం. విశే. (అ. ఆ. అ) ఖేదపడుచున్నది.

ఖిఖి. సం. వి. ఇ. పుం. కిఖి, కొంకనక్క.

ఖిదిరుఁడు. సం. వి. అ. పుం. ౧. చంద్రుఁడు. ౨. తపస్వి. ౩. దరిద్రుఁడు. (కల్ప)

ఖిద్యమానము. సం. విశే. (అ. ఆ. అ) ఖేదపడుచున్నది.

ఖిద్రుఁడు. సం. వి. అ. పుం. దరిద్రుఁడు.

ఖిన్నము. సం. విశే. (అ. ఆ. అ) ౧. ఖేదము నొందినది, దుఃఖము నొందినది. ౨. దైన్యము నొందినది.

ఖిలము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. దున్ననిది. (నేల.) ౨. ఉత్సన్నము, చెడినది. వి. అ. న. శేషము, మిగిలినది.

శ్లో. అలం దగ్ధైః ద్రుమైర్దీనైః ఖిలానాం శివమస్తు
వః. సం. భాగ. ౬. ౪. ౧౬.

ఖిలీభవించు. సం. అ. క్రి. ఖిలమగు, చెడు.

వ... త్రివర్గనాశంబున నుభయలోకమార్గంబును
ఖిలీభవించు... కాశీ. ౫. ౨౯౭.

ఖు

ఖుంగాహము. సం. వి. అ. పుం. నల్లనిగుఱ్ఱము. (కల్ప)

ఖుడకము. సం. వి. అ. పుం. గుల్ఫము, చీలమండ.

ఖుదా. వి. (హిం. ఖుదా=స్వయంభువు, దేవుఁడు.) దేవుఁడు.

గీ... రాయలతోఁ బోరి గెలువ మనకు, వశమె
యైన ఖుదా యున్నవాఁ డటంచు. కృష్ణ. ౩.
౨౬. రంగా. ౨. ౨౫౨.

ఖుద్దున. క్రి. విశే. (హిం. ఖుద్) సొంతముగా. (శ. ర.)

ఖురణసుఁడు. సం. విశే. (-స్-అ. ఆ. అ) బుఱ్ఱముక్కువాఁడు.

ఖురప్రము. సం. వి. అ. పుం=క్షురప్రము.

ఖురము. సం. వి. అ. పుం. ౧. గొరిజ. ౨. నఖ మనెడు గంధద్రవ్యము. ౩. మంగలకత్తి. ౪. మంచపుకోడు.

ఖురళి. సం. వి. ఈ. స్త్రీ. సాము.

ఖురాకము. సం. వి. అ. పుం. పశువు, జంతువు.

ఖురాలకము. సం. వి. అ. పుం. ఇనుపబాణము, గొరక.

ఖురాలికము. సం. వి. అ. పుం. ౧. మంగలపొది. ౨. ఇనుపబాణము. ౩. తలాఁపి.

ర్దనము. సం. వి. అ. న. కుర్దనము, క్రీడ, ఆట.

లాసా. హిం. వి. సౌఖ్యము, నెమ్మది. (శ. ర.)

ల్లకము. సం. విణ. (అ. ల్లికా. అ) ఖుల్లము.

ల్లమము. సం. వి. అ. పుం. ఘంటాపథము, బాట.

ల్లము. సం. విణ. (అ. ఆ. అ) ౧. అల్పము, క్షుద్రము. ౨. దరిద్రము. ౩. నిష్ఠురము. ౪. దుష్టము. ౫. కనిష్ఠము, చిన్నది. (ఉదా: ఖుల్లపితామహుఁడు. కల్ప)

ల్లసు. వి. (హిం. ఖులాస్) వివరము. (శ. ర.)

ఖుసి. వి. (హిం. ఖుషీ) సంతోషము.

మ. ఖుసి మీఱఁగ సురధాణనిండుఁగొలువై కూర్చున్నచో ...హర. ౧. ౨౨.

ఖూ

ఖూబు. అవ్య. (హిం. ఖూబ్) సెబాసు, బళీ.

మ. అపురా వాతెఱతేట ఖూబు పిఱుఁదొయ్యారంబు మజ్ఝారె చన్గవతస్కుల్ ...ప్రబంధ. ౪౭౩.

ఖే

ఖేగమనము. సం. విణ. (అ. ఆ. అ) ఆకాశమునఁ బోవునది. వి. అ. న. ఆకాశగమనము. పుం. కాలకంఠపక్షి.

ఖేచరము. సం=ఖచరము.

ఖేచరి. సం=ఖచరి.

ఖేచరుఁడు. సం=ఖచరుఁడు.

ఖేటము. సం. విణ. (అ. ఆ. అ) ౧. అధమము, గర్హ్యము. ౨. వృద్ధిజీవి, వడ్డిచేత బ్రతుకునది. వి. అ. పుం. ౧. పంటకాఁపు లుండెడుపల్లె. ౨. కఫము. ౩. గ్రహము. (రవ్యాది) ౪. సునందకము, బలరాముగద. పుం. న. ౧. ఆఖేటము, వేట. ౨. చర్మము. న. ౧. గడ్డి. ౨. డాలు.

ఖేటాయించు=కేటాయించు. స. క్రి. (హిం. ఖేటా) వేఱుపఱుచు. (శ. ర.)

ఖేటి. సం. విణ. (న్. నీ. న్) ౧. పౌరుఁడు, పట్టణవాసి. ౨. కాముకుఁడు.

ఖేటించు. స. క్రి. (హిం. ఖేటా) విడిచిపెట్టు.

మ...మీ రాకోట ఖేటింపుఁడ, న్నృథము ల్దప్పినవల్కుల్ వల్కఁ దగునే పాశ్చాత్యులో శేశ్వరా. రంగా. ౨. ౧౭౪.

ఖేటితానుఁడు. సం. వి. అ. పుం. వైతాళికుఁడు, స్తోత్రపాఠములతో మేలుకొలుపువాఁడు.

ఖేదకుఁడు. సం. విణ. (అ. దికా. అ) ౧. ఖేదపడువాఁడు. ౨. ఖేదపెట్టువాఁడు.

ఖేదనము. సం. వి. అ. న. ౧. దైన్యము, విన్నఁదనము. ౨. బడలిక. ౩. బాధ. ౪. దారిద్ర్యము.

ఖేదనీయము. సం=ఖేదయితవ్యము.

ఖేదము. సం. వి. అ. పుం. ౧. దైన్యము, విన్నఁదనము. ౨. బడలిక, అలయిక. ౩. బాధ, పీడ. ౪. దారిద్ర్యము, లేమిడి. ౫. రోగము.

ఖేదయత్. సం. శత్రు. ఖేదపెట్టుచున్న.

ఖేదయిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ) ఖేదపెట్టువాఁడు.

ఖేదయితవ్యము. సం. విణ. (అ. ఆ. అ) ఖేదపెట్టఁదగినది.

ఖేదించు. సం. అ. క్రి. ఖేదపడు.

వ...అంగదుండు విన్నఁదనంబు పొంద హనుమంతుండు ఖేదింప లక్ష్మణుండు వగలం బొగుల ... భా. రా. యు. ౨౩౭౪.

ఖేదితము. సం. విణ. (అ. ఆ. అ) ౧. బాధితము, నొప్పింపఁబడినది. ౨. కలఁతపెట్టఁబడినది. ౩. ఖేదముగలది.

http://telugudthesis.com

ఖేద్యము. సం=ఖేదయితవ్యము.

ఖేయము. సం. విణ. (అ.ఆ.అ) ఖననీయము, త్రవ్వఁదగినది. వి. అ. న. పరిఖ, అగడ్త. పుం. నీళ్లు పాఱుటకు వీలుగాఁ గట్టినఆనకట్ట.

శ్లో. సేతుశ్చ ద్వివిధో జ్ఞేయః ఖేయో బద్ధ్యస్తథైవ చ,
తోయప్రవర్తనాత్ఖేయో బద్ధ్యస్స్యాత్తన్నివర్తనాత్. (అని నారదుఁడు. సం. విజ్ఞా. వ్యవ. వ్యాఖ్య-శ. ర.)

ఖేల. సం. వి. ఆ. స్త్రీ. క్రీడ, ఆట.

ఖేలనము. సం. వి. అ. న. ౧. కదలుట, అల్లల్లాడుట. ౨. క్రీడ, ఆట. ౩. క్రీడాసాధనము. (చదరంగము మున్నగువానియందలికాయ, నెత్తపలక, మొ.)

ఖేలని. సం. వి. ఈ. స్త్రీ. శారిఫలము, నెత్తపలక.

ఖేలము. సం. విణ. (అ. ఆ. అ) ౧. క్రీడించునది, ఆడునది; విలాసయుక్తము. ౨. చలించునది, అల్లలాడునది. వి. అ. పుం. వేణువు, వెదురు. (కే. ని.)

ఖేలి. సం. విణ. (ఇ) ఆకాశమునఁ బోవునది. వి. ఇ. స్త్రీ. క్రీడ, ఆట. పుం. ౧. బాణము. ౨. జంతువు. ౩. పక్షి. ౪. సూర్యుఁడు. ౫. గీతము. (విల్యమ్సు)

ఖేల్గాహము. సం. వి. అ. పుం. తెల్లనితోఁకయు జూలును గలకపిలవర్ణపుగుఱ్ఱము. (వై. ని.)

ఖేసరము. సం. వి. అ. పుం- ఎగురుదానివలె త్వరగాఁ బోవునది-కంచరగాడిద.

ఖై

ఖై(కై)ది(దీ). వి. (హిం. ఖైదీ) చెఱలో నుంచఁబడినవాఁడు. (శ. ర, వా.)

ఖై(కై)దు. వి. (హిం. ఖైద్.) చెఱ, కారాగృహము. (శ. ర, వా.)

ఖైలికము. సం. విణ. (అ. ఈ. అ)-ఖిలముఁదలిది-అనుబంధమున నున్నది.

ఖో

ఖోంగాహము. సం. వి. అ. పుం. తెలుపును గోదుమరంగును గలగుఱ్ఱము. (వై. ని.)

ఖోటి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. నేర్పుకత్తె, జాణ; మాయలాఁడి.

ఖోడుఁడు. సం. విణ. (అ. ఆ. అ) కుంటివాఁడు. వి. అ. పుం. శని. (వై. ని)

ఖోరము. సం=ఖోలము. (కల్ప)

ఖోలకము. సం. వి. అ. పుం. ౧. శిరస్త్రాణము. ౨. పుట్ట. ౩. పూగకోశము, పోఁకగుల్ల. ౪. పాకము. (కల్ప)

ఖోలము. సం. విణ. (అ.ఆ. అ) కుంటిది. (కల్ప)

ఖోలి. సం. వి. ఇ. స్త్రీ. తూణము, అమ్ములపొది.

ఖోల్ముకము. సం. వి. అ. పుం-ఆకాశమున కొఱవివలె ఎఱ్ఱగా నుండునది-అంగారకగ్రహము.

ఖ్యా(క్యా)త. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) చెప్పువాఁడు.

ఖ్యాతగర్హణుఁడు. సం. విణ. (అ. ఆ. అ) అపకీర్తుఁడు, ప్రసిద్ధమైననింద గలవాఁడు. (వై. ని, అమరము.)

ఖ్యా(క్యా)తము. సం. విణ. (అ. ఆ. అ) ౧. చెప్పఁబడినది. ౨. ప్రసిద్ధము, వాసికెక్కినది. ౩. ఘోషితము, చాటఁబడినది. వి. అ. న. ౧. ప్రకటనము, చాటుట. ౨. చెప్పుట.

ఖ్యా(క్యా)తవ్యము. సం. విణ. (అ.ఆ.అ) చెప్పఁదగినది.

ఖ్యా(క్యా)తి. సం. వి. ఇ. స్త్రీ. ౧. ప్రసిద్ధి, వాసి. ౨. చెప్పుట. ౩. ప్రశంస, పొగడ్త. ౪. (వేదాంత) జ్ఞానము.

ఖ్యా(క్యా)నము. సం. వి. అ. న. చెప్పుట.

ఖ్యా(క్యా)నీయము. సం=ఖ్యాతవ్యము.

ఖ్యాపకము. సం. విణ. (అ. పిశా. అ) ౧. తెలుపునది, చెప్పునది. ౨. ప్రకాశకము, బయలుపఱచునది.

ఖ్యాపనము. సం. వి. అ. న. ౧. ప్రకటించుట, తెలుపుట, బయలుపుచ్చుట. ౨. ప్రసిద్ధముచేయుట, ప్రసిద్ధిపఱచుట.

ఖ్యే(క్యే)యము. సం=ఖ్యాతవ్యము.

గ

గ. ఊభ. ఒకానొకయక్షరము.

గ. సం. వి. అ. పుం. ౧. గంధర్వుఁడు. ౨. విఘ్నేశ్వరుఁడు. న. గానము. ఆ. స్త్రీ. గాథ-నానార్థరత్నమాల-(దీనికి తెలుఁగున వ్యస్తప్రయోగము లేదు.)

గఁగ. విణ. పెద్ద. (చూ. గంగడోలు.)
జ: గఁగడోలు, గంగరావి, గంగరేను.

గంగ. సం. వి. ఆ. స్త్రీ. ౧. భాగీరథి, హిమవత్పర్వతమునుండి ప్రవహించుచున్నయొకానొకనది; నది, ఏఱు.
గీ. మిన్నయాగొతమీగంగ వన్నెకెక్కు..రసిక. ౬. ౧౭౩.
౩. ఉదకము, నీరు.
ఉదా: ఈబావిగంగ మంచిది. నేను వానియింట ఇంత గంగయైనను త్రాగలేదు. (బ్రా-ఈయర్థము తెనుఁగుననే కలదు.)

గంగక. సం. వి. ఆ. స్త్రీ=గంగ.

గంగడోలు. వి. (√గంగ. క. గంగదొవల్) ౧. గళముక్రిందితోలు, గళకంబళము, ఆవులకును ఎద్దులకును మెడక్రింద వ్రేలాడెడిపెద్దతోలు.
వ. వెడఁదవీపులును దోరంపుగంగడోళ్లును వ్రాలుమృషభంబులదర్పవికారంబులవలనను... హరి. పూ. ౫. ౧౪౨.
సీ. శరధులు నాలుగు గొరిజపట్టులు గాఁగ నైలింపనది గంగడోలు గాఁగ. సరస. ౧. ౫౭.
౨. పెద్దడోలు.
సీ. సాస్నయుఁ బెద్దడోల్పను గంగడోలన... ఆం. భా. ౩. ౪౭.

గంగనమ్మ. మి. వి. ఒకానొకగ్రామదేవత.
గీ. గొప్పచింబోతుకదుపులఁ గూర్చి నీకు, గావు వెట్టింతుఁ జమ్మి యోగంగనమ్మ. నీలా. ౧. ౧౧౩.

గంగనురుఁగులు. మి.వి. బ-గంగలోని నురుఁగులవలె నుండునవి-భక్ష్యవిశేషము.
ద్వి. పరుగులప్పడములు వడియముల్ గంగ, నురుఁగులు... ప్రభులిం. ౪. ౧౫౦పా. ౧౯పం.

గఁగమయిల. వి. నలుపు. విణ. నల్లనిది. (బ్రా.)
గంగమయిలావు=నలుపును పసుపును గలసినవర్ణము గలయావు. (శ. ర.)

గంగమ్మ. మి. వి. (గంగ + అమ్మ) ౧. గంగనమ్మ. (శ. ర.) ౨. గంగాదేవి.
గీ. విమలడిండీరఖండశండములతోడ, మురువు దీపియు నామోదమును జవంబు, వడువు నొప్పంగ గంగమ్మ నడువవమ్మ. భీమ. ౪. ౧౭౫.

గంగరావి. వి. (√గంగ) బ్రహ్మదారువృక్షము.
రగడ. రమణ నెసఁగెడుగంగరావులను రావులను ...భాను. ౨. ౬౮.
సీ...గంగరావి యంచనఁగను బ్రహ్మదారు...ఆం. భా. ౨. ౪౨. (దీనిపూవులు పెద్దవిగను పసుపుపచ్చగను ఉండును. బ్రా.)

గంగరేను, గంగరేఁగు. వి. (బ. గంగరేఁగులు-√గంగ) పెద్దకాయలు గలయొకజాతిరేఁగుచెట్టు. (దీని పూవులు పెద్దవిగను పసుపుపచ్చగను ఉండును. బ్రా.)

సీ... జాజపండులు గంగరేనుపండ్లు. కాశీ. ౩. ౯.

గీ... కర్కంధువు దనర్చు గంగరేఁ గ,నంగ... ఆం. భా. ౨. ౪౫.

గంగసిందూరము. మి. వి. బొట్టు పెట్టుకొనుటకు ఉపయోగించునొకజాతిసిందూరము. (వా)

గంగాక. సం. వి. అ. స్త్రీ=గంగ.

గంగాజలములు. సం. వి. అ. న. బ. ధాన్యవిశేషము.

సీ. అర్థిఁ బ్రయాగంబు లార్జింప నార్జింపఁగా నోప మెట్లు గంగాజలంబు,లు ... కవిజ. ౧. ౧౩.

గంగాద్వారము. సం. వి. అ. న.-గంగ భూమి కవతరించిన ప్రదేశము-హరిద్వారము, మాయాపురి.

గంగాధరుఁడు. సం. వి. అ. పుం. ౧. మిన్నువాఁక తాలుపు, శివుఁడు. ౨. సముద్రుఁడు. (త్రి. ని.)

గంగాపుత్రుఁడు. సం. వి. అ. పుం. ౧. భీష్ముఁడు. ౨. కుమారస్వామి. ౩. గంగాతీరమున యాత్రికులచే స్నానాదిక్రియలు చేయించుబ్రాహ్మణుఁడు. ౪. ఒకానొకసంకీర్ణజాతివాఁడు.

గంగాళము. వి. (క. గంగాళ. త. కంగాళం.) ౧. మూతివెడలుపు గలపెద్దపాత్రము.

సీ... తతముఖభాండాఖ్య తనరు బాన,పవ్వ గంగాళము... ఆం. భా. ౨. ౨౪౮.

ఉ. వేళ మెకోడికూఁత యగువేళలఁ జల్దిభుజించి బండ్లు గం,గాళము కూడునీరు చవుకారముఁ దేవిడియుంపుఁజొక్కులో,మైలలమోపు వీపున నమర్చిన రేవుగుఱ్ఱాని నెక్కి వ,య్యాళిగఁ బోవు వాఁడు... శుక. ౩. ౧౦౩.

౨. భోజనపాత్రము.

గీ. మగనిఁ గూర్కకు మనుచు నమ్మాయలాఁడి, వెడఁదగంగాళమునఁ గూడు గుడిచి లేచి. వేం. పంచ. ౪. ౪౫౮.

గంగి. వి. సాధువైనయావు.

ద్వి. మంచిగంగుఱపాలు మఱుఁగంగఁ గాఁచి. బస. పు. ౩. ౪౧౩ పం.

విణ. సాధువైనది; పూజ్యము.

ఉత్సాహ... గంగిగోవువంటిసాదుబాఁపనిన్ నినున్, జనుని పలుచ యనఁగ... శశా. ౭. ౩౦.

శా. అన్నా చెల్లెలనయ్యెదన్ విడువు నీకన్నంబు వెట్టింతు నా,హృన్నాధున్ ద్విజా గంగి కుత్తి నకటా హింసింప నేలయ్యా... భాగ. ౭. ౨౪౮.

జ: గంగిరెద్దు, గంగెద్దు, గంగెద్దులాట.

గంగిక. సం. వి. అ. స్త్రీ=గంగ.

గంగిరెద్దు. వి. (గంగి+ఎద్దు)=గంగెద్దు.

సీ. గంగిరెద్దుకు లేవె ఘనతూర్యరావముల్ కలిమి గల్గిన వారకామినులకు. రామలిం. ౧౦.

గంగెద్దు=గంగిరెద్దు. వి. (గంగి + ఎద్దు) దాసరులు శృంగారించి యాడించునట్టియెద్దు, దేవవృషభము.

గీ. వెలయు గంగెద్దు నా దేవవృషభసంజ్ఞ. ఆం. భా. ౨. ౨౬౧.

గంగెద్దులాట. వి. (√ గంగెద్దు) గంగెద్దువేషము వేసికొని యాడెడియాట, బాలక్రీడావిశేషము.

సీ. బండ్లికలును జొప్పబెండ్లమంచంబులు గంగెద్దులాటలు ... గీ. అకట యగచాట్లప్రాఁతవై యాడుకొనుచు. హంస. ౩. ౧౪౮.

గంగోలము. సం. వి. అ. పుం. గోమేదకమణి.

గంజె. వి. కృషికి యోగ్యమైనభూమి. (శ. ర.)

గంజ. సం. వి. ఆ. స్త్రీ. ౧. గుడిసె. ౨. కల్లుదుకాణము, కల్లుపాక. ౩. మద్యభాండము, కల్లుకుండ. ౪. గని. ౫. గంజాయి.

క. శీలముఁ బట్టియు గంజా, హాల లుపాంశున భుజించునధముల బైటం,జాలఁడు వైవన్... ఆము. ౪. ౪౭.

గంజేనగాలు. వి. బాలక్రీడావిశేషము.
సీ. గంజనగా లన ఖంజపాదక్రీడగాఁ జెలంగు ...ఆం. భా. ౨. ౩౦౭.

గంజనము. సం. విణ. (అ. ఆ. అ) తిరస్కరించునది.

గంజము. సం. వి. అ. పుం. ౧. గని. ౨. భాండాగారము, బొక్కసము. ౩. గోష్ఠము, పసులసాల. ౪. హట్టము, అంగడి. ౫. తిరస్కారము.

గంజా=గంజాయి. వి. (త. కంజా. హిం. ఘంజా.)
సీ. సారాయికొకెర గంజాపొడుద్దెమ్మంచు నంగండు ల్వడిఁ గొల్లలాడి రనుచు. కువల. ౧. ౪౧.

గంజాయి=గంజా. వి. ౧. కైపు పుట్టించునట్టి ఒకానొక మొక్క. ఆం. భా. ౨. ౭౩.
౨. గంజాయిచెట్టుఆకు. ఆం. భా. ౨. ౪౧.
౩. కైపు గలుగుటకై గంజాయిపత్రితో చేయు పదార్థము, బంగు.
ద్వి. గంజాయి దినె నేమి కలు ద్రావె నేమి. ద్వి. పారిజ. ౨. ౧౮౮ పా. ౧౪౫౧ పం.
సీ. బంగు గంజాయి నాఁ బరఁగుఁ గలంజాఖ్య ...ఆం. భా. ౨. ౩౦౪.

గంజి. వి. (సం. కాంజికమ్. త. కంజి. క. తు. గంజి.) అన్నము వార్చినరసము.
సీ. తలఁ బడ్డగుదియదెబ్బలఁ బాఁతమసి యిడియంబలిగం జెండ్ల నడుగువారు. ఆము. ౬. ౭౫. ఆం. భా. ౨. ౨౫౦.
జ: గంజిగుల్ల, గంజితొరక.

గంజిక. సం. వి. ఆ. స్త్రీ=గంజ.

గంజిగుల్ల. వి. (గంజి+గుల్ల) నీటిబుగ్గవలె లేచెడి బొబ్బ. (శ. ర, బ్రౌ.)

గంజితొరక. వి. (√ గంజి) గంజిమీఁదిమీఁగడ. (శ. ర.)

గంజో. వి. కూరలు మున్నగునవి అమ్మువీథి, బజారు. (చి. ని, శ. ర.)

గంట¹. వి. (సం. ఘంటా. క. గంటె.) ౧. ఘంట, వాద్యవిశేషము.
గీ. గజముపై గంట వేయించి కలయ వీటఁ, జాటఁగాఁ బంచె నతఁడు...రామా. ౭. ౨౫.
(నందివర్ణనము.) సీ. కనకాచలేంద్రంబు గళమునఁ గట్టినకమనీయ మగుపైఁడిగంట గాఁగ. కు. సం. ౭. ౨౨.
౨. కింకిణి, అలంకారముగా ధరించుచిఱుగంట.
సీ. గంటలమొలనూలు కడిఁదియొడ్డాణంబు నుంగరంబులు వెట్టె నువిద యోర్తు. యయా. ౪. ౭౯.
౩. రెఁడునరగడియలకాలము.
(వ్యవ) రేయింబవలును ఇరువదినాలుగుగంటలు.
౪. ఒకగడియ. (చూ. గడియారము.) ఆం. భా. ౩. ౫౩.
జ: గంటలమ్మ, గంటవేఁట.

గంట². వి. (క. గంటికె) గడ్డిదుబ్బు, తృణస్తంబము.
గీ. గంట యనఁ బైరుదుబ్బును ఘుటిక యొప్పు. ఆం. భా. ౩. ౫౩. (ప్రాఁతిప్రతిపా.)
ఉ. కాలునిదున్న నంది నయి గంటయు దున్నక మంటినా మహా, కాలునినంది దున్న నయి కర్దమమగ్నత లేక మంటినా, హాలికు లెన్నఁడుం దగనియాఘులచేలును జొడుమళ్లునుం, గాలిచేల సాగి రిలఁ గల్గుపసిం గొని పేస మున్నగన్. ఆము. ౪. ౧౨౪.
గీ. జెల్లుగంటల నాఁబోటు లుల్లసిల్లె. ఆము. ౪. ౧౫౬.
వ...ఏ మాతనిపితృపితామహులము మాపట్టినయపురుగంటవే కెల్లం గాలుండు మూషకవ్యాజంబునఁ దరతరంబ కొఱికిన నొక్కవేర తక్క యున్నది. భార. ఆది. ౨. ౧౪౩.
శ్లో. వీరణస్తంబకే లగ్నాః సర్వతః పరిభక్షితే. మూషకేన నిగూఢేన గర్తేస్మిన్నిత్యవాసినా. సం. భార. ఆది. ౧౩. ౧౭.

గంటకట్టు=గంట యేర్పడినది యగు,దుబ్బుకట్టు. (శ. ర.)

గంటకత్తు=సస్యనాశము.

సీ. గంటకత్తు తునంగఁ గనుపట్టు నాశంబు ... ఆం. భా. ౨. ౨౩౭.

గంటము. వి. (త. గంటం.) ఉక్కు మున్నగువాని తోఁ జేయఁబడి తాటాకులమీఁద వ్రాయుట కుపయోగించుసాధనము.

గీ. పసిఁడిగంటాన...భీమ. ౧. ౮౦.

చ. గడియకు నూఱుపద్దెములు గంటము లేక రచింతు ... నే, నడిదమువాఁడ నూరనసమాఖ్యుఁడ నా కొకరుండు సాటియే. (చాటువు) ఆం. భా. ౨. ౧౮౯.

గంటలమ్మ. వి. (గంట¹లు+అమ్మ) ఒకానొకగ్రామదేవత. (శ. ర.)

గంటవేఁట. వి. (గంట¹+వేఁట) రాత్రి యాడెడిఒకవిధ మగువేఁట, మృగయావిశేషము. (ఇందు దీపములను చిఱుగంటలను ఉపయోగింతురు. శ్రా.)

గీ. ముంగివేఁ టేదువేఁట సివంగివేఁట, యిఱ్ఱివేఁటయు గఁటవేఁ టెద్దువేఁట, మొదలుగాఁ గలవేఁటలయంద నెఱింగి, తిన్నఁ డొక్కొక్కతూకు పత్తింపఁ దొడఁగె. కాళ. ౩. ౪౭.

గీ. గంటవేఁటలఁ దిరుగాడుకఱకుటెఱుకు, మూఁక...వేం. పంచ. ౪. ౨౪౦.

గంటవేఁటరి=గంటవేఁట యాడువాఁడు.

ద్వి. కడవిల్తుఁ డనుగంటవేఁటరి గూఁటు, నిశితవిశిఖపాళి నిముఁ దస్త్రమించె. అ. మ. క. ౨. ౮౭ పా. ౫ పం.

గంటి. వి. (√గంటు) ౧. గాయము, క్షతము.

సీ... విను మొక్కనాఁ డత్తపస్వి శ్రీల్లాటి దర్భ. ఆ. గంటిఁ గూరయుసయు గాఱిన నర్తించె, నతఁడు తపముసిద్ధి కాత్మఁ బొంగె. భార. శల్య. ౨. ౧౬౦.

శ్లో. క్షతేః కిల కరే రాజంస్తస్యశాకరసో ద్రవత్. సం. భార. శల్య. ౩౯. ౩౮.

ఉ. వంటికొలందిఁ జక్కెరలపానక మూరెడు కావిమోవిఁ బెన్గంటి యొనర్చి గుబ్బలెవ గట్టిగఁ జేర్చి కవుంగిలించి...రసిక. ౪. ౧౫.

౨. రంధ్రము, కన్నము.

సీ. క్రౌంచాచలముపోలుగంటిఁ దూఱినరాజహంసము ల్వాడి హాహాహాళులు సేయ. విజ. వి. ౩. ౨౫.

క. తొడిఁదొడిఁ గ్రోవులప్రవ్వల, విడిచి దివియలార్చి గంటివెలుఁ గాలోనన్, బడకుండఁ జెలులు మాటఁగ, నొడయని క్రియ నుల్కు లేక యొకరుఁడు సొచ్చెన్. ద్వా. ౧౦. ౧౨౨.

గంటిసేయు=క్షతముచేయు, గాయము గలదిగాఁ జేయు.

సీ. కోవెల లిగురాకుఁ గొఱికిన నాఘనియధరంబు గంటిసేయంగ నెంచు. దశా. ౩. ౧౭.

గంటిపఱుచు. స. క్రి. (√గంటిపడు) గంటిపడఁ జేయు.

(రంధ్రముపడఁ జేయు)

సీ. ఈసంకుమదగంధి యీవాడిమవనంబుఁ గావాడుఁ జిలుకలు గ్రమ్మకుండ ... గీ. ఫలసమూత్కరములు గంటిపఱుచు ననుచు. చంద్రా. ౪ ౯౩.

గంటివ(ప)డు. అ. క్రి. (గంటి+పడు)

(గాయముపడు)

లయగ్రాహి. వెంటఁ బడి పట్టుకొని గొంటుకవమేర్పడఁగ, గంటిపడఁ దాఁచుచు మగంటిమి దలిర్పన్. భా. రా. యు. ౧౪౩౦.

వ. ఒండొరువుల మఱుపెట్టి చూచు నెలగోలుమూఁకల నితరేతర ధైర్యంబులు గంటిపడ ...పా

౮. ౨. ౫౨. (క్షీణమగు అని భావము) అని. ౩. ౧౬.

గంటివెట్టు. స. క్రి. (గంటి + పెట్టు) గంటిపడఁ జేయు.

(బొట్టిపెట్టు)

క. సేఁటి కిది గంటివెట్టఁగ, నేటికి నీబోయ వింట
నిడ్డనరము లీ, పూఁటఁ గడపఁ జాలవె యొక,
నాఁటం బ్రాణంబు సనునె నవసినమాత్రన్.
కేయూర. ౩. ౧౪౩.

గంటీలు=గంట్లు. (క. గంట) వి. బ. కర్ణవేష్టనవిశేషము, ఒకవిధ మగుచెవిప్రోఁగులు.

సీ...ప్రోఁ గన గర్ణ వేష్టనసంజ్ఞయై వెలయుఁ దద్వి,
శేషాభిధానమై చెలఁగు గంటీ లొంట్లుపోఁ
గులు చౌకట్లు నాఁగ...ఆం. భా. ౨.౧౪౯.

గీ. గిలుకుమట్టెలు గంటీలు జెలుఁగుఱవిక, సన్న
మావేయికన్నులచలువచీర, పసిమిఁ జెల్కొడు
ముంజేతిపచ్చ లమర, దుడ్డెకత్తనమునఁ దిరుగా
డు రెడ్డిసాని. హంస. ౪. ౧౩౯. నవనాథ. ౧.
౫౮ పా. ౧౬ పం.

గంటు. స. క్రి. గాయపఱచు, గాయము గలవానిని గాఁ జేయు.

ఉ. వేఁడుఱుగొన్నమానవుని వేమఱు గంటియు
బిట్టు కాల్చియున్, మోఁదియు నీటఁ ద్రొక్కి
యును ముక్కుని తీర్పఁ గడంగువెజ్జువట్లు
... నృసిం. ౫. ౧౨.

వి. (సం. గ్రంథి. క. గంటు) ౧. గంటి, గాయము, క్షతము.

సీ. చికిలిచందురకావిచిగురాకుమను మోవి నంటిన
మొనపంటిగంటుఁ జూచి. శుక. ౧. ౨౨౬.

౨. ముడి, గ్రంథి.

(క) హృదయగ్రంథి.

ఉ. దగదగ మంచుఁ గ్రొమ్మెఱుఁగుదండమునై పడి
గంటు లాఱుచుం, బగుల [illegible]
మానిని విద్య యనంగఁ బుట్టి ... ప్రబోధ.
౫. ౧౦౯.

సీ. బంధత్రయంబునఁ బవనంబు మధ్యమనాళిమా
ర్గమునకు నూలుకొలిపి, గంటు లాఱుఁ బగు
ల్పఁగడు హెమ్మవహ్నిచే మీఁదికుండలిక
న్య మేలుకొలిపి. వరాహ. ౧౦. ౫౪.

(చ)-వెండ్రుకల-ముడి.

ఆ. బలియుఁ డపుడు వెండ్రుకలు పాచి ముడిచి
గం, టెసఁగఁ దాల్చి వీరరసికవృత్తి, నుద్ధతుం
డు మల్లయుద్ధప్రసాధనం, బమర నిలిచె వే
డ్క నమితబలుఁడు. భార. సభా. ౧. ౨౦౦.

గీ. తోయజానన మతియోర్తు ధూప మొసఁగి, గో
వజవ్వాది పంకించి కురులు దువ్వి, గంటు గా
వైచి...పార్వ. ౫. ౧౨౯.

(ట) సంచియొక్క-ముడి.

మ... పెలుచం గంటు పుటుక్కునం దునిసి వే
పృథ్వింబడెం జాలె... ఆము. ౪. ౩.

౩. గనుపు, పర్వము.

సీ...కన్ను కనుపు గంటు గను పంచనఁగఁ బర్వ,
మమరు...ఆం. భా. ౨. ౮౪.

జ: గంటి, గంటిపఱుచు, గంటివడు, గంటివెట్టు, గంటువెట్టు, గంట్లకచోరము, గంట్లకానుగు.

గంటుబారంగి. వి. (క. గంటుబారంగి.) బారంగి, భార్గి, ఓషధివిశేషము ?.

గీ ... బారంగి గంటుబారంగియుఁ జెలుతేఁ క
నఁగ భార్గి వెలయును...ఆం. భా. ౨. ౫౪.

గంటువెట్టు. స. క్రి. (గంటు + పెట్టు) ముడివడఁ జేయు, ముడుచుకొను.

వ. ఏనిట్టిదాని వినం జాల ననుచు కొంగంబు గం
టువెట్టుకొని దిగ్గన లేచి పోయె. భార. ఉద్యో.
౩. ౮౩.

శా. దన్నె వానిపరాభవంబునకు నుత్సాహంబు
[illegible] కన్నన్ సాములు గంటువెట్టు

కొని రోషాయత్తుఁడై యత్తఱిక్. నిర్వ. 3. ౧౦౬.

గంటె¹. వి. గరిఁటె.

గీ...గంటె గరిఁటె నా మనుసు గంటి ... ఆం. భా. ౨. ౨౮3.

ఆ. గంగిగోవుపాలు గంటెఁ డైనను జాలు. వేమ. ౧. ౧౦౫.

గంటె². వి. సజ్జపైరు, సస్యవిశేషము. కి.

వ...గంటెకొఱ్ఱలుచును...భీమ. 3. ౭౬.

బ. సజ్జలు, ధాన్యవిశేషము.

గంటెకామ. వి. ఒకానొకచెట్టు. (శ.ర.)

గంట్లకచోరము. వి. (√ గంటు.) షడ్గ్రంథికకి. (శ. ర.)

గంట్లకానుగు. వి. (√ గంటు.) షడ్గ్రంథము, ఒకజాతికానుగు కి. (శ. ర, చి. ని.)

గంట్లము. వి. గర్భిణులకు పెట్టునూడిద ?

సీ. పూలతేనెలయందుఁ జాలాలిగోర్వంకపిండు గంట్లంబులు వెట్టి పెట్టి. యయా. ౮. ౨౫. (శ.ర. పా-గెంట్లంబులు.ముద్రి.ఇంకను విచార్యము.)

గంట్లు. వి. బ=గంటీలు. (చూ. అనంతునిగంట్లు.)

గండ¹. వి. (సం. గండః. క. గండ=౧. శూరుఁడు. ౨. మగఁడు. త. కండన్=౧. శూరుఁడు. ౨. మగఁడు) శూరుఁడు, వీరుఁడు; మగఁడు.

ఉభయరగండ (గండఁడు)=గజపతులకు అశ్వపతులకు మగఁడు.

సీ. విమతకీర్తిప్రతాపములు నీచే నముకట్టువే యుభయరగండబిరుద. నరస. ౫. ౨౦.

చ. ఉభయరగండ తావకరణోగ్రజయానకము ల్గుభుల్గుభు,ల్గుభు లని మ్రోయఁగా భవదకుంఠితవీరభటు ల్ప్రభుల్ప్రభు,ల్ప్రభులని శత్రుభూపతులపైఁ జోరఁబాఱ నెడ న్విభుల్విభు, ల్విభు లని సంభ్రమింపుదురు వేడ్క నఖర్వ సువర్వభామినుల్. నరస. ౨. ౬౯.

మూరురాయరగండ (గండఁడు)=గజపతులకు అశ్వపతులకు నరపతులకు మగఁడు.

గీ. మూరురాయరగండపెండారమణిమ, రిచిరించోళిఁ గలయు నావృతము లగుచు, నంకపాళి నటద్దుకూలాంచలములు, చిత్రమాంజిష్ఠవిభ్రమశ్రీ వహింప. మనుచ. ౧. ౧౨.

గండరగండ(గండఁడు)=శూరులకెల్ల శూరుఁడు.

గీ...మేనగట్టురాకన్నియయును, గలుగుజగముల గండరగండవేల్పు. అచ్చ. రా. యు. ౭౯. నరస. ౭. ౨౦.

జ: గండకత్తెర, గండగొడ్డలి,గండగొడ్డలితాల్పు, గండపెండరము ,గండపెండారము, గండపెండెము, గండపెండెరము.

గండ². వి. ప్రొక్కుబడి. (చూ. గండదల, గండదీపము.)

జ: గండదల, గండదీపము.

గండఁడు=గండ1.

(శూరుఁడు, వీరుఁడు; మగఁడు)

క. గండఁడు శంభుద్రోహర, గండఁడు మహిఁ న న్యదైవగండరులకుఁ దా,మిండఁ డగువీరభద్రుఁడు, దండెత్తె...వీర. ౫. ౬౯. (ద్రోహరగండఁడు=ద్రోహులకు మగఁడు-రెండర్థములకు నిదే యుదాహరణము.)

గండకత్తెర. వి. (గండ¹ + కత్తెర.) పెడను కత్తిరించుకొనెడి యొకవిధ మైనకత్తెర; వాఁడియైన కత్తెర.

క. ఈ మెఱుఁగుగండకత్తెర,చే మిడిదల యిచ్చు సాహసికుఁడు శిరం బ,ట్లే మగుడఁగ నదుకు కొనం,గా మని చంపుఁ దనుఁ జంపఁ గడఁ [illegible]. కా. ౬. ౮3.

ద్వి. దండి పెద్దలమనోధైర్యంపులతకు, గండకత్తెర దీనికలికివాఞ్ఛ్ప్రు. విష్ణుమాయావిలాసము. ౪. (శ.ర.)

గండకము. సం. వి. అ. పుం. ౧. ఒకవిధమైనశిశుభూషణము, పులిగోరుపదకము. ౨. ఖడ్గమృగము. ౩. అంతరాయము. ౪. విద్యాభేదము. (మే. ని.) ౫. అశ్వకంఠాలంకారము. (వై. ని.) ౬. శకులార్భకము, చేఁపపిల్ల.

ఆ. కన్నతల్లి కన్నఁ గరుణ లే దొకవేళఁ, బట్టిఁ
బట్టి తివియుఁ బార్థివేంద్ర, గండకముల కిట్టి
గండముల్ గల విఁ కే, మనఁగ వచ్చు నెట్లు
మనఁగవచ్చు. దశా.౧. ౧౩౭.

గండకి. సం. వి. ఈ. స్త్రీ. ౧. గంగానదికి ఉపనది యగుఒకయేఱు. ౨. ఆఁడుఖడ్గమృగము.

గండకీపుత్రము. సం. వి. అ.పుం. సాలగ్రామశిల.

గండకుసుమము. సం. వి. అ. న. ఏనుఁగుచెక్కిలి నుండికాఱుమదము.

గండగొడ్డలి. వి. దే. (గండ^1+గొడ్డలి. త. కండ కోడలి.)

సీ. పులుల మొత్తంబుల బోనులఁ జొరఁ దోలి
గండగొడ్డండ్లచేఁ జెండి చెండి. రసిక. ౧.
౧౧౦.

ద్వి. గండగొడ్డట రాడకంఠనాళములు, చెండి
చెండాడివైచినబడలికయు. ద్వి. పరమ. ౨.
౧౨౪ పా. ౧ పం.

సీ. ఖండపరశు వొప్పు గండగొడ్డలి యన...ఆం.
భా. ౨. ౨౧౭. (ప్రాఁతప్రతిపా.)

చూ: గండగొడ్డలితాల్పు.

గండగొడ్డలితాల్పు. వి. (గండగొడ్డలి+తాల్పు) పరశురాముఁడు.

సీ. బలురాచమిన్న పోఁడుల బిట్టు పెఱికినగండ
గొడ్డలితాల్పు గండడంచె. అచ్చ. రా. యు.
౨౨.

గండగ్రామము. సం. వి. అ. పుం. పెద్దగ్రామము. (విల్యమ్సు)

గండతల. వి.(గండ^2+తల.) మ్రొక్కుబడికి ఇచ్చెడితల, బలిగా ఇచ్చెడితల.

సీ. మును బావమఱఁదు లిమ్ముల నంబికకు గండ
తల లియ్య నిరువురతఁడును లపుడు, ప్రార్థింప
నద్దేవి ప్రత్యక్షమై వీరిప్రాణంబు లిచ్చెదఁ
బాసియున్న, బొందులు దలలును బొందింపుఁ
డనిన...భోజరా. ౫. ౨౪౯.

గండదీపము. మి. వి. (గండ^2+దీపము) మ్రొక్కుబడిదీపము.

క. ఆనాతిఁ జూచి తలవరు, లేసెలఁతయొ గండ
దీప మెత్తఁగ వచ్చెన్, బోనిమ్మని కనుఁ
గొన నమ్మానిని గుడి సొచ్చి కనియె మగనిన్
మగువన్. శుక. ౨. ౪౯౫.

గండపెండరము=గండపెండారము.

సీ. పొసఁగ నాదలల పూన్చొమిడికమ్ములఁ బూ
ని డాకాల గండపెండర మమర్చి. అచ్చ. రా.
యు. ౨౦౩.

గీ. పెద్దపీతాంబరము గండపెండరంబు. దశా. ౬.
౨౫౦.

గండపెండారము=గండపెండరము, గండపెండెరము, గండపెండెము. (గండ^1+పెండారము.) వి. శూరులు కవులు మొదలగువారు కాలను బిరుదుగా ధరించెడుఅందె.

సీ. డాకాలిగండపెండారంబు దాపున బొమ్మలై
వైరిభూభుజాలు వ్రేల. కాశీ. ౧. ౪౫.

సీ. జేజేలయొకిమీలఁ జెక్కినగండపెండారంబు
పదమునన్ గండుమీఱ. దశా. ౩. ౧౭౬.

గండపెండె(డియ)ము=గండపెండారము.

సీ. తోలుచేల్పురా ప్రతిమలచెక్కడపుగండపెం
డెంబు డాకాల దండిఁ జూప. ఉ. రా. ౨.
౪౨, ౫. ౨౯౬.

గండపెండె(డే)రము=గండపెండారము. (క.గండపెండేర.) ఆము. ౬. ౯౫.

సీ. దండగా మగరాలు దాపినబలితంపుగండపెండెరము డాకాలఁ గ్రాల. రసిక. ౧. ౪౫.

సీ. బిరుదైవకవిగండపెండేరమున కీవె తగుదని తానె పాదమునఁ దొడిగె.(పెద్దనచాటువు)

గండభేరుండము. సం. వి. అ. పుం. ౧. రెండుతలలు మూఁడుకన్నులును గల పక్షివిశేషము. (సంస్కృతనిఘంటువులందు భేరుండశబ్దమే కాని యీశబ్దము కనఁబడదు)

శ్లో. వజ్రతుండం వజ్రనఖం వజ్రపక్షం మహాబలం, గండభేరుండవదనం ద్విశీర్షం భీమవిక్రమం. జ్వాలాకరాళవదనం త్రినేత్రం శత్రునాశనం, అనేకకోటిశరభాన్ భక్షయంతం ముహుర్ముహుః. ఏవం ధ్యాయేన్మహావిష్ణుం గండభేరుండరూపిణమ్). మంత్రశాస్త్రము.)

౨. మృగవిశేషము.

వ. మఱియు సింహఋషభశార్దూలగండభేరుండభల్లూకవరాహాదిమృగంబుల నఖండపరాక్రమంబున ఖండించి...రుక్మా. ౩. ౧౦౦.

గండమాల. సం. వి. ఆ. స్త్రీ. మెడచుట్టు గడ్డలు లేచెడివ్యాధివిశేషము.

గండమాలము. సం. వి. అ. పుం=గండమాల.

గండము. సం. వి. అ. పుం. ౧. కపోలము, చెక్కిలి. ౨. ఏనుఁగుచెక్కిలి. ౩. బుద్బుదము, నీటిమీఁది బుగ్గ. ౪. పొక్కు; కురుపు; పుండు; కాయ, కిణము. ౫. గులుతు. ౬. ఖడ్గమృగము. ౭. అశ్వకంఠభూషణము. ౮. (జ్యోతి) అశ్విన్యాదినక్షత్రములదుష్టఘటికలు. ౯. దుష్టనక్షత్రఘటికాజననమునఁ గలుగుహాని. (ఉదా: మాతృగండము, పితృగండము, మొ.) ౧౦. గుండ్రాయి. ౧౧. (జ్యోతి) విష్కంభాదియోగములలో పదియవది. ౧౨. కవచము. ౧౩. పుంజెఁడుగవ్వలు, నాలుగుగవ్వలు. (శే. ని.) ౧౪. గర్వము. ౧౫. (నాటక) వీథ్యంగములలో నొకటి. విశే. ప్రశస్తము, శ్రేష్ఠము. (ఇది సమాసమందే-విల్యమ్సు)

గండమూర్ఖుఁడు. సం. విశే. (అ. ఆ. అ) అతిమూర్ఖుఁడు.(విల్యమ్సు)

గండరించు. స. క్రి. (√ గండరువు)-పడియచ్చుమున్నగువానిచే విగ్రహాదులను-నిర్మించు, రచించు, చేయు.

క. పరువడిఁ గులగిరులిడి వా, రిరుహాసనుఁ డొనరి గండరించెనొకో నాఁ,గర మమరి తత్పురంబున, నురుతరమణిహర్మ్యనికర మోలి వెలుంగున్. కు. సం. ౭. ౯౪౩.

గీ... ప్రళయకాలానలమున,గండరించినరూపంబు కరణి భీముఁ, డతిభయంకరాకారత నతిశయిల్లె. భార. విరా. ౨. ౧౩౪.

సీ. కాంచనమణిగణచంచలరోచులఁ గాంతనెమ్మోముగా గండరించి. విక్ర. ౭. ౪౪. మార్క. ౩.౯౩. (శ. ర. పా-సంతరించి.ముద్రి)

అ. క్రి. ఉదయించు, పుట్టు.

సీ. నిండుఁబున్నమనాఁడు గండరించినచంద్రమండలశ్రీలతో మాఱుమలయు, భద్రవిద్యోతాతపత్రంబు గ్రాలుచు మిన్నేటికరఁగల మెలుపుగొలువ ... గీ. సాటి సెప్పంగ రాని రాజసముతోడ, నింద్రుఁ డొప్పారె వైభవసాంద్రుఁ డగుచు. భాగ. ౬. ౨౬౦.

గండరుఁడు=గండఁడు?

క...మహి నన్యదైవగండరులకుఁ దా,మిండఁడగువీరభద్రుఁడు, దండెత్తె...వీర. ౪. ౭౯.

(ఇట సంస్కృతసమాసమున ప్రయోగింపఁబడినది.)

గండరులు. వి. బ. (సం. ఖండః ?)తునుకలు. (శ. ర.)

గండరువు=గండారము. వి. పడియచ్చు, ఒత్తి రూపమేర్పఱచుటకై తొలిచి చేసినయచ్చు; అట్టియచ్చునఁ దీసినప్రతికృతి.

క. కరువున గండరువునఁ జి,త్తరువున నినచంద్ర రుచులఁ దారలరుచులన్, హరిహరధాత్రాదుల కీ,హరిణముసరిరూపు వడయ నలవియె యెందున్. భా. రా. అర. ౨. ౩౩.

క. వెన్నెలపోఁతపనులా యన, వెన్నెలగండరువుపనులవిధమున మీఁదన్, వెన్నెలనీరు వఱపి రనఁ, గన్నుల కింపొసఁగె నిల సకలరూపములున్. నిర్వ. ౬. ౫౩.

చ. కరువునఁ బోసిరో విధునికాంతి సుధాబ్ధిగరంగఁ దెచ్చి గం,దరు వొనరించిరో హరుజటాస్థలికిం దొడవైనయేటిపెన్నురువునఁ జేసిరో యన మనోజ్ఞసితచ్ఛవి నుల్లసిల్లుసుం,దరతురగోత్తమంబు దవుదవ్వులఁ గాంచిరి చారులోచనల్. భార. అను. ౧. ౧౭౩.

గండవడము=కండవడము. (శ. ర.)

క. ఉండిరి కాంతయుఁ బతియును,గండవడము మాటునందుఁ గడు నింపులతో, నిండినవేడ్కలు తనరఁగ, నొండొరులం జూడఁ గన్నులువ్విళులూరన్. పోడ. ౭. ౬౧. విప్ర. ౪. ౩.

గండశిల. సం. వి. ఆ. స్త్రీ పెద్దబండ.

గండశైలము. సం. వి. అ. పుం. కొండనుండి జాఱిపడిన పెద్దఱాయి.

గండసాహ్వయ. సం. వి. ఆ. స్త్రీ. గండకీనది.

గండాంగము. సం. వి. అ. పుం. ఖడ్గమృగము.

గండాడు. అ. క్రి. (గండు+ఆడు)-మగపని చేయు-రమించు.

క. చండాలితో ద్విజుం డొగి, గండాడిన వత్సమున భగము వ్రాసి తగన్, దండువు గొని దేశంబున,నుండక యుండంగ నడుచు టుచితము పతికిన్. విజ్ఞా. ప్రా. ౧౨౬.

గండారము=గండరువు.

ఉ ... అచ్చెరువకంబునుం [illegible] రువో యనంగ గం,డారపుబొమ్మకోలె నచట౦ గదలించుక లేక యుండఁగన్. ఉ. హరి. ౧. ౬౦.

వ... గండారంబులబొమ్మలరహిని మానులరేవచుఁ జక్కఁగా మేనుల నిసుమంత గదలనీక నిలుచువారును... ప్రబంధ. ౮౭౭.

గండారు. వి. చెఱసాల.

శా. త్రైలింగోష్ఠులు సేల దారసీరన్ నెల్లంగ రాకుండఁగా, లోలోఁ ద్రిమ్మరునాలిగాడ్పులు పగళ్లన్ రేలుఁ బూఁదావులన్, జాలన్ ముచ్చిలిపోవఁ బట్టుకొని పజ్జన్ బచ్చగండార్లలో, సోలన్ గావలిపెట్టె నామని యనన్ జూపట్టె లేఁదోఁటలన్. యయా. ౪. ౭. (ప్రయోగాంతరము లేదు)

గండాలి. సం. వి. ఈ. స్త్రీ. ౧. తెల్లగఱిక. ౨. సర్పాక్షిలత.

గండి. వి. (తు.ము. క.గండి) ౧.రంధ్రము,బిలము.

గీ. సరియ యన గండి యనఁగను సరె యనంగ,బడిలి యన దుంక మన రంధ్ర మడరు ... ఆం. భా. ౧. ౧౪౫.

ఉ. సన్నపుగండి యొక్కటి రసాతలమార్గము పోలె నివ్వలై...భోజరా. ౫. ౮౫.

వ...నవ్యనారాచభిన్నదేహంబులయి దిగ్గనఁ గ్రొగ్గండ్లవలన నెడలురక్తస్యందసందోహంబులతో ...భాగ. ౧౦ పూ. ౧౫౯౯. వేం. పంచ. ౩. ౨౦౦.

గండిచేయు=కన్నము కలదిగా చేయు.

గీ. త్రిపురసంహార మొనరించునపుడు హరుఁడు, బండికల్లుగ నీమేను గండిచేసె, నదియు నెల వాటి తెగటాఱవైతి చంద్ర,యకట రోహిణియెడ నపథ్యమునఁ జేసి. మనుచ. ౩. ౪౦.

౨. గుంట.

సీ...ఆకురాలుపుగండ్లయందు...మనుచ. ౬. ౨౮.

http://telugusthesis.com

౩. సందు, అవకాశము.

ఉ...వాయువు వానియొమ్ములన్, గీలఁగ నొండువిం
డ్లు గొని కిన్క యొలర్పఁగ జేసి శస్త్రయిం,
దీఱద గండి గాంచి నసుతేరిపథంబునఁ బోవ
వారికిన్. భార. ద్రో. ౩. ౬౩.

జ: గండిదొంగ.

గండి. సం. వి. ఇ. పుం. స్కంధము, వేళ్లు మొదలు కొమ్మలవఱకు నుండునట్టిభాగము.

గండిక=గండి. (శ. ర.)

గండిక. సం. వి. ఆ. స్త్రీ. గులకఱాయి.

గండిదొంగ. వి. (గండి+దొంగ) కన్నపుదొంగ.

గీ. వీఁడెపో వ్రేలగీముల వెన్నజున్న, గములఁ
గొల్లగ పెక్కినగండిదొంగ. నీలా. ౩. ౫౨.

సీ...గండిదొంగనఁ గన్నకాఁడనంగఁ, దగు న
రంగాకారికన్నగనామంబు...ఆం. భా. ౨.
౨౮౧.

గండివనము. వి. (సం. గ్రంథిపర్ణమ్) గ్రంథిపర్ణము !.

గీ...గ్రంథిపర్ణంబు పొల్పగు గండివనము, నాఁగ
...ఆం. భా. ౨. ౬౨.

గండీరము. సం. వి. అ. పుం. ౧. ఏఱువంగ !. ౨. కురుజకూర !. వ. చిత్రికూర !.

గండీరి. సం. వి. ఈ. స్త్రీ. జెముడు !.

గండీరుఁడు. సం. వి. అ. పుం. శూరుఁడు.

గండు. వి. (సం. గండః. క. గండు) ౧. మగతనము, మగటిమి, పౌరుషము; బలము, శక్తి, సామర్థ్యము.

గీ. మగతనం బన గండన మగటిమి యనఁ, బౌరు
షంబున శాఖ్యలై పరఁగుచుండు. ఆం. నం.
మాన. ౫౭.

క. గండున రాధాతనయుఁడు, రెండు దినంబులు
పెనంగి...భార. అశ్వ. ౩. ౧౨౪.

క. పాండవులును బాంచాలురు, దండిమగలు వా
రు నూడఁ దలఁకక నిన్నున్, ఖండనమునఁ బడ
వైవఁగ, గండు గలుగు టద్భుతంబు... భార.
స్త్రీ. ౨. ౭౭.

౨. మగజాతిజంతువు, పశుజాతిలో మగది; మగ
కుక్క.

సీ. గండనఁ బోతనఁ గాను దిర్యక్పుస, పాఖ్య
యా...ఆం. భా. ౨. ౧౦౦.

ఆ. గూనివీపు లదుర గొణఁగి తిట్టుచు నేసఁ, గఱ
చినట్టికుక్క గండ్లనంగ, మూతినరపమీసముల
బోయముమసళ్లు, పందివలలు మోచి వఱచి ర
పుసు. మనుచ. ౪. ౩౬.

క. ఒడ లుబ్బ నిక్కు ముంపతి, యడుగులు ధర
నూఁది చిందునలబలమునకున్, జడియ కొకగ
ల్చిగండె, క్కుడుఁగడిమిన్ దివిచెఁ గ్రుం
గి కొమ్ములయుడుమున్. మనుచ. ౪. ౫౩.

చ...నులివెచ్చ పెన్నురుపు నెత్తురు ద్రావుచు వేఁ
టదీర్పఁగాఁ, బులితలగుండుగండఁ డనఁ బో
ల్చినగం డిది భూవరోత్తమా. చంద్రా. ౨.
౭౫.

౩. గర్వము.

ఉ...దుర్దమదోర్బలు లమ్మహాత్మకుల్, గండున
బెట్టు పైఁబడుట కార్యము గాదు ... భార.
సౌ. ౧. ౨౨.

సీ. ఒండు చూడండు మూర్ఖుండు మండు నటం
చుఁ దొండయై గండాడియుండె ధనదుఁ, డు
... ఉ. రా. ౩. ౧౪౧.

౪. కోపము.

గీ. అని గయాళించికొనుచు హస్తాంబుజముల, నల
రుపాపని దురదుర నరిగి తొట్ల, లోనఁ బడ
వైచి మొగమునఁ బూనుగండు, తోడ బొమ
ముడి నిగుడ నత్తోయజాక్షి. శుక. ౪. ౪౩.

విశే. మగజాతిది, మగది.

ఉదా: గండుఁదుమ్మెద, గండుమీను, గండుఁ
బిల్లి.

సీ. చంచలఁ జిగురాకుఁ జించి యాడుచు నలిగెలుఁగించుగండుఁగోయిలలసొంపు. భార. అను. ౧. ౧౮౧.

గండడఁగు=బలహీనుఁ డగు.

క... భీమసేనుఁ దాఁకి...నొంచిన, గండడఁగక యతఁడు...భార. ద్రో. ౪. ౧౫౩.

గండడఁగించు=గండడఁచు, నశింపఁజేయు.

చ... కైటభదానవభేది యంతరం,గము వెడలించెఁ గాని నిను గండడఁ,గింపకపోయె నిందిరారమణిఁ దలంచి రాత్రిచర రాగనిమగ్నుల కేడ ధర్మముల్. వసు. ౪. ౩౨.

చ... క్రోధకామముల గఁడడఁగించి... ఉ. హరి. ౪. ౮౬.

గండడఁచు=ఓడించు, లొంగఁదీయు.

సీ. ఎదిరించుకరి నైన బెదరించుహరి నైన గండడంపఁగఁ జాలుగుండె దిటము. ఇందు. ౧. ౧౫౨.

గండుమిగులు=విజృంభించు; ఒప్పు.

క. పాండవపాంచాలాదులు, గండుమిగిలి బెట్టు దఱుమఁ గౌరవబల మొం,డొండ కలంగెడు నది నీ,ఖండితనము సూపి కావఁ దగుతఱి వచ్చెన్. భార. ద్రో. ౫. ౯౫.

వ... శిఖండి గాంగేయునకుఁ గట్టెదురుగా నిలిచి గండుమిగిలి యొప్పె ... భార. భీష్మ. ౧. ౧౩౦.

సీ. వికటాస్థిహారముల్ విషధరమాలికల్ గజచర్మవసనంబు గండుమిగుల... గీ... మదమత్తవృషభ మెక్కి,యుద్రుఁ డీవేళ మెలఁగెడు రౌద్రముగను. దశా. ౩. ౫౨.

గండుమీఱు=శక్తిహెచ్చు.

వ... అమ్మహాభాగుండు గండుమీఱి... తనుచ్ఛాయాపూరంబున నక్కాన వెలింగించుచు ... మనుచ. ౨. ౬౬.

గండుమెఱయు=గండుమిగులు.

వ. నిండుసెలముగండు గండుమెఱసి యేతేరఁ జేతి చూచినతో గవగువ... రాజ. చ. ౩. ౧౪౨.

వ. అన్నలుండు ... సంపూర్ణపూర్ణిమాచంద్రబింబంబు విడంబింపం జాలునెమ్మొగంబునకుం గళంకాలంకారశంక నంకురింపంజేయం జాలుకోమలశ్మశ్రురాజి విరాజిల్లం గండుమెఱసి... నైష. ౧. ౫౬.

జ: గండాడు, గఁడుఁఱాయి, గండువావిలి.

గండుఁడు. సం. వి. అ. పుం. శూరుఁడు. (కే. ని.)

గండుఁఱాయి. వి. (గఁడు + ఱాయి) మగఱాయి, వజ్రము.

సీ. గండుఱానిగ్గుచొక్కాటంపుమొగముట్టుతో గకేఁ కలపతాణి దుమికి యాడ. ఉ. హరిశ్చ. ౩. ౧౩౧.

గండువావిలి. వి. (గండు+వావిలి.) వృక్షవిశేషము.

సీ. కలజువ్వి వావిలి గండువావిలి యేఱుమద్ది మద్దియును...హంస. ౪. ౧౧.

గండువు. సం. వి. ఉ. పుం. ఉ, ఊ. స్త్రీ. తలగడ.

గండూపదభవము. సం. వి. అ. న. సీసము. (కల్ప)

గండూపదము. సం. వి. అ. పుం. కించులుకము, ఎఱ్ఱ, వానపాము.

గండూపది. సం. వి. ఈ. స్త్రీ. శిలి, ఆఁడువానపాము.

గండూష. సం. వి. ఆ. స్త్రీ.=గండూషము. (కే. ని.)

గండూషము. సం. వి. అ. పుం. న. ౧. పుక్కిలింత. ౨. పుడిసిలి. ౩. ఏనుఁగుతొండము చివర. (వై. ని.)

గండూషించు. సం. స. క్రి. పుక్కిలించు.

వ... కాదంబరి గండూషించి... మనుచ. ౩. ౨౮.

గండె=గెండె. వి. (సం. గడః. త. కెండై) మత్స్యవిశేషము; మత్స్యము.

ఉ... పితడికాను మల్గుమీ, నల్లెయు గండె రొ

య్య పర కాదిగఁ జేపలఁ బట్టి... ప్రబంధ. ౧౯౫.

గీ. తాను సురపానిన్నృపతనుల్ దాల్చి యకట, కామినీతతి నుడికించుకంటె నట్టె, గండెయును నల్లదాసరి గాఁడుఁ గిరియు,హరియు నై పోవృటయ మంచి దనుయుగంబు. ఆము. ౫.౪౧.

గండోలము. సం. వి. అ. పుం. ౧. గుడము, బెల్లము. ౨. గుడకము, బెల్లముతో వండినయౌషధవిశేషము. ౩. కబళము, నోరుపట్టుముద్ద.

గండోలి. సం. వి. ఈ. స్త్రీ. కసుఁవుకేఁగ. (వై.ని)

గండ్ర¹. విశే. ౧. ధృష్టుఁడు. (శ.ర, వా.) ౨. పెద్దది. (చూ. గండ్రచీమ.) బ. ౧. పరుషము.

శా. తండ్రీ నాకు ననుగ్రహింపఁగద వైద్యం బంచుఁ బ్రార్థించినన్, గండ్రల్ గా నటు లాడి ధిక్కృతులఁ బోకాల్మంటివి...మనుచ. ౫. ౧౬.

౨ గట్టివి, పొల్లుకానివి.

గీ. నుటిపి తూర్పెత్తి కడలకు బిరుసు దిగిచి, గండ్రలుగఁ జేసి రాశి పొంకముగ నిలిపి. శివధ. ౫. ౮.

జ: గండ్రచీమ, గండ్రనూఁక.

గండ్ర². వి. (సం. ఖండః.) ఖండము, ముక్క.

సీ.గనె గండ్ర గండ్రిక గనియ యటంచన నిక్ష్వాదిఖండము లెన్నఁదగును. ఆం. భా. ౨. ౬౫.

ద్వి. గండ్రలుగాఁ గొట్టెఁ గాళ్లను ... పండితా. పురా. ౯౭ పా. అని. ౪. ౮౫.

జ: గండ్రించు.

గండ్రచీమ. వి. (గండ్ర¹+చీమ) ఉలంకలము, పెద్దనల్లచీమ. (శ. ర.)

గండ్రనూఁక. వి. (గండ్ర¹+నూఁక) పెద్దనూఁక, పెద్దతండులఖండము. (వా)

గండ్రపురి. వి. పోటికజ్జు ? (గాయపడినవానికిఁ జేయు నుపచారము.) సీ. వతయాళు వగుబొంది పడకుండుటకు గండ్రపుర లిచ్చుగతిఁ జాలఁ బొత్తులుని చి.పాంను. ౩. ౫౭. (గండ్రపురి=పోఁతకోల-వ్యాఖ్య)

గండ్రించు. స. క్రి. (√గండ్ర²) ఖండించు, నఱుకు, గండ్రలుగాఁ జేయు.

క...వానితల యిలఁ గూలం, గండ్రించువేల్పుపగతుం, డీంద్రగమారయ్య నితని నెన్నఁగఁ దరమే. చెన్న. ౫. ౨౫౦.

గండ్రిక=గండ్ర². వి. (సం. ఖండకః) ఖండము, ముక్క.

స్రగ్ధర...గండ్రికల్ చేసి నేలన్, నిండించెన్ దుప్పులన్ బన్నిదమున నొకటిన్ లేక యుండంగ నచ్చోన్. యయా. ౨. ౩౨.

సీ.గనె గండ్ర గండ్రిక గనియ యటంచన నిక్ష్వాదిఖండము లెన్నఁదగును. ఆం. భా. ౨.౬౫.

గంత. వి. (సం. కంథా. త. కందై. క. కంతె.) ౧. కంథ, బొంత.

గీ...కంథ మీఁదు బొంత,గంతన... ఆం. భా. ౨. ౧౫౮.

౨. చినిఁగినపలువ.

ద్వి.ఇంతవానికి నీకు నిటు నూది ప్రాని,గంత బొంతయుఁ గుట్టఁ గారణం బేమి. ద్వి. పరమ. ౨. ౮౪ పా. (చి. ని. పా.)

౩.ఎద్దులు లోనగువానిమీఁద వేయుగోనె, మెత్త. (నందివాహనవర్ణనము.) ద్వి. పస మించుమువ్వలుఁ బసిఁడిగంటలును, బసిదిండిగంతయుఁ బాఁపపట్టెడయు...కలిగి...ద్వి. పరమ. ౨. ౬౭ పా.

౪. కనఁబడకుండ ఎద్దులకన్నులకు కట్టుచర్మాదికము, కనుమూఁత.

(వ్యవ) ఎద్దుకు గంతలుగట్టి గానుఁ గాడింతురు.

సా:గంతకుఁ దగినబొంత:- దేనికిఁ దగినది దానికి [illegible]ము.

క. భోగేచ్ఛ నాకుఁ గల్గిన, నీగతిఁ జరియింప నేటి కింటనె యున్నాన్, సాగద మున్నిటివిట సం,భోగము గంతెలకుఁ దగినబొంతలు లేవే. వైజ. ౨. ౧౦౧.

ంత. సం. విణ. (ఋ. త్రి. ఋ) ౧. పోవువాఁడు.
౨. పొందువాఁడు.

ంతవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) పొందఁ దగినది.

ంతు¹. వి. (క. గంతు) ప్లుతగతి భేదము.

గీ...ప్లుతగతి భేదంబు జంగ గంతు, దాఁటు పల్లటీ దుముకు నాఁ దనరు...ఆం.భా.౨.౧౯౭.

వ...త్రుళ్లి గంతు లిడుగబ్బి బెబ్బులులనలఁగుడుల ... మనుచ. ౪. ౩౭.

చ... కనీనికాద్యుతులు గంతులువైవ ... గంధ. ౪౩.

ఉ...గంతుల, స్తోకత వేసి యొక్కయెడఁ జూచి సమగ్రపుదృష్టి లేకయే, కాకవి కావుకావుమని కాకవిధంబు వహించు నిద్ధరన్. ఇందు. ౧. ౧౩.

బ. త్రుళ్లు, మిడిసిపాటు.

మానిని. అంత మదింపకువే యని పల్కిన నంత మదింపకువే యనుచున్, గంతు లడంచెద లెమ్మని పల్కిన గంతు లడంచెద లెమ్మనుచున్. కళా. ౩. ౧౯౫.

(చంద్రోపాలంభము) ఉ... పూర్వపక్షపుం, గంతుల కేమి చూచెదవు గా తుది నీబహుళార్తిఖేదముల్. వసు. ౪. ౨౭.

(సూర్యాస్తమయవర్ణనము) ఉ...రథాంగపంక్తికిన్, గంతులు దీటె నుత్పలవనంబుల నాడఁగఁ జేరె భృంగముల్. వాల్మీకి. ౩. ౯౭.

గంతుఁబరువు = గంతులు వేయుచు పరుగెత్తు పరుగు.

క. ఆచీకటి వెనుతగిలినఁ, బ్రాచీదిశనుండి గంతుఁబరువున రవిభ,ర్మాదలముముఁకత్రోవను, వేచనితొం గాక...భాగ. ౧౦ పూ. ౧౨౯౩.

జ: గంతుగొను.

గంతు². వి. సమూహము, గుంపు.

ఆ. కత్తిగొంటు లైనయత్తగంతు. కు. సం. ౭. ౧౩౫.

రగడ. కలికి కలికిలతలను దుష్మెవగంతుగంతులు చూడు...వాల్మీకి. ౩. ౧౧౪.

గంతుగొను. అ. క్రి. (గంతు¹ + కొను) ౧. దుముకు, దాఁటు.

వనమయూరము ... రక్కసులు సి గ్గుడిగి భూమికిన్, గంతుగొని పాటి రవశారవము లాగ్వెన్. భాగ. ౬. ౩౭౭.

క...ధరణికి, గంతుగొనె న్వడిని బంక్తికంధరుఁ డలుకన్. మొ. రా. యు. ౨. ౩౭.

౨. చచ్చు.

మ...గిట్టెన్ పులు ల్సింగముల్, కడగొట్టెన్ మనుఁబిల్లు గంతుగొనె ... సారంగ. ౧. ౧౦౭. ఆం. సం. మాన. ౫౩. ఆం. భా. ౩. ౭౭.

గంతువు. సం. వి. ఉ. పుం. పోవువాఁడు, వెళ్లువాఁడు.

గంత్రి. సం. వి. ఈ. స్త్రీ. కంబలావృతరథము. (వై. ని.)

గందపట్టె¹(ట్టియ). వి. (సం. స్కంధపట్టికా. ప్రా. ఖంధపట్టిఆ. క. గందపట్టిగె.) తలుపుమీఁద నమర్చబడియడ్డుకొయ్య.

గీ...గంద, పట్టె నా స్కంధపట్టిక పఱలు ... ఆం. భా. ౨. ౨౧.

మ... ఆధాత్రీశువక్షఃకవా,టముపై నె ప్డాకో గందపట్టెగతి నుండన్ నాదుకే శ్వేచ్ఛుటన్. కళా. ౭. ౧౧౦.

క. బలిసద్మద్వారేంద్రో,పలఫలకకవాట మనఁగఁ బరఁగె నగసీ యూ,ర్మలు గందపట్టియలుగాఁ, జెలఁగు...చంద్ర. ౪. ౨౬.

గందపట్టె²(ట్టియ). వి. (గందము + పట్టె) గందముతోఁ బెట్టినరేఖ.

గీ. ఉదుటుగుబ్బలు గలతల్పుటురము నూచి, గందపట్టెలు నూచి బంగారు నూచి, వీటివాకిటి చోటునే విడువ కెపుడు, నుట్లువెట్టుచు నుందురు సోమరవులు. ఆము. ౨. ౧౦.

గీ. గందపట్టె యనంగను జందనాను, లేపనకవాటపట్టికల్ మీఱు ... ఆం. భా. ౩. ౫౪.

(ఇవి 'గందపట్టె¹'కుఁ గూడఁ బ్రమాణములు.)

గందపుఁగొండ. వి. (గందము+కొండ) మలయాచలము.

చ...అ,య్యాళికచ సేదఁదేర్చె నపు డందపుగందపుఁగొండపయ్యెరల్. రా. వి. ౩. ౭౦.

ఇట్లే గందపుమెట్టు, మొ. ప్రబంధ. ౪౭.

గందపుమ్రాను. వి. ఔ. (గందము+మ్రాను.) చందనవృక్షము.

చ. ననిచినగుజ్జమావికలనం దగుగందపుమ్రానికొమ్మలం, బెనఁగొనియున్నమల్లికలపెక్కువ గన్గొని...విప్ర. ౩. ౫.

గందపొ(వొ)డి. వి. (గందము + పొడి-త. కందప్పొడి.) గంధచూర్ణము, బుక్కా.

సీ. బలుకప్పురంపుఁదిప్పలు వితర్దులుగాఁగఁ బుప్పొడుల్ వలిగందపొడులు గాఁగ. రసిక. ౨. ౧౪.

గీ...గంధచూర్ణంబు చెలఁగు బుక్కా మనంగ, గందవొడి యనఁగాను బుక్కా యన భవ. ఆం. భా. ౨. ౧౬౨.

సీ. అలరుగుత్తులనిండ నలరుపుప్పొడి గుబ్బకవలపై వలఁదుగందవొడిఁ బోల. చంద్రి. ౨.౭౩.

గందము. వి. (సం. గంధః) ౧. చందనవృక్షము.

ద్వి. గందంపుఁగొమ్మలఁ గాలాహి చుట్టు, చందంబునను...ద్వి. చరమ. ౪. ౩౨౯ పా.

౨. చందనపుచెక్క మొదలగునవి అఱుగఁదీయఁగా వచ్చులేపనద్రవ్యము.

ఉ. గందపుఁబూఁత...శుక. ౨. ౯౬.

గీ. గంద మందంద డెందంబునందు వలఁది. విక్ర. ౪. ౧౫౯.

ఉదా: మంచిగందము, సాంటిగందము, మొ.

౩. వాసన; సువాసన.

ఆ. కంపు గబ్బు గౌలు గందంబు వల పన, గంధమెప్పు...ఆం. భా. ౧. ౧౦౬.

ఉ. కమ్మనియార్పుగాడుపులగందముఁ గ్రోలఁగ వచ్చి.. హార. ౩. ౭౧.

ఉ...క్రొత్తకప్రపుం,గందముచందముం దగడుఁ గన్నియనెమ్మెయితావి...నీలా. ౧. ౫౭.

జ: గందపట్టె², గందపుఁగొండ, గందపుమ్రాను, గందపొడి.

గందొడివాఁడు. వి. (తోలుబొమ్మలాటలోని) హాస్యగాఁడు; హాస్యగాఁడు.

సీ. పూల్గట్టుసాతానిబోడి కుంగర మిచ్చు గందొడివానికి విందు సేయు. హంస. ౫. ౧౩౪.

గంధకము. సం. వి. అ. పుం. ఉపధాతువిశేషము, ఒకమందుదినుసు.

గంధకారి. సం. వి. ఈ. స్త్రీ. ముసుఁగుఁదామరి.

గంధకారిక. సం. వి. ఆ. స్త్రీ. వాసనద్రవ్యముల వాయితిపఱచుపనికత్తె, సైరంధ్రి.

గంధకాలి. సం. వి. ఈ. స్త్రీ. యోజనగంధి, సత్యవతి. (వ్యాసునితల్లి.)

గంధకాష్ఠము. సం. వి. అ. న. అగురువు. (త్రి. ని-శంబరచందనము. రా. ని.)

గంధకుటి. సం. వి. ఈ. స్త్రీ. ముర యనుగంధద్రవ్యము.

గంధగజము. సం. వి. అ. పుం. గజవిశేషము.

శ్లో. యస్యగంధం సమాఘ్రాయ నతిష్ఠన్తి ప్రతిద్వి

పా॥సవై గంధగజో నామ వృషతే ర్విజయావహా॥. (ఆ. ని.)

ఇట్లే గంధద్విపము, మొ.

గంధచేలిక. సం. వి. ఆ. స్త్రీ. కస్తూరి (రా. ని, త్రి. ని)

గంధజ్ఞ. సం. వి. ఆ. స్త్రీ. ఘ్రాణేంద్రియము, ముక్కు.

గంధతూర్యము. సం. వి. అ. న. యుద్ధమున వాయింపఁబడు భేరి మొదలగువాద్యము.

గంధతైలము. సం. వి. అ. న. ౧. చందనమునుండి తీసినఅత్తరువు. ౨. సువాసన గలనూనె.

గంధదారువు. సం. వి. ఉ. న. అగలు‡.

గంధధూళి. సం. వి. ఇ. స్త్రీ. కస్తూరి.

గంధనకులము. సం. వి. అ. పుం. చుంచు. (వాచ)

గంధనము. సం. వి. అ. న. ౧. ఉత్సాహపెట్టుట. ౨. ప్రకాశనము, బయలుపఱచుట. ౩. హింసించుట, బాధించుట. ౪. సూచించుట. ౫. ఉద్వర్తనము, నలుఁగుపెట్టుట.

గంధనాకులి. సం. వి. ఈ. స్త్రీ. సర్పాక్షి ‡.

గంధనాళి. సం. వి. ఈ. స్త్రీ. ముక్కు. (త్రి. ని.)

గంధనిలయ. సం. వి. ఆ. స్త్రీ. ఒకజాతిమల్లె ‡.

గంధపత్త్ర. సం. వి. ఆ. స్త్రీ. శటి, ఒకవిధ మగుకచోరము ‡.

గంధపత్త్రి. సం. వి. ఈ. స్త్రీ. ౧. అజమోద, ఒకజాతిఓమము ‡. ౨. అశ్వగంధ, పెన్నేరు ‡.

గంధపలాశి. సం. వి. ఈ. స్త్రీ.=గంధపత్త్ర ‡.

గంధపలాశిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. పసుపు. ౨. గంధపత్త్ర, శటి‡.

గంధపాషాణము. సం. వి. అ. పుం. గంధకము.

గంధపిశాచిక. సం. వి. ఆ. స్త్రీ. గుగ్గిలము మున్నగువానిధూపము.

గంధపుష్ప. సం. వి. ఆ. స్త్రీ. నీలి ‡.

గంధపుష్పము. సం. వి. అ. పుం. ౧. వేతసము, ప్రబ్బ‡. ౨. కేతకము, మొగలి‡. ౩. అంకోలము, ఊడుగు‡. ౪. బహువారకము, విరిగి‡.

గంధఫలి. సం. వి. ఈ. స్త్రీ. ౧. ప్రేంకణము‡. ౨. సంపెఁగమొగ్గ.

గంధబంధువు. సం. వి. ఉ. పుం. మామిడిచెట్టు.

గంధమాదనము. సం. విశే. (అ. ఈ. అ.) సుగంధముచే పరవశము చేయునది. వి. అ. పుం. నల్లని పెద్దతుమ్మెద. ౨. గంధకము. పుం. న. ఒకానొకకొండ. (ఇది మేరువునకుఁ దూర్పున నున్నది. సుగంధివనములకు ప్రసిద్ధము.) న. గంధమాదనపర్వతమందలి ఒకానొకయడవి.

గంధమాదని. సం. వి. ఈ. స్త్రీ. ౧. మద్యము, సారాయి. ౨. బదనిక ‡.

గంధమాదిని. సం. వి. ఈ. స్త్రీ. ౧. లక్క. ౨. మురయనుగంధద్రవ్యము ‡.

గంధమార్జారము. సం. వి. అ. పుం. ఖట్వాసము, పునుఁగుపిల్లి.

గంధము. సం. వి. అ. పుం. ౧. సువాసన; వాసన. ౨. లేశము, సూక్ష్మాంశము. ౩. గంధకము. ౪. అఱుగఁదీయఁగా వచ్చినలేపనద్రవ్యము, గందము. ౫. సంబంధము. ౬. గర్వము.

గంధమూలము. సం. వి. అ. పుం. కులంజనము‡.

గంధమూలి. సం. వి. ఈ. స్త్రీ. గంట్లకచోరము‡.

గంధమూషి. సం. వి. ఈ. స్త్రీ. చుంచు.

గంధమూషికము. సం. వి. అ. పుం. చుంచు. (త్రి. ని.)

గంధమృగము. సం. వి. అ. పుం. ౧. పునుఁగుపిల్లి. ౨. కస్తూరిమృగము.

గంధమోదనము. సం. వి. అ. పుం. గంధకము.

గంధమోహిని. సం. వి. ఈ. స్త్రీ-గంధముచే మోహింపఁజేయునది-సంపెఁగమొగ్గ.

గంధరసము. సం. వి. అ. పుం. బాలెంతబోళము, గోపము.

గంధరసాంగకము. సం. వి. అ. పుం. సరలనిర్యాసము, దేవదారువృక్షముయొక్క బంక.

గంధరాజము. సం. వి. అ. పుం. ౧. ఒకానొకపూలచెట్టు. ౨. ఒకజాతిమల్లె I. ౩. ఒకవిధమైనగుగ్గిలము, కణగుగ్గులువు. ౪. జవాది యనుగంధద్రవ్యము. ౫. చందనపుమ్రాను.

గంధర్వనగరము. సం. వి. అ. న. ౧. గంధర్వుల పురము. ౨. భూమియందు ఎండమావులవలె ఆకాశమందు తోఁచుమిథ్యానగరము. (ఇది కనఁబడినపుడు అశుభము కలుగును.)

ఇట్లే గంధర్వపురము, మొ.

గంధర్వము. సం. వి. అ. పుం. ౧. కడఁతి, ఒకజాతిమృగము. ౨. గుఱ్ఱము. ౩. అంతరాభవసత్త్వము, మరణమునకును తిరిగి జన్మించుటకును మధ్యకాలమున యాతనాశరీరము ధరించినప్రాణి. ౪. మగకోయిల.

గంధర్వవిద్య. సం. వి. ఆ. స్త్రీ. సంగీతవిద్య.

గంధర్వవేదము. సం. వి. అ. పుం. సామవేదోపవేదము, సంగీతమూలగ్రంథము.

గంధర్వహస్తము. సం. వి. అ. పుం. ఆముదపుచెట్టు.

గంధర్వుఁడు. సం. వి. అ. పుం. ౧. దేవయోనివిశేషము. ౨. పాట పాడువాఁడు, గాయకుఁడు.

గంధలత. సం. వి. ఆ. స్త్రీ. ప్రియంగువు, ప్రేంకణము I.

గంధవతి. సం. వి. ఈ. స్త్రీ-గంధము గలది-౧. భూమి, నేల. ౨. మత్స్యగంధి, సత్యవతి. (వ్యాసుని తల్లి.) ౩. మద్యము. ౪. అడవిమల్లె I. ౫. మురయనుగంధద్రవ్యము I. ౬. వాయుదేవుని పురము.

గంధవహ. సం. వి. ఆ. స్త్రీ-గంధమును గ్రహించునది-నాసిక, ముక్కు.

గంధవహాయనము. సం.వి.అ.న.వాతాయనము,గవాక్షము, కిటికీ.

ఉ. వచ్చుతటిం బురాంగనలు వారక నొండొరులాజ్ఞ మీఱి మేల్,మచ్చులు చేరియున్ గృహసమంచితగంధవహాయనంబులన్, విచ్చగహత్తియున్ వెడలి వీథుల రచ్చల బాఱుదీరియున్, ముచ్చట మీఱఁ దద్విభవమున్ మది మెచ్చుచుఁ జూచునయ్యెడన్. ఉ. హరిశ్చ. ౪. ౨౨.

గంధవహుఁడు. సం. వి.అ. పుం-గంధమును కొనిపోవువాఁడు-వాయువు, గాలి.

గంధవాహ. సం=గంధవహ.

గంధవాహము. సం. వి. అ. పుం. కస్తూరీమృగము.

గంధవాహుఁడు. సం=గంధవహుఁడు.

గంధశుండిని. సం. వి. ఈ. స్త్రీ-దుర్గంధము గలముట్టె గలది-గంధమూషి, చుంచు.

గంధశేఖరము. సం. వి. అ. పుం. మృగమదము, కస్తూరి.

గంధసరులు. మి. వి. బ. ధాన్యవిశేషము.

సీ. కుసుమపూరాజనాల్గుత్తిబల్గుత్తులు కస్తూరిపట్టెలు గంధసరులు. గీ ... ఆదియగుపేరు గలుగు వడ్లు...హంస. ౪. ౧౭.

వ...పచ్చదినసరులు గంధసరులు ముద్దిగంద్రలు ...ప్రబంధ. ౧౧౨.

గంధసారము. సం. వి. అ. పుం. ౧. చందనము I. ౨. ఒకజాతిమల్లె I.

గంధసోమము. సం. వి. అ. న. తెల్లగలువ I.

గంధహారిక. సం. వి. ఆ. స్త్రీ. గంధకారిక, సైరంధ్రి.

గంధాఖువు. సం. వి. ఉ. పుం. చుంచు.

గంధాఢ్యము. సం. విణ. (అ. ఆ. అ) గంధముతో నిండినది. వి. అ. పుం. ౧. చందనవృక్షము. ౨. నారింజ †. న. ౧. చందనము. ౨. జవాది యనుగంధద్రవ్యము.

గంధామ్ల. సం. వి. ఆ. స్త్రీ. అడవిమాదిఫలము †.

గంధారము. సం. వి. అ. పుం. ఒకానొక దేశము.

గంధాశ్మము. సం. వి. న్. పుం. గంధకము.

గంధి. సం. విణ. (ఇ) గంధము గలది. (ఉత్, పూతి, సు, సురభి, శబ్దములు పూర్వపదములుగా నున్నట్టిదియును ఉపమానవాచకము పూర్వపదముగా నున్నట్టిదియు నగుపరిమళవాచకగంధశబ్దమునకును ఉత్తరపదమగు అల్పార్థకగంధశబ్దమునకును బహువ్రీహిసమాసమున ఇకారమంతాదేశమయి 'గంధి' యను రూపము గలుగును- ఉదా: సుగంధి పుష్పము, పద్మగంధ స్త్రీ, ఘృతగంధి భోజనము=నేయి కొంచెము గలభోజనము.) వి. న్. పుం. నల్లి.

గంధికము. సం. విణ. (అ. ఆ. అ.) గంధము గలది. వి. అ. పుం. గంధకము.

గంధికుఁడు. సం. వి. అ. పుం. పరిమళద్రవ్యముల నమ్మువర్తకుఁడు.

గంధిని. సం. వి. ఈ. స్త్రీ. మురయనుగంధద్రవ్యము †.

గంధో(ధౌ)తువు. సం. వి. ఉ. పుం. పునుఁగుపిల్లి.

గంధోత్తమ. సం. వి. ఆ. స్త్రీ. మద్యము, కల్లు.

గంధోలి. సం. వి. ఈ. స్త్రీ. ౧. కణుఁదుటీఁగ. ౨. కచోరము †.

గంప. వి. (క. గంపె.) వెదురు లోనగువానితో నల్లినపాత్రము, కండోలము.

చ. ...పేఁపగంపలన్, దళమగుచున్న చెంగలువదండల... ఆము. ౧. ౭౫.

సీ. ...కండోల మెసఁగును గంప యనఁగ. ఆం. భా. ౨. ౨౮౦.

జ: గంపపులుఁగు, గంపసిడి.

గంపపులుఁగు=గబ్బులుఁగు. వి (గంప+పులుఁగు) కుక్కుభము, అడవికోడి. (వీనిని గంపలతో తెచ్చి అమ్ముదురు-బ్రౌ.)

సీ. ...కుక్కుభంబు గబ్బులుఁగు గంపపులుఁగనఁగ, వఱలు... ఆం. భా. ౨. ౯౭.

గంపసిడి. వి. (√గంప) గ్రామదేవతకు మ్రొక్కు చెల్లించుటకై మనుష్యుని గంపలోఁ గూర్చుండఁబెట్టి యూఁచెడుసిడి. (చూ. సిడి.)

గంబుర(ము)=కప్పురము.

ఉ. కారుమెఱుంగు రాచిలుక కస్తురిపిల్లి పదారుపన్నెబంగారము రస్తుకుప్ప తెలిగంబుర వెన్నెలలోనితేట యొయ్యారపుఁ డెంకి యందముల కన్నిటికిం దగుపట్టుఁగొమ్మ సింగారపుఁబొంతి యైనకుఱుకాంత నయోమయఁబాయ నేర్తునే. శుక. ౧. ౯౮.

సీ. ...గంబూర గంబుర గంబురా గంబురమ్ము గంబూరమ్మన మ్మను ఘనసారము... ఆం. భా. ౨. ౧౬౨.

గంబురా=కప్పురము.

శా. శ్రీవిద్యాణపుగుబ్బచన్నుల నయారే గంబురా గుప్పి ముక్తావల్లుల్ ఘటియించె దేమి శశికిన్ దారాప్రయుక్తంబనే, భావంబో యని పల్కు కల్కిచెలి సంభావించుకాంచీపురి, దేవుం డీవుత సీనయార్యమణికిన్ దీర్ఘాయురారోగ్యముల్. శకాం. ౧. ౧. ఆం. భా. ౨. ౧౬౨.

గంబూర(ము)=కప్పురము.

సీ. ఏపీట సతులపాలిండ్లపై గంబూర నవహారము
లచిప్పకవుచు మాన్చు. ఆము. ౨. ౩.

సీ. మొత్తమై మారుతాయత్తమై గంబూర మెగ
య వితానముల్ బిగియ వలదు. వసు.౧.౧౪౧.
అం. భా. ౨. ౧౬౨.

జ: గంబూరరాజనాలు.

గంబూరరాజనాలు. వి.బ. (√గంబూర) ధాన్యవిశేషము.

సీ. సంపంగెపూవడ్లు జాజిరాజనములు గంబూర
రాజనాల్కన్నెసరులు. హంస. ౪. ౧౨౭.

గంభారి. సం. వి. ఈ. స్త్రీ. గుమ్ముడు Ɪ.

గంభీరము. సం. విణ. (అ. ఆ. అ) ౧. లోఁతు గలది. (నది, మొ.) ౨. దురవగాహము, గ్రహింపరానిది. (హృదయము అర్థము, మొ.) ౩. మంద్రము.(ధ్వని) వి. అ. పుం. ౧. తామర Ɪ. ౨. జంబీరము, నిమ్మ Ɪ.

గంభీరవేది. సం. వి. న్. పుం. తోలు ఊడునట్లును నెత్తురు కాఱునట్లును మాంసము ముక్కలుగా పడునట్లును బరిగోలలతోడను అంకుశములతోడను పొడిచి యెంత బాధ పెట్టినను ఒడలెఱుంగకుండునట్టియేనుఁగు; చిరకాలమునకు శిక్షను గ్రహించునేనుఁగు.

గంభీరిమ(ము). సం. వి. న్. పుం. గాంభీర్యము.

గగన(నే)చరము. సం. విణ. (అ. ఈ. అ) ఆకాశమునఁ దిరుగునది. వి. అ. పుం. ౧. పక్షి. ౨. గ్రహము. ౩. రాశిచక్రము.

గగనము. విణ.(చి.ని,శ.ర - సం.ఘనమ్?గహనమ్?) దుర్లభము.

సీ.గగనఘంటాపథక్రమణశీలున కెంత గగన
మయ్యె లతాంగి కానుఁజదలు. వసు. ౩. ౯౯.

ద్వి. వేఁడెదఁ గాదేని వెడలునాయుంప, వాఁడి
మిన్నైనను వార్ధి నింకింతు [illegible]
పవనతనూజ, కంథిదాఁటుట యెంత గగనం
బు నాకు. ౪౦. రా.యు. ౨౭౦ పా.౧౦౪౦.

గగనము. సం. వి. అ. న. ౧. ఆకాశము. ౨. (గణిత) శూన్యము, సున్న.

గగురు=గగ్గురు, గగురుపు. వి. భయహర్షాదులచేత మేనివెండ్రుకలు నిక్కఁబొడుచుట, రోమాంచము.

సీ. పులకలనంగను బులకరమనఁగను గగ్గురనం
గను గగురనంగ,గరుదార్పనంగను బరఁగు
రోమాంచంబు... ఆం. భా. ౧. ౧౪౧.

జ: గగురుపాటు, గగురుపాఱు, గగురుపాడము, గగురుపొడుచు, గగురుపొడుపు.

గగురుపా(ర్పా)టు. వి. (√గగురు) రోమాంచము.

గీ. గగురుపాటును వడఁకును గానిపింప, నెల్లను
మనోవితానంబు నెనసి క్రొల్వ,మంచుజిగిపట్టి
పొగడ విరించనుండు, గరుణఁ బౌలస్త్యజాన
కు సాక్షాత్కరించె. ఉ. రా. ౧. ౨౨౧.

సీ. పైపచ్చలతాళి మీఱ మొల్కలగగుర్పా
టుఁగంముక మూనె రత్నగర్భ. ఉ. రా. ౧.
౧౩౬.

గగురుపా(ర్పా)ఱు. అ. క్రి. (గగురు+పాఱు) గగురుపాటు కలది యగు.

మ. కమలాకామినిపాణిపంకజము సోఁకన్ మై
గగుర్పాఱ నక్కమలాక్షుం డనిశంబు సా
త్త్వికమునన్ గన్పట్టియున్ సద్విలాసము
నన్ సాత్త్వికమూనె... ఉ. రా. ౮. ౩౧౧.
పాం. ని. మాన. ౨౪.

గగురుపు(ర్పు)=గగురు. వి. రోమాంచము.

ఉ.గుప్పున నవ్వు డప్పుడఁతిగుబ్బలు మించె గగు
ర్పుకూర్పునన్. చంద్రా. ౬. ౧౪౨.

గగురుపొ(ర్పొ)డము. అ. క్రి. (గగురు+పొడ[illegible]ము) గగుర్పాటు గలది యగు.

(యోగనిష్ఠనివర్ణన) చ. జోటజోట ధారగా వడియుచుం గడ లెత్తుసుధారసంబు గ్రుం, గుటగుట నప్పటప్పటికిఁ గ్రోలుచు నాలుగురెండు మూలలన్, గుటిలత దాల్చుభోగిని గగుర్పొడమించుచు దక్షిణశ్రవస్తటవిసరత్పయోదనినదంబునఁ జొక్కుచు మబ్బు గ్రక్కుచున్. పాండు. ౪. ౪౮.

గగురుపొ(ర్పొ)డుచు. అ. క్రి. (గగురు + పొడుచు) రోమాంచిత మగు, పులకించు; (రోమములు) నిక్కు.

సీ. ...పులకలొత్తెను గగుర్పొడిచె... గీ....అనఁగఁ దగును రోమాంచనామముల్... సాం. ని. మాన. ౨౪.

చ...సమ్మదాశ్రులన్, దొలఁచినయట్లు వోయెడుఁ గనుంగవకాటుక జేఁటులెత్తఁ జె, క్కులమకరీవిలాసము గగుర్పొడుచున్ వారిఁ జూచువేళ...పారి. ౩. ౧౨.

గీ. కైదువలు విడిచి యొడళ్లు గగురుపొడువ, నంత నంతఁ గకావిక లైనవారిఁ, గని ముకుందుఁ కుబేరునిఁ గదిసి యేసెఁ, బ్రతిభయాశీవిషోపమబాణతతుల. ఉ. హ. ౧. ౪౧.

ఉ. గుబ్బమెఱుంగుఁజన్గవ గగుర్పొడుచున్...మనుచ. ౨. ౨౮.

క... మెయి గగుర్పొడువఁగ...పారి. ౧. ౧౨౨.

మహాస్రగ్ధర ... కాంచెన్, కలసంతానంబు మేనన్ గగురుపొడిచి కన్పట్టనున్నట్టి యేదున్. కళా. ౬. ౧౬.

గగురుపొ(ర్పొ)డుపు=గగురుపాటు. (√గగురుపొడుచు)

సీ. మొగలిపూఁబోదలు మోమునఁ జేర్చుచీరగాఁ బూరిమోసులు గగుర్పొడుపు గాఁగ...గీ. వేలప్రోయాలు దనముద్దుఁజాలిఁ దలఁచి, తెఱపి గనరానివంతలఁ గొఱలి యొఱలె. అచ్చ. రా. కిష్కిం. ౬౬.

గగ్గు. వి. గద్గదిక, డగ్గుత్తిక.

సీ. గగ్గునా వెలయు గద్గదిక ... ఆం. భా. ౧. ౧౨౨.

అ. క్రి. సంకోచించు. (శ. ర.)

గగ్గురు=గగురు. వి. రోమాంచము.

సీ. పులక లనంగను బులకర మనఁగను గగ్గురనంగను గగురనంగ, గరుదాల్పనంగను బరఁగు రోమాంచంబు...ఆం. భా. ౧. ౧౪౧.

గగ్గులకాడు. వి. జా. (గగ్గులు+కాడు) ధాన్యము రాల్చనకంకులరాశి. (శ. ర.)

వి. ౧. చెల్లాచెద రైనది; నిస్సారము.

సీ. తలలు వీడంగ విద్యాధరులు పఱచిరి గగ్గులకాడైరి ఖచరవరులు. పారి. ౫. ౩౭.

సీ. గగ్గులకాడైరి కలఁగి కోటాజిరి వెలవెల్ల నైరి నివ్వెఱఁగుపడిరి. హర. ౩. ౧౦.

క. చదిపెం గాలుబలంబులఁ, గదిమెన్ గుఱ్ఱంబుపోఁజు గగ్గులకాడై, చెదరంగ... కాశ. ౨. ౪౧. కాశీ. ౭. ౮౭.

౨. చెదరఁగొట్టునది.

ఉ. సిగ్గునకుం బికాపికలు చిత్తసమున్నతి పేరివార్తకున్, గగ్గులకాళ్లు శంకలకుఁ గన్కని యొగ్గుఁ బుట్టునలకున్, సగ్గివముగ్గిసల్ నిలువు సైరణకున్ గననీని మొత్తికో, ల్గగ్గడయూనకుం బతికి నయ్యో యథేష్టగహా ప్రసంగముల్. కపిక. ౩. ౨౨౯.

గగ్గులకాటఁగల్పు=నాశము చేయు, పాడు చేయు.

ఉ. డగ్గఱి యెవ్వఁడో కటకటా శివలింగము మీఁదిరత్నముల్, గగ్గులకాటఁగల్పె ముఖకంపలు తీవలు పెట్టె నేఁడు...కాశ. ౨. ౧౧౦.

గగ్గులకాడులు గావించు=వధియించు.

సీ. గగ్గులకాడులు గావించె ముగియించె...గీ...అనంగఁ బొందగు వధించె, ననుటకు సమాఖ్య నై. [illegible] భా. ౩. ౧౨౩.

http://telugutthesis.com

గగ్గులు. వి. బ. నుఱిచినకంకులు. (శ. ర.)

జ: గగ్గులకాడు.

గగ్గెర. వి. ఒకానొక చెట్టు. (ఇది తెల్లగగ్గెర, నల్లగగ్గెర అని ద్వివిధము.)

గీ. దవనమును గగ్గెరయు బిల్వదళము లాది, మైన పూజార్హవస్తువు లపుడు దచ్చి, వంతులకుఁ గొండపాడుపుగా వైచుటయును. ఉ. రా. ౩. ౨౦౧.

గగ్గోలు. వి. ౧. క్షోభము, కలఁత; అల్లరి.

గీ. అపుడు గొందఱు మృగయు లయ్యడవిఁ దూఱి, ఘోరముగ నెల్లకడల గగ్గోలు గాఁగఁ, గూఁత లిడి చోఁపుటయు మృగకులము గలఁగి, బయలువెడలినఁ గాంచి యప్పార్థివుండు. రసిక. ౧. ౧౦౯.

గీ. గొల్లవాడల నెల్ల గగ్గోలు పుట్టె ... నీలా. ౩. ౫౫.

గీ. గొల్లుగాఁ గూఁక లిడుచు గగ్గోలు సేసి, లేవకుండిన విసిగి యూలెంక లినుప, ద్రుడ్ల గుదియలఁ బిడికిళ్ల రోఁకళులను, మొత్తి ... అచ్చ. రా. యు. ౨౨౭.

౨. పరాక్రమము, శక్తి?

గీ. బేలుపోవనిపాలదిండ్ల నూలుకొనుచు, దీలుఁడఁ గొట్టునట్టిగగ్గోలువాఁడ. ప్రబంధ. ౨౨౪. (ప్రయోగాంతరము లేదు)

గగ్గోలుగ=౧. అధికముగా.

ఉ...గగ్గోలుగ నుప్పతిల్లె బిగిగుబ్బలపైఁ బులకాంకురావళుల్. గంధ. ౭౩.

౩. ఆకస్మికముగా?

క. ఈరీతి మెలఁగువారల, దారుల్ విని రాజుకొడుకు ధవళాఖ్యాకుం, డారా గగ్గోలుగ నన్నారివయిం బనుచు నని ఘనం బగుప్రేమన్. శుక. ౨. ౨౧౫.

జ: గగ్గోలుపడు.

గగ్గోలుప(వ)డు. అ. క్రి. (√ గగ్గోలు) ౧. క్షోభపడు, కలఁత నొందు.

(పురూరవుఁడు) గీ... ఏఁగెఁ జటులపటహ, ఘూర్ణితధ్వని దిశలు గగ్గోలుపడఁగ. కవిరా. ౩. ౧౪.

ద్వి. నేనొక్కరుండ నన్నిటఁ దోడొకరిఁ, గానక బెగడి నల్గడలు చూచుచును, బడలుచు గగ్గోలుపడి మోరటిలుచు. విష్ణు. పూ. ౩. ఆ. (శ. ర.)

౨. అతిశయించు.

వ... నీలంపుదిగ్గుల గగ్గోలుపడుకొనపాపెతెం గాఁగిలించిన పొగడగుంపులనట్టనడుమ... కువల. ౪. ౯౨.

గచ్చె=గ్రచ్చె. వి. (త. కళచ్చి. క. గజ్జిగె.) [illegible]

ఆ. ఇమ్ము వానియొద్ద నీనివాఁ డుండినఁ, జమ్ముఁ గాని యీవి సాగనీఁడు, కల్పతరువుక్రింద గచ్చచెట్టున్నట్లు... వేమన. ౨. ౭.

సీ. గచ్చగ్రచ్చనఁ జెల్వు గాంచుఁ గాచస్థాలి... ఆం. భా. ౨. ౪౯. (ఈయర్థము కాచస్థాలీశబ్దమునకు సంస్కృతనిఘంటువులలో లేదు.)

జ: గచ్చకాయలు.

గచ్చెకాయలు. వి.బ.(√గచ్చె)గచ్చకాయలాట, బాలక్రీడావిశేషము.

సీ. గచ్చకాయలు కిఱ్ఱుగానుఁగ త్రిప్పుట్లు, గుఱ్ఱపెక్కుడు మంటిగూండ్లు ... హంస. ౩. ౧౪౬.

గీ. గచ్చకాయలు దాఁగిలిమ్రుచ్చులాట, బంతి మొకమాట చిందఱపఱపులాట, లనెడు శైశవదుర్వృత్తి నధిగమించి. ప్రబంధ. ౬౧౩.

గచ్చె¹. వి. (క. గచ్చు=గార.) ౧. బంగారము సున్నము మొదలగువానిపూఁత.

http://telugutheses.com

సీ. పసిఁడిగచ్చుమర సోపానముల్ మూఁటఁ దుంగిత విశాలితయుఁ జిత్రితయు నైన, సభ... ఆము. ౪. ౫౯.

చ. ఇలఁ గలవస్తుసంతతుల కెల్లను గచ్చిడుమా స్వభావపాటలరుచి కేమొ వేఱె యొక డాలిక వచ్చునె లక్క నీట మమ్మలమిన దెంత ముగ్ధ యిది యంచుఁ బదాబ్జము లంగుళీముఖంబుల నగునట్లు మించునఖము ల్తెఱయన్ గొమరారు నింతికిన్. ఆము. ౫. ౩౪.

గీ. పచ్చవిలుతునినడయూడుగచ్చుకోల, పూనిక్క నవ్వేల్పుఁ జిగురాకుఁబోఁడియును నల, మానిపరమేశ్వరుని యాశ్రమంబుఁ జేరి. చంద్రా. ౩. ౯౭. ప్రబంధ. ౭౫.

౨. గోడ లోనగువానికి పూయుటకై యినుక చేర్చి దంచినసున్నము, గార.

గీ. కాలగుణయుక్తి మింటిచక్కటికి నెగయ, వాసవునిపట్టి పాదువుగా వైచి యాదు, గచ్చు చమరినదారుచక్రంపుబిళ్ల, వోలె నొయ్యనఁ బ్రాచి లేఁబ్రొద్దు పొడిచె. మనుచ. ౫. ౪౦.

౩. కాంతి.

(కృష్ణుఁ డను మేఘము) ఉ. క్రాలెడుపచ్చపట్టునునుగచ్చుల క్రొమ్మెఱుఁగై చలింప... హరి. పూ. ౬. ౧౧౬. (శ. ర. పా.)

౪. కపటము.

వ... పెచ్చు మల్లాడియును గచ్చులు సేసియును హెచ్చుకత్తులు దూసియు... ప్రబంధ. ౭౯౦.

గచ్చుగ = కపటముగ.

క. వచ్చి యిది యేమి చెలి యని, విచ్చలవిడి వీపుఁ జఱచి వెఱవకు మని లోఁ, జొచ్చిన భయమున వదరిన, గచ్చుగ నిట్లనియె గోపకన్యక పతితోన్. హంస. ౨. ౧౨౪.

చూ: గచ్చులాఁడి, గచ్చువిచ్చుగు.

గచ్చు² = గ్రచ్చు. విణ. గ్రసము, వర్ణలోపము గాని పదలోపము గాని కలిగినది.) పదము వాక్యము.)

ఆ. గచ్చుకొంతుకు నాఁగ గ్రస్తాఖ్య విలసిల్లు. ఆం. భా. ౧. ౧౧౯. (శ.ర.పా)

౨. బ. దంభములు, డాబులు.

సీ. గెలువనిరాజుకు బలుగచ్చులును మెండు వెలమి సంధ్యకు మైఘనేచ్ఛ మెండు. వేణు. ౧౪.

చూ: గచ్చువడు.

గచ్చులాఁడి. విణ. (గచ్చు¹లు + ఆఁడి) మాయలాఁడియగు స్త్రీ; స్త్రీ.

వ... మందరంబుఁ దెచ్చి పాతిపాతి సముద్రంబుఁ ద్రచ్చి చేఁజొచ్చిన యమృతంబు గచ్చులాఁడికి మెచ్చి చూఱవుచ్చి వియచ్చరులకు నోగిరం బిచ్చి తమ్ముఁ గట్టఁ ద్రాళ్లు తామె తెచ్చికొని రనువారును...లక్ష్మీ. ౨.౭౬.

ఉ...ఇటు వచ్చిన యచ్చరగచ్చులాంద్రలో, నే రుచిరాంగి చక్కనిది ... అహ. ౧.౭౨.

గచ్చువడు. అ. క్రి. (√గచ్చు²) లోపించు?

క. చొచ్చి శివదివ్యలింగముఁ, గ్రుచ్చి బిగియు నంటఁ బొదివికొని తన వెంటన్, వచ్చు జముఁ దలఁచి తాలిమి, గచ్చువడఁగ నతఁడు భీతగతి నిట్లనియెన్. శివలీలావిలాసము. ౨.

గచ్చువిచ్చుగు. అ. క్రి. (గచ్చు¹ + విచ్చు + అగు) కార్యము వికలమగు; వికలమగు.

గీ. ఆఱుమూఁడయ్యె గచ్చువిచ్చయ్యె ననఁగ, జెడిసె బుసిపోయె ననఁగను జెడియె ననఁగ, నాఖ్యలగుఁ గార్యవైకల్యమయ్యె ననుటకు... ఆం. శే. ౯.

గీ. అటుల జయభేరికారవం బతిశయింపఁ, జెలఁగి చనుదెంచు నతని కోల్తలకుఁ గాక, బెదరి బెదరి కలంగి కన్ జెదరి తొలఁగి, గచ్చువిచ్చయ్యెఁ బారశీకవ్రజంబు. కృష్ణ. ౩. ౩౯.

గచ్ఛత్. సం. శతృ. పోవుచున్న.

గజే. విశే. (సం. గజః) పెద్ద. (దీనికి వృత్తియందే ప్రయోగము కలదు. చూ. గజనిమ్మ)

జ: గజదండ, గజదొంగ, గజనిమ్మ, గజయీఁత.

గజకందము. సం. వి. అ. పుం. హస్తికందము, ఒక జాతిదుంప I.

గజకర్ణి. సం. వి. ఈ. స్త్రీ. ఓషధివిశేషము. (వాచ)

గజగజ. వి. వడఁకుటయం దగుఅనుకరణము.

ద్వి. కడు భయంబున వాఁడు గజగజ మేను,వడఁక దైన్యంబున వాపవు కెరఁగి. నవనాధ. ౩. ౨౨౬ పా. ౧౭ పం.

గజగామిని. సం. వి. ఈ. స్త్రీ. ఏనుఁగువలె నడచు స్త్రీ; స్త్రీ.

గజచ్ఛాయ. సం. వి. ఆ. స్త్రీ. ౧. పుణ్యకాలవిశేషము, శ్రాద్ధోచిత మగుసూర్యగ్రహణకాలము.

శ్లో. సైంహికేయో యదా భానుం గ్రసతే పర్వసంధిషు,గజచ్ఛాయా తు సా ప్రోక్తా తత్ర శ్రాద్ధం ప్రకల్పయేత్. (కల్ప.)

౨.ఏనుఁగుయొక్క ఛాయ.

గజచ్ఛాయము. సం. వి. అ. న. ఏనుఁగుయొక్క ఛాయ. పుం. మహిషము, దున్నపోతు.

గజత. సం. వి. ఆ. స్త్రీ. గజసమూహము.

గజదండ. వి. (గజ+దండ) మల్లవిద్యావిశేషము, పదిరెండుదండలలో నొకటి.

వ...అవ్వీరుఁడు సమదండ గజదండ కుక్కుటపు దండ మొదలుగాఁ గల పదిరెండుదండలయు ఖండపాండిత్యంబు దెలిసి...హంస. ౧. ౨౦౬. మల్లుపు. ౩. ౬౯.

గజదంతము. సం. వి. అ. పుం. ౧.ఏనుఁగుదంతము, ౨. బట్టలు మొదలగునవి ఉంచుటకు గోడకు కొట్టినకొయ్య. (వాచ.)

గజదొంగ. వి. (గజ+దొంగ) పెద్దదొంగ, గొప్పదొంగ. (బ్రౌ, వా.)

గజనిమీలనము. సం. వి.అ.న-ఏనుఁగువలె కన్నులు మూసికొనుట-౧. చూచియు చూడనట్లుండుట. ౨. కపటము, వంచన.

గజనిమీలిక. సం. వి. ఆ. స్త్రీ=గజనిమీలనము.

గజనిమ్మ. వి. (గజ+నిమ్మ-క. గజనింబ) లకుచము, పెద్దనిమ్మ I.

గీ. నిమ్మ యంచనఁగా జంభలమ్ము దోఁచు,నదియొ
గొప్పైన గజనిమ్మ యనఁగఁ దగును. ఆం. భా. ౨. ౪౨.

రగడ. నెలకొనుచుఁ బ్రబలుగజనిమ్మలను నిమ్మలను. భాను. ౨. ౬౯.

గజపతిలాగీలు. మి. వి. బ. ధాన్యవిశేషము.

వ...కొఱుసంపెఁగలు కందర్పభోగులు గజపతిలాగీలు బొండడీలు... అనుమాటనాలుగువగల పైరులచేరుడుబియ్యంపువట్టిపసాదంబులు... ప్రబంధ. ౧౧౨.

గజపిప్పలి. సం. వి. ఈ. స్త్రీ. పిప్పలీభేదము I.

గజపుటము. సం. వి. అ. పుం. పుటము వేయుటకై గజములోఁతు త్రవ్వినగోయి. (వాచ)

గజబంధని. సం. వి. ఈ. స్త్రీ. ఏనుఁగుసాల.

గజబంధిని. సం=గజబంధని.

గజభక్ష్య. సం. వి. ఆ. స్త్రీ-ఏనుఁగులు తినఁదగినది-సల్లకి, అందుగు I.

గజమాచలము. సం=కరిమాచలము. (కల్ప)

గజేము. వి. (సం. గజః. హిం.గజ్) ఇనుపసలాక, ఇనుపయీఁచ; తుపాకిలో మందు దట్టించెడి యినుపసలాక. (వా)

గజము. సం. వి. అ. పుం. ౧. ఏనుఁగు. (భద్రము, మంద్రము మృగము అని గజజాతులు మూఁడు. త్రివిధగజములకును మానభేదముచే అరాళము, అత్యరాళము, మధ్యము, కనిష్ఠము, వామనము

అని నామములు గలవు. మఱియు పిష్టకము, వ్యాళకము, పూతనము, మాతృకము, మాయూకము, పంచమంగళము మున్నగు గజభేదము లనేకములు కలవు. గజముయొక్క శిరఃపిండములు కుంభములు. కుంభముల క్రిందిచోటు ఆరక్షము. కుంభముల నడిమిచోటు విదువు. చెక్కిలి కటము. నొసలు అవగ్రహము. కనుగ్రుడ్డు ఈషిక. కడగంటిచోటు నిర్యాణము. కర్ణమూలము చూళిక. దంతమూలము కరీరిక. దంతమధ్యము శంఖము. అడ్డముగా విసరఁబడినకొమ్ముదెబ్బ పరిణామము. నొసటిబుడిపి వాతకుంభము. వాతకుంభము క్రిందిచోటు వాహిత్థము. వాహిత్థము క్రిందికొమ్ములలోపలిచోటు ప్రతిమానము. తొండము శుండ. తొండముచివర కర్ణిక. తొండమున వచ్చుతుంపురు వమథువు. ముఖమునందలిబొట్ల(=పొడల)గుంపు పద్మకము. మూఁపు ఆసనము. మేఘము కకుదము. మోఁకాలు ప్రోహము. మోఁకాలి క్రిందిచోటు సందానము. పిక్కకుముందుచోటు అయస్కారము. ప్రక్కచోటు పక్షభాగము. ముందఱిచోటు దంతభాగము. ముందటికాళ్లపిక్కలు మొదలుగాఁ గలచోటు గాత్రము. వెనుకటికాళ్లపిక్కలు మొదలుగాఁ గలచోటు అవరము. మెడను గట్టెడుగొలుసు కలాపకము. కాళ్లఁ గట్టెడుగొలుసు త్రిపది. నడుమునఁ గట్టెడుమోకు వరత్ర. దీనిని ఆయితముసేయునపుడు మెడను గట్టెడుత్రాడు సజ్జన. వీపుమీఁదఁ బఱచుకంబళము విధానము. గంత శారి. ఇది నీళ్ల మునుఁగుట నిర్వాణము. దీనిఅలంకారము శృంగారము. దీనినిఁ బట్టుటకు త్రవ్వెడుపల్లము అవపాతము. దీనికిఁ గలిగెడు పిత్తజ్వరము పాకలము. మదము దానాదికము.) ౨. ఎనిమిది అనుసంఖ్య. ౩. మూఁడడుగులపరిమాణము, ముప్పదియాఱంగుళములు. (శ్లో. సాధారణనరాఙ్గుళ్యా త్రింశదఙ్గుళకో గజః. అనువాక్యము ననుసరించి ముప్పదియంగుళములు.)

గజమోటనము. సం. వి. అ. పుం-ఏనుఁగును హింసించునది-సింహము. (విల్యమ్స్.)

గజయాన. సం. వి. ఆ. స్త్రీ. ఏనుఁగునడకవంటినడక గలస్త్రీ; స్త్రీ.

గజయీఁత. వి. (గజ + ఈఁత) గొప్పయీఁత. (వా.)

గజరిపువు. సం. వి. ఉ. పుం. ౧. సింహము, ఏనుఁగుగొంగ. ౨. గజాసురశత్రువు, శివుఁడు.

గజరుగజరులుపోవు. అ. క్రి. (గజరుగజరులు + పోవు) పులకరించు.

క. జవరా లగుకాపాలినిఁ, గవుఁగిటఁ జన మేను గజరుగజరులుపోఁగా, నవిరళసుఖమున హృదయం, బివతాళింపంగ బౌద్ధుఁ డిట్లని పలికెన్. ప్రబోధ. ౩. ౮౬.

(భిక్షుః-సానందం పరిష్వజ్య రోమాంచమభినీయ జనాంతికం. అహో సుఖస్పర్శా కాపాలినీ. సం. ప్రబోధ. ౩.)

గజసాహ్వయము. సం=గజాహ్వయము.

గజాజీవుఁడు. సం. వి. అ. పుం-ఏనుఁగువలన బ్రతుకువాఁడు-మావంతుఁడు, మావటీఁడు.

గజాననుఁడు. సం. వి. అ. పుం. వినాయకుఁడు, ఏనుఁగుమోముసామి.

గజాశనము. సం. వి. అ. పుం. అశ్వత్థము!. న. తామరవేరు.

గజాహ్వా. సం. వి. ఆ. స్త్రీ. ౧. గజపిప్పలి!. ౨. హస్తినాపురి.

గజాహ్వము. సం=గజాహ్వయము.

గజాహ్వయము. సం. వి. అ. న. హస్తినాపురము.

గజిబిజి. వి. ౧. క్షోభము, కలఁత, కలవరము.

చ. గజిబిజి లేక యుబ్బున యఖండితశౌర్యము నస్త్రవీర్యమున్, భుజబలముం బొగడ్త వడ... భార. భీష్మ. ౨. ౩౩.

క...నిత్యమును హరికిన్, గజిబిజి లేక తలంచిన, మనుజులకును నతని యందుఁ జొరఁగా వచ్చున్.

http://telugutthesis.com

భాగ. ౧౨. ౭. (ఇట మనశ్చలనము అని భావము.)

క. గజదైత్యుఁ డివ్విధంబున, గజిబిజి సేయంగఁ గాశికానగరమునం, బ్రజనితభయకంపమునం, బ్రజ తామరపాకునీళ్లభంగిఁ దలంకెన్. కాశీ. ౯. ౧౬౬. (శ.ర.పా.) భార. ద్రో. ౪. ౨౯౫.

౨. తమకము; ఉద్రేకము.

వ. ...చరదేశం బాపోశనంబుగొనం దమకించుత నబలంబు గజిబిజి యుడిపికొని గోగణంబుల యగపా టూహించి... భార. విరా. ౩. ౧౩౧.

ద్వి. మంగళశివకథామహితసంగ్రహ, సంగతి గొన్నివాసరములు సలిపి, కల్యాణమున కభిగమనంబు సేయఁ, గల్యాణమున భక్తి గజిబిజి పుట్టె. పండితా. మహిమ. ౧౦౧ పౌ.

౩. అల్లరి.

క. అజుఁ డరుగుదెంచి గురునిన్, రజనీకరుఁ గాంచి యిట్టిరచ్చలు గలవే, గజిబిజి వల దని తారా, గజయానం జేరఁబోయి గ్రక్కునఁ బలికెన్. శశాం. ౫. ౧౨౭.

గీ. పొదువు పోనీక పట్టుము భూమిదేవ, వచ్చె యనుకొంచు వచ్చి కవాటముగడె, యెడపి వంతనె తద్భర్త యింతితోడ, నెవ్వఁ డీతండు గజిబిజి యేమి యనుచు. హంస. ౫. ౨౪౨.

౪. సందడి, ప్రాణిసమూహధ్వని.

సీ. కామాదిఖగములగజిబిజు లడఁగ దేహాభిమానాదిత్యుఁ డస్తమింప. సీతారా. ౧. ౧౮౭.

వ. ...తదుగ్రతకుం గాక చీకాకుపడు ప్రజలగజిబిజు లాలించుచు గౌడపతి ... కళా. ౮. ౭౩.

వ. అత్యవసరంబునఁ గళాపూర్ణుఁడు తదాగమనంబున కెదురుచూచుచుండి వారిగజిబిజి కొంత చేరువను వినంబడిన... కళా. ౭. ౧౨౦.

౫. మ్లానత, వాడుట.

క. భుజగర్వ మడఁగఁ జొట్టిన, భుజగాస్త్రము లిట్టు నట్టుఁ బొరలంబడినన్, గజిబిజి లేదు మొగంబున, మఱ బాపురె వీనిఁ బోల మగలుం గలరే. ఉ. హరి. ౫. ౨౭౦.

౬. పీడ, బాధ.

చ... వైరజపులతాంతబాణుఁడు కరస్థితపల్లవఖడ్గధారచే, గజిబిజి చేసె నేని మఱి కార్యము దప్పు నటంచు గొబ్బునన్. రాజ. చ. ౩. ౮౩.

విణ. ౧. కలవర మొందినవాఁడు; కలవర మొందినది.

క... చాలఁ గలకలపడుచున్, గజిబిజియైరి సభాస్థలిఁ, బ్రజ లెల్లను బొట్టివడుగుఁ బాఁపనిరాకన్. భాగ. ౮. ౫౩౪.

వ. అని తెగువం బలికిన నమ్మునుప గజగజ వడంకి గజిబిజియై యంతరంగంబున నిట్లని చింతింపం దొడంగె. సురా. ౮౮.

౨. పోయినది.

క. పొలఁతుక నిజదయితునకై, కలమానధనంబు చాల గజిబిజి గాఁ దా, నిలుపడియును గులగతియును, దలఁపమియు త్రపావినాశదశ యనఁ బగఁగున్. కావ్యా. ౨. ౭౬.

౩. నలఁగినది.

సీ. ఈగుబ్బ లిఁకమీఁద నాగోటికొనధాటి గదిసిన గజిబిజి గాక యున్నె. కువల. ౩. ౫౪.

జ: గజిబిజించు, గజిబిజిపడు.

గజిబిజించు. అ. క్రి. (√ గజిబిజి.) ౧. కలవరపడు, కలఁతపడు.

వ. అట్టియెడఁ దదీయసైన్యంబు గజిబిజించిన. ఉ. హరి. ౩. ౭౮.

౨. గడబడచేయు.

ద్వి. చనుదెంచి ముష్టికచాణూరముఖ్యు, లెనయు రంగస్థల మెల్లఁ దారగుచు, భుజ మప్పళింపుచుఁ బోరి విజృంభించి, గజిబిజింపుచు నం

http://telugthesis.com

డఁగా నంతలోన. ద్వి.భాగ. ౩. ౫౧ పా.

గజిబిజిపడు. అ. క్రి. (గజిబిజి + పడు) కలఁత నొందు.

క. గుజగుజలువోవువారును, గజిబిజిపడువారుఁ జాలఁ గలకలపడుచున్, గజిబిజి యైరి సభాస్థలిఁ, బ్రజ లెల్లను బొట్టిపడుగుఁబాఁపనిరాకన్. భాగ. ౮. ౫౩౪.

గజ్జ. వి. తొడసందు, వంక్షణము.

సీ. గజ్జ నాఁ దనరు వంక్షణము...ఆం. భా. ౨. ౧౩౬.

(హనుమంతుఁడు) క. జలనిధులు జానుదఘ్నం, బులు గాఁ గులగిరులు గజ్జపాదువులు గఁ దా, రలు దలపువ్వులు గా దిక్కులు కడవం బెరిఁగెఁ గనకకుధరముభంగిన్. భా. రా. సుం. ౩౦౮.

జ: గజ్జదుముకు.

గజ్జదుముకు. వి. (గజ్జ+దుముకు) మల్లవిద్యావిశేషము. (ఇది లోగజ్జదుముకు, వెలిగజ్జదుముకు-అని ద్వివిధము)

వ... లోవెలిమారణగజ్జదుముకునఱుకు లనునఱుకులును...మల్లుపు ౩. ౬౯.

వ. ... లోవెలిగజ్జదుముకుమారణనఱుకు మొదలైనయిరువగలనఱుకులు... ప్రబంధ. ౭౮.

గజ్జి. వి. (సం. కచ్ఛూః) కచ్ఛువు, తీఁటకుఱుపు.

సీ...గజ్జి, చిడుము నా ఖర్జువు చెలఁగును...ఆం. భా. ౨. ౧౨౯.

గజ్జియ(జ్జె). వి. క్షుద్రఘంటావిశేషము, ఒకవిధమగుచిఱుగంట.

ద్వి. చెందమ్మిరేకులఁ జెనకుపాదములఁ, జెందినపసిఁడిగజ్జియలు నందియలు. ద్వి. పరమ. ౧. ౩౪ పా.

ద్వి. అంత నొయ్యన దోఁగియాడంగ నేర్చె,నంత బంగరుగజ్జియలును...ద్వి. పరమ. ౫. ౩౭౭.

ఉ. చక్కనితండ్రి పాదజలజంబుల గజ్జెలు మ్రోయ ముందు మా, చక్కి నటించు విప్ప డొకపారి యయో వాడవు...ఉ. రా. ౧. ౧౮౪.

సీ...బుగజ చిఱుగంట మువ్వ గజ్జె యన క్షుద్ర, ఘంటావిశేషముల్ గన్పట్టుచుండును...ఆం. భా. ౨. ౧౫౧.

జ: గజ్జెగొలుసు.

గజ్జు. వి. మదము.

గజ్జుపట్టు=మదించు; అధిక మగు.

ద్వి. కర్మజాడ్యము మాని గావింతురని, మర్మంబుఁ జెప్పెద మఱి మొనర్చుటకు, గజ్జుపట్టిన యహంకారంబు పసువు, రజ్జుస్వాయుపూరకమె యూపంబు,మనసు జ్ఞానమె యగ్ని... ప్రభు. ౪. ౧౩౫ పా. ౧౯ పం.

గజ్జురేఁగు=మదించు.

(శరదృతువర్ణనము) గీ. చెల్లు శోభల్లె మంకెన లుల్లసిల్లె, కాలకంధరవాహంబు గజ్జురేఁగె. పాండు. ౪. ౩౭.

జ: గజ్జులాఁడు.

గజ్జూరము. వి. (సం. ఖర్జూరః) ఖర్జూరము. (శ. క.)

గజ్జులాఁడు. విశే. (గజ్జు + ఆఁడు) గర్వి, మదించినవాఁడు

వ అని యజ్ఞుండు పల్కిన నా గజ్జులాఁడు మోఱకంబున మొగ మడ్డంబు గదల్చి...హంస. ౭. ౬౧.

గజ్జెగొలుసు. వి. (గజ్జె+గొలుసు) స్త్రీపాదాభరణవిశేషము, పాఁజేబులు. (శ. ర.)

గటక. వి. ౧. పిండితోఁ జేసినజావ, అంబలి. (శ. ర, బ్రౌ.) ౨. లేపనార్థము నూతి యుడికించినపిండి. (చి. ని, బ్రౌ.)

గట్ట. వి. (సం. ఘట్టనా) సిద్దనోటికి వేసి గట్టించెడు బిరడ. (శ. ర.)

గటన. వి. (సం. ఘట్టనా) గట్టించుట. (శ. ర, వా.)

గట్టము. విణ. గట్టిది.

చ. పదవు లిడంగ నాత్మఖురపాతములం గనకాద్రి చెంగటం, గర మపరంజిరా మెఱసుగట్టపు నేలలు చూర్ణితంబులై, ఖురళికలట్లయాటబలఘోటకకోటికి సేదదేఱఁగాఁ, బొరలుటకయ్యెడం వెదకఁబో వలదయ్యె రజఃప్రదేశముల్. కవిక. ౨. ౧౦౦.

గట్టి. విణ. (క. గట్టి) ౧. కర్కశము, కఠినము; దృఢము.

సీ. కలిమి విల్కులకొల్కి గబ్బిగుబ్బలగట్టితన మెఱింగినయురస్థలము మెఱయ. దశా. ౫. ౪౬.

గీ. బుద్ధ నీగట్టిహృదయసంపుటముఁ దాఁకి, కుంఠితము లయ్యె మరునంపకోల లెల్ల. నైష. ౭. ౧౩౯.

గీ. గట్టి కటికి ఘనంగఁ గన్పట్టు దృఢము. ఆం. భా. ౩. ౨౩.

౨. బిగువైనది, సడలనిది.

క. అని పొగడుచు నొయ్యారపు, టనువున జడలల్లి జిలుఁగు లనుపయ్యెదలం, జనుకట్లు గట్టిగట్టిగ, ననిమిషకాంతలు లతాంతహరణోత్సుకలై. మనుచ. ౩. ౭౩.

౩. గుల్లకానిది; తఱచైనది, దట్టమైనది.

గీ... గట్టివఁహో... శుక. ౩. ౫౦.

సీ... గట్టికమ్మిదుప్పటి... శుక. ౨. ౨౪౧.

౪. అధికము.

గీ. అట్టి శ్రీపర్వతము చూచినట్టివారు, గట్టిపుణ్యంబు చేసినయట్టివారు. విక్ర. ౧. ౧౯౬.

౫. నిశ్చితము, నిజము.

ఆ. ఇతనికడుపు వ్రచ్చి యిందిష్ట రత్నంబుఁ, గాంచిరేని తనదుకడుపు వ్రత్తు,రఱక చంపి పోదు రూరక విడువరు, కడుపు వ్రచ్చు టెట్లు గట్టి తనకు. కేయూర. ౩. ౩౩౧.

౬. దిట్ట.

సీ. వేగశాస్త్రంబులు వదకి [illegible] తలఁబోలఁ గట్టువడిరొ. భాగ. ౧౧[illegible]౯౦.

వి. ౧. గట్టితనము, దృఢత్వము.

ఉదా: ఇనుపపెట్టెయొక్క గట్టి కఱ్ఱపెట్టె[illegible] రాదు.

౨. పొల్లుకానిగింజ.

(బలరామునిమాటలు) గీ. మాగధాధమ బహు[illegible]న్యమర్దనమున, కేల రోఁకలి గైకొంటి నిది నిజంబె, యింక మీలోన గట్టి పొల్లేరుపఱచి, చెఱుగఁ జక్రంబె చాలద శ్రీహరికిని. దశా. ౯. ౫౦.

౩. శౌర్యము.

ఉ. ముందర రాజుఁ బుచ్చి బలముల్ గలయం బడి గోవ్రజంబులన్, దండడివెట్టుమంపఁ బిఱుఁదన్ నడిపింపఁగఁ బంచి గట్టియై, నందఱు నింతకున్ వెనుకయై మొన దేర్చి చనంగ ...భార. విరా. ౪. ౧౭౪.

సీ ... కడిమి యుక్కు కఱపు గట్టి కడిఁది. గీ. నాఁగ శౌర్యాభిధానంబు గాఁగఁ దెలుఁగు. ఆం. భా. ౨. ౨౨౧.

౪. ధృతి, ధైర్యము.

గీ... ఉదుటు గట్టి, దిట్ట మురిపి బిగువు నాఁగ ధృతికిఁ బేళ్లు. ఆ. సం. మాన. ౫౩.

౫. కణిక.

సీ. హరిహరబ్రహ్మమహానుభావంబు లొక్కటిగాఁ గఁ గరఁగినగట్టి యనఁగ. భార. విరా. ౨. ౨౪౧. (ప్రాఁతప్రతి, చి. ని. పా)

౬. బాలురు వ్రాసికొనుమ్రానిపలకలమీఁద బొగ్గుపొడి పసుపు కలిపి పూయుపూఁత.

ఉ. దేవి తమోమషీరసము తేటఁ బొసంగఁగ గట్టి వెట్టి యం,కావలి వ్రాయఁగాఁ దొడఁగె నంబరసంపుటకాంతరంబునన్, బూవిలుకాని శౌర్యగుణముల్ హరిణాంకుఁడు ముత్తియంబులం, దావడముల్ రచించినవిధంబున రక్ష[illegible]బులన్. నైష. ౭. ౧౬౦. (వేదం.

http://telugumthesis.com

పా- ప్రాఁత ప్రతులపాఠమునుబట్టియు కట్టించు అనుగుంటూరుమండలము వాడుకనుబట్టియు 'కట్టి పెట్టు'గా గ్రహించి కట్టించు అనునర్థము చెప్పుట మంచి దని తోఁచెడిని. కట్టించు=బొగ్గుపొడి పసరు మొదలగువాని చేత-పలకకు-పూయుపూఁత. గుంటూరువాడుక.)

గట్టిగ (గా)=౧. కఠినముగా.

ఉ. గట్టిగ నుండుకొండలును...నీలా. ౨. ౨౩.

౨. శ్రద్ధతో, సావధానముగా.

క. అటు లేనియుఁ జెప్పెద నీ, కటిపాటితలపోఁత లెల్లఁ బోవ నడుపుమా, చట ముడుగు నెమ్మనము నొ,క్కటిగా నొనరించి గట్టిగా విను మధిపా. పాండు. ౫. ౫౦.

౩. పూర్ణముగా.

క. ఇట్టిదినంబులు ముప్పది, నెట్టన పద్మజున కొక్క నెల యట్టి నెలల్, గట్టిగఁ బండ్రెండగు నమ, యట్టిసమలు నూఱు బ్రహ్మయాయుస్సు సుమీ. వి. పు ౧. ౭౧.

౪. స్పష్టముగా.

ఉ. ...వంశ మెల్లఁ బ్రా,తమ్మగు నీదుచర్య వని ధాతపడంతియె యానతిచ్చె స్వ,ప్నమ్మున వచ్చి తావకగుణంబులు చూచినయట్ల గట్టిగన్. కళా. ౪. ౧౨౬.

క. చిట్టుములు ప్రబ్బెఁ దాఁగను, పట్టికి నిటమీఁద ధర్మపథమున నిటులం,బుట్టెడు నరుచి యటంచున్, గట్టిగ జనములకుఁ దెల్పుకైవడి దితికిన్. దశా. ౩. ౧౦౬.

౫. బాగుగా అనునట్లు.

సీ. హీరకుట్టిమభూము లిసుకనేల లటంచు గట్టిగా నడుగులు పెట్ట వెఱచు. దశా. ౧. ౨౭౨.

౬. నిశ్చితముగ.

క. అట్టియుపాయము నీకుం, దట్టిన నృపుపొందు మాట దలఁపుము లేదా, గట్టిగ నీమగఁ డెఱిఁగిన, యట్టయినను సిగ్గుపాటు లొఁగదె చెలియా. హంస. ౨. ౧౨౭.

౭. నిశ్చలముగ, కదలకుండఁగ.

క. తగ మేహనంబుపై సవ్యగుల్ఫ మిడి దానిపైఁ దదవ్యం బిడి గ,ట్టిగఁ గూర్చుండుట యోధ, వ్యగణా మోక్షాసనాఖ్యమై పెంపొందున్. కళా. ౫. ౧౫౭.

౮. రూఢము.

ఉదా: పద్యము గట్టిగా రాలేదు.

౯. దగ్గరగా.

ఉదా: గట్టిగా మాటలాడినఁ గాని నాకు వినఁబడదు.

గట్టినైసుది=ప్రౌఢ.

సీ ..గట్టినైసుదియుఁ బ్రోడ యనఁగఁ దగుఁ బ్రౌఢ. సాం. ని. మాన. ౧౩.

గట్టివాఁడు=దిట్ట, సమర్థుఁడు. (మహాత్త్వమహాదర్థకరూపము 'గట్టిది')

ఆ. గట్టివాఁడ వగుటఁ గార్ముకనిపుణత, గలుగుట శరవిద్య ఘనుఁడ వగుట, ధైర్యశాలి వగుట శౌర్యధురీణుఁడ, వగుట నిన్నెఱుంగనయ్యె నేను. రామయామాత్యకృతగరుడోపాఖ్యానము. ౨ ఆ.

ఉదా: వాఁడు గణితశాస్త్రములోఁ జాల గట్టివాఁడు.

జ: గట్టిపాఱు, గట్టివ, గట్టినా, గట్టివాతనము, గట్టివాయి.

గట్టించు. స. క్రి. (√ గట్టి? క. గట్టిసు.) గట్టన చేయు.

సీ. గంధపుఁబొడి వైచి గట్టించి యందుపై నెల రాలఁ గట్టిన నెలవునందు. యయా. ౫. ౯౮.

గట్టినబోది. వి. బాలక్రీడావిశేషము.

సీ. చిడుగుడువ్వలపోటి చెండు గట్టినబోది యల్లి యుప్పునఁబట్టె లప్పళాలు. కాశీ. ౩. ౩౩. ప్రబంధ. ౬౧౩.

గట్టిపాఱు. అ. క్రి. (గట్టి+పాఱు) గట్టిపడు, బెదరుతీఱు.

గీ. వాఁడు నానాఁటి కభివృద్ధి వహిలఁ బెరిఁగి, కా
కలనుదేటి గడి మీఱి గట్టిపాటి, రాలుగాయత
నాన బేరజపుదారి, నారితేటియు బలుగుంట
మారి యయ్యె. హంస. ౪. ౧౧౦.

(గ)ట్టెల్లు. అ. క్రి. (సం. ఘట్) సమకూడు, సంభవించు, ఘటిల్లు.

ద్వి. నెట్టికిఁ గర్తంబు తిట్టు దేవరకు, గట్టెల్లె నింతి
య కావున మతియు, భక్తుని మ్రింగినపచ్చిర
క్కసుఁడు, భక్తుని జంపఁ జాల్పడునూనగాఁ
డు. బస పు. ౫. ౬౮౩ పం. (ప్రయోగాంతరము కనఁబడలేదు.)

గట్టెన=గట్టివా.

విణ. (ధూర్తుఁడు.)

ఉ. గట్టిన చేఁతలుం బసలుఁ గల్లతనంబులు నీవు పు
ట్టఁగాఁ, బుట్టినవి...పారి. ౧. ౧౨౭.

గట్టివా. విణ. (గట్టి+వా) ౧. మాటకారి.

(కార్తవీర్యార్జునుని క్రీడావర్ణనము)

గీ. గట్టివా యొక్కఁడె సహస్రకరునిమీఁదఁ, ద
ఱుము గాన్కొనుశైవాలకమును నించి, తలఁ
పనిది యొక్కటియె యయుక్తం బటంచు, వి
భుఁడు చిఱునవ్వు నవ్వ నవ్వించె సఖుల. ఉ.
రా. ౩. ౨౧౫.

౨. కఠిన మైనవాక్కు గలది, పరుష మైనవాక్కు గలది; ధూర్తురాలు; దుష్టురాలు.

గీ. తఱిలి పలుమఱుఁ జెవులు చీఁదఱిగొనంగ, బిట్టు
మొరసెను వస త్రాగినట్టు లట్టి, గట్టివాజాడ
లెట్టుగాఁ బట్టువడియె, బెట్టుగా నిన్ను నెసఁ
జెఱఁ బెట్టియుసను. నీలా. ౩. ౨౯.

మ...లోఁ దాల్మియూ, ధనిఁబాడం బులకాంకు
రంబు లొనగూడం గట్టివాయింతి వే, చని
యవ్వాకిటి కడ్డమై నిలిచి కాంత్యం బట్టఁగాఁ
బోయినన్. సారంగ. ౨. ౯౩.

చ. ఉడుగక బుద్ధిమత్తులిడ నోపి యొకర్లఱి
లేక యుండఁగాఁ, గడు నెదలోఁ దలంచుకో
ని గాటపుమక్కువఁ బ్రోదిసేయున, య్యొడయ
నిఁ బాసి యాగడపుటోజలఁ ద్రిమ్మరునట్టిగ
ట్టివా, పడఁతుక యొయ్యొడన్ దలఁకుఁ బాసిన
వెండ్రుక గాదె యెన్నఁగన్. అచ్చ. రా. అ
యో. ౭౨.

౩. దుష్టుఁడు.

దండకము...కన్నతోఁ బ్బెట్టైనిం బట్టి యిట్టట్టు
గా బిట్టు దట్టించుచుం జెట్టులం బెట్టుబల్గట్టి
వారక్కసు న్నెక్కసం బైన పేరుక్కతో ను
క్కుఁ గంబంబునం బుట్టి గిట్టింపవా...అచ్చ.
రా. యు. ౧౬౧.

౪. దిట్టఁడు.

సీ. పెనుఁబాఁపపేరు వేసినగట్టివా కుంభిదైత్యా
వరోధవైధవ్యదాయి. వరాహ. ౬. ౯౯.

౨. ధూర్తస్త్రీ, గట్టివాయి.

సీ. గట్టివా జంత టాఁగ గయ్యాళి యనఁగను ధూ
ర్తయోషాభిధ దోఁచుచుండు. ఆం. భా. ౨.
౧౧౭.

గట్టివాతనము. వి. (గట్టివా+తనము) గయ్యాళితనము, ధార్ష్ట్యము.

వ. వెంట వెంట వచ్చు నిజచ్ఛాయలంగని తమ్మునం
త నంతఁ జూపెట్టుక వచ్చునొంటరితమ్మికం
టులని యుప్పట్టున గట్టివాతనంబులు గనుప
ట్టఁ దమనేరమి వారిపై నారోపించి ...చం
ద్రా. ౫. ౬౩.

గట్టివాయి=గట్టివా.

వి. (ధూర్తస్త్రీ, గయ్యాళి.)

క. వంచాడించక తాలిమి, డించక బిగువాఱి
దల్లడించక మదిలో, నించుక యైనను ..జ
లి, యించక యాగట్టివాయి యిట్లని పలికెన్.
సారంగ. ౩. ౨౦౬.

సీ. గట్టివాయి యనంగ గయ్యాళి యనఁగ యు

http://telugutthesis.com

న ధూర్తసతికిఁ నాహ్వాయము లమరు. ఆం. సం. మాన. ౪. సాం. ని. మాన. ౫.

గట్టివాలు. వి. ('గట్టువాలు' అని శ. ర. కాని భారతాదుల పెక్కుప్రతులపాఠమును బట్టియు, కన్నడమును బట్టియు 'గట్టివాలు' అని గ్రహింపఁబడినది-క. గట్టి=పరిమళద్రవ్యము,యుండ. వళి-స్త్రీప్రత్యయము. గట్టివళి=సైరంధ్రి, గంధకారిక.) సైరంధ్రీజాతిస్త్రీ, పరులయింట నుండి గంధపుష్పములచే నలంకరించు స్వతంత్రస్త్రీ; గంధపుష్పాదుల నమ్ముస్త్రీ.

ఆ. ఏను గట్టివాలు నైన నా కెవ్వరు, కడుపుకూడు
వెట్టి కట్టఁ జీర, యిచ్చి సాకతమున నేలుదు
రట్టివా, రలకుఁ బనులు సేసి మెలఁగుబుద్ధి.

క. వచ్చితి ... భార. విరా. ౧. ౨౯౭, ౨౯౯.

సీ. గట్టివాలై లక్ష్మి కైసేయుచున్నది చేరి యంతః
పురస్త్రీజనముల. కాశీ. ౭. ౫౭.

(కుబ్జ అనినమాట) మ. కలపం బెవ్వరు గూర్చి తెచ్చి
వను నిక్కం బొల్లఁ డెల్లప్పుడున్, జలకం బా
డి మదాగమంబ మదిలోన న్వార్చుఁ గంసుం
డు రా, జెలమిన్ మెచ్చినగట్టివాలిది యనన్
హృద్యక్రియావిద్యఁ జే, శలనై యుండుదు
...హరి. పూ. ౯. ౨౭. కాశీ. ౨. ౧౪౬.

గీ. ఏకజాతిసుమంబు లనేకజాతి, కలితసుమనఃక
దంబమ్ముగా నొనర్చి, వలచి తరితీపు పుట్టించి
పిలుతు రర్థి, గట్టివాలుపడంతు లప్పట్టణమున.
తపతీ. ౧. ౬౧.

చ. దల మగుచంద్రఖండములు దారలు సాంకవ
మొప్పపాణిపాటల మగుదంతభృంగరవటంబు
శశాంకుఁడు కుంకుమైనచీ, గలజిగి కెంపుగా
బయటిరథ్యల నొప్పదు రిందుకాంతవే, దులప
యి సంధ్యయే బహుళఁ దోఁచె నన న్బరి గ
ట్టివాల్సతుల్. ఆము. ౨. ౨౩. చంద్రా. ౧.
౩౬.

గట్టు. వి. ౧. పర్వతము.

ఆ. గాడ్పువేల్పుపట్టి గట్టెక్కి యుక్కునఁ, జూ
చె నూటి కేటికోటిమగని, భావినేతు వచ్చు
పడ లంకకడపను, నూత్రపట్టుమాడ్కిఁ జూ
డ్కి వెలుఁగ. రామా. ౬. ౯౨.

సీ... గట్టు నాఁ దీరవగంబు లలరు. ఆం. భా. ౩. ౫౩.

౨. తీరము, ఒడ్డు. ఆం. భా. ౩. ౫౩.

గట్టులయెకిమీఁడు=అద్రిరాజు, హిమవత్పర్వతము. రామ. ౨౧౩.

గట్టురాజల్లుఁడు=శివుఁడు. రామా. ౧. ౪౩.

గట్టుచాటునిక్షేపము=పర్వతముక్రింద నుండునిధి. (అసాధ్యము, వశము గానిది అని భావము)

గీ. జనమనోరమ ధాన్యమాలిని గళావతియుఁ ది
లోత్తమ పూర్వచిత్తియుఁ బ్రమోహి, మొ
దలుగా నింతులకుఁ జింత యొదవె నతని, చిత్త
మది గట్టుచాటునిక్షేప మనుచు. కవిరా. ౩.
౪౭.

జ: గట్టుఁద్రిమ్మరి, గట్టుతాలుపు, గట్టుదాయ, గట్టుపట్టి, గట్టురాచూలి, గట్టులరాయఁడు, గట్టులఱేఁడు, గట్టువిలుకాఁడు, గట్టువిల్తుఁడు, గట్రాచూలి, గట్లనూఁడు.

గట్టుఁద్రిమ్మరి. వి. (గట్టు+త్రిమ్మరి.) మలత్రిమ్మరి, వానరము, కోఁతి.

క. ఉమ్మలిక యుడిగి తద్దయు, నెమ్మదిలో నుండు
మిపుడు నీ చెంతకు ధీ, ర మ్మొదవఁగ నగ్గట్టుం,
ద్రిమ్మరి మొన గానిఁ బట్టి తెచ్చెద నెలమిన్.
అచ్చ. రా. సుం. ౧౨౭, ౧౧౨.

గట్టుతాలుపు. వి. (శ. ర-గట్టు+తాలుపు) నగధరుఁడు, విష్ణువు.

సీ. మశకపంక్తులయట్లు మాఱు రుద్ధతిఁ జావ గ
ట్టుతాలుపు చెట్టు బెట్టుఁ జెంద, మకరవైఖరి
వైరినికరంబు చెలరేఁగ వనజనాభుఁడు వార్ధి
వహి వహించె. ఉ. రా. ౨. ౫౦. ('గట్టుఁదా
[illegible])

గట్టుదాయ. వి. (గట్టు + దాయ) గోత్రభిత్తు, దేవేంద్రుఁడు.

గీ. బమ్మయ మ్మెర్చి యజ్జగబంటుమీఁద, పైవనది సంపఁ జాలక వానిఁ గుదియఁ,గట్టివైచిన మేనల్లఁబట్టివైచి, తండ్రికడ నిల్పె నగ్గట్టుదాయనూఁడు. అచ్చ. రా. సుం. ౧౩౨. (గట్టుదాయనూఁడు=ఇంద్రజిత్తు.)

గట్టుపట్టి. వి. (గట్టు + పట్టి) ౧. మైనాకుఁడు.

సీ. గట్టుపట్టినిఁ జెట్టపట్టి చట్టుప లేలినట్టి జెట్టిని గ్రోలుదిట్టతపము. ఆచలా. ౩. ౮౧.

౨. పార్వతి. వరాహ. ౯. ౫౭.

గట్టురాచూలి. వి. (గట్టు + రాచ + చూలి.) హిమవత్పుత్రి, పార్వతి.

దండకము... ఈశునిల్లాలవై యున్న యాగట్టురాచూలివి న్నీవ కావే... రాజ. చ. ౨. ౭౯.

గట్టుల(ట్ల)రాయఁడు=గట్టులఱేఁడు. సాం. ని. స్థా. ౫౫.

గట్టుల(ట్ల)ఱేఁడు. వి. (√గట్టు) హిమవంతుఁడు, నగాధిపుఁడు. (శ. ర.)

గట్టువిలుకాఁడు. వి. (√ గట్టు) శివుఁడు. అచ్చ. రా. సుం. ౧౫౨.

గట్టువిలుతు(లు)ఁడు=గట్టువిలుకాఁడు. ఆం. సం. దేవ. ౬.

గట్రాచూలి=గట్టురాచూలి.

శా. ఎట్రా శేషుఁడు పోతరించి సభలో నెగ్గాడెనా రత్నమీఁ, దట్రా వాసుకితక్షకాదిధృతరాష్ట్రామాత్యకర్కోటకుల్, చుట్రా నిల్తురుగాక నన్ను సమరక్షోణిఁ విజృంభించి యా,గట్రాచూలివిభుం డెదిర్చిన నహంకారంబు వారించెదన్. జై. భా. ౭. ౯౨.

(ఇట్లే 'గట్లఱేనిబిడ్డ' ఆం. భా. ౧. ౮౦.)

గట్లనూఁడు. వి. (√ గట్టు) గోత్రభిత్తు, దేవేంద్రుఁడు.

(ఇట్లే గట్లగొంగ.) అచ్చ. రా. యు. ౮౬౮, కిష్కిం. ౭౬.

గడ[1]. వి. (సం. కాండః. క. గడె.) ఇక్షురంభాదికాండము.

సీ. ఇక్ష్వాదికాండాఖ్య యొసఁగును గడ యన... ఆం. భా. ౨. ౬౫.

సీ. కమలపుపాళంబు గాలాపుఁ బ్రాడుగాఁ గాలోగ్రదండంబు గడయుఁ గాఁగ. కు. సం. ౧౦. ౫౩౫.

సీ. పరిభూతబిసపద్మభాతులు చేతులు కదలికాయుగళంబుగడలు దొడలు. భా. రా. సుం. ౧౫౩.

౨. యుద్ధసాధనవిశేషము. (ఈఁటె ?)

సీ. విరివియై మేఘముల్ పెరిఁగివచ్చినఁబోక ఘనపతాకలశతాంగములు హత్తి, వెదురుపొదల్ పేర్చువిధమునఁ గనిపించుగడలపొఁజాలు సమగ్రముగఁ గూడి. విజ. వి. ౩. ౧౫౨.

గీ. గడలపొఁజాలరొద లిరుగడలఁ జెలఁగ, దొరలనందఱు మన్ననల్ దొరల ననిచి. సారంగ. ౨. ౧౯౦.

౩. ఓడకంబము, తెరచాఁపకొయ్య.

క. గడ కట్టినయోడపగిది ... శివయోగసారము. ౨. ఆ. (శ. ర.)

జ: గడచీల, గడసాదన.

గడ[2]. వి. (సం. ఘటా. ప్రా. ఘడ.) సమూహము.

సీ. మక్కువఁ దేఁకువ దక్కి లోఁ దవిలి యాడెడుచక్రవాకపుగడలతోడ. నిర్వ. ౭. ౫౩. (శ. ర. పా.)

గడ[3]. ప్ర. చేర్వాదులకంటె వచ్చు నొకానొకప్రత్యయము. (చూ. అత్తుగడ, చేరుగడ, మొ.)

గడగడ. వి. (త. కడకడప్పు) వడఁకుట మున్నగువానియందగు అనుకరణము.

క. గడగడ వడఁకెడు మేన,న్నిడుపెంట్రుక వెట్ట... ఉ. హరి. ౬. ౯౬.

ద్వి. కూటమి నొకజోడు గోడలై యున్న, నాఁటి సఖ్యము మది నాటి ప్రేరేఁప, గడగడ వసు దేవుకడ కేఁగె నతఁడు. అ. మ. క. ౧. ౨౬ పా. (వడివడిగా వెడలు అని భావము.)

గడగడపఱచు=వణఁకింపఁ జేయు, భయపెట్టు.

ద్వి. కనకరేఖాకాంతి గడగడపఱచు, తనువల్లికయు వీణఁ దలపించు నెలుఁగు. రం. రా. ఉ. ౨౦ పా. ౭ పం. (ఇట ఔపమ్యమును తెలుపును.)

జ: గడగడలాడు.

గడగడలాడు. అ. క్రి. (గడగడలు + ఆడు) వడఁకు.

ఉదా: వాఁడు నన్నుఁ జూచిన గడగడలాడును. (శ. ర, వా.)

గడచీల. వి. (√ గడ¹) ఏతపుబానయం దమర్చి యుండెడు దంతెపుఁబీఁటలు తగుల్చుటకు గడతల నుండెడు చీల, కుండ గట్టెడుచోట ఏతపుగడకొనకు అమర్చుచీల. (శ. ర.)

గడన¹. వి. (√ గడించు¹. సం. ఘటనా) సంపాదనము, ఆర్జనము.

క. గడన గలమగనిఁ జూచిన, నడుగులకును మడుఁగు లిడుదు రతివలు తమలో, గడ నుడుగు మగనిఁ జూచిన, నడపీనుఁగు వచ్చె ననుచు నగుదురు సుమతీ. సు. శ. ౪౩.

క. నీ వీవైష్ణవు విటునిం, గావించిన లంజెతనపు గడన విడిచెదన్, గావింప లేకయుండిన, నీవు న్విడిచెదవె యనిన నెలఁతుక యొప్పెన్. వైజ. ౨. ౩౦. బహు. ౫. ౪.

గడన². వి. (√గడించు². సం. గణనా) ౧. ఎన్నిక, లెక్క.

సీ. లక్షించి మలయశైలమ్ముఁ దేఁ దని కాని గంధసారమునకు గడన లేదు. కై. భా. ౫. ౧౬౭.

౨. స్తోత్రము.

ఆ. అనిన రౌద్రరసము మనమున నడరంగఁ, బడగ యెత్తునురగపాలురేఖ, సెనయఁ జేతిసాఁకఁ గొని త్రెవ్వఁ బతి వేడి, గడన యుడుగు మన్ననుడుగ వనుచు. భారత. విరా. ౫. ౨౫౯.

౩. దొంగమేపు.

గీ... గడన యనఁగ, లంపమన దొంగమేపు చెలంగు నభవ. ఆం. భా. ౩. ౩౫.

గడనకత్తె=గడనచేడియ. (శ. ర-గడన¹ + కత్తె.)

గడనచేడియ. వి. (గడన¹ + చేడియ) భోగముది, వేశ్య.

గీ. దొరలు మన్నీలు చెలులు బంధుగులు జెట్లు, బంట్లు కబ్బంపుఁ గూర్పరు లావరి గాండ్రు, గడనచేడియ లూడిగీల్ గాణ లొజ్జ, బాఁపనయ్యలు దీర్పరు ల్బలసి కొలువ. నీలా. ౨. ౪౯.

గడనము. వి. (క. గడణ) గడ, సమూహము.

క. పిడుగు లయి తాఁకు నలుగడ, జడనిధులై ముంచు గోత్రశైలములై పైపడుఁ జదియఁ గారుమొగుళుల, గడనములై కప్పఁ బన్నగములై చుట్టున్. కు. సం. ౧౨. ౯౬౩.

గడప=కడప. వి. దేహళి, ద్వారము యొక్క క్రింది కమ్మి. (వా, చి. ని, శ. ర.)

సీ... గడప యన దేహళీసంజ్ఞ యపరు నభవ. ఆం. భా. ౨. ౧౭.

గడబడ, గడిబిడి. వి. (హిం. గడ్ బడ్.) ౧. అల్లరి. (శ. ర.) ౨. తొందర, బాధ. (బ్రౌ)

గడము. వి. కుండ లోనగువానిమూఁత, గడి.

గీ ... గడి యన గడంబు, నాఁగను ఘటాదికపిధాన మా గిరీశ. ఆం. భా. ౧. ౭౬.

గడము. సం. వి. అ. పుం. ౧. తెర. ౨. వెలుఁగు, కంచె. ౩. అగడ్త. ౪. విఘ్నము. ౫. గండెచేఁప. ౬. ఒక దేశము.

http://telugthesis.com

గడలవణము. సం=గడోత్థము.

గడవం(మం)చె. వి. (శ. ర-గడ1 + మంచె?-హిం. ఘరోంచి.) మూటలు మున్నగునవి పెట్టుటకై కోళ్లు అమర్చినచట్టము.

గడసాదన. వి.(గడ¹ + సాదన) సాము,వ్యాయామము. (శ. ర.)

గడసియ. వి. ౧. ఆటుక. ౨. మచ్చు, మిద్దె. ౩. మదురు. (చి. ని.)

గడసిల్లు. అ. క్రి. కడనుండు, చివర దగు? (గడిసిల్లు=క్రుంగు ? చూ. గడిసిలఁబడు)

సీ. ఎవ్వాఁడు వింధ్యాద్రి నిత్తింకులింకించె గంభీరహుంకారగర్జనమున ... గడసిల్లునర యొడ్డగడ వైన నెవ్వాఁడు త్రాసుపైఁ గట్టెఁ దండమున వంచె. భీమ. ౨. ౭౭.

గడసె. వి. ౧.గడసియ, ఆటుక. (అప్ర-శ.ర.)

గడి¹. వి. (క. గడి) ౧. సీమ, పొలిమేర; సరిహద్దు; మితి, మేర.

క. పొలిమేరన గడి యనఁగాఁ, బొలిమెర యన నెల్ల యనఁగఁ బోలును సీమా,స్థలనామధేయములు...ఆం. భా. ౨. ౨౪.

క. పరఁగును నచ్చట వాహిని, విరజ యనఁగ మిగుల నొకటి విమలామృతని, ర్భరపూర్ణ యగుచు నది గడి,పరమపదమునకు భవప్రపంచంబునకున్. పరమ. ౧. ౨౪.

క. అడవులు గడిదేశము లవి, దడములుగాఁ బెంపుమా...ఆము. ౪. ౨౫౬.

ఆ. కలఁగి తేఁటవోదు గడి దప్ప వెలిమను, నీటికుప్పనీరు నేటుమనసు. అచ్చ. భా. ౪. ౫౯.

చ. ఎదిరినయోబళౌరినరసేంద్రునికీర్తి నిజాంశుపంక్తికిన్, మదనవిరోధి భీతుఁడయి మార్గ్గాన కేఁగినఁ దద్రథంబు దత్సదనము నాక్రమించి రభసంబున [illegible] జాన్, పెదకఁ జామి యజాండముల పే వెడలెం గడి లేనియూనునన్. నరస. ౪. ౬౭.

౨. చదరంగపుబల్ల మున్నగువానిమీఁద గీచినయిల్లు.

ఉదా: చదరంగపుగడి.

౩. దరి, సమీపము.

క. తరుగుల్మాదులమలువునఁ, దరతరమ చలించి గడికిఁ దారుచుఁ బురసం,హారు నెయిదఁ జొచ్చెఁ గాముఁడు...కు. సం. ౫. ౪౯౩.

౪. కుండ లోనగువానిమూఁత, గడము.

గీ...గడి యన గడంబు,నాఁగను ఘటాదికపిధాన మా గిరీశ. ఆం. భా. ౧. ౭౬.

౫. (రెండురెండుపశువులకు) ఒక్కొక్కకాలు చేర్చి వేసెడిబందము. (చూ. గడిత్రాడు)

౬. మర్యాద, కట్టుబాటు.

గీ. వాఁడు నానాఁటి కభివృద్ధి వఱలఁ బెరిఁగి,కాకలను దేఱి గడి మీఱి గట్టిపాఱి, రాలుగాయతనాన బేరజపుదారి, నారితేఱియు బలుగుంటమారి యయ్యె. హంస. ౫. ౧౧౦.

జ: గడికాళ్లువేయు, గడిత్రాడు, గడిదేఱు, గడిదొంగ, గడిపోటు.

గడి²=గడీ. వి. దుర్గము, కోట. (చి. ని.)

క. ఆబొబ్బిలిగడిపై తెఱఁ,గా బురుజులపై నెసంగు నాగ్నేయకళా,క్షీబదయోమయ మైనయ,రాబాసాం పన్న నెన్నరా దెవ్వరికిన్. రంగా. ౨. ౨౭.

గడి. సం. వి. ఇ పుం. గిత్త, కోడెదూడ.

గడి(యి)ంచు¹. స. క్రి. (సం.ఘట్). ౧. సంపాదించు, ఆర్జించు.

ద్వి...సూటపదార్ల,గడియించి యావనకాలంబునందు. ద్వి. సారంగ. ౨. ౬౯ పా. ౨౩ పం.

చ. పుడమి సమస్తవర్ణములపొల్తులు నీలువు దప్పిలంజెలై, వడిచి గండింతు రర్థములు...వరా[illegible] ౬.

http://telugthesis.com

ద్వి. గోఁచి గట్టిన నాఁటఁ గోలెఁ బీనుఁగుల, మోచి గడించినమూలధనంబు... ద్వి. హరిశ్చ. ఉ. ౭౭౭ పం.

౨. కల్పించు.

మ... దోసము సుమ్మిందు నిరాపనిందలు గడించకే... పారంగ. ౩. ౧౨.

చ. అటు దలఁ డౌర యెంతటిమహాత్ములు మీరలు నాదుమీఁదనా, కటకట మీవచోరచనకౌశల మోహభువనప్రపంచసంఘటనధురీణ యన్న నగి కామిని యిం దిపు డేమి గాంచి యీకిటుకు గడించి పల్కె దెఱఁగింపుము కల్గిన నాకు నావుడున్. కళా. ౫. ౩౭.

జ: గడన¹, గడనకత్తె, గడనచేసిము.

గడి(యి)ంచు². స. క్రి. (సం. గణ్) గణన సేయు, పాటించు.

క. పెడదరువు లిచటఁ జెల్లవు, పుడమి నహహ దొంగ లానపాడిచినఁ గోకల్, విడుతురె గడింతు నే యెక్కడిగతిమాలినపిశాచికవో నీమాటల్. కళా. ౩. ౧౯౩.

ద్వి. పదు గని యిది యేమి గడియించె దీవు, జడుఁడ నెట్లయితి వీశ్వరునిఁ గొల్చియును, బరమాత్ము గురునిగాఁ బడసి దుర్నరుల, గురులని తలఁచుట నరకంబు గాద. బస. పు. ౧. ౮౨౨ పం.

గడికాళ్లువేయు. స. క్రి. (√గడి¹)-రెండు రెండు పశువులను-ఒక్కొక్క కాలు చేర్చి లంకె వేయు.

ఉదా: ఆవులను పొలములో గడికాళ్లువేసి రా. (శ. ర.)

గడితపడు. అ. క్రి. (గడితము + పడు) గట్టిపడు, ఘనీభవించు.

గీ... పలరాచమేపుదుకంటివేల్పు, జడలలోనుండి పడియుచు గడితపడిన, తేటవేలుపుటేటిపన్నీటిబొట్టు, లనఁగఁ జుక్క లుకనుపట్టె... యయా. ౨. ౮౧.

గడితము. విణ. (సం. ఘటితం. ప్రా. ఘటిఅ) ౧. ముదుగైనది, మోటుది; చిక్కనిది, తఱచైనది.

సీ. గడితంపుటెలుఁగుతో లక్కపిన్న నొప్పారుబలు తేరు వేయి మావులు వహింప. హరి. ఉ. ౮. ౨౧౩.

సీ. పచ్చియేనికతోలుపచ్చడంబుఁ ద్యజించి గడితంపుఁబట్టుపచ్చడము గట్టు. హార. ౫. ౫.

సీ. కుండబొజ్జల క్రింద క్రిందుగా బిగియించి గడితంపుమడుఁగులు గట్టినారు. నైష. ౮. ౬౩.

౨. అధికము, మిక్కుటము; పెద్దది.

క... పదివేలముద్దుఁదలిరుంబోఁడు, లగ్గిగవరిటు వలె గడితపు,వలపంతం జెంది కందపలుమన్నపాలా. రసిక. ౩. ౧౪౧.

గీ... జగములు గడితంపుఁగనికరంపుఁ, బెంపు రాణింప నెపుడు పాలింపుచుండు. రసిక. ౧. ౨.

సీ. గడితంపుఁగీల్జడ కటిమండలంబునఁ బఱుదెలంగుల లాస్యకలన నెఱప. రసిక. ౫. ౧౩౩.

క. బెడిదపుటసిదముఁ గైకొని, గడితపుబోఱుదుస్సి వాఁడిఖడ్గము చేతన్ ... జడ గోసి యతండు వేగ చనియె లతాంగీ. శుక. ౨. ౨౨౩.

వి. ౧. తఱచు, బాహుళ్యము.

క. మిడుతలగడితము తోలుకరి, పిడుగులబెడిదంబు చిలువపింజులవడియున్. అప్ప. రా. యు. ౩౨౫.

౨. సాంద్రత్వము, చిక్కన.

క. పడఁతుక యొక్కతె పోఁగుల, గడితము గల చల్వవల్వ గైకొని... పార్వ. ౫. ౧౨౭.

౩. ముదుగుఁదనము, మోటుఁదనము. (శ. ర.)

జ: గడితపడు.

గడిత్రాడు. వి. దే. (√గడి¹)-రెండు రెండు పశువులను-ఒక్కొక్క కాలు చేర్చి లంకవేసెడు పలుపు. (చి. ని, శ. ర.)

గడిదల. వి. ఒకవిధ మైనయాయుధము.

క...కూలిరి గడిదలలు దాఁకి కుంభినిమీఁదన్. కు. సం. ౧౧. ౬౯౬.

వ...గడిదల లూని జళిపించియును ... ప్రబంధ. ౭౮౮.

గడిదేఱు. అ. క్రి. (గడి¹ + తేఱు) నిపుణుఁ డగు, ఆరితేఱు.

గీ. ఆరితేఱె ననం గడిదేఱె ననఁగఁ, గసిమసంగె ననంగ నాఖ్యలు దనర్చు, నిపుణుఁ డయ్యె నటంచటకు...ఆం. శే. ౩౫.

క. వెడ వెడ దుర్వ్యవహారపు, నడవడి గడిదేఱి గురుజనము శిక్షింపన్, గడుసువడి విప్రతనయుఁడు...పాండు. ౩. ౧౪.

గీ. జారవిద్యలఁ గడు గడిదేఱి యామి,టారి విడివడ్డమరుతేజిదాడి మీఱి. శుక. ౨. ౧౦౧.

గడిదొంగ. వి. (√గడి¹) గడిదేఱినదొంగ, నిపుణుఁ డగుచోరుఁడు. (బ్రౌ)

గడిపోతు. వి. (గడి¹ + పోతు) ఆఁబోతు.

ద్వి. ఉడుగక వాతఁ గ్రొవ్వులుకంగఁ గుడిచి, గడిపోతువలె మేనికండలు పెంచి. ద్వి. హరిశ్చ. ఉ. ౫౫౮ పం.

గడియ¹ (దే). వి. ౧. అర్గళము, తలుపునకు నడ్డగా వైచుకఱ్ఱ.

సీ...అర్గళాఖ్య,గడియ నాఁ దగును...ఆం.భా. ౨. ౨౨.

గీ...తలుపు,మూసి గడియ బిగించెద మోసపోక. శుక. ౨. ౧౨౨.

గీ. అతివ బంగారువఱలోని కరిగి మిగులఁ, బెరుఁగుసిబ్బితిచే గడెఁ బెట్టుకొనియె. యయా. ౫. ౩౪.

గడియలుపడు=గడియలు వేసినట్లగు.

క. ఉడుగనిపన్నులఁ జెవులను, గడియలుపడ మేను వడఁక...పాండు. ౩. ౧౦౩.

గడియ² (దే). వి. (సం. ఘటికా) ౧. ఘటిక, ఇరువదినాల్గునిమిషములకాలము.

గీ. గడె గడియ నాఁగ ఘటిక యగు...ఆం. భా. ౧. ౯౫.

చ. గడెలు పదాలు చెల్లె ననఁగా విని... కువల. ౨. ౪౭.

౨. ముహూర్తము, అల్పకాలము.

గీ. కంతుశత్రు జయించెద గడియలోన. దశా. ౩. ౩౭.

గీ. గడియతడవునఁ బొడిపొడిగా నొనర్చె. హరి. ఉ. ౬. ౧౯౯.

జ: గడియకుడుక.

గడియకుడుక. వి. (గడియ² + కుడుక) గడియలను దెలుపుపాత్రవిశేషము. (ఇది అడుగున చిల్లు గలిగియుండి తేలికగా నుండును. ఇది నీటిలో తేల విడువఁగా క్రిందిచిల్లులనుండి నీరు పోసికొని ఒకగడియసేపటికి మునుఁగును. దీనినిబట్టి పూర్వము కాలమానమును దెలిసికొనెడివారు.)

ఆ. గడియకుడుకభంగి గ్రహరాజు జలధిలో,వ్రాలె...ద్వా. ౪. ౨౩౯.

గీ. గడియకుడుక మునుంగుట గని గురుండు, తెల్లవాఱెను నని పఱతెంచి పలుక. కువల. ౨. ౧౨౫.

గడియారము. వి. (క. గడియార. త. గడికారం. తు. గడియాళ్) గడియలు తెలుపుయంత్రవిశేషము; కాలము తెలుపుయంత్రవిశేషము.

మ. ఉడువీథిన్ శిఖరావలంబి యగునంధ్రోర్వీశుమోసాలపై, గడియారంబున మ్రోసె రెండెనిమిదుల్ ఘంటాఘణాత్కారముల్... క్రీడా. ౧౫౫.

ఉ. ఆవలినాయతాక్షుగడియారమునం దభిసారికాజఘాం,సానిరతప్రసూనశరచాపగుణధ్వనులో యనంగ ఘం,టానినదంబు లయ్యెడ వినంబడియెం గుపితాబ్జలోచనా,మానసముల్ చలింపఁ బ్రథమప్రహరాగమప్రశంసులై. పారి. ౨. ౫౦.

ద్వి. ఒక్కొకగడియ కొక్కొకపండు వ్రాలు, నక్కజం బగు గడియారవృక్షములు, ఒక్కొక గడియ కొక్కొకమాటు చెలఁగు, వక్కజం బగుగడియారశైలములు. బస. పు. ౩.౧౦౦౫, ౧౦౦౬ పం. (ఇటవృత్తియందు 'ము' వర్ణలోపము.)

(వ్యవ)గడియారము పండ్రెండుగంటలు కొట్టినది.

గడిసిలఁబడు. అ. క్రి. (ఒమ్ము) భారాదులచే క్రుంగఁబడు. ('గరిసిలఁబడు' అని బ్రౌ)

సీ. ఇగురుమేఁతల నొగరెక్కఁ గోకిలకును వడి
ఒమ్ము గడిసిలఁబడియె నేని... గీ...బట్టబయలగు గర్వరేఖ,విషమసాయక...పి.శకుం. ౩. ౧౯౦.

గడీ=గడి².

గీ. రావువారిగడీమీఁద రాచవారి, పసుపునఁ బ
రాసువారు కోపంబుఁ జేసి.రంగా. ౨.౧౨౨.

గడు=గడ్డు. (చూ. గడుఁగాయ, గడుమన్నెము.)

జ: గడుఁగాయ, గడుమన్నెము.

గడుకము. సం. వి. అ. పుం. భృంగారము, బంగారుగిండి; గిండి.

గడుఁగాయ. విణ. (గడు + కాయ) రాలుగాయ, తుంటరి. (వా)

గడుమన్నెము. వి. (గడు + మన్నెము) గడ్డుమన్నెము, లోమన్నెము. (వా)

గడురుఁడు. సం=గడులుఁడు.

గడులుఁడు. సం. విణ. (అ. ఈ. అ) కుబ్జుఁడు, మఱుగుజ్జు. (విల్యమ్సు.)

గడువు. వి. (క. గడువు)-కాలముయొక్క -అవధి, మేర.

గీ. గడు వనఁగ మేర యనఁగ నుగ్గడి యనంగ, న
డరు మర్యాద...ఆం. భా. ౨. ౧౯౧.

ద్వి...కొన్ని,దినములు గడు విడి...ద్వి. పరమ. ౭. ౫౮౬ పా.

ద్వి. ఆగడువుకు రానియట్టివానరుల, వేగంబె తల
దెగవ్రేయుము నీవు. రం. రా. కిష్కిం. (చి. ని.)

గడువు. సం. విణ. (ఉ) కుబ్జుఁడు. వి. ఉ. పుం. ౧. బల్లెము. ౨. గిండి. ౩. ఎఱ్ఱ, వానపాము. ౪. మెడమీఁదికంతి. ౫. కంతివలె నిరర్థక మగుపదార్థము.

గడుసరి. విణ. (గడుసు + అరి-క. గడుసరి) ౧. కఠినము; కఠినుఁడు.

ద్వి. నమ్మిక పుట్టించి నయములు సేసి, గడుసరిమనసులు గరఁగించి వుచ్చి. ద్వి. హరిశ్చ. ఉ. ౬౧౯ పం.

సీ...కఠినాత్ముఁ డొప్పను గడుసరి యన. ఆం. భా. ౩. ౧౨.

౨. మాయామారి, పంచకము.

క. అడుగులు తొట్రుపడంగా, నడ లొందినయాది
యపోలె నయ్యైయెడలన్,బుడమిఁ బడి మ్రొ
గ్గి లేచుచు, గడుసరి యగుకలికి మొయ్యఁ గ
దియం బోవన్. నా. పంచ. ౧. ౨౫౪. వై
జ. ౪. ౯౪.

౩. దుష్టుఁడు, కూళ.

క. ఒకయెడ నే నొకజన్నము, గడు వేడుకతో
నొనర్పఁ గడఁగిన నెపుడున్, గడుసరిరక్క
సు లిరువురు, దొడరి వడిన్ జెఱుపుచుండు
దురు చల మెదవన్. అచ్చ. రా. బాల. ౯౫.

ద్వి. గొడపగొట్టులు ముడివిడుపులు చాల, గడుస
రుల్గ్య్యాంపుఁగ్రచ్చలు...పండితా. పురా. ౧౧౬ పా.

౪. అసాధ్యుఁడు. (శ. ర, బ్రౌ.)

గడుసు. విణ. (క. గడుసు. త. కడిదు) ౧. కఠినము, గట్టిది.

కవిరాజ ... గడుసుఁజనుంగవ ... కవిరా. ౫. ౨౪౫.

గీ. గడుసుఁజిక్కులు గఱిగినమడమ లమర, వెంట

http://telugutthesis.com

నిరువంకఁ జెంపుమ వేఁపు లరుగ. కుశ. ౨. ౪౧౨.

సీ. గడు సైన పెనుమొద్దు గాలికి వెలిమనా విలు
గఁ గాచినమ్రాను వెలిచుఁ గాక. రామలిం ౨౪.

౨. కుజనుఁడు, కూళ.

ఆ. ఆతతాయి గడుసు నన్యదేశ్య నధర్మ ... ఆము. ౪. ౨౦౯.

గీ. కూళ గడుసన వర్తిల్లుఁ గుజను పేళ్లు. ఆం. సం. మాన. ౧౧.

వ...నీవు చని యానడుమ నంకురితదర్పు లగుచు నెదుర్పడం గడంగుగడుసువారల లెక్కడెక్కడం గలరో వారి నుక్కడంచి ... కళా. ౭. ౨౬౮.

౩. గాఢము, అధికము; హెచ్చైనది.

(రతివిలాపము) క. పుడమిఁ బడి పొరలి తను
నొక్కఁడు చుట్టం బనుచు నెత్తఁగా లేకుని
కిన్, గడుసగు శోకము నెమ్మది, నడఁగక మె
ల్లఁగ వరాళి కారంభించెన్. పార్వ. ౩. ౭౪.

౪. అసాధ్యము. (శ. ర.)

వి. ౧. కాఠిన్యము. (శ. ర.) ౨. మొండితనము. (చూ. గడుసుపడు.)

గడుసురాలు=గడుసుఁదనము గలస్త్రీ.

ఆ. ఎవ్వరిగుణములును నేమన్న మానవు, చక్కఁ
జేయ రాదు కుక్కతోఁక, గడుసురాలు మగ
ని గంపఁ బెట్టును రా. వేమన. ౧. ౧౬.

జ: గడుసరి, గడుసుఁదనము, గడుసుపడు.

గడుసుఁదనము. వి. (√ గడుసు) ౧. కాఠిన్యము.

గీ. శైశవయేపీఁకఁ బవళించు లేశలేశ, కలిగినక
ఠస్తవంశ శేఖరునిమృదుల, తను వయో యీ
ను నెనయునీమనసుకంటె, గడుసుఁదన
మొందునుపలసంఘముల యందు. చం. రా. ౪. ౨౯.

౨. మోటుఁదనము.

సీ. రాఁ గూడదని వల్కురమణు వెంబడి నేఁగి
కానలో విహరించు గడుసుఁదనము, మాయా
మృగము వెంట మగఁడు పోవఁగ నంటుమ
ఱఁది నంపిన నాఁటిమంకుఁదనము...కృ. శకుం. పీఠి. ౫౦.

౩. ధార్ష్ట్యము.

వ... మీర లీప్రమ్ముల నెచ్చరికం గనుపెట్టుకొని యుండుఁ డనుటయు నుపిరిపడుము నప్పుడు చులు గడుసుఁదనంబున నతం నధిక్షేపించి. ప్రభా. ౧. ౧౦౭.

గడుసుప(వ)డు. అ. క్రి. (గడుసు+పడు) మొండితనము వహించు, బంక యగు.

క. వెడవెడ దుర్వ్యవహారపు, నడవడి గడిదేఱి
గురుజనము శిక్షింపన్, గడుసువడి విప్రతన
యుఁడు, నడి కోరిచి వంగపరకచాటున్
మానెన్. పాండు. ౩. ౧౪. (శ.ర.పా. 'వంక పరక' ముద్రి. పా)

క. అడుగఁ దగువాని నడిగిన, నిడినమొదన్ గొ
సరఁ గొసర నీలేననఁగా, గడుసుపడి యాస
చేఁ దా, నడిగిన దుర్మార్గవృత్తుఁ డగు రా వే
మా. వేమన. ౨. ౧౯౪.

గడేకారి. (ఇది అరవము అని శ.ర. కాని అరవనిఘంటువులలోఁ గానరాదు) వి. బల్లెము గలవాఁడు; పోకిరి. (శ.ర.పోకిరి అనునర్థమున 'గడేకారి' వా)

గడేరము. సం. వి. అ. పుం. మేఘము.

గడోత్థము. సం. వి. అ. న. గడదేశమునఁ బుట్టుజాతి యుప్పు.

గడోలము. సం. వి. అ. పుం. ౧. గ్రాసము, కబళము. ౨. గుడము, బెల్లము.

గడ్డ. వి. (సం. గండః. క. గడ్డె. త. కట్టి.) ౧. వ్రణము.

[illegible] నెత్తురుగడ్డ.

౨. దుంప, మూలము.

సీ. మోరతగ్గల మైనకోఱచేఁ దుంగగడ్డలు ద్రవ్వాటవీరాజ చెలిమి పిడి. కార్తి. ౧. ౫౯.

౩. మంటిపెల్ల, లోష్టము, బెడ్డ.

క. ఘనతర మగు ప్రాగ్గౌరవమున మునిఁగినఁ బాప మఖిలమును మాపు సేఁతుం, బెనుపునయగ్గలికఁ బొగడు, గనినపయోరాశిఁ బడ్డగడ్డయుఁ బోలెన్. భార. అను. ౨. ౪౦. ఆం. భా. ౨. ౨౩౦.

౪. (ఏటియొక్క) ఒడ్డు.

ద్వి... కావేరి, ఘనవేగమున రెండుగడ్డలు జవురు, కొని పాఱు... ద్వి. పరమ. ౫౪౧ పా. ౩ పం.

శా. ఓసామీ ... నట్టడవిలోఁ గల్జువ్విక్రీనీడనే, యాసం గట్టితి వేటిగడ్డనిలు... కాళ. ౩. ౮౫.

గడ్డపెరుఁగు = గడ్డవలె నుండు పెరుఁగు. (వా.)

నడుగడ్డ = ద్వీపము, ఏటినడుమ నుండుదిబ్బ.

సీ. కావేరినడుగడ్డఁ గాఁపురంబుండును దివసాంతమున నిటుఁ దిరిగి వత్తు. శుక. ౧. ౨౧౫.

చ. చరణవిహీనుఁ డట్టి ఘనసాగరభీకరవీచికాసము,త్కరపరిఖాంత మైననడుగడ్డకు వచ్చి నిజోదరాగ్నిచే, నెరియుచు నున్నయట్టితడి నెవ్వరికిం బడయంగ రానినుం,దరి యిది పత్ని యయ్యెడిని దైవము చేఁతల కడ్డమున్నదే. భోజరా. ౫. ౩౪౮.

జ: గడ్డపలుగు, గడ్డపాఱ, గడ్డప్రొయ్యి.

గడ్డపలుగు. వి. (√ గడ్డ) గునపము. (వా)

గడ్డపాఱ. వి. (గడ్డ + పాఱ - క. కట్టహారె) - గడ్డలు పెల్లగించునది - గునపము, ఖనిత్రము.

గీ. వాఁడు కల్యాణుఁడు దన వనుసఁ బరఁగు, కల్యరూపతనునికిఁ దద్భుజలతయును, గడ్డపాఱ లక్షవసిఁ గానిపించి, పే [illegible] డను పేరు గలదు. కళా. ౬. ౨౩. ౨౦. భా. ౨. ౨౩౦.

గడ్డప్రొయ్యి. వి. (గడ్డ + ప్రొయ్యి) గడ్డలతోఁ జేర్పఁబడినప్రొయ్యి. (శ. ర, వా.)

గడ్డము. వి. (క. గడ్డ) ౧. చిబుకము.

గీ... చిబుకాఖ్య యలరు గడ్డ,మనఁగ గడ్డ నాఁగ... ఆం. భా. ౨. ౧౪౨.

మ... తా నొక్కచే, తనకంఠంబును గౌఁగిలించి యొకచేతన్ గడ్డము న్బట్టి చెక్కునఁ జెక్కానుచు నొక్కచన్నొనయుఁగ్రకోణంబుతో రాయఁగన్. కళా. ౫. ౮౧.

౨. చిబుకశ్మశ్రువు, గడ్డముమీఁదిపొడుగుపాటి వెండ్రుకలమొత్తము.

సీ... చిబుకశ్మశ్రు వడరు. గీ. గడ్డ మన... ఆం. భా. ౨. ౧౪౮.

సీ. నిగిడి పూఁతేఁకుబాగుగఁ గత్తిరించినగడ్డంబు కొనరొమ్ము గప్పికొంప. నైష. ౭. ౯౩.

వ... అర్ధనారి గావునం బురుషుండు గాఁడు గడ్డంబు గలిగినకతంబున యోష గాదు ... కాశీ. ౭. ౪౭.

గడ్డరము. సం. వి. అ. పుం. గొఱ్ఱె. (వాచ.)

గడ్డరిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. ఉత్పత్తిస్థానము తెలియక ఎడతెగకుండ ప్రవహించునొకానొకనది.

౨. మగగొఱ్ఱె ననుసరించిపోవు ఆఁడుగొఱ్ఱె. (వాచ - మగగొఱ్ఱెల చేత ననుసరింపఁబడు ఆఁడుగొఱ్ఱె - కల్ప)

గడ్డి. వి. కసవు, తృణము.

సీ... గడ్డి గాదము గవతము కసవు కవను, పుల్లు పూరి యనంగఁ జెల్లును తృణసంజ్ఞ ... ఆం. భా. ౨. ౭౮.

జ: గడ్డిపాము, గడ్డిపిట్ట, గడ్డిబొద్దు.

గడ్డిపాము. వి. (√ గడ్డి.) ఒకజాతిపాము. (శ. ర)

గడ్డిపిట్ట. వి. (గడ్డి + పిట్ట) పక్షివిశేషము.

http://telugutthesis.com

సీ. పికిలిపిట్టలు గడ్డిపిట్టలు గోరలు బంగరుపిచ్చిక
ల్పనుపుముద్ద. గీ.లాదిగాఁ గలుగుపులుఁగులు
...రసిక. ౧. ౬౩. (శ.ర.పా)

గడ్డిబొద్దు. వి. (గడ్డి + బొద్దు) ౧. చుట్టకుదురు. (శ. ర.) ౨. కొన్ని మోపులపరిమాణము గలిగి బండిమీఁదఁ దీసికొని వచ్చెడి పెద్దగడ్డికట్ట.

గీ. గడ్డిబొద్దువలెను మేను గానిపింప, బారకట్టి
లతెఱఁగున బాహు లలర, జనకయాగంబుఁ
జూడవచ్చెను లలాట,సాంద్రతరరోమరేఖ
యాచంద్రరేఖ. చంద్ర. వి. ౧. ౬౯.

గడ్డు. విశే. ౧. అధికుఁడు, ఎక్కువవాఁడు.

సీ. అలు చైనవానియి ల్లాక్రమింపఁగఁ జూచుఁ డ
వకు గడ్డైనఁ బాదములు పట్టు. రామలిం ౨౬.

౨. అసాధ్యము.

ఉదా: గడ్డురోగము

క్రి. విశే. అధికముగా, మిక్కిలి. (చూ. గడ్డుఱుకు)

వి. ఆధిక్యము, అతిశయము. (చూ. గడ్డుకొను)

జ: గడ్డుకొను, గడ్డుఱుకు.

గడ్డుకొను. అ. క్రి. (గడ్డు+కొను.) అతిశయించు.

వ. యాదఃపతి మేదురామృతంబు జిడ్డున గడ్డుకొని
నపూపాదిత్యువదనంబున నుప్పతిల్లుత్రుళ్లమె
ఱుంగులు... భీమ. ౫. ౯. (శ. ర. పా.)

గడ్డుఱుకు. అ. క్రి. (గడ్డు+ఉఱుకు.) ౧. పైపడు, కవియు.

వ. అనేకకంఠీరవృందు... శరాసనకళావిశేషంబు
న నీను నెఱపుచుం దెఱపి గొని రథంబు వఱ
పించి యొఱపువఱపున నడ్డగించుపగఱయొడ్డు
గడ్డుఱికి చించుకొని... రాఘవ. ౪. ౧౫౨.

వ...గడ్డుఱుక నీక యడ్డంబుగా నొడ్డుకొనియొడు
నెదిరిపిడికిలి వాయం దట్టి... కళా. ౩. ౨౬౬.

౨. పాఱిపోవు, తప్పుకొనిపోవు.

వ...అడ్డగించి నించినయొడ్డువలలకు సడ్డించి వెడు
వం బడక గడ్డుఱికియు మృగంబు లనేకంబు
లు వోలియుటయును... ఉ. హరి. ౪. ౨౯.

గణకి. సం. వి. ఈ. స్త్రీ. గణకుని పెండ్లాము.

గణకుఁడు. సం. వి. అ. పుం. ౧. జోస్యుఁడు. ౨. కరణము, గ్రామపు లెక్కలు వ్రాయువాఁడు.

గణగణ. వి. (క.త. కణకణ.) ఘంటాధ్వనికి అనుకరణము.

సీ...గణగణ మొలనూలిగంట లులియ. ప్రబంధ. ౧౯.

గణచక్రకము. సం. వి. అ. న. సత్పురుషులసహభోజనము.

శ్లో. ధార్మికాణాం తు సంభూయ భోజనం గణ
చక్రకమ్. (త్రి. ని.)

గణదీక్షి. సం. వి. న్. పుం. పెక్కండ్రకుఁ బురోహితుఁ డగువాఁడు. (యాజ్ఞ. ౧. ౧౬౧.)

గణదేవతలు. సం. వి. ఆ. స్త్రీ. బ. గణములుగా నుండు దేవతావిశేషములు.

శ్లో. ఆదిత్యవిశ్వవసవస్తుషితా భాస్వరానిలాః, మ
రాజికసాధ్యాశ్చ రుద్రాశ్చ గణదేవతాః. (అ
మరము.)

గణద్రవ్యము. సం. వి అ. పుం. సాధారణద్రవ్యము, పెక్కురసొత్తు.

గణన. సం. వి. ఆ. స్త్రీ. ౧. ఎన్నిక. ౨. తలఁచుట.

గణనము. సం. వి. అ. న. ౧. ఎన్నిక, లెక్కపెట్టుట. ౨. భావించుట, తలఁచుట.

గణనీయము. సం. విశే. (అ. ఆ. అ) గణింపఁదగినది.

గణపతి. సం. వి. ఇ. పుం. వినాయకుఁడు.

గణపూర్వుఁడు. సం. విశే. (అ. ఆ. అ) గ్రామణి, గణమునందు ముఖ్యుఁడు.

గణము. సం. వి. అ. పుం. ౧. సమూహము. ౨. ప్ర

మథులసమూహము. ౩. సేనావిశేషము. (ఇర్వదేడురథములు అన్ని ఏనుఁగులు ఎనుబదియొక్కగుఱ్ఱము నూటముప్పదియేవురు కాల్వురను గలసేన.) ౪. (ఛంద) మగణము, మొ. ౫. (వ్యాక) ఒక్కసూత్రముక్రింద వచ్చుపదాది. ౬. శబ్దము, ధ్వని. (శే. ని)

గణయత్. సం. శతృ. గణించుచున్న.

గణయితవ్యము. సం=గణనీయము.

గణరాత్రము. సం. వి. అ. న. పెక్కురాత్రులసమూహము.

గణరూపము. సం. వి. అ. పుం. జిల్లేడు†.

గణవృత్తము. సం. వి. అ. న. గణబద్ధమగువృత్తము. (శార్దూలాది. వ్యతి. మాత్రావృత్తము.)

గణహాసము. సం. విణ. (అ. ఆ. అ) పెక్కురను పరిహసించునది. వి. అ. పుం. చోరమనుగంధద్రవ్యము†.

గణాచారి. సం. వి. న్. పుం. శివమెక్కి గంతులు వేయువాఁడు. (ఇది తెలుఁగుననే కలదు.)
(వేశ్యామాతృవర్ణనము) సీ. తానున్న శ్రేణి కంతటికి గణాచారి పెక్కుసుద్దులు బ్రాయుపెద్దబేరి. శుక. ౩. ౧౭.

గణాధిపుఁడు. సం. వి. అ. పుం. ౧. వినాయకుఁడు. ౨. శివుఁడు. ౩. ఒకసమూహమునకు ముఖ్యుఁడైనవాఁడు, గామిడి.

గణాన్నము. సం. వి. అ. న. ౧. పెక్కండ్రకొఱకు వండినయన్నము. ౨. పెక్కండ్రసొత్తయినయన్నము.

గణి. సం. వి. ఇ. స్త్రీ. గణనము, లెక్కించుట. పుం. సాంగముగా వేదాధ్యయనము చేసినవాఁడు. (వై. ని.)

గణి(యి)ంచు. సం. స. క్రి. ౧. లెక్కపెట్టు.
సీ... భూరజోంబుధిజలపరమాణుగణము. గీ. సెన గణియింపఁగా వచ్చుఁ గాని వినుము, తత్కృతయుగంబులో వలిదైత్యమథన, కృతచరిత్రంబు లన్నియు నెన్న రాదు, వనజభవునకు శతకోటివత్సరముల. వరాహ. ౫. ౪౬.
౨. ఎంచు, ఆలోచించు.
శా. దారస్వీకృతియు న్దయాభిరతియుఁ... దీనదా, సీరాజీసుతబాంధవాతురజనశ్రేణీసమృద్ధాన్నస, త్కారోదారతయు న్గణింప గృహికి న్ధర్మంబు లుద్యన్మతిన్. మార్క. ౩. ౧౪౫.
౩. లక్ష్యపెట్టు, పాటించు.
చ. వరద నిరీహయోగిజనవర్గసుపూజిత నీపదాబ్జముల్, నిరతము నంతరంగమున నిల్పి భవత్పదనుగ్రహాదిక, స్ఫురణఁ దనర్చునన్ను నతిమూఢు లవిద్యులు మున్న మంగళా, వరణఁ దటంచుఁ బల్కిన భవన్మతి నే గణియింప నచ్యుతా. భాగ. ౪. ౧౭౫.
౪. స్తుతించు, పొగడు.
మంజులగతిరగడ. నైమిశపుణ్యవనంబునఁ బొందినహరికిని మంగళహారతు లెత్తుచుఁ, దనరుహరిక్షేత్రంబున నెలకొనుసాలగ్రామస్వామి గణింపుచు. హంస. ౪. ౨౧౩.
౫. చూచు.
ఉ. ఎక్కడఁ జూచినన్ జనమదేభతురంగమనోజ్ఞరావ మే, దిక్కునఁ జూచినన్ మదవతీమృదుగానజతానమానమే, చక్కి గణించినన్ వివిధచామరకేతనభూషణవ్రాతుల్, మిక్కిలి వింతచందమయి మెచ్చొనరించె మహాద్భుతంబుగన్. ఇందు. ౫. ౬౭.
౬. ఉగ్గడించు, చెప్పు.
క. ఐన జను లాడుకొనియెడి, నానోక్తులు వినఁ దలంచి నన్నడిగిన మీ, యానకు వెఱచి గణించెద, భానుకులాధీశ వినుము పౌరులపలుకుల్. ఉ. రా. ౬. ౧౯౯.
చ. కినియుమి సంగవర్జన మకించనభావము దాల్తి విప్రవాసనము ప్రశాంతి యార్జవము శౌచ

ము సద్వ్రతనిష్ఠ ఖైతుభో,జన మిల నిద్ర సేఁ
త కృప సంతతతత్త్వవిచింతనంబు మా,నిని
యతిధర్మముల్ శ్రుతి గణించినభంగిన యేను
జెప్పితిన్. భార. అను. ౫. ౧౬. భాగ. ౧౦
పూ. ౩౩౪.

గణిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. వారాంగన, వేశ్య. ౨. ఆఁడేనుఁగు. ౩. అడవిమొల్లి. ౪. నెల్లి.

గణికారిక. సం. వి. ఆ. స్త్రీ. నెల్లి.

గణితము. సం. విణ. (అ. ఆ. అ.) గణింపఁబడినది. వి. అ. న. ౧. గణించుట. ౨. లెక్క. ౩. గణితశాస్త్రము.

గణితి. సం. విణ. (న్. నీ. న్) ౧. గణించినవాఁడు, గణన చేసినవాఁడు. ౨. గణితశాస్త్రజ్ఞుఁడు.

గణుతి. వి. (సం. గణితమ్) ౧. ఎన్నిక, లెక్క.

(సంతవర్ణనము) సీ. పెనుఁగోలుకాండ్రకు జనస
మూహంబులగణుతి చూపెడునాయకప్రభుం
డు. హంస. ౨. ౪౭.

౨. నుతి, స్తోత్రము.

క. గురుదేయాధికనిస్పృహా,ధరణీశుఁ డర్థికా
మితధనాధికదా,యి రఘువు సాకేతజనో,
త్కరముల కయ్యిరువురైరి గణుతి ఘటిం
పన్. రఘు. ౩. ౯౦.

శ్లో. జనస్య సాకేతనివాసినస్తౌ,ద్వావప్యభూతా
మభినంద్యసత్త్వౌ, గురుప్రదేయాధికనిస్పృ
హోర్థీ,నృపోర్థికామాదధికప్రదశ్చ.సం.రఘు.
౫. ౩౧.

౩. లక్ష్యము, లెక్క.

(అశ్వవర్ణనము) సీ. కనవుమోపరి గాలి గణుతియే
మా కంచు నగినట్ల వదనఫేనముల రాల్చు. శ
శాం. ౨. ౨౫.

జ: గణుతించు.

గణుతించు. స. క్రి. (√ గణుతి) ౧. ఎంచు, భావించు.

క. యాగంబునందు శ్రద్ధా,యోగము గల[illegible]చి
శ్రద్ధాయుతపరనిరుచి పు,ణ్యాగమసంపదఁ దు
ల్యులు,గా గణుతించిరి నిరూపకత సమరవ
రుల్. భార. శాం. ౫. ౨౪౭.

శ్లో. కుచేర శ్రద్దధానస్య శ్రద్దధానస్యచాశుచేః,దే
వా విత్తమమన్యంత సదృశం యజ్ఞకర్మణి.సం.
భార. శాం. ౨౬౦. ౧౦.

౨. లెక్కించు.

క. గుణనిధి యగుప్రహ్లాదుని,గుణము లనేకములు
గలవు గురుకాలమునన్, గణుతింప నశక్యం
బులు,ఫణిపతికి బృహస్పతికిని భాషాపతికిన్.
భాగ. ౭. ౧౨౦.

౩. లక్ష్యపెట్టు, సరకుసేయు.

ఉ. దిగ్గన లేచిపోయె గణుతింపక వాఁడు విరో
ధలబ్ధికై,యగ్గలికంబునన్ మనల నందఱఁ జీరి
కిఁ జేకొనండు...నిర్వ. ౩. ౧౦౭.

౪. స్తుతించు, కొనియాడు.

సీ. గణుతింతు నిరవద్యగద్యపద్యనిబంధపరితోషి
తస్థాణు భట్టబాణు. భీమ. ౧. ౭.

గణె(ణియ)ము. వి. వేషధారులు ధరించెడిలక్క సొమ్ము. (చి. ని, శ. ర.)

గణేయము. సం=గణనీయము. సం. నై. ష. ౩. ౪౦.

గణేరుక. సం వి. ఆ. స్త్రీ. ౧. కుంటెనకత్తె. ౨. పనికత్తె.

గణేరువు. సం. వి. ఉ. పుం. కర్ణికారము. స్త్రీ. ౧. వేశ్య. ౨. ఆఁడేనుఁగు.

గణేశభూషణము. సం. వి. అ. న. సిందూరము.

గణోత్సాహము. సం. వి. అ. పుం-సజాతీయముఃగుంపుతోఁ గూడి తిరుగుటయం దుత్సాహము గలది-ఖడ్గమృగము.

గణ్యమానము. సం. విణ. (అ. ఆ. అ.) గణింపఁబడుచున్నది.

గణ్యము. సం. విణ. (అ. ఆ. అ) ౧. సంఖ్యేయము, లెక్కింపఁ దగినది. ౨. లెక్కసేయఁ దగినది, లక్ష్యముసేయఁ దగినది. ౩. గణములోఁ జేరినది.

గతపడు. మి. అ. క్రి. (గతము + పడు) ౧. కడచు. (శ. ర) ౨. చచ్చు.

ద్వి. వాతశేషు లగు రాక్షసావళి సెల్వ, గతపడ్డ యా మహాకాయునిఁ దలఁచి. రం. రా. యు. ౩౭౮ పా. ౨౧ పం.

గతభర్తృక. సం. వి. ఆ. స్త్రీ. విధవ.

గతము. సం. విణ. (అ. ఆ. అ) ౧. పోయినది. ౨. కడచినది, గతించినది. ౩. చచ్చినది, నశించినది. ౪. ప్రాప్తము, పొందినది, చెందినది. ౫. జ్ఞాతము, తెలియఁబడినది, గ్రహింపఁబడినది. వి. అ. న. ౧. పోవుట. ౨. గతి, నడక. ౩. ప్రకారము, విధము. (కే. ని)

గతసన్నకము. సం. వి. అ. పుం. మద ముడిగిన యేనుఁగు.

గతాగతము. సం. వి. అ. న. రాకపోకలు.

గతానుగతము. సం. వి. అ. న. ఒకరు ప్రవర్తించునటులు ప్రవర్తించుట.

గతానుగతికుఁడు. సం. విణ. (అ. ఆ. అ) ఒకరు ప్రవర్తించునటులు ప్రవర్తించువాఁడు.

శ్లో. తామేవానుగతా గతానుగతికాస్త్యక్తాను రాగాః ప్రజాః. ముద్రా. ౬. ౫.

గతాయువు. సం. విణ. (స్) ౧. మృతుఁడు. ౨. వయసు గడచినవాఁడు, వృద్ధు.

గతి. సం. వి. ఇ. స్త్రీ. ౧. గమనము, పోక. ౨. నడక. ౩. త్రోవ. ౪. ఉపాయము. ౫. ఎఱుక, జ్ఞానము. ౬. స్థానము. ౭. నాడీవ్రణమార్గము, నారిపుంటికంటిత్రోవ. (మే. ని, వి. ని.) ౮. ప్రమాణము.

శ్లో... మృగః క్షతః క్షణా, దనేన పూర్వం న మయేతి కా గతిః. సం. కిరా. ౧౪. ౧౫. (కాగతిః=కిం ప్రమాణమ్. మల్లి. వ్యా.)

౯. స్వరూపము.

శ్లో... న వయం నిరూపయితుమస్య గతిమ్. సం. కిరా. ౬. ౩౬. (గతిం=స్వరూపమ్. మల్లి. వ్యా.)

౧౦. విషయము.

శ్లో... మనోరథానామగతిర్న విద్యతే. సం. కు. సం. ౫. ౨౪. (అగతిః=అవిషయః. మల్లి. వ్యా.)

౧౧. పరిణామము.

శ్లో. దురధిగమా హి గతిః ప్రయోజనానామ్. సం. కిరా. ౧౦ ౪౦. (గతిః=పరిణతిః. మల్లి. వ్యా)

౧౨. శరణము, దిక్కు.

గీ... అందఱకు నీవ గతి గాక యన్యుఁ డొకఁడు, నీకు గతి యౌనె సకలలోకైకనాథ. దశా. ౧. ౧౬౧, ౧౫౯.

౧౩. పరి; విధము, రీతి.

ద్వి. ఎన్నిక కెక్కి యీరేడులోకముల, వెన్నెల గతిఁ గీర్తి వెలిఁగించె ... ద్వి. హరిశ్చ. పూ. ౧౫౨ పం.

సీ. చంద్రమతీనాథు చందాన సత్యవైఖరిఁ బురుకుత్సునిగతిఁ బుయూర, పృథుమాడ్కి ... శుక. ౧. ౧౦.

గీ... వీర, లేమిగతిఁ బల్కినవు నదియెల్ల మనము, గైకొనవలయుఁ గాక... భార. విరా. ౫. ౨౭౫.

గతించు. సం. అ. క్రి. ౧. కడచు.

చ. వినయవిశేషహృద్య లగువిద్యలు నేర్చుట లేమ నీతిచే, ధనమును గూర్చ లేదు తలిదండ్రులనే వయుఁ జేయలేదు ...... గొబ్బున సమయం బు కాకులకుఁ బోలె గతించెఁ బరాన్నభుక్తలకా. భర్తృ. వైరా. ౪౭.

౨. చచ్చు. (శ. ర, వా)

గతిగొను. మి. అ. క్రి. (గతి + కొను) ఏకగతి కలదియగు.

క. కలికివరుమదనకదనపుఁ,బలుకులకలకలము బెడఁగువడు మేఖలము,వ్వాలరవళిఁ దగిలి గతిగొనఁ, గలకంఠి రతంబు సలుపుగమకము గనియెన్. భాగ. ౬. ౯౯.

గతిపడు. మి. అ. క్రి. (గతి + పడు) లభించు.

క....వానితలఁ ద్రెంచి సముత్కటముగ ననలములో నొక్కట వైవుము సిద్ధులెల్ల గతిపడు నీకున్. ద్వా. ౧౨. ౬౫.

గతిల. సం. వి. ఆ. స్త్రీ. ౧. వరుస, పరంపర. ౨. ఏఱు, నది. ౩ వేత్రలత, పేము.

గతుకు¹=కతుకు స. క్రి. (కుక్క మొదలగునవి) కొంచెముకొంచెముగాఁ దిను; నాలుకతో కొంచెముకొంచెముగాఁ ద్రాగు.

క. ప్రతిగృహము నెప్పుడుఁ దిరుగుచు, నతిశయమున భుక్తశేష మాతురమతియై, గతుకుచు వీథుల నుండుచుఁ, గతిపయసంవత్సరములు గడపితి నచటన్. బ్రహ్మో. ౨. ౧౨౪.

(వ్యవ) కుక్క గంజి గతికినది.

వి. ఎంగిలి తినుట. (శ. ర.)

గతుకు². వి. గొయ్యి. (బ్రౌ, చి. ని.)

(వ్యవ) చీకటిలోఁ బోవుటచే గతుకులోఁ బడినాఁడు.

గత్త(ము). వి. ఎరువు. (బ్రౌ, శ. ర.)

గత్తర. వి. ౧. క్రమము లేక కలిసిపోయి యుండుట. (బ్రౌ) ౨. ఉపద్రవము. (శ. ర)

గత్తు. వి. మూత్రగంధము. (శ. ర.)

గత్వరము. సం. విశే. (అ. ఈ. అ) ౧. పోవునది. ౨. నశించునది, నశ్వరము. ౩. కడచునది.

గద. సం. వి. ఆ. స్త్రీ. గుదియ, దుడ్డువలె నుండు ఆయుధవిశేషము.

గదమాయించే. స. క్రి. గద్దించు. (శ. ర.)

గదము. సం. వి. అ. పుం. ౧. [illegible] ౨. ఉఱుము. ౩. విషభేదము. (వాచ)

గదయిత్నువు. సం. విశే. (ఉ) ౧. వాచాలుఁడు, వదరుపోతు. ౨. కాముకుఁడు. వి. ఉ. పుం. కాముఁడు, మన్మథుఁడు.

గదాంబరము. సం. వి. అ. పుం. మేఘము. (త్రి. ని.)

గదాగ్రజుఁడు. సం. వి. అ. పుం-గదుని యన్న-విష్ణువు.

గదాధరుఁడు. సం. వి. అ. పుం. ౧. విష్ణువు. ౨. ఒకతర్కగ్రంథకర్త.

గది. వి. ఇంటిలోపలియఱ. (శ. ర.)

(వ్యవ) నిన్న నేను మా మేడగదిలో పరుంటిని.

గది. సం. విశే. (న్. నీ. న్) ౧. గదను ధరించినవాఁడు. ౨. రోగి, తెవులు గలవాఁడు.

గదితము. సం. విశే. (అ. ఆ. అ) ౧. చెప్పఁబడినది. ౨. రోగము కలది.

గదుకు=కతుకు.

(కుక్క మొదలగునవి కొంచెముకొంచెముగాఁ దిను; కొంచెముకొంచెముగా గ్రహించు.)

చ. కదిసిన నోరవోయి యొరుకబ్బపుదొంతులసత్పదార్థముల్, గదుకుచు నెట్టివారిఁ బొడగన్నను గుఱ్ఱని స్నేహసౌఖ్యముల్, మదికి ననహ్యమై శునకమార్గమునం జరియించుచున్నదు,ప్పుడకవు లెల్ల మత్కవితఁ బట్టక దవ్వులు వింద్రు గావుతన్. వాసిష్ఠ. ౧. ౭. (వైరం దర్థములకును ఇది యుదాహరణము)

వి. ఎంగిలి తినుట. (శ. ర.)

గదుము. స. క్రి. అదలించు, గద్దించు.

సీ. అదలించె గద్దించె నదలించె ననఁగను గదిమెనం చనుమాటగాఁ దెలంగు. ఆం. భా. ౩. ౧౨౪.

సీ. కాలుపుల్ దిని యాము గవిసి మన్నోచితులు కారుపోతులనైన గదుమఁ జాలు. సారంగ. ౧.

చ. ...విన్నచే, కద నినుఁ బట్ట మూర్వరకుఁ గట్టెద
నన్నది యందు కింతి దలన్, గదిమికొనం దలం
కినది కన్నది విన్నది గాని దేమి చెప్పదు
...చం. రా. ౪. ౪౧.

గదురు. వి. (క. గదరు) దుర్గంధము, దుర్వాసన.

సీ. పులితోళ్లపై నాఁటఁబోసినరక్తార్ద్రశిశిరోము
క్తాళిగదురుకంపు. చంద్ర. ౫. ౧౨౧.

చ. ముదమున సోమకాసురుఁడు మ్రుచ్చిలి యచ్చ
లమారఁ గొన్నప్రాఁ, జదువులు తెచ్చి తజ్జఠర
సాంద్రతరాంత్రము లంట నంటుబల్, గదు
రు దొలంగఁ గిర్తియునుగంగఁ దొలంచి ...
పాండు ౨.౫౭.

విణ. విస్రము, పచ్చివాసన గలది.

ఆ. ...గదురు నాఁగ నగును విస్రాఖ్యమై. ఆం. భా.
౧. ౧౦౬.

సీ. జాభువాపైతాణిసాలుఁ దూలఁగఁ జేసి గదు
రుతో ల్కటిసీమఁ గదురుకొనియె. ఘటికా.
౧. ౧౫౩.

గద్గదము. సం. విణ. (అ. ఆ. అ.) డగ్గుత్తికపడిన
ది. (స్వరము.)

గద్గదస్వరము. సం. వి. అ. పుం. ౧. డగ్గుత్తికపడి
నయెలుఁగు. ౨. ఎనుపోతు.

గద్గదిక. సం. వి. ఆ. స్త్రీ. డగ్గుత్తిక.

గద్గదితము. సం. విణ. (అ.ఆ.అ.) గద్గదస్వరముగలది.

గద్ద=గ్రద్ద. వి. పక్షివిశేషము, గృధ్రము. (చి. ని,
శ. ర, వా.)

జ: గద్దగోరు, గద్దముక్కువాఁడు.

గద్దగోరు. వి. ఔ. (√గద్ద.) ౧. గద్దయొక్క
గోరు. ౨. ఒకానొకచెట్టు. (దీనియాకులు గద్దగో
రువలె నుండును.)

వ. ...ఇప్ప కప్పురమద్ది గద్దగోరు గోరంట వెలమ
యాలిమిరి ... మొదలుగఁ బెక్కుతెఱంగుల
భూఁజులు...పి. శకుం. ౨.

౩. చోరసాధనవిశేషము. (ఇది గద్దగోరువలె నుం
డును)

గీ. కావు మలుబంతి సికముళ్లు గద్దగోరు... తో
లునిచ్చెన మొదలు ముందుగ ధరించి. ప్రబం
ధ. ౬౫౯.

సీ. భవనదీపాహిత భ్రమరపేటిక వాలుకాభస్త్రి
తలముళ్లు గద్దగోళ్లు... గీ... ఎఱ్ఱనికన్ను ల
మర, దూరితత్రాసుఁ డపు డొక్కఁడాంగబం
టు. వేం. పంచ. ౩.౧౯౯. పరమ. ౪. ౧౭౪.

౪. ఒకవిధ మగుగొండ్లెము. (ఇది గద్దగోరువలె
నుండును-వా.)

గద్దన. వి. గద్దింపు.

సీ. ...గద్దింపు వెలయును గద్దన యన. ఆం. భా.
౩. ౩౦.

గద్దముక్కువాఁడు. విణ. (గద్ద+ముక్కు+వాఁ
డు)-గద్దముక్కువంటిముక్కు గలవాఁడు-ఖరణ
సుఁడు, వాఁడిముక్కు గలవాఁడు. (శ. ర.)

గద్దఱి. విణ. ౧. నేర్పరి, నిపుణుఁడు.

చ. కరితురగాధిరోహముల గద్దఱులై విలువిద్ద
లందు నేర్పరులయి ... చం. రా. ౨. ౫౨.

౨. ఉద్ధతము, పొగరు గలది; పొగరు గలవాఁడు.

చ. ...గద్దఱిపంది నొకండు వెన్ను చే, నుపరక
ముప్పిడిం బొడిచి యంటఁగఁ బట్టుమఁ గో
టఁ గొట్టినన్, మెసలఁగ నీక తెచ్చినను మె
చ్చు లొసంగెను రాజు వానికిన్. యయా.
౨. ౧౧.

శా. ...ఇక్లెంతే గద్దఱిపై గుఱుం దొలఁగి పోసి
వు...పరమ. ౫. ౩౭౩.

౩. దుష్టుఁడు; దుష్టము.

ఉ. ...తద్గృహసీమ వసింపనీయ ది, గద్దఱి గ్రద్ద చేరి
కలకాలము పోరెడిఁ బోరు మాన్పవే. ఉ. రా.
౬. ౨౩౦.

చ. ...చొక్కట మగు నేరువాని కొక గద్దఱిజా
...గూరుచుం, గటకట తమ్మిచూలికిన్

ఱిగాములు బాములు గాఁ దలంచెన్. నీలా. ౧. ౧౧౦.

క. ముద్దులపట్టివి నీ కీ,గద్దఱిచందములు మెలఁగఁగా రాదు సుమీ. నీలా. ౨. ౧౦౫.

౪. సాంద్రము, దట్టమైనది.

చ... ఆ,యత మగుచక్రవాళగిరియంవలిగద్దఱి యంధకారమున్, సితనిజకీర్తిచంద్రికలచేత సతం దఱఁగింపు చుండఁగన్. సీమం. ౧. ౧౬౦. అప్ప. ౨. ౧౯౭.

జ: గద్దఱించు, గద్దఱికాఁడు, గద్దఱితనము.

గద్దఱించు. అ. క్రి. (√ గద్దఱి. క. గద్దఱిను, గద్రిసు) గర్జించు.

(ఆదివరాహవర్ణనము) సీ. కఱినవాలము బెట్టు గాలించి యొకచోట. గడిమిమై రొప్పుచు గద్దఱించు. హ. వరాహ. ౩. ౪.

గద్దఱికాఁడు. విణ. (గద్దఱి + కాఁడు-స్వార్థమున) గద్దఱితనము గలవాఁడు, ధీరుఁడు.

ఉ... ఇట్టి,గ్గద్దఱికాఁడు వాఁడిని జగంబులు గెల్చుట యేమి వింత... అచ్చ. రా. సుం. ౧౨.

గద్దఱితనము. వి. (√ గద్దఱి) ధైర్యము.

క. పెద్దపులి వెడలి చనె నని,గద్దఱితనమునను నక్కకదుపులు పొదలో, నుద్దవిడిఁ జొచ్చి చిఱుతల,యొద్దం బడినట్లు లయ్యె నోయమరేంద్రా. దశా. ౪. ౪౦.

గద్దించు=గద్దఱించు. స. క్రి. అదలించు, బెదరించు.

ద్వి. ఎవ్వఁడు నావారి నెల్ల గద్దించి, చివ్వకు నామీఁదఁ జేచాఁచు... ప్రభులిం. ౩. ౯౫ పా. ౨౪ పం.

సీ. గవి నున్నపులిఁ గన్నఁ గవిసి గద్దించి గొబ్బన నడ్చితే నోపుప్రోడ నేను. ఉ. రా. ౭. ౪౦౪.

సీ. అదలించె గద్దించె నడలించె ననఁగను గదిమె నం చనుమాటగాఁ జెలంగు. ఆం. భా. ౩. ౧౨౪.

జ: గద్దింపు.

గద్దింపు. వి. (√ గద్దించు.) అదలింపు.

గీ. అతనిగద్దింపులకు భయ మందువారు. సువల. ౨. ౬౯.

సీ...గద్దింపు వెలయూను గద్దన యన. ఆం. భా. ౩. ౩౦.

గద్దిగ. వి. గద్దియపైఁ బఱచుకంబళి, గద్దెకంబళి.

సీ. బటువుగద్దియలపైఁ బట్టుగద్దిగలెత్తి జమునదేశముల హిజారు లమర. సువల. ౧. ౮౬.

గీ... సొగసుదిద్దంపుఁబట్టుగద్దిగ వపించి. సువల. ౨. ౮.

(ఈపద మీగ్రంథముననే కానిపించుచున్నది.)

గద్దియ¹ (ద్దె). వి. (సం. ఖట్టికా.) ౧. సింహాసనము.

గీ. క్షత్త్రియునిఁ దెచ్చి తొలితొలి గద్దియ నిడి, పట్టబద్ధుఁ గావించుచో... హరి. పూ. ౧. ౧౦౩.

సీ. ఉచితంబు లగుషోడశోపచారంబుల నాగద్దె కతిభక్తి నాచరించి. విక్ర. ౨. ౯౫.

క...మను, న్నాయకుఁడు నిల్పె సుమన,స్స్వామికు సరిగద్దెమీఁద సౌహార్దమునన్. హర. ౩. ౪౦.

౨. పీఠము, పీఁట.

గీ... పీఠంబు దనరుచుండు, గద్దె గద్దియ పీఁట నాఁగను... ఆం. భా. ౨. ౧౬౫.

౩. పువ్వులలో నుండెడిమిద్దె, దుద్దు.

గీ. తమ్మిగద్దియదాకట గ్రమ్మి యట్టి, కొమ్మఁ గావింపఁబోలు నెత్తమ్మిచూలి. వసు. ౨. ౩౨.

౪. సోద. (బ్రౌ, శ. ర.-సోదచెప్పెడిచోటు. వా.)

గద్దెకంబడి=గద్దెమీఁద వైచుకంబళి, గద్దిగ.

ద్వి...గద్దె,కంబళ్లు కప్పడికంబళ్లు గోర్పు,డంబులు...పండితా. పర్వ. ౩౪౬ పా.

గద్దియ² (ద్దె). వి. (సం. గద్యాణమ్) బంగారునాణెము, వరహా.

http://telugthesis.com

సీ. పదివేల మొదవులు పదివేలగద్దలపసిఁడియు నిష్మహీపతుల కిష్ము. భాగ. ఆర. ౨. ౩౪౪.
(శ. ర, క రాల. ప్రతులపాఠము.)

గద్దువ. వి. (క. గద్ద) గడ్డము, చిబుకము.

సీ మడమలు మోవంగ మైలచీరలు గట్టి కర్ణముల్ మోవంగఁ గాటుక లిడి...వెడలి గద్దువ మోవ వీడియంబులు చేసి కొంకఁ జెంపలు మోవ గంద మలఁది. కవిక. ౪. ౯౪.

గీ. అమ్మ వగవకె యంచును నక్కుఁ జేర్చి, గద్దువను బట్టుకొని వేఁడఁగాఁ దొడంగు. పార్వ. ౨. ౧౬౩.

గీ...చిబుకాఖ్య యలరు గడ్డ,మనఁగ గద్దువ నాఁగ...ఆం. భా. ౨. ౧౪౨.

గద్దెపొంకములు. వి. బ. పరువునకుఁ దగినగౌరవంపుమాటలు.

సీ. కలవి లేనివి కొన్ని కొలువునఁ గూర్చుండి గద్దెపొంకాల్ చెప్పఁ గలరు గాక. చంద్రా. ౩. ౪౬. (గద్దెపొంకము-శ. ర, చి. ని. పా.)

గద్యము. సం. విణ. (అ. ఆ. అ) చెప్పఁ దగినది. వి. అ. న. వచనము. (వ్యతి. పద్యము.)

గద్యాణకము. సం=గద్యాణము.

గద్యాణము. సం. వి. అ. పుం. ౧. నలువదియెనిమిదిగురిగింజల యెత్తు. ౨. వరహా, ఒకబంగారు నాణెము.

గద్యానకము. సం=గద్యాణము. (కల్ప)

గనగన=కనకన. వి.

(తపించుట యందలియనుకరణము.)

సీ. వేసవి గనగన వేఁగుచట్రాతిపై నగ్గి నల్లడ మండ నర్కుఁ జూచి. నిర్వ. ౩. ౬౩.

చ. గనగన నెల్లప్రొద్దుఁ గొని కాలెడువేఁడిమిఁ జేర్చుభర్తమే, నెనయును దగ్గఱన్ సయిఁప కాంతయు భీతి నొందుంగుచు [illegible] ౧౬౭. (ప్రాఁత ప్రతిపా).

(కోపముచే మండిపడుటయందలియనుకరణము.)

క. అనుటయు హంసుఁడు గనగనఁ, గనలి మదిం జెలువు విడిచి కాలువఁ బొగడం, జను నే వీనికి నని యిట్లను...ఉ. హరి. ౪. ౧౭౬.

(త్వరితముగా చొచ్చుటయం దగునసుకరణము.)

ద్వి. గడియ గ్రక్కునఁ బుచ్చి గట్టనఁ దలుపు, గడుఁ బాఱఁదెఱచుచు గనగన ద్విజాలు, సొచ్చుదు నంతలో...పండితా. దీక్షా. ౪౪పా.

విణ. ౧. గనగనయను కాంతిగలది. (కర్మధారయమున నిగాగమము.)

వ...మవ్వంపుదివ్వెలవలె నివ్వటిలుగనగననిమిఁషులకై...ఉ. రా. ౩. ౧౯౧.

వ...మినుకుమినుకు మనుగనగననిమిఁషులఘృణులపెంపు శంపలసొంపు పలరింప... సమీర. ౩. ౧౭౫.

వ...గనగనని నిప్పులన్...మనుచ. ౪. ౬౦.

గనగనలాడుకుంపటి=గనగనమండునిప్పులు గల కుంపటి. సానందో. ౨. ౬.

గనప. విణ. (√ గనము?) పెద్దది; ఎత్తైనది.

(వృత్తియందే దీనికి ప్రయోగములు కనఁబడుచున్నవి.)

సీ. కాంచి యువంకుండు గ్రమ్మన దిగదాఁటి వెనుకొనునంతకు గనపపుట్టఁ, జొచ్చె నయ్యురగము...భార. అశ్వ. ౩. ౧౦౫.

గీ. కావిసెలయేఱు లురిలెడుగనపకొండ,కరణి నొందె బాణుఁడు బాహుకర్తనమున. హరి. ఉ. ౫. ౨౧౨.

సీ. జాంబూనదచ్ఛాయచందంబువర్ణంబు గలిగిన పలుచనిగనపమేను. భార. ఆశ్ర. ౨. ౪౦. భార. శాం. ౪. ౪౦.

గనపర=గనిమెర. వి. గన్నెరుకి. (చూ. గనపరాకులు)

గనపరాకులు. వి.బ.గన్నెరాకమ్ములయొక్క అలుఁగులు. (వావిళ్ల, వేదము. వ్యాఖ్యలు.)

గీ...గనపరాకులు నిగిడ్చి, చెప్పుటుట్టలు శోధించి సిగలు విప్పి. అము. ౬. ౭౯. (గనపరాకులు నిగిడ్చి=గొడుగుల గన్నెరాకులువలిపించి అని ప్రాత ప్రతివాఖ్య- ‘ కనపరాకులు=గన్నెరాకులవంటి అలుఁగులు.’ అని బ్రౌ- ప్రయోగాంతరము కనఁబడలేదు)

గనము. విశే. (సం. ఘనమ్. క. గన.) అధికము.

సీ...పెను గొప్ప బలు పేరు పెద్ద దొడ్డ, గన మన నధికాఖ్య లొనరు...సాం. ని. మాన. ౪౯.

గనయము. వి. ౧. పోఁకముడి, నీవి.

గీ. నాతిగనయంబు వదలింప నాథుమీఁద, నాభిపంకజగంధ మున్నతిఁ జరించె,నన జుగుప్సాభిధాళ్లి లమయ్యె నింతి,కపుడు పొక్కిలిరోంపికం పర్థమగుట. కావ్యా. ౬. ౯౧.

సీ. అనయంబుఁ దిన్ననియనువున గనయంబు ప్రిదులంగ మెలఁగి చొక్కొదవఁజేయు. ఆ. నిక్కరంబు...భార. స్త్రీ. ౨. ౧౩౩.

౨. వింటికొప్పు.

క. గొనయంబునెక్కఁ ద్రోచిన, గనయంబున కెక్కుకున్నఁ గ్రమ్మినతమకం,బున విల్లు విడిచి వేఱొక, యనిమిషభటుఁ డనికి వెడలె నడిదము గొనుచున్. పారి. ౪. ౭౧.

గని¹. వి. (సం. ఖనిః) ౧. ఆకరము, బంగారము మున్నగునవి పుట్టుచోటు; స్థానము.

గీ. గని యనఁగ నాకరం బగు ... ఆం. భా. ౨. ౩౨.

క. జనపదములు పురగిరులున్, గనులు వను ల్నదులు ... కనుఁగొనుచుఁ బోయి ప్రోలన్ లీలన్. హంస. ౫. ౩౪౭.

గీ. ...అధికశుభంబులకు భ,వత్ప్రసాదంబు గని కాద వాసుదేవ. భార. శల్య. ౨. ౩౩౯.

మ...ప,చ్చనివిల్కానికి మామ చల్వగని పశ్యత్ఫలజాటాగ్రహా,హానరత్నంబు సుధాకరుండు...పారి. ౪. ౪౭.

౨. బిలము, రంధ్రము.

చ. అనవుడు నిప్పుగోత్రమునందు ఘుహాబిల మొప్పుచుండు దా,నను గుహ యొక్కొ టెప్పుడును నవ్యముగాఁ గనుపట్టు నందు,లో, న నుపమ మైనగుండు గలదందును నేడు బిలంబు లుండు న,గ్గనులఁ జరించుఁ దుమ్మెదలకైవడి నెప్పుడు వానిప్రాణముల్. మై. ౩. ౧౨౧.

గని². వి. (సం. ఘనమ్.) గడ్డ, ముద్ద. (చూ. గనికట్టు)

జ: గనికట్టు.

గనికట్టు. అ. క్రి. (గని² + కట్టు) ఘనీభవించు, గడ్డకట్టు.

వ...సేవంతిపూఁబొదలచినుకున ననఘహిమసలిలములు ... కస్తూరి మెకంబులమదభరంబులం దొరఁగు నాభీరక్తంబు లిగిరి గనికట్టిన నిగరములు గరఁచికొని పఱచి...వసు. ౨, ౯ ౧౧.

గనికెకుండలు. వి. బ. బాల్యక్రీడావిశేషము.

సీ...చొప్ప బెండ్లమంచంబులు గంగెద్దులాటలు గనికెకుండ,లు...హంస. ౩. ౧౪౬.

(ప్రయోగాంతరము లేదు-గ రగకుండలు?)

గనిమ. వి. (పాడు మడి మున్నగువానిపై) గట్టు, సేతువిశేషము.

క. మహనీయమఘుఝుకేసం,గ్రహమునఁ గాలువలు వఱపి గనిమలుగ రజం,బహరహము సెఱపి మాకు,న్సహకారము లయ్యె నచటిసహకారంబుల్. వసు. ౧. ౧౩౯. ఆం. భా. ౨. ౯.

మ. గనిమల్ దీఱిచి కాల్వలేగ్పఱచి ... బహు. ౨. ౨౦.

సీ. ఆడునుడుక్కులను మళ్లడలఁగాఁ బొఱలదురుసై నగనిమలు నతికి నతికి, పైరుమునుఁగ గాద

http://telugothesis.com

బలిసినచేలలోఁ జెరలక కలుపులుతీసితీసి. ఉ. హరిశ్చ. ౪. ౧౩.

గనిమెర=గనపర. వి. గన్నేరు ?.

ద్వి. గనిమెరపూఁజాయ గలుగునీర్కావి, గనుపట్టుకాటి మీఁగాళ్లతో నొరయ. ద్వి. పరమ. ౪. ౨౬౮ పా. ౧౧ పం. (చి. ని. పా.)

గనియ(నె). వి. (సం. కణికా) ఖండము, ముక్క.

సీ. గనె గండ్ర గండ్రిక గనియ యటంచన నిష్ప్వాదిఖండంబు లెన్నఁ దగును. ఆం. భా. ౨. ౭౫.

గీ... మేని, గనియ లన్నియు సంధానకరణి నదికి. భా. రా. యు. ౧౧౨౦.

సీ... తనుపారురసదాడిగనెలతోడ. ఆము. ౨. ౭౩.

ద్వి... సభవారు నట్టిదురాత్మ... గనెలుగాఁ జేతులుఁ గాళ్లుఁ గోయింపఁ, జను నని... నవ. ౨. ౯౨ పా. ౧౩ పం.

గనివోటు. వి. (క. కణి=రాయి. త. కణె) ఆనవాలుకై త్రాళ్లమీఁద వరుసగా వేయు పోటు ?.

ద్వి... ఉలు లోలి నాటి, పసలు మించఁగ సూత్రపట్టినపగిది, వినువక గనివోటు వేయువారలును ... అనిమిషశిల్పి, గని యోటువడుచుండ గనివోటు వైవ. ద్వి. పరమ. ౭.౫౧౫ పా.

గనివోటుకొట్టు=గనివోటుపడునట్లు కొట్టు ?.

సీ. ఎప్పుడు చూచిన నెడపక ఖంగుఖం గనునుక్కుటులులమహాస్వనంబు, బెడిదంపుటడ్డీలు బిగియించి గనివోటు కొండ గొట్టెదుకట్టు కుండ్లరవము. పరమ. ౫. ౪౦.

గనీబు. వి. ఒఱ, ఖడ్గకోశము.

చ. కలకల నవ్వుచున్న ౖధశిఖామణి హొన్నుగనీబులోనియు,ట్టలపు మె [illegible] గుఁగటారి జకీవ దూసి మం,త్రులు గన ఘూద్రమస్తము కలుక్కునఁ ద్రుంచె... ఉ. రా. ౭. ౨౧౧.

గనుపు=కనుపు. వి. వెదురు చెఱకు లోనగువానియందు ఎడనెడ నుండుముడి, పర్వము.

సీ... కన్ను కనుపు గంటు గను పంచనఁగఁ బర్వ,మమరు... ఆం. భా. ౨. ౭౪.

గన్నెర=గన్నేరు.

రగడ. తలిరుఁబోఁడి నీతలఁపునఁ గన్నెఱ,వలను తేనెలకు వంపకు గన్నెర. రాజ. చ. ౨. ౧౪౯.

సీ. గొజ్జంగి యిజ్జాజివజ్జం గిసల మొందునెలకకస్తురియు గన్నెరయుఁ బూచె. బహు. ౨. ౨౧.

గన్నెరాకమ్ము. వి (గన్నెరు+ఆకు+అమ్ము)-గన్నేరాకువంటియలుఁగు గలబాణము-బాణవిశేషము.

వ... అట్లు తాఁకుటయు వారల నతండు గన్నెరాకమ్ములఁ జీకాకుపఱిచె... భార. భీష్మ. ౩. ౨౧౯.

గీ. పసిఁడిపీఠంబుపై నుంచి పద్మనయనఁ, జెలువ మగు గన్నెరాకమ్ము సేతి కిచ్చి. నైష. ౬. ౩౮.

గన్నెరు=గన్నేరు.

(గన్నేరుపువ్వు)

సుగంధి. చాలుఁ జాలు నెంతకైనఁ జాలు నున్న గన్నెరుల్. యయా. ౪. ౨౦.

ఉ. కన్నియ యెన్నియేండ్లు విరిగన్నెరులన్ హరుఁ బూజసేసిరో... రా. వి. ౪. ౨౩.

(గన్నేరుచెట్టు.)

సీ... కరవీర మలరును గన్నేరనంగను గన్నెరనఁగ. ఆం. భా. ౨. ౫౩.

(బ. ధాన్యవిశేషము.) వేంక. మాన. ౭౬.

గన్నేరు=గన్నెర, గన్నెరు. వి. కరవీరము ?.

సీ. గన్నేరుఁబూఁజాయఁ గమపట్టుజిలుఁగైనసలిలకాషాయవస్త్రంబు గట్టి. నైష. ౮. ౧౦౩.

[illegible] ౨. ౫౩.

(బ) ధాన్యవిశేషము. పాం. ని. మాన. ౫.౨.

గప్పళించు. అ. క్రి. ఇనుకు.

సీ. ఇవి పొత్తి సొలసినమృగనాభిమృగిసెత్తురులు
గప్పళించిననెలవు లయ్యె. రా. వి. ౩. ౫౩.
(ప్రయోగాంతరము లేదు)

గప్పాలు. వి.బ.(హిం. గప్) జంభాలు, అతిశయపు మాటలు. (శ. ర.)

గప్పు=గుప్పు². వి. వాసనగొట్టుటయందలియనుకరణము. (ఆమ్రేడితరూపము-గప్పుగప్పు.)

(వ్యవ) వాఁడు రాఁగానే అత్తరువాసన గప్పుమని కొట్టుచున్నది.

రగడ. కప్పురంపుటనంటు లివిగో గప్పుగప్పునఁ
దావిఁజిల్కెడు. కిరా. ౩. ౨౦.

గప్పున=గుప్పున. క్రి. విశే. ద్రు. శీఘ్రముగా; అకస్మాత్తుగా.

సీ. పటచిత్రితాకారపతిరేఖ కనుడాయ విప్పి
యొప్పులచేత నప్పళించె, నప్పళింపఁగనీక గప్పునఁ గనుదోయి నలమి పైఁబడ లజ్జ యడ్డకట్టె. చంద్రా. ౫. ౨౭.

(గుబ్బలు) ఉ. గప్పున వ్రాలఁగాఁ దివురుకైవడి
నుబ్బున నిబ్బరింపుచున్. చంద్రా. ౬. ౧౪౨.

సీ. చెలులు సిబ్బెంపుగుబ్బలఁ జిల్కుపన్నీట నెగ
సి గప్పునఁ గప్పి నిగుడుపొగల. చంద్రా. ౪. ౨౨.

గబగబ=గవగవ. (బ్రౌ.)

(వ్యవ) వాఁడు గబగబ పరుగెత్తుకొని వచ్చినాఁడు. వాఁడు గబగబ ఉత్తరము చదివినాఁడు. వాఁడు గబగబ పని చేసినాఁడు.

గబీలు. వి. గ్రుద్దుట నీళ్లలో నుఱుకుట మండుట కలఁత నొందుట మున్నగువానియందలి యనుకరణము.

(వ్యవ) వాఁడు గబీలున నొక గ్రుద్దు గ్రుద్దెను. వాఁడు నూతిలో గబీలున ఉఱికినాఁడు. ఆయడవి గబీలున మండుచున్నది. (శ. ర.) కడుపులో గబీలు మనుచున్నది.

క... అతనిఁ గనినంతనె నా, డెందము గబీలు మ
నియెన్... అహ. ౩. ౮.

గబుక్కున=గవుకున.

(వ్యవ) వాఁడు గబుక్కున నూతిలో దూఁకినాఁడు.

గబుసు. వి. కపటము.

సీ ... కపటాఖ్య విలసిల్లు గబ్బి గారు, గబుసు
కైపు కిటుకు కాఁడు డబ్బు కవుడు డంబవం
గ... ఆం. భా. ౧. ౧౩౮.

గబ్బాటు¹. వి. కలఁత. (శ. ర.)

గబ్బాటు². విశే. నెలతక్కువైనది. (పసుపు కంద చేమ గెనసు పెండలము మున్నగువస్తువు-శ.ర.)

గబ్బి. విశే. (గబ్బు+ఇ-క. గబ్బి) గర్వి; దుష్టము.

సీ... రాచ, బిడ్డయై యుండి గబ్బితనం బెఱుంగఁ
డు... ఉ. హరి. ౫. ౨౮.

ఉ. ఆసతిఁ గూడి యాసరణి నన్య మెఱుంగక
యుండ నీసునం, గాసిలి తత్సపత్ని జర గబ్బి
తనంబునఁ జెంపఁ గొట్టుచున్, దాసెక పు
ట్టి యప్పుడు దనర్చు రతిన్ ముఖచుంబనంబు
నుం, జేసెనొకో యనంగ నరసెం బతి కయ్యు
యిచోటు లంకటన్. పరమ. ౨. ౪౬.

క. గబ్బిమురుం డొఱ పెఱుఁగక, గొబ్బునఁ బైఁ
బడును... విజ. వి. ౨. ౧౯౧.

౨. నిక్కినది, నిగిడినది.

వ... పలుకంబంచినమారేడుపండ్ల గారాముఁ జెఱ
చుగబ్బిగుబ్బలబెడంగును... హర. ౩. ౨౩.

(స్తనవర్ణనము.) సీ. కొనలుబ్బి గబ్బులై గుబ్బలై
యపరంజికుండలై కొండలై దండ నిండి. న
రస. ౫. ౧౧౩.

౩. గొప్పవాఁడు, ఘనుఁడు.

గీ. కదలిఁ గోలకుఁ దెచ్చినగబ్బి వీవ. పారి ౧. ౪౯.

(మంధరపర్వతము.) సీ.. కదలిరాయలలోఁతు
గన్నగబ్బి. మనుచ. ౫. ౪౬.

౪. ధీరుఁడు.

గీ. ఒగి నిరాయుధహస్తుఁడై యొక్కరుండు,కా
లయవనునికడ కేఁగి గబ్బితనము, వెలయఁ ద
నపేరు చెప్పి గర్వించి తన్నుఁ,దఱిమి పట్టం
గ నోపినఁ దగిలి రమ్ము.

చ. అనుటయు...వి.పు. ౭. ౧౭, ౧౯.

౫. కపటము, కవుడు.

సీ... కపటాఖ్య విలసిల్లు గబ్బి గారు, గబుసు
కైపు కిటుకు కాడు డబ్బు కవుడు డంబనం
గ...ఆం. భా. ౧. ౧౩౭.

గబ్బిడా=గబ్బిలము.

సీ...గబ్బిలము గబ్బిడా గబ్బిలాయి చీకు,రా
యనంగను దైలపాయికాఖ్యలు చెల్లు ...
సాం. ని. తిర్య. ౭౧.

గబ్బిడాయి=గబ్బిలము.

గీ. గబ్బిడాయి యనంగను గబ్బిల మనఁ,దైలపా
యిక చెన్నొందు దక్షశిక్ష. ఆం. భా. ౨.
౯౪.

గబ్బిలము=గబ్బిడా, గబ్బిడాయి, గబ్బిలాయి. వి. తైలపాయిక, ఇంటికప్పు మొదలగువానినుండి తలక్రిందుగా వ్రేలాడుఒకవిధ మగుపక్షి.

గీ. గబ్బిడాయి యనంగను గబ్బిల మనఁ, దైలపా
యిక చెన్నొందు దక్షశిక్ష. ఆం. భా. ౨.
౯౪.

గబ్బిలాయి=గబ్బిలము. (క. గబ్బిలాయి)

సీ...గబ్బిలము గబ్బిడా గబ్బిలాయి చీకు, రా
యనంగను దైలపాయికాఖ్యలు చెల్లు...ఆం.
సం. తిర్య. ౭౧.

గబ్బిలి. వి. ఛా. పిడికిలి.

ఉదా: గబ్బెఁడుకూర తే. (శ. ర.)

గబ్బివాఁడు. విణ. (గబ్బి+వాఁడు) గబ్బితనము గలవాఁడు.

(కొంటెవాఁడు)

(కృష్ణుఁడు) ద్వి. మునిమేఁటనే ... పదుచు,
చనుగుబ్బ గోరొత్తి చనుగబ్బివాఁడు అ.ము.
క. ౧. ౩౪ పా. ౧౦ పం.

గబ్బిస. వి. ఒకానొకమూలిక. (శ. ర.)

గబ్బు. వి. (సం. గర్వః. క. గబ్బు) ౧. గర్వము; పొగరు.

ద్వి. గబ్బున జైనమార్గమె యాది యనుచు, మెట్టి
మాతోఁ బ్రతిఘటించి యాడ. బస. పు. ౬.
౫౫౯ పం.

చ. కడఁగి కుమారుపేరురము గబ్బును నుబ్బును
దొంగలింపఁగాఁ, బొడిచెను... నృసిం. ౪.
౧౧౪.

సీ. కరఁలించి యమృతంబు గిలకొట్టఁగా రాదె
ముద్దుచూపెడివీరిమోవులందుఁ, బచ్చబంగా
రు కుప్పలుసేయఁగా రాదె గబ్బు మీఱినవీరి
గుబ్బలందు. పాండు. ౧. ౧౧౬.

౨.(గజాదుల)మదము.(చూ.గబ్బుచెంకమేకము)

౩. గంధము; దుర్గంధము.

ఆ. కంపు గబ్బు గవులు గందంబు వల పస,గంధ
మొప్పు...ఆం. భా. ౧. ౧౦౮.

సీ...పొలగబ్బు...చంద్రా. ౨. ౭౭.

సీ. ఎడ లేక తఱచు వ్రేలెడుజిబ్బటీలచే గబ్బు
లు వెదచల్లుగర్భగృహము. చంద్ర. ౩. ౪౭.

జ: గబ్బి, గబ్బివాఁడు, గబ్బుకొను,గబ్బుచీకటి, గబ్బుచెంకమేకము, గబ్బుదేలు, గబ్బెక్కు.

గబ్బుకొను. అ. క్రి. (గబ్బు+కొను) గబ్బు కలది యగు.

(వాసనగొట్టు, పరిమళించు.)

ఉ. గుబ్బలిపట్టిగబ్బివలిగుబ్బలజొబ్బిలుతావికుంకు
మట్, గబ్బుకొనంగఁ జాలునెదఁ గప్పినబె
బ్బులిపస్నెపచ్చడం, బబ్బురమై తనర్పఁ బ్ర
మథావలి యుబ్బుచు వెంట నంటఁగా, గిబ్బవ

యాళి తేజి దుమికించుచు వచ్చె మహాసుఁడత్తజిన్. దశా. ౨. ౬౯.

గబ్బుచీకటి. వి. (గబ్బు + చీకటి.) గాఢాంధకారము. (శ. ర.)

గబ్బుచెంకమెకము. వి. (గబ్బు + చెంక + మెకము)-మదము గాఱు చెంపలు గలమృగము-ఏనుఁగు.

సీ. గబ్బుచెంకమెకంబుగట్టికళవసంబు కుబుసంబుగాఁ జేసికొన్నదంట. ఆం. భా. ౧. ౩౭.

గబ్బుదేఱు. అ. క్రి. (గబ్బు + తేఱు.) గబ్బుకలదియగు.

(అతిశయించు)

సీ. మెఱపులై మిట్టలై మిక్కిలి బటువులై క్రాలుఁగన్నులచన్ను గబ్బుదేఱ. గీ. పత్రిపతికేతనుని పురః క్షేత్ర మూఁది, యున్న శ్రీక్షేత్రపాలకు యోగిలోకరమణు ముప్పదిరెండక్షరములమంత్రరాజము జపించి కొల్వ దొరకు శుభములు. పాండు. ౨. ౯౧.

గబ్బులుఁగు = గంపపులుఁగు. (గంప + పులుఁగు.)

ఉ. మానక యుబ్బి గబ్బులుఁగు మాటికి మాటికిఁ గ్రోల్చెఁ గొమ్మపై ...హర. ౨. ౧౭.

వ... కాళికంబు డబ్బ గబ్బులుఁగు గాళికనుఁబెంటి పైఁడికంటి లోనగుతిర్యక్కులు భావిప్రయోజనసూదకంబులై యున్నయవి. ఆము. ౬. ౬౬. ఆం. భా. ౨. ౯౭.

గబ్బెక్కు. అ. క్రి. (గబ్బు + ఎక్కు) గబ్బుమీఱు, సాంద్రమగు, దట్టమగు.

ఉ... గబ్బెక్కినమబ్బు శైలగుహ లీఁగ దిశల్ వెలుఁగొందనిక్కలన్, జక్కవజోళ్లు గెరె జలజాతహితుం డుదయించెఁ దూర్పునన్. వేం. పంచ. ౩. ౧౦౭.

గభస్తి. సం. వి. ఇ. పుం. ౧. కిరణము. ౨. సూర్యుఁడు. స్త్రీ. స్వాహ, అగ్నిదేవునిభార్య.

గభస్తిమంతుఁడు. సం. వి. న్. పుం. సూర్యుఁడు.

గభస్తిమాలి. సం. వి. న్. పుం. సూర్యుఁడు.

గభస్తిహస్తుఁడు. సం. వి. అ. పుం.-కిరణములు చేతులుగాఁ గలవాఁడు-సూర్యుఁడు. (త్రి. ని.) (ఇట్లే గభస్తికరుఁడు, మొ.)

గభీరము. సం. విణ. = గంభీరము. విణ.

గభీరిక. సం. వి. ఆ. స్త్రీ. గంభీరధ్వని నిచ్చునొక భేరి, పెద్దఢక్క.

గభీరిమ(ము). సం. వి. న్. పుం. గాంభీర్యము.

గభోలికము. సం. వి. అ. పుం. గుండ్రని తలగడ.

గమకము. వి. ౧. యత్నము, పూనిక; ఉత్సాహము.

క. గమకమున నెదురుపగతురఁ, గొమరుం బాయములవేల్పుఁ గొమ్ములఁ గడుఁ జొట్టములఁ గఁగూర్చెదు నేరుపు, సమకూరిన రాయపక్షిసార్వంబునకున్. యయా. ౧. ౭౨.

చ. సమదగజంబుపై కుఱుకు సామజవైరికి నూటిపెట్టువా, గమకముఁ జూచి భూపతిముఖంబున వ్యాధులమూఁక నిల్వలే, కమితభయార్తి నోరసిలె... సారంగ. ౧. ౧౦౦.

మ. గమకంబుల్ సెడి కైదువుల్ విడిచి ... ఉ. రా. ౨. ౯౧.

౨. పుష్టి.

సీ... తాటిదండములు త్రోయంగ రెట్టలగమకము. ప్రబంధ. ౮౨.

౩. నైపుణ్యము.

క. కలికివరుమదనకదనపుఁ, బలుకులకలకలము వెడఁగువడు మేఖలము, వ్యాలరవళిఁ దగిలి గతిగొనఁ, గలకంఠి రతంబు సలుపుగమకము గనియెన్. భాగ. ౬. ౯౯.

విణ. ౧. అధికము, ఉరువు, గొప్ప.

వ. ఇట్లు మ్రొక్కి లేని సముద్రియ గద్దెపై నుంచి తద్దయు నుద్దవిడి సతనిమీఁదితమకంబు గమకంబై పర్వ నతనిమదియుఁ దనవయుం దగులం [illegible] ...యయా. ౪. ౬౫.

మ. ప్రళయాభీలఘనాఘనారవసమారంభంబు లాపోటుఁగూఁ, తల దైత్యోదరముల్ పగిల్చి మఱి యంతన్ బోక తద్రక్తధా,రలు గ్రోలన్ గమకంబుగాఁ దెఱచువక్త్రంబో యనన్ జెజ్జమిం,పలరం దాలుచు పాంచజన్యము మదీయాభీష్టముల్ సేయుతన్. చంద్రా. ౧. ౭.

వ...పాదసంవాహనాదికంబులఁ బతుల నిదుర వుచ్చి గమకమ్ము లగుతమకమ్ములు తమకు నెత్తులునెట్ట నలఘుతరసాహసైకసహాయ లగుతాపికత్తియలదాపుల సంకేతస్థలంబులకుం జేరి ... చంద్రా. ౫. ౬౩.

౨. మనోజ్ఞము, సొంపైనది.

ద్వి. అందులఁ బంగరుహారువుచిత్తరువు, లందంబుగాఁ దీర్చి హరినీలకరుల, గమి గమిచినపటికంపుసింగముల, గమక మాసోపానగతుల నేర్పఱచి. రం. రా. బాల. ౭౩ పా. ౧౦ పం.

ఉ. కమి కెఁదుగుబ్బచన్నుఁగవగానికిఁ బాసినజాలుపయ్యెదల్, గమకపువాలుఁగన్ను లెసఁగన్ బొసఁగించిరి కేళి బాలికల్. రా.వి.౩. ౮౮.

౩. స్థూలము.

గీ. ఒమ్ము గాత్రమ్ము గమకము హొమ్ము నాఁగ, స్థూలమగు...ఆం. భా. ౩. ౨౦.

జ: గమకముగొను, గమకించు, గమకింపు.

గమకము. సం. విణ. (అ. మి కా. అ) ౧. వెళ్లునది. ౨. తోఁపఁజేయునది. ౩. ప్రమాణములచే నిరూపించునది. వి. అ. పుం. (సంగీ) స్వరవిన్యాసభేదము.

గమకముగొను. అ. క్రి. (గమకము + కొను) యత్నము చేయు, యత్నించు.

క. పలికెద నని గమకముగొనుఁ, బలికినఁ గడు నలుగువిభుఁడు ప్రతివచనములన్, బలుకఁ డని నిలుచు శశిముఖి...భాగ. ౭. ౩౪౩.

గమకించు. అ. క్రి. (√ గమకము) ౧. యత్నించు, పూను.

ద్వి. చంద్రహాసం బెత్తి జానకి బ్రేయ,నింద్రారి గమకింప ... రం. రా. సుం. ౨౫౨ పా. ౭ పం.

ఉ. చంచలనేత్రఁ గాంచి నృపచంద్రుఁడు మోహము నిల్ప లేక చే,లాంచల మంటి శయ్యాకపు డల్లనఁ దార్చి కవుంగిలింప నుం,కించు బయంట నంట గమకించుఁ జలించుట దప్పుడప్పు డం, చించుక సేపు లోన మెఱయించు ననేకమనోవికారముల్ విజ. వి. ౨ ౨౭.

౨. మనోజ్ఞమగు, ఒప్పు.

సీ. గమకించుచపురివాలను లోనఁ గీలించి యూప్పరంబుగ నోరకొప్పు దిద్ది. నైజ. ౪. ౩౦.

ద్వి... చిత్రాంగిఁ గనుఁగొని మ్రొక్కి, వినుతింప వారాశివిధమునఁ బొంగి, గమకించు ముత్యాలగద్దెపై నుండి, దుమికి...ద్వి. సారంగ. ౧. ౨౨ పా. ౬ పం.

గమకింపు. వి. (√ గమకించు) గమకించుట.

(ఆదరింపు.)

చ. హరి నరయన్ గుఱుం దమప నత్తఱి సాగరులుర్వి రోసి వే,సరి ధరఁ ద్రవ్వి త్రవ్వి బలిమద్ధగులై హరిబుద్ధి దక్కి చి,క్కర మునిమచ్చటంమ గమకింపులచేఁ గపిలుం గెరల్చి త,ద్దుష్టతరకోపదీపమునకున్ శలభాకృతిఁ జెందిరండఱున్. చం. రా. ౩. ౧౪.

గమగమ. వి. (క. గమగమ.) ౧. పరిమళించుట కోపగించుట మున్నగువానియం దగుననుకరణము.

సీ. గమగమ వలచుచొక్కపుఁగమ్మఁగస్తురి నలుఁదిడ నొక మదనాగయాన. రసిక. ౧. ౭౧.

సీ. గమగమ మైకదంబములు గుబాళింప ... ప్రబంధ. ౧౯.

గీ. గమగమలకప్రపువిడెంబుగంధ మొలయ, మిసు

మినల్కుంకుమపురేఖ మించు లొల్కు. హంస. ౫. ౩౭౦.

క. అనుటయు హంసుఁడు గమగమఁ, గనలి మదిం జెలువు విడిచి కాలువఁ బొగడం, జను నే వీనికి వని... శు. హరి. ౪. ౧౭౬.

౨. సువాసన.

క. వలదుపవనవాసనలం, గలవిపఙ్జులమృగమదాదికముగమగమలకా, వెలుపల లోపల వలపులు, గలనునుఁగప్పురపుబరిణి గా కది పురమా. క కు. ౧. ౧౪౪.

ఉ: గమగమించు.

గమగమించు. అ. క్రి. (√గమగమ) గమగమ యని వాసనగొట్టు.

గీ. కప్పురపువీడియపుఁదావి గమగమింప. శేష. ౪ ఆ. (శ. ర.)

గమథము. సం. వి. అ. పుం. త్రోవ.

గమథుఁడు. సం. విణ. (అ. ఆ. అ) పోవువాఁడు, యాత్రికుఁడు.

గమనము. సం. వి. అ. న. ౧. పోక, వెళ్లుట. ౨. ప్రయాణము. ౩. పొందుట. ౪. రమించుట. (ఉదా: అగమ్యాగమనము, మొ.)

గమనించు. సం. అ. క్రి. ౧. పయనమగు.

సీ. నడిచె నింద్రుండు కిన్నరకాహళులు మ్రోయ గమనించె శిఖి డిండిమములు మ్రోయ. వరాహ. ౨. ౯.

గీ. సకలజనులకుఁ బయనంబు చాటఁ బంచి, బలముఁ జడలంబు గదలింపఁ బంచి పెట్టి, తాను గమనింప సమకట్టె తద్విధంబుఁ, దల్లి కెఱిఁగించ నిజనికాంతమున కరిగి. జై. భా. ౨. ౧౦౬.

౨. చరించు, తిరుగు.

ద్వి. వసుధేశునొద్దనె వదలక నీవు, వసియింపఁ దగు నన్న వచ్చితి నేను, దలఁచినప్పుడు వచ్చి దరియింతు రూపు, గలిగియుఁ బొడ తేక గమనింప నేర్తు రం. రా. ఉ. ౧౧౫ పా. ౧౮ పం.

౩. వెడలు, ఉద్గతమగు.

ద్వి. అమృతాన్నరుచి లోన నడఁగక వెలికి, గమనించెనన దేహకళ వెల్లఁబారె. రం. రా. బాల. ౧౯ పా. ౨౪ పం.

౪. కుతూహలపడు.

ఉ. నింతువు నామకోర్కి గమనింతువు కేళి కహర్నిశంబు... శకుం. ౪. ౯౦. (ఇట 'తలఁచు' అని శ. ర.)

స. క్రి. ౧. గ్రహించు; పాటించు.

(వ్యవ) అందఱు ఈవిషయము గమనింపవలయును. వాఁడు నే నెంత చెప్పినను నామాట గమనింపకున్నాఁడు.

౨. నడపు.

క. ...రథికుఁడు గమనించినపుడె రథ మరుగును ...వేమన. (బ్రౌ)

గమనిక. సం. వి. ఆ. స్త్రీ. అల్పమార్గము, సూక్ష్మపద్ధతి; విధము.

వ. ...న చ అర్థశక్తిమూలే వ్యంజనే అనుమానశంకా, వ్యంగ్యవ్యంజకయోరవినాభావాభావాత్ ...నచాభిధావృత్తిః, సంకేతితార్థ ఏవ తస్యాః పరిచయ ఇతీయతీ గమనికా. ప్రతాపరుద్రీయము. కావ్యప్రకరణము. ౪౨ పా.

సీ. ...మంత్రవర్తనముఁ దంత్ర, గమనికయును వివిధము లైనదానవిధులు బహుళత్యాగములును లోక, సంస్తుతము లయ్యె... భార. అశ్వ. ౪. ౨౧౯.

వ. ...ముఖ్యవరాహంబుగమనిక నున్నతక్షుమంబై ...భాగ. ౮. ౨౩౦. (శ. ర. పా. 'గరిమ' ముద్రి.)

వ. ...మృత్యుదేవతయొత్తునం గాలుపోలిక శమను నిగమనిక నెదిరి... భాగ. ౧౦ పూ. ౧౩౯.

గమనీయము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. పొందఁదగినది. ౨. తెలియఁదగినది.

గమము. సం. వి. అ. పుం. ౧. పోక. ౨. ప్రయాణము, పయనము; దంతయాత్ర. ౩. త్రోవ. ౪. వివేచింపమి, ఆలోచనములేమి. ౫. ద్యూతభేదము, ఒకవిధమగు సొగటాలయాట. ౬. పొందుట. ౭. సంభోగము, రతి.

శ్లో. బ్రహ్మహత్యాసురాపానం స్తేయం గుర్వంగనాగమః. మను. ౧౧. ౫౪.

గమయత్. సం. శతృ. ౧. నడపించుచున్న. ౨. పొందించుచున్న.

గమయిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ) ౧. నడిపించువాఁడు. ౨. పొందించువాఁడు.

గమయితవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నడిపింపఁదగినది. ౨. పొందింపఁదగినది.

గమాయించు. అ. క్రి. గమగమించు, పరిమళము గొట్టు, సువాసన గొట్టు.

మ. పరమాన్నంబులుఁ బిండివంటలును సూపంబుల్ గమాయించు పం,డ్లరసంబుల్ ... ఆని. ౧. ౧౦౫.

గమి. వి. ౧. సమూహము, గుంపు.

ఆ. కవలవారుఁ గొడుకుగమియుఁ బాంచాలవర్గంబు వృష్ణివరులుఁ గడఁగి రేని, యొక్కమాత్రలోన నువ్వెత్తుగొనరె. భార. ఉద్యో. ౧. ౨౯.

గీ. మొగుడఁబాఱిన యరవిందములను బాసి, గములు గములుగ మత్తభృంగములు గూడి, ధుంఠివిఘ్నేశు చెక్కు లుక్కంతఁ జేర, నభినవంబైన యపరసంధ్యాగమమున. భీమ. ౨. ౨౭.

సీ. గమిఁ బాసి తలిరుజొంపమునకు మెయిమెయిఁ దాఁకంగఁ జనుపికదంపతులును. భార. విరా. ౨. ౩౦౬. ఆం. భా. ౨. ౧౦౦.

విణ. సాంద్రము, దట్టమైనది. (శ. ర.)

క. నెఱి దగఁ దేజితమై గమి, మెఱుఁగు లడరు వారసమున మిక్కిలి వడి వే,డెఱ మెఱయు నురము నొంచిన...భార. కర్ణ. ౩. ౫.

జ: గమికత్తె, గమికాఁడు, గమిగూడు, గమిగొను.

గమి. సం. విణ. (న్. నీ. న్) పోవువాఁడు.

గమి(మియి)ంచు. సం. స. క్రి. ౧. చేరు.

వ...నీకుఁ దక్క నన్యులకు నాతాటక యున్న దేశంబు గమింప నశక్యంబు...భా. రా. బాల. ౨౩౭.

౨. రమించు, కూడు.

ఉ...అగ,మ్యాగమనంబునందుఁ బరిహారము చెప్పదనింక బ్రాహ్మణ,స్త్రీ గమియింప రాజానకుఁ జెల్లదు...వరాహ. ౯. ౧౨౭.

అ. క్రి. వెళ్లు.

సీ. గమియింపు మిప్పుడు ఘనరభసంబునకడఁక వింధ్యాద్రినిగ్రహము సేయ. సేతు. ౩. ౧౬ షా.

ఉ...మజ్జనం, బాడి గమించి చొచ్చెను దదంతికరాజమరాళకూజితా, మ్రేడితకింకిణీరవపరిష్కృతఘోటను యజ్ఞవాటమున్. జై. భా. ౭. ౨౦౨.

ద్వి...ఏకలింగనిష్ఠాభక్తియుక్తిఁ, జనక దుష్పథములఁ జరియించు టెల్ల, రాజితాంచితరత్నరాజ ముండంగ, గాజు పెంచుక లేఱ గమియించినట్లు. బస. పు. ౭. ౧౫౧ పం.

గమికత్తె. వి. (గమి + కత్తె) అంతఃపురపరిచారికలలో ముఖ్యురాలు.

క. గమికత్తెలలో నపుడా, క్రమ మెఱిఁగింపంగ వారు గ్రక్కునఁ జేతః, ప్రమదప్రదమై యొప్పెడు, ప్రమదవనముఁ జేరి యపుడు ప్రమదం బెసఁగన్. శకుం. ౪. ౧౬౪. (మా. ౧౬౩.)

గమికాఁడు. వి. (√గమి) ౧. ముఖ్యజనుఁడు.

గీ. అనుడు వందులో గమికాండ్రు రతనిఁ జూచి, దేవరకు నిట్టియక్కఱ దీర్పఁ గాక, యొన్నఁటికి మేము నీసొమ్ముఁ దిన్నవార, మిందఱము

వని తమమూఁక నెల్లఁ బాపి. శరభ. ౫. ౧౧.

౨. అధిపతి.

సీ. కయ్యాన జక్కులగమికాని ముక్కంటిఁ గుతిలపెట్టుటలు నీకతనఁ గాదె. యయా. ౩. ౯౪.

౩. అల్పసేనాధిపతి; సేనాధిపతి.

సీ... అల్పసైన్యాధిపతి యొప్పు జంగిలి గమి. గీ. కాఁ డనంగను... ఆం. భా. ౨. ౧౮౪.

క. అక్కరణిఁ బోరుటక్కరి, రక్కసిగమికాండ్రముప్పుర న్మానిసిఁ జేఁ, డొక్కొక్కకఱకు టమ్మునఁ, జిక్కంగా నీక దలలు చిదిమెం గినుకన్. అచ్చ. రా. అర. ౧౪.

గమిగూడు. అ. క్రి. (గమి+కూడు) గుంపుగూడు.

సీ. రవి గ్రుంక ముకుళించు రాజీవములఁ బాసి గమిగూడు తుమ్మెదకదుపనంగ... గీ... దండిచీకటితండంబు మెండుకొనియె. కువల. ౪. ౧౨.

గమిగొను. అ. క్రి. (గమి+కొను) ప్రోగుపడు.

ఉ. ఈగతిఁ జూతురే తగులరే తగులే తగులేమ లీధరన్, రాగదుఁ డైనవిశ్వనృపురాకయ పోతగురాక నాకులో, లో గమిగొన్న చూపుఁదొగలున్ దొగలై విలసిల్లు దానిచే, సాగెడు నన్నరేంద్రునకు సద్ద్విజరాజకళాధరత్వమున్. కావ్యా. ౨. ౬౯.

క. వేఱొకవిలు గొని విమతుఁడు, దూఱఁగ వారిమేన నాటెఁ దొమ్మిదియమ్ముల్, మాఱెనుబదింటఁ బొదివెం, గాఱియగా మఱియుఁ బఱపె గమిగొనఁ దూపుల్. హరి. ఉ. ౧. ౧౫౭. (అధికముగా అనిభావము.)

గము. సం. విణ. (అ. ఆ. అ — ఇది సమాసాంతము నందే యుండును.) ౧. పోవునది. (ఉదా: మార్గగము.) ౨. పొందునది. (ఉదా: కంఠగము.)

గమ్మత్తు. వి. (హిం. గమ్మత్) ౧. చమత్కారము.

క. గమ్మత్తు చిమ్మ నొకకథఁ, గ్రమ్మఱఁ దెల్పెదను వేణిఁ గ్రమ్మువిరులపైఁ, దుమ్మెదలు ఝుమ్మ ఝుమ్మనఁ, గొమ్మా తల యూఁచి మెచ్చుకొమ్మా యన్నన్. హంస. ౨. ౬.

౨. వేడుక. (శ. ర, బ్రౌ. మిశ్ర.)

గమ్మము. వి. (సం. ఘర్మః) చెమట.

వ. తనువునఁ జెమటలు గ్రిక్కిఱిసిన మదనమాయావిలసనంబునం బొడమిన ప్రోడతనంబున నెంత గమ్మంబు గ్రమ్మె నని పతులకుఁ దెలియకుండం బలుకుచు... చంద్రి. ౪. ౧౦౭. (ప్రయోగాంతరము కనఁబడ లేదు.)

గమ్ము=ఘుమ్ము వి. వాసనకొట్టుట మున్నగువానియందగు ననుకరణము.

చ. కలపపుఁదావి నల్గడల గమ్మనఁగన్... ఉ. రా. ౬. ౧౬౧.

రగడ. గమ్మురని పన్నీరు తొలఁకెడుఁ గంటివే యివి గాజుపనఁటులు. శుక. ౧. ౧౩౩.

ఉ. గమ్మనఁ గన్నునీ రొలుకఁగా నపు డిట్లను... భోజరా. ౫. ౪౭.

క. అని మారు దూఱుసమయంబున గమ్మున వీచు వాతపోతముల... ల. వి. ౪. ౭౫.

గమ్మను=పరిమళించు.

ఉ. పూఁత మెఱుంగులుం బసరుఁబూపబెడంగులుఁ జూపునట్టివా, కైతలు జగ్గునిగ్గునెన గావలె గమ్మున గమ్మనన్వలెన్... (పెద్దనచాటువు)

గమ్యమానము. సం. విణ. (అ. ఆ. అ) ౧. పొందఁబడుచున్నది. ౨. తెలియఁబడుచున్నది.

గమ్యము. సం=గమనీయము.

గయ. సం. వి. ఆ. స్త్రీ. బీహారునందలి యొక క్షేత్రము.

గయము. సం. వి. అ. పుం. ౧. ధనము. ౨. గృహము. ౩. అపత్యము. (కే. ని.) ౪. పశుభేదము. (మే. ని.)

గయాళము=గయ్యాళము. (శ. ర.)

జ: గయాళి, గయాళించు.

గయాళి=గయ్యాళి. (గయాళము+ఇ-శ. ర.)

విశే. (క్రూరము.)

గీ. సడలువడనికడిందిదొసఁగుగయాళి, బోరప్రాఁ
కుడుకొలములపులుఁగుఱేఁడ. అచ్చ. రా. బాల. ౬౩.

చ. దొసఁగులఁ బెట్టుచున్ జలముతో మగలం ద
గనాడి యద్దిరా,యనుసురులు గొందు రాగడ
పుటోజ గయాళులు గా వెలందుకల్. అచ్చ. రా. అయో. ౨౮.

(వదరుఁబోతు)

చ ... చిగురువిందులనీలిగయాళికిన్ హలా,హల
గుళికాభదుర్మదఘనాళికి నాళికి లోఁగి యా
త్మలోన్. వసు. ౩. ౧౧౨.

క. ఆయన వినఁ బ్రేలెదరు సుఁ,డీ యిట్లు గయా
ళులార...కళా. ౮. ౬౨. రసిక. ౩. ౯౧.

వి. (ధూర్తస్త్రీ.)

సీ. గట్టివా జంత ఱాఁగ గయాళి యనఁగను ధూ
ర్తయోషాభిధ దోఁచుచుండు. ఆం. భా. ౨. ౧౧౭.

గీ...గట్టివాయి,ఱాఁగ జంత గయాళియు నాఁగఁ
దనరు, ధూర్తవనితకు...సాం. ని. మాన. ౫.

గయాళించు=గయ్యాళించు. అ. క్రి. (√గయాళి.)

(ఉద్ధతిచూపు.)

మ. అనుచుం గంకణనిస్వనంబులు బెడంగై మ్రో
యఁగాంచీకల,స్వనముల్ వీనులవిందు సేయ
నుదుటుంజన్నుల్ గయాళింప లో,చనదీప్తుల్
చెలఁగంగఁ బైకొనుసరోజాతాస్యతోడం గ
డం,కను గ్రీడింపఁ దొడంగె నత్తఱిసి రంగ
స్వామి ప్రేరేపఁగన్. విప్ర. ౩. ౭౯.

(పెద్దకేకలువేయు, అఱచు.)

గీ.... అమ్మచెల్ల, వింత నావంటిదానికా యింత
మాట.

గీ. అని గయాళించుకొనుచు హస్తాంబుజముల,
నలుపుపావని దురదుర నరిగి [illegible]
వైచి మొగమునఁ బూనుగంపు,తోడ బొమ
ముడి నిగుడ నత్తోయజాక్షి. శుక. ౮. ౮౨, ౮౩.

గయాళు. వి. సేద్యము చేయుటకు తగనిపొలము.
(బ్రౌ, శ. ర - సేద్యము చేయనిపొలము. వా)

గయుఁడు. సం. వి. అ. పుం. ౧. ఒకానొక రాక్షసుఁడు. ౨. షోడశమహారాజులలో నొకఁడు.

గయ్యాళము=గయాళము. వి. ధిక్కారపుమాట. (శ. ర.)

జ: గయ్యాళి, గయ్యాళించు.

గయ్యాళి=గయాళి. విశే. (గయ్యాళము+ఇ-క. గయ్యాళి. త. కైయాళి.) ౧. ధూర్తుఁడు; ధూర్తురాలు.

గీ. ఉద్ధతులు గొంట్లు పలుగాకులుదురుమిడుకు,
లాకతాయలు శఠులు గయ్యాళు లగుచు. హర. ౫. ౧౦.

౨. జగడగొండి.

సీ. కలహంబె కూడుగా మెలఁగెడుగయ్యాళి ని
ష్ఠురత్వము సూపు నెఱకరాళి. శుక. ౩. ౧౮.

వి. ధూర్తస్త్రీ.

సీ. గట్టివాయి యనంగ గయ్యాళి యన ఱాఁగ
యన ధూర్తసతికి నాహ్వాయము లమరు. ఆం. సం. మాన. ౮.

గయ్యాళించు=గయాళించు. అ. క్రి. (√గయ్యాళి) ధిక్కరించి మాటలాడు.

క. నీ విచ్చో మెఱయతవై,కావరమున వలసినట్లు
గయ్యాళింపం,గా వెఱచి పెద్దమొఱగా, నీ
వీరిని వారిఁ దగిలి యేలవచింతున్. కళా. ౩. ౨౨.

స. క్రి. ధిక్కరించు.

ద్వి. అనఁటికంబముల గయ్యాళించుతోడలు. ద్వి. హరిశ్చ. ఉ. ౩౫౫ పం. (ఇట ఔపమ్యావా
[illegible])

https://sanskritcentral.com/

గర¹. వి. జూదమాడుట కుపయోగించుకొను ఒకవిధమైనపాచిక.

సీ. మేటిజూదరి యన వాటమై తివుటమై నాడు
చుండుదు నే నపార్ణికములు, దృష్టియేమఱక
సందియము జాగరంబును దిగయును గరయు
నాఁ దేటపడిన,యచ్చులలోన నేయ చ్చైనఁ
గైకొని మాటలాడినయట్లు వేటు గలుగ.
ద్వా. ౧౦. ౮౭. (ప్రాఁతప్రతిపా.)

గర². వి. ముద్ద, గడ్డ. (చూ. గరవడు.)

జా: గరకట్టు, గరకొను, గరవడు.

గర³. వి. రేఖావిశేషము.

గీ. రేఁక యనఁగను రేఖయై రీతి గాంచు,గర య
నఁగఁ దద్విశేషమై పరఁగుచుండు. ఆం. భా.
౨. ౩౪.

గర. సం. వి. ఆ. స్త్రీ. దేవతాళము, డావరడంగికి. (శే. ని.)

గరకట్టు. అ. క్రి. (గర² + కట్టు) గడ్డకట్టు.

ఉ. క్రమ్మెడుశోణితంబు గరకట్టఁగ... జై. భా.
౬. ౧౯౬.

గరకొను. అ. క్రి. (గర² + కొను) గరకట్టు, గడ్డకట్టు. (శ. ర.)

గరగ. వి. (సం. కరకః) ౧. నీళ్లు త్రాగుట లోనగువాని కుపయోగించెడుచిన్నపాత్రము.

గీ. గరగ లొసఁగిననరుఁడు భూమును లొనర్చు,
నాచమనముఖకర్మంబులందు షష్ఠ,భాగఫల
మొందు...భార. అను. ౨. ౩౮౮.

౨. ఘటము; గ్రామదేవతాఘటము.

సీ...గరగతో విమలోదకములు డించి. హర. ౨.
౧౨౩.

ద్వి. వరుణుండు తనబల్మి వర్ణించి వచ్చి, గరగకా
వడిమీఱఁగాఁ గాచియుండు. రం. రా. సుం.
(శ. ర.)

(వ్యవ) వాఁడు అమ్మవారిఉత్సవములో గరగ నెత్తుకొని ఆడుచున్నాఁడు.

జా: గరగడ.

గరగడ. వి. (గరగ + గడ) నూనె మొదలయినవి చిన్ననోరు గలపాత్రములలోఁ బోయుటకు అడుగున ఆఁదోఁకవలె త్రోవి యమర్చి చేసినవిశాలముఖపాత్రవిశేషము. (బ్రౌ, శ. ర.)

గరగర. విణ. (దీనికి కర్మధారయమందు నిగాగమము వచ్చును.) ౧. మేదురము, చక్కనైనను పైనది. (చూ. గరగరనివాఁడు.)

౨. చక్కనైనది.

వ...గరగరని నెఱికురులు గుఱిగడవఁ బెరిఁగిన వ
గుటం జేసి...మనుచ. 3. ౯.

క. మెడమున్న వలఁచి యలకలు, ముడిగొని నిజ
పాణిపద్మములు గరగరగాఁ, గడుగుకొని తన
కు మఱఁదలు,విడె మొసఁగుచుఁ బసిమిపసిఁ
డివీవన వీవఁగా. పాండు. 3. 3౧. (పరిశుభ్ర
ముగా అని భావము.)

గీ. ఏను వంటలవాడనై యానరేంద్రుఁ,గొలిచి గ
రగరగాఁ గూడు గూర చిత్త,మునకు వచ్చిన
చందంబునన యొనర్చి, చేర్చి మెలఁగుదుఁ గ
రము వినీతి మెఱసి. భార. విరా. ౧. ౭౬. (రు
చ్యముగా అని భావము.)

క్రి. విణ. చక్కఁగా, బాగుగా; పూర్తిగా.

ద్వి. సన్నబియ్యం బేర్చి జడికట్టకుండఁ, గన్నుల
కింపుగా గరగరఁ గాఁచి, మెసుకు మెసుకు
తోడ మిళితంబు గాక, పదను గా వార్చినభ
వ్యాన్నములును. ప్రభులిం. ౪. ౧౫౦ పా. ౨
పం.

క. తరితీపు లేనిమోహము, గరగరగా విడువవల
యు...సు. శ. (బ్రౌ.)

వి. కాంతి, శోభ.

ద్వి. గాజుటోవరిలోన గరగర మీఱ, రాజిల్లునవ
పుష్యరాగరత్నముల. నవ. ౧. ౬౨పా. ౧౯పం.

జ: గరగరన, గరగరనివాఁడు, గరగరిక.

గరగరన. విణ. (√ గరగర.) ౧. చక్కనిది, అందమైనది; అనుకూలమైనది.

క. అగురువుచిగురుఁబోఁడి సదా గరగరనై మనోజాతరవాఁగరికన్, సోగమెఱుంగుతెఱంగునఁ, దా గేహములోన మెలఁగుఁ దారుణ్యమునన్. వరాహ. ౭. ౧౯.

క. అది గరగర నగుపురుషుం, డెదుటం బడ వీఁడు జీవితేశ్వరుఁ డయినన్, మదిఁ గలదుఃఖం బెల్లను, దుదముట్టు నటంచు మోహదుర్దశ నొందున్. హంస. ౪. ౫౦.

చ. ...సర్వకార్యమున్, గరగర నయ్యె రమ్ము శశిఖండశిఖామణి యంచు భక్తితోన్. కాశీ. ౬. ౫౦.

క. బిరు సింత గాక నడిమికి, మురియక ననుఁ బ్రాయి వడి చిముడఁబాఱక యే, బెరికియును లేక మిక్కిలి, గరగర నగునేఱుప్రాలకలమాన్నంబుల్. జై. భా. ౫. ౧౯౫. (రుచ్యమైనది అని భావము.)

౨. నునుపైనది.

ద్వి. ... నీరువెడలి, గరగర నైనచొక్కపురాతి మీఁదఁ, బసువడి నందంద పంక్తులు సాగి. ద్వి. సిం. భాగ. ౨. ౧౯ పా.

గరగరనివాఁడు. విణ. (గరగర + వాఁడు.) చక్కనై నున్ననైనవాఁడు, మేదురుఁడు.

గీ. గరగరనివాఁడు నవ్వుమొగంబువాఁడు, చూడఁ గలవాఁడు మేలైనసొబగువాఁడు, వావి మేనత్తకొడుకు గావలయు నాకు, నర్జునుండు పరాక్రమోపార్జునుండు. విజ. వి. ౨. ౧౬౪.

గీ. మేదురసమాఖ్య యౌ మినమిననివాఁడు, గరగరనివాఁడు నాఁగను గాలకంఠ. ఆం. భా. ౩. ౧౦.

గరగరిక=గరాగరిక. వి. (గరగర + ఇక) ౧. చక్కఁదనము, అందము.

గీ. చెలువమెడ తుంటవిల్తునిచింప మరయ, నందు నిరుగడ వైచినకుందనంపు, సరులు పూఁబోఁడిచేతులు చాల నరయఁ, గాక యుండిన నీగరగరిక గలదె. యయా. ౪. ౪౨.

బంధురము. గురుజఘనములును గుచములభరముం గొప్పులగొప్పతనంబులు మే, గరగరికలు సిరిగల నగుమొగముల్ కల్కిమెఱుంగుఁగనుం గవలున్, దొరయఁగ నెలకడఁతులు విటధనముల్ దోఁతురు చొప్పడ నప్పురిలోన్. కళా. ౧. ౧౫.

౨. శృంగారరసము.

సీ. గరగరిక యన సింగార మనంగను శృంగారనామంబు చెలఁగుచుండు. ఆం. భా. ౧. ౧౩౧.

౩. అలంకారము.

ఆ. పతిప్రవాసవేళఁ బాటించుకొనవు నె,మ్మేన గరగరికలు మెఱుఁగుఁబోఁడి. కళా. ౪. ౧౨౯.

౪. నైర్మల్యము.

సీ. ...పులుగడిగినముత్యములఁ బోలి గరగరికలు వహించి. శతకసంపుటము. ౧. ౨౩. (బ్రౌ.)

సీ. రతిరయచ్ఛిన్నసూత్రమునఁ జిక్కక ముత్తెములు రాల గరగరికలు వహింప. గీ. ... వలఁతు లప్పద్మముఖులు. ఆము. ౧. ౬౦. (మనో నైర్మల్యము, విచారములేమి అని భావము. గరగరిక=నైర్మల్యము. అని శ. ర, ప్రాఁతప్రతి వ్యాఖ్య-'సరకుగొనమి' అని వేదమువారి వ్యాఖ్య.)

౨. విధము.

క. పరదేశం బెఱుఁగక తగు, గరగరికన్ విడువ ముదువఁ గలిగి నడుమఁ బేదతికము పాటిలి తిరియక్, విఱిగిననను బోఁటి కమరునే యింతైనన్. వేం. పంచ. ౨. ౧౩౧.

విణ. సుందరము, అందమైనది; పరిశుభ్రము.

చ. గరగరి కెనదై సెనరు గల్గినదై సెఱనీటుకత్తె

రై, పసువపునిండుజవ్వనపుబాగరినాగరికంపుఁ బ్రోడ రై...శాం. ౪.౭౦.

క. దొరకైనఁ జేదకైనన్, వెరవరియిల్లాలికైన వేశ్యకునైనన్, గరగరికతనము బాగగు... కవిచౌ. శ. ౬౧.

గరగు. వి. ఒకానొకచెట్టు. (దీనికాయలు ఊరవేయుదురు.)

సీ. గరగుకాయయు ముల్కకాయ యందుగుకాయ లుసిరికకాయలు నుస్తెకాయ...గీ... అది,యైనయూరుఁగాయలు గల వతని యింట. హంస. ౪. ౧౩౫.

గరజే. వి. (క.గరజు.హిం.గరజ్.) అక్కఱ. (చి. ని-గరుజా. శ. ర.)

గరణము. సం. వి. అ. న. ౧. మ్రింగుట. ౨. చల్లుట. ౩. విషము. (వాచ)

గరదము. సం. వి. అ. న. విషము. (వాచ)

గరదుఁడు. సం. విణ. (అ. ఆ. అ) విషముపెట్టువాఁడు.

గరభము. సం. వి. అ. పుం. గర్భము. (కల్ప)

గరము. సం. వి. అ. పుం. ౧. తెవులు. ౨. సేచనము, తడుపుట. ౩. మ్రింగుట. ౪. విషము. ౫. కృత్రిమవిషము, ఉపవిషము. (మే.ని.) ౬. ఔషధచూర్ణము. ౭. గళము, కంఠము. న. ౧. (జ్యోతి) ఒకానొకకరణము. (కల్ప.) ౨. జలము. (కే. ని.)

గరలమురువులు. వి. బ. కుమ్మరవాఁడు కుండలపై చెక్కు అలంకారవిశేషము. హంస. ౫. ౧౩. (ప్రయోగాంతరములేదు. ఇంకను విచార్యము.)

గరళము. సం. వి. అ. పుం. న. విషము; సర్పవిషము. న. ౧. గడ్డిమోపు. ౨. పరిమాణవిశేషము. (వాచ)

గరళారి. సం. వి. ఇ. పుం-విషమునకు శత్రువు-గరుడపచ్చ.

గరవడ(శ)ము. వి. మల్లబంధవిశేషము.

వ... అబ్బలానుజుం డుబ్బి గొబ్బున మేను వరిల వర్ధాంగంబున నుండి జానువుల నెత్తుచు నురవడిం గరవడంబున నున్న నాదుర్నయుండును బాల మేలు మేలని లీలం గాలు సారనిచ్చి త్రోచిన... భాగ. ౧౦ పూ. ౧౩౪౫.

చ... చేబయున్, గరవళమున్ నృసింహుడు గైకొని జెట్లను గాంచి వెంబడిన్. ప్రబంధ. ౮౧.

గరవడు. అ. క్రి. (గర^{2} + పడు) ఘనీభవించు, గడ్డకట్టు.

(కైలాసవర్ణనము) సీ. కరఁగు టెన్నఁడు లేక గరవడ్డలేమంచు దెచ్చి యున్నతముగాఁ దీర్చిరొక్కొ. భోజరా. ౭. ౨౧౫.

గరవ్రతము. సం. వి. అ. పుం-విషజంతు వగుసర్పమును తినునది-నెమిలి.

గరాగరిక=గరగరిక. విణ. సుందరము.

మ. కుదురై యొప్పులకుప్ప యైతనువులో గోరంత యొచ్చెంబు లే,నిది యై నొవ్వనిజవ్వనంబు గలదై నిద్దంపుటొయ్యారి యై, మదనోజ్జీవిత యై గరాగరిక యై మాణిక్యపున్ బొమ్మయా, మదిరాక్షిన్ సృజియింతు నే నొక తె మన్మాహాత్మ్యముం జూడుమా. అహ. ౨. ౯.

గరాధిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. లాక్షాక్రిమి, లక్కపురుగు. ౨. లాక్ష, లక్క.

గరాసు. విణ. కుజనుఁడు, దుష్టుఁడు; దుష్టురాలు.

గీ. కరటి యడిగొట్టు పలువ యేతరి గరాసు, చెనఁటి చెన్నఁటి కూళ కుచ్చితుఁడు మొండి, కట్టె నాఁగను గుజనాఖ్యగాఁ జెలంగు. ఆం. భా. ౩. ౭.

గీ. గ్రామమున కెల్ల మాలిమికాఁడ వగుట, బ్రతికి పోతివి పోర బాఁపనగరాస. శుక. ౨. ౪౭౪.

ఉ. బిడ్డయొ పాపయో చిదిమిపెట్టినకైవడి నున్న నిన్నుఁ దా,నడ్డ యొనర్ప కవ్వలఁ బిశాచము వంటిగరాసుఁ గూడె నీ,వొడ్డెఁడు ... శుక. ౧. ౪౩౮.

http://telugutthesis.com

క. సామి పలుమఱు దేవర, కే మని వినిపింతు నింక నీఁగకు నిలియుం, బాముకకు బలియుఁ బెట్టక, యాముసలిగరాసు పిసిడియై వర్తించున్. విప్ర. ౩. ౧౬. అహ. ౧. ౧౦౦.

గరిఁటె=గంటె. వి. (త. కరండి)-కఱ్ఱ ఇనుము మున్నగువానితోఁ జేసిన-తెడ్డు, కంబి.

గీ...గంటె గరిఁటె నా మనును గంబి. ఆం. భా. ౨. ౨౪౩.

ద్వి. నేయి గరింటెఁడున్ బోయకయున్న. పండితా. వాద. ౨౦౩ పా.

జ: గరిఁటెకామ.

గరిఁటెకామ. వి. (గరిఁటె + కామ) ఓషధివిశేషము.

గీ. కటుకరోహిణిఁ జనుఁబాలఁ గలయ నూఱ్చి, కడుపునకుఁ బోసి యొడ లెల్లఁ గలయఁ జమురఁ, దీఱుఁ బాలీజ్వరంబు లీతీరు వసయు, గరిఁటెకామరసంబునఁ గలపి చమురఁ. చికి. ౨. (చి. ని.)

గరిగ=గరగ. (బ్రౌ, చి. ని.) వి.-చిన్నకుండ; కుంప.

క. ఊరుయుగం బను పేరన్, బాలెడుబంగారు నీటివాఁకను రతియున్, మారుఁడును జిన్ని గరిగలు, సౌరుగ ముంచి రనఁ జెలికి జానువు లమరున్. అహ. ౨. ౫౦.

సీ...తగు గళంతిక గలంతె గరిగ యన. ఆం. భా. ౨. ౨౪౭.

ద్వి. పెరుఁగుబానలు పాలపేర్పులు తేనె, గరిగలు దచ్చి దగ్గఱఁ బెట్టఁ గొంద, ఱను నియమింప ...ప్రభులిం. ౪. ౧౫౦ పా. ౧౫ పం. ('గరిగె' ముద్రి.)

సీ. పొంగులు రాఁ గాఁగి పొరలునూనియ ముంచి గరిగల వంచి యుక్కుఱఁగఁ జల్లు. రంగా. ౩. ౯౬. ('గరిగె' ముద్రి.)

గరిగొను. అ. క్రి. అతిశయించు.

ద్వి ... ఇంద్రజిత్తు ... మాల్యములు, ధరియించి వహ్నికిఁ దగఁ బరిస్తరణ, మురుతోమరంబులు నుగ్రవస్త్రములు, గతి లేనిశరములు గావించి పలుపు, గరిగొన్న పెనుమేఁకకంఠరక్తమున, నాగిఁ దాడిసమిధల హోమంబు సేయ. రం. రా. యు. ౩౫౯ పా. ౫ పం.

గరిడి(డీ). వి. (సం. ఖురళీ. క. గరడి, గరుడి) ౧. సాము.

గీ. అంత కంతకు వర్ధిల్లుహరికొమాళ్ల, బలఁగమున కిది చాల దన్ తలఁపుతోడఁ, దిరుగఁ గట్టింత మనుపైఁడిగరిడిసాల, యట్ల యున్నదియే వికచాబ్జవదన. కళా. ౩. ౧౩౦.

సీ. గరిడిసాదనలవేడ్కలఁ గొంత తడవు...కళా. ౭. ౩౮.

౨. సామునేర్చుకొనుచోటు, సాముకూటము; అభ్యాసస్థానము.

సీ. నికటఖురూరికల్ నెగడును గరిడి నా...ఆం. భా. ౩. ౪౬.

చ. తళుకుఁబసిండియోవరులు దంతపుఁజావడులు ...కెంపుటోడుబిళ్లలగరిడీలు శీతలశిలాతలముల్... వసు. ౪. ౭౨.

గీ. పద్మసంభవవైకుంఠభర్గసభలు, సాముగరిడీలు మాకు గోత్రామరేంద్ర. మనుచ. ౨. ౪౩.

గీ. దక్షవాటిక సకలవిద్యలకు గరిడి, దక్షవాటిక విభవంబుతానకంబు, దక్షవాటిక శివుని యంతఃపురంబు. భీమ. ౬. ౧౦౫.

గీ. సర్వవేదపురాణశాస్త్రములగరిడి, సర్వపాపౌఘజలదఝంఝామరుత్తు, సర్వమోక్షములకును నాస్పదము కాశి. కాశీ. ౭. ౨౦౯.

౩. సమీపము, సన్నిధి.

సీ. నికటఖురూరికల్ నెగడును గరిడి నా...ఆం. భా. ౩. ౪౬.

http://telugthesis.com

సీ. ఆసవనక్షోణియందును సరసులగరిడి నిష్టపురాణపరిచితిఁ బ్రియ, మందడుపమయంబున... రాఘవ. ౨. ౧౯. (రామాయణార్థమున.)

గరిడికెక్కు=ఆరితేఱు.

ద్వి. హయనిభస్తులయూర్ష శిరమునఁ దాల్చి, గరిడికెక్కినయంకకాఁడును బోలె. పండితా. వాద. ౧౭౬ పా.

జః గరిడిముచ్చు.

గరిడిముచ్చు. విణ. (గరిడి + ముచ్చు) ఆరితేఱిన దొంగ.

గీ. సత్యభామయు భోజాత్మజయును హరియు, గురువులుగ గానకళ లెల్ల గరిడిముచ్చుఁ,దనను తో నేర్చితివి గద యనుచుఁ బలికె. కళా. ౨. ౪౫.

గరిడీయ. వి. (సం. కరండకః) వెదురుబుట్ట.

క. ఫలభారము దుర్భర మని, వెలఁది యుచట నొక్క వృక్షవిటపంబున ని,మ్ముల గరిడీయ దగిలిచి...భార. అర. ౭. ౨౬౬.

గరిత=గర్త. వి. ౧. భార్య.

సీ. మూఁడుత్రోవలఁ బాఱి మున్నిటిగరితగాఁ బరఁగు నేదేవునిపాదతటిని. ఉ.హ.రి.౨.౧౪౪.

గీ...గరిత యనఁగ నిల్లా లనంగ, గృహిణి చెలఁగును...ఆం. భా. ౨. ౧౦౫.

౨. పతివ్రత.

గీ. ఇంతఁ జెనిమిటి వీఁ డని యెఱుఁగ లేక, గరిత గావున నిజనాథుఁ గానఁ గోరి, సుభగమతులార నానాథుఁ జూపుఁ డనుచు, నశ్విదేవతల కపు డయ్యబల మ్రొక్కె. భాగ. ౯. ౬౦.

సీ...అతని దేవేరి సీతమ గడింది, గరితయ యేని జగంబుల కిది మేలు పని యేని యిమ్ముల్కి పఱచి చెనఁటి. గీ. పాలను మేపరిగమికానిఁ బొలియఁజేయుఁ, గాత ... అచ్చ. రా. యు. ౩౫౬.

౩. ఆఁడుది.

ద్వి. కదలి నేఁ గోఁకలి గైకొన్న నవలఁ, గదలుదు రీవాడగరిత లందఱును. ద్వి. హరిశ్చ. ఉ. ౧౯౬ పం.

గీ. గరిత యతివ నాస్త్రీసమాఖ్యలు మహేళ. ఆం. సం. మాన. ౯.

గరితము. సం. విణ. (అ. ఆ. అ) విషము గలది.

గరిబడు. అ. క్రి. కలియఁబడు, డీకొను.

సీ. ఖచిఖచిక్రాంచని గరిబడి మొనఁ జిమ్ముకొమ్ము లేమంగుల కొదెఁగి చనక. మల్లుపు. ౧. ౫౯.

గీ...నిజచ్ఛాయల ప్రతి,కరు లని గరిబడుట గల్గుగంధకరులు. ప్రబంధ. ౫౩.

వ... హయాంశకాయలపైఁ బడి ముడిఁగి రెంపుమోఁచేతులపోటుల గరిబడుకేతులును...ప్రబంధ. ౭౮. (ఇది యింకను విచార్యము)

గరిమ(ము). సం. వి. న్. పుం. ౧. విధము. (ఈయర్థము తెనుఁగుననే కలదు.)

సీ. భరతునిలాగునఁ బరశురాముని భాతి రంతిదేవునిభంగి రాముగరిమ. విక్ర. ౨. ౬౯.

౨. భారము, బరువు. ౩. గొప్పతనము, పెద్దఱికము, గౌరవము.

ఉ. దైన్యము దక్కి దూత యుచితంబుగఁ బాండునృపాలుపాలు రా,జన్యవరుండు ధర్మజుఁడు సమ్మతి వేఁడెడు నన్న లోకసా,మాన్యవిధిం దగంగ గరిమంబున నిచ్చినఁ బుచ్చికొంవ మ,న్యోన్యవిరుద్ధభాషణము లాడినఁ దత్ఫల మాతఁ డందెడుఁ. భార. ఉద్యో. ౧. ౩౨.

౪. ఉత్కర్షము, శ్రేష్ఠత. ౫. అణిమాద్యష్టైశ్వర్యములలో నొకటి.

గరిమిడి[1]. వి. పందికొక్కు.

సీ. చొరఁబడ్డ ముంగిస యురిఁబడ్డ గరిమిడి మునుపుగా గొల్లున ముగిసిపోవ, జోడించినసివంగి కేడించుకొనునిత్తి వెనుకగాఁ గుట్టూర్పు విడిచి త్రెళ్ల...గీ...ఒకమహానినద మెగసె. కళు. ౪. ౯౮.

గరిమిడికొక్కు=పందికొక్కు, గరిమిడి.

సీ...కొక్కున గరిమిడికొక్కనంగను బందికొక్కనంగ, మూషికాభిధ లగు ... ఆం. భా. ౨. ౪౬.

గరిమిడి². వి. గఱిక, దూర్వ; తృణవిశేషము.

సీ...గరిమిడి గఱిక నాఁగఁ జను దూర్వ. ఆం. భా. ౨. ౭౪.

గీ. కనుము కుందురు గరిమిడి గఱిక... మొదలు గాఁ బూరి రవలింపఁ బొదలు వెదలు. ప్రబంధ. ౨౦౧.

గీ...గఱిక...కుందురు గరిమిడి. హంస. ౫.౪౫.

గరివడె(డియ)ము. వి. (సం. ఖరవటకః) ఒకవిధ మగువడియము.

సీ. పొల్చుమాషాపూపము వడ యనంగను వడియ మనంగను వటక మొసఁగు, గరివడె మనఁగను ఖరవటకం బొప్పు...ఆం. భా. ౨. ౨౫౫.

గరివించు. అ. క్రి. (సం. గర్వ) గర్వపడు, గర్వించు.

గీ. నేర్చె గరివింప మెప్పింప నేర్చె... కవిక. ౩. ౨౬. (శ. ర. పా. 'గరువించు' అని ముద్రితపాఠము. ఆపక్షమున - గరువము+ఇంచు. అనవలెను.)

గరిష్ఠము. సం. విణ. (అ. ఆ. అ) మిక్కిలి గురువు, మిక్కిలి బరువైనది. ౨. మిక్కిలి గొప్పది, శ్రేష్ఠమైనది.

గరిసియ=గరిసె. (చి. ని.)

గరిసె=గరిసియ. వి. (క. గరసె. త. కరిసై.) ౧. గాదె; పాణక.

సీ...కుసూలాభిధ గాదె యనంగను గరిసె యనఁగ. ఆం. భా. ౨. ౨౪౦.

సీ. భాండసంభారంబు పగిలించి గోడలు గోరాడి గరిసెలు కూలఁ దాఁకి. హరి. పూ. ౬. ౧౩౭.

గీ. భూమి నశ్రుతస్మృతదృష్టపూర్వమైన, బహుళసంవత్సరంబుల పాడుకొనిన, గరిసె యనఁగ గోట మించఁగ గణన కెక్కు,నంమపై నుంచునిలువార మన దివంబు. చంద్రా. ౧. ౫.

సీ. కాయధాన్యంబులకణఁజము ల్బియ్యంపుగరిసెలు దినుసులు గలకొటార్లు. హంస. ౨. ౨౨౬.

౨. మానవిశేషము, ఆఱువందలకుంచములపరిమాణము.

చ. గరిసెలప్రాఁతె కాని యొకగంటెఁ డెఱుంగను మన్నెదేశముల్, దిరిగి యభీష్టవస్తువులు తెచ్చి భుజింతును సార్వకాలముల్, నుఱుచిరసత్కవిత్వనిధిసూరకవీంద్రున కేల గర్గెఁగం,చరమును రేగ మేఁక మెరచన్నులపోలిక రెండుగ్రామముల్. (అడిదముసూరనచాటువు)

జ: గరిసెబావి.

గరిసెన. వి. భక్ష్యవిశేషము.

సీ... లడ్డువాల్ గుట్టలు గరిసెనప్రోఁగులు నతిరసా మెట్టు, లప్పడాలకొటారులు...శ్రీరం. మా. ౬. ౧౧౦. (ప్రయోగాంతరము కనఁబడ లేదు.)

గరిసెబావి. వి. (గరిసె+బావి.) ఒఱలు మున్నగువానికి బదులుగా చువ్వలతో గాదవలె అల్లి నేల లోపలికి దింపి యేర్పఱచునొకవిధమైననూయి. (శ. ర, బ్రౌ.)

గరీబు. విణ. (క. గరిబ. త. గరిబు. హిం. గరీబ్.) బీదవాఁడు, దీనుఁడు. (శ. ర.)

వి. మహమ్మదీయులలో నొకతెగ.

సీ. అఖిలసీమామూల మైనదుర్గమ్ము లుంబళికలు గలకమ్మవెలమదొరలు, చేతికై దేసివేల్ శివరాయలవరాల నెలకట్టడలపటాణీ ల్గరీబులు ... రా. వి. ౫. ౧౩. రంగా. ౨. ౩౭.

గరీయము. సం. విణ. (స్. యసీ. స్.) గురుతరము, మఱొకదానికంటె గురువైనది.

గరు=గగురు. వి. రోమాంచము, గగురుపాటు.

http://telugutthesis.com

ద్వి. ధరణి యంతయు రక్తధారలచేత, గరు పుట్టతొత్తురు కాల్వ లై పాఱి. ద్వి. సారంగ. ౩. ౧౦౯ పా. ౬ పం.

(ఆదివరాహము.) సీ. కాఁడి పాఱిన మేనిగరులు ... శివరా. ౧. ౬౧.

జ: గరుదాల్చు, గరుదాల్పు, గరుపాటు, గరుపాటుమొన, గరుపాలు.

గరుటా(ల)మంతుఁడు. వి. (సం. గరుత్మాన్.) గరుత్మంతుఁడు.

క. గరుటాలమంతుఁ డనఁగను, గరుడి యనఁగ బొల్లిసెమ్మొగముపిట్ట యనఁగ, గరుటామంతుం డనఁగను, గరుడుని పేళ్లొప్పు... ఆం. భా. ౧. ౫౩.

సీ. కంబమయ్యెరో మేలు గలిగింపు నీ కొక్క గరుటాలమంతుని గాను కిత్తు. యయా. ౨. ౩.

గరుడకంబము. మి. వి. (క. గరుడకంబ.) ౧. గరుడస్తంభము. ౨. నేరము చేసిన వారిని బంధించుటకై కొత్వాలుచావడియెదుట పాఁతఁబడిన స్తంభము.

సీ. గరుడులను గరుడకంబాలఁ గట్టి గంధర్వుల గంధర్వతతుల నడిచి. ఉ. రా. ౨. ౨౯౭.

గరుడటెక్కెము. మి. వి. గరుడధ్వజము.

వ... ముత్యాలగొడుగులు గరుడటెక్కెంబులు కనకవేత్రంబులు బంగారుసురఁటులు... అమృతపూర్ణహైమకలశంబులు మొదలయినవి ధరియించి వివిధకైంకర్యపరాయణత్వంబున నగ్రభాగంబున నడచువారును... ఉ. రా. ౭. ౨౯౮. (ఇట ప్రకరణమునుబట్టి 'గరుడపచ్చల టెక్కెము' అని అర్థమగుచున్నది.)

గరుడధ్వజుఁడు. సం. వి. అ. పుం. విష్ణువు.

గరుడపచ్చ. మి. వి. ౧. గారుత్మతము, ఆకుపచ్చవన్నె గలమాణిక్యము.

క. పని మెఱవడి నలరు గరుడపచ్చల చవికెన్. యయా. ౮. ౭౬.

(ఈ గ్రంథమునందు అచ్చతెలుఁగుపదముగా గ్రహింపఁబడినది.)

౨. గరుడపచ్చవన్నె గలవస్త్రవిశేషము.

గీ... గరుడపచ్చలు నేత్రముల్ తురగవల్లు ... మొదలుగా వల్వలు ధరించి ముదిత లపుడు. ప్రబంధ. ౨౪౨.

గరుడము. సం. వి. అ. పుం. ౧. గరుడాకారముగఁ గట్టినయిల్లు. ౨. గరుడాకారముగఁ బన్నినవ్యూహము.

గరుడనరులు. మి. వి. బ. ధాన్యవిశేషము. హంస. ౮. ౧౨౭.

గరుడస్తంభము. సం. వి. అ. పుం. విష్ణ్వాలయమునకు ఎదుట నుండెడిధ్వజస్తంభము.

గరుడాంకితము. సం. వి. అ. న. గరుడపచ్చ.

గరుడాగ్రజుఁడు. సం. వి. అ. పుం-గరుత్మంతుని యన్న-అనూరుఁడు.

గరుడాశ్మము. సం. వి. న్. పుం. గరుడపచ్చ.

గరుడి. వి. (సం. గరుడః) గరుత్మంతుఁడు.

క... గరుడి యనఁగ బొల్లిసెమ్మొగముపిట్ట యనఁగ, గరుటామంతుం డనఁగను, గరుడుని పేళ్లొప్పు ...ఆం. భా. ౧. ౫౩. కు. సం. ౭. ౨౯. నిర్వ. ౩. ౨౪.

జ: గరుడిరవుతు.

గరుడిరవుతు. వి. (√గరుడి) గరుడవాహనుఁడు, విష్ణువు. (శ. ర.)

గరుడుఁడు. సం. వి. అ. పుం. గరుత్మంతుఁడు, గరుడి. (ఇతఁడు కశ్యపప్రజాపతికి వినతయందుఁ బుట్టినవాఁడు.)

గరుడోత్తీర్ణము. సం. వి. అ. న. గరుడపచ్చ. (కల్ప.)

గరుతు. సం. వి. త్. పుం. పక్షము, ఱెక్క.

http://telugutthesis.com

గరుత్మంతుఁడు. సం. వి. త్. పుం. ౧. గరుడుఁడు, గరుడి. ౨. అగ్ని.

గరుదాల్చు. అ. క్రి. (గరు + తాల్చు.) గగుర్పొడుచు.

ఉ. అప్పుడు రంభ చాల భయ మందుచు నమ్ముని యుగ్రరూపముం, దప్పక చూడ మేను గరుదాల్చుచు నున్నది...కళా. ౩. ౧౩.

గీ. జడ్డుపడి యుండె నొకకొంత ప్రొద్దు వేడ్క, న వయవంబులు గరుదాల్ప నచ్యుతుండు. శివరా. ౧. ౬౪. వైజ. ౨. ౧౩౭. కాశీ. ౨. ౧౪౯, ౩. ౧౨౧.

(ఇది వ్యస్తము గాను నన్వయింప వచ్చును. కాని ప్రయోగబాహుళ్యమును బట్టియు 'గరుదాల్పు' అనురూపమును బట్టియు ప్రత్యేకపదముగా గ్రహింపఁబడినది.)

గరుదాల్పు. వి. (√ గరుదాల్చు.) రోమాంచము, గగురుపాటు.

సీ. పులక లనంగను బులకర మనఁగను గగ్గురనం గను గగురనంగ, గరుదాల్పనంగను బరఁగు రోమాంచంబు...ఆం. భా. ౧. ౧౪౧.

గరుద్యోధి. సం. వి. న్. పుం- ఱెక్కలతో యుద్ధము చేయునది- భారతీపక్షి. (వాచ.)

గరుపాటు. వి. (√ గరు) రోమాంచము.

చ. అన విని గుండె జల్లనఁగ నచ్చెరుపాటును జిచ్చుపాటు నె,క్కొన గరుపాటునుం గదురఁ గొండొక సేపటు లూరకుండి... శశాం. ౩. ౬౪.

సీ. మగనిచిన్నెలకు మార్మోగ మిడ్డచెలి మేనిగరుపాటు లోకూర్మికలిమిఁ దెలిపె. అచ్చ. భా. ౩. ౪౭.

గరుపాటుమొన. వి. (గరుపాటు + మొన) పంది ముట్టె. (శ. ర.)

సీ. అతిశీధుమదవికారత మేను లెఱుఁగనికరటుల సఖ్య మగ్రాహ్య మనియు...గరుపాటుమొనఁ ద్రవ్వి కడుపుఁ బోసికొనెడిపందితోఁ బొందు నిర్బంధ మనియు... గీ. ధరణి కరిఫణికిటి ధరేశ్వరుల గోసి, విష్ణుసన్నిభు నమర్త్యవిభుని జేరె. వేం. పంచ. ౧. ౮౩.

గరుపాఱు. అ. క్రి. (గరు + పాఱు) గగుర్పొడుచు.

క. కని యుత్తరుండు గరుపా,టిన మేనును దలఁకు మనము ఱిచ్చవడినచూ,పును నై తొట్రుపడుచు ని,ట్లనియె...భార. విరా. ౪. ౫౧.

క. నరపతి యానందాస్రులు, గరసరసిరుహముల నొత్తికను దనియఁగ న,య్యిరువురఁ జూచుచు మేనులు, గరుపాఱఁగ గ్రుచ్చి యొక్క కౌఁగిటఁ జేర్చెన్. భార. ద్రో. ౫. ౧౬.

సీ...పులక లొత్తెను గగుర్పొడిచె గగురు. గీ. పాఱె గరుపాఱె మైమోజుపర్వె ననఁగఁ, దగు ను రోమాంచనామముల్...సాం. ని. పూన. ౨౪.

గరుము. విణ. గులకఱాలచేత గట్టి యైనది.

ఉదా: గరుపనేల. (శ. ర-గరపనేల=ఎఱ్ఱనియిసుకనేల, గొడ్డునేల. (బ్రౌ. వా.)

గరువము^{1}. వి. (సం. గౌరవమ్.) ౧. గొప్పతనము, గౌరవము.

క. దూతీముఖమున గరువము, ప్రీతియుఁ బొదలంగఁ గదియుఁ బ్రియము లరయఁగా,ర్యాతురతఁ దార పైకొను, టే తెరువునఁ గాదు చూడు మిది నీబుద్ధిన్. హరి. ఉ. ౮. ౧౪౬.

(రావణుఁడు సీతతో ననినమాటలు) చ...నిను మది నాదరించుటిది నీదగుభాగ్యము గాదె యింతయున్, వనిత యెఱుంగవైతి గరువంపువిచారము లేదు నీయెడన్. భార. అర. ౬. ౪౦౫.

౨. విస్తృతి, విరివి.

మ. గరువం బారఁగ నీకు నిన్నియును వక్కాణింపఁగా నేటికిన్, సురతిర్యఙ్మనుజాదిలోకములలోఁ జూపట్టు నానాచరాచరభూతంబులయందు నంద మగుస్త్రీసంజ్ఞల్ రమారూపముల్, పురుషాకారము లన్నియున్ హరిమయంబుల్ గా విచారింపుమీ. వి.పు.౧. ౧౨౯.
(గరువంబారఁగ=విస్తరించి.)

విణ. విస్తృతము, సవిస్తరము.

చ. వనటఁ గొలంగఁ బెట్టి గరువంబుగఁ జెప్పుము దీనిమూలమున్... భార. ఉద్యో. ౪. ౨౯౭.

౨. అధిక మైనది, అతిశయ మైనది; పెద్దది.

ఉ... ఈ, కాంతకు వంశశీలగుణగౌరవయౌవనరూపసత్కళా, వంతుఁడు కాంతుఁ డైన గరువంపుఁదపంబు ఫలంబు నొందుఁ బో ... విక్ర. ౬. ౫౧.

సీ. బహులయాతాయాతపరిపాటిఁ బాటిల్లుగరువంపునిట్టూర్పు గాడ్పుతోడ. కాశీ. ౪. ౬౯.

ఉ. చూత మె డాసి పక్వతరశుక్తిపుటాంతరదృశ్యమౌక్తిక, వ్రాతము లై వెలుంగుగరువంపుఁ గొటారుల నొప్పు తామ్రప, ర్ణీతటము ... మనుచ. ౩. ౭౯.

గరువము². వి. (సం. గర్వః.) గర్వము.

క. గరువము మురిపం బనఁగను, బరఁగున్ గర్వంబు పేళ్లు...ఆం. శే. ౩౦.

ఆ. కల్లజంకఁ జిదిమె గండగొడ్డలితాల్పు, గఱువ మడఁచె నతనికడిమి యసద. అచ్చ. రా. యు. ౧౧౬.

ఉ. ఎంతకు లేఁడు నారదమునీంద్రుఁడు శౌరి వినంగ రుక్మిణీ, కాంత వినంగ నేను వినఁగాఁ బలికెం బతిఁ గూర్చుదాన నా, యంతటివారు లే రని యహంకృతి నెప్పుడు విఱ్ఱవీఁగుచు, న్వంతున వచ్చుసత్యగరువం బికఁ జెల్లదటంచు మానినీ. పారి. ౧.

గరువు¹. వి. ఖరభూమి, గట్టినేల.

ఆ. గరువు గరుసు నాఁగ ఖరభూమి విలసిల్లు. ఆం. భా. ౨. ౪.

వ... అచ్చటన్ గ్రొచ్చి గరువునేలల గుంట లొనరించి... మనుచ. ౪. ౬౦.

జ: గర్వాడు.

గరువు². వి. చెంప.

చ. గరువున కొత్తఁ గెంగలువకచ్చు ఘటించిన మాళిఁ జుట్టెఁ జెం, దిరికచెఱంగునన్ బసిఁడితీఁగలు నించినజల్లుఁబాగ ... మనుచ. ౫. ౫౭.

గరుసు¹(ర్సు). వి. (సం. కర్కశః. క. గరుసు)

౧. గరువునేల, కఠిన మైనభూమి.

ఆ. గరువు గరుసు నాఁగ ఖరభూమి విలసిల్లు. ఆం. భా. ౨. ౪.

౨. గులకఱాయి.

(పురవర్ణనము) క. జల మిక్షుఫలరసంబులు, గలుపంబురుహోత్పలములు గఱుసులు ముత్యం, బులు మీలు మణులు సంకులు, నలి సస్యము చెఱకు రాజనపుఁ బొల మెల్లన్. కు.సం.౮.౯౨౫.

౩. తోలు, చర్మము.

సీ. దొనదొన మనునీఁగతుట్టెలరూ పేఱుపసల క్రంపలను వ్రేలెడుగరుసులు. ఆము. ౫.౧౮.

గరుసు²(ర్సు). వి. ౧. మేర, మర్యాద, అవధి.

సీ. గరుసులు గడవంగఁ గదలి యల్లల్లన యొత్తుమనెడముల నుత్తరించి...ఆ... ఉగ్రభంగి గాఁ బయోనిధు లొక్కటఁ, బెల్లు రేఁగి జగము వెల్లివొడిచె. భార. ఆర. ౪. ౨౨౭.

గీ. ధరణిధరములు గూలఁగ ధరణి వణఁక, జలధు లుప్పొంగి కడవ గర్సులను సకల, భువనసంక్షోభముగఁ జలంబును బలంబు, డిగక నలువు మైఁ బోరె వాడియు బకంబు. మార్క. ౨. ౧౨.

చ. పరిభవచింత చిత్తమున బల్పుకొనం దలపోఁ

తలన్ పగల్, గరుసులు దాఁట నించుకయుఁ గంటికిఁ గూరుకు రాక...భా. రా. యు. ౭౩౦.

చ. సురపతి మార్గశీర్షమున శుద్ధచతుర్దశినాఁడు రోహిణిం, బొరసినసిద్ధయోగమున భూతల మిచ్చెఁ బయోధిగోతముల్, గరుసుగఁ దుల్యభాగయును గంద్రుడు లోనుగ దక్షవాటికా,వరునకు భీమనాథునకు వారవధూత్రిశత ద్వయంబుతోన్. భీమ. ౫. ౮౩.

గరుసెక్కు = మేరమీఱు, పొంగు.

క. కని మనమునఁ గోరిక ని,క్కి నితాంతానందవార్ధి గరుసెక్కఁగఁ జ,క్కనిసతి నాశిఖరికి మ్రొ,క్కి నియోగించుమను మ్రొక్కి కౌతూహలి యై. వరాహ. ౧౦. ౪౭.

గర్గము. సం. వి. అ. పుం. ౧. వృషభము. ౨. వానపాము. ౩. (సంగీ) తాళవిశేషము.

గర్గరము. సం. వి. అ. పుం. ఒకజాతిచేఁప.

గర్గరి. సం. వి. ఈ. స్త్రీ. ౧. తరికడవ, పెరుఁగు చిలికెడుకుండ. ౨. కలశి, కుండ. ౩. పాలమున వేసి కొనెడిపాక. (వై. ని.)

గర్గుఁడు. సం. వి. అ. పుం. ౧. ఒకానొకఋషి, బ్రహ్మమానసపుత్రులలో నొకఁడు. ౨. బృహస్పతివంశస్థుఁడును వితథునిపుత్రుఁడు నగు ఒకానొక ముని. (కల్ప)

గర్జ. సం. వి. ఆ. స్త్రీ. మేఘధ్వని; ధ్వని. (వై. ని.)

గర్జకుఁడు. సం. విణ. (అ. ర్జికా. అ) గర్జించువాఁడు.

గర్జత్. సం. శత్రు. గర్జించుచున్న.

గర్జన. సం = గర్జ. (వై. ని)

గర్జనము. సం. వి. అ. న. ౧. మేఘధ్వని; ధ్వని. ౨. కోపము. (మే. ని.)

గర్జము. సం. వి. అ. పుం. ౧. ఏనుఁగు. ౨. మేఘధ్వని; ధ్వని. (వై. ని.)

గర్జరము. సం. వి. అ. పుం. మూ[illegible]

గర్జి. సం. వి. ఇ. పుం. మేఘధ్వని; ధ్వని.

గర్జించు. సం. అ. క్రి. మేఘము ధ్వనిచేయు; ధ్వనిచేయు, అఱచు.

(గేదరూపము దాల్చినరాక్షసి.) గీ. గొంద్రుగొంద్రని గర్జించుఁ గొంతతడవు, కోరచూపుల వీక్షించుఁ గొంతతడవు. వరాహ. ౧౧. ౮౬.

సీ. మునుపు జంగాలఁ జేసినభుజంగులఁ గన్న గర్జించి ఘనకమ్మై కఱవ వచ్చు. వై జ. ౨. ౮౪.

గర్జితము. సం. వి. అ. న. మేఘధ్వని, ఉఱుము; ధ్వని. పుం. మదపుటేనుఁగు.

గర్జిలు(ల్లు). సం. అ. క్రి. ౧. ఉఱుము.

(కుసుఁడు) క...కదలె విలయకాలమేఘ మెదరి గర్జిల్లెనన దిక్కు లద్రువఁగ, మల్ల చఱచు కొనుచు...జై. భా. ౬. ౧౩౫.

౨. మ్రోఁగు.

క... హతశేషచమూరక్షకసింహనాదములు గర్జిల్లెన్. జై. భా. ౬. ౧౨౬.

౩. అఱచు.

లయగ్రాహి. నిర్జరవరప్రముఖదుర్జయుఁ డనం బరఁగుదుర్జయుఁడు...కనలి గర్జిలుచు వీఁకన్. వరాహ. ౫. ౨౬.

గర్త = గరిత.

(భార్య.)

చ. విను మొకబ్రాహ్మణుండు కులవృత్తము పెంపు దొఱంగి బోయదాసి నొకతె గర్తఁ జేసికొని...భార. శాం. ౩. ౪౭౨. ('ఆలి' పాఠాంతరము)

గర్తము. సం. వి. అ. పుం. ౧. పల్లము, గొయ్యి. ౨. పిఱుఁదులమీఁదిగుంత. ౩. త్రిగర్తదేశము.

గర్తాటము. సం. వి. అ. పుం.-కన్నమునఁ దిరుగునది-౧. ఎలుక. ౨. పందికొక్కు.

గర్తిక. సం. వి. ఆ. స్త్రీ-గోయి కలది-సాలెవాఁ [illegible]చోటు, తంతుశాల.

http://telugutthesis.com

గర్దభగదము. సం. వి. అ. పుం. జాలగర్దభము, ఒకానొకచర్మవ్యాధి.

గర్దభము. సం. వి. అ. పుం. ౧. గాడిద. ౨. గంధద్రవ్యవిశేషము. న. తెల్లగలువ.

గర్దభాండము. సం. వి. అ. పుం. ౧. ప్లక్షము, కలుజువ్వి 🌳. ౨. పిప్పలి 🌳.

గర్దభాహ్వయము. సం. వి. అ. పుం. కుముదము, తెల్లగలువ.

గర్దభి. సం. వి. ఈ. స్త్రీ. ౧. ఆఁడుగాడిద. ౨. పేఁడపురుగు.

గర్ధన. సం. వి. ఆ. స్త్రీ=గర్ధనము.

గర్ధనము. సం. వి. అ. న. తృష్ణ, పేరాస.

గర్ధనుఁడు. సం. విణ. (అ. ఆ. అ) గృధ్నువు, పేరాసగలవాఁడు.

గర్ధము. సం. వి. అ. పుం. తృష్ణ, పేరాస.

గర్ధి. సం. విణ. (న్. నీ. న్.) పేరాస గలది.

గర్ధించు. సం. అ. క్రి. పేరాసపడు.

సీ... లోభంబ యది ... ధర్మంబు గలఁచి నరు
నిఁ, బ్రయిమాలి యేమిటి కయినను గర్ధించు
వానిఁగా సమకట్టు... భార. శాం. ౩. ౩౯౯.

గర్ధితుఁడు. సం=గర్ధనుఁడు.

గర్భండము. సం. వి. అ. పుం. వృద్ధనాభి, ఊఁదబొడ్డు.

గర్భకము. సం. వి. అ. పుం. వెండ్రుకలలోపల ముడుచుకొన్నపూలదండ. న. రెండురాత్రులు, నిశాద్వయము. (వై. వి-పుం. నిన్నటిరాత్రియు నేఁటి పగలును నేఁటిరాత్రియును గలిసినకాలము. విల్యమ్సు)

గర్భకోశము. సం. వి. అ. పుం. స్త్రీశరీరమున భ్రూణముండుచోటు, గర్భాశయము.

గర్భచ్యుతి. సం. వి. ఇ. స్త్రీ. గర్భస్రావము, కడుపుపోవుట.

గర్భదరిద్రుఁడు. సం. విణ. (అ. ఆ. అ) పుట్టుకనుండియు దరిద్రుఁడైనవాఁడు.

గర్భదాసుఁడు. సం. వి. అ. పుం. దాసీపుత్రుఁడు, పుట్టుకనుండి దాసుఁడయినవాఁడు.

గర్భపాకి. సం. వి. న్. పుం. షష్టికము, అఱువదిదినములలో పండువరి 🌳.

గర్భపాతము. సం. వి. అ. పుం. నాలుగుమాసముల పిదప గర్భము చెడిపోవుట.

గర్భము. సం. వి. అ. పుం. ౧. కుక్షి. ౨. భ్రూణము, కడుపులోనిపిండము. ౩. చూలు. ౪. శిశువు. ౫. గర్భారంభకాలము, చూలు కలిగినకాలము. ౬. అపవరకము, లోపలిగది. ౭. లోపలిభాగము. ౮. అన్నము. ౯. అగ్ని. ౧౦. పనసముల్లు. ౧౧. నాటకసంధులలో నొకటి, గర్భసంధి. ౧౨. అపత్యము, సంతానము. ౧౩. శుక్రము. ౧౪. సమూహము. ౧౫. సారము. ౧౬. బీజము. (శే. ని.)

గర్భవతి. సం. వి. ఈ. స్త్రీ. చూలాలు.

గర్భవాసము. సం. వి. అ. పుం. ౧. గర్భమందుండుట. ౨. గర్భకూపస్థానము.

శ్లో. అసకృద్గర్భవాసేషు వాసం జన్మ చ దారుణం.
మను. ౧౨. ౭౮. (గర్భవాసేషు=గర్భస్థానేషు. కుల్లూకభట్టవ్యాఖ్య.)

గర్భవేదన. సం. వి. ఆ. స్త్రీ. ప్రసవవేదన, నీళ్లాడునప్పటిబాధ.

గర్భశంకువు. సం. వి. ఉ. పుం. చచ్చినపిండమును వెలికిఁదీయునొకశస్త్రము.

గర్భస్రావము. సం. వి. అ. పుం. గర్భము స్రవించుట, నాలుగుమాసములలోపల గర్భము జాఱిపోవుట.

గర్భస్రావి. సం. వి. న్. పుం. హింతాళము, ఈఁదాడు, ఒకజాతితాటిచెట్టు. (రా. ని.)

గర్భాంకము. సం. వి. అ. పుం. (నాటక) అంకమధ్యమున వచ్చుఅంకము.

గర్భాగారము. సం. వి. అ. న. ౧. గర్భాశయము. ౨. ఓవరి, లోపలిగది. ౩. పురుటిల్లు. ౪. దేవాలయములందు దేవతావిగ్రహ మున్నచోటు.

గర్భాధానము. సం. వి. అ. న. ౧. గర్భము కలిగించుట. ౨. రజస్వలానంతరము గర్భోత్పత్తికై కావించుసంస్కారవిశేషము.

గర్భావేక్షణము. సం. వి. అ. న. మంత్రసానితనము.

గర్భాశయము. సం. వి. అ. పుం. ౧. స్త్రీశరీరమున భ్రూణ ముండుచోటు. ౨. గర్భమును చుట్టుకొనియుండెడుసంచి, మావి.

గర్భాష్టమము. సం. విణ. (అ. ఈ. అ) గర్భారంభకాలము మొదలు ఎనిమిదవది. (నెల, ఏఁడు, మొ.)

గర్భి. సం. విణ. (న్. ణీ. న్) గర్భము గలది.

గర్భిణి. సం. వి. ఈ. స్త్రీ. అంతర్వత్ని, చూలాలు.

గర్భితము. సం. విణ. (అ. ఆ. అ) ౧. సంజాతగర్భము, గర్భము గలది. ౨. గర్భమునందు (లోపల) గలది. (ఉదా: నిందాగర్భితము, భావగర్భితము, మొ.) వి. అ. న. వాక్యమధ్యమున వాక్యాంతరము చెప్పుట అనుదోషము, వాక్యగర్భితము. (వాచ)

గర్భీకరించు. సం. స. క్రి. గర్భము(=అపత్యము)గాఁ జేసికొను; కడుపులో నుంచుకొను; ఆదరించు.

సీ. శక్తి గర్భీకరించక యుండెనే వరుంధతి నొ
క్కగతి నీ డనంగ వచ్చు, జనులు నిందింప
మందునిఁ గాంచకుండెనే ఛాయఁ గొంత స
మంబు సేయ వచ్చు. ఉ. రా. ౧. ౩౯.

ద్వి. శర ణన్న పశువుల సత్కృపఁ గాచు, బిరుదు
దలంచి గర్భీకరించుకొని, శరణార్థి యనుట
యే చాలు నా కనుచుఁ, బరిపాలనము సేయుభా
రంబు మీది. ప్రభులిం. ౩. ౧౦౧ పా. ౧౫ పం.

గర్భేశ్వరుఁడు. సం. విణ. (అ. ఆ. అ) ఆగర్భశ్రీమంతుఁడు, పుట్టుకనుండియు సంపన్నుఁ డైనవాఁడు.

గర్భోపఘాతము. సం. వి. అ. పుం. ౧. గర్భము చెడుట. ౨. మేఘములజలోత్పాదనశక్తి నశించుట. (వాచ)

గర్భోపఘాతిని. సం. వి. ఈ. స్త్రీ. అకాలసంయోగాదులవలన గర్భస్రావము నొందుఆవు.

గర్ముత్తు. సం వి. త్. స్త్రీ. ౧. గంటె, తృణసస్యావిశేషము. ౨. బంగారు. ౩. లత, తీఁగ. (మే. ని.)

గర్వము. సం. వి. అ. పుం. ౧. అహంకారము, ధనవిద్యాదులవలనఁ గలుగుమదము, కావరము. ౨. (అలం) ముప్పదిమూఁడు వ్యభిచారిభావములలో నొకటి.

"రూపధనవిద్యాదిప్రయుక్తాత్మోత్కర్షాధనపరా
వహేలనం గర్వః" (రస.)

౩. గర్వోక్తి, గరువపుమాట.

మ... వారికిఁ దగం బాలీక గర్వంబు లాడిన ని
క్కం బగునల్క నర్జునుఁడు గాండీవంబు
మోపెట్టె... భార. ఉద్యో. ౧. ౨౬౬.

గర్వాటుఁడు. సం. వి. అ. పుం. ద్వారపాలకుఁడు. (త్రి. ని.)

గర్వాడు, గరువాడు. అ. క్రి. (గరువు¹ + ఆడు) మేపుమేయు.

సీ... గర్వాడె నాఁగ మేపుమేసె ననుట దనర్చు
ను... ఆం. భా. ౩. ౯౭.

గర్వి. సం. విణ. (న్. ణీ. న్.) గర్వము గలవాఁడు.

గర్వించు. సం. అ. క్రి. గర్వపడు. వరాహ. ౧౧. ౬౨.

గర్వితుఁడు. సం. విణ. (అ. ఆ. అ) గర్వించినవాఁడు, గర్వము గలవాఁడు.

గర్హా. సం. వి. ఆ. స్త్రీ. నింద, దూఱు.

గర్హకుఁడు. సం. విణ. (అ. ర్హికా. అ.) గర్హించువాఁడు.

గర్హణా. సం. వి. ఆ. స్త్రీ=గర్హణము.

గర్హణము. సం. వి అ. న. నింద, దూఱు.

గర్హణీయము. సం=గర్హ్యము.

గర్హమాణము. సం. విణ. (అ. ఆ. అ) నిందించుచున్నది.

గర్హించు. సం. స. క్రి. నిందించు, దూఱు.

వ...వారలు కొనియాడుమంత్రంబులు గర్హించితి...భార. ఉద్యో. ౧. ౨౦౧. మార్క. ౫. ౭౬.

గర్హితము. సం. విణ. (అ.ఆ.అ.) నిందింపఁబడినది.

గర్హ్యమాణము. సం. విణ. (అ. ఆ.అ.) నిందింపఁబడుచున్నది.

గర్హ్యము. సం. విణ. (అ. ఆ. అ) నిందింపఁ దగినది, దూఱఁ దగినది.

గర్హ్యవాది. సం. విణ. (న్. నీ. న్.) కవ్వాదుఁడు, తుచ్ఛసంభాషణము చేయువాఁడు.

గఱగఱ. వి. గఱుకుగా నున్నవస్తువును స్పృశించుటయం దగుననుకరణము.

(వ్యవ) చేతితో రాచినపుడు బల్ల గఱగఱలాడుచున్నది. అడుగు వేసినయెడల ఆయుసుఁగు గఱగఱమనును.

గఱగొఱ వి. తక్కువ.

చ. తతిమి సుశర్మ తమ్ములును దానును నాజికి న
న్నుఁ బిల్వ నే, నెఱుఁగనియట్టు లుండు టిది
యేపురుషార్థము వారి నెల్ల నే, ర్తెఱ నుఱుమా
డఁ బంపుము కడిందిగఁ జూడకు నీకు నేమి
యుం, గఱగొఱ గాదు పోమి గడుఁ గష్టము
నాకు నుదాత్తమానసా. భార. [illegible]

గఱి¹. వి. (సం. గరుత్. క. గఱి.)-పక్షి బాణము మొదలగువాని-పక్షము, ఱెక్క; ఈఁక.

సీ. ఆహితపన్నగ భేదు లనిబలె గృహావిటంకపుఁ
గలాపుల నొయ్య గఱులు నిమిరి. ఆము. ౨.
౩౭.

మ...విదక్రుందు న,త్తఱి నేసెం దెగ నిండ నా
రసమునన్ దైత్యారివక్షంబునం, గఱి దోఁ
పన్ హారియున్ ఘుగుల్ఘుగులుగాఁ గ్ర
క్కన్ వెసన్ నెత్తురుల్. ఉ.హరి.౪.౨౩౧.

గీ. జనవిభుఁడు నాట సవ్యాపసవ్యగతులఁ, దిరు
గుచో గర్లతూపులు బరులు రెంటఁ, గట్టికను
పట్టె ఱెక్కలు గలమహోమ,హీధరంబువిధం
బున నేకలంబు. వరాహ. ౪. ౭౩.

సీ.పర్జన్య శరణంబు ప్రాపించి గఱులతోఁ జదలఁ
గ్రుమ్మరుశిలోచ్చయచయంబొ. కృ. శకు.
౧. ౩౮.

సీ. సరి లేనిమంచిగుజ్జరి నేఁతపట్టయుఁ బఱ పైన
రాయంచగఱులపఱుపు. ఉ. రా. ౬. ౧౬౦.

జ: గఱిచిలుకు.

గఱి². విణ. గఱుకు. (చూ. గఱిగమ్మి.)

వి. గఱుకుఁదనము.

పిల్లినాలుకకు గఱి ఎక్కువగా నుండును. (వా.)

జ: గఱిగమ్మి, గఱిచిప్ప.

గఱిక. వి. దూర్వ, ఒకరకముగడ్డి.

వ... మెత్తనిగఱిక మేసి పోసరించి... బెదరుకో
దమతట్టువగుంపు... ఆము.౪. ౩౫. పాం. ని.
స్థా. ౬౧.

జ: గఱికచెక్క, గఱికమోడిచెక్క, గఱికసూదులు.

గఱికచెక్క. వి. (గఱిక + చెక్క) పచ్చికతోడి మట్టిపెల్ల, పచ్చికపెల్ల. (శ. ర.)

గఱికమోడిచెక్క.=గఱికచెక్క. (బ్రౌ, శ. ర.)

గఱికసూదులు. వి. బ. (గఱిక + సూదులు) శాలిధాన్యవిశేషము. (శ. ర.)

గఱిగమ్మ. వి. (గఱి^{2} + కమ్మ) అంపమువలె గఱుకుటంచులు గలతాటికమ్మ. (బ్రౌ, వా)

గఱిచిప్ప. వి. (గఱి^{2} + చిప్ప) ముత్యపుఁజిప్ప. (శ. ర.)

గఱిచిలుకు. వి. (√గఱి^{1}) ఱెక్కలు కట్టినబాణము.

క... గఱిచిలుకులు విండ్లు లోనుగాఁ గొంము వెసన్. యయా. ౧. ౪౨.

ఇట్లే: గఱికట్టియ. అచ్చ. రా. యు. ౩౬౪.

గఱుకు. వి. కొడవలిలోనగువానికక్కు. (శ. ర.)

విశే. రూక్షము, నునుపు గానిది.

ఉదా: వానిచెయ్యి గఱుకుగా నున్నది. బల్ల గఱుకుగా నున్నది.

గఱుగు. వి. ఒకానొకచెట్టు. (శ. ర, బ్రౌ)

గఱువ. విశే. (సం. గురుః. పా. గరు. క. గరువ) ౧. గౌరవము గలది, మర్యాద గలది.

వ. ... జాదరియాలికి గఱువతనం బెక్కుడియది ...భార. విరా. ౨. ౧౫౩.

క. నీగూబజంకెలకు నుద్వేగపడం గుసుమశరుఁ
డె విటసింహుఁడు వే,వేగ కమలాక్షిఁ దె
చ్చెద,వో గఱువతనంబు వాని పోనెంచెద
వో. నిరం. ౩. ౩౧.

౨. గాంభీర్యముకలది, గంభీరము.

గీ. ధీరరై యిట్లు సమ్మదపూరమునకు, గఱువతన
మునుబలితంపుఁగట్ట వెట్టి, వెలఁది యొఱుఁగని
యది వోలె వికృతి లేక,యల్ల నెప్పటియట్టు
ల యరుగుటయును. భార. విరా. ౩. ౫౫.

౩. పెద్ద, వృద్ధుఁడు; గొప్పవాఁడు.

(కర్ణుఁడు వికర్ణునితో నన్నమాటలు) ఆ. ఎల్లవారు
నెఱుఁగ నొల్లనిధర్మువు, చేల నీకుఁ జెప్ప, నేల
వలసెఁ, జిఱుతవాని కింత గఱువతనం బిది, చ
న్నె వృద్ధజనము లున్నచోట. భార.సభా. ౨.
౨౭౮.

శ్లో. త్వం ను కేవలబాల్యేన ధార్తరాష్ట్ర విదీర్య
సే,యద్బ్రవీషి సభామధ్యే బాలః స్థవిరభాషి
తమ్. సం. భార. సభా. ౯౦. ౭౯.

వ...మిక్కిలి నక్కఱపడి వేఁడక ప్రౌఢలగుగ
ఱువ లిరువు రేకాంతమాడుచోటి కేతికిఁ బో
యెదరు... ప్రభా. ౩. ౯౨.

చ...గఱువల్ చవిగానికథల్ వచింతురే. ప్ర
భా. ౩. ౫. ఉ. రా. ౫. ౫౩.

౪. ప్రౌఢము.

వ...రాగవల్లరి యాగఱువతనంబులాగు లేగరిత
లందును మున్ను కన్నవిన్నయవియె దీనికం
దు లెంత యరుదులు చూచితే యంచు నా
యంచపై నాదరాహ్లాదమేదురనిరీక్షణంబుల
నీక్షించి... ప్రభా. ౩. ౫౨.

గఱ్ఱు. వి. త్రేఁచుటయందలిధ్వని కనుకరణము.

గీ... మనసిజారాతి మ్రింగి గఱ్ఱనఁగఁ ద్రేఁచె.
కాశీ. ౪. ౨౩౭.

సీ. గ్రహణవేళలయందు రాహు వాహారించి తృ
ప్తిమై గఱ్ఱునఁ ద్రేఁచెనేని. నైష. ౨. ౧౨౩.

గీ. ఆత్మసంతానములతోడ నారగించి,కాకినీడాకి
నీభూతజాత మంతఁ,దనివి పుట్టిన గఱ్ఱుగఱ్ఱు
నను ద్రేఁచె. చంద్రా. ౬. ౧౦౦.

గఱ్ఱె. వి. మత్స్యములఁ బట్టెడుసాధనవిశేషము. (దీని ఆకారము తిత్తివంటిది. కాని యిది మిక్కిలి పెద్దది. శ. ర.)

గల. వి. ౧. అందెలు మొదలగునవి కదలునపుడు గలిగెడిధ్వని కనుకరణము. (దీనికి ఆమ్రేడితమందే ప్రయోగములు గలవు.)

గీ. గజ్జెయులమ్రోఁత గలగలగల యటంచు. మల్హణ.
౪. ౬౫.

చ. గలగల మ్రోయునందెలును గజ్జెలు మువ్వలు పైఁడియుంగరంబులు...కళా. ౬. ౧౯౯.

ద్వి. కంకణంబులు గలగల మ్రోయుచుండ. అ. మ. క. ౧. ౩౮ పా. ౧౮ పం.

౨. వృక్షాదులు కదలుటయుం దగుధ్వని కనుకరణము.

ఉ. గగనభాగ మెంత గల దంతట నగంబు,లాడఁ జొచ్చఁ దెచ్చునపుడు గపులు, వరుస నెగుర నెగుర వైవఁగా గలగలఁ, గటకకాననములు గ్రక్కదలఁగ. రామా. ౪. ౧౨౪.

వ...గలగ లనఁ జెట్లు గదలింపుచు వెనుక ముందరఁ జూపి మెలఁగుచుఁ జెనఁగులాటం జెలంగుచుఁ ఓక్కటిల్లుమర్కటంబులును ...ప్రబంధ. ౧౮౬.

గలఁతియ(తె). వి. (సం. గళంతికా. క.గణతిగ) గిండి, చెంబు.

చ. అలికులవేణి యో ర్తొకనిహస్తముల న్సుఖమజ్జనాంబువుల్, గలఁతియ యెత్తి పోయ నవి గార్చుచు నుండె నతండు దోయిటన్ ...నైష. ౬. ౧౧౨.

సీ...తగు గళంతిక గలంతె గరిగ యన. ఆం.భా. ౨. ౨౮౪.

గలతరించు. అ. క్రి. (మేను) జల్లు మను.

(ఉదా: నాకు ఒళ్లంతయు గలతరించుచున్నది.- శ. ర, చి. ని.)

గలబ. వి. (హిం. గలబా. బ్రా. మిశ్ర.) అల్లరి;జగడము; దుండగము.

వ...ఎల్లజనులం గూర్చుండ నిడి గలబ పుట్టకుండ నెడనెడం దలవరుల నిలిపి ... ద్వా. ౪. ౬౮.

సీ. గలబ గాకుండ వేల్పుల నొక్కనొకనిఁగా ధనరాజు వెలినుండి యనుపువాఁడు. కువల.౨. ౬౧.

వ...ఈమహోత్సవంబులలో నిట్టిగలబలు సేయుదురే మీయట్టి బలుబంట్లకు సందిక్రాంతజగడంబులు వల దని...ద్వా. ౪. ౩౦.

ద్వి. క్రతుకర్మములకు విఘ్నములు గావించి, క్షితిమీఁద గలబలు చేయఁ దొల్లెడల.ద్వి.భాగ. ౪. (శ. ర.)

జ: గలబరించు.

గలబరించు. అ. క్రి. (√గలబ) ౧. డోఁకుపుట్టు.

గీ. గగనయానవేగంబున గలబరించి, కడుపు నిండంగఁ గ్రోలినకమలమధువుఁ , గ్రక్కెనో నాఁగ గగనమార్గంబునందు, భానుబింబంబు రక్తాతపంబుఁ గాసె. శివరా. ౩. ౯౨.

౨. కలఁగు.

(ఉదా: నాకు బుద్ధి గలబరించుచున్నది. శ. ర.)

గలి. సం. వి. ఇ. పుం. బలము గలిగియును బరువు మోయనిఎద్దు. స్త్రీ. లత. (వాచ)

గలిజే(జె)రు, గజ్జే(జ్జె)రు. వి. పునర్నవ, మూలికావిశేషము.

సీ. గలిజెరనంగను గలిజేరనంగఁ బునర్నవసంజ్ఞగా నమరియుండు. ఆం. భా. ౨. ౬౯.

సీ...గలిజేరు గుంటగజ్జేరును దంతి బందారు చేల,తంగెడు...హంస. ౮. ౧౦.

సీ...గలిజెరు బరివెంక గగ్గర...చికి. ౨. (చి.ని)

గలిబిలి. వి. ౧. సందడి, రొద.

క...మానులు దమలో,గలిబిలి చాలించి కన్నుఁ గఱవులు దీఱన్, గొలువను మ్రొక్కను బాగదన్, దలఁపులు పురికొలుపఁ జూచుతఱి... శ్రీరం. మా. ౬. ౨౪.

౨. కలఁత, క్షోభము.

క. ఎలమి గలలక్ష్మి యొకనికిఁ, గలిగిన నది పంచి కుడువఁగాఁ గూడి యనేకులు పెక్కుభంగులం గలి,బిలి సేయుదు రతనిమనను భేదించి తగన్. దశకు. ౧౧. ౭౯.

౩. నలఁగుడు.

సీ. రాజితబహువిధరథసమూహముఁ జొచ్చి గలి

బిలి యగునట్లు గలఁచి కలఁచి. భార. విరా. ౫. ౫౬. (గజిబిజి. శ. ర. పా.)

గలీబు. వి. (హిం. గలాఫ్. ప్రా. మిశ్ర.) ౧. తలగడ మొదలగువానికి తొడుగుగాసెన. (శ. ర, వా) ౨. ఖడ్గకోశము, కత్తియొఱ.

ఉ. ఆజనకేంద్రుకన్యరుచిరాంగవిలాసముఁ జూ
చినంతలోఁ, లేఁజిగురాకునిద్దపుగలీబున నుం
చినతమ్మిఱేకుఖుండా జళిపించి మారుఁడుత
టాలునఁ జేరదఁ జూచి వైవఁగా, రాజన్య
పాలశేఖరుఁడు రామన్నపాలుఁడు సొక్కె
నెమ్మదిన్. దశా. ౭. ౨౧౧.

౩. కత్తియొఱకు తొడుగుగవుసెన.

సీ. కోశసమాచ్ఛాది కొఱలు గలీబన...ఆం. భా. ౨. ౨౧౫.

గల్భము. సం. విణ. (అ. ఆ. అ) ౧. దిట్టమైనది. ౨. గర్వముగలది.

గల్ల¹. వి. పొల్ల. (శ. ర.)

గల్ల². వి. మాదిగవాఁడు తోలు నానవేసెడిచట్టి. (శ. ర.)

గల్లకము. సం. వి. అ. పుం. ౧. చషకము, మద్యపానపాత్రము. ౨. ఇంద్రనీలమణి.

గల్లచాతురి. సం. వి. ఈ. స్త్రీ. చెక్కిలిక్రింద నుంచుకొనుగుండ్రనిచిన్నదిండు.

గల్లము. సం. వి. అ. పుం. గండస్థలము, చెక్కిలి.

గల్లు. వి. భూషణాదులు మ్రోఁగుటయందగుధ్వని కనుకరణము.

సీ. గల్లున నందియల్ గదలంగ నదిదన్నెఁ గాంత
యక్కజ మశోకంబ యగును. కళా. ౩. ౨౫.

సీ. కరకంకణంబులు గల్లనఁ జెలు లిరుగోపులఁ
జేరి వీచోపు లిడఁగ. శశాం. ౪. ౧౪౨.

(ఆమ్రేడితరూపము 'గలుగల్లు, గల్లుగల్లు')

చ...కంకణావలి గలుగ ల్లనంగఁ బఱవం గము
కించె లతాంగి సిగ్గునన్. కృ. శకుం ౩. ౩౪.

వ. అల్లనల్లన యోగపాదుకాయుగళంబు గల్లుగల్లన మ్రోఁగ...హర. ౫. ౫౧.

సా: వైద్యుని సంచిలో గల్లు మనఁగానే రోగి యింటిలో గొల్లుమన్నారు.

గల్వర్కము. సం. వి. అ. పుం. ౧. స్ఫటికము. ౨. ఇంద్రనీలమణి. (పద్మరాగ మని కొందఱు.) ౩. చషకము, మద్యపానపాత్రము.

గళంతి. సం. వి. ఈ. స్త్రీ.=గళంతిక.

గళంతిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. జారీ; గిండి, చెంబు. ౨. ధారాపాత్ర,లింగముపై అభిషేకార్థము త్రేలాడఁ గట్టెడుపాత్రము.

శ్లో. దేవాలయేషు యే దద్యుర్బహుధారా గళం
తికాః. సం. కాశీ. ౧౨. ౫౫.

గళకంబము. సం. వి. అ. పుం. ఆవులకును ఎడ్లకును మెడక్రింద వ్రేలాడుతోలు,సాస్న,గంగడోలు.

గళకత్తెర. మి. వి. (గళము+కత్తెర) మల్లబంధవిశేషము, ముప్పదిరెండువిన్నాణములలో నొకటి.

వ...పాదగళాప్తియు గళకత్తెరయుఁ గాళనిల్క
డయు నృసింహంబు నాది యగుముప్పదిరెం
డు విన్నాణంబులనాణెంబు పరీక్షించి ...
హంస. ౧. ౨౦౬. మల్లుపు. ౩. ౬౯. ప్రబం
ధ. ౭౯. ఆం. భా. ౨. ౨౦౯.

గళకము. సం. వి. అ. పుం. ౧. కంఠము. ౨. ఒకజాతిచేఁప.

గళగండము. సం. వి. అ. పుం. గండమాల, మెడచుట్టు గడ్డలు లేచెడువ్యాధివిశేషము.

గళగళ. వి. ౧. ఉదకము పోయుట పుక్కిలించుట వడిగా చెప్పుట మొదలగువానియందగుధ్వనికి అనుకరణము.

సీ. సలిలంబు గళగళఁ దలలమీఁదటఁ బోసి బుఱ్ఱ
కాయల నెత్తిపొడిచి పొడిచి...వాల్మీకి. ౨.
౯౬.

ద్వి. చెలువార వాసిల్లుశీతలోదకము, లలరుచు
గ్రుక్కుగ్రుక్కనఁగఁ ద్రావుచును,బూరించి
గళగళఁ బుక్కిలించుచును. పండితా. దీక్షా.
౪౨ పా.

గీ. అతఁడు తొలువాఁడు చదివినయంతవట్టు, గ
ళగళని చెప్పఁ దండ్రి యక్కజము నొంద.
పరమ. ౫. ౧౬౦. (శ. ర. పా.)

౨. గొలుసులధ్వనికి అనుకరణము.

సీ. గళగళధ్వనులతోఁ గంఠశృంఖల లూడ్చి ను
డివడఁ గుక్కల నడవిఁ గలిపి. మనుచ. ౪.
౧౦౩.

గళగ్రహము. సం. వి. అ. పుం. ౧. (గెంటుటకు) మెడపట్టుకొనుట, గొంతుక పట్టుకొనుట. ౨. కంఠరోగభేదము. ౩. తిథివిశేషము.

శ్లో. కృష్ణపక్షే చతుర్థీచ,సప్తమ్యాదిదినత్రయం,
త్రయోదశీచతుష్కంచ, అష్టావేతే గళగ్రహాః. (వాచ)

గళగ్రాహి. సం. విణ. (న్. ణీ. న్) ౧. గొంతుక పట్టుకొనువాఁడు. (శత్రువు.) ౨. ఎదుటివారిగళధ్వని విని మరల కూయునది, 'కో' యనిన 'కో' యనునది. (కోయిల)

మ. తిలకింపం బ్రతిపక్షి రాచిలుక జాతిద్వేషి
చైత్రుండు పూ,విలుచేదాల్పు సదా మధుప్ర
తగుణాన్వితుండు ప్రాణంబుదా,యలు గా
డ్పుల్ శశి యంకకాఁడు పిక మయ్యయ్యో
గళగ్రాహి యి,బ్బలవద్ద్వేషులలోన నెట్లు వి
హరింప న్వచ్చు నా బోఁటికిన్. వి. సం. ౨.
౧౨౨.

౩-గళముచే గ్రహించువాఁడు-దొరకిన జల్ల హరించువాఁడు.

గళద్వారము. సం. వి. అ. న. నోరు, వాయి.

గళనము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. జాఱునది. ౨. స్రవించునది, కాఱునది. వి. అ.న. ౧. జాఱుట. ౨. స్రవించుట, కాఱుట.

గళము. సం. వి. అ. పుం. ౧.కుత్తుక. ౨. సాలవృక్షనిర్యాసము, సజ్జరసము. ౩. ఒకానొకవాద్యము. ౪. మత్స్యభేదము. ౫. ఎల్లుగడ్డి, బృహత్కాశము?.

గళమేఖల. సం.వి.ఆ.స్త్రీ.కంఠాభరణము,కంటె.

గళవార్తుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ఆరోగ్యవంతుఁడు, మిక్కిలి తిని యఱిగించుకొనఁ జాలువాఁడు.

శ్లో. దృశ్యంతే నైవ తీర్థేషు గలవార్తాస్తపస్వినః.
(వాచ)

గళవిద్రధి. సం. వి. ఇ. పుం. కుత్తుకలోనివ్రణము.

గళశుండిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. కొండనాలుక. ౨. తాలుగతరోగ విశేషము. (కల్ప)

గళస్తని. సం. వి. ఈ. స్త్రీ. ఆఁడుమేఁక.

గళహస్తము. సం. వి. అ. పుం. ౧. త్రోయుటకుఁ గాని పిసుకుటకుఁ గాని మెడమీఁద వేసినచేయి. ౨. అర్ధచంద్రబాణము.

గళహస్తితుఁడు. సం. విణ. (అ. ఆ. అ) గెంటుటకుఁ గాని పిసుకుటకుఁ గాని మెడ పట్టుకొనఁబడినవాఁడు.

గళాంకురము. సం. వి. అ. పుం. గళరోగవిశేషము, కంఠమున మాంసపుమొలకలు బయలుదేఱు రోగము. (కల్ప)

గళానిలము. సం. వి. అ. పుం. మత్స్యభేదము. (త్రి. ని.)

గళితకము. సం. వి. అ. పుం. నాట్యవిశేషము.

గళితకుష్ఠము. సం. వి. అ. న. వ్రేళ్లు మొదలగునవి పడిపోవునట్లు చేయుకుష్ఠరోగము.

గళితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. జాఱినది. ౨. పడినది. ౩. కాఱినది. ౪. సడలినది, ప్రిదిలినది. ౫. క్షీణించినది,తఱిఁగినది. ౬. తినఁబడినది, మ్రింగబడినది.

గళేగండము. సం. వి.అ. పుం- మెడక్రింద వ్రేలాడుమాంసపుముద్ద కలది-ఒకానొకపిట్ట.

గళోద్భవము. సం. వి. అ. పుం. అళ్వాగళమున పుట్టెడురోచమాన మనుసుడి. (త్రి. ని.)

గళౌఘము. సం. వి. అ. పుం. గళవిద్రధివంటికంఠరోగభేదము. (వాచ)

గళ్యా. సం. వి. ఆ. స్త్రీ. గళములసమూహము. (వాచ.)

గళ్ల=కళ్ల. (శ. ర, బ్రౌ.)

గళ్లె=కళ్లె. (బ్రౌ.)

గళ్లెము. వి. పాలమీఁగడవంటిలేఁతకొబ్బెర. (శ.ర.)

గవఁకు=గవను.

సీ...గవఁకు గవను నాఁగఁ గలవు గోపురసంజ్ఞలు ... ఆం. భా. ౨. ౨౧.

గవగవ=గబగబ. వి. శీఘ్రముగా కవియుట పరుగెత్తుట మున్నగువానియందగుఅనుకరణము.

క. గవయిం గవయీడై తమిఁ, గవయం గవయంబు మీఁద గవగవఁ గవియం, గవియించిన జాగిలములఁ, గవియంగానీఁడు భర్త కరుణాన్వితుఁడై. కృ. శకుం. ౧. ౬౬.

గవతము. వి. కసవు.

సీ...గడ్డి గాదము గవతము కసవు కవను, పుల్లుపూరి యనంగఁ జెల్లును దృణసంజ్ఞ ... ఆం. భా. ౨. ౯౬.

గవను=గవఁకు. వి. దే. (బ. గవఁకులు-చూ. కలను) పురద్వారము, గోపురము.

సీ...వికిరరోమోద్గమంబు. గీ. లళ్వాకరికలభాదులయందుఁ గానఁ, బడు గవంకుల వాపోవుఁ బట్టపగలు, మెఱగి వఱల్లు ... భా. రా. యు. ౧౪.

ఉ. తారలు బూరగొమ్ములును దప్పెటలున్ బటహంబులున్ బదుల్, నూఱులు వేలు ప్రేయ గవనుల్ వడి వెల్వడి హత్తి యుత్తర, ద్వారమువంకఁ దార యిరువంకలఁ జౌఁజులు దీర్చి రయ్యెడన్. రామా. ౯. ౬౯. (ఇట బహువచనమున 'గవనులు' అనురూపము కూడఁ గనుపట్టుచున్నది.)

సీ. కుంభనికుంభముఖ్యులతోడ నలకుంభకర్ణుండు దూరుపుగవనియందు. ఉ. రా. ౪. ౨౬౯.

పి. శకుం. ౧. ౧౩౨. ఆం. భా. ౨. ౨౧.

గవనికాపరి = పురద్వారపాలకుఁడు. నీలా. ౨. ౪౯.

గవయము. సం. వి. అ. పుం. గురుపోతు, వనవృషభము.

శ్లో. వనగార్గవయః ప్రోక్తో బలభద్రో మహాగవః. (రా. ని.)

గవయి. సం. వి. ఈ. స్త్రీ. ఆఁడుగవయము.

గవర. వి. (సం. గౌరః. ప్రా. గఉరో.) కొంచెమెఱుపు, ఈషద్రాగము.

విణ. కొంచె మెఱ్ఱనిది, ఈషద్రక్తము.

ద్వి. రవరవతాంబూలరాగంబుతోడ, గవరలై యున్నచక్కనిదంతములును. ద్వి. పరమ. ౩. ౧౭౭ పా. ౬. పం. (చి. ని. పా. 'గవరన' ముద్రి. పా.)

జ: గవరన.

గవరన. వి. (√ గవర.) ఈషద్రాగము, కొంచెమెఱుపు.

విణ. కొంచె మెఱ్ఱనిది, ఈషద్రక్తము.

సీ. కడుపు మండించు నాకఁటిచిచ్చు సెగ దాఁకి గవరలై యున్నకన్గవలవారు. నైష. ౯. ౫౩.

గవలము. సం. వి. అ. పుం. మహిషము, దున్నపోతు.

న. దున్నపోతుకొమ్ము.

గవలి. సం. వి. ఈ. స్త్రీ. మహిషి, గేదె.

గవాంపతి. సం. వి. ఇ. పుం. ౧. ఎద్దు. ౨. పసుల కాపరి. ౩. సూర్యుఁడు. ౪. అగ్ని.

గవాక్షము. సం. వి. అ. పుం.-దేనినుండి సూర్యాదుల కిరణములు లోపలికి వ్యాపించునో అది-కిటికీ.

గవాక్షి. సం. వి. ఈ. స్త్రీ. ౧. పిన్నపాఁపరకీ. ౨. బుడమకీ.

గవాక్షితము. సం. విశే. (అ.ఆ.అ) కిటికీ గలది.

గవాగ్రము. సం. వి. అ. న. గోవులసమూహము.

గవాదనము. సం. వి. అ. న. పసులు మేయుగడ్డి.

గవాదని. సం. వి. ఈ. స్త్రీ. ౧. పసులకసవుతొట్టి. ౨. పెద్దపాఁపరకీ.

గవామృతము. సం. వి. అ. న. గోక్షీరము, ఆవుపాలు.

గవావికము. సం. వి. అ. న. ఆవులయు గొఱ్ఱెలయు సముదాయము.

గవాశ్వము. సం. వి. అ. న. గోవులయు గుఱ్ఱములయు సమూహము.

గవాహ్నికము. సం. వి. అ. న. ఆవునకు ఒకదినమునకు సరిపడినయాహారము.

గవి. వి. (క. గవి. త. కవి. హిం. గవ్యా.) ౧. గుహ.

గీ... చెలఁగును గుహ,గవి యనఁగ... ఆం. భా. ౨. ౩౨.

సీ. ఎదురు నోరెత్తంగ నిత్తుమే తను వంచుఁ గొండలగవులలో గుండ్లు గొట్టి. రామా. ౭. ౩౪.

మ. గవిలో బెబ్బులి డాఁగి గ్రుడ్లు మెఱయంగాఁ గాంచి రా జేసె... మనుచ. ౪. ౪౬.

౨. గుంట, ఖాతము.

సీ. గాతము గవి యన ఖాతంబు ... ఆం. భా. ౧. ౧౪౬.

గీ. ఊఁతయలజల్లఁ జెఱువుల నుండ రాక, కార్తెసళ్లు నెగళ్లును గవులు విడిచి,తరలి చెంతల నూతి గుంతల వసించె. వేం. పంచ. ౧. ౨౯౪.

గవిల. వి. (సం. కపిలా.) కపిలగోవు.

వ... ఈఘస్ముఁడావునకు నెవరేని విరోధము సేసిరేని గంగ్గ కఱుత వెయి గ్గవిలల వధియించినారు. దా. శా. ౪. ౧౧౩౩.

వ... ఆచంద్రతారకముగా నిచ్చె దీనికి విలంబము పుట్టించినవాండు గంగ్గ కఱ్ఱ వేయి గవిలల బొడిచినవాండు వారణాసి వ్రచ్చినవాండు. శ్రీ. శా. ౪. ౯౧౯.

గవిలెము. వి. గంధములో రాచి కలిపెడువిత్తు. (శ. ర.-సోపువంటిపరిమళపదార్థము. బ్రౌ.)

గవుండ్లవాఁడు=గౌండ్లవాఁడు. వి. సారాయమ్మువాఁడు. ('కల్లు గీచువాఁడు' అని కొందఱు. శ. ర.-మహాత్యర్థకరూపము 'గవుండ్లది')

గవుఁడు=గౌఁడు.

గవుకున. అవ్య. ద్రు. తొందరతో, ఆలోచింపకుండఁగా. ('గబుక్కున' వా.)

గీ. అట్టినన్నును జేరి భయంబు లేని, పొలుపుతో నున్న దీపువుఁబోణి చెంత, ననుమ గవుకునఁ బట్టరాదయ్య వలయు, యోజన యొనర్చి సేయుట రాజనీతి. శుక. ౨. ౨౪౯.

గవుడపేరు=గౌడపేరు. వి. కంఠభూషావిశేషము.

సీ. తరుణి హైహయరాజదంతాస్థిపటలంబు గవుడపేరుగఁ జేసి కట్టె నఱుత... క్రీ. డా. ౧౨౫. ('గవడ' అపముద్రి.)

గవుడసరము=గౌడసరము.

ద్వి. ముత్తెపుఁ జేరులు ముంగామురములు,నొత్తుగాజులు నొడ్డెనపనులు,గవుడసరాలు బంగారుకడెములు, సవరనిరత్నాలసందిదండలును. ప్రభులిం. ౪. ౧౪౩ పా. ౧౬ పం.

http://telugutthesis.com

గవుద=గౌద.

(చిబుకము.)

సీ. ...ముక్కు, నువుఁబువ్వు చెవులు శ్రీల్ను
నుఁబండ్లు మొల్ల లధర మిగు ర్చెక్కు లద్ద
ములు గవుద, తాటిగింజ మెడ చిందము వ్రేళ్లు
పగడముల్ కరము లబ్జములు .... ప్రబంధ.
౩౯౭.

జ: గవుదకట్టు.

గవుదకట్టు=గౌదకట్టు. (గవుద+కట్టు.)

గవుర=గౌర.

గవురు^{1}=గౌరు^{1}.

గవురు^{2}=గౌరు^{2}.

గవురు^{3}=గౌరు^{3}.

గవులు=గౌలు.

(గంధము, వాసన.)

ఆ. కంపు గబ్బు గవులు గందంబు వల పన, గంధ
మొప్పు...ఆం. భా. ౧. ౧౦౬.

(దుర్గంధము.)

చ. పొలసుగవుల్ కడుం గదురఁ బొట్టకుఁ గగ్గె
నటంచు నార్చుచున్, సొలయక వచ్చు తాట
కఁ గనుంగొని రాజడదారి...యయా. ౩.౨.

గవుళి=గౌళి.

గవుసెన=గౌసెన. వి. వీణ విల్లు మొదలగువానికి తొడుగుగలీబు.

గీ. ఘనకుచము లనుకిన్నెరకాయలకును, బట్టుప
ర్యెద గవుసెనబాగు సూప, సకలసౌభాగ్యల
క్షణచారుమహిమ, నుల్లసిల్లెడుకన్యక నొర్తుఁ
దెచ్చి. వి. పు. ౨. ౧౯౬.

ద్వి. శివసూత్రములు గవుసెనలవస్త్రములు. పండి
తా. పర్వ. ౩౪౬ పు.

చ...నీలవసనపుస్తునుంగు పాదలంగఁ బ్రభావతి
వచ్చె నత్తఱిన్, గవుసన[illegible]
గలదర్పణలక్ష్మిఁ గేరుచున్. శుక. ౨. ౩౦౫
విక్ర. ౫. ౧౧౧. పారి. ఉ. ౩. ౧౫౯. వరా
హ. ౬. ౪౪.

గవేధుక. సం. వి. ఆ. స్త్రీ=గవేధువు.

గవేధువు. సం. వి. ఉ. స్త్రీ. అడవిగోదుమలు. (వై. ని, అమరము.)

గవేషకుఁడు. సం. విణ. (అ. షి. ఆ.) వెదకువాఁడు.

గవేషణా. సం. వి. ఆ. స్త్రీ. గవేషణము, వెదకుట.

గవేషణము. సం. వి. అ. న=గవేషణ.

గవేషము. సం. విణ. (అ. ఆ. అ) వెదకునది. వి.అ. పుం. వెదకుట. (వాచ)

గవేషయత్. సం. శత్రు. వెదకుచున్న.

గవేషయమాణము. సం. విణ. (అ. ఆ. అ) వెదకుచున్నది.

గవేషయితృ. సం. విణ. (ఋ. త్రీ. ఋ)=గవేషకుఁడు.

గవేషించు. సం. స. క్రి. వెదకు. (బ్రౌ, శ. ర.)

గవేషితము. సం. విణ. (అ. ఆ. అ) వెదకఁబడినది.

గవేష్యమాణము. సం. విణ. (అ. ఆ. అ.) వెదకఁబడుచున్నది.

గవ్య. సం. వి. ఆ. స్త్రీ. ౧. గోసమూహము. ౨. రెండుకోసులు ౩. గోరోజనము. (వై. ని.)

గవ్యము. సం. విణ. (అ.ఆ.అ) ౧. గోసంబంధమైనది. ౨. గోవునకు హితమైనది. ౩. గోవికారమైనది. (పంచగవ్యములు:- పాలు, పెరుఁగు, నెయ్యి, పంచితము, పేఁడ.) వి. అ. న. ౧. పసులు మేయుపొలము. ౨. అల్లెత్రాడు. ౩. రాగద్రవ్యభేదము. (శే. ని)

గవ్యూతము. సం. వి. అ. న=గవ్యూతి. (వాచ)

వ్యూతి. సం. వి. ఇ. స్త్రీ. ౧. రెండుకోసులు. ౨. ఒకకోసు. (వాచ.)

గవ్వ. వి. వరాటిక, కపర్దకము. (దీనిని చిన్ననాణెముగా వాడుదురు.)

వ...గవ్వదండలుగంటల నలంకరించి...ఆము. ౪. ౩౫.

గీ...గవ్వ యనఁగ వెలయు, చుండును వరాటమై ...ఆం. భా. ౧. ౧౬౧.

గవ్వచౌకము = పుంజెఁడుగవ్వలు, నాలుగుగవ్వల మొత్తము.

మ. చరమాశానికషోపలాంచలమునన్ సంధ్యాప్ర
కాశోదయం, బొరఁ గావించి విరించిచేఁ గొ
నినసూర్యం డన్పదార్వన్నబం, గరపుంబూ
దియకై వియద్విపణి వేడ్కం గాల మన్పచ్చు
చ్చె,చ్చెరఁ జెల్లించినగవ్వచౌక మన మించెం
దారకాచక్రముల్. నైష. ౮. ౧౫౯.

శ్లో. అస్తాచలేఽస్మిన్ నికషోపలాభే సంధ్యాక
షోల్లేఖపరీక్షితో యః, విక్రీయ తం హేళి
హిరణ్యపిండం, తారావరాటానియమాదిత
ద్యౌః. సం. నైష. ౨౨. ౧౩.

జ: గవ్వసరులు.

గవ్వసరులు. వి. బ. (గవ్వ+సరులు.) ధాన్యవిశేషము. హంస. ౪. ౧౨౯.

గస. వి. (సం. కాసః. త. కశం) ఉబ్బసము. (శ. ర- 'కంఠములోనినస' అని చి. ని.)

గసగస. వి. (క. గసగసె. త. కసకసా. హిం. కష్ ఖాష్.) సస్యభేదము. (దీనివిత్తులు నల్లమందువిత్తులందురు.)

వ...గసగస యొసక మెసఁగ...కాశీ. ౩. ౨౩.

బ. (గసగసలు, గసగసాలు.) గసగసవిత్తులు, అహిఫేనబీజములు.

గీ. జాజికాయలు జాపత్రి చాఱపప్పు, సెనగ ల
నుములు గసగసల్ మునగపువ్వు, మదనవిత్తులు
కొబ్బెర మందపాలు,నూతి త్రాగిన మద్యము
బ్బుఁ జేయువేళ. హంస. ౫. ౧౩౧.

ఆ. వెనుకఁబ్రాలు జాతివదనికల్ గసగసాల్,జల్లి
మెకపుఁబాలుఁ జాఱపప్పు. యయా. ౧. ౧౦౩. ఆం. భా. ౨. ౧౬౧.

గసాబు. వి. తుపాకివంటియుద్ధసాధనవిశేషము.

ద్వి. క్రొవ్వులు జబురుజంగులు పిరంగులును, బుస
క్రోవులును గసాబులు తుపాకులును, వసుధ
లీలగ నొక్కవడిఁ గాల్చి ... ఆ. మ. ౪. ౩. ౧౭౧ పొ. ౧౫ పం.

గసి¹. వి. శంకుభేదము, ఒకవిధమగు మేకు; ఒకానొకవేఁటసాధనము.

సీ...వసి గసి మేకన వసుధ శంకు. గీ. భేదనా
మంబు లగుమ శోభిల్లును ... ఆం. భా. ౨. ౨౧౯.

ద్వి. మునుకొని యాతనిముక్కుఁ గ్రోళ్లంను, ఘన
మైనపాఱలు గసులుఁ బెట్టియును. రం. రా. యు. ౩౯౫ పొ. ౧౨ పం.

ఆ...వసులు గసులు...ఆది గాఁగఁ దెచ్చి రాట
వికులు. పి. శకుం. ౧. ౧౧౬. హరిశ్చం. ౨. ౬.

జ: గసిక.

గసి². వి. (క. గసి) కాఁచిననెయ్యి లోనగువానియడుగునకు దిగుమడ్డి.

సీ...గసి నాఘృతాదికల్కంబు దనరు. ఆం. భా. ౨. ౨౫౯.

గసిక. వి. (√గసి¹) ౧. త్రవ్వుటకనువుగా కొన చెక్కినకొయ్య. (శ. ర, వా) ౨. శూలము, శలాక.

ద్వి...మానవమాంస,ఖండంబు లొండొండ గసి
కల గ్రుచ్చి,కమ్మఁగాఁ గాల్చి చంకను బెట్టి
మెసఁగి. ద్వి. హరిశ్చ. ఉ. ౧౬౨౪.

౩. మొన యేర్పడునట్లు చెక్కినకొయ్యబాణము.

గీ. అలయ మారస్థితు నృపాలు వసముబ్ధిఁ, దవిలి

తగనికోర్కులు గోరి తివిరి మొగ్గ,గసికలకుఁ
జాల వగ్గమై యెసఁగ...హ. న. ౨. ౬౬.
గీ. గసికకోలలు గొని భిల్లబిసరుహాక్షు, లడవిఁ ది
రుగుదు రాత్మనాయకులఁ గూడి. కాళ. ౩.
౧౫.

గసిబిసి=గజిబిజి.

విశ. (చెల్లాచెదరు, మిక్కిలిచెదరినది.)

చ... అసురులమాయ లన్నియును నబ్జదళాక్షుఁ
డు వచ్చినంతటన్, గసిబిసియై నిరర్థమయి
గ్రక్కునఁ బోయెను నిద్ర నొంది సం,తస
మున మేలుకొన్నగతిఁ దాల్చి చెలంగిరి వే
ల్పు లందఱున్. భాగ. ౭. ౩౪౩.

(తాఱుమాఱు, వ్యత్యస్తము.)

క. లసితాలంకృతిసంధులు,గసిబిసియై చెదరకుం
డఁ గల్పించినఁ బొం,దసఁగెడుసంయోగం
బది, రసికులు నరసింహసంకరం బనఁ బరఁ
గున్. కావ్యా. ౩. ౯.
ద్వి...బిజ్జలుని,నొసలిరేఖలు గసిబిసిచేసి రాజ్య,
మసమాక్షుకవిలియ నటు తుడిపించి. బస.పు.
౨. ౯౧౫ పం.

(కలఁగినది)

(మన్మథుఁడు)గీ...అయ్యావనివిభుని, వ్రతము ల
న్నియుఁ గొనిపోయి వఱదఁ గలిపి, చిత్తమం
తయు గసిబిసి చేసి విడిచె. భోజరా. ౨. ౧౦౦.
సీ. పలునొక్కులను జిక్కువఱపకు మని మ్రొక్క
కుసుమకోమల గసిబిసి యొనర్చి. మృ. వి. ౧.
౪౫.

గస్తాలు. వి. బ. మల్లవిద్యావిశేషము.

వ...బసికీలు గస్తాలు పుటంబు లనునట్టివసుసల
వితంబులును...మల్లుపు. ౩. ౬౯. ఆం. భా.
౨. ౨౦౨.

గస్తీలు. వి. బ. (గస్తు+ఈలు.) కావలివారు.

ఉదా: పైగస్తీలు వచ్చినారు. (శ. ర.)

గస్తు. వి. (హిం. శ. గస్తు.) -రాత్రివేళ దొంగతనము లోనగునవి జరుగకుండుటకై కావలివారు-ఊరు తిరిగి కాచుకావలి.

ద్వి. ఆలీలఁ గొఱవిదయ్యంబుల దివ్వె, కోలలవా
రిఁగాఁ గొని గస్తు దిరిగి. ద్వి. పారిజా. ఉ.
౧౬౬౭ పం.
గీ. కుశలగతి మజ్జనములాడి కుడిచి కట్టి,ప్రజలు
నిద్రించిరయ్యర్ధరాత్రవేళ, ఖడ్గఖేటకపాణి
యై గస్తు దిరిగెఁ, బెద్దతలవరి కింకరో పెకుఁ
డగుచు. వేం. పంచ. ౩. ౧౯౨.
సీ. కడు గడీపై నలంగ ముమట్టు నెల్లెడ గస్తు గ్రు
మ్మరునట్లు గట్టిపఱచి. రంగా. ౨. ౧౯౭.

జ: గస్తీలు.

గహనము. సం. విశ. (అ. ఆ. అ) ౧. నిబిడము, దట్టమైనది. ౨. దుష్ప్రవేశము, చొరరానిది. ౩. దుర్బోధము, ఎఱుఁగ రానిది. వి. అ. న. ౧. అడవి; దట్టమయిన అడవి. ౨. గుహ. ౩. దుఃఖము, కాఱియ. ౪. జలము.

గహ్వము. సం. వి. అ. న. ౧. గాంభీర్యము. ౨. దుర్గము, పోవ నలవి గానిచోటు.

గహ్వరము. సం. విశ. (అ. ఆ. అ) ౧-గాంభీర్యము గలది-లోఁతయినది. ౨.దుష్ప్రవేశము, చొరరానిది. వి. అ. పుం. పొదరిల్లు. న.౧.దంభము.౨. అడవి. ౩. గుహ. ౪.ఏడ్పు. ౫. జలము. ౬.గాంభీర్యము, గుట్టు. (కే. ని.)

క. కులభామిని యేమైనను, గలుగుకోలఁది నింటి
లోన గహ్వరమునఁ బ్రొద్దులు గడపునె ప్రి
యమున నా,నెలఁతుక నీచంపు నేయ నేర్చె
నె చెపుమా. కుచేల. ౨.౭౩.

గహ్వరి. సం. వి. ఈ. స్త్రీ. ౧. గుహ. ౨. భూమి, నేల.(విల్యమ్సు.)

గా

గా. ఇది మహాద్వాచకములకు అప్రయుక్తమై నీచత్వమిత్రత్వములను దెలుపును.(ఇదిపరముగనపు

డుపూర్వాచ్చునకు 'ఇ' ఆదేశ మగును. దీనిని 'ఇగా' అని కొందఱు గ్రహించిరి. సంబుద్ధియందు 'గ' అను రూపము గూడ నుండును.)

సీ... ప్రశ్న చెప్పఁగ మాలపాపిగాఁడు. వేణు. ౨౪.

ఉ... ఖా, గోతులబుచ్చిగానికి... (చాటువు)

క. జగములు వొగడఁగ నెగడిన, జగబంటరికొ
మరుఁ డయ్యు జతనమునఁ గటా, పగ దీఱుప
నోపవు నీ,మగతన మేమిటికిఁ దులువమాల
ద్రిమ్మరిగా. అచ్చ. రా. యు. ౧౨౨.

క... గోపాలిగ రమ్మటంచుఁ గొడుకున్ బిలిచెన్.
అహోబలపండితీయము. ౩౫౬ పా.

గాంగము. సం. విణ. (అ. ఈ. అ) గంగది, గంగకు సంబంధించినది.

గాంగాయని. సం. వి. ఇ. పుం= గాంగేయుఁడు.

గాంగుఁడు. సం= గాంగేయుఁడు.

గాంగేయము. సం.వి.అ.న. ౧. బంగారు. ౨. కనకాహ్వాయము, ఉమ్మెత్త ౩. పుం. ఒకవిధమగు చేఁప.

గాంగేయుఁడు. సం. వి. అ. పుం- గంగాపుత్రుఁడు-౧. భీష్ముఁడు. ౨. కుమారస్వామి.

గాంగేరుకి. సం. వి. ఈ. స్త్రీ. చీఱి ౩.

గాంజికాయము. సం. వి. అ. పుం. వర్తిక, మీనవల్లంకిపిట్ట.

గాండివము. సం= గాండీవము.

గాండివి. సం= గాండీవి.

గాండీవము. సం. వి. అ. పుం. న. ౧. అర్జునునివిల్లు. ౨. విల్లు. (మే. ని.)

గాండీవి. సం. వి. న్. పుం. అర్జునుఁడు.

గాండ్రించు. అ. క్రి. (ముఖము) ఉబ్బు. (శ.ర.)

గాండ్రు. వి. పులి యఱచుటయందగుధ్వనికి అనుకరణము.

వ... పాఱమ్ములు బొమ్మకలంకులం గాఁడ గాండ్రుగాండ్రు మని రొప్పి నొప్పి కుప్పరంబుగా వియత్తలంబునకు విల్లెత్తుపాడు వెగసి... మనుచ. ౪. ౩౭. (బ్రా. పా- కాండ్రుకాండ్రు. శ. ర. పా)

గాండ్రుపెట్టు= గాండ్రుమను.

ద్వి. మండ్రాటముగ నిట్టిమాంసంబు మెసవి, గాండ్రుపెట్టెడుపెద్దగండుమెకాలు. ద్వి. సారంగ. ౨. ౮౦ పా. ౧౨ పం.

గాండ్ల. వి. నూనె అమ్మి జీవించెడుజాతి. (చూ. గాండ్లవాఁడు.)

జ: గాండ్లవాఁడు.

గాండ్లవాఁడు. విణ. (√గాండ్ల) గాండ్లజాతి వాఁడు. (మహత్త్వార్థకరూపము 'గాండ్లపె')

వ... కటిక బట్టు జెట్టి దేండ్ర తొగట గాండ్ల వారును... హంస. ౩. ౭౯.

గాంతువు. సం= గంతువు.

గాందిని. సం. వి. ఈ. స్త్రీ. ౧. గంగానది. ౨. కాశిరాజుకూఁతురు. (శ్వఫల్కునిభార్య. అక్రూరునితల్లి.)

గాంధర్వము. సం. విణ. (అ. ఈ. అ) గంధర్వసంబంధమైనది. వి. అ. పుం. ౧. వధూవరులు పరస్పరేచ్ఛచేతఁ జేసికొనువివాహము. ౨. సంగీతవిషయక శాస్త్రమైనయుపవేదము. ౩. దినముయొక్క పదునేను ముహూర్తములలో నేడవది. ౪. గుఱ్ఱము. న. సంగీతము, గానము, పాట.

గాంధర్వి. సం. వి. ఈ. స్త్రీ. ౧. వాక్కు, భాష. ౨. దుర్గ. (విల్యమ్సు)

గాంధర్వుఁడు. సం= గంధర్వుఁడు.

గాంధారము. సం. వి. అ. పుం. ౧. (సంగీత) స్వరవిశేషము. ౨. సిందూరము. ౩. ఒకానొకదేశము. న. గంధరసము, బాలింతబోళము.

గాంధారి. సం. వి. ఈ. స్త్రీ. ౧. గంజాయి. ౨. ధృ

తరాష్ట్రునిభార్య. ౩. యవాసము, తీటకసిందరి. ౫. పుం. శకుని. (ఇతఁడు దుర్యోధనునికి మేనమామ.)

గాంధారేయుఁడు. సం. వి. అ. పుం. గాంధారి పుత్త్రుఁడు. (దుర్యోధనాది)

గాంధికము. సం. వి. అ. న. గంధద్రవ్యము.

గాంధికుఁడు. సం. వి. అ. పుం. గంధద్రవ్యములమ్ము పురుషుఁడు. (వాచ)

గాంభీర్యము. సం. వి. అ. న. ౧. లోఁతు. ౨. (క్రోధశోకాదులచే) వికారము నొందకుండుట.

గాఁజెర¹. వి. ఒకానొకదుంప.

ఆ... పెండల, మల్ల ముల్లి పనుపు ముల్లంగి వెల్లుల్లి, గాఁజరయును మొదలుగాఁగఁ గలవు... హంస. ౪. ౧౩౧.

గాఁజెర². వి. (సం. కలంజః) పొగాకు.

సీ. గంజాయి యనఁగను గాంధారి చెన్నొందు గాఁజర యంచనఁగాఁ గళంజ, మగు... ఆం. భా. ౨. ౬౩.

గాఁడి. వి. (త. కాడి) ౧. తొలిచి కాని త్రవ్వి కాని నిడుపుగా ఏర్పఱచినపల్లము. (చూ. గాఁడిప్రొయ్యి) ౨. నిపానము, పసులు నీరు త్రాగుటకు గాఁడి యేర్పడ ఱాతితో కట్టినతొట్టి.

(యమునావర్ణనము.) గీ. ప్రతిదినముఁ గ్రోల నిది గాఁడిబావి గాదె, కృతకకృత్యకారినందగోబృందమునకు, క్షుద్ర మిది గాదె దివసకృజ్జలజమునకు. వేం. పంచ. ౩. ౧౨౧.; ఆం. భా. ౧. ౧౭౨.

౩. పసులను కట్టుచోట కసవు వేయుటకు పలకలు లోనగువానితో గాఁడిగా నేర్పఱచినస్థానము.

(అమరావతీపురవర్ణనము.) గీ. కామకవిఁ గట్ట నిది గదా గాఁడిపట్టు. ఈ.

(ఈశ్వరవర్ణన) గీ. విషగళుఁడు గాఁడిఁ గట్టినవేల్పుటావు, హాటకాచలధన్వి సిద్ధాంజనంబు... భక్తులకును. పి. శకుం. ౪. ౪.

జ: గాఁడిప్రొయ్యి.

గాఁడిప్రొయ్యి. వి. (గాఁడి + ప్రొయ్యి.) గాఁడి త్రవ్వి ఏర్పఱచినప్రొయ్యి. (వా)

గాఁడు. వి. ౧. కంపూతి, దురద.

గీ... మూల జిల నవ నస గాఁడు దురద యనఁగఁ, బరఁగుఁ గంపూతి... ఆం. భా. ౨. ౧౨౯.

౨. కామమదము. (శ. ర.)

గాగర. వి. స్త్రీలు కట్టుకొను పావడ. (శ. ర. 'గాగరా' చి. ని, వా.)

గాజరము. సం. వి. అ. న. పచ్చముల్లంగి.

గాజాపరుఁజె. వి. ఖడ్గాదిముష్టిసంగ్రాహ్యతలము, కత్తి మొదలగువానిపిడి.

సీ... ఖడ్గాదిముష్టిసంగ్రాహ్యతలము. గీ. జరపరుంజా ననంగను బరఁగు నదియె, చనును నెమ్మిపరుఁజా గాజాపరుఁ జన. ఆం. భా. ౨. ౨౧౫. (శ. ర. పా)

గాజు. వి. (సం. కాచః. క. గాజు.) ఇసుక కరఁగించి చేసినయొకపదార్థము, కాచము.

గీ. వలచుఁ గస్తూరినిగరాలతలుపు దెఱవ, గాజుటోవరిలో ధూపగంధలహరి. నైష. ౬. ౧౫౪.

ద్వి. గాజు పెంచుక లేఱ గమియించినట్టు. బస. పు. ౨౦౧ పొ. ౧౫ పం.

క... వంటచెఱకుఁ దెచ్చుచుఁ బురనా, రీజనుల కమ్మి యాతఁడు, గాజు గడపినట్లు దినము గడపుచు నుండెను. శుక. ౩. ౨౪౭. ఆం. భా. ౨. ౨౮౦.

౨. గాజుతో చేసినహస్తవలయము; హస్తవలయము.

ఉదా: నీవు పురుషుఁడవా ? గాజులు తొడిగించుకొని యింటఁ గూరుచుండుఆఁడుదానవా?

గీ. గాజు లెగఁద్రోసి చప్పుడు గాకయుండ, వచ్చె నూర్వశి యర్జునావాసమునకు. హర. ౭. ౧౧౯.

సీ. సడలి ముంజే వ్రాలుజాఱువాపైఁడిగాజులు పైకి నెగఁద్రోయుచో విలాస,ము...దశా. ౨. ౩౬౦. ఉ. హరి. ౪. ౧౫౭.

జ: గాజుకడియము, గాజుకప్పెరలు, గాజుకుప్పె, గాజుకొప్పెర, గాజుపడు, గాజుప్పు, గాజులవాఁడు, గాజువాఱు.

గాజుకడియము. వి. (√గాజు) గాజుతో చేయఁబడినకడియము.

ఆ. భూజనంబు నేలురాజు మగం డయ్యు, గాజుకడియ మనెడిగతి చెలంగె. కుచేల. ౨. ౧౧౦.

బ. ధాన్యవిశేషము.

వ... ఊఁదుఘుటికలు గాజుకడియములు జాజికుసుమలు...అనునూటనాలుగువగలపైరులు... ప్రబంధ. ౧౧౨.

గాజుకప్పెరలు. వి. బ. (గాజు+కప్పెరలు) ధాన్యవిశేషము.

సీ...గాజుకప్పెరల్ కురువడాల్ కంటసరులు... గీ...అది యగుపేరు గల్గువ డ్లతనియింట,నుండు...హంస. ౪. ౧౨౯.

గాజుకుప్పె. వి. (గాజు+కుప్పె.) కాచపాత్రవిశేషము.

సీ. చేదిస్వప్రతిమ చాసీతిబంధములమేల్కట్టు గొజ్జఁగినీటిగాజుకుప్పె. గీ. కలరతాగారము వను...వైజ. ౩. ౭౪.

ఆ. గాజుకుప్పెలోనఁ గడఁగుచు దీపంబు,దెట్టు లుండు జ్ఞాన మట్టు లుండుఁ, దెలిసినట్టివారి దేహంబులందును...వేమన. ౧. ౯.

గాజుకొప్పెర. వి. (గాజు+కొప్పెర) గాజుతో చేసినపాత్రవిశేషము.

గీ. గాజుకొప్పెర యనఁగను గర్పర మగు. అం. భా. ౨. ౨౪౫.

గాజుపడు=గాజువాఱు. (గాజు+పడు.) (కాంతిహీన మగు)

ఉ. ఆజగదేకవీరుఁ డగునర్జునుఁడు...ఘనుమనార్యుర నొక్కపెట్టునం, గాజుపడంగఁ గూల్చె...చిత్రభా. ౭. ౧౨౧.

గాజుప్పు. వి. (గాజు + ఉప్పు) ఒకానొకఉప్పు, కాచలవణము. (శ. ర.)

గాజులవాఁడు. వి. (గాజులు+వాఁడు) గాజుల మ్మెడుబలిజె. (శ. ర, వా.)

గాజువాఱు. అ. క్రి. (గాజు+పాఱు) కాంతిహీన మగు, గాజుపడు.

గీ. నెఱయు వర్తిలి నెనయు నీ నెమ్మొగంబు, ఘనభుజంగవిషవ్యాప్తి గాజువాఱె, రాహుకబళితరోహిణీరమణుమాడ్కి, నుండఁ గనుఁగొని యే నెట్టు లుండుఁ గుత్తి. మార్క. ౧. ౨౫౪.

ఉ. కందవు గాజువాఱవు వికారము నొందవు... దీర్ఘనిద్రల ధరిత్రి శయించినజంతుదేహముల్. కాశీ. ౩. ౧౦౫.

గీ. గాజువాఱదు చరణపంకజయుగంబు, హస్తతలములకెంజాయ లడఁగిపోవు. హరిశ్చ. ౫. ౩౯.

గాజె(జియ)=గాదియ. వి. (సం. గంజః) ఘనూలము,ధాన్యము మొదలగునవి పోసికొనుటకు ఏర్పడినచిన్న బొట్టె. (శ. ర, చి. ని.)

గాటము. విణ. (సం. గాఢమ్. క. గాట.) అధికమైనది; సాంద్రము, దట్టము.

గీ. గాటమగుచలివేళను నీటిలోన, భార్గవుఁడు ఘోరమైనతపం బొనర్చె. వరమ. ౧. ౧౧౨.

(ఆదిమత్స్యావర్ణనము.) మ. తళుకుంజాయక డాని మైపొడలు నిద్దామీసలుఁ జేయిగో,ఱలు గాటంపుగఱుల్...దశా. ౧. ౨౧౧.

ద్వి. పాటలాతింత్రిణీప్రముఖవృక్షముల, గాటమానడవుల...ద్వి. హరిశ్చ. పూ. ౫౭౬.

సీ. గాటంబుగా నిర్లు గవియుదేహమువాఁడు కడు సక్కళించినకడుపువాఁడు. వరాహ. ౨. ౪౫.

గాటు. వి. (సం. కటుః) ౧. కటువు, కారము.

గీ...గాటు, కార మొట్టొట్టిన యనంగఁ గటువు వెలయు. ఆం. భా. ౧. ౧౦౪.

౨. (తీవ్రమగు) వాసన.

సీ. బొట్టుకస్తురినీటు పట్టుబల్వలెవాటుదొట్టుగంధపుగాటుఁ దొంగలింప. చెన్న. ౪. ౨౬౪.

విణ. ౧. కారము కలది.

ఉదా: మిరెపకాయ చాల గాటుగా నున్నది.

౨. తీవ్రమగువాసన గలది.

ఉదా: పొగాకు గాటుగా నున్నది.

గాఢి. విణ. (సం. గాఢమ్) గాటము.

రగడ. గాఢిగ వెన్నెల గాయఁగఁ దరువుల, నీడలఁ బొడవెన్నెలలు...బిల్హ. ౨. ౨౭. (ప్రయోగాంతరము లేదు.)

గాడిద(డ్డ). వి. (సం. గార్దభః. త. కళుదై.) గాలిగాఁడు, ఖరము.

చ. గాడిదరూపు దాల్చి యుముకల్ దినుచుండఁగఁ జూచి యుల్లసంబాడెదు శక్ర...భార. శాం. ౪. ౩౭౬.

సీ. జాతైనబారాహజారతేజికిఁ గాశకటుకుల కల్లెంబు గాడ్ద కేల. వేఁను. ౬౪. ఆం.భా. ౨. ౨౬౬.

జ: గాడిదకాళ్లవాఁడు, గాడిదపులి.

గాడిదకాళ్లవాఁడు. విణ.(√గాడిద)ముట్టుమోఁకాళ్లవాఁడు, ముడికాళ్లవాఁడు, సంజ్ఞువు.(శ.ర.)

గాడిదగడపర. వి. ఒకానొకయోషధి, పిండీతకము ?.

గీ. పొదలుఁ బిండీతకమ్ము గాడిదగడపర, దాగరాడి వెలికి యటంచన...ఆం. భా. ౨. ౬౫.

సీ...గాడిదగడపరకన్నెగొమన. పాంస. ౪. ౧౦.

గాడిదపులి. వి. (√గాడిద) దుమ్ములగొండి, కొర్నవగండు. (శ.ర.)

గాడీ. వి. (హిం. గాడీ) బండి; రథము. (బ్రా. మిశ్ర. వా.) శ.ర. ఈపదము దే. వి. గా 'గాడి' అను రూపాంతరముతోను 'రథవిశేషము' అనునర్థముతోను గ్రహించి యాక్రిందిభారతమును ప్రమాణముగా నిచ్చినాఁడు.

సీ...చిత్రలలితగతి నొప్పునేనూఱుగాడీలు...భార. ఆది ౭. ౨౨౧. ఒకప్రాఁతప్రతిలోఁ గూడ పాఠ మిట్లే యున్నది. కాని దీనికి మూలమగు సం. భార. ఆది. ౨౪౬. ౪౧. శ్లోకమునుబట్టి 'ఏనూఱుగాడిదలను' అను భా.ల.వ్యా. పాఠమును, ముద్రితపాఠమును యుక్తముగాఁ గనఁబడుచున్నవి. 'గాడీలు' అను పాఠము గ్రహించినయెడల రథములు రెండుమార్లు చెప్పఁబడుటయు గాడిదలమాట లేకపోవుటయు సంభవించును.

గాడుపు(డ్పు). వి. వాయువు, గాలి.

సీ. ఏచి యీచెవిగాడు పాచెవిఁ బోవంగ...పాండు. ౨. ౨౭.

సీ...చల్లనిగాడ్పు...భార. ఆది. ౪. ౨౩. ఆం. భా. ౧. ౫౭.

జ: గాడుపుచూలు, గాడుపుతండ్రి, గాడుపుసంగడీఁడు, గాడ్పుతూపు, గాడ్పుదిండి.

గాడుపుచూలు(లి). వి. (గాడుపు + చూలు) ౧. హనుమంతుఁడు.

క...తులువతోలువేలుపులం, గాడుపడఁ దఱిమి యార్చుచు, గాడుపుచూలీడు సొచ్చె గాటపుఁగినుకన్. అచ్చ. రా. సుం. ౧౭౧.

సీ... గాడ్పుచూలి యిట్లీవమునూడు, గ్రుంకునం
తకు నొదిఁగి యక్కొండ నున్న. అచ్చ. రా.
సుం. ౨.

౨. భీముఁడు.

ఇట్లే:- గాడుపుకొడుకు, మొ.

క. ... గర్వ మడంచి విడిచె గాడ్పుకొడు కౌ
గిన్. రాఘవ. ౪. ౩౩.

గాడుపుతండ్రి. వి. (గాడుపు + తండ్రి) ఆకాశము.

క. అపు డగ్గివన్నెలొలువే,లుపు తన నెమ్మేనిమం
టలు గడిందిగ గా,డుపుతండ్రిఁ బొదువఁ
గోఁతిప,దుపుపై నరదంబు నెమ్మితోఁ బఱపు
టయున్. అచ్చ. రా. యు. ౪౯౦.

గాడుపుసంగడీఁడు. వి. (గాడుపు + సంగడీఁడు) వాయుసఖుఁడు, అగ్ని.

సీ... ఇంద్రజితుండు దీవి,తరిగి గాడుపుసంగడీఁ
డలర నొక్క, దండ వేలిమి యొనరింప...అ
చ్చ. రా. యు. ౧౩౭.

ఇట్లే:- గాడ్పుచుట్టము.

మ. జముఁడో వేల్పులఱేఁడో నీళ్లదొరయో చా
గంపురాయండో వి,క్కమరుండో విసదారి
తాల్పరియొ సోఁకుంబెద్దయో గాడ్పుచు,ట్ట
మొ... అచ్చ. రా. సుం. ౧౫౧.

గాడ్పుతూపు. వి. (గాడ్పు + తూపు) వాయవ్యాస్త్రము.

చ... గాడ్పుతూపు నె,వ్వడిఁ బఱఁగించి చేయి
దగ వైచెఁ గడిందిగ రాముఁ డత్తఱిన్. అ
చ్చ. రా. యు. ౨౪౬.

గాడ్పుదిండి. వి. (గాడ్పు + తిండి) పవనాశనము, సర్పము, పాము.

(గురుస్తుతి) సీ. ఏదంట యొసఁగునన్నూది దోస
ఫుఁదుల్వ గాడ్పుదిండులకు వాకట్టుమందు.
అచ్చ. రా. బాల. ౧౧.

గాడ్పుదిండిములికి = నాగాస్త్రము.

ఆ. సోలి యపుడు తెలిసి సోఁకుజో దంతయు,
నులికి గాడ్పుదిండిములికి వైవ. అచ్చ. రా.
యు. ౩౫౩.

గాఢము. సం. విణ. (అ. ఆ. అ) ౧. అవగాఢము, అవగాహనము చేయఁబడినది. (నద్యాది) ౨. అవగాహనము చేసినది, మునిఁగినది. ౩. గుత్త మైనది, బిగు వైనది. (గాఢాలింగనము, గాఢాంగనము, మొ.) ౪. దట్ట మైనది. ౫. క్రిక్కిఱిసినది. ౬. మిక్కుట మైనది, అధికము.

గాణ. వి. (సం. గాయనః. ప్రా. గాఅణో. క. గాణ.) పాటకాఁడు; పాటకత్తె.

సీ. గాణయాచనఁగను గాయకాధిప చెల్ల..
అం. భా. ౨. ౨౭౬.

ఉ. వీణియ మట్టి పంచశరవిక్రమము ల్పచరిం
చుగీతముల్, గాణతనంబు మీఱఁ బలుకంగ
లభాగ్యము నాకుఁ గల్గునే. చంద్ర. ౪. ౧౧౨.

వ... కలమధురకిన్నరీనిక్వాణంబుల గాణం ద్రా
ణఁ జెలువమువిన్నాణంపుఁ గొల్పు టెలుంగుల
ను వేల్పుగాణలు పాములక్ష్మీనారాయణులక
ళ్యాణంపుఁ బాటలం దీటుకొను తిన్ననిరవం
బులున్ గలసి... మనుచ. ౫. ౬౧.

గాణపతము. సం. విణ. (అ. ఈ. అ) గణపతికి సంబంధించినది.

గాణిక్యము. సం. వి. అ. న. గణికలసమూహము, వేశ్యాసమూహము.

గాణీ. వి. (సం. గాయనీ. క. గాణి) గాయకురాలు, పాటకత్తె.

వ... మఱియు నిక్కులాచలసంతానంబు సంతాన
కుసుమవాసనాసమాగతసారంగసంగీతభంగీత
రంగంబు లుపాంగంబులుగాఁ బాముపేల్పు
గాణీలపాణీరితమాణిక్యవీణామధుర రాణా
మృతంబులఁ గరఁగి... వసు. ౨. ౧౧.

క. ఐదువగాణీలకు భా,పాదన గేయముల పేర భార

తి సతిపై, మోదమున ధవళవర్ణ,ప్రాదుర్భావంబు నెఱపెఁ బలుమఱు నచటన్. వసు. ౫. ౧౨౬.

గాణు. వి. హాని.

క. రాణించిననీకౌఁగిటఁ, బ్రాణేశ్వర నాకు మగుడఁ బ్రాయము వచ్చెన్, జాణలగువారికూర్మికి, గాణు గలుగ నేర దెంతకాలంబునకున్. ప్రబోధ. ౨. ౭౫. (ప్రయోగాంతరములేదు)

గ. మిథ్యాదృష్టిః:- మహారాజ! అహమపి సాంప్రతం నవయౌవనా సంవృత్తా. న ఖలు భావానుబంధః ప్రేమా కాలేనాపి విఘటతే... సం. ప్రబోధ. ౨. ౯౧ పా.

గాణుఁడు. వి. (సం. గాయనః) గాయకుఁడు, పాటగాఁడు.

(గంధర్వవర్ణనము) శా. పక్షంబుల్ లలిఁ దాల్చు కీరనిభదీవ్యద్వాణులున్ గాణులున్. హరి. ఉ. ౭. ౧౨౦.

గాత. వి. (సం. ఘాతః) ౧. దెబ్బ, వ్రేటు, పెట్టు.

స్రగ్ధర... ఖడ్గిన్ జెండాడుమ్రాఁకుల్ కవుఁగిటికొలఁదుల్ కత్తి నొక్కొక్క గాతన్. మనుచ. ౪.౮. (ఖడ్గి క్రింది శ.ర.పా)

కంచచా. కటారికానిగాతచేత... రా. వి. ౪. ౪౭.

౨. ద్రోహము.

సీ... ఎబ్బెరాని గాతలకోటూరు. ఆ. మగనికంటె నెరను వగలాఁడి. చెన్న. ౨. ౨౪.

గాత. సం. విణ. (బు. త్రీ. బు) గానము చేయువాఁడు, పాడెడువాఁడు.

గాతము. వి. (సం. ఖాతమ్. క. గాతాము) పల్లము, గోయి.

సీ. గాతము గవి ఝన ఖాతంబు ... ఆం. భా. ౧. ౧౪౬.

మ. సలుగుల్ మ్రాటిలఁ దుంగవేళ్లు పెకలించన్ జెందుగాతాల దిక్కులు గంపింపఁగఁ బద్ద యేనుఁగులపైఁ గుప్పించి సింగంపుఁబిల్లలు ...చంద్రా. ౨. ౬౪.

గాతవ్యము. సం. విణ. (అ. ఆ. అ) పాడఁదగినది.

గాతి¹. వి. (సం. ఘాతిః. క. గాతి) దెబ్బ, చఱుపు.

గాతిగొను=కొట్టు.

సీ. ... దేవరాడ్ధనదండి, యాతుపాళిమరుత్తుల గాతిగొనిన, ధనదుఁ జెందిరి...వరాహ. ౬. ౧౩౦.

గాతి². వి. గ్రాసము.

గీ. చెఱకులను పెల్లమును జూపి చిన్నవాండ్రఁ,
జంపి తొడవులు గొని వమ్చుసాహసమునఁ,
బాపముల కెల్ల నొడికట్టి పాయకపుడు, శ్వే
తుఁ డీరీతి లంజియగాతికొఱకు. భల్లా. ౩. (శ. ర.)

మ. అగసంస్తంభనమూనిగాతి కటు డాయం గాక యార్యాగ్నికిన్, దగనాడన్ వసపోనిదుర్యశపుటబ్ధిన్ శక్యమా దాఁటఁగన్. చం. రా. ౬. ౯౦.

శ్లో. అకలశభవలేహ్యం దుశ్శమం బాడబాద్యైః సం. చం. రా. కిష్కిం. ౯౦.

గాతు. వి=అగాదు.

గాతుగావించు=అగాదు చేయు, వ్రేల్చు.

(సైనికులు) గీ. లెక్క కక్కుడుగాఁ దూఁగు రేకలాలు... పిరంగు, లొక్కమొగి గాతు గావింపకుక్కమెఱసె, గుండ్లగుంపులు జడివాన గురిసినట్లు. రంగా. ౩. ౬౬.

గాతుగా=తప్పకుండ.

ద్వి. బేతాళు నొక్కనిఁ బిలిచి నీ వింక, గాతుగా నాకొల్వుకాఁడవై పేరిఁ, గొట్టి యుండఱఁ బనిగొనుచు నిచ్చోటఁ, బెట్టింపు తగుమంచెఁ బెంపార ననిన. ద్వి. హరిశ్చ. ఉ. ౧౬౭౯ పం.

జ: గాతుకలఁగు.

గాతుకలఁగు. అ. క్రి. (గాతు + కలఁగు- ఇది బోరుకలఁగువంటిది.) భేదిల్లు, పగులు.

క...శౌరి తామ్రవ్యజానిన్...గద గొని మస్తకము గాతుకలఁగఁగ నడిచెన్. జై. భా. ౬.౧౬౯.

గీ. కాద్రవేయులకన్నులు గాతుకలఁగ, భీకరజయానకము చలింపించుటయును. వరాహ. ౧౧. ౧౨౧.

సీ. కణఁత లెల్లను గాతుకలఁగి దిక్కరులకుఁ బోటుపాటఁ గన్నీటిబొట్లు పడియె. రామా. ౯. ౬౪.

గాతువు. సం. విణ (ఉ) ౧. రోషణుఁడు, కోపి.

౨. గాయకుఁడు. వి. ఉ. పుం. ౧. గంధర్వుఁడు.

౨. మగకోయిల. ౩. గండుఁదుమ్మెద. (మే. ని.)

౪. అన్నము. స్త్రీ. పృథివి, భూమి. (కే. ని.)

గాత్రము. విణ. స్థూలము.

గీ. ఒమ్మ గాత్రమ్ము గమకము హొమ్ము నాఁగ, స్థూల మగు...ఆం. భా. ౩. ౨౦.

౨. కంఠము; కంఠస్వరము.

సీ. రహి వుట్ట జంత్రగాత్రముల రాల్గరఁగించు విమలగాంధర్వంబు విద్య మాకు. మనుచ. ౨. ౪౩.

గాత్రము. సం. వి. అ. న. ౧. కళేబరము, శరీరము. ౨. అంగము, అవయవము. ౩. ఏనుఁగుయొక్క ముందటిపిక్కలు లోనగుచోటు, గజాగ్రజంఘాదిదేశము. (మే. ని.)

గాత్రసంకోచి. సం. వి. న్. పుం- అవయవములను సంకోచింపఁజేయునది- నల్లతొండ. (రా. ని)

గాత్రానులేపని. సం. వి. ఈ. స్త్రీ. పరిమళము గల లేపనద్రవ్యము.

గాథ. సం. వి. ఆ. స్త్రీ. ౧. చరిత్రము. ౨. గానము, పాట. ౩. ప్రాకృతభాష. ౪. (ఛంద) ఒకానొకవృత్తము. (మే. ని.)

గాథకుఁడు. సం. విణ. (అ. థికా. అ.) గాయకుఁడు, పాడెడువాఁడు.

గాద¹. వి. ౧. కదుము, బొప్పి, గాదము.

ఉ... మేను పెనుగాదలు గట్టఁగ వ్రేసికొంచుఁ ద,స్మెచ్ఛకయున్న వానిఁ గని మే గరు దాల్పఁగ నిట్లు పల్కెనన్. వాసిష్ఠ. ౨. ౧౯౨. ('గ్రావ' శ. ర. పా.)

౨. చెమటకాయలతఱచు. (శ. ర.)

గాద². వి. (సం. గాథా) వృత్తాంతము, సమాచారము.

గీ...తత్ప్రాణసఖులు, దేవకీదేవి కీమాట దెల్పకున్నఁ, గా దనుచుఁ జేరి చెలి యున్నగాద దెలిపి,రి... విజ. వి. ౩. ౭౯. (ప్రయోగాంతరము కనఁబడలేదు.)

గాద³=గాదము².

సీ. పైరు మునుఁగ గాద బలిసినచేలలోఁ దెరలక కలుపులు దీసి తీసి. ఉ. హరిశ్చ. ౪. ౧౩.

గాదము¹. వి. గాద, కదుము, ఘాతభవగ్రంథి.

గీ. గాద మనఁగను బొప్పి నాఁ గదుము నాఁగఁ, దగును ఘాతభవగ్రంథి...ఆం. భా. ౨. ౧౩౦.

గాదము². వి. కసవు, గడ్డి.

సీ. గడ్డి గాదము గవతము కసవు కవను, పుల్లు పూరి యనంగఁ జెల్లును దృణసంజ్ఞ...ఆం. భా. ౨. ౬౭.

చ. అలఘుబలాఢ్యుఁ డయ్యును దయాళువు గావున శాంతచిత్తుఁడై, నిలిచినతండ్రికాలమున నెమ్మది గాదములోనికోసకా,యలువలె నున్నరాజులు బలారిభయంకర నిన్ను నట్లు కాఁ,దలఁచిరి దాడివెట్టి భుజదర్పముఁ జూపుము వేయ నేటికిన్. వరాహ. ౩. ౨౪.

గీ...గాదమున మాటుపడి యున్నకాయవోలె. విక్ర. ౪. ౭౦.

గాదిలి. వి. ౧. కూర్మి, ప్రేమ.

గీ. అలరుఁ జుట్టము కూర్మి గాదిలి యనంగ. ఆం. భా. ౩. ౪౭. ఆం. శ. ౭.

౨. చుట్టము. ఆం. భా. ౩. ౪౬.

౩. ప్రియుఁడు, భర్త; ప్రియురాలు, భార్య.

ఉ...ధర్మభా, గమ్ములకర్త భారతి గాదిలి మువ్వురతొల్తపేరు...హరి. పూ. ౧. ౩.

ఉ...అల్కతోఁ, గన్నుల నిప్పు లొల్కువారు గాదిలి దక్షునిఁ జూచి యిట్లనున్. కు.సం.౨. ౧౬౩.

విణ. ప్రేమపాత్రము.

సీ. కాశిరా జనువాని గాదిలికూఁతులఁ గవలవారల నతికాంతిమతుల. భార. సభా. ౧.౧౩౫.

(తల్లి కొడుకును పిలుచుట) ద్వి...యక్షేశసఖుని సన్నిధిఁ బ్రసాదంబు గొనఁగ నాగాదిలి రావె. బస. పు. ౪. ౪౪౬ పం.

గాదియ(దె)=గాదె.

సీ. ఎదురుమాఱినపందిఁ గదిసి గాదియక్రిందివందికొక్కని మోరఁ బట్టి కడపు...గీ. అధిపదేవరబంటు గన్నట్టిపట్టి...రా. వి. ౩. ౪౫.

ద్వి. గంభీర మగుకొల్చుగాదెలలోన ... పండితా. దీక్షా. ౪౪. పా.

సీ...కుసూలాభిధ గాదె యనంగను గరిసె యనఁగ. ఆం. భా. ౨. ౨౪౦.

గాధము. సం. విణ. (అ.ఆ.అ) మెరకగా నున్నది, లోఁతు లేనిది. (వ్యతి. అగాధము.) వి. అ. న.౧. లోఁతు లేనిచోటు, మెట్ట, మెరక. ౨. స్థానము, చోటు. ౩. లిప్స, సంపాదింప నిచ్ఛ.

గాధి. సం. వి. ఇ, న్. పుం. విశ్వామిత్త్రునితండ్రి.

గాధేయుఁడు. సం. వి. అ. పుం. గాధిపుత్త్రుఁడు, విశ్వామిత్త్రుఁడు.

గానము. సం. వి. అ. న.౧. పాట. ౨. ధ్వని. (శ.వి.) ౩. పోవుట. ౪. స్తుతి. (వాచ.)

గాని. సం. విణ. (న్. నీ. న్.) ౧. పోవువాఁడు. ౨. పొగడువాఁడు. ౩. పాడెడువాఁడు, గానము చేయువాఁడు. (వాచ)

గానిని. సం. వి. ఈ. స్త్రీ. కంఠస్వరము తేటపఱచునట్టియొకమూలిక, వచ, వస. (వాచ)

గానుఁగ(గ్గ)=గానుఁగు. (క. గాణ. త. గాణమ్.) నూనె చెఱకురసము మున్నగునవి తీయుయంత్రము.

సీ. తిలయంత్రసంజ్ఞయై యలరు గానుఁగ యన... ఆం. భా. ౨. ౩౦౨.

గానుఁగరోఁకలి=గానుఁగాడుట కుపయోగించు రోఁకలి.

చ...తదంగము లొండొకటిం బొరింబొరిం, గదియఁగ నొక్కి నొక్కి పెనుగానుఁగరోఁకట నిక్షుఖండముల్, చిదుపుతెఱంగునం జిదియఁ జేయుఁడు...పరమ. ౧. ౭౯.

గానుఁగపట్టె=గానుఁగ ఆడునపుడు గానుఁగవారు కూర్చుండుపలక.

ఉ. ఈనలినాక్షి దాఁ దిరుపుటెద్దుఁ బ్రతోదము మోపి రొప్పుచున్, గానుఁగపట్టెపైఁ దిరుగఁ గట్టెఁడి టిట్టిభ మందరాద్రిమం, థానకమధ్యమానతిమిధామజలభ్రమిమండలం బధి, ష్ఠానముగా భ్రమించునలసంపద చేసియుఁ బోలకుండునే. క్రీడా. ౧౦౩.

గానుఁగబోలు=బోటివలె నుండుగానుఁగభాగము.

సీ. బూరుగుపెనుమ్రానుపాడవు గానుఁగబోటివలము దేహము దాకవంటినోరు. చంద్ర. వి.౧. ౭౫.

గానుఁగు(గ్గు), గానువు=గానుఁగ. వి.నూనె లోనగువానిని దీసెడియంత్రము.

క...ఆతనివంశం బెల్లన్, గానువునఁ బెట్టి యార్చిన, తేనియుఁ జాల దిది పెద్దయే దక్షునకున్. కు. సం. ౨. ౨౯. (చూ. కల్లుగాన్గు.)

గానుఁగు(గ)ది=తిలఘాతుకురాలు.

ఉ. మానవిలోచనంబులకు మీటిన ఖంగనుగుబ్బచన్నులున్ ...మంద యానముం, గా నొనరిం

చి దీని గణికామణిఁ జేయక నిర్దయాత్ముఁడై,
గానుఁగదానిఁ జేసినవికారవిధిం దలమొత్తఁ
గాఁ దగున్. క్రీడా. ౧౦౪.

గానుఁగు(గ)వాఁడు=తిలఘాతుకుఁడు.

సీ...తిలఘాతుకుం డొప్పఁ దలికవాఁడు, గానుఁ
గవాఁడన...ఆం. భా. ౨. ౨౭౫.

గానుఁగాడు=(నువ్వులు మొదలైనవి) గానుఁగలోఁ బెట్టి ఆడు.

(వ్యవ) దినమునకు ఎన్ని నువ్వులు గానుఁగాడుదురు.

సా: గానుఁగుఱోటిలో చేయి పెట్టి పెరుమాళ్లకృప యన్నట్లు.

జ: గానుఁగుఁబిండి.

గానుఁగు(న్గు)ఁబిండి. వి.(గానుఁగు+పిండి) తెలికపిండి, పిణ్యాకము.

క. దుండిగపాకుం గానుఁగుఁ, బిండియు లోపకడఁ
బొరఁటి ప్రేమం దినఁగా, రెండయిదుదినముల
కుఁ దా, ముండుట లే దనుచుఁ బోవు నుగ్రపు
బల్లుల్. (చికి. చి. ని.)

సీ...తిలపిష్టమున కగుఁ దలికపిండి. గీ. గాన్గుఁబిం
డి యనంగ...సాం. ని. మాన. ౪౬.

గాబ=గాబము. వి. తృణవిశేషము. (శ. ర)

ఉదా: ఇక్కడ గాబ యెక్కువగా పెరిఁగినది.

ద్వి. గాబకోరిందలఁ గడు దట్టమైన. ద్వి. పరమ.
౬. ౪౯౯ పా. ౪ పం.

గాబము=గాబ. (శ. ర.)

గాబరా. వి. (హిం. గాబరా. బ్రా. మిశ్ర.) భయము, తొందర, కలవరము. (శ. ర.)

గాబాగూబీ. వి. అడావుడి, గడబడ.

క. నీబానిసతొత్తిది దయ, చే బాసల నిచ్చి చాలఁ
జేపట్టు మికన్, గాబాగూబీ సేయక, నీబం
తిని గూడు గుడుపు నిత్యము సామీ. చంద్ర.
వి. ౩. ౧౪౭.

గాబు. వి. మూతివెడల్పు గలపెద్దపాత్రము, కొప్పెర.

గీ. గాబు కొప్పెర యనఁగను గర్పరమగు...ఆం.
భా. ౨. ౨౪౫.

సా: గాబు వచ్చి కడముంతలోఁ దూఱినట్లు.

గామ. వి. పిపీలికావిశేషము. (శ. ర.)

ద్వి. ఓసి యమంగల్య మొదవ నేడ్చెదవొ, యీసం
ధ్యప్రొద్దు మాయింటిముందటను, గలగాని చీమల
గామలవలెను, జెలఁగుచు ముందఱ శిశువు లా
డఁగను. ద్వి. హరిశ్చ. ఉ. ౧౭౯౪ పం.

గామి. సం. విణ. (న్. నీ. న్.) ౧. పోవునది. ౨. పొందునది.

గామిడి. విణ. (సం. గ్రామణీః.) ౧. శ్రేష్ఠుఁడు, ఉత్తముఁడు.

మ...ఊరిగా, మిడిబాఁపల్ చనుదెంచి రద్దుపద
భూమీభర్తయిల్ చేరఁగన్. పాంచాలీ. ౪.
౩౭.

క. కడకడయొడయనిముంగై, కడియపుపుస్తెత్తఁ
బండుగామిడి మచ్చునం, బడఁతుకకై యిమ్మాని
సి, యొడలూనినవాఁడు నూనె యుక్కు దలి
ర్పన్. అచ్చ. రా. బాల. ౯౬.

౨. పీనము, బలిసినది.

ఉ. మోమఖిలంబుఁ గన్నుఁగవ ముచ్చట మీఱఁ
గ వక్షమంతయున్, గామిడిచన్నదోయి
కనుఁగొను సమస్తము మిన్న...బిల్హ. ౩.౮౭.

౩. గయ్యాళి.

ఉ. ఆమహితాత్ముఁ డొక్కవెలయాలికి మిక్కిలి
తాను కూర్చువాఁడై మనుకస్తెలంగుమనొ
కప్పుడు నేమియు నీయకున్నవో, గామిడి
దానితల్లి విటకంటకి యిల్వెడలింప వంతచే,
భామినియింటిపంచ బహుభంగులఁ జింతిలు
చుండ నవ్విటిన్. విప్ర. ౪. ౪౨.

ద్వి. నామీఁదికొమ్మేల నఱికెదు కోరి, గామిడిగొల్ల యీకానవనంబునను, మాకు నీడై యున్న యీకొమ్మె కాని, చేకొని నఱకంగఁ జెట్టులు లేవె. బస. పు. ౩. ౧౧౨౫ పం.

ఉ. ఏమనుదాన నేకరణి నే మనుదాన వియోగసాగరం, బే మని యీఁదుదాన గతి యే మని పల్కెడువారిఁ గాన హా, గామిడిదైవ మీవితముగా మిడిమేలపుఁజేఁత నిర్దయన్, సీమలు గానిసీమలకుఁ జెల్వుఁడ యేఁగఁగఁ దెచ్చె నక్కటా. శశాం. ౨. ౧౩౩.

జ: గామిడికత్తె, గామిడికాఁడు, గామిడిపంది.

గామిడికత్తె=గామిడి. (గామిడి + కత్తె - స్వార్థమున)

(దుష్టురాలు)

ఉ. సీమపాలంతు లెల్లఁ దమచేతికి వచ్చినదాఁక నోయి నా, సామి వితీర్ణికర్ణ యన సాగుదు రంతటిలోన నోయి నీ, గ్రామము నామ మెయ్యది యొకో యనఁ జూతురు కూఁతు రావగన్, గామిడికత్తె గామ మిముఁ గన్నులఁ గప్పకొనంగ నేరుచున్. బహు. ౫. ౧౨౨.

గామిడికాఁడు. వి. (గామిడి + కాఁడు) వరాహయూథపము, పందికదుపునకు మొనగాఁడైనపంది.

గీ. పంది సలు గేకల మ్మనఁ బరఁగు ఘృష్టి, తనరు గామిడికాఁ డనఁ దద్గణేశుఁ, డు...ఆం. భా. ౨. ౭౨.

గామిడిపంది=గామిడికాఁడు. (గామిడి+పంది)

సీ. ఘురఘురధ్వనులతోఁ గోఱలకొనఁ జిమ్ము గామిడిపందులఁ గని తొలఁగక. మల్లు పు. ౧. ౫౯.

గాము. వి. (సం. గ్రహః) ౧. పిశాచము.

ఆ... చూచి, గాము సోఁకుసత్తి గాలిదయ్యము భూత, మనఁ బిశాచసంజ్ఞ లలరు నభవ. ఆం. భా. ౧. ౬౩.

గీ. నిప్పు ద్రొక్కినరీతిని నిలువ దెచట, గాము సోఁకినరీతిని గలవరించు, విఱిగి తల మిన్ను వడినట్లు విన్నఁబోవు, భావజానిధాటిఁ గలఁగి రాధావధూటి. రాధికా. ౨. ౧౯.

చ. కలువలగోము జక్కవలగాము వియోగులశాము...చంద్రుఁడు వోఁచెఁ దూర్పునన్. ఘటికా. ౨. ౧౮౩. (ఇట 'పీడించువాఁడు' అని భావము.) భార. సా. ౧. ౧౫౬.

౨. సూర్యాదిగ్రహము.

సీ... నాలు, గవలగనంబున నన్నిగాములును మేల్పాదుక్కలఁ దనరార వేడ్కఁ బొదలి, మొదలివెలంది రామునిఁ గాంచె...అచ్చ. రా. బాల. ౭౮.

గీ. కాముఁ డనఁగ నెంత గండుఁగోయిల యెంత, సోముఁ డెంత గాలి సేమ మెంత, భీము రాము గాముఁ బాముఁ బ్రార్థించిన, భామ వారిగర్వభంగ మగును. కవిరా. ౩. ౧౫౩.

గాములమేటి=సూర్యుఁడు, గ్రహపతి.

ఉ. గాములమేటి లోకములకన్నతమమ్ములమిత్తి యామినీ, భామ తొలంగుబావ ... భానుఁడు తూర్పునఁ దోఁచె నత్తఱిన్. కృ. శకుం. ౩. ౫౭.

ఇట్లే: గాములఱేఁడు.

ద్వి. కలువలపగవాఁడు గాములఱేఁడు. ద్వి. హరిశ్చ. పూ. ౨౨౦౧ పం.

గాముకము. సం. విణ. (అ. ఆ. అ) పోవునది.

గాముకోసు. వి. ఊరిమట్టుకోట. (చి. ని.)

గాయకము^{1}. వి. (త. కాయకం = వ్యామోహము) మాయ, వంచన.

గీ. చాయవాటులు సన్నలు గాయకములు, మెచ్చులును దచ్చనలు పారపాచ్చెములును, దగవులును వారకాంతావితానములకు, జలజలోచనలార నైసర్గికములు. కాశ. ౮. ౩౦.

విణ. వంచకము.

గీ. ఓసి పాపాత్మురాల నీ వెసదారి, గాయకపుసుద్దు

రెల్ల నాకాశవాణి, తెలుప విని వచ్చి ...పారంగ. 3. ౨౦౪.

ద్వి. మృత్యువు గిత్యువు మెసవంగ వెఱచు, నత్యంతవజ్రమయం బగు నిదియు, గాయకంబులు వల్కఁగా లేము గాని, కాయసిద్ధులు చూడఁ గలము మే మనిన. ప్రభులిం. ౪. ౧౨౪ పా. ౨౩ పం. (గాయకములు:-కపటవచనములు.)

గాయకము². విణ. ప్రియము, ఎక్కువవెల గలది.

ఉదా: ఈయేఁడు మిరెపకాయలు గాయకముగా నున్నవి.

గాయకుఁడు. విణ. ప్రౌఢుఁడు.

ఉ. ప్రాయపుగాయకుల్ వెలనెపాన నెగాదిగఁ జూడ నేర్పు లౌ, రా యివి దండమీఁదఁ గొసరం దొరఁకొంటిరి మంచిసాములే, పో యిటు లైనచో సరసము ల్గద మా కిపు డంచు నవ్వరిం, గాయజుతూపు లమ్ముదురు కందువమాటలఁ బువ్వులావికల్. విజ. వి. ౧. ౧౪.

ఉ. గాయకుఁ డొక్కగాయకశిఖామణి యాయెడఁ దద్గురుక్ విప,న్యాయతవృత్తి వర్తిలుప్రియవ్రతనూనునిఁ గాంచి వైశ్యరా, ధేయ సుధీజనావలివిధేయ భవత్సుతుఁ డిచ్చినట్టికా, శేయముఁ గంటె దానగుణశేఖరుఁ డంచుఁ బదంబు వాడినన్. బహు. ౫. ౧౫౪.

గాయకుఁడు. సం. విణ. (అ. యికా. అ) ౧. పాట పాడువాఁడు. ౨. నర్తకుఁడు, నటుఁడు.

గాయత్. సం. శత్రు. గానము చేయుచున్న.

గాయత్రి. సం. వి. ఈ. స్త్రీ. ౧. ద్విజులు సంధ్యోపాసనయందు జపించుమంత్రవిశేషము; దేవతావిశేషము. ౨. ఆఱుఅక్షరములఛందస్సు. 3. ఖదిరము, చండ్రి.

గాయనము. సం. వి. అ. న. పాడుట; పాట.

గాయనుఁడు. సం. విణ. (అ. ఈ. అ) పాట పాడువాఁడు.

గాయమానము. వి. శస్త్రవిద్యాభేదము, ఒకవిధమగుసాదన.

వ...లోబిత్తరియు వెలిబిత్తరియు సర్వాంకుశంబును మొదలుగాఁ గలపదిరెండుగాయమానంబులును... ప్రబంధ. ౬౭.

సీ...సాదకాఁ డనఁగను శస్త్రదక్షుఁ. గీ. డలరుఁ దద్విద్య సాదన యనఁగ నెగడు, నఱుకు పరువడి గాయమానంబు విసరు, మొన లనంగను దద్భేదములు చెలంగు. ఆం. భా. ౨. ౨౦౫.

గాయము. వి. (క. గాయ. త. కాయం) కత్తిలో నగువానితాఁకునఁ గల్గుదెబ్బ, క్షతి, నఱుకు.

శా...అతఁడున్ రాకాసిమేల్బంతిపైఁ, దేజారం బెడిదంపునారసము లెంతేని న్వడి న్వైచి మే, న్గాజుంబూసకు సందు లేక కదియం గాయంబులం జేసినన్. అచ్చ. రా. యు. ౫౦౩.

క. ఇవి పందికొమ్ముగాయము, లివి సింగపుఁగోఱజీర లివి యేనుఁగుపో, ట్లివి పులిగోరులచెనకులు, నువుగింజకుఁ జో టిడమ తనువు గనుము నృపా. రా. వి. 3. ౪౭.

గాయముచేయు=గాయము కలదిగాఁ జేయు.

వ...శయ్యంబునఁ బొఱఁ బొఱఁ గాయంబు గాయంబుసేసి ...అము. ౬. ౭౬. (వ్రాఁతప్రతి.)

గాయము. సం. వి. అ. పుం. ౧. పాడుట. ౨. పాట.

గార¹. వి. (సం. క్షారః. క. గారె. త. కారై.) ౧. గోడలోనగువానిపూఁతకై ఇసుకఁ జేర్చి దంచినసున్నము.

సీ. కంకర పెఁడడి గార సోద యనంగ లేపవిశేషమై తోఁచుఁ దగును. ఆం. భా. ౨. ౧౬.

సీ. చికిలిప్రాఁగెంపుటిట్టికలగోడలు వెట్టి వజ్రంపుగారలబను లొనర్చి. ఉ. రా. ౨. ౨౮౨. పాండు. ౫. ౨౮౪.

౨. డాఁగు, మఱక.

ఉదా: తాంబూలపుగార.

ఉదా: కంటికి నల్లమందుగార వేసినారు.

౪. రత్నదోషవిశేషము.

క. ఈరత్నమునకుఁ బ్రిప్పియుఁ, గారయుఁ గర్కశము ననఁగఁ గసరులు మూఁడే, పాయు నవి యెల్లఁ దెలియక, వారక ధరియింప జగతి వల దెవ్వరికిన్. రత్న. ౭.

జ: గారకాఁడు.

గార^{2}. వి. ౧. ఇంగుది, ఒకానొకచెట్టు. (దీనికి సాలగ్రామనిఘంటువులో 'జలజంతువినాశక' మనుపర్యాయపదము కలదు. సాల.ని.౬౭౦ పా)

గీ. గాలములు నైచువారని కావటించుఁ, బెనువల
ల వేయువారని పసికిరావ, టంచు వడి గార
చెక్కకై యఱచువారు, నైనయసురుల కని
యె మత్స్యంపుమూర్తి. దశా.౧.౨౬౯.

సీ... గార యనంగ నలరు నింగు. గీ.దియు...ఆం.
భా. ౨. ౪౬.

౨. గారచెక్కతో తీసినగంధము.(ఇది త్రాఁగిన చేఁపలు మత్తెక్కి పడిపోవును. బ్రౌ.)

గీ. గారఁ ద్రావినమీనుసంగతి మనోజ, వేదన నతం
డు పొరలఁ దన్వియు నెఱింగి, తనవలకుఁ జే
రెఁబో బోడిదాస రనుచు, డెందమునఁ జాల
సంతస మందె నంత. వైజ. ౨. ౧౪౦.

ఆ. వలలు దారు నింక వచ్చి జాలరివేఁట, కాలు
సేలు గలఁచి గారవెట్టి, మిడిసిపోవనీక మె
డఁ బట్టుకొనియెద, రప్పు డెందుఁ జొత్తు నన
ఘచరిత. భాగ. ౭. ౬౯౬. ద్వి. తి. సా. ౪౨
పా. ౧౧ పం. దశా. ౧. ౧౫౪.

గారపిండి=గారకాయలపిండి.

ద్వి. మొనసి తిలోదకములు వోసి వగలు, పెనఁ
గొన మఱి గారపిండి చేఁ బుణ్య, ధను లర్థిఁ బిం
డప్రదానము ల్చేసి. రం. రా. అయో.౧౩౭
పా. ౨౯ పం.

గారకాయ=ఇంగుదీఫలము; గారకాయలో మందుకూరి చేసిన ఒకానొకబాణసంచు. (వా)

గారనూనె=ఇంగుదీతైలము, గారకాయలనుండి తీయునూనె.

గార^{3}. వి. ఒకజాతిచేఁప. (బ్రౌ)

గారకాఁడు. వి. (గార^{1}+కాఁడు) నూసరి, గచ్చుపని చేయువాఁడు.

సీ...మీఱు నూసరి యన గారకాఁడు ... ఆం.
భా. ౨. ౨౭౨.

గారడము. వి. (సం. గారుడమ్. క. గారడ. త. కారడం) ౧. విషమంత్రము. (శ. ర.) ౨. మాయ.

గీ. గారడపురక్కసుని నెంమఁ గానకుండి, రి...
అచ్చ. రా. యు. ౩౨౬.

క. తలఁపున నిది గారడ మని, తలఁపకు మాసింగఁ
డల్లతరిఁగొంపదరిన్, దల మోచి తెచ్చినవి
యివి, తల నుంచుము పసిఁడితాయెతల నుంచి
నృపా. శుక. ౧. ౧౫.

జ: గారడి, గారడీ, గారడీఁడు.

గారడి. వి. (గారడము+ఇ)పాములు పట్టువాఁడు, గారడీఁడు.

గీ. వ్యాళసంగ్రాహినామమై వఱలు గార, డీఁ డ
నంగను బాములవాఁ డనంగ, గారడి యనం
గ...ఆం. భా. ౧. ౧౪౭.

గారడీ=గారడము. వి. (√ గారడము. క. గారడి) ఇంద్రజాలము; మాయ. (బ్రౌ, వా)

గారడీఁడు. వి. (గారడి+ఈఁడు-స్వార్థమున) ౧. గారుడమంత్రము తెలిసినవాఁడు, పాములవాఁడు.

ఆ. అను వెఱింగి భూపుఁ డనుపాముఁ బట్టియా,
డించు మంత్రి గారడీనికరణి. ద్వా. ౧.
౧౯౪.

గీ. వ్యాళసంగ్రాహినామమై వఱలు గార, డీఁడ
నంగను బాములవాఁ డనంగ, గారడి యనంగ
...ఆం. భా. ౧. ౧౪౭.

౨. (గారడీ+ఈఁడు) ఐంద్రజాలికుఁడు.

గీ. ఐంద్రజాలికసంజ్ఞయై యలరుచుండు, గారడీఁ
డన...ఆం. భా. ౨. ౨౭౮.

గారము. వి=గారవము.

(అపేక్ష; వలపు.)

సీ. కందుకక్రీడపై గారంబు వచరించుహస్తాబ్జము
లఁ బూని వక్షుమాల. హర. ౪. ౧౧.

(ఆకాశవాణిమాట) ద్వి. సఖియ నీయింటికి సారం
గధరుఁడు, ఒకపావురమువెంట నుతికి రా లే
డ, రాఁగానె నీవు గారముచేయ లేద, బా
గుగా నీకాళ్లఁ బడి మ్రొక్క లేద. ద్వి. శ. సా.
౩. ౧౦౪ పా. ౧౨ పం.

(మైత్రి.)

గీ. పొం దొరిమె పొత్తు గారము పొందిక యనఁ,
బరఁగుచుండును మిత్రభావంబు... ఆం. భా.
౨. ౧౭౬.

విశే. అధికము.

క. నూరెల ముదికాముదిసిం, గారము గారమయి
పాముకన్నవలె మెఱుఁగుల్, వాఱు చెలువారు
నొక తెలి, పారువ మిట వ్రాలె వెఱఁగువడి వడిఁ
జూడన్. సారంగ. ౨. ౨౧౮.

గారవము=గారము, గారాబము, గారాము. వి.
(సం. గౌరవమ్. ప్రా. గారవం.) ౧. గౌరవము,
ఆదరము.

ఆ. మత్స్యవిషయరాజ్యమహిమకు యుక్తుఁడు,
గాఁ దలంచెనేని గారవమున, నట్ల చేసి భక్తి
ననుచరింతు నమాత్య, సుతసుహృద్భటార్య
యుతము గాఁగ. భార. విరా. ౧. ౧౭౭.

౨. గొప్పతనము.

సీ. నిండుఁగొల్వునను గూర్చుండి ధర్మజుతోడఁ
గార్యంబు దెలిపెడి గారవంబు. దశా. ౧. ౯౪.

౩. ప్రేమ, అనురాగము; వాత్సల్యము.

క. ఈరాజు రాజముఖియును, గారవమునఁ గల
సి మెలసి కందర్పునుఖ, శ్రీరతులై విహరించె
ద, రీరీతిని మనము నునికి యెంతయు నొప్పన్.
విక్ర. ౮. ౭౫.

క. ఆరాజర్షియు దానికిఁ, గారణ మమ్మునియు కాఁ
బ్రకాశజ్ఞానో, దారమతి నెఱిఁగి కన్నియ,
గారవమునఁ గొని పులస్త్యుకడకుం జనియెన్.
నిర్వ. ౨. ౨౮.

౪. ముద్దు, లాలనము.

గీ. చెంచుఁజిషరాసుఁ బోఁగులచేఁత లెల్ల, నభిన
యింతురు పర్ణశాలాంతరములఁ, దండ్రు లెం
దేని చనునప్డు తల్లు లెదుర, గారవము సేయ ము
నికన్యకాజనంబు. హర. ౫. ౩౮.

౫. రీతి, విధము.

సీ. శిబిపోలిక మహత్తుచెల్వునను దిలీపుకరణి సు
హోత్రుని గారవమున. విక్ర. ౨. ౬౯.

జ: గారవించు, గారవిల్లు

గారవించే. స. క్రి. (√ గారవము) గారవము
చేయు.

(ఆదరించు.)

గీ. నాకుఁ బ్రాణంబుప్రాణమై నన్నుఁ దన్న, కాఁగ
భావించి యాదేవి గారవించు. భార. విరా.
౧. ౩౧౬.

చ. అనవుడు నక్క రాఁ బనిచి యప్పలి గౌఁగి
టఁ జేర్చి బాష్పముల్, గనుఁగవఁ గ్రమ్మ నున్
బలుకులం దగఁ బెద్దయు గారవించినన్. భా.
౪. శాం. ౩. ౮౪.

(గౌరవముచేయు.)

శా...నన్నవఘు శ్రీనాథాఖ్యునిం బిల్చి, సత్కా
రం బొప్పఁగ గారవించి పలికెన్ గంభీరవా
క్ప్రౌఢిమన్. నైష. ౧. ౧౨.

(లాలనచేయు)

సీ. తనమంజులాలాపతతిఁ గూడి భాషించుకీరం
బు నొక కేల గారవించి. విక్ర. ౨. ౨౩.

సీ...కార్తికేయుని కూలి గారవించి, ముద్దాడు
నెడ...కు. హరి. ౫. ౬.

http://telugthesis.com

గారవిల్లు(లు). అ. క్రి. (√ గారవము) గారవము నొందు.

(లాలనమును పొందు)

(బభ్రువాహనుని శైశవవర్ణన.) సీ. తనవంశకర్త నుత్పలబాంధవునిఁ బోలుఁ గరము లర్మిలిఁ జాఁచి గారవిలుట. విజ. వి. ౨. ౮౦.

(అనురాగమునొందు, వలపుఁజెందు.)

క. చెలువా పదివే లైనను, విలువా నినుఁ జూచి గారవిలువారలకున్. చంద్ర. ౮. ౧౧౮.

(గౌరవము నొందు)

ఉ. ...తమ్ములు గల్గి గారవిలుధన్యులసంపద కేటి లెక్క...ల. వి. ౩. ౫౫.

గారాబము. వి=గారవము.

(వాత్సల్యము.)

(రేవతి)ఆ.ఏటఁ బెంచుదానిఁ బూటఁ బెంచె నటంచు, జనులు పల్కు పలుకు సత్యముగను, గన్నతల్లి మిగుల గారాబమునఁ బెంపఁ, బెరిఁగెఁ జైత్రలతిక పెంపు మీఱ. దశా. ౭. ౭౦.

(గొప్పతనము)

క. వారలలోఁ గౌసల్యా, నారీమణి యఖిలపావనశ్రీమద్గ,ర్భాభరూఢలక్షణంబుల, గారాబముఁ జెంద విభుఁడు గడు రంజిల్లన్. రామా. ౩. ౭౧.

విణ. ప్రేమాస్పద మైనది, ప్రియము.

సీ. రాజశేఖరునిగారాబంపుఁబూఁదోఁట విపులామహాదేవివెల్లచేల...గీ... అంబురాశి. చిత్రభా. ౫. ౫.

గారాబు. విణ. ప్రియము.

గీ. సోమమకుటునిగారాబుజోటి యైన, దక్షవాటికఁ బ్రతిమహోత్సవమునందు. భీమ. ౩. ౬౨.

సీ. కమలాప్తసారథిగారాబుఁదమ్ముండు ...పారి. ౨. ౬౧. అచ్చ. రా. యు. ౮౬౧.

గారాము. వి=గారవము.

(గొప్పతనము)

సీ. మారేడుపండులగారాము పెంచుమనీయెలదన్నుఁగవ వేడుకలఁ బొనర్చు. భార. అను. ౧. ౫౦.

శా. ఈరూపే కలలోఁ గలం గలసె నన్నేరూపౌవం జేరు నా, కీరూ పింతటిచేటికాఁడసికిఁ దా నిల్లాలుగా నోమున,గ్గారా మేలరితాంగి కిం గలుగు...ఉ. హరి. ౫. ౧౫౫.

(ఆదరము.)

క. ఆరాజు సేయునెయ్యము, గారామును జెప్ప దీవు గడుఁ దీపుఁగా. భార. ఉద్యో. ౧. ౩౮౦.

(మరియాద, గౌరవము.)

ఆ. విగతనాథ లైనమగువలగారాము, సెడక యుండునట్లు నడపికొనుము. భార. మౌ. ౧౬౫.

(కామోద్రేకము)

శా. ఆరామామణిమీఁదిప్రేమమున నిట్లారామసీమాసగో,వారంబు ల్గిలకించి యందు నతిదుర్వారంబులై మీఱుభృం,గారావంబులచే ననంగరుజ వొంగారం గురంగాక్షికిం, గారాగారముఁ జేరి తాల్మి నిలుపంగా రాక గారామునన్. వసు. ౩. ౭౩. (మా. ౭౮.)

విణ. అనుఁగు, ప్రియ మైనది.

సీ...భూరిశ్రవసుఁడు నీవు, గారాపుఁబట్టి... భార. స్త్రీ. ౨. ౧౨౬.

శా... మారయకుఁ బుణ్యాచారధీమాంబకు,న్గారా మైనతనూజు నన్ననఘు శ్రీనాథాఖ్యునిం బిల్చి...శైష. ౧. ౧౨. నీలా. ౧. ౧౨.

(గౌరవపాత్రము)

క. దేవకియును రోహిణియును, రేవతియును రుక్మిణియును బ్రియము లెసఁగ సంభావన లొనర్ప గారా,మై వెలసె బలీంద్రపౌత్రి యదుతతి కెలన్. హరి. ఉ. ౭. ౨౯౯.

http://telugathesis.com

గారిత్రము. సం. వి. అ. న. అన్నము. (కల్ప)

గారు. వి. జా. ఇది తఱచుగా స్త్రీసమము లగునేకవచనాంతదేశ్యశబ్దములకుఁ గొన్నింటికి చివరఁ జేర్పఁబడి పూజ్యతను దెలుపును.

ఉ. ...కూరిమియుల్ల సంపుచో, నెట్టి విషాదమూర్త్మ నుదయించెనో మానుసనక్తగారికిన్. నైష. ౭. ౪.

గీ. కదిసి నిలుచున్న సౌమిత్రి వదినెగారి, జిలుఁగు నవ్వులు మఱఁగుదాలిచిలుకరించి, నవఁగి పెనఁగఁ త్రిలోకమోహనవిలాస,ధాముఁడై మించె సీతాభిరాముఁ డపుడు. ఉ. రా. ౬. ౧౧౯.

ద్వి...మసణయ్యగారు...పండితా.దీక్షా.౬౦పా.

ఉదా: నాయుఁడుగారు, సోమయాజులుగారు.

ఉ. నన్నయభట్టుగారు యజనం బొనరించినచోట జమ్మిచె,ట్టున్నది...(చాటువు)

గారుడము. సం. విణ. (అ. ఈ. అ) ౧. గరుడాకారము గలది. (వ్యూహము, మొ.) ౨. గరుడసంబంధమైనది, గరుడుఁడు దేవతగాఁ గలది. (అస్త్రమంత్రాది) వి. అ. పుం. న. ౧. గరుడపచ్చ. ౨. విషమంత్రము. ౩. గరుడాస్త్రము. ౪. గరుడవ్యూహము. ౫. బంగారు. న. గరుడపురాణము.

గారుడికుఁడు. సం. వి. అ. పుం. విషవైద్యుఁడు, పాములవాఁడు.

గారుత్మతము. సం. విణ. (అ. ఈ. అ) ౧.గరుడాకారము గలది.(వ్యూహము, మొ.) ౨.గరుడుఁ డధిదేవతగాఁ గలది. (అస్త్రము, మొ.) వి. అ. న. గరుడపచ్చ.

గారె. వి. భక్ష్యవిశేషము, మినుపపప్పు రుబ్బి చేసెడివడ.

సీ. గారెలు బూరెలు చారులు మోరులుఁ గమ్మని మాంసముల్ ఘుమ్మనుచు. ఉ.రా.౬.౧౨౨.

మ. కుడుముల్ గారెలు బెల్లమండెఁగలు... రామా. ౨. ౧౧౫.

సా: కడుపు నిండినవానికి గారెలు చేఁదు.

గార్గ్యుఁడు. సం. విణ. (అ. గ్గీ. అ) గర్గునివంశమున పుట్టినవాఁడు.

గార్దభము. సం. వి. అ. పుం. గర్దభము, గాడిద.

గార్ధ్యము. సం. వి. అ. న. పేరాస, తృష్ణ.

గార్ధ్రము. సం. విణ. (అ. ఈ. అ.) గృధ్రసంబంధమైనది. వి. అ. న. బాణము.

గార్భము. సం. విణ. (అ. ఈ. అ) గర్భసంబంధమైనది.

గార్భిణము. సం. విణ. (అ. ఈ. అ.) గర్భిణికి సంబంధించినది. వి. అ. న. ౧. గర్భిణీసమూహము. ౨. సీమంతోన్నయనము, గర్భిణీసంస్కారవిశేషము. (శే. ని.)

గార్హపతము. సం. విణ. (అ. ఈ. అ.) గృహపతిసంబంధమైనది. వి. అ. న. గార్హస్థ్యము, గృహస్థధర్మము.

గార్హపత్యము. సం. వి. అ. పుం-గృహపతితో నిత్యము కూడి యుండునది- అగ్నిహోత్రభేదము, శ్రౌతాగ్నులలో నొకటి. (గార్హపత్యము, ఆహవనీయము,దక్షిణాగ్ని అని శ్రౌతాగ్నులు మూఁడు.) న. గృహపతిత్వము, గార్హస్థ్యము.

గార్హము. సం. విణ. (అ. ఈ. అ) గృహసంబంధమైనది.

గార్హస్థ్యము. సం. వి. అ. న. ౧. గృహస్థాశ్రమము. ౨. గృహస్థుఁడు ప్రతిదినము నడపింపవలసిన పంచయజ్ఞములు, మొ.

గాలగాఁడు. వి. (గాలము + కాఁడు.) గాలము వేసి చేఁపలు పట్టువాఁడు.

సీ...పాదనిర్ముక్తుఁడై మతి యోగ మాచరింపఁగ యోగ్యుఁ డగు నరుండు.గీ.మనను పట్టుట ముఖ్యపుటనువు దాని, కామిషము గాలగానికట్లట్ల... భార. అను. ౫. ౨౫౬.

గాలనము. సం. వి. అ. న. ౧. వడఁబోయుట. ౨. ద్రవింపఁజేయుట, కరఁగించుట. ౩. శాపము, తిట్టు.

గాలపుఁజువ్వ. వి. (గాలము + జువ్వ) చేఁపలను బట్టుటకుపయోగించుసన్నని పొడుగైన రెమ్మ. (బ్రౌ)

గాలము=గాలాము. వి. (సం. గాలమ్. క. తు. గాళ.) ౧. చేఁపలను బట్టుటకు ఉక్కుకమ్మితో వంకరగాఁ జేసినసాధనము, బడిశము. (దీనిభేదములు:- ఉంటగాలము, గోరుగాలము, మొ.)

సీ...బడిశమెసఁగు, గాల మంచనఁగను. ఆం. భా. ౧. ౧౫౯.

ఆ. నీళ్లలోనిచేఁప నెఱి మాంసమాశకు, గాలమందుఁ జిక్కి కూలు నట్టి, యాశ పుట్టి మనుజుఁ డార్తిఁ జెడిపోవు...వేమన. ౧. ౫౫.

చ. కలువలవిందు జక్కవలగాలము తమ్ముల కల్లవైరి చుక్కలచెలికాఁడు...భా. రా. యు. ౨౬౪౭. (ఇట 'బాధకుఁడు' అని భావము.)

గీ. అనిమిషులగుండెలో గాలము...ఉ. రా. ౧. ౧౪౯.

౨. నూతిలోనిచేఁద మున్నగునవి తీయుట కుపయోగించుసాధనము. (వా)

జ: గాలగాఁడు, గాలపుఁజువ్వ.

గాలము. సం. వి. అ. పుం. ౧. గళనము. ౨. మదనము, 'ఉమ్మెత్త'. న. ౧. ఉమ్మెత్తకాయ. ౨. బడిశము, గాలము. (కే. ని.)

గాలవము. సం. వి. అ. పుం. లొద్దుగు, లోధ్రము.

గాలాము=గాలము.

సీ. వాలాయుగోర మేల్గాలాముచేసె నేజేజే హిరణ్యాసుశిశుకమునకు ... గీ. అనృహార్య తువర్యుండు...పాండు. ౨. ౧౩౭.

క. చాలఁ గుఱింగటిముముఁగుల, గాలాపున్వేఁట లాడఁగా దొరకినబల్మీలు దవిఁ దెచ్చె నపుడా, పాలెంబున డిగినబక్కబంట్రౌతులనున్. కుచేల. ౨. ౧౦౮.

గాలి. వి. (క. గాళి. త. కాల్. తు. ఘాళి) ౧. వాయువు.

సీ. కమ్మనిచల్లనిగాలి మెల్లన వీచె హోమానలంబు సెన్నొంది వెలిఁగె. భాగ. ౧౦ పూ. ౧౦౫. ఆం. భా. ౩. ౫౩.

౨. మృగాదివేద్యగంధము, పసి.

సీ. ఇవి గాలిగనిన మూకవరాహదనుజేంద్రు నైన జుట్టెంటిలో నాఁగఁ జాలు. మనుచ. ౪. ౩౧.

(సూకరము) సీ. ఎగుచుకూఁతలు ముట్టె యెత్తి విట్టాలించి గమికిఁ గన్నాకయి గాలి యరయు. మనుచ. ౪. ౪౨.

౩-వాయురూపమున నుండునది-పిశాచము.

క. అన విన వదరకువే యీ, తని కేమియు లేదటంచు దానిపిలుందన్, జని వీరుఁ డతనియాకృతిఁ, గని త్రోవం గాలి సోఁకెఁ గావలె ననుచున్. శుక. ౨. ౫౩౯.

సీ. పవనపిశాచము ల్పరఁగు గాలి యనంగ...ఆం. భా. ౩. ౫౩.

౪. పశువులకు తగిలెడివ్యాధివిశేషము. (దీనిభేదములు:-కాలుగాలి, నాలుకగాలి.)

కాలుగాలి=పశువులకు గొరిజలయందుపుండుపడెడివ్యాధి, గాలికుంటు. (వా)

నాలుకగాలి=పశువులకు నాలుకయందు పుండుపడెడివ్యాధి. (దీనినే 'నోటిగాలి' యందురు.)

క. తైలంబు కోద్రవాన్నము, మాలిమితో నేడుమార్లు మంత్రించియు గో, జాలంబులకును బెట్టిన, నాలుకగాళ్లంట వండ్రు. ... పశువైద్యశాస్త్రము. ౮౯.

గాలితేరెక్కుమన్నీఁడు=(మలయవాయువు రథముగాఁ గలప్రభువు) మన్మథుఁడు. ఆం. భా. ౧. ౪౫.

గాలిపాట=నేర్చుకొనకుండ వినికివలన వచ్చిన గానము. (వా)

గాలిబ్రతుకు, గాలిజీవనము = స్థిర మైనజీవనోపాయము లేనిబ్రతుకు. (బ్రౌ)

గాలికవళంబు మేపుడు=పవనాశనము, పాము. అచ్చ. రా. యు. ౨౯౩.

జ: గాలిఁబుచ్చు, గాలిఁబోవు, గాలికుంటు, గాలికొమ్ము, గాలిగంగలు, గాలిగాఁడు, గాలిగుడి, గాలిగూఁడు, గాలిగొను, గాలిగోపురము, గాలిగ్రుడ్డు, గాలిచీర, గాలిచూలు, గాలిదిండి, గాలిద్రిమ్మరి, గాలినెచ్చెలి, గాలిపంట, గాలిపటము, గాలిపడగ, గాలిపిశాచము, గాలిబిళ్ల, గాలిమాట, గాలిమెకము, గాలిమేఁతరి, గాలివాన, గాలిశేఁత.

గాలి. సం. వి. ఇ. స్త్రీ. ౧. నింద. (వై. ని.) ౨. శాపము, తిట్టు. (విల్యమ్సు, ఆ. ని.)

గాలించే. స. క్రి. ౧. నీళ్లలో పోసి బియ్యములోనగువానిని రాళ్లు రాకుండ పైకి తీయు. (బ్రౌ) ౨. శోధించు, వెదకు.

సీ...కోటగవఁకు, లారసి బలితంపుఁదేసులు గాలించి...అచ్చ. రా. సుం. ౮.

మ...వీఁక నొ,క్కట లంకాదినిశాటకోటి నుదధింగాలించి కారించెదన్. భా.రా.సుం.౧౨౬.

గీ. మేఁక మెడచన్నులకుఁ బాలు మేడిపూలు, లేవు త్రిభువనములను గాలించి చూడ. వేణు. ౮౫.

జ: గాలింపు.

గాలింపు. వి.(√గాలించే) శోధనము, వడఁబోఁత.

సీ...వడిఁగట్టు గాలింపు కడుగు డేసు. గీ. పలుపనఁగ శోధనాభిధ పరఁగుమందు. ఆం. భా. ౨. ౨౫౨.

గాలిఁబుచ్చే. అ. క్రి. (√గాలిఁబోవు) గాలిఁబోవఁజేయు. (వ్యర్థముచేయు.)

శా. వాలుం గేలున నంటఁ బట్టుకొని జీవం బింత నిస్సారమే,యేలా సాహస మింత క్రూరమతివై యేకాంత మిక్కానలో, గాలింబుచ్చెదు పౌరుషం బిది విసం గానం గదుర్ దోసమీ,బేలుం జెయ్యికతంబు చెప్ప నిను సంప్రీతాత్మునిం జేయుదున్. దశకు. ౭. ౭.

గాలిఁబోవు. అ. క్రి. (√గాలి) ౧. గాలికి కొట్టుకొనిపోవు; నశించు.

గీ. గాలిఁబోయెడువరుగాకుగతిఁ గరంబు, తూలిపోయెడు నెమ్మేనితోడఁ జనుచు, విప్రవర్యుండు కన్నులవిందు గాఁగ, వీక్షణము చేసె రుక్మిణీవిభుపురమ్ము. కుచేల. ౨. ౬.

(చంద్రోపాలంభనము.) సీ. ఎప్పుడు జంకించు హృజ్జాతశింజినిఁ గాపరంబునఁ దన్ను గాలిఁబోవ. వరాహ. ౮. ౨౧.

౨. వ్యర్థమగు.

ఉ...వాఁ,డాయుతశక్తి నన్ను నిటు సంకిలివెట్టిన నప్డు రామభూ,నాయకు నాజ్ఞ గైకొనిన నాపని చెల్లక గాలిఁబోవదే. భా. రా. సుం. ౬౧.

గాలికుంటు. వి. (గాలి+కుంటు) పసువులకు గొరిజలయందు పుండుపడెడువ్యాధి. (శ. ర.)

(వ్యావ) వారిగేదెకు గాలికుంటు తగిలినది.

గాలికొమ్ము. వి. (గాలి + కొమ్ము) వాద్యభేదము.

సీ. గాలికొమ్ములు డోళ్లు కైముళ్లు రుంజలు ... మో. రా. యు. ౩. ౨౭.

గాలిగంగలు. మి. వి. బ. (√గాలి) పిశాచరూపము గలక్షుద్రస్త్రీదేవతలు.

క. ఆతఁడెఁ దన్నగరీపతి, జాతర సాటించెఁ బహువిసర మనితరసా, ధ్యాతతవాతామయుని, ర్ఘాతాహతిఁ దూల గాలిగంగల కెల్లన్. పాండు. ౩. ౬౩.

http://telugutthesis.com

గాలిగాఁడు. వి. (గాలి+కాఁడు)- గాలివలె అంతటను దిరుగునది- గాడిద.

చ. ...అనఘుతఁ,గృష్ణజన్మమున నావసుదేవుఁడు మీఁదబెత్తుగాఁ, గనుఁగొని గాలిగానికడకాళ్లకు మ్రొక్కఁడె నాఁడు భాస్కరా. భా. ౪. ౩౮.

సీ...కేవుగుఱ్ఱము గాలిగాఁడు,గాడిద యనఁగను ఖరము రాగిలుచుండు...వేంక. ౯౮.

గాలిగుడి. వి. (గాలి + గుడి) సూర్యచంద్రులకుఁ జుట్టు నేర్పడెడుమండలము, పరివేషము. (శ.ర)

గాలిగూఁడు. వి. (గాలి+గూఁడు) గాలికి ఆఱుటకై గూఁడువలె ఏర్పఱిచిన పనలకుప్ప. (వా)

గాలిగొను. అ. క్రి. (గాలి+కొను) గాలిచే తడియాఱు.

వ... తిత్తొలిచి గాలిగొన వైచినకుక్కకలిమంబుఁ గనుంగొని...భార. శాం. ౩. ౨౮౫.

గాలిగోపురము. మి. వి. (గాలి+గోపురము) మిక్కిలి యెత్తుగా నుండుదేవాలయపుగోపురము.

గాలిగ్రుడ్డు. విణ. (గాలి+గ్రుడ్డు) ౧. అవివేకి, తెలివిమాలినవాఁడు. (బ్రౌ.) ౨. పేద. అప్ర. (శ.ర.)
వి. ౧. గ్రుడ్డువలె ఎండమావులలో గానఁబడుధూమవికారము. ౨. హనుమంతుఁడు. (చి. ని.)

గాలిచీర. వి. (గాలి+చీర) ౧. తెరచాఁప.

సీ. అఖిలభూతదయాపరాయణత్వము లిపికాఁడు వైరాగ్యంబు గాలిచీర. గీ... మురారిచరణరాజీవభక్తి,గౌరవం బను పేకోడ...వరాహ. ౫. ౭౬.

౨. గాలి చొరకుండునట్లు కన్నమునకు కప్పెడుచీర, చోరసాధనవిశేషము.

మత్త. గాలిచీరయు నొల్కిబూడిద గ్రద్దగోరును గొంకియుఙ్, గోలయుఙ్ వెలుఁగార్చు పుర్వులక్రోవి ముండుబంతియుఙ్, మైలమందులకొయ్య గత్తెర మాఱుఁగన్నపుఁగత్తియున్, నీలిదిందును వల్లపూఁతయు చెప్పతోడుగ మ్రుచ్చులుఙ్. ద్వా. ౧౦. ౧౧౮.

గాలిచూలు(లి). వి. (గాలి+చూలు) ౧. అగ్ని. ౨. భీముఁడు.

గీ. తుంగమదువున నాడుమాతంగవిభుని, భంగి భవదీయసైన్యంబు బడలువడఁగ,లీల నిస్సంభ్రముం డయి కేలి సలిపె, గాలిచూలప్డు గగనచరాలి వొగడ. భార. భీష్మ. ౨. ౨౨౨.

౩. హనుమంతుఁడు.

ఇట్లే:- గాలిపట్టి.

సీ...కడిఁదిపులుఁగు,నకుఁ దగినట్టిచందము దీర్చి యురుగుమఁ బంపచేయువ గాలిపట్టిఁ గాంచి. యయా. ౩. ౨౧.

గాలితము. సం. విణ. (అం.ఇ.అ) ౧. వడఁబోయఁబడినది; వస్త్రాదులలో పోసి మెత్తనిది క్రిందికి దిగునట్లు చేయఁబడినది. (పిండి, మొ- ఉదా: వస్త్రగాలితము, మొ.) ౨. కరఁగింపఁబడినది.

గాలిదిండి. వి. (గాలి+తిండి)- పవనాశనము- సర్పము.

గీ. మీలు కప్పలు తాఁబేళ్లు గాలిదిండ్లు, మొసళులెండ్రులు నెగడులు మొదలు గలుగు,నీరుద్రిమ్మరిపసుపులు...అచ్చ. రా. యు. ౩.

గాలిద్రిమ్మరి. వి. (గాలి+త్రిమ్మరి)- గాలిరూపమునఁ దిరుగునది- పిశాచము.

సీ. ఏమీ పిశాచంబ యీశ్వరుండే నిన్ను భేదబుద్ధినిఁ బంపఁ బ్రేరకుండు,కాక భూసుర యేను గర్తనే యయ్యాశుననుమతి మ్రింగెద నంటి నిన్ను...గీ. గాలిద్రిమ్మరి యీశుం డకల్మషుండు, హింసఁ జేయించునే కాల మింతెగాక, యోరి వినరోరి జాతిమాత్రోపజీవి,కాలమని యీశుఁ డని వేఱు గాదు ... శ్రీరం. మా. ౬. ౧౧.

గాలిని. సం. వి. ఈ. స్త్రీ. (మంత్ర) ముద్రావిశేషము.

గాలినెచ్చెలి. వి. (గాలి+నెచ్చెలి) వాయుసఖుఁడు, అగ్ని. ఆం. సం. దేవ. ౧౮.

గాలిపంట. వి. (గాలి+ పంట) నిర్ణయము లేనిపంట. (శ. ర.)

గాలిపటము. మి. వి. (గాలి+పటము) ౧. పిల్లలు గాలిలో నెగురవేసికొనుటకై కాగితము మున్నగువానితోఁ గట్టినపటము, గాలిపడగ.

మ. అనుదారన్ రఘువీరుఁ డొక్కతఱి బాల్యక్రీడ మారీచము, ష్కరుమే నాశుగయుక్తి
గాలిపటముంగా వింట నాడింపుచున్. చంద్రా. ౧. ౨౧. శుక. ౩. ౪౪౭.

౨. బాలక్రీడావిశేషము, గాలిపటముతో ఆడుడుకొనుఆట.

సీ. ...దోఁపిళ్లు గాలిపటంబు సరి జేసి పుటచెండు
చాకిమూట. హంస. ౩. ౧౪౬.

గాలిపడగ. వి. (గాలి+పడగ) గాలిపటము.

గీ. అలజాలంబు నీటిపై నాడుజాడ, గాలిపడగ
యాకసమునఁ గ్రాలుత్రోవ, నిదురలోపలఁ గ
లఁ దోఁచు నీడ పిదపఁ, గానవచ్చునె యప్పు
డకన్నఁ గాక. ఉ. హరి. ౫. ౧౧౦.

గాలిపిశాచము. మి. వి. (గాలి+పిశాచము) గాలిరూపమున నుండుపిశాచము. వేం. పంచ. ౧. ౨౪౩.

గాలిబిళ్ల. వి. (గాలి+బిళ్ల) గౌదలు వాఁచెడురోగవిశేషము, గౌదబిళ్ల. (బ్రౌ, వా)

గాలిమాట. వి. (గాలి+మాట) లోకప్రవాదము, జనశ్రుతి.

సీ. మలయమారుత మైన మెలఁతఁ దెచ్చు నటన్నఁ
గానరా దదియును గాలిమాట. తపతీ. ౨. ౭౯.

గాలిమెకము. వి. (గాలి+మెకము)-వాయువునకు వాహన మైనమృగము-లేడి, వాతాయువు.

సీ. తడవింట నేయక తఱిమి గాలిమెకంబు నును
రుతోఁ గొనివచ్చునసమజవము. రా. వి. ౩. ౪౬.

గాలిమేఁతరి. వి. (గాలి+మేఁత+అరి)-వాయువు ఆహారముగాఁ గలది-పవనాశనము, పాము.

సీ. కప్పుఁగుత్తుకవాఁడు గాలిమేఁతరియందజోటి
వాఁ డరమెయిజోటివాఁడు. అచ్చ. రా. బాల. ౧౩.

ఇట్లే:- గాలిమేపరి.

సీ. ఘనవృషభేంద్రుండు గాలిమేపరిపిండు వాజి
గా భూషణరాజి గాఁగ. చెన్న. ౨. ౧౮౭.

గాలివాన. వి. (గాలి + వాన) గాలితోడివాన, ఝంఝా.

వ. ...అప్పు డప్పువ్వుఁదోఁట గాటంపుగాలివాన
చేత నేకీడునుం బొరయకునికి జనులు వెఱఁ
గందుచుండిరి... కళా. ౪. ౯౩.

గాలివేఁత. వి. (గాలి+వేఁత) ౧. గాలికొట్టుట.

౨. జ్వరభేదము (శ. ర.)

గాలోడితము. సం. వి. అ. న. పరీక్షణము, వాగ్విమర్శనము.

గాలోడితుఁడు. సం. విణ. (అ. ఆ. అ) ౧. మత్తుగొన్నవాఁడు, కైపెక్కినవాఁడు. ౨. తెవులుగలవాఁడు. ౩. మూర్ఖుఁడు, తెలివి లేనివాఁడు.

గాలోడ్యము. సం. వి. అ. న. పద్మబీజము.

గాళకుఁడు. విణ. (క. గాళక) ౧. దిట్టఁడు, ధీరుఁడు.

ఉ. గాళకు లాపురీభటశిఖామణు లెక్కటియు
క్కుతునక్కలా, ఖిలతరాళనుల్ చిదిమిపెట్టి
నబంటులు... విజ. వి. ౧. ౧౦.

౨. ప్రౌఢుఁడు.

ఆ. అనుచు నెల్లవేల్పులను గొల్చి మును కబ్బ,
ములను గన్నగాళకులను దలఁచి. నీలా. ౧. ౧౧.

ఆ. గోల గాని మిగుల గాళకురాలు గా, దింతి...
నీలా. ౩. ౧౦౦.

గాళుచేయు=కాడుచేయు. స. క్రి. (క. గాళు=నాశము, పాడు.) నాశముచేయు, ధ్వంసము చేయు, పాడుచేయు.

సీ. ఆటలిప్పలు వ్రచ్చి పాటబందులు గూల్చి కట్టువ లన్నియు గాళుచేసి. అచ్చ. రా.సుం. ౯౫.

గావల్గణి. సం. వి. ఇ.పుం-గవల్గణునికొడుకు-సంజయుఁడు. (వాచ)

గావు. వి. (త. కావు.) బలి.

గీ. గొప్పచింబోతుకదుపులఁ గూర్చి నీకు,గావు వెట్టింతుఁ జుమ్మ యోగంగనమ్మ. నీలా. ౧. ౧౧౩.

గావుకేక=(బలి యిచ్చునపుడు వేయుకేక) పెద్దకేక. (వా)

జ: గావుకొను, గావుపట్టు.

గావుకొను. స. క్రి. (గావు + కొను) బలి పుచ్చుకొను.

చ. గొఱియల మేఁకపోతులను గొమ్ముపొటేళ్లను గావుకొందువు... కాళికేశ్వరీ. వీథి. ౮౧.

గావుకోడి. వి. మూలికావిశేషము. (శ. ర, బ్రౌ)

గావుప(వ)ట్టు. స. క్రి. (గావు+పట్టు) ౧. చంపు.

సీ. కడుఁదుకీఁగయుఁ బోలె వడిఁ దోలి కఱచి యీకస్తూరిదుప్పల గావుపట్టు...గీ.అని... వేఁటకాండ్రు, మెచ్చి పొగడుచు మెకముల మీఁద గొలుసు, లులిపి జాగిలముల నుసికొలిపి రపుడు. సారంగ. ౧. ౯౨.

సీ. హోమకుండములు నిర్ధూమధామంబులు గావించి పశువుల గావువట్టి. వరాహ. ౫. ౧౧౫.

౨. నాశముచేయు.

ద్వి. పొదలెడుపురుషార్థముల గావుపట్టి, మదము మాత్సర్యంబు మట్టి మల్లాడి. విష్ణు. పూ. ౩ ఆ. (శ. ర.)

వి. గట్టిపట్టు, కార్యము ముగియువఱకు ఒక్కపట్టుగా పట్టినపట్టు. (చి. ని,శ. ర)

గాసటబీసట. వి. సలక్షణముగానిచదువు. (శ. ర.)

ఉ. భాసురభారతార్థములభంగులనిక్క మెఱుంగ నేరమిం,గాసటబీసటే చదివి గాథలు త్రవ్వ తెనుంగువారికిన్, వ్యాసముని ప్రణీతపరమార్థము తెల్లగఁ జేసినట్టియ, జ్ఞాపనకల్పులం దలఁతు నాద్యుల నన్నయతిక్కనార్యులన్. నృసిం. పీఠి. ౯.

గాసము. వి. (సం. గ్రాసః.) ఆహారము, తిండి; బత్తెము.

సీ. నల్లదేవరకోలఁ బల్లె లేసినమేటి విసము గాసము గాఁగ మెసఁగుజియ్య. శివధ. ౩. ౭౫.

క. మీసము పస మగమూతికి, వాసము పస యిండ్లకెల్ల వనితల కెల్లన్, వేసము పస బంట్రౌతుకు, గాసము పస...కవిచౌ. ౪. ౯౦. రా. వి. ౫. ౫.

గాసి. వి. (క. తు. గాసి) వ్యథ, వెత.

ఉ... అ,య్యొ సరసీరుహాక్షి మదయోగభరంబున నిట్లు ఖిన్నయై, గాసి వహించి యున్నది... శుక. ౧. ౧౨౪.

సీ... వంత గాసి వెతారము కాఱియ వెత,బారి నొగులు నొప్పి బాద నెగులు నొవ్వి వందురు దురపిల్లు కొందలంబు,సలుపు నోవి యనంగఁ జను వ్యథ ... ఆం. భా. ౧. ౧౪౦. రా. వి. ౨. ౬౦.

విణ. ౧. నష్టము, నశించినది, చెడినది.

గీ... బేహార మాడు,టయును గోరక్ష గావించుటయును మొదలు,గాఁగ బ్రతికెడుతెరువులు గాసి గావె. భార. శాం. ౨. ౨౫౫.

గీ. కర్ణశకునిదుశ్శాసనుల్ ఘనులు గాఁగఁ, దలఁచి వారలఁ గొని మమ్ము గెలుచువాఁడ,వై మనంబున శంకింప కట్లు కీడు,చేసి తాపూఁపు దప్పిన గాసి యైతి. భార. కల్య. ౨. ౫౯.

౨. వ్యర్థము, పనికిమాలినది.

చ...నీదగుసహాయతఁ గౌరవసేన రూపుమా,పు
ట యవలీల నాకు ననుఁ బొల్లుగఁ జేయుట నీ
కుఁ బాడియే,కటకట నాపరాక్రమము గా
సిగఁ జక్రము చేత నంటితే. భార. భీష్మ. ౨.
౧౬౧.

౩. నలఁగినది.

సీ. కమ్మక్రొవ్విరిసరుల్ గాసిల్లై యసియాడ బలు
కీలుఁ గొప్పులఁ బట్టి యీడ్చి. ఉ. రా. ౪. ౯౩.

జ: గాసించు, గాసిఁబడు, గాసిఁబఱచు, గాసిఁబెట్టు, గాసిలు, గాసిసేయు.

గాసించు. స. క్రి. (√గాసి) గాసిలఁజేయు.

(బాధించు, క్లేశపఱుచు)

క. చేసినమే లెఱుఁగుదు రొరు,గాసింపరు కుచ్చి
తంపుఁగఱద లెఱుఁగ ర,త్యాసక్తసౌహృదు
లు స,త్యాసీనులు సురలు వార లపకారకులే.
ఉ. హరి. ౫. ౩౦౧.

ద్వి. గాసించి వీరి నిక్కడ నాకు నేన,చేసేతఁ
బట్టి శిక్షించితి నేని,యీజాడ తన కేల యె
ఱిఁగింప వనుచు,రాజా విన్నను నపరాధఁబు
వచ్చు...ద్వి. పరమ. ౪. ౩౩౪ పా. ౮ పం.

గాసిఁబడు. అ. క్రి. (√గాసి) ౧. బాధపడు, దుఃఖపడు.

సీ. హోమాజ్యగంధోర్మి కుద్వేగ మొందుచుఁ గ్ర
తుధూమముల చేత గాసిఁబడుచు. నైష. ౭.
౧౨౩.

క. హా సుకుమార కుమారక,హా సుగుణనిధాన నీ
కు నర్హం బఁటరా,గాసిఁబడఁజేసి మమ్మున్,
బాసి చనఁగ నేమి తప్పు పాటిలెఁ జెపుమా.
ఉ. రా. ౭. ౧౮౨.

క. స్త్రీ సంతోషించు తెఱం,గాసపడని మనసు
గలుగునట్టియధముఁ డి,చ్చో సడిఁ గనుఁ జని
యచ్చో, గాసింబడు జమునిభటులు గాఱి
యపట్టన్. భార. ఆశ్వ. ౪. ౨౨౯.

౨. చెడు.

క. ఆసమయమున రహస్యము, గాసింబడకుండ
బుద్ధిగౌరవమున నా,రాసుతుని బాలచంద్రి
క,చేసన్నలఁదొలఁగఁ బంచెఁ జెలితోఁ గూ
డన్. దశకు. ౩. ౧౧౭.

గాసిఁబఱు(అ)చు. స. క్రి. (√గాసిఁబడు) గాసిఁబడఁజేయు.

(పీడించు)

సీ. కవజక్కవలటెక్కు గాంచనీచనుదోయి కలి
కి యేకతినుండు గాసిఁబఱిచె. ఉ. రా. ౪.
౨౨౭.

(బాధపెట్టు)

సీ. బహురూపులను మీఱి పర్ణశాలలు దూఱి క
డఁగి మునిస్త్రీల గాసిఁబఱచు. ఉ. హరిశ్చ.
౪. ౮౪.

(నాశముచేయు, చెఱుచు.)

వ...గడుసరిదానవులు పసిమి గలపసిఁడి కాస
చేసి పడఁద్రోసి గాసింబఱచినప్రాసాదంబు
లును...ఉ. హరి. ౧. ౫౩. (వీరేశ. పా.)

గాసిఁబెట్టు. స. క్రి. (√గాసి) ౧. దుఃఖపెట్టు, శ్రమపెట్టు, బాధపెట్టు.

క. ఆసభ నమ్మెయి నీదు,శ్శాసనుఁ డప్పాండుపు
త్రసతిఁ గ్రూరాత్ముం,డై సంక లేక పెద్దయు,
గాసింబెట్టంగ ...భార. స్త్రీ. ౨. ౫౬.

క. ఆపాసల వచ్చితి నను, గాసింబెట్టి యది యడ
విఁ గలసెను మృగయా,వ్యాసక్తుఁడు వగచు వ్ద
న,యేసినమృగ మనఘ తప్పి యేఁగుటకుఁ గ
డున్. భార. శాం. ౩. ౧౫౩.

సీ. వేల్పుఁగన్నియల నేవేళ దేశీయంపుబిట్టుఁజేఁ
తల గాసిఁబెట్టువారు. నరస. ౫. ౯౦.

౨. ధ్వంసముచేయు, చెడఁగొట్టు, చెఱుచు.

గీ...ఏకాంత మంతయు గాసిఁబెట్టఁ, గడఁగి...
దశకు. ౬. ౮౨.

గాసిలు(ల్లు). అ. క్రి. (√గాసి) ౧. శ్రమపడు, ఆయాసపడు; కష్టపడు, బాధపడు.

ఉ. గాసిలనీక రాసుతులఁ గాశికిఁ దాఁకలి నీరువట్టు వా,యాసము లేనిమంత్రము... కృపచేసి కృతార్థులఁ జేసె నెంతయున్. రామా. ౪. ౨౫.

ఉ. ఈసునఁ బుట్టి డెందమున హెచ్చినశోకదవానలంబుచే,గాసిలి యేడ్చెఁ బ్రాణవిభుకట్టెదుటన్ లలితాంగి...పారి. ౧. ౧౩౩. (ఇట'తప్తమగు'అని భావము.)

క. వాసవనందనుఁ డెంతయు, గాసిలి యున్నాఁడు మనలఁ గని యించుకయుం, దా సైరణ సేయఁడు...భార. విరా. ౪. ౨౩౦.

౨. క్షీణమగు, తగ్గు.

చ...నామనంబునఁ గడింది భయంబు జనించె దక్షిణాం,గనికరముల్ చలించె ధృతి గాసిలె మే నవశత్వ మొందె...ఉ. రా. ౬. ౨౩౬.

౩. కోపమొందు.

ఉ...అంతకు మున్గడి ద్రెవ్వి మీయెడన్, గాసిలియుండుయాదవనికాయము సైఁపదు రాజసూయమున్. ఉ. హరి. ౪. ౧౨౯.

ఉ. ఆసమయంబునన్ మనసిజారి లలాటతటీనటీభవ,ద్భ్రూసముదగ్రుఁడై తననుతుం గడకన్నులు జేవురింపఁగా, గాసిలి చూచి వీఁడు సురకాంతల నాసభలోన నెట్టులం, జేసెఁ దనూవిలాసములచే నని భీషణభాషణార్భటిన్. వరాహ. ౬. ౫౯. వి. పు. ౭. ౨౪౩.

గాసి(చే)సేయు. స. క్రి. (గాసి+చేయు) ౧. బాధపెట్టు.

ఉ. భంగముతోడ నున్నవనుఁ బంపు విరాటుని మీఁద భూమికిం, జెంగట నుండు నావయినజీతపుటూళ్లు సంతతంబు వా,నిం గడు గాసి సేయునతనిం జెలుపన్ దటి యయ్యె...భార. విరా. ౩. ౧౧౯.

శ్లో. రాష్ట్రం మమాసకృద్రాజన్ రాజ్ఞా మాత్స్యేన బాధితమ్. సం. భార. విరా. ౩౨. ౩౭.

గీ. పదియు నొక్కండ్ర రుద్రులఁ బాఱవిడిచె, గాసిచేయక కాకోలకంఠుపట్టి, తండ్రిపేరివా రగుట చిత్తమునఁ దలఁచి. కాశీ. ౭. ౨౫.

౨. ధ్వంసముచేయు, పాడుచేయు.

చ...సమస్తభూజముల్, బలువిడి గాసిచేసి బహుభంగుల నిట్టులు ద్రుళ్లు చున్నెడన్. భా. రా. సుం. ౫౪౦.

చ. వననిధి దాఁటి లంకయును వానివనంబును గాసిచేసి నం,దనుఁ దెగఁ జూచి వచ్చినవిధం బదియుబ్బులచేతఁ దీరునే, జనకజఁ గాంతుమే యసమసాహసుఁ డీతఁడు లేక తక్కినన్. నిర్వ. ౭. ౧౩౨.

గాహనము. సం. వి. అ. న. ౧. స్నానము, మునుఁగుట. ౨. చొచ్చుట.

గాహమానుఁడు. సం. విణ. (అ.ఆ.అ.) ౧. ప్రవేశించుచున్నవాఁడు.

శ్లో. బ్రహ్మావర్తం జనపద మథ చ్ఛాయయా గాహమానః. మేఘ. ౧. ౪౯.

౨. స్నానము చేయుచున్నవాఁడు.

గాహము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. మునుఁగునది, క్రుంకునది. ౨. చొచ్చునది. వి. అ. పుం. ౧. అవగాహనము, మునుక. ౨. ప్రవేశము, చొచ్చుట.

గాహితృ. సం. విణ. (ఋ. త్రి. ఋ.) ౧. మునుఁగువాఁడు, స్నానము చేయువాఁడు. ౨. చొచ్చువాఁడు.

గాహితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ప్రవేశింపఁబడినది. (నద్యాది) ౨. నిమగ్నము, మునిఁగినది.

గి

గి=గీ. అవ. నిందయందు ఆమ్రేడితశబ్దముయొక్క ఆద్యక్షరమునకు వచ్చెడియాదేశము.

చ. హరి గిరి వహ్ని గిహ్ని మతి యంతకు గింతకు
దైత్యు గిత్యు వార్వరు గిరు గాడ్పు గిడ్పు
ధనవల్లభు గిల్లభు ... భా. రా. యు. ౯౦౪.

క...నీవు గినిసిన, వరముల గిరములను బ్రదుకు
వారే కుమతుల్. ఉ. హరి. ౪. ౧౦౭.

గింగురు. వి. ౧. వింటినారినుండి బాణము వెడలుట మున్నగువానియందగుధ్వనికి అనుకరణము.

ద్వి. కోదము నాగముఁ బోనికోల మిణ్గుఱులు, పెద
రంగ దొనఁ దీసి శింజినిఁ దొడిగి, తెగ గింగు
రనఁ బాపి దృష్టి సంధించి, తెగ నేయుటయు
...ద్వి. హరిశ్చం. పూ. ౭౧౫.

౨. పెద్దధ్వని వినునప్పుడు చెవులలోఁ గలుగుధ్వనికి అనుకరణము.

ఉదా: ఆరొద వినఁగానే నాచెవులు గింగురుమన్నవి.

గింజ. వి. బీజము, విత్తు.

ఉ...గుమ్మడిగింజ తెఱంగు...ఆము. ౫. ౯౦.

సీ. వీడెంపుబలు కెంపు విరిసి వెన్నెలగాయ వరి
గింజ నొకటఁ బల్వరుసఁ దోమ. ఆము. ౧.౬౦.
ఆం. భా. ౨. ౩౯.

గింజు. స. క్రి. విదిలించు, చిమ్ము.

ద్వి. జయకాముఁ డలుఁగులు జళిపించి చిమ్ము, క్రి
యఁ గరచరణముల్ గింజి యాడుచును. అ.
మ. క. ౧. ౨వ పా. ౨౦ పం.

జ: గింజుకొను.

గింజుకొను. స. క్రి. (√గింజు)-కాళ్లు-విదిలించు, చిమ్ము.

శా...మీఁజేతులం గన్నులిం, పారం దోముచుఁ
జేవఁ బూని పిఱుఁ దొయ్య న్నీఁది కల్లార్చు
చుఁ, శ్రీరమ్యాంఘ్రియుగంబు గింజుకొను
చుం జెల్వంబు రెట్టింపఁగన్. హరి. పూ. ౫.
౧౭౦.

వ...అకాంచనహంసంబు ...ఎగయ నుంకించు
చుఁ జంచుపుటంబునఁ బాణిపల్లవంబులు గఱ
చుచుఁ జరణంబులు గింజుకొనుచు...నై. ౩.౧.
౧౦౧.

అ. క్రి. కాళ్లు చేతులు విదిలించుకొను, గిజగిజలాడు; శ్రమపడు.

వ. చండికాసముద్దండపాశంబునం దగులువడి గిం
జుకొనుచు నాశరులు పన్నినవలలం బడి త
న్నుకొనుచున్నఁ బోతులకెతి నుండిరి...వరా
హ. ౧౧. ౧౦౫.

(వ్యవ) వాఁడు ఎంత గింజుకొన్నను చదు వంట లేదు.

గింటెన. వి. డింటెన ౧.

సీ...గింటెన యనఁగను డింటెన యన, గిరికర్ణి చె
లువొందు...ఆం. భా. ౨. ౫౬.

గింటెము=గంటెము. (క. త. గింట.) జమిలిపోఁగునేఁతబట్ట, రెంటెము.

గీ. మడతపసిమిడిగింటెముల్ మంజిడిజిగి, దోమ
తెరమంచములు హంసతూలి జవాజె, యగలు సి
రులు చిన్నెలు గాఁగ నలఁకు గడపెఁ, జలి
నెలలు తద్వ్యభూపచరణుఁ డరుమ. కళా.
౭. ౧౮౧.

విశే. దట్టమైనది, సాంద్రము; అధికము.

సీ. పసిఁడిగింటెంపుముప్పటికప్పు లోహాహా
కమ్మఁగస్తురితిలకమ్ము బళిర. వాల్మీకి.౩.౧౫౧.

సీ. రింగులువాలు గైరికపుగింటెంపుఁబచ్చడము గ
టిప్రదేశమునఁ గట్టి. వరాహ. ౬. ౪౦.

ఉ. గంటని ప్రేమ మేను పులకించెఁ గిరీటికిఁ బూ
లాసంగి వ్రాల్గంటి గిఱుక్కునం దిరుగఁ గమ్మ
నికస్తురితావి గ్రమ్ముకో, గింటెపుగబ్బిగుబ్బల
జిగిన్ వెలిఁజిమ్ము నాయారిజిల్గుఁబయ్యంట చె
ఱంగొకింత దనయంగముపై నటు సోఁకినంత
టన్. విజ. వి. ౨. ౧౩౪.

గిండి. వి. (సం. కుండీ. క. త. గిండి) భృంగారము, సన్నని మెడ గలపాత్ర. (చెంబు, జారీ, మొ.)

గీ...భృంగారు గిండి నాఁ జను ... ఆం. భా. ౨. ౧౯౩.

సీ. గొడుగు పావలు కేలఁ గొని వాగ్నజితి యుండ జలములగిండి లక్షణ వహింప. ప్రభా. ౨. ౧౫.

సీ. తళుకుబంగరుగిండ్లు దులకించువిరి చెండ్లు నడఁగించుపాలిండ్ల నమరుదాని. ఉ. రా. ౨. ౨౬౬.

(వ్యాసునివర్ణన.) గీ. కేల మున్నీటికొన్నీటిగిండివాని. చంద్ర. ౩. ౨౧.

సీ. నీరధీశ్వరుఁడు పన్నీటిగిండి ధరింప మృగవాహనుఁడు తాళవృంత మూన. దశా. ౨. ౧౨౭.

గిందుకము. సం. వి. అ. పుం. క్రీడాకందుకము, ఆటబంతి. (వాచ, విల్యమ్సు.)

గిచ్చు. స. క్రి. ౧. గీచు. (శ. ర, బ్రౌ) ౨. (గోళ్ళతో) గిల్లు. (వా)

గిజగిజ. వి. (క. గిజి) ౧. క్షోభము, కలవరము. (చూ. గిజగిజపడు.) ౨. కాళ్లుచేతులు విదిలించుటయం దగుఅనుకరణము.

ఉదా: వాఁడు మూర్ఛ వచ్చి గిజగిజ తన్నుకొనుచున్నాఁడు.

గిజగిజయగు=కలఁత నొందు.

క. గజపదనాదులు గాంచిరి,నిజరక్షితసీమఁ గాలనియమితభృత్యా, ప్రజకృతబహువిధబాధల, గిజగిజయగుశూద్రభక్తుఁ గీలితదేహున్. శ్రీరం. ౩. ౫౭౨.

ద్వి. ఒందంగఁ బాదాగ్ర మూఁది నటింపఁ, గ్రిందటికూర్మంబు గిజగిజగాఁగ. బస. పు. ౩. ౬౧౦ పం.

జ: గిజగిజకుడుచు, గిజగిజపడు, గిజగిజలాడు.

గిజగిజకుడుచు=గిజగిజలాడు. (గిజగిజ+కుడుచు)

సీ. కదలించి యెత్తఁగాఁ గడు నశక్తుండయి గిజగిజకుడిచె నక్కైకయుండు. శుక. ౩. ౮౩.

గిజగిజపడు=గిజగిజలాడు. (గిజగిజ+పడు)

క...చిలుకలు,గిజిగానఁ బుఱుపుటయు వాఁడు గిజగిజపడుమన్. అచ్చ. రా. యు. ౨౧౮. (గిజగిజకొను-శ. ర. పా)

గిజగిజలాడు. అ. క్రి. (గిజగిజలు+ఆడు) క్షోభపడు, కలవర మొందు.

వ ... ధవళకిరణుకిరణంబులు చులుకుమలుకు నమర్త్యంబు లంటిన గజగమన గిజగిజలాడి తాళఁజాలక మూర్ఛ గ్రమ్మి సొమ్మసిలిన...మృ. వి. ౨. ౭౪.

గిజగిజలాడుకొను=గిజగిజలాడు.

ద్వి. కినుకతోఁ బలికిన గిజగిజలాడు,కొనుచు నింటికి వచ్చి కొంకుచు నుంటి. ద్వి. తి. సా. ౨. ౨౮ పా. ౨౬ పం.

గిజరు=గిజురు. వి. ౧. బీజము, గింజ.

గీ...బీజాఖ్య వరఁగు విత్తు,విత్తనము గింజ గిజరన...ఆం. భా. ౨. ౩౯.

ఉదా: గిజరువంకాయ.

౨. మామిడిపండు లోనగువానియం దుండుపేశము. (శ. ర, బ్రౌ.) ౩. కోడిగ్రుడ్డులోనిపచ్చని పదార్థము. (బ్రౌ.)

గిజిగాఁడు=గిజ్జిగాఁడు. వి. (క. గిజుగార.) పక్షివిశేషము.

సీ. గిజిగాఁడు పూరేడు కేర్జంబు పొన్నంగి...

గీ...ఇట్లని పక్షిభేదాఖ్య లలరు...ఆం. భా. ౨. ౯౭.

గీ...ఒకకులాయము ఘటించుఁ,గాని గిజిగాఁడు మాడువు గట్టఁ గలదె. వి. నం. ౧. ౧౩.

ఉ...శృం,గారవనద్రుమాళి గిజిగాఁడులు గూఁడులఁ జేర్చు...మనుచ. ౧. ౩౬.

గిజిబిజి. వి. నమలుటయం దగుఅనుకరణము.

చ. అజునివరంబుకల్మి నిటలాక్షమహోక్షముఁ దాఁకి గెల్చి దిగ్గజముల మోపు మూఁపురముగాఁ గొన నోపు సురాసురాస్త్రముల్,

గిజిబిజిఁ బిప్పిగా నములు గిత్త దడీయము దాదృశంపుట, క్కజములు తెరిగిఱ్ఱుల ప్రకారము లాతఁ డజేయుఁ డెప్మెయిన్. కకు. ౫. ౭౨.

గిజేరు=గిజేరు. (శ. ర, బ్రౌ)

గిజ్జిగాఁడు=గిజిగాఁడు. వి. పచ్చపిట్ట, బంగారుపిచ్చుక. (శ. ర, బ్రౌ)

గిజ్జె. వి. భక్ష్యవిశేషము.

వ ... పచ్చడులుం గిచ్చడులుం ఖజ్జులుం గిజ్జులున్ వడియంబులుం గడియంబులును...కాశీ. ౭. ౧౮౫. (చి. ని. పా.)

గిట. వి. కృశించుటయం దగుఅనుకరణము. (ఆమ్రేడితరూపము-గిటగిటగిట)

క. పెటపెటపెటఁ గాపె వ్రవి,పటపటపట మనుచు గిరులు పగిలెన్ రగిలెన్, చిటచిటచిట మనుచున్ వని, గిటగిటగిట మనుచు జనము కృశియించె సెగన్. రా. వి. ౫. ౬౮.

గిటక. విణ. పొట్టివాఁడు.

సీ. పొట్టి మొట్టి గిటక పొడిటి పొదడు...ఠింగణా యనఁగను వామనాఖ్య దనరు... ఆం. భా. ౨. ౧౨౩.

గిటగిట^{1}=కిటకిట. వి. ౧. పండ్లుగీఁటుటయం దగు ననుకరణము.

ద్వి. గిటగిటఁ బండ్లను గీఁటి కౌశికుఁడు,చిటచిట మిడుఁగుర్లు చెదర వీక్షించి. ద్వి. హరిశ్చ. పూ. ౧౧౮౩ పం.

౨. (నడుము) వడఁకుటయం దగుననుకరణము. (చూ. గిటగిటమను)

జ: గిటగిటమను.

గిటగిట^{2}. విణ. కృశము, సూక్ష్మము. (వృత్తియందు నిగాగమము)

క...కీల్జడ నటె,యింపన్ గిటగిటనికా నొకింత చలింపన్. విజ. వి. ౩. ౭౬.

గీ. మఱియు నయ్యిందుబింబాస్యమందగతియుఁ, గటిభరముపొంకమును గిటగిటనినడుము, మెఱుఁగుఁజెక్కులు వళులు గంభీరనాభి, సొంపుఁ జూపఱ కొకవింతయింపు నొసఁగె. పరమ. ౩. ౧౨౫.

జ: గిటగిటన.

గిటగిటన. విణ. (√గిటగిట^{2})౧.అల్పము,హీనము.

వ...మహేంద్రనిషధద్రోణంబులు దరిద్రాణంబులు హేమకూటంబు గిటగిటన తక్కుఁజెఱుకొండలం బేర్కొనం గారణం బేమి...కాశీ. ౧. ౧౦౦.

౨. మృదులము, సుకుమారము.

ద్వి. కటకట భార మెక్కుడనుండి వచ్చె,గిటగిట నైనయీకీరవాణికిని ... ద్వి. హరిశ్చ. ఉ. ౬౧౮ పం.

౩. కృశము.

వ...ఈబోటి... పుటపాకనికాశం బగుకాఁకం జీకాకుపడి నాఁడునాఁటికి నగుచున్నట్లు గిటగిట నగుచున్నది...ఆము. ౫. ౫౫.

౪. కొంచెము, చాలనిది.

వ...చదువ దొరఁకొనిన నరునకుఁ గాలంబు నాలంబు విఘ్నంబు లఖిలోద్యమఘ్నంబు లందులకు సామగ్రి గిటగిటన కొంతెఱుక నగుమదంబు పుటపుటన...ఆము. ౧. ౭౮. (వ్రాఁత ప్రతి పా.)

గిటగిటమను=కిటకిటమను. అ. క్రి. (గిటగిట^{1} + అను) వణఁకు.

క. చనుఁగవవ్రేఁగున గిటగిట, మను నెన్నడు మేమి యగునో యనియొడిశంకన్,గనకపుఁగట్టిడినాఁడో,వనజాసనుఁ డనఁగ వనితవళు లింపెసఁగున్. ప్రభా. ౨. ౮౩.

గిట్ట. వి. ౧. ఖురము, డెక్క.

గీ...గొరిజ డెక్క,గిట్ట యన ఖురనామంబు గెరుచుండు...ఆం. భా. ౨. ౧౬౭.

౨. బాణము.

వ...మైందుని౯ జాంబవంచగిట్టుల గజా నెనిమిదిట లల౯ గుముదు నైదమ్ముల ... అచ్చ. రా. యు. ౩౬౪.

సీ. చేరి యెక్కినచోట౯ బూరి మెక్కినచోట భయదోక్తి దయశక్తి౯ బర౯గ౯ జూపె, గిట్ట౯ బూనినచక్కి౯ బుట్ట లానినచక్కి గురుశక్తి యురుభక్తి గుదురుపఱచె...రా. వి. ౫.౧౨.

గిట్టించు¹. స. క్రి. (√గిట్టు¹) ౧. చంపు.

దండకము...బల్గట్టివారక్కసుల౯ వెక్కసం బైన పేరుక్కుతో నుక్కు౯గంబంబునం బుట్టి గిట్టింపవా...అచ్చ. రా. యు. ౧౬౧.

౨. భేదించు.

ద్వి. తనయుండు పిన్నని తలపోయ వలదు, కినిసిన౯ గొండలు గిట్టింప నోపు. అ.మ.క. ౧. ౩౫ పా. ౨౨ పం.

గిట్టించు². అ. క్రి. (√గిట్టు²) గిట్టుబడియగు. (శ. ర–చూ. గిట్టింపు².)

గిట్టింపు¹. వి. (√గిట్టించు1) చావు. (శ. ర.)

గిట్టింపు². వి. (√గిట్టించు².) గిట్టుబడి. (శ.ర,వా)

గిట్టు¹. అ. క్రి. చచ్చు.

ఆ. వీరు కలియుగమున వేయేండ్లలోపల౯, బుట్టి గిట్ట౯ గలరు భూవరేంద్ర. భాగ. ౯. ౬౯౨.

మ. కెడసెం దుప్పులు డింకవేసె నెలు౯గుల్ గిట్టె న్పులుల్ సింగముల్, కడగొట్టె౯...సారం ౫. ౧. ౧౦౭.

౨. చెడు, నశించు.

సీ. గుట్టు పోనిచ్చిన గిట్టు౯ బెద్దతికంబు, దుర్వ్యయపరు౯ డైన౯ దొల౯గు మిసిమి. రామలిం. ౪౯.

జ: గిట్టించు¹, గిట్టింపు¹.

గిట్టు². అ. క్రి. ౧. చాలు.

నా. ఊ. [illegible] గిట్టినచో ఈవని చేయుము. గిట్టని [illegible] నుకొనుము.

౨. అనుకూలమగు; ఇష్టమగు; సరిపడు.

ఉదా: ఆనీళ్లు నాకు గిట్ట లేదు. ఇంగువ నాకు గిట్టదు. మావా రిక్కడకు వచ్చుట మీకు గిట్టదు. మాకును వారికిని గిట్టదు. వారు నాకు గిట్టనివారు.

జ: గిట్టించు², గిట్టింపు², గిట్టుబడి.

గిట్టుబడి. వి. (గిట్టు² + బడి) అమ్మకమునందలిలాభము. (శ. ర.)

గిడస. విశ. పొట్టి, గిటక, వామనము. (బ్రా, శ.ర.)

గిడిగిళ్లు. వి. బ. నమస్కారము.

వ...చిత్రకూటమందలిరాఘవునకు గిడిగిళ్లు నంది గ్రామమందలిరాజునకు జేజే... ప్రబంధ. ౯౯౦. హంస. ౮. ౨౧౩.

గిడిబిడి. వి. (క. గిడిబిడి.) వాద్యవిశేషము.

వ...తప్పెట గిడిబిడి తుడుము... మొదలైనహృద్యానవద్య వాద్యవిశేషంబులు. హంస.౩. ౨౯.

గీ. వేల్పుగిడిబిళ్లు మొరయ౯ గ్రొవ్విరులు గురియ. సుద. ౨. ౭౬.

గిడియ. వి. పటహవిశేషము.

సీ...తమ్మటం బన౯గను దమటం బనంగను దమటాభిధానంబు దనరుచుండు౯. గీ. దుడు మనంగను దముకు నా గిడియ యన౯గ, నరగజమనంగ౯ దద్భేదనామము లగు. ఆం. భా. ౧. ౧౨౭.

గిడుగు. వి. కాము లేనిగొడుగు, కాము అక్కఱలేని గొడుగు. (శ. ర.)

గిడ్డ. విశ. (క. గిడ్డ.) పొట్టి, వామనుడు.

గీ...కుఱుచ తింగణ గిడ్డ గిటక గుజ్జు, పొట్టి యన, వామనాఖ్యలౌ...సాం. ని. మాన. ౫.

౨. వామనమూర్తి, విష్ణ్వవతారభేదము.

http://telugthesis.com

రగడ. మీను తాఁ జేల్పంది మాని[illegible]డియము దాయు నేలవేల్పును...అచ్చ. రా. [illegible]

గిడ్డంగి. వి. (క. త. గిడ్డంగి.) ౧. సరకు లుంచి యమ్మెడియిల్లు. ౨. చెఱసాల. (శ. ర.)

గిడ్డజొన్న. వి. చిఱుజొన్న, చిన్నగింజలజొన్న కి. (బ్రౌ).

గిడ్డతనము. వి. పొట్టితనము, వామనత్వము. (బ్రౌ)

గిడ్డి. వి. (సం. గృష్టి. క. త. గిడ్డి.) పొట్టియావు; ఆవు.

సీ...కేరు వామనగవి గిడ్డి యనఁగ ... ఆం. భా. ౨. ౨౬౩.

ఉ. ఏనికమోముబూమియు వహించి చరించుచునుండు కామధుగ్ధేనువు ధుంతి కాశి నిది తెల్లము వేల్పులగిడ్డి కానినాఁ, డీనుని మోక్షతర్ణకము...కాశీ. ౬. ౬౧.

విణ. గిడ్డ, పొట్టిది.

సీ...ఆవు పొట్టియు గిడ్డి యనఁ జెలంగు ... ఆం. భా. ౩. ౪౬.

గిడ్డు. వి. (క. గిడుగ) శ్యేనవిశేషము.

క...సాళ్వంబులు గిడ్డులు మొదలుగఁ గలవిడిచేఁ, టలపులుఁగులు పదనుతో మిటారింపంగన్. యయా. ౧. ౪౦.

గీ. మృగయు లంతటఁ దెచ్చిరి లగుడు గిడ్డు, జాలె జలకట్టె కణుజు వేసడము బైరి...అనుడేగకులము...పి. శకుం. ౧. ౧౧౦.

గిత్త. వి. ఎద్దుపట్టనికోడె, ఆర్షభ్యము; వృషభము.

సీ. గిత్త నా గిబ్బ నాఁ గెరలు నార్షభ్యము ... ఆం. భా. ౨. ౨౬౨.

సీ. గిత్తతత్తడివాఁడు బుత్తిముత్తు లిడంగఁ జాలువాఁ డౌదల జాలువాఁడు. అచ్చ. రా. బాల. ౧౩.

గిద్ద. వి. సోలలో నాలుగవభాగము. (శ. ర, వా.)

గిద్దు. వి. శ్యేనవిశేషము.

...జలకట్టె గిద్దు చెంబడ మన శ్యేనభేదములు... ఆం. భా. ౨. ౯౦.

ద్వి. ఎద్దు లిఱ్ఱులు పిడియేనుఁగు పెద్ద, గిద్దులు డేగలు గెరజంబులును...ప్రభులిం. ౪. ౧౩౧ పా. ౧౭ వం. ప్రబంధ. ౧౯౧. కాశీ. ౩. ౪౬.

గినియు. వి. కటభి కి. (బ్రౌ, శ. ర)

గినుమాడు. స. క్రి. (గినుము+ఆడు) వంచించు.

మ. తను నాప్యాయితుఁ జేసి రేపు గృహకృత్యంబు ల్గావనర్పం దొడంగి, నతల్లిం గినుమాడి తప్పుడుగులం గ్రీడారతిం బోయి ... హరి. పూ. ౫. ౧౯౬. (శ. ర- ప్రయోగాంతరము లేదు. గిలుబాడు?)

గినుము. వి. వంచన. (శ. ర- చూ. గినుమాడు)

జ: గినుమాడు.

గిన్నె(న్నియ). వి. (త. గిణ్ణి. క. గిణ్ణిల్.) లోహాదిపాత్రము.

గీ. పాని యీశానిరై మహోత్సవమునందుఁ, గెలనవచంద్రకాంతపుగిన్నె పూని ... భీమ. ౧. ౧౦౪.

ఆ...పైఁడిగిన్నె...దశా. ౪. ౧౩౭.

సీ. సెరపుగా నూఱి గిన్నియల నించినయట్టియరిది కుంకుమ నించినట్లయుండె. కువల. ౫. ౩౭.

క...అగ్గిన్నియ జీ, య్యాలకడకుం గొని చనఁగా... వైజ. ౪. ౭౩. ఉ. హరి. ౩. ౭౬.

౨. చషకము, పానపాత్రము.

గీ. గిన్నె యన డబ్బ రనఁ గోర యన్నఁ జషక, ము...ఆం. భా. ౨. ౨౪౪.

గిబ్బ=గిత్త. వి. ౧. ఎద్దు, వృషభము.

ఉ...మదించి అంకెలిడుపోటరిగిబ్బల కోని నెక్కియీ, శానుఁడు వచ్చె...పారి. ౪. ౭౪.

వ...వడి గలగిబ్బలం బూన్చిన శకటంబులు...భాగ. ౧౦ పూ. ౨౧౧.

౨. ఎద్దుపట్టనికోడె, ఆర్షభ్యము.

http://telugutthesis.com

సీ. గిత్త సా గిబ్బ నాఁ గెరలు నార్షభ్యము ... ఆం. భా. ౨. ౨౬౨.

విణ. (ఋషభశబ్దమువలెనే ఉత్తరపదమగునపుడు) శ్రేష్ఠవాచకము.

క. చన్నులు జక్కవగిబ్బలు...నీలా. ౧. ౫౫.

సీ. కలిమిగుబ్బెతమిన్నగబ్బినిబ్బరపుబ్బుగుబ్బలా జక్కవగిబ్బజోడు. దశా. ౧. ౧౬౪.

గిబ్బడాల్దొర=వృషభధ్వజుఁడు, శివుఁడు.

సీ. గిబ్బడాల్దొరగుండు కబ్బంపుఁబ్రోయాలు లిబ్బిగుబ్బెతయబ్బ బొబ్బమెకము. అచ్చ. రా. యు. ౫౯౨. (గిబ్బడాల్దొరగుండు=కైలాసపర్వతము.)

గిబ్బబాబాజోదు=వృషభవాహనుఁడు, శివుఁడు. అచ్చ. రా. అర. ౫౮.

గిబ్బరౌతు = వృషభవాహనుఁడు, ఈశ్వరుఁడు. పార్వ. ౨. ౧౭౫.

గిర. సం. వి. ఆ. స్త్రీ. వాక్కు. (త్రి. ని.)

గిరక. వి. ౧. నూతిరాట్నము, ఘటయంత్రము. (శ. ర-గిఱక. చి. ని. గిలక. వా)

౨. నూతిరాట్నముయొక్క చక్రము.

సీ. తంతుసంతతిసముత్పాదనయంత్రంబు రాట్నమంచనఁగను రహిఁకెక్కుఁ, దద్బద్ధసూత్రంబు తగు వడి యంచన గిరక నా భ్రమకంబు పరఁగుచుండు. ఆం. భా. ౨. ౨౯౪. (గిఱక. ప్రాఁత ప్రతిపా.)

గిరగిర. వి. తిరుగుట మొదలగువానియందగుధ్వనికి అనుకరణము.

చ... ప్రచండమండలాగ్రము జళిపించుచున్ గిరగిరన్దిరుగ న్నెగవైచి పట్టుచున్. కళా. ౬. ౧౪.

సీ. బరుల నఖంబుల గిరగిర గోఁకుచుఁ బొరిఁబొరి ఫలములఁ గఱచివైచు. భాగ. ౧౦ ఉ. ౫౪౪. దశా. ౧. ౨౨౫.

గిరణము. సం. వి. అ. న. మ్రింగుట, గిలనము.

గిరదా. వి. (హిం. గిర్దా) గుండ్రనిజుట్టును చుట్టియుండువెంట్రుకలు. (శ. ర-గిరజా. వా)

గిరవు. వి. ౧. కుదువ, తాకట్టు.

సీ. కనుదోయి మెఱుఁగులు కంతుతూపులకడ గిరవుగాఁ బెట్టితే హరిణనయన. విక్ర. ౭. ౬౨.

చ...అరుణంపుబొండ్లములనారికడంబులు వజ్రకుట్టిమం, బగుపథముం జెలంగు భవనావృతశేషితరత్నరత్నక, భృగతరుసంతతిం బ్రథమభార్యఁ బురిం గిరవుంచె వార్ధి నాన్. ఆము. ౧. ౫౪.

౨. కానుక, ఉపాయనము.

(కిరాతకన్యావర్ణనము) గీ. హరిణకరిహరిచమరంబు లక్షికుంభ, మధ్యవాలాకృతులు దెచ్చి మనుపుకోలుకు, భిల్లపతియింట గిరవులు పెట్టెననఁగ, దృక్కుచవలగ్నచికురచారిమల నొప్పు. వరాహ. ౨. ౧౧౩.

రగడ...కోరి గిరవులువెట్టి కొలుచుజగతీపతులు ...పి. శకుం. ౩. ౨౨౫.

గిరస. విణ. పంద, పిఱికి, సమరభీరువు. (శ. ర.)

గిరాకి. విణ. (హిం. గిరాన్.) వెల యధికమైనది, ప్రియమైనది. (శ. ర.)

గిరాటువేయు. స. క్రి. ఱువ్వు. (శ. ర, వా)

గిరి. సం. విణ. (ఇ) పూజ్యమైనది. వి. ఇ. పుం. ౧. పర్వతము. ౨. నేత్రరోగవిశేషము. ౩. అచ్ఛనగాయ. (వై. ని.) ౪. (గణిత) ఏడుఅనుసంఖ్య. ౫. మేఘము. ౬. పాదరసమందలియొకానొకదోషము. ౭. కొందఱు సన్న్యాసులనామములతుదిని జేర్పఁబడుబిరుదు. (ఉదా: ఆనందగిరి, మొ.) ౮. తంత్రమతానుసారి యగుసన్న్యాసి. ౯. ప్లక్షము, జువ్వి. (కే. ని.) స్త్రీ. మ్రింగుట.

గిరిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. చిట్టెలుక. ౨. వసురాజు భార్య.

http://telugutesis.com

గిరికంటకము. సం. వి. అ. పుం-గిరులకు శత్రువు-వజ్రాయుధము. (త్రి. ని.)

గిరికదంబము. సం. వి. అ. పుం. ఒకజాతికడిమి!.

గిరికర్ణి. సం. వి. ఈ. స్త్రీ. దింటెన!.

గిరికర్ణిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. భూమి, నేల. (త్రి. ని.) ౨. దింటెన!.

గిరిగి(గ్గి)ట. వి. (క. గిరిగట, గిగ్గట=చక్కని ధ్వనిలేనిసంగీతపుఁ బనిముట్టు.) ఒకానొకసంగీతపుఁబనిముట్టు. (బ. ఆడునపుడు వాయించెడుకంచుతాళము అని శ. ర.)

ద్వి. మఱి మును ల్వంచినమహితోరగంబు, గిరిగిట గాఁ బట్టి క్రియ నాఁడునాఁడు. పండితా. వాద. ౨౩౯ పా.

ద్వి. గెడగూడి పసిఁడి గిగ్గిటకేళికలను, గడునొప్పుసాన్నలికపురంబువారు. బస. పు. ౨. ౭౩ పం.

ద్వి... పసిఁడిపానంబు, గిరిగిటల్గాఁ బట్టి కేళికల్ సేయుఁ. (భల్లా. ౨ ఆ. శ. ర)

గిరిజ. సం. వి. ఆ. స్త్రీ. ౧. పార్వతి. ౨. పర్వతకదళి, కొండయరఁటి!. ౩. మల్లెతీఁగ. ౪. నిమ్నగ, నది. (శే. ని.)

గిరిజము. సం. విణ. (అ. ఆ. అ.) కొండయందుఁ బుట్టినది. వి. అ. న. ౧. అభ్రకము. ౨. లోహము, ఇనుము. ౩. శిలాజిత్తు. ౪. గైరికము, కావిఱాయి.

గిరిజామలము. సం. వి. అ. న. అభ్రకము.

గిరిజ్వరము. సం. వి. అ. పుం. ఇంద్రునివజ్రము.

గిరిధరుఁడు. సం. వి. అ. పుం. విష్ణువు, గట్టుతాల్పు.

గిరిధాతువు. సం. వి. ఉ. పుం. గైరికము.

గిరిపుష్పకము. సం. వి. అ. న. శిలాజిత్తు.

గిరిప్రియ. సం. వి. ఆ. స్త్రీ. చమరి, ఆఁడుచమరమృగము. (రా. ని)

గిరిభిత్తు. సం. వి. ద్. పుం. ౧. ఇంద్రుఁడు. ౨. వజ్రాయుధము.

గిరిమల్లిక. సం. వి. ఆ. స్త్రీ. కుటజము, కొండమల్లె!.

గిరిమృత్తు. సం. వి. ద్. స్త్రీ. గైరికధాతువు. (త్రి. ని.)

గిరియకము. సం=గిరీయకము.

గిరియాకము. సం=గిరీయకము.

గిరిరాజు. సం. వి. అ. పుం. హిమవంతుఁడు.

గిరివేము. మి. వి. కొండవేము!. హంస. ౪. ౧౧.

గిరివ్రజము. సం. వి. అ. న. ఒకపట్టణము. (ఇది మగధదేశమందలిది. జరాసంధుని రాజధాని.)

గిరిశయుఁడు. సం. వి. అ. పుం. శివుఁడు.

గిరిశుఁడు. సం=గిరిశయుఁడు.

గిరిసారము. సం. వి. అ. పుం. ౧. లోహము, ఇనుము. ౨. తగరము. ౩. మలయపర్వతము. (మే. ని.)

గిరిసెము. వి. (సం. శిరీషః) దిరిసెనము, శిరీషము!.

సీ... దిరిసెము గిరిసెము దిరిసెన మనఁ, జనును శిరీషాఖ్య... ఆం. భా. ౨. ౪౯.

గిరిస్తని. సం. వి. ఈ. స్త్రీ. భూమి. (వై. ని)

గిరిస్రవ. సం. వి. ఆ. స్త్రీ. నిర్ఝరము, సెలయేఱు.

గిరీయకము. సం. వి. అ. పుం. అచ్చనగాయ, గిరి. (వై. ని)

గిరీశుఁడు. సం. వి. అ. పుం-కైలాసపతి-శివుఁడు.

గిఱిక. విణ. గిటక, పొట్టి. (బ్రౌ, శ. ర.)

జః గిఱికతాడు.

గిఱికతాడు. వి. దే. (గిఱిక+తాడు) హింతాలము, ఈఁదాడు!. (బ్రౌ, శ. ర.)

గిఱి. వి. (క. గిఱి) వలయాకారపురేఖ.

మ...దైత్యేశుఁ డయ్యాటలోఁ, గొనిపోయెన్ గిఱి దాఁటి రాము...భాగ. ౧౦ పూ. ౧౩౧.

మ...తనచుట్టు న్గిఱి గీసె నాఁగఁ బరిధిన్ ఖద్యోతుఁ డొప్పె న్దివిన్. పె. శకుం. ౩. ౫౦.

జ: గిఱికొను, గిఱికొలుపు, గిఱిపిల్లాఁడి.

గిఱికొ(గొ)ను=గ్రిక్కొను. స. క్రి. (√గిఱి)

౧. చుట్టుకొను, పరివేష్టించు.

గీ...గిఱికొనెను బ్రహ్మఁ బరికొనె గ్రిక్కొనెనన, వెలయు వేష్టించె ననుటకు వేదవేద్య. ఆం. భా. ౩. ౧౧౭.

క. ఉఱక మదీయాంగంబులు, గిఱిగొన నశ్లేయుటయును ... భార. ఉద్యో. ౪. ౩౨౦.

౨. ఆవరించు.

క. అఱవఱ రైనరథంబులు... కూలినకరులున్, గిఱికొనియె న్సమరమేదినీతల మెల్లన్. భార. భీష్మ. ౨. ౨౩౬.

అ. క్రి. ౧. వ్యాపించు, పర్వు.

క. దిక్కులనుండి ధరిత్రిం, గ్రిక్కిఱిసి మహాతమంబు గిఱికొనె...విప్ర. ౩. ౩౦.

చ. మెఱుఁగులు గర్జితంబులును మిక్కిలి సోనయుఁ గల్గుమేఘముల్, గిఱికొన నొప్పునాకసములీల...భార. ద్రో. ౧. ౨౭౮.

౨. ప్రవహించు.

గీ. ఉడుగ కందంద త్రావుచో నురము మీఁద, వఱదలై క్రొత్తనెత్తురు గిఱిగొనంగఁ, గత్తుముల నున్నకుణపంబు కఱచి కఱచి, పలలకబళంబు మెసఁగుచు భయదభంగి. హరిశ్చ. ౩. ౯౧.

౩. అధికముగా కలుగు.

క...కేళీవనదర్శనేచ్ఛ గిఱికొన మెలఁగెన్. ఉ. రా. ౪. ౧౪౭.

క. ఈవియుఁ జల్లఁదనంబును, నేవలసౌందర్యగుణము గిఱికొనఁగఁ గళా, భావుకుఁ డైననృసింహాత్మావల్లభుఁ డమరుఁ బూర్ణచంద్రోపముఁడై. వరస. ౫. ౧౩.

క. తెఱవ పులకాంకురంబులు, గిఱికొన నవ్వేళఁ జూడ్కికి ముదం బొసఁగెన్...నైష. ౬. ౬. కై. భా. ౪. ౧౧౯.

౪ స్థిరపడు.

క. ఈలీల నిజపదార్చన, కేళీతత్పరత నతఁడు గిఱికొని యుండన్, నాళీకగేహినీకుచ, పాళీలోలుండు రంగపతి మదిలోనన్. విప్ర. ౨. ౩౪.

గిఱికొలుపు. స. క్రి. (√ గిఱికొను) గిఱికొనఁజేయు.

(క్రమ్ముకొనఁజేయు.)

క. మఱియును శరశతకము మెయి, గిఱికొలిపిన వృష్ణివరుఁడు గినియఁగ లేకే, పఱి యున్నఁ జూచి యార్చుచు, మెఱసిరి నీతనయు లుబ్బ మిగిలి నరేంద్రా. భార. ద్రో. ౩. ౨౭౧.

గిఱిపిల్లాఁడి. వి. (గిఱి + పిల్లాఁడి) స్త్రీలు కాలి మూఁడవ వ్రేలను ధరించెడు పిల్లాణి. (శ. ర.)

గిఱుకు. స. క్రి. (త. గిఱుక్కు) ౧. అక్షరములు బటువుగా వ్రాయక వంకరకొంకరగా గీయు. (శ. ర-గిలుకు. వా.) ౨. (తప్పు వ్రాఁతను) తుడుచు. (శ. ర.) వి. తుడుపు. (శ. ర.)

గిఱుక్కు. వి. శీఘ్రముగా మరలుట మొదలగువానియం దగుఅనుకరణము.

చ...గిఱుక్కున న్మరలి వ్రేసె...చంద్రా. ౨. ౧౦౨.

చ...భయ మంది గిఱుక్కున మోముఁ ద్రిప్పుచో...దశా. ౨. ౩౧౫.

సీ. చేరి మాటాడక చెలి గిఱుక్కున నేఁగ మతి చుఱుక్కని చాల వెతలఁ జెంద. శశాం. ౨. ౯౬.

గిఱుపు(ర్పు)=గిలుపు. స. క్రి. ౧. (కను) గీఁటు.

చ...అతఁడుం, దెఱపి యొకింత గాంచి ఘనతీవ్రశరంబున నారిఁ ద్రుంచి క,న్గిఱిపినమాత్ర

లోన నతనిం బటుబాణచతుష్కయుగ్మమే, త్తెఱఁ దొడి మార్వి గ్రమ్మఱ ఘటించునె డన్ వడి సేసి యార్చినన్. భార. విరా. ౫. ౧౪౧.

శా...శ్రీభీమేశ్వరస్వామి నిష్ప్రత్యూహం బగుసౌహార్దంబున హరిబ్రహ్మేకులన్ భ్రాతా, ప్రత్యుద్బోధనసంజ్ఞ చేసి కను గిర్పం జూగ...భీమ. ౫. ౧౧౨.

౨. కదలించు, చలింపఁజేయు.

చ...అసురేశ్వరుఁ డప్పుడు గాలుఁ జేయులా, వఱి రభసంబునం గుమప నక్కడ నిక్కడ నూడఁ జూచి మై, గిఱుపఁగ నవ్విశక్తి యెఱఁగించుట నెమ్మదిఁ గోరి వానిమై, నుఱునుఱు స్రుక్క నొక్క బలసూదనసూనుఁడు ప్రక్కదాపునన్. నిర్వ. ౭. ౮౪.

సీ. తురగరూపము దాల్చి తోఁక యల్లాడ్చుచుఁ గర్ణముల్ గిఱుపుచుఁ గడుఁ జెలంగి, హేషించుచును...మార్క. ౫. ౩౫౯.

౩. దువ్వు, సవరించు.

సీ. హరిమ్రోల వినతాంగుఁ డై యున్నయురగారి యొఱకలు పలుమాఱు గిఱిపి గిఱిపి. నృసిం. ౧. ౫౪.

గిఱ్ఱు. వి. ౧. గుండ్రముగాఁ దిరుగుటయం దగుననుకరణము.

సీ. మరుఁడు వైచినపైఁడిహరువు బొంగరమట్లు బలువిడి గిఱ్ఱున బ్రమరి దిరుగు. మల్లుపు. ౪. ౬౫.

సీ. కీల్బొమ్మరము జాలె గిఱ్ఱునఁ ద్రిమ్మరు తెఱఁగున... ప్రబంధ. ౧౦౯.

౨=గిఱుక్కు.

గీ. బరులకంపాతికై రాయఁబడినతరువు, తునిసి పెల్లున విఱిగి గిఱ్ఱునను మరలి, పక్కనను రెండు తునియలై పడఁగఁ గొట్టె, భీకరం బగు నొకదొడ్డనూకరంబు. చంద్రా. ౨. ౯౨.

జ: గిఱ్ఱుపురుగు.

గిఱ్ఱుపురుగు. వి. (గిఱ్ఱు+పురుగు) చెట్లయం దుండి యెల్లప్పుడు గిఱ్ఱుమని కూయునట్టి యొకపురుగు. (శ. ర.)

గిల. వి. గిలక మున్నగువానిధ్వని కనుకరణము. (చూ. గిలక, గిలకొట్టు, మొ—ఆమ్రేడితరూపము 'గిలగిల')

చ. అలర గళస్థలింగ మపు డాత్మకరంబున నిల్పి వింతగా, గిలగిల నాఁగ గిల్క యొకకేలఁ గదల్పఁగ...చెన్న. ౫. ౧౯౪.

గీ... చలువవలువ, పెళపెళ ల్గిల్కుమట్టెలగిలగిలల్ రహించ రాయంచకడ నిల్చెఁ జంచలాక్షి. హంస. ౩. ౫౮.

ద్వి. మువ్వల గిలగిల మొఱయ జాడించి, క్రొవ్వన నుప్పొంగుకొమరుసాళ్వముల. అ. మ. క. ౫. ౨౨౧ పా. ౨౭ పం.

గిలగిలలుగ నార్చు=గిలగిలధ్వని వచ్చునట్లు ఆఱఁబెట్టు, తడియేమియు లేనియట్లు ఆఱఁబెట్టు.

క. గుళిగ లావరించి నీడన్, గిలగిలలుగ నార్చి నారికేళపుబుఱ్ఱన్, జెలువొంద దాఁచి మేహంబుల ననుపానముల నీయఁ బోవున్... (చికి. ౨. చి. ని.)

జ: గిలక, గిలకచెట్టు, గిలకబండి, గిలకసరము, గిలకొట్టు, గిలగిలచెట్టు, గిలగిలలాడు.

గిలక(ల్క). వి. (√గిల. క. గిలకె-కొన్ని ప్రతులలో గిలుకయని ఉత్తధ్యరూపము కనఁబడుచున్నది.)

౧. గిలగిలమని మ్రోఁగెడుబాల్యక్రీడాసాధనము.

సీ. జలదేవతాపుత్రికలు దాల్ప నిచ్చినగిలకలక్రియఁ జెందొవలు దనర్చ. రాజ. చ. ౨. ౧౫౨.

చ...గిలగిల నాఁగ గిల్క యొకకేలఁ గదల్పఁగ ...చెన్న. ౫. ౧౯౮.

౨. గిలగిలమని మ్రోఁగెడుఇనుపరేకుబిళ్ల.

గీ. పసిఁడిగిలకలచేర్కోల...కాశీ. ౩. ౧౨.

గీ. గిలక లున్న వెదురు కేలఁ బట్టి...నా. పంచ. ౨. ౭౪.

౩. రేఫముయొక్క రూపాంతరనామము, వలపల గిలక.

గీ. మొదల రేఫాక్షరంబు నాపిదప దాని, జడ్డయును గూర్చి యొకటిగాఁ జదువుకొనుచు, ముందు జడ్డయు వెస రేఫమునకు బదులు, గిలక విభజించియు లిఖింతు రలఘుమతులు. అప్ప. ౨. ౪౧.

౪. కాలిచీలమండకు వెనుక నుండుభాగము.

(వా) గిలకలలో వాఁపు పుట్టినది.

౫. ఆంత్రరోగవిశేషము. (వా)

౬. బాలక్రీడావిశేషము.

సీ...గిలకలు చిటికలు కీఁచుబుఱలు...గీ...అకట యగచాట్లప్రాఁత నై యాడుకొనుచు. హంస. ౩. ౧౪౮.

గిలకలపండుగ=బడిపిల్లలు నవరాత్రములలో గిలకలు పట్టుకొని తిరిగెడియుత్సవము.

గిలకచెట్టు. వి. (√గిలక) ఘంటారవ🌳.

సీ. గిలగిలచెట్టు నా గిలిగింతచెట్టు నా గిలిగిచ్చచెట్టన గిలకచెట్టు,టన్న ఘంటారవ యాను...ఆం. భా. ౨. ౫౭.

గిలకట. వి. ఒకానొకయోషధి.

సీ. కుండలివ్యాయమును గుముడును నేలతంగేడు త్తరేనియు గిలకటయును. (చికి. చి. ని)

గిలకబండి. వి. (√ గిలక) చిన్నచక్రములబండి (శ. ర.)

గిలకరించు. స. క్రి. ౧. చిలుకు, మథించు.

క. తరువం బెట్టినబానల, పెరుగులు మును గిలకరించి పేర్చినవెన్నల్,నురువు లెగఁగ్రోలి... హరి. పూ. ౫. ౨౦౩.

సీ. దుగ్ధాబ్ధి గిలకరింతురె నిలింపులు తొల్లి యీ యాసవముచవి యెఱిఁగిరేని. రుక్మా. ౩. ౨౩౧.

౨. గిలకొట్టు. (శ. ర.)

గిలకసరము. మి. వి. (√గిలక.) స్త్రీలు ధరించెడు ఆభరణవిశేషము.

ద్వి. కెంపులముక్కఱ గిలకసరంబు, సొంపుతో వజ్రాలజోడుహారములు. ద్వి. శ. సా. ౧. ౧౩౩ పా. ౧౪ పం.

గిలకొట్టు. స. క్రి. (గిల+కొట్టు) ౧. కలుపు, రంగరించు.

ఉ. పాలడలోనఁ బోసి చనుఁబాలు నెయిం గిలకొట్టి కాళ్లపై, బాలకు నుంచి. సారంగ. ౧. ౪౪. (శ. ర. పా.)

౨. వ్రేళ్లతో చిలుకు.

సీ. కరలించి యమృతంబు గిలకొట్టఁగా రాదె ముద్దుఁ జూపెడివీరి మోవులందు. పాండు. ౧. ౧౧౭.

౩. వ్రేళ్లతో పుణుకు.

సీ. గిలకొట్టి యట్టె చక్కిలిగిలి యని పెట్టి కిలకొట్టి నవ్వి నవ్వులయఁజేసి. చంద్రా. ౨. ౫.

గిలగిలచెట్టు. వి. (√ గిల) గిలకచెట్టు. ఆం. భా. ౨. ౫౭.

గిలగిలము. సం. వి. అ. పుం. మకరము, మొసలి. (వాచ)

గిలగిలలాడు. అ. క్రి. (√గిల) క్షోభ నొందు; బాధచే తన్నుకొను. (వ్రా, వా.) ఉదా: ఆపిల్లవాఁడు అన్నమునకు గిలగిలలాడుచున్నాఁడు. ఆదూడ ఆదెబ్బతో గిలగిలలాడి చచ్చినది.

గిలగ్రాహము. సం. వి. అ. పుం. మొసలి. (కల్ప)

గిలనము. సం. వి. అ. న. గిరణము, మ్రింగుట.

గిలము. సం. విణ. (అ. ఆ. అ) మ్రింగునది. వి. అ. పుం. జంబీరము, నిమ్మ🌳.

గిలాబ. వి. (హిం. గిలాబ) గచ్చుచేయుట. (శ.ర)

గిలి. వి. (క. త. గిలి.) భయము.

ఉదా: పులి పోయినను గిలి పోలేదు.(వ్రా,శ.ర.)

గిలి. సం. వి. ఇ. స్త్రీ. గిరణము, మ్రింగుట.

గిలిగించు. స. క్రి. గిలిగింత కలదానినిగా చేయు, గిలిగింతపెట్టు.

చ. పలికిలి సెజ్జమీఁదఁ గడు విప్పుగుకన్నులచా

యలొప్పఁ జెక్కిలి గిలిగించి వ్రేతలు వగింపఁగ నుండుట...హరి. పూ. ౮.౧౩౪.

ఉ. కేకిసకొట్టి యొర్తు గిలిగించిన నొక్కవిలోలనేత్ర లీ,లాకలకంఠకూజితముల న్నగ... చంద్ర. ౪. ౧౬.

జ: గిలిగింత, గిలిగింతచెట్టు.

గిలిగి(ల్గి)ంత. వి. (√గిలిగించు) చక్కలిగింత.

గీ...ఓసరసిజాక్షి, యేను జెక్కిలి గిలిగింతలిడుటఁ దలఁతె. నైష. ౮. ౮౭.

ఉ. కేరఁగ రాదు నవ్వ గిలిగింతలువెట్టఁగ రాదు చెక్కులం,జీరఁగ రాదు...హంస. ౧. ౯౪.

మ. తనకుం గౌఁగిలి యీ వొకప్పుడును నాథా నీకరస్పర్శనం,బున గిల్గింతలె యుంచుఁ బద్మిని కరాంభోజంబున స్పందమం,దనటద్వ్యాయుచ లద్దళాంగుళులు గన్పట్టంగ నవ్వెల్గురా,యని రారా యని పిల్చె నాఁ దగ ద్విరేఫాద్యంత దీర్ఘధ్వనుల్. విజ. వి. ౧. ౧౩౯.

గిలిగింతవాఱు=గిలిగింత పెట్టిన ట్లగు,గులగులమను.

గీ. పాలు వోయించుకొని యాకృపాళుమూర్తి, శూలినాంచారి పాలిండ్లమూమకములు, పాల చేఁపున గిలిగింతవాఱుటయును, మెత్తమెత్తన నఱచేత నొత్తికొనుచు. హర. ౨. ౯౫.

గిలిగింత(లు)వోవు=గిలిగింత కలది యగు, చలించు.

గీ. ఎదుట జలకేళి గావింపఁ దదఖిలాంగములు నిరీక్షించి గిలిగింతవోవుమనను, నిలుప లేని కతంబున నిర్గమించెఁ,జరమధాతువు శైలనిర్ఝరము వోలె. వరాహ. ౧౧. ౮౧.

వ... అదియు ... గొప్పచనుగుబ్బలు ఱొమ్మునఁ గాఁడిపాఱ బిగియఁ గౌఁగిలించిన వాఁడు... అంతఃకరణంబు గిలిగింతలువోవ నర్హాంత యర్హాంతయనుచు నంతకంతకు నింద్రియవికారంబు బలవంతంబై సంధిల్ల. ప్రబోధ. ౩.౫౧.

గిలిగింతచెట్టు. వి. (√ గిలిగింత.) గిలకచెట్టు. ఆం. భా. ౨. ౫౬.

గిలిగిచ్చెచెట్టు. వి. గిలకచెట్టు. ఆం. భా. ౨. ౫౬.

గిలిగిలి^{1}. వి. గిలిగింత.

చ. అలికులవేణి యొర్తొకనిహస్తముల స్సుఖమజ్జనాంబువుల్,గలఁతియ యొత్తిపోయ నవి గార్చుచు నుండె నతండు దోయిటన్, నెలకొని దానిక్రొమ్మెఱుఁగునిద్దపుఁజెక్కులు ముద్దుపెట్టుకోఁ,గళవులవారిచూపుగిలిగిల్లు మొలంగఁగ వేళఁ గోరుచున్. నైష. ౭.౧౧౨.

గిలిగిలి^{2}. వి. మంచముసకినలధ్వనికి అనుకరణము.

క. ఒకచోటఁ బువ్వుఁబందిరి, యొకచోఁ జప్పరము దూఁగుటుయ్యెల యొకచో, సకినలగిలిగిలిమంచం,బొకచోఁ గప్పురపుఁబలుఁగుటోవరియొకచోన్. నైష. ౬.౧౪౮.

గిలిగిలించు. స. క్రి.=గిలిగించు. (చూ. గిలిగిలింత.)

జ: గిలిగిలింత.

గిలిగిలింత. వి. (√ గిలిగిలించు.) గిలిగింత.

సీ. లలిఁ గపోలంబులు గిలిగిలింతలువుచ్చి నవ్వింపఁ గలకల నవ్వ నవ్వి. హరి. పూ. ౫.౧౯౦. (గిలిగిలింతలువుచ్చు = గిలిగిలింతలు కలవానిఁగాఁ జేయు.)

గిలితము. సం. విణ. (అ. ఆ. అ) మ్రింగఁబడినది.

గిలుకరించు. అ. క్రి. (√ గిలుకు) మ్రోఁగు.

గీ. కలికిచూపులు వీనులఁ బలుకరింప, సొలపునడపుల నందియ ల్గిలుకరింప. చంద్రా. ౩. ౯౨. (‘గిలకరించు’ శ. ర.పా.)

గిలుకు(ల్కు). వి. ౧. మట్టెలు మొదలగువానిధ్వనికి అనుకరణము.

మ. చరణాబ్జంబుల గిల్కుమట్టెలరొదల్ సంధిల్ల ...చం. రా. ౫. ౩౭.

వ...గిలుకుటందియరవళితో ... ఉ. రా. ౫. ౨౪౮.

సీ...గిలుకుమువ్వలకోలఁ గేలఁ బట్టి...హర. ౫. ౫౫.

సీ. గిల్కుగిల్కున మ్రోయుకింకిణీగుచ్ఛంబు తాళమానంబుతో మేళవింప. క్రీడా. ౧౩౬.

౨. ధ్వని.

సీ. అంతరాంతరములం దస్థిబృందంబులు పెళపెళమనియెడుగిలుకు లెసఁగ. భీమ. ౪. ౧౩౭.

జ: గిలుకరించు.

గిలుపు. స. క్రి=గిఱుపు.

(-కన్ను-గీఁటు.)

వ...కన్నియ మొఱఁగి యచ్చెలులు విభునకుం గన్ను గిలిపి యొండొరు లొక్కొక్క నెపంబున జనిరి...రామా. ౪. ౧౫౬. (శ. ర. పా) అప్ప. ౪. ౪౨౧.

(ఆడించు)

ద్వి. మోఁకాళ్లు దొడలును ముడివర్చుకొనుచుఁ, గూఁకటి గిలుపుచుఁ గొక్కరించుచును. పండితా. పర్వ. ౩౯౧.

గిలుబా(ల్బా)డు. స. క్రి. (గిలుబు+ఆడు) ౧. అపహరించు.

సీ. ఇందు గీసినరీతి నించుకించుక చేరి గిలుబాడుఁ దల్లిపైఁ గలపసిండి. పాండు. ౩. ౧౬.

సీ. గేదంగివాసనల్ గిలుబాడి నునుసురపొన్నపువ్వులవలపులు గ్రహించి. గీ. చలువతెమ్మెరయమ్మేటి శ్రమము మాన్చె. ఉ. రా. ౪. ౧౬౯.

ఉ. వేడుకతో విమర్దకుఁడు విశ్వసనీయుఁ డనంగఁ జాలి తా,నీడయుఁ బోలెఁ దోఁ దిరిగి నెయ్యముకల్మి విధంబు దెల్పఁగా,నీడగుమాటలం బనుల నిచ్చలు నిచ్చకు వచ్చుభంగి గి,ల్బాడి తదంతరంగము బయల్పడ మా కెఱిఁగించు నిచ్చలుఁ. దశకు. ౬ ౨౬. (గ్రహించు అని భావము.)

౨. వంచించు.

ద్వి. వనజాక్షి యొక్కతి మనసుఁ బంపుడును, జని మనోహరునితోడను రమియింతుఁ దను గిలుబాడెఁ గదా మనం బనుచు, నెనయ నపుంసకం బిల మనశ్శబ్ద, మనినపాణినిసూత్ర మాలిసేయుమను, వనిత గోపించుచు వచ్చె నమ్మనను. పండితా. దీక్షా. ౮౮ పా.

౩. ఏఱు, ఎన్ను.

సీ కేసరి ధూమ్రాక్షు గిలుబాడుకొనె వానరేశ్వరుండు ప్రహస్తు నేఱికొనియె. రామా. ౮. ౨౭౧.

గిలుబు. స. క్రి. అపహరించు.

సీ. మేటిజూదరి యన వాటపూతిపుటమై నాడుచుండుదు నే నహర్నిశంబు...గీ. తలఁపుగతి వచ్చుఁ గోరినదాయ మనఁగ, శకునిజూదంబు దీనియచ్చొకో యనంగ,గెలుపు నాయద కానొడ్డు గిలుబ నేర్చి, యెల్లపిడికిళ్ల విడిపించి యేన కొందు. ద్వా. ౧౦. ౭౭. చంద్రా. ౫. ౧౦౪.

౨. దొంగతనము, చౌర్యము.

సీ.పరఁగుఁ దక్కులి యన బందిపోటనఁగను గిలుబనఁగాను లంకింపు నాఁగ, దాఁపర మనఁగను...చౌర్యంబు...ఆం. భా. ౨. ౨౯౨.

జ: గిలుబాడు, గిలుబుకొను, గిలుబుచేయు.

గిలుబుకొను. స. క్రి. (గిలుబు + కొను) కొంగిలించు.

రగడ. గురివెంద నదె గిలుబుకొనియెఁ బయ్యెర దొంగ. మనుచ. ౩. ౭౪.

సీ. తనుఁ జూడ వచ్చినఁ గనికరంబును లేక కల సొమ్ము లెల్లను గిలుబుకొనుట. రామ. ౩౬౬.

గిలుబుచేయు. స. క్రి. (గిలుబు+చేయు.) అపహరించు.

సీ.తలిదండ్రులకు సమ్మతంబుగా నతిథిసత్క్రియయటంచు నొకింత గిలుబుచేయు. నిరం. ౨. ౨౬.

సీ...కృతవీర్యునర్థంబు గిలుబుచేసి, కొని దాఁచి యున్నవా రని భార్గవుల నెల్లఁ బలికిన...

భార. ఆది. ౭. ౧౩౨. (శ. ర. ప్రాఁతప్రతితుల. పా.)

గిల్ల. విశ. మెల్ల, కంటి కడకు ఒఱగినది, కేకరము. (చూ. గిల్లకన్ను, మొ.)
జ: గిల్లకన్ను, గిల్లచూపు.

గిల్లకన్ను. వి. దే. (గిల్ల+కన్ను.) మెల్లకన్ను.
సీ. వింతవానిఁ గటాక్షవీక్షణంబునఁ జూచుకొసల యొప్పి వహించు గిల్లకన్ను. కాశీ. ౨. ౫౦.
శ్లో. కటాక్షయతి వా న్యం వై కేకరాక్షీతు సా భవేత్. సం. కాశీ.

గిల్లచూపు. వి. (గిల్ల+చూపు.) మెల్లచూపు.
ద్వి. పిల్లికన్నులు బల్ల పెరిఁగినకడుపు, గిల్లచూపులుఁ జాల గిఱికొన్న బొమ్మ. నవనాథ. ౩. ౧౦౭ పా. ౧౯ పం.

గిల్లు. స. క్రి. ౧. (గోళ్లతో) త్రుంచు.
సీ. పెనువ్రేలికొనగోర విసరువాసను మోముఁ గెందమ్మివిరివోలె గిల్లినాఁడు. భీమ. ౧.౧౧౦.
రగడ. కొమ్మ వేగిర మేటికే కొనగోర గోరఁటవిరులు గిల్లుము. పారి. ౪. ౧౬.
చ...గోరు మోపి గి,ల్లనిచిగురాకు లాలితవిలాసనికేతన మాలతాంగి దా,ననుభవకర్త యెవ్వఁడో యావిధియత్న మెఱుంగనయ్యెదన్. పి. శకుం. ౨. ౧౫౯.
౨. (నఖములతో) క్షతముచేయు, గిచ్చు.
క. అనుచుఁ దనూజుల నిద్దఱఁ, గొనగోటం గిల్లి వారు గో యని యేడ్వన్. శుక. ౨. ౨౫౭.
వి. నఖక్షతము. (శ. ర.)
జ: గిల్లుడు.

గిల్లుడు=గిల్లు. వి. (√ గిల్లు.) నఖక్షతము. (శ.ర.)

గివుఱు. స. క్రి. గీఱు.
గీ. వడలుచీకొండకును శరద్వృక్షము డిగి, వార్షికమె యెక్కె త్రోటి నిర్వంకపక్షతులను గివుఱుచు వెఱ్ఱిచూపుల నురంబు, కెలఁకులు గనుంగొనుచుఁ గావఁ గేకు లుండె. అము. ౪. ౧౯౧. (శ. ర. పా. 'నివురు' ముద్రి. పా.)

గిసుకు. వి. తుమ్ముటయందగుఅనుకరణము.
ద్వి. భసితంబుఁ బూయంగ గిసుకునఁ దుమ్మ,నావేమువిభుఁడు శతాయుష్య మనుచు. పండితా. పురా. ౧౬౯ పా.

గీ

గీ¹=గి. అవ్య. నిందయందు దీర్ఘాది యైనయామ్రేడితశబ్దముయొక్క ఆద్యక్షరమునకు వచ్చెడియాదేశము.
చ...అంతకు గింతకు దైత్య గీత్య...భా. రా. యు. ౯౦౪.
మ...ఇంకన్ సాత్యకిన్ గీత్యకిన్...ఉ.హరి. ౪. ౧౩౨.

గీ². వి. ఘంటాధ్వనికి అనుకరణము.
ఉ...వరించి రా, భామిను లందఱున్ గుసుమబాణుఁడు గీ యని ఘంట వ్రేయఁగాన్. భాగ. ౯. ౧౭౭.

గీఃపతి. సం. వి. ఇ. పుం. ౧. బృహస్పతి. ౨. చదువరి, పండితుఁడు.

గీంద్రు. వి. పెద్దచప్పుడు వినుటవలన చెవులలో కలిగెడుధ్వనికి అనుకరణము,
గీంద్రుమను=గింగురుమను.
క. వినువక చను సెమకొడున,ప్పుసిపాపఁడు తల్లి దాపుఁ బాయుటఁ గడు వెక్కసపడుచు సారెసారెకు, నసునసురై చెవులు గీంద్రుమన వాపోయెన్. వేం. పంచ.౪. ౪౩౩.

గీఁక. వి. (సం. ఘీంకారః.) బృంహితము, ఏనుఁగు ఘీంకారము.
క. గజము మద ముడిగి తిరుగుచు, గుజగుజనై గీఁకపెట్టఁ గులిశము నేలన్, భజన చెడి విడిచె నింద్రుఁడు...భాగ. ౬. ౪౦౭.
గీ...గీఁక, యనఁగ ఘీంకారనామధేయంబు చెలఁగు...ఆం. భా. ౨. ౧౯౪.

http://telugu761thesis.com

జ: గిపెట్టు.

గీఁకు. స. క్రి. గోరు మొదలగువానితో గీచు.

ద్వి. కొదమసింగములను గోరి తుండముల, మదమున నొయ్యనఁ బడుకునేనుఁగులు, వానిచెక్కులతీఁట వక్రనఖాళిఁ,బూని గీఁకుచు నున్నపులులును...ద్వి.పారిజా. పూ. ౮౪౧ పం.

గీఁటు. స. క్రి. ౧. (పండ్లు) కొఱుకు, దీఁటు.

ద్వి. గిటగిటఁ బండ్లను గీఁటి కౌశికుఁడు, చిటచిట మిడుఁగుర్లు చెదర వీక్షించి. ద్వి. పారిజా. పూ. ౧౧౭౩ పం.

చ...గిటగిటఁ గోఱ లుద్దవిడి గీఁటుచు రొప్పుచుఁ గొప్పరించుచున్, గిటిగణ మేఁగుదేర ... ద్వా. ౭. ౨౬. వరాహ. ౨. ౧౩౨.

౨. (కన్ను) గిఱుపు, గిలుపు.

క. మును దక్షుఁ డభవుఁ బలుకఁగఁ, గనుగీఁటిన భగునిఁ బట్టి కన్నులు పెకలించెను నందీశ్వరుఁడు...భాగ. ౪. ౧౧౯. ఉ.హరి.౫.౫౯.

౩. చిమ్ము.

క...కంటినీరు గీఁటి యతనిపై, ధూళి వెసఁ దుడిచి...వాసిష్ఠ. ౪. ౪౦.

౪. మీటు.

చ...లేజవరాలు చెక్కు గీఁ,టిన వస వల్చు బాలకుఁడు డెందమునం గలఁగంగ నేర్చునే. సైష. ౧. ౧౮.

చ. తనమృదుగీతి కాపరిణతధ్వనివై ఖరిఁ బల్కుమంచు మిం,చినరహిఁ జేతివీణియకుఁ జెక్కులు గీఁటుచు నేర్పుచున్నదో, యన నఖరాంకురంబుల నయమ్మునఁ దంత్రులు మీటి గానమిం,పొనరఁగఁ జేయువాణి ప్రతిభోన్నతుఁ జేయుతఁ గృష్ణరాయనిన్. పారి. పీఠి. ౫.

ఉ...కుమారుని మక్కువ మీఱ నేడ్చు రాఁ,జెక్కులు గీఁటి యెత్తి యెదఁజేరిచి ముచ్చటఁ దీఱునట్లుగా, నక్కట ముద్దులాడ వలదా ...సారంగ. ౧. ౧౧.

౫. చీల్చు.

చ...ధరిత్రి కొమ్మునం,' దలవడ మాటి రక్కసు నియంగము గీఁటి బలీంద్రునిన్ రసా,తలమున మాటి...దా. ౮. ౩౩.

వెడల(ఁగ)గీఁటు=వెడలఁగొట్టు, తఱిమివేయు.

క. ఏటికి నీరాచరికం, బాఁటది మొఱవెట్టఁ బశువు లాతురపడ నో,యాఁటదని లేచి దొంగల, గీఁటవు వెడలంగ శవముక్రియ నుండెదిదే. భాగ. ౯. ౪౦౭.

గీఁత. వి. (√ గీయు) ౧. రేఖ, గీటు. (శ.ర.) ౨. గీయుట (చూ. గీఁతకత్తి, మొ.)

గీఁతకట్టె(ట్టియ). వి. (గీఁత+కట్టె) వడ్లవాఁడు నాములు తీర్చుటకై ఉపయోగించుపనిముట్టు,కత్తికాను. (శ. ర, బ్రా.)

గీఁతకత్తి. వి. (√ గీఁత) గీఁతగీసెడికత్తి, ఈండ్రవానికత్తి. చెన్న. ౫. ౨౫౨.

గిచే=గీయు. (శ. ర)

మ. కనకాంగీమణి కంచు గీచినగతిన్ గంతంబు మీఱన్ జటాం, తనిరూఢశ్రుతిపాఠ మొందినపులస్త్యబ్రహ్మవేదధ్వనిన్,విని...ఉ.రా. ౧. ౧౭౦.

గిజే. వి. పీఁకులాట. (బ్రా)

జ: గిజాపోరు.

గిజాపోరు. అ. క్రి. (గిజా + పోరు) ౧. విరామము లేకుండ జగడమాడు.

సీ. కీలుగంటిది యేల పోలఁగా నునుఁగొప్పు గిల్కొల్పుకొమ్మంచు గిజాపోరు ... శుక. ౨. ౪౫౬.

౨. మిక్కిలి మారము చేయు.

గీ. శిశువులు...చిఱుదిండి గని యిది తెమ్మటంచు, గిజాపోరుట కద పెల్లగిల్లఁ బొగిలి, పాలఁతి యూరార్ప నతఁడు కాఁపురము సేయు. శుక. ౩. ౨౪౪.

http://telugutheses.com

గీటడ(ణ)ఁగించే=గీటడఁచే. స. క్రి. (√ గీటడఁగు.) చంపు; నశింపఁజేయు.

(కంసునిమాటలు) సీ...ఉగ్రసేను మాయయ్య గీటడఁగించి పినతండ్రి దేవకుఁ బిలుకుమార్చి ...భాగ. ౧౦ పూ. ౧౧౬౧.

దండకము ... భీమకోపంబున న్లోకవిద్రావణున్ రావణు న్ధాటిచే గీటణంగింతు వంచు...కృ. శకుం. ౩. ౧౫౭. భార. విరా. ౨. ౧౩౫.

సీ.ఉత్కంఠరమ సంకునొఅపు గీటడఁగించి వెలిద మ్మితుటుములఁ జాలుకఁ జూచి. గీ...ఉల్లసిల్లె, మహితపెద్దాడనూరయామాత్యమూళి. పె. శకుం. ౧. ౮౩. (ఇట ఔపమ్యవాచకము.)

గీటడఁగు. అ. క్రి.(గీటు^{2} + అడఁగు) చచ్చు;నశించు.

సీ...యాదవు లెల్లను నమ్ముసలము, నద్భుతశక్తి గీటడఁగుదురు...భార. మౌ. ౧౦౬.

సీ...సౌబలుఁడు గీటఁడగెను లూకుండు మడిసె ...భార. శల్య. ౧. ౯.

చ...మహాత్మ మీరు చెప్పినపరమార్థతత్త్వమున పెంపున నాహృదయంబులోనఁ గల్గినయవివేక మంతయును గీటడఁగెన్ సుఖి నైతి... వి. పు. ౩. ౩౬౮.

గీటడ(ణ)ఁచే=గీటడఁగించే.

(చంపు.)

గీ. మేటిమగని ఘటోత్కచు గీటడఁపఁడె, యట్టి జెట్టికిఁ బోరఁ జూ వెట్టిభంగి,నయ్యె...భార. కర్ణ. ౧. ౮౨.

క...మన,కీచకు లండఅను రాత్రి గీటడఁచె రహ,స్యోచితవిధమున గంధ,ర్వాచరణము పేర భీముఁడు...భార. విరా. ౫. ౩౩౧.

గీటు^{1}. వి. గీఁత, రేఖ.(శ. ర, వా.)

జ: గీట్లబ్రద్ద.

గీటు^{2}. వి. ౧. (క. కీటు=అనాదరము.) అనాదరము, ఉపేక్ష. (చూ. గీటునఁబుచ్చు.)

౨. గర్వము. (బ్రౌ)

జ: గీటడఁగించు, గీటడఁగు, గీటడఁచు.

గీటునఁబుచ్చు. స. క్రి. ౧. అనాదరించు, ఉపేక్షించు.

క. విని విననివానిచందం,బున గీటునఁబుచ్చి ... జై. భా. ౬. ౩౯.

వ. అని తలంచుచుఁ గీచకునిమాటలు గీటునంబుచ్చి యొండుపలుకులు జరపిన...భార. విరా. ౨. ౮౨.

సీ...కులము గీటునఁబుచ్చి వలను దప్పి, శౌచంబు వదలి...దశకు. ౩. ౯. భార. సౌ. ౨. ౭౭.

౨. పోఁగొట్టు.

వ. అతండు భీమసేనపక్షపాతంబున నతనిచింత గీటునంబుచ్చె...భార. శల్య. ౨. ౩౧౦.

గీట్లబ్రద్ద. వి.(√గీటు1) కాగితములు లోనగువానియందు గీట్లు వేయుటకు ఉపయోగించుకోల. (శ. ర.)

గీత. సం. వి. ఆ. స్త్రీ. ఆధ్యాత్మికతత్త్వవిషయమై ప్రశ్నోత్తరరూపమున నుండు గ్రంథము. (ఉదా:భగవద్గీత,రామగీత,శివగీత,పాండవగీత, మొ.)

గీతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. గానము చేయఁబడినది, పాడఁబడినది. ౨. పలుకఁబడినది, చెప్పఁబడినది. వి. అ. న. ౧. గానము, పాట. ౨. (ఛంద.) పద్యవిశేషము. (ఈయర్థము తెనుఁగున నే కలదు) అప్ప. ౮. ౨౦౮.

గీతమోది. సం. విణ. (న్. నీ. న్) గానముచే సంతోషించువాఁడు. వి. న్. పుం. కిన్నరుఁడు.

గీతి. సం. విణ. (న్. నీ. న్.) ౧. గానము చేయువాఁడు. ౨. సంగీతముతో చదువువాఁడు. వి. ఇ. స్త్రీ. ౧. పాట. ౨. (ఛంద) వృత్తభేదము.

గీదుపోరు=గిజాపోరు.

సీ. దోసాన కలిగిన నోసి పోలెమ్మనుఁ బేదసాదలఁ బ్రోవ గీదుపోరు.గీ...అయ్య ననుఁ గన్నకొయ్యా గయ్యాళి తల్లి. విప్ర. ౩. ౧౫.

గీపెట్టు. అ. క్రి. (గీఁక + పెట్టు) ౧. (ఏనుఁగు) ఘీంకారము చేయు.

సీ. కేల్గల మెకములగీపెట్టుటలును మావులసకిలింతలగ్గలపుఁ దేర్ల, రొదలు కాలరులయార్పులు వాయిదమ్ములమ్రోఁతలు నొక్కటై...అచ్చ. రా. యు. ౩౨౨.

౨. మొఱపెట్టు.

క...క్రేపుల గోపాలసుతులఁ గృష్ణునితోడన్, గీపెట్టఁగ మ్రింగెద నని, పాపపురక్కసుఁడు త్రోవఁ బడి యుండె నృపా. భాగ. ౧౦ పూ. ౪౬౭.

సీ. ఆలమి గీపెట్టింతు మలుకఁ గోఱలు నూఁతిపై వచ్చుభూదారపతులనైన. హ. న. ౨. ౧౯.

దండకము...అత్యుగ్రమైయొక్కరావంబు పుట్టెన్ బెళారంచు బ్రహ్మాండభాండంబు ప్రీలెన్...నానామహాభూతసంఘంబు గీపెట్టె...దశా. ౪. ౨౩౨.

౩. మ్రోయు, ధ్వనిచేయు.

క. మదిరాక్షిజంఘ లంగజు, గద లగు నూహింపఁగా వు కాహళులైనన్నదుకు వడక గీపెట్టక...ఉన్నే. పాండు. ౩. ౧౭౨.

గీము. వి. (సం. గృహమ్? గేహమ్? క. గీబు.) ఇల్లు; నివాసము, ఉనికి.

సీ. ఎడపక గీమున కేతెంచువిందుల కలిమి వల్వలును సొమ్ములు నొసంగు. నీలా. ౧. ౪౯.

శా. సామీ దేవర పేరు సెప్పికొని యీసంద్రంపుఁబెన్గోనలో, గీము లైకొని చుట్టపక్కములతోఁ గీడెన్నఁడున్ లేక మా, భూమి న్గల్గిన వేఁటతోడఁ గడుపుల్ పూరింతుము ... చంద్ర. ౨. ౬.

గీమువేల్పు=గృహదేవత, ఇలువేల్పు.

క...వేనోములు నోఁచి గీమువేల్పుల కన్నో, కానుకలు నించి కాంచిన, కూనలఁ గానలకుఁ బంపుకొన సేరుతునే. అచ్చ. రా. బాల. ౧౦౨.

బలిగీము=బలిసద్మము, పాతాళము.

చ. క్షితి నుదయంబుఁ జెంది బలిగీమునకు న్వడి వేరువాఱె...చం. రా. ౨. ౭౨.

గీయు=గీచె. స. క్రి. ౧. చివ్వు, చెక్కు.

సీ. గీసి గొజ్జఁగనీరు పోసి నూఱినక్రొత్తచిఱుబంతికసుపులో చేవ నలఁది. హర. ౨. ౧౦౪.

గీ. నలువ సన్నంబుగా దీనినడుము గీసి, యావనమునకు నిచ్చె నాయంశ మెల్ల, నది యుపాదానముగఁ గదా యిది సృజించె, నున్నతము లైన యేతత్పయోధరముల. నైష. ౩. ౯౧.

వ...మఱియు నుత్తాలంబు లగుతాలంబులం గిరాతజాలంబులు గీసి...చంద్రా. ౨. ౭౪.

౨. గోఁకు.

చ. కలయఁగ వారిదేవతలు గాంచుసరోవరదంభదర్పణం, బులపయి దట్టపుంజిలుము వోవఁగఁదా రలకంచు గీయఁగా, బలె నలువంకలం గలయఁ బాయక తేలుచుఁ బద్మరేణువుల్, కలఁకులఁ బాసి పోఁ జెలఁగెఁ గ్రేంకృతు లిచ్చుమరాళమాలికల్. ఆము. ౪. ౧౭౦.

క. అసమయంబునఁ గాంస్యము, గీసినగతి ... ఒక్కనుడి వినఁబడియెన్. ఉ. రా. ౭. ౧౨౬.

౩. గంటమున్నగునవి కొడుపున్నగువానితో రాచు.

వ...అందెచప్పుడున్ గింకిణీరవంబును నుఱుమగీసినగతిన్ దేఁటి మ్రాసినక్రియ...మనుచ. ౪. ౧౧౫.

౪. అఱుగఁదీయు.

సీ. ఇందు గీసినరీతి నింపుకించుక చేరి గిలుబాఱుఁ దల్లిపైఁ గలపసిండి. పాండు. ౩. ౧౬.

౫. బలపము మున్నగువానితో పలక మున్నగువానిపై గీచు. (శ. ర.)

జ: గీఁత, గీఁతకట్టె, గీఁతకత్తి.

గీరథుఁడు. సం. వి. అ. పుం-రథమువలె వడిగలవాక్కు గలవాఁడు-బృహస్పతి. (త్రి. ని.)

గీరన(నం)గింజే. వి. బాల్యక్రీడావిశేషము.

సీ. తూరనతుంకాలు గీరనగింజలు పిల్లదీ వాలంకి బిల్లగోడు. కాశ. ౩. ౩౩.

http://telugthesis.com

మ...పింపిళులు కుచ్చిళ్ళ గీఱనంగింజ లో, మనగుంటక్ కనుమూసిగంత నలుగంబాలాట ... కళా. ౬. ౨౦౨.

సీ...గీఱనగింజ కొండకోఁతి...హంస. ౩. ౧౮౬.

ఉ. చారుచిరత్నరత్నమయసౌధముల న్బురివైశ్యకన్యక, ల్గీఱనగింజ లాడుచుండి...శకాం. ౨. ౧౯.

గీర్ణము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. మ్రింగఁబడినది. ౨. వర్ణింపఁబడినది; పొగడఁబడినది.

గీర్ణి. సం. వి. ఇ. స్త్రీ. ౧. వర్ణింపుట; స్తోత్రము. ౨. నిగరణము, మ్రింగుట.

గీర్దేవి. సం. వి. ఈ. స్త్రీ. వాగ్దేవి, సరస్వతి.

గీర్పతి. సం=గీఃపతి.

గీర్బాణుఁడు. సం=గీర్వాణుఁడు.

గీర్వాణకుసుమము. సం. వి. అ. న. దేవకుసుమము, లవంగము.

గీర్వాణుఁడు. సం. వి. అ. పుం-వాక్కు బాణముగాఁ గలవాఁడు; వేదశాస్త్రరూపవాక్కును వివరించి చెప్పువాఁడు; స్తుతిరూప మగుమంత్రాదికము వినఁ గోరువాఁడు- దేవత, వేల్పు.

గీఱ. వి. (√గీఱు) గీఁత, రేఖ.

రగడ. కన్నెచంటిముంటిగీఱఁ గన్నఁ గన్నతల్లి దిట్టు...వరాహ. ౩. ౯౨.

గీఱు. అ. క్రి. నాటు, గ్రుచ్చుకొను.

చ...ద్రౌపది నింతకాల మప్పులకు నలంచుచుండె మదిఁ బాయవు గీఱినయమ్ము లట్ల...భార. ౩. ౩౬.

ఉ...వృకోదరుండు పదితూపులు పాములు పుట్టలోనికిం, దూఱినయట్లు గాఁ బ్రబలకోర్బల మేర్పడ నేయ నెమ్ములన్, గీఱిన మూర్ఛ వచ్చి యొఱగెన్...భార. భీష్మ. ౨. ౩౯౭.

సీ. పాంచాలి నవమానపఱచిన తెఱఁగును నయ్యుంతి వెనుక రా నడవిఁ గల[illegible]దంబును మది గీఱియుండక మఱి పెట్టు లొలిపె నీకు...భార. ఆశ్ర. ౧. ౧౧౭.

స. క్రి. ౧. (పండ్లతో) చీకు.

సీ. ఎఱది గీఱిన జీర లేర్పడఁ దునుముట్టఁ జీకిన నులిపచ్చికీకసము. ఆము. ౬. ౧౩.

౨. ఛేదించు.

వ...ఇట్లు మనుహూనను దేయుపాయకంబులు ...మర్మంబులు గీఱియు...ఉ. హరి. ౧. ౨౪౭.

౩. భేదించు.

క...గీఱునె సాత్త్వికులబుద్ధి గిల్బిషచయముల్. నృసిం. ౧. ౯౫.

౪. (గోళ్లతో మసుకు) దువ్వు.

ఉ. చేరఁగ రార నీకురులు చిక్కువరించెన నంచు నేర్పుతో, సారసగంధి పిల్చి బిగిచన్నులు వెన్నున నాన నిల్పి శృం, గారపువింతమాటల వికావిక వాని నగించి నవ్వుచుం, గూరిమి మీఱ గీఱి కొనగోటఁ జిటుక్కన నొక్కఁ జొక్కఁగన్. శకాం. ౨. ౭౮.

శా. పన్నీటన్ నయనంబు లొత్తెఁ దనువుం బాటీరపంకంబులోఁ, జెన్నారం బదనిచ్చె గీఱి సిగ వేసెన్ దాయెతు ల్సౌటై...హంస. ౧. ౪౫.

జ: గీఱ, గీఱుగాజా, గీఱుడు, గీఱునామము, గీఱుబొట్టు.

గీఱుగాజా. వి. (√గీఱు) ఒకవిధమైన గాజా. (శ. ర.)

గీఱుడు. వి. (√గీఱు) ౧. గోఁకుడు. ౨. భేదనము. (శ. ర.)

గీఱునా(ర్నా)మము. వి. (గీఱు + నామము) గోటితో గీఱి తీర్చడిబొట్టు.

సీ. తెఱవ కస్తురిచుక్క దీర్చి వచ్చిన చెక్కు గీఱునామము నాఁటితీయఁ గేరు...విజ. ౨. ౩. ౧౩.

సీ. నెలరేక నుదుటిపై నీ రైనకమ్మఁగస్తూరిగీర్నామంబు [illegible] మీఱ. ఇందు. ౧. ౨౦.

http://telugthesis.com

గీఱుబొ(ర్బొ)ట్టు=గీఱునామము.

గీ. వెలయ మృగనాభి గీర్బొట్టు వెట్టినారు...నై ష. ౮. ౬౩.

గీ. కలికి కాటుకగీర్బొట్టు పలుఁగుపేరు, జాతి గాఁ దాల్చి నెఱిమించ జంగ మగుచు... హ ర. ౫. ౪౦.

గీవు=గిరవు. అప్ర. (శ. ర.)

గీష్పతి. సం=గీఃపతి. (ఈశబ్దము పాణినీయమునకు విరుద్ధము.)

ఉ. ...గీష్పతి యేమి చెప్పె నిటక్రింద బలారికిఁ గామవిక్రియా,దుష్పథవృత్తికిన్ ... నైష. ౪. ౨౯.

గు

గుంజె. వి. (క. గుంజె) ౧. స్తంభము.

సీ. నికలంపుఁదజ్జపోలిక డొంకుచేతులు పందిలి గుంజలపగిది కాళ్లు. ప్రబంధ. ౬౨౨.

౨. రాట్నముయొక్క అవయవము. (ఇది స్తంభమువలె నుండును.)

క. వడిదారము చెవులుం ద్రొక్కుడుపలకయు దిండు కదురు గుంజలునుం ద్రొక్కుడుబొమ్మయునుం ద్రిప్పుడు,పుడుకయునుం గలుగురాట్నములు గైకొనుమన్. శుక. ౨. ౪౧౯.

గుంజ. సం. వి. ఆ. స్త్రీ. ౧. గురిజ, గురివెంద. ౨. రెండుగోదుమగింజలయెత్తు. ౩. అవ్యక్తమధురధ్వని. ౪. తప్పెట, వాద్యభేదము. ౫. గంజ, కల్లుదుకాణము. (వాచ) ౬. ఉప్పళము, ఉప్పుఁబత్తు.

గుంజత్. సం. శత్రు. అవ్యక్తమధురధ్వని చేయుచున్న.

గుంజనము. సం. వి. అ. న. అవ్యక్తమధురధ్వని.

గుంజెనునుఁగు. స. క్రి. పరిహాసముచేయు. (శ. ర.) వి. ఎలుఁగుగొడ్డాట. (శ. ర.)

గుంజము. సం. వి. అ. పుం. ౧. అవ్యక్తమధురధ్వని. ౨. గుచ్ఛము, పూలగుత్తి.

గుంజాటన. మి. వి. వ్యసనము. (శ. ర.)

గుంజిక. సం. వి. ఆ. స్త్రీ. గురివెందపూస.

గుంజితము. సం. వి. అ. న. అవ్యక్తమధురధ్వని.

గుంజిలి^{1}. వి. గోపనము, దాఁపురము. (చూ. గుంజిలిపెట్టు^{1}.)

జ: గుంజిలిపెట్టు 1.

గుఁజిలి^{2}. వి. (బ. గుంజిళ్లు) చేతులు కట్టుకొని రెండుకాళ్లు చేర్చిపెట్టి కూర్చుండి లేచుట. (బ్రౌ. శ. ర.)

సీ. గుంజిళ్లు పెట్టించుకొనుమేటి పిళ్లారి కుడుముదాలుపు పెద్దకడుపువేల్పు. సాం. ని. దేవ. ౨.

జ: గుంజిలిపెట్టు^{2}.

గుంజిలిపెట్టు^{1}. అ. క్రి. (గుంజిలి^{1} + పెట్టు) గోపనముచేయు, దాఁచు.

ఉ. కావరమెత్తి యిట్టు తనుఁ గాఱియపెట్టుచునున్నదాని ని,చ్చావతిఁ జూచి లేచి రభసంబున రెడ్డనపల్కె నోసి నీ,చేవ యెఱింగి కాదె మును చెప్పక గుంజిలిపెట్టియున్కి నీ,వేవల దన్న వేఁడుకొనవే మఱి యేనయి చెప్పినాఁడనే. వేం. పంచ. ౪. ౪౬౯.

గుంజిలిపెట్టు^{2}. అ. క్రి. (గుంజిలి^{2} + పెట్టు) గుంజిళ్లుతీయువానివలె పైకిఁ బోవుచుఁ గ్రిందికి వచ్చుచుండు.

క. పెంకెమట జాఱ దోవతి, పింకెలు మాటికిని గాళ్లఁ బెనఁగొనఁ గడుఁబుల్, గుంజిలివెట్టఁగ వేలుపు,లంకెలఁ గూడంగఁ జని హాళాహాళి మెఱయన్. వాల్మీకి. ౩. ౮౧.

గుంజో. స. క్రి. (క. గుంజా.) ౧. (వ్య. మొ.) జాడించు.

శా. తారాప్రోష్ఠులఁ గాలసూతుఁడు వియద్ద్వారా
శ్రీ వేఁటాడి ప్రాఙ్ణోరంభం బనుబుట్టఁ బెట్టి ను
లి వాయుం గుంజి యీఁ దాఁటఁ జె,న్నార
నైవ్యచివజాలమో యనఁగ శోభాకించనత్వం
బునన్,దారానాయకమండలం బమర వస్త్ర
స్రావకూటంబునన్. కాశీ. ౪. ౯౬.

సీ. అని చిన్నకూఁకటిఁ బెనఁచినజడ పట్టి గుంజి
యీడిచి చెంపఁ గొట్టి తిట్టె.హరిశ్చ.౫.౧౭.

౨. లాగు, బలాత్కారముగానీడ్చు. (బ్రౌ, చి.ని. ధాతుమాల.)

సీ.కరముష్టిదండ మొక్కఁడు తీసి పోవైచె నంజ
కొక్కఁడు శిఖ గుంజి యడిచె. హరిశ్చ. ౪. ౧౬౨.

3. ఊదుకు; బట్ట ఊదికినట్లు కొట్టు.

సీ... అయ్యోడకుఁ జీరలు గుంజునొక్కచాకిత
యీఁ దా నొంటి వచ్చి. భోజరా. ౪.౧౪౫.

ఉ...భక్తవస్త్రావళి గుంజుచో... చెన్న. 3.౧౯౭.

సీ. పాదంబు లిరుచేతఁ బట్టి గుంజుండు జర్జరితం
బుగా వీనిఁ జట్టురాత. కాశీ. 3. ౧౫౭.

వి. ౧. ఈఁతచెట్టు తాటిచెట్టు మున్నగువాని మొవ్వ.

(దుర్భిక్షవర్ణనము.) గీ...ఈఁత, గుంజు మొదలు
గఁ దిన దొరఁకొనియె జనము.కాశీ. 3.౧౫౧.

౨. తాళపేశము.(తాటితేగ మొనయందు బుఱ్ఱలో నుండెడుగిజురు. శ. ర.)

గీ. తాళపేశంబు గుంజనఁ బోలు నభవ. ఆం.
భా. ౨. ౭౭.

3. ఫలాదులలో అనుకుగా నుండుసారము,గుజ్జు. (బ్రౌ)

జ: గుంజుకొను, గుంజులాడు.

గుంజుకొను. స. క్రి. (√గుంజు)లాగుకొను.(బ్రౌ)

గుంజులాడు. అ. క్రి. (√గుంజు) పెనఁగులాడు. (బ్రౌ.)

గుంట=కుంట.

(చిన్నగొయ్యి, గుంత.)

వ...గరువునేలల గుంట లొనరించి ... మనుచ.
౪. ౬౦.

(చిన్నచెఱువు, అల్పతటాకము.)

గీ. కుంట గుంట యనంగఁ జేర్కొనఁగ వచ్చు,
నల్పమైనతటాక మార్యాసమేత. ఆం. భా.
౧. ౧౬౨. ఆము. ౪.౨౩౬.

(కొండ్ర)

గీ. చ్రబలు సీతానివృత్తి కొండ్ర యన గుంట,య
నఁగ...ఆం. భా. ౨. ౨౩౩.

(భూపరిమాణవిశేషము. శ. ర, బ్రౌ.)

జ: గుంటక, గుంటకలగర, గుంటక్రోవి, గుంటగలిజేరు, గుంటచాళ్లు, గుంటమూలము, గుంటనక్క, గుంటప్రొయ్యి, గుంటమారి, గుంటలుపడు.

గుంటక. వి. (√గుంట-క. కుంటె) దున్ని విత్తులు చల్లినవెనుక నేల సవరచేయుసాధనము. (చి.ని, శ. ర, బ్రౌ.)

సీ. గుంటక నాఁగను గొఱ్ఱు నా...పరఁగును కృ
షి,సాధనభేదముల్ ... ఆం. భా. ౨. ౨౩౩.

గుంటకలగర. వి. (√ గుంట) భృంగరాజము శ్రీ. ఆం. భా. ౨. ౬౯. (గుంటగలగర-శ.ర,చి.ని.)

గుంటక్రోవి. వి. (గుంట + క్రోవి) ఒకరకముపిరంగి. (చి. ని-గుంటక్రోవ. బ్రౌ, శ. ర.)

గీ...గుంటక్రోవి,జబురుజంగి తుపాకి జజ్జా యనం
గ, వెలయు నగ్ని ప్రసారణాఖ్యలు మహేశ.
ఆం. భా. ౨. ౨౧౭.

గుంటగలిజే(ల్జే)రు. వి. (గుంట+గలిజేరు) గుంటకలగర, భృంగరాజము శ్రీ.

గీ. గుంటగలిజేరు కలగర గుంటకలగ,ర యనఁ జె
న్నొందు నా భృంగరాజసంజ్ఞ.ఆం.భా.౨.౬౯.

సీ... గలిజేరు గుంటగల్జేరును. హంస. ౪. ౧౦.

గుంటచాళ్లు. వి. బ. (గుంట+చాళ్లు)బాలక్రీడావిశేషము.

సీ...పుట్టచెండ్లుప్పనఁబట్టె లాలంకులు గుడుగు
డుగుంచాలు గుంటచాళ్లు... గీ. ఆదిగా నై

http://telugutthesis.com

వక్రీడ లాడి రచట, రామకృష్ణులు గోపదారకులఁ గూడి. వి. పు. ౬. ౨౦౨.

గుంటదూలము=కుంటదూలము. (శ. ర.)

గుంటనక్క. వి. (గుంట + నక్క) చిన్నజాతినక్క, కిఖి. (శ. ర.)

గుంటప్రొయ్యి. వి. (గుంట + ప్రొయ్యి.) గుంట త్రవ్వి యేర్పఱచినప్రొయ్యి. (శ. ర)

గుంటమారి. విణ. (గుంట + మారి) దుర్మార్గుఁడు.

గీ. వాఁడు నానాఁటి కభివృద్ధి వఱలఁ బెరిఁగి, కాఁకలను దేఱి గడిమీఱి గట్టిపాఱి, రాలుగాయతనాన బేరజపుదారి, నారితేఱియు బలుగుంటమారి యయ్యె. హంస. ౫. ౧౧౦.

గుంటలుపడు. అ. క్రి. (√ గుంట.) పల్లమగు, లోఁతగు.

వ... వెన్నంటుకొనినయుదరంబులు గుంటలుపడినకన్నులు... దశా. ౨. ౫౩.

గుంటి. వి. ౧. చేనిభాగము. (శ. ర.) ౨. దున్నుటమొదలగువాని కేర్పఱచుకొన్న భూభాగము. (బ్రౌ, శ. ర.)

గుంటిక్రోవి. వి. (గుండు + క్రోవి.) ఒకవిధమైనతుపాకి.

వ... పిరంగులధింధిమ్ములు... గుంటిక్రోవులడబ్బుడుబ్బులు... ప్రబంధ. ౬౭౭.

గీ. క్రోవులను గుంటిక్రోవులఁ గోటమూఁక, యలముఖంబునఁ దొట్టినబలము నెల్ల, మంగలములోనిపేలాలమాడ్కిఁ బేల్చె. రా. వి. ౫. ౨౨.

గుంటు. వి. ఒకజాతియాయుధము.

గుంటుకాఁడు=గుంటు అనునాయుధముకలవాఁడు.

సీ. ఎంచనుర్వుడు నేయు నేనికకాని ముక్కుయ్యలువడ త్రేయుగుంటుకాని. కు. సం. ౧౧. ౮౧౦.

గుంఠనము. సం. వి. అ. న. ౧. కప్పుట. ౨. పూయుట.

గుంఠితము. సం. విణ. (అ. ఆ. అ) ౧. కప్పఁబడినది. ౨. పూయఁబడినది.

గుండ^{1}. వి. ౧. గుడ్డ, బట్ట.

సీ. ఎండగట్టినకావిగుండలకెంజాయ చిగురుజొంపంబులచెన్నుఁ బెంప. యయా. ౨. ౫౦. (శ. ర. పా.–'ఆఱఁగట్టినకావిచీరల' ముద్రి. పా.)

గుండ^{2}. (సం. గుండకః) పొడి. (శ. ర, వా.)

జ: గుండాడు.

గుండ^{3}. ప్ర. ద్రు. పంచమీవిభక్తిప్రత్యయము.

గీ. కైకొనక సమిధలు తొంటికరణిఁ గోయు, చుండె ఖండితతర్జనిగుండ నెత్తు, రెమక మొదలుగ లేదయ్యె నించుకైన, భూతియె వెడలె నార తపోవిభూతి. వరాహ. ౧౨. ౨౫.

స్రగ్విణి. దండకారణ్యమధ్యంబుకాల్దోవలో, గుండ నేఁ గవ్వపుంగొండకుం బోవ... ప్రబోధ. ౫. ౯౭.

గుండఁగి. వి. సలిలకుక్కుటము, నీరుకోడి.

గీ. సలిలకుక్కుటనామంబు వెలయు నీరు, కోడి యనఁ బుల్లగొరకన గుండఁగి యన. ఆం. భా. ౨. ౯౨.

గుండఁడు. వి. (క. గుండ) బంటు, దాసుఁడు.

సీ. బానసీఁ డవ బంటు పరవుఁడు గుండఁడు నాఁగ దాసాఖ్యలు గాఁగఁ దనరు. ఆం. భా. ౨. ౪౭౭.

ఉ. గుండనికిం బసిండిపనిగో రడిబండకు వెండితాయెతుల్, లండికిఁ జేకడెంబు పదిలంబుగ గుమ్మితకాని కందెలుల్, బెండెము బాడుగోలునకు భృత్యునకున్ స్మైడనూలు చాటుకో, దండున కుంగరాలు మొలత్రాడులు గుంటెనకానికియ్యఁగల్. హంస. ౫. ౧౩౮.

సీ. ఆకతాయ బికారి యడిబండ గుండఁడు మొం

డికట్టె గులాము మెప్పె గోభ్రు. హంస. ౫. ౧౧౩.

గుండకము. సం. విణ. (అ. ఆ. అ) మలిన మైనది. వి. అ. పుం. ౧. పొడి, గుండ. ౨. స్నేహపాత్రము, చమురుపాత్రము. ౩. అవ్యక్తమధురధ్వని.

గుండక్రియ. సం. వి. ఆ. స్త్రీ. ఒకానొకరాగము.

సీ. గుజ్జరి మలహరి గుండక్రియ వరాళి దేవగాంధారియు... ప్రబంధ. ౯౫.

గుండగొయ్య. వి. దుష్టుఁడు. (శ. ర-'మూర్ఖుఁడు' అని బ్రౌ)

గుండము. వి. (సం. కుండం. త. కుంటం.) నిప్పుల గుంట.

ద్వి. ఈగుండములు సొచ్చి యొలమిఁ జొట్టియును,
జాఁగిలిపడియుండు సర్పముల్ పెక్కు. రం. రా. యు. ౨౯౦ పా. ౨౦ పం.

సీ. అవలవ మందు సెట్టినిచంద్రమల్లెలచోద్యంపు గుండాలు చొచ్చువారు. క్రీడా. ౧౪౨.

౨. (నద్యాదుల)లోఁతుభాగము.

సీ. చామచన్నులతోడ సరివత్తు మని కోకములు దండిగుండాన మునిఁగె నేని, యతివమై దొరయుదు నని సువర్ణశలాక వహ్నిలోపలఁ జొచ్చి వచ్చె నేని...విక్ర. ౫. ౧౬౦.

ఉ. గాములమేటి లోకములకన్న తమమ్ములమిత్తి యామినీ, భామ తొలంగుబావ సెకవాఁకల గుండము...కృ. శకుం. ౩. ౭౯.

గుండము. సం. వి. అ. పుం. వాసన గలయొకవిధ మైనగడ్డి.

గుండా. వి. ధీరుఁడు. (బ్రౌ, శ. ర.)

గుండాడు. స. క్రి. (గుండ² + ఆడు) గుండగాఁ జేయు, పొడిచేయు.

సీ. దుండగంబునఁ బూలగుండాడ వికలితవృత్తిఁ గల్పకవాటి వీటిఁబోయె. వరాహ. ౧౦. ౧౫.

గుండారోచని. సం. వి. ఈ. స్త్రీ. కాంపిల్యము, కంపిల్లము ౧.

గుండారోచనిక. సం. వి. ఆ. స్త్రీ.=గుండారోచని.

గుండాల. సం. వి. ఆ. స్త్రీ. జలోద్భూక, ఒకవిధ మైనగడ్డిదుబ్బు.

గుండాసిని. సం. వి. ఈ. స్త్రీ. ఒకవిధ మగుగడ్డి.

గుండికము. సం. వి. అ. పుం. (బియ్యము, మొదలగువాని) పిండి.

గుండిగ. వి. (సం. కుండికా. త. కుండిగై.) వెడల్పునోరు గలలోహపాత్రము. (శ. ర)

గుండితము. సం. విణ. (అ. ఆ. అ) ౧. పొడి చేయఁబడినది, పిండి చేయఁబడినది. ౨. కప్పఁబడినది.

గుండీ. వి. (క. గుండ. త. గొండి) బొత్తాము. (శ. ర.)

గుండు. వి. డు. (సం. గండః. క. గుండు. త. కుండు.) ౧. గుండ్రపురాయి; పెద్దఱాయి.

సీ. వర్తులశిలపేరు వఱలు గుండనఁగను ... ఆం. భా. ౨. ౨౯.

గీ. కోపమున హలధరుఁ డొకగుండు వైవ. భాగ. ౧౦ ఉ. ౫౪౪.

గీ. నల్లసేనపుగుండులు నడచినట్లు. ఉ. హరి. ౪. ౨౬.

గీ. అంటుకొను నధ్వరాశ్వ మగ్గుంటితోడ. జై. భా. ౪. ౭౬. పాండు. ౫. ౨౪౦.

౨. తూనికఱాయి. (శ. ర.)

౩. పిరంగి తుపాకిలోనగువానిగుండు.

వ... పౌండ్రభూపాలుండు యదువీరునగరంబు కలుకోట ... దంచనపుగుండ్లం బడవైచియు ...ఉ. హరి. ౩. ౩౬.

౪. ఉండ, గోళకము.

గీ... గుండన నుండ నా నమరు గోళ, కాఖ్య... ఆం. భా. ౨. ౨౭౫.

http://telugthesis.com

౫. పర్వతము.

సీ. ఒంటిగా మడికానుగుంటిపైఁ గూర్చుండి సంజకెంజాయపెజ్జడలు దాల్చి. నరస. ౨. ౧౨౯. అచ్చ. రా. సుం. ౫౭.

౬. నగలలో నమర్చెడుబాయి.

సీ... రెండుగుండ్లముంగరలు మైజాఱుచీరలు. శుక. ౨. ౩౩౨.

౭. పోటకు కట్టుగుండు, కపిలెగుండు. (శ.ర.)

౮. లంగరు.

సీ. బెడిదంపుగాలిచే బెదరి యెత్తినచాఁప విడిచి గుండ్లను డిగవిడుచుటయును. దశకు. ౧౦. ౬౩.

విశ. గుండ్రనిది, వర్తులము. (చూ. గుండుసున్న, గుండుఁబులుఁగు.)

జ: గుంటిక్రోవి, గుండుఁబులుఁగు, గుండుకొను, గుండుఁగిలు, గుండుగుత్త, గుండుజల్ల, గుండుసున్న, గుండ్రాయి, గుండ్లుబెండ్లాడు.

గుండుఁబులుఁగు(ల్గు). వి. (గుండు + పులుఁగు) చక్రవాకపక్షి.

గీ. గుండుఁబుల్గులమదికుందు చెందుమందు, దోఁచె నెత్తమ్మివిరివిందు... రా. వి. ౩. ౨౯.

గుండుఁబులుఁగులవేఁటకాఁడు=కోకారి, చంద్రుఁడు.

(వెన్నెలవర్ణనము) వ... గుండుంబులుఁగులవేఁటకాఁడు కాముకసంకేతనికేతనగచ్ఛదిచ్ఛాభతులపై వైచినపువ్వువలలచిమ్మన... బహు. ౩. ౫౯.

గుండుకొను. స. క్రి. (గుండు + కొను.) చుట్టుకొను, ఆవరించు.

క. గుండుకొని చూచుమానిసి, తండముఁ దలఁగంగఁ ద్రోచి తత్కారి వెస నా, చండాలుఁ దెచ్చి భూజన, మండలి కభిషిక్తుఁ జేసె మంత్రులు చూడన్. వాసిష్ఠ. ౪. ౧౦౩.

గుండుగిలు. అ. క్రి. (√ గుండు) చుట్టచుట్టుకొని పడు.

వ... అయ్యుభయబలంబులుఁ దలపడునప్పుడు కొండలపాటులం జదియువారును దరువుల ప్రేటుల వ్రాలువారును గండశైలంబులకాఁకున గుండుగిలువారును ... భా. రా. యు. ౧౪౩౨.

చ. జయమునఁ బొంగి పెల్లుగ నిశాచరవల్లభుఁ డార్వ సేనలుం, బ్రియమున నొక్కపెట్ట వలిరేఁగి నభంబు పెలంగ నార్చినన్, భయమున దండు గుండుగిలఁ బాఱుడు నాసమవర్తి యొంతయున్, రయమున నుద్భటారుణతురంగసమాహరథాధిరూఢుఁ డై. నిర్వ. ౫. ౫౮.

గుండుగుత్త. వి. (గుండు + గుత్త) సమస్తస్వాతంత్ర్యములతో నిచ్చెడుగుత్త. (శ. ర)

గుండుజల్ల. వి. (గుండు + జల్ల) పెద్దగంప. (శ.ర.)

గుండుములుపుగాఁడు. వి. పక్షివిశేషము. (బ్రా, శ. ర.)

గుండుసున్న. వి. (√ గుండు) గుండ్రనిసున్న.

(వ్యవ) వానికి లెక్కలలో గుండుసున్న వచ్చినది=వాఁడు లెక్కలపరీక్షలోతప్పిపోయినాఁడు.

గుండె(డియ). వి. (త. కుండి. క. గుండిగె.) ౧. గుండెకాయ, హృదయము; మనస్సు.

గీ. అనిమిషులగుండెలో గాలమ్రిలలోక, నేత్రమున నాటి వేధించునెరను ... రావణుఁడు డించె... ఉ. రా. ౧. ౧౪౯.

చ. భుజమున నున్నవానరునిగుండియ దండియకొంబు నీకుఁ గా, భుజబలసార యిమ్ము కొనిపోయెద నాయెద దీర మన్ప్రియా, సుజ కన... వేం. పంచ. ౪. ౯౬. ఆం. భా. ౨. ౧౩౨.

సీ. ఎదిరించుకరి నైన బెదరించుహరి నైన గండడంపఁగఁ జాలుగుండెపటము. ఇందు. ౧. ౧౫౨.

౨. ధైర్యము.

సీ. పాండుపుత్రులబహిఃప్రాణంబు నుత్తమశీలసము [illegible]లతనయఁ, గొనిపోవుకంతటిగుం

డె గర్గైన విమోహాంధమానసుఁ డైనసైంధవు
నకు. భార. అర. ౬. ౧౯౭.

ఎన్నిగుండెలుకలవు:- ధైర్యము చాలదనిభావము.

గీ. అనిన గజగజ వణఁకుచు నయ్యురంగ, ధాము
కోవెల మున్ను తాతలతరంబు, నాఁటనుండి
యు మాకుఁ గాణాచి గాదె, యెన్నిగుండెలు
గల వయ్యా యింతపనికి. విప్ర. ౫. ౧౭.

గుండెగూడఁబెట్టు=మనసు ధృఢపఱచుకొను.

ఆ... వానియలుకకు నే నైన, గుండెగూడఁబె
ట్టియుండ వెఱతు. వి. పు. ౧. ౧౫౭.

గుండెతల=వక్షము, ఱొమ్ము.

గీ. గుండెతల బిట్టు దన్నినఁ గూలుచుండెను. దశ
కు. ౬. ౧౪౩.

గుండెలుసీరగు=ధైర్యముచెడు.

క. చారులచే గాండీవి మహారథికులతోడ వచ్చె
నని విని గుండెల్ నీరై సైంధవతనయుఁడు,
పేరోలగముండి బిట్టు పిఱువడి చచ్చెన్. జై.
భా. ౮. ౧౫౬.

గుండెపట్టుకొను=ధైర్యము తెచ్చికొను.

వ. మహాత్మా వినోదప్రవృత్తుం డైనవాగ్వాదంబు
నకు నీదిగంబరునిమీఁద నింత తెగం బని లే
దని ప్రియంబు చెప్పినఁ గాపాలికుండు ప
ట్టైం బొఱలోపలఁ బెట్టిన జైనుండును గొం
త గుండెపట్టుకొని యోయి సోమసిద్ధాంతా
శాంతుండవై భవదీయదర్శనంబున భోగమో
క్షంబులఁ గలతెఱం గెఱింగింపు మనిన... ప్ర
బోధ. ౩. ౪౦.

గుండెలుతీసినబంటు=భయస్థాన మగుగుండెకే లేనివాఁడు, మహాధీరుఁడు. (వా)

నీగుండెలలో నిద్రపోయెదను:- నన్నెప్పుడును మఱవకుండునట్లు నీకు భయంకరుఁడనుగా నుందును. (చూ. తేఁడు)

జ: గుండెకాయ, గుండెవగరు.

గుండెకాయ. వి. (గుండె + కాయ) కాయవలె నుండుహృదయావయవము, క[illegible]

గీ... దొడ్డనారసమున గుండెకాయ, వగల బి
ట్టేయుటయును... భార. ద్రో. ౩. ౯౫.

ఆ. కపటధర్మకంచుకంబున వెలసిరి, గాని సత్యపు
రుషకారపరులు, గాన పాండుసుతులు వార
ల నమ్మఁగఁ, గాదు నేత గుండెకాయ యిడిన.
భార. శల్య. ౨. ౩౯౭. వేం. పంచ. ౪. ౭౪.

గుండెవగరు. వి. (గుండె + వగరు) పశువులకువచ్చుశ్వాసరోగవిశేషము.

క. కలియుచు వెంపలివేరును, నలియంగా నులిచి
ముక్కునస్యము సేయన్, బలుచగుదగ్గును వ
గరును, దలిపిగ మఱి గుండెవగరుఁ దీఱుం బ
సికిన్. గోచికి. ౧. (చి. ని.)

గుండ్ర¹. విణ. ('గుండ్రము'నకు అంత్యవర్ణము లోపింపఁగా మిగిలిన రూపము. దీనికి వృత్తియందు నిగాగమము వికల్పముగా వచ్చును.) వర్తులము.

ఉదా: గుండ్రకడుపు, గుండ్రనికడుపు, గుండ్రమొగము, గుండ్రనిమొగము.

వి. బ. ౧. పింపికొట్టి చెరుగఁగా వెనుకకు నిలిచినతూంపలు. (శ. ర)

౨. రసమున్నగునవి తీయుటకై చెఱకుమున్నగువానిని నొక్కురాట్నముకోలలు.

మ. ఇలకు న్వ్రేఁగుగఁ బండి తీరవనపుండ్రేక్షు
చ్ఛటల్దీపుల,గ్గలమై వ్రాల నురుస్వనంబులెసఁ
గంగాఁ ద్రిప్పరాట్నంపుగుండ్రలు నాఁ దే
నెకోలంకులం బొరలి పాఱ న్వ్యమ్ముపంకేరు
హంబుల నాడెం దొలుసంజఁ దేఁటివలయం
బు ల్తారఝుంకారముల్. ఆము. ౪. ౧౫౨.

ద్వి. గొనకొన్న రాట్నపుగుండ్రలకరణిఁ, బనిఁ
బూని ఘనకర్మపరతంత్రు లగుచు, నరకంబు
లందు జన్మంబులయందుఁ, దిరుగుచు నిట్లు వర్తి
లెడుజీవులకు. ద్వి. పరమ. ౧. ౨౪ పా. కు.
సం. ౧౧. ౭౩౭.

౩. భ్రమణము, తిరుగుట. (చి. ని.- చూ. గుండ్రిం ను)

గుండ్ర². వి. వృక్షవిశేషము. హంస. ౪. ౯.

గుండ్ర³=గూండ్ర. వి. ఘూకధ్వని, గ్రుడ్లగూబ కూఁత. (చి. ని.)

గుండ్రలుకొలుపు=(గ్రుడ్లగూబ) కూయు.

క. కాకంబులు వాపోయెడి, ఘూకంబులు నగరఁ బగలు గుండ్రలుకొలిపెన్. భాగ. ౧. ౩౪౨.

శ్లో... ఉలూకః కంపయన్మనః, ప్రత్యులూకశ్చ కుహ్వానైర్విశ్వం ద్రాక్షూన్యమిచ్ఛతః. సం. భాగ. ౧. ౧౪. ౧౫.

గుండ్రతుంగ. వి. (గుండ్ర¹ + తుంగ.) ఒకవిధమగుతుంగ, ముస్తాభేదము. (బ్రౌ, శ. ర)

గుండ్రన. వి. (√ గుండ్ర¹) వర్తులత. విణ. వర్తులము.

గుండ్రము. విణ. (సం. కుండలమ్) వర్తులము.

ఉదా: బొంగరము గుండ్రముగాఁ దిరుగును.

జ: గుండ్ర¹, గుండ్రతుంగ, గుండ్రన, గుండ్రించు.

గుండ్రాయి, గుండ్రా. వి. జా. (గుండు+రాయి) ౧. పెద్దరాయి.

క. గుండ్రాతిరూపుఁ గైకొని, తండ్రీ పెక్కేఁడు లిందుఁ దరలక యుంటెన్. అచ్చ. రా. బాల. ౧౪౭.

౨. సన్నెకల్లు.

శా... గుండ్రా డాఁచినఁ బెండ్లి యేమిటికిఁ జిక్కున్ గష్టముష్టింపచా. మనుచ. ౫. ౧౬.

(చూ. మ. సనెకల్ డాఁచినఁ బెండ్లి మానునో కో... కాశీ. ౫. ౩౧౧.)

౩. పాత్రము. (శ. ర, బ్రౌ.)

గుండ్రించు. అ. క్రి. (√ గుండ్ర¹) ౧. తిరుగాడు, తిరుగు; తిరుగఁబడు.

గీ. నీవు మఱి యింటిలోన గుండ్రించుచున్నఁ, గడుపు నిండునె దొరఁ జేరి గాస మడుగు. శుక. ౨. ౩౬౧.

వ. ఇట్లు దాఁకి ... జంభాసురేంద్రుం గిట్టి ముట్టి మూదలించిన నతనిక విదల కబ్బగింపక గుండ్రించి... కు. సం. ౧౨. ౭౪౫.

౨. కడుపులో త్రిప్పు.

ఆ. గుండె నున్నమందు గుండ్రించి పడిపోవు, నంతఁ బాలు చక్కెరందుఁ గలిపి, త్రాగి రెండునాళ్లు తగుపథ్యమున నుండ, మంచు లెవు లడంగు మనుజాలకును. చికి. (చి. ని)

౩. త్రేఁచు.

ద్వి. తిని పులిపోతుపాందిక నన్ను రెక్క, గొనఁ డింటిలోపల గుండ్రించుకొనుచు. ద్వి. పరమ. ౪. ౩౦౦ పా. (చి. ని. పా.)

జ: గుండ్రింపు.

గుండ్రింపు. వి. (√ గుండ్రించు.) గుండ్రించుట. (శ. ర.)

గుండ్లకమ్మ. వి. నదీవిశేషము, ఒక యేఱు.

వ... తీర్థయాత్రాపరులకు సురతరువుకొమ్మ యగు గుండ్లకమ్మయు... కాశీ. ౩. ౧౨౭.

గుండ్లుబెండ్లాడు. స. క్రి. (గుండ్లు + బెండ్లు + ఆడు) చలింపఁజేయు, కదలించు.

ద్వి... వాయువు లాగి లోకపంక్తు, లన్నియు గుండ్లుబెండ్లాడంగఁ దొణఁగె. రం. రా. ఉ. ౧౦ పా. ౧౪ పం.

గుంత=గుంట. వి. (సం. గర్తః) ౧. చిన్నగోయి, గుంట.

గీ. కార్మొసళ్లు సెగళ్లను గవులు విడిచి, తరలి చెంతల నూతిగుంతల వసించెఁ, గెరలి వర్తిలునమ్మహాగ్రీష్మమునను. వేం. పంచ. ౧. ౩౦౭.

ద్వి. అంత కంతకు దట్టమై చెట్టు గుట్ట, గుంత మిఱ్ఱనుమఁ గన్గొన రాక యపుడు. ద్వి. హరిశ్చ. పూ. ౨౧౩౬ పం.

౨. పిఱిఁదిమీఁదిగుంట, కూపకము. (శ. ర.)

[illegible] లోఁతైనది.

గీ. గుంతమోముతు గుఱుకేలు కుంచకముత్రు, మిట్ట
పండ్లును...మార్క. ౫. ౧౮౧.

సీ. వత్సంబు గుంత యై వర్ష్మంబు పరుస నై తెఱ
నోరఁ డ్రేవుడు తీఁగసాఁగ...కాశీ. ౭. ౮౧.

జ: గుంతపురువు.

గుంతపురువు. వి. (గుంత + పురువు) క్రిమివిశేషము.

గీ. కుమ్మపురువు చిక్కపురువు గుంతపురువు, ము
డిపురువు... ప్రబంధ. ౧౩౦.

గుందలము. సం. వి.అ.పుం. మద్దెలమ్రోఁత.

గుందాలము. సం=గుంద్రాలము.

గుంద్ర. సం. వి. ఆ. స్త్రీ. ౧. నాగముస్తె. ౨. ప్రేంకణము.

గుంద్రము. సం. వి. అ. పుం. కాకిచెఱకు, ఒకవిధమైన జెల్లు.

గుంద్రాలము. సం. వి. అ. పుం. చకోరపక్షి, వెన్నెలపులుఁగు.

గుంపించు¹. స. క్రి. (√ గుంపు - త. కుంపమ్) కుప్పవేయు.

క. ఘూకంబు లున్న గుహకును, వాకిటఁ గాష్ఠము
లుఁ దృణము వడి గుంపింపన్, వేకవిసి చిరం
జీవియు, దాకొని తనముక్కఁ గొఱవిఁ దగిలిం
చె వడిన్. నా. పంచ. ౩. ౨౯౭. (శ.ర.పా.)

గుంపించు². స. క్రి. అతిక్రమించు. (శ. ర)

క. చంపినఁ జచ్చెద ననుచును, గంపింపక యోరి
పలువ కతినోక్తుల నన్, గుంపించెదు చావున
కుం, దెంపరి యై పదరువాని తెఱఁగునఁ గుమ
తీ. భాగ. ౬. ౨౬౦.

గుంపు. వి. (సం. గుంఫః. ప్రా. గుంఫో. క. గుంపు. త. కుంబు) ౧. సమూహము; ప్రోగు.

సీ. నిమురపెన్నెఱిగుంపు జడగట్టి సగముమ్మను
మంకు తపము గై కొనినచోటు. మను. ౨. ౯.

మ...కూరగుంపు...ఆము. ౧. ౯౨.

సీ...పెనుగాలిగుంపు వీవ. శుక. ౧. ౧౯౬.

దండకము...గుంపులై యింతులం గూడి యాభీ
రులా దేవతా నేతకుఁ జాతర ల్సేయు...పారి.
౩. ౩౯.

చ. కరితురగాదిఘట్టనము గాలియు నొంపదె
యొంటి యున్నయ, త్తరువు ననేకభూరుహ
వితానము గుం పయి పేర్చి బాధలం, బొర
యునె...భార. ఉద్యో. ౨. ౯౯.

౨. నూలు వడుకునపుడు నడుమ నడుమ వచ్చెడి యుండ.

గీ. దివస మంత వితాపోయె నవుర రాత్రె, గుంపు
వంపును లేకుండ గుండుపోఁగు, గాఁ బదారిం
టితరమును గాఁగ నూలు, వడుకరే యంచు
నొండొరుల్ నుడివికొనుచు. శుక. ౨. ౮౧౯.

గుంపులుగట్టు=గుంపులగు.

వ...పట్టణంబునఁ గాఁపురం బున్నవా రందఱుం
దక్కఁ దక్కినవా రందఱు గుంపులుగట్టి...
చనిరి. హర. ౨. ౨౬.

జ: గుంపించు¹, గుంపుగూడు, గుంపుగొను.

గుంపుగూడు. అ. క్రి. (గుంపు+ కూడు) మల్లడిగొను, గుంపుగాఁ జేరు.

గీ. గుంపుగూడె ననెడి పలుకొప్పుచుండు, మల్లడి
గొనె ననంగను మాతృభూత. ఆం. భా. ౩.
౧౦౩.

గుంపులుగూడు=గుంపులుగాఁ జేరు.

క. గుంపులుగూడికొని విచారింపఁగ శాండిల్యుఁ
డది యెఱిఁగి...వరాహ. ౧౦. ౩౫.

గుంపుగొను=గుంపుగూడు. (గుంపు + కొను)

సీ. రమణీయగతిఁ జకోరకుమారికలు గుంపుగొని
యాడువెన్నెలకుప్ప లనఁగ. పె. శకుం. ౨.
౧౯౩

(వృద్ధవేశ్య) గీ. గుంపుగొని చూచువారలఁ గొ
ట్టఁ బూను, వెఱఁగుపడి యింటిబిడ్డల వెక్కి
రించు. శుక. ౩. ౬౯.

గుంపులుగొను=గుంపులు గాఁ జేరు.

క... కుంతీతనయుం, డనిఁ దనివి సనక గుంపులు, గొని యున్నెడ లరసెఁ గలయఁ గురుసైన్య మునన్. భార. విరా. ౫. ౧౭౭.

గుంపులుగుంపులుగొను = గుంపులు గుంపులు గాఁ జేరు.

ద్వి. గుంపులుగుంపులుగొని తన్ను జూచి, సొం పేది రామునిపుద్ధి చెప్పుచును. రం. రా. అయో. ౧౨౧ సా. ౨౯ పం.

గుంపెన¹. వి. ౧. గంతు.

(వేశ్యామాతృవర్ణన.) గీ. వెఱ్ఱి యన రాదు పైఁబడి వెక్కిరించు, గామి డన రాదు మొగమున గంటువెట్టుఁ, బెంకి యన రాదు వట్టిగుంపెన లు వేయు. శుక. ౩. ౨౧.

ఉ. లంపులమారిదాన నిను లాఁచుక మాదిగవాఁ డు గోయ వేఁకొంపకుఁ బొమ్మటంచు మిణుఁ గుర్లు జనింపఁగఁ బండ్లు గీఁటి మైఁ, గంపము వుట్టఁ జేగుదియకట్టెను దిట్టుచుఁ గొట్టఁ బో తు బల్గుంపెన నింటికై చనినఁ గుమ్మరి గాఁడి ని గట్టెఁ గట్టినన్. హంస. ౫. ౬౬.

౨. విజృంభణము. (శ. ర) ౩. పోటు, దెబ్బ.

సీ. బిబ్బోకవతిగబ్బిగుబ్బగుంపెనసొంపు గనును రంబున దివ్యకవచ మొప్ప. శశాం. ౫. ౧౪. (బ్రౌ. పా.)

గుంపెన². వి. ఒకానొకచెట్టు.

గీ. కలికిమొలదేఁటికదుపుల కలికి యులికి, పెనలు గొనియెడుచిన్నిగుంపెనల కేఁగి, మరల కాన ట్టుమెట్టదామరలు చిదిమి, తోఁట నాడుచు మెలఁతుక లిన్నటు మెఱసి. యయా. ౪. ౧౫.

గీ. పూగముల నవ్యకుసుమపరాగ మొసఁగ, నిమ్మ లందును లేఁతపూరెమ్మ లమరె, ననలఁ బెనఁ గొనెఁ జిన్నిగుంపెనలగుంపు, లభినవం బగు వాసంతాగమమున. కవిజ. ౨. ౬.

గుంఫన. సం. వి. ఆ. స్త్రీ=గుంఫనము.

గుంఫనము. సం. వి. అ.న. ౧. కూర్పుట. ౨. మాట లు మొదలగువానిని చక్కఁగాఁ గూర్చుట. (విధము—అనువర్థముతో 'గుంభనము' అని యొక తెనుఁగుకవి ప్రయోగించినాఁడు.)

క. కుంభీనసములు వ్రేలిన, గుంభనమునఁ గుంభి హస్తగురుతరధారా, రంభమున రేయుఁ బగ లున్, గుంభద్రోణములవట్టి కురిసె న్వానల్. కవిక. ౬. ౨౩.

గుంఫము. సం. వి. అ. పుం. ౧. కూర్పు; మాటలకూ ర్పు. ౨. బహుభాషణము. ౩. శ్మశ్రువు.

గుంఫించు. సం. అ. క్రి. గుంఫిత మగు. (చెదరకుండు)

మ. అనురాధీశసమర్పితంబు లగులీలారామకల్ప ద్రుమ, ప్రసవంబుల్ కనుగందవయ్యె విలస త్పాటీరగోరోచనా, ఘుసృణాలేపనపంకితా కలనమై గుంఫించె నారాయణా, స్త్రనము జ్జృంభణ భీమలింగమునకున్ దైతేయరాట్స్వా మికిన్. భీమ. ౪. ౧౪౬.

గుంఫితము. సం=గుఫితము.

గుంబము=గుమ్మము. (శ. ర)

గుగ్గిలము. వి. (సం. గుగ్గులుః. క. గుగ్గిళ. త. మ. కుం గిలియం) ౧. గుగ్గులువు, గుగ్గిలపుఁజెట్టు.

సీ. గుగ్గిల మంచన గుగ్గులువు దనర్చు...ఆం. భా. ౨. ౪౫. హంస. ౪. ౧౧.

౨. గుగ్గులువృక్షపుబంక.

గీ. అగ్గిరవులించి యూవాలు గుగ్గిలంబు, జీడిపుసు కలు కానుగుచిదుగు లగరు. అచ్చ. రా. యు. ౪౩౮.

గుగ్గిళ్లు. వి. బ. (క. గుగ్గరి.) అభ్యూషము, ఉడికిన అనుములు మొదలగునవి.

సీ...అలసందగుగ్గిళ్లు కొణిదెఁడు ... బహు. ౫. ౧౬౩.

సీ. గుగ్గిళ్లనంగను గుల్మాషములు మిఱు ... ఆం. భా. ౨. ౨౫౩.

సా: ఇవి ఇనుపగుగ్గిళ్లు కాని అనుపగుగ్గిళ్లు కావు.

గుగ్గులము. సం. వి. అ. పుం. ౧. గుగ్గిలపుఁజెట్టు ౨. గుగ్గిలము. (వాచ)

గుగ్గులుకుఁడు. సం. వి. అ. పుం. గుగ్గిలపువర్తకుఁడు.

గుగ్గులువు. సం. వి. ఉ. పుం=గుగ్గులము.

గుచ్ఛకణిశము. సం. వి. అ. పుం. ఒకవిధమైనధాన్యము.

గుచ్ఛకము. సం=గుచ్ఛము.

గుచ్ఛపత్త్రము. సం. వి. అ. పుం. తాటిచెట్టు.

గుచ్ఛఫల. సం. వి. ఆ. స్త్రీ. ౧. కదళి, అరఁటి I. ౨. ద్రాక్ష I. ౩. అగ్నిదమని, వాఁకుడు I. ౪. కాకమాచి, కాఁచి I. ౫. నిష్పువి I.

గుచ్ఛఫలము. సం. వి. అ. పుం. ౧. రీఠాకరంజము, కుంకుడు I. ౨. కతకము, ఇందుగు I.

గుచ్ఛము. సం. వి. అ. పుం. ౧. పూలగుత్తి. ౨. మయూరపుచ్ఛము, నెమిలిపురి. ౩. ముప్పదిరెండుపేటలు గలహారము. ౪. తృణాదిస్తంబము, వరిమొదలగువానిదుబ్బు. ౫. పాద.౬. సమూహము.

గుచ్ఛార్ధము. సం. వి. అ. పుం. పదియాఱుపేటలు గలహారము.

గుౙగుంపు. వి. (√గుౙగుౙ?) ౧. అడావుడి.

మ. భుజగర్వంబున నాకరుల్ సురలు నంభోరాశిఁ ద్రచ్చన్ మహో, భుజగగ్రామణిమస్తపుచ్ఛముల నార్పుల్మీఱ నందించునా, గుజగుంపుల్గ ననయ్యో నీ సెలవు మాకున్ జూపు మంచున్ దమో, రజముల్ సత్త్వగుణంబుఁ బట్టి చలపోరన్ జూచుచందంబునన్. ల. వి. ౧. ౧౧౪.

౨. గుసగుస.

సీ. రమ్ము మారునిగుడారమ్మువారు నిజమ్ము గుంపుచోటుల గుజగుంపు శేల. కువల. ౪. ౧౪౨.

గుజగుంపుపెట్టు=అల్లరిపెట్టు.

ద్వి. గొల్లయిల్లాండ్రను గుజగుంపుపెట్టు, వల్లవాగ్రణిఁ బుణ్యు వసుదేవతనయుఁ, బొడగంటివే...ద్వి. సిం. భాగ. ౨. ౩౮ పా.

గుౙగుౙ. వి. ౧. గుసగుస.

ద్వి...గుజగుజలకు నెల్ల గుఱియైతి నింక, నగుబాటు వట్రిల్లె నాతులలోన, మొగ మెత్త నేర్తునే...బస. పు. ౫. ౫౧ పం.

ద్వి. ఇది యేమి గుజగుజ లేకాంతములను, విదితంబుగా నాకు వినిపింపుఁ డనిన. ప్రభులిం. ౨. ౩౬ పా. ౧౦ పం.

౨. గజిబిజి. (చూ. గుజగుజలాడు. ౨. అర్థము.)

విశే. బాధితము. (చూ. గుజగుజయగు.)

జ: గుజగుజయగు, గుజగుజతేకులు, గుజగుజలాడు, గుజగుజపోవు.

గుౙగుౙయగు. అ. క్రి. (√గుౙగుౙ) బాధపడు.

గీ...గుజగుజ యైరి డస్సి, రొల్లఁబోయిరి....వార. ౩. ౧౦.

క. గజము మద ముడిగి తిరుగుచు, గుజగుజయై గిఁకవెట్ట...భాగ. ౬. ౪౦౭.

గుౙగుౙతే(రే)కులు. వి. బ. (√గుౙగుౙ.) బాలికాక్రీడావిశేషము.

సీ. గుజగుజతేకులు గుజ్జనగూళ్లును బొమ్మలపెండిండ్లు నమ్మనములు. దశా. ౮. ౮౧.హంస.౫. ౧౫౫. భోజనుతా. ౨. ౯.

గుౙగుౙలాడు. అ. క్రి. (గుజగుజలు+ఆడు) ౧. గుసగుసలాడు.

గీ...సభవార లందఱు నంత నంత, నల్ల నల్లన గుజగుజలాడుచుండి, రి...భార.విరా.౨.౧౪౬.

చ. గుజగుజలాడ వారిఁ గనుఁగొనల బిట్టదలించి...రాజ. చ. ౩. ౮౩.

౨. గజిబిజిపడు, త్రొక్కులాడు.

ద్వి. ఆతఁ డగస్త్యుని నల్లన గోఁక, నాతఁడు జమదగ్ని వదిమె హస్తమున, నీవిధి నుత్తరం బీక యొండొరుల, నీవు నీ వని చూపి నిఖిలసను

ములు, గుజగుజలాడ ... ద్వి. పారిజా. తృ. ౨౨౩ పం.

గుజేగుజే(లు)వోవు, గుజేగుజేలఁబోవు=గుసగుసలఁబోవు. అ. క్రి. (√గుజేగుజే) గుసగుసలాడు, రహస్యముగా మాటలాడు.

వ. అనుచుం గలదు లే దని పెక్కువిధంబులం దలపోసి గుజగుజలువోవు చుండుదురు...భార. విరా. ౨. ౨౦౧. (చూ. ౨౦౦.)

క. గుజగుజలువోవువారును, గజిబిజిపడువారు...భాగ. ౯. ౫౩౮. (చూ. ౫౩౩.)

క. అని గుజగుజవోవుచు నిప్పని దప్పక దనుజలోకపాలునితోడన్, వినిపింప వలయు నని వేఁచని బాణునిఁ జేరి మ్రొక్కి సద్వినయమునన్. భాగ. ౧౦ ఉ. ౩౭౬.

వ...బోటికత్తియలు...తమలోన గుజగుజలంబోవు చుండిరి...నైష. ౩. ౧౨౫.

గుజేరాతి=గుజేకి, గుజ్జేరాతి, గుజ్జేరి. వి. (సం. ఘూర్జరః.) ౧. ఘూర్జరదేశము, గుజ్జరి.

ద్వి. చిత్తజజనకలక్ష్మీవివాహంబు, గుజరాతికంపులగోడ లిఖింప. రం. రా. బాల. ౭౩ పా. ౧౭ పం. భాను. ౮. ౯౬.

౨. ఘూర్జరదేశభాష.

గీ. అరబి పారసి గుజరాతి యారె మచ్చ, తెనుఁగు కన్నోజి మొదలుగాఁ దెలిసి వ్రాయ, దారిగన్నట్టివాఁడు...యయా. ౧. ౮౭.

౩. నాట్యభేదము.

సీ. నాట్యభేదంబులనామము ల్దనరు జక్కిణి గుజరాతి పేరణు లనంగ. ఆం. భా. ౧. ౧౩౦.

సీ. కులిశాయుధునినిండుఁగొలువులో గుజరాతి మేలుకోపులఁ గొంత మెప్పవడసి. ఉ. రా. ౮. ౧౭౫.

గుజేరానువఱచే=గుజేరాయించే. స. క్రి. (హిం. గుజరానా) ఇచ్చు, సమర్పించు.

గీ. గుడిగుడీఘూమపానవిఘూర్ణమాన, చకితదృగపాంగు హైదరుజంగుఁ గాంచి, నజరు గుజరానువఱచె సౌన్నాకడాని, జాలె మాతఁడు కూర్నిసాతు చేసి. రంగా. ౨. ౯౫.

గుజేరాయించే=గుజేరానువఱచే.

మ...హైదరుజంగును...కని యాత్మ న్నివ్వెఱం గందుచున్, హితమున్ దెల్పుచు నర్జిదాస్తు గుజరాయించెన్...రంగా. ౨. ౧౮౬.

గుజేరి=గుజేరాతి.

(ఘూర్జరదేశము)

రగడ. చెప్పఁ జూపఁగ రాదు ముక్కుముకేమ వీ గుజకేతివాసులు. శుక. ౧. ౧౩౩. (శ.ర.పా.)

గుజోటి. విణ. ధనవంతుఁడు. (శ. ర)

గుజోరు=గిజోరు. వి. పేశము, దేసము. (శ.ర.)

గుజ్జేరాతి=గుజేరాతి. (శ. ర)

గుజ్జేరి. వి. (క. గుజ్జరి) ౧. ఘూర్జరదేశము. (రూ. గుజ్జకి. శ. ర.)

సీ. సరి లేనిమంచిగుజ్జరి నేఁతపట్టుయుఁ బఱ పైన రాయంచగఱులపఱపు. ఉ. రా. ౬. ౧౬౦. చంద్రా. ౮. ౭౦.

౨. రంగులలో నొకటి.

రగడ. కంటకి గుజ్జరి మనుపులు మొదలుగఁ, గలిగినపలువన్నెలపుట్టంబులు. కవిక. ౩. ౧౯౫.

౩. (సంగీ) రాగభేదము.

సీ. గుజ్జరి మలహరి గుండక్రియ వరాళి...ప్రబంధ. ౯౫. హంస. ౫. ౧౨౮.

(బ.) ధాన్యవిశేషము.

వ...ఏడాకుమొలకలు గుజ్జరులు బిరుసులు ...అను నూటనాలుగువగలపైరుల చేరుడుబియ్యంపువట్టిపసాదంబులు...ప్రబంధ. ౧౧౨.

జ: గుజ్జరివాఁడు.

గుజేరివాఁడు. వి. (√గుజ్జేరి.) ఘూర్జరదేశస్థుఁడు.

సీ...గుజ్జరివాఁ డవ ఘూర్జరుఁ డగు. ఆం.భా.౨. ౧౦౩.

గుజ్జు. విణ. (సం. కుబ్జః. ప్రా. కుజ్జో. క. గుజ్జు.) ౧. పొట్టివాఁడు, వామనుఁడు.

ఉ. బొజ్జగలయ్య యుండ్రములభోగి మెఱుంగుఁబసిండిచాయబు, ల్గుజ్జు ... గణనాథుఁడు ...సుద. ౧. ౮.

గీ. గూనివాఁడును బిచ్చుకకుంటు గుజ్జు...భార. అను. ౫. ౧౦౪.

౨. చిక్కనిది.

సీ. గుజ్జుగాఁ గాఁచినగోక్షీరపూరంబు జమిలి మండెఁగలపైఁ జల్లిచల్లి. నైష. ౭. ౧౨౦.

(వెన్నెలపులుఁగులు) వ...ఇంచురసంబుల మించు గుజ్జువెన్నెలల నంజుకొన ... ఘటికా. ౨ ౧౪౭.

వి. ౧. వత్సతరము, కోడెదూడ.

సీ. మంకినాఁ బరఁగుబ్రాహ్మణుఁడు ధనేచ్ఛమై వర్తించు శిక్షింప వలయునట్టి, గుజ్జుదోయిని జట్టిగొని ప్రీతి లంకించియుండ లంకియతోన గండుమీఱి. భార. శాం. ౪. ౪౦.

గీ. కేటిగుజ్జులఁ గట్టినపాటుబండి, యెక్కి శీఘ్రంబ మందకు నేఁగె నెలమి. హరి. పూ. ౫. ౧౪౧.

౨. అను కసురసద్రవ్యము.

క...కోకల నైవేద్యములను గుజ్జుల వన్యానేకఫలభక్ష్యశర్కర, శాకాదులఁ గడిమిమ్రానిజాతరఁ జేసెన్. శ్రీరం. మా. ౭. ౧౦౩.

౩. క్రొవ్వు, వస.

వ...దాక్షాయణీసుతుపొట్ట గుజ్జుఱుక మట్టి... కాశీ. ౮. ౯౫.

సీ. కోర కెవ్వఁడు పదాంగుష్ఠభాగంబున నుడురాజుపొట్ట గుజ్జుఱుక నూఁడె. కాశీ.౩.౩౨.

౪. కుబ్జదారువు, పొట్టికొయ్య.

సీ...గుజ్జునాఁ దనరుఁ గుబ్జదారువు...ఆం.భా. ౨. ౨౩౩.

ఉదా: గుంటకగుజ్జు, దూలపుగుజ్జు, బండిపఱుపుగుజ్జు, మొ.

జ: గుజ్జుఁదనము, గుజ్జునోగిరము, గుజ్జుపొట్లు, గుజ్జుప్రాలు, గుజ్జుమామిడి, గుజ్జువేల్పు, గుజ్జెనగూడు.

గుజ్జుఁదనము. వి. (గుజ్జు + తనము) కుబ్జత్వము. (బ్రౌ)

గుజ్జునోగిరము. వి. (గుజ్జు+ఓగిరము) పులుసు గలిపినయన్నము. (బ్రౌ)

ద్వి. కుడుపున కియ్యెడ గుదగుద లేల, కుడిచెఁడు దెత్తునా గుజ్జునోగిరము. బస. పు. ౩. ౪౨౭పం.

గుజ్జుపొట్లు. వి. (√గుజ్జు) పొట్టికాయలు కా[illegible] [illegible]ట్లు. (శ.ర.) వడ

గుజ్జుప్రాలు. వి. (√ గుజ్జు) ఒకజాతిబియ్యవాఁడ. (బ్రౌ)

గుజ్జుమామిడి. వి. (గుజ్జు+మామిడి) పొట్టి[illegible]ము మామిడి, రాజామ్రము.

సీ. గోరాజగమనుండు గుజ్జుమామిడిపండు కుసుమాస్త్రహరుఁడు ముంగొంగుపసిఁడి. పి. శకుం. ౪. ౪.

గుజ్జువేల్పు(లుపు). వి. (గుజ్జు + వేల్పు) విఘ్నేశ్వరుఁడు. భీమ. ౩. ౧౬౪. రామలిం. ౧.

గుజ్జెనగూడు. వి. (గుజ్జు+ఎన+కూడు-శ. ర.) ౧. బాలికలాడుకొనెడిఒకయాట.

మ. దినముల్ కొన్ని చనంగ నంతఁ గడునర్థిం బొమ్మపెండిండ్లు గుజ్జెనగూళ్లచ్చనగండ్లు పింపిళులు కుచ్చిళ్ల్ గీరనంగింజ లో, మనగుంటల్ కనుమూసిగంత నలుగంబాలాట లోనైనఖేలనముల్ మీఱఁగ బోట్లతో నలరు బాలారత్న మెల్లప్పుడున్. కళా. ౭. ౨౦౨. హంస. ౫. ౧౫౫.

౨. బాలికలు బొమ్మలు పెట్టి యాడుకొనునప్పుడు వండెడివంటకము.

సీ. పాంచాలికాకేళిపర్యాయనామంబు గుజ్జనగూ డనఁ గొఱలుచుండు. ఆం. భా. ౨. ౨౫౮.

ఉగడ. చిఱుదేంట్ల కొసఁగె గుజ్జనగూళ్లు గొజ్జంగ. మనుచ. ౩. ౭౮.

సీ. గుజ్జనగూళ్లను గొమరొప్ప వండించి చెలులకుఁ బెట్టించుఁ జెలువు మెఱసి. భాగ. ౧౦ పూ. ౧౬౭౭.

గుటక. వి. (ప్రా. ఘుట్ట ఇ. క. గుటుకు=గ్రుక్క) ౧. ఒకసారి నోటఁ బోసికొని మ్రింగెడునీళ్లు లోనగువానికొలఁది. (శ. ర.) ౨. ఒకసారిగా మ్రింగుట. (బ్రౌ.)

గుటకలు వేయు=ఉవ్విళ్లూరు; తమకించు.

(వ్యవ.) ఆపిల్ల పాయసము చూచి గుటకలు వేయుచున్నది.

వాఁడు ఆయువతిని చూచి గుటకలు వేయుచున్నాఁడు.

గుటగుట. వి. (క. కుడుకుడు) ౧. వ్యాఘ్రము భల్లూకము వరాహము మొదలగునవి చేసెడుధ్వనివిశేషమున కనుకరణము.

సీ. ఒకవాసరమున దైవికతీర్థ మాడుచో గుటగుటమనుచు నాఁకొన్నకోలు, పులి తటంబునఁ బ్రేఁపపొదనుండి మానిపుంగవుమీఁద నుఱికిన... వరాహ. ౮. ౭౦.

గీ. ఉల్ల మగలంగ నయ్యుగ్రభల్లుకంబు, గుటగుట యటంచు రొప్పి యక్కుటిలుఁ గదిసి. శుక. ౧. ౪౧౦.

సీ. ఘునఘునాఘునసన్నహనకుహనాఘోణిఘోణాపుటీగుటగుటలతోడ... గీ. అవఘళించి... ఘణంఘణారవము రత్న, సానుగుహాలఁ బ్రతిధ్వను లీన విజయ, పటపటాపటలంబు చఱిపించి పటురయమున. వరాహ. ౩. ౨౬. [illegible]

౨. అన్నము ఉడుకుట, నీళ్లు త్రాగుట లోనగువానియందలి ధ్వనికి అనుకరణము. (శ. ర) ౩. పెద్దఱికపుమాటలు. (శ. ర)

క. కటకట గురువులతోనే, గుటగుటలా పేను గోరుకొరిక విఱగా, నటు నిటుఁ బ్రొద్దులు పుచ్చుచు, నటమటుఁ బెఱగాయనుద్దు లాడెద పౌరా. కళాం. ౩. ౮౭.

వ... ఆటమటమ్మున విద్య గొనుటయుం గాక గుటగుటలు గురువుతో నా యని... మనుచ. ౫. ౧౯.

సీ. గుట్టెఱుంగు దిదేల గురులతో గుటగుటల్ బిగియక చనఁ గదే బిసరుహాక్షి. చంద్రా. ౬. ౧౩౫.

జ: గ్రుంగుటగుట.

గుటి. సం. వి. ఈ. స్త్రీ.=గుటిక. (వాచ)

గుటిక. సం. వి. ఆ. స్త్రీ. ఉండ, మాత్ర; గుండ్రనిపదార్థము.

గుటికాంజనము. సం. వి. అ. న. ఒకవిధ మగు కాటుక. (వాచ)

గుటుకు(క్కు). వి. మ్రింగుట త్రాగుటయం దగు ధ్వని కనుకరణము. (దీనిఆమ్రేడితరూపములు-గుటుకుగుటుకు, గుటుగుటుకు.)

క... విషము... మృడుఁడు గుటుకున మ్రింగెఁగా. హర. ౬. ౬౯.

సీ. దారుణాఖండమార్తాండమండలము నుప్పొంగి గుటుక్కున మ్రింగవచ్చు. నరస. ౫. ౧౩౦.

చ. ఇట క్రికిత మొన్ని తోయముల నిందుముఖీముఖశేషమద్యముల్, గుటుకునఁ గ్రోల... ప్రబోధ. ౩. ౫౬.

గీ. గుటుకుమనకుండ బ్రహ్మాండకోటి మ్రింగి. దశా. ౧. ౨౭౯.

సీ. బిగిచన్నుఁగవఁ గేలఁ బీడించి కబళించి గ్రుక్క గ్రుక్కకు గుటుగుటుకుమనుచు... మేనిలో సత్త్వమెల్లఁ, గీ. ద్రావె... భాగ. ౧౦ పూ. ౨౨౫.

http://telugathesis.com

జ: గుటుక్కను.

గుటుక్కను, గుటుక్కుమను. అ. క్రి. (గుటుక్కు + అను) చచ్చు. (బ్రౌ, శ. ర.)

(వ్యవ) వైద్యుఁడు వచ్చులోపలనే రోగి గుటుక్కుమన్నాఁడు.

గుట్ట¹. వి. (సం. గోత్రః. ప్రా. గోడో. క. గుట్ట.)

౧. పర్వతము.

సీ. వలిమెట్టు నాకుఁ గావలిపట్టు దేవర సామి గుట్టకు నేను సామి నొడయ. చంప్రా. ౨. ౪౫. ఆం. భా. ౨. ౨౬.

౨. ఉపలరాశి, ఱాతిగుట్ట. (చిన్నకొండ. శ.ర.)

(అశ్వవర్ణము.) ఉ...దువాళించిన గట్టు గుట్టనక లెక్కకు మిక్కిలి దవ్వు పాఱుమక్, మించినవారువంబులు...యయా. ౧. ౯౨.

వ...నలునిం బిలిచి నీవు వానరవీరులు తెచ్చియందిచ్చుగట్టుగుట్టలం గట్టకట్టిన వనధి కట్టుపడు ... రామా. ౬. ౧౨౨. ఆం. భా. ౩. ౫౩.

౩. రాశి, ప్రోగు.

సీ. కొట్టి వైచినతల లొట్టలై కాటుకకొండలదండిని మెండు నూప. దశా. ౬. ౧౩౬.

సీ. చెడిపెను మృదుశయ్యఁ జేర్చిన విడిచి బల్లెంటగుట్టలఁ బవ్వళింపఁ జూచు. రామలిం. ౩౪.

గుట్ట². విణ. అళుకువాఁడు, భీరువు.

గీ. ఉపలరాశియు నళుకువాఁ డొప్పచుండు, గుట్ట యని పల్కఁగ...ఆం. భా. ౩. ౫౩. (ప్రాఁత ప్రతి.)

గుట్టు. వి. (సం. గూఢమ్. క. తు. త. గుట్టు.) ౧. మర్మము, రహస్యము.

క. ఏమో యని యుంటిమి సుత్రాముని గుట్టెల్లఁ దెలిసె...దశా. ౬. ౬౦.

౨. ధైర్యము.

ఉ. వ్రీడ దొఱంగి యాహరివిరించిముఖుల్ శ్రమ నొంది గుట్టు పోవ, వాడరో పంచసాయక శరాహతిపాల్పడి పువ్వుఁబొమ్మలక్, వాడరో...రాజ. చ. ౩. ౬౩.

౩. మోసము, వంచన.

ఉత్సాహ. గుట్టుతోడ నిట్లు సంగఁ గ్రోలి యేను నన్నుతో, గుట్టు పాటి యుండు నంతఁ గ్రుంకు మెట్టనెత్తపుం, జట్టుమీఁదఁ బ్రొద్దు చేర... యయా. ౩. ౧౨౩. (చూ. ౧౨౨.)

గుట్టిచ్చు=మర్మము తెలియనిచ్చు.

వ ... గుట్టీక నలంగియు నత్తమామలచిత్తంబు వచ్చునట్లు భక్తిశక్తులు మెఱసి పాటులంబడు మఱందలిసౌందర్యంబు... పాంచా. ౩. ౨౪.

గుట్టుచెడు=ధైర్యముచెడు.

వ. ఇట్టితెఱంగునం బిట్టుపడి గుట్టుచెడి గట్టు వడిం జేరుటకై యగడితం బడి మునింగి దరిం జేరి...రా. వి. ౫. ౩౨.

గుట్టుపట్టు=హృదయము, గుండె.

ఉ. బాలవిరాళి నిట్లు సుమబాణశరాళికిఁ జంద్రచంద్రికా,పాళికి సన్నగాలికిని భావజు తేజివయాళికిన్ రవో,ద్వేలమదాళికిన్ బ్రసవదీర్ఘవనీఋతుమాలికిన్ సదా,లోలత గుట్టుపట్టగల లోఁగి పచింపుచు నార్తిఁ జెందఁగన్. ఉ. హరిశ్చ. ౪. ౪౪.

జ: గుట్టుకీడు, గుట్టుసాకిరి.

గుట్టుకీడు. వి. (గుట్టు + కీడు) గూఢశత్రువు.

చ. పలుకులు వేయు నేమిటికిఁ బార్థివుఁ డాత్మభుజాభృతక్ష్మా,తలమున గుట్టుకీడుబహుధా యరయుంచి యడంచి ... ఆము. ౪. ౨౫౦. (బ్రౌ. పా-'గుట్టుఁబేడు' శ. ర, ప్రాఁత ప్రతి. 'కుట్టుపేడు' వావిళ్ల.పా-'కుట్టుతేలు'? చూ.)

గుట్టుసాకిరి. విణ. (గుట్టు + సాకిరి) వాది తనవ్యవహారము గెల్చుటకొఱకు రప్పింపఁగా వచ్చి దాఁగియుండి ప్రతివాదియొక్కమాట లన్నియుఁ జక్కఁగా విన్నసాక్షి. (శ. ర)

గుడ. సం. వి. ఆ. స్త్రీ. ౧. గుళిక, ఉండ. ౨. జెముడుచెట్టు. ౩. ద్రాక్షచెట్టు. ౪. ప్రత్తిచెట్టు. ౫. తర్జన్యంగుష్ఠాగ్రసంయోగవలయము, చూపుడువ్రేలికొనయు బొటనవ్రేలికొనయు దగ్గఱగా పట్టఁగా వలయాకారముగ నేర్పడుమధ్యప్రదేశము. (చూ. గుడాకేశుఁడు.)

గుడకము. సం. వి. అ. పుం. ౧. గుళిక, ఉండ. ౨. గ్రాసము, కబళము. న. బెల్లము; బెల్లముతోఁ జేసినమందు.

గుడగుడ. వి. ఉడుకుటయందగుధ్వనికి అనుకరణము.

క. గుడగుడ నుడికెడునుదకము. ద్వా. ౭.౧౭౭.

గుడతృణము. సం. వి. అ. న. చెఱకుచెట్టు.

గుడత్వక్కు. సం. వి. చ. స్త్రీ. లవంగపుపట్ట. (వాచ)

గుడత్వచ. సం. వి. ఆ. స్త్రీ=గుడత్వక్కు.

గుడత్వచము. సం. వి. అ. న=గుడత్వక్కు. (కల్ప)

గుడదారువు. సం. వి. ఉ. పుం. న. చెఱకుచెట్టు. (త్రి. ని.)

గుడపిష్టము. సం. వి. అ. న. ౧. చలిమిడి, బెల్లము కలిపినపిండి. ౨. బెల్లపుపాకములో పిండి కలిపి చేయునొకవంటకము. ౩. బెల్లపుపొడి.

గుడపుష్పము. సం. వి. అ. పుం. మధూకము, ఇప్పచెట్టు.

గుడఫలము. సం. వి. అ. పుం. పీలువృక్షము.

గుడము. సం. వి. అ. పుం. ౧. బెల్లము. ౨. వకుళము, పొగడచెట్టు. ౩. ఏనుఁగుకవచము. ౪. గ్రాసము, కబళము. ౫. అచ్చనగాయ, గోళము. (శే. ని, వై. ని.)

గుడలము. సం. విశే. (అ. ఆ. అ) బెల్లముతోఁ జేసినది. వి. అ. న. బెల్లపుసారాయి.

గుడశర్కర. సం. వి. ఆ. స్త్రీ. కండచక్కెర, పటికబెల్లము.

గుడాక. సం. వి. ఆ. స్త్రీ. ౧. తంద్ర, అలసత. ౨. నిద్ర.

గుడాకు. మి. వి. (గుడము+ఆకు-త. పుడుకుడా) బెల్లముతో మర్దించినపొగాకు. (శ. ర, బ్రౌ.)

చ. గుడిగుడి ద్రాగ బంగిజడఁ గూర్చినచిల్ముగుడా
కుముద్ద...పార్వ. ౨. ౯౭.

గుడాకేశుఁడు. సం. వి. అ. పుం—గుడాకా=అలసత్వమును. ఈశుఁడు=శాసించువాఁడు. అనఁగా సోమరితనమును అణఁచువాఁడు; గుడా=తర్జన్యంగుష్ఠాగ్రసంయోగవలయపరిమితిగల. కేశుఁడు=జుట్టుగలవాఁడు; గుడా=జెముడువలె మిక్కుటముగాఁ బెరిఁగిన. కేశుఁడు=జుట్టుగలవాఁడు—౧. అర్జునుఁడు. ౨. శివుఁడు.

గుడారము=గుడారు, గూడారము, గూడారు. వి. (క. గుడార.) ౧. పటకుటీరము, బట్టతో నేర్పఱిచినయిల్లు, డేరా.

మ... దంష్ట్రాంకురాగ్రమునన్ ధారణి యొంటి
కంబముగుడారంబై తగన్ ద్వాదశార్యమ
తేజోహతిఁ గంద కొప్పెసఁగుమాయాదంష్ట్రి
ని న్నెన్నెదన్. చంద్రా. ౧.౭౬.

చ. ... నాల్గువంకల గుడారము లెత్తిరి జీనిపట్టు
వగ్గములు బిగించి...వాల్మీకి. ౩. ౯౬.

సీ. కొఱలు గుడారము గూడారము గుడారు గూ
డారనఁగను నాల్గు పటగేహ, నామధేయం
బులు...ఆం. భా. ౨. ౨౫౯.

౨. గుడారమువలె నుండుచెవిభాగము, శ్రవణైకదేశము.

సీ. శ్రవణైకదేశ మాచ్ఛాదనగేహంబు మీఱుచు
నుండు గుడార మనఁగ. ఆం. భా. ౩. ౫౪.

గుడారు=గుడారము. వి. వస్త్రగృహము, డేరా.

క... అరిదిపనులపట్టుగుడారుల్...శుక. ౧.౧౦౦.

మ... పురిచెంతలన్ వెలిగుడారేయంగఁ బం
చన్ వసన్. కృష్ణ. ౨. ౧౪౬.

http://telugubtheses.com

చ. గడెలు గుడార్లు పగ్గములు కత్తులబోనులు గడ్డపాఱలుఁ,బడిఁ గొని మేటిదొమ్మరులు వచ్చిరి బిల్లమహీశుపాలికిన్. చెన్న. ౨. ౨౦౯.

గుడి. వి. (క. గుడి) ౧. దేవాలయము; వర్తులదేవాలయము.

క. దేవాలయాహ్వయంబులు, కోవెల యన దేవకులంబు గుడి నా వెలయున్. ఆం. సం. దేవ. ౨౬.

గీ. కుప్పలను దిప్పలను వాళ్ల గుళ్ల నూళ్లఁ, దిరిగి యాహార మందక సారిగి యరిగి. హంస. ౧. ౧౭౯.

క. మృదునకు మ్రొక్కఁగఁ బోయిన, గుడి మీఁదం బడినయట్లు... సుద. ౨. ౨౦.

సీ... దేవకులంబు నా దేవాలయాఖ్యలై తేజరిల్లు, గుడి కోవెల యనంగ నడరు వర్తులదీర్ఘదేవాలయములు... ఆం. భా. ౨. ౧౬.

౨. గుండ్రముగా నుండుగీఁత, గిఱి.

గీ. పరిఖ గుడి వోలెఁ దనచుట్టుఁ దిరిగియుండఁ, బరుల కెరికి గ్రహణగోచరము గాక, విబుధరాధీశభాషితవిషమభాష్య, ఫక్కికయుఁబోలె నొప్పె నప్పట్టణంబు. నైష. ౨. ౩౭.

సీ. సపరివేషం బైనచంద్రబింబమువోలె గుడి వ్రాసి జానకి నిడినచోటు. సారంగ. ౧. ౧౦౯.

౩. పరివేషము.

సీ. పరివేషనామంబు భాసిల్లుచుండు గుడి యనఁ బరిధి నా గుడుసు నాఁగ. ఆం. భా. ౧. ౭౨.

౪. ఇకారచిహ్నము.

క. చెలులు తలకట్టు లాచాఁ,పులు నైత్వౌత్వములు మిత్రములు గుడిగవయున్, నులిగవయూ నెత్వయుగమును, జెలు వగుమట్టయులు ద్వివిధత్వంగొత్వమ్ముల్. అప్ప. ౩. ౪౫.

౫. ఒకవిధమైనగుడారము.

సీ. గుళ్లు మండియలును గూడారములును బందిళ్లను గలయ నెత్తించువారు. కు. సం. ౧౧. ౬౦౦.

మ. ఒడఁబాటించుక లేక నీమనసులో నుత్ఫుల్లపత్రాక్షి యీ,యెడ నేకాదశి మాన కున్న సుతు నిన్ హింసింపుదు మా యుంచు మా,కడనే యుండి వినంగ రానిపలుకుల్ క్ష్మాపాలకుల్ బల్కఁగాన్, గుడి నుండే గుడిత్రాళ్లు గోయుటయు నాకుం జూడ నీచందముల్. రుక్మా. ౫. ౧౧౯.

౬. ఆఁడుగుడి. (చూ. గుడిముద్ర వేసికొను.)

(బ) బాలక్రీడావిశేషము.

గీ. గుళ్లు దాఁగిలిమ్రుచ్చులు గోడిపట్టె,లు... వి. పు. ౮. ౨౦౨.

సా: ఇంటికంటె గుడి పదిలము.

గుడిమ్రింగువానికి తలుపు లప్పడములు:- పెద్దపని చేయువానికి చిన్నపని చేయుట సులభము.

మ. పసఁతీ తల్లిని దండ్రిఁ జంపుట తృణప్రాయంబు తోఁబుట్టులన్, మఱియం జామట లెక్కగా దనిన జన్మజ్ఞాతికీటంబులన్, గడపం బూనుట నాకు దొడ్డ గుడిమ్రింగేవానికిం దల్పుల,ప్పడముల్... ప్రబోధ. ౨. ౬౮.

ఇట్లే:- గుడిమ్రింగువానికి నంది పిండివడియము.

గుడిమ్రింగువానికి లింగము సొక్కింపివడెము.

గీ. ఎందు గుడిమ్రింగువానికి నంది పిండి,వడియ మనుప లెక్కయుంగదే పుడమిలోన. విక్ర. ౨. ౨౩౯.

గీ... యవనులు మిమ్ము నిట్లడలఁజేయ, నట్టివాండ్రకు ద్విజా లెంత యాఁగద గుడి,మ్రింగువానికి లింగ మూర్పిండివడెము. సిం. నార. ౩౬.

గుడి(కి)ముద్ర వేసికొను = బ్రహ్మచారిణిగా నుండు.

చ. జననము నందినం బురుషజన్మము కావలెఁ గాక యాఁడుదై,నను గుడిముద్ర వైచికొనినం దగు... శుక. ౨. ౫౦౬.

ఆ. గుడికిముద్ర వేసికొని కులమున వన్నె,వాసి గాంచి మాటవాసిఁ బెరిఁగి, సానిమగువలందు

http://telugudthesis.com

జాణ వై మగనాలి, పాటు గోర్చి తెల్లు వద్దన యన. ప్రబంధ. ౬౫౪.

జ: గుడికట్టు, గుడికొను, గుడిగుడి, గుడిచుట్టు, గుడిజెల్ల, గుడితిరుగుకొను, గుడివడు, గుడిసాని.

గుడిక. సం=గులిక.

గుడికట్టు. వి. (గుడి + కట్టు) గ్రామమునాలుగుదిక్కుల యెల్లలయేర్పాటు. (శ. ర.)

గీ. సరవి గుడికట్టుగాఁ జెంగ వెరను వ్రాసి, యంత
కము లేసి కులవర్గ లాయకట్లు, దీర్చి...హంస. ౪. ౨౯.

గుడికొను. అ. క్రి. (√ గుడి-త. గుడికోళ్) ౧. వ్యాపించు, క్రమ్ము.

క. వడముడి కల్యాని ... పదవైచినయెడ నొడ
లం, గుడికొనుదు మ్మతఁడు తుడుచుకొనుచుం
జనియెన్. పాంచాలీ. ౨. ౬౧.

౨. గుండ్రముగాఁ దిరుగు.

వీ...గుడికొంచు గిజ్జన నడుగునుములు. ఉ. హరి
శ్చ. ౨. ౧౨౬.

౩. ఉబుకు, పైకివచ్చు.

క. అడలుచుఁ బెదవులు తడుపుచు, గుడికొనుక
న్నీరు గ్రుక్కుకొనుచున్ ... సారంగ. ౩.
౧౬౪.

౪. అతిశయించు.

చ...నారచీరలుం, గొడుకులు దాను గట్టుకొని
కూరలఁ గాయల క్షుత్తు మాన్పుచున్, గుడికొ
నువంత లేవగలుఁ గుందుచు నెంత నలంగి
యున్నదో, యడవులలోన సీత...ఉ. రా.
౧. ౭౨.

గుడిగి. వి. (క. గుడిగి) మోఁకాలివఱకు తొడిగికొను నస్త్రకవచము. (శ. ర.)

గుడిగుడి. విణ. (√గుడి) ఉబుకునది, పొరలి పొరలి వచ్చునది. ('అల్పము' అని శ. ర)

ద్వి. గుడిగుడికన్నీరు గ్రుక్కుచు నొండు, నుడువ
నాలుక రాక నులివేఁడియూర్పు, లందంద ని
గుడ...ద్వి. హరిశ్చ. ఉ. ౧౭౭ పం.

ద్వి. గుడిగుడికన్నీళ్లు గ్రుక్కుచుఁ గాంత, వడి లే
చి యాతలవరుల నొప్పించి, మో మెత్తి బిట్టే
డ్వ... ద్వి. శ. పా. ౨. ౭౬ పా. ౨౦ పం.

గుడిగుడీ. వి. హుక్కాగొట్టము.

సీ. ఎలమితో సోమయాజుల పెద్దజాతిలు గుడిగుడీ
లుగఁ జేసికొనెడివారు. సిం. నార. ౨౦.

గుడిచుట్టు. వి. (గుడి+చుట్టు) పరివేషము, సూర్యచంద్రులచుట్టు నేర్పడుమండలము. (బ్రౌ, శ. ర)
అ. క్రి. ౧. (గుజ్జము) మండలాకారముగాఁ దిరుగు, వేడెము తిరుగు. (బ్రౌ.) ౨. మండలాకారముగాఁ దిరుగు.

మత్తకోకిల. చూడ నీజగ మంతయున్ వసఁ జుట్టి
పట్టుక లీల నే, జోడు లేక రయంబునన్ గుడి
చుట్టునట్టిస్వతంత్రతన్, గూడి యుండినకా
లచక్రముఁ గోరి చూడనివాని కే, జాడఁ గ
ల్గును గర్మసంగతిఁ జారుమోక్షపదం బిలన్.
భాగ. ౬. ౨౩౬.

శ్లో. కాలచక్రం భ్రమత్తీక్ష్ణం దృఢం నిష్కర్ష
యజ్జగత్, స్వతంత్రమబుధస్యేహ కిమసత్క
ర్మభిస్భవేత్. సం. భాగ. ౬. ౫. ౧౯.

గుడిజెల్ల. వి. (గుడి+జెల్ల.) మత్స్యవిశేషము. (బ్రౌ, శ. ర.)

గుడిదిరుగుకొను. అ. క్రి. (గుడి+తిరుగు+కొను-స్వార్థమున.) గుండ్రముగాఁ దిరుగు.

క. అమ్మాధవార్జునులఁ బెను, దుమ్ము పొదుగ రథము
దిరుగఁ దొడఁగెఁ దడవుగా, బొమ్మరము తిరు
గునురవడిఁ; గుమ్మరిసారె గుడిదిరుగుకొనెడు
విధమునన్. జై. భా. ౫. ౩౫.

గుడివడు. అ. క్రి. (గుడి + వడు.) గుండ్రమగు.

ద్వి. ఎడపక మనుఁడు సోమేషువుల్ వఱప, గు
డివడు ... కోదండ మనఁగ, నలయువిల్లుని

మామ యగుచందమామ, కళలతోఁ బూర్వ నగంబుపై నిలిచె. అ. మ. క. ౨. ౭౭ పా. ౧౨ పం.

గుడిసాని. వి. (గుడి+సాని) దేవదాసి, దేవాలయములో ఆఁటపాటలు జరుపుబోగముది.

వ. ... పణ్డేశ్వరదేవరగుడిసానిబానమ్మకు.... దా. శా. ౪. ౧౧౩౦.

గుడిసె¹. వి. ఒకవిత్తు చింతపండు. (శ. ర.)

సీ. చింత యనంగను జెంచ యాఁ దత్ఫలైకాంశంబు గుడిసె యంచనఁగ వెలయు. ఆం. భా. ౨. ౪౮.

గుడిసె². వి. (సం. కుటీరః. క. గుడిసిలు. త. కుడిసై.) కుటీరము, స్తంభములు గోడలు పెనుపట్టెయు లేకుండ తృణాదులతో నేర్పఱచినచిన్నయిల్లు.

గీ. అనుడు వాఁడు శుశ్రూషకుఁడై వసించె, గుడిసె యొక టెసఁ గావించుకొని ముదమున. భార. అను. ౧. ౨౮౬.

క. కులశీలమానుషాదులు, గలవరులకుఁ గాక కీర్తి కష్టున కేలా, తలు పేల చాఁపగుడిసెకు ... కవిచా. ౬. ౩౭.

క. నీ వపుడు వీఁడు వాఁ డని, భావింపక గుడిసె వైచి పరులం బొందక్. శుక. ౨. ౪౬. ఆం. భా. ౨. ౧౪. హరి. పూ. ౬. ౨౫.

జ: గుడిసెవేటుది.

గుడిసె³. వి. పక్షివిశేషము.

సీ. గున్నంగి కనకాక్షి గుడిసె...అ. ఆది యైనపక్షు లతఁడు దీర్చె. హంస. ౩. ౧౨.

గుడిసెవేటుది, గుడిసెవేటు. వి. (√ గుడిసె²) కులట.

సీ. గుడిసెవేటుది యన నడరుఁ గువేశ్యాఖ్య... ఆం. భా. ౨. ౧౧౮.

సీ. పట్టపురాజు చేపట్టి యుండంగానె గుడిసెవేటుకు బారిగుణము రాదు. వేణు. ౮.

గుడుక్కు=గుటుక్కు. వి. మ్రింగుటయం దగు అనుకరణము. (ఆమ్రేడితమందు 'గుడుగుడుక్కు')

ద్వి. ఉడుగక పెడలునిట్టూర్పులతోడ, గుడుగుడుక్కున మ్రింగు గ్రుక్కిళ్లతోడ. ద్వి. పలు. ౫. ౧౦౧ పం.

గుడుగుడు. వి. (క. గుడుగుడు. త. గుడుగుడుప్పై)

౧. నడచుటయం దగునను కరణము.

క. అడుగులు పుడమిని పడి నిడి, గుడుగుడు మని నడచి కొట్టుకొని...పార్వ. ౪. ౧౨౩.

౨. పరుగెత్తుటయం దగునను కరణము.

ఉదా: గుడుగుడు మని పరుగెత్తుకొని వచ్చెను. (శ. ర, బ్రౌ.)

గుడుగుడుగుంచేము. వి. బాల్యక్రీడావిశేషము.

సీ. గొబ్బిపిఱుందు త్రేఁగునఁ దడఁబడునడల్ గుగుడుగుడుగుంచ మింపడర నాడ. నీలా. ౧. ౭౫.

వ ... గుడుగుడుగుంచంబు నోమనగుంటలు ... భోజసుతా. ౨. ౯.

సీ...కన్నులకచ్చి గుడుగుడుగుంచాలు కుందెనగితె...గీ... అకట యగచాట్లపాలై యాడుకొనుచు...హంస. ౩. ౧౪౬. వి. పు. ౮. ౨౦౨.

గుడుగురావిలము. వి. పక్షివిశేషము.

సీ. కార్కొడిగుములక్రొక్కారంపుసందడి గుడుగురావిలముల పెడఁగుసారము. చంద్రా. ౨. ౭౧. (శ. ర. పా)

గుడుప. వి. ముద్గరము, గుదియ.

గీ. గుదె గుదియ దుడ్డు గునుపము గుడుప యనఁగ, ముద్గరము...ఆం. భా. ౨. ౨౧౬.

గుడుసు. విణ. (క. గుడును. త. కుందు.) గుండ్రము, వర్తులము.

సీ. గుదు సైనపూవింటఁ గూడి కమ్మనితూపు కట
కాముఖపుఁ గేలఁ గరము మెఱయు. సై. వ. ౮.
౪౧.

మ. వడిఁ దూణమ్మున నమ్ము గైకొనుట తీవ్రస్ఫూ
ర్తి సంధించు టేఁగ్వడ లీలం దగ వాపు టే
యుట మదిం భావింపఁగా రాక విల్, గుదు
సై యుండుటయుం బ్రచండగతి రక్షోవక్ష
ముల్ వ్రయ్యుచ,ప్పుడు వారొక్కటఁ గూ
లుప్రోఁతయు నభోభూభాగముల్ గప్పఁ
గన్. భా. రా. అర. ౧. ౨౦౯.

వి. ౧. పరివేషము.

సీ. పరివేషనామంబు భాసిల్లుచుండును గుడి య
నఁ బరిది నా గుదుసు నాఁగ. ఆం. భా. ౧. ౭౨.

౨. (=గుడిసె^{2}) కుటీరము.

సీ...గుడిసె నా గుదుసు నా నీరెండు వెలయుఁ
గుటీరమునకు. ఆం. భా. ౨. ౧౪.

౩. గుడి, ఇకారచిహ్నము.

గీ. గుదుసుపైఁ గ్రియనదుమ నాగుదుసు వచ్చి,
భిన్నయతి యగు రానిచోఁ బెఱయతి యగు,
సెదను లచ్చిని హరి ధరియించె ననఁగ, రిపుల
నెల్లను బోర హరించె ననఁగ. అప్ప. ౩. ౭౦.

జ: గుదుసుకైదువజోదు, గుదుసుకొండ, గుదుసువడు, గుదుసువాలు.

గుదుసుకైదువజోదు. వి. (గుదుసు+కైదువ+జోదు) విష్ణువు, చక్రపాణి.

క. అని మొఱలిడుచేడెలం, గనుఁగొని యగ్గడు
నుగుదుసుకైదువజో దిట్లనియెన్....అచ్చ.
రా. బాల. ౮౦.

గుదుసుకొండ. వి. (గుదుసు+కొండ) చుట్టుకొండ, చక్రవాళపర్వతము

గీ. ఒకగొడుగునీడ నీవు కీడుమంగ నడుపు, గుదు
సుకొండకు లోనైనపుడమిఁ గలుగు, పజల
కెల్లను బ్రియమైనపగిదిఁ బోలను, విందుగా
వించెదను వేఁటవడలు సామి. చంద్రా. ౨.
౬౬.

గుదుసువ(ప)డు. అ. క్రి. (గుదుసు+పడు) ౧. గుండ్రమగు.

క. ఊఱక యపకి మొఱపినయే, డ్తెఱ నెఱయఁగ
గుదుసువడి యతిస్ఫురితరుచిన్, మెఱసి ధను
వనలవలయము, తెఱఁగునఁ జక్షుర్గతి బ్రతిహ
తిం జేసెన్. భార. కర్ణ. ౩. ౪౧.

క. మృదుఁడు కనకాద్రిచాపము, గుదుసువడం
దివియ ... భీమ. ౪. ౧౩౪. హరి. ఉ. ౬.
౨౧౫.

౨. తగ్గు, తఱుఁగు, తక్కువపడు.

వ...లావు సెడి చేవ దఱిఁగి కడంకలు గుదుసు
వడి కడిమి పెంపు పోనాడి...హరి. పూ. ౬.
౧౨౯.

(క్షత్రియవర్ణనము) సీ. ఒకనితోఁ బెనఁగ నోపక
భంగ మొందినవడముడిసత్త్వంబు గుదుసుప
ఱచి. చంద్రా. ౧. ౨౧.

గుదుసువాలు. వి. (గుదుసు+వాలు) చక్రము.

గీ. చుట్టుకైదువు గుదుసువా ల్పడియడివము, బ
టువుకత్తి నాఁ జక్రము నిటలనయన. ఆం.
భా. ౧. ౫౨. అచ్చ. రా. యు. ౬౪.

గుడూచి. సం. వి. ఈ. స్త్రీ. తిప్పతీఁగ.

గుడేరము. సం. వి. అ. పుం. ౧. గుళిక, ఉండ. ౨. గ్రాసము, కబళము.

గుడ్డ^{1}. వి. (క. గుడ్డె. త. కుట్టై) ౧. వస్త్రఖండము.

సీ...గుడ్డ నా బట్ట నాఁ జెఱఁగొందు వస్త్రఖండ
ము...ఆం. భా. ౨. ౧౫౩.

౨. వస్త్రము. (శ. ర, వా) ౩. క్షేత్రఖండము; స్థానము.

గీ. గుడ్డవృత్తులు వృత్తులఁ గొలుచుగుత్త, చేలు
గ్రామాంశములు వాధి సేల లెల్ల, జనపదుల క
మ్మఁజూపు నిచ్చావిహార, వర్తి నాఁ దేమి గా
నున్నవాఁడో మీఁద. పాండు. ౩. ౧౬.

ద్వి. గుడ్డవ్వ భక్తి గుడ్డయై పరఁగె. బస. పు. ౭. ౪౨౯ పం.

ద్వి. ప్రతిపలగుడ్డ విశ్రుతభక్తిగడ్డ, వ్రతములపంట ...బస. పు. ౨. ౧౩౩ పం.

గుడ్డ². వి. (క. గుడ్డ=బాలుఁడు) బిడ్డ.

ద్వి. పాడ్డలబాచయ్యగుడ్డయా నంబి, బిడ్డఁడో నిమ్మవ్వపెంపుడుకొడుకొ. పండితా. పురా. ౧౫౬ పా.

గుడ్డము=గుడ్డాము. వి. చేను. (శ. ర.- క. గుడ్డ=పర్వతము.) పర్వతము ?

క. ఎడ్డతనపుఁ గైనేఁతల, రడ్డులు నడచిరి పురస్సరద్భార్యముగా, గుడ్డంబుచక్కఁ గట్టం, బడ్డమపాశక్తి దివ్యభవనంబునకున్. పాండు. ౩.౭౫.

గుడ్డాము=గుడ్డము. (శ. ర.)

గుడ్డి. వి. అట్టచెమ్మఆటలో పలికిలఁబడ్డయొంటికాయ. (శ. ర)

గుణ. సం. వి. ఆ. స్త్రీ. ౧. దూర్వా. ౨. మాంసరోహిణీ. (కల్ప)

గుణకథనము. సం. వి. అ. న. ౧. గుణవర్ణనము. ౨. (అలం) మన్మథావస్థలలో నొకటి.

శ్లో. అభిలాషశ్చింతా స్మృతిగుణకథనోద్వేగసంప్రలాపాశ్చ, ఉన్మాదోథ వ్యాధిర్జడతా మృతిరితి దశాత్ర కామకృతాః. (సా. ద.)

గుణకము. సం. వి. అ. పుం. హెచ్చించుసంఖ్య, హెచ్చవేయుసంఖ్య.

గుణకారము. సం. వి. అ. పుం. ఆవృత్తి చేయుట, గుణించుట.

గుణకారుఁడు. సం. విశే. (అ. ఆ. అ) ౧. గుణమును కలిగించువాఁడు. ౨.-పాకభేదముచేత రసరూపగుణమును కలిగించువాఁడు-వంటవాఁడు. వి. అ. పుం. భీముఁడు. (త్రి. ని.)

గుణనము. సం. వి. అ. న. గుణించుట, హెచ్చవేయుట.

గుణని. సం. వి. ఈ. స్త్రీ. దార్ఢ్యముకొఱకు మరల మరల నావృత్తిచేయుట, నిరంతరాభ్యాసము, అనుశీలనము. (త్రి. ని.)

గుణనిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. నృత్యము. ౨. కంఠహారము, దండ. ౩. మరల మరల ఆవృత్తి చేయుట, నిరంతరాభ్యాసము. (శిపు. ౨. ౭౫.) ౪. శూన్యము, సున్న.

గుణనీయము. సం. విశే. (అ. ఆ. అ) గుణింపఁదగినది. వి. అ. పుం. ఆవృత్తి, అభ్యాసము.

గుణపడు. మి. అ. క్రి. (గుణము+పడు) చక్కఁబడు. (శ. ర.)

గుణము. సం. వి. అ. పుం. ౧. గొనము, వస్తుధర్మము. ౨. మంచిగొనము. ౩. ప్రయోజనము, ఫలము. ('కః స్థానలాభే గుణః' సం. పంచ. ౨. ౨౩.) ౪. దారము; త్రాడు; పోకు, మొ. ౫. అల్లెత్రాడు, మౌర్వి. ౬. వాద్యములతీఁగ. ౭. (వైశేషిక) రూపాదిచతుర్వింశతిగుణములలో నేదే నొకటి. ౮. ఆవృత్తి, రెట్టి, మడుఁగు. (ఉదా: ద్విగుణము, త్రిగుణము, మొ.) ౯. గౌణము, అప్రధానము. ౧౦. ఉత్కర్షము, గొప్పతనము. (సం. కిరా. ౬. ౭.) ౧౧. ఇంద్రియము. ౧౨. ఇంద్రియవిషయము, భూతగుణము. ౧౩. మూఁడు అనుసంఖ్య. ౧౪. (వ్యాక) అ ఏ ఓ లకు సంజ్ఞ. ౧౫. (గణిత) గుణకము.

ప్రకృతిగుణములు మూఁడు:-సత్త్వము, రజస్సు తమస్సు.

భూతగుణములు అయిదు:-శబ్దము, స్పర్శము, రూపము, రసము, గంధము.

భగవద్గుణములు ఆఱు:-ఐశ్వర్యము, వీర్యము, యశము, జ్ఞానము, శ్రీ, వైరాగ్యము. (జ్ఞానము, శక్తి, బలము, ఐశ్వర్యము, వీర్యము, తేజస్సు. అని ప్రకారాంతరము.)

రాజనీతిగుణములు ఆఱు:-సంధి, విగ్రహము, యానము, ఆసనము, ద్వైధము, ఆశ్రయము.

కావ్యగుణములు పది:-మాధుర్యము, ప్రసాదము, శ్లేష, సౌకుమార్యము, సమత, అర్థదీపనము, ఔదార్యము, కాంతి, ఓజస్సు, సమాధి.

వైశేషికగుణములు ఇరువదినాలుగు :- రూపరసగంధస్పర్శసంఖ్యాపరిమాణపృథక్త్వసంయోగవిభాగపరత్వాపరత్వగురుత్వద్రవత్వస్నేహశబ్దబుద్ధిసుఖదుఃఖేచ్ఛాద్వేషప్రయత్నధర్మాధర్మసంస్కారములు.

ధీరగుణములు పదునాల్గు:-దేశకాలజ్ఞత, దార్ఢ్యము, సర్వక్లేశసహిష్ణుత, సర్వవిజ్ఞానిత, దాక్ష్యము (=సమర్థత), ఓజస్సు(=బలము), మంత్రగోపనము, అవిసంవాదిత(=సందర్భానుకూల్యము), శౌర్యము, శక్తిజ్ఞత్వము, కృతజ్ఞత, శరణాగతవాత్సల్యము, అమర్షిత్వము, అచాపలము,(=చాపల్యములేమి) ధీరగుణములు ఎనిమిదని కొందఱు:-సర్వభూతదయ, క్షాంతి, అనసూయ(=ఈర్ష్యలేమి), శౌచము, అనాయాసము, మంగళము, అకార్పణ్యము (=ఔదార్యము), అస్పృహ. (వాచ)

గుణాలయని. సం. వి. ఈ. స్త్రీ. పటకుటీరము, గుడారము, డేరా. (హలా. ని.)

గుణాలయనిక. సం. వి. ఆ. స్త్రీ.=గుణాలయని.

గుణవృక్షకము. సం. వి. అ. పుం. ఓడకంబము.

గుణాలయము. సం. వి. అ. పుం. గుడారము, డేరా.

గుణావర్తము. సం. వి. అ. పుం.-నూలు పట్టి త్రవ్వినగొయ్యి-గోడ మున్నగునవి కట్టుటకై త్రవ్వినగొయ్యి, పునాది. (ఇది నిఘంటువులలోఁ గనఁబడదు)

సీ. రఘువరేణ్యక్రోధరసము లంకకు ముట్టఁ గ్రొవ్వారుకాలువఁ ద్రవ్వె ననఁగ, నాగామిసేతుబంధానురూపంబుగాఁ జేయుగుణావర్తమో యనంగ... గీ. ఒకనిమిషమాత్ర మప్పుడయ్యుదధినడుమ, నలుకువడి తోఁచె...రామా. ౬ ౧౦౧.

గుణి. సం. విణ. (న్. నీ. న్) గుణము గలవాఁడు.

వి. న్. పుం.-నారి కలది-విల్లు.

గుణింతము. వి.౧.(సం. గుణితమ్.)హల్లులతో అచ్చులను హల్లులను చేర్చుట.

సీ. దండమ్మునను గుణింతముపెట్టర మ్మన్న నంగుళివ్రణ మాయె ననుచు జాణిఁగి. హంస. ౩. ౧౪౧.

౨. అంకెలను హెచ్చవేయుట. (బ్రౌ)

గుణితము. సం. విణ. (అ. ఆ. అ) ౧. (గణిత) హెచ్చవేయఁబడినది. (సంఖ్య) ౨. హెచ్చింపఁబడినది, అధికముగాఁ జేయఁబడినది.

గుణియించు, గుణించు. సం. స. క్రి. ౧. (గణిత) హెచ్చవేయు.

సీ...తద్గణము త్రిగుణిత మైన,వాహిని యగు దాని వడి మూఁట గుణియింపఁ బృతన నాఁ బరఁగుఁ దత్పృతన మూఁట. ఆ. గుణిత మైనఁ జము వగున్...భార. ఆది. ౧. ౯౦.

౨. వల్లెవేయు, ఉవ్వవేయు.

చ. ద్విజవరులన్ గుమారుల నతిప్రియదర్శను లైనవారి ఋగ్యజుషపదక్రమంబులు క్రియన్ గుణియించుచు వచ్చువారి నగ్గజపురవల్లభుండు గని గ్రక్కున డాయఁగఁ బిల్చి...భార. ఆది. ౨. ౧౯౫.

క. శీతలమహీరుహచ్ఛాయాతలకల్పితవితర్దికానీనవటు,వ్రాతము గుణియింపఁగ శుక,పోతంబులు పనస కవలుపోయినఁ జెప్పన్. వరాహ. ౪. ౯౨.

ద్వి. సరి గూడి ఋగ్యజుస్సామవేదములు, పరఁగ గుణించెడు బ్రహ్మరాక్షసులు. ద్వి. హరిశ్చ. ఉ. ౧౬౫౦ పం.

౩. మరల మరలఁ దలపోయు, చింతించు.

ఉ ... ఏ,కాంతమ కేళికయ్యెపయిఁ గాంత గుణించు మనోరథార్థముల్. శివరా. ౨. ౧౯.

గుణీభూతవ్యంగ్యము. సం. వి. అ. న.వ్యంగ్యము అప్రధానముగాఁ గలకావ్యము, మధ్యమకావ్యము.

గుణుఁడు. సం. వి. అ.పుం.వంటలవాఁడు (త్రి.ని.)

గుణ్యము. సం. విణ. (అ. ఆ. అ) ౧. గుణింపఁ దగినది. ౨. ప్రశస్తగుణములు గలది.

గుత్త. వి. (క.గుత్తె,గుత్తిగె.త. కుత్తగై.) భూమ్యాదులను తగినఫలమిచ్చుటకు ఒప్పికొని అనుభవమున నుంచికొనుట.

సీ...ఊళ్లు గుత్త కీక. పి. శకుం. ౪. ౧౬౫.

ఉ...నీకొడుకుమూఢత మానుప వేల వాఁడుకో, తొత్తులమారి యై గృహము ద్రొక్కక యొక్కకదానిఁ బూనికన్, గుత్తకు నంచు నుంచుకొని కోకలు రూకలు జోక నీయఁగన్. నిరం. ౨. ౪౮.

చ...వానిమేనిడా, ల్కామునకేను మేలువడి గుత్తకు నిచ్చితి నేమి చెప్పుదున్. కువల. ౪. ౧౬౭.('మేను' అనుకర్మపదము అధ్యాహార్యము.)

విణ. గుత్తకుఁ దీసికొనఁబడినది.

సీ. ఆకుఁదోఁటలుగుంపు పోఁకప్రాఁకులు గుత్తచేలు గొఱ్ఱెలకదు పాలమంద.గీ ...కలిగి కనుపట్టు నాతనికాఁపురంబు. శుక్ల. ౨. ౧౪౫.

ఉ. ఒత్తరి పైఁడి యిచ్చువిటుఁ బిల్చు నటంచురు కొంద ఱోరికో,గుత్తని కొంద ఱాడుదురు... బహు. ౫. ౮౧.

జ: గుత్తకాఁడు, గుత్తగట్టు, గుత్తగొను, గుత్తజట్టి, గుత్తపట్టు.

గుత్తకాఁడు. వి. (√ గుత్త.) గుత్తకు పుచ్చుకొను వాఁడు. (శ. ర.)

గుత్తగట్టు. స. క్రి. (గుత్త+కట్టు.) గుత్తకిచ్చు.

ఆ. బత్తిఁ బత్తిరిడిన ముత్తిబుత్తులు రెండు, నొత్తి గుత్తగట్టుచుండు ఱేఁడ. నీలా. ౧. ౧౧౮.

గుత్తగొను. స. క్రి. (గుత్త + కొను.) గుత్తగా పుచ్చుకొను.

క. ఇక్కాలికి గుత్తగొనుఁబో, తక్కక దివి నిమిషమున్న దైవతవిటులన్. కళా. ౩. ౬౩.

క. సురుచిరతరకనకలతా, గురురుచిసంపదల గుత్తగొనులీలాసుం,దర మగునీమే నెక్కడ, హరహర నీయొంటిరాక యది యెట్లు చెలీ. జాహ్నవీ. ౪. ౨౨.

గుత్తజట్టి. వి. (గుత్త + జట్టి.) టోకున బేరము చేయుట. (చి. ని.)

గుత్తము. విణ.౧. ఎచ్చుతక్కువలు లేక సరిగా నుండునది, కచ్చితము. (శైక, మొ.)

(జాగిలములవర్ణన.) వ...గుత్తంబులగు మిగుల మెత్తనిజలపోఁతతోలుపట్టెడలు మెడల నమర... మనుచ. ౪. ౨౬.

సీ. గములుగా నెలనూడిగములుగాఁ జేతులదలముగాఁ దూండ్ల గుత్తములు చేసి. యయా. ౫. ౧౦౦.

ఉ ... గుత్తపుఁదాపితాఱవికకుట్టు వటుక్కున విచ్చె రంభకున్. కృ. శకుం. పీఠి. ౧. ౮౦.

౨. కఠినము, గట్టిది.

వ...తదుదరకరకనికరములు జలజలఁ దొరంగినం జూచి గుత్తంపుముత్తియంబు లని యేఱి ...వసు. ౨. ౧౧.

ఉ. ఒత్తరి యొత్తు ముత్తియపుఁ బేరు వలగ్నమునన్ఘటించి కేల్గుత్తపుఁ జన్నుదోయి నొనగూర్చి రయంబునఁ జూడ వచ్చె రా, జోత్తము... వసు. ౬. ౧౪.

ద్వి. ఏడ నెవ్వరు లేక యీరాజతలనె, కూడెనే యీబలుగుత్తంపుటవ్వ. ద్వి. హరిశ్చ. ఉ. ౪౫౪ పం. (ఇట తీర్పరాని దని భావము.)

౩. (సం. గుప్తమ్. ప్రా. గుత్త.) గుప్తము, రహస్యము, గూఢము.

క. కోఱమాలినదుర్లక్షణ,కోఱగా దిది నీకు వాలె గుత్తంబుగ ని,జ్జఱభి వధించెద నీతో,నఱ లేని మనోజకేళి నలరెద చెలిమిన్. భా. రా. అర. ౧. ౧౪౦.

సీ. వెల రొంత యీమల్లికల కని వలికించి గుత్తంపుమోవివల్లొత్తుఁ గాంచి. రా. వి. ౧. ౫౬.

గుత్తవట్టు=గుత్తగొను. (గుత్త+పట్టు)

సీ. వచ్చిత్తితో ల్బత్తెము చ్చాలమె ట్లందికొనఁ దాన యూ రెల్ల గుత్తపట్టు. ఆను. ౮. ౮౯.

గుత్తి. వి. (సం. గుచ్ఛః. ప్రా. గుత్తీ. క. గుత్తు. త. కొత్తు) ౧. పువ్వులు పండ్లు పూసలు లోనగువాని గుచ్ఛము.

సీ...కుచ్చన గుత్తియన గుదియనఁగ గుచ్ఛాఖ్య దనరు. ఆం. భా. ౨. ౪౦.

ఉ...పురవరోపవనంబులు సొచ్చి యిచ్చఁ బూ, గుత్తుల వ్రాలి తేనియలు కుత్తుకబంటిగఁ గ్రోలి లీలమై, నొత్తిలి మ్రోయుచుంపు దళుకొత్తుచు నుండు మదాళిదంపతుల్. విక్ర. ౧. ౯౪.

సీ. పనసలు నీడలుఁ బండి గుత్తులుగట్టి వారక వానిపై వ్రాలి యుండు. కు. సం. ౬. ౯౩౦.

మ...మామిడిగుత్తులు... ఆను. ౧. ౮౮. (మామిడిగుత్తులు=మామిడిపూగుత్తులు)

గీ...గురివెందపూసలగుత్తి...హర. ౬. ౧౪౦.

క. కత్తులబోనులు దూలుచు, గుత్తిగఁ బెక్కండ్ర నొకటి గొని మోయుచు నవ్వొత్తునఁ బంటను దూలము, లెత్తుచు మఱి కొంద ఱాడి రెలమి వహింపన్. చెన్న. ౨. ౨౨౪. భాగ. ౭. ౪౪౬.

౨. చీలమండ.

సీ. గుత్తులకొలఁదికిఁ గృత్తంబులై వడియున్న పాదంబు లొక్కొక్కచోట. నిర్వ. ౪. ౮౧.

౩. మనికట్టుక్రిందిహస్తభాగము. (వా)

౪. వన్యవృక్షవిశేషము. (ఇది గురిగింజంతలై రెట్టనిలియ్యూనిపండ్లగలలు గలిగియుండును. చి. ని.) హంస. ౪. ౧౧.

౪. (కవ్వముయొక్క) బిళ్ల.

వ...కొండకవ్వంబుగుత్తి జఱజఱం దిరుగువేగంబునఁ జటచటాయమానంబులై బుగులుబుగుల్లనుచప్పుళ్లుప్పరం బెగసి...భాగ. ౭. ౨౦౭.

జ: గుత్తికవ్వము, గుత్తిపండ్లు, గుత్తిబలుగుత్తులు, గుత్తిమల్లెలు, గుత్తులుగొను.

గుత్తిక=గుత్తుక. వి. అంఘ్రి, పాదము. (చూ. గుత్తికగువ్వ.)

జ: గుత్తికగువ్వ.

గుత్తికగువ్వ. (√ గుత్తిక.) వి. కపోతాంఘ్రి, గువ్వగుత్తికీ. (శ. ర.)

గుత్తికవ్వము. వి. (గుత్తి + కవ్వము) వెదురుకొయ్యచివరను చీల్చి దారముతోఁ గట్టి యేర్పఱచిన కవ్వము. (బ్రౌ, శ. ర.)

గుత్తిపండ్లు. వి. బ. (√ గుత్తి) గుత్తులుగుత్తులుగా పండెడుఒకవిధమైనపండ్లు. (శ. ర, బ్రౌ)

గుత్తిబలుగు(బ్లు)త్తులు. వి. బ. (√ గుత్తి) ధాన్యవిశేషము.

వ ... పనుపుగన్నెర్లు గుత్తిబలుగుత్తులు రావిపూరాజనాలు...ప్రబంధ. ౧౧౨.

సీ. కుసుమపూరాజనా ల్గుత్తిబల్గుత్తులు కస్తూరిపట్టెలు గంధసరులు. హంస. ౪. ౧౨౭.

గుత్తిమల్లెలు. వి. బ. (గుత్తి+మల్లెలు) ధాన్యవిశేషము.

గీ...కస్తూరిపట్టియులును, గుత్తిమల్లెలు ప్రౌఢిగాఁ గూర్చి మఱియు, సకలజాతులఁ బోషింప శక్తి గలిగి, హాళికులు చైత్రుఁ బొగడుమ రవ్వారమున. భాను. ౧. ౯.

గుత్తుక=గుత్తిక. (చూ. గువ్వగుత్తుక)

గుత్తుగుత్తు. వి. మహాభయము కలిగినపుడు ప్రాణములు కొట్టుకొనుటకనుకరణము.

గీ. తలఁకియున్నవారున్నచోఁ దలలు గట్టి, కొని
రి మఱి ప్రాణములు గుత్తుగుత్తనంగఁ, జనిన
శోకంబు క్రమ్మఱఁ దనుఁ బొదువఁగ, దేవకీ
దేవి మూర్ఛానిధేయ యయ్యె. హరి. పూ. ౯.
౧౩౨.

గుత్తులుగొను. అ. క్రి. (గుత్తులు + కొను) గుత్తులు బయలుదేఱు.

చ... కుసుమంబులు వాసన కెక్కె యెక్కె గు,
త్తులుగొని పండి పండి వినుతుల్ దగ నారము
లొప్పె నామనిన్. కు. సం. ౪. ౪౪౩.

గుత్సకము. సం. వి. అ. పుం. ౧. గుచ్ఛకము, పూగుత్తి. ౨. గ్రంథపరిచ్ఛేదము, స్తబకము.

గుత్సము. సం. వి. అ. పుం. ౧=గుచ్ఛము. (వాచ) ౨. గ్రంథిపర్ణము. (మే. ని.)

గుత్సార్ధము. సం=గుచ్ఛార్ధము.

గుదకీలకము. సం. వి. అ. పుం. మూలవ్యాధి. (హలా. ని.)

గుదకీలము. సం=గుదకీలకము. (కల్ప)

గుదగుద. వి. పరితపించుటయందగు ననుకరణము.

(చూ. గుదగుదపడు, మొ.)

౨. సందేహములు.

ద్వి. కుదుపున కియ్యెడ గుదగుద లేల, కుడికేఁడు
దెత్తునా గుజ్జనోగిరము. బస. పు. ౩. ౪౨౭
పం. (ప్రాఁత ప్రతిపా.)

జ: గుదగుదపడు, గుదగుదమను, గుదగుదలాడు.

గుదగుదపడు. అ. క్రి. (గుదగుద + పడు) పరితాపపడు.

ద్వి. ఇది యేల వెడకత లిన్నియుఁ బన్ని, గుదగుద
పడక నెమ్మది నుండుఁ డనిన. బస. పు. ౬.
౫౭౫ పం.

గుదగుదమను. అ. క్రి. (గుదగుద + అను.) పరితపించు.

ద్వి. గుడి కేఁగ రామిని గుదగుదమనుచుఁ, గుడువ
క... బస. పు. ౭. ౨౭౪ పం.

గుదగుదలాడు. అ. క్రి. (గుదగుదలు + ఆడు) డగ్గుత్తికతో నేడ్చు. (శ. ర.)

గుదగ్రహము. సం. వి. అ. పుం. మలబంధము.

గుదపాకము. సం. వి. అ. పుం. గుదస్థానము వాఁచుట.

గుదభ్రంశము. సం. వి. అ. పుం. (అతిసారాదులచే) గుదము జాఱుట.

గుదము. సం. వి. అ. న. పాయువు, ముడ్డి.

గుదస్తంభము. సం. వి. అ. పుం. మలబంధము.

గుదాంకురము. సం. వి. అ. పుం. మూలవ్యాధి.

గుది. వి. (క. గుడి) ౧. ఆకులు లోనగువానిసరము.

ఉదా: మఱ్ఱియాకులగుది.

చ. కరమున నున్నశూలమునఁ గ్రమ్మెడుఱుంగులు
శత్రుసైన్యభీకరములుగా గజాశ్వభటకాయ
ములన్ గుది గ్రుచ్చినట్లుగాఁ, జెరువుమ వ
చ్చువానిఁ గురుసింహుఁడు చూచి ... భార.
భీష్మ. ౩. ౧౦౮.

చ. అదరులు వాఱునస్త్రముల నార్చి మహాసుర
లేచియేసి పెన్, గుములుగ గ్రుచ్చ దేవతలు కో
ల్తల కోర్వక పాఱి రయ్యెడన్. భాగ. ౭.
౨౬౩. భోజరా. ౫. ౩౪౧. కు. సం. ౨. ౨౧౧.

౨. పూలు మొదలగువానిగుత్తి.

క... మొగ్గల, గుములు తలిరుఁగొమ్మలందు గుదిగొని
పొదలెన్. ఉ. రా. ౭. ౧౦. ఆం. భా. ౨.
౪౦.

ఉదా: తాళపుఁజెవులగుది.

౩. (సం. గ్రంథిః.) కంతి.

మ... కోఁతవట్లగుపూఁబోండ్లనితంబయుల్ కర

టికుంభాభంబులే కాచుదో, బ్బగుదుల్ చన్నులు హేమకుంభములె... మల్ల. నై. ౧౬.

శ్లో. స్తనౌ మాంసగ్రంథీ... సం. భర్తృ. వై. ౧౬.

౪. చీలమండ, గుల్ఫము.

సీ... గుది చీలమండనంగ వెలయును గుల్ఫాహ్వయంబు. ఆం. భా. ౨. ౧౩౫.

౫. కొబ్బరచెట్టు మొదలగునవి ఎక్కునపుడు కాళ్లకు తగిలించుకొను నెడుబందము. (వా)

గుదులుకొనన్ = గుదులుగట్టఁగ, అధికముగాఁగ.

సీ. ద్వేషణభీషణాభాషణంబులఁ గూడి క్రొవ్వాఁడితూపులు గుదులుకొనఁగఁ. గీ. జించి చెండాడె భుజబలోదంచదహిత, హైహయాధీశసేనల...దశా. ౬. ౧౧౫.

క. ఎదిరిన వాఁ డరదము వడిఁ, గదియంగాఁ దోలి తూపుగము లద్దొరపై, గుదులుకొన నేసి... అచ్చ. రా. యు. ౪౯౨.

జ: గుదికాలు, గుదికూర్పు, గుదిగట్టి, గుదిగుంజలు, గుదిగుంపులు, గుదిగొను, గుదిత్రాడు, గుదిత్రోయు, గుదివడు, గుదివెట్టు, గుదులుపట్టు.

గుదికాలు. వి. (గుది + కాలు) చీలమండదిగువనుండుపాదమువెనుకటిభాగము, పార్ష్ణి.

సీ. తనియక యెదురెక్కి దయసేయు మని మ్రొక్కి గుదికాళ్లు వెన్నునఁ గూర్చి నొక్కి. శకాం. ౩. ౯౫.

గుదికూర్పు. వి. (గుది+కూర్పు) మాటలు లోనగువానికూర్పు. (శ. ర.)

గుదిగట్టి. వి. (గుది+కట్టి)-పరుగెత్తి పోకుండుటకై-దుష్టమగుగోవు మొదలగువాని మెడకుఁ గట్టెడుకట్టి. (బ్రౌ, శ. ర.)

గుదిగుంజేలు. వి. బ. (గుది + గుంజలు) పసులదొడ్డిలోనగువానిద్వారమందు నిలువుగాఁ బాఁతిన కంబములు. (బ్రౌ, శ. ర)

గుదిగుంపులు. వి. బ. (గుది + గుంపులు) గుదిగా గ్రుచ్చినగుంపులు.

గుదిగుంపులుచేయు = గుదిగ్రుచ్చు.

క. అది గనుక దివిజవేశ్యల, సదనంబుల నున్న మానిసంతతితలఁపుల్, గుదిగుంపులు చేసి మథిం, పద యవకాశంబు గలుగ స్వర్గమునం దుక్. నిరం. ౨. ౩౨.

గుదిగొను. అ. క్రి. (గుది+కొను) ౧. అతిశయించు.

సీ. కుచమండలంబున గుదిగొనుచెమ్మట విసరి వయ్యెదకొంగుఁ బొసఁగ వైచి. సురా. ౬౯.

ద్వి. మది వికారము గాంచె మై చెమ్మరించె, గుదిగొనె వలపు కోర్కులు సందడించె. వి. పు. పూ. ౩ ఆ. (శ. ర) హంస. ౩. ౩౪.

౨. వట్టమగు; స్థూలమగు.

క... మొగ్గల, గుములు తలిరుఁగొమ్మలందు గుదిగొని పొదలెన్. ఉ. రా. ౬. ౧౦.

సీ. బూరకాళులు నీచవోయినచేతులుఁ గోలమూఁపులు గుదిగొన్నతొడలు. ఉ. హరి. ౨. ౧౨౨.

౩. మూటకట్టుగాఁ గూలఁబడు.

(వీరబాహునివర్ణనము) మ. మదిరాపానవికారచేష్టలఁ గడున్ మత్తిల్లి రక్తాక్షుఁడై, యెదురుం డన్న నెఱుంగ లేక మిగులన్ హేయంబు వాటిల్లఁగాఁ, బదముల్ తొట్రుపడంగఁ జొక్కుచు మతిభ్రాంతిన్ బడంబాఱుచున్, గుదిగొంచున్ వెడపాటఁ బాడుచు దురుక్తుల్ ప్రేలుచున్ సోలుచున్. హరిశ్చ. ౪. ౨౧౪.

౪. తడఁబడు.

క... పెదవులు దడుపుచుఁ బదములు, గుదిగొనఁ దత్తఱపుమాట గుత్తుక దగులన్, ముదుసలితనమున బెదరున, వదలినయంగమ్ములు మిగుల వడఁకఁ గడంకన్. ఉ. హరి. ౩. ౧౩౬.

క. పెదవులు దడుపుచుఁ బదములు, గుదిగొనఁగా నొక్కచోటఁ గూర్చుండి... కుశ.౩. ౫౮౭.

గుదిత్రాడు. వి. జా. (గుది+త్రాడు.) దూడకాలికి కట్టుత్రాడు. (బ్రౌ, శ. ర.)

గుదిత్రోయు. స. క్రి. (గుది+త్రోయు.) కాళ్లు కట్టి త్రోయు.

ద్వి. అటఁ జనుచుండ మిథ్యాపరిశ్రాంతి, నటి
యించి సోలుచు నక్షత్రకుండు, గుదిత్రోసిన
ట్లు హా గురునాథ యనుచుఁ, జదికిలఁబడి హ
రిశ్చంద్రుతో ననియె. ద్వి. హరిశ్చ. పూ.
౧౭౧౬ పం.

క. ఇదె యిచ్చెదనదె యిచ్చెదఁ, బదపదఁ డని
యాసఁ జూపి పలుదెఱఁగుల నా, హృదయ
ము నొప్పించితి విఁక, గుదిత్రోసెద నేఁడు ని
న్నుఁ గొంకక యిచటన్. హరిశ్చ. ౪. ౩౪.

గుదియ(దె). వి. (సం. గదా. క. గుదిగె.) ౧. గద, ముద్గరము.

గీ...అతనిశిరమ్ముఁ జేతి, గుదియఁ బగులంగ నొక
వ్రేటుగొనియె సీరి. మార్క. ౧. ౧౩౫.

సీ...కేరుచుండు. గీ. గుదె గుదియ దుడ్డు గునప
ము గుదుప యనఁగ, ముద్గరము...ఆం. భా.
౨. ౨౧౬.

ఆ. తర్కవిద్యలను బ్రతాపించి మోఁదిరి, గుదె
ల నెముకలెల్ల గుల్లలుగను. ప్రబోధ. ౫.
౯౯.

ఉపనిషత్:- తతో దేవాయతనాన్నిర్గత్య గదా
పాణిభిః పురుషైరతినిర్దయం తాడ్యమానా
స్తా దిగన్తమతి క్రాన్తాస్సర్వాః. సం. ప్రబో
ధ. ౬. ౨౪.

౨. దండము, కఱ్ఱ; (యమ) దండము.

క. ఇది పెక్కుఁడులు పట్టెన్, సదనంబులు గట్ట
నాకు శంభునికొఱకున్, దుదిఁ గుమ్మరి కొక
రోఁడును, గుదె కొకపెట్టన్న మాటకున్ సరి
వచ్చెన్. కాశి. ౨. ౯౯.

చ. గుదియను గేల నూనుకొని కొఱువ దగుచు
నోటితుంపరల్, చెదరఁ గ్రమంబుఁ జెప్పు
చును శీతనగాత్మజఁ జేర...పార్వ. ౪. ౬౭.

సీ. గుదియఁ జేకొని తద్ద కుంటి పాటు జముండు
...అచ్చ. రా. బాల. ౬౮.

౩. గుదిగఱ్ఱ. (బ్రౌ, శ. ర.)

జ: గుదియకఱ్ఱలు, గుదియతాలుపు.

గుదియకఱ్ఱలు. వి. బ (గుదియ+కఱ్ఱలు.) గుదిగుంజల కడ్డముగాఁ జొప్పించెడుకఱ్ఱలు. (బ్రౌ, శ.ర.)

గుదియ(దె)తాలుపు. వి. (గుదియ+ తాలుపు) యముఁడు, దండధరుఁడు.

క. కొండలు పిండిరాయినర్తునొ, గం డెసఁగఁగ
నలుపఁ గ్రుడ్లు గాలింతునొ వే, చెండుదునొ
గుదియతాలుపు, కండలు గుండియలు వేల్పుగ
మి నొంపుదునో. అచ్చ. రా. సుం. ౨౩.౭౦.
సం. దేవ. ౧౯.

గుదియతాల్పుతూపు= యామ్యాస్త్రము. అచ్చ. రా. యు. ౨౬౫.

గుదివడు. అ. క్రి. (గుది+వడు)- గుదివేసినట్లగు- బద్ధమగు, కట్టువడు; స్తంభించు, స్తబ్ధమగు.

ఆ. నాగపాశబంధనంబుల గుదివడి, వారు వివిధ
బాణదారితాంగులై రథంబు విడిచిరి... భా
ర. కర్ణ. ౨. ౨౩౪.

మ...నిశ్చేష్టం బదద్వంద్వముల్, గుదివడ్డన్ బె
గడొందియున్ ... భార. విరా. ౩. ౨౭.

చ. చెదరినకుంతలంబులును జిన్నెమొగంబును విం
తకాంతియున్, బెదరినవాలుఁజూపులును
బింకము చూపుచు నొప్పుమోవియుం, గుదివ
డుచున్న నెన్నడుముఁ గూరినదప్పియు మేన
నొల్లెడం, గదిరినదివ్యగంధమును గాంచి ము
నీంద్రుఁడు సంశయంబుతోన్. పద్మ. ౩.౩౭.

గుదివెట్టు. స. క్రి. (గుది+పెట్టు) కట్టు, బంధించు.

చ...ఒక్కయెంచఁ గని బోరనఁ బట్టి సరోజ
నాళతంతుల గుదివెట్టి...దశకు. ౩. ౧౦౮.

గుదులుపట్టు. అ. క్రి. (గుదులు+పట్టు) కదలకుండ కూర్చుండుటచే కాళ్లు స్తంభించు, స్తబ్ధమగు. (వ్యవ) చాలసేపు కూర్చుండుటచే నాకాళ్లు గుదులుపట్టినవి.

గుదోద్భవము. సం.వి. అ. పుం-గుదమునఁ బుట్టునది-మూలవ్యాధి.

గుద్ద. వి. (సం. గుదమ్. క. గొద్ద) ౧. అపానము, పాయువు, ముడ్డి.

సీ. బారతకతలోన బాలరా జొక్కఁడు కుంభకర్ణునిబట్టి గుద్ద పించె. వేణు. ౫౭.

సీ...గుద్ద పిఱ్ఱి యనంగ గుదము దనరు. సాం. ని. మాన. ౧౯.

౨. యోని, ఆఁడుగుఱి. (వా-చూ. గుద్దబిల్ల.)

జ: గుద్దబిల్ల.

గుద్దబిల్ల(ళ్ల). వి. ఆఁడుపిల్లలమొలను గట్టెడిబిల్ల, అంగబిళ్ల. (వా

గుద్దలి. వి. జా. (సం. కుద్దాలః. క. తు. గుద్దలి. త. కుందాళం) వేళ్లు మొదలగునవి పెల్లగించెడిసాధనము, కుద్దాలము.

సీ. గుద్దండ్లనుం బెద్దగునపంబులను గోట యొండొండ త్రవ్వుట...హరి. ఉ. ౨. ౧౬.

చ. మును దమనీమ చేసికొని ముల్లిడి గుద్దట వెండి చేనిమొత్తన కయి వేరు వెల్లఁకియుఁ ద్రవ్వెదుకర్షకునట్లు...ఆము. ౪. ౨౧౯.

జ: గుద్దలించు, గుద్దలిగొను.

గుద్దలించు. స. క్రి. (√గుద్దలి.) ౧. గుద్దటితో త్రవ్వు; త్రవ్వు; త్రవ్వు, నెల్లడించు.

సీ...కొందఱు తోడుగా గుద్దలించి. గీ. పెన్నిధులు గాంచి వెరవునఁ బెల్లగించి. దశకు. ౩. ౫౩.

సీ. గురుపయోధరభారపరిణాహవిస్ఫూర్తి గుద్దలించు హేమకుంభగరిమ. భీమ. ౧. ౯౧. (ఇట నౌపమ్యవాచకము.)

గీ. ఏలయొన్నోతరంబుల నీడఁబడ్డ, పెద్దవావులు శోధించి గుద్దలించ, వారకాంతాజనములకు వావి గలదె. హర. ౭. ౧౨౭.

౨. వెదకు.

సీ...లోలాక్షునగరిమోసాల వెదకి, దండపాణ్యాసవభాండేశ్వరంబులుఁ గుక్కుటస్థానంబు గుద్దలించి. కాశీ. ౨. ౪౧.

గుద్దలిగొను. స. క్రి. (గుద్దలి+కొను) గుద్దలి పెట్టి త్రవ్వు; త్రవ్వు.

క. వటుమానసక్షేత్రముఁ, గుటిలాలకచేష్టితముల గుద్దలిగొని యిట్టటు పాదు చేసి మోహపు,వటబీజము మఱఁదు నాటి వర్ధిలఁజేసెన్. వైజ. ౨. ౧౩౬.

(వరాహము.) చ. మునుకొని సస్యసంఘముల మోరను గుద్దలిగొంచు నెల్లెడం,దనవుపుమైఁ జరించు...విక్ర. ౨. ౧౨౯.

అ. క్రి. హాని చేయఁ దలఁచు.

వ... కురుకులంబునకు గుద్దలిగొని దుర్వ్యాతంబు నీవ తొడరితి...భార. శల్య. ౨. ౩౨౭.

ద్వి. కులమున కెల్లను గుద్దలిగొనియెఁ,గుల మెల్లఁ గొనిపోయి జలములోఁ గలిపె. పండితా. దీక్షా. ౪౩ పొ.

గుధితము. సం. విణ. (అ. ఆ. అ.) చుట్టుకొనఁబడినది, క్రమ్మఁబడినది.

గుధేరుఁడు. సం. విణ. (అ. ఆ. అ) రక్షకుఁడు.

గునగున. వి. (త. కుణుకుణు.) వేగముగా నడచుటయందగుధ్వని కనుకరణము.

వ...కొందఱు గునగున నేఁగి చేరువఁ బుట్టలఁ జేరువారును...ప్రబంధ. ౭౮౮.

(వరాహవర్ణనము.) చ. గునగున వచ్చి లావరులఁ గొమ్ముల ప్రక్కలువాఱఁ జీరుచున్...విక్ర. ౨. ౧౨౯.

http://telugutthesis.com

క. ఈవగిది నతఁడు గునగున,గోచున చనువెంట నరిగెఁ గొంకక...వి ప్ర. ౮. ౫.

గునప(న్న)నకోడి. వి. వనకుక్కుటము.

సీ. గువ్వ గున్ననకోడి గోర్వంక కోయిల...ప్రబంధ. ౨౩౮.

గునపము. వి. గడ్డపాఱ, ఖనిత్రము.

గీ...బలితంపుటినుపకట్లమర నొప్పు, వెండిగునపంబులో కాక వెండికట్ల, యినుపగునపంబులో యనఁ దనరి కురిసె, నెంతయును జిత్రజల్లుగ నేదుముండ్లు. కళా. ౯. ౭. హరి.ఉ. ౨. ౧౯.

గునామొలనూలు. వి. బిడ్డలు కట్టుకొనుకటిసూత్రవిశేషము.

ఉ. కెంపులరావిరేక జామికీల్ పులిగోరును జందమామ సొన్నంపుసరాలు గాజులు గునామొలనూల్ రవగజ్జె లందియల్. భానుమద్విజయము. ౧. ౯౫. (బ్రౌ, శ. ర.)

గునియు. అ. క్రి. ౧. నర్తించు, ఆడు; చలించు; ఊఁగు; చెదరు.

ద్వి. అంచితప్రీతిమై నాడెడివారు, కో యనియార్చుచు గునిసెడివారు. పండితా. దీక్షా. ౫౫.

కవిరాజ... కుచాగ్రములన్, విరులు నటింపఁ గురుల్ గునియన్ ... వ్రజసుందరు లందఱమందగతిన్. (చని.) భాగ.౧౦ ఉ.౮౭౭.

సీ. దురితాత్మురాలు మంథర సహింపఁగ లేక గునుకుపర్వ్వన గూను గునియ నేఁగి. దశా. ౬. ౨. ౩.

వ.... కావళ్లు మోచికొని యొండొరులతోడం బంతంబు లాడుచు గునిసి గునిసి నడుచువారును...వి. పు. ౬. ౧౮౬.

గీ. గునియుజార్నిగ చెక్కుటగోరు మోవిఁ, గెంపులత్తుక నుదుర గంధంపుఁజిటులు, వాడప సువంటువలువతో వచ్చినట్టి, పుత్త్రి యిది కానిపడతకుఁ బులుఁగు గాదె. ప్రబంధ ౯౩.

౨. కులుకు.

(ప్రమథవర్ణన) సీ. పులితోలు హొంబట్టుఁబట్టము ల్గలవారు కొమ్ముతేజాల నెక్కి గునియువారు. పాండు. ౧. ౧౯౫.

జ: గునిసియాడు, గునుపు.

గునిసియా(సా)డు=గునియు.అ. క్రి. (గునిసి+ఆడు)

(నర్తించు, ఆడు; చలించు.)

సీ. వేడుకతోఁ బోరు నూడంగఁ గంటి నేనని నారదుఁడు వొంగి గునిసియాడ.కు.సం. ౧౨. ౭౭౮.

సీ. కనకాద్రి సానుసంగతకేకినులభాతిఁ గ్రొమ్ముళ్లు పీపుల గునిసియాడ. భాగ. ౧౦ ఉ.౭౦౩. కాశీ. ౩. ౬౫.

ఉ. క్రొన్నెలవంటినెన్నుదుటఁ గుంతలముల్ గునిసాడుచున్నయా, చిన్నికుమారుఁ గాంచి... బ్రహ్మో. ౮. ౧౧౩ పా. (శ. ర. పా)

సీ. అట్టు నిట్టు దువాళి హవణించ నాసులోఁ గ్రోవి నా వలిమెట్టు గునిసియాడ. బహు. ౩. ౯.

గునిసె=గొనిసె. విణ. పొట్టివాఁడు, వామనుఁడు.

సీ...మట్టసి మట్టము మట్టసము గొనను గొనప గొనిసె గునిసె గిఱక ఠింగణా యనఁగను వామనాఖ్య దనరు. ఆం. భా. ౨. ౧౨౩. (ప్రాఁత ప్రతిపాఠము)

గునుకు¹(న్కు). అ. క్రి. మఁదముగా పరుగెత్తు; పరుగెత్తు.

గీ. క్రొవ్వి నడగొండకైవడి గునుకునొక్క, యొంటిగాని మహీనాథుఁ డొదిఁగి యేయ.మనుచ. ౮. ౮౬.

గీ. పెదమొదవుకూడఁ బో లేనివెచ్చఁ గ్రొవ్వా, కల్ప మెడనూవ పెడలెనో యనఁగ నెట్ట, కేలకును గ్రుంగి తెచ్చులంకెలు నిగుడఁగ, మం

http://telug798esis.com

దగతి గుఱ్ఱ వృషభముల్ మందపిఱుఁద. ఆము. ౮. ౧౬౯. (ప్రాఁతప్రతి. పా)

ద్వి. అని మడమలు మోవ కతిసంభ్రమమున, గునుకుచు...ద్వి. హరిశ్చ. ఉ. ౫౮౬ పం.

క. అని తలపోయుచుఁ దమలో, మునుకుచుఁ దికమకలుగొనుచు మురరిపుకడకుం, గునుకుచు గునుకుచు నేఁగిరి,ఘనరాక్షసుఁ గన్నకన్నఁ గవ బెగ్గిలఁగన్. భాగ. ౬. ౩౨౫.

వి. అల్పధావనము, మెల్లనిపరువు.

సీ.గునుకు డనంగను గును కనఁగా నల్పధావనసంజ్ఞయై తనరుచుండు. ఆం. భా. ౨. ౨౨౮.

జ: గునుకుడు, గునుకునడ, గునుకుపరువు, గునుకెత్తు.

గునుకు^{2}. వి. తృణవిశేషము.

సీ. చీమలు ప్రాలీడ్వఁ జివికినవెలుగుపట్టునఁ బండి యెండి క్రుంగినగునుకుల. ఆము. ౬. ౧౩. ప్రబంధ. ౨౦౦.

(బ). తృణధాన్యవిశేషము.

సీ...తృణధాన్యములు చెలంగు, గునుకులు దూసరుల్గొలివె లనంగను...ఆం. భా. ౨. ౨౩౯. కాశీ. ౩. ౧౫౧.

గునుకుఁబ్రాలు=గునుకుబియ్యము.

క. ఓలింగమ విను నివ్వరి,ప్రాలును నోడిపిల్లు గునుకుఁబ్రాలును వెదురుం, బ్రాలును సవరపుమెకముల, పాలును గల వచట నీకుఁ బాయసమునకున్. కాశీ. ౩. ౬౭.

వ...చమరీమృగంబులపాలకు ననుకూలం బైనగునుకుంబ్రాలపాయసంబులకుండలు... కాశీ.౩. ౩౬.

గునుకుడు. వి.(√గునుకు^{1}.) అల్పధావనము. ఆం. భా. ౨. ౨౨౮.

గునుకునడ, గునుకునడుపు. వి. (√ గునుకు^{1}) మెల్లనినడక, మందగమనము.

గీ. ఒవరుదుప్పట్లు కడ నిల్పి గునుకునడల, నుచితనిజభాషణంబుల నొంటియొంటి, హస్తమునఁ బూని యొక్కొక్కస్త్రీ బెస్తబిడ్డ, లందలము నిల్పి రవనిపాలాగ్రసీమ. రా. వి. ౨. ౮౮.

గీ. కోరమీసము మిడిగ్రుడ్లు గునుకునడుపు, బెదరుఁజూపులుఁ గటిమేను గదురుకంపు, వలుఁదయూరచ్చులును గల్గి వచ్చె నెఱుకు,పాశిగాఁ డొక్కఁ డాచంద్రభానుకొఱకు. చంద్ర. ౨. ౩.

గునుకుపరువు(ర్వు). వి. (గునుకు^{1}+పరువు.) మెల్లనిపరుగు, అల్పధావనము.

గీ. గోండ్రుగోండ్రని గర్జించుఁగొంతతడవు, కోరచూపుల వీక్షించుఁ గొంతతడవు, గునుకుపరువునఁ దిరుగాడుఁ గొంత తడవు,కొయ్యతనమునఁ గోపించుఁ గొంతతడవు. వరాహ. ౧౧. ౭౬.

సీ. దురితాత్మురాలు మంథర సహింపఁగ లేక గునుకుపర్వున గూను గునియ నేఁగి. దశా. ౭. ౨౦౩.

గునుకెత్తు=గునుకు^{1}.వి.(గునుకు^{1}+ఎత్తు)పరువెత్తు.

క. గునుకెత్తుచున్న గాడిదఁ, గనుఁగొని సింహంబు పలికె ఘుటకునితో నీ,చనుఖరముఁ దఱిమికొనవా, తనువున వడి లేదు తెమ్ము దగ్గఱఁ జేరన్. వేం. పంచ. ౮. ౫౭౧.

గునుపము. వి. ముద్గరము, గద.

సీ...కేరుచుండును.గీ.గుదె గుదియ దుడ్డు గునుపము గుదుప యనఁగ, ముద్గరము ... ఆం. భా. ౨. ౨౧౬.

గునుపు. వి. (√గునియు.)విలాసము.(విలాసవిశేషము-శ. ర.)

సీ...గునుపు గొనబు మురిపము మురువు సొగసు ...హొయ లనఁగ విలాస మొప్పుచుండు. ఆం. భా. ౧. ౧౩౯.

గున్న. వి. (సం. కుణకః. క. గున్న.) ౧.పంది ఏనుఁగు హంస మున్నగువానిపిల్ల.

వ... పిఱుందం దిరుగుచిఱుగున్నలకు వెన్నాడు తోడేళ్ల సివంగులం దిరిసి తిరిగి మొత్తి పోనొత్తి చరియించు నేకచరంబుల ...మనుచ. ౪. ౩౭. ద్వా. ౮. ౨౯. కళా. ౪. ౭౭.

గీ. మిన్ను ముట్టినయేనికగున్నలార. అచ్చ. రా. ఆర. ౮౬.

క...రాయంచల, గున్నలు...చిత్ర భా. ౨. ౧౦౮.

౨. క్షుపము, కుఱుచయైనకొమ్మలును ఊడలును గలచెట్టు; గుబురుగాఁ బెరిఁగిన (మామిడి మొదలగువాని) మొక్క.

సీ... గున్న యంచనఁగను క్షుపసమాఖ్య. ఆం. భా. ౨. ౩౬.

రగడ. కొఱలెఁ జిగురెలమావిగున్నలను ... రాఘవ. ౨. ౬.

వ ... మెఱుంగుఁబోఁడులు చిన్నిపొన్నగున్నలం గని...ఉ. రా. ౪. ౧౬౩.

విశ. వామనము, పొట్టిది.

సీ. పొట్టి మొట్టిగిటక పొడిటి పొదడు గున్న... తింగణా యనఁగను వామనాఖ్య దనరు. ఆం. భా. ౨. ౧౨౩.

గున్నంగి¹. వి. పక్షివిశేషము.

సీ...గున్నంగి పోపిట్ట గూడబాతు...గీ. అనఁగ నిట్లని పక్షిభేదాఖ్య లలరు. ఆం. భా. ౨. ౯౮. హంస. ౩. ౧౨. ప్రబంధ. ౨౩౪.

గున్నంగి². వి. వృక్షవిశేషము.

గీ... గున్నంగి దిరిసెనంబు, మొదలుగాఁ గల్గు బహువిధభూరుహములు. హంస. ౪. ౧౧.

గుపిలుఁడు. సం. విశ. (అ. ఆ. అ) రక్షించువాఁడు. వి. అ. పుం. రాజు. (వాచ)

గుప్త. సం. వి. ఆ. స్త్రీ. ౧. సురతగోపనముచేయుపరకీయనాయిక. ౨. అంతఃపురస్త్రీ. ౩. దూలగొండిది.

గుప్తగతి. సం. విశ. (ఇ) రహస్యమైనసంచారము గలవాఁడు. వి. ఇ. పుం. వేగులవాఁడు, చారుఁడు. స్త్రీ. రహస్యసంచారము.

గుప్తచరుఁడు. సం. విశ. (అ. ఈ. అ) రహస్యముగా సంచరించువాఁడు. వి. అ. పుం. వేగులవాఁడు, చారుఁడు.

గుప్తము. సం. విశ. (అ. ఆ. అ) ౧. రక్షితము, కాపఁబడినది. ౨. గూఢము, దాఁపఁబడినది.

గుప్తి. సం. వి. ఇ. స్త్రీ. ౧. రక్షణము, కాపాడుట. ౨. దాఁచుట. ౩. మాయుట, కప్పుట. ౪. గొయ్యి త్రవ్వుట. ౫. పాఁతఱ; భూబిలము. ౬. చెఱసాల. ౭. రంధ్రము.

గుప్తుఁడు. సం. వి. అ. పుం. (ఇది సామాన్యముగా వైశ్యనామములతుదను జేర్పఁబడును.)

శ్లో. శర్మవద్బ్రాహ్మణస్యోక్తం వర్మేతి క్షత్రసంయుతమ్, గుప్తదాసాత్మకం నామ ప్రశస్తం వైశ్యశూద్రయోః. (విష్ణుపురాణము.)

గుప్పళించు. స. క్రి. ౧. (అడుగులు గంతులు) వేయు.

గీ. అప్పు డొప్పులకుప్ప కకుప్పవిభులఁ, దప్ప కందఱఁ బ్రభులఁ గందర్పనిభుల, గొప్పకన్నుల నెప్పలు విప్పి కనుచు, నిప్పుపూదండఁ గొని నడల్ గుప్పళించె. పాంచా. ౨. ౧౬.

వ... నిప్పుకలచొప్పున నెక్కు లప్పళింపుచుఁ గుప్పిగంతులం గుప్పళించునవ్వులు గప్పికొనం జొప్పడుపూఁజప్పరమ్ముల... ఆదలా. ౨. ౬౪.

౨. చల్లు.

వ...ఇసుకమెనుపునెలవులం బన్నినపసుపుటాకుంజప్పరంబులలోనం గుప్పళించినకప్పురంబుతోడికురువేరుపరిమళంబులును...పాండు. ౪. ౧౬.

౩. ఉప్పళించు, వస్త్రము మొదలగువానిని ఉనుము. (బ్రౌ. శ. ర.)

౪. కలిగించు, పుట్టించు.

సీ. కోడెమీలకు సిగ్గు గుప్పళించువినీలకైరవచ్ఛవిదాయి కన్నుదోయి. ఘటికా. ౧. ౨.

గీ. సోమబింబాస్యదశనవాసోమతల్లి, కొప్పుచంద్రిక నెఱడాలు గుప్పళించె, జిలుఁగుఁబలుచనివా

http://telugutthesis.com

సోవిశేషములకుఁ, జెన్నొసఁగుఁ గాదె యెటు వంటికన్నె కలిమి. పాండు. ౩. ౧౯౦.

అ. క్రి. ౧. అతిశయించు.

చ. అరిగెలబంట్లచా లరిగె నవ్వఁడు చవ్వఁడు గుప్పలింపఁగాన్. రా. వి. ౨. ౫౪.

౨. పుక్కిలించు, గండూషము చేయు.

సీ. వననీట గుప్పలించెను గళావతి యోర్తు జిగిమోవి బీఁటిక లెగయకుండఁ, బన్నీటిచాలు లోపల నేఁగె నొక్కతె వదయుగంబున గాసి యొదవకుండ. భాను. ౨. ౬౩.

గుప్పించు. స. క్రి. (గుప్పు¹ + ఇంచు-స్వార్థమున)

౧. (అధికముగా) ఇచ్చు.

వ... కవినైగమికవాదివాంశిక వైతాళికాదు లగు నర్థిజనంబులకు నర్థంబులు గుప్పించియు ... హర. పీఠి. ౬.

౨. గుప్పు, (బాణాదులను అధికముగా) ప్రయోగించు.

మ... కల్పాంతభైరవభీమాకృతి నేచి భీష్ముఁడు శరవ్రాతంబు గుప్పించినన్. భార. భీష్మ. ౩. ౩౧౯.

ఉ... కోపించి శితాస్త్రము ల్గవలు భీముఁడు సాత్యకియుం గడంక గుప్పించిన వానిఁ ద్రుంచి శరపీడితదేహులఁ జేసె వారలన్. భార. శల్య. ౧. ౧౯౨.

౩. కురియు, వర్షించు.

క. రప్పించి యధికసంభ్రమ, ముప్పొంగఁగ నందగోపుఁ డున్నవ్రజముపై, దప్పరపుజాల వర్షము, గుప్పింపుఁడు గోగణములు గోపులు మడియన్. వి. పు. ౬. ౨౪౪.

గుప్పిలి. వి. దే. (√ గుప్పు¹) పిడికిలి.

వ... విప్పఁగ నాగొప్పకన్నుంగవం గప్పకొనం గప్పురంపురజం బొప్పఁగ గుప్పగుప్పన గుప్పిళ్లకొలందిగ గుప్పచు... రసిక. ౩. ౧౪౩.

ఉ. కప్పురభోగివంటకము కమ్మనిగోదుమపిండివంటయున్, గుప్పెఁడుపంచదారయును గ్రొత్తగఁ గాఁచినయాలనే పెసర్పప్పును గొమ్మనల్లనఁటిపండ్లును నాలుగైదు నంజులున్, అప్పలతోడఁ గ్రొంబెరుఁగు లక్ష్మణయొజ్జల యింట రూకకున్. క్రీడా. ౧౭౭.

గుప్పు¹. స. క్రి. (క. గుప్పు.) ౧. (బాణాదులను అధికముగా) ప్రయోగించు.

క. శరములఁ జక్రంబులఁ దోమరములఁ గుంతముల గుప్పి మానుగ ఖడ్గ, క్షురికాపాలపరిఘాము, ద్గరముసలపరశ్వధములఁ గప్పిరి కడిమిన్. నిర్వ. ౩. ౧౭.

ఉ. తమ్మినయమ్ము దప్పఁ గుముదమ్ము ముదమ్మున నొప్పఁ జక్రవాకమ్ములు జోడువిప్పఁ దమకమ్మునఁ బాంథులపై మరుండు పూటమ్ములు గుప్పఁ జీకటి భయంబుగ దిక్కులఁ గప్ప భాస్కరుం, డమ్మెయి నస్తమించె నుదయమ్మయి మించె నుడుప్రభావళుల్. కవిరా. ౫. ౧౬౩.

౨. (అధికముగా) పెట్టు, ఉంచు.

ఉ. చెప్పినఁ బ్రీతులై యతనిఁ జెచ్చెరఁ దోకొనిపోయి బూరెలుం, బప్పును నెయ్యిఁ బాయసముఁ బక్వఫలాదులు నేత్రతృప్తిగా, గుప్పిరి మున్ పథశ్రమము గూరినమేనికి దప్పి దీఱునట్లు... భోజరా. ౬. ౨౨౭.

౩. (రోఁకలి రెండుచేతులఁ బట్టి బియ్యము లోనగువానిని) గట్టిగా దంచు.

చ. ... చందనపుఁ గోటను నేనుఁగుఁగొమ్ము రోఁకటన్, బ్రిదిలెడుకొప్పుతో వెదురుబియ్యము గుప్పనిజప్రియాంగనన్. వాల్మీకి. ౨. ౧౦౫.

౪. చల్లు; చిమ్ము.

సీ. కుంకుమ నేను సీగుబ్బల గుప్పితి నతనిఁబో మ్మన గుప్పనైతిఁ గాదె. పార్వ. ౭. ౪.

సీ. పూయరే క్రొమ్మావిపూఁదేనె సతులార గుప్పరే కపురంబు కొమ్మలార. చంద్రా. ౪. ౧౭౩.

http://telugothesis.com

గీ. కప్పురపుఁదావి గుప్పు బాగా లొసంగి. కువల. ౫. ౧౦౮.

౫. పాడుచు.

ఉ...ధేనువుం, డాయఁగఁ బోయి వేడుక నొడల్గదలించుచు వాల మార్చుచుం, బాయక గుప్పుచుం గుడిచె బాలవృషంబు నిజాంశదుగ్ధముల్. భోజరా. ౬. ౨౧.

ఉ...వానియెడ గబ్బితనుంగవ చేత నెప్పుడే, గుప్పుదు గుప్పి వానిరతి కోరుట యొప్పదటంచు నెంచుచున్. శుక. ౨. ౩౭౯.

౬. వర్షించు.

ద్వి. అప్పుడు దివినుండి యఖిలదేవతలు, గుప్పిరి మందారకుసుమవర్షంబు. ద్వి. శ. సా. ౩.౧౨౦ పా. ౧౦ పం.

జ: గుప్పించు, గుప్పిలి, గుప్పుడు, గుప్పుతెప్పున, గుప్పున, గుప్పెఁడు.

గుప్పు^{2}. వి. (త. కుప్పెవల్) ౧. వాసనగొట్టుట మ్రోయుట మున్నగువానియందగు ననుకరణము.

వ...కప్పురంపుటనంటి గుప్పు మనన్ గప్పు తావులకుఁ దావలం బగు తావుల...ఉ. రా. ౬. ౨౪.

ఉ...దేవదుందుభులు గ్రక్కున ధింధిమి నాదవైఖరిన్, గుప్పున మ్రోసె...శాం. ౧. ౩౬.

౨. గ్రుద్దుట పొడుచుట త్రోయుట మున్నగువానియందగుధ్వనికి అనుకరణము.

ద్వి. తప్పక రత్నాంగి తనయునిఁ జూచి, గుప్పు గుప్పున బొమ్మ గ్రుద్దుకొంచు...ద్వి. శ. సా. ౨. ౭౨ పా. ౮ పం.

సీ. జడలచుట్ట కుదిర్చి మెడలపై మోఁచేత గుప్పు గుప్పున పొరె గుమికి గుమికి. వాల్మీకి. ౨. ౯౬.

చే. మిట్ట నెక్కించి బల్మిగ నూకి పల్లాల గుప్పునఁ ద్రోతురు కొంతసేపు. సానందో. ౨. ౨౪పా.

౩. దిగుట దూఁకుట లేచుట వెళ్లుట వచ్చుట మొదలగువానియందగు అనుకరణము.

క. అరదము గుప్పున డిగి సో, దరికిం బ్రణమిల్లి...కై. భా. ౮. ౧౫౮.

ఉ ... త్రిదశాధిపుఁ డంతయు వాగ్రహంబునన్, గుప్పున గద్దె డిగ్గి...దశా. ౫. ౨౩.

చ. నలువురు గుప్పుగుప్పునను నాలుగుమూలలనుండి దూఁకి విచ్చలవిడిఁ బాఱి సాగినను ... హంస. ౩. ౧౧౦.

సీ. తలయూఁచు నెదలోనఁ దలఁకి గుప్పున లేచుఁ జిలుకలఁ గొట్టు నెచ్చెలులఁ దిట్టు. రసిక. ౪. ౮.

క. అప్పుడమికాన్పు నెత్తుక, తిప్పునఁ జవలునకు నెగసి తేసినకడఁకన్, గుప్పునఁ జనుతతి నొడయుఁడు, తప్పక యొకకోల వానితలఁ దెగ నేసెన్. అచ్చ. రా. అర. ౫.

వ...గుప్పుగుప్పునం బడుపిడుగులవడిన్...గుహాకుహరశయాఘబిలేశయంబులు భయంపడి... సమీర. ౩. ౧౭౮.

గుప్పుడు. వి. (√ గుప్పు^{1}) గుప్పుట, పోటు.

వ...ఇత్తికొమ్ముసింగోటలగుప్పుడులును... ప్రబంధ. ౭౮.

గుప్పుతెప్పున. క్రి. విణ. ద్రు. (√ గుప్పు^{1}.) అతిశీఘ్రముగా.

ఉ. అప్పుడు తద్వధూటి చలితాధరయై వరగుప్పుతెప్పునన్, జప్పుడుగా నదల్చి పరసారసగంధులఁ బొందనంచు నా, కొప్పునిబాసనిచ్చితి వహో యిటు లెంతకు నెత్తికొంటివి ...శుక. ౧. ౪౫౦.

గుప్పున. క్రి. విణ. ద్రు. (√ గుప్పు^{1}.) శీఘ్రముగా, వేగముగా; అకస్మాత్తుగా.

ఉ. అప్పుచు లాడుచున్న గవు లాడుచు బారలు చాఁచి చాఁచి మూ, యప్పులు వచ్చిరంచు సయల్లనుఁదముల నొడ్చి పిల్వఁగా, గుప్పునఁ ద

http://telugthesis.com

ప్పతప్పటడుగున్నడల న్గొమరుండు పైప
డున్, దప్పక చూచుతల్లికిని దండ్రికి ముచ్చ
ట దీఱునట్లుగన్. చంద్రా. ౨. ౬.

ద్వి. గుప్పునఁ దెమ్మె పేర్కొని గ్రుక్కఁ డను
చు. బస. పు. ౭. ౬౭౬ పం.

ఉ. అప్పుడు వేళ గాఁ దెలిసి యచ్చెరువారఁగ
మోడ్పుఁగేలుతో, గుప్పున మ్రోల వ్రాలి రఘు
కుంజరు సేమపువార్త మున్న గాఁ, జెప్పి...
రామా. ౬. ౧౭౬.

గుఫితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కూర్పఁబడి
నది. (మాలికాది) ౨. రచింపఁబడినది. (కావ్యాది)

గుబక. వి. తలుపుగందప ట్టెమీఁదిగుబ్బ. (బ్రౌ. శ.
ర.)

గుబగుబ. వి. ౧. సముద్రతరంగములు మున్నగువా
నియొక్క ధ్వనికి అనుకరణము.

సీ. గుబగుబధ్వనుల బల్ గుట్టలపైఁ బొర్లి మిడిసి
క్రేళ్లుతికి త్రుళ్లెడికరుళ్లు. ఉ. హరిశ్చ. ౨.
౧౨౬.

౨. నీరు మొదలగునవి వచ్చుటయం దగుననుకరణ
ము.

సీ. గుబగుబఁ గన్నీరు గొలుకుల నానుచో పెచ్చి
నమైకాఁక నింకఁజేయు. సుదంతా. ౨. ౧౫.

౩. కోవెలపలుకుటయందలిధ్వని కనుకరణము.

సీ. గుబగుబ మని పల్కు కోవెలపల్కులు విని యి
వి నేర్తువా యనుచు నవ్వు. కళాం. ౨. ౮౬.

గుబాళించు. అ. క్రి. ౧. పరిమళించు; (సువాసన)
కొట్టు.

శా. చెంగల్వల్ నెతికొప్పునందు నొఱపై చెం
తం గుబాళింపఁగా... విజ

శా. ... గుబాళించురేఁ, జెంగల్వన్... సారంగ.
౧. ౧౩౨.

సీ. మిక్కిలి కస్తూరిమృగముచందంబున మంచివా
సన గుబాళించుదాని. సురా. ౪౪.

గుబిలి[1]=గుమిలి. వి. (క. గుబిరి) కనకాక్షి, ఒకా
నొకళకున పక్షి.

గీ. పెలయుఁ గనకాక్షి సకినాలపులుఁగు గుబిలి,
పైఁడికంటి నా... ఆం. భా. ౨. ౯౧.

గుబిలి[2]=గులిమి.

సీ. కర్ణమలనామ మొప్పును గులిబి నా గుబిలి నా
గులిమి యనఁగ. ఆం. భా. ౨. ౧౩౪.

గుబిలిగాఁడు. వి. ఒకానొకపక్షి. హంస. ౩. ౧౨.
(దీనికి పిదప నీపద్యమునందే 'కనకాక్షి' అని యు
న్నది. కావున నిది 'కనకాక్షి' గాక మఱియొక ప
క్షి యై యుండవలెను.)

గుబుకు=గుముకు. స. క్రి. (పిడికిటితో) పొడుచు.
(శ. ర.)

గుబురు=గుమురు.

(సమూహము, గుంపు)

సీ... అత్తమ్ము దిమ్ము, గుబురు గుమురు గుంపు గుమి
పిండు మొత్తము... గీ... వర్గు, వనఁగ వర్గము
తగు... ఆం. భా. ౨. ౧౦౦.

క. వెఱచుచు వంగుచు వ్రాలుచు, నఱిముఱి గుబు
రులకుఁ జనుచు హరిహరి యనుచున్, మఱుఁ
గుచు నులుకుచు దిరదిరఁ, గుఱుమట్టపుఁబొ
ట్టిపడుగు గొంత నటించెన్. భాగ. ౮. ౫౩౮.

ద్వి. సరసమందారమంజరులు గోయుచును, గురి
వెందపందిళ్ల గుబురు డాయుచును. విష్ణు. పూ.
౨. ఆ. (శ. ర.)

సీ. తొలుకడరాతావసలు గెబ్బునర్తెఁ దెద్దడి
గుబురుగాతిర్ల ప్రొద్దు. అచ్చ. రా. బాల. ౮.

జ: గుబురుకొను.

గుబురుకొను. అ. క్రి. (√ గుబురు) ౧. గుంపుకట్టు. (చూ. గుబురులుకొను.) ౨. సాంద్రమగు.

గీ. గుబురుకొనునట్టినీడలఁ గొఱలి తెరువు, చెంత
నొప్పారుఫలతరుశ్రేణు లొసఁగు, సుకృతగరి
మంబునకుఁ జూడ జోడుగావు, సద్గుణాకర
హాయమేధశతము లయిన. జాహ్నవీ. ౩. ౩౨.

గుబురులుకొను=గుంపులుగట్టు.

క. మును రమ్యపదార్థంబులు, గొని వీథు లలంక
రించుకొని జనులు గనుం, గొనియెడు వేడుక
గుబురులు, కొని యున్న పురంబుఁ జొచ్చెఁ
గొడుకుం దానున్. నిర్వ. ౫. ౧౪౧.

గుబులు. వి. ౧. గుప్పుమని కొట్టువాసన.

క. చొక్కపునడతోఁ దళుకుం, బుక్కాగుమగు
మలు తట్టుపునుఁగుగుబులు నల్, దిక్కుల నిం
డఁగ నెంతయుఁ, జక్కని కాళింది యనెడుజ
వ్వని వచ్చెన్. చమ. ౧. ౧౨. (శ. ర. పా)

౨. భయము. (శ. ర.) ౩. ఉన్మాదము, పిచ్చి.

(వ్యవ) వాఁడు గుబులెత్తి లేచిపోయినాఁడు.

జ: గుబులుకొను.

గుబులుకొను. అ. క్రి. (గుబులు + కొను)-వాసన-గుప్పునకొట్టు; పరిమళించు.

గీ...కమ్మఁదావి, గుబులుకొనుచున్న విడియంబు సా
బగుతోడ, రమణఁ జూపట్టుపువ్వుకరండకుం
డు. విక్ర. ౮. ౬.

చ. గుమగుమవాసనల్ గుబులుకొన్దవపుక్కిటిలో
నివీడియం, బుమియ...సారంగ. ౩. ౧౫౨.

వ... చంచలలోచనలమైదీఁగెలం గదంబించుపరి
మళంబుల గుబులుకొనుచు సమీపంబునం గూ
ర్చున్నమన్నెరాజులభూషణరత్నకిరణరాజు
లచే విరాజితం బగుకొలువుకూటంబు సొచ్చి
...ప్రబోధ. ౧. ౨౫.

గుబుసు. వి. కపటము. (శ. ర.)

గుబ్బ. వి. ౧. కుచము.

ఉ. కుప్పసము ల్వదల్చి వలిగుబ్బల నొత్తిరి హత్తి
వేగుజా, మిప్ప లలర్చుగాడ్పుల కధీను...ఆ
ము. ౫. ౧౦౪. ఆం. భా. ౨. ౧౩౬.

గుబ్బలకొమరాలు=గుబ్బెత, యువతి.

గీ. ఎల్లచిగురాకుఁబోండ్లకు నెంత వేడ్క, యంత
వేడుక దనలోన నతిశయిల్ల, నొక్కగుబ్బల
కొమరాలు చక్క వచ్చి, కనియె నొడ లెల్లఁ
గన్నులై మనుజవిభుని. వైష. ౭. ౭౭.

౨. తలుపుగందపట్టెలు మున్నగువానిమీఁది బొగడ.

సీ. స్తనకవాటాంగము లద్దరు గుబ్బ లనంగ ...
ఆం. భా. ౩. ౪౪. ఆము. ౨. ౧౦.

సీ. బలుకంచుగుబ్బబోర్తలుపులు తీసెలవాకిలి వ
డవ చావడియు మగులు. హంస. ౨. ౧౩౬.

ద్వి. మొల నున్నగఁటలు ప్రాయఁ దాళంబు, లులి
య నొడ్డణము గుబ్బలు గజ్జియలును, ధ్వనియిం
ప...బస. పు. ౩. ౫౨౦ పం.

౩. గొడుగుమీఁదిగుబ్బ.

మ. హరిదోర్దండము గామ గుబ్బ శిఖరం బాలంబి
ముక్తామణుల్, పరఁగం జాఱెడుతోయబిం
దువులు...భాగ. ౧౦ పూ. ౯౨౧.

గీ. గుబ్బ వెట్టిన తెలిపట్టుగొడుగు...వరాహ. ౯.
౬౭. హరి. పూ. ౬. ౧౬౮.

౪. బాణమునలుఁగుక్రిందిగుబ్బ.

వ... ఒకటి రెండు మూఁడు గొరకల నెఱఁకులు
గాఁడ గుబ్బకొలందికిం దిగవైచి...మనుచ.
౪. ౧౧౫.

౫. గ్రంథి, కంతి.

గీ...గుబ్బ, బుడిపి... అనంగను బొసఁగు గ్రంథి.
ఆం. భా. ౨. ౬౪.

౬. [illegible] గుబ్బలి.

http://telugutthesis.com

ఉ...వడంకుగుబ్బపేరు బ్బడఁగించి పాల్కడలి నోర్చి వాసించు వాళావళిం దగన్, గొబ్బురివేంగళక్షితిపకుంజరుమంజులకీర్తి మంజరుల్. రామా. ౧. ౨౬. (ప్రయోగాంతరము లేదు)

విణ. గుండ్రమైనది.

ఉ. గుబ్బమెఱుంగుఁజన్గవ గగుర్పొడువన్ మది లోనఁ గోరికల్, గుబ్బటిలంగఁ జూచె నల కూబరసన్నిభు నద్ధరామరున్. మనుచ. ౨. ౨౮.

సీ. కుదురునిండినమించుగుబ్బచన్నులమీఁద జిలుఁగుదువ్వలువకంచెలయుఁ దొడిగి. నైష. ౬. ౨౨.

జ: గుబ్బకాయ, గుబ్బలాఁడి, గుబ్బసరము, గుబ్బెత.

గుబ్బకాయ. వి. (గుబ్బ+కాయ.) వీణకు అమర్చెడిసొఱకాయ.

సీ. తళుకునీలపుదట్టములువోలె నీడలు గానంగఁ దగుగుబ్బకాయ లమర ... గీ...వీణె యొకయింతి నిల్పెను వెలఁదియెదుట. వాల్మీకి. ౩. ౧౩౨.

సీ. వీణె వీణియ యన వీణాఖ్య రాజిల్లు... తంతి యనంగను దంత్రి వెలయు, నలరును గుబ్బకాయ యన నలాబువు...ఆం. భా. ౧. ౧౨౬.

గుబ్బటిల్లు(లు). అ. క్రి. ఘూర్ణిల్లు, తిరుగుడుపడు.

గీ. మంగళములోని ప్రేలాలమాడ్కిఁ జుక్క, లిక్కడక్కడ వడ దిక్కు లెనిమిదియును, బగులఁ బాతాళతలము గుబ్బటిలఁ జెలఁగ, శౌరి పూరింప నప్పాంచజన్యరవము. ఉ. హరి. ౪. ౨౧౬.

చ. కలఁగెఁ బయోనిధుల్గిరులు కంపము నొందెఁ జలించె భూమి దిక్కులు వడఁకెన్ వియత్తలము గుబ్బటిలెన్ గ్రహతారకంబు లుత్తలపడఁ జొచ్చె...భోజరా. ౪. ౭౭.

గుబ్బతిల్లు(లు). అ. క్రి. ౧. అతిశయించు.

ఉ...నీలకంఠములు ప్రాయు...షట్పదీ,మాలికఁ దోఁచునబ్బురపుమబ్బులయుబ్బులు గుబ్బతిల్లఁగన్. వసు. ౧. ౧౩౭.

క. అబ్బావికిఁ జేయెత్తం, బుబ్బుముఁ దంబళి యొనర్చ యుత్సాహంబున్, గుబ్బతిలఁ గొన్నిచెట్లకు, నిబ్బరముగ జలము లెత్తి నిస్త్రాణుం డై. హంస. ౧. ౧౯౬.

౨. ఉప్పొంగు, పొంగు.

క. బాలహరిణములఁ జూచిన, కోలుపులిగతిన్ మనంబు గుబ్బతిలఁగ...జై. భా. ౭. ౯౨.

చ. కులుకు లెసంగ నబ్బురపుగుబ్బలు గుబ్బతిలంగ...కంకణావళి గలుగల్లనంగఁ బఱవంగ మకించెలతాంగి సిగ్గునన్. కృ. శకుం. ౩. ౩౫.

౩. ఉడుకు, పరితపించు.

ద్వి. ...చిత్తజానిబారిఁ బడి యింటిలోన, నెక్కడ నింటివా కేఁగద రనుచుఁ, గ్రుక్కుచు లోలోనె గుబ్బతిల్లుచును, నుండితి నిన్నాళ్లు నొకరీతి...ద్వి. పరమ. ౫. ౪౨౦ పా.

ద్వి... మాపడుచు, గొందలపడుచు లోగుబ్బతిల్లుచును... అతనితోడిద లోకమని కూడు నీళ్లు, మతిఁ దలంపక నేలపై శయనించు. ద్వి. పరమ. ౪. ౩౧౧ పా.

౪. ప్రజ్వలించు, మండు.

క. తమకంబు లేక కౌరుణ్యముఁ జూప కతఁడు కులాంగనాముఖవీక్షా, విముఖత్వ మిట్లు చూపిన, గుమగుమ మని కోకవహ్ని గుబ్బతిలంగన్. నిరం. ౨. ౯౯.

క. విను చల్లనిమాటలలో, మునిఁగి యలుక గుబ్బతిలు సముద్రజలములో, నన యుండి యాఱకప్పుడు, గనగన మను బాడబాగ్ని కరణి నరేంద్రా. భార. శాం. ౩. ౨౬౩.

గుబ్బన. క్రి. విణ. ద్రు. శీఘ్రముగా, వేగముగా.

చ...గుబ్బనఁ బతిచిత్తవృత్తిఁ గని భట్టి విదర్భుఁ

డు దాను వేడుకన్. విక్ర. ౪. ౧౩౪.(శ.ర. పా.)

చ...గు,బ్బవఁ బఱిదివ్యభవ్యమణిపాదుక లంఘ్రుల సంఘటించి య,క్కనకపురంబు చొచ్చి... విక్ర. ౨. ౧౦౫.

గుబ్బలాఁడి. వి. (గుబ్బలు+ఆఁడి)- పెద్దగుబ్బలు గలది-యువతి.

ఉ. చక్కెర పెట్టవే వికచసారసలోచన మాటనేర్పవే,చొక్కపుగుబ్బలాఁడి ననుఁ జొప్పడఁ బాణితలంబుఁ జేర్పవే, చెక్కులనిగ్గులాఁడి యని చిల్కలు వల్క నృసింహ పూర్వపు, న్మక్కువ నీవిరోధినృపమందిరచిత్రవధూపరంపరన్. నరస. ౫. ౧౬౬.

గుబ్బలి. వి. పర్వతము, కొండ. ఆం. భా. ౨. ౨౬.

గుబ్బలిపట్టి=కొండకూఁతురు, పార్వతి. దశా. ౨. ౮౯.

గుబ్బలిరాకన్నియ=హిమవత్పుత్రి,పార్వతి. అచ్చ. రా. బాల. ౧౬౦.

గుబ్బలిఱేఁడు=హిమవంతుఁడు. రామా. ౧.౭౪.

గుబ్బలివిలుకాఁడు=మేరుధన్వుఁడు, శివుఁడు. అచ్చ. రా. యు. ౫౦౧.

గుబ్బసరము. వి. (గుబ్బ+సరము.) ఒకవిధమైన హారము.(పెక్కుదినుసుమణులు గ్రుచ్చినసరము. శ.ర.)

ఉ. ఏనికతోలుపచ్చడము సొమ్ములగుబ్బసరంబు ...పూనిన ప్రాఁతవేల్పుఁ గని ... ఉ. హరి. ౨. ౧౬౨. కళా. ౩. ౨౦౪.

గుబ్బిక. వి. పక్షులను పట్టుటకై యొగ్గెడుఒకవిధమైన ఉచ్చు.

గీ. జారకిరిపంక్తుల మాటు సరసశకున,ములకుఁ గట్టువ యుపకాంతముఖ్యచటక, సంఘములకును గుబ్బిక శంబరారి, ఘోరరణహారిజయభేరి ఘోషనారి. హంస. ౨. ౭౩.

గుబ్బిరి. వి. వృక్షవిశేషము.

సీ...ఉత్తరేను గుబ్బిరి సంబరేను...గీ... మొదలు,గాఁ గలుగునట్టిచిఱుచెట్లఁ గాంచి యంత. హంస. ౪. ౧౦.

గుబ్బిలికాఁడు. వి. పక్షివిశేషము. (శ. ర)

గుబ్బు. వి. గుండె యదురుటయందగుననుకరణము.

ఉ...దానవ గుండె గుబ్బు మన ... కళా. ౪. ౨౦.

గీ.దండు సులభంబె పురుషవేదండులకును, గూచి గావింప గుండియల్ గుబ్బు రనఁగ, దిగినదివసంబుసరిప్రొద్దుదీఱువేళ,కోదనాదరదూరులై యుండు టరుదె. రా. వి. ౨. ౮౭.

౨. సముద్రఘోషమున కనుకరణము.

ఉ. పారి వంభోనిధి గుబ్బుగుబ్బు రనుచున్ బోర్కల్గ దేవాసురుల్,ఖరశౌర్యోన్నతి గల్గి తర్చిరి సుధాకల్లోలినీవల్లభున్. వీర. ౩.౨౧౦.

౩. పగులునప్పటిధ్వని కనుకరణము.

వ...పెనుబొబ్బలం బ్రహ్మాండకటాహంబు నిర్భరం బయి గుబ్బుగుబ్బని యురల...భాగ. ౭. ౨౦౭.

గుబ్బెత=గుబ్బలాఁడి. వి. (గుబ్బ+ఎత) యువతి.

సీ. జవరాలు గుబ్బెత జవ్వని యనఁగను యువతిసమాఖ్యలై యొప్పు...ఆం. భా. ౨. ౧౦౮.

ఉ. సిబ్బితి మాని సేఁటినిశఁ జిత్తములోపలికాంక్ష దీఱఁ జ,న్గుబ్బల నొత్తి యేనె మును గ్రుచ్చి కవుంగిటఁ జేర్చెద న్విభున్, గొబ్బునఁ బట్టి దంతశిఖ నొక్కెద మోవియు నంచుఁ గోరు నా,గుబ్బెత రేపు లెల్లఁ దఱిఁ గొంకు నిరంకుశలజ్జ పెంపునన్. ప్ర. భా. ౫. ౯౯.

మ...కాఁపుగుబ్బెతలపెన్గుబ్బల్ ... ఆము. ౪. ౧౩౩.

గుభాలు=గుభేలు, గుభిల్లు, గుభులు. (చూ. గుభులు. రూ. గుబాలు. గ్రా.)

http://telugubooks.thesis.com

వి. ౧. పడుట పగులుట దుముకుట మొదలగువానియం దగుధ్వనికి అనుకరణము.

మ...గుభాలునన్ లకుముకుల్ క్రిందై పడున్ లేచు...ఆము. ౧. ౫౮. ('గుబాలునన్' శ. ర. పా.)

ఉ. భంగములై నగంబులు గుభాలునఁ ద్రెళ్ళఁగ రళ్లదాఁటుతో, నింగికిఁ బొంగువారిధి మునింగినభూవలయంబు...వరాహ. ౭. ౧౬.

చ. దరులు గుభాలునం బగుల...శేష. ౧ ఆ. ('గుబాలునన్' శ. ర. పా.)

చ. అని మొలవంకి దుస్సి సమరార్భటిఁ జావడి క్రిందికిన్ గుభా, లన దుముకన్...అహ. ౧. ౧౦౪.

౨. వాసనవ్యాపించుటయం దగునుకరణము.

చ...ముద్దుగాఱుప,ల్కులఁ జెవికమ్మచేఁ దళుకఘుక్కనుచెక్కులఁ బట్టెఁ డేసిగు,బ్బలఁ గనుచూపుమేరకు గుభా లనుతావులు దీనికే తగున్. కువల. ౩. ౩౨.

గుభిల్లు=గుభాలు.

(వ్రాలుటయం దగునుకరణము.)

ఉ...దిక్కుటాహముల్, పిక్కటిలంగఁ బెల్లున గుభిల్లున శుక్తిమతీప్రవంతిపైఁ, రక్కున వ్రాలి యాఁగె భువనావళి...వసు. ౨. ౧౪౬.

గుభులు(ల్లు)=గుభాలు.

(నీరు మొదలగువానిలోరాయి మొదలగునవి పడుటయందలిధ్వని కనుకరణము.)

క. చని నూతిలోపల గుభు,ల్లన నొకగుండెత్తివైచి యల్లనఁ గనుచా,టున నిలువఁబడిరొ నిజమని, జనవల్లభుఁ డాత్మలో విచారము మీఱన్. శుక. ౨. ౧౩౫.

(దుముకుటయం దగుధ్వని కనుకరణము.)

చ. రభసగతిన్ వెసలంగ నలిరాజితకేళిసరోవరంబులో, గుభులుగుభుల్లునం దుమికి ... భాను. ౨. ౭౦.

(భేరి తుపాకి లోనగువానిధ్వని కనుకరణము.)

సీ. గంధవాహములు సుగంధంబు వెదచల్లె గుభులున దేవదుందుభులు మొరసె. జాహ్నవీ. ౧. ౯౪.

చ. ఉభయరగండ తావకరణోగ్రజయానకముల్గుభుల్గుభు,ల్గుభు లని మ్రోయఁగా భవదకుంఠితవీరభటుల్ ప్రభుప్రభు, ప్రభు లని శత్రుభూపతులపైఁ జొరఁబాఱ నెడ న్విభుల్విభు, ల్విభు లని సంభ్రమింపుదురు వేడ్కన్ నఖర్వసుపర్వ్యాభామినుల్. నరస. ౨. ౮౭.

వ... పెట్లుఁగ్రోవులవరుసలఖంగు పెఠీల్ ఢిమిరింగు కఠీల్ ఢమీల్ ఢాంగు ఖణీల్ గుభుల్ ఢఠాల్ ఢాంఢంకరణశబ్దంబు లబ్దంబులగర్జలఁ దర్జించి... ప్రబంధ. ౮౭౭.

(గుండెలు అదురుటయం దగునుకరణము.

సీ. అఘుకుమానుసులగుండెలు గుభుల్లన...సారంగ. ౩. ౨౭.

గుభేలు=గుభాలు.

(ఉలుకుట మొదలగువానియందగుఅనుకరణము)

క. సలసలఁ గ్రాఁగెడు తైలము, కొలఁది యొలుఁగఁ దలఁచు భంగి గుణరత్నసము,జ్జ్వలుఁడు గుభేలున నులికెను, జలనిధిలో నస్తమించుజలజాప్తుక్రియన్. ద్వా. ౬. ౧౩౫.

సీ. చిమ్మనఁగ్రోవులఁ జిమ్ములాడుచుఁ దటంబునకు వెల్వడి గుభేలున నులుకుచు. పరమ. ౪. ౧౦౮.

క. చని పేలఁ గాఁడి క్రమ్మఱ, మనుకులమణి దొనకు వచ్చె మఘవాహితుఁడున్, దనపాటునఁ గొరగఁగఁ, జెనుగుబ్బలి పడినగతి గుభేలునఁ బడియెన్. రామా. ౭. ౨౨౯. ('గుబేలున' శ. ర. పా.)

(శిలాదులు కూలుటయం దగుధ్వని కనుకరణము.)

సీ. నగశిఖాశిల లెగసి గుభేలు రనఁ గూలి ... రామా. ౬. ౯౯.

గుమంజి. వి. సుగంధిద్రవ్యవిశేషము.

రగడ. సంకుమదంబు గుమంజియుఁ బూతియుఁ

http://telugothesis.com

జందనఖండంబులుఁ గర్పూరము. కవిక. ౩. ౧౯౫.(ప్రయోగాంతరము లేదు.)

గుమగుమ. వి. (క. గుమగుమ) ౧. సువాసనకొట్టుటయందలియనుకరణము.

చ. గుమగుమ వాసనల్గుబులుకొన్దనపుక్కిటిలోని వీడియం,బుమియ... సారంగ. ౩. ౧౫౨.

క. గుమగుమ యను నెత్తావులు, కొమరమరెన్... విప్ర. ౧. ౭౪.

౨. గుమగుమ యనువాసన.

క. చొక్కపునడతోఁ దఘుమం, బుక్కగుమగుమలు తట్టుపునుఁగుగుబులు నల్, దిక్కుల నిండఁగ నెంతయుఁ, జక్కని కాళింది యనెడి జవ్వని వచ్చెన్. చమ. ౧. ౫౨. (శ.ర.పా.)

౩. అగ్ని మండుటయం దగు ననుకరణము.

క...గుమగుమ మని శోకవహ్ని గుబ్బతిలంగన్. నిరం. ౨. ౯౯.

గుమి¹. వి. ౧. సమూహము, గుంపు; రాశి, ప్రోవు.

ద్వి. వేడుకతో వినువీథిఁ జన్వారు, నాడకాడకు గుములై యేఁగువారు. రం. రా. యు. ౩౧౭ పా. ౨౧ పం. ఆం. భా. ౨. ౧౦౦.

సీ. చిమ్మఁజీకటి గ్రమ్ముక్రొమ్మావిగుమి నల్లిబిల్లిరు ద్రాక్షపందిళ్లనడుమ. ఉ. రా. ౩. ౬౬.

మ...వేళామాతి తత్కాలసం, భ్రమసంకీర్ణతరోరుహారమణివారం బేతి తానొక్కచో,గుమిగాఁ బోసెనో నా మినుక్కరనువేగుంజుక్కఁ గంటే చెలీ. వసు. ౪. ౧౨౮.

౨. గుది.

సీ. తిమితిమింగిలముఖ్యదీర్ఘమత్స్యంబులఁ గొమ్మన గుములుగా గ్రుచ్చి యెత్తు. దశా.౧.౨౮౯.

౩. పొద.

వ...ఫలవృక్షంబులు వ్రేయ సమకట్టిన సేము వలదని యవ్వాదుసుగుమి నూపినం బడ వ్రేసె.. . భా. రా. అర. ౧. ౧౨౫.

జ: గుమికట్టు, గుమికాఁడు, గుమిగూడు, గుమిగొను.

గుమి². వి. మడుఁగు.

తోటకము. జమునన్ గుమిఁ బామని జంకక వే, దుముకన్...అచ్చ. భా. ౧. ౨౧ పా. (చూ. భాగ. ౧౦ పూ. ౬౩౫.)

గుమికట్టు=గుమిగూడు. అ. క్రి. (√గుమి¹) గుంపుగూడు, సంఘమగు.

సీ. గోడలదాపున గుమికట్టి నిలిచిన...దశకు. ౫. ౧౨౩.

గుములుగట్టు=గుంపులుగూడు.

వ...కురుపతిపేటిజనంబులు గికిటిపరాక్రమప్రకారంబులం దమదస నానాదేశంబులచతురంగబలంబులు వొలిసిన పెల్లును నంతంత గుములుగట్టి చెప్పకొను చుండ...భార. భీష్మ. ౨. ౧౬౬.

వ...పదులు పదులు నూఱులు నూఱులు వేలు వేలు గుములుగట్టి...మనుచ. ౪. ౩౭.

గుమికాఁడు. వి. (గుమి¹+కాఁడు.) కాకి,వాయసము.

సీ. గుమికాఁడు కాకి నాఁ గొఱుఁ గాకము పేళ్లు...సాం. ని. తిర్య. ౮౨.

గుమిగూడు=గుమికట్టు. అ. క్రి. (√గుమి¹) గుంపుగూఁడు, ప్రోగగు.

చ. అటదిశ దానవారిఁ బద నైనమహిం గుమిగూడి పందులం,తట వెస బుడ్డగింప బెడిదం బగు లోయలఁ బర్వి...చంద్రా. ౨. ౬౨.

వ...దైవనమస్కారంబులు దూరంబుచేసి పదుగు రైదుగురు గుమిగూడుకొని కోడెకాండ్రరూపాధిక్యహైన్యంబు లుపన్యసించుసామాన్యకన్యకలును...శుక. ౨. ౧౦.

క మెఱుఁగు లన్నియు, నొక్కడ గు

మిగూడి నిల్చియున్నవిధముగా ... ఉండె లచ్చిమేనిమెఱుంగుల్. వేం. మా. ౧. ౧౩౧.

గుములుగూడు=గుంపులుగూడు.

గీ. ఏఱులై పాఱునెత్తురు లెందుఁ జూడఁ, గొండలై పడుకండలు గుములుగూడి, దానికై పోరుభూతబేతాళతతులు, గలిగి భీకర మయ్యె సంగరము గరము. దశా. ౨. ౪౩౪.

గుమిగొను=గుమిగూడు. అ. క్రి. (గుమి [1] + కొను) గుంపుగూడు.

చ. గుమిగొని పైపైఁ బడికొంచు భటావళి చూడఁబోవ నెచ్చము గొనిపోవుదాదులు నిజంబు గనుంగొని... శుక. ౨. ౪౦.

గుమితి=గుమ్మితి. వి. ఆయుధవిశేషము.

శా. బాణావంకిణిఁ బెద్దకత్తి గుమితిన్ బాణాసనప్రౌఢిమన్... శశాం. ౨. ౧౭. (శ. ర. పా.)

గుమిలి=గుబిలి. వి. పక్షివిశేషము, కనకాక్షి. (శ. ర.)

గుముకు. స. క్రి. (త. కుముక్కు) పిడికిలి మోఁచేయి మొదలగువానితోఁ బొడుచు.

క. తమఁ దామె బెదరి పులుఁగులు, గుములై పైకొగసి యల్లుకొని కొమ్మతుదల్, గమకముగఁ దాఁకి తొటతొట, గుమికిన క్రియఁ డెల్ల నేలకును వ్రేఁగగుచున్. చంద్రా. ౨. ౬౩.

సీ. జడలచుట్ట కుదిర్చి మెడలపై మోఁచేఁత గుప్పఁగుప్పన సారె గుమికి గుమికి. వాల్మీకి. ౨. ౯౬.

గుముడు=గుమ్ముడు.

(ఒకవిధమగు తేఁకులు.)

ద్వి. గొనబైన తేఁకులు గుముడు తేఁకులును. ద్వి. పరమ. ౨. ౫౪ పా. ౪ పం.

గుమురు=గుబురు. వి. సమూహము, గుంపు.

గీ. అచటిమణిచిత్రభూములు నచట నమరు, నమరతరువులగుమురులు నచటితీవలు... వసు. ౨. ౫.

ద్వి... మము వృథా చంప [illegible] యంచు సకలవానరులు, గుమురులు గుమురులై కూడి యుండొరులు. రం. రా. కిష్కిం. ౨౩౧ పా. ౯. పం. చం. రా. ౪. ౬౩. ఆం. భా. ౨ ౧౦౦.

౨. కొమ్మలు చిగుళ్లు ఆకులు మొదలైనవానిసమూహము, విటపము.

వ... మొగలిగములగుమురులనడుమఁ బొడవులుగ దీపించుతోఁపుగుడారంబులచెలువు నలరించు చివురుటెలమావితండంబులును ... కళా. ౬. ౨౨౪.

విశే. సాంద్రము, దట్టము.

రగడ. గుమురు లగులేమావిచిగురులు గోయఁ గోయనికూసెఁ బికములు... పారి. ౪. ౧౬.

జ: గుమురుకొను, గుమురుగట్టు.

గుమురుకొ(గ్రొ)ను=గుమురుగట్టు.

సీ. కుఱుచలై గుమురులై గొనబులై లేఁబాఁప కొమ్మఁ జుట్టినజడల్ గుమురుకొనఁగ. పాండు. ౨. ౯౧.

చ. కరఁగినడెందముల్ విడుపుఁ గాననికోర్కులు పారవశ్యముం, బొరసిననిట్టచూపులు గుమురొ్గ్రనుముత్పులకాంకురావళుల్, చిఱిఁగినసిగ్గులుం గలిగి...పాండు. ౩. ౬౯.

గుమురుగట్టు. అ. క్రి. (√గుముఱు.) గుంపుగట్టు, గుంపగు.

క. హయముల మఱల్పుమీఁత, ల్లియు బంధులు నెత్తేలు సంచలింప గుముఱుగట్టి యెముఱుసూతురు...భార. విరా. ౫. ౨౨౩.

గుమురులు(ర్లు)గట్టు=గుంపులుగట్టు.

చ. గుమురులుగట్టి యూరికలు గుట్టి ప్రవాళము వట్టికింకతో, నమలక మ్రింగి ...ఆమనిని రేయి పవల్ వడిఁ గూయుఁ గోవెలల్. కు. సం. ౪. ౪౬౩.

గుమురుగట్టి వీరభద్రగణంబుఁ జూచి భీతచి-

త్తులై ప్రాణంబులు విడుచువారును...వీర. ౪. ౧౬౨.

గుమ్మ¹. వి. పాలు పిండునప్పుడు వచ్చెడుధార.

సీ...పాలు నాఁ బొల్చు బహుళత. గీ. క్షీర మగు గుమ్మయనఁగఁ దద్ధార వెలయు. ఆం. భా. ౨. ౨౫౭.

సీ. కామధేనువు నడ్డకట్టి గుమ్మలు గ్రోలి యాఁబెయ్యి యిది మంచి దనెడువారు. రంగా. ౧. ౬౨.

క. వేలుపుటావును గుమ్మెఁడు, పా లడిగెడుకేలి ధరణిపాల...అల్పదానము...అడుగ వచ్చితి నిన్నుక్. హరిశ్చ. ౪. ౧౯౯.

జ: గుమ్మకాంభోజి.

గుమ్మ². వి. (త. కుమ్మరి.) ఆఁడుది, స్త్రీ.

గీ. చెలువ దన చెల్మికత్తెలఁ బిలిచి నాకుఁ, గూర్చు గుమ్మ లెవ రెవ రీకొమ్మలందు, వారు నేకొని రక్షింప వలయు వీని. కు. సం. ౬. ౬౭౪.

ఉ. రంగమహీశుకొమ్మ జిగిరంగులబంగరుబొమ్మ సంపదల్, పొంగుచు నిచ్చుగుప్త పతిబొమ్మెడఁబాయనిముద్దుగుమ్మ...అహ. ౧. ౨.

గుమ్మ³. వి. గాదె, కుసూలము; బొట్ట, కుసూలవిశేషము.

సీ. గాదె బొట్టయును దుగ్ధాసారమును ముద్దుగుమ్మయు వెలయును గుమ్మ యనఁగ. ఆం. భా. ౩. ౬౪.

గుమ్మఁడు. విణ. అలంకరించుకొనువాఁడు, అలంకారి.

సీ...గుమ్మఁడంచనఁగను జికిలికాఁ డనఁగ సొగను, కాఁడనంగను వన్నెకాఁడనంగను నీటుకాఁ డనఁగా నలంకారి యొప్పు. ఆం. భా. ౩. ౧౦.

గుమ్మకాంభోజి. మి. వి. (గుమ్మ¹ + కాంభోజి) మువ్వదిరెండునపుంసకరాగములలో [illegible]

సీ. కాంభోజియును గుమ్మకాంభోజియును సింధురామక్రియయు నాదనామక్రియయు. ప్రబంధ. ౯౬. హంస. ౫. ౧౨౪.

గుమ్మటము. వి. (క. గుమ్మట. త. కుమ్మట్టం.) రాయి కాగితము మొదలగువానితో నిర్మించినదీపము గూఁడు.

మ. కురువేరుల్ జగజంతక్రొందెఱఁగురంగుల్ మీఱుమేల్ బొమ్మచి, త్తరుబంగారుపటాలు నిచ్చలపునిద్దాకెంపుటాగుమ్మటాల్, మరువంపున్విరిమల్లెపూసరులు చల్వల్ చిల్కుపందిళ్లు ...సానందో. ౩. ౪౬.

గుమ్మడి. వి. (సం. కూశ్మాండః. ప్రా. కుమ్హండే.) కూశ్మాండము I.

శా...గుమ్మడికాయయంత యగుముత్తెంబై మనంబేర్ప... ఆము. ౪. ౨౨౨. (గుమ్మడికాయయంత యగుముత్తెంబై:-అస్వాధీనుఁడై అని భావము.)

క. అమ్మగువ గనుంగొనియెక్, ముమ్మరముగఁ బట్టెనామములు మైనెల్లక్, గ్రమ్మిగొన నుట్టిఁ బెట్టిన, గుమ్మడికాయయును బోలెఁ గూర్చున్నతనిక్. వైజ. ౨. ౫౬. హర. ౨. ౯౯.

గుమ్మడికాయలో నావగింజయుఁ బోదు=గుమ్మడికాయలో ఆవగింజంతయుఁ బోలేదు:-కావలసినదానిలోఁ గొంచెమైనను గాలేదు అనిభావము.

సీ. ఇపు డేమి గంటి నా కెక్కడిసిద్ధసంకల్పత గుమ్మడికాయలోన, నావగింజయుఁ బోదు హంసి నాచింతాభరంబులో లేశమాత్రము నడుగుట, గలదె యీవేళకుఁ దలపోసి చూచిన... ప్రభా. ౪. ౫౨.

గుమ్మడిమూట=గుమ్మడిపండువలె నుండుమూట.

ఉ. ప్రక్కలు వంచు వంచి మునిపండ్లను బండ్లను రాచు రాచి రొ, మ్మక్కలఁ జేయఁ జేసి తల యల్లనఁ గాళులసందు సంది లో, చక్కి [illegible] క్క యురుచంబన గుమ్మడిమూట

గట్టి వీ, పెక్కు దువాళిచేసి చలి యిక్కడ నక్కడఁ బెట్టు వేకువన్. క్రీడా. ౪౬.

జ: గుమ్మడిగింజనామము.

గుమ్మడిగింజనామము. వి. (√గుమ్మడి) తిలకవిశేషము, గుమ్మడిగింజవలె నుండుబొట్టు.

సీ. గీఱుచు గుమ్మడిగింజనామము దీర్చు... కువల. ౪. ౧౯౯.

ఇట్లే 'గుమ్మడివిత్తునామము' ప్రభా. ౪. ౧౩౭.

గుమ్మతీలు. వి. బ. కర్ణభూషావిశేషము, చెవితమ్మెల నుంచెడిసొమ్ము. (శ. ర.)

గుమ్మము. వి. వాకిలి, ద్వారము. (చి.ని, శ.ర.)

గుమ్మసరులు. వి. బ. ధాన్యవిశేషము.

వ...షష్టికములు గుమ్మసరులు వనునూటనాలుగువగలపైరులచేరుడుబియ్యంపువట్టివసాదంబులు ...ప్రబంధ. ౧౧౨.

గుమ్మితి(తీ)=గుమితి. వి.ఆయుధవిశేషము.

క...మొగలిఱేకుగుమ్మితిఁ జిమ్మెన్. ఉ. హరిశ్చ. ౪. ౧౧౪.

ఉ...మరుఁడంతట నంతటఁ దమ్మిగుమ్మితిం, జేకొని వీఁకమై మొనలఁ జిమ్మఁ దొడంగెను గొమ్మ లొమ్మునన్. కళాం. ౨. ౭౦.

చ. మదనునిగుమ్మితీమొనలు మాటికి మర్మములంటఁ బాటినన్...అహ. ౩. ౪౧.

గుమ్ము=ఘుమ్ము. వి. ౧. పరిమళించుట త్రిప్పుట మొదలగువానియందగుననుకరణశబ్దము

సీ. పుణ్యావాసన పొంగి పొదలె నాఁ జెమట పైకొనఁ గప్పురపుఁబూఁత గుమ్ము రనఁగ. చంద్రి. ౬. ౫౦.

ఉ. గుమ్మనుకమ్మఁదెమ్మెరలకుం దులకించి... కృ. శకుం. ౧. ౭౩.

ఉ. వేలుపులున్నిశాచరులు వెండియుఁ గవ్వపుఁగొండ వార్ధిలోఁ, దేలిచి గుమ్ముగుమ్మనఁగఁ ద్రిప్పఁగఁ జొచ్చిరి...కాళ. [illegible]

ద్వి. సెమ్మెనఁ బొదలలో నిండినవిరుల, గుమ్మన జడివాన గురియించుదాని. అభిమన్యుద్విపద. (శ. ర)

గీ...కోదండకాండరవము, జాండభాండంబు గుమ్మని నిండుకొనియె. చం. రా. ౩. ౧౦౩.

సీ. అనిలాభిహతదక్షిణావర్తశంఖంబు గుంఫితంబై కేల గుమ్ము రనఁగ. (మొల్లచాటువు.)

గుమ్ముడు=గుముడు. వి. ౧. కుముదిక, ఱేఁకు ?.

గీ. గుమ్ము డనఁగను గుముదిక సమ్మతిపడు.ఆం.భా. ౨. ౪౬.

౨. ఒకవిధమగుఱేఁకు, కాశ్మర్యము ?.

గుమ్మెట=గుమ్మెత. (త. కుమ్మట్టం.) వి. కుంభవాద్యము, తుడుము.

వ...మూరి భేరి గౌరు గుమ్మెటతమ్మటంబు...లోనగునసంఖ్యాతవాదిత్రత్రితయపరంపరలు... ఆము. ౪. ౩౫.

సీ. తటపెటదిమికిటధ్వను లొలిఁ బుట్టింపఁ జాలు గుమ్మెట చంక వ్రేలుచుండ. క్రీడా. ౨౨౬. కాళ. ౩. ౩౬.

గుమ్మెత=గుమ్మెట.

సీ. గుమ్మెత యనఁగను గుంభవాద్యము దోఁచు... ఆం. భా. ౧. ౧౨౯. హంస. ౩. ౧౯౯.

జ: గుమ్మెతకాఁడు, గుమ్మెతగుడారము.

గుమ్మెతకాఁడు. వి. (గుమ్మెత+కాఁడు.) తుడుము వాయించువాఁడు.

ఉ. గుండనికిం బసిండిపనిగొ రడిబండకు వెండితాయెతుల్, లండికిఁ జేకడెంబు పదిలంబుగ గుమ్మెతకానికం దెలున్...హంస. ౫. ౧౩౬.

గుమ్మెతగుడారము. వి. (గుమ్మెత+గుడారము.) గుమ్మెతవంటిఆకారము గలగుడారము.

చ. తిరిగి యతండు వచ్చి... గుమ్మెతగుడారమునం [illegible]...కువల. ౨. ౯౬.

క...రంభోర్వనులుఁ,గుమ్మెతగుడారములకడ, ఘుమ్మనుకపురంపుజగతిఁ గూర్చుండితగఁ. వాల్మీకి. ౩. ౧౦౧.

గుయ్యారము. వి. (సం. గుహ్యాగారమ్) కారాగృహము.

గీ. అడరుఁ గారాగృహంబు గుయ్యారము చెఱ, సాల బందిగ మనఁగను...ఆం.భా.౨.౨౨౬.

గురగుర. వి. ౧. పందికూఁతకనుకరణము.

సీ. గురగురధ్వనులు నిర్భరముగఁ బర్వివ వెలసి బ్రహ్మాండంబు నెదురుమ్రోయ. హరి. పూ. ౪. ౧౬. (శ. ర. పా)

ద్వి. గరువునేలలఁ దుంగగడ్డలు త్రవ్వి, గురగుర మనుపందిగున్నలబార్లు. ద్వి. శ.సా. ౨. ౯౦ పా. ౧౪ పం. చెన్న. ౨. ౨౦.

౨. ఇత్తి చేసెడిధ్వని కనుకరణము.

ఆ...గురగుర,మనుచు వేఁటయిఱ్ఱులరుగుదెంచె. చంద్ర. ౨. ౨౧.

గురణము. సం. వి. అ. న. యత్నము, పూనిక.

గురస్తు. వి. (సం. గృహస్థః) గృహస్థుఁడు, గేస్తు.

గీ. అమ్మనేఁజెల్ల బాఁపనయ్యా మఱేమి, రజ్జులాడెదు మంచిగురస్తు వగుదు.శుక.౨. ౪౭౩.

సీ.రమ నేలినట్టిగురస్తు నందు రదేమొ నేలమిన్నలు గొల్వ నేర్చు టరుదె. శుక. ౩. ౨౩.

గురి. వి. అర్బుదఫలి, ములకపీ.

సీ... గురు గటంచన్నను గురి యనంగ,ముల కటంచన్న నర్బుదఫలి మనుచుండు ... ఆం. భా. ౨. ౬౪. ('అర్బుదఫలి' అనునది సంస్కృత నిఘంటువులలోఁ గాన రాదు.)

గురిగి=గురియ. ఆం. భా. ౨. ౨౪౭.

గురిగింజ. వి. (గురిజ+గింజ-త. కురువిందమ్.) గురిజపూస. (బ్రౌ, చి.ని, శ. ర.)

గురిజ. వి. (సం. గుంజా.) ౧. గురివెంద పీ.

సీ...గురిజ, గురివెంద నాఁగను గుంజాఖ్య విలసిల్లు...ఆం.,భా. ౨. ౫౨.

సీ. భుజమధ్యమునఁ గ్రాలుభుజగహారంబులు గురిజపూసలగుబ్బసరులు గాఁగ... గీ...శంకరుండు కిరాతవేషంబు దాల్చె. హర. ౭. ౪౧.

౨. గురిగింజ.

సీ...ఈయచ్చగురిజపే రెందుఁ గలిగె. యయా. ౧. ౪౯.

ఆ. గురిజపేరు లఱుతఁ గొమరార ధరియించి, యడవిమొల్లలఁ గురులందుఁ జెరివి. ద్వా. ౧౧. ౬.

జ: గురిగింజ, గురివెంద.

గురియ=గురిగి, గురుగు౩. వి. అత్యల్పభాండము, ఆఁడుపడుచులుఆడుకొనుచిన్నపిడుత.

సీ...అత్యల్పభాండం బొప్ప గురిగి యంచనఁగను గురియ యనఁగ.ఆం. భా. ౨. ౨౪౭.(బ్రౌ, వ్రాఁత ప్రతిపా.)

గురివె(ర్వె)ంద. వి. (గురిజ+వెండ-శ. ర.) గుంజాలత, గురిజ పీ.

రగడ. వెల్లిరైతోఁ జఁగె గురివెందలమరందము లు. ఉ. రా. ౬. ౬౧.

గీ. ప్రమదదిక్కాంత కెంగేలఁ బట్టియాడు, క్రొత్తగురివెందపూసలగుత్తి వోలె.హర. ౭.౧౪౦.

ఉదా: బండిగుర్వెంద.

గురు. వి. గవయమృగము.

సీ.కాఁచి ఏరుపెయ్యి చేచాఁపఁ జాలినంతయుఁ గుమ్మరించి...పాండు. ౩. ౯౩.

ద్వి. గురువులువాఱెడిగురుమెకంబులును. నవ. ౧. ౪౭ పా. ౬ పం. రుక్మా. ౩. ౫.

జ: గురుపోతు.

గురుకారము. సం. వి. అ. పుం. పెద్దచేయుట, గొప్పగా భావించుట; పూజనము, ఆరాధనము.

గురుగు¹. వి. భక్ష్యవిశేషము.

వ...చాఁపట్టు లిడ్డెనలు తేనెతోలును గురుగు తేల కికాయలు... ప్రబంధ. ౧౧౨.

గురుగు^{2}. వి. ఒకవిధమైన కూరాకు (శ. ర, బ్రౌ.)

గురుగు^{3}=గురియ. (బ్రౌ, వా)

గురుగు^{4}. వి. ౧=గురి. ౨. శ్రీహస్తిని, భూరుండికీ.

సీ...శ్రీహస్తినీసంజ్ఞ చెలఁగు గురుగు, నాఁగ ... ఆం. భా. ౨. ౫౨.

౩. గురుకటము, ఒకజాతికూరాకుచెట్టు.

గీ. గురు గనంగను జెలఁగుచు గురుకటాఖ్య. ఆం. భా. ౨. ౬౩. ('గురుకటము' సంస్కృతనిఘంటువులలోఁ గాన రాదు.)

మ. గురుగుం జెంచలిఁ దుమ్మి...ఆము. ౪. ౧౩౪.

గురుఘ్నము. సం. వి. అ. పుం-గురుత్వము పోఁగొట్టునది - తెల్లఆవకీ.

గురుజే. వి. ఒకజాతికూరాకుచెట్టు, ఉత్తుండికీ. (శ. ర.)

ఆ. కటియు జీలకఱ్ఱ గజివేము గురుజయుం, గువ ప్రవర్జనీయకోటి యగుట. భార. అను. ౩. ౧౮౯.

గురుజో. వి. వజ్రము. (బ్రౌ, చి. ని.)

సీ. పొలుచును వజ్రంబు మూలిరా లన మగరా లనంగను గురుజా లనంగ. ఆం. భా. ౨. ౨౬౮.

గురుజో. వి. తిరుగటికి కొట్టెడికుజ్జువంటికొయ్య. (వా)

గురుదైవతము. సం. వి. అ. పుం-బృహస్పతి దేవతాకము-పుష్యనక్షత్రము.

గురుపత్త్రి. సం. వి. ఆ. స్త్రీ-తొందరగా పక్వము కానిఆకులు గలది- చింతచెట్టు.

గురుపత్త్రము. సం. వి. అ. న. వంగము, తగరము.

గురుపోతు. వి. (గురు+పోతు.) పురుషగవయము.

సీ. తెరఁ దూఱి వెడలఁ బాఱు గురుపోతు పైనెనఁబడి యొక్కి పొడుతు నీపాద మాన. మనుచ. ౪. ౩౫.

మ...కొఱ్ఱగండ్లు గురుపోతుల్ కొండగొఱ్ఱెల్ కురంగులు సెం డెందుఁ గనుంగొనంగ వనిలోఁ గోటానఁగోటుల్ నృపా. ఇందు. ౯. ౫౧. ఆం. భా. ౨. ౮౫.

గురుమర్దలము. సం. వి. అ. పుం. డిండిమవాద్యము.

గురురత్నము. సం. వి. అ. న. ౧- బృహస్పతికి ప్రియమగురత్నము - గోమేదకము. ౨. పుష్యరాగమణి. ౩. శ్రేష్ఠుఁడగుగురువు.

గురువారము. సం. వి. అ. పుం. బృహస్పతివారము.

గురువు. వి. పరుగు, ధావనము. (బ్రౌ-వేగపుపరుగు. శ. ర.) ఉదా: గురువుదేఱు, గురువులువాఱు. జ: గురువుదేఱు, గురువులువాఱు.

గురువు. సం. విణ. (ఉ. ఈ, ర్వీ. ఉ.) ౧. బరువైనది. (వ్యతి. లఘువు) ౨. గొప్పది, పెద్దది. ౩. దీర్ఘమైనది. (కాలాది) ౪. దుర్భరము, భరింపరానిది. (విరహాది) ౫. పూజింపఁదగినది. ౬. (ఛంద) లఘువు కానిది. (అక్షరము) ౭. బలీయమైనది. ౮. దుష్పాకము, తొందరగా పక్వము కానిది. వి. ఉ. పుం. ౧. తండ్రి. ౨. కులజ్యేష్ఠుఁడు, కులముపెద్ద. ౩. తాత. (మాతామహపితామహులు) ౪. తండ్రితోడఁబుట్టినవాఁడు. ౫. అన్న. ౬. మేనమామ. ౭. ఉపాధ్యాయుఁడు. ౮. ఆచార్యుఁడు, మంత్రోపదేశము చేసినవాఁడు. ౯. రాజు. ౧౦. కాపాడువాఁడు. ౧౧. బృహస్పతి, దేవగురువు. ౧౨. (మీమాంసకుఁడగు) ప్రభాకరుఁడు. ౧౩. పుష్యనక్షత్రము. ౧౪. దూలగొండికీ. (వాచ.)

గురువుదేఱు. అ. క్రి. (గురువు+తేఱు)-పరుగిడు-రక్తము మొదలైనది జిఱ్ఱున పైకి ఉబుకు.

http://telugutthesis.com

ఉ. త్రెవ్వాడుగంటులన్ గురువు దేఱుచు నెత్తురు
రాకమున్న...భా. రా. యు. ౨౧౪౫.

గురువులువాఱు, గురువువాఱు. అ. క్రి. (గురువులు + పాఱు) ౧. పరుగెత్తు.

చ... తల్లిముందఱన్, గురువులువాఱు త్రేకడు
పుఁగుఱ్ఱఁడు మాకుఁ బ్రసన్నుఁ డయ్యెడున్.
వీర. ౧. ౫.

సీ. విరులగుత్తులమీఁద గురువులువాఱుచు ముద్ది
చ్చు తేఁటులమొరపములకు. మార్క. ౫. ౭.

ద్వి. కరములఁ గొఱవులు గైకొని పేర్చి, గురువు
వాఱెడు పెద్దకొఱవిదయ్యములు. ద్వి. హరి
శ్చ. ఉ. ౧౬౪౩ పం.

౨. అతిశయించు; విజృంభించు.

క. నరుఁడును రాధేయుఁడు నొం,డొరువులతోఁ
బెనఁగువేడ్క లుల్లంబులలో,గురువులువాఱఁ
గ నిల్చిరి...భార. ద్రో. ౧. ౧౩౫.

చ...క్రొవ్వునం, గురువులువాఱు కంటకులఁ గొం
డగవుల్ చొరఁ దోలి పౌరుషం, బఱిముఱిఁ
గ్రాలఁ బింగళకుఁ డన్ మృగరాజు చరించు న
చ్చటన్. వేం. పంచ. ౧. ౧౦౧.

౩. హర్షముచే ఉప్పొంగు, ఉబుకు.

చ... మై,గురువులువాఱఁ గేలఁ బుడుకన్
శరపాముల నవ్వు నింపు వొం,పిరిగొనఁ
గార్తికేయుఁడు కుభృత్సుత కుల్లము పల్లవిం
పఁగన్. కు. సం. ౧౦. ౪౪౬.

గురుసు. వి. ౧. మర్మము, ఆయువుపట్టు.

క. తురగముల సూతుఁ జంపినఁ, గురుసు పొలి
వోక యతని గురుసున నేయన్. భార. ద్రో.
౫. ౧౮౫.

సీ. తారగా రనువాఁడు దనవారితన మెచ్చు గు
రుసు మోవకయుండ సరసమాడు. కాశీ. ౬.
౬౦. (గురుసుమోవకయుండన్:-మనస్సు
నొవ్వకుండ అని భావము.)

౨. మూలము, కుదురు.

చ...గుందులెత్తి సత్వరగతిఁ గుంభముల్ వగు
ల దంతుల వ్రైచుచు దంతకాండముల్, గురు
సులఁ గూడి రాఁ దిగిచి ఘోరనిశాచరకోటి
మోఁదుచున్...భా. రా. యు. ౬౭౪.

౩. పశురోగవిశేషము.

సీ. గురుసురోగము గొన్నగోవుల మాన్పంగఁ గ
లబందపలుకులు కడఁగి తెచ్చి. గోచికిత్స. ౧.
(చి. ని) నవ. ౧. ౪౧ పా. ౧ పం.

గుర్గురింత. వి. అడవిపంది.

గీ. ఏకలము గుర్గురింతన నెసఁగు దంష్ట్రి. పాం.
ని. తిర్య. ౭౫.

గుర్జరము. సం. వి. అ. పుం. ఘూర్జరము, గుజరాతి
దేశము.

గుర్వణఁగించు. స. క్రి. (గుర్వు + అణఁగించు)
-ఆధిక్యమణఁచు-నశింపఁజేయు.

ద్వి. పూర్వజన్మార్జితభూరికర్మములు, గుర్వణఁగిం
చునాకొడుక రావయ్య. బస. పు. ౪. ౪౩౧
పం.

గుర్వి. సం. వి. ఈ. స్త్రీ. గర్భిణి, చూలాలు.

శ్లో. ఆపన్నసత్త్వా గుర్వీ స్యాదంతర్వత్నీ చ గర్భి
ణీ. (హలా. ని.)

గుర్విణి. సం. వి. ఈ. స్త్రీ. గర్భిణి, చూలాలు.

గుర్వు. వి. ఆధిక్యము,అతిశయము. (చూ. గుర్వణఁ
గించు.)

విణ=అగుర్వి. (సం. గురు.) ౧. అధికము.

ఉ...మాలి యడ్డమై,బోరన వచ్చి యవ్విహగపుం
గవకేతను నేసె నంతయున్, గ్రూరము లైన
యమ్ములను గుర్వుగ దానవు లుత్సహింపఁ
గన్. నిర్వ. ౩. ౨౫.

ద్వి. సర్వాంగసుందర శంకర యాశ,గుర్వగుసడి
దొరకొని నయ్య నీకు.బస. పు. ౩. ౬౯౩పం.
(ప్రాఁత ప్రతి. పా.)

౨. పూర్ణము.

ద్వి. సర్వమాన్యము నీకు గుర్వాగా నిత్తు, శర్వభక్తుండ వై చరియింపు మనుడు. ఖస. పు. ౪. ౨ పం. (గుర్వాగా:-సర్వాధికారములతో.)

గుఱక. వి. (క. గుఱకె) ౧. నిద్రయందలిధ్వని, గుఱ్ఱు.

సీ. గుఱక యనంగను గుఱుపెట్టనంగను శోభిలు చుండును సుప్తరవము. ఆం. భా. ౧. ౧౪౨.

క. సతి ప్రక్కఁ బఁడినప్పుడు, రతి కొగ్గక నిదురవోదురా యయోగ్యా నా, చతురుఁడ గుఱకలు చాలున్, గతి చెప్పు మటంచు వానిఁ గడు బాధించున్. శుక. ౨. ౧౦౭.

౨. కోపభయాదులు కలిగినపుడు వ్యాఘ్రాదులు చేసెడిధ్వని.

క. అని తెంపు చేసి కనకనఁ, గనుఁగొనల న్నిప్పు లురలఁగా వాలము భూ, మిని దాటించుచుఁ దద్దళ, మును జూచుచు గుఱక నుఱుకఁబోవటు లున్నన్. శుక. ౨. ౨౫౨.

జ: గుఱకలిడు, గుఱకపెట్టు.

గుఱకలిడు. అ. క్రి. (గుఱకలు + ఇడు) గుఱకలుపెట్టు.

సీ...కోల్పులు లొప్పదరిండ్ల గుఱకలిడఁగ. మనుచ. ౨. ౭.

గీ...గుఱక, లిడుచు నిదురించు లేచు నల్గడలఁ దిరుగుఁ, గుంభకర్ణుండు నడయాడుకొండకరణి. ఉ. రా. ౨. ౧౪౯.

గుఱక(లు)పెట్టు. అ. క్రి. (గుఱక + పెట్టు.) గుఱకలిడు, గుఱుపెట్టు.

గీ...పులివోలె గుఱకపెట్టి, నిదురవోవఁగ...ఉ. హరిశ్చ. ౪. ౧౫.

సీ. దిక్కరుల్ సెవు డొంద దేవతల్ వెఱ సెంద బెట్టుగా గుఱకలుపెట్టుకొనుచు. ఉ. రా. ౨. ౨౯౫.

గుఱగుఱ=గులగుల. వి. (త. కుఱుకుఱుత్తల్.) ఒక విధమైనదురద. (శ. ర.)

విణ. దురద గలది.

చ. కరినివహంబు రాచుకొనఁగాఁ జలియించదు బొద్దుబంటిగాఁ, బెరిఁగినపుట్టలో నెడలుభీకరభోగికులంబు ప్రాఁకఁగా, గుఱగుఱ గాదు గడ్డమున గూఁడులు పెట్టినపక్షికోటిపెన్, మొరప మెఱుంగ దట్లు మునిముఖ్యునియా తను వంచుఁ దాపసుల్. వరాహ. ౧౦. ౫౩.

గుఱము=గుఱ్ఱము. వి. (√ గుఱ్ఱము) అశ్వము.

ఉ. మంది గుఱాలు నేనుఁగులు మూఁతులున్ ...యయా. ౪. ౧౫౫.

క...నలువగుఱాలన్...పాండు. ౨. ౩౯.

గుఱాలగోచే. వి. (√ గుఱము) అశ్వపాలకుఁడు.

సీ. గుల్లా మన గుఱాలగో చనఁగా గులవ యనంగఁ దగు నశ్వపాలకుండు. ఆం. భా. ౨. ౨౦౪.

(గోచి, గోచు అనియు ఛేదింపవచ్చును. గుఱాల గోవనంగా. ప్రాఁత ప్రతిపా. ఇంకను విచార్యము.)

గుఱి. వి. (క. తు. గుఱి. త. మ. కుఱి) ౧. లక్ష్యము.

చ...పువ్వులఁ కెటె దిక్కనిచక్కనియమ్ము లేయుచో, గుఱి యఁ కెటె చిత్తముల్... దశకు. ౩. ౧౨౯.

చ. తఱిమి ఘటోత్కచుండు బలదర్పము లేర్పడ ద్రోణుమీఁద నే, డ్తెఱ నడతేరఁ గాంచి తను దెంచి యలంబసుఁ డమ్మహాసురున్, గుఱి యగఁ జేసె శాతశరకోటికి ...భార. ద్రో. ౩. ౨౬౨. ఆం. భా. ౨. ౨౧౨.

౨. విశ్వాసము, నమ్మిక.

గీ. వఱలుకటివేల్పు మది నెంతు గుఱి దలిర్ప. నీలా. ౧. ౩.

(వ్యవ) వైద్యునిమీఁద గుఱి లేనివానికి వ్యాధి కుదురదు.

౩. గుఱుతు, చిహ్నము.

గీ. వసుధలో సెట్టిశ్రీగలవారి వేని, కరభములు దాస్యములు చేయు సరసిజాక్షి, యూనవుల

కెట్లటన్నఁ బ్రైఁ దారు మోము,గొడుగులును
పల్లకులకము ల్గుఱులు గావె. ఆము. ౫. ౩౧.

౪. దృష్టాంతము, నిదర్శనము.

ఆ. గాలవుండ గుఱియుఁ గాఁడె మనకు. భార. ఉద్యో. ౩. ౩౦౫.

గీ. క్రౌంచ మొకకొన్ని గ్రుడ్డులు గాంచె మింట,
నవి యహంసచ్ఛదాచ్ఛాదనానుభూతి, హం
సతతు లయ్యెఁ గావన్న నరుణ మాడ, గుప్త భు
జగాళి నాండము ల్గుఱులు గావె. ఆము. ౪. ౧౭౯.

౫. సాక్షి.

మ. నిజ మేఁ బల్కెద బాహు లెత్తి శ్రుతివాణీ
జాహ్నవీగోపతి, ధ్వజధుంఠీశగణేశ్వరు ల్గు
ఱిగ నోవారాణసీదేవి...నిన్ బోల నం,బు
జగర్భాండమునందు లేవు నగరంబుల్ తీర్థ
రాజంబులున్. కాశీ. ౨. ౧౩౬.

తరళ. కడఁగి విన్నవెలుంగు దా గుఱి గాఁగ న
బ్బలుకానలో, నడలుమన్న ననుం గనుంగొని
యప్పు డర్మిలి నూతిలో, వెడలఁదీయుచుఁ
గేలు పట్టితివే కదా యిఁకఁ బెండ్లికిన్, గడ
మ లెల్లను సొంపులు...యయా. ౪. ౬౦. భా. రా. యు. ౨౩౬౬.

౬. నిర్ణయము, ఏర్పాటు.

క. నా నెమ్మనమునఁ గలయను, మానము పరతత్త్వ
బోధమహిమ నుడుపు ప్ర,జ్ఞానిధి యీశుల్కా
ము నిం,పూనఁగఁ గైకొనుట యనుచు నొక
గుఱి చేసెన్. పరమ. ౪. ౧౯. (శ. ర. పా.)

౭. యుక్తి, ఉపాయము.

చ. కటకట మీర లాడు పెనుఁగష్టపువిద్దెలు చూ
డఁ డాయె ము,చ్చటకుఁ బ నేమి పోద మని
చామయ పల్కినఁ దత్తనూజ మా,ఱటనురవే
శ్యయో యనఁగ రాజిలుచుండెడి చెన్నసాని
నీ,విటు వగఁ జెంద నేమిటికి నీ గుఱిఁ జెప్పె
ద వంచు నిట్లనున్. చెన్న. ౨. ౨౩౦.

౮. పరిమితి, మితి; హద్దు; మర్యాద, గౌరవము.

ద్వి. అప్పుధనం బింత యని గుఱి నాకుఁ, జెప్పు
ము చెల్లింతుఁ జేకొను మనిన. ద్వి. హరిశ్చం. ఉ. ౧౪౭౯ పం.

సీ. ఏదేవుఁ డింతకు నింత యై యంతకు నంత యై
గుఱి లేక యతిశయిల్లు. పాండు. ౫. ౫౭.

సీ. గుఱి మీఱి రోదసీకుహర మొక్కటి ముంప
నుప్పొంగుప్రళయపయోధికంబె. ఉ. రా. ౫. ౧౪౧.

మ. మనుజాలిన్ గుఱి దప్పి శూర్పణఖ పల్మాఱి
ట్లు నిర్లజ్జ యై...చం. రా. ౫. ౩౯.

౯. (=గిఱి) వలయాకారపురేఖ.

గీ. ఎలమి నిన్నాళ్లు సైఁచితి నింక నైన, బుద్ధు
కొన్నట్టియ ప్పిచ్చి పా మ్మటంచు, హరిహ
యుఁడు భానుఁ జుట్టినగుఱి యనంగ, భీషణా
టోపతను బరివేష మడరె. ఘటికా. ౨. ౪౧.

౧౦. కళంకము, మచ్చ.

సీ...గుఱి మచ్చ మచ్చము గుఱుతు చిన్నె,లక్ష్మ
నం బనఁగఁ గలంకు...ఆం. భా. ౧. ౮౦.

జ: గుఱించి, గుఱించు, గుఱికట్టు, గుఱికాఁడు, గుఱికొండి, గుఱికొను, గుఱిచేయు, గుఱివడు, గుఱియగు.

గుఱించి, గుఱియించి=కూరిచి. (√గుఱించు)

చ. అన విని యన్నరేశ్వరుఁడు హాసముతో నత
నిన్ గుఱించి యి,ట్లను ... భార. శల్య. ౨. ౭౩. ముకుంద. ౩. ౨౭౯.

మ. నిరవద్యస్థిరభక్తితోడ ననుఁ గానీ శంభుఁ గా
నీ రమే,శ్వరుఁ గానీ గుఱియించి యెవ్వ రట
యీసారస్వతంబున్ జపిం,తురు...కాశీ. ౨. ౯.

గుఱించు, గుఱియించు. స. క్రి. (√ గుఱి) ౧. లక్ష్యముగా నుంచుకొను, గుఱిగాఁ జేసికొను.

వ ... అశేషమునీషిహృదయంగమంబుగా శబ్దం బ
నుసరించియు నభిప్రాయంబు గుఱించియు భా

వం బుపేక్షించియు రసంబు పోషించియు ...నైష. ౭. ౨౦౨.

క. అన మరలి చనిరి నమ్రా,నన లైనన లైదు నేర్పునను శరములఁ జే, సివవిలుకాఁడు గుఱించిన, తనువుల హేతి ప్రహేతితనయులు సనయాల్. వరాహ. ౩. ౧౩౦.

౨. మిఱియుఁడు.

క. నగరిపురిపునగరుం ద,న్నగరీరథయూథసాధనానావిధరు,గ్ధగధగలుఁ జూచువేడుక,చిగిరింప గుఱింప రానిచిడిముడి పొడమఁగ౯. కువల. ౩. ౧౫.

అ. క్రి. సంకల్పముచేయు, తలపెట్టు.

గీ. అట్లు వైవాహికాగ్రకృత్యములు నెఱపి, నాలుగవనాఁడు సకలబాంధవులు చెలఁగ, నరవరాగ్రణి లోచనానంద మొదవ, నాగవల్లి యొనర్పుటకై గుఱింప. రాజ. చ. ౩. ౧౮౪.

గుఱికట్టు. వి. (గుఱి + కట్టు) ౧. అంచు. (శ. ర.) ౨. మితి. (శ. ర.) ౩. కట్టుపాటు, ఏర్పాటు.

సీ. ఎఱుకవారల కెల్ల గుఱికట్టుగా నిల్వ నొక్కచో టున్నది నిక్కముగను. వేం. మా. ౫. ౨౦. దశా. ౮. ౧౩౭.

గుఱికాఁడు. విశే. (గుఱి+కాఁడు) లక్ష్యము తప్పకుండ కొట్టువాఁడు, కృతహస్తుఁడు. (శ. ర.) వి. ఱేఁడు, పతి.

క. చలిగుఱికాఁడై నిగనిగఁ, గలువలచెలికాఁడు పుట్టెఁ గలశపయోధి౯. హర. ౬. ౮౯.

క. గుఱికాఁడు రాక మన మీ,తరుణీభూసురులఁ బట్టెఁ దగ దని చుట్టుం,బురిగొనుచుండిరి యాతల,వరు లంతట నదియు నతనివాంఛలు దీర్చె౯. శుక. ౨. ౪౯౦.

గుఱికొండి. వి. (గుఱి+కొండి) ౧. ఆయువు, జీవస్థానము. (శ. ర.) ౨. గుఱుతునకై కొండివలె కట్టినత్రాడు, మొ.

ద్వి. పెడబొబ్బ లిడునీదు పెడకఁ బెడిద,కట్టినగుఱికొండ్లు కట్టిన ట్లుండ,నే యొల్లఁ ద్రావు దంతి మెసంగుచెలఁగ,కాయలగతి రిత్తకడవలే చిక్కు. అ. మ. క. ౧. ౩౫ పా. ౧౮ పం.

గుఱికొను. స. క్రి. (గుఱి+కొను) లక్ష్యముగాఁ జేయు.

చ. తఱి యనులోహకారకుఁ డుదగ్రతఁ బశ్చిమశైలశృంగమున౯, గుఱికొని వేలుపుందెరువు గొప్పపిరంగిని జాయమందులోఁ, గొఱలెడు విన్నమానికపుగుండు ఘటించి యగాదు చేసిన౯, దఱచుగఁ గ్రమ్ముక్రొంబొగ లనంగ జగంబునఁ బర్వెఁ జీకటుల్. రసిక. ౪. ౯౫.

గుఱిచి=కూరిచి. (√గుఱించు?)

క. మధుమథనుఁ డాక్షణంబున, మధుర గుఱిచి కదలి...హరి. ఉ. ౧. ౧౬౯.

మ. అతఁ డొక్కించుక నవ్వి నన్ను గుఱిచి యిట్లాశ్చర్యతాధన్యతా,మతికిం గారణ మేమి ...హరి. ఉ. ౫. ౨౫.

సీ. అబ్జాసనుఁడు తన్ను నర్థితో గుఱిచి యజించుట గోరి సృజించె సురల. హరి. పూ. ౨. ౯౮.

గుఱిచే(సే)యు. స. క్రి.(గుఱి+ చేయు)౧.లక్ష్యముచేయు; ఉద్దేశించు.

సీ. గుత్తంపుగుబ్బలు గుఱిచేసి వైచెఁ బయోజకుట్మలముల నొకతె నొకతె. కవిరా. ౪. ౯౫.

గీ. అన్యరాజన్యు గుఱిసేసి యరిగె వాణి. నైష. ౫. ౧౪౬.

౨. దృష్టాంతముగాఁ జేయు.

సీ. నీచందమున నన్ను నెఱయ సేవించిన మద్భక్తు లగుదురు మత్పరులకు, గుఱిసేయ నీవ యోగ్యుఁడ వైతివి...భాగ. ౮. ౩౮౯.

౩. లక్ష్యపెట్టు, సరకుగొను.

సీ. ఇది యెంత లేదు నెమ్మది నిట్టివిఘ్నముల్ గుఱిసేసి మనకేలి మఱవ నేల. కళా. ౩. ౨౧౩.

క...ని,న్నొక్కయించుకయును గుఱిసే,యక యి

మ్మెయిఁ జెవకి తలఁకఁ దలఁడు పెడుమదిన్. రాఘవ. ౪. ౪౨.

గుఱిపడు. అ. క్రి. (గుఱి+పడు) పేరుపడు, ప్రసిద్ధి కెక్కు.

ద్వి. కొక్కొక్కకమునఁ జాల గుఱిపడ్డరౌతు, చక్కరఖాణంపుసామ్రాణి నెక్కి. రఘునా. ౧౭ పా. ౧౩ పం.

గుఱియగు. అ. క్రి. (గుఱి+అగు) సమర్థుఁ డగు.

మ. సరసీజాక్షునికూర్మి భక్తుఁడవు సంసారాబ్ధికి న్నావ యై, దరిఁ జేర్పన్ గుఱి యైనవాఁడు మురవిధ్వంసుండు నిన్ బ్రోవఁడే...కుచేల. ౧. ౫౧.

గుఱు. వి=గుఱ్ఱు. (√గుఱ్ఱు-చూ. గుఱుపెట్టు, మొ)

గుఱుకు. వి. పశురోగవిశేషము.

సీ...పశువ్యాధిభేదాభిధ యొప్పచుండును నుంగిడి యనఁ,జరుక నా గుఱుకు నా ... ఆం. భా. ౨. ౧౨౫. (బ్రౌ. పా. గుఱుక. ముద్రి)

గుఱుకొను. (శ.ర, చి.ని, బ్రౌ.) అ.క్రి. (ఇది క్త్వార్థకముగానే ప్రయోగములందుఁ గనఁబడుచున్నది.) ౧. యత్నించు, పూను.

క...విష మన్నముతో, గుఱుకొని పెట్టించె గాడ్పుకొడుకున కలుకన్. భార.ఆది.౫.౧౬౪.

(గుఱుకొని:-బుద్ధిపూర్వకముగా అని భావము.)

చ. గుఱుకొని నేల ప్రక్కలుగఁ గ్రొచ్చియు మన్నులు మ్రింగియున్ శిలల్, వెఱికియు... భా. రా. బాల. ౪౦౯. భార. అశ్వ. ౨. ౧౬౩.

౨. అతిశయించు.

క...నలుగడలఁ బడ నవారితవృష్టుల్, గుఱుకొని కురియఁగఁ బంచెను, మఱియును నయ్యానలుమీఁద మఘవుం డలుకన్. భార. ఆది. ౭. ౨౮౦.

క. నెఱసంజఁ గ్రుంకుగుబ్బలి,చఱి జఱజఱ నినుఁడు డిగ్గజాఱుమఁ జనునా,కఱి నఱిమఱి వెగసినజే,గుఱుఘూళి యనంగఁ గెంపు గుఱుకొని పర్వెన్. ద్వా. ౪. ౯౮.

గుఱుగుఱ్ఱు. వి. (గుఱు + గుఱ్ఱు-క. కుఱుకుఱు త్తళ్.)-పాము-ఒఱలుటయం దగుననుకరణము.

మ ... ఓ దేవ నీ,యుఱకా లుద్ధతి రాహుమండలము బ్రహ్మాండమ్ముతో నొత్తినన్, గుఱుగుఱ్ఱం చెసపంది బిట్టొఱలునఘోరాహి నీయంఘ్రికిన్, గిఱుఁజె ప్రైనవిధంబు నామనములోఁ గీలించిన ట్లయ్యెడున్. నైష. ౭. ౧౨౫.

గుఱుతి(ర్తి)ంచు. స. క్రి. (√గుఱుతు) ౧. ఆలోచించు.

సీ...తూమెఁ డిక్షురసమ్మున కన్నివలయుఁ, జేగాను గాడంగఁ జెఱకుదండము లని గుఱుతింపఁగా నూఱుకోల లైనఁ, జాలుఁ బోమ్మను బుద్ధి సంభవించెను...హర. ౧. ౨౦.

౨. ఆనవాలుపట్టు.

(వ్యవ) వాఁడు నన్ను గుర్తించినాఁడు.

గుఱుతిడు. స. క్రి. (గుఱుతు+ఇడు.) అపేక్షించు, కోరు.

ద్వి. ఫలములు గుఱుతిడుభక్తుల కెట్టు,లలవడు లింగనిరంతరసుఖము. బస. పు. ౫. ౧౯౯ పం.

గుఱుతు(ర్తు). వి. (క. గుఱుతు, గుర్తు.) ౧. ఆనవాలు, చిహ్నము.

క...లెస్సగ గుఱుతులు, కనుఁగొని ... దశా. ౮. ౨. ౯౧.

ఆ... విశ్వనాథదేవుతరుణి, గుఱుతు చెప్పి తన్నుఁ గొలువంగఁ బుత్తెర,వచ్చినాఁడ నేలవలదె తనకు. భీమ. ౩. ౯.

౨. ప్రసిద్ధి, కీర్తి.

గీ. గుఱుతు గలరాజు మంగయగురవరాజు. పాండు. ౧. ౭౦. (చూ. గుఱుతుపడు.)

౩. సాక్షి.

క. నను జూడ రాఁడ దేవా, యని నిను దూఱి కొను చుందు ననయము నాపై, నెనరు గలందుకు గుఱుతిదె, కనిపించెను మనము వేడుకలు గనఁ గల్గెన్. సారంగ. ౨. ౬౧.

౪. పరిమితి.

సీ. దిక్కెవ్వరును లేనిదీనుల నరలఁ గైకొన్న నీ కరుణకు గుఱుతు గలదె. నృసిం. ౫. ౧౪౨.

గీ...కఱకుఁదనమున దుర్భాష లఱచె నేని, విధవ పెనిమిటితోఁ గూడ వివిధనరక, కూపబాధలఁ బడుఁ గడు గుఱుతు లేక. జై. భా. ౩. ౩౪.

౫. ఆస్పదము, స్థానము.

చ...ని, కెన్నెఱుకపడన్ మృగేంద్రునకు నింపుగఁ జెప్పి తదీయభక్తికిన్, గుఱుతుగ నిన్నుఁ జేసి...నా. పంచ. ౧. ౩౬౮.

క. విను మేఁకగొఱియలు మొదవు, లెనుములు తురగములు గజములిం దొకటియు రెం, డును మూఁడును నేనును నా, లును నేడును నుండునది గుఱుతు నీ కుండన్. మార్క. ౪. ౮౪. (చూ. ౮౩, ౮౫.)

౬. విధము.

వ...కొందఱు దొమ్మరులగుఱుతున నహహా యని బరితీఁగలవెంబడి నెగఁబ్రాఁకువారును...ప్రబంధ. ౭౮౮. ('బడితీఁగ' ముద్రి.)

౭. లక్ష్యము, లెక్క, సరకు.

ఉ. ఈ విటు రమ్ము పొమ్మనుటయే గుఱుతింతియు కాక మాకు నీ, యీవు లదేమి గుర్తు విడెమే పదిలచ్చలు...వైజ. ౨. ౮౬.

క...ముది మది వెసఁదప్పి కోపమున నాడిన నీ, వది యెఱుక చేసికొని యుఱు, గుదువా నేఁగాక యూమె గుఱుతా నీకున్. వైజ. ౪. ౫౩.

౮. కళంకము, మచ్చ.

గీ...గుఱి మచ్చ మచ్చము గుఱుతు చిహ్న, లక్ష్యవం బనఁగఁ గళంకు...హం. భా. ౧. ౮౦.

గుఱుతగు=ఘనమగు.

ద్వి. గుఱుతైన నెలయేటిఘుమఘుమధ్వనుల, నుఱుము లటంచుఁ జెల్లుబ్బి... నెమలి, పొరిఁబొరి నాడెడు...రం. రా. అయో. ౧౩౫పా. ౨౬వం.

గుఱుతుగ (గా)=౧. స్పష్టముగా.

ద్వి. నెఱతనంబును గల్గు నేర్పరి యనుచు, గుఱుతుగ నలపరాంకుశముఖ్యమునులు, పలికినది వ్యప్రబంధరత్నముల, వలన నిచ్చలు విని... ద్వి. పరమ. ౩. ౨౩౭ పా.

౨. నిజముగా.

చ. గుఱుతుగ స్త్రీలకున్ మగలకున్ మది నిల్కడ లెందు లేవు నీ, వెఱుఁగనినీతియుం గలదె యేటికిఁ దత్తఱపాటు...సారంగ. ౨. ౧౪.

౩. శ్రద్ధతో, బాగుగా.

క. గుఱుతుగ విని యభిమన్యుని, వరతనయుఁడు శకునిఁ జూచి వాంఛలు నిగుడన్, బరికింపఁగనె ట్లయ్యెడుఁ, దరువాతిమహాకథావిధానం బనినన్. కుచేల. ౧. ౧౨౨.

జ: గుఱుతించు, గుఱుతిడు, గుఱుతుపడు, గుఱుతుపెట్టు, గుఱుతుమాట, గుఱుతెఱుఁగు.

గుఱుతుపడు. అ. క్రి. (గుఱుతు+పడు) ౧. తెలియు, విదితమగు,

ఆ. పర్వతవనవాసిపరిణామవర్తన, కూపవాని కట్టు గుఱుతుపడును, బ్రహ్మనిష్ఠ వెంటఁ బ్రాకుతుఁ దరుగునా...వేమన. ౧. ౧౫౩.

గుఱుతు(ర్తు)పెట్టు. స. క్రి. (గుఱుతు+పెట్టు.) చిహ్నితముచేయు.

(వ్యవ) పుస్తకములోఁ జదువ వలసినభాగములు గుర్తుపెట్టుము.

గుఱుతుమాట. వి. (గుఱుతు + మాట)-ప్రసిద్ధి గలమాట-లోకోక్తి, నానుడి.

గీ. ఎఱుక పిడికిఁడుధన మన్న గుఱుతుమాట, త

థ్య మా గాద యొండైనఁ దావసేంద్ర. కుచే
ల. ౧. ౪౬.

గుఱుతెఱుఁగు. స. క్రి. (గుఱుతు + ఎఱుఁగు) ఆనవాలుపట్టు, తెలిసికొను.

ఆ. అట్టియెడను బచ్చుపట్టుదట్టీచేత, నొప్పుతనదు
ప్రియుని నుజ్జ్వలంపు, కీవి నెఱపుచంద్రకా
విదట్టీచేతఁ, బరుని గుఱుతెఱింగె సురవధూ
టి. కళా. ౩. ౨౬౪.

క... తుములమునను గుఱుతెఱుఁగక డా, సివనీ
పెనిమిటిఁ దునిమితి, వెనుక నెఱిఁగి పొక్కుచు
డితి వెలఁదిరో యచటన్. ఉ. రా. ౪. ౧౦౪.

గుఱుపె(వె, ర్పె, ర్వె)ట్టు. అ. క్రి. (గుఱు + పెట్టు.) గుఱకపెట్టు.

సీ. బెట్టుగఁ బలుమాఱు నిట్టూర్పులిమ్ముచు భీక
రంబుగ గుఱుపెట్టుకొనుచు... గీ... బ్రాహ్మ
ణి సుప్తిఁ బొందె. హరిశ్చ. ౫. ౫౫.

మ... అజాండు... కల్లలగడై యుండంగ నిద్రిం
చుచున్, గుఱువెట్టం దొడఁగెన్ గలల్గను
చు నిర్ఘోషంబుతో భూవరా. భాగ. ౮. ౭౧౩.

శా... కాలుం గేలు నెఱుంగకున్న కరణిం గన్మో
డ్చి గుర్పెట్టుచున్... భాగ. ౧౦ పూ. ౨౯౭.
అచ్చ. రా. యు. ౨౨౫.

వి. గుఱక, సుప్తరవము.

సీ. గుఱక యనంగను గుఱుపెట్టనంగను శోభిలు
చుండును సుప్తరవము. ఆం. భా. ౧. ౧౪౨.

గుఱుపొడుచు. అ. క్రి. (గుఱు + పొడుచు) గుఱకపెట్టు.

సీ. లంక సొచ్చితి మంచు హుంకారములు సెల్లఁ
గలవరించుచు బిట్టు తెలియువారు, వీచులతాఁ
కున నేచునర్ణవరవ మడఁగిపోవఁగ గుఱుపొ
డుచువారు. భా. రా. యు. ౨౬౬.

గుఱుము. వి. బీజము, గింజ. (శ. ర-గుఱుమ. చి వి.)

క. జీవుఁడు శుక్లచ్ఛాయా, భావితుఁడైనపుడు వి
ష్ణు భావించుటకున్, దా పెరవరి యగుఁ దద్గ
త, భావ మొసఁగు గుఱుము లేనిపండగు నెల
వున్. భార. శాం. ౫. ౪౨౧. (గుఱుము ముద్రి.)

సీ. కొండలు బండులఁ గొట్టికి కొండలు గన్నగు
ఱుముల గువ్వలతెఱఁగు దోఁచ, నప్పటి కప్ప
టి కావనంబున నైచికొని... భార. అను. ౫.
౨౮.

గుఱ్ఱపుఁజెక్క. వి. (గుఱ్ఱము + చెక్క) అశ్వినీనక్షత్రము. (శ. ర.)

గుఱ్ఱపుఁదోఁకలు. వి. బ. (గుఱ్ఱము + తోఁకలు) ధాన్యవిశేషము. ప్రబంధ. ౧౧౨.

గుఱ్ఱపుఁబీఁట. వి. (గుఱ్ఱము + పీఁట) ద్వారబంధము మీఁద నుంచెడుగుఱ్ఱపుమూతికొయ్య. (శ. ర.)

గుఱ్ఱపుఁబెరజె. వి. (గుఱ్ఱము + పెరజు) ఒకానొక జాతిసర్పము.

సీ... చిల్వగుదియలు ద్రాఁచులు పెరజులు గుఱ్ఱపుఁ
బెరజులచటఁ, గలవు... ద్వా. ౮. ౯౮.

గుఱ్ఱపుసారము. వి. (గుఱ్ఱము + సారము) సప్తస్వరములలో నొకటి, ధైవతము. (శ. ర.)

గుఱ్ఱము=గుఱము. వి. అశ్వము.

సీ. కళ్యాలఁ బదిలంబు గానిగుఱ్ఱంబులఁ గ్రొత్తము
ట్టున కియ్యకొలుపు వెరవు. భార. విరా. ౧.
౯౫.

గీ... ఎంచి చూడ, లక్షగుఱ్ఱంబు గాద బలంబు
మనకు. కృష్ణ. ౩. ౨౪.

చూపుగుఱ్ఱము=చూపులకు మాత్రమే గుఱ్ఱమువలె కనఁబడి పనికి ఉపయోగింపనివాఁడు.

ద్వి. ఒకవిచారము మాకు నొదవె నీరాజు, సుక
వాసి పనిపంద చూపుగుఱ్ఱంబు. ద్వి. హరిశ్చ.
ఉ. ౧౪౯౬ పం.

[illegible]=నెమరునకు రానిచదువు, స్మృతికి

రాని చదువు. (వా- గుఱ్ఱములు నెమరువేయుజంతువులలోనివి కావు.)

జ: గుఱము, గుఱాలగోచ, గుఱ్ఱపుఁజొక్కా, గుఱ్ఱపుఁదోఁకలు, గుఱ్ఱపుఁబీఁట, గుఱ్ఱపుఁబెరజా, గుఱ్ఱపుసారము, గుఱ్ఱమెక్కుడు.

గుఱ్ఱమెక్కుడు. వి. (గుఱ్ఱము+ఎక్కుడు) బాల్యక్రీడావిశేషము.

సీ. గచ్చకాయలు కిఱ్ఱుగానుఁగ త్రిప్పుళ్లు గుఱ్ఱమె
క్కుడు మంటిగూండ్లు...హంస. ౩. ౧౮౬.

గుఱ్ఱు. వి. ౧. కోపించుటయం దగు ననుకరణము.

చ. కదిసిన నోరవోయి యొరుకబ్బపువొంతులస
త్పదార్థముల్, గదుకుచు నెట్టివారిఁ బొడగ
న్నను గుఱ్ఱని స్నేహసౌఖ్యముల్, మదికి నస
హ్యమై శునకమార్గమునం జరియించుచున్న
దు,ష్పదకవులెల్ల... వాసిష్ఠ. ౧. ౭.

౨. నిద్రాధ్వని, గుఱక.

ఉదా: నేను గుఱ్ఱు పెట్టి నిద్రపోవుదును. శ్లేష్మతత్త్వము గలవారలకు నిద్రలో గుఱ్ఱు ఎక్కువ.

జ: గుఱు, గుఱుగుఱ్ఱు, గుఱుపెట్టు, గుఱుపాడుచు, గుఱ్ఱుగుఱ్ఱు.

గుఱ్ఱుగుఱ్ఱు. వి. ('గుఱ్ఱు' నకు ఆమ్రేడితరూపము) ౧. దగ్గునపుడు వచ్చెడిధ్వని కనుకరణము.

సీ. గుఱ్ఱుగుఱ్ఱని కొళ్లుకొళ్లున దగ్గుచోఁ దవిలినచె
వులు చిందర్లువోవ. విప్ర. ౮. ౧౯.

౨. మూలుగుటయం దగుధ్వని కనుకరణము.

వ...గుఱ్ఱుగుఱ్ఱున మూల్గుచు... ప్రబంధ. ౭౯౯.

గుల. సం. వి. ఆ. స్త్రీ. స్నుహి.

గుల. వి. దురద, గులగుల. (బ్రా, వా.)

గులక. వి. ఒకవిధమైన ఱాయి, గులకఱాయి.

ఉదా: సన్నగులకభూమి. గులకరేగడభూమి. (బ్రా.)

గులకరములు. వి. బ. మొలకలు. (చూ. గులకరములుగొను.)

జ: గులకరములుగొను, గులకరించు.

గులకరములుగొను. అ. క్రి. (గులకరములు+కొను) మొలకలెత్తు, గులకరించు.

వ...నునుఁజెమటం దడంబడి పులకరములు గులకరములుగొన హృదయానందకందం బగు కందుకంబు కరారవిందంబునం దమర్చి ... అనంతవిభ్రమంబుల జగన్మోహిని యై విహరించుచు నున్న సమయంబున...భాగ. ౧౦. ౩౯౬.

గులకరించు¹. అ. క్రి. ధ్వనిచేయు, శబ్దించు.

సీ. సరసిజద్వయముపై మొరయుచున్మైసపిందువ
లెఁ గాళ్లగజ్జెలు గులకరింప.వరాహ.౮.౧౨౯.

గీ...అందియలు గులకరింపఁ గొంత దవ్వరిగి య
రిగె. వరాహ. ౩. ౧౨౬. గంధ. ౯౬.

జ: గులకరింత.

గులకరించు². అ. క్రి. అంకురించు; వ్యాపించు; వెలువడు, నిర్గమించు.

వ...మేనం బులకలు గులకరింప...సురా. ౯౬. (బ్రా. పా.)

గీ. మొలకనగవులు మొగమున గులకరింప.చంద్రా.
౩. ౯౨.

సీ. ఆణిముత్తెపుసరు లల్లనఁ జలియింపఁ గుండలం
బుల కాంతి గులకరింప. మల్లుపు. ౩. ౬.

సీ. మునుఁగువెట్టిన నేమి ముత్యాలకమ్మలక్రొమ్మిం
చులీలలు గులకరించె. క్రీడా. ౯౫.

స. క్రి. వెలార్చు, బయలుపఱుచు.

వ...నిజాననాంభోజభాజనంబులం బట్టినమైరేయంబు మగలకుఁ ద్రావించునెడ వారు వాసనార్పితసహకారపల్లవం బని చక్కెరమోవి చుఱుక్కున నొక్కినఁ...కమనీయనీత్కారకంఠనాదభేదంబులం గులకరించుచుఁ...వసు. ౮. ౨౩.

గులకరింత. వి. (√గులకరించు¹) క్షుద్రజలజంతువిశేషము. హంస. ౮. ౯౬.

గులగుల¹. వి. ౧. ఎలుఁగుబంటి పుట్ట కోరాడుటయం దగు ననుకరణము.

వ...చీమకున్ జెదలునకు నెలుంగులు గులగులన్ బుట్టలు నిశితనిజనఖరకులిశకోటులన్ గోరాడ ...మనుచ. ౪. ౩౬.

౨. పక్షులకూఁత కనుకరణము.

క. కలవింకకలకలాకుల, వలభీగర్భములు సౌధ
వాటములు పురం,బులయందుఁ దుహినవేళలఁ,
జలి గులగులఁ గూయుఁ నట్టిచందం బొందన్.
శివరా. ౪. ౨౧.

వ...బిడ్డలారా యేలాగున నతితృష్ణాపిపాసాకులంబులై కులాయకూలంబులం గులగులం గూసెదరని విలాపంబు సేయుచు...నైష. ౧. ౧౦౭.

౩. దురద. (శ. ర, బ్రౌ.)

గులగుల^{2}. వి. చూర్ణము.

చ. వెలఁదినిఁ జూపు మంచుఁ దొలివేలుపురాయ
నియెమ్ము లొక్కటన్, గులగులగా నడంతు
నో...అచ్చ. రా. సుం. ౨౨.

(బ.) ముక్కముక్కలు.

స్రగ్ధర. గ్రుద్దన్ గోత్రాచలంబుల్ గులగుల లయి
పో గోతముల్ గ్రుద్దులీలన్. మనుచ. ౪. ౭.

వ...మిట్టకోలల గుఁగుల లైనకిరీటంబులనుండి రాలినవజ్రమాణిక్యరజోగణంబుచవి మరగి మాఱుగకుండ నుప్పుఁగండలు పెట్టఁ జూచుపిశాచమందగామినులక్రందును... కాశ. ౨. ౭౨.

వ... గులగులలై పడుకిరీటంబులును డొల్లుతలలును...భా. రా. యు. ౧౯౭౭.

గులగులయగు, గులగులలగు=శిథిలమగు, నలఁగినదగు.

చ... గులగులయయ్యె గబ్బినునుగుబ్బలు ముద్దు
మొగంబు వాడెఁ గెం,దలిరుకటారివానిబెడి
దంపుదురంబు విభుం డొనర్పఁగన్. శుక. ౧.
౨౧౫.

క. అని శ్రీపతి యానతియి,చ్చిన మందల విడిచె
నతని సిద్ధవిభుఁడు వాఁ,డును [illegible]
నగ,లినమై విదిలించుకొనుచు లేచెఁ గిదుకు
చున్. పాండు. ౪. ౨౯౬.

సీ. కూర్మాధిపునివెన్ను గులగులల్గా బిట్టు మట్టుదు
మే మాటమాత్రలోన. రాజ. చ. ౨. ౫౬.

గులప. వి. అశ్వపాలకుఁడు.

సీ. గుల్లా మన గుఱాలగో చనఁగా గులప యనం
గఁ దగు నశ్వపాలకుండు. ఆం. భా. ౨.
౨౦౪.

గులము. సం=గుడము.

గులాబి. వి. (హిం. గులాబ్) పుష్పవిశేషము. (శ. ర)

గులాము. వి. (హిం. ఘులామ్. క. గులామ. తు. గులామె.) ౧. దాసుఁడు, దానిస;దాసి.

క. ఇత్తడి పుత్తడి యగునే, తొత్తుది నగ లెన్ని
యిడిన దొరసా నగునే, యుత్తమకులుఁ డ
వునా గా, లత్తుక సరి చేరినను గులాము గు
లామే. (అడిదమునూరనచాటువు.)

౨. బిచ్చము.

గీ. ధాన్యముష్టి గులామెత్తి దాన నిత్య,మేకతం
బునఁ దా స్వయంపాక మాచ,రించి సాపా
టుఁ జేయుదు నంచు నతని,మొఱఁగి తనయిం
టి కేఁగి ముష్టులు భుజించు. వైజ. ౨. ౧౨౨.

చ. లలనరో యొందు నీ విఁక గులామునకున్ జ
న పద్దు...వైజ. ౨. ౧౨౭.

విణ. హీనుఁడు.

సీ. చెల్లుసెల్లముల కీక్షింప నిచ్చినసొమ్ము మగుడ
నీలేనికోమటిగులామ. వేం. పంచ. ౧. ౬౭౩.

సీ. మానాభిమానముల్ మాని ప్రవర్తించుమంకు
గులాములు మంత్రులైరి. వేణు. ౩౫.

గులి. సం. వి. ఈ. స్త్రీ. ౧. ఉండ, మాత్ర; గోలీ, బాలు రాడుకొను చిన్నఱాతియుండ. ౨. రోగభేదము.

గులికము. సం. వి. అ. పుం. పిచ్చిక. (విల్యమ్స.)

గులిబి=గులిమి. ఆం. భా. ౧. ౧౩౪.

గులిమి=గుబిలి², గులిబి. వి. కర్ణమలము, పింజూషము.

సీ... కర్ణమలనామ మెుప్పను గులిబి నా గుబిలి
నా గులిమి యనఁగ. ఆం. భా. ౨. ౧౩౪.

జ: గులిమికదురు.

గులిమికదురు. వి. (గులిమి + కదురు) గులిమి తీసి కొనెడుకదురు, గులిమితెడ్డు. (శ. ర.)

గుల్ఫము. సం. వి. అ. పుం. చీలమండ.

గుల్మకేతువు. సం. వి. ఉ. పుం. అమ్లవేతసము, పుల్లప్రబ్బలి.

గుల్మము. సం. వి. అ. పుం. న. ౧. బోదె లేనితీఁగ, తుప్ప, మొ. ౨. పొద, గుల్మిని. ౩. ప్లీహము, ఎడమపార్శ్వమున నుండుపచ్చనిమాంసఖండము. (వై. ని.) ౪. ప్లీహము పెద్ద దగురోగము. (వై. ని.) ౫. తొమ్మిది రథములును తొమ్మిది యేనుఁగులును ఇరువదేడు గుఱ్ఱములును నలువదేవురు కాల్వురును గలసేన. ౬. సైన్యరక్షణము. (మే. ని) ౭. గ్రామరక్షకభటస్థానము, పల్లెయందలి ఠాణా. (ఆ. ని.)

గుల్మమూలము. సం. వి. అ. న. అల్లము. (వాచ)

గుల్మి. సం. విణ. (న్. నీ. న్) గుల్మరోగము గలవాఁడు. వి. ఈ. స్త్రీ. ౧. ఆమలకి, ఉసిరిక. ౨. లవలి, ఒకానొకతీఁగ. ౩. ఏలకి. ౪. గుడారము, డేరా.

గుల్మిని. సం. వి. ఈ. స్త్రీ. ఉలపము, పొద.

గుల్యము. సం. విణ. (అ. ఆ. అ) మధురము, తియ్యనిది.

గుల్ల. వి. (సం. క్షుల్లకః) ౧. జలజంతువిశేషము, క్షుద్రశంఖము.

గీ. క్షుద్రశంఖము దనరారు గుల్ల యనఁగ. ఆం
భా. ౧. ౧౬౧.

సీ... ఉలుచలఁ జిలుతగుల్లల నమలుచు... గీ. తన
రుబకపంక్తులకు... ఆము. ౨. ౫౩.

౨. చింతపండు మెుదలగువానిమీఁద నాచ్ఛాదకముగా నుండి కోశమువలె బోలుగా నుండువదార్థము (ఉదా: చింతగుల్ల, మొ.)

గీ... అన్నికాచయుని నొడిసి, కాలు వట్టి మీఁదికెత్తి
నేలతోఁడ, నొడలు గుల్లలతిత్తిగా నుదికి
చంపె. భా. రా. యు. ౬౮౦. ప్రబోధ. ౫. ౮౮.

౩. బొబ్బ, పొక్కు. (శ. ర.)

౪. కప్పచిప్ప, కంబూక. (శ. ర.)

విణ. ౧. అల్పము.

క. ఇల్లాలు మెలఁగకున్నను, గుల్లా సౌఖ్యంబు ప
తికిఁ గొండం తైనన్, ఇల్లాలు మెలఁగుచున్న
ను, గొల్లా సౌఖ్యంబు పతికి గోరం తైనన్.
శేష. ౧. ౧౩౮.

౨. బోలు, గట్టిది కానిది.

ఉదా: గుల్లకంటె, గుల్లమురుగులు.

పెనుగుల్ల=శంఖము.

సీ. పునుకయుం బెనుగుల్లయును గేలుదమ్ముల నంచ
లమాడ్కిఁ బాటించువాఁడు. గీ... ముక్కం
టియును వెన్నుఁడును ననంగఁ, బొల్చునా
వేల్పుకబ్బంబుఁ బ్రోచుఁ గాత. ద్వా. ౧. ౪౦.

జ: గుల్లకాఁడు, గుల్లకావి, గుల్లకాసు, గుల్లసేఁత, గుల్లపడు, గుల్లపుచ్చు.

గుల్లకాఁడు. విణ. (గుల్ల + కాఁడు)-అంతస్సారము లేనివాఁడు - ఏమియు లేనివాఁడు, అకించనుఁడు.

'గుల్లకాఁడై మనయింటిగుఱుతు లడుగ వచ్చెని'
క్షేత్రయ. (శ. ర.)

గుల్లకావి. వి. (గుల్ల + కావి.) కొంచెము నీలపుడాలుగల ఎఱుపు. (చి. ని.)

సీ. నిజకటీతటిఁ జెక్కునీలంపుఁబిడిబాఁకు కనక
కాటిక గుల్లకావి గట్టి. బహు. ౪. ౧౩౧.

http://telugutthesis.com

సీ. తనతనూరుచిపైనిఁ దగ నుల్లసిలుగుల్లకావి నాఁ
గనకాంశుకంబు దనర. రా. వి. ౧. ౧౫.

గుల్లకాసు. వి. (√ గుల్ల.) ౧. బోలుగాఁ జేసిన కాను. (వా) ౨. అల్పమైననాణెము, వెల తక్కువ నాణెము.

ఆ... వెంట గుల్లకాసుదు రాదు. వేమన. ౧. ౧౫౦.

సీ. ఆటమటించినఁ బట్టెఁడంత సాదము గాక
కాదేని యొకగుల్లకాసు గాక...గీ ... ఈగి
న్నె మమ్ము, పంటివారలు గొన నెంతవారల
య్యా. వి. ప్ర. ౫. ౧౯.

గుల్లనేఁత. వి. (√ గుల్ల.) పలుచగా నేసిన నేఁత, బాగుగా గట్టన లేని నేఁత. (వా.)

గుల్లపడు. అ. క్రి. (గుల్ల+పడు) అవమానపడు. (చూ. గుల్లపఱచు.)

గుల్లపఱ(ఱు)చు. స. క్రి. (√గుల్లపడు) అవమానపఱుచు.

ద్వి. నిను నేఁడు ముఖమున నెత్తురు ప్రామి,కొని
గుల్లపఱుపక కొలికికి రావు. ద్వి. హరిశ్చ. ఉ.
౧౬౭ పం.

గుల్లాము. వి. ౧. అశ్వపాలకుఁడు.

సీ. గుల్లా మన గుఱ్ఱాలగో చనఁగా గులప యనం
గఁ దగు నశ్వపాలకుండు. ఆం. భా. ౨. ౨౦౪.

౨. (=గులాము) దాసుఁడు.

ఆ. కూలి నాలి చేసి గుల్లాముపనిఁ జేసి, తెచ్చి
పెట్ట నాలు మెచ్చ దేర్చు. వేమన. ౧. ౬౩.

గుళి(లి)క. సం. వి. ఆ. స్త్రీ. ౧. ఉండ; మాత్ర; గోలీ. ౨. క్రీడాకందుకము, ఆటబంతి. ౩. ముత్తెము. (విల్యమ్సు)

గుళిగ. వి. (సం. గుళికా) ఘుటిక, ఉండ.

క. గుళిగ లొనరించి నీడం, గిలగిలలుగ నార్చి
నారికేళపుబుఱ్ఱం, జెలు వొంద దాఁచి మే
హం,బుల ననుపానముల నీయఁ బోవుకా...
చికి. ౨. (చి. ని.)

గుళుంఛము. సం=గుళుచ్ఛము. (కల్ప)

గుళుచ్ఛము. సం. వి. అ. పుం. గుచ్ఛము, పువ్వులులోనగువానిగుత్తి.

గుళ్లు. వి. బ. కుందనగుడి యనుబాలక్రీడావిశేషము.

సీ. కుప్పిగంతులు పిడిగ్రుద్దులాటలు పిల్లదీవులు
గొబ్బిళ్లు గూవనాలు. గీ. గుళ్లు దాఁగిలిమ్రుచ్చు
లు గోడిపట్టెలు... వి. పు. ౬. ౨౦౩.

గువాకము. సం. వి. అ. పుం. పోఁకచెట్టు.

గువ్వ. వి. ౧. కపోతభేదము, అడవిపావురము. (శ. ర.-దీని భేదములు :- కురుకుటగువ్వ, పొడగువ్వ, పచ్చగువ్వ, చిటిగువ్వ, రాగువ్వ, ఎలుబొంతగువ్వ. బ్రౌ) హంస. ౩. ౧౩.

౨. పక్షి, పిట్ట.

సీ. పిట్ట పక్కి పులుఁగు జిట్ట గువ్వ యనంగఁ బ
క్షిసామాన్యమై పరఁగుచుండు. ఆం. భా. ౨.
౯౬.

జ: గువ్వకరి, గువ్వకరిగొను, గువ్వకుత్తుక, గువ్వకుత్తుకపడు, గువ్వకోలుకొను, గువ్వగుత్తి, గువ్వగుత్తుక, గువ్వరాయి.

గువ్వకరి. వి. (గువ్వ+కరి) విజృంభణము.

మ. తరుణి యొకర్తు పాదమునఁ దన్నినఁ గ్రొన్న
నగుంపునుజ్జిగిన్, మెఱసి యశోకభూజము
విమిశ్రితతత్పదయావకద్రవస్ఫురణమె చూ
పఁ దోడివిరిబోణులకుం బువు లంచుఁ దెల్పె
నిర్భరగతి వ్రాలునమ్మధుకరమ్ములు గువ్వకరిన్
నటింపఁగన్. భోజసుతా. ౩. ౨౬.

గువ్వకరిగొను. అ. క్రి. (గువ్వకరి + కొను.) విజృంభించు, రేఁగు.

సీ. పిడికెఁడుపూరికై బెడిదంపుసాహసం బెట్టు
చేసితి వని తిట్టువారు. గీ. నై దిసంతులు గొ
ట్టుచు నమ్మునీంద్రు, గువ్వకరిగొని కడు వెతఁ
...చి...వరాహ. ౧౦. ౪౧.

ద్వి. కలయఁ జారులు గువ్వకరిగొని దూఱఁ, దల
వంచుకొని పీఁకు దడయక వెడలి. ద్వి.హరిశ్చ.
పూ. ౧౬౪౫ పం.

క. అచ్ఛోటితీర్థవాసులు, వచ్చి రగుదె నీకుఁ బు
ణ్యావాహిని నిటు వా, క్రచ్చితి వని పడి నం
దఱు, గచ్ఛ కదలినట్లు గువ్వకరిగొని రిట్టన్.
జై. భా. ౪. ౭౨.

గువ్వకుత్తుక. వి. (గువ్వ+కుత్తుక.) ఆఁకలిచేత కలుగుహీనస్వరము.

క. మితి గడచిన ఋణదాతలు, వెతనెట్టఁగ నూ
రు చొరక వెలివెలిఁ దిరుగన్, దతిఁ గూడు
లేక యాఁకటఁ, గుతిలపడు నతండు గువ్వకు
త్తుకతోడన్. పాండు. ౩. ౨౦.

గువ్వకుత్తుకపడు. అ. క్రి. (గువ్వకుత్తుక+పడు) -ఆఁకలిచేత హీనస్వరము గలవాఁ డగు-కృశించు.

ద్వి. సెవ్వగఁ గుందుచు నీరసాన్నములఁ, గ్రొవ్వి
బల్తురె గువ్వకుత్తుకపడక. ద్వి. హరిశ్చ. ఉ.
౧౨౫౦ పం.

గువ్వకోలుకొ(లొ)ను=గువ్వకరిగొను.

గీ. కడుపు చుమ్మలుచుట్టఁగాఁ గన్నకన్నె, చిలుక
పెడఁబాసి యేరీతి నిలుచువాఁడ, నెక్కుడివి
వేక మన మంత్రు లెల్లఁ గదిసి, కువలయేంద్రు
నితో గువ్వకోలుగొనుచు.

గీ. మాను మీమోహ మని తెల్పి ... శుక. ౧.
౩౭౨, ౩౭౪.

గీ. గొంట పనియెఁ దిలోత్తమ గూర్తిఁ గొసరె,
ధాన్యమాలిని పుంజికస్థల యదల్చె, దివిజకా
మిను లీరీతిఁ దిరుగువాఱె, గువ్వకోల్కొం
చుఁ దమలోన నవ్వుకొంచు. మనుచ. ౩.
౧౦౯. శుక. ౨. ౧౦౯.

గువ్వగుత్తి(క). వి. (√గువ్వ) కపోతాంఘ్రి శ.

సీ. గువ్వగుత్తిక యన గువ్వగుత్తి యనంగఁ జనుఁ
గపోతాంఘ్రి...ఆం. భా. ౨. ౬౫. (బ్రా-
పా.) హంస. ౪. ౧౦.

గువ్వగుత్తుక. వి.(గువ్వ+గుత్తుక)కపోతాంఘ్రి శ. (శ. ర.)

గువ్వరాయి. వి. (గువ్వ+రాయి) మొరపరాయి. (బ్రౌ)

గుసగుస. వి. ౧. రహస్యపుమాటలచప్పుడు (శ.ర.) ౨. సల్లాపము; గుసగుసధ్వనితోఁ గూడినరహస్యపుమాట.

సీ...గుసగుస ముచ్చట యన, సల్లాపసంజ్ఞయై యొ
ల్లసిల్లుచు నుండు...ఆం. భా. ౧. ౧౧౭.

గీ. చేరి చెవిలోన గుసగుస చెప్పినట్లు, మోహము
న వాని చెక్కిట మోముఁ జేర్చు. శశాం. ౨.
౭౭.

జ: గుసగుసలఁబోవు, గుసగుసలాడు.

గుసగుసలఁబోవు, గుసగుసలువోవు=గుసగుసలాడు. (√గుసగుసలు)

వ...నిన్న మనము విన్నది నిజంబై తోఁచుచున్న
ది చూచుఁడు చూడుం డని గుసగుసలంబో
వువారును...ఉ. రా. ౬. ౩౪౩.

క. పొసఁగ దది యచుచు మంత్రులు, గుసగుసలం
బోవ రాజపుంజయుతోడన్. శుక. ౧. ౩౧౫.
విజ. వి. ౩. ౩౭.

సీ. అపుడు వచ్చినవార లాఁ జెలి యొవతె యీ
కొమ్మ యంచును గుసగుసలువోవ. కువల. ౨.
౨౯.

గుసగుసలాడు=గుసగుసలఁబోవు. అ. క్రి.(గుసగుసలు+ఆడు.) ౧. రహస్యముగా మాటలాడు.

(వ్యవ) వా రిద్దఱు గదిలో గుసగుసలాడుచున్నారు.

వ...మాటిమాటికిఁ గొరవివిరిగుత్తిపై వ్రాలి యొగ
యుభసలకుంత్తిఁ గొమ్మ పుష్పమంజరులు గ్రా

యముసలం బని గుసగుసలాడుచు... రా. వి. ౩. ౧౧౪.

చ. ముసిముసినవ్వు మోమువయి ముచ్చటలాడక
వంద ప్రోఁతతో, గుసగుసలాడ నంచగమి గూ
డఁ జనెన్ జెలి శౌరిప్రోలకున్. ముకుంద. ౩.
౨౪౩.

గుహ. సం. వి. ఆ. స్త్రీ. ౧. కొండయందలిబిలము. ౨. దాఁగుట. ౩. పల్లము. ౪. హృదయము. ౫. బుద్ధి, మనీష. ౬. ముయ్యాకుపొన్న 🌳.

గుహము. సం. వి. అ. పుం. గుఱ్ఱము.

గుహషష్ఠి. సం. వి. ఈ. స్త్రీ.-కుమారస్వామి జన్మించినషష్ఠి-మార్గశీర్షశుక్లపక్షషష్ఠీతిథి, కుమారషష్ఠి.

గుహాశయము. సం. విశే. (అ. ఆ. అ) గుహయందు శయనించునది. వి. అ. పుం. ౧. పరమాత్మ. ౨. సింహము, మొ.

శ్లో. సింహవ్యాఘ్రవృకా ఋక్షతరక్షుద్వీపినస్త
థా, బభ్రుజంబుకమార్జాలా ఇత్యాద్యాస్స్యు
ర్గుహాశయాః. (కల్ప)

గుహీనము. సం. వి. అ. న. అడవి. (కల్ప.)

గుహుఁడు. సం. వి. అ. పుం. ౧. కుమారస్వామి. ౨. ఒకనిషాదరాజు. (రామునికి మిత్త్రుఁడు. శృంగిబేరపురమునకు రాజు.)

గుహేరుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) రక్షకుఁడు, కాచువాఁడు. వి. అ. పుం. కమ్మరి.

గుహ్యకుఁడు. సం. వి. అ. పుం. దేవయోనివిశేషము. (వీరు కుబేరునియనుచరులై యక్షనినిధులను రక్షింతురు)

గుహ్యకేశ్వరుఁడు. సం. వి. అ. పుం. కుబేరుఁడు.

గుహ్యదీపకము. సం. వి. అ. పుం-తాను గనఁబడకుండ వెలుఁగు నిచ్చునది-మిణుఁగుఱుఁగుఱుఁగు.

గుహ్యపుష్పము. సం. వి. అ. పుం-అంతఃకుసుమము, దాఁగినపుష్పములు గలది-అశ్వత్థము, రావి 🌳.

గుహ్యము. సం. విశే. (అ. ఆ. అ) రహస్యమైనది. వి. అ. పుం. ౧. వంచన, దంభము. ౨. తాఁబేలు. న. ౧. ఏకాంతము, రహస్యవిషయము. ౨. మగగుఱి. ౩. ఆఁడుగుఱి.

గూ

గూండ్ర=గుండ్ర^3. వి. గ్రుడ్లగూబకూఁత. (శ. ర.) జ: గూండ్రించు.

గూండ్రించు. అ. క్రి. (√గూండ్ర)-గ్రుడ్లగూబ-కూయు. (శ. ర.)

గూఁటి. వి. (సం. ఘుష్టిః) పంది, సూకరము. (శ. ర.)

గూఁటిగువ్వ. వి. (గూఁడు+గువ్వ) ఈఁకలు రాల్చినపక్షి.

గీ...గూఁటిగువ్వన వఱలు జనఁ గురు జవంగ, నీఁ
కరాల్చినపక్షి యౌ నిందుమూఁది. ఆం. భా.
౨. ౯౭.

గూఁడు. వి. దే. (బ. గూండ్లు, గూఁడులు. క. తు. గూడు. త. మ. కూడు) ౧. కులాయము, పక్షిగృహము.

క. తనరెఁ బలిభుక్తతులు నిం,డినగ్రామశ్రీల కతితి
నీలము లగుటన్, గనియెఁ దృణగ్రాహితనవఁ,
గొనుకసవులఁ జైత్యతరుల గూండ్లిను భ్రమ
లన్. ఆము. ౪. ౧౩౨.

ఉ. క్రూరవనేభదంతహతకుడ్యపరిచ్యుతవజ్రపం
క్తిఁ బో,ల్పఁ గుమిడుంగుఱుంబురువు లంచు
వెసన్ గొనిపోయి పొంతశృం,గారవనద్రు
మాళి గిజిగాఁడులు గూఁడులఁ జేర్చు దీపి
కల్, గా రహిఁ గృష్ణరాయమహికాంతునిశా
త్రవపట్టనంబులన్. మనుచ. ౧. ౩౬.

సీ. [illegible] నెలకొన్న కవపిట్టకిచకీవల్ మొనపి

నాదబ్రహ్మ మినుమడింప. చంద్రా. ౩. ౮౯.
ఆం. భా. ౨. ౯౯.

౨. గోడయందు దీపము మొదలగునవి యుంచుట కేర్పఱుపఁబడినగుంట.

గీ. తనగృహంబున గూఁటిలోఁ దలుపుమూలఁ,
బిడుతలో నాయకుఁడు దాఁచి పెట్టినట్టి,మా
డ లర్పించి...శుక. ౩. ౧౩౧.

౩. పంజరము.

సీ...గూఁడు, చౌటపంజర మనఁ జను...ఆం.
భా. ౨. ౧౬౮.

క. అలనాఁటినన్ను మఱచితె, నిలు నిలుమీ తని
నయాజ్ఞ నీ కిది యనుచుం, బులుఁగులఱేని
మహేంద్రుం, డలుఁగులపెనుగూఁటఁ జిక్క
నట్టుగఁ జేసెన్. పారి. ౫. ౨౪.

౪. ఆకుగుడిసె. (శ. ర.)

౫. సులోచనము, మొ. పెట్టుకొనెడిగొట్టము.

ఉదా: సులోచనముగూఁడు, కత్తులగూఁడు. (బ్రౌ)

లక్కగూఁడు=౧. ఇంటిమూలము మొదలగువాని యందు పురుగులు నివసించుటకు మంటితో ఏర్పఱచుకొనెడిగూఁడు. (ఇది శుభసూచక మని వాడుక.) ౨. కుండలము మొదలగువానిలో రత్నములు స్థాపించుటకు ఏర్పఱచినగుంట.

చ. తొలుమలరాతితో నొరయుచూఱపుఁదో
య్యలిముత్తియంపుఁగుం, డలమునమానికంబు
పడినంగనుపట్టెడులక్కగూఁడు నాఁ,జలువ
లఱేనియప్పాడుపుఁ జాయఁ దొఱంగినకందు
దోఁచె...పారి. ౨. ౮౫.

వాడుకలోనిప్రయోగవిశేషములు :-బండిగూఁడు గట్టిగా లేదు. కోళ్లగూఁడు. కుఱుపు గూఁడు పోసినది. ఱెక్కగూఁడు విఱుగఁ దన్నెను.

జ: గూఁటిగువ్వ, గూఁటికానుపు, గూఁడుపుట్టువు, గూఁడుబండి.

గూఁడుకానుపు(న్పు). వి. (గూఁడు+కానుపు) నీడోద్భవము, పక్షి.

దండకము...రాచూలి దా నవ్వ డాగూఁడుకా
న్పుందొరం గూర్చి డెందంబునన్ నిల్పుదున్
...అచ్చ. రా. యు. ౧౬౧, సుం. ౫౪.

గూఁడుపుట్టువు=గూఁడుకానుపు. (గూఁడు + పుట్టువు.)

గీ. అట్టు లెడ లేనికడిమిఁ గయ్యం బొనర్చు,జడ
బ్రతుకుగూఁడుపుట్టువుసామిమీఁదఁ, గినిసి
కైదువ కేల నంకించి రక్కసుండు గాళ్లను
ఱెక్కలుఁ జెండివైచె. అచ్చ. రా. ఆర.
౪౫.

గూఁడుబండి. వి. (గూఁడు+బండి) గూఁడువలె చాఁప కట్టినబండి. (శ. ర.)

గూటము=గూటాము. వి. (సం. కూటః. క. తు. గూట) ౧. డేరామేకు.

చ. సమముగ మిట్టపల్లములు చక్కఁగఁ జేయుచుఁ
జుట్టునీరువాఁ,టముఁ గని నాల్గువంకల గుడా
రము లెత్తిరి జీనిపట్టుపగ్గములు బిగించి గూ
టములఁ గట్టి సరాతులఁ గూర్చి ముందటం,
గొమరగుపైఁడితీవపనికుట్టుచప్పరముల్ చె
లంగఁగన్. వాల్మీకి. ౩. ౯౬.

౨. గుంజ. (శ. ర.) ౩. వడ్లవాఁడు మాదిగవాఁడు దూదేకులవాఁడు మొదలగువారు ఉపయోగించెడుపనిముట్టు. (శ. ర, బ్రౌ.)

గూటాము=గూటము. (శ. ర.)

గూటిపఱచు. స. క్రి. కప్పిపుచ్చు.

గీ. ఆకెటుకు గూటిపఱచి గయ్యాళితపసి, యెంత
ప్రియములు సెప్పిన నియ్యకొనక, చంద్రభా
నుని పేరన్న సైఁప కట్టు, పక్షపాతంబు మీ

అనుపేక్షసేసె. చంద్ర. ౧. ౧౩౪. (ప్రయోగాంతరము లేదు)

గూడ. వి. (క. తు. గూడె. త. మ. కూడై) ౧. పుష్పములు మొదలగునవి యుంచెడిబుట్ట, సజ్జ.

సీ...విరుల,తోమాలెలు... గూడ నునుచు ...ఆము. ౫. ౩౮.

౨. భక్ష్యములు మొదలగునవి పెట్టికొనుబుట్ట.

క...పూరీలు...ఆదిగాఁ గలభక్ష్యంబులు గూడల నించి...హంస. ౧. ౧౦౫.

౩. వానకు తడియకుండ తలపైని వేసికొనెడిగూడ.

మ. వసతు ల్వెల్వడి వానకై గుడిసె మోవఁగా రాక తా నానియే,వసగా నిల్చినజమ్మ గూడ... ఆము. ౪. ౧౩౩.

౪. దొప్ప.

చ...ఒకయోగికి భిక్షము తోలుగూడచేఁ, దివిచిన వేఁడిపాయసముఁ దెచ్చి రయంబునఁ బెట్టె...భోజరా. ౩. ౫౫.

౫. పల్లమునుండి మెరకకు నీళ్లు తోఁడెడినదురుగూడ. (వా)

౬. జలసముత్క్షేపపాత్రము, ఓడలో చొచ్చిననీళ్లను తీసివేయుపాత్రము.

గీ...విలసిల్లు గూడ యనఁగ, జలసముత్క్షేపపాత్రంబు చంద్రమౌళి. ఆం. భా. ౧. ౧౫౭.

౭. వైష్ణవులు తిరుమణిపెట్టె మొదలైనవి ఉంచి చంకను తగిలించుకొనెడుతాటాకులబుట్ట, తిరువగూడ. (శ. ర.) ౮. మత్స్యములను బట్టెడుసాధనవిశేషము. (శ. ర)

చెప్పుగూడ=చెప్పుట్లమీఁద దొప్పవలె నుండు భాగము.

గీ. అనుచు నాల్గుదెసలు నరసి యెద్దియు సమ్ము,కూడకున్నఁ జెప్పుగూడ యొకటి, తెచ్చి దానఁ దిగిచి తిగిచి మూఁకుటఁ బోసి,పెట్టెఁ బాయసంబు భిక్షుకునకు. భోజరా. ౩. ౪౬.

జ: గూడకట్టు, గూడకొంగ, గూడబాతు.

గూడకట్టు. వి. (గూడ + కట్టు) కచ్ఛము లేకుండ కట్టినబట్టకట్టు. (శ. ర, వా.)

గూడకొంగ. వి. (గూడ + కొంగ) పెద్దకొంగ. (బ్రా)

గూడపాల. వి. మూమెన, శారిబ ీ. (శ.ర.)

గూడబాతు. వి. (గూడ + బాతు) పెద్దకొంగ. (బ్రా-బకవిశేషము. శ. ర.)

సీ...సాళ్వము డేగ గూడబా తుల్లంగి కుందటీల...ఆది యైనపక్షు లతఁడు దీర్చు. హంస. ౩. ౧౩. ఆం. భా. ౨. ౯౮.

గూడారము=గుడారము. (త. కూడారమ్.)

సీ. కొఅలు గుడారము గూడారము గుడారు గూడారనఁగను నాల్గు పటగేహ, నామధేయంబులు...ఆం. భా. ౨. ౧౫౯.

ద్వి. గూడారములు దక గ్గొల్లైన ల్వాన్ని, వేలముల్గప్పక విడిసె నుత్సుకత. పండితా. పర్వ. ౩౫౦ పా. కు. సం. ౧౧. ౬౦౦.

గూడారు=గుడారము. ఆం. భా. ౨. ౧౫౯.

గూడెము=గోడెము. వి. బోయపల్లె, పక్కణము; పల్లె.

గీ. గూడెమని గోడెమని యనుకొందు రార్యు, లెల్లఁ బక్కణమునకు బాలేందుమౌళి. ఆం. భా. ౨. ౨౩.

మ. తుటుమై యొక్కటఁ గూడి గూడెపుఁగిరాతుల్ ...వెం. పంచ. ౨. ౧౯౨.

సీ. విన్నక్రొమ్ముడివాఁడు వెండిగుబ్బలిగూడె మేలువాఁ డుడివోనిమేలువాఁడు. అచ్చ. రా. బాల. ౧౩.

ఉదా: గొల్లగూడెము, ఈంద్రగూడెము, మొ.

http://telugthesis.com

గూఢచారి. సం. విణ. (న్. ఈ. న్) గూఢముగా సంచరించువాఁడు.

గూఢచారుఁడు. సం. వి. అ. పుం. చారుఁడు, వేగులవాఁడు.

గూఢనీడము. సం. వి. అ. పుం-గూఢమగు గూఁడు కలది-కాటుకపిట్ట.

గూఢపథము. సం. వి. అ. పుం. ౧.రహస్యమార్గము. ౨. అంతఃకరణము.

గూఢపాత్తు. సం. వి. త్. పుం=గూఢపాదము.

గూఢపాదము. సం. వి. అ. పుం-కానరానికాళ్లుగలది-పాము.

గూఢపురుషుఁడు. సం. వి. అ. పుం. చారుఁడు, వేగులవాఁడు.

గూఢపుష్పకము. సం. వి. అ. పుం. వకుళము, పొగడ🌳.

గూఢఫలము. సం. వి. అ. పుం. రేఁగు🌳.

గూఢమణి. సం. వి. ఇ. స్త్రీ. బాలికాక్రీడావిశేషము.

శ్లో. రత్నాదిభిర్వాలుకాదౌ గుప్తైర్ద్రష్టవ్యకర్తృభిః, బాలికాభిః కృతా క్రీడా నామ్నా గూఢమణిస్స్మృతా.

గూఢమార్గము. సం. వి. అ. పుం. ౧.సొరంగము. ౨. రహస్యమార్గము.

గూఢము. సం. విణ. (అ. ఆ. అ) రహస్యమైనది.

గూఢమైథునము. సం.వి. అ. పుం-గూఢమైనమైథునముకలది-కాకి.

గూఢవర్చస్కము. సం. వి. అ. పుం- గూఢమైనపురీషముకలది-కప్ప.

గూఢవల్లిక. సం. వి. ఆ. స్త్రీ. అంకోలము, ఊడుగు🌳.

గూఢసాక్షి. సం. విణ. (న్. ఈ. న్) గుట్టుసాకిరి, ప్రతివాది చెప్పునది రహస్యముగాఁ బొంచియుండి వినుటకై ఏర్పఱుపఁబడినసాక్షి.

గూఢాంగము. సం. వి. అ. పుం. తాఁబేలు.

గూఢాంఘ్రి. సం. వి. ఇ. పుం- కానరానికాళ్లు కలది-పాము.

గూఢోత్పన్నుఁడు. సం. వి. అ. పుం. ఒకనిభార్యయందు మఱొకనికి రహస్యముగాఁబుట్టినకొడుకు. (ఇట్లే: గూఢజుఁడు, మొ.)

గూఢాత్ముఁడు. సం. వి. న్. పుం. పరమాత్మ.

గూథము. సం. వి. అ. న. విష్ఠ, పురీషము.

గూద. వి. (సం. గుదమ్.క.గూద) క్రిందికి దిగినగుదము. (గ్రా)

గూన. వి. నతభాండము, లోఁతుకుండ.

సీ...నతభాండసంజ్ఞ గూన యనఁ బరఁగు. ఆం భా. ౨. ౨౮౬.

చ...ఓపుగతి గూనల నూనియ నించి ... ఆము. ౧. ౮౩.

గూనివాఁడు. వి. (√గూను) గూను గలవాఁడు.

గీ. గూనివాఁడును బిచ్చుకకుంటు గుజ్జు...భార. అను. ౫. ౧౦౮.

గీ...గూనివాఁ డనంగఁ, బరఁగుఁ గుబ్జుండు... ఆం. భా. ౨. ౧౨౧.

గూను. వి. దే. (క. తు. గూను.త.మ. కూన్)వీపుమీఁద వంపుగా నున్నభాగము.

సీ. దురితాత్మురాలు మంథర సహింపఁగ లేక గునుకుపర్వున గూను గునియ నేఁగి.దశా. ౮.౩.

సీ. బొక్కిఱొమ్ములు లోఁతుపొట్టలు మిడిగ్రుడ్లు గూనివీపులు నిడుఁగ్రొంకి ప్రేళ్లు. [illegible]. హరి. ౨. ౧౨౨. కాశీ. ౩. ౧౩౮. ఆం. భా. ౨. ౧౨౮.

[illegible] గూనివాఁడు, గూనుగిలు, గూనువోవు.

గూనుఁడు. సం. విణ. (అ. ఆ.అ) విష్ఠించినవాఁడు.

గూనుగిలు(ల్లు). అ. క్రి. (√గూను) వంగు.

గీ. అతివ దిరుగఁ బ్రదక్షిణం బభవుగుడికిఁ, గుచ
భరంబున నరగౌను గూనుగిలఁగ. శివరా. ౨. ౨౧.

ద్వి...తత్కంధరమున, గూనుగిల్లఁగ నెత్తుకోలు
గుం డొకటి,గట్టి...నవనాథ. ౫. ౨౩౯పా. ౨౪౦.

వ... చరణఘట్టనంబున ... కపటకిటిజరఠకమఠ
భుజగపరివృఢులు గూనుగిల్లఁబడఁగ...కాశీ. ౬. ౧౭౫. (ఇట 'పడు' స్వార్థమున.)

గూనువోవు. అ. క్రి. (గూను+పోవు) గూను కలది యగు.

సీ. అనిశంబు వీఁడు వాఁ డనక యెక్కఁగ వేల్పు
టేనుఁగునకు వీపు గూనువోయె. వరాహ. ౧౦. ౧౫.

గూబ¹. వి. (సం. ఘూకః. క. గూబె.) ౧. గ్రుడ్లగూబ.

క. ఎఱసంజ దాసనంబుల, తెఱఁగయ్యెను గూబ
లెల్లదెసలఁ జెలంగెఁ,వఱదు లఱచె నుల్క
లు వడె, నెఱి చెడి సురగాలి విసరె నిలువక
పెలుచన్. ఉ. హరి. ౨. ౨౮.

సీ. చీకటితప్పు సేసినసరోరుహనేత్ర గూబయై
వసియించుఁ గోటరమున. కాశీ. ౨. ౭౦.

సీ. ఇరుగింటిదయ్యంబు పొరుగింటికిని గూబ యె
దురింటివారల కెదురుచుక్క. శుక. ౩. ౨౦.
(ఇట గూబవలె అశుభదాయకురా లని భావము.)

గూబజంకెన = గూబబెదరింపువంటి బెదరింపు, వ్యర్థమైనబెదరింపు.

ద్వి. కటకటా వెఱచునె కాలకౌశికుఁడు, కుటిల
విచార నీగూబజంకెనల. ద్వి. హరిశ్చ. ఉ. ౭౬౮పం.

గూబ². వి. కర్ణమూలము.

ఆ...అతనిచెవులు గూబ లంటఁ బెఱికి. రామా.
౭. ౧౪౭. ఆం. భా. ౨. ౧౪౪.

గూబతెడ. వి. మహాబలి. (దీనిపువ్వులు పసుపుపచ్చగా నుండును-బ్రౌ)

గీ... గూబతెడ నులితెడ, యన మహాబల దనరు
వృషాధిరూఢ. ఆం. భా. ౨. ౫౬.

గూబరి. వి. మాదిగవాఁడు.

సీ...ఆసాది గోసంగి మాదిగ గూబరి యన, మా
తంగుఁ డగు...ఆం. భా. ౨. ౨౭౯.

గూబు. వి. అశ్వవిశేషము.

గీ. ఘోటకవిశేష మొసఁగును గూబు నాఁగ ...
ఆం. భా. ౨. ౯౯౬. (ప్రమాణాంతరము
లేదు.)

గూరణము. సం=గురణము.

గూర్జరము. సం=గుర్జరము.

గూర్దము. సం. వి. అ. పుం. దాఁటు, దుముకు, గంతు. (విల్యమ్సు)

గూవనాలు. వి. బ. బాలక్రీడావిశేషము.

సీ. కుప్పిగంతులు పిడిగ్రుద్దులాటలు పిల్లదీవులు గొ
బ్బిళ్లు గూవనాలు...గీ...ఆదిగా శైశవక్రీ
డ లాడి రపుడు, రామకృష్ణులు గోపదారకు
లఁ గూడి. వి. పు. ౭. ౨౦౨.

గూవాకము. సం=గువాకము.

గూషణ. సం. వి. ఆ. స్త్రీ. చంద్రకము, నెమిలిపురికన్ను.

గూహనము. సం. వి. అ. న. గోపనము, దాఁచుట.

గృ

గృంజనము. సం. వి. అ. పుం. ౧. **వెల్లుల్లి.** ౨. మధుశిగ్రువు, కారుమునగ. ౩. గంజాయి. న.

http://telug nesis.com

విషదిగ్ధబాణముచేత చంపఁబడినమృగముయొక్క మాంసము.

గృండివము. సం=గృండీవము.

గృండీవము. సం. వి. అ. పుం. ఒకజాతినక్క.

గృత్సుఁడు. సం. వి. అ. పుం. మన్మథుఁడు.(కల్ప)

గృధువు. సం. విణ. (ఉ) అభిలషించువాఁడు. వి. ఉ. పుం. కాముఁడు, మన్మథుఁడు.

గృధ్నువు. సం. విణ. (ఉ) లోభి.

గృధ్యము. సం. విణ. (అ. ఆ. అ) కోరఁదగినది. వి. అ. న. ఇచ్ఛ, కోరిక.

గృధ్రము. సం. విణ. (అ. ఆ. అ) కోరిక గలది. వి. అ. పుం. గద్ద.

గృధ్రసీ. సం. వి. ఈ. స్త్రీ. ఊరుసంధియందు కలిగెడువాతరోగము.

గృధ్రాణి. సం. వి. ఈ. స్త్రీ. పొగాకు ?.

గృష్టి. సం. వి. ఇ. స్త్రీ. ౧. తొలియీఁతఆవు.(ఇది జాతివాచకములతో సమసించునపుడు విశేషణమై 'తొలియీఁతది' అనునర్థమిచ్చుచు ఉత్తరపదముగా నుండును. ఉదా: గోగృష్టి=ఒకసారి ఈనినఆవు. వాశితాగృష్టి=ఒకసారి ఈనినఆఁడేనుఁగు.) ౨. ఒకబిడ్డను గన్నయాఁడుది. ౩. బదర, వారాహీకందము ?.

గృహకచ్ఛపము. సం. వి. అ. పుం-కచ్ఛపాకారముగ ఇంట నుండునది-సన్నెకల్లు.

గృహకర్త. సం. వి. ఋ. పుం. ధూసరవర్ణము గలచిన్నపిచ్చిక.

గృహకారి. సం. వి. న్. పుం. ఒకజాతికణుఁదురీఁగ.

గృహగోధ. సం. వి. ఆ. స్త్రీ. ముసలి, బల్లి.

గృహగోధిక. సం=గృహగోధ.

గృహగోలిక. సం=గృహగోధ.

గృహచ్ఛిద్రము. సం. వి. అ. న. గృహకలహము. (విల్యమ్సు)

గృహదేవత. సం. వి. ఆ. స్త్రీ. ఇలువేల్పు.

గృహద్రుమము. సం. వి. అ. పుం. మేషశృంగి ?. (వాచ)

గృహనాశనము. సం. వి. అ. పుం. అడవిపావురాయి. (ఇది యింట ప్రవేశించిన అశుభము కలుగును)

గృహనీడము. సం. వి. అ. పుం-ఇంటిలో గూఁడు కట్టుకొనునది-పిచ్చిక.

గృహపతి. సం. వి. ఇ. పుం. ౧. మంత్రి. (మే. ని.) ౨. ఎల్లప్పుడును అన్నాది దానములను చేయుగృహస్థుఁడు. (అమరసుధ.) ౩. యజమానుఁడు. ౪. సత్రయాగముచేయువారలలో ప్రధానుఁడు. ౫. అగ్నిహోత్రభేదము, గార్హపత్యము. ౬. కృషీవలుఁడు. ౭. గూఢచారుఁడు. విణ. (ఇ. ఇ, త్నీ. ఇ) గృహమునకు అధిపతి. (కే. ని.)

గృహప్రవేశము. సం. వి. అ. పుం. గృహమున ప్రవేశించునపుడు చేయుకర్మవిశేషము.

గృహబలి. సం. వి. ఇ. పుం. కాకాదులప వేయుబలి.

గృహబలిప్రియము. సం. వి. అ. పుం. ౧. బకము, కొంగ. ౨. కాకి. ౩. పిచ్చిక.

గృహబలిభుక్కు. సం. వి. జ్. పుం=గృహబలిప్రియము.

గృహభూమి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. ఇల్లుకట్టుకొనుటకు ఏర్పడినభూమి, వాస్తువు. (హలా. ని)

గృహమణి. సం. వి. ఇ. స్త్రీ-ఇంటికి మణివంటిది-దీపము, దివ్వె. (వాచ)

గృహమాచిక. సం. వి. ఆ. స్త్రీ. జతుక, అజినపత్ర, గబ్బిలము. (త్రి. ని)

గృహము. సం. వి. అ.న.౧.ఇల్లు, ఊనికిపట్టు. ౨. గృహిణి, పెండ్లాము. ౩. పేరు.(కల్ప) ౪. గార్హస్థ్యము, గృహస్థాశ్రమము. ౫. (జ్యోతి) రాశి; లగ్న చతుర్థరాశి. ౬. ఔపాసనాగ్ని. ౭. శైలేయము, శిలాజిత్తు. పుం. బ. ౧. భార్య. ౨. ఇల్లు. (కే. ని)

గృహమృగము. సం. వి.అ.పుం.శ్వానము,కుక్క. (కల్ప)

గృహమేధి. సం. వి.న్. పుం. గృహస్థుఁడు.

గృహమేధిని. సం. వి. ఈ. స్త్రీ. గేస్తురాలు.

గృహయాయ్యుఁడు. సం. వి. అ. పుం. గృహస్థుఁడు.

గృహయాళువు. సం. విణ. (ఉ) గ్రహీత, గ్రహించువాఁడు.

గృహవాటి. సం. వి. ఈ. స్త్రీ. గృహారామము, ఇంటితోఁ జేరినతోఁట, నిష్కుటము.

గృహస్థు. సం=గృహస్థుఁడు. (ఇది 'వృద్ధు' వంటిది)

గృహస్థుఁడు. సం.వి. అ. పుం.సాంగవేదాధ్యయనముసలిపి గురువనుమతి గొని భార్యను పరిగ్రహించి ధర్మార్థకామముల నడపుచు వేదపాఠము వైశ్వదేవాదిహోమము అతిథిపూజ పితృతర్పణము భూతబలియు ననెడిపంచయజ్ఞములను చేయుచు ప్రవర్తించువాఁడు, రెండవయాశ్రమము నాశ్రయించినవాఁడు.

గృహస్థూణము. సం. వి. అ. న. నిట్రాడు, ఇంటినడిమికంబము.

గృహాగతుఁడు. సం. వి. అ. పుం- ఇంటికి వచ్చినవాఁడు-అతిథి.

గృహామ్లము. సం. వి. అ. న. కాంజికము, కలి.

గృహావగ్రహణి. సం. వి. ఈ. స్త్రీ. దేహళి, గడప.

గృహాశయ. సం. వి. ఆ. స్త్రీ. తాంబూలి, తమలపాకుతీఁగ.

గృహాశ్మము. సం. వి. న్. పుం. సన్నెకల్లు.

గృహాశ్రమము. సం. వి. అ. పుం. గృహస్థాశ్రమము.

గృహాళిక. సం. వి. ఆ. స్త్రీ. బల్లి.

గృహి. సం. వి. న్. పుం. గృహస్థుఁడు.

గృహిణి. సం. వి. ఈ. స్త్రీ. ౧. ఇల్లాలు, భార్య. ౨. కఱుదుకీఁగ. ౩. కలి, కాంజికము. ౪. దేహళి, గడప. (వై. ని)

గృహీతము. సం. విణ. (అ. ఆ. అ)- గ్రహింపఁబడినది-౧. పట్టుకొనఁబడినది. ౨. స్వీకరింపఁబడినది, తీసికొనఁబడినది. ౩. తెలిసికొనఁబడినది. ౪. ఒప్పుకొనఁబడినది. ౫. ధరింపఁబడినది. వి. అ.న. గ్రహించుట.

గృహీతి. సం. విణ. (న్.నీ.న్) గ్రహించువాఁడు. వి. ఇ. స్త్రీ. గ్రహించుసామర్థ్యము గలబుద్ధి.
శ్లో. ఊహాపోహక్షమా చాక్వి గృహీతిర్గ్రహణక్షమా. (అమరపదపారిజాతము. శ. ర)

గృహ్ణత్. సం. శత్రు. గ్రహించుచున్న.

గృహ్ణానుఁడు. సం. విణ. (అ. ఆ. అ) గ్రహించుచున్నవాఁడు.

గృహ్యా. సం. వి. ఆ. స్త్రీ. పట్టణమునకు చేరువనున్న పల్లె, శాఖానగరము, పేఁట. (హేమ. ని.) విణ. ఆ. స్త్రీ. వెలుపల నుండునది. (సేన, మొ.)
ఉదా: గ్రామగృహ్యా సేన.

గృహ్యకము. సం. విణ. (అ. ఆ. అ) ౧. ఇంట నుండునది, పెంపుడైనది. (పక్షిమృగాది) ౨. పరాధీనము.

గృహ్యమాణము. సం. విణ. (అ. ఆ. అ.) గ్రహింపఁబడుచున్నది.

గృహ్యము. సం. విణ. (అ.ఆ. అ)-గ్రహింపఁ దగినది-౧. పట్టుకొనఁ దగినది. ౨. స్వీకరింపఁ దగినది, తీసికొనఁ దగినది. ౩. తెలిసికొనఁ దగినది. ౪.

ఒప్పుకొనఁ దగినది. ౫. ధరింపఁ దగినది. ౬. గృహాసక్తము, పెంపుడైనది. (పక్షిమృగాది) ౭. ఇంట నుండునది. (పదార్థము) ౮. అధీనము, ఆయత్తము. వి. అ. పుం. ౧. పెంపుడుమృగము లోనగునది. ౨. ఇంటియందలి అగ్నిహోత్రము. న. ౧. స్మార్తకర్మబోధకమగు గ్రంథము. ౨. గుదము.

గె

గెంటరి. విణ. (గెంటు+అరి) వీరుఁడు.

రగడ. సెఱఁబిరుదుశూరులును పెనకొనయుగెంటరులు...పి. శకుం. ౩. ౨౨౫.

గెంటనము. వి. ౧. స్ఖలితోక్తి.

గీ. ఒప్పు గెంటన మన స్ఖలితోక్తిసంజ్ఞ. ఆం.భా. ౧. ౧౧౭.

౨. పరుషవచనము, నిష్ఠురోక్తి.

క. ...నన్నుఁ జన నీకున్నన్, జనవర నీమీఁద న
భో,జన ముండుదు ననుచు గెంటనము లాడుటయున్. భోజరా. ౬. ౩౩౦.

గీ. అనుచు ననవింటి పెనుదంట నాడ రాని, గెంటనము లాడి...వసు. ౪. ౪౪.

ఉ. ...నా, నెంటనె రమ్ము నమ్ము మిది వేయివిధంబుల మేలు గల్గు ని, ష్కంటక మైననాపలుకుఁ గైకొన వేని హితంబు గూడ దీ, గెంటన మేల మీఁద బలుకీడు సుమీ వివరించి చూడఁగన్. కంచిశరభయ్య. హరిశ్చ. ౩. ౨౪౭. (బ్రా)

విణ. తీక్ష్ణము, వాఁడి.

సీ. పరఁగించు నప్పుటప్పటికిని గద్దపై గెంటసంబైన క్రేఁగంటిచూపు. వైజ. ౧. ౧౧౮.

గెంటించు. స. క్రి. (√గెంటు) ౧. చలింపఁ జేయు, కదల్చు.

వ. ఇవ్విధంబునఁ బ్రతిఘటించి గెంటింప రాని మగంటిమిం బెచ్చుపెరిఁగి ... కాశీ. ౪. ౨౨౧.

౨. తొలఁగించు.

క. ...ప్రభుఁడై, యంటకు నార్తులయాపద, గెంటింపఁగ ఫలము గాదె కీర్తి మృగాక్షీ. భాగ. ౮. ౨౩౩.

మహాస్రగ్ధర. ...జిఱజిఱన్ ద్రిప్పి వైచెన్ గదన్ వై, చినఁ దేజిన్ రాజు గెంటించెఁ దొలఁగ నది యచ్చెంతకాంతార మెర్చెన్. మనుచ. ౪. ౯౯.

౩. పాడుచేయు, నాశముచేయు.

శా. ...ఖాండవప్రస్థమే, నుంటం జైద్యహితక్షితీశ్వరులు మాయోపాయులై మత్పురిన్, గెంటింపం జనుదేరఁ బోలుదురు పోనీ తేరు వేగంబునన్. భాగ. ౧౦. ఉ. ౮౮౭.

శ్లో. ఆహ చాహమిహాయాత ఆర్యమిత్రాభిసంగతః, రాజన్యాశ్చైద్యపక్షీయా నూనం హన్యుః పురీం మమ. సం. భాగ. ౧౦. ౭౭. ౮.

౪. కొట్టు.

క. కంటకులు నృపులు నూఱఁగ, నింటం గంపించు యంత్రమానము గోలన్, గెంటించి మనము వాలుం, గంటిం జేకొంటి మతనికరుణను గాదే. భాగ. ౧. ౩౫౯.

గెంటు. అ. క్రి. (క. గెంటు) ౧. చలించు, కదలు; తొలఁగు.

మ. ధరణీమండల మమ్మహాంబునిధిమీఁద న్నిల్పి వర్దిక్కూలన్, ధరణీధ్రంబులు గెంటకుండ నిడి యాధారంబుగాఁ గచ్ఛపేశ్వర శేషాహులఁ గ్రిందఁ బూన్చి...వి. పు. ౧. ౮౦.

ఉ. గెంటనిప్రేమ మేను పులకించెఁ గిరీటికిఁ బూలాసంగి వా, ల్గంటి గిఱుక్కువం దిరుగ... విజ. వి. ౨. ౧౩౪.

గీ. అవని రొమ్మను నలువదియాఱువేలు, వత్సరంబులు నూత్నయావనము దనకు, గెంటి పోకుం

http://telugthesis.com

డఁ బాలించెఁ గీర్తి వెలయ ... వి. పు. ౬. ౧౪౭.

చ...కుంతలుం,డు నిజపురోధ గాలవుఁ గనుంగొని రాజ్యముమీఁదికోర్కి గెం,టినది నిజంబు గాఁ దనువునీడకు మూర్ధము గానరాదు...జై. భా. ౮. ౯౬.

౨. చెడు, భగ్నమగు.

మత్తకోకిల. వెంట వచ్చిన నీవు నాపయివేడ్కఁ జిక్కి తపఃక్రియల్, గెంటఁజేయ నెఱుంగకుండినఁ గీడు వాసవుచేత...కళా. ౩. ౨౫౭.

౩. తప్పిపోవు; తప్పు.

క. అంటలుగట్టుచు నొకటియు, గెంటక తల బోడి గాఁగఁ గేశము లూడన్. వరాహ. ౧౨. ౧౪.

మ...భవత్కుమారి పదివేల్వర్షాలు జీవించు గెం,టక పద్మాల్గవయేటఁ జెందుఁ బతిగండం బంచు వాచించినన్. చంద్రా. ౩. ౧౪.

సీ. వనిత నీముఖకాంతి కన యొందు లేదని గెంటక ద్విజరాజు వెంట వచ్చు. సారంగ. ౨. ౨౦౪.

౪. వెనుదీయు, సంకోచించు.

ద్వి. దంటమాటలు గొన్ని తడవాటు వన్ని, గెంటక నోరార్చి గెల్వఁ జూచెదవు. ద్వి. హరిశ్చ. పూ. ౩౦౦ పం.

స. క్రి. నెట్టు, త్రోయు; (అప్పు, మొ.) తీర్చు.

గీ. మేటిరేద్రిమ్మరుల గెంటుపోటుబంటు. ఉ. రా. ౧. ౮౦. ('జయించు' అని భావము.)

ద్వి. గెంటక యీయప్పు గెంటి యీతులువ, బంటుగా నేలక పాయదు కోప,ము...ద్వి. హరిశ్చ. ఉ. ౧౪౭౭ పం.

౨. (అస్త్రము, మొ.) ప్రయోగించు.

చ. అరదం బొండొక టెక్కి విల్లు గొని పంచాస్త్రంబులం గెంటి భాస్కరపాత్రుం దరలించి చావ మలుకన్ ఖండించి ... జై. భా. ౫. ౧౧.

వి. చలనము, కదలిక.

ఆ. పడఁతి కలద తాతిప్రతిమకుఁ జక్కిలి, గింత వాదుధృతికి గెంటు లేదు. కళా. ౩. ౪౫. పాండు. ౨. ౫౫.

జ: గెంటించు, గెంటుపడు.

గెంటుప(వ)డు. అ. క్రి. (గెంటు + పడు) పోవు; తప్పిపోవు.

గీ. జంట వదలక తిరుగుమీవంటి చెలుల, వెంటఁ దిరిగెడిభాగ్యంబు గుంటువడియె, గెంటువడఁ జూడుఁ డింకఁ దొల్లింటినెయ్య,మింటి కేఁగుడు మీరు వాల్గంటులార. చంద్రా. ౪. ౧౬౯.

క...పవనజుఁడు గదాహతి నొకఁడున్, గెంటువడకుండఁ బీనుఁగుఁ, బెంటలు గావించె దివిజబృందము పొగడన్. జై. భా. ౩. ౧౦౫.

గెంటెము. వి. జంటనేఁతవస్త్రము, రెంటెము.

సీ... హొంబట్టుజిలుఁగుగెంటెంబుతోడ. మను చ. ౬. ౧౦౨.

సీ. పులితోలురెంటెంబు వెలిపట్టుగెంటెంబు కటిమండలంబున గరిమఁ దనర. రుక్మా. ౧. ౨౯.

విణ-రెట్టి అయినది-అధికము.

శా...మదిన్, గెంటెంపుంజల ముప్పతిల్ల...మను చ. ౫. ౧౪.

గెండె=గండె. వి. (సం. గండకః.) మత్స్యవిశేషము.

సీ...గెండె యం చనఁగను గండకంబు. ఆం. భా. ౧. ౧౫౯.

సీ. కొఱ్ఱమీలను దండ్రికొలువులెంకల కిచ్చె ... గెండెల బలుదుండగీల కిచ్చె. ద్వా. ౧. ౨౪౦. హంస. ౪. ౧౮౭.

గగ్గలు. వి. గేలి, పరిహాసము. (అప్ర. శ. ర.-'గగ్గిలి' బ్రౌ)

గచ్చె. వి. మత్స్యవిశేషము. (బ్రౌ)

గీ. పుల్లరుజా గెచ్చె గండెయు బొమ్మడాయు.హంస. ౪. ౯౮. (గజ్జె. ముద్రి)

గెడ¹. వి. ౧. కడ, సమీపము; పార్శ్వము.

ఉ. ఆడెడునమ్మిఁ గన్గొనకుమమ్మ... తేఁటిగెడ నాలతి సేయకుమమ్మ ... కు. సం. ౫. ౬౧౦.

క. విను ప్రద్యుమ్నాదిభవ,త్తనయులగెడ నైన నేకతంబున నేకా,సనమున నుండుట దూష్యం, బని యెఱుఁగుము...భార. ఆర. ౫. ౩౨౦.

౨. జత. (చూ. గెడకత్తియ, మొ.)

సీ. వక్షస్థలంబున వనమాల గ్రాలంగ వెలిమావుగెడలవాగెలు ధరించి, నొగలపై హరి యొప్ప... భార. ఉద్యో. ౪. ౧౨౫.

క. కడు వేడ్కతోడ నీకుం, గొడు కయ్యెడునంతకంటెఁ గోర్కియుఁ గలదే, జడుఁ డనక నన్నుఁ గైకొని, గెడసేయుము నన్నుఁ గార్తికేయునితోడన్. ఉ. హరి. ౫. ౧౩. (చి. ని, శ. ర. పా.)

౩. పోలిక, వగిది. (ఉపమావాచకము)

క. దొరయు గెడ జోడు పోలిక,సరి సంగడి యుద్దియీడు సాటి వగిది నాఁ,గరణి యనఁ జాడ్పు చందం,బొరసు వడుసు నాఁగ నుపమకొప్పున్ జెప్పున్. కావ్యా. ౫. ౧౬.

జ: గెడకత్తియ, గెడగూడు.

గెడ². వి. వేఁటకుఁ దగినసాధనవిశేషము.

క. వడదోల్లును ముప్పిల్లును, నడిదంబులు వెడఁద వాతియలుఁగులు పొదులున్, దడవిండ్లుఁ బందిగోల్లును,గెడలున్ ధరియించి భటులు కెలఁకులఁ గొల్వన్. భల్లా. ౩ ఆ. (శ. ర.)

గెడకత్తియ. వి. (గెడ¹ + కత్తియ) చెలికత్తె, జతకత్తె.

చ. మెల పొదవించి తీవలకు మేనుల... పెక్కురే, ఖలఁ దమతోడ నాకుగెడకత్తియ కాఁ గయిసేసి రామనిన్. కు. సం. ౯. ౩౦౮.

గెడగూడు. అ. క్రి. (గెడ¹ + కూడు) జతగూడు, జతయగు; రతియందు కలియు.

క...పాపపుఁ, బొడ వగునిది గాదె యితనిఁ బొడవడఁగించెన్, గెడగూడ దీని నీకని, యొడలివయిం బెట్టి కాల్చు టుచితం బరయన్.భార. విరా. ౩. ౧౨.

క. మిన్నుదలఁ బాఱె ఖగపతి, యన్నదిగూన బాఱెఁ దొడఁగె నవని యద్రువ చే,మున్నోతా మున్నో యని, పన్నిదమునకు గెడగూడి పాటినభంగిన్. భోజరా. ౭. ౪౨.

గీ. ఉష్ణశీతాన్నకబళము లొకఁడు నూపఁ,బవలో రాత్రియొ గెడగూడ నవసర మని,దాని కుత్తరమొకలతాతన్వి యిచ్చె, నధరబింబంబు విఱిచి సంధ్యాగమ మని. నైష. ౬. ౧౩౮.

గెదుము=గదుము.

మ...మృత్యువున్, గెదుమంగాఁ గలబాహువిక్రముఁడు సుగ్రీవుండు సామాన్యుఁడే. పీతావి. ౧. ౧౦౩.

గెనయు. అ. క్రి. వర్ధిల్లు.

చ...అపృథుండు దా,జననము నొందు టెట్టులం రసాపతి ధేనువుఁ జేసి లోకముల్,గెనయఁగ నేల పాలు పిదికెన్ వినిపింపుము నాకు నేర్పడన్. వి. పు. ౨. ౯.

గెనుసు. (చి. ని, బ్రౌ-గెనసు.శ. ర) వి.(క.గెణసు) ఒకానొకదుంప.

గీ. తనునుమధ్యమ గెనుసు చందనసుగంధి, పనసకాయ సునాస రంభాకలాటు,బిసరుహాక్షుణ పెసరుఁబళ్ళసదృశాంగి,పసిమిఁ గందనివంకాయ బంతి కిడిరొ. బహు. ౪. ౧౫. హంస. ౪. ౧౩౧.

గెబ్బు. స. క్రి. ౧. గెంటు. (బ్రౌ)

గీ. బొబ్బమెకమును నీరింకుమబ్బునుబ్బు, గెబ్బు సంతతవిజయుశేగీయమాన, మగుచుఁ జాళుక్య

నారాయణాంతుఁ డైన, బుక్కరాజేంద్రురామభూభుజానియాళము. రామ. ౨౧౩.

గీ. మబ్బునుబ్బు గెబ్బు బిబ్బోకవతివేణి, మెఱపు నొఱపుఁ బఱపుఁ దెఱవమేను. విజ. వి. ౧. ౮౪.

౨. చంపు.

గీ. వానకందువ మలలపై వ్రాలు మొగులు, చాలు వరికట్టఁ జాల్చెంచు జవ్వనులకు, నిబ్బరపుఁదూపు తడవింటఁ బ్రబ్బఁజేసి, మబ్బుపైఁ బాఱు మెకముల గెబ్బు వెంత. ఉ. రా. ౭. ౩౯౧.

సీ. అలమబ్బు వెలిఁ ద్రొబ్బుపాలగబ్బు గలయాబ్బు తలబెబ్బులుల గెబ్బుఁ దరల కోకఁడు, పెను వంకలను డొంకలను బంక మనుకంకఁ జనుజింక మను వింకఁ జదుపు నోకఁడు. చంద్రా. ౨. ౮౮.

వి. (సం. గర్వః. ప్రా. గవ్వో. పా. గబ్బో) గర్వము.

సీ...గరువము పొగరు కావరము గెబ్బు. గీ. త్రుళ్లు క్రొవ్వు తిమురు త్రుక్కు మల్లరమ్ము, పోతరం బేపు నా గర్వ మొప్పుచుండు. ఆం. భా. ౧. ౧౩౩.

గెఱ. వి. (క. ర-క. గెఱ. తు. గెర) రేఖ. ('కెఱ' అని పరుషాదిగా. అప్పకవి. ౨. ౧౯౭.)

సీ. గెఱ వ్రాసి మాయ నంగీకరించినభంగి వసనంబు గట్టక వచ్చువాఁడు. భాగ. ౧. ౫౧౬.

(కోడిపందెమువర్ణన) చ. చోరఁబడి కాంచి ప్రాఁతలను జుట్టియుఁ గత్తులు వేసి సందిటం, బెరయఁగఁ బట్టి చెక్కు గఱపించి గె తేర్పడ గీఁచి...సల్లిరి మఱి పో యటంచును ఖళీఫెళిఁ బుంజాలు దన్నులాడఁగన్. హంస. ౩. ౨౧౬.

గెఱకట్టు=ఏర్పడినమండలరేఖ కలది యగు.

(కుచవర్ణనము) సీ. గెఱకట్టి కళుకులై కరలి పోఁ కంతలై వింతలై చెంతల విరివిఁ జెంది. నరస. ౫. ౧౧౩.

సీ. గెఱకట్టుకొని బిట్టు సెజ్జెఁ జాఁపుచనులతోఁ గడు సన్నగిలు చన్నకానుతోడ. రాధికా. ౧. ౯.

గెల=గొల. వి. (త. కులై) పండ్లయొక్కయు పూవులయొక్కయు గొల.

సీ. గెలలతీవియలమాడ్కిని నిడి వ్రాసినపైఠాణివలి పంపుఁబాగఁ జుట్టి. చంద్రా. ౨. ౬౮. (చి. ని. పా)

ఉ...గెల ల్సుగంధికదళీవనపంక్తుల నొప్పు నప్పురిన్. ఆము. ౧. ౬౯.

గెలిపి(ల్పి)ంచు. స. క్రి. (√ గెలుచు) గెలువ జేయు.

(జయింపఁజేయు.)

క...తత్కారము న,వ్వి నిజంబుగ గెలిపించెద,నిను వెఱవకు మనియె...శుక. ౩. ౪౨.

ఉ...మదుక్తి తెఱంగు నేఁడు గె,ల్పించితివి... ప్రభా. ౩. ౫౭.

గెలివి=గెలివిడి. వి. (త. కెలిప్పు) సంతోషము.

మ...ప్రియునిం గూర్చ స్మరుం డెంతయున్, గెలివిం దానికిఁ బెండ్లివీడియము సాగింప న్మదిం జూచెనో...చంద్రా. ౪. ౧౫౪.

క...వనితా యేమందు దానివగలో త్రుళ్లో,చెణుకో తెలివో గెలివో, విను వెన్నకుఁ బండ్లు వచ్చవిత మాయెఁ గదే. రాధికా. ౩. ౧౬.

గెలివిడి=గెలివి. వి. ఉల్లాసము, సంతోషము. (చి. ని, శ. ౪)

గెలివివాఁడు. విశే. (√ గెలివి.) రవణుఁడు, గోల చేయువాఁడు.

సీ...గెలివివాఁ డనఁగను జెలఁగు రవణుఁ,డు... ఆం. భా. ౩. ౧౨.

గెలుచు(ల్చు). స. క్రి. (క. గెల్. త. కెలి.) ౧. జయించు; నిగ్రహించు.

గీ. సర్వసేనాధిపత్యంబు నిర్వహించు,నీవు దక్క

http://telugutheesis.com

నిం దొక్కరు నీవ యరసి, చెప్పుమా కలఁ డేని రక్షింతు మమ్ముఁ, బూని పట్టంబు దాల్పుము పొడిచి గెలుము. భార. ఉద్యో. ౪. ౧౪౬.

మ...మాధవుఁ డమ్ముగాఁ బురము లక్షీశైకదోశ్శక్తి గెల్చినజో దీశ్వరుఁడు...నైష. ౧. ౨.

గీ. వాద మొనరించి గెలిచి...ఆము. ౨. ౮౫.

ఉ...వసంతకంతులన్, జక్కఁదనంబునం గెలువఁ జాలెడువాఁడు...మనుచ. ౨. ౩౫. (ఇట ఔపమ్యవాచకము.)

క. రోషము గెలిచినజనుఁడు వి, శేషస్థితి దివిజపదముఁ జేరున్...జాహ్నవీ. ౩. ౭౭.

౨. కడపు, పుచ్చు.

క. కంకుఁ డయి ధర్మజుఁడు వల, లాంకుం డై వాయుజుఁడు బృహన్నల యై ని, శ్శంకుఁడు పార్థుఁడు హయగో, కింకరు లై కవలుఁ దొల్లి గెలుపరె దినముల్. భోజరా. ౭. ౨౦౭. (శ. ర. పా.)

ఆ. క్రి. ౧. జయమును పొందు, సర్వోత్కర్షమున వర్తిల్లు.

మ. వినవచ్చెన్ వినువీథిదిక్కున సుధీవేద్యంబులై యింద్రవా, హనవర్థిల్లు పురంజయా మనుకతుత్థ్సా గెల్వు మన్వాక్యముల్. కసు. ౪. ౩౫.

౩. పోవు, వెళ్లు.

(సీత) గీ...జడలోనిరత్న మింద మనుచు, నిచ్చె తెలతెలవాఱఁగ వచ్చె గెలువు, మనిలజా యంచు దీవించి యనుపుటయును. రామా. ౬. ౧౯౮.

జ: గెలిపించు, గెలుపు, గెలుపుఁగంబము, గెలుపుకాఁడు, గెలుపుకొను, గెలువడి, గెలువము, గెల్పరి.

గెలుపు(ల్పు). వి. (√ గెలుచు) జయము.

గీ. ...జయము, గెల్పు గెలువడి గెలువము గెలు వనఁ దగు...ఆం. భా. ౨. ౨౨౩.

క. తోడు దొన లేనియప్పటి, క్రీడికొలఁది యుట్టిపదిపకినియక వినుమీఁ, వోడైరా వెదురుట గదుఁ, గిడు వలవ దుడుగవయ్య గెలుపరిది సుమీ. భార. ఉద్యో. ౩. ౩౪౦.

గెలుపుపేరవజీరు=విజయుఁడు, అర్జునుఁడు.

సీ. గెలుపుపేరవజీరుఁ గినిసినకప్పు పైదువరాచ పెంచు మాదొడ్డివేల్పు. ప్రబంధ. ౧౬౦.

గెలుపులచ్చి=జయలక్ష్మి. ప్రబంధ. ౧౪౨.

గెలుపోటములు=జయాపజయములు. పి. ౪ ఖం. ౧. ౧౬౪.

గెలుపుఁగంబము. వి. (గెలుపు+కంబము.) జయస్తంభము.

వ...గుండ్రాజు దుండగపురాచతండంబులఁ జెండి మండలగ్రామంబుకెలంకుల గెలుపుఁగంబములు నిలిపె...వరాహ. ౧. ౨౦.

గెలుపుకాఁడు. విశే.(గెలుపు+కాఁడు)జేత, జయించువాఁడు.

ఆ. పగ యడంగె నంచు మిగుల డెందములోన, నలరి వేల్పురాచగెలుపుకాఁడు, దీవి కేఁగి గెలుపు తెఱఁ గెల్లఁ దండ్రికిఁ, దెలియఁ జెప్పి యొలమి నెలయఁజేసె. అచ్చ. రా. యు. ౧౫౨.

(వేల్పురాచగెల్పుకాఁడు=ఇంద్రజిత్తు)

గెలుపుకొను. స. క్రి. (గెలుపు+కొను) గెలుచు, జయించు.

చ. కలువల గండుమీలఁ దొలుకారు మెఱుంగుల నిండువెన్నెలన్, వలపులరాజుతూపు లగువారిరుహంబుల నొక్కమొత్తునన్, గెలుపుకొనంగఁ జాలుమృగనేత్రయపాంగనిరీక్షణద్యుతుల్...విక్ర. ౬. ౨౬.

గెలువడి. వి. (గెలుచు+పడి-శ. కలిప్పు.) జయము, గెలుపు.

గీ...జయము, గెల్పు గెలువడి గెలువము గెలు వనఁ దగు...ఆం. భా. ౨. ౨౨౩.

గెలువము. వి. (√ గెలుచు) గెలుపు.

http://telugudhesis.com

క. తలఁకిరి తల లూఁచిరి... ఈ,నిలుకడ యీ తాలిమి యీ, గెలువం బీబుద్ధి యెఱిఁగిం గల దనుచున్. కకు. ౧. ౧౮౭. ఆం. భా. ౨. ౨౨౩.

గెల్వరి. విశే. (గెల్వు+అరి) గెల్చువాఁడు.

సీ. భక్తుండు గెల్వరి పరమేశుఁ డోటరి యనుటకు శ్వేతవాహనుఁడు సాక్షి. చెన్న. ౨. ౧౫౮. (బ్రౌ. పా-గెల్వరి. ముద్రి.)

గెల్లి. వి. ఉప్పుకుప్ప. (బ్రౌ, శ. ర.)

గెల్లు. వి. కలకలధ్వని, గొల్లు.

సీ...కలకలధ్వని దోఁచు నలబలం బన హాళాహాళి యనంగ, గొల్లన గోల కన గెల్లన రొద యన ...ఆం. భా. ౧. ౧౨౧.

జ: గెల్లుపడు.

గెల్లుప(వ)డు. అ. క్రి. (గెల్లు + పడు) అంకెవేయు.

క. పల్లియలు ద్రెంచుకొని బల,మెల్లం బెల్లగిలఁ జొచ్చి యెంతయు నలుకన్, గెల్లుపడి సురభి హుంకృతి,మల్లడిగొనఁ బ్రజల మారిమసఁగఁ దొడంగెన్. పద్మ. ౭. ౨౩౮.

గే

గేండుకము. సం=గేందుకము.

గేందుకము. సం. వి. అ. పుం. కందుకము, బంతి.

గేడకాళ్లవాఁడు. విశే. కొంగకాళ్లవాఁడు, సన్నముగాను పొడుగుగాను ఉండుకాళ్లు గలవాఁడు. (శ. ర-గేడికాళ్లవాఁడు. బ్రౌ)

గేదఁగి. వి. (సం. కేతకీ. క. గేదగె) ౧. మొగలిచె.

ఉ. కేరును కేతకి న్మొగలి గేదఁగి యంచను పేరులు ...ఆం. భా. ౨. ౭౯.

(చంద్రకిరణవర్ణనము) సీ. చదలుగేదఁగితూర్పు తుదకొమ్మ నరవిరి యై కానుపించుపూరేకు లనఁగ. పారి. ౨. ౩౮.

౨. పచ్చపువ్వుల మొగలిచె.

ద్వి. పొదుగు కలుజువ్వి మొగలి సంపెంగ, గేదంగియును నారికెడము వారిజము. ద్వి. క. సా. ౨. ౫౯ పా. ౧౯ పం.

౩. మొగలిపూవు.

ఉ. భంగములై నగంబులు గుభాలునఁ ద్రెళ్లఁ గరళ్లదాఁటులతో, నింగికిఁ బొంగువారిధి మునింగిన భూవలయంబు కన్నెగే, దంగిఱుద వ్వసించిన మద భ్రదసారభనిశ్చలీభవ,ద్భృంగముఁబోలఁ గొమ్ముకొన నెత్తె మురారి వరాహరూప మై. వరాహ. ౫. ౧౬.

సీ. క్రేఁగంటిచూపున గెఱగొన్న సన్న గేదంగి రేకుల కన్నదమ్ము లగుచు. ఉ. హరి. ౧. ౧౫౧. ఆము. ౪. ౧౧౪.

గేదె(గేదియ—చి. ని), వి. ౧. బఱ్ఱె, మహిషి.

గీ. పరఁగు నెనుపెంట్లు గేదెలు బఱ్ఱె లెనుము,లనఁగ మహిషీసమాఖ్యలు ధనదమిత్ర. ఆం. సం. తిర్య. ౧౦.

౨. పొట్టిబఱ్ఱె.

సీ. వామనమహిషి యై పరలు గేద యనంగ ... ఆం. భా. ౨. ౨౬౪.

జ: గేదచెలప, గేదపడ్డ, గేదపెయ్య.

గేదెచెలప. వి. (√ గేద) మూఁడేండ్లయెనుపదూడ. (బ్రౌ, శ. ర.)

గేదెపడ్డ. వి. (గేద+ పడ్డ.) ఇంచుమించుగా నాలుగేండ్లఎనుపదూడ. (బ్రౌ.)

గేదెపెయ్య. వి. (√ గేద.) ఇంచుమించుగా రెండేండ్లఆఁడుగేదదూడ. (బ్రౌ.)

గేయము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. గాతవ్యము, పాడఁదగినది. ౨. గాత, పాడువది. వి. అ. న. గానము, పాట.

గేలి. వి. (సం. కేళీ. క. గేలి. త. కేళి.) అపహాసము, పరిహాసము.

క. ఈగేలి వెలార్చెద బ్రాహ్మగర్వము మెఱయ
మిమ్ము నందఱను మహీభాగమునఁ గూల్చి...
భార. శల్య. ౨.౧౦౦. (చూ. ౯౭.)

గీ...పిడుగులకడిమి యొంత,యనుచు గేలిగరచ్చ
లనాడుకొనుచు, నేచి వచరింతు రచ్చటిరా
చవారు...యయా. ౧. ౧౪.

జ: గేలించు, గేలికొట్టు, గేలిగొను, గేలిపెట్టు,
గేలిసేయు.

గేలించు. స. క్రి. (√ గేలి) గేలిచేయు, అపహ
సించు.

ద్వి. కృతశబ్దతంత్రధురీణుఁడై చంద్రు, శతముల
గేలించుచాయఁ గైసేసి ... పొలుపారు శేషుని
భోగంబునందు. ద్వి. పరమ. ౧. ౧౫ పా. ౬
పం.

గేలికొట్టు=గేలిగొను.

ఉ...రాజుల గణింపక తిట్టుచు గేలికొట్టుచున్.
స్వారో. ౨. ౫౨.

గేలిగొను=గేలికొట్టు. స. క్రి. పరిహసించు, పరి
హాసముచేయు.

సీ... ఇంద్రుఁడు సనుదెంచి యేల యిచట, ముని
యెద వనిన నమ్మనుజాధిపతి తనకోర్కి సెప్పి
న గేలిగొనుచుఁ జనిరా ... భార. శల్య. ౨.
౨౧౫.

శ్లో. అపహాస్య తతః శక్రో జగామ త్రిదివం పు
నః. సం. భార. శల్య. ౫౮. ౭.

సీ. కోకిలారవములు కోమలకిన్నరీగీతులు నొం
డొంటి గేలిగొనఁగ. హరి. ఉ. ౭. ౫౩.

(భార్గవవనవర్ణనము.) ద్వి. ఎలుకపిల్లలకుఁ జన్ని
చ్చు పిల్లులును, గలిగి యన్యోన్యరాగములతో
వైరములు మాని సురవనము గేలిగొనుచు
...ద్వి. పరమ. ౨. ౫౩ పా. ౮ పం. (ఇట
ఔపమ్యవాచకము)

గేలిపెట్టు. స. క్రి. (గేలి+పెట్టు.) పరిహసించు,
వేళాకోళముచేయు.

చ...హాసముల్, సలిపిరి గేలిపెట్టుచును జంటు
తులన్ జెలిపిందు వేడుకన్. కవిక. ౮. ౧౯౧.

గేలిసే(చే)యు=గేలికొను. (గేలి+చేయు.)

ద్వి. పాలెల్లఁ బెంట్రుకపైఁ బోయఁ దండ్రి, గే
లిసేయుచు వచ్చి కాలఁ దన్నుడును...బస. పు.
౨. ౮౧౯ పం.

చ. అనుదితసూర్యహోము లగుయజ్వలప్రజ్వల
దగ్నిదీప్తులొద్దనముసోమిదమ్మలమిథఃకవ
ణోల్లసితస్తనంబులన్, దనరుచు గేలిచేసెఁ
గదుఁ దత్సమయాత్తభరస్ఫోవగూ, హానరస
రంగదంగకరథాంగపతంగశతారుణమ్యుతిన్.
ప్రభా. ౫. ౫౯. అను. ౪. ౪౫.

ఇట్లే:- గేలియొనర్చు.

క. మైమైవచ్చిన మెత్తురు, కాలవశతఁ జేసి కీడు గ
దిరిన నతనిం, గేలియొనర్చుచుఁ జూతురు,
నాలిసతులమాట లంత నమ్మం గలదే. భోజ
రా. ౪. ౧౪.

గేష్ణువు. సం. విణ. (ఉ) ౧. పాడెడివాఁడు. ౨.
నాట్యముచేయువాఁడు. (మే. ని.)

గేస్తు, గేస్తుఁడు. వి. (సం. గృహస్థః. క. గేస్త)
౧. గృహస్థుఁడు.

గీ. దినముఁ బోరెడు గాయకుఁ గనిన గేస్తు. దశా.
౨. ౬౨.

సీ...గృహస్థాభిధానం బిలువొర గేస్తు నా...
ఆం. భా. ౨. ౧౭౬.

సీ. కలవు గేస్తులయిండ్లకప్పు సేఁతలయంప సుడి
వడి కలఁగుటల్ మఱుఁగుబంద. అచ్చ. రా.
బాల. ౪౭.

౨. యజ్వ, సోమయాజి.

క. కలువలదాయయు నగ్గియు, నెలయును గేస్తుం
డుఁ జదలు నేలయు నీరున్, జలిపట్టును రూ
పులుగాఁ, బొలుపొందెడుపన్నిగాఁడ బూ
చులఱేఁడా. అచ్చ. రా. బాల. ౨౧౫.

గీ. మన్ను గేస్తుఁడు వగ్గియు మిన్ను నీరు, ప్రొద్దు నెల గాడ్పు లెవ్వానిరూపు లయ్యె. నీలా. ౧. ౧౨.

౩. భర్త.

సీ. జంటమొగంబులసామిముద్దులకుఱ్ఱతల్లిగేస్తుఁడు సిగఁదాల్చుపువ్వు. రామ. ౩౫౧.

మ... పల్కుంబోటిగేస్తుండు... నీలా. ౨. ౧౧౯.

జ: గేస్తురాలు.

గేస్తురాలు. వి. (గేస్తు+ఆలు) ౧. ఇల్లాలు, మగనాలు, కులస్త్రీ.

మ... దర్పకజన్యంబున గేస్తురాల నయితిం బ్రావీణ్యహైన్యంబునన్. కువల. ౫. ౩౦.

గీ. అనఘచారిత్ర యెవ్వరే మన నోకింత, కరలనిసుశీలసంపన్న గేస్తురాలు, అత్తరుణిఁ జూచి యపుడు నో కత్తి పలికె. సారంగ. ౩. ౮౬.

౨. గృహిణి, భార్య.

గీ. తమ్ముఁడును గేస్తురాలును దాను నగరు, వెడలి ... అచ్చ. రా. అయో. ౭౨.

గీ. అలరు మెండైననిండుఁబ్రాయంబుకలిమి, రస్తు మీఱుచు నాతని గేస్తురాలు. శుక. ౨. ౧౦౦.

గేహము. సం. వి. అ. న. గృహము, ఇల్లు.

గేహి. సం. వి. న్. పుం. గృహస్థు, గేస్తు.

గేహిని. సం. వి. ఈ. స్త్రీ. గృహిణి, ఇల్లాలు.

గేహేక్ష్వేడి. సం. విణ. (న్. నీ. న్)-ఇంట మాత్రమే గర్జించువాఁడు-పిఱికివాఁడు, పంద.

గేహేదాహి. సం. విణ. (న్. నీ. న్.)=గేహేశూరుఁడు.

గేహేనర్ది. సం. విణ. (న్. నీ. న్)=గేహేక్ష్వేడి.

గేహేమేహి. సం. విణ. (న్. నీ. న్) -గృహమందే మూత్రవిసర్జనము చేయువాఁడు - సోమరి, అలసుఁడు.

గేహేశూరుఁడు. సం. విణ. (అ.ఈ.అ) - ఇంటనే బింకము లాడువాఁడు-పంద, పిఱికివాఁడు. (విల్యమ్సు)

గై

గైత. వి. కిరాతభేదము. (మిశ్రబ్రా)

సీ. వేసమన్నెఁడ నీ వీకాన వెరఁజూము గైత నీ వాజాడ గనఁగఁ జూపు. ప్రబంధ. ౧౯౩.

గైరము. సం. విణ. (అ. ఈ. అ) ౧. కొండయం దైనది. ౨. గిరిసంబంధమైనది.

గైరికము. సం. వి. అ. పుం. న-కొండయందు పుట్టినది-పర్వతధాతువిశేషము, జేగుఱు. న. బంగారు.

గైరికుఁడు. సం. వి. అ. పుం. పర్వతీయుఁడు, కిరాతుఁడు.

గైరేయము. సం. విణ. (అ. ఈ. అ.) కొండయందు పుట్టినది. వి. అ. న. ౧. సిలాజిత్తు. ౨. జేగుఱు ఱాయి.

గొ

గొంగ. వి. పగతుఁడు, శత్రువు; సంహారకుఁడు.

సీ... వైరి. గీ. మనును... కంటనఁగ గొంగ యన నూఁడుకాఁ డనంగ... ఆం. భా. ౨. ౧౭౫.

చ. కువలయపర్వమబ్జములగొంగ చకోరమనోరథంబు... నిశామణి తూర్పునఁ దోఁచె... భా. రా. సుం. ౧౪౦.

మ ... వైరిమనుజేంద్రశ్రేణికిం గొంగ. నిర్వ. ౧. ౩౯.

గొంగడి=గొంగళి. (మహా. ఘోంగడే. క. గొంగడ) వి. కంబళి.

క. గొంగడు లెగురఁగ వైచుచుఁ, జంగున దాఁటుచును జెలఁగి చప్పట లిడుచున్, బొంగుచుఁ గృష్ణునిఁ బొగడుచు... భాగ. ౧౦ పూ. ౮౩౪.

సీ. భుజగకాంతుల జడిపించువన్నియల, గొంగ

http://sanskritdential.com/

డి మునుఁగిడికొని యిల్లు వెడలి. ద్వి. పరమ. ౫. ౩౫౩ పా.

క. శాకపుసరకులుఁ బోఁకలు, నాకులు గొంగళ్లు ...ప్రియ మయ్యె శీతకాలమునందుఁ. వేం. పంచ. ౧. ౬౭౬. ఆం. భా. ౨. ౧౫౭.

౨. పక్షివిశేషము.

సీ. గొంగడి కక్కెర గోక్కెర గొరవంక...హంస. ౩. ౧౨.

జ: గొంగడిగాఁడు.

గొంగడిగాఁడు=గొంగడి. వి.(గొంగడి + కాఁడు-స్వార్థమున) పక్షివిశేషము.

వ. మఱియుఁ గైదు కక్కెర కారుకోడి లావుక వెలిచె నేలనెమిలి డాబ గొంగడిగాఁడు మొదలగుపక్షులు...చంద్రా. ౨. ౭౪.

గొంగళి=గొంగడి.

(కంబళి)

క. గొంగళి ముసుంగుతో నయ,సంగతి నిలు వెడలి పౌరజనవర్తన లెల్లం గనుఁగొనుచును... పరమ. ౪. ౬.

గొంగళిపురుగు. వి. (గొంగళి + పురుగు) కంబళిపురుగు. (శ. ర, వా.)

గొంజె. వి. గొడ్డుటావు, వం

గీ. గొడ్డన పంజ నా గొంజ నా వంధ్య యా... ఆం. భా. ౨. ౨౬౩.

గొంజి. వి. ఒకానొకఫలవృక్షము.

గీ. కొమ్మిపం డ్లీఁతపండ్లును గొంజిపండ్లు, మేడిపండ్లును మొదలుగాఁ గూడిమాడి, చెంచెతలు దెత్తు రిత్తు విచ్చేయవయ్య. కాళ. ౩. ౬౯.

గొంటరి=గొంటు¹. విణ. (గొంటు¹ + అరి-స్వార్థమున) ౧. దిట్ట.

ఉ. కోయిలపేరి గారడపుగొంటరి తా ఋతురాజామందటఁ, మాయ వహించి లేఁజిగురుమారునికత్తులు ద్రింగ...శశాం. ౨. ౧౧౬.

౨. దుష్టము; దుష్టురాలు.

గీ. పెంపెడల నిట్టియెడ నీవు సొంపు సడలి,తుంటవిలుదంటగొంటరితంటలకును, దిన్నఁదన మఱి విన్ననై ఖిన్న వగుచు, వేడ్క దొలఁగంగ నేటికే వెలఁదిమిన్న. ఇందు. ౩. ౬.

వ...ఆగొంటరి వెంటఁ దలవరులఁ గూర్చి మీ రిది చూపినజాడ వేశ్యమందిరంబున కరిగి కనకపాత్రం బిచ్చినవానిం బుచ్చుకొన్నదానిం బట్టితెం డని పనిచిన...విక్ర. ౫. ౩౧.

౩. కఠినుఁడు.

సీ. గొంటరి ధాతకీకుసుమకోమలయుంగ మలయంగఁజేయ నేచల మటంచు. హ. వ. ౪. ౪౧.

ద్వి. ఇచ్చోటి కుందుండి యేల వచ్చితిని,వచ్చితింబో యిటువంటిగొంటరిని, గనుఁగొంటి నేలకో...ద్వి. పరమ. ౪. ౨౭౯ పా.

గొంటు¹=గొట్టు¹. విణ. (సం. కుంఠః) ౧. దుష్టము.

ఉ...ఈతఁ డా, గొంటునిశాచరి వ్యసుధఁ గూల్చుట వింటిమి కాద యేర్పడఁ. హరి. ఉ. ౪. ౨౩౩.

౨. వంచకుఁడు.

చ. కొడుకుల మండలోన నిడి గొంటుతనంబున మోసపుచ్చె నీ,బడుగును బట్టి చంపు టిది భావ్య మటంచుఁ గృపాణపాణి యై,పడి వసుదేవునిం దునుమ వచ్చినకంసునిఁ జూచి...భాగ. ౧౦ పూ. ౧౧౪౯.

౨. కఠినుఁడు, క్రూరుఁడు; ఘాతుకుఁడు.

సీ. నీపట్టు వదల వన్నిట గొంటు వని తిట్టునువిద బర్గలిగింత నుబుకఁజేసి. మృ. వి. ౧. ౪౫.

లయగ్రాహి...వెంటఁ బడి పట్టుకొని గొంటుతన మేర్పడఁగ గంటి పడఁ దాఁచు ఘనగంటిమి దలిర్పఁ. భా. రా. యు. ౧౪౩౦.

ద్వి. మిండత ల్కత్తికి మిగిలినగొంట్లు. పండితా. పురా. ౧౧౬ పా.

౩. దిట్ట.

http://telugutthesis.com

గీ. కనకకశిపుని జముప్రోలి కనుపుగొంటు, చాలి తా నేకఘూకాంధ్య సంధ్య దోలఁగ. రా. వి. ౩. ౩.

జ: గొంటరి, గొంటుకాఁడు.

గొంటు². వి. (సం. ఘోంటా) మొద్దువక్క, బందన లేనివక్క.

క. పచ్చనియాకుం దానికిఁ, బుచ్చినగొంటొకటి నములు...బహు. ౫. ౯.

సీ. కప్పురవీడెము వెల్తిగానియానోరికిఁ గొఱమాలినట్టియీగొంటువక్క. వైజ. ౩. ౭౨.

గొంటు³. ప్ర. 'కలది, కలవాఁడు' అనునర్థమును దెలుపును. (చూ. తెవులుగొంటు.)

గొంటుకాఁడు. విశే. (గొంటు¹ + కాఁడు- స్వార్థమున.)

(కఠినుఁడు.)

'గొంటుకాఁడు మువ్వగోపాలరాయఁడు' క్షేత్రయ. (శ. ర.)

గొండము. వి. (సం. కుండః) కుండము, నిప్పులగుంట.

సీ. ...కుండాఖ్య వెలయుచుండు గుండ మనంగను గొండ మనఁగ...ఆం. భా. ౨. ౨౪౧.

గొండి. ప్ర. తాచ్ఛీల్యమున వచ్చును.

ఉదా:- లంచగొండి, మొ.

ద్వి. బొంకులపిడుగులు అంకులగొండ్లు ...వన్నెకత్తెలు వారవనితలు ... పండితా. పురా. ౧౧౬ పా.

గొండిలి(ల్లి). వి. (సం. క్రీడా.) ౧. ఆట.

గీ. గొండ్లి సలుపంగ వనుఁగుఁబూఁబోండ్లు గారు, తులువపాలయోగిరపుఁబోలంతుకలు గాని... అచ్చ. రా. అయో. ౭౭.

సీ. క్రుళ్లాట గొండ్లి నాఁ దోఁచును క్రీడాఖ్య... ఆం. భా. ౧. ౧౪౦.

౨. కుండలాకారనృత్యము; నృత్యము.

ద్వి. కోలాటమును జాత్ర గొండ్లి [illegible] కేళిక జోకయు లీల నటింప. బస. పు. ౧. ౫౨౯ పం.

సీ. తెరలెత్తి సప్తసాగరములుఁ బొరలంగ వరుణుండు గొండిలి పరిఢవింప, మొకములచాయ వేల్పోకచందముగ నిల్చి కమలసంభవుఁడు పెక్కణ మొనర్ప. ఉ. హరి. ౪. ౨౧౬.

సీ. జలదేవతాహస్తచామరానిలములు కుటిలాలకములకు గొండ్లి గఱప. కాశీ. ౫. ౫౨. నైష. ౧. ౯.

౩. నర్తకి.

క. లలితగగనరంగంబున, నలయక క్రొమ్మెఱుఁగు గొండ్లులై యుండెడుచో, నలవడియె మొగులుతెరలును, బొలుపగువడగండ్లగములపుష్పాంజలులున్. హరి. పూ. ౬. ౧౦౭.

గీ. కుంతలాధీశుఁ డైనయవంతిదేవు, ననుగలంబ ప్రసోకవారిజాక్షి మించి, గొండ్లి యన విని పిలిచి యక్కొమ్మనృత్త, మెంతయును వేడ్కఁ జూచె నసంతవర్మ. దశకు. ౧౧. ౧౨౩.

జ: గొండ్లికాఁడు.

గొండీలు. వి. బ. నటివిశేషము.

వ. ...కాళియహ్రదగోవిందునకు గొండీలు గోవర్ధనమందరగోపవేషునకుఁ డెంకణాలు ...ప్రబంధ. ౮౮౦.

రగడ. అలరఁగఁ గాళియహ్రదతలమునఁ గలగోవిందునకును గొండీ లెన్నుచు... హంస. ౪. ౨౧౩.

గొండెము=గొండ్లెము¹.

సీ. కొట్లు జేహారులగొనబుటంగడులంద తఱుచుగా గొండెముల్ తలుపులంద... అచ్చ. రా. బాల. ౪౭.

గొండ్లికాఁడు. వి. (గొండ్లి + కాఁడు.)

(నటుఁడు)

సీ. కలగూటు లొక్కవంకను దొలంగుచు నుండ గొండ్లికాండ్రును గెలంకుల నటింప.... విప్ర. ౫. ౯౦.

గొండ్లెము¹=గొండెము. వి. ౧. తలుపువిలుకు, తలుపు రాకుండ తగిలించుఇనుపగొలుసు.

ద్వి. లోని కేఁగెడువంతలోఁ దల్పు మూసి, పూని
గొండ్లెముఁ బెట్టి పోయె నాశిష్యుఁ,డు... ద్వి. హరిశ్చ. ఉ. ౧౦౮౭ పం. ఆం. భా. ౩. ౫౧.

గొండ్లెము². వి. బండికుంపటి, ఒకచోటనుండి మఱియొకచోటునకుఁ దీసికొనివెళ్లుటకు ఉపయోగించు కుంపటి.

సీ. బండికుంపటి చిల్కు పగఁగు గొండ్లె మనంగ... ఆం. భా. ౩. ౫౧.

గొంతరించు. అ. క్రి. అతిశయించు.

ఉ. కైపువహించుఁ గోకనదకాంతులు చెంతల
గొంతరింపఁగా, నాపుటభేదనంపుఁగమలాకరముల్... ల. వి. ౩. ౫౮. (ప్రయోగాంతరము లేదు.)

గొంతి. స్త్రీ. వి. (సం. కుంతీ. శ. కొంతి) పాండురాజు పెద్దభార్య.

సీ. గొంతిమూఁడవపట్టికోడలినిండువేఁకటిఁ గా
చినట్టిచేకత్తివాఁడు. రా. వి. ౧. ౮౧. భార. ఆశ్ర. ౨. ౮౨.

జ: గొంతెమ.

గొంతు=గొంతుక. వి. ౧. కంఠము.

గీ. గొంతు గొంతుక కుత్తుక కొలికి బొండు, గనఁ
గఁ గంఠంబు... ఆం. భా. ౨. ౧౯౧.

గీ. పెదవి పేఁ బెత్తు నాలుక పిడుచగట్టు, గొంతు
తడిలీయు... దశా. ౨. ౧౩౭.

౨. కంఠధ్వని.

సీ. పెట్ట సేరనిరండ పెక్కువిద్యలఁ బెద్ద గొడ్రా
లిముండకు గొంతు పెద్ద. వేణు. ౨౦. హంస. ౩. ౨౨౨.

గొంతుకూర్చుండు (కూర్చుండుకొను)=మోఁకాళ్లు గొంతుదాఁక అనునట్లు కూర్చుండు.

(వ్యవ) వాఁడు గొంతుకూర్చుండి భుజించును.

సీ. కొత్తిమీఁదను! గొంతుకూర్చుండుకొనినట్లు
నూతిపైఁ బసిబిడ్డ నుంచినట్లు. వేణు. ౫౦.

తడిప్రాఁతగొంతుఁగోయు=తెలియకుండ అపకారము చేయు.

క. ఉడుపతి హిమఘృణి చేఁబలెఁ, దడిప్రాఁతన్
గొంతుగోయుతగ నెఱిఁగితివో, కను మెత్త
నితలిరాకులఁ, బడఁతుల మెడఁ గోసి దీవు
బాపురె మదనా. పాంచా. ౩. ౭౫.

జ: గొంతుక, గొంతుకపోఁక, గొంతుమాఱు, గొంతుముడి.

గొంతుక=గొంతు. (గొంతు+ఉక.)

ఉ. ...బిట్టు గొంతుక, గ్గోసితి నల్లపూసకొఱకుం
బదివేవురు పుణ్యభామలన్. వరాహ. ౮. ౮౫. జై. భా. ౭. ౧౮౫.

గొంతుకపోఁక. వి. (గొంతుక+పోఁక) గొంతుకముందటివైపు పోఁకవలె నుండెడియెముక, గొంతుముడి. (శ. ర.)

గొంతుమాఱు. వి. (√గొంతు) ముప్పదిరెండువిన్నాణములలో నొకటి, మల్లబంధవిశేషము.

సీ. కన్నాత చాంగణ కందణంబు తిణింగి గొం
తుమాఱును జేబ కుమ్మరింపు ...గీ... నాఁగఁ
జెన్నలరుమండు, ముప్పదియురెండువిన్నాణ
ములకుఁ బేళ్లు. ఆం. భా. ౨. ౨౦౯. హంస. ౧. ౨౦౭. మల్లుపు. ౩. ౭౯.

గొంతుముడి=గొంతుకపోఁక. (√గొంతు-శ.ర.)

గొంతెమ(మ్మ). వి. (గొంతి+అమ) ఒకానొకగ్రామదేవత. (గ్రా)

(వ్యవ) గొంతెమ్మపండుగ.

గొంతెమకోరిక=అసాధ్యపుఁగోరిక.

గీ. చాలకుండిన నగుఁ జెట్ట బాలుఁ డితఁడు, కొస
రి గొంతెమకోరికల్ గోరసేని, యిడకపోక
పోల దిడఁ బోల దీరు దివియఁ, జేను రాజన్య
తెరికుల్ పెళుచ లండ్రు. పాండు. ౪. ౧౭౭.

గొంతెమగోరు. వి. (గొంతెమ + కోరు. శ. ర.) సారణి, లంజెసవరము ఇ.

సీ...సారణి గొంతెమగోరు లంజెసవర మన నగు ...ఆం. భా. ౨. ౭౦.

గొంది. వి. (క. గొంది) ౧. కొండయొక్క చిన్న మఱుఁగుచోటు, గిర్యల్పకోణము; మూల.

గీ. గొంది యనఁగను గిర్యల్పకోణ మొప్పు. ఆం. భా. ౨. ౩౧.

ఉ...ఉదయార్కు నిరాక నడంగెఁ జీకటు, ల్గొందుల సందుల న్గుహల గుట్టలఁ జెట్టులఁ జాటుమాటులన్. అని. ౩. ౧౫.

క. పులి నమలెడు మాంసము వెర, వలవడఁ దామ మహరించి యానక్కు కుని, మ్ముల నిల్వం గావించిన, నిలయంబున గొందిఁ బెట్టి నేర్పారం గన్. భార. శాం. ౩. ౬౨.

చ. వెడలఁగనీక గొంది నిడి వేయువిధంబుల భంగపెట్టుచుం, జడకలు గట్టనిచ్చి నిజసంపదకుం జొరనీక నిచ్చలుం, గడ నిడి కూడు వెట్టుమను గాసి యొనర్చుచు నేల తెంకిమై, నిఱుగడ సేయఁగా వలయు నీలువు మాలినఱింకుటాండ్రకున్. విజ్ఞా. ఆచా. ౧౧. (చి.ని.పా)

౨. చిన్నసందు. (బ్రౌ, వా.) ౩. స్థానము.

గీ. కత్తివేల్పుమఱంది భోగములగొంది, రిక్కగమి మక్కువబోజుంగు రేవెలుంగు. కృ. శకుం. ౧. ౨౨.

చ. హరివిముఖాత్ము లన్యవిషయస్పృహచిత్తులుఁ బాపవర్తులు, న్నిరయనిపాతహేతువును నింద్యచరిత్రము నైనదుష్కథా, నిరతిఁ జరించువారలును నేరరు పొందఁగ నిందిరామనో, హరచరణారవిందభజనాత్మకు లుండెడుగొంది నారయన్. భాగ. ౩. ౫౦౧. (చి. ని. పా.)

౪. మహానసము, వంటయిల్లు. (చి. ని.)

గొగ్గి=కొక్కు. విణ. ఎచ్చుతగ్గులు కలది.

గీ. డొప్పచెవులును గొగ్గిపండులును గలిగి, యున్న మద్గ్రివుఁడై వచ్చుచున్నవానిఁ, గలిమహారాజుఁ గనిరి దిక్పాలవరులు. నైష. ౭. ౯౩.

వి. ౧. ఎచ్చుతగ్గులుగా నుండుట, వైషమ్యము.

ఉదా: తాటియాకు గొగ్గి లేకుండ గీయ వలయును.

౨. శిరస్త్రము.

గీ...చను శిరస్త్రంబు గొగ్గి సీసకము బొమిడి, కం బనంగను...ఆం. భా. ౨. ౨౦౪.

౩. ఎచ్చుతగ్గులు గలముత్తెము. (కొస గలముత్తెము. బ్రౌ)

సీ...మౌక్తికం బొప్పును...ముత్తియ మన...గీ. అదియ నెర డైన గొగ్గి యం చనఁగ వెలయు ...ఆం. భా. ౨. ౨౭౬.

గొజ్జెఁగ=గొజ్జఁగి, గొజ్జెఁగ. వి. (సం. కుబ్జకః. ప్రా. కుజ్జఓ. క. గొజ్జగె) కుబ్జకము ఇ. (సేవంతికావిశేషము, తెకులచేమంతి ఇ.చి. ని—పచ్చపువ్వుల మొగలి, ఆఁడు మొగలి ఇ. బ్రౌ.)

సీ. గోరంటులును గొండగోఁగులు దేవకాంచనకుసుమములు గొజ్జంగవిరులు. ఉ. రా. ౩. ౨౦౧.

రగడ. చిఱుదేంట్ల కొసఁగె గుజ్జెనగూన్లు గొజ్జంగ, యొఱుఁగ కదిపూ వందనేల యిటు రజ్జంగ. మనుచ. ౨. ౧౪.

జ: గొజ్జఁగనీరు.

గొజ్జెఁగనీరు. వి. ఔ. (గొజ్జఁగ + నీరు.) పన్నీరు.

గీ. దేవకి యొసంగఁగా వసుదేవుఁ డపుడు, చంద్రకాంతపుగిండిగొజ్జంగనీటఁ, బసిఁడిపళ్లెము లోఁ బదాబ్జములు గడిగి, తనదు మేనల్లునకుఁ గన్యధారవోసె. విజ. వి. ౩. ౧౧౧.

ఉ... పెన్నెఱుల్, వేమఱుఁ జేతులం బిడిచి విప్పి విదిర్చి నఖాంకురంబులం, గోమలలీల దువ్వి తెలిగొజ్జఁగనీ రెడఁ జల్లి చల్లి ... పారి. ౨. ౧౦.

గొజ్జెఁగి=గొజ్జెఁగ.

సీ. గొజ్జంగి యిజ్జాజిపజ్జం గిసల మొందు నెలకొకస్తురియు గస్నెరయుఁ బూచె. బహు. ౨ ౨౧.

సీ... కుబ్జంబు గొజ్జంగి గొజ్జెంగ నాఁ జను...ఆం. భా. ౨. ౫౨.

జ: గొజ్జఁగిమంచు.

గొజ్జఁగిమంచే=గొజ్జఁగనీరు.

ఉ. గొజ్జఁగిమంచులన్ గలపి కూర్చినపుప్పొడితిన్నెమీఁద...పూ,సెజ్జ ఘటించి...వసు. ౩. ౧౬౮.

గొజ్జఁబ్రాలు. వి. బ. ధాన్యవిశేషము.

సీ... గౌరి,కుంకుమల్ రణపెండ్లికొడుకులు పిచ్చుకగోళ్లు ప్రయాగలు గొజ్జాఁబ్రాలు. హంస. ౪. ౧౨౮.

గొజ్జెఁగ=గొజ్జఁగ.

ఉ. చెంగలువల్ సురంగములు శ్రీతులసీనిచయంబుఁ గమ్మగొజ్జెంగలు లోనుగాఁగలవి శ్రీపతికర్పణసేయు నిచ్చలున్. పరమ. ౩. ౧౮౯.

గీ. సికను నెత్తావిక్రొత్తగొజ్జెంగసరులు, చుట్టునొకనీలవేణి యాక్షోణిపతికి. రసిక. ౧. ౭౧.

జ: గొజ్జెఁగనీరు.

గొజ్జెఁగనీరు=గొజ్జఁగనీరు.

గీ. బహుళకస్తూరికామేఘపటలమునకు,శీకరాసారమయ్యె గొజ్జెంగనీరు. భీమ. ౫. ౧౨౧.

గొటగొట. వి. పులి గోండ్రించుట మొదలగువాని యందలిధ్వని కనుకరణము.

ద్వి. గొటగొట గోండ్రించి కోఱ లాండొంటి,గటగటఁ దాఁకింప గర్భంబు నలఁగి. నవనాథ. ౩ భా. (శ. ర)

సీ. కోల్పులుల్ మంపిల్లి గొటగొట మని రొప్పి బలుసింగముల నైనఁ బట్టఁ జూచు. సారంగ. ౧. ౬౮.

ద్వి. వడి జొల్లు నెలవుల వడియ నూరుపులు, నిడుదలై గొటగొట నిగుడ ... ద్వి. హరిశ్చ. ఉ. ౧౯౪౮ పం.

గొట్టము. వి. (క. గొట్ట) ౧. వెదురు మొదలగువాని క్రోవి.

ఉదా: తుపాకిగొట్టము, వెదురుగొట్టము, మొ.

గొట్టె. వి. ఒకదినుసుగడ్డ, కశేరువు. (శ. ర.)

గొట్టు¹=గొంటు¹. వి. ౧. దౌష్ట్యము.

ద్వి. గొట్టు సేయఁగ దొరఁకొంటివే యనుచుఁ,బట్టనీ కది పాణిపద్మంబుఁ దట్టె. విష్ణు. ఉ. ౪ ఆ. (శ. ర.)

౨. అల్లరి.

గీ. అలు మగఁడును నియ్యారియయ్యుత నిలిచి, చలిది భుజియింప నాసొమ్ము సంగ్రహించె,గొట్టుసేయక వీనిఁ జూపెట్టుకొనుచు,నిచ్చటికిఁ దెచ్చితిమి పట్టుఁ డిప్పు డితని. శుక. ౩. ౫౮౬.

సీ. చెప్పు డనఁగా రాదు చేట యెత్తుక వచ్చు గ్రుడ్డిక న్నన రాదు గొట్టుసేయు. గీ. వెత్తి యన రాదు పైఁబడి వెక్కిరించు...శుక. ౩. ౨౧.

విశే. (క. గొట్టు) ౧. కఠినము.

వ... నట్టడవులలో మాపట్టపుదేవిని విడిచిపెట్టి వచ్చితి వని యీగొట్టుమాట దిట్టతనంబుతో నధిపతిం జేరి యింక నెట్టు విన్నపంబు సేయుదు...ఉ. రా. ౬. ౩౪౩.

౨. భీకరుఁడు.

మత్త. అట్టివృత్రునిమీఁద దేవత లుక్కుతోఁ బెనుమూఁకలై, చుట్టుముట్టి మహాస్త్రవిద్యలు నూఁది యేపున నేయ నా,గొట్టువీరుఁడు వార లేసినక్రూరశస్త్రము లన్నియుం, జుట్టి పట్టుక మ్రింగి శూరత జోక నార్చె మహోగ్రుఁ డై. భాగ. ౬. ౩౨౧

౩. దుష్టుఁడు, దుర్మార్గుఁడు.

http://telugothesis.com

ఉ. గొట్టుఁదనానఁ దన వడలఁగొట్టినదిట్టను రట్టడంచుఁ దోఁ,బుట్టువ నాట నొం డనక పోయితి... ఉ. రా. ౨. ౩౦౯. (శ. ర. పా.)

౪. విరోధి.

(చంద్రవర్ణనము) చ... జక్కవలగొట్టు చకోరులమేలియట్టు రేఁ,పాలఁతుకతాళిబొట్టు...రా వి. ౩. ౮.

గొట్టుగ(గా)=కఠోరముగా; పూర్ణముగా.

రగడ. గోర గోరఁట నించితివా కలిగొట్టు గొట్టుగఁ గోయఁ బొసఁగవు...వసు. ౩. ౧౪౯.

గొట్టు². ప్ర. తాచ్ఛీల్యాద్యర్థమున వచ్చును.

ఉదా: గొడవగొట్టు (ఇట తాచ్ఛీల్యమున)

పిసినిగొట్టు. (ఇట స్వార్థమున.)

గొట్టు³. (ప్రా). వి. గాలి, వాయువు.

క. మరుదాఖ్య లొప్పచుండును, ధర వినుమాలి యన సోఁకుడయ్యు మనం బ,య్యెర యన గొట్టన నీఁ దనఁ, గరువలి యనఁ దెమ్మె రనఁగ గాలి యనంగన్. ఆం. సం. దేవ. ౨౩.

గొట్టె. వి. ఘోటజటి ?. (శ. ర.)

గొట్లె. వి. (సం. ఘోంటా) రేఁగుచెట్టు. (శ. ర.)

గొడఁగు=గొణఁగు. అ. క్రి. స. క్రి. ౧. ఎదుటివారికి వినఁబడకుండ నోటిలో నుచ్చరించు.

ఆ. అనుచు వేఁడుకొనిన హనుమంతునకుఁ గడు, వగ్గి చల్లనయ్యె నాతఁ డంతఁ, గడఁకఁ బ్రాఁత మినుకునుడువులు గొడఁగినఁ, గడిఁది మీఱ బమ్మకట్లు పీడె. అచ్చ. రా. సుం. ౧౭౦.

చ...కకుత్స్థుఁడేటు సేఁమఱక యిదే మొకో కులిశమంత్రము తప్ప గొడంగినాఁడనో, కొఱఁతలు పుట్టెనో శుచితకున్...కకు. ౫. ౧౩౦.

౨. కసరు.

సీ. కోరి కూడినభర్తఁ జేరుమింత నటంచు గొడఁగి యుంచిరి పెంచుకొన్నవారు. కృ. శకుం. ౩. ౧౪౭.

సీ. గొడఁగుచుఁ దిట్టి పెంపుడుకీరముల రేఁచి వడలిట్లు తిట్టించెఁ బడఁతి యొకతె. చంద్రా. ౩. ౯౭.

౩. (పావురములు) కూయు.

చ. గొడఁగెడుపావురాలకొదఁ గూడి ప్రతిధ్వను లిచ్చుకెంపుటా, కొడిగల వ్రేలుబంగరపు గూఁడులఁ బల్కెడుచిల్కచాలుచే ... చంద్ర. ౪. ౪౯.

ముచ్చటల్ గొడఁగుకొను=ముచ్చలాడుకొను.

సీ. అగుడురా తోఁబుట్టు లళికుమారకులార కుసులతో ముచ్చటల్ గొడఁగికొనుఁడు. కకు. ౧. ౧౪౦.

గొడగ. వి. (సం. కూటకమ్) ఏడికోల లేనినాఁగలి. (శ. ర.)

గొడగర. వి. చెప్పులు కుట్టి జీవించెడుజాతి.

ఉదా: గొడగరవాఁడు, గొడగరది. (శ. ర.)

జ: గొడగరి.

గొడగరి=గొడారి. వి. (గొడగర + ఇ) చర్మకారుఁడు, మాదిగవాఁడు.

ఆ. చాకి బోయవాఁడు జలగరి గొడగరి, కుక్కనూనగాఁడు కోడి పంది, బొడ్డుక్రిందియంగముల విప్రు సోఁకిన, నచటు గడుగ వలయు నండ్రు బుధులు. విజ్ఞా. ఆచా. ౫౮.

గొడవ. వి. (క. గొడవె.) ౧. జోలి, సంబంధము.

గీ. అమ్ముగొడ వేల యాగవయమ్ములకును, ఖడ్గ మంకించఁగా నేల ఖడ్గములకు, భల్ల మది యేల యీఋచ్ఛభల్లములకు, నమ్మ యీబంతి సికబంతి యయ్యె నేని. చంద్రా. ౨. ౪౩.

వ. ఇట్లు తమకు వలయునెడఁ బడఁతులగొడవ తడవనితమయొడయఁడు తమ్ము మిగులఁ గూడి మాడి యుండమికి. హంస. ౫. ఆ. ౨.

ద్వి... మునులకు ఖడ్గకూణీర,కోదండశరముల

గొడవ యేమిటికి. రం. రా. కిష్కిం. ౧౯౮ పా. ౨౯ పం.

౨. కయ్యము, యుద్ధము; కలహము, తంపి.

సీ. గొడవ బవరము జగడ మాల మని యన యుద్ధవాచకములై యొప్పుచుండు. ఆం. భా. ౨. ౨౨౨.

(నారదుఁడు) సీ. పూసిగొండితనానఁ బోయి యెవ్వరికైన గొడవలు కావించుకొండెగాఁడు. వరాహ. ౯. ౨౬.

౩. అశుభము, కీడు.

గీ. కేలు గలవాఁడు మురియుచు మెసవ నేర్చి, గొడవ లాదవదుటతోఁ బోవ విడువఁ దగునె, తలఁప ననుజులయొడయఁడై తనరుమగని, వెరవెఱింగినవాఁడంపు వెలఁదుకలకు. అచ్చ. రా. అయో. ౭౧.

౪. ఆపద, ఇడుమ.

క...ఇత్తఱి వగునిమిత్తములు నృప, కొఱగా విద మనకుఁ బెద్దగొడ వగు ననినన్. మనుచ. ౪. ౬౩.

౫. దుఃఖము, బాధ, పీడ.

గీ. మొదలివెన్నుఁడు పంటలముగుసగొడవ, లుడుపుకొఱ కిర్లగొంగవంగడమునందు, రాముఁడై పుట్టె...అచ్చ. రా. యు. ౧౯.

క. చంచలలోచన యెందరు, దెంచెనొ ననుఁ గానలేక దృఢబలవిలస, త్పంచశరనిశితవిశిఖా, కుంచితహృత్కమల యగుచు గొడవలు బెరయన్. రసిక. ౬. ౪౪.

౬. దోషము, తప్పు.

చ. అడుగక కాని డాఁచినపదార్థము లిచ్చుట నీతిగాదు నీ, వడిగితి కావ నిప్పుడు సమర్పణచేసితి నింక నాయెడన్, గొడవలు లేవు ... వి. పు. ౬. ౩౩౯.

౭. అల్లరి.

(వ్యవ)ఇక్కడ గొడవ చేయవలదు. పామ్ము.

౮. కలఁత. (శ. ర.) ౯. అడ్డి, నిరోధము. (శ. ర.)

జ: గొడవగొట్టు.

గొడవగొట్టు. విణ. (గొడవ+గొట్టు²) గొడవ చేయుస్వభావము గలవాఁడు.

ద్వి. గొడవగొట్టులు ముడివిడుపులు చాల, గడుసరుల్ కయ్యంపుఁగ్రచ్చలు ... వారవనితలు ...పండితా. పురా. ౧౧౬ పా.

గొడారి=గొడగరి.

ద్వి. మాలకు మాంసంబు మఱి గొడారికిని, దోలును నన్నట్లు...బస. పు. ౪. ౧౦౦ పం.

గొడిగ. వి. గులకఱాయి. (శ. ర.)

గొడియ(డె). వి. ౧. అందలముయొక్క ఒకానొక యవయవము.

సీ. సింహలలాటంబు జీవదంతంబులగొడియలు... దశా. ౭. ౧. ౨౯.

సీ. ఉదిరికంకణము లింపొసఁగువంతపుగొడెల్ నయము మించినముసనాబు పడము. రా. వి. ౨. ౪౩. చంద్రా. ౩. ౬౮.

౨. నేరము చేసినవానిచేతులకు వేయుబంధనసాధనము.

సీ. వీరభద్రారెడ్డివిద్వాంసుముందేల విద్య మందను గదా వెదురుగొడియ. వీథి. ౪౮.

కోలాటగొడియలు=కోలాటపుకఱ్ఱలు.

ద్వి. నీలరుద్రులు హరికోలెమ్ము లెలమిఁ, గోలాటగొడియలకొమరున నేయ. పండితా. వాద. ౨౩౯ పా.

గొడివె. వి. ఇడుమ, కష్టము.

చ. అరదము డోలి వింట గొనయంబు దవిల్చి మెఱుంగుటమ్ము ల,బ్బరముగఁ బూన్చి యాప్తప్రియబంటులనిద్దపుమేను లెల్ల వా,పిరి నలియంగ నేసి గొడివె ల్బెరయించిన సైఁపనోపక, బ్బిరుదుమగల్ వడిం బయిపుపెట్టఁ దొడంగిన నంగదుం డొగిన్. అచ్చ. రా. యు. ౧౫౯.

http://telugothesis.com

క. అడవులఁ బడునాల్గేఁడులు, గొడిసెల కొడిగట్టి
సాఁకుకొంటివి మమ్మా,బడలిక నిపు డిజ్జగడ
పుఁ,బుడమిం బవళించి నిదురవోయితో తం
డ్రీ. అచ్చ. రా. యు. ౩౯౩.

గొడిసె. వి. ౧ (=గుడిసె¹.) పండినచింతకాయలో ఒకగింజయుండుభాగము.

(వ్యవ) ఒకగొడిసె తీసి నోటిలో వేసికొని రుచి చూచినాను. ఈచింతపండు చాల రుచిగా నున్నది.

౨. చింతకాయ.

క. ఉడుపతి తనలో నమృతము, గడలుకొనియుఁ
బెక్కుచవులు గానక కృశుఁడై, విడిచినకళ
లన్నియు నీ,గొడిసెలరూపమునఁ జింతఁ గొ
లుపగఁ బోలున్. ద్వా. ౩. ౧౫౯.

గొడుగు(వు). వి. (క. కొడె. త. కుడై. మ. కుట)

౧. ఛత్త్రము, ఆతపత్త్రము.

సీ...గొడుగన గొడుపన ఛత్త్రాఖ్య యడరుచుం
డు. ఆం. భా. ౨. ౧౯౩.

క. జడి దాఁకి వడఁకుపసులకు, గొడుగుగ దివసం
బు లేదు గోవర్ధనమున్, వడిఁ బెఱికి యట్లు
దాల్చిన,కడిఁదిబలం బరయ హరికిఁ గలరే స
దృశుల్. హరి. ఉ. ౪. ౨౩౭.

సా: ఏయెండ కాగొడుగు పట్టుట=సమయానుకూలముగా సంచరించుట.

౨. పావకోళ్లు బొంగరము మున్నగువానికి గొడుగువలె నుండుగుబ్బ.

వ...అబ్బోటి హాటకమయం బైనగొడుగుపావ
లగిలకలు గులకరింప... భీమ. ౨. ౧౨౭.

క. అసమలసమానబిసరుహ, విసరలసద్ధూళికలితవి
భ్రమదావ, ర్తసముదయం బానదిలోఁ, బొసఁ
గుం జలసరులగొడుగుబొమ్మరము లనన్. శుక.
౩. ౩౨౫.

౩. హస్తతలమం దుండుఛత్త్రాకారరేఖావిశేషము.

గీ. వసుధలో నెట్టిశ్రీ గలవారి వేని,కరభములు
దాస్యములు చేయు సరసిజాక్షి, యూరువుల
కట్లటన్నఁ బైఁ దాసు మోము, గొడుగులును
నల్లకలశముల్ గుఱులు కావె. ఆము. ౫. ౩౧.

౪. కోటకొమ్ములు మున్నగువానిపై కట్టఁబడినగొడుగువంటికట్టడము.

ద్వి. క్రొత్తడంబులఁ గోటకొమ్మల గొడుగు, లె
త్తించి...బస. పు. ౩. ౫౦౪ పం.

జ: గొడుగుగడ్డి, గొడుగుబల్ల, గొడుగు మెట్టెలు.

గొడుగుగడ్డి. వి. (గొడుగు+గడ్డి) గ్రుడ్డికామంచి, అతిచ్ఛత్త్రము. (శ. ర.)

గొడుగుబల్ల. వి. (గొడుగు + బల్ల) తలుపుమీఁది కుబుసము తిరిగొడుపట్టె. (శ. ర)

గొడుగుమెట్టెలు. వి. బ. (గొడుగు + మెట్టెలు) వాటము పెట్టి ఓరలు సన్నగాఁ దీర్చినవెడలుపుమెట్టెలు. (శ. ర)

గొడ్డ. విశ. బిఱుసైనవాఁడు.

ద్వి. ఘుటికసిద్ధుఁడు ఱాయికొట్టినగొడ్డ,యటమట
కాఁడు మహామాయలాఁడు. ద్వి. హరిశ్చ. ఉ.
౬౪౭ పం. (శ. ర.)

వి. బిఱుసు. (శ. ర.)

బ. బిఱుసుమాటలు,స్వోత్కర్షమును తెలుపుమాటలు.

ద్వి. తర మెఱుంగక నీవు తఱచుగా నిట్లు, గుఱు
వుఁ దుటారించి గొడ్డ లాడెదవు. ప్రభు. ౩.
౬౪ పా. ౭ పం.

గీ. నాఁడు నేఁడును దమ కీడు లేఁ డటంచు, గొడ్డ
లాడును రొండొరు లొడ్డు లేక. రా. వి. ౧.
౫౪.

జ: గొడ్డతనము.

గొడ్డగము. వి. దుండగము, దుశ్చేష్ట.

గీ. స్వామి గుఱియుంచి పెక్కుయజ్ఞములు సల్పి,
భూమిప్రజ లెల్ల నింద్రులై పోతరమున,
గొడ్డగము లిట్లు చేయుంగ నడ్డపెట్ట, రాక బ

హాలవాయకం బయ్యె నాకపురము. వరాహ. ౧౦. ౧౫.

విణ. బాధకము.

క. గొడ్డగపుజరావ్యాధుల,కడ్డ మగుచు మృత్యు
దుఃఖహర మై మిగులన్,దొడ్డగు ముక్తిసుఖద
మగు, నొడ్డాణపుబంధ మెలమి యోగీంద్రుల
కున్. శివయో. ౩. ౭౪.

గొడ్డతనము. వి. (గొడ్డ+తనము) బిఱుసుఁదనము.

సీ. మఱచిరే సత్యభామామురారుల బండిగొడ్డులఁ
జేసినగొడ్డతనము. చంద్ర. ౩. ౧౭.

గొడ్డలి. వి. జా. (సం. కుఠారః.) ౧. చెట్లు మున్నగువానిని నఱకెడిసాధనము.

క. బెడిదముగఁ గత్తి గొడ్డటఁ, బొడువఁ దగినమ్రా
నఁ జిగురు వొడము...భార. ఉద్యో. ౨. ౬౧.

గీ...తగుం గుఠారము గొడ్డలి యన. ఆం. భా. ౨. ౨౧౬.

సీ. పిడుకకుంపటు లాకుతడికలు ప్రోఁగుఁద్రా
ళ్ళాఁడిగొడ్డండ్లు మవ్వంపుటురులు. శుక. ౧. ౧౬౫.

౨. పరశువు, గండగొడ్డలి.

చ. పొలుపుగఁ గొండకట్టెలకుఁ బోయెడివానివిధం
బు దోఁప గొ,డ్డలి యిది యేమి దీన జగడం
బొనరింపఁగ వచ్చితే ఖళీ,ఖళి భృగురామ
...దశా. ౬. ౧౧౯.

గొడ్డు¹. వి. (క. గొడ్డు.) ౧. గొంజ, సంతతి లేని యావు.

సీ. గొడ్డన వంజ నా గొంజ నా వంధ్య యా...
ఆం. భా. ౨. ౨౬౩.

వ. ఆఁబోతువంచితంబు మూర్కొనినను బై గాలి
వీచినను గొడ్డున కైనం జూలు నిలుచు ...
భార. విరా. ౧. ౨౮౬.

౨. గొడ్రాలితనము.

మత్త...నిను మేదినీ,గుప్తి కై [illegible]

గొడ్డు వీఁగితి వంచు నే,సప్తవింశతివత్సరం
బులు సంతసంబున నుండితిన్. భా. రా. అయో.
౭౩.

గీ. గొడ్డు వీఁగి కనియెఁ గొడుకు నెంతయు మూ
ర్తిమంతు నెలఁతలందు మహితభార్య, యొ
క్కతియ యశోద యుర్విపై ననుచు స్త్రీ,
పల్లెఁ బొగడి రెల్లపడఁతుకలును. హరి. పూ.
౫. ౧౬౫. కాశీ. ౪. ౮౭.

విణ. ౧. వంధ్య, సంతతి లేనిది. (స్త్రీ, పశువు, మొ.)

ఉ...నాయెడఁ దప్పఁ బట్టదు మనంబున నాసతి
గొడ్డు గావునన్. వి. పు. ౬. ౨౨౧.

క. ఒడ్డును బొడువును యాపును,దొడ్డతనము గలి
గి ప్రజ్ఞతో మెలఁగని యా,బిడ్డను గనుకంటె
ను సతి,గొడ్డైనను మే లనంగఁ గుండుట గలి
గెన్. ద్వా. ౮. ౧౩౬.

౨. ఫలింపనిది. (చెట్టు, మొ.)

గీ...వంధ్యసంజ్ఞ, యగును గొడ్డ... ఆం. భా.
౨. ౩౫.

౩. ఫలము లేనిది, ప్రయోజనము లేనిది.

ఉదా: గొడ్డుమాటలు.

౪. కావలసినయితరవస్తువులు లేనిది.

ఉదా: గొడ్డన్నము, గొడ్డంబలి.

౫. శూన్యము, వట్టిది.

ఉదా: గొడ్డేఱు=నీళ్లు లేనియేఱు. (బ్రౌ, శ. ర.)

జ: గొడ్డుఁగాఁకర, గొడ్డుఁబోతు, గొడ్డురాలు, గొడ్డువోవు, గొడ్డేఱు², గొడ్రాలు.

గొడ్డు². వి. పశువు. (ఆవు, ఎద్దు, మొ.)

ద్వి. ఎండినమ్రాఁకుల నిగురులు వొడమెఁ, గుండ
నిండఁగఁ బాలు గొడ్డులు పితికె. ప్రభు. ౨.
౪౧ పా. ౧౩ పం.

సీ. అనివిలాపింప నూరార్చి యేటికిఁ గ్రేపుఁ బా
సి గొడ్డొఱలెడిపగిది నడలె,దు...జై. భా.
౬. ౨౬౫.

సీ. ఆహా మాదిగొడ్డు నెక్కి భిక్షాటనంబుఁ,

జేయఁ బోవుట యదియు మేల్పాచు చువ్వె.
హర. ౪. ౭౮.

చ. మడఁగి పడుండఁ బ్రానులకమంచపుఁగుక్కకి
నిల్వ నెల్లుపు,ల్లుడిపెకు నొండు రెం డెనుబ
గొడ్లకు నోరికిఁ బోఁక వ్రక్కకుఁగా, గుడు
వఁగఁ గూటికి న్నోలకుఁ గోకకు సీదిరము...
వేం. పంచ. ౧. ౪౩౩.

గొడ్డుఁగాఁకర. వి. (గొడ్డు¹ + కాఁకర.)-గొడ్డు
తనమునుపోఁగొట్టుకాఁకర-వంధ్యాకర్కోటకీ.
(సాల. ని. ౪౬౭ పా. చూ)

గొడ్డుఁబోతు. విణ. (గొడ్డు¹ + పోతు²) ౧. పిల్లలు
లేనివాఁడు;పిల్లలు లేనిది;కాపు లేనిది,ఫలింపనిది.
ఉదా:- గొడ్డుఁబోతువాఁడు, గొడ్డుఁబోతుది,
గొడ్డుఁబోతుచెట్టు, మొ.
౨. అప్రయోజకుఁడు. (శ. ర.)

గొడ్డురాలు=గొడ్రాలు. వి. ఔ. (గొడ్డు¹ + ఆలు)
వంధ్య యగుస్త్రీ.

చ...గొడ్డురాలి కిల నెక్కుడిమోహము లెంచి
చూడఁగన్. సారంగ. ౩. ౫౦. ప్రబంధ.
౭౬౦.

గొడ్డువోవు. అ. క్రి. (గొడ్డు¹ + పోవు) ౧. గొ
డ్రాలగు.

క. అని చదివి లవుఁడు రాఘవ, మనుజేశునితల్లి
వీరమాతఁట సీతా,జనని కుశలవుల నిరువు
రఁ, గనియు నకట గొడ్డువోయెఁ గడపట
ననుచున్. జై. భా. ౬. ౧౧౫.

౨. పౌరుషహీనుఁ డగు.

వ...వీర లందఱును గొడ్డువోయినవారలు పౌరు
షంబు గలమానిసి యిం దెవ్వఁడు ...భార.
ఉద్యో. ౧. ౩౫౨.

చ. మును మను గొడ్డువోయి రని ముష్కరతం
జెడనాడినట్టిమ,ర్జనుల ... భార. కల్యా. ౨.
౭౫.

౩. వ్యర్థ మగు.

చ...వీరిఁ బట్టి క్రు,ద్ధుఁడై బలిమూర్ఛఁ జేసిన
యుపాయము లన్నియు గొడ్డువోయె. నృసిం.
౪. ౧౩౫.

౪. సృష్టిలేక యుండు, ఉత్పత్తి లేని దగు.

గీ...సప్తార్ణవములు,నిండుకొని యుండెఁగా రిత్త
నింగిలోడఁ, గొంతకాలంబు శూన్య మై గొ
డ్డువోయె. శివరా. ౧. ౫౧.

గొడ్డేటు¹. స. క్రి. గుత్తకు తీసికొను, గుత్తయెత్తు.
(బ్రౌ,శ.ర-దీనికి క్త్వార్థమందే ప్రయోగము కనఁ
బడుచున్నది.)

గీ. బొడ్డుపల్లెకు గొడ్డేటి మోసపోతి,సెట్టు చె
ల్లింతుఁ డంకంబు లేదునూర్లు. వీథి. ౪౮.

గొడ్డేటు². విణ. వ్యర్థము. (గొడ్డు¹ + ఏటు?)

వ...రాకుండె నేని నేమును నీమువలి యున్నయుం
గుమత మటు గాక యొఱగొడ్డెంబున వలికి
నీవడ్డపాటు గొడ్డేటు గా బిడ్డపఱపం గలవా
ర మె...హర. ౨. ౧౩౨.

శా...బిడ్డలు లేనియీబ్రతుకు గొడ్డే యయ్యెఁ
జింతింపఁగన్. కవిక. ౧. ౩౮.

క్రి. విణ. ౧. వ్యర్థము గా.

గీ.... చెలియలికి నాకు గొడ్డేటు కలఁక పుట్టె.
క్రీడా. ౨౪౮. ప్రథ. ౮౩ పా. ౫ పం.

౨. దిక్కులేకుండఁ గా.

క. ఒడ్డారించి విషంబున,కడ్డము చను దెంచి కావ
నధికులు లేమిన్,గొడ్డేటు ద్రుంచి రా లన,బి
డ్డన నెడ లేక జనుల పృథ్వీనాథా. భాగ. ౮.
౨౧౭. (చి. ని. పా)

గొడ్డేటు³. వి. ఒకయడవి చెట్టు. (చి. ని.)

గొడ్రాలు=గొడ్డురాలు.

సీ. యతి మాతకమ్మ గొడ్రాలు దీక్షవత్ని మగనిఁ బాసినయింతి ముఱిపాలు. నైష. ౩. ౧౩౭.

శా. గొడ్రాలైనవధూటిజన్మ మది పేగోన్ నిష్ఫలం బిమ్మహిన్. వైజ. ౧. ౬౩. ఆం. భా. ౨. ౧౦౬.

గొణఁగు=గొడఁగు.

(మాట వెలువనీక నోటనే ఉచ్చరించు.)

సీ. పిలిచి పెట్టనివన్యభిక్షుకై కొనువాఁడె కోరి పెట్ట రటంచుఁ గొణఁగ సాగె. కువల. ౨. ౨౪.

ఉ. ...నాథులో,లోన గొణంగి తిట్టుచు... చెన్న. ౨. ౪౬.

గీ. నోర జగములమొకిమాని పేరు సారె, గొణఁగుచును వచ్చె జగడంపుఁగూటితపసి. అచ్చ. రా. యు. ౧౫౪.

గొణగ=గొడగ. వి. ఏడికోల లేనినాఁగలి.(శ.ర.)

గొణగొణ. వి. గొణఁగుటయం దగుధ్వనికి అనుకరణము. (శ. ర.)

జ: గొణగొణలాడు.

గొణగొణలాడు. అ. క్రి. (గొణగొణలు+ఆడు) గొణగొణయను. (శ. ర.)

గొణిపె=గొణిప. (శ. ర)

గొణిప. వి. తలుపు క్రింద తగిలించుటకై దారబంధము లోనగువానినిలువులయందు బిగఁగొట్టినచీల. (శ. ర-గొడిసె. వా)

గొతుపు. వి. నీలమణివిశేషము.

సీ. కప్పురా లనఁగను గనుపట్టు నీలము గొతుపువాఁ దద్భుత మతిశయిల్లు. ఆం.భా.౨.౧౬౭.

గొత్తు¹. వి. (సం. గుచ్ఛః.) గుత్తి.(గ్రా, చి. వి.)

గీ. జలరుహాము పువ్వుగొత్తులు మెప్పు వాళి,లవలివళ్ళముల జాపెతో యిని సహించు, నన్యవని తాంగతులితంబు లౌటఁ దావ, తాంగసమములుగామి నోహాంసయాన.

గొత్తు². వి. ౧. క్రమము, వరుస. ౨. నిశ్చయము. (గ్రా)

గొత్తు³. వి. పాసిపోయినవెన్న పాలు మొదలగువాని కంపు. (గ్రా, శ. ర.)

గొద¹. వి. (సం. క్షుధా. ప్రా. ఖురా.త. కురై) ఆఁకలి, క్షుత్తు.

సీ. ఆఁకలి యన గొద యనఁగ నాకొంట నాఁగను క్షుత్తుపేరు గాఁ దనరుచుండు. ఆం. భా. ౨. ౨౬౦.

జ: గొదగొను¹.

గొద². వి. (క. గొద) ౧. అతిశయము. ౨. త్వర. (చూ. గొదగొను².)

జ: గొదగొను².

గొదగొద. వి. పగ, విరోధము.

క. నా విని విహగము లను నయ,కోవిద యారంటి కేల గొదగొద పొడమెన్,జా వేల వచ్చె నోతువు,చే వానికి నింతపట్టు చెప్పుమా తెలియన్. వేం. పంచ. ౩. ౯౯.

గొదగొను¹. అ. క్రి. (√గొద¹) ఆఁకలిగొను.

సీ. కోల్పులి వీఁకమై గొదగొని లేళ్లకు నుఱుకుతెఱంగునఁ దత్తియుఁ జొచ్చి. భార. ఉద్యో. ౨. ౧౩౯.

ద్వి. అలమట వేతఁ జిత్రాంగి రావించి,గొదగొన్న పులివలెఁ గొలువుకూటంబు, వదరంగ విట్టుఅం తడరఁ గోపమునఁ,గాంతను జూచి భూకాంతుఁ డిట్లనియె. ద్వి. శ. సా. ౩. ౧౦౧ పా. ౧౨ పం.

క. గొదగొని సారంగంబుం, బొదివినసింగంబుకరణి...హరి. పూ. ౯. ౧౩౯.

గొదగొను². అ. క్రి. (√గొద2) ౧. విజృంభించు అతిశయించు. చెలరేఁగు.

క. కదిసినబలములు విచ్చినఁ, గదుపులఁ జెదరంగ
నీక గాండీవి వెసం,బొదివి యటు గడపె నవి
యును, గొదగొని తమపాలము సొచ్చి గోపా
లురతోన్. భార. విరా. ౪. ౨౮౧.

ఉ...చనుదెమ్ము లె మ్మనన్, ప్రాగరిమంబు వాపు
చు నొకించుక లేవఁగఁ బూను మాను నా,లో
గొదగొన్నసిగ్గునఁ జెలుల్ బలిమిం దను దివ్వెఁ
గోరుచున్. కళా. ౮. ౧౧౮.

క. ఒదవినకినుకం గొదగొని, గదగొని హలధరుఁ
డు రథముకండ్లును నొగలున్, జదిపి పతాక
యు సారథి,విదారణము చేసి మిన్ను ప్రీలఁగ
నార్చెన్. ఉ. హరి. ౪. ౨౪౬.

౨. త్వరపడు.

వ... రేయింటియాకఁటిపెల్లున గొదగొని కమిచి చంచువులం దిగిచి త్రుంచి యానుచు... భార. విరా. ౨. ౨౪౦.

గొదగొను^{3}. స. క్రి. వహించు, తాల్చు.

సీ...పూనెఁ దాల్చెఁ దొడిగె మోచె నాఁగఁ.
గీ. దాల్చె నా గొదగొనె ననఁ దనరు నా వ,హిం
చె ననుమాట గా... ఆం. భా. ౩. ౧౧౯.

గొనకొను. (చి. ని, బ్రా.) అ. క్రి. ౧. ఉద్యమించు, పూను. (ఈయర్థమున 'కొనకొను' అనురూపము గూడ శ. ర. లో కలదు.)

క. తనబలము నెదిరిబలమును, మనమునఁ జింతిం
ప కరుల మర్దించుటకై, గొనకొనినవాని కొ
ప్పమి, జనియించుట తప్ప దంద్రు శత్రుని
కైనన్. నా. పంచ. ౩. ౪౮.

చ...సధర్మవృత్తికిం, గొనకొనఁ డేని... భార. శాం. ౬. ౨౪౩. విక్ర. ౨. ౧౩౦.

౨. సమ్మతించు.

చ. జననముఁ జెప్పి యేఁ దెలుప సత్యము నమ్మర
కుంతిభాషణం,బని తనుజత్వజాతకృప నంబు
జమిత్త్రుఁడు పల్కె నేమిటం, గొనకొన నేరఁ
డయ్యె నినుఁ గూడ సుయోధనుఁ బట్టి యట్టి
కర్ణునకయి నీకు నేటికి మనోవ్యథఁ బొందఁ
గ నిట్లు పుత్రకా. భార. శాం. ౧. ౩౯.

౩. అతిశయించు.

ద్వి. గొనకొన్నప్రేమమైఁ గొలువు చాలించి. రం. రా. ఆర. ౧౮౦ పా. ౩ పం.

చ...ధ్వనుల్, గొనకొని పర్వ ... హరిశ్చ. ౩. ౯౭. రం. రా. ఉ. ౨౩ పా. ౧౮ పం.

౪. తెలకొను.

చ. గొనకొని యమ్మహాత్ముఁడు వికుంఠపురంబున
నున్నవాఁడు...భాగ. ౩. ౬౨౨.

రగడ. కుంభకోణమున గొనకొని కదలనిశార్ఙ్గధరు
నుపాసనచేసెద...హంస. ౪. ౨౧౩.

౫. తటస్థించు, సంభవించు.

ద్వి. పెను పొందఁగా సామభేదదానములఁ, గొన
రానికార్యంబు గొనకొనె నేని,మఱి గదా దం
డంబు...రం. రా. యు. ౨౭౯ పా.౧ పం.

౬. ఇది కొన్నిచోట్ల క్త్వార్థకరూపముతో వాక్యాలంకారముగా నుండును.

చ. గొనకొని వీఁడు నీకును శకుంతలకుం బ్రియనం
దనుండు చే,కొని భరియింపుము ... భార. ఆ
ది. ౪. ౧౦౪.

చ...గొల్లఁడుం,గొనకొని ముద్దుఁగన్నియకుఁ గో
రినయట్టిమగండు గల్గె నం,చును దనయాలుఁ
దాను నెదఁ జొక్కుచు నుండె ... నీలా. ౧.
౧౦౦.

చ. గొనకొని శోకవేగమునకున్...భా. రా. యు.
౧౫౫.

జ: గొనకొలుపు.

గొనకొలుపు. స. క్రి. (√గొనకొను)
(పురికొల్పు, ప్రేరేచు)

క...విక్రమమునకుం, గొనకొల్పి తిట్లు వీరల...
భార. ఆశ్ర. ౧. ౧౮౧.

గొనను=గొనపు^{2}. ఆం. భా. ౨. ౧౨౩.

http://telug817esis.com

గొనప¹=గొనము. వి. అఱిగిననాఁగేలు, జీర్ణలాంగలము. (శ. ర.)

గొనప²=గొనను. విశే. పొట్టివాఁడు, వామనుఁడు.

సీ... గొ,నను గొనప గొనిసె గునిసె గిఱుక తింగ ణా యనఁగను వామనాఖ్య దనరు. ఆం. భా. ౨. ౧౨౩.

ఉదా: గొనపకోడి. (శ. ర.)

గొనబారు. అ. క్రి. (గొనబు+ఆరు) మనోజ్ఞమగు, సొగసగు.

సీ. కోకనదాకృతి గొనబారె నీకొమ్మ స్తననాభివళిములు చరణయుగము. రసిక. ౩. ౬౨.

సీ. గొనబారునూఁగారు కొదమతుమ్మెద బారు... నీలా. ౧. ౫౮.

గొనబు. విశే. ౧. మంజులము, సొగసైనది,

చ...గొన బగుముద్దుమోము సమకొన్న మెఱుంగులకట్లదండయున్...శుక. ౩. ౧౦౫.

క...గొనబున్నెఱుఁగుంగరములు, చన వమరఁగ నిచ్చి...హంస. ౧. ౬౯.

గీ. గొనబు తియ్యంబు జాను తిన్ననిది బాగు, చొక్కటం బన వెలయు మంజులసమాఖ్య. ఆం. భా. ౩. ౧౪. నీలా. ౩. ౯౦.

౨. మసురము.

గీ. కుసుమరసమును గా దిది గొనబుజున్ను...శకుం. ౩. ౪౩.

౩. శ్రావ్యము.

గీ. గొనబుఁగోకిలరవములఁ గొంత సేపు. శకుం. ౪. ౮౭.

సీ. గొనబుఁబాటల నేర్పుఁ గుముదరసామోదసామోదమధుపశుద్ధాంతసమితి. వసు. ౩. ౨౭.

౪. సురభి, పరిమళించునది.

సీ. గొన బైనతట్టుపునుఁగను గోడలు వైచి మంచి గందంపుఁగంబములు నిల్పి. దశా. ౭. ౩౯.

౫. సొగసు, విలాసము.

సీ...గొనబు మెఱపము ముద్దు సొగసు...హొయలనఁగ విలాస మొప్పుచుండు. ఆం. భా. ౧. ౧౩౯.

జ: గొనకాఁడు, గొనబుకాఁడు.

గొనబుకాఁడు. విశే. (గొనబు+కాఁడు) సొగసు కలవాఁడు.

క. ఎన లేనిగొనబుకాఁడా, పెనుమిసుకుం దొగలు వొగడు పేరిమివాఁడా. అచ్చ. రా. సుం. ౭౧.

గొనము=గొనప¹. (బ్రా, శ. ర)

సీ...జీర్ణలాంగలసంజ్ఞ చెలఁగు గొనము. గీ. యునఁగ...ఆం. భా. ౨. ౨౩౨.

గొనము¹. వి. (సం. గుణః) సౌశీల్యాదిగుణము.

చ. గొనముల ప్రోక నీయనుఁగుఁగూఁతురు దీనితలంపు మాన్పఁగా, మనకు నశక్యము...భార. ఆర. ౬. ౧౭౪.

సీ. జడదారిరాయ యజ్ఞగమున నాడెంపుగొనమును వాఁడియుఁ గనికరమును. అచ్చ. రా. బాల. ౨౭. ఆం. భా. ౧. ౯౭.

గొనము². వి. (సం. గుణః.) గొనయము, వింటినారి.

సీ...గొన మల్లె నారి నా గుణము పరఁగు. సాం. ని. మాన. ౪౪. (ప్రమాణాంతరము లేదు)

గొనయము. వి. (సం. గుణః.) ౧. వింటినారి, మౌర్వి.

క. అని నెస నాదివ్యశరం, బనూనమంత్రప్రకాశ మగునట్టులు గా, గొనయమునఁ జేర్చి తిగిచినఁ,గని యశ్వత్థామ బాహుగర్వం బలరన్. భార. ద్రో. ౩. ౨౦౪.

క...సింగిణి,గొనయుం బెక్కించి ముల్కిఁ గూరిచి కడిమిన్. అచ్చ. రా. బాల. ౧౧౪. ఆం. భా. ౨. ౨౧౧.

౨. ధనురగ్రము, గనయము, వింటికొప్పు.

సీ. ధనురగ్రగుణములు దగు గొనయం బన...ఆం. భా. ౩. ౫౧.

గొనిసె=గొనసు. ఆం. భా. ౨. ౧౨౩.

గొనుగు=గొలుగు. వి. గుడఫలము. (శ. ర.)

గొప్ప. విశే. (ఎల్ల పరిమాణము మున్నగువానిలో) ఘనము, పెద్దది.

చ...పల్మఱుఁ గైకొని గొప్పతమ్మికెం,పులు...నీలా. ౧. ౬౧.

సీ...కప్పులు గొప్పులు గలవు మ్రింగ. దశా. ౧. ౧౩౭.

సీ.గొప్పకన్నులవాఁడు కోదండగుణకిణాంకము లై నముంజేతు లమరువాఁడు. విజ. వి. ౨. ౧౬౪.

ఉదా:-అతఁడు అదృష్టమువలన గొప్పపదవికి వచ్చినాఁడు. వారికి గొప్పపాండిత్యము కలదు.ఆయూరిలో గొప్పపెండ్లి జరిగినది.ఆయనమనస్సు చాల గొప్పది.

వి. గొప్పతనము.

(వ్యావ) వాఁడు గొప్పకోసము తంటాలుపడు చున్నాఁడు.

జ: గొబ్బండు.

గొప్పలు. వి. బ. ౧. మిరెపతోఁటమున్నగువానియందు కొంచె మెత్తుగా నుండెడుచోట్లు. (శ. ర.) ౨. గోపానసి, చూరుపట్టె. (చి. ని, శ. ర.)

గొబ. వి. (సం. గుహా. త. కెపి.) ౧. గుహ.

గీ. కలఁచునురవడిఁ బొడమునిబ్బరపుమ్రోఁత,
కొండగొబ లెల్లఁ జొచ్చి యొండొండ పెరుఁగు. హరి. ఉ. ౫. ౧౬౧.

౨. గొంది, మూల.

క. మార్జాలంబులు చెలఁగుమ, గర్జించెను గొబల నుండి...ఉ. హరి. ౫. ౩౬.

గొబడి. వి. పక్షివిశేషము, ఒకానొకపక్షి.

సీ. బిట్ట గొబడి డాబ బీసువ వద్రంగి గున్నంగి ...ఆం. భా. ౨. ౯౯.

గొబ్బండు. వి. (గొప్ప+పండు) పెద్దపండు.

సీ. పాకవేగారంభపరిపాటిఁ దమయంతిఁ బగిలిన పనసగొబ్బండ్లచేస,ము...పాండు. ౧.౧౧౯. (శ. ర. పా.)

గొబ్బన=గొబ్బున. అవ్య. ద్రు. (త. గొబ్బెన్) (శీఘ్రముగా.)

చ. విని సరసీరుహాక్షుఁ డతివిస్మితుఁ డై జలశూన్యకూప మ్మ,ల్లన కదియంగ నేఁగి కృకలాసము నొక్క తృణంబుఁబోలె గొ,బ్బన వెడలించె వామకరపద్మమునన్ ... భాగ. ౧౦ ఉ. ౪౫౬.

చ...శుభస్య శీఘ్ర మనుపల్కు నిజం బొనరింపు మన్న గొ,బ్బనఁ బతిచిత్తవృత్తి గని భట్టి...
క ... శుభలగ్నము నిర్ణయించి ... విక్ర. ౪. ౧౩౪, ౧౩౫. భోజరా. ౪. ౧౬౭.

గొబ్బరము. వి. (క. గొబ్బర.) ఎరువు, చేలకు వేసెడిపెంట. (బ్రౌ, శ. ర.)

గొబ్బి[1]. వి. (త. కొప్పి.) ౧. ధనుర్మాసదినములసాయంకాలములయందు గడపలకు ముందు బాలికలు పాటలు పాడి చేతులు తట్టుచు చుట్టివచ్చి జరిపించెడునొక వేడుక. (శ.ర.)

సీ...పాంగలికిఁ దేవలకును గొబ్బికిని...గీ...కొఱఁతపడకుండఁ గుండ లాకుమ్మ రిచ్చు.హంస. ౫. ౧౪.

౨. సమర్తాడినపుడు బాలికలు పాటలుపాడి చేతులు తట్టుచు చుట్టివచ్చి జరిపించెడునొకవేడుక. (శ. ర.)

గొబ్బి[2]. వి. క్షురము, గొలిమిడి కి. (దీనిపువ్వులు పచ్చగా నుండును.)

సీ...క్షురము విరాజిల్లు గొబ్బి యనంగను గొలిమిడి యన. ఆం. భా. ౨. ౫౬.

చూ: గొబ్బికాయలు.

గొబ్బికాయలు. వి. బ. (గొబ్బి² + కాయలు) ధాన్యవిశేషము.

సీ. గొబ్బికాయలు బలుగుత్తులు పాలమీఁగడలు శ్రీరంగాలు...గీ...ఆదియగు పేళ్లు గలుగు వడ్లు...హంస. ౪. ౧౨౭.

గొబ్బిలి. వి. ఉపయోగము లేని ఒకానొక చెట్టు. (శ్రా)

గొబ్బిళ్లు¹. వి. బ. ౧. బాల్యక్రీడావిశేషము.

సీ. కుప్పిగంతులు పిడిగ్రుద్దులాటలు పిల్లదీవులు గొబ్బిళ్లు గూవనాలు. గీ... ఆదిగా శైశవ క్రీడ లాడి రచట, రామకృష్ణులు...వి. పు. ౮. ౨౦౨.

సీ...బొమ్మరిండ్లు గుజగుజరేకులు గొబ్బిళ్లు... హంస. ౫. ౧౫౫.

(ఏనుఁగు)మ...పులులం గారెనుపోతులన్ మృగములం బోనీక శిక్షించుచున్, గొలఁకు ల్సొచ్చి కలంచుచు న్గిరులపై గొబ్బిళ్లు గోరాడుచున్. భాగ. ౭. ౩౫. (గొబ్బిళ్లుకోరాడు=గొబ్బిళ్లవలె-బాల్యక్రీడావిశేషమువలె-కోరాడు అని తోఁచుచున్నది. శ. ర)

౨. ఒకానొకపాట.

సీ. శిశుకునందములు గొబ్బిళ్లపాటలు కొప్పుసవరించు నేర్పు చేసన్నవగలు. శుక. ౨. ౪౩౩.

ద్వి. చెలఁగి వీనులఁ గేలు సేర్చి గొబ్బిళ్లఁ, బలు తెఱంగులఁ గూడి పాడెడువారు. అ. మ. క. ౨. ౭౪ పా. ౩ పం.

గొబ్బిళ్లు². వి. బ నమస్కారభేదము.

సీ... మ్రొక్కు దండము కేలుమోడ్పుఱఁగుడు, నాఁగఁ జెన్నొందును నతి తద్విశేషముల్ చేవిప్పు వెన్నెలచిన్ని పువ్వు, జోహారును జోహారు జోడాలు చెంగనాల్ డింగిళ్లు గొబ్బిళ్లు డెంకణాలు....అం. భా. ౨. ౧౮౫.

రగడ. వజ్రపురిని దావలమై చిక్కన, గోవప్రియునకు గొబ్బిళ్లనుచును. హంస. ౪. ౨౧౩.

గొబ్బున=గొబ్బన. అవ్య. ద్రు. ౧. శీఘ్రముగా.

సీ. తతవయోవిభవ కీలతకూన కాసన్న పున్నాగవిహృతి గొబ్బున నె యబ్బు. వసు. ౨. ౫౯.

మ...శే లె మ్మటం, చమితోత్సాహము మీఱ నెత్తె సురరాజ్యశ్రీసమాకర్షణ, క్రమపాండిత్యకలాపిచండిలభుజాకాండంబులన్ గొబ్బునన్. దశ. ౨. ౧౨౪.

సీ. జడితి గొబ్బున వేగ సరగు గ్రక్కున వడి వేగిర మనఁ దగు వేగమునకు. సాం.ని.మాన.౨౧.

౨. ఆకస్మికముగా.

ఉ...ఘృత మతిమాత్రఁ బోసినన్, గూరికి కూర్కి యాక్షణమ గొబ్బున మండినదీపమో యనన్. నైష.౩. ౧౧౬.

సీ. మఱుఁగువెట్టక డెంద మెఱిఁగించుకై వడి గొబ్బునఁ బయ్యెదకొంగు సడల. విక్ర.౧.౧౨౨.

గొబ్బుగొబ్బునన్=అతిశీఘ్రముగా, వేవేగ.

గీ. గొబ్బుగొబ్బునఁ దలయెత్తి కొండ ఱంపుఁ, జూడఁ జూడంగఁ బాగలు వీడి పడిన... సారంగ. ౧. ౧౨౩.

గొమలిరేకు. వి. మొగలిరేకు. (మొగలి-వర్ణవ్యత్యయముచే 'గొమలి' అయినదా?)

గీ. జాణవిప్రుండు సిగఁ దాల్చెఁ జందమామ, కొండనాలుక యగుచొక్కగొమలిరేకు. క్రీడా. ౧౮౬.

గొయి=గోయి. (దీనికి ప్రథమైకవచనమందే ప్రయోగము.)

చ...అతఁ డప్పుడు ముందట నుయ్యి వెన్కలోఁ, దగుగొయి యున్నలా గయినఁ దల్లడ మంద వణంకుమేనితోన్. విక్ర. ౩. ౭౧.

గొయ్యి=గోయి. (దీనికి ప్రథమైకవచనమందే ప్రయోగము. ఇది 'నుయ్యి' వంటిది)

thesis.com

గౌరక^{1}. వి. (సం. ఖురాలకః.) ౧. ఇనుపబాణము, అమ్ము.

గీ. ...ఒక్క, రెంటి గాని మహీనాథుఁ డొదిఁగి యేయ, గౌరకమే నుచ్చి ధరఁ గాఁడ శిరము విసరె, లేదస్పృశ్యాన మనుచుఁ దల్పెదు నవంగ. మనుచ. ౪. ౪౭.

సీ. చిన్నకేజయు నమ్ము చెలఁగును గౌరక నా... ఆం. భా. ౩. ౮౪. మనుచ. ౨. ౬౧.

౨. చిన్నయీఁటె.

క. ...రాజు...ఉరస్థలి నపుడా పిడికిటిగౌరకన్ వేయం, బిడికిటి బిట్టగసి బిల్లవిూటుగఁ బడియెన్. సారంగ. ౧. ౯౬. ఆం. భా. ౩. ౪౮.

జ: గౌరకకట్టె.

గౌరక^{2}. వి. (సం. ఖురాకః.) మృగవిశేషము. (శ. ర-కారెనుము, వనమహిషము. బ్రౌ.)

గౌరక^{3}. విణ. చింపిరి ?

వ. వికృతముఖంబును గౌరకవెండ్రుకలును మిడిగ్రుడ్లును...జాహ్నవీ. ౪. ౨౦.

ఆ. ..గౌరకవెండ్రుకలును గుజ్జుచేతులు నయ్యెఁ, దరుణులకుఁ బిశాచతనువు లొదవె. పద్మ. ౩. ౧౫౯.

గౌరకకట్టె. వి. (గౌరక^{1} + కట్టె.) అలుఁగు గలచేతికఱ్ఱ. (శ. ర. చేతియీఁటె, చిన్నయీఁటె-బ్రౌ.)

గౌరగ. వి. (క. గౌరగ=శైవభిక్షువు.) ౧. మైలారు అనుక్షుద్రదేవతను గొలిచెడియొకానొకమతము వాఁడు; ఆమతముది.

సీ. గౌరగయై మైలారుఁ గొనియాడు నొకవేళ నొసలిపై బండారుబనుపుఁ దాల్చి. కాశీ. ౭. ౨౩౦.

గీ. వీరమైలారుదేవరవీరభటులు, గొండ్లియాడుచునున్నారు గౌరగవడుము, పాడుచున్నది చూడు మర్థాభినయము, తాను సెట్టికసీలంత గాని లేదు. క్రీడా. ౧౪౩.

౨. భిక్షుకుఁడు.

క. పులిహూడుతిండిగౌరగం, గలిచియు నోచెల్ల యింత గల్పించెదు ... కు. సం. ౯. ౫౩౪, ౫౬౯.

౩. శివభక్తుఁడు.

ద్వి. గౌరగలుమ్మెత్తపత్త్రిరిఁ బూజసేయ, మరుతెత్తి వచ్చితో యురుతరాటంకి. బస. పు. ౩. ౬౪౫ పం.

(శివభక్తుఁ డగురాజాళవయును మాచి ముసిఁడి చౌడయ్య అన్నమాటలు.) ద్వి. డిగుడిగు గౌరగ నా కగపడితింక. బస. పు. ౫. ౪౪౭ పం.

గౌరగౌర. వి. వేగము. (శ. ర)

క. ఇరువంకలఁ దన్నుఁ బొదివి, గొరువంకలుఁ దుమ్మెదలును గోయిలలుం డక్కిరిచిలుకలుఁ బురిపులుఁగులు, గౌరగౌర రా మరుఁడు వెడలెఁ గొమ్మఁ గలంపన్. నీలా. ౩. ౧౧.

సీ. గౌరగౌరఁ బరువిడి...రసిక. ౧. ౧౧౩.

గౌరజె(ర్జె). వి. కాలిత్రోవ. (బ్రౌ)

గౌరము. వి. మిట్ట.

ద్వి... వాఁగుల మడులఁ బల్లముల, గౌరముల మడుఁగులఁ గొంపలవరిని. నవనాథ. ౪౬.(బ్రౌ)

గౌరవంక=గోరువంక.

సీ. ...శారికాఖ్య, గోరింక గోర్వంక గౌరవంక గోరంక గోరువంక యనంగ మీఱుచుండు. ఆం. భా. ౨. ౫౯. (వ్రాఁతప్రతిపా.)

క. గౌరవంకయాసమాటల, మరువంకఁ దలంతు గలిగె మగువకుఁ దమలో, వెర వింక నేమి కలదని, యిరువంకలఁ బొగిలి రప్పు డెంతయు వంతన్. విక్ర. ౭. ౬౧. (గొరువంక...వెరువింక. శ. ర. పా) విక్ర. ౭. ౪౯. యయా. ౨. ౨౪.

జ: గౌరవంకరాజనాలు.

గౌరవంకరాజనాలు. వి. బ. (√ గౌరవంక) ధాన్యవిశేషము.

ఉ...సుఖభోగులు పన్నసూదులు గొరవంకరాజ వాలు కాటుకరేకులు ... ప్రబంధ. ౧౧౨.

గొరిజె=గొరిసె.

చ. గొరిజలత్రొక్క వం బ్రిదిలి కుండలిభర్త యు
దుంగ...పోత్రి వై,ధర కదిలంబుగా నిడిన
తావకలీలఁ దలంతు మవ్యయా. నృసిం. ౩.
౩౬.

చ...ధరణ్, గొరిజలు మోపి మోప వన ఘోట
కముల్ వడిఁ బాఱుచున్నవి... ప్రబోధ. ౪.
౩౯. ఆం. భా. ౨. ౧౯౭.

గీ...మెకములు గెరలి బెదరి, గొరిజదాఁటుగఁ
బరుగెత్తి తిరిగి చూచె.... కువల. ౧. ౯౫.

గొరిసె=గొరిజె. వి. (సం. ఖురః. క. గొరిసె.)

చ. గొరిసెలయందమున్ గుఱుచకొమ్ములచందము
వెన్నుమందమున్... హరు వగుకామధేనువు
...దశా. ౨. ౨౨౪.

జ: గొరిసెగాలి.

గొరిసెగాలి. వి. (గొరిసె + గాలి.) పశువుల గొరిసెలనడుమ పుండై పురుగులు పడెడివ్యాధి. (శ. ర.)

గొఱక. వి. ౧. అడవిదున్న, కారుపోతు. (బ్రౌ.)

౨. కారుపోతుయొక్క అఱపు.

గీ. ఒక్కఁ డదుగెత్తి గొఱకవేయుమను డాఁచి,
నట్టిరిగి కెంకిఁ గని వీఁకఁ బట్టుటయును,మృ
గయు లందఱుఁ జని వెల్వరించి నిశిత, కాం
డములఁ జెండి రొకపెద్దకారుపోతు.మనుచ.
౪. ౪౮.

గొఱకు. విణ. (సం. క్షుల్లకః) నీచుఁడు, దుష్టుఁడు.

గీ. తాను జెడుట గాక తక్కినవారిని, జెఱుపఁ
జూచె నార గొఱకుఁబడుమ, వీని పెట్టు లైన
వినువక పాలియింప,వలయు ... నృసిం. ౪.
౮౬.

చ. గొఱకుఁదనంబు మీఱ ధరఁ గ్రుమ్మరుచుండు
దు ...దశకు. ౩. ౧౧. విజ్ఞా. ఆచా. ౧౩౯.

గొఱపము=కొఱపము. వి. ౧. గుఱ్ఱమును తోముటకుపయోగించు పనిముట్టు.

వ...పిడుకగొఱపంబులోమకంబునఁ బుటపుట
నై...కొదమతట్టువగుంపు...ఆము. ౪. ౩౫.

గీ. గొఱపమూ లేదు నీరార్చుగాడవ యెఱుఁగ,
గడ్డి వేయఁడు...శుక. ౩. ౪౦౮.

౨. (సం. క్షురప్రః.) కొఱపము, అర్ధచంద్రాకారబాణము.

ద్వి. కరగసంబులఁ ద్రెంచి కత్తులఁ గోసి, గొఱ
పంబులను దుస్సి కొఱవులఁ జాఁడి... రం.
రా. ఉ. ౫౨ పా. ౮ పం.

గొఱియపోతు. వి. (గొఱియ + పోతు) మేషము, మగగొఱ్ఱె.

గీ. మేర మీఱినగొఱియల మేఁకగముల, గొఱియ
పోతుల నటికి ప్రోగులుగ నిడ్డ,వెగ్గలపుఁబచ్చి
వంజుళ్లు...కదుపార మెసవి...అచ్చ. రా.
యు. ౨౩౧.

గొఱుగు(ర్గు). స. క్రి. (సం. క్షుర్.) క్షౌరము చేయు.

క. అలరుక్మి రుక్మవసనుఁడు, తలయును మూతి
యును గొర్గి తను విడుచుటకున్ ... భోజసు
తా. ౪. ౧౪౪.

చ...ధరణీపతి...నిష్ఠురభాష లాడి... తల గొ
ఱిగింపఁ బంచె నొకతప్పుచు గావరుగా నృ
పాలకుల్. కాశీ. ౧. ౪౮. భాగ. ౧౦ పూ.
౧౭౭౦. ఆము. ౬. ౭౧. భార. అర. ౬. ౨౫౦.

వి. గొఱుగుట, వపనము.

గొఱుగులువడు=గొఱఁగఁబడినవగు.

చ. గొఱుగులువడ్డవెండ్రుకలు గ్రూరపుఁజూపులుఁ
గోరదాడలున్...కల్గిన బ్రహ్మరాక్షసుం,డు...
పద్మ. ౨. ౧౯౧.

గొఱుపడము=గోరుపడము. వి. నల్లకంబళము.

ద్వి. వఱదఁ బోవునెఱుఁగు గొఱుపడం బనుచు, నెఱుఁగక యీఁతకాఁ డేఁగి పట్టుకొనును. బస. పు. ౩. ౧౧౩౪పం.

ద్వి. నెఱి నెన్నిమాఱులు నీళ్లలోపలను, గొఱుపడం బుడికిన మఱి తెల్ల నగునె. బస. పు. ౭. ౭౬౫పం. చెన్నబ. ౩. ౩౧.

గొఱె(ఱియ)=గొఱ్ఱె. వి. ౧. (సం. కురరీ. క. తు. కురి) మేషి; మేషము.

చ...గొఱెకోళ్లు...చట్టులు చట్టిమూఁతలుం, గలుగుమలాలగేహముప్రఘాణము చేరిరి పాండునందనుల్. పాంచా. ౨. ౮. భార. భీష. ౧. ౨౯౬.

క...గొఱియలపాఁడియును దఱ చగుఁ...భార. ఆర. ౮. ౨౯౫.

చ. గొఱియల మేఁకపోతులను గొమ్మపొటేళ్లను గావుకొందు, వు...కాళికేశ్వరి. వీథి. ౮౧.

౨. మూర్ఖప్రాణి, తెలివిమాలినజంతువు.

ద్వి. కొఱగానిజడభులకొయ్యనగాండ్ర, గొఱియలవార్తలు గూడునే త్రవ్వ. బస. పు. ౫. ౯౧ పం.

గొఱియలనూను, గొఱియగొంగ=తోడేలు.

సీ...తోడేలు గొఱియలనూడన వృక మొప్పు...సాం. ని. తిర్య. ౪౬. వేంక. తిర్య. ౯౫.

జ: గొఱియపోతు.

గొఱ్ఱు. వి. దే. ౧. దున్నినపొలమును చదునుచేయుసాధనము.

సీ కోళ్లగూండ్లును గొఱ్ఱుకుఱుగాఁడి యేడికోలలు కాఁడి పలుపులు గలుగువటుక. శుక. ౨. ౮౦౭.

సీ. గుంటక నాఁగను గొఱ్ఱు నా...కృషి, సాధనభేదముల్...ఆం. భా. ౨. ౨౩౩.

౨. ముప్పదిరెండుకుంటలకొలఁది. (శ. ర.)

గొఱ్ఱె(ఱ్ఱియ)=గొఱె.

సీ. కోకలుఁ దూకలుఁ గొఱ్ఱెలుఁ బఱ్ఱెలుఁ...నీలా. ౨. ౮౧.

గీ. గొఱ్ఱె గొఱ్ఱియ యనఁగను గొఱలు మేషి. ఆం. భా. ౨. ౨౬౫.

(గొర్లు అనుబహువచనాంత మొక్కచోఁ గనఁబడుచున్నది.)

సీ. తొట్రించి గొర్లలోఁ దోడేలు సొచ్చినట్లేగబ్బి తేళ్ల నట్టెట్టుసేయు. సారంగ. ౧. ౯౨.

గొల=గెల, గొలక¹. వి. (బ. గొలలు, గొళ్లు-సం. గుచ్ఛః. క. గొలె. త. కులై.)

(పూవులు పండ్లు మొదలగువాని) గుత్తి.

చ...తొలుగుబ్బలిఁ గొండగోఁగుపూ, గొలయలరించె నాఁ బొడిచెఁ గోకనదాప్తుఁడు...పారి. ౨. ౬౯.

గీ. వాయు చెట్టునఁ దనుదాన యూరఁబండి, నట్టిపరువంపురసదాడి యరఁటిపంటి, గొలలు చక్కర నెయ్యి మక్కువ నొసంగ. శుక. ౨. ౩౪.

సీ...మనసింహమధ్య గోరనె పూనుకొని కబంధము వాపె నీగజగమనఁ బొదివి. గీ. రాజముఖులార వరముఖాంభోజలార, చారుబిసబాహులార రంభోరులార, కందఁగా నేల ముడుఁగుచుఁ గుంద నేల, కుళ్లఁగా నేల తలవంపుగొళ్ల వేల. చంద్రా. ౮. ౨౫౭.

గొలక¹=గొల.

(పూలగుత్తి.)

గీ. పొడుపుమలపొన్నపై నెలపువ్వుగొలక, నెలకొన నొకింత నగియె నాఁ దెలుపు దోఁచె. హన. ౮. ౧౮.

బ. తాటిచన్నులు (శ. ర-గులకలు. వా)

గొలక². వి. కలకలధ్వని, గొల్లు.

సీ...కలకలధ్వని దోఁచు నలబలం బన హాళాహాళి యనంగ, గొల్లన గొలకన గొల్లన రొద యన...ఆం. భా. ౧. ౧౨౧.

గోలగోల=కోలకోల. వి. ౧. కలకలధ్వని.

సీ. జమిలిముక్కాలిపిపాళిబల్లోఁతకుఁ గోదవకోయిలచాలుగోలగోలలకు. గీ... మిగుల నెదనోడి యాడు నమ్మించుఁబోఁడి. నీలా.౩.౧౫.

౨. ధ్వన్యనుకరణము.

వ...కలికినునుసోగవలుకులకలకలంబున గోలగోలమను కౌతుకాగారంబు సొత్తెంచి. మనుచ.౫. ౭౫.

గోలిమిడి. వి. ఖురము.

సీ...గొలిమిడి నీరుబచ్చలి...హంస. ౪. ౧౦.

సీ...ఖురము విరాజిల్లు గొబ్బి యనంగను గొలిమిడి యన. ఆం. భా. ౨. ౫౬.

గోలివె. వి. తృణవిశేషము. బ.తృణధాన్యవిశేషము.

సీ...తృణధాన్యములు చెలంగు, గునుకులు దూసరుల్ గోలివె లనంగను ... ఆం. భా. ౨. ౨౩౯.

గోలుగు=గోనుగు. (బ్రౌ, శ. ర)

గోలుసు. వి. (క. గొలసు.) ౧. కుక్క మొదలగు వానిని గట్టెడుశృంఖల; సంకెల.

(జాగిలముయొక్కవర్ణన) వ...పసుపార్చి కట్టుఁగంబంబులకుం దార్చి బంధించినకుందనంపు గొలుసులు గల్లుగల్లుమనంగ. మనుచ.౪. ౨౭.

సీ. శుకశదంబము గొలుసులచే నిబద్ధమై వారాంగనాగారకారఁ బడఁగ. ఆము. ౨. ౪౩.

౨. గొలుసువలె నుండి మెడ చేతులు మున్నగు వానియందు ధరింపఁబడెడి యాభరణవిశేషము.

సీ...గొలుసన లలంతికావిశేషం బగు ... ఆం. భా. ౨. ౧౪౯.

(వ్యవ)వాఁడుచేతిగొలుసులు తాకట్టుపెట్టినాఁడు.

గొలుసుకట్టువ్రాఁత, గొలుసుమోడివ్రాఁత=గొలుసువలె అక్షరములు కలిసియుండువ్రాఁత. (చి.ని.)

జ: గొలుసుగొను.

గొలుసుగొను. అ. క్రి. (గొలుసు+కొను) గొలుసువలె నుండు,ఒకదానితో నొకటి యంటియుండు.

గీ. ఆదిశబ్దంబునకు మీఁద నడుపదము, దగువిశేషణములతోడఁ దగిలి వచన, గొలుసుగొని యర్థసంగతిఁ గూడెనేని, నదియు నేకావలీసంజ్ఞ నడరునండ్రు. కావ్యా. ౬. ౨౧.

గొల్ల[1]. వి. (సం. గోపాలః. ప్రా. గోఅలా.క. గొల్ల) ౧. పసులమేపియు పాలు నెయ్యి అమ్మియు జీవించుజాతి.

ఉదా: గొల్లది. గొల్లవాఁడు.

సీ. గొల్లయిల్లాండ్రతోఁ గోడిగింపులుఁ జేసి చరకామినీసహోదరతఁ బూన. పారి. పీఠి. ౧౭.

౨. గొల్లజాతివాఁడు, గోపుఁడు.

క...తా నప్పుడు గొల్ల మెచ్చెఁ దనకులకాంతన్ నా. పంచ. ౧. ౪౫౫.

ఉ. ఎక్కడిమాట గొల్లతన మించుకయేనియు లేదు నీదెసన్...భార. విరా. ౧.౨౮౧.ఉ.రా. ౨. ౨౨౧.

జ: గొల్లఁడు, గొల్లత, గొల్లపల్లె, గొల్లసివాలు, గొల్లెత.

గొల్ల[2]. వి. ౧. ద్వారపాలుఁడు.

క. ఇదియే మించుక వారిం, చెద మనుచుఁ గడంగ నీదుచిత్తమునకు రా,దదరిపడి మొన్న గొల్లల, నదటుఁ బొడిపించువాఁడవైతి నరేంద్రా. పరమ. ౩. ౬౪.

సీ. వెలిహజారంబున నిలిచి గొల్లలు నిల్పఁ బలికినే వచ్చుట దెలుపుఁ డనుచు, నవసరంబులవారి ననుసరించిన వారు సముయంబు గాదని జాగుచేయ. దశా. ౨. ౯౭.

౨. ధనపాలుఁడు, కోశాగారమును కాపాడువాఁడు. (శ.ర, బ్రౌ)

ద్వి. తొలుత మంత్రి పురోహితులు యువరాజా, దళవాయి గొల్ల లంతఃపురీకర్త. రం. రా. అయో. (శ. ర)

గొల్లఁడు. విణ. (√ గొల్ల¹) మూర్ఖుఁడు.(గొల్లవాఁడు మూర్ఖుఁ డగుట లోకప్రసిద్ధము)

క. ఒల్లనిసతి నొల్లనిపతి, నొల్లని చెలికాని విడువ నొల్లనివాఁడే, గొల్లండు కాక ధరలో, గొల్లండును గొల్లఁ డౌను గుణమున సుమతీ. సు. శ. ౨౩.

వి. ఆలకాపరి, ప్రేఁడు.

క. గొల్లఁడు వ్యాధుఁడు రజకుఁడు, కల్లమ్మెడు వాఁడు లోనుగాఁ గొందఱు దా, రిల్లాల ప్పరువం దగు,నిల్లు నడపుదనవు దాని కిచ్చినకత నట్. విజ్ఞా. వ్యవ. ౮౦. వేమన. ౨. ౨౯౪.

గొల్లజిడ్డు. వి. నాగిని ?.

గీ...నాగిని యగు, గొల్లజిడ్డన... ఆం. భా. ౨. ౬౬.

సీ...దొండతీఁగె ముల్లంగి గొల్ల,జిడ్డు... హంస. ౪. ౧౦. ('గొల్లజీఁడు' అని ముద్రి, ప్రా.పా)

గొల్లత. వి. (గొల్ల¹ + త) గొల్లది, గోపిక.

ఉ. గొల్లతల న్వ్యరాళి తగఁ గొల్చెడు కృష్ణుఁడు ...మొ. రా. పీఠి. ౩. హరి. పూ. ౫. ౨౨౩.

గొల్లదొండు. వి. మత్స్యవిశేషము.

గీ. అల్లెద మ్మువ్వఁజేఁపయు గొల్లదొండు, పరిగె రొయ్యాగియఁగుమీలఁ బట్టు నతఁడు. హంస. ౪. ౧౯౭.

గొల్లపల్లె(ల్లియ). వి.(గొల్ల¹ + పల్లె.) ఘోషము ప్రేపల్లె.

గీ...ప్రేపల్లె యనిన,గొల్లపల్లె యనంగను ఘోషమగును. ఆం. భా. ౨. ౨౩.

గొల్లము. వి. (చి. ని, క. ర-క. కొళ) ౧. పడియ, నీళ్లగుంట.

గీ. కూడి గిరులఁ దరులు గొల్లంబుఁ బల్లంబు, నరసి మిట్టపుట్ట లడవిఁ దడవి, రూపి తొలులు గొలులు నోలంబు సాలంబు, నూచి క్రంత గుంతఁ జొచ్చి వచ్చి. ఉ. హరి. ౫. ౩౧౧. (శ. ర. పా.)

౨. (క. కొళ్ల) పల్లము.

ద్వి. మెల్లన సాగుచు మెట్టు మెట్టుచును, గొల్లముల్ డిగ్గుచుఁ గురువ లెక్కుచును. పండితా. పర్వ. ౩౪౭ పా.

ఆ...ఎల్లగుహాలయందు, వెదకి రూలములు వివేకించి చలుల భావించి గొల్లములకుఁ బంచె దృష్టి. భోజరా. ౫. ౫౩.

గొల్లసివాలు. వి. బ. (గొల్ల¹ + సివాలు.) గొల్లవాఁడు సివమెత్తి పాడెడుపాటలు.

సీ. ఒక్కండు పట్టుగా నూఁకొనఁ దబ్బిబ్బుపాటు గొల్లసివాలు పాడుకొనుచు. కువల. ౨. ౧౧౪.

గొల్లియన,గొల్లెన. వి. ఒకవిధ మైనగుడారము.

క. పసిఁడిజలపోసనంబుల, నసమరుచిం బొలుమ గొల్లియన లున్నతిఁ బెం,పెసఁగం బసిండిగుబ్బలి, పసినిమఁగులగతిఁ దదంకభాగస్థములై. కవిక. ౨. ౯౬. (శ. ర. పా)

మ...పుష్కరసరఃపార్శ్వంబునం దల్లి గొ,ల్లెన లెత్తింతు...ఉ. హరి. ౪. ౨౦౬.

ద్వి. గుడారముల్ దెరల్ గొల్లెనల్ బన్ని. పండితా. పర్వ. ౩౫౦ పా.

జ: గొల్లెనబండి.

గొల్లు. వి. ౧. కలకలధ్వని, గల్లు.

సీ...కలకలధ్వని దోఁచు వలబలం బన హాళాహళి యనంగ, గొల్లన గోల కన గల్లన రొద యన...ఆం. భా. ౨. ౧౨౧.

గీ. గొల్లుగాఁ గూఁక లిడుచు గగ్గోలునేసి ... అధ్యా. రా. యు. ౨౨౭.

౨. నవ్వుట నక్క కూయుట మొదలగువానియం దగుధ్వనికి అనుకరణము.

ఉ... గొల్లున నవ్విరి ప్రౌఢభామినుల్. భాను. ౨. ౪౭. ఉ. హరిశ్చ. ౩. ౩౦.

క. గొల్లునఁ గూసెడినక్కలు, పెల్లార్చి యదల్చు భూతబేతాళంబుల్. సానందో. ౨. ౭.

గొల్లుమను=౧. మిక్కుటమగు, అతిశయించు.

సీ. పాదుక కెట్టుచోఁ బటువేత్రధరసౌవిదల్లసాహోధ్వనుల్ గొల్లుమనఁగ. ఇందు. ౨. ౧౨౩.

౨. ఏడ్చు.

ఉ...కాసకు రాఘవుండు పోఁ, గా నిపు డెంత పుట్టెఁ గడగండ్లనువార్తలు మిన్నుముట్టె బి, ట్టైనగ కెల్ల గొల్లుమన నాగత మయ్యెఁ బ్రభాత మంతటన్. చం. రా. ౮. ౭౫.

(వ్యవ) వానిప్రాణము పోయినతోడనే యింటిలో నందఱు గొల్లుమన్నారు.

గొల్లెత=గొల్లత. వి. (గొల్ల^{1} + ఎత) గొల్లది, గోపిక.

ద్వి. గొల్లెతరూపంబు గొల్లెతయిల్లు, గొల్లెతయున్నయుంకువయుఁ జెప్పుటయు. బస. పు. ౨. ౫౨౫ పం. పండితా. దీక్షా. ౭౩ పా. వేం. పంచ. ౧. ౫౭౮.

గొల్లెనబండి. వి. (గొల్లెన + బండి) గూఁడుకట్టిన బండి.

ఉ. పల్లకులన్ మహోష్ట్రముల భద్రగజంబుల నందలంబులన్, గొల్లెనబండులన్ నడకగుఱ్ఱపు మోటులవేసడంబులన్, బెల్లుగ నెక్కి పౌరజనబృందము వోఁ బురినైదునాళ్లు భూ, వల్లభుఁ డుండి తాఁ గదలె వాయుజముఖ్యులతోడ వేడుకన్. జై. భా. ౨. ౧౧౩.

గొవరు. వి. తాపము. (చూ. గొవరువోవు.)

జ: గొవరువోవు.

గొవరువోవు. అ. క్రి. (గొవరు + పోవు) తపించు.

గీ. కొన్ని దేశంబు లెండచే గొవరువోయె. కాశీ. ౧. ౧౩౭. (శ.ర)

గొహోరు. వి. ౧. అంతు, పెద్దమ్రోత.

సీ...అంతు గొహోరు గోర వన వెలయు, నాఘోషణసమాఖ్య...ఆం. భా. ౧. ౧౧౫.

౨. బాధ.

పంచచామరము. జొహారు మీకుఁ జల్లఁగాఁగఁ జూడుఁ డోసమీరకం, జహారులార మంట మారి శంబరారిఁ గూడి నన్, గొహోరుసేయ నేల సాకకున్...సారంగ. ౨. ౯౦. (గొహోరుసేయు=బాధించు) కువల. ౫. ౧౯. విజ. వి. ౩. ౮౯.

గో

గోండము. సం. వి. అ. పుం - వృషభముయొక్క అండమువంటిది - ఉబుకుబొడ్డు, పెద్దబొడ్డు.

గోండుఁడు. సం. విశ. (అ. ఆ. అ)-వృషభముయొక్క అండమువంటిబొడ్డు గలవాఁడు - ఉబుకుబొడ్డువాఁడు, పెద్దబొడ్డువాఁడు. వి. అ. పుం. కొండలందు నివసించునొకపామరజాతివాఁడు.

గోండ్రించు=గోండ్రిలు. అ. క్రి. (√గోండ్రు.) -ఎలుఁగు మొదలనవి-కూయు.

ద్వి. గాటుగాటు గోండ్రించి కోఱ లాండొంటఁ, గటకటఁ దాఁకింప గర్భంబు గలఁగి. నవనాధ. ౩భా. (శ.ర)

గోండ్రింపు=గోఁడిరింపు. వి. (√గోండ్రించు)-పులి మున్నగువాని-కూఁత. (వా)

గోండ్రిలు(ల్లు)= గోండ్రించు. అ. క్రి. (√గోండ్రు.)-పులి మొదలగునవి-కూయు.

ద్వి. బిలముల గుహలందు బెబ్బులుల్ చిఱుత, పులులు గోండ్రిలుచుండు...ద్వి. నల. ౩. ౧౯౭ పా. ౧౯ పం.

సీ. కినిసి గోండ్రిలుచుఁ బైకొనువంచనఖముల బారుటేఁటెల డింపుపడిచి చటిద. కృ. శతం. ౧. ౬౧.

http://telugu...esis.com

గోండ్రు. వి. (ఎనుపోతు, మొ.) అఱచుటయం దగుధ్వనికి అనుకరణము. (ఆమ్రేడితరూపము-గోండ్రుగోండ్రు.)

చ... ఆ,కళవుల నాడువాలభుజగిం గని గోండ్రని యంగలార్చుచున్... ఆము. ౩. ౧౯.

గీ. గోండ్రుగోండ్రని గర్జించుఁ గొంతతడవు, కోరచూపుల వీక్షించుఁ గొంతతడవు. వరాహ. ౧౧. ౭౬.

జ: గోండ్రించు, గోండ్రింపు, గోండ్రిలు.

గోఁకు. స. క్రి. గీఁకు, బరుకు. (శ. ర, చి. ని, బ్రౌ.)

గీ... శిరము గోఁకంగఁ దగ దిరుసేత... భార. అను. ౮. ౧౦౨.

జ: గోఁకుడుపాఱ.

గోఁకుడుపాఱ. వి. దోఁకుడుపాఱ. (శ. ర, చి. ని)

గోఁగు=గోను. వి. (క. గోగి) ౧. కర్ణికారము, కొండగోఁగు.

చ... కోంకణంబు గోఁ,గును గనకంబు కేసరము గ్రోవియు వావిలి పొన్న మావియున్. వసు. ౩. ౧౮౬.

శ్లో. సల్లాపతః కర్ణికారః.

౨. ఊరగోఁగు, పిలువు.

సీ... గోఁగు బొట్టుగు చిక్కి గోఁగు కొండగోఁగు... హంస. ౮. ౧౧. ఆం. భా. ౨. ౮౩.

జ: గోఁగులమ్మ.

గోఁగులమ్మ. వి. (గోఁగులు+అమ్మ) ఒకానొక గ్రామదేవత

గీ. దక్షవాటికపశ్చిమద్వారభూమిఁ, బ్రతివసించును సర్వాంగరమ్య యగుచు ... కోమలార్ధేందుధరుకొమ్మ గోఁగులమ్మ. భీమ. ౧. ౯౮.

గోఁచి. వి. కౌపీనము, కచ్చడము.

గీ. గోఁచి యనఁ గచ్చడం బన గోణ మనఁగ, బొట్ట పంచనఁ గౌపీనము దనరారు. ఆం. భా. ౨. ౧౫౭.

సీ. ముందటిది కుక్కిడి మొలత్రాటఁ దవిలినతోఁక గోఁచులవెంటఁ దూలువారు. ఉ. హరి. ౧. ౧౦౨. ప్రభా. ౧. ౧౦౨.

జ: గోఁచికట్టు, గోఁచికాఁడు, గోఁచిపాఁత, గోఁచిబాఁపఁడు, గోఁచివాఁడు.

గోఁచికట్టు. వి. (√ గోఁచి.) కౌపీనధారి, బ్రహ్మచారి.

గీ. ఆస లన్నియు మొద లంటఁ గోసియున్న, గోఁచికట్టున కటువంటిగొడవ గడచు, రాక మెడఁ జుట్టుకొనియె నూరక యకార్య, కరణశీలుర కెప్పాటఁ గలదె సుఖము. పాండు. ౫. ౨౩౮.

గోఁచికాఁడు. వి. (గోఁచి+కాఁడు) బ్రహ్మచారి. (శ. ర.) విణ. గోఁచిమాత్రము మిగిలినవాఁడు, దరిద్రుఁడు.

ద్వి. రాచకూఁతును గొని రవ్వ గాకుండ, దాఁచినవిూమూలధన మెల్లఁ బెట్టి, గోఁచికాఁడై దానిఁ గొనుచు నేతెంచి. ద్వి. హరిశ్చ. ఉ. ౧౦౫౧౪౦.

గీ. అరివేరంబురీతి నిం దందుఁ దిరిగి, గోఁచికాఁడయ్యెబాఁపనకోడెకాఁడు. ప్రబంధ. ౭౫౮. భల్లాణ. ౫౪ (శ. ర.)

గోఁచిపాఁత. వి. (గోఁచి+పాఁత) గోఁచిగుడ్డ.

గీ. కుక్కిమంచము బొంతయు గోఁచిపాఁత, యూఁతకోలయుఁ గుంపటియును... శివధ. ౫. ౬౮.

గోఁచిపాఁతరాయఁడు=దరిద్రుఁడు.

ఆ. పేర్మి నదరుచుండె పిక్కచెనరు లేక, యూఁడవచ్చుఁ బేద యులుకు దక్కి, రమణ గోఁచిపాఁతరాయఁడు దొంగల, మిండఁడనెడిమాటమేలు దెలిసి. కుచేల. ౩. ౮౭.

గోఁచిబాఁపఁడు. వి. (గోఁచి+బాఁపఁడు) బ్రహ్మచారి.

సీ. [illegible] గోఁచిబాఁపఁడు నాఁగ బ్రహ్మ

చారికిఁ బేళ్లు వడచు ధరిత్రియందు. ఆం. సం. మాన. ౨. ద్వి. హరిశ్చ. ఉ. ౧౪౦౩ పం.

గోఁచివాఁడు.=గోఁచికాఁడు. (గోఁచి+వాఁడు) (బ్రహ్మచారి)

(ఆంజనేయునిమాటలు.) గీ. ప్రతినవబ్రహ్మచర్యాప్తి భవ్యతరత, పోటలంబునఁ గడు చీఱు వోనిగోఁచి,
వాఁడ ననుచు నిజానుభావంబుఁ దెలిపి. హ. న. పీఠి. ౧౧.

గోఁజాట. వి. (√గోఁజు) గోఁజాడుట. (ఉదా: ఇదేమి ఎప్పుడు చూచినను ఈగోఁజాట-శ. ర.)

గోఁజాడు. స. క్రి. (గోఁజు+ఆడు-స్వార్థమున) పీడించి ఆడుగు. (ఉదా: ఏల ఊరక గోఁజాడుచున్నావు. శ. ర. బ్రౌ)

గోఁజు. వి. ౧. పీడ, బాధ.

ఉ. శైలవరేణ్యగర్భకలశాంబుధిరత్నమ కోడెప్రాయపు,
న్వేశఁ దపం బటంచుఁ దలపెట్టెదిగోఁజులు చూడఁ
జాల....పార్వ. ౪. ౧౩౧.

౨. గోఁజాట. పీడించి అడుగుట. (శ. ర.) స. క్రి. పీడించి యడుగు. (శ. ర.)

జ: గోఁజాట, గోఁజాడు.

గోఁటు. వి. ౧. కోకయంచున చేర్చి కుట్టెడుసన్నని సరిగపట్టె. (బ్రౌ. శ. ర.) ౨. ఒయ్యారము. (శ. ర.) ౩. రేఖ. (శ. ర.) ౪. హస్తభూషావిశేషము.

గీ....గోఁటు ముంగామురు వన,హస్తభూషావిశేషంబు
అలరుచుండు. ఆం. భా. ౨. ౧౪౮.

జ: గోఁటుకత్తె, గోఁటుకాఁడు.

గోఁటుకత్తె. విణ. (గోఁటు+కత్తె) ఒయ్యారము కలది. (శ. ర.)

గోఁటుకాఁడు. విణ. (గోఁటు+కాఁడు) ఒయ్యారము కలవాఁడు. (శ. ర.)

గోఁదు. వి. బందన, బంక. (శ. ర.)

గోఁదురు=గోఁదురు కప్ప. (శ. ర.)

గోఁదురుకప్ప. వి. పెద్దజాతికప్ప, మండూకభేదము.

సీ....గోఁదురుకప్ప కప్ప....హంస. ౪. ౧౮౬.

గోకంటకము. సం. వి. అ. పుం. న. ౧. స్థపుటము. నిమ్నోన్నతప్రదేశము. ౨. గోవుగొరిజ,గోవుడెక్క. ౩. పల్లేరు†

గోకర్ణము. సం. వి. అ. పుం. ౧. సర్పవిశేషము. ౨. జుత్త, చాఁప బడినబొటనప్రేలిఉంగరపు ప్రేలినడిమి కొలత. ౩. దక్షిణదేశమందలి ఒకశివక్షేత్రము. ౪. కణుఁజు, మృగభేదము. ౫. అశ్వతరము, కంచరగాడిద. ౬. గణదేవతావిశేషము. ౭. ఆవుచెవియాకారము గలపాత్ర.

గోకర్ణి. సం. వి. ఈ. స్త్రీ-ఆవుచెవులవంటియాకులు గలది-మూర్వ, చాఁగ†

గోకిరాట. సం=గోకిరాటిక.

గోకిరాటిక. సం. వి. అ. స్త్రీ-కూయుచు పరువెత్తునది-శారిక, గోరువంకపిట్ట.

గోకిలము. సం=గోకీలము. (కల్ప)

గోకీలము. సం. వి. అ. పుం-భూమికి మేకువంటిది- ౧. రోఁకలి. ౨. నాఁగలి. (కల్ప.)

గోకులము. సం. వి. అ. న. ఆవులమంద. ౨. గోష్ఠము, పసులసాల. ౩. వ్రేపల్లె.

గోకులికుఁడు. సం. విణ. (అ. ఆ. అ) ౧. అడుసునఁ బడినయావునకుఁ దోడ్పడనివాఁడు. ౨. కేకరుఁడు, మెల్లకంటివాఁడు (మే. వి.)

గోకృతము. సం. వి. అ. న. గోమయము, ఆవుపేఁడ. (వాచ.)

గోక్షురము. సం. వి. అ. పుం. ౧. ఆవుగొరిజ. ౨. పల్లేరు†

గోగృష్టి. సం. వి. ఈ. స్త్రీ. ఒకమాఱు ఈనినయావు.

గోగ్రంథి. సం. వి. ఇ. పుం. ౧. గోష్ఠము, పసులసాల. ౨. [illegible] ౩. బెండ†

గోఘృతము. సం. వి. అ. న. ౧. ఆవునెయ్యి. ౨. -భూమికి నేయివంటిది-వాననీరు. (త్రి. ని.)

గోఘ్నుఁడు. సం. విణ. (అ. ఆ. అ) గోవును చంపినవాఁడు. (అమనుష్యకర్తృకమైనపుడు స్త్రీ లింగమున ఈకారాంతము అగును.) వి. అ. పుం-ఆతిథ్యమున ఎవరికొఱకు గోవు చంపఁబడునో వాఁడు-అతిథి.

గోచందనము. సం. వి, అ. న. గోశీర్షమను చందనము. పచ్చచందనము.

గోచరము. సం. విణ. (అ. ఈ. అ) ౧. భూచరము, భూమియందు తిరుగునది. (మనుష్యాది) ౨. పసులు మేయునది; పసులు తిరుగునది. (పొలము, మొ.) వి. అ. పుం. ౧. ఇంద్రియార్థము, ఇంద్రియములచే గ్రహింపఁబడు విషయము. (రూపరసాది) ౨. జ్ఞానాది విషయము.

శ్లో. అవాఙ్మనసగోచరం. సం. రఘు. ౧౦. ౧౫

౩. స్థానము.

శ్లో....పితృసద్మగోచరః. సం. కు. సం. ౫. ౭౭.

గోచరించు. సం. అ. క్రి. ౧. అగపడు.

చ....క్రీడసేయుమ,ర్కటమిథునంబు మన్మథ సుఖస్థితి దృష్టికి గోచరించినన్, సమీర. ౧. ౧౩౩. ఉ. రా. ౩. ౨౪౬.

౨. స్ఫురించు, తోఁచు.

సీ....భర్తలెంచుమాట. గీ. దన మనంబున గోచరించిన నొకించు, కేనియు వివేక మెంచక....సమీర. ౬. ౧౨౪.

వ....నామదికి గోచరించినంతయు వినిపించెద....భాగ. ౧ ౭౪.

గోచర్మము. సం. వి. న్. న. ౧. ఆవుతోలు, ౨. భూపరిమాణభేదము.

గోచారకుఁడు. సం. వి. అ. పుం. పసులకాపరి.

గోచారణము. సం. వి. అ. న. పసులను మేపుట.

గోచారము. సం. వి. అ. పుం. మేషాది రాసులయందు సూర్యాదిగ్రహముల సంచారము.

గోజరము. సం. వి. అ. పుం. ముసలియెద్దు. సం.భాగ. ౩. ౩౦. ౧౩.

గోజాగరికము. సం. వి. అ- న. కల్యాణము, మంగళము. పుం· వాఁకుడు†.

గోజిహ్వా. సం. వి. ఆ. స్త్రీ. ౧. గోవుయొక్క నాలుక. ౨. బెండ, ఎద్దునాలుక చెట్టు.

గోటదొర్లుడుకాయ. వి. (√గోరు) బాలక్రీడా విశేషము. హంస. ౩. ౧౪౬.

గోటాపన. వి. (పక్షి) ఈఁక. (శ. ర.)

క. నేటుకొని పండ్లు కొఱుకుచుఁ, జీటికి మాటికిని
గసరుచిలుకన్ జిలుకా, బోటుల నలయించె
దు నీ, గోటాపన యెన్నఁడింక గూఁటం బడు
నో. నీలా. ౩. ౨౬.

గోటిచెనకు. వి. (గోరు+చెనకు) గోటినాటు, నఖక్షతము. ఉ. రా. ౪. ౨౨౧.

గోటినాటు. వి. (గోరు+నాటు) నఖక్షతము.

ఉ....చిక్కులువడ్డహారములు నీబ్బెపుగుబ్బల గో
టినాటు లా, చక్కెరబొమ్మకున్ రతిరస స్ఫు
టచిహ్నములొప్పె వేకువన్. కవిరా. ౫, ౨౩౦.

గోడ. వి. (సం. కుడ్యమ్. క. గోడె) భిత్తి.

సీ....మేడలు గోడలు పాడుచేసి. అచ్చ. రా. సుం. ౯౫.

సీ....గోడదొల్చెడిదాఁగ గుఱ్ఱఁపు నెఱజోదు గాటం
పుటక్కటికముల పాదు. అచ్చ. రా. బాల. ౫.
(గోడదొల్చెడిదాఁగ=ఎలుక) ఆం. భా. ౨.౧౨.

సా:- ౧. గోడకు పెట్టిన సున్నము, లంజెకు పెట్టిన సొమ్మును మరల రావు. ౨. గోడపెట్టును చెంపపెట్టునుకూడనా? ౩. గోడయున్న చిత్రము వ్రాయవచ్చును. ౪. గోడమీఁది పిల్లివాటము.

http://telugutthesis.com

జ: గోడకాలు, గోడచేర్పు.

గోడకాలు. వి. (√గోడ) కరగోడ, వెలుగునాటుటకై పొడిమట్టితో నేర్పఱచిన గోడ. (శ.ర.)

సీ. కమ్మఁదేనియసీళ్లు గట్టి పుప్పొడిమట్టి గోడకా
ల్దీర్చిన ప్రోడతనము. రా. వి. ౩. ౮౧.

గోడగించు. అ. క్రి. (త. గోడకై=ధ్వని.) శబ్దించు.

ఉ. వారణరాజయాన కనువారముఁ గుంతలమ
ధ్యవీథి సిం.దూరము దూరమయ్యె మగ తుమ్మె
దప్రోడలు గోడగించుచుం, కారము కారమ
య్యె....కవిక. ౩. ౮౨. (ప్రయోగాంతరము లేదు)

గోడచేర్పు. విణ. (√గోడ) జడుఁడు.

ద్వి. ఈ రాజు....మొందరి చల్లచప్పుడు గోడచేర్పు.
ద్వి. హరిశ్చ. ఉ. ౧౧౫౫ పం.

గోడా(డ). వి. (సం, ఘోటః. హిం. ఘోడా). గుఱ్ఱము.

క. జోడనలు నిబ్బరంబులు, వేడెంబులు మెఱయ
రాజు వేడుకఁ బోడఁ, గోడా దుమికింపఁగ
జత, గూడిరి దొరలెల్ల భటుల గుమి వెనుకొ
నియె. ఉ. రా. ౭. ౩౫౫.

చ....సెబా సగు గోడ యటంచు మెచ్చుచుఁ. ఇందు.
౨. ౫౬.

గోడాడు. అ. క్రి. (√గోడు) దుఃఖించు, విలపించు.

వ....కనకవతియుఁ గనుఁగవ నశ్రుపూరంబుదో
రంబుగాఁ బెదవులం దడుపుచు మొగము వెలవెలఁ
బుచ్చుచుఁ గోడలిం గూడి గోడాడుచు................
ద్వా ౭. ౨౩౬.

ఉ. ఏడువనేల తండ్రితను వేమఱ బెండుఁడు
తోడులార నే.నూ డిదె తీర్తునంచుఁ బరఁ
ద్యుతి భీముఁడు రాముఁ డుగ్రుఁడై, యోడక
యర్జునాత్మభవు లున్నపురంబున కేఁగి చొ
చ్చిగో.డాడఁగఁ బట్టి చంపె వడి నర్జున జాతుల
బ్రహ్మఘాతులఁ. భాగ. ౯. ౪౮౩.

ద్వి. కూ దెఱుంగక దగగొంటిది చాల, గోడాడ
కిచ్చోటఁ గూర్చుండు మనుచు. అభిమన్యు. ద్విపద
(శ. ర.)

గోడి. విణ. ౧. ఒడ్డగెడవు, ఒకప్రక్క క్రింది కొఱగి రెండవ ప్రక్క పైకి లేచినది. (చూ. గోడివడు) ౨. మొన పైకున్నది. కొన మీఁదికున్నది.

(పిశాచ వర్ణనము) సీ. గూని వీపులమీఁద గోడియై
దోశెత్తి తలవద్ద కంకాళ తండములను.... గీ. కలిగి
యిదె కొందఱున్నారు గగనవీథి. కాశీ. ౩. ౧౩౮.

(వ్యవ) వాఁడు గోడిగా కాలక్షేపము చేయుచున్నాఁడు.
(గోడిగా=జాగ్రత్తగా, మెలఁకువతో.)

జ: గోడివడు, గోడిపెట్టు.

గోడిగ. వి. (సం. ఘోటికా) ఆఁడు గుఱ్ఱము.

సీ....బడబ గోడిగ నాఁగఁ బరఁగుచుండు. ఆం. ధా.
౨. ౧౯౭.

సీ. గోడిగ జాతిలోఁ గొదమపెంటుల నేర్చి మావుల
హత్తించు పూర్వపంబు. భార. విరా. ౧. ౯౫.

చ....తఱుచుగ నీను గోడిగలఁ దత్పురిశూద్రుల కొప్ప
నెప్పుడుఁ. విక్ర. ౧. ౭౬.

గోడిపట్టెలు. వి. బ. బాలక్రీడా విశేషము. (శ. ర. కోడిపట్టులు=కోడియు పిల్లలు అను ఆట, బ్రౌ.)

గీ. గుజ్జ దాఁగిలి ముచ్చులు గోడిపట్టె, లేలపాటలు
సరిబేసు లీలహూఁత, లాదిగా శైశవక్రీడ లాడిరచట,
రామకృష్ణులు గోపదారకులఁ గూడి. వి. పు. ౬.
౨౦౨.

గోడివడు. అ. క్రి. (గోడి+పడు) ఒడ్డ గెడపగు, ఏటవాలగు.

సీ. తారకసుతుఁడు మందారుఁడు నా మహావీరుఁడు.... ధారణీతలము గోడి,వడ నెత్తి వచ్చి....కు. సం. ౧౨. ౮౦౮.

గీ. గోగణము ముంగలిగ నేల గోడివడఁగ, నడచు కౌరవరాజసైన్యంబు గనియె. భార. విరా. ౪. ౫౦.

చ. ఒకయడు గొక్కచక్కి నిడి యూఁదినఁదచ్చరణంబు నిర్ఝరో,దకములముంపువం దడియఁ దద్గిరి గోడివడంగ లేచి యొం,దొకయడు గవ్వల న్నిలుప మండె యథాస్థితి నర్ఘ్యపాద్య పూ,ర్వకముగ రాఘవాప్తునకు వచ్చి యెదుర్కొనిపోయెనో యనన్. రా మా. ౬.౮౬. (కలహంసము) వ.....ఝూంకారిత పతత్రధారావి హారంబుగ గోడివడి దిగ్గనప్పుడు ....వైష. ౨. ౩౫.

గోడిపెట్టు. స. క్రి (గోడి+పెట్టు) వంచు. (శ. ర)

గోడు=గోలు. వి. ౧. ఏడ్పుటయం దగుధ్వని కనుకరణము. (ఆమ్రేడితరూపములు 'గోడుగోడు, గోడ్గోడు')

ఉ. మాదలు సంతరించుకొని మచ్చిక నెవ్వరి కీఁగలేక ప,ల్పిదలు మేనులం బొరయఁ బెక్కురు చోరులు బాధపెట్టఁగా,గోదని యేడ్చుచున్ భ్రమలఁ గుందు శరీరుల నేమ మెత్తునే....కుచేల. ౩. ౧౦౨.

క....నెంజిలిం గృశించుచుఁ జిత్తం,బునఁ బట్టలేక గోడ్గో,డున నేడ్చెన్ బాష్పములు కడున్ వెడలం గాన్. పరమ. ౪.౧౧౩.

క. ఆమాయలాఁడి యపు డా,కోమలిమొగముఁగని గోడుగోడున నేడ్వన్. శుక. ౨. ౪౨.

౨. (క. గోడు, గోళు) దుఃఖము,పీడ: రోదనము, ఏడ్పు.

క....అలమ టదరు గో డు,మ్మలిక వనట కుందు నా నమరు దుఃఖాఖ్యల్. అం. శే. ౧౦.

క. పరమమునీంద్ర సమరమృత, ఉరువీరుల మామనములగో డుడుగ భవ,త్కరుణ వెలయ లోకంబ,చ్చెరు వందఁగఁ జూపవే విచిత్రపుమహిమన్. భార. ఆశ్ర. ౨. ౯౨.

గీ. వనట యంగలారుపు వెత వంత గోడు,బాద యంగద వగ పనఁ బరఁగుఁ బీడ. సాం. ని. మాన. ౩౩.

సీ....కొఱలు రోదన మేడ్పు గోడు నాఁగ. అం. భా. ౧. ౧౪౧.

సీ. ఎండినయూళ్లగో డెఱిఁగింపఁ డెవ్వఁడుఁ బండిన యూళ్లెన్నఁ బ్రౌఢు లంద,ఱు....రామలిం. ౪.

వ....ఈక్రూరునిచేతుల వెండికొండక్రిందఁ జిక్కిన నాఁ దట్టె యడంగఁద్రొక్కి నుగ్గునూచంబుసేయక మరల వరంబు లిచ్చి హరుండు దమగోడుపోసికొనె ననువారును....ఉ. రా. ౪.౯౪. (తమగోడుపోసికొనె=తమ్ముఏడ్పించిన పాపము గట్టికొనియె.)

గీ. లంజెతల్లు లనఁగ లక్షింపఁగా నిట్టి,కట్టిఁడులకు నలువ కరుణ లేక, బ్రాఁతిమాలినట్టి బ్రతుకులు విడుపుగాఁ, జేసి విటులగోడుపోసికొనియె. కవిక. ౪. ౧౧౦. (విటులగోడుపోసికొనియె=విటులను క్షోభపెట్టినపాపముగట్టికొనియె.) వైజ. ౨. ౯౫.

గోడుసేయు....=బాధపెట్టు.

సీ. కోటిచంద్రులదాలు గోడుసేయఁగఁ జాలుమొగముకుంకుమచుక్క సొగసు గుల్క. వీథి. ౯. (ఇట ఔపమ్యద్యోతకము)

జ: గోడాడు.

గోడు(తు)ంబ. సం. వి. అ. స్త్రీ. ౧. పిన్నపాఁవర† ౨. కర్కటీవిశేషము. నక్కదోస†. (వి. ని.)

గోడెము=గూడెము. వి. బోయపల్లె. శబరాలయము.)

గీ. గూడెమని గోడె మని యనుకొందు రాశ్య.

లెల్లఁ బిక్కణమునకు బాలేందుమౌళి. ఆం. భా. ౨. ౨౩.

గోణము, గోణాము=గోవణము. వి. (సం. కౌపీనమ్. ప్రా. కోపీనం) ౧. గోఁచి, కౌపీనము; రెండు వైపులను త్రాళ్ళుగలకౌపీనము.

గీ. గోఁచి యనఁ గచ్ఛడం బన గోణ మనఁగ, బొట్ట మంచనఁ గౌపీనము దనరారు. ఆం. భా. ౨.౧౫౮.

ఉత్సాహ....కావిగో,ణములు గట్టువారి నైన నగుచుఁ జిత్త జూందు చి,త్రములు గలఁచి చెఱచు....శివ. ఉ. ౨. (శ. ర.)

ద్వి. ఉంకించి యవ్వఁ దయ్యోసపరిపువ్వు, కంకటిమీఁద డిగ్గన డిగ్గ నుటికి, గోణంబుతోనె మిక్కుటపు వేగమున. ద్వి. పరమ. ౩. ౧౯౪పొ. ౯పం. వరాహ. ౩. ౧౦౯.

సీ. బంగారువ్రాఁతచెఱంగులగోణాము గళమున రుద్రాక్ష కంఠమాల. కాళ. ౧. ౩౦.

జ: గోణముదారి.

గోణముదారి. వి. (గోణము+దారి) కౌపీనధారి. సన్న్యాసి. (బ్రౌ)

గోణి. వి. ఎద్దు. (శ. ర.)

గోణి. సం. వి. ఈ. స్త్రీ. గోనె.

గోణిక. సం. వి. అ. స్త్రీ=గోణి.

గోత(తా)ము. వి. ౧. అల్ప గోణీవిశేషము, ఒక విధమైన చిన్నగోనె.

సీ....అసిమి గోతము సంచి యనఁగ నల్ప, గోణీ విశేషముల్ గొఱలు....ఆం. భా. ౨.౨౬౬.

సీ. చిక్కము ల్మొలలు మాసినచింపి బొంతలు దామెన త్రాళ్ల గోతములు వెంట్రు,కల మోపులును....చెన్న. ౨. ౨౦౪.

సీ....గోనెలు తణగాలు గోతములును. హంస, ౪. ౭౪.

౨. మల్లసాధనవిశేషము.

స్రగ్ధర. గ్రుద్ధుఁ గోత్రాచలంబుల్ గులగులలయిపో గోతముల్ గ్రుద్దులీలఁ మనుచ. ౪. ౭. (జెట్టిలు సాదనచేయునప్పుడు జనపనారసంచులలో రాలు పోసి కుట్టి పిడికిళ్ళతో పొడుతురు వ్యాఖ్య.)

సీ. మనును జెట్టి యనంగ మల్లాభిధానంబు....తత్సాధనంబులై తగుఁ 'గంబము కొణత కటికనలోడి సంగడము బాల. గీ. సంగడము నీలి గోతా మనం గఁగొన్ని....ఆం. భా. ౨. ౨౦౮. ప్రబంధ. ౭౨, ౫౭.

గోతి. వి. (త. కోదై) ఆఁడుది. స్త్రీ.

క. జ్ఞాతులయెడ గోవులయెడ, గోతులయెడధర్మ మెదలి క్రూరుఁ డగుట కా,ర్యాతురవిప్రోపే క్ష.నీతి బినము లపహరించునిపుణత యరయఁ. భార. అను. ౩. ౨౩౪.

క. రోగికి సుహృదులఁ గన్గానఁ,గా గుణ మెట్టిదగు నట్టిదైవడిఁ జేతో,రాగ మెలర్పఁగ సునికికి, నాగోతులు ప్రీతినొంది యాతనితోడన్. భోజరా.౩.౨౪౪. ఆం. భా. ౨. ౧౦౪.

గోత్ర. సం. వి. ఆ. స్త్రీ. ౧. భూమి. ౨. గోవులసమూహము.

గోత్రకీల. సం. వి. అ.స్త్రీ-పర్వతములుకీలములుగాకలది భూమి.

గోత్రపటము. సం. వి. అ. పుం. వంశవృక్షమును తెలుపుపటము.

గోత్రప్రవరుఁడు. సం. వి. అ.పుం.మూలపురుషుఁడు, వంశమునకు కూటస్థుఁడు.

గోత్రభిత్తు. సం. వి. ద్. పుం-పర్వతములను భేదించువాఁడు-ఇంద్రుఁడు.

గోత్రభిదుఁడు. సం=గోత్రభిత్తు.

గోత్రము. సం. వి. అ. న. ౧. వంశము. ౨. విత్త

http://telugudthesis.com

ము, ధనము. ౩. గుంపు, సమూహము. ౪.పేరు. ౫. అడవి. ౬. పొలము, వరిమడి. ౭. దారి, బాట, ౮. గొడుగు. ౯. బలము. పుం. ౧. కొండ. ౨. మేఘము. (కే. ని.)

గోత్రస్ఖలనము సం. వి. అ. న. ఒకరిని మఱియొకరి పేరితో పిలుచుట.

గోత్రస్ఖలితము. సం=గోత్రస్ఖలనము.

గోత్రుఁడు. సం. విణ. (అ. అ. అ) ౧. గోవులను గాచువాఁడు ౨. భూమిని రక్షించువాఁడు.

గోద. వి. ఎద్దు, వృషభము.

(కన్నప్ప అడవిలో నున్న శివలింగమును చూచి అన్న మాటలు.) ద్వి. ఎక్కుడుగోద నిన్నిక్కడ వైచి, యె
క్కడఁ బాఱెనో యేఁగెదఁ జెపుమ. బస. పు. ౩. ౬౫౩ పం. (ఎక్కుడుగోద=వాహన మైనవృషభము.)

ద్వి. కోటయుఁ బద్దదిగూడ నయ్యెక, వాటంబులును
జివ్కివసుధఁ ద్రెళ్ళినవి, యొదల నర్తముగొన్నయు
మటోటి పుట్టు |పొద లేదు శివునంద యఁడగెనో
కాక, భయమంది యొంటి గోదయు మీఁదఁగనవు,
వయిచుక యున్నది వనుచు నెదుర. బస. పు. ౩. ౪౯౩ పం.

జః గోదరి.

గోద, సం. వి. ఆ. స్త్రీ. ౧. గోదావరి. ౨. శూడికొడుత్తనాచ్చియారు, ఆముక్తమాల్యద. (ఈమె వైష్ణవులకు ఉపాస్య యగునొక దేవత)

గోదంతము. సం. వి. అ. న. హరితాళము,అరిదళము.

గోదము. సం. విణ. (అ. అ. అ) గోవులనిచ్చునవి. వి. అ. పుం- దృష్టిని బాగుగా నుంచునవి-మస్తిష్కము, మెదడు.

గోదరి. వి. (√గోద) ముచ్చెవాఁడు, చర్మకారుఁడు

సీ....చర్మకారాఖ్య వరఁగు గోదరి ముచ్చెవాఁడనంగ.
అం. భా. ౨. ౨౮౩.

గోదానము. సం. వి. అ. న. బ్రాహ్మణునకు పదియా ఱవయేఁటను క్షత్త్రియునకు ఇరువది రెండవయేఁటను వైశ్యునకు ఇరువది నాల్గవయేఁటను చేయఁదగిన సంస్కారవిశేషము, కేశాంతము, మను. ౨. ౬౫.

గోదారణము. సం. విణ. (అ. ఈ. అ) ౧. నాఁగలి. ౨. గుద్దలి.

గోదారి. వి. వెన్నకాఁచినమడ్డి. (బ్రౌ. శ. ర)

గోదావరి. సం. వి, ఈ. స్త్రీ. ఒకానొకనది, గౌతమి.

గోదావరిఁగలుపు=పాడుచేయు.

సీ. కులము గోదావరిఁగలిపి వేశ్యాసంగ మాసచేఁ గావించితే సుపుత్ర. నిరం. ౨. ౮౩.

గోదుమ. (సం. గోధుమః. క. గోదుమె) వి. సస్య విశేషము. బ. ధాన్యవిశేషము. అం. భా. ౨. ౨౩౪.

జః గోదుమపూసలు.

గోదుమపూసలు. వి. బ. (గోదుమ+పూసలు) స్త్రీ కంఠ భూషావిశేషము. (శ. ర.)

గోదుహుఁడు. సం. విణ. (-హ్-అ.అ.అ) ఆవులను పాలు పితుకువాఁడు. వి. హ్, అ. పుం. గొల్లవాఁడు.

గోదోహని. సం. వి. ఈ. స్త్రీ. ఆవుపాలు పితుకుట కుపయోగించుపాత్ర.

గోద్రవము. సం వి. అ. పుం. గోమూత్రము.

గోధ. సం. వి. అ. స్త్రీ. ౧. ఉడుము. ౨. అల్లెత్రాటి దెబ్బ తాఁకకుండుటకై ఉడుముయొక్కతోలితో కుట్టి చేతికి తొడిగికొనుకవచము. (కే. ని.)

గోధనము. సం. వి. అ. న. గోకులము,గోవులగుంపు- పుం. స్థూలాగ్రము గలబాణము. (కల్ప)

గోధము. సం. వి. అ. న. గోధ, అల్లెత్రాటిదెబ్బ

తాఁకకుండుటకై చేతికి తొడుగుకొను ఉడుపతోలికవచము.

గోధాపది. సం. వి. ఈ. స్త్రీ. చెప్పుతట్ట†.

గోధి. సం. వి. ఇ. పుం. ౧. అళికము, నొసలు. ౨. ఉడుము.

గోధుక్. సం. విణ. హ్. ఫి. హ్=గోదుహుఁడు.

గోధుమము. సం=గోధూమము (కల్ప)

గోధూమము. సం. వి. అ. పుం. ౧. గోదుమలు, ధాన్యభేదము. ౨. నారింజ†.

గోధూళి. సం. వి. ఇ. స్త్రీ. గోవులు పొలమునుండి ఇండ్లకు వచ్చునపుడు దుమ్ము రేఁగెడివేళ, సాయంసంధ్యాకాలము.

గోధేనువు. సం. వి. ఉ. స్త్రీ. క్రొత్తగా ఈనినయావు.

క....కొను మిచ్చెద నీకు లక్షగోధేనువులఁ. భార. ఆది. ౭. ౫.

గోధేరుఁడు. సం. విణ. (అ. ఆ. అ) రక్షకుఁడు. కాచువాఁడు.

గోనంది. సం. వి. ఈ. స్త్రీ. బెగ్గురుపక్షి.

గోనర్దము. సం. వి. అ. పుం. ౧. సారసము, బెగ్గురుపక్షి. ౨. దేశవిశేషము. న. కయివడిముస్తె†.

గోనర్దీయుఁడు. సం. వి. అ. పుం-గోనర్దదేశమున పుట్టినవాఁడు-మహాభాష్యకారుఁడగు పతంజలి.

గోనసము. సం. వి. అ. పుం. ౧. కొండచిలువ. ౨. వైక్రాంతమణి.

గోనాసము. సం=గోనసము. (రా. ని.)

గోనియ.=గోనె. (శ. ర.)

గోను.=గోఁగు. (దీని'ను'వర్ణకమునకు ఏకవచనమున వికల్పముగాను బహువచనమున నిత్యముగాను బిందుపూర్వకగువర్ణము ఆదేశ మగును.) వృక్షవిశేషము. పీలువు†.

గీ....తగు గోను గోఁగ నఁగను సుపీలు. ఆం. భా. ౨. ౪౩.

సీ. పొన్న బొట్టుగు పోఁక పొగడ వాడిమ మిప్ప.
గుముడందు గురివెందగోను రేను. వేం. పంచ. ౪. ౫౨౨.

గోనె=గోనియ. వి. (సం. గోణీ. ప్రా. గోణీ. త. కోణి.) ధాన్యము మున్నగునవి నించెడి జనపనారసంచి.

సీ. హేరాదియొద్దాదిభారాదులను వచ్చుగోనెలు తణ
గాలు గోతములును. హంస. ౪.౧౪. 'కప్పురపు గోనెలు' కళా. ౭. ౨౫.

గోపకము. సం. వి. అ. పుం. బాలెంతబోళము.

గోపకుఁడు. సం. విణ. (అ. ఏకా. అ) ౧. రక్షించువాఁడు. ౨. దాఁచువాఁడు, కప్పిపుచ్చువాఁడు. ౩. గోవులను కాచువాఁడు. వి.అ. పుం. ౧. బహుగ్రామాధిపతి. ౨. గొల్లవాఁడు

గోపతి. సం. వి. ఇ. పుం. ౧. ఆఁబోతు. ౨. స్వర్గాధిపతి, ఇంద్రుఁడు. ౩. భూపతి, రాజు. ౪. పశుపతి, శివుఁడు. ౫. అంశుమంతుఁడు, సూర్యుఁడు. ౬. దిక్పాలకుఁడు. ౭. గోవుల కధిపతి.

గోపదలము. సం. వి. అ. పుం. పోఁకచెట్టు.

గోపన. సం. వి. అ. స్త్రీ=గోపనము.

గోపనము. సం. వి. అ. న. ౧. కాపాడుట, కాచుట. ౨. దాఁచుట, కప్పిపుచ్చుట. ౩. దూఱుట, నిందించుట. ౪. కాంతి. ౫. ఈర్ష్య. ౬. కలఁత.

గోపనీయము. సం. విణ. (అ. ఆ. అ) ౧. రక్షింపఁదగినది, కాపాడఁదగినది. ౨. దాఁపఁదగినది, కప్పిపుచ్చఁదగినది.

గోపము. సం. వి. అ. పుం. ౧. బాలెంతబోళము ౨. =గోపనము.

గోపానసి. సం. వి. ఈ. స్త్రీ. చూరుపట్టె, గొప్పులు.

గోపాయకుఁడు. సం. విణ. (అ. యికా. అ) ౧. కాపాడువాఁడు, కాచువాఁడు. ౨. కప్పిపుచ్చువాఁడు, దాఁచువాఁడు.

గోపాయనము. సం. వి.అ. న. ౧. రక్షణము, కాచుట. ౨. దాఁచుట, కప్పిపుచ్చుట.

గోపాయిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) ౧. కాచువాఁడు, కాపాడువాడు. ౨. దాఁచువాఁడు, కప్పిపుచ్చువాఁడు.

గోపాయితము. సం. విణ. (అ. ఆ. అ) ౧. రక్షితము, కావఁబడినది. ౨. దాఁపఁబడినది, కప్పిపుచ్చఁబడినది. వి. అ. న=గోపనము.

గోపాయితవ్యము. సం=గోపితవ్యము.

గోపాలము. సం. వి. అ. పుం. దాసరులు బిచ్చమెత్తునపుడు ఉపయోగించుపదము.

> గీ....గోపాల మనుచు, వీధి కెవ్వారు సుడిసిన వెక్కిరించు, నయ్య నన్నుఁగన్నకొయ్య గయ్యాళితల్లి. విప్ర. ౩. ౧౫.

గోపాలమెత్తు=బిచ్చమెత్తు. (బౌ౯)

గోపాలకుఁడు. సం. విణ. (అ. లికా. అ.) వి. అ. పుం=గోపాలుఁడు.

గోపాలధాని. సం. వి. ఈ. స్త్రీ. ౧-గోవులను గాచువారుండుచోటు-గొల్లపల్లె. ౨. గోష్ఠము. పసులసాల.

గోపాలి. సం. వి. ఈ. స్త్రీ. ౧. గోపాలునిభార్య. ౨. బురమ †. ౩. వివాహదినములలో పెండ్లికొమరుఁడు పెండ్లికూఁతునకును పెండ్లికూఁతురు పెండ్లికొమరునకును పసుపు మున్నగువానితో పెట్టునలుఁగు. (వై.ని)

గోపాలిక. సం. వి. అ. స్త్రీ=గోపాలి.

గోపాలుఁడు. సం. విణ. (అ. ఆ. అ) గోవులను కాచువాఁడు. వి. అ. పుం. ౧. గొల్లవాఁడు. ౨. భూపాలుఁడు, రాజు. ౩. పశుపతి, శివుఁడు. ౪. కృష్ణుఁడు.

గోపి. సం. వి. ఈ. గొల్లది; గొల్లవానిభార్య.

గోపించు. సం. అ. క్రి. (సం. గుప్) ప్రచ్ఛన్నమగు, డాఁగు.

> ద్వి. వనమునఁ బంద్రెండువత్సరంబులును, జనగోప్యమై యొక్క సంవత్సరమును, నియతితో గోపించినేఁ డెల్లి వారు, రయ మొప్పఁ గోపించి రానున్నవారు. ద్వి. భార. విరా. ౧. ౧౧ పొ.

గోపిక. సం. వి. అ. స్త్రీ. ౧. వ్రేత, గొల్లది. ౨. కాపాడెడిస్త్రీ.

గోపిత. సం=గోపాయిత.

గోపితవ్యము. సం=గోపనీయము.

గోపిత్తము. సం. వి. అ. న. గోరోజనము.

గోపిలుఁడు. సం. విణ. (అ. ఆ. అ) ౧. రక్షించువాఁడు. ౨. దాఁచువాఁడు.

గోపీచందనము. సం. వి. అ. న. ఒకజాతిసుద్దమన్ను (విల్యమ్సు)

గోపీతము. సం. విణ. (అ. ఆ. అ.) గోవులచే త్రాగఁబడినది. వి. అ. పుం. ఖంజన విశేషము, ఒకజాతి కాటుకపిట్ట.

గోపీథము. సం వి. అ. న. జలాశయము. (కల్ప)

గోపు. విణ. మూఖుఁడు?

> సీ. ఆకతాయ బికారి యడిబండ గుండఁడుమొండికట్టె గులాము మొప్పె గోపు. హంస. ౫. ౧౧౩.

గోపుఁడు. సం. విణ. (అ. ఆ. అ) ౧. రక్షించువాఁడు. ౨. దాఁచువాఁడు, కప్పిపుచ్చువాఁడు. ౩. గోవులను రక్షించు వాఁడు. వి. అ. పుం. ౧.

http://telugutthesis.com

గొల్లవాఁడు. ౨. భూపాలుఁడు, రాజు. ౩. గోవుల కధిపతి. ౪. బహుగ్రామాధిపతి.

గోపుచ్ఛము. సం. వి. అ. పుం. ౧. కొండముచ్చు. ౨. నలువదిపేటలు గలహారము. ౩. ఆవుతోఁక.

గోపురము. సం. వి. అ. న. ౧. పురద్వారము, గవను. ౨. దేవాలయద్వారము, దేవాలయముఖమున ఎత్తుగా కట్టినద్వారము. ౩. కైవడిముస్తె.

గోప్త. సం. విణ. (ఋ. స్త్రీ. ఋ) ౧. రక్షకుఁడు, కాచువాఁడు. ౨. దాఁచువాఁడు, కప్పిపుచ్చువాఁడు.

గోప్తవ్యము. సం=గోపితవ్యము.

గోప్యము. సం=గోపనీయము.

గోప్యుఁడు. సం. వి. అ. పుం. ౧. భృత్యుఁడు, సేవకుఁడు. ౨. దాసీపుత్త్రుఁడు. (కల్ప)

గోప్రచారము. సం. వి. అ. పుం. పసులు మేయుచోటు. యాజ్ఞ. ౨. ౧౬౬

గోప్రతారము. సం. వి. అ. పుం. ౧. పశువులరేవు. ౨. సరయూతీరమందలియొకక్షేత్రము.

గోప్రవేశము. సం. వి. అ. పుం. గోవులు పొలమునుండి మరలివచ్చి యింట ప్రవేశించుట. ౨. గోవులు ఇంటికి వచ్చువేళ, సాయంసంధ్యాకాలము, మలుసంజవేళ.

గోమంతుఁడు. సం. విణ. (త్. మతీ. త్) గోవులు కలవాఁడు.

గోమక్షిక. సం. వి. ఆ. స్త్రీ-పశువులకు బాధ కలిగించుఈఁగ-జోరీఁగ.

గోమతి. సం. వి. ఈ. స్త్రీ. ఒకానొకనది.

గోమయచ్ఛత్త్రము. సం. వి. అ. న. కుక్కగొడుగు.

గోమయప్రియము. సం. వి. అ. న. కుక్కగొడుగు.

గోమయము. సం. వి. అ. పుం. న. ౧. పేఁడ. ౨. పిడుక.

శ్లో... ఉపలశకలమేతద్భేదకం గోమయానాం.
ముద్రారా. ౩. ౧౫.

గోమయోత్థ. సం. వి. ఆ. స్త్రీ. పేఁడపురుగు.

గోమాయువు. సం. వి. ఉ. పుం-వికృతముగా అఱచునది-జంబుకము, నక్క.

గోమారి. సం. వి. ఈ. స్త్రీ-పశువులను బాధించునది-పశువులకు పట్టెడిచెక్కపిడుఁదు. (ఈశబ్దము జంతుమారీశబ్దమువంటిది. కాని సంస్కృతనిఘంటువులలో కన్పడదు. మి. వి. అని శ. ర.)

గీ... పిడుఁదు నాఁగ,పఱలు గోమారి కైలాసపు
రవిహారి. ఆం. భా. ౨. ౪౪.

గోమి. సం. విణ. (న్. నీ. న్) గోవులు కలవాఁడు. వి. న్. పుం. నక్క. (మే. ని)

గోమించు. స. క్రి. (√గోము) గోముచేయు. (గారాముచేయు, ప్రేమించు.)

క. ఈమాడ్కి నమితభోగ, శ్రీ మెఱయఁగ నొ
క్కనాఁడు చిత్తమున నిజ,స్వామియుఁ దలి
దండ్రులుఁ దను,గోమించిన నడత దెలిసికొని
యతఁ డెలమిన్. శుక. ౧. ౩౩౪.

గోమిడి. వి. ఒకజాతిపూరేడుపిట్ట. (బ్రౌ)

గోము. వి. ౧. సౌకుమార్యము.

క. కాకుండిన నీగోమును, నీకఘుప స్త్రైమిటూర
మీ తేటకళల్, లోకములఁ గలవె చెలువల,
కాకమలజునేర్పు పొగడఁగాఁ దరమగునే.
ఉ. హరిశ్చ. ౩. ౫౫.

సీ. చెలువ నీజిగిగోము గలమోము మఱివాని
తొట్టినోరున ముద్దువెట్టఁ దగునె. హంస. ౧.
౯౧.

http://telugutthesis.com

చ. కుముదిని పొంగెఁ బద్మినులగోము దొలంగె న
భస్థలిం జకోరములు చెలంగెఁ గోకనికరమ్ము
గలంగె విభుండు పూర్వభూగమున వెలింగె
...కృ. శకుం. ౨. ౧౯౫.

౩. గారాబము.

గీ. వానితలిదండ్రు లత్యంతవత్సలతను, బూఁట
పూఁటకు గోముచేఁ బోసఁగఁ బెంచి...హం
స. ౧. ౧౫౪.

క. గోము మిగుల వ్రేపల్లెను, ధీమంతులు రామ
వాసుదేవులు బాల్య, శ్రీ మెఱసి...హరి. పూ.
౫. ౨౫౦.

క... ఆయమయును జేఁ, పునిజస్తన్యంబులచేఁ,
బెనిచెం గో మొప్ప నిట్లు పెరుఁగఁ గ్రమ
మునన్. ఆము. ౫. ౬.

౪. విధము, రీతి.

వ... పుష్పంధయస్తనంధయస్తోమంబుహోమధూ
మంబుగోమున నెసంగ...ఇందు. ౨. ౪౪.

౫. గౌరవము.

శా. దీపింపం గలయట్టిపుత్త్రుఁ గనుటన్ దీవ్యత్త
పశ్శీలుఁడీ, గోపాలుం డనఁ గీర్తితుండ నగు
నాగోమిమ్మెయి స్వమ్ముగాఁ, జూ పాత్త్రన్ గ
ణుతింప దైవము గదుం జూపోపదయ్యెం జూ
మీ. హరి. పూ. ౭. ౩౩.

౬. గర్వము.

మ. అనిలో నింద్రునిగోము మాన్పి పెఱదేవానీక
ముం జీరికిం, గొన కీమూఁడుజగంబులం గలఁ
చి యక్షోభ్యుండనై యెందుఁ బేర్చినవాఁ
డన్...హరి. ఉ. ౪. ౧౩౯.

విశ. ౧. మృదువైనది, సుకుమారము.

సీ. మను మెత్తనిది గోము మవ్వ మనంగను మృదు
సంజ్ఞ...ఆం. భా. ౩. ౨౪.

౨. సుందరము, అందమైనది.

సీ. గోముగా నాకుమల్ గొవ్వువెట్టినవార్త సకి
యు చెప్పిన బన్నసరము లొసఁగె. కలు. ౪.
౨౬.

జః గోమించు.

గోముఖము. సం. వి. అ. పుం. న. వాద్యవిశేషము.
పుం. ౧. మొసలి. ౨. సురంగావిశేషము; గోడ
యందు దొంగ లొక తీరుగాఁ ద్రవ్వినకన్నము.
(విల్యమ్సు) న. ౧. అలుకుట. ౨. లోపల చేయి
పెట్టి జపమాలతో జపము చేయుటకు సాధనమైన
గోముఖాకారమగు సంచి. (కల్ప)

గోముఖి. సం. వి. ఈ. స్త్రీ. హిమాలయమున గంగ
ప్రవహించెడు కనుమ.

గోమూత్రిక. సం. వి. ఆ. స్త్రీ. చిత్రకవిత్వము
లోని యొకానొక బంధము.

శ్లో. వర్ణానామేకరూపత్వం యద్యేకాంతరమర్ధ
యోః, గోమూత్రికేతి తత్ప్రాహుః దుష్కా
రం తద్విదోవిదుః. (కల్ప)

గోమృగము. సం. వి. అ. పుం. గవయము, గురు
పోతు.

గోమేదకము. సం.వి.అ.న.పుం.పీతమణి, పసుపువ
న్నె గలరత్నవిశేషము. (మే.ని-రా. ని)

గోమేదము. సం. వి. అ. పుం=గోమేదకము.(రా.
ని.)

గోమేదికము. వి. (సం.గోమేదకమ్)పసుపువన్నె
గలరత్నవిశేషము.

గీ. రమణ మీఱఁగ గోమేదికములు చాలఁ, జెలువ
మొప్పార నంచులఁ జేర్చి చేర్చి. యయా. ౪.
౧౧౬.

గోమేధము. సం. వి. అ. పుం. యజ్ఞవిశేషము.

గోయానము. సం. వి. అ. న. ఎడ్లబండి.

గోయి=గొయ్యి, గొయి. (సం. గర్తః) వి. దే. గ
ర్తము.

సీ... తెలిపుల్గు బురదగోతులకుఁ జనునె. నీలా.

http://telugutthesis.com

గోయుగము. సం. వి. అ. న. ౧. గోద్వంద్వము, గోవులజత. ౨. ద్విత్వమున వచ్చు నొకానొక ప్రత్యయము. (ఉదా: గోగోయుగము=గోద్వయము. అశ్వగోయుగము=అశ్వద్వయము.)

గోర=గోరువంక^1.

సీ. పికిలిపిట్టలు గడ్డిపిట్టలు గోరలు బంగరుపిచ్చికల్ చనుఁబుముద్ద. గీ. లాదిగాఁ గలవులుఁగులు...రసిక. ౧. ౬౭.

గోరంక=గోరువంక^1. ఆం. భా. ౨. ౮౯. సాం. ని. తిర్య. ౭౮. వేంక. తిర్య. ౯౮.

గోరంకువు. సం. వి. ఉ. పుం. ౧. గోరువంకపిట్ట. ౨. దిసమొలవాఁడు. ౩. బట్టువాఁడు.

గోరఁట. వి. (సం. కురంటకః) ౧. ఒకజాతిచెట్టు.

సీ. మైదగోరంట నా మనుఁ గురంటకసంజ్ఞ ... ఆం. భా. ౨. ౫౩.

రగడ. కొమ్మ వేగిర మేటికే కొనగోర గోరఁటవిరులు గిల్లుము...పారి. ౪. ౧౬.

రగడ...తమి నీగోరంటకు నీగోరంటకు ... ఇందు. ౩. ౩౫. పారి. ౩. ౫౭.

౨. గోరంటాకు నూఱి పెట్టుటచేఁ గలిగినఎఱుపు.

సీ. గోరంటా గోళ్లనిక్కవపుఁగెంపో యని చెయి పట్టి నయమున సెజ్జ సేర్చి...మనుచ. ౬. ౮.

సీ...గోరంటఁ బొలుచు గోళ్లు. శుక. ౨. ౪౨౬.

గోరక్షకర్కటి. సం. వి. ఈ. స్త్రీ. చిర్భటి, బుడమకీ.

గోరక్షకుఁడు. సం. విణ. (అ. క్షి. కా. అ) వి=గోరక్షుఁడు.

గోరక్షణము. సం. వి. అ. న. పాశుపాల్యము, గోవులను రక్షించుట.

గోరక్షతుంబి. సం. వి. ఈ. స్త్రీ. కుండానుగుకీ.

గోరక్షము. సం. వి. అ. పుం. ౧. పాశుపాల్యము, పసులను కాచుట. ౨. నారింజకీ. ౩. ఋషభ మను ఓషధి.

గోరక్షుఁడు. సం. విణ. (అ. ఆ. అ) గోవులను రక్షించువాఁడు. వి. అ. పుం. ౧. గొల్లవాఁడు. ౨. శివుఁడు, పశుపతి.

గోరగించు. అ. క్రి. (√గోరము) భయంకర మగు. (చూ. గోరగింత.)

గోరగింత. వి. (√ గోరగించు) భయంకరత్వము, ఘోరకృత్యము.

గీ. గోరగింత యనంగను ఘోరత దగు. ఆం. భా. ౧. ౧౩౨.

గోరడి. వి. నఖక్షతము ? (√ గోరు?)

క. వెడలి సతి రతిఁ బెనంగిన, బడలిక నిట్టూర్పు తొట్రుపాటును జనుగో,రడి మోవికాటు చిమచిమ, జడి చెమట నటింపఁ జూపె సోపానగతుల్. పాంచా. ౫. ౩౨.

గోరణము. సం. వి. అ. న. ఉద్యమము, పూనిక.

గోరతనము. వి. (గోరము+తనము) దౌష్ట్యము, దుశ్చేష్ట.

గీ. గోరతనములు మానరా కొడుకుఁగుఱ్ఱ. కాశీ. ౪. ౯౧.

గోరవ. వి. ఆఘోషణము, పెద్దధ్వని.

సీ. రట్టు రట్టడి అవ్వా రద్దిర ద్దుప్పత ఱంతు గోహారు గోర వన వెలయు, నాఘోషణసమాఖ్య... ఆం. భా. ౧. ౧౧౫.

గోరపడు. అ. క్రి. (గోరము+పడు) విసుగుకొను?

క...కాసారాఖ్యుఁడు, రార మ్మని మిగుల నాదరమ్మునఁ జోటిం,పార నొసఁగెఁ గక్కస మని, గోరపడక యివి సుసాత్త్వికులచరితంబుల్. పరమ. ౧. ౮౪.

గోరము. విణ. (సం. ఘోరం.) ఘోర మైనది, భయంకర మైనది.

సీ. ఘోరాభిధానంబు గోర మనంగను ... ఆం. భా. ౧. ౧౩౨.

క... ఇద నా, గోరంపుటుక్కుగదఁ గొని, బోరనఁ దల వ్రయ్య వడిచి పారిగొని విడుతున్. నృసిం. ౪. ౩౯. శుక. ౩. ౭౯.

వి. ౧. ఆపద, ఇడుమ.

క. నగి యాతఁడు వదినె కనియెన్, మగువా బెగడంగ నేల మాయన్నకుఁ జే,టగపడియె నేని జేజేల్, ముగురును గడ లేనిగోరములపాల్గారే. అచ్చ. రా. అర. ౪౭. ఆం. సం. మాన. ౫౯.

౨. ఘోరకృత్యము, దారుణకార్యము.

సీ. కొడుకునకై యిట్టిగోరంబు సేసినయింతి యీకైకేయి యేమి గనియె. భా. రా. యు. ౨. ౬౧౧.

క... కొలకొలలాడెద వదేమి గోరము మేత్రేల్... రసిక. ౫. ౧౬౩.

౩. బాధ.

చ. కలిగినవాఁడు గా మరునికన్నను వన్నియ గల్గువాఁడు గా, కులమున మేటి గా సవతిగోరము గాన మటంచు నెంచి వేఁడ్కల కెదురేఁగుదున్... శుక. ౨. ౧౧౨.

జ: గోరగించు, గోరగింత, గోరతనము, గోరపడు.

గోరవంక=గోరువంక^1. వేంక. తిర్యా. ౯౯.

గోరవము. సం. వి. అ. న. కుంకుమపువ్వు. (విల్యమ్సు.)

గోరసము. సం. వి. అ. పుం. ౧. ఆవుపాలు. ౨. దధి, పెరుఁగు. ౩. కాలశేయము, మజ్జిగ, చల్ల.

గోరాటి. సం. వి. ఈ. స్త్రీ. శారిక, గోరువంక.

గోరింక=గోరువంక^1. (సం. గోరికా) ఆం. భా. ౨. ౯౯. సాం.ని. తిర్యా. ౭౯.

గోరించు. అ. క్రి. ఎగయు. (చూ. గోరింపు.)

సీ. చెండు గోరించినచెలువున లివ మీఱి నొయ్యారమునఁ గొంత యుబికి యుబికి. శశాం. ౩. ౧౧౧.

జ: గోరింపు, గోరింపుబంతులు, గోరింపులాడు.

గోరింపు. వి. (√ గోరించు.) ఎగపు. (శ.ర.)

సీ. కసిడీఱ కటు లేచి గ్రక్కునఁ దమి రేఁచి కుఱుచగోరింపులఁ గొంత సేపు. శశాం. ౪. ౬౯.

గోరింపుబంతులు=చెండుగోరింపులు. వి. బ. (గోరింపు+బంతులు) బాల్యక్రీడావిశేషము.

సీ. పాదరింటిపట్టులఁ జదరంపునట్టులఁ బంతు గా గోరింపుబంతు లాడు. ఉ. హరిశ్చ. ౩. ౧౫.

గోరింపులాడు. స. క్రి. (గోరింపులు+ఆడు)-ఎగురఁగొట్టు-సంహరించు, చంపు.

సీ. తొలివేలుపులమూఁక దురములో గోరింపులాడి తాండవ మాడునట్లు గాదు. నిరం. ౩. ౯.

గోరిక. సం. వి. ఆ. స్త్రీ. రాజశారిక. (రాజని, కల్ప)

గోరు. వి. దే. (సం. ఖురః. ప్రా. ఘురు. క. ఉగిర్) ౧. నఖము.

సీ. రవయుంగరంబులరత్నాలదీప్తులు వాలారుగోళ్లపై జాలువాఱ. హర. ౫. ౪౪.

సీ. గోర నొక్కినఁ బాలు గాఱుకెంజెక్కుల... దశా. ౬. ౧౫.

ఉ... పూవులుగోట మీటుతఱి... ఆము. ౧. ౬౨.

౨. గద్దగోరు, చోరసాధనవిశేషము. ఆము. ౫. ౩౦.

౩. కదళీకేసరాగ్రవృత్తాంశము, అరఁటిపువ్వులలో కేసరములపైని గుండ్రముగా నుండుఉల్లిపొరవంటిపదార్థము.

గీ. కదళి దివియించె నాగ్రాంఘ్రికంబు తొడల, పెనుపు నెట్లన్నఁ బొరలపోవన నడంచు,కొన్నయాఁదోఁకపాటును గొవ్వు విప్పు, మొఱయఁగోర్మ్రుచ్చులను గెంపు గుఱులు గావె. ఆ. ము. ౫. ౩౦. (పైరెండవయర్థమునకు కూడ నిదియే ఉదాహరణము.)

http://telugunthesis.com

సీ... అనంటి నాఁ గదలి కాహ్వాయము లై పొదలుచుండు... తత్కేసరాగ్రవృత్తాంశంబు గోరవక్... ఆం. భా. ౨. ౫౮.

౪. తంతి మీటుటకు బంగారు లోనగువానితో చేసి వ్రేలికి తగిలించుకొనెడు ప్రతినఖము.

ఉ. కీరమనోజ్ఞవాణి యొకకిన్నరి కిన్నెర మీటి
మీటి యొ, య్యారపులీల నేఁగి వసుధాధి
పుఁ గన్గొనె జిల్గుఁబయ్యెదన్, హారముఁ జ
క్కఁ బెట్టెడు కుచాహితహస్తము పైఁడిగోళ్లు
హిం, సారతి సేయుదర్పకునిసంపఁగె ములుకు
లవోలె మించఁగన్. మనుచ. ౫. ౬౪.

విణ. అల్పము, చిన్నది. (శ. ర.)

ఉదా: గోరుచిక్కుడు, గోరువెచ్చ.

గోరంత=కొంచెము.

క. క్షారము రసమును జమురును, గోరంతయు సా
సపడక గోధూమమయా, హారములఁ జేయవ
లయుం, బారణ ధరణీతలంబె పల్లెము గాఁ
గన్. వరాహ. ౯. ౬౦.

క... గో, రం తాలవ్యంబునఁ గొం, డంత ప్రయో
జనము దప్పు నవఁగా వినమే. కళా. ౨. ౧౭౦.

ఉ... గో, రంతలు కొండలంత లగునట్టుగఁ జేసితి
మంచు... ఆము. ౫. ౭౭.

(వ్యవ) వాఁడు ఎప్పుడును గోళ్లు గిల్లుకొనుచుఁ గూర్చుండును=గోళ్లుమీటు. (వా)

గోళ్లుమీటు:-ఏపనియు చేయకుండ సోమరిగా నుండుటను సూచించును.

క. పనుల కొడల్వంగక కా, మిను లిద్దఱుఁ గూడి
గోళ్లుమీటుచు దాదుల్, దినదినము మిసిమి
యుడఁగాఁ, గనిపించుచు నున్నగచ్చకాయల
కరణిన్. శుక. ౨. ౩౩౩.

సా:-గోట నావనికి గొడ్డలి ఏటికి.

చ. అన విని యట్ల చేయఁ దగునం చనె నైరృతి
కార్య మిందునన్, గొనకొన గోట నావనికి
గొడ్డలి యేటి కటంచుఁ బల్కె, నయ్యనిలుఁడు
...శకాం. ౪. ౧౬౦.

గీ... ఇంతమాత్రమునకు నీతవం చేటికి, గోట సై
నవనికి గొడ్డ లేల... తపతీ. ౪. ౧౧.

క... గోరం గడతేఱుపనికి గొడ్డలి యేలా... రు
క్మా. ౨. ౧౨౭.

గోరుముక్కు=గోటికొన.

గీ. ఎలయుసీత్కారములతోడ నీళ్లు గ్రుక్కి, యం
టుసొంటులు పరికించి యంట్లఁ బొడిచె, గోరు
ముక్కుల దిగ దువ్వి తూరుపెత్తి, నెఱులఁ గ
లిగిన పేల నన్నింటిఁ దిగిచె. పాండు. ౩. ౩౦.

గోళ్లునాకు=సంతోషించు. (ఇది చంకలు కొట్టుకొనువంటిది.)

వ... అని చెప్పి నారదుండు సఫలమనోరథుండై
గోళ్లునాకుచు నాకసంబున నదృశ్యుండై చని
యె... వరాహ. ౧౧. ౯౫.

జ: గోటదొర్లుడుకాయ, గోటిచెనకు, గోటినాటు, గోరుగల్లు, గోరుగాలము, గోరుగొండి, గోరుచిక్కుడు, గోరుచీరణము, గోరుచుట్టు, గోరుమద్ద, గోరురాజనాలు, గోరువంక², గోరువెచ్చ, గోరోత్తు.

గోరుగల్లు=గోరుగొండి. (√ గోరు) వి. ఔ. (మంగలి గోళ్లు తీసెడి) ఇనుపసలాక.

ఆ. పదనుగోరుగండ్లఁ బదరక కొందఱు, కండ్లు వె
తికి నిమ్మపండ్లు గ్రుచ్చి... పానందో. ౩. ౫౮
పా.

సీ. దూరవీక్షార్థి యీగోరుగంట హృతాక్షుఁ డ
య్యె... కళా. ౩. ౧౦౮.

గోరుగాలము. వి. (గోరు + గాలము) చేఁపలను బట్టుటకు ఉక్కుతో గోటివలె చేసినపనిముట్టు, బడిశభేదము. (శ. ర.)

గోరుగొ(గ్గొ)ండి. వి. (√గోరు) గోరుగల్లు.

ద్వి. బెదరుచు జనులు విభీతులై మూఁడ, గోరుగొం
డ్లను యామికులు గొని చేర. పండితా. మహి
మ. ౨౫౦ పా.

ద్వి. దండిరై యామ్యహస్తంబున గోరు,గొండి వల్పటికంటికొల్కులో నునిచి. పండితా. మహిమ. ౨౫౧ పా.

సీ. మెడ మెట్టి గోర్గొండి మెటికి ద్రుచ్చెడు వీని గ్రుడ్లు చెక్కుల నెత్తురులు స్రవింప. కాశీ. ౩. ౧౫౨.

గోరుచిక్కుడు. వి. (గోరు + చిక్కుడు) ఒకచిన్నజాతిచిక్కుడుకీ. (శ. ర.)

గోరుచీరణము. వి. (గోరు+చీరణము) గోటివలెకొనయందు వంపు గలయులి. (శ. ర.)

గోరుచే(ర్చె). స. క్రి. (బంతిని) కొట్టు.

మ. తరుణుల్ వీటిశిరోగృహాళి నిసి ముక్తాకందుకం బాడుచోఁ, గరకంజంబున జాఱి బంతి కడ కేఁగం దత్స్మృతిం జేరుచం,దురుఁ డద్బుద్ధి గ్రహించి గోర్చఁగఁ దదస్తోకాహతిం గందెఁ గా,కురుమాలిన్యము సత్కులాధిపతి కెట్లొందున్ మదిన్ జూడఁగన్. చంద్రి. ౧. ౧౦౨.

మ...రఘువీరుఁడు...మారీచము,ష్కరుమే నాశుగయుక్తి గాలిపటముంగా వింట నాడించుచున్, సొరిదిం దక్కినదైత్యకోటితలబంతుల్గోర్చి మెప్పించె ... విశ్వామిత్రమానీశ్వరున్. చంద్రా. పీఠి. ౨౧.

ఱ: గోరుపు, గోరుపులాడు.

గోరుచే(ర్చె)ట్టు. వి. (గోరు+చుట్టు) గోటిచుట్టును లేచుకురుపు.

ఆ. సుజనవినుత గోరుచుట్టుపై గోఁకటి, పోటుదాఁకినట్లపో తలంప, మొదల శోకజలధి మునుఁగంగ నందుపై, నీవు పల్కినట్టినిష్ఠురోక్తి. హరిశ్చ. ౫. ౭౯.

క. వీఁక చెడ నీదుదూతలు, ప్రాఁకంగా నిప్పుడప్పుపై ముడుగునీ,లేఁకువ గోరుచుట్టువయిన్, గోఁకటిపోటనెడుమాట రూఢం బయ్యెన్. శేష. ౩. ౨౬౩. తపతి. ౪. ౪౯.

గోరుతము. సం. వి. అ. న-గోవుఅఱుపు వినిపించునంత దూరము-రెండుకోసులదూరము.

గోరువ(ర్వ)డము=గొఱువడము. వి.కంబళి;నల్లకంబళి; ఒకవిధమైనకంబళి.

సీ...కంబ. గీ. లంబు గొంగడి యనఁగను గంబళి యన,గోరువడ మనఁగా ... ఆం. భా. ౨. ౧౫౭.

ఉ. భూరినదీప్రవాహమునఁ బోయెడినల్లని యచ్ఛభల్లమున్, గోరువడంబుగాఁ దలఁచి... చెన్న. ౩. (శ. ర.)

(గొల్లనివర్ణనము) సీ. ఒడిసెల పాలకావడి నుచ్చుప్రాఁతలగుడి మూఁపుపై వ్రేలుగోర్వడంబు. వేం. పంచ. ౧. ౫౯౭.

ద్వి...గద్దె,కంబళ్లు కప్పడికంబళ్లు గోర్వ,డంబులు ...పండితా. పర్వ. ౩౪ పా.

గోరుపు. వి. (√ గోరుచే.) గోర్చుట. (చూ.గోరుపులాడు.)

గోరుపులాడు. స. క్రి. (√ గోరుపు)-బంతి-కొట్టు.

చ. గురుకుచ గుబ్బచన్నుఁగవ గోరుపులాడును బుట్టచెండ్ల...చంద్రా. ౨.౧౨౨. (ఇట ఔపమ్యవాచకము.)

గోరుముద్ద. వి. (√గోరు) గోటిమీఁదికి తీసికొని పిల్లలకు పెట్టు అన్నముముద్ద. (వా.)

గోరురాజనాలు. వి. బ. (గోరు+రాజనాలు)ధాన్యభేదము.

సీ. జిలకఱరాజనా ల్చింతపువ్వులు గోరురాజనాలు...హంస. ౪. ౧౨౭.

వ... కస్తూరిపట్టెలు చెన్నంగులు శ్రీరంగాలు చింతపూలు గోరురాజనాలు ... ప్రబంధ. ౧౧౨.

గోరువ(ర్వ)ంక¹=గొరవంక, గోర, గోరంక, గోరవంక, గోరింక.(సం. గోరంకుః.) వి. శారిక, గోర.

వ...జాళువాపంజరంబులఁ జిలుకపలుకులకు మాఱుపలుకుగోరువంకలవంకఁ జెలరేఁగి... ఉ. రా. ౬. ౧౫౭.

సీ...శారికాఖ్య, గోరింక గోర్వంక గొరవంక గోరంక గోరువంక యనంగ మీఱుచుండు. ఆం. భా. ౨. ౭౯.

గీ. గోరవంక గోరంక నా గోరువంక, యనఁగ శారికాహ్వయములు ... వేంక. తిర్య. ౯౭. సాం. ని. తిర్య. ౪౭.

గోరువంక². వి. (గోరు+వంక.) నఖక్షతము.

గీ. నఖక్షతశారికాభి, ధానములు గోరువంక నా ...ఆం. భా. ౩. ౬౦.

గోరువె(ర్వె)చ్చ. వి. (గోరు+వెచ్చ.) అల్పమైనవెచ్చఁదనము. (చూ. వెచ్చ) విణ. కొంచెము వెచ్చనిది.

సీ. ఉష్ణాంబువు లటంచు నొడ్డుకో గోర్వెచ్చజలముల నొకకల్కి జలకమార్చె. దశా. ౬. ౨౪.

సీ. గోర్వెచ్చచము రంటుకొనిరి మస్తకముల జలకమాడిరి నిశామిళితవారి. పాండు. ౩. ౪౮.

గోరొత్తు. అ. క్రి. (గోరు + ఒత్తు.) నఖక్షతము చేయు.

ద్వి. మునియేఁటనే పైఁడి ముడిచినపసుము, చనుగుబ్బ గోరొత్తి చనుగబ్బివాఁడు. అ. మ. క. ౧. ౩౮ పా. ౧౧ పం.

సీ. గుజ్జుమామిడిబావ గోరొత్తనీవుగా యని చేతఁ జెనకె గయ్యాళి యొకతె. రామా. ౨. ౧౦౦.

ఇట్లే: గోరిడు, గోరులుంచు.

గీ. నాగవల్లీదళంబు వెన్నడుముఁ జీరి, మడఁచి యందిచ్చినపుడు గోరిడుముఁ గెల ... శైవ. ౭. ౭౮.

సీ. చెలులలోతొడఁ బిఱుందుల గోరులుంచుచు

మురువుతో నొకతెకు ముద్దొసంగు. దశా. ౭. ౮౧.

వి. నఖక్షతము.

సీ...గోరొత్తులకుఁ జనుగుబ్బ లొసఁగి. కళా. ౩. ౧౬౧.

సీ. ఒఱపైన మెఱుఁగు గోరొత్తుసందులతోడ రాలుచుండెడిగంధరజముతోడ. భాను. ౨. ౩౯.

గోరోచన. సం. వి. ఆ. స్త్రీ. గోరోజనము.(పశువులపిత్తరసమునుండి తీయఁబడినయొకానొకపసుపుపచ్చనిపదార్థము-విల్యమ్సు- పీతవర్ణము కల గోమస్తకస్థశుష్కపిత్తము- కల్ప.)

గోరోచము. సం. వి. అ. న. హరితాళము, అరిదళము.

గోరోజనము. వి. (సం. గోరోచనా) గోరోచన.

సీ. గోరోజన మనంగ గోరోచనాభిధ ... ఆం. భా. ౨. ౧౬౩.

గోర్దము. సం. వి. అ. న. మస్తిష్కము, మెదడు.

గోర్పిళ్ళాడు. అ. క్రి. బంతివలె ఎగురు.

శా...అతండు...దంతిరథరథ్యవ్రాతము ల్చెచ్చెల౯, గోర్పిళ్ళార్చుచు వచ్చుచున్నఁ గని రక్షోనాథసేనాధిపుల్. రామా. ౬. ౨౦౬.

గోఱజము. వి. కస్తూరి, ఇఱ్ఱిగోఱజము.

వ...అలికమ్ముల గోఱజంపుటారజంపుఁదిలకంబులు... ప్రబంధ. ౪౭.

గోల¹. విణ. ౧. ముగ్ధ; ముగ్ధుఁడు, తెలివిమాలినవాఁడు.

సీ. ముగ్ధకుఁ బేళ్లగు ముగుద యన ముద్దరాలు నా గోల నా బేల యనఁగ. ఆం. సం. మాన. ౮.

ఉ...విప్రవరుండు గోలయు౯, బాలుఁడుఁ గాన నప్పటికిఁ బైఁబడఁ గొంకను...మనుచ. ౩. ౬౮.

సీ. ఖేదమోదంబుల భేదంబు తెలియక గోలనై క
డపితిఁ గొన్నినాళ్లు. వేణు. ౩౩.

వి. ఆఁడుది, స్త్రీ.

గీ...లేమ గోల యువిద చామ చాన ... ఆం.
భా. ౨. ౧౦౪.

గీ. గోల లెచ్చట గాటంపుఁగోన లెచట, వలవ
దుడుగుము వయనంబు తలిరుఁబోఁడి. అచ్చ.
రా. అయో. ౭౭.

జ: గోలతనము.

గోల². వి. కలకలము.

(వ్యవ) ఏదియో గోల వినఁబడుచున్నది. పిల్లలు గోలచేయుచున్నారు.

గోల. సం. వి. ఆ. స్త్రీ. ౧. వట్రువ యగునీటికాఁగు. ౨. గుండ్రనిపదార్థము. ౩. గోలీ; చెండు. ౪. సిరా. (విల్యమ్సు.) ౫. మణిసిల, ఎఱ్ఱపాషాణము. ౬. చెలికత్తె. ౭. దుర్గ. ౮. గోదావరీనది.

గోలతనము. వి. (గోల¹+తనము.) ముగ్ధత్వము, మౌగ్ధ్యము.

గీ...ఇవ్వేళ యింత, గోలతన మేల నను నేలుకొ
నవె బాల. రసిక. ౫. ౧౭౨.

ఉ. గోలతనానఁ బల్కెదవు కుంభకుచాపరిరంభ
గుంఫనో, ద్వేలసుఖోదయం బనుభవింపనివాఁ
డవు గాన ... కళాం. ౩. ౭౦. విజ. వి. ౨.
౨౮.

గోలత్రిక. సం. వి. ఆ. స్త్రీ. ఖంజరీటి, ఆఁడుకాటుకపిట్ట. (వై. ని)

గోలాంగు(గూ)లము. సం. వి. అ. పుం-ఆవుతోఁకవంటితోఁక కలది-కొండముచ్చు, ఒకజాతికోఁతి.

గోలాసము. సం. వి. అ. పుం. కుక్కగొడుగు.

గోలించు. స. క్రి. చమురు పోసి వేఁచు. (శ. ర)

గోలిహము. సం. వి. అ. పుం. ముష్కకము ?. (కల్ప)

గోలీ. వి. (సం. గోలకః.) బాలురాడుకొనుచిన్నరాతియుండ. (శ. ర.)

గోలీఢము. సం. వి. అ. పుం. ముష్కకము, మొక్కపుఁజెట్టు.

గోలు¹=గోడు. వి. ఏడ్చుటయందగుధ్వని కనుకరణము. (దీనియామ్రేడితరూపము 'గోలుగోలు.')

వ...దృగ్గోళకంబుల వేఁడికన్నీరు వెడల గోలు
గోలున నేడ్చినన్ ... నైష. ౧. ౧౦౮.

గోలు². వి. పేఁపబొద్దునకు ప్రక్క చేర్పఁబడెడు సన్నని పేఁపబొద్దు. (శ. ర.)

గోలురించు. అ. క్రి. (పులి) కూయు. (శ.ర)

జ: గోలురింపు.

గోలురింపు. వి. (√ గోలురించు) వ్యాఘ్రగర్జధ్వని, పులికూఁత.

సీ...అగు గోలురింపన వ్యాఘ్రగర్జాధ్వని. ఆం.
భా. ౨. ౮౨.

గోలెము. వి. బాన.

ఆ. మగని రాక రొట్టెఁగి మగువ రొయ్యాన బంకు,
మగనిఁ దెచ్చి యింటిమఱుఁగునందుఁ, గల్లు
గోలెమునను గదియించి యామీఁద, గంప
దబ్బ వెట్టెఁ గదలకుండ. భల్లా. ౧. (శ.ర)

గోలోకము. సం. వి. అ. పుం. వైకుంఠమునకు మీఁదుగా నుండి శ్రీకృష్ణునకు నిత్యస్థానమగు నొకలోకము.

గోలోమి. సం. వి. ఈ. స్త్రీ. ౧. వేశ్య, వెలయాలు. ౨. తెల్లగఱికె?. ౩. మరులుమాతంగి?. ౪. వస?. ౫. నేలగొలిమిడి?.

గోళ(ల)కము. సం. వి. అ. పుం=గోళకుఁడు.

గోళ(ల)కుఁడు. సం. వి. అ. పుం. గోళుఁడు, పెనిమిటి మరణించినతర్వాత అన్యపురుషునివలన కలిగినకొడుకు.

గోళ(ల)ము. సం. వి. అ. పుం.న.౧. గోలీ,ఉండ; అచ్చనగాయ. ౨. భూమ్యాదిమండలము. ౩. నత్రువ, వలయము. పుం. ౧. వాలెంతబోళము. ౨. (జ్యోతి) ఒకరాశియందు ఆఱు గ్రహములు కూడుట అనుయోగము.

గోళాయంత్రము. సం. వి. అ. న. ఒక జ్యోతిష యంత్రము.

గోళి. వి. (సం. ఘోలీ.) ఒకానొకఆకుకూర.

గీ...కొయ,గూర చక్రవర్తము చిల్కకూర గోళి,కూర దుంపబచ్చలి తోఁటకూర...హంస. ౪. ౧౩౩.

సీ. పుచ్చలి యంచనఁ గుచ్చెలి యనఁగను గోళి యటన్నను ఘోలి యొప్పు. ఆం. భా. ౨. ౨౮.

గోళుఁడు. సం. వి. అ. పుం. విధవకు ఱంకుమగనివలన పుట్టినకొడుకు. (వ్యతి. కుండుఁడు.)

గోళ్లకుతికంటు. వి. స్త్రీకంఠభూషావిశేషము.(శ. ర.)

గోళ్లగొండి. వి. తృణవిశేషము.బ.ధాన్యవిశేషము.

గీ. గునుకు లూదర్లు ఒరపటల్ గోళ్లగొండు, లక్లి బియ్యంబు వెదురుబియ్యంబు ... కాశీ. ౩. ౧౫౧.

గోవ¹. వి. పురుషగవయము, గురుపోతు.

గీ...గవయమ్ము గోవ,నాఁగ గురుపోతు నాఁగఁ దనర్చు...ఆం. భా. ౨. ౭౫.

గోవ². వి. యౌవనము. (చూ. గోవాళ్లు) విశే. ౧. మనోజ్ఞము. (ఉదా: గోవపని, వెం. శ. ర.) ౨. పొగరుఁబోతు, అసాధువు.

వ. దూడలం గుడువ విడిచి దుగ్ధదోహనంబునకుఁ జేర వచ్చిన బెదరి పసులసందునం బాతిపోవుగోవావుల వెనుదగిలి సాధుపశువులచాటునఁ బొంచి కూడముట్టి తలకోలలు వెట్టి యాఁగువారును...వి పు. ౩.౧

ఉ. గోవవిక్రమజంబుననుఁగూఁతకు ... దశకు. ౬. ౩౩.

గోవమీఱు=అడ్డము లేక తిరుగు. (చి. ని.)

గోవమొలత్రాడు,గోవత్రాడు=పురుషులు మొలను ధరించుటకై వెండితీఁగతోఁ గాని బంగారుతీఁగతోఁ గాని అల్లఁబడినమొలత్రాడు. (బ్రా. వా.)

జః గోవతనము, గోవాళ్లు.

గోవ³. వి. పశ్చిమసముద్రతీరమందలి యొకపట్టనము. (బ్రా)

గోవతేజీ=గోవపట్టనపుగుఱ్ఱము.

సీ. నవవిధదివ్యరత్నంబు లేనుంగులు గోవతేజీల్పచ్చికుంకుమంబు. శుక. ౧. ౧౦౭.

గోవజవ్వా(వా)ది=గోవపట్టనపుజవ్వాది.

గీ. గోవజవ్వాది మొదలుగాఁ గొన్ని గలుగు, పరిమళద్రవ్యములు పెట్టె బంధురముగ. ధనా. ౩. ౩౯.

ఉ. గోవజవాది కస్తురియుఁ గుంకుమ గందము పైఁడిగిన్నెలన్. విజ. వి. ౩. ౧౯౧.

గోవంది(ద)ని. సం. వి. ఈ. స్త్రీ. ప్రేంకణము ౧.

గోవణము=గోణము. వి. (క. కోవణ. త. కోమణమ్.) కౌపీనము.

సీ. తాళవృంతమును వస్త్రములు గోవణములు నొసఁగి రోగార్తుల నుపచరించు. కాశీ.౪. ౬౧.

గీ. వృక్షశాఖాంచలంబుపై వ్రేలుచున్న, కోటిసంఖ్యలనీర్కావిగోవణములు ... కాశీ. ౫౫.

గోవతనము, వి.(గోప²+తనము) పొగరుఁబోతుఁదనము.

క. మీవీటిమ్రుచ్చు లేవురు, మావీటం గన్నపెట్టి మణిభూషణముల్, గోవతనంబునఁ దెచ్చిరి, నీ విటు సేయించు టెల్ల నేరము కాదే.దశకు.

గోవత్సము. సం. వి. అ. పుం. ఆవుదూడ.

గోవత్సాది. సం. వి. న్. పుం-ఆవుదూడలను తినువది-తోఁడేలు. (కల్ప)

గోవర్ధనము. సం. విశే. (అ. ఆ. అ) గోవులను వృద్ధినొందించునది. (అ. ఈ. అ) గోవులను వృద్ధిబొందించుటకు సాధన మైనది. వి. అ. పుం. ఒకానొక కొండ. (ఇది బృందావనమందలిది.దీనిని కృష్ణుఁడు వ్రేలిపై ధరించె నని భాగవతకథ) న. ౧. గోవులను వృద్ధినొందించుట ౨. గోవృద్ధి.

గోవశ. సం. వి. ఆ. స్త్రీ. గొడ్డావు.

గోవాళ్లు(ళులు). వి. బ.(గోవ^2 + వారలు. శ.ర.)

౧. యౌవనవంతుఁడు; యౌవనవంతులు.

ఆ. కోడెకాఁడనంగ గోవాళ్లు నాఁగను, యువ
జనాఖ్య లొప్పుచుండు రెండు. ఆం. సం.
మాన. ౮.

క. తిమిరంపువయసుగుబ్బల,కొమరాలవు నీకుఁ
దగినగోవాళ్ల మహిన్, నెమకి నగ రాదె ము
దిసిన, మముఁ జెనకిన నేమి గలదు మద మే
మిటికిన్. మనుచ. ౪. ౮౩.

మ... ఎఱుకుగోవాళుల్ ప్రసూనాశుగ, ప్రదర
ప్రేరితచిత్తవృత్తు లగుచున్ భ్రాంతమ్ములం ద్రి
మ్మరన్. కాళ. ౩. ౧౧.

౨. విటుఁడు; విటులు.

సీ. విటనామధేయ మా విటకాఁడు వేడుకకాఁడు
బోజుఁగు నప్పుకాఁడు లంజె,కాఁడనఁగ నివి
యుఁ గాక గోవాళ్లనఁగా నొక్కశబ్దంబు గ
లదు బహుత... ఆం. భా. ౨. ౧౧౬.

వ... తమతమచెంగటికి డెప్రాయంపుగోవాళ్లకుఁ
దిరునాళ్లఁ జూచువేడుకలలోఁ బిసికిళ్లఫల
ము కల్పింప నుపాయంబు లెంచి... ప్రబంధ.
౭౮. వేంక. మాన. ౫. సాం. ని. మాన. ౮.

గోవిందద్వాదశి. సం. వి. ఈ. స్త్రీ. పుష్యనక్షత్రముతో కూడినఫాల్గునశుద్ధద్వాదశి. (కల్ప)

గోవిందుఁడు. సం.వి.అ.పుం.౧. శ్రీకృష్ణుఁడు. ౨. గవాధ్యక్షుఁడు,గోసమూహాధిపతి. ౩.బృహస్పతి. (మే. ని.) ౪. గోవిందపాదుఁడు, శ్రీశంకరాచార్యులగురువు.

గోవికర్తుఁడు. సం. వి. అ. పుం. ౧-భూమిని చీల్చువాఁడు-సేద్యగాఁడు, కృషీవలుఁడు. ౨. గోఘాతుకుఁడు, కసాయివాఁడు.

గోవిట్టు. సం. వి. ష్. స్త్రీ=గోవిష.

గోవిష్ఠ. సం. వి. ఆ. స్త్రీ. గోమయము, ఆవుపేఁడ.

గోవిసర్గము. సం=గోసర్గము.

గోవు. సం. వి. ఓ. పుం. ౧. ఆదిత్యుఁడు. ౨. వృషభము. ౩. ఒకానొక యజ్ఞము. ౪.ఒకానొక ఋషి. ౫. గుఱ్ఱము. స్త్రీ. ౧. వాక్కు. ౨. దిక్కు. ౩. భూమి. ౪. ఆవు. ౫. ఆఁడుగుఱ్ఱము. పుం. స్త్రీ. ౧. స్వర్గము. ౨. వజ్రము.౩.ఉదకము. (ఈయర్థమున బ. అని త్రి. ని.) ౪. కిరణము. ౫. నేత్రము. ౬. బాణము. ౭. రోమము, వెండ్రుక. ౮.వర్గము. ౯. నారి, అల్లెత్రాడు-కే. ని-(దీనికి స్త్రీలింగమున తత్పురుషసమాసాంతమందు ‘గవి’ యనురూప మగును. ఉదా: పన్నగగవి = పతంజలి వాక్కు. కామగవి=కామధేనువు. పుంలింగమున తత్పురుషసమాసాంతమందు ‘గవ’ అనురూప మగును. ఉదా: దృఢగవము. తీక్ష్ణగవుఁడు=తీక్ష్ణమైనసూర్యుఁడు. ఇది సమాహారద్విగువునందు ‘గవ’ అనురూపము నొందును. ఉదా: పంచగవము.ఇది ఉపసర్జన మైనప్పుడు-బహువ్రీహి మొదలగువానియందు-‘గు’అనురూపము నొందును. ఉదా:చిత్రగుఁడు. అతిగువు=గోవు నతిక్రమించినవాఁడు. గవాధ్యక్షుఁడు, గోఅధ్యక్షుఁడు, గోధ్యక్షుఁడు, గవేంద్రుఁడు మొదలగుపట్ల నితర విశేషములు వ్యాకరణమును బట్టి యెఱుంగునది.)

గోవృషభము. సం. వి. అ. పుం. ఆఁబోతు.

గోవృషము. సం=గోవృషభము.

గోవ్రజము. సం. వి. అ. పుం. ౧. పసులసాల. ౨. పసులమంద.

గోశకృత్తు. సం. వి. త్. న. గోమయము, అవుపేఁడ.

గోశీర్షము. సం. వి. అ. న. చందనవిశేషము.

గోషా=ఘోషా. వి. (హిం. గోషా.) అంతఃపురము, రాణివాసము. (శ. ర.)

గోష్ఠము. సం. వి. అ. పుం. న. ౧. గోవులుండుచోటు, పసులసాల. ౨. వ్రేపల్లె, గొల్లపల్లె.

గోష్ఠశ్వము. సం. వి. అ. పుం. గోష్ఠమందలికుక్క. విణ. (అ. ఆ. అ)-పసులకొట్టమందలి కుక్కవంటి వాఁడు-స్వస్థానమం దుండి పరులను తిట్టుచు ద్వేషించుచు నుండువాఁడు. (త్రి. ని.)

గోష్ఠి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. ౧. పరిషత్తు, సభ. ౨. సంఘము, సమాజము. ౩. సల్లాపము. ౪. కుటుంబములోఁ జేరినపోష్యవర్గము. ౫. (అలం) ఒక్క అంకముతో ముగియురూపకవిశేషము.

గోష్ఠీపతి. సం. వి. ఇ. పుం. ౧. సభాధ్యక్షుఁడు. ౨. గృహాధిపతి, ఇంటిపెద్ద.

గోష్పదము. సం. వి. అ. న. ౧ గోవుయొక్క అడుగుకొలఁది గలప్రదేశము; గోవుగొరిసెచే నేర్పడినగుంట. ౨. గోవులు తిరిగెడిచోటు. (అవుపాదము మొదలగు అన్వర్థములందు 'గోపదము' అనియే రూపము.)

గోసంఖ్యుఁడు. సం వి. అ. పుం. గొల్లవాఁడు.

గోసఁగి. వి. (సం. గోహింసకః) ౧. మాదిగవాఁడు.

సీ...గోసంగి మాదిగ గూబరి యన, మాతంగుఁడగు...ఆం. భా. ౨. ౨౭౯.

క. సంగీతఫలంబున గోసంగి సగమైన దయ ప్రాపఁగ నీవే...అము. ౬. ౬౪. ద్విపారిశ్చే. ఉ. ౧౫౭౧ పం.

గోసదృక్షము. సం. విణ. (అ. ఆ. అ) గోవుతో సమానమైనది. వి. అ. పుం. గవయము, గురుపోతు.

గోసన=గోసు. వి. (సం. ఘోషణా. ప్రా. ఘోసణా. క. గోసణె.) ౧. చాటించుట. ఆం. భా. ౧. ౧౧౪. ౨. గోల, ఘోషము.

క. మాసొమ్ము మాకు నొసఁగిన, మీసొమ్ము మీకు మగుడ మీమాసొమ్ముల్ వాసి పడకుండ నూరక, గోసన యేమిటికి మార్చుకొనియెద మెండెన్. పి. శకుం. ౩. ౭౨.

గోసనపుచ్చు=౧. చాటించు, ప్రకటించు.

చ...దాసియుఁ గొఱగొఱ వీట నెల్లెడల గోసనపుచ్చిన నర్థలుబ్ధుఁడై, యాయమర మాని తద్విభుఁడు నాబలభద్రునిఁ బట్టఁ బంచెన్. దశకు. ౧౦. ౧౨౬.

౨. స్తుతించు, పొగడు.

మ. తనదుర్వారతరప్రతాపమునఁ జిత్తస్నేహము ల్గట్టి సే,యునితం డెట్టివిదగ్ధుఁడో తలఁపనోహో యంచు లోకంబు గో,సనపుచ్చం గరమొప్పు దర్పకుఁడు రాజత్సుందరాకారు శో,భనసంపన్నుఁ గృతీశ్వరుం బ్రచురసౌభాగ్యాన్వితుం జేయుతన్. దశకు. ౧. ౭.

గోసము. సం. వి. అ. పుం. ౧. బోలము, బాలెంతబోళము. ౨. ప్రభాతము, వేకువ.

గోసర్గము. సం. వి. అ. పుం-ఆవులను మేఁతకు విడుమవేళ-గోవిసర్గము, ప్రభాతము.

గోసు. వి. (సం. ఘోషః) ౧. చాటింపు, గోసన.

గీ. గోసన యనంగ గోసు నా ఘోషణ మగు... ఆం. భా. ౧. ౧౧౪.

౨. దూఱు, నింద.

మ...ఈగో సేల చుట్టాలలోన్. హరి. పూ. ౫. ౨౩౪.

గోసడుచు=నిందించు.

మ. మనలన్ ధూర్జటితోడ గోసడిచి కామధ్వంసి పట్టీక పొం,దని చంక్రాంకునిఁ జూపి పోవిడ సురేంద్రాదు ల్పరోజాతునిం,గని యొగ్గ
ప్రకటించినం గినిసి లోకంబు ల్వివంగా వతం, దనుమానింపక పూని దైత్యకులసంహారంబు గావింపఁగాన్. నిర్వ. ౨. ౯౩.

గోసెక్కెఁగఁజేయు=తప్పుగా నెంచు?

ఉ. అక్కట యేను వేడ్కపడి యానెడు నానవ మర్థిఁ దేరఁగా, నొక్కనిక్రుష్టఁ బంచుటకు నోపక చెప్పిన దీని నీవు గో,సెక్కెఁగఁజేసి నిన్ను నతిహీనవిధాననియుక్తుఁ జేఁత గా,నిక్కమ యుమ్మలించి తిది నెయ్యముతియ్యము కల్తియే సఖీ. భార. విరా. ౨. ౯౭.

గోసెక్కించు=స్తుతించు, పొగడు.

క. కలుదులమాటల మమ్ముం, గులుచవడుగ యేల యింత గోసెక్కింపన్, నెఱయఁగ నీయిష్టము మా, కెఱిఁగింపుము వేడ్క నిత్తు మెయ్యది యైనన్. హరి. ఉ. ౧౦. ౨౪౩.

మ. హరి దాఁటించెఁ బురోపకంఠమున వాహ్యాళిప్రదేశంబునం, దరరే యల్లయరెడ్డినందనుఁడు దొడ్డయ్యాత్మమాధీశ్వరుం,డిరువైనాలుగుమూళ్ల మేర యని గోసెక్కింపఁగా నేల యుద్ధరణీనాధునికీర్తి దాఁటెఁ గడు నుద్దండించి బ్రహ్మాండమున్. కాశీ. ౧. ౫౩. (చి. ని. పా.)

గోసూత్రిక. సం. వి.ఆ.స్త్రీ.దామెన త్రాడు,పశువులను కట్టువేర్వేఱుపలుపులు గలనిడివిత్రాడు.

గోస్తనము. సం. వి. అ. పుం. ౧. ఆవుచన్ను. ౨. నలువదిపేటలు గలముత్యాలహారము.

గోస్తని. సం. వి. ఈ. స్త్రీ. ద్రాక్ష †.

గోస్వామి. సం. వి. న్. పుం. ౧. గోవుల కొడయఁడు. ౨.-జితేంద్రియుఁడు - కొన్ని పురుషనామములచివరఁ జేర్పఁబడుగౌరవనామము. (ఉదా:- బోపదేవగోస్వామి, మొ.) ౩. (నాట్యపరిభాష యందు) రాజకుమారుఁడు. (వై. ని, శే. ని.)

గోహత్య. సం. వి. ఆ. స్త్రీ. గోవును చంపుట.

గోహత్యగాఁడు. మి.విశే.గోహత్య చేసినవాఁడు.

సీ....న న్నెట్లుగా నిట్టిగోహత్యగానిఁ జేసి,రను చు...వరాహ. ౧౦. ౬౫.

గోహరి. వి. పరాక్రమము. (శ. ర)

సీ. హరికిశోరములగోహరికి శోషిలనిదుర్వారగర్వాటోపవీరభటులు. జై. భా. ౬. ౧౫౪.

గోహరీతకి. సం. వి. ఈ. స్త్రీ.-మనుజులకు కరకకాయలవలె పశువులకు హితముచు చేయునది-బిల్వము, మారేడు †.

గోహిరము. సం. వి. అ. న. కాలిమడమ, పాదమూలము. (కల్ప)

గౌ

గౌండ్లవాఁడు=గవుండ్లవాఁడు. (సం. గోండః.)

గౌఁడు=గవుఁడు. వి. ౧. సారాయిఅమ్మువాఁడు. ౨. కాఁపువారిపట్టపుపేరు. (శ. ర.)

గౌఁడుగీతములు=కల్లు దింపెడివారిపాటలు. (కు. సం. వ్యాఖ్య)

ఉ. జీతికకల్లు ద్రావి మదసింధురగామిను లన్ని కేరియ,ల్వాఱుచు గౌఁడుగీతములు వాడుచుఁ బొల్పుగఁ గ్రాలియాడుచున్. కు. సం. ౬ ౮౦౨.

గౌడ(ళ). సం. వి. ఆ. స్త్రీ. (సంగీ) స్త్రీరాగములలో నొకటి.

గౌడపేరు=గవుడపేరు.

గౌడము. సం. వి. అ.పుం.ఒకానొకదేశము. న. ఒకానొకపిండివంట, బెల్లముతో చేసినభక్ష్యము.

గౌడసరము=గవుడసరము. వి. స్త్రీభూషావిశేషము. ('చెంపసరము' అని శ.ర-కాని ఈక్రింది ఉదా

కారణమునుబట్టి 'స్త్రీ హస్తభూషావిశేషము' అని తోఁచుచున్నది.)

గీ. మెఱుఁగుఁడీఁగయుఁ బెద్దముక్కఱయుఁ బెట్టి, దండతాయెతులును సందిదండ లునిచి, కేల గాజులు గాడసరాలు దొడిగి, ప్రేమఁ గైసేసి... నైజ. ౪. ౩౦.

సీ... అణిముత్తెపుఁబేర్లు సందిదండలు సూడిగములు గాడసరములును. కళా. ౭. ౬౬.

గౌడి. సం. వి. ఈ. స్త్రీ. ౧. బెల్లమునుండి తీసినసారాయి. ౨. (అలం) రీతులలో నొకటి. (ఇది పరుషాక్షరబహుళమై సమాసబహుళముగా నుండును) ౩. (సంగీ) స్త్రీరాగవిశేషము. (కల్ప)

గౌడికము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. బెల్లమున కుపయోగించునది. ౨. బెల్లముతో చేయఁబడినది. వి. అ. పుం. చెఱకు ౪. న. మద్యవిశేషము.

గౌణము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. అముఖ్యము, అప్రధానము. ౨. ఔపచారికము, లాక్షణికము ౩. గుణసంబంధమైనది.

గౌణికము. సం. విణ. (అ. ఈ. అ) ౧. సత్త్వాదిగుణములచేత కలిగినది. ౨. అముఖ్యము. ౩. గుణములకు సాధనమైనది, గుణములను కలిగించునది. ౪. గుణముల నెఱిఁగినది. ౫. గుణములను చెప్పు గ్రంథమును చదివినది. (వాచ)

గౌణ్యము. సం. వి. అ. న. అప్రాధాన్యము, అముఖ్యత.

గౌతమి. సం. వి. ఈ. స్త్రీ. ౧. కృపి, ద్రోణునిభార్య. ౨. గోదావరి. ౩. బుద్ధునిబోధనము. ౪. గౌతముని న్యాయశాస్త్రము. ౫. పసుపు. ౬. దుర్గ. ౭. గోమతీనది. ౮. గోరోజనము.

గౌతముఁడు. సం. వి. అ. పుం-గోతమువంశమున పుట్టినవాఁడు-౧. అహల్యాపతియు శతానందుని జనకుఁడు నగునొకఋషి. ౨. శతానందుఁడు. ౩. భరద్వాజుఁ డనుముని. ౪. కృపాచార్యుఁడు. ౫. మాయాదేవీపుత్త్రుఁ డగుశాక్యబుద్ధదేవుఁడు.

గౌద=గవుద. వి. ౧. చుబుకము, గడ్డము; నవుశక్రిందిభాగము.

సీ... ప్రసన్నత నొంది కుబ్జ మువ్వంకలయొడలు సక్కఁగ నొత్తి యుసురుఁ దలఁచి, తత్పదంబులమీఁదఁ దనపదంబులు ద్రొక్కి హస్తాంగుళిద్వయ మబలగౌద,క్రింద నిప్పగ నిడి కృష్ణుఁడు మీఁదికి నెత్తిన వక్రత లెల్ల మాని ...భాగ. ౧౦ పూ. ౧౨౭౭.

ఉదా: గౌదబిళ్లలు.

౨. గండస్థలము, చెంప.

సీ. చెక్కు చెక్కిలిచెంక చెంప గౌదయనంగ గండస్థలాఖ్యమై యుండు ... ఆం. భా. ౨. ౧౪౩.

జ: గౌదకట్టు.

గౌదకట్టు=గవుదకట్టు. వి. (గౌద + కట్టు) చెంపలను మూసి కట్టుట; చెంపలను మూసికట్టినకట్టు.

గీ. చెంపలను మూసి కట్టుట చెలఁగు గౌద,కట్టనంగను ...ఆం. భా. ౩. ౩౭.

చ... గౌదకట్టు గసచేరులచెక్కయు దోఁపునొల్చి పోఁక. ఆము. ౬. ౮౧.

గౌధారము. సం. వి. అ. పుం. ఉడుముయొక్క పిల్ల.

గౌధూమీనము. సం. వి. అ. న. గోదుమలు పండెడుపొలము.

గౌధేయము. సం=గౌధారము.

గౌధేరము. సం=గౌధారము.

గౌనర్దుఁడు. సం=గోనర్దీయుఁడు.

గౌపుచ్ఛికము. సం. విణ. (అ. ఈ. అ) ౧. ఆవుతోఁక యిచ్చి కొనఁబడినది. ౨. ఆవుతోఁక పట్టుకొని దాటునది.

గౌర=గవుర. వి. పర్తకుఁడు, బేహారి.

గీ. ఈడము పళంద బందర యింగిలీసు,కళము
మొదలైనపేఁటఁ గౌర లెల్ల,సౌరభద్రవ్యము
లు చేరసారమాడఁ, బిలువనంపిరి తమతమ
పేఁటలకును. హంస. ౧. ౧౧౨.

క. ఈరీతి సకలధర్మవి,చారుం డగువతనిమాట జ
వదాఁటక య,గ్గౌర మనుచున్నఁ దన్నగ,రీర
త్నం బేలునట్టినృపవరుఁ డెలమిన్. శుక. ౧. ౯౦.

గౌరక్ష్యము. సం. వి. అ. న. పాశుపాల్యము, పసులను కాచుట.

గౌరము. సం. విణ. (అ. ఈ. అ) ౧. తెల్లనిది. ౨. ఎఱ్ఱనిది. ౩. పీతము, పసుపుపచ్చనిది. ౪. స్వచ్ఛమైనది. వి. అ. పుం. ౧. తెలుపు. ౨. ఎఱుపు. ౩. పసుపు. ౪. తెల్లావ♣. ౫. ఏకశఫము గలఒకజాతి మృగము. న. ౧. పద్మకేసరము, అకరువు. ౨. కుంకుమపువ్వు. ౩. బంగారు.

గౌరవము. సం. విణ. (అ. ఈ. అ) గురుసంబంధమైనది. వి. అ. న. ౧. గురుత్వము, బరువు. ౨. గొప్పతనము. ౩. బహూకారము, మన్నన.

గౌరవించు. సం. స. క్రి. గౌరవము చేయు.

వ...ఐరావణకుంభికుంభాస్ఫాలనకర్కశం బగు
కరంబున వాస్తోష్పతి తన్ను సంస్పర్శించి గౌ
రవించిన మన్మథుండు మధుసహాయుండై హి
మవత్పర్వతంబు సేరం జనియె. హర. ౩. ౫౩.

గౌరవితము. సం. విణ. (అ. ఆ. అ) పూజ్యము, గౌరవము కలది.

గౌరసర్షపము. సం. వి. అ. పుం. ౧. తెల్లావ♣. ౨. పరిమాణభేదము.

గౌరాస్యము. సం. వి. అ. పుం. తెల్లమొగమును నల్లదేహమును గలకొండముచ్చు.

గౌరి. సం. వి. ఈ. స్త్రీ. ౧. పార్వతి. ౨. ఎనిమిదేండ్లచిన్నది. (శ్లో. అష్టవర్షా భవేద్గౌరీ నవవర్షా తు రోహిణీ.) ౩. సమర్తాడనికన్యక. ౪. భూమి. ౫. పసుపు. ౬. మ్రానిపసుపు. ౭. గోరోజనము. ౮. వరుణునిభార్య. ౯. మల్లెతీఁగ. ౧౦. తులసి♣. ౧౧. మంజిష్ఠ, మంజిటి♣. ౧౨. తెల్లగఱిక♣. ౧౩. వాక్కు. ౧౪. సువర్ణకదళి♣. ౧౫. ఒకానొకరాగము. (వాచ)

ఉ...భైరవి నాట తోడి...గౌరి బిళాహరి ల
లితకన్నడగౌళ ముఖారి...చెన్న. ౨. ౨౩౬.

గౌరికుంకుమలు. మి. వి. బ. ఒకజాతివడ్లు.

సీ...సీతాభోగసరులు గౌరి,కుంకుమల్ రణాపెం
డ్లికొడుకులు...గీ...అది యనుపేరు గలుగు
వడ్లతనియింట,నుండు...హంస. ౪. ౧౨౮.

వ...సీతాభోగాలు గౌరికుంకుమలు నాగమల్లెలు
...ప్రబంధ. ౧౧౨.

గౌరిలము. సం. వి. అ. పుం. ౧. తెల్లావ♣. ౨. అయశ్చూర్ణము, ఇనుపపొడి.

గౌరీజము. సం. వి. అ. న. అభ్రకము.

గౌరీపట్టము. సం. వి. అ. పుం. శివలింగము నెలకొనియుండుపళ్లెరమువంటిపీఠము, పానవట్టము.

గౌరీలలితము. సం. వి. అ. న. హరితాళము, అరిదళము.

గౌరు¹=గవురు. వి. ౧. ఏనుఁగు.

సీ...ఏనుంగు హత్తి గౌ రేనుఁ గేన్గు, నాఁగ
దంతావళనామ మా...ఆం. భా. ౨. ౧౯౪.

ఉ...నీరు ద్రావుగౌ,రుం దెగి యుండు నిట్ల పగ
ఱోవ మెలర్పఁగ నాఁడునాఁటికిన్. భార.
అను. ౧. ౨౨౧.

గౌరుమోముదొర = గజాననుఁడు, విఘ్నేశ్వరుఁడు.

చ. ... నిచ్చలుం, బలితపుగౌరుమోముదొరపాద
యుగంబు శుభంబు లీవుతన్. చం. రా. ౧. ౭.

గౌరు². వి. కాహళి, బాకా.

వ...మూరి భేరి గౌరు గుమ్మెటంబు ... లోనగున సంఖ్యాకవాదిత్రత్రితయపరంపరలు ... ఆము. ౪. ౩౫.

సీ. గౌరన నేనుఁగు కాహళి విలసిల్లు ... ఆం. భా. ౩. ౪౪. హంస. ౩. ౨౯.

గౌరు³. వి. కపటము.

సీ...కపటాఖ్య విలసిల్లు గబ్బి గౌరు ... ఆం. భా. ౧. ౧౩౭.

గౌరుఁడు. సం. వి. అ. పుం. ౧. చంద్రుఁడు. ౨. బ్రహ్మదేవుఁడు. (శే. ని)

గౌలక్షణికుఁడు. సం. వి. అ. పుం. గోలక్షణములు తెలిసినవాఁడు. ౨. గోలక్షణములను దెల్పుశాస్త్రమును చదివినవాఁడు.

గౌలికము. సం. వి. అ. పుం. ముష్కకము, మొక్కపుఁజెట్టు.

గౌలు=గవులు. వి. ౧. గంధము, వాసన.

చ...లేఁగపులితండము నెత్తుటిగౌలుకై వాళా, వాలిమెయి రాఁగ...పారంగ. ౩. ౧౧౮.

ద్వి. మానిసిగౌలుఁ బల్మఱు పసిగొనుచు...ద్వి. హరిశ్చం. పూ. ౨౦౨౯ పం.

౨. దుర్గంధము, దుర్వాసన.

గీ. మూఁడువేళలఁ బురువులఁ దోఁడివేసి, నీళ్లచే గౌలు వోవంగ నెమ్మిఁ గడిగి. భల్లా. ౨ ఆ. (శ. ర.)

గౌళము=గవిలెము? వి. వాసనకై అఱుగఁదీసి గంధములో కలిపెడుఒకానొకగింజ.

సీ. గౌళము లచ్చాకు కచ్చూరములు...హంస. ౧. ౭౧.

గౌళి=గవుళి. వి. గృహగోధిక, బల్లి. (ఇది శకునమును సూచించును.)

వ...కౌశికంబు డబ్బు గబ్బులుఁగు గౌళి కనుబెంటి పైఁడికంటి లోనగుతిర్యక్కులు భావిప్రయోజనసూచకంబులై యున్నయవి. ఆము. ౬. ౬౬.

గీ. బల్లి గౌళన ముసలికిఁ బరఁగు సాంజ. సాం. ని. తిర్య. ౮౫. వేంక. తిర్య. ౯౫.

గౌళి. సం=గౌడి.

గౌశతికుఁడు. సం. విశే. (అ. ఈ. అ) నూఱుగోవులు కలవాఁడు.

గౌష్ఠీనము. సం. వి. అ. న. మునుపు గోవులమంద యుండినపట్టు.

గౌసహస్రికుఁడు. సం. విశే. (అ. ఈ. అ) వేయి గోవులు గలవాఁడు.

గౌసెన=గవుసెన. (సం. కోశః. త. కొడసై.)

క...నాదగు,కడిమియ నీసైన్యమునకు గౌసెన గాదే. భార. ఉద్యో. ౪. ౨౧౪. (గవుసెన వలె రక్షక మని భావము.)

ఉ. కట్టిననీలిదిండ్లు సెలకట్టియవిండ్లును విండ్లగౌసెనల్. మనుచ. ౪. ౩౩. కువల. ౫. ౩౮.

గ్ర

గ్రంథకుటి. సం. వి. ఈ. స్త్రీ. ౧. పుస్తకభాండాగారము. ౨. వ్రాసికొనెడిగది. (త్రి. ని.)

గ్రంథన. సం. వి. ఆ. స్త్రీ=గ్రంథనము.

గ్రంథనము. సం. వి. అ. న. ౧. కూర్పు, రచన. ౨. (పుష్పమాలిక, మొ. వానిని) గ్రుచ్చుట.

గ్రంథము. సం. వి. అ. పుం. ౧. కూర్పు, రచన. ౨. (పుష్పములు, మొ. వానిని) గ్రుచ్చుట. ౩. కావ్యాది. ౪. ధనము. ౫. అనుష్టుప్పు, ముప్పదిరెండక్షరముల శ్లోకము. (వాచ)

గ్రంథి. సం. వి. ఇ. పుం. ౧. కంతి. ౨. గనుపు. ౩. ముడి. ౪. ముల్లె, బట్టకొంగున ముడివేయఁబడిన ధనము. ౫. అవయవసంధి, కీలు. ౬. గండివనము,

గ్రంథిపర్ణము కి. ౬. కౌటిల్యము. వి. పుం. ౧. గ్రంథములు కలవాఁడు. ౨. గ్రంథములు చదువువాఁడు.

గ్రంథికము. సం. వి. అ. న. ౧. పిప్పలీమూలము, పిప్పలికట్టె. ౨. గ్రంథిపర్ణము కి. ౩. గుగ్గులువు, మహిషాక్షము. ౪. శరీరము, వెదురు మొలక. (మే. ని.)

గ్రంథికుఁడు. సం. వి. అ. పుం. ౧. జోస్యుఁడు. ౨. సహదేవుఁడు, యుధిష్ఠిరునితమ్ములలో నొకఁడు. (హే. ని.)

గ్రంథిచ్ఛేదకుఁడు. సం. వి. అ. పుం. ముడియవిడుపుదొంగ, మూట విప్పి దొంగతనము చేయువాఁడు.

(ఇట్లే గ్రంథిచ్ఛేదుఁడు, గ్రంథిమోచకుఁడు, మొ.)

గ్రంథితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కూర్పఁబడినది. (మాల్యాది) ౨. రచింపఁబడినది. (గ్రంథాది.)

గ్రంథిపర్ణము. సం. వి. అ. న. ౧. గండివనము కి. ౨. పచ్చాకు కి. ౩. మాచిపత్రి కి.

గ్రంథిబంధనము. సం. వి. అ. న. ౧. ముడివైచుట. ౨. వివాహమున వధూవరులచెఱఁగులు ముడివైచుట.

గ్రంథిమూలము. సం. వి. అ. న. లశునము, వెల్లుల్లి కి (రా. ని.)

గ్రంథిలము. సం. విణ (అ. ఆ. అ) గనుపులు గలది. వి. అ. పుం. వెణుతురు కి. న. ౧. పిప్పలివేరు. ౨. అల్లము కి.

గ్రంథిహారుఁడు. సం. వి. అ. పుం. మంత్రి.

గ్రండె. వి. దారబందము లోనగువానినిలువులయందు బిగఁగొట్టినచీలకు తగిలించెడుతలుపులయందలియినుపపట్టె. (శ. ర.)

గ్రక్కతిలు(ల్లు). అ. క్రి. (భయాదులచే) వడఁకు, కంపించు, అదరు.

క. మ్రొక్కెడము సామి నీదయ, నెక్కడనుం బ్రొద్దుపొడుచు టెఱుఁగక నీవే, దిక్కని యుండుము దాయలు, గ్రక్కతిలం గడువు చల్ల గదలక యుండన్. రామా. ౨. ౬.

ఉ...ధరిత్రియుం, గ్రక్కతిలంగఁ జొచ్చె వధికంబుగ నొక్కట ముక్తకేశయై, మిక్కిలి యేడ్చుచున్నయది మీఁదటికి దది యేమి పుట్టునో. భా. రా. యు. ౧౬౩౪.

సీ. నిజవేగజితమనోనిలజవవాజిసంహతి ధరాతలము గ్రక్కతిలఁ బర్వ. చిత్రభా. ౬. ౩౦. నుద. ౫. ౫౭.

గ్రక్కదలు. అ. క్రి. (గ్రక్కు+అదలు-ఉభయ యతులలోనిది.) ౧. కంపించు, అదరు.

చ. గదఁ గొని భీముఁ డంత్యలయకాలకృతాంతుఁడపోలె నేల గ్రక్కదల నదల్చి నిల్చిన నకంపితుఁడై మణిమంతుఁడు...భార. అర. ౪. ౧౭.

(అసురేంద్రసైన్యములు) క. పదపదఁ డంచు దిశలు గ్రక్కదలఁగ లేయొండచాయఁ గడు నుగ్రమూర్తులై, యెదురం గొందఱు గల రని, మది నెంచక సరకుగొనక మదమున నడచెన్. నిర్వ. ౬. ౯౨.

(లక్ష్మణుఁడు.) క. కదలె రభసమున ధర గ్రక్కదలఁగ శేషుండు శిరము లల్లన వంపన్. భా. రా. యు. ౧౩౧౦.

౨. భగ్నమగు.

చ...కలాపకుంతలలు కంతుశరవ్యథ మాన మెల్ల గ్రక్కదలి కలంగ కుండఁ దమకాంతునిఁ దెచ్చెదమన్న...వరాహ. ౪. ౪౨.

గ్రక్కన=గ్రక్కున. క్రి. విణ. ద్రు. శీఘ్రముగా.

చ...పెచ్చెలంగు గ్రక్కనఁ జనుదోయిఁ జేర్చు

చు మొగంబున లేఁజెమ రంకురింప... పారి. ౧. ౧౨౪.

మ...ధాత... గ్రక్కున లంకాపురి కేఁగెఁ జారణముఖుల్ గైవారము ల్సేయఁగన్. ఉ. రా. ౫. ౧౨.

మ. అని యూహించుసమీరపుత్రుని రయం బారన్ భుజంగాంబ గ్రక్కున మ్రింగ న్దశయోజనాయతముగా నాస్యంబు వే పెంచినన్. భా. రా. సుం. ౪౭. (చి. ని. పా.)

మ...ఆచంద్రహాసుండు...దే,వునిఁ జక్రాబ్జగదాసిహస్తు...కాంచి గ్రక్కున మాణిక్యరథంబు డిగ్గి చని సాష్టాంగంబుగా మ్రొక్కినన్. జై. భా. ౭. ౧౩౦. దశా. ౧. ౩౦౪.

గ్రక్కు=కఱుక్కు. వి. తెగుట మొదలగువానియం దగుఅనుకరణము.

ఆ. అన్నిపెడఁదవాలి యమ్ము లద్భుతముగ,నొక్కముష్టిఁ దొడిగి గ్రక్కనంగ,నతఁడు లీలఁ దునిమె నందఱతలలును...భార. విరా. ౫. ౧౪౯.

జ: గ్రక్కదలు.

గ్రక్కున=గ్రక్కన. క్రి. విణ. ద్రు. ౧. శీఘ్రముగా.

చ. కరము సలంబు మీఱ దశకంఠునిమంత్రి ప్రహస్తుఁ డుగ్రుఁడై, కరముసలంబునం గడపె గ్రక్కున వేవురు యక్షులన్...ఉ. రా. ౩. ౩౬.

చ...దైవకృతంబులు మాన వంచు గ్రక్కున వనలప్రవేశమునకుం గృతనిశ్చయ యయ్యె నంతటన్. విక్ర. ౬. ౧౨౬. యయా. ౩. ౯. ఆం. భా. ౩. ౭౧. దశా. ౨. ౬౫.

౨. వెంటనే.

సీ. గ్రక్కున సప్తపారావారవలయితక్షోణిమండలి వాన గురియదయ్యె. వరాహ. ౭. ౫౨. (చూ. ౫౦, ౫౧.)

౩. నిరంతరము, ఎడతెఱపి లేకుండఁగ.

ఉ. అక్కట నీయుదగ్రచరణాహతి కోరువ లేక యొకతిన్, స్రుక్కినొ గట్టురాదకొ మరుం డలనాఁడు కపోతహుంకృతిన్, గ్రక్కున మూల్గుచున్ బిలముఖంబున నేఁడును గంటె నెత్తురుల్, గ్రక్కెడు ధాతువు ల్సదరఁగా నరుణాంబుఝరీమిషంబునన్. వసు. ౨. ౯.

గ్రచ్చ=గచ్చ.

సీ. గ్రచ్చగచ్చనఁ జెల్వుఁ గాంచుఁ గాచస్థాలి ...ఆం. భా. ౨. ౪౯.

క. అచ్చోటితీర్థవాసులు, వచ్చి తగుని నీకుఁ బుణ్యవాహిని నిటు వా,క్రుచ్చితి వని పడి నందఱు,గ్రచ్చ గదలినట్లు గుప్పకరిగొని తిట్టన్. జై. భా. ౪. ౭౨.

జ: గ్రచ్చకాయ.

గ్రచ్చకాయ. వి. (గ్రచ్చ + కాయ) గ్రచ్చతీఁగకాయ.

సీ. కలి వోసి నాన్చినగ్రచ్చకాయలభంగిఁ గొఱమాలినట్టిదృగ్గోళకములు. కాశీ. ౩. ౧౩౭.

౨. బాలక్రీడావిశేషము.

సీ. డాఁగిలిమ్రుచ్చులాటలు గ్రచ్చకాయలు వెన్నెలకుప్పలు తన్నుబిల్ల. హంస. ౩. ౩౩.

గ్రచ్చ=గచ్చ^{2}. విణ. (సం. గ్రస్తమ్-శ. ర)

గ్రథన. సం. వి. ఆ. స్త్రీ.=గ్రథనము. (విల్సను)

గ్రథనము. సం. వి. అ. న. ౧. రక్తాదులు పేరుట, గడ్డకట్టుట. ౨. కూర్పు; గ్రుచ్చుట. ౩. (గ్రంథాదులు) రచించుట. (విల్సను)

గ్రథితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. రచింపఁబడినది. (గ్రంథాది) ౨. గ్రువ్వఁబడినది. (హారాది) ౩. కూర్పఁబడినది. ౪. పేరినది, గడ్డకట్టినది.

గ్రద్ద=గద్ద. వి. (సం. గృధ్రః. ప్రా. గద్ధో) గద్ద.

http://telugudthesis.com

సీ...గృధ్రము గ్రద్ద వాఁగను దనర్చు. ఆం. భా. ౨. ౯౩.

సీ...కనుఁగొంటె ధ్వజముపై గ్రద్దలాడె. ఉ. రా. ౬. ౨౩౫.

జ: గ్రద్దగోరు, గ్రద్దముక్కువాఁడు.

గ్రద్దగోరు=గద్దగోరు. వి. దే. (గ్రద్ద+గోరు.)

౧. చోరసాధనవిశేషము.

(చోరవర్ణనము) మత్త. గాలిచీరయు నొల్కుబూడిద గ్రద్దగోరును గ్రొంకియున్...ద్వా. ౧౦. ౧౧౮.

క. బలపముఁ గన్నపుఁగత్తియు...గ్రద్దగోరును...కత్తెరయును మొదలగువానిన్. పరమ. ౪. ౧౮౪.

౨. మల్లసాధనవిశేషము.

గీ...గ్రద్దగోళ్లు... చూరి బాణా ధరించు నవ్వీరుఁ డెపుడు. హంస. ౧. ౨౦౫.

గ్రద్దన. క్రి. విణ. ద్రు. శీఘ్రముగా.

క...అ,య్యిద్దఱుఁ దమరథములపై, గ్రద్దన నిడికొని తొలంగఁగాఁ జని రథిపా. భార. భీష్మ. ౩. ౪౩.

గీ. త్వరితమున కొవ్వఁ జేళ్లు...గ్రక్కునను గ్రద్దన ననంగ...ఆం. సం. మా న. ౬౪.

గ్రద్దముక్కువాఁడు. వి. (√ గ్రద్ద.) ఖరణసుఁడు, వాఁడిముక్కు గలవాఁడు.

సీ...బుఱ్ఱముక్కువాఁ డన గ్రద్దముక్కువాఁ డనఁగను గ్రమముగా నలరుచుండ్రు, ఖరణసఖరణసుల్...ఆం. భా. ౨. ౧౨౧.

గ్రమ్మన=క్రమ్మన.

చ...ఈతని నీవును నేను నుండి మొ,క్కలమునఁ బోవ నీఁ దగదు గ్రమ్మన నెద్దుము నిల్పు మవ్విభున్. భార. ద్రో. ౫. ౧౧౮.

శా. గ్రమ్మన నెత్తురుటేఱులు, గ్రమ్మన్...అక్షౌహిణీత్రయము నడిమించెన్. జై. భా. ౭. ౧౬౧. కు. సం. ౫. ౬౩౨. హరి. ఉ. ౧. ౩౬.

గ్రసనము. సం. వి. అ. న. ౧. కబళించుట, మ్రింగుట; తినుట. ౨. కబళము, గ్రాసము.

గ్రసి(యి)ంచు. సం. స. క్రి. ౧. కబళించు, మ్రింగు; తిను.

వ...అమ్మహాబలు నాకసంబు మ్రింగు నతివిశాలం బగునవ్వియత్తత్త్వంబు మనంబు గ్రసియించు మనంబు నయ్యహంకారాధిష్ఠితపురుషుండు కబళించు...భార. శాం. ౬. ౮౮.

చ... సుం,దరహారినీలజాలము తృణంబు గ్రసించె దదీయనైల్యభా, గురుకచమండిమంబు నను నోడి...కవిజ. ౧. ౬౫.

౨. లోఁగొను, లోపల నడఁచుకొను.

చ. మనమున రాగలోభములు మత్సరముల్గను నగ్గలింప న,జ్ఞులు గడు న్మత్స్యమున సర్వములు న్నదులు న్నగంబులున్, వనములు వేఱువేఱ బలవంతులు లుబ్ధులునై కడంగి కై,కొనిరి తదీయపోషమునఁ గుంభిని మోసములన్ గ్రసించినన్. మార్క. ౪. ౪౨.

౩. ఆకర్షించు. కవిజ. ౧. ౬౫.

గ్రసిష్ణువు. సం. విణ. (ఉ) ౧. మ్రింగువాఁడు; తినువాఁడు.

గ్రస్తము. సం. విణ. (అ. ఆ. అ) ౧. తినఁబడినది; మ్రింగఁబడినది. ౨. గ్రహింపఁబడినది, పట్టుకొనఁబడినది. ౩. ఆక్రాంతము. (ఉదా. రోగగ్రస్తుఁడు, మొ.) ౪. వర్ణలోపము గాని పదలోపము గాని కలిగినది. (మాట, మొ.)

గ్రస్తాస్తము. సం. వి. అ. పుం. గ్రహణకాలమధ్యమున-విడుపునకు ముందు-అస్తమించిన గ్రహము. (సూర్యాది) న. గ్రహణకాలమధ్యమున-విడుపునకు ముందు-సూర్యచంద్రు లస్తమించుట.

గ్రస్తి. సం. వి. ఇ. స్త్రీ=గ్రసనము.

గ్రస్తోదయము. సం. వి. అ. పుం. గ్రహణముతో నుండఁగ సూర్యచంద్రు లుదయించుట.

http://telugthesis.com

గ్రహకల్లోలము. సం. వి. అ. పుం. రాహుగ్రహము. (త్రి. ని.)

గ్రహణము. సం. విణ. (అ. ఈ. అ) గ్రహింపసాధన మైనది. వి. అ. న. ౧. పట్టుకొనుట. ౨. ఆదానము, తీసికొనుట. ౩. తెలిసికొనుట. ౪. బుద్ధి. ౫. ఆదరించుట. ౬. ఉపరాగము, రాహుకేతువులు సూర్యచంద్రులను పట్టుట. ౭. బంది, చెఱపట్టఁబడినప్రాణి. ౮. చేయి. ౯. ఇంద్రియము. ౧౦. శబ్దము, పదము.

గ్రహణి. సం.వి. ఇ,ఈ. స్త్రీ. ౧-రోగిదేహమును గ్రహించునది-ప్రవాహిక, అతిసారరోగము. ౨. పిత్తధర యనెడికళ, జఠరాగ్ని కధిష్ఠానమగునాడి. (ఇది చెడిపోయినచో గ్రహణీరోగము కలుగును.)

గ్రహణీయము. సం. విణ. (అ. ఆ. అ) గ్రహింపఁ దగినది.

గ్రహణీహరము. సం. వి. అ. న-గ్రహణీరోగమును పోఁగొట్టునది-లవంగము.

గ్రహదశ. సం. వి. ఆ. స్త్రీ. (జ్యోతి) గ్రహమునకు నిర్ణీత మైనకాలము.

గ్రహనేమి. సం. వి. ఇ. పుం-గ్రహకక్ష్యలకు నేమివంటివాఁడు-చంద్రుఁడు.

గ్రహపతి. సం. వి. ఇ. పుం. ౧. సూర్యుఁడు. ౨. జిల్లేడు చె. ౩. చంద్రుఁడు.

శ్లో. తస్య విస్తీర్యతే రాజ్యం జ్యోత్స్నేవ గ్రహ
పతేరివ. సం. భార. శాం. (వాచ)

గ్రహము. సం. వి. అ. పుం. ౧. సూర్యాది. ౨. గ్రహించుట. ౩. గ్రహణము, రాహుకేతువులు సూర్యచంద్రులను పట్టుకొనుట. ౪. నిర్బంధము, చెఱ. ౫. పూతనాదిపిశాచము. ౬. అనుగ్రహము. ౭. యజ్ఞపాత్రవిశేషము. ౮. ఆగ్రహము, పట్టుదల, విడువనిపూనిక. ౯. యుద్ధప్రయత్నము. ౧౦. రాహువు. ౧౧. నవసంఖ్య, తొమ్మిదియనుసంఖ్య.

గ్రహశాంతి. సం. వి. ఇ. స్త్రీ. జపారాధనాదులచే గ్రహపీడ నుపశమింపఁ జేయుట.

గ్రహాధారము. సం.వి.అ.పుం. ధ్రువనక్షత్రము. ఇట్లే: గ్రహాశ్రయము, మొ.

గ్రహి(యి)ంచు. సం. స. క్రి. ౧. స్వీకరించు; కైకొను, తీసికొను, పుచ్చుకొను. ౨. పట్టుకొను.

సీ. లీలాద్రివన్యామహేలావళుల్ డాసి గ్రహి
యించు విరులచాల్గగనలక్ష్మి. ఉ. రా. ౧. ౫౯.

గీ. పదియు నెనిమిది విద్య లీపద్మనయన, శ్రవణ
ములవెంట నర్థ మర్థము గ్రహించె, నంతయు
తత్కర్ణగంభీరహారిరేఖ, యదిగదా వీనులందుఁ
దొమ్మిదవరెక్క. నైష. ౩. ౧౮౪.

గ్రహిళుఁడు. సం. విణ. (అ. ఆ. అ) ౧. గ్రహించువాఁడు. ౨. కోపానురాగాదులచేఁ బుట్టినచలనము గలవాఁడు.

గ్రహీత. సం. విణ. (ఋ. త్రి. ఋ)-గ్రహించువాఁడు-౧. పట్టుకొనువాఁడు. ౨. తెలిసికొనువాఁడు.

గ్రహీతవ్యము. సం=గ్రహణీయము.

గ్రా

గ్రాంథికము. సం. విణ. (అ. ఈ. అ) గ్రంథసంబంధ మైనది.

గ్రాఁజె. వి. ఒకజాతిచెట్టు.

గీ. కడిమి చిగిరించె గ్రాఁజవంగడము ననిచె, న
ఖిలహిత మైనమేఘోదయంబునందు. పాండు.
౪. ౨౧.

గ్రాద. వి. కదుము.

ఉ. క్రచ్చఱ నేఁగి మేను పెనుగ్రాదలు కట్టఁగ
వ్రేసికొంచు...వాసిష్ఠ. ౨. ౧౯౨.

గ్రామకుమారుఁడు. సం. వి. అ. పుం. ౧. ఊరివారిలో అంద మైనవాఁడు. (వాచ) ౨. పల్లెటూరివాఁడు. (విల్యమ్సు)

గ్రామకూటుఁడు. సం. వి. అ. పుం. శూద్రుఁడు.

గ్రామఘాతము. సం. వి. అ. పుం. ఊరిదోఁపిడి. మను. ౯. ౨౭౪.

గ్రామచైత్యము. సం. వి. అ. పుం. ఊరివీథిలోని చెట్టు, రచ్చమ్రాను.

గ్రామటిక. సం. వి. ఆ. స్త్రీ. స్వల్పగ్రామము, పల్లె.

గ్రామణి సం. విణ. (ఈ. ఈ. ఇ) -గ్రామమును గాని సంఘమును గాని నడపువాఁడు- ౧. ముఖ్యుఁడు. ౨. గ్రామాధిపతి. వి. ఈ. పుం. మంగలి. స్త్రీ. ౧. వేశ్య. ౨. నీలిచెట్టు.

గ్రామత. సం. వి. ఆ. స్త్రీ. గ్రామములసమూహము.

గ్రామతక్షుఁడు. సం. వి. అ. పుం. గ్రామమునకు అధీనుఁడైనవడ్రంగి.

గ్రామపాలము. సం. వి. అ. పుం. గ్రామరక్షకభటసముదాయము, గ్రామరక్షణార్థ మేర్పడినసేన.

గ్రామపాలుఁడు. సం. వి. అ. పుం. గ్రామాధిపతి; గ్రామరక్షకుఁడు.

గ్రామపురోహితుఁడు. సం. వి. అ. పుం. ఊరిపురోహితుఁడు.

ఇక్లే: గ్రామయాజకుఁడు.

గ్రామప్రేష్యుఁడు. సం. వి. అ. పుం. గ్రామభృత్యుఁడు, ఊరివారి కందఱకును పని చేయుభటుఁడు.

గ్రామమద్గురిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. గ్రామయుద్ధము. ౨. శృంగీఝషము, మత్స్యభేదము. (మే.ని)

గ్రామము. సం. వి. అ. పుం. ౧. ఊరు. ౨. షడ్జాదిస్వరసముదాయము. ౩. శబ్దభూతగుణాదులకంటె పరముగునప్పుడు సమూహార్థము వచ్చును. (ఉదా: శబ్దగ్రామము, భూతగ్రామము, గుణగ్రామము, ఇంద్రియగ్రామము, మొ.) ౪. గ్రామ్యధర్మము, మైథునము. (వాచ)

పా:-గ్రామము క్రొత్త యైనఁ దనకర్మము క్రొత్త యగునా. కుచేల. ౨. ౧౧౩.

గ్రామముపని. మి. వి. గ్రామాధికారిత్వము, గ్రామణీత్వము.

సీ... గాయకుండు గ్రామముపనిఁ గుడుచునాతఁడు గృహ, దాహి కుష్ఠము గలతనువు నాతఁడు... భార. అను. ౩. ౧౭౫.

గ్రామముఖము. సం. వి. అ. న. ౧. హట్టము, బజాఱు. (త్రి. ని) ౨. గ్రామద్వారము, గ్రామమునఁ బ్రవేశించు ప్రదేశము.

గ్రామమృగము. సం. వి. అ. పుం. కుక్క.

గ్రామషండుఁడు. సం. వి. అ. పుం. మైథునశక్తిహీనుఁడు, నపుంసకుఁడు. (వాచ)

గ్రామసింహము. సం. వి. అ. పుం-గ్రామమున సింహమువంటిది-శునకము, కుక్క.

గ్రామహాసకుఁడు. సం. వి. అ. పుం. భగినీపతి, బావ.

గ్రామాంతము. సం. వి. అ. పుం. ఉపశల్యము, ఊరిపొలిమేర.

గ్రామాంతీయము. సం. విణ. (అ. ఆ. అ) ఊరిపొలిమేరలో నున్నది.

గ్రామాధానము. సం. వి. అ. న-గ్రామరక్షణమునకు అవలంబింపఁబడినది-వేఁట, మృగయ.

గ్రామి. సం. విణ. (న్. ణీ. న్.) ౧. గ్రామము కలవాఁడు. ౨. స్త్రీలంపటుఁడు, గ్రామ్యధర్మము కలవాఁడు. ౩. గ్రామవాసి, ఊరివాఁడు. ౪. గ్రామాధిపతి, ఊరిపెద్ద.

గ్రామికుఁడు. సం. వి. అ. పుం. గ్రామాధికారి.

గ్రామీణ. సం. వి. ఆ. స్త్రీ. ౧. నీలికి. ౨. పాలంక్యశాకము.

గ్రామీణము. సం. విణ. (అ. ఆ. అ) ఊరిలో నున్నది; పల్లెటూరిది, నాగరకత లేనిది. వి. అ. పుం. ౧. కుక్క. ౨. కాకి. ౩. ఊరఁబంది.

గ్రామేయము. సం. విణ. (అ. ఈ. అ.) ఊరిలో నున్నది.

గ్రామేయి. సం. వి. ఈ. స్త్రీ. వేశ్య.

గ్రామ్య. సం. వి. ఆ. స్త్రీ. నీలిచెట్టు.

గ్రామ్యకర్కటి. సం. వి. ఈ. స్త్రీ. కూష్మాండము, గుమ్మడి[illegible].

గ్రామ్యకర్మము. సం. వి. న్. న. మైథునము, రతి.

గ్రామ్యకుంకుమము. సం. వి. అ. న. కుసుంభము, కుసుమపూవు. (త్రి. ని.)

గ్రామ్యధర్మము. సం. వి. అ. పుం. మైథునము, రతి.

గ్రామ్యము. సం. విణ. (అ. ఆ. అ)-గ్రామభవము- ౧. ఊరియందు పుట్టినది. ౨. ఉరియందు వసించినది. ౩. గ్రామమున పెరిఁగినది. (మృగము, వృక్షము, మొ- వ్యతి. వన్యము.) ౪. మూఢము, తెలివి లేనిది. ౫. ప్రాకృతము, పామరము, నాగరకత లేనిది. ౬. అసభ్యము, అశ్లీలము; వ్యాకరణదుష్టము, తప్పుది, అసాధువు, అపభ్రంశము. (మాట, మొ.) ౭. షడ్జాదిస్వరసముదాయసంబంధమైనది. వి. అ. పుం. ౧. ఒకానొకకావ్యదోషము. (ఇది శబ్దగతము అర్థగతము అని ద్వివిధము.) ౨. గ్రామమందలిపశువు. (పశువులు గ్రామ్యములు ఆరణ్యములు అని ద్వివిధములు. గోవు మేఁక గొఱియ గుఱ్ఱము మొదలగునవి గ్రామ్యపశువులు. ఋక్షవానరవ్యాఘ్రాదులు ఆరణ్యములు.) న. ౧. మైథునము. ౨. రతిబంధవిశేషము. ౩. అసభ్యముగుమాట.

గ్రామ్యమృగము. సం. వి. అ. పుం. కుక్క.

గ్రామ్యవల్లభ. సం. వి. ఆ. స్త్రీ. ౧. పాలంక్యాశాకము[illegible]. (ఇది గ్రామ్యులకు ప్రియము) ౨. వేశ్య.

గ్రామ్యవాది. సం. విణ. (న్. నీ. న్) ౧. అపశబ్దములు మాటలాడువాఁడు. ౨. అసభ్యసంభాషణము చేయువాఁడు.

గ్రామ్యసుఖము. సం. వి. అ. న. మైథునము, రతి.

గ్రామ్యాశ్వము. సం. వి. అ. పుం. గర్దభము, గాడిద.

గ్రావము. సం. వి. న్. పుం. ౧. ఱాయి. ౨. కొండ. ౩. మేఘము. (విల్యమ్సు.)

గ్రాసము. సం. వి. అ. పుం. ౧. కబళము. ౨. ఆహారము. ౩. మ్రింగుట. ౪. మాటలాడునపుడు స్పష్టముగ తెలియకుండఁగ మాటలు గాని అక్షరములు గాని మ్రింగివేయుట. ౫. గ్రహణము, రాహుకేతువులు సూర్యచంద్రబింబములను మ్రింగుట.

గ్రాహకము. సం. విణ. (అ. హికా. అ.) ౧. గ్రహించునది. ౨. గ్రహింపఁజేయునది. వి. అ. పుం. డేగ.

గ్రాహకుఁడు. సం. వి. అ. పుం. పాములను పట్టుకొనువాఁడు, పాములవాఁడు.

గ్రాహము. సం. వి. అ. పుం. ౧. గ్రహణము, గ్రహించుట. (పట్టుకొనుట, తెలియుట, మొ.) ౨. మొసలి. ౩. ఆగ్రహము, పట్టుదల.

గ్రాహి. సం. విణ. (న్. ణీ. న్) ౧. గ్రహించునది. (పట్టుకొనునది, తెలిసికొనునది, మొ.) ౨. మలబంధము కలిగించునది. వి. న్. పుం. కపిత్థము, వెలఁగ[illegible].

గ్రాహించు. సం. స. క్రి. స్పృశించు, తాఁకు.

శా. బాహాస్తంభచతుష్టయంబున మురధ్వంసి
లంఘించి యు,త్సాహం బొప్పఁగ నెత్తె మం
దరమహీధ్రం బుద్ధతింగూటసం,దోహంబుల్

ద్రుహిణాండకర్పరము నున్మూలింప దిక్పతులం, గ్రాహించం బఱయాఁగునిష్ఠురమహాగండోపల ధ్వానముల్. భీమ. ౪. ౫౯. (దిక్పతులవఱకు వ్యాపించు అని భావము)

గ్రాహిణి. సం. వి. ఈ. స్త్రీ. ౧. ప్రతికూలయైన స్త్రీ. (భట్టి. ౫. ౯౩) ౨. క్షుద్రదురాలభ, చిన్నతీఁటకసింద ఇ.

గ్రాహితము. సం. విణ. (అ. ఆ. అ) గ్రహింపఁజేయఁబడినది.

గ్రాహ్యము. సం=గ్రహణీయము.

గ్రి

గ్రిక్కొను=గిఱికొను. స. క్రి. వేష్టించు.

గీ. గిఱికొనెను బ్రహ్మ బరికొనె గ్రిక్కొనె నన,
వెలయు వేష్టించె ననుటకు వేదవేద్య. ఆం. భా. ౩. ౧౧౭.

గ్రీ

గ్రీవ(ము). సం. వి. ఆ. స్త్రీ - మ్రింగుటకు సాధనము; ఉమియుటకు సాధనము - మెడ, కంధరము.

గ్రీవి. సం. విణ. (న్. ణీ. న్.) ౧. నిడుదమెడ గలవాఁడు. ౨. అందమైనమెడ గలవాఁడు. వి. న్. పుం. లొట్టిపిట్ట.

గ్రీష్మము. సం. విణ. (అ. ఆ. అ) - రసములను పీల్చునది - వేఁడియైనది. వి. అ. పుం. ౧. వేఁడిమి. ౨. వేసంగి, ఎండకాలము.

గ్రీష్మసుందరము. సం. వి. అ. పుం. ఒకజాతిశాకము ఇ.

గ్రీష్మి. సం. వి. ఈ. స్త్రీ. నవమల్లిక ఇ.

గ్రు

గ్రుంగుటగుట. వి. (గుటగుట+గుటగుట) అమృతము మొదలగునవి అధికముగా త్రాగుటయందగు ధ్వనికి అనుకరణము.

చ. జొటజొట ధారగా వడియుచుం గడలొత్తు
సుధారసంబు గ్రుంగుటగుట నప్పటప్పటికిఁ
గ్రోలుచు... పాండు. ౪. ౪౯.

గ్రుంత=గుంత. వి. పల్లము.

గీ... పెద్దవాన ... కురియుచుండంగ పఱదలు
గ్రుంతమిట్ట, లొక్కకొలఁదిగఁ బాఱె నీళ్ల
క్కజముగ. ద్వా. ౧౦. ౪౪.

గ్రుక్క. వి. (√ గ్రుక్కు) ౧. మ్రింగుట.

ఉ. గ్రుక్కకు గ్రుక్కకుం జవులు క్రొత్తలు సే
యఁగ నొక్కకొమ్మ పేరక్కునఁ జేర్చి దాని
యధరామృత మానినత్రాణఁ గాక యీ, య
క్కకు నోర్చి యిప్పగిది నూపిరిఁ బట్టిన బొజ్జ
గల్గునే. చంద్రా. ౩. ౧౦౭.

సీ... గ్రుక్క గ్రుక్కకు గుటుగుటుకు మనుచు
నొకరెండు గ్రుక్కల నువిదప్రాణంబుల సైత
ము మేనిలో సత్త్వ మెల్లఁ. గీ. ద్రావె... భా
గ. ౧౦ పూ. ౨౨౫. హర. ౬. ౧౨౩.

౨. కంఠనాళరూప మగుపరిమాణవిశేషము; అది పట్టెడిజలము, మొ.

క. నాచనుఁబా లొకగ్రుక్కం, డో చిన్ని కుమా
ర త్రావుము... భాగ. ౧౦ పూ. ౨౨౧.

సీ... కుండపుట్టుగు జోగి కొన్న గ్రుక్క. కవిరా.
౪. ౬౩.

క... మీఁక, మ్రింగిన గ్రుక్క న్వారిధి, కిం గొలఁ
తయె... ఆము. ౬. ౬౪.

౩. ఊపిరి, శ్వాసము.

(వ్యవ) ఒక్క గ్రుక్కలో రెండుపనసలు చెప్పఁగలను. పిల్లవాఁడు గ్రుక్కపట్టి యేడ్చుచున్నాఁడు.

సీ. గడియయైనను గ్రుక్క విడువక హాయలు
గా నవగడంబుగఁ దాన మానెడు పేర్పు, పర
రాగములవింత సారనీక వ్యాప్తిమై మించుగా
రాగంబుఁ బెంచువింత. కువల. ౪. ౧౧౧.

గ్రుక్కగొను. స. క్రి. (గ్రుక్క + కొను)- గ్రుక్కగా కొను-త్రాగు.

ద్వి. అక్కజంబుగ నబ్ధి నాపోశనముగ, గ్రుక్కగొన్నట్టియాకుంభజుఁ డుండ. ద్వి. హరిశ్చ. పూ. ౩౦౨ పం.

(సముద్రుఁడు) సీ. ఎఱుఁగడు మత్తిల్లి పఱఁటిపుట్టువు గ్రుక్కగొనినయప్పుడు గలకుతిలపాటు. యయా. ౧. ౯౫.

గ్రుక్కలుపెట్టు. స. క్రి. (గ్రుక్కలు + పెట్టు) - గ్రుక్కలుగా కొను-త్రాగు.

క. కిక్కురుమన కమృతంబును, గ్రుక్కలుపెట్టుదురు సురలు...హర. ౬. ౧౨౨.

గ్రుక్కలుమ్రింగు. అ. క్రి. (గ్రుక్కలు + మ్రింగు)- గుటకలువేయు-౧. అపేక్షపడు.

చ. మునుకొని మూఁడుమూలలను ముప్పురు గ్రుక్కలుమ్రింగ...హంస. ౩. ౧౦౩.

౨. సంకోచించు.

ఉదా: ఏల గ్రుక్కలుమ్రింగెదవు. చెప్పుము. (శ. ర.)

గ్రుక్కిలి. వి. ఔ. గుటక, గ్రుక్క.

చందమామకుగ్రుక్కిలి = చందమామగ్రుక్కిళ్లు. (చూ)

గీ. చందమామకు గ్రుక్కిలాయిందువదన, వదనసామ్యంబు సేయంగ వాంఛ సేఁత. కవిక. ౩. ౮౯.

గ్రుక్కిళ్లుమ్రింగు, గ్రుక్కిల్ మ్రింగు = గ్రుక్కలుమ్రింగు. (గ్రుక్కిళ్లు + మ్రింగు.)

(నోరూరి గుటకలువేయు; అపేక్షపడు.)

శా... నిశాతబాణముల నాజిం దేసి వేతాళముల్, గ్రుక్కిల్ మ్రింగఁగఁ గ్రొత్త నెత్తురులవాఁగుల్ పాఱ...కాశీ. ౨. ౫౧.

సీ. భోగించువారలఁ బు[illegible] మెల్లన గ్రుక్కిళ్లుమ్రింగువారు. హైమ. ౪. ౫౩.

సీ. కోకిలవ్రాతంబు గ్రుక్కిళ్లుమ్రింగించు గ్రొమ్మావిచిగురాకుగొడుగులోడ. గీ... వచ్చె వలరాజు...హర. ౩. ౩౭. వసు. ౨. ౧౫౫. శుక. ౩. ౮౭౭.

గ్రుక్కు. అ. క్రి. గ్రుక్కలుమ్రింగు, (చెప్పుట కేమియు లేక) గుటకలువేయు.

సీ. నిలునిలు మొకమాట గల దని నిలిపి పల్కుట కేమియును లేక గ్రుక్కి గ్రుక్కి. ప్రభా. ౫. ౨౭.

౨. తొట్రుపడు.

క. వీనులకు సుధారసముల, సోనలు వర్షించుమృదులసుస్వరఫణితిం, దా నిట్టటు గ్రుక్కక పని, లేనిపునఃపదము లిడక లీల దలిర్పన్.

శా... వ్యాసోక్తశాస్త్రంబు వక్కాణించెన్...ప్రభా. ౮. ౬౦, ౬౧.

వి. జలాదులు త్రాగుటయందగుఅనుకరణము. (దీని ఆమ్రేడితము 'గ్రుక్కు-గ్రుక్కు')

ద్వి. చెలువార వాసిల్లుశీతలోదకము, లలనచు గ్రుక్కుగ్రుక్క నఁగఁ ద్రావుచును. పండితా. దీక్షా. ౮౨౭.

జ: గ్రుక్క, గ్రుక్కగొను, గ్రుక్కలుపెట్టు, గ్రుక్కలుమ్రింగు, గ్రుక్కిలి, గ్రుక్కిళ్లుమ్రింగు, గ్రుక్కుమిక్కనక, గ్రుక్కుమిక్కను.

గ్రుక్కుమిక్కనక, గ్రుక్కుమిక్కుమనక, గ్రుక్కుమిక్కురనక. అవ్య. (√గ్రుక్కు) కిక్కురుమనక, నిశ్శబ్దముగా; నిశ్శబ్దముగా నుండి.

ఆ. అడవుభయమున గ్రుక్కుమిక్కనక వెనుక, వెనుక కొదిఁగడుతనప్రాణవిభునిఁ జూచి... శుక. ౩. ౨౮౭.

చ... తపోధనులున్ సురలు స్వేదంగుపా, టొలయఁగ గ్రుక్కుమిక్కుమన కుండి రోదుం [illegible] నక్కుడక్కడన్. ప్రభా. ౧. ౭౨.

గీ. గుండియలు గ్రుళ్లఁ దన్నిన గ్రుక్కుమిక్కు,
రవక యాతని కినుక చల్లార నిచ్చి, విక్రమా
ర్కుఁడు నిద్ర గావించుదనుక, వెడలి రా
రా దటంచును వేఁడుకొనియె. శుక. ౩. ౬౩౩.

గ్రుక్కుమిక్కను=బిక్కుబిక్కుమను. అ. క్రి. (√ గ్రుక్కు)-ఏకాకిత్వాదులచే-దిగులుపడు.

మ. అనుడుం బ్రాణసఖుల్ భయాకులితచిత్తాంభో
జలై గ్రుక్కుమి,క్కనుచున్ శైత్యకృతోప
చారగుణజన్యంబై విజృంభించుగం, టనికో
పంబునఁ దమ్ములం జాఱుకు ముట్టం జూచునా
కన్య నే,ర్పునఁ జేరం జని పల్కి రిట్లని భ
యంబుం బ్రీతియుం దోఁపఁగన్. చంద్రా. ౪. ౧౭౦.

క. ఒక్కతనె గ్రుక్కుమిక్కని, దిక్కుదసినకీతి
నుండఁ దెరువరు లెవరో,యిక్కడకుఁ బండ
వచ్చిన,నక్కట, ప్రాణమ్ము లుండె నధిపా య
నినన్. హంస. ౪. ౨౩౬.

గ్రుచ్చు. స. క్రి. ౧. నాటించు.

శా...కృతవర్ముండు... నారాచంబులు పెక్కు
లొక్కమొగి మేనన్ గ్రుచ్చ మూర్ఛిల్లె...
భార. కర్ణ. ౧. ౧౬౫.

గీ...ఏడుబాణముల విరోధిసర్వమర్మంబుల గ్రు
చ్చుటయును...హరి. ఉ. ౧. ౯౨. ఉ. హ
రి. ౩. ౨౯.

౨. గాఢముగాఁ బట్టుకొను,బిగియఁ బట్టుకొను.

సీ. ధర్మపుత్రునిపదద్వయమున కతిభక్తి సాఁగి
వ నిన్నతఁ డెత్తి గ్రుచ్చి, నిడుకేలఁ బెద్ద
యుఁ దడవుగాఁ గౌఁగిలింపఁగ...భార.ఉ
ద్యో. ౩. ౩౫౩.

ఆ. గ్రుచ్చి కవుఁగిలించికొని యమ్మహీధర,సార్వ
భౌముదేవి...హర. ౪. ౫.

౩. ఛేదించు, చీల్చు.

చ...నరసింహమూర్తివై,కుటిలనఖాగ్రకుంచికల
గ్రుచ్చవె వానియురఃకవాటమున్. పారి. ౩.
౩౨.

౪. పెల్లగించు.

సీ.వలగొన్నబహురాజవంశగుల్మంబులఁ బలుతెఱం
గుల గ్రుచ్చి పాఱవైచు. వసు. ౧. ౬౯.
(గ్రొచ్చు?)

౫. (మాలిక, మొ.) కూర్చు.

సీ. నిల్వుటద్దము నూడ నెచ్చెలితో నాడ సర
సోక్తులకు నవ్వ సరులు గ్రువ్వ. విక్ర. ౪.
౧౪౭.

క. వెరవున నూఁతల నెత్తిలఁ,గరముల మత్స్య
ములఁ బట్టి కడు సంతసముం, బొరయుచుఁ
ద్రాళ్లం గ్రువ్వఁగఁ, గర మూహించి మదిఁ
బ్రాప్తకాలజ్ఞుండున్. భార. శాం. ౩. ౧౯౩.

వ...మధుసూదనుం డేయుసాయకంబులు ...న
రంబులు దోఁడియు నుదరంబులు వ్రచ్చియు
నూరువులు గుది గ్రుచ్చియు మకుటంబులు వి
ఱిచియు...ఉ. హరి. ౧. ౧౪౯.

౬. తూర్చు, చొనుపు.

ఆ. వేగపడుట మేలె వినుము కార్యము దీఱుఁ,
దీఱకుండు దానితెఱఁగు దగిన,యప్పుడాడ
రాదె యిప్పుడు ముకుఁద్రాటఁ, గాలు గ్రువ్వ
నేల కమలనాభ. భార. ఉద్యో. ౩. ౨౨౦.

మ. తలఁ బఱచ్చట గ్రుచ్చి బాహువులు కేదారం
పుఁగుల్యాంతర,స్థలి నిద్రింపఁగ...ఆము. ౧.
౬౫.

ద్వి. రాత్రియు సూది దారంబు గ్రువ్వంగ, నేత్ర
ములకు దృష్టి నెక్కొల్పు మనుఁడు. బస. పు.
౪. ౩౦౭.

౭. గ్రుచ్చి కౌఁగిలించు.

సీ...గ్రుచ్చెఁ దావులు సోఁకఁ గ్రోవిరిమ్మ. వసు.
౧. ౧౫౯.

౮. క్రి. నాటు.

చ...ఛీ,శరముగ మూఁడు మూఁడు శితకాండము
లన్ దగ గ్రువ్వ వేసినన్. భాగ. ౪. ౩౨౫.

గ్రుచ్చిగ్రుచ్చి యడుగు=నొక్కి నొక్కి అడుగు.

వ. ఇంతకు మున్నది యెన్నండును విన్నది గాదు. ఇప్పు డెప్పగిది నొదవెఁ జెప్పు మని గ్రుచ్చి గ్రుచ్చి యడుగ...కళా. ౧. ౯౪.

క. వేమాఱు గ్రుచ్చి గ్రుచ్చిపు, డేమీ యడిగెదవు...విజ. వి. ౨. ౧౦౨.

గ్రుచ్చిగ్రుచ్చివిను=గ్రుచ్చిగ్రుచ్చి యడిగి విను.

క. ఈమేలివార్త నాచే, వేమాఱుఁ గ్రుచ్చిగ్రుచ్చి వినుదనుకఁ గుల, స్వాముల కెంతయుఁ జింతా, సామగ్రి మంతములు నిజస్వాంతం బుల్. రామా. ౬. ౨౫౫.

పూసగ్రుచ్చినట్లు=జరిగినది జరిగినట్లుగా, యథాక్రమముగా.

క. కొమ్ములఁ గాళ్లం బిండిగఁ, గ్రుమ్మి మగిడిపోయి పూసగ్రుచ్చినగతి ముక్క, దమ్ముం బనిచినగోవు ల, కమ్ముని తెఱఁ గెల్లఁ జెప్పి హర్ష మొనర్చన్. భార. అను. ౩. ౭౯.

జ: గ్రుచ్చుకొను, గ్రుచ్చెత్తు.

గ్రుచ్చుకొను. అ. క్రి. (గ్రుచ్చు+కొను-స్వార్థమున) కాఁడు, తూఱు, నాటుకొను.

(వ్యవ) కాలిలో ముల్లు గ్రుచ్చుకొన్నది.

గ్రుచ్చెత్తు. స. క్రి. (గ్రుచ్చు+ఎత్తు) కలయఁ గలుపు.

సీ. గొజ్జంగినీరున గ్రుచ్చెత్తి కపురాన రంగు మీఱంగ నరంగు వైచి. చమ. ౧. ౭౭.

గ్రుడ్డి. విశే. (√గ్రుడ్డు-క. కురుడు, కుడ్డు. త. కురుడన్. తు. కురుడు.) అంధుఁడు; అంధురాలు; అంధము, చూడ శక్తి లేనిది.

క. బిడ్డలకు బుద్ధి సెప్పని, గ్రుడ్డికిఁ బిండంబు వండి కొని పొండిద...భాగ. ౧. ౩౧౩. ఆం. భా. ౨. ౧౨౦.

సీ...గ్రుడ్డవ్వ కో లూఁదికొని రాఁగ ... పార. ౨. ౭౮.

సీ...గ్రుడ్డికన్నవ రాదు గొట్టునేయు. శుక. ౩. ౨౧.

గ్రుడ్డివడు=అంధమగు.

గీ. కొన్నిదేశంబు లిరులచే గ్రుడ్డివడియెఁ, గొన్ని దేశంబు లీఁదచేఁ గూడఁబడియె. కాశీ. ౧. ౧౩౭.

గ్రుడ్డివెన్నెల=కాంతిహీనమైనవెన్నెల. (వ్రా)

గ్రుడ్డిపాఠము=అర్థజ్ఞానము లేనిచదువు. (వ్రా)

గ్రుడ్డిదీపము=కాంతి లేనిదీపము. (వ్రా)

గ్రుడ్డిబేరము=తెలివితక్కువబేరము. (వ్రా)

వి. గ్రుడ్డితనము, ఆంధ్యము.

సీ...అంధభావంబు గ్రుడ్డవఁగ దెలయు. ఆం. భా. ౨. ౧౨౪.

సా: గ్రు[illegible] మెల్ల. గ్రుడ్డికంటె మెల్ల మేలు. గ్రుడ్డెద్దు [illegible]డ్డట్టు. గ్రుడ్డికన్ను మూసినను తెఱచినను ఒ[illegible]

గ్రుడ్డింగిలాయి. [illegible] ఇంగిలాయి) ఒకజాతిఇంగిలాయి, మత్స్యవిశేషము. (శ. ర.)

గ్రుడ్డికామంచి. వి. (√గ్రుడ్డి) గొడుగుగడ్డి, అతిచ్ఛత్రము. (శ. ర.)

గ్రుడ్డికాసు. వి. (గ్రుడ్డి+కాసు.) కాణవరాటకము, గ్రుడ్డిగవ్వ, చిల్లిగవ్వ.

మ. ఇలఁ ద్రవ్య న్నిధివాంఛ ధాతువితతుల్ హేమింప నూఁదున్ మహే, శులఁ గొల్చున్ ...ఎందు న్గ్రుడ్డికాసైన లేదు...మల్లభూ. వైరా. ౩.

గ్రుడ్డికొక్కురాయి. వి. (√గ్రుడ్డి) కోయష్టికము, చీకుకొక్కర. (శ. ర.)

గ్రుడ్డికొక్కెర. వి. (గ్రుడ్డి+కొక్కర) కోయష్టికము, గ్రుడ్డికొంగ.

సీ...కోయష్టికము గ్రుడ్డికొక్కర యన... ఆం. భా. ౨. ౯౪.

గ్రుడ్డివాటు. విశే. (√గ్రుడ్డి) దైవికము. (శ. ర)

గ్రుడ్డు. వి. (క. గుడ్డు.) ౧. నేత్రగోళకము, కనుగ్రుడ్డు; తారక, నల్లగ్రుడ్డు.

సీ. చిప్పముత్యంబు రాల్చినభంగి నలవోక భగుని గ్రుడ్డులు ధరఁ బడఁగఁ జిదిమె. కాశీ. ౭.౮౪.

గీ... చేడియలమీఁద గ్రుడ్డెఱ్ఱసేయ రాకు. నీలా. ౩. ౨౫.

గీ. అండతారకలు గ్రుడ్డనఁగ మీఱు. ఆం. భా. ౩. ౫౩.

౨. పక్ష్యాదులయండము.

గీ... ధూపవృష్టికిని గ్రుడ్డుతో మధురిమేచ్ఛ డిగు నెఱ్ఱచీమ లనఁగ. ఆము. ౨. ౭౦.

గీ. లెక్క లిడ రానిరాయంచజక్కజోడు, గ్రుడ్డుఁబనఁటులు నిండారుగొప్పబొజ్జఁ, బూను పెనుదంట వ్రేపల్లెలోనఁ గల్గు, జున్నుపెరుఁగులు ముచ్చిలి జుఱ్ఱుచుండ్రు. నీలా. ౧. ౭౮. ఆం. భా. ౩. ౫౩.

జ: గ్రుడ్డి, గ్రుడ్డింగిలాయి, గ్రుడ్డికామంచి, గ్రుడ్డికాను, గ్రుడ్డికొక్కరాయి, గ్రుడ్డికొక్కెర, గ్రుడ్డివాటు, గ్రుడ్డుకానుపు, గ్రుడ్డెఱ్ఱ, గ్రుడ్లగూబ.

గ్రుడ్డుకానుపు. వి. (గ్రుడ్డు + కానుపు) అండజము.

(క) పక్షి.

(చ) సర్పము.

సీ. గ్రుడ్డుకానుపుతోఁడు గ్రుడ్డుకానుపుతోఁడు గుఱ్ఱంబు పాన్పునై కొమరుమిగుల. అచ్చ. రా. బాల. ౧. ౩. (పై రెండర్థములకు నిదియే యుదాహరణము.)

గ్రుడ్డెఱ్ఱ. వి. (గ్రుడ్డు + ఎఱ్ఱ.) కన్నెఱ్ఱ, కోపము.

గీ. ఎదురు కను కేల కోపించె నిందుధరుఁడు, అకట గ్రుడ్డెఱ్ఱ బాదరాయణునిమీఁద. భీమ. ౪. ౧౨.

గ్రుడ్లగూబ. వి. (గ్రుడ్డు + గూబ) - పెద్దగ్రుడ్లు గల గూబ - ఘూకము.

గీ. గ్రుడ్లు మిడికించుచును గ్రుడ్లగూబకేలి, వేగ తనయిల్లు వెడలె నావృద్ధవేశ్య. శుక. ౩. ౩౦.

సీ. గ్రుడ్లగూబ పగటిగ్రుడ్డిగూబ ... గీ. యనఁగ ఘూకాభిధానంబు... సాం. ని. తిర్య. ౮౦.

గ్రుద్దు. స. క్రి. (క. గుద్దు. త. తు. మ. కుత్తు.) పిడికిటితోఁ గొట్టు; శూలము మొదలగువానితోఁ బొడుచు.

స్రగ్ధర. గ్రుద్దు న్గోత్రాచలంబుల్ గులగుల లయి పోఁ గోతము ల్గుద్దులీలన్. మనుచ. ౪. ౮.

గీ. అసుర వధసాధనము రోయునపుడు గ్రుద్ది, తాఁచి... ఆము. ౬. ౨౨.

సీ. హరి గర్వమును జెండ నట్టె శూలంబున గ్రుద్దుట మెంచి దుర్బుద్ధి పోవొ. గీ. వారికం బెను బలియె యీబక్కబాఁపఁడు ... పార్వ. ౪. ౧౦౯.

గీ... గేదంగి చేయమ్ముకొద్ది గ్రుద్ది. చంద్రా. ౩. ౧౧౭.

వి. పిడికిటిదెబ్బ; పిడికిటిపోటు. (చూ. గ్రుద్దులాట)

(వ్యవ) వాఁడు నన్ను నాలుగు గ్రుద్దులు గ్రుద్దినాఁడు.

జ: గ్రుద్దుకత్తి, గ్రుద్దులాట, గ్రుద్దులాడు.

గ్రుద్దుకత్తి. వి. (గ్రుద్దు + కత్తి.) ఎఱుకలవాండ్రు వేఁటకై ధరించెడుఆయుధవిశేషము.

సీ. కావిలాగులు నీలికాసెలు వాగురుల్ గ్రుద్దుకత్తులు నల్లగొంగడీలు. రసిక. ౧. ౬౩. (చి. ని. పా.)

గ్రుద్దులాట. వి. (√ గ్రుద్దులాడు) యుద్ధము; గ్రుద్దులాడుట.

సీ. తనరును బెనఁకువ పెనఁగులాట యనంగఁ బెనయన గ్రుద్దులాటనిన యుద్ధము... ఆం. భా. ౨. ౨౨౨.

సా:- మునుఁగులో గ్రుద్దులాట.

గ్రుద్దులాడు. అ. క్రి. (గ్రుద్దులు + ఆడు) ఒకరి నొకరు గ్రుద్దుకొనుచు పోట్లాడు, దెబ్బలాడు.

http://telugthesis.com

(వ్యవ) వారును వీరును గ్రుద్దులాడుచున్నారు.

గ్రుయ్యు=గ్రుచ్చు. స. క్రి. (బాణాదులను) నాటు.

గీ. కాఁడె గ్రుస్సెను దొలిచెను నాఁడె ననఁగ, నాటె ననుమాట కర్థ మా నాగభూష. ఆం. భా. ౩. ౧౨౨.

గ్రువ్వ=గువ్వ. (బ్రా)
(అడవిపావురము.)

గీ. గ్రువ్వ గద్ద దివ్యాఖువుఁ బ్రువ్వ గూబ, యిల్లు సొచ్చిన శాంతి సేయింప వలయు. భార. అను. ౪. ౧౧౯.

ఆ. ఫలము నినుము వెండిఁ బసిఁడి మ్రుచ్చిలి కొన్నఁ, గ్రోఁతి వాయసంబు గ్రువ్వ నీచ, కృమియు నగు... భార. అను. ౪. ౨౬౬.

గ్రె

గ్రెమ్ము. స. క్రి. సాఁగఁగొట్టు.

గీ. మేటిజక్కేటియసటఁ గ్రెమ్మించుమించుఁ, బొదివి మదన ప్రతాపాగ్నిఁ బుటమువెట్టి, తమ్మిగద్దియదాకట గ్రెమ్మి యట్టి, కొమ్మఁ గావించెఁ బోలు నెత్తమ్మిచూలి. వసు. ౨. ౩౨.

గ్రై

గ్రైవము. సం=గ్రైవేయము.

గ్రైవేయకము. సం. వి. అ. పుం. (అష్టాధ్యాయి. ౪. ౨. ౯౬. సూత్రములోని భాష్యాద్యుదాహరణములనుబట్టి పుంలింగముగా గ్రహింపఁబడినది. నిఘంటువులలో నపుంసకముగా నున్నది.) కంఠభూషణము, మెడను బెట్టెడు అలంకారము. (కంటె, మొ.)

గ్రైవేయము. సం. విణ. (అ. ఈ. అ.) మెడయందున్నది. (అలంకారతరము.)

గ్రైష్మకము. సం. విణ. (అ. షి. శా. అ.) ౧. గ్రీష్మఋతువునందు పుట్టినది. ౨. గ్రీష్మఋతువునందు చల్లఁబడినది. (విత్తు, మొ.) ౩. గ్రీష్మమునందు చెల్లింపఁబడునది. (ఋణము)

గ్రైష్మము. సం. విణ. (అ. ఈ. అ) గ్రీష్మసంబంధమైనది.

గ్రైష్మి. సం. వి. ఈ. స్త్రీ. నవమల్లిక, విరజాజి ?. (త్రి. ని.)

గ్రొ

గ్రొచ్చు. స. క్రి. (√గ్రొయ్యు-ప్రాఁతయం దిది పరుషాదిగా కూడ కన్పడుచున్నది అని శ. ర)

౧. గ్రొ[illegible]ఁజేయు, త్రవ్వు.

సీ. కుత[illegible]కొనఁ గొలకొండ గా నిల్పి శరనిధి[illegible] సగరసుతులు. కు. సం. ౧. ౫౨.

సీ. కట్టినక[illegible]కుల గ్రొచ్చినబావులఁ గూ[illegible]వెజ్జ వ్యవ. ౧౪౭. నా. పంచ. ౧. ౫౧[illegible]ర. ఆది. ౭. ౧౩౩.

౨. చీల్చు, విదళించు.

స్రగ్ధర. గ్రొచ్చు న్రథ్యావ్రజంబుల్ ఘుటఘుట రభటిన్ ఘూర్ణిల్లై... రాజ. చ. ౨. ౭౬.

సీ. కన్నుల వెడలెడి కజ్జలధారలు కుచకుంభముంబుల గ్రొచ్చి పాఱు. భాగ. ౧౦ పూ. ౯౮౪.

౩. (త్రవ్వి) పెకలివేయు, పెల్లగించు.

ద్వి. ఉటజపంక్తులఁ జొచ్చి యూపసుఁ గ్రొచ్చి. ద్వి. హరిశ్చ. పూ. ౧౨౦౯ పం.

సీ. క్రూరారికోటీరకురువిందములఁ గాని కురువిందములనెందు గ్రొచ్చఁబోవు. గీ... కుహనావరాహమూర్తి. దశా. ౩. ౨౦౮.

గ్రొయ్యు. అ. క్రి. పల్లమగు.

గీ. ఆమహాత్ముఁడు ...ఇచ్చు, గోగణంబులగొరిజల గ్రొస్సి యయ్యెఁ, గాఁడె యీసరోవరము జగన్నుతముగ. భార. అర. ౪. ౩౬౮.

జ: గ్రొచ్చు.

గ్ల

గ్లపనము. సం. విణ. (అ. ఆ. అ.) గ్లాని కలిగించునది. వి. అ. న. గ్లాని కలిగించుట.

గ్లస్తము. సం=గ్రస్తము.

గ్లహము. సం. వి. అ. పుం. ౧. జూదమునందొడ్డిపందెము, పణము. ౨. పాచిక. ౩. జూదమాడుట.

గ్లా

గ్లానము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. రోగముచే క్షీణించినది, గ్లాస్నువు. ౨. దీనము, విన్నమైనది. ౩. మ్లానము, వాడినది. వి. అ. న. ౧. దౌర్బల్యము, సత్త్వము తగ్గుట. ౨. దైన్యము. ౩. తెవులు. ౪. మ్లానత్వము.

గ్లాని. సం. వి. ఇ. స్త్రీ. ౧. (శ్రమము మనస్తాపము క్షుత్పిపాసలు మొదల[illegible]వానిచేఁ గలిగిన) దౌర్బల్యము. (ఇది యొకవ్యభిచారి భావము. దీనివలన కంపము కార్శ్యము అనుత్సాహము మొదలగునవి కలుగును.) ౨. అశక్తి, అసమర్థత. ౩. తెవులు, రోగము. ౪. అలపు, బడలిక. ౫. మ్లానత్వము, వాడుట. ౬. క్షయము, హాని, నాశము.

శ్లో. ఆత్మోదయః పరగ్లానిర్ద్వయం నీతిరితీయతీ. శిశు. ౨. ౩౦.

శ్లో. యదా యదా హి ధర్మస్య గ్లానిర్భవతి భారత. భగవద్గీత. ౧౪. ౭.

గ్లాస్నువు. సం. విణ. (ఉ.) గ్లానుఁడు, రోగముచే కృశించినవాఁడు.

గ్లౌ. సం. వి. ఔ. పుం. ౧-కృష్ణపక్షమునందు క్షీణించువాఁడు-చంద్రుఁడు. ౨. కర్పూరము.

గ్లా. సం=గ్లౌ.

ఘ

ఘ. సం. ఒకానొక యక్షరము. వి. అ. పుం. ౧. ఘంట, గంట. ౨. ఘర్ఘరధ్వని. ఆ. స్త్రీ. ౧. మొలనూలు. ౨. ఘాతము, దెబ్బ. (మే. ని-దీనికి తెనుఁగున వ్యస్తప్రయోగము లేదు.)

ఘంట. సం. వి. ఆ. స్త్రీ. ౧. గంట, వాద్యవిశేషము. ౨. అఱువదినిమిషముల కాలము. ౩. ఘంటాపాటలి, మొక్కపుఁజెట్టు. ౪. అతిబల, ఒకజాతి ముత్తవపులగముకి. ౫. నాగబల, బీఱకి.

ఘంటాకము. సం. వి. అ. పుం. ఘంటాపాటలి, మొక్కపుఁజెట్టు. (వాచ.)

ఘంటాకర్ణుఁడు. సం. వి. అ. పుం-గంటలు చెవులకుఁ గట్టుకొనినవాఁడు-ఒకానొక శివభక్తుఁడు.

ఘంటాతాడుఁడు. సం. వి. అ. పుం. ౧-కాలము తెలుపుటకు-గంటలు కొట్టువాఁడు. (వాచ.) ౨. ఒకానొక సంకీర్ణజాతివాఁడు. మను. ౧౦. ౩౩.

ఘంటాపథము. సం. వి. అ. పుం. ౧. పదిబారలు వెడల్పు గలబాట, రాజమార్గము.

శ్లో. దశధన్వన్తరో రాజమార్గో ఘంటాపథః స్మృతః. కౌటిల్యుఁడు. (వాచ)

౨. మల్లినాథకృత మగుకిరాతార్జునీయవ్యాఖ్య.

ఘంటాపాటలి. సం. వి. ఇ. పుం. మొక్కపుఁజెట్టు. (కల్ప)

ఘంటాఫలకము. సం. వి. అ. పుం. న. చిఱుగంటలు గట్టినడాలు.

ఘంటాబీజము. సం. వి. అ. పుం. జయపాలవృక్షము.

ఘంటారవ. సం. వి. ఆ. స్త్రీ. గిలిగిచ్చ, గిలకచెట్టు.

ఘంటాలి. సం. వి. ఈ. స్త్రీ. కోశాతకి, బీఱకి.

ఘంటిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. చిఱుగంట. ౨. కొండనాలుక.

ఘంటువు. సం. వి. ఉ. పుం. ౧. ఏనుఁగుపైఁ గట్టుగంట. ౨. ప్రతాపము. (వాచ.)

ఘండము. సం. వి. అ. పుం. భ్రమరము, తుమ్మెద.

ఘట. సం. వి. ఆ. స్త్రీ. ౧. ఏనుఁగులసమూహము; సమూహము. ౨. గోష్ఠి, సభ. ౩. ఘటన, కూర్పుట. (శే. ని.)

ఘటకక్రియ. సం. వి. ఆ. స్త్రీ. (తెనుఁగువ్యాకరణమున) కొన్ని ధాతుజన్యరూపముల కనుప్రయుక్తమగు ధాతువు. (అగు, పోవు, మొ.)

ఇది కొన్నిపట్ల నిరర్థకముగాను కొన్నిపట్ల విశేషార్థకముగాను ఉండును.

ఉదా: రాఁడయ్యెను, వెళ్లిపోయెను. (ఇట నిరర్థకము) రాకపోఁడు. (ఇట విశేషార్థకము)

ఘటకము. సం. వి. అ. పుం. వనస్పతి, పూవులు లేకయే కాయలు కాచునది.

ఘటకర్పరము. సం. వి. అ. పుం. కుండపెంకు.

ఘటకర్పరుఁడు. సం. వి. అ. పుం. నీతిసార మను గ్రంథమును రచించినయొకానొక ప్రసిద్ధకవి. (ఇతఁడు విక్రమార్కునియాస్థానమందు నవరత్నములని ప్రసిద్ధికాంచినకవులలో నొకఁడు.)

ఘటకుఁడు. సం. విణ. (అ. టీకా. అ) ఘటిల్లఁజేయువాఁడు.

ఘటగ్రహుఁడు. సం. విణ. (అ. ఆ. అ) నీటికుండలు మోయువాఁడు.

ఘటజుఁడు. సం. వి. అ. పుం-ఘటమందుఁ బుట్టినవాఁడు-౧. ద్రోణుఁడు. ౨. అగస్త్యుఁడు. (త్రి. ని.)

ఇట్లే: ఘటోద్భవుఁడు, మొ.

ఘటదాసి. సం. వి. ఈ. స్త్రీ. విటీవిటులను తార్చెడియింతి, తాపికత్తె, కుట్టెని. (త్రి. ని.)

ఘటన. సం. వి. ఆ. స్త్రీ=ఘటనము.

ఘటనము. సం. వి. అ. న. ౧. ప్రయత్నము, పూనిక. ౨. సంభవము, కలుగుట. ౩. ఒడఁగూర్పుట. ౪. కూర్పు, యోజనము, కల్పుట.

ఘటపర్యసనము. సం. వి. అ. న. ప్రాయశ్చిత్తమునకు ఒప్పుకొననిపతితుని త్యజించుటకై బ్రతికియున్నపుడే వానికి ప్రేతకార్యము సేయుజ్ఞాతులు ఒకకుండను నీటితో నించి దానిని దాసిచే తన్నించి నీరొలుకఁబోయించుట యనుకర్మము.

ఇట్లే: ఘటవినయనము, మొ.

ఘటము. సం. వి. అ. పుం. ౧. కుండ. ౨. కుంభము, ఏనుఁగుకుంభస్థలము. ౩. కుంభకము, సమాధివిశేషము, ఊపిరి లోనికి పీల్చి నిలుపుట. ౪. కుంభరాశి. ౫. శిఖరము. ౬. ద్రోణపరిమాణము. (శే. ని.)

ఘటయంత్రము. సం. వి. అ. న. ౧. నూతిగిరక. ౨. [illegible] ఘటీయంత్రము.

ఘట[illegible]ి. న. పుం. ఘటికోపాధ్యాయుఁడు. ([illegible]డు. అని. శ. ౪, బ్రా-శాసనములలో 'ఘ[illegible]ద్యాసంస్థ కలదని యుండుటచే 'ఘట' [illegible]టికా' శబ్దలుత్తశేషము కావచ్చునని తోఁచుచున్నది.) బస. పు. ౩. ౨౧౪ పం. ఆము. ౬ ౬౩. శ్రీ. డా. ౨౫౩. (దీనికి 'ఘడెకాని, ఘడియకాని, ఘడికాని' అనురూపములు కొన్నిచోట్ల కాన్పించుచున్నవి.)

ద్వి. సోమయాజులపెద్ది రామనభట్టు, దామోదరవృన వామనకూచి, కేసనఘడెకాపి కేమనపెద్ది. పండితా. దీక్షా. ౪౧ పా.

వ... కెబ్బనఘడియకాసుల-ఖ ౨...ద. కా. ౪. ౬౬౩.

వ... కాండవశాఖతైత్తిరీయశాఖలు చదువించ్చుటిఘడికాను శైవబ్రాహ్మణులకిద్దఱకు నిబద్ధాలు మూండును...(దీనికి సంస్కృతము)

శ్లో. అత్యుత్కృష్టయజుశ్శ్రుతేరపారపాః స్వాధ్యాయసత్రద్వయు,స్థిత్యై కాండవతైత్తిరీయకలసత్ శాఖాద్వయస్య క్రమాత్, అత్రాధ్యాపకవిప్రయోరపి పునర్వ్రాకాత్యైనిబంధ

త్రయం, శ్రీమత్ ధన్యవదాన్యమాన్యచరిత ప్సామంత్తచూడామణీ. ద. శా. ౬. ౯౦౪. (ఇంకను విచార్యము)

ఘటాఘటీలు. విణ. బ. గొప్పవారు.

శా. మాహాత్మ్యంబులు తేజముల్ విభవసంపత్తుల్ విమర్శింపఁగా, నోహో భేదము లేదు నిండు సభలో నొక్కంతమాత్రంబు హే,మాహేమీలు ఘటాఘటీ లతిరథుల్ మాంధాత లీసాము లే,లా హీనాధికభావముల్ తడవ రాదంచున్ వితాకుండవై. వరాహ. ౧౦. ౮.

ఘటి. సం. విణ. (న్. నీ. న్) ఘటము గలవాఁడు.

వి. ఈ. స్త్రీ. ౧. చిన్నకుండ, దుత్త. ౨. ఇరువదినాలుగునిమిషములకాలము, గడియ. ౩. గడియలు తెలుపుట కైన చిన్ననీటికుండ. న్. పుం. కుంభరాశి

ఘటి(యి)ంచు. సం. స. క్రి. [illegible] ఘటిల్లఁజేయు, చేయు.

క. నెలకొన్నభక్తి సద్గురు,కులచూడారత్న మగున ఘోరశివాచా,ర్యులదివ్యపాదపద్మం,బులకు నమస్కృతి ఘటించి పూతాత్ముల మై. వరాహ. ౧. ౧౯.

మ. తమకార్యంబుఁ బరిత్యజించియుఁ బరార్థప్రాపకుల్ సజ్జనుల్, దమకార్యంబు ఘటించుచున్ బరహితార్థవ్యాపృతుల్ మధ్యముల్, దమకై యన్యహితార్థఘాతుకజనుల్ దైత్యుల్ వృథాన్యార్థభం,గము గావించెదువార లెవ్వరో యెఱుంగన్ శక్యమే యేరికిన్. భర్తృ. నీతి. ౬౫.

క. ఈలాగున రఘువీరనృ,పాలుఁడు సుగ్రీవు నెడఁ గృపాలుం డగుచున్, మేలు ఘటియించి కపివద, మేలు మనుచు వాన కొక్కయెడ వసియించెన్. ఉ. రా. ౧. ౧౦౨.

౨. సంపాదించు.

చ... భోగపరుండు గావునన్ ఘనము ఘటింప

గాఁ దగువిధం బని చూచి... భార. శాం. ౩. ౪౭౨.

ఘటింధముఁడు. సం. విణ. (అ. ఆ. అ) ఘటవాద్యమును వాయించువాఁడు.

ఘటింధయుఁడు. సం. విణ. (అ. ఈ. అ) కుండెఁడునీరు, మొ. త్రాగువాఁడు.

ఘటిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. చిన్నకుండ, దుత్త. ౨. ఇరువదినాలుగునిమిషములకాలము, అఱువదివిగడియలకాలము. ౩. ముహూర్తము, రెండుగడియలకాలము. (వై. ని.) ౪. ఒకానొకవిద్యాసంస్థ. (చూ. ఘటశాసి.)

ఘటికము. సం. విణ. (అ. ఆ. అ) ఘటముచే నదిమొదలగువానిని దాఁటునది. వి. అ. న. నితంబము, తుంటి.

ఘటితము. సం. విణ. (అ. ఆ. అ) ౧. యోజితము, కూర్పఁబడినది. ౨. కలిగింపఁబడినది, ఒడఁగూర్పఁబడినది.

ఘటి(యి)ల్లు. సం. అ. క్రి. కలుగు.

ఉ. డెందమునం బ్రమోదము ఘటిల్లఁగ నమ్ముని శిష్యుఁ జూచి నీ,యందును సర్వభూతములయందును నిప్పుడు సౌహృదంబు నా,యందుఁ గుమార నిశ్చలిత మైనది యీవిధ మేమియొక్కొ య,స్పందితపుణ్య యే నెఱుఁగఁ జయ్యనఁ జెప్పుము నాకు నావుడున్. మార్క. ౭. ౬౪.

సీ... భూతంబులయం దెల్ల దయ ఘటిల్లు. భార. శాం. ౫. ౨౨౮.

చ. డమరుకడిండిమప్రకటతంకృతియుం గరినాట్టహాసవి,భ్రమమును దాండవారభటిపాటవముం ఘటియిల్ల మాతృకా,సముదయభూతభైరవపిశాచనిశాచరడాకినీగణ, ప్రమథసమూహముల్ పొగడ భర్గుఁడు సంతసమందె నెంతయున్. భీమ. ౪. ౧౫౦.

ఘటీకారుఁడు. సం. వి. అ. పుం. కుమ్మరి.

ఘటీయంత్రము. సం. వి. అ. న. ౧. ఏతము. ౨. నీళ్లు చేఁదెడుగిరక. ౩. గడియలు తెలుపునట్టియొక యంత్రము, గడియారము.

ఘటోత్కచుఁడు. సం. వి. అ. పుం. భీమునకు హిడింబయందు పుట్టినయొక రాక్షసుఁడు.

ఘటోధ్ని. సం. వి. ఈ. స్త్రీ.-కుండవంటిపొదుఁగు గలది-పెద్దపొదుఁగు గలయావు, గేద, మొ.

ఘట్టకుటి. సం. వి. ఈ. స్త్రీ. సుంకము పుచ్చుకొను చోటు.

ఘట్టజీవి. సం. వి. న్. పుం. రేవుకడ పడవ మొదలగువానిచే ఏఱు మొదలగువానిని దాఁటించి బ్రతుకువాఁడు. (వీఁడు రజకునికి వైశ్యస్త్రీయందు పుట్టినసంకీర్ణజాతివాఁడు.)

ఘట్టన. సం. వి. ఆ. స్త్రీ. ౧. చాలనము, కదల్చుట. ౨. రాపు, ఒరపిడి. ౩. గట్టించుట. ౪. వృత్తి, బ్రతుకుఁదెరువు.

ఘట్టనము. సం. వి. అ. న.=ఘట్టన.

ఘట్టము. సం. వి. అ. పుం. ౧. నద్యాదులరేవు. ౨. సుంకము పుచ్చుకొనుచోటు. ౩. చాలనము, కదల్చుట. ౪. రాపిడి.

ఘట్టించు. సం. స. క్రి. ౧. (బట్టలు) ఉదుకు.

ద్వి. ... చర్మ,పరిధానభక్తులపరిధానవితతి, గాని
యొందుతుకఁడు వానిని నంటఁ,గా నీఁడు
నితరుల ఘట్టించునెడను. బస. పు. ౪. ౮౬౯౦.

౨. (మోఁకాళ్లు మొదలగువానితో) పొడుచు.

సీ. మొగము పగుల వ్రేసి మోఁకాళ్ల ఘట్టించి...
భా. రా. యు. ౧౮౧౫.

క. కడవసములఁ బ్రహరించిరి, యడిచిరి లాత
ముల మొత్తి రహివలయములం,బిడికిళ్లను ఘ
ట్టించిరి,తడఁబడ మృదుభటులు దండధరుకిం
కరులన్. శివరా. ౪. ౫౯.

ఘట్టితము. సం. విణ. (అ. ఆ. అ) ౧. చాలితము, కదల్పఁబడినది. ౨. రాపిడి చేయఁబడినది; గట్టింపఁబడినది. ౩. నిర్మింపఁబడినది. ౪. చిత్రపటాదులకు రంగు వేయుటకై యన్నపుగంజి మొదలగువానిని రాచి గట్టింపఁబడినది. (వస్త్రాదికము.)

ఘణఘణ, ఘణంఘణ=గణగణ.

ఉదా: ఘంట ఘణఘణ మ్రోఁగుచున్నది.

సీ. సాధారణవిహంగసంరావములు గావు మణి
కింకిణులఘణంఘణలు కాని. దశా. ౩. ౪౩.

ఘణిల్లు=ఖణిల్లు. వి. ౧. అంకె వేయుటయందగు ననుకరణము. (ఆమ్రేడితరూపము. 'ఘణిఘణిల్లు')

సీ. పరవృషభంబును బొఱఁదోలి ఘణిల్లనుచు
[illegible] దచుకొనుచు మీఱి. కిరా. ౨. ౨౫.

గీ. గ[illegible]నుబంధిపుష్పంధయముల,ఝుంకృ
తుల[illegible]ల్లన అంకె లిడుచు, విషమశరు
పేర[illegible]విడిచి రనఁగఁ,గ్రొవ్వి చరియిం
చు నబ్బోటు[illegible]డెగాడ్పు. కవిక. ౧. ౨౫.
(గణిల్లు: శ. ర. పా)

౨. భూషణములు గంటలు మున్నగువానిధ్వనికి అనుకరణము.

సీ... భామాకరాంచన్మణీకంకణాళి ఘణిల్లనఁ
గ. ఇందు. ౨. ౧౨౩.

క... హస్తలోహపటుతరకటక, శ్రేణి ఘణిల్లన
...రా. వి. ౨.౫౬.

ద్వి. ఘణిఘణిల్లని మ్రోయుఘంటాస్వనములు. రం.
రా. యు. ౩౫౮ పొ. ౨౮ పం.

౩. కఠినపదార్థమును తునుముటయందగు ననుకరణము.

సీ. కుటిలోగ్రశరకోటికోటిసంఘాటమున్ కినిసి
ఘణిల్లునఁ దునుమవచ్చు. వరస. ౫. ౧౩౦.

౪. కఠినవస్తుసంఘర్షణముచేఁ గలుగుధ్వనికనుకరణము.

సీ. అతిరయస్ఫూర్తిచే నరుగుచో నాడాశ గవ

శృంగములు ఘణిల్లనఁగఁ దాఁకు. దశా. ౧. ౧౯౫.

సీ. ఘణిఘణిల్లురటంచు గగనమార్గంబున వైమానికులవిమానములు తాఁక. దశా. ౩. ౧౧౦.

తనము. సం. విణ. (అ. ఆ. అ) మారకము, హింసించునది. (వాచ)

న. సం. వి. ఆ. స్త్రీ. ౧. మాషపర్ణి, కారుమినుముǃ. ౨. రుద్రజటǃ. అ. పుం. వేదపాఠవిశేషము. (ఇది ఈయర్థమున దర్భాదులలోనిది.)

నకఫము. సం. వి. అ. పుం. కరక, వడగల్లు.

నకాలము. సం. వి. అ. పుం. వర్షాకాలము.

నగోళకము. సం. వి. అ. పుం. వెండిబంగారములు కలిసినమిశ్రలోహము.

ఘనచ్ఛదము. సం. వి. అ. పుం. శి[illegible]వు, మునగǃ.

ఘనజ్వాల. సం. వి. ఆ. స్త్రీ. విద్యు[illegible], మెఱుము.

ఘనతాళము. సం. వి. అ. పుం. ౧. సారంగపక్షి, వానకోయిల. ౨. (సంగీ) తాళభేదము. (వాచ)

ఘనతోలము. సం. వి. అ. పుం. చాతకము, వానకోయిల. (త్రి. ని.)

ఘనత్వక్కు. సం. వి. చ్. పుం. శిగ్రువు, మునగǃ.

ఘననాభి. సం. వి. ఇ. పుం. ధూమము, పొగ.

ఘనపత్త్రము. సం. వి. అ. పుం. పునర్నవ, గలిజేరుǃ.

ఘనపల్లవము. సం. వి. అ. పుం. మునగǃ.

ఘనపాషండము. సం. వి. అ. పుం. మయూరము, నెమిలి.

ఘనఫలము. సం. వి. అ. పుం. ౧. వికంకటముǃ. (కల్ప) ౨. (గణిత) ఘనపదార్థములయొక్క గాని గోతులయొక్క గాని త్రివిధపరిమాణములను గుణింపఁగా వచ్చినలబ్ధము. (పొడుగు, వెడల్పు, ఎత్తు-పొడుగు, వెడల్పు, లోఁతు-పొడుగు, వెడల్పు, దళసరి-ఇవి త్రివిధపరిమాణములు.)

ఘనము. సం. విణ. (అ. ఆ. అ) ౧. దృఢమైనది, గట్టిది. ౨. నిబిడము, సాంద్రము, దట్టమైనది. ౩. గొప్పది. ౪. పెల్లు, అధికమైనది. వి. అ. పుం. ౧. మేఘము, మబ్బు. ౨. తుంగముస్తెǃ. ౩. సమూహము. ౪. విస్తారము, విరివి. ౫. లోహముద్గరము, ఇనుపగుదియ. ౬. పమ్మెట. ౭. శరీరము. ౮. అభ్రకము. ౯. కఫగంధము. ౧౦. దార్ఢ్యము, దిటవు. ౧౧. (గణిత) సమానమైనమూఁడుసంఖ్యలను గుణింపఁగావచ్చిన లబ్ధము. (మూఁడుఅనుసంఖ్యయొక్క ఘనము. ౩ × ౩ × ౩=౨౭) ౧౨. ముప్పదిరెండుముద్దలపరిమాణముగలభిక్షాన్నము, వాంతకారద్వయము. (వై. ని.) న. ౧. నృత్యాదిమధ్యమానము. ౨. కంచుతాళములోనగువాద్యము. ౩. తగరము. ౪. చెట్టుతోలు, పట్ట. ౫. తోడుపెట్టినపెరుఁగులో పైదియును అడుగుననున్నదియును గాక నడుమనున్నపెరుఁగు.

ఘనమూలము. సం. వి. అ. న. (గణిత) సమానమైనమూఁడుసంఖ్యలను గుణింపఁగా వచ్చిన లబ్ధమునకు మూలసంఖ్య. (౩ × ౩ × ౩=౨౭-ఇట '౩' ఘనమూలము.)

ఘనరసము. సం. విణ. (అ. ఆ. అ) ౧. చిక్కనిరసముగలది. ౨. అధికరసముగలది. వి. అ. పుం. న. ౧. నీళ్లు. ౨. కర్పూరము. ౩. గడ్డకట్టినరసము. ౪. చెట్టుబంక. ౫. కషాయము. ౬. పీలుపర్ణి, చాఁగǃ.

ఘనవల్లి. సం. వి. ఈ. స్త్రీ. ౧. అమృతస్రవ, రుదంతిǃ. ౨. మెఱుపుఁదీఁగ.

ఘనవల్లిక. సం. వి. ఆ. స్త్రీ=ఘనవల్లి.

ఘనవాతము. సం. వి. అ. పుం. ౧. నరకభేదము. ౨. మబ్బుమీఁదిగాలి. (వాచ)

http://telugutthesis.com

ఘనవాసము. సం. వి. అ. పుం. కూశ్మాండము, గుమ్మడి🌳.

ఘనసారము. సం. వి. అ. పుం. ౧. కర్పూరము. ౨. పాదరసభేదము. ౩. జలము.

ఘనసారోదయము. సం. వి. అ. న. సుగంధిద్రవ్యవిశేషము. (ఇది కర్పూరముతో చేయఁబడును.)

వ. అగరుచందనహరిచందనఘనసారోదయభాస్కరోదయమృగమదప్రముఖనిజవాసనల నాశావకాశంబులు వాసించుచు నృపరత్నంబుఁ జేరునంత. ద్వా. ౩. ౨౦౬.

ఘనస్కంధము. సం. వి. అ. పుం. కోశామ్రము, కొండమామిడి🌳.

ఘనస్వనము. సం. వి. అ. పుం. తండులీయశాకము, చిత్తికూర🌳.

ఘనహస్తము. సం. వి. అ. పుం. (గణిత) ఒకహస్తముపొడుగు ఒకహస్తమువెడల్పు ఒకహస్తము లోఁతు పంద్రెండుఅంచులు కలపరిమాణము.

ఘనాకరము. సం. వి. అ. పుం. వర్షాకాలము, వానకారు.

ఘనాకులము. సం. వి. అ. పుం. వాస్తూకశాకము, చక్రవర్తికూర🌳.

ఘనాగమము. సం. వి. అ. పుం. వర్షాకాలము, వానకారు.

ఘనాఘన. సం. వి. ఆ. స్త్రీ. కాకమాచి, కాచి🌳.

ఘనాఘనము. సం. వి. అ. పుం. ౧. వర్షుకమేఘము, కురియుమేఘము. ౨. హింసించునట్టిమదపుటేనుఁగు. ౩. అన్యోన్యఘట్టనము, ఒకటితో నొకటి రాచుకొనుట. (వాచ)

ఘనాఘనుఁడు. సం. వి. అ. పుం. ఇంద్రుఁడు.

ఘనాత్యయము. సం. వి. అ. పుం. శరత్కాలము.

ఘనామయము. సం. వి. అ. పుం. అపక్వమైనప్పుడు గొప్పరోగమును కలిగించునది - ఖర్జూరము🌳.

ఘనాశ్రయము. సం. వి. అ. పుం. ఆకాశము.

ఘనీభవించు. సం. అ. క్రి. ముద్దకట్టు.

ఉ. పారదరాశి చంచలతఁ బాసి వసించెనొ శైలమై సుధా,నీరధి నిల్చెనో కుముదినీపతికాంతి ఘనీభవించెనో, నా రజతాద్రి ముక్తలలనామణికేళిసుధాంశుకాంతరా,జీరచితోరుసౌధగతిఁ జెల్వెసఁగు సన్మునిసిద్ధసేవ్యమై. కాశి. ౪. ౧౫౬.

చ. కదలి జనించుమూర్తి కనికాయము బాడబవహ్నికాఁకచే, నుడికి ఘనీభవించి పయి నుబ్బననున్నపుముద్దమే సుమీ, యుదుపతి... సుదంతా. ౩. ౬.

ఘనోపలము. సం. వి. అ. పుం. కరకము, వడగల్లు.

ఘుమ్ము=గమ్ము.

(అధికముగా పరిమళించుటయందలి యనుకరణము.)

గీ. ఘనగతరశీతమధుపూరమహితకుసుమ, పరిమళమ్ములు ఘుమ్మని పరిమళించె. చంద్రా. [illegible].

సీ. తనతనూసురభిశైత్యము ఘుమ్మునఁ గ్రమ్ముకొన గంధవహభావ మనిలుఁ డొంద. ఉ. రా. ౧. ౧౭౨.

సీ. మై నలంచినకుంకుమప్రసౌరభ్యంబు బాహుమూలపుఁగదంబంపువలపు. గీ. కలసి యొకవింతవైఖరి ఘుమ్మురనఁగ. చంద్రా. ౪. ౧౦౦.

ఘురట్టము. సం. వి. అ. పుం. తిరుగలి.

ఘుర్ఘుర. సం. వి. ఆ. స్త్రీ. ౧. క్షుద్రఘంటిక, చిఱుగంట. ౨. వీణాభేదము.

ఘుర్ఘురము. సం. వి. అ. పుం. ౧. తుషానలము, ఊఁకనిప్పు. ౨. పర్వతద్వారము, కొండకనుమ. ౩. ద్వారము, వాకిలి. ౪. గ్రుడ్లగూబ. ౫. హాస్య[illegible]కవదము.

ఘుర్ఘురిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. చిఱుగంట. ౨. ఒకానొకనది. ౩. పేలాలు. ౪. వాద్యవిశేషము.

ఘర్మచర్చిక. సం. వి. ఆ. స్త్రీ. చెమటకాయ.

ఘర్మజలము. సం. వి. అ. న. చెమట.
ఇట్లే: ఘర్మోదకము, మొ.

ఘర్మదీధితి. సం. వి. ఇ. పుం- వేఁడికిరణములు గలవాఁడు- సూర్యుఁడు.

ఘర్మము. సం. వి. అ. పుం. ౧. చెమట; ఊష్మము, ఉక్క. ౨. ఆతపము, ఎండ. ౩. వేఁడిమి, కాఁక. ౪. వేసఁగికాలము. ౫. ఏనుఁగుహృదయమునందలిమదము.

ఘర్మవిచర్చిక. సం= ఘర్మచర్చిక.

ఘర్మాంతకాముకి. సం. వి. ఈ. స్త్రీ- వర్షాకాలమందు కామము కలది- బలాక, కొక్కరపక్షి.

ఘర్మాంతము. సం. వి. అ. పుం. వర్షాకాలము.

ఘర్షకము. సం. విణ. (అ. ఇకా. అ) ౧. రాచునది, ఒరయునది. ౨. రుద్దునది, తోమునది. ౩. మర్దనముచేయునది. ౪. స్పర్ధపడునది.

ఘర్షణము. సం. విణ. (అ. ఆ. అ) ఘర్షణము చేయునది. (అ. ఈ. అ) ఘర్షణసాధనమైనది. వి. [illegible]యుక, రాపిడి. ౨. మర్దించుట. ౩. రుద్దు[illegible]ర్ధ.

ఘర్షణాలము. సం. వి. అ. పుం- నూఱుటకు సమర్థమైనది- పాత్రము, నూరెడుగుండు.

ఘర్షణీయము. సం. విణ. (అ. ఆ. అ) ఘర్షింపఁదగినది.

ఘర్షత్. సం. శతృ. ఘర్షించుచున్న.

ఘర్షము. సం. వి. అ. పుం. ౧. ఒరయిక, రాపు. ౨. మర్దించుట. ౩. రుద్దుట. ౪. స్పర్థ. ౫. పాత్రము, నూరెడుగుండు.

ఘర్షించు. సం. స. క్రి. ౧. ఒరపెట్టు. ౨. బాధపెట్టు, రాయిడిచేయు.

గీ. పెక్కుమాటల నిటు జాగుపెట్ట నేల, సాధ్వి
ఘర్షింప నొకఁ డెట్టు చాలఁగలఁడు, గంధవా
హంబు వెఱచు నక్కలువకంటి, పసుపుఁబ
య్యెద పాలిండ్లఁ బాయఁ దట్టి. కాశీ. ౨. ౮౮.

ఘర్షిణి. సం. వి. ఈ. స్త్రీ. పసుపు. (త్రి. ని)

ఘర్షిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ) ఘర్షించువాఁడు.

ఘర్షితము. సం. విణ. (అ. ఆ. అ) ౧. ఘర్షణముకలది. ౨. ఘర్షింపఁజేయఁబడినది.

ఘర్షితవ్యము. సం= ఘర్షణీయము.

ఘర్ష్యము. సం= ఘర్షణీయము.

ఘులము. సం. వి. అ. న. తక్రము, మజ్జిగ. (వాచ)

ఘుల్లు. వి. ౧. మువ్వలు కంకణములు మొదలగువాని ధ్వని కనుకరణము. (ఆమ్రేడితరూపములు- ఘుల్లుఘుల్లు, ఘులుఘుల్లు, ఘులుఘులు.)

చ. మలయపుగాలి రేఁప వనమాలివిమానపతాక
ఘుల్లుమం, చలియఁ బసిండిమువ్వగమి నొ
క్కకమాటు గదల్ప...ఆము. ౧. ౭౪.

గీ. గిలుకుటందెలు ఘుల్లన...దశా. ౨. ౩౫౫.

సీ. ఘుల్లుఘుల్లని రత్నకంకణంబులు మ్రోయ ...భీ
మ. ౩. ౬౨.

ఉ...ఘులుఘుల్లని మ్రోయ నందియల్...రామా.
౧. ౨౦౫.

సీ. ఘులుఘులు మని యందియలు మ్రోయ... సా
రంగ. ౩. ౨౪౬.

చ...గజ్జియల్, ఘులుఘులు ఘుల్లుఘుల్లు రనఁగా...
ఇందు. ౨. ౬౯.

౨. సింహధ్వని కనుకరణము.

సీ. ఘుల్లురంచు నెదుర్చు కంఠీరవంబులఁ జంద్రహా
సంబులఁ జదిపి చదిపి. కృ. శకుం. ౧. ౬౧.

ఘుళ. వి. తరంగము మొలనూలు మున్నగువానిధ్వని

http://telug[illegible]esis.com

కనుకరణము. (ఆమ్రేడితరూపములు. ఘళఘళ, ఘళఘళఘళ.)

సీ. అభ్రంకషంబులై యంభోధివీచికల్ ఘళ
ఘళఘళమంచుఁ గప్పికొనిన. దశా. ౪. ౨౧౩.

గీ. రవ్యమేఖలఘళఘళల్ ... గ్రహించ రా
యంచకడ నిల్చెఁ జంచలాక్షి. హంస. ౩. ౫౪.

క. జలసేచనఘళఘళల, ప్పలము లపళపళలు...
...ఏకీభవించె జనము నుతింపన్. బహు. ౪. ౨౪.

సీ. ఘళఘళార్భటులతోఁ బళపళ మనువాన ధా
రాస్త్రాది మహార్తి నింప. హంస. ౪. ౨౨౧.

ఘుళుకఘుళుకు. వి. సాలెవానిపలక తాటించుటయం దగుధ్వని కనుకరణము.

వ... కోడెపాయంపునాడెంపుసాలెవాఁడు ఘుళు
కఘుళుకు మనఁ బలక చులుకఁగాఁ దాటిం
చువాటంబున... చంద్ర. వి. ౩. ౧౩౧.

ఘుస్మరుఁడు. సం. విణ. (అ. ఆ. అ) తిండిపోతు; చంపినవాఁడు. (ఉదా: మురఘుస్మరుఁడు. మొ.)

ఘుస్రము. సం. విణ. (అ. ఆ. అ) హింసించునది, వి. అ. పుం. దినము. న. కుంకుమపువ్వు. (త్రి. ని)

ఘా

ఘా. సం. వి. ఆ. స్త్రీ. ౧. కాంచి, మొలనూలు. ౨. ఘాతము, దెబ్బ. (మే. ని-దీనికి తెలుఁగున వ్యస్త ప్రయోగము కనఁబడలేదు.)

ఘాంటికము. సం. వి. అ. పుం. ఘుత్కారము, ఉమ్మెత్తకి.

ఘాంటికుఁడు. సం. వి. అ. పుం. ౧. గంట వాయించువాఁడు. ౨. వేకువను గంట వాయించి రాజులను మేల్కొలుపు వైతాళికుఁడు.

ఘాట. సం. వి. ఆ. స్త్రీ. పెడతల. (ముచ్చిలిగుంట-అనికొందఱు.)

ఘాటించు. సం. అ. క్రి. విజృంభించు.

ద్వి. ఘాటించి ఘోరమెకంబులు బిట్టు, గఱచిన
...నవ. ౧. ౪౧ పా. ౧౦ పం.

ఘాటిక. సం. వి. ఆ. స్త్రీ.=ఘాట.

ఘాతకుఁడు. సం. విణ. (అ. తికా. అ) హింసించువాఁడు.

ఘాతనము. సం. విణ. (అ. ఆ. అ) ౧. చంపునది. ౨. చంపించునది. వి. అ. న. ౧. చంపుట. ౨. చంపించుట.

ఘాతము. సం. వి. అ. పుం ౧. ప్రహారము, దెబ్బ. ౨. మారణము, చంపుట. ౩-హననసాధనము-బాణము. ౪. లుంఠనము, దోఁపిడి. (మను. ౯. ౨౭౪.) ౫. హాని. (యాజ్ఞ. ఆచా. ౧౬౨.) ౬. ఉచ్ఛేదము. (ఉదా: విశ్వాసఘాతము.) ౭. (గణిత) గుణనము, గుణకారము; గుణింపఁగా వచ్చిన మొత్తము, లబ్ధము. ౮. (జ్యోతి) వైధనతార.

ఘాతి. సం. విణ (న్. నీ. న్) చంపినవాఁడు. (వృత్తియందు కర్మవాచకము పూర్వపదముగా నున్నపుడే ఈరూప మగును. (ఉదా: పితృఘాతి, పుత్రఘాతిని.) వి. ఇ. పుం. పక్షిబంధనము, పక్షులను పట్టువల.

ఘాతించు. సం. స. క్రి. హింసించు[illegible]

క. ఆతఁడు ప్రసన్నుఁడై యు, నా[illegible] బదు
గు మనిన నాకేసు సనిన్, ఘాతింపఁగ నోపె
దునుతు, నాతలబలు సప్పరాంగి చూర్ణింపుమ
యున్. హరి. పూ. ౧. ౭౯.

ఘాతిపక్షి. సం. వి. న్. పుం. డేగ.

ఘాతుకుఁడు. సం. విణ. (అ. ఆ. అ)=ఘాతకుఁడు.

ఘాత్యము. సం. విణ. (అ. ఆ. అ) ౧. చంపఁదగినది. ౨. (గణిత) గుణింపఁదగినది.

ఘారము. సం. వి. అ. పుం. సేచనము, తడుపుట.

ఘూరి. సం. వి. ఇ. స్త్రీ. రాత్రి. (వై. ని) వ. (ఛంద) ఒకానొకవృత్తము. (వాచ)

ఘూర్తికము. సం. వి. అ. పుం. నేతియందుఁ బక్వమైన గోధూమపిష్టభక్ష్యము.

ఘూసకుందము. సం. వి. అ. పుం. పచ్చికబీడు. (వాచ)

ఘూసకూటము. సం. వి. అ. న. గడ్డివామి, గడ్డిమేటి. (విల్యమ్సు)

ఘూసము. సం. వి. అ. పుం. ౧. ఆహారము. (విల్యమ్సు) ౨. లేఁతపచ్చిక.

ఘూసి. సం. వి. ఇ. పుం. అగ్ని. (వై. ని)

ఘూసికుఁడు. సం. వి. అ. పుం. గుఱ్ఱమునకు గడ్డి తెచ్చువాఁడు. (వై. ని)

ఘి

ఘిరాయించు. స. క్రి. (హిం. ఘిరానా=ముట్టడించుట) ముట్టడించు.

గీ. అపుడ రంధ్రశ్రుతిప్రభునాజ్ఞ వడసి, తడసి
కొనక లేఁగి పడవాన్లు దండువెంట, గడి ఘిరా
యింపఁ బైనముల్గం డటంచు, సైనికుల కెల్ల
మోహీము సాటి రపుడు. రంగా. ౩. ౮.

ఘీ

ఘీంక[illegible]అ. క్రి. (ఏనుఁగు) ధ్వనించు, ఘీంకారము చేయు.

చ. కనుఁగొని నీలదానవుఁడు గంధగజాకృతి
ఘీంకరించి వచ్చిన మృగరాజరూపమునఁ
జించె నఖంబులఁ గుంభముల్ ఘనా, ఘనఘ
నగర్భముక్తకరకల్వలె మౌక్తికరాజి రాలఁ
గా, వని మొన వీరభద్రుఁడు భయంకరకంఠని
నాదరౌద్రుఁడై. వరాహ. ౬. ౧౧౨.

ఘీంకారము. సం. వి. అ. పుం. బృంహితము, ఏనుఁగు చేయుధ్వని.

వ... బెడిద మగుఘీంకారంబుల నంకురించినశం
కాతంకంబుల... దశా. ౧. ౨౬౧.

ఘీంకృతి. సం. వి. ఇ. స్త్రీ=ఘీంకారము.

ఘు

ఘుంటము. సం. వి. అ. పుం. చీలమండ.

ఘుంటికము. సం. వి. అ. న. ఏఱుపిడుక.

ఘుండము. సం. వి. అ. పుం. తుమ్మెద.

ఘుక్కు. వి. గుడ్లగూబకూఁత కనుకరణము.

ఉ. ఘుక్కని మాటిమాటికిని గోటఁడు పల్కెడు
వామదిక్కునన్. క్రీడా. ౫౧.

ఘుటము, సం. వి. అ. పుం. చీలమండ.

ఘుటి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. చీలమండ.

ఘుటిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. గుల్ఫము, చీలమండ. ౨. గుళిక, మాత్ర.

ఘుటికము. సం. వి. అ. పుం. ౧. చీలమండ. ౨. ఏనుఁగు గుఱ్ఱము మొదలగువానివెనుకకాలిని కట్టుశంకువు. (శే. ని)

ఘుణము. సం. వి. అ. పుం. మ్రాను తొలుచుపురుగు, నుసిపురుగు.

ఘుణలిపి. సం. వి. ఇ. స్త్రీ. ఘుణాక్షరము, నుసిపురుగు దొలువఁగా ఏర్పడినయక్షరము.

ఘుణాక్షరము. సం. వి. అ. న=ఘుణలిపి.

ఘుమఘుమ, ఘుమంఘుమ. వి. ౧. శంఖధ్వని కనుకరణము.

క. ... ఖగేశ్వరపక్షజనితవాతాంకురపూర్తిని
శంఖమపుడు ఘుమఘుమ మ్రోసెన్. పారి. ౨.
౩౭.

వ.... విజయశంఖంబులఘుమంఘుములు పిరంగుల
ధింధిమ్ములు... ప్రబంధ. ౫౮.

౨. గుహ మొదలగువానిలో గాలి చొచ్చునపుడు కలుగుధ్వని కనుకరణము.

(నెమిళ్లు) సీ. ఘుమఘుమధ్వని గాలి గుహఁ జొరఁ
బురి రొయికించుక యెత్తి కనితలంచుకొని వం
చి. ఆము. ౪. ౧౭౧.

౩. ఉఱుముటయందగు ధ్వనికి అనుకరణము.

గీ... మొగిలు, ఘుమఘుమ నుఱిమె ... ఘటికా.
౨. ౪౨.

౪. తరంగములధ్వని కనుకరణము.

సీ. కిన్నరద్వంద్వసంభిన్నపంచమరాగనిర్వ్యక్త
హావేగనిర్ఘరాంబు, పతితప్రతిధ్వానభంగోరు
ఘుమఘుమఘుమఘుమాయితదిశాగోళకంబు...
గీ. ఐనహిమశైలపాదంబునందు ... హర. ౩.
౩౦.

శా. సాయంకాలనటన్మహానటజటాఝూటాటవీ
ద్యోధునీ, స్ఫాయద్భంగఘుమంఘుమారవమిత
వాచాచాతురీధుర్యుఁ డై. శుక. ౩. ౭౪౧.

ఘుమ్ము=గుమ్ము.
(అధికముగా పరిమళించుటయందలి యనుకరణము)

క. ఇమ్మాడ్కి జనానందక, రమ్ముగ వెన్నెలలు గా
య రంభోర్వనులన్, గుమ్మెత్తుగుడారముల
కడ, ఘుమ్మనుకపురంపుజగతిఁ గూర్చుండిత
గన్. వాల్మీకి. ౩. ౧౦౧.

(వీణాధ్వని కనుకరణము)

సీ. అపిమ్మట వియచ్చరీపాణివల్లకీగుంఫస్వరంబు
లు ఘుమ్మురనియె. వసు. ౫. ౩.

ఘురణము. సం. వి. అ. న. ధ్వని.

ఘురి. సం. వి. ఈ. స్త్రీ. పందిముట్టె.

ఘుర్ఘుర. సం. వి. ఆ. స్త్రీ. పందికూఁత.

ఘుర్ఘురము. సం. వి. అ. పుం. పందికూఁత.

ఘుర్ఘురి. సం. వి. ఈ. స్త్రీ. ౧. పందికూఁత. ౨. జల జంతువిశేషము.

ఘుర్ఘురించే. సం. అ. క్రి. ఘుర్ఘురధ్వనిచేయు, (పంది) కూయు.

సీ. పడిఁ గుక్కలంటంగ వచ్చిన మెకఁ ద్రిప్పి
ఘుర్ఘురించుచు బయల్ గొమ్ముఁ జిమ్ము. మను
చ. ౪. ౪౨.

ఘుర్ఘురిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. ఘుర్ఘురధ్వని. ౨. ఘుర్ఘురధ్వని గలదగ్గురోగము.

ఘులంచము. సం. వి. అ. పుం. అడవిగోదుమ.

ఘులఘులారవము. సం. వి. అ. పుం. ఒకజాతి పావురము.

ఘుషము. సం. విణ. (అ. ఆ. అ) ఘోషించునది, శబ్దించునది.

ఘుషితము. సం. విణ. (అ. ఆ. అ) ఘోషింపఁబడినది; ప్రకటింపఁబడినది, చాటఁబడినది.

ఘుష్టము. సం. విణ. (అ. ఆ. అ) ౧. పేనఁబడినది, (త్రాడు) ౨=ఘుషితము. (కల్ప)

ఘుష్టాన్నము. సం. వి. అ. న. సత్రాదులందు భోజనమునకు వచ్చువారు రండని బిగ్గరగా పిలిచి పెట్టినయన్నము, సత్రాన్నము. మను. ౪. ౨౦౯.

ఘుసృణము. సం. వి. అ. న. కుంకుమపువ్వు. (వై ని.)

ఘూ

ఘూకము. సం. వి. అ. పుం-'ఘూ' అని ధ్వని చేయునది - గ్రుడ్లగూబ.

ఘూకారి. సం. వి. ఇ. పుం. కాకి.

ఘూకి. సం. వి. ఈ. స్త్రీ. ఆఁడుగ్రుడ్లగూబ.

ఘూర్జరము. సం. వి. అ. పుం. ఒకానొకదేశము, గుజరాతి.

ఘూర్జరి. సం. వి. ఈ. స్త్రీ. ౧. ఘూర్జరదేశస్త్రీ. ౨. ఒకానొకరాగము.

ఉ... దేవగాంధారి వరాళి కన్నడ ధనాసరి
ఘూర్జరి పూరి... చెన్న. ౨. ౨౩౬.

http://telugutthesis.com

ఘూర్జరుఁడు. సం. వి. అ. పుం. ఘూర్జరదేశపురుషుఁడు.

ఘూర్ణత్. సం. శత్రు. తిరుగుచున్న.

ఘూర్ణన. సం. వి. ఆ. స్త్రీ=ఘూర్ణనము. (వాచ)

ఘూర్ణనము. సం. వి. అ. న. ౧. భ్రమణము, తిరుగుడు. ౨. కునికిపాటు.

ఘూర్ణమానము. సం. విణ. (అ. ఆ. అ) తిరుగుచున్నది.

ఘూర్ణము. సం. విణ. (అ. ఆ. అ) ౧. భ్రాంతము, తిరుగునది. ౨. కునికిపడునది, తూఁగిపడునది. వి. అ. పుం. ౧. భ్రమణము, తిరుగుడు. ౨. త్రిప్పఁరోగము. ౩. గ్రీష్మసుందరమనుశాకము †.

ఘూర్ణి. సం. వి. ఇ. పుం. భ్రమణము, తిరుగుడు.

ఘూర్ణితము. సం. విణ. (అ. ఆ.అ) ౧. భ్రాంతము, తిరుగుడుపడినది. ౨. భ్రమితము, త్రిప్పఁబడినది. ౩. ప్రచలాయితము, కునికిపాటుపడినది.

ఘూర్ణిల్లు. సం. అ. క్రి. ౧. తిరుగుడుపడు.

మ. ...కొం,దల మందెం ద్రిదశేంద్రుపట్టనము పా
తాళంబు ఘూర్ణిల్లె...భార. విరా. ౪.౧౭౨.

౨. ధ్వనించు, మ్రోఁగు.

వ. శుంభుండు త్రిభువనకుహరంబు నిండి నిజసిం
[illegible]దంబున ఘూర్ణిల్ల విలయసమయనిర్ఘాత
ఘో[illegible]ంబుగా నార్చె...మార్క. ౬. ౨౦౧.

ఘూర్ణ్యమానము. సం.విణ. (అ. ఆ. అ.) భ్రామ్యమాణము, త్రిప్పఁబడుచున్నది.

ఘృ

ఘృణ. సం. వి. ఆ. స్త్రీ. ౧. కనికరము, దయ. ౨. జుగుప్స, రోఁత.

ఘృణాళువు. సం. విణ. (ఉ) కనికరము గలవాఁడు.

శ్లో. నిష్పాదితం తు కార్త్స్న్యేన భగవద్భిర్ఘృ
ణాళుభిః, సాధూచ్ఛిష్టం హి సర్వం మే ఆత్మ
నా సహ కిం దదే. సం. భాగ. ౪. ౨౨. ౪౩.
(వాచ)

ఘృణావాసము. సం. వి. అ. పుం. కూశ్మాండము, గుమ్మడి †.

ఘృణి. సం. విణ. (న్. నీ. న్) ఘృణ గలవాఁడు. వి. ఇ. పుం. స్త్రీ. ౧. కిరణము, వెలుఁగు. ౨. జ్వాల, మంట. ౩. తరంగము, అల. ౪. నిదాఘము, గ్రీష్మము. ౫. పగలు. (శే.ని.)

ఘృతకోశాతకి. సం. వి. ఈ. స్త్రీ. నేతిబీఱ †.

ఘృతమండలిక. సం. వి. ఆ. స్త్రీ. హంసపది †.

ఘృతము. సం. విణ. (అ. ఆ. అ) ౧. తడుపఁబడినది. ౨. ప్రకాశించినది, వెలిఁగినది. వి. అ. పుం న. ౧. ఆజ్యము, నెయ్యి. ౨. నీరు. (శే. ని)

ఘృతాచి. సం. వి. ఈ. స్త్రీ. ౧. రాత్రి. ౨. ఒకఅప్సరస్త్రీ.

శ్లో. ఊర్వశీ మేనకా రంభా ఘృతాచీ చ తిలో
త్తమా, సుకేశీ మంజుఘోషాద్యాః కథ్యంతేఽ
ప్సరసో బుధైః.

ఘృతాచీగర్భసంభవ. సం. వి. ఆ. స్త్రీ. పెద్దయేలకి †. (వాచ)

ఘృతాహ్వము. సం. వి. అ. పుం- నేతివాసన గల జిగురు కలది-సరళము †. (త్రి. ని.)

ఘృతేళి. సం. వి. ఈ. స్త్రీ. ౧. తైలపాయిక, గబ్బిలము. ౨. ఎఱ్ఱచీమ.

ఘృతోదము. సం. వి. అ. పుం. నేతిసముద్రము.

ఘృష్టము. సం. విణ. (అ. ఆ. అ) ౧. ఒరయఁబడినది. ౨. రుద్దఁబడినది. ౩. మర్దితము, మర్దనము చేయఁబడినది. ౪. నూఱఁబడినది.

ఘృష్టి. సం. వి. ఇ. పుం. ౧. పంది. ౨. కిరణము.

స్త్రీ. ౧. ఘర్షణము. ౨. స్పర్ధ, పోటి. ౩. అపరాజిత🌳. ౪. వారాహి, పాఁచితీఁగ🌳.

ఘృష్టిల. సం. వి. ఆ. స్త్రీ. పృశ్నిపర్ణి, కోలపొన్న🌳.

ఘృష్యమాణము. సం. విణ. (అ. ఆ. అ) ఘర్షింపఁబడుచున్నది.

ఘో

ఘోంట. సం. వి. ఆ. స్త్రీ. ౧. పోఁక🌳. ౨. రేఁగు🌳.

ఘోటకబ్రహ్మచర్యకము. సం = తురంగబ్రహ్మచర్యకము.

ఘోటకము. సం. వి. అ. పుం. అశ్వము, గుఱ్ఱము.

ఘోటకారి. సం. వి. ఇ. పుం-గుఱ్ఱములకుశత్రువు- ౧. మహిషము, ఎనుము. ౨. కరవీరము, గన్నేరు🌳.

ఘోటము. సం=ఘోటకము.

ఘోటి. సం. వి. ఈ. స్త్రీ. గోడిగ, ఆఁడుగుఱ్ఱము.

ఘోటించు. సం. స. క్రి. ఊఁచు.

ద్వి. బెడిదంపుఁగోఱలఁ బిరిగొన్న మెఱుఁగు, లడరంగ వదనగహ్వరములు విచ్చి, ఘోటించి నేలతోఁ గొట్టి...ద్వి. హరిశ్చ. పూ. ౧౯౬౯ పం.

అ. క్రి. తిరుగు.

క. వేఁటాడుచుఁ బురవీథుల, ఘోటింపుచు వారి లెక్కఁగొనఁ డెవ్వరి నీ,యాటోప మెప్ప నాకపి,కీటంబును ద్రుంచి మమ్ముఁ గృపఁ బ్రోవఁగదే. మై. ౩. ౩౧.

ఘోటిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. గోడిగ, ఆఁడుగుఱ్ఱము. ౨. పెద్దలోణీశాకము🌳. (దీనికి 'కర్కటి, తురంగి, చతురంగ' అనియుఁ బర్యాయములు గలవు.)

ఘోణ. సం. వి. ఆ. స్త్రీ. ౧. నాసిక, ముక్కు. ౨. మోర, ముట్టె. ౩. ప్రోథము, గుఱ్ఱపుముక్కు.

ఘోణసము. సం. వి. అ. పుం. గోనసము, కొండచిలువ. (వై. ని)

ఘోణి. సం. వి. న్. పుం-ఘోణ (=పెద్దముట్టె) కలది-పంది.

ఘోర. సం. వి. ఆ. స్త్రీ. ౧. రాత్రి. ౨. దేవతాళము, డావరడంగి🌳. ౩. (సాంఖ్య) రజోగుణముగలచిత్తవృత్తి. ౪. (జ్యోతి) ఉగ్రనక్షత్రములయందు వచ్చుసూర్యసంక్రమణము. (వాచ)

ఘోరదర్శనము. సం. విణ. (అ. ఆ. అ) భయంకరము. వి. అ. పుం. గ్రుడ్లగూబ.

ఘోరము. సం. విణ. (అ. ఆ. అ) భయంకరము. వి. అ. న. ౧. విషము. ౨. భయానకరసము. ౩. కుంకుమపువ్వు. పుం. నక్క. (శే. ని)

ఘోరరాసనము. సం. విణ. (అ. ఆ. అ) ఘోరమగుధ్వని గలది. వి. అ. పుం. నక్క.

ఘోరరాసి. సం. విణ. (న్. నీ. న్) ఘోరమగుధ్వని గలది. వి. న్. పుం. నక్క.

ఘోరవాశనము. సం=ఘోరరాసనము.

ఘోరవాశి. సం=ఘోరరాసి.

ఘోరుఁడు. సం. వి. అ. పుం. శివుఁడు.

ఘోలము. సం. వి. అ. పుం. న. నీళ్లుపోయకయే చిలికి చేసినమజ్జిగ, మథితము.

ఘోలి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. గోలి, ఒకజాతికూరాకు🌳.

ఘోష. సం. వి. ఆ. స్త్రీ. ౧. శతపుష్పి, సదాప🌳. ౨. మధురిక, అడవిసదాప🌳. ౩. కర్కటశృంగి🌳.

ఘోషకము. సం. వి. అ. పుం. చేదుబీర🌳.

ఘోషకుఁడు. సం. విణ. (అ. షి కా. అ) ప్రకటించువాఁడు, చాటువాఁడు.

ఘోషణ. సం. వి. ఆ. స్త్రీ=ఘోషణము.

ఘోషణము. సం. వి. అ. న. ౧. ప్రకటించుట, చాటుట. ౨. ధ్వని.

ఘోషము. సం. వి. అ. పుం. ౧. ధ్వని. ౨. ఉరుము. ౩. చాటుట, పలువురతోఁ జెప్పుట. ౪. గొల్లపల్లె. ౫. ఆవులమంద. ౬. మశకము, దోమ. ౭. చేఁదుబీర. ౮. కంచు. ౯. (వ్యాక) ఒకానొకవర్ణోచ్చారణబాహ్యప్రయత్నము.

ఘోషయిత్నువు. సం. విణ. (ఉ) ప్రకటించువాఁడు, చాటువాఁడు. వి. ఉ. పుం. ౧. బ్రాహ్మణుఁడు. ౨. వంది, బట్టువాఁడు. ౩. కోయిల.

ఘోషవతి. సం. వి. ఈ. స్త్రీ. వీణ.

ఘోషా=గోషా. (శ. ర, వా)

ఘోషించు. సం. స. క్రి. చాటించు; ప్రకటించు.

వ... నీవిజయంబు పురంబున ఘోషింప గోపా
లురం బుచ్చు మనిన ... భార. విరా. ౫.
౨౩౧.

సీ. క్రతువులమొదలిభాగము రుద్రయోగ్యం బ
టంచు వేదములు ఘోషించుఁ గాన. పరా
వా. ౫. ౧౨౧.

అ. క్రి. మ్రోయు, ఘోషిల్లు. (శ. ర.)

ఘో[illegible]). సం. అ. క్రి. ధ్వనిచేయు, మ్రోయు.

చ. చెరపి మృదంగనిస్సహాణభేరులు ఘోషిల
మ్రోయుచుఁ...భా. రా. సుం. ౪౬౧.

ఘోషుఁడు. సం. వి. అ. పుం. గొల్లవాఁడు.

ఘ్రా

ఘ్రాణతర్పణము. సం. విణ. (అ. ఆ. అ) సురభి, మంచివాసన గలది. వి. అ. న. మంచివాసన.

ఘ్రాణము. సం. విణ=ఘ్రాతము. వి. అ. న. ౧. మూర్కొనుట, వాసనచూచుట. ౨. ముక్కు. (శ. వి.)

ఘ్రాణించు. సం. స. క్రి. ఆఘ్రాణించు, మూర్కొను, వాసనచూచు.

శా. ఉత్సాహంబున నొక్కపాఁడిమొదవై
యూధంబు ఘ్రాణించుచున్, వత్సంబై తన
వెంట బ్రహ్మ నడవన్ వైకుంఠుఁ డేతెంచి
...భాగ. ౭. ౪౦౦.

ఘ్రాత. సం. విణ. (ఋ. త్రీ. ఋ) ఆఘ్రాణించువాఁడు, వాసనచూచువాఁడు.

ఘ్రాతము. సం. విణ. (అ. ఆ. అ) మూర్కొనఁబడినది, వాసనచూడఁబడినది.

ఘ్రాతవ్యము. సం. విణ. (అ. ఆ. అ) మూర్కొనఁదగినది, వాసనచూడఁదగినది. వి. అ. న. వాసన.

ఘ్రాతి. సం. వి. ఇ. స్త్రీ. ౧. మూర్కొనుట, వాసనచూచుట. ౨. వాసన. ౩. ముక్కు.

ఘ్రాయమాణము. సం. విణ. (అ. ఆ. అ) ఆఘ్రాణింపఁబడుచున్నది.

ఘ్రే

ఘ్రేయము. సం=ఘ్రాతవ్యము.

ఙ

ఙ. సం. ఒకానొకయక్షరము. వి. అ. పుం. ౧. విషయము. ౨. విషయేచ్ఛ. ౩. భైరవుఁడు. (దీనికి తెనుఁగున వ్యస్తప్రయోగము లేదు.)

జవనము సం. వి. అ. న. ధ్వని; ధ్వనించుట.

జవమానము. సం. విణ. (అ. ఆ. అ) ధ్వనిచేయుచున్నది.

జా

జావకుఁడు. సం. విణ. (అ. వికా. అ)=జోత.

జావయత్. సం. శత్ర. ధ్వని చేయించుచున్న.

జావయమానము. సం. విణ. (అ, ఆ. అ) ధ్వని చేయించుచున్నది.

జావయిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ) ధ్వని చేయించునది.

జూ

జూతము. సం=జవనము.

జూతి. సం. వి. ఇ. స్త్రీ=జవనము.

జో

జోత. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) ధ్వని చేయునది.

శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు

ద్వితీయ సంపుటము

సంపూర్ణము.

అనుబంధము
(ప్రథమసంపుటమునకు)

అ. రా. ఏకాక్షరములు కానిమధ్యమపురుషక్రియలకు విభక్తిలోపించి 'రా' పరమందున్నప్పుడు వచ్చునది.

శ్లో. మధ్యమస్థే క్రియార్థే తు నిత్యమత్వమిహేష్యతే,
నైకవర్ణస్య తు తథా రయోగస్య తథాగతేః. అథర్వణకారికావళి. క్రియా. ౨౭.

ఉదా : మానరా, చేయరా, పోరా, లేరా.

మ ...అలికిం, పర యేరా యధరామృతం బొసఁగినఁగా
మన్నింపరా....సారంగ. ౨. ౧౨౯.

ఉ. ఏలర యాచలం బుడిగి యేలర .... మనుచ. ౩. ౯౩.

అందఱు. ౨ అర్థము.

వ... అందఱుం గ్రమంబునం దేటిరి ... భార కల్యా. ౧. ౧౦.

క. అనుటయు నాతం డందఱ,కును మెలపునఁ జెప్ప ....భార. కల్యా. ౧. ౧౨.

క. దనుజుఁ బరిమార్చి యందఱ,కిని దానవబాధఁదీర్చి
కృతకృత్యుండై....పి. శకుం. ౩. ౧౪౪.

అఖ్యాతి. ౨. భ్రమవిషయమున మీమాంసకమతము. (ఈమతమున 'ఇదం రజతం' అను భ్రమస్థలమున ఇదంపదార్థ మగుశుక్తికి ప్రత్యక్షము రజతమునకు స్మృతి అని జ్ఞానద్వయమును ఈ జ్ఞానద్వయమునకు భేదాగ్రహమును అటులే తద్విషయములకు భేదాగ్రహమును అంగీకరింపఁబడినవి. మఱియును రజతార్థికి ఇదంపదార్థమందు ప్రవృత్తి ఇదంపదార్థరజతములకు భేదాగ్రహము. ఇదంపదార్థప్రత్యక్షము రజతస్మృతి అనుకారణత్రయమువలన కలుగును అని సమర్థింపఁబడినది)

అగపడు. ౩. సంభవించు. కలుగు.

క...., మగువా వెగడంగనేల మాయన్నకుఁ జేటగ
దడిమి నేవి కేళిక, మగుడను గడలేనిగోరము
[illegible] శ్లోకే. అర్చ. రా. ౭౮. [illegible]

అగలించు=అగల్చు.

(పెల్లగించు.)

ఉ....నామనసుపైఁ దగలించి....విక్ర. ౭. ౧౦౪.

అగ్గువ.

గీ. చాటఁగాఁ బంచె నతఁడు రాక్షసుల కెల్లఁ, గ్రోఁతి
మాంస మగ్గువ యయ్యెఁ గొనుఁ డటంచు. రామా.
౭. ౨౫.

అడరు. అ. క్రి. ౧౦. పడు

గీ. అట్లు వచ్చునాగదఁ గని యచటియోధు,లలికి తమతమ
మీఁదన యడరునని యుఁ, దలఁచి యొదిఁగిరి రారాజుఁ
దలఁప రైరి, ప్రాణభయమెట్టివారిఁ గిద్చుబుపకున్నె.
భార. భీష్మ. ౩. ౫౭.

అణుజు. వి. ౨. ఈఁకరాల్చినపక్షి.

గీ. గూఁటిగువ్వన వణు జనఁ గురు జనంగ, సీఁక
రాల్చినపక్షి యా నిందుమౌళి. అం. భా. ౨. ౯౭.

అధ్యాహారము. ౧. అర్థము.

(బుధునివర్ణనము)-సీ. ప్రతిబింబమోకాని రజనివల్లభున
కధ్యాహారమోకాని యమృతరుచికి. కాశీ. ౪.
౧౯౧. (ఇట 'ప్రతిబింబము, సాటి' అని భావము)

అనిర్వచనీయఖ్యాతి. సం. వి. ఇ. స్త్రీ. భ్రమవిషయమున అద్వైతమతము. (అనిర్వచనీయ మనఁగా సదసద్విలక్షణము. ఇదం రజతం' అను భ్రమస్థలమున రజతము ప్రతీత మగుటవలన అసద్విలక్షణము. భ్రమోత్తరమున బాధింపఁబడుటవలన సద్విలక్షణము. కావున సదసద్విలక్షణ మై, శుక్తియందు రజతము విశేషణముగా భాసించును)

అనుచు.

అనిచిపుచ్చు=అనుమతించి పంపు. అంచిపుచ్చు. భా
[illegible]

అనుగలము. వి. ఆశ్రయము. స్థానము.

క....ఉదారుండు లేమి కనుగల యయ్యెఁగా. దశ. ౫ ౭౧.

అనుప్రాసము.

సీ. ముక్కంటిదరహాసమున కనుప్రాసంబు....గీ.... మంత్రియన్నయదేవయ్యమహితయశము. భీమ. ౧. ౫౩. (ఇట 'ప్రతిబింబము, సాటి' అని భావము.)

అనుభాష. సం. వి. అ. స్త్రీ. అనువాదము.

సీ... వలువశుద్ధాంతంబున కనుభాష. .. గీ ... మంత్రియన్నయదేవయ్యమహితయశము. భీమ. ౧. ౫౩ (ఇట 'ప్రతిబింబము, సాటి' అని భావము.)

అనుమానపడు. మి. అ. క్రి. అనుమానమునొందు, అనుకొను, ఊహచేయు.

ద్వి. నను఼ జూడ రా వని నాలోన నేను, వనుమానపడఁగ నేఁ డనుకూల మాయె. ద్వి. ౪. సా. ౧. ౪౬౨ పం.

అన్మానించు. అ క్రి ఆలోచన కలవాఁడగు.

మ....మన మానందముఁ బొందె ని ట్లగుదు నన్మానించి యే నత్తటిఁగా, గనుదో యల్లన విచ్చి మేదినియు నాకాశంబునుం జూచితిఁగా. దశకు. ౯. ౫. 'అన్మానించు' అనుసంశ్లిష్టరూపము 'అనుమానము' తెనుఁ గనుటకు సాధకము చూ. అనుమానము)

అన్ను. వి. ౪. కన్య.

ఉ. అన్ను తలంచు రూపము హితాళి తలంచుఁ గులంబు తల్లి దా,నెన్ను సువస్తువుల్ వరులనేర్పుతఁగా ....వక్కలంకవీరభద్రకవి కృతకుమారసంభవము. కవులచరిత్ర. ౩. ౩౯౨ పొ.

శ్లో. కన్యా వరయతే రూపం మాతా విత్తం పితాశ్రుతం, బాంధవాః కులమిచ్ఛంతి....

అన్నువు.

(స్త్రీ.)

ఉ. అన్నువులార నావలపు వంగడిఁ బెట్టకురమ్మ .... ప్రదీపచరిత్రము. ౪. అ. కవులచరిత్ర. ౩. ౪౯౩ పొ.

అన్వాదేశము.

(బుధవివర్ణనము)-సీ. వివిమయంబోకాని [illegible] దేశమోకాని యత్రినేత్రోద్భవుకు. కాశీ. [illegible] (ఇట 'ప్రతిబింబము, సాటి' అని భావము.)

అభిధాంతరము. సం. వి. అ. న. మాఱుపేరు. [illegible] మాంతరము.

(బుధుని వర్ణనము)- సీ. అభిధాంతరమొకాని యుడుపతి ద్వైరికి... కాశీ. ౪. ౧౯౧.

సీ. అమృతాంబువిధి కభిధాంతరంబు. గీ....మంత్రియన్నయదేవయ్యమహితయశము. భీమ. ౧. ౫౩. (ఇట 'ప్రతిబింబము, సాటి' అనిభావము.

అమ.

(కొన్నిపురుషనామములతుదను 'అయ'కు మాఱుగాఁ జేర్పఁబడును.)

ఉ. ఆనరసింగభూపతి .... కొంచె ... భానువిభకేళాబిఁ గృష్ణమరాజు సున్నతిఁగా. కళా. ౧. ౩౪, ౫౭.

అలుచు. వి. తిరస్కారము.

సీ. అలు చన నెల్లిద మనఁ జౌకయనఁ దిరస్కారంబు రాశిలు... అం. భా. ౧. ౧౩౪.

అల్లెదము. వి. మత్స్యవిశేషము.

గీ. అల్లెదం బుప్పుఁజేఁపయు గొల్లదొందు, పరిగె, ర యాదియగుమీలఁ బట్టు నతఁడు. హంస. ౪. ౧౯౦

అవధరించు. స. క్రి. ౫. (గ్రంథాదులు) రచించు.

గీ. బాలనఖుఁడవు శైవప్రబంధ మొకటి, యవధరింపుము నాపేర నంకితముగ. హర. పీఠి. ౧౭.

అట్లఁడు. విశ. ఖలుఁడు. ఉలిపికట్టె. (ప్రా)

సీ....ఖలుం దొవ్వ బొట్లఁ దనంగ నులిపికట్టె యనగను బొట్లపి యునఁ జెల్లకొఅవి నా....అం. [illegible]

ఆషు. అ. క్రి. జ. కాఁడు, గ్రుచ్చుకొను.

రగడ. చుఱుకు మనె వే ఱొక్కచోటఁ గంటకమాడ.
మనుచ. ౩. ౮౪.

ఆణి², వి. (సం. ఆణిః). ఇరుసుతుదిచీల.

సీ. చీల జంజర యాణి చిలుక యంచనఁగ సంధానిత
కీలాఖ్య తనరు చుండు. ఆం. భా. ౨. ౨౦౩.
(ప్రాఁత ప్రతి. పా.)

ఆత్మఖ్యాతి. సం. వి. ఇ. స్త్రీ. భ్రమవిషయమున క్షణిక విజ్ఞానవాదులయొక్కయు సౌత్రాంతికులయొక్కయు మతము. (ఈమతమున భ్రమస్థలమున ఇదంపదార్థమగు బాహ్యశుక్తియందు బుద్ధిరూపాత్మయొక్క ధర్మ మగు రజతము-అనఁగా రజతాకార మగుజ్ఞానము-విశేషణమై భాసించును. అనఁగా అంతరజ్ఞానరూప మగురజతము అబహిస్థమైనను బహిస్థమువలె భాసించును)

ఆరము. వి. (సం. ఆరామః) ఆరామము.

చ. మలయసమీరణాభిహతి మ్రాఁకుల నాకులుడుల్లి
డుల్లి క్రొ, మ్మొలకలు సాగి సాగి విరిమోసులఁ
గెందలి రొత్తి యొత్తి కుట్మలములు గ్రమ్మి గ్రమ్మి
కుసుమంబులు వాసన కెక్కి యెక్కి గుత్తులుకొని
పండిపండి వినుతుల్ దగనారము లొప్పె నామనిన్.
కు. సం. ౪. ౪౪౩.

సీ. ఏపునఁ జెలరేఁగి యేయుమనోజున్మ చెఱకువిల్
రెండుగా విఱిచి వైతుఁ, బలువలై పలుకుచిల్కల
నాలుకల ముల్లు విఱిచి యారములలో వెదల నడు
తు, మదమున మ్రోయుతుమ్మెదలఁ జంపకలతాం
తములలో ముసుఁగంగఁ దఱిమివైతుఁ, దగులమై
వీతెంచుదక్షిణాశాగంధవహు మహాహీంద్రునివాఁతఁ
ద్రోతు. గీ. నేటికులికెదు నాయట్టిబోటి కలుగ, వె
లఁది నీమదిలోపల వెఱవ కుండు, మమ్మ ధైర్యం
బు వదలకు మమ్మ యెందుఁ, గత్తలము గల్గ మేనికిఁ
గలదె బాధ. (విక్రమసేనము. ౨. అ. కు. సం.
౪. ౪౪౩. వ్యాఖ్య.)

ఆరుణము. సం. విణ. (అ. ఈ. అ) అరుణునకు సంబంధించినది. వి. అ. న. ఆరణ్యకము, వేదమునందలి యొకభాగము.

మ. తుల లే కుండుస్వరూపరూపగుణభూతు ల్దోఁచె
నేత్రచ్ఛ్రుతి, స్థల మై లో వెలిఁ దానెయున్కిఁ దె
లిపె న్నారాయణం బారుణం, బులసామాన్యవిశేష
రీతి నిఖిలంబు న్శబ్దజాలంబు నిర్మలనారాయణశబ్ద
మందునె తుదం బర్యాప్తమయ్యె న్స్మృతిన్. ఆము.
౩. ౧౧.

గీ. త్రిసరకాస్వాదభవ మదోద్రేకలహరి, ధరణిదేవుఁ
డాయోజ మత్తా వహించి, యారుణాలు పఠింపంగ
నాలకించి, శంబరారాతి రతిచేయి చఱచి నవ్వె. శి
వరా. ౩. ౧౪. (ఆరణాలు. అపముద్రి.)

ఆర్పు. వి. ౨. సింహనాదము.

సీ. ఆర్పు బొబ్బ యనంగ నగు సింహనాదంబు....ఆం.
భా. ౨. ౨౨౩.

ఇఁగ.

చ....ఇందుపై, నిఁగఁ బసిగోల గోలతన మేలను మే
లనుకూల మయ్యెడిన్. శశాం. ౨. ౧౪౦.

ఇరుచఁబడు. అ. క్రి. కుదియఁబడు.

ఉ....తల యల్లనఁ గాళ్లకు నందియంది లో,చక్కికి నొ
క్కి నొక్కి యిరుచంబడ గుమ్మడిమూట గట్టి పీ,
పెక్కి దువాళిచేసి చలి యక్కడ నక్కడఁ బెట్టు వే
కువన్. క్రీడా. ౪౫.

ఉగ్గు³. వి. (క. ఉగ్గు.) అవ్యక్తవచనము.

ఉ. ఉల్లముఁ జూపుచూపు లన నొల్లనియుగ్గులు విచ్చు
సిగ్గులన్....కావ్యా. ౨. ౬౩.

ఉపరి. సం. అవ్య. మీఁదిది.

సీ. అటమీఁదఁ దారల కన్నిటి కుపరి యై రెండులక్ష
లక్రముఁ దుండి....భాగి. ౫. ౨. ౮౮.

క. మునిసప్తకమున కెగువం, దనరుచు....శింశుమార
చక్రం,బనఁగా నిన్నిటికి నుపరి యగుచుండు నృపా.
భాగ. ౫. ౨. ౬౨.

ఉప్పు². వి. ౨. ఊషరక్షేత్రము. చౌటినేల.

సీ. చౌఢు కారపుమన్ను చవు దననూషరమృత్సంజ్ఞ
దోఁచుఁ దత్పృథివిపేరు,లు ప్పనఁ జౌడన నూసర
యన నొప్పు....ఆం. భా. ౨. ౬౩.

ఉరలు¹. అ. క్రి. ౩. పగులు. (చూ. గుబ్బు)

వ.... పెనుబొబ్బలం బ్రహ్మాండకటాహంబు నిర్భరంబై గుబ్బు గుబ్బని యురల....భాగ. ౮. ౨౦౮.

ఉరి. వి. ౩. చోరసాధనవిశేషము.

చ....కొ,య్యయు నురి క్రొంకి నారసము .... దశకు. ౫. ౭౨.

ఉఱు⁴. వి. పాము ఉఱుకునప్పుడు పుట్టెడిధ్వని.

ద్వి. మెఱుఁగుఁగోఱ లురల వల్మీకముల్ వెడలి, యుఱు పుట్టఁ గోమలనులికి....ద్వి. హరిశ్చ. పూ. ౧౯౬౨ పం.

ఉల్లసమాడు. స. క్రి. ౨. పరిహాసముచేయు. గేలిగొను. భార. శల్య. ౨. ౨౧౫. (సం. భార. శల్య. ౫౪.) ౮.)

ఊడిగెము = ఊడిగము.

సీ....కిన్నరాంగన లూడిగెములు సేయ. చిత్ర భా. ౪. ౫౯.

ఊసర. వి. (సం. ఊషరః.) ఊషరక్షేత్రము. చౌటినేల ఆం. భా. ౨. ౫.

ఎక్కించు. స. క్రి. ౮.(నారిని) సంధించు, కూర్చు.

శా....ధా,త్రీశోత్తంసమువిల్లు వంచి గొనయం బెక్కించి....చంద్ర. ౩. ౫౬.

ఎడ¹. విణ. ౪. ఎల, లేఁతది. (చూ. ఎడసీరు)

వ....గుత్తులయెడచిగుళ్లు....కేయూర. ౪. ౫౦.

ఎల్ల².

గీ....ఎల్లపురుషుఁడు. కవిక. ౫. ౧౪౩.

ఎసలారు. (ఇవి ఉభయయతులలోనిది. చూ. కావ్యా. ౭. ౬౯)

ఏగాని. వి. ౨. రెండుదమ్మిడులు. (వా)

ఏడుచుకొను. అ. క్రి. (ఏడుచు + కొను-స్వార్థమున.) రోదనముచేయు. విలపించు.

ద్వి...ఆకోమలాంగి,తననాథుఁ [illegible]ని తానేడ్చుకొనుచు. ద్వి. నల. ౪. ౩౯౪. పం.

ఏనాఁడు = ఎన్నఁడు.

ఏఱు².

గీ. అరయ నుపహతి వాటిల్లినట్టిచోట,నాజ్యతైలాద్యుపేతభాండావలులకు, నేళ్లనీళుల నొందె వేనీళ్ల నొందెఁ,గడువడాతఁ దోమిన నొందెఁ గలుగు శుద్ధి. మార్క. ౩. ౧౫౪.

ఒకానొక్క = ఒకానొక.

క .... ఆలలనామణి కాగ,య్యాళి నొకానొక్కవేళ.... పాటలఁగా దగ నేర్పుఁగా. శుక. ౧. ౪౩౩.

ఒక్కాస్తి. విణ. ఒక్కపరిమాణముగలది.

గీ. ఉచితనిబభాషణంబుల నొంటి యొంటి,హస్తమునఁ బూని యొక్కాస్తిబెత్తబిడ్డ, లందలమునిల్పి రవని పాలాగ్రసీమ. రా. వి. ౨. ౪౪.

ఒడిదారము.

సీ. చెలువంపునెఱికకుచ్చెలలపైఁ బచ్చరామొగవుల యొడిదారములు వొసంగ. రఘునాథరామాయణము. ౨. ౧౦౮.

ఒడ్డాణము = ఒడ్డియాణము. ౨. ఆసనవిశేషము. శివయో. ౩. ౭౪. (చూ. గొడ్డగము.)

ఒనగూడు. స. క్రి. ౫. (రతియందు) కలియు.

ద్వి. ఉందితి నిన్నాళ్లు నొకరీతి నింక, నుండుచే గతి వాని నొనగూడ కింతి. ద్వి. పరమ. ౫. ౪౨౦ పా.

ఓరవోవు. అ. క్రి. ౩. ప్రక్కకుఁ బోవు,తొలఁగు.

చ. కదిసిన నోరవోయి....వాసిష్ఠ. ౧. ౭.

అనుబంధము

(ద్వితీయసంపుటమునకు)

కంటసరులు. వి. బ. ధాన్యవిశేషము. హంస. ౪. ౧౨౮.

కక్కసపడు=క్రక్కసపడు. అ. క్రి. (కక్కసము + పడు) ఇతరులయెడ కఠినముగా ప్రవర్తించు. (బ్రౌ.)

కట్టువ. వి. పశువులు మున్నగువానిని బట్టుటకై ఒగ్గినయొకవిధ మగుఉచ్చు.

గీ. జారకిరిపంక్తులకు మోటు సరసశశక,ములకుఁ
గట్టువ యుపకాంతముఖ్యచటక, సంఘముల
కును గుబ్బెక శంఖనారి, ఘోరరణహారిజయ
భేరి ఘోషనారి. హంస. ౨. ౭౩.

కసలు. స. క్రి. కోపించు.

గీ. ఒకతె వృద్ధను మఱియూల్య మొసఁగుటరయ,
లేక కొమ్మని మఱియొక్కరూక యొసఁగ,
నొకతె క్రోధియు మైరేయ మొల్లతెక్కు,మ
రలనిమ్మని దాని వేమఱును గసలె. శుక. 3.
౧౨౦.

కస్నియ²(స్నె). వి. (సం. కర్ణి.) పసువులను గట్టుట కుపయోగించునొకవిధ మగుత్రాడు. (వా)

కస్నె.

కస్నెఱ(ఱ్ఱ)=కోపము.

రగడ. తలిరుబోఁడి నీతలఁపునఁ గస్నెఱ, వలదు
తేనెలకు పంపకు గస్నెర. రాజ. చ. ౨. ౧౪౯.

కప్పడికంబళి. వి. (కప్పడి=కప్పడి అను గ్రామము- అని. బ్రౌ) కప్పడిగ్రామములో నేసినకంబళి.

ద్వి. గద్దెకంబళ్లు కప్పడికంబళ్లు... పండితా. పర్వ.
3౪౬ పొ.

కప్పురము.

కప్పురబాగాలు=తావిపోఁకవలుకులు.

సీ. కడు మంచిపోఁకలు కండ్రికల్ గావించి
యుడుకుజలంబుల నునిచి వార్చి,యెత్తి కొం
డొక యార్చి యొసఁగ మాకందవృంతోత్థని
ర్యాసమం దూరఁబెట్టి, కర్పూరజలములఁ
గలయఁగఁ దడిపి శ్రీఖండచూర్ణంబుతోఁ
గలిపినట్టి, కస్తూరిరసములఁ గదియించి యు
డికించి తావినూనె నుడికింపకేని నీడఁ. గీ. బ
ఱచి యాఱఁగఁబెట్టంగ వలయు నివి యొ,సం
గుఁ గప్పురబాగాలనంగ నివి,వీడియముతో
డ సేవింపఁ జెయఁగు సుఖము, వదనరుజలు
డాఁగొనవు దీపనము గలుగు. (శి ని)

కమరు¹. అ. క్రి. ౨. అలుగు, జీర్ణమగు.

క. బడబాగ్ని వ్రేలాగస్త్యుఁ,కుడిచినకుడుచలు
గఁ జేసి కుశలప్రదుల,గ్గ్యాదు మాకు ననుచు
పలచేఁ, గడుపు నిమిరి చదువ గట్టికంఠ్లుం గ
మరుగ. విజ్ఞా. ఆచా. ౭౨.

కయి⁴=కై⁴.

కలవరించు. స. క్రి. (నిద్రామోహాదులచే) మైమఱచి పలుకు.

ఆ... రేయి నాద్రక్కఁలోనుండి, కలవరించ లే
దె చెలుల నెల్ల. శృంగారరాధామాధవసంవా
దము. ౧. ౪౧.

కాకుము. సం. విశే. (అ కు. ఆ)-కోపాదులచేఁ గలుచ్చితపుఁజూపు గలది.

కాలికము. సం. విశే. ౪. కాలమం దైనది.

కావలి. వి.

క. దేవుఁడు సాక్షిగ నమ్మఁగొని,నాఁడిచ్చినయా
తదాఁక నగర [illegible] [illegible],నాఁటి [illegible] సుశ
బ,దేవ [illegible] డయి దైనదేవుని నె
క్కుఁ. శు. సారి. ౬. ౧౫.

కిలుకు². వి. త్రిప్పు.

చ. కిలుకులఁ బెట్టి [illegible] నతకించి [illegible] మ
న్న వట్టిక,కుక్కతీయు... జై. భా. ౬. ౨3౪.
కిలుకు సాదుము [illegible] భాగ. ౧౦ పూ. ౩౫౬.

కు. 3. దేశకాలములందు అవధిని తెలుపును.

(దేశమునకు.)

ఉదా: పదిగజములకొక్క మొక్కచొప్పున నాటవలయును.

(కాలమునకు)
క...ఏ, డెనిమిదిదివసములకు నిట, సనుదెంచుక్
...భాగ. శాం. ౬. ౫౬౬.

కుంచిక. ౭. తూలిక. (శే. ని)

కుంసు. స. క్రి. ౮. నఱకు, ఖండించు.

ఉదా: చొప్ప కుంది మూడకు వేయుము. (వా)
సీ. పండఁగాఁ గుందినకువున మావటీల్ పాడిపించి
శిక్షముల విడిచి హాయల. చంద్రా. ౬. ౧౦౦.

కువ్వైన=గరగడ. (చి. ని, వా)

కెరలు. అ. క్రి. ౯. ఎగురు, ఎగయు. (చూ. కరలుచు. ౧. అర్థము)

వ...వసంతసారథి తిన్ననై యున్నక్రొన్ననముని
కోలఁ గదల్చి యదల్చినం గెరలి చెలుకొట్టు
చు మిన్నులపైఁ బాఱుచిలుకవారువంబుల...
శ్రీరం. ౨. ౨౯౫.

కేరియ=కేరింత.

కేరియల్వాఱు=కేరింతలుగొట్టు.
ఉ. జీటిక కల్లు ద్రావి మదసింధురగామిను లన్ని
కేరియ,ల్వాఱుచు గాడుగీతములు వాడుచు
...కు. సం. ౬. ౭౦౨.

కేరు. స. క్రి. ౮. చెప్పు.

ఉ. కేరును గేలికి న్నొగలి గేదఁగి యంచను పేరు
లు...అం. భా. ౨. ౭౯.

కేళిక. వి. ౨. నాట్యవిశేషము.

ద్వి. కోలాటమును బాత్ర గొండ్లి పేరణియుఁ,
గేళిక జోకయు లీల నటింప. బస. పు. ౧.
౫౨౯ పం.

కై⁴=కయి⁴. వి. కుక్క మొఱుఁగుట కనుకరణము.
(దీని ఆమ్రేడితరూపము 'కైకై')
మ. కరుణాహీనత రాల రువ్వఁగను గై కైశబ్ద
ముల్ సేయుచున్. బ్రహ్మో. ౨. ౧౩౦.

క్రొయ్య. వి. ౫. చోరసాధనవిశేషము.

చ...భ్రమరమ్ములక్రొలును మైలమందుఁ గొ,య్య
యు నురి గ్రొంకి నారసము నాదిగఁ గల్గినసా
ధనంబు ల,న్నియు...దశా. ౫. ౭౨.

కోవెల¹. వి. ౨. దీర్ఘదేవాలయము, పొడవుగా నుం
డు దేవాలయము.

సీ...దేవళంబు నా దేవాలయాఖ్యనై తేజరిల్లు,
గుడి కోవెల యనంగ నడరు వర్తులదీర్ఘదేవా
లయములు...అం. భా. ౨. ౧౬.

క్రమ్మఱ, క్రమ్మఱఁగ. ౧. అర్థము.

మ...వేదవిశుద్ధాక్షరపంక్తిఁ గ్రమ్మఱఁగ వేధం
జేర్చెనో నాఁగఁ ద,న్భువనం బద్ధిసితాంబు
బిందు లలమం బ్రోద్యన్మరీచిం దాఁటవే. అము.
౮. ౧౭.

క్రాయు. స. క్రి. ౩. దంచు.

వ...మాటిమాటికిఁ గోరవివికగుత్తిపై వ్రాలి యొ
గయుభసలపంక్తిఁ గొమ్మ పుష్పమంజరులు
గ్రాయుముసలం బని గుసగుసలాడుచు...రా.
వి. ౩. ౧౧౮.

గడ్డ. వి. ౫. కరుడు, గట్టిపడినముద్ద.

ఉదా: అన్నపుగడ్డ, బెల్లపుగడ్డ, మొ.
గడ్డకట్టు=కరుడుగట్టు, ముద్దగట్టు.
(వ్యవ) అన్నము గడ్డగట్టినది.

గిజిగాఁడు. వి. ౨. పచ్చపిట్ట, హరితము. (శ. ర.
౧. అర్థములోని. వి. సం. ౧. ౧౩. మనుచ. ౧. ౩౬.
ఇట చదువుకొనవలెను.)

గులిమితె(త్రె)డ్డు. వి. (గులిమి+తెడ్డు.) గులిమి
తీసికొనుటకై వెండి లోనగువానితో చేసిన తె
డ్డువంటిసాధనము.

గులివి=గులిమి. (వా)

గువిలి=గులిమి. (వా)

http://telugutheses.com

తప్పొప్పుల పట్టిక.

(ప్రథమసంపుటమునకు)

పుట.	ప్రక్క.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
27	1	23	అంటుసంటులు	అంటుసొంటులు
29	2	13, 14	అండె. చూ. అండియ. అండెము. చూ. అండియము.	"అండియ, అండియము" పదములలో 'డి' బ్రాకెట్టులో నుండుటచేత ఈ రెండుపదములు లేవనుకొనవలెను.
41	2	34	దూరనఁగోల	దూరనగోల
46	2	29	గిటకిటన	గిటగిటన.
49	1	18	అంపవెల్లి.	అంపవెల్లి. వి.
,,	2	16	కొలువన	కొలుపన
51	2	13	అంబుకూర్మము=	అంబుకూర్మము. సం =
55	1	25, 26	౧. నిర్దేశము లేమిని దెలుపును. 'ఏని, అయినను' అనునర్థము ఇచ్చును.	౧. ఎట్టు, ఏమి, ఎన్ని, ఎవఁడు, ఏది మున్నగుశబ్దములకు అనుప్రయుక్తమై 'అయినను' అనునర్థము నిచ్చును.
111	2	32	అడిగొట్టు. వి.	అడిగొట్టు. విణ.
132	2	30	సీ.	గీ.
147	2	27	అధవా.	అథవా. ఈపదము నుదాహరణముగా 135. పుటలో 'అథర్వాఁడు' అనుట చదువుకొనవలెను.
,,	2	28	అధవా	అథవా
150	1	22	సీ.	గీ.
197	1	20, 21, 22, 23	అన్యథాఖ్యాతి. సం...గ్రహించుట.	అన్యథాఖ్యాతి. సం. వి. ఇ. (స్త్రీ.) భ్రమవిషయమున తార్కికమతము. (ఈమతమున 'ఇదంరజతం' అను ప్రత్యక్షమున ఇదంపదార్థ మగుశుక్తి యందు రజతము తాదాత్మ్యసంబంధముచే - రజతత్వము సమవాయసంబంధముచే - విశేషణమై భాసించును.)
212	1	1	అపా.	అప
243	2	13, 14	క. భూవల్లభకార్యార్థుల,మై వచ్చుటఁ జేసి. జై. భా. ౭. ౨౦౩.	ఈభాగము లేదనుకొనవలెను.
253	2	6, 7	౧. స్త్రీనామముల తుదను జేర్పఁబడును. ఉదా: సీతమ్మ, వెంకమ్మ.	౧. స్త్రీనామముల తుదను కొన్ని పురుషనామముల తుదను జేర్పఁబడును. ఉదా: సీతమ్మ, వెంకమ్మ, కృష్ణమ్మపంతులు, మొ.

పుట.	ప్రక్క.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
280	1	34	౨. ఇచ్చుబ, వానము.	౨. ఇచ్చుట, దానము. అర్పణచేయు=(అర్పణము + చేయు) ఇచ్చు. భీమ. ౫. ౩౦.
333	1	22	అవి. వి.	అవి. సం. వి.
356	1	11,12,13	అపత్ఖ్యాతి. సం....జగద్భ్రాంతి, మొ)	అసత్ఖ్యాతి. సం. వి. ఇ. స్త్రీ. ౧. భ్రమవిషయమున శూన్యవాదిమతము. (ఈమతమున 'ఇదం రజతం' అను భ్రమస్థలమున శశశృంగమువలె నత్యంతాసత్తగు రజతము ఇదంపదార్థమగు శుక్తియందు విశేషణమై భాసించును)
371	2	1	ఆంత్రి	ఆంవో
380	2	7	(అ. ఈ. అ.) ౧.	(అ. ఆ, ఈ. అ.)
,,	,,	8	౨. అకాలమందుఁ బుట్టినది.	(అ. ఈ. అ.) అకాలమందు పుట్టినది.
,,	,,	10, 11	ఆకాలికి. సం. వి. ఈ. స్త్రీ-పుట్టినవెంటనే నశించునది-విద్యుత్తు, మొ॥ వు.	ఈపదము చనుపుకొననక్కఱలేదు.
382	2	14	ప్రాంతనై	పోతనై
432	1	2	గా చెంగవెరసి	గాఁజెంగవోను
436	2	29	కలదు)	కలదు) తపతీ. ౧. ౫౯.
439	1	31	(అ. ణికా. ఆ)	(అ. ణ్యకా. అ)
442	2	23	రాలుఁగాయ	రాలుగాయ
454	2	4	ఆఱుచే^{1}=అచ్చు^{1}.	ఆఱుచే^{1}=అచ్చు^{1}. చిత్రభా. ౭. ౯౧.
463	2	1	ఆలో	అళ.
489	2	28	ఆహూతప్రపలాయి. సం. వి. న్. పుం.	ఆహూతప్రపలాయి. సం. విం. (న్. నీ. న్.)
498	1	4	అనతిదూరమున, సమీపమున)	అనతిదూరమున, సమీపమున; సులభముగా, సులువుగా.)
,,	1	22	భార. శాం. ౬. ౩౭౭.	భార. శాం. ౬. ౩౭౭. ఈ. ఇంతులనేఁ మపాతకమదింతటనంతటఁ బోదు...వసు. ర. ౨౯.
500	2	3	ర. ఇది అనుదానియర్థము నిచ్చును.	ర. ఇది, ఇవి అనునర్థముల నిచ్చును.
,,	,,	17	అను. ౬. ౨౯.	అను. ౬. ౨౯. చ. వివిధములైన యశ్వములు వేలతరంబులు నీకుద్రావుచున్నవియును బోవుచున్నవియునైనవి యారయనిందులోపలన్, సవనహయంబువచ్చుట గనంబడదు...జై. భా. ౨. ౧౬.

తప్పొప్పుల పట్టిక.

పుట.	ప్రక్క.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
508	2	16	ఇక్కపట్టు.(√ ఇక్కు)	ఇక్కపట్టు వి. (√ ఇక్కు)
508	2	1	ఇక్ష్వా	ఇగి.
,,	,,	10	ఇక్ష్వాకువు.	ఇక్ష్వాకు(వు).
,,	,,	11	లలో నొకఁడు.	లలో నొకఁడు. సీ. మనువు నిక్ష్వాకు వేఁడి ...నై జ. ౧. ౭౮.
515	1	26	ఈవిమ్రాను, ఈవుల మొదవు,	ఈవిమ్రాను, ఈవులకెంపు, ఈవులమొదవు,
545	2	20	శైత్యము.	శైత్యము. ప. ౩. శీతలము.
,,	,,	22	శీతంబు...	శీతంబు గుణిగుణాఖ్యలఁ దగు.
546	1	8	ఉప. ఆం. భా. ౧. ౮౧.	ఉప. విణ. శీతలము. ఆం. భా. ౧. ౮౦.
543	1	4	ఇసుకదొందు.	ఇసుకదొందు. వి.
560	2	9	జ: ఈఁత౩.	జ: ఈఁత౩, ఈనిక.
568	2	9, 10, 11	(అ. ఆ. అ-స్త్రీలింగమున ఈకారాకాంతము (ఉదా: ఈశ్వరీంసర్వభూతానాం. శ్రీసూక్తము అని వాద.)	(అ. ఆ. అ-కే. ని.)
586	1	29	(క. ర)	(క. ర) వసుచ. ౫. ౧౮౫.
537	1	18	జ: ఉడికించు,	జ: ఉడికించు, ఉడికిల్లు,
608	2	22	భాను. ర. ౭౩.	భాను. ర. ౨౩.
663	1	16	(ఆ.	(అ.
675	2	10	సీ.	గీ.
677	1	14	జ: ఉప్పు,	జ: ఉప్పు, ఉప్పుఁబడు,
638	1	6	కోఁతిఉఱ్ఱు	కోఁతి, మొ. ఉఱ్ఱు
702	2	23	ఉల్కు.	ఉల్కు(ము).
713	2	9	అని. ౧. ౭౩.	అని. ౧. ౭౩. జ: ఉస్సురస్సురు.
715	2	22	జ: ఊఁగాడు,	జ: ఊఁక², ఊగాఁడు,
723	1	16	(క. ఊడె) వి.	(క. ఊడె)
743	2	10	సీ. ఇది	సీ. ఇవి
765	2	32	(చూ. ఎగ్గడికత్తె)	(చూ. ఎగ్గడికత్తె) జ: ఎగ్గడికత్తె, ఎగ్గడికాఁడు, ఎగ్గడీఁడు.
781	1	34	మల్లబంధవిశేషము.	పదిరెండు పరువడులలో నొకటి. (పదునాల్గువిసరులలో నొకటి అని హంస. ౧. ౨౦౬)
782	2	2,3,4,5,6	వ. ఎడమడుగుపరువడి కుడియడుగుపరువడి కదలుపరువడి...కాళ నిల్కడయున్నసింహాంబును నాది యగుము	వ. ఎడమడుగు పరువడి కుడియడుగు పరువడి... మొదలు గాఁగల పదిరెండు పరువడులును... ప్రబంధ. ౭౮.

పొరట.	ప్రక్క.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
			ష్పదిరెండువిన్నాణంబులనాణెంబు పరీక్షించి...హంస. ౧. ౨౦౬. ప్రబంధ. ౯౮.	వ. ఎడమడుగుపరువడి కుడియడుగుపరువడి కదలుపరువడి...ఇవి మొదలైన పదునాలుగువిసరుల మర్మంబుఁ జూచి...హంస. ౧. ౨౦౬.
834	2	18	భార. శాం. ౬. ౩౮౩.	భార. శాం. ౬. ౩౮౩. ఉ... సోమశర్మ పే,రింట నెసంగు ... శుక. ౨. ౧౪౮. మనుచ. ౩. ౮౦.
840	2	10	పదు-ఈద్రావిడపదమును బట్టియు. శ. ర. నుబట్టియు సబిందుకముగా గ్రహింపఁబడినది. నిర్ధారక ప్రయోగములు కనఁబడలేదు) బాధించు.	పదు.) బాధించు. ఉ. ఏఁచను పేంద్రునింబడక మిమ్మని రుక్మిణి మున్ను దేవుఁడుం, బూఁచిన పూఁపు దప్పుటకుఁ బోకలఁ బోవుమనుండు... ఉ. హరి. ౧. ౧౬౮.
851	2	13	ఏడాకులపొన్న.	ఏడాకు(ల)పొన్న.
,,	,,	14	కాశీ. ౩. ౨౩.	హరి. పూ. ౯ ౧౧౯. కాశీ. ౩. ౨౩.
867	1	29	(క. త. ఏరాళ)	(తె.ఏరాళ.)
873	2	33	దశా. ౮. ౨౬౬.	దశా.౮.౨౬౬.ద్వి.పరమ.ర.౨౮౯పా.
899	2	34	=ఒక్క కరిత.	= ఒక్కరిత.
900	1	11	ఒ,క్క ఱఁగని	ఒ,క్కఱ గని
917	2	31	గవడ	గవుడ
919	1	8	గత్తిరిం	గత్తరిం
949	2	28	జ: ఒలి, ఒలుచు,	జ: ఒలి, ఒలిదామర, ఒలుచు,
950	1	33	(చూ. ఒలుకులువాటు)	(చూ. ఒలుకులువాటు) జ: ఒలికించు, ఒలుకులువాటు.
952	2	33	కుపల. ర. ౧౩౮.	కుపల. ర. ౧౩౮. జ: ఒళవరి.
967	1	8	ఓదనొదనిక=	ఓదనొదనిక. సం=
973	1	8	ఓగపార.	ఓరపారలు.
992	1	13	ఔష్కుఁడు=	ఔష్కుఁడు. సం=

తప్పొప్పుల పట్టిక

(ద్వితీయసంపుటమునకు)

పుట.	ప్రక్క.	పంక్తి.	తప్పు.	ఒప్పు
10	1	2	కుత్తుకగళము;	కుత్తుక, గళము;
11	1	10	కండతుండములు	కండతుండములు, కడికండలు.
,,	2	12	=గండపడము.	=గండవదము. వి.
18	1	8	౪. ౭౫.	౪౭౫.
19	1	27	మహాఘనుఁడు	మహాఖలుఁడు
,,	2	15	పణకింప	వణఁకింప
20	2	2	యైనసిలలలేదు	యైనఁ జీల లేదు. (శ. ర. పా)
31	1	32	(చూ. శ. ర-గోండ్రించు)	(చూ. శ. ర-కటకట)
33	2	18	పట్టణవాసి	పట్టనవాసి
45	1	27	అగచాట్లప్రాఁతనై	అగచాట్లపోతనై
46	1	27	దిరుగుగాడు	దరుగాడు
48	1	4	ధృష్టపార్శ్వ	ధృష్టఃపార్శ్వ
,,	,,	25	౧. ఇది	౧౧. ఇది
53	2	35	యధమగతి	యుధమగతికి
79	2	[illegible]	కద	కదం
80	2	[illegible]	కదన్న=కద¹.	కదన్న(న్నా)=కద¹. (సంతాపమునకు)
,,	,,	35	కడమ్మ	కదమ్మ(మ్మా)
83	1	12	ముప్పదిరెండువిన్నాణములలో నొకటి, మల్లబంధవిశేషము. వ. ఎడమడుగుపరువడి కుడియడుగుపరువడి కదలుపరువడి ... నృసింహంబును నాదియగు ముప్పదిరెండువిన్నాణంబులనాశెంబు పరీక్షించి. హంస. ౧. ౨౦౬. ప్రబంధ. ౭౨.	పండ్రెండుపరువడులలో నొకటి. (పదునాలుగు విసరులలో నొకటి అని. హంస. ౧. ౨౦౬.) వ...ఎడమడుగుపరువడి కుడియడుగుపరువడి కదలుపరువడి.... మొదలు గాఁగలపది రెండుపరువడులును ... ప్రబంధ. ౭౨.
,,	2	19	(బంధించు, బిగించు; అతుకు)	(బంధించు,బిగించు;బంగారు, మొ.సాఁగఁగొట్టు. చిన్నయసూరిధాతుమాల.)
90	2	26	అగపడు.	అగపడు; ప్రత్యక్షమగు.
91	2	34	లో, కై	లో, కైక
96	1	30	కనుగీ(గ్గి)టు	కనుగీ(గ్గి)ఁటు.
,,	,,	33	గీటె	గీఁటె
,,	2	5	కనుగీటు	కనుగీఁటు.

నమోదు సంఖ్య 18131
తేది 27.10.86

పుట.	ప్రక్క.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
101	1	4	వి. ఔరసపుత్రుఁడు.	వి. (కన్న+కొడుకు) ఔరసపుత్రుఁడు.
102	2	11	పరమ. ర. ౧౯౫.	పరమ. ర. ౧౭౫.
104	1	13	కన్నియ	కన్నియ^1
,,	,,	2	కన్నియ+లేడి	కన్నియ^1+లేడి
110	1	25	కన్య=కన్నియ	కన్నె=కన్నియ^1
113	2	26	కపురబాగాలు = కర్పూరముతోడి వక్కపలుకులు.	కపురబాగాలు = తావిపోఁకపలుకులు, కప్పురబాగాలు.
117	2	5	కప్పఁదెరువుజాణక, ప్పఁద్రోవరి,	కప్పఁదెరువుజాణ, కప్పఁద్రోవరి.
119	2	5	కప్పురబాగలు = కర్పూరముతోడి వక్కపలుకులు.	కప్పురబాగలు = తావిపోఁకపలుకులు, కప్పురబాగాలు.
122	2	13	కాలు	౧. కాలు.
,,	,,	17	జటాయుషః)	జటాయుషః-సం. భార. అర. ౨౭౩. ౫౦)
125	2	15	కముఁజా=కొఁజా	కముఁజో=కొఁజో
132	2	30	కయిలాట=కైలాట	కైలాట(ము)=కైలాట
,,	1	32	(√కైలాట)	(√కయిలాట)
133	1	3	(కైలాట+కాఁడు)	(కయిలాట+[illegible])
139	2	10	గ[illegible]డి,	గ[illegible]ము,
,,	,,	28	సి.	స్త్రీ.
144	2	17	ఆము. ర. ౧౮౯.	ఆము. ర. ౧౮౬.
149	1	7	(కఱువాడు)	(కఱవాడు)
150	2	4	ఒకానొకచెట్టు	ఒకానొకచెట్టు. (చూ. కొండగోఁగు; గోఁగు)
155	2	5	ప్రాణిపసుపు	ప్రాణిపసుపు. ?.
166	1	32	(√కఱ్ఱు)	(√కఱ్ఱు^{1})
,,	2	26	కఱ్ఱుగోల	కఱుగోల
167	1	33	[illegible]. కఱమాపము.	జ: కఱకంఠుఁడు, కరమాపము.
168	1	20	జ: కఱ్ఱుగోల	ఇ: కఱుకుట్లు, కఱుగోల
176	1	26	నిక్ర.	పిప్ర.
,,	,,	34	జ: కలహాగ్రగంప.	ఇది లేదనుకొనవలెను.
192	2	2[illegible]	కలువడము	కలువడము^{1}
193	2	2	ద్వి. హరిశ్చ ౨౫౯ పం.	ద్వి: హరిశ్చ. ఉ. ౨౫౯ పం.
200	2	10	కళపట్టు= ౧. మూర్ఛనొందు,	కళపట్టు=మూర్ఛనొందు,
203	1	13	[illegible]రంగ.	శ్రీరం. మా.
210	2	28	గీ. కవుచు	ఆ. కవ్రుచు
211	1	18	కవుఁదీఁగ, మొ.	కవుఁదీఁగ, కవునుఁదీఁగ, మొ.
213	2	11	[illegible]	సం. భాగ. ౨. ర. ౧౭.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

035:4k 7405
G9.2

Jayanti Ramaiya
Pantulu.

Suryaandhra Sabdakosha
V.2

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

035:4k
G9.2

7405M
2

SHRI JAGADGURU VISHWARADHYA JNANAMANDIR
(LIBRARY)
JANGAMAWADIMATH, VARANASI

* * * * *

Please return this volume on or before the date last stamped
Overdue volume will be charged 1/- per day.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్రీ

Surya Andhra Sabdakosh

సూర్యరాయాంధ్రనిఘంటువు

ద్వితీయసంపుటము.

క — జ.

2nd V.

పండితసాహాయ్యమున

కళాప్రపూర్ణ బిరుదాంకితులగు

జయంతి రామయ్యపంతులు బి. ఏ., బి. ఎల్.

గారిచే రచింపఁబడి

కాకినాడ

ఆంధ్రసాహిత్యపరిషత్తు

వారిచేఁ బ్రకటింపఁబడినది.

◆

శ్రీ విద్వజ్జనమనోరంజనీ ముద్రాక్షరశాల

పిఠాపురము.

1939

All Rights Reserved.

श्री जगद्गुरु विश्वाराध्य सिंहासन
ज्ञानमंदिरम्
जंगमवाड़ी मठ काशी

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

u-4
B. lr.

035:4R
G9.2

SRI JAGADGURU VISHWARADHYA
JNANA SIMHASAN JNANAMANDIR
LIBRARY
Jangamawadi Math, Varanasi
Acc. No. 7405

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్రీ

సూర్యరాయాంధ్రనిఘంటువు

పీఠిక.

శ్రీసూర్యరాయాంధ్రనిఘంటువు ద్వితీయసంపుటము ప్రకటింపఁగలిగినందులకు సంతసించుచున్నాము. కవర్గాక్షరము లాదియందుఁగలశబ్దములు మాత్రమే యిందున్నవి. ప్రథమసంపుటముకన్న నీసంపుట మించుక చిన్నదిగా నున్నది. చ వర్గాక్షరములఁగూడఁ జేర్చినచో సంపుట మతిమాత్ర మగుననియు వర్గమధ్యమునందు నిలుపుట యుక్తముగా నుండ దనియుఁ దలచి యీ సంపుట మింతటితో ముగించితిమి.

ఈసంపుటము సర్వవిధముల మొదటిసంపుటమురీతినే రచింపఁబడినది. ప్రథమసంపుటముపై నిటీవల నొకటిరెండువిమర్శనములు బయలుదేఱినవి. వాని నామూలాగ్రముగాఁ జూచినారము. కాని వానినిబట్టి రచనావిధానము మార్పవలసినయావశ్యకత కాన్పింప లేదు.

ఈసంపుటము రచియించుటలో కార్యనిర్వాహకులుగా నున్నపండితులు:—

బ్ర. శ్రీ. చర్ల నారాయణశాస్త్రిగారు.
,, కూచి నరసింహముపంతులుగారు.
,, పిసుపాటి చిదంబరశాస్త్రిగారు.
,, వెంపరాల సూర్యనారాయణశాస్త్రిగారు.
,, దర్భా సర్వేశ్వరశాస్త్రిగారు.
,, పిసుపాటి విశ్వేశ్వరశాస్త్రిగారు.

పని యారంభించినకొలఁదికాలములోనే వెంపరాల సూర్యనారాయణశాస్త్రిగారు నిఘంటుకార్యమునుండి విరమించినారు. మఱికొంచెము కాలమునకే యనారోగ్యముచేత కూచి నరసింహముపంతులుగారుగూడ నిఘంటుకార్యమునుండి విరమింపవలసినవారైరి. తక్కిన నలువురుపండితులు ఆమూలాగ్రముగాఁ బనిచేసినారు. ఇటీవల శరీరస్వాస్థ్యము

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తక్కువ యగుటచేత నేనుగూడ మునుపటివలెఁ బని చేయఁజాలక కార్యభారము చాల వఱకుఁ బండితులపైనే యుంచితిని. పైనిఁ బేర్కొనఁబడినపండితు లందఱు ప్రథమసంపుటరచనమునందుఁగూడఁ బనిచేసినారు.

బ్ర. శ్రీ. శ్రీపాద లక్ష్మీపతిశాస్త్రిగారును.
,, శ్రీపాద పాపయ్యశాస్త్రిగారును.

ఇంచుమించుగాఁ బ్రథమసంపుటముద్రణము నారంభించువఱకును బనిచేసియున్నారు.

మిలిగినసంపుటములుగూడ భగవదనుగ్రహమువలన నచిరకాలములోనే వెలువడుఁగాక.

పీఠికాపురము
10—10—39

జయంతి రామయ్య.

సంజ్ఞావివరణపట్టిక.

సంకేతములు.	వివరణము.
అ.	అకారాంతము - ఇట్లే:- అ,ఇ,ఈ,చ్,జ్. మొదలగునవి తత్తదంతములుగా గ్రహించునది.
అ. ఆ. ఈ. అ.	పుంలింగవిశేషణ మయినపుడు అకారాంతము. స్త్రీలింగవిశేషణ మయినపుడు అకారాంతము లేక ఈకారాంతము. నపుంసకలింగవిశేషణమయినపుడు అకారాంతము. స్త్రీలింగములలో విశేషము లున్నపుడు అవి సూచింపఁబడినవి. చివరయచ్చులనుబట్టి యవి తత్తదంతములుగా గ్రహించునది. ఉదా:- (1) అంకకుఁడు. విణ. (అ.కికా.అ.) ఇట స్త్రీలింగరూపము అకారాంతమగు 'అంకికా' (2) అంతర్ధాత. విణ. (ఋ. త్రీ. ఋ) ఇట స్త్రీలింగరూపము ఈకారాంతమగు 'అంతర్ధాత్రీ'. (3) అంకి. విణ (న్. నీ.న్) ఇట స్త్రీలింగరూపము ఈకారాంతమగు 'అంకినీ'. (4) అపటువు. విణ. (ఉ. ఉ, ట్వీ. ఉ). ఇట ఉకారాంతమగు 'అపటువు'ను ఈకారాంతమగు 'అపట్వీ'యును స్త్రీలింగరూపములు. (5) అనామము. విణ (న్. న్, మ్నీ, ఆ. న్). ఇట నకారాంతమగు 'అనామ'యును ఈకారాంతమగు 'అనామ్నీ'యును ఆకారాంతమగు 'అనామా'యును స్త్రీలింగరూపములుగా నెఱుంగునది.
అ. క్రి.	అకర్మకక్రియ.
అనా.	అనాపవిభక్తికము.
అప.	అపదము. (ఆగమము మొదలగునవి)
అలం.	అలంకారశాస్త్రము.
అవ్య.	అవ్యయము.
ఆమ్రే.	ఆమ్రేడితము.
ఉదా.	ఉదాహరణము.
ఉప.	ఉపపదము. (చూ. అసి-తెలుఁగు)
ఉభ.	ఉభయము. (సంస్కృతమును తెనుఁగును)
ఏ.	ఏకవచనాంతము.
ఔ.	ఔపవిభక్తికము.
క.	కన్నడము.
కు.	కుయిభాష
క్రి.	క్రియ.
క్రి. విణ.	క్రియావిశేషణము.
క్షేత్రగ.	క్షేత్రగణితము.
గణిత.	గణితశాస్త్రము.
చూ.	చూడుఁడు.
ఛంద.	ఛందశ్శాస్త్రము.
జ్యోతి.	జ్యోతిశ్శాస్త్రము.
త.	తమిళము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సంకేతములు.	వివరణము.
తంత్ర.	తంత్రశాస్త్రము.
తర్క.	తర్కశాస్త్రము.
తు.	తులుభాష.
ద్రు.	ద్రుతాంతము.
ద్వి.	ద్వివచనాంతము. (తెనుఁగున బహువచనాంతములో అంతర్భూతము.)
ధర్మ.	ధర్మశాస్త్రము.
న.	నపుంసకలింగము.
నాటక.	నాటకపరిభాష.
నాట్య.	నాట్యశాస్త్రము.
పా.	పాళీభాష.
పీఠి.	పీఠిక.
పుం.	పుంలింగము.
పుం. న.	పుంనపుంసకలింగము.
పుం. స్త్రీ.	పుంస్త్రీలింగము.
ప్ర.	ప్రత్యయము.
ప్రా.	ప్రాకృతము.
బ.	బహువచనాంతము.
బీజగ.	బీజగణితము.
మంత్ర.	మంత్రశాస్త్రము.
మ.	మళయాళము.
మహా.	మహారాష్ట్రము.
మి.	మిశ్రము-సంస్కృతేతరపదముతోఁగాని తెలుఁగుకృత్ప్రత్యయముతోఁగాని తెలుఁగుతద్ధితప్రత్యయముతోఁగాని కలిసినసంస్కృతపదము.
మొ.	మొదలైనవి.
యోగ.	యోగశాస్త్రము.
రూ.	రూపాంతరము.
వా.	వాడుక.
వి.	విశేష్యము.
విణ.	విశేషణము.
వేదాంత.	వేదాంతశాస్త్రము.
వైద్య.	వైద్యశాస్త్రము.
వ్యతి.	వ్యతిరేకార్థకపదము.
వ్యవ.	వ్యవహారము.
వ్యాక.	వ్యాకరణశాస్త్రము.
శత్ర.	శత్రంతము. (దీనికి తెలుఁగున వ్యస్తప్రయోగము లేదు)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సంజ్ఞావివరణపట్టిక.

సంకేతములు.	వివరణము.
శ. సం.	శకసంవత్సరములు.
శ్లో.	శ్లోకము.
స.	సర్వనామము.
సం.	సంస్కృతము.
సంగీ.	సంగీతశాస్త్రము.
స. క్రి.	సకర్మకక్రియ.
సా.	సామెత.
స్త్రీ.	స్త్రీలింగము.
హిం.	హిందూస్థానీభాష.
√	(మూలచిహ్నము) ఇది జనకపదములకు ముందుపయోగింపఁబడును.
=	(సామ్యచిహ్నము) ఇది రూపమందుఁగాని యర్థమందుఁగాని సామ్యముగల పదములనడుమ నుపయోగింపఁబడును.
⚘	చెట్టు లత మొదలగువానిగుర్తు.

(తక్కినవి స్పష్టములు.)

సంఖ్య.	గ్రంథసంకేతములు.	గ్రంథనామములు.	గ్రంథములయందలి ఆశ్వాసాదుల సంఖ్య.	గ్రంథకర్తలనామములు.
1	అచలా.	అచలాత్మజాపరిణయము.	ఆ. ౩.	వేంకటాచార్యకవి.
2	అచ్చ. భా.	అచ్చతెలుఁగుభారవి.	ఆ ౫.	శ్రీరామకవి.
3	అచ్చ. రా.	అచ్చతెనుఁగురామాయణము. బాల. బాలకాండము. అయో. అయోధ్యాకాండము. అర. అరణ్యకాండము. కిష్కిం. కిష్కింధాకాండము. సుం. సుందరకాండము. యు. యుద్ధకాండము.	కాం. ౬.	కూచిమంచి తిమ్మకవి.
4	అధ్యా.	అధ్యాత్మరామాయణము. (బాలకాండాదులుఆఱును ఉత్తరకాండమును కలిసి ఏడుకాండములు.) ఉ. ఉత్తరకాండము.	కాం. ౭.	కోటమరాజు నాగయామాత్యుఁడు.
5	అని.	అనిరుద్ధచరిత్రము.	ఆ. ౫.	కనుపర్తి అబ్బయామాత్యుఁడు.
6	అప్ప.	అప్పకవీయము. (లక్షణగ్రంథము.)	ఆ. ౫.	కాకునూరి అప్పకవి.
7	అ. మ. క.	అష్టమహిషీకల్యాణము. (ద్విపద)		తిరువేంగళనాథుఁడు.
8	అహ.	అహల్యాసంక్రందనము.	ఆ. ౩.	సముఖము వేంకటకృష్ణప్పనాయకుఁడు.
9	ఆం. చం.	ఆంధ్రచంద్రాలోకము.		అడిదము సూరకవి.
10	ఆం. భా.	ఆంధ్రభాషార్ణవము (నిఘంటువు)	కాం. ౩.	నుదురుపాటి వేంకనార్యుఁడు.
11	ఆం. శే.	ఆంధ్రనామశేషము. (నిఘంటువు)		అడిదము సూరకవి.
12	ఆం. సం.	ఆంధ్రనామసంగ్రహము. (నిఘంటువు) దేవ. దేవవర్గు. మాన. మానవవర్గు. స్థా. స్థావరవర్గు. తి. తిర్యగ్వర్గు. నా. నానార్థవర్గు.	వర్గులు. ౫.	పైఁడిపాటి లక్ష్మణకవి.
13	ఆము.	ఆముక్తమాల్యద.	ఆ. ౬.	శ్రీకృష్ణదేవరాయలు.
14	ఇందు.	ఇందుమతీపరిణయము.	ఆ. ౬.	కుమారధూర్జటి.
15	ఇందు. రా.	ఇందుమతీపరిణయము.	ఆ. ౪.	తెనాలి రామభద్రకవి.
16	ఉ. రా.	ఉత్తరరామాయణము.	ఆ. ౮.	కంకంటి పాపరాజు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సంఖ్య	గ్రంథసంకేతములు.	గ్రంథనామములు.	గ్రంథములయందలి ఆశ్వాసాదుల సంఖ్య.	గ్రంథకర్తలనామములు.
17	ఉ. హరి.	ఉత్తరహరివంశము.	ఆ. ౫.	నాచన సోమనాథుఁడు.
18	ఉ. హరిశ్చ.	ఉత్తరహరిశ్చంద్రోపాఖ్యానము.	ఆ. ౪.	తెక్కెళ్లపాటి లింగన.
19	కకు.	కకుత్స్థవిజయము.	ఆ. ౫.	మల్లె అనంతభూపాలుఁడు.
20	కలు. శ.	కలువాయిశతకము.		డబ్బీరు నరసు.
21	కవిక.	కవికర్ణరసాయనము.	ఆ. ౬.	సంకుసాల నృసింహకవి.
22	కవిచౌ. శ.	కవిచౌడప్పశతకము.		కవిచౌడప్ప.
23	కవిజ.	కవిజనరంజనము.	ఆ. ౩.	అడిదము సూరకవి.
24	కవిజనా.	కవిజనాశ్రయము. (లక్షణగ్రంథము.) సంజ్ఞా. సంజ్ఞాధికారము. వృత్తా వృత్తాధికారము. జాతి. జాత్యధికారము. దోషా. దోషాధికారము.	అధికారములు ౪	వేములవాడ భీమకవి.
25	కవిరా.	కవిరాజమనోరంజనము.	ఆ. ౫.	కనుపర్తి అబ్బయామాత్యుఁడు.
26	కవిస.	కవిసర్పగారుడము (లక్షణగ్రంథము)	ఆ. ౨.	కాచన బసవన్న.
27	కళా.	కళాపూర్ణోదయము.	ఆ. ౮.	పింగళి సూరన్న.
28	కార్తిక.	కార్తికమాహాత్మ్యము.		కుందుర్తి వేంకటాచలపతి.
29	కావ్యా.	కావ్యాలంకారచూడామణి. (లక్షణగ్రంథము.)	ఉల్లాసములు. ౯.	విన్నకోట పెద్దన్న.
30	కాశీ.	కాశీఖండము.	ఆ. ౭.	శ్రీనాథుఁడు.
31	కాళ.	కాళహస్తిమాహాత్మ్యము.	ఆ. ౪.	ధూర్జటి.
32	కాళ శ.	కాళహస్తీశ్వరశతకము.		ధూర్జటి.
33	కిరా.	కిరాతార్జునీయము	ఆ. ౫.	గోపాలుని సింగయ.
34	కుచేల.	కుచేలోపాఖ్యానము.	ఆ. ౩.	గట్టుప్రభువు.
35	కువల.	కువలయాశ్వచరిత్రము.	ఆ. ౫.	సవరము చిననారాయణకవి.
36	కు. సం.	కుమారసంభవము.	ఆ. ౧౨.	నన్నెచోడుఁడు.
37	కృ. క.	కృష్ణకర్ణామృతము.	ఆ. ౩.	వెలఁగపూడి వెంగన.
38	కృ. శకుం.	శకుంతలాపరిణయము.	ఆ. ౩.	కృష్ణకవి.
39	కృష్ణ.	కృష్ణరాయవిజయము.	ఆ. ౪.	కుమారధూర్జటి.
40	కృష్ణ. శ.	కృష్ణశతకము.		నృసింహకవి.
41	కృష్ణా.	కృష్ణాభ్యుదయము.	ఆ. ౫.	గోంతేటి సూరన్న.
42	కేయూర.	కేయూరబాహుచరిత్రము.	ఆ. ౪.	మంచన.
43	క్రీడా.	క్రీడాభిరామము.	ఆ. ౧.	వల్లభరాయకవి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సంఖ్య.	గ్రంథసంకేతములు.	గ్రంథనామములు.	గ్రంథములయందలి ఆశ్వాసాదుల సంఖ్య.	గ్రంథకర్తలనామములు.
44	గంధ.	గంధవహము.	ఆ. ౧.	మంచర్ల వాసుదేవకవి.
45	ఘటికా.	ఘటికాచలమాహాత్మ్యము.	ఆ. ౩.	తెనాలి రామకృష్ణుఁడు.
46	చంద్ర.	చంద్రభానుచరిత్రము.	ఆ. ౫.	తరిగొప్పుల మల్లన్న.
47	చంద్ర. వి.	చంద్రరేఖావిలాపము.	ఆ. ౩.	కూచిమంచి జగ్గకవి.
48	చంద్రా.	చంద్రాంగదచరిత్రము.	ఆ. ౬.	పైఁడిమఱ్ఱి వేంకటపతి.
49	చంద్రి.	చంద్రికాపరిణయము.	ఆ. ౬.	సురభిమాధవరాయ ప్రభువు.
50	చం. రా.	చంపూరామాయణము.	ఆ. ౭.	ఋగ్వేదికవివేంకటాచలపతి.
51	చమ.	చమత్కారమంజరి.	ఆ. ౩.	సింహాద్రి వేంకటాచార్యుఁడు.
52	చిత్రభా.	చిత్రభారతము.	ఆ. ౭.	చరికొండ ధర్మన్న.
53	చి. ని.	చిన్నయసూరినిఘంటువు. (వ్రాఁతది)		పరవస్తు చిన్నయసూరి.
54	చెన్న.	చెన్నబసవపురాణము.	ఆ. ౫.	అత్తనూరి పాపకవి.
55	జాహ్నవీ.	జాహ్నవీమాహాత్మ్యము.	ఆ. ౮.	ఏనుఁగు లక్ష్మణకవి.
56	జై. భా.	జైమినిభారతము. (అశ్వమేధపర్వము.)	ఆ. ౭.	పిల్లలమఱ్ఱి పినవీరభద్రుఁడు.
57	తపతీ.	తపతీసంపరణోపాఖ్యానము.	ఆ. ౫.	అద్దంకి గంగాధరకవి.
58	దశకు.	దశకుమారచరిత్రము.	ఆ. ౧౨.	కేతన.
59	ద. శా.	దక్షిణహిందూస్థానశాసనము.	సంపుటములు ౬	
60	దశా.	దశావతారచరిత్రము.	ఆ. ౧౦.	ధరణిదేవుల రామయామాత్యుఁడు.
61	దా. శ.	దాశరథిశతకము.		కంచెర్ల గోపన్న.
62	దిలీప.	దిలీపచరిత్రము.	ఆ. ౪.	కొటికలపూడి వేంకటకృష్ణకవి.
63	ద్వా.	(సింహాసన) ద్వాత్రింశిక.	ఆ. ౧౨.	కొఱవి గోపరాజు.
64	ద్వి. కో. భాగ.	ద్విపదభాగవతము.	స్కం. ౧౨.	కోనేటి నాథుఁడు.
65	ద్వి. తి. సా.	ద్విపదసారంగధరచరిత్రము.	ఆ. ౨.	కూచిమంచి తిమ్మకవి.
66	ద్వి. నల.	ద్విపదనలచరిత్రము	భా. ౫.	చక్రపురి రాఘవాచార్యుఁడు.
67	ద్వి. పరమ.	ద్విపదపరమయోగివిలాసము.	ఆ. ౭.	తాళ్లపాక తిరువేంగళనాథుఁడు.
68	ద్వి. భార.	ద్విపదభారతము. (విరాటపర్వము-వ్రాఁతప్రతి.)	ఆ. ౫.	తిమ్మన్న.
69	ద్వి. శ. సా.	ద్విపదసారంగధరచరిత్రము.	ఆ. ౩.	బాణాల శంభుదాసుఁడు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సంఖ్య.	గ్రంథసంకేతములు.	గ్రంథనామములు.	గ్రంథములయందలి ఆశ్వాసాదులసంఖ్య.	గ్రంథకర్తలనామములు.
70	ద్వి. భాగ.	ద్విపదభాగవతము. (దశమస్కంధము.)	స్కం. ౧.	మడికి సింగన్న.
71	ద్వి. హరిశ్చ.	ద్విపదహరిశ్చంద్రచరిత్రము.	భా. ౨.	గౌరన.
72	ధనా.	ధనాభిరామము. (వ్రాఁతప్రతి)	ఆ. ౩.	నూరన.
73	ధర్మ.	ధర్మఖండము.	ఆ. ౯.	ఈఁదులపల్లి భవానీశంకరుఁడు.
74	నరస.	నరసభూపాలీయము. (లక్షణగ్రంథము.)	ఆ. ౫.	మూర్తికవి.
75	నవ. (నాథ)	నవనాథచరిత్రము. (ద్విపద-వ్రాఁతప్రతి).	భా. ౫.	గౌరన.
76	నా. పంచ.	పంచతంత్రము.	ఆ. ౫.	నారాయణకవి.
77	నార.	నారసింహపురాణము. (ఉత్తరభాగము)	ఆ. ౫.	హరిభట్టు.
78	నిరం.	నిరంకుశోపాఖ్యానము.	ఆ. ౪.	కందుకూరి రుద్రయ.
79	నిర్వ.	నిర్వచనోత్తరరామాయణము.	ఆ. ౧౦.	తిక్కనసోమయాజి.
80	నీతి.	నీతిసీసపద్యశతకము.		తాళ్ళపాక తిమ్మయ.
81	నీలా.	నీలాసుందరీపరిణయము.	ఆ. ౩.	కూచిమంచి తిమ్మకవి.
82	నృసిం.	నృసింహపురాణము.	ఆ. ౫.	ఎఱ్ఱాప్రెగ్గడ.
83	నైష.	శృంగారనైషధము.	ఆ. ౮.	శ్రీనాథుఁడు.
84	పండితా.	పండితారాధ్యచరిత్రము. (ద్విపద) దీక్షా. దీక్షాప్రకరణము. పురా. పురాతనప్రకరణము. వాద. వాదప్రకరణము. మహిమ. మహిమప్రకరణము. పర్వ. పర్వతప్రకరణము.	ప్రకరణములు. ౫.	పాలకురికి సోమనాథుఁడు.
85	పద్మ.	పద్మపురాణము. (ఉత్తరఖండము)	ఆ. ౧౧.	మడికి సింగన్న.
86	పరమ.	పరమయోగివిలాసము.	ఆ. ౬.	తిమ్మనృపాలుఁడు.
87	పాంచా.	పాంచాలీపరిణయము.	ఆ. ౫.	కాకమాని మూర్తికవి.
88	పాండు.	పాండురంగమాహాత్మ్యము.	ఆ. ౫.	తెనాలి రామకృష్ణుఁడు.
89	పారి.	పారిజాతాపహరణము.	ఆ. ౫.	నంది తిమ్మన్న.
90	పార్వ.	పార్వతీపరిణయము.	ఆ. ౭.	కోటి శ్రీరాయరఘునాథ తొండమాన్ మహీపాలుఁడు.
91	పి. శకుం.	శకుంతలాపరిణయము.	ఆ. ౪.	పిల్లలమఱ్ఱి పినవీరభద్రుఁడు.
92	పె. శకుం.	శకుంతలాపరిణయము.	ఆ. ౩.	పెద్దాడ నాగరాజు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సంఖ్య.	గ్రంథసంకేతములు.	గ్రంథనామములు.	గ్రంథములయందలి ఆశ్వాసాదుల సంఖ్య.	గ్రంథకర్తలనామములు.
93	ప్రబంధ.	ప్రబంధరాజ వేంకటేశ్వరవిజయవిలాసము.	ఆ. ౧.	గణపవరపు వేంకటకవి.
94	ప్రబోధ.	ప్రబోధచంద్రోదయము.	ఆ. ౫.	నందిమల్లయ్య, ఘంటసింగయ్య.
95	ప్రభా.	ప్రభావతీప్రద్యుమ్నము.	ఆ. ౫.	పింగళి సూరన.
96	ప్రభు (లిం)	ప్రభులింగలీల. ద్విపద.	ఆ. ౫. (ఒక్కొక్కయాశ్వాసమునకు ఐదైదుగతులు గలవు)	పిడుపర్తి సోమయ.
97	బస. పు.	బసవపురాణము. (ద్విపద)	ఆ. ౭.	పాలకురికి సోమన.
98	బహు.	బహుళాశ్వచరిత్రము.	ఆ. ౫.	దామరల వేంగళనాయకుఁడు.
99	బిల్హ.	బిల్హణీయము.	ఆ. ౩.	పండిపెద్ది కృష్ణస్వామి.
100	బ్రహ్మో.	బ్రహ్మోత్తరఖండము.	ఆ. ౫.	శ్రీధరమల్లె వేంకటరామకవి.
101	బ్రౌ.	బ్రౌణ్యనిఘంటువు.		బ్రౌనుదొర.
102	భర్తృ.	భర్తృహరిసుభాషితము.	శతకములు. ౩	ఏనుఁగు లక్ష్మణకవి.
		నీతి. నీతిశతకము.		
		శృం. శృంగారశతకము.		
		వై. వైరాగ్యశతకము.		
103	భల్లా.	భల్లాణచరిత్రము.	ఆ. ౫.	వాలేశ్వరుఁడు.
104	భాగ.	భాగవతము.	స్కం. ౧౨.	బమ్మెర పోతరాజు.
105	భాను.	భానుమతీపరిణయము.	ఆ. ౪.	రెంటూరి రంగరాజు.
106	భార.	భారతము.	పర్వములు౧౮	కవిత్రయము. (నన్నయ, తిక్కన, ఎఱ్ఱాప్రెగ్గడ.
		ఆది. ఆదిపర్వము. ఆ. ౮.		
		సభా. సభాపర్వము. ఆ. ౨.		
		ఆర. ఆరణ్యపర్వము. ఆ. ౭.		
		విరా. విరాటపర్వము. ఆ. ౩.		
		ఉద్యో. ఉద్యోగపర్వము. ఆ. ౪.		
		భీష్మ. భీష్మపర్వము. ఆ. ౫.		
		ద్రో. ద్రోణపర్వము. ఆ. ౫.		
		కర్ణ. కర్ణపర్వము. ఆ. ౩.		
		శల్య. శల్యపర్వము. ఆ. ౨.		
		సౌ. సౌప్తికపర్వము. ఆ. ౨.		
		స్త్రీ. స్త్రీపర్వము. ఆ. ౨.		
		శాం. శాంతిపర్వము. ఆ. ౬.		

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సంఖ్య.	గ్రంథసంకేతములు.	గ్రంథనామములు.	గ్రంథములయందలి ఆశ్వాసాదుల సంఖ్య.	గ్రంథకర్తలనామములు.
		అను. అనుశాసనికపర్వము. ఆ. ౫. అశ్వ. అశ్వమేధికపర్వము. ఆ. ౮. ఆశ్ర. ఆశ్రమవాసపర్వము. ఆ. ౨ మౌ. మౌసలపర్వము. ఆ. ౧. మహా. మహాప్రస్థానికపర్వము. ఆ. ౧. స్వ. స్వర్గారోహణపర్వము. ఆ. ౧.		
107	భా. రా.	భాస్కరరామాయణము. (అచ్చతెనుఁగు రామాయణము కడనున్నట్లు దీనికికాండము లెఱుంగునది)	కాం. ౬.	భాస్కరుఁడులోనగువారు.
108	భా. శ.	భాస్కరశతకము.		మారద వెంకయ్య.
109	భీమ.	భీమేశ్వరపురాణము.	ఆ. ౬.	శ్రీనాథుఁడు.
110	భేష.	భేషజకల్పము.	ఆ. ౮.	బహుపాద వేంకటాచార్యుఁడు.
111	భోజరా.	భోజరాజీయము.	ఆ. ౭.	అనంతామాత్యుఁడు.
112	భోజసుతా.	భోజసుతాపరిణయము.	ఆ. ౫.	కోటీశ్వరకవి.
113	మనుచ.	మనుచరిత్రము.	ఆ. ౬.	అల్లసాని పెద్దన.
114	మల్ల.	మల్లభూపాలీయము. (భర్తృహరికడనున్నట్లే దీనికిశతకము లెఱుంగునది.)	శతకములు ౩.	ఎలకూచి బాలసరస్వతి.
115	మల్లుపు.	మల్లుపురాణము. (దేవమల్లచరిత్రము-వ్రాఁతప్రతి)	ఆ. ౮.	నుదురుపాటి వేంకనార్యుఁడు.
116	మల్హణ.	మల్హణచరిత్ర.	ఆ. ౩.	ఎడపాటి ఎఱ్ఱన.
117	మార్క.	మార్కండేయపురాణము.	ఆ. ౮.	మారన.
118	ముకుంద.	ముకుందవిలాసము.	ఆ. ౩.	కాణాచి పెద్దన.
119	మృ. వి.	మృత్యుంజయవిలాసము.	ఆ. ౩.	గోఁగులపాటి కూర్మదాసుఁడు.
120	మై.	మైరావణచరిత్రము.	ఆ. ౩.	మాడయకవి.
121	మొ. రా.	మొల్లరామాయణము (అచ్చతెనుఁగురామాయణము కడనున్నట్లుదీనికికాండము లెఱుంగునది.)	కాం. ౬.	మొల్ల.
122	యయా.	యయాతిచరిత్రము.	ఆ. ౫.	పొన్నిగంటి తెలగనార్యుఁడు.
123	రంగా.	రంగారాయచరిత్రము.	ఆ. ౩.	దిట్టకవి నారాయణకవి.
124	రం. రా.	రంగనాథరామాయణము. (ద్విపద)	కాం. ౬.	రంగనాథుఁడు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సంఖ్య.	గ్రంథసంకేతములు.	గ్రంథనామములు.	గ్రంథములయందలి ఆశ్వాసాదుల సంఖ్య.	గ్రంథకర్తలనామములు.
		(అచ్చ తెనుఁగు రామాయణము కడనున్నట్లు దీనికి కాండము లెఱుంగునది.)		
125	రం. రా. ఉ.	రంగనాథరామాయణము. ఉత్తర కాండము-(ద్విపద)	కాం. ౧.	కాచభూపతి, విట్ఠలరాజు.
126	రఘు.	రఘువంశము.	ఆ ౧౦.	అవుడూరి కిచ్చయ్య.
127	రఘునా.	రఘునాథాభ్యుదయము. (వ్రాఁత		విజయరాఘవకవి.
128	రత్న.	రత్నపరీక్ష. ప్రతి)		భైరవకవి.
129	రస.	రసమంజరి. (లక్షణగ్రంథము)	గుచ్ఛములు౩.	సురతాని కోదండపతి.
130	రసా.	రసాభరణము. (లక్షణగ్రంథము.)	ఆ. ౪.	అనంతామాత్యుఁడు.
131	రసిక.	రసికజనమనోభిరామము.	ఆ. ౭.	కూచిమంచి తిమ్మకవి.
132	రాఘవ.	రాఘవపాండవీయము.	ఆ. ౪.	పింగళి సూరన్న.
133	రాజగో.	రాజగోపాలవిలాసము.	ఆ. ౫.	కాళయ.
134	రాజ. చ.	రాజశేఖరచరిత్రము.	ఆ. ౩.	మాదయగారి మల్లన్న.
135	రాజ.వి. (రాజశేఖరవిలాసము.)	రాజశేఖరవిలాసము.	ఆ. ౩.	కూచిమంచి తిమ్మకవి.
136	రాధికా.	రాధికాసాంత్వనము.	ఆ. ౪.	ముద్దుపళని.
137	రామ.	రామరాజీయము.	ఆ. ౧.	వెంకయ్య.
138	రామలిం.	రామలింగేశ్వరశతకము.		అడిదము సూరన్న.
139	రామా.	రామాభ్యుదయము.	ఆ. ౮.	అయ్యలరాజు రామభద్రుఁడు.
140	రామే.	రామేశ్వరమాహాత్మ్యము.	ఆ. ౫.	ఏనుఁగు లక్ష్మణకవి.
141	రా. వి.	రాజవాహనవిజయము.	ఆ. ౫.	కాకమాని మూర్తికవి.
142	రుక్మా.	రుక్మాంగదచరిత్రము.	ఆ. ౫.	ప్రౌఢకవి మల్లన్న.
143	రుక్మి.	రుక్మిణీపరిణయము.	ఆ. ౫.	కూచిమంచి తిమ్మకవి.
144	ల. వి.	లక్ష్మీవిలాసము.	ఆ. ౫.	రాయసము వేంకటపతి.
145	వరాహ.	వరాహపురాణము.	ఆ. ౧౨.	నందిమల్లయ్య, ఘంటసింగయ్య.
146	వసు.	వసుచరిత్రము.	ఆ. ౬.	రామరాజభూషణుఁడు.
147	వా. రా.	వాసిష్ఠరామాయణము.	ఆ. ౫.	మడికి సింగన.
148	వాల్మీ.	వాల్మీకిచరిత్రము.	ఆ. ౩.	రఘునాథభూపాలుఁడు.
149	విక్ర.	విక్రమార్కచరిత్రము.	ఆ. ౮.	జక్కన.
150	విజ. వి.	విజయవిలాసము.	ఆ. ౩.	చేమకూర వేంకటకవి.
151	విజ్ఞా.	విజ్ఞానేశ్వరీయము.	కాం. ౩.	కేతన.
152	వి. నం.	విజయనందనవిలాసము.	ఆ. ౩.	మంగళగిరి ఆనందకవి.
153	వి. పు.	విష్ణుపురాణము.	ఆ. ౮.	వెన్నెలకంటి సూరన.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సంఖ్య.	గ్రంథసంకేతములు.	గ్రంథనామములు.	గ్రంథములయందలి ఆశ్వాసాదుల సంఖ్య.	గ్రంథకర్తలనామములు.
154	విప్ర.	విప్రనారాయణచరిత్రము.	ఆ. ౫.	చెదలవాడ మల్లయ్య.
155	వీథి.	వీథినాటకము.		శ్రీనాథుఁడు ?
156	వీర.	వీరభద్రవిజయము.	ఆ. ౪.	బమ్మెర పోతన్న.
157	వేంక.	వేంకటేశాంధ్రము. (నిఘంటువు)	వర్గులు. ౫.	గణపవరపు వేంకటకవి.
158	వేం. పంచ.	పంచతంత్రము.	ఆ. ౫.	వేంకటనాథుఁడు.
159	వేం. మా.	వేంకటాచలమాహాత్మ్యము.	ఆ. ౭.	తరిగొండ వెంకమ్మ.
160	వేణు. (వేణుగో.శ.)	వేణుగోపాలశతకము.		
161	వేమన.	వేమనశతకము.	భాగ. 3.	వేమనయోగి.
162	వైజ.	వైజయంతీవిలాసము.	ఆ. ౪.	సారంగు తమ్మయ్య.
163	శ.ర.	శబ్దరత్నాకరము. (నిఘంటువు.)		భహుజనపల్లి సీతారామాచార్యుఁడు.
164	శశాం.	శశాంకవిజయము.	ఆ. ౫.	శేషము వేంకటపతి.
165	శా. ప. మ.	శాసనపద్యమంజరి.		
166	శివధ.	శివధర్మోత్తరము.	ఆ. ౬.	మల్లారెడ్డికవి.
167	శివర.	శివరహస్యఖండము.	ఆ. ౧౦.	కోడూరి వేంకటాచలపతి.
168	శివరా.	శివరాత్రిమాహాత్మ్యము.	ఆ. ౪.	శ్రీనాథుఁడు.
169	శివ. సా.	శివతత్త్వసారము.		మల్లికార్జునపండితారాధ్యుఁడు.
170	శుక.	శుకసప్తతి.	ఆ. ౪.	కదిరీపతినాయకుఁడు.
171	శుక. చ.	శుకచరిత్రము.	ఆ. ౫.	పరశురామపంతుల రామమూర్తికవి.
172	శేష.	శేషధర్మము.	ఆ. ౫.	తామరపల్లి తిమ్మయ.
173	శ్రీరం.	శ్రీరంగమహత్త్వము.	ఆ. ౫.	భైరవకవి.
174	శ్రీరం. మా.	శ్రీరంగమాహాత్మ్యము.	ఆ. ౧౦.	కట్టా వరదరాజేంద్రుఁడు.
175	ష. చ.	షట్చక్రవర్తిచరిత్రము.	ఆ. ౬.	మల్లారెడ్డికవి.
176	షోడ.	షోడశకుమారచరిత్రము.	ఆ. ౬.	వెన్నెలకంటి అన్నయ.
177	సమీర.	సమీరకుమారవిజయము.	ఆ. ౨.	పుష్పగిరి తిమ్మన.
178	సాం. ని.	సాంబనిఘంటువు.	వర్గులు. ౫.	కస్తూరి రంగకవి.
179	సాంబో.	సాంబోపాఖ్యానము.	ఆ. ౫.	రంగప్పరాజు.
180	సానందో.	సానందోపాఖ్యానము.	ఆ. ౫.	శివరామకవి.
181	సారంగ.	సారంగధరచరిత్రము.	ఆ. 3.	చేమకూర వేంకటకవి.
182	సిం. నార.	సింహాద్రినారసింహశతకము.		గోఁగులపాటి కూర్మదాసుఁడు.
183	సీతారా.	సీతారామాంజనేయసంవాదము.	ఆ. 3.	పరశురామపంతుల గురులింగమూర్తి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సంఖ్య.	గ్రంథసంకేతములు.	గ్రంథనామములు.	గ్రంథములయందలి ఆశ్వాసాదుల సంఖ్య.	గ్రంథకర్తల నామములు.
184	సీతావి.	సీతావిజయము. (శతకంఠరామాయణము.)	ఆ. ౪.	మర్దనకవి.
185	సీమం.	సీమంతినీకల్యాణము.	ఆ. ౫.	పెనుమల్ల సోమమంత్రి.
186	సుద.	సుదక్షిణాపరిణయము.	ఆ. ౫.	తెనాలి అన్నయ్య.
187	సుదంతా.	సుదంతాపరిణయము. (వ్రాఁతప్రతి)	ఆ. ౪.	అఘోరకవి.
188	సురా.	సురాభాండేశ్వరము.	ఆ. ౧.	గట్టుప్రభువు.
189	సు. శ.	సుమతిశతకము.		బద్దెనకవి.
190	సేతు.	సేతుఖండము.	ఆ. ౬.	వక్కలంక వీరభద్రకవి.
191	హంస.	హంసవింశతి.	ఆ. ౫.	అయ్యలరాజు నారాయణామాత్యుఁడు.
192	హ. న.	హరిశ్చంద్రనలోపాఖ్యానము.	ఆ. ౫.	రామరాజభూషణుఁడు.
193	హర.	హరవిలాసము.	ఆ. ౭.	శ్రీనాథుఁడు.
194	హరి.	హరివంశము.		ఎఱ్ఱాప్రెగ్గడ.
		పూ. పూర్వభాగము.	ఆ. ౮.	
		ఉ. ఉత్తరభాగము.	ఆ. ౧౦.	
195	హరిశ్చ.	హరిశ్చంద్రోపాఖ్యానము.	ఆ. ౫.	శంకరకవి.
196	హ. వరాహ.	వరాహపురాణము.	ఆ. ౫.	హరిభట్టు.

(కడమవి స్పష్టములు.)

సంఖ్య.	గ్రంథసంకేతములు.	గ్రంథనామములు.	గ్రంథములందలి సర్గాదుల సంఖ్య.	గ్రంథకర్తలనామములు.
1	ఆ. ని.	ఆప్తునిసంస్కృతాంగ్లనిఘంటువు.		వామనశివరామాప్తుఁడు.
2	ఉ. చ.	ఉత్తరరామచరితము.	అంకములు ౭.	భవభూతి.
3	కల్ప.	శబ్దకల్పద్రుమము. (నిఘంటువు)		సర్. రాజా రాధాకాంత దేవ బహదరు.
4	కాదం.	కాదంబరీకావ్యము.	భాగములు ౨.	బాణకవియుఁ దత్సుతుఁడును.
5	కావ్యాద.	కావ్యాదర్శము.	పరిచ్ఛేదములు ౩.	దండికవి.
6	కే. ని.	నానార్థార్ణవసంక్షేపనిఘంటువు.	కాండములు. ౬	కేశవమిశ్రుఁడు.
7	గీత.	భగవద్గీత.	అధ్యాయములు ౧౮.	వ్యాసమహర్షి.
8	గీతగో.	గీతగోవిందము.	సర్గములు ౧౨.	జయదేవుఁడు.
9	త్రి. ని.	త్రికాండశేషము. (నిఘంటువు)	కాండములు౩	పురుషోత్తముఁడు.
10	పరా.	పరాశరస్మృతి.	కాండములు ౨	పరాశరమహర్షి.
11	భట్టి.	భట్టికావ్యము.	సర్గములు ౨౨.	భట్టి.
12	భామినీ.	భామినీవిలాసము.	ఉల్లాసములు. ౪.	జగన్నాథపండితరాయలు.
13	మను.	మనుస్మృతి.	అధ్యాయములు. ౧౨.	మనువు.
14	మహా.	మహావీరచరిత్రము.	అంకములు౭.	భవభూతి.
15	మాలతీ.	మాలతీమాధవము.	అంకములు ౧౦.	భవభూతి.
16	మాళవి.	మాళవికాగ్నిమిత్రము.	అంకములు౫.	కాళిదాసుఁడు.
17	ముద్రా.	ముద్రారాక్షసము.	అంకములు ౭.	విశాఖదత్తుఁడు.
18	మురా.	అనర్ఘరాఘవము.	అంకములు ౭.	మురారి.
19	మృచ్ఛ.	మృచ్ఛకటికము.	అంకములు౧౦	శూద్రకుఁడు.
20	మే. ని.	మేదినీనిఘంటువు.		మేదినికరుఁడు.
21	మేఘ.	మేఘదూతము.	భాగములు ౨	కాళిదాసుఁడు.
22	యాజ్ఞ.	యాజ్ఞవల్క్యస్మృతి. ఆచా. ఆచారకాండము. ప్రా. ప్రాయశ్చిత్తకాండము. వ్యవ. వ్యవహారకాండము.	కాండములు౩.	యాజ్ఞవల్క్యమహర్షి.
23	రం. ని.	లఘుశబ్దార్థసర్వస్వనిఘంటువు.		మహామహోపాధ్యాయపరవస్తు వేంకటరంగాచార్యుఁడు.
24	రత్నా.	రత్నావళి.	అంకములు౪.	శ్రీహర్షదేవుఁడు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సంఖ్య.	గ్రంథసంకేతములు.	గ్రంథనామములు.	గ్రంథములందలి సర్గాదుల సంఖ్య.	గ్రంథకర్తలనామములు.
25	రస.	రసగంగాధరము.		జగన్నాథపండితరాయలు.
26	రా. ని.	రాజనిఘంటువు.	వర్గములు ౨౧.	నరహరిపండితుఁడు.
27	వాచ.	వాచస్పత్యనిఘంటువు.		తారానాథతర్కవాచస్పతి.
28	విక్రమో.	విక్రమోర్వశీయము.	అంకములు ౫.	కాళిదాసుఁడు.
29	వి. ని.	విశ్వనిఘంటువు.		మహేశ్వరసూరి.
30	విల్యమ్సు.	విల్యమ్సుసంస్కృతాంగ్ల నిఘంటువు.		సర్. మోనియర్ విల్యమ్సు.
31	వేణీ.	వేణీసంహారము.	అంకములు ౬	భట్టనారాయణుఁడు.
32	వై. ని.	వైజయంతీనిఘంటువు.	కాండములు ౮.	యాదవప్రకాశుఁడు.
33	శాకుం.	అభిజ్ఞానశాకుంతలము.	అంకములు ౭.	కాళిదాసుఁడు.
34	శా. ని.	శాశ్వతనిఘంటువు		శాశ్వతుఁడు.
35	శిశు.	శిశుపాలవధము.	సర్గములు ౨౦.	మాఘకవి.
36	సం. కిరా.	కిరాతార్జునీయము.	సర్గములు ౧౮.	భారవి.
37	సం. కు. సం.	కుమారసంభవము.	సర్గములు ౧౭.	కాళిదాసుఁడు.
38	సం. చం. రా.	చంపూరామాయణము.	కాండములు ౬.	భోజరాజు, లక్ష్మణసూరి.
39	సం. దశకు.	దశకుమారచరితము.		దండికవి.
40	సం. నైష.	నైషధీయచరితము.	సర్గములు ౨౨.	శ్రీహర్షకవి.
41	సం. పంచ.	పంచతంత్రము.	తంత్రములు ౫	విష్ణుశర్మ.
42	సం. ప్రబోధ.	ప్రబోధచంద్రోదయము.	అంకములు ౬	కృష్ణమిశ్రకవి.
43	సం. భర్తృ.	భర్తృహరిసుభాషితము.	శతకములు ౩.	భర్తృహరి.
44	సం. భాగ.	భాగవతము.	స్కంధములు ౧౨.	వ్యాసమహర్షి.
45	సం. భార.	భారతము.	పర్వములు ౧౮.	వ్యాసమహర్షి.
46	సం. రఘు.	రఘువంశము.	సర్గములు ౧౯	కాళిదాసుఁడు.
47	సం. రామా.	రామాయణము.	కాండములు ౬.	వాల్మీకిమహర్షి.
48	సా. ద.	సాహిత్యదర్పణము.	పరిచ్ఛేదములు ౧౦	విశ్వనాథకవిరాజు.
49	హలా. ని.	అభిధానరత్నమాలానిఘంటువు.	కాండములు ౫	హలాయుధుఁడు.
50	హితో.	హితోపదేశము.	భాగములు ౪.	నారాయణపండితుఁడు.
51	హేమ. ని.	అనేకార్థసంగ్రహము. (నిఘంటువు)	కాండములు ౭	హేమచంద్రుఁడు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్రీ

సూర్యరాయాంధ్రనిఘంటువు.

క

క. ఉభ. ఒకానొకయక్షరము.

క^1. ప్ర. ౧. వ్యతిరేకక్త్వార్థమున వచ్చునది.

ఉదా:-కొట్టక, తిట్టక.

౨. కొన్నిధాతువులకు వచ్చుకృత్ప్రత్యయము.

ఉదా:-అలుక, కినుక, పోక.

క^2. ఆత్మనేపదార్థమునందు అనుప్రయుక్తమైన 'కొను' ధాతువుయొక్క క్త్వార్థకరూప మగు 'కొని'కి వికల్పముగా వచ్చుఆదేశము. (ఇది కవిత్రయమువారిగ్రంథములందుఁ గానరాదు.)

మ. గరళం బెత్తుక క్రోలఁగాఁ దలఁచితే కష్టాత్మ...భా. రా. అర. ౨.౧౦౨. జై.భా.౭. ౨౩.

క^3. ద్రు=కా^{1}. (కొన్నియర్థములందుమాత్రమే)-'అగు'ధాతువుయొక్క నుజ్యంతరూపము.

(క్రియావిశేషణత్వవివక్షయందు అను ప్రయుక్తమగును.)

ఉదా:-లెస్సగ, న్యాయ్యముగ, జెట్టుగ.

(కలుగునట్లు)

క...తరుణి విలోలా,క్షములందు బాష్పసలిలో,
ద్గమముగఁ దల వాంచి యుండెఁ గడుఁ
గోపమునన్. భార.అర.౩.౨౬౪.

(అగునట్లు)

గీ....ఎఱచి యాహారముగ మనునెఱుకు లైన.
భార. ఆది. ౫. ౫౩.

(అర్థవిశేషము లేకయే తుము న్నంతముల కనుప్రయుక్తమగును.)

ఉ. భూమికిఁగాఁగఁ బ్రాణములపోకఁ దలంపక
...భార. భీష్మ. ౧. ౧౫.(ఇట్లే:-చూడఁగ, తగఁగ.)

క. సం. వి. అ. పుం.౧. బ్రహ్మ. ౨. విష్ణువు. ౩.మన్మథుఁడు. ౪. అగ్ని. ౫.గాలి. ౬.యముఁడు. ౭. సూర్యుఁడు. ౮. ఆత్మ. ౯. దక్షప్రజాపతి. ౧౦. రాజు. ౧౧. కామగ్రంథి, కామరూపగ్రంథి. ౧౨. నెమిలి. ౧౩. పక్షి. ౧౪. చిత్తము. ౧౫. దేహము. ౧౬ కాలము. ౧౭. మేఘము. ౧౮. శబ్దము. ౧౯. ప్రకాశము. ౨౦.వెండ్రుక, కేశము. ౨౧. ధనము. ౨౨. పక్షిరాజు, గరుడుఁడు. న. ౧. సుఖము. ౨. తల. ౩. నీరు. ౪. నామము, పేరు. (దీనికిఁ దెనుఁగున వ్యస్తప్రయోగము కనఁబడదు.)

కంక. సం.వి.ఆ.స్త్రీ. ౧.గోశీర్షచందనము. ౨.తామరపువ్వులనుండితీసిన అత్తరువు.

కంకటకము. సం=కంకటము.

కంకటము. సం. వి. అ. పుం. కవచము.

కంకటి=కంగటి. వి. (సం. ఖట్వా, ఖట్టికా.) మంచము.

ఉ.... కేళికా,గారము సొచ్చి చొక్కటపుఁ
గంకటిపై నొక మోహనాంగశృం,గారుని
తోడ దీపకళికల్ వెలుఁగ న్నిదురించుచున్న
య,న్నీరజగంధిఁ జూచి...శుక. ౧.౧౧౫.

సీ. కప్పుఁగుత్తుక నెట్టకన్ను ముమ్మొనవాలు కంకటికోడు లేజింకపిల్ల. అచ్చ. రా. యు. ౫౯౮. ఆం. భా. ౨. ౧౬౪.

కంకటీకుఁడు. సం. వి. అ. పుం. శివుఁడు.(నై.ని.)

కంకణము. వి.౧.జలపక్షివిశేషము, కంకణాయి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. కాఁజు బెగ్గురు నీరుకాకి కంకణమును గొంగ
డాబయుగువ్వవంగపండు. యయా. ౨. ౨౪
౨. రాపులుఁగు. ఆం. భా. ౨. ౯౧.

కంకణము. సం. వి. అ. న. ౧. కరభూషణము, చేతికడియము. ౨. చేతఁగట్టుకొనెడితోరము, హస్తసూత్రము. ౩. భూషణము. ౪. శేఖరము, శిరోభూషణము. పుం. నీటిబొట్టు.

కంకణము కట్టుకొను = దీక్షవహించు.

(వివాహాదికార్యములందు రక్షార్థము కంకణము దాల్చి కార్యము నెఱవేఱువఱకు నది విప్పరు గావున కార్యము నెఱవేర్చుశపథము పట్టుటకు "కంకణము కట్టుకొనుట" యనువ్యవహారము గలిగెను.)

ఉ...గట్టిగా నహం,కారము మీఱఁ గంకణము గట్టుక యుండెడు నిప్పు డర్జునుం, డారణంబు పెండ్లికొడు కంచు నుతించిరి వీరపుంగవుల్. విజ. వి. ౩. ౧౫౪.

కంకణాయి. వి. జలపక్షివిశేషము, కంకణము. (శ. ర.)

కంకణి. సం. విణ. (న్. నీ. న్.) కంకణముగలవాఁడు. వి. ఈ. స్త్రీ. చిఱుగంట, కింకిణి, గజ్జె.

కంకణీక. సం. వి. ఆ. స్త్రీ. ౧. కంకణి, గజ్జె. ౨. ప్రతిసరము, హస్తసూత్రము.

కంకతము. సం. వి. అ. పుం. ౧. నాగబల, బీఱ£. ౨. ఇరుదలశిఖండి, డుండుభసర్పము. పుం. న. దువ్వెన.

కంకతి. సం. వి. ఈ. స్త్రీ. ౧. దువ్వెన. ౨. ఆఁడుడుండుభసర్పము.

కంకతిక. సం. వి. ఆ. స్త్రీ. దువ్వెన.

కంకత్రోటము. సం. వి. అ. పుం. ఒకజాతి చేఁప.

కంకత్రోటి. సం. వి. ఇ. పుం. కంకత్రోటము.

కంకపత్త్రము. సం. వి. అ. పుం-రాపులుఁగుఱెక్కలు కట్టినది-౧. బాణభేదము. (కే. ని.) ౨. బాణము. (హలా. ని) న. రాపులుఁగుఱెక్క.

కంకపత్త్రి. సం. వి. న్. పుం-రాపులుఁగుఱెక్కలుకట్టినది-బాణము.

శ్లో. పునరప్యభ్యహన్పార్థం హృదయే కంకపత్త్రిభిః. సం. భార. విరా. ౬౦. ౮.

కంకమాల. సం. వి. ఆ. స్త్రీ. కరతాళి, వాద్యవిశేషము.

కంకము. సం. వి. అ. పుం. ౧. రాపులుఁగు. ౨. మహారాజచూతము, పెద్దరాచమామిడి£.

కంకముఖము. సం. వి. అ. పుం-రాపులుఁగుముఖమువంటి ముఖముకలది-కాఁచినలోహము పట్టుకొనెడిసాధనము, పట్టుకాఱు. న. (వైద్య) శల్యమును వెలికిఁదీయుయంత్రవిశేషము.

(ఇట్లే:-కంకవదనము, మొ.)

కంకర. వి. (సం. కర్కరం.) ౧. గృహాదుల కుపయోగించులేపద్రవ్యవిశేషము.

సీ. కంకర బెందడి గార సోద యనంగ లేపవిశేషమై తోఁపఁదగును. ఆం. భా. ౨. ౧౭.

౨. శిలావిశేషము. (ఉదా: కంకరఱాయి. వ్యవ.)

కంకరగాడిద=కంచెరగాడిద. (శ. ర, బ్రా.)

కంకరము. సం. విణ. (అ. ఆ. అ.)-సుఖమును ద్రోసిపుచ్చునది-కుత్సితమైనది. వి. అ. న. తక్రము, నాలుగవవంతునీళ్లు చేర్చినమజ్జిగ.

కంకరోలము. సం. వి. అ. పుం. ఊడుగుచెట్టు.

కంకలోడ్యము. సం. వి. అ. న. చించోడమూలము, ఒకానొకచెట్టు.

కంకశత్రువు. సం. వి. ఉ. పుం. పృశ్నిపర్ణి, కోలపొన్న£.

కంకశాయము. సం. వి. అ. పుం-రాపులుఁగువలెఁ బరుండునది-కుక్క.

కంకాళము. సం. వి. అ. పుం. చర్మమాంసరహితమైనయొడలియెముకలగూఁడు, అస్థిపంజరము.

కంకి. వి. (క. కంకి) జొన్న లోనగువాని ఎన్ను, వెన్ను.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. కంకుల నొజ్జలే కాలంబు గడపఁగ నూఁచ
బియ్యంబు శిష్యులకుఁ గలవె. రామ.౯.౭౫.

గీ ...కంకి యనఁగ,ధాన్యకణిశంబు నెలయును
దైత్యవైరి. ఆం. భా. ౨. ౨౩౬.

కంకు. స. క్రి. గద్దించు, భర్త్సనము చేయు.

వి. కంకుట.

(వ్యవ) అధికారి రెండుకంకులు కంకినాఁడు.

కంకుఁడు. సం.వి.అ. పుం. ౧. యముఁడు. ౨.క్షత్రియుఁడు. ౩. కపటముచే బ్రాహ్మణవేషము ధరించిన పురుషుఁడు; అజ్ఞాతవాసమున ధర్మరాజు పెట్టుకొన్న మాఱు పేరు. ౮. రాపులుఁగులను చంపి తినెడుబోయ.

శ్లో.కిరాతహూణాన్ధ్రపుళిన్దపుల్కసా,ఆభీరకం
కా యవనాః కసాదయః, యేన్యేచ పాపా
యదుపాశ్రయాశ్రయా, శ్శుధ్యంతి తస్మై
ప్రభవిష్ణవే నమః. భాగ. ౨. ౮. ౧౭.

కంకుడుకాయ. వి. పిల్లలాడుకొనుబంతివంటిగుండ్రనికాయ.

చ. ఎలమిగఁ జిన్ననాఁడె తను నెత్తుక ముద్దొ
నరించువ్రేతమూఁ,కలజిగి మోవి చన్నులును
గంకుడుకాయలు లక్కదొండపం,డులుగ
నొనర్చి యాడినఘనుండు... చమ.౩.౧౧౪.

కంకుష్ఠము. సం. వి. అ. న. హిమవత్పర్వతమునందుఁబుట్టెడి యొకదినుసుమన్ను. (అప్పుడుపుట్టిన ఏనుఁగుపిల్లపురీష మని కొందఱు. ఒకానొక ఓషధి యని మఱికొందఱు - ఈయర్థమున 'అభిధానరత్నమాల'లో ఆకారాంత స్త్రీ లింగముగా నీయఁబడినది.)

కంకేరువు. సం. వి. ఉ. పుం. బకము,కొంగ.

కంకేల్లము. సం. వి. అ. పుం. వాస్తూకశాకము, చక్రవర్తికూరకు.

కంకేల్లి. సం. వి. ఇ. పుం. అశోకవృక్షము.

కంకేళి(లి). సం. వి. ఇ. పుం.అశోకము (సుఖముకొఱకు దీనియొద్ద విహరింతురు.)

కంఖాణము. సం. వి. అ. పుం. ౧. గుఱ్ఱము, వాహము.

మ. గజకంఖాణశతాంగపత్తిజనవర్గంబుల్ సమ
గ్రంబులై, భజియింపఁగా. విజ. వి. ౩.౧౪౩.

క. ఏణాక్షి నపుడు వెడసిం,గాణిం గొని యల
రుఁదూపుగమిఁ జక్కరయే, ఖాణముగాఁ
గలిగినకం,ఖాణపుదొర పింజపింజ గాఁడఁగ
నేసెఁగా. విజ. వి. ౧. ౬౨.

౨. అశ్వభేదము.

సీ. కంఖాణతురగ రింఖాపుంఖితక్ష్మాధూళి న
భ్రపదంబు దూఁటుగట్టె. వరాహ. ౫.౨౪.
(ఈశబ్దము తెనుఁగుగ్రంథములయందే కానిపించుచున్నది.)

కంఖాణి. సం. వి. ఈ. స్త్రీ. గోడిగ,ఆఁడుగుఱ్ఱము.

క. పుంఖానుపుంఖరింఖా,సంఖాతవసుంధరార
జమ్ములు చదలం,బ్రేంఖోళింపఁగ సంజ్ఞా,కం
ఖాణిం జేర నరిగె కామాతురతఁగా. వరాహ.
౫. ౮౬.

కంగటి = కంకటి. వి. మంచము.

కంగటికాలు=మంచపుకోడు.

ఉ. భృంగి తలంపఁగాఁ బరమభృత్యుఁడు నర్మ
సఖుల్ పిశాచముల్,కంగటికాలు నమ్మఁద
గుకైదువు...జై. భా. ౫. ౭౫.

కంగాణము. వి. (త. కంగాణం) కళ్లమునందలి కావలి (శ. ర)

కంగారు. వి.(క.కంగారు=కోపము)౧.యుద్ధము.

సీ. పోరాట పోట్లాట పోరు కయ్యము చివ్వ
కంగారు కంగిస కలను దురము. ఆం. భా.
౨. ౨౨౨.

౨. కలవరము, కలఁత.

(వ్యవ) వానికి అల్పజ్వరమునకే కంగా రెక్కువగా నున్నది.

విణ. కలవరపడినది.

క. వెంగలివిత్తయి తిరుగుచుఁ,గంగారై చెడక
ముక్తిఁ గాంక్షించునతం,డంగనలతోడ విడు

CC-0, Jangamwadi Math Collection. Digitized by eGangotri

వని, సంగడములు వదలవలయు జలజాతము ఖీ. భాగ. ౯. ౫౮౩.

ఉ....కం,గా రయెఁ జిత్త మంతయును... మొ. రా. కిష్కిం. ౨౪.

కంగిస. వి. యుద్ధము. ఆం. భా. ౨. ౨౨౨.

కంగు^{1} వి.(జకీమున్న గువానితో) వంకరగానేర్పఱచిన కన్ను.

శా. కంగుల్ దీరినపైతిణీఱవిక చన్నట్టంటి రాణింపఁగా. విజ. వి. ౨. ౧౫౭. రం. రా. బాల. ౭౫. పా. ౨. పం.

క. రం గగుముత్యపుమగఱా, కంగులవైడూర్య పీతకముపైఁ జదురుం,బంగారపుసింగారపు, సింగంపుంగద్దియను వసించుచు వేడ్కన్. ఉ. హరిశ్చ. ౧.౫౯.

కంగు^{2} = క్రంగు, ఖంగు. వి. మ్రోఁగుటయం దగు ధ్వని కనుకరణము.(ఆమ్రేడితము'కంగుకంగు')

ద్వి. కంగుకంగున మ్రోఁగుకంచుమట్టియలు. పండితా.దీక్షా. ౪౬.పా. భోజరా. ౪.౭౩. మనుచ. ౪. ౧౦౩.

కంగు^{3}. అ. క్రి. ౧. తప్తమగు.

ఉ. కంగినపైఁడికుండల వకావకలై చనఁజేయఁ జాలుచ,న్నుంగవ వ్రేఁగునం దనతనూలత యల్లల నాడ...రాజ.చ.౩. ౭౯.(ప్రయోగాంతరము కనఁబడలేదు.)

౨. చలించు, కదలు.

(వ్యవ) నీగచ్చకాయ కంగినది కావున నీవు ఆట ఓడిపోయినావు.

కంగుని. సం. వి. ఈ. స్త్రీ. కంగువు, కొఱ్ఱలు.

కంగునీపత్త్రి. సం. వి. ఆ. స్త్రీ. పణ్యాంధ మను తృణము (వాచ)

కంగులము. సం. వి. అ. పుం. హస్తము, చేయి.

కంగువు. సం. వి. ఉ.స్త్రీ. ప్రియంగువు, కొఱ్ఱలు.

కంగుష్ఠము. సం = కంఠుష్ఠము.

కంగేళి. వి. (సం. కంకేలిః) అశోకవృక్షము.

సీ. పొగడను గంగేళిఁ దగ విరుల్ గలిగించె నెమ్మిఁ గల్లుమిసి తన్నియు నొకర్తు. యయా. ౪. ౨౦.

కంగోరు. వి. నిడుపుకాసె. (శర)

జ. కంగోరుపావడ.

కంగోరుపావడ. వి. (√ కంగోరు) పొడుగుకొసలుంచి కుట్టినగాగర. ఆం. భా. ౨. ౧౫౮.

కంచటము. సం.వి. అ. న. జలతండులీయము,నీటిచిఱ్ఱికూరకీ.

కంచడము. సం.వి.అ. పుం. చక్రమర్దనవృక్షము, తగిరస, తంటెముకీ.

కంచేము. వి. (సం. కంసమ్.) కంచుతోఁజేసినపాత్రము; భోజనపాత్రము; పళ్లెము.

గీ. తమ్మిపూఁజాలిపునకకంచంబు సాఁచి,దిట్టతనమున బిచ్చము దేహి యనుచు, వాడవాడల భిక్షించుకూడు గాని, యిట్టిదివ్యాన్నములు మెచ్చునే శివుండు. హర. ౫. ౧౬.

గీ. తెఱవఁ గని కన్నులాఁకలి దీర్పకుండ, నదయుఁడై విధి కంచము మొదటివాని,లేశమంతయుఁ గృపలేక లేవనెత్తె. పి. శకుం. ౨. ౧౬౫.

చ. ఘనగతశంపఁ గంచ మిడి కాటుక దీర్చి... ఆము. ౨. ౧౬.

కంచేర. వి. (√కంచే) కంచుపని చేసి బ్రతికెడు ఒకజాతి.

ఉదా:-కంచరవాఁడు, కంచరది.

కంచేరగాడిద=కంకరగాడిద. వి. (√కంచేరము) కంచరమునకుఁ బూన్చెడి యొకజాతి గాడిద, అశ్వతరము.

కంచేరము. వి.(సం.చంకురః)రథవిశేషము,గాడి.

జ. కంచరగాడిద.

కంచేరి. వి. (√కంచేర) కంచరవాఁడు. ఆం. భా. ౨. ౨౮౪.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కంచేల = కంచెల^{1}.

సీ. మంచుపై నెగయ నూఁకించుజక్కవ లనఁ జన్నులు జిలుఁగుఁగంచలల నఱుమ. భాగ. ౧౦. ఉ. ౭౦౩.

కంచారము. సం.వి. అ. పుం. అర్కము,జిల్లేడు.

కంచారుఁడు. సం. వి. అ. పుం. సూర్యుఁడు.

కంచి. వి. (సం.కాంచీ.ప్రా.కంచీ) కాంచీపురము.

గీ. వడిగ రావమ్మ కంచియే పడుకటిల్లు. విజ. వి. ౩. ౨౦౦. హంస. ౧. ౧౦౭. ఆం. భా. ౨. ౧౧.

కంచంతకాఁపురము (కంచి+అంత+కాఁపురము)=పెద్దకాఁపురము, గొప్పకాఁపురము.

గీ. కాఁపుఁగోడలు కంచంతకాఁపురంబుఁ,బాలవంటికులంబుఁ గీడ్పఱచియుటికె.పాండు. ౩. ౭౧. (ఇట్లే:- కంచంతటికాఁపురము. శశాం. ౩. ౬౬.)

జ. కంచిమేఁక.

కంచిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. చిన్న బొబ్బ, చిన్న కుఱుపు. ౨. వెదురుకొమ్మ.

కంచిమేఁక. వి. (√కంచి) - కంచిపట్టనపు మేఁక - పెద్దపొదుఁగుగల ఒకజాతిమేఁక.

కంచే. వి. (సం.కంసమ్.ప్రా. కంసో. క. కంచు. త. కంచం)లోహభేదము. భార.శాం.౧. ౩౧౪.

జ. కంచర,కంచరి,కంచుకంటు,కంచుకొమ్ము.

కంచేకంటు. వి. (√ కంచే)వేఁచుట మున్నగువాని కుపయోగించుపాత్రవిశేషము, కందువు, బాణలి, ఆం. భా. ౨. ౨౪౩.

కంచుకము. సం. వి. అ. పుం. న. ౧.అవిక. ౨.కుబుసమువలె మేని నంటిపట్టుకొనియుండుచొక్కాయ. ౩. కవచము. ౪. పాముకుబుసము. ౫. పొట్టు. ౬. స్వామికి పుత్రాదులు జన్మించినపుడు అతని శరీరమునుండి భృత్యాదులు లాగికొనిన వస్త్రము; వస్త్రము.

కంచుకి. సం. విణ. (న్. నీ. న్.) కంచుకము కలవాఁడు. వి. న్.పుం. ౧.రాజాంతఃపురాధికారి.

శ్లో. అంతఃపురచరో వృద్ధో విప్రో గుణగణాన్వితః,సర్వకార్యార్థకుశలః కంచుకీత్యభిధీయతే.

౨. పాము. ౩. విటుఁడు. ౪. యవలు. ౫. సెనగలు. ౬. అగరుమ్రాను.

కంచుకితము. సం.విణ.(అ.ఆ.అ.) కంచుకముకలది, కవచము తాల్చినది.

కంచేకొమ్ము. వి. (√కంచే) ఊఁదెడునొకానొక వాద్యము.

గీ. ముందటను గంచుకొమ్ము మిన్నంది మొరయ. వైజ. ౪.౮౭.

కంచేమించే^{1}. విణ. అగోచరము.

(మాయామృగము) ద్వి. కంచుమించై పాఱుఁ గ్రమ్మఱుఁ జేరు. రం. రా. ఆర. ౧౮౩. పా. ౧౬. పం.

సీ. ...నిషధమాగధసింధుమేదినీంద్రులు కంచుమించుగాఁగ. దశా. ౧౦. ౧౧౩.

గీ. కాఁకమించుల వినుమానికంపుజోదు,మంచు గమిఁ గంచుమించు గావించుకరణి.రామా. ౫. ౧౪౫.

కంచేమించే^{2}. వి. శ్యేనభేదము. ఆం. భా. ౨. ౯౦.

కంచులి(ళి). సం. వి. ఈ. స్త్రీ. అవిక.

కంచులి(ళి)క. సం. వి. ఆ. స్త్రీ. అవిక.

శ్లో. త్వం ముగ్ధాక్షి వినైవ కంచులికయా ధత్సే మనోహారిణీం,లక్ష్మీం... అమరుకము. ౨౮.

కంచూలము. సం. వి. అ. న. అవిక.

కంచె (చియ). వి.(సం. కక్షః)౧. జెముడు బలుసులోనగువానిచే నేర్పఱుపఁబడినవెలుగు,వృతి.

సా: కంచెయే చేను మేసిన కాఁ పేమి చేయఁగలఁడు.

౨. దున్ననిభూమి, బీడు.

గీ. కొఱఁ కనంగను బీడు నాఁ గొఱ ననంగఁ,

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గంచె యన నప్రహతభూమి కాఖ్యలెసఁగు. ఆం. భా. ౨. ౬.

జ. కంచెకోట, కంచెగోడ.

కంచెకోట. వి. (√కంచె)నెదురు పేము లోనగు వానిచే కోటచుట్టును ఏర్పఱుపఁబడిన ఆవరణము (శ.ర.బ్రా.)

కంచెగోడ. వి. (√కంచె) కంప పాఁతినగోడ. (శ.ర.)

కంచెల¹ = కంచేల. వి. (సం.కంచులీ) రవిక.

సీ. కుదురు నిండినమించుగుబ్బచన్నులమీఁద జి
లుఁగుదువ్వలువకంచెలయుఁ దొడిగి. నైష. ౬. ౨౨.

చ...తనువల్లి యుబ్బి కం,చెల తెగిపడ్డఁ గేత
నముచీరచెఱంగున మూసెఁ జన్నులన్.మను చ. ౫. ౬౩.

కంచెల². వి. బీడునేల, కంచె.

సీ. బీడునేలయు బైక నెలయుఁ గంచెల యన. ఆం. భా. ౩. ౪౬.

కంజనుఁడు. సం. వి.అ.పుం-సుఖమును పుట్టించు వాఁడు-మన్మథుఁడు. (త్రి. ని.)

కంజము. సం. వి. అ. పుం-తలమీఁద పుట్టునది- వెండ్రుక.న-నీటఁ బుట్టునది-౧.తామర,పద్మము. ౨. అమృతము, సుధ.

కంజరము. సం. వి. అ. పుం. ౧. ఏనుఁగు. ౨. కడుపు, ఉదరము. ౩. జిల్లేడుఁ.

కంజరుఁడు. సం. వి. అ. పుం. ౧-నీటిని ఇగిరించు వాఁడు-సూర్యుఁడు. ౨. బ్రహ్మ.

కంజాతము. సం.వి.అ.న-ఉదకమందుఁబుట్టునది- పద్మము.

కంజారము. సం. విణ. (అ. ఆ. అ.)అశోభనము, అమంగళమైనది. వి.అ.పుం.౧=కంజరము.౨.ఇల్లు. ౩. గుహ్యావయవము. ౪. మణి.

కంజారుఁడు. సం = కంజరుఁడు.

కంజిక. సం. వి. ఆ. స్త్రీ. బ్రాహ్మణయష్టిక, గంటుబారంగిఁ.

కంజె. వి. (సం. కపింజలః) కౌఁజు. (శ.ర)

కంజుఁడు. సం. వి. అ. పుం. బ్రహ్మ.

కంట¹. వి. (√కను) కనుట.

(పొందుట; భాగ్యమును పొందుట)

క. ఇంటం దేవులనఁ జచ్చుట,కంటెను బాపం
బు లొండు గలవె నృపులకున్, బంటకలను
పాలికల నిది,గంట నిధానంబు గంటగాదె
మనకున్. భార. భీష్మ. ౧. ౯౯.

క. ఒంటిమెయి నుండఁగా ము,క్కంటికి నాక
చ్ఛపంబు గౌరుం బట్టం,గంట యరిది యొ
కపరినా,రెంటిం బొదువంగవలయు రే నెర
వారన్. భార. అను.౧. ౨౨౩. (ప్రాఁత ప్రతి. పా.)

కంట². వి. నాట్యబంధము.

సీ. కంట యంచనఁగను గట్టర మనఁగను నాట్య
బంధం బొప్పు...ఆం. భా. ౧. ౧౩౦.

కంటక. సం. వి. ఆ. స్త్రీ. ఒకజాతి కడుఁదుకీఁగ. (నై. ని.)

కంటకద్రుమము. సం. వి. అ. పుం. ౧. ముండ్లచెట్టు. ౨. బూరుగు,శాల్మలిఁ. (ఇట్లే:-కంటకిద్రుమము, మొ.)

కంటకపుంఖి. సం. వి. ఈ. స్త్రీ. ములునెంపలిఁ.

కంటకప్రావృత. సం. వి. ఆ. స్త్రీ. ఘృతకుమారి, కలబందఁ.

కంటకఫలము. సం. వి.అ. పుం-ముండ్లతోనున్న పండ్లు కలది - ౧. పనసచెట్టు. ౨. గోక్షురము, పల్లేరుఁ.

కంటకభక్షకము. సం. వి. అ. పుం-ముండ్లనుదిను నది- లొట్టియ.

కంటకభుక్. సం.వి.జ్.పుం=కంటకభక్షకము.

కంటకము. వి. ౧. ద్వేషము, విరోధము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ద్వి. తెరువునఁ బడియున్నదీని వీక్షించి,నరులు వెఱతురు పన్నగభీతి ననుచు,వింటికొప్పునఁ బాఱ విసరితిఁ గాని, కంటకంబున వేయఁ గఱకంఠుసాక్షి. నవనాథ. ౪. ౨౩౬ పా. ౨౨ పం.

౨. విరుద్ధవచనము; పరుషవాక్యము.

రగడ. అఱిమి ననుఁ జివురునకు నగునె కంటక మాడ. మనుచ. ౩. ౧౪. దశా. ౧. ౪౧.

విణ. విరుద్ధము, విపరీతము.

తరళ. కడఁగి బుద్ధిబలంబుఁ దద్దయుఁ గంటకంబుగఁజేసి యేఁ,బుడమిరాజ్యము సర్వముఞ్ దగఁ బుచ్చి యిచ్చిన నిమ్ములం,గుడువ నేరక దీని నచ్చటఁ గూలఁ దన్ని శరీరముఞ్,విడుతుఁగా కని నిశ్చయించెడువెఱ్ఱి నైతె నరేశ్వరా. భార. ఆర. ౬. ౩౨. (శ. ర. ప్రాఁత ప్రతి. పాఠములు)

శ్లో. మయా హృతాం శ్రియం స్ఫీతాం తాం మోహాదపహాసి కిం,త్వ మబుద్ధ్యా నృపవర ప్రాణా నుత్స్రష్టుమిచ్ఛసి. సం. భార. ఆర. ౨౫౨. ౩.

జ. కంటగించు, కంటగింపు, కంటగిలు.

కంటకము. సం. వి. అ. పుం. న. ౧. ముల్లు. ౨. బాణాగ్రము, అలుఁగు.

గీ. కంటకము దూఱి యంగంబు గాఁడి వోవఁ, గ్రూరనారాచ మేసిన క్రుక్కెనతఁడు. భార. ద్రో. ౨. ౩౨.

౩. సూదిమొన. ౪. చేఁప లోనగువానియెముక. ౫. రోమాంచము. ౬. (జ్యోతి) కేంద్రము. ౭. కార్యస్థానము. ౮. కాకి. పుం. ౧. వెదురు. ౨. దోషము. ౩. మకరము, మొసలి.

కంటకవృంతాకి. సం. వి. ఈ. స్త్రీ. నార్తాకి, ములకచెట్టు.

కంటకశ్రేణి. సం. వి. ఇ,ఈ. స్త్రీ. ౧. వాఁకుడు, కంటకారి ↑. ౨. ముండ్లపంది.

కంటకాగారము. సం. వి. అ. పుం. తొండ.

కంటకారము. సం. వి. అ. పుం. ౧. శాల్మలి, బూరుగు ↑. ౨. వికంకతము, ములువెలమ ↑. (పుల్లవెలఁగ-అనికొందఱు).

కంటకారి. సం. వి ఈ. స్త్రీ. వాఁకుడు ↑.

కంటకారిక. సం. వి. ఆ. స్త్రీ. వాఁకుడు ↑.

కంటగాలము. సం. వి. అ. పుం. కంటకఫలము, పనస ↑.

కంటకాలుక. సం. వి. ఆ. స్త్రీ. యవాసవృక్షము, తీఁటకసింద ↑.

కంటకాశనము. సం = కంటకభక్షకము.

కంటకి. వి. వస్త్రములకు వేసెడిరంగులలో నొకానొకరంగు.

రగడ. కంటకి గుజ్జరి మదుపులు మొదలుగఁ గలిగినపలువన్నెలపుట్టములు. కవిక. ౩. ౧౯౫.

కంటకివన్నెలు =కంటకిరంగు వేసినవస్త్రములు. ద్వా. ౩. ౨౦౬.

కంటకి. సం. విణ. (న్.నీ.న్.) కంటకములు గలది. వి. న్. పుం. ౧. చేఁప. ౨.దుర్గంధముగలచండ్రచెట్టు. ౩. ఉమ్మెత్త ↑. ౪. పల్లేరు ↑. ౫. వెదురు ↑. ౬ రేఁగు ↑. ౭. ముండ్లుగలచెట్టు. (తుమ్మ, మొ) ఈ. స్త్రీ. ములక ↑.

కంటకితము. సం. విణ. (అ.ఆ.అ.)౧. ముండ్లుగలది. ౨. గగుర్పాటుకలది.

కంటకిఫలము. సం = కంటకఫలము. (కే.ని.)

కంటకిలత. సం. వి. ఆ. స్త్రీ. ములుదోస ↑.

కంటకిలము. సం. వి. అ. పుం. ముండ్లుగలఒకజాతి వెదురు ↑.

కంటకుఁడు. సం. వి. అ. పుం-ముల్లువలె బాధించువాఁడు-క్షుద్రశత్రువు.

కంటకురంటము. సం. వి అ. పుం. పచ్చములుగోరంట ↑.

కంటగించే. అ. క్రి. (√కంటకము) ౧. ద్వేషము చూపు; రోఁతపడు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉ. ...మాతృసంఘము వసించుసువర్ణగృహంబు లోనికిన్,దారఁడు కావరే యనఁడు తాపము నొందఁడు కంటగింపఁడున్. భాగ ౭. ౧౯౪. కాశీ. ౫. ౫౫.

శా. ...నిష్కారణం బిట్లు నా,పే రన్నన్ మదిఁ గంటగించెదరు పెంపే మీకు న న్నేఁచుటల్. శుక. ౩. ౪౯౪.

౨. కోపించు, కోపపడు.

సీ. పసుపుబొ ట్టిది యేల నొసట విభూతిరేఖ యమర్చికొ మ్మంచుఁ గంటగించు. శుక. ౨. ౪౫౬.

౩. నొచ్చు.

ద్వి. తరళాక్షు లన్నమా తల కంటగించు,నొరులు సన్నిధి నున్న నొదవు నాగ్రహము. ద్వి. హరిశ్చ. పూ. ౧౮౨౧.

క. తల కంటగించుచుండఁగ,బలిమిని నాపధర సంబు పానము సేయన్,దలకొనురోగార్తి నిక్రియ. నిర్వ. ౧౦. ౭౯.

కంటగింపు. వి. (√కంటగిఁచే) కంటగించుట.
(రోఁతపడుట)

మ. ...వేసటలముంపున్ మాటపై గంటగిం,పును వర్ణ్యక్షితిపాలపాళిపయి నింపు న్నింపమిం దెల్పినన్. చంద్రా. ౫. ౧౫౨.

కంటగిలు(ల్లు)=కంటగిఁచే.
(నొచ్చు)

సీ. ననలక్రొందొడిమ యొత్తినఁ గంటగిలుమస్తకం బెట్టు లోర్చెనో కఱకుజడలు. పాండు. ౪. ౩.

కంటతనువు. సం. వి. ఉ. స్త్రీ. వాఁకుడు‡.

కంటతల. సం. వి. ఆ. స్త్రీ. కేతకి, మొగలి‡.

కంటపత్త్రము. సం. వి.అ.పుం.వికంకతము,ములువెలమ‡. ('పుల్లవెలఁగ' అనికొందఱు)

కంటఫల. సం. వి. ఆ. స్త్రీ. దేవతాళీలత, డావరడంగి‡.

కంటఫలము. సం. వి. అ. పుం. ౧. పల్లేరు‡. ౨.పనస‡. ౩. ఉమ్మెత్త‡. ౪.లతాకరంజము, గచ్చ‡. (ఒకానొకకానుగు-అనికొందఱు) ౫. ఒకజాతి ఆముదపుచెట్టు.

కంటము. సం. వి. అ. పుం. న ముల్లు, కంటకము.

కంటల(ట్ల)ము. వి. (సం. కంఠాలః. త. కండాళం. క. కఁటలె, కంట్లె) ౧. చిల్లరసరకు లుంచి యెద్దుమొదలగువానిమీఁద వేసెడు బుట్టలు మున్నగువానిజత.

గీ.వలయుము ల్లెల్లఁ దెమ్ము కఁటలపు టెడ్ల,నాయితము చేయు...హరి. పూ. ౬. ౨౧.

ఉ... కఁట్లవెద్దులున్. చెన్నబ. ౩. ౩౩.

౨. తొమ్మిదిమణుఁగులబరువు.

(వ్యవ) ఒకకఁట్లము చింతపండు కొన్నాఁడు.

౩. దూదిమూట. (శ.ర.)

కంటలము. సం. వి. అ. పుం. తుమ్మ‡.

కంటవల్లి. సం. వి. ఈ. స్త్రీ. శ్రీవల్లి యనునొకానొకముఁడ్లచెట్టు.

కంటవృక్షము. సం.వి అ.పుం. తేజఃఫలవృక్షము.

కంటసము. వి. విరోధోక్తి, విప్రలాపము.

గీ. ...కంట,సమ్ము నాఁగనువిప్రలాపమ్ము చెలఁగు. ఆం. భా. ౧. ౧౧౬.

ద్వి. కంటకంబుల నొచ్చి కన్నీరు దెచ్చి,కఁటసంబులఁ జిక్కి కఱకులఁ బొక్కి. ద్వి. హరిశ్చ. ఉ. ౧౬౯౪.

కంటసరము=కఁటసరి. వి. (సం. కంఠసరః) మెడను ధరించెడి యొకానొకనగ.

సీ. లాయంబుఁ గంచంబునై యుల్లసిల్లునేదంట వేల్పునకును గంటసరము. చం.రా. ౩.౨౩.

(ఈశ్వరునకు కంటసరమైన బ్రహ్మకపాలమాల అశ్వరూపములైనవేదములకు లాయమును అతనికి భోజనపాత్రమును అయినది)

కంటసరి=కంటసరము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. నిగిడి జక్కులఁజేనిసెల నెల్ల దోఁపఁగాఁ
గలిగినవేల్పురాకంటసరుల. యయా. ౪. ౬౬.

సీ మందహాసంబులయందంబు హైసరే సరి లేదు
మెడకఁటసరికి నెందు. వాల్మీ ౨. ౫౦. పారి.
౪. ౧౭. ఆం. భా. ౨. ౧౪౮.

కంటార్తగళ(ల). సం. వి. ఆ. స్త్రీ. నీలఝుఁటి, నల్ల గోరంటః.

కంటాలువు. సం. వి. ఉ. స్త్రీ. ౧. వార్తాకి, ములకః. ౨. వంశము, వెదురుః. ౩. వాఁకుడుః. ౪. తుమ్మః.

కంటాహ్వయము. సం. వి అ. న. తామరదుంప

కంటి. సం. విణ. (న్. నీ. న్.) ముఁడ్లు గలది. వి. న్. పుం. ౧. చండ్రః. ౨. ఉత్తరేనుః. ౩. పల్లేరుః. ౪. ఒకదినుసు సెనగలు (బటానీలు). ఈ. స్త్రీ. ముల్లు.

కంటిని. సం. వి. ఈ. స్త్రీ. వాకుఁడుః.

కంటివాలు. వి. (కన్ను, కల్లు+వాలు) చక్రాయుధము.

సీ. ఇవిగదా చక్కికైదువ సంకు రవ తమ్మి కంటి
వాల్ గెఱలబొక్కసము లయ్యె. భద్రా. ౧.
(శ. ర.)

కంటీలు. వి. బ. చెవులకు పెట్టుకొనెడుపోఁగులు.

సీ. అత్తవారిచ్చినయపరంజికంటీలు సంశయిం
పక వేగ చదువఁ బెట్టె. నిరం. ౨. ౧౧౭.
(బ్రౌ. సా-"ఘుంటీలు" ముద్రి.)

కంటు. వి. ౧. పగ, ద్వేషము, వైరము.

గీ. హాయిగా నీనితంబంబు లంటనీనె, కంటునా
మీఁద నేల హల్గంటి నీకు. అహ. ౩. ౯౩.

ఉ. కంటున రాఘవేశుఁ డలుగన్ నలుమోము
లవేల్పు నోడు... రామా. ౬. ౨౦౪. ఆం. భా.
౩. ౧౮౭.

౨. శత్రువు, పగవాఁడు.

ద్వి. తొలివేలుపుల కెల్ల దొరయైనవాఁడు, కల
వేలుపుల కెల్లఁ గంటైనవాఁడు. రం. రా.
ఆర. ౧౯౨ పా. ౩ పం.

ఉ. తుమ్మెదకంటుపూ మొగడతోఁ దులదూఁగు
లతాంగిముక్కు... రామా ౫. ౭౭. (తుమ్మెద
కంటుపూ=చంపకపుష్పము.) ఆం. భా. ౨.
౧౯౫.

కంటె^{1}(టియ). వి. (సం. కంఠికా. ప్రా. కంఠిఆ.) ౧. చక్రాకారమైనకంఠాభరణము.

గీ. వలుఁదపనమాలకంటెయు మలినతనువు.
ఆము. ౭. ౭. ఆం. భా. ౨. ౧౪౮.

౨. మంగళసూత్రము.

సీ. ప్రామిన్కు రోదలు గన్పడఁ గంటె కట్టిన
ప్పుడు గాని గళయుక్తిఁ బొందరాదు. కు
వల. ౪. ౪౯.

కంటె^{2}. ప్ర. ద్రు. (ఇది ఉభయయతులలోనిది. చూ. అప్ప. ౩. ౨౩౬.) పంచమీవిభక్తిప్రత్యయము.

సీ. విను కార్తవీర్యుకంటెను వీరుఁ డగుట. భార.
ఆది. ౫. ౧౨౪.

చతుష్కమునకంటె. భార. అశ్వ. ౨. ౧౯౭.

రక్షించుకంటె=రక్షించుటకంటె. భార. ఆది. ౮. ౨౯౦.

వచ్చినకంటె=వచ్చినదానికంటె. వరాహ. ౧. ౨. ౩౯.

కంఠకూణిక. సం. వి. ఆ. స్త్రీ-కంఠమువలె ధ్వనించునది-వీణ.

కంఠతలాసిక. సం. వి. ఆ. స్త్రీ. గుఱ్ఱపుమెడకుకట్టు తోలుపట్టె, త్రాడు, మొ.

కంఠదఘ్నము. సం. విణ. (అ. ఈ. అ.) కుత్తుకబంటి.

కంఠనీడకము. సం. వి. అ. పుం. చిల్లము, చీపర పిట్ట, పిన్నగ్రద్ద.

కంఠనీలకము. సం. వి. అ. పుం. మహాదీపము, పెద్ద దివ్వటీ, కసవుమొదలగువానిని పిరిగాఁ జుట్టి వెలిఁగించుదివ్వె.

కంఠపాశము. సం. వి. అ. పుం. ౧. ఏనుఁగుమెడ త్రాడు. ౨. పలుపు. ౩. ఉరిత్రాడు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కంఠము. సం.వి. అ. పుం.౧.కుత్తుక,గళము; మెడ.
శ్లో. కంఠాశ్లేషప్రణయిని జనే... మేఘ.౧.౩.
౨.ఎలుఁగు,కంఠస్వరము. ౩.సమీపము. ౪.హోమకుండముయొక్క అంచునుండి వెలుపల ఒకయంగుళముకొలఁది గలప్రదేశము.౫.మదనము, మంగచెట్టు.

కంఠలత. సం. వి. ఆ. స్త్రీ. ౧. మెడపట్టె.౨.కంఠాలంకార మగుబంగారుతీఁగ.

కంఠశాలూకము. సం. వి. అ. న. కుత్తుకయందుఁ గలుగు రోగభేదము.

కంఠశుంఠి(డి). సం. వి. ఈ. స్త్రీ. తాలువునందు పుట్టురోగవిశేషము.

కంఠశోషము. సం. వి. అ. పుం. ౧.గొంతుకఎండుట. ౨. వ్యర్థసంభాషణమువలన కంఠ మెండుట; వ్యర్థసంభాషణము.

కంఠసూత్రము. సం. వి. అ. న. ౧. కంఠమునఁ గట్టుకొనెడి త్రాడు. ౨. మంగళసూత్రము. ౩. సురతబంధభేదము.

శ్లో. యత్కుర్వతే వక్షసి వల్లభస్య,స్తనాభి
ఘాతం నిబిడోపగూహాత్,పరిశ్రమార్తాశ్శ
నకై ర్విదగ్ధా,స్తత్కంఠసూత్రం ప్రవదన్తి
తజ్జ్ఞాః.

కంఠస్థము. సం. విణ. (అ. ఆ. అ.) ౧.కంఠమందున్నది. ౨. ఒప్పగించుటకు సిద్ధముగా నున్నది. (పాఠాదికము)

కంఠాగ్ని. సం. వి. ఇ. పుం. పక్షి, పిట్ట. (దీనికి కంఠమున నే పాకాగ్ని కలదు గాన గొంతులోనికిఁ బోవఁగానే ఆహారము జీర్ణమగును.)

కంఠాల. సం. వి. ఆ. స్త్రీ. జాలగోణిక, పెరుఁగు మొదలగునవి త్రచ్చెడుకుండ.

కంఠాలము. సం. వి. అ. పుం. ౧. కందగడ్డ, నూరణము. ౨. యుద్ధము. ౩.ఖనిత్రము,గుద్దలి. ౪.లొట్టియ. ౫. కంటలము, ఎద్దు మున్నగువానిమీఁద వేసెడుసరకులమూట.

కంఠి. సం. విణ. (న్. నీ. న్.) కంఠముకలది.వి.ఈ. స్త్రీ. ౧. కుత్తుక, కంఠము. ౨. గుఱ్ఱపుపలుపు.

కంఠిక. సం.వి.ఆ.స్త్రీ.కంటె,కంఠాలంకారవిశేషము.

కంఠీరవము. సం.వి. అ.పుం-కంఠమున ధ్వనికలది- ౧.సింహము. ౨. మదపుటేనుఁగు. ౩. కపోతము, పావురము.

కంఠీరవి. సం. వి. ఈ. స్త్రీ. ౧. వాసకము, అడ్డసరము. ౨. ఆఁడుసింగము. ౩. ఆఁడుమదపుటేనుఁగు. ౪.ఆఁడుపావురము.

కంఠేకాలుఁడు. సం. వి. అ. పుం-కంఠమందు నలుపుగలవాఁడు-శివుఁడు.

కంఠోక్తము. సం. విణ.(అ.ఆ.అ.) నోటితో స్పష్టముగాఁ జెప్పఁబడినది.

కంఠ్యము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కంఠమునన్నది. ౨. కంఠమునఁ బుట్టినది. ౩. కంఠమునకు హితమైనది.

కండ[1]**.** వి.(క.కండ)౧.మాంసము;మాంసపుముక్క.
గీ. ఎండియున్నది యొడ లెల్లఁ గండ లేదు,
నెత్తు రొకబొట్టు పుట్టదు ... శేష. ౨.౨౧.
ఆం. భా. ౨. ౧౩౧.
గీ. కూర్మిమై నిత్తుఁ గండలు గోసియైన. భార.
భీష్మ. ౩. ౨౮౪.
చ. గగనతలంబు నెత్తురులు గండలు నెమ్ములు నొ
క్కయుమ్మడిఁ, మొగుళులు లేకయుం గు
రిసె...భార. ద్రో. ౧. ౧౩౨.
౨. గుంజు.
వ. కండ గలతింత్రిణీళలాటుసంఘాతంబులు.
మనుచ. ౪. ౬౦.
౩. కండకావరము, కండచుక్క.

కండ[2]**.** (సం. ఖండః) ౧. ఖండము, తునియ.
సీ. వివిధాస్త్రతతులు పర్వినఁ గండలై వండఁదటి
గిన ట్లుండుపటాలిచయము. భార. ద్రో. ౩.
౧౫౮.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ...జడకుచ్చుమీఁదఁ బచ్చడపుఁగండ. గీ.సంతరించి పదాఱువర్షములవయసుఁ, బచ్చిబాలెంతరాలు తాపసపురంధ్రి. హర. ౨.౯౩.

౨. పులకండము, పటికబెల్లము.

ద్వి. గారెలు బూరెలు కండమండేఁగలు. నవ. ౩. ౨౦౭ పా. ౮౦ పం.

సీ.చింపివల్కము లేమి చేసెడి వనఁ గావు నెఱనైనకండమండేఁగలుగాని.జై.భా.౭.౨౦౮.

౩. కండచక్కెర, కండతుండములు.

కండకావరము. వి. (√కండ^{1}) క్రొవ్వు,గర్వము.

ఆ. కండకావరమునఁ గానరు మరణంబు.వేమ. ౩. ౧౮౬.

ద్వి. నేనుగా రమ్మన్న నిష్ఠ పల్కెదవు,కానిమ్ము నీకండకావర మ్మడఁతు. ద్వి.సారంగ.౧.౩౧ పా. ౧౧పం.

ఇట్లే-కండక్రొవ్వు, మొ.

సీ. ఘన మైనకండక్రొవ్వునఁ బాఱు తెంచినయొడ్డీని పెనులావు లూడఁదన్ని.జై.భా.౧. ౮౫.

గీ. కండగరువంపుమాటలు గావుసుమ్ము. మనుచ. ౪. ౩౮.

కండచెక్కెర. వి. (√కండ^{2}.సం.ఖండశర్కరా) పటికబెల్లము.

సీ.కలికి నీకెమ్మోవి కండచక్కెర యంచు గొడఁగి పానక మానఁగోరు నొకట. కృ.శకుం.౩.౮౭.

కండచక్కెరదిండి = శుకము,చిలుక. ఆం. భా. ౧. ౮౫.

కండమెక్క. వి. (√కండ^{1}) కడుపులో కుడిప్రక్కను నల్లగానుండెడుమాంసవిశేషము,కాలఖండము. ఆం. భా. ౨. ౧౩౩.

కండతుండములు. వి. బ. (కండ^{2}+తుండము) ముక్కముక్కలు.

సీ. ఒంటి వచ్చినవాని గెంటిపోవఁగ నీక నఱకుండు కండతుండములుగాఁగ.జై.భా.౭.౯౪.

ఇట్లే:- కండతుండెములు.

గీ. గండభేరుండమును గండతుండెములుగ, నండఁ జనుచుండఁ జెండుజెండాడె నొకఁడు. రా. వి. ౩. ౬౮.

కండనము. సం. వి. అ. న. ౧.దంచుట. ౨.తవుడు, ఊఁక, మొ.

కండని. సం. వి. ఈ. స్త్రీ. ౧. ఱోలు. ౨. రోఁకలి.

కండర. సం. వి. ఆ. స్త్రీ. మహాస్నాయువు, మహానాడి, పెద్దనరము. (ఇవి దేహమున ౧౬ కలవందురు. వీనివలననే అవయవములు ముడుఁచుట చాఁచుట మొదలగువ్యాపారములు జరుగును.)

కండవడము = గండవడము. (సం. కాండపటః. క. కండపడ, కండపట) యవనిక, తెర.

(గౌరి) చ. ననిచినకల్పవల్లి మదనాగగతి న్నడ పాడఁజొచ్చెనో,యనఁ జనుదెంచెఁ గండ వడ మల్లన వెల్వడి...కు. సం. ౯.౨౧౯.

చ. బెదరుచు నంతరంగమున భీతికిఁ గండవడంబు పుట్టి ప,ల్కెదు...కు. సం. ౮. ౮౧౫. (భీతినిమఱుఁగుపఱిచి అని భావము.)

కండిక. సం. వి. ఆ. స్త్రీ. వైదికదేశము,వేదమందలి చిన్నఅంతర్భాగము. (విల్యమ్సు.)

కండితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧.తొలఁగింపఁబడినది. ౨. దంపఁబడినది.

కండుకము. సం=కందుకము.(ఇది సంస్కృతనిఘంటువులలో కానరాదు. అప్పకవి కందుకరూపముతో అప్రశస్త ప్రాసమున కుదాహరణముగా ఈక్రిందిపద్యమే యిచ్చినాఁడు. చూ. అప్ప. ౩. ౩౭౦.)

ఉ. కండుకకేళిసల్పెడుప్రకారమునన్ ...పామరభామ లేఁతయీ,రెండప్రభాతవేళ రచియించె ... గోమయపిండము లింటిముంగిటన్. క్రీడా. ౭౨.

(విరాడ్రూపము)దండ. హేమగర్భాండభాండంబు లొండొండ నీరోమకూపంబులం దండ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఖండంబులై కండుకంబుల్ వలెన్ నిండియూడన్. వాల్మీకి. ౧. ౮౨.

కండుర. సం. వి. ఆ. స్త్రీ. ౧ - తీఁట కలది - దూలగొండికీ. ౨. అత్యమ్లపర్ణికీ.

కండురము. సం. విణ. (అ. ఆ. అ.) తీఁట కలది. వి. అ. పుం. ౧. కందకీ. ౨. కాఁకరకీ.

కండువా. (హిం. ఖండ్వా.) వి. ౧. ఉత్తరీయము, పైని వేసికొనెడు బట్ట.

సీ. చిటిగోరు నెల దాఁటి జీరాడుములకపూవన్నియకండువావల్లెవాటు. బహు. ౪. ౧౭౮. (చి. ని. పా.)

౨. అడ్డమాలము. (శ. ర - కండువాదూలము = అడ్డదూలము అని బ్రా.)

కండువు. సం. వి. ఉ, ఊ. స్త్రీ. ఖర్జువు, దురద.

కండూకరి. సం.వి.ఈ.స్త్రీ.శూకశింబి,దూలగొండికీ.

కండూఘ్నము. సం. వి. అ. పుం.–తీఁటను పోఁగొట్టునది–౧. ఆరగ్వధము, రేలకీ. ౨. సిద్ధార్థము, తెల్లావలు.

కండూతి. సం.వి.ఇ.స్త్రీ.౧.దురద,తీఁట.౨.కచ్ఛువు, తీఁటకుఱుపు,గజ్జి.౩.(దురదపోవుటకై)గోఁకుట.

కండూమక. సం. వి. ఆ. స్త్రీ. కీటభేదము.

కండూయ. సం. వి. ఆ. స్త్రీ. ౧. దురద. ౨. (దురదపోవుటకై) గోఁకుట.

కండూయకుఁడు. సం. వి. అ. పుం. (దురదపోవుటకై) గోఁకువాఁడు.

కండూయనము. సం. విణ.(అ. ఆ. అ.)–తీఁటపోవుటకు–గోఁకునది. వి. అ. న.(తీఁటపోవుటకై) గోఁకుట, రాచుట.

కండూయని. సం.వి.ఈ.స్త్రీ.–(దురదపెట్టినప్పుడు) గోఁకుటకు సాధనమైనది–నల్లయిఱ్ఱికొమ్ము, మొ.

కండూయిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) –దురదపోవుటకై – గోఁకువాఁడు.

కండూయితము. సం. విణ. (అ. ఆ. అ.) –దురదపోవుటకై–గోఁకఁబడినది. వి.అ.న.(దురదపోవుటకై) గోఁకుట.

కండూర. సం.వి. ఆ. స్త్రీ–తీఁటకలది–దూలగొండి, కండురకీ.

కండూరము. సం. వి. అ. పుం–తీఁట కలది–కంద, సూరణముకీ.

కండూలము. సం=కండూరము.

కండె(డియ) వి. ౧. ఊఁచకు చుట్టిననూలిచుట్ట.

చ....అన్వేలఁది యోర్పునఁ గండెలు చుట్టునేర్పునన్. హంస. ౨. ౨౩. శుక. ౨. ౮౨౩.

౨. పేనిననూలిచుట్ట (శ.ర.) ౩. జొన్న మున్నగువానికంకి.

ఉదా: మొక్క–జొన్నకండె.

ర=కండెము.

సీ.కండె దిరిగి యుక్కుఁగంబాలతో మాఱుమల
యుబాహువులయగ్గలికతోడ.పరమ.౩.౮౭.

సీ. గుండెలుఁ గండెలు గోళ్లను గీళ్లను దొడలు
ను మెడలుఁ దుత్తుమురు గాఁగ. అచ్చ. రా. యు. ౧౩౪.

కండెము. వి. వ్యాయామముచే గట్టిపడి కండెవలె పుష్టమగుభుజాదులందలిమాంసఖండము.

చ. చనుఁగవ సాముకండెపుఁబిసాళియురంబున
సారె కాననే,మన సునుచున్.... విజ. వి. ౧. ౧౦౯.

సీ. కండెముల్ దిరిగి బల్ కొండలు దాపించినటు
వలె నెగుబుజా లతిశయిల్ల.సారంగ..౨.౮౨.

కండోలము. సం. వి. అ. పుం. ౧. పిటకము, గంప. ౨. ఉష్ట్రము, ఒంటె.

కండోలవీణ. సం. వి. ఆ. స్త్రీ. మాలలు వాయించు ఒకవిధమగువీణె, చండాలవల్లకి.

కండోలి. సం. వి. ఈ. స్త్రీ. కండోలవీణ.

కండ్రిక. వి. (సం. ఖండః.)౧. ముక్క, తునియ.

సీ. గడియలోపల మూఁడుకండ్రికలైతాడుధరఁ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గూలఁ ద్రొట్టె మేధావిభట్టు. అప్ప.౨.౩౬౯.

౨. భూఖండము. (వా.)

కండో్వఘము. సం. వి. అ. పుం. శూకకీటము,కంబళిపురుగు, గొంగళిపురుగు. (దీనిని స్పృశించిన మిక్కిలి దురద గలుగును.)

కంత=క్రంత². (బ్రౌ.) వి. ౧. రంధ్రము.

క. తొమ్మిదికంతలతిత్తికి, నిమ్మగుసొమ్ములును గల
ము నేటికిఁ జెపుమా,నమ్మకు దేహము నా దని
...వేమ. ౧.౨౭౮.

౨. సందు.

గీ. బాగులే యిట్టినెఱ వైనప్రాపు గల్గి, యల్పు
లకు లొంగి తిరుగ లేమయ్య మేము,కర్మమా
మాకు గజ మెక్కి కంతఁ దూఱ. సిం.నార.
౬౬. (నిర్ధారకప్రయోగములు లేవు.)

కంతము. సం. విణ. (అ.ఆ.అ.) సుఖయుక్తము, హాయిగా నుండునది.

కంతి=కణఁతి.వి.(సం. గ్రంథిః.) ౧.గడ్డవలెఁబుట్టెడురోగవిశేషము.

(ముసలిజంగమయ్యవర్ణనము) సీ. వణఁకెడు
శిరమును బెణఁకెడుగమనంబు భగ్నదంతావళి
పక్క కంతి. చెన్నబ.౨.౨౯. ఆం.భా. ౨.౮౪.

౨. బొప్పి, బుడిపి.

ద్వి. దుడ్డున వీఁపు కంతులు గట్ట మోఁది. ద్వి.
హరిశ్చ. ఉ. ౧౫౦౩.

కంతు. వి. గడువు, నిర్ణీతకాలము. (శ. ర.)

కంతుఁడు. సం. వి. ఉ. పుం. మన్మథుఁడు.

గీ. కంతుఁడును నీ విధుండు నొక్కంతవారు.
నైష. ౭. ౧౮౯.

కంతువు. సం. విణ. (ఉ.) సుఖము కలవాఁడు. వి. ఉ. పుం. ౧. హృదయము. ౨. గాదె.(వై. ని.)

కంథ. సం. వి. ఆ. స్త్రీ. ౧. చింపిగుడ్డలను గూర్చి కుట్టినబొంత. ౨. మట్టిగోడ. ౩. గ్రామము,ఊరు.

కంథటిక. సం. వి. ఆ. స్త్రీ. కంథ, బొంత. (వై. ని.)

కంథరి. సం. వి. ఈ. స్త్రీ. వాఁడిముండ్లు గలయొకానొకవృక్షము.

కంథారి. సం = కంథరి.

కంథావాటము. సం. వి. అ. పుం. ప్రాకారము. (త్రి. ని.)

కంద. వి. (సం.కందః. త. కండై.) కందమొక్క, సూరణము.

గీ. కంద యన సూరణాఖ్యమా గరళకంఠ.
ఆం. భా. ౨. ౮౧.

గీ. ... ఉల్లి కంద,పసుపుఁదోఁటలు ... నీలా.
౨. ౫౮.

ఏ. కందదుంప.

గీ. ఇంత బతిమాల మా కేలయెట్టు లైనఁ,గాని
శుభకంద కందకు లేనిదూల,బచ్చలికి నేల
గల్గు నోపరమపురుష. సిం. నార. ౫౯.

సీ. కంద పసుపు మొదల్గాఁగలయవి యేకవచన
మై నిజమూలవాచ్యములగు.ఆం.భా.౨.౪౧.

కందఁబాఱు=కందు¹. (కందన్ + పాఱు.)

(నల్లపడు)

సీ. లలితముక్తాహారగుళికాకలాపంబు ఘ్రాణా
నిలంబునఁ గందఁబాఱె. నైష. ౨. ౧౧౯.

కందకము. వి. అగడిత, పరిఖ.

కందగుడూచి. సం.వి.ఈ.స్త్రీ.ఒకదివ్యమతిప్పతీఁగ.

కందటము. సం. వి. అ. న. తెల్లకలువ, శ్వేతోత్పలము.

కందనకా(గా)య. వి. గుండెకాయ.

వ...కారిజమున్ గందనకాయ క్రొవ్వు మొద
లగు మిగుల మెత్తనిపలలభిత్తంబు లందుఁ
గ్రందుకొనన్ గ్రుక్కి. మనుచ. ౪. ౬౦.
ఆం. భా. ౨. ౧౩౨. ఆను. ౪.౨౩.

కందన(ణ)ము. వి. మల్లబంధవిశేషము, ముప్పదిరెండువిన్నాణములలో నొకటి.

హంస.౧ ౨౦౬.ప్రబంధ.౮౭.ఆం.భా.౨.౨౦౯.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కందఫల. సం. వి. ఆ. స్త్రీ. పొట్టికాఁకర, చిఱుకాఁకర!.

కందబహుళ. సం. వి. ఆ.స్త్రీ. త్రిపర్ణికావృక్షము.

కందము^{1}. వి. (సం. స్కంధః.ప్రా.ఖంధో)పశువుల మూఁపు, మూఁపురము.

ఉ. కందము లప్పళించి తురగంబుల నించుక
నిల్పు...భార. విరా. ౫. ౬౯.

(ఇట్టిపోతులు) ఆ. కప్పు నెట్టి వెన్ను కందంబు సమముగాఁ,బొదలి జోళ్లు గట్టి పోరుచుండి,మలయుఁ గాని పోవు మానిసిఁ బొడగన్న.మనుచ. ౪. ౨౩. ప్రబంధ. ౧౩౩.

కందము^{2}. వి. (చి. ని-సం. స్కందకమ్ =ఆర్యావృత్తభేదము-విల్యమ్సు.సం.వి.అ.పుం-అని శ.ర.) మాత్రాబద్ధపద్యవిశేషము, జాతులలో నొకటి.

క. కందములఁ బ్రాసగణయతు,లందముగాఁ గవిత
నెంద ఱల్లరు వినునీ,కందంబులు రసవన్మా,కం
దంబులు ... కవిచా. ౧౦.

సా. కందము చెప్పినవాఁడు కవి,పందిని బొడిచినవాఁడు బంటు.

కందము. సం. వి. అ. పుం. న. ౧.కందగడ్డ. ౨.గడ్డ. ౩. నీరుల్లి. ౪. గ్రంథి, కంతి. ౫. తామరదుంప. పుం. ౧-నీటిని ఇచ్చునది-మేఘము. ౨. యోని రోగభేదము.

కందమూలము. సం. వి. అ. న. మూలకము, ముల్లంగి!.

కందర. సం.వి.ఆ.స్త్రీ.౧.గుహ.౨.గుహవంటికనుమ.

కందరము. సం. వి. అ. పుం. న. ౧. గుహ. ౨.గుహాకారముగ నుండుకొండలనడిమిప్రదేశము, కనుమ. పుం. అంకుశము. న-జలముచేత నేలఁ జీల్చికొనివచ్చునది-౧.అల్లము.౨.అంకురము, మొలక.

కందరాకరము. సం. వి. అ. పుం - గుహలకు స్థానము-పర్వతము.

కందరాలము. సం. వి. అ.పుం. ౧.గర్దభాండవృక్షము, గంగరావి!. ౨. ప్లక్షము, జువ్వి!. ౩.కొండగోనుగు!.

కందరి. సం. వి. ఈ. స్త్రీ=కందర.

కందరికము. వి.కంథాస్తరణము,నర్తకులుకూర్చుండుటకు వేసికొనుబొంత. ఆం. భా. ౨. ౨౬౭.

కందరోద్భవ. సం. వి. ఆ. స్త్రీ- గుహలలోఁ బుట్టినది-౧. క్షుద్రపాషాణభేది!. ౨. గుహూచీభేదము, ఒకజాతి తిప్పతీఁగ.

కందరోహిణి. సం.వి. ఈ. స్త్రీ. గుహూచీభేదము!.

కందర్పకూపము. సం. వి. అ. పుం. ఆఁడుగుఱి.

కందర్పజీవము సం.వి.అ.పుం-మన్మథవికారమును పెంచునది-పనసచెట్టు.

కందర్పభోగులు. సం. వి.అ.పుం.బ.ధాన్యభేదము.

వ. వెండిగుండ్లు బొంతమడమలు కూటికుప్పలు
కారుసంపెఁగలు కందర్పభోగులు గజపతి
లాగీలు బొందడీలు.ప్రబంధ. ౧౧౨.

కందర్పము. సం.వి.అ.పుం.(సంగీ.)ధ్రువకభేదము.

శ్లో. త్రయోవింశతివర్ణాంఘ్రి ర్ధ్రువః కందర్పసం
జ్ఞకః (కల్ప.)

కందర్పముసలము. సం. వి. అ. పుం. మగగుఱి.

కందర్పశృంఖలము. సం. వి. అ. పుం. ఒకానొక రతిబంధము.

శ్లో. నారీపదద్వయం న్యస్య కాంతస్యోరుద్వ
యోపరి,కటిం చోద్దోలయే దాశు బంధః కం
దర్పశృంఖలః. (రతిమంజరి.)

కందర్పుఁడు. సం. వి. అ. పుం. మన్మథుఁడు.

కందలత. సం. వి. ఆ. స్త్రీ. మాలాకందము!.

కందళము. వి.ఎద్దువీఁపుపైవేసెడుగంత.(బ్రా.శ.ర.)

కందళ(ల)ము. సం.వి.అ.పుం. న.౧. నవాంకురము, క్రొత్తమొలక. ౨. అవ్యక్తమధురధ్వని. ౩. ఉపరాగము, సూర్యచంద్రులగ్రహణము.౪. అపవాదము, నింద. ౫.కపాలము. ౬.కదళీభేదము,౭.శా

నొకఅరఁటికి.(కల్ప.)పుం.౧.బంగారు.౨.కలహము;వాగ్యుద్ధము.౩. కందగడ్డ.

కందళి(లి). సం.వి. ఈ.స్త్రీ. ౧. పెక్కాము. ౨.గుల్మభేదము, ఒకవిధమైనపొద. ౩. ఒకజాతి లేడి. ౪. నవాంకురము, క్రొత్త మొలక. ౫. అవ్యక్తమధురధ్వని. ౬. ఉపరాగము, సూర్యచంద్రులగ్రహణము. ౭. అపవాదము, నింద. ౮. కపాలము ౯.తామరగింజ. ౧౦. అరఁటికి. (కల్ప.) వి. న్ .పుం. ఒకజాతిలేడి. (క్షీరస్వామి.)

కందళించు. సం. అ.క్రి. ౧.అంకురించు, మొలచు. (బ్రా. శ.ర.) ౨. వికాసము నొందు; సంతసించు.

గీ. సకియ మది నెంచి తమి మించి సంభ్రమించి,
కరము లడరించి తెరవంచి కందళించి,పొంచి
తిలకించి పులకించి పొలుపుఁ గాంచి, కాంచె
రోహిణి చంద్రుని గాంచినట్లు.బిల్హ.౨.౭౪.

శా. ఎండే డెందము కందళించు రహిచే ... మనుచ. ౨. ౬౨.

కందళికము=కందళము.

సీ. గూటపుఁదిరుగుళ్లఁ గొలికిదామెనత్రాళ్లఁగం
దళికముఁ గోలె కదురుకోల.హంస.౫.౯౮.
(శ. ర. పా.)

కందళితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. వికసించినది, విరిసినది. ౨. మొలకెత్తినది; పయికివచ్చినది.

కందళీకుసుమము. సం. వి. అ. న. ౧. శిలీంధ్రము, పుట్టగొడుగుకి. ౨. అరఁటిపువ్వు.

కందవర్ధనము. సం.వి.అ.పుం.సూరణము,కందగడ్డ.

కందవల్లి. సం. వి. ఈ. స్త్రీ. ఆఁగాఁకరకి.

కందశాకము.సం.వి.అ.న.దుంపకూర.(కంద, మొ.)

కందసారము. సం. వి. అ. న. ఇంద్రునితోఁట, నందనము. (త్రి. ని.)

కందాయము. వి. జ్యేష్ఠమాసము మొదలు నాలుగేసిమాసములకాలము.

సీ. ఆయతి కారు కందాయ మనంగ జ్యేష్ఠాది
మాసచతుష్టయంబు దనరు.ఆం. భా. ౧.౮౬.

కందారి. వి.ఒకానొకచెట్టు, తీక్ష్ణకంటకకి.(శ.ర.)

కందాహ్వము. సం. వి. అ. పుం. కందగడ్డ.

కందాలువు. సం. వి. ఉ. పుం. ౧. కాసాలువుకి. ౨. భూమికందము, త్రిపర్ణికకి.

కంది. వి. సస్యవిశేషము, తువరికి.ఆం.భా.౨.౨౩౫. బ. ధాన్యవిశేషము. భీమ. ౩. ౫౭.

కంది. సం. విణ. (న్. నీ. న్) గడ్డ కలది. వి.న్. పుం. కందగడ్డ. ఈ. స్త్రీ. కంతి, మాంసగ్రంథి.

కందిరి. సం. వి. ఈ.స్త్రీ.సోఁకుడుముడుఁగు మొక్క, అత్తపత్తికి.

కందు^{1}. అ. క్రి.(క.కందు.) ౧.తప్తమగు;తాపము నొందు.

క. కందు గలపసిఁడి గాఁచినఁ,గంది వివర్ణమయి
నట్లు కౌరవుకాయం,బొందఁగ వివర్ణమైకడు,
వందె మనస్తాపహవ్యవహదాహమునన్.భార.
సభా. ౨. ౮౯.

క ...ధృతి చెడి, కంది మునీంద్రుండు దానిఁగవ
యం దివిరెన్. భార. ఆది. ౪. ౪౪.

౨. నొచ్చు.

గీ. మాలకరి పుష్పములు గోయుమాడ్కిఁ దేఁటి,
పువ్వుఁదేనియఁ గొనియెడుపోల్కి నెమరు,
గందకుండఁగఁ గొనునది కార్యఫలము.భార.
ఉద్యో. ౨. ౫౭.

ఉ...అరిం బ్రజల్,గందఁ గొనండు ... ఆము.
౨. ౪౦.

౩. వివర్ణత నొందు.

(క) తేజోవిహీన మగు.

గీ. తనకులంబునఁ బుట్టినధార్తరాష్ట్రు, లన్నదమ్ము
లతో విగ్రహంబు గొనుట, కుమ్మలించి వివ
ర్ణత నొందినట్లు,గంది యెంతయుఁ జెలువేదెఁ
జందురుండు. భార. ఉద్యో. ౨. ౧౦౭.

(చ) మ్లానమగు, వాడు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఆ. అతనికరతలద్వయామర్దితమ్ములై, కందియును
మహాసుగంధకుసుమ, తతులు తొంటియట్ల
తమకంపువిడువక,యుండు నతని తేజ మున్న
తంబు. భార. ఆర. ౨. ౧౯౬.

ఉ. అంటినఁ గందు మేను...హరి. ఉ. ౭. ౮౧.

(ట) మలినమగు.

గీ. కందు వారలనిట్టూర్పు గాడ్పు వేఁడి, ముకుర
ములు చారు మోహనమూర్తి యనఁగఁ,బరఁగు
దమయంతి చేతిదర్పణముదక్క. నైష.౧.౬౮.

(త) ఎఱ్ఱపడు.

సీ. గ్రాహదంష్ట్రాటంకికాశిఖాగ్రము సోఁకి కంది
నజఘనభాగంబుతోడ. గీ. వచ్చి తనకట్టె
దుర నున్నవానిఁ బుత్త్రుఁ, గాంచె ... కాశీ.
౪. ౬౯.

(వ్యవ)కోపముచేత వాని మొగము కంది కంనగడ్డ
యైనది.

౪. క్షీణించు, తగ్గు; కృశించు; పోవు; నశించు.

క. కొనియాడుఁ బితృగణంబులు, గొనియాడు
ఋషివ్రజంబు గురుసమ్మదముల్,జనియించు
వేల్పులకుఁ గం,దని పెంపున నరుఁడు గోవు
దానము సేయన్. కాశీ. ౨. ౧౯.

గీ. ఇంక నిచ్చోట నుండిన నేమికీడు,పుట్టునో
యొండుచోటికిఁ బోవ వలయుఁ,బూరియు
ను నీరుఁ గడుఁ బఱివోయెఁ బశులు,కందుచు
న్నవి మన కేలయిందునుండ. వి.పు.౭.౧౪౫.

గీ. పచ్చటామానికంబులపళ్లెరములఁ, బచ్చగం
దనికూర లేర్పడమిఁ జూచి,పెట్ట రని పెం
డ్లిపెద్దలు పెడముసెట్ట. నైష. ౬. ౧౨౨.

గీ. పచ్చ గందనిపైరుల...దశా. ౧. ౧౧౩.

౫. కోపించు.

చ. అనిమిషనాథుఁ జిట్టిపనికై ననుఁ బంపెఁ
దదీయకార్య మే,యనువునసైనఁ జేసి హృద
యంబున సంతస మందఁ గందునో,మునివరు
మోసపుచ్చుటకు ముందఱ నిల్వ నతండు రేఁగినె,మ్మనమునఁ గందునో చనుట మానితి నేని
బలారి గందునో. చిత్రభా. ౨. ౧౧౨.
భాగ. ౮. ౩౨౦.

విశే. నల్లనిది, కృష్ణవర్ణముకలది.

సీ. చెంగావివలిపంబు చెలువార ధరియించి దళ
ముగా మేన గందంబుఁ బూసి,కందుదుప్పటి
గప్పి యందియ డాకాలఁ గీలించి...వచ్చె
నొకఁడు. ద్వా. ౧౦. ౮౩.

వి. ౧. నల్లమచ్చ, కళంకము.

సీ. ఇందుబింబముమీఁదికందుచందంబునఁ గురు
లు నెమ్మొగమున నెరసియుండ. భార.విరా.
౨. ౧౩౮, ౫౨.

౨. మాలిన్యము; నలుపు.

క.కందు గలపసిఁడి గాఁచినఁ, గంది వివర్ణమయి
నట్లు...భార. సభా. ౨. ౮౯.

శా.నీడ ల్వాఱుపసిండి మేడలపయి న్నీలాలకల్
పుట్టచెం,డాడన్ దాఁకినకందు గానిళశియం
దంకంబు గాదు... రాజశే. ౧. ౪౫. ఆం.
భా. ౧. ౧౦౮.

౩. సంతాపము; దుఃఖము.

క...మది,కం దంతయుఁ బాపి ... నా. పంచ.
౪. ౯౯.

శా. ...మదికం దెల్లన్ దెగన్ బుచ్చఁగా, నీ
పెం పార్యజనంబు మెచ్చ ధృతి కుస్నేషంబు
గావింపవే. నిర్వ. ౯. ౭౮.

౪. దోషము; లోపము.

గీ...కందు లేని,యెల్లసిరులకు నెల్లయై ... కకు.
౧. ౧౦౭.

గీ. కందు లేనిమనీషి...సీతారా. ౨. ౧౫౦.

చ ... పుష్టి యేమియుం,దనువునఁ గందు చూప
మి...పరమ. ౨. ౧౭౩.

౫. సెగ, కాఁక, తాపము. ఆం. భా. ౧. ౪౯.

జ:-కందఁబాఱు, కందువాఱు.

కందు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గఁ గలఁడె కందు గదా... మొ. రా. బాల. ౪౬.

గీ. నిసు వనంగను బిల్ల నా నిసుఁ గనంగఁ, గూన
యనఁ గందు నాఁగను గొదమ యనఁగఁ,
దిర్యగర్భకములు గాను దెలియవలయు. ఆం.
భా. ౨. ౯౯.

కందుఁడు. వి. (సం. స్కందః.) కుమారస్వామి.

గీ... కందుఁడు కొమరసామి, యనఁగ గుహనా
మధేయంబు లమరు సాంబ. సాం. ని. దేవ. ౮.

కందుకము. సం. వి. అ. పుం. న. ౧. చెండు, బంతి. ౨. తలగడ, దిండు.

కందురీఁగ. వి. (కందురు^{1} + ఈఁగ) = కందురు^{1}. ఆం. భా. ౨. ౯౫.

కందురు^{1} = కడుఁదురు, కణుఁదురు. (సం. గంధోలీ, గండోలీ.) ఎఱ్ఱతుమ్మెద, కందుకీఁగ. (శ.ర.) జ: కందుకీఁగ.

కందురు^{2}. వి. తృణవిశేషము. ప్రబంధ. ౨౦౧.

కందువ. వి. ౧. ప్రదేశము, స్థానము.

క.... ఈ, లోకమున నిట్టిచరితం, బేకందువనై
నఁ గలదె యెవ్వరికైనన్. నిర్వ. ౧౦.౭౭.

(క) నివాసస్థానము.

ఉ.... ధర్మముల కెల్లను గందువ ధర్మరాజు ...
నైష. ౪. ౩౫.

మ. దయకుం గందువ దానకేళి కిర వంతశ్శుద్ధి
కిన్ జన్మభూ, మి... రామా. ౧. ౯౨.

(చ) సంకేతస్థలము.

ఉ. కోటలు బొమ్మరిండ్లు మఱి కొండలు తాపలు
దివ్యదృష్టికిన్, గాటుకలంధకారములు గాఁ
జని కందువపట్లఁ బాంసులా, పాటలగంధు
లొంది రుపభర్తలతో మణితాదు లైనజం,
జాటము లేనికూటముల సాహసకల్పలతా
ఫలంబులన్. కవిక. ౪. ౧౦౩.

(ట) ఏకాంతస్థలము, రహస్యస్థలము.

క. అందులఁ పగినగృహంబుల, కందువ లన్ని
యును వెదకఁగా నొకచోటన్, జందనపు
మందసంబునఁ, గుందనపుంగిన్నె గాంచి కొ
ని చని దానిన్. వైజ. ౪. ౭౨.

౨. జాడ, ఆనవాలు, గుఱుతు.

(అశ్వత్థామ) మ. పరవీరావళియిండ్లకందువ లె
డం బాటించుచుం బోయినన్. భార. సౌ.
౧. ౧౬౧.

ప. అచ్చోటి పెద్దలవలనం గందువ యెఱింగి చని
తత్పుణ్యాశ్రమంబుఁ బ్రవేశించిరి... కాశీ.
౨. ౪౨.

౩. మర్మము, కీలు.

క. ఛందోలంకారాదుల, పొం దెఱిఁగిన నెద్ది లేక
పొసఁగదు కవితా, సుందరత శక్తి యది యా,
కందువ తెగ నెఱుఁగువాఁడె కవివరుఁ డెం
దున్. కావ్యా. ౩. ౭౭. కాశీ. ౧. ౭.

౪. తెగ, సంఘము.

లయగ్రాహి. ... నిలింపమునిబృందములు... దితి
నందనులతోడన్, బొందువడ సంధి యొక
చందమునఁ జేసి రిరుకందునలవారు... వి. పు.
౧. ౧౮౩.

౫. చమత్కారము.

గీ. కలికిచూపుల మాటలకందువలను, జేరిక లొ
నర్చి మేకొనఁజేసి వాని, నెనసి యప్పుడె దే
వరయిల్లు పడుక, యిల్లు గావించె నంతఁ బూ
ర్ణేందువదన. శుక. ౨. ౪౩౧.

ఉ. కాయజుతూపు లమ్ముదురు కందువమాటలఁ
బుష్పలావికల్. విజ. వి. ౧. ౧౪. ఆం. భా.
౩. ౩౨.

౬. ఋతువు, కాలము.

మ. ఇవముంగందువలన్ జలంబునను నట్టెండల్
వెసం గాయువే, సవులన్ బంచమహాగ్నిమ
ధ్యమున... నిల్చి చేసెఁ దపమున్ ... పి.
శకుం. ౨. ౧౧౨.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. వానకందువను దివారాత్రములు జలధారల
బయళులఁ దడియు చుండి. నిర్వ. 3. ౬3.

౨. శపథము, ప్రతిజ్ఞ.

చ...ఋశ్యమూకమునఁ గందువ సేయనె యగ్ని
సాక్షిగా, శపథము చేసి తప్పి యిట సంతత
దారరతానుభూతి మోహపడుచునున్న వాఁ
డవు...భా. రా. కిష్కిం. ౪.౭౫.

౩. కౌశలము, నేర్పు.

వ...సారథ్యంబు సేయువాఁడు లేమికి విషాదం
బు నొందిన నీకందువసైరంధ్రి చెప్పినం బ్రి
యం బంది నిన్నుఁ దోడ్తేర నన్నుఁ బనిచిన
...భార. విరా. ౪. ౨౯.

శ్లో. ఆచచక్షే హయజ్ఞానే సైరంధ్రీ కౌశలం
తవ. సం. భార. విరా. 3౭. ౧౧.

కందువచుట్టము=ప్రియబంధువు.

క. కందువచుట్టమవై మది,కందంతయుఁ బాపి
మీఁదఁ గలభాగ్యము నా,కందించి మనుపఁ
దలఁచితి...నా. పంచ. ౪. ౯౯.

కందువదృష్టి=దివ్యదృష్టి.

(చ్యవనుఁడు)ద్వి.పొందారఁ గరుణతోఁ బూఁ
బోఁడి నెత్తి, కందువదృష్టిని గడఁగి లోఁ
జూచి, ప్రతిపక్షదమనుండు ... పుత్రుండు
నీకు, నగుఁగాక కాళింది యనుచు దీవించె.
రం. రా. బాల. ౭౦ పా. ౨౭ పం.

కందువాఱు=కందు¹.(కందు¹+పాఱు)అ. క్రి.
(మలినమగు)

సీ. కందువాఱినమించుగచ్చుటద్దమువోలె విధు
మండలము కాంతి వీడుకొనఁగ.హర.౭.3౦.
(వివర్ణత నొందు.)

వ.వెలవెలఁబాఱె మేఘ మరవిందవిరోధియుఁ
గందువాఱె నా,కులపడెఁ గల్పశాఖి ...
నరస. ౨. ౭౦. (కలంకము కలదియగు అని
రెండవయర్థము.)

కందువు. సం. వి. ఉ. పుం. స్త్రీ. ౧. పెనము. ౨.
నూలుబంతి. 3.పాకశాల, వంటయిల్లు. (శే.ని.)

కందుశాల. సం. వి. ఆ. స్త్రీ. వేఁపుడుపని చేయు
శాల.

కందెన,కందియన. వి. బండియిరుసునకుఁ బూసె
డుమసి.

సీ.బండికందెనతోడఁ బ్రతివచ్చుమైచాయ నీలి
పచ్చడముతో మేళవింప. నైష. ౭. ౯3.

క. ఇరుసునఁ గందెనఁ బెట్టక,పరమేశ్వరుబండి
యైనఁ బాఱదు సుమతీ. సు. శ. 3౦.

ఆ. తెఱఁగు లరసి పువ్వుఁ దేనెకందెన వెట్టి.వీర.
౨. ౯౪.

సీ. ... కందియనలు పూసి గుజ్జెంబులు పూన్చి
మీఁద, నాయుధంబులు నించి ... కు. సం.
౧౨. ౭౮౪.

('బండికన్నులకుఁ బట్టించుచమురు' అని ఆం.
భా. ౨. ౨౦౨.)

కందెఱ. వి.(కన్ను+తెఱ)నేత్రచ్ఛదము, ఱెప్ప.

మ.మఱునాఁ డంధకవృష్ణిభోజయదుసామంతా
గ్రణీసేన గం,దెఱగా...కొం,ద అమాత్యుల్
దనుఁ జుట్టి రా నమరె నాస్థానంబునఁ గృ
ష్ణుఁడు...ఉ. హరి. ౨. ౮౪.

కందోటము. సం. వి. అ. పుం. తెల్లగలువ. న
ల్లగలువ. (కల్ప.)

కందోతము. సం. వి. అ. పుం. కుముదము, తెల్ల
గలువ.

కందోద్భవ. సం. వి. ఆ. స్త్రీ. గుహూచీభేదము,
గడ్డగలతిప్పతీఁగ.

కంధము. సం. వి.అ.పుం.౧. మేఘము.౨. ముస్తె.

కంధర(ము). సం. వి. ఆ. స్త్రీ-శిరస్సును ధరించు
నది-మెడ.

కంధరము. సం. వి. అ. పుం. ౧-నీటిని ధరించు
నది-మబ్బు, మేఘము. ౨. ముస్తె. 3. మారిష
శాకము, నీటిచిర్రికూరకీ.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కంధి. సం. వి. ఇ. పుం-జలము దేనియం దుండునో అది-సముద్రము, కడలి. స్త్రీ-తల దేనిపై నుండునో అది- మెడ.

కంప. వి. సుడుము, కంటకాదిభారము.

వ...కంపమండలు త్రోచి...మనుచ. ర. ౩౮.

సీ. వాట మా దవనంపుఁదోఁటకంపనెలుగు తొలఁగి పో నెవ్వరో త్రోచినారు. శుక. ౧. ౨౭౮. ఆం. భా. ౨. ౩౭.

ఉదా: ప్రత్తికంప, ముండ్లకంప.

కంపగట్టు=కంచెవేయు.

క...చెట్టుచేమలు, కానంబడ నఱకి కంపగట్టిన పిదపన్. విప్ర. ౨. ౧౯.

కంపకోట=వెదురు మున్నగువానిచే తోఁటమొదలగువాని రక్షణార్థము చుట్టు ఏర్పఱుపఁబడిన ఆవరణము, ప్రాచీనము.

కంపగోడ=కంపతో గోడవలెచుట్టు ఏర్పఱచిన కంచె. (బ్రౌ.)

కంపతోడుగు=కంపలకట్ట. (సేద్యగాండ్రు చల్లిన గింజలు కప్పువడుటకై పొలముపైఁ బెట్టి దీని నీడ్తురు.)

గీ. కంపతోడు గీడ్చిన ట్లేదు కానఁ జన్న, తెరువెఱుంగుచు...మనుచ. ర. ౫౪.

కంపవెట్టు = కంపలుగలదిగాఁ జేయు; పాడువెట్టు.

సీ. పొంచి యెంతయుఁ దోడఁబుట్టినదానిల్లు కంపవెట్టినమహాఘనుఁడు వీఁడు. బిల్హ. ౨. ౬౫.

కంప. సం. వి. ఆ. స్త్రీ. కంపము, వణఁకు, కదలిక.

కంపనము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. వడఁకునది, కదలునది. ౨. వడఁకించునది, కదలించునది. వి. అ. పుం. ౧. శిశిరఋతువు. ౨. అస్త్రభేదము. ౩. సన్నిపాతజ్వరవిశేషము. న. వడఁకుట.

కంపనీయము. సం. విణ. (అ. ఆ. అ.) కంపింపఁజేయఁదగినది.

కంపమానము. సం. విణ. (అ. ఆ. అ.) కంపించుచున్నది.

కంపము. సం. వి. అ. పుం. వణఁకు, కదలిక.

కంపరము. వి. ఘాటి, పాడె, శవవాహనము.

ద్వి. సన్నుతి మ్రొక్కిన సతి నేఁడు సచ్చె ... నీదీవనయుఁ దప్పనే యని వారు, పాదముల్ విడువక పలవరింపంగ... కంపరం బవనిపై దింపించి ...బస. పు. ౫. ౫౨౩ పం.

కంపలక్ష్మము. సం. వి. న్. పుం. గాలి, వాయువు.

కంపాకము. సం. వి. అ. పుం-చలించునది-గాలి.

కంపించు. సం. అ. క్రి. వడఁకు, చలించు.

మ. అతిఘోరంబు తమోభిధాననరకం బందుండి దుష్కర్ములు, గ్రతమశ్శీతనిరుద్ధులై యొఱలుచున్ గంపించుచున్. మార్క. ౨. ౬౬.

కంపితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. వణఁకినది, కదలినది. ౨. వణకింపఁబడినది, కదలింపఁబడినది. వి. అ. న. ౧. కదలిక, వడఁకు. ౨. వడఁకించుట, కదలించుట.

కంపితవ్యము. సం=కంపనీయము.

కంపిరుగుడు. వి. (కంపు+ఇరుగుడు) భస్మగర్భము. (చి. ని-కంపుటిరుగుడు. శ. ర.)

కంపిలు(ల్లు). సం. అ. క్రి. వణఁకు, కదలు.

మ. విని దైత్యేంద్రుఁడు మిన్ను ముట్టి సకలోర్వీభాగముం గంపిలన్, మనుజేంద్రుం దృణలీలఁ ద్రుంతు నని ... సీతావి. ౩. ౧౧౬.

కంపిల్లము. సం. వి. అ. పుం. రోచనిఅనుఓషధి. శాలిగ్రామనిఘంటువు. ౧౮౩ పా.

శ్లో. కంపిల్లే రోచనీ గుండా రక్తాంగశ్చంద్రకర్కశౌ. (వై. ని.)

శ్లో...కంపిల్లోరక్తచూర్ణకః (రాజని.)

కంపు. వి. (క. కంపు.) ౧. గంధము, వాసన.

చ. ...కం పెఱుఁగఁ జాలదు నాసిక జిహ్వయున్ జవుల్, గొన వెర వేదు.. నేఁ దొఱఁగినన్. భార. అశ్వ. ౨. ౩౧. (నేను=మనస్సు.)

క....ప్రియ మగుకంపు...భార. ఆను. ౫. ౬౨

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౨. సుగంధము, సువాసన.

ఆ. కంపు రూపుఁ దెలుపుఁ గలిగి యకంటక,భూరుహాదులందుఁ బుట్టినట్టి,పుష్పములఁ బ్రియంబుఁ బొంది కైకొండ్రు నిర్జరులు పూజనములఁ గురువరేణ్యా. భార. అను. ౪. ౫. బస. పు. ౪. ౨౬౭ పం.

౩. దుర్వాసన, దుర్గంధము. (చూ. కంపుఁదుమ్మ, కంపుటెలుక.)

గీ. కప్పురంపుఁగుదుటఁ గస్తూరిమెఱవుతో,నుల్లి నాటి చందనోదకములఁ, జెంప దాని కున్న కంపు వాయనిభంగి, నెంత యైన సల్వ దింతి మనసు. ద్వా. ౧. ౯౪.

సా: ఎవరికంపు వారి కింపు.

జ: కంపిరుగుడు, కంపుఁదుమ్మ, కంపుటెలుక.

కంపుఁదుమ్మ. వి. (కంపు+తుమ్మ) విట్ఖదిరము. (శ. ర.)

కంపుటెలుక. వి. (కంపు+ఎలుక) గంధమూషిక, చుంచు (చి.ని-కంపెలుక. శ. ర.)

కంపె=కుంపె. వి. (క. గంపె-శ. ర. బ్రౌ. లనుబట్టి పరుషాదిగా గ్రహింపఁబడెను.) తాంబూలపాత్రము.

సీ. తాంబూలపాత్రంబు తబు కంచనంగను గంపె యంచనఁగను గుంపె యనఁగ. గీ. జాలపల్లిక యనఁగను...ఆం. భా. ౨. ౧౬౬.

కంప్యమానము. సం. విణ. (అ. ఆ. అ.) కంపింపఁజేయఁబడుచున్నది.

కంప్యము. సం=కంపనీయము.

కంప్రము. సం. విణ. (అ. ఆ. అ.) వడఁకునది, కదలునది.

కంబమయ్య. వి. (కంబము+అయ్య)-స్తంభమున వెలసిన అయ్య- నృసింహమూర్తి.

సీ. ఒకటి యాజమునకు నున్నదందురు గాని కారెనుపోతును గాన మెచట, నలకంబమయ్యదా నైన దేమోకాని సింగ మొక్కటియైన సెలల లేదు. యయా. ౧. ౧౦౬.

కంబము. వి. (సం. స్కంభః. ప్రా. కంభో. క.కంబం. త. కంబ) ౧. స్తంభము, రాడు.

సీ...పంకంబులోనికంబంబు తర్కము...నైష. ౮. ౮౩. పారి. ౧. ౪౯.

౨. మల్లపరికరవిశేషము.

సీ. తత్సాధనంబులై తగుఁ గంబము కోణత ... ఆం. భా. ౨. ౨౦౮. ప్రబంధ. ౭౨.

జ. కంబమయ్య, కంబమురాయఁడు,కంబవల్లి.

కంబమురాయఁడు. వి. (కంబము+రాయఁడు) కంబమయ్య,నృసింహమూర్తి.యయా.౧.౧౨౦.

కంబరము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. సంపృక్తము,కలసినది. ౨. చిత్రవర్ణముకలది. వి.అ.పుం. చిత్రవర్ణము.

కంబళకము. సం. వి. అ. పుం. న. కంబళి, ఉన్నివస్త్రము.

కంబళపురీషము. సం.వి. అ.న-కంబళికి అంటిన మలమువలె నెంతశోధించినను విడువనిది-ఒకానొకలిట్టు. (తెనుఁగుగ్రంథములందే కనఁబడుచున్నది.)

ద్వి. మటుమాయలాఁడు కంబళపురీషంబు,పటికిరింతలపిల్లి పట్టినదొమ్మ,శుద్ధకష్టం డని చూపఱు దెగడ. ద్వి. హరిశ్చ. ఉ. ౪౭౪.

కంబళ(ల)ము. సం. వి. అ. పుం. ౧. కంబళి. ౨. (ఉన్నితో నేసిన) ఉత్తరీయము. (పయిని వైచుకొనుసాలువు, మొ.) ౩. గంగడోలు. ౪. కంబళిపురుగు. ౫. ఏనుఁగుపక్కెర, ఏనుఁగుమీఁద వేయుచిత్రకంబళము. ౬.ఒకజాతి లేడి.న.నీరు.

కంబళి(డి). వి. (సం. కంబళః. క. కంబళి) కంబళము, గొంగళి.

సీ. ... చనును గంబ. గీ. లంబు గొంగడి యనఁగను గంబళి యన. ఆం. భా. ౨. ౧౫౭.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. పిల్లఁగ్రోవులు నెక్కువెట్టినవిండ్లు కంబళ్లు దు
ప్పట్లును వల్లెత్రాళ్లు. శుక. ౨. ౫౪౫.

చ...కంబడిచింపులు...సారంగ. ౧. ౧౧౭.

వ...కటీయకంబడిప్రాఁత. ఆము. ౪. ౩౫.

కంబళిపురుగు=కంబళివలె నుండునొకానొక పురుగు, గొంగళిపురుగు. (శ. ర. వా.)

జ: కంబళిపండు.

కంబళి(లి). సం.విణ. (న్. సీ. న్.) కంబళము కలది. వి. న్. పుం. ఎద్దు. ఈ. స్త్రీ. ఒకజాతియాఁడులేడి.

కంబళి(లి)క. సం. వి. ఆ. స్త్రీ. ౧. చిన్నకంబళి. ౨. ఒకజాతియాఁడులేడి.

కంబళిపండు. వి. (√కంబళి.) పట్టుపురుగుచెట్టుపండు. (శ. ర.)

కంబళీ(లీ)యము. సం. విణ. (అ.ఆ.అ.) కంబళికి సాధనమైనది. (ఉన్ని.)

కంబవల్లి. వి. (√కంబము.) ౧.వడుగుకడపటిదినమునఁ జేయు స్తంభపూజ మున్నగుసంస్కారవిశేషము. (శ. ర-వడుగుకడపటిదినము. అని. ఆం. భా. ౨. ౧౬౯.)

౨. వివాహముకడపటిదినమునఁ జేయుసంస్కారవిశేషము.

సీ. యాజ్ఞికుల్ దక్షిణ లర్పింప రాజులై రల్లసద్ద
లిఁగంబవల్లినాఁడు. రా. వి. ౫. ౯౦.

కంబి. సం. వి. ఈ. స్త్రీ. ౧. దర్వి, గరిఁటె; తెడ్డు. ౨. వెదురుకమ్మి.

కంబు. వి. (క. త. కంబు.) సజ్జపైరు, గంటెపైరు. బ. ధాన్యవిశేషము, సజ్జలు, గంటెలు.

కంబు. సం. వి. ఉ. పుం. న. కంబువు, శంఖము.

ఉ. ...శృం,గారపువేణి వేణి యొడికంబగుకం
బు గళంబు కొమ్మకున్. ప్రబంధ. ౩౧౭.

కంబుక. సం. వి. ఆ. స్త్రీ. ౧. అశ్వగంధ, పెన్నేరుఁ. ౨. కంఠము.

కంబుకంఠ. సం. వి. ఆ. స్త్రీ=కంబుకంఠి.

కంబుకంఠి. సం. వి. ఈ. స్త్రీ. శంఖమువంటికంఠము గలయాఁడుది; ఆఁడుది.

కంబుకము. సం. వి. అ. పుం. ౧. సంకు, శంఖము. ౨. కంఠము.

కంబుకాష్ఠ. సం.వి.ఆ.స్త్రీ.అశ్వగంధ, పెన్నేరుఁ.

కంబుగ్రీవ(ము). సం. వి. ఆ. స్త్రీ. శంఖమువలె మూఁడు రేఖలు గలకంఠము.

కంబుపుష్పి. సం. వి. ఈ. స్త్రీ. శంఖపుష్పిఁ.

కంబుమాలిని. సం. వి. ఈ. స్త్రీ. శంఖపుష్పిఁ.

కంబువు. సం. విణ. (ఉ) చిత్రవర్ణముకలది, కర్బురము. (ఊ.) పరద్రవ్యాపహారి, దొంగిలించువాఁడు. వి. ఉ పుం. చిత్రవర్ణము. పుం. న. ౧. శంఖము, సంకు. ౨. కంఠము. ౩. సంకుగాజు, శంఖవలయము. ౪. నత్తగుల్ల. ఉ, ఊ. స్త్రీ. ౧. కంఠము. ౨. గొట్టమువంటియెముక, నలకము.

కంబూకము. సం. వి.అ.పుం.కండనము, తవుడు.

కంబోజము. సం. వి. అ. పుం. ౧. శంఖభేదము. ౨. గజభేదము. ౩. దేశభేదము. ౪. పున్నాగము, సురపొన్నఁ.

కంబ్వాత్తాయి. సం. వి. న్. పుం-శంఖమువలెఁ దెల్లనిపూర్వకాయముగలగ్రద్ద-గరుడపక్షి, బొల్లిగ్రద్ద.

కంభువు. సం. వి. ఉ. న. ఉశీరము, వట్టివేరు, బోరుగడ్డివేరు.

కంయము. సం.విణ. (అ. ఆ. అ.) సుఖాన్వితము, హాయిగా నుండునది.

కంసము. సం.వి. అ.పుం. న. ౧. కంచు. ౨. పానపాత్రము. ౩. ఆఢకము, మానవిశేషము (కే. ని-ద్వ్యాఢకము అని వై. ని.) ౪. హంస. (కే. ని.)

కంసకారుఁడు. సం.వి. అ.పుం. కంచుపనిచేయు ఒకానొకజాతివాఁడు, కంచరి.

కంసారాతి. సం=కంసారి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కంసారి. సం. వి. ఇ. పుం-కంసుని పగవాఁడు-కృష్ణుఁడు.

కంసాల. వి. స్వర్ణకారజాతి.

ఆ....కం,సాలజాతివాఁడు చాలఁ గీడు. భోజరా. ౫. ౩౨౨. (ఇటస్థిరవర్ణమునకు ముందు బిందువు కనఁబడుచున్నది.)

కంసాలి. వి. (క.కంసాళిక.)స్వర్ణకారుఁడు.

సీ. స్వర్ణకారాభిధ పరఁగుఁ బారసి యగసాలి
సౌన్నారి కంసాలి యనఁగ. ఆం. భా. ౨. ౨౯౪.

కంసాస్థి. సం. వి. ఇ. న. కంచు, కాంస్యము.

కంసికము. సం. విణ. (అ. ఈ. అ.) కంసమనెడి మానవిశేషము చేతఁ గొనఁబడినది.

కంసీయము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కంచునకు సంబంధించినది. ౨. కంచుపాత్రకుఁ బనికి వచ్చునది.

కంసుఁడు. సం. వి. అ. పుం. కృష్ణుని మేనమామ, ఒకానొక మధురాపురపురాజు.

కకందము. సం. వి. అ. పుం. బంగారు.

కకపాల=కక్కపాల. (సం. కక్షపాలః. ప్రా. కక్ఖపాల) ౧. బైరాగులు చంకను ధరించెడుసంచి.

సీ. కకపాలవెలిబూది గన్నులలోఁ బ్రామి బా
ధింతు రప్సరఃపల్లవకుల. హర. ౫. ౧౦.

సీ. కకపాల కేదారకటకముద్రితపాణిఁగుఱుచ
లాతాముతోఁ గూర్చిపట్టి. మనుచ.౧. ౪౯. ఆం. భా. ౨. ౧౭౭.

౨. మంగలపొది. ఆం.భా. ౨.౩౦౧.

కకపిక=కకాపిక, కకవిక, కకావిక. విణ.(సం. కాకపికాః. ప్రా. కాకపికా, కకవికా) చెల్లాచెదరు, మిక్కిలి చెదరినది.

ద్వి. వికవిక లేలె నివ్వెఱ లకుముకులు, కకపిక
లాయెఁ దక్కక పికవాణి. అ. మ. క. ౨. ౧౧౫ పా. ౨౦ పం.

కకపికపడు=చలించు.

క. ఒకపాటికలిమిచేతను, గకపికపడ కప్పులేక
కనకాభరణాం, శుకములగరగరికల నిం,చు
క తక్కువ గాక యతఁడు సుఖమున నుం
డున్. హంస. ౫.౧౫. (గర్వించు-అని భావము.)

కకవిక=కకపిక.

విణ. (తాఱుమాఱు, వ్యత్యస్తము.)

క. ఒకయూరికి నొకకరణము, నొకతీర్పరియై
నఁ గాక యొగిఁ దఱుచైనన్, గకవికలు గా
క యుండునె, సకలంబును...సు. ౮.౨౨.
(క్షుభితము, కలఁత నొందినది.)

చ. ప్రకటభవద్గభీరతకుఁ బారము లే దన నేల
నాదు ధై,ర్యకళిక చే గణింతు ననియద్రిసము
ద్భ్రమణచ్ఛలంబునం, గకవిక చేయఁగాఁ ద
లఁచి గంతులు వేయఁ గలంగ కబ్ధి దాఁ,బక
పక నవ్వినట్లు కనుపట్టె వికీర్ణపయఃకణప్ర
భల్. లక్ష్మీ. ౨. ౭.

కకాపిక=కకపిక.

విణ. (చెల్లాచెదరు.)

చ. ఇరువదిచేతుల న్వివిధహేతితతుల్ గొని
యొక్కపెట్ట కిం,కరులపయి న్నిగిడ్చినఁ గ
కాపిక లైరొకకొందఱు...ఉ.రా.౩.౩౩౫.

చ. పొలుపుగ రంగధామునకుఁ బువ్వులతోఁట
యొనర్చి తొంటి నా,కలిగినపాతకంబులు క
కాపికగా విడనాడి బ్రహ్మవే,త్తలఁ గని ము
క్తిఁ గాంతు...విప్ర. ౨. ౧౬. వరాహ. ౩.
౪౯. రా. వి. ౫. ౧౫.

కకావిక=కకపిక.

విణ.(చెల్లాచెదరు)

ఉ. ఈడితశక్తి సంగజగతీశ్వరుసైనికు లట్ల చెం
దుబెం,డాడఁగ నాత్మసైనికచయంబు కకా
వికలై కలంగి య,వ్రీడతఁ బాఱఁజొచ్చుట
యు...కళా. ౮. ౫౮.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

(క్షుభితము, కలఁత నొందినది.)

గీ. మెల్లనె కళావతీసతి మేలుకాంచి, ప్రక్క
వేఱొక్కమగఁడున్నబాగు దెలిసి, యక్క
యిది యేమి చోద్యమో యనుచు మిట్టి,పడి
కకావికరై యొండుకడకుఁ జేరి. శుక. ౧. ౨౨౩.

కకుంజలము. సం. వి. అ. పుం. చాతకపక్షి.

కకుందరము. సం.వి. అ.న. పిఱుఁదుమీఁదిగుంట.

కకుత్తు. సం. వి.ద్. పుం.స్త్రీ.౧ ప్రధానము, శ్రేష్ఠము. ౨. ఎద్దుమూఁపురము. ౩. రాజచిహ్నము. (ఛత్త్రచామరాది.)

కకుత్‌స్థుఁడు. సం.వి. అ.పుం-అసురులను జయించుటకు వృషభరూపుఁ డగు ఇంద్రుని కకుత్తు (మూఁపు)ను ఎక్కినవాఁడు-శశాదుని పుత్రుఁడగు పురంజయుఁడు.

కకుదము. సం. వి. అ. పుం. న. ౧. ప్రధానము, శ్రేష్ఠము. ౨. ఎద్దుమూఁపురము. ౩. రాజచిహ్నము. (చామరాది.) ౪. హస్తిమేఢ్రము.

కకుద్మంతము. సం. విణ. (త్. ద్మతీ. త్.) గొప్ప మూఁపురము గలది. వి. త్. పుం. ఎద్దు.

కకుద్మతి. సం. వి. ఈ. స్త్రీ.౧.పిఱుఁదు.౨.మొల.

కకుద్మి. సం. విణ.(న్.నీ.న్.) మూఁపురముగలది. వి. న్. పుం. ౧. మూఁపురము గలయెద్దు. ౨. రైవతుఁ డనురాజు.

కకుద్మికన్య. సం. వి.ఆ. స్త్రీ-రైవతునికూఁతురు-రేవతి.(ఈమె బలరామునిభార్య.)శిశు.౨.౨౦.

కకుప్పు. సం. వి. భ్. స్త్రీ. ౧. దిక్కు. ౨. శోభ, కాంతి. ౩. సంపెఁగదండ, చంపకమాల. ౪. పర్వతశిఖరము. ౫. శాస్త్రము. ౬. ప్రాణము. ౭.వాక్కు.

కకుభ. సం. వి. ఆ. స్త్రీ=కకుప్పు.

కకుభము. సం. వి. అ. పుం. ౧. వీణకు అమర్చిన సొఱకాయ. (వీణాప్రాంతవక్రకాష్ఠ మని కొందఱు-శబ్దగాంభీర్యమునకై వీణాదండముక్రింద నమర్పఁబడిన చర్మావనద్ధదారుభాండము అని మఱికొందఱు.)౨. ఏఱుమద్దికి.

కకుభాదని. సం.వి.ఈ. స్త్రీ. నలి,గువ్వగుత్తి,కపోతాంఘ్రికి.

కక్క. వి. (క. కక్క) పినతండ్రి. (వా.)

కక్కపాల=కకపాల.

(యోగులు మున్నగువారు చంకను దాల్చెడుసంచి)

గీ. కక్కపాలయుఁ గక్షభాగమునఁ బూని,...
ధరణిపతిపాలి కేతెంచెఁ దపసి యొకఁడు.
విక్ర. ౨. ౯౨.

కక్కరము. విణ. (సం. కర్కరః) కఠినము, మోటైనది.

ద్వి.ఎక్కుడు ముడిగిబ్బ యెమ్ములు సొమ్ము,కక్క-
రం బగుతోలు కట్టెడువలువ. ద్వి.భాగ. ౪.
(శ. ర.)

జ: కక్కరించు.

కక్కరించే. అ. క్రి.(√కక్కరము) మొఱుఁగు; పెద్దకేకలు వేయు.

(జంగమయ్యను) చ. కనుఁగొని డాయ వచ్చి
శునకంబువిధంబునఁ గక్కరించి యి, ట్లను...
చెన్నబ. ౨. ౩౦. (ప్రయోగాంతరము మృగ్యము.)

కక్కసపె(వె)ట్టు. స.క్రి. (కక్కసము+పెట్టు) బాధపెట్టు.

వ. ఇక్కరణి రక్కసులం గక్కసవెట్టి కాకుత్‌స్థుం డొక్కఘటికాచతుష్టయంబున ధనుష్టంకారఘోరంబుగా శరాసారంబు నిగిడించిన. రామా. ౪. ౧౯౨.

కక్కసము. విణ. (సం. కర్కశః. ప్రా.కక్కసో. త.కక్కచం.) ౧.కఱకు,వాఁడియైనది, తీక్ష్ణము.

గీ. కక్కసపువంకగోరులఁ ద్రొక్కిత్రొక్కి, కఱ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కుముక్కున నందంద కఱచికఱచి. పాండు. ౪. ౨౩౯.

౨. కఠినము, మోటైనది.

ఉ. అక్కట ధర్మమే గురునియాత్మజుఁ బట్టి ర
మింప నెంచ నీ,కెక్కడఁ బుట్టె నీమమత
యిప్పని శుక్రుఁడు విన్నసైఁచునే,నిక్కము
మోహ మున్న నతనిం గని వేఁడి పరిగ్రహిం
పుమీ,కక్కసపుందనంబు కొఱగా దని సారె
కు బుద్ధి సెప్పినన్. ఉ. రా. ౭. ౩౩౧.

౩. క్రూరము, ఘోరము.

ఉ. మ్రాఁకున నిద్రవోవ నరిమర్దనుపంపున వచ్చి
ఘూకముల్, గాకముల న్వధించె నిది కక్క
సపుంబని నిర్వహించు టె, ట్లీకడ ... వేం.
పంచ. ౩. ౧౧.

౪. ఇఱుకైనది.

ద్వి. కక్కసంబైన యిక్కడ నీవు మేము, నొం
డొరులకు మన మొద్దికై సరదు,కొండము ర
మ్మంచు...ద్వి. పరమ. ౧. ౪౪పా. ౬ పం.

వి. ౧. దుష్కరత్వము.

క. ఒక్కనివిరివికిని దొరల్, పెక్కండ్రే నొ
క్కనొకనివెంబడి ననుఁగుల్,పెక్కండ్రు ని
లువఁ బనులకుఁ, గక్కసమగు దింప నుంపఁ
గాఁ గాకుండున్. ఆము. ౪. ౨౧౪. (వ్రాఁ
తప్రతి పా.)

౨. కాఠిన్యము, నిర్బంధము; తైక్ష్ణ్యము.

సీ.చండభానుఁడు కక్కసముఁ జేసి మున్ను దా
మహి కిచ్చునప్పులు మరలఁ గొనియె. వైజ.
౧. ౯౭. (రెండర్థములకు నిదే యుదాహర
ణము.)

వ....తమ్ము నమ్ముదుసళ్లు ముందఱికి నూకి యక్క
క్క మ్రొక్కవే మనపాలివేలు పని బుజ్జగిం
చియు బొమలుగొని జంకించియు...కక్క
సాన నిట్లు మ్రొక్కించి. ఆము. ౪. ౩౫.

౩. కశాభేదము, ఒకవిధమైనకొరడా.

చ. అది గని సైనికుల్ కడుభయంబునఁ జేరి మ
హోపలంబులతో, నదికినరీతి నున్న సవనాశ్వ
ము ఘే యని కక్కసంబులన్, సదసదగాఁగ
వ్రేసియును జాటులఁ జెట్టియు నేమి చేసి
యున్, గదలుపలేక ... జై. భా. ౪. ౭౭.

జ: కక్కసపడు, కక్కసపెట్టు, కక్కసించు,
కక్కసిల్లు.

కక్కసించే. స. క్రి. (√కక్కసము) బాధించు, హింసించు.

ఉ....జనకపుత్రి నదల్పులఁ గక్కసింపఁగాఁ,
బోయెడిరాక్షసీనిచయముం గని క్రమ్మఱఁ
బిల్చి రాఘవప్రేయసికై దశాననుని పేరడఁ
గం గలఁ గంటిఁ బోకుఁడీ, యాయమ త్రోవ
నంచుఁ ద్రిజటాహ్వయదానవి మాన్పెఁ ద
త్త్వరల్. రామా. ౬. ౧౭౨.

గీ.కదిసి కురువీరు లభిమన్యుఁ గక్కసింప,నిక్కు
జిగి నొక్క మొగిఁ బెక్కుకుక్క లెక్క, పి
క్క ప్రక్కయు...చిక్కించుకొన స్రుక్క
నక్కటియును. రా. వి. ౩. ౬౬.

కక్కసిల్లు. అ. క్రి. (√కక్కసించే.) నిండు, క్రిక్కిఱిసియుండు.

ద్వి....పృథివి యాకసము, కక్కసిల్లఁగ ఱంతు
గలిగె నచ్చోట. ద్వి. సారంగ. ౧. ౧౫పా.
౮ పం.

కక్కి^{1}. వి. ముప్పదిరెండువిన్నాణములలో నొకటి.

వ. కక్కి కొక్కి సడొక్కర ... నృసింహంబు
నాది యగుముప్పదిరెండు విన్నాణంబులనా
ణెంబు పరీక్షించి... హంస. ౧. ౨౦౬.

కక్కి^{2}. వి. (క. కక్కి.) పినతల్లి. (వా.)

కక్కిత. వి. మల్లులవిన్నాణములలో నొకటి. ప్రబంధ. ౮౭.

కక్కిరిబిక్కిరి. విణ. తాఱుమాఱు. (శ. ర.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కక్కు^{1}=క్రక్కు. (క.త.కక్కు)స. క్రి. (కడుపులోనిది) వెలిపుచ్చు; వెడలించు.

ఉ. .... సయించునె కక్కినకూడు క్రమ్మఱన్. వైజ. ౨. ౧౦౦. (సహించు-ముద్రి.)

సీ.... సభలో నులూకుని బంచి యాడించినపరుసందనము,కక్కించి...భార.భీష్మ.౨.౩౯౭.

వి. కక్కుట, వాంతి; కక్కినపదార్థము. (బ్రౌ.)

జ: కక్కుఁదెవులు, కక్కుడు, కక్కువాయి.

కక్కు^{2}. వి.(√కఱకు?) అంపము మొదలగువాని పల్లు.

క. కక్కులకొడవలిపోలెన్.భోజరా. ౪. ౬౦. పి.శకుం. ౪. ౮౬.

కక్కుఁదెవులు. వి. (కక్కు^{1} + తెవులు) వాంతిరోగము.

కక్కుడు. వి.(√కక్కు^{1}) కక్కుట (బ్రౌ,శ.ర.)

కక్కుఱితి(ర్తి)=కక్కూఱితి. వి.(క.కక్కులితె. త. కక్కురీతి.) లోభము, ఆశ.

క. పొం దొందనిపలుకులు పలు,కం దగునే యోడి యకట కక్కుఱితి మెయిన్. హరి. ఉ. ౩. ౨౩౭.

చ...కడుపుఁగక్కుఱితిన్...ప్రభా.౧.౧౧౮.

చ.కిలుకులఁ బెట్టి వీరి నడకించి తొలంగెదమన్న వట్టిక,క్కుఱితియ కాని దైవ మనుకూలము గాదు...జై. భా. ౬. ౨౩౪.

కక్కుర్తిపడు=ఆశపడు. శివరా.౩.౭౨.

జ: కక్కుఱితికాఁడు.

కక్కుఱితి(ర్తి)కాఁడు=కక్కూఱితికాఁడు విణ. (√కక్కుఱితి) లోభి.

క. కక్కుఱితికాఁడు కార్యము, చక్కటి యెఱుఁగండు...నా. పంచ. ౧. ౩౨౦.

కక్కులము. సం. వి. అ. పుం. వకుళము, పొగడచెట్టు.

కక్కువాయి.వి.(√కక్కు^{1})కాసరోగవిశేషము.

గీ...మిరియంబుఁ బిప్పలియును, గాసహరవస్తువులు గొనఁ గక్కువాయి, దగ్గు లెల్లను శాంతించు...చికి. (చి.ని.)

కక్కూఱితి(ర్తి)=కక్కుఱితి. వి. (లోభము, ఆశ.)

క. వల దిటువలెఁ గక్కూఱితి, పలుకులు పలుకంగ... సారంగ. ౨. ౧౦౯.

ద్వి. కడుపుఁగక్కూర్తికిఁ గర్మకాండంబు,తడయక పెట్టుతంత్రంబును గాదు. ప్రభులిం. ౧. ౫. పా. ౨౧. పం.

కక్కూర్తిపడు=ఆశపడు.

సీ. కక్కూర్తిపలుపరే గాఢతపోరూఢుఁ డగుమందకర్ణజునంతవాని. చంద్ర. ౨. ౭౪.

జ: కక్కూఱితికాఁడు.

కక్కూఱితి(ర్తి)కాఁడు. విణ. (√కక్కూఱితి) లోభి.

ద్వి. కడఁగి పీనుఁగుమీఁదఁ గంచంబు పెట్టి,కుడువఁగాఁ జూచు కక్కూర్తికాఁ డితఁడు. ద్వి. హరిశ్చ. ఉ. ౪౫౨పం. సుద. ౨.౬౫.

కక్కెర=క్రక్కెర. వి.(సం. క్రకరః.ప్రా.కఅరో) పక్షివిశేషము.

సీ. కొక్కెరల్ కక్కెరల్ గువ్వలు ... రసిక. ౧. ౬౭. (కర్కరేటువు-అని. ఆం. భా. ౨. ౯౨.)

కక్కోలకము. సం. వి. అ.న.౧. తక్కోలపుచెట్టునుండి కలుగుపరిమళద్రవ్యము. ౨. స్థూలమరీచము,చలువమిరియము.

కక్కోలము. సం. వి. అ. పుం. గంధద్రవ్యము నిచ్చువృక్షవిశేషము, తక్కోలవృక్షము. న. ౧. తక్కోలఫలము. ౨. తక్కోలపుచెట్టునుండిపుట్టినగంధద్రవ్యము.

కక్ఖటము. సం. విణ. (అ. ఆ. అ.) కఠినమైనది.

కక్ఖటి. సం. వి. ఈ. స్త్రీ. కఠిని,బలపము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కక్తె. వి. మల్లబంధవిశేషము, ముప్పదిరెండువిన్నాణములలో నొకటి.

వ....డొక్కరము నుత్తరడొక్కరము కక్తి కొ
క్కెన కుమ్మరింపు ... మల్లుపు. ౩. ౬౯.
ప్రబంధ. ౭౮.

కక్ష. సం. వి. ఆ. స్త్రీ. ౧.చంకయందు పుండ్లు లేచునట్టి యొకరోగము. ౨. ఏనుఁగునడుమను గట్టు మోకు. ౩. కాంచి, మొలనూలు. ౪. కాసె. ౫. గోడ. ౬. నడుము. ౭. ప్రకోష్ఠము, తొట్టికట్టు; ఇంటిలోపలిభాగము, అంతఃపురము. ౮.సామ్యము, సాటి. ౯. చంక. ౧౦. పోటి, స్పర్ధ. ౧౧. (జ్యోతి) సూర్యాదిగ్రహములు సంచరించుమార్గము. ౧౨. వెనుకప్రక్క దోఁపుకొనుచీరమొదలగువానికొంగు, కచ్చ. ౧౩. వస్త్రాదులఅంచు. ౧౪. నడికట్టు. ౧౫. నడుమను దట్టిమొదలగునవి కట్టుట, మధ్యబంధనము.౧౬.పూర్వపక్షసిద్ధాంతములలో నొకపక్షము. ౧౭. స్పర్ధాపదము,వివాదస్థానము. ౧౮.రథభాగము,రథమండలిఅంతస్తు. ౧౯. గురివెందకీ.

కక్షధరము. సం. వి. అ. న. మూఁపుయొక్కసంధిస్థానము.

కక్షపము. సం. వి. అ. పుం. ౧. కచ్ఛపము,తాఁబేలు. ౨. కుబేరుని నవనిధులలో నొకటి.

కక్షపాల. సం.వి. ఆ. స్త్రీ.(ఇది సంస్కృతనిఘంటువులందుఁ గానరాదు.) కకపాల, సన్యాసులు చంకనుదాల్చుసంచి.

గీ. అక్షమాల సువస్తులకక్షపాల. సారంగ. ౩.
౧౮౧. చెన్నబ. ౨. ౨౯.

కక్షము. సం. వి. అ. పుం. ౧. వెనుకదోఁపుకొనెడి దోవతికొంగు, కచ్చ.(వై. ని.) ౨.తీఁగ,లత.౩. గడ్డి,కసవు;ఎండుగడ్డి.౪.ఎండినయడవి.(త్రి.ని) ౫.చంక.౬.రాజాంతఃపురము. ౭. ప్రక్క, పార్శ్వము.౮.ఇంటిగోడ.౯.నౌకాంగము.౧౦.కాంచి, మొలనూలు.౧౧.దున్నపోతు. ౧౨.కచ్ఛము, జలప్రాయప్రదేశము. ౧౩.పొద. ౧౪. పాపము. ౧౫. చొరరానిఅడవి. (కే. ని.)

కక్షరుహా. సం. వి. ఆ. స్త్రీ-జలప్రాయప్రదేశమున మొలచునది-నాగముస్తకీ.

కక్షశాయము. సం. వి. అ. పుం- ఎండుగడ్డిమీఁద పరుండునది-కుక్క.

కక్షశాయువు. సం. వి. ఉ. పుం=కక్షశాయము.

కక్షాపటము. సం.వి. అ. పుం. కౌపీనము, గోఁచి.

కక్షావేక్షకుఁడు. సం. వి. అ. పుం. ౧. అంతఃపురపాలకుఁడు. ౨. ఉద్యానపాలకుఁడు. ౩. రంగాజీవుఁడు.(చిత్తరువు వ్రాయువాఁడు;నటుఁడు.) ౪. జారుఁడు, విటకాఁడు. ౫. కవి. ౬. ద్వారపాలకుఁడు.

కక్షోత్థ. సం. వి. ఆ. స్త్రీ. భద్రముస్తకీ.

కక్ష్య. సం. వి. ఆ. స్త్రీ. ౧. ప్రకోష్ఠము,తొట్టికట్టు. ౨. ఇంటిలోపలిభాగము. ౩. మేడయొక్క అంతస్తు. ౪. మొలనూలు, కాంచి. ౫. ఏనుఁగునడుమను గాని గుఱ్ఱమునడుమను గాని కట్టెడి మోకు. ౬. వ్రేలు. ౭. ఉత్తరీయము, బైరవాసము.

కగ్గము. వి. (సం. ఖడ్గః. ప్రా. పా. ఖగ్గో) కత్తి, ఖడ్గము.

గీ. కలువనెచ్చెలికానికిఁ గన్నతండ్రి, గట్టుపట్టి
కి దృఢవజ్రకవచ మగుచు, వెలయుఁ బగ్గం
పుఁగగ్గంపువిప్పుఁగంటి, సామినగరంబు ధర
క్షీరసాగరంబు. ఘటికా. ౧.౮౩. (పగ్గంపుఁ
గగ్గంపువిప్పుఁగంటిసామి=పాశాయుధుఁడ
గుదేవతాశ్రేష్ఠుఁడు, వరుణుఁడు.)

కగ్గు. అ. క్రి. వివర్ణమగు.

(క) నల్లపడు.

(సురరాజు) చ. అరిగి పయోరుహాసనుపదాంబు
రుహంబుల వ్రాలి తత్తఱో, గరిమను పేరు చెప్పి
తనకగ్గిన కైదువు సూపి యద్ధరా, వరుపయిఁ బో

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యి వజ్రమును వమ్మయి దీప్తిఁ దొఱంగె దేవ నీ, వరమున...కకు. ౧. ౨౧౦. (చూ. ౨౦౯.)

(చ) కందు.

ఉ. కగ్గినచెక్కులుం జెమట గాఱెడు మోములు వాడివత్తలై, తగ్గిన మేనులున్ ... విప్ర. ౨. ౫౩.

విణ. విపర్ణమైనది.

ద్వి. నుగ్గునూచంబులై నుఱుములై జడిసి, కగ్గులై మ్రగ్గులై కకపికలగుచు, నీవిధంబున మాగధేంద్రసైన్యంబు. అ.మ.క. ౩. ౧౮౨హా.౧౫పం.

కచ. సం. వి. ఆ. స్త్రీ. ఆఁడేనుఁగు, హస్తిని.

కచంగనము. సం. వి. అ. న. కరశూన్యహట్టస్థానము, పన్ను లేనిఅంగళ్లుఉండుచోటు. (వాచ.)

కచంగలము. సం. వి. అ. పుం. ౧. సముద్రము. ౨. కచంగనము. (త్రి. ని.)

కచపక్షము. సం. వి. అ. పుం. కేశసమూహము.

కచపాశము. సం=కచపక్షము.

కచము. సం. వి. అ. పుం. ౧. తలవెండ్రుక, కేశము. ౨. కట్టు, బంధము. ౩. ఎండినపుండు. ౪. మబ్బు. ౫. కురువేరు.

కచహస్తము. సం=కచపక్షము.

కచాకచి. సం. అవ్య. ఒండొరులజుట్టులు పట్టుకొని చేయునది (యుద్ధము - ఇది తెలుఁగున ఒండొరులజుట్టులు పట్టుకొనుచు అనునర్థమున ద్రుతాంతముగాఁ బ్రయుక్తమై యున్నది. ఇట్లే కేశాకేశి, మొ.)

క. ఆహవము చేసి రంగజ, మోహాంధులు గడిమి మెఱసి ముష్టీముష్టిన్, బాహాబాహిఁ గచాకచి, సాహసముఁ జలంబు దివిజసంఘము వొగడన్. కాశీ. ౫. ౧౫౦.

కచాచితము. సం. విణ. (అ. ఆ. అ.) వెండ్రుకలు విరియఁ బోసికొన్నది, వికీర్ణకేశము.

కచాటురము. సం. వి. అ. పుం. దాత్యూహము, కూకురుగుండెపక్షి.

కచామోదము. సం. వి. అ. పుం. వెండ్రుకలకుఁ బూసికొనునొకగంధద్రవ్యము.

కచిక్కు=ఖచిక్కు.

వి. (పొడుచుటయందగుధ్వనికి అనుకరణము.)

ద్వి. చికటారిఁ గొంది కచిక్కునఁ బొడిచె. విష్ణు. ఉ. ౪. ఆ. (శ.ర.)

కచుఁడు. సం. వి. అ. పుం. బృహస్పతికొడుకు.

కచువు. సం. వి. ఉ. స్త్రీ. ఒకజాతిదుంప.

కచేలము. సం. వి. అ. న. లేఖ్యపత్త్రములను గట్టెడుసూత్రాదికము, వ్రాఁతప్రతులయాకులను గాని కాగితములను గాని ఒకటిగాఁ గట్టుదారము మొదలగునది.

కచోరము. వి. (సం. కచ్చూరకః) కచ్చూరము. (దీనినే గంధకచోర మందురు.)

కచ్చె. వి. (సం. కచ్ఛః) ౧. వెనుకదోఁపుకొనెడు దోవతికొంగు.

ద్వి. వెడవెడఁ దనకచ్చ వీడంగఁ బాఱె. ద్వి. హరిశ్చ. ఉ. ౧౧౦౮.

౨. గోఁచి, గుహ్యాంబరము.

సీ. మొలఁ గచ్చకట్టుపై మలఁగినపచ్చనినునుఁ గొంగు దిండుగా నులిచి చుట్టి. హరి. పూ. ౮. ౧౩.

౩. దట్టి, కాసె.

ఆ. కచ్చ యమరఁ బట్టి కాళ్లను జేతులు, వ్రేల మత్తగజములీల మెఱయ...మల్లు సెత్తివైచె. భార. విరా. ౨. ౧౮.

౪. ఉపస్థేంద్రియము.

గీ...కచ్చ, యన నుపస్థాఖ్యచెలఁగు...ఆం. భా. ౨. ౧౩౬.

జ: కచ్చకాఁడు, కచ్చించు౨.

కచ్చెకాఁడు. వి. (√కచ్చె) - కౌపీనవంతుఁడు - ముని.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గీ. ఆలములు లేమి డొక్క వె న్నంటికొనఁగఁ, దెలివి గలకన్నుదోయి గుంటలు పడంగ...అచ్చటికి వచ్చె వేలుపుఁగచ్చకాఁడు. కుచల. ౫. ౪౦.

కచ్చటము. సం. వి. అ. న. గజపిప్పలీ.

కచ్చడము¹. వి. (సం. కచ్ఛటికా. క. కచ్చట.) కౌపీనము, గోఁచి.

గీ. జమిలి మొలత్రాట నినుపకచ్చడ మమర్చి. విక్ర. ౨. ౯౨.

గీ. ... ఇనుప, కచ్చడా ల్గట్టుకొనుమునిమ్రుచ్చ లెల్ల. మనుచ. ౨. ౮౩.

కచ్చడము². వి.దూది లోనగునవి తెచ్చెడిబండి. (శ. ర.)

కచ్చడపుబండి=పెద్దగట్టిబండి. (బ్రౌ.)

కచ్చరము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కుత్సితమైనది. ౨. ముఱికిగలది, మలినమైనది. వి. అ. న. తక్రము, మజ్జిగ.

కచ్చి¹. వి. సాలెవాఁడు లాకకొయ్యలను పడుగునందుఁ జొప్పించెడుసందు. (శ. ర.)

కచ్చి². వి. కచ్చిదేశపుగుఱ్ఱము.

సీ. ... దేశభేదహయాభిధలు హరబ్బి తురికి కచ్చి యనంగఁ దోఁచుచుండు. ఆం. భా. ౨. ౧౯౬.

కచ్చించు¹=కచ్చె¹. స. క్రి. గవ్వలాటమున్నగు ఆటలలో కాయల నడపు. (శ. ర.)

కచ్చించు². అ. క్రి. (√కచ్చె) కచ్చకట్టుకొను, కచ్చబిగించుకొను.

క. కచ్చించి మల్లు లిద్దఱు, మచ్చరమున లావు మెఱయ మత్తకరులు రెం, డిచ్చఁ జనుదెంచుచాడ్పున, నచ్చటికే తెంచి నిలిచి రధిపతి యెదుర౯. హరి. పూ. ౯. ౭౫.

ద్వి. అచ్చెరువొంద నేకాంతరామయ్య,కచ్చించుకొని యంకకాఁడునుబోలె...ఆర్చి బొబ్బిడి పొంగి...బస.పు.౬.౫౮౯పం.

కచ్చిక. వి. కాలినపిడుక. ఆం. భా. ౨. ౨౪౨.

కచ్చితము. విణ. (సం. ఖచితః.) హెచ్చుతగ్గులు లేకుండ సరిగా నుండునది.

కచ్చె¹=కచ్చించు¹. స. క్రి. గవ్వలాటమున్నగు ఆటలలో కాయలనడపు. (శ. ర.)

కచ్చె². వి. గర్వము, బింకము.

సీ. అరవిందములకచ్చు లడఁగించుజిగి హెచ్చు నాయతం బగుకన్నుదోయితోడ. మనుచ. ౬. ౧౦౨.

సీ. ప్రాలేయకిరణబింబంబు వెల్వెలఁబాఱి యస్తాచలంబుపై నత్తమిల్ల, వరుసలో నోషధీవల్లీమతల్లులకాంతివైభవలక్ష్మికచ్చు వదల. గీ. భానుకిరణంబు లొకకొన్ని ప్రాఁకె నభము. కాశీ. ౧. ౧౨౨.

౨. డాబులు.

సీ. గెలువనిరాజుకు బలుగచ్చులును మెండు... వేణు. శ. ౧౮.

(మల్లులు)వ.... పెచ్చుమల్లాడియుఁ,గచ్చులునేసియు. ప్రబంధ. ౮౭.

కచ్చుఁదనము=గర్వము, ఔద్ధత్యము.

గీ. చిలువమేపరి తలఁపులోపలనె వచ్చి,వినతుఁడై యిచ్చఁగల కచ్చుఁదనము హెచ్చ,నేమి కార్యంబు ఘటియింతు నెఱుకసేయుఁ, డని న...సమీర. ౬.౧౪౧. (చూ. ౧౫౪.)

జ: కచ్చుకొను.

కచ్చె³. వి. ౧. ఱేకు, దళము.

ఉ. ... అల్గుము,ద్రించినజాడఁ దెల్పె సువతీమధుపంబు పరిచ్ఛదచ్ఛటా,కంచుకితోత్పలంబుతుదకచ్చునఁ జిక్కి యచంచలాకృతి౯. వసు. ౪. ౧౩౩.

౨. సిగబంతి.

గీ. భానుబింబంబు వొడిచెఁ బ్రభాతలక్ష్మి,కబరిభారంబుమీఁది చెంగల్వకచ్చు. కాశీ. ౩. ౨౩౭.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కచ్చే^{4}. వి. (సం. కాంక్షా.) అపేక్ష, కోరిక. (పుండరీకేక్షణుఁడు) సీ. క్షీరోదమధ్యస్థలీరత్న నగగుహాగర్భనివాసంబుకచ్చ వదలి...గీ. పుండరీకునిమానసాంభోజపేఠి,మిండతుమ్మెదయై యుండు నిండుకొలువు. పాండు. ౨. ౧౧.

కచ్చేకొను. అ. క్రి. (√కచ్చే^{2}) పట్టుపట్టు,పంతముపట్టు.

గీ...పట్టుపట్టె, ననెడిమాటకుఁ దగుఁ గచ్చుకొనె ననంగ. ఆం. భా. ౩.౧౨౯.

గీ. అమరపతికొల్వునకు వచ్చె సుమశరుండు, కులుకుపాలిండ్లగయ్యాళితలిరుఁబోండ్ల, యారజపు బేరజపుఁజేఁత లపుడు చూపి, కచ్చుకొని దూఱు చెప్పంగ వచ్చుకరణి.చంద్రా. ౩. ౨౭.

క.ఉచ్చైశ్శ్రవమగుతనపై,విచ్చలవిడినెక్కరాతువృద్ధశ్రవుఁడై, హెచ్చెనని వేల్పు తేజిం, గచ్చుకొని హసించు వీటఁ గల్గుహయంబుల్. చమ. ౧. ౩౦.

కచ్చేవాసము. వి. ఇండ్లకు వేసెడు పెద్దవాసము. (శ.ర-దూలములలో చొన్పినవాసము. అని బ్రౌ.)

కచ్చె^{1}(చ్చియ). వి. (సం. కక్షా) ౧. కలహము.

చ. మతియొకయుక్తి రక్కసులు మన్నిగొనంగను వారిలోన నొం,డొరులకుఁ గచ్చెపుట్టుటకు నొక్కనిచేడియ నొక్కఁ డొంద న,క్కఱ జనియింపఁ జేయవలె ... పార్వ. ౨. ౧౨౯.

౨. విప్రలాపము, విరోధోక్తి.

గీ. ...కచ్చె పగటు కంట,సమ్ము నాఁగను విప్రలాపమ్ము చెలఁగు. ఆం. భా. ౧. ౧౧౬.

జ: కచ్చెపోతు.

కచ్చె^{2}(చ్చియ). వి.(సం.కచ్ఛః)కచ్ఛ భేదము,ఒక విధ మైనబట్టమడత.

సీ...కచ్ఛ భేదాభిధాన మెసంగుఁ గాసె కుచ్చెల కచ్చె కచ్చె పింజె,చుంగు రింగు నెఱిక చింగు నెఱి యనంగ...ఆం. భా. ౨. ౧౫౩.

కచ్చెపోతు. విణ. (√కచ్చె^{1}) కలహశీలుఁడు.

కచ్ఛ. సం. వి. ఆ. స్త్రీ. ౧. కౌపీనము, గోఁచి.

శ్లో.కచ్ఛా కచ్ఛటికా కక్షా పటీ కౌపీనమిత్యపి. (త్రి. ని.)

౨. చీరిక, ఈలపురుగు. ౩.వారాహి, సప్తమాతృకలలో నొకతె.

కచ్ఛటిక. సం. వి. ఆ. స్త్రీ. కౌపీనము, గోఁచి. (త్రి. ని.)

కచ్ఛపము. సం. వి. అ. పుం. ౧- ముఖపుటమును శరీరములోఁ జొనుపుకొని రక్షించుకొనునది;కప్పెరవంటి మేనిచిప్ప చేత తక్కిన అంగములను రక్షించుకొనునది-తాఁబేలు. ౨. కుబేరునినవనిధులలో నొకటి. ౩. మల్లబంధవిశేషము.

కచ్ఛపి. సం. వి. ఈ. స్త్రీ. ౧. ఆఁడుతాఁబేలు. ౨. సరస్వతియొక్క వీణె. ౩. క్షుద్రరోగభేదము, మొటిమ.

కచ్ఛము. సం. వి. అ. పుం. న-నీటితోఁ గప్పఁబడినది-కసెము, జలప్రాయ ప్రదేశము, అనూపము. పుం. ౧. తటము, దరి. ౨. నౌకాంగము, పడవయొక్క యొకానొకభాగము. ౩. వెనుకదోఁపికొనెడిదోవతికొంగు,కచ్చ. ౪.కూర్మకర్పరము, తాఁబేటిచిప్ప. (వాచ.) ౫. తున్నకము, నందివృక్షము.౬.ఒకానొకదేశము. ౭.కూర్మపాదము, తాఁబేటికాలు. (కే.ని.)౮. ప్రక్క.౯.గోఁచి. (కే.ని.)

కచ్ఛరుహా. సం.వి.ఆ.స్త్రీ -జలప్రాయప్రదేశమున మొలచునది-దూర్వ, గఱికె.

కచ్ఛుఘ్ని. సం. వి. ఈ. స్త్రీ-గజ్జినిపోఁగొట్టునది-౧. పటోలము, చేఁతిపొట్లకె. ౨.హపుషాభేదము, విత్తుబోడశరముకె. (చూ. కచ్ఛువు.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కచ్ఛుర. సం. వి. ఆ. స్త్రీ. ౧.గంట్లకచోరముƒ. ౨. శూకశింబి, దూలగొండిƒ. ౩. వాఁకుడుƒ. ౪.దురాలభ, తీఁటకసిందƒ. ౫.గ్రాహిణీవృక్షము,రేగడిదూలగొండిƒ.

కచ్ఛురుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. గజ్జిగలవాఁడు. ౨. జారుఁడు.

కచ్ఛువు. సం. వి. ఊ. స్త్రీ. (ఉకారాంతముకూడనని-కల్ప,విల్యమ్సు.) విచర్చిక, గజ్జి.

కచ్ఛూమతి. సం. వి. ఈ. స్త్రీ. శూకశింబి, దూలగొండిƒ.

కచ్ఛూరకము. సం.వి.అ. పుం. గందకచోరముƒ.

కచ్ఛోటిక. సం. వి. ఆ. స్త్రీ. ౧.కచ్ఛ,వెనుకదోఁపికొనెడిదోవతికొంగు. ౨. బట్టయొక్క అంచు.

కచ్ఛోరము. సం. వి.అ.న. శటి,గంట్లకచోరముƒ.

కజము. సం. వి. అ. న-నీటఁ బుట్టినది-పద్మము, తామరపువ్వు.

కజాతము. సం=కజము. చమ. ౨. ౪౩.

కజాయము=కజ్జేము¹.

శా...కజాయంబు లిం,దెన్నే నున్నవి క్రొత్తయట్టికల...పాండు. ౪. ౨౭౬.

కజ్జే=కజ్జేము¹.

క...ఒకచకోరిక,కులుకుచు నొకకజ్జ మగనిఁ గుడువం జేసె౯. కకు.౩. ౧౦౪. (ప్రయోగాంతరములేదు.)

కజ్జేము¹=కజాయము,కజ్జే, కజ్జాయము. వి.(సం.ఖాద్యం. ప్రా. ఖజ్జో) ఖాద్యము,భక్ష్యము;భక్ష్యవిశేషము, అపూపము.

సీ. కజ్జంబులును బండ్లు గంధమాల్యంబులు ధృతరాష్ట్రసుతుఁడు పుత్తేర...భార. ఉద్యో.౩. ౧౭౦.

మ. కలమాన్నంబును నొల్పుఁబప్పు ఘృతము౯ గజ్జంబులు౯ బిండివం,టలు... జై. భా. ౬. ౯౨.

గీ...అపూపాభిధానమ్ము దనరుఁ గజ్జ,నుప్పమప్పచ్చి కజ్జాయ మనఁగ. ఆం. భా. ౨. ౨౫౪.

కజ్జేము²=కర్జేము.వి.(సం.కార్యం)కార్యము,పని.

ద్వి. బిజ్జలునకు వినిపింపంగ నతఁడు,కజ్జ మెంతేనియుఁ గలదు...బస.పు. ౬.౬౩౬ పం.

కజ్జలధ్వజము. సం.వి.అ.పుం-కజ్జలము (= మసి) ధ్వజముగాఁగలది-దీపము.

కజ్జలము. సం. వి. అ. న. ౧. కాటుక, అంజనము. ౨. సిరా. ౩.దీపపుమసి. ౪. మేఘము. ౫. ఉత్పలము, కలువ. (కే. ని.)

కజ్జలరోచకము. సం.వి. అ.పుం. న. దీపస్తంభము.

కజ్జలి. సం. వి. ఈ. స్త్రీ. ౧. రసము గంధకము కలిపి నూఱినముద్ద. ౨. సిరా. ౩. దీపపుమసి. ౪. ఒకజాతి చేఁప.

కజ్జాయము=కజ్జేము¹.

గీ. బళిరె కజ్జాయ మయ్యారె పాయసములు.రా. వి. ౨. ౧౦౫. ఆం. భా. ౨. ౨౫౪.

కజ్జేరము=కజ్జూరము.

ఉ. ... ఖ,ర్జూరము కజ్జురం బనఁగ శోభిలు ... ఆం. భా. ౨. ౭౯.

కజ్జూరము=కజ్జేరము. వి. (సం. ఖర్జూరః. ప్రా. ఖజ్జూరో.) ఒకానొకఫలవృక్షము, పేరీఁదుƒ.

మ. సురపొన్నల్ కలిగొట్లు చందుగులు కజ్జూరంబు లబ్బెంపలు౯. యయా. ౫. ౪౮.

కట=అకట. అవ్య. (సం. కష్టం. ప్రా. కట్ఠం.) (సంతాపమును దెలుపును.)

ఉ. జీవముఁ బాయువాఁడఁ గట చిత్తజుబారికి నోర్వ వచ్చునే.విక్ర.౩.౪౬.దశకు.౬.౯౯.

కటంకటము. సం. వి. అ. పుం. ౧. అగ్ని. ౨. బంగారు. ౩. చిత్రమూలముƒ.

కటంకటుఁడు. సం.వి.అ.పుం. ౧.విఘ్నేశ్వరుఁడు. ౨. శివుఁడు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కటంకటేరి. సం. వి. ఈ. స్త్రీ. ౧.పసుపుకీ. ౨.మ్రాని పసుపుకీ.

కటంబకుఁడు. సం. విణ. (అ. ఋకా. అ.) కూరలు వండువాఁడు.

కటంబము. సం. వి. అ. పుం. ౧. వాద్యము. ౨.బాణము.

కటంభర. సం. వి. ఆ. స్త్రీ. ౧.ప్రసారిణి,గొంతెమ గోరుకీ. ౨. కటుకరోహిణికీ. ౩. కలంబిక,తీఁగ బచ్చలికీ. ౪. గలిజేరు, పునర్నవకీ. ౫. మూర్వ, చాఁగకీ. ౬. హస్తిని, ఆఁడేనుఁగు. ౭. కప్ప. ౮. మణిసిల.

కటంభరము. సం. వి. అ. పుం. ౧. జ్యోతిష్మతి, మానేరుకీ. ౨. శ్యోనాకవృక్షము, దుండిగముకీ.

కటకట¹. అవ్య = అకట. ('కట'కు ఆమ్రేడితరూపము.)

(సంతాపమును దెలుపును)

చ. ...కృష్ణుఁడు లేనిపిమ్మటం,బటుతర దేహలోభమునఁ బ్రాణము లున్నవి వెంటఁ బోక నేఁ, గటకట పూర్వజన్మమునఁ గర్మము లెట్టివి చేసినాఁడనో. భాగ. ౧. ౩౭౩.

వి. ౧. బాధ,కష్టము.

చ. ...అలంత నధ్వగుల్, కటకటఁ జెంది వంద వడగాడుపు వీవఁగఁ జొచ్చె హెచ్చుగన్. ధర్మ. ౨. ౧౨౦.

౨. కోపము. (చూ. కటకటపడు.)

జ: కటకటపడు.

కటకట². వి. కొఱుకుట లోనగువానియందలి ధ్వనికి అనుకరణము.

ద్వి.గొటగొట గొండ్రించి కోఱ లాండొంటిఁ, గటకటఁ దాఁకింప గర్భంబు గలఁగి. నవనాథ. ౩. భా. (చూ. శ. ర-గొండ్రించు.)

కటకటప(ఁబ)డు. అ. క్రి. (√కటకట¹) ౧.కష్టపడు, బాధపడు, సంతాపపడు.

(కపులు) క. ఇటువలె నెదకియుఁ దమత్రి,ప్పట గురువిరహితులమంత్రపఠనం బెటు ల,ట్లట మటమై పోఁ జొచ్చినఁ, గటకటపడి ... రామా. ౬. ౬౫.

క...మనమున మి,క్కుటమై పెరిఁగెడు వెతలం, గటకటపడి యిట్లనున్ దగన్ దనలోనన్. రసిక. ౪. ౯.

క...క్రవ్యాదుల,క్రందున నీవీను లిపుడు కటకటఁబడవే. భార. ద్రో. ౨. ౩౩౫.

౨. కోపపడు.

క. అలయక యందఱుఁ జెప్పం,గలయంతయుఁ జెప్పి రతఁడు గటకటఁబడి య,క్కొలువు వెడలిపోయెం ద,మ్ములు కర్ణుఁడు రాజలోకముం దోనరుగన్. భార. ఉద్యో. ౪. ౮౦.

వ. అనుపలుకు లాకర్ణించి కర్ణుండు కటకటంబడి కుంభసంభవున కిట్లనియె...భార. విరా. ౪. ౯౭.

శ్లో. ఇత్యేవంవాదినం ద్రోణం కర్ణః క్రుద్ధోఽభ్యభాషత. సం. భార. ౪౦. ౨౮.

వ. గురుం డప్రీతుండయ్యును గటకటంబడక యతనితో నిట్లనియె. భార. ద్రో. ౧. ౩౮౯.

కటకటము. సం. వి. అ. న. సముద్రమునఁ బుట్టిన యుప్పు.(వై. ని.)

కటకటా=అకట.

గీ. కటకటా యనునపుడ గద్గదిక వొడమె. మనుచ. ౩. ౯౧.

సీ. కట్టా యనంగను గటకటా యనఁగఁ గటా యనంగ బతార్థమై యొసంగు.ఆం.భా.౩.౬౭.

కటకటాలు. వి. బ. ఇనుపయూఁచలు లోనగువానిచే ఏర్పఱచెడియడ్డు. (శ. ర.)

కటకము. సం. వి. అ. పుం. ముష్టి,పిడికిలి. పుం. న. ౧.కడియము,వలయము.౨.పర్వతమధ్యభాగము, కొండనడుము. ౩. హస్తిదంతమండనము,ఏనుఁగుకొమ్మునకు వేసెడుపొన్ను. ౪. సముద్రలవణము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౫.రాజధాని.౬.శిబిరము,దండు విడియుచోటు. ౭. చాఁప, కటము. ౮. ఓఢ్రదేశపురాజధాని. ౯. సైన్యము.

కటకరము. వి. ఒకానొకమృగము, కడఁతి, గంధర్వము.

సీ....గంధర్వ మాను గడంతి కటకర మంచనఁ
గాను. ఆం. భా. ౨. ౮౫.

కటకసరులు. వి. బ. ధాన్యవిశేషము.

సీ. బంగారుతీఁగలు గంగాజలమ్ములు కస్తూరినిగ
రాలు కటకసరులు. హంస. ౪.౧౨౮. ప్రబంధ. ౧౧౨.

కటకాముఖము. సం. వి. అ. పుం. అభినయహస్తవిశేషము.

శ్లో. తర్జనీమధ్యమామధ్యే పుంఖోంగుష్ఠేన పీడ్య
తే, యస్మిన్ననామికాయోగః సహస్తః కటకాముఖః. (శృంగారదీపిక.)

కటకారుఁడు. సం. వి. అ. పుం. ఒకసంకీర్ణజాతివాఁడు.

శ్లో. శూద్రాయాం వైశ్యతశ్చౌర్యాత్ కటకార
ఇతి స్మృతః. ఔశనసస్మృతి.(కటకరుఁడు-అని. వై: ని.)

కటకోలము. సం. వి. అ. పుం.పతద్గ్రహము,తమ్మపడిగము.

కటఖాదకము. సం. వి. అ. పుం.౧.గాజుపాత్ర. -శవమును తినునది-౨. నక్క. ౩. కాకి.

కటఖాదకుఁడు. సం. విణ. (అ. దికా. అ)-గడ్డికూడ తినువాఁడు-సర్వభక్షకుఁడు, నియమములేక అన్నియును తినువాఁడు.

కటపెట. వి. ౧. వానచినుకులు రాలుటయందగుధ్వనికి అనుకరణము.

క. కటపెట తోటతోట రాలెడు,సొటపొటచి
నుకుల ధరిత్రిసొడ నట్టుపడఁగ, సొటసొట
నాఁకట సోలుచుఁ, డటతటపడు చాతకము
లదైన్యము వాసెఁగ. వైజ. ౨. ౧౪౬.

౨. (దంతములు)ఒరయుటయందగుధ్వనికి అనుకరణము.

ద్వి. కఠినోరుదంష్ట్రలు కటపెట నొరయ. ద్వి.
భాగ. ౭. స్కం. (శ. ర.)

కటనము. సం. వి. అ. న. ఇంటికప్పు.

కటప్రువు. సం. విణ. (ఊ.ఊ.ఉ.) ౧.తనయిచ్చవచ్చినట్లు నడచుకొనువాఁడు, కామచారి. ౨. జూదమాడువాఁడు. వి. ఊ. పుం. ౧-నలతృణమున సంచరించునది - కీటభేదము. ౨.శివుఁడు. ౩. రాక్షసుఁడు. ౪. విద్యాధరుఁడు. స్త్రీ. ఖేలగతి, విలాసగమనము. (కే. ని.)

కటప్రోథము. సం. వి. అ. పుం. న. పిఱుఁదునందలియున్నతప్రదేశము.

కటభి. సం. వి. ఈ. స్త్రీ.౧.మాసేరు,జ్యోతిష్మతీ. ౨. అపరాజిత,సోమిదముతీ.

కటమర. మి.వి.(కటము+మర-'కటుమర'అని. శ.ర.) హనువు,చెక్కిలిమీఁదిభాగము.

సీ. ... హనువు కటమర యంచనఁగా నొప్పు
...ఆం. భా. ౨. ౧౪౩.

సీ. తళుకుఁజెక్కులు వెల్లఁదనము మెల్లనఁ దా
ల్చెఁ గనరానికటమరల్ పెనుపు నొందె.
చంద్రా. ౧. ౬౮.

సీ. గండభాగంబులఁ గటమరలందును బరియసిఁ
జొనుప నప్పగతుఁ డార్చె. భోజసుతా. ౪.
౧౦౫.

కటమాలిని. సం. వి. ఈ. స్త్రీ. కల్లు,మద్యము.

కటము. సం. వి. అ. పుం. న. ౧-మదజలము కురియునది-ఏనుఁగుచెక్కిలి. ౨.వలయము,కడియము. ౩. నల మనెడితృణము. ౪. చాఁప.౫. కాలకూటవిషము. ౬.గ్రామాదులప్రాంతప్రదేశము. ౭.సమయము. ౮.తృణము,గడ్డి.౯.శవము.౧౦. శవరథము, పాడె. ౧౧. శ్మశానము. ౧౨. జూదమున పాచికలుపడుటయందలి భేదము.(మృచ్ఛ.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౨.౯.)౧౩. మొల.౧౪. పిఱుఁదు. ౧౫. చెక్కిన మ్రాను.స.౧.సముద్రలవణము.౨.సాంటి.(వై.ని)

కటవ్రణుఁడు. సం. వి. అ. పుం. భీమసేనుఁడు. (త్రి.ని.)

కటశర్కర. సం.వి ఆ. స్త్రీ. ౧.ఒకానొకయోషధి. ౨. ముక్తాఫలము, ముత్తియము.

కటా=అకట.

మ....కీర్తింపఁగాఁ,దగునీసంతతి కీడునం దొడరెనే దైవంబు చెయ్దిం గటా. నిర్వ.౫.౧౦౩. ఆం. భా. ౩. ౬౭.

కటాక్షము. సం. వి. అ. పుం. అపాంగదృష్టి, కడగంటిచూపు.

కటాక్షించు. సం. స. క్రి. ౧. కడగంటఁజూచు.

వ....కూర్మిరాణి యైననారాయణిం గటాక్షించి హీనస్వరంబున....వరాహ. ౨. ౬౫.

౨. అనుగ్రహించు.

(వ్యవ) నన్నుఁ గటాక్షించి వదలిపెట్టినాఁడు.

కటాయనము. సం. వి. అ. న. వీరణమూలము, అవురువేరు.

కటాయించు. స. క్రి. ఎగఁబెట్టు, ఎగవేయు, (ఋణాదులు) అపహరించు.

సీ. పైక మీఁజాలక బాకీ కటాయించి యొఱగొడ్డెములఁ బల్కుచుండినామె. రంగా. ౨. ౧౭౧.

కటారము=కటారి.

(బాఁకు.)

వ. ...గదల నడిచియుఁ గటారంబులఁ బొడిచియు...కరవాలంబుల వ్రేసియు. భాగ. ౧౦. ఉ.౪౧౮.(చి.ని.పా-‘కుఠారంబుల’ముద్రి.)

కటారి(రు). వి. (సం.కఠారః. క.కటారి.)కత్తి; బాఁకు.

క. ఈరేడుజగములం దిఁక,నేరీ నీరీతిగోతు లెన్నికఁగను నో,య్యారీ తీరగుకుచులుకుమి,టారీ వలచేఁని మేల్కటారీ నారీ.రసిక.౩.౮౧.

చ....భర్తయు౯, శరమొకఁ డేయఁ ద్రెళ్ళక వెస న్నిగుడ౯ నఱికె౯ గటారున౯. ఉ. రా. ౭. ౪౧౬, ౨౧౧.

జ: కటారికత్తియ, కటారికాఁడు.

కటారి(రు)కత్తియ(త్తె). విణ. (√కటారి.) కటారికలది (ఆఁడుది.)

చ...ఒక్కొకతఱిం బువుఁబోఁడ్లు కటారికత్తియల్. కళా. ౧. ౩౧.

కటారి(రు)కాఁడు. విణ. (√కటారి.) కత్తికలవాఁడు.

చ. బిరుదుకటారికాండ్రు...కళా. ౮. ౧౦౧.

ఉ...చంపఁగ వచ్చుకటారుకానిచం,దాన... కాళ. ౨. ౧౪౦.

కటారుఁడు. సం. వి. అ. పుం. ౧. కాముకుఁడు. ౨. పట్టణవాసి.

కటాలుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) వికృతమగు చెక్కిళ్లుకలవాఁడు.

కటాహము. సం. వి. అ. పుం. ౧. బూరెలమూఁకుడు మొదలగు మూతివెడల్పుగలపాత్రము,బాణలి; పెనము. ౨. తలపుర్రె. ౩. తాఁబేటివెన్నుచిప్ప. ౪. అప్పుడే కొమ్ములువచ్చుచున్న గేదెదూడ. ౫. మట్టిదిబ్బ. ౬. చెవులు గలగంగాళము. ౭. చేట. ౮. ఒకానొకదీవి. ౯. నరకభేదము.

కటి. సం. విణ. (న్. నీ. న్.)కటముగలది. వి.న్. పుం. ఏనుఁగు. ఇ, ఈ. స్త్రీ-వస్త్రాదులచేతఁ గప్పఁబడునది-౧. మొల. ౨. పిఱుఁదు. ఈ. స్త్రీ. పిప్పలీ.

కటిక^{1} వి. ౧=కట్టిక. (చూ. కటికది, కటికవాఁడు^{1}.) ౨. మల్లసాధనవిశేషము. ఆం. భా. ౨. ౨౦౭.

జ: కటికది, కటికవాఁడు^{1}.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కటిక². వి. (సం. ఖట్టికః. క. కటిక.) మాంసవిక్రేత, మాంసమమ్మువాఁడు. (శ. ర.)
విణ. క్రూరము. (చూ. కటికతనము.)
జ: కటికతనము.

కటికతనము. వి. (√కటిక²) క్రూరత్వము.
క. ఈకాంతారములోపల, నేకాంతమ యున్న వాఁడ వెవ్వఁడ వకటా, నీ కీవ యడుచుకొని యెద, వీకటికతనంబు మానవేయని కరుణన్.
గీ. వ్రేసికొననీక పట్టిన వ్రేటు లుడిగి. వా. రా. ౨. ౧౯౩, ౧౯౪.

కటికది. వి. (√కటిక¹) వేత్రహస్త.
సీ. పరిహాసకులు నటుల్ బయకాండ్రు మొగసాలఁ గాచినా రని తెల్పుకటికదాని. ఉ. రా. ౪. ౨౨౩.

కటికన. వి. మల్లసాధనవిశేషము.
సీ. తత్సాధనంబులై తగుఁ గంబము కొణత కటికన లోడి సంగడము బాల. గీ. సంగడము నీలి గోతా మనంగఁ గొన్ని. ఆం. భా. ౨. ౨౦౭. (వ్రాఁత ప్రతి, బ్రా. పాఠములు.)

కటికమెకము. వి. ఖడ్గమృగము. (చి. ని, శ. ర.)

కటికవాఁడు¹. వి. (√కటిక¹) వేత్రహస్తుఁడు.
వ. బంగారుజలపోఁతబెత్తంబులనటన ఘటిల్లఁ గటికవారు సారెకు బరాబరి సేయుచు నేఁగుదేర. కళా. ౭. ౬౯. యయా. ౧.౧౦౦. ఆం. భా. ౨. ౧౮౪.

కటికవాఁడు². వి=కటిక². మాంసవిక్రేత.
గీ. కటికవాఁ డన మాంసికాఖ్యగను జెలఁగు. ఆం. భా. ౨. ౨౮౬. (ప్రాఁత ప్రతి.)
గీ. కటికవానిల్లు నాఁటికిఁ గన్న పెట్టె. భల్లా. ౧. ఆ. (శ. ర.)

కటికి. విణ. ౧. అధికము, మిక్కుటము, మితిమీఱినది.
ఆ... మేను, కంప మొందఁ గనలు గదిరినకటికిన, వ్యసక మెసఁగ నన్న కిట్టు లనియె. భార. ద్రో. ౨. ౨౭౬.
౨. కఠినము, గట్టిది; క్రూరము.
సీ....కటికినేల...భార. ఆది. ౬. ౧౭౮.
గీ. గట్టికటికి యనంగఁ గన్పట్టు దృఢము. ఆం. భా. ౩. ౨౩.
చ....పం, డిరి సిరియాలునిన్ గటికిడెందమునం దరశాత్ము లిద్దఱున్. హర. ౨. ౧౨౦.
౩. తీక్ష్ణము; సహింపరానిది.
క. మిటమిటనికటికియెండం, బటపటపటఁ బగిలి పాయవడినవెదురులన్. చంద్ర. ౧. ౧౫౨.
ఆ. ఏను సాధ్వి ననుచు నెల్లవారలు నన్ను, సన్నుతింతు రనుచు సంతసింతుఁ, గాని నడుమ నిట్టి కటికినిందలు పుట్టె, యడవిఁ ద్రోచు రాముఁ డనుచు నెఱుఁగ. ఉ. రా. ౬. ౨౮౦.
౪. సాంద్రము, దట్టమైనది.
గీ....కటికిచీకటి...శుక. ౨. ౧౮౯.
గీ....కటికిమబ్బు...హంస. ౩. ౩౯.
౫. కేవలము.
(వ్యవ) వాఁడు కటికిమెతుకులు తినుచు కాలక్షేపము చేయుచున్నాఁడు. కటికియుపవాసము. కటికిలంకణము.

కటిత్రము. సం. వి. అ. న-కటిని గాపాడునది-౧. కాంచి, మొలనూలు, ఒడ్డాణము. ౨. మొలకు కట్టుదట్టి.

కటిప్రోథము. సం=కటప్రోథము.

కటిమాలిక. సం. వి. ఆ. స్త్రీ. మొలనూలు, ఒడ్డాణము.

కటిల్లకము. సం. వి. అ. పుం. కాఁకరకీ.

కటిశృంఖల. సం. వి. ఆ. స్త్రీ. మొలత్రాడు; పటకా.

కటిసూత్రము. సం. వి. అ. న. మొలత్రాడు; ఒడ్డాణము; కాసె.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కటీతలము. సం. వి. అ. పుం. మొలను దోఁపుకొను పంకకత్తి, న్యుబ్జఖడ్గము. (త్రి. ని.)

కటీప్రోథము. సం=కటప్రోథము.

కటీరము. సం. వి. అ. పుం. న. ౧. గుహ. ౨. జఘనము, స్త్రీలమొలముందటిభాగము. ౩. నితంబము, పిఱుఁదు. ౪. కటి, మొల. (విల్యమ్సు.)

కటుంభర. సం. వి. ఆ. స్త్రీ. కటుకరోహిణి‡.

కటుక. సం. వి. ఆ. స్త్రీ. ౧. కటుకరోహిణి‡. ౨. తాంబూలి, తమలపుఁదీఁగ. ౩. రాజిక, నల్లావ‡. ౪. చేఁదుసొఱ‡. ౫. కుస్తుంబురువు, కొత్తిమిరి‡.

కటుకందము. సం వి.అ.పుం-గాటు కలమూలము కలది-శిగ్రువు, మునగ‡. పుం. న. ౧. అల్లము‡. ౨. వెల్లుల్లి‡.

కటుకత్రయము. సం. వి. అ. న. సొంటిపిప్పలి మిరియములు.

కటుకఫలము. సం. వి. అ. పుం. కక్కోలము, చలువమిరియము‡. న. కక్కోలపుకాయలనుండి చేయఁబడుపరిమళద్రవ్యవిశేషము.

కటుకము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. కారముగలది, గాటుఅయినది. ౨. తీండ్రమయినది, తీక్ష్ణము. ౩. అప్రియము, ఇంపుకానిది. ౪. ఉగ్రము, భయంకరము. ౫. పరుషము, నిష్ఠురము. ౬. నికృష్టము, చెడ్డది. (ఈయర్థమున సమాసాంతముననే యుండును. ఉదా: దధికటుకము=చెడ్డపెరుఁగు. తక్రకటుకము=చెడ్డమజ్జిగ) వి. అ. పుం. ౧. పొట్లు‡. ౨. సుగంధితృణము‡. ౩. కుటజము, కొండమల్లె‡. ౪. జిల్లేడు‡. ౫. రాజసర్షపము, నల్లావ‡. ౬. కారము. న. కటుకత్రయము, సొంటిపిప్పలిమిరియములు.

కటుకరోహిణి. సం. వి. ఈ. స్త్రీ. కషాయాదులందుపయోగింపఁబడు నొకప్రసిద్ధమైనఓషధి.

కటుకాలాబువు. సం. వి. ఊ. స్త్రీ. ఒకజాతి చేఁదుసొఱ‡.

కటుకీటము. సం. వి. అ. పుం-గట్టిగా కుట్టునది-దోమ.

కటుకు^{1} (క్కు). వి. కొఱుకుటయందగుధ్వనికి అనుకరణము.

చ. కటుకునఁ బండ్లచేఁ గొఱుకఁగా నొకరత్నము గింజమాడ్కి ముం,దటఁ బడియెన్ ... ద్వా. ౧౨. ౯.

వ... పంటి కడ్డపడఁ గటుక్కునం గొఱికి ... చంద్రా. ౨. ౮౪.

కటుకు^{2}. విశే. క్రూరుఁడు, కటికి.

క. కటుకున్ రక్కసిగొంగను ... అచ్చ. భా. ౧౪ పా.

కటుక్వాణము. సం. వి. అ. పుం. టిట్టిభము, లకుముకిపిట్ట.

కటుగ్రంథి. సం. వి. ఇ. న. ౧. సొంటి. ౨. పిప్పలీమూలము. (కల్ప.)

కటుచాతుర్జాతకము. సం. వి. అ. న. నాలుగుకారపుద్రవ్యములసముదాయము. (ఏలకులు, ఆకుఁబత్రి, లవంగపుపట్ట, మిరియములు.)

కటుచ్ఛదము. సం. వి. అ. పుం. ౧. గ్రంథితగరము‡. ౨. నందివర్ధనము‡.

కటుతిక్త. సం. వి. ఆ. స్త్రీ. కటుతుంబి, చేఁదుసొఱ‡.

కటుతిక్తకము. సం. వి. అ. పుం. ౧. భూనింబము, నేలవేము‡. ౨. శణము, జనము‡.

కటుతుండి. సం. వి. ఈ. స్త్రీ. ౧. కాకిదొండ‡. ౨. చేఁదుబీఱ‡.

కటుతుంబి. సం. వి. ఈ. స్త్రీ. ఇక్ష్వాకువు, చేఁదుసొఱ‡.

కటుత్రయము. సం. వి. అ. న - మూఁడుకారపుద్రవ్యములు-సొంటిపిప్పలిమిరియములు.

కటుదళ. సం. వి. ఆ. స్త్రీ. కర్కటి, దోస‡.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కటునిష్పావము. సం. వి. అ. పుం. ఏటివాపున పైరగునొకజాతిఅనుముf.

కటుపత్త్రము. సం.వి.అ.పుం. ౧.పర్పాటకముf. ౨. సితార్జకము, తెల్లగగ్గెరf.

కటుపత్త్రిక. సం.వి. ఆ. స్త్రీ.కంటకారి,వాఁకుడు.

కటుఫల. సం. వి. ఆ. స్త్రీ. శ్రీవల్లీవృక్షము.

కటుఫలము. సం. వి. అ. పుం. ౧. చేఁదువోసf. ౨. చలువమిరియముf. ౩. చేఁదుపొట్లf.

కటుబీజ. సం. వి. ఆ. స్త్రీ. పిప్పలిf.

కటుభంగము. సం. వి. అ. పుం. సొంటి. (కల్ప.)

కటుమంజరిక. సం.వి. ఆ. స్త్రీ. అపామార్గము, ఉత్తరేనుf.

కటుమోదము. సం. వి. అ. న. ఒకానొకసుగంధి ద్రవ్యము,జవ్వాది.

కటురము. సం. వి. అ. న. తక్రము, మజ్జిగ.

కటురవము. సం. విణ. (అ. ఆ. అ.) పరుషధ్వని కలది. వి. అ. పుం. ౧. కప్ప. ౨. పరుషధ్వని.

కటురోహిణి. సం.వి. ఈ.స్త్రీ. కటుకరోహిణిf.

కటువార్తాకి. సం. వి. ఈ. స్త్రీ.శ్వేతకంటకారిక, తెల్లవాఁకుడుf.

కటువు. వి. (సం. ఖాటిః) పాడె. (శ. ర.}

కటువు. సం. విణ. (ఉ. ఉ, ట్వీ.ఉ.) ౧. కారముగలది (రసము).౨. పరుషము, ఇంపుకానిది, అప్రియము. (మాట.) ౩. సువాసనగలది. ౪. దుర్గంధమైనది, చెడుకంపుకొట్టునది. ౫. మచ్చరముగలది, దీర్ఘక్రోధముకలది. ౬. తీండ్రమయినది, వాఁడిమిగలది. వి. ఉ. పుం. ౧. కారము. (షడ్రసములలోనొకటి) ౨. గుగ్గిలముf. ౩. వెల్లుల్లిf. ౪. వెలిగారము. (వై.ని.) స్త్రీ. ౧. కటుకరోహిణిf. ౨. నల్లావf. ౩. ప్రేంకణము, మోరటిf. న. ౧.అకార్యము. ౨.దూషణము.

కటుస్నేహము. సం. వి. అ. పుం. ౧. గౌరసర్షపము, తెల్లావf. (రాజని.) ౨. ఆవ, సర్షపముf. (త్రి. ని.)

కటూత్కటకము. సం. వి. అ. న. సొంటి.

కటూత్కటము. సం. వి. అ. న. ౧. అల్లముf. ౨. త్రికటుకము, సొంటి పిప్పలి మిరియాలు. (వై. ని.)

కటోదకము. సం. వి. అ.న. తిలోదకము. (సం. భాగ. ౮. ౨.౧౮.వ్యాఖ్య.)

కటోరము. సం. వి. అ. న. పాత్రభేదము.

కటోలము. సం. విణ. (అ. ఆ. అ.) కారమైనది. వి. అ. పుం. కటురసము, కారము.

కటోలవీణ. సం. వి. ఆ. స్త్రీ. మాలలువాయించు వీణె.

కటోలి. సం. వి. ఈ. స్త్రీ. మాలది, చండాలస్త్రీ.

కటోలుఁడు. సం. వి. అ. పుం. చండాలుఁడు, మాలవాఁడు.

కట్ట^{1}. వి.(√కట్టు.క.కట్టె.)౧.ఒకటిగాచేర్చికట్టినవస్తుసముదాయము; గుంపు.

సీ....దర్భ,కట్టయు జలపూర్ణకలశంబుఁ బువ్వులు మఱచి వచ్చితి నేటిమనుఁగు నోర.భార. ఆను. ౨. ౪౪౬.

క. కైదువకట్టలు...రా.వి. ౨. ౩౨.

వ....కట్టలుకంగట్టలువడ నేయుకట్టిఁడిమనుని యంపసెలకట్టియల...వసు. ౨. ౧౪౦.

౨. చెఱువులోనగువానిగట్టు, ఒడ్డు, తీరము; సేతువు, ఆనకట్ట.

(తటాకఫలశ్రుతి)ఆ....కట్టఁ,దగినతెరువు లిడిన సుగతి గలుగు. భార. ఆను. ౩. ౩౩౦.

ఆ. ... ఎకిమీఁడు,దండుతోడఁ గడలిఁ దఱియ నరిగి,కట్టఁ గట్టఁ దివురుపట్టునఁ జెలఁగి యు, న్నీరుకుప్ప పొంగి నింగి ముట్టె. అచ్చ. రా. యు. ౮౩.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కట్ట[2]=అకట. (శ.ర, బ్రౌ.)

కట్టకడ. వి. (కడ+కడ-క.కట్టకడ)మిక్కిలికడ.
క....నిఖిలా,శలకట్టకడలకు...లక్ష్మీ. ౨.౪౯.

కట్టడ. వి. (√కట్టు. త. కట్టళై.)౧.ధర్మము,విధి.
క.ఇది ధర్మం బసలీనుల,కిది విధి మాతాపితృప్ర
హీణుల కహహా, యిది కట్టడ తిరిపరులకు.
కాశీ. ౬. ౫౨.

౨. నియమము, కట్టుపాటు, ఏర్పాటు.
క.ఏయేకట్టడ లెవ్వరి,కాయాకట్టడలు తప్పకధి
పతి ప్రజలన్, నాయమునఁ బ్రోవ వలయుఁ
గృ,పాయుతుఁడై తస్కరాదిబాధ లుడుపు
చున్. కళా. ౬. ౨౭౪, ౭. ౧౦౦. ఆం.
భా. ౨. ౧౬౪.

౩. తీరు,విధము.
క. వీరలమునివేషంబుల,కారణమునఁ గాక యొ
డలికట్టడయు ముఖ, శ్రీరామణీయకంబు
మ,హీరమణునియట్ల కాదె యిరువుర కర
యన్. నిర్వ. ౧౦. ౧౨౦.
ద్వి. ఈచక్కఁదనమును నీనేర్పు పెంపు,రాచక
ట్టడ వీఁడె రాజు గానోపు. ద్వి. సిం. భాగ.
౩. ౪౯. పా.

౪. ప్రకృతి, స్వభావము.
చ....ఏఱులు నిండి పాఱినం,గతుకఁగఁ జూ
చుఁ గుక్క తనకట్టడ మీఱక యెందు భాస్క
రా. భా. ౮. ౫.

౫. ప్రతిఫలముగా నిచ్చుద్రవ్యము.
సీ. చేతి కై దేసివేల్ శివరాయలవరాలనెలకట్టడ
లపటాణీల్గరీబు,లు...రా. వి. ౫. ౧౩.
సీ. నిరుపమతమతపఃపరమపుణ్యంబులు కట్టడ
యైనశృంగారవతులు. ... గీ. వచ్చి రచ్చర
లనిమిషస్వామికడకు. కవిక. ౭. ౪౫.
విణ. నియమితము,ఏర్పాటైనది.
గీ...రాజు,లరికి నిచ్చినకన్నియ లడఁకువలను,
గదిసి కట్టడయగునూడిగములు సేయఁ, బచ్చ
సింగంపుగద్దియపైఁ జెలంగె. య.హా.౧.౯౮.

కట్టడచేయు. స. క్రి. (√కట్టడ.)౧.నియమించు,
ఏర్పాటు చేయు; ఆజ్ఞాపించు.
ద్వి....తల్లులవెనుకఁ దోడ్తేరఁ,గడఁక వసిష్ఠునిఁ
గట్టడచేసి.రం. రా.అయో.౧౩౭పా.౩౧పం.
గీ. అంత నయ్యారిదొర ముత్తియపుటఁ జూచి,
తెమ్మని సువేషు దవ్వులదీవి కేఁగు, మనుచుఁ
గట్టడసేయఁగా...శుక. ౨. ౨౧౦.
౨. దయ చేయు,అనుగ్రహించు.
గీ....నిన్ను...బహుధనాధీశ్వరత్వంబుఁ బ్రార్థ
నంబు, సేయుచున్నాఁడఁ గట్టడసేయు మ
య్య. ఉ. రా. ౧. ౨౨౫, ౨. ౧౯౫.

కట్టడము. వి. (√కట్టు-క. కట్టడ. త. కట్టడమ్.)
౧. గృహాదికము. (బ్రౌ, వా.) ౨. కట్టనము,బంధ
ము, కూర్పు.
ఉదా:కట్టడపుఁగాసులపేరు. కట్టడపుముద్దులు.

కట్టడి=కట్టిడి. వి. (√కట్టు.) ౧.నియతి,భాగ్యము.
గీ. అలరుఁ గట్టిడి బవిసి దయ్యంబు భైసి,కట్టడి
యనంగ నియతిగాఁ గాలకంఠ. ఆం. భా.
౧. ౯౯.
౨. ఆజ్ఞ.
గీ. నేను నీసమ్ముఖంబున నిలిచి యున్న, వారిలో
పల నొకఁడనై వలయుపనికి,నిందు నందును
దిరిగెద నిదియ నాదు,మనవి కట్టడి గావింపు
మనిన నతఁడు. దశా. ౨. ౧౨౬.
౩. (దేవతాప్రసాదరూపమైన) నియమితద్ర
వ్యము.
చ. లలనరొ యెందు నీ వీఁక గులామునకుం జన
వద్దు మాకు ని,చ్చలు పెరుమాళ్ళకో వెలఁ బ్ర
సాదముకట్టడి సాగివచ్చు నా,తలియ ప్రసా
దమీవు సతతంబుఁ బసాపడుము...వైజ.౨.
౧౨౯.
౪. నియమము, కట్టుపాటు.
ఉ..కావ్యములమర్మము గానఁగ లేక దుర్మతుల్,

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కావనఁ గాని యెట్టికడఁ గట్టడిఁ జెప్పఁగ నేరరు...ద్వా. ౧. ౧౬.

కట్టడికట్ట=చెలియలికట్ట, వేల.

చ. కడలిగముల్ గడుం దొనఁకి కట్టడికట్టలు దాఁటి పాఱఁగా...అచ్చ. రా. యు. ౧౬౨.

కట్టనము=కట్నము. వి. (√కట్టు-క. కట్టణ, కట్న. త. కట్టణ.) ౧. బంధము, కూర్పు; కుట్టిమము. (చూ. కట్నము.)

సీ...ఉక్కుటులుల, రాకట్టనపు పెడల్ గైకొని నఱకుట...హరి. ఉ. ౨. ౧౬.

౨. వస్త్రము.

గీ. కప్పడ మనంగఁ గోక నాఁ గట్టన మన, వస్త్ర నామంబు చెలఁగును...ఆం. భా. ౨. ౧౫౫.

౩. కానుక, ఉపాయనము.

సీ....సుత్రామపౌత్రునకు... దుకూలమాల్య, పరిలేపనములు నుపాయనంబుగ నిచ్చి... గాండీవికిని మేలుకట్టనంబు లమర్చి ... జై. భా. ౭. ౧౦౫.

కట్టరము. వి. నాట్యబంధము.

సీ. కంట యంచనఁగను గట్టర మనఁగను నాట్యబంధం బొప్పు...ఆం. భా. ౧. ౧౩౦.

కట్టా=అకట.

క. జెట్టిదపువగలఁ బొగులుచుఁ, గట్టా నీ విట్టుడయ్యెఁగాఁ దగునె చెలీ. నీలా. ౨. ౮౬.

శా. కట్టా దాయలపంచనుండఁ దగవే కౌరవ్యవంశాగ్రణీ. భాగ. ౧. ౩౧౧. ఆం. భా. ౩. ౬౭.

కట్టాణి. వి. (కడు+ఆణి.) మిక్కిలిగుండ్రని ప్రశస్తమౌక్తికవిశేషము.

సీ...కట్టాణిముత్యాలకంఠమాల. భీమ. ౧. ౧౧౬.

సీ. కట్టాణిచౌకట్లు...ఇందు. ౧. ౭. హంస. ౧. ౨౧౬.

కట్టాయితము. విణ. (కడు+ఆయితము.) సంసిద్ధము, సన్నద్ధము.

గీ. అట్టిమెడ సైన్య మెల్లఁ గట్టాయితంబు, చేసి ... ఉ. హరి. ౨. ౨౫.

వి. సన్నద్ధమైనసైన్యము.

సీ. అసమాస్త్రుఁ డఖిలంబు నడకించుబొమ్మలు నాత్మసంభవునికట్టాయితములు. గీ. నాఁగఁ బోలు పారు నొకకోటివలినముఖులు. భాగ. ౬. ౪౪౫.

కట్టాయితపడు=సంసిద్ధమగు.

క. పట్టుకొని చంప నొంపం, గట్టాయితపడక యరుగుఁ గావున నతనిం, జుట్టుసువలెఁ గొని చని పతి, కట్టెదురం బెట్టి కౌశికంబులు నిలిచెన్. వేం. పంచ. ౩. ౧౫౮.

కట్టించు. స క్రి. (√కట్టు.) కట్టఁజేయు.

(గృహతటాకాదులు-నిర్మింపఁజేయు.)

సీ. కట్టింపలేనైతిఁ గమలకాసారంబు నిలుపంగ లేనైతిఁ దులసివనము. కాశీ. ౩. ౮౧.

క....నలుచే సేతువు ప్రియంబునం గట్టించెన్. ఉ. రా. ౧. ౧౨౩.

(బంధింపఁజేయు.)

సీ. కావేరిఁ గట్టించెఁ గార్పాసరాసుల నుబ్బి చోడుఁడు మెచ్చ నొక్కతాత. హర. పీఠి. ౧౦.

కట్టిఁడి. విణ. (కట్టు+ఇఁడి.) క్రూరము, నిర్దయము.

క. అట్టేల రాక తక్కుం, గట్టిఁడియే యాలతాంగి కామాతురు నన్, బెట్టి యచట దానికి మన, సెట్టు నిలుచుఁ దగవు విడువ నెట్టులు నేర్చున్. భార. విరా. ౨. ౨౯౭.

ఉ. నెట్టన యాపగాసుతుఁడు నేలకు వ్రాలెననంగ విన్న నా, కట్టిఁడిపీను లేమి వినుకాతియ కోర్వవు...భార. భీష్మ. ౧. ౬౫.

శా. ... కానం దెర్వులు గట్టి యేఁగు ప్రజలం గట్టిండి వై దోఁచి ... పాండు. ౫. ౭౫.

౨. (త. కట్టాళి.) దిట్ట, ప్రౌఢుఁడు.

క. ఆదికవుల వాల్మీకుల, వేదవ్యాసులఁ దలంచి వివిధాగమసం, వేదితఁ గట్టిఁడి యగుకవి, తా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దక్షవిలాసుఁ గాళిదాసు నుతింతున్. వాల్మీ. ౧. ౯. (ఈపదము ఉభయవళిలోఁ జేర్పఁబడెను. కావ్యా. ౭.౬౯.)

కట్టిక=కటిక 1. వి. (సం. కాష్ఠికః. ప్రా. కట్ఠిఅ. క. కట్టిగెయవ.) వేత్రహస్తుఁడు; వేత్రహస్త.

ద్వి. కోఁలికట్టికలు సాఁగు బళా యనంగ, నేతా
మువలెఁ దారుఁ డేతెంచి మ్రొక్కె. రం. రా.
కిష్కిం. (శ. ర.)

సీ. కటికవాం డ్రనఁగను గట్టిక లనఁగను బణిహా
రు లనఁగను బరఁగుచుండు, వేత్రహస్తాభిధ
...ఆం. భా. ౨. ౧౮౪.

జ: కట్టికవాఁడు.

కట్టికవాఁడు. వి. (√కట్టిక)=కట్టిక.

ద్వి. దేవ హెచ్చరిక దైతేయారి యనుచు, శివి
మై మున్ను కట్టికవారు నడువ. అ. మ. క.
౫. ౨౪౧ పొ. ౧౨ పం.

కట్టిడి=కట్టడి.

(భాగ్యము, నియతి.)
ఆం. భా. ౧. ౯౯.

కట్టిపెట్టు. స. క్రి. (√కట్టు.) ౧. బంధించు.

(వ్యవ)వాఁడు దూడను రాటికి కట్టిపెట్టినాఁడు.

౨. విడిచిపెట్టు, చాలించు, మాను.

సీ. సర్వదైవతసమర్చలు గట్టిపెట్టంగఁబడియెఁ
బూర్తంబులపనులు సమసె. హరి. పూ. ౧.
౧౦౦.

గీ. ...కాని తలఁపులు గట్టిపెట్టి. జై. భా. ౧. ౬౩.

ఉ. ...నీ, మాటలు గట్టిపెట్టి చనుమా మునువచ్చి
నత్రోవచొప్పునన్. రసిక. ౩. ౪౫.

౩. అణఁచు.

సీ. భానుమత్కులవీరభద్రాన్న దేవేంద్రగర్వసం
రంభంబుఁ గట్టిపెట్టి. గీ...ఏలించెఁ దెలుఁగు
భూమిఁ, దననిజస్వామి నల్లాడధరణినాథు,
బళిరె యతియేటిలింగనప్రభువరుండు. భీమ.
౧. ౬౨.

౪. కప్పిపుచ్చు, దాఁచు.

క. మునిముచ్చులార మీ చే, సినపని యటు గట్టి
పెట్టి చేకొని యేలా, ననుఁ దఱిమితి రిఁక నే
మియు, ననకుఁడు నాతోడి దొంగ లైతిరి
మీరున్. ప్రభా. ౫. ౮౦.

సీ. మునిపత్ని యన కహల్యను బట్టఁ డే నీదుసహ
పాఠి యగుపాకశాసనుండు. గీ. ఇట్టిమీవారిన
డతలు గట్టిపెట్టి, యమ్మనేఁ జెల్ల న్యాయంబు
లాఁడె దౌర. శశాం. ౩. ౮౧.

౫. (ఇల్లు మొదలగునవి) నిర్మించు.

గీ. చప్పరం బొండె గుడి యొండెఁ జవిక యొం
డెఁ, గలుమఠం బొండె నిల్లొండెఁ గట్టిపెట్టి,
బ్రహ్మయోగీశ్వరుని నుంచుభక్తి నెవ్వఁ, డతఁ
డు మాన్యుండు పూజ్యుండు నతులితముగ.
భీమ. ౬. ౫౫.

(వ్యవ)ముసలివానికి ఈచిన్నపిల్లను గట్టిపెట్టినారు (=వివాహము చేసినారు.)

కట్టు. స. క్రి. (క. త. కట్టు.) ౧. బంధించు.

ఆ. వరము వడసియైన శరము ప్రయోగించి, పట్టఁ
జేసియైనఁ గట్టియైన, వనధి దాఁట నెట్లు వ
చ్చుఁబో... భా. రా. యు. ౧౪.

సీ. శరభంబు లైనను సరభసంబుగఁ గిట్టి మాటక
ట్టుగఁగట్టు మొక్కలములు. గీ. గలిగి శస్త్రాస్త్ర
నిపుణులై కరము మెఱసి. విక్ర. ౧. ౭౭.

క. ... పట్టికి యువరా, ట్పట్టము గట్టెన్ ధరాధి
పతి ... రా. వి. ౨. ౩౨.

౨. (వస్త్రాదులు) ధరించుకొను, కట్టుకొను; కట్టు.

శా. ఎట్టెట్రా మనుజేంద్రు చేలములు మీ కీఁబా
డియే మీరలుం, గట్టం బోలుదురే... భాగ.
౧౦. పూ. ౧౨౫౭.

సీ. పారలాడఁ బెంధూళి బ్రుంగినవలు వూడ్చి
పలుచనినూత్న వల్కలముఁ గట్టి. గీ. పూఁట
పూఁటకు నుపచారములు ఘటింప. జై. భా.
౬. ౮౫.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౩. (ఇంద్రియాదులను) నిరోధించు.

క. పట్టె ననేక వ్రతములు, పెట్టె మహీదేవులకు నభీష్టాన్నంబుల్, కట్టె నుపవాసములచే, మెట్టెన్ బుణ్యస్థలములు మెలఁతలు దానన్. వరాహ. ౨. ౧౭౬.

క. మగవాఁడ ననుచు నున్నా, వగునగు నేఁ గడుపు గట్టి యప్పలు మిగులన్, దిగిచి యిటు వండి పెట్టినఁ, బొగులవు కుంభంబు మీఁదిపొట్టేలు క్రియన్. శుక. ౩. ౨౭౯.

౪. ఆరోపించు, మోపు.

క. దోషరహితకన్యకపై, దోషంబులు గట్టి రిత్త దూషించినయా, దూషకుని నూఱుమడుఁగులు, దోషానుగుణముగ భూపతులు గొనవలయున్. విజ్ఞా. ఆచా. ౧౦౮.

క. కనికరము లేక వానిం, గని కరము నిరాపనిందఁ గట్టం దగునే. సారంగ. ౩. ౫౧.

౫. ఘటిల్లఁజేయు, కలిగించు.

మ. ... తెగువన్ దుర్భాష లిట్లాడి యీ, కొలనా కేటికిఁ గట్టె దమ్మ. సారంగ. ౨. ౧౦౨.

సీ. సిరిగట్టు నాకును సిరిగట్టునెల వప్ప... చంద్రా. ౨. ౪౫.

౬. కూడఁబెట్టు.

క. ...మున్, గట్టినకర్మఫలంబులు, నెట్టన భోగింపకుండ నేర్తురె మనుజుల్. భార. ఆది. ౫. ౫౮.

౭. (దండ, పద్యము, మొ.) కూర్చు.

గీ. వీణ వాయింపఁ బొగడంగ విరులు గట్ట, నేర్చునట్టిది యొకరిత... కాశీ. ౫. ౩౧౬.

క. కరకుశలత మెఱయ మాలికలు గట్టితగన్. విప్ర. ౨. ౩౦.

గీ. కవితముఖమున రగణంబుఁ గట్టునపుడు. కావ్యా. ౭. ౧౩.

ద్వి. ... ముదితసద్భక్తి సమ్మోదంబు మహిమ, పదములుగాఁ గట్టి పాడెడువారు. పండితా. దీక్షా. ౫౫ పా. ౧౦ పం.

౮. (ఇల్లు మొదలగునవి) నిర్మించు.

మ. ... కట్టినతదీయాగారము ... భా. రా. అర. ౧. ౧౧౪.

౯. మూయు, కప్పు.

ఉ. ... వీటికిం, గావలి వెట్టి పౌండ్రవిభుకన్నులు గట్టి ప్రలంబవైరికిన్, సేవ యొనర్చి ... ఉ. హరి. ౨. ౯౮.

౧౦. అడ్డగించు, నిరోధించు.

సీ. ... త్రోవలు గట్టి నరులఁ జంపుచుఁ దద్ధనంబులెల్ల, సంగ్రహించుచు... హ. వరాహ. ౩. ౪౦.

సీ. చేతులచేత రేవాతోయములఁ గట్టి యొకయిన్ని యవ్వల కుబుకనీక. దశా. ౬. ౭౦.

౧౧. చెల్లించు.

ఉదా: వాఁడు పరీక్షకు సొమ్ము కట్టినాఁడు.
ఇంటిపన్ను కట్టినాఁడు.

౧౨. విధించు.

ఉదా: అధికారులు పొలమునకు హెచ్చుపన్ను కట్టినారు.

౧౩. మూటకట్టు.

సీ. భక్తిఁ ద్రోవకు సాధ్వి పరికరంబులు వెట్టి కట్టి నపారివిళంగాయగమియు. ఆము. ౨. ౯౭.

వ. నారంగశృంగి బేరభంగంబులతోఁ గట్టినకలమాన్నంపుఁ జల్దిపోఁకపొత్తులం గుడువ ... ఆము. ౪. ౩౫.

అ. క్రి. ౧. అగు, ఏర్పడు.

ఉ. అక్కడ నిక్కడన్నిలిచి రత్తఱి గుంపులు గట్టి వాసరుల్. భా. రా. యు. ౯౧౯. (గుంపులుగట్టి=గుంపులుగా నేర్పడి.)

గీ. జోళ్లు గట్టి పోరుచు... మనుచ. ౪. ౨౩.

గీ. ... కుంతలములు ... జడలుగట్టె ... హర. ౪. ౧౦.

౨. నిబద్ధమగు.

గీ. కట్టు విణ్మూత్రములు పొంగుఁగడుపు ... మార్క. ౨. ౩౪.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వి. ౧. బంధనము, బంధించుట; బంధనసాధన మగు త్రాడు, మొ.

ఉ. కట్టినఁగట్టుఁగాక హరి కట్టడచేసినఁ గేలు మున్నుగాఁ, గట్టక వెన్క నేమిటికిఁ గట్టె విహంగవరేణ్యుఁ డిట్టు లిం, కెట్టు నమస్కరింతు హరి కే నని కన్నుల మ్రొక్కుఁ గాని యా, కట్టున కింతయైనను వికారము నొందఁడు దైత్యుఁ డత్తఱిన్. దశా. ౫. ౧౧౯.

సీ. ... సత్యం బనుకట్టునఁ దగఁ గట్టుపడి ... హరి. ఉ. ౭. ౩౦.

గీ. ... ఇనుపకట్లమ్రానిముంతలు ... శుక. ౨. ౩౬౦.

౨. మితి.

క. ఏడ న్నీకోలమింటం, జూడను ముంగురులు గూడుచుం గొనబున ని, ట్లీడేటి కట్టు దప్పిన, చేడియ కిఁకనైనఁ బెండ్లి సేయం దగదే. యయా. ౩. ౧౦౦.

౩. ఆకృతివిశేషము, కూర్పు.

ఉదా: మీసకట్టు, మొ.

ఉ. ... పయ్యెదకొంగొకకొంత జాఱి చన్కట్టు లలాటలోచనునికన్నులు మూఁటికి విందుసేయఁగన్. హర. ౫. ౪౭.

౪. వస్త్రధారణము.

సీ. కాళ్లయొప్పిద మాఁడుకట్టనుజ్జ్వలము సేయంగ ... భార. విరా. ౧. ౨౨౮.

౫. తొట్టికట్టు, కక్ష్య, గృహాంతర్భాగము. (శ.ర.)

౬. (దేశకాలముల) భాగము.

ఉదా: సీతుకట్టు.

గీ. గొల్లపడుచులు చని గుంపుగూడి చూడ, తోలు దామెనత్రాడును లీలతోడ, నీడ్చికొని వచ్చి దమయింటియెదురుకట్లఁ, దనరుయమశార్జునంబులఁ దగులఁ బెట్టె. వి. పు. ౭. ౧౩౭.

చ. ... ఓర్తులతాంగి ఊపెదు, రక్కట్టున ముంగిటం గసవు గాండ్రయుఁ బుచ్చుచు ... కాశీ. ౬. ౨౬౨.

౭. ఉడికినకందిపప్పులోనగువానిరసము, యూషము.

ఉదా: కందికట్టు, పెసరకట్టు, మొ.

ఆం. భా. ౨. ౨౫౧.

౮. నిబంధనము, కట్టుపాటు. (శ.ర.)

కట్టినది=గర్భిణి. (స్త్రీపశువు)

సీ. ... గర్భిణి వెలువందుఁ గట్టిన దన. ఆం. భా. ౨. ౨౬౩.

కట్టిపడుపు=నిర్బంధించిపడుపు, అవశ్యమనుభవింపఁజేయు.

క. తొలిజన్మంబునఁ జేసిన, కొలయును బుణ్యంబుఁ గట్టిపడుపక యున్నే. సారంగ. ౨. ౩౩. రసిక. ౩. ౯౩.

చెవినిల్లుకట్టుకొనిచెప్పు(పోరు)=అదేపనిగాఁ జెప్పు, ఎప్పుడును జెంతనుండి చెప్పు.

క. న్యాయం బన్యాయం బని, కూయిడి చెవి నిల్లు గట్టుకొని చెప్పంగా, నేయోజ న్వినకుండున్, మాయావులమాట లెట్టిమహిపతి యైనన్. వేం. పంచ. ౧. ౫౩౩.

వాడుకలోని ప్రయోగవిశేషములు:-

౧. వారు నాపై కట్టుకట్టిరి. ౨. నామందుతో జ్వరము కట్టినది. ౩. కుఱుపునకు పిండికట్టు కట్టినాఁడు. ౪. ఈబట్టకు విలువ కట్టుము. ౫. ప్రయోగము చేసి వాని నోరు కట్టివేసిరి. ౬. ఆమాటతో వాని నోరు కట్టినది. ౭. ఈకార్యములో వాఁడు నడుముకట్టుకొని పని చేసినాఁడు. ౮. దెబ్బతగిలి తలకు బొప్పికట్టినది. ౯. చేనికి నీరుకట్టుము. ౧౦. అతఁడు వారిపైఁ గత్తి కట్టెను. ౧౧. నాకీయుపకారము చేసి పుణ్యము కట్టుకొనుము. ౧౨. అంతపాపము కట్టుకొనకుము. ౧౩. చదరంగమున వానియాటకట్టినది. ౧౪. వాని కిక్కడ తాటాకులు కట్టిపంపిరి. ౧౫. వానిని బొమ్మకట్టి ఏకుచున్నారు. ౧౬. నీవు ఎక్కడకు ప్రయాణము కట్టినావు. ౧౭. నాపైవారందఱు కక్షకట్టిరి. ౧౮. మామిడి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కాయబెంకకట్టినది. ౧౯. చేతులు కట్టుకొని నిలుచున్నాఁడు. ౨౦. అన్న అప్పులు తమ్ముఁడు కట్టుకొన్నాఁడు. ౨౧. బండికట్టును. ౨౨. అతనిపాట ఈవేళ రక్తికట్టలేదు. ౨౩. నూలిపల్లెము పాఁకుడు కట్టినది.

జః-కట్టు^{1},కట్టడ,కట్టడచేయు, కట్టడపు,కట్టడి, కట్టడము, కట్టించు, కట్టేఁడి, కట్టిడి, కట్టిపెట్టు, కట్టుఁగంబము, కట్టుఁగొంగు,కట్టుఁగొమ్మ,కట్టుఁగొయ్య,కట్టుఁగొఱ్ఱు, కట్టుఁగోక, కట్టుఁబోతు, కట్టుకథ,కట్టుకొను,కట్టుగడ, కట్టుగుండు, కట్టుగొఱ్ఱె, కట్టువోన, కట్టుపడు, కట్టుపఱచు, కట్టుపాటు,కట్టుబండి,కట్టుబడి,కట్టుమట్టు, కట్టుమామిడి, కట్టుమ్రాను, కట్టువ, కట్టువర్గము,కట్టెడ,కట్నము, కట్లగుదియ, కట్లజెఱ్ఱి, కట్లవండ, కట్లపాము,కట్లపురుగు,కట్లబల్ల, కట్లమారి,కట్లసంచి, కట్లసరి.

కట్టుఁగంబము. వి. √ కట్టు.(ఏనుఁగుమున్నగువాని) బంధించెడి స్తంభము, కట్టుఁగొయ్య.

సీ. కట్టుఁగంబము డుంఠిగంధద్విపమునకుఁ బ్రణవాక్షరము పరబ్రహ్మమునకు.కాశీ.౫.౧౩౫.

వ. ... తోలుపట్టెడలు మెడల నమరం బసుపార్చి కట్టుఁగంబములకుం దార్చి బంధించిన... జాగిలంబులనుం గాంచి...మనుచ. ౪. ౨౭.

కట్టుఁగొంగు. వి. (కట్టు+కొంగు) కోకయొక్క కట్టుకొను చెఱఁగు.

చ. ప్రిదిలినకట్టుఁగొంగు సవరించి ... దశా. ౩. ౮౯.

క. ... గగుర్పొడిచెం జను,కట్టొకయిసుమంత వీడెఁ గట్టుఁగొంగుకున్. విజ. వి. ౨. ౧౭౮.

కట్టుఁగొమ్మ. వి.(√కట్టు)ఆనకట్ట,సేతువు.(శ.ర.)

కట్టుఁగొయ్య. వి. (√కట్టు) మేధి, కళ్లమునఁ బశువులను గట్టుటకై పాఁతినగుంజ; పసువులను గట్టుటకు పాఁతినగుంజ.

గీ. గుంజ నాఁగను గట్టుఁగొయ్య నాఁగను మేధి...ఆం. భా. ౨. ౨౩౪.

సీ. కట్టుఁగొయ్యకుఁ జేరి కామధేనువు దప్పెఁ గానవచ్చిన పెన్నిధాన మడఁగె. కాశీ. ౪ ౧౧౧.

కట్టుఁగొఱ్ఱు=కట్టుఁగొయ్య (శ. ర.)

కట్టుఁగోక. వి. (√కట్టు) మొలను ధరించెడు వస్త్రము, అంతరీయము.

కట్టుఁబోతు. వి. (√కట్టు) దయ్యాలపోతు, ప్రయోగము చేయువాఁడు.

కట్టుక. వి. (పశ్వాదుల) గర్భస్రావము.

సీ. చనును గర్భస్రావసంజ్ఞ కట్టుక యన.ఆం.భా. ౨. ౨౬౪.

కట్టుకథ. వి. (√కట్టు) కల్పితకథ.

కట్టుకరపాని. వి. రోగవిశేషము, ఒకవిధ మగుకరపాని.

గీ. మూఁడుదినములు గొన్నను మోహరంపుఁ,గట్టుకరపాని యాశ్చర్యకరము గాఁగఁ, బోవుఁ బథ్యంబు నుప్పును బులుసుఁ గాదు,అన్నమును వేఁడినీళ్లైన నర్హమగును.(చికి-చి.ని)

గీ.ఉల్లి పసయును నిల్లింద మొసఁగఁ గూర్చి,యామిదంబున వండి యంగాంగలేప,నం బొనర్పంగఁ ద్రావింప నాశ మగును,గట్టుకరపాని తన వైనగుట్టు విడిచి. (చికి- చి. ని.)

కట్టుకొను. స. క్రి. (√కట్టు) ౧.బంధించుకొను.

సీ. నిలుచుండి చంకచేతులు కట్టుకొనువాఁడె కొలువరా రేమంచుఁ గెలయు సాగె.కువల.౨. ౨౪. (చంకచేతులు కట్టుకొను=చంకలలో చేతులు చేర్చుకొను,విధేయత చూపు.)

౨. (వస్త్రాదికము) ధరించు,తాల్చు.

ఉ....మాకు మా,మంచలలోనఁ గట్టికొన మంచి పటంబులు లేవు...భాగ. ౧౦. పూ.౧౨౫౫.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చ...చూచి రా, నెఱకలు గట్టుకొన్న మఱి యేండ్లును బూండ్లును బట్టు...మనుచ.౧.౬౩.

౩. పెండ్లియాడు.

ఉదా: చూచి చూచి కానిదానిని కట్టుకొన్నాఁడు.

౪. అనుభవించు, (లాభాదులను) పొందు.

ఆ. రామువెనుక సకలరాజ్యసంపదలతో, నరుగు మీవు శూన్యమైనపురము, భరతుఁ డేలనిమ్ము పాపమ్ము సిద్ధించెఁ, గైక దీన నేమి కట్టుకొనియె. భా. రా. అయో. ౭౦.

వ....ఏమిఫలంబుఁ గట్టుకొంటివి...జై. భా.౬. ౧౬౫.

౫. సంపాదించుకొను; తెచ్చిపెట్టుకొను.

వ....మాతృశిరంబు గొట్టి కీర్తిగట్టుకొమ్ము ...దశా. ౭. ౮౫.

గీ...ఊరివారి, కొలయుసెడరుల కెల్లఁ దా నుమ్మలికము, గట్టికొని కుందునట్టులు గాదె వత్స. భార. శాం. ౭. ౩౨౦.

ఆ. నిష్ఠురంబు లెల్ల నీకొఱకి ట్లేను, గట్టికొంటి...భా. రా. అయో. ౨౨౮.

కట్టుగడ. విణ.(√కట్టు)కూడఁబెట్టినది,సంచితము. (ధాన్యాది-శ.ర, బ్రౌ.)

కట్టుగడచేయు=నిలువచేయు. (బ్రౌ.)

కట్టుగడసరకులు=నిలువచేసినసరకులు. (బ్రౌ.)

కట్టుగుండు. వి.(√కట్టు.) ౧. ఱాళ్లను బ్రద్దలుకొట్టుటకై ఉపయోగించుగుండు. (ఇది పిరంగిగుండు వంటిది.)

సీ....కొండ గొట్టెడుకట్టుగుండ్లరవము. పరమ. ౫. ౪౦.

క. సుమదళయుగళీమధ్య, భ్రమరం బది చూడు పడఁతి పథికస్వాంతా, హామికోపలహతికై సిరి, కొమరుండు ఘటించుకట్టుగుండును బోలెన్. చంద్రా. ౪. ౨౧౪.

౨. తూనికరాయి.

ద్వి. వారికిఁ గొలువంగ వలసినకొల్చు, కొలిచి మాడలు కట్టుగుండులఁదూఁచి. ద్వి. పరమ. ౭. ౪౮౦. పా.

కట్టుగొఱ్ఱె. వి. (√కట్టు) వధకై గుంజకు కట్టిన గొఱ్ఱె. (బ్రౌ.)

కట్టుదొన. వి. (కట్టు+దొన-క.కట్టుదొణె.) కోనేఱు, చెఱువు.

సీ.తనచరిత్రామృతంబునకు ముజ్జగములజనులవీనులు కట్టుదొనలు గాఁగ. చంద్రా. ౫. ౧౪౬.

కట్టుపకాసు(సి). విణ. ధీరుఁడు; శూరుఁడు.

చ. కనుఁగొని పార్షతుం డపుడు గట్టుపకాసయి వీఁకఁ దాఁకినం, దునిమె నతండు తద్ధనువు... భార. భీష్మ. ౨. ౩౮౨.

ఉ. కట్టుపకాసి దీర్ఘదృఢకాయుఁడు తత్ప్రతిహారపాలకుం, డు...నిర్వ. ౪. ౫౪.

ఉ...రావుతుల్, గట్టుపకాసులై నరునిఁ గప్పిరి శక్తులఁ దోమరంబులన్. భార.శల్య.౧.౬౬. హరి. పూ. ౮. ౪౬.

(చి.ని, శ.ర. ఇట్లుపరుషాదిరూపము గ్రహించెను. బ్రౌ, భా. ల. వ్యా. సరళాదిరూపము గ్రహించెను. గట్టువలెఁ బ్రకాశించువాఁడు, పర్వతధీరుఁడు అని.భా. ల. వ్యా. ఇంకను విచార్యము.)

కట్టుప(వ)డు. అ. క్రి.(√కట్టు) ౧. బద్ధమగు.

సీ....సత్యంబనుకట్టునఁ దగఁ గట్టువడి...హరి. ఉ. ౬. ౩౦.

ఉ.వల్లభుఁ డిట్లు కట్టుపడువార్త చెవింబడ గుండె జల్లనన్, దల్లడమంది...దశా. ౫.౧౨౮.

వ....త్రాళ్లం గట్టువడి...మనుచ. ౪. ౨౬.

౨. నిరుద్ధమగు; ఆఁగు, విరమించు.

వ. ఎవ్వాలనను జరియింపరాక యేదెసల మెలంగు ద్రోవలుఁ గట్టువడియె...హరి.పూ.౮.౧౦౨.

సీ....ఖచరులత్రోవలు గట్టువడియె. ఉ. రా. ౧. ౨౮౫.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. భస్మాంగరాగంబుపని కట్టువడఁజేసి కస్తూరితోడ శ్రీగంధ మలఁదు. హర. ౫. ౫.

౩. తక్కువయగు, న్యూనమగు.

క. స్వామిహిత మొప్పఁగను సంగ్రామమునన్ శరపరంపరలు పయిఁ గురియం, గా మృతిఁ బొందినశూరుఁడు, భూమిదాతకుఁ బ్రభావమునఁ గట్టువడున్. భీమ. ౫. ౬౫.

కట్టుప(వ)ఱచు. స. క్రి.(√కట్టుపడు)కట్టుపడఁజేయు.

(అరికట్టు, నిరోధించు.)

సీ.అహికులాధిపు వ్రాసి యంత్రించి దక్షిణగంధవాహునిరాక కట్టువఱతు. కవిక. ౩.౧౧౦.

గీ. మీఁదిగాడ్పుఁ గ్రిగాడ్పుతో మేళవించి, భానుశశిమార్గములు గట్టువఱచి...పి.శకుం. ౨. ౧౧౩.

కట్టుపాటు. వి. (√కట్టుపడు.) ౧. కట్టుపడుట. ౨. ఏర్పాటు, నిబంధనము.

కట్టుబండి. వి. (కట్టు+బండి) సరకులబండి.

ఉ...మొన్న మేరుగిరిపాటినిశాచరి నంతచేసె నేఁ, డేపునఁ గట్టుబండి నిదె యిందఱు చూడఁగ నింతచేసె...వి. పు. ౭. ౧౨౧.

చ.తఱుఁగనిధాన్యముల్ పసులదాఁటులుఁ దోఁటలుఁ గట్టుబండులున్ ... తప్పరి శూద్రుల కొప్ప నెప్పుడున్. విక్ర. ౧. ౭౬.

కట్టుబడి. వి. (√కట్టు.)సేవచేయుటకైభృత్యులున్నగువారికి శాశ్వతముగా నిచ్చుమాన్యము.

సీ.. ఇగురుకై జీతంపు టెక్కటీలకు గుజ్జుపఱపు మామిడిఁ గట్టుబడిగఁ జేసి. చంద్రా.౪.౧౪.

కట్టుబడిపన్ను = భూమిమీఁదఁ జెల్లింపఁదగిన యొకవిధమైనపన్ను. (వా.)

కట్టుమట్టు. వి. (√కట్టు.) ౧. (పశ్వాదులను) బంధించుచోటు.

సీ. కట్టుమట్టుననుండి కదలించినఁ జెలంగుభీకరశుండాలబృంహితములు. విక్ర. ౪. ౭౧.

సీ. కావించె నెవ్వండు కట్టుమట్టుగ హస్తతలము సంతతదాతృతాసురభికి. ఉదయనోదయము. ౧. ౫౬.

౨. నివాసస్థానము.

(రజతాద్రివర్ణనము.) గీ. కాననీ మెట్టు మోక్షంబుకట్టుమట్టు. వరాహ. ౬. ౧౭.

సీ. పాకారిముఖ్యదిక్పాలకనిలయంబు గ్రహతారకంబులకట్టుమట్టు. భల్లా. ౩. ఆ. (శ. ర.)

౩. కట్టుపాటు,ఏర్పాటు.

వ. ... దుష్టనిగ్రహశిష్టపరిగ్రహంబుగా నప్పట్టనంబు సుగ్రీవాజ్ఞ నడవం గట్టుమట్టు చేసి... రామా. ౫. ౩౨౫. (శ.ర.పా.)

(శేషాద్రివర్ణనము) వ. ...అట్టిచుట్టు కైదువజగజెట్టికి విడిదిప ట్టైనపెట్టెఁబెట్టువిట్టగట్టుకట్టుమట్టుదిట్టతనం బెట్టిదనిన...రా. వి. ౧. ౨౧.

కట్టుమామిడి. వి. (√కట్టు.) చిలుకలు మున్నగు పక్షులు కొఱుకకుండ పండ్లకు బుట్టలు కట్టినమామిడి. (శ.ర-అంటుమామిడి. బ్రౌ.)

కట్టుమ్రాను. వి. జా. (√కట్టు-త. కట్టుమరం.) తెప్ప,ప్లవము. (శ.ర,బ్రౌ.)

కట్టువ. వి. (√కట్టు) వెలుగు, కంచె.

సీ. ఆటతిప్పలు వ్రచ్చి పాటబండులు గూల్చి కట్టువ లన్నియుఁ గాడుచేసి. అచ్చ. రా. సుం. ౯౫. (కట్టవ. వా.)

కట్టువర్గము. మి.వి. (√కట్టు) కట్నముగా నిచ్చు వస్త్రసముదాయము.

చ....వజ్రపుం, గడియములున్ సుహాసులచోకాటపుఁజౌకళికట్టువర్గముల్, గడుఁ బ్రియ మొప్ప నిచ్చి...శుక. ౧. ౧౩౫.

క.... మేనక, కనవద్యము కట్టువర్గ మాపట సురనాథుని చే నిప్పించి మరుం,డు ...చంద్రా. ౩. ౫౦.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కట్టె(ట్టియ). వి. (సం. కాష్ఠం. ప్రా. కట్ఠా. క. కట్టిగె. త. కట్టై.)౧. కాష్ఠము,పుడుక,చిదుగు.

గీ. పూవు ముడిచినపురవీథిభూమియందుఁ,గట్టె
మోవంగ వలసినకారణమున. భీమ. ౨. ౧౦.

ద్వి. పట్టభద్రునికూర్మిపట్టికి వేల్మి,కట్టెలు మోవం
గఁ గట్టఁడే నీకు. ద్వి. హరిశ్చ. ఉ. ౧౮౩౪.

క. ఆవేశ్యకు నీళ్లు కట్టియలు నే మోతున్. నైజ.
౨. ౨౮. భార.విరా. ౧. ౮౭.

౨. దండము,కఱ్ఱ.

క. కట్టియఁ జేకొని డేగం, బట్టి యుబుసుపోకఁ
బొలము మట్టినఁ జాలున్, దొట్టినక్రొవ్వులు
గలయవి,చెట్టడిచినఁ జేటెఁ డేమి చెప్పం
బులుఁగుల్. మనుచ. ౪. ౨౪.

౩. బాణము, అమ్ము.

ఉ. కట్టియ వైచె నెన్నుదురు గాఁడ భవత్తన
యుండు మాద్రిలేఁ,బట్టిని...భార.శల్య.౧.
౩౮౮.

వ. హనుమంతు నిరువదిగజికట్టియల గవాక్షున్
బదిములుకుల నొప్పించి...అచ్చ. రా. యు.
౩౬౪. అచలా. ౧. ౨౦.

జ: కట్టెగుఱ్ఱము, కట్టెపండు,కట్టెవిఱుపుమాట.

కట్టెగుఱ్ఱము. వి.(√కట్టె.)కఱ్ఱను గుఱ్ఱముగా భావించి యాడుకొనుఆట,బాలక్రీడావిశేషము.

సీ.కాలికంచంబును గట్టెగుఱ్ఱము...గీ.తాటియా
కులచిలుకలు త్రాళ్ళపాము,లకట యగచాట్ల
ప్రాఁతనై యాడుకొనుచు. హంస. ౩. ౧౪౬.

కట్టెడ. వి. (√కట్టు.) ఎడనెడకట్లు గలసర్పవిశేషము, కట్లపాము. (శ. ర.)

కట్టెపండు. వి. (√కట్టె.) గింజలుతీయనిచింతపండు.(బ్రా.)

కట్టెపాఁపర. వి. ఒకానొకచెట్టు. (శ. ర.)

కట్టెవిఱుపుమాట. వి.(కట్టె+విఱుపు+మాట.) పుల్లవిఱుపుమాట, పరుషవచనము, కఠినోక్తి.

కట్నము=కట్టనము.

(బంధనము, కూర్పు.)

సీ. శ్రీవత్సలక్ష్మంబు జేజేలరాజాలికట్నంబుజగ
తిహాంకంబు నెఱప. దశా. ౨. ౨౭౧.

(కుట్టిమము, నెలకట్టు.)

సీ. పచ్చఱాకట్నంబు పచ్చికపట్టని నెడవెడ
మునివ్రేళ్ళ నడచిపోవు.దశా. ౧. ౨౮౨.

(కానుక; కానుకగానిచ్చెడివస్త్రము; వస్త్రము.)

చ. ... ప్రియంబునఁ గట్నము లిచ్చి దూతలం
బనిచి ... ప్రబంధ. ౧౮౫.

శా....అవ్విభుం,గానం బోవలెఁ బాలు నెయ్యి
పెరుఁగుల్ గట్నంబులుం గానికల్,మీనే
ర్పొప్పఁగఁ గూడఁబెట్టుఁడు...భాగ. ౧౦.
పూ. ౧౨౦౭.

ద్వి...జంగమం బరుదెంచి యడుగ,నెట్టికట్నం
బైన నిచ్చి మ్రొక్కుచును,నావస్త్రముల వార
లడుగవచ్చినను,లేవన కందిచ్చులింగసంపద
ను. బస. పు. ౪. ౧౯ పం.

కట్ఫలము. సం. వి. అ. పుం. శ్రీపర్ణిక, టేఁకుశీ.

కట్ల. వి. (సం. ఖట్వా.) ౧.కట్లమంచము, యాప్యయానము, మంచపుడోలి.

సీ. కట్ల యంచనఁగను గట్లమంచ మనంగ యాప్య
యానాభిధ యలరుచుండు. ఆం. భా. ౨.
౨౦౧. (ఈయర్థమున 'కట్లె' అని శ.ర,బ్రా.)

౨. ఒకానొకతీఁగ,ఖట్వాశీ. (శ.ర.)

కట్లంక. వి. వరుసడ్డలపై నుంచెడిమొంటిగుడ్డ. (శ. ర, బ్రా.)

కట్లగుదియ. వి. (√కట్టు) ఆయుధవిశేషము,ముసుండి,కొయ్యగుదియ.(శ.ర.)

కట్లచెట్టు. వి.(√కట్టు?)ఒకానొకచెట్టు,శంఖినిశీ.

సీ.... చెలఁగు శంఖిని కట్లచెట్టనంగ. ఆం. భా.
౨. ౬౨.

కట్లజెట్టి. వి. (√కట్టు) కట్టుగలజెట్టి.

గీ.పుట్టు వెడలి నభోభిత్తిఁ బట్టుశక్ర,కార్ముకపు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పెద్దపలువన్నెకట్లజెట్టి, దైననడచెడుకాళ్ల గుం పనఁగ గాలి,కార్కొని దిగంతముల వానకాళ్లు నడచె. ఆను. ౪. ౮౯.

కట్లదండ. వి.(√కట్టు)ఎడనెడబంగారుకట్లుగాని వెండికట్లుగాని గ్రుచ్చిననల్లపూసలసరము.

చ.మినమిన లీను మేను నెఱమించులకొంచెపుటంచుఁగమ్మలుం, గొనబగుముద్దుమోము సమకొన్న మెఱుంగులకట్లదండయుఁ...మించ... శుక. ౩. ౧౦౫.

కట్లపాము. వి. (√కట్టు)మేనిపైకట్లవంటిచాఱలు గలయొకజాతిపాము.

కట్లబల్ల. వి.(కట్లు+బల్ల)కత్తెరకాళ్లమడుపుబల్ల. (బ్రౌ,శ.ర.)

కట్లమంచేము=కట్ల. (౧. అర్థము.)

కట్లమారి. విణ. (కట్లు+మారి.) కట్లు (బంధనములు)పొందుస్వభావముకలది.

(స్తనవర్ణనము.) సీ. సముదగ్రకలశముల్ చక్రవర్తులటంచు మొట్లమారులసరి మొనపఁ దగునె,కిన్నెరకాయలు వన్నెవాసివి యంచుఁ గట్లమారుల నుద్దిఁ గట్టఁ దగునె.చంద్రా. ౪. ౧౨౭.

కట్లసంచి. వి. (√కట్టు) చుట్టు అఱ లేర్పఱచి కుట్టిననిడుపాటిగుండుసంచి. (శ.ర.)

కట్లసరి. వి=కట్లదండ.

సీ....ఉడ్డబుడగలు కట్లసరులు...గీ. అమర,దుడ్డెతనమునఁ దిరుగుగాడు రెడ్డిసాని. హంస. ౪. ౧౩౮.

కట్లె(ట్లియ) వి. (క. కట్లె) బంగారు వెండి మున్నగునవి తూఁచుటకుపయోగించుగురిగింజ, మొ.

సీ....కట్లెనానగుఁదులామానగుంజాదికములు. ఆం. భా. ౨. ౩౦౦.

ఆ. కంతుఁ డిరువురందుఁ గలకూర్మి లొక్కింత, చూచి కట్లె వైచి తూఁచుకొనఁగ. కవిక. ౩. ౧౯౩.

ఉ. మైనపుటంటు పల్వగలమచ్చులచాలొరగల్లు కట్లెలున్. శుక. ౧. ౪౨౦. భీమ.౨.౭౭.

కట్లెసంచి=కట్లెలుంచుకొనుసంచి.

చ.కమటము కట్లెసంచి యొరగల్లును గత్తెర సుత్తె చీర్ణముల్,ధమనియు శ్రావణంబు...హంస. ౨. ౧౮౧.

కట్వాంగము. సం. వి. అ. పుం. శ్యోనాకము,దుండిగముకీ.

కట్వరము. సం. విణ. (అ. ఆ. అ.) నిందితము,తిరస్కరింపఁబడినది. వి. అ. న. ౧. పెరుఁగుమీఁది నీరు. ౨. తక్రము,మజ్జిగ. ౩. వ్యంజనము.(కూర, పచ్చడి, మొ.)

కట్వి. సం. వి. ఈ. స్త్రీ. కటుకరోహిణికీ.

కఠమర్దుఁడు. సం. వి. అ.పుం.శివుఁడు. (త్రి.ని.)

కఠము. సం. వి. అ. పుం. ౧. కఠశాఖ, యజుర్వేదమండలియొకభాగము.౨.ఒకానొకయుపనిషత్తు.

కఠరము. సం. విణ=కఠినము.

కఠశ్రోత్రియుఁడు. సం. వి. అ. పుం.కఠశాఖను అధ్యయనము చేసినవాఁడు.

కఠాకువు. సం. విణ. (ఉ.) పరోత్తాపి, ఇతరములను బాధించునది.వి.ఉ.పుం.౧.సూర్యుఁడు. ౨. అగ్ని. ౩. కపి,కోఁతి. ౪. పక్షి. ౫. శిల్పి. ౬. జిల్లేడుకీ. ౭. చిత్రమూలముకీ.

కఠారము. సం.వి.అ.పుం.౧.ఖడ్గము,కత్తి.(కే.ని.) ౨. బాఁకు.

వ. కఠారకుఠారగదాదండభిండివాలకరవాలశూలముసలముద్గరతోమరచక్రాదినానాయుధపరివృతబాహుదండుఁడును. వీర. ౪. ౫౪. (శ.ర.పా.)

కఠారుఁడు. సం. వి. అ. పుం. శిల్పి. (కే. ని.)

కఠాహకము. సం. వి. అ. పుం. దాత్యూహము, కూకురుగుండెపక్షి.

కఠి. సం. వి. ఈ. స్త్రీ.౧.కఠశాఖాధ్యయనము చేసిన

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

స్త్రీ. ౨. కఠశాఖాధ్యయనము చేసిన వానిభార్య.

కఠింజరము. సం. వి. అ. పుం. ౧. నల్లగగ్గెరకీ. ౨. తులసికీ.

కఠిక. సం. వి. ఆ. స్త్రీ. బలపము,సుద్దముక్క, మొ.

కఠిన. సం. వి. ఆ. స్త్రీ. ౧. స్థాలి, వంటపాత్ర. ౨.పటికబెల్లము.

కఠినపృష్ఠము. సం. వి. అ. పుం. తాఁబేలు.

కఠినము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. గట్టిది. ౨.క్రూరము,దయలేనిది. ౩. నిష్ఠురము,పరుషము. (మాట,మొ.) ౪. మిగులబాధించునది. (రోగము, మొ.) ౫. స్తబ్ధము,కొయ్యవాఱినది. వి. అ. న. స్థాలి,వంటపాత్ర.

కఠిని. సం. వి. ఈ. స్త్రీ. వ్రాఁత కుపయోగించుబలపము,సుద్దముక్క, మొ. (సం. నైష. ౧౦.౮౬.)

కఠిల్లకము. సం=కటిల్లకము.

కఠిల్లు(ఠీలు) వి. కఠినము లగుపదార్థములసంఘర్షణమువలనఁ గాని తుపాకి మున్నగునవి ప్రేల్చుట వలనఁ గాని కలుగుధ్వనికి అనుకరణము.

మనుచ. ౪. ౩౭.ప్రబంధ. ౭౮౮.

కఠుఁడు. సం. వి. అ. పుం. ౧. వైశంపాయనుని శిష్యుఁడగుఒకముని. ౨.కఠశాఖను అధ్యయనము చేసినద్విజుఁడు.

కఠేరుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) కష్టజీవి.

కఠోర(ల)ము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కఠినము,గట్టిది. ౨. క్రూరము,దయలేనిది. ౩. తీక్ష్ణము, వాఁడియైనది. (ఉదా:-కఠోరసూర్యకిరణములు.) ౪.పూర్ణము,నిండు.

శ్లో.కఠోరతారాధిపలాంఛనచ్ఛవిః.శిశు.౧.౨౦.

శ్లో. కఠోరగర్భగుర్వీం. ఉ. చ.౧.౪౯.

కడ. వి. (సం. కాష్ఠా. ప్రా. కట్ఠా. క.కడె. త.కడై)

౧. దిక్కు,దిశ.

గీ. నిచ్చలంబుగఁ జెల్వెద దచ్చికడల ,నెన్నఁ
దగి...పుడమిలోపల మిథిల నాఁ బ్రోలు వెలయు. నీలా. ౧. ౨౬.

ఉ....బాణముల్ ...నల్గడం, బాఱఁగ నేసి...
ఉ. హరి. ౩. ౫౮.

౨. దిక్కు, గతి, ప్రాపు. (చూ.కడచెడు.)

౩. స్థానము, స్థలము, ప్రదేశము.

ఆ....అరుగు మొందుకడకు ... భార. ఆది. ౪.
౨౨౮.

ద్వి.కమలసంభవుఁడున్నకడకుఁ దా మేఁగి.రం.
రా. బాల. ౩౮ ఘా. ౮ పం.

౪. పార్శ్వము, ప్రక్క; వంక, వైపు,పక్షము.

సీ. హాయము క్రేళ్లుఱుకునో యని రెండుకడలం
దు వాగెఁ బట్టిరి మత్స్యవత్సపతులు. కళా.
౭. ౭౨.

క.వెలయంగ నశ్వమేధం,బులు వేయును నొక్క
సత్యమును నిరుగడలం,దుల నిడి తూఁపఁగ
...భార. ఆది. ౪. ౯౪.

ద్వి.కడిమి నప్పుడు కుంభకర్ణుండు రెండు,కడల
వారికిఁ జూడఁ గడు నుగ్రుఁడగుచు. రం.
రా. ఉ. ౭౭ ఘా. ౧ పం.

౫. సమీపము, దగ్గఱ.

క....వివేకశూన్యుల,కడ నుండెడునంతకంటెఁ
గష్టము గలదే. భార. ఆది. ౩. ౧౪౯.

ఆ. కొప్పు వట్టి యీడ్చికొని వచ్చె ధర్మజు, క
డకు నింద్రసుతుఁడు కడిమి మెఱసి. భార.
ఆది. ౭. ౪౪.

౬. అంతము, తుద; అవధి, మితి, మేర.

చ....శాపమునకుం గడ యెన్నఁడు నాకుఁ జె
ప్పుఁడా. వరాహ. ౭. ౮౭.

గీ. మగనిపోకకుఁ గడలేనిదిగులు పొదువఁ,గా
మమంజరి యెంతయుఁ గళవళించి. విక్ర.
౬. ౧౧౯. నీలా. ౨.౧౦.

౭. దూరము, దవ్వు.

మ. ...పా,ర్శ్వమున న్నిల్వ మదాంధుఁ డంద్రు

కడ నిల్వన్ మేదకుం డండ్రు ... మల్లభూ. నీతి. ౮౭.

శ్లో.ధృష్టః పార్శ్వే భవతి చ వసన్ దూరతో స్య ప్రగల్భః. సం. భర్తృ. నీతి. ౮౭.

క. కడనుండి పెక్కుమాటలు, నుడువంగా వచ్చుఁగాక నూల్కొనియెదుపల్,కడగండ్లఁబడఁగ వచ్చునె,విడువక యెవ్వారికయిన వెలఁదుకలారా. నీలా.౨. ౧౧౧. (కడనుండి=పైగానుండి,సంబంధము కలిగించుకొనకుండి)

౮. దరి,ఒడ్డు.

సీ. వైరిసైన్యాబ్ధిలో వచ్చుగెల్పులనావఁ గడఁజేర్చుప్రాఁకుడుఁగడపుఁజేయి.పారి.పీఠి.౨౪.

౯. కాలము,వేళ.

గీ. దివమునను సంజకడ యంచు దివ్వె లెత్తు. శుక. ౨. ౫౬౧.

౧౦. మరణము,చావు.

వ. కయ్యంబునఁ బాఱఁబాఱఁ గాయంబు గాయంబు సేసి వెఱవేఁకిఁ గొలిపినకాకశ్మశ్రునామధేయచండాలుకరాళవేషంబు గన్నులం గట్టిన ట్లుండఁ గడఁ గనుట నిట్టికరాళవేషంబు గలిగెఁ గైశికీగానఫలదానంబున దీని మానుపవే...ఆము. ౬. ౮౬. (వ్రాఁతప్రతి పాఠము.)

౧. ఇది ద్రుతాంతముగా నుండి ‘‘అందు,ఎడ,విషయమున,వలన’’అనునర్థముల నిచ్చును.

క. చెడుతెరు వాకౌరవ్యుల,కడ నిలుచుం గాక మనకుఁగ్రౌర్యం బేల్గా.భార.ఉద్యో.౩.౯౧.

ద్వి. ... ఇంటికడ విందు గుడిచి ... రం. రా. బాల. ౫౩ పా. ౧౫ పం. విప్ర. ౩. ౬౧.

చ....నుం,దరికడ నాసనేయు నిను ... దశకు. ౯.౨౧.(సుందరికడ=సుందరియెడ.)

సీ. నాలుగుమొగములవేలుపు మొదలుగ నెవ్వనికడ నుదయించె జగము. హరి. ఉ.౫.౧౦౮. (ఎవ్వనికడ=ఎవ్వనివలన.)

విశే. ౧. అంత్యము,చివరది.

ఉదా:కడజాతి,కడసారి, మొ.

౨. అన్యము,ఇతరము.

గీ. అడరుఁ దక్కటి యెడ కడ కడమ తక్క, వేఱు పెఱ యన నితరాఖ్య మారవైరి. ఆం. భా. ౩. ౨౪.

ఆకడ=అవతల,అవ్వల.

క. శాకమహీజము పేరను, శాకద్వీపంబు నాఁగ సన్నుతి కెక్కెన్,లోకస్తుత యాదీవికి,నా కడ దుగ్ధాబ్ధి మెఱయు నంతియ విరివిన్.వి. పు. ౩. ౭౬.

వ. ఉత్తరాభిముఖుండవై చనంజన హిమవంతం బక్కొండ కాకడ బహుకూటశోభితం బగు హేమకూటం బవుల ఋషభాచలంబు ... పొలుచు...భా.రా.యు.౧౦౯౧.

కడకుఁబొమ్మను=దూరముగాఁబొమ్మను;మించు.

క. కుమ్మెలు దాఁకినబంగరు,బొమ్మరములయెమ్మెఁ గడకుఁ బొమ్మనురేఖా,సమ్మిళితస్తనకుంభత, టమ్ము దిటమ్ముగను జూపి డగ్గుత్తికతోన్. సారంగ. ౨. ౨౩౦.

కడలుద్రొక్కు=వ్యభిచరించు.

గీ. పెనిమిటికి నేల కడలుత్రొక్కెనలతాంగి.కవిరా. ౨. ౩౪.

జ: కట్టకడ, కడకట్టు,కడకడ, కడకడలి,కడకన్ను,కడకాలము,కడకాలు, కడకుఁబోవు, కడకొంగు, కడకొత్తు,కడకొఱవి, కడగండ్లమారి,కడగండ్లు, కడగట్టు, కడగొట్టు, కడగోరు, కడచను,కడచుక్క,కడచెడు,కడచేయు,కడచేరుచు,కడజాతి,కడతల,కడతెగు,కడతేర్చు, కడతేఱు,కడనుంచు,కడపల, కడబంతి,కడముట్టు, కడయేనుఁగు,కడయేలిక,కడరాలు, కడఱెప్ప, కడవన్నె,కడవాఁడు,కడవీను,కడనెళ్లు,కడవోవు,కడవ్రేలు,కడసంజ.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కడంకరము. సం=కడంగరము.

కడంకరీయము. సం=కడంగరీయము.

కడంగము. సం. వి. అ. పుం. ఒకవిధమగుమద్యము.

కడంగరము. సం. వి. అ. పుం. మాషముద్గాదికాష్ఠము. (సిద్ధాంతకౌముది.)

కడంగరీయము. సం. విణ.(అ.ఆ.అ.) మాషముద్గాదికాష్ఠమును తినునది. (ఆవు, గేదె, మొ.)

కడంబము. సం. వి. అ. పుం. ౧.శాకనాడిక,కూరకాఁడ. ౨. అగ్రభాగము,కొన.

కడంబి. సం. వి. ఈ. స్త్రీ. తీఁగబచ్చలికి.

కడ(ణ)ఁక. వి. (√కడఁగు.) ౧. పూనిక, యత్నము; ఉత్సాహము.

సీ. ప్రతిబంధదురితంబు వాసి పోకుండినఁ గాశి కేఁగెడుఁబట్టికడఁక లేదు.కాశీ. ౩. ౬౯.

ఉ. శ్రీకలకంఠకంఠియు ధరిత్రియు దక్షిణవామభాగము,ల్గైకొని కొల్వ నారిఁ గడఁకన్గడకన్నులకాంతిఁ దేర్చి... విజ. వి. పీఠి. ౨.

ద్వి.పణిహారులను బిల్వఁ బంచి యాక్షణమె, కణఁకతోఁ గల్యాణకటకంబునందు.పండితా. దీక్షా. ౮౧ పా. నీలా. ౧. ౪౯.

౨. ధైర్యము; స్థైర్యము.

చ. కరమున నీవు విల్లు గొని కాండముఁ బూనిన మూఁడులోకముల్, కరము భయంబు నొందుఁ గడఁకన్నిను మార్కొన నెవ్వఁ డోపు ... ఉ. రా. ౧. ౧౫౫.

చ.అతిమిరమాసమారుఁ డపు డగ్రతలంబున వచ్చి నిల్చి న, ట్లతిముతిఁ దోఁచినం గువలయాక్షి వడంకి కడంక దూలి మై,మఱచి ... వసు. ౩. ౧౭౯.

సీ. స్థైర్యయత్నంబులు చనుఁ గడంక యనంగ. ఆం. భా. ౩. ౪౬.

౩. ఉదుటు, ఉద్ధతి, గర్వము.

ఉ. స్రుక్కక భూమిభృత్కులవిరోధికడంక నడంచి యిమ్మెయిన్, దక్కక హేతిధారి సచితం బగుకార్యము నిర్వహించి...రాఘవ. ౨. ౧౧౦.

౪. చేష్ట, వ్యాపారము.

ఆ...అంతరంగ మవశతఁ బొందిన,కతన నింద్రియములకడఁక దక్కె. భార. విరా. ౫. ౧౧౩.

౫. విధము, రీతి, పోలిక.

శా. ... పైఁ జందురుం డొప్పఁగాఁ,గాసెన్ వెన్నెల పిండిచల్లినకడంకం గల్వపూఁబంతులై. యయా. ౫. ౧౦౯.

సీ. జడఁ జిక్కుదయ్యంబుచందంబునను కొట్టు విడిచినభూతంబుకడఁకతోడ... గీ.ఎనసి చరియించు వీట నాహేమరేఖ.హంస.౧.౨౨౦.

౬. సంతోషము.

సీ. కైరవకాననోత్కరములు కడుఁ గుందఁ గంజపుంజంబులు కణఁక నొంద...గీ. పూర్వపర్వత మెక్క నపూర్వదీప్తి,మండలం బైనమార్తండమండలంబు. విక్ర. ౨. ౧౦౭.

౭. ఆధిక్యము, అతిశయము.

ఉ. కావఁగ దిక్కు లేమిఁ గడఁకన్ మొఱవెట్టఁ దొడంగె వేదముల్. దశా. ౧. ౨౭౫.

కడఁగించు. స. క్రి. (√కడఁగు) కడఁగఁజేయు. (ప్రోత్సాహపెట్టు, ప్రేరేఁచు.)

క. సమరమునకుఁ బురికొల్పుచు,మముఁ దలఁచిన నుల్లికుట్టుమాటలఁ దచ్చి,త్తము లుడికించుచుఁ బాండవ,సమితిం గడఁగించువార లచట నెవ్వరొకో. భార. ఉద్యో. ౪. ౨౪౨.

కడ(ణ)ఁగు. అ. క్రి. ౧. ఉద్యమించు, యత్నించు, పూను; ఉత్సహించు.

(దుర్యోధనుఁడు భీమునితో ననినమాటలు)

గీ....విప్రులవలనఁ బుట్టె,రైరె సత్క్షత్రియప్ర

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఘు లవని గావఁ, గడఁగి మీ జన్మములు నిట్లు కానె వినఁగ. భార. ఆది. ౬. ౫౯.

ఉ. మజ్జన మార్పఁ గల్పకుసుమంబులు గూర్పఁ గడంగి రమ్యోదకన్. వసు. ౫. ౭౩.

(కీచకుఁడు) క. చిడిముడిపడుచు నెదురు సనఁ, గడఁగుచు హారములు చక్కఁగాఁ ద్రోయుచు మల్లడిగొనుచు... భార. విరా. ౨. ౧౧౪.

౨. సాహసించు, తెగు.

క. కిమ్మీరమర్దనుని చే, నిమ్మెయి నోటాఱఁ జెప్ప లేటులు వడి దర్పమ్మెదలి మూర్ఛ మునిఁగియుఁ, గ్రమ్మఱఁ గురునాథుఁ డెట్లు గడఁగెనో యనికిన్. భీష్మ. ౨. ౪౦౬.

క. కుడువను గట్టను బూయను, వొడువను బోఁ బనుచుఁ గాక తొలుత మొన సారం, గొడుకుం బనుచుట కెవ్వఁడుఁ, గడఁగునె నాయట్టిపాపకర్ముఁడు దక్కన్. భార. ద్రో. ౨. ౧౪౨.

౩. ధైర్యముతో నిలుచు.

మ. ... పాండవులు మోహాంధుండు భీష్ముండు గే, శవ నీవుం గడఁగుండు నాకు నెదురై సంగ్రామరంగంబునన్. భార. సభా. ౨. ౬౩.

గీ. అగ్గలించి నామెదుర బా హప్పళించి, కడఁగఁ జాలెడుమల్లుఁ గాన నెందు. భార. విరా. ౨. ౭.

౪. కవియు, తలపడు.

క. ...మగధవిభుఁడు జో, డు విల్లుఁ దేరు ఘనకే, తనమును గొని కడఁగె శార్ఙ్గధరుపై నొకఁడున్. హరి. ఉ. ౧. ౧౧౨.

క. కవ్వడి యొక్కఁడ కంటిరె, చివ్వనఁ జేరువ మిరంపు సేప్పఁడఁగా నిం, దెవ్వరుఁ గడంగ లేరవి, త్రెవ్విపడిన ధనము లెక్కఁగితిమి లోఁ దెల్లన్. భార. పూ: ౧౮౧.

౫. అతిశయిల్లు, వర్ధిల్లు. (ఈయర్థమున నిది తఱుచు పాదపూరకము)

సీ. మోహంబువలనఁ బై ముసురు లోభంబు లోభావేశమునఁ గామ మగ్గలించుఁ, గామంబు పెంపునఁ గడఁగుఁ గ్రోధంబు క్రోధంబున వైర మెంతయును బెరుఁగు. భార. ఆర. ౪. ౨౮౮.

ఆ. గాజుకుప్పెలోనఁ గడఁగుచు దీపంబు, దెట్టులుండు జ్ఞానమట్టు లుండుఁ, దెలిసినట్టివారి దేహంబులందును... వేమన. ౧. ౯.

క. గణపావహతులచేతను, వణఁకి గిరుల్ తరుల తోడ వసుధం బడియెన్, గణఁగి వసుంధర గిరులును, ఫణిపతిపైఁ బడియెఁ గమఠపతి పైఁ బడియెన్. వీర. ౪. ౮౧.

౬. ఉపక్రమించు, ప్రారంభించు, తొడఁగు.

క. ... అమృతాబ్ధిన్ మథింపఁ గడఁగిరి కడిమిన్. దశా. ౨. ౧౯౩. పారి. ౧. ౧౦౪.

జ: కడఁక, కడఁగించు.

కడ(ణ)ఁజే. వి. గోకర్ణమృగము, ఒకజాతిదుప్పి.

సీ. ... గోకర్ణనామం బగుచు గణంజు కడఁజు నా... ఆం. భా. ౨. ౮౫.

కడ(ణ)ఁత. వి. కడకంటికి ప్రక్కగా నుండుచోటు, శిరఃపార్శ్వము.

గీ. ...క, డంత యనఁగ శిరఃపార్శ్వ మంతకారి. ఆం. భా. ౨. ౧౪౪.

క. పెనుఁగడఁత దొడ్డయుత్తుళ, మున వైచిన నరుఁడు మూర్ఛ మునిఁగి... భార. శల్య. ౧. ౩౮౧.

ద్వి. కనుఁగొనఁ జెక్కిళ్లఁ గణఁతలఁ గడవ, నెనయ బూడిద మెత్తుకొని...పండితా. దీక్షా. ౪౦ పు.

కడ(ణ)ఁతి. వి. గంధర్వమృగము.

సీ. ...గంధర్వ మూను గడంతి ... ఆం. భా. ౨. ౮౫.

మ. పులులం ద్రుంచి కడంతులం దునిమి...సుక. ౧. ౧౭౬.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

SRI JAGADGURU VISHWARADHYA
JNANA SIMHASAN JNANAMANDIR
LIBRARY
Jangamawadi Math, Varanasi
Acc. No. 7405

చ:..మ,ప్పలు కణఁతు ల్కొటు ల్చెవులపోతులు కొర్నవగండ్లు భల్లుకం,బులు...ఆదిగాఁ,గల మృగరాజి...కాళ. ౩. ౪౭.

కడఁబడు. అ. క్రి. (కడమ+పడు-శ. ర.) తగ్గు; పోవు.

క. హరి సూకరరూపంబున,హరిణాదిమృగాకృతుల మహర్షు లజంబై,హరిసుతుఁడు పూజ్యులై యుం,డరె వారలగౌరవము కడఁబడియెనో కో. వేం. పంచ. ౧. ౧౮౬. (శ.ర.పా.)

ద్వి. ఎడపక నను విక్రయించి చెల్లింపు, కడఁబడుఁ గొంతైనఁ గౌశికుఋణము. ద్వి. హరిశ్చ. ఉ. ౨౧౨.

క. పడగలఁ గలరత్నంబులు, గడఁబడ నోడలుఁడుక దంష్ట్రికలు పాడిపాడి గాఁ,గడుబాముల పుఱ్ఱలోనై,గడుసరిపాములు తొలంగ ... దశా.౪.౧౭౩. (ఇట'పడిపోవు,రాలిపోవు' అనిభావము.)

కడక(గ)ట్టు. స. క్రి. (కడ+కట్టు.) ౧. నిర్ణయించు, నిశ్చయించు.

క. మునుమున్నకాదె యార్యులు, వినుతనిజజ్ఞానదృష్టి విధిఁ దిరముగఁ గ,న్గొని కడగట్టినవార్తీ,తనియాపృశభావచేష్టితము లఖిలములున్. హరి. పూ. ౭. ౧౩౭.

వ....అద్దేవి యశ్రుపూర్ణనయనయై యిట్టిశోకంబు నా కనుభవింపను మద్గర్భంబులకు నిట్టిపోకలం బోవను మున్న కడగట్టిన తెఱంగు నీ వేమి సేయు దని యుచితంబుగాఁ బలికె ... హరి. పూ. ౫: ౧౩౫.

౨. విధించు, నియమించు.

చ. దిరిసెనపువ్వుకంటె గణుతింపఁగ మెత్తని మేనుఁదీఁగె యీ,తరుణికి నిట్టికోమలిలతాతరుసేచన మాచరింపఁగాఁ, గరుణ యొకింత లేక కడగట్టె మునీంద్రుఁడు మాట లేటికిన్. పి. శకుం. ౨. ౬౨.

వి. నిర్ణయము, ఏర్పాటు.

వ. ... ఇందులపువ్వులకుం గలపరిమళం బెందులపువ్వులకుఁ గల దని మునుముట్ట మాయవెట్టం గడకట్టు చేసికొని యప్పట్టి గదలి యాసురషాన్న క్రిందికిం జనుదెంచి ... విక్ర: ౭. ౬౧.

కడకడ. వి. (కడ+కడ) - చివరదిక్కు - ఈశానదిక్కు.

క:కడకడమొదమునిముంగై,కడియపుసన్నెత్తఁ బండుగామిడి మన్నుం,బడఁతుకకై యిమ్మానిసి,యొడ లూనినవాఁడుసున్వో యుక్కుదలిర్పన్. అచ్చ. రా. బాల. ౯౮.

కడకడలి. వి. (కడ+కడలి.) పశ్చిమసముద్రము.

క. వడి నీకీర్తులఁ బోలెడి,కడిమిం దనకందు దెలుపు గావలసిచుమీ,కడకడలియెడలఁ గ్రుంకును, వెడవిల్తునిమామ యోబవిభునరసింహా. నరస. ౫. ౭౮.

క. కడకడలి వేఁడివెలుఁ గను,జడదారి వడి స్మనుంగఁ జని జేగుఱుప,చ్చడ మాఱఁ గట్టె దరిననఁ,బడమట నెఱసంజ నిండె...యయా.౨. ౬౯.

కడక(గ)న్ను. వి. దే. (కడ+కన్ను.) అపాంగము, నేత్రాంతము.

క....నరుకడక,న్నరుణం బగుటయుఁ దద్రుచి, పర్వంపరలతోన నిగిడె బాణచయంబుల్. భార. భీష్మ. ౨. ౩౦౫.

గీ. వీని వీక్షింపు కడగంటివీక్షణమున. నైష. ౫. ౧౮౦. ఆం. భా. ౨. ౧౪౪.

కడకము. సం. వి. అ. న. సముద్రలవణము.

కడకాలము. ఐ. వి. (కడ+కాలము.) అంత్యకాలము, మరణసమయము.

ఉ. త్యాగము భోగమున్ సలిపి దైవగతిం గడకాల మైన ఖ,ట్వాగతుఁడై తనూభవుల దగ్గఱ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నఖ్వరఁ బిల్చి యిట్లను౯. ద్వా. ౯. ౯౭.
చ. కని యదలించి యోసిచెడుగా కడకాలము
సేతె నెక్కడం,జనియెదు... వేం. పంచ.౧.
౨౬౪.

కడకాలు. వి. ఔ.(కడ+కాలు) పాదము;పాదాగ్రము.
ఉ. ... దేవకి గన్నయాస్వరు౯, బరుషవిశాల
ఘోరశిలపైఁ గడకాళులు పట్టి వ్రేసి యా,
సురముగఁ జంపెఁ గంసుఁడు ...హరి. పూ.
౫. ౧౦౬.
క. కడకా లొక త్రాఁచుపాము గడఁకం గఱ
చె౯. వేం. పంచ. ౧. ౧౧౬.
ఉ. ... అహో మగనిం గడకాళ్లఁ ద్రోచి నేఁ,
జీవసుఖేశునిం గలయ నెంచితి వెట్లు...శుక.
౧. ౮౦. (కడకాళ్లఁద్రోచు=నిరసించు.)

కడకుఁబోవు. అ. క్రి. (√కడ.) బహిష్ఠయగు, ముట్టగు.
సీ. మును తాను గడకుఁబోయినదినం బాదిగాఁ
దెచ్చుక దినమును దినము లెన్ను.దశా.౬.౫౩.
ఇట్లే:-కడకేఁగు.
సీ.అంటుగై కొనియె ముట్టయ్యెఁ జెలఁగుమాసెఁ
గడకేఁగె నింటికిఁగాకపోయె, ననఁగ దూర
స్థుఁ డనరు... సాం. ని. మాన. ౨౯.

కడకొంగు. వి. (కడ+కొంగు.) కొంగుచివర, అంచలాగ్రము.
సీ.కట్టినపులితోలుకడకొంగు సోఁకి యాఁబోతు
రత్తడీ చిఱ్ఱుబుఱ్ఱు మనఁగ. హర. ౫. ౧౬.

కడకొత్తు. స. క్రి. (కడకు+ఒత్తు.) దూరీకరించు, నిరసించు.
చ.అడు గడుగంటఁ ద్రొక్కఁ జిగురాకుల బాఁ
కుఁబఁ గేరు నారు నె,న్నడ కడకొత్తు హంస
మిథునమ్ములఁ దమ్ముల నోము మోము.చంద్రా.
౪. ౧౪౩. (ఇట ఔపమ్యవాచకము.)
పాండు. ౪. ౨౨౦.

కడకొఱవి. వి. (కడ+కొఱవి.) ౧.కాలఁగా మిగిలినకట్టె.
ద్వి. పొంత యొబ్బులలోనఁ బొడవతి కాలి,
కొంత చిక్కిన కడకొఱవులు దెచ్చి, కుఱు
ప్రోగుగా నిడి కొడుకు నం దుంచి. ద్వి.
హరిశ్చ. ఉ. ౨౦౫౬.
౨. కాలఁగా మిగిలి పొగయుకట్టె.
క.జ్ఞాతులు దమలోఁ బొందినఁ,జేతో మోదమున
వెలిఁగి చెలువొందుదు ర,న్నీతిం బాసిన విగ
తవి,భూతిం గడకొఱవులట్ల పొగయుదు
రధిపా. భార. ఉద్యో. ౨. ౨౮౫.

కడగండ్లమారి. విణ. (కడగండ్లు+మారి.) కష్టశీలుఁడు. (శ. ర.)

కడగండ్లు. వి. బ. (కడ+కండ్లు.శ.ర-కడ+గండ్లు?) ఇక్కట్లు, ఇడుములు.
సీ. తలఁగనికడగండ్లఁ దగిలి చట్టైయున్నదాన
నేదిననెఱజాణరాయ.అచ్చ.రా.అయో.౯౩.
ఉ....కానకు రాఘవుండు పోఁ,గా నిపు డింత
వుట్టెఁ గడగం డ్లనువార్తలు మిన్నుముట్టె
బి,ట్టై నగ రెల్ల గొల్లుమన...చం.రా.౪.౭౫.

కడగట్టు. వి. (కడ+గట్టు) చక్రవాళపర్వతము.
గీ. తావిగుబ్బలికడగట్టుతావులందు,నప్పసం బు
ప్పతిల్లుచు మెప్పుఁ గన్న, యట్టికొరవంజు
లెల్ల మాసుట్టులయ్యె. ప్రబంధ. ౧౬౦.

కడగొట్టు. అ.క్రి.(కడ+కొట్టు) నశించు,చచ్చు.
మ. కెడసెం దుష్టులు డింకవేసె నెలుఁగుల్ గి
ట్టెం బులుల్ సింగముల్, కడగొట్టె౯ ...
సారంగ. ౧. ౧౦౮.
విణ. కడపటిది, చివరది, చిన్నది.
చ....అందఱకు౯ గడగొట్టుచెల్లెలై, మనుజవరే
ణ్యవుట్టె నొకమానిని రుక్మిణి నాఁ బ్రసిద్ధయై.
భాగ. ౧౦. పూ. ౧౬౭౫.
ద్వి.శివదేవుఁ డన నొక్కశివభక్తియుతుఁడు,ను

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

విపయూఁ దానుఁ బొర్గారి తేఁగుచును, రూపించి కడగొట్టుపాపఁ దా రింటి,కాపిడి... బస. పు. ౩. ౪౦౭ పం.

కడగొట్టువాఁడు=కడపటివాఁడు, కనిష్ఠసోదరుఁడు. ఉ. రా. ౮. ౩౨౧.

కడగోరు. వి. దే. (కడ+గోరు)కొనగోరు, నఖాగ్రము.

ద్వి. కాటుకకన్నీరు కడగోర దిద్ది. నవ. ౨. ౯౦ పా. ౧౭ పం.

కడచే(స)ను. అ. క్రి.(కడ+చను)౧.మరణించు, చచ్చు.

సీ. జననాథ శల్యుండు సమసె సౌబలుఁడు గీటడఁగె నులూకుండు మడిసె సకల,సంశప్తకులు గడచనిరి ... భార. శల్య. ౧. ౯. భార. శాం. ౨. ౪౨౯.

౨. నశించు, పోవు.

ఆ. ... శక్తి యెల్లను గడచన్న, నతఁడు నేల వ్రాలె నతిరయమున. భార. అను. ౧. ౯౯.

రగడ. ఎఱుఁగక చేసితి నిపు డపచారము, శరణన్నను గడసనదె విచారము. ఉ. రా. ౩. ౯౨.

౩. కడచు, గతించు.

వ. ... నీవాక్యంబులు నిక్కంబు లగు నైనను గడచినదానికి శోకం బేల. భా. రా. యు. ౯౮౧.

సీ. సంజప్రొద్దునుండి నవరేయి కడసన సమ్ముఖంబునఁ గొల్చి సంవసించు. పాండు. ౫. ౨౭౬.

౪. ముగియు, సమాప్తమగు.

క. అనఘా యీయజ్ఞము విధి,సనాథఋత్విక్ప్రయోగసంపూర్ణంబ,య్యును గడచన నేరదు నడు,మన యుడుగుదు భూసురోత్తమునిమిత్తమునన్. భార. ఆది. ౨. ౨౦౯.

క. కొడుకులనిధనమునకు నా,కడఁగినహయమేధమఖము కడచనమికి నేఁ,గడుదుఃఖితుండ నయ్యెదఁ, దడయక నీ విపుడు దీనిఁ దలఁగుము కడఁకన్. భార. ఆర. ౩. ౬౭.

౫. కొనసాగు, నెఱవేఱు.

క. పూనిక కడచన విష్వ,క్సేన ప్రార్థనము సేసి.. విప్ర. ౨. ౧౯.

౬. అపారమగు, అనంతమగు.

సీ. గోత్రాచలము లెత్తుకొని వచ్చి కడచన్నరత్నాకరముఁ గట్టె రాఘవుండు. కు. సం.౧. ౫౨.

ద్వి. మడఁతి యీరెండె యిమ్మనుజేసు చేతఁ,గడచన్నమన్ననఁ బడసినయతఁడు. బస.పు.౨. ౯౧ పం. (ప్రాతప్రతిపాఠము.)

స. క్రి. దాఁటు, అతిక్రమించు.

క.వననిధి నవలీలం గడ,చనువాని ప్రసాద మొంది సతులు గృహంబుల్,ధనములు నఖిలసుఖంబులు,మన మారం గాంతు రోలి మర్కటులెల్లన్. భా. రా. కిష్కిం. ౮౬౬.

సీ. ఏ దేవు నిజమాయ నెవ్వాఁడుఁ గడసన నేరఁడు తనమేనినీడఁబోలె. పాండు. ౫. ౫౧.

కడచన్నపసిఁడి=ప్రశస్తమైనబంగారము, మేలిమిబంగారము. (బ్రా.)

ద్వి. కడచన్న(వన్నె?) పసిఁడియుఁ గట్లెయుఁ దూఁచు, నెడ సువర్ణాంతరం బెఱుఁగరానున్నె. పండితా. వాద. ౧౯౨ పా.

కడచు. స. క్రి. (త. కడత్తు.) ౧. (నదీసముద్రాదులను)దాఁటు, తరించు.

గీ. అలసుమంతుని వీడ్కొని యక్కవంశ,ఘనులు గంగాతరంగణిఁ గడచి ... రామా. ౫. ౨౭. భార. ఉద్యో. ౪. ౬౫.

౨. ఉల్లంఘించు, జవదాఁటు; దాఁటు, అతిక్రమించు.

ఆ. వేదవిహితవిధుల నాసరించుట యూర్ధ్వ,గతికిఁ దెరువు విధులఁ గడచి యెందు,నాఁగఁబడినవాని లోఁగక చేయుట, యధమగతి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మార్గ మనిరి మునులు. భార. ఆది. ౩. ౨౨౦.

మ. కొడుకుల్ భక్తివిధేయు లౌదురుగదా కోదండ్రు మీవాక్యముల్, గడవం జాలక యుందు రా ... భాగ. ౧. ౨౬౮.

క. వడిగొని కౌరవు లొండొరుఁ, గడవఁగ మునుచనిరి ... భార. ఆది. ౬. ౬౮.

సీ. కనకంబుపెనుఁగోట వినువీథిఁ గడవంగ... హరి. ఉ. ౨. ౧౬౨.

గీ. కమలనాభుండు కక్ష్యాంతరములు గడచి. పారి. ౧. ౧౦౯.

౩. తొలఁగించుకొను, తప్పించుకొను.

తరువోజ. ఏనును బ్రజలును నీ ధర్మసలియు నే యుపాయంబున నిబ్బారిఁ గడవఁ, గా నేర్తు మెయ్యాది కర్జంబు...భార. ఆది. ౬. ౨౪౮.

గీ...వారి, వారికర్మఫలంబు లవశ్యభుక్తి, కారణంబులు గా కెందుఁగడవ వశమె. వి.పు.౧.౨౧.

ప. ...గండంబులం గడచితిమి...హర.౨.౨౮.

౪. మించు, అతిశయించు.

వ...సహదేవుం డాశైనేయు నుద్దేశించి మిమ్ము ను బాంచాలురం గడచినబంధువులు మాకును మమ్మును మిమ్మును మిగిలినబాంధవు లాపాంచాలురకును వారలకంటె మాకంటె నెక్కుడుసుహృజ్జనులు మీకును లేకునికి దెల్లంబు...భార. ద్రో. ౫. ౩౮౧.

చ. కొఱవులవేఁడిమిం గడచుఘోరపుఁబల్కులు కర్ణరంధ్రముల్, చుఱచుఱఁ దాఁకి పాటి మదిఁ జూఁడిన...భా.రా. యు. ౮౨౮. భార. శాం. ౧. ౭౯.

అ. క్రి. ౧. చచ్చు, మరణించు.

గీ. కడచినప్పుడు క్రిము లౌండెఁ గాక లౌండెఁ, గుక్కలౌండేనియును భుక్తిఁ గొనెడు దేహ, మొకఁడు ప్రార్థించి యడిగిన నొసఁగ వలదె. కాశీ. ౬. ౭౩.

సీ. ధ్రువవసిష్ఠారుంధతులఁ దనుచ్ఛాయయుఁ గానని వాఁ డేఁటిలోనఁ గడచు. జై. భా. ౭. ౯౭.

౨. నశించు, పోవు.

సీ. అలివేణివదనచంద్రాతపంబునఁ గాని కడచునే మోహాంధకారభరము. భాను. ౪. ౨౯.

గీ. పోయె నుపదేశకాలంబు పూర్వముననె, కడచె ధైర్యంబు...శివరా. ౩. ౩.

౩. గతించు, జరిగిపోవు.

ఉ....త, న్మారయఁగా బయల్పడనియట్లుగ నుండెడువత్సరంబునన్, జేరువచేరువం గడచె ... భార. విరా. ౩. ౧౦౬.

వ....దినంబులు గడచె వారంబు లరిగెఁ బక్షంబులు చనియె మాసంబులు పోయె....సార. ౮. ౧౧.

౪. తొలఁగిపోవు.

గీ. ఇటువలె ననేకగతుల నారటము నొంద, గగనభారతి వానిపైఁ గరుణవొడమి, యడలకు కుమార నీ కిది గడవ నేర, దట్లునినఁ బూర్వవృత్తాంత మెల్ల వినుము. సారంగ. ౩.౧౨౨.

౫. మేరమీఱు, మితిమీఱు; మర్యాదనతిక్రమించు.

క. కడు ననురక్తియు నేర్పును, గడఁకయుఁ గలవారి నుఱక కడవఁగ నెగ్గుల్, నొడివెడువివేకశూన్యుల, కడ నుండెడునంతకంటెఁ గష్టము గలదే. భార. ఆది. ౩. ౧౪౯.

సీ. ఆకాంక్షితస్ఫూర్తి యాచరించుచును శాఖాచంక్రమక్రియఁ గడవఁ జనక. ప్రభా.౨.౩.

మ....వైదేహి నేఁ, గడవం దెచ్చితిఁ దప్పు గావుమని లంకారాజ్య మొప్పించి ... ఎ,ద్యోడకైనం జనుమా ... భా. రా. యు. ౯౦౧.

౬. కడముట్టు, పారమునొందు.

క. కడవం గఱచినవాఁ డీ, పడు చనుమం బురుటియిల్లు పడఁతుక వెడలెన్. మార్క. ౫. ౩౦౪. (కడవంగఱచినవాఁడు=పూర్ణముగా నేర్చినవాఁడు.) విక్ర. ౧. ౨౦.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౬. సుఖముగాఁ గాలము గడపు; మర్యాదతో కాలము గడపు.

క. నీ వేమొ కొల దొనర్చితి,వివగ నది సోఁకుడగుచు నేఁచఁ దొడంగె, న్వేవేగఁ దత్ప్రతిక్రియఁ,గావింపక యున్న నెట్లు.కడచెద ననినన్. శుక. ౧. ౨౩౪.

క. ఏ నింతనాఁటినుండియు, మానవతులలోన మిగుల మానవతినై,యీనాఁటికిఁ గడచితి నిఁక,నానోఁచిననోము లే మొనర్పం గలవో. శుక. ౧. ౪౦.

౭.మనుగడ సుఖముగా సాగు,జీవనము బాగుగా జరుగు;సుఖముగా జరుగు.

(వ్యవ) వానికి పండ్రెండురూపాయలతో నెట్లు కడచుచున్నదో తెలియదు.

అక్కడఁ గడపకయే యీయూరు వచ్చినాఁడు.

పూఁటకుఁ గడవనివాఁడైనను దుర్వ్యయములు మానుట లేదు.

నేను లేకుండ వానికిఁ గడవదా యేమి?

జీతము స్వల్ప మగుటచే వానికి సంసారము కడచుట లేదు.

౮. ఎక్కువగు, హెచ్చగు, మీఱు.

(కృత్రిమహంస నెక్కి ఆకాశమునఁ బోవురాచకన్నెయొక్క స్వయంవరమునకు వచ్చినరాజులవర్ణనము) క. వడి గల్గి హంసగతికిం,గడవఁ బఱచువారు...భోజరా. ౫. ౨౮.(చూ. ౫ ౧౭)

కడచిచను=కడచు.

వ...మన్వంతరంబు లాఱును గడచిచనియె. వి. పు. ౮. ౮.

జ:కడతెంచు,కడపిపుచ్చు,కడపు,కడపుఁజేయు, కడవఁబడు,కడవఁబెట్టు.

కడచుక్క. వి. (కడ+చుక్క)-కడనక్షత్రము-రేవతి. (శ. ర.)

కడచెడు. అ. క్రి. (కడ+చెడు) దిక్కుమాలు, గతిలేకయుండు.

క. విని కినిసి కపిలదేవుఁడు,హునహుంకృతి సేసె నంతఁ గడచెడి వారగ,మ్మునికోపదహనసాత్కృత,తనులై పడి రచట సగరతనయులు పెలుచన్. జాహ్నవీ. ౨. ౭౨.

కడచేయు. స. క్రి.(కడ+చేయు)విడుచు,వదలు.

ద్వి. మ మ్మెల్లఁ దండ్రులమాఱుగా నెన్ని, సమ్మతి నలుఁ బ్రాణసఖుఁగా వరించెఁ,గావున నా నలఁ గడచేసి మరల,దేవలోకమున కేతెంచితిమి...ద్వి. నల. ౨. ౬౨౯.

కడచేరుచు(ర్చు). స. క్రి. (కడ+చేరుచు)=కడతేర్చు.

(-దరిచేర్చు-కృతార్థుఁచేయు)

క....కౌరవులకు-మేటి వీవ :కావున నీవి,భారంబు పూని మముఁ గడ, చేరుపఁ దగు నెమ్మెయిం బ్రసిద్ధచరిత్రా.భార.ఉద్యో.౮.౧౪౪.

కడజాతి. వి. (కడ+జాతి) చివరకులము,ఛండాలజాతి.

ఉ. ఈకడజాతినాతి కిహిహీ మహిదేవుఁడు చిక్కె...పాండు. ౩. ౯౪.(చూ. ౩.౭౭.)

(విశ్వామిత్రవర్ణనము) సీ. కడజాతి తోనియాగము నిర్వహించినయఘటనఘటనావిహారహారి. చం. రా. ౨. ౫౬.

కడతల. వి. (కడ+తల) చివరప్రదేశము.

వ....కౌరవరాజధాని యైనకరినగరంబుకడతల హలాగ్రంబున జొనిపి యప్పుట భేదనవిస్తారం బగుగడ్డ భుజాగర్వమర్యాదుండై పెకలించి...భాగ. ౧౦. ఉ. ౪౭౭.

కడతెంచు. స. క్రి.(కడచు+తెంచు-స్వార్థమున) కడచు, దాఁటు.

ద్వి.అసమాన మైనయయ్యమున మార్గంబు,విడిచినఁ గడతెంచి వేవేగ గొల్ల,విడిపట్టునడునందువిడిపట్టు సొచ్చి. అ. మ. క. ౨౨ పా. ౧౩ పం.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కడతెగు. అ. క్రి. (కడ+తెగు) ముగియు, సమాప్తమగు.

క. ఉడుమండలంబు దాఁకను, నడి నేఁగిలిఁ గోట దాఁట వచ్చునో యంచుం, గడతెగక యంతకంతకుఁ, బొడవయ్యెను నాకు దాఁటి పోరాదయ్యెన్. మైరా. ౨.౧౧.

కడతేర్చు(ఉచు) స. క్రి. (√కడతేఱు) కడతేఱఁజేయు.

(చంపు, వధించు)

క. విని గురుతనూభవుఁడు పది, దినములఁ గడతేర్తు ననియె ధీరవిచారా. భార. ఉద్యో. ౪. ౮౧౪. (చూ. ౮. ౪౦౩.)

క....దానవు, కపటము గాఁ దెలిసి వానిఁ గడతేర్చుటయున్. జై. భా. ౫. ౧౪౬.

(పోఁగొట్టు)

గీ. వారియఘములు గడతేర్చి వాంఛితములఁ, గరుణ నొసగూర్చు...ఉ. రా. ౮. ౨౭.

(కొనసాగించు, నెఱవేర్చు; నిర్వర్తించు.)

సీ. తొడఁగినపని చలం బెడపక యతిదుష్కరంబైనఁ గడతేర్చు ప్రభువులార. భార. విరా. ౩. ౨౧.

గీ. జనకుని ప్రతిజ్ఞఁ గడతేర్తు నని తలఁచి. ఉ. రా. ౩. ౧౧౩.

గీ. ... బంతి, తేర్లదొర వేల్మి నెఱిఁ గడతేర్చి యున్న. అచ్చ. రా. బాల. ౭౩.

(కృతార్థతనొందించు)

(కుంతి కృష్ణునితో నన్నమాటలు) వ. అలఘువిచార నాయలఁత యార్పుము నన్ గడతేర్పు మెమ్మెయిన్. భార. ఉద్యో. ౩. ౨౦౧.

కడతేఱు. అ. క్రి. (కడ+తేఱు) ౧. చచ్చు, మరణించు; నశించు.

చ....కుంభకర్ణుఁ డా, దిగఁ గలవీరు లెల్లఁ గడతేఱి రనేకులు శూరశూన్యమా, నగరము..: భా. రా. యు. ౧౧౨౩.

గీ...వారిదేహంబులు నస్మదాది, దేహములఁ బోలెఁ దుదిఁ గడతేఱు... కాశీ. ౬. ౭౬.

౨. పోవు, గతించు.

సీ. పరహితంబులు దానపరతలుఁ గడతేఱె సత్యవ్రతోపవాసములు పొలిసె. హరి. పూ. ౧. ౧౦౦.

ఉ....అట్లకా, దే విరహజ్వరంబు కడతేఱునె యీచలిమందులందు...భోజరా. ౩. ౨౪౯.

వ....కన్నులశక్తి కడతేఱె...కాశీ. ౪. ౧౮౨.

౩. నెఱవేఱు, సిద్ధించు.

ఉ. ముందటియట్ల యింకఁ బదుమూఁడుదినంబులమాత్రకున్ భవ, న్మందిరవాస మియ్యకొనినం గడతేఱు మదీయవాంఛ...భార. విరా. ౩. ౬౨.

క. విను నేను జేయఁబూనిన, పనులం దొకటి గడతేఱెఁ బాపాత్ముసుయో, ధనుఁ బొరిగొని తలఁ దన్నుదు, నను రెండవపనియుఁ దీర్ప నరిగెద నెలమిన్. భార. కర్ణ. ౩. ౨౨౫.

౪. బాగుపడు; వర్ధిల్లు; బ్రతుకు.

చ. వలపున స్త్రీలబుద్ధి వినువా రొకరేఁ గడతేఱి నట్టివా, రలు గలరా...సారంగ. ౩. ౬౬.

చ....ఎవ్వరుం బడని పాట్లకు లోనయి ప్రత్యయార్థమై, యడరెడుచిచ్చుఁ జొచ్చి యతియత్నమునన్ సుఖ మింత చెందినం, గడపట జానకీసతికిఁ గాఁపురముం గడతేఱదాయెఁ గా. ఉ. రా. ౬. ౩౨౨.

సీ. అనుపమాకృతిఁ జూచి ఘనుఁ డౌ ననిరి గాని కడతేఱుఁడని నాఁడె నుడువరైరి...గీ. అంచు రత్నాంగి సుతుఁ జూచి యలమటించు. సారంగ. ౩. ౧౦౨.

ఉ....చంద్రభాస్కరు లిదేమి యకారణవైర మిట్లు నా, దిక్కునఁ జూపినారు కడతేఱఁగ నిత్తునె యింక వారల, న్మిక్కిలిశక్తి మీఱఁ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దిగమ్రింగెద నంచుఁ బరిప్లవింపఁగన్. దశా. ౨. ౩౮౨. అచ్చ. రా. యు. ౧౧౫.

౫. కృతార్థతనొందు.

వ. ... ఆర్తజనశరణ్యుండ వగునీనిమిత్తంబునఁ గడతేఱఁగలదాన నగుట నాకల తెఱం గెఱింగించెద దత్తావధానుండవై యవధరింపుము. విప్ర. ౩. ౧౧.

సీ....కడతేఱె ననఁ గృతార్థం బయ్యె ననుట కొప్పు. ఆం. భా. ౩. ౯౪.

౬. ముగియు,సమాప్తమగు,కడచను.

సీ....పూర్ణచంద్రుండు మలినుఁడై కానవచ్చిన నాయువు సంవత్సరంబునఁ గడతేఱు రాజముఖ్యా. భాగ. శాం. ౬. ౧౨౬. (శ. ర, ప్రాఁత ప్రతిపాఠములు.)

కడనుంచే. స. క్రి.(కడన్ + ఉంచు) పరిత్యజించు,వదలివేయు.

సీ. పంకజాతాసనప్రతిపత్తిఁ గడనుంచి మృగరాజపీఠిపై మేల్ఘటించి. గీ. రాజవేషంబు గాంచుభారతి యటంద్రు, మట్లనంతమహీనాథు మతిసనాథు. కసు. ౧. ౧౩.

ఇట్లే:-కడఁద్రోచు.

గీ. రమణ ద్రష్టృత్వనిర్వికారత్వసాక్షి,తాదివిద్యోక్తధర్మజాతమును దొంటి,పగిదిఁ గడఁద్రోచి నీస్వరూపము భజింతు. సీతారా. ౩ ౩౦. ఉ. హరిశ్చ. ౧. ౬౮.

కడప^{1}=గడప. వి. (√కడచే. త. కడప్పు.) ఇంటిగడప,దేహళి.

గీ.కడపమీఁదను మఱి సన్నెకంటిమీఁద,జక్కిమీఁదను గూర్చుండ జాడగాదు. కాశీ. ౨. ౮౫.

కడప^{2}=కడిమి. వి. (సం. కదంబః.) కడిమిచెట్టు.

సీ. కడపపూఁదేనియఁ గడుపారఁ గొని మ్రోసి తిరుగుతేఁదేఁటులతెరలకయును. హరి.పూ. ౯. ౬౭.

గీ. కడిమి కడప యటం చనఁబడుఁ గదంబ,ము...ఆం. భా. ౨. ౪౬.

కడపల. వి. ఔ. (√కడ) అంతము,చివర.

వ. ... శతసహస్రసంఖ్యలయేండ్లు చరియించియుం గుక్షిలోఁ గడపల గానఁడయ్యె. హరి. ఉ. ౯. ౯౭.

గీ. ఏది మొద లేది కడపల యేది మధ్య,ము... భీమ. ౬. ౮౪.

గీ. ఇన్ని చేసినఁ గడపట నింటిలోనఁ,ద్రావుడుకు లేదు పాపంబె తగిలెఁ గాని. వరాహ. ౮. ౮౬.

విణ. చివరది, కడపటిది.

క. కడపటిభూములు నడుమగు,నడుభూములు కడపలగు...హరి. ఉ. ౯. ౪౦.

గీ. కర్కటం బాది చాపంబు గడప లైన,యాఱుమాసంబులును దక్షిణాయనంబు. వి. పు. ౩. ౧౮౦.

చ. కడపటినాఁడు...కళా. ౨. ౫౨.

కడపటికొండ = చక్రవాళపర్వతము. వేం. పంచ. ౧. ౮.

కడపలచేరు=అంతమునొందు, పోవు.

సీ. చాతకంబులపిపాసలు కడపలచేరెఁ గాంతారవహ్నులగర్వ మడఁగె. భాగ. ౧౦. పూ. ౮౫౩.

కడపిపుచ్చే. స. క్రి. (కడపి + పుచ్చు.) ౧. పంపు.

(క)అపాయమునుండి తప్పించి పంపు.

వ. ... నికటప్రదేశంబున నున్నపింగాక్షుండు ... తీవ్రమార్గణంబులు నిగిడించి లుంటాకులం దోలి యోటవడకుండ సార్థవాహులం గడపిపుచ్చి. కాశీ. ౪. ౬౪.

(చ) అభీష్టము నెఱవేర్పక పంపు.

గీ. శరణు సొచ్చిన రక్షింపఁ జాలియుండి, కడపిపుచ్చిన నూర్ధ్వలోకములు. దప్పు. భార. ఉద్యో. ౧. ౧౬౧.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౨. (కాలము) వెళ్లఁబుచ్చు.

ఆ. అలతాంగియుఁ దన కప్పటి కొక్కింత, గర్భ
జననశంక గల దటంచుఁ, జెప్పి సిద్ధసుతుని
సిద్ధి కేక యేఁ, గలయ నవ్వ ననుచుఁ గడపి
పుచ్చె. కళా. ౫. ౧౨౧.

౩. కప్పిపుచ్చు, మఱుఁగుపఱచు.

వ. అంత నావాగ్దేవి యావిధంబున నొదవినకళా
మర్మభేదనసామ్రాజ్యసంపదనుభవావస్థ మాన
లాఘవశంక నప్రకాశంబుగాఁ గడపిపుచ్చు
టకు నుపాయంబుఁ జింతించి. కళా. ౫.౧౭.

కడపు. స. క్రి. (√కడచే) ౧. చంపు, వధించు; కూల్చు.

శా. తిన్నం డంతట దేవదేవునకు భక్తిం దృప్తిఁ
గావింప నా, సన్నగ్రావమహాటవుల్ దిరిగి దం
ష్ట్రాటంకకోటీపుట, చ్ఛిన్నక్ష్మాజవరాహము న్గ
డపి కాల్చెన్...కాళ. ౩. ౮౬.

చ...ప్రహస్తుఁ డుగ్రుఁడై, కరముసలంబునం గ
డపె గ్రక్కున వేవురయక్షులన్...ఉ.రా.
౩. ౩౬.

ద్వి. ముదితకో యీతండు మొగి శ్రోలు దోలిపి,
మద్దులఁ గడపినమహితశౌర్యుండు. సిం.
భాగ. ౩. ౪౯ పా.

౨. పోఁగొట్టు; తొలఁగించు.

సీ ... నానాండజములప్రాణములు గడపి. కాళ.
౩. ౪౭.

గీ. భువనసంక్షోభకారి యై పుట్టె నొక్క, కడిఁ
దియుత్పాత మది నీవు గడపవలయు. కాశీ.
౨. ౬౯.

గీ. ... నేఁటియాపద గడపవలయు. నా.పంచ.
౧. ౨౨౦.

౩. (పైకి) పోఁజేయు, ఎక్కించు.

చ. ఒడికముతోఁ బ్రయత్నమున నొక్కమహా
శిలఁ గొండమీఁదికిన్, గడపఁగ భార మ
చ్చటిది గ్రక్కున భూమికి డిగ్గఁ ద్రోవఁ
గాఁ, గడుసులభంబు...నా.పంచ. ౧.౧౦౭.

౪. ఉల్లంఘించు, మీఱు.

ద్వి. గాధేయమునిమాట గడపక శబ్ద, వేధిబాణ
ముల నవ్వేడమాయ లడఁచి. రం.రా.బాల.
౨౭ పా. ౨౩ పం.

౫. (త. కడత్తు) ఈయకపొమ్మను; పొమ్మను.

ఉ. పట్టపురాజ నంచు నొడఁబాటులు దప్పను
భూజనంబులన్, గట్టియుఁ గొట్టియున్ బ
హుముఖంబుల నర్థము గూడఁబెట్టి నే, పట్టు
న నర్థులం గడప...భోజరా. ౩. ౧౩౭.

క. అడిగినయప్పుడ చెచ్చెరఁ, గడపినఁ బోనవ్వ
యేను గడుదుర్మతినై, పడఁతి నను నిలిపి భి
క్షం, బిడక కడు నవజ్ఞఁ జేసి తేల మనను
నన్. భార. అర. ౫. ౧౩.

గీ....నరవరుండు, వేఁడ మణి యీక కడపుట
వెఱ్ఱితనము. వరాహ. ౫.౧౩.కాశీ.౭.౧౩౯.

౬. దాఁటించు, తరింపఁజేయు.

గీ. కలుషఘోరపయోరాశిఁ గడపుతరణి.పారి.
౪. ౪౯.

౭. (గట్లు మొదలగువానిని) దాఁటించు, మీఱఁ
జేయు.

(కపటద్యూతవర్ణనము) సీ....ఎక్కుడాయంబు
లయెడలు గడపి. దశకు. ౫. ౬౪.

౮. నడపు.

క. అమరేంద్రసుతుఁడు తనకుం, గమలాక్షి సు
భద్ర రథము గడపఁగ ...భార. ఆది. ౮.
౨౦౨.

క...మత్స్యగంధి యనఁగా ధర్మా, ర్థంబుగఁ దన
తండ్రినియో, గంబున నయ్యమున నోడ గడ
పుచు నుండెన్. భార. ఆది. ౩. ౩౪.

వ. చంద్రసూర్యులం గాలంబు గడప నియోగిం
చి...భీమ. ౪. ౧౫౧.

౯. జరపు, వెళ్లఁబుచ్చు.

గీ. కడపితే రాత్రి సులభసౌఖ్యంబుగా మ, నం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బు గాఢప్రసన్నమే యంబుజాక్ష. భార. శాం. ౨. ౪.

గీ. దర్పితేల్వలవాతాపిదమన మీరు, పెక్కుకాలాలు గడపిన పెద్దలు...వరాహ. ౯. ౧౩౨.

౧౦. విడిచిపెట్టు, వదలు.

సీ. బిరుదులనైనను బిఱికివాండ్రనునైనఁ జంపుచోఁ గడపఁడు జముఁడు నేర్పు, లావును మర్త్యునిచావు మాన్పఁగ లేవు రణ మొనర్చినఁ గాని రాదె మరణ,ము...భార. స్త్రీ. ౧. ౨౫.

(కుంతికర్ణునితో నన్నమాటలు.) చ...గొంతిహృదయంబున శోకము నివ్వటిల్ల ని,ట్లను నిది దైవసంఘటన మక్కట యెట్లును దప్ప నేర్చునే, యనుపమసత్యవిస్ఫురణ నాడినమాట మఱకుమన్న నీ, యనుజుల నల్వురం గడపు మర్జును చేఁతకుసమ్మతించితిన్. భార. ఉద్యో. ౪. ౬౦.

౧౧. పాఱఁద్రోలు, తఱుము.

గీ. అచటినెలయాండ్రు రంభాదులైన నొరయఁ, గాసెకొంగున వారించి కడపఁ గలరు. మను చ. ౧. ౫౦.

ద్వి. కనకంపుఁదీఁగెలఁ గడపుబాహువులు, మృదుపల్లవంబుల మిగులుహస్తములు. ద్వి. నల. ౧. ౭౩౩. (ఇట ఔపమ్యద్యోతకము)

కడపుఁజేయి. వి. (కడపు+ చేయి) చుక్కాను, అరిత్రము.

సీ. వైరసైన్యాబ్ధిలో వచ్చుగెల్పులనావఁ గడఁ జేర్చుప్రోఁకుడుఁ గడపుఁజేయి. పారి. పీఠి. ౨౪.

కడబంతి. వి. (కడ + బంతి) పంక్తియొక్కచివర.

సా: వడ్డించువాఁడు తనవాఁడైనచో కడబంతిని గూర్చున్నను లోపమురాదు.

కడమ. వి. (త. కడై) ౧. కొఱఁత, వెలితి, లోటు.

సీ. అన్న కుమార నీయట్టిసత్పుత్రుండు గలుగ మా కేమిటఁ గడమ చెపుమ. భార. అర. ౫. ౧౧౫.

చ....గుణము వర్ణన లర్థము శబ్ద మొప్పు నే, కడమయు లేదు మత్కృతికి...రుక్మాం. ౧. ౨౬.

౨. శేషము, మిగులు.

క. మొదలనె నాకుం గలిగిన, యది శంఖసువర్ణనాంకనాదిసహితమై, పొదలెడిప్రపత్తి యొఁకనడ, పెదఁ గడమయు ... పరమ. ౪. ౧౪౦.

(చూ. ౧౩౬. కడమ:- శేషకృత్యముఅనిభావము.)

౩. కడ, అంతము, తుద.

గీ. అనిన సర్వాపరాధి నే నధిపతనయ, నీవు పుణ్యాత్ముకుండవు నీకుఁ దప్పు, మోప నే నెంతవాఁడ నాపాపమునకుఁ, గడమ లే దంచుఁ జాఁగిలఁబడియెఁ గుంభి. భోజరా. ౫. ౩౧౭.

విశే. ౧. న్యూనము, తక్కువయైనది, కొఱఁతపడినది.

ద్వి. ఒక్కటి కడమగా నొగి నూఱుమాయ, లక్కడివారిచే ననువుగా నెఱిఁగి. రం. రా. ఉ. ౫౬ పా. ౧ పం.

సీ. రమణీయనూతనరతిరహస్యములకుఁ గామశాస్త్రంబులు గడమ లయ్యె. పి. శకుం. ౩. ౨౧౯.

౨. శేషించినది, మిగిలినది; అన్యము, ఇతరము.

క. కడమకథ నుడువు మనినం, బడఁతికి శుకలోకపట్టభద్రుఁడు తెలిపెన్. శుక. ౧. ౧౨౯.

వ. ... కుంతియును దానిరెండుభాగంబులు చేసి యం దొక్కభాగంబు భీమునకుం బెట్టి తక్కినభాగంబు కడమకొడుకులుం దానును గుడుచు. భార. ఆది. ౬. ౨౩౭. ఆం. భా. ౩. ౨౪.

జ: కడఁబడు, కడమపడు, కడమపెట్టు.

కడమప(వ)డు = కడఁబడు. అ. క్రి. ౧. కొఱఁతపడు, న్యూనమగు.

వ. ఒక్కత్రాడు సుట్టిన నది రెండంగుళంబులు కడమపడియె మఱియు నొక్కబంధనంబు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సంధించి వలగొనిన నంతియ కొఱంతె యయ్యె. భాగ. ౧౦. పూ. ౩౮౪.

గీ. కడమపడఁ బల్కుఁ బల్కు లాకస్మికముగ, మగువ మదిరారసోన్మాదమహిమవలన. కవిక. ౪. ౧౬౩.

క. ఏ వెంటఁ గడమపఱుపక, దేవా మము సంతరించితివి నీపాలం,జా వనుట దమకుఁ దగు నట్టు,గావున భక్షింపు వనరఁగా నేమిటికిన్. వేం. పంచ. ౧. ౫౨౬.

౨. శేషించు, మిగులు.

గీ. కదిసె రథ్యముల్ వేయింటిఁ గడమపడక, యుండఁ జించి...హరి. ఉ. ౭. ౨౧౮.

గీ. అట్లు జైనుల వధియించి యచటఁ గడమ,వడినవసతులు వడఁద్రోచి ... కేయూర. ౨. ౧౦౫.

౩. అసంపూర్ణమగు, ముగియకుండు.

వ. చెఱువు కడమపడియె ననియుఁ బేదగుడులకుఁ బూజ నడువ దనియు...చెప్పి పంప నారాణివాసంబు గుప్తాగుప్త ప్రకారంబులం బంపుద్రవ్యంబు దెచ్చి...ఆము. ౪. ౫౩.

కడమపెట్టు. స. క్రి. (√కడమ.) మిగుల్చు.

గీ. ... ఆపత్త్రికాప్ర,కార మేమియు నీ వింకఁ గడమపెట్ట,కంతయును నాకు నెఱిఁగింపు... ప్రభా. ౩. ౧౪౮. ప్రబోధ. ౫. ౪.

కడముంత=కడవముంత. (వా, శ. ర.)

కడముట్టు. అ. క్రి. (కడ+ముట్టు.) సమాప్తమగు, ముగియు; నిశ్శేషమగు, సంపూర్ణమగు.

సీ. తనసేవగాఁ బురందరుఁడు గట్టించు కెంపుల హజారము కడముట్టెనొక్కొ.కళా.౩.౧౩౦.

ద్వి. నేఁటితోఁ గడముట్టె నే కాశికుండు,గాటంబుగా నల్పుకపటనాటకము. ద్వి. హరిశ్చ. ఉ. ౨౪౫౫.

గీ. శత్రువు ఋణంబుఁ జిచ్చు నెచ్చరికతోడఁ, గడమపెట్టక కడముట్ట నడఁపవలయు. ప్రబోధ. ౫. ౪.

కడముట్టఁబడు = పారంగతుఁడగు, అవ్వలియొడ్డుచేరు.

గీ.సమధికంబైనసంసారజలధియందు,మునుఁగుచును దేలుచును గడముట్టఁబడని,జనుల కెల్లను మత్పాదసరసిజములు, తెప్ప యై యుద్ధరించు నిందీవరాక్షి. భీమ. ౫. ౧౭౦.

కడయేనుఁగు. వి. (కడ+ఏనుఁగు.) దిగ్గజము. అచ్చ. రా. బాల. ౩౮.

కడయేలిక. వి. (కడ+ఏలిక.) దిక్పాలకుఁడు. అచ్చ.రా. ఆర.౫౮.

ఇట్లే:-కడయొడయుఁడు.అచ్చ.రా.సుం.౧౫౫.

కడయొత్తు. వి. (కడ+ఒత్తు.) గృహవిశేషముయొక్క చుట్టుగోడయందలి కంబములమీఁది దూలము. (శ. ర.)

కడరాలు. వి. (కడ+ఆలు-ఇది 'పేదరాలు' వంటిది.) కడజాతిస్త్రీ, చండాలస్త్రీ.

ద్వి. నెలయంగఁ బెనిమిటివెనుక నిట్లుండ, వలవదా కడరాలివర్తన మొప్పఁ, గడుసాంగ మయ్యె నీగరితభక్తియును.పండితా.దీక్షా.౪౨ పా.

కడతెప్ప. వి. (కడ+తెప్ప.)కనుతెప్పయొక్క కొన.

సీ. కడతెప్ప లోరయంగఁ గనుదమ్ము లర మోడ్చి...నైష. ౫. ౯.

కడలి. వి. (కడలు+ఇ=అలలుకలది-క.త.కడల్.) సముద్రము, మున్నీరు.

గీ. కపటమత్స్యంబవై నీవు కడలినడుమ. నైష. ౮. ౧౨౦.

కడలికూఁతురు. వి. (కడలి + కూఁతురు) లక్ష్మి, సిరి. ఆం. సం. దేవ. ౧౦.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కడలిరాయఁడు. వి. (కడలి+రాయఁడు) ౧-సముద్రములలో గొప్పది-క్షీరాబ్ధి,పాలసముద్రము.

సీ....కడలిరాయలలోఁతుఁ గన్నగబ్బి. గీ...
మందరంబు. మనుచ. ౫. ౪౮.

౨-సముద్రప్రభువు-నీటిఱేఁడు, వరుణుఁడు. ఉ. రా. ౧. ౩౧౬.

కడలివెన్న. వి. (కడలి+వెన్న) చంద్రుఁడు.

౪గడ. కడలివెన్నయు వేఁడివేలుపు గాడ్పు న
గ్గియు నెల్లగానులు...నీవె...అచ్చ. రా. యు. ౬౪. ఆం. సం. దేవ. ౧౫.

కడలు. వి. (బ. కడళ్లు,కడపలు) తరంగము, అల.

సీ. తూలెడుపయ్యెద దుఃఖాంబునిధిలోనఁ గడ
లుచందంబునఁ గడలుకొనఁగ. హరి. పూ. ౯. ౧౪౪.

(రావణుఁడు) క...అమరబలమునకుం గీ,డ్పడ
క నిలిచి మెఱసెను బలు,కడళ్లు కెదు రైన
ఱాలికరణిం దిరమై. నిర్వ. ౬. ౧౩౪.

సీ...జలధులు నలిరేఁగి కడపుల నఘ మెక్కఁ గ
డఁగె ననఁగ. హరి. పూ. ౮. ౧౬౩.

జ: కడలి,కడలికూఁతురు,కడలిరాయఁడు,కడలివెన్న,కడలుకొను, కడలుకొలుపు, కడలెత్తు,కడలొత్తు.

కడలుకొ(ల్కొ)ను. అ. క్రి. (కడలు+కొను.)

౧. అతిశయించు.

క. ఉత్తర నలంకరింప ను,దాత్తాభరణాదివస్తు
తతి యొసఁగి నరేం,ద్రోత్తముఁడు నెయ్యపుగల
చెలి,కత్తియలం బుచ్చెఁ బ్రీతి గడల్కొనం
గన్. భార. విరా. ౫. ౩౭౭.

క. అని ప్రియము గడల్కొనఁ బల్కిన...సా
రంగ. ౨. ౭౬.

౨. పొంగు,ఉప్పొంగు.

ఆ. ... కథ వినంగ నాకుఁ గౌతుకంబు, మనము
నిండి గడలుకొనుచున్నది...భార. ఉద్యో. ౩. ౪౧౨.

౩. వ్యాపించు. (ఈయర్థమున 'కడ+లు+కొను'-అనియుఁ జెప్పవచ్చును.)

మ...గద్దెపొం దెడలి వీఁకం గేసరంబుల్ గడ,
ల్కొన ... పొల్పుంజెందె నంభోజముల్. భార. ఉద్యో. ౨. ౧౧౦.

౪. కలుగు.

గీ...నిద్ర రేపు మాపు,మానియుండిన జాడ్యంబు
మేనఁ బొడముఁ,గన్నుఁగవయందు నరుణిమ
గడలుకొనును. దశా. ౨. ౧౩౭.

కడలుకొలుపు. స. క్రి.(√కడలుకొను.)౧. వ్యాపింపఁజేయు. (ఈయర్థమున కడ+లు+కొలుపు-అనియుఁ జెప్పవచ్చును.)

గీ. గఱులు సారించు మీసలు గడలుకొల్పు ...
మీస,వేషి పెన్నిట నిగమగవేషి యగుచు. భాగ. ౭. ౮౧౯.

౨. కావించు,కలిగించు.

సీ.రతిదేవినెవ్వఁగురారాపుఁజన్నులు గడకన్ను
లకు నింపు గడలుకొలుప...గీ.ఉక్కడీఁడయి.
యేతెంచె నుక్క మిగిలి,కలికిగారాబుచెలి
కాఁడు కలికిమరుఁడు. నైష. ౮. ౪౧.

సీ. నడునెత్తి మట్టిపాలిడి తాలిక లొనర్చి కడ
లుకొల్పినగొప్పజడలదిండు. శుక. ౨. ౩౨.

కడలెత్తు. అ. క్రి. (కడలు+ఎత్తు) పొంగు, తరంగితమగు.

సీ. పదపల్లవంబునఁ బ్రకటిల్లుచదలేఱు కడలెత్తి
ధాత్రి నెల్వాడిచి పాఱ. కాశీ. ౫. ౧౧౨.

క. కడలెత్తి మ్రోయ నెఱచును,జడనిధు లినుఁ
డెండగాయ శంకిలు...భా. రా. బాల. ౧౨౬.

కడలొత్తు. అ. క్రి. (కడలు+ఒత్తు) ౧. తరంగితమగు,పొంగు.

మ. సెలయేఱుల్ గడలొత్తఁ జేయుచును...కా
ననమారుతంబు తనకున్ వాంఛానురూపం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బుగా, సలఘుస్వేదవినోదనం బొసఁగఁగా నాసీనుఁడై...హరి. ఉ. ౧. ౫౭.

ఉ...లో,నూనినరోషవార్ధి గడలొత్తఁగ నిట్లని పల్కె భూవరా. భాగ. ౧౦. ఉ. ౩౨౪.

౨. వ్యాపించు. (ఇట-కడ+లు+ఒత్తు. అనియుఁ జెప్పవచ్చును.)

సీ. కరమూలములజిగి గడలొత్తి వల్గత్కుచోపాంతకాంతుల నొత్తరింప. హరి. పూ. ౮. ౧౬౮.

కడవ. వి.(సం.ఘటః. ప్రా. ఘడో)కుండ,కుంభము.

ఆ. తిండిపోత నీకు ఖండనం బేటికిఁ,గడపఁ జేరి మనసుకాంక్ష దీఱ,నోపుకొలఁది మ్రింగి యూరక నీ వింటి,కడవ యుండు మింక నడిచి పడక. భార. ద్రో. ౪. ౨౩౯. (కడవ:-అన్నపుకుండ అనిభావము.)

కడవచెవులపోటరి=కుంభకర్ణుఁడు. అచ్చ. రా. యు. ౨౨౪.

జ: కడముంత, కడపతీటు, కడవముంత, కడవతాయి.

కడవఁడు. వి. (క.కణవ,కణబ.) మగగుఱ్ఱము.

క. వంచించి ప్రాణవల్లభ,గొంచక తా నుత్తరకురుకుంభినిఁ బంచా,రించినగోడిగయై వ,ర్తించువిధము యోగదృష్టిఁ దెలిసి కడవఁడై.

క...సంజ్ఞా,కంఖాణిం జేర నరిగి కామాతురతన్. వరాహ. ౫. ౯౫, ౯౬.

కడవఁబడు,కడవఁగఁబడు. అ. క్రి. (√కడచే-స్వార్థమున 'పడు')-దాఁటిపోవు-౧. శేషించు, మిగులు.

క. నడుకట్ట లిసుకతిప్పలు,మడులు దరులు వాఁకలును గ్రమంబున నొకడుం, గడవఁబడకుండఁ గృష్ణుఁడు,పడఁతులకును యమున యాటపట్టుగఁ జేసెన్. హరి. పూ. ౮. ౩౭.

౨. గతించు,కడచు.

క. వెడపనికి నాలిఁ జంపం,గొడుకుఁ బనిచి వచ్చినాఁడఁ గ్రూరత్వమునం, గడవంబడునొకొ పని యని,కడునెసఁ జనుదెంచె నశ్రుకణములు దొరఁగన్. భార. శాం. ౫.౨౮౧.

గీ. అటుల నిజగృహమున కేఁగి యబ్జవదన,పగలు గడవంగఁబడుటయుఁ బార్థివేంద్రు, కేళిగృహమున కరుగునవ్వేళ... శుక. ౩. ౩.

కడవఁబెట్టు. స. క్రి. (√కడచే.) ౧.తొలఁగించు.

క. ఆపదఁ గడవంబెట్టఁగ,నోపి శుభం బైనదాని నొడఁగూర్పను మా,కీపుట్టువునకుఁ బాండు,క్ష్మాపాలుఁడు నిన్నుఁ జూపి చనియె మహాత్మా. భార. ఉద్యో. ౩. ౬.

౨. (కష్టాములనుండి) దాఁటించు.

గీ. ... మీదయాసుకృతాదుల, పెంపు మిమ్ముఁ గడవఁబెట్టకున్నె. భార. ఉద్యో. ౧. ౧౦౬.

కడవడించే=కళవళించే. అ. క్రి. కలఁతపడు.

ద్వి.ఎడనెడఁ గడవలోఁ బడఁ గడచుదనుఁ,గడవడించుచు భుజంగము విజృంభింప. బస.పు. ౬. ౪౩౦ పం.

కడవతీటు. వి. (√కడవ.) ఘుమము, వాద్యవిశేషము. (శ. ర-కడునతీటు అని. చి. ని, బ్రౌ.)

కడవన్నె. వి. (కడ+వన్నె.) ౧. (బంగారముయొక్క) చివరవన్నె, పదియాఱవవన్నె; పదియాఱవవన్నెబంగారము.

సీ. కడవన్నెలసుకుబంగరుకోట ... దశా. ౧. ౨౬౨.

సీ. కడవన్నెగిండ్లొకో గజనిమ్మపండ్లొకో సుదతీలలామవక్షోరుహములు. ఇంను. ౨. ౧౯౮.

కడవన్నెగుబ్బలి=కనకాద్రి, మేరుపర్వతము. ఉ. రా. ౭. ౧౧౦.

కడవముంత=కడముంత. వి.(కడవ+ముంత) చిన్నమట్టిపాత్రము. హంస. ౫. ౧౧.

కడవతాయి. వి. (కడవ+తాయి.)కుమ్మరి కడవలు చేయుట కుపయోగించెడుతాయి. హంస. ౫.౯.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కడవసము—కడాసము, కళవసము, కళాసము. వి. ధార్యచర్మము, ధరించుటనుపయోగించు తోలు.

క. కడవసములుఁ గోలలుఁ గ,వ్వడములు వీరల
ధనంబు ... భార. ఆది. ౬. ౨౨౪.

చ. జడలను బెంచుచుం గడవసంబులు గట్టుచు
... భూమి జనించినట్టియూ,మృకుఁడను గా
ను ... పార్వ. ౧. ౧౮.

కడవాఁడు. విశ. (కడ+వాఁడు) ౧-సమీపమం దుండువాఁడు-సేవకుఁడు.

(నకులుఁడు ధర్మరాజుతోనన్నమాట) క... నా
తోంటివిధం,బామనుజేశ్వరుఁ డడిగిన, నే మీక
డవాఁడ నందు ... భార. విరా. ౧. ౯౭.

(౨-క-అర్థమునకుఁగూడ నిది యుదాహరణము.)

౨-చివరవాఁడు-(క) కనిష్ఠుఁడు.

సీ. గారాపుమీతల్లికడవాఁడఁ గాని నేగణుతిం
పఁ గడవాఁడఁ గాఁ జుమయ్య. మనుచ. ౫. ౮.

(ఇటసోదరులలోఁ గనిష్ఠుఁడు అనిభావము. ఇది ౩. అర్థమునకుఁగూడ నుదాహరణము)

(చ) అంత్యజుఁడు, చండాలుఁడు.

మ. జడుఁడో భిక్షుఁడో విప్రుఁడో వృషలుఁ
డో జ్ఞానాఢ్యుఁడో సిద్ధుఁడో, కడవాఁడో
యనుచున్.... మల్లభూ. వైరా. ౯౭.

శ్లో. చండాలః కిమయం ... సం. భర్తృ. వైరా.
౯౭.

౩-దూరపువాఁడు - అన్యుఁడు, పెఱవాఁడు. (చూ. ౨. అర్థము.)

కడవీను. వి. (కడ+వీను) చెవితుద.

మ. పదియార్వన్నెపసిండిపట్టు మనసీపాలావతం
సంబునె, న్నుదుటం గట్టె లతాంగి యొత్తు
కడవీనుల్ సోఁక నేర్పొప్పఁగా... నైష.
౭. ౫౩.

కడవెళ్లు. స. క్రి. (కడ+వెళ్లు) దాఁటు, తరించు.

గీ. విరహవారిధి నేఁ గడవెళ్లు టెపుడు. ప్రభా.
౩. ౧౨౮.

అ. క్రి. సమాప్తమగు. (శ. ర.)

కడవోవు. అ. క్రి. (కడ+పోవు) ఉడిగిపోవు.

క. ... పాయం బోకనాఁ, డుడివోవుట గలిగిన
మదిఁ, గడవోదుగదే మనోజగర్వం బెపుడున్.
శివయోగ. ఉ. ౩౩ పా.

కడవ్రేలు. వి. ఔ. (కడ+వ్రేలు) చిటికెనవ్రేలు, కనిష్ఠిక.

(శివుఁడు) చ. ...శీతవసుధాధరకన్యకముద్దుఁ గే
లుదా, మరకడవ్రేలు పట్టుకొని మన్ననఁ
దిన్ననికిం బ్రసన్నుఁడై. కాళ. ౩. ౧౨౦.

కడసంజె. వి. (కడ+సంజ.) సాయంసంధ్య, మలుసంజ. కళా. ౮. ౧౦.

కడాని(నీ). వి. ౧. బంగారము, కాంచనము.

ఉ. మేలికడానిడాల్వాయలు మీఱెడుజాబిలి
చాలమేడలో. నీలా. ౧. ౧.

క. చిత్తజుఁ డనుదొమ్మరి లాఁ,గెత్తి వడిం దూఱి
చనఁగ నిడినకడానీ, బెత్తపువలయములో
యన, బిత్తరితాటంకయుగము బెడఁగై తోఁ
చెన్. చం. రా. ౩. ౬౯.

౨. మేలిమిబంగారము.

చ. మిసుకుఁగడానిబంగరుపుమేడలతోరణగండ్ల
వెంట. నీలా. ౧. ౨౯. ఆంభా. ౨. ౨౬౯.

కడారము. సం. వి.౩. (అ. ఆ. అ.) ౧. పింగళవర్ణము కలది, కపిలవర్ణముకలది. ౨. గర్వించినది. ౩. నిస్సారము. వి. అ. పుం. ౧. పింగళవర్ణము. ౨. రూక్షత్వము. ౩. శూలము. ౪. జలము.

కడారుఁడు. సం. వి. అ. పుం. భృత్యుఁడు.

కడాసము—కడవసము.

సీ...ధార్యచర్మనామము కడాసము కడవస మన
...ఆం. భా. ౨. ౧౬౬. (ప్రాఁత ప్రతిపాఠము.)

కడి¹. వి. ౧. కబళము, ముద్ద; (గోమయాది) పిండము.

సీ. కమలజాండము నొక్కకడి చేసికొని మ్రింగ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నరుదెంచుచున్న కాలాంతకుండో. భా. రా. యు. ౧౪౬౮.

గీ. కడెఁడు మెతుకులకై యింతకష్టపడెదు. కుచేల. ౨. ౧౧౨.

క. కడి మాడ చేయుభోజన,ఖిడుమము భిక్షాటనం బిదేలా నీకున్. ధర్మ. 3.3౯.(కడిమాడ చేయు:-మిక్కిలి విలువగల అనిభావము.) శేష. ౧. ౧౦౦.

(వ్యవ) ఆవు రాత్రి నాలుగు పేఁడకళ్లు వేసినది.

౨. ఆహారము, తిండి.

క.తడి గంట నెపుడుఁ దఱుఁగక,కడి దఱుఁగఁగ పడియుఁ దఱిఁగి గాసిన్ బుడమిన్,బడినఁ గ నరాక మంచపుఁ, దొడుగఱలై రట్టె రుజలతో నేమందున్. మనుచ. 3. ౧౩౧.

ఓరెంపుఁగళ్లు=అన్నపిండములు.

ఆ.కలఁక మీఱ మిగులఁ గన్నీరు నించుచుఁ,గొంతఁడవు నొగిలి యంత జతన,మెఁనర నువులు నీళ్లు నోరెంపుఁగళ్లును,మొదలుగలుగు చెయ్వు లదనఁ జేసి. అచ్చ. రా. అయో. ౧౧౨.

జ: కడికంచము, కడిగొను, కడియెత్తు.

కడి². వి. సువాసన,సుగంధము.

సీ. కబళపరీమళక్షుత్యర్థములయందుఁ గనుపట్టుచుండును గడి యనంగ. ఆం. భా. 3. ౬౧.

౨. దుర్గంధము.

(గజవర్ణనము) సీ. కడి వోవ నొడళులు గడిగిన వాశ్వత్థపల్కలరసములు వఱలఁ బూసి. కు. సం. ౧. ౯౭.

జ: కడివోవు.

కడి³. వి. క్షతి,గాయము. ఆం. భా. 3. ౬౧.

కడిఁది. విశే. (క. త. కడిదు) ౧.గొప్పది,అధికము; పెద్దది.

చ...ఉన్మదకరి నైన నుగ్రమృగనాథుని నైనను గిట్టి మిట్టి పెట్టిదముగఁ గాఁకఁ గేలను గడిందిమగంటిమి యుల్లసిల్లఁ బట్టుదు...భార. విరా. ౧. ౭౩.

ఉ....కడిందిగ స్రుక్కి...హరి. ఉ. ౨. ౬౮.

సీ....కడిఁదిబొమ్మ...రామా. ౬. ౧౧౪.

ద్వి. కడిఁదికొమ్ములపోటు ... రం. రా. సుం. ౨౪౪ పా. ౧౩ పం. ...

౨. గంభీరము,లోఁతైనది.

(రాముఁడుసముద్రునితో నన్నమాట) ద్వి. కడగానరాని నీకడిఁది చిత్తంబుఁ, బడయుటకై నేను బడియున్నవాఁడ. రం. రా. యు.౩౦౮ పా. ౬ పం.

ద్వి. కడిఁది-చిత్తంబు చెదరంగ... రం. రా.యు. ౩౦౮ పా. ౧౬ పం.

3. కఠినము, తీక్ష్ణము; దారుణము.

ఉ. భావములో నదంభ యగుభక్తికి సంతసమందుఁ డొండె నొం,డే విధియింపుఁ డిప్పడ కడిందిగ దండము దప్ప గల్గెనేన్. నైష. ౪. ౧౧౩.

చ...కడిందివేసవిన్. ఆము. ౨. ౬౪.

చ....పుప్పొడి నీపదాంబుజం,బెటువలె నోర్చె నమ్మ తరుణీ తగునమ్మ కడిందిచెయ్దముల్. వసు. 3. ౧౨౧.

౪. అసాధ్యము, అశక్యము.

సీ...అవిచారముఖ్యంబు గాన లోకంబు మెప్పించుట కడిఁదిగాదె. నిర్వ. ౧౦. ౧౪౨.

ఆ. నవసి పొవసి యనుదినముఁ బరప్రేష్యులై, యునికి దేఁప నర్థమునక చూవె, యట్టిదుఃఖలబ్ధమైనయయ్యర్థంబు,విడుచు టెవ్విధమునఁ గడిఁదిగాదె. భార. అర. ౬. ౧౧౧.

వి. ౧. కడిమి, శౌర్యము.

సీ...కడిమి యుక్కు కఱకు గట్టి కడిఁది. గీ.నాఁగ శౌర్యాభిధానంబు గాఁగఁ జెలఁగు. ఆం. భా. ౨.౨౨౧.

౨. ఆపద, ఇక్కట్టు.

క. పడిఁ బోయి మీఱ లిప్పటి,కడిఁదికి నేమాంస

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మైన గ్రక్కునఁ గొనిరం, డెడసేయ కనుచు ననిపిన...నా. పంచ. ౧. ౩౭౬.

కడిఁదిజడదారి=ధూర్జటి, శివుఁడు.

(చంద్రవర్ణనము) గీ. కడిఁదిజడదారిసిగపూవు గళలప్రోవు. కృ. శకుం. ౧. ౨౨.

కడికంచేము. వి. (కడి¹+కంచము) భోజనపాత్రము, అన్నము తినుకంచము.

(శివవర్ణనము) చ. కలువలరాజు పువ్వు కడికంచము బ్రహ్మకపాలము....వీర. ౨. ౭౫.

కడికండ(ము)లు. వి. బ. (కండ²లు+కండ²లు-క. కడికణ్డ) ఖండఖండములు, ముక్కముక్కలు.

మ...తురంగాంగముల్, గడికండంబులు చేసి...భార. ద్రో. ౫. ౧౧౪.

సీ. కడికండలుగ వీనికంఠంబు వ్రేయుండు గరసానఁ బట్టినఖడ్గధార. కాశీ.౩.౧౫౨.కాళ. ౨. ౫౯.

కడిగొను. స. క్రి. (కడి1+కొను.) కబళించు, మ్రింగు.

క. చిచ్చుఁ గడిగొనఁగ వచ్చునె, చిచ్చుఱచూపచ్చుపడినశివునకుఁ దక్కన్. భాగ. ౮. ౨౪౬.

కడితము. వి. (సం. ఘట్టితమ్. ప్రా. ఘడిత. క. కడిత. త. కడిదమ్) గుడ్డమీఁద జిగురుతోఁ గలిపిన మసి పూసి నల్లపఱచి అట్టలుగాఁ జేసి వానితో నేర్పఱచిన లెక్కలపుస్తకము. (పలకమీఁదవలె నే యీయట్టలమీఁద బలపముతో వ్రాయుదురు)

ఉ. డక్కఁగ వ్రాసిలి మ్మను పటమ్మునయందు సుశర్మపాపముల్, లెక్క యెఱుంగరాదు లవలేశము వానికి నట్టివ్రాఁతయం, దక్కజమిప్పుడొక్కటియు నక్షరరూపము లేదు దేవ నేఁ, డక్కడితంబు గట్టియుడినట్టుల యున్నది కప్పుదేఱుచున్. పాండు. ౫.౮౦.

సీ. కవణముల్ నాజెమ్ము ల్గలకట్లసంచిగోతము లెక్కకడితంబు ... హంస. ౨ ౨౨౬ (రూ. కణితము. బ్రా.)

కడితి=కణితి. వి. గోకర్ణమృగము, కడఁజు.

వ....అడవులు చొరంబాఱుపిడికడితికదుపున రవడికి విఱిగి పడినవిటపివిటపంబులన్....మనుచ. ౪. ౩౭.

మ...మృగ్గన్ వృకవ్రాతముల్ గడుతుల్ చిక్కగజాళి చొక్క...సారంగ. ౧. ౧౦౭.

కడితులము. సం. వి. అ. పుం. ఖడ్గము, కత్తి.

కడిమి¹(డ్మి). వి. (√ కడు—త. కడుమై) ౧. బలము; పరాక్రమము, శౌర్యము.

గీ...నాకడిమి వినుము...

ఉ. క్రచ్చఱ నొక్కరక్కసుఁడ కాఁడు సురాసుర లెల్ల నొక్కఁడై, వచ్చిన నీవ చూడఁగ నవార్యబలోన్నతిఁ జేసి వారలన్, వ్రచ్చివధింతు...భార. ఆది. ౬. ౧౯౮, ౧౯౯.

క. ఆరాజమణికుమారుఁడు, మారుఁడు సౌందర్యమునఁ గుమారుఁడు కడిమిన్. రసిక.౧.౫౩.

మ...సురేశ్వరుని గడ్మిం గిట్టి తున్మాడ నో, పినపుత్రుం దగ నిత్తు నీకు...భా. రా. బాల.౪౭౬. ఆం. భా. ౨. ౨౨౧.

౨. దండోపాయము.

గీ. ఏఱు నిలుపఁ గే లొగ్గుట యుచ్చకంబు, మత్తకరిఁ గెరలించుట మాయచేఁత, కొండ నెదిరించి తగరు డీకొనుట కడిమి, కాన నధికుని యెడ మేలు దాన మంద్రు. కవిక. ౨. ౩౭.

౩. ఆధిక్యము, గొప్పతనము; అతిశయము.

చ. వెరవున లావునం గడిమి ధీరమునం బొలుపొందురాచదే, వర...యయా. ౨. ౧౨౫.

గీ. కినిసి యాఁకటికడిమి నయ్యనిలసుతుఁడు. ఉ. రా. ౫. ౧౦౧.

విణ. అధికము, పెద్ద.

రగడ. కలిగొట్లుప్రాఁకువేష్క లె సీకుఁ దఱ చె

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దను,నలినాక్షి కడిమిగండమున కే నెఱచెదను. మనుచ. 3. ౭౪.

కడిమి². వి. (సం. కదంబః) నీపము, కడపచెట్టు.

గీ. కడిమి చిగిరించె...పాండు. ౪. ౨౧.

గీ. కడిమిపూఁదోఁటలో నాడుగరితఁ దలఁతు. అచ్చ. రా. ౧. ౨.

కడిమిడి. విణ. పచ్చికకలది (నేల.)

వ. ... పచ్చనికడిమిడిపట్టునఁ జటాయువుం దలంచి దర్భపూతంబుగాఁ బిండంబు వెట్టి ...భా. రా. ఆర. ౨. ౩౮౪.

శ్లో. శకునాయ దదౌ రామో రమ్యే హరితశాద్వలే. సం. రామా. ఆర. ౬౭. ౩౪.

కడియ(డె)ము. వి. (సం. కటకం. ప్రా. కడఓ. త. కడయమ్. క. కడగ.) ౧. వలయాకారముగా నుండు హస్తభూషావిశేషము; పాదభూషావిశేషము.

సీ. కడియంపుఁబాములు కకపాలలో నున్నభూతి మైఁ జిలికిన బుస్సు రనఁగ. హర. ౫.౧౬.

ఉ. మేలిపసిండిగాజులసమేలపుఁబచ్చలకీల్కడెంపుడా, కేలు మెఱుంగుగబ్బిచనుఁగ్రేవకుఁ దార్చుచు...విజ. వి. ౧. ౮౯.

సీ. ఇనుపకడెంబులు....ఉ. హరి. ౪. ౧౫౮.

సీ. కాలికడియ మమర. పారి. ౪. ౮౬.

౨. భక్ష్యవిశేషము.

వ. ...పచ్చడులుం గిచ్చడులును బజ్జులుం గిజ్జులును వడియంబులుం గడియంబులును..కాశీ. ౮. ౧౭౫. (చి. ని. పా.)

కడియపుటట్టు = కడియమువలె వర్తులాకారమైన భక్ష్యవిశేషము.

చ. ..నడుఁకక బాల్యచాపలమున న్దనపిమ్మటి వ్రేలఁ జొక్కఁపుఁ,గడియపుట ట్టటంచుఁ ద్రిజగజ్జనులచ్చెరువంది చూడ న,క్కడపటి కొండఁ బంపు లెఱుఁగం దవిలించి నటించు శూలిపై, న్గొనుకు...వేం. పంచ. ౧. ౮.కళా. ౮ ౭౧.

కడియెత్తు. అ. క్రి. (√కడి¹) - ముద్దయెత్తు - భోజనము చేయు.

క. అత్త దయామతిఁ దనకడ,నత్తమిలక నిద్రవోవదహరహమందుఁ,బొత్తునఁ గుడువక తాఁ గడి,యెత్తదు తజ్జనని యింత కేమయ్యెనొకో. రాజ. చ. ౨. ౩౪. శివ. సా. ౪౮౯.

కడిలము. వి. వృక్షవిశేషము. (శ. ర.)

కడివోవు. అ. క్రి. (కడి² + పోవు) ౧. - వాసనపోవు - వాడిపోవు.

క. పడఁతికిఁ గన్యానర్థం,బెడలినఁ గొఱయగునె వెండి యెవ్వరికైనం,గడివోయినపువ్వులు మఱి,ముడుచునె రసికుఁడగు వాఁడ మోసు వివేకా. భోజరా. ౪. ౨౨౪.

క. కలయఁ గడివోయి యెందుం,జలితములై రాలె నాకసం బనుమ్రానం,గలపుష్పము లనఁదారక,ములు గానఁగరాక యడఁగిపోయెం దోడ్తోన్. హరి. పూ. ౭. ౧౬౨.

౨. తఱుఁగు, తగ్గు; చెడు.

ద్వి. అలికంబు చెమరింప దలకలు కమర,వెలనవ్వ గడివోవ దెసఁగదు దప్పి. ద్వి. హరిశ్చ. పూ. ౨౪౧౪.

గీ. సంతతము గడివోనివాసనలు గలుగు,పారిజాతమహీజపుష్పములు ముడిచి.వి.పు.౭.౧౨౨.

చ. పడఁతి కుమారచంద్రకరపల్లవముం దనచన్నుదోయిపై, నిడి పులకించి కన్నుఁగవ యించుక యించుక మోడ్చి వెండియుం, జిడిముడిపాటుతో నతని చెక్కులు నొక్కుచు మోము వ్రేళులం,బుడుకుచు నుండెఁ దాల్మిగడివోయిన నించుకలజ్జలావునన్. ఉ. హరి. ౫. ౨౦౨. (వీరేశ. పా.)

కడిసెలము. వి. మత్స్యవిశేషము. హంస.౪.౧౭౮.

కడు. ప్ర. అవ్య. (వృత్తియందచ్చుపరమైనపుడు 'డు' 'ట్టు' గామాఱును - ఉదా: కట్టనక, కట్టె

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ట్రి,కట్టెదురు- ‘కడునిమ్ముగా’ మున్నగుపట్ల ‘కడు’వ్యస్తపదముగా గ్రహించునది.) అత్యంతము, మిక్కిలి.

మధ్యాక్కర. కడునిమ్ముగా దున్న...భార. ఆర. ౧. ౨౩౫.

క. కడునధికుతోడఁ దొడరినఁ,బొడిచిన నొడి
చినను బురుషపురుషగుణం బే, ర్పడుఁగాక
హీను నొడుచుట, కడిఁదియె పౌరుషము దా
నఁ గలుగునె చెపుమా. భార.సభా.౧.౧౨౩.

ఉ....కడుగారవంబునన్. పారి. ౧. ౭౭.

చ....పలుదమ్మికెంపుటా,జిగితేలుపుల్ గడు న్నె
అయుఁ జెన్ను దలిర్పఁగఁ బ్రోల నెల్లెడన్.
నీలా. ౧. ౩౦.

రగడ. కట్టంపము....కుచేల. ౧. ౨౩.

గీ....కట్టపుఁగు...కాశీ. ౪. ౧౮౧.

ద్వి. కట్టర్మి...పండితా. పురా. ౧౨౩. పా.

క. కట్టలుక...నీలా. ౧. ౪౯.

చ....కట్టెదురు...భార. విరా. ౧. ౧౨౯.
(ఇట్లే ఇతరములు గ్రహించునది.)

జ. కట్టాణి,కట్టాయితము, కడిమి1, కడుకొను, కడుపేడు.

కడు(ణు)ఁదురు. వి. (సం.గండోలీ.) కందుకీఁగ.

సీ. కడుఁదుకీఁగయుఁబోలె పడిఁదోలి కఱచి
యాకస్తూరిదుప్పుల గావుపట్టు. సారంగ. ౧.
౯౨.

సీ. కడుఁదుర్లనిడుతుట్టెగతిఁ జొంగతోఁ బాం
డుగత మించుకపిలకూర్చంబువాని. అను.
౬. ౧౯. (వ్రాఁతప్రతి. పా.)

వ...,దండశూకంబువలనం బరగృహవాసంబును నూర్ణనాభివలన సంసారపరిత్యాగంబును గఱుంమరువలన లక్ష్యగతిజ్ఞానంబు విడువకుండుటయును ననం గలవీనిగుణంబు లెఱింగి... భాగ. ౧౧. ౯౯.

కడుకొను. అ. క్రి. (√కడు) ౧. అతిశయించు, నెండుకొను. (ఈయర్థమునఁ బాదపూరణముగాఁ గూడ నుండును.)

క. వెలయాలివలపు కడుకో, వెలకు న్వగ లేక
వాఁడు వెసఁజీకటులన్, గలవారియిండ్లచె
లులకుఁ,గలవారపుసొమ్ము వెరఁజి గైకొనఁ
జొచ్చెన్. శేష.ధ. ౮. ఆ. (శ. ర.)

క. పుడమియు రాజ్యము బంధుల,విడిచి మృగా
వళులఁ గలిసి విపినంబులలోఁ,గడుకొని మా
యట్లిడుమలఁ,బడిననరులు గలరె యొరులు
పరమమునీంద్రా. భార. ఆర. ౨. ౮.

౨. కడఁగు,పూను, యత్నించు; ఉత్సహించు.

చ. ... ఎట్టులుం,గడుకొని శత్రులం జెఱుపఁ
గాంచుట కార్యము రాజనీతిమై. భార.
ఆది. ౬. ౧౧౭.

క. కడఁగి వృకోదరుఁ డసురం,బడఁగ వడిన్
వైచి వామపాసంబునఁ జే,ద్పడ వానిఱొ
మ్ముఁ దాఁచెం,గడుకొని యసురయును లేచి
కడు నుద్ధతుఁడై. భార. ఆది. ౬. ౩౦౦.

(కుష్ఠరోగియన్నమాటలు) చ. కడుకొని కామినీ
జనులకౌఁగిట నేమనియుండువాఁడ నా,కొ
డుకులఁ బొత్తునం గుడుపఁ గొంకక యేమని
పిల్చువాఁడ...భోజరా. ౧. ౧౦౮.

కడుగు(గ్గు). స. క్రి. (త. కళువు) క్షాళనముచేయు,శుభ్రముచేయు; ప్రక్షాళించి తొలఁగించు; తొలఁగించు.

గీ. గౌతమీవారిఁ దరవారిఁ గడిగినాఁడు.కాశీ.
౩. ౩౦.

చ. అడుగులు గడ్గి...భార. అశ్వా. ౮. ౨౨౩.

(వ్యవ)కాళ్లబురద కడిగివేసికొనుము.

సీ. కడుగు నెవ్వనికీర్తి కార్తికీతిథినిశానాధబిం
బంబునెన్నడిమికందు. నైష. ౪. ౧౦౫.
వసు. ౧. ౬౨.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వి. బియ్యము మున్నగునవి కడిగిననీరు, తండుకీణము, కుడితి.

సీ. తండులక్షాళనోదకము రాజిల్లును గుడితి య
నంగను గడు గనంగ. ఆం. భా. ౨. ౨౫౦.

కడిగిపెట్టు = కడిగివేసిన ట్లేమియు లేకుండఁ జేయు.

గీ. తులసిపోఁగులు మొదలుగాఁ గడిగిపెట్టి, చి
క్కు బాకీలు పిదప నిశ్శేషపఱిచె. నిరం. ౨. ౧౧౬. ('లడ'లకు ప్రాసము.)

(వ్యవ) వానికి ఇల్లంతయుఁ గడిగిపెట్టినాఁడు= ఇంటిలోనియాస్తి యంతయు వాని కిచ్చివేసినాఁడు.

జ: కడుగుడు.

కడుగుడు. వి. (√కడుగు) ౧. కడుగుట. ౨. పడఁగట్టుట, శోధనము.

సీ....పడఁగట్టు గాలింపు కడుగు డేవు. గీ. పలు
పనఁగ శోధనాభిధ పరఁగుచుండు. ఆం.భా. ౨. ౨౫౨.

కడుజు=కణుజు (శ. ర.)

కడుపు(ప్పు). వి. (సం. గర్భః. ప్రా. గబ్భో)

౧. ఉదరము, కుక్షి, పొట్ట.

క...ఎచ్చోటఁ గడుపుఁ బ్రోతునొ యనుచున్. భార. విరా. ౧. ౨౬౯.

క....పానీయంబుల్, గడుపారఁ ద్రావె... వేం. పంచ. ౧. ౩౬౩.

చ....దనుజప్రేవులు తోఁడుచు గాడ్పుకడుప్పు
లో, గునుకులు కోఁడుచున్ వరుణుగుండియఁ
దేఁడుచు...కవ. ౫. ౧౨౩.

ఆ...పేదయై,కడుపుకొఱకుఁ బాతకములు చేసి,
కారవమునఁ గూలు...కేయూర. ౩. ౨౭౩.
(కడుపుకొఱకు=ఉదరపోషణార్థము.)
హరి. పూ. ౫. ౨౨౧.

౨. గర్భము, చూలు.

ఉ... జారుశశిఁ బొందికటా కడు పేల దెమ్ము
కొం,టెగ్గు దలంపఁగా వలదె... భాగ. ౭. ౩౮౯.

౩. గర్భాశయము.

క... లేడికడుపునఁ బులి వుట్టునె...భార.ఆది. ౬. ౫౯.

(వ్యవ)వాఁడు నన్ను తనకడుపునఁ బుట్టినబిడ్డకంటె ఎక్కువగా చూచుకొనుచున్నాఁడు. (కడుపునఁబుట్టినబిడ్డ=ఔరసుఁడు.)

౪. గర్భస్థపిండము, భ్రూణము.

క. దైతేయకామినీసం,ఘాతము మగమొలక లై
నకడుపులు డిగ సం,కేతించినట్లు చక్రము,
పాతాళంబునకు నరుగుఁ బ్రతిపక్షాసిన్.
ఉ. హరి. ౩. ౧౫౮.

చ. కడుపులు దింప...శుక. ౨. ౨౪.

గీ. దేవకీదేవి కడుపులోఁ దేజరిల్లు,దీప్తగర్భంబు
మెల్లన తిగిచి యోగ,నిద్ర రోహిణికడుపున
నిలిపి చనియెఁ,గడుపు దిగె నంచుఁ బౌరులు
గలఁగఁబడఁగ. భాగ. ౧౦. పూ. ౬౨.

౫. సంతతి, సంతానము.

(వ్యవ) నీయమ్మకడుపు చల్లఁగా మంచిమాట చెప్పినావు.

గీ. సిరియు వాణియు మొద లైనసురపురంధ్రు,
లబ్బుఁ గడుపున జల్లఁగా నభిలషించి,నియమ
మునఁ గొల్తు రెవ్వని నిత్యకలన,నట్టిభీమేసు
నినుఁ గొల్తు మహరహంబు. భీమ. ౪. ౯౨.

కడుపంటు=కడుపు (ఆఁకలిచే వెన్నునకు) అంటుకొనిపోవు.

గీ. పెంటవొగ్గళ్లలోఁ గడుపంటి శ్మశ్రు,చలన
ములఁ గ్రుక్కుజీర్ణోకువుల...ఆను. ౬. ౧౩.

కడుపుఁగక్కుఱితి (కక్కుర్తి)=ఉదరపోషణాశ.

చ. కడుపులఁబట్టి యేము సరసంబును బోదుము
వానివీటికిన్,గను మఱి చాలమిం గడుపుఁ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గక్కుటిలిన్ సురలోకనాథ... ప్రభా. ౧. ౧౧౭.

సీ. కడుపుఁగక్కుర్తికిఁ గావికోకలు కట్టి య
తుల మంచును భిక్ష లడుగువారు. దశా. ౧౦. ౧౦౬.

కడుపుచల్లకదలకయుండు=శ్రమపడకుండు.

క. మ్రొక్కెదము సామి నీదయ, నెక్కెడనుం
బ్రొద్దు పొడుచు పెఱుఁగక నీవే,ది క్కని
యుందుము దాయాలు, గ్రక్కతిలన్ గడుపు
చల్లకదలకయుండన్. రామా. ౨. ౮.

కడుపుచేటు:-ప్రసవవేదనలక్క తల్లికి కన్నందులకు ఫలము లేదనిభావము.

గీ. కోరి గంగాజలంబులు గ్రోలఁడేని,కలుగ నే
టికిఁ దల్లులకడుపుచేటు. జాహ్నవి.౧.౪౯.

కడుపుఁజిచ్చు=కడుపుమంట, ఆఁకటిబాధ.

వ....ఏ నశనంబుఁ గానక గానకకన్నయిక్కన్నియన్....కనికరం బుడిగి కడుపుఁజిచ్చునకు మ్రింగం దఱుముకొనివచ్చి... మనుచ. ౫. ౨౩.

కడుపునిండిన బేరము=అక్కఱలేని బేరము, వేడుకబేరము. (వా.)

కడుపుకూడు = ఆఁకటికి చాలినంతమాత్రము తిండి.

ఆ. ఏను గట్టివాలుదాన నా కెవ్వరు,కడుపుకూ
డు నెట్టి కట్టఁ జీర,యిచ్చి సాకతమున నేలు
దు రట్టివా,రలకుఁ బనులు సేసి ... భార. విరా. ౧. ౨౯౭.

కడుపు(డ్పు)నకుఁబెట్టు=(శిసువులకు)ఉగ్గపెట్టు.

సీ. వేఁపాకు గోరంటవిత్తులు పాగ నైచుఁ బోరు
మాన్పుచుఁ గడుపునకుఁబెట్టు. ఇందు. ౨. ౧౫.

గీ. ముదమునను గడ్పునకుఁ బెట్టి మూతిజిడ్డు,మో
మునను మేనఁ జమికి...హరి.పూ. ౫.౧౯౪.

(సా) కడుపులోఁజేపెట్టి కలఁచినట్లు.

ద్వి. కడుపులోఁ జేనెట్టి కలఁచినట్లైనఁ,గడుభ
యంబునఁ బొంది కన్నీరు దొరఁగ. ద్వి. హరిశ్చ. ఉ. ౧౮౨౬.

కడుపుమీఁదఁగొట్టు=వృత్తిచ్ఛేదముచేయు, జీవనాధారముపడఁగొట్టు. (వా.)

కడుపుఁగట్టుకొను=(లోభాదులచే) తిండిమానుకొను. (వా.)

కడుపులోఁబెట్టుకొను=౧. ఆదరించు. ౨. మఱవకుండు, జ్ఞప్తిలోనుంచుకొను. ౩. వెల్లడింపకుండు.

కడుపుకందవిత్తగు = కందవిత్తువలె కడుపు మిక్కిలి ఫలించు, వంశవృద్ధియగు.

క. అడుగఁగ వలసినయది యే,నడుగుదు విశదము
గ మొదల నాచిలుక య దె,క్కడిది యిటుఁ
దేక యేటికి, విడిచితి నీకడుపుకందవిత్తుగ
హంసీ. ప్రభా. ౪. ౪౧.

జ: కడుపుబ్బు, కడుపుమంట, కడుపూఁద.

కడుపుబ్బు. వి. (కడుపు+ఉబ్బు.) ౧. కడుపుఉబ్బరించెడి యొకరోగము, ఆనాహము. (ఇందు మలమూత్రబంధము కలుగును.)

సీ.కడుపుబ్బు నాఁగను నడరు నానాహాఖ్య.ఆం.
భా. ౨. ౧౨౭.

౨. ఈర్ష్య.

ఉదా: వాఁడు నన్నుతిట్టి తనకడుపుబ్బు తీర్చుకొన్నాఁడు.

కడుపుమంట. వి. (√కడుపు.) ౧. కడుపుబాధ; క్షుద్బాధ.

ఉ. అక్కట వోసతోఁట యిది యైనఁ దదీయ
ఫలంబులమ్మియో,డొక్కనుసాఁకఁగోరితిఁ
గడు న్నడురేలను వచ్చి యెవ్వరో, మక్క
వలేక నాకడుపుమంటయుఁ బుచ్చికొనంగఁ
బూని యో,చక్కెరవంటిపండ్లు తినసాగి ర
టంచుఁ గృశించు నెంతయున్. శుక. ౩. ౩౮౯.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౨. ఈర్ష్య.
ఉదా: నాకు లాభము వచ్చినదని వానికిఁ గడుపు మంట.

కడుపూఁద. వి. (కడుపు+ఊఁద.) ౧. మలమూత్రములు బంధించి కడుపుబ్బరించెడు పశురోగవిశేషము.

ఆ. నరిడి పుప్పు కప్ప నావురు గడుపూఁద, యదు
రుఁద్రిక్కు యనఁగ నడరె మఱియుఁ, దెవులు
లెన్నియేనిఁ దవిలి యెంతయు మహో, గ్రం
బులయ్యెఁ బసుగణంబునందు. హరి.పూ. ౬. ౮౫.

౨. కడుపుబ్బు, ఈర్ష్య. (శ. ర.)

కడుపేడు. వి. (కడున్+పేడు) మేదరవాఁడు కట్టుకట్టెడుసన్నని వెదురుపేడు. (శ. ర.)

కడువు=కడుగు.

గీ. ఆజ్యతైలాభ్యుపేతభాండావళులకు, నేళ్లనీటు
లనొండె వేన్నీళ్లనొండెఁ, గడువ బాతఁ దో
మిన నొండెఁ గలుగు శుద్ధి. మార్క. ౩. ౨౪౮.

కడ్డాయము. వి. (క. కడ్డాయ. త. కట్టాయం.) బోము, బలాత్కారము. (శ. ర, బ్రౌ.)

కడ్డి(డ్డీ). వి. (సం. ఖటికా. ప్రా. ఖడిఆ. క. కడ్డి. త. కట్టి) ౧. బలపపుఁగోపు, పలకపుల్ల. (శ. ర.)
౨. పాళము, బంగారుమున్నగువానికడ్డీ, శలాక.

గీ. కడ్డి యనఁగ సలాక నాఁగను శలాక, యమ
రు...ఆం. భా. ౨. ౨౮౫.

కడ్డివత్తి=అగరువత్తి.

క. ధూపంబు కడ్డివత్తులు, దీపంబు నొసంగి...శుక.
౨. ౩౯.

కధాను. వి. శస్త్రచాలనభేదము, కత్తివిసరులలో నొకటి.

వ....కధాను ఘాణు దారు ఝాటు మొదలుప
దునాలుగువిసరులు...ప్రబంధ. ౮౭.

కణ. సం. వి. ఆ. స్త్రీ. ౧. ఒకానొకయీఁగ, కుంభీరమక్షిక. ౨. పిప్పలికి. ౩. జీరకము, తెల్లజీలకఱ్ఱ.

కణఁకు. వి. అగ్గి, నిప్పు.

గీ. సారిది విహరించుకపు లొకచోటఁ గూడి, క
డిఁదిచలిచేత మేనులు గడు వడంక, రాత్రి
మెఱుఁగారుఖద్యోతరాజిఁ జూచి, కణఁకు
గాఁబోలు నని సీకు గాఁచుచుండ. నా. పం
చ. ౧. ౭౯౫.

కణ(డ)ఁజె(ము). వి. (సం. గంజః. క. కణజ) ౧. ధాన్యాదులు దాఁచుకొనుకొట్టు; గాదె; పాణక.

గీ. ... అహితకాలుఁ, డోలి గోపురమును వంట
సాలయుఁ గణఁ, జంబుఁ గట్టించుటకు మన
సునఁ దలఁచె. పరమ. ౫. ౭౬.

ద్వి. కణఁజంబు లాదిగాఁ గలుగుసంపదలు, గణు
తింపఁ జోద్యంబు గాఁగ ... నవనాథ. ౨.
౧౫౮. పా. ౫. పం.

సీ. అఖిలవస్తువులధాన్యములకణంజలు...హంస.
౨. ౧౩౮.

సీ. కాయధాన్యంబులకణఁజముల్ బియ్యంపు
గరిసెలు దినుసులుగలకొటార్లు. హంస. ౨.
౨౨౬.

సీ. ఈగిచే యాఁగినఁ బ్రోగైనపంటకు జగము
లన్నియుఁ గడఁజాలుగానె. కస.౧. ౧౨౯.

౨. పాఁతఱ.

చ. అలవిబుధాలయాహినిలయంబుల నెప్పుడుఁ
దోడఁబుట్టువుల్, దలకొని యుండఁగా గరి
సెలన్ గణఁజంబుల నెత్తరామిచే, నిలిచిన
కుప్పకావలికి నిల్పుదు రప్పురిఁ గొంగుబత్తె
పుం, గొలువున కీయకొల్పి హలికుల్ బికిరం
బుపొసంగువేలుపుల్. చంద్రా. ౧. ౨౫.

౩. ద్రవద్రవ్యములు పోసికొనుట కుపయోగించెడుపాత్రము, గంగాళము.

సీ. ఆమునిదొర తేనియలకణఁజంబులు వనలక్ష్మిసౌ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

భాగ్యమునకు నెడలు. గీ. ... అనఁగఁ దగిన యలరుగుంపులు ... ఉ. రా. ౬. ౧౧.

కణగుగ్గులువు. సం. వి. ఉ. పుం. ఒకవిధమగు గుగ్గిలము, మహిషాక్షము. (మహిసాక్షి.)

కణజీరకము. సం. వి. అ. న. క్షుద్రజీరకము, చిన్న జీలకఱ్ఱ.

కణజీరము. సం. వి. అ. పుం. తెల్లజీలకఱ్ఱ.

కణపాయి. సం. వి. న్. పుం=కణయము.

కణభక్షుఁడు. సం. వి. అ. పుం=కణాదుఁడు.

కణభము. సం. వి. అ. పుం. కీటభేదము. (ఇది కుట్టినయెడల మంట పుట్టును.)

కణభుక్కు—(జుఁడు). సం. వి. జ్. పుం=కణాదుఁడు.

కణము. సం. వి. అ. పుం. ౧. గింజ. ౨. నూక. ౩. లేశము, సూక్ష్మాంశము. (ఉదా: సికతాకణము, జలకణము.) ౪. మహిషాక్షము. (మహిసాక్షిగుగ్గిలము.) విశ. అ. పుం. సూక్ష్మమైనది. (అమరము.)

కణయము. వి. వాయుస్కంధము, వాయుపథము.

ద్వి. విలసిల్లఁగా నందు వివిధమేఘములు, గలుగు
నా రెండవకణయంబుఁ గడచి... ఆయేనవకణయంబుఁ గడచి. రం. రా. ఉ. ౬౩ పా. ౧౩, ౧౭ పం.

కణయము. సం. వి. అ. పుం. ౧. శరభేదము, ఆయుధవిశేషము. (శే. ని.)

వ. కణయకంపనములుసలముద్గర... ప్రముఖప్రహరణంబులు. ఉ. హరి. ౪. ౨౧౩.

౨. క్రతుభేదము. (శే. ని.)

కణలాభము. సం. వి. అ. పుం. ౧. తిరుగలి. ౨. నీటిసుడి.

కణసరము. వి. శ్యేనవిశేషము, ఒకజాతిడేగ.

సీ. కన్నెలేడులమీఁద గాటంపుబీరంపుఁ గణసరంబులఁ జొన్పి గండడంచి. రసిక. ౧. ౧౧౫. ఆం. భా. ౨. ౯౦. (కడసరము అని చి. ని, శ. ర.)

కణాటీనము. సం. వి. అ. పుం. ఖంజనము, కాటుకపిట్ట. (మందపిచ్చుక అనికొందఱు.)

కణాటీరము. సం=కణాటీనము.

కణాదుఁడు. సం. వి. అ. పుం. వైశేషికసూత్రకర్తయగు నొకఋషి.

కణి. సం. వి. ఈ. స్త్రీ. ౧. వనజీరకము, అడవిజీలకఱ్ఱ. వి. ఇ. పుం. ధ్వని.

కణిఁతి=కంతి.

గీ. ... కంతి కణింతి ... అనంగను బొసఁగు
గ్రంథి. ఆం. భా. ౨. ౭౪.

కణిక. వి. (సం. కర్ణికా.) ౧. బలపము. ౨. నిడివియైనముక్క.

ఉదా: అక్షింతలకణిక, సుద్దకణిక.

చెఱకుఁగణిక=చెఱకుముక్క. ద్వి. పరమ. ౧. ౪౪ పా. ౧౬. పం.

కణిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. అణువు, నలుసు, లేశము, అతిసూక్ష్మాంశము. (జలకణిక, మొ.) ౨. సూచి, సూది. ౩. జీలకఱ్ఱ. ౪. గోదుమరవ. ౫. అగ్నిమంథనము, నెల్లి. ౬. తూలిక. ౭. కూణిక, వీణెబిరడ.

కణికము. సం. వి. అ. పుం. ౧. గింజ. ౨. అణువు, నలుసు, ౩. గోదుమరవ. ౪. పటవాసకము, బుక్కా.

కణితము. సం. వి. అ. న. ఆర్తస్వరము, కుయ్యి, మొఱ్ఱ.

కణితి=కడితి.

స్రగ్ధర. తుండించెన్ మన్నుఁబిల్లన్ దునిమెఁ గ
నుతులన్ ద్రుంచెఁ జివ్వంగిమూఁకన్. యయా. ౨. ౩౨. చంద్రా. ౨. ౧౪.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కణిశము. సం. వి. అ. పుం. న. సస్యమంజరి, ఎన్ను, కంకి.

కణిష్ఠము. సం. విణ. (అ.ఆ.అ.) అత్యంతసూక్ష్మమైనది, సూక్ష్మతమము.

కణీకము. సం. విణ. (అ.ఆ.అ.) చిన్నది, అల్పము.

కణీచి. సం. వి. ఇ. పుం. ౧. నినాదము, ధ్వని. ౨. అశ్వము, గుఱ్ఱము. ఇ, ఈ. స్త్రీ. ౧. పూచినలత. ౨. గురివెందకీ. ౩. శకటము, బండి. ౪. మనస్సు. ౫. ఆఁడుగుఱ్ఱము.

కణీయము. సం. విణ. (స్. యసీ. స్.) సూక్ష్మతరము.

కణుజు¹=అణుజు, అడుజు. వి. శ్యేనభేదము.

గీ. మృగయు లంతటఁ దెచ్చిరి లగుడు గిడ్డు,జా
లె జలకట్టె కణుజు వేసడము బైరి, కురుజు
... అను డేగకోలము. పి. శకుం. ౧. ౧౧౦.

కణుజు². వి. పగడములు తూఁచెడుమానవిశేషము.

గీ. పరఁగును బ్రవాళనామంబు పగడ మనఁగఁ,
బవడ మనఁగ సిరాజి నా వానియెత్తు, కణు
జనంగను విలసిల్లుఁ బ్రణతభక్త, భూరిభవ
భంగ శ్రీమాతృభూతలింగ. ఆం. భా. ౨. ౨౮౮.

కణుదురు. వి. వృక్షవిశేషము. హంస. ౪. ౧౧.

కణేర. సం. వి. ఆ. స్త్రీ. ౧. ఆఁడేనుఁగు. ౨. వేశ్య.

కణేరము. సం. వి. అ. పుం. కర్ణికారము, కొండగోఁగుకీ.

కణేరువు. సం. వి. ఉ. పుం=కణేరము. స్త్రీ. ౧. ఆఁడేనుఁగు. ౨. వేశ్య.

కణ్వము. సం. వి. అ. న. ౧. పాపము. ౨. భూషణము, అలంకారము.

కణ్వుఁడు. సం వి. అ. పుం. ఒకానొకముని. (శకుంతలను పెంచినవాఁడు.) విణ. (అ.ఆ.అ.) ౧. బధిరుఁడు, చెవిటి. ౨. మేధావి, బుద్ధిమంతుఁడు.

కత=కద². వి. (సం. కథా. ప్రా. కధా. క. కతె. త. కత్తం.) ౧. వృత్తాంతము, సమాచారము, సంగతి.

క. ... కొడుకులకత వినియెద ... భార. ద్రో. ౪. ౨౨౮. రామా. ౬. ౧౬౨.

క. అప్పుడు మనుబోంట్లకతల్, చెప్పఁగ నేమి
టికిఁ దారసిలి వేత్రధరుల్, రొప్పఁగఁ జని
యెన్ నిలువక, యప్పరమేష్ఠియును నచటి
కతిదూరమునన్. కళా. ౨. ౮౧.

౨. చరిత్రము; కథ; చేష్ట, చర్య.

గీ. ...అచ్చతెనుఁగు,బాసచే నిప్పు డేనొనర్పఁ
గఁ దొడఁగిన,నీల యనుపేరఁ దేజున నిప్ప
టిల్లు, నింతిపెండిలికత తెఱఁ గెట్టు లనిన.
నీలా. ౧. ౨౩.

క. కతలుగ మాసంసార,స్థితు లెల్లను జెప్పె ...
మనుచ. ౩. ౧౨౬.

గీ. కడమ పన్నియు నిఁక నేల కతకుఁ గాళ్లు,
ముంతకుఁ జెవులుఁ గల్పింప ముజ్జగములఁ,
బడుపుఁజవరాండ్రకును దృణప్రాయ మహ
హ. సుద. ౪. ౨౫.

క. కొడుకుపయి నీకుఁ గడుఁ బ్రే,ముడి గావునఁ
గతకుఁ గాళ్లు ముంతకుఁ జెవు లీ,వడిగెదవు
రాజ నీ కె,క్కుడియభిమాన మని పలుకఁ
గాంతుం డలుకన్. సారంగ. ౩. ౧౬.

(నృసింహమూర్తినిచూపి ప్రహ్లాదుఁడు తండ్రితో ననినమాట.) చ. ... ఇంకనీ,కతలను మాని
యివ్విభు నగణ్యకృపానిధి నాశ్రయింపు...
నృసింహ. ౫. ౬౭.

౩. లోకోక్తి, సామెత.

గీ. ...పులి పేదపడినఁ బసుల,వాండ్రె యెక్కు
డి రనుకత వచ్చె నాకు. ఉ. హరి. ౪. ౧౦౨.

కతరాజు=కథలుచెప్పుటలో నేర్పరి.

క. ...నీ కిది చెప్పం,గా వలయునె యొందు మి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గులఁ గతరాజవు నీ,వోవరటూరత్నమ ... ప్రభా. ౩. ౮౯.

జ: కతకారి, కతపత్త్రము, కతలకాచి.

కతకము. సం=కతము.

కత(ల)కారి. విణ. (కత+కారి.) కథలు చెప్పుట యందు నేర్పరి; నేర్పరి, గడుసరి.

గీ. జనపతిని జేరఁ బోనీక దినముదినము, కతలు చెప్పఁగ సాగి తోకతలకారి. హంస. ౫. ౩౩౮.

ఉ. కంతుపతాకియుం గతలకారితనంబున వాణి యిట్లనున్. శుక. ౨. ౨౩౬.

ద్వి. నెఱవైన పెద్దలు నేరనియట్టి,కఱపులు గఱచె నీకతకారిబిడ్డ. అ. మ. క. ౧. ౩౪ పా. ౨౩ పం.

కతన. వి. (క. కత.) కారణము, కతము. (దీనికి వృత్తియందే-అందైనను తృతీయాంతముగానే-ప్రయోగములు కలవు)

క. ... నీ,కతనన్ సుఖవసతి మాకుఁ గలిగెఁ గుమారా. రామా. ౪. ౫౨.

క. అసగ్గారియుఁ బుణ్యా,స్త్రీసంభాషణము దనకుఁ జెందినకతనం, జేసి వివేకజ్ఞానవి,కాసంబున నుల్లసిల్లి కాననభూమిన్. వి. పు. ౪. ౩౪౧. భార. విరా. ౩. ౧౯౦.

కతపత్త్రము. మి.వి. (√కత.) ప్రమాణపత్త్రము.

సీ. కతపత్త్ర మిడపచ్చుఁ గలగాంచునపు డైనఁ గోరికఁ బరకాంతఁ గోరఁ డనుచు. పాండు. ౧. ౬౩.

కతము. వి. కారణము, హేతువు.

మ. ... రాజపుడు దీనస్వాంతుఁ డై వర్తిలం,గత మేమి ... చం. రా. ౪. ౩౦.

క. నీకతమున నఖిలధారణీరాజ్యము నా,కేకాధిష్ఠిత మగు... భార. ఆది. ౬. ౧౪౦.

క. క్రమమున నీచేసినప్ర,శ్నములకుఁ బ్రత్యుత్తరంబు సమ్మతి నత్యు,త్తముఁ డెవ్వఁ డిచ్చు నతనిక,తమునను శాపాంత మగు బాధస్తుల నీకున్. భార. ఆర. ౪. ౧౨౩.

కతమిచ్చు=గుఱుతిచ్చు, సూచించు.

క. రతిపతి హళాహళిం దన, యతి ధైర్యఘనంబు కొల్లలాడె నటంచున్, గతమిచ్చుకరణి నిచ్చున్, బతి యొకతెలనాకుమడఁపు ప్రాణేశ్వరికిన్. రామా. ౪. ౧౬౯.

చ. మొగము మొగంబుఁ గూర్చి బలుముచ్చటఁ బక్షపుటాంతరంబులన్, బిగియఁ గవుంగిలించి తనప్రేయసిముంగలఁ జంచుపాళికా, విగళితనాళదంభమున వేగనె రాఁ గతమిచ్చి యోఁగి లో, నొగులుచు నొక్కజక్కవ యు నుండు ననం దదధీనవృత్తియై. వసు. ౪. ౯.

కతము. సం. వి. అ. పుం. చిల్ల, ఇందుగు.కీ.న.చిల్ల గింజ, ఇందుగుకాయ.

కతలకాచి. విణ. (కతలు+కాణాచి.) పెక్కు కథ లెఱిఁగినది.

క. నినుఁ గతలకాచి యని పే,ర్కొనునావచనంబు నిజ మగు న్మగువా. వేం.పంచ.౧.౫౫౪.

కతిపయము. సం. విణ. (అ. ఈ. అ.) కొంత,కొంచెము పరిమాణముగలది; కొన్ని. (ఇది జాతివాచకముతో సమసించునపుడుతఱచు ఉత్తరపదముగా నుండును. ఉదా: బ్రాహ్మణకతిపయులు (=కొందఱు బ్రాహ్మణులు) ఉదశ్విత్కతిపయము (=కొంతమజ్జిగ.) శ్లో. కతిపయసహకారపుష్పరమ్యః. సం. కిరా. ౧౦. ౩౦.-ఇతరముతో సమసించునపుడు పూర్వపదముగానే యుండును. ఉదా: కతిపయప్రయత్నములు.

శ్లో....కతిపయదినస్థాయిహంసా దశార్ణాః. మేఘ. ౧. ౨౩.)

కతివిధము. సం. విణ.(అ. ఆ. అ.) ఎన్నివిధములు కలది. .

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కతుకు=గతుకు¹, గదుకు. స. క్రి. ౧. తిను, భుజించు.
క. కతికిన నతుక దటంచు, న్మతిమంతులు పలుకు పలుకు మాబోఁటులకు౯, స్మృతికంటె హెచ్చు...పార్వ. ౫. ౮౭.
౨. కుక్క మొదలగునవి నాలుకతో కొంచెము కొంచెముగా త్రాగు.
చ...ఏఱులు నిండిపాఱెనం,గతుకఁగఁ జూచుఁ గుక్క తనకట్టెడ మీఱక యొందు భాస్కరా. భా. శ. ౫.

కతుక్కు=కటుక్కు. వి. కొఱుకుటయందగుధ్వనికి అనుకరణము.
ఆ. ఒక్కనక్క వలగతుక్కునఁ గొఱికి తా,నవలఁ జనఁగ వెంటఁ దవిలె బలుసు. శుక. ౧. ౧౭౭. (శ. ర.)

కత్తరి. విశ. ౧. నానావర్ణములు గలది, శబలము.
ఉదా: కత్తరియావు, కత్తరియెద్దు. (శ. ర.)
౨. వర్ణసాంకర్యము గలది.
క. ఉత్తమసతి శూద్రులతోఁ, జిత్తజసుఖకేళి వాంఛఁ జేసినఁ బ్రాయ,శ్చిత్తమున శుద్ధిఁబొందును,గత్తరి పురుషునకుఁ బాయు గర్భం బైన౯. విజ్ఞా. ఆచా. ౧౧౨.
జ: కత్తరించు¹, కత్తరిగలయు, కత్తరిల్లు.

కత్తరించు¹. స. క్రి. (√కత్తరి) చలింపఁజేయు, ఆడించు; తొలఁగించు.
ద్వి. మిన్నక చూచుచు మెడ విర్చుకొనుచుఁ, గన్నులార్చుచుఁ జెవుల్ గత్తరించుచును. పండితా. పర్వ. ౩౭౧. పా.
చ. మఱుపవఁ గత్తరించి మదమానములం జూఱవుచ్చి మెచ్చుఁ జాఁ,గఱగొని క్రోధకామముల గండడఁగించి...ఉ. హరి. ౪. ౮౭.

కత్తరించు². స. క్రి. (√కత్తెర¹) కత్తిరించు, ఖండించు.
వ. ఇట్లు మహాసుభటుం డేయుసాయకంబులు...చరణంబులు తొలిచియుఁ జర్మంబు లొలిచియు బాహుదండంబులు గత్తరించియు బయళ్లకు నొత్తరించియు...ఉ. హరి. ౧. ౧౪౮.

కత్తరిగలయు. అ. క్రి. (√కత్తరి.) మిశ్రమగు, కలసిపోవు; సంకరమగు.
క. ఎఱిఁగింపకున్న సతులని, తెలియంగా రాదు నాఁచుఁదీఁగెలు జడలు౯, జలరుహములు మొగములు నళి,కలభంబులుఁ జూపుఁజాలుఁ గత్తరిగలయు౯. రాజ. చ. ౨. ౧౫౯.
క. పెసఁగను వడ్లను గలిపిన,కరణి౯ వర్ణాశ్రమములు కత్తరిగలయు౯. జై. భా. ౮. ౨౧౩.

కత్తరిల్లు. అ. క్రి. (√కత్తరి.) చలించు.
గీ. కటము లద్రువంగ మీసాలు గత్తరిల్ల. నైష. ౭. ౪౬.

కత్తలాన=కత్తలాని.
(వర్మితవాజి, కవచముతొడిగినయశ్వము.)
సీ. ... వర్మితవాజి యాఁ గత్తలాని యనంగఁ గత్తలాన యనఁగాను. ఆం. భా. ౨. ౧౯౬.

కత్తలానము=కత్తలాని.
(అశ్వాదివాహనము)
మ. కలుఁగున్నాయపుఁ దేజికి౯ భయముమైఁ గాన్పింపనీశానుసా, మ్ములకుం దమ్ములికత్తలానము రయంబుల్ మీఱ రావించి నూ, రెలకుం బర్వనఁ బోవువానిఁ గని గొరెకాంత సారెం గిలా, కిల నవ్వ న్మద మొంపుపంలిముఖునిం గీర్తించి నర్తించెద౯. కువల. ౧. ౭.

కత్తలాని=కత్తలాన, కత్తలానము, కత్తళఁడు, కత్తళా. వి. (√కత్తళము. సం. కర్తలాణః ?) వర్మితాశ్వము, కవచముతొడిగినయశ్వము; అశ్వాదివాహనము.
సీ....వర్మితవాజి యూఁ గత్తలాని యనంగఁ గత్తలాన యనఁగాను...ఆం. భా. ౨. ౧౯౬.
ఉ. అందలికత్తలాని గమి...అచ్చ. రా. బాల.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౩౭. (ఇట తెల్లనిగొరిజలుఁ దోఁకయు నెంద్రుకలును గలనల్లగుఱ్ఱము అని శ. ర.)

సీ. తెఱగంటికల్కి ముద్దియ లూడిగపుఁజెలు
ల్కాడిఁదిబొబ్బ మెకంబు కత్తలాని. రసిక. ౧. ౨.

కత్తళఁడు=కత్తలాని. (చి. ని, శ. ర.)

కత్తళ(ల)ము. వి. కవచము.

ఉ. ...హాం,చాలుర నెల్లఁ దీవ్రశరజాలములం
బొలియించి కాని భూ,పాలక పుచ్చఁ గత్తళ
ము...భార. శల్య. ౨. ౩౯.

శ్లో.నాహత్వా సర్వపాంచాలాన్ విమోక్ష్యే క
వచం విభో. సం. భార. శల్య. ౩౨. ౨౩.

ఆ. కత్తలములు మూపుగములు ... అచ్చ. రా. ఆర. ౭.

జ: కత్తలాన, కత్తలానము, కత్తలాని, కత్తళఁడు, కత్తళా, కత్తళీఁడు.

కత్తళా=కత్తలాని.

(అశ్వాదివాహనము.)

సీ. రమణీయ నైనట్టిరాచిల్కకత్తళా విలసిల్లుడ
గరకావిళెముపడగ. గంధ. ౬.

కత్తళీఁడు. విణ. (√కత్తళము) వర్మితుఁడు, కవచముతొడిగినవాఁడు (చి. ని, శ. ర.)

కత్తి. వి. (సం. కర్త్రీ. క. త. కత్తి.) ౧. ఆయుధవిశేషము (ఖడ్గము, క్షురిక, మొ.); ఆయుధము.

వ....శూలంబుల ఫాలంబులు వొడిచియుఁ గత్తుల నెత్తులు వగిలించియు బల్లెంబుల నెల్లెంబులు నొగిలించియు...విక్ర. ౪. ౯౮.

స్రగ్ధర. ఖడ్గిన్ జెండాడు మ్రాఁకుల్ కవుఁగిటి
కొలఁదుల్ కత్తి నొక్కొక్క ఘాతన్. మ
నుచ. ౪. ౮.

గీ. కత్తివాతులతో నూరు గాచి తిరిగి, యాడు
మురుపాళెములఁ గాంచె నాలువేల, వాని
లోనిపిశాచముల్ పచ్చిపచ్చి,పొదువ నన్నిం
టిఁ దునుకలప్రోవు చేసె. ఉ. హరి. ౧.౧౪౦.

(కత్తివాతులు = దూసినకత్తులు, విచ్చుకత్తులు.)

సీ....కైదువ యనఁగను గత్తి యనఁగ, నాయు
ధ మొప్పు...ఆం. భా. ౨. ౨౧౧.

౨. ముప్పదిరెండువిన్నాణములలో నొకటి.

సీ. కల్లంబు రాటంబు కత్తి కొక్కెస...గీ. అంజ
మెడపట్టు నాఁగఁ జెన్నలరుచుండు,ముప్ప
దియురెండు విన్నాణములకుఁ జేష్ట. ఆం.
భా. ౨. ౨౦౮.

౩. ఒకదినములో ఒకఁడు సస్యము కోయుటకు సరిపడు భూమి అని కొందఱు (బ్రౌ.)

౪. నలువదియెకరములపదునాల్గుసెంటలభూమి. (బ్రౌ.)

కత్తులునూఱు=కలహమునకు కాలుద్రవ్వు.

ఉ. కాయజుఁ డాకపై నలిగి కత్తులునూఱుచు
నుండు ... కళా. ౭. ౩౯.

జ: కత్తికాసు, కత్తిగంటము, కత్తిగొంటు, కత్తిపిడిక, కత్తిపీఁట, కత్తిపేరిమెకము, కత్తిమందు, కత్తిమీఁదిసాము, కత్తివాతిచూపు, కత్తులబోను.

కత్తికాసు. వి. (√కత్తి.) వడ్లవానిపనిముట్టు, గీఁతకట్టె.(బ్రౌ, వా.)

కత్తిగంటము. వి. (√కత్తి.)ఒకవైపున కత్తిగాను ఒకవైపున గంటముగాను నుపయోగించు వ్రాఁతపనిముట్టు.

గీ. ముదుకతలపాగయును బాహుమూలమందుఁ,
గవిలె చర్మపుటొరలోనికత్తిగంట, మలఁతి
నీర్కావిదోవతు లమర గ్రామ,కరణ మే
తెంచి రెడ్డిచెంగట వసించె.శుక. ౨. ౪౧౬.

కత్తిగొంటు. విణ. (√కత్తి.)-కత్తివలె తీక్ష్ణమైనది-క్రూరస్వభావము గలది.

ఆ. కత్తిగొంటులైన యత్తగంతు. కు. సం. ౮.
౧౩౯.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కత్తిపిడిక. వి. (√కత్తి.) ఈంత్రనాఁకత్తులబుట్ట. (శ.ర.)

కత్తిపీఁట. వి. (√కత్తి.) కూరలు మొదలగునవి కోయుటకు కత్తియమర్చినపీఁట.

కత్తిపేరిమెకము. వి. (√కత్తి.) ఖడ్గమృగము. ఉ. రా. ౭. ౩౯౦.

కత్తిమందు. వి. (√కత్తి.) ౧. కత్తిమొనకుపూయు వర్ణము. (శ. ర.) ౨. కుఱుపులకు పూయుమందు. (శ. ర.) ౩. పిడిలో కత్తి బిగించుట కుపయోగించు నొకానొకజిగురు. (వా)

కత్తిమందుచెట్టు=కత్తిమందు చేయుట కుపయోగించుచెట్టు.

కత్తిమీఁదిసాము. వి. (√కత్తి.) మిక్కిలిజాగరూకతతో చేయవలసినపని, అపాయకృత్యము.

క. దొర నయ్యెద నని కోరుదు, రరయఁగ జను
లెవ్వ రైన నాపెనుబెడఁద, ల్పరికింపరు దొ
రతనపు, న్సరవు ల్మఱి కత్తిమీఁదిసాములు
సుమ్మీ. కువల. ౪. ౮౨.

కత్తియ(త్తె). అప. మత్వర్థమునను స్వార్థమునను వచ్చు ఒకానొక స్త్రీప్రత్యయము.

ఉదా: అందకత్తియ(త్తె)=అందముకలది, సుందరి.

ఉదా: చెలికత్తియ(త్తె)=చెలి.

కత్తియ(త్తె)ము. వి. ౧. అంకెలయడ్డబంతి. (శ.ర.) ౨. బారు, బంతి, వరుస.

సీ. ... ఘన మైనచెఱకుసింగాణిబద్ద, వల నైన
కొదమతేఁటులకత్తెములనారి ... గంధ. ౬.

కత్తిరించు=కత్రించు. స. క్రి. (√కత్తెర¹. క. కత్తరిసు.) కత్తెరతో ఛేదించు; ఛేదించు, ఖండించు.

గీ. కత్తెరల నొడ్డి యూణము గ్గత్తిరించి. ప్రబంధ.
౭౬౮.

సీ. నిగిడి పూఁతేఁకు బాగుగఁ గత్తిరించినగడ్డంబు
కొన రొమ్ముఁ గమ్మికింప. వైజ. ౭. ౯౩.

గీ. కత్తిఁ గుత్తుకను బిఱాసఁ గత్తిరించి. చంద్రా.
౨. ౮౮.

కత్తిరిల్లు(లు). అ. క్రి. (√కత్తెర¹) ఛిన్నమగు.

గీ. భటుఁ డొకఁడు వింటఁ జాఱుకొంటఁ బంది
నేయ, మిట్టిపడి మించుమెఱసినట్లుపై తూ
ఱి, యది భయదఘుర్ఘరారావ మహిత నతని,
రెండుతొడలును వెసఁ గత్తిరిలఁగఁ జంపె.
శుక. ౧. ౧౭౧.

కత్తివాలితూపు. వి. (√కత్తి) అర్ధచంద్రబాణము.

క. అంగదుఁ డట్టులు నొచ్చుట, నంగనలుమ
నిలసుతుఁడు కొండవునియ వై, చెంగత్తి
వాలితూపున, నింగలములు వెదరఁ ద్రిశిరుఁ
డెడ నది త్రుంచెన్. భా. రా. యు. ౯౯౮.

ఇట్లే:-కత్తివాలియమ్ము, మొ.

ఆ. వాఁడిదైనకత్తివాలియమ్మును గొని, పగతుశి
రము చెక్కు లెగయ నొఱిగె. భార. ఆర.
౬. ౨౪౦.

శ్లో. ఏవముక్త్వా సటాస్తస్య పంచ చక్రే వృకో
దరః, అర్ధచంద్రేణ బాణేన ... సం. భార.
వన. ౨౭౩. ౧౦.

కత్తులబోను. వి. (√కత్తి) కత్తు లమర్చినఒకవిధమైనబోను.

చ. గడలు గుడార్ల పగ్గములు కత్తులబోనులు గ
డ్డపాఱలున్, వడిఁ గొని మేటిదొమ్మరులు వ
చ్చిరి ... చెన్న. ౨. ౨౦౯.

కత్తువ. వి. ౧. నీటిలోని మన్ను కెల్లగించెడుగసిక, సేద్యమున నుపయోగించు నొకవిధమైనపనిముట్టు. (శ. ర.) ౨. గనిమ, మడికి చుట్టు నేర్పఱచిన చిన్నకట్ట, సేతువిశేషము. ఆం. భా. ౨. ౮.

కత్తృణము. సం. వి. అ. న. ౧. నిమ్మగడ్డి, కామంచిగడ్డి. ౨. నాఁచు. ౩. కుటి, గడ్డిఝుల్లు. (కే.వి.)

కత్తెర¹. వి. (సం. కర్తరి. ప్రా. కత్తరీ. క. త. కత్తరి.) కత్తిరించుటకుపయోగించుసాధనవిశేషము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పరమ. ౪. ౧౮౪. ఆం. భా. ౨. ౭౯౭.

జ: కత్తిరించు². కత్తిరించు, కత్తిరిల్లు, కత్తెరకాఁడు, కత్తెరకాలు, కత్తెరగడ్డము, కత్తెరచీల, కత్తెరదొంగ, కత్తెరబావిలీ, కత్తెరవాసము, కత్రించు.

కత్తెర². వి. (సం. కృత్తికా. ప్రా. కత్తికా.) ౧. కృత్తికానక్షత్రము.

సీ. పూచినకొరవిపూఁబోవకింటిచందానఁ గత్తెర యొక్కచోఁ గదలకుండె. గీ. ... మూఁకుటిచెలువు దాల్చి, హత్తె నొకచో విశాఖ వింధ్యాద్రియందు. కాశీ. ౧. ౧౩౬.

౨. భరణిమూఁడునాలుగుపాదములయందును కృత్తికయందును రోహిణి మొదటిపాదమందును సూర్యుఁడుండుకాలము. (శ. ర.)

కత్తెరకాపు=మొక్కలు కత్తెరలో కాచుకాపు.

జ: కత్తెరవంగ.

కత్తెరకాఁడు. వి. (కత్తెర¹+కాఁడు- క. కత్తరికళ్ళ=జేబులుకత్తిరించిదొంగతనము చేయువాఁడు) కత్తెరదొంగ; మోసగాఁడు.

సీ. ఎడకానితనములు నడుపుకత్తెరకాండ్ర కిచ్చకంబులు గాఁగ మెచ్చులొసఁగి. ప్రబంధ. ౬౭౪.

కత్తెరకాలు. వి. (√కత్తెర¹.) అంచలపుకాళ్లకు అడుగున పోటిగా అమర్చెడు మార్పుకాలు. (శ. ర.)

కత్తెరగడ్డము. వి. (కత్తెర¹+గడ్డము.) కత్తిరించిన గడ్డము, కత్తెర వేసినగడ్డము.

సీ. కత్తెరగడ్డంబు కఱకుజుంజుఱుమీసములు... శుక. ౨. ౪౧౨.

కత్తెరగాయము. వి. గవాక్షవిశేషము. (శ. ర.)

మ. పురిచుట్టు న్నిశరుండు సొరఁజొచ్చుకుక్షాభో జాంధకు ల్గాడి క, త్తెరగాయంబుల గండ్ల ముంగడలసంచెం గొమ్మకొమ్మ న్నిరం, శర ముక్తా సాచనదీవె లెత్తి... ఉ. హరి. ౨. ౯౪.

కత్తెరచీల. వి. (√కత్తెర¹.) నీటిమొక్కయును మునసమొక్కయును చీలవదలి రాకుండ దాని చివర రంధ్రమున అడ్డముగా వేసెడుచీల. (శ. ర.)

కత్తెరదొంగ. వి. (√కత్తెర¹.) జేబులు మున్నగునవి కత్తిరించి దొంగతనము చేసెడుచోరుఁడు.

కత్తెరబావిలీ. వి. (√కత్తెర¹.) స్త్రీకర్ణభూషావిశేషము. (గ్రా.)

కత్తెరవంగ. వి. (√కత్తెర². సం. కర్తారికా.) ఒకవిధమైనవంగ, పెద్దవంగకీ.

సీ. ... కత్తెరవంగ యనఁగఁ గర్తారిక దనరుచుండు. ఆం. భా. ౨. ౫౯.

కత్తెరవాసము. వి. (√కత్తెర¹.) ఎదురెదురుగా కత్తెరవలె నుంచెడువాసము. (శ. ర.)

కత్థన. సం. వి. ఆ. స్త్రీ.=కత్థనము.

కత్థనము. సం. విణ. (అ. ఆ. అ.) తన్నుఁదాను పొగడుకొనునది. వి. అ. న. తన్నుఁదాను పొగడుకొనుట, ఆత్మశ్లాఘనము.

కత్రి. వి. జక్కిణి అనునాట్యముయొక్క అంగవిశేషము.

సీ. లాఁగు మైసిరియుఁ బల్లటియుఁ గత్రియు బెక్కు విలసిల్లుజక్కిణివిధ మొకర్తు. ఉ. రా. ౬. ౧౩౯.

కత్రించే=కత్తిరించే (√కత్తెర¹.)

సీ. రేరాజుపోల్కిఁ గత్రించుసంచపురేకుబొట్టును నొసలికిఁ బొందుపఱిచి. పార్వ. ౫. ౧౮౭. ౪౦. రా. యు. ౩౫౧. హ. ౧౪౦.

కత్సవరము. సం. వి. అ. న. స్కంధము, మూఁపు.

కథ. సం. వి. ఆ. స్త్రీ. ౧. కత; చరితము. ౨. చెప్పుట, కథనము. ౩. ఒకజాతిగద్యగ్రంథము. (కాదంబరి. మొ - చూ. ఆఖ్యాయిక.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్లో. కథాయాం సరసం వస్తు గద్యైరేవ వినిర్మి
తం,క్వచిదత్ర భవేదార్యా క్వచి ద్వక్త్రాపవ
క్త్రకే. ఆదౌ పద్యై ర్నమస్కారః ఖలాదే
ర్వృత్తకీర్తనమ్. సా. ద. ౬. ౩౩౩.

కథంకథికుఁడు. సం. విణ. (అ. ఆ. అ.)-ఏమియేమి అనియడుగువాఁడు-ప్రతివిషయమును గుఱించియు ప్రశ్నించుస్వభావముగలవాఁడు; ప్రష్ట, అడుగువాఁడు. (త్రి. ని.)

కథంభూతము. సం. విణ. (అ. ఆ. అ.) ఎట్టిది, ఎటువంటిది.

కథంవిధము. సం. విణ. (అ. ఆ. అ.) ఎట్టివిధము గలది

కథకుఁడు. సం. విణ. (అ. థికా. అ.) ౧. వాచకుఁడు, చెప్పువాఁడు. ౨. కథలుచెప్పువాఁడు.

కథనము. సం. వి. అ. న. చెప్పుట.

కథనీయము. సం. విణ. (అ. ఆ. అ) చెప్పఁదగినది.

కథనుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) చెప్పువాఁడు.

కథయత్. సం. శత్ర. చెప్పుచున్న.

కథయమానుఁడు. సం.విణ. (అ. ఆ. అ.) చెప్పుచున్నవాఁడు.

కథయిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) కథకుఁడు, చెప్పువాఁడు.

కథయితవ్యము. సం=కథనీయము.

కథానకము. సం. వి. అ. న. పెక్కు-చిన్నకథలు గలగ్రంథము. (బేతాళపంచవింశతి, మొ.)

కథానాయకుఁడు. సం. వి. అ. పుం. ఏపురుషుని గుఱించి ముఖ్యముగా కథచెప్పఁబడునోవాఁడు, కథలో ప్రధానపురుషుఁడు.

కథాపీఠము. సం. వి. అ. న.కథాప్రస్తావసూచకమగుగ్రంథముఖము, పీఠిక, ఉపోద్ఘాతము.

కథాప్రసంగము. సం. వి. అ. పుం. ౧. కథాసందర్భము. ౨. కథచెప్పుట.

కథాప్రసంగుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. జల్పకుఁడు, వదరుఁబోతు. ౨. విషవైద్యుఁడు.

కథాప్రాణుఁడు. సం.వి.అ.పుం. కథలుచెప్పి జీవనముచేయువాఁడు.

కథాముఖము. సం. వి. అ. న. ప్రస్తావన, పీఠిక.

కథాశేషుఁడు. సం. విణ. (అ. ఆ. అ.)-ప్రజలు తన్ను చెప్పుకొనుటమాత్రమే మిగులుగాఁ గలవాఁడు, కీర్తిశేషుఁడు-మరణించినవాఁడు. (ఇట్లే-కథావశేషుఁడు.)

కథించు. సం. స. క్రి. చెప్పు.

క. అనుటయు వైశంపాయనుఁ,డనఘా లెస్స
కథ యడిగి తచ్యుతశుభలాం,ఛననామధామ
మాత్మం,గొనియాడి కథింతు నీదుకోరిక య
లరన్. హరి. ఉ. ౫. ౧౦౩.

కథితపదత. సం. వి. ఆ. స్త్రీ. (అలం) పునరుక్తి అనెడిదోషము.

కథితము. సం. విణ. (అ. ఆ.అ.) చెప్పఁబడినది. వి. అ. న. కథనము, చెప్పుట.

కథీకృతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కథగా చేయఁబడినది. ౨-కథయందుమాత్రమే నిలిచియున్నది-మృతము, చచ్చినది.

కథేరము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. వంచకము, మోసపుచ్చునది. ౨. కథకము, చెప్పునది. వి. అ. పుం. పక్షి. (కే. ని.)

కథోద్ఘాతము. సం. వి. అ. పుం. నాటకమందలి ప్రస్తావనాభేదము.(ఇందు సూత్రధారునివాక్యము విన్నపిదప ప్రథమపాత్రము రంగమునఁ బ్రవేశించును.)

కథ్యమానము. సం. విణ. (అ. ఆ. అ) చెప్పఁబడుచున్నది.

కథ్యము. సం=కథనీయము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కద్. సం. కుత్సితార్థకమగు "కు" అనుఅవ్యయము నకు తత్పురుషసమాసమున అజాదిపదములు పరమగునపుడును రథ వద త్రి శబ్దములు పరమగునపుడును వచ్చెడియాదేశము. (ఉదా: కదభ్యాసము, కదాచారము, కదన్నము, కదగ్ని, కద్రథము, కద్వదుఁడు, కత్త్రివర్గము.)

కద¹(దా)=కా², కాదా, కాదె, కదె, కదన్న, కదమ్మ, కదయ్య, కదవె, కదరె, కదవయ్య, కదరమ్మ, కదరయ్య, మొ. (√అగు-కాదు+ఆ=కాదా. దీనిలో 'దా' లోపించి 'కా' అనురూపము అయ్యెను. 'కాదా' అనుదానిలో 'కా' పైదీర్ఘము హ్రస్వముగా మాఱి 'కదా' అయ్యెను. 'కదా, అనుదానిలో తుది దీర్ఘము హ్రస్వమయి 'కద' అని సిద్ధించెను. 'కద' పై 'వు,రు' వర్ణకంబు లేకత్వ బహుత్వంబులఁ గ్రమముగా నవును. వానికి నిత్యముగా ఎదాదులను ప్రయుక్తములగును. 'కాదు'నకు ఎదాదులను ప్రయుక్తములై 'కాదె, కాదే' మున్నగురూపములు సిద్ధించును. 'కాదె, కాదే' మొదలగువానినుండి 'కదె, కదే' మొదలగునవి సిద్ధించును. ఇందు 'అమ్మ' స్త్రీవిషయమునను 'అయ్య, అన్న' పుంవిషయమునను వచ్చును.) అవ్య. ఇది సందర్భానుసారముగా ప్రసిద్ధి, నిశ్చయము, సంతాపము, ప్రార్థనము, ప్రశ్న మున్నగువానిని సూచించును. కొన్నిచోట్ల ఊఁతపదముగా నుపయోగింపఁబడును.

(ప్రసిద్ధికి)

చ.... ఏ,గతి రచియించిరేని సమకాలమువారలు మెచ్చరే కదా. విజ. వి. ౧. ౧౮౫.

(నిశ్చయమునకు)

గీ. అతివచిఱునవ్వు వీక్షించువప్పుడు కద, యీ శరచ్చంద్రచంద్రిక యింపొనర్చు. ఉ. రా. ౪. ౧౬౨.

క... నేఁడు గదా మ,న్మందిరము పవిత్రమయ్యె మాన్యుఁడ నైతిన్. మనుచ. ౧. ౬౧.

(సంతాపమునకు)

క. వైరిమదకుంభికుంభవి,దారణదారుణకృపాణ ధారలు పరిఘా,కారములు కందమూలో,ద్ధారములకుఁ బాలుపడెఁ గదా నీకరముల్. హర. ౭. ౧౯.

(ప్రశ్నమునకు)

క. కనుఁగొని యిది గద మందర,మని యడిగిన ... దశా. ౨. ౧౮౯.

ఉ...నా,రంగములార మీకడకు రాఁడు గదా కృష్ణ నున్నఁ జూపరే. భాగ. ౧౦. పూ. ౧౦౧౧.

(ప్రశంసకు)

సీ. అదరుమంటలు గ్రక్కన ట్లున్నయది గదా వప్రరత్న ప్రభావళులచేత...

వ. అనుచు నయ్యసురపరివృఢపురవరసౌభాగ్యంబు నగ్గించి... రామా. ౬. ౧౦౪, ౧౦౫.

(ఊఁతపదముగానుండుటకు)

గీ. వేషభీషణదానవవిపతిలోనఁ, దల్లడంబునఁ బెదవులు దడుపుచున్న,సాధ్వి రఘువీరగేహినిఁ జక్కఁ జూచి,యవునొ కాదొ కదా యని యనిలసుతుఁడు. రామా. ౬. ౧౩౦.

జ: కదమ్మ, కదయ్య, కదరయ్య, కదరె, కదవమ్మ, కదవయ్య, కదవె, మొ.

కద²=కత.

(వృత్తాంతము.)

క. మొదల నొకవేఁగువానిం,గద లరయఁగఁ బనిచి పిదపఁ గార్యము సేయం,బదిల మని పలికె శకుఁడు, వదవడి మైందుండు నట్ల పలికె... భా. రా. యు. ౧౬౨.

కదంబకము=కదంబము.

విణ. (మిశ్రము.)

చ....వినీలకేశముల్, ముడివడకుండఁ దీర్చి విరులుం గురువేరుఁ గదంబకంబుగాఁ, బోడవుగఁ గొప్పువెట్టి...నా. పంచ. ౩-౨౨౬.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కదంబకము. సం=కదంబము.

కదంబపుష్పి. సం. వి. ఈ. స్త్రీ.-కడిమిపూలవంటి పూలుకలది-ముండికావృక్షము, బోడతరముచె.

కదంబము. విణ. (సం. కరంబః. క. కదంబ. త. కదంబం.) మిశ్రము.

సీ. పన్నీటితోఁ గదంబము చేసి పూసినమృగనాభిపస రాచనగరు దెలుప. ఆము. ౨. ౭౫.

వి. యక్షకర్దమము, కలపము.

సీ. యక్షకర్దమసంజ్ఞ నలరుఁ గదంబమ్ము కలపము నాఁగను...అం. భా. ౨. ౧౬౩.

ఉ. కమ్మకదంబ మేల చెలిఁ గౌఁగిటఁ గూర్చినఁ జాలు...రా. వి. ౪. ౯౨. ప్రబంధ. ౧౮.

(వ్యుత్పత్తియందు వైకల్పికముగా అంత్యవర్ణలోపము.)

కదంబకావులు=మిశ్రమైనకావిరంగు గలబట్టలు.

వ. అట్టిచందంబునఁ జందనగంధులును జందనకావులును బట్టెడకావులును జెంగావులును గదంబకావులును గరకంచులును బొమ్మంచులును...ద్వా. ౩. ౨౦౬.

జ: కదంబకము, కదంబించు.

కదంబము. సం. వి. అ. పుం. ౧ కడిమిచె. ౨. తెల్లావచె. (వి. ని.) ౩. ఆవచె. ౪. దేవతాళము, దాపరడంగిచె. ౫. సమూహము.

కదంబి. సం. వి. ఈ. స్త్రీ. దేవతాళము, దాపరడంగిచె.

కదంబించు. అ. క్రి. (√కదంబము.) కూడుకొను, కలియు; అంటుకొను.

సీ. కర్పూరశకలసంగతవీటికాచర్వణములఁ జక్కెరపానకములచలువ, మిసిమితావులఁ గదంబించుగందంబుల...విప్ర. ౨. ౫౨.

వ....పంకరుహకుముదకువలయకహ్లారషండంబులం బండతండంబు లగుతావులఁ గదంబించుబావులును...పి. శకుం. ౧. ౮౬.

గీ....అవ్వనజగంధి, మేనిజవ్వాదిపస గదంబించునొడలు, కడిగికొని వార్చి ప్రవరుండు గార్హపత్య, వహ్ని నిట్లని పొగడె ... మనుచ. ౨. ౭౪.

స. క్రి. మిళితముచేయు, కలుపు.

సీ. గంబూర నించఁ గదంబించి కొండలు కలికికన్నియలు బాగా లొసంగ. భాను. ౨. ౪౯.

వ....కుంకుమరసంబునఁ గదంబించినపచ్చిపసపునలుంగు సమర్చి...ప్రబంధ. ౫౬౯.

కదకము. సం. వి. అ. న.-(పైని) మేఘమువలె నుండునది-వితానము, మేలుకట్టు.

కదధ్వము. సం. వి. న్. పుం. కాపథము, చెడుత్రోవ.

కదనము. సం. వి. అ. న. ౧. వధ, మారణము. ౨. యుద్ధము. ౩. మర్దనము. ౪. విహ్వలత్వము. ౫. పాపము.

కదన్న=కద^1.

శా. ...ము న్నుగ్రాటవీభూములం, దన్నం గొల్తు గదన్న...భా. రా. యు. ౫౮౪.

కదన్నము. సం. వి. అ. న. తినఁగూడనికూడు.

కదపత్యము. సం. వి. అ. న. దుస్సంతానము, చెడ్డసంతానము.

కదభ్యాసము. సం. వి. అ. పుం. దురభ్యాసము, చెడ్డయలవాటు.

కదము. వి. (సం. స్కంధః. ప్రా. కంద. హిం. ఖదమ్) అశ్వగతివిశేషము, అస్కందితము.

(వ్యవ) అతఁడు గుఱ్ఱముచే బాగుగా కదము త్రొక్కింపఁగలఁడు.

కదము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నీళ్లనిచ్చునది. ౨. సుఖము నిచ్చునది. వి. అ. పుం. మేఘము.

కదమ్ము=కద^1.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

(సంతాపమునకు)

ఉ. అంచెలు గట్టి కాలితోడున్నై చననీవుగదమ్మ ప్రోదిరా,యంచలు...మనుచ. ౫. ౬౧.

కదయ్య(య్యా)=కద^1.

(ప్రార్థనకు)

క....కారుణ్యము, నాడెన నుంపంగదయ్య నరనాథమణీ. దశా. ౧. ౧౫౪.

కదరము. సం. వి. అ. పుం. ౧. అంపము. ౨. ఉల్లోచము, మేల్కట్టు(వై. ని.) 3. వెలిచండ్ర, శ్వేతఖదిరముᳫ. ౪. పాదమునఁ గలుగుక్షుద్రరోగభేదము. ౫. పాలవిలుగుడు.

కదరమ్మ(మ్మా)=కద^1.

(సంతాపమునకు)

గీ. ...మనలఁ, దలఁచి యమ్మక చెల్ల యవ్వేలఁది యెంత,పంతనడలెనో కదరమ్మ యింతులార. రసిక. ౪. ౪౪.

కదరయ్య(య్యా)=కద^1.

(ప్రార్థనమునకు)

గీ...మాపద్మగంధిఁ దోడ్తెచ్చి నన్నుఁ,గూర్పఁ గదరయ్య మిము వేఁడుకొనెడఁ గాక. సారంగ. ౨. ౧౭౦.

కదరె(రే)=కద1.

(సంతాపమునకు)

గీ. ఎంత బడలెనో కదరె యయ్యొమ్మెకాఁడు. రసిక. ౪. ౧౭౭.

శా. ...ఈ,వ్యాజస్వాంతుఁడు రుక్మి యుబ్బఁగదరే యత్యంతసంతుష్టుఁడై. రుక్మి. ౨.౭3.

కదర్థన. సం. వి. ఆ. స్త్రీ. ౧. హీనపఱచుట, కీడ్పఱచుట. ౨. పీడించుట.

కదర్థనము. సం. వి. అ. న=కదర్థన.

కదర్థితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. అధఃకరింపఁబడినది, కీడ్పఱుపఁబడినది.

శ్లో. కదర్థితస్యాపి హి ధైర్యవృత్తేర్న శక్యతే ధైర్యగుణః ప్రమార్ష్టుమ్. భర్తృ. నీతి. ౭౭.

౨. బాధింపఁబడినది. 3. దుష్టము, చెడ్డది. ౪. కొఱమాలినది, నిరర్థకము.

కదర్థ్యమానుఁడు. సం. విణ. (అ. ఆ. అ) ౧. హీనపఱుపఁబడుచున్నవాఁడు, కీడ్పఱుపఁబడుచున్నవాఁడు. ౨. పీడింపఁబడుచున్నవాఁడు.

శ్లో.శరై రజస్రం కుసుమాయుధస్య,కదర్థ్యమానస్తరుణి త్వదర్థే. సం. నైష. ౮. ౭౫.

కదర్యుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) పిసినిగొట్టు, లోభి.

కదలాడు=కదలు. (√ కదలు.)

(చలించు.)

చ. ... మద్దికాయలు కడుం గదలాడఁగ ముద్దుగాఱుపొం,దిక జిగిపాలబుగ్గలును... కల్గి యింపొదవుఁగా సుతు బాల్యము... కవిరా. ౨. ౪౭.

కదలారతిపళ్లెరము. వి. (√కదలు.) ఒకవిధమైన ఆరతిపళ్లెము.

వ....హల్లకినీపల్లవాధరామతల్లికలు పూనినజాళువాకదలారతిపళ్లెరంబులసొంపున ... హల్లకస్తోమంబు లుల్లాసంబు పల్లవింపఁజేయ... చంద్రికా. ౪. ౬౮. (వివాహాదిశుభసమయములందు వధూవరాదులు ప్రవేశించునెడహరిద్రాజలాదులతోఁ గూడిన తట్టలలో నెత్తునారతికి‘కదలారతి’యని ప్రసిద్ధి-వ్యాఖ్య.)

కదలించే=కదలుచే.

గీ. పట్టెఁ గదలించె నసియాల్చెఁ బాఁతగల్చె, నెత్తె...తాల్చె నవలీల నిట్లు మందరనగంబు. హర. ౬. ౪౪.

కదలిక. వి. (√కదలు) కదలుట.

(చలనము)

గీ. కదలికల జాఱుజిలుఁగుఁబయ్యెదలతోడ. పరమ. ౪. ౧౦౧.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

(యాత్ర, ఏఁగుట, చనుట.)
ఆం. భా. ౨. ౨౧౯.
(యత్నము)

క. ఇది వేళ గాదు చొరఁబడి, వెదకఁగ నని యున్నయతనివెరవు త్రిలోకా,భ్యుదయాంకురార్పణం బీ,కదలిక యీడేర్తు నన్నగతి రవి గ్రుంకెన్. రామా. ౬. ౧౦౬.

కదలు. అ. క్రి. (క. కదలు. త. కదల్) ౧. చలించు; అస్థిరమగు.

వ. ఒయ్యనొయ్యనం గదలుతూఁగుటుయ్యాలలం గన్ను మొగిచియున్న విలాసినీవిలాసులును ...పారి. ౨. ౫౨.

క... కదలనిసిరులం, గేరుచుఁ గుంభకుఁడనియెడి,పేరిటిగొల్లదొర యొకఁడు పేర్మిఁ జెలంగున్. నీలా. ౧. ౪౭.

౨. బయలుదేఱు, ప్రయాణమగు.

మ....మాయాబలం,బున నోడింపఁగ నుత్సహించి కదలెన్ భూరిప్రతాపంబునన్.భా.రా.యు. ౧౨౭౪.

గీ. కాశికాక్షేత్రమున కేఁగఁ గదలి రపుడు, కోర్కులిగుఱొత్త బృందారకులును మునులు. కాశీ. ౨. ౩౨.

౩. దండెత్తు.

గీ....మిన్నును నేలయు గ్రక్కతిలఁగ,గాటమై యెల్లి వానిపైఁ గదలవలయు. రాజ.చ. ౨. ౫౯.

౪. నడచు.

ఆ. కాలఁ జెప్పు లిడక కదలరాదు. వి. పు. ౨. ౨౪౫.

౫. వెళ్లు, పోవు; పాఱిపోవు.

క. కట్టెఁడి యగుమునసు ననుఁ,గ ట్టిడి యొప్పించి యెందుఁ గదలెద వింకన్. సారంగ. ౨. ౯౭.

గీ.పఱచె వెళ్లెను బయసెత్తె జరిగె నుఱికెఁ,గదలె ననఁ బాఱెననుమాట గాఁ జెలంగు. ఆం. భా. ౩. ౮౬.

సీ. వెలవెలఁ బాఱి మోములు లావులు చలింపఁ గదలె దిక్కులకునై గరుడకులము. దశా. ౨. ౬౦.

౬. పోవు, నశించు.

సీ.పఱమొయిల్గప్పినఁ బాడఱి నునుఁగాంతి గదలినయమృతాంశుకళ యనంగ. భార. విరా. ౧. ౨౯౪.

౭. యత్నించు.

గీ. నరుఁడు గాండీవమున నొంకు నారిఁగూర్చి, యతివఁ దెగటార్తు ననుచుఁ గట్టలుకతోడఁ, దీవ్రతరబాణ మొకటి సంధించి యేయఁ,గదలఁ గన్గొని పల్కె నాకాశవాణి. జై. భా. ౫. ౧౨౨.

వి. ౧. కదలిక,చలనము.

గీ. పండ్లు వేర్వాసి కదలు చూపకయ మున్న. కాశీ. ౩. ౮౪.

ఉ....చిత్తరువో కరువో యనంగ గం,డారపు బొమ్మవోలె నచటం గదలించుక లేక యుండఁగన్. ఉ. హరి. ౧. ౬౦.

౨. ప్రయాణము, యాత్ర.

చ. పొదిని నభోవిహారమునఁ బువ్వును బోలెన లంగకుండ న,మ్మదనసమానుఁ బట్టికొని మానవదానవదేవకోటికిం,గద లెఱుఁగంగనీక చని కాంచె నుషాసతిఁ జిత్రరేఖ యా,మునిశకు రాకపోక లొకమూఁడుముహూర్తము లయ్యె నయ్యెడన్. ఉ. హరి. ౫. ౧౦౯.
ఆం. భా. ౨. ౨౧౯.

జ: కదలాడు, కదలారతిపల్లేరము, కదలించు, కదలిక, కదలుచు, కదలుడు, కదలుపఱువడి, కదలు మొన.

కదలుచే(ల్చే)= కదలించే స. క్రి. (√కదలు) కదలఁజేయు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

(చలింపఁజేయు.)

గీ. కరము లంఘ్రులు నల్లార్చి కదలుపుదురు, రామకృష్ణులు శైశవరతులఁ దగిలి. భాగ. ౧౦. పూ. ౨౮౯.

ఉ... లేఁత చేఁతం దనరారువీణియఁ గదల్చుచు నల్లన సారె మీటుచున్. జాహ్నవీ.౪.౧౭.

కదలుడు=కదలిక.

(యాత్ర, ప్రయాణము.)

ఆం. భా. ౨. ౨౧౯.

కదలుపరువడి. వి. (√కదలు.) ముప్పదిరెండువిన్నాణములలో నొకటి, మల్లబంధవిశేషము.

వ. ఎడమఱుగుపరువడి కుడియఱుగుపరువడి కదలుపరువడి ... నృసింహంబును నాది యగు ముప్పదిరెండువిన్నాణంబులనాణెంబు పరీక్షించి. హంస. ౧. ౨౦౬. ప్రబంధ. ౭౮.

కదలుమొన. వి. (√కదలు) మల్లబంధవిశేషము. ప్రబంధ. ౭౮. హంస. ౧. ౨౦౬.

కదళ. సం. వి. ఆ. స్త్రీ. ౧. పృశ్ని, కోలపొన్నకీ. ౨. బూరుగుకీ. ౩. డింబిక, దుండిగముకీ.

కదళకము. సం=కదళము.

కదళము. సం. వి. అ. పుం. ౧. అరఁటిచెట్టు. (వై. ని.) ౨. కోలపొన్నకీ. (మే. ని.)

కదళి. సం. వి. ఈ. స్త్రీ. ౧. అరఁటిచెట్టు. ౨. వైజయంతి, టెక్కెము. (దీనికిఁ గట్టువస్త్రము అరఁటియాకువలె నుండును). ౩. ఒకజాతిలేడి. వి. న్. పుం. ఒకజాతిలేడి. (క్షీరస్వామి.)

కదళిక. సం. వి. ఆ. స్త్రీ=కదళి.

కదళీదండము. సం. వి. అ. పుం. అరఁటిబొందె, అరఁటిదూఁట.

కదవమ్మ(మ్మా)=కద¹.

(సంతాపమునకు)

గీ. కమ్మవిలుకానితూపులఁ గ్రమ్ముకాఁక, ముమ్మరంబయ్యెఁ గదవమ్మ ముద్దుగుమ్మ. ఇందు.౩.౯.

కదవయ్య(య్యా)=కద¹.

(ప్రార్థనమునకు)

గీ. కావఁగదవయ్య యర్థార్థికల్పశాఖి. నైష.౧.౧౦౭.

మ. అమరుల్విష్ణునిఁ జేరి పంక్తివదనుం డత్రాసియై గాసిసే,య మరుల్లోకము సంచలించె నిఁక మమ్మాపన్నులం బ్రోవ నా,య మరుల్నీ కెదురే జయింపఁగదవయ్యా... ఉ.రా. ౧. ౭౮.

కదవె(వే)=కద¹.

(ప్రార్థనమునకు)

సీ. చెన్నారుచిన్నారివన్నెలక్రొన్నెల నగఁ జాలు చిఱునవ్వు నవ్వఁ గదవె. రసిక.౫.౧౪౨.

శా. ... తెల్పఁగదవే యేతత్పురావృత్తమున్. దశా. ౧. ౨౨౭.

కదించే=కదియించే. (√కదియు.)

(బంధించు, బిగించు; అతుకు.)

చ. తలుపు గదించి సూత్రములు త్రాసునఁ గూర్చుచునున్నవాఁ డిసీ, పలువ మఱెంతనేర్పరని భర్తకుఁ జూపి దురుక్తు లాడినన్. హంస. ౨. ౨౧౪.

ఉ....అరర మ్మొగి మూసి గడెన్ గదించి మో,దమ్మున రెట్టఁ బట్టికొని దర్పకకేళికి సంభ్రమించినన్. హంస. ౫. ౭౩.

చ. కరఁగను బోఁతఁబోయఁగను గ్రాఁచి కదింపను గమ్మి దీయఁగా...సారిది విచిత్రచిత్రముగ సొమ్ములు సేయ నతండు నేరిచెన్. హంస. ౨. ౧౮౨.

(కట్టుకొను, ధరించు)

ఉ. దిద్దిన నాభినామము కదించినమేల్మడిచీర చీర్ణమా, నిద్దపుఁబూఁత పుష్పములు నించి ముడించినకొప్పు ... ఒప్పఁగా, ముద్దియ వ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చ్చి హంసమణిముందర నిల్చె ... హంస.
౨. ౧౭౫.

కదింద్రియము. సం. వి. అ. న. పటుత్వములేని
యింద్రియము.

కదియఁబడు=కదియు. అ. క్రి. (√కదియు-స్వా
ర్థమున 'పడు'.)

(కలియఁబడు.)

(మాలి) క. పఱతెంచి కదియఁబడి యే, ద్దెఱవ్రే
సిన మోము దాఁకి తిరిగె గరుడి య,త్తఱిఁ
జక్రంబున హరి పెడ,మఱి నైచెను దనుజు
ననుజుమస్తకము తెగన్. నిర్వ. ౩. ౨౭.

ఉ. అత్తఱి మాళవుండు గదియంబడి తోమరచ
క్రరాజి ను,న్మత్తగజేంద్రు నొంచి...దశకు.
౧౨. ౬౫.

(కలుగు.)

చ. తడఁబడు మాట గద్గదిక దార్కొను నిల్చిన
చోట నిల్వరా,దడుగులఁ దొట్రుపాటు గది
యంబడు ...మరు లెత్తినయాఁటదానికిన్.
పవల. ౩. ౧౦౦.

కదియించు=కదించు. స. క్రి. (√కదియు) కది
యఁజేయు.

౧. ఘటించు, చేర్చు; ఖచించు;లగ్నము చేయు.

వ. అంజలిపుటంబు నిటలంబునం గదియించి. కా
శీ. ౫. ౧౧౭.

ఉ. ఎత్తి దృఢాంకపాళిఁ గదియించి...శుక. ౧.
౧౩౯.

చ. ... తమ్మికెం,పులు గదియించినట్టిజిగిపుత్తడి
ముక్కాలిపీఁటమీఁద...నీలా. ౧. ౬౧.

క. ఆవిభుపై నాహాలఁతియు, భావము గదియిం
చె...హరి. ఉ. ౩. ౭.

౨. గ్రహించు, పట్టుకొను.

సీ. కరమునఁ బాలిండ్లు గదియించి కదియించి
యధరపల్లవరసం బాని యాని. అని. ౨. ౯౧.

౩. దగ్గఱఁజేర్చు, సమీపింపఁజేయు.

గీ. ఉరగములయొడ్డు వాపి యయ్యుత్పలాక్షి,
యానధుర్యులు గదియించి రవనిభుజుల. నైష.
౫. ౩౧.

౪. కట్టు.

చ.... గాండివం,బలవడ నెక్కు ద్రోచి బిగియం
గదియించి నిషంగయుగ్మమున్. భాగ. ౧౦.
ఉ. ౧౨౯౨.

౫. రచించు, కూర్చు.

క. మృదుమధురరచనఁ గావ్యము, గదియించిన
యట్లతత్త్వగాఢార్థము చెప్పెదు...వాసిష్ఠ.
౧. ౧౪.

౬. బంధించు, బిగించు.

గీ. తలుపు గదియించి రతికేళి సలుపుచుండె.
హంస. ౨. ౨౦౬.

కదియు. అ. క్రి. (తె. కది.) ౧. కలియు, కూడు.

(శమీవృక్షవర్ణన.) సీ. కవటలొండొంటితోఁ
గదియుచు నెడములు మ్రింగి ప్రబ్బఁగ సొం
పు మిగులుదాని. భార. విరా. ౧. ౧౬౨.

౨. సమీపమునకువచ్చు.

మధ్యా. ఎదురను దవ్వులఁ జూచినపాండవు లెల్లఁ
దత్క్షణమ,కదియఁగా నవ్వి యెంతయును ద
వ్వయి కనఁబడఁ బిఱుఁద,నిది దినేశ్వరురథ
మో యనూరుఁడో యితఁ డంచు నపుడు,
హృదయమునను గడువిస్మయం బందె నిష్వా
కుకులుఁడు. భార. ఆర. ౨. ౧౬౯.

మ. కదిసె న్లగ్న మటంచు మంత్రులు దొరల్...
చనుదెంచి. మనుచ. ౫. ౫౯.

౩. తగులు, తాఁకు, అంటు.

క. మొదలిటియాఱును సోఁకిన,మృదుపకములఁ
గడుగ శుద్ధి మీఁదటియాఱుం,గదిసిన నీరను
గడిగిన, విదితంబుగ శుద్ధి యండ్రు విద్వజ్జన
ముల్. విజ్ఞా. ఆచా. ౪౩.

సీ. కదియ నాసాశిఖాగ్రమునఁ దర్జని మోపి...
నైష. ౫. ౯.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గీ. బాలశైవాలమంజరీ జాలకంబు, లిందుమతి యొత్తు మఱచేతులందుఁ గదియ. నైష. ౨. ౧౪౧.(కదియన్=దృఢస్పర్శమగునట్లుగా, గట్టిగా.)

౪. కలుగు.

క. యదువంశతిలక వీనికి,నిది జయకాలంబు పెనఁగ నేటికి హరిచే, నొదవు నపజయము వీనికిఁ, గదియు శుభము నీకు నచిరకాలమునందున్. అని. ౩. ౧౧౪.

గీ. లేమ చిన్నారిలేఁగొను లేమి పూన, నసురవక్త్రంబులందు దైన్యంబు గదిసె. దశా. ౨. ౩౦౧.

స. క్రి. ౧. డీకొను, ఎదిరించు.

ఉ...నరకాసురుఁ డిట్లుఁ బాకశాసనుం, డాలములో నసుం గదిసి యంతకపాశికు బేరయుక్తుఁడై, తోలుపులంబడెన్. ... ఉ. హరి. ౧. ౬౧.

౨. పొందు, (రతియందు) కూడు.

ద్వి. కామాంధుఁడై తల్లిఁ గదిసినయతఁడు, నుడుగక సుర ద్రాగుమం డెడునతఁడు. ద్వి.హరిశ్చ. ఉ. ౬౭ పం.

౩. చేరు, సమీపించు.

క.కృతనిశ్చయుఁ డగు శేషుని,ధృతరాష్ట్రుం డనెడుఫణి గదిసి యిట్లను సం,చితవస్తుజాతములలో, వితరణుబుడు నొసఁగరానివియు లే వెచటన్. జై. భా. ౮. ౭౦.

సీ. వడిఁ బోవుచోఁ బోఁకముడి జాఱ నిలక శీఘ్రముగ గవాక్షంబు గదిసె నొకతె. ఇందు. ౬. ౫.

జ: కదించు, కదియఁబడు, కదియించు,కదుపు.

కదుకొను. అ. క్రి.(కదుసు^{1}+కొను?.కదుసు+కొను-అని శ. ర.) అతిశయించు.

(సీత) చ. కదుకొని వేఁడిబాష్పములు గ్రమ్మి పయింబయిఁ బర్వ భీతిమై,నదరుచు...భా.రా.యు. ౨౩౪౬.

కదుపు. వి.(√కదియు-సం.కదంబం.త.కదుప్పు)

౧. (సజాతీయపశుపక్ష్యాదుల) సంఘము; గోగణము; పశుసంఘము; సంఘము.

ద్వి. ... మహామృగంబుల ఘనపక్షితతుల, బలువడిఁబుట్టించి పంచిన నవియు నొండొండ గదుపులై యురవడిఁ బఱచి, పండిన చేలెల్ల బయలుగా మేసి. ద్వి. హరిశ్చ పూ. ౪౯౧ పం.

గీ...మంద,కదుపు పటు పనఁ జెలఁగుగోగణము. సాం. ని. తిర్య. ౮౩.

క.కదిసినబలములు విచ్చినఁ,గదుపులఁ జెదరంగనీక గాండీవి వెసం,బొదివి యట కడపె నవియును, గొదకొని తమపాలను సొచ్చె గోపాలురతోన్. భార.విరా.౪.౨౮౧, ౧.౨౮౯.

గీ. ... సమజము కదు పన నలరుచుండు. ఆం. భా. ౨. ౧౦౦.

సీ. గమిపొఁజు మొత్తము గదుపు... బృందాఖ్యయగు. సాం. ని. మాన. ౩౮.

ఎనుపకదుపు. ఆము. ౪. ౧౨౩.

చిల్కకదుపు. ఉ. రా. ౬. ౨౮.

తుమ్మెదకదుపు. నైష. ౭. ౧౪.

పందికదుపు. ఉ. హరి. ౪. ౨౫.

కదుపుకట్టు=మందగాఁజేరు, గుంపుకూడు.

గీ. కలిగి యన్యోన్యమైత్రి నక్కడఁ జరించు,పులులకూనలు జింకపిల్లలు మృగేంద్ర, పోతకంబులు నాలక్రేపులును గదుపు, గట్టికొని కూడిమాడ నక్కజముఁ జెందె. పి. శకుం.౨. ౪౯.

(ఇట్లే-కదుపులుకదుపులుగట్టు.)

క. కదుపులుకదుపులుగట్టుచు, మది లజ్జాపరతఁ జనిరి మాంత్రికు లధిపా. నిరం. ౪. ౮౩.

కదుము. స. క్రి. (క. కదుబు) ౧. ఆక్రమించు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చ. వదనము చెంగలింప నిడువాలికకన్నులవాడు దీఱ స,మ్మదమును నుబ్బునుం బెరయ నుత్పులకల్ తనువల్లి నిండఁ దన్,గదిమినపంచసాయకవికారము లించుక కట్టిపెట్టి య,మ్మదవతిఁ జేరి యానృపకుమారుఁడు కాఁగిటఁ జేర్చి యిట్లనున్. వి. పు. ౬. ౯౩.

౨. అదుము, అణఁచు.

సీ. ఒకరాసుతుఁడె చాలు నుద్వేలశక్తి దిక్పాలురఁ గదిమి కప్పములుగొనఁగ. దశా. ౧. ౮౯.

క. చదిపెం గాలుబలంబులఁ, గదిమెన్ గుఱ్ఱంపుఁబౌఁజు గగ్గులకాడై, చెదరంగ గంధగజముల, మద మడఁచెం జండవీరమండలిఁ దాఁకెన్. కాశీ. ౨. ౪౧.

వి. దెబ్బ తగిలినచోట నెత్తురు పేరుకొని వాఁచు వాఁపు, బొప్పి.

గీ. గాద మనఁగను బొప్పినాఁ గదుము నాఁగఁ, దగును ఘాతభవగ్రంథి... ఆం. భా. ౨. ౧౩౦.

కదురు^{1}. అ. క్రి. ౧. కలుగు.

సీ. ఇచ్చట దిక్కు లేరెవ్వరు నాకనుభయమున మేనఁ గంపంబు వుట్టఁ,జేయంగ నేమియుపాయంబు లేమి నాననమున వెల్లఁదనంబు గదుర. భార. విరా. ౨. ౩౩.

క. మేలై పచ్చిన మెత్తురు,కాలవశతఁ జేసి కీడు గదిరిన నతనిం,గేలి యొనర్చుచుఁ జూతురు, నాలిసతులమాట లంత నమ్మంగలదే. భోజరా. ౪. ౧౪.

౨. అతిశయించు, హెచ్చు.

చ. కినుక మనంబునం గదిరి క్రీడి పితామహు విల్లు వ్రేల్మిడిం, దునిమి ... భార. విరా. ౫. ౧౭౬. (చూ. ౧౭౨.)

(అర్జునుఁడు) క. ....ధర్మసుతునివిడి,దల కరిగెను మోము వెల్లఁదనమునఁ గదురన్. భార. ద్రో. ౨. ౨౩౧.

౩. వ్యాపించు, పర్వు.

క. కెలఁకుల మీఁదను దూరము,పలుమఱుఁ జూడంగఁ జనదు పయనంబునఁ గో,డెలకాఁడి యంత దన్వేడ,గలుగఁగ ముందఱను దృష్టి గదురఁగ వలయున్. వి. పు. ౪. ౨౪౬.

సీ. కనుఁగవ మెఱుఁగులు గదెరినముందఱ పుష్పోపహారంబు పోలుపు దాల్ప, వేనలికప్పు పర్వినమీఁదు నీలదుకూలంబు మేల్కట్టు కొమరు పడఁగ. భార. విరా. ౧. ౩౦౮.

౪. విజృంభించు.

చ. ప్రిదులనిశౌర్యసంపదలఁ బెట్టినదండలు ద్రెవ్వకే కడుం,గదురుచు హుంకరించుచును... ఐదుపదిసేయక పోరిరి ... కళా. ౮. ౧౦౦. (శ. ర. పా.)

జ: కదుకొను, కదురుకొను.

కదురు^{2}. వి. (క. కదురు. త. కదిర్.) నూలువడికెడుసాధనము, తర్కువు, తంత్వాధారసూచిక.

క. పడిదారము చెవులుం ద్రొ,క్కుడుపలకయు దిండు కదురు గుంజలునుం ద్రొ, క్కుడుబొమ్మయునుం ద్రిప్పుడు,పుడుకయునుం గలుగు రాట్నములు గైకొనుచున్. శుక. ౪. ౪౧౯. ఆం. భా. ౨. ౨౯౪.

కదురుకొను=కదురు^{1}.

(అతిశయించు.)

వ. ..నిదుర గదియమిఁ గెంజిగిం గదురుకొనుకనుదలును... చంద్రి. ౪. ౧౦౭.

(కనియు, పైఁబడు.)

సీ. శాకినీభూతపిశాచబేతాళముల్ కహకహహామంచుఁ గదురుకొనిన. దశా. ౪. ౨౧౩.

కదుష్ణము. సం. విణ. (అ. ఆ. అ.) కోష్ణము, నులివెచ్చనిది, ఇంచుక వేఁడికలది. వి. అ. న. నులివెచ్చన, ఇంచుక వేఁడిమి.

కదె(దే)=కద^{1}.

(ప్రసిద్ధికి)

క. పెనిమిటిని జెంది కొడుకులఁ, గనియెనుగదె

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దేవయాన కణఁ కెట్టెదివో. యయా. ౪. ౮౩.

క. లీలమెఱుం జాణూరుని, కోలెమ్మిాతండు విడిచి ఘోరధ్వనిజం, ఘూలుండై పంపెఁ గదే, త్రైలోక్యమునకు మనోజ్ఞతరశుభవార్తన్. హరి. ఉ. ౮. ౨౮౨.

(ఆశ్చర్యమునకు)

క. ఇసు మంత గాని లేఁ డీ, పసిబాలుఁడు ... బహుభక్ష్యరాసులు, మెసఁగెడి విసువఁడు ప్రతుష్టిమేకొనఁడు గదే. పాండు. ౫. ౧౮౦.

కద్ది. వి. (క. కద్ది=కోరిక.) అనురాగము? సంగతి?

ఉ. అద్దముఁ జూచి బిట్టులుకు నానతిఁ జేసిన సంచలించు న, మ్ముద్దియ విశ్వనాథుపయి ముచ్చటచేసిన యంతనుండి యి, క్కద్ది నెఱింగి చందురుని గానఁగనీరు పికంబు గూయ న, న్నిద్దపుప్రోఁత మాన్పదురు నెచ్చెలు లిచ్చ యెఱింగి నిచ్చలున్. కావ్యా. ౧. ౬౯. (ప్రయోగాంతరము లేదు.)

కద్దుము. విణ. దట్టము. (శ. ర.)

క. ఎద్దులు మఱుఁగులుగాఁ జని, కద్దుములై చేరు పెన్నెకంబుల నాలో, నుద్దవిడి నొంచి రలవున, నద్దిర యని యయ్యయాలి యబ్బురపడఁగన్. యయా. ౨. ౧౯. (శ. ర. పా. "గద్దులై" ముద్రి.)

కద్రథము. సం. వి. అ. పుం. చెడ్డరథము.

కద్రుణము. సం. విణ. (అ. ఆ. అ.) పింగళవర్ణము కలది.

కద్రువ. సం. వి. ఊ. స్త్రీ. కశ్యపునిభార్య, నాగమాత.

కద్రువు. సం. విణ. (ఉ.) పింగళవర్ణము కలది. వి. ఉ. పుం. పింగళవర్ణము.

కద్వదుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) దుర్భాషలాడువాఁడు.

కద్వరము. సం. వి. అ. న. దధిస్నేహము. (త్రి. ని- పెరుఁగుమిాఁదిమిాఁగడ? "మజ్జిగతేట" అని విల్యమ్సు.)

కనఁబడు=కానఁబడు. అ. క్రి. (కనన్+పడు) అగపడు, కనుపట్టు; గోచరించు.

మధ్యా...అవ్వి యెంతయును దవ్వయి కనఁబడఁ బిఱుఁద.... భార. ఆర. ౨. ౧౬౯.

చ.... మేలు కనంబడ నెచ్చ నూర్చ న, మ్మనవతి నాదరించి వసుమంతుఁడు దా నలనాఁటివేకువన్. శుక. ౧. ౯౯. (మేలుకనంబడన్=వలపుగోచరించునట్లు.)

కనకక్షారము. సం. వి. అ. పుం. వెలిగారము.

కనకతప్పెట. మి. వి. పటహము. (శ. ర.)

కనకదండము. సం. వి. అ. న. ౧. బంగారుదండము కలరాజచ్ఛత్త్రము. ౨. బంగారుదండము.

కనకన=గనగన. వి. మండుట ప్రకాశించుట రాలుట మున్నగువానియందగు అనుకరణము.

వ. మండువేసవిం గనకన మండునగ్నిముఖంబు నడుమన నిలిచి...హర. ౮. ౧౮.

క. కనకన వెలుఁగుచు నిదిగోఁ, గననయ్యెం గనకతరణి గరుడధ్వజమున్. దశా. ౧. ౧౯౨.

క.... కనకనఁ, గనుఁగొనలన్ నిప్పు లురలఁగా ...శుక. ౨. ౨౪౨.

కనకనలాడు=కనకనమను. (వా.)

జ: కనకనమను.

కనకనమను. అ. క్రి. (కనకన+అను) ౧. మిక్కిలి మండు.

క. నినుఁ జూడఁ గలిగినప్పటి, యనుమోదం బింతలోనె యధికవ్యథయై, కనకనమనఁ జొచ్చెఁగదే, మనమున సీతాశిరోగ్రమాణిక్యం బా. రామా. ౭. ౧౯. (మిక్కిలి బాధించు అనిభావము.)

౨. మిక్కిలి ప్రకాశించు.

క. కనుఁగొనఁ దివురు నభీష్టము, కనుఁగొనలం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దివురులొత్తఁగా నెక్కి ఱొగిన్, గనకనగోపమితనులై, కనకసమనుసౌధవీథికలకున్ గడఁకన్. లక్ష్మీ. ౩. ౬౫.

కనకనికషము. సం. వి. అ. పుం. ఒఱగంటిమీఁద గీఁచినబంగారుగీటు. మేఘ. ౧. ౩౭.

కనకపత్త్రము. సం. వి. అ. న. చెవికిఁ బెట్టుకొనెడి ఒకవిధమైనబంగారునగ.

కనకపలము. సం. వి. అ. పుం-బంగారువన్నెగల మాంసముగలది-మత్స్యభేదము. (వాచ.) న. నాలుగుకర్షములయెత్తుబంగారు.

కనకప్రభ. సం. వి. ఆ. స్త్రీ. ౧-బంగారువంటి కాంతిగలది-మహాజ్యోతిష్మతి, పెద్దమానేరుతీఁగ. ౨. బంగారముయొక్క కాంతి.

కనకప్రసవ. సం. వి. ఆ. స్త్రీ. స్వర్ణకేతకి, పచ్చమొగలి🌳.

కనకమయము. విణ. (అ. ఈ. అ.) బంగారుది, సువర్ణవికారమైనది.

కనకము. సం. వి. అ. న. బంగారు. పుం. ౧. సంపెఁగ🌳. ౨. ఉమ్మెత్త🌳. ౩. కాంచనాలము🌳. ౪. కృష్ణాగురువు, నల్లఅగలు. ౫. నాగకేసరము🌳. ౬. మోదుగు🌳. ౭. కాసమర్దము, కసింద🌳. ౮. కడిమి🌳. ౯. కణగుగ్గులువు, మహిసాక్షము.

కనకరంభ. సం. వి. ఆ. స్త్రీ. స్వర్ణకదళి, పచ్చఅరఁటి🌳.

కనకాక్షి. సం. వి. ఈ. స్త్రీ. ఆఁడుగుడ్లగూబ. (వై.ని.- పైఁడికంటి అని శ. ర.)

కనకాచలము. సం. వి. అ. పుం. బంగారుకొండ, మేరువు. (ఇట్లే: కనకాద్రి, కనకగిరి, కనకశైలము, మొ.)

కనకారము. సం వి. అ. పుం. కోవిదారము🌳.

కనకాలుక. సం. వి. ఆ. స్త్రీ. భృంగారము, బంగారుగిండి.

కనకాహ్వము. సం. వి. అ. పుం. ౧. ఉమ్మెత్త🌳. ౨. నాగకేసరము🌳.

కనకాహ్వయము. సం=కనకాహ్వము.

కనఖలము. సం. వి. అ. న. గంగాతీరమున హరిద్వారసమీపముననున్న తీర్థవిశేషము; ఆతీర్థము దగ్గఱనున్న ఒకానొకపర్వతము.

కననము. సం. విణ. (అ. ఆ. అ.) కాణము, ఒంటికన్నుగలది.

కనరు. అ. క్రి. కోపపడు.

వ. ...పొరలుచుం దెరలుచు వనరుచుం గనరుచు నొగులుచుం బొగులుచుఁ గసరుచుం గొసరుచు...పి. శకుం. ౩. ౧౯౧.

వి. ౧. కోపము.

సీ. కొల్వు గాచినవానిఁ గూర్మి చూపినవాని సుతునిగా హితునిగాఁ జూడవలయు. గీ. ఇట్టివారలపైఁ బ్రేమ పెట్టుకోక, కనరు పెట్టినమనుజుఁడు గనఁడు కీర్తి. వేణు. ౨౯.

గీ. కనఱనంగను గసరనఁ దనరుఁ గోప,ము... ఆం. భా. ౧. ౧౩౫.

౨. (క. కసరు.) వెగటు.

శా. తారుణ్యాతిగచూతనూత్నఫలయుక్తైలాఘ్ఘూరస్వన, ద్ధారాధూపితశుష్యదంబుహృత మాత్స్యచ్ఛేదపాకోద్గతో,ద్గారంపుంగన రార్చు భోగులకు సంధ్యావేళలం గేళికాం, తారాభ్యంతరవాలుకాస్థితహిమాంతర్నాః కేశాంబువుల్. ఆము. ౨. ౬౮.

౩. (కందగడ్డలోనగువానియందలి) నస, దురద. (శ. ర.)

విణ. వెగటైనది.

(వ్యప) కూర కనరుగా నున్నది.

కనరెక్కు=వెగటైనడగు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

(వ్యవ) వంకాయకూర కనరెక్కినది.

కనరువోవు=కాటువోవు, వెగటగు.

సీ. కనరువోకుండఁ గాఁచినయానవాలతోఁ గడి
సేయవచ్చుమీఁగడలతోడ. పి. శకుం. ౧.
౧౩౫.

కనలించు. స. క్రి. (√కనలు.) కనలఁజేయు.
(కోపింపఁజేయు.)

గీ. చూచి యిట్లను భూపాలసుతులతోడ, నన్నుఁ
గనలించి బ్రదుకఁగన్నారు లేరు. ఉ. హరి.
౪. ౬౦.

ఆ. మనసు రాదు నాకు మానినీమణులార ...
పొందు, కాకయున్న నన్నుఁ గనలింప కూ
రక, యుండుఁడు...చంద్రా. ౨. ౧౪౮.

కనలు. వి. (క. కనలు.) కోపము.

చ....కన్నులం, గనలునఁ గెంపుపెంపడరఁగా
నసురాధముఁ డాక్షణంబునన్. హరి. ఉ.
౪. ౫౨.

చ. చిలుపనికమ్మఁదేనియలు చిప్పిలి హస్తము
లస్తకంబునన్, నిలువక జీరువాఱునెడ నీ
యలిసాంద్రపరాగముల్గదా, యలరులవింటి
జోదునకు నప్పటి కప్పటి కప్పళించుకోఁ,
గలిగెడునంచు వే కనలు గైకొని చూచె
విభుండు కేతకిన్. నైష. ౧. ౯౨.

శ్లో. ధనుర్మధుస్విన్నకరోఽపి భీమజా, పరం ప
రాగైస్తవ ధూళిహస్తయన్, ప్రసూనధన్వా
శరసాత్కరోతి మా, మితి క్రుధాఽకృశ్యత
తేన కేతకమ్. సం. నైష. ౧. ౮౧. ఆం. భా.
౧. ౧౩౫.

విణ. మండునది. ('వి. మంట' అని శ. ర.)

సీ. అలుఁగులఁ బొడిపించి యహికోటిఁ గఱపిం
చి కరులచేఁ ద్రొక్కించి కనలుటగ్గిఁ, ద్రో
యించి...నృసిం. ౪. ౧౭౮.

అ. క్రి. ౧. మండు, జ్వలించు.

సీ. అనలకణంబులు గనగనఁ గనలంగ దారుణం
బైనయారారవంబు. మార్క. ౨. ౪౯.

మ. ...అయ్యుక్షము లీక్షణచ్ఛటల నగ్నిజ్వాల
లొక్కుమ్మడిం, గనలం గన్గొని వానిపైఁ గవి
సెఁ దీక్ష్ణవ్యూఢశృంగంబులై. హరి. పూ. ౬.
౧౪౭.

౨. తపించు.

క. అని మది విరహానలమునఁ, గనలుచు దైన్య
మునఁ బల్కు కామాతురు న, మ్మునిమ్రుచ్చు
నాదరింపక, కనుఁగవ నదలించి పలికెఁ గా
మిని పెలుచన్. సురా. ౭౭.

సీ. కట్టెండ తాఁకునఁ గనలి యంగము చెడి కం
దిననుసిచాయ గలుగుమేను. సురా. ౫౭.

౩. కోపించు.

గీ. ధర్మనందనుపలుకులు దనకుహృదయ, తాప
మొనరింప మోమున దైన్య మొంద, నున్న
పాంచాలి యిట్లని యొయ్యఁ బలికెఁ, గనలి
శౌరితో గద్గదకంఠి యగుచు. భార. ఉద్యో.
౩. ౧౦౦.

గీ. కంటికొనఁ గెంపుగదురంగఁ గనలి చూచి,
పదము దెగి పడ శపియించె బాలు నతని.
కాశీ. ౪. ౨౬౬.

జ: కనలించు.

కనాతిగోడ. వి. (హిం. కనాత్.) వసననిర్మితకు
డ్యము, బట్టతో నేర్పఱచినగోడ.

గీ. రంజిలుఁ గనాతిగోడ సరాతి యనఁగ, వస
ననిర్మితకుడ్యభావంబు గాను. ఆం. భా. ౨.
౧౫౯. (ప్రాఁత ప్రతిపాఠము.)

కనారిలు. అ. క్రి. (త. కనఱల్.) ౧. కోపగించు,
క్రోధయుక్తమగు.

చ. యమునకుఁ దానె పెద్దయముఁడై భయ మెం
దక రావణుండు సం, యమునికిఁ బోయె నిం
క నెటు లైనను మంచిది మర్త్యకోటిబ, న్న
ము గడతేఱె నింతటఁ గనారిలి వేల్పులమీఁ
దఁ జూపు వి, క్రమము... ఉ. రా. ౩. ౩౧౮.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౨. తపించు.

ఉ. ఇందునిభాస్యఁ గాంచి విను మింతి శతక్ర
తుఁ డిచ్చ నిన్ శతా,నందము లొంది పొం
ద జననం బితఁ డొందుట నేఁ డిఁకన్ శతా,
నందుఁ డనం దనర్చు నిజనందను లందఱు న
న్యజాతు ల,న్నం దలవంపులై మది గనా
రిలెఁ గాన నొకండు పల్కెఁదన్. సమీర.
౧. ౨౨౦.

కని. సం. వి. ఈ. స్త్రీ. కన్య. కావ్యాద. ౩. ౧౧౧.

కనికరము. వి. (త. కణికరం.) ౧. కరుణ, దయ.

క. దైవికమున నొక నేరమి,గావించిన నిట్లు వి.
డువఁగాఁ దగ వానే,సేవకుని నన్ను మును
లా,రా వలదా యింత కనికరంబైన మదిన్.
వరాహ. ౧౦. ౪౩. నీలా. ౧. ౪౩. ఆం. భా.
౧. ౧౩౧.

౨. కరుణము, శోకము.

క. తనకుం దనయులు లేమికిఁ,గనికర మందు
చును...భల్లా. ౩. ఆ. (శ. ర.)

సీ.వలరాచరాచవాఁ డలికాక్షుకను వెచ్చఁ గరఁ
గినయలకనికరపుఁజోటు. మనుచ. ౨. ౯.

జ: కనికరించు.

కనికరించే. స. క్రి. అ. క్రి.(√కనికరము). కరుణించు. (చూ. కరుణించు.)

(వ్యవ) వానిని కనికరింపరాదు.కనికరించి నావిన్నప మాలింపుము.

కనిపట్టు. స. క్రి. (కని+పట్టు-త. కండుపిడి.) వెదకిపట్టు;(క్రొత్తగా) కనుఁగొను, తెలిసికొను.

చ. పరిమెయిఁ బాజీ వానిఁ గనిపట్టి వడిం బెడ
కేలు గట్టి తె,చ్చిరి...భార. శాం. ౩. ౫౦౫.

ఉదా: కొలంబస్సు అమెరికాను కనిపట్టెను. పాశ్చాత్యులు మొన్న మొన్న నే విమానములను కనిపట్టినారు. ('కనిపెట్టు' వా.)

కనిపి(న్పి)ంచే=కానిపించు. స. క్రి. (√ కను) కనఁజేయు.

(ప్రసవింపఁజేయు.)

(అప్సరోవర్ణనము.) సీ. పలుకువాల్గములయాఁ
కలి దీర్చుచలుప యేమగుపలఁ గనిపించుమం
త్రసాని. చంద్రా. ౩. ౧౦౧.

(పొందఁజేయు, ఘటిల్లఁజేయు.)

మ.తనకర్మంబె శుభాశుభస్థితులు తత్తద్వేళలన్
బ్రాణికిన్, గనిపింపం బరు లెవ్వ రిందులక
నంగా లేక మిథ్యా విమో,హనిరూఢాత్మకు
లై హితాహితమనీషాయత్త భేదప్రక,ల్పన
లం జిక్కుదు రల్పులు...సమీర. ౧.౨౨౪.

(చూపు)

చ.కనుఁగవఁ గట్టినట్టికుడుకం దలఁగించి మృగా
ళి నెల్లఁ గ్ర,న్ననఁ గనిపించి పో విడిచిన
స్వైర వొప్పఁగఁ బాఱి మూఁగిమూఁ,గి నిగిడి
లాఁచి పట్టికొనెఁ గీడ్పడఁగాఁ బెనులేటి
గుంపులన్, వినుతపరాక్రమంబు లగువేఁట
సివంగులు రాజు మెచ్చఁగన్. చిత్రభా.
౩. ౧౫౧.

మ. వినిపించెన్ హరి పాంచజన్యరవ ముద్వేల
ప్రభాచక్రమున్, గనిపించెన్ సురదాన
వావళికి రక్షస్స్వామిమాయాళి లే,దనిపిం
చెన్ క్షణమాత్రలో సమదదేవారాతిరిం
ఛోళి చేఁ, దనిపించెన్ దృణరాజి రాజితభు
జా తేజంబు శోభిల్లఁగన్. దశా. ౨. ౪౦౦.

అ. క్రి. కనఁబడు, అగపడు.

సీ. వినుఁగెంపుఁబతకంబు గనిపింప సురదీర్ఘికా
చేలయై మించె గగనలక్ష్మి. ఉ. రా.౧.౧౩౬.

మ. కలలో దేవర చెప్పె రేయి యెదుటం
గన్పించి నెయ్యంబు వా,టిల ... శుక. ౨.
౪౧౫.

కనియు. అ. క్రి. కమియు, పరిపక్వమగు.

చ....ఎట్టి దెప్పుడుం,గనియఁగఁ బండి యుం
డు...భార. ఆర. ౭. ౪౪౫.

క. మును లేతెంచిరి చిత్తము, లనురాగరసార్ధి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నోలలాడఁగఁ దపముల్ ,గనియంగఁ బండెఁ
దమ కని, యనుపమభద్రు బలభద్రునను జునిఁ
జూడన్. హరి. ఉ. ౩. ౧౬౧.

కనిష్ఠ. సం. వి. ఆ. స్త్రీ. ౧. చిటికెనవ్రేలు. ౨.ఒకానొకనాయిక. ౩. తమ్మునిభార్య. ౪. చెల్లెలు.

కనిష్ఠకము. సం. విణ. (అ. ష్ఠికా. అ.) మిక్కిలియల్పమైనది, కడుఁజిన్నది. వి. అ. న. శూకతృణము,గింజలమీఁదముండ్లుగలధాన్యపుమొక్క.

కనిష్ఠము. సం. వి. అ. న. కూప్యమను భూలవణము. (శే. ని.)

కనిష్ఠిక. సం. వి. ఆ. స్త్రీ. చిటికెనవ్రేలు.

కనిష్ఠుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. అతిహీనుఁడు, మిక్కిలి యల్పుఁడు. ౨. అతితరుణుఁడు, యవిష్ఠుఁడు. వి. అ. పుం. తమ్ముఁడు.

కనీని. సం. వి. ఈ. స్త్రీ=కనీనిక.

కనీనిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. చిటికెనవ్రేలు. ౨. కంటినల్లగ్రుడ్డు.

కనీయసము. సం. వి. అ. న. రాగి.

కనీయుఁడు. సం. విణ. (స్. యసీ. స్.)౧.మిక్కిలి యల్పుఁడు. ౨. అతితరుణుఁడు, యవీయుఁడు. వి. స్. పుం. తమ్ముఁడు.

కనీసము. విణ.(సం.కనీయస్.) అధమము.(శ.ర.)

కను. (దీనికి 'కానన్, కానక, కానమి, కానని, కానఁడు' మున్నగువిశేషరూపములుకూడ సిద్ధించును.) స. క్రి. ౧. చూచు.

క. మున్నెన్నఁడు నివ్విధ మేఁ,గన్నది గాదు...
భార. ద్రో. ౩. ౧౯౭.

సీ. కానరే కానలలోన లోకోత్తరు నని మ్రాని
మ్రానికి నరిగియరిగి. భార. ఆర. ౨. ౯౪.

౨. ప్రసవించు, (బిడ్డను) కాంచు.

చ. ... ననుం గని కుంతి యెంతయుం,జెడ నది
వైచిపోయె...భార. ఉద్యో. ౪. ౩౩.

ఉ. కానక కన్నకూఁతు...దశకు. ౯. ౬౭.

౩. ఎఱుఁగు, తెలియు.

గీ. శారదాదేవివరమున సకలలోక,వర్తనంబులు
కానంగ వచ్చుమాకు,భానుమతిమచ్చుఁగన్న
ట్టు భావవీథి. విక్ర. ౩. ౧౨౫.

క. ...అప్పలుకునం,గనియెను దనపలుకు దప్పు
గా నతఁడు మదిన్. భార. సౌ. ౨. ౭౪.

వ. క్రమంబునఁ దనచిత్తంబు నలకూబరచింతా
యత్తం బగుచుండం దత్సమాపగమనంబున
కుపాయంబు గానక బహుకాలంబు గడపి...
కళా. ౨. ౪౭.

క. భిన్నాసురాస్త్రములచవిఁ,గన్నమురాహిత
శిలీముఖము లపు డనిలో, మున్నెఱుఁగనిసు
రవీరుల,క్రొన్నెత్తురుచవియు నెఱిఁగి క్రోలఁ
దొడంగెన్. పారి. ౫. ౬.

ఉ....ఓ,కన్నియ నీయెడం గలుగుగౌరవ మే
యెడఁ జూచి కాన...పారి. ౧. ౬౫. (చూచికానను=చూచియెఱుఁగను, చూడలేదు.)

౪. పొందు, పడయు; (భాగ్యమును)పొందు.

గీ. తల్లి నీకులగోత్రసౌందర్యములకుఁ,దగినపతిఁ
గంటి దానికిఁ దగఁగ గర్భ,మయ్యె నీదుగ
ర్భమునవాఁ డఖిలభువన,వహనమహనీయుఁ
డగుచక్రవర్తి సుమ్ము. భార. ఆది. ౪. ౬౧.

ఆ. ఎక్కులమునఁ బుట్టిరేని బహుసు,తుండు
నతికృపాన్వితుఁడు వేయునెలలపై,బ్రదికిన
తఁడుఁ గంద్రు త్రిదశపదము. భార. అను.
౨. ౬౪.

ఆ.రాఘవత్వమందు రణసరోలీలలఁ,గ్రాలుచున్న
నిన్నుఁ గన్నులారఁ,జూడఁ గంటి జన్మసుఖ
మెల్లఁ బొడగంటి, ముదముతోడఁ జేరి మ్రొ
క్కఁగంటి. ఉ. హరి. ౬. ౧౧౮.

౫. ఆశ్రయించు, శరణుచొచ్చు.

శా. ...జనకకన్యన్ వేగ యొప్పించి లో,కై

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

త్రాణుని రాముని గనుము...భా. రా.సుం.
౪౪౮.

ఉ.ఎట్టు ఘటిల్లు సంధి గడు నెగ్గొనరించిననన్ను
నేల చే,పట్టు నతండు నావలదు ప్రాంజలియై
తనుఁ గన్నమీఁద ని,ట్టట్టనువాఁడు గాఁడు
శరణాగతవత్సలుఁడు ... భా. రా. యు.
౭౭౮.

వి=కన్ను. చూ.

(నేత్రము.)

క. మఱి యైదువేలయేఁడులు, తెఱచినకను మూ
యకినునిదెస చూచుచు...ఉ.రా.౨.౧౬౪.

ఉ. వచ్చి లతాగృహంబుతలవాకిలి బోటులు
చెప్పి చూపఁ గ,న్విచ్చి ... అచ్చపలాక్షి
చూచె లలితాననచంద్రుని మానవేంద్రునిన్.
పి. శకుం. ౩. ౨౧౨. భార. ద్రో. ౫. ౧౬.

(చెఱకు లోనగువానిగనుపు,పర్వము. 'పర్వము క్రిందిగుంట' అని శ. ర.)

సీ.కను గలవింటఁ జొక్కపుఁజవుల్ పుట్టించి...
వసు. ౩. ౫౩.

విణ. అల్పము. (చూ. కను-చీకటి, మొ.)

కంటవత్తిడుకొను=ఏమఱకుండు, జాగరూకతతోనుండు.

గీ. వట్టికూడును వేన్నీళ్ల పెట్టి యొజ్జ,గలుగువి
ద్యంబు లిప్పించి వలఁతియైన,వెజ్జు నెచరించి
యరయించె విప్రసుతుని,గంటవత్తిడుకొని
సైరికప్రభుండు. పాండు. ౩. ౫౬.

కంటికిఱెప్పలీల:-మిక్కిలి జాగ్రత్తతో అని భావము.

ఉ....జో,కొట్టిరి జోల వాడి రెడఁ గూర్కినఁ
గంటికి ఱెప్పలీల న,ట్టిట్టెడ గాక కాచిరి
మహీవరమందిరమందగామినుల్. రామా.
౩. ౧౩౨.

కంటినొప్పి=పీడ.

(నక్కపులితో నన్నమాట.) గీ.ఎలుఁగులకు వేరు
విత్తు దుప్పులకు గండ, మేదులకు మిత్తి లేళ్లకు
నెదురుచుక్క, కాసరంబులపాలిటికంటినొ
ప్పి, యసదు గాదుగదా భవదన్వయంబు.
శుక. ౨. ౨౮౩.

కంటిలోనినెరసు:-మిక్కిలి బాధించుటను దెలుపునపు డుపమానముగా నుపయుక్తము.

గీ. నీవు నాదాయతోఁ గూడి నీచబుద్ధి, బుద్ధిసె
ప్పెదు నాకుఁ దమ్ముఁడవె నీవు,కడఁగి నీమం
త్రులును నీవుఁ గంటిలోని, నెరసుసరవిగ
నున్నారు నిశ్చయముగ. మొ. రా. యు.
౧. ౨౦.

కంటివింటివజీరు=ఇక్షుధన్వుఁడు, మన్మథుఁడు.

గీ. కంటివింటివజీర ముక్కంటివింటి, వంటిసిరు
లగు నీమచ్చెకంటిసిరులు, దంటకుచశైలము
లు నటువంటి వగుట, నంటరాకుము నీజన్మ
మాఱ మార. ముకుంద. ౩. ౬౯.

కనిపెంచువయసు=సంతానము కనుటకుఁ దగిన వయస్సు.

క. కని పెంచువయసుగాదే,తన కేటికి లేక పో
వుఁ దనయుం డిఁక నీ,కునునీజననికినుత్తమ,
తనయులు గల్గుటకుఁ జరువు దగఁ గావిం
తున్. దశా. ౬. ౪౫.

కనుఁగొ(న్గొ)లికి=కంటికొలికి.

మ. తొలియిక్కల్ పరికించుఁ గన్గొలుకులం
చున్ నీరు నించున్...ఉ. రా. ౪. ౧౫౮.

కనుఁగో(న్గో)న=కంటికొన.

మ. ...ఉ,గ్గడు వై కోర్కులు మూఁగె వస్తువు
లపైఁ గన్గోనలం దంద్ర యె,క్కుడు దోఁచెం
గమనీయదౌహృదపరిక్షోభంబునన్ బొల్తి
కిన్. హరి. ఉ. ౩. ౧౮౦.

కనుఁగ్రేవ=నేత్రాంతము, క్రేఁగన్ను.

మ....రోషమదసంగీభూతచేతస్కుఁడై, కనుఁ
గ్రేవన్ మిఱుఁగుర్లు సాలఁ బొడమంగా...
భాగ. ౩. ౬౬౨.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కనుఁజాటు=రహస్యము.

ద్వి. ఘనతపోమహిమచేఁ గన్నయాత్మజుని, గనుఁజాటుగా నుండఁగను జాటువెట్టి. రం. రా. ఉ. ౯౨. పా. ౧౫ పం.

క. కనుఁజాటుతిండి నడిపిన,పనులం గండలును బెరిఁగి...శుక. ౨. ౨౦౬.

కనుగట్టు=కన్నుమూయు; మాయచేయు.

సీ. కనుగట్టి గాంగేయగర్భు డాఁగుఱుమూఁత లాడించె వస్త్రాపహరణవేళ. పాండు. 3. ౧౬౭.

కనుచూపుమేర=చూపు అనునంతదూరము.

క. కనుచూపుమేర దానిం,గనుఁగొని యమ్మగువ యగునో కాదో యనుచుం,జనుదెంచి ... శుక. ౨. ౫౮౮.

కనుచూఱయొసఁగు=కనుచూఱగా ఇచ్చు, యథేచ్ఛముగా చూడ వీలగునట్లు చేయు.

గీ. చూపఱుల కెల్లఁ దనుఁ గనుచూఱ యొసఁగి, వేగ పఱతెంచి చూచె భూవిభు నొకర్తు. కవిక. 3. ౧౫౧.

కనుదాఁపురము=కనుఁజాటు,కనుమఱుఁగు.

గీ. అయినయాఱల్లు నాడికో ళ్లయినవమ్మ,కాఁగలట్టిది యే మైనఁగాని కలదు,ఇంక నీకనుదాఁపురం బేల హమ్మ, అంబుజాతాక్షి పక్వబింబాధరోష్ఠి. గంధ. ౮౬.

జ:కంట^{1}, కనఁబడు, కనిపట్టు,కనిపించు,కనుఁగడ, కనుఁగాపు, కనుఁగొను, కనుఁబ్రాము, కన్నది,కన్నయ్య,కన్నవిటి, కన్నాఁగు, కన్నాకు, కన్ను, మొ.

కనుఁగ(న్గ)డ. వి. (కను+కడ.) కంటికొన, కడకన్ను.

ఉ. ఆనతమౌళియై యటులు ప్రార్థనసేయుమునీంద్రు శాంబరీ,మానుషవేషధారి దయమానమనస్థితి బిగ్గ నవ్వుచున్, వీనులఁ దాఁకుకన్గడల వేమఱుఁ జూచుచు: బల్కుఁ జిల్కుపూఁ, దేనియసోనవెల్లువలఁ దెప్పలఁ దేలెడుమేలి పల్కులన్. పాండు. ౪. ౧౧౨.

కనుఁగాపు. వి. (కను+కాపు.) కనుసంజ్ఞకై కాచుకొనియుండు సేవకుఁడు.

ఉ.ఇట్టివిధంబునన్ విబుధు లెప్పుడునున్ గనుఁగాపులట్లు ము,న్వెట్టియుఁ జేసిచేసియును వేసరి...హర. 3. ౧౧.

కనుఁగొ(న్గొ)ను. స.క్రి (కను+కొను.)౧. చూచు; పరీక్షించు.

మ....పౌ,త్రుని భూరిశ్రవసుం గనుంగొనుమనింద్రుం గ్రేణిసేయంగ నే,చివపెం హొప్పఁగ బాహ్లికుం డరిగె నిశ్చింతంబునన్ బోరికిన్. భార. భీష్మ. ౧. ౯౪.

ఉ. ఎందును నిట్టిరూపు నరు లెవ్వరుఁ గాంచిరె నాక కాదు సం,క్రందనసూతికిం దగిలి కన్గొనఁజాలదె....భార. విరా. ౨. ౨౮.

వ.ఇట్లిరువురుం బ్రవర్తించినవర్తనంబులు కనుంగొని విక్రమార్కుం డిట్లనియె. విక్ర. ౨. ౯౨.

౨. తెలిసికొను, ఎఱుఁగు.

సీ. జనునవిశ్వాసంబు కనుఁగొని మెలఁగుట విశ్వసనీయుని వేర్పఱుచుట.గీ...వలదు పతికి. ఆము. ౪. ౨౫౨.

గీ. తెల్లవాఱుట గన్గొనియెల్లవారు.నీలా.3.౪౮.

3. పొందు, పడయు.

చ....దీనిఁ దాల్చి యి,ప్పడఁతులలోఁ గనుంగొను మపారమహామహిమానుభావముల్. పారి. ౧. ౮౧.

కనుఁబాటు. వి. (కను+పాటు.) ౧.దృష్టి,చూపు.

గీ. శివుని కనుఁబాటు దాఁకనిచిత్తభవుఁడో. విక్ర. ౭. ౫౨.

౨. దృష్టిదోషము.

సీ.సుదతి నీమై చక్కఁ జూచుట-కో డేనఁ గనుఁ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బాటు వోరయునో యని తలంచి. భార. విరా. ౨. ౪౭.

కనుఁబె(న్బె)ంటి. వి. (√కను.) కాఁగల ప్రయోజనమును సూచించు నొకానొక పక్షి, జీలుగుపిట్ట.

వ...గబ్బులుఁగు గాలి కనుంబెంటి పైఁడికంటి లోనగుతిర్యక్కులు భావిప్రయోజనసూచకంబు లై యున్నయవి. ఆను. ౬. ౬౬.

సీ. గొంగడి కక్కెర గొక్కెర గొరువంక పూరేడు కనుఁబెంటి నీరుకాకి. హంస. ౩. ౧౨.

సీ. వంగపండును గోరువంక కప్పెట పొట్టిపిట్ట పావురము కన్బెంటి మూఁగ, మొదలుగాఁ గల్గుపులుఁగులు....సుద. ౩. ౧౯౪.

కనుఁబ్రాము, కన్నుఁబ్రాము, కన్బ్రాము. స. క్రి. (కను + ప్రాము.) కనుపులుము, మోసపుచ్చు.

క. అనుజన్మవధూగమనం, బొనరించినద్రోహి వగుట నోర్వక నిన్నుఁ, గనుఁబ్రామి సంహరించిన, ననుఁ జెందునె దుష్కృతంబు నగచరతిలకా. రామా. ౮. ౩౧౬.

ఉ. ఆవసుదేవుఁ డెంతయు రయంబున నర్భకు నెత్తుకొంచుఁ దాఁ, గావలియున్న కంసునధికారుల నందఱఁ గన్నుఁబ్రామి దు,ష్టావృతగేహముఁ నెడలి....పద్మ. ౯. ౯౩.

శా. శ్రీరత్నాకరకన్యకారమణుఁ డారీతిన్ జగన్మోహనా, కారోదార వధూవిలాసముల రక్షశ్శ్రేణిఁ గన్బ్రామి...దశా. ౮. ౩.

కనుక(న్క). అవ్య. ద్రు. ౧. కావున, కాఁబట్టి.

గీ. తొలుత మాటలుపడి పుల్లసిలినవాఁడు, గనుకఁ గొంకుచు...విప్ర. ౪. ౫౭.

౨. వాక్యాలంకారముగఁ బ్రయోగింపఁబడును.

ఉ. భూసుతకోసమేఁ గనుక బొంకితి నేనియుఁ బెద్దకాలముం, జేసిననాతపంబు రహిఁ జెందక నిష్ఫల మా...ఉ. రా. ౫. ౫౬.

౩. "చుమీ" అనునర్థ మిచ్చును.

సీ. తడికాళ్లతోఁ ద్రొక్కెదవుచుమీ యిదె కుశాస్తరణ మాత్మధ్యానసమయ మయ్యె, నెడ లేదు వేష్టువ లిట రమ్ము ముట్టెదు గనుకఁ బ్రాతస్నానమునకు పలయు. విప్ర. ౩. ౭౭.

౪. అవధారణార్థకము.

సీ. బింబోష్ఠి నేఁ గన్కఁ బీతాంబరమ నైన మెఱసియుండుదుఁగదా మేనినిండ. భాగ. ౧౦. ఉ. ౨౧౨.

కనుకట్టు. వి. (√కను.) ౧. కన్నులకుఁ గట్టెడు కట్టు, గంత.

వ....పద నగ్గలించి కూయుచుఁ గడుపు నకనకంబడఁ గనుకట్టుతోడ మోములు మలంచుచు...మనుచ. ౪. ౨౭.

౨. ఇంద్రజాలవిద్యావిశేషము.

సీ. మేఁత లోసంగినఁ బూఁతలు పూసినఁ గనుకట్లొనర్చిన గాత లిడిన, మందులు పెట్టిన ...మంత్రతంత్రములఁ బన్నిన...ప్రబంధ. ౭౩౫.

కనుక(న్క)ని. వి. ౧. సంభ్రమము; వెఱపు, భయము.

చ. ఘనుఁడు వృకోదరుండు దనుఁ గట్టలుకం దలపడ్డకోటికా, స్యనితురగంబులం దునిమి సూతునికంఠముఁ ద్రుంచి వైచి తీవ్రనిశితమైనప్రాసమున వానియురంబుఁ బగిల్చి చంపినం, గనుకనిఁ బాఱె భీతి యెసఁగంగఁ దదీయచమూసమూహముల్. భార. ఆర. ౬. ౨౩౧, అశ్వ. ౪. ౧౨౩.

క. దినదినమున కతిపమదిన్, ఘనగరిమన్ మరుఁడు దఱుమఁగా రతులతఱిన్, దినదినమునకుఁ గృశించెను, గనుకనియును ద్రపయు నిరవకాశతఁబోలెన్. కళా. ౭. ౧౮౫. (చూ. ౧౮౮.)

వ. తత్పరిజనంబు లందఱు నశనిపాతంబున బెదరి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చెదరినట్లు గనుకనిం బఱచి రయ్యేకస్తంభ హర్మ్యంబును దక్షకువిషాగ్ని దగ్ధం బయ్యె ...భార.ఆది. ౨. ౨౦౦.

శ్లో. భయాత్పరిత్యజ్య దిశః ప్రపేదిరే. సం. భార. ఆది. ౪౪. ౪.

ఉ. సిగ్గునకుం బికాపికలు...శంకలకుఁ గన్కని ... అగ్గజయానకుం బతికి నయ్యె యథేష్ట రహఃప్రసంగముల్. కవిక. ౩. ౨౯. (కన్కని:-భయహేతువు.)

౨. తీవ్రత; అభినివేశము, పట్టుదల.

క. తనకొడుకుఁ బెక్కురథికులు, గనుకని నొప్పింప...చిత్రభా. ౭. ౯౮.

చ. కనుకనిఁ జెల్లవాఱుదనుకన్ రతిగోరెడు పల్లవాళి మే,ల్లనుఁగొని...కువల. ౨. ౧౧౨.

ద్వి. ...మాప్రాణంబులైన, విడుతుము గాక మా మడికూటివృత్తి,విడుతు మే యిది యేటివిప రీతవృత్తి, యనుచు బోయలు లేచి కనుకనిఁ బలుక. బస. పు. ౭. ౫౭౦పం. భా. రా. బాల. ౫౬౮.

౩. జాగరూకత.

చ....ఆత్మపత్నులకుఁ గోర్కిగ నావరపాయ సాన్నముం, గనుకని రెండుభాగములుగా నొనరించి తగంగ నందులోన్. భా. రా. బాల.౧౪౪.(కనుకని:-సరిగాఅనిభావము.)

చ. వనములఁ గొండలన్ గుహల వాఁగుల బావులఁ బల్వలంబులన్, ఘనతృణసీమలన్ ... పురంబులం,గనుకనిఁ జూచుచున్ వెదకి కానక చెచ్చెర వచ్చి...భా.రా.బాల.౬౨౩.

కనుకను(కన్గను.) వి. ఔ. (కను+కను) ప్రతినేత్రము.

ద్వి. అనుచుండ వాయువు లందంద విసరెఁ,గనుకను పెంధూళి గప్పె...రం. రా.బాల. ౭౭ పా. ౨౨ పం. (కనుకను=కంటెని కంటెని=అందఱకన్నులను.)

కనుగ(న్గ)ంటన్=కన్నార, ప్రత్యక్షముగా.

మ.... అంభోజగర్భాదులున్, దమఁ గావన్ హర లెమ్ము లెమ్మనిరివో తాఁ జూచి కన్గంట న,య్యుమ ప్రాణేశ్వరు నెట్లు మ్రింగుమనె నయ్యుగ్రానలజ్వాలలన్. భాగ. ౮. ౨౩౯.

చ....ఈ,శ్వరుఁ గనుగంటఁ జూచిరఁట వారమృతాత్ములు గావు డొప్పదే. కు. సం. ౭. ౮౯౪.

ద్వి. కఱకంఠమూర్తిఁ గన్గంట వీక్షించి. బస. పు. ౪. ౪౦౭పం.

కనుకలి. వి. (కను+కలి). చూపు, దృష్టి.

చ. వినుకలిచేత నే విరహవేదన నామది నింత వర్ధిలెన్, గనుకలి నట్లు చిత్రఫలకంబునఁ గాంచినయింతి నెమ్మనం,బునఁ గడు నింతకెంత పరిపూర్తి వహించునో...ప్రభా. ౩. ౨౫.

క. అనుమాన మేల నిజ మీ,ననఁబోఁడియె రుక్మబాహునందన యలనా,వినుకలియును గనుకలియును, మనమునఁ దలపోయ నైకమత్యముఁ గాంచెన్. చంద్ర. ౩. ౧౪౫.

కనుకుట్టు. విశే. (√కను)-నేత్రబాధకుఁడు-బాధకుఁడు.

(చంద్రోదయవర్ణనము.)చ....విరాలికల్కిప్రో, గులకనుకుట్టు...రా. వి. ౩. ౮.

కనుకుట్టుఁదనము. వి. (√కనుకుట్టు.) ఈర్ష్య.

వ...అవ్వదినెలు దమమఱఁది ప్రియవాదితనంబు చూచి కనుకుట్టుఁదనంబున నతనిధర్మంబునకు విఘ్నంబు గావింపం దలంచి...భోజరా. ౬. ౧౨౫.

కనుకూ(గూ)ర్కు(రుకు). అ. క్రి. (√కను.) కనుమూయు, నిద్రించు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చ. జరఠ యొకర్తు కుంజగృహచంద్రశిలం గను
గూర్కుచుండ...రామా. ౨. ౯౮.

క. చని తత్కాళీగేహం,బున నొకమగనాలికూ
టమునకై కనుగూ,ర్కని యొక్కజారుతో
నిం,పునఁ బొదలుచు నుత్తరంపుమూల రమిం
చెన్. శుక. ౩. ౬౧౨. చంద్రా. ౩. ౪౯.

కనుకూలి. వి. ధాన్యరూపమైనకూలి. (శ. ర.)

కనుగ(న్గ)లుగు(ల్గు). అ. క్రి. (కను+కలుగు.)
జాగరూకుఁడగు, అప్రమత్తుఁడగు.

ఉ. ఏమఱి రక్ష సాలనిమృగేంద్రుని నక్కయుఁ
గోలుపుచ్చు సం,గ్రామములోనఁ గన్గలిగి
కానక తక్కిన నాశిఖండిచే,నీమనుజేంద్రుఁ
గోల్పడమె...భార. భీష్మ. ౧. ౭౦.

గీ. వింత పుట్టినఁ గనుగల్గి చింతసేయ,కుంట ...
వలదు పతికి. ఆము. ౪. ౨౫౨.

కనుగి(న్గి)ఱుపు=కనుగొలుపు.
స. క్రి. (కనుసైగచేయు.)

సీ. అని పల్కి క్రమ్మఱఁ జనఁ జూచుచో దీవి
యేఁడు జోదులఁ గన్గిఱిపి యనల్పు,టయు
...అచ్చ.రా. యు. ౧౨౫.

కనుగి(న్గి)లుపు=కనుగొలుపు.
అ. క్రి. (కనుసైగచేయు.)

వ...కన్నియ మొఱంగి యచ్చెలులు విభునకుం
గనుగిలిపి యొండొరు లొక్కొక నెపంబున
నొయ్యనొయ్యం జనిరి. రామా. ౪. ౧౫౬.

వి. కంటిని ఒకవిధముగాఁ ద్రిప్పుట.

సీ. కన్గిలు పనఁగను గన్గీటు విలసిల్లు...ఆం. భా.
౩. ౨౯.

కనుగీ(న్గీ)టు=కనుగొలుపు.
స. క్రి. (కనుగొలుపు, కనుసైగచేయు.)

సీ. అతఁడు మాండవ్యమహామునిప్రవరుని గను
గీటె నీ నెఱుంగనె యటంచు. హరిశ్చ. ౧.
౧౩౧. విప్ర. ౪. ౮౫.

వి. కనుగిలుపు. ఆం. భా. ౩. ౨౯.

కనుగుఁజేప. వి. మత్స్యవిశేషము. (శ. ర.)

కనుగొ(న్గొ)లుపు(ల్పు)=కనుగిఱుపు,కనుగిలు
పు, కనుగీటు.అ. క్రి. స. క్రి. (కను+కొలుపు)
కనుసైగచేయు.

వ. నీమది నెఱుంగుదురు గాదె యనునెడ నీవన
మాలిక కనుగొలిపి యొగఁగొలిపినఁ గలవాణి
మఱియు నిట్లనియె. మృ. వి. ౨. ౧౭.

క...తనమ్రోలం,గనుపట్టుననుంగుఁబట్టిఁ గనుగొ
ల్పుటయున్....నీలా. ౧. ౭౪.

కనుగ్రుడ్డు. వి. (కను+గ్రుడ్డు.) నేత్రగోళకము.

క. ...మాయగోవు పడుచుం,గనుగ్రుడ్లం దిరుగ
వేసి కాలముచేసెన్...వరాహ. ౧౦. ౪౦.

క. అనినన్ విని తనయిరువది,కనుగ్రుడ్లన్ నిప్పు
లురలఁగాఁ ద్రిప్పుచు న,జ్జనకనృపాలాత్మ
జపై,ననిమిషరిపుఁ డపుడ చంప నలిగియు
నచటన్. రామా. ౬. ౧౬౭.

కనుచీకటి=కనుమబ్బు. వి. (√కను.) సంధ్యా
కాలమందలి లేఁజీకటి. (శ. ర, వా.)

కను(న్ను)నీరు,కన్నీరు. వి. (√కను). అశ్రువు.

సీ. కనునీళ్లు పులిమికొంచును బానశాలలో ము
చు గట్టించునమర్త్యకులము. కుపల. ౩. ౨౦.

శా. తోరం బౌకనునీరు చన్నుఁగవయందున్
జాఱె జాల్వాఱఁ గ,న్యారత్నంబు ప్రసూ
నతల్పమునఁ దాపార్తిన్ వెసం దూలెడిన్.
ఇందు. ౨. ౧౮౮.

చ...కన్నునీరు గొ,బ్బున వెడలంగ...భోజరా.
౪. ౧౬౮.

వ....అలుక కన్గొనలకెలంకులం దొలంకఁ గన్నీ
రు మున్నీరై ప్రవహింప...రామా. ౫.౧౭౩.

క. కన్నీరొలుకఁగ పగచిన,నన్నరపతు లెల్ల
నేడ్చిరి...భార. ద్రో. ౧. ౨౯.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కనుప(న్ప)ట్టు. అ. క్రి. (√కను.) చూపట్టు, కనఁబడు; గోచరమగు.

ఉ. భానుఁడు పశ్చిమాద్రిఁ గనుపట్టెఁ దలిర్చిన మావిమో కనన్. భార. విరా. ౩. ౧౯౨.

మ. ఉడుమార్గం బఖిలంబు నున్నయి శాణోత్తేజనం బొంది పు,ల్కడుగంబడ్డనిశాతఖడ్గము క్రియం గన్పట్టె నప్పట్టునన్. హార. ౨. ౨౫.

చ. ...పా, యనియనురక్తి నీయెడన యగ్గలమై కనుపట్టు...పారి. ౧. ౧౧౭.

కనుప(న్ప)డు. అ. క్రి. (కను + పడు.) చూపట్టు, కనఁబడు.

క. అని సిద్ధురాలు సెప్పినఁ, బొనపొనగా భ్రమలు చెందఁ బులకలు వొడమెన్, మనసిజశిఖి యెనసినచోఁ, గనుపడుధూమాంకురములగతి నృపుమేనన్. హంస. ౧. ౬౫.

సీ. పొంకంబుగా నూనె పంకించి సవరంబుకుప్పె గన్పడ గొప్పకొప్పు వెట్టు. శుక. ౩. ౩౫౪.

కనుపా(న్పా)ప, కంటిపాప. వి. (కను + పాప.) నేత్రావయవవిశేషము. (కంటిలోని ప్రతిమ-శ.ర.)

మ. కనుపాపల్ పయిఱెప్పలన్ గదియ...మనుచ. ౫. ౭౪.

ఆ. స్థూలము కనుగ్రుడ్డు సూక్ష్మంబు కన్పాప, కంటిపాప నుండుఁ గారణంబు, కారణమున బ్రహ్మకళ నెఱుంగఁగవలె, విశ్వ...వేమన. ౧. ౯౪.

కనుపాలవిత్తులు. వి. బ. కుళుత్థాంజనము. (శ.ర.)

కనుపు(న్పు)=గనుపు. వి. వెదురు చెఱకు లోనగువానియందు నెడనెడ నేర్పడియుండుగ్రంథి, పర్వము.

సీ...కన్ను కనుపు గంటు గను పంచనఁగఁ బర్వ, మమరు...ఆం. భా. ౨. ౭౪.

గీ. జగతి ధర్మార్థకామమోక్షంబు లనఁగ, వఱలు నాలుగుకనుపులచెఱకుఁగోల, యాది తుది నీరసంబు మధ్యద్వయంబు, సార మంత్రు కుయుక్తి దుర్జనులు గలిగి. దశా. ౧౦. ౯౯.

(అండలమువర్ణనము.) సీ. శిరసెత్తు మునివ్రేలిపరుసకన్పులు గల్గుబలుకొమ్ము మగరాలపనుల పైఁడి, సింహలలాటంబు...దశా. ౭.౧.౨౯.

కనుపులవిలుకాఁడు = చెఱకువిల్తుఁడు, మన్మథుఁడు.

క. కను మూసినఁ గను విచ్చినఁ, గనుపులవిలుకాని వ్రాయఁ గణఁగిన నేవే, ల్పును దలఁచిన రాపట్టియు, కనుపట్టెడు నెట్టు లోర్వఁగలఁ గలకంఠీ. రా. వి. ౪. ౨౨.

జ: కనుపుకొట్టు, కనుపులగుండ్లు.

కనుపుకొ(గొ)ట్టు. స. క్రి. (కనుపు + కొట్టు.) ఖండించు; సంహరించు.

వ. ఇవ్విధంబునఁ గురుసేనం గనుపుకొట్టి నవ్వుచున్నకవ్వడిం గనుంగొని. భార. ద్రో. ౩. ౧౫౯.

వ. కాలుబలంబులం గనుపుగొట్టినం గాలు చెయి తల డొక్క యని యేరుపాటు లేక పండం దఱిగినయట్లున్నయెడలును... భార. భీష్మ. ౩. ౨౪౭.

వ....అప్పుడమి ఱేనిముందట నిలిచి పని యేమి పనుపు మనిన నతండు ప్రీతుండై కళ్యపాటులం గనుపుగొట్టు మని పనిచిన నది వారలున్నెడ రోసి పోయె...భార. అను. ౩. ౨౨౦.

కనుపులగుండ్లు. వి. బ. (కనుపులు + గుండ్లు) మణిమయమైనహస్తభూషావిశేషము. (శ. ర.)

కనుపె(న్పె)ట్టు. స. క్రి. (కను + పెట్టు). ౧. ఆలోచించు, పరిశీలించు.

గీ. పరుఁడ నగునాకు నక్షరపురుషునకును, భేదమేమియు లేదు కన్పెట్టి చూడఁ, గలదె వేఱెంచుకయిన లోకమున ముఖ్య, బింబమునకును నత్ప్రతిబింబమునకు. సీతారా. ౨. ౧౦౨.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౨. కాచు, రక్షించు.

క. అట్టితఱి విభుఁడు మాతో, నిట్టటు సేయుమనవున్కి నీసొమ్ములు గ, న్పెట్టుకొనియున్నవారము, పట్ట వెఱచి యింక మీకు భారంబనినన్. పరమ. ౩. ౫౩.

అ. క్రి. ఎదురుచూచు, ప్రతీక్షించు.

ఉ.... బెట్టు కూ, పెట్టుచు నిట్లు పోరఁ గనుపెట్టుక యొక్కరుఁ డుండి....ఆము.౬. ౮౦. కళా. ౫. ౧౯౭.

కనుపాట్టలు. వి. బ. (√కను). కంటిఱెప్పలు. (వ్యవ) వానికనుపాట్టలుబ్బినవి.

కనుబడి. వి. (√కను). ౧. రాబడి.

సీ. ఒకచాయఁ గరణముల్ సకలదేశంబుల కనుబడికవిలెలు వినికిసేయ. భోజసుతా.౧.౧౦౪.

౨. ఉత్పత్తి. (శ. ర.)

కనుబేటము. వి.(కను+ బేటము-క. కణు=కన్ను, బేటము=వలపు, మోహము.) చక్షుష్ప్రీతి, చూచుటవలనఁగలుగు అనురాగము.

మ. కనుబేటంబున గాటమైనహృదయగ్లానిం బయోజాస్య యి,ట్లునికి న్నెచ్చెలు లిచ్చనోర్చి తమలో నూహించి శీతక్రియల్, పానరింపన్ సమకట్టి... దశకు. ౩. ౧౨౩.

క. ...ప్రియసఖుఁడు దన్నుఁ గొల్వఁగఁ బురికా, దట నడుగుదెంచి యొకచెం, గట నుండెన్ దెలియరాని కనుబేటమునన్. ద్వా. ౧౨. ౩౦. కు. సం. ౧౦. ౩౯౮.

కనుమ. వి. (క.కణమె.) ౧. రెండుకొండలనడిమి సందుత్రోవ; కాంతారము.

ఆ.వలస బెదర నృపతి కలఁగక ప్రజవగ,లార్పఁ బనిచి కనుమలందు నిలువ, వేఱు వేఱ యేర్చి విలుమందిఁ బనిచి...ఆము. ౩. ౨౭.

వ. భల్లుకంబులయాక్రోశంబులం బెదరి గుములు పాసి యిఱుకటంపుఁగనుమ తెరువులం బఱచుతఱి బలుపలుఁగుటాత్రొక్కటంబులం గిట్టలు పగిలి... చాఁపకట్టుగాఁ బడుసారంగంబులకు నిర వైనపట్లును...చంద్రా. ౨. ౮౪.

సీ. ... కనుమ యనినఁగాంతారమగు ... ఆం. భా. ౨. ౯.

౨. సందు; బిలము, కన్నము.

వ. ప్రవాహంబు నిజప్రవహణగుణంబు విడువక ప్రవహణద్వారంబు వెదకుచుం జిరకాలంబు నిలిచియేనియుం గనుమ గలిగినఁ బ్రవహించుచందంబున....కవిక. ౪. ౧౨౦.

సీ. కన్న మనంగను గనుమ యనంగను గ్రంత యనందగు...ఆం. భా. ౧. ౧౪౫.

చ. అని నియమించి దానిశిర మంజక యొక్కకరండనిగ్రహం, బనువుగఁజేసి యాఖనకమప్పుడ పోయె ననంతరంబు లో, చనములు విచ్చి చూచి మది సంతసమున్ వగపుం దలిర్ప నా,కనుమన తాను నేఁగి భుజగం బొక బొక్క వసించి యాత్మలోన్. కేయూర. ౪. ౧౧౦.

కనుమబ్బు=కనుచీకటి. (కను+ మబ్బు.)

ఉ. ...పల్లవా,లింగనకాంక్షఁ దన్మహిళ లేఁగనుమబ్బునఁ డక్కుఁ బెట్టి తు,చ్ఛాంగనరథ్య నేఁగె నెదురై పతి కన్నులు గోరగింపఁ గన్. వేం. పంచ. ౧. ౨౪౬.

కనుమ(న్మ)రి=కమ్మరి, కరుమలి. వి.ఇనుపపనివాఁడు, అయస్కారుఁడు.

సీ. కమ్మరి కనుమరి కరుమలి యనఁగాను మీఱుచుండును నయస్కారసంజ్ఞ. ఆం. భా. ౨. ౨౮౪.

ద్వి. మను జీవ మనులోహమునకు జ్ఞానాగ్ని, నొనరఁగఁ బద నిచ్చుకనుమరి యతఁడ. బస.పు. ౪. ౬౬ పం.

ప. కన్మరి...దా. శా. ౪. ౧౩౮౪.

కనుమఱుఁగు(వు). వి. (√కను.) ౧. ఆటంకము.

ద్వి. ననుఁ గాంచఁ గోరునీనవ్యదృష్టికిని, గను

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మఱుఁ గింతయుఁ గలుగదు బసవ. ప్రభు.
౪. ౧౧౨ పా. ౪ పం.

౨. కన్నులకుఁ గట్టెడిగంత.

ఉ. చెంగటఁ బాఱు లేళ్లఁ గని చేతులసన్నల నె
డ్ల నిల్పి సి,వ్వంగులబండ్లు డించి తగ వానికిఁ
గన్మఱుఁగుల్ దెరల్చి యా,ముంగలఁ బాఱఁ
జూపుటయు...యయా. ౨. ౧౬.

కన్మఱువు సేయు=కనఁబడకుండఁజేయు.

ఉ. చేరువవానిఁ గన్మఱువు సేయుచు...చీకు
వాలు పెం,పారె జగంబు బెగ్గలము నచ్చెరు
పాటును బొంద సాంద్రమై. దళకు. ౬.౬౦.

కనుమఱుపడు. అ. క్రి. (కనుమఱుఁగు+పడు)
కంటికిచాటగు, డాఁగుకొను.

క. కని కడపిపుచ్చువారును, గనుమఱుపడువా
రుఁ బరులఁ గనుఁగొనువారున్. కు. సం. ౨.
౨౧౫.

కనుమాపు. వి.(కను+మాపు)కొంచెముమాయుట.

కనుమాపుమాయు=కొంచెముమాయు.

ద్వి. కలకల మని పక్షిగణములఱంతు,గలిగెఁ జం
ద్రునికాంతి గనుమాపు మాసె. ద్వి. సారంగ.
౩. ౯౯ పా. ౬ పం.

కనుమాయ. వి. (కను+మాయ) కనుకట్టు.

గీ. రంగమధ్యంబునందుండి రాజు దెసకు,నుఱుకు
కృష్ణు వేగస్ఫూర్తి యొక్కరుండుఁ, గాన లే
కున్కిఁ గనుమాయకరణి యయ్యెఁ, గంసు
ముందర నిలుచుండఁ గనిరి పిదప. హరి. పూ.
౯. ౧౩౫.

కనుము^{1}. వి. (వృత్తియందు'ము'వర్ణమునకు 'ప'
వర్ణమువచ్చును.) శరము, ఱెల్లు.

సీ....కనుపపూబంతి...శివరా. ౧. ౬౧.

గీ. కనుపపులు వేల్పుఁబడవాలుఁ గన్నచోటు.
మనుచ. ౨. ౯. హంస. ౫. ౪౪.

కనుము^{2}. వి. మకరసంక్రమణ గ్రహణ శవదహన
గ్రామదహనశక్త్యుత్సవదినములకు తరువాతిదిన
ము.

కనుమూయు. స. క్రి. (√కను). వంచించు.

సీ. కపురంపుఁబలు కంచుఁ గనుమూసి కటకటా
బూది గప్పిననిప్పుఁ బాదుకొల్పి. గీ. ...వె
తలఁ బెట్టంగఁ బని యేమి వెలఁదులార. చం
ద్రా. ౪. ౧౬౮.

కనుమూ(న్మూ)సిగంత. వి.(√కను.) ౧.కన్నులు
కప్పుటకై కట్టెడితోలుబిళ్ల.

సీ. చంద్రికాపాయికంచంబులోపలిరాయి కౌశి
కావళికిఁ గన్మూసిగంత. గీ. ...అరుణుఁ డుద
యించె...చమ. ౩. ౪౦.

౨. దాఁగిలిమూఁతలు, కన్నులు గప్పియాడెడు
ఒకానొకఆట.

మ. ...ఓ,మనగుంటల్ కనుమూసిగంత నలుగం
బాలాట లోనైనఖే,లనముల్ మీఱఁగ బోట్ల
తో నలరు బాలారత్న మెల్లప్పుడున్. కళా.
౬. ౨౦౨. ఆం. భా. ౨. ౩౦౮.

కనుమొ(న్మొ)ఱఁగు. స. క్రి.(√కను.) వంచించు.

మ. సిరి నొక్కప్పుడు కన్మొఱంగి హరి ద స్వైరన్
బ్రహర్షించును,ర్వరకున్....ఆము. ౧. ౨.

కనుమోడ్చు(డుచే) = కన్ను మొగుచే.
(√కను.)

(నిద్రించు.)

గీ. పన్నగనగాధ్యుఁ డే నింత కన్ను మోడ్చు,
తఱిని గలలోన నెదుటఁ బ్రత్యక్షమయ్యె.
రా. వి. ౧. ౧౫.

కనుమోసము. వి. (√కను.) చూపుతప్పు, దృష్టి
ప్రమాదము, లక్ష్యము తప్పుట.

క. వాసవనందనుఁ డెంతయు,గాసిలి యున్నాఁ
డు మనలఁ గని యించుకయుం,దా నైరణ
సేయఁడు గను,మోసము లే కొక్క మొగిన
మసరఁగవలయున్. భార. విరా. ౪.౨౩౦.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కనుఱెప్ప. వి. (కను+ఱెప్ప.) కంటిఱెప్ప.

సీ. కనుఱెప్ప లిడ నెఱుంగనిచూడ్కిఁ జూచుచు జిగివీఁపుదోఁప బోరగిలఁబడుచు. కవిక. ౧. ౫౫.

కనువిందు. వి. (కను+విందు) నేత్రోత్సవము, కన్నులపండువు.

క. దినముఁ గనువిందు చేయఁగ,మునిగృహముల వన్యభోజ్యములఁ దృప్తుండై,మనుతనయుండు...కకు. ౧. ౧౬౦. శుక. ౧. ౨౭౪.

కనువినికి=కన్నువినుకలి. (కను+వినికి.)

సరసిజవృత్తము. కప్పఁగఁ దోలున్ గొప్పన జాలున్ గనువినుకులయొడికములగుసరులున్. యయా. ౨. ౪౬. అచ్చ. రా. సుం. ౧౭౧.

కనువెచ్చ. వి. (కను+వెచ్చ) కంటివేఁడిమి.

సీ. వలరాచరాచవాఁ డలికాత్మకనువెచ్చఁ గరఁగినయలకనికరపుఁజోటు. మనుచ. ౨. ౯.

విణ. నులివెచ్చ. (శ.ర.)

కనువెలుఁగు. వి. (కను+వెలుఁగు) కంటికి వెలుఁగు. (కంటికి వెలుఁగువంటిది, మార్గదర్శకము అని భావము.)

క. కనువెలుఁగు నీవు గా నీ,వెనుక భవన్మతమ యూఁది వీరలు నేనుం,జనుదెంచెద మూఱట నెల,కొన వృషభముపజ్జ నడచుగోవులభంగిన్. భార. ద్రో. ౧. ౬౬.

చ. అనిమిషవాహినీతనయుఁ డస్త్రగురుండును నీకు నెప్పుడుం, గనువెలుఁగై చరింతురు వికర్ణుఁడు గర్ణుఁడు దుస్ససేనుఁడున్,నిను నొకయప్డుఁ బాయరు...భార. శల్య. ౨. ౪౦3.

క. ఆవెలుఁగు గనువెలుంగుగఁ,దా వెలసినపుణ్యమూర్తి ధర్మసుతుం డే,లా వెఱచు రణమునకు...భార. ద్రో. ౧. ౧౦౦.

కనువేఁదుఱు. వి. (కను+వేఁదుఱు)-కనుపిచ్చి-చూచినమాత్రముననే యావస్తువుపైఁగలిగినవలపు, వెఱ్ఱివలపు.

ఉ....ఇంత కనువేఁదుఱు సెల్లునటమ్మ యింతికిన్. మనుచ. 3. 33.

కన్చెదరు. అ. క్రి.(కను+చెదరు). చెల్లాచెదరగు.

మ. చదిసెం దేరులు పాఱె వారణము లశ్వమ్ముల్ధరం గూలెఁగ,న్చెదరెన్ సైన్యము ప్రాలె బాహువులు త్రెస్సె న్మాంసముల్ రాలె నం, గదముల్....కువల. ౨. ౧౪౬.

కన్దెఱ. వి. (కను + తెఱపి. ఇది వాతెఱవంటిది.) కనుఱెప్ప.

మ. మఱునాఁ డంధకభోజవృష్ణియదుసామంతాగ్రణీసేనగం,దెఱ గా సాత్యకి రాముఁ డుద్ధవుఁడు హార్దిక్యుండు లోనైనకొం,దఱమాత్యుల్ దనుఁ జుట్టి రా నమరె నాస్థానంబునం గృష్ణుఁడు ... ఉ. హరి. ౨. ౭౪. (కంటికిఱెప్పవంటిది-రక్షకము అనిభావము.)

విణ. (కను+తెఱచు) నేత్రములను తెఱచునట్లు చేయువాఁడు, నేత్రోన్మీలకుఁడు.

గీ.అఖిలజగములకన్దెఱ యగుచు జనస,మాజకరపుటహృదయసరోజములకు, ముకుళనంబును జృంభణంబును నొనర్చి,భానుబింబంబు పూర్వాద్రిపై వెలింగె. భార. విరా. ౨. ౨౪౧.

గీ. సృష్టికన్దెఱ తొలుసంజచెలిమికాఁడు...అరుణుఁ డుదయించె ... కాశీ. ౧. ౧౨౧. (చి. ని. పా)

కన్న. ప్ర. ద్రు. (కు+అన్న) కంటె. (ఇది పంచమీవిభక్తి ప్రత్యయము.)

క.నిన్నుఁ జెఱగొన్నహైహయు,కన్నన్ దోర్వీర్య మెక్కు డగుభార్గవులీ,ల న్నిర్జించినరాముని,కన్నను శూరుండు ముజ్జగంబులఁ గలఁడే. చమత్కారరామాయణము. అప్ప. 3. ౨3౭.

ఉ. ...చంద్రప్రతికోటి మొగం బెలదేఁటిధాటికన్నం గడుమేటి వేణి పులినంబులసాటి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పిఱుందయారె...విజ. వి. ౧.౧౪౦. ప్రబోధ. ౪. ౩౬. వసు. ౨. ౪౬.

కన్నకొడుకు. వి. ఔరసపుత్త్రుఁడు. ఆం. భా. ౨. ౧౧౧.

కన్నగాఁడు. వి. (కన్నము+కాఁడు) ఖనకుఁడు, కన్నమువేసిదొంగిలించుదొంగ.

మ.తలపోయం దమపంచతిన్నియలమీఁదన్ జంగముల్ వోలె ని,చ్చలుఁ దొంగుండెడుకన్నగాండ్రు విని రాజద్వారముల్ సొచ్చి కా, వలి కాండ్రం గనుఁబ్రామి. కాళ. ౮. ౪౨.

సీ. అంకువోయినకాంత బొంక శంకించునే కత్తియేమఱిలునే కన్నగాఁడు. రామలిం.౧౦౧. ఆం. భా. ౨. ౨౯౧.

కన్నడ¹=కన్నడవు, కన్నడుగు. వి. ఉపేక్ష;అనాదరము, తిరస్కారము.

క. లాలనసేయవు నన్నుం,గేళీసంగతుల బుజ్జగింపవు నీపై,హాళిం జిక్కితిఁ గన్నడ,యేల దయం జూడ లాఁతినే మునినాథా. విప్ర. ౩. ౭౭.

కన్నడచేయు, కన్నడయొనర్చు=ఉపేక్షించు; తిరస్కరించు.

ఉ.ఆసరసీరుహాక్షిపయి నాసల నాసరివారు నవ్వను,ద్వాసిత ధైర్యతన్ విసివి వాసనవింటివజీరు నమ్ములన్,గాసిలుచున్న వాఁడ ననుఁ గన్నడ చేసె విధాత యయ్యయో,దోసము గాదొకో తనకుఁ దొయ్యలి నీయక యిట్టు లేఁచుటల్. అహ. ౨. ౭౧.

సీ. ఒకనిమాటున వైరి నుక్కడంగించిననరుశౌర్య మెన్నఁ గన్నడయొనర్చి.చంద్రా.౧.౨౧.

జ: కన్నడించు¹, కన్నడీఁడు¹.

కన్నడ². వి. (సంగీ) ఇరువదినాలుగుస్త్రీ రాగములలో నొకటి.

గీ. ...పూర్వ,గౌళసారంగమంగళకౌశికులును, గన్నడయుఁ జాయయును గౌళకడు నపూర్వ,మైనభల్లాతకియును నారాయణియును, గ్రమత నిరువదినాల్గుస్త్రీరాగములును. ప్రబంధ. ౯౪. హంస. ౪. ౧౨౩.

కన్నడగౌళ. వి. (√కన్నడ² ?)-సంగీ- రాగములలో నొకటి.

ఉ. భైరవి నాట తోడి సిరిపాళి దిశాదిశి దేశి మాళవా,గౌరి బిళాహుకీ లలిత కన్నడగౌళ ముఖారి దేవగాం,ధారి వరాళి కన్నడ ధనాసరి ఘూర్జరి పూరి బేగడా,యారభి రామఖల్లి మొద లైతగురాగము లింపుమీఱఁగన్. చెన్న. ౨. ౨౩౬.

కన్నడము. వి. (సం.కర్ణాటః,క.కన్నడవు, త.కన్నడం-వృత్తియందు వైకల్పికముగా ముఁవర్ణలోపము.) ౧. కర్ణాటదేశమందలివారు మాటలాడు భాష, కర్ణాటభాష.

గీ....అఱవమ్ము తెనుఁగు,కన్నడం బన మఱియిట్లు కొన్ని దేశ,భాషలై యొప్పు...ఆం.భా. ౧. ౧౧౦.

౨. కర్ణాటదేశము.

ఉ. కన్నడరాయ యక్కడవఁ గప్పు ప్రియాపరిభుక్తభాక్కథన్. ఆము. ౧. ౧౮.

జ: కన్నడించు², కన్నడీఁడు².

కన్నడ(శ)వు=కన్నడుగు. వి. కన్నడ, ఉపేక్ష; తిరస్కారము.

కన్నశవుసేయు = తిరస్కరించు.

గీ. కన్నశవుసేయుఁ గచ్ఛపాకారగరిమఁ,గరిమరాశకయాన నీచరణమహిమ. వసు.౮.౭౬.

కన్నడవుచేఁత=ఉపేక్షచేయుట.

మ. మొగమోటంబున నుండఁగాఁ జనదు నంబుల్ దుండగీ లింత కే,పగిదిన్ వచ్చు సువర్ణపాత్రము గణింప న్వీంద్రచే నాగతిం, దగఁ దెప్పింపక నీవు కన్నడవుచేఁతం బట్టి ప్రార్థించినన్, మిగులం గెల్లుదుఁగాక తాళు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కానఁజూన్మ్మా యన్న భీతాత్ముఁడై. విప్ర. ౫. ౨౧.

కన్నడి. (క.కన్నడిగ.)వి=కన్నడీఁడు2. (శ. ర.)

కన్నడించు¹. స. క్రి.(√కన్నడ¹.)ఉపేక్షించు. (శ. ర.)

కన్నడించు². స. క్రి.(ఇది 'తెలిఁగించు'వంటిది?-√ కన్నడము) కన్నడభాషలోనికి మార్చు. (ప్రా.)

కన్నడీఁడు¹. విణ. (కన్నడ¹+ఈఁడు.) ఉపేక్ష చేయువాఁడు. (శ. ర.)

కన్నడీఁడు². వి. (కన్నడము+ఈఁడు.) కన్నడదేశపువాఁడు, కర్ణాటకుఁడు.

సీ. కన్నడీఁ డనఁగను గర్ణాటకుం డొప్ప...ఆం. భా. ౨. ౧౦౩.

సీ. ఆరెలు గన్నడీలరవలుం దెలుఁగులుఁ దనబిరుదందియం దగిలి కొలువ. ద్వా. ౧. ౮౨.

కన్నడుగు(ళువు)=కన్నడవు.

కన్నడుగు(ళువు)సేయు=ఉపేక్షించు; తిరస్కరించు.

క. ఇన్నాళ్లు నన్ను మిక్కిలి,మన్నన గావించి
చాల మంచిన నీవే,కన్నడుగుసేసితే మని,
విన్నప మొనరింతు నీకు విబుధాధిపతీ. వాల్మీకి. ౩. ౩౩.

సీ. కరభోరుయుగళ నీకలికిలేఁదొడలు భద్రకరంబు లన నుచితంబులమ్మ. గీ. కంతుచక్కఁదనంబు జయంతుసాగసు, నలపసంతునివింత యొయారిపంతు, కన్నళువుసేయునారాయ వన్నెకాని,బిగువుకౌఁగిలి నీకు లభించెనేని. చమ. ౨. ౯౭.

కన్నది. వి. (కన్న+అది.) తల్లి, మాత.

సీ....అమ్మ కన్నది,తల్లి యవ్వ నా మాత పేళ్లమరు. సాం. ని. మాన. ౩.

కన్నపె(వె)ట్టు. అ. క్రి.(కన్నము+పెట్టు) కన్నము వేయు.

క. మీనీటిమ్రుచ్చు లేవురు,మావీటం గన్నపెట్టి
మణిభూషణముల్,గోవతనంబునఁ దెచ్చిరి.
దశకు. ౪. ౨౪.

స. క్రి. కన్నమువేసి దోఁచుకొను; అపహరించు.

ఉ. ... తక్కినట్టినా, నాధనసంపదాఢ్యసదనంబులు నిత్యము కన్నపెట్టుచున్, సాధువిధిం బ్రవర్తిలఁగఁ జల్పె దినంబును వైష్ణవార్చనల్. పరమ. ౪. ౧౯౫.

గీ. ఫాలలోచనఫాలకరాళనేత్ర,కీలికీల లనంగ మిక్కిలి తపోగ్నిఁ, దనరియున్నారు వీరల ధైర్యధనము, కన్నపెట్టఁగఁ జాలఁడు కంతుఁ డనుచు. ఘటికా. ౨. ౧౮౯.

కన్నపోవు. అ. క్రి.(కన్నము+పోవు) కన్నపెట్టఁబడినదియగు.

వ. నాగపట్టనప్రసిద్ధబుద్ధాయతనంబు గన్నపోయె. పరమ. ౫. ౧౫.

కన్నమిడు. స. క్రి. (కన్నము+ఇడు). ౧. కన్నమువేసి దోఁచుకొను.

మ. ఒకనాఁ డేగురుదొంగ లంతికమునం దొప్పారుమందారనా,మక మాదుర్గము లీలనేలెడు మహాత్మాపాలుఁ డాజీవర,త్నకుకన్యాసదనంబు కన్నమిడువాంఛన్ వచ్చి...ద్వా. ౧౦. ౧౧౫.

౨. కన్నము కలదానినిగాఁ జేయు.

క. మామందిరంబుకుడ్యం,బే మిరువురుఁ గూడి
కన్నమిడి యడుగులచో,ప్పేమియు నెఱుఁ
గక యుండం,గా మాటితి మప్పు డేను గడు
నుత్సుకతన్. దశకు. ౬. ౬౨.

కన్నము. వి. (క. కన్న). రంధ్రము, బిలము; దొంగలు త్రవ్వెడుసొరంగము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉదా: ఎలుకకన్నము.

ద్వి. గడియకన్నంబును గడపకన్నంబు. బస.పు. ౫. ౩౪౦.

జ: కన్నగాఁడు, కన్నపెట్టు, కన్నపోవు, కన్నమిడు.

కన్నయ్య¹. వి. (కన్న+అయ్య.) తండ్రి, జనకుఁడు.

సీ...తండ్రి,యబ్బ కన్నయ్య నాయన యయ్య యప్పన జనకాఖ్యలగు...సాం.ని.మాన.౩.

కన్నయ్య². వి. (సం. కృష్ణః.ప్రా. కణ్హో-కన్నఁడు +అయ్య) కృష్ణుఁడు. (శ. ర.)

కన్నర. వి. (త. కణ్ణరావి=౧. దుఃఖము. ౨. దురవస్థ.) దురవస్థ; దుఃఖము, కష్టము. (కన్నఱ అని చి. ని, శర. కాని తమిళమును బట్టియు 'కన్నరి' క్రిందనీయఁబడిన యనుప్రాసమునుబట్టియు సాధురేఫముతో గ్రహింపఁబడినది.)

ఉ.అన్న మునీంద్రపుత్ర మృగయాక్రియ యింతకుఁదెచ్చె నన్నము,న్నెన్నిట నోమి కాంచిరో సమిద్ధతపఃఫలసారమైనయు,ద్యన్నయశీలు నిన్నుఁ దలిదండ్రులు వారెట నున్నవారో యీ,కన్నర చూడఁబాలయితిఁగా విధి నేవిధి దూఱ నేరుతున్. రామా. ౨. ౪౧. (కన్నడ-ముద్రి.)

క.మన్నులు రేఁగఁగ నేనుఁగు,మన్నీఁ డడవిఁబడి యెండమావులు ద్రావం, గన్నరఁ బఱచుచు నడియా,స న్నొగులుచు వ్రాలి సోలి జాలిం బడుచున్. వాల్మీకి. ౧. ౯౫.

జ: కన్నరి.

కన్నరి. విణ. (√కన్నర) దుఃఖితుఁడు.

(గరుడుఁడు) వ...నిర్జరులు జర్జరులుగా మేఘంబులు మోఘంబులుగాఁ గిన్నరులు గన్నరులుగా భూతంబులు భీతంబులు గా...అరుగునట్టియెడ...ఉ. హరి. ౬. ౨౭.

కన్నవిటి. విణ. (కన్ను+అవిటి.) చీకు,అంధుఁడు.

క. చెవిటికి శంఖధ్వని క,న్నవిటికి దీపంబు షండుఁ డగుపురుషునకున్, యువతియు ఖలునకు నుపకృతి,శవమున కిడు భూషణములు జగతి వృథ యగున్. భల్లా. ౪ ౮. (శ. ర.)

కన్నాఁగు. అ. క్రి. (కన్ను+ఆఁగు) నిద్రించు.

శా. అన్నా లక్ష్మణ భ్రాతృవత్సల దురంతాయాసఖిన్నుండవ,య్యున్నిద్రారహితుండవై యకట మున్నుగ్రాటవీభూములం,దన్నం గొల్తుగదన్న నేఁడు రణశయ్యన్ భూవిభుం డుండఁగాఁ, గన్నాఁగం దగునయ్య నీనిదురకుం గాలం బమోఘ్యంగదా.భా.రా.యు.౫౭౪.

కన్నాకు. వి. (కను +ఆకు-ప్రౌఢవ్యాకరణము.) తమలపాకులకట్టయందు మొదట నుండెడియాకు. (శ. ర.)

విణ. శ్రేష్ఠము; ముఖ్యుఁడు; నాయకుఁడు;అగ్రేసరుఁడు.

సీ. ... కన్నాకు మేల్బంతి ... ఆణి యంచనఁ దనరు శ్రేష్ఠము ...ఆం. భా. ౩. ౧౫.

క. చెన్నొందఁగఁ దనయింటికిఁ,గన్నాకయి మెఱసియుండుగాదిలితనయున్,జన్నములు సేయ నడవిన,యున్నాఁ డని విని దశాస్యుఁ డుద్యోగమునన్. నిర్వ. ౫. ౧౨౭.

క. కన్నాకు మనకు భీష్ముఁడు...భార. భీష్మ. ౧. ౭౬.

సీ. ఎగుచుకూఁతలు ముట్టె యెత్తి బిట్టాలించి గమికిఁ గన్నాకయి గాలి యరయు. మనుచ. ౪. ౪౨.

కన్నాత. వి. ముప్పదిరెండువిన్నాణములలో నొకటి.

సీ... మెడలపైఁ గన్నాత లిడి...ప్రబంధ.౯౬.

సీ. కన్నాత చాంగణ కందణంబు...గీ...అంజ మెడపట్టు నాఁగఁ జెన్నలరుచుండు,ముప్ప

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దియు రెండు విన్నాణములకుఁ బేళ్లు....ఆం. భా. ౨. ౨౦౯.

బ. ౧. రతిబంధవిశేషము.

సీ. కన్నాత లాఁగించి కాంతుమోము గదించి సారెసారెకు మోవిఁ జప్పరించి. శశాం. ౩. ౯౫.

౨. మల్లవిద్యావిశేషము.

సీ. కన్నాతలు పుటము ల్గస్తాలు మండీలు దాశాలు డింకీలు దండెములును,లాఁగు లనంగను రాజిల్లుఁ దద్భేదనామధేయంబులు... ఆం. భా. ౨. ౨౦౮.

కన్నియ(న్నె)=కన్య. వి.(సం.కన్యా. క. కన్నె.)

౧. కన్యక, వివాహముకానిబాలిక; స్త్రీ.

సీ. కన్యాభిధానంబు కన్నె కన్నియ కన్య యన మూఁడుపేళ్లచే నమరి యుండు. ఆం. భా. ౨. ౧౦౬.

సీ. మునిదత్తమగుమంత్రమున గొంతి కన్నియ నాఁడు వేడుక దిననాథుఁ దనకుఁ,బ్రత్యక్షముగఁ జేసి పడయుట...భార. శాం.౧.౧౬.

క. అచ్చిన్నికన్నెసోయగ, మచ్చెలువుం జిల్వ చెల్వలందును మఱియ, య్యచ్చర చేడియలందును,నిచ్చలుఁ బరికింపఁ గలుగ.నేర దొకప్డున్. సీలా. ౧. ౫౪.

ఉ. ఇన్నిదినంబులున్ సవతు లిండ్లలో నలసత్యభామ క,న్నన్నలఁ ద్రిమ్మరున్ హరి వశంవదుఁడై యన విందుఁ గాని యో,కన్నియ నీయెడం గలుగుగౌరవ మెందునుఁ జూచి కాన...పారి. ౧. ౬౫.

౨. కూఁతురు, పుత్రిక.

ఉ. పంచినకోపమున్ సమయభంగభయంబును నగ్గలించి యు,ల్లంబు పెనంగొనంగఁ బతులందగ సభ్యులఁ జూచుమాడ్కి రూ,క్షం బగుచూడ్కి నాద్రుపదుకన్నియ నూచి ... భార. విరా. ౨. ౧౩౯.

ద్వి. కన్నెల నూర్వశిఁ గడురూపవతులఁ,గనియె ... రం. రా. బాల. ౩౩ పా. ౧౦పం.

విణ. ౧. మొదటిది, ప్రథమము. (చూ. కన్నెకయ్యము, మొ.)

౨. లేఁతది.

సీ. చిన్నికొమ్మల నించుకన్నెమామిడిచెట్టుఁ జేర్చి నీకును మెచ్చు సేయఁగలను. విప్ర. ౩. ౧౯.

వ. ఆసమయంబునఁ జెన్నలరుకన్నెవెన్నెలల వెన్నెలపులుఁగు లలముకొన్నచిన్నెల...ఘటికా. ౨. ౧౪౬.

౩. క్రొత్తది.

సీ.ధళుధళుక్కున నింగిఁ దాటించెఁ బలుమాఱు నీరాళ్లగొందిఁ గన్నియమెఱుంగు. పాండు. ౪. ౨౧.

క. ...కీర్తివిభవా,న్వితవిను మాకన్నెపాటని యథార్థ్మగలిన్. హ. స. ౨. ౬౮. (హరిశ్చంద్రకథయందు.)

కన్నెకూర్మి=ప్రథమానురాగము.

గీ. మాననీయశశాంకకోమలము లైన, యామినీసమయములుఁ బర్యంకములును, సాక్షులుగ నొందు పలపంత జనవిభుండు,కన్నెకూర్మి ప్రకాశంబు గాకయుండ. నైష. ౧.౭౪.

కన్నియతఱి, కన్నియనాఁడు = కన్యగానున్నపుడు.

సీ. మంత్రబలంబున మార్తాండువరమునఁ గన్నియతఱి గొంతి గన్నవాఁడ,వు ... భార. ఉద్యో. ౪. ౨౯.

సీ. కన్నియనాఁడు భాస్కరుని రావించితి వరమంత్రబలమున వచ్చి యతఁడు,సంప్రీతినొసఁగంగ జన్మించినాఁడవు...భార.ఉద్యో. ౪. ౫౯.

జ: కన్నియలేడి, కన్నెకయ్యము, కన్నెగోవకోఁత, కన్నెబావి, కన్నెఱికము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కన్నియ(న్నె)లేడి. వి. (కన్నియ+లేడి)కారండవపక్షి. ఆం.భా. ౨. ౯౬.

ద్వి. కొక్కెర ఔగ్గురు కొంగ రాపులుఁగు, కక్కెర యాడెలు కన్నియలేడి.ద్వి.హరిశ్చ. పూ. ౬౩౦.

సీ. కొక్కెర పూరేడు గోరువంక లావుక పాన్నంగి కోవెల కన్నెలేడి. యయా.౨. ౨౪.

కన్నీరు. వి. (√కన్ను) అశ్రువు.

సీ. అశ్రువు కన్నీరటంచును రాజిలు ... ఆం. భా. ౨. ౧౪౪.

కన్ను=కను.వి.ఔ. (ఇది హల్లు పర మగునపుడు వైకల్పికముగా 'కను,కన్'అను రూపముల నొందును-√కను-క.కణ్ణు. త. కణ్.) ౧. నేత్రము; చూపు, దృష్టి.

చ...ఏదుకన్ను దె,మ్మనినను దెచ్చువాఁడ... విక్ర. ౧. ౧౬౯.

చ... మొ,క్కలమున మోకమావిపయిఁ గన్నిడి ...కవిక. ౩. ౧౦౫. రా. వి. ౩. ౮౨.

౨. ఇంగితము, అభిప్రాయము; జాడ.

చ. అమృతకళాంశుతుల్య మగుహారము రాముఁడు సీత కిచ్చె నా,రమణి ధరింప నొల్లక కరంబులఁ దాల్చి నిజేశుఁ జూడ భూ,రమణుఁడు నింతి కన్నెఱిఁగి రాగముతో నగుఁగాక యన్న న,క్కమలదళాక్షి వాయుజుని కంఠమునం దగిలించె వేడుకన్. భా. రా. యు. ౨౬౬౮.

మ.చిగురుంబోఁడియు వానిఁ జూచి తగిలెన్...

క. ఆకన్నెఱిఁగి యచ్చట, నీకన్నియ నుండనీక యిట తెచ్చితిమి...భోజరా. ౩. ౨౩౫, ౨౩౬.

ఆ....కరితురంగ,రథపదాతిచయము రావించుచున్నయా,కన్నెఱింగి కోపకలితుఁడగుచు. వి. పు. ౭. ౪౧౩.

౩. చెఱకులోనగువానిగనుపు, పర్వము. ('పర్వముక్రిందిగుంట' అని శ. ర.)

సీ....కన్ను కనుపు గంటు గను పంచనఁగఁ బర్వ,మమరు...ఆం. భా. ౨. ౭౪.

చ.నలనిభుఁ డీజయధ్వజుఁడె నావిభుఁ డంచుఁ దలంచునంతలో, వలపుల ఱేఁడు కెంపుజిగి పంపుమొగంపుఁబటాణి నూకి క,న్నులు గల వింట నప్పుడు వినూత్నశరావళు లేసి యార్చె...శుక. ౧. ౩౧౨.

౪. (వల మున్నగువాని)రంధ్రము.

(వేశ్యామాతృవర్ణనము.) వ. ... ప్రాఁతవలయునుంబోలెఁ గన్నులు చెదరి...కవిక.౪.౧౧౩.

చ. కన్నులు కన్నులే వలలకన్నులు గా కవి ... దశా. ౨. ౩౨౧.

సీ. చంద్రకమ్ములును లోచనములు రంధ్రముల్ చెన్నొందుచుండును గన్నులనఁగ. ఆం.భా. ౩. ౬౧.

౫. (బండి)చక్రము.

(మన్మథరథవర్ణనము.) సీ.పంకరుహంబులు బండికన్నులు చంపకంబులు నొగ లుత్పలంబు లిరుసు. కు. సం. ౪. ౪౩౯.

౬. వంతెనద్వారము. (శ. ర.)

౭. నెమిలిపురికన్ను, చంద్రకము.

సీ. చంద్రకము కన్ననఁగఁ బరఁగు. ఆం. భా. ౨. ౯౬.

౮. మృదంగాదివాద్యములముఖభాగమున నేర్పఱుపఁబడినవృత్తనీలమండలము. (కరణి); కరణివేయుప్రక్క; బోనమువేయుప్రక్క.

వ...ఎండేనియుం గన్ను వేయుట మృదంగాదివాదిత్రంబులయంద...ఆము. ౪. ౧౮౭.

ద్వి....మద్దెల యూరుఫలకంబునందు, సంధించి బంధించి సప్తతాళముల, 'బంధురగతులుత

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ప్పకయుండ శ్రుతులు, కూడంగఁగుడిచేతఁ గొట్టుచు ముద్ద,కూడు దాపటికంటఁగూడ హత్తించి. ప్రభులిం. ౨౬. పా. ౧౬ పం.

౭. కపటచేష్ట.

సీ....కన్ననఁ గీలనఁ గపటచేష్ట. అం. శే. ౫౫.

కన్నిచ్చకువచ్చు=కంటికింపగు.

వ. భూయిష్ఠంబులగుమృగంబులం దెగఁ జూచి యేచి కన్నిచ్చకువచ్చు పెక్కనంజుడులు చేవడించక కావడించి ప్రొద్దస్తమించునంతకుఁ బఱతెంచునపుడు...పాండు. ౩. ౮౭.

కన్నుండఁగంటిపాపఁ గొనునట్లు:-చూచుచుండఁగనే మోసము చేయుటను దెలుపును.

క. కన్నుండఁగంటిపాపం, గొన్నట్లు మొఱంగి బాలుఁ గొనిపోవుటకున్, అన్నిచు బంధుయుతముగ, మన్నిగొనక యున్న నేటిమాటలు మనకున్. ఉ. హరి. ౫. ౨౭౭.

కన్నుఁగవ=నేత్రద్వంద్వము.

చ. మొలచినకూర్మిఁ గన్నుఁగవ మోడ్చినయప్పుడు...నైష. ౧. ౬౪.

కన్నుగానక=అంధుఁడయి; (గర్వాదులచే) అంధుఁడయి.

గీ. అతనుదర్పాంధకార మంతంతఁ గవియఁ, గన్నుగానక సాధ్వి రాఘవుని దేవి, జనకకన్య జగన్మాన్యఁ జెనక వచ్చి, కన్నుగానక చనెఁ బలుగాకి కాకి. రామా. ౫. ౪౦.

వ. మానసారుండు రాజ్యగర్వంబునఁ గన్నుగానక...శకు. ౨. ౮.

(ఇట్లే 'కన్నుగానఁడు, కన్నుగానమి' మొదలగువ్యతిరేకార్థకరూపములు గ్రహించునది.)

క. తా నెటువలెఁ బెట్టెడునో, నానావిధభోజనములు నాకు నసంఖ్యం, బైనమహాసేనకు ని, క్కాననమున హాని గన్నుగానఁడు సుమ్మీ. వరాహ. ౮. ౧౦౧.

వ. దేవా యీవేళ కావజ్రనాభుండు ప్రాభవాభిమానంబునఁ గన్నుగానమిఁ దన్నుఁదా నెఱుంగ కున్నవాఁడు ... ప్రభా. ౧. ౧౧౪.

కన్నుమిక్కిలివేల్పు=శివుఁడు.

సీ. విన్నేఱు జడఁ బూను కన్నుమిక్కిలివేల్పు ...అచ్చ. భా. ౫. ౭౪ పా.

కన్నులఁగట్టినట్లుండు = ఎదుటఁ గట్టినట్లుండు, ప్రత్యక్షముగా నగపడుచుండు.

ఉ....దీనిమేనికిన్, గానఁగరాదు సాటి యిది కన్నులఁ గట్టినయట్లు తోఁచెడిన్. చంద్ర. వి. ౧. ౨౪.

కన్నులఁగప్పుకొను=కన్నులనద్దుకొను, గౌరవముతోఁ జూచు.

ఉ. నమ్మినవారు పాండునృపనందను లందఱిలోనఁ బెద్దగా, మిమ్మె గణించు ధర్మజుఁడు మీ రటకున్ విజయంబుసేయ వే,గమ్మెను ఱేఁగుదెంచి కడుఁ గన్నులఁ గప్పుకొనుం బదం డనం, దమ్ముని మాట యన్న జవదాఁటని యన్న ససంభ్రమంబుగన్. విజ. వి. ౩. ౧౪౨.

కన్నులఁజూపు=కన్నులకుచూపు, కనఁబఱుచు.

ఉ. ఈనవమేఘముల్ ప్రియుల నేటికిఁ గన్నులఁ జూప వయ్యెయో, యీనగపంక్తు లైన హృదయేశ్వరులం దగ నేల యీయవో, యీనభమంటుగ ట్లయిన నేటికి వేడుకకాండ్రఁ బంపవో, వానలుఁ బండ్లుఁ బచ్చికలు నైపన వేటికి నాకు దైవమా. గంధ. ౬౭.

కన్నులఁబడు=అగపడు, కనఁబడు.

ఉ. అంతటిలో ఋతుధ్వజనరాధిపుమోహనమూర్తి మున్ను గ,న్నంతయుఁ గన్నులంబడిన...కువల. ౩. ౫౭.

కన్నులపండువు, కనుపండువు=నేత్రోత్సవము; ఉత్సవము.

క....అరిగిరి నగరం, బునకుం గన్నులపండువు, జనపదముజనం బొనర్ప జనసంస్తుత్యా. భార. ఆశ్ర. ౨. ౧౮౮.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వ. రెండవకుసుమకోదండుండునుంబోలె విలాసి
నీమండలికిం గన్నులపండువై... నైష. ౧. ౫౯.

చ. పడఁతుకరోమరాజి కనుపండువు నిచ్చు జ
నంబు మాడ్కికిన్. చం. రా. ౩. ౭౬.

కన్నులమ్రొక్కు=నమస్కారవిశేషము.

వ.... శ్వేతద్వీపమండలి తారకస్వామికిఁ గన్ను
లమ్రొక్కు బదరీవనమండలి నారాయణునకు
జోతలు... ప్రబంధ. ౭౭౦.

కన్నులార్చు=కనుసంజ్ఞచేయు.

చ. కనుఁగొని తీవ్రరోషమునఁ గన్నుల నిప్పులు
రాల నోరి నా,వనితకుఁ గన్నులార్ప నిటు
వచ్చినవాఁడవె నిన్నుఁ బట్టి చ,య్యన సమ
యింతు...రుక్మా. ౫. ౨౨.

ఉ. ఒక్కవిటోత్తముండు నను నొందఁగఁ జూ
చినకాంతఁ జూచి వే,ఱొక్కఁడు గన్ను
లార్చుటకు నోర్వక కోపము మీఱి...చిత్ర
భా. ౪. ౫౪.

కన్నులుచల్లనగు=నేత్రానందకరమగు.

ఉ. ఎన్నఁడు చూడఁ గల్గెడునొ యిందుకులా
గ్రణి ముద్దుమోము నా,కన్నులు చల్లఁగా...
కవిరా. ౩. ౬౨.

కన్నువిన్కలితిన్నె=శేషాచలము.

గీ. భయదరభసశరభసముదయముఁ బ్రోచు, సా
హసోదారభూదారచక్ర మచట, జాతివై
రంబు లేక... కన్నువిన్కలిదిన్నె తోఁడు
న్నకతన. ప్రబంధ. ౩౪.

కన్ను(ను)వేయు=దృష్టిప్రసరింపఁజేయు; అభి
లాషకలిగియుండు.

గీ. ఇంతిదోయిట సేసఁబ్రాలెత్తుచోట,గుబ్బపా
లిండ్లక్రేవ గ్రక్కున మురారి,కన్ను వేయు
టఁ గని లజ్జ గదుర బాహు,లెత్తక కరాగ్ర
ములన పై కెగురఁ జల్లె. ఆను. ౬. ౧౩౩.

గీ. లలితలావణ్యతారుణ్యలక్షణముల,నపరలక్ష్మి
యటంచు నయ్యబలమీఁద, నలిననాభుండు
గనువేసినాఁడు...వరాహ. ౧౧. ౫౨.

ఇట్లే:-కన్ను(ను)వైచు.

సీ.ఇది యధర్మముత్రోవ యిది పథప్రచ్యుతి యి
ది యధోగతిహేతు విది యకృత్య. గీ. మని
విచారింప కవనీసురాధముండు, కల్కిచం
డాలకన్యపైఁ గన్నువైచె. శివరా. ౩. ౬౦.

చ. ... నవయౌవనరూపకళావిలాసభా,స్వరుఁ
డగునట్టియొక్క మగవానిపయిం గనువైచి
తేమొ ... కువల. ౩. ౧౦౯.

కన్ను(ను)సన్న=నేత్రసంజ్ఞ.

గీ. దేవగంధర్వదానవాదికులు భక్తిఁ,గన్నుసన్న
లఁ దన కూడిగములు చేయ, నెపుడు పేరో
లగంబుండు నేని చెప్ప, నాకురంగాక్షి మ
హిమంబులసురనాథ. వరాహ. ౧౧. ౪౨.

గీ. అపుడు రుక్మిణికనుసన్న నబ్జముఖులు, రత్న
సింహాసనంబు నారదున కిడిరి. పారి. ౧. ౪౬.

కన్నె(న్నులె)ఱ్ఱచేయు=కోపించు.

సీ. పద ముహూర్తము డాసెఁ బతిచెంత కని
తెల్పు చేడెపైఁ గన్నెఱ్ఱచేసె దేమి. రసిక.
౫. ౧౬౪.

ఆ. తల్లి పాఱవైచి తరల నన్యులపంచ, బ్రతికి
కూఁతపట్టి కౌతుక కీవు, కన్నెఱ్ఱచేసి యు
న్నలఁ గని కాఱు,కూఁత లఱచె దేమి కో
కిలంబ. రసిక. ౪. ౧౯౦.

ఇట్లే:-కన్నెఱచేయు.

ఉ. ... పాటలముల్ గుసుమోదయంబుచేఁ గ
న్నెఱచేసెఁ దిట్టెఁ గలకంఠరుతంబులఁ జూ
తముల్ వృథా, మున్నుగ నన్నిటం గడచి
మోదుగపూవులు విఱ్ఱవీఁగినన్.కవిక. ౪. ౯.

కన్నుకట్టు. వి. (√కన్ను) బాలక్రీడావిశేషము.

సీ. వెన్నెలకుప్పలు కన్నుకట్టు... ప్రబంధ.
౬౧౩.

కన్ను(ను)బొమ్మ(మ), కన్బొమ్మ(మ). వి.
(√కన్ను.) భ్రూవు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉ. మారునివిండ్లసౌరు పలుమాఱును మీఱెడికన్నుబొమ్మలు...ఇందు. ౨. ౧౬౧.

చ. చెలినునువంకకన్నుబొమసింగిణి దిగ్విజయంబుఁ గూర్పఁగాఁ, దొలుతటియించువిల్దునిమితుంటలు చేసి మరుండు ... చంద్రా. ౪. ౧౨౦.

ఉ. పూని ముకుందునాజ్ఞఁ గనుబొమ్మనె కాంచి ... ఆము. ౧. ౪.

క. కడు నవ్వించుచుఁ జెఱఁగులు, ముడివెట్టన్ జేరఁటాండ్రు ముదిత కనుబొమల్, ముడివెట్టె నాలిసిగ్గున ... మనుచ. ౫. ౯౪.

శా. చెండ్లా గుబ్బలు జాళువాతళుకులా చెక్కిళ్లడాల్ సింగిణీ,విండ్లా కన్బొమలు...విజ. వి. ౧. ౧౩౪.

కన్నుమూ(ల్మా)యు, కనుమూయు, కన్మాయు. అ. క్రి. (√కన్ను) ౧. నిద్రించు.

సీ. కదనోత్సవత్వరఁ గనుమూయ నెఱుఁగక కోర్కిమై వేఁబోకఁ గోరువారు. కవిక. ౨. ౧౩౨.

౨. దీర్ఘనిద్రఁ జెందు, మరణించు.

గీ.అమ్మ నేఁజెల్ల యెవతెయో యవల నొక్క,కొమ్మ నాప్రాణవిభు నేలుకొనియె నేమొ,కాకయుండిన ననుఁ జేర రాకయున్నె,యని ప్రలాపించి కనుమూసె నాక్షణంబ. శుక. ౧. ౩౦౬. (చూ. ౩౦౮.)

స. క్రి. కనుగప్పు, వంచించు.

సీ.పన్నీ రనుచు నన్ను బ్రమయించి యక్కటా సలసలఁ గ్రాఁగుక్రొంజమురుఁ జల్లి,కపురంపుఁబలు కంచుఁ గనుమూసి కటకటా బూదిగప్పిననిప్పుఁ బాదుకొల్పి. చంద్రా. ౪. ౧౬౭.

శా....నాఁచేఁ గాదుసుమ్మా ప్రజం,గన్నుల్మూయఁగ. శుక. ౪. ౨౪.

కన్ను(ను)మొగుచు, కన్మొగుచు. అ. క్రి. (√కన్ను.)౧. కనుమూయు, నిద్రించు.

గీ. ప్రహరిఁ దిరుగుట చాలించి భైరవుండు,గవనిమొగసాలయరుఁగుపైఁ గన్ను మొగిచె. కాశీ. ౩. ౨౩౫.

౨. ముకుళించు.

క. మసమసకనయ్యె దిక్కులు,పసి గ్రేపుఁ దలంచి తిరుగఁబడె గూండ్ల శకుం,తసమాజము కలకలము లె,గసె వెదవెడఁ గన్ను మొగిచెఁ గమలవనంబుల్. జై. భా. ౨. ౧౦౧.

కన్ను(ను)మొఱఁగు, కన్మొఱఁగు. స. క్రి. (√కన్ను.) వంచించు, మోసపుచ్చు.

మ. ఎనయంగల్గినకూర్మి భృంగిరిటిఁ గానీ తండుఁ గానీ నికుం,భునిఁ గానీ కయిదండ పట్టుకొని సంభోగేచ్ఛ నంతఃపురాం,గనలం గన్ను మొఱంగి ... భీమేశుఁడు సానివాడ కరుగున్ ధూర్తప్రకారంబునన్. భీమ. ౧. ౧౧౧.

క. అన విని లక్ష్మణుఁ డిట్లనుఁ,గనునట్లుగ నెదుర నిల్వఁగాలేక మమున్, గను మొఱఁగి పాడి దప్పుచు,నని చేసిన నిన్ను శూరుఁ డండ్రే చెపుమా. భా. రా. యు. ౧౩౪౫.

మ. సిరి నొక్కప్పుడు కన్మొఱంగి హరి దన్ జేరన్ బ్రహర్షించును,ర్వరకున్...ఆము. ౧. ౨.

కన్ను(ను)మోడ్చు=కన్ను మొగుచు.

(నిద్రించు.)

గీ. చల్లచూపులకాంతామతల్లి నాదు, తల్లి యలమేలుమంగకై దండఁ గొనుచుఁ,బన్నగనగాధ్యుఁ డే నింత కన్ను మోడ్చు,తఱిని గలలోన నెదుటఁ బ్రత్యక్షమయ్యె. రా. వి.౧.౧౫.

ద్వి. నడురాత్రి యరుదెంచె నరలోకనాథ, కడు డస్సినాఁడవు కను మోడ్తుగాక.రం.రా. బాల. ౩౪ పా. ౨౮ పం.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కన్నుమోడ్పు. వి. (√కన్నుమోడ్చు) కన్ను మూయుట; నిద్ర.

చ. అన విని డెంద మూఁడిల నమ్యోఁడ నించుక నేపు కన్నుమో,డ్పు నెఱపి తాఁ గలం గని యపూర్వతరస్థితి... హ. న. ౨. ౫౩.

కన్నులకచ్చి. వి. (√కన్ను.) బాలక్రీడావిశేషము.

సీ...కన్నులకచ్చి గుడుగుడుగుంచాలు పుంచెనగి తి. హంస. ౩.౧౪౬

కన్నులకలికి(ల్కి). వి.(కన్నులు+కలికి)- కన్నులయందు మనోజ్ఞత కలది- స్త్రీ, ఆఁడుది.

క. అలసం బ్రాయపుఁగన్నుల,కలికికి నుదిమగఁడు బూచి గావున... వేం. పంచ. ౩.౧౯౦.

ఉ. కన్నులకల్కి నీచెలువు కన్నులు చల్లఁగఁ గాంచఁ గల్గినన్, గన్నులు గల్గినందులకుఁ గల్గు ఫలంబులు గాకయుండినన్, గన్నులు కన్నులే పలలకన్నులు గాక...దశా.౨.౩౨౧.

కన్నులమ్రాను. వి.(√కన్ను.)చెఱకు,ఇక్షువు.
(శ. ర.)

కన్నులవింటిజోదు. వి. (√కన్ను.) చెఱకు విల్లు గాఁగలయోధుఁడు, మన్మథుఁడు.

ఉ. కన్నులవింటిజోదుపదకంజములాన చకోరలోచనా. దశా. ౨. ౩౨౧.

ఇట్లే: కన్నులవింటివాఁడు.

ఉ. కన్నులవింటివాఁడ తిగకన్నులదేవరతోడఁ బోరి ... నీలా. ౩. ౧౭.

కన్నులవినుకలి, కన్నువిన్కలి, కనువినుకలి. వి. (√ కన్ను.) చక్షుశ్శ్రవము, పాము.

ద్వి. కన్నులవినుకలి...వసునాథ. ౪. ౧౫౭ హ. ౬పం. ప్రబంధ. ౩౪.

వ. ... ఇది కనువినుకలినెలవుపుట్టుచే వినినిగాఁ జెప్పంబడి జగంబు వెలిఁగిన దగుటం జేసి నీకుం గొంచెంబుగాఁ జెప్పెదిని. యయా. ౩. ౭. (కనువినుకలినెలవుపుట్టు=వాల్మీకి.)

ఇట్లే: కంటివిన్కలి.

వ. కంటివిన్కలివంటపేరింటిగుంటియొకిపిాఁడ. ప్రబంధ. ౨౧౬.

కన్నులవిలుతు(ల్తు)ఁడు. వి. (√కన్ను.)- చెఱకు విల్లుగలవాఁడు- మన్మథుఁడు. ఆం. భా. ౧. ౪౫. ఆం. సం. దేవ. ౧౪.

ఇట్లే: కంటివింటివజీరు. ముకుంద. ౩. ౬౭.

కన్నులవిలుకాఁడు=మన్మథుఁడు.

ద్వి. కన్నులవిలుకాఁడు గ్రాఁచె ధైర్యంబు.విష్ణు. పూ. ౩ ఆ. (శ. ర.)

కన్నెకయ్యము. వి.(√కన్నె.) ప్రథమయుద్ధము.

గీ. ...కన్నెకయ్యం బనంగఁ బ్రథమయుద్ధాఖ్య ... ఆం. భా. ౨. ౨౨౨.

మ....కన్నెకయ్యంబున,ర్థి భవత్పుత్రులపిాఁది కోపమున నుద్దీపింప నేతెంచి ర, య్యభిమన్యుండును ద్రౌపదేయులును మాద్యద్దంతియూథాకృతిన్. భార. భీష్మ. ౧. ౧౧౦.

కన్నెకొమర. వి. ఓషధివిశేషము.

సీ. ... గాడిదగడపర కన్నెకొమర... హంస. ౪. ౧౦.

కన్నెగోరుకోఁత. వి. (కన్నె+గోరు+కోఁత.) కన్యకలగోళ్లుతీయుసంస్కారము. (ఈసంస్కారము కన్యకు పెండ్లిచేయుటకు పూర్వము చేయుదురు. బ్రాహ్మణవైశ్యేతరవర్ణములందు ఈయాచారము కలదు.)

కన్నెబావి. వి. (కన్నె+బావి.) చిన్న బావి.('కోనేటివంటి పెద్దబావి అని కొందఱు' అని-శ.ర.)

కన్నెము. వి. కోడిగుడ్డుకాయ. (శ. ర-కోడియొక్కరెండవజీర్ణాశయము. ప్రా.)

కన్నెఱికర(ర్క)ము. వి. (కన్నె+ఱికము.) ౧. కన్యాత్వము.

చ. కలయనరాదు రామలకుఁ గాములకూటము
లెన్నిచందముల్, గలవవి యన్నియున్ వె
లసెఁ గన్నెటికం బిటు వీటఁ బోయెఁ బెద్ద
లకును పెద్దయై తనరుతండ్రికిఁ దక్కువపా
టు దెచ్చితిం,గుల మెరియించితిన్...హరి.
ఉ. ౭.౯౧. ఆం.భా. ౨.౧౦.

ద్వి. కన్నెరిక మింతయుఁ గడమ కాకుండ.
ప్రభులిం. ౬౯ పా. ౨౦ పం.

౨. వారకన్యల ప్రథమసంగమము.
(కూఁతులు విరక్తలైనందున వేశ్యామాత చింతించుట.) ఉ. ... మందుల నైన నీశ్వర, జ్ఞానము
మాన్పి కామసుఖసక్తులఁ జేసిరయేని యిత్తుఁ
గా,నైనను బుచ్చుకోక కమలాస్యలకన్నెటి
కంబు వారికిన్. కాశీ. ౪. ౪౯.

క. అన్నఁగను మాయుట రోద, సన్నగిలుట
గాఁగిలింత సడలుట సేర్పుల్, సున్నగుట
వరూథినిరతి, కన్నెటికపు రతియుఁ బోలెఁ
గడు నింపాసఁగెన్. మనుచ. 3. ౧౧౭.

ద్వి.కలపినవాఁడవో కన్నెరిక మిడఁగ. పండి
తా. పురా. ౧౧౫ పా.

కన్నెసరులు. వి. బ. (√కన్నె) ధాన్యవిశేషము.
సీ. సంపంగెపూవడ్లు జాజిరాజనములు గంబూర
రాజనాల్కన్నెసరులు. హంస. ౪. ౧౨౮.

కన్య=కన్నియ.
వి. (వివాహముకానిబాలిక.)
ఆం. భా. ౨. ౧౦౬.
విణ. (ప్రథమము, మొదటిది.)
సీ. ధృతిఁ గుంతిమద్రభూపతుల నెయ్యపుఁగన్య
కలనన వాలుఁదూపుల జయించి. రాఘవ.౧.
౭. (రామాయణార్థమున.)

కన్య. సం. వి. ఆ. స్త్రీ. ౧. పెండ్లికానిపడుచు. ౨. పదియేండ్లచిన్నది. ౩. కూఁతురు. ౪. ఆఁడుది ౫. (అలం) ఒకనాయిక. ౬. కన్యారాశి. ౭. దుర్గ. ౮. పెద్దయేలకిI. ౯. వారాహీకందము, నేలతాటిగడ్డ. ౧౦. వంధ్యాకర్కటి, గొడ్డుఆఁగాఁకరI. ౧౧. కలబందI. ౧౨. ప్రేంకణముI.

కన్యక. సం=కన్య.

కన్యస. సం. వి. ఆ. స్త్రీ. ౧. చిటికనవ్రేలు. ౨. కడపటిసోదరి. (నై. ని.)

కన్యసుఁడు. సం. వి. అ. పుం. కడగొట్టుతమ్ముఁడు.

కన్యాకుబ్జము. సం. వి. అ. పుం. ఒకదేశము. న. ఒకపట్టనము. (ఇప్పుడు దీనిని "కనూజ్" అనుచున్నారు.)

కన్యాకుమారి. సం. వి. ఈ. స్త్రీ. దుర్గ.

కన్యాదానము. సం.వి. అ.న. కన్యను వరున కిచ్చి పెండ్లిచేయుట.

కన్యాశుల్కము. సం. వి. అ. న. కన్యకు వెలగా నిచ్చుధనము, ఉంకువ, ఓలి.

కన్యుషము. సం.వి. అ.న. మనికట్టునకు ముంద డుచేయి, పాణి.

కన్రెప్ప=కనుఱెప్ప. (బ్రా)

కన్వేగు. అ. క్రి. (కను+వేగు) కొంచెము తె వాఱు, తెలతెల్లవాఱు.
క. విన వచ్చి దొంగగా యని,యొనరఁగ కొ
బొండకొయ్య నుంచిరి కన్వే,గినవెనుక
తెలిసికొని యచ్చని ననుఁ బొమ్మందు రంచె
యది యట్లుండెన్. శుక. 3. ౨౦౪.

కపటప్రబంధము. సం. వి. అ. పుం. కపటము తోఁ గూడినపన్నుగడ.

కపటము. సం. వి. అ. పుం. న. (కం=బ్రహ్మ గూడ, పటతి = ఆచ్ఛాదించునది.) కైతవము కవుడు.

కపటలేఖ్యము. సం. వి. అ. న. తప్పుపత్త్ర సృష్టిపత్త్రము.

కపటి. సం. విణ. (న్. నీ. న్.) కపటము వాఁడు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కపటించు. సం. అ. క్రి. కపటమెంచు, మోసము చేయఁదలఁచు.

క. విపరీతపుఁగఱవున నే,యుపద్రవము నొంద కుండ నోమినమునికిం,గపటింతురె స పితా య,స్తు పోషక యటన్నమాట చూపఁగ వల దా. వరాహ. ౧౦. ౩౬. ౪౦. రా. ఆ౪. ౧౫౭ పా. ౧౦ పం.

కపటికుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) కపటము గలవాఁడు.

కపటిని. సం.వి.ఈ. స్త్రీ. ఒకానొకగంధద్రవ్యము.

కపటేశ్వరి. సం. వి. ఈ. స్త్రీ. శ్వేతకంటకారి, తెల్లవాఁకుడుకఁ.

కపము. సం. వి. అ. పుం. పసువు. (వై. ని.)

కపర్దకము. సం=కపర్దము.

కపర్దము. సం. వి. అ. పుం. ౧. గవ్వ. ౨. శివుని జడముడి.

కపర్ది. సం. వి. న్. పుం. శివుఁడు.

కపర్దిక. సం. వి. ఆ. స్త్రీ. గవ్వ, వరాటకము.

కపాటఘ్నుఁడు. సం. విణ. (అ.ఘ్నీ. అ.) తలుపు పగులఁ గొట్టువాఁడు. (దొంగ.)

కపాటము. సం=కవాటము.

కపాటసంధికము. సం.వి.అ.పుం.కర్ణరోగభేదము.

కపాటి. సం=కవాటి.

కపాటోద్ఘాటనము. సం.వి. అ. న ౧. తలుపు తెఱచుట. ౨. కుంచెకోల.

కపాలనాళిక. సం. వి. ఆ. స్త్రీ, దారమువడికెడుకదురు, తర్కువు.

కపాలపాణి. సం. వి. ఇ. పుం-కపాలము చేతియందు కలవాఁడు-శివుఁడు.

కపాలభృత్తు. సం. ఖి.త్. పుం-కపాలమును ధరించువాఁడు-శివుఁడు.

కపాలమాలి. సం. వి. న్. పుం-కపాలమాల కలవాఁడు-శివుఁడు.

కపాలము. సం. వి. అ. పుం.న. ౧-శిరస్సునుకాపాడునది-తలపుఱ్ఱె. ౨-నీటిని నిలుపునది-కుండలోనగువాని పెంకు. ౩. యజ్ఞియపురోడాశమును సంస్కరించుమృన్మయపాత్రవిశేషము. ౪. యతిభిక్షుకాదులభిక్షాపాత్రము,బిచ్చపుకప్పెర. ౫. ఇరుతెగలవారు సమానలాభనష్టములతోఁ జేసికొన్న సంధి.

శ్లో. కపాల ఉపహారశ్చ సంతాన స్సంగత స్తథా,
కపాలసంధి ర్విజ్ఞేయః కేవలం సమసంధితః.
హితో. సంధి. ౧౦౭.

౬. గుంపు. న. ౧. గ్రుడ్డులోనగువానిగుల్లచిప్ప. ౨. కుష్ఠరోగభేదము.

కపాలి. సం. విణ. (న్. నీ. న్.) కపాలము గలిగియున్నవాఁడు. వి. న్. పుం. ౧. శివుఁడు. ౨. బ్రాహ్మణకన్యయందు తీవరునివలనఁ బుట్టినసంకరజాతివాఁడు.

కపాలిక. సం.వి. ఆ. స్త్రీ. ౧. కుండలోనగువాని పెంకు. ౨. దంతరోగభేదము.

కపాలిని. సం. వి. ఈ. స్త్రీ. దుర్గ.

కపాలు. వి. మల్లవిద్యాసంబంధ మగుపదునాల్గువిసరులలో నొకటి.

వ. ...ఝాటు ధాణు కపాలు... మొదలైనపదునాల్గువిసరులు...హంస. ౧. ౨౦౬.

కపి. సం. వి. ఇ.పుం. ౧. కోఁతి,వానరము. ౨. పంది, వరాహము. ౩. చిల్లమడ్డి, అందుగుజిగురుతోఁ జేసినధూపద్రవ్యము. ౪. సూర్యుఁడు. ౫. విష్ణువు. ౬. ఉసిరికఁ. ౭. కరంజభేదముఁ. ౮. ఎఱ్ఱచందనముఁ. ౯. పింగళవర్ణము. ౧౦ ఏనుఁగు. ఇ, ఈ. స్త్రీ. ౧. ఆఁడుకోఁతి. ౨. ఆఁడుపంది. ౩. ఆఁడుఏనుఁగు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కపింజలము. సం. వి. అ. పుం. ౧. చాతకము, వానకోయిల. ౨. తెల్లతీతువు, శ్వేతతిత్తిరి. ౩. కముఁజు. (చూ. ఆం. భా. ౨. ౯౪.)

కపిక. సం. వి. ఆ. స్త్రీ. నీలసిందువారము, నల్లవావిలికీ.

కపికందుకము. సం. వి. అ. న. కపాలము, తలపుఱ్ఱె.

కపికచ్ఛుర. సం. వి. ఆ. స్త్రీ. శూకశింబి, దూలగొండికీ.

కపికచ్ఛువు. సం. వి. ఉ. స్త్రీ. దూలగొండికీ.

కపికచ్ఛుఫలోపమ. సం. వి. ఆ. స్త్రీ. జతుక, హింగువృక్షము, ఇంగువచెట్టు.

కపికేతనుఁడు. సం. వి. అ. పుం. అర్జునుఁడు. (ఇట్లే: కపిధ్వజుఁడు, మొ.)

కపికోలి. సం. వి. ఇ. పుం. ఒకజాతిరేఁగు, పెద్దరేఁగుకీ.

కపిచూడ. సం. వి. ఆ. స్త్రీ. ఆమ్రాతకము, అంబాలపుచెట్టు.

కపిచూతము. సం. వి. అ. పుం=కపిచూడ.

కపిజము. సం. వి. అ. పుం. చిల్లమడ్డి, అందుగుజిగురుతోఁ జేసినధూపద్రవ్యము.

కపితైలము. సం. వి. అ. న=కపిజము.

కపిత్థత్వక్కు-(చము). సం. వి. చ్. పుం. ఏలవాలుకము, నూఁగుదోసకీ.

కపిత్థపర్ణి. సం. వి. ఈ. స్త్రీ. చిత్రపత్రికకీ.

కపిత్థము. సం. వి. అ. పుం. ౧-కోఁతులుండునది-వెలఁగకీ. ౨. అభినయహస్తవిశేషము. (నడిమివ్రేలు మొదలగు మూఁటిని ముడిఁచి బొటనవ్రేలిని చూపుడువ్రేలిని కొనలుకూర్చి పట్టునది.) న. వెలఁగపండు.

కపిత్థాస్యము. సం. వి. అ. పుం. గోలాంగూలము, కొండముచ్చు.

కపినామము. సం. వి. న్. పుం=కపిజము.

కపిపిప్పలి. సం. వి. ఈ. స్త్రీ. ౧. రక్తాపామార్గ ఱ్ఱఉత్తరేనుకీ. ౨. సూర్యావర్తము, ప్రొద్దుతి డుకీ.

కపిప్రభ. సం. వి. ఆ. స్త్రీ. దూలగొండికీ.

కపిప్రియము. సం. వి. అ. పుం. ౧. ఆమ్రాతక అంబాళముకీ. ౨. వెలఁగకీ.

కపిరథుఁడు. సం. వి. అ. పుం. ౧-కపి(హను తుఁడు)వాహనముగాఁ గలవాఁడు-రాముఁ ౨-రథమున కపి గలవాఁడు-అర్జునుఁడు.

కపిల. సం. వి. ఆ. స్త్రీ. ౧. కపిలగోవు, పుల్లావు. ఆగ్నేయదిశయందలి యాఁడేనుఁగు. (ఇదిపు రీకమునకు భార్య.) ౩. రేణుక యనుగంధద్ర ము. ౪. ఇరుగుడుకీ. ౫. కలబందకీ. ౬. ఒకజా జలజంతువు. ౭. విద్యుత్తు, మెఱపు. ౮. ఒకజా ఇత్తడి.

కపిలధార. సం. వి. ఆ. స్త్రీ. ౧. గంగానది. ౨. పుణ్యక్షేత్రము.

కపిలఫల. సం. వి. ఆ. స్త్రీ. ఒకజాతిద్రాక్షకీ.

కపిలము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. పింగళవర్ణ గలది. ౨. కపిలవర్ణపుచెంద్రుకలు గలది. (మ ౩. ౮.) వి. అ. పుం. ౧. కుక్క. ౨. చిల్లమ సిహ్లకము. ౩. పింగళవర్ణము. (నీలపీతమిశ్రవ మని కొందఱు. గోరోచనావర్ణమని కొంద ౪. పింగళవర్ణము గలవృషభము, పుల్లయెద్దు.

కపిలాక్షి. సం. వి. ఈ. స్త్రీ. ౧. పచ్చపువ్వుల గుడు, శింశుపకీ. ౨. మృగోర్వారువు, బుడ

కపిలాశ్వుఁడు. సం. వి. అ. పుం. ఇంద్రుఁడు.

కపిలుఁడు. సం. వి. అ. పుం. ౧. అగ్న్యవతార తుఁడును నిరీశ్వరసాంఖ్యప్రవర్తకుఁడును ఒకముని. ౨. సేశ్వరసాంఖ్యప్రవర్తకుఁడు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

విష్ణ్వవతారమూర్తియును కర్దమప్రజాపతికి దేవహూతియందుఁ బుట్టినవాఁడును అగుఒక ప్రసిద్ధముని,కపిలాచార్యుఁడు.౩.సూర్యుఁడు.౪.అగ్ని.

కపిలె. వి. (త. కపిలై.) ౧. ఎడ్లను కట్టి నీరెత్తెడు యంత్రవిశేషము,మోట. (శ.ర,వా.)౨.తూనికజాయి.

(అగస్త్యవర్ణనము.) సీ. సరిగా జగత్ప్రపంచము
తోడ నొకవంకఁ దూనికవచ్చినదొడ్డకపిలె.
వరాహ. ౮. ౮౯.

కపిలోమ. సం. వి. న్, ఆ. స్త్రీ. రేణుక అను గంధద్రవ్యము.

కపిలోమఫల. సం. వి. ఆ. స్త్రీ. శూకశింబి, దూలగొండికి.

కపిలోహము. సం.వి.అ.న.ఆరకూటము, ఇత్తడి.

కపివక్త్రుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) కోఁతిముఖమువాఁడు. వి.అ. పుం-శాపముచేత కోఁతిముఖము వచ్చినవాఁడు-నారదుఁడు.

కపివదాన్యము. సం. వి. అ. పుం. ఆమ్రాతకము, అంబాళముకి.

కపివల్లి. సం. వి. ఈ. స్త్రీ. గజపిప్పలికి.

కపిశ. సం. వి. ఆ. స్త్రీ. ౧.మాధవి,బండిగురువెందకి. ౨. ఉత్కలదేశమునకు దగ్గఱ నున్నయొకనది.౩. చిన్నయెఱ్ఱచీమ.౪.పిశాచమాత,ఒకానొక దేవత.

కపిశము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నలుపుపసుపు కలిసినవన్నె గలది. ౨. ఎఱుపు నలుపు కలిసిన వన్నె గలది-వి. అ. పుం. ౧. ఎఱుపును నలుపును కలిసినరంగు. ౨. నలుపును పసుపును కలిసినరంగు. ౩. చిల్లమడ్డి, సిహ్లకము-న. ద్రాక్షామద్యము.

కపిశితము. సం. విణ. (అ. ఆ. అ.) కపిశవర్ణము గలదిగాఁ జేయఁబడినది.

కపిశీక. సం. వి. ఆ. స్త్రీ. మద్యము. (త్రి. ని.)

కపిశీర్షకము. సం. వి. అ. న. హింగుళము, ఇంగిలీకము.

కపిశీర్షము. సం. వి. అ. న. ౧. కోఁతితల. ౨. మర్దప్రాకారశిఖరము, కోటకొమ్మ. ౩. గోడపైకప్పు, మదురు.

కపీజ్యము. సం. వి. అ. పుం. క్షీరిక, పాలచెట్టు.

కపీతనము. సం. వి. అ. పుం. ౧. అంబాళముకి. ౨. కలుజువ్వికి. ౩. దిరిసెనముకి. ౪.రావికి. ౫. పోఁకకి. ౬. బిల్వముకి.

కపీష్టము. సం. వి. అ. పుం. ౧. రాజాదనము, పాలచెట్టు. ౨. వెలఁగ, కపిత్థముకి.

కపుఁడు. సం. విణ.(అ. ఆ. అ.)నీరుత్రాగువాఁడు. వి. అ. పుం-నీటినిపాలించువాఁడు-అప్పతి, వరుణుఁడు.

కపురపుటనఁటి. వి. (√కపురము.) సప్తపర్ణము, ఏడాకులనఁటికి.

కపురము=కప్పురము. (చూ.)

గీ. సుదతి యొక్కతె కపురంపుసురఁటి విసరె.
పారి. ౨. ౧౨.

సీ. కపురంపుబరణి నిల్కడఁ గన్నక్రొమ్మించు ప
గడపుఁదీప మేల్పసిఁడిబొమ్మ. నీలా. ౨.౨౭.
ఆం. భా. ౨. ౧౬౨.

కపురపుబాగలు=కపురబాగాలు.

గీ. మల్లెపూదండ లింపు శోభిల్లఁ బూని,పండు
టాకులు కపురంపుబాగ లూని. రాజ. చ.
౧. ౧౩౪.

కపురబాగాలు=కర్పూరములోడివక్కపలుకులు

గీ. కేలుదమ్మికిఁ గపురబాగాలుఁ బండుటాకు
మడుపులు నొసఁగి...శుక. ౧. ౩౨.

కపురవీడెము=కర్పూరములోడితాంబూలము.

సీ. కపురవీడెము వెల్తి గానియానొరికిఁ గొఱమా
లినట్టియాగొంటువక్క..గీ...అంచు,వృద్ధవే
శ్యల వగపింతురు...ధూర్తవిటులు ...వైజ.
౩. ౭౨.

కపురసిల. వి. (కపురము+సిల)ఒకమందుదినుసు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. సౌభాగ్యమును నవాసారంబు పెట్లుప్పు కల్లుప్పు పటికయుఁ గపురసిలయు. చికి. ౨. (చి.ని.)

కపురు. వి. సొగసు, శోభ.

సీ. కాసెకట్టిది యేల కపురుగా మైజాఱుచీరఁ దాల్చు మటంచుఁ జిమ్మి రేఁగు. శుక. ౨. ౪౫౬.

ద్వి. కపురంపుఘూసులఁ గమ్మపన్నీటఁ, గపురు మించినయరగనువిచ్చువిరుల. ద్వి. పరమ. ౫. ౩౮౫ పా.

ద్వి.కనలి చూఱలుపట్టి కలగుండుపఱుప,నపుడు పకావకలై పాశె.మెల్లఁ,గపురు మాయుచు హల్లకల్లోల మైన. అ. మ. క. ౩. ౧౮౨ పా. ౩ పం.

కపోతకము. సం. వి. అ. పుం. ౧.చిన్నపావురము. ౨. అభినయహస్తవిశేషము, కపోతము. ౩.సౌవీరాంజనము.

కపోతచరణ. సం. వి. ఆ. స్త్రీ. నలియను గంధద్రవ్యము నిచ్చు ఒక మొక్క, గువ్వగుత్తీ.

కపోతపాలి. సం. వి. ఈ. స్త్రీ=కపోతపాలిక.

కపోతపాలిక. సం. వి. ఆ. స్త్రీ. కొణిగయందలి పావురపుగూఁడు, విటంకము.

కపోతబాణ. సం. వి. ఆ. స్త్రీ. నలి యనుగంధద్రవ్యము.

కపోతము. సం. వి. అ. పుం. ౧. గువ్వ. ౨. పావురము. ౩. పక్షి. ౪. అభినయహస్తవిశేషము. (చాఁపఁబడినవ్రేళ్లుగల రెండు చేతులను ప్రక్కలు కూర్చి బోలుగాఁ బట్టినది) ౫. పావురాయివన్నె, బూడిదవన్నె, ఘూసరవర్ణము.

కపోతవంక. సం. వి. ఆ. స్త్రీ. బ్రాహ్మీ.

కపోతవర్ణి. సం. వి. ఈ. స్త్రీ. చిన్నయేలకీ.

కపోతవృత్తి. సం. వి. ఇ. స్త్రీ. కపోతమువలె ముందుకాలమునకుఁ గూడఁబెట్టుకొనక తత్కాలమునకుఁ గావలసినది గడించి జీవించుట, మీఁదికిఁ గూడఁబెట్టుకొనని మనుగడ, సంచయరహితజీవిక.

కపోతవేగ. సం. వి. ఆ. స్త్రీ. బ్రాహ్మీ.

కపోతసారము. సం. వి. అ. న. నీలాంజనము, సౌవీరాంజనము.

కపోతాంఘ్రి. సం. వి. ఇ. స్త్రీ. గువ్వగుత్తీ.

కపోతాంజనము. సం. వి. అ. న. నీలాంజనము, సౌవీరాంజనము.

కపోతారి. సం. వి. ఇ. పుం. డేగ.

కపోతి. సం.వి.ఈ.స్త్రీ.౧.ఆఁడుపావురము.౨.యూపభేదము.

కపోదా. వి. పెద్దవిల్లు, గొప్పవిల్లు. (చి. ని.)

సీ. ...బల్వగువిల్లు దనరియుండును గపోదాయనంగ. ఆం. భా. ౨. ౨౧౨.

కపోలము. సం. వి. అ. పుం. గండము, చెక్కిలి.

కప్ప. వి. (క. కప్పె.) మండూకము, భేకము.

క. ... కప్పలు, గఱరపరట్కరరవరరగట్టి యఱచెఁ. హర. ౨. ౧౮.

కప్పయెలుఁగుఁబాము=కప్పయఱుపు అఱచెడిపాము;పంచకము.(ఇదిగోముఖవ్యాఘ్రమువంటిది.)

చ. నిను నవలీల దాఁటి ప్రజ నేలకుఁ గోలకుఁ దెచ్చుచున్నయ,ర్జునుఁ దలయెత్తి యైన నటు సూడవు పాండవపక్షపాలి నీ,మన మటుగాన నెప్పుడును మాదెసఁ గప్పయెలుంగుఁబామవై,యునికి యెఱుంగవచ్చె నటు లూఱటగా వరమిచ్చినాఁడవో.భార.ద్రో.౩.౧౦౮.

జ: కప్పకుఱుపు,కప్పచిప్ప,కప్పతాళము,కప్పనాగుసు, కప్పపొక్కు.

కప్పకుఱుపు. వి. (√కప్ప) ఔష్ణ్యముచే అఱ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కాలియందు లేచినబొబ్బ, కప్పపొక్కు.(శ.ర, వా.)

కప్పచిప్ప. వి. (కప్ప+చిప్ప-క. కప్పెచిప్ప.) నీటియందలిగుల్ల, శంబూక, ఆలిచిప్ప.

గీ. కప్పచిప్ప యనంగను గాకిచిప్ప, యనఁగ జలశుక్తి దగు...ఆం. భా. ౧. ౧౬౧.

కప్పడము. వి. (సం. కర్పటః. ప్రా. కప్పడ. క. కప్పడ. త. కప్పడం.) చినిఁగినబట్ట; బట్ట.

క. కడవసములుఁ గోలలుఁ గ,ప్పడములు వీరల ధనంబు పరికింపఁగ నె,క్కుడి దేశికు లని వగపక ... భార. ఆది. ౭. ౨౨౪.

సీ. కప్పఁగప్పడమును గస్తూరియును గాటుకయు నివేదింతుము గాళి నీకు. పారి. ౨. ౩౪.

గీ. సేల యనఁ బుట్ట మనఁగను జీర యనఁగఁ, గప్పడ మనంగఁ గోక నాఁ గట్టన మన,వస్త్రనామంబు చెలఁగును...ఆం. భా. ౨. ౧౪౧.

కప్పతాళము. వి. (కప్ప+తాళము.)ముద్దబీగము.

కప్పనాగు(వు)రు. వి. (కప్ప+నాగురు.) చిఱుకప్పకాటుచేత పసులకుఁ గలిగెడువిరేచనరోగము.

ద్వి. ... కప్పనాగురు. నవనాథ. ౧. ౮౦ పా. ౨ పం.

ఆ. నరిడి పుప్పు కప్పనావురు కడుపూఁద, యదురుఁద్రిక్కు యనఁగ నడరి...హరి. పూ. ౬. ౮౪.

కప్పపొక్కు=కప్పకుఱుపు. (వా.)

కప్పము. వి. కరము, పన్ను; కానుక.

సీ. ... పరమండలంబులధరణిపతుల, నదిమి కప్పంబుల ముదముతోఁ గొనుచును... భార. ఆది. ౧. ౭.

సీ. ఏఁటేఁటఁ గప్పంబు లిచ్చి వర్ధిల్లిరి సౌవీరసౌరాష్ట్రనగరనృపులు. విక్ర. ౮. ౬౦.

మ. గజతాఘోటకహాటకప్రముఖముల్ గప్పంబు లొప్పించుచున్, విజితారాతులు మ్రొక్కు... హరి. పూ. ౧. ౧౬.

కప్పరపడు. అ. క్రి. (కప్పరము+పడు.)తొందరపడు.

క. అప్పుడు చతురంగంబుల,కుప్పలు కులగోత్రగరిమఁ గొంచెపఱుపఁగా, నుప్పొంగి మానసంబులఁ, గప్పరపడి భూతములు జిఘత్సావేతున్. జై. భా. ౪. ౧౯౩.

ఆ. కాశి పోయెద నని కప్పరపడ నేల. వేమన. ౧. ౪౧. (బ్రౌ. పా.)

కప్పరపాటు. వి. (√కప్పరపడు.) సంభ్రమము, తొట్రుపాటు.

ఉ. కప్పరపాటుతో నతనిఁ గన్గొని కన్గొనలందు జాలుగాఁ, జిప్పిలుహర్షబాష్పములచేఁ బదమార్జన మాచరింపుచున్. రంగా. ౧. ౭౦. భాగ. ౬. ౩౩౨, ౧౦. పూ. ౨౮.

కప్పరము. వి. సంభ్రమము, తొట్రుపాటు.

జ: కప్పరపడు, కప్పరపాటు.

కప్పలి. వి. (ప్రా. కప్పర. త. కప్పల్.) నాక; నాకాభేదము.

క. చెప్పెడి దేమిఁక నొకచో, దెప్పర మగును కుజీను దిగనైచిన వే,నెప్పుకొని కదలకుండెడు,కప్పలితీరునను దేరు గదలక నిలిచెన్. శుక. ౨. ౧౧.

సీ. విరహాంబురాశి దాఁటి రథాంగములు బోరగిలనిడ్డపసిఁడికప్పలి యనంగ. గీ. నేత్రపర్వమయ్యె నిర్జరాధీశదిక్కుండలంబు భానుమండలంబు. పరమ. ౩. ౨౫౦.

మ...కుంకుమరజఃకస్తూరికాద్రవ్యముల్, శరధిం గప్పలిజోగులన్వీరివిగా సామాన్లఁ దెప్పించునే,ర్పరి యా వైశ్యకులోత్తముం డవచితిప్పం డల్పుఁడే యిమ్మహిన్. హర. పీఠి. ౨౭.

కప్పారు. అ. క్రి. (కప్పు^{2}+ఆరు.) నల్లనగు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉ. తోరము లయ్యెఁ జన్నుఁగవతోన తొడల్
...కుచాగ్రతలంబులతోన యూరుగ,ప్పారె
... కు. సం. ౩. ౨౬౭.

సీ. తీఁగలు కప్పార మూఁగి యాలతి సేయుభృం
గమాలికలకు బెదరి బెదరి. దశకు. ౯. ౩౭.

సీ. కప్పారు రేణువు గమలాప్తబింబంబు రాహు
మండలమునరమణఁ గప్పఁ, జెల్లనిరజముశో
భిల్లు సంగ్రామరంగమునకుఁ దగు మేలుకట్టు
నట్లు. భార. భీష్మ. ౧. ౨౪౨.

కప్పిడు=కప్పు^{1}. స. క్రి. (కప్పు^{1}+ఇడు.)
(దాఁచు.)

క. త ప్పేమి శేనిమాన్యుని, నొప్పించెద నెందు
నీవినోదము గలదే,కప్పిడఁగ నేల యొప్పమి,
నిప్పుడ యెఱిఁగింపు కలిగె నేని మహాత్మా.
శేష. ౪. ౩౭.

కప్పిపుచ్చు. స. క్రి. (కప్పి+పుచ్చు.) మఱుఁగు
పఱుచు, దాఁచు.

సీ. జాగరోద్భూతదృగ్రాగంబు మాణిక్యకర్ణకుం
డలదీప్తిఁ గప్పిపుచ్చు. నైష. ౧. ౭౪.

గీ. కల్లతనములు పలుమాఱుఁ గప్పిపుచ్చు,నట్టినా
మీఁదఁ జంపంగ నలుగకున్నె. కాశీ. ౪. ౯౦.

వ. అప్పాటం బ్రతిభవనంబునఁ బాటిల్లుచీకటితె
ప్పు కప్పిపుచ్చనేరవుపడకుండునట్లుగాఁ బ్ర
కాశించినన్ ... హర. ౫. ౫౬.

కప్పిరి. వి. (కప్పు^{2}.) ౧. నలుపు.

(గర్భిణీవర్ణనము) గీ. నునుకుచంబులు పైఁ బచ్చ
సెరలు వాఱె, తుదలఁ గప్పిరి వొలుపారఁ గ
దిసి బలిసె. కు. సం. ౧౦. ౪౦౩.

౨. కొంచెపాటిచీకటి. (శ. ర.)

కప్పు^{1}. స. క్రి. (త. కప్పు.) ౧. ఆచ్ఛాదించు; మ
ఱుఁగుపఱుచు, గోపనము చేయు.

సీ. కరతలయుగళి వక్త్రములు గప్పక విన్నపంబు
లకొఱకు దిక్పతులు సేగ. కాళ. ౨. ౪.

వ. అని కప్పి పల్కంబోయి బయల్పడఁ బలికి
వెలవెలఁ బాఱుచు...కు. సం. ౫. ౬౦౫.

సీ. ఏచినతలపోఁత దాఁచెద మంటిమా నిట్టూర్పు
గాడ్పులు రట్టుసేయుఁ,గడలేనిప్రేమంబు గ
ప్పెద మంటిమా పులకాంకురంబులు పుఱుగు
చెప్పు. వరాహ. ౪. ౧౭.

ఉ. చెప్పుము నిర్వికార సరసీరుహగర్భకుమార
యేమియుం, గప్పక నాకు నీకృతయుగంబున
నీకనుఁగొన్న చిత్రముల్. వరాహ. ౧. ౯౦.

౨. ఆచ్ఛాదకముగాఁజేయు.

సీ. పులికళాసంబు గప్పుదురు పాఱఁగ మీఁద వి
ద్యాధరాంగనావిటగణంబు. హర. ౫. ౧౦.

౩. చుట్టుకొను, పరివేష్టించు.

క. అప్పుడు దెలిసియు మదిలో, ముప్పిరిగొనుపు
త్రమోహమున సకియలు తేన్, గప్పుకొని
వెంట రాఁగా, నప్పావనచరిత మహితలాధి
పుకడకున్. సారంగ. ౩. ౪౩.

౪. బంధించు, మూయు.

క. పలుకఁ డసత్యము దూఱం, బలుకఁడు బెట్టిద
ముగాఁగఁ బలుకఁడు వాదం,బులకుఁ జొరఁ
డు వాణి యనం, గలవాకిలి యట్టిబుధుఁడు
గప్పం జాలున్. భార. శాం. ౫. ౩౨౨.

క. కప్పె నన మూసె ననుచుం, జెప్పంబడుఁ గవుల
చేత...ఆం. భా. ౩. ౧౩౧.

అ. క్రి. పర్వు, వ్యాపించు; క్రమ్ము.

ఉ. ఆవనజాస్యహస్తతలజారుణదీప్తులఁ గూడివ
చ్చుపు,ష్పావళిమీఁద నీసుతనుజామలరోచు
లు గప్పి యొప్పె సం, ధ్యావిరళోద్గతప్రకట
తారుణదీప్తులలోనఁ బొల్చుతా,రావళిమీఁ
దఁ బర్వనమృతాంశుకరప్రకరాభిరామమై.
కు. సం. ౫. ౫౦౫.

మహాస్రగ్ధర. అమరేంద్రారాతు లిట్లాహవము
మున నేయంగఁ దత్తీక్ష్ణబాణౌ,ఘము ఘో
రంబై సురానీకముపయిఁ బెలుచం గప్పినం
జూచి ... భార. ఆది. ౨. ౨౨.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వి. ౧. ఆచ్ఛాదనము.

సీ. లోలఁగుపయ్యెదకప్పుదూసియాడెడుచొప్పు
వెడవీడు నెఱిగొప్పువిరులయొప్పు. దశా. ౯.
౩౩.

౨. ఇంటిపైకప్పు.

సీ. కఱవు గేస్తులయిండ్లకప్పు నేఁతలయంద సుడి
వడి కలఁగుటల్కడుఁగులంద. అచ్చ. రా. బాల.
౪౮.

౩. మఱుఁగు, అడ్డపాటు. ఆం. భా. ౧. ౮౬.

కప్పు దేఱినవడపప్పు=పొట్టుతీసినవడపప్పు.

సీ. గోస్తనీమృదుగుళుచ్ఛస్తోమములతోడఁ గప్పు
దేఱినవడపప్పులోడ. ఆము. ౨. ౮౩.

జ: కప్పిడు, కప్పిపుచ్చు, కప్పుకొను, కప్పుడు,
కప్పుదెంచు, కప్పుబల్ల.

కప్పు^{2}. వి. (క. కప్పు. త. కఱుప్పు.) ౧. నలుపు.

సీ. ...కప్పు కం దనఁగను నొప్పుఁ గృష్ణ, వర్ణంబు
... ఆం. భా. ౧. ౧౦౯.

౨. చీకటి.

చ. తనపయి రాజు రా వెసఁ బతంగుఁడు కాలవ
శార్తి నేఁగుచో, మునుకొని కప్పుమూఁకయు
ను ముట్టె... హ. న. ౪. ౫.

౩. దంతక్షతము.

చ. అరయ రజోరుణావరణ యయ్యుఁ బ్రియుం
బగ లెల్లఁ గూడి తత్కరజసమృద్ధి మీఱ
నది దా నతిరాగిణి యంచుఁ గల్వ లో, నర
యఁగ యోజితాధరదళాంచలయై ముఖము
ద్రఁ గాంచి తా, మరకొమరాలు మాటె నళి
మండలిపేరిటికప్పులన్నియున్. హ. న. ౪. ౯.

విణ. నీలము, నల్లనిది.

గీ. ఉప్పరము పేర నొప్పెడుకప్పుటనఁటి, నుప్ప
తిలి చుట్టురాలినకప్పురంపుఁ, గుప్పలో యన
మందారకోరకాభఁ, దారకావళు లంబరస్థ
లిని నెరసె. ఉ. రా. ౪. ౧౫౫.

వ. ... నీలకంఠంబులపింఛంబులయొప్పు తప్పక
చూచి విప్పుగలకప్పు మొగు లనుదిగులున...
ఉ. రా. ౬. ౨౪.

జ: కప్పారు, కప్పిరి, కప్పుఁగుత్తుకపుల్గు, కప్పుఁ
గుత్తుకవాఁడు, కప్పుఁదెరువుజాణ, కప్పుఁద్రోవరి,
కప్పుఁజైదువ, కప్పుమల, కప్పుమేనిగాము, కప్పు
రా, కప్పెక్కు.

కప్పుఁగుత్తుకపుల్గు(లుగు). వి. (కప్పు^{2} + కుత్తుక
+ పుల్గు) నీలకంఠము, నెమిలి.

సీ. కప్పుఁగుత్తుకపుల్గుగములపెల్లు దొలంగెఁ దెలి
మొగుల్ సదల నేత్రైఱఁ జెలంగె. అచ్చ. రా.
కిష్కిం. ౬౯.

ఇశ్లే:-కప్పుమెడపుల్గు-అచ్చ. రా. బాల. ౧౧౯.

కప్పుఁగుత్తుకవాఁడు. వి. (√కప్పు^{2}) శితికంఠుఁ
డు, శివుఁడు.

సీ. కప్పుఁగుత్తుకవాఁడు గాలిమేఁతరియందెజో
టివాఁ డరమెయిజోటివాఁడు. అచ్చ. రా.
బాల. ౧౩.

కప్పుఁదెరువుజాణ. వి. (కప్పు^{2} + తెరువు + జాణ)
కృష్ణవర్త్మ, అగ్ని.

గీ. నిప్పుకలు వెట్టి రవులింపఁ గప్పుఁదెరువు, జాణ
మంటలు నెదచల్లఁ జాగె మిగుల. అచ్చ. రా.
సుం. ౧౬౬. ఆం. సం. దేవ. ౧౯.

ఇశ్లే:-కప్పుఁద్రోవదొర.

ఉ. ... వేఁడివేల్పునా, నొప్పెడుకప్పుఁద్రోవదొర
యున్ వలి స్రుక్కి హసంతికాచ్ఛలం, బుప్ప
తిలం గురాశముల నొందెడుపాన్పులక్రింద
వర్తిలున్. సమీర. ౨. ౧౦౫.

కప్పుఁద్రోవరి. వి. (√కప్పు^{2}) కృష్ణవర్త్మ, అగ్ని.
సాం. ని. దేవ. ౧౨.

ఇశ్లే:- కప్పుఁదెరువరి (శ. ర.)

కప్పుకొను. అ. క్రి. స. క్రి. (√కప్పు^{1}) క్రమ్ము.

గీ. కన్నుఁగవలందుఁ దిమిరంబు గప్పికొనిన.
దశా. ౨. ౬౦.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. పటుదీర్ఘతరజటాపటలంబు ముడివీడి కన్నుల
కడ్డమై కప్పికొనఁగ. దశా. ౧. ౧౭౮.

క. అప్పుడు వారలయొడలం, దొప్పెడుకస్తూరి
గంధ ముర్వీసురులం, గప్పుకొనంగ నొగి
న్వా, రప్పద్మదళాక్షుఁ జూచి యని రీరీతిన్.
వేం. మా. ౧. ౧౪౦.

క. అప్పయుఁ బరిజనములుఁ దనుఁ, దప్పక కనుఁ
గొనుచునుండఁ దగవేది కరం, బొప్పనితమ
కము చిత్తముఁ, గప్పికొనుట నుత్తలంబు గ
దురఁగ నచ్చోన్. భార. విరా. ౨. ౩౬.

స. క్రి. ఆచ్ఛాదించు; మఱుఁగుపఱచు.

క. అందఱుఁ గృపార్ద్రవీక్షా, మందరుచిం గప్పు
కొని యమానుషమహిమన్, జెంది ముద మం
ది రాజపు, రందరుఁ డతఁ డూరుసేరె రాజీవ
ముఖీ. శుక. ౧. ౨౫౨.

సీ. కప్పుకో నేల బంగారమా పువుబంతు లవి
సువర్ణలతోదయములు సుమ్ము. కవిరా. ౧. ౮౧.

గీ. గరిమ నదు లెన్ని గలిసినఁ గప్పుకొనుచు, జల
ధి గనుపట్టుకీతి సంచారిభావ, సంచయము
లెన్ని గలిసిన మించనీక, తాన కనుపట్టుభా
వంబు స్థాయి దలఁప. నరస. ౩. ౫.

కప్పుటైదువ. వి. (కప్పు^{2} + ఐదువ.) కాళి, పార్వతి.

సీ. గెలుపుపేరువజీరుఁ గినిసినకప్పుటైదువరాచ
సెంచు మాదొడ్డివేల్పు. ప్రబంధ. ౧౬౦. (క
ప్పుటైదువరాచసెంచు=శివుఁడు.)

కప్పుడు. వి. (√కప్పు^{1}.) ఆచ్ఛాదనము. (శ. ర.)

కప్పుదెంచు. అ. క్రి. (√చెప్పు^{1} - స్వార్థమున 'తెంచు') క్రమ్ము.

ఉ. ఉఱుముచు నెల్లెడం బిడుగు లుగ్రగతిం బడ
ఘోరమూర్తియై, యటిముటేఁ గప్పుదెంచువి
లయాభ్రముచాడ్పున... భార. ద్రో. ౧. ౮౯.

కప్పుబల్ల. వి. (√కప్పు^{1}) ద్వారముమీఁద గొడుగు బల్లతన్ను బల్లలకునడుమనుండెడుపలక. (శ. ర.)

కప్పుమల. వి. (√కప్పు^{2}.) కాటుకకొండ, అంజనాద్రి. (శ. ర.)

కప్పుమేనిగాము. వి. (√కప్పు^{2}.) శనిగ్రహము. (శ. ర.)

కప్పురగంది. వి. (√కప్పురము.) కర్పూరమువలె పరిమళించు శరీరముగలస్త్రీ; స్త్రీ.

ఉ. ...వేలుపుం, గప్పురగందు లెక్కిరి ధగద్ధగితో
న్నతహర్మ్యరేఖలన్. పారి. ౩. ౧౧.

క. అప్పుడు దా శిశిరవిధిన్, నిప్పులఁ బొరలించి
నట్లు నెమ్మదిఁ బొగులన్, ముప్పిరిగొనువేసట
నా, కప్పురగందులను గినుకఁ గనుఁగొని పలి
కెన్. చంద్రా. ౪. ౧౬౬.

('కప్పురగంధులు' అనికొన్నిచోట్లఁ గనఁబడుచున్నది. అపుడు అది మి. వి. గా గ్రహింపఁదగు నని తోఁచుచున్నది.)

కప్పురపుటనఁటి. వి. (√కప్పురము) కర్పూరకదళిక్.

వ. ...ఉప్పరంబు నంటుకప్పురంపుటనంటి గు
ప్పు మనన్ గప్పుతావులకుఁ దావలం బగు
తావుల... ఉ. రా. ౬. ౨౪.

ఇట్లే:-కప్రపుటనఁటి, కప్రపనఁటి.

మ. బలుకప్రంపుటనంటికప్పురపుఁ దిప్ప ల్గప్పి
యుప్పొంగుజా, ల్గలగొజ్జంగలనీరు సజ్జకప్పుఁ
గేళాకూళికిన్ డిగ్గి... వసు. ౧. ౧౩౯.

క. కప్పంగొప్పులఁ జన్నుం, గప్పుల మొగములు
నొడళ్లఁ గప్పిన మెఱుఁగుం, బుప్పొడి విదిరిచి
కొని మఱి, యప్పడఁతుక లరిగి కప్రపనఁటు
లచెంతన్. యయా. ౪. ౨౮.

కప్పురపుబెండ. వి. (√కప్పురము.) ఒకజాతి బెండ, గంధమూలముక్. (శ. ర.)

కప్పురపువంగ. వి. (√కప్పురము). ఒకజాతి వంగ, కూటవార్తాకిక్. (శ. ర.)

కప్పురభోగి. వి. (కప్పురము + భోగి) సస్యవిశేషము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ద్వి. పాలుపు నైకొనక కప్పురబోగి వేఁగె. విష్ణు. పు. ౩ ఆ. (శ. ర.)

(బ) ధాన్యవిశేషము.(వృత్తియం దేకవచనాంతము.)

ఉ. కప్పురబోగిపంటకముఁ గమ్మనితాలుపు సాజ్జపిండితో, నొప్పులుగా భుజించిరి...భీమ. ౨. ౧౩౯.

కప్పురమద్ది. వి. (కప్పురము + మద్ది). ఒకజాతి మద్దిః.

వ. ఇప్ప కప్పురమద్ది గద్దగోరు గోరంట వెలమయులిమిరి... మొదలుగఁ బెక్కు తెఱంగుల మ్రాఁకులు...పి. శకుం. ౨. ౧౮.

కప్పురము=కపురము, కప్రము, గంబుర, గంబురము, గంబురా, గంబూర, గంబూరము.వి.(సం. కర్పూరః.ప్రా. కప్పూరో. క. కప్పుర.) కర్పూరము. (వృత్తియందు హల్లుపరమగుచో వికల్పముగా 'ము' వర్ణలోపము.)

గీ. కప్పురంబు జవాదియుఁ గలిపి యిడ్డ,కలపమలఁదఁగ నెన్నఁడు గలుగునొక్కొ. నీలా. ౧. ౧౦౫. ఆము. ౬. ౬౨.

సీ...కపురము కప్రము కప్పురమ్ము, సిరము గంబూర గంబుర గంబురా గంబురమ్ము గంబూర మ్మన మ్మను ఘన,సారము...ఆం. భా. ౨. ౧౬౨.

కప్పురగందము = కర్పూరముతోఁ గలిపినచందనము.

సీ. మంచిపున్నమచందమామవెన్నెలచంద మొందుకప్పురగంద మొఱపునెఱప. ఉ. రా. ౪. ౨౫౮.

కప్పురవీడియ(డె)ము=కర్పూరముతోడి తాంబూలము.

చ. కలికివరాటరాజడప గప్పురవీడెము వెట్టె నవ్వుచు,న్నలునడపంబువానికి ఫణాధరవల్లిదళాంతరంబునన్,బలితపుఁదేలు మైనమునఁ బన్ని...నైష. ౬. ౧౮౧.

ఉ. ...తేనెమోవిపైఁ, గప్పురవీడియంబుజిగి కస్తురిబొట్టును...దశా. ౯. ౨౨౦.

కప్పురబాగలు=కర్పూరముతోడివక్కపలుకులు.

ఉ...భోజనం బిడున్, గట్టెఁడు తెల్లనాకులును గప్పురబాగలు నిచ్చు నిచ్చలున్. శశాం. ౨. ౭౦.

కప్పురపుబాగములు = కప్పురబాగలు. శశాం. ౩. ౧౦౫.

జ: కపురపుటనఁటి, కపురము, కపురసిల, కప్పురగంది, కప్పురపుటనఁటి, కప్పురపుబెండ, కప్పురపువంగ, కప్పురబోగి, కప్పురమద్ది, కప్రము.

కప్పురా(రాయి). వి. (√కప్పు^{2}.) నీలమణి, ఇంద్రనీలము.

సీ. నిండుచందురునిగ్గు వెండిమేలందెలు కప్పురాసంతనయొప్పటూరిజ. ప్రబంధ. ౫౩.

సీ. కప్పురా లనఁగను గనుపట్టు నీలముల్...ఆం. భా. ౨. ౨౪౭.

కప్పెక్కు. అ. క్రి.(కప్పు^{2}+ఎక్కు) నలుపెక్కు.

క. కొప్పును రోమావళియుం,గప్పెక్కెను మోవిఁ బాదకమలంబులఁ గెం,పుప్పతిలెఁ బిఱుఁదుఁ గుచములు, నప్పడఁతికి మిగులఁ బొదలె యౌవన మైనన్. వరాహ. ౯. ౧౦౦.

కప్పెట. వి. పక్షివిశేషము.

సీ. వంగపండును గోరువంక కప్పెట పొట్టిపిట్ట పావురము...సుద. ౩. ౧౯౮.

కప్పెర.వి.(సం.కర్పరః.ప్రా.కప్పరో.త. కప్పరై.)

౧. కపాలము, పుఱ్ఱె.

గీ. తనరును గరోటి కప్పెర పునుక పుఱ్ఱె,పుచ్చెయన...ఆం. భా. ౨. ౧౩౩.

చ. కఱచినపీనుఁగు న్వెడఁదకప్పెరయు న్మోలఁ బచ్చితోళులున్...హ. హరి. ౨. ౧౨౬.

౨. భిక్షాపాత్రము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గీ. బిసరుహాసనుపుత్రియకప్పెర ధరించి. హర. ౫. ౫౪.

చ. కరమునఁ బట్టి భిక్షఁ గొనుకప్పెర గొప్పది గాదు నానెఁడొ,టరుదు...చెన్న. ౫. ౨౮౯.

సీ. కరమూలముల వ్రేలుకప్పెరల్ జోలెలు భద్రరుద్రాక్షమైపథ్యకములు. కాళ. ౮. ౫౮.

౩. కుంపటి.

క. మొగమున మసిబొట్టులు కర,యుగమునఁ గప్పెరయుఁ గత్తియుఁ వ్రేలునెఱుల్, దిగమ్రింగెద ననుపలుకులుఁ,దగఁ జేరఁగనలయుఁ గేళిధామంబునకున్. శుక. ౨. ౧౬౮.

గీ. అనుచుఁ దద్భూసురుం డెంచునంతలోన, సురియ నిప్పులురాలుకప్పెరయు మొగము, మీఁద మసిబొట్లు మించ నమ్మెలఁత రాఁగ. శుక. ౨. ౧౯౨.

కప్యాఖ్యము. సం. వి. అ. పుం. చిల్లమడ్డి,అందుగు బంకతోఁ జేసిన ధూపద్రవ్యవిశేషము.

కప్రము=కప్పురము. (చూ.)

చ...కప్రపుఁ,వలపులు మీఱ...ఆను. ౧. ౬౧. నీలా. ౧. ౫౬. ఆం. భా. ౨. ౧౬౨.

కప్రవీడియము=కర్పూరముతోఁ గూడిన తాంబూలము.

గీ. అచ్చరలు నందనంబునఁ దెచ్చుకొనుసు,రాగసుమములు హర్మ్యవాతాయనముల,చెంతఁ గాలూఁది తత్పురస్త్రీల కొసఁగి,వేఁడి కొని పోవుదురు కప్రవీడియములు. చారుదేష్ణచరిత్రము. (శ. ర.)

జ: కప్రములక.

కప్రములక. వి. (కప్రము + ములక.) కప్పురపు వంగకీ.(శ.ర.)

కఫకూర్చిక. సం. వి. ఆ. స్త్రీ. లాల, చొంగ.

కఫణి. సం. వి. ఇ. పుం. ఇ,ఈ. స్త్రీ. కూర్పరము, మోఁచేయి.

కఫము. సం. వి. అ. పుం. శ్లేష్మము, తెమడ.

కఫవర్ధనము. సం. విణ. (అ. ఈ. అ.) కఫమును బెంచునది. వి. అ. పుం. పిండీతకవృక్షము, మంగకీ. న. కఫముపెరుఁగుట.

కఫాంతకము. సం. వి. అ.పుం.తుమ్మకీ.

కఫారి. సం. వి.ఇ.పుం. ౧.సొంటి. ౨. మిరియాలు. (ఇట్లే కఫవిరోధి, వె.)

కఫి. సం. విణ. (న్.నీ.న్.) కఫరోగముగలవాఁడు.

కఫేలువు. సం. వి. ఊ. పుం. శ్లేష్మాతకము,విరిగికీ.

కఫోణి. సం=కఫణి.

కబంధము. సం. వి. అ. పుం. న-ప్రాణవాయువుచే బంధింపఁబడునది-తల తెగినను ప్రాణవాయువులు గలిగి ఆడెడు మొండెము,అట్టి. పుం-నీరుదేనియందుబంధింపఁబడునో అది- ౧. ఉదరము, కడుపు. ౨. మబ్బు. ౩. సముద్రము. న-ప్రాణవాయువుల నిలఁబెట్టునది-జలము.

కబంధుఁడు. సం. వి. అ. పుం. ౧. వనవాససమయమున రామునిచే హతుఁడైనయొకానొక రాక్షసుఁడు. ౨. రాహువు.

కబ(వ)రము. సం. విణ.(అ.ఆ.అ.)౧. సంపృక్తము, మిశ్రము, కలిసినది. ౨. నానావర్ణములుగలది, వివిధమైనరంగులుకలది. వి. అ.పుం. న. ౧. ఉప్పు. ౨. అమ్లము, పులుసు.

కబ(వ)రి. సం. వి. ఈ. స్త్రీ. ౧. కేశవేశము, కొప్పు. ౨. వాయింట, ఖరపుష్పకీ.

కబరిక. సం. వి. ఆ. స్త్రీ=కబరి.

కబరీభరము. సం. వి. అ. పుం. దట్టమగుకొప్పు.

కబళనము. సం. వి. అ. న. కబళించుట.

కబళము. సం. వి. అ. పుం. న. ౧. గ్రాసము, కడి, అన్నమమున్నగువానిముద్ద. ౨. మత్స్యభేదము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కబళించే. సం. స. క్రి. ౧. మ్రింగు.

సీ. కైరవాకరములగర్వంబు కబళించి కమలషండములకుఁ గాంతి యొసఁగి. మార్క. ౨. ౧౮౯. (ఇట 'పోఁగొట్టి' అనిభావము.)

౨. గ్రహించు, పట్టుకొను.

ఉ...తొండమున నవ్వలిచన్ గబళింపఁ బోయి ...మనుచ. ౧. ౪.

సీ. అంగుళంబుల నల్ల నలకలు గబళించి కెమ్మోవి యాని యెక్కింతుఁ గాయ్యు. భార. విరా. ౨. ౩౧౦. కాశీ. ౫. ౧౯౩.

కబళితము. సం.విణ. (అ. ఆ. అ.) ౧. మ్రింగఁబడినది. ౨. భుక్తము, తినఁబడినది. ౩. వ్యాప్తము, పర్వినది. ౪. గృహీతము, పట్టుకొనఁబడినది.

కబళితవంతుఁడు. సం. విణ. (త్. వతీ. త్.) కబళించినవాఁడు.(సౌందర్యలహరి. ౨౯.)

కబాడము. వి. ఎడ్లమీఁదవేసి తెచ్చెడుకసవులోనగువానిజంటమోపు. (శ. ర.)

కబాయి(యీ)=కబ్బాయి. వి. (హిం. కబా.క. కబాయి. త. కపాయ్.) అంగీ.

సీ. నవపుష్పవనము నానామణుల్ గ్రుచ్చినపచ్చపట్టుఁగబాయిబాగు నెఱప. కళా. ౫. ౧౪౯.

రగడ. చాదరలు పైఠిణులు చక్కనికబాయీలు,నడరుచిళ్లానితేంట్లమరుబూర్నీసులును. హంస. ౫. ౩౫౬. (శ.ర.పా.)

కబురు. వి. (హిం. ఖబర్.) ౧.వృత్తాంతము.౨.దంభము.

సీ. వృత్తాంతదంభము ల్వెలయును గబురన... ఆం. భా. ౩. ౫౩.

కబ్బపుఁగూరుప(ర్ప)రి. వి. (కబ్బము+కూరుపరి.) కావ్యకర్త, కవి.

గీ. బంట్లు కబ్బంపుఁగూర్పరు ల్పాళెగాండ్రు. నీలా. ౨. ౪౯.

ఇశ్లే:-కబ్బపుఁజేఁతరి. సాం. ని. మాన. ౬.

కబ్బము. వి. (సం.కావ్యమ్.ప్రా.కబ్బమ్.త.కాప్పియమ్.)కావ్యము, ప్రబంధము.

గీ. మునుపు మా కీవె భల్లాణుఁ డనెడి పేని,కతయు రుక్మిణిపెండిలికతయు బొబ్బ,మెకపుగుబ్బలికతయు మేల్మిఅ నీల,పెండ్లికతయును గబ్బము ల్పేర్మిఁ గూర్చి. అచ్చ. రా. బాల. ౧౬. భీమ. ౧. ౧౨.

జ: కబ్బపుఁగూరుపరి,కబ్బముప్రోయాలు.

కబ్బముప్రోయాలు. వి. (కబ్బము+ప్రోయాలు.) సరస్వతీదేవి.

(యశోవర్ణనము.) సీ. గిబ్బడాల్దొరగుండు కబ్బంబుప్రోయాలు లిబ్బిగుబ్బెతయబ్బ బొబ్బమెకము. అచ్చ. రా. యు. ౫౯౨.

కబ్బాయి=కబాయి.

ద్వి. చెల్లుచీటియు నిచ్చి చేచేత మేలు,కుళ్లాయి కబ్బాయి గొమ్మంచు నొసఁగి. ద్వి. పరమ. ౬. ౪౮౨ పా. ౪ పం.

ద్వి. అసమసాయకుని మోహనతురంగముల, పసమించుపచ్చకబ్బాయి ధరించి. అ. మ.క.౫. ౨౫౯ పా. ౧౯ పం.

కబ్బిలి. వి.శౌండికుఁడు, కల్లుఅమ్మువాఁడు.(శ.ర.)

కమండలువు. సం. వి. ఉ. పుం.న. కరకము, సన్న్యాసులుగాని బ్రహ్మచారులుగాని ఉపయోగించుకొనెడి గిండివంటి జలపాత్రవిశేషము.వి. ఉ. పుం. ౧. జువ్వీ. ౨. ఒకానొకచతుష్పాజ్జంతువు.

కమటము=కమ్మటము. వి. అగసాలెవానికుంపటి.

మ. సుమనశ్చాపునిరాణివాసమునకున్ సామ్ముల్ వినిర్మించయ,శ్నమునన్ విచ్చిన మెట్టదమ్మి కమటానం గేసరాంగారమ,ధ్యమునన్ నైచి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నకర్ణికాకనకముం దర్వీరజఃకీలపుం,జము న
ర్తింపఁ గరంగెడుం గనుము కూజద్భృంగనా
డింధమున్. వరాహ. ౩. ౯౧.

గీ. సమయనాడింధమాగ్రణి సాంధ్యరాగ,విమ
లశిఖి మింటిపాకమటమునఁ గాఁచి, నిశయ
లంకారమున కెత్తి నెలపసిండి, పూడెఁ దొ
లుగట్టుపట్టెడమీఁద నిడియె. రా. వి. ౪.
౪౨.

కమఠము. సం. విణ. (అ. ఆ. అ.) పొట్టిది. (కే. ని.) వి. అ. పుం. ౧. కూర్మము,తాఁబేలు.౨.వెదురుక్. ౩. సల్లకి, అందుగుక్. ౪. కూర్మాస్థి,తాఁబేటియెముక. ౫. మునులభిక్షాపాత్రము. (కే.ని.)

కమఠి. సం. వి. ఈ. స్త్రీ. ఆఁడుతాఁబేలు, ధులి.

కమతకా(గా)ఁడు=కమ్మతకాఁడు. వి.(కమతము +కాఁడు.) హాలికుఁడు, సేద్యగాఁడు.

సీ...కాఁపనఁ గమ్మతకాఁ డనంగఁ, గమతగాఁ
డనఁగను గమ్మతీఁడనఁగను దుక్కిముచ్చనఁ
గను దోఁచుచుండు,హాలికాభిధ...ఆం.భా.
౨. ౨౨౯.

కమతము=కమ్మతము. వి. (క. కమత. త. కమత్తొళిల్.) సాగుబడి, సేద్యము, కృషి. (చూ. కమతీఁడు.)

కమతీఁడు=కమ్మతీఁడు. వి. (కమతము+ఈఁడు.) సేద్యగాఁడు, కృషీవలుఁడు, హాలికుఁడు.

సీ. వెదురుచేల్కాలువు దీసి దినంబుఁ గాపాడుక
మతీలు మా కేకలములు సుమ్ము. సారంగ. ౧.
౭౩.

కమనచ్ఛదము. సం. వి. అ. పుం. కంకపక్షి, రాపులుఁగు.

కమనము. సం. వి. అ. పుం. అశోకముక్.

కమనీయము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కామింపఁదగినది, కోరఁదగినది. ౨. మనోహరము, ఇంపయినది.

కమనుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కాముకుఁడు. ౨. ఇచ్ఛగలవాఁడు. ౩. కమనీయుఁడు,అభిరూపుఁడు, అందగాఁడు. వి. అ. పుం. మన్మథుఁడు.

కమరి=కమరు².

సీ...ఒడ్డాణంబు కమరి యొడ్డణ మనఁ గాంచి వె
లయు, మొలనూ లనంగ నొప్పును గటిసూత్రా
ఖ్య...ఆం. భా. ౨. ౧౫౦.

కమరు¹. అ. క్రి. (క. కమరు. త. కమఱుదల్.) కాలు, దగ్ధమగు; తాపమునొందు; ఉడుకు.

సీ....తీవ్రాంశుసంతాపమునఁజేసి కమరె నా ఱె
క్కలు గమరవయ్యె. గీ.ననుజుపక్షమ్ములు...
భార. ఆర. ౭. ౨౧.(మూ: తతో దగ్ధావిమౌ
పక్షౌ న దగ్ధౌ తు జటాయుషః.)

గీ. తీయవిలు చీమగమి దొల్చి తినియె నేనిఁ,బొ
దలు నావేఁడియూర్పులఁ బువ్వుఁదేరు,కమ
రెనే బట్టబయలగు గర్వరేఖ,విషమసాయక
విచ్చేయు విడిదలకును. పి. శకుం. ౩. ౧౯౦.

వ....నీవు సకలసామ్రాజ్యవిభవంబు మెఱసి చని
యందు నీ తేజంబు ఘర్మసమయంబునాఁటి
తపనుతేజంబై పగతురకన్నులు గమర నతిదు
స్సహం బగునట్లుగాఁ జేయుము ... భార.
ఆర. ౫. ౩౪౭.

గీ...కంక,ణాదిమణిభూషణోత్కర మపనయిం
చి, యొప్ప పొలివోయి దీనత నుండె బంధు
జనులచూడ్కులు కమర నజ్జనవిభుండు.పూ
ర్వ. ౧. ౧౬౮.

చ. కమరెనశేషకోకనదకైరవపంక్తులు శైవలం
బులున్. భార. ఆది. ౫. ౨౬౬.

వి. కాలువు.

సీ.కమరును నార్తనాదములును జెల్లుగ నఖిలమ్ము

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గంబుల నాఁగికొనుచు. గీ...పరఁగె, నద్భుతోద్భవం బైనమహానలంబు. భార. ఆశ్ర. ౨. ౧౫౧.

కమరువలచు=కమరువాసనవేయు, కమరుకంపుగొట్టు.

క....తనతనువు గమరువల,చినఁ బక్షములోన వాఁడు జీవముఁ దొఱఁగున్. జై. భా. ౪. ౧౦౦.

క. అన్నంబు కమరువలచుచు, నున్నది...పోడ. ౫. ౧౧.

జ: కమరుచు.

కమరు²=కమరి, కమ్మరు. వి. (హిం. కమర్=నడుము.) ఒడ్డాణము.

గీ. లజ్జ యెఱుఁగనికటిమండలంబుమీఁద, నలుఁదవజ్రాలకమరు గర్వంబుసూప. కాశీ. ౩. ౨౪౦.

సీ. వజ్రాలకమరుతేప విడంబనముచేయు నేకొండమొలచుట్టు నిందుతనయ. శివరా. ౨. ౩.

కమరుపటా=మొలనూలుపట్టా.

గీ. పసిఁడికమరుపటా యొక్కకిసలయోష్ఠి, మొలను ధరియించె ... రసిక. ౧. ౭౫. (శ. ర. పా. 'కమ్మరుపట' ముద్రి.)

కమరుచే. స. క్రి. (√కమరు¹.) కమరఁజేయు. (కాల్చు)

ద్వి. రమణీయగజవాజిరథశాలలోలిఁ, గమరిచి ...రం. రా. సుం. ౨౭౧పా. ౯ పం. (శ.ర. పా.'కమ౧చి' ముద్రి.)

కమల. సం. వి. ఆ. స్త్రీ. ౧. లక్ష్మి. ౨. ఉత్తమస్త్రీ. ౩. ఒకానొకఫలవృక్షము.

కమలచ్ఛదము. సం. వి. అ.పుం. ౧. తామరరేకు. ౨. రాపులుఁగు. (కే. ని.)

కమలజన్ముఁడు. సం. వి. న్. పుం=కమలజుఁడు.

కమలజుఁడు. సం. వి. అ. పుం-కమలమునుండి పుట్టినవాఁడు-తమ్మిచూలి, బ్రహ్మ.

కమలము. సం. వి. అ. పుం. న. సారసపక్షి,బెగ్గురుపిట్ట. పుం. ౧. (సంగీ.) ధ్రువకభేదము. ౨. మృగభేదము, ఒకజాతిలేడి. న.౧. తామర; ఎఱ్ఱతామర. ౨. నీరు. ౩. రాగి. ౪. మందు. ౫. క్లోమము, కడుపులో నొకప్రక్కనుండెడి యెఱ్ఱనిమాంసము. ౬. స్థౌణేయమనుగంధద్రవ్యము. ౭. కత్తియొఱ.

కమలాకరము. సం. వి. అ. పుం. తామరకొలను.

కమలాక్షుఁడు. సం. విశే. (అ. ఈ. అ) తామరలవంటికన్నులుగలవాఁడు. వి. అ. పుం.విష్ణువు.

కమలాప్తుఁడు. సం. వి. అ. పుం. ౧. సూర్యుఁడు. ౨. విష్ణువు.

కమలాఫలము. సం. వి. అ. న. ఫలవిశేషము.

కమలాలయ. సం. వి. ఆ. స్త్రీ. తమ్మియింటిగరిత, లక్ష్మి.

కమలాసనుఁడు. సం. వి. అ. పుం-తామరపూవు పీఠముగాఁగలవాఁడు-బ్రహ్మ, నలువ.

కమలిని. సం. వి. ఈ. స్త్రీ. ౧. తామరతీఁగ. ౨. తామరతంపర, పద్మసమూహము. ౩. తామరకొలను.

కమలు. అ. క్రి. కందు, వివర్ణమగు; కాలు, దగ్ధమగు.

గీ. వెచ్చె ననఁ గందె ననఁగను వేఁగె ననఁగఁ,గమలె ననఁగను దనరు నేకార్థములు గ. ఆం. భా. ౩. ౯౯.

మ...మోవి నిట్టూర్పులన్,గమలన్ దల్పముఁ జేరుచు న్విభునిరాక ల్గోరుచుం బ్రొద్దు భా,రము నం బుచ్చుచు వర్ధమానవిరహగ్లానిన్ మదిం గుందుచున్. పి. శకుం. ౨. ౧౯౨.

ద్వి.తనతమవారలు తమబంధుజనులు,కమలుటఁ జూచి శోకము నొందువారు. రం. రా.సుం. ౨౭౧ పా. ౨౦ పం.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వి. వైవర్ణ్యము.

సీ. కాళికావిభునిడాకాలితాటింపులకమలు చే
రనినాఁటికుముదహితుఁడు.పి.శకుం.౧.౩౯.

జః కమలుచు.

కమలుచే(ల్చు), కమలించే. స. క్రి. (√కమలు.) కమలఁజేయు.

(కాల్చు)

సీ. క్రొవ్వినపండులఁ గొన్నిటిఁ గమలిచి కత్తిజా
లను జివ్వి కాచు గడిగి. ప్రబంధ. ౨౧౦.

(కందించు, నల్లపఱుచు.)

సీ. కమలించెఁగాక యంగజవిరోధిశిరోధిఁ దల
కెక్కఁజాలెనే హాలహాలంబు. వసు.౪.౨౯.

కమలోత్తరము. సం.వి. అ. న. కుసుంభము, కుసుమపువ్వు.

కమసాలవాఁడు=కంసాలి. వి. లోహకారుఁడు. (శ. ర.)

కమాను. వి. (హిం. కమాన్.) విల్లు, ధనుస్సు.

ఉ. వైరివిఘాలుఁ డైనకసవక్షితిపాలుఁడు వార్ధి
మేఖలా,భారధురంధరత్వమునఁ బ్రౌఢవచో
రచన న్సహాపతా,స్ఫారత నెన్న సాటి య
గు బంగరుగట్టుకమానుపాదుషా,నారికిఁ బద్మ
సంభవునినారికి ఫాలవిలోచనారికిన్. చం.
రా. ౧. ౫౬.

కమి. వి. (√కముచే?) ౧. కబళనము, మ్రింగుట.

సీ. ... కమి యనఁగా నొప్పుఁ గబళనంబు,కబ
ళంబు కడి యనఁగాఁ జను... ఆం.భా. ౨.
౭౬౦.

౨. కమికిలి, పట్టెలి.

కమియారన్=పట్టెలినిండ; తృప్తితీరునట్లు.

సీ. కాంతాజనంబులు కమియార నిడుదు రేపుర
ములోఁ దత్కాలపుణ్యభిక్షు. భీమ. ౩. ౮.

ఉ. ముంగిట నాడుపుత్త్రుఁ డలిమోదమునం దను
దొలఁ గాంచి వేడ్కఁ గరయుగ్మ మెత్తి
చిఱుగంతులతో వెడయేడ్పులోడ డా,యం
గఁ జెలంగి యెత్తుకొని యక్కునఁ జిక్కఁగఁ
జేర్చి ముద్దుమో,ముం గమియార ముద్దిడుట
ముజ్జగ మేలుటగాకయుండునే. కవిక. ౧.
౪౦.

జః కమికిలి.

కమికిలి. వి. (√కమి.) పాణివిశేషము, పట్టెలి. ('వంపఁబడినవ్రేళ్లు గలపుడిసిలి' అని శ. ర.)

సీ. ...పాణివిశేషంబు పరఁగును గమి,కిలి కుప్ప
లప్ప పట్టెలి యన ... ఆం. భా. ౨. ౧౪౧.

చ. కమికెఁడుగుబ్బచన్నుఁగవ గాసికిఁ బాసిన
జాఱుపయ్యెదల్, గమకపువాలుఁగన్ను లె
సఁగన్ బొనఁగించిరి కేళి బాలికల్. రా.వి.
౩. ౯౯.

ఆ. మూఁడుదినము లయ్యె వేఁడంగ నెచ్చటఁ,
గమికెఁ డన్న మైనఁ గలుగదయ్యె,గ్రాసమా
త్ర మేమి గలిగిన నా కిచ్చి, నన్నుఁ గరుణఁ
బ్రోవు మన్నఁ జూచి. ద్వా. ౬. ౧౦౧.

గీ. రెండుకమికిళ్ల వేఁపాకు. చికి. ౧. (చి. ని.)

కమిత. సం. విణ. (బు. త్రీ. బు.) కాముకుఁడు.

కమితవ్యము. సం=కామ్యము.

కమియు. అ. క్రి. ౧. కవియు, మీఁదికివచ్చు.

సీ. కమియునుద్ధతవారణముఁ ద్రిప్పు నేసదావా
రథారేయుహుంకారరవము. భాను. ౧. ౨.

గీ. ఘోరమృగములఁ గమియించుకొని ప్రతా
ప, మడర సురియలఁ బొడిచెద మనెడు
వారు. చిత్రభా. ౩. ౧౨౯.

౨. మాఁగు, మిగులఁబండు.

చ. క్రమమునఁ బిందెలుం బసరుఁగాయలుఁ గా
యలు దోరపండులుం,గమిసినపండులుం గె
లలు గట్టితదున్నతశాఖలన్నియున్,దమకు
యమై తలిర్పఁగ...హరి. పూ. ౬. ౯౨.

౩. అతిశయించు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చ...ఇంగిలికంబుఛాయచేఁ,గమిసినదాసనంపుఁ
బువుకాంతికి డాసినమూర్తిచుట్ట మా,కొమ
రునసంజ యంబరముకొంగున నూన్చెఁ గు
సుంభరాగమున్. భీమ. ౨. ౨౯.

స. క్రి. ౧. కొఱుకు.

క.తలిరాకుమెఱుఁగువాతెఱ, కలకంఠవిటుండు
గమియఁగాఁ జూతలతా,లలన విదిర్చెను గం
టిసె,యలికంకణముఖరవిటపహస్తముల సతీ
పారి. ౩. ౫౬.

౨. తిను; త్రాగు.

క. ఇందుభవత్తనువులఁ గల,కండలు నెత్తురును
వేగ కమియంగా నీ,యండజపతి కానంద
ము,ఖండముగా తృప్తిపావికారము లడఁ
గన్. మార్క. ౧. ౭౮.

౩. క్రమ్ము,ఆవరించు.

గీ. అతనుదర్పాంధకార మంతంతఁ గమియఁ,గ
న్నుగానక సాధ్వి రాఘవుని దేవి,జనకకన్య
జగన్మాన్యఁ జెనక వచ్చి,కన్నుగానక చనెఁ
బలుగాకి కాకి. రామా. ౫. ౭౦.

కమియన్=బాగుగా, ఎక్కువగా.

చ.కమియఁగ నింగికిన్ నెగసి కన్కొని మ్రాఁకులఁ
గూలఁ ద్రోచుచున్...భా. రా. సుం.౫౫౩.

క.కనలి నిశాచరి కేలు,క్కొనఁ గమియఁగఁ బట్టి
భీతిగొనఁ దిగిచి వడిన్. భా.రా. సుం. ౯౮.
('గట్టిగా'అని భావము.)

గీ. అనుభవింపఁ దనికి యట మఱి విషయముల్,
విడుతు నని తలంచు వెడఁగుఁదలఁపు,లఖిలశి
ఖిశిఖాళియం దింధనాజ్యముల్, గమియ
వైచి యార్పఁ గడఁగునట్లు. కు. సం. ౬.
౭౨౬. ('మిక్కుటముగా' అనిభావము.)

గీ. పత్త్రములమీఁద మూఁగిన భ్రమరకులము, హ
రవిసర్జనజనితదుర్యశముఁ బోలఁ, గమియ వి
చ్చినగేదంగికన్నెపువ్వుఁ, గౌతుకము పల్ల
వింపఁగఁ గాంచె విభుఁడు. నైష. ౧. ౯౦.
('పూర్ణముగా' అనిభావము.)

మ. ప్రమదోద్దామసుఖానుభూతి గలలోఁ బ్రా
ప్తించుటన్ మున్న చి,త్తములం బ్రాపడి యు
న్నయయ్యిరువుసం దద్వేళ వీక్షించుచోఁ,
దమకం బారఁగ వింత గాక సమతం దా
ర్కొన్నయాలోకముల్, గమియం బ్రాఁకెఁ
బరస్పరాంగముల పైఁ గౌతూహలోద్వృద్ధ
తిన్. హరి. ఉ. ౭. ౧౭౫.('అంతటన్' అని
భావము.)

(ఇట్లే సందర్భానుసారముగా అర్థములు గ్రహిం
చునది.)

జ: కముచు.

కముఁజు=కౌఁజు. వి. (సం. కపింజలః.) కపింజల
పక్షి.

ద్వి. కముఁజులఁ జిలుకలఁ గ్రౌంచపక్షులను.
ద్వి. నల. ౩. ౩౨౩ పం.

కముచు. స. క్రి.(√కమియు.)౧. గ్రహించు,పట్టు
కొను.

క. చనుఁగవ ఘనమో జఘనము, ఘనమో యని
నడిమిచక్కిఁ గమిచి విధి కరం,బునఁ దూఁ
చె దీనిఁ గాకి,ట్లనువుపడునె వళులపేర నం
గుళిరేఖల్. నైష. ౫. ౧౬.

గీ. కరము రాగియై రజనీముఖంబుఁ గాంచి,తమ
ముఁ దత్కేశభర మని తాల్మి లేక,కముపఁ
గరములు పైఁ జాఁచి కామి యొత్తెఁగి, వెల్ల
నైనట్లు శశి కడు విమల మయ్యె. కు. సం.౯.
౧౧౩.

గీ. కపివరుఁడు పర్వతంబులు గమిచి తెచ్చి,
కుప్ప లిడురీతిఁ గుండలు కుప్ప వెట్టు. హంస.
౫. ౧౦.

౨. కొఱుకు.

సీ. తమి దొలంకఁగ సాము గమిచినచిగురాకుఁ
జెలువున కిచ్చుకోయిలవెలంది. చంద్ర. ౩.
౯౨.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౩. నొక్కు.

క. హారపరీక్షామిషమున, భూరమణుఁడు గమిచె నింతిపొంకపుఁజన్నుల్, కూరిమి నేరిమిఁ బులకాం,కూరంబులు వొడమఁ జిగురుగోరుల కొనలన్. నైష. ౮. ౧౬౬.

౪. ఆను, (అధర) పానముచేయు.

సీ. తెమలించి కురు లొయ్యఁ దివియ లేకటమున్న కదిసిన కెమ్మోవి గమిచి కమిచి. ఉ. హరి. ౫. ౨౧౨.

౫. కబళించు, మ్రింగు.

సీ. అమృతాపహరణార్థ మరుగుపక్షిస్వామిగతిఁ బుళిందశ్రేణిఁ గమిచి కమిచి. మనుచ. ౪. ౧౧౩.

గీ. తివిచి నపకంబు దీప్తులు ద్రెంచి యలఁతి, తుని యలుగఁ జంచుపుటములఁ ద్రుంచి తల్లు, లాదరంబున నందియా సల్లు లెత్తి, ప్రీతిఁ గముచుఁ జకోరంపుఁబిల్లగములు. నిర్వ. ౬. ౪౬.

౬. ఆక్రమించు.

సీ. వరుస మీఁదటివ్రాలు వ్రాయ నేర్చిననాఁడె కమిచి దిక్కుల జయాంకములు వ్రాసె. పాండు. ౧. ౪౧.

గీ. భోగిపళ మైన గేదంగిపూవుపకుచు, వగచు మదిఁ గొన్ని బంధుజీవకలతాంత, గుచ్ఛములలోన నొకకొన్ని కొలువుసేయుఁ, దేఁటు లఖిలర్తుమయపనీవాటిఁ గమిచి. పాండు. ౧. ౧౭౧.

కమ్మ¹. వి. (త. కమ్మల్.) ౧. శాకనాళము, కాఁడ; పత్త్రవృంతము, మట్ట.

సీ... శాకనాళము పేరు చనును గమ్మ. గీ. కామ కాఁడన.., ఆం. భా. ౨. ౨౪౭.

ఉదా: తాటికమ్మ, మొ.

౨. తాళపర్ణము, తాటియాకు.

గీ.... కమ్మనఁ దాళపర్ణ మెసఁగు. ఆం. భా. ౨. ౮౮.

౩. (క. కమ్మ.) పత్త్రిక, లేఖ, జాబు.

గీ. కమ్మ యనఁగను జాబును గర్ణభూష, పొల్చుచుండును... ఆం. భా. ౩. ౫౨.

సీ. మముఁ బిల్వఁ బంపుకొమ్మా యని ప్రమథసంఘమ్ములు తమ పేరఁ గమ్మ లనుప. శుక. ౩. ౪౪౩.

గీ. వలఁతిబంటుల నిర్వురఁ బిలిచి మేలి, కమ్మ యొసఁగిన వారొకయమ్మడిఁ జని. అచ్చ. రా. బాల. ౧౭౮.

౪. కర్ణభూషావిశేషము, తాటంకము.

గీ... తాటంకవాచక మగుఁ, గమ్మయనఁ గాను... ఆం. భా. ౨. ౧౪౮.

గీ. కమ్మ తీఁగ పొగడము... చుక్కబొట్టనఁ జిటిపొటిసొమ్ము గలిగి... వేం. పంచ. ౪. ౪౧౬.

సీ. కంపించుబంగారుకమ్మల క్రొమ్మించు నిద్దంపుఁ జెక్కుల నీడ సూప. హర. ౫. ౪౪, ౨.౯౩.

జ: కమ్మకట్టు, కమ్మపంజు, కమ్మపువ్వు, కమ్మపోఁజు.

కమ్మ². వి. శూద్రవిశేషము.

సీ. తద్విశేషంబులై తనరుఁ గమ్మని వెల్మ యని రెడ్డి యని రడ్డి యని వచింప. ఆం. భా. ౨. ౨౭౨.

గీ. రాజులును వెలమలుఁ గమ్మప్రజలు ఘనులు, గలుగురాయలతోఁ బోరి గెలువ మనకు, వశమె ...కృష్ణ. ౩. ౨౬.

వ...అందుఁ బద్మనాయకు లన వెలమ లనఁ గమ్మ లన .... త్రిమార్గగంగాప్రవాహంబులుం బోలె గోత్రంబు లెన్నియేని జగత్పవిత్రంబులై ప్రవహింపుచుండ...భీమ. ౧. ౩౧.

కమ్మ³. విణ. (వృత్తియందు వికల్పముగా నిగాగమము.) ప్రియమైనది.

(క) ఘ్రాణప్రియమైనది, సువాసనగలది.

వ. పుడమిం బొడముకమ్మని నెత్తావి... హర. ౨. ౨౦.

ఉ. కమ్మని తెమ్మతెమ్మెరలు గ్రమ్మఁగ...నీలా. ౧. ౪.

(చ) జిహ్వాకుప్రియమైనది, రుచ్యము; మధురము; పులుసులేనిది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉదా: ఈపులిహోర కమ్మఁగా నున్నది.

మ. మకువాలామశరంబులం దొనఁగు కమ్మందేనె
తోఁ గూడి య,య్యరవిందాక్షికిఁ బక్షిపుం
గవగవీహైమంగవీనంబు ని, ర్భరహర్షంబు
నొనర్చె మున్న రుచిసౌరభ్యంబులన్ ...
నైష. ౨. ౯౯.

చ. కనఁ గలిగెన్ విలాసములు కమ్మనిచక్కెర
లొల్కుపల్కులన్,వినఁ గలిగెన్ ...దశా.
౨. ౩౦౭.

ఉదా: కమ్మఁగూర.

(ట) నేత్రప్రియమైనది; చక్కనిది.

సీ. కమ్మనిపసిఁడిటంకంబులఁ గరఁగినలాలితనూ
త్నశలాకవోలె. విక్ర. ౬. ౯౮. విజ. వి.
౧. ౬౦.

కమ్మఁగ=కమ్మనగునట్లు.

సీ. కస్తూరివాసనల్ గమ్మంగఁ గ్రమ్మంగ సారంగ
ధరుఁ డని చేరఁబోవు. సారంగ. ౩. ౨౩౭.

కమ్మగాడ్పు=మలయమారుతము.

గీ. అఖిలభువనైకమోహకుం డైనమాధ,వునకు
నీవనవాసిరంజన మయత్న,కార్యలేశమ్ము సు
మ్మంచుఁ గమ్మగాడ్పు,కడిమి మ్రోయించెఁ
గలకంఠకంఠఘంట. హ. న. ౨. ౭.

కమ్మనివింటిజోదు=ఇక్షుధన్వుఁడు,మన్మథుఁడు.

ఉ. తుమ్మెదలేమ లాలతులతో మధురస్ఫుటకో
కిలానినా,దమ్మునఁ బాడుచుండెను లతానవ
డోలల నూఁగియాడుచుం,గమ్మనివింటిజోదు
జయగాథలు పుష్పితభూజవీథులన్. పి. శ
కుం. ౨. ౧౨౯.

కమ్మ(ని)విల్తుఁడు=ఇక్షుధన్వుఁడు,మన్మథుఁడు.

సీ. కన్నులవిల్తుఁడు కమ్మవిల్తుఁడు పచ్చవిలుకాఁ
డు చక్కెరవింటిజోదు. సాం. ని. దేవ. ౭.

ఉ. కమ్మనివిల్తుకోపుఁ జెనకం గలచక్కనిమో
హనాంగునిన్,గొమ్మరో చూడవమ్మ ... ఉ.
హరి. ౮. ౧౧౪.

కమ్మవిల్లు=తియ్యనివిల్లు, చెఱకువిల్లు.

శా. ...కమ్మవిల్వంచి ముం,చె న్నించెన్ నిజశాం
బరీతమను రాజీవధ్వజుం డియ్యెడన్. కవి
రా. ౨. ౧౪౮.

జ: కమ్మకత్తి,కమ్మకసింద,కమ్మన, కమ్మనిమ్మ, కమ్మనీరు, కమ్మమూనియ, కమ్మపిల్లి, కమ్మపూఁత, కమ్మవడ, కమ్మవలచు.

కమ్మకట్టు. వి. (కమ్మ^{1}+కట్టు)-వ్రాఁతయొడంబడికప్రకారము రాజునకుసాహాయ్యము సేయుసేన-సేనావిశేషము?

చ. దెస మొలవేల్పుసాహిణపుఁ దేజులు పోషకగే
హరక్షకుల్,విసువనికమ్మకట్టు మతి వింతజ
నంబుల భీతు గొల్పుక,క్కస మసురక్క
సుల్ వనమృగంబులపాలిటి మృత్యురూప
ముల్,వెసఁ జనుదెంచె నత్తతిని వేఁటకు గా
టపుసారమేయముల్. కవిరా. ౨. ౭౨.

చ. చెలువగు మైత్రిఁ గోయిలవజీరులఁ దుమ్మెద
కమ్మకట్టుమూఁ,కల గొరువంక రాదొరల గా
టపుఁజిల్కలకాల్బలంబులన్,నలినకలంబవీ
రబలనాథుఁడు చైత్రుఁడు తద్బలోచితో,
జ్జ్వలలతికాకుటీపటలిఁ జక్కఁగఁ బాళెము
డించె నయ్యెడన్. చంద్రి. ౨. ౬౨.

ఉ. చేరదు కీర్తి గౌరవము చిక్కదు రాదు శు
భంబు పుణ్యముల్,నీఱుగుఁ బాప మంటుఁ
బ్రజ నిల్వదు కొల్వదు కమ్మకట్టువీ,రారులు
లెక్కఁగాఁ గొన రహర్దివసంబు విపత్పరంప
రా,భారము కొండలై పెరుఁగు బాపురె సత్య
ము లేనిపట్టునన్. వేం. పంచ. ౧. ౪౧౩.

కమ్మకత్తి. వి. (కమ్మ^{3}+కత్తి)కుసుమాయుధము,పువ్వుబాఁకు.

ఆ. పెక్కు తేల మరల ముక్కంటిదయ కల్గి,క
మ్మకత్తి మనసుఁ గన్నవెట్టు,గండుదొంగ కె
పుడుఁ గర్పూరతిలక నీ,తీవిమేను బెంకిమా
విమ్రాను. కళా. ౩. ౬౭.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కమ్మకసింద. వి.(కమ్మ^{3}+కసింద)ఒకజాతికసిందఁ. (దీనియాకు సువాసనకై కూరలలో వేయుదురు)

వ....కతిచేఁపాకుపరిమళంబుతో సంబంధించు
కమ్మకసిందగంధంబును గమ్మకసిందగంధంబు
తోడం దార్కొను నేలకులసౌరభంబులును
...కాశీ. ౭. ౧౯౫.

కమ్మచ్చు. వి. (కమ్మి+అచ్చు.) అగసాలెవాఁడు బంగారు వెండి లోనగువానితీఁగ తీసెడి పనిముట్టు.

ఉ. హెచ్చినమైత్రిఁ బద్మినుల కెల్ల ఘనాత్యయ
కారకుండు సొ,మ్మచ్చుపడంగఁ జేయుట
కునై యల్రకాంచనగంబు పేరిక,మ్మచ్చున నీ
డ్చుళర్వగిరియందలివెండిసలాకపిండు నా,
వచ్చి మరాళమాలికలు వ్రాలెఁ గొలంకులఁ
జక్రఝంకృతిన్. ఆము. ౮. ౧౮౯.

సీ. తెలివివెన్నెలవెండితీఁగలు నిగిడించుచదలు
కమ్మచ్చుబెజ్జము లనంగఁ. గీ...జుక్కలమ
రె. పారి. ౨. ౩౬.

కమ్మటము=కమటము.

(అగసాలెవానికుంపటి.)

మ. ప్రతిసూర్యుం డనుకమ్మటంబు మఘవద్బా
ణాసమన్కాబు రో,హిత మన్పేరిటియూఁ
దుఁగ్రోవి చపలోపేతాంతరాంభోదసం,తతి
యస్మచ్చులసంచి కావి రనునిద్దాటీకము న్గ
న్పడన్, జతసౌన్నారిబెడంగున న్దనరె వర్షా
వేళ విన్నుంగడిన్. చంద్రా. ౮. ౧౭.

జ: కమ్మటీఁడు.

కమ్మటీఁడు. వి. (కమ్మటము+ఈఁడు.) అగసాలెవాఁడు, స్వర్ణకారుఁడు. (శ. ర.)

కమ్మతకా(గా)ఁడు=కమతకాఁడు.(కమ్మతము+కాఁడు.)

సీ. దేవాదులకడెంబు దిగిచి కమ్మతగానిపట్టికా
నికి మొలకట్టుచేసె. శుక. ౩. ౫౦. అం.భా.
౨. ౨౨౯.

కమ్మతము=కమతము.

(సేద్యము, సాగు.)

సీ. బేహార మాడింపఁ బెరిఁగినధనమునఁ గమ్మతం
బులు వెట్టఁగా ధరిత్రి, నమరినధాన్యంబు
లమ్మించి...నా. పంచ. ౫. ౧౩.

(పొలము.)

సీ. కమ్మతంబులలోన గనులు ద్రవ్వించి బేహార
మాడించి యన్యాయధనము, చౌరనీక...పి.
శకుం. ౮. ౧౭౫.

జ: కమ్మతకాఁడు, కమ్మతీఁడు.

కమ్మతీఁడు=కమతీఁడు. (కమ్మతము+ఈఁడు.)

(మందరగిరివర్ణనము.) సీ. సురరాజునకుఁ బాం
డుకరిఁ జేర్చుమరకాఁడు కల్పకంబులపంట
కమ్మతీఁడు. మనుచ. ౫. ౮౭.

గీ. నమ్మిక వసంతుఁ డనుపేరికమ్మతీఁడు,నెఱయ
నెల్లెడ వలరాజుకఱవు దీఱ,నార యామని
వచ్చె నాహా యటంచు,జగము తనియంగఁ
బుష్పమంజరులు పండె. రామా. ౧. ౧౬౯.
అం. భా. ౨. ౨౨౯.

కమ్మన. విణ. (√కమ్మ^{3}-క. కమ్మగె, కమ్మనె.)కమ్మనిది.

లయగ్రాహి. కమ్మనగువిల్లుఁ బువుటమ్ములును బట్టి
నెలయ మ్మరుఁడు పువ్వులరథమ్ము వెస నె
క్కెన్. వీర. ౨. ౨౯.

వి. ౧. కమ్మఁదనము. ౨. మాధుర్యము. ౩. సౌరభము, సువాసన. (శ. ర.)

కమ్మనిమ్మ. వి. (కమ్మ^{3}+నిమ్మ) నిమ్మపండువంటివర్ణముగలకిత్తిలి, తియ్యనిమ్మ, శర్కరాంకముఁ. (శ. ర.)

కమ్మనీరు. వి. (కమ్మ^{3}+నీరు) పన్నీరు, హిమాంబువు.(చూ. పసు. ౩. ౧౬౯.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉ.భావము పల్లవింప నొకపంకజలోచన వ్రాసె నొక్కల,జ్జావతి మించుగుబ్బవలిచన్నులపై మకరీకలాపముల్, వావిరిఁ గమ్మనీరు మృగనాభిరసంబున మేళవించి. నైష. ౩. ౧౦౨. రా. వి. ౩. ౮౭.

౨. మకరందము.

మ. ఉరుశక్తిన్ మధుమాసదోగ్ధ పిదుకన్ జ్యోత్స్నాగవీచంద్రమ, స్స్ఫురదూధఃప్రవిముక్తమైననిబిడజ్యోత్స్నాపయఃపూరమున్, విరియంబాఱినగొజ్జఁగల్ గురియ మున్నీరై నయక్కమ్మనీ,రు రహిం గూడిన నేర్పరించుగములై రోలంబకాదంబముల్. ఆము. ౫. ౧౨౧.

కమ్మనూనియ(నె). వి. (√కమ్మ³) సువాసనతైలము.

ఉ...ముసలమ్మకు సైతము కమ్మనూనె మై,నంటి నలుంగుతో జలకమార్చి యొసంగిరి ధౌతవస్త్రముల్. హర. ౨. ౮౯.

సీ. అతఁడు తైలాభ్యంగ మడిగినఁ బలి కమ్మనూనియఁ దెప్పించి మేను శిరము,నభ్యక్తములు సేయ...భార. అను. ౨. ౩౦౮.

కమ్మపంజో=పంజోలకమ్మ. వి. (కమ్మ¹+పంజు)-రత్నములు కూర్చుటచే దివటీవలె వెలిఁగెడుకమ్మరత్నములు చెక్కినకమ్మ,రత్నతాటంకము.

వ...బుగ్గలం దగ్గలికసూపుకమ్మపంజులవజ్రపుంజకచకల నకనకలు వీడుకొలిపి...మిటమిటం గాయుదట్టంపుఁబండువెన్నెల...మను చ. ౩. ౨౮. రా. వి. ౩. ౧౨౪.

కమ్మపిల్లి. వి. (కమ్మ³+పిల్లి) గంధమార్జాలము, పునుఁగుపిల్లి.

గీ. కమ్మపిల్లులపిల్లలు కారుకోళ్లు, కన్ను దెఱవని కస్తురిగమిశిశువులు, పులులకూనలు భల్లూకపోతకములు, నాదిగాఁ దెచ్చి పతి కుపాయనము లిచ్చి. పి. శకుం. ౧. ౯౮. ఆం. భా. ౨. ౮౪.

కమ్మపూఁత. వి. (కమ్మ³+పూఁత) పరిమళద్రవ్యలేపము, మైపూఁత, అంగరాగము.

సీ. మోముఁదామరతావి ముద మందుఁ బోక్రొత్త బొజుఁగుకస్తురిచుక్క బొట్టు తేఁటి, చిన్నారిమేన వాసించుఁ బో పొరుగింటికలికిచుట్టముఱొమ్ముకమ్మపూఁత. వేం. పంచ. ౩. ౨౫౯.

కమ్మర. వి. ఇనుపపనిచేసిబ్రతికెడుజాతి.

ఉదా: కమ్మరవాఁడు, కమ్మరది.

జ: కమ్మరము, కమ్మరి, కమ్మరీఁడు.

కమ్మరము. వి. (√కమ్మర) ఇనుపపనిచేయువానివృత్తి.

సీ. కమ్మర మన నయస్కారకర్మం బొప్పు...ఆం. భా. ౨. ౨౮౪.

కమ్మరి. వి. (కమ్మర+ఇ.సం.కర్మారః.ప్రా.కమ్హారో. క.కమ్మఱ. త.కమ్మాళ.) లోహకారుఁడు, కమ్మరవాఁడు.

సీ. కమ్మరి కనుమరి కరుమలి యనఁగాను మీఱుచుండును నయస్కారసంజ్ఞ. ఆం. భా. ౨. ౨౮౪.

గీ. సరగ మిన్నను కమ్మరి సంజకొలిమి, పెట్టుగాఁ గాల్చి బంగారుచుట్టువాలు, పదను వెట్టఁగఁ గొనిపోయి పట్టలేక,విడిచె ననఁ బ్రొద్దు పడమటికడలి మునిఁగె. యయా. ౨. ౬౮.

కమ్మరీఁడు=కమ్మరి. (కమ్మరి+ఈఁడు-స్వార్థమున)

ఆ. ఇనుము విఱిగెనేని యినుమాఱు ముమ్మాఱు, కాఁచి యతుక నేర్చుఁ గమ్మరీఁడు, మనసు విఱిగెనేని మఱి యంట నేర్చునా. వేమన. ౧. ౫౨.

వ...తెఱవరుల గెలువం దరలుమఱునఘం దఱి యనుకమ్మరీఁడు వెరవునంజేసి యునిచినకఱకుటమ్ములగుంపులసొంపునం బెంపాఱుకలువక్రొవ్విరులును...నీలా. ౩. ౧౦.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కమ్మరు=కమరు^{2}. (శ. ర.)

కమ్మరుబొందు. వి. రెండుగాఁడికమ్ములనడిమిబిగిబద్ద. (శ. ర.)

కమ్మరేఁగు=కమ్మరేను. వి. (కమ్మ^{3}+రేఁగు) బదరీవిశేషము.

గీ. ... లకుచాఖ్య కమ్మరేఁ గనఁగ నక్క, రేఁ గనఁగ వెలయును ... ఆం. భా. ౨. ౪౫.(బ్రౌ, ప్రాఁత ప్రతిపాఠములు—ప్రకరణమును బట్టి ఆం. భా. లోని "లకుచ" శబ్దమునకు "బదరీవిశేషము" అనునర్థము చెప్పవలసియున్నది. కాని ఈయర్థము సంస్కృతనిఘంటువుల లో కనఁబడదు.)

కమ్మరేను=కమ్మరేఁగు.(శ. ర.)

కమ్మవడ. వి. (కమ్మ^{3}+వడ) భక్ష్యవిశేషము.

సీ. చక్కెరఁ బొరలించి చాలించురసదాళ్లు కడఁ ద్రుంచి యుంచినకమ్మవడయు. పాంచాలీ. ౪. ౫౯.

కమ్మవలచే. అ. క్రి. (కమ్మ^{3}+వలచు) పరిమళించు, సువాసనగొట్టు.

గీ. ఆపురాణంబు గనఁ దెనుఁ గయ్యెనేనిఁ, జెప్ప నేర్చినకవియుఁ బ్రసిద్ధుఁ డేనిఁ, దెనుఁగును డికారమున మించు గనియెనేనిఁ, గుందనము కమ్మవలచినచంద మగును. జై. భా. ౧. ౧౯.

కమ్మి. వి. ౧. వస్త్రపుఁగమ్మి, బట్టయొక్క అంచు.

గీ. గజచర్మ మెన్నఁడో కాని నిచ్చలు గట్టుఁ బసిఁడికమ్ములపట్టుపచ్చడంబు. భీమ. ౧. ౧౧౫.

సీ. క్రొత్తకమ్ములతోడికూనలమ్మపటంబుఁ గటివిప్పగా రెండుకట్లు గట్టి. వైజ. ౩. ౧౦౦. ఆం. భా. ౨. ౧౫౩.

౨. బండికంటికడకమ్మి, నేమి.

సీ. ఒకదిక్కు దోరగల్లొఱిగి పైఁబడుదునో తొలఁగి కమ్ములు మ్రోయ నిలఁ జలింపఁ, దొడరి వేపఱతెంచి త్రొక్కుదునో...అని యాత్మఁ దలఁచు. ఆ. శకటుతలఁ పెఱింగి ... హరి. పూ. ౫. ౧౭౨. ఆం. భా. ౨. ౨౦౨.

వ. పండ్రెండంచులు నాభికమ్ములును మూఁడు తొలులుం గలిగి...భాగ. ౫.౨.౯౧.

(మూ:-యస్యైకం చక్రం ద్వాదశారం షణ్నేమి త్రినాభి సంవత్సరాత్మకం సమామనంతి.)

౩. లోహశలాక, కడ్డి; లోహపుఁదీఁగ.

క. నెమ్మి గదా నడ తుమ్మెద,దొమ్మి గదా బెడఁగుఁగురులు తొలకరిమించుం,గమ్మి గదా మెయి మరుదో,దుమ్మిగదా తగినచూపు లొయ్యలికి బళీ. కువల. ౩. ౨౯.

సీ. కమ్మి యటంచనఁగా లోహలత యొప్పు... ఆం. భా. ౨. ౩౦౦.

౪. నాసికాలంకారవిశేషము.

సీ. కుడిముక్కుఁగమ్ములు గురివెంద పేరులు ... నీలా. ౩. ౪౯.

౫. పేముబొద్దు. (శ. ర.)

కమ్మిఁదీయు=కమ్మచ్చునఁదీయు.

సీ. కమ్మిఁదీసినలీలఁ గనుపట్టునెమ్మేనిమిసమిసల్ గడు మిఱుమిట్లుగొలుప. సారంగ. ౨.౪౨.

కమ్మితీయు=సన్నగిల్లు.

గీ. అంత మనసిజమంత్రితో యౌవనాఖ్య,రాజవర్యుఁ డురోజము ల్ప్రబలునట్టి,కార్యముల వల్ల బాల్యంబు కమ్మితీసె,దుర్గములు లేక యెట్లొప్పు దొరతనంబు. పార్వ. ౨. ౨౪.

కమ్మినూకు=కమ్మచ్చునఁదీయు.

సీ. కమ్మినూకిన నూత్నకలధౌతమును బోలెఁ జక్కంగ నిక్కి మైసొక్కు మానె....గీ.కాలకంఠుండు త్రిపురసంక్షయ మొనర్ప, నెక్కువెట్టినయపుడు భోగీశ్వరునకు.భీమ.౪.౧౩౦.

జ: కమ్మచ్చు, కమ్మిబండి.

కమ్మిబండి. (కమ్మి+బండి) వి.కమ్మి వేసినమ్రానిచక్రపుబండి. (శ.ర)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కమ్మిరించే. స. క్రి. (√కమ్మ ?) మూయు, కప్పు.
సీ. నిగిడిపూరేకుబాగుగఁ గత్తిరించినగడ్డంబుకో
న లొమ్ముఁ గమ్మిరింప. నైష. ౬. ౯౩.

కమ్ము. వి. (√క్రమ్ము?) కప్పు.
సీ. నీకుల్కుఁ జెం డ్లేవి పైకమ్ము దప్పించు పైకమ్ము
దప్పునే చేకొనంగ. బిల్హ. ౧. ౮౧.

కమ్మునీరు. వి. చలువచేసినబట్టలుతడుపుటకుపయో గించెడునీలిమందునీరు. (బ్రౌ.)
గీ. కమ్మునీ రన నుపజలాఖ్యగఁ జెలంగు. ఆం. భా.
౨. ౩౦౧.

కమ్మేరాకు. వి. (కమ్మేర+ఆకు). కారముగలనల్లతమలపాకు. (శ. ర.–కమ్మేరాకు. బ్రౌ.)

కమ్ర. సం. వి. ఆ. స్త్రీ. కళ, చబుకు. (కే. ని.)

కమ్రము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కాముకము, మైథునేచ్ఛగలది. ౨. మనోహరమైనది, ఇంపైనది.

కయి^{1}=కై^{1}.

(చేయి)

మ. ఒకక్రొవ్వాఁడిలకోరి సింగిణి నసం బొప్పా
రఁ గీలొల్కొల్పి వా,నికయిం గ్రాలెడువిల్లు
ద్రుంచి...అచ్చ. రా. యు. ౮౯౩.
జ: కయికట్టు, కయికానుక, కయికొను, మొ.

కయి^{2}=కై^{2}. (కు+అయి.)

(నిమిత్తము.)

చ. గొనకొన నేరఁడయ్యె నినుఁ గూడ సుయో
ధనుఁ బట్టి యట్టికర్ణునకయి నీకు నేటికి మ
నోవ్యథఁ బొందఁగ నిట్లు పుత్రకా. భార.
శాం. ౧. ౩౯.

(షష్ఠ్యర్థకము.)

చ...,నీ విఁకఁ బట్టనస్థలం,బునకయి పొమ్ము రా
జునకుఁ బోలునె యాశ్రమవాసఖిన్నతల్.
కుపల. ౮. ౯౩.

కయి^{3}=కై^{3}. వి. (సం. కవిః.) కవి.
సీ. కబ్బపుసేఁతరి కయి కైసరుఁడు మాటలల్లువాఁ
డను పేళ్లు చెల్లుఁ గవికి. సాం. ని. మాన. ౬.

కయిక=కైక.

కయికట్టు=కైకట్టు. (కయి^{1}+కట్టు.)

కయికలవాఁడు=కైకలవాఁడు. (కయి^{1}+కలవాఁడు.)

కయికానుక(న్క)=కైకానుక. (√ కయి^{1})
(రాజాదులఁ జూడఁబోనపుడుకొనిపోయెడు ద్రవ్యము, ఉపాయనము.)
ఉ....విశేషభూషణో,ద్భాసితచిత్రచేలము ర
పారముగాఁ గయికాన్క చేసి ... శుక. ౬.
౭౦.

కయికాసము=కైకాసము. (√కయి^{1})

కయికూడు=కైకూడు. అ. క్రి. (√కయి^{1})సంభవించు.
ద్వి. పురపురఁ బొక్కుచుఁ బుత్రశోకంబు,క
యికూడి భూపాలుగర్భంబునందుఁ, జెయిఁ
జట్టి కలఁచినచేష్టతోడుతను...ద్వి. సారం
గ. ౩. ౧౦౧ పా. ౮ పం.

కయికొను=కైకొను. (√కయి^{1}.)

(పొందు, చెందు.)

ఉ. ఆయుధధార ముంచి రుధిరారుణచందనకర్ద
మంబునన్,గాయము నించి శాతవిశిఖప్రసవావళి పై నిగిడ్చి దై, తేయులు శౌరిచేత నతి
తీవ్రముగాఁ గయికొంద్రు ముక్తి స్వా,ధ్యా
యతపోమఖక్రియలు దాల్చినధన్యులకంటె
ముందటన్. ఉ. రా. ౫. ౧౭౫. వసు. ౩.
౧౬.

(లక్ష్యపెట్టు.)

ఉ. కొండకిరాతుఁ డంచుఁ గయికొన ధ్యానంగ

తభాషణంబు లు,ద్దండత నాడితిన్... హర. ౭. ౧౦౦.

(చేపట్టు.)

క. కడు వేడ్కతోడ నీకుం,గొడు కయ్యెడునంత
కంటెఁ గోర్కియుఁ గలదే, జడుఁ డనక
నన్నుఁ గయికొని, గెడ సేయుము నన్నుఁ
గార్తికేయునితోడన్. ఉ. హరి. ౫. ౧౩.

కయికోలుపు=కైకోలుపు. (√కయికొను.)

కయికోల=కైకోల. (కయి^{1}+కోల)

కయికోలు=కైకోలు. (√కయికొను.)

కయిచాఁపులు=కైచాఁపులు. (కయి^{1} + చాఁపులు.)

కయిచెఱ=కైచెఱ. (కయి^{1}+చెఱ.)

కయిజా=కైజా.

కయిజామోర=కైజామోర. (కయిజా+మోర.)

కయిజీతగాఁడు=కైజీతగాఁడు. (కయిజీతము+కాఁడు.)

కయిజీతము=కైజీతము. (కయి^{1}+జీతము)

కయిజో=కైజో.

కయిత=కైత. వి. (సం. కవితా. ప్రా. కయిత.) కవిత్వము.

జ: కయితగాఁడు.

కయితగాఁడు=కైతగాఁడు. (కయిత+కాఁడు.)

కయితప్పు=కైతప్పు. వి. (కయి^{1}+తప్పు)

కయిదండ=కైదండ. వి. (కయి^{1}+దండ) హస్తావలంబము, చేయూఁత; ఊఁత.

చ. అలసితి విందుబింబముఖి యక్కట యంగ
ము చెమ్మరించె గు,బ్బలఱవి కేల మాన్పు
కటిభార మిఁకన్ గయిదండ గొమ్ము...ఉ.
రా. ౬. ౬౬.

చ...నవ్వుచుఁ దద్బలదైత్యవైరిహ,స్తము కయి
దండ గొంచు గిరిశప్రముఖాఖిలలోకపాల
కుల్,క్రమమునఁ జేరి కొల్వ ... పారి. ౩.
౪౦. చంద్రి. ౨. ౫.

చ. చలువలపుట్టినిండ్లు నవసౌరభలక్ష్ముల కంతరం
గముల్, మెలఁపులకున్నివాసములు మెచ్చు
లచేరుగడల్ విరక్తతా,కలనల కెత్తుకోళ్లు త
మకంబులకుం గయిదండ లామనిన్, మల
యుచు వచ్చె గంధగిరిమంథరబంధురగంధ
వాహముల్. కవిక. ౪. ౧౨.

కయిదు=కైదు. వి. కైజు, పక్షివిశేషము.

ఉ. దూరము గాఁగ నేఁగుకయిదుం గని డేగట
మీఁదనుండియున్,దారునఁ దారి...చంద్రా.
౨. ౧౦౩. (శ. ర. పా.)

కయిదువ(వు)=కైదువ.

కయిప(వ)డు=కైపడు. (కయి^{1}+పడు.)

కయిపదము=కైపదము. (కయి^{1}+పదము.)

కయిపు(వు)=కైపు.

కయిముడి=కైముడి. (కయి^{1}+ముడి.)

కయిమోడుపు(డ్పు)=కైమోడుపు. (కయి^{1}+మోడుపు.)

కయిరఁడు=కైరఁడు.

కయిరవడి=కైరవడి.

కయిలాగు=కైలాగు. (√కయి^{1})

(హస్తావలంబము, చేయూఁత.)

చ....గద్దియ డిగ్గి యందఱ,న్విడిదల కంపి హూరి
సరణిన్ హరిగ ల్నిగుడంగ జెట్లు వెం,బడిఁ
గయిలా గొసంగఁ దెలిపావలు మెట్టి యొయా
ర మేర్పడన్. కువల. ౨. ౪౭.

కయిలాట=కైలాట.

జ: కయిలాటకత్తె, కయిలాటకాఁడు.

కయిలాటకత్తె(త్తియ)=కైలాటకత్తె. (√కైలాట)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కయిలాటకము=కైలాటకము.

కయిలాటకాఁడు=కైలాటకాఁడు. (కైలాట+కాఁడు.)

కయిలాటము=కైలాటము. (√కయి^{1}).

కయిలాసకి=కైలాసకి.

కయిలు=కైలు.

జ: కయిలుదారుఁడు.

కయిలుదారుఁడు=కైలుదారుఁడు. (√కయిలు)

కయివడి=కైవడి. (కయి^{1}+వడి)

కయివడిముస్తె=కైవడిముస్తె.

కయివసము=కైవసము. (కయి^{1}+వసము)

కయివారపుఁజెయ్యి=కైవారపుఁజెయ్యి. (కయివారము^{1}+చెయ్యి.)

కయివారము^{1}=కైవారము^{1}.

ఉ...దౌ,వారికకోటి దాఁటి కయివారపువారి నదల్చి కిన్నరీ,చారణగానముల్ గలఁచి సమ్ముఖ మంది భయంబు నందుచున్. ఘటికా. ౨. ౬౮.

ఉ. వందిజనంబు గ్రమ్మి కయివారముఁ జేయఁగ ...ఉ. హరిశ్చ. ౪. ౧౧౩.

జ: కయివారపుఁజెయ్యి, కయివారి.

కయివారము^{2}=కైవారము^{2}.

కయివారి=కైవారి. (కయివారము^{1}+ఇ)

కయివీఁగు=కైవీఁగు. (కయి^{1}+వీఁగు.)

కయివా(వ్రా)లు=కైవాలు.

(వంగు, ఒఱగు.)

ఉ. వాడినమోముతోడఁ గయివాలినచూపులతోడ...వచ్చెఁ గి,గ్గాడియుఁ బోలెఁ గామగవి గాఁడిఁగలయ్య నృపాలువీటికిన్. సుద. ౩. ౪.

(పడు)

చ...క్రిం,దికిఁ గయివ్రాలుతత్సలిలనిర్మలధార ...ఆము. ౪. ౨౧.

జ: కయివాలుచు.

కయివా(వ్రా)లుచే(ల్చే)=కైవాలుచే. (√కయివాలు)

కయిసడలు=కైసడలు. (కయి^{1}+సడలు.)

కయిసేఁత=కైసేఁత. (√కయిసేయు.)

క. ఎడ్డెతనపుఁగయిసేఁతల, రడ్డులు నడచిరి పురస్సరద్వార్యముగా. పాండు. ౩. ౮౫.

కయిసేయు=కైసేయు. స. క్రి. (కయి^{1}+చేయు)

(అలంకరించు.)

చ. చెలువలు బాలనిట్లు గయిసేయఁగఁ బైదలియోర్తు రాగ మం,ఘ్రుల నలరించి ... వసు. ౫. ౧౨౩.

అ. క్రి. (అలంకారములుపెట్టు.)

చ. దినపరిణామలక్ష్మికిఁ బ్రతీచి తగన్ గయిసేయువేడుకన్. పారి. ౨. ౪౩.

కయ్య=క్రయ్య. వి. ౧. కాలువ; ఏఱు, నది.

సీ. కయ్య కాలువ యనఁ గనుపట్టుఁ గుల్య ... ఆం. భా. ౧. ౧౬౪.

(సముద్రుఁడు రామునితోననుమాటలు.) ద్వి.ఉప్పొంగి కయ్యల కొత్తి పెల్లివిరిసి, తప్పింప నమ్మారుతముఁ జూచి ప్రాయ. రం.రా.యు. ౩౧౦ పా. ౧౯ పం.

౨. కేదారము, పొలము.

సీ. మడి యనఁ గయ్య నా నడరుఁ గేదారంబు ...ఆం. భా. ౨. ౨౩౦.

కయ్యపుఁగ్రచ్చు, కయ్యాలక్రచ్చు. విశ.

(√కయ్యము.) కలహశీలుఁడు.

ద్వి. గొడవగొట్టులు ముడివిడుపులు చాల,గడుసరుల్ కయ్యంపుఁగ్రచ్చులు పసిఁడి,వాఁపులు...వన్నెకత్తెలు వారవనితలు మఱియు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పండితా. పురా. ౧౧౬ పా.

సీ. కయ్యాలక్రచ్చరై కాలుద్రువ్వుచు సదా మండువాఁ డతిశాంతిమహితుఁ డయ్యె. పాండు. ౪. ౨౧౦.

ద్వి. కయ్యాల క్రచ్చలై కడఁగి యీవచ్చు,దయ్యాలముక్కులు దఱిగి దండింతు. ద్వి. హరిశ్చ. పూ. ౨౦౭౨.

కయ్యపుఁదిండి. వి. (కయ్యము+తిండి) కలహాశనుఁడు, నారదుఁడు.

గీ...కయ్యంపుఁదిండి, తపసికన్నాకు కతవిను తపసిఁ జూచి, యిట్టు లను... అచ్చ. రా. సుం. ౨. మల్లుపు. ౨. ౭౯.

కయ్యము. వి. (ప్రా. కయ్య.) యుద్ధము, పోరు; జగడము, కలహము.

ఉ. అందఱు నింతకున్ వెనుకయై మొన లేర్చి చనంగ నెప్డు సం,క్రందననూతి డగ్గఱియెఁ గయ్యము సేయుట కప్పు డి మ్మగున్. భార. విరా. ౪. ౧౭౪. ఆం. భా. ౨. ౨౨౨.

(వ్యవ)వాఁడు ఇద్దఱకును కయ్యాలు పెట్టినాఁడు.

కయ్యమునకుఁ గాలుద్రువ్వు (దువ్వు, తాఁచు)= యుద్ధమునకు సిద్ధపడు; పోట్లాటకుసిద్ధమగు.

ఆ. కయ్యమునకు నెపుడుఁ గాలుద్రువ్వుదు కార్య,గతికిఁ జోరవు...భార. విరా. ౪.౨౦౮.

క. కుయ్యాడక నాముందఱఁ,గయ్యమునకుఁ గాలుదువ్వఁ గడఁగెను దీనిన్,దయ్యాలకు బలి నెట్టెద, ప్రయ్యలుగా నఱికి యెల్లవారును జూడన్. మొ. రా. సుం. ౮౦.

మ...నా,కమృగీనేత్రలమీఁదఁ గయ్యమునకుం గాల్దాఁచులాగొప్పెడున్. కళా. ౧. ౪౨.

కయ్యమిచ్చు=పోరాడు.

చ...వే,వెలలుము కయ్యమి మ్మని సవేగసముద్ధతసింహనాదసం,కలితము గాఁగఁ బిల్చుట యు గ్రక్కున నెల్వడియెన్ మహేంద్రుఁడున్. హరి. ఉ. ౪. ౧౬.

కయ్యాలగడుసు=యుద్ధమందు నేర్పరి.

క. అయ్యా సంతం బాడిన,యయ్యచ్చర యేమి చేసె నమరేశ్వరుఁడున్, గయ్యాలగడుసు తుది నే,మయ్యెం జెపు మన్న నతని కతఁ డి ట్లనియెన్. కవు. ౧. ౨౦౫.

సందడికయ్యము = దొమ్మియుద్ధము, సంకులయుద్ధము.

వ. ఇవ్విధంబున నుభయబలంబులుం దలపడి సందడికయ్యంబునం గదిసి...ఉ. హరి. 3.౨౮.

జ: కయ్యపుఁగ్రచ్చ, కయ్యపుఁదిండి.

కయ్యర. వి. హీనజాతిమౌక్తికము. (శ. ర.)

కర^{1}. వి. ౧. తరంగము.

సీ. కర డనఁ గడ లనఁ గర యనంగఁ దరంగ యనఁదరఁగ యనంగ నల యనంగఁ,దెర యనంగను వీచి పరఁగును...ఆం. భా.౧.౧౫౪.

౨. సేతువిశేషము.

సీ...కత్తువ కర గనిమ యనఁగ, సేతువిశేషంబు చెలఁగును ... ఆం. భా. ౨. ౭.

3. (క. కరె. తు. కఱె.) తీరము, దరి, గట్టు.

(శ్వేతద్వీపము) క. హరిభక్తి తేపగా దు,స్తర సంసారాబ్ధిఁ గడచుసాధుజనులకుం, గరయై దివిజగణనిరం,తరనిత్యానందమయపదస్థితి నెసఁగున్. నృసిం. ౧. ౪౨.

కర^{2}. విణ. (సం. ఖరః) తీక్ష్ణము. (చూ.కరసాన.)

జ: కరసాన.

కరంకము. సం. వి. అ. పుం. ౧. కొబ్బెరబుఱ్ఱ. ౨. కమండలువు. 3. కరండము, వక్కలాకుల పెట్టె. ౪. తల;తలపుఱ్ఱె. ౫. ఒకజాతిచెఱకు. ౬. కంకాళము; చర్మమాంసరహిత మగుబడలి యెముకలగూఁడు. (వై. ని.)

కరంజకము. సం. వి. అ. పుం. కానుగు.

కరంజఫలము. సం. వి. అ. పుం. కపిత్థము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కరంజము. సం వి. అ. పుం. కానుగు🌳.

కరండము. సం. వి. అ. పుం. ౧. వెదురుమున్నగు వానిలోఁ జేసినపూలసజ్జ. ౨. కరాటము, బరణి. ౩. మధుకోశము, తేనెపెర. ౪. కత్తి. ౫. కారండవము, ఒకానొకపిట్ట, కన్నెలేడి. ౬. యకృత్తు, కాలఖండము, కారిజము.

కరండి. సం. వి. ఈ. స్త్రీ=కరండిక.

కరండిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. గరిడియ, వెదురు మొదలగువానిలోఁ జేసినపూలసజ్జ. ౨. బరణి, కరాటము.

కరంబము. సం. విణ. (అ. ఆ. అ.) మిశ్రితము, కలుపఁబడినది. వి. అ. న. మిశ్రణము, కలుపుట. పుం. కరంభము, దధిమిశ్రితసక్తువు.

కరంబితము. సం. విణ. (అ. ఆ. అ.) మిశ్రితము, కలుపఁబడినది.

కరంభకము. సం=కరంభము.

కరంభము. సం. వి. అ. పుం. ౧. దధిమిశ్రితసక్తువు, పెరుఁగుతోఁ గలిపినపేలపిండి. ౨. వేఁచిన యవలు. ౩. పలువస్తువులు కలియఁగాఁబుట్టు పరిమళము. ౪. ప్రేంకణము, ప్రియంగువృక్షము. ౫. శతావరి, పిల్లపీఁచర🌳.

కరఁగించు=కరఁచు స. క్రి. (√ కరఁగు) కరఁగఁజేయు.

(మెత్తఁబఱచు.)

ఉ. చుట్టఱికంబునన్ మనసు సొచ్చి ననుం గరఁగించి వేఁడినన్, దిట్టతనంబు వోవిడిచి తీవ్రరణంబుకడంక దక్కెనే, బట్టినయాయుధంబు పెడఁబాసినఁ గాని వధింపఁ బోలదు... భార. భీష్మ. ౧. ౧౫౯.

(ద్రవింపఁజేయు.)

ద్వి. పరిపూర్ణచంద్రమఃప్రభ గరఁగించి, కరువునఁ బోసిరో కాక శంకరుని. ప్రభు. ౨. ౧౩ పా. ౧౩ పం.

కరఁగు. అ. క్రి. (క. కరంగు. త. కరై. తు. కరగుని.) ౧. ద్రవమగు, నీరగు; రూపఱు.

క. లోహమయదైత్యనగరీ, గేహంబులు హరశరాగ్నికీలాజ్వాలా, దాహమునఁ గరఁగి మూఁడు స, మూహములై పెద్దపెద్దముద్దలు నయ్యెన్. భీమ. ౪. ౧౪౧.

గీ. చెప్పకున్నఁ గోపించి యిషీక యెత్తి, చూలు గరఁగంగ వైవంగఁ జూచె గురుఁడు. కాశీ. ౪. ౨౨౭.

సీ. వలరాచరాచవాఁ డలికాఱుకను వెచ్చఁ గరఁగినయలకనికరపుఁజోటు. మనుచ. ౨. ౯.

౨. (ప్రేమాదులచే) పరవశమగు.

చ. రమణభుజానిపీడనఁ గరంగినకాంతలవిస్ఫురన్నితంబములఁ దలిర్చుసన్నవలిపంబులు వీడియు జారవయ్యె...నృసిం. ౩. ౭౧.

సీ. మాతాపితృత్వాభిమానులై నీదెసఁ గరఁగుగోపుఁడు గోపికయు సుకృతులు. హరి. పూ. ౬. ౧౯౮.

స. క్రి. కరఁగించు.

గీ. కుసుమబాణునిబాణముల్ గూడ నైదు, గరఁగి నేరిమి వాటించి కరువు గట్టి, పోసి చేసి చైతన్యసంపుటము దగ ఘటించిరో కాక యిట్టిచేడియలు గలరె. భార. విరా. ౨. ౨౭.

ద్వి. రసము చేయఁగవచ్చు రాలు గరంగి. ద్వి. హరిశ్చ. ఉ. ౧౩౨౦.

వి. కరఁగుట. (చూ. కరఁగుపడు.)

జ: కరఁగించు, కరఁగుపడు, కరఁచు.

కరఁగుపడు. అ. క్రి. (కరఁగు+పడు).

(పోవు, నశించు.)

వ...అంతరంగంబునం జెంగలించుకౌతుకాంబరంబు కరఁగుపడ వెఱఁగుపడి యుద్వేగసమన్వితుండై...మనుచ. ౬. ౯.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కరఁచు=కరఁగించు.

(ద్రవింపఁజేయు.)

సీ. నిలిపి మూలాధారనిర్గతనిర్గుణధామంబు ష
డ్గ్రంథిదళనకారి,యై పోయి పరమాంబరా
మృతబింబంబు గరఁపఁగఁ దోడన తొరఁగు
సోన. హరి. ఉ. ౫. ౧౭౪.

గీ. చెమట కింపురుషస్త్రీలచెక్కులందుఁ,గ్రమ్మి
మృగనాభిపత్త్రభంగములు గరఁచె. హర. ౩.
౫౯.

(మెత్తఁబఱచు.)

చ. కడుఁ గఠినంబు లద్రులు జగంబున నందున
సంభవించి పెం,పడరునినుం గరంప వశమా
యని నన్నిపు డంటివేకదా,వడిఁ గనకా
ద్రిఁ జాపముగ వంచిననీకు హిమాద్రిజాత
యా,పడఁతిఁ గరంచు టెంత యనుపార్వతి
మెచ్చుశివుం దలంచెదన్. అప్ప. ౧. ౨౦.

(రూపఱఁజేయు.)

చ. కమలశరా నినుం జెఱుపఁగా నియమించినఁ
జేరి మూఁడుగా,ళ్లముసలికావునం దయ
లలాటవిలోచనకీలి నిన్ను ని,క్కముగఁ గ
రంప కుండె ననికాదె గిరీంద్రకుమారికావ
రుం, డమలినమంత్రపక్షసవనావని నాతనిఁ
బాఱఁ ద్రోలుటల్. కువల. ౪. ౨౯.

(బాధించు.)

చ...బాలికన్,గరఁపఁగరాదె యేల ననుఁ గ్రాఁ
చెద రీమకరైణలాంఛనుల్. విజ. వి. ౩.౯.

కరక. వి. హరీతకి, కరకచెట్టు.

సీ. కరక యం చనఁగను బరఁగు హరీతకి...ఆం.
భా. ౨. ౫౦.

గీ. ఆదివైద్యుఁ డతండు దుగ్ధాబ్ధిఁ బుట్టె,నమృత
పూర్ణకుంభం బొకహస్తమునను, నంబుచర
మును గరకకాయయును నొకటఁ, దాల్చి
సాకార మైనశాంతరస మనఁగ. హర. ౬.
౯౩.

జ: కరకంచు, కరక్కాయ.

కరక. సం. వి. ఆ. స్త్రీ. వడగల్లు, కరకము.

కరకంచు. వి. (కరక+అంచు.) ౧. కరక్కాయ నీటితో వ్రాసినయంచు.

సీ. కరకంచువలిపంబు గట్టిగాఁ గాసించి వెలి
త్రాడుగాసెపై బలియఁ జుట్టి. ద్వా. ౭. ౪౫.
ఆం. భా. ౨.౧౫౪.

౨. కరకంచువస్త్రము.

సీ. ముత్తేలపందిళ్లు నుత్తరగోగ్రహణంబులు కర
కంచు నాఁచుపన్నె,నిండువన్నెలు...గీ...
మొదలుగా వల్వలు ధరించి ముదిత లపుడు.
ప్రబంధ. ౨౭౨.

వ...కదంబకావులును గరకంచులును బొమ్మంచు
లును ముడుఁగుబొమ్మంచులును ముయ్యంచు
లును...ద్వా. ౩. ౧౯౯.

కరకంటకము. సం. వి. అ. పుం. చేతివ్రేలిగోరు. (త్రి. ని.)

కరకచము. సం. వి. అ. పుం. (జ్యోతి) యోగభేదము. (శనివారమునందు షష్ఠియు, శుక్రవారమునందు సప్తమియు, గురువారమునందు అష్టమియు, బుధవారమునందు నవమియు, కుజవారమునందు దశమియు, సోమవారమునందు ఏకాదశియు, ఆదివారమునందు ద్వాదశియు, తటస్థించినయోగము-వాచ.)

కరకచ్ఛపిక. సం. వి. ఆ. స్త్రీ. కూర్మముద్ర అను అంగుళిసన్నివేశము.

కరకణీ. వి. వేఁటాడుటకుపయుక్తమగు సాధనవిశేషము.

సీ. బలువిండ్లు బొట్టెకోలలు తోలుమోకులు గొ
రకత్తళమ్ములు కరకణీలు. గీ. నాదిగా వేఁట
లకు యోగ్యమై తనర్చు,సాధనంబులు సవ
రించి...రుక్మాం. ౩. ౭౦.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కరకము. సం.వి. అ. పుం.న. ౧. కమండలువు. ౨. కొబ్బరబుఱ్ఱ. పుం. ౧. కరక, వడగల్లు. ౨.దానిమ్మకీ. ౩. కరంజభేదముకీ. ౪. మోదుగుకీ. ౫. కోవిదారముకీ. ౬. పొగడ, వకుళముకీ. ౭. కరీరము, వెణుతురుకీ. ౮. మామిడికీ. (వై. ని.) ౯. పక్షివిశేషము.

కర(ఱ)కర^{1}(ఱ). వి. (క. త. కరకర) వ్రాయుట, నమలుట, పండ్లుగీఁటుట,కొఱుకుట మున్నగువానియందగు ననుకరణము.

(వ్యవ)వాఁడు కరకరమని గంటముతో వ్రాయుచున్నాఁడు. వేఁచినపరుగులు వాఁడు కరకర నమలుచున్నాఁడు. నమలునప్పుడు గారెలు కరకరలాడుచున్నవి.

చ. కరకర పండ్లు గీఁటుచుఁ నెగంబడి ముట్టెను
దుంగముస్తెలన్, వెరలిచి మేయుచున్ ...
చెన్న. ౨. ౨౦.

ద్వి. కొఱుక జిల్లున నేయి గురియుచు వేఁగి,కఱ
కఱ మనుచుండుఁ గారవేల్లములు. అ.మ.క.
౧. ౫ ౧పా. ౨౭ పం.

క. కఱక ఱనఁ బాఁపకుఱుకులఁ,గొఱికెడియొక
దుప్పిమెఱుఁగుఁగోలం గూల్చెన్.సుద. ౩.
౧౮౧.

గీ. అందుల కసూయఁ గరకర మంచు మిగుల,దు
ష్టకపటవిచారవంతుఁడు జయంతుఁ, డంత
కోపముఁ డౌరా సుమంతుఁ డనుచు,నంతకో
పముతో నుండు నాత్మలోన. సారంగ. ౩.
౧౨౭.

కరకరపడు=మండిపడు.

క. కరితురగస్యందనములుఁ, బరివారముఁ దెగిన
పిదపఁ బటురోషమునన్, గరకరపడుచును
నెదిరిన, ఖరకరవంశజుఁడు ద్రుంచె ఖరుని
శిరంబున్. మొ. రా. ఆర. ౧౫.

కర(ఱ)కర^{2}(ఱ). క్రి. విణ. ద్రు. (సం. ఖరః.) తీవ్రముగా; అత్యంతము, మిక్కిలి.

వ. ప్రొద్దు కరకరం బొడిచి రాఁగా ...రామా.
౬. ౨౦౫.

చ. కఱకఱ మండుచున్ ...సమీర. ౪. ౧౨.

సీ. బిరుదులు పచరించి కరకర నెదిరించి చక్ర
పాలంబుల సమయువారు. హ. వరాహ. ౨.
౨౯ పా.

ద్వి. అకీతి బంధువు లాయింతిచూలు,కరఁగునో
యని కరకరఁ బొక్కెరంత. అ. మ. క. ౧.
౧౯ పా. ౬ పం.

చ. కఱటులు భూరుహాశ్మపశుకల్పులు మత్కృ
తిఁ బ్రస్తుతించినన్,గఱకఱఁ బోవనాడినను
గల్గవు నామది మోదఖేదముల్. వేం. పంచ.
౨. ౧౩౭.

క. లోఁగిటికి రానిరూపముఁ,గాఁగిటికిన్ రాని
పొందుఁ గారింపంగా,మూఁగినకుసుమశరం
బుల,చేఁ గఱకఱఁ గందె సతిపచిత్తంబం
తన్. ఉ. హరి. ౫. ౧౦౧.

కరకరి. వి. ౧. చలము, పట్టుదల.

సీ ...కరకరి చలము మచ్చర మనంగ,మాత్సర్య
సంజ్ఞలై మను ... ఆం. భా. ౧. ౧౩౫.

౨. ద్వేషము, స్పర్థ; ఈర్ష్య.

చ.గరిమఁ గళింగజంబు లగుగంధగజంబులకుంభ
రాజితోఁ, గరకరి పుట్టఁగాఁగలదు కామిని
నీవలిచన్నుదోయికిన్. నైష. ౫. ౧౩౨.

ద్వి. కరికరంబులతోడికరకరిం జెరిఁగి, కర మ
ద్భుతంబైనకరభోరుయుగము. ద్వి.సిం. భా
గ. ౩. ౪౭ పా.

చ...అతం డవమానము సేసి యాకృశో,దరి యె
ఱుఁగంగ నొండెడలఁ దత్పరుఁడై విహరిం
చు దానికిం,గరకరిఁ బొందియుండి యవుఁ
గా దన దాయమ గూఢచిత్తయై. దశకు. ౭.
౪౨.

౩. క్రౌర్యము.

చ.కరకరి గూఁటఁ గఱ్ఱ యిడఁగా మొఱవెట్టెడు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లీల బాలభా,స్కరకరకాండకందళవిఘట్టన నించుక వాయివడ్డతా,మర మొఱవెట్టి పెట్టి పలుమాఱును వాకిలి దాఁటి యాఁగుచున్, మొరయువిపంచి మీటుగతి మ్రోసి యళుల్ వెడలెన్ గొలంకులన్. మనుచ. ౩. ౬౦.

కరకరిపడు=ద్వేషపడు.

క. హరిభక్తులై మహేశ్వరుఁ,బరువడి శివభక్తుల య్యుఁబంకరుహాక్షుం,గరకరిపడి దూషించి న, నరు లేఁగుదు రుగ్రమైననరకంబునకున్. పద్మ. ఉ. ౨. ౧౨.

జ: కరకరించు.

కరకరించే. అ. క్రి. (√కరకరి)స్పర్ధవహించు.

గీ. ఆటుల వాఁడది హెచ్చని యాడుచుండ, మఱియొకఁడు వచ్చి వానిపైఁ గరకరించి, యిదియె దొడ్డని పల్కెనే యీగరాసు, నాచెయిని జూడు మటువెన్కఁ దోఁచు నీకు. పార్వ. ౬. ౪౦.

కరకసా. విశ. (సం. కర్కశమ్.) కఱకు.

ఉదా: కరకసానేల. (శ. ర.)

కరకాంభస్సు. సం. వి. స్. పుం-కరకవలె చల్లని నీరు గలది-నారికేళము, టెంకాయచెట్టు.(త్రి. ని.)

కరకాసారము. సం. వి. అ. పుం. శిలావృష్టి, వడగండ్లవాన.

కరకాౘయ. వి. (√కరక) కరకచెట్టుకాయ. (శ. ర.)

(వ్యవ) వానినోట కరకాౘయ గొట్టినాఁడు.

కరగసము. వి. (సం. క్రకచః. ప్రా.క. కరగస)ఱంపము, క్రకచము (శ.ర,బ్రా.)

ద్వి. కరగసంబులఁ ద్రెంచి కత్తులఁ గోసి,గొఱపంబులను దుస్సి కొఱవులఁ జూఁడి. రం. రా. ఉ. ౫౨ పా. ౧ పం. ('కరకసము'ము ద్రి. పా.)

కరగోడ. వి. వెలుగునాటుటకై పాడిమట్టితో నేర్పఱచినగోడ, కోరడి. (శ. ర.)

కరగ్రహణము. సం. వి. అ. న=కరగ్రహము.

కరగ్రహము. సం. వి. అ. పుం. ౧. పన్నుపుచ్చుకొనుట. ౨. పాణిగ్రహణము, పెండ్లి.

కరఘర్షణము. సం. వి. అ. పుం. కవ్వము,తరిగోల.

కరఘర్షి. సం. వి. న్. పుం=కరఘర్షణము.

కరచ్ఛద. సం. వి. ఆ. స్త్రీ. సింహారపుష్పిᵻ.(జాఫరా చెట్టు.)

కరచ్ఛదము. సం. వి. అ. పుం. టేఁకుచెట్టు.

కరజము. సం. వి. అ. పుం. ౧. నఖము, గోరు. ౨. కరంజము, కానుగుᵻ. ౭. వ్యాఘ్రనఖము, పులిగోరుచెట్టు.

కరట. సం. వి. ఆ. స్త్రీ. అజ్జ, ప్రయాసముచే పిదుకఁదగినయావు.

కరటము. సం. వి. అ. పుం. ౧. ఏనుఁగుచెక్కిలి. ౨. కుసుంభవృక్షము. ౩. కాకి. ౪. వాద్యవిశేషము. ౫. నవశ్రాద్ధము,ఏకాదశాహాదిశ్రాద్ధము. ౬. బిల్వము, మారేడుᵻ. ౭. కుంకుమపువ్వు. (కే. ని.)

కరటి. సం. వి. న్. పుం-పెద్దగండస్థలములుకలది-ఏనుఁగు.

కరటుఁడు. సం. విశ. (అ.ఆ.అ.) ౧. నాస్తికుఁడు. ౨. నింద్యజీవి.

కరటువు. సం. వి. ఉ. పుం. పక్షివిశేషము, పెద్దకొక్కెర.

కరడము. వి. అల, తరంగము, కరడు.

సీ. కాంతాదిసుఖము సైకతవేదికాస్థలి కందర్పవికృతులు కరడములును...కాఁగ. గీ. సమధికం బైనసంసారజలధియందు. భీమ. ౫. ౧౪౦.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కరడు¹. వి. (బ. కరడులు, కరళులు,కరళ్లు)తరంగము, అల.

సీ. కరడు లేనట్టిసాగరముచందంబున నత్యంత గంభీరమై వెలుంగు. వా. రా. ౨. ౧౦౭. (కరుడు-ముద్రి.)

సీ. గగనంబుతో రాయుకరడులు గలజలం బివురఁబాఱినమహార్ణవము కరణి. భార. ద్రో. ౨. ౧౨౬.

గీ. ...కరళులఁ దేలి చనుచు. నిర్వ. ౮. ౪౯.

ఉ. ...కరళ్లచాఁటుతో ...వరాహ. ౮. ౧౬.

కరడు². వి. పక్షివిశేషము.

సీ. కూఁకటికువ్వె కుటాక కళ్కు కరడు ...గీ. అనఁగ నిట్లని పక్షి భేదాఖ్య లలరు. ఆం. భా. ౨. ౯౮.

క. ... కలవింకము కంకణంబు కహ్వాము కరడున్, గలరవము కనకభుక్కును, గళుకును గంకమును గాకి కక్కెర కైదున్. ప్రబంధ. ౨౩౦. (కరుడు-ముద్రి)

కరణకమ్మలు. వి. బ. ఒకశాఖబ్రాహ్మణులు.(శ.ర.(

కరణత్రాణము. సం.వి. అ. న-హస్తాదీంద్రియములచే రక్షింపఁబడునది; నేత్రాదీంద్రియములను రక్షించునది-తల.(కల్ప.)

కరణము. వి. (సం. కరణః. త.కర్ణమ్.) గ్రామపులెక్కలు వ్రాయువాఁడు,గణకుఁడు, కరణికుఁడు.

క. ధరఁ గవిఘటమాన్యంబుల,హరణము గా లెక్క కవిలె నంటించెడి యా, కరణము పేరు సపిండీ,కరణము గద... కవిచా. శ. ౪౫.

వ. ...కరణాలు...దా. శా. ౪. ౧౧౦౧.

సీ. అలరును గరణ మంచన లెక్కవాఁ డన గణకాభిధానంబు...ఆం. భా. ౨. ౧౮౭.

కరణము. సం. విణ. (అ. ఈ. అ.) చేయునది, చేయుటకు సాధనమైనది. వి. అ.న. ౧. చేఁత,వ్యాపారము, పని. ౨. వాణిజ్యము. ౩.ఇంద్రియము. ౪. దేహము. ౫. సాధనము. ౬. పరమాత్మ. ౭. (వ్యాక) సాధకతమమైనది. ౮. కారణము. ౯. (సంగీ) గీతభేదము; తాళభేదము. ౧౦. నృత్యభేదము. ౧౧. వ్యవహారనిర్ణయసాధన మగుపత్రము సాక్ష్యము, మొ. ౧౨. పూఁత. ౧౩. క్షేత్రము; పొలము. ౧౪. (యోగ) ఆసనము. ౧౫. రతిబంధము. ౧౬. (జ్యోతి)బవాది. (ఇవి ౧౧. బవ, బాలవ,కౌలవ, తైతిల, గరజి,వణిక్కు, భద్ర, శకుని, చతుష్పాత్తు, నాగవము, కింస్తుఘ్నము.) ౧౭. ఒకానొక దేశము.

ఉ. వీఁడిదె తెల్లనాకులను వీడెముసేయుచు వీథి వచ్చుచున్నాఁడు మదించి తిండి తిని నాఁడుచుమీ యిటమీఁద నేడకో, తేఁడఁగఁ బోయెడిం గరణదేశపుజాణగ నుండఁబోలు నీ,బాఁడు పణోపహారపరిపాటి గనుంగొనవచ్చు వీనిచేన్. క్రీడా. ౧౫౯.

౧౮. కాయస్థుఁడు. (వీనివృత్తి లెక్క వ్రాయుట); లెక్క వ్రాయువాఁడు.

గీ. ముదుకతలపాగయును బాహుమూలమందుఁ, గవిలె చర్మపుటొఱలోనికత్తిగంట, మలఁతి నీర్కావిదోవతు లమర గ్రామ,కరణ మేతెంచి రెడ్డిచెంగట వసించె. శుక. ౨. ౪౧౬.

కరణాధిపుఁడు. సం. వి. అ. పుం. ౧. జీవుఁడు. ౨. ఇంద్రియాధిష్ఠానదేవత.

కరణి. వి. విధము, రీతి, చందము.

సి. హయములఁ జెండాడ నరుగుచోట్లను వేళ్ల గమిఁ గిట్టుకోల్పులికరణి యొలయు. గీ... ఆశల్యునందు. భార. శల్య. ౧. ౨౩౨.

క. తరణి వొడిచి తమము సెలుచు,కరణిని లోకమునఁ గలుగుకల్మష మెల్లన్, ధరణిపతి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ధర్మ మాత్మ,స్ఫురణంబునఁ జెలుచు విమల
బోధనచరితా. భార. శాం. ౨. ౧౬౦.

గీ... రెండవవేల్పు శేని,కరణిఁ గొలువున్నదో
రఁ బొడగాంచి యపుడు. నీలా. ౨. ౫౦.

కరణివోలెన్=కరణిన్,విధముగా.

సీ. పూర్వదిక్సతి కతిస్ఫురణతో నుతసుధాకర
రేఖ యుపయించుకరణివోలెఁ, ద్రిదివంబు
నందు సమ్మద మొందఁ గల్పలతాంకుర ముద
యించునట్లువోలె.ఆ... మేనక కుదయించె,
రాజవదన శైలరాజకన్య. కు.సం. 3.౨౮౨.

కరణికము. వి. కరణముయొక్కపని, గణకవృత్తి.

గీ. బ్రదుకుఁబొద్దుల జనులకు నుదురుటాకుఁ,గవి
లెను లిఖింప నేర్చినకరణికంబు, గరిమ నొ
ప్పారు ధాత జగద్విధాత.ఘటికా. ౧.౨౨.
ఆం. భా. ౨. ౧౯౮.

కరణికుఁడు=కరణము.

ద్వి. బిగువుగాఁ జెంపఁ దోఁపినబలపములు, తగ
నలవడఁగ నత్తుటఁ గరణికులు, చనుదెంచి
నిలిచి హస్తములు మోడ్చుటయు. ద్వి. పర
మ. ౬. ౪౫౯ పా. ౬ పం.

కరణీయము. సం. విణ. (అ. ఆ. అ.) కర్తవ్యము, చేయఁదగినది.

కరణుఁడు. సం. వి. అ. పుం. శూద్రస్త్రీకిని వైశ్యునకును బుట్టినవాఁడు.

కరతలము. సం. వి. అ. పుం. అఱచేయి.

కరతలామలకము. సం. వి. అ. న. అఱచేతిలోని యుసిరికకాయ. (ఇది ఒకరు తెలుపనక్కఱలేకయే తనంతటనే స్పష్టమగుదానికి ఉపమానముగాఁ జెప్పఁబడును.)

కరతాళము. సం. వి. అ. న. ౧. చప్పట. ౨. చేతులతో వాయించుతాళము, వాద్యవిశేషము.

కరతాళి. సం. వి. ఈ. స్త్రీ. ౧. చప్పట. ౨. చేతులతో వాయించుతాళము.

కరతాళిక. సం. వి. ఆ. స్త్రీ=కరతాళి.

కరతిత్తి. వి. (సం.కరదృతిః.) తములపాకులుమున్నగునవి యుంచుకొనెడు చేతిసంచి.

ద్వి. అఱువుదోవతియుఁ బంచాంగంబు ముష్టిఁ,
బరఁగినకరతిత్తి పత్త్రాలసంచి. ద్వి. హరిశ్చ.
ఉ. ౫౦౩పం.

గీ. క్రముకభంగపరంపరాకలిత మయిన, వన్నె
కరతిత్తి మేఖలావల్లి నిడికి. వేం. పంచ. ౪.
౨౪౪. (చి. ని. పా.)

కరతోయ. సం. వి. ఆ. స్త్రీ. సదానీర,ఒకానొకనది.(ఇదిగౌరీవివాహకాలమందు హిమవంతునిచే ఈశ్వరునిహస్తమునఁ విడువఁబడినదానోదకమువలన నేర్పడినది.)

కరదివియ(వె)=కరదివ్వె. (శ. ర, చి. ని.)

కరదివ్వె(వ్వియ)=కరదివియ. వి. (సం. కరదీపికా. ప్రా. కరదీవిఆ) కరదీపిక,దివటీ.

ద్వి. కరమునఁ బూనినఖడ్గప్రకాశ, మరుదుగాఁ
గరదివ్వెయై త్రోవఁ జూప. ద్వి. హరిశ్చ.
పూ. ౧౯౫౬ పం.

కరదీపిక. సం. వి. ఆ. స్త్రీ. దివటీ.

శ్లో: వృద్ధస్య భార్యా కరదీపికేవ.

కరదుఁడు. సం. విణ. (అ.ఆ. అ.) ౧. పన్ను ఇచ్చువాఁడు. ౨. చేయూఁతఇచ్చువాఁడు; అభయహస్త మిచ్చువాఁడు.

కరపక్క. వి.(త.కరై ప్పొక్కు.)వన్నెతగ్గినకెంపు.

సీ. పద్మరాగాభిధ పరఁగుఁ గెంపన నది వన్నె
తగ్గినఁ గరపక్క యండ్రు.ఆం.భా.౨.౨౮౮.

కరపత్త్రము. సం. వి. అ. న. ౧. క్రకచము, ఱంపము. ౨. జలక్రీడ.

కరపత్త్రవంతము. సం. వి. త్. పుం. తాటిచెట్టు.

కరపత్త్రిక. సం. వి. ఆ. స్త్రీ. జలక్రీడ, చల్లులాట.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కరపర్ణము. సం. వి. అ. పుం. ౧. భిండావృక్షము, బెండచెట్టు. ౨. ఎఱ్ఱాముదపుచెట్టు.

కరపాని. వి. రోగవిశేషము, ఒకవిధమైన చిడుము. (బ్రౌ-చూ. కట్టుకరపాని.)

కరపాత్రము. సం. వి. అ. న. జలక్రీడ, చల్లులాట. (కల్ప.)

కరపాలము. సం=కరవాలము.

కరపాలి. సం. వి. ఈ. స్త్రీ. ౧. ఈలి, చిన్నకటారి. (శే. ని.) ౨. హస్తయష్టి, దుడ్డుకఱ్ఱ. (వాచ.)

కరపాలిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. ఈలి, చిన్నకటారి. ౨. చిన్నగదవంటిచేతికఱ్ఱ, దుడ్డుకఱ్ఱ.

కరపీడనము. సం. వి. అ. న. పాణిపీడనము, పెండ్లి.

కరపుచ్ఛే. వి. సోమకర్కటికీ. (శ. ర.)

కరపుటము. సం. వి. అ. పుం. అంజలి, దోసిలి.

కరపృష్ఠము. సం. వి. అ. న. మీఁజేయి.

కరబదరము. సం.వి. అ.న. చేతిలోనిరేఁగుపండు. (ఇది 'కరతలామలకము'వంటిది.)

శ్లో. ...రామవృత్తం, కరబదరసమానం ప్రేక్ష్య
దృష్ట్వా ప్రతీచ్యా. సం. చం. రా. బాల.౮.

కరబూజా. వి. (హిం. ఖర్బూజా)ఒకజాతిపండు. (శ.ర.)

కరభప్రియ. సం. వి. ఆ. స్త్రీ. క్షుద్రదురాలభ, తీఁటకసిందకీ.

కరభము. సం. వి. అ. పుం. ౧. మనికట్టుమొదలు చిటికెనవ్రేలిమొదటిదాఁకఁ గలచేతివెలుపలిభాగము. ౨. ఒంటెపిల్ల. ౩. ఏనుఁగుగున్న. ౪. ఒంటె. ౫. నఖమనుగంధద్రవ్యము. ౬. గార్దభము, గాడిద.

కరభవల్లభము. సం. వి. అ. పుం. ౧. గోఁగు, పీలువృక్షము. ౨. వెలఁగకీ.

కరభాదని. సం. వి. ఈ. స్త్రీ-కరభములచే తినఁబడునది-క్షుద్రదురాలభ, తీఁటకసిందకీ.

కరభువు. సం. వి. ఊ. పుం. చేతిగోరు.

కరభూషణము. సం. వి. అ. న. కంకణము, చేతికడియము.

కరమట్టము. సం. వి. అ. పుం.పోఁకకీ. (త్రి.ని.)

కరమరి. సం. వి. న్. పుం. బంది, చెఱసాలలోనున్నజనుఁడు. (వాచ.)

కరమర్దము. సం. వి. అ. పుం. కృష్ణపాకఫలము, కలివెకీ.

కరమర్ది. సం. వి. ఈ స్త్రీ. చిన్నకలివెకీ.

కరమాల. సం. వి. ఆ. స్త్రీ. అంగుళిపర్వమాల.(అనామికనడిమికనుపు ఒకటి, దానిక్రిందికనుపు రెండు, చిటికెనవ్రేలిక్రిందికనుపు మూఁడు, దానినడిమికనుపు నాలుగు, దానిపయికనుపు అయిదు, అనామికపయికనుపు ఆఱు, నడిమివ్రేలిపయికనుపు ఏడు-నడిమివ్రేలినడిమికనుపును దానిక్రిందికనుపును మేరువుగా నెంచివిడువఁబడినవి-తర్జనిపయికనుపు ఎనిమిది, దానినడిమికనుపు తొమ్మిది, దానిక్రిందికనుపు పది. ఇట్లు లెక్కించుచు జపముచేయుదురు.)

కరము. అవ్య. (క. కరం) అత్యంతము, మిక్కిలి.

క. కర మిష్టము సేసితి మా,కరిసూదన దీన నీకు
నగు సత్ఫలముల్ ...భార. ఆది. ౧.౧౧౯.

గీ.కడిఁది పేర్వోచి యాప్రోలు కరము మెఱయు.
అచ్చ. రా. బాల. ౩౨.

ఉ. వాన కరంబు దీఱుటయు ... ఉ. రా. ౧.
౧౦౪. (ఇట 'నిశ్శేషముగా' అని యర్థము.)

(కొన్నిపట్లవృత్తియందు 'ము' వర్ణలోపము వైకల్పికము. చూ. కరవాఁడి, మొ.)

జ: కరవాఁడి, కరవేదన.

కరము. సం.విణ. (అ.ఈ.అ)-ఇది సమాసాంతమునందే యుపయుక్తము- చేయునది.(ఉదా:దుఃఖ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కరము, విద్య విత్తకరి.)వి. అ. పుం. ౧. హస్తము, చేయి. ౨. కిరణము. ౩. ఏనుఁగుతొండము. ౪. కప్పము, పన్ను. ౫.కరక,వడగల్లు. ౬.(గణిత) ౨౪ అంగుళములకొలత. ౭. హస్తనక్షత్రము. ౮. శ్వేతశాలి, తెల్లవరిచె. ౯.హింస.౧౦.ముద్ర. ౧౧. విక్షేపము, చిమ్ముట. న. ౧.ఇంద్రధనుస్సు. (కే. ని.) ౨. అన్నము.(వై. ని.)

కరముక్తము. సం.వి.అ.న-చేతితోపట్టుకొని విసరి వేయఁబడునది-శక్తి,మొ.ఆయుధము.

కరరుహము. సం. వి. అ. పుం. చేతిగోరు.

కరవటము=కరాటము.వి.(సం.కరండః)బరణి; శీర్ణకరండము, ఒకవిధమైనబరణి?

గీ. పొదలి యొండొండ దివియును భువియు దిశ
లుఁ, బొదివికొనియెడిచీకటిప్రోవువలన, మి
క్కుటంబుగఁ గాటుక గ్రుక్కినట్టి,కరవటం
బన జగదండఖండ మమరె. నృసిం. ౩. ౮౦.

చ. దళ మగుచంద్రఖండములు దారలు సాంకవ
మొప్పపాణిపా,టల మగుదంతపుంగరవటం
బు ళశాంకుఁడు గుంకు మైనచీ,రలజిగి కెం
పుగా బయటిరథ్యల నొప్పదు రిందుకాంత
వే,దులపయి సంధ్యయే బహుఁతఁ దోఁచె నన
న్బురి గట్టివాల్సతుల్. ఆము. ౨. ౨౩.

సీ...భరణి మీఱును దార్వ బరణి డబ్బి,శీర్ణక
రండంబు చెలఁగుఁ గరాటంబు కరవటం బ
నఁగను ... ఆం. భా. ౨. ౧౬౬.

కరవాఁక. వి. సముద్రపుగట్టునోరనుండెడిచెమ్మనేల. (శ. ర.)

కరవాఁడి. విశే. (కరము+వాఁడి.) మిక్కిలివాఁడియైనది.

గీ. ఘోర కరవాఁడిచూపులయాఘుళంబు ...అ
వఁగ,నేరుపుల మింతు రప్పరివారసతులు.
పాండు. ౧. ౧౧౭.

కరవాయి. వి. (క. కరవాయి). లోహకారుఁడు సుత్తెతోఁ బాత్రములను చాఁగఁ గొట్టునపుడు ఒత్తుడుగా వానిలోపలఁ జొప్పించెడి మొనపంపుదిమ్మె మొగపుఇనుపకమ్మి. (శ. ర.)

కరవాలము. సం. వి. అ. పుం. ఖడ్గము, కత్తి.

కరవాలిక. సం. వి. ఆ. స్త్రీ=కరపాలిక.

కరవాలు. వి. (సం. కరవాలః. క. కరవాల, కరవాళ్. త. కైవాళ్) ఖడ్గము, కత్తి.

క. తివిరి కరవాలు సేకొని,అవలవ లెసఁగంగ న
త్తెఱవపైఁ జనుచో. అచ్చ. రా. సుం. ౫౮.

క... అ,వ్వాలుమగఁడు పలకయుఁ గర,వాలుం
గొనుటయు నొకండు వడిఁ దునుమాడెన్.
మార్క. ౮. ౧౦౮. ఆం. భా. ౨. ౨౧౪.

కరవీర. సం. వి. ఆ. స్త్రీ. మణిసిల. (కే. ని.)

కరవీరకందసంజ్ఞము. సం. వి. అ. పుం. తైలకందము, ఒకజాతికందచె.

కరవీరకము. సం.వి.అ.పుం. ౧. కరవీరము, గన్నేరుచె. ౨. ఏఱుమద్ది, అర్జునముచె. ౩. ఖడ్గము,కత్తి. ౪. గన్నేరువేరునుండితీయువిషభేదము.

కరవీరభుజ. సం. వి. ఆ. స్త్రీ. ఆఢకి, కందిచె.

కరవీరభూష. సం=కరవీరభుజ.

కరవీరము. సం. వి. అ. పుం. ౧. కత్తి. ౨. గన్నేరుచె. ౩. శ్మశానము,వల్లకాడు. న.గన్నేరుపూవు.

కరవీరి. సం. వి. ఈ. స్త్రీ. ౧. పుత్రవతియగుస్త్రీ. ౨. అదితి. ౩. మంచియావు.

కరవేదన. మి.వి.(కరము+వేదన)అధికదుఃఖము.

చ. మొదలనె ముద్దరా లగుట మోహుభయంబు
నఁజేసి శ్రద్ధ యే,నదిదరిఁ బుణ్యతాపసవనం
బులలోపల డాఁగి యున్నదో,వెదకుద మం
తదాఁకఁ గరవేదన మానుము ...ప్రబోధ.
౩. ౮.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కరశాఖ. సం. వి. ఆ. స్త్రీ. అంగుళి, వ్రేలు.

కరశీకరము. సం. వి. అ. పుం. ఏనుఁగుతొండము నుండి చిమ్మఁబడునీటితుంపర, వమథువు.

కరశూకము. సం. వి. అ. పుం. చేతిగోరు.

కరసాన. వి. (√కర^{2}-సం. ఖరశాణః. క. కరసాణె.) ౧. బాణములు మఱులుసున్నగునవి సానఁ బట్టెడుచక్రాకారమైనసాన.

ఉ...మరుసాయకముల్ గరసానఁ బట్టి...నిర్వ. ౬. ౪౩.

గీ. త్వష్ట చను దెంచి లోకబాంధవునిఁ గాంచి,
దేవి సంజ్ఞవిధం బెల్లఁ దెలియఁ జెప్పి, యతని
తీవ్రమయూఖసహస్రకమున, నెనిమిదవపా
లు కరసానఁ దునియఁ బట్టె. వి. పు. ౪. ౩౯.

౨. గందముతీసికొనెడు చిన్నసాన.

సీ. కరసానఁ దిగిచినకలివెగందపుబొట్టు తిరికట్టు
కొని మోము దిరిగి యుండ. క్రీడా. ౨౨౬.

కరహాటము. సం. వి. అ. పుం. ౧. తామరదుంప. ౨. మంగ, పిండీతకవృక్షము.

కరా=కర^{2}. (చూ. కరాచురకత్తి, మొ.)

జ: కరాచురకత్తి, కరాచురి, కరాచూరి, కరాపువు.

కరాంగణము. సం. వి. అ. న. కప్పము వసూలు చేయుచోటు.

కరాంబుకము. సం. వి. అ. పుం. నీటియుసిరికె.

కరాఘాతము. సం. వి. అ. పుం. చేతిదెబ్బ, చఱపు.

కరాచేరకత్తి=కరాచేరి, కరాచ్చోరి, వి. (√కరా-క. కరాచూరి. త. కైచ్చురికై.) ఖడ్గము, కత్తి.

సీ. డాకెలంకున సిరాజీకరాచురకత్తి ... మనుచ. ౪. ౨౯.

కరాచేరి=కరాచేరకత్తి.

వ...కనకమేఖలాఘటితం బగు చేరుకరాచురిమరకతంపుఁబిడి మెఱుంగులు...మనుచ. ౫. ౮౧.

కరాచ్చోరి=కరాచేరకత్తి.

క. రాచూరిలిమ్మవిభునిక, రాచూరిం దెగి నిరంత
రము నమరమృగీ, లోచనలమదనశాస్త్ర, లో
చనలం దవిలి వర్తిలుదు రభియాతుల్. రామా. ౧. ౬౧.

కరాటము=కరవటము.

(బరణి; శీర్ణకరండము, ఒకవిధమగుబరణి ?)

వ...మందులకరాటంబులును...ప్రబంధ. ౮౯.

(కీర్తికాంతావర్ణనము.) సీ. పసుపుకాటుకకరాట
మ్ము ఘోరారిదుష్కీర్తిసంభృతరోదసీతలమ్ము.
చంద్రా. ౧. ౪౫.

గీ. బరణియుఁ గరాట మను పేళ్లు భరణి కమరు.
సాం. ని. స్థా. ౬౪.

సీ. శీర్ణకరండంబు చెలఁగుఁ గరాటంబు కరవ
టం బనఁగను...ఆం. భా. ౨. ౧౬౬.

కరాతు. వి. మల్లబంధవిశేషము. మల్లుపు. ౩. ౬౯.

కరాపువు. వి. (√కరా)-కారముగలపువ్వు-లవంగము. (శ. ర.)

కరామర్దము. సం. వి. అ. పుం. కరమర్దము, కలివెకి.

కరామ్లకము. సం. వి. అ. పుం. కరమర్దము, కలివెకి.

కరారోటము. సం. వి. అ. పుం. అంగుళీయకము, వ్రేలియుంగరము. (త్రి. ని.)

కరాళ. సం. వి. ఆ. స్త్రీ. ౧. దుర్గామూర్తిభేదము. ౨. శారిబ, మామెన, సుగంధిపాలకి.

కరాళము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. వెఱపుపుట్టించునది, భయానకము. ౨. ఎత్తయినది, తుంగము. ౩. దంతురము, మిట్టపండ్లుగలది. ౪. విశాలము. (కే. ని.) వి. అ. పుం. ౧. సర్జరసముతోఁ గలసిననూనె. ౨. ఒకానొక దంతరోగము ౩. కస్తూరీమృగము. న. ౧. చమురులో వేఁపఁబడిన సంబారు. ౨. కృష్ణతులసికి.

కరాళి. విణ. (సం. కరాళః.) ౧. దుష్టము, చెడ్డది

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉ. వాలి ప్రతాపకేళిఁ గడువాలి కరాళితనాననాన లో, మాలి విరాళి హేళిసుకుమారుని మోహపుటాలి నైంద్రనీ,లాళిమదాళివేణి జవరాలి గ్రహింప...సమీర. ౩.౩. శుక. ౩. ౩౪౯.

౨. భీకరము.

గీ. కాళి యెక్కుకరాళిసింగంబునైన, మరపు కోఁగల మొకయింతమందు పెట్టి. వరాహ. ౪. ౭౫.

జ: కరాళించు.

కరాళి. సం. వి. ఈ. స్త్రీ. అగ్నిజిహ్వలలోనొకటి.

కరాళించు. అ. క్రి. (√కరాళి) అఱచు, బొబ్బరించు; గద్దించు; సకిలించు; మొఱుఁగు.

వ. అని భర్జించుచున్న దేవయానిపలుకులు విని కరాళించి మ్రోఁగుచున్న భుజంగిచందంబున నిట్టూర్పులు నిగిడించి పెదవులు గొఱుకుచు శర్మిష్ఠ యిట్లనియె. భాగ. ౯. ౫౨౦.

వ...పయఃపారావారమధ్యంబున నమృతాహరణార్థంబు దిరుగుమహామందరంబు తెఱంగున మహాభీకరంబు గాఁగఁ గలఁచి కరాళించి ...అగ్గణరాజకంఠీరవుండు...వీర.౪.౧౦౭.

ద్వి. కాలకౌశికుఁ డౌడు గఱచి నిప్పుకలు,రాల వీక్షించి కరాళించి పలికె. ద్వి. హరిశ్చ. ఉ. ౯౬౯ పం.

ద్వి.ఎక్కిన దైతేయు లిటునటుఁ బడఁగ,లెక్క సేయక కరాళించుగుఱ్ఱములు.రం.రా. యు. ౪౨౧పా. ౨౬ పం. (శ. ర.పా.)

వ...కరాళించుసారమేయంబులును ... భాగ. ౧౦ పూ. ౧౧౯౬.

స. క్రి. నిందించు, తిరస్కరించు.

(వీరబాహుఁడు నక్షత్రకునితో నన్నమాట)

ద్వి. వక్క సేయనిలేకివాఁ డని నన్ను,లెక్క సేయక కరాళించె నీరాజు. ద్వి. హరిశ్చ. ఉ. ౧౪౭౪ పం.

కరాళిక. సం. వి. ఆ. స్త్రీ. దుర్గ. (వై. ని.)

కరాళికము. సం. వి. అ. పుం. ౧. వృక్షము. ౨. కత్తి. (వై. ని.)

కరి. వి. (త. కరి). ౧. నిదర్శనము, దృష్టాంతము.

ద్వి. వెలుపల మూరెఁడుమొలకచ్చతోఁక, వెలి
య లింగంబులోపలఁ బ్రవేశించె, భంగిగా
మాశివభక్తు లెయ్యెడల,వెంగళివేల్పుల విన
గ నొల్లమికి, నరియమ గట్టినయయ్యంబరం
బు,కరి గాదె నేఁడును గానవచ్చెడిని.బస. పు. ౬. ౭౩౦ పం.

చ. అలమలయాద్రికుంభభవుఁ డన్కతకంబు
రత్తు కుండమం,దలిప్రతిబింబకైతవము
దమ కిచ్చిన వారిదేవతల్, తొలఁకులకే
డాప నిడి తోమఁ గలం కడఁగెం దదీయ
త్ఫలతకు హ్రస్వ మాటె కరి తారక లం
వుఁ దేర్చునే యనన్. ఆము. ౪. ౧౪౯.

౨. మేర, హద్దు.

ప. అందఱు హరిణక్రీడనం బనునాటకుం
డంగి ...

క. భాండీరవటము కరిగా,నొండొరులం గడ
చేర్చి యొక్కట హరిణో,చ్చండగతి దా
టుచుం గడుఁ,జండరభసమునఁ గడంగి
సేయంగన్.

వ...ఇట్లు గెలిచినవారి నోటుపడినవారు త
తమయఱకట నెక్కించుకొని కరిదాఁక
బోవలయుట నవ్విధంబొనర్చునప్పుడు.హ
పూ. ౭. ౯౨, ౯౩, ౯౪. ఆం. భా.౩.౬

౩. నియమము.

క. ఈ తేజోనిధి కర్హమె,రాతిరి సత్కాం
జెందరామి యనుచు ఖ,ద్యోతు రెయి న
చిఁ జేయు వి,ధాతకరిం గడచి నీప్రతాప
శౌరీ. ప్రబంధ. ౧౪౫.

౪. గుతి, లక్ష్యము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క. పరు లెఱిఁగిన నాఁబడికిం,గరి యగు ననుతలఁపు లేక గతధృతి నవనీ,శ్వరసుత విరివేనలి తోఁ,బురపురఁ బడి యేడ్చుచుండె భూభాగమునన్. దశకు. ౪. ౬౯.

విణ. సాక్షి.

సీ. సాక్షి యొప్పను సాకి సాకిరి కరి యన... ఆం. భా. ౨. ౩౦౪.

ఆ. కరము సాఁచి యగ్ని కరిగాఁగ సఖ్యంబు, చేసినార మగుటఁ జెలిమి దలఁచి. భా. రా. కిష్కి. ౧౦౨. భార. ఆది. ౨. ౧౧౯.

జ: కరిగొను.

కరి. సం. వి. న్. పుం. ౧–తొండముగలది–ఏనుఁగు. ౨. ఎనిమిదిఅనుసంఖ్య. ౩. నాగకేసరముకీ.

కరిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. ఆఁడేనుఁగు. ౨. నఖరేఖ, గోటినొక్కు. శిశు. ౪. ౨౯.

కరికము. సం. వి. అ. పుం. విట్ఖదిరము, దుర్గంధముగలచంద్రకీ. (వాచ.)

కరికుసుంభము. సం. వి. అ. పుం. నాగకేసరచూర్ణము. (కల్ప.)

కరిగర్జితము. సం. వి. అ. న. బృంహితము, ఏనుఁగుగీఁక.

కరిగొను. స. క్రి. (√కరి.) సాక్షిగాఁజేసికొను.

క. అరిగిన నుదారకుండును, బరిభూతుఁడపోలె సాధుభావముతోడన్, దొరల కెఱిఁగించి వారలఁ, గరిగొని యేతెంచె నింటికడకుఁ గడంకన్. దశకు. ౬. ౫౬.

కరిజే. వి. భక్ష్యవిశేషము.

వ...కరిజలు పొరివిళంగాయలు తిమ్మనంబులు పాలకాయలు చక్కిలంబులు... మొదలుగాఁగలభక్ష్యంబులు...ప్రబంధ. ౧౧౨. హంస. ౧. ౧౦౫.

కరిజేకాయ. వి. భక్ష్యవిశేషము.

వ...ముత్తెపుఁజిప్పలుఁ జంద్రకాంతలుఁ గరిజకాయలు...ఆదిగాఁగలభక్ష్యంబులు...హంస. ౧. ౧౦౫.

గీ. గారె లఱిసెలు బొబ్బట్లు కరిజకాయ,లట్లు బూరెలు జంతికచుట్లు మణుఁగుఁ,బూలు... చెన్న. ౪. ౩౫౭.

కరిణాలు. వి. బ. సాలెవారిలో నొకతెగవారు. (శ. ర.)

కరిణి. సం. వి. ఈ. స్త్రీ. ఆఁడేనుఁగు.

కరిణె(ణియ). వి. మృదంగముఖచర్మమందలికృష్ణమండలము. (చి. ని, వా.)

కరి(రీ)త. సం. విణ. (బు. త్రీ. బు.) ౧. చిమ్మువాఁడు, చల్లువాఁడు. ౨. హింసించువాఁడు.

కరి(రీ)తవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. చిమ్మఁదగినది, చల్లఁదగినది. ౨. హింసింపఁదగినది.

కరిదారకము. సం. వి. అ. పుం–ఏనుఁగునుచీల్చునది–సింహము.

కరిది. వి. చర్మవాద్యవిశేషము.

గీ...ఉరుమ యనఁగఁ గరిది యనఁగఁ,దప్పెట యనంగ వాద్యభేదములు చెలఁగు. ఆం. భా. ౧. ౧౨౭.

కరిని. వి. చెవులయొద్ద కంతివలె పుట్టువ్రణవిశేషము.

ఆ. చేఁతరాసిరైనఁ జించలంబయినను, గుమ్మునందుఁ గ్రుక్కిసమ్మదమునఁ, గట్టఁ బొలిసిపోవుఁ గరి నపవిత్రంపు,గడ్డలైన నీరు గాఱుచున్న. చికి. (చూ. కుమ్ము క్రింది–చి. ని.)

కరిపత్త్రము. సం. వి. అ. న. తాళీసపత్రము, తాళీసపత్రికీ. (రా. ని.)

కరిపోతము. సం. వి. అ. పుం. కలభము, ఏనుఁగుగున్న. (ఇశ్లే: కరిశాబకము, కరిశాబము, మొ.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కరిమాచలము. సం.వి.అ.పుం.సింహము.(త్రి.ని.)

కరిముఖుఁడు. సం. వి. అ. పుం. గజముఖుఁడు, వినాయకుఁడు.

కరిరతము. సం. వి. అ. న. రతిబంధవిశేషము.

శ్లో. భూఁగతస్తనయుగాస్యమస్తకా, మున్నతస్ఫిజమథోముఖీంస్త్రియం, క్రామతి స్వకరకృష్టమేహనే వల్లభే కరిరతం తదుచ్యతే. (రతిరహస్యము)

కరిరము. సం. వి.అ.పుం.న. కరీరము, వెణుతురుకీ.

కరివియ=కరివె. (చి. ని.)

కరివె(ర్వె). వి. ఇత్తడిలోనగువానితోఁజేసి వీణాదండమును బొదివికొనియుండునట్లు సొఱకాయపై నమర్చెడుతొడంగము. (శ. ర.-'కకుభము' అని ఆం. భా. ౧. ౧౨౬.)

గీ. జీవరత్నంపుమేరువు చికిలికెంపు, బిరడలును గరుడపచ్చలకరివె జీని, వ్రాఁతపహాంబట్టుగవుసెన రాణఁ దనరు, వీణె యొకయింతి నిల్పెను వెలఁదియెదుట. వాల్మీ. ౩. ౧౩౨.

ఉ. చెన్నగుజాళువాయొళవు చిన్నరికెంపులమెట్లు నీలపు, న్వాన్నియ నొప్పుకాయలు నవంబగువజ్రపుఁగర్వె పచ్చలం, బన్నినయట్టిమేరువును బాగగుతంత్రులు మించ నొప్పుమే, ల్కిన్నర చెంతఁ జేరి యొకకిన్నరకంఠి యొసంగనయ్యెడన్. చంద్రి. ౨. ౯౪.

కరివెద. వి.వర్షము కురియుటకు ముందే నేల దున్ని విత్తనములు చల్లుట.

కరిస(ర్స)నము. వి. (సం. కర్షణమ్. ప్రా. త. కరిసనం) కృషి, సేద్యము.

క. కరిసనమును బేహారము, నరసి పసులఁ గాచుటయును ననఁగా వృత్తుల్, నరులకు... హరి. పూ. ౭. ౧౩౦.

క. అరులు మిగులఁ గొని రాజులు, నరులకు నెంతయును భయ మొనర్తురు ధరణీ, సురులు గడఁగి వాణిజ్యముఁ, గరిసనమును జేయఁగలరు కలికాలమునన్. భార. అర. ౪. ౨౯౩.

సీ. గోవు లెక్కుడు ...వినుతహోమముల కెల్లను బాలుఁ బెరుగు నేయును నిచ్చుఁ గర్సనంబునకు నొదవు. భార. అను. ౨. ౩౯౭.

ద్వి. కడఁగి కేదారాదికంబుల నెపుడు, సడలని శక్తిఁ గర్సన మొనరించు. ద్వి. భాగ. ౪. (శ. ర.)

కరిసించు. స.క్రి. (సం.ఘృష్)డీకొను, ఎదిరించు.

సీ. కంఠీరవము నైనఁ గరిసించుటయు కాని యొరసి చెన్నీనిభటోచ్చయంబు. బహు. ౧. ౧౦౨.

కరిసె. వి. (సం. కర్షః. ప్రా. కరీసం. త. కరిసై) పలములో నాల్గవవంతు, కాలుపలము.

సీ. కరిసె యనంగను గాలుపలం బొప్పు... ఆం. భా. ౨. ౨౬౯.

కరీరము. సం. వి. అ. పుం. న. వెదురుమొలకె. పుం. ౧. కుండ. ౨. వెణుతురుకీ. (ఇది మరుభూములందు మొలచును, లొట్టియలకు ప్రియమైనది.)

కరీరి. సం. వి. ఈ. స్త్రీ. ౧. ఏనుఁగుయొక్క దంతమూలము. ౨. ఈలపురుగు, ఝల్లి, చిమ్మట. ('కరీర' ఆకారాంత స్త్రీలింగమని కొందఱు.)

కరీషంకషము. సం. విణ. (అ.ఆ.అ.) పేఁడను ఎండించునది. (వాయువు, మొ.)

కరీషము. సం. వి. అ. పుం. న. ౧. ఏఱుపిడుక; పిడుక. ౨. పేఁడ. (హలా.ని.)

శ్లో. కాశ్చిత్ స్త్రియః కరధృతోరుకరీషపిండా, నిర్యాంత్యగారబహిరంగణశోధనాయ. (కాళిదాసప్రహసనము.)

కరుగు^{1}(రువు, ర్వు). వి. (త. కరు). పోఁతపోసెడిఅచ్చు; అచ్చులోఁబోసినబొమ్మ; కరఁగెడిమూస.

చ. కరుగునఁ బోయుమాడ్కి నొడికంబు గతాత మలంచుకైవడిన్. చంద్రా. ౨. ౧౨.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చ. కరువునఁ బోసిరో విధునికాంతి సుధాబ్ధిత రంగఁ దెచ్చి గం,డరు వొనరించిరో...భార. అను. ౧. ౧౭౩.

చ...ఒకచిత్రకారుని మహాలఘుహస్తునిఁ బిల్చి వ్రాయఁగాఁ, బనిచిన వ్రాసె నత్తరుణిభావము కర్వునఁ బోసినట్లు...విక్ర. ౩. ౫౨.

(ఊర్వశి). ఉ...కోలు వల్లఁ జొచ్చి య,చ్చెరువకంబముం గదిసి చిత్తరువో కరువో యనంగ గం,డారపుబొమ్మవోలె నచటం గదలించుక లేక యుండఁగన్.ఉ.హరి.౧.౬౦.

క.కరువునఁ బూరితమై లో,హరసము లోఁ గాలునట్టు లంగజశోకో,ద్ధురశిఖి రతితను విమ్మగఁ,గరఁగియుఁ బొడవఱక లోనఁ గాలుచు నుండెన్. కు. సం. ౫. ౫౮౭.

కరుగు²(వు). వి. (సం. గర్భః). ౧. వరిపొట్టకట్టి. (శ. ర.) ౨. గర్భము.

క...అట్లు,య్యిరువురు నుపయోగింపఁగఁ,గరువులు తత్తత్ప్రికారకలితము లయ్యెన్. భార. అను. ౧. ౧౧౧.

శ్లో.అథ గర్భావను ప్రాప్తే ఉ భే తే వై యుధిష్ఠిర. సం. భార. అను. ౮. ౩౫.

కరుడు¹. వి.గట్టిపడిన ముద్ద.

ఉదా: అన్నపుఁగరుడు.

(చంద్రవర్ణనము.) సీ. అది చకోరములవిందా కాదు దుగ్ధాబ్ధికడ జనించినవెన్నకరుడు గాని. వేం. పంచ. ౪. ౨౩౭.

గీ.పుల్ల నుండెడు తేనెకరుళ్లు సరియొ,వనిత కడుఁ దియ్య నానీదువా తెఱకును. సారంగ. ౨. ౨౦౫. (తేనెకరుళ్లు=తేనెపెరలు.)

జ: కరుడుగట్టు.

కరుడు². వి. దినదినము వ్రాసెడిసంకీర్ణపులెక్క. (శ. ర.)

కరుడుగట్టు. అ. క్రి. (√కరుడు¹) ముద్దగట్టు, పిండమగు.

గీ. కలసి శుక్రశోణితములు కరుడుగట్టి,విను మమేధ్యమధ్యమునఁ బ్రవృద్ధిఁ బొంది. భార. స్త్రీ. ౧. ౩౬.

క. వికచాబ్జదళాగ్రంబుల,మకరందము కరుడుగట్టి మఱి జాఱనిపో,లిక నున్నవిరా సఖయా,లికుచస్తనిమృదుపదాంగుళీనఖపంక్తుల్. వరాహ. ౩. ౧౧౯.

కరుణ. సం. వి. ఆ. స్త్రీ. కనికరము, దయ.

కరుణామల్లి. సం. వి. ఈ. స్త్రీ. నవమల్లికకీ.

కరుణము. సం. విణ. (అ. ఆ. అ.) ౧.కరుణగలది, కనికరముగలది. ౨. దీనము, జాలిపుట్టించునది.

వి. అ. పుం. ౧. జంబీరము, నిమ్మకీ. (హలా.ని) ౨.(అలం)ఒకరసము. (దీనికి స్థాయి శోకము.)

న. దైన్యము. (కే. ని.)

కరుణవిప్రలంభము. సం. వి. అ. పుం. (అలం) విప్రలంభశృంగారరసభేదము. (శృంగారరసము-సంభోగము విప్రలంభము అని ద్వివిధము. విప్రలంభము-పూర్వానురాగ, మాన, ప్రవాస,కరుణము లని చతుర్విధము.)

కరుణించు. సం. స. క్రి. ౧. దయతోనిచ్చు.

ఉ. మున్ను విధాత మీకు వరముల్ కరుణించుటఁజేసి త్రోయరా,కిన్నిదినంబు లేను క్షమియించితి... ఉ. రా. ౨. ౯౬.

౨. కనికరించు.

వ. ఇగ్గరుడుండు...మీకు బాధ యగు నని యుత్తరుశాఖ విడువనేరకున్న వాఁడు వీనిం గరుణించి మీ రొండుకడకు నరుగుం డనిన... భార. ఆది. ౨. ౮౫.

అ. క్రి. కరుణకలవాఁడగు.

వ. విరించి కరుణించి యిట్లనియె. మార్క. ౨. ౧౮౨.

కరుమపుసాకిరి. వి. (కరుమము+సాకిరి.)చెయ్యులసాకిరి, కర్మసాక్షి, సూర్యుఁడు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వ...నీయుప్పు దిన్నవారము గావునఁ దారు నీతోడివారము. ఎందు కాకరుమపుసాకిరి. లేకున్న నినువంటి జన్నిగట్టులు సాకిరి యని చెప్ప నేల. ప్రబంధ. ౨౭౭.

కరుమము. వి. (సం. కర్మ.) కర్మము, పని.

జ: కరుమపుసాకిరి.

కరుమల=కమ్మర.

ఉదా: కరుమలవాఁడు, కరుమలది.

జ: కరుమలి.

కరుమలి=కమ్మరి. వి.(కరుమల+ఇ)కమ్మరవాఁడు; కమ్మరది.

సీ. కమ్మరి కనుమరి కరుమలి యనఁగాను మీఱు
చుండును నయస్కారసంజ్ఞ. ఆం. భా. ౨. ౨౭౪.

కరువ. వి. (సం. గ్రావా.) కొండ, పర్వతము.

క. మెట్టనఁ గొండన మల యన,గట్టన గుబ్బలి
యనంగఁ గరువ యనంగా,గుట్ట యనఁ దిప్ప
యనఁ గ,న్పట్టును శైలాఖ్య లార్యభావితచ
ర్యా. ఆం. భా. ౨. ౨౮.

కరువటిల్లు. అ. క్రి. కంపిల్లు, వణఁకు.

చ...వడి మోహియుం గరువటిల్లెడు నీమది నింత
దల్లడం,బొదవు డి దేమి గారణమొ యుగ్మ
లి నా కెఱింగింపు మేర్పడన్. కు. సం. ౪.
౪౧౫. (ప్రయోగాంతరము లేదు.)

కరువ(ర్వ)లి. వి. (క.గరువలి). వాయువు, గాలి.

సీ. కరువలిచేఁ దూలుకపిలజటాళియ కర మొ
ప్పుశిఖలు గా...మూఁడగ్నులు ప్రత్యక్షమై
నయట్లు, దనమ్రోల శర్మిష్ఠతనయులు గ్రీడిం
చుచుండంగ...భార. ఆది. ౩. ౧౭౨.

సీ. రాత్రుల మిన్ను నిర్మలభావమును బొందె వె
లియెండ గాసెఁ గర్వలి దొఱంగె. కాశ. ౩.
౧౪౯.

గీ. గాడ్పు కరువలి వినుచూలి గాలి వలపు,మో
పరి చిలువమేఁ తనఁ బొలుచుఁ బవనుఁ,డు
... ఆం. భా. ౧. ౫౯.

కరువలితొలుజేజే=గాలిరక్కసి,తృణావర్తుఁడు.

క. దొరఁకొని తనుఁ బొదివి కడున్,సరగను జ
దలికిని నొగిని జను బేరజపుం,గరువలిబలుతొ
లుజేజే,నరుదుగ గుదెతాల్పువీటి కని చెంగ
డిమిన్. నీలా. ౧. ౮౪.

జ: కరువలికుడుపరి,కరువలికొడుకు, కరువలిచుట్టము, కరువలియొర, కరువలిరిక్క.

కరువలికుడుపరి. వి. (కరువలి+కుడుపు+అరి^{3}) పవనాశనము, పాము.

సీ. తెలికడలిని గరువలికుడుపరిదొరపఱుపుపయి
నిదురఁ గొఱలునుఱియు. అచ్చ. రా. ఆర.
౧౧౪.

ఇశ్లే: కరువలి మేపరి. అచ్చ. రా. అయో. ౨.

కరువలికొడుకు. వి. (√కరువలి+కొడుకు)

౧. హనుమంతుఁడు.

క. గిరులును నదులును వనములుఁ,బరికింపుచుఁ
బట్టనములు బహువిధగతులన్,దిరుగుచు వె
దకుచుఁ గానక,కరువలికొడు కాది యైనకపి
వరు లెదుటన్. మొ. రా. సుం. ౬.

౨. భీముఁడు.

ఇశ్లే: కరువలికొమరుఁడు, కరువలిపట్టి, మొ. అచ్చ. రా. కిష్కిం. ౮౮.భార.భీష్మ.౩.౨౨౦.

కరువలిచుట్టము. వి. (√కరువలి) వాయుసఖుఁడు, అగ్ని.

వ. ... అక్కరువలిచుట్టంబు మహీవల్లభుం డను
గు తెరువునఁ బ్రబలి...రవులుకొని... హరి
శ్చ. ౩. ౧౨౦.

ఇశ్లే: కరువలివిందు, మొ. రామా. ౬. ౬౮.

కరువలియొర. వి. (√ కరువలి) పవనాశనము, పాము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ.కరువలిమొఱసెజ్జ ముసవుఁదామరబొజ్జ నెసఁగువాఁడు సుఖంబు లొసఁగువాఁడు. ప్రబంధ. ౩౩౦.

కరువలిరెక్క. వి. (√కరువలి)-వాయుదేవతాకమగునక్షత్రము-స్వాతీనక్షత్రము.(శ.ర, బ్రా.)

కరువాడు. వి. (చి.ని.'కఱువాడు' అని శకటరేఫముతో శ. ర-శ.కరువాడు.) శుష్కమత్స్యము, ఎండినచేఁప.

సీ. అలరును శుష్కమత్స్యం బుప్పుఁజేఁప నా వరుగుఁజేఁ పనఁ గరువా డనంగ. ఆం. భా. ౧. ౧౬౦.

కరుసు. వి. (సం. ఘర్షః.) నిష్ఠురోక్తి, పరుషవచనము.

సీ. కఱకు కరుసు కాఱు కాఱొడ్డెము పరుసు పరుసన యనఁగ నిష్ఠురము వెలయు. ఆం. భా. ౧. ౧౧౪.

కరూష(శ)ము. సం. వి.అ.పుం.ఒకానొక దేశము.

కరూషు(శు)ఁడు. సం. వి. అ. పుం. ౧. కరూశదేశపురాజు. ౨. కరూశదేశవాసి.

కరేటువు. సం. వి. ఉ. పుం. పెద్దకొక్కెర.

కరేణుభువు. సం. వి. ఊ. పుం. పాలకాప్యుఁడు, గజశాస్త్రప్రవర్తకుఁ డగుఒకముని.

ఇట్లే:-కరేణుసుతుఁడు, ము.

కరేణువు. సం. వి. ఉ. పుం. ౧. ఏనుఁగు. ౨. కర్ణికారముÏ. స్త్రీ. ఆఁడేనుఁగు.

కరేవరము. సం. వి. అ. పుం. తురుష్కనామక గంధద్రవ్యము, అందుగుజిగురుతోఁజేసినధూపద్రవ్యము.

కరోటము. సం. వి. అ. న. ౧. శిరోస్థి, పుఱ్ఱె. ౨. వస్త్రకోశము, బట్టలపెట్టె. (కే. ని.)

కరోటి. సం. వి. ఇ. స్త్రీ. తలయెముక, పుఱ్ఱె.

కరోటిక. సం. వి. ఆ. స్త్రీ. పులిసినగంజి. (కే. ని, వై. ని.)

కరోటుఁడు. సం. వి. అ. పుం. భృత్యుఁడు, కొలువుకాఁడు. (కే. ని.)

కర్కంధువు. సం. వి. ఊ. పుం. స్త్రీ. ౧. రేఁగుÏ. ౨. వ్రణము. స్త్రీ. ౧. యుద్ధము. ౨. రథాదులయుగము, కాఁడి. (కే. ని, వై. ని.)

కర్కచిర్భటి. సం. వి. ఈ. స్త్రీ. చిన్నదోసÏ.

కర్కటకము. సం.వి. అ.పుం. ౧. కుళీరము, ఎండ్రకాయ. ౨. (జ్యోతి) ఒకరాశి. ౩. వృత్తరేఖను గీయుట కుపయోగించుయంత్రభేదము. (కంపసెస్) ౪. ఒకజాతిచెఱకుÏ. (వాచ)

కర్కటకి. సం. వి. ఈ. స్త్రీ. ౧. ఆఁడుఎండ్రి. ౨. గొడ్డుకాఁకరÏ.

కర్కటము. సం. వి. అ. పుం. ౧. ఎండ్రి. ౨. కొక్కెర, కొంగ. ('రాపులుఁగు' అనికొందఱు.) ౩. (జ్యోతి.) నాల్గవరాశి. ౪. నూఁగుదోసÏ. ౫. అభినయహస్తవిశేషము. (రెండుచేతులవ్రేళ్లను ఒకదానిసందున నొకటి అదికినట్టుగాఁ గూర్చి పట్టినది.) ౬. తామరదుంప. ౭. ముల్లు. ౮. రతిబంధవిశేషము. ౯. త్రాసుదండముయొక్కవంపయినకొన. ౧౦. అలాబువు, సొఱÏ.

కర్కటశృంగి. సం. వి. ఈ. స్త్రీ.ఒకానొకచెట్టు.

కర్కటాంగ. సం. వి. ఆ. స్త్రీ. కర్కటశృంగిÏ.

కర్కటాక్షము. సం. వి. అ.పుం.కర్కటి, దోసÏ.

కర్కటాఖ్య. సం. వి. ఆ. స్త్రీ. కర్కటశృంగిÏ.

కర్కటాహ్వము. సం. వి. అ. పుం. బిల్వము, మారేడుÏ.

కర్కటి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. ౧. ఆఁడుపీత. ౨. దోసÏ. ౩. బూరుగÏ. ౪. సర్పము. ౫. డా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

డంగికీ. ౬. ఘోషికావృక్షము, చేఁదుబీఱకీ. ౭. కర్కటశృంగికీ.

కర్కటిక. సం. వి. ఆ. స్త్రీ. ఒకజాతిదోస, నాఁగుదోసకీ.

కర్కటిని. సం. వి. ఈ. స్త్రీ. మ్రానిపసుపు, దారుహరిద్రకీ.

కర్కటువు. సం. వి. ఉ. పుం. పెద్దకొక్కెర.

కర్కము. సం. వి. అ. పుం. ౧. కుళీరము, ఎండ్రి. ౨. అద్దము. ౩. కుండ. ౪. తెల్లగుజ్జుము. ౫. నిప్పు. ౬. (జ్యోతి) కర్కటరాశి. ౭. నాఁగుదోసకీ. ౮. గుజ్జుముయొక్క తెలుపురంగు. (కే.ని.)

కర్కరము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. దృఢము, గట్టిది. ౨. కఠినము. వి. అ. పుం. ౧. ముద్గరము. ౨. అద్దము. ౩. కంకరఱాయి. ౪. ఎముక. (కే.ని.)

కర్కరాంగము. సం. వి. అ. పుం. ఖంజనపక్షి, కాటుకపిట్ట.

కర్కరాంధుకము. సం. వి. అ. పుం. పాడునుయ్యి, అంధకూపము. (త్రి. ని.)

కర్కరాక్షము. సం. వి. అ. పుం. కాటుకపిట్ట.

కర్కరాటుకము. సం. వి. అ. పుం. కర్కరేటువు, పెద్దకొక్కెర.

కర్కరాటువు. సం. వి. ఉ. పుం. ఓరచూపు, కడగంటిచూపు, కటాక్షము.

కర్కరాలము. సం. వి. అ. పుం. అలకము, చూర్ణకుంతలము.

కర్కరి. సం. వి. ఈ. స్త్రీ. ౧. కర్కరిక, కాంతారమను చెఱకుకీ.

సీ. ఘృతపిండనిభకర్కరీఖండములతోడ...ఆ
ము. ౨. ౬౩.

(తెనుఁగున 'దోసకీ.' అనునర్థమున నొకచో ప్రయోగము కనఁబడుచున్నది- గీ ... దుర్వారకర్క,రీఫలామోదధారంధరీవరిష్ఠ, పవనములచేత నాహారభాగ్య మిచట, నబ్బు నని యెంచి కెలని బిట్టడవి విడిసె. శుక. ౩. ౩౮౧. చూ. ౩౮౨.) ౨. గిండివంటిపాత్రము. ౩. పెనమునుండి నేం మొదలగువానిలో వేఁచినవానిని వెలికిఁదీయు నుపకరణము. (జల్లిగరిఁటె, మొ.)

కర్కరిక. సం. వి. ఆ. స్త్రీ. కర్కరి, కాంతారము చెఱకుకీ.

శ్లో. కాంతారస్స్యాత్కర్కరికా పౌండ్రకస్తు
రసాలకః. (షట్స్కంధనిఘంటువు.)

కర్కరేటము. సం. వి. అ. పుం. అర్ధచంద్రము, గళహస్తము.

కర్కరేటువు. సం. వి. ఉ. పుం. పెద్దకొక్కెర.

కర్కశ. సం. వి. ఆ. స్త్రీ. వృశ్చికాలీవృక్షము, తేలుకొండికీ.

కర్కశచ్ఛద. సం. వి. ఆ. స్త్రీ. కోశాతకి, ఆవడ, చేఁదుబీఱకీ.

కర్కశచ్ఛదము. సం. వి. అ. పుం. ౧. శాకో వృక్షము, బరివెంకకీ. ౨. పటోలము, పొట్ల

కర్కశము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. కఱకై నది, కఠినస్పర్శవంతము. ౨. గట్టిది, కఠిన (వ్యతి- మృదువు, కోమలము.) ౩. నిర్దయ కనికరములేనిది. ౪. తెగువగలది, సాహ ము. ౫. దుర్బోధము, తెలియనిది. (శైలి, మొ ౬. అత్యంతము, మిక్కిలియైనది. (సం. ర ౯.౬౮.) ౭. నొప్పించునది, బాధకము. వి. పుం. ౧. కంపిల్లముకీ. ౨. కసిందకీ. ౩. చె కుకీ. ౪. కత్తి. ౫. రత్నదోషములలోనొకటి.

వ. మఱియు లశున పటల త్రాస చ్ఛిన్న జర్ఝర
ర్కశ నీలంబు లనియెడుదోషంబులు కల
వాని తెఱం గెఱించెద. రత్న. ౧౬.

కర్కశి. సం. వి. ఈ. స్త్రీ. ఒకజాతిరేఁగుకీ.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కర్కారువు. సం. వి. ఉ. పుం. గుమ్మడి, కూష్మాండము౯.

కర్కి. సం. వి. ఇ. పుం. కర్కటరాశి.

కర్కేతనము. సం. వి. అ. పుం. న. రత్నవిశేషము.

కర్కోటకము. సం=కర్కోటము.

కర్కోటకి. సం. వి. ఈ. స్త్రీ. పీతఘోషావృక్షము, ఆవడచెట్టు.

కర్కోటము. సం. వి. అ. పుం. ౧. ఒకానొక నాగము. (ఇదిఅష్టనాగములలో నొకటి-అనన్తో వాసుకిః పద్మో మహాపద్మో పి తక్షకః, కర్కోటః కులికశ్శఙ్ఖ ఇత్యష్టౌ నాగనాయకాః.) ౨. మారేడు, బిల్వము౯.

కర్చూరకము. సం. వి. అ. పుం. ౧. గంధకచోరము౯. ౨. పసుపు, హరిద్ర౯.

కర్చూరము. సం. వి. అ. పుం. గంట్లకచోరము౯. న. ౧. బంగారు. ౨. హరిదళము.

కర్జకాయ. వి. (√కర్జము^{2}.) భక్ష్యవిశేషము. (శ. ర.)

కర్జము^{1}. వి. (సం. కార్యం. ప్రా. కజ్జ.) కార్యము; ప. వి.

గీ. మునుసహులు దమ కిమ్ముగాఁ జదివికొండ్రు, గాక పతులకు హిత మగుకర్జ మేల, యొలసి చెప్పఁదురు...భార. ఆది. ౭. ౩౭, ఉద్యో. ౮. ౨౮౨.

విణ. కర్తవ్యము, చేయఁదగినది.

తరువోజ ... ఏయుపాయంబున నిబ్బారిఁ గడవఁ, గా నేర్తు మెయ్యది గర్జ మిం దుండఁగా దేఁగుదమ యొందుకడకు...భార. ఆది. ౬. ౨౮౯.

శా. ఉర్వీమూల్యము కోటికోటులు ధనం బొప్పించి విప్రాళి చే, సర్వక్షోణియు నీవు గైకొనుట కర్జం బన్న...విక్ర. ౪. ౧౩౩.

కర్జము^{2}. వి. భక్ష్యవిశేషము.

ఉ. అత్తల మామల౯ మగల నన్నలఁ దమ్ములఁ దల్లిదండ్రుల౯, జిత్తుల దుద్దుపెట్టుచును జీటికి మాటికి నన్నె చేరఁగా, వత్తురు మేలుకర్జములు వంతుల కిత్తురు నిండుఁగాఁగిటం, గ్రుత్తురు...దశా. ౭. ౩౪౪.

జ: కర్జకాయ.

కర్జూరము. వి. (సం. ఖర్జూరః.) ఖర్జూరవృక్షము.

మ. సురపొన్నల్ కలిగొట్లుఁ జెందుగలు కర్జూరంబు లబ్బెండలు౯. యయా. ౪. ౮౭.

కర్ణకీటి. సం. వి. ఈ. స్త్రీ-చెవిలోఁ జొరఁబడుపురుగు-శతపది, జెఱ్ఱి.

కర్ణక్ష్వేడము. సం. వి. అ. పుం. చెవియందెడతెగని మ్రోఁతగలిగించురోగము. (ఇది ధాతుక్షయాదులవలనఁ గలుగును.)

కర్ణగూథము. సం. వి. అ. న. చెవిమలము, గులిమి.

కర్ణగూథకము. సం. వి. అ. పుం. గులిమిగట్టిపడు కర్ణరోగవిశేషము.

కర్ణగ్రాహుఁడు. సం. వి. అ. పుం. కర్ణధారుఁడు, ఓడనడుపువాఁడు.

కర్ణజలూక. సం. వి. ఆ. స్త్రీ-జలగవలెనుండి చెవిలోఁ జొచ్చునది-జెఱ్ఱి.

కర్ణజలౌకము. సం. వి. స్. పుం=కర్ణజలూక.

కర్ణజాహము. సం. వి. అ. న. కర్ణమూలము, గూబ.

కర్ణదర్పణము. సం. వి. అ. పుం. తాటంకము, చెవిపోఁగు. (త్రి. ని.)

కర్ణదుందుభి. సం. వి. ఇ. పుం=కర్ణకీటి.

కర్ణధారుఁడు. సం. వి. అ. పుం. ఓడనడపువాఁడు, ఆరకాటి.

కర్ణపత్త్రకము. సం. వి. అ. పుం. కర్ణపాళి, చెవితమ్మె. యాజ్ఞ. ౩. ౯౬.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కర్ణపరంపర. సం వి. ఆ. స్త్రీ. వినికివరుస. ఇట్లే:- శ్రోత్రపరంపర, మొ.

కర్ణపర్వము. సం. వి. న్. న. ౧. మహాభారతమందలి ఎనిమిదవపర్వము. ౨. శ్రోత్రానందము, వీనులవిందు.

కర్ణపాళి. సం.వి.ఇ,ఈ.స్త్రీ.౧. చెవితమ్మె. ౨.కర్ణాలంకారభేదము.

కర్ణపాశము. సం. వి. అ. పుం. అందమగుచెవి. (వై. ని.)

శ్లో. సైవోష్ఠముద్రా స చ కర్ణపాశః. సం.ఉ.రా. ౬. ౨౭.

కర్ణపుష్పము. సం. వి. అ. పుం. మోరట, చాఁగకీ.

కర్ణపూరకము. సం. ౧=కర్ణపూరము. ౨. కదంబము, కడపకీ.

కర్ణపూరము. సం. వి. అ. పుం. ౧. పుష్పాదులచేఁ జేయఁబడినకర్ణభూషణము. ౨.అశోకము, కంకేలికీ. ౩. దిరిసెనము, శిరీషముకీ. ౪. తిలకముకీ. ౫. నీలోత్పలము, నల్లగలువ. (కే. ని.)

కర్ణప్రణాదము. సం. వి. అ. పుం. కర్ణరోగభేదము. (ఇందు పలువిధములగుధ్వనులు వినఁబడును.)

కర్ణప్రతి(తీ)నాహము. సం. వి. అ. పుం. కర్ణరోగవిశేషము.

కర్ణఫలము. సం. వి. అ. పుం. మత్స్యభేదము.

కర్ణభూష. సం. వి. ఆ స్త్రీ=కర్ణభూషణము.

కర్ణభూషణము. సం. వి. అ. న. చెవినగ.(వాచ.)

కర్ణమలము. సం. వి. అ. న. పింజూషము, గులిమి.

కర్ణము. సం. వి. అ. పుం. ౧. అరిత్రము, చుక్కాను. ౨. చెవి. ౩. త్రిభుజములలో సమకోణమునకు ఎదురుగానున్న రేఖ. ౪. గంగాళము మొదలగువానికిఁ జెవివలె సమర్చినపిడి. విణ. (అ. ఆ. అ.) చెవులులేనిది. (పశువు—కే. ని.)

కర్ణమూలము. సం. వి. అ. న. చెవియొక్క మొదలు, గూబ.

కర్ణమోటి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. శివపరిచారికలలో నొకతె.

కర్ణలత. సం=కర్ణలతిక.

కర్ణలతిక. సం. వి. ఆ. స్త్రీ. చెవితమ్మె.

కర్ణలుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ప్రశస్తమగు శ్రవణశక్తిగలవాఁడు.

కర్ణవర్జితము. సం. విణ. (అ. ఆ. అ.) కర్ణహీనము, చెవిలేనిది. వి. అ. పుం. సర్పము, పాము.

కర్ణవిట్టు. సం. వి. ష్. స్త్రీ. కర్ణమలము, గులిమి.

కర్ణవిషము. సం. వి. అ. న-కర్ణమునకు విషమువంటిది-కొండెము, దుర్బోధము.

కర్ణవేధని. సం. వి. ఈ. స్త్రీ. ఏనుఁగుయొక్క చెవులుకుట్టుసలాక.

కర్ణవేధనిక. సం. వి. ఆ. స్త్రీ=కర్ణవేధని.

కర్ణవేధము. సం. వి. అ. పుం. (శాస్త్రోక్తవిధానమున) చెవులుకుట్టుట.

కర్ణవేష్టనము. సం. వి. అ. న=కర్ణవేష్టము.

కర్ణవేష్టము. సం. వి. అ. పుం. కర్ణాభరణము, చెవినగ. (కుండలము, పోఁగు, మొ.)

కర్ణశూలము. సం. వి. అ. పుం. న. చెవిపోటు.

కర్ణస్ఫోట. సం.వి.ఆ. స్త్రీ.ఒకానొకతీఁగ.(కల్ప.)

కర్ణహీనము. సం. విణ. (అ. ఆ. అ.) చెవిలేనిది. వి. అ. పుం. సర్పము, పాము.

కర్ణాందువు. సం. వి. ఉ, ఊ. స్త్రీ.ఉత్తిప్తికయను చెవినగ.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కర్ణాకర్ణి. సం. అవ్య. (ఇది తెలుఁగున విశేష్యముగా 'శ్రవణపరంపర, వినికివరుస' అనునర్థమున ప్రయుక్తము.)

శా. నాకుం జూడ మనంబునం గుటిలుఁడై నా
కేశుఁ డిబ్బాలుఁ డా,నే కొంపోయినవాఁ
డు వాఁడు దగువాఁడే గౌతమస్త్రీరహ,స్స్వీ
కారాదులు తచ్చరిత్రములు నాచేఁ గ్రొత్త
గా నేల క,ర్ణాకర్ణిం గథలందు మున్న విన
మే నానాప్రకారంబులన్. ఉ. హరి. ౫.
౨౯౬.

కర్ణాటము. సం. వి. అ. పుం. ఒకానొకదేశము, కన్నడదేశము.

కర్ణాటి. సం. వి. ఈ. స్త్రీ. ౧. కర్ణాటదేశపుస్త్రీ. ౨. హంసపదికి. ౩. (సంగీ) స్త్రీరాగములలో నొకటి.

కర్ణార. సం. వి. ఆ. స్త్రీ. గజకర్ణవేధని, ఏనుఁగు చెవికుట్టుసాధనము.

కర్ణాస్ఫాలము. సం. వి. అ. పుం. (ఏనుఁగు) చెవులు తటతటలాడించుట. (కల్ప.)

కర్ణి. సం. విణ. (న్. నీ. న్.) కర్ణము కలది. వి. న్. పుం. కర్ణధారుఁడు. న్, ఇ. పుం. ఈ. స్త్రీ. బాణవిశేషము, చిల్లులుగలబాణము. ఈ. స్త్రీ. ౧. చౌర్యశాస్త్రకర్తయగుమూలదేవుఁడనువానితల్లి. ౨. పశువులను గట్టుట కుపయోగించురజ్జువిశేషము. (కే. ని.)

కర్ణిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. చెవికమ్మ. ౨. చేతినడిమివ్రేలు. ౩. ఏనుఁగుతొండముచివరను వ్రేలివలె నుండెడియవయవము. ౪. పద్మబీజకోశము, తామరదుద్దు. ౫. కుంబెనకత్తె. (హేమ. ని.)

కర్ణికము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. పెద్దచెవులు గలది. ౨. చుక్కానుగలది. వి. అ. న. కృష్ణాజినము, తపస్సు చేసికొనుట కుపయోగించునట్టికృష్ణమృగచర్మము. (వై. ని.)

కర్ణికాచలము. సం. వి. అ. పుం. మేరుపర్వతము.

కర్ణికారము. సం. వి. అ. పుం. ౧. పరివ్యాధము, ఒకానొకచెట్టు. ౨. ఆరగ్వధము, ఱేలకీ.

కర్ణికుఁడు. సం. వి. అ. పుం. కర్ణధారుఁడు, ఓడ నడుపుటకై చుక్కాను పట్టుకొనువాఁడు.

కర్ణిని. సం. వి. ఈ. స్త్రీ. యోనిరోగభేదము.

కర్ణీమంతము. సం. వి. త్. పుం. ఆరగ్వధము, ఱేలకీ.

కర్ణీరథము. సం. వి. అ. పుం. ౧. మూఁపునమోచికొనిపోవుపల్లకి మొదలగువాహనము. ౨. మట్టితోఁ జేసినబాలకాదిక్రీడాశకటము.

కర్ణీసుతుఁడు. సం. వి. అ. పుం. మూలదేవుఁ డను పేరుగల చౌర్యశాస్త్రకర్త.

కర్ణుఁడు. సం. వి. అ. పుం. కుంతిమొదటికొడుకు. (ఇతఁడు కుంతియందుఁ గన్యాత్వకాలమున సూర్యునికిఁ బుట్టినవాఁడు.)

కర్ణేందువు. సం=కర్ణాందువు.

కర్ణేజపుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) సూచకుఁడు, కొండెకాఁడు.

కర్ణోత్తంసము. సం. వి. అ. పుం. చెవియందు ధరింపఁబడుఆభరణము.

కర్ణోర్ణము. సం. వి. అ. పుం- చెవిలోరోమములు గలది-ఒకజాతిమృగము.

కర్ణ్యము. సం. విణ. (అ. ఆ. అ.) చెవిలోనిది. (గులిమి, మొ.)

కర్త. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) ౧. చేయువాఁడు. ౨. స్వామి, ఒడయఁడు.

మ...కన్నడరాయశేఖరుఁడు రాయల్ నన్ను
సింహాసనం,బునకుం గర్తను జేసె ... కృష్ణ.
౨. ౭౮.

వ. అయ్యజవల్లభుండు సురతపరతంత్రుండైమిసి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మిసి యనుశబ్దంబుసేయుచుఁ దచ్ఛాగివెంటం జని యొడంబఱుపం జాలకుండె నంత దానికిఁ గర్త యైనబ్రాహ్మణుండు రోషంబున రతిసమర్థంబు గాకుండ నల్లాడుచుండ ఛాగవృషణంబులు ద్రెంచివేసిన ... భాగ. ౯. ౫౬౨.

౩. (వ్యాక) ధాత్వర్థవ్యాపారాశ్రయము. వి. ఋ. పుం. ౧. పరమేశ్వరుఁడు. ౨. బ్రహ్మ.

కర్తకుఁడు. సం. విణ. (అ. ర్తికా. అ.) కత్తిరించువాఁడు; ఖండించువాఁడు.

కర్తనము. సం. విణ. (అ. ఆ. అ.) ఛేదించునది; కత్తిరించునది. వి. అ. న. ౧. కత్తిరించుట; ఛేదించుట. ౨. నూలువడుకుట. (కే.ని.) ౩. గుఱ్ఱము ధూళియందు పొర్లాడుట. ౪. సాలెవాఁడు బట్టలు నేయుమగ్గము. పుం. ఒకానొక ఛేదనసాధనము. (వై. ని.)

కర్తని. సం. వి. ఈ. స్త్రీ. కత్తెర.

కర్తనీయము. సం. విణ. (అ. ఆ. అ.) కత్తిరింపఁదగినది; ఖండింపఁదగినది.

కర్తరి. సం. వి. ఈ. స్త్రీ. ౧. కత్తెర, కత్తిరించుటకుపయోగించుపనిముట్టు. ౨. (జ్యోతి) యోగభేదము.

శ్లో. క్రూరమధ్యగతశ్చంద్రో లగ్నం వా క్రూరమ
ధ్యగం, కర్తరీనామయోగోయం కన్యానిధన
కారకః. (కల్ప.)

౩. బాణము మొదటిభాగము, పుంఖము. ౪. ఉద్వేగకర్త్రి, అడకత్తెర. (వై. ని.)

కర్తరిక. సం. వి. ఆ. స్త్రీ=కర్తరి.

కర్తరీముఖము. సం. వి. అ. పుం. అభినయహస్తవిశేషము. (బొటనవ్రేలిని వంచి చూపుడువ్రేలి మొదటఁగూర్చి యుంగరపువ్రేలిని వంచి చూపుడునడిమివ్రేళ్లను గత్తెరవలెఁ బట్టినది. శ. ర.)

కర్తలాణము. సం. వి. అ. పుం. తెల్లనిగొరిజలును తోఁకయు వెండ్రుకలును గలనల్లగుఱ్ఱము, కత్తలాని.

శ్లో. పూర్వవత్సర్వసుక్లాఙ్గస్త్వచా కృష్ణోభవే
ద్యది, వరోనామ్నా స విజ్ఞేయః కర్తలాణస్తురఙ్గ
మః. శివతత్త్వరత్నాకరము.

క. అల్లునికి నిచ్చె ధాత్రీ, వల్లభుఁ డనురక్తి నమ
రవల్లభుహరితో, నుల్లస మాడం జాలెడు, తె
ల్లనియొకకర్తలాణతేజోహయమున్. నైష.
౭. ౯౭.

(శ. ర-కాని వావిళ్లవారిప్రతిలోను 'తేజీ'శబ్దముక్రింద శబ్దరత్నాకరములోను 'కత్తలానితేజీహయమున్' అనియు, ఒకతాళపత్రగ్రంథములో 'ఖత్తులానితేజోహయమున్' అనియు పాఠభేదములు కలవు. సంస్కృతనిఘంటువులలో ఈపదము కానరాదు. ఇంకను విచార్యము.)

కర్తవ్యము. సం. విణ. (అ.ఆ. అ.) చేయఁదగినది.

కర్తారు(ఁడు). వి. (హిం. కర్తార్.) ౧. తురుష్కులదేవుఁడు. (అల్లా.)

శా. స్మర్తల్ తత్త్వమటంచు నెంచఁగ మహాశై
వుల్ మనోజద్విషు, స్మార్తింగా నుతియింప వై
ష్ణవులు విష్ణుం డంచు నెంచం దగం, గర్తారుం
డనుచుం దురుష్కులు మొదల్గాఁ గొల్వఁ బ్ర
త్యక్షమై, మార్తాండుం డుదయించె నబ్ధితట
సీమప్రాంచితౌర్వాకృతిన్. విప్ర. ౩. ౫౦.
యయా. ౧. ౧౭.

సీ. అదె పాండవులగుడి యట దక్షిణంబునఁ గ
ర్తారుఁ డుండు తురుష్కులమసీదు. క్రీడా.
౧౪౯.

౨. సూర్యనకు తురుష్కభాషానామము.

గీ. అబ్జహితు పేరు లవి యెన్ని యైన నుండఁ, బ్రా
థకర్తారుశబ్దంబు రూఢి కెక్కెఁ, దిమ్మనృప

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఖడ్గధారావిదీర్ణమత్త, ఖానపుంగవసాంగత్య గరిమ దివిని. కువల. ౧. ౪౦.

కర్త్రిత. సం. విణ. (బు. త్రీ. బు.) కత్తిరించువాఁడు; ఖండించువాఁడు.

కర్త్రితవ్యము. సం=కర్తనీయము.

కర్త్రి. సం. వి. ఈ. స్త్రీ. ౧. శస్త్రిక, చురకత్తి. (వాచ) ౨. కర్తరి, కత్తెర. (వై. ని.)

కర్దటము. సం. వి. అ. పుం. ౧. బురద. ౨. తామరదుంప. ౩. పంకారము, నాఁచుకీ.

కర్దనము. సం. వి. అ. న. ఉదరనాదము, కడుపునందలిమ్రోఁత.

కర్దమకము. సం. వి. అ. పుం. శాలిభేదము, ఒకరకమువరికీ. (వాచ.)

కర్దమము. సం. వి. అ. పుం. ౧. పంకము,అడుసు. ౨. పాపము. న. మాంసము, ఎఱచి.

కర్దమాటకము. సం. వి. అ. పుం. మలము మొదలగునవి వైచుతావు.

కర్దముఁడు. సం. వి. అ. పుం.ఒకానొక ప్రజాపతి.

కర్పటము. సం. వి. అ. పుం. చెమటమున్నగునవి తుడుచుకొనుట కుపయోగించుచేతిరుమాలు. (మాలిన్యాదిదుష్టజీర్ణవస్త్రఖండముఅనికొందఱు.)

కర్పటి. సం.విణ.(న్.నీ.న్.)కర్పటముగలవాఁడు.

కర్పటికుఁడు. సం. విణ. (అ.ఆ.అ)=కర్పటి.

కర్పణము. సం. వి. అ. పుం. ఆయుధవిశేషము.

కర్పరము. సం. వి. అ. పుం. ౧. కటాహము, కొప్పెర. ౨. కుండపెంకు. ౩. తలపుర్రె. ౪. వెన్నెముక. ౫. శస్త్రభేదము. ౬. ఉదుంబరము, మేడికీ. ౭. అగ్ని, నిప్పు. (వై. ని.)

కర్పరాలము. సం. వి. అ. పుం. పర్వతపీలువు,కొండగోనుగుకీ.

కర్పరి. సం. వి. ఈ. స్త్రీ. ౧. మ్రానిపసుపునవండిన అంజనవిశేషము. ౨. కబరి, కొప్పు. (వై. ని.)

కర్పాసము. సం. వి. అ. పుం. న. ప్రత్తిచెట్టు.

కర్పూర. సం. వి. ఆ. స్త్రీ. పచంపచ, మ్రానిపసుపు.

కర్పూరతైలము. సం.వి. అ. న. కర్పూరపరిమళముగలతైలవిశేషము.

కర్పూరనాళిక. సం. వి. ఆ. స్త్రీ. భక్ష్యవిశేషము.

కర్పూరభోగి. సం. వి.న్.న. కప్పురబోగి.(చూ.)

కర్పూరమణి. సం. వి. ఇ. పుం. రత్నభేదము.

కర్పూరము. సం. వి. అ. పుం. న. ఘనసారము, కప్పురము; పచ్చకర్పూరము.

కర్పూరరసము. సం.వి. అ. పుం. రసకర్పూరము.

కర్ఫరము. సం. వి. అ. పుం. దర్పణము, అద్దము.

కర్బుదారకము. సం. వి. అ. పుం. శ్లేష్మాతకము, విరిగికీ.

కర్బుదారము. సం. వి. అ.పుం. ౧. కోవిదారము, ఎఱ్ఱకాంచనముకీ. ౨.నీలఝుంటి, నల్లగోరంటకీ.

కర్బుర. సం. వి. ఆ. స్త్రీ. ౧. బర్బర, వాయింటకీ. ౨. పాటల,కలిగొట్టుకీ. ౩. విసముగల ఒకజాతి జలగ. (శ్లో. యాచ్ఛిన్నోన్నతకుక్షి స్స్యాత్ వర్ష్మిమత్స్యవదాయతా,సవిషా కర్బురా నామ... కే. ని.) ౪. కర్బురవర్ణముగలగోవు. (కే. ని.)

కర్బురము. సం. విణ. (అ. ఆ. అ.) చిత్రవర్ణము కలది (అమరము—ఆకుపచ్చన తెలుపు కలిసినవర్ణముగలది. వై. ని. కే. ని.) వి. అ. పుం. ౧. చిత్రవర్ణము. (అమరము—ఆకుపచ్చన తెలుపుకలిసినవర్ణము.వై. ని. కే.ని.) ౨.పాపము. ౩.నాదేయనిష్పావధాన్యము,నదీజలముచేఁ బండునట్టి అనుములు.౪. శటి, గంట్లకచోరముకీ. న. ౧.నీరు. ౨. బంగారు. ౩. ఉమ్మెత్తకీ.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కర్బురితము. సం. విణ. (అ. ఆ. అ.) కర్బురవర్ణము గలదిగా చేయఁబడినది.

కర్బురుఁడు. సం. వి. అ. పుం. రాక్షసుఁడు.

కర్బువు. సం. విణ. (ఉ). చిత్రవర్ణముగలది. (యాజ్ఞ. ౩. ౧౬౬.) వి. ఉ. పుం. చిత్రవర్ణము.

కర్మంది. సం. వి. న్. పుం—కర్మందుఁడనుఋషిచే రచింపఁబడినభిక్షుసూత్రముల నధ్యయనము చేయువాఁడు—సన్న్యాసి, మస్కరి.

కర్మకరి. సం. వి. ఈ. స్త్రీ. ౧. మూర్వ, చాఁగకీ. ౨. బింబిక, దొండ. (మే. ని.)

కర్మకరుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) వేతనముకై పనిసేయువాఁడు; కూలివాఁడు. వి. అ. పుం -కర్మానుసారముగా పాపులను హింసించువాఁడు -యముఁడు.

కర్మకాండము. సం. వి. అ. పుం. న. వేదమునందలియజ్ఞాదికర్మవిషయకమగుభాగము.

కర్మకారి. సం. విణ. (న్. ణీ. న్.) పనిచేయువాఁడు.

కర్మకారుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) ఎప్పటిపని కప్పుడు కూలి పుచ్చుకొనక వెనుక కలిగినఫలమునకుఁగాని రాఁబోవుఫలమునకుఁగాని పనిచేయువాఁడు. (దాసుఁడు, శిష్యుఁడు, మొ.) వి. అ. పుం. లోహకారుఁడు, కమ్మరి.

కర్మకీలకుఁడు. సం. వి. అ. పుం. రజకుఁడు, చాకలి. (త్రి. ని.)

కర్మక్షేత్రము. సం. వి. అ. న. కర్మభూమి, భరతవర్షము.

కర్మగ్రంథి. సం. వి. ఇ. పుం-కర్మబంధహేతువు-అజ్ఞానజన్యవాసనారూప మగుదోషము.

కర్మచండాలుఁడు. సం. వి. అ. పుం. జన్మముచేతఁగాక కార్యములచేత చండాలుఁడైనవాఁడు. (కర్మచండాలురు నలుగురు-అసూయకుఁడు, పిశునుఁడు, కృతఘ్నుఁడు, దీర్ఘరోషుఁడు.)

కర్మచాండాలుఁడు. సం=కర్మచండాలుఁడు.

కర్మజము. సం. విణ. (అ. ఆ. అ.) కర్మమువలనఁగలిగినది. (రోగాది) వి. అ. పుం. ౧. కలియుగము. ౨. మఱ్ఱి.

కర్మఠుఁడు. సం. విణ. (అ. ఆ. అ)=కర్మశూరుఁడు.

కర్మణ్య. సం. వి. ఆ. స్త్రీ. జీతము; కూలి.

కర్మణ్యుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) కర్మసాధువు, కర్మములందు నేర్పరి.

కర్మధారయము. సం. వి. అ. పుం. (వ్యాక) సమాసవిశేషము, సమానాధికరణతత్పురుషము. (ఉదా:- తెల్లగుఱ్ఱము, మొ.)

కర్మనిష్ఠుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) విహితకర్మముల నాచరించుటయందు ఆసక్తిగలవాఁడు.

కర్మపథము. సం. వి. అ. పుం. ౧. కార్యముయొక్క పద్ధతి. ౨. విహితకర్మానుష్ఠానమార్గము. (వ్యతి-జ్ఞానమార్గము.)

కర్మపాకము. సం. వి. అ. పుం. పూర్వజన్మమునఁ జేసినకర్మములు పరిపక్వమై ఫలోన్ముఖములగుట.

కర్మఫలము. సం. వి. అ. న. శుభాశుభకర్మములయొక్క సుఖదుఃఖాదిరూప మగుఫలము.

కర్మభూమి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. భరతవర్షము.

కర్మభోగము. సం. వి. అ. పుం. కర్మజన్యములగు సుఖదుఃఖాదులను అనుభవించుట.

కర్మమీమాంస. సం. వి. ఆ. స్త్రీ. వైదికకర్మప్రతిపాదకమగుశాస్త్రము. (ఇది జైమినిప్రణీతము. దీనిని పూర్వమీమాంస యనియు నందురు.)

కర్మము. సం. వి. న్. పుం. న. ౧. పని, కార్యము. ౨. విధ్యుక్తకర్మము, నిత్యనైమిత్తికాది. (యజనాదిషట్కర్మములు:- యజనము, యాజనము, అధ్యయనము, అధ్యాపనము, దానము, ప్రతిగ్ర

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

హము—గర్భాధానాదిషోడశకర్మములు:- గర్భాధానము, పుంసవనము, సీమంతము, జాతకర్మము, నామకరణము, అన్నప్రాశనము, చౌలము, ఉపనయనము, ప్రాజాపత్యము, సౌమ్యము, ఆగ్నేయము, వైశ్వదేవము, గోదానము, సమావర్తనము, వివాహము, అంత్యకర్మము.) ౩.(వ్యాక) కారకవిశేషము. ౪. (వైశేషిక) ఉత్క్షేపణాదిపంచకర్మములు. (ఉత్క్షేపణము, అవక్షేపణము, ఆకుంచనము, ప్రసారణము, గమనము.) ౫. (వైద్య) వమనాదిపంచచికిత్సాకర్మములు. (వమనము, రేచనము, నస్యము, అనువాసనము, నిరూహము.) ౬.(జ్యోతి) జన్మనక్షత్రమునకు పదియవనక్షత్రము. ౭. (జ్యోతి) లగ్నమునకు పదియవస్థానము. ౮. యజ్ఞము. ౯. భవ్యము!. ౧౦. శిల్పము. ౧౧. యాతన. ౧౨. అర్థప్రయోగము, వడ్డి. ౧౩. పాపము. ౧౪. పుణ్యము.

శ్లో... కర్మశబ్దస్తు పుంనపోః, పుణ్యే పాపే క్రి
యాశిల్పయాతనాసు ద్రుమాంతరే, భవ్యసం
జ్ఞే కారకేచ కర్త్రీప్సితతమాదికే, అర్థప్రయో
గే యజ్ఞేచ...(కే. ని.)

కర్మమూలము. సం. వి. అ. న. కుశతృణము!.

కర్మయుగము. సం.వి.అ.న.కలియుగము.(త్రి.ని.)

కర్మయోగము. సం. వి. అ. పుం. నిష్కాముఁడై విహితకర్మముల నాచరించుట. (ఇది మోక్షసాధనములలో నొకటి.)

కర్మరంగము. సం. వి. అ. పుం. న. శిరాలము!.

కర్మరి. సం. వి. ఈ. స్త్రీ. వంశరోచన, తవక్షీరి!.

కర్మవాటి. సం. వి. ఈ. స్త్రీ. తిథి. (వై. ని.)

కర్మవిపాకము. సం. వి. అ. పుం. ౧=కర్మపాకము. ౨. కర్మఫలమును వివరించిచెప్పునట్టి యొకానొక గ్రంథము.

కర్మవ్యతిహారము. సం. వి. అ. పుం. ౧. క్రియావినిమయము, ఒకఁడొకనికి ఒకపని చేసినపుడు వాఁడట్టిపనినే వానికి మరల చేయుట. (ఇరువురు ఒకరినొకరు కొట్టుకొనినయెడల వారిద్దఱు కర్మవ్యతిహారముచేసినవారగుదురు.) ౨. ఒకరికి విహితమైనపనిని మఱియొకరు చేయుట. (శూద్రుఁడుచేయవలసినపని బ్రాహ్మణుఁడుచేయుట, మొ.)

కర్మశాల. సం. వి. ఆ. స్త్రీ. శిల్పాదిశాల, కమ్మరిలోనగువారు పనిచేయుగృహము.

కర్మశాలము. సం. వి. అ. న.=కర్మశాల.

కర్మశూరుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) పూనినకార్యమును పాటుపడి నెఱవేర్చువాఁడు.

కర్మసచివుఁడు. సం. వి. అ. పుం. ఆలోచనము చెప్పుటయందుతప్ప తక్కినకార్యములందు రాజునకు సహాయుఁడగుజనుఁడు. (ఆలోచనచెప్పు మంత్రి ధీసచివుఁ డనఁబడును.)

కర్మసన్న్యాసి. సం. వి. న్. పుం. ౧. ఐహికకర్మములను విధ్యుక్తముగా వదలుకొన్నసన్న్యాసి. ౨. విహితకర్మములను ఫలాపేక్ష లేక అనుష్ఠించుజనుఁడు.

కర్మసాక్షి. సం. విణ. (న్. ణీ. న్.) పనిచేయుచుండఁగాఁ జూచువాఁడు. వి. న్. పుం. సూర్యుఁడు.

కర్మస్థానము. సం.వి. అ. న. ౧. జనులకార్యములు నడుపుకచేరి మొదలగుస్థానము, కార్యస్థానము. ౨. (జ్యోతి) లగ్నమునకు దశమస్థానము.

కర్మాజీవుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) శిల్పాదికర్మములచే జీవనము జరపుకొనువాఁడు.

కర్మాత్ముఁడు. సం. విణ. (న్). క్రియాసక్తచిత్తుఁడు, క్రియలందు మనస్సు తగిలినవాఁడు.వి. న్. పుం. కర్మబద్ధుఁడగుజీవుఁడు.

కర్మాధికారము. సం. వి. అ. పుం. విహితకర్మములనుష్ఠించుటకు అర్హత.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కర్మానుష్ఠానము. సం. వి. అ.న. విహితకర్మములను చేయుట.

కర్మారము. సం. వి. అ. పుం. ౧. వెదురు⚘. ౨. కర్మరంగము⚘.

కర్మారుఁడు. సం. వి. అ. పుం. కమ్మరవాఁడు.

కర్మి. సం. విణ. (న్. ణీ. న్.) ౧. పనిగలవాఁడు, వ్యాపారయుక్తుఁడు. ౨. ఫలము నుద్దేశించి కర్మములు చేయువాఁడు. వి.న్. పుం.శిల్పి. ఈ. స్త్రీ. ౧. హాటకపుత్రిక, బంగారుబొమ్మ. ౨. శాల. ౩. పలాలము, గింజలురాలిపోయినవరి మొక్క, మొ. (వై. ని.)

కర్మిష్ఠుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) క్రియయందు సమర్థుఁడు, పనియందు నేర్పరి.

కర్మవు. సం. వి. న్. పుం. న. కర్మము, పని.

కర్మేంద్రియము. సం. వి. అ. న. వాక్పాణిపాదపాయూపస్థములలో నొకటి. (వ్యతి.జ్ఞానేంద్రియము-చక్షురాది.)

కర్వటము. సం. వి. అ. పుం. న. ౧. రెండువందల గ్రామములనడుమ అందముగానుండుపట్టనము.

శ్లో. కర్వటం ద్విశత గ్రామమధ్యేగ్రామో మనోహరః-హారావళి.

౨. దేశభేదము. న. పట్టనము. (కల్ప)

కర్వము. సం. వి. అ. పుం. ఆఖువు, ఎలుక.

కర్వరము. సం. వి. అ. పుం. ౧. వ్యాఘ్రము, బెబ్బులి. ౨. అంజలి, దోసిలి. ౩. పాపము. న. ౧. జలము. ౨. కర్మము. (కే. ని.)

కర్వరి. సం. వి. ఈ. స్త్రీ. ౧. శివ,పార్వతి. ౨. ఇంగువచెట్టుయొక్క ఆకు. (కల్ప) ౩. భూమి. (కే. ని.) ౪. ఆఁడుబెబ్బులి. ౫. రాక్షసి.

కర్వరుఁడు. సం. వి. అ. పుం. రాక్షసుఁడు.

కర్వుఁడు. సం. వి. అ. పుం. మన్మథుఁడు. (కే.ని.)

కర్శకుఁడు. సం. విణ. (అ. ర్శికా. అ.) ౧. కృశించువాఁడు. ౨. కృశింపఁజేయువాఁడు.

కర్శనీయము. సం. విణ. (అ. ఆ. అ.) కృశింపఁజేయఁదగినది.

కర్శయత్. సం. శత్రు. కృశింపఁజేయుచున్న.

కర్శయిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) కృశింపఁజేయువాఁడు.

కర్శితుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) క్షీణింపఁజేయఁబడినవాఁడు; పీడింపఁబడినవాఁడు. (ఉదా:-వృత్తికర్శితుఁడు, శత్రుకర్శితుఁడు, మొ.)

కర్శ్యము. సం. వి. అ. పుం. కర్చూరము, కచోరము⚘.

కర్షకుఁడు. సం. విణ. (అ. ర్షికా. అ.) ౧. ఆకర్షించువాఁడు, లాగువాఁడు. ౨. దున్నకొని బ్రదుకువాఁడు. వి. అ. పుం. కుజుఁడు, అంగారకుఁడు. (వై. ని.)

కర్షణము. సం. విణ. (అ.ఈ.అ.) ౧. ఈడ్చునది, లాగునది. ౨. గీచునది, ఒరయునది. ౩. దున్నునది. వి. అ. న. ౧. ఆకర్షణము, (విల్లులోనగువానిని) లాగుట. ౨. దున్నుట. ౩. ఒరయుట.

కర్షణి. సం. వి. ఈ. స్త్రీ. క్షీరిణీవృక్షము.

కర్షణీయము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. దున్నఁదగినది. ౨. లాగఁదగినది.

కర్షత్. సం. శత్రు. ౧. దున్నుచున్న. ౨. లాగుచున్న.

కర్షఫల. సం. వి. ఆ. స్త్రీ. ఆమలకి, ఉసిరిక⚘.

కర్షఫలము. సం. వి.అ.పుం. విభీతకము,తాండ్ర!

కర్షము. సం. వి. అ. పుం. ౧. ఆకర్షణము, ఈడ్చుట, లాగుట. ౨. ఒరయిక, రాపు, విలేఖనము. ౩. గీఁత, గీఱ. ౪. కర్షణము, దున్నుట. ౫.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తకము, తాండ్రకీ. పుం. న. పదునాలుగుమాషములయెత్తు.

కర్షిణి. సం. వి. ఈ. స్త్రీ. ౧. కళ్లెము, కవిక. ౨. క్షీరిణికీ.

కర్షితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. లాగింపఁబడినది. ౨. ఒరపెట్టఁబడినది, రాపుపెట్టఁబడినది. ౩. దున్నింపఁబడినది.

కర్షువు. సం. వి. ఊ. స్త్రీ. ౧. యజ్ఞార్థము త్రవ్వఁబడినగర్తము; యజ్ఞార్థము దున్నిననేల. ౨. నది. ౩. కుల్య, కాలువ. ౪. తుషకోష్ఠము, ఊఁకకొట్టు. (వై. ని.) పుం. ౧. కరీషాగ్ని, పిడుకనిప్పు. ౨. వార్త. (వార్త=సేద్యము అని కొందఱు. జీవనోపాయము అని కొందఱు—కల్ప)

కర్ష్టృ. సం. విణ. (ఋ. ర్ష్ట్రీ. ఋ.) ౧. లాగువాఁడు. ౨. దున్నువాఁడు.

కర్ష్టవ్యము. సం=క్రష్టవ్యము.

కఱకంఠుఁడు. మి.వి.(√కఱ^{1}-సం.గరకంఠః. క. కఱెగొరల. త. కఱైక్కణ్డన్.) శ్రీకంఠుఁడు, నీలకంఠుఁడు, శివుఁడు.

క. ఎఱు కని యెఱుఁగక నిన్నున్, మఱకువ నెది
రితిని దీని మఱవుము నన్నుం, గఱకంఠా క్షమి
యింపుము, నెఱి నెవ్వరి కెఱుఁగనగునె నీచ
రితంబుల్. భార. ఆర. ౧. ౩౨౭.

క. మఱచితి గాక లతాంగీ, కఱకంఠునితోడ
నాడుకాత్యాయని నీ, నెఱ నెఱిఁగి నాఁడు
చెప్పిన, తెఱఁగిదె సమకూరె నింక దిగు లే
మిటికిన్. ఉ.హరి. ౫. ౯౮. (వీరేశ.పా.)

కఱకంఠునిల్లాలు=భవాని, పార్వతి. ఆం. భా. ౧. ౪౦.

కఱకరి. విణ. (కఱకు+అరి-ఇది ఉభయవళులలో నిది-చూ. కావ్యా. ౭. ౬౯—సం.కర్కరః.) ౧. కఠినము.

వ. అనిన నత్తెఱవ యక్కఱకరిపలుకుల కులికి
...మనుచ. ౨. ౬౧.

౨. సమర్థుఁడు.

చ. మఱియు నతండు సంయమిసమాజవినిర్మిత
జాతకర్ముఁడై, నెఱిఁ బరివర్ధితుండు నుపనీతుఁ
డునై వివిధాయుధంబులన్, గఱకరియై రణస్థ
లుల గద్దఱియై నిగమార్థవేదియై, నెఱతనకాఁ
డునై మెఱసె నిర్మలకాంతివిలాసరేఖలన్.
మనుచ. ౪. ౭.

కఱకఱి. వి. ౧. కరకరి, ద్వేషము.

సీ. మఱఁదులు గాంచినఁ గఱకఱి నెంతురు వది
నె లెఱింగిన వాసిచెడును. హంస. ౧.౧౨౫.

వ. నాకు నిగ్గిరికి నిప్పుడు గొన్నివాసరంబులనుం
డి యీరసంబు వెరుఁగం గఱకఱి నెట్టుకొని
సాగుచున్నది. కాశీ. ౧. ౧౦౦.

క. అఱకాలను విఱిగినములు, కుఱు చైనను బిదపఁ
జీము కూరిచెడుగలిన్, దఱిఁ జెఱుపమిఁ
గొంచెపుఁబగ, గఱకఱి నరికట్టి పిదపఁ గడు
నొప్పించున్. ప్రబోధ. ౨. ౪౯.

౨. బాధ.

(చంద్రోపాలంభనము.) క. తెఱవ నపరాధరహి
తం, గఱకఱి పెట్టెదవు... రా. వి. ౪. ౫౪.

చ. కఱకఱి పెట్టి సామ్యమునుఁ గాని నిజార్తియె
ఱుంగ దేమియున్. ఆను. ౫. ౬౧.

కఱకు. విణ. (సం. కర్కశః.) ౧. కఠినము, క్రూరము, పరుషము, బిరుసు, ముదుగు, మోటు.

ఆ. కఱకుదర్భపూరి పఱపులు భిక్షాన్న, మశనమ
ట్టివారి నతిముదమున, నాదరించెఁ బ్రీతి నా
దిగర్భేశ్వరి. భార. ఆది. ౭. ౨౨౪.

చ. కఱకులు దుష్టవర్తనులు కామమదాదులు...
ప్రబోధ. ౪. ౫౪.

క. వనజనయనుఁ డొం డేమియు, ననక నగుచు
నూరకుండె నాదిత్యుల కిట్లను సత్యభామ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

భావము,మనమునఁ బెనఁగొనఁగఁ గఱకుమాటలతోడన్. వి. పు. ౮. ౧౨౮.

సీ. కఱకులై పెరిఁగినకుఱువెండ్రుకలతోడ బట్టయాదలఁ గావిపాగ యమర. నైష. ౬. ౯౩.

గీ. గాలి రాకుండ వెలుతురుగాక యుండఁ,గఱకుఁగఱబట్టఁ గన్నపుగండి గప్పి. వేం.పంచ. ౩. ౨౦౦.

౨. తీక్ష్ణమైనది, పదనైనది; భయంకరమైనది.

వ. సురపతి తఱుచు మెఱుఁగు లడరుకఱకుభిదురము గొని...పారి. ౨. ౮౬.

క... తక్షకాదిమహాహుల్, కఱకుంగోఱల విషములు, దొరఁగఁగ నీరీతిఁ గఱచి తూలుచు నంతన్. దశా. ౪. ౧౮౨.

గీ. కఱకుమిడిగ్రుడ్లు నిప్పులు గ్రక్కుదృష్టి... కలుగువాని...భాగ. ౧౦ ఉ. ౯౩౯.

౩. గాఢము, దట్టము, సాంద్రము.

(అనూరుఁడు.) సీ. జంకించి పరపృథగ్జనకోటి చందానఁ గఱకుఁజీకటి వెన్నుసఱచువాఁడు. కాశీ. ౩. ౨౩౪.

వి. ౧. కాఠిన్యము; బిరుసుఁదనము.

సీ. కోకంబులకుఁ బైఁడికుండలకఱకు మో పంతయు సరసత నబ్బెనేని. హరి. ఉ. ౬.౧౭౪. (శ. ర. పా.)

క. మొగి విరిసి కఱకు గూడక,పగులక వెడలుపును నిడుపుఁ బసిమియుఁ గలతేఁ,జిగురరఁటాకులు పెట్టివి,దిగదిగ నద్దేవియాజ్ఞ దివ్యపురంధ్రుల్. భీమ. ౨. ౧౨౮.

౨. శౌర్యము.

సీ...కడిమి యుక్కు కఱకు గట్టి కడిఁది. గీ. నాఁగ శౌర్యాభిధానంబు గాఁగఁ జెలఁగు. ఆం. భా. ౨. ౨౨౧.

(బ). ౧. పరుషవచనములు, కఠినోక్తులు.

ఉ. అవ్వను దాతనుం గఱకు లాడఁగ నేటికి... కృ. శకుం. ౨. ౨౨౨.

సీ. అతనిచే నున్నట్టియాషాఢదండంబు కఱకులాడుచుఁ బట్టి విఱిచె నొకతె. మూర్తిత్రయోపాఖ్యానము. ౭. ౬౦.

౨. క్రూరకృత్యములు.

గీ. ఓరిపాపాత్మ నన్ను నీ వూర కిట్లు,పారిగొనుటఁజేసి కరములుఁ జరణములును, నఱకఁబడియుండుఁ బొమ్ము నీకఱకు లెల్లఁ,జక్కనగు నంతతో నని శాప మిచ్చె. భోజరా. ౫. ౧౦౯.

౩. అంపము మొదలగువానికక్కులు.

సీ...కఱకులకళ్లెంబుగాడ్దకేల. వేణు. ౫. ౭౪.

కఱకె(ర్కె)క్కు=౧. కఱకుకలదియగు, గట్టిపడు.

వ. కఱకెక్కిన మెడలును పలుఁదమూఁపురంబులును వెడఁదవీఁపులును దోరంపుగంగడోల్లను నై క్రాలువృషభంబుల...హరి. పూ. ౫. ౧౪౨.

౨. అరితేఱు.

క. అఱువదిలక్షలు రావణు,సుఱుబాహుబలంబువీరు లోగి నాలములం,గఱకెక్కినాదువారం,దఱు మూలబలంబుదొరలు ధరణీనాథా. భా. రా. యు. ౮౩౪.

౩. క్రూరమగు.

సీ. రాహుగ్రహోగ్రదంష్ట్రావిషగ్రాహియై కఱకెక్కినశశాంకకౌముదియును. కవిక. ౩. ౧౧౦.

౪. పులకించు, గరుపొడుచు.

వ. అని యమ్మునిపతి సురపతికి ... భయంపువార్త సెప్పిన విని యదరిపడి యక్షణంబ వజ్రి ...తత్సరోవరంబునకుఁ జనుదెంచి యబ్బాలకుం గనుంగొని మేను కఱకెక్కి వెక్కుసంపడి శిరఃకంపంబు సేయుచు... కు. సం. ౧౦. ౪౨౭.

ఉ. ..మానములు గీడ్పడఁ జెయ్యువల కుచ్చలించి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క,ఱెక్కక్కఁ దనూలతల్...శిఖిప్రసంగతిం,
జొక్కి మహీసురాంగనలు సోలి రపూర్వ
రతి ప్రమత్తలై. కు. సం. ౧౦. ౪౦౧.

జ: కఱకరి, కఱకుఁదనము, కఱకుగిలు, కఱకుదుమ్ము, కఱకువరహా, కఱకుసాన, కఱగొను.

కఱకుఁదనము. వి. (√కఱకు) కాఠిన్యము, పారుష్యము; క్రౌర్యము.

గీ. సంతతంబును శ్రీహరి స్మరణ లేక, కఱకుఁదన
మున దుర్భాష లఱచెనేని, విధవ పెనిమిటి
తోఁగూడ వివిధనరక, కూపబాధలఁ బడుఁ
గడు గుఱుతు లేక. జై. భా. ౩. ౩౪.

కఱకుగిలు(ల్లు). అ. క్రి. (√కఱకు) బిరుసగు.

వ...నిడుద లైయుండుకఱకుగిలునాసాకేశంబు
లును. కవిక. ౫. ౧౧౦. (శ. ర. పా.)

కఱ(ఱ్ఱ)కుట్లు(ట్టులు) = కఱుకుట్లు. వి. బ. (√కఱ^2) కాల్చిపక్వము చేయుటకు గసికయందు గ్రుచ్చినమాంసఖండము; శూల్యము, శూలమునకు గ్రుచ్చికాల్చినమాంసఖండము.

గీ. ఇవ్విధంబున వలలోనియింగలంబు, చల్లఁగా
నార్చి కీకటస్వామి పలికె, ఋషికులోత్తమ
యిఁక నాకు నిమ్ము నీవు, కైకొనినకీలఁ గఱ
కుట్లు గాల్పవలయు. వరాహ. ౨. ౨౩.

చ. నిలువుఁడు వేయు నేల తగునే కఱకుట్లను
జంకఁబొత్తముల్. ఉ. హరి. ౨. ౧౩౬.

ద్వి. ఎఱచులు కఱకుట్టు లెన్నేని గలవు. బస.
పు. ౩. ౮౮౨ పం.

సీ. కఱకు ట్లనంగను గనుపట్టు శూల్యంబు...ఆం.
భా. ౨. ౨౫౨.

కఱకుదుమ్ము. వి. (కఱకు+దుమ్ము) సికత, ఇసుక.

సీ. మలయానిలము చే దుమారంబు రేఁగుసౌగంధి
కంబురజంబుకఱకుదుమ్ము, నిండార విరిసిన
బొండుమల్లెలనుండి వడియుమరందంబుగు
డరసంబు. గీ. తనకు రసవర్గములు గా సుధా
కరుండు...బ్రహ్మాండమండ, పంబు వెన్నెల
సన్నసున్నంబు సేసె. మనుచ. ౫. ౩౭.

కఱకువరహా. వి. (√కఱకు) నాలుగురూపాయల విలువగలబంగారునాణెము. (పూలవరహా=మూఁడున్నరరూపాయ విలువ గలబంగారునాణెము)

కఱకుసాన. వి. (కఱకు+సాన) పదనుపెట్టెడిసాన.

గీ. కఱకుసానలఁ గెంపు గాఁకలఁ గడాని, చికిలి
యగుకీలి మెఱసె బాలకుని మేను. దశా. ౪.
౧౬౬.

కఱగొను. అ. క్రి. (కఱకు+కొను) స్థిరపడు.

క. పెఱచోఁ జేసినపాపము, లఱుమక యయ్యెడ
నడంగు నవిముక్తమునం, గుఱుకొని చేసినయ
ఘములు, కఱగొని దృఢవజ్రలేపకం బగుఁ
దరుణీ. పద్మ. ౩. ౭౭.

కఱగొఱ. వి. లోపము, లోటు.

చ. తఱిమి సుశర్మ తమ్ములును దానును నాజికి
నన్నుఁ బిల్వనే, నెఱుఁగనియట్టు లుండు
టిది యేపురుషార్థము వారి నెల్లనే, డ్తెఱను
ఱుమాడఁ బంపుము కడిందిగఁ జూడకు నీకు
నేమియుం, గఱగొఱ గాదు పోమి కడుఁ
గష్టము నాకు నుదాత్తమానసా. భార. ద్రో.
౧. ౨౨౩. కను. ౫. ౩౪, ౩౫.

కఱచే^{1}. స. క్రి. (త. కటి) ౧. కాటువేయు, కొఱుకు.

గీ. తొఱఁగువోకుండ మెకములు గఱవకుండఁ,
బాఁడి దఱుఁగక యుండ నాపాటిగొల్ల, లి
చ్చ మెచ్చ నీదృష్టికి నెక్కుఁ గదుపు, నరయ
నేర్తు నన్నెలును ధరణినాథ. భార. విరా.
౧. ౨౬౯.

క. జనపతి పంపఁగ సారథి, ఘనవిషకృష్ణోరగ
ములఁ గఱపించె...భార. ఆది. ౫. ౧౬౫.

క. అఱచినఁ బఱచిన వ్రేళులు, గఱచిన నతఁ డిం
చుకయును గరుణింపక యం, దఱ నుఱుము
సేసె...భార. సౌ. ౨. ౬.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౨. ఖండించు, ముక్కలుచేయు.

వ. ఇట్లు మనుసూదనుం డేయుసాయకంబులు... కైదువులఁ గఱచియు...ఉ. హరి.౧.౧౪౯.

క ... అ,క్కఱచినబిసలవవిసరము, తెఱఁగున వడగండ్లు ధవళదీధితి రాలెన్. ఆము. ౪. ౧౨౧.

౩. నాటు, గ్రుచ్చుకొను;తగులు, అంటు.

క. అఱిముఱి వ్రేసినఁ బలకం, గఱచినసైంధవుని యలుఁగుఁ గని నరసుతుఁ డే,డ్తెఱ మురిసిన ...భార. ద్రో. ౧. ౧౬౩.

మ...భీ,కరబాణావళిఁ బింజ పింజఁ గఱవంగా నేసి...భాగ. ౪. ౩౩౪.

వ...గఱిగఱిన్ గఱవఁ గరకరిన్ జెఱకువిలుకాఁడు పరఁగించు విరిదమ్మిగొఱకలు...మను చ. ౨. ౭౧.(గఱిగఱిన్గఱవన్=పుంఖానుపుంఖముగా అనిభావము.)

౪. పండ్లుమున్నగువానితోఁబట్టుకొను;గ్రహించు. (చూ. కఱపించు^{1})

చ. కఱచినపీనుఁగు న్వేడఁదకప్పెరయు న్మోలఁ బచ్చిలోఁపులున్, బుఱియలపేరులున్ ... ఉ. హరి. ౨. ౧౨౭.

వ...ఇది భూమిపయిం బడిన నిమ్ములకు బాధయగు నని దానిం గఱచికొని గజకచ్ఛపంబులం గరంబుల నిఱికికొని గరుడుండు గగనంబునం బఱచి...భార. ఆది. ౨. ౬౩.

గీ. చామరంబులు వెనుకకుఁ జనుట నీల,రత్నములు పూరిఁ గఱచుట భ్రమరక మని, తేఁటిబిడ్డపే రిడుట యాతెఱవకుసుల,యధికనీలిమ కోడిసూ హరితనూజ. ప్రభా. ౨.౭౯.

(‘నూదంటుఱాయి ఇనుము నాకర్షించునట్లు ఇంద్రనీలము గడ్డి నాకర్షించుట శాస్త్రప్రసిద్ధము. ఓడిలినని తెల్పుటకు గడ్డి కఱచిన దని రెండవ యర్థము.)

సా: మొఱఁగెడికుక్క కఱవదు.

జ: కఱపించు^{1}, కాటు^{1}, కాటులాడు.

కఱచు^{2}. స. క్రి. నేర్చు, అభ్యసించు; తెలియు.

సీ. వేదంబులును ధనుర్వేదాదివిద్యలుఁ గఱచుచుఁ గడ లేనియెఱుకఁ దనరు. భార. ఆది. ౩. ౧౨.

వ...భాషలు గఱచి...కాశి. ౩. ౬౯.

క. ఎఱుక గలవారిచరితలు, గఱచుచు సజ్జనుల గోష్ఠిఁ గదలక...భార. ఆది. ౩. ౨౦౩.

జ: కఱపించు^{2}, కఱపు.

కఱటి. విణ. ౧. కుజనుఁడు, దుష్టుఁడు.

గీ. కఱటి యడిగొట్టు పలువ యేశరి గరాసు,చెనఁటి చెన్నఁటి కూళ కుచ్చితుఁడు మొండి, కట్టె నాఁగను గుజనాఖ్య గాఁ జెలంగు. ఆం. భా. ౩. ౬.

౨. వంచకుఁడు, మోసగాఁడు; వంచకము.

ద్వి. కాదేని రాక్షసక్షయముఁ గావింప,నాదటఁ జింతించి యబ్జసంభవుఁడు, మెఱుఁగులెల్లను గూర్చి మృగముగాఁ జేసి,కఱటియై పుత్తేరఁ గా వచ్చినదియొ. రం. రా. ఆర. ౧౬౨ పు. ౨౭ పం.

సీ. మానంబు వీటఁబో మసఁగి వ్రేతలఁ జిక్కవఱచినయదియొ యీకఱటిచూపు. హరి. పూ. ౯. ౨౨౪.

౩. మూర్ఖుఁడు.

క. తెలియనినరుఁ దెలుపఁగ నగుఁ,దెలిసినమానవుని వలదు తెలుపఁగ మదిలోఁ, దెలిసియుఁ దెలియనికఱటికిఁ,గలితన మెఱఁగింపఁ గమలగర్భునివశమే. వేం. పంచ. ౧. ౬౭౭.

వ ... వ్యావహారికసత్యత్వంబు ప్రకటించు ప్రపంచంబుచేత వంచితు లగునెఱుకలేనికఱటులకరణి హరిణంబులు మరీచికావీచికాపానవివశంబులై దిశలఁ బరిభ్రమించె.పాండు. ౪. ౧౭. అప్ప. ౨. ౧౭౬.

కఱటితనము=మూర్ఖత్వము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క. తెఱవా నా డెపుటచ్చర, తెఱవలకున్ లేనిమే
ల్గదియవచ్చునెడన్, జెఱుచుకొనఁ గూడ
దిపుడీ,కఱటితనం బుడిగి నెమ్మిఁ గైకొను
నన్నున్. అచ్చ. రా. సుం. ౪౦.

౪. అభాగ్యుఁడు.

ద్వి. కన్నులు గాననికఱటిచే నద్ద,మున్న చందం
బున మూఁగనరుంకు, కన్నకలయుఁబోలె...
ప్రభు. ౪. ౧౦౫ పా. ౭ పం.

కఱతలాఁడు. విణ.(కఱతలు + ఆఁడు)౧.విజ్ఞుఁడు.

సీ. ప్రణవపంచాక్షరోపనిషత్ప్రపంచంబుఁ గ
డదాఁక నెఱిఁగినకఱతలాని. కాశీ. ౨.౧౬౦.

౨. పోకిళ్లమారి, దుశ్చేష్టలు చేయువాఁడు.

క. కదలిన మొత్తుదు నెక్కుడఁ, గదలెద వటు
కఱతలాఁడ కదలుమ యేఁజూ,చెద ననుచుఁ
బోయి యిమ్ముల, ముదిత నిజకుటుంబకార్య
ములఁ దత్పరయై. హరి. పూ. ౫. ౨౪౨.
(శ. ర. పా.)

కఱతలు. వి. బ. (సం. కృతమ్. ప్రా. కత.) చేష్టలు, చేఁతలు; దుశ్చేష్టలు, పోకిళ్లు.

చ. కఱతలు పెద్ద వీని కిటు కాఱియఁ బెట్టెడు
మాన కేమిటన్,నెఱఁకులు మీటుచుండుఁ
దననీచపుమాటలు వీనిఁ బట్టి క్రచ్చఱఁ బరి
మార్పఁ జేసినయుపాయము లన్నియు గొడ్డు
వోయె నీ,వుఱక వధింపఁగావలయు నుగ్ర
పుమాయల నిద్దురాత్మునిన్. నృసిం. ౪.౧౩౫.
(కఱదలు. చి. ని. పా.)

సీ. కఱపుట నేర్పుట కఱతలు పోకిళ్లు కఱదలు
బుద్ధులు కఱటి మంకు. అప్ప. ౨. ౧౯౭.

జః కఱతలాఁడు.

కఱద. వి. ౧. మాట, పలుకు.

గీ...కఱద నాఁ బలుకు నాఁగఁ,బొల్చు భాషిత
మై మాతృభూతలింగ. ఆం. భా. ౧. ౧౧౦.

(బ) ౧. మాయమాటలు.

చ. ఎఱుఁగుదు తథ్య మింతయు మహీసురవర్య
మతి ప్రకాశతన్,గఱదలు మాని చెప్పుము
ఖగత్వము నేమి నిమిత్త మొందితీ,వు ...
పద్మ. ౪. ౧౧౬.

౨. బుద్ధులు.

సీ. కఱపుట నేర్పుట కఱతలు పోకిళ్లు కఱదలు
బుద్ధులు కఱటి మంకు. అప్ప. ౨. ౧౯౭.

క. పిఱితివియక నాముందఱఁ,దెఱవా యిప్ప
గిది నాడఁ దెఱవా మేల్ మేల్,కొఱమాలి
నయివ్వీతిఁడి,కఱదలు నీ కెవ్వ రిపుడు కఱ
పిరి చెపుమా. అచ్చ. రా. అయో. ౨౨.

౩. సంకోచములు.

(దశావస్థలు.) సీ. కఱదలు మాని సంకల్పించెఁ
గలకంఠి యెద విలపించె నన్నుదలమిన్న. ప్ర
బంధ. ౫౫౫.

౪. చేష్టలు, కఱతలు.

క. బిఱబిఱ విభుకడ కరుగక,కొఱకొఱ లాడెద
వ దేమిగోరము మేల్మేల్, నెఱఁ గయ్యెడిఁ
గద నీచెడు,కఱదలు గనుఁగొన్న నెన్నఁగ
న్నెలమిన్నా. రసిక. ౫. ౧౬౩.

౫. చమత్కారములు, వింతలు.

క. కఱదలపులుఁ గిది తా నే,మెఱుఁగునొకో
తిరిగి తిరిగి యీఫలకముపైఁ,బఱపెడుఁ జూ
డ్కుల నా నా,మెఱుఁగుంబోఁడికి మరాళి
మృదుమధురోక్తిన్. ప్రభా. ౩. ౪౭.

కఱదూపము. వి. (కఱ^{1} + దూపము—సం.కాలధూపః) ధుంధుమారము, గృహధూమము.

గీ. విరహపరితాపవేదన వేఁగుచున్న, చక్రవా
కాంగనలకటాక్షములయగ్గి, నావహిల్లినకఱ
దూప మనఁగ నొప్పు, నుడుగణాధీశబింబం
బునడిమిమచ్చ. భీమ. ౨. ౪౫.

కఱ(ఱ్ఱ)నూనె. వి. (√ కఱ^{2}.) మ్రానితైలము. (శ. ర, వా.)

కఱపడు. అ. క్రి. (కఱవు^{1} + పడు) కొఱఁతపడు, తక్కువగు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చ. వెఱఁగు జనింప నత్తెఱఁగు నెంగలిమంగలి
సూచి కన్నుమి, న్నెఱుఁగక యింటి కేఁగి య
టు లేమను భూరినిధుల్ గడింతు నం, చఱిము
ఱిఁ గొంకు లేక లగుడాగ్రము గైకొని య
త్న మేమియుం, గఱపడకుండ నాక్షపణక
త్రితయాగమనంబుఁ గోరఁగన్. వేం. పంచ.
౫. ౫౭. (కరిపడు-ముద్రి.)

కఱపించే¹. స. క్రి. (√కఱచే¹.) కఱవఁజేయు.
(పండ్లుమున్నగువానితోఁబట్టికొనఁజేయు.)

ఆ. నెఱచి తల్లిఁ దోఁకఁ గఱపించుకొని దివిఁ,
బఱచువానిఁ జూచి పార్థుఁ డలిగి, వానితల్లి
శిరముతోన తత్పుచ్ఛంబు, దునిసి యగ్ని శిఖ
లఁ దొరఁగ నేసె. భార. ఆది. ౭. ౨౮౩.
(గ్రహింపఁజేయు, ఆకర్షింపఁజేయు.)

సీ. ఘననీలములఁ బూరిఁ గఱపించు నన వేఱె కు
రులమెఱుంగు వాక్రువ్వ నేల. పె. శకుం.
౧. ౭౭. ('కొఱికించు, అని రెండవయర్థము.)

కఱపించే². స. క్రి. (√కఱపు) కఱపఁజేయు.
(నేర్పించు.)

ఉదా: భీష్ముఁడు ద్రోణునిచే కౌరవపాండవు
లకు విలువిద్య కఱపించెను.

కఱపు. స. క్రి. (√కఱచే²) ౧. నేర్పు, బోధించు.

సీ. ద్రోణగాంగేయులు దురితవిదూరులు ని న్నెద్ది
గఱపిరి నెమ్మితోడ. భార. ఆది. ౭. ౪౩.

క. నిన్నుఁ గొలువంగ వచ్చితిఁ, గన్నియలకు నా
టగఱపఁగా నోపుదు... భార. విరా. ౧.
౨౩౩.

వ. సమయోచితంబు లగుభాషణంబులు చెలికత్తె
యకుం గఱపి పుత్తేర... నైష. ౪. ౯౯.

౨. కలిగించు.

సీ. వారక నేకావతారముల్ హరి కుఱుకల్పంబు
లజునకుఁ గఱపువాని. కు. సం. ౨. ౧౮౩.

వ. అప్పాండవసైనికులు... గతప్రాణులై వదలు
కృపాణబాణాసనాదిసాధనంబులు వీరయో
ధయూథపతురంగమాతంగంబులం దొరఁగు
రుధిరప్రవాహంబులకు జలగ్రాహంబులయొ
ఱపు గఱప... జై. భా. ౮. ౧౮౫.

వి. బోధనము; దుర్బోధనము.

ద్వి. నెఱవైన పెద్దలు నేరనియట్టి, కఱపులు గఱ
చె నీకతకారిబిడ్డ. అ. మ. క. ౧. ౩౪ పా.
౨౩ పం.

ఆ. శకునికఱపు విని యసన్మార్గవృత్తికిఁ, జొచ్చి
యిట్టియెడరు దెచ్చుకొనియె. భార. భీష్మ.
౧. ౩౦.

క. నీకఱపుల నిక్కురుసుల, మాకుల్యముఁ బొందు
టేమి యాశ్చర్యము సౌ, మ్యాకృతులు గాని
వారల, వాకులు శిక్షలు నుపద్రవంబులు కా
వే. భార. ఆది. ౭. ౪౧.

కఱవ. వి. ఒకానొకమూలిక. (శ. ర.)

కఱవు¹. వి. కాటకము, క్షామము; లేమి.

సీ. వహ్నియు భయమును వఱపును గఱవును నా
దిగాఁ గలయెగ్గు లడఁగెఁ బుడమి. భార.
సభా. ౧. ౨౮౧.

క. కఱవుపయిఁ గఱవు వొరయుమ, వెఱపుప
యిన్ వెఱపు దోఁప... భార. శాం. ౪. ౮౨.

క. కఱవుకుఁ దో డావపంట గలిగినకరణిన్.
కువల. ౧. ౧౦౧.

గీ... చతుర, రతులకఱవునఁ బడినట్టు లఖిలసౌ
ఖ్య, వారినిధిఁ దేలుచుండిరి వార లంత. శుక.
౨. ౩౪౪.

మ... శూరశ్రేష్ఠు లన్యుల్ జగం, బుల లే రెవ్వరుఁ
గయ్యపున్ గఱవు నన్ బొందెన్ ద్రిలోకైక
బా, హులు వే యాఱడిమోపులై యెటులు
పోనోపుం దలంకయ్యెడిన్. హరి. ఉ. ౮.
౧౬.

విశే. అలభ్యము.

చ... తేరికి బృహన్నల సారథి యైన దీని నవ్వ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రె పురిలోన నింత కఱవా రథచోదకు లింత యేటికిన్. భార. విరా. ౪. ౨౦.

క. తగవా మగవారికి నిటు,మగువయెడం దెగువఁ జూప మాదృశవీరుల్,జగతిం గఱవా దొరవా,మగఁటిమి గలరాచచందమా యిది యిహిహీ. రామా. ౫. ౧౭౮. నైష. ౧.౧౦౫.

జ: కఱపడు.

కఱవు². వి.పూరియిండ్లకప్పు నేయునపుడు ఏర్పఱచుకొనుమితి.

సీ. కఱవు గేస్తులయిండ్లకప్పు నేఁతలయంద సుడివడి కలఁగుటల్ మఱుఁగులంద. అచ్చ. రా. బాల. ౪౭.

కఱి¹=కఱియ, కఱ్ఱి, కఱ్ఱె. విణ. (క. త. కఱి.) నల్లనిది.

చ. దళముగ నందుఁ గోటలతుదన్ దవిలించిన మించుపైఁడిప్రాఁ,తలకఱిటెక్కెముల్ గని యెదన్ మెఱుఁగుల్ గలమబ్బు లంచు... యయా. ౧. ౭౯.

సీ. అందంపుటాఁబెయ్యమందలోపలఁ జొచ్చి క్రీడించుకఱివన్నెకోడె యనఁగ. బహు. ౨. ౧౯.

వి. కార్ష్ణ్యము, నల్లఁదనము.

సీ. కఱి కఱ్ఱి కాఱియ కఱియ నల్లన నల్పు కప్పు కందనఁగను నొప్పుఁ గృష్ణ,వర్ణంబు... ఆం. భా. ౧. ౧౦౮.

క. అఱపాలు సంజకెంపున, కిరనై తనరారి కడమ యిరులను సాఁబాల్,కఱిఁ బఱఁగుచుఁ జదలత్తఱిఁ,గఱి గలగురువిందగింజకైవడిఁ దనరెన్. ప్రబంధ. ౬౨.

జ: కఱిజేజేయన్న,కఱిపక్కము,కఱిమానికము, కఱిమెడదొర, కఱియావు, కఱివేము, కఱివేలుపు, కఱివేల్పురిక్క, కఱివేల్పుహజ్జ.

కఱి². వి. పసుమోఁ. (శ. ర, బ్రౌ.)

కఱిజేజేయన్న. వి. (కఱి¹+జేజే+అన్న)-విష్ణునియన్న-ఇంద్రుఁడు. ఆం. భా. ౧. ౪౬.

కఱిపక్కము. వి.(√కఱి¹)కృష్ణపక్షము.(శ.ర.)

కఱిమానికము. వి. (√కఱి¹) ఇంద్రనీలమణి, నీలము.

సీ. కఱిమానికంబులగముల తేటలను గూర్చినమేలిపట్టంచురెంటెములును. యయా. ౪. ౧౨౦.

ఇట్లే:-కఱిరతనము.

సీ. కఱిరతనంపుఁజొక్కపుసిరుల్ తళుకొత్త... నీలా. ౨. ౪౮.

కఱిమెడదొర. వి. (√కఱి¹). శితికంఠుఁడు, శివుఁడు.

క. రాకొమరులార గుబ్బలి, రాకన్నియమగని యబ్బురపువి ల్లిది ముం, దాకఱిమెడదొర దీనిన్,డాకొని బలుటక్కరుల నడంచెన్ గడిమిన్. అచ్చ. రా. బాల. ౧౭౦.

కఱియ(ఱె)=కఱి¹.

(నల్లనిది)

ఆ. కఱియజీలకఱ్ఱ గఱివేము గురుజ యిం,గువ ప్రవర్జనీయకోటి యగుట. భార. అను. ౩. ౧౮౯. (కఱియజీలకఱ్ఱ=నల్లజీలకఱ్ఱ.)

సీ. కఱియరేవడిఁ బదాగ్రములు జిఱ్ఱన జాఱఁ బ్రాంతభూజము లూఁతపట్టువారు. చంద్ర. ౫. ౩౯.

వి. కార్ష్ణ్యము, నల్లఁదనము. ఆం. భా. ౧. ౧౦౮.

కఱెవాఁక=యమునానది.

ముకుంద. ౧. ౩౪ పా. ౨. పం.

కఱియావు. వి. (√కఱి¹) నల్లావు,కపిలధేనువు.

ద్వి. కమ్మగాఁ గాఁచినకఱియాలనెయ్యి, తెమ్మలుగాఁ దెచ్చి దించువారలును. ప్రభు. ౫. ౧౫౧ పా. ౩ పం. (చి. ని. పా-'గంగావునేయి' ముద్రి. పా.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కఱివేము. వి. (√కఱి¹) కృష్ణనింబము.

వ. ...కుస్తుంబరీకిసలయవాసనలతోడం బిసాళించుకఱివేఁపాకుపరిమళంబును ... కాశీ. ౭. ౧౮౫.

ఆ. కఱియజీలకఱ్ఱ గఱివేము గుఱుజ యిం, గువ
ప్రవర్జనీయకోటి యగుట. భార. అను. ౩. ౧౮౯.

సీ. కఱివేము నాఁగ నమరుఁ గృష్ణనింబము...
ఆం. భా. ౨. ౫౦.

కఱివేలుపు(ల్పు). వి. (√ కఱి¹) విష్ణువు.

నీలా. ౧. ౬౬.

ఇశ్లే: కఱివన్నె వేల్పు. సమీర. ౭. ౭౯.

కఱివేల్పురిక్క. వి. (√కఱి¹) విష్ణుదేవతాకమైన నక్షత్రము, శ్రవణనక్షత్రము. (శ. ర.)

కఱివేల్పుహజ్జ. వి. (√కఱి¹) ౧. విష్ణుదేవునిపాదము. ౨. విష్ణుపదము, ఆకాశము.

సీ. వినుద్రిమ్మరులు కఱివేల్పుహజ్జను బూజ సలి
పినక్రొత్త చెంగలువ లనఁగ. గీ... సంజకెం
జాయ లమరె. అచ్చ. రా. అయో. ౧౩.

కఱుకు. స. క్రి. రాచు.

గీ. కఱకుటంఘ్రుల నిఱికించి గజ్జె గదలఁ, గఱికె నె
ఱినెఱిఁ గోలెమ్ముకయును విఱుగ, విఱిచె ప
డిఁ గైజు నొకపెద్దవేసడంబు. మనుచ. ౪. ౫౮.

వి. (సం. క్షారః. క. కఱుకు. త. కఱుక్కు.) భస్మవిశేషము. ('మూలికాదులు కాల్చి చేసినభస్మము. ఇది మందుగా నుపయోగించును' అని బ్రౌ.)

సీ. భస్మవిశేషంబు పరఁగును గఱు కన... ఆం.
భా. ౨. ౨౪౩.

కఱు(ఱ్ఱు)కుట్లు=కఱకుట్లు. (√కఱ్ఱు)

క. కాలవో క్రొవ్వవో మాఁడం, గాలెనో చవి
గావో కమ్మగావో నీకున్, జాలవో యలవడ
వో తిన, వేలా కఱుకుట్లు పార్వతీశ్వర చెపు
మా. కాళ. ౩. ౮౮.

సీ. నీరు వెళ్లఁగ నొత్తి నిప్పుల నందంద కమ్మఁగాఁ
గాల్చినకఱ్ఱుకుట్లు. రుక్మాం. ౩. ౨౨౬. (శ. ర. పా. 'కఱ్ఱుకుట్లు' అనిముద్రి.)

కఱుక్కు(కు). వి. నఱకుట మొదలగువానియందగు ధ్వనికనుకరణము. (దీనిఆమ్రేడితరూపము కఱుకు కఱుక్కు-కు)

వ. ...తలలు కఱుక్కున్ దెగ నఱుకుసురవీరు
లును... ఉ. రా. ౪. ౨౯౧.

చ. శయజలజాతవిస్ఫురితచక్రము చే మధుకైట
భారి దు,ర్ణయుఁ డగుసైంహికేయునిశిరం
బు గఱుక్కునఁ ద్రుంచునంతలో ... దశా.
౨. ౩౬౯. చంద్రా. ౩. ౫౬.

చ. కఱుకుకఱుక్కున న్నఱకి ... రంగా. ౩.
౧౨౩.

క. చెఱకులు నఱకినచాడ్పునఁ, గఱుకుకఱుక్క
నఁగ నాత్మకరములు నాల్గుం, దఱిగికొనునం
తలోనన్. చెన్న. ౫. ౨౬౮.

వ. ...దుప్పులు కుప్పించి తత్కోటరకుటీరంబు
నున్న పన్నగంబులఁ గొమ్ములం గ్రుమ్మి తిగి
కఱుకుకఱుక్కునం జెఱకుఁ గొఱికిన తెఱం
గునఁ గొఱికి... చంద్రా. ౨. ౮౪.

గీ. కఱుకుకఱుకునఁ గుత్తుకఁ గఱచి విఱిచి. వే.
పంచ. ౪. ౫౭౭.

కఱ్ఱుగోల. వి. (కఱ్ఱు¹+కోల) వాఁత వేసెడియిను పకమ్మి, చూఁడుఁగోడుపు. (శ. ర.)

కఱుదులాఁడు. విణ. (కఱుదులు+ఆఁడు) నేర్ప

సీ. కఱుదులాఁ డగుచక్రి కపటంపుటనుప్ర
దను మోసపుచ్చిన... హరి. ఉ. ౭. ౩౦.

కఱుదులు. వి. బ. (క. కరుహు, కరుబు.) నేర్పులు.

క. కఱుదులమాటల మమ్ముం, గుఱిచపడుగ యేఁ
యింతగోసెక్కింపన్, నెఱయఁగ నీయిష్ట

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ము మా,కెఱఁగింపుము వేడ్క నిత్తు మెయ్యాది యైనన్. హరి. ఉ. ౧౦. ౨౪౨.

వ...దీనికఱుదు లెంతయరుదులు చూచితే యంచు నాయంచపై నాదరాహ్లాదమేదురనిరీక్షణంబుల నీక్షించి. ప్రభా. ౩. ౫౨.

జ: కఱుదులాఁడు.

కఱ్ఱ^1(ఱ). విశే. (సం. కాలః. త. కఱై.)నల్లనిది.

గీ. కిఱ్ఱుఁ జెప్పులు దొడి నున్నగఱ్ఱతడుపు,లెలమితోఁ గట్టి...హరి. పూ. ౫. ౨౫౨.

ఉ. దట్టపువన్నెగుడ్డ కఱదట్టిపారన్ సవరించి ...రా. వి. ౨. ౫౫.

వి. ౧. కళంకము; మచ్చ; మఱక, డాగు.

క. తనసుతుఁ డగుశశి మెయికఱఁ,గని చెచ్చెరఁ గడిగిపుచ్చఁగా నని దుగ్ధాం,బునిధి నభంబున కెగసెనొ, యనఁ జంద్రిక పర్వె... కు. సం. ౮. ౧౧౬.

మ...దివ్యప్రభావంబునన్,గఱయున్ మాఁగును లేక పుట్టినశుభాంగం బద్భుతాపాదియై, నెఱయం గన్నులు విచ్చి చూచుతనయున్ వీక్షించి మోదంబునన్. హరి.పూ.౫.౧౧౯.

చ. ప్రమదమదాలి రేకమునఁ బాళివిలాసవతీకదంబకం,బుమిసినతమ్ములంపుఁగఱయో యన ...సంజ యంబరముకొంగున నూన్చెఁ గుసుంభరాగమున్. భీమ. ౨. ౨౯.

౨. అపకీర్తి, దూఱు.

చ.కని కర మేది బిడ్డని నకారణ మూరక యిప్పుడయ్యయో,కనికర మేది యాజ్ఞయిడెఁ గాతనబుద్ధికళాలసద్వివే, కనికర మేది మున్వినుతగౌరవకీర్తి వహించి యింక నిం,కనికఱ మేదినీవిభుఁడు గాంచెను నేఁ డని పొక్కి రందఱున్. సారంగ. ౩. ౨౨౦.

జ: కఱదూపము.

కఱ్ఱ^2(ఱ). వి. ౧. కొయ్య. (ఉదా: కఱ్ఱపెట్టె.)

౨. దండము; పుల్ల, పుడుక; గంట, వరిమున్నగువానిదుబ్బు, సస్యగుచ్ఛము.

సా: కఱ్ఱలేనివానిని గొఱ్ఱె కఱచును.

చ...గూఁటికఱ్ఱ సగ మొత్తుచు...ఆము.౪.౧౧౭

సీ... సస్యగుచ్ఛ మొప్పు,గంట కఱ్ఱయనంగ ... ఆం. భా. ౨. ౨౩౪.

౩. చాఱ; రేఖ.

గీ. కూర్మిసతి పెట్టెలో దాఁచికొన్ననల్ల,గఱల పండుగుచీరఁ బైఁ గప్పుకొనుచు,నతనుఁ డెసకొల్ప దేవాలయంబుఁ జేరి,ప్రొద్దు గ్రుంకక మున్నె సొంపులు జనింప. శుక. ౨. ౪౭౬.

క. అని యిట్లు చిలుక పలుకన్,విని మిక్కిలి వెఱఁగు చెంది వెస నంతటిలోఁ,దన చేతికఱలు కనఁబడఁ,జనియెఁ బ్రభావతి రహస్యసదనంబునకున్. శుక. ౪. ౭౭.

కఱ్ఱతేనె=ఒకవిధమగు తేనె.

వ...పూఁదేనె జుంటితేనె పుట్టతేనె పెరతేనె కఱ్ఱతేనె కుఱుజుతేనె...ప్రబంధ. ౧౧౨.

జ: కఱకుట్లు, కఱనూనె, కఱ్ఱజవ్వాది,కఱ్ఱమడ.

కఱ్ఱజవ్వాది(జి). వి. (√కఱ్ఱ^2)-కఱ్ఱకు నంటుకొనియుండుజవ్వాది-పరిమళద్రవ్యవిశేషము, ప్రశస్తమైనసంకుమదము.

వ... హిమసలిలములు... కఱ్ఱజవ్వాదికలయికలఁ గలనిగ్గుల నగ్గలంబులై...వసు. ౨. ౧౧.

కఱ్ఱమడ. వి. (√కఱ్ఱ^2) త్రవ్వుట కుపయోగించు నొకపనిముట్టు.

గీ. గడ్డపాఱలఁ బాఱలఁ గఱ్ఱమడల,నెడఁదగుద్దండ్ల నాపుట్ట విరియఁ ద్రవ్వ,నందు నిద్రించుచున్న కాలాహి గెరలి,తూలి పాఱంగఁ గొందఱఁ దోలి తోలి. నా. పంచ. ౧. ౨౪౦. (శ. ర. పా.)

కఱ్ఱి=కఱి^{1}

(నల్లనిది)

గీ...వారిలోనఁ,దెల్లదామర రేకుల ట్లుల్లసిల్లు, కన్నుదోయి నొప్పారెడుకఱ్ఱియూతఁ, డొకఁ

డు వెసఁ బుచ్చుకొనియె వి ల్లొక్కకేల. హరి. పూ. ౯. ౪౫.

సీ. కఱ్ఱి క్రీడాశూన్యకటి గోపురద్వారపరిరక్షకుఁడు కాలభైరవుండు. కాశీ. ౧. ౨.

౨. అర్జునుఁడు.

సీ...గాండీవ మనునొకవి ల్లెప్పుడును వహించు.

ఆ. కఱ్ఱివిక్రమంబు గాల్పనే యిట్లు బన్నములు వడినధర్మనందనుండు, నేను రాజరాజుపీనుంగుఁ గన్నారఁ, గానఁ బడయ మైతిమేని కృష్ణ. భార. ఉద్యో. ౩. ౧౧౮.

జ: కఱ్ఱినేస్తి.

కఱ్ఱినేస్తి. వి. (√కఱ్ఱి)-అర్జునునకు మిత్త్రుఁడు-కృష్ణుఁడు.

వ. కఱ్ఱినేస్తి తరిమలమోపరి తమ్మికంటి... ప్రబంధ. ౨౧౬.

ఇశ్లే:-కఱ్ఱినెచ్చెలి. ఆం. సం. దేవ. ౮.

కఱ్ఱు¹. వి. నాఁగటిదుంపయం దమర్చెడియినుపపాళము, కృషకము.

జ: కఱ్ఱుగోల, కఱ్ఱుగుద్దలి.

కఱ్ఱు². వి. ౧. తలుపు తీయునప్పుడు కలిగెడుధ్వని కనుకరణము.

ద్వి. గడియ గ్రక్కునఁ బుచ్చి కఱ్ఱనఁ దలుపు, గడుఁబాఱఁ దెఱచుడు... పండితా. దీక్షా. ౪౪ పా.

౨. కాకధ్వనివిశేషమున కనుకరణము.

గీ. కాకి కఱ్ఱనెఁ దోడనె గాళి పలికెఁ, బొలిచె నట్టింటఁ గుమ్మరపుర్వు మెలఁగి, యిన్నియును గల్ల గాకుండ నేఁగుదెంచె, హృదయనాయకుఁ డోయన్న యిదియె చాలు. శుక. ౨. ౨౨౭.

౩. దగ్గుటయం దగుధ్వని కనుకరణము.

సీ. శ్లేష్మంబు కుత్తుక జిఱ్ఱుబుఱ్ఱనఁ గఱ్ఱుకఱ్ఱను దగ్గు లగ్గలముగాఁగ. శుక. ౩. ౩౦.

కఱ్ఱుగుద్దలి. వి. (√కఱ్ఱు¹) తొల్లిక.

సీ. త్రవ్వటంబులతేటిఁ ద్రవ్వటంబులు వెట్టఁ దగినట్టికఱ్ఱుగుద్దలి గడించి. కళా. ౪. ౨౭.

కఱ్ఱె(ఱ్ఱియ)=కఱి¹.

సీ. పల్లచీమల వక్రభల్లాతకియుఁ బోలె నెఱ్ఱుప్పటి నొప్పకఱ్ఱెవాని. ఆము. ౬. ౧౯.

కల¹. వి. (క. తు. కన. త. కనా.) స్వప్నము.

సీ... సాంగవేదవేది. గీ. యర్థిఁ గల వచ్చి వాత్సల్య మతిశయిల్ల, నస్మదీయప్రణామంబు నాదరించి, తుష్టి దీవించి కరుణార్ద్రదృష్టిఁ జూచి, యెలమి నిట్లని యానతియిచ్చె నాకు. భార. విరా. ౧. ౧౦.

చ ... చక్కనిచిగురాకుఁబోండ్ల బిగికౌఁగిలియుం గల నైన లేదు...భర్తృ. ౩. ౪౮.

కల². అప. (√కలుగు) ౧. భవిష్యదర్థకము.

వ. దేవకీదేవి కయ్యెడు నెనిమిదవచూలు నీకు మృత్యువు గాఁగలయది నిశ్చయంబు...హరి. పూ. ౫. ౭౪.

ద్వి... చెడిపోవఁగలవారు ... రం. రా. అర. ౧౭౩ పా. ౧౩ పం.

చ...ఉండఁగలాఁడ...భార. అశ్వ. ౪. ౧౯౩.

క...భస్మము గాఁగలారు ... భా. రా. శాం. ౪౧౨.

౨. (క) విధ్యర్థకము. (వలసిన అనునర్థమును తెల్పును.)

గీ. పృథునరేశ్వరుఁ డిటమీఁదఁ బేర్మి యొసఁగఁ, జేయఁగలకార్యములు సవిశేషకృతులు, నాత్మదృష్టిమైఁ గని...హరి. పూ. ౧. ౧౧౯.

వ. వీనిలోన దామక అమరెబోయుండు ఎంక్ష దేనుగొటియలం జేకొని ఆచంద్రార్కము గాం దనపుత్త్రానుపౌత్త్రికమున నిత్యమానెడు నేసి నేయి వోయంగలవాండు...అమరావతి. శా. ౧౧౦౯.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

(చ) సమర్థతను దెలుపును.

ఉ...నీతమ్ములం,దెవ్వరు సూచినఁ జగము లిన్నియు గెల్వఁగలారు...భార. భీష్మ. ౨. ౧౧.

గీ. నిర్జితేంద్రియు లైనట్టినియమపరుల,నంతరాయంబు లేమి సేయంగఁగలవు. హర.౩.౬౩.

మ. కల నిక్కం బగునే యటన్న నిఁక నాఁగాదంచు మాటాడఁగాఁ,గలనా ...శుక. ౪. ౪౧.

(ట) ఉద్దేశమును దెలుపును.

వ. సౌవర్ణం డిటమీఁద నష్టమమనుభావంబు భజియింపంగలవాఁడై మేరుశిఖరంబున గరిష్ఠయగుతపోనిష్ఠ వసియించి యుండె. హరి. పూ. ౧. ౧౯౧.

(త) అర్హతను దెలుపును.

గీ.సొగసుచిన్నెలవాఁడు కోరఁగలవాఁడు,నందముల కెల్ల నొకయంద మైనవాఁడు, చారుతరమూర్తి గోపాలచక్రవర్తి. సుదంతా. ౧. ౭౭.

గీ. చూడఁగలవాఁడు మేలైన సొబగువాఁడు ... అర్జునుండు పరాక్రమోపార్జునుండు. విజ. వి. ౨. ౧౬౪.

౩. అస్త్యర్థకమగు 'కలుగు' ధాతువునకు వర్తమానార్థమందు (లట్టుపరమగునపుడు) వచ్చు ఆదేశము. ఇది తద్ధర్మార్థమందును గానఁబడుచున్నది.

ఉదా:- కలఁడు, కలదు, మొ.

గీ. ... మున్న కల రబ్జనాభునకును, మహిషులెనమండ్రు సమతాభిమానవతులు. పారి. ౧. ౩౭.

ఆ. లెక్కకెక్కుడైనరొక్కంబుఁ దఱుఁగని,కొలుచుఁ గలదు ప్రోలికోమటులకు.నీలా.౧.౩౮.

గీ. భామ పదరకు తెలవాఱ జాము గలదు.దశా. ౮. ౧౪౪.

మ...ఇట్టిదిం,గలదే...భార. ఉద్యో. ౩.౯౫.

మ. కలదే యిమ్మెయిపౌరుషంబు జగతిం గారుణ్య మేపార ని,ప్పులుఁ గిట్లిచ్చునె మేను... భార. శాం. ౩. ౩౨౫.

క. నొచ్చినవారికి నాపద,వచ్చిన నది పరిహరించువాని ప్రభుత్వం, బె చ్చౌను గాని మఱి పొర,పొచ్చెము గావించినఁ బ్రభుత్వము గలదే. దశా. ౨. ౨౧౮.

(ఈ క్రింది ప్రయోగములు క్వాచిత్కములు.)

మ. పసి మొక్కంత గలావొ లేదొ...మల్లభూ. నీతి. ౨౨.

ఉ. అక్కట లక్ష్మిఁ బాసి క్షణ మైనను నేను వియోగవేదనం,జిక్కఁ గలానె...దశా. ౨. ౭౪.

శా. ఔ లెండా యిటువంటిఛాందసము లెవ్వైనం గలావు...దశా. ౩. ౬౬.

('కలదు'నకు 'కల్దు,కద్దు' అనురూపములు ఈ క్రిందిప్రయోగములందుఁ గనఁబడుచున్నవి.)

చ. ... కల్దు లేదు నా, ననయము సూక్ష్మసూక్ష్మముగ నజ్జలజాననకౌను మించి ... ప్రభా. ౨. ౭౨.

క. విద్దెలమే లెఱుఁగనినరుఁ, డెద్దేగా గడ్డి తినెడి దెద్దా పసులం, దెద్దుకుఁ గొంత వివేకము, గద్దప్పా కుందపరపుఁగవిచాడప్పా.కవిచా. ౧౯.

విశ. ఉన్న.

చ. మదగజరాజకుంభముల మచ్చరికించు చురోజకుంభముల్, గదిసి కలంత మేరయును గైకొనియున్నవి ... నైష. ౭. ౬౫.

గీ. ఎంతయేనియుఁ దగ బుద్ధిమంతుఁ డయ్యు, మెఱయ నయవిధి దప్పక మెలఁగి చేయు, నేర్పుగలఁ డయ్యుఁ జెడువేళ నిహతమతికిఁ, దవిలి సద్బుద్ధు లెవ్వియుఁ జెవులఁ జొరవు. భా. రా. యు. ౧౪౮౪.

సీ. నీపాలశాంబరీగోపాలుఁడు గలాఁడు పరమ వైష్ణవధర్మపరత మెలఁగు. పాండు.౫.౪౪.

క. అన విని ముని దరహసితా,ననమున సురలోక

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నాథ నానాదిశలం, జని భువిని జిత్ర మొక్కటి, గని వచ్చితి మీకుఁ దెలుపఁగాఁబనిగలనై. నిరం. ౪. ౨౯. (పనిగలనై=పనికలవాఁడనై.)

కలకాలము=ఎల్లకాలము.

మ.లలనా యేటికిఁ దెల్లవాఱె రవి యేలా తోఁచెఁ బూర్వాద్రిపైఁ,గలకాలంబు నహంబుగాక నిసిగాఁ గల్పింపఁ డాబ్రహ్మ...భాగ. ౧౦ పూ. ౧౧౨౯.

కలతెఱఁగు=యథార్థస్థితి.

సీ. ఈయేవురకుఁ గూఁతు నిచ్చి వివాహంబుఁ గావింపు మఱి దీనికలతెఱంగు...

గీ. వినఁగ నిష్టమేని వినుము ... భార. ఆది. ౮. ౨౫౪.

క.తలవరులు వానిఁ గొని చని,తలపాలమునఁ గొఱుతఁ దివ్వఁ దమకించుతఱిన్,గలతెఱఁగుఁ జెప్పి భిక్షుకుఁ,డలమంగలి నిరపరాధుఁ డని విడిపించెన్. వేం. పంచ. ౧. ౨౮౮.

కలపాటిన్ = ఉన్నదానితో, కలిగినపదార్థముతో.

సీ. కలిమిని విఱ్ఱవీఁగఁడు లేమిఁ గుందఁడు కలపాటి దినములు గడపిపుచ్చు. రాజ. చ. ౩. ౧౦.

కలయిండ్లు=ధనముగలయిండ్లు.

సీ.కలయిండ్లకరిగెడుకన్నంపుదొంగల...కవిక. ౪. ౯౦.

కలరూపు=యాథార్థ్యము.

వ.మీకలరూపెఱింగి కాని యిక్కన్యవివాహంబు సేయనేరము...భార. ఆది. ౮. ౨౩౫.

కలవాఁడు=౧. ఉన్నవాఁడు, ధనికుఁడు; కుబేరుఁడు.

క. కలవానిసుతుల మనుచును,గలకంఠులతోడఁ గూడి కానరు పరులన్. భాగ. ౧౦ పూ. ౩౯౬. ఆం. భా. ౩. ౩.

(సముద్రవర్ణనము.) సీ. మనుముద్దరాలికి మగఱాలమొలనూలు కలవానిచెలికాని కలరుఁదోఁట. చం. రా. ౨.౩.

౨. అయినవాఁడు, ఆప్తుఁడు.

ఉ. శాంతనవుండు సర్వకురుసంతతికిం గలవాఁడు గాఁడె య,త్యంతహితంబు లీపలుకులు ...భార. ఉద్యో. ౨. ౧౬౫.

౩. శక్తుఁడు, సమర్థుఁడు.

చ...అంతలం,తలుపడి వాని నీఁగ వలదా విను మాపని కెల్లఁ బాంధుపు,త్రులె కలవారు నీ కెటులు దోఁచిన నట్టులు సేయువారు ... భార. ఉద్యో. ౩. ౨౦౧.

కల(ళ)ంకము. సం. వి. అ. పుం. ౧. గుఱుతు, చిహ్నము; కఱ, మఱక. ౨. దూఱు,అపవాదము. ౩. దోషము, తప్పు.

శ్లో.విద్యా నాధిగతా కలంకరహితా.సం.భర్తృ. వైరా. ౪౭.

౪. ఇనుపచిట్టెము.

కలంకారి. హిం. వి. (హిం. కలంకారీ.) ౧. వస్త్రములపై వేసెడుఅద్దకము.

ద్వి. అలరారునవ్యసంతాగమవేళ... పల్లవకుసుమ, సరసకుంజంబులు స్మరుకలంకారి, పనిగుడారు లనంగ భాసిల్లె నపుడు. మృ.వి.౨.౫.

౨. వ్రాఁతపనివస్త్రము. (శ. ర, బ్రౌ.మిశ్రనిఘంటువు.)

కలంకురము. సం. వి. అ. పుం. నీటిసుడి.

కలంజము. సం. వి. అ. పుం. ౧. (విషము పూసిన బాణముచేఁ జంపఁబడిన) మృగాదికము.

౨. పొగాకు.

(శ్లో. కలంజసంవేష్టన ధూమపానా,త్స్యాద్దంతశుద్ధిర్ముఖరోగహానిః, కఫఘ్నమామజ్వరహానికృచ్చ, గాన్ధర్వవిద్యాప్రవణైకసేవ్యమ్. కల్ప.)

కలందరుఁడు. సం. వి. అ. పుం. ఒకానొకసంకరజాతివాఁడు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కలందాను. హిం. వి. (హిం. కలందాన్.) కలములుంచుకొనుపెట్టె.

సీ. నడికట్టులో మొల నిడినకలందాను హస్తాగ్రమున వ్రేలు దస్తరంబు. హంస. ౨. ౨౯.

సీ. ... కలందాన్పెట్టెలును ... వేణు. ౬౦.

కలంబము. సం. వి. అ. పుం. ౧. బాణము. ౨. కడపచెట్టు. ౩. శాకనాడిక, కూరనార. ౪. బృందము, గుంపు. (త్రి. ని.)

కలంబి. సం. వి. ఈ. స్త్రీ. తీఁగబచ్చలి‡.

కలంబిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. గ్రీవాపశ్చాద్భాగస్థనాడి, మెడయందలినరము. ౨. తీఁగబచ్చలి‡.

కలంబుటము. సం.వి.అ.న. ౧. హైయంగవీనము, సద్యోఘృతము. ౨. నవనీతము.

కలంబువు. సం. వి. ఉ. ఊ. స్త్రీ. హిలమోచిక, చిలుకకూర‡.

కలఁక=కలఁకు2. వి. (√కలఁగు-క. కలకు. త. కలక్కమ్.) ౧. వ్యాకులత, క్షోభము.

గీ. పుత్రశోకాపహంబును బుణ్యతమము, నైనయాఖ్యానమున నాదుమానసంబు,కలఁకయంతయుఁ బాసె నిష్కల్మషుండ, నైతి... భార. ద్రో. ౨. ౨౧౭.

సీ. చక్రవాకంబు లబ్జకుడుంగములు దూఱెఁ గామినీకాంతులకలఁక దేఱె. మనుచ. ౩. ౨౩.

౨. ఆవిలత, కాలుష్యము.

సీ. రాగహీనత మనోగ్రంథిఁ ద్రెంపఁగ నీళ్లకలఁక నిండువు రాచి తెలుచుభంగి, విజ్ఞానవశమున వెలయుస్వభావంబు నిత్యప్రసన్నమై నెగడుచుండు. వాసిష్ఠ. ౩. ౩౨.

౩. కలంకము, దూఱు.

సీ. కడుఁ గళానిధిఁ దమోగ్రస్తుఁ జేసినదూఱు ఘనుల వివర్ణతఁ గలుపుకలఁక. బిల్హా. ౧.౩౭.

౪. పాపము.

చ. వికలచరిత్రుఁ డైన ముదిసెంగలి యైనఁ గురూపియైననున్, ద్రికరణశుద్ధిగా మగఁడె దేవుఁ డటంచని నిశ్చయించి యొం,డొకఁ డెటువంటివాఁ డయిన నొప్పదు కోరఁగ సాధ్వి యిల్లెఱుం,గక మదిఁదప్పెనేని కలఁక న్నిరయంబు రయంబున న్గనున్. శశాం. ౩. ౭౬.

౫. కామవికారము.

సీ. ...ఎందాఁక గుట్టు. ఆ. జరిపె దనుచుఁ దిరిగి తిరిగి పైకొనుకోర్కి, నతని నతనిమదవదనమవిశిఖ,దళితహృదయ యగుచుఁ దెలచి యందు నొకింత,గలఁక లేమి చూచి నెలఁత గనలె. రాఘవ. ౩. ౭౩.

౬. భయము, జంకు.

సీ. బంధులకగపడ్డఁ బాయు నన్వయ మనుకలఁకమైఁ జెమటలు గ్రమ్ముదేర. భార. విరా. ౨. ౭౦.

చ. ...మనంబుకలంకలు దేర్చి జారకాం,తల సమయస్థలంబులకుఁ దార్చిరి దూతిక లట్టివె,న్నెలన్. పారి. ౨. ౫౧.

౭. నేత్రరోగవిశేషము. (శ. ర.)

ఉదా:-అతనికంటికలఁక యింకను తగ్గలేదు.

కలఁకనీరు, కలకజలము = కలఁగిననీరు; ముఱికినీరు.

సీ. అద శేది కలఁకనీ రానితమ్ములు ఘనకాలమహిమచేత నోలిఁ బొలియ. రాఘవ. ౩. ౧౨౬.
(రామాయణార్థమున-వర్షాకాలవర్ణనము.)

గీ. ...గర్భమండపిఁ గడిగినకలఁకజలము...ఆము. ౬. ౮.

కలఁకదేఱు. అ. క్రి. (కలఁక + తేఱు) ప్రసన్నత నొందు, అవ్యాకులమగు.

క. అనవుడు నప్పలుకులు విని,తన-చిత్తము కలఁక దేఱె ధర్మతనూజుం, డనుజన్ముల దెసఁ జూచి న, ననిలసుతుం డిట్టు లనియె నాతనితోడన్. భార. విరా. ౧. ౫౫.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మ. అని బోధింపఁ గలంక దేఱె రఘువంశాంభోధిచంద్రుండు త,మ్మునినెమ్మోము ప్రసన్నదృష్టిఁ గని ... ఉ. రా. ౬. ౩౫౧.

కలఁకపాటు. వి. (√కలఁక.)కలఁకనొందుట, వ్యాకులత.

వ. ...ఇక్కలంకపాటు తక్కినభయంబునకుఁ గాదు సుండు మిమ్ము నెప్పుడు గురుభావననారాధింపుచుండలేమికిం గాని ... కళా. ౪. ౧౭౭.

కలఁకపాఱు. అ. క్రి. (కలఁక+పాఱు.) వివర్ణమగు, పాలిపోవు.

సీ. పౌండరీకసమృద్ధిఁ బాపఁగా శశికీర్తి మలఁగెనా వెన్నెలల్ కలఁకపాఱె. ఉ. రా. ౪. ౨౪౨.

కలఁకు¹=కలను. (చూ.)

(ప్రదేశము.)

సీ. కలుషదేశమ్ములు చెలఁగుఁ గలంకన ... ఆం. భా. ౩. ౫౧.

కలఁకు². వి. (√కలఁగు)=కలఁక.

(కలుషము, కాలుష్యము.)

చ. అలమలయాద్రికుంభభవుఁ డన్కతకంబు శరత్తు కుండమం,డలిప్రతిబింబకైతవమునం దమకిచ్చిన వారిదేవత, ల్తొలఁకులకేలఁ దాపనిడి తోమఁ గలంకడఁగెం దదీయత,త్ఫలతసు హ్రస్వ మౌటె కరి తారక లంబువుఁ దేర్చునే యనన్. ఆము. ౪. ౧౪౬.

సీ. ఇటు నిండుటేటిపాలిటికలంకులు దీర్చు గేస్తుగుబ్బలిఁ దిలకించినాఁడ. ప్రబంధ. ౧౪౯. ఆం. భా. ౩. ౫౧.

కలఁకువ. వి. (√కలఁగు-క. కలంకు. త.కలక్కం) కలఁత, సంక్షోభము.

ఉ. ... వాసనఁ బాయ నిస్పృహో,చారత సర్వకర్మములుఁ జల్పుము పెక్కుకలంకువల్ మదిం, గూరిన నైన... వాసిష్ఠ. ౫. ౬౯.

(పంపాసరోవరవర్ణనము.) గీ. నింగి కుప్పాంగ రంగత్తరంగసంచ,యములు నిందిందిరలపిరె విమలవారి, మత్స్యకచ్ఛపోరగశింసుమారచటుల,జలచరమ్ములకలఁకువల్ గలుగుదాని. భా. రా. ఆర. ౨. ౪౨౨.

కలఁగఁబడు. అ. క్రి. (√ కలఁగు - స్వార్థమున 'పడు') చెదరు; తాఱుమాఱగు.

క. ఆకశినపుఁగోల్తలకుం, గాక కలంగఁబడి పాల్గుకడలకు విచ్చెం,జీకాకుపడుచు నంగము, హీకాంతునిసేన లెల్ల నెంతయు భీతిన్. కళా. ౮. ౬౦.

క. శరములవేగంబున గద,పరుసఁదనంబునను గలఁగఁబడి చేడ్పడ నా,కరులం దోలెను భీముఁడు...భార. భీష్మ. ౨. ౨౧౫.

గీ. కాలములకీడుకతమునఁ గలఁగఁబడిన, వేదముల నీవు నాఁడును విమలబుద్ధి,నంచితవ్యాస మొందించి యఖిలదివిజ,మునిగణములకొనర్తు సమ్మోద మనఘ. భార. శాం.౬. ౫౨౭.

కలఁగఁబాఱు. అ. క్రి. (కలఁగన్+పాఱు)=కలఁగు.

(చెదరు)

మ.కలు ద్రావం బనిపూనుయాదవులు ఖడ్గాఖడ్గిఁ బాటింతురే,కలఁగం బాఱుట గాక పంచములకుం గంసారి సైరించినం,గలనం బ్రాణము తోన పట్టువడు నింకన్ సాత్యకిన్ గీత్యకిన్, బలభద్రున్ గిలభద్రు నాయెదురఁ జెప్పం జొప్పు దప్పుం జుమీ. ఉ. హరి. ౪. ౧౩౨. (వీరేశ. పా.)

(వ్యాకులమగు, క్షోభపడు.)

గీ. అడరుకాకవిగ్రామసింహములు గవియఁ,తులు నిజవచోదండసంహతుల బెదరు,పఱుపకుండిన ధారణీపాలసభలఁ,గలఁగఁబాఱు సుకవులు మెలఁగు టెట్లు.చంద్రా. ౧. ౧౬

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

(కలుషమగు, ఆవిలమగు.)

సీ. కమలాకరం బెల్లఁ గలఁగఁబాఱిన నొల్లక రుదెంచుకొదమరాయంచ లనఁగ. దశా. ౨. ౨౩౯.

(చలించు; పోవు, నశించు.)

(ముక్తుఁడు) చ...ఎయ్యది యెట్లయినం బ్రశాంతిసం,పద నొకయింతయుం గలఁగఁబాఱక యుండఁడె నిర్వికారుఁడై ... భార. శాం. ౬. ౨౦౨.

చ. కలఁగఁగఁబాఱె నాశనియఘంబులు పంచహృషీకసంభవం,బులు బహుకాలసంకలితము ల్దవవహ్నిచిటచ్చిటధ్వనిం, గలఁగఁగఁ బాఱుపక్షులప్రకారమునం దొలుజామువపూజకై, బలుపటహమ్ము తమ్మనుచు భర్గునిగేహమునందు మ్రోసినన్. శివరా. ౪. ౪౨.

కలఁగించే=కలఁచే.

(చలింపఁజేయు)

సీ. ఘనవలాహకశక్తిఁ గలఁగించె నెవ్వాఁడు రుతముచే వేగమారుతముచేత. చంద్రి. ౧. ౯.

(ఆవిలముచేయు, కలుషముచేయు.)

సీ. సింధునాయకుపొందు సేయఁబోయెడితరంగిణి మదేభము గలఁగించినటుల. ఉ. రా. ౪. ౨౨౦.

కలఁగు. అ. క్రి. (త. కలంగు.)౧. చెదరు;చలించు.

క. నడిపింపఁగఁ బొడిపింపఁగ, నెడమడువై కలఁగినప్పు డేర్పఱుపఁగ నేఁ,గడు నేర్తుఁ బేర్చునాదగు, కడిమియ నీసైన్యమునకు గాసెన గాదే. భార. ఉద్యో. ౪. ౨౧౪.

ద్వి. ... హరిశ్చంద్రుఁ డామునిచంద్రుఁ, గనుఁగొని ధైర్యంబు గలఁగక పలికె. ద్వి.హరిశ్చ. పూ. ౧౬౩౩.

౨. వ్యాకులమగు, క్షోభపడు.

వ. ప్రియావాప్తివిఘాతంబున హృదయంబు గలంగిన ... నైష. ౪. ౯౬.

చ. ఎడఁద గలంగ రాముఁ డొకయించుకసేపు మఱేమి మాటయున్, నొడువక మౌనమూని వెత నూల్కొన నివ్వెఱఁగంది...ఉ.రా. ౬. ౨౦౩.

౩. కలుషమగు, ఆవిలమగు.

క. కలఁగిన పెద్దమడువు విను, తెలివిఁ బొరయునెట్లు దాన ధీరుండట్ల,గ్గలము లయినదురితంబులఁ, గలఁగియుఁ దనయంతఁ దేఱు గౌరవమొప్పన్. భార. శాం. ౩. ౩౪.

మ. కలఁగెం దోయధిసప్తకంబు గిరివర్గం బెల్ల నూటాడె...భార. విరా. ౪. ౧౭౨.

౪. (కన్ను) కలఁకరోగము కలదియగు.

(వ్యవ) వానికన్నులు రెండును కలఁగినవి.

౫. భీతిల్లు, భయపడు.

చ. జలరుహమిత్త్రుఁ డాత్మరుచిసంపదఁ జీకటిబందెకానికిం,గలఁగుచు వీనిలోన నిడికైకొనె నమ్మికకాఁపులంచుఁ జు,క్కలదొర యెండదాడి విని గ్రక్కునఁ దానును గాంతి వీనిలో,పల నెలకొల్పె నాఁ బలుకఁబాఱె నిశాంతనిశాంతదీపముల్. పారి. ౨. ౫౯.

చ. గజపతి వచ్చె నంచు నొకగంధగజంబు గుఱించి యొక్కఁడ,క్కజపడి పల్కినన్ వెఱచి కాననభూమికి వీటఁబాఱె దా,రి జడత నిద్రలోఁ గలవరింప నిజోక్తియ నేర్చి కీరముల్, గజపతి వచ్చె నా విని కలంగుదు రీతనిశత్రు లచ్చటన్. నైష. ౫. ౧౩౩.

౬. కామవికారమునొందు.

చ. పనివడి నారికేళఫలపాకమునం జవియైనభట్టహ,ర్షునికవితానుగుంభములు సోమరిపోతులు కొంద ఱయ్యలౌ,నని కొనియాడ నేరరది యట్టిద లేజవరాలు చెక్కుగీఁ,టిన వసవల్చుబాలకుఁడు డెందమునం గలఁగంగ నేర్చునే. నైష. ౧. ౧౭.

జ: కలఁక, కలఁకదేఱు, కలఁకపాటు, కలఁక

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పాఱు, కలఁకు^{2}, కలఁకువ, కలఁగఁబడు, కలఁగఁబాఱు, కలఁగించు, కలఁచియాడు, కలఁచు, కలఁత, కలఁతపడు, కలగొను^{1}.

కలఁచియాడు. స. క్రి. (కలఁచి+ఆడు-స్వార్థమున) కలఁచు, క్షోభపెట్టు.

గీ. ఇట్లు కౌరవానీకంబు నెల్లఁ గలఁచి,యాడి భీష్మునిదెసఁ బోవు క్రీడిఁ దాఁకె. భార. విరా. ౫. ౧౫౭.

కలఁచే. స. క్రి. (√కలఁగు) కలఁగఁజేయు.

(వ్యాకులపఱచు, క్షోభపెట్టు.)

క. పదునొకఁ డక్షోహిణులను,జదురున నడిపింతు నెదిరి సైన్యముఁ గలఁతున్. భార. ఉద్యో. ౪. ౪౦౯.

గీ. అదియుఁ గాక వేఱొక్కండు మదిఁ గలంచు,చున్నయది దాని నేర్పడ విన్నవింతు. భార. శాం. ౧. ౬.

(కామవికారము గలవానినిగాఁ జేయు.)

సీ. సవలయధ్వని గాఁగ సారె ప్రేయునదల్పయతి నైన గుండె జల్లనఁ గలంప. ఆము. ౧. ౫౯.

శా... కలంచునే సతులమాయల్ ధీరచిత్తంబులన్. మనుచ. ౨. ౬౭.

కలఁత=కలఁక. వి. (√కలఁచే)క్షోభము. (శ. ర.)

కలఁతపడు. అ. క్రి. (√కలఁత.) కలఁగు, సంక్షోభించు. (శ. ర.)

కలఁబడు. అ. క్రి. (కలయన్+పడు) కలయఁబడు, (కలహమునకు) డీకొను.

క. ఆలంకి యాడు కైవడిఁ, గోలాటం బేయుమాడ్కిఁ గొదుకక కవలై,యాలమునఁ జిదుగుడాడెడు, పోలిక నిరువాఁగు జగడమునఁ గలఁబడియెన్. చంద్రా. ౬. ౮౪.

క. చనుఁగవయును జఘనంబును,ఘనతకునై పోరుచుండఁగాఁ గలఁబడకుం,డను మదనుఁడు నడుమను ద్ర,వ్వినఖాత మనంగ నాభివివరము పొల్చెన్. చిత్రభా. ౩. ౫౫.

కలకంఠము. సం. విణ.(అ.ఈ,ఆ.అ.) మధురమగు కంఠధ్వని గలది, ఇంపయినయెలుఁగు గలది. వి. అ. పుం. ౧.ఇంపైనకంఠధ్వని. ౨. కోకిలము. ౩. పావురము. ౪. హంస.

కలకండ=కలకండము. (బ్రౌ, వా.)

కలకం(ల్కం)డము. వి. శర్కరా భేదము.

వ. ... చక్కెర కండచక్కెర జీనిచక్కెర కల్కండంబు పుల్కండంబు ద్వీపద్రాక్ష పనసకదళీచూతఖర్జూరనారికేళాదిఫలంబులు... ప్రబంధ. ౧౧౨.

కలకము. సం. వి. అ. పుం. శకులమత్స్యము, జేకిసచేఁప.

కలకల. వి. ౧. నవ్వుటయం దగుధ్వనికి అనుకరణము.

క...ఎవ్వరొకో యీ,పిఱికితన మింత యలవడఁ,గఱపినవా రనుచు శౌరి కలకల నవ్వెన్. భార. ఉద్యో. ౩. ౫౮.

గీ. కలకలను నవ్వి యాకలకంఠి కలర,వమునఁ దనప్రాణసఖి గారవమునఁ బలికె. చిత్రభా. ౫. ౧౩౩.

ఉ...కలకలన్నగుచుం డెడిసవ్యసాచి ... విజ. వి. ౧. ౬౩.

౨. పక్షులు కూయుటయం దగుధ్వని కనుకరణము.

క...పులుఁగులు, కలకలఁ బలుకంగ...పద్మ. ౩. ౩౫.

క. తెలతెల నయ్యెను దిక్కులు,పలపల నుడుగణము మాయఁబాఱెను బక్షుల్, కలకలఁ గూయఁ జొచ్చెను...హంస. ౧. ౧౩౭.

క. కలకల మని పలికెఁ బక్షిగణ మెల్లెడలన్. భాగ. ౧౦ ఉ. ౧౦౦౨.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౩. పలుకుటయందగునుకరణము.

క. మును గడియారంబునఁ గట్టిన పెనుజేగంటరవము తే యనునెడ గ్రక్కున భోజుండడుగెత్తినఁ గని నిలునిలు మనుచు బొమ్మ కలకలఁ బలికెన్. ద్వా. ౨. ౧౭.

సీ. కలకలఁ బల్కుచిల్కలకొల్కిఁ దమజాతి గాఁబోలు నని చిల్కకదుపు పొదువ. ఉ. రా. ౬. ౨౭.

౪. నొప్పిగలిగించుటయందగునుకరణము.

చ ... కాయజునమ్ములగాయము ల్మదిం, గలకలనొంప యామములు కల్పములై చెలి యుండె ఖిన్నతన్. అని. ౨. ౪౯.

కలకలలాడు=వికాసము కలదియగు.

ఉదా:- వాని మొగము కలకలలాడుచున్నది.

కలకలము. సం. వి. అ. పుం. ౧. గుంపునందుపుట్టిన పెద్దమ్రోఁత, అలబలము.

ఆ. వారు సంభ్రమించి వడిఁ గోలదివియలు, గొనుచు నులివు మిగులఁ గూడఁబాఱె, నృత్తశాలఁ జొచ్చి రత్తఱి నాకల,కల మెఱింగి కీచకవ్రజంబు. భార. విరా. ౩. ౪.

౨. వీణాదులధ్వని.

క. తలిరాకుఁబోఁడి యొక్కతి, జలకమునకు వేళ యనుచు శౌరికి వీణా,కలకలములఁ గలకలనగు,పలుకుల మెల పొలయ విన్నపముఁ గావించెన్. పారి. ౨. ౫.

౩. సజ్జరసము, నల్లమద్దిజిగురు, ధూపద్రవ్యవిశేషము.

కలకూజిక. సం. వి. ఆ. స్త్రీ. కులట, ఱంకుటాలు.

శ్లో. ... లంజనీ తు స్యాల్లంజికా కలకూజికా. (త్రి. ని.'కలతూలికా'అని పాఠాంతరము.)

కలక్వాణము. సం. వి. అ. పుం. ౧. దాత్యూహము, కూకురుగుండెపిట్ట. ౨. అళి, తుమ్మెద. (కే. ని.)

కలగర. వి. భృంగరాజము, గుంటకలగరకీ. ఆం. భా. ౨. ౬౯. ('గలగర'అని బ్రౌ, చి. ని.)

కలగలపు(ల్పు). వి. (కలపు+కలపు.) ౧. కలుపుఁగోలుతనము.

సీ. పలువికారంబులఁ గలగల్పుఁజూపుల రాకపోకల బయల్ ప్రాఁకఁజేయు. పాండు. ౩. ౬౨.

౨. కొన్నికూరగాయలుకలిపివండినకూర.

సీ. ఒకకొన్నికలగల్పు లొకకొన్నిబజ్జులు ... పాండు. ౪. ౧౮౪.

కలగలపు(ల్పు)నెయ్యి=నూనె మొదలగునవి కలుపుటచే స్వచ్ఛముకాని నేయి. (వా.)

కలగుండు^{1}. వి. (కలఁగుధాతువుయొక్క భావార్థకరూప మగు 'కలఁగుడు' అనునది వర్ణవ్యత్యయముచేత నీరూపము నొందియుండును.) కలఁత, క్షోభము.

కలగుండుగొను=క్షోభపడు, కలఁతనొందు.

ఆ. చేదిమగధకేకయాదిసేన, లెల్ల బెదరఁ దరలఁ దల్లడపడఁ గల, గుండుగొనఁగఁ జేసెఁ గుంభజుండు. భార. ద్రో. ౧. ౨౯౩.

సీ. జలరాసు లేడును గలగుండుగొని యెడగడ్డలపై దొరగడలు దొడర. హరి. ఉ. ౯. ౨౨౦.

కలగుండగు=క్షోభపడు, కలఁతనొందు.

మ. కలగుండై నెల వేది యిట్లు వరటాకారండవాదిద్విజా,వళి ఘోషించుటకన్న మున్న ... వసు. ౨. ౧౪౨.

కలగుండిడు, కలగుండుచేయు, కలగుండు(డ్లు)వెట్టు=క్షోభపెట్టు, కలఁచు.

క. సొలవక నిలువక మఱియును, గలదిక్కుల నెల్ల లంకఁ గలగుండిడి...భా. రా. సుం. ౧౧౫.

('వెదకుటచేత కలఁతనొందించు'అనిభావము.)

చ... కొ,న్నిదినము లేఁగ భీకరవనీకిటి యొక్కటి పక్కణంబులో, మదమునఁ జొచ్చి యందుఁ గలమానవులన్ గలగుండు సేయుచున్. చెన్న. ౨. ౭౭.

సీ. సాత్యకి యేచి ధృష్టద్యుమ్నుఁడును దాను

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గురుసైన్యములఁ గలగుండువెట్టె. భార.భీష్మ. ౩. ౬౪.

వ.... సురాసురం బైనజగంబు బిసతంతుగుణం బైనకోదండంబునం గలగుండ్లువెట్టునిట్టిజగజెట్టియుం గలండే. హర. ౩. ౭౩.

కలగుండువ(ప)డు=కలఁగు, క్షోభపడు.

క. నిజసింహనాదమున న,గ్గజములు గుండియలు వగిలి కలగుండువడన్, విజయాగ్రజుఁ డిట్లేచి... భార. భీష్మ. ౨. ౨౦౮.

వ...గుటగుటార్భటుల భటులం గలగుండుపఱచి...రా. వి. ౩. ౬౫.

కలగుండు². వి. గండశైలము, కొండనుండి జాఱిపడ్డ పెద్దఱాయి.

కలగుండుప(వ)డు=కలగుండ్లుకలదియగు.

సీ.కలగుండువడి కుంచెఁ గులమహీధరపంక్తు లాకులపా టొందె నఖిలతరులు. రామా. ౫. ౩౧౨.

సీ. సకియురోజములసాటికి గహ్వరముఁ బూని కుధరపాళిక కలగుండువడియె. చంద్రి. ౩. ౧౫.

కలగూటులు. వి. బ. (క.కల=కలిసిన.గుండ=సేవకుఁడు)వివిధసేవకులు. (ఈయర్థ మింకను విచార్యము.)

సీ. కలగూటు లొక్కవంకను దొలంగుచునుండ గొండ్లికాండ్రును గెలంకుల నటింప. విక్ర. ౫. ౧౦.

కలగూర. వి. (కలపు+కూర.) కలిసియున్న పలురకములఆకుకూర, మిశ్రితనానావిధపత్రశాకము. (చి. ని.)

ఉ.కూలికి నూనె లంటి కలగూరలకై పాలమెల్లఁ జుట్టి ...వ్రాలుడుప్రొద్దుతోడ గృహవాటికిఁ జేరు నతండు నిత్యమున్. శుక.౨.౩౬౩.

జ: కలగూరగంప.

కలగూరగంప. వి. (కలగూర+గంప.) విషయసాంకర్యము.

సీ...అత్రిమాని. గీ. శాస్త్రసాహిత్యములు మాకె చాల జిత మ,టంచుఁ గలగూరగంప సేయకుము బాద,రాయణ కవిత్వసందర్భరసము నిలుపు,మనుచు దౌవారికద్వార మపుడు దాఁటి. బహు. ౧. ౧౧౦.

కలగొను¹=కలఁగు. అ. క్రి. (కలఁక+కొను.) క్షోభించు, వ్యాకులపడు.

గీ. పక్షిమృగజాతు లెల్లను బ్రమసి యిట్టు,నట్టుఁ గలగొని చెదరె...భార.విరా.౪.౧౬౭. (శ. ర. పా.)

కలగొను². అ. క్రి. (కలపు+కొను) వ్యాపించు, క్రమ్ము.

చ. కలుషముతోడ లోకములు గాల్చుమహాప్రళయానలంబుపైఁ,గలగొని సప్తవారిధులు గప్పినభంగి మహేశువీర్య మ,గ్గలముగ నమ్మహోదయుని గ్రక్కున ముంచిన నాఁకె ... కు. సం. ౧౦. ౩౮౩.

చ. ... ఎక్కువివర్ణతతోన లోపలం, గలగొనె నారటంబు పులకంబులతోఁ బొడతెంచెఁ గంపమున్. ఉ. హరి. ౫. ౧౧౨. (శ. ర, వీరేశ.పాఠములు.)

స. క్రి. కలియు, కూడు.

క. అలనాఁటినుండి ద్విజునిం, గలగొని యిటరాక యుండెఁగా దానికి నా, యిలవేల్పై యిలువేలుపు, బలభేదన యేమి చెప్పఁ బని యున్న దిఁకన్. నిరం. ౪. ౩౧.

సీ. ఎలమావిలతలపైఁ గలగొనఁ దారుచుఁ జెలఁగుచిల్కలకల్కిపలుకులకును. మార్క.౫.౮.

కలగొనన్=౧. బాగుగా, చక్కఁగా.

క. నెల నిండుటయును దనయి,ష్టుల కన్నము వెట్టి పుణ్యుఁ డురుతరజన్మం,బులఁ బొందక హరిపదమునఁ, గలగొన బహుకల్పశతము

గాఁపురముండున్. పద్మ. ౧౧. ౫౦.నవ.౧. ౧౨పా. ౪౮౦.

౨. అంతటను; నల్దెసలకు.

ఆ.కడుపులోన నుండి కలఁగొనఁ బాఱెడు,విబుధవైరిగురుఁడు వెడలకుండు, నట్లు గాఁగఁ దెరువు లన్నియుఁ మూసి...అంగజన్మరిపుఁడు. భార. శాం.౫.౪౭౨.

చ. చెలువలు మత్తిమ్రానిపయిఁ జిల్కలు మూవి రమింప వానిము,క్కులు గని మత్తిపండులని కోయఁగఁ బోయిన వారిహస్తముల్,దలిరులు సావి కీరములు దండడిఁ గుట్టిన ముగ్ధలందఱున్,గలగొనఁ బాఱి రో యిదియ కాటులమ్రా ననుచున్ భయంబునన్. కు. సం. ౯. ౩౧౬.

కలఘోషము. సం. విణ. (అ. ఆ. అ.) అవ్యక్తమధురధ్వని గలది.వి. అ.పుం. ౧.కోయిల. ౨.అవ్యక్తమధురధ్వని.

కలజెవ్వి=కలుజెవ్వి.

సీ. పతిమేన మకరికల్ వ్రాయనివేళ్లను వేళ్లచే కలజువ్వి వేళ్లు గాక. అహ. ౩. ౨౯.

వ. ... కలజువ్వి నెమ్మి జమ్మి మొదలగుతరుల... ఇందు. ౨. ౬౦.

కలటము. సం. వి. అ. న. ఇంటికప్పు.

కలధౌతము. సం. వి. అ. న. ౧. వెండి. ౨.బంగారు. ౩. ఇంపైనస్వరము. (ఈయర్థమున 'కలధౌతం కలధ్వనౌ' అని వి. ని. లో నపుంసకలింగముగాను 'కలధౌతం రౌప్యహేమ్నోష్షండస్త్రీస్తు కలధ్వనౌ'అని వై.ని.లో స్త్రీలింగముగాను కనఁబడుచున్నది.)

కలధ్వని. సం. విణ.(ఇ)అవ్యక్తమధురధ్వని కలది. వి. ఇ. పుం. ౧. అవ్యక్తమధురధ్వని. ౨. పావురము. ౩. నెమిలి. ౪. కోకిలము.

కలన. సం. వి. ఆ. స్త్రీ. ౧. గ్రహణము, పట్టుకొనుట. ౨. జ్ఞానము. ౩. ఆదానము, స్వీకరించుట. ౪. ఆమోచనము, తొడుగుట, ధరించుట. ౫. అవమోచనము, సడల్చుట. (వాచ) ౬. చేఁత, పని. (విల్యమ్సు)

కలనము. సం. వి. అ. పుం. వేతసము, ప్రబ్బలి. న. ౧. చిహ్నము. ౨. దోషము. ౩. గ్రహణము, పట్టుకొనుట. ౪. గ్రాసము, కబళించుట. ౫. జ్ఞానము. (వాచ)

కలనాదము. సం. విణ. (అ.ఆ.అ.)కలధ్వని కలది. వి. అ. పుం. ౧. రాజహంస. ౨. కలధ్వని.

కలనితబిసి. వి. (√కలను) - కలహప్రియుఁడైన ముని-నారదుఁడు.

కలనితబిసితల్లి=నారదునితల్లి, సరస్వతి.

క. పలుకుఁజెలి లచ్చికోడలు, కలనితబిసితల్లి తూఁటిగాసపుఁదేజీ, గలబోటి యనఁగ భాషా,జలజాక్షికిఁ బేరులౌ...ఆం.భా.౧.౪౨.

కలను=కలఁకు^{1}. వి. దే. (బ.కలఁకులు-దీని 'ను' వర్ణమునకు ఏకవచనమందు వికల్పముగాను బహువచనమందు నిత్యముగాను బిందుపూర్వక 'కు'వర్ణము ఆదేశముగా వచ్చును. ఇట్లే: కెలను, కొలను, కొఱను, మొ.) ౧. (సం. ఖలమ్.) స్థానము, ప్రదేశము.

క. ఇంటం దెవులునఁ జచ్చుట,కంటెను బాపంబు లొండు గలవె నృపులకున్, బంటుకలను పాలికల నిది,గంట నిధానంబు గంట గాదె మనకున్. భార. భీష్మ. ౧. ౯౯.

ఆ. ఏబలంబు దనకు నెక్కుడు గలిగె న,బ్బలము నేల పోరుకలను గాఁగ,నినుఁడు సీతుగాలి వెనుకగా మొన నడ,పించి పొడువ సంభవించు జయము. భార. శాం. ౩. ౬.

క. దురమునకు న్మథురయుఁ బు,ష్కరముఁ బ్రయాగంబుఁ దగినకలఁకులు మీకే,దురవగు నది గొను మనె హరి...ఉ. హరి. ౪. ౨౦౩.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౨. (సం. ఖలమ్.) కళ్లము. మార్క. ౪. ౧౦౨.

క. పొల మిల్లు తోఁట గ్రామము, కలను పసులు
మేయుకొలను గాల్చిన నృపకాం,తలతో
సంగము చేసినఁ, గలయం బిరి సుట్టి వానిఁ
గాల్పఁగ వలయున్. విజ్ఞా. ప్రా. ౧౦౪.

శ్లో. క్షేత్రవేశ్మవనగ్రామవివీతఖలదాహకాః,
రాజపత్న్యభిగామీ చ దగ్ధవ్యాస్తు కటా
గ్నినా. యాజ్ఞ. వ్యవ. ౨౭౨.

౩. (సం. ఖలః.) యుద్ధము.

క. ఫలభుక్కుల కన్యవన్యఫలభుక్కులకున్,గల
నయ్యె ...రామా. ౭. ౫౪.

క. అరద మిదె వచ్చె వచ్చిరి,దురమునకుం గడఁ
కఁ గదలి దోర్బలగర్వ,త్వరితులగు మనిదె
నక్తం,చరవీరులు గలని కరుగ సమయం బని
నన్.భా.రా.ఆర.౧.౧౭౦.ఆం.భా.౨.౨౨౨.

కలనినక్క = పోరిలో నిజంబుకమువలె అశుభమును గోరువాఁడు.

గీ. కలనినక్కైనయధికారి గలనృపతికి, నేడు
దీవులు గొన్న సమృద్ధి లేదు. ఆము. ౪. ౨౩౮.

కలనుచెప్పు = యుద్ధమును ప్రకటించు, ఉభయపక్షములవారును యుద్ధము చేయుద మని చెప్పకొను.

వ. కలనుచెప్పి మొనలఁ దీర్చి కదిసినసమయం
బున...దశకు. ౨. ౧౦.

వ. రెండుతెఱంగులవారును గలనుచెప్పి ...
దశకు. ౧౨. ౫౩.

జ: కలనితబిసి, కలనుదిండితపసి.

కలనుదిండితపసి. వి. (√కలను)-కలహాశనముని-నారదుఁడు.

గీ. అప్పనంబుగ నానేర్చునట్లొనర్పఁ, గడఁగు
నిప్పున్ని యపుబలుకబ్బమునకుఁ, గత తెఱం
గెట్టు లన్న మున్గలనుదిండి,తపసిఁ గని కల్లు
కానుపుతపసి పలికె. అచ్చ. రా. బాల. ౨౮.

కలప. వి. ౧. నాఁగలి.

సీ. కలప యనంగను హాల మొప్పు...ఆం. భా.
౨. ౨౩౧.

౨. ఇల్లు కట్టుకొనుట పంట చేసికొనుట మున్న
గు ప్రయోజనముల కుపయోగించుదారుసామ
గ్రి. (వా.)

జ: కలపతాల్పు.

కలపడము. వి. (√కలయు)ఒకటితో నొకటి కలయుట, మిశ్రణము; మిశ్రితపదార్థము.

రగడ. కలపడంబులు గలయ వీచొక్కంపుఁగ
స్తురిరస్తువీణెలు. సుక. ౧. ౧౩౩. (శ.ర.పా.)

కలపతాల్పు. వి. (√కలప)-హాలధరుఁడు-౧. బలరాముఁడు. ౨. శూద్రుఁడు, కాఁపు. (శ. ర.)

కలపన. వి. (√కలపు.) ౧. కలపుట, మిశ్రణము.

ద్వి. కలయంగఁ బన్నీటఁ గపురంబుతోడఁ, గల
పనసేసినకలపంబు మెత్తి. ద్వి. పరమ. ౫.
౪౧౮ పా. ౧ పం. (కలపనసేయు=కలపు.)

౨. కలహము. (చూ. కలపనగంప.)

కలపనఁబిండి. వి. (కలపడము+పిండి) క్షోభము.

క. కలసెదఁ బతి నతఁ డిచ్చుట, మెలఁగుట మా
తండ్రి విన్న మేలగు నే ప్రే,వులలోన సురి
యఁ ద్రిప్పిన,కలపనఁబిం డైనఁ జెలిమికత్తె
లు నగరే. ఉ. హరి. ౫. ౧౬౩. (శ. ర.)

కలపనగంప. విణ. (√కలపన.) కలహశీలుఁడు.

చ. కలపనగంప యీతపసి కాలును నోరును బా
దు గాన కెవ్వలనఁ బరిభ్రమించుచు నుపా
యపుఁ బ్రేలరిమాట లాడి ధీ,రులమది కైన
నూరక విరోధ మొనర్చుచు నుండు...హరి.
పూ. ౫. ౯౨.

కలపము. వి. (√కలపు-త. కలప్పు.) ౧. కలపుట.

సీ. సచ్చందనముకంటెఁ జందనంబునఁ గలపంబు
చేసినకప్పురంబుకంటె. పి. శకుం. ౪. ౧౪౬.
కలపంబుచేయు=కలపు.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క. తలయం బె నొక తె ఱేనికిఁ,గలపంబునఁ జే
సి తావి గల్గిననూనెక్. యయా. ౪. ౯౫.

౨. యక్షకర్దమము, లేపనద్రవ్యవిశేషము.

సీ. కలపంబు లభినవగంధంబులుగఁ గూర్చి తను
వున నలఁదుదు ననువు గాఁగ. భార. విరా.
౧. ౧౦౫.

సీ. యక్షకర్దమసంజ్ఞ యలరుఁ గడంబమ్ము కలప
ము నాఁగను...ఆం. భా. ౨. ౧౬౩.

కలపు=కలుపు. స. క్రి. (√కలయు) చేర్చు, ఏకీభవింపఁజేయు.

సీ. గోధూమసేవికాగుచ్ఛంబు లల్లార్చి ఖండశ
ర్కరలతోఁ గలపి కలపి. నైష. ౬. ౧౨౦.

కలపికొను=కలయునట్లు చేసికొను.

గీ...అహితులఁ గలపికొనుట,ధర్మ పని రిది నయ
విరుద్ధంబు గాదె. భార.ఆది.౭. ౩౭.

వ...అని యనేకప్రకారంబుల...గిరిపతి నమ్ము
నిపతులు యథోచితవచనంబులం గలపికొని
...కు. సం. ౮. ౯౬౬. ('లోఁబఱుచుకొని' అని భావము.)

వి. కలయిక.

ఆ...ఇరువురమనముల,కలపు పూర్వసుకృతఫల
ము సుమ్ము. మార్క. ౫. ౮౨.

కలబంద. వి. ఘృతకుమారి, ఒకానొకమందుమొక్క. (శ. ర, వా.)

సీ. ... వెట్టికుందెన మంచికుందెన కలబంద గు
వ్వగుత్తి. హంస. ౪. ౧౦.

('కలుబంద'అని ఆం. భా.౨. ౬౫, చి. ని.)

కలభము. సం. వి. అ. పుం. ౧. కరిశాబకము, ఏనుఁగుపిల్ల. (అమరము—ఐదేండ్లయీడుగల యేనుఁగుపిల్ల అని వాచ. ముప్పదియేండ్లయీడుగల యేనుఁగు. వై. ని.)౨.ధుత్తూరము, ఉన్మెత్తకీ.

కలమము. సం. వి. అ. పుం. ౧.ఒక జాతివరిపైరు. (ఇది జ్యేష్ఠమాసమున విత్తఁబడి మార్గశీర్షపుష్యములందుఁ గోయఁబడును.) ౨.లేఖిని, వ్రాసెడు కలము. ౩.అంకురము, మొలక. (వై. ని.)

కలమరి. విణ. (కలము^{1}+అరి) ఓడ యెక్కి పోవువాఁడు.

గీ. రథికునకుఁ గలమరికి సారథియుఁ గర్ణ,ధా
రుఁడును బోలె...భార. శాం. ౫. ౫౭౭.

కలము^{1}. వి. (త. మ. కలమ్) నావ, ఓడ,పోతము.

సీ.కలముపైఁ గీలించి గాలి కెత్తినచాఁపవోలె
మిన్నంతయు బూరటిల్లె. భార. ఉద్యో.
౪. ౧౧౬.

క. తులువలు గొందఱు నిన్మదిఁ, దలఁపరు నెఱి
దంట లెల్లఁ దమి నీయడుగుం,గలమునఁ బు
ట్టువుమున్నె,రలరఁ గదిసి ముట్టఁ గడకు ర
న్నిట ఱేఁడా. అచ్చ. రా. యు. ౬౩.ఆం.
భా. ౧. ౧౫౮.

జ: కలమరి.

కలము^{2}. వి. (త. కలమ్.) పండ్రెండుతూములపరిమాణము.

గీ. అంత నారాజగోవిందుఁ డధికభక్తి,నల్లునకు
నాఁడుబిడ్డకు నరణ మిచ్చె, ముదముతోడ
మున్నూటఱువదికలముల, హేమతండులము
లు జను లెల్లఁ బొగడ. పరమ. ౩. ౧౫౬.

కలము^{3}. వి. (సం. కలమః. హిం. కలమ్.) లేఖిని, వ్రాఁతకుపయోగించుసాధనము.

సీ. ... కలమను కలము నాఁగను దనర్చు. ఆం.
భా. ౨. ౧౭౯.

కలపకట్టియ=(కలము+ కట్టియ) వ్రాసెడుకలము. (శ. ర.)

కలము. సం. విణ. (అ.ఆ.అ.) ౧. అజీర్ణము, అఱుగనిది. (పదార్థము)౨.అవ్యక్తమధురము.(ధ్వని)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వి. అ. పుం. ౧.కోలి,రేఁగుకీ.౨.సాలము,మద్దికీ.
న. రేతస్సు.

కలముఁడు. సం. వి. అ. పుం. చోరుఁడు, దొంగ.

కలయ. అవ్య. ద్రు. (√కలయు.) ౧. అంతటను; బాగుగా, పూర్ణముగా; మిక్కిలి, అధికముగా.

వ. అని పలికి కొలువుఁ గలయం గనుంగొని ... భార. ఉద్యో. ౪. ౨౩౯.

చ. కలయఁగ దుర్నిమిత్తములు గానఁగ నయ్యె మదీయచిత్తముం,గలఁగెడు ... భార. ద్రో. ౨. ౨౨౬.

వ. నారదుం డమ్మహనీయద్విజులం గలయం గనుంగొని... భార. శాం. ౧. ౨.

గీ. బాలుఁ డొక్కఁడు కొండొకకోల సేతఁ, బట్టుకొని యేను రక్కసిఁ గిట్టి చంపి,చులుకఁగా వత్తు మీ రేడ్వ వలవ దనుచుఁ, గలయ నూరార్చెఁ దనతొక్కుఁబలుకు లొప్ప. భార. ఆది. ౬. ౨౬౦.

ద్వి. కను మూసి తల వంచి కలయ లజ్జించి,ఘనతరశోకాశ్రుకలితాస్యుఁ డగుచు. బస. పు. ౩. ౧౧౪౫ పం.

కలయంపి=కలాఁపి. వి. ౧. స్థలశుద్ధికై గోమయముతోఁ గలిపి చల్లెడునీరు; కస్తూరిమున్నగునవి కలిపి చల్లెడునీరు.

సీ. వరుస నేనుంగులు గురిసినదానధారావళి దగుకలయంపి గాఁగ. భార. విరా. ౩. ౮౪.

సీ. లక్ష్మికెంగేలిలీలారవిందమ్మునఁ గలయంపి చిలికించుఁ గమ్మఁదేనె. భీమ. ౩. ౬౨.

క. కలపడగ లెత్తి కస్తురి, కలయంపులు చల్లియాణి గలముత్తెపుము,గ్గులు వెట్టి వీదివీదులఁ,గలయంగా మేలుకట్లు గట్టిరి వేడ్కన్. యయా. ౪. ౧౭౨.

౨. గోముఖము, అలుకుపట.

సీ. కలవడంబు కలాఁపి కలయంపి చానపి యన గోముఖాఖ్యలైయలరుచుండు. ఆం. భా. ౨. ౨౩.

కలయఁబడు. అ. క్రి. (కలయన్+పడు-స్వార్థమున)౧.కలియు,కూడు;ఎడము లేకుండ కూడు.

గీ. మధురగానని నాదముల్ మయిలక్రోల్లు, వెలయఁ బూరించునాదముల్ గలయఁబడఁగ. భా. రా. బాల. ౬౫౮.

గీ. కలయఁబడి మూఁపు మూఁపునఁ దలఁగఁద్రోయ,రానిసందడి నడుచుపౌరవ్రజంబు, నరయుచు...జై. భా. ౩. ౬౨.

౨. కలఁబడు, కవియు.

క. కలయఁబడి పోరఁ దొడఁగిరి, బలరిపువృత్రులను వారు పాటి యనంగన్. భా. రా. యు. ౮౭౭.

కలయిక. వి. (√కలయు- త. కలప్పు.) కూడిక, సంబంధము; సంగమము, కూటమి.

క. అడవుల నవయుతపస్వికిఁ, గడుసౌఖ్యమె కోరుసతికిఁ గలయిక తగునే. పాండు. ౭. ౧౫౩.

గీ....అమ్మోహనాంగి, జాతివారాంబుజేక్షణల్ సైత మింత,నేర రనిపించెఁ గలయికయారజములు. శుక. ౪. ౨౬. ఆం. భా. ౨. ౧౮౫.

కలయు=కలియు. స. క్రి. ౧. చేరు, కూడు.

వ. నీలాంబరుండు ... పేరోలగంబున నున్నసీ వర్ణుం గలసె. ఉ. హరి. ౩. ౧౦౫.

౨. పొందు.

సీ. తల్లిదండ్రులఁ జంపి ధన మెత్తికొని పోయి చెలఁగి తొత్తులపొత్తు గలయువారు. దశా. ౧౦. ౧౦౭.

౩. (రతియందు) కూడు, రమించు.

గీ. వలపు గలిగిననిండుజవ్వనిని వనిని,గలయుకంటెను సౌఖ్యంబు గలదె వేఱె.దశా.౩.౨౪.

చ. ... అనృపాలునిం, గలయఁ దలంచి మేనన

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యగారము గీల్కొనఁ జేసి ... శుక. ౧. ౨౫౪.

అ. క్రి. (త. కల.) ఏక మగు, ఏకీభవించు.

క. అన్నరపాలుఁడు దానన్, జన్నమునకు వచ్చి నట్టిజగతీశులు భ, క్తి న్నమ్రులైరి దేహము, లు స్నేలయు ముదము మనములుం గలయం గన్. భార. శాం. ౨. ౨౪౩.

క. ఇత్తెఱఁగున నయ్యిరువుర, చిత్తముగలి నొడలు గలసి సిద్ధాంతపరా, యత్తు లగుమునులమెఱుకకు, విత్తై చెలువారె జమిలివేల్పని తెలుపన్. ఉ. హరి. ౨. ౧౮౯.

(వ్యవ) వారితోఁ గలసి నీవును నన్ను బాధింపకు.

కలసిమెలసి=౧. స్నేహముతోఁ గూడి.

క. తగుమాటలఁ జిత్తంబులు, సిగురొత్తఁగఁ గలసిమెలసి చెన్నగుగోష్ఠిన్, సాగియించునెడ ముకుందుని, మగువకు శచి యిట్టులనియె మంజులఫణితిన్. హరి. ఉ. ౪. ౧౯౨.

వ... పరస్పరసమేతంబు లగుపౌరజానపదజనంబులు కలసిమెలసి నడచునెడ...ఆము. ౪. ౩౫.

౨. రతియందుఁ గూడి.

వ...కలికితనంబునన్ గలసిమెలసి రతాంతంబునం బరిశ్రాంతి యడంగ నంగణంబుల నిలిచి ...మనుచ. ౩. ౨౯.

జ: కలఁబడు, కలగలపు, కలగూర, కలగూరగంప, కలగొను², కలపడము, కలపన, కలపనఁబిండి, కలపనగంప, కలపము, కలపు, కలయ, కలయఁబడు, కలయిక, కలవంటకము, కలవడు.

కలరవము. సం. వి. అ. పుం. ౧. అవ్యక్తమధురధ్వని. ౨. పావురము. ౩. కోకిలము.

కలలజము. సం. వి. అ. పుం. రాళము, సజ్జరసము.

కలలము. సం. వి. అ. పుం. న. ౧. గర్భపిండము; గర్భాధానము పిదప ఏకరాత్రకాలపాకము నొందినగర్భభూతరేతోవికారము. ౨. మావి, గర్భవేష్టనచర్మము. ౩. తామ్రకలశము. ౪. కిట్టము. ౫. లోహమలము. న. ౧. ఎముక. ౨. తోలుసంచి (కే.ని.)

కలవ. వి. (√కలయు?) ౧. కలయుట. (శ.ర.) ౨. కలసినయిసుకయు సున్నమును. (శ.ర.) విణ. కలసినది. (శ.ర.)

కలవంటకము. వి. (కలపు+వంటకము) పెక్కుపదార్థములు కలిపి చేసినవంటకము, మిశ్రాన్నము. (పులియోగిరము, దధ్యోదనము, మొ.)

గీ. అనరెఁ బుప్పొడి దిప్పలైయంతనంత, మెట్టదామరపాకులమీఁద జాజి, పైఁడిచూలాలి వేవిళ్లు వాయఁ దోఁట, కలిమిచెలి వెట్టుకలవంటకంబు లనఁగ. యయా. ౪. ౯.

సీ. కలవంటకం బనఁగాను మిశ్రాన్నంబు...ఆం. భా. ౨. ౨౫౮.

సీ. మీఁదిమీఁగడ మాత్రమే గ్రహించినదధియంటి నైచినకలవంటకములు. గీ. కొఱికి విడిచినయూర్గాయ...పాంచా. ౪. ౫౯. ఆము. ౫. ౧౪౩.

కలవడము. వి. గోముఖము, అలుకుట.

సీ. కలవడంబు కలాఁపి కలయంపి చానపి యన గోముఖాఖ్యలైయలరుచుండు. ఆం. భా. ౨. ౨౩. (బ్రా, ప్రాఁత ప్రతి. పా.)

కలవడు. అ. క్రి. (కలపు+పడు.) కలయు.

క. కలవడి మాటలఁ బ్రియముల, నలయింపక యీవులందు నాదరణమునన్, గలకాలంబు పదాతుల, నలవున వశగతులఁ జేయ నగు నరపతికిన్. రుక్మా. ౩. ౬౪. (శ. ర.)

కలవరపడు. అ. క్రి. (కలవరము+పడు.) కలఁతపడు.

ద్వి. కలవరపడి పొర్లి కన్నులు దెఱచి, తలవర్లఁ గానక తల్లడించుచును. ద్వి. సారంగ. ౨. ౯౩పా. ౫పం.

కలవరపాటు. వి. (√కలవరపడు) ౧. క్షోభపడుట, కలఁత. ౨. చాంచల్యము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క. జలచరములు తలచూపక,కలవరపాటునఁ జెలంగుఁ గన్నులసమతన్. విప్ర. ౨. ౮౪.

(రెండర్థములకు నిదే యుదాహరణము.)

కలవరపోవు. అ. క్రి. (కలవరము+పోవు)కలవరపడు. (శ. ర.)

కలవరము. వి. (త. కలవరం.) ౧. కలఁత, క్షోభము. ౨. చింత. (శ. ర.) ౩. స్వప్నభాషణము, కలవరింత.

సీ...కలవరింపనఁగను గలవరింతే యనఁగఁ గలవర మనఁగను గళవళ మన, స్వప్నభాషణముగా జరుగుచుండును...ఆం. భా. ౧. ౧౪౨.

జ: కలవరపడు,కలవరపాటు, కలవరపోవు,కలవరించు, కలవరింత, కలవరింపు.

కలవరించు. అ. క్రి. (√ కలవరము.) ౧. కలఁత నొందు, క్షోభపడు.

(దివాంధము) గీ. కంఠఘూత్కారముల దిశల్ గలవరింప, గర్వదుర్లోకమునకుఁ గాకమునకనియె. వేం. పంచ. ౩. ౧౩౪.

గీ. ఒదిఁగి యలమందసములోన నున్నరాజ,కన్యకామణి మేల్కాంచి కలవరించి, బహువిధంబుల విలపించె...శుక. ౧. ౩౭౪.

౨. (నిద్రామోహాదులచే) మైమఱచి పలుకు.

గీ. కలవరించియుఁ గృష్ణాఖ్య తెలిసియున్న, యపుడుఁ గృష్ణాఖ్య యేమఱినట్టివేళ,యందుఁ గృష్ణాఖ్య దక్కంగ నంగనలకు,రాదు వేఱొకవాక్యంబు రసనతుదికి. హరి. పూ. ౭. ౨౦.

చ. గజపతి వచ్చె నంచు నొకగంధగజంబు గుఱించి యొక్కఁడ,క్కజపడి పల్కిన న్వెఱచి కాననభూమికి వీటిఁబాఱి దా,రి జడత నిద్రలోఁ గలవరింప నిజోక్తియ నేర్చి కీరము,ల్గజపతి వచ్చె నా విని కలంగుదు రీతని శత్రులచ్చటన్. నైష. ౫. ౧౩౩.

సీ. చాలరేఁగి రాయంచ చేరువ మెలఁగుచోఁ గలికిశెన్నడ లంచుఁ గలవరించు. అచ్చ. రా. అర. ౯౫. (శ. ర. పా.)

కలవ(ల్వ)రించుకొను=కలవరించు- (స్వార్థమున 'కొను').

(కుంభకర్ణునినిద్రావర్ణనము.) సీ. కిన్నరాదులఁ గిట్టి గెలుచునాందోళంబు మించఁ బల్మఱుఁ గల్వరించుకొనుచు. ఉ. రా. ౨. ౨౯౫.

కలవరింత. వి. (√ కలవరించు) కలవరించుట.

(-నిద్రామోహాదులచే- మైమఱచి పలుకుట; మైమఱచి పలికినపలుకు.)

వ... భవదీయ వదనవర్ణనాసంబంధికథలయందు నాకుఁ గలవరింతలు సంతతంబును గలుగుట నిజంబైనయది...కళా. ౫. ౫౩.

గీ. తనరుపులకలు కలవరింతలును మాట,వీడుపాటులు చెలులకు నెఱుఁ గొనర్ప. కళా. ౬. ౨౧౪.

గీ. ఉద్వహనకేళిఁ జింతింపుచునికిఁ జేసి,పలుకు నిద్దురలోఁ బెండ్లికలవరింత. శుక. ౨. ౧౬౧.

వ. ఇది యేమయ్యా వెండియు మదాశయంబును మధురలాలసయును గళాపూర్ణుండు వంచుఁ బలుకుచున్నవారు దేవరకు నిప్పుడు నవియు కలవరింతలై యున్నవి. కళా. ౫. ౫౩.

ఆం. భా. ౧. ౧౪౨.

కలవరింపు=కలవరింత.

(స్వప్నభాషణము.)

ఆం. భా. ౧. ౧౪౨.

కలవింకము. సం. వి. అ. పుం. ౧. చటకము,పిచ్చుక. ౨. కూఁకటిమూఁగ అనుపక్షి. ౩. కళంకము, కఱ. ౪. కళింగవృక్షము, నెమిలియడుగు.

కలశ(స)జన్ముఁడు. సం. వి. న్. పుం-కలశమందుఁ బుట్టినవాఁడు-అగస్త్యుఁడు.

కలశ(స)ము. సం. వి. అ. పుం. న. ౧. ఘటము, కుండ.

(నై. ని-'కలశాబ్ధి'మున్నగుచోట్ల'తరికుండ'యని యర్థము.) ౨. గుడిమీఁద నుండుకలశాకారశి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రము. (విల్యమ్సు). పుం. ద్రోణము, పరిమాణవిశేషము. (కే. ని.)

కలశా(సా)బ్ధి. సం. వి. ఇ. పుం-అమృతమథనకాలమున తరికుండగా నుపయోగింపఁబడినసముద్రము-పాలసముద్రము.

(ఇట్లే: కలశపాథోరాశి, కలశోదధి, మొ.)

కలశి(సి). సం. వి. ఇ, ఈ. స్త్రీ. ౧. పెరుఁగుఁ జిలుకుకుండ. (కే. ని.) ౨. కలశము, కుండ. (వై. ని.) ౩. పృశ్నిపర్ణి, కోలపొన్నకీ.

కలహంస(ము). సం. వి. అ. పుం. ౧. ధూసరవర్ణము లయిన ఱెక్కలు గలిగినహంస. (హలా. ని.) ౨. రాజహంస. (కే. ని.)

కలహంసుఁడు. సం. వి. అ. పుం. శ్రేష్ఠుఁడైనరాజు. (కే. ని.)

కలహకారి. సం. విశే. (న్. నీ. న్.) జగడగొండి.

(ఇట్లే: కలహకారుఁడు, కలహకృత్తు, మొ.)

కలహప్రియ. సం. వి. ఆ. స్త్రీ. శారిక, గోరువంక.

కలహప్రియుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) కలహమందు ప్రీతి గలవాఁడు. వి. అ. పుం. నారదుఁడు.

కలహము. సం. వి. అ. పుం. ౧. జగడము, వివాదము. ౨. యుద్ధము. ౩. కత్తియొఱ. (కే. ని.)

కలహాంతరిత. సం. వి. ఆ. స్త్రీ. ముందు కోపముచే ప్రియునివిడనాడి వెనుక పరితాపమునొందునాయిక.

కలహాశనుఁడు. సం. వి. అ. పుం-కలహభోజనుఁడు-నారదుఁడు.

కలహించే. సం. అ. క్రి. జగడమాడు.

క. కులకాంతతోడ నెప్పుడుఁ, గలహింపకు...
సు. శ. ౩౭. వరాహ. ౩. ౯౮.

కలాంకురము. సం. వి. అ. పుం. సారసము, బెగ్గురుపక్షి. (త్రి. ని.)

కలాఁపి=కలయంపి. (కలఁత + ఆఁపు-సంధినివర్ణలోపవర్ణవికారములు. శ. ర.) ఆం. భా. ౨. ౨౩.

కలాకులము. సం. వి. అ. న-కొంచెముగా త్రాగినను వ్యాకులపెట్టునది - హాలాహలవిషము. (వాచ.)

కలాచి. సం. వి. ఈ. స్త్రీ. ముంజేయి మొదలు మోఁచేతివఱకు నుండుప్రదేశము, ప్రకోష్ఠము.

కలాచిక. సం. వి. ఆ. స్త్రీ=కలాచి.

కలా(ళా)దుఁడు. సం. వి. అ. పుం. స్వర్ణకారుఁడు, కమసాలి.

కలానునాది. సం. వి. న్. పుం. ౧. చటకము, పిచ్చుక. ౨. తుమ్మెద. ౩. కపింజలము, కముఁజు. ౪. చాతకము, వానకోయిల.

కలాపకము. సం. వి. అ. పుం. ౧=కలాపము. ౨. ఏనుఁగుమెడత్రాడు, ఏనుఁగుమెడసంకెల. న. ౧. ఏకవాక్యముగా నున్నశ్లోకచతుష్టయము. ౨. నెమిళ్లు పురివిచ్చుకాలమున చెల్లింపఁ దగుఋణము. ౩. సొంటి. ౪. స్వాదుకటుతిక్తకషాయమిశ్రితమైనరుచి. (వై. ని.)

కలాపన=కలాపము. వి. కలఁత. (శ. ర-'కలహము, జగడము' అని చి. ని.)

కలాపము=కలాపన. (శ. ర, చి. ని.)

కలాపము. సం. వి. అ. పుం. ౧. సమూహము, గుంపు. ౨. మయూరపింఛము, నెమిలిపురి. ౩. భూషణము. ౪. తూణము, అమ్ములపొది. ౫. వ్యాకరణభేదము, కాతంత్రము. ౬. మొలనూలు, కాంచి. (మే. ని.)

కలాపి. సం. విశే. (న్. నీ. న్.) కలాపము కలది. వి. న్. పుం. ౧. నెమిలి. ౨. మహాదేవుఁడు, ఈశ్వరుఁడు. (కే. ని.) ౩. ప్లక్షము, జువ్వికీ. ౪. నెమిళ్లు పురి విచ్చుకాలము.

కలాపుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) విదగ్ధుఁడు, ప్రౌఢ. వి. చంద్రుఁడు. (మే. ని.)

కలాయనుఁడు. సం. వి. అ. పుం. నర్తకుఁడు. (కల్ప.)

కలాయము. సం. వి. అ. పుం. గుండ్రనిసెనగలు. (బటానీలు.)

కలాలాపము. సం. వి. అ. పుం. తుమ్మెద.

కలాలి. వి. (హిం. కలాల్) కల్లుసారాయి లమ్ము వాఁడు. (శ. ర.)

కలా(ళా)వంతుఁడు. సం. విణ. (త్. వతీ. త్.) అఱువదినాలుగు కళలు తెలిసినవాఁడు. వి.త్. పుం. చంద్రుఁడు.

కలా(ళా)వతి. సం. వి. ఈ. స్త్రీ. తుంబురునివీణ. (వై. ని.)

కలావికము. సం. వి. అ. పుం. కోడి. (త్రి. ని.)

కలావికలము. సం.వి.అ.పుం.చటకము, పిచ్చుక.

కలాహకము. సం.వి.అ.పుం.కాహళము.(బాకా)

కలి. వి. పులియఁబెట్టినకడుగు.

సీ. కూరాడు కలి నాఁగ మీఱు ధాన్యామ్లము ...ఆం. భా. ౨. ౨౫౦.

గీ. నీరినడుము దెంప... కలియుఁ ద్రచ్చివెన్న గొనఁగ...కు. సం. ౭. ౧౩౫.

క.కలియును నూనెయు బలె మును,కలయక క్షీ రోదకములకరణిం గొంతే,యులుఁ గౌరవు లిపు డెనసి స,కలనృపులను గూర్చినారు కరి నగరమునన్. చిత్రభా. ౬. ౪౭.

చ...కఱవుకాల మెఱుంగక పూసబొట్టు లం,బ లి కలినీళ్లుఁ జందనపుమానికఁ గొల్చినమాళ్ల గల్గి శో,భిలుదురు రెడ్డిబిడ్డలు కుబేరునిపిల్ల లనంగ నచ్చటన్. శుక. ౨. ౪౦౬. (కలినీళ్లు=కలి.)

సా: కలి పోసి నాన్చినగ్రచ్చకాయలు.

సీ. కలి వోసి నాన్చినగ్రచ్చకాయలభంగిఁ గొఱ మాలినట్టిదృగ్గోళకములు. కాశీ. ౩. ౧౩౮.

సా: కలి పోసినవెనుక నుట్లు గనుఁగొనుట.

–కలి పోసినప్పటికిని పెరుఁగు పోయుదు రనుప ట్టియాసతో ఉట్టివంక చూచుట–కార్యము మిం చినతరువాతఁగూడ పట్టియాస పెట్టుకొని యుం డుట.

క. అలయింపఁగలంతయు న, న్నలయించితి చా లు మందరాద్రికిఁ జని యమ్మలహరుఁ గొలి చెద నేలా, కలి పోసినవెనుక నుట్లు గనుఁ గొనఁగ నృపా. రుక్మా. ౪. ౭౫. సారంగ. ౨. ౧౨౨.

కలి. సం. వి. ఇ. పుం. ౧. కృతాదిచతుర్యుగము లలో తుదియుగము. ౨. జగడము, కలహము. ౩. యుద్ధము. ౪. విభీతకము, తాండ్రకీ. ౫. పా చికప్రక్కలలో ఒక్కచుక్కయున్నప్రక్క. ౬. శూరుఁడు. ౭. కలిపురుషుఁడు. స్త్రీ. కళిక, మొగ్గ.

కలింగలు. వి. (త. కలిఙ్గల్) అలుఁగు, పరీవాహ ము, చెఱువు లోనగువానిలో నెక్కువగా నుండునీరు పోవుటకు నేర్పఱచినదారి. (శ.ర.)

కలింజము. సం. వి. అ. పుం. కిలింజకము, చాఁప.

కలిక. సం.వి. ఆ. స్త్రీ. ౧. మొగ్గ. ౨. వీణామూలము. ౩. కళ.

కలికము. వి. శైత్యనివారణార్థము కంటికి వేసెడు మందు. (శ. ర.)

సా: ఆప్రాంతమున బియ్యము కలికమునకైనను దొరకవు. (కొంచె మైనను దొరకవు అని భా వము.)

విణ. స్వల్పము, తక్కువది.

క. కలికపుమానిసి యని నీ,తలఁపున నిపుడన్న నేలతాలుపుమిన్నన్, జులుకఁగఁ జూచెద వతనిన్, గెలువఁగ నీవంటివారికిం దర మగునే. అచ్చ. రా. యు. ౨౧.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కలికారకము. సం. వి. అ. పుం. ౧. పూతికము, నెమిలియడుగుకీ.(వై.ని.) ౨. ఘూమ్యాటము, కూఁకటిమూఁగకిట్ట.

కలికారకుఁడు. సం. విణ. (అ. రికా. అ.) కలహకారకుఁడు, కలహము కలిగించువాఁడు. వి. అ. పుం. నారదుఁడు.

కలికారము. సం=కలికారకము.

కలికారుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) కలహము కలిగించువాఁడు, జగడగొండి. వి. అ. పుం. నారదుఁడు.

కలికి(ల్కి). వి. ౧. మనోజ్ఞురా లగుఆఁడుది; ఆఁడుది.

గీ... కలికి యనఁగఁ, గొంగతలయీఁక దంటయుఁ గోమలియును, బోలుచును...ఆం.భా. ౩. ౬౨.

వ. అని పలికి యక్కలికి తేనియ లొలుకుపూములుకుల జళుకుఁ బుట్టించునించువిలుతు నుద్దేశించి...మనుచ. ౩. ౪౫.

సీ. ప్రాఁబల్కుఁగల్కిపాపటకు సిందూరమై యెవ్వానిపదకాంతి యెసక మెసఁగు. గీ... అట్టి హరి వీవె...ఉ. రా. ౫. ౬౭.

౨. కొంగతలయీఁక. ఆం. భా. ౩. ౬౨.

విణ. ౧. మనోజ్ఞము, అంద మైనది.

సీ. దనుజశుద్ధాంతకాంతాకటాక్షములతోఁ గలికికాటుకలకుఁ గానివావి. గీ. చేసి ... ఉ. హరి. ౩. ౧౪౮.

చ. చిలుకలకొల్కి కల్కి యొకచేడియ...మనుచ. ౫. ౬౩.

౨. దంట, నేర్పరి. ఆం. భా. ౩. ౬౨.

కలికితురాయి = కొంగతలయీఁకలతో చేసిన శిరోభూషావిశేషము.

సీ. కనకపుష్పముల నొప్పినకుసుంబాపాగ రాణింపఁ గల్కితురాయి మెఱయ. వేం.మా. ౧. ౧౩౪.

జ: కలికితనము.

కలికితనము. వి. (√కలికి)

(దిట్టతనము, నేర్పు.)

గీ. అత్తెఱంగున రేఖయు నవ్విధంబు, గఱువచందంబు నమ్మెయికలికితనము,నట్టిచెన్ను సైరంధ్రియంద కాక,కలనె యొరులకు...భార. విరా. ౨. ౬౮.

సీ. ఉత్తరప్రత్యుత్తరోక్తినైపుణశక్తి గర్వంబు నూపిన కలికితనము. నైష. ౮. ౧౬౦.

కలిగి(ల్గి)ంచు. స. క్రి. (√కలుగు) కలుగఁజేయు.

(ఉండఁజేయు; నిలుపు)

చ. అడఁగఁగనీక శంతనునియన్వయముం గలిగించి తీవ...భార. ఉద్యో. ౧. ౩౮౩.

గీ...భార్య లిత్తెరువునందు,నడవరే యోర్చి న్దుమనమున నింత, యెఱిఁగి కలిగింపు వసువేయు నేల తల్లి. భార. అశ్వ. ౪. ౬౭.

(ఇట 'బ్రతికింపుము' అని భావము.)

(వ్యక్తపఱుచు)

సీ... జనియించి యాబ్రహ్మ సకలసృష్టి, కాదిభూతములుగ వేదముల్ నాలుగు గలిగించె నపుడు...భార. శాం. ౬. ౪౮౭.

(పుట్టించు, సృజించు)

ద్వి. వివిధభంగులవిందు వేడ్కఁ గావింప,వలయుఁ గావున నీవు వలయువస్తువులు, గలిగింపు మనవుడుఁ గామధేనువును. రం. రా. బాల. ౫౩ పా. ౧౭ పం.

(లభింపఁజేయు)

సీ. వలసినవస్తు లవ్వారిగా శిబిరంబునందె కల్గించుమహావిభూతి. ఉ. రా. ౪. ౧౪౬.

కలిగొట్టు. వి. పాటలకీ.

రగడ. కలిగొట్లు ప్రాఁకువేడ్కలె నీకుఁ దఱి చె

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దను, నలినాక్షికడిమిగండమున కే వెఱచెదను. మనుచ. ౩. ౮౪.

(నిదాఘదినవర్ణనము) సీ. కలిగొట్టుచెట్టుగుంపుల కింటిచుట్టంబు గాలిమేపరికి వాకట్టుమందు. చంద్రా. ౨. ౧౬. ఆం. భా. ౨. ౪౮.

కలితనము. వి. (సం. కలిత్వమ్. క. కలితన - ఇది 'రాజుతనము'వలె మిశ్రపద మనియుఁ జెప్పవచ్చును.) ౧. శూరత్వము, పరాక్రమము.

క. అనిలజునియశ్వములఁ గూ,ల్చినయప్పుడు శల్యునిం గలితనము మెఱయం,దనయంపవెల్లిచే ముం,చె నకులుతమ్ముండు నీదుసేన దలంకన్. భార. శల్య. ౧. ౧౬౨.

గీ. చెలులు పగతురు నెవ్వని చెలితనంబు,కలితనంబుఁ గీర్తింతురు కడఁగి యెపుడు. మార్క. ౨. ౨౬౯.

౨. సామర్థ్యము.

చ. తలఁప రసాతలాంతరగతక్షితిఁ గ్రమ్మఱ నిల్పినట్టినీ,కలితన మెన్న విస్మయము గాదు ... భాగ. ౩. ౪౩౩.

౩. చాతుర్యము, నేర్పు.

క. కలితనమునఁ జని యలనా,పలుసుంబంతంబు చెల్లుబడిగా రెడ్డిన్, గలసి యొకముసుపుఁ గైకొని, పిలిచిన నీ కిత్తు నేరపెట్టును మగనిన్. వేం. పంచ. ౪. ౪౯౪. కృ. శకుం. ౨. ౧౧౫.

కలితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. విదితము, తెలియఁబడినది. ౨. పొందఁబడినది. ౩. భేదింపఁబడినది. ౪. సంఖ్యాతము, లెక్కింపఁబడినది. ౫. గృహీతము, పట్టుకొనఁబడినది. ౬. ఉక్తము, చెప్పఁబడినది. ౭. విచారితము, అరయఁబడినది. ౮. బద్ధము, కట్టఁబడినది. ౯. మిశ్రితము, కలిసినది. ౧౦. సంపన్నము, (ధనాదులతో)కూడినది.

కలితి(ల్తి). హిం. వి. స్వచ్ఛము కానిది, మిశ్రితము. (శ. ర.)

కలిద్రుమము. సం. వి. అ. పుం. విభీతకము, తాండ్రకీ.

కలిపొత్తి. వి. గాయములు మున్నగునవి కాఁచుట కుపయోగించుగుడ్డముక్క.

మ. మకరాంకానలతప్యమానకుచకుంభద్వంద్వమధ్యస్థల,ప్రకటస్వేదజలప్లుతాంబుజదళప్రాతంబు లొప్పారె ద,ర్పకశస్త్రంబుల గాఁడిపాఱునవలాభావంపుబల్ గాయ మా,దుక గాఁపంగఁ జెలుల్ ఘటించుకలిపొత్తుల్ వోలె నప్పట్టునన్. చంద్రా. ౪. ౧౭౬.

కలిమము. వి. మాంసము.

వ. ...తిత్తొలిచి గాలి గొన వైచినసుక్కకలిమంబుఁ గనుంగొని... భార. శాం. ౩. ౨౮౫. (శ.ర, ప్రాఁతప్రతిపా-'కడిమము'ముద్రి.)

కలిమారకము. సం. వి. అ. పుం. పూతికము, నెమిలియడుగుకీ.

కలిమాలకము. సం=కలిమారకము.

కలిమాల్యము. సం=కలిమారకము.

కలిమి(ల్మి). వి. (√కలుగు) ౧. కలుగుట; ఉండుట.

క. మృతుఁడయి క్రమ్మఱ సంజీ,వితుఁ డయ్యెనితండు కరము విస్మయ మిది భూ,నుత యిట్టి మహిమకలిమికిఁ,గత మెయ్యది యాన తిమ్ము కారుణ్యమునన్. భార. ఆర. ౪. ౧౮౯.

సీ. మిముఁగన్నమాత్రన విమలాత్మబోధంబుకలిమి నాకొంటిభాగ్యంబు గాదె. మార్క. ౩. ౩౬౨.

గీ. శాస్త్ర మను పేరి యధికలోచనము కలిమి. నైష. ౧. ౪౭.

సీ. సతికల్మి లేములు సన నిశ్చయింపక సంశయంబునఁ బోవఁ జాలఁ గినిసి,పొండని వెక్కం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గఁ బుత్తెంచుఁ గ్రమ్మఱ...భా.రా.కిష్కిం. ౭౮౪.

౨. సంపద, ఐశ్వర్యము, సిరి.

క. కలిమియ చుట్టలఁ జేర్చుం, గలిమియ చెలులను ఘటించు...భార. శాం. ౧. ౫౧, విరా. ౧. ౧౪౦. ఆం. భా. ౨. ౨౧౦.

(ఇంద్రునిమాటలు.) చ...నా,కలిమి నిజోదరై కభృతికార్యకదర్యతఁ జిన్నఁబోయెదున్. నైష. ౩. ౧౩.

సా: కలిమిలేములు కావడికుండలు.

౩. పుట్టుక.

ఉ. పౌరులు మానవేంద్రునకుఁ బౌత్రుఁడు గల్మికి మిన్ను మోసి సొం,పారఁగఁ జేసి రుత్సవములు...మార్క. ౮. ౨౦౬.

౪. తటస్థించుట.

చ...నీ, వనఁగ జనార్దనుం డనఁగ నారయ భేదము లేదు కావునన్, విను వినిపింతు మాపనియు నీదు ప్రసంగముమున్న కల్మియున్. ప్ర భా. ౨. ౫౦.

౫. అగుట.

క. ఆఋషియాగమనం బపు,డారసి చని చెప్పి రంబుజాక్షునకు బహి,శ్చారిణు లగుపరిచారిక, లాకీలిని జెప్ప నతనియానతికల్మిన్. కళా. ౨. ౧౪.

కలిమిగలవాఁడు=౧. ధనికుఁడు. ౨. కుబేరుఁడు. వరాహ. ౬. ౮౯.

కలిమికొండ. వి. (కలిమి+కొండ) శ్రీశైలము.

గీ. కలిమికొండకు నేతెంచి నిలిచి తనుచు,వింటిముక్కంటి నినుఁ గనుఁగొంటి మంటి. ద్వా. ౮. ౧౫౨.

కలిమిచెలి. వి. (√కలిమి) లక్ష్మి.

గీ. అమరెఁ బుష్పాడికుప్పలై యంతనంత, మెట్టదామరపాకులమీఁద జాఱి, పైఁడిచాలాలి వేవిప్లి వాయఁ దోఁట,కలిమిచెలి వెట్టుకలపంటకంబు లనఁగ. యయా. ౪. ౯. (తోఁటకలిమిచెలి=వనలక్ష్మి.)

ఇట్లే: కలిమిగుబ్బెత, మొ. దశా. ౧. ౧౬౪.

కలిమితొయ్యలి. చంద్రి. ౨. ౩౪.

కలుములనవలా. అచ్చ. రా. బాల. ౬౩.

కలిమిచూపులపూఁబోఁడి=కటాక్షప్రసారముచేత సంపదల నిచ్చుస్త్రీ, లక్ష్మి.

గీ. కలిమిచూపులపూఁబోఁడి కలశజలధి, నర్థిఁ గొలువుండె రత్నసింహాసనమున. హర. ౬. ౭౮.

కలుములచెలి=లక్ష్మి. ఆం. భా. ౧. ౪౧.

కలుములదొర=విత్తేశుఁడు, కుబేరుఁడు. అచ్చ. భా. ౩. ౩౬.

కలిమిదండుగ. వి.(కలిమి+దండుగ.) నేరము లేకున్నను ధనవంతునియొద్ద రాజు పుచ్చుకొనెడి ధనము. (శ.ర.)

కలియు=కలయు.

అ. క్రి.(-బంధుత్వ మైత్ర్యాదులచే-ఏకమగు; చేరు.)

సీ. ఈరాజబింబాస్య కారణంబుగ నద్రికులను దేవకులంబుఁ గలియుఁ గాక. హర.౪.౬౪.

గీ.కలిసి యొకకొంతసేపు శృంగాటకముల,నగరి దెసఁ జూచుచు నె మంతనంబు లాడి,చనిరి విద్వాంసు లిండ్లకు...ఆము. ౪. ౮.

(వ్యవ) వారు ఒకరితో నొకరు కలిసి వెళ్లుచున్నారు.

స. క్రి. (రతియందు కూడు.)

క. ఎక్కువకులం బతనికిని, నిక్కపుటాలైన దాని నీచకులుం డీ,సెక్కఁగ బలిమిం గలిసినఁ,దక్కని చంపుటయె రాజధర్మం బెందున్. విజ్ఞా. ప్రా. ౧౦౭.

నేలఁగలియు=నశించు, ధ్వస్తమగు.

ఆ. యాగకర్త లేనియాగంబు చెల్లునే, కలయ గర్వ మెంత గలిగి యున్న, శిరము లేనితను

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వు చెలరేఁగి యాడునే, పొలియుఁ గాక నేలఁగలియుఁ గాక. వీర. ౪. ౧౩.

(ఇశ్లే:అవనిఁగలియు,కాటఁగలియు,గంగలోఁగలియు, మొ.)

జ:కలుపు^{1},కలుపుఁగోలు,కలుపుఁగోలుతనము.

కలియుగమహిమలు. సం. వి. న్. పుం. బ. ధాన్యవిశేషము.

వ ... జున్నుఁబ్రాలు చిన్నిచుక్కలు కళింగలు వంగవరులు జగన్నాథప్రియములు రామలక్ష్మణులు కలియుగమహిమలు కాసరలు... అనుమాటనాలుగువగలపైరులు ...ప్రబంధ. ౧౧౨.

కలిలము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. గహనము, చొరరానిది ౨. మిశ్రము, కలిసినది. వి. అ.న. ౧. కాలుష్యము. ౨. సమూహము. ౩. శరీరము. ౪. పాపము. ౫. గాంభీర్యము. ౬. జీవాధిష్ఠితమగు శుక్రశోణితములముద్ద. (శే. ని.)

కలివ(ల్వ)డగ. వి. ఉత్సవసమయములం దెత్తెడు ధ్వజము, జెండా.

క.కలధౌతహర్మ్యములపైఁ, గలివడగలు గలయ నెగసి క్రాలె...కు. సం. ౭. ౪౩.

సీ. సితలోచనద్యుతుల్ సెదరి దిక్కులయందుఁ బొలయుకల్వడగలపొలుపు గాఁగ. కు. సం. ౧౨. ౯౭౫.

కలివి=కలివె.

వ.... నేరేళ్ల మారేళ్లఁ గలువుల బలువులఁ గొడిసెల నొడిసెల నందుగుల నిందుగుల ... పి. శకుం. ౨. ౧౪.

కలివిరి. వి. వృక్షవిశేషము.

సీ. కలివిరి గుండ్రయు గ్రచ్చ...హంస. ౪. ౯.

కలివె(ల్వె). వి. కరమర్దము, ఓఁకకీ.

సీ.... కలివె,పంకులుఁ దొడివెందపండ్లుఁ దుమ్మికిపండ్లు జానపంకులు గంగరేనుపండ్లు. కాశ. ౩. ౬౯.

ద్వి....వెలఁగ,కాయలు రేమిడికాయలు గలివె, కాయలు...పండితా. పర్వ. ౩౪౭ పా.

సీ. ... కలివె నాఁ గృష్ణపాకఫల మమరు. ఆం. భా. ౨. ౫౧.

ద్వి. దేవదారువు కల్వె దేవకాంచనము. ద్వి. సారంగ. ౨. ౮౯ పా. ౨౦ పం.

(చూ. కలివియ-చి. ని.)

కలిహారి. సం. వి. ఈ. స్త్రీ. లాంగలి, తరిగొబ్బీ.

కలు^{1}=కల్లు^{1}.వి.(ఇది 'ఇలు'శబ్దమువంటిది-చూ. ఇల్లు^{1}-సం. కల్యా. ప్రా. కల్లా. క. కళ్,కళ్లు.) మద్యము, సుర.

క. పలువురకుఁ బుట్టి నిచ్చలు, గలు ద్రావుచుఁ బెరిఁగి యెట్లు గఱతురు శీలం,బులు...భార. కర్ణ. ౨. ౪౭.

మ.కలు ద్రావం బని పూనుయాదవులు ఖడ్గాఖడ్గిఁ బోటింతురే, కలఁగంబాఱుట గాక ... ఉ. హరి. ౪. ౧౩౨. రామా. ౨. ౯౮.

కలు^{2}=కల్లు^{2}. వి. (ఇది'ఇలు'శబ్దమువంటిది.చూ. ఇల్లు^{1}-క. కల్, కల్లు. త. కల్.) ౧. శిల,ఱాయి.

ఉ.అల్పపుబుద్ధితోడ నకటా కలుకోటలమాత్రికేను సం,కల్పము ము న్నొనర్చితిని గానిమణీమయముల్ రచింప సం,కల్ప మొనర్చినం దిరముగా నెఱవేర్తునె కా ... పరమ. ౫. ౯౬.

సీ. ఇందుబింబముఁ జూచి చెందుప్పుగలు సావియఱు లెత్తి నాకంగ నాసపడిన. కాశి. ౩. ౧౨.

సీ. ఏను గ్రేఁగంట నొక్కించుక చూచినఁ గలుడెంద మైనను గరఁగు ననిన. నృసిం. ౨. ౫౬. (శ. ర. పా.)

౨. బండిచక్రము.

సీ. ఆది మనోమయం బగు నొక్కచక్రంబుఁ గల్పించె బ్రహ్మ జగద్ధితముగఁ, గల్పించి యా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బండికలు దొల్చె సత్యలోకంబుననుండియా కమలగర్భుఁడు...కాశీ. ౧. ౭౭.

కలుగుండు=ఱాతిగుండు. ఆను. ౧. ౬౮.

జ: కలుఁగానుగు, కలుక్రాంత, కలుఁగచ్చ, కలుగానుఁగ, కలుజువ్వి.

కలుఁగానుగు. వి.(కలు² + కానుగు)త్రాయంతి⚘. (శ. ర.)

కలుఁగు(ల్గు). వి. ౧. రంధ్రము, కన్నము.

గీ... వల్మీకజంబు,నెలుకకలుఁగుది గానిమన్నెమకి పట్టి,యురుగునది శౌచ మొనరింప నవనిసురుఁడు. కాశీ. ౪. ౧౯౩.

౨. గుహ; గుహవలెఁ దొలిచినరంధ్రము, సారంగము.

క. కడుపడి నక్కలుఁగు మొగం, బడు కొక్కటి ద్రోచి వెనుకపను లాతని కే,ర్పడఁ జేసివీడు సేరినఁ,గడఁకం బజ లెల్ల నన్నుఁ గనుఁగొని యెలమిన్. అచ్చ. రా. కిష్కిం. ౨౭. (శ. ర. పా.)

క. తమవారిం బిలిచిన వై,శమచని వారందఱుం బొలసుమేపరిక,ల్గు మొగం దాపినపెనుఱా,యి మొగిం బడఁదన్ని లోనికేఁగి కడంకన్. అచ్చ. రా. యు. ౮౮౪.

కలుఁగు(ల్గు)కానుపుతపసి = వల్మీకసంభవుఁడు, వాల్మీకిముని. అచ్చ. రా. బాల. ౨౭.

కలుఁగులా(ల్లా)యపుఁదేజి = మూషకవాహనము. శశాం. ౪. ౯౦, కువల. ౧. ౭.

కలుఁజో. వి. ౧. ఱాకట్టు, శిలాబంధము. (చి. ని.)

సీ. కలుఁజుఱాకట్టు నాఁగను శిలాబంధమా... ఆం.భా.౧.౧౬౨. (శిలాబద్ధమా. ముద్రి.)

(చెఱువు లోనగువానినీరు పోవుటకు ఱాతితోఁ గట్టినమార్గము. శ. ర.)

౨. నూతిగోడ.

గీ. ఓరఁ గలుఁజులు వడి తాప లూడి ప్రాఁచి, బూరటిలి నీరు గననీక పూరి మొలచు,బావులును గల్గు నచట భూపాలసుతులు, చేరి యొకచోట నలఁత వసించునంత. చంద్ర. 3. ౮౮.

కలుక్కు. వి. మనస్సు నొచ్చుటయందలియనుకరణము.

చ. కఱకుఁదనంబుతోడఁ గనుఁ గందనియాత్మఁ దలంపవైతి వి,త్తెఱఁగు వినం గలుక్కు మనదే పగవారిమనంబు...సారంగ. 3. ౫౦.

కలుక్రాంత. వి. (కలు² + క్రాంత) త్రాయంతీలత, కలుఁగానుగు⚘. (శ. ర, చి. ని.)

కలుగ(గ్ర)చ్చ. వి.(కలు² + గచ్చ)ఒకవిధమైనగచ్చ⚘. (శ. ర.)

కలుగానుఁగ(గు). వి. (కలు² + గానుఁగ) ఱాతిగానుఁగు.

క. చెఱకొకటి గలుగఁగా మఱు,చెఱకున్ లోనైతి మనుచుఁ జెఱకులగమి నే,తఱిఁ గలుగానుఁగ లాడుదు,రెఱిఁగి ప్రజల్ సుగుణులన్నరేంద్రునివీటన్. రామా. ౧. ౧౨౭.

కలుగు(ల్గు),కలువు. అ. క్రి. (దీనికి 'కల,లే' అనురూపములగు నని యెఱుంగునది.)౧.అగు.

ఆ. ఏను జాల వృద్ధ నెవ్వఁడు నా కిప్డు, గన్య నిచ్చునెట్లు గలుగుఁ బెండ్లి. మార్క. ౭.౧౮.

క. అని చెప్పినఁ గలదు కలదు, నిను నట్లు వచించి యందు నిలిపితి నని యా, యనిమిషవిభుండు చాఱని, ననుపుచుఁ బిలిపించె రంభ నచటికి వేగన్. కళా.౨.౧౬౭. (కలదుకలదు= ఔనాను.)

౨. ఉండు; నిలుచు.

ఆ. ఏను గలుగ వెఱవ నేటికి నేనలఁ, గాతు నీవు మెచ్చఁ గౌరవేంద్ర. భార. ఉద్యో. ౮. ౨౧౩.

ఉ. ... నీ, కేఁ గలుగంగ సంపదల కేల విచారము పద్మగంధి...ఉ. హరి. ౧. ౬౮.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వ. ... పలుదెసలనుండి వచ్చి కూడినవాహినులు
మూఁ డక్షౌహిణులకుం గలిగె ... భార.
ఉద్యో. ౧.౨౨౫.(కలిగె=చాలి యున్నవి.)

ఉ. చిత్తజుఁ డల్గి తూపు మొనచేసినఁ జేయఁగ
నిమ్ము పై ధ్వజం,బెత్తిన నెత్తనిమ్ము వచియిం
చెదఁ గల్గినమాట గట్టిగా...విజ. ౨.౩.౧౫.
(కల్గినమాట=ఉన్నమాట, నిజమైనమాట.)

(పరిక్షిజ్జననము.) వ. ఇట్లు పుండరీకాక్షుండు
పాండవసంతానంబు కలిగించె...భార.అశ్వ.
౩.౨౦౧.(కలిగించెన్=నిలిపెను)

౩. చాలు, ఓపు, సమర్థమగు.

చ.విరటుఁడు నూచుచుండ నిను వేవురముండట
నట్లు ద్రోవ నొ,క్కరుఁడును గాదు గూడ
దనఁ గల్గెనె...భార. విరా. ౨. ౨౫౭.

సీ. ఏకొండశిఖరాగ్ర మీక్షించినంతన భవబంధ
ములఁ బెడఁబాపఁ గల్గు. విక్ర. ౧. ౧౯౭.

౪. పుట్టు.

క. ఆదంపతులకు సుకృత,ప్రాదుర్భావమున మం
త్రి భాస్కరుఁడు దయా,పాదితబాంధవనికర
మ,హోదయుఁ డగుజన్నమంత్రియును గల్గి
రొగిన్. విక్ర. ౧. ౩౯.

క. నేసి మఱి తాన క్రమ్మఱ,గ్రాసము గొను నేఁత
పురువుగతి నీకలుగం, జేసిన యీవిశ్వమును
ర,మాసఖ మ్రింగుదువు నీవ మరలన్ లీలన్.
కవిక. ౬. ౧౭౨.

ఉ.అన్నవపట్టి నిన్ గనినయన్న వసుంధర సిం
ధుజాతిలో, వన్నియ కెక్క నీవు గలువన్
నియతోన్నతిఁ గాంచెఁ దండ్రియున్. వ
సు. ౫. ౧౫.

౫. కలది యగు; కలవాఁ డగు.

ఆ...ధరామరేంద్ర,వరులఁ దనుపు మఖిలవసుమ
తీప్రజ కెల్లఁ, గరుణ కలుగుమమ్మ కమలనే
త్ర. భార. ఆది. ౮. ౪.

సీ. ఆరాధనముసేయు మత్తమామల నెప్డుఁ బరిజ
నంబులమీఁదఁ గరుణ గలుగు. నైష. ౭. ౯.

శా. నామీఁదం గృప యెప్డుఁ జాలఁ గల వన్నా
యేను శోకాగ్నియం,దీమాడ్కిం బడఁగా
నుపేక్ష సగునే...హరి. పూ. ౭. ౩౮.

౬. సంభవించు; లభించు, ప్రాప్తించు, దొరకు.

మ. బహుబాధల్ బడఁ గల్గు నంచుఁ దమలో
భాషింపఁగా...హర. ౨. ౧౯.

సీ. దండపాణిని ఢుంఢి దక్షిణామూర్తిని గాలభై
రవుఁ గొల్వఁ గలుగదయ్యె. కాశీ. ౫. ౬౮.

క. పరఁ జెఁడురసంబు గలుగం, గరయంత్రం
బాడ నెన్నిగడలు వలయు న,న్నిరసాలకాం
డకంబుల్...హర. ౨. ౧౦.

ఆ. తలిరుఁబోఁడి మంచిదానవు గలిగితి, ట్లకుగు
దెంతు రమ్మ యధిపుమనసు, విరస మయ్యె నే
ని వెర వెద్ది మఱి చక్కఁ,జేయ నీవ చింతచే
సి చూడు. ప్రభా. ౫. ౧౯.

౭. అర్హమగు, తగు.

క. ఈయునికి వారకాంతకు, నాయమె యిది
యాఁడుతోడుసు నాఁటికి నాయం, బాయె
నిఁకం గలకాలము,పాయక యత్తపసిగొడవఁ
బడఁగాఁ గలదే. విప్ర. ౪. ౧౭.

ఉ. సిరినొక్కప్పుడు కన్మొఱంగిహరి దన్ జేరన్
బ్రహర్షించును, ర్వరకు న్వంచనఁ గూడఁగాఁ
గలుగుభాస్వచ్చంద్రశాలాపరం,పర లయ్యెన్
బఱ పైనయెవ్వనిఫణాపంక్తుల్...ఆము. ౧. ౨.

౮. కడచు, గతించు.

క. అనుటయు నమ్ముని యిట్లను,వనజాయతనేత్ర
నీవు వచ్చి ముహూర్తం,బును లేదు పోవఁ
దమకిం,చిన నేమని నీకుఁ బ్రియము చెప్ప
దు గరిమన్. వి. పు. ౨. ౨౨౮.

౯. క్రి. పొందు.

సీ. శ్రమమునకై యేను సకలాంబకములు నెక్క
డువెస నేయ నయ్యెడకు నొక్క, యాఁబె
య్య యుఱికి నాయజ్ఞానమున నంపతాఁకునఁ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గూలుకు దానిఁ గలుగు, బ్రాహ్మణుం డధిక కోపంబున నిది హోమధేనువత్సం బిట్లు దీని శల్య,నిహతంబుఁ జేసితి నీవు నావచనశల్యంబున నిహతుండ వగుము... భార. కర్ణ. ౨. ౯౦.

శా. కానం గానిశరీరముం గలమహోగ్రగ్రాహమున్...భార. ఆది. ౫. ౨౫౭.

(ఈక్రిందిపరశురామపంతులవారి కవిత్వమునందు ఈధాతువు సబిందుకము గాఁ గన్పట్టుచున్నది.కాని దానిసాధుత్వము చింత్యము.)

లయగ్రాహి. సంగమును భంగముఁ గలుంగ కొక భంగిని వెలుంగునను నే నని కనుంగొనుచు వత్సా. సీతారా. ౨. ౧౩౩.

ఉ...ఆ,లీల ననేకజీవులు గలింగి జగంబులు నిండి యుండిరి ...మనోహరశతకము. ౪.

ఉ...నీ,పాలఁ గలుంగు మోక్షము...మనోహరశతకము. ౩౧.

సుగంధివృత్తము. రామ రామ రామ రామ రామ రామ యంచుఁ ద,న్నామకీర్తనంబుఁ జేసినన్ గలుంగు మోక్షమున్. సీతారా. ౧. ౬౪.

ఉ. వీనులకంటిజన్నిదము వ్రేలెడుబొజ్జ గలుంగుగుజ్జువాఁ,డే నొనరించుకావ్యమున కెప్పుడవిఘ్నము సేయుఁగావుతన్. శుకచ. ౧. ౧౫.

జ: కలిగించు, కలిమి, కలిమికొండ, కలిమిచెలి, కలిమిదండుగ.

కలుచే. వి. (సం. కలుషమ్. ప్రా. కలుస.) ౧.కలఁత, క్షోభము. (చూ. కలుచపడు.)

౨. దోషము.

క. కలుగుం దోఁపమి యమనసఁ,గలుగు నె యంతటనె యమృతకరునకు నాశం,బలఘుపరవస్తువునకుం, గలదె యభావంబు మనసు గాననికలుచన్. భార. శాం. ౮. ౧౭౩.

౩. క్రోధము.

మ. కలుచం గోశబిలంబు వెల్వడి యవఃఖడ్గాహి పైవచ్చుచోఁ, జలనం బించుక లేక యీతని. రిపుక్ష్మాపాలసంభూత మో, చెల హస్తాంబుజహాంగుళీమయమహాసిద్ధౌషధీపల్లవాం,చలము ల్మేసి భజించు జాంగలికతన్ సంగ్రామరంగంబులన్. నైష. ౫. ౧౫౪.

జ: కలుచపడు.

కలుచేపడు. అ. క్రి. (√కలుచే) కలఁతపడు.

వ. ... తద్వ్యథోపాయంబున నుపాయం బూహించి యెద్దియుం గానక కలుచపడి వెలుచ నంతిపురంబు వెలువడి కొలువుకూటంబునకు వచ్చి...నృసిం. ౫. ౮.

గీ. అంబునిధితీరమునఁ గులాయం బమర్చి,కొని కలంగుచుఁ డిట్టిభి గ్రుడ్లఁ బెట్టి, పాదిగ నే మఱపాటులే కదనఁ బదనఁ,గలుచపడకుండ నొండొంటిఁ గలపికొనుచు. వేం. పంచ. ౧. ౬౨౦.

కలుచే(ల్చే). స. క్రి. మోహించు,వలచు.

చ. కలువక కల్చినట్లు తమకం బెద లేకయుఁ గల్గినట్లు...తా నొరుఁ గల్వమి నేర్పు వేశ్యకున్. కు. సం. ౭. ౧౮౨.

గీ. ... కలిచె నా నలరు వలచె, ననుట...ఆం. భా. ౩. ౯౬. ('కలచె' అపముద్రితము.)

జ: కలుపు².

కలుజే(ల్జే)వ్వి=కలజేవ్వి. వి. (కలు² + జువ్వి.) కూటపర్కటి, కొండజువ్వి.

గీ ... ప్లక్షసంజ్ఞ,నివ్వటిలు జువ్వి యనఁ గలుజువ్వి యనఁగఁ, గూటపర్కటి యగును ... ఆం. భా. ౨. ౮౮.

ఉ. ... నో,ళ్లువ్విళులూరఁ ప్రేల్చి చము రట్టి పడం గలుకుట్లు గాల్చి క,ల్జువ్వులనీడ నొక్కపరిశుద్ధశిలాతలభూమి నందలున్. కాశ. ౩. ౫౦.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. కలుజువ్వి వావిలి గండువావిలి యేఱుమద్ది మద్దియును...హంస. ౪. ౧౧.

కలుపు¹(ల్పు). స. క్రి. (√ కలియు) చేర్చు, కూర్చు.

గీ. అఖిలలోకైకనాథ నీయట్టిరూప, విక్రమౌదార్యశౌర్యవివేకనిలయు, నొకకుమారుని దయచేసి యుర్విలోనఁ, గడుపు చల్లనికాంతలఁ గలుపు నన్ను. ఉ.హరి. ౨. ౭౫.

సీ. సంప్రణయక్రోధజంపతినివహంబుఁ గలుప వచ్చినచెలికాఁ డనంగ. గీ...వ,సంత మేతెంచె సంతతోత్సవ మెలర్ప. విక్ర. ౫. ౩.

వి. ౧. కలయిక.

సీ. సితభానుఁ డాచార్యుచిగురాకుఁబోఁడిపైఁ గన్నువైచిన కన్నెకలుపుమరులు. నైష. ౭. ౧౫౧. (కన్నెకలుపు=ప్రథమసంగమము.)

౨. పైరుమున్నగువానిలోఁ గలిసి మొలచినగడ్డి, మొ.

గీ. మెలపుతోఁ జెట్లపాదులకలుపు దీయు, నెమ్మి దోహదధూపధూమమ్ము లిడును. నైజ. ౨. ౧౨౧.

సీ. పైరు మునుఁగ గాద బలిసినచేలలోఁ దెరలక కలుపులు దీసి తీసి. ఉ. హరిశ్చ. ౪. ౧౩.

సీ. ... కలుపు నాఁ బెరుఁగుచు గాద మొప్ప. ఆం. భా. ౩. ౫౧.

౩. దధి, పెరుఁగు; మిశ్రదధి.

క. కలు పనఁ బేరగు దధికిన్. ఆం.సం.నానా. ౧.

గీ...కలు పన, మిశ్రదధి యొప్పు... ఆం. భా. ౨. ౨౫౯.

కలిపికొను=చేర్చుకొను.

వ. ...ధర్మంబులు దేటపడ ననుగ్రహించుచుం బుయిలోట వాపి నన్నుం గలిపికొని కృపకు భాజనంబుగాఁ జేయుటం జేసి కొంకక యింకను నడిగెదను...భార. అను. ౩. ౨.

కలుపు²(ల్పు). వి. (√కలఁచే) మోహము,వలపు.

సీ. కరమర్థి నినుఁ జూచి కనుకలిఁ గలిచినపడఁతులకల్పు నిష్ఫలము గాఁగ. కు. సం. ౫. ౫౫౩.

కలుపు(ల్పు)ఁగోలు. వి.(√కలుపు¹)మైత్రి,ఐకమత్యము.

మ. నవపుంజుట్టము లెందఱేని గల రింటన్ వారు మాకై చలం,బునఁ బోరాడుదు రట్టివారలకుఁ గల్పుంగోలుఁ బుట్టింప నిం,పున మన్నింపవె నిత్యవైరము మృగంబు ల్మాని మేల్పొంద మ,న్ననఁ గావించినమంత్ర మైన మణియైనన్ మూలికైన న్మసీ.చంద్రా.౩.౧౦౯.

కలుపుఁగోలుతనము. వి.(√కలుపుఁగోలు) ఐకమత్యము.

వ. ... నటత్తటిద్వల్లీమతల్లియుంబోలె నుల్లసిల్లియల్లిబిల్లిఁ దెచ్చికోలువలపు దెలుపుకలుపుఁగోలుతనంబులు సలుపుచు నిట్లనియె.రామా. ౫.౧౩౪.(ఐకమత్యపుఁజేష్టలు అని భావము)

కలుము. వి. కలుషగంధము.

ఆ. కలుము నాఁగఁ గలుషగంధ మభవ.ఆం.భా. ౧. ౧౦౬.

కలువ(ల్వ). వి. (సం.కైరవమ్. క.కలువె.) ఉత్పలము, కువలయము.

సీ.సొగసువాలు మెఱుంగుఁజూపులాశావీథికలఁ గల్వవిరిమేలుక ట్లమర్ప. ఉ. రా. ౨.౧౨౪. నైష. ౩. ౧౬౬. ఆం. భా. ౧. ౧౬౪.

జ: కలువకంటి, కలువగొంగ,కలువచెలి, కలువడము, కలువఱేకు, కలువలదొర, కలువవిందు, కలువవిల్తుఁడు.

కలువ(ల్వ)కంటి. వి. (√కలువ.) కలువలవంటి కన్నులు గలయాఁడుది, కువలయాక్షి; స్త్రీ.

సీ. చెవిలోనఁ బాఱంగఁ జిమ్మె గొజ్జఁగనీటఁ గాలభైరవు నొక్క కలువకంటి. భీమ. ౫.౧౧౩.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గీ. పుడమిలోపల మగవాఁడు పూని తనకుఁ,గోర్కి యగుకల్వకంటిఁ గైకొనుచు నుండు. నీలా. ౨. ౭౭.

కలువగొంగ. వి. (కలువ+గొంగ) -కలువలకు శత్రువు-సూర్యుఁడు.

సీ. కలువగొంగకు లేనిబలువగం గనుజీనివలువ రింగులు పైని గలుగువాని. ప్రబంధ. ౮౦౨.

ఇట్లే: కలువ(ల)దాయ, మొ.

సీ...కలువదాయ,కూనతూపేసి...అచ్చ.రా. యు.౨౪౮.(కలువదాయకూనతూపు=యామ్యాస్త్రము.)అచ్చ. రా. యు. ౭౯.

కలువచెలి. వి. (కలువ+చెలి.) కుముదబాంధవుఁడు, చంద్రుఁడు.

గీ. కలువచెలియును బూవుదండలును మంచి, గంధమును గేళిసౌధంబుఁ గలికిమోముఁ,గాముకునకు వికారంబు గలుగఁజేయు. భర్తృ. ౨. ౮౯.

ఇట్లే: కలువలయనుఁగు, మొ.

గీ. కలువలయనుంగు దూర్పుగుబ్బలిని బొడమె. అచ్చ. రా. అయో. ౧౮.

గీ. ...కల్వలయనుంగు. అచ్చ. రా. బాల.౯౪.

కలువలచెలిరేక=చంద్రరేఖ.

ద్వి. కలువలచెలిరేక కనకశలాక, తలిరులేమొక్క మేల్ తళుకులచుక్క. మృ.వి. ౨.౬౩.

కలువ(ల్వ)డము¹. వి. (కలువ+వడము-సం.కైరవపటః. త.కలువటమ్.) ఉత్సవాదులందు ధ్వజస్తంభాదులకు వ్రేలఁగట్టెడుకలువపూదండ,ప్రాలంబమాలిక.

ద్వి. విరులచప్పరములు విరచించువారు, పురవీథిఁ గేతనంబులు నిల్పువారు, కలువడంబులు మేలుగాఁ గట్టువారు. రం.రా. అయో. ౮౮ పా.

ద్వి. కలువడంబులు గట్టి కాంచనదండ, కలితపతాకలు గ్రందుగా నెత్తి. ద్వి. హరిశ్చ. ౨౮౪౯పం.

కలువ(ల్వ)డము². వి. వితానము, మేలుకట్టు.

గీ. కలువడము చందువా మేలుకట్టనంగ, నతిశయిల్లు వితానాహ్వయములు సాంబ. సాం. ని. మాన. ౧౯.

కలువ(ల్వ)ము. వి. మందు నూఱెడిరాయి. (శ.ర)

కలువ(ల్వ)ఱేకు. వి. (√కలువ) కువలయదళము.

సీ. కలువఱేకులయేపు ఖంజనంబులరూపు నిరసించువాల్చూపునీటుదాని. ఉ. రా. ౨. ౨౬౬.

(బ)పిఱుఁదులమీఁది నఖక్షతములు, ఉత్పలపత్రములు.

సీ. ...పిఱుందుపైఁ గానుపించిన యావికల్వఱేకు,లనఁగ నెసఁగు...వేంక. మాన. ౭౫.

కలువలదొర. వి. (కలువలు+దొర) చంద్రుఁడు.

క. కనికరము లేక తనచక్కనికరముల గాసిఁ బెట్టెఁ గలువలదొర...రా. వి. ౪. ౪౪.

ఇట్లే:-కలువలరాయఁడు, మొ.ఉ.రా.౭.౩౫౬.

కలువఱేఁడు. దశా. ౨. ౩౦౨.

కల్వలసామి. ముకుంద. ౨. ౧౮౩.

కలువలఱేనితోడు=లక్ష్మి. ఆం. భా. ౧.౪౧.

కల్వరారాయి=చంద్రకాంతశిల. అచ్చ. రా. బాల. ౨౧౪.

కలువ(ల)విందు. వి. (కలువ + విందు) కుముదబాంధవుఁడు, చంద్రుఁడు.

గీ. గరముతోఁబుట్టువగుటనో కలువవిందు, కందు దనయందుఁ దాల్చె లక్ష్మణకుమార. రామా. ౬. ౩౦. విక్ర. ౭. ౧౦౨.

కలువవిల్తుఁడు. వి. (√కలువ) పుష్పధన్వుఁడు, మన్మథుఁడు. సానందో. ౫. ౯౧ పా.

కలుషము. సం. విణ. (అ.ఆ.అ.) ౧. ఆవిలము, కలఁగఁబాఱినది. ౨. మలినము. ౩. గర్హితము, నిందితము. ౪. అసమర్థము, చాలనిది. ౫. కృష్ణము, నల్ల

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నిది. వి.అ.పుం. ౧.మహిషము, దున్నపోతు. ౨. నలుపు. (కే.ని.)న. ౧. ముఱికి, మాలిన్యము. ౨. పాపము.

కలుషించే. సం. అ. క్రి. కలఁగఁబాఱు, కలఁత నొందు; కోపించు.

సీ. ... బ్రహ్మఋషుల నేడ్వుర సృజియించి వారిఁ, గని నన్నుఁబూజింపుఁడనిన నాసంయము లాత్మలోపలఁ బరమాత్ముఁ గొలువఁ, గలుషించి వైకారికస్వరూపుఁడు పద్మజన్ముండు మద్వ్యభిచారకారు.గీ.లారకాన దురాచారులారకాన,కితవకృత్యంబు లిట్లు చేసితిరి మీరు,బ్రహ్మవిజ్ఞానగర్వంబు పదటిపాలు, గావలయు నంచు ఘోరంబుగా శపించె. వరాహ. ౫. ౫౨.

కలుషితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కలఁగఁబాఱినది, కలఁగినది. ౨. పాపయుక్తము.

కలుసుఁగూర. వి. (కలుసు + కూర) అనుకుగా వండినకూర.

సీ. కలుసుఁగూరలును బజ్జులుఁ దియ్యచేరులుఁ బంచదారలు నానవాలు జున్ను. జై. భా. ౩. ౫౦. (శ.ర. పా.'పులుసుఁగూర' ముద్రి. పా.)

కల్కనము. సం. వి. అ. న. శఠత్వము.

కల్కఫలము. సం. వి. అ. పుం. దానిమ్మɨ.

కల్కము. సం. విణ. (అ. ఆ. అ.) పాపి, దుష్టము. వి. అ. పుం. న. ౧. దంభము, కపటము. ౨. పాపము. ౩. విష్ఠ, పురీషము. ౪. కిట్టము, గులిమి మొదలగు దేహమలము. ౫. నెయ్యి నూనె లోనగువానిని కాఁచి పక్వము సేయునపుడు వానియందు వైచెడుఓషధిద్రవ్యవిశేషము; నెయ్యి నూనె లోనగువానియందు అడుగున నిలిచినమడ్డి. ౬. ముఱికి. ౭. తురుష్క మనెడుగంధద్రవ్యము. ౮. చూర్ణము, పొడి.౯.విభీతకము, తాండ్రɨ.

కల్కి. సం. విణ. (న్. నీ. న్.) కల్కముకలది.వి. న్,ఇ. పుం. విష్ణుదేవునిపదియవయవతారము.

కల్జే. వి. కంసాలి, వడ్రంగి, మొ.

సీ. వ్యాపారివిత్తంబు వారకాంతలపాలు కల్జివిత్తము రుంజకానిపాలు. రామలిం. ౨౩.

కల్పకము. సం.వి.అ.పుం. ౧=కల్పము.౨.కచ్చూరము,కచోరముɨ. ౩. కల్పవృక్షము.

కల్పకారుఁడు. సం. వి. అ. పుం. ౧. కల్పసూత్రకారుఁడు(కాత్యాయనాశ్వలాయనాది).౨.మంగలి. (వాచ.)

కల్పకుఁడు. సం. విణ. (అ.ల్పికా.అ.)౧.కల్పించువాఁడు, రచించువాఁడు. ౨. ఆరోపించువాఁడు. వి. అ. పుం. మంగలి, నాపితుఁడు.

కల్పన. సం. వి. ఆ. స్త్రీ. ౧. నిర్ణయము, ఏర్పాటు. ౨. రచన; చేఁత, చేయుట. ౩. కైసేఁత, అలంకరించుట. ౪. ఆరోపణము, లేనిది మోపుట. ౫. లేనిది నిర్మించుట, క్రొత్తగాఁ గలిగించుట. ౬. ఊహ, భావన. ౭. (న్యాయ) వ్యతిరేకవ్యాప్తిజ్ఞానాధీన మగుఅనుమాన భేదము. ౮. (మీమాంస)అర్థాపత్తి యనుప్రమాణవిశేషము.౯.ఎక్కుటకై ఏనుఁగు నాయితము సేయుట.

కల్పనము. వి. కలాఁపి, కలయంపి.

సీ. పూనీరు కలువపుప్పొళ్లను దంపించి నునుప్ర మీఅంగఁ గల్పనముఁ జల్లి. ల.వి. ౫. ౨౨.

కల్పనము. సం.వి. అ. న. ౧.ఏర్పాటు,నిర్ణయము. ౨. రచన;చేఁత, చేయుట. ౩. ఛేదనము,కత్తిరించుట. ౪. ఆరోపము,లేనిది మోపుట. ౫. సాలెవానిమగ్గము. (వై. ని.)

కల్పని. సం. వి. ఈ. స్త్రీ-కత్తిరించుసాధనము-కత్తెర.

కల్పనీయము. సం=కల్ప్యము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కల్పనుఁడు. సం. వి. అ. పుం. ప్రపౌత్రునియొక్క ప్రపౌత్రుఁడు. (వై.ని.)

కల్పపాలుఁడు. సం. వి. అ. పుం. శౌండికుఁడు,గవుండ్లవాఁడు. (హలా. ని.)

కల్పమానము. సం.విణ. (అ.ఆ.అ.) కల్పించుచున్నది.

కల్పము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ఉచితము, తగినది. ౨. సమర్థము, ఓపినది, చాలినది. ౩. ఈషదసమాప్తిని సూచించును. (ఉదా: విద్వత్కల్పుఁడు=పూర్ణముగా విద్వాంసుఁడు కానివాఁడు. ప్రభాతకల్పము, ద్వీపకల్పము, మొ- ఇది యీయర్థమున ప్రత్యయము.) వి.అ.పుం.౧. న్యాయము.౨. వికల్పము,పక్షాంతరము. ౩.విధి. ౪. వైదికవిధానములను దెలుపుశాస్త్రభేదము. (ఇది ఆశ్వలాయనాపస్తంబబోధాయనకాత్యాయనాదిసూత్రరూపముగా నుండునొక వేదాంగము.) ౫. సంకల్పము, ఉద్దేశము. ౬. ప్రళయము. ౭. బ్రహ్మదినము. (మనుష్యమానమున నాలుగుయుగములును వేయిమాఱులు తిరిగి వచ్చినచో బ్రహ్మ కొకపగలు అగును. బ్రహ్మయొక్క దివాభాగమున జగత్తు చేష్టాయుక్త మగును. అతని రాత్రిభాగమున జగత్తు నిశ్చేష్టమై యుండును.) ౮. విభీతకము, తాండ్రకీ. ౯. కల్పవృక్షము. ౧౦. మద్యవిశేషము.

కల్పయత్. సం. శత్రు. కల్పించుచున్న.

కల్పయిత. సం=కల్పిత.

కల్పయితవ్యము. సం=కల్పితవ్యము.

కల్పలత. సం. వి. ఆ. స్త్రీ. కల్పవృక్షము.

కల్పవృక్షము. సం.వి. అ.పుం. ౧. కోరినవస్తువు లిచ్చెడిదేవవృక్షసామాన్యము, వేల్పుమ్రాను.
శ్లో ...కల్పద్రుమాణామివపారిజాతః.సం.రఘు. ౬. ౬.
౨. దేవవృక్షవిశేషము (ఇవి అయిదు:-మందారము,పారిజాతము,సంతానము,కల్పవృక్షము,హరిచందనము)-ఇట్లే: కల్పతరువు, మొ.

కల్పాంతము. సం. వి. అ. పుం ప్రళయము,త్రుంగుడు.

కల్పి. సం.విణ. (న్.నీ.న్.) ౧.రచించువాఁడు.౨. ఆరోపించువాఁడు. వి. న్. పుం. మంగలవాఁడు.

కల్పించే. సం. స. క్రి. ౧. సృజించు.

గీ. బహుళజలమధ్యమునఁ జెనుఁబాఁపపాన్పు,
పై రజశ్శక్తి గైకొని పవ్వళించి, లీల నఖిల
లోకములు గల్పించు వినయ,ధుర్య నారా
యణాఖ్యచతుర్థమూర్తి. మార్క. ౧. ౧౧౫.

౨. రచించు. (శ. ర.) ౩. (లేనిది) కలిగించు, పుట్టించు.
(వ్యవ) ఇది కల్పించినకథ కాని నిజమైనది కాదు.

కల్పిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ)=కల్పకుఁడు.

కల్పితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. రచితము; చేయఁబడినది. ౨. వ్యంజితము, స్ఫుటపఱుపఁబడినది. ౩. ఆరోపింపఁబడినది, కల్పనచేయఁబడినది. వి. అ. పుం. ఎక్కుటకు ఆయత్తము చేయఁబడినయేనుఁగు.

కల్పితవ్యము. సం=కల్ప్యము.

కల్ప్యమానము. సం. విణ. (అ. ఆ. అ.) కల్పింపఁబడుచున్నది.

కల్ప్యము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. రచింపఁదగినది. ౨. ఆరోపింపఁదగినది. ౩.అనుష్ఠింపఁదగినది.

కల్మషము. సం.విణ. (అ.ఆ.అ.)౧.పాపముగలది. ౨. మలినము, ముఱికిగలది. వి. అ. పుం. న. ౧. పాపము. ౨. హస్తపుచ్ఛము, మనికట్టుక్రింది చేయి. ౩. మాలిన్యము.౪. మడ్డి మొదలగుమలినపదార్థము. పుం. నరకభేదము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కల్మాషకంఠుఁడు. సం. వి. అ. పుం. ఈశ్వరుఁడు.

కల్మాషపాదుఁడు. సం. వి. అ. పుం. ఒకరాజు.

కల్మాషము. సం. విశ. (అ. ఈ. అ.) ౧. చిత్రవర్ణముకలది.(అమరము-నలుపు తెలుపు కలిసినవన్నె గలది. వై.ని.)౨. నల్లనిది.వి. అ. పుం. ౧.చిత్రవర్ణము.(అమరము-నలుపు కలిసిన తెలుపు. వై.ని.) ౨. నలుపు. ౩. గంధశాలి, ఒకజాతివరిగింజ.

కల్మాషి. సం. వి. ఈ. స్త్రీ-నల్లనిది-యమునానది.

కల్మాషుఁడు. సం. వి. అ. పుం. రాక్షసుఁడు.

కల్య. సం. వి. ఆ. స్త్రీ. ౧. సుర, మద్యము. ౨. హరీతకి, కరకగింజ.

కల్యజగ్ధి. సం.వి.ఇ.స్త్రీ. ౧. ప్రాతఃకాలమున భుజించుట. ౨. ప్రాతరాశము, చలిది.

ఇట్లే:- కల్యాశము, మొ.

కల్యము. సం.విశ.(అ.ఆ.అ.) ౧.రోగము లేనిది,నిరామయము. ౨. సజ్జము,ఆయిత మైనది, సిద్ధ మైనది. ౩. సమర్థము, నేర్పరి. ౪. ఉపాయము కలది. (మాట) ౫. శుభమైనది.(మాట) ౬. ఏడమూకము, చెవిటిమూఁగ.వి.అ.న. ౧.ప్రత్యూషము, వేకువ.౨. నిన్న. (కే.ని.) ౩. (జ్యోతి)లగ్నము. ౪. మధువు, కల్లు.

కల్యవర్తము. సం.వి.అ.పుం. ప్రాతరాశము.(త్రిని)

కల్యాణబీజము. సం.వి.అ.న. మసూరము,చిఱుసెనగగింజ. (రాజని.)

కల్యాణము. సం. విశ. (అ. ఈ. అ.) ౧. అక్షయము, నాశము లేనిది. ౨. శుభయుక్తము;శుభకరము.వి.అ.న. ౧.ఉత్సవము, పండుగు. ౨. బంగారు. ౩. శుభము, మంగళము; వివాహము.

శా. ... రుక్మిణీ,కల్యాణంబు వినంగ నాకు మదిలోఁ గౌతూహలం బయ్యెడిన్. భాగ. ౧౦ పూ.౧౬౯౨. (రుక్మిణీకల్యాణంబు=రుక్మిణీ వివాహకథ అని భావము.)

కల్యాణ మగు=పెండ్లియాడు.

గీ. అంబమాంబికఁ గల్యాణ మైననాఁడె, వాసి గలకీర్తిలక్ష్మికి సేసవెట్టె.పాండు.౧.౪౧.

కల్యాణి. సం.విశ.(న్.నీ.న్.) కల్యాణము గలది.వి. ఈ.స్త్రీ. ౧.మాషపర్ణి,కారుమినుముగింజ. ౨.గోవు. ౩. (సంగీ)రాగభేదము. ౪.భూమి. ౫.పార్వతి.

కల్యాణిక. సం.వి.ఆ.స్త్రీ. మనశ్శిల,మణిసిల.

కల్యాణిని. సం.వి.ఈ.స్త్రీ.బల,ముత్తవపులగముగింజ.

కల్యా(ల్య)పాలుఁడు. సం.వి.అ.పుం. శౌండికుఁడు, గవుండ్లవాఁడు.

కల్ల. వి. (క.కళ్. త.కళ్లమ్.) ౧.అసత్యము,అనృతవచనము.

ఆ.వె. జల్లి బురుడ బొంకు పొల్లు దబ్బఱ కల్ల,దబ్బు తక్కు టక్కు తవిలి తవిలి, తసుకు నసుకు దుద్దు తటవట తవతవ, సట హుళిక్కి నానసత్య మభవ. ఆం. భా. ౧. ౧౧౬.

౨. తప్పు, నేరము, అపరాధము.

మత్తకోకిల. కల్ల లే దని విన్నవించుట గాదు వల్లభ యీతనిం, బ్రల్లదుం డెగఁ జూచి లేని ...మా, తల్లిదండ్రులు పుత్రశోకము దాల్చి చిక్కెదు రీశ్వరా. భాగ. ౧౦ పూ. ౧౮౬౮.

గీ. కాశికాపట్టనద్రోహిఁ గావు మభవ, విశ్వపతి దూషితునిఁ బ్రోవు విశ్వనాథ, కల్ల చేసితిరక్షింపు కాలకంఠ, యనుచుఁ బ్రార్థించు భీమనాయకునిఁ దపసి. భీమ. ౩. ౧౯౩.

౩. పరుషవచనము.

సీ. తనతల్లి విసివి నిన్నను గొన్ని కల్ల లాడుటయు నే వెళ్లిపోవుటయుఁ గలదు.పరమ.౩.౨౯౮.

౪. భంగము, హాని.

వ. ఈధర్మానకు ఎవ్వరు కల్ల తలంచినాను పంచమహాపాతకాలు చేసినదోషమును పొందుదురు: ౧౨౯౩. గు. జి.అమీనాబాదుశాసనము. (యముఁడు తనకింకరులతో నన్నమాట.)గీ.కేశినాశ గిరీశ లక్ష్మీపతి త్రిపు,రారి వసుదేవసూ

నుఁడ త్ర్యక్షు యనుచు, జపము సేయుచు రె
వ్వ రావిపులపుణ్య,ఘనులఁ గదిసినప్పుడ మీ
కుఁ గల్ల వచ్చు. కాశీ. ౩. ౧౬౧.

౫. తోఁట లోనగువాని వెలుగు, కట్టువ.
సీ. ... ప్రాచీనసంజ్ఞలు పరఁగుచుండు. గీ. వెలు
గు కల్ల యనంగను ...ఆం. భా. ౨.౧౨.

విణ. ౧. అసత్యమైనది, అనృతమైనది.
మ. గుణమా సెబ్ర వివేకమా నహి మనోగూఢత్వ
మా లేదు భా,షణమా కల్ల విచారమా తవళి
వంశాచారమా నాస్తి...హంస. ౫. ౧౧౧.
సీ. పాలు పిండని గొడ్డుబఱ్ఱె కాన్పులు మెండు కల్ల
పసిండికిఁ గాంతి మెండు. వేణు. ౧౭.

౨. పరుషము. (శ. ర.) ౩. మాయాకల్పితము;
మాయావి.
ఆ. పునుకతాల్పువిల్లు ముని మెఁ దాటకఁ జంపె,
ఖరునిఁ దేర్చె వాలిఁ గడవఁబనిచెఁ, గల్లజిం
కఁ ద్రుంచె గండగొడ్డలితాల్పు,గరువ మడఁ
చె నతనికడిమి యనదె. అచ్చ. రా. యు.
౫౭.
క. విను మేము కల్లసారెలు, గొని కపటపునెత్త
మాడుకుశలతఁ గాదొ,ప్పనివారి నేపడంచు
ట, ఘనబాహుస్వైర కేళిఁ గాని దురాత్మా.
భార. శల్యా. ౨. ౨౮౧.
ఆ. అపుడు మొసలి వేల్పుటతివయై తనతోంటి,
కతయు నచట నున్న కల్లతపసి, తెఱఁగు నత
నితోడ నెఱిఁగించి పసిఁడి తే,రెక్కి వేల్పు
ప్రోలి కేఁగె నంత. అచ్చ. రా. యు. ౪౧౮.

కల్లవెల్లి యగు=చెల్లాచెదరగు.
(రతివిలాపము.) గీ. అరితి కాఁ డైనపూవిల్తు న
ట్టె కొట్టి,కల్లవెల్లిగఁ జేసె నాకాఁపురంబు.
పార్వ. ౩. ౧౧౮.
ద్వి. ఎదురను బసి గుజ్జు మేనుంగు బండి, యది
యేమి సోద్దెమో కదియంగ వెఱచు, నల్లంతఁ
బొడగని చల్లన నవసి,కల్లవెల్లై పాఱు ...
బస. పు. ౪. ౩౪ పం.

జ: కల్లతనము, కల్లరి, కల్లరితనము, కల్లరీఁడు,క
ల్లరుజు, కల్లవాఁపు, కల్లవాటు, కల్లసేయు.

కల్లతనము. వి.(కల్ల+తనము)౧.వంచన, మోసము.
ఉ. కల్లతనంబు గాక పొడగట్టినపూర్వపురీతి
నేఁడు నా,యుల్లమునందు నుండుము...
భాగ. ౬. ౫.
ఉ. గట్టివచేఁతలుం బసులుఁ గల్లతనంబులు నీవు
పుట్టఁగాఁ, బుట్టినవి...పారి. ౧. ౧౨౭.

౨. నేరము, తప్పు, అపరాధము.
గీ. అధిప సంకల్పవైషమ్య మగుటఁ జేసి, హోత
కల్లతనంబున నువిద గలిగె,నైనఁ గలిగింతు నీ
కుఁ బ్రియాత్మజునిని,నీవు మెచ్చంగఁ జూడు
నా నేర్పుబలిమి. భాగ. ౯. ౧౪.
ద్వి. నృపునితో నొండును రెండుగాఁ జెప్పి, క
పట మేర్పడఁ బెట్టి కల్లతనంబు, నీమీఁద
మోపుట నిక్కంబు...నవనాథ.౧.౫౫ పా.
౧౭ పం.

౩. దుశ్చేష్ట, చెడుతనము.
గీ. అన్న మీతండ్రి కోపగాఁ డౌనొ కాఁడొ,
యీవు పొనరించుదుర్వృత్త మెఱిఁగె నేని,
కల్లతనములు పలుమాఱుఁ గప్పిపుచ్చు, నట్టి
నామీఁదఁ జంపంగ నలుగకున్నె. కాశీ. ౪.
౯౦.
(మూలము:-ఆచ్ఛాదయామి తే నిత్యం పత్యు ర
గ్రే కుచేష్టితమ్.)
క. అల్లుండ్రఁ గూఁతు లందఱఁ, బొల్లమతిం బి
లిచి తెచ్చి పూజన లిడుచున్, గల్లతనంబున
దక్షుఁడు, చెల్లింపఁ దొణంగెఁ గ్రతువు శివ
రహితముగన్. వీర. ౧. ౯౭.

కల్లము. వి. ముప్పది రెండు విన్నాణములలో నొకటి,
మల్లబంధవిశేషము; రతిబంధవిశేషము.
సీ. కల్లంబు రాటంబు కత్తి కొక్కెస... గీ ...
నాఁగఁ జెన్నలరుచుండు, ముప్పదియు రెం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

డు విన్నాణములకుఁ జేళ్లు. ఆం. భా. ౨. ౨౦౯. ప్రబంధ.౭౭.(కర్లము అపముద్రి.)

సీ. మల్లవల్లభులట్ల మరుసాధనలపట్లఁ గల్లమ్ములకు వచ్చి కలిసి కలిసి. రాధికా. ౩.౧౩౮.

కల్లరి=కల్లరీఁడు. విణ. (కల్ల+అరి-త. కళ్లన్) ౧. అసత్యమాడునది.

సీ. తచ్చనగొండి పోతరకత్తె కల్లరి... చెన్న. ౨. ౨౪.

౨. అసత్యమైనది.

సీ. దొరలు గద్దింపఁ గల్లరివార్త నిజముగా నిర్వహింపని దేటినీటుకత్తె. శుక. ౧. ౫౫.

౩. వంచకుఁడు; మాయలాడు.

క. కల్లరితొలువేలుపుఱేఁ,డల్లనఁ జెఱవట్టి కొనుచు నరుగుచు నున్నాఁ,డు...అచ్చ. రా. ఆర. ౬౬.

క. వల్లభునిఁ బ్రోచురతిగతి, నెల్లప్పుడు ఱొమ్ముడించ కెంతయుఁ దమి న,ప్పల్లవమృదుపద పెనుపఁగఁ,గల్లరికృష్ణుండు దానిఁ గని మఱి సొక్కెన్. దశా. ౭. ౧౭౯.

౪. దుష్టుఁడు; దుష్టురాలు.

ఆ. మంచివారి కెల్ల మంగళప్రద లయ్యుఁ,గల్లరులకు మేలు గానియట్టి,తనువు లెన్నియైనఁ దాల్చి...భాగ. ౧౦ పూ. ౯౩.

క. అల్లద తాటక యనియెడు,కల్లరిరాకాసి పొగరు గదురఁగ వచ్చెన్...అచ్చ. రా. బాల. ౧౧౨.

౫. తప్పు చేసినవాఁడు, అపరాధి.

చ. నృపతికుమార లోకమున నీసరిచక్కనివారు లేరు నీ,విపు డటు పోయినప్పుడె పయిం బడి ని న్వలవంతఁ బట్టు న,చ్చపలమృగాక్షి నీ వది పొసంగక వచ్చితి వేని రాజుతోఁ, గపటము గాఁగఁ జెప్పి నినుఁ గల్లరిఁ జేయుఁ జుమీ నిజంబుగన్. సారంగ. ౨. ౧౫.

గీ. తల్లి నామీఁద నటు లేనితప్పు మోపె, నఁట యలయనుంగుఁదండ్రి దా నదియ నిశ్చ,యంబు సేసె నఁట యిఁకఁ గా దన్నఁ బోనె,యేని నన నేల కల్లరి నేనె యగుదు. సారంగ. ౨. ౨౮౩.

౬. గద్దఱి, దిట్ట.

ఉ. మెల్లన వేఁటవేఁపులగమిం బడి నల్గులఁ జంప నేర్పితిం,గల్లరి యయ్యె నిప్పు డిది కానలఁ బందుల వేరువి త్తనన్. చంద్రా. ౨. ౮౪.

కల్లరితనము. వి. (√కల్లరి)కల్లరియొక్కభావము. (సాహసకృత్యము.)

సీ. కుంజరేంద్రంబుపైఁ గుప్పించుసింగంబుఁ గెల్లరే చని పండ్లు డుల్లఁ దన్ను. గీ. అధిప దేవరబంటు గన్నట్టిపట్టి,నిన్న పున్నమకై దేండ్లనిసువు సామి, వానికల్లరితనము లీశ్వరుఁడెఱుంగు, నీరు తటకాపడుదు రొక్కయింత గనిన. రా. వి. ౩. ౪౫.

కల్లరీఁడు=కల్లరి. (కల్లరి+ఈఁడు-స్వార్థమున) వి. (దొంగ.)

సీ. ... కల్లరీఁడు. గీ... తవళి మోసరి యనఁ జెల్లుఁ దస్కరునకు. సాం. ని. మాన. ౧౨.

కల్లరుజే. వి. (కల్ల+అరుజు) మత్స్యవిశేషము.

సీ.మిసి కల్లరుజు తేలుమీను...హంస.౪.౧౭౮. (బ్రౌ, శ. ర. పాఠములు.)

కల్లవాఁపు. వి. (కల్ల+వాఁపు) నొప్పి లేనివాఁపు, రోగవిశేషము.

ఆ. కల్లవాఁపు పసికిఁ గడు వచ్చె నేనియుఁ,జుట్టు వాఁత పెట్టు మట్టు గాను, కాఁగుగంజి పాలుఁ గలియంగఁ బోసియుఁ,బూయ వాఁపు మానిపోవుఁ బసికి. పశువైద్యశాస్త్రము. ౯౯.

కల్లవాటు. వి. (కల్ల+పాటు) కలఁత, కళవళము.

ద్వి. పెళ్లనుఱంతుల బెదరి యాపిట్ట, కల్లవాట

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

డర నాకాశంబు ముట్టె. ద్వి. సారంగ. ౧. ౧౧పా.౧౬పం. (ప్రయోగాంతరము లేదు.)

కల్లసేయు. స. క్రి. (కల్ల+చేయు) మోసపుచ్చు.

ద్వి. మాయకాఁ డేతెంచి మనలను గల్ల,సేయు చున్నాఁ డెడసేయక వీనిఁ, దెగటార్పుము ...ద్వి. హరిశ్చ. పూ. ౧౯-౪౩.

కల్లు^{1}=కలు^{1}. వి. (సం. కల్యమ్. ప్రా. కల్లం. క. కళ్లు. త. కళ్.) ౧. మద్యము, సుర.

ఉ. ఉత్పలగంధి నన్నుడుగు మొద్దను బంపుము కల్లు దేర...భార. విరా. ౨. ౯౩.

సీ. కల్లనంగ సురాఖ్య చెల్లుచు గైపు సారాయి సారా నాఁగ రహిఁ దనర్చుఁ. గీ.దద్విశేషంబు...ఆం.భా. ౨. ౩౦౩.

౨. మద్యవిశేషము.

ద్వి. సారాయి యొకయేఱు సరవిని బాఱెఁ,బాఱెఁ గల్లును నొక్కపావనతటిని. రం. రా. అయో. (శ. ర.)

కల్లటిక=సురాభాండము, కల్లుకుండ.

ఆ. కల్లటికకు భూతి గట్టిగాఁ బెట్టిన,నందులోని గదురు లడఁగనట్లు, మెడను ద్రాడు వేయ మెఱపుతో ద్విజుఁ డౌనె, విశ్వ...వేమన. ౩. ౧౭౦.

జ: కల్లుపెంట, కల్లువెల్లి.

కల్లు^{2}=కలు^{2}. వి. ఔ, అనా. (చూ. బడిగల్లు, సన్నికల్లు) ౧. ఱాయి.

గీ. గగనహరినీలశైలశృంగంబునుండి,దొర్లిపడెఁ బ్రొద్దు జేగుఱుఁగల్లువోలె. నైష. ౮. ౧౪౫. ఆం. భా. ౨. ౨౯.

౨. (బండి) కన్ను, (బండి) చక్రము.

వ. పరశురామదత్తం బయినభార్గవాస్త్రం బనుపేరిటిమహనీయసాధనం బప్పుడు రాధేయునకుం బ్రతిభాసింపకుండె డాపటికల్లు గ్రుంగినఁ దేరు ఘూర్ణిల్లె...భార. కర్ణ. ౩.౩౮౧.

క. శకటము హరి దన్నిన దివిఁ,బ్రకటంబై యెగసి యిరుసుభరమునఁ గండ్లున్, వికటంబుగ నేలం బడె...భాగ. ౧౦ పూ. ౨౪౧.

జ: కల్లుగాన్గు, కల్లుప్పు, కల్లువడు, కల్లేఱు.

కల్లుగాన్గు=కలుగానుఁగ. వి. (√కల్లు^{2})ఱాతిగానుఁగు.

సీ. కొండఱఁ గల్లుగాన్గులఁ బెట్టి రక్తముల్ బోరుకీలెడలంగఁ బొంక మఱఁచి. సానందో. ౩. ౪౭ పా.

కల్లుపెంట. వి. (√కల్లు^{1}) కల్లు అమ్మెడుచోటు. (శ. ర.)

కల్లుప్పు. వి. (కల్లు^{2}+ఉప్పు) ఱాతియుప్పు, సైంధవలవణము.

క. భల్లూకపురక్తముతోఁ,గల్లుప్పును శుంఠిపొడుము గఱదూపంబున్, నల్లని మేఁకల మూత్రము, తెల్లమ్ముగఁ బట్ట దొమ్మతెవులును మానున్. పశువైద్యశాస్త్రము. ౯.

కల్లువడు. అ. క్రి. (కల్లు^{2}+పడు) స్తంభించు, ఱాపడు.

వ. ...గుండె జల్లు మని కల్లువడి మునితల్లజుపదపల్లవంబులం ద్రెళ్లి యిట్లంటి...మనుచ. ౪. ౧౯.

క. భల్లం బొక్కటి వింటను, మెల్లన సంధించి నిలిచి మే నెంచి కిటిం,బెల్లులికిపడఁగ నేసినఁ, గల్లువడన్ లేచి యంతఁ గడువడితోడన్. భల్లా. ౨ ఆ. (ఇందు 'కల్లువడన్' అనుదానికి కర్త త న్నేసినబోయ-శ.ర.)

కల్లువెల్లి. వి. (√కల్లు^{1}) సురాసముద్రము.(చి.ని)

కల్లెడ. వి. తరంగము.

వ. గండశైలంబు లొండొండ గుభులు గుభుల్లనం డొల్లురభసంబున నభశ్చరులు తల్లడిల్లనెల్లెడలం బెల్లెగయుకల్లెడలును...శ్రీరం.౧. ౧౩౨. (ప్రయోగాంతరము కనఁబడలేదు.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కల్లెడు=కల్లేడు. వి. ఔ. ఒకానొకపిట్ట.

సీ. క్రైఁజుకక్కెర గువ్వ కల్లెడు కేరజ మాడెలు తోఁగ గిజిగాఁడు కొరడు. సుద. ౩. ౧౯౪.

కల్లెలుక(ల్క). వి. మూషికవిశేషము.(పొలములలో కలుఁగులయందుండెడుఎలుక - శ.ర.)

గీ. ఉడుము గరిమిడి కొక్కు దండడియు నెల్ల, యెలుక కల్లెల్క తఱుచును నేమిచెప్ప. మనుచ. ౪. ౨౫.

సీ. ... ఎలుక నా మూషకసామాన్యముగఁ జెలంగుఁ, గల్లెల్క యనఁగను వెల్లెలుక యనంగఁ జిట్టెల్క యనఁగను జెలఁగు నిట్లు, కొన్నితద్భేదముల్ ...ఆం.భా. ౨. ౮౬.

కల్లేడు=కల్లెడు. వి. ఔ. ఒకానొకపిట్ట.

సీ. గిజిగాఁడు లావుక కేర్జంబు పూరెడు కల్లేడు పొన్నంగి కొఁజు పికిలి...పార్వ. ౬. ౭౭.

సీ. ఱెక్కతాఁకున స్రుక్క నిక్కి ప్రక్కలు నొక్కు నుఱుక కల్లేటి నొక్కోరణంబు. మనుచ. ౪. ౫౮.

కల్లేఱు. వి. ఔ.(కల్లు^{2}+ఏఱు^{2}) వీరభద్రపర్వతపాదమూలమున పాఱెడియొకనది.

సీ. పాఱు నేశైలంబుపాదమూలంబునఁ గల్లేటితో వృద్ధగంగవారి. కాశీ. ౩. ౨౮.

కల్లోలము. సం. వి. అ. పుం. ౧. పెద్దయల. ౨. సంతోషము.

కల్లోలిని. సం. వి. ఈ. స్త్రీ-కల్లోలములు కలది-నది, ఏఱు.

సీ. గగనకల్లోలినీకల్లోలమాలికాహల్లీసకములతో నవఘుళించి. నైష. ౧. ౩౭.

కల్లోలుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) శత్రువు, పగవాఁడు.

కళ. వి. మూర్ఛ.

గీ. ధరము నీమీఁద నిడి వార్ధిఁ దరుచునపుడు, హరుని మెడ గండె హరియురం బండెఁ గెంపు, నమరసంఘము కళ నొందె నహహ తెలిసె, ఘనజగత్కుక్షి వగుటఁ గా కమఠపర్య. చంద్రా. ౧. ౭౪.

క. అలుగువగ చూపువేళం, దలతల మను నింత సోఁకిన న్మృగవానిం, గళ దాఁకఁ బెనఁగు నొకమొ, క్కలపుదొరకరాసి నీటుకత్తియ యగుటన్. కువల. ౨. ౧౩౯.

కళపట్టు=౧. మూర్ఛనొందు, సొమ్మసిల్లు.

వ. దనుజునిశిరోరుహంబులు వామహస్తంబునం జుట్టి పట్టి చరణంబులఁ గంఠంబు బిగియించినం గళవట్టి గ్రుడ్లు వెలికుఱికి కదల నేరక యున్నసమయంబున...వి. పు. ౭. ౨౧౦.

క. కళవట్టి పడినభీముఁడు, దెలిసెన్ హరికరుణనంత దేవుఁడ నిన్నున్, దెలియక పోరితి నేరము, గల దనఁగా భీము సీరి గౌఁగిటఁ జేర్చెన్. దశా. ౯. ౧౬౦.

కళవాఱు=ఆశపడు.

సీ. మొగమోట యుడిగి సొమ్ములమీఁదఁ గళవాఱి వదలక యార్జించువారిఁ జూచి. విప్ర. ౪. ౧౬.(ప్రయోగాంతరము లేదు.)

కళ(ల). సం.వి.ఆ. స్త్రీ.౧.భాగము, పాలు, అంశము. ౨. చంద్రునిలోఁ బదునాఱవభాగము. ౩. ముప్పదికాష్ఠలకాలము. (కాష్ఠ=౧౮ ఱెప్పపాట్లకాలము.) ౪. రాశిచక్రమునందు ౨౧౬౦౦ భాగము, రాశిలో ౧౮౦౦ భాగము. ౫. శరీరమందలిసప్తధాతువులలో నేదే నొకటి. ౬. (ఛంద)ఏకమాత్రాత్మక మగులఘువర్ణము. ౭. మూలధనముమీఁద వచ్చువడ్డి. ౮. స్త్రీరజస్సు. ౯. నౌక, ఓడ. ౧౦. కపటము. ౧౧. గీతవాద్యాదిచతుష్షష్టికళలలో నేదే నొకటి. ౧౨. శిల్పము. ౧౩. మణిసిల. ౧౪. సంఖ్యానము, లెక్కించుట. ౧౫. (ఆంధ్రవ్యాక)ద్రుతప్రకృతికము కానిపదము.(ఉదా।- ఊరక, రాముఁడు, మొ.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కళం(లం)కితము. సం.విణ. (అ.ఆ.అ.) కలంకము కలదిగాఁ జేయఁబడినది.

కళ(ల)త్రము. సం.వి.అ.న.౧. పెండ్లాము.౨. శ్రోణి.౩.దుర్గస్థానము,కోట.౪.భగము,ఆఁడుగుఱి. (త్రి.ని.)౫.(జ్యోతి) లగ్నమునకుఏడవస్థానము.

కళపెళ. వి. ౧. నీరు మొదలగునవి కాఁగుట ఉడుకుటయందగుధ్వని కనుకరణము.

సీ. కాండముల్ చండమార్తాండతీవ్రకరాతపోద్వృత్తిఁ గళపెళ నుడుకుచుండ. శివధ. ౫. ౯౭.

సీ. కళపెళ నుడుకుచక్కనినూనియలు మీఁదఁ జిల్కఁ జెల్లునె మీకుఁ జెలియలార. నీలా. ౩. ౩౪.

౨. అఱచుటయందగుధ్వని కనుకరణము.

ద్వి. కాలాభ్రభూతముల్ కళపెళ నార్చు,పోలిక గర్జితంబులు మింటఁ బొదలె. అ.మ.క. ౨. ౮౦ పా. ౨౦ పం.

కళవరము. వి. మల్లబంధవిశేషము.

గీ.కళవరానకుఁ జొచ్చి డొక్కరము హత్తి. ఉ. హరి. ౩. ౬౯.(శ.ర,చి.ని,వీరేశ.పాఠములు)

కళవళపడు. అ.క్రి.(√కళవళము)౧.కలఁతపడు, క్షోభపడు.

క. ... నిక్కం,బీవిన్నప మన రామ,క్ష్మావల్లభుఁడాత్మలోనఁ గళవళపడుచున్. వైజ.భా. ౬. ౧౫౧.

౨. తొట్రుపడు.

క. పరబలుఁ డగుమనుమనుమని,శరసంభిన్నాంగులగుచు సమరవిముఖులై,హరిరాజముఁ గని పఱచెడు,కరిబృందము వోలెఁ జనిరి కళవళపడుచున్. భాగ. ౪. ౩౩౯.

క. లలితప్రియసంభోగా, కులవేషము చక్కదిద్దుకొన నెడ లేమిం,గళవళపడుచుఁ బ్రభావతి,యలుక సతర్క్యగతి వచ్చి రచటి కిరువురున్. ప్రభా. ౫. ౬౭.

కళవళపాటు. వి. (√కళవళపడు)కలఁత; తొట్రుపాటు.

చ. కళవళపాటుతోఁ జెలిమికత్తెల దూఱుచు ...నీలా. ౩. ౧౪.

చ. ... పంచితివేరఘురామచంద్ర మా,స్థలములకంచు మూఢులవిధంబున నేడ్చుచుఁ బోయి రెంతయున్, గళవళపాటుతోఁ గరుణగల్గినరాజును బాయఁ గూడునే. ఉ. రా. ౫. ౩౦౭.

కళవళమగు=కళవళపడు. అ.క్రి.(√కళవళము) (సంక్షోభించు, కలఁతపడు)

క. కులశైలంబులు వడఁకెను, గలఁగెఁ బయోధులు పయోజగర్భుఁడు సురలున్, దలఁకిరి మునులమనంబులు, గళవళమయ్యెన్ దదీయగర్వోద్ధతికిన్. నృసిం. ౪. ౧౩౯.

కళవళము,కలవలము. వి. (క.కళవళ.) ౧. వ్యాకులత్వము, క్షోభము.

గీ. ఇట్లు వర్తించియును నాతఁ డేమియందుఁ, గళవళముఁ జెందెఁ గూడుఁ గోకయును లేక. శుక. ౩. ౩౮౫.

క.అని యెంచ రానికోర్కులు,మనమునఁ దలపోసి భావమగ్నతచేతం, గనుమూయుఁ గలిసినట్టులు,గని సంతస మందుఁ దెలిసి కళవళ మందున్. విజ. వి. ౩. ౨౪.

చ. అలవిరివింటిదంట తదిలాధిపమోహము నెమ్మనంబునన్, గలవలమానభేదిమణికైశికఁ గెందలిరాకుముల్కులన్, గలవల మాన నూన్చెనలుకన్ నవసంగరముద్ర నిల్చి మం,గలవలమానమీనతిలకధ్వజశోభిమరుద్రథంబునన్. చంద్రి. ౪. ౧౫. చెన్న. ౨. ౬౧.

౨. సంభ్రమము, తొందర; తొట్రుపాటు.

క. పిలిచి ప్రతివచన మొదవమిఁ, గళవళమున నిల్లు సొచ్చి కాననచరు న,న్నెలవునఁ గానక

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నైప్యుఁడు, నలుమూలలు నెదకి నెమ్మనము దలఁ కొందన్. కాశీ. ౪. ౬౬.

వ...నవ్వుటాలకు వెనుకపాటునం గడిసి మునుంగు లెడలింప బెగడి కళవళంపుఁజూపుల వల్లభులం జూచి... మనుచ. ౩. ౨౯.

౩. నిద్ర మోహము మొదలగువానిచేఁ గలుగుకలవరింత.

సీ. కలవరిం పనఁగను గలవరింత యనంగఁ గలవరమనఁగను గళవళ మన,స్వప్నభాషణము గాజరుగుచుండును...ఆం. భా. ౧. ౧౮౨.

గీ. విరహవిభ్రాంతి నొక్కొక్కవేళయందుఁ, గళవళపువింతభాషలకతన నప్పు, డెవ్వఁడో యొక్కమాయావి యేఁగుదెంచె, నంతిపురమున కని లోఁగి రబ్జముఖులు. నైష.౩.౯౬.

జ: కళవళపడు, కళవళపాటు,కళవళమగు, కళవళించు.

కళవళించు. అ. క్రి. (√ కళవళము.) ౧. కలఁతపడు.

చ...నెట్టన తెగ నగ్గలించు నచటన్ జనులం బరికించు బుద్ధి మా,లిన వెస నెంతయుం గళవళించు మనోజవికారమగ్నుఁడై. భార. విరా. ౨. ౩౧.

వ. కళవళించు డెందమ్ములతో నందఱుఁ దరతరమ్ములై కూడి గోవిందుపిఱుందం దగిలి ... హరి. పూ. ౯. ౧౭౫.

౨. తొట్రుపాటు నొందు.

గీ. ముద్దుమోము లల్లార్చుచో మూఁపులందుఁ, గర్ణభూషణజాలంబు కళవళింప,మార్చి మార్చి చేతులవ్రేళ్ల మడఁచికొనుచు,నింక నెట్లమ్మ యంచు నయ్యింతు లేడ్వ. ఉ. హరి. ౪. ౨౭౬. (ఇట 'చలించు' అని భావము.)

౩. (కలఁతపడి) అఱచు.

సీ.... వానికాలివ్రే లొకనియంగంబు దాఁకెఁ, దాఁకిన వాఁడు దత్తఱపాటుతో మేలుకని మ్రుచ్చు మ్రుచ్చంచుఁ గళవళించె. కాశీ.౮. ౧౨౮.

కళవసము=కళాసము. వి. తోలు,చర్మము.

గీ. కళవసం బూడ జలకమండలువు వీడ,జడలు మహి జీర జపమాలసరము జాఱ, దర్భముడి వ్రేల...కుచల. ౨. ౩౫.

కళాంజి=కాళాంజి.వి. తమ్మపడిగము,తమ్మయుమిసెడుపాత్రము.

చ. ... వాలునుం, బలుక కళాంజి కుంచె యడపం బొకకొందఱు పూని కొల్వఁగన్.అహ. ౧. ౫౯.

కళాచిక. వి. తమ్మపడిగము, పతద్గ్రహము.

సీ. ... పరఁగుఁ గళాచిక పడిగ మనఁగఁ, గాళాంజి యనఁ బతద్గ్రాహిణి...ఆం. భా. ౨. ౧౬౯.

కళా(లా)దుఁడు. సం.వి.అ.పుం. ౧-నగలకొఱకిచ్చినబంగారములో కొంతభాగము నపహరించువాఁడు-స్వర్ణకారుఁడు,కమసాలి.(అమరము) ౨-దేవతలకు కళల నిచ్చువాఁడు-చంద్రుఁడు.

శా. ఈ వజ్జుండవు నీటఁ బుట్టితి సుమీ యే నంచు మోమోటపుం, ద్రోవ ల్సెప్పఁగ సిగ్గు గాదె మఱి నీతోఁబుట్టు శ్రీదేవిలీ,లావాసంబుసిరుల్హరింతు వనుచో నయ్యో కళాదుండు చే, తోవీథిన్ సహజాధనాపహరణోద్యోగంబు నెగ్గించునే. వసు. ౮. ౩౮. (ఇది రెండర్థములకు నుదాహరణము.)

కళా(లా)ధరుఁడు. సం.వి.అ.పుం. చంద్రుఁడు.

ఇశ్లే:- కళానిధి, మొ.

కళాయి. వి. (సం. కటాహః. క. కడాయి.) ౧.నీలిమందు మొదలైనవి కాఁచెడుగంగాళము.

ఉదా: నీలిమందుకళాయి, పులుసుకళాయి.

౨.ఇత్తడిపాత్రలు లోనగువానికి పూసెడుతగరము మొదలగువానిపూఁత.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉదా: మాయింట నాలుగుగిన్నెలకు కళాయి పెట్టించితిమి.

కళాసము=కళవసము.

ఉ. లాలనఁ గ్రొత్త బెబ్బులికళాసము వెట్టిరి యాసనంబుగా. నైష. ౬. ౧౧౫.

గీ. పులికళాసము కకపాల బూదిపూఁత, జడలుఁ బొత్తంబు రుదురక్కసరులు కావి, పుట్టములు లాతమును జోగిపట్టియయును, దనర నయ్యింతిఁ జేరి దీవన లిడుటయు. అచ్చ. రా. అర. ౫౩.

కళాసి^{1}. వి. నాట్యవిశేషము.
శ్రీరంగ. ౪. ౧౬౨.

జ: కళాసించు, కళాసిక.

కళా(లా)సి^{2}. వి. (హిం. ఖలాస్సి). ఓడమీఁదిపనివాఁడు. (శ. ర, వా.)

కళాసించే. అ. క్రి. (✓ కళాసి1). ౧. కళాసికచేయు.

వ...మత్తవనమయూరమత్తకాశిని సకలమధురకంఠకేకాగీతికావసానంబునం గళాసించె... కాశీ. ౩. ౨౩.

ద్వి. అలమహానటుఁడు సంధ్యాతాండవంబు, లలినటియించి కళాసించుగతిని. నవ. ౧౦౭పా. (బ్రౌ.)

౨. అలయు.

గీ. తొడల బెడఁగారు నునువల్వతోడ నపుడు, రతిఁ గళాసించి వచ్చినరమణ మెఱయఁ, గొలని వెలువడి వచ్చి రాజలలజముఖులు, వసుమతీనాయకానంగపతుల బలసి. విక్ర. ౫. ౬౧, ౪. ౨౨౬.

మ. తెలివిం గైకొని యొర్తు సాంగముగ నర్తించుచున్ గళాసించు ను,గ్మలి యొర్తొక్కతె వ్రాలు సోలములతోఁ గాదంబరీగోష్ఠిచేన్. కావ్యా. ౩. ౧౨౦.

కళాసిక. వి. (✓ కళాసి^{1}.) తాండవాదులచివరఁ గావించుకృత్యవిశేషము?

వ...విచ్ఛిన్నహారమండలం బగుసురతతాండవంబునకుం గళాసిక యగుపారవశ్యంబునం గుసుమకార్ముకనర్మకర్మకాండకేళీసమాపనాశర్మసారంబు సమసంవిభాగంబుగాఁ బంచికొని యనుభవించుచు...నైష. ౮. ౧౭౮.

సీ. శిఖి తాండవముకళాసికఁ జేసి సడలించెఁ గఱకుటీఁకలపేరికాసెబిగువు. పాండు. ౪. ౩౮.

కళి(లి)ంగ. సం. వి. ఆ. స్త్రీ. ఆఁడుది. (మే.ని.)

కళి(లి)ంగము. సం. వి. అ. పుం. ౧. ఒకానొకదేశము. ౨. ధూమ్యాటము, కూఁకటిమూఁగ యనెడుపక్షి. ౩. పూతికరంజము, నెమిలిఅడుగు§. ౪. కుటజము, కొండమల్లె§. ౫. శిరీషము, దిరిసెనము§. ౬. ప్లక్షము, జువ్వి§. ౭. కుటజఫలము, ఇంద్రయవము, కొడిసెకాయ.

(బ. కళింగలు) ఒకజాతివడ్లు.

వ. ... ఏడాకుమొలకలు గుజ్జురులు బిరుసులు జొన్నఁబ్రాలు చిన్నిచుక్కలు కళింగలు వంగవరులు జగన్నాథప్రియములు...ప్రబంధ. ౧౧౨.

కళింగుఁడు. సం. వి. అ. పుం. కళింగదేశపువాఁడు.

కళిందకన్య. సం. వి. ఆ. స్త్రీ.–కళిందపర్వతమునకు కన్యవంటిది, కళిందపర్వతమునఁ బుట్టినది – యమునానది.

ఇట్లే:– కళిందసుత, కళిందగిరిజ, మొ.

కళిందము. సం. వి. అ. పుం. ౧. యమునానది పుట్టినపర్వతము. ౨. విభీతకము, తాండ్ర, తాఁడి§.

కళుకు(ళ్కు). విణ. ప్రకాశము గలది, తళుకు గలది.

సీ. తలచూపి మోసులై త్రాసులై తళుకెక్కి నిక్కి నక్కులవలె నెరసి బెరసి, గెఱకట్టి కళుకులై కెరలి పోఁకంతలై వింతలై చెంతల విరివిఁ జెంది. నరస. ౫. ౧౧౩.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. పాలిండ్లు కెంగేలఁ బట్టనిచ్చిన మేటికళుకు
బంగరుగిండ్లు కానుకిత్తు. రసిక. ౫. ౧౮౨.

చ. కళుకుమెఱుంగుఁ గ్రొంబసిఁడికాంచికరైయె క
టిమించఁ జాలు...అనఁ గట్టిరి దివ్యదుకూల
మింతికిన్. వసు. ౫. ౧౧౩.

వి. ౧. కాంతి.

సీ. చిఱుతనవ్వులడాలు చేసున్నవలమునఁ గల
మురిపెమునకుఁ గళుకు నించ. ఘటికా. ౧. ౧౨౭.

క. పనిచినఁ గొందఱు నెలఁతలు, ననిచినసంతస
ముతోడ నగవు దొలంకన్, జని యుదిరిపైఁ
డికళుకుల, పని మెఱవడి నలరుగరుడపచ్చల
చవికెన్. యయా. ౪. ౭౬.

౨. కిరణము.

సీ. మినుకుతళుకు నిగ్గు మించు కళు కనంగఁ గిర
ణనామంబులై కెరలుచుండు. ఆం. భా. ౧. ౭౨.

౩. పక్షిభేదము.

సీ. కూఁకటికువ్వె కుటాక కళ్కు కరడు నల్లచ్చి
కాఁడును జల్లపిట్ట. గీ. యనఁగ నిట్లని పక్షిభే
దాఖ్య లలరు. ఆం. భా. ౨. ౯౭.

౪. పాడి.

లయవిభాతి...తక్కుం,గలమఃఖులకుం బసిఁడిక
ళుకులకు నీ డగుచు నెలయఁగఁ బరాగములు
... కళా. ౧. ౧౦. (శ. ర. పా.)

కళేబర. సం. వి. ఆ. స్త్రీ. శివశక్తులు తొమ్మండ్రలో
నొకతె. (శే. ని.)

కళే(లే)బరము. సం. వి. అ. న. ౧. దేహము, మే
ను. ౨. శవము. (శే. ని.)

కళ్యము=కళ్లెము.

సీ. కళ్యాలఁ బదిలంబు గాని గుఱ్ఱంబులఁ గ్రొత్త
ముట్టున కియ్యకొలుపువెరవు. భార. విరా.
౧. ౯౫.

సీ. కళ్యాలఁ దెగినసృక్వముల క్రొన్నెత్తురు లాన
నంబులకుఁ గెంపావహింప. కాశీ. ౩. ౧౧.

కళ్ల=కళ్లె. (చి. ని, శ. ర.)

గీ. పొగడమ్రాఁకుల మొదలను బుప్పగసము,దొరఁ
గి నెత్తావియందును నెరయ నొప్పెఁ,బూచు
కొఱకునై మున్నయింపులు దలిర్పఁ,గడఁగి
వనలక్ష్మి యుమిసినకళ్ల యనఁగ. నృసిం. ౨.
౬౯.

కళ్లము=కళ్లాము. వి. (సం. ఖలః. ప్రా. ఖలో. త.
కళం) ధాన్యము నూర్చెడుచోటు.

గీ...కళ్ల మనంగ ఖలాఖ్య నెలయు. ఆం.భా. ౨.
౨౩౩.

క. మిను కళ్లము తారలు చి,క్కినగింజలు పూర్ణ
తుహినకిరణుఁడు తూర్పె, త్తినకొలుచురాశి
గా లాం,ఛనము మషీరచితము ద్రచండము
దాల్చెన్. వరాహ. ౪. ౧౪౭.

గీ. సమ్మదదిదృక్షుఖస్థరక్షఃపిశాచ,పుంజ మహీభు
క్పతత్ర ప్రభంజనములు,సోఁక వెఱఁబాఱెఁ
గళ్లాన తూర్పవాత, ఘట్టనలఁ బొఱుపెనుఁ
బొల్లకట్టు పోలె. ఆము. ౪. ౧౩.

కళ్లాము=కళ్లము. (శ. ర.)

కళ్లి. వి. (బ్రా,చి.ని–క.త.కళ్లి.) జెముడు*.

ఉ. మామిడితోఁపునన్ దనరుమల్లిని భిల్లుఁడు
కళ్లిఁ జేర్చిన,ట్లామిషబుద్ధి వేఁపి యమరాల
యమాల్యము గాడు దార్చిన, ట్లామఘువాని
యాత్మపురి కాశ్రమధారణినుండి తెచ్చెదు,
ప్కామత నిల్పినట్టిమహికన్యను జూచె న
భూషణాకృతిన్. చం. రా. ౮. ౩౩.

శ్లో. మల్లీం చూతవనాదివ స్నుహివనే మ్లేచ్ఛేన
సంస్థాపితాం. సం. చం. రా. సుం. ౧౮.

కళ్లియము=కళ్లెము.

ఉ. కత్తులకళ్లియం బొరయఁగా సెలవుల్ దెగి క్ర

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మ్మునెత్తుటన్, జొత్తిలి నోర జొల్లలర ... కవిక. ౨. ౮౨. (శ. ర. పా.)

కల్లై(ల్లియ). వి. (ఇట్లు ఎవంతముగా ప్రా, చి. ని, వా.) శైత్యముచే గట్టిపడినయుమ్మి.

సీ...శ్లేష్మంబు వెలయుఁ గల్లై యనంగ... ఆం. భా. ౨. ౧౩౧.

సీ. కొమకొందు తెలినుర్వు లుమియుకల్లైలు గాఁగ...అచ్చ. రా. కిష్కిం. ౬౬.

కల్లైము=కల్లియము, కళ్యము. వి. (సం. ఖలీనం. ప్రా. ఖలీణం.) ఖలీనము.

సీ.ముక్కున నసియాడు ముసురుఁదామరతూఁడు ముత్యాలకల్లెంబుముసవు నెరప. దశా. ౨. ౬౬. ఉ. రా. ౨. ౩౩౧.

కవ. వి. ౧. జోడు, యుగళము.

ఉ...పైపయి విస్తరిల్లుక,న్నుంగవ యాక్రమించుకొనునో ముఖచంద్రు నటంచు...మనుచ. ౨. ౩౨. హర. ౩. ౪.

౨. జత, మిథునము.

క. హాటకకలశంబులకును, బాటి యగువఘాటి మెఱుఁగుఁబాలిండ్లు నిరా,ఘాటస్ఫురణప్రభ యను,నేటికిఁ జక్కవలకవ యయి విరాజిల్లెన్. నైష. ౨. ౧౮.

సీ. కలికిజక్కవపిట్టకవఁ గూర్ప విప్పంగఁ దరమైనకనుదోయి దయఁ దలిర్ప. గీ.అమరమాతకు శౌరి ప్రత్యక్ష మయ్యె. దశా. ౫. ౪౬. ఆం. భా. ౨. ౧౦౦.

౩. యమళము, ఒకతల్లి కించుమించుగా సమకాలమున జనించినశిశుద్వయము.

సీ. సల్లలితాశోకపల్లవంబులుఁ బాదపల్లవంబులు నొక్కతల్లిప్రజలొ, ప్రణయాతిశయమునఁ బాయనిజక్కవకవయు నెవ్వలిసన్నుఁగవయుఁ గవయొ. కు. సం. ౯. ౧౨.

(బ) ౧. నకులసహదేవులు.

మ. ... మేదినీ,ధవసందోహము ప్రీతిఁ బొంద మహిమోదాత్తోగ్రయానంబులన్,గన లేతెంచి వేడ్క నొండొరులకుం గయ్యంబు మైఁ జెప్పుచున్. భార. భీష్మ. ౧. ౧౦౯.

గీ. నకులసహదేవు లలరుమరు కవ లనఁగ.ఆం.భా. ౨. ౧౭౨.

౨. కుశలవులు.

గీ. కవలు కవవీణె లూని ద్రాక్షాఫలోప, మాన మానితవాల్మీకిమౌనిరచిత,చారు రామాయణ శ్లోకసమితి గాన,లీలఁబఠియింప శత్రుఘ్నుఁ డాలకించి. ఉ. రా. ౮. ౧౬౪.

విణ. రెండు.

చ. కవదొన లేల పూనునొకొ కవ్వడి నావలదు ... భార. విరా. ౫. ౪౫.

గీ. కవలు కవవీణె లూని...ఉ. రా. ౮. ౧౬౪.

కవలవారు=౧. ఒకతల్లి కించుమించుగా సమకాలమున జనించినశిశువులు.

సీ. కాశిరా జనువానిగాదిలికూఁతులఁ గవలవారల నతికాంతిమతుల. భార.సభా. ౧.౧౩౫.

౨. నకులసహదేవులు.

గీ. కవలవారు సూర్యేందుప్రకాశతేజు,లు ... భార. ఆది. ౫. ౧౩౩.

౩. కుశలవులు.

జ: కవగూడు, కవగొను, కవపిట్ట, కవవాయు, కవ్వడి.

కవకము. సం. వి. అ. పుం. గ్రాసము, కబళము.

న. పుట్టగొడుగు.

కవకవ. వి.౧.నవ్వుటయందగుధ్వని కనుకరణము.

ద్వి. కవకవ నగకు జక్కవకవ బెదరు,నవలివారల్లన నంది పట్టెదరు. అ. మ. క. ౨. ౧౧౫ పా. ౧౭ పం. ఉ. హరి. ౧. ౯౦.

౨.పక్షులు కూయుటయందలిధ్వని కనుకరణము.

ద్వి. కపటంపుఁబక్షులు కవకవ మనుచు, విపులేశుముందఱ వెఱవక వ్రాలె. ద్వి. నల. ౩.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౯౬౯.(వ్రాలుటయం దగుధ్వనికనుకరణము -అని శ.ర.)

కవకివ. వి. పావురములధ్వని కనుకరణము.

రగడ. ఇట్టులపురతి వేళఁ గవకివ లెసఁగు నీబక దారిపిట్టలు. శుక. ౧. ౧౩౩.

సీ. బకదారికవకివ లోకదారిమైఁ జూపి తమిఁ గూడరా యంచు దరికి నేఁగు. హంస. ౨. ౧౦౮.

కవగూడు. అ. క్రి. (√కవ) జతగాఁ గూడు.

సీ. స్తనయుగచక్రముల్ జలజాతముకుళముల్ కపగూడి మొనచూపి కలహ మంద. ఇందు. ౩. ౫౬. (కపగూడి:-రెండుకక్షలుగా నేర్పడి అని భావము.)

కవగొను. స. క్రి. (√కవ)జతగూడు, కలియు.

క. అది మొదలు వానిఁ గపగొని,మదపతి యారామమధ్యమందిరమున నిం,పొదవఁగ రమింపఁ దొడఁగెను,మదనుఁడు విల్లెక్కు డించి మరలి చనంగన్. హంస. ౪. ౩౦౭.

కవచపత్త్రము. సం. వి. అ. పుం - స్తోత్రరూపమగుకవచమును వ్రాయుట కుపయోగించుపత్త్రమువంటిపట్ట కలది- భూర్జపత్త్రవృక్షము.

కవచము. సం. వి. అ. పుం. న. ౧. బొందళము, (యుద్ధకాలమందు తొడుగుకొను)ఇనుపచొక్కాయ. ౨.(తంత్ర)మంత్రసాధనాంగ మగుస్తోత్రవిశేషము.పుం.౧. పటహము,తప్పెట.౨.గర్దభాండము,కలుజువ్వి. ౩. నందివృక్షము.

కవచహరుఁడు. సం.విణ.(అ.ఆ.అ.)కవచము తాల్పఁ దగినవయస్సు వచ్చినవాఁడు.(తరుణుఁడు)

కవట¹. విణ. లేఁతది.

ఉదా: కపటాకు. (శ.ర.)

వి. (త.కవట్టై.)స్కంధశాఖ, పెద్దకొమ్మ.

(శమీవృక్షవర్ణనము) సీ.కపట లొండొంటితోఁ గదియుచు నెడములు మ్రింగి ప్రబ్బఁగ సొంపు మిగులుదాని. భార. విరా. ౧. ౧౬౨.

కవట². వి. పసురోగవిశేషము.

ద్వి. మొలవిడి సెలతెవుల్ ముకుబంతి కపట... ఆదిగా నెన్నఁ, గలపసరాలరోగములకు నెల్ల. నవ. ౧. ౮౧ పా. ౮ పం.

కవటము. సం.వి.అ.న.౧.ఉచ్ఛిష్టపదార్థము. ౨.అన్నము. (శే.ని.)

కవటి. సం.వి.ఈ.స్త్రీ.కవాటము,తలుపు.(కల్ప.)

కవటుఁడు. సం.వి.అ.పుం. పుల్కసియందు శూద్రునికిఁ బుట్టినసంకరజాతివాఁడు. (శే.ని.)

కవడె. వి. (త. కవుడి.) వాద్యవిశేషము.

గీ. కవడె యన నురుమ యనఁగఁ గరిది యనఁగఁ, దప్పెట యనంగ వాద్యభేదములు చెలఁగు. ఆం. భా. ౧. ౧౨౭.

కవణకాఁడు. వి. మల్లగమనవేది, మల్లయుద్ధపునడక తెలిసినవాఁడు.

సీ. కవణకాఁ డన మీఱు గమనవేది. ఆం. భా. ౨. ౨౦౭.

గీ. కవులు బుధులును గాయకుల్ గవణకాండ్రు, హొంతకారులు దసువందు లుండ నండ. మల్లుపు. ౧. ౧౩.

కవణము¹. వి. (సం. కబళమ్.) గుఱ్ఱము మొదలగువానికిఁ బెట్టు ఉలవలు లోనుగాఁ గలభక్ష్యము, దాణ; ఆహారము.

ఆ.బియ్యములును నేయుఁ బెరుఁగును గూరగాయలును వంటకట్టియలును గడ్డి, కవణములును జెల్లుగా నొడఁగూర్చి ని,గూఢవృత్తిఁ దానుఁ గూడ నడచె. భార. ఉద్యో. ౧. ౯౩.

గీ...కపణ,మన హయాహార భేదమైచను మహేశ. ఆం. భా. ౨. ౧౯౯.(ప్రాంతప్రతిపా.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ...కవణ మంచన గజాదిగ్రాస మమరుచుండు. ఆం. భా. ౨. ౨౬౦.

(వసంతఋతువర్ణనము.) సీ. చిదుకుతేఁజిగురాకుఁ జేరుడుబియ్యాలకవణంపుటేనుంగుగములు గదల. ఉ. హరిశ్చ. ౩. ౧౨.

క. గాలికవణంపుమేపుకు, చాలుపులం బోలి తరకసంబున నొఱపూ, న్మైలియపరంజిపింజల, వాలారుందూపు లుఱక వామిగ నేసెన్. అచ్చ. రా. యు. ౨౯౩.

కవణము^{2}. వి. చికిత్సార్థము కన్నులకుఁ గట్టిన కట్టు.

ద్వి. కన్నులఁ గట్టినకవణంబు వుచ్చి. బస. పు. ౬. ౪౯౦. (ప్రయోగాంతరము లేదు. 'కవశంబు, కమలంబు' అని పాఠాంతరములు.)

కవను. వి. (త. కవణై.) గడ్డి.

సీ... గడ్డి గాదము గవతము కసవు కవను, పుల్లు పూరి యనంగఁ జెల్లును దృణసంజ్ఞ ... ఆం. భా. ౨. ౭౬.

కవపిట్ట. వి. (కవ+పిట్ట) చక్రవాకము.

చ. జలనిధిముద్దుఁగందు పెలుచం గవపిట్టలపెట్టు మందు...సుదంతా. ౨. ౧౫౧.

కవయి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. మత్స్యభేదము.

కవయు. స. క్రి. (రతియందు) కూడు, రమించు.

క. అందుఁ దనదృష్టి నాటుడుఁ, గందర్పనిశాతసాయకంబులు పెలుచన్, డెందముఁ గాఁడి న ధృతిసెడి, కంది మునీంద్రుండు దానిఁ గవయం దివిరెన్. భార. ఆది. ౪. ౪౪.

క. దినమున సురతం బెయ్యెడఁ, జనదు చెడిపఁ గన్యఁ గవయఁ జనదు...భార. ఆను. ౪. ౧౧౫.

క. గవయిం గవ యీడైతమిఁ, గవయుం గవయంబు. కృ. శకుం. ౧. ౬౬. ఆం. భా. ౨. ౧౭౯.

కవఱలు. వి. బ. పాచికలు.

సీ. కవఱ లనం బాచిక లనంగ నక్షముల్ ...ఆం. శే. ౫౫.

గీ. కవఱ లుంకించి వైన ... పాత్రాళి నెత్తమాడు. ఆసు. ౧. ౫౯.

కవలు. వి. వేదాదిపఠనమునందు కొంతసామ్యముచే ఒకటి విడఁబడిమఱియొకటి వచ్చి కలియుట.

క. పదవర్ణసౌష్ఠవోన్నతి, యొదవఁగ రువ్విచ్చి యిచ్చి యొక్కెడను గవ, ల్లుదయింపకుండ గుఱుతులు, మదిఁ బట్టఁగఁ దెల్పుచును సమంచితబుద్ధిన్. పరమ. ౨. ౧౦౯.

సీ. ఎడనెడలఁ గవళ్లఁ దడఁబడకుండఁగ గుఱుతులు మదిఁ బాదుకొలిపి కొలిపి. కళా. ౪. ౪౧.

కవలుకొను=కవలువోవు.

గీ. కమలజుని వేదపఠనంబు కవలుకొనియె. విక్ర. ౪. ౫౦. (శ. ర. పా. 'కవలువోయె' ముద్రి. పా.)

కవలువోవు = వేదాదిపఠనమునందు కొంతసామ్యముచే ఒకటి విడఁబడి మఱియొకటి వచ్చి కలియు.

గీ. పాఠ మొనరించుతఱిఁ దోడుపడు గురునకుఁ, గవలువోకుండఁ బుత్రుఁ డోకలువకంటి. పాండు. ౨. ౧౯.

కవవాయు. అ. క్రి. (కవ+పాయు) - జతవిడుచు - వియోగ మొందు.

సీ. కవవాసి యలఁదుకకలహంసరుతము నా నాక్రందనారావ మతిశయిల్ల. కు. సం. ౨. ౨౨౧.

కవసము. సం. వి. అ. పుం. కవచము.

కవాటము. సం. వి. అ. పుం. న. తలుపు.

కవాటి. సం. వి. ఈ. స్త్రీ. తలుపు.

కవాడము. వి. (త. కవాడమ్.) ఎద్దులు మోయు(గడ్డి కట్టెలు మున్నగువాని)బరువు. (శ. ర.)

కవి. వి. (√కవియు?) పెట్టు, మొగి. (ఒకశబ్దపూర్వకముగాఁ బ్రయోగములందుఁ గన్పట్టుచున్నది.)

క. తారకుకింకరు లుగ్రా, కారులు శతకోటు లొక్కకవిఁ గవిసిరి...కు. సం. ౧౨. ౯౯౨.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క. తారకుననుజులు ఘోరా,కారులు పదివేవు రొక్కకవిఁ గవిసిరి...కు. సం. ౧౨.౭౯౪, ౨. ౨౧౦.

కవి. సం. విణ. (ఇ. ఇ, ఈ. ఇ.) ౧. కవిత్వము చెప్పువాఁడు. ౨. పండితుఁడు. (కే. ని)-వి. ఇ. పుం. ౧. శుక్రుఁడు. ౨. వాల్మీకి. ౩. జలపక్షి. ౪. పండితుఁడు. ౫. కావ్యకర్త. (మే.ని.) ౬. బ్రహ్మ. ఇ, ఈ. స్త్రీ. ౧. ఖలీనము, కళ్లెము. ౨. అంగుళిత్రము, అత్తెము, గోధ. (కే.ని.)

కవిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. కళ్లెము. ౨. మత్స్యవిశేషము.

కవిగొను. అ. క్రి. (√కవి?) కవియు, వ్యాపించు.

చ. కవిగొను దానియార్పులసెకన్ గనుగందె వనంబుపువ్వులున్. కవిక. ౪. ౩౦.

కవిచేయు. అ. క్రి. (√కవి?) సహగమనము చేయు.

గీ. తోడఁ గవిచేయుదురు వానితో రమించు, కాంత లందఱు...జై. భా. ౫. ౧౦౯. (శ. ర. పా-గతిచేయు ముద్రి.)

కవిజ్యేష్ఠుఁడు. సం. వి. అ. పుం. వాల్మీకి.

కవిత. సం. వి. ఆ. స్త్రీ. కవిత్వము, కైత.

కవిత్వము. సం. వి. అ. న=కవిత.

కవిదల. వి. (√కవియు) తాఁకు.

వ. ఇట్లతిభీషణశాసను లైనగణాధీశ్వరులకవిదల కబ్బగింపక...కు. సం. ౨. ౨౦౨.

(ఇక్ష్వాకుఁడు.)వ. జంభాసురేంద్రుం గిట్టి ముట్టి మూదలించిన నతనికవిదల కబ్బగింపక గుండ్రించి జంభాసురేంద్రుఁ దెరల నెత్తి...కు. సం. ౧౨. ౭౪౫.

కవియము. సం. వి. అ. పుం. న. కళ్లెము.

కవియించు, కవించు. స. క్రి. (√కవియు) కవియఁజేయు.

౧. పఱపు, ప్రయోగించు.

క. కవిసినఁ గడంగి యేనును,గవియించితి నంపవెల్లిఁ గడుఁ గ్రూరత...భార. ఉద్యో. ౪. ౩౭౨.

౨. పైకొల్పు.

చ. అలుక సహించి మత్తకరి నట్టె పయిం గవియించి యార్చుచున్. ఉ.రా. ౫.౧౦౫.

ద్వి. అనఘు వసిష్ఠు మహామునిసింహుఁ, గలఁచి నాదెస కేల కవియించుకొంటి. ద్వి.హరిశ్చ. ఉ. ౨౬౦౭ పం.

చ. జటమొదలంటఁ గాఁ బెఱికి చక్కన దానవకృత్య నాయుధో, త్కటవరశూలహస్తయుతఁగా నొనరించి కవించె రాజుపైన్. భాగ. ౯. ౧౦౨.

క. అరదము లయ్యును మత్త,ద్విరదము లగుకీరములఁ గవింతురె చెలిపై. ల.వి. ౪.౬౧.

౩. పడవైచు.

ద్వి. పవనుఁడు మీతండ్రి పరికించి నన్ను,నవలీల నీలవణాంబుధిలోనఁ, గవియించి పక్షము ల్గాచి రక్షించె. రం.రా.కిష్కిం. ౨౩౬ పా. ౧౨ పం.

౪. ఘటిల్లఁజేయు, కలిగించు.

ఉ. ఏలాకో మాగృహంబునకు నిప్పుడు రారు మునీంద్ర భద్రశుం, డాలసమాను లైనరసాధతనూజులు మోముఁదమ్ములన్, వాలికపోటు గఁట్లు చెలువంబు గవింపగఁ బేరురంబులన్, గ్రాలఁగ లీలమై దివిజకాంతలు వైచినపుష్పమాలికల్. నైష. ౩. ౧౦.

కవియు. అ. క్రి. (క. త. కవి.) ౧. పర్వు, వ్యాపించు.

క. ...భూసురాహుతిమంత్రో,ద్భవదారుణదహనశిఖల్, గవిసిన నెద్దియును జేయఁగా నెడగలదే. భార. ఆది. ౨. ౧౩౨.

క. తిమిరము గవిసినఁ బాండవ,సమితియుఁ గౌరవులు రణము సాలించి నివా,సములకుఁ దగఁ జనిరి...భార. భీష్మ. ౩. ౧౮౪.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౨. పైపడు, పైకొను; పడు; ఉఱుకు.

క. ఇదె యేను గూడ వచ్చితిఁ, బదిలుఁడవై పోరు మింక బకమర్దన యీ,కదిసినవీరుల నెల్లం, గుదియించెద ననుచుఁ గవిసెఁ గురువితతిపయిక్. భార. భీష్మ. ౨. ౩౬౧.

క. రవిబింబము రాహువు పయిఁ,గవిసినఁ బాసినను దోఁపకయుఁదోఁచియు నుం,డువిధమ యజ్ఞానంబున,యవిరతివిరతులయధీనుఁ డగు నాత్మునకున్. భార. శాం. ౪. ౧౭౪.

సీ. క్రతురక్షకులఁ దాఁకి కనుకనిఁ బోఁదోలి ...వడి జన్నసాలనివాసంబు గొని వేదికలు గ్రొచ్చి గుండముల్ గవియఁ ద్రోచి. కు. సం. ౨. ౨౦౦.

ఆ. మదము మిగిలి కేతుమంతుఁడు గాంగేయు, పైకిఁ గవిసి యతనిబాణశిఖల,మ్రందిపోయెఁ గడఁగి మంటలో నుఱికిన,మిడుతవోలె ... భార. భీష్మ. ౨. ౮౨.

౩. కలుగు, సంభవించు.

సీ. పితృకార్యవిధి సమీపించినఁ గడపని కడపని ము ట్టంటు గవిసె నేని. గీ...ఎట్లు,గడపెనింటింట నీకాశికాపురమునఁ,బుణ్యగేహిని ...కాశీ. ౬. ౧౩౯.

స. క్రి. ౧. ఎదుర్కొను, మార్కొను.

చ... వి,చ్చలవిడి భూవిభుం గవిసె సామజముఖ్ వెస నేయుఁ డంచు జో,దులకును జేయి వీచి మును దోలె నతండు రథంబు బల్విడిన్. భార. భీష్మ. ౨. ౨౫౦.

౨. చేరు, సమీపించు.

గీ...డాసెను గదిసెఁ గవిసెఁ,జేరె డగ్గఱె ననఁ దారసించె ననఁగ,వెలయు...ఆం. భా. ౩. ౧౨౪.

౩. పొదువు, క్రమ్ము.

గీ. పొదివెఁ గవిసెను గ్రమ్మె నాఁ బొలుచు నావరించె ననుమాట గాను...ఆం. భా.౩.౧౧౬.

జ: కవిదల, కవియించు, కవియుదెంచు.

కవియుదెంచే=కవియు.అ క్రి.(కవియు+తెంచు -స్వార్థమున.)

(పైకొన వచ్చు, మార్కొనుటకు వచ్చు.)

క. రక్కసుఁడును దనమదిలో,నక్కపివీరులను జీరికైనఁ గొనక పే, రుక్కున రఘుకులవీరుల, దిక్కునకుం గవియుదెంచెఁ దీవ్రస్ఫురణన్. భార. ఆర. ౬. ౯౬.

వ. అట్టిమాయాసైన్యంబున కగ్రేసరుండై కవియుదెంచుధేనుకుం గని సంకర్షణుండు... హరి. పూ. ౬. ౭౫.

(కూడవచ్చు, కలిసివచ్చు)

గీ. హస్తిపురిఁ జేరు గలమదహస్తి నెక్కి,క్రాలు కావలిరథములు గవియుదేర,నభ్రగజముపైఁ బర్జన్యుఁ డనఁగ నంప, వాన పరఁగ వికర్ణుండు వచ్చి తాఁకె. భార. విరా. ౫. ౧౯౨.

(పర్వు, వ్యాపించు.)

గీ. జలరుహాంబులు పాండవసైనికుల మొ,గంబులట్టుల విన్నసై కాంతి దఱిఁగె,వారిమనముల భీత్యంధకార మడరు,కరణిఁ జీకటి యెడనెడఁ గవియుదెంచె. భార. భీష్మ. ౧.౩౦౦.

కవిరి. వి. పోఁకచెక్కలు కాఁపఁగా అడుగునకు దిగినపదార్థము.(బ్రా.)

కవిరియుండ. వి.వీడియముతో సేవించుటకు చేసిన తావియుండ, ఖాదిరఘుటిక.

గీ. ఖదిరకర్పూరకస్తూరికాపటీర,వల్కముల చూర్ణములు సమభాగములుగఁ, గూర్చి పదనిడి చేసినఘుటిక లొప్పుఁ, గవిరియుండలు నా వీటికలను గూర్ప.(చి.ని.)

కవిల. విణ. (సం. కపిలం. ప్రా. కవిలం. క. కవిల.) కపిలవర్ణము గలది.

మధ్యా. అవసరజ్ఞుం డయివ్యాసుఁడే తెంచె నంత నత్తపసి,కవిలగడ్డంబును గవిలజడలును గవిల కన్నులును...భార. ఆది. ౪. ౨౫౩.

కవిలసంచి. వి. బంగారువర్తకుఁడు మచ్చుముక్కలు ఒరపిడిరాయి మొదలగునవి వేసికొనెడు సంచి.

క. అకరులమచ్చులగుడి క,ర్ణికాసువర్ణంబు మ
ధుపనికషము గలత,మ్మికవిలసంచి దివసవై,
శ్యకులాగ్రణి వాయిగట్టె సంధ్యావేళన్.
వరాహ. ౪. ౧౩౮.

కవిలె(లియ). వి. ౧. ఘుట్టించిననీలపటపువర్గలెక్కపుస్తకము, కడితము; తాటాకులలెక్కపుస్తకము. (శ. ర.) ధనాగమవ్యయాదులలెక్కలు నానాఁడు వ్రాసి చేర్చినపత్త్రములకట్ట. (చి. ని.)

గీ. నలుమొగంబులవాఁడు వేల్పులకు ఱేఁడు,
బ్రదుకుఁబ్రొద్దుల జనులకు నుదురుటాకుఁ,గవి
లెను లిఖింప నేర్చినకరణికంబు,గరిమ నొ
ప్పారు ధాత జగద్విధాత. ఘుటికా. ౧. ౨౨.

సీ. కవిలెలో నున్నప్రకారంబు ప్రజపాపపుణ్య
ముల్ చిత్రగుప్తుండు తెలుప. ఉ. రా. ౩.
౩౧౯.

చ. కవిలియ విప్పి చూచి యనఘా యితఁడన్వ
యధర్మకర్మముల్, దవిలి యొనర్చెఁ గాని
మఱి దానము లెవ్వియుఁ జేయఁడు...భోజ
రా. ౩. ౫౫. పాండు. ౫. ౮౨.

౨. అయిదరఁటాకులబొత్తి. (వా)

కవుఁగిలి=కాఁగిలి. వి. ఔ. (√కవుఁగిలు.) ౧. భుజాంతరము, క్రోడము.

చ. ... ఎ,క్కుడుతమకంబుతోడఁ దల గ్రుచ్చి
కవుంగిటఁ గూర్చె నత్తఱిన్. కళా. ౪. ౭౭.

౨. ఆలింగనము.

గీ. ... కాఁగిలి యనఁ, గవుఁగి లనఁగ నాలింగ
నాఖ్య లగుసాంబ. సాం. ని. స్థా. ౫౧.

కవుఁగిలించే=కాఁగిలించే. స. క్రి. (√కవుఁగిలు) ఆలింగనము చేయు.

చ. తిగిచి కవుంగిలించి జగతీవిభుఁ డక్కమలా
యతాక్షినె,మ్మొగము మొగంబునం గదియ
మోపు...భార. విరా. ౧. ౨౪౬.

చ ... మేఘనాదునిన్, బిగియఁ గవుంగిలించి
కడుఁ బ్రీతి వహించి దశాస్యుఁ డిట్లనున్.
ఉ. రా. ౪. ౩౫౬, ౩. ౬౮.

కవుఁగిలింత=కాఁగిలింత. వి. (√కవుఁగిలించే) ఆలింగనము.

ఉ. తానుఁ గుమారజంగమసుధాకరమౌళియుఁ
గూడిమాడి యిం,పైనరతిప్రసంగముల నర్ధ
నిమీలితనేత్రపద్మముల్,మాననిచుంబనంబు
లును మాటలచొక్కులు వీడి వీడిపో,నినిక
వుంగిలింతలు ననేకవిలాసములున్ జెలంగఁ
గన్. కాళ. ౧. ౪౨.

కవుఁగిలింపు=కాఁగిలింపు. (√కవుఁగిలించు.)

కవుఁగిలు=కాఁగిలు. స. క్రి. కాఁగిలించు.

చ...నవ్వ సురపొన్న ముఖాంబుజ మెత్తఁ జం
పకం,బు నెఱఁ గవుంగిలం గొరవి మూర్కొ
న వావిలి దన్న వంజుళం,బు నుఱువ గోఁగు
నై తరుణి పూచు సురద్రుమ మన్నిపువ్వు
లన్. పారి. ౪. ౧౦.

జ: కవుఁగిలి, కవుఁగిలించు, కవుఁగిలింత, కవుఁగిలింపు.

కవుఁజే=కాఁజే.

కవుచే=కాచే. వి. (క. కవుచు. త. కవిచ్చు.) ౧. ఆమమాంసగంధము, మాఁగుడుపాలకంపు. (చి. ని)

గీ. కవుచుగాలి వాఱ గవిఁ బాసి వెలువడి,వరుస
మీలఁ దినుచు వచ్చి వచ్చి,పాముఁ జంపి పా
దపముఁ బ్రాఁకి బకశిశు,ప్రకరభుక్తిఁ దనిసి
నకుల మరిగె. వేం. పంచ. ౧. ౬౫౧.

సీ. ఏవీటిసతులపాలిండ్లపైగంబూర నవహారములు
చిప్పకవుచు మాన్పు. ఆము. ౨. ౩.

౨. మాంసము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ...నంజుడు పాల రొఱచి కవుచు పాలసు కం
డ. గీ. చియ్యా యం చన మాంసంబు చెలఁగు
...ఆం. భా. ౨. ౧౩౧.

కవుడీలు=కాడీలు.

కవుడు=కాడు. వి. (త. కవడు) ౧. కపటము.

సీ...కపటాఖ్య విలసిల్లు గబ్బి గౌరు, గబుసు
వైపు కిటుకు కాడు డబ్బు కవుడు డం బనం
గ...ఆం. భా. ౧. ౧౩౭.

౨. ప్రమాదము, తప్పు.

చ. శ్రుతి గవు డొందినన్ గమలనూతికి నైనను
దీర్చి చెప్ప నేఁరుతురు...అప్పరివి ప్రసత్త
ముల్. పి. శకుం. ౧. ౨౬. (కవలొందు?
-చూ. కవలుకొను.)

కవుడువు=కాడువు.

కవును¹=కాను¹. వి. (వృత్తియం దిది పూర్వపదం బగునపుడు నువర్ణమునకు వికల్పముగ లోపం బగు. ఉదా: కవుఁదీఁగ, మొ. ఉత్తరపద మగునపుడు అంత్యోకారమునకు లోపము గొందఱు చెప్పియున్నారు. నూదిజగా కవున్, లేఁగుట్ర నునుంగవున్-శర.) ౧. మధ్యము, నడుము.

మ. బెళుకుం జూపులు సన్న పుంగవును శోభి
ల్లన్...దశా. ౨. ౨౯౮.

సీ...జిగిలేఁగవునుఁదీవ మొగులుత్రోవ. నీలా.౧.
౫౬.

౨. లస్తకము, వింటినడుము. (చూ. కాను¹)

కవును²=కాను². వి. పాదరక్షావిశేషము, ఒకవిధమగు చెప్పు.

సీ. పాదరక్షాభిధ పరఁగును జెప్పన మలకడ
మ్మనఁగ సమ్మాళి యనఁగఁ, దద్విశేషమ్ములు త
గుఁ బాయపోసు పాపో నూడు పుద్దము ము
చ్చెమెట్టు,కవును మోజా యనఁగా...ఆం.
భా.౨. ౨౯౭.

కవురు=కారు. వి. ముదురురంగు? (వర్ణాధిక్యము-శ. ర.)

క.చివురా వాతెఱ నల్లని,కవురా నునుసోగవెం
డ్రుకలు పుత్తడి మేల్,సవురా దేహము ము
ద్దుల,దవురా యని జనులు పొగడ నాబిడ
యమరున్. హంస. ౩. ౧౯౩.

వ ...తొడిగినట్టిసరిగకంగులకూరుపుఁబనికవురు
పరకాశాయొంటిపారబిగువునిడుదకాసెల...
ప్రబంధ. ౨౭.

కవులు=కాలు. (చూ) వి. (హిం. ఖవుల్) రాజులు లోనగువారు ప్రజలు లోనగువారి కిచ్చునట్టియొడంబడిక.(శ.ర.)

కవేరజ=కావేరి. సం. వి. ఆ. స్త్రీ. దక్షిణహిందూస్థానమండలియొకనది. వైజ. ౧. ౭౨.
(ఇట్లే: కవేరకన్య, కవేరసుత, మొ.)

కవేరుఁడు. సం. వి. అ. పుం. ఒకానొకఋషి.
(కిటెల్)

మ...కవేరుని ప్రియాత్మజ మత్ప్రతిబింబ మొ
క్కచో,నను వుగ నిల్పి భక్తి నెఱపార భజిం
చిన మెచ్చి యిచ్చెదం, గొనుము వరంబు నీ
కనినఁ గోమలి గోరెఁ ద్వదీయపాదసం,జనన
ఘనప్రతాప యగు జాహ్నవి మీఱుమహా
మహత్త్వమున్. శ్రీరం. మ. ౨. ౩౯౬.
(కవేరుని ప్రియాత్మజ=కావేరి.)

కవేలము. సం. వి. అ. న. కువలయము, కలువ.
(కల్ప.)

కవోష్ణము. సం. విణ. (అ. ఆ. అ) ఇంచుక వేఁడి గలది, నులివెచ్చనిది.వి. అ. న. ఇంచుక వేఁడిమి-

కవ్యము. సం. వి. అ. న. (వ్యతి-హవ్యము.) పితృదేవతల కియ్యఁ దగినఅన్నము.

కవ్యవాలము. సం. వి.అ. పుం. ౧. అగ్ని. ౨. పితృగణభేదము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కవ్యవాహనుఁడు. సం. వి. అ. పుం-పితృదేవతలకు కవ్యమును గొనిపోవువాఁడు-అగ్ని.

కవ్వడి. వి. (కవ + వడి)-రెండుచేతులయందును వడి గలవాఁడు-అర్జునుఁడు.

తరల... చెచ్చెరన్ ధరణీసులన్, విడిచిపుచ్చ
మ యేను గృష్ణుఁడ వీఁడు భీముఁడు వాఁడు
గ,వ్వడి...భార. సభా. ౧. ౧౯౨.ఆం.భా.
౨. ౧౮౨.

విణ. రెండుచేతులయందును వడి గలవాఁడు.

సీ. ఉత్తుంగఘనవిశాలోరస్కుఁ డనియును గవ్వ
డి యనియును గరము వేడ్క,విప్పచ్చె నె
ప్పుడు వినియెదునది...భార.ఆది.౮.౧౮౫.

కవ్వపుగట్టు. వి. (కవ్వము + గట్టు)- కవ్వమైన కొండ-మందరపర్వతము,మంథాద్రి.

దండకము... మేటితామేటిపై యెత్తి మవ్వం
పుఁగవ్వంపుగట్టేపున న్వేఁపునం దాల్పవా
...నీలా. ౨. ౪౧. అచ్చ. రా. యు. ౧౬౧.

ఇట్లే: కవ్వపుఁగొండ, మొ.

గీ. భద్రజాతియేనుంగు లప్పట్టనమునఁ,బ్రకటి
తస్ఫూర్తి నొప్పుసిబ్బములతోడ, విమలవా
రాశిఫేనఖండములతోడి,కవ్వపుంగొండబం
ధులో కాక యనఁగ. శివరా. ౨. ౧౦.ఆం.
భా. ౨. ౨౮. వరాహ. ౧౧. ౩౧.

కవ్వము. వి. మంథానము, పెరుఁగుచిలికెడు సాధనము.

క. తరిత్రాడు చేతికవ్వము, దిరుగక యుండంగ
బిట్టు తెమ్మని తినుచున్,బొరిఁబొరి గనయం
బునముడి,విరియ వలువచెఱఁగు వట్టి వ్రేతల
నీడ్చున్. హరి. పూ. ౫. ౧౯౬. ఆం. భా.
౨. ౨౬౪.

జ: కవ్వపుగట్టు.

కవ్వు. స. క్రి. (త. కవ్వు.) ౧. కబళించు. (శ.ర.) ౨. అపహరించు. (శ. ర.)

కవ్వుకొను=౧.ఆదుకొను.౨.ఆక్రమించు.(ప్రా.)

కశ. సం.వి.ఆ.స్త్రీ. ౧. గుఱ్ఱములోనగువానిని కొట్టు చబుకు. ౨. మాంసరోహిణికి.

కశము. సం. వి. అ. పుం. కుచ్చులోఁక గలముంగి. (వై. ని.)

కశిపువు. సం. వి. ఉ. పుం. న. ౧. సెజ్జ, శయ్య.౨. అన్నము. ౩. వస్త్రము. ద్వి. అన్నవస్త్రములు. (వై.ని.)

కశేరుక. సం. వి. ఆ. స్త్రీ. వెన్నెముక.

కశేరుకము. సం. వి. అ. న. తృణకందము, ఒకజాతిగడ్డిదుంప.

కశేరువు. సం. వి. ఉ, ఊ. స్త్రీ. ఉ. పుం.న. తృణకందము, ఒకజాతిగడ్డిదుంప.ఉ.పుం. న. వెన్నెముక. పుం.జంబూద్వీపముయొక్క తొమ్మిదిఖుడములలో నొకటి.

కశ్మలము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. మలినము. ౨.నింద్యము.వి.అ.న. ౧.మూర్ఛ. ౨.మోహము. ౩.పాపము.

కశ్మీరజము. సం. వి. అ. పుం. న. కుంకుమపూవు. (ఇట్లే: కశ్మీరజన్మము, మొ.)

కశ్మీరము. సం.వి.అ.పుం.కాశ్మీరదేశము. (ఇది శారదామతము మొదలు కుంకుమాద్రివఱకుఁ గల దేశము.)

కశ్యపము. సం.వి.అ.న. ౧.తాఁబేలు.౨.మత్స్యభేదము. ౩.మృగభేదము, ఒకజాతిలేడి.

కశ్యపుఁడు. సం.విణ. (అ.ఆ.అ.)శ్యావదంతుఁడు, నల్లనిదంతములు గలవాఁడు. వి. అ. పుం. అదితికిని దితికిని భర్తయు బ్రహ్మమానసపుత్త్రుఁడు నగునొక ప్రజాపతి.

కశ్యము. సం.విణ.(అ.ఆ.అ.)కశతోఁ గొట్టఁదగినది. వి.అ. న. ౧. మద్యము. ౨. గుఱ్ఱముయొక్క నడుము.

కషణము. సం. విణ. (అ.ఆ.అ.) పక్వము కానిది. వి.అ.న. ఘర్షణము, ఒరయుక, గీఁచుట; కండూయనము, గోఁకుట.

కషపట్టిక. సం.వి.ఆ.స్త్రీ. నికషము, ఒరగల్లు.

కషము. సం.విణ. (అ.ఆ.అ.) రాయునది, ఒరయునది, గీఁచునది. వి.అ.పుం. ౧.రాయుట. ౨. ఒరగల్లు, నికషము. ('కత్తి నున్నగునవి పదనుపెట్టు సాన'అని కొందఱు.)

కషాకువు. సం.వి.ఉ.పుం.౧.అగ్ని.౨.సూర్యుఁడు.

కషాయ. సం.వి.ఆ.స్త్రీ. క్షుద్రదురాలభ,ఒకజాతి తీఁటకసిందౕ.

కషాయము. సం.విణ.(అ.ఆ.అ.) ౧.ఒగరు గలది. ౨. సురభి, సువాసన గలది. ౩.లోహితము, ఎఱ్ఱనిది. ౪. అనురాగము గలది. ౫. ఇంపైనధ్వని గలది.(ఉదా:-కషాయకంఠము.)౬.ఎఱుపు పసుపు కలిసినది. వి.అ.పుం.న. ౧. ఒగరు. ౨. రాగము, ఎఱుపు. ౩. క్వాథము, ఓషధులు వేసి కాఁచిననీరు.౪. నిర్యాసము,చెట్టుబంక. ౫. అనురాగము, విషయాభిలాష. ౬.విలేపనము, చందనాదులపూఁత. ౭.అంగరాగము, పూసికొనెడు చందనము, మొ. ౮. ఎఱుపు కలిసినపసుపు. పుం. ౧.శ్యోనాకము, దుండిగముౕ. ౨. ధవముౕ. ౩. పోఁకచెట్టు. ౪. కలియుగము.

కషాయి. సం.విణ.(న్.ఈ.న్.)-కషాయముకలది-౧.బంక నిచ్చునది. ౨.ఒగరు గలది. ౩.ఎఱ్ఱరంగు గలది. ౪. విషయాభిలాషము గలది. వి.న్.పుం. ౧.సాలవృక్షము,మద్దిౕ. ౨.ఖర్జూరవృక్షము. ౩. లకుచముౕ.

కషాయితము. సం.విణ.(అ.ఆ.అ.) ౧.ఎఱ్ఱవాఱినది. ౨. ఎఱ్ఱగాఁ జేయఁబడినది. ౩.కలుషితము. ఉదా:- రోషకషాయితమనస్కుఁడు, మొ.

కషి. సం.విణ.(ఇ) హింసక మైనది.

కషిక. సం.వి.ఆ.స్త్రీ.౧.సస్యముౕ.౨.మక్షిక, ఈఁగ. (వై.ని.)

కషితము. సం.విణ. (అ.ఆ.అ.) ౧.రాపిడి పెట్టఁబడినది. ౨. బాధితము, పీడితము.

కషుఁడు. సం.వి.అ.పుం.సానపెట్టుట లోనగుపనులచే జీవించెడువొకనికృష్టపుజాతివాఁడు.

శ్లో. కిరాతహూణాంధ్రపుళిందపుల్కసా, ఆభీ
రకంకా యవనాఃకసాదయః, యేన్యే చ పా
పా యదుపాశ్రయాశ్రయా, శ్శుధ్యంతి త
స్మై ప్రభవిష్ణవే నమః.సం.భాగ.౧౦స్కం.

కష్ట(ము)పడు. మి. అ. క్రి. ౧. దుఃఖపడు.

క. నీవును ద్రోణుఁడుఁ గలుగం,గా వైరులచేత
నేను గష్టపడితిఁ గా,దే...భార. భీష్మ. ౩.
౧౩౭.

౨. శ్రమపడు.

(వ్యవ) వాఁడు పరీక్షకు కష్టపడి చదువుచున్నాఁడు.

కష్టప(ఱ)ఱుచు. మి.స.క్రి. కష్టపడఁజేయు.

ఆ.ఋణము నీఁగుపొంటె నిప్పుడ యాజరా,సం
ధుఁ గిట్టి పట్టి సమదబాహు,బల మెలర్పఁగ
ష్టపఱచెద నీవు మెచ్చఁగ నొనర్చువాఁడఁ
జూడు నన్ను. హరి.ఉ. ౧.౯౩.

కష్టపాటు. మి. వి. కష్టపడుట.

(భంగము, చెఱుపు.)

గీ. నందనమ్మునకును వజ్రనాభదైత్యుఁ, డపుడు
చేసినకష్టపా టబ్జనాభ,యిపుడుఁ దలఁపునఁ
బాటిన హృదయమునకు, నధికతర మైనపరి
తాప మావహిల్లు. ప్రభా. ౧. ౭౩.

కష్టపుఁబాటు. మి. వి. కష్టపడుట, ఇడుమలు పడుట.

చ. కౌరవకోటిచేత మనకష్టపుఁబాటు దలంపు
వచ్చినం, గ్రూరవిచేష్టితంబునకు గొంతి యొ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

డంబడె బంధువర్గముల్, ఘోరముగా వధించుటకుఁ గోల్కొనకున్నది బుద్ధిమీరని, ర్ధారణసేయుఁడా హితము ధర్మము నయ్యెడువృత్త మెట్టిదో. భార. ఉద్యో. ౪.౯౦.

కష్టము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. దుష్టము, చెడ్డది. ౨. దుఃఖము గలది, పీడ గలది. ౩. పీడించునది. ౪. కష్టసాధ్యము, ప్రయాసపడి సాధింపఁ దగినది.(శత్రురోగాది.)వి. అ. న. ౧. సెబ్బర, కీడు, చెఱుపు. ౨. దుఃఖము, పీడ. ౩. పాపము. ౪. కస్తి, శ్రమము, ప్రయాసము.

కష్టముపాటు. మి.వి. కష్టపడుట, ఇడుమల నొందుట.

ఉ. ఎందును నెవ్వరుం బడనియెంతయుఁ గష్టముపాటు వచ్చినన్.భార.ఉద్యో.౨.౧౨౯.

కష్టించు. సం. అ. క్రి. కష్టపడు.

ఆ. మగనికాలమందు మగువ కష్టించిన, సుతుల కాలమందు సుఖముఁ బొందు. వేమన. ౧. ౧౨౩.

కస¹. వి. (సం. కశా.) గుఱ్ఱము మొదలగువానిని గొట్టెడుచబుకు, కొరడా.

సీ... షగ్గములు చతుస్స్వరములు ప్రణవంబు గసగోల బ్రహ్మ సూతుఁ,డు... కు. సం. ౨. ౧౬౦. (కసగోల=కొరడాకఱ్ఱ.)

కస². వి.(సం.కషాయమ్. ప్రా.కసాఅమ్. క.కస.)౧. రంజకద్రవ్యములు మున్నగువానిసారము.

ఉదా: పట్టుబట్ట తడుపఁగా రంగుకస దిగిపోయినది.

౨. కసటు, మాలిన్యము.

ఉదా: నువ్వులు కస పోవుదాఁక కడుగవలెను. కందకస పోవునట్లు కడుగకున్న దురదపెట్టును.

కసటు. వి. (సం. కష్టమ్. త. కసడు) ౧. అపరిశుద్ధి.

ఆ. అవతరించి కంసుఁడాదిగాఁ గలదేవశత్రుకోటి నెల్ల సమయఁజేసి, భరతకులముకసటువాపి సంశుద్ధప్రతిష్ఠఁ గూర్చి యరుగుదెంచితీశ. భార. మౌ. ౮౭.

౨. మలినపదార్థము.

సీ. కడు సంభ్రమమున నక్కడకు నేతెంచి యింపెసఁగ మైనుండినకసటుఁ దుడిచి.మనుచ. ౬. ౪౧.

ద్వి. మున్నుగా వగలనుమున్నీట మునిఁగి, కన్నీట నాసొమ్ముకస బెల్లఁ గడిగి. రం. రా. కిష్కిం.౨౦౨ పా. ౧౭ పం.

సీ. కాఁకలు దేరుబంగరుసలాక యనంగఁ గసటు వాసినచంద్రకళ యనంగ. అని.౩.౬౨. (ఇట కళంకము అనిభావము.)

సీ. కన్నియవదనంబు కమలంబు బోల్తమా కమలంబు పుట్టుచోఁ గసటు గలదు. వీర. ౩. ౬౬. (ఇట బురద అనిభావము.)

౩. పాపము.

సీ. దోస మనంగను దొసఁగు దొసంగు నాఁగసటు నాఁ బాపంబు గాఁ దనర్చు. ఆం.భా.౧. ౯౮.

సీ. దురితంబు లెన్నండుఁ బొరయక వెలుఁగొందుకమలాప్తకులమునఁ గసటు గలిపి. భార. ఆర. ౬. ౩౦౭.

౪. నిష్ఠురత్వము, పారుష్యము.

ద్వి. పొమ్మన్న విని మొగంబునఁ జిఱునవ్వు,గ్రమ్మ మాటల నొందు కసటు లేకుండ. రం.రా. అయో. ౯౭ పా. ౨ పం.

౫. వెగటు, అరుచి.

గీ. విసము మెసవిననాఁటియక్కసటు వోవ.(శ్రీనాథునిచాటువు.)

౬. విషాదము, ఖేదము, దుఃఖము.

వ. పార్థున కుపనిషదర్థజాతం బవగతంబు సేసిమ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నసుకసటు వాపి వివేకంబునకుం జేవ గలిగిం
చి కృష్ణుండు...భార.భీష్మ. ౧.౨౨౩.

విణ. మలినము.

సీ. కలువపుప్పాళ్లచేఁ గసటైనవెన్నెల వలిపవె
న్నెలలోన వడిచి తేర్చి. పారి. ౨. ౪౭.

కసనము. సం. వి. అ. పుం. కాసరోగము.

కసనోత్పాటనము. సం. వి. అ. పుం. వాసకవృక్షము, అడ్డసరముకీ.

కసబెస. వి.బాగుగా నూఱుట మున్నగు వానియందగుననుకరణము.

ద్వి. కలిపి రసంబులఁ గల్వంబులందుఁ, గసబెస
గా నూఱి...నవ. ౫. ౨౧౧ పా. ౨౦ పం.

కసమస. వి. ౧. వేగము, తొందర.

చ... నీప్రకటప్రతాపముం, గసమస దాఁటఁ
బోయి యతిఖంజత నొందె సహస్రపాదుఁ
డున్. నైష. ౩. ౮౨.

క. ముసిముసినవ్వులు నవ్వుచు, మిసిమింతుఁడు
గాక యొక్క మిఱుత నిలిచి యుక్కుసుమశ
రహరుఁడు తపసులు, కసమసఁ దనుఁ బట్టు
కొనఁగఁ గడఁగినఁ బెలుచన్. హర.౫.౫౮.

౨. తొట్రుపాటు, సంభ్రమము.

క. అంతట నిద్దఱమనసులు, కంతునిపసఁ గలసె
వింతకసమస లొలయన్,మంతనములఁ బెద
వుల నిసి,జింతలు వాఱంగ నగవు లెప్పలు
గోరన్. విక్ర. ౭. ౭౮.

౩. తినుట మున్నగువానియందలియనుకరణము.

ద్వి. బుద్ధివచ్చినమృగంబులమాంస మెల్ల,గద్దకు
త్తుకపడఁ గసమస మెసఁగి. నవ. ౧. ౪౮
పా. ౧౧ పం.

కసరు^{1}. అ. క్రి. ౧. కోపపడు;విసుగుకొను.

గీ....ఓతండ్రియాకోడియలనుబట్టి, గట్టిచేసెద
నిఁక నింత కసర వలవ, దు...నీలా.౨. ౬౨.

క. పెసరుంబప్పేమిటి కని,కసరున్నెయి గొ
నఁడు పండుగను గొయగూరే, కొసరున్...
బహు. ౫. ౭.

సీ. కసరి యెంగిలిచేతఁ గాకి వేయనివాఁడు సత
తాన్నదానప్రశస్తుఁ డయ్యె. పాండు. ౪.
౨౧౦.

౨. విజృంభించు, హెచ్చు.

సీ. జలరేఖ లంబరస్థలి విశాలము లయ్యెఁ గసరు
చుఁ దెమ్మెరల్ విసరఁ జొచ్చె. ఇందు. ౩.
౧౦౬.

గీ. కసరి యెవ్వానికంఠహుంకారరవము, కొండ
చిలువలకులము లోఁ గూర్చె నహుషు, నట్టిప
రమమహాశైవు ననఘుతేజు,వెదకి రానందవన
ములో విబుధమునులు. కాశీ. ౨.౪౦.

౩. చలించు.

ద్వి. పసిఁడిసలాక సుపాణిముత్తియము, కసరక
నిలుచుక్రొక్కారుమెఱుంగు.ద్వి. భాగ. ౮.
(శ. ర.)

స. క్రి. ఉపాలంభించు, తిట్టు. (చి. ని, ధాతుమాల)

క. అంపఁ దగువారిఁ గసరుచు,నంపి...మనుచ.
౫. ౨౩.

కసరికొట్టు=తిట్టు. చంద్ర. వి. ౧. ౬౨.

వి. ౧. కోపము.

గీ. అలఁతఁ బానుపుపైఁ బొరలాట తెలుపఁ, దె
గువ లోలోననే నవ్వునగవు తెలుపఁ,గలఁక
మామీఁదిపనిలేనికసరు తెలుపఁ,బొలఁతి రే
లు నీయున్కియే పులుగు గాదె. ఆము. ౫.
౬౦.

సీ. పసులగోడలు వాన్పి వసుధపైఁ గూల్పనిము
సురువానలమీఁదఁ గసరుఁ జూపు. శుక. ౨.
౫౦౪.

౨. పొగరు, గర్వము.

ద్వి. కసరెక్కి యంత ముష్కరము సేయంగఁ,
బొసఁగించి యొగవేయు బొంక నీ కెంత,ముం
గల వెనుకను మూఁడులోకముల, నంగన నీ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యంతయాఁడుది లేదు. ద్వి. సారంగ. ౩. ౧౦౫ పా.

౩. గాలివాన.

వ.... పెల్లడరునిట్టూర్పుగాడ్పువిసరులన్ గసరెత్తి... పొంగి చింతాసాగరంబు వేగిరంబ వెల్లివొడిచె నన...మనుచ. ౩. ౯. (కసరెత్తి=తుపాను కలిగి.)

గీ. బిట్టు కసరెత్తి మున్నీటినట్టనడిమి, కరుగఁగా జీను వైచినతరణి యనఁగఁ, జక్క సాగి నరశ్మిచేఁ జుక్కఱేఁడు, సమయవశమున గగనమధ్యమున నిలిచె. రా. వి. ౩. ౧౯.

౪. విజృంభణము, అతిశయము.

క. అసురుసు రని సొలయున్ రా, జసురేంద్రుఁడు మలయపవనుచలికసరునకున్. కవిరా. ౫. ౨౬౫.

౫. దోషము.

క. ఈరత్నమునకుఁ బ్రుప్పియు, గారయుఁ గర్కశత యనఁగఁ గసరులు మూఁడే, పారునవి యెల్లఁ దెలియక, వారక ధరియింప జగతి వల దెవ్వరికిన్. రత్న. ౨౭.

జ: కసరుఁదనము, కసరుకొను.

కసరు^{2}=కసురు.

గీ. కాయ గస రేతికొని తించుఁ గానలోన, ఘోరదుఃఖముల్ గుడువంగఁ గోర నేల. భా. రా. సుం. ౧౮౭.

జ: కసరుఁగాయ.

కసరుఁగాయ. వి.(కసరు^{2}+కాయ) లేఁతకాయ.

ద్వి. రసరసాన్నములను మెసవెడువాఁడు, కసరుఁగాయలఁ బ్రొద్దు కడపుచున్నాఁడు. రం. రా. అయో. ౧౩౮ పా. ౧౨ పం.

కసరుఁదనము. వి. (కసరు^{1}+తనము.) దోషము.

సీ. కులగోత్రముల కాదికొన్నచిన్నతనంబు విసములో నుదయించు కసరుఁదనము. కృ. శకుం. పీఠి. ౫౬.

కసరుకొను. అ. క్రి. (కసరు^{1}+కొను-స్వార్థమున) =కసరు^{1}.

(౧. ఘోషించు, శబ్దించు. ౨. కోపపడు.)

సీ. జలదంబుగతి నిచ్చి వెలవెలఁబాఱక కలశాంబునిధిరీతిఁ గసరుకొనక. నరస. ౫. ౧౯.

కసవు(స్సు). వి. (సం. ఘాసః. ప్రా. కస్సో. క. కసవు.) ౧. గడ్డి, తృణము.

మ...నానాదివౌ,కసు లాస్థానము గూడి యాడుదురు శ్రీకాశీప్రదేశంబునన్, గసవై పుట్టెడుభాగ్య మైన మనకున్ గల్పింప దాదైవ మీ,కసుమాలం బగునాక మేల యనియుత్కంఠాతిరేకంబునన్. కాశీ. ౮. ౨౦౬.

క.... మెచ్చెన్ బహువిసర మెసఁగి మెసవుకసవులన్. కృ. శకుం. ౧. ౪౩.

ద్వి. సద సట్ర నలి సట్ర సరి గస్వు గట్ర, వెదకియుఁ గానక మది విచారించి. బస. పు. ౩. ౫౩౨పం.

౨. పెంట.

సీ. గల్లుగల్లని రత్నకంకణంబులు మ్రోయ గంధవాహునియాలు కసవు నూడ్చు. భీమ. ౩. ౬౨.

కసవుఁగుప్ప=౧.గడ్డిమేటి. (శ. ర.)

౨. పెంటకుప్ప. (శ. ర.)

కసవుపోఁచ=గడ్డిపరక.

సీ. కసవుపోఁచలు కసిగాట్లుగాఁ గొఱుకుచు వివృతాస్యమున జాఱ విడుచుకొనుచు. హరిశ్చ. ౨. ౪౯.

కసాయి. వి. (హిం. కసాయీ.) కటికవాఁడు, సౌనికుఁడు. (శ.ర.)

కసి^{1}. వి. ౧. తీఁట, దురద.

క. చేతులు దలలును బహువిధ, హేతులఁ దునియలుగఁ జేసి యిలఁ దొరఁగించెన్, జేతులకసివోవంగ న, రాతులు బెగ్గిలఁగఁ గ్రీడి ప్రకటస్ఫురణన్. భార. కర్ణ. ౨. ౩౦౦.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క. చేతులకసి వోఁ గయ్యము,సేతవి లెడునట్టివిధము చింతింపు...హరి.ఉ.౭.౧౮. ఆం. భా. ౨. ౧౨౯.

౨. తమి, అపేక్ష.

క. కన్నులకసివోఁ జూచితి, నెన్నఁడు నెచ్చోటఁ బోరు లిట్టి నెఱుఁగ నో,యన్న...హరి. ఉ. ౭. ౩౪.

ద్వి. బసవా యనిన బాలబసవఁ డోయనుచుఁ, గసి వోవ నడుగుల నొస లిడి రాచు.పండితా. పురా. ౧౬౬ పా.

౩. కోపము.

(వ్యవ) వానిని కసి తీఱఁ గొట్టితిని.

జ: కసిమసఁగు, కసిమిరి.

కసి^{2}=అసి. విణ. అల్పము. (వృత్తియందు 'కసఁడి' శబ్దముయొక్క తుదివర్ణము లోపింపఁగా మిగిలినరూపము.) ఉదా: కసిగాటు,మొ.

క్రి. విణ. ఇంచుక. (చూ. కసిగందు.)

కసింద. వి. (క. కసింద.) కాసమర్దము.

(దీని భేదములు:—ఒట్టికసింద, కమ్మకసింద,కొండకసింద, తీఁటకసింద.)

సీ. ఇడిసినయిడుపులయెడలఁ బొత్రే నుత్తరేను గసిందకోరిందపొదల. ఆము. ౬. ౧౩.

కసఁడి. విణ. అల్పము. (వృత్తియందు దీనికి వికల్పముగా అంత్యవర్ణలోపము. (చూ. కసికోఁత, కసఁడికోఁత.)

జ: కసి^{2}, కసఁడికోఁత, కసికోఁత, గసిగందు, కసిగాటు.

కసఁడికోఁత=కసికోఁత, కసినికోఁత. వి. (కసఁడి + కోఁత) - చిన్నచిన్నముక్కలుగాఁ గోయుకోఁత-సంతతము పెట్టెడుబాధ.

శా. తండ్రీ సారెకు రువ్వు నాగ్రహముమీఁదం గన్నదే గాలి గా, గుండ్రాలం గొని దాయ గాక యిది నాకుం దల్లియే యెన్నఁడున్, వీండ్రం జూచినజాడ నన్ను యమునన్ వీక్షింప దంతంతకుం,బిండ్రం బయ్యెఁ గసిండికోఁత వలదా మీకు న్విచారింపఁగన్. వరాహ. ౫. ౯౩.

(పతివ్రతావర్ణనము.) సీ. కలహాళనుండు తర్కక్రియాకుళలుండు సంగతోన్మాదోత్తమాంగకుండు. గీ. నగునయేనియు నటువంటిమగనితోడఁ, గాఁపురముసేయు సతి దొడ్డగఱితయగుచుఁ, గసఁడికోఁతల నోర్చి లో విసిగికొనక,ధాత దూఱక తండ్రి సేఁతకు వగవక. పాండు. ౪. ౧౪౫.

కసికోఁత=కసఁడికోఁత. (కసి^{2} + కోఁత.)

గీ. చెలువ యీబాము లనుభవించినను గాని, తెలియదే ప్రేగులోపలితీఁటవంటి, వలపుకసికోఁత లివి పగవారి కైన, వలదుగా దీని కిపుడేల వచ్చె నమ్మ. కువల. ౩. ౯౯.

కసిక్కు. వి. ముండ్లు లోనగునవి నాటుటయందగు ననుకరణము.

చ. చిటచిట మండుమంటలుఁ గసిక్కున నాటెడు ముండ్లత్రోవలున్. సానందో. ౨. ౫.

కసిగందు. అ. క్రి. (కసి^{2} + కందు) కొంచెమైనను కందు. (దీనికి వ్యతిరేకమందే ప్రయోగము.)

చ. అతఁడు మదీయసఖ్యపరుఁ డక్కట యేఁ గసిగందకుండ నా,క్షితిపతి యిమ్మెయిం బరులచేతఁ బరాభవ మొందె...భార. సౌ. ౧. ౭౦. (కరాలప్రతిపాఠము.)

మ. అసురాధీశసమర్పితంబు లగులీలారామకల్పద్రుమ, ప్రసవంబుల్ కసిగంద వయ్యె ... భీమ. ౪. ౧౪౬.

చ....తపో,ధన ముడివోనిపూనిక వితాన మొనర్పఁ గడంగినాఁడు నీ, మనుకులకీర్తికామినికి మైకసిగందనిచాయ సంధిలన్. చం. రా. ౨. ౬౬.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కసిగా(కా)టు. విణ. (కసి^{2} + కాటు) ౧. చిన్న కాటులు గలది; అల్పము, కొంచెము.

గీ. భావమొకరీతిఁ దత్తఱపడ హితంబు, గాదటం
చును గసిగాటుగా భుజించి, వేగ ఘనసార
మధికంబుఁ గాఁగ నపుడు, చేసెఁ దాంబూల
మారాజశేఖరుండు. దిలీప. ౩. ౨౧౩.

గీ. మనసు దీరఁగ నొకనాఁటియునికి లేక, మో
సపోయితిఁ గసికాటుముచ్చటలనె, యింత
లోననె నన్ను నీ వింత సేయు, టెఱుఁగ నేర
నికతనఁ బూర్ణేందువదన. ప్రబంధ. ౬౪౦.
పాండు. ౩. ౬౨.

వి. కొంచెపుపంటికాటు.

గీ. ఒఱలి తూఁడులు కసిగాట్లఁ గొఱికి నిలుచు,
నిలిచి పెనఁగొన్న నాఁచుతీఁగలను డాఁగు,
... కోక మొకటి. ప్రబంధ. ౪౭.

గీ. కృష్ణననుమతి రుక్మిణీకీరవాణి, వచ్చి భోజన
మిడఁ దలవంచి యగ్గ, లం బయినచింత వలసి
యొల్లమి నతండు, సొగటులను బోయి కసి
కాటులుగ భుజించె. విజ. వి. ౩. ౮.

ఉ. కామిని నీదు మోవిఁ గసికాటులు చెక్కుల
గోటినొక్కులున్, మోమునఁ జెమ్మరించుట
లు ముంగురు లెంతయుఁ జిక్కు లొందు
టల్. సురా. ౧౨౭. (కసికాటులు=దంతక్షతములు.)

కసికాట్లుచేయు=కొంచెముగాఁ గఱచు, కొంచెముగాఁ గొఱుకు.

ద్వి. మునుపు గాచినపాము మురియుచు వచ్చి,
ఘన మైనయూపండు గసికాట్లుచేసి. ద్వి. సారంగ. ౨. ౫౬ పా. ౩౬౮పం.

కసిని=కసిఁడి (చూ. కసినికోఁత.)

జ: కసినికోఁత.

కసినికోఁత=కసిఁడికోఁత. (కసిని + కోఁత)

గీ. తనకు ననుకూల యగునొక్కదాసితోడ, మా
లిమి యొనర్చుకొని యించిమంచి వెట్టి, దాని
తో నొక్కనాఁడు మంతనమునందు, నింటి
వారలకసినికోఁ తెల్ల నుడివి. శుక. ౩. ౨౭౬.

కసినికోఁతలుకోసికారించు=మర్మస్పృశము లైనమాటలు మున్నగువానిచేత సంతతము బాధించు.

సీ. కసినికోఁతలుగోసిగారింతు రని బూతు తెలి
యఁగా వదినెలఁ దిట్టువారు. శుక. ౩. ౧౨౧.

కసిబిసి. విణ. నలఁగినది.

వ. ...ముసలంబుల మోఁదులం గసిబిసి యగువా
రును...భా. రా. యు. ౧౮౩౨.

వి. ౧. క్రోధము. ద్వి. భాగ. ౫. ౧౨౧. (ప్రా)

౨. బాగుగా నలఁగునట్లు నమలుటయం దగునను కరణము.

చ. కసిబిసి నమ్మకంబునకుఁ గానివి చోళ్లు నమ
ల్పాలంతితో...పాంచాలీ. ౧. ౬౭.

కసిమస. వి. తొందరగా తినుటయం దగునను కరణము.

క. కసిమస నాఁకట ఫలముల్, మెసవుచుఁ జలి
విడిచి మేడిమీఁదన్ మోదం, బెసఁగ నటి
యించువానరు, మసలక వీక్షించుశింసమా
రుం డనియెన్. వేం. పంచ. ౮. ౭౪.

కసిమసఁగు. అ. క్రి. (కసి^{1} + మసఁగు) ౧. విజృంభించు, చెలరేఁగు; అతిశయించు.

గీ. ...మెఱయుఁ గసిమ, సంగెఁ జెలరేఁగె నాఁగ
ను సమములుగను. ఆం. భా. ౩. ౭౬.

క. వారల నందఱ రౌద్రా, కారుండై కసిమసంగి
గాంగేయుఁడు దు, ర్వారపటుబాణనిహతి
ని, వీరాహవరంగమునకు విముఖులఁ జేసెన్.
భార. ఆది. ౮. ౨౦౧.

క. వెసఁ బెక్కమ్ములు మనపై, ముసఁగువడం బ
ఱపి యతఁడు మురభంజన సం, తస మందెను
నింతన యేఁ, గసిమసఁగెదఁ జూడు నన్ను
గాండీవంబున్. భార. కర్ణ. ౨. ౨౭౮.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లయవిభాతి...ప్రాణి,ప్రసరములు నొండొకటి
మెసఁగఁ దొడఁగెన్ గఱవు గసిమసఁగె వి
శ్వమున...వరాహ. ౧౦. ౨౯.

౨. నిపుణుఁడగు, ఆరితేఱు.

గీ....గడితేఱె ననఁగఁ, గసిమసంగె ననంగ నా
ఖ్యలు దనర్చు,నిపుణుఁడయ్యె న టంటకు...
ఆం. శే. ౩౫.

స. క్రి. ౧. చంపు, సంహరించు.

క. అసురుల మాయోపాయులఁ,గసిమసఁగఁగనఁ
ట మఖంబుఁ గావఁగనఁట తా,పసుఁ డొకఁ
డఁట సిసువులఁ గ్రొ,న్నిసువుల నడిగెనఁట
మునులు నిర్మోహులు గా. రామా. ౪. ౯.

లయగ్రాహి. సింగము కురంగసమితిం గసిమసం
గెడుతెఱంగున నభంగజయసంగతిఁ జెలం
గన్. శశాం. ౫. ౩౯.

౨. నఱకు, ఖండించు.

క. నావుడుఁ గల్పాంతఫణి, గ్రైవేయకజాగ్ర
దుగ్రగతిఁ గదిసి దళ,గ్రీవుఁ డసిఁ గసిమ
సంగిన,లావరి యగుపులుఁగు ఱేఁడు లావఱి
పడియెన్. రామా. ౫. ౨౦౩.

కసిమిరి. వి. (√కసి1) తీఁట, దురద.

శా. దేవా కయ్యముతోడివేడుక మదిం దిట్టాడు
మర్త్యుండు నే,త్రోవం జేతులతీఁట వుత్తునని
కోరున్ దానవుం డైననా, కీవే చేతులు చేసి
తీకసిమి రిం కెట్లోర్తు...ఉ. హరి. ౫. ౨౧.

కసివెంద=కసింద, కాసమర్దముశ్.ఆం.భా. ౨.౬౩.

కసీదు. వి. (హిం.కసీద్)వస్త్రముమీఁద జరీ మున్న
గువానితోఁ బువ్వులు మొదలగునవి కుట్టుపని,
బుటాపని.

సీ. మును చెవిచాయ జాటినయోరసికను గసీదు
రుమాలు భాసిల్లఁ గట్టి. ప్రబంధ. ౧౮౯.

కసీసము. వి. (సం. కాసీసమ్. ప్రా. కసీసం.)౧.
అన్నభేది. (బ్రా.) ౨. నల్లబట్ట.

సీ. జరబాజు నేరాజు బురుసా తగటి యనఁ గల
ధాతవస్త్రము ల్చెలఁగుచుండు, నవి నల్లచా
య చే నలరుచున్నను గసీసం బనఁగాఁ దగు
...ఆం. భా. ౨. ౧౫౫.

విశ. నల్లనిది.

సీ. ఒక్కనాఁడు భవాని యుబుసుపోకకుఁ బైఁ
డిజలపోసనముకసీసంపుఁబట్టు,బంతి ... ఆ
స్ఫాలనము చేయు చాడుచుండ. కాశీ. ౬.
౧౬౧.

ఉ. ఇంగిలికంబునం దడిపి యెత్తుకసీసపురెంటె
మో యనన్, నింగి గరుత్పరంపరలనిగ్గున
శేఁదొగ రెక్క...ఆము. ౪. ౧౦. మనుచ.
౫. ౪౫.

కసు. విశ. ('కసురు'శబ్దమునకు వృత్తియందు మిగి
లినరూపము.) లేఁత; అల్పము.

కసుఁగాయ=లేఁతకాయ.

క. ఏఱకుమీ కసుఁగాయలు, దూఱకుమీ బంధు
జనుల దోషము సుమ్మీ. సు. శ. ౨౧.

కసుఁగౌను=సన్ననినడుము.

ఉ. మో మఖిలంబుఁ గన్నుఁగవ ముచ్చట మీ
ఱఁగ వక్షమంతయున్, గామిడిచన్నుదో
యి కసుఁగౌను సమస్తము మిన్న. బిల్హ. ౧.
౬౨.

కసుఁగందు. వి. (కసురు+కందు.) ౧. లేఁతబిడ్డ,
పసికూన.

దండ. ... నీ వంతలోఁ గావుకా వంచు నేడ్పు
ల్దలిర్పం గసుంగంద వై ...పారి. ౩. ౩౯.

ద్వి. కసుఁగందునకు నేమి గాని ప్రాయమున,వస
ము దప్పిననింద వచ్చె నేఁజెల్ల.ద్వి.సారంగ.
౨. ౫౯ పా. ౧౩ పం. ('కసిగందు' అపము
ద్రితము.)

౨. కందు, నలుపు.

ఉ. ... కసుఁగం దొకయించుక లేక తిన్న నై,

పున్నమచంద్రునొప్పిదముఁ బోలెడు మోమున నవ్వు దేఱఁగన్. మై. ౧. ౧౩౪.

కసుగందు. అ. క్రి. (కందు+కందు–శ.ర.) మిక్కిలివాడు; బాధపడు.

వ. ... పొలుపు లేనియంగరాగంబుతోఁ దలఁపరానిదీనభావంబుతోఁ గసుగందినబాహులతలతో... ఉ.రా.౪.౨౨౧.

క. కుసుమాయుధుబాణంబులఁ, గసుగంది భవద్వియోగకలుషత నర్వా,వసరంబుల నర్చకులిడు,కుసుమములకు నెఱచు వహ్ని కువలయనేత్రా. నైష. ౪. ౩౪.

కసుగందులుగందు=మిక్కిలి వాడు.

క. కసుగందులుగందిననవ,కుసుమలతికవోలె మిగులఁ గోమలి యొప్పెన్. కళా. ౪. ౧౦౩.

కసుగు. అ. క్రి. సణుగు, గొణఁగు.

ద్వి. విసిగినఁ గసిగిన... మెఱుఁగులు గ్రమ్మునామేటిఖడ్గమునఁ, దఱిగి రక్తము గాఱఁ దనతల ద్రెంచి, నీపాదములమీఁద నిలుపుదు... ద్వి. హరిశ్చ. ఉ. ౧౫౪౧.

స. క్రి. అట్టిట్టు ఊఁపు, ఆడించు.

ద్వి... చెవులఁ,గనలుశూలము నాటి కసిగిన లైన,నుల్లంబు కలఁగి బిట్టులికి... నవ.౨.౧౪౭ పా. ౧౨ పం.

కసుమాలము. వి.(సం. కశ్మలమ్. త.కసుమాలమ్. మ. కసమాల్.) మలినపదార్థము.

క. దేవా యీకసుమాలము, దేవెడుకేల్దోయి నీదు దేహం బంటం,గా వెఱ పయ్యెడు... కాళ. ౩. ౯౮.

విశ. ౧. రోఁత కలిగించునది.

మ...నానాదివౌ,కసు లాస్థానముగూడి యాడుదురు శ్రీకాశీప్రదేశంబునన్,గసవైపుట్టెడుభాగ్య మైన మనకున్ గల్పింప దాదైవమీ,కసుమాలం బగునాక మేల యనియుత్కళంతాలి రేకంబునన్. కాశీ. ౮. ౨౦౬.

౨. పాపిష్ఠము.

చ...దానధర్మముల్,గ్రతువు లొనర్చెనో యిపు డకారణ మెట్లు విమాన మెక్క సశ్మశముగ నర్హమయ్యెఁ గసుమాలపుమాలకు దుష్టశీలకున్. బ్రహ్మో. ౨. ౮౯.

౩. క్రూరము.

క. పసిపాపఁ డనక నాసుతుఁ, గసుమాలపుఁజెడుగుఁబురుగు కఱచెను దీనన్, ముసుఁగువడుపాపమున నది, దెసలం జరియించుఁగాళదీనతతోడన్. నా. పంచ. ౩. ౩౨౩.

కసురు. వి.(దీనికి వ్యుత్పత్తియం దంత్యవర్ణలోపమువ లేఁత యనునర్థమును గలుగును. ఉదా: కసుఁగందు, మొ.) లేఁతకాయ, పిందె.

చ...పెం, పెనసినపండు కాయ కసు రేమియునైనను నేఱి తించు... భా.రా.యు.౧౧౮౯. (శ. ర. పా.)

చ. ఒసఁగిన నిక్కమారు లవి యొల్లక పల్కిరి మాకుఁ గాయలుం,గసురులు వేళ్లు వెల్లకులుఁ గాక సముజ్జ్వలభూషణంబులుం, బసిఁడియు నేల యుక్తమె తపస్విజనంబులకుం బరిగ్రహం,బసమభవద్గుణస్తుతికథైకపరత్వవిభూతి సాలదే. నిర్వ. ౧౦. ౧౨౨.

జ: కసు, కసుఁగందు.

కసె(స్సె)ము. వి. (సం.కచ్ఛః.త. కసివు) జలప్రాయప్రదేశము. (నీళ్లు చిదచిద యనెడు నేల, చెమ్మనేల. శ.ర–కసెము=ఊటగుంట. చి.ని,బ్రౌ.)

కసేరుక. సం=కశేరుక.

కసేరువు. సం=కశేరువు.

కస్తి. వి. (సం. కష్టం.క.కస్తి.) ౧. కష్టము, శ్రమము.

మ. నను మన్నించెద వేని నీ విపుడు రా నావెంట రా కుండినన్, నిను నేఁ బాసి చనంగ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నోప నిచట న్నీతోడిదే లోకమై,మనువాఁడంగనువాఁడ నీకరుణ నీమానంబు చిత్తంబువచ్చినచో మానుదు గాని నిన్నిపుడు కస్తింబెట్ట నా కేటికి॥. కాళ. ౩.౮౨.

చ...డెందములోనికస్తి మం,తనమునఁ దెల్ప... నీలా. ౨. ౧౧౮.

సీ. గాధిసూనుఁ డొనర్చుకస్తికి నోర్వఁడే సతియుఁ దానును హరిశ్చంద్రనృపతి.రంగా.౨.౨౩౨.

౨. శోకము, దుఃఖము.

ద్వి. కన్నవా రెల్లను గటకటా యనుచుఁ, గన్నీళ్లు గ్రుక్కుచుఁ గస్తి పొందఁగను.ద్వి.సారంగ. ౨. ౫ాపా. ౨౨ పం. ఆం.భా. ౧. ౧౩౫.

౩. విపత్తు.

క. ఇడుమ వెత కస్తి యంగద,కడగండ్లనఁ జను విపత్తు...ఆం.సం. మాన.౫౯.

జ: కస్తిపడు.

కస్తిపడు. అ. క్రి. (√కస్తి) దుఃఖపడు.

గీ. పొరలి యేడ్చుచు నుండ నబ్బోటు లేల,కస్తిపడెదమ్మ యని యెత్తి కుస్తరింప. సారంగ. ౩. ౪౨.

ఉ...మానసికవ్యథల్ రుజలు మాన్పఁగ నోపిన పుణ్యరాశి గం,గానదిఁ జేరి యుండియును గస్తిపడం దగునయ్య...ఉ. రా. ౬. ౨౫౧.

గీ. కామసమ్మోహితక్రౌంచఘాతమునకు, వగచి నీచాటుకవి చెంచువానిఁ గినిసెఁ,గామమోహిత యగునింతిఁ గస్తిపఱుప, ననుజుఁ బురికొల్పితిది నీకుఁ జనునె రామ. నైష. ౭. ౧౩౦.

కస్తురి. వి. (సం. కస్తూరీ. ప్రా. కత్థూరి. క. కస్తురి.)

౧. మృగమదము,ఒకవిధమైనపరిమళద్రవ్యము.

ఉ. సంకుమదంబుఁ గస్తురియుఁ జాఁచుఁ బటీరరము...నైష. ౮. ౧౧.

సీ. సొగసు గా నొసలఁ గస్తురిబొట్టు సవరించి... నీలా. ౧. ౭౧.

౨. కస్తూరీమృగము.

గీ. కన్ను దెఱవని కస్తురిగమిశిశువులు. పి. శకుం. ౧. ౯౭.

౩. ఒకానొక చెట్టు.

సీ. గొజ్జంగి యిజ్జాజిపజ్జం గిసల మొందునెలకె కస్తురియు గన్నేరయుఁ బూచె. బహు. ౨. ౨౧.

జ:కస్తురిపట్టియలు,కస్తురిపసుపు,కస్తురిమెకము, కస్తురివీణియ.

కస్తురిపట్టియ(ట్టె)లు. వి. బ. (√కస్తురి.) ౧. ధాన్యవిశేషము. ౨. పుష్పవిశేషము.

గీ. పచ్చగన్నేరు కస్తురిపట్టియలును,గుత్తిమల్లెలుఁ బ్రోదిగాఁ గూర్చి మఱియు, సకలజాతులఁ బోషింప శక్తి కలిగి, హాలికులు చైత్రుఁ దెగడుదు రప్పురమున. భాను. ౧. ౯. (శ. ర. పా. రెం డర్థములకును నిదియే యుదాహరణము.)

కస్తురిపసుపు. వి.(√కస్తురి)గంధహరిద్ర.(శ.ర.)

కస్తురిమెకము. వి. (√కస్తురి) కస్తూరీమృగము.

సీ. ఆహా పరాకు విదేహునికాను కీసాబగైనయట్టికస్తురిమెకంబు. యయా. ౧. ౨౭.

కస్తురివీణియ(ణె). వి. (√కస్తురి)కస్తూరీమృగము యొక్క బొడ్డుకాయ. (ఇందు కస్తూరి యుండును.)

వ. ... కస్తురివీణియలును బిల్లిగడ్డలును...భల్లా. ౩ ఆ. (శ.ర.)

కస్తూరి. సం.వి.ఈ.స్త్రీ. కస్తురి, మృగమదము.

కస్తూరినిగరాలు. మి. వి. బ. ధాన్యవిశేషము.

సీ. బంగారుతీఁగెలు గంగాజలమ్ములు కస్తూరినిగరాలు కటకసరులు. హంస. ౪.౧౨౭. ప్రబంధ. ౧౧౨.

కస్తూరిపట్టియ(ట్టె)లు. మి.వి.బ=కస్తురిపట్టియలు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

(ధాన్యవిశేషము)
సీ. కుసుమపూరాజనా ల్గుత్తిబల్గుత్తులు కస్తూరిప
ట్టెలు గంధసరులు. హంస. ౪. ౧౨౭.

కస్తూరిమల్లు. మి.వి.బ. స్త్రీలు కట్టుకొనెడుఒకవిధమైనగళ్ల-చీర.

గీ. చిన్నికస్తూరిమల్లును జిలుకచార్ల, వన్నియలు
మంచిబొమ్మంచువన్నియలును, మొదలు గాఁ
గలచీరలు ముదముతోడ. ధనా. ౩. ౩౭.

కస్తూరివీణియ(ణె). మి.వి=కస్తురివీణియ.

సీ. కస్తూరివీణెలఁ గానుక గాఁ దెచ్చుకోయకు
జీతంబు గొప్ప చేయు. పార్వ. ౧. ౬౨.

కస్తూరీమృగము. సం.వి. అ.పుం. కస్తురి బొడ్డునందుఁ గలయొక జాతి లేడి, గంధమృగము.

కస్వరము. సం.విణ. (అ.ఆ.అ.) ౧. పోవునది.౨.పీడించునది.

కహకహ,కహకహకహ. వి. పెద్ద నవ్వు నవ్వునపుడును వీరులు గర్జించునపుడును కలుగు ధ్వనికి అనుకరణము.

చ. కహకహ నవ్వె ... శితికంఠుఁడు ...కాశీ.
౮. ౩౦. హంస. ౧. ౨౪౨.

సీ.కహకహకహ నవ్వుకతినాట్టహాసంబు సురలఁ
గాంతాశ్లేష.సుఖులఁ జేయ.సమీర.౪.౪౪.

వ. తేరును వీరరసంబు దేరుచుం బోరు గోరుచుం
గహకహధ్వనుల గర్జించుచుండె...కకు. ౨.
౩౫.

కహ్లారము. సం.వి. అ.న. ఇంచుక యెఱుపు తెలుపును గలిగి మిక్కిలి పరిమళించుకలువ, సౌగంధికము.

శ్లో...ఆహ్లాదికహ్లారసమీరణా హి తే. శిశు.౧౨.
౬౬.

కహ్వము. సం. వి. అ. పుం.బకము, వక్కు-కొంగ.

కా

కా^{1}=క^3. (కొన్నియర్థములయందు మాత్రమే)-అవ్య. ద్రు.అగుధాతువుయొక్క నుజ్యంతరూపము.

౧. అగుటకు,అగునట్లు మొదలగునర్థములను దెలుపును.

సీ. ధర్మాభివృద్ధి గాఁ దగువడువునకు నీ నిల్లడబ్ర
హ్మచే నిడఁగఁబడిన, యిక్కన్య యతిబాల...
భార. ఆది. ౬. ౨౪౭.

౨.అర్థవిశేషము లేకయే తుమున్నంతములకు అనుప్రయుక్తమగును.

శా.పాపాత్ముండు సుదాంఘుఁ డాతులువ నీపం పె
ట్లునుం జేయఁగా, నోపండు... భార.ఉద్యో.
౩. ౪౫, ఆది. ౬. ౨౪౮.

౩. హేతువును దెలుపు 'కి,కు' లకు అనుప్రయుక్తమగును.

క. ఆచపలాక్షికిఁ గా మన,కీచకు లందఱను రా
త్రి గీటడఁచె...భీముఁడు...భార.విరా.౫
౩౩౧.

గీ. బాడబము హాలహలము నీతోడఁగూడఁ,బడ
సె నోచంద్ర యెన్నఁడు నడల లేదు, కడలి
వానికిఁ గా నిన్నుఁ గన్నకతన, జడధియ
య్యెను భంగముల్ చాలఁ గాంచి. ఇందు.
౪. ౪౨.

౪. అయి. (ప్రయోజనమును దెలుపు 'కి,కు'లకు అనుప్రయుక్త మగును.)

వ. ఇది యేమి సాహసంబు సేసితి రొడ్లకొడుకు
లకుం గాఁ దమకొడుకుల విడుచుదుర్బుద్ధు
లునుం గలరె. భార. ఆది. ౬. ౨౮౮.

సీ...పర మెద్ది యైన, నడుగుము నీకుఁ గా నని నే
యు టొక్కటి దక్కంగ... భార.భీష్మ.౧.
౧౫౮.

౫. అనుసరించి, పట్టి-అనునర్థ మిచ్చును.

చ....ఉపన్యసిం,చిన వచనామృతంబు శ్రుతిసీ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మలఁ గా దిగి బోధభూజసే,చన మొనరిం
చుటకౝ...పాండు. ౨. ౧౭౧.

గీ. ... ఒకనాఁడు కాక మొకటి, ప్రొద్దు గ్రుం
కిననచటు గాఁ బోయిపోయి. కేయూర.౩.
౩౫.

(వ్యవ) వాఁ డాదారి గా వెళ్లెను.

౬. 'అని' అనునవ్యయమువలె పూర్వోక్తవిష
యమును సూచించును. (ఇది యీయర్థమున తఱ
చుగా ఏవార్థక మగు'అ'కారమునకు తరువాతఁ
గనఁబడుచున్నది.)

వ. భీమార్జునులు ద్రౌపదీసహితు లయిచనుదెంచి
మ్రొక్కి మే మొక్కభిక్ష దెచ్చితి మని తల్లి
కి నివేదించిన నెఱుంగక యెప్పటియట్ల కా
వగచి కుంతీదేవి...భార.ఆది.౭.౨౦౮.

వ. ఇట్లభిమన్యుండు మడిసెన కాఁ దలంచి దు
ర్యోధనుండు సంతోషింప ... భార. ద్రో.
౨. ౮౫. (మడిసెనకా=మడిసెనే అని-
నిశ్చయముగా మడిసెను అని.)

వ...అది తనసైన్యాపరాధంబున నయ్యెఁ గా వ
గచి...భార. ఆర. ౩. ౧౭౮.

౭. విధేయవిశేషణములకును క్రియావిశేషణము
లకును అనుప్రయుక్త మయి'అగునట్లు' మొ.అర్థ
ముల నిచ్చును.

ఉ... ఎవ్వనిం, బ్రాకటధర్మతత్త్వవిదు బ్రాహ్మణ
ముఖ్యుఁ బురోహితుండు గాఁ,జేకొనువార
ము...భార. ఆది. ౭. ౧౫౫.

శా...కృష్ణద్వైపాయను నీ వెఱుంగుము విభుౝ
నారాయణుం గా ...భార.శాం.౬.౪౭౬.

(వ్యవ) ఆమె మెల్లగా నడచును. వ్యర్థముగా
మాటాడకుము.

కా^{2}=కద^1.

(నిశ్చయమునకు)

సీ. నేఁడు గా మా కనిందితపర్వసామగ్రి సవ
రించె నీరాక కువలయేశ. వసు. ౩. ౫౫.

ఉ...పూర్వపక్షపుం,గంతుల కేమి చూచెదవు
గా తుది నీబహుళార్తిఖేదముల్. వసు. ౪.
౨౮.

చ. ఉడుపతి ... నాఁడు పాల్కడలి జనించిన
ప్పుడు దశంబుగ నంటిన మేనిజిడ్డువోఁ, గడు
గుకొనంగ నబ్బె నని కా శివునాదలయేట...
ఈఁదులాడెడిౝ. జై. భా. ౧. ౨౮.

కా^{3}. ప్ర. (ఇది పెక్కునామవాచకములకు మహ
త్తువాచ్యం బగునపుడు మతుబర్థమందు వచ్చును.
కొన్నిటికి స్వార్థమందును వచ్చును. కొన్నిపట్ల
తిర్యగ్వాచకములందును గనఁబడుచున్నది. కొ
న్నియెడల దీనికి 'గా' నిత్యముగా నాదేశమ
గును.)

ఉదా:ఆటకాఁడు,చెలికాఁడు,బట్టికాఁడు,అంద
గాఁడు, మొ.

కాంక్ష. సం. వి. ఆ. స్త్రీ. ఇచ్ఛ, కోరిక.

కాంక్షకుఁడు. సం. విణ. (అ. క్షికా. అ.) కాం
క్షించువాఁడు.

కాంక్షణీయము. సం=కాంక్షితవ్యము.

కాంక్షత్. సం. (శత్రు) కాంక్షించుచున్న.

కాంక్షించే. సం. స. క్రి. కోరు.

మ. కలకాలంబును నన్నదాన మొసఁగం గాం
క్షించి యామంబులో,పలనే సస్యము విత్తఁ
బండనితపఃప్రాధాన్య మేధాన్యము...వరా
హ. ౧౦. ౬౪.

కాంక్షిత. సం. విణ. (బు. త్రీ. బు)=కాంక్ష
కుఁడు.

కాంక్షితము. సం. విణ. (అ. ఆ. అ.) కోరఁబడి
నది. వి. అ. న. అభిలాష, కోరిక.

కాంక్షితవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) కాం
క్షింపఁదగినది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కాంక్ష్యమాణము. సం. విణ. (అ. ఆ. అ.) కాంక్షింపఁబడుచున్నది.

కాంక్ష్యము. సం=కాంక్షితవ్యము.

కాంగ. సం. వి. ఆ. స్త్రీ. వచ, వసకి.

కాంచనకదళి. సం. వి. ఈ. స్త్రీ. స్వర్ణకదళి, ఒకజాతియరఁటికి.

కాంచనకము. సం. వి. అ. పుం. కోవిదారవృక్షము. న. హరితాళము, అరిదళము.

కాంచనకారిణి. సం. వి. ఈ. స్త్రీ. శతమూలి, పిల్లపీఁచరకి.

కాంచనక్షీరి. సం. వి. ఈ. స్త్రీ. క్షీరిణి, రక్కెసకి.

కాంచనగిరి. సం. వి. ఇ. పుం. బంగారుకొండ, మేరుపర్వతము.

కాంచనపుష్పి. సం. వి. ఈ. స్త్రీ. గణికారి, నెల్లికి.

కాంచేనము. వి. (సం. కాంచనః) కోవిదారముకి. (శ. ర.)

కాంచనము. సం. విణ. (అ. ఈ. అ.) సువర్ణమయము, బంగారుది.

శ్లో...కాంచనీ వాసయష్టిః. మేఘ. ౨. ౧౬.

వి. అ. న. ౧. బంగారు. ౨. దీప్తి, కాంతి. ౩. పద్మకేసరము, తామరపూవులోని అకరువు. ౪. నాగకేసరపుష్పము. ౫. ధనము. ౬. హరిదళము. ౭. బంధనము, కట్టుట. పుం. ౧. ఉమ్మెత్తకి. ౨. చంపకము, సంపెఁగకి. ౩. ఉదుంబరము, మేడికి. ౪. నాగకేసరముకి. ౫. కోవిదారము, కాంచనముకి. ౬. పున్నాగము, పొన్నకి. ౭. మఱ్ఱికి.

కాంచనసంధి. సం. వి. ఇ. పుం – బంగారమువంటి (శ్రేష్ఠమైన) సంధి – పదునాఱుసంధులలో నొకటి యగు సంగతసంధి, యావజ్జీవమును సంపత్తునందుఁ గాని విపత్తునందుఁ గాని భేదము లేకుండ సమానఫలము నొందుపద్ధతిని ఇరుతెగలవారు చేసికొనినసంధి.

కాంచనార(ల)ము. సం. వి. అ. పుం. కోవిదారము, పచ్చనిపూవులకాంచనముకి.

కాంచని. సం. వి. ఈ. స్త్రీ. ౧. హరిద్ర, పసుపు. ౨. గోరోజనము.

కాంచనీయ. సం. వి. ఆ. స్త్రీ. గోరోజనము.

కాంచనీయము. సం. విణ. (అ. ఆ. అ.) బంగారుది, బంగారుతోఁ జేసినది.

కాంచి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. ౧. రశన, ఆఁడుదానియొంటిపేటమొలనూలు. ౨. హిందూదేశదక్షిణభాగమందలి యొకానొకపట్టనము. (ఇది మోక్షప్రదము లగునేడుపురములలో నొకటి.)

శ్లో. అయోధ్యా మధురా మాయా కాశీ కాంచి
రవంతికా, పురీ ద్వారవతీ చైవ సప్తైతా మోక్షదాయికాః.

కాంచికము. సం. వి. అ. న. ఆరనాళము, కలి.

కాంచే=కానుచే. స. క్రి. ౧. దర్శించు, చూచు.

చ...యా,దవకులజారిజాతమును...కాంచి రా
యతి, ప్రవరులు...ఉ. హరి. ౪. ౭౧.

సీ. గాంగేయధామశృంగవిటంకముల నీలకంధ
రోజ్జ్వలగతు ల్గాంచికొనుచు. వసు. ౬. ౯౭.

౨. (బిడ్డను) కను.

గీ. అతనియర్ధాంగలక్ష్మి శ్రీయన్నమాంబ, గాం
చెఁ దనయుల నర్థార్థికల్పతరుల. కాశీ. ౧. ౨౪.

క. అంత ననుఁ గాంచి యది విపి, నాంతరమునఁ
బాఱవైచి యరిగె...మనుచ. ౬. ౩౭.

౩. పొందు; (భాగ్యమును) పొందు.

ఉ...జగ,న్నాటకసూత్రి చేతఁ గృతినాథుఁడు
గాంచుఁ జిరాయురున్నతుల్. నైష. ౧. ౩.

సీ. నగరీందిరాదేవి నడుమఁ బూనినకాంచికొ
మరు గాంచినపైఁడికోట గలుగ. ఉ. రా.
౧. ౨౩౩.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క. ఎంతతపం బొనరించియు, సంతానము లేని వారు సద్గతిఁ బొందం, గాంతురె ... భార. ఆది. ౮. ౨౯౮. (సద్గతిఁ బొందుట యను భాగ్యమును బొందుదురె-అని యర్థము.)

చ...భవదీయదివ్యవచనామృత మాని యరోగచిత్తతం,గని కృతకృత్యతం బొరయఁ గాంచితి...భార. శాం. ౬. ౩౨౧.

౪. ఆశ్రయించు. (చూ. కను. ౫. అర్థము.)

ఉ...మున్ను సురాసురాదులం,జేపలడంచి లావునఁ బ్రసిద్ధికి నెక్కిననేను లోకపా,లావళి నవ్వ నవ్వనచరాశ్రితు నేగతిఁ గాంతు మానవుల్. భా. రా. యు. ౭౮౨.

౫. తలఁచు, ఎంచు.

గీ. రాజవర రాజుదెసఁ బ్రతిగ్రహము విషముఁ, గల్లుఁగాఁ జూతు మిట్టులు గాంచి యున్న, యట్టిమాకు నీ విచ్చెద ననుట మావి,ధం బెఱుంగమి యింతియ తప్పుగాదు. భార. అను. ౩. ౨౧౫.

గీ. కాళిదాసు మనంబులోఁ గాంచి మ్రొక్కి. నైష. ౧. ౭.

౬. గ్రహించు; కనిపట్టు.

ఉ. పూని ముకుందునాజ్ఞఁ గనుబొమ్మనె కాంచి ...ఆము. ౧. ౪.

క. నావుడు భూసురుఁడిట్లను, దేవరయానతి యునస్మదీయనియమముల్, భావించి యుభయసమ్మతి, గావించునుపాయ మొకటి గాంచితి వినుఁడీ. విక్ర. ౧. ౧౫౪.

కాంజి. సం. వి. ఈ. స్త్రీ. ౧. కాంజికము, కలి. ౨. పెద్దతుమ్మిచెట్టు.

కాంజిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. ఆరనాళము, కలి. ౨. జీవంతీలత. ౩. పలాశీలత.

కాంజికము. సం. వి. అ. న. ఆరనాళము, కలి.

కాండకటుకము. సం. వి. అ. పుం. కారవేల్లము, కాఁకరI.

కాండకారము. సం. వి. అ. న. గువాకము, పోఁకచెట్టు.

కాండకీలకము. సం. వి. అ. పుం. లోధ్రము, లొద్దుగుI. (రా. ని.)

కాండతిక్తము. సం. వి. అ. పుం. భూనింబము, నేలవేముI.

కాండపటము. సం. వి. అ. పుం. తిరస్కరిణి, తెర.

కాండపుష్ప. సం. వి. ఆ. స్త్రీ. తుమ్మిI. (వాచ)

కాండపృష్ఠము. సం. వి. అ. పుం. జలము, నీరు. (వై. ని.)

కాండపృష్ఠుఁడు. సం. విశ. (అ. ఆ. అ.) శస్త్రాజీవుఁడు, ఆయుధములచేత బ్రదుకువాఁడు. వి. అ. పుం. ౧. కొనఁబడినకొడుకు, క్రీతపుత్రుఁడు. ౨. దత్తపుత్రుఁడు. ౩. శూద్రాసుతుఁడు. (వై. ని.)

కాండము. సం. వి. అ. పుం. న. ౧. గ్రంథపరిచ్ఛేదము. (ఉదా: బాలకాండము, ప్రథమకాండము) ౨. అంకోలవృక్షము, ఊడుగుI. ౩. వర్గము, గుంపు, సమూహము. ౪. బాణము. ౫. జలము. ౬. అవసరము, సమయము. ౭. ఆకులు లోనగువానియీనె. ౮. తామర లోనగువానికాఁడ, నాళము. ౯. వరి లోనగువానిపోఁచ. ౧౦. దుబ్బు, స్తంబము. ౧౧. దండము, కఱ్ఱ. ౧౨. వృక్షస్కంధము. ౧౩. పర్వము, గనుపు. ౧౪. గుఱ్ఱము. ౧౫. నిర్జనప్రదేశము. ౧౬. శరము, రెల్లుI. (కల్ప.) ౧౭. శ్లాఘ, పొగడ్త. ౧౮. సంధియందువిడిపోయి ఏకఖండముగా నున్నయెముక. ౧౯. పదియాఱుమూరలకొలత. ౨౦. నిందను తెలుపును. (ఈయర్థమున తత్పురుషసమాసమున ఉత్తరపదముగానే ఉండును. ఉదా: ప్రజాకాండము = కుత్సితప్రజ.)

కాండరుహా. సం. వి. ఆ. స్త్రీ. కటుకరోహిణిI.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కాండవీణ. సం. వి. ఆ. స్త్రీ. మాలవీణె, కండోలవీణ.

కాండస్పృష్టుఁడు. సం. విణ. (అ. ఆ. అ) - గ్రహింపఁబడినబాణములు కలవాఁడు-శస్త్రాజీవుఁడు,ఆయుధములచేత బ్రతుకువాఁడు.(సైనికాది)

కాండహీనము. సం. వి. అ.న.భద్రముస్తకము౿.

కాండిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. లంక యనెడుధాన్యభేదము. ౨. వాలుకి యనెడునొకజాతిదోస౿. (కల్ప.)

కాండీరము. సం. వి. అ. పుం. ౧. ఉత్తరేను,అపామార్గము౿. ౨. గజపిప్పలి౿. (శే. ని.)

కాండీరి. సం. వి. ఈ. స్త్రీ. మంజిష్ఠ౿.

కాండీరుఁడు. సం. విణ. (అ. ఆ. అ)- బాణములు ధరించువాఁడు-విలుకాఁడు.

కాండేక్షువు. సం. వి. ఉ. పుం. ౧.కోకిలాక్షము, గొబ్బి౿. ౨. కాశతృణము.

కాండేరి. సం. వి. ఈ. స్త్రీ. నాగదంతీవృక్షము.

కాండేరుహా. సం. వి. ఆ. స్త్రీ. కాండరుహా,కటుకరోహిణి౿.

కాండ్ర. వి. ఒకవిధ మగుగడ్డి.(శ.ర.)

ఉ...కృపాగుణ యోర్తు లతాంగి ప్రేపెను,రక్క-
ట్టున ముంగిటం గసవుఁ గాండ్రయుఁ బు
చ్చుచుఁ జేతిచీఁపురం, గట్టయుఁ దానుఁ
జొచ్చెఁ గఱకంఠుని నోంకృతినాదదేవు
నిన్, కాశీ. ౬. ౨౬౨.

సీ. అచ్చోటఁ గసవుఁ గాండ్రంతయుఁ బుచ్చి
యత్నంబున దివసత్రయంబు వెదక.వాసిష్ఠ.
౫. ౧౩౮.

కాండ్రించే. అ. క్రి. (√కాండ్రు) క్రాయు, ఉమియుటకు పూర్వము శ్లేష్మమును కంఠములోనికి తెచ్చుకొనుటకై'కాండ్రు'అను ధ్వనిని చేయు.

కాండ్రు. వి.ఉమియుటకుఁ బూర్వము చేయుధ్వనికనుకరణము. (చూ. కాండ్రించు.)
జ: కాండ్రించు.

కాంత. సం. వి. ఆ. స్త్రీ. ౧. కోరఁదగినఆఁడుది; ఆఁడుది. ౨. పత్ని, పెండ్లము. ౩. ప్రియంగువు, ప్రేంకణము౿. ౪. పెద్దయేలకి౿. ౫. రేణుక అనెడి ఓషధి. ౬. నాగరముస్త౿. ౭. (ఛంద)వృత్త భేదము.

కాంతపక్షి. సం. వి. న్. పుం-కుమారస్వామికి వాహన మైనపక్షి - నెమిలి.

కాంతపుష్పము. సం. వి. అ. పుం. కోవిదారము, కాంచనము౿.

కాంతము. సం. విణ. (అ.ఆ.అ.) ౧.అభీష్టము, కోరఁబడినది. ౨. మనోజ్ఞము, ఇంపయినది. వి. అ. పుం. ౧. వసంతఋతువు. ౨.(చంద్రసూర్యాయశ్శబ్దములకును తత్పర్యాయశబ్దములకును తరువాత వచ్చునపుడు) ఱాయి. (ఉదా: చంద్రకాంతము, ఇందుకాంతము, సూర్యకాంతము, అయస్కాంతము.) ౩. హిజ్జలవృక్షము,ఎఱ్ఱగన్నేరు౿. న. ౧.కుంకుమము౿. ౨. లోహభేదము, సూదంటుఱాతినుండి పుట్టినఇనుము.

కాంతలకము. సం.వి.అ.పుం. తున్నవృక్షము,నందివృక్షము.

కాంతలోహము. సం.వి.అ.న. సూదంటుఱాయి. (రా. ని)

కాంతాయసము. సం=కాంతలోహము.

కాంతారకము. సం.వి.అ.పుం.ఒకజాతిచెఱకు౿.

కాంతారము. సం.వి.అ.పుం.న. ౧. మహారణ్యము, పేరడవి. ౨. దుర్గమ మగుపథము, పోరానిత్రోవ. ౩. ఛిద్రము,రంధ్రము. వి.అ.పుం. ౧.కోవిదారము, కాంచనము౿. ౨.ఒకజాతిచెఱకు౿. ౩.వంశము,వెదురు౿.

కాంతారి. సం. వి. ఈ. స్త్రీ. ఒకజాతిచెఱకు౿.

కాంతాళ(ల)పడు. అ. క్రి. (కాంతాళము + పడు)కాంతాళము నొందు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

(అధైర్యపడు.)

సీ. తాళవృంతానిలోత్తాలవేదన కోడి తాళక
మిగులఁ గాంతాళపడుచు,సారసౌరభగంధ
సారచర్చలఁ జేయుసారసానన లవేసారి వి
నుచు. చంద్రా. ౪. ౨౭౫.

(ఈర్ష్యపడు)

రగడ. తాల మెక్కెడె తాల కిటు కాంతాలప
డుపంతాలదానవు. చంద్రా. ౪. ౨౩౪.

కాంతాళ(ల)ము=కాతాళము. వి. ౧. కోపము.

సీ.అలుక యనంగఁ జిం దనఁగఁ గాంతాళ మనఁ
గ దోస మనఁగఁ జింపఱ యనంగఁ. గీ. గన
రనంగను గస రనఁ దనరుఁ గోప,ము...అం.
భా. ౧. ౧౩౫.

ద్వి. కాంతాళమునఁ జేతికలశంబు గొట్టి. ద్వి.
పరమ. ౮. ౬౦౭ పా. ౯ పం.

ఉ ... శ్రీయలమేలుమంగకాం,తాళము దీర్చి
బొమ్మనను దాల్చినవేంకటభర్తఁ గొల్చె
దన్. భాను. పీఠి. ౧.

౨. తాలిమిలేమి, అధైర్యము.

క. అని యువ్విళ్లూరుచు మది,ననయముఁ దలపో
యు నుస్సురనుఁ గాంతాళం,బునఁ బొరలు
నిట్లు విరహం,బున కోర్వక యవ్వధూటి
బోటిం బలికెన్. ప్రభా. ౩. ౪౨.

౩. ఈర్ష్య.

రగడ. ఇంతి దివితో నొరసె నిదిగొ హింతాళం
బు,లింత విరవాదివిరి కేలకాంతాళంబు.ఉ.
రా. ౬. ౬౧.

ద్వి. అంతట నిలువక హరిదిక్కుఁ జూచి, కాం
తాళమునఁ బల్కెఁ గ్రమ్మఱఁ గనలి. విష్ణు.
పూ. ౨. (శ. ర.)

జ: కాంతాళపడు.

కాంతి. సం. వి. ఇ. స్త్రీ. ౧ జిగి, దీప్తి. ౨. ఒప్పిద
ము, అందము. ౩. ఇచ్ఛ, కోరిక. ౪. స్త్రీలకు
శృంగారమువలనఁ గలుగుసౌందర్యగుణవిశేష
ము. ౫. చంద్రునికళలలో ఒకటి.

కాంతిద. సం.వి.ఆ.స్త్రీ. సోమరాజి, కారుగచ్చకే.

కాంతిదము. సం.విణ. (అ. ఆ. అ.) కాంతి నిచ్చు
నది. వి. అ. న. ౧. పిత్తము. ౨. నేయి.

కాంతిదాయకము. సం.విణ. (అ.యికా.అ.)కాం
తి నిచ్చునది. వి.అ.న.కాలేయక మనుగంధద్రవ్య
ము, నల్లఅగలు. (ఇక్లే: కాంతిదాయి.)

కాంతిలు(ల్లు). సం.అ.క్రి. ప్రకాశించు.

చ. కలువలఱేనిమండలము కాంతిలుచున్నది
తూర్పుఁగొండపై. బిల్హ. ౨. ౫౨.

కాంతుఁడు. సం.వి.అ.పుం. ౧. ప్రియుఁడు, చెలు
వుఁడు; మగఁడు. ౨. చంద్రుఁడు. ౩. కుమార
స్వామి.

కాందర్పికము. సం. వి. అ. న. కామవృద్ధికి సాధన
మైనవిధానవిశేషము.

కాందవము. సం.వి.అ.న. కందువునందు (పెనమం
దు) కాల్చినభక్ష్యము.

కాందవికుఁడు. సం.విణ. (అ. ఈ. అ.) పిండివం
ట లమ్మువాఁడు.

కాందారిమాందారిప్రొద్దు=కాఁదారిప్రొద్దు,కాఁ
దారిమాఁదారిప్రొద్దు. వి. నిశీథము, నడిరేయి.

సీ....నడిరాతిరి యన, నడిరేయి యనఁగఁ గాం
దారిమాందారిప్రొద్దన సరిప్రొద్దన నద్దమరె
యి. గీ. యన నిశీథాఖ్య దగు... అం.భా.౧.
౯౪.

ఇక్లే: కాందారిమాందారివేళ.

మ. ... శివశివా కాశీపతీ యంచు ను,త్కనినా
దంబుల బిగ్గనం బలుకుచున్ గాందారిమాం
దారివే,ళను ధన్యు ల్విహరింతు రా సురభిమ
ల్లా...మల్ల. వై. ౮౫.

కాందిగ్భూతుఁడు. సం.విణ.(అ.ఆ.అ.) ఏదిక్కు
నకుఁ బాఱిపోదు నని వ్యాకులపడువాఁడు.(కల్ప)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కాందిశీకుఁడు. సం.విణ.(అ.ఆ.అ)-ఏదిక్కునకుఁ బోదు నని అనుకొనువాఁడు-భయద్రుతుఁడు, పలాయితుఁడు.

కాంపిల్యము. సం.వి.అ.పుం. ౧.ఒకానొక దేశము. ౨. ఒకానొకపట్టణము. ౩. కంపిల్లముI.

కాంపిల్లము. సం.వి.అ.పుం. కంపిల్లము, రోచనిI.

కాంబలము. సం.విణ. (అ.ఈ.అ.)కంబలసంబంధమైనది. వి. అ. పుం. కంబళితోఁ గప్పఁబడినరథము.

కాంబవికుఁడు. సం.వి.అ.పుం. ౧.శంఖకారుఁడు, శంఖములతో నగలుచేసిఅమ్మువాఁడు. ౨. శంఖమూఁదువాఁడు.

కాంబుక. సం. వి. ఆ. స్త్రీ. అశ్వగంధ, పెన్నేరుI.

కాంబో(భో)జము. సం. వి. అ. పుం. ౧. కంబోజదేశపుగుఱ్ఱము. ౨. పున్నాగము, పొన్నI. ౩. శ్వేతఖదిరము, వెలిచండ్రI.(కే.ని.)

కాంబో(భో)జి. సం. వి. ఈ. స్త్రీ. ౧. శ్వేతఖదిరము, వెలిచండ్రI. ౨. మాషపర్ణి, కాఱుమినుముI. ౩. గుంజ, గురివెందI. ౪. వాకుచి, కాఱుగచ్చI. ౫. రాగవిశేషము.

క...రాగంబులలో, గాంభీర్యము గలరాగము,
కాంభోజియె కుందవరపుఁ గవిచౌడప్పా.
కవిచౌ. ౯. ౨౩. హంస. ౫. ౧౨౪.

౬. ధాన్యవిశేషము.

సీ. చంద్రవంకలు జీనిసరులు కాంభోజులు వంగాకుబొడమలు పొంగుఁబ్రాలు. తే...ఆదియగు పేరు గలుగువడ్లతనియింట, నుండు... హంస. ౪. ౧౨౭.

కాంబో(భో)జుఁడు. సం. వి. అ. పుం. ౧. కంబోజదేశనివాసి. ౨. కంబోజదేశపురాజు.

కాంబోది. వి. సస్యవిశేషము.

ద్వి. వీఁగెఁ గాంబోది వావిరివంకె డొంకె. విష్ణు. పూ. ౩. ఆ. (శ. ర.)

కాంస్యకారుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) కంచరవాఁడు.

కాంస్యనీలము. సం. వి. అ. పుం. అంజనభేదము.

కాంస్యము. సం. విణ. (అ. ఆ. అ.) కంచుది. వి. అ. న. కంచు. పుం. న. కంచుపాత్రము.

కాఁక=క్రాఁక. వి. (√కాఁగు.) ౧. తాపము; బాధ. ఆం. భా. ౧. ౪౮.

ఉ...వలవంత నశ్రువుల్, జాలుగ నాల్గుజాలు నిఁకఁ జాలు భవం బనునంతకాఁకకున్, బాలయి రాత్రి పంచశరుబారికిఁ జిక్కితి నీకు దక్కితిన్. మనుచ. ౩. ౮౩.

సీ. మలతాల్పు మెయిచాయమబ్బులు గ్రమ్మక యెదకాఁక పెన్నెండ వదలఁ గలదె. నీలా. ౧. ౧౦౩.

ఉ...ఇంక నన్, గాఁకలఁ బెట్టకే విను ముఖాముఖిఁ బల్కెద దాఁప నేటికిన్. శశాం. ౩. ౬౧.

౨. కోపము.

ఉ. కాఁక నెదిర్చి సంగరముఖంబున హెచ్చిన రాజవంశముం, గూఁకటివేళ్లతోఁ బెఱికి గోత్రవధంబును జేసినట్టియా, వ్రేఁకపుఁగీడు... జై. భా. ౧. ౬౪.

సీ. కాఁకచేఁ బొరుగిల్లు గాల్చి రావచ్చును దన యిల్లు గాచుకోఁ దరము గాదు. రామలిం. ౨౮. రుక్మాం. ౪. ౮౮.

౩. తపస్సు. (శ.ర.)

ఉ. ఇంతిమృదూక్తిమాధురికి నిక్షురసం బెనవోలఁ జాలకా, ద్యంతము నోడి మధ్యమగుణాశ్రయమై నెఱకాఁక నెన్ని జ, న్మాంతరముల్ వహించియు...వసు. ౨. ౪౬.

౪. జ్వరము. (శ.ర.)

విణ. ఉష్ణము. (చూ. కాఁకవెలుఁగు.)

కాఁకదేఱు=తప్తమగు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. నిగమఘోటబలాటనేత్రానలజ్వాలఁ గాఁక దేఱినకాముకాండములును. కవిరా. ౩. ౧౧౦.

కాఁకలనుదేఱు=ఆరితేఱు, గడుసుపాఱు.

గీ. వాఁడు నానాఁటి కభివృద్ధి వఱలఁ బెరిఁగి, కాఁకలనుదేఱి గడిమీఱి గట్టిపాఱి, రాలు గాయతనాన బేరజపుదారి, నారితేఱియు బలుగుంటమారి యయ్యె. హంస. ౫. ౧౧౦.

కాఁకర. వి. (సం. కారవేల్లః.) కారవేల్లమ్. (దీని భేదములు:- అడవికాఁకర, కొమ్ముకాఁకర, గొడ్డుఁగాఁకర, పొట్టికాఁకర.)

క. రోఁకలికైదువదొరతో, డాఁకలిదప్పులు హరించె నంచుం గన్నుం, గాఁకలఱ బోట్లు హరిం గని, కాఁకర పొట్లాదిగాఁగఁ గదియించి రెడౝ. బహు. ౪. ౧౪. ఆం. భా. ౨. ౮౦.

జ: కాఁకరవత్తి.

కాఁకరవత్తి. వి. (√కాఁకర) బాణసంచువిశేషము. (శ.ర.-కాఁకరపూవత్తి. వా.)

కాఁకరా. వి. (కాఁక+రా) వెలుఁగుల ఱేఁడు, త్విషాంపతి, సూర్యుఁడు.

వ. ... తెల్లదీవిరాజ సుడివాలు కేలను దనరిన యొడయ కాఁకరా వెన్నెలగుత్తికన్దోయిమన్నీఁడ... ప్రబంధ. ౨౧౬, ౧౫౩.

కాఁకవడు. అ. క్రి. (కాఁక+పడు) తప్తమగు, కాలు.

సీ. కర్బురేక్షణవహ్నికణవర్షములచేతఁ గనుబంతములు పెక్కు కాఁకవడఁగ. గంధ. ౨౦.

కాఁకవెలుఁగు. వి. (√కాఁక) ఉష్ణరశ్మి, సూర్యుఁడు.

క. చుక్కలరా జొక్కఁడ కాఁ, డక్కాఁకవెలుంగు హృదయమందు జనించెౝ, నిక్కమని తెల్పు క్రియ నెవఁ, జక్కౝ గౌస్తుభముఁ దాల్చి శౌరి దలిర్చుౝ. రామా. ౩. ౫౨. సుద. ౫. ౧౫౫.

కాఁగడా. వి. (కాఁగు+గడ) కరదీపిక, చేతిదివ్వటీ.

మ... కాఁగడాలు ... పగలొత్తు ద్దివటీలు... అగ్నిజ్యోతులుౝ వెల్గఁగౝ. హంస. ౩. ౨౭.

కాఁగా(గ). అవ్య. ద్రు. (కాౝ+కాౝ) కనుక, కాఁబట్టి.

సీ. నీకుఁ గాఁగాఁ జేడె చేకూరినది గాక కొంచెగానికి సమకూడు పెట్లు. బహు. ౫. ౧౦౭.

గీ... కానఁగాఁగఁ, గావున ననంగ నన్నియేకార్థములగు. ఆం. భా. ౩. ౮౦.

కాఁగాని. విణ. (కాౝ+కాని) కూడని, కాని, తగని.

సీ. గారాపుఁగూఁతుపైఁ గాఁగానిపనిఁ బూను వనజసంభవుని నెమ్మనము వెలితి. నైష. ౮. ౧౫౧.

సీ. కాఁగాని చెలుల డగ్గఱి చరింపకు మమ్మ యుత్తమస్త్రీలపొం దుడుగ కమ్మ. వేం. పంచ. ౪. ౩౭౧.

కాఁగు=క్రాఁగు. అ. క్రి. (క. త. కాయ్) ౧. కాలు, తప్తమగు; బాధపడు.

గీ. అంపమున వీనికంఠంబు ద్రెంపి విడుఁడు, మడమతాఁపుల వీనిమర్మముల నొంపుఁ, డెఱ్ఱగానగ్నిఁ గాఁగినయినుపయినుకఁ, గులికి పోయుఁడు వీనిముక్కునను జెవుల. కాశీ. ౩. ౧౫౨.

క. కాఁగెఁడుగుబ్బచనుంగవ, కాఁగెఁడువిరితేనె గురియఁ గలవాతెఱయుౝ, గాఁగెడు కుందనపుందళు, కాఁగెడు మెయిసోయగము నొయారి కయారే. బహు. ౫. ౫౬.

గీ. నిలిచి పెనఁగొన్న నాఁచుఁదీఁగలను డాఁగు, డాఁగి విరహభరమ్మునఁ గాఁగి కుందు. ప్రబంధ. ౫౯.

౨. కోపించు.

గీ. అనినఁ బులిఁ గోల వ్రేసినయట్లు రేఁగి, కాఁగి హుమ్మని యసుర యంగంబు వడఁక...ఎ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లుఁగు నింగిఁ బొంగారంగ నిట్టు లనియె. నృసిం. ౪. ౧౩౦.

ద్వి. కాఁగి వస్త్రము లేనికవిపుత్త్రిఁ బట్టి, లోఁగక యొకనూతిలోఁ బడద్రొబ్బి... ద్వి. భాగ. ౯. (శ. ర.)

వి. పెద్దబాన.

ఉ. ఆసలత్రుంపి వెట్టి హృదయం బనుకాఁగున యోగవాసనా, భ్యాసపునీరు గాఁచుటకు నాగమపావకముం దగిల్చి. ఉ. హరి. ౪. ౭౬.

చ... కాఁగేఁడు పెన్బొదుఁగు... దశా. ౨. ౨౪. పాండు. ౪. ౨౧౧.

జః కాఁక, కాఁకరా, కాఁకవడు, కాఁకవెలుఁగు, కాఁగడా, కాఁగుడు, కాఁచు¹, కాఁపించు, కాఁపు³, కాఁపుడు.

కాఁగుడు. వి. (√కాఁగు) తపించుట, తపనము. (శ. ర.)

కాఁచేర=కాసర. వి. కాసరి.

గీ. ... కాసర యనఁ గాఁచ, ర యనఁ గాశాదనీ సమాహ్వాయ మగు భవ. ఆం. భా. ౨. ౭౦.

కాఁచి. వి. (సం. కాకమాచీ) కాకమాచి, ఓషధివిశేషము.

సీ. కామ జిలుగు మెట్టదామర వెట్టిసెనగ జంబిరము కాఁచి నల్లకాఁచి. హంస. ౪. ౧౦. ఆం. భా. ౨. ౭౦.

కాఁచు¹=క్రాఁచు. స. క్రి. (√ కాఁగు) కాఁగఁజేయు.

(తపింపఁజేయు; కాలునట్లు చేయు.)

సీ. గుజ్జుగాఁ గాఁచినగోక్షీరపూరంబు జమిలిమండెఁగలపైఁ జల్లి చల్లి. నైష. ౬. ౧౨౦.

గీ. పరకళత్త్రంబుకుచకుంభపాళియందు, నఖము దివిచినపాపాత్మునఖమునందు, నెట్టిగా నగ్నిఁ గాఁచినయినుపనూదు, లుగ్రదృష్టిని జొన్పఁడత్యాగ్రహమున. కాశీ. ౩. ౧౫౩. నీలా. ౩. ౩.

చలిగాఁచుకొను=నిప్పుదగ్గఱ నుండి శరీరము వెచ్చపఱుచుకొని చలి పోఁగొట్టుకొను. (వా)

కాఁచు². వి. ఖాదిరము, కవిరి.

సీ. ... నెలయు ఖాది, రమ్ము కాఁ చన... ఆం. భా. ౨. ౧౬౭.

కాఁచువడియము=కవిరియుండ.

గీ. కాఁచువడియంబు లనఁగను గైరవ శ్లీ, నంగ ఖాదిరఘుటికలు... ఆం. శే. ౫౫.

కాఁజేయు. స. క్రి. (√అగు) ౧. అగునట్లు చేయు, కావించు, కలుగఁజేయు.

ద్వి. ఎక్కిక తలంచిన నేరూపమైన, గ్రక్కున నప్పుడ కాఁజేయుగిరులు. బస. పు. ౩. ౧౦౦౧ పం.

౨. పోఁగొట్టు.

(వ్యవ) వాఁడు పిత్రార్జిత మంతయు కాఁజేసినాఁడు.

౩. అపహరించు.

(వ్యవ) నాసొమ్ము వాఁడు కాఁజేసినాఁడు.

౪. సమాప్తముచేయు, ముగించు.

(వ్యవ) ఆపని కాఁజేసికొని త్వరితముగా రమ్ము.

కాఁడ. వి. కూరాకు లోనగువానికామ.

సీ... శాకనాళము పేరు చనును గమ్మ, కామ కాఁడన... ఆం. భా. ౨. ౨౪౯.

కాఁడి¹. వి. (త కాడి) ౧. (రథము బండి నాఁగలి మొదలగువాని) యుగము, ఎడ్లు మొదలగువాని మెడపై నుంచెడుకఱ్ఱ.

క. పలుపులుఁ గాండ్లుం బగ్గం, బులుఁ దనయస్త్రంబు లడరి పొడిసేసిన వి, చ్చలవిడిఁ బాఱెడు రథ్యం, బుల నేయఁడు దివిజరాజపుత్త్రుఁడు గృపతోఁ. భార. విరా. ౫. ౫౩.

చ. పవనజుచాపముఁ హరులపగ్గములుం దునుమాడి కాఁడితోఁ, నవి పెనఁగాడఁగా నెడఁ జయమ్మునఁ గేతువు గూల్చి ... భార. ద్రో. ౪. ౨౩౩.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౨. యుగమువంటి ఆయుధవిశేషము.

వ...కాఁడి వంకిణి సబల యీఁటె సెలకట్టె... మల్లుపు. ౩. ౬౯.

జ: కాఁడిగట్టు.

కాఁడి². వి. కాఁపుడుగంజి.

సీ...ఉష్ణిక కాఁడి నా నొప్పుచుండు. ఆం.భా. ౨. ౨౫౦.

కాఁడిగట్టు. వి. (√ కాఁడి¹) రెండుపొలములకు నడుమ నున్నగనిమ, చిన్నగట్టు. (బ్రా.)

కాఁడిగట్టువ్యవసాయము=నడుమఁ జిన్నగట్టు మాత్రము వ్యవధానముగా నున్న రెండుపొలములలో నిరువురు వేఱుగాఁ జేయుసేద్యము. (వా.)

కాఁడు. స. క్రి. నాటు, గ్రుచ్చుకొను.

గీ. కంకటము దూఱి యంగంబు గాఁడి పోవఁ, గ్రూరనారాచ మేసిన స్రుక్కె నతఁడు. భార. ద్రో. ౨. ౩౨.

గీ. ఈసుఁ దలఁచుమహాత్ములహృదయములును, గాఁడ నోపనిమృదుపుష్పకాండనికర, మతని భేదింప నోపునే యంగజన్మ. కు. సం. ౮. ౮౨౯.

గీ. వెస నురంబు గాఁడి వీఁపున వెడలె న, య్యాశుగంబు...హరి. ఉ. ౭. ౭౧.

అ. క్రి. నాటుకొను, గ్రుచ్చుకొను; స్థిరపడు.

గీ. మఱునిపూఁదూపు లిందాఁకఁ గెరలి వెలికిఁ, గానరాకుండ నెదలోనఁ గాఁడుఁ గాని, కడఁగి యిపు డేమి మే నెల్లఁ గాఁడఁ జొగె, ననుఁగ యని సోలెఁ బై రాలునవల కులికి. రసిక. ౩. ౧౭౬.

ఉ. పాఁడియుఁ బంటయుం గలిగి పంకవిహీనమనోహరాంబువుల్, వేఁడిన నెల్లచోటఁ బ్రభవింపఁగ భానుఁడు శీతభానుఁడున్, గాఁడినమేఘకాళిమవికారము దూరముసేయ నెంతయున్, నాఁడెము చూపె శారదదినంబులు నిర్మలమూర్తికాకృతిన్. పాండు. ౮. ౮౩.

కాఁడఁబాఱు, కాఁడఁగఁబాఱు=కాఁడు.

ఉ. కామము క్రోధమున్ మనసు గాఁడఁగఁబాఱుట మాన్చి యింద్రియ, స్తోమవిమార్గవర్తనము ద్రుంచుచు... భార.శాం.౧.౧౮౭.

కాఁదారిప్రొద్దు=కాందారిమాందారిప్రొద్దు. వి. అర్ధరాత్రము, నడురేయి.

మ. ...సంభోగేచ్ఛ నంతఃపురాం, గనలం గన్నుమొఱంగి యప్పురమునం గన్నెలు కాఁదారిప్రొద్దున భీమేసుఁడు సానివాడ కరుగున్ ధూర్తప్రకారంబునన్. భీమ. ౧. ౧౧౧. (ప్రయోగాంతరము లేదు- 'కాందారిమాందారిప్రొద్దున' అనియుఁ జదువవచ్చును)

కాఁదారిమాఁదారిప్రొద్దు= కాందారిమాందారిప్రొద్దు.

గీ. వడివడిం జని పట్టి యోవాలుఁగంటి, నీదుపేరేమి యెవ్వఁడు నీదుమగఁడు, పూని కాఁదారిమాఁదారిప్రొద్దుకడను, నెందు వోయెదు తలిదండ్రు లెవ్వ రనిన. యయా. ౨. ౭౯. (ఇట 'కాందారిమాందారిప్రొద్దు' అనియు ననవచ్చును.)

కాఁపించే. స. క్రి. (√కాఁచే¹) కాఁచునట్లు చేయు.

ద్వి. ప్రిదులక పేర్వేరఁ బిలిచి ధేనువులఁ, బిదికి కుండలపాలు బిందెలఁ బోసి, కాఁపించి నగరికిఁ గావళ్లఁ బనిపి. నవ. ౧.౩౯పా. ౯పం.

కాఁపు¹. వి.౧.శూద్రుఁడు; కర్షకుఁడు, సేద్యకాఁడు.

క. ఓకాఁప యిందు రమ్మని, సాకతమునఁ జేరఁ బిలిచి శకునవిధిజ్ఞుం, డాకసవుకట్ట డించి య, నాకులమతి విచ్చి చూడ నప్పుడు నడుమన్. భోజరా. ౮. ౫౯.

సీ. శూద్రనామంబులు శోభిలు నాలవకొలము

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వార లని కాఁపు లని పల్క. ఆం. భా. ౨. ౨౭౨.

ఆ. కాఁపు లావు నెరవు గల్గి కర్సనముసే,యం
గ వృష్టి దగినయట్లు గలుగ,ఫలము గల్గు...
భార. సౌ. ౧. ౩౧.

సీ...కాఁ పనఁ గమ్మతకాఁ డనంగఁ, గమతకాఁ
డనఁగను గమ్మతీఁ డనఁగను దుక్కిముచ్చ
నఁగను దోఁచుచుండు,హాలికాభిధ... ఆం.
భా. ౨. ౨౨౯.

౨. శూద్రజాతి, పంటకులము.

మ...పొల మంబ ళ్మోయుచుం బట్టి పెన్మసురం
దీఁగెడుకాఁపుగుబ్బెతల...అము. ౪. ౧౩౩.

జ: కాఁపుది, కాఁపువాఁడు.

కాఁపు^{2}. వి.౧.కాఁపురము, నివాసము.

క. ఇక్కడ నిను వీఁ డెవ్వఁడో,యిక్కరణిన్
మోసపుచ్చి యేలుకొనంగా,నక్కట వలపని
శంకల,నక్కడనే పాడుకాఁపు లాగతి నుం
టిన్. కళా. ౩. ౨౬౦.

౨. గృహస్థు.

సీ. కెలఁకుల నున్నతంగెటిజున్ను గృహమేధి...
దొడ్డిఁ బెట్టినవేల్పుగిడ్డి కాఁపు. మనుచ. ౧.
౬౬.

ఆ. తోలుతిత్తి వడసి తోరంపుఁగాఁపనై, నీవు
చిఱుమనేల నేఁటిరాత్రి,కంటఁ బిడుకప్రా
మి గర్వంబు గిర్వంబు, నుడుపనైతి నేని నొ
ట్టు వెట్టు. దళకు. ౬. ౫౪.

కాఁపుండు, కాఁపులుండు=కాఁపురముండు, నివాసముండు.

గీ. కనకమయహట్టకుట్టిమకాంత మగుచు, వివిధ
మణిసౌధములును వస్తువులుఁ గల్గు, నిప్వరం
బునఁ గాఁపుండ కితర మైన,పురమునం దేల
నిల్చె నిర్జరవిభుండు. హర.౮. ౧౮౮. అము.
౧. ౧౦.

క. ఆపదలు గాఁపులుండవు, చూపులకుఁ గులా
ద్రియట్లు చుట్టుకొనుఁ దుదిన్, రూపేది
విరిసిపోవు మ,హాపవనాహతపయోధరావళి
భంగిన్. భోజరా. ౫. ౧౪౮.

కాఁపువచ్చు, కాఁపులువచ్చు = కాఁపురమువచ్చు, నివసించుటకు వచ్చు.

గీ...నాకంబు వేడ్క,నయ్యెడకుఁ గాఁపువచ్చి
నయట్టు లుండె.భార. అను. ౨. ౩౧౭.

క. విచ్చెం దిమిరము గాఁపులు,వచ్చె మధుపకు
లము లబ్జవనములకు...భార. విరా.౨.౨౩౮.

కాఁపువోవు, కాఁపులువోవు=కాఁపురమువెళ్లు, నివసించుటకుఁ బోవు.

వ. పటగృహంబులు మొదలుగా వలయుసమస్త
వస్తువు లోడఁగూర్చి వెడలినదండు పఱపై
సముద్రంబు గాఁపువోవుచందం బయ్యె. భా
ర. ఉద్యో. ౪. ౧౩౦.

ఉ. చిత్రము కృష్ణరాయనృపశేఖర నీదగుధాటి
కోడి స,ర్వత్ర నిలింపకామినులవాడకుఁ గాఁ
పులువోదు రుత్కల,క్షత్రియపాత్రు లెల్ల...
అము. ౧. ౩౮.

కాఁపైయుండు=కాఁపురముండు, నివసించు.

మ. ధరకెంధూళులు కృష్ణరాయలచమూధాటీగ
తిన్ వింధ్యగ,హ్వరముల్ దూఱఁగఁ జూచి
తా రచటఁ గాఁపైయుండుటన్ జాలన,
చ్చెరువై యెట్టనివింతచీకటులు వచ్చెన్
జూడరే యంచు వే,సారిదిన్ జూతురు వీర
రుద్రగజరాట్ఛుద్ధాంతముగ్ధాంగనల్. మను
చ. ౧. ౩౭.

జ: కాఁపురము, కాఁపురించు.

కాఁపు^{3}. వి. (√కాఁచే^{1}) కాఁచుట.

ఉదా: నాలుగువేడినీళ్లకాఁపులతో నొప్పి తగ్గినది.

కాఁపుడు. వి. (√కాఁచే^{1}) కాఁచుట. (శ.ర.)

కాఁపు(ప)ది. వి. (కాఁపు+అది) శూద్రజాతిస్త్రీ.
(వ్యవ) ఆకాఁపుది చాల యోగ్యురాలు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క.కాఁపది యనఁ దగునా యది,కాపదియార్వెన్నె నలరుకనకముఁ బుటముల్,కాఁప దిగిన డాల్ప్రతిమ...ఉ. హరిశ్చ. ౪. ౩౩.

కాఁపురము. వి. (√కాఁపు^{2}) ౧.నివాసము;నివాసస్థానము.

క.కాఁపురముసేయ కిఁక లం,కాపుర మెడఁబాయ వలసెఁ గా యను...ఉ. రా. ౨. ౨౪౨.

ద్వి.బంగారుఁబోఁడులపాలిండ్లఁబోలు,బంగారుకుండలపస మించి నుంటె, కాఁపురంబులవారు కని సన్నుతించు, గోపురంబులు ... ద్వి. పరమ. ౧. ౩౩ పా.

సీ. ... లాఁగలఁ గ్రుస్సి యదవకాఁపురముండు నాఖుతతుల. ఆము. ౬. ౧౩.

క.పుర మల్లదె యద్భుతగో,పుర మై వరణమిషల సితపుణ్యస్త్రీనూ,పుర మై విభవములకుఁ గాఁ, పుర మై శోభిలెడు నగ్రమునఁ గనుఁగొంటే. కళా. ౫. ౧౦౦.

౨. సంసారము.

సీ. ఏమేటియుడు గుఁగెందామర బల్గాఁపురపు టేర్ల ఉలికబ్రంపుఁ దెప్ప.అచ్చ. రా.పీఠి.౧౧.

ఉ...సుఖులై తలిదండ్రులు గూడి దేవియున్, దేవరవోలె నుండి యిలు దీర్పఁగఁ గాఁపుర మొప్పు వానికిన్. మనుచ. ౧. ౫౩.

ప. మగలతోఁ గలిసి కాఁపురంబులు సేయుమహాపురంధ్రుల...ఉ.రా. ౪.౯౪.నీలా.౧.౬౫.

కంచంతటికాఁపురము, కంచంతకాఁపురము = పెద్దకాఁపురము, గొప్పకాఁపురము. (చూ. కంచి.)

కాఁపురించు. అ. క్రి. (√ కాఁపురము) కాఁపురము చేయు.

(సంసారము చేయు)

మ...ప్రియం,బెదుగన్ మర్త్యుఁడు కాఁపురింపఁదగు లేదే యోగి యై యొక్కఁడై,లదరం జేరికొనం దగున్...మల్లభూ. వై. ౬౬.

కాఁపువాఁడు. వి.(కాఁపు^{1}+వాఁడు)శూద్రుఁడు.

ఆ. పాలవంటివారు పన్ను వెట్టెడువారు, వాకెఱుఁగరు కాఁపువారు వేమ. వేమన. ౨. ౩౨౫.

కాఁబట్టి. అవ్య. (కాన్ + పట్టి) కనుక, కావున.

ఉ...సూతుఁడు తద్విదుండు కాఁ,బట్టి...కాశీ. ౧. ౮౬. ఆం. భా. ౩. ౮౦.

కాఁబడు. అ. క్రి. (కాన్ + పడు-స్వార్థమున) అగు.

చ...నీవు న,న్నరదముఁ బుచ్చుకొమ్మనెద వందిన వందిన కాదె మీఁద సం,గరము ఘటిల్లునే చెలిమి గాఁబడుఁగా కిటు మాటలాడినన్. జై. భా. ౨. ౬౧.

కాఁబోలు, కాఁగఁబోలు. అవ్య. ద్రు.(కాన్ + పోలు) ఔనేమో.

(ఊహను దెలుపును)

సీ. గంగాప్రవాహంబు గాఁబోలు నని పసిష్ఠాదులనుష్ఠాన మాచరింప, నమృతంబువెల్లువ యని నిలింపాదులు ముసుకొని దోసెళ్ల ముంచి క్రోలఁ. గీ. దలఁప ... ఇట్టలంబుగ వెన్నెల నిట్టవొడిచె. విక్ర. ౬. ౬౭.

గీ. కయ్యమిచ్చువాఁడును వీఁడె కాఁగఁబోలు. హరి. ఉ. ౮. ౧౦౮.

కాక. అవ్య. (అగుధాతువుయొక్క వ్యతిరేకక్త్వార్థకరూపము) ౧. కలుగక సంభవింపక చాలక మొదలగు నర్థముల నిచ్చును. (చూ. అగు.)

౨. వికల్పమును (పక్షాంతరమును) దెలుపును.

క. దాకొని ఖడ్గాఖడ్గినో, కాక కచాకచినో బాణకాళలముననో,నీ కెద్ది యిష్టము...రామా. ౫. ౧౪౯.

సీ. ... కాక యనఁగ నుతార్థ మెసఁగు.ఆం.భా. ౩. ౮౨.

౩. 'కాని' అనునర్థము నిచ్చును.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మ...పురావిహితకర్మం బెట్టినో కాక ల,క్షణకా
లుష్యము రాజయక్ష్మమును జక్కం బెట్ట లేఁ
డయ్యెడున్. నైష. ౮. ౧౮౫.

౪. 'అంశమాత్రమేకాని' అనుఅర్థమును దెలుపును.

సీ.కమలించెఁ గాక యంగజవిరోధిశిరోధిఁ దల
కెక్కఁ జాలెనే హాలహాలంబు,క్రాఁచెఁగాక
పయోధికాండప్రకాండంబుఁ బైకిఁ బొం
గించెనే బాడబంబు. వసు. ౪. ౨౯.

౫. 'తక్క' అనుఅర్థమును దెలుపును.

క. నిర్బంధము దుర్మానము,దుష్బుద్ధికిఁ గాక లగు
నె దుర్యోధన...భార. ఉద్యో. ౩. ౩౨౩.

గీ. నీవు నలునకుఁ బేర్మిలో దేవి వైనఁ,గాక నీవ
ముజ్జ్వలరూప... లక్షణావళు లవి సఫలంబు
లగునె. భార.ఆర. ౨. ౨౦.

ఉ. ... నేనె కా,కెవ్వరు నీకుఁ బ్రాణపద మేటి
కి దాఁచెదవే తలోదరీ. విజ. వి. ౩. ౩౧.

౬. ఆశీర్వాదమును దెలుపును.

క. ... ఓ,కుటిలాలక నీకు మగఁడు కోరినకో
ర్కుల్,ఘటియించుఁ గాక...పారి. ౨. ౨౬.

౭. 'కానిమ్ము' అను నర్థము నిచ్చును.

ఆ. అనిన నట్లకాక యని సర్వసేనాధి,పత్యభార
పట్టబంధమునకు,నియ్యకొనియె భీష్ముఁడు...
భార. ఉద్యో. ౪. ౧౫౫.

౮. శాపమును దెలుపును.

(వ్యవ) వాఁడు చచ్చుఁగాక.

౯. ప్రతిజ్ఞానిశ్చయములను దెలుపును.

గీ...ఆతండు మూల మీహాని కెల్లఁ,గాన నాతని
సాధింతుఁ గాక యేను. భార. ఉద్యో. ౪.
౨౮౪.

క...సంధ్యాసమయం,బింతట నేఁటికి నని సా,
లింతముగా కింకఁ బోర లెస్సై యున్నే.
భార. భీష్మ. ౨. ౩౪౦.

౧౦. కామచారానుజ్ఞను దెలుపును.

గీ. ప్రౌఢిఁ బరికింప సంస్కృతభాష యంద్రు,ప
లుకునుడికారమున నాంధ్రభాష యందు,రె
వ్వ రే మన్న నంద్రు గా కేల కొఱఁత,నాకవి
త్వంబు నిజము కర్ణాటభాష. భీమ. ౧. ౧౫.

సీ...ఇట్లలయించుట చాలక యింక నిలిపి,వాని
నే మడిగె దెవ్వఁడు గాక నీ కేమి యిది కాక
దంతపరీక్ష సుమ్ము. కళా. ౩. ౨౭౨. (ఎవ్వఁ
డు గాక=ఎవ్వఁడైన నగుఁ గాక.)

జ: కాకున్నె, కాకేమి.

కాక. సం. వి. ఆ. స్త్రీ. ౧. కాకనాస,కాకిదొండꜰ. ౨. కాకోలి, కాయకొల్లిꜰ. ౩.కాఁచి,కాకమాచిꜰ ౪. కాకోదుంబరిక, బొక్కమేడిꜰ. ౫. వెలమసంది, కాకజంఘుꜰ. ౬. గుంజ, గురివెందꜰ.

కాకకల. సం. వి. ఆ. స్త్రీ. కాకిదొండꜰ.

కాకఘ్ని. సం. వి. ఈ. స్త్రీ. పెద్దకానుగꜰ.

కాకచించ. సం. వి. ఆ. స్త్రీ. గుంజ, గురివెందꜰ.

కాకచించి. సం. వి. ఇ, ఈ. స్త్రీ=కాకచించ.

కాకచ్ఛదము. సం. వి. అ. పుం. ౧-కాకిఱెక్కలవంటిఱెక్కలు కలది- ఖంజనపక్షి, కాటుకపిట్ట. ౨. కాకిఱెక్క.

కాకజంఘు. సం. వి. ఆ. స్త్రీ. ౧. కాకిదొండꜰ.౨. వెలమసందిꜰ.

కాకజంబుక. సం. వి. ఆ. స్త్రీ. జలజంబువు, కాకినేరేడుꜰ.

కాకజంబుకము. సం. వి. అ. పుం. భూమిజంబువు, నేలనేరేడుꜰ.

కాకజంబువు. సం. వి. ఉ. స్త్రీ. భూమిజంబువు, నేలనేరెడుꜰ. ఊ. స్త్రీ.జలజంబువుꜰ. (వాచ.)

కాకజాతము. సం. వి. అ. పుం. ౧. కోయిల. (విల్యమ్సు) ౨. కాకులగుంపు.

కాకణము. సం. వి. అ. న. మహాకుష్ఠభేదము.

కాకణి. సం. వి. ఈ. స్త్రీ. ౧. ఏకకపర్దము, ఒక్క

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గవ్వ. ౨. ఇరువదిగవ్వలవిలువ గలనాణెము. ౩.పణములో నాల్గవభాగము. ౪. మాషమునందు నాల్గవభాగము. ౫. మానదండమునందు నాల్గవభాగము. ౬.పాదుక.(కే.ని,వై.ని.) ౭.మానదండము; కొలతకఱ్ఱ. (మే. ని.)

కాకతాళీయము. సం.విణ. (అ. ఆ. అ.) ఆకస్మికసంభవము, అవితర్కితముగా కలిగినది. వి.అ. న. ఒకానొకన్యాయము. (చూ. న్యాయము.)

కాకతిందుకము. సం.వి.అ.పుం. కాకితుమికి, నల్లతుమికిఁ.

కాకతిక్త. సం. వి. ఆ. స్త్రీ. ౧.కాకిదొండఁ. ౨.గుంజ, గురివెందఁ.

కాకతుండఫల. సం.వి.ఆ.స్త్రీ. కాకిదొండఁ.

కాకతుండము. సం.వి. అ.పుం. ౧. కాలాగురువు. ౨. కాహళము, బాకా. ౩. బాణవిశేషము.

కాకతుండి. సం. వి. ఈ. స్త్రీ. ౧. రాజరీతి, ఒకవిధముగు ఇత్తడి. ౨. కాకిదొండఁ.

కాకతుండిక. సం.వి.ఆ.స్త్రీ. గుంజ, గురివెందఁ.

కాకదంతగవేషణము. సం. వి. అ. న. ఒకానొకన్యాయము. (చూ. న్యాయము.)

కాకధ్వజము. సం.వి.అ.పుం.బడబాగ్ని.(త్రి.ని.)

కాకనామము. సం. వి. న్. పుం. బకవృక్షము.

కాకనాస. సం.వి.ఆ. స్త్రీ. కాకిదొండఁ.

కాకనాసము. సం.వి.అ.పుం. వికంటకము, ఒకజాతిదూలగొండిఁ.

కాకనాసిక. సం.వి.ఆ స్త్రీ. ౧.కాకిదొండఁ. ౨.రక్తత్రివృత్తు, ఎఱ్ఱతెగడఁ.

కాకనిద్ర. సం. వి. ఆ. స్త్రీ. స్వల్పనిద్ర, గాఢము కానినిద్ర.

కాకనీల. సం. వి. ఆ. స్త్రీ. జలజంబువుఁ.

కాకపక్షము సం.వి.అ.పుం. ౧. కాకిఱెక్క. ౨. పిల్లల కుండెడిజుట్టు, బాలశిఖ. (హలా. ని, వై. ని - కాకిఱెక్కవలెనుండుకర్ణపార్శ్వస్థకేశభేదము, జుల్ఫా - వాచ.)

కాకపదము. సం.వి.అ.పుం. రతిబంధభేదము.న.౧. కాకియడుగుకొలఁది, కాకపదతుల్యపరిమాణము. (కాకపదమాత్రపుశిఖ యుంచుకొనవలయు నని స్మృతులందు విహితము) ౨. గ్రంథములు వ్రాయునపుడు బంతినడుమ విడిచినదానిని సూచించునట్టికాకపదాకార మగుగుఱుతు. (ఇది హంసపాదమువంటిది - వాచ.) ౩. వజ్రదోషము.

ఆ. నడుమ నడ్డనిడుపునల్లనిరేఖలు,గలిగె నేని నది
యుఁ గాకపదము, వలదు విలువ నిట్టివజ్రం
బు దాల్చిన,జముఁడుఁ దిట్టినట్లు చచ్చు నిజ
ము. రత్న. ౨౬, ౨౭.

కాకపర్ణి. సం. వి. ఈ. స్త్రీ. ముద్గపర్ణి,పిల్లపెసరఁ.

కాకపాణి. సం. వి. ఇ. న. మౌక్తికమణిదోషము.

సీ. పొరలు పైమూఁ డున్న నరయఁ ద్రివృత్తం
బు ఘననీలవర్ణంబు కాకపాణి. రత్న. ౫౦.

కాకపీలుకము. సం. వి. అ. పుం. కాకేందువు, కాకితుమికిఁ.

కాకపుచ్ఛము. సం. వి. అ. పుం- కాకితోఁకవంటితోఁక కలది - కోకిలము.

కాకపుష్టము. సం. వి. అ.పుం.(- కాకులచేఁ బోషింపఁబడునది - ఆఁడుకోయిల తనగ్రుడ్లను బొదుగుకొనలేక కాకిగూఁటిలో నున్నగ్రుడ్లను దీసివేసి తనగ్రుడ్లను ఆగూఁటిలో నుంచి కాకిచే పొదిగించును) కోకిలము.

కాకపుష్పము. సం. వి. అ. న. గంధపర్ణముఁ.

కాకపేయము. సం. విణ. (అ. ఆ. అ) ౧-కాకిత్రాగఁ దగినది- పూర్ణోదకముచేత ప్రశస్తమైనది. (నద్యాది) ౨-కాకులే త్రాగఁ దగినది-స్వల్పోదకము కలది. (నద్యాది)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కాకఫలము. సం. వి. అ. పుం-కాకులకు ప్రియమైనపండ్లు కలది-నింబవృక్షము, వేముకీ.

కాకబలి. సం. వి. ఇ. పుం. కాకులకు ఇడునట్టిఅన్నాదిబలి.

కాకభాండి. సం. వి. ఈ. స్త్రీ. మహాకరంజము, నిప్పువన్నెకానుగుకీ.

కాకభీరువు. సం. వి. ఉ. పుం-కాకులకు భయపడునది-పేచకము, గ్రుడ్లగూబ.

కాకమద్గువు. సం. వి. ఉ. పుం. దాత్యూహము, కూకునుగుండెపక్షి.

కాకమర్దము. సం. వి.అ.పుం.మహాకాళవృక్షము.

కాకమల్లి. సం. వి. ఈ. స్త్రీ. అడవిమల్లెకీ.

కాకమాచి. సం. వి. ఈ. స్త్రీ. కాఁచికీ.

కాకమాత. సం. వి.ఋ.స్త్రీ. కాకమాచి,కాఁచికీ.

కాకము. సం. వి. అ. పుం. ౧. కాకి. ౨. శిరోవక్షాళనము, (కాకివలె) తలనుమాత్రము నీట ముంచి చేయుస్నానము. ౩. మానభేదము. ౪. ఒకద్వీపము. న. ౧. కాకులసమూహము. ౨. సురతబంధవిశేషము. ౩. ఇంచుకజలము.

కాకముద్గ. సం. వి. ఆ. స్త్రీ. ముద్గపర్ణి,కాకిపెసర, పిల్లపెసరకీ.

కాకయవలు. సం. వి. అ. పుం.బ. నిష్ఫలతృణధాన్యము, తండులశూన్యధాన్యము.

కాకరుహా. సం. వి. ఆ. స్త్రీ. వందావృక్షము.

కాకరూకము. సం. వి. అ. పుం. ౧. గ్రుడ్లగూబ. ౨. కపటము, దంభము.

కాకరూకుఁడు. సం. విణ. (అ. ఆ. అ)౧.భీరువు, పిఱికివాఁడు. ౨. దిగంబరుఁడు, దిసమొలవాఁడు. ౩. దరిద్రుఁడు, బీదవాఁడు. వి. అ. పుం. స్త్రీజితుఁడు, భార్యకు వశుఁడైనమగఁడు.

కాకలకము. సం. వి. అ. పుం. గొంతుకపోఁక, గొంతుముడి. (కల్ప)

ఉదా: ఓష్ఠప్రభృతికాకలకపర్యంతం.(వ్యాక)

కాకలము. సం. వి. అ. పుం. ద్రోణకాకము,మాలకాకి. న. గొంతుముడి.(త్రి. ని.)

కాకలి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. ౧. సూక్ష్మమును మధురమును అస్ఫుటమును అగుధ్వని. ౨. మనుష్యులు నిద్రించుటను నిద్రింపమిని దెలిసికొనుటకై దొంగ లుపయోగించుసన్న నిరవళి గలవాద్యవిశేషము.(విల్యమ్సు.)౩. గుంజ, గురివెందకీ.(వాచ)

కాకలీద్రాక్ష. సం. వి. ఆ. స్త్రీ. లఘుద్రాక్ష, చిన్నద్రాక్ష, కిసిమిసికీ.

కాకలీరవము. సం. వి. అ. పుం-సన్ననిఅవ్యక్తమధుర మైనధ్వని కలది-కోయిల.

కాకవంధ్య. సం. వి. ఆ. స్త్రీ. (కాకివలె) ఒకమాటే ప్రసవించి పిదప గొడ్డురా లయినస్త్రీ.

కాకవల్లభ. సం. వి. ఆ. స్త్రీ. జంబూభేదము.

కాకశింబి. సం. వి. ఈ. స్త్రీ. కాకితుండి,కాకిదొండకీ.

కాకశీర్షము. సం. వి. అ. పుం. బకవృక్షము.

కాకస్త్రీ. సం. వి. ఈ. స్త్రీ. బకవృక్షము. (వాచ)

కాకస్ఫూర్జము. సం. వి. అ. పుం. కాకతిందుకము, కాకితుమికికీ.

కాకాంగి. సం. వి. ఈ. స్త్రీ. కాకజంఘ,కాకిదొండకీ.

కాకాంచి. సం. వి. ఈ. స్త్రీ. కాకజంఘ, కాకిదొండకీ.

కాకాండము. సం. వి. అ. పుం. మహానింబము, పెద్దవేముకీ.

కాకాండి. సం. వి. ఈ. స్త్రీ. మహాజ్యోతిష్మతి, పెద్దమానేరుకీ.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కాకాండోల. సం.వి.ఆ.స్త్రీ. కోలశింబి,దూలగొండి†.

కాకాక్షిగోళకన్యాయము. సం. వి.అ. పుం. ఒకానొకన్యాయము. (చూ. న్యాయము.)

కాకాదని. సం.వి.ఈ.స్త్రీ. ౧.గుంజ,గురివెంద†.౨. శ్వేతగుంజ, తెల్లగురివెంద†.

కాకారి. సం.వి.ఇ.పుం. గ్రుడ్లగూబ.

కాకి. వి. (సం.కాకః.క. కాకి. త.కాక్కై(—.)వాయసము, కాకము.

గీ.పండ్లు వేర్వాసి కదలు చూపకయున్న,కాకి
కడకంటిపైచూపు రాకమున్న, కాలు సే
యాడుతఱియంద కదలవలయుఁ, దీర్ఘసేవకు
దేహ మస్థిరము గాన. కాశీ. ౩. ౮౪.

సీ. కాకిపిట్టకుఁ జాలఁ గడ తేని బ్రదుకిడి ...
నీలా. ౧. ౧౧౧.

సీ. ... వాయసంబు కాకి నాఁ దగు.ఆం.భా.౨.
౯౩.

విశ. నీచము, అల్పము. (ఉదా: కాకిబంగారు, మొ-బ్రా)

జ: కాకికలువ,కాకిచావు, కాకిచిప్ప, కాకిచెఱకు,కాకితీపు,కాకితుమ్మికి,కాకితూకి,కాకిదొండ, కాకినేరేడు,కాకిపెంపుడు, కాకిపెసర,కాకిబంగారు, కాకిబాతు, కాకిబేగడ,కాకిమేడి,కాకిఱెక్కలు, కాకిఱెల్లు, కాకివెదురు,కాకిసొమ్మ.

కాకి. సం.వి.ఈ.స్త్రీ. ౧.ఆఁడుకాకి. ౨.వాయసీలత. ౩. కాకోలి, కారుకొల్లి†.

కాకికలువ. వి. (√కాకి) అల్లిపువ్వు, కాకోత్పలము†. (శ.ర.)

కాకిచావు. వి. (√కాకి-క.కాకిసావు) దిక్కుమాలినచావు,అగతికమరణము.('ఆకస్మికమరణము' శ. ర,బ్రా.)

కాకిచిప్ప. వి.(√కాకి)శంబూక, నీటిగుల్ల, కప్పచిప్ప.

క. అప్పుడు చూచిన నేమని, చెప్పుదు నక్కడలి
కాకిచిప్పలు నిసుముం,గుప్పలుఁ దెప్పలుఁ
దిప్పలుఁ, గప్పలుఁ జిక్కంగ దుమ్ము గ్రమ్ము
చు నుండె౯. యయా. ౩. ౨౯.ఆం.భా.౧.
౧౬౧. హంస. ౪. ౧౮౬.

కాకిచెఱకు. వి. (√కాకి) శరము, తృణవిశేషము.

సీ. కాకిచెఱకనంగఁ గను మన శర మగు ...
ఆం. భా. ౨. ౭౫.

కాకిణి. సం=కాకణి. (కల్ప, వాచ, విల్యమ్సు.)

కాకితము=కాగితము, కాగిదము. వి. (సం. కాగదమ్. క. కాగద. త. కాకితం. హిం. కాగజ్.) వ్రాయుట కుపయోగించుపత్త్రవిశేషము.

ఉ. ...పారసిభాష వ్రాసినం, గన్నులపండువై
యమరుఁ గాకితమందలివర్ణపద్ధతుల్. భీమ.
౧. ౭౩.

సీ. ఘుట్టితపటంబు వెలయును గడిత మనఁగ, వెల
యుఁ గాకిత మనఁగఁ దద్భేదసంజ్ఞ.ఆం.భా.
౨. ౧౮౮.

కాకితీపు. వి. (√ కాకి) మూర్ఛావిశేషము, అపస్మారము, కాకిసొమ్మ. (శ. ర,చి. ని.)

కాకితుమ్మి(మి)కి. వి. (√కాకి) నల్లతుమికి, కాకతిందుకము†. (శ. ర.)

కాకితూకి=కాకితుమ్మికి.

సీ.కాకితూకందుగు కానుగు వరగోఁగు...హం
స. ౪. ౧౧.

కాకిదొండ. వి. (√ కాకి) కాకతుండి†.

గీ. కాకిదొండ యనం జనుఁ గాకబింబి. ఆం.
భా. ౨. ౬౦.

కాకినేరేడు. వి. (√ కాకి) నేలనేరేడు, కాకజంబువు†.

సీ...కాకి, నేరే డనఁగ నక్క నేరే డనఁగ నేల
నేరే డనఁగ జన్న నారహి గను, భూజం
బునామంబు...ఆం. భా. ౨. ౪౬.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కాకిపెంపుడు. వి. (కాకి + పెంపుడు) పరభృతము, కోయిల.

ద్వి. కొఱకుఁ బెంజెఱకువిల్కాని డాకలకు, మొఱకుఁబల్గాకిపెంపుడులకూఁకలకు. ద్వి.తి. సా. ౧. ౧౨ పా. ౬ పం.

కాకిపెసరు(ర). వి. (√ కాకి) పిల్లపెసర, కాకముద్గీ.

గీ. పిల్లపెసరనఁగాఁ గాకిపెసరనఁ దగుఁ గాకముద్గాఖ్య...ఆం. భా. ౨. ౫౭.

బ. (కాకిపెసలు.) క్షుద్రముద్గములు, పిల్లపెసలు.

సీ. కాకిపెసరు నాఁగఁ గనుపట్టు క్షుద్రముద్గము ...ఆం. భా. ౨. ౨౩౫.

కాకిబంగారు. వి. (√కాకి) అభ్రకము. (పీతాభ్రకము-శ. ర.)

గీ. కాకిబంగారనంగ బేగడ యనంగ, నభ్రకము దోఁచు...ఆం. భా. ౨. ౨౮౭.

కాకిబాతు. వి. (√కాకి) ఒకవిధమైనఅడవిబాతు. (శ. ర.)

కాకిబేగడ=కాకిబంగారు.

ద్వి. కాకిబేగడబొట్టు కంచుమట్టియలు, కైకడసంకుటుంగరమునుం గలిగి. ద్వి. పరమ. ౪. ౩౨౩ పా. ౧౪ పం.

కాకిమేడి. వి. (√ కాకి) కాకోదుంబరిక, బమ్మమేడి. ఆం. భా. ౨. ౪౨.

కాకిఱెక్కలు. వి. బ. (√కాకి) ధాన్యవిశేషము.

సీ. ఱెక్కపాలలు కాకిఱెక్కలు పుష్పమంజరులు సీతాభోగసరులు గౌరి,కుంకుమలు... హంస. ౪. ౧౨౭.

కాకిఱెల్లు. వి. (√ కాకి) ఒకజాతిఱెల్లు. (దీనిపుల్లలను చెక్కి వ్రాయుట కుపయోగింతురు.)

కాకివెదురు. వి. తృణవిశేషము. హంస. ౫. ౪౪.

కాకిసొమ్ము=కాకితీపు (శ. ర.)

కాకు. విణ. ౧. వ్యర్థము.

మత్త...నిను నేఁడుకార్యముఁ గాకు చేయక చేయుమీ. మైరా. ౧. ౮౨.

౨. చెల్లాచెదరు, చిందఱవందఱ.

క. ఆకులు లై కాకులవలెఁ,గాకై చనఁ జొచ్చి రెల్లకడలకు నసురుల్. రామా. ౬. ౨౫౧.

౩. కళాహీనము.

ద్వి. వైకుంఠనగరంబు వనజారికరము, సోఁకనికుముదంబుజోకఁ గాకయ్యె. విష్ణు. పు. ౨. ఆ. (శ. ర.)

వి. ౧. గాసి, బాధ.

క. కాకులలోఁ గోకిలములు, కాకులఁ బడ రేకగులముఁ గలయఁగఁ బవనుం,డాకులపాటొనరింపఁగ, నాకులపాటయ్యె విరహులకు లోకులకున్. ద్వా. ౮. ౯.

౨. నింద; అవమానము. (చూ. కాకుచేయు.)

జ: కాకుఁదనము, కాకుచేయు, కాకుపడు.

కాకుఁడు. సం. వి. అ. పుం. ౧. అతిధృష్టుఁడు. (కల్ప) ౨. కుంటివాఁడు. (విల్యమ్సు.)

కాకుఁదనము. వి. (√ కాకు) దుశ్చేష్ట, దుండగము.

ఉ...తల్లి బాష్పకలికాతరళీకృతలోచనాంతయై, కాకుఁదనంబు సేసెఁ గొడుకా యిఁక నేమన నేర్తుఁ గోడలిన్. వేం. పంచ. ౪.౪౨౯.

కాకుచే(సే)యు. స. క్రి. (√ కాకు) ౧. నిందించు; అవమానపఱుచు.

క. పరతత్త్వ మెఱుఁగ కూరక,పరమర్షులతోడ నేన పరముఁడ ననుచున్,సుర లెల్లఁ గాకు సేయఁగ,దురహంకృతిఁ బలుకఁ దగునె లోయజగర్భా. కాశీ. ౫. ౭౭.

గీ. పిటికిప్రాణులఁ బొరిగొనుబిరుదుమగఁడ, పగుదు నీ వని యందంద మొగముమీఁదఁ, జప్పటలు వెట్టి యాతఁడు జమునిలావు, చేవ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యును బొల్లు గాఁ గావుచేసి విడిచె. హరి. పూ. ౮. ౧౪౪.

సీ. బిగువుఁజన్నులయొప్పు పృథులాబ్జకోరకకరికుంభములనైనఁ గావుసేయు. పరమ. ౨. ౩౭. (ఇట ఔపమ్యవాచకము.)

౨. అణఁచు.

సీ. కాదంబనికురుంబకలితమై ప్రవహించుకాళిందిగర్వంబుఁ గావుసేసి. మనుచ. ౩. ౧౯.

సీ. ఒకటిచ్చి తోన వేఱొకటిఁ గోరినయట్టి కానీనుగర్వంబుఁ గావుచేసి. చంద్రా. ౧. ౨౧.

౩. బాధించు; హింసించు.

ద్వి. కలికి పైఁబడి తద్దఁ గరఁగింపనిన్నుఁ, గాకున్న నెన్నైనఁ గల్లలు గూర్చి, కావుచేయును రాజుగారితోఁ జెప్పి, నీవు నెమ్మేనితో నిలిచితి వేని, పావురాయులు లక్ష పదివేలు గలవు. ద్వి. తి. సా. ౧. ౬ పా. ౧౨ పం.

కాకుత్థ్సుఁడు. సం. వి. అ. పుం. కకుత్థ్సవంశపు రాజు.

కాకుదము. సం. వి. అ. న. తాలువు, దవుడ.

కాకున్నె. అవ్య. (కాక + ఉన్నె) నిశ్చయమును దెలుపును.

ఆ. అడవిఁ దన్నుఁ బాసి యరిగిన నలిగి కా, కున్నె యిట్లు సేయ నుదిద గడఁగె. భార. ఆర. ౨. ౧౬౮. (అలిగికాకున్నె=అలిగియే.)

కాకుపడు. అ. క్రి. (√ కాకు) వ్యాకులపడు, కలఁత నొందు.

క. చీకటికాటుకపిట్టలు, కాకుపడన్ భాస్కరుఁడు కరజాలకము, ల్వ్రేఁక నిగిడింపఁ దారలు, వ్యాకులతం దారె ఖగము లగుటన్ భీతిన్. శ్రీకాం. ౮. ౧౨౭.

సీ. మెల్లనినగవుల మేనులు మఱపించి కడుజాణమాటలఁ గాకుపఱచి. భాగ. ౮. ౩౧౮.

కాకుభము. సం. విణ. (అ. ఈ. అ) దిక్కునకు సంబంధించినది.

కాకువు. సం. వి. ఉ. స్త్రీ. ౧. శోకభయాదులచేత కలిగెడు ధ్వనివికారము. ౨. జిహ్వా, నాలుక. (కల్ప)

కాకేందువు. సం. వి. ఉ. పుం. కాకితుమికీ.

కాకేతువు. సం. వి. ఉ. పుం. కాశముకీ. (త్రి. ని, రా. ని.)

కాకేమి. అవ్య. (కాక + ఏమి) మఱియొకదానిలేమిని దెలుపును, ఏవకారార్థకము.

వ. ఆవృషభగోమయభక్షణంబున నైనయశుచిభావంబునం గాకేమి యప్పరమపతివ్రత మదీయదృష్టిగోచర గాకున్నదయ్యె. భార. ఆది. ౧. ౯౭. (అశుచిభావంబునం గాకేమి=అశుచిభావముననే.)

కాకేష్టము. సం. వి. అ. పుం-కాకులకు ఇష్టమైనది-నింబము, వేముకీ.

కాకోదరము. సం. వి. అ. పుం- ఉదరముతో కుటిలముగా నడచునది-పాము.

కాకోదుంబరము. సం. వి. అ. పుం. కాకిమేడి, బమ్మమేడికీ.

కాకోదుంబరిక. సం. వి. ఆ. స్త్రీ=కాకోదుంబరము.

కాకోలము. సం. వి. అ. పుం. ౧. ద్రోణకాకము, మాలకాకి. ౨. సర్పము. ౩. అడవిపంది. పుం. న. విష భేదము. న. నరక భేదము.

కాకోలి. సం. వి. ఈ. స్త్రీ. కాయకొల్లికీ.

కాకోలుఁడు. సం. వి. అ. పుం. కుమ్మరి. (వాచ)

కాకోలూకిక. సం. వి. ఆ. స్త్రీ. కాకికిని గుడ్లగూబకును గలసహజవైరము.

కాక్షము. సం. వి. అ. న. (కోపాదులవలని) కుచ్చితపుచూపు. పుం. కడకంటిచూపు.

కాక్షి. సం. వి. ఈ. స్త్రీ. ౧. తువరిక, తొగరికీ. ౨. సౌరాష్ట్రమృత్తిక, తొగరిమన్ను. (మే. ని-

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఇది పరిమళించును. దీనిని గోపీచందన మందురు.)

కాగదము. సం. వి. అ. న. కాగితము.

శ్లో. భూర్జే వా వసనే రక్తే క్షౌమే వా తాల
పత్రకే,కాగదే వాష్టగంధేన... విలిఖ్యధా
రయేన్నరః. (మంత్రకల్పద్రుమము.)

కాగము. సం. వి. అ. పుం-కా అనిధ్వనిచేయునది-కాకము, కాకి.

కాగితము=కాకితము.

గీ. ప్రాణనాయక యిదె చూడు పతులఁ గూడి,
పాయకుఁ డటంచు సతులకుఁ బల్కుఁ దేజి,
పాదుషా హుశికా చేసి పంపుకాగి,తంపుఫర
మాను వోలె సుధాకరుండు. దశా. ౩.౪౫.
ఇందు. ౫. ౯.

కాగిదము=కాకితము. (చి. ని, బ్రౌ.)

కాగిస. వి. మత్స్యవిశేషము. (శ. ర, బ్రౌ.)

కాచనకి. సం. వి. న్. పుం.వ్రాఁతప్రతి.

కాచనము. సం. వి. అ. న. కచేలము, వ్రాసినకాగితములను గాని వ్రాఁతప్రతులయాకులను గాని బంధించెడు దారము మొదలైనపుస్తకాదిబంధనము. (విల్యమ్సు.)

కాచమణి. సం. వి. ఇ. పుం. గాజుపూస.

కాచమలము. సం=కాచలవణము.

కాచము. సం. వి. అ. పుం. ౧. గాజుమన్ను. ౨. గాజుపూస. ౩. శిక్యము, కావడియుట్టి. ౪.త్రాసుచివరను దారములతో కట్టుఉట్టి. ౫. నేత్రరోగవిశేషము. ౬. కాసు, అత్యల్పమగువిలువగలఒకానొకనాణెము.

శ్లో. కాచాయ నీచం కమనీయవాచా, మోచా
ఫలస్వాదుముచా న యాచే, దయాకుచేలే
ధనదత్కుచేలే,స్థితేకుచేలే శ్రితమాకుచేలే.

న. గాజుప్పు, చౌటియుప్పు.

కాచలవణము. సం. వి. అ. న. గాజుప్పు, సౌవర్చలవణము, చౌటియుప్పు.

కాచసంభవము. సం. విణ. (అ. ఆ. అ.) గాజువలనఁ బుట్టినది. వి. అ. న=కాచలవణము.

కాచస్థాలి. సం. వి. ఈ. స్త్రీ. ౧. గాజుపాత్ర. ౨. ఫలేరుహా, కలిగొట్టుకీ.

కాచాక్షము. సం. వి. అ. పుం. బకభేదము, ఒకజాతికొంగ.

కాచి(చే)కోలు. వి. (√ కాచేకొను) కాచికొనుట, రక్షించుకొనుట.

చ. ఇది దగ దంచు నడ్డపడునింతకు నేరక సభ్యు
లందఱున్,మది మది నున్న యట్టియెడ మాని
నికిం దనుఁ దాన కాచికో, లొదవినదానఁ
జేసి సభ నొచ్చెము దక్కినఁ బాండునంద
నుల్,బ్రదికిరి గాక యయ్యెడరు రాచకొమా
రుల కోర్చునట్టిదే. భార. ఉద్యో.౧.౩౪౯.
(చి. ని. పా.) భార. ద్రో. ౪. ౧౬౬.

కాచిఘము. సం. వి. అ. పుం. ౧. ఎలుక. ౨. బంగారు. (మే. ని.)

కాచిఘుఁడు. సం. వి.అ.పుం. ఘేమంతుఁడు, తలిదండ్రులు లేనిబిడ్డఁడు. (మే. ని.)

కాచితము. సం. విణ. (అ. ఆ. అ.) కావడియుట్టియందుంపఁబడినది. (కుండ లోనగునది.)

కాచే^{1}. అ. క్రి. ప్రతీక్షించు, ఎదురుచూచు.

ఉ...ఆళచీ,కాంతుఁడు గాచినాఁడు కుతుకం
బున నీదుకటాక్షవీక్షకున్. దశా. ౭. ౭౬.

(కాచినాఁడు:-కాచుకొనియున్నాఁడనిభావము.)

స. క్రి. (త. క. కా.) ౧. కాపాడు, రక్షించు.

ఆ.గాడ్పుచూలి పిఱుఁదు గావంగ నర్జును,నోర్వ
నమరు లైన నోప రాజి. భార.ఆది. ౯.౨౩.

ఆ. ఏను గలుగ వెఱవ నేటికి సేనలఁ,గాతు నీవు
మెచ్చఁ గౌరవేంద్ర. భార. ఉద్యో. ౪.
౨౧౩.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క...మమున్, గావుము ప్రోవుము...హరి. పూ. ౬. ౨౩౮.

౨. మన్నించు, క్షమించు.

ఉ...దూతలు నేరక యాడినప్పుడుం, గాతురు దప్పు విశ్వసనయకార్యధురంధరు లైనభూపతుల్. కాశీ. ౭. ౨౨౩.

క. అచోళనృపవరేణ్యుఁడు, వాచంయమవరునిఁ జేర వచ్చి మునీంద్రా, నాచేసినయపరాధము, గాచి ననుం గావవయ్య కరుణాజలధీ. విప్ర. ౫. ౮౧.

౩. ఆఁపు.

ఉ. ద్రోవది ... మనంబునఁ బొంగువిషాదరోషముల్, గావఁగ లేక బాష్పములు గ్రమ్మఁగ దిగ్గన లేచి యార్తయై. భార. ఉద్యో. ౩. ౧౧౪.

ఉ. కట్టకుఁ గాపుగా నిదుర గావఁగఁ జాలెడి వారిఁ గొండఱుం, బెట్టుచు...భా. రా. యు. ౨౫౮.

నోరుకాచు=౧. రహస్యముగా నుంచు, (రహస్య విషయము) చెప్పకుండ నుండు.

ద్వి. చేరి నీ కొకమాటఁ జెప్పవచ్చితిని, నోరు గాచెద నన్న నుడువుదు నీవు. ద్వి. హరిశ్చ. ఉ. ౧౦౩౨ పం.

౨. పథ్యము చేయు.

ఉదా:-నోరుకాచినఁ గాని వ్యాధి కుదురదు.

జ: కాచికోలు, కాచుకొను, కాపరి, కాపాడు, కాపించు, కాపు^{1}, కాపుకాఁడు, కాపుగడ, కాపెట్టు, కావలి, కావలికాఁడు, కావలివాఁడు.

కాచే^{2}. అ. క్రి. ౧. (కాయ కిణము, మొ.) పుట్టు, బయలుదేఱు.

(వ్యవ) ఆచెట్టున పదికాయలు కాచినవి.

ఆమెకడుపున నాలుగు కాయలు కాచినవి.

రాపిడిచే చేతిమీఁద నొకకాయ కాచినది.

౨. బయలుదేఱినకాయలు గలది యగు.

మానిని. కాచి బెడంగుగఁ బండినయాసహకారములం గదళీతతులం, జూచుచు...భార. ఆది. ౪. ౨౦.

౩. (ఎండ, మొ.) ప్రసరించు.

క. తలఁచిన డెందము గందును, బలికిన నోరెల్లఁ బొక్కుఁ బ్రభ నూచిన రెప్పలు గమరు ననఁగఁ బటుతర, విలయానలభాతి నెండ వేసవిఁ గాచెన్. కు. సం. ౭. ౬౯౨.

ఉ...హరియె కావలె నంచుఁ దపించె దూరకే, కన్నెఱికంబు కాఱడవిఁ గాచినవెన్నెల సేసి యయ్యయో, నిన్నును ముంచె నీజనకునిం గుదియించినవెఱ్ఱి యయ్యెడన్. ఉ. రా. ౩. ౧౧౭.

స. క్రి. ౧. (కాయ కిణము మొదలగువానిని) కాంచు.

(వ్యవ) ఆచెట్టు పదికాయలు కాచినది.

వ...పెక్కువిధంబులఁ దమతమకై యెడపడని కావటిమోపులకతనం గంది కాయలు కాచి వంగినవలుఁదమూఁపులును...హరి. పూ. ౫. ౧౪౨.

(వ్యవ) నీ వెప్పుడు వత్తువో యని చూచి చూచి నాకన్నులు కాయలు కాచినవి.

౨. (ఎండ, మొ) కాయు, ప్రసరింపఁజేయు.

గీ. నిడుదత్రాళ్ళని బయల నెప్పుడుఁ దిరుగుచుఁ, బొసఁగ ముప్పొద్దు మువ్వేసములఁ జెలఁగుచు, నెలుఁగు లెల్లెడఁ గాచుచు నలయనిర్ల, వేఁటకాఁ డప్పు డెంతయుఁ దేట మీఱె. అచ్చ. రా. అయో. ౪౨.

జ: కాపు^{2}.

కాచే(చి)కొను=కాచే^{1}.

అ. క్రి. (ప్రతీక్షించు)

వ. నలకూబరుశాపానుభవంబునకుం గాచుకొని యుండువానికి నీదుష్కర్మంబున సాధించి నరాజ్యవైభవం బేమి కీర్తిసుకృతంబులకు సాధకం బయ్యెడు...కళా. ౪. ౧౬౬.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

స. క్రి. (కాపాడు, రక్షించు.)

గీ. దోసమును నపకీర్తియుఁ దొలఁగఁ బెట్టి,నాఁ
డు గురుఁ గాచుకొంటివి...విక్ర. ౩.౧౨౯.

కాచూకము. సం. వి. అ. పుం. ౧. కోడి. ౨. చక్రవాకము, జక్కవ.

కాజలము. సం. వి. అ. న. ఇంచుకనీరు.

కాజి. వి. ఒకానొకచెట్టు.

సీ. యువజనరాగపయోరాసు లుప్పొంగ వెలిద
మ్మికాజిపువ్వులు ముడుంగ. పారి. ౨. ౪౯.
(శ. ర. పా-జాజిపువ్వులు. ముద్రి.)

కాట. వి. పులిసినయంబలి?

చ. కని సతిఁ బిల్చి యిక్కటిని గామిని చూచి
తె యెన్నఁ డిప్పరి,గ్గనుఁగొనుపంది గా దిది
దినంబును గంజియుఁ గాట వోసి పెం,చిన
నిట నుండు నంచుఁ బతి చెప్పిన సంతస మం
ది దాని నొ,య్యన దరిఁజేరఁ బిల్చి పులియం
బలి యించుక వోసె మూఁకుటన్. చెన్నబ.
౨. ౨౬.

కాటకము. వి. కఱవు, క్షామము. (శ. ర.)

కాటము. సం. వి. అ. పుం. కూపము, నూయి.

కాటా. వి. (హిం. ఖాటా) పెద్దత్రాసు. (శ. ర.)

కాటికాఁడు. వి. పక్షివిశేషము.

సీ.వంగపండు పికిలి వామనపాతుకాఁ డుల్లంకి
కాటికాఁడు పగడంపు, జట్ట... గీ. అనఁగ
నిట్లని పక్షిభేదాఖ్య లలరు. ఆం. భా. ౨.
౯౭.

కాటిపాపఁడు. వి. (కాడు¹ + పాపఁడు) ౧. గొల్లవాఁడు.

ద్వి. కాటిపాపఁడు పసిఁ గాచుచు నుండ.బస.
పు. ౪. ౩౧౭ పం.

౨. శ్మశానపుఁగావలివాఁడు.

ద్వి. నీ కింత గలిగిన నిన్నదలించి, మాకుఁ గై
కొన రాదు మాడకు మిగులఁ, బాటలగంధి
నీపలు కియ్యకొనఁగఁ, గాటిపాపని కేల కరు
ణ నీమీఁద. ద్వి. హరిశ్చ. ఉ. ౨౧౭౪ పం.

కాటిపాపలవాండ్రు. వి. బ. (√కాఁడు¹) జాలవిద్య చేసెడిఆటవికజనవిశేషము. (శ. ర, బ్రౌ.)

కాటిఱే(ఱ్ఱే)ఁడు. వి. (కాడు¹ + ఱేఁడు) మృగయులు మున్నగువారు కొలిచెడిశివరూపదేవత.

ఉ.అమ్మృగయుల్ వినోదగతి నందఱు నయ్యెడఁ
గాటిఱేనికిన్,సమ్మతితోడఁ బూజ లిడి...
ఇందు. ౨. ౮౧.

సీ. కాఱ్ఱేఁడ మేకములకదుపురాఁజేయుమీ జం
క నొక్కటి నీకుఁ జేతి కిత్తు. యయా. ౨. ౩.
(చండాలిమాట.) ఉ. నేఁడు కృతార్థులైరి జన
నీజనకుల్ ఫలియించెఁ బుణ్యముల్, నేఁడు
పురాకృతంబు లవనీరుహమూలనివాసి యైన
కా,ఱ్ఱేఁ డిలువేలు పౌచు నొనరించె మనో
రథసిద్ధిసంపదల్. శివరా. ౩. ౭౩.

కాటు¹. వి. (√కఱచే-క. కాటు. త.కడి) దంశము, కఱచుట; కఱచుటవలనఁ గలిగినగాయము, గంటి.

చ.చెలువలు మజ్జిమ్రానిపయిఁ జిల్కలు మూవి
రమింప వానిము,క్కులు గని మజ్జిపండు
లని కోయఁగఁ బోయిన వారిహస్తముల్,వలి
రులు సావి కీరములు దందడిఁ గుట్టిన ముగ్ధలం
దఱున్,గలగొని బాతిరో యిదియ గాటుని
మ్రాననుచున్ భయంబునన్. కు. సం. ౯.
౩౧౬.

చ. ... మా,కఱచినకాట్లకున్ శిసుపుకాయము
తోలును నుగ్గదయ్యె...నృసిం. ౪. ౪౩.(శ.
ర. పా.)

కాటు². వి. మాఁడువాసన.

సీ. ముంజేతికంకణంబున కద్ద మేటికిఁ దంగేటి
జుంటికిఁ దాప యేల,వెలికాటు గ్రమ్ముకూ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ల రుచుల్ గొన నేల పరు లెన్న నేల స్వభా
ర్యగుణము. రామలిం. ౫౫.

కాటునీళ్లు=మాఁడిచినఓమము మున్నగువాని లో పోసిపొంగించిననీళ్లు.

(వ్యవ) ఓమపుకాటునీళ్లతో అజీర్ణవిరేచనములు కట్టును.

కాటుపో(వో)వు=కాటువాసన గలది యగు.

(వ్యవ) పాలు కాటువోయినవి.

కాటుక. వి. కజ్జలము, కంటి కుపయోగించు లేపన ద్రవ్యము.

ఉ. మంకెనపువ్వుమీఁదియళిమాడ్కి నృపాధ
రపల్లవోదరా,లంకృతి యైనదంతపదలాంఛ
నముం గని కన్నుఁగోనలం, దంకురితంబు లై
నదరహాసలవంబులు పద్మనేత్ర యి,ట్టింకులు
సేసెఁ బక్ష్మములయీఱమిఁ గాటుకచిమ్ముఁ
జీకటిన్. నైష. ౮. ౧౯౩.

చ. ఘనగతశంపఁ గంచ మిడి కాటుక దీర్చి...
ఆము. ౨. ౧౬.

కాటుకబరణి=అంజనకరండము. ప్రబంధ. ౬౪.

జ: కాటుకకొండ, కాటుకపట్టు, కాటుకపిట్ట, కాటుకరేకులు, కాటుకఱాయి, కాటుక ఱేకులపాము.

కాటుకకొండ. వి.(√కాటుక)అంజనాద్రి.

ఉ. కాటుకకొండఁ బోలు మెయికాంతి...దశా.
౩. ౧౭౫.

కాటుకపట్టు. అ. క్రి. (√కాటుక)నలుపుపాఱు, నల్లఁబడు.

క. బహుళజలప్లవమాన, ద్రుహిణాండము చెమ్మ
యుటికి రూక్షార్కవిభా,రహితతఁ గాటుక
పట్టెను,రహి చెడి యన నంధతమసరాసులు
బెరసెన్. మనుచ. ౩. ౧౭.

కాటుకపిట్ట. వి. (√ కాటుక) ఖంజనపక్షి, ఖంజరీటము. (కాటుకపిట్టలు సంభోగముకొఱకు వ్రాలినభూమిలో ధన ముండు నని ప్రసిద్ధి—చూ. వసు. ౩. ౧౦౭.)

సీ...కాటుకపిట్ట రువ్వపులుఁ గనఁ దనరు,ఖంజ
రీటాభిధ. ఆం. భా. ౨. ౯౧.

కాటుకరేకులు. వి. బ. (√ కాటుక) ధాన్యవిశేషము. ప్రబంధ. ౧౧౨.

కాటుకఱాయి. వి. (√ కాటుక) సౌవీరాంజనము. (శ. ర.)

కాటుకఱేకులపాము. వి. (√ కాటుక) కాటుక వలె నల్లనగుపొడలు గలయొకానొకపాము,పులిపెంజెర. (శ. ర.)

కాటులాడు. అ. క్రి. (√కాటు^{1}) కలహించు.

సీ. అసుఖదం బైనరాజ్యామిషంబునకుఁ గుక్క
లభంగిఁ దమలోనఁ గాటులాడి. భార.శాం.
౧. ౪౫.

కాట్రగడ. వి. కంపకోట. (శ. ర.)

కాఠిన్యము. సం. వి. అ. న. ౧. కఠినభావము, గట్టిగా నుండుట. ౨. దయలేమి, క్రూరత్వము. ౩. నైష్ఠుర్యము.

కాడు^{1}. వి. జా. (క. త. కాడు) ౧. అడవి, కాన.

సీ.నిరుపాధినిస్సీమనిర్నిబంధనవృత్తిగలమహాప్ర
తిభ యేకాటఁ గలసె. శివరా. ౨. ౧౦౯.

(ఏకాటఁగలసె=ఏయడవిలో కలసినది,ఏమైపోయినది.) హర. ౮. ౫౨.

౨. శ్మశానము, వల్లకాడు.

క. సొదపై నుండఁగ వారలు,పముంద్రును జూ
చి దాని భక్షింపంగా, మదిఁ గోరి చేరి చు
ట్టుం, బొదివినసమయమునఁ గాటిపొంత తె
రువునన్. భార. అను. ౩. ౨౧౦.

క. ఎంత గడించినఁ గూటికి, నెంతటివాఁ డైనఁ
గాటి కిందునిభాస్యా. కుచేల. ౧. ౮౭. ఆం.
భా. ౨. ౨౨౫.

౩. నాశము; చేటు, కీడు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉ. ఏడుదినంబు లన్నమున కెడ్డను పుట్టినయంత మాత్రలో, నేడుచు చున్నవాఁడవు మునీశ్వర నేఁడును నీదుధీరతల్, పాడఱిపోయెనే శివునిభార్యకుఁ గాశికిఁ బుణ్యరాశికిం, గాడొనరింపఁ జూచెదవు కంతపుఁగ్రోధము పెచ్చు రెచ్చఁగన్. భీమ. ౨. ౧౧౬. (కాడ యొనర్ప. చి. ని. పా.- కాడు నొనర్ప. ముద్రి. పా.)

కాటికిఁగాళ్లుచాఁచు = చావునకు సిద్ధముగా నుండు. ద్వి. హరిశ్చ. ఉ. ౧౦౫౮ పం.

జ: కాటిపాపఁడు, కాటిపాపలవాండ్రు, కాటిఱేఁడు, కాడుచేయు, కాడుపడు, కాడుపఱుచు, కాడుపాటు.

కాడు². అ. క్రి. కాఱు ?

ఉ. వాడినవక్త్రపంకజము...కాడినకన్నునీరు... కు. సం. ౧౧. ౬౨౬.

కాడుచేయు. స. క్రి. (√ కాడు¹) చీకాకుపఱుచు.

గీ. ఒక్కనదిపొంత గార్హస్థ్యయుక్తమైన, పుణ్యతప మాచరించుచుఁ బుణ్యజనులు, తారుబంధులుఁ దామరతంప రగుచుఁ, గూడియుండంగ నెంతయుఁ గాడుచేసి.

గీ. ఋషులవెంబడి సంరంభ మెసఁగ వచ్చి, తటిని నడుత్రోవ వనములోఁ దపము సేయు, దైత్యమునులపుణ్యాశ్రమస్థలము సొచ్చి, వఱదఁ గొనిపోయె నిండుసర్వస్వములును. భీమ. ౪. ౧౭౦, ౧౭౧.

కాడుప(డ్ప)డు. అ. క్రి. (√కాడు¹- త. కాడుపడు) ౧. నశించు; కనఁబడకపోవు.

చ. కరులు హయముల్ రథంబులును గాడ్పడెఁ జేడ్పడి రెల్లసైనికుల్. ఉ. రా. ౨. ౪౬.

గీ. ఘనబిడాలంబుచేఁ బడి కాడుపడిన, యప్పుడు తనకుక్కుటంబునయందుఁ గలుగు, వంతగలుగునె మది మమత్వంబు లేని, యెలుకయందుఁ బిచ్చుకయందు నించుకైన. మార్క. ౩. ౩౦౧.

గీ. కటకటా వివివేకంబు గాడుపడఁగ. భీమ. ౪. ౫౩.

చ. తనయుఁ డొకండ వాఁడు గుణధాముఁడు క్రీడనవాంఛ సాంద్రకాననమున కేఁగి కాడుపడినం దడవం జనుదెంచి యెంతఁ గా, నన మది యాశ ద్రిప్పకొనినన్ వెగడొందుచు వచ్చినాఁడ...భార. శాం. ౩. ౧౫౭.

౨. క్షోభపడు, వ్యాకుల మగు.

ఉ. వృత్రునిఁ జంపినప్పుడె సురేంద్రుని మేకొనె బ్రహ్మహత్య త, ద్గాత్రము కంప మొందె మది గాడ్పడియెన్...ఉ. రా. ౮. ౩౬౮.

ఆ. మరలుఁదీఁగె మెట్టి యిరు లన్న నో యని, యెడుతమిస్రఁ గాడుపడి పొలంబు, లెల్లఁ దిరిగి...ఆము. ౬. ౧౨. (కాడుపడు:- దిగ్భ్రమచెందు అనిభావము.) ఉ. రా. ౧. ౧౨౬.

౩. చెడ్డది యగు, దుష్ట మగు.

క. కూడమ్మికొండ్రు జనములు, బాడబు లాగమము లమ్మి బ్రతుకుదు రెందుం, జేడియలమ్ముదు రచ్చోటులు, గాడుపడినకలియుగమునఁ గౌరవముఖ్యా. హరి. ఉ. ౯. ౩౮.

కాడుపడిపోవు=కనఁబడకపోవు.

(గోరూపము తాల్చినరాక్షసస్త్రీలు) వ...అంభారవంబుల నొఱలుచుఁ బఱచి దూరం బగు కాంతారంబు దూఱి కాడుపడిపోయె నంత. హరి. పూ. ౬. ౭౯.

కాడుప(డ్ప)ఱు(ఱ)చు. స. క్రి. (√ కాడుపడు) కాడుపడఁజేయు.

(క్షోభపెట్టు, వ్యాకులపెట్టు.)

గీ. అబలఁ గడు నెడ యెఱుఁగని యాఁటదాన, మెలఁత నతిభీత నన్ను నమ్మించి తెచ్చి, కాననంబులోఁ గన్నులు కట్టి కాడు, పఱిచి నీక

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ట్లు పోఁ జన్నె భావజన్మ. కు.సం.౫.౫౪౪.

సీ. మముఁ బాపఁ గాలుండు మాయాకురంగమై
పరుపాటవులఁ గాడుపఱిచె నకట. భా. రా.
సుం. ౨౫౯.

(నశింపఁజేయు, చంపు; పాడు చేయు)

సీ... ప్రియంవదకొడుకులఁ గాంతారభూమి
లోఁ గాడుపఱచి. దశకు ౬. ౭౮.

గీ. కాపుఁగోడలు కంచంతకాఁపురంబుఁ, బాల
వంటికులంబుఁ గాడ్పఱచి యుఱికె, మగని
నటు వెట్టి రెండవమగనివెంట. పాండు. ౩.
౮౧.

(భగ్నము చేయు.)

వ...నీవు నన్ను వరించునప్పు డన్యకాంతాసంగ
మంబు సేయకుండుటకును నన్ను వదలకుండు
టకునుం జేసినశపథంబు గాడుపఱిచితి పా
పకర్ముఁడా...భోజరా. ౬. ౧౬౦.

సీ. ఫాలకీలితహస్తవాలఖిల్యస్తవాకర్ణనోల్లాసం
బుఁ గాడుపఱచి.గీ...కవియ నేతెంచె మ
దిరాక్షిఁ గర్మసాక్షి. సమీర. ౧. ౧౯౭.

(అవమానపఱుచు.)

ద్వి. వీఁడు వో విష్ణుని విధిఁ గాడుపఱచి, నాఁ
డురులింగమై నలి నున్నవాఁడు. పండితా.
దీక్షా. ౫౩. పా.

కాడుపా(డ్పా)టు. వి.(√కాడుపడు)క్షోభము, కలఁత.

క. ఆనిసిఁ బసియును నొండొక,మానిసియుం బ
డఁడు దృష్టిమార్గంబున న,ట్లేచును గాడ్పా
టునఁ జనఁ,గా నొకచో నుపరిభరము కంప
లఁ దవిలెన్. వేం. పంచ. ౧.౪౮౨.

కాణ. సం. వి. ఆ. స్త్రీ. ౧. మూస. ౨. శబ్దము. ౩.గమనము. ౪. నిమీలనము. (శే. ని.)

కాణము. వి. (సం. ఖాదనం) కుళుత్థాదికమైన యశ్వాదిగ్రాసము, గుఱ్ఱము మొదలగువానికిఁ బెట్టెడు ఉలవలు లోనగుభక్ష్యము, దాణ.

ఆ. బియ్యములును నేయి పెరుఁగును గూరగా,
యలును వంటకట్టియలును గడ్డి,కాణము లు
ను బెల్లుగా నొడఁగూర్చి ని,గూఢవృత్తి
దానుఁ గూడ నడచె. భార. ఉద్యో. ౧.
౯౩. (శ. ర. పా-'ఖాణము, కవణము' ము
ద్రితపాఠములు.)

కాణము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ఒంటికన్ను గలది. ౨. తూఁటుపడినది, చిల్లిపడినది. (ఉదా:కాణవరాటకము=చిల్లిగవ్వ.సం.భర్తృ. ౩. ౪. ఆ. ని.) వి. అ. పుం. కాకి.

కాణయాచి=కాణాచి. విణ. (క. కాణాచి. త. కాణియాట్చి.) వంశపరంపరాగతము.

గీ...కాశాంజి కపురంపుఁ బేటి గిండి,యడప
ములు మోచి మునులు నాబడిని గాణ,యా
చిబంటులువోలె రా నరుగుచెంతు.ఘటికా.
౨. ౯౪.

క.శ్రీకాళహస్తిపతిపద,కోకనదారాధనంబె కు
లధర్మము త,ల్లోకవ్యాపకచిద్వి,ద్యాకార
స్మృతియె కాణయాచి మదంబా. కాళ. ౪.
౩౬.

వి. చిరకాలవాసస్థానము.

క. తెరువున జఘనపయోధర,భరమున నడు గల
సి యిడఁగఁ బతియూఁతగ నై,కర మిచ్చ
నాకు నవ్వలి,కర మది నీకాణయాచి గా
యుంగరమా. రామా. ౭. ౧౯౩.

కాణాచి=కాణయాచి. విణ.వంశపరంపరాగతము; చిరకాలానుభూతము.

గీ. అనిన గజగజ వణఁకుచు నయ్యా రంగ,ధాము
కో వెల మున్ను తాతలతరంబు, నాఁటనుండి
యు మాకుఁ గాణాచి గాదె, యెన్నిగుండె
లు గలవయ్యా యింతపనికి. విప్ర. ౫. ౧౬.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క. ... తెక తేరగ నీ,కెగవిడిచి పోయెదనె ప్రా, వగ నాకాణాచి యైనవలపులపంటన్. కళా. ౩. ౧౯౧.

వి. ౧. చిరకాలవాసస్థానము.

(అజాతశత్రుఁడు.) శా. దేవబ్రాహ్మణభక్తిప్రోవు ప్రియవక్తృత్వంబుకాణాచి వి,ద్యావైదుష్య ముదిక్కు ధర్మమునకుం దార్కాణ మర్యాదకున్, తావు...విజ. వి. ౧. ౨౦.

౨. వంశాచారము.

మ. వెలయాండ్రందఱు సన్నుతించిరి ననున్ వేన్నోళ్లఁ గాణాచికిన్, గలిగెన్ దిక్కని మీరు పుట్టినపుడే గారాము నా కింక ని,ష్ఫలమై పోఁ గులధర్మము ల్వదలఁగా భావ్యంబె యోయక్కలా,ర...కాళ. ౪. ౨౫.

జ: కాణాచికాఁడు.

కాణాచికాఁడు. విణ. (కాణాచి + కాఁడు.) ౧. చిరకాలానుభవము కలవాఁడు.

సీ. సచరాచర ప్రపంచమ్మును బాలించురాచటీకమ్ముకాణాచికాఁడు. వరాహ. ౧౧. ౧౪.

౨. చిరకాలనివాసి.

వ. ... చౌపంచదుగకొండలకాణాచికాఁడా. ప్రబంధ. ౨౧౬.

కాణాదము. సం.వి.అ.పుం. కణాదఋషిప్రోక్తమగుతర్కశాస్త్రము.

కాణూకము. సం.వి.అ.పుం. ౧. కాకి. ౨. కోడి. ౩. ఒకజాతిబాతు. ౪. చెట్లకొమ్మలయందు వ్రేలాడు గూండ్లను కట్టునొకజాతిపక్షి, గిజిగాఁడు.

కాణేయుఁడు. సం.విణ. (అ.ఈ.అ.) ఒంటికంటిదానికొడుకు.

కాణేరుఁడు. సం.విణ.(అ.ఆ.అ)=కాణేయుఁడు.

కాణేలి. సం.వి.ఈ.స్త్రీ. ౧.కన్య, పెండ్లికానిస్త్రీ. ౨. కులట, ఱంకుటాలు.

వ. కాణేలీమాతః వామత స్తస్య సార్థవాహస్య గృహమ్. మృచ్ఛ. ౧. ౩౬ పా.

కాత=కావుత. (√అగు)

(ఆశీరర్థకము)

గీ. పల్కునఁబోఁడి జానగుపల్కు లిడుచుఁ, గనికరం బెచ్చ మము నిచ్చఁ గాచుఁగాత. అచ్చ. రా. బాల. ౬.

(కాక అనుటకు మాఱుగాఁ గూడ నొకచోఁ గలదు.)

ఉ. జాతి తొలంగుఁగాత గుణశక్తి రసాతలసీమకుం జనుం, గాత ... బహుభంగుల విత్తమె మాకు మేలు వి,ఖ్యాతగుణంబు లెల్లఁ దృణకల్పము లొక్కధనంబులేవడిన్. భర్తృ. ౧. ౩౨.

కాతంత్రము. సం. వి. అ.న. కాలాపకవ్యాకరణము. (ఇది కార్తికేయప్రసాదమున సర్వవర్మచే రచింపఁబడినది.)

శ్లో. తతోంతః ప్రభుణా తేన స్కందేన మమదర్శనం,దత్తం...అథాబ్రవీత్స దేవో మాం... అధునా స్వల్పతంత్రత్వాత్కాతంత్రాఖ్యంభవిష్యతి, మద్వాహనకలాపస్య నామ్నా కాలాపకం తథా. (వాచ)

కాతరము. సం.విణ.(అ.ఆ.అ.)౧.అధీరము,పిఱికి. ౨. భీతము,వెఱచినది. ౩. వివశము,వ్యాకులము, చెదరినది. (మనస్సు, మొ.) ౪.చంచలము, బెసకుగలది. (ఉదా:కాతరాక్షి.) వి. అ. పుం.-జలమందు తేలునది-౧. ఉడుపము. ౨. ఒకజాతి పెద్దచేఁప,కాతలమత్స్యము.

కాతరిల్లు. అ.క్రి. (క. కాతరిసు)ఉత్సహించు.

ఆ. ... కరిణులుఁ దారును, నభినవంబుగా మదాంధగంధ,సింధురములు మెఱయ శృంగారములు చేసి, కామకేళి సలుపఁ గాతరిల్లి. కు. సం. ౧. ౯౭.

కాతర్యము. సం.వి.అ.న. ౧. వ్యాకులత. ౨.పిఱికితనము. ౩. భయము. ౪. చాంచల్యము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కాతలము. సం. వి. అ. పుం. ఒకజాతిపెద్దచేఁప.

కాతా. వి. (హిం.ఖాతా) వ్యాపారముతో సంబంధము, లెక్క. (శ. ర.)

కాతాళము=కాంతాళము. వి. ౧. కోపము.

క. మాతంగరథభటాశ్వప,రీతుఁ డగుచుఁ ద్రోణపుండరీకుఁడు చూపన్, గాతాళంబున నిలువక, పాతాళంబునకుఁ బోయి పాఁజులు సేయన్. జై. భా. ౭. ౯౪.

౨. సామ్యము, పోలిక ?

క. కోఁతి నినువంటిమానిసి, క్రోఁతికి నామగనిఁ బేరుకొనఁ జక్కరకున్, జేఁతికిఁ గలవాసి సుమీ, కాతాళము గాదు నీకు ఘనుఁ డాతనికిన్. వేం. పంచ.౩.౨౯౧. (ఈప్రయోగమును బట్టి ఈశబ్దము సబిందుక మన రాదు. ఈకవి కట్టినియమము లేదు.)

జ: కాతాళించు.

కాతాళించు. అ.క్రి. (√కాతాళము)కోపించు.

సీ. తనుఁ దిట్టికొనక కాతాళించి గొణఁగక ముచ్చిలింపక పాపమునకుఁ జొరక. నీతి. ౩౨.

కాతీయుఁడు. సం. విణ. (అ.ఆ.అ.) కాత్యాయనునకు సంబంధించినవాఁడు. (ఛాత్త్రాది-రూ. కాత్యాయనీయుఁడు.)

కాత్యాయని. సం.వి.ఈ.స్త్రీ.౧.కాత్యాయనఋషిపత్ని. ౨.కాషాయవస్త్రములు ధరించినదియు సగమువయసు చెల్లినదియు నగువితంతువు. ౩.యాజ్ఞవల్క్యఋషిపత్నులలో నొకతె. ౪. పార్వతి.

కాత్యాయనుఁడు. సం.వి. అ.పుం. ౧.పాణినిసూత్రములకు వార్త్తికములు రచించినముని,వరరుచి. ౨. ఒకానొకధర్మసూత్రగ్రంథకర్త్త.

కాథంచిత్కము. సం. విణ. (అ. ఈ. అ) కష్టముచేత నిర్వర్త్తింపఁబడినది.

కాథికుఁడు. సం.వి.అ.పుం.కథలు రచించువాఁడు.

కాదంబకము. సం. వి. అ. పుం. బాణము.

కాదంబము. సం.విణ. (అ. ఈ. అ.) ౧. గుంపునకు సంబంధించినది. ౨. కడిమిచెట్టునకు సంబంధించినది. (పూవు,కాయ, మొ.) వి.అ. పుం. ౧.కలహంస,ధూమ్రవర్ణములైన ముక్కుకాళ్లు ఱెక్కలు గలహంస. ౨. బాణము.౩. చెఱకు.౪. కడిమిచెట్టు.

కాదంబరము. సం.వి.అ.న.కదంబపుష్పములనుండి తీసినమద్యము.

కాదంబరి. సం. వి. ఈ. స్త్రీ. ౧. కదంబపుష్పములనుండి తీసినమద్యము. ౨.మద్యము,సారాయి.౩. ఏనుఁగుచెక్కిలిమదము. ౪. సరస్వతి. ౫.ఆఁడుకోయిల. ౬.గోరువంక,శారిక. ౭.బాణుఁడు చేసినసంస్కృతవచనకావ్యము.

కాదంబిని. సం.వి.ఈ.స్త్రీ. మేఘపంక్తి.

కాదా=కద^1.

శా. ...నుయి దాఁటేవానికిం జింతయా,కంతైనం గడ మేనియుం గడమ గాదా యంచు నూహించుచున్. పాండు. ౪. ౨౭౫.

కాదాచిత్కము. సం.విణ.(అ.ఈ.అ.) ఎప్పుడో యొకప్పుడు కలుగునది,తఱచుగా సంభవింపనిది.

కాదు. అగుధాతువుయొక్క వ్యతిరేకార్థకరూపము. (దీనికి ఒకయర్థము క్రిందఁ జూపఁబడినది. మిగిలినవి 'అగు'ధాతువునుబట్టి యూహించుకొనునది. ఇట్లే: 'కాఁడు' మొ.)

(తగదు, కూడదు.)

ఉ. ... భీ,ష్మాదులసన్నిధానమున నమ్మెయిఁ బల్కినపల్కు దప్పఁగాఁ, గా దని ధర్మనందనుఁడు గ్రమ్మఱిచెన్ యదువీరకోపముల్. భార. ఆర. ౩. ౧౭౦.

గీ. ఘనుఁడు మన కాశ్రయం బయి మనిచె మత్స్య,దేశపతి గాఁడె సేనాపతిత్వమునకు. భార. ఉద్యో. ౪. ౯౭.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కాదను=నిరాకరించు.

శా.గంగానందనుపోటు మెచ్చక గురుం గాదంచు రాధాతనూ,జుం గీడాడుచు ...భార. శల్య. ౧. ౭౮.

కాదుఁగూడదు, కాదుగూడదు:-ఎంతమాత్రము కాదు అను నర్థము తెలుపును.

క.కాదుంగూడ దటన్నను,వాదునకున్ విడుము నన్ను వారి...పరమ. ౫. ౬౬.

చ.విరటుఁడు నూచుచుండ నిను వేవురముందట నట్లు ద్రోవ నో,క్కరుఁడును గాదుగూడ దనఁగల్గెనె...భార.విరా. ౨. ౨౫౮.

కాదుకాదు:-నఞర్థకము,ఎంతమాత్రము కాదు.

సీ. ... లేదులే దనఁగను గాదుకాదు నాఁగను నఞర్థ.గీ. మొప్పుచుండును... ఆం. భా. ౩. ౮౪.

కాదె(దే)=కదె¹.

చ. వినుము తమోమయం బయినవిశ్వము దావెలిఁగించు నీశ్వరుం,డన నొకరుండు వర్ణతతి నాశ్రమకోటిని వాఁడు గాదె చే,సె... భార. శాం. ౧. ౮౯.

క.ఏ నేమి తప్పు చేసితి,నో నళినదళాక్ష నీనియోగంబునఁ గా,దే నాఁడు జలధి నుండుట,మాని యిటకు వచ్చినాఁడ మగుపలుఁ దానున్. వి. పు. ౮. ౧౭౪.

కాద్రవేయుఁడు.సం.వి. అ. పుం-కద్రువకొడుకు-పడగయుఁ దోఁకయుఁ గలిగి నరాకారముతో నుండుసర్పభేదము. (అమరసుధ.)

కాన¹=కోన. వి.(సం.కాననం.త.కానం) అడవి.

సీ...నలుఁ బ్రీతితోడఁ,గానరే కానలలోన లోకోత్తరు సని మ్రానిమ్రానికి నరిగి యఱిగి.భార. ఆర. ౨. ౯౪. ఆం.భా. ౨.౩౪.

కానసిరి=పనలక్ష్మి.

సీ. ఆమనితోడ సయ్యాటకై యచ్చోటి కరుగుడెంచినకానసిరి యనంగ.యయా.౩.౪౧.

కాన². అవ్య. సంబోధనమున నను ప్రయుక్తమై ప్రేమక్రోధాదులను సూచించును.

గీ. పలుక నేటికిఁ జిలుకలకొలికికాన. నైష. ౭. ౫౦.

సీ. కలుషించి నైకారికస్వరూపుఁడు పద్మజన్ముడు మద్వ్యభిచారి కాఁడు. గీ. లారకాన దురాచారులారకాన, కితవకృత్యంబు లిట్లు చేసితిరి మీరు, బ్రహ్మవిజ్ఞానగర్వంబు పదటిపాలు,గావలయు నంచు ఘోరంబుగా శపించె. వరాహ. ౫. ౫౨.

గీ...మునిముచ్చుకాన...విప్ర. ౪. ౩౧.

గీ...ఓరి నీచుకాన... ప్రబోధ. ౩. ౩౭.

ఉ. ఓసి గయాళికాన...శుక. ౨.౩౮౩.

గీ. ధర్మ మేమఱకుండుమీ తల్లికాన.నైష.౮.౯.

గీ...పాఱెడుబండ్లకెదురు,కాళ్లు సాఁతురె యోవెట్టికాన...కువల. ౨. ౩౭.

కాన³. అవ్య. ద్రు=కావున. (√ అగు-ఇది "కావునన్" అనుదానిలో 'వు' లోపింపఁగా మిగిలినరూపము. కాని భారతమునందలి యొకనిర్ధారకప్రయోగములో కళగాఁ గాన్పించుచున్నది.) కాఁబట్టి, కనుక.

మ. పడఁతీ యీజనుఁ డంధుఁడుం బధిరుఁడున్ బంగుండు మూఁకుండు నై, పాదమున్ బొక్కుచుఁ దల్లిదండ్రులిచటన్ బోనైన నాయుస్థితిన్,బడు గై యుండెడువీని మాని యనిజంభద్వేషి భీతిల్లె సం,దడిఁ గన్ విచ్చఁడె మాని యేని యటు గానన్ మాని గాఁ దారయన్. చంద్రా. ౩. ౧౧౫.

క. రసవత్ప్రియము లూర్జ,స్విసమాహితములను నిచట వివరింపఁగ లే,దసమరసప్రకరణమున,రసభావాద్యుపనిబద్ధరసములు గానన్. నరస. ౫. ౨౩౦.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మ. ధృతరాష్ట్రుండును బుత్త్రులున్ వనము గుంతీనందనుల్ సింహముల్, మఱి నూహింపన సింహమైనవనమున్ మర్దింతు రెందున్ వనా, వృతవృత్తంబులు గానిసింహములకున్ వేగంబ చే టొందుఁ గా,న తగం బొందుట కార్య మీయుభయము న్సంతుష్టిమై నున్కికిన్. భార. ఉద్యో. ౧. ౩౫౭.

గీ. కనుకఁ గనుకను గాఁబట్టి కానఁ గాఁగఁ, గావున ననంగ నన్ని యేకార్థము లగు. ఆం. భా. ౩. ౮౦.

కానఁబట్టు. అ. క్రి. (కానన్ + పట్టు) కనఁబడు.

శా...భూ, నాకం బప్పర మేకో అంతయును గానంబట్ట దెప్పట్టునన్. భా. రా. యు. ౧౫.

కానఁబడు, కానఁగఁబడు. అ. క్రి. (√ కను) కనఁబడు, చూపట్టు.

క. స్వానుభవంబునఁ దథ్యము, గానంబడు ... కాశీ. ౧. ౭౦.

సీ...ప్రతిబింబములు గానఁబడుటకతన. నైష. ౩. ౯౫.

క. ఘనుఁడు మనోభవుఁడు నాకుఁ గానఁగఁబడియెన్. హరి. ఉ. ౬. ౬౩.

కానక. అవ్య. (కనుధాతువునకు వ్యతిరేకక్త్వార్థకము-రూ. కనక.)

(ప్రసవింపక)

సీ. కానక కన్నసంతానంబు శిశువులు... నైష. ౧. ౧౦౮. (కానకకన్నసంతానము=లేక లేక పుట్టినసంతతి.)

సీ. కానక కన్నసంతానంబు గావునఁ గానక కన్నసంతాన మయ్యె. రామా. ౫. ౧౨.

(ఆలోచింపక)

శుక. ౪. ౫౪. (చూ. కానిపోని.)

కాననగు. అ. క్రి. (√కను) అగపడు, కనఁబడు.

గీ. అభవ నీకంఠమూలంబునందుఁ దెలిసి, కాననయ్యెడు నిది యేమి కప్పు సెప్పు. హర. ౬. ౫.

కాననము. సం. వి. అ. న. ౧. అడవి. ౨. బ్రహ్మముఖము. ౩. ఇల్లు. (మే. ని.)

కాననాగ్ని. సం. వి. ఇ. పుం. అడవినిప్పు, కారుచిచ్చు.

కాననివాఁడు. విణ. (√కను) అంధుఁడు.

ఉ. కాననివాని నూఁతగొని కాననివాఁడు విశిష్టవస్తువుల్, కాననిభంగిఁ గర్మములు గైకొని కొందఱు కర్మబద్ధులై, కానరు విష్ణు... భాగ. ౮. ౧౭౨.

కాననౌకసము. సం. వి. స. పుం. కోఁతి.

కాననౌకసుఁడు. సం. విణ. (స.) అడవిలో నుండువాఁడు. (రూ. కాననౌకుఁడు).

కానమి. వి. (కనుధాతువుయొక్క వ్యతిరేకభావార్థకము-రూ. కనమి.)

(అజ్ఞానము.)

ద్వి. దానవానీకంబు తలఁపులో నున్న, కానమి యెల్ల నొక్కట వెల్లివిరిసె, ననఁగఁ జీకటి కడు నగ్గలం బగుచు, వినువీథినడుమెల్ల విపులమై నిండె. రం. రా. యు. ౩౫౭ పా. ౧౯ పం.

కానరానిచుక్క. వి. (√ కను) అభిజిన్నక్షత్రము. (శ. ర.)

కానవచ్చు, కానన్ వచ్చు. అ. క్రి. (√ కను) అగపడు, కనఁబడు.

శా. క్షోణీనాథుఁడు తీర్థవారిపయి వక్షోజస్ఫురత్కాంచన,స్థూణాశృంగము గానవచ్చుటయు మెచ్చు ల్మీఱఁగాఁ జొచ్చి త,న్మాణిక్యోజ్జ్వల పీఠ మెక్కె...విక్ర. ౨. ౧౦౭.

ఆ. జాలలోనఁ గానరాకుండ డాఁగి...దశా. ౧. ౨౬౬.

శా... పెక్కుపదల్, గానవ్వచ్చె...వి. పు. ౨. ౧౦౬.

కాని^{1}(ణి). వి. (సం. కాకణీ) రూపాయలో అఱువదినాల్గవవంతువిలువ గలరాగినాణెము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క. కానివ్యయం బెన్నఁడు నొక, కానియుఁ జే
యంగఁ దగదు కార్యము గలచో, మానక ధ
నంబుఁ దృణముగ, మానవపతి చేయునది స
మగ్రవిభూతిన్. రుక్మా. ౩. ౪౫.

సీ. కాణి యనంగను గాకణి విలసిల్లు. ఆం. భా.
౨. ౨౬౨.

కానికిఁగొను, కానికిఁగైకొను=లక్ష్యముసేయు. (దీనికి వ్యతిరేకముననే ప్రయోగము.)

క. ఏనుఁగులు సుట్టిరాఁ బే, రేనుఁగుపై మణిమ
యంపుఁబెల్లులు మెఱయం, గా నీవే తెంతువు
మముఁ, గానికిఁ గొన వప్పా డిపుడు గాడిద
వైతే. భార. శాం. ౪. ౩౮౬.

శా. ఆనీలుండు వరూథినీపరివృతుండై పోయి తే
జోనిధిన్, మానిం గానికి నైనఁ గైకొనక...
వరాహ. ౫. ౧౯. హరి. ఉ. ౬. ౩౧.

కాని². (అగుధాతువుయొక్క వ్యతిరేకార్థకవిశేషణరూపము) విణ. సంభవింపని తగని మొదలగు నర్థములను దెలుపును.

ఉదా: కానిపని, కానికులము, కానిమాట, కానిత్రోవ, కానితలఁపు, కానివావి.

కానిబ్రదుకు=తగనిబ్రదుకు; కష్టజీవనము. భీమ. ౨. ౧౫౮.

అవ్య. ౧. తక్క అనునర్థమును దెలుపును. (దీనికి తర్వాత వచ్చుక్రియ వ్యతిరేకార్థకముగ నుండును.)

గీ...అన్నరవరుండు, దనకు నిన్నాఱ కాని లేవ
నియె హరుఁడు. భార. ఉద్యో. ౩. ౩౧౪.

చ...చక్రఘోషమున నించుక యించుక గాని
యంత యేర్పడ విన నైతి... నైష. ౨. ౫౮.
భార. ఉద్యో. ౨. ౧౩౬.

౨. కొన్నిచోట్ల అర్థవిశేషము లేకయే ఊఁతపదముగా నుండును.

క...ర,మ్మా చూతము గాని నీగమనవేగంబున్.
భాగ. నిరో. ౨. ౮౯.

వ. నన్ననిచి వత్తువు గాని రమ్మని కరంబు సాఁ
చి చెయివట్టి...భార. ఉద్యో. ౪. ౧౯.

గీ. వ్రాఁతఫల మేమియో కాని వనజగంధి. హంస.
౩. ౧౫౦.

౩. పూర్వోత్తరములగువాక్యార్థములకుఁ గలభేదమును సూచించును.

చ. ప్రియములు వల్కి నిన్ననుసరింపఁగఁ బా
ర్థుఁడు గాఁడు సుమ్ము దుర్జయభుజశక్తినిర్జి
తశత్రుఁడు భీముఁడు గాని...భార. ద్రో.
౪. ౧౪౮.

గీ. జలదకాళిమఁ బాపంగఁ జాలెఁ గాని, సహజ
కాళిమఁ బాపంగఁ జాలదయ్యె. నైష. ౮.
౧౮౬.

౪=కానీ.

(క) బెదరించుటను దెలుపును.

ద్వి. ఆనందుకులకాంత యరుదెంచి కాంచి, కాని
కానీ పోదు గాని లెమ్మనుచు, నొఱపైనలేత
కేల నొకకోలఁ బూని, తఱుచు బిత్తరము త
త్తఱము రెట్టింప. అ. మ. క. ౧. ౩౯పా.
౧౬ పం.

(చ) వికల్పార్థమును దెలుపును.

(వ్యవ) వాఁడు నేఁడుగాని రేపుగాని వచ్చును.

కానిక=కానుక.

సీ...అరవిందభవుఁడు, నమరులుఁ జనుదెంచి ప్రా
ర్థించి వృషముఁ గానిక యిచ్చి కరుణ జనిం
పఁ బలికి. భార. అను. ౪. ౪౩౩.

సీ. కానుక కానిక...ఉపాయనసంజ్ఞ. ఆం. భా.
౨. ౧౯౩.

రగడ. కానిక పూవిలుకానిక యీఁదగు. య
యా. ౪. ౨౭.

కానిపిం(న్పిం)చు=కనిపించు. స. క్రి. (√కాను చు) చూపు, చూపించు, దర్శింపఁజేయు.

క. వానిం దోడ్కొని చని యా, భూనాథునిఁ
గానిపించి పొందుగఁ దత్కా, ర్యానుష్ఠానవి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శేషము, దా నెఱేఁగించుటయు విభుఁడు
దద్దయు నలరెన్. భార. ఆర. ౭. ౭.

క. ఆసమయమునఁ గుమారిం, గై సేసి తదీయజన
నిఁ గాన్పించి చకో,రీసుదతి సుప్రయాణ,
శ్రీసూచన చేసి ప్రణతి సేయించుటయున్.
విక్ర. ౪. ౧౯౨.

మ. హరి తానే బలవంతుఁ డైన మును మీయ
య్యన్ విరోధించి యొ,క్కరుఁ డుగ్రాసి వ
ధింప నడ్డపడి దోర్గర్వంబు గాన్పించె నే.ఉ.
రా. ౩. ౧౧౭. (ఇట ప్రకటించు అని భా
వము.)

వ. అపూర్వాలోకనకుతూహలంబునం జనుదెంచినయమాత్యులం గానిపించుకొని. దశకు. ౭. ౧౫౪. (అమాత్యులకు దర్శన మిచ్చి అని భావము.)

అ. క్రి. కన్పడు; ప్రత్యక్షమగు.

సీ. జిలుఁగుఁబయ్యంటలోఁ గులుకుగుబ్బలు చూ
చి కనులఁ గాన్పింపనికొనుఁ జూచి. దశా.
౨. ౩౦౪.

సీ. అపరంజిపసిఁడిచాయలఁ గుల్కుతనువల్లికల
యందు బడలికల్ గానిపించె. కవిరా. ౪.
౮౩.

శా. ఈచందంబునఁ బంక్తికంఠునకు వాణీశుండు
గాన్పించి...ఉ. రా. ౨. ౧౭౯.

కానిపోని. విణ. (√అగు) లేనిపోని, అసత్యమైన.

ఉ...యామినీ,కాంతముఖీ యరుంధతివి కానక
నీపయిఁ గానిపోనియీ,వింత ఘటించినట్టి
యలివేణులనోరికి శాస్తి సేసి య,త్యంతయ
శంబు నిల్పితి కదా...శుక. ౪. ౫౪.

కానివాఁడు. విణ. (√అగు) ౧. పనికిమాలినవాఁడు, అసమర్థుఁడు.

క. నరు నద్దెసఁ గలవారిని, గురుబలముబ్బ సెడఁ
బొగడి కొలకొల గాఁగన్, గురుని గురుతన
యు మద్రే,శ్వరు నను నేమిటికిఁ గాని వా
రిం జేయన్. భార. ద్రో. ౫. ౧౦౫.

౨. అనిష్టుఁడు. (బ్రౌ) ౩. అనర్హుఁడు. ౪. సంబంధింపనివాఁడు.

వ ... దేవాసురగంధర్వయక్షాదులకు దుర్జయు
లైనయవ్వీరుల నిట్లు సేసి నీవు కానివాఁడవ
పోలెం దొలంగి యున్నవాఁడవు... భార.
ఆర. ౭. ౪౧౬.

కానిష్ఠినేయుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) కనిష్ఠురాలికొడుకు.

కానీ. అవ్య. (√అగు-కాన్+ఈ-ఇది ప్రార్థనాద్యర్థక క్రియ యైనను క్రమముగా అవ్యయముగా మాఱినది.) ౧. కానిమ్ము. (అంగీకారమును దెలుపును.)

క. ఏకాంతంబునఁ గదిసిన, నాకాంతుం డలవసి
ష్ఠుఁ డైనం గానీ,యాకాంత సీత గానీ,వేక
రఁగరె యగ్గిపొంత వెన్నయుఁ బోలెన్.
విక్ర. ౩. ౬౧.

౨=కాని^{2}.

(క) వికల్పమును తెలుపును.

మ. అకటా యేమని దూఱుదాన మిము నాథా
వేగుజా మయ్యెఁబొం,దిక గాఁ బాదము లొ
త్తర మ్మనుట గాని యొంటి యేమో కదా,ని
కటక్షోణికి నేఁగుదె మ్మనుట గాని కొంత నె
య్యంపుఁబూ,నికతోఁ గన్నులు విచ్చి చూ
చుటయె కాని లేద యొక్కింతయున్. కళా.
౪. ౧౧౨. కాశీ. ౨. ౯.

(చ) బెదరించునపు డుపయుక్తము.

శా...ఆ,హా వేదంబులు యాగభాగము లమర్త్య
శ్రేణికే కాని మా,కేవంకం బని లేక యుం
డునటుగా నేర్పాటు గావించెఁ గా,నీ
వేగంబ హరించి తచ్ఛ్రుతులు భగ్నీభూత
ముల్ సేసెదన్. దశా. ౧. ౨౪౩.

కానీనుఁడు. సం. వి. అ. పుం. ౧. కన్యకకొడుకు. ౨. వ్యాసుఁడు. ౩. కర్ణుఁడు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కాను. వి. నీరు కలియని మజ్జిగ, మథితము.

గీ...కా నన మీఱు నుథితము. ఆం. భా. ౨. ౨౫౯.

ఉ. వెన్నెలకాను జుఱ్ఱుకొని వీథులయందుఁ జకోరదంపతుల్, మిన్నులుముట్టి వెన్నెలలు మేపుమఁ బిల్లలఁ దాము నాడఁగన్. కాశీ. ౪. ౯౩.

కానుక(న్క)=కానిక. వి. (క. కాణికె, కాణ్కె. త. కాణిక్కై) దేవుఁడు గురువు రాజులోనగు వారికి గౌరవార్థముగా నిచ్చెడుద్రవ్యము, ఉపాయనము.

క... రత్నహయధనవస్త్ర,ప్రకరంబులు మొదలగుకా,నుక లందుకొనన్ సుమోహనుని నియమించెన్. భాగ. ౧౦ ఉ. ౭౭౦.

సీ. రాజమార్గచిరత్నరత్నసౌధశ్రీలు గను రక్తిఁ గుంకుమ కాన్కసేయ. ఉ. రా. ౧. ౨౩౫.

కానుగు(న్గు). వి. కరంజము. (దీనిభేదములు:- గంట్లకానుగు, తీఁగెకానుగు, నిప్పువన్నెగుత్తులకానుగు.)

సీ. కలిగొట్టు మోదుగు కానుగు గలుగు వావిలి మేడి నేరేడు సెలసు బలుసు. వేం. పంచ. ౪. ౫౨౨.

గీ...కాన్గు సన్న,విరిగి సోమింద... మొదలుగాఁ గల్గుబహువిధభూరుహములు ... హంస. ౪. ౧౧. అచ్చ.రా.యు.౪౩౮.ఆం.భా.౨.౪౭.

కానుచే(న్చె.) =కాంచే. స. క్రి.

(చూచు, దర్శించు.)

క. మానంబుతోడ నర్ఘ,స్నానం బొనరించుచున్న సాత్యవతేయుం,గానిచి యస్మాని యను,స్థానాంతమునందు నడుగఁ జనుఁ బదు లనుచున్. వి. పు. ౮. ౩౦౯.

(కనిపట్టు)

ఉ...అమ్మహాత్ముల కరిష్టము లేమిట నెందు నేల పా,టిల్లెడు వారిఁ గాన్చుట గడింది తదీయమహానుభావతన్. భార. విరా. ౩. ౯౯.

(ఆశ్రయించు)

ఉ...భార్గవరాము నాశ్రిత, శ్రీకరుఁ గాన్పు మాపదలు చెందఁగనీఁ డతఁ డాశ్రయించినన్. భార. ఉద్యో. ౪. ౨౮౯.

జ: కానుపు, కాన్క.

కానుపు(న్పు). వి. (√కానుచే) కాంచుట.

(దర్శనము; దృష్టి.)

ఉ. చిత్తము మెచ్చి నావలనఁ జిక్కఁగ వెండియు నాలతొంగి యు,చ్చొత్తినయట్లు నాకుఁ దనయుల్లము దెల్లముసేయ కున్కి దా,నత్తిఁ గ్రొత్త కాన్పగుట నడ్డము సొచ్చెనొ సిగ్గ పెంపు న,న్నుత్తలమందఁజేయుటకునో తలపోసియెఱుంగ నయ్యెడున్. భార. విరా. ౨. ౮౪.

క. ఏపును బెద్దలచే మును,వీను లలరఁ దరతరంబ విన్నవిధంబున్,మానసమున నున్న తెఱఁగుఁ, గానుపువం గన్నక్రమముఁ గథన మొనర్తున్. నృసిం. ౧. ౨౪.

(భావించుట; జ్ఞానము.)

గీ. కానఁ దనయట్లయెదిరిని గాన్పు కాన్పు,జీవులకుఁ దారతమ్యంబు చెప్పఁ దగదు. కాశీ. ౬. ౭౮.

(తలఁపు, అభిప్రాయము.)

క. ఇరువదినాల్గనువారలు,నరసి మనస్సుద్ధి బుద్ధి యనుకాన్పున న,ప్పురుషునఁ బలికెద రేఁగను, తెరువున విను తత్త్వవిధము దేవస్తుత్యా. భార. ఆను. ౪. ౧౭౫.

(ప్రాప్తి, పొందుట; భాగ్యమును పొందుట.)

క...కా నేరదు మోక్షపదము, కానుపు పృథగాత్మ యుండుగా కున్నేనిన్. భార. శాం. ౬. ౨౯౦.

ఆ. బ్రాహ్మణులకుఁ బ్రియము పాయక చేయంగఁ, గాన్పు చూవె పుణ్యకర్మఫలము. భార. ఆది. ౬. ౨౮౩.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ...కూఁతులఁ గన్న ఫలము దగిన,వరులకు సద్ధ
ర్మచరితుల కీఁగాన్ప కాదె నావుడు సూర్యుఁ
డాదరించి. భార. ఆది. ౭. ౮౬.

(ప్రసూతి, ప్రసవించుట.)

గీ. ఘనతఁ జొచ్చినయిండ్లను దనయ లుండి,కా
న్పనకుఁ బుట్టిని ల్చేరు క్రమము గనమె. ఆ
ము. ౪. ౭౮.

సీ.బహువారములయందు బహువస్తువులు గాంచి
కలశపాథోరాశి కానుపుడిగె. హర. ౬.
౧౨౯. ఆం. భా. ౨. ౧౦౯.

(సంతానము)

ఉ. అంచలతేరుఁ బల్కుజవరాలును బొక్కిలి
తమ్మిరచ్చక్రొ, మ్మించుల నీను మేను నునుమి
న్కుపొగడ్తయుఁ జివ్వబోన మా,సించినకా
న్ప ముజ్జగము చేసిన నేర్పును జన్నిదంబుఁ
దీ,వంచ మొగంబులుం గలుగువాఁడు చెలం
గును వేల్పుఁ బెద్దయై. విప్ర. ౧. ౨౩.

సీ. ననవిల్తుతల్లియై తనకు నెల్లను గూర్మిగాన్ప
గాఁ గాంచినకడిఁదిపడఁతి. అచ్చ. భా.
౧. ౧౫.

కానోపు=కాఁబోలు.

సీ. ఏకారణంబున నేమయ్యెనో వానయేపునఁ దె
గియెఁ గానోపు నకట. భార. శాం. ౩. ౩౧౦.
కకు. ౧. ౧౪౩.

కాన్కి(నికి). వి. (√కానుచే) చూపు.

చ. హరునకుఁ జూడఁగా మహిఁ జరాచరరూ
పము లెల్ల సమ్మతిన్,గిరిసుతరూప మై విరత
ఖేదముఁ జెప్పఁ దొడంగె నట్ల కా,కరయఁ
గ నాదిశక్తి సచరాచరరూపమ కావునన్
మహా, పురుషులకన్న కాన్కి యనపోహమ
కావు డి దేమి చోద్యమో. కు. సం. ౬.
౮౨౧. (ప్రయోగాంతరము లేదు.)

కాన్యకుబ్జము. సం=కన్యాకుబ్జము.

కాపంతము. వి. కుక్క మెడకుఁ గట్టెడికఱ్ఱ,శ్వగళకాష్ఠము.

గీ. శ్వగళకాష్ఠంబు వెలయుఁ గాపంత మనఁగ
ఆం. భా. ౨. ౨౯౦.

కాపటికుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) కపటవ్యవహారము గలవాఁడు, వంచకుఁడు, మోసగాఁడు. వి. అ. పుం. రాజుయొక్క పంచవిధచారవర్గములో నొకఁడు. (కాపటికుఁడు, ఉదాస్థితుఁడు, గృహపతి, వైదేహికుఁడు, తాపసవ్యంజనుఁడు అను నేవురు పంచవర్గ మనఁబడుదురు.అందు పరమర్మజ్ఞుఁడును ప్రగల్భుఁడు నగుఛాత్రుఁడు కాపటికుఁ డనఁబడును.)

కాపట్యము. సం. వి. అ. న. కపటము, మోసము.

కాపథము. సం. వి. అ. పుం. కుత్సితపుత్రోవ.

కాపరి. విణ. (కాపు¹+అరి) రక్షకుఁడు, కాచువాఁడు.

ఉ. కాపరి లేనిగొఱ్ఱియలకైవడిఁ గంటకచోర
కోటిచే,నేపటి యున్న దీభువన మీశుఁడు
కృష్ణుఁడు లేమి...భాగ. ౧. ౪౮౨. నీలా.
౧. ౩౯.

కాపాడు. స. క్రి. (కాపు¹+ఆడు) కాచు ,రక్షించు.

క. మీపాడినహరిచందము, లేపాడిగఁ దలఁప వ
చ్చు నితఁ డేసతులం, గాపాడినవాఁ డనుఁ
గై,త్రోపాడినఁ దన్ను వలచి తొయ్యలులా
రా. ఆను. ౫. ౪౦.

కాపాలి. సం. వి. ఈ. స్త్రీ. వాయివిళంగము.

కాపాలికుఁడు. సం. వి. అ. పుం. ౧. ఒకానొక సంకరజాతివాఁడు. ౨=కాపాలుఁడు.

కాపాలుఁడు. సం. వి. అ. పుం. కపాలధారి యగు శైవమతస్థుఁడు.(ఈమతస్థులు శ్మశానమందుండి పుఱ్ఱెలమాలలు ధరించి పుఱ్ఱెలలో భుజింతురు.)

కాపించు. స. క్రి. (√కాచు¹) కావఁజేయు.

(రక్షింపఁజేయు.)

సీ. కట్టఁ గాపింప దక్షత లేమి నూహార బం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

డెలఁ బడిపోయెఁ బసుగణంబు. మనుచ. 3. ౧౭౯.

కాపికము. సం. విణ. (అ. ఈ. అ.) రూపమందుఁ గాని చేష్టలందుఁ గాని కోఁతివంటిది.

కాపిలము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. కపిలప్రోక్త మైనది. ౨. కపిలునకు సంబంధించినది. వి. అ. పుం. పింగళవర్ణము. న. ౧. సాంఖ్యశాస్త్రము. ౨. ఒకానొకఉపపురాణము.

కాపిలుఁడు. సం. వి. అ. పుం. సాంఖ్యశాస్త్రజ్ఞుఁడు.

కాపిశము. సం. వి. అ. న. కపిశా(=పువ్వులగురివెంద) పుష్పములనుండి తీయఁబడుమద్యము.

కాపిశాయనము. సం. వి. అ. న. మద్యము, కల్లు.

కాపిశేయము. సం. వి. అ. పుం-కపిశయొక్క అపత్యము-పిశాచము. (కల్ప)

కాపు[1]. వి. (√కాచే[1]) రక్షణము.

ఆ. విను మహింస విప్రజనులకు నెల్లభం, గులను
వలయుఁ బ్రజలవలనఁ గరుణ, గలిగి వారిఁ
గీడు గదురకయుండంగఁ, గాపు పతి కహిం
సకత్వ మనఘు. భార. శాం. ౫. ౭౯౯.

విణ. రక్షకుఁడు, కావలివాఁడు.

రగడ. అతివ మరుశరములకు నళిభటావళి కాపు,
ప్రతి లేనివనసస్యపాళి కామని కాపు. ఉ. రా. ౬. ౬౧.

గీ. రాజముఖి కొంతవడికిఁ దారావధూటి, సాగ
సునెమ్మోముఁ దప్పక చూచి పేర్మి, నువిద నీ
వెంత కొంచెకత్తెవె జయంతుఁ, గాపుఁ జేసి
నగరితవు కావె నీవు. కువల. ౪. ౧౭౩. (కాపు:-విడువక కనుపెట్టుకొని యుండువాఁడు, వశుఁడు అని భావము.)

కాపువెట్టు=కావలియుండు.

సీ. ఈవిభీషణుఁ గొల్చి యేమఱ కీలంకఁ గావఁ
గాఁ దగునేనఁ గాపువెట్టు. ఉ. రా. ౪. ౧౩౦. విక్ర. ౧. ౮౬.

ఇక్లే:-కాపిడు.

ద్వి...కడగొట్టుపాపఁ దా రింటఁ, గాపిడి యిట
నటఁ గదలకు మమ్మ...అని యప్పగించుచు
నరిగిన...బస. పు. 3. ౪౦౭ పం. (ప్రాఁత ప్రతిపా.)

కాపు[2]. వి. (√కాచే[2]) కాయలు కాచుట.

(వ్యవ) ఈచెట్టు సంవత్సరమునకు రెండుకాపులు కాచును. ఈచెట్టునకు కాపు ఉడిగినది. ఈ చెట్టు కాపునకు వచ్చినది.

కాపుకాఁడు=కాపరి. (కాపు[1]+కాఁడు.)

గీ. కడిఁది జడదారిజన్నంపుఁ గాపుకాఁడ, యిం
క నెన రొప్ప మాతప్పు లెల్ల సైఁచి, గట్లు
చెట్లును దెప్పించి కట్టగట్టి, వేగిరమ దాఁటి
చెడుతొలి వేల్పుఁ బొను వు. అచ్చ. రా. యు. ౭౯.

కాపుగడ. వి. (√కాపు[1]) రక్షణము.

ద్వి. అన్యాయములు చేసి యర్థము ల్గొనక, మా
న్యతఁ బ్రోతువే మఱి కాపుగడల. రం. రా. అయో. ౧౩౮ పా. ౯ పం. (శ. ర-మఱికాపు జనుల-ముద్రి. పా.)

కాపురుషుఁడు. సం. వి. అ. పుం. కుత్సితపురుషుఁడు.

కాపెట్టు. స. క్రి. (కాపు[1]+పెట్టు) కనుపెట్టుకొను, కాచుకొను.

క. చలి విడిచి జారశేఖరు, కలయికచవి మఱి
తెరువు కాపెట్టుక ని, చ్చలు లేనిపనుల నె
న్నే, నలవఱుచుక యుండు విరహ మగ్గల మై
నన్. హంస. ౨. ౧౧౦.

కాపేయము. సం. వి. అ. న. ౧. కపిత్వము. ౨. కపికృత్యము, కోఁతిచేష్ట.

కాపోతము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. కపోతమునకు సంబంధించినది. ౨. బూడిదరంగు కలది. వి. అ. న. ౧. కపోతములసమూహము. ౨. స్రోతాంజనము. పుం. ౧. బూడిదరంగు. ౨. సర్జక్షా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ష్ఠారము, రుచకము. ౩. ఒకసంవత్సరమునకు సరిపడినవన్యాహారమును నిలువఁజేసికొనువానప్రస్థుఁడు. (వై. ని.)

కాపోతాంజనము. సం. వి. అ. న. సౌవీరాంజనము.

కాప్యకరుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) తాఁ జేసినపాపముల నితరులకుఁ జెప్పువాఁడు.

కాప్యకారము. సం. వి. అ. పుం. తాఁ జేసినపాపముల నితరులకుఁ జెప్పుట.

కాప్యకారుఁడు. సం=కాప్యకరుఁడు.

కాఫలము. సం. వి. అ. పుం. కట్ఫలము, ఱేఁకుచీ.

కామ. వి. (క. కావు, కామ్వు. త. కాంపు. తు. కావు. మ. కాంబు.) ౧. ఛత్త్రము ధ్వజము మున్నగువానిదండము.

చ. గొడుగుగఁ జేసె...నగంబు...హస్త మనుకామ తిరంబుగఁ దాల్చి పొల్చుటన్.హరి.పూ. ౬. ౧౬౮.

ఆ. సిడముకామ నూడు వడఁకెడు... భార.కర్ణ. ౨. ౧౧౮.

సీ. అలఁతిదంతంపుఁగామలపీలిసురఁటులు శోధించి వడిచినజుంటితేనె. పి. శకుం. ౧. ౯౮.

ఉ. బంగరుకామకుం చెలును... ప్రభా. ౧. ౨౫.

చ. కనకపుఁగామతోమరము గర్వ మెలర్పఁగ నెత్తి...భార. కర్ణ. ౧. ౧౭౯.

౨. కలువ తామర మున్నగువానికాఁడ.

గీ. కఱకుటెండ తాఁకినతొగకామభంగిఁ, బాఁపఁడేనిమే నెంతయు బలము తఱిఁగి, స్రుక్కె ...హరి. పూ. ౬. ౫౧.

గీ. కామఁ బాసినకమలంబుకరణి... భార. కర్ణ. ౩. ౩౬౧.

గీ...కుమారి,గోఁగుకామవిధంబునఁ గొంత యెదిగె. పాంచా. ౧. ౫౮.

సీ. పువ్వులతోడిమలు పుచ్చునయంబునఁ జివుళులకామలు సిదుము...కు. సం. ౫. ౭౧౮.

౩. కూరకాఁడ, శాకనాళము.

సీ...శాకనాళముపేరు జనుము గమ్మ. గీ. కామకాఁడన...ఆం. భా. ౨. ౨౪౮.

వ. చల్లయుఁ గామలకూరయు మునగాకుచేరును గందికట్టును...చికి. ౨. (చి.ని.)

౪. మగగుటి.

సీ. సైంధవలవణంబు సరిగాఁగ మర్దించి కామఁ బూసినవృద్ధి గలుగుచుండు. కళాశాస్త్రము. ౩. ౭౪, ౭౨.

కామంగామి. సం=కామగామి.

కామ(వ)ంచి. వి. (క. కామంచి) తృణవిశేషము, కత్తృణము, నిమ్మగడ్డి.

సీ...కామంచి కావంచి యనఁ దగుఁ గత్తృణంబు. ఆం. భా. ౨. ౬౭.

కామంధమి. సం. వి. న్. పుం. కాంస్యకారుఁడు, కంచరవాఁడు. (కల్ప)

కామకళ. సం. వి. ఆ. స్త్రీ. రతిదేవి.

కామకారము. సం. విణ. (అ. ఈ. అ.) తనయిచ్చ చొప్పునఁ జేయునది. వి. అ. పుం. బుద్ధిపూర్వకముగాఁ జేయుట.

కామకూటము. సం. వి. అ. పుం. వేశ్యావిభ్రమము, వేశ్యావిలాసము. (మే. ని.)

కామకూటుఁడు. సం. వి. అ. పుం-కామమే ప్రధానముగాఁ గలవాఁడు- వేశ్యాప్రియుఁడు, విటుఁడు. (మే. ని.)

కామకేళి. సం. విణ. (ఇ) కాముకుఁడు. వి. ఇ. పుం. సురతము, మరుకేళి.

కామక్రీడ. సం. వి. ఆ. స్త్రీ. ౧. సురతము. ౨. (ఛంద) ఒకానొకవృత్తము.

కామగ. సం. వి. ఆ. స్త్రీ. కులట, ఱంకులాడి.

కామగతి. సం. విణ. (ఇ) కోరినచోటికిఁ బోవఁ జాలుశక్తి గలవాఁడు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చెలఁ బడిపోయెఁ బకగణంబు. మనుచ. ౩. ౧౨౯.

కాపికము. సం. విణ. (అ. ఈ. అ.) రూపమందుఁ గాని చేష్టలందుఁ గాని కోఁతివంటిది.

కాపిలము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. కపిలప్రోక్తమైనది. ౨. కపిలునకు సంబంధించినది. వి. అ. పుం. పింగళవర్ణము. న. ౧. సాంఖ్యశాస్త్రము. ౨. ఒకానొకఉపపురాణము.

కాపిలుఁడు. సం. వి. అ. పుం. సాంఖ్యశాస్త్రజ్ఞుఁడు.

కాపిశము. సం. వి. అ. న. కపిశా(=పువ్వులగురివెంద) పుష్పములనుండి తీయఁబడుమద్యము.

కాపిశాయనము. సం. వి. అ. న. మద్యము, కల్లు.

కాపిశేయము. సం. వి. అ. పుం-కపిశయొక్క అపత్యము-పిశాచము. (కల్ప)

కాపు^{1}. వి. ($\surd$కాచే^{1}) రక్షణము.

ఆ. విను మహింస విప్రజనులకు నెల్లభం, గులను
వలయుఁ బ్రజలవలనఁ గరుణ, గలిగి వారిఁ
గీడు గదురకయుండంగఁ, గాపు పతికహిం
సకత్వ మనఘ. భార. శాం. ౫. ౨౯౯.

విణ. రక్షకుఁడు, కావలివాఁడు.

రగడ. అతివ మరుశరములకు నళిభటావళి కాపు,
ప్రతి లేనివనసస్యపాళి కామని కాపు. ఉ.
రా. ౬. ౬౧.

గీ. రాజముఖి కొంతవడికిఁ దారావధూటి, సాగ
సునెమ్మోముఁ దప్పక చూచి పేర్మి, నువిద నీ
వెంత కొంచెకత్తెవె జయంతుఁ, గాపుఁ జేసి
నగరితవు కావె నీవు. కువల. ౪. ౧౭౩. (కా
పు:-విడువక కనుపెట్టుకొని యుండువాఁ
డు, వశుఁడు అని భావము.)

కాపువెట్టు=కావలియుండు.

సీ. ఈవిభీషణుఁ గొల్చి యేమటు కీలంకఁ గావఁ
గాఁ దగుసేనఁ గాపువెట్టు. ఉ.రా.౪.౧౩౦.
విక్ర. ౧. ౮౬.

ఇట్లే:-కాపిడు.

ద్వి...కడగొట్టుపాపఁ దా రింటఁ, గాపిడి యిట
నటఁ గదలకు మమ్మ...అని యప్పగించుచ
నరిగిన...బస. పు. ౩. ౪౦౭ పం. (ప్రా
ప్రతిపా.)

కాపు^{2}. వి. ($\surd$కాచే^{2}) కాయలు కాచుట.

(వ్యవ) ఈచెట్టు సంవత్సరమునకు రెండుకాపు కాచును. ఈచెట్టునకు కాపు ఉడిగినది. ఈ చెట్టు కాపునకు వచ్చినది.

కాపుకాఁడు=కాపరి. (కాపు^{1}+కాఁడు.)

గీ. కడిఁది జడదారిజన్నంపుఁ గాపుకాఁడ, యిం
క నెన రొప్ప మాతప్పు లెల్ల సైఁచి, గట్టు
చెట్లును దెప్పించి కట్టగట్టి, వేగిరమ దాఁటి
చెడుతొలివేల్పుఁ బొడువు. అచ్చ. రా. యు.
౭౯.

కాపుగడ. వి. ($\surd$కాపు^{1}) రక్షణము.

ద్వి. అన్యాయములు చేసి యర్థము ల్గొనక, పా
న్యతఁ బ్రోతువే మఱి కాపుగడల. రం. రా.
అయో. ౧౩౮ పా. ౯ పం. (శ.ర-మఱికా
జనుల-ముద్రి.పా.)

కాపురుషుడు. సం. వి. అ. పుం. కుత్సితపురుషుఁడు.

కాపెట్టు. స. క్రి. (కాపు^{1}+పెట్టు) కనుపెట్టుకొను, కాచుకొను.

క. చలి విడిచి జారశేఖరు, కలయికచని మ
తెరువు కాపెట్టుక ని, చ్చలు లేనిపను
న్నే, నలవఱచుచుక యుండు విరహ మగ్గల పై
నన్. హంస. ౨. ౧౧౦.

కాపేయము. సం. వి. అ. న. ౧. కపిత్వము. ౨. కపికృత్యము, కోఁతిచేష్ట.

కాపోతము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. కపోతమునకు సంబంధించినది. ౨. బూడిదరంగు కల వి. అ. న. ౧. కపోతములసమూహము. ౨. సౌ రాంజనము. పుం. ౧. బూడిదరంగు. ౨. సర్జ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ష్టారము, రుచకము. ౩. ఒకసంవత్సరమునకు సరిపడినవన్యాహారమును నిలువఁజేసికొనువానప్రస్థుఁడు. (వై. ని.)

కాపోతాంజనము. సం. వి.అ.న. సౌవీరాంజనము.

కాప్యకరుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) తాఁ జేసినపాపముల నితరులకుఁ జెప్పువాఁడు.

కాప్యకారము. సం. వి. అ. పుం. తాఁ జేసినపాపముల నితరులకుఁ జెప్పుట.

కాప్యకారుఁడు. సం=కాప్యకరుఁడు.

కాఫలము. సం. వి. అ. పుం. కట్ఫలము, పేఁకుకీ.

కామ. వి. (క. కావు, కామ్వు. త. కాంపు. తు. కావు. మ.కాంబు.) ౧. ఛత్త్రము ధ్వజము మున్నగువానిదండము.

చ. గొడుగుగఁ జేసె...నగంబు...హస్త మనుకామ తిరంబుగఁ దాల్చి పొల్చుటన్. హరి.పూ. ౭. ౧౭౮.

ఆ. సిడముకామ సూడు వడఁకెడు...భార.కర్ణ. ౨. ౧౧౮.

సీ. అలఁతిదంతంపుఁగామలపీలిసురఁటులు శోధించి వడిచినజుంటితేనె. పి. శకుం.౧. ౯౮.

ఉ. బంగరుకామకుం చెలును...ప్రభా. ౧.౨౫.

చ. కనకపుఁగామతో మరము గర్వ మెలర్పఁగ నెత్తి...భార. కర్ణ. ౧. ౧౬౯.

౨. కలువ తామర మున్నగువానికాఁడ.

గీ. కఱకుటెండ తాఁకినతొగకామభంగిఁ, బాఁపఁడేనిమే నెంతయు బలము తఱఁగి, స్రుక్కి...హరి. పూ. ౭. ౫౧.

గీ. కామఁ బాసినకమలంబుకరణి...భార. కర్ణ. ౩. ౩౭౧.

గీ...కుమారి,గోఁగుకామవిధంబునఁ గొంత యెదిగె. పాంచా. ౧. ౫౮.

సీ. పువ్వులతొడిమలు పుచ్చునయంబునఁ జివుళులకామలు సిదుము...కు. సం. ౫. ౬౧౮.

౩. కూరకాఁడ, శాకనాళము.

సీ...శాకనాళముపేరు జనును గమ్మ. గీ. కామకాఁడన...ఆం. భా. ౨. ౨౪౮.

వ. చల్లయుఁ గామలకూరయు మునగాకుచేరును గందికట్టును...చికి. ౨. (చి.ని.)

౪. మగగుఱి.

సీ. సైంధవలవణంబు సరిగాఁగ మర్దించి కామఁ బూసినవృద్ధి గలుగుచుండు. కళాశాస్త్రము. ౩. ౬౪, ౬౨.

కామంగామి. సం=కామగామి.

కామ(వ)ంచి. వి. (క. కామంచి) తృణవిశేషము, కత్తృణము, నిమ్మగడ్డి.

సీ...కామంచి కావంచి యనఁ దగుఁ గత్తృణంబు. ఆం. భా. ౨. ౭౬.

కామంధమి. సం. వి. న్. పుం. కాంస్యకారుఁడు, కంచరవాఁడు. (కల్ప)

కామకళ. సం. వి. ఆ. స్త్రీ. రతిదేవి.

కామకారము. సం. విణ. (అ.ఈ. అ.) తనయిచ్చ చొప్పునఁ జేయునది. వి. అ. పుం. బుద్ధిపూర్వకముగాఁ జేయుట.

కామకూటము. సం. వి. అ. పుం. వేశ్యావిభ్రమము, వేశ్యావిలాసము. (మే. ని.)

కామకూటుఁడు. సం. వి. అ. పుం-కామమే ప్రధానముగాఁ గలవాఁడు- వేశ్యాప్రియుఁడు, విటుఁడు. (మే. ని.)

కామకేళి. సం. విణ. (ఇ) కాముకుఁడు. వి.ఇ.పుం. సురతము, మరుకేళి.

కామక్రీడ. సం. వి. ఆ. స్త్రీ. ౧. సురతము. ౨. (ఛంద) ఒకానొకవృత్తము.

కామగ. సం. వి. ఆ. స్త్రీ. కులట, అంకులాడి.

కామగతి. సం. విణ. (ఇ) కోరినచోటికిఁ బోవఁజాలుశక్తి గలవాఁడు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కామగమము. సం. విణ. (అ. ఆ. అ.) ఎక్కినవాని యిచ్చచొప్పున కోరినచోటికి తనంతట పోవునది. (పుష్పకవిమానాది)

కామగామి. సం. విణ. (న్. నీ. న్.) ౧. యథేష్టముగా స్త్రీగామి యగువాఁడు, యుక్తాయుక్తవివేకము లేక విచ్చలవిడిని స్త్రీలను బొందువాఁడు. ౨. కామగమనము గలవాఁడు, ఇచ్చ వచ్చినచోటికి వెళ్లువాఁడు.

కామగుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) యథేష్టముగా స్త్రీగామి యగువాఁడు,విచ్చలవిడిని స్త్రీలను బొందువాఁడు.

కామగుణము. సం. వి. అ. పుం. ౧. రాగము,కోరిక. ౨. విషయము, ఇంద్రియార్థము. ౩.ఆభోగము, పరిపూర్ణత. (మే. ని.)

కామచరుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) ౧. విచ్చలవిడిగాఁ ద్రిమ్మరువాఁడు, త్రిమ్మరీఁడు. ౨. ఇష్టము వచ్చినట్లు నడచువాఁడు.

కామచారము. సం. వి. అ. పుం. ౧. తనయిచ్చచొప్పున తిరుగుట. ౨. బుద్ధిపూర్వకముగా చేయుట, కావలయు నని చేయుట. ౩. ఇంద్రియలోలత్వము, కామవశత.

కామచారి. సం. విణ. (న్. ణీ. న్.) ౧. విచ్చలవిడిగాఁ దిరుగువాఁడు; తనయిచ్చచొప్పునఁ బ్రవర్తించువాఁడు. ౨. కాముకుఁడు, కామి. వి.న్. పుం. ౧. గరుడుఁడు. ౨. చటకము,పిచ్చుక. (ఇది అతికామము గలది.)

కామచారుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) విచ్చలవిడిగాఁ దిరుగువాఁడు,ఇచ్చచొప్పునఁ ద్రిమ్మరువాఁడు; యథేచ్ఛముగాఁ బ్రవర్తించువాఁడు.

కామజానము. సం. వి. అ. పుం- కామవికారమును గలిగించునది-కోకిలము.

కామజిత్తు. సం. విణ. (త్) కామమును జయించువాఁడు. వి. త్. పుం. ౧-మన్మథుని గెలిచినవాఁడు-శివుఁడు. ౨-రూపముచే మన్మథుని జయించినవాఁడు-కుమారస్వామి. ౩. జినదేవుఁడు.

కామతాలము. సం. వి. అ. పుం.పికము,కోయిల.

కామతిథి. సం. వి. ఇ. పుం. స్త్రీ. త్రయోదశి.

కామద. సం. వి. ఆ. స్త్రీ. కామధేనువు. (మే. ని.)

కామదార్లు. మి. వి. బ. ధాన్యవిశేషము.

సీ. గొబ్బికాయలు బలుగుత్తులు పాలమీఁగడలు
శ్రీరంగాలు కామదార్లు. హంస. ౪. ౧౨౫.

కామదుఁడు. సం. విణ. (అ. ఆ.అ.) కామములను (=కోరికలను) ఇచ్చువాఁడు.

కామదుఘ. సం. వి. ఆ. స్త్రీ. వేల్పుటావు, కామధేనువు.

కామదుఘుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) అభీష్టములను పిదుకువాఁడు, కోరికల నెల్ల నొసఁగువాఁడు.

కామదుహము. సం. వి. హ్. స్త్రీ. కామధేనువు. (రూ. కామధుక్కు.)

కామదూతి. సం. వి. ఈ. స్త్రీ. ౧. పాటల, కలిగొట్టుకీ. ౨. ఆఁడుకోయిల.

కామదూతిక. సం. వి. ఆ. స్త్రీ=కామదూతి.

కామదేవుఁడు. సం. వి. అ. పుం. మన్మథుఁడు.

కామధేనువు. సం. వి. ఉ. స్త్రీ-కోరినవస్తువుల నిచ్చెడియావు-వేల్పుటావు.

కామన. సం. వి. ఆ. స్త్రీ. ఇచ్ఛ, కోరిక.

కామనీయకము. సం. వి. అ. న. రమణీయత.

కామనుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ఇచ్ఛగలవాఁడు, కామించువాఁడు, కాముకుఁడు.

కామపాలుఁడు. సం. వి. అ. పుం. బలరాముఁడు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కామఫలము. సం. వి. అ. పుం. మహారాజామ్ర వృక్షము, ఒకజాతిమామిడికీ. (కల్ప)

కామము. సం. వి. అ. పుం. ౧. ఇచ్ఛ, కోరిక. ౨. కామితార్థము, కోరఁబడినవస్తువు. (శ్లో. సర్వాన్కామాన్సమశ్నుతే. మను. ౨. ౫.) ౩. వలపు, ప్రేమ. ౪. ఒకపురుసార్థము ౫. మహారాజామ్రము, ఒకజాతిమామిడికీ. ౬. రేతస్సు.
(ఈశబ్దము తుమున్నంతములతో సమసించినపుడు విశేషణమై పూర్వపదాంతానుస్వారలోపముకలదియగును. ఉదా: గంతుకామము=పోఁగోరునది.)

కామయమానుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) కామించుచున్నవాఁడు; కాముకుఁడు.

కామయానుఁడు. సం=కామయమానుఁడు.
శ్లో. కామయానసమవస్థయా తులాం. రఘు. ౧౯. ౫౦.

కామయిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) కోరువాఁడు; కాముకుఁడు.

కామయితవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) కోరఁదగినది.

కామరసికుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) కాముకుఁడు.

కామరూపము. సం. వి. అ. పుం. ౧. ఒకదేశము. (ఇది అస్సాముయొక్క పడమటిభాగము.) ౨. కోరినరూపము.

కామరూపి. సం. విణ. (న్. ణీ. న్.) ౧. కోరినరూపమును గైకొనువాఁడు. ౨. సుందరుఁడు, చక్కనివాఁడు, రూపరి. వి. న్. పుం. ౧. విద్యాధరుఁడు. (త్రి. ని.) ౨. అడవిపంది. (వై. ని.)

కామరూపుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కోరినరూపమును గైకొనువాఁడు. ౨. సుందరుఁడు.

కామరేఖ. సం. వి. ఆ. స్త్రీ. వేశ్య. (వాచ.)

కామల. సం. వి. ఆ. స్త్రీ. కామాల యను రోగము.

కామలత. సం. వి. ఆ. స్త్రీ. మగగుఱి. (వాచ.)

కామలము. సం. వి. అ. పుం. ౧. వసంతఋతువు. ౨. మరుభూమి, నిర్జలప్రదేశము. ౩. పిత్తప్రకోపాదువలనఁ గలుగురోగభేదము, కామెర.

కామలి. సం. విణ. (న్. నీ. న్.) కామలారోగము గలవాఁడు.

కామలుఁడు. సం. విణ. (అ.ఆ.అ.) కాముకుఁడు.

కామవతి. సం. వి. ఈ. స్త్రీ. దారుహరిద్ర, మ్రానిపసుపుకీ.

కామవరములు. సం. వి. అ. న. బ. వస్త్రవిశేషము.
వ... పూజాబంధంబులును జలపంజరంబులును
గామవరంబులును సూరవరంబులును దారా
మండలంబులును... అనుపేళ్లు గలపుట్టంబు
లు గట్టుకొని...ద్వా. ౩. ౧౭౭.

కామవల్లభ. సం. వి. ఆ. స్త్రీ. చంద్రిక, వెన్నెల.

కామవల్లభము. సం. వి. అ. పుం. ౧. వసంతఋతువు. ౨. మామిడిచెట్టు.

కామవల్లభుఁడు. సం. వి. అ. పుం. చంద్రుఁడు.

కామవాదము. సం. వి. అ. పుం. ఇచ్ఛవచ్చినట్లు ఏదేని చెప్పుట, వదరుట.

కామవృంత. సం. వి. ఆ. స్త్రీ. పాటల, కలిగొట్టుకీ.

కామవృక్షము. సం. వి. అ. పుం. వృక్షాదని, వృక్షరుహ, బదనికకీ. (రా. ని.)

కామవృత్తి. సం. విణ. (ఇ) తనయిచ్ఛచొప్పున వర్తించుట, స్వేచ్ఛాసంచారము.

కామవృత్తుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) విషయములందు విచ్చలవిడిగా వర్తించువాఁడు, యథేష్టసంచారి.

కామశరము. సం. వి. అ. పుం. ౧. మన్మథునిబాణము. ౨. మామిడికీ.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కామశాస్త్రము. సం. వి. అ. న. రతిశాస్త్రము.

కామసఖము. సం. వి. అ. పుం. ౧. వసంతఋతువు. ౨. చైత్రమాసము. ౩. మామిడికి.

కామసువు. సం. విశే. (ఊ) కోరికల నీనునది. వి. ఊ. పుం. వాసుదేవుఁడు. స్త్రీ. రుక్మిణి.

కామసూత్రము. సం. వి. అ. న. కామవ్యాపార బోధక మగుశాస్త్రవిశేషము. (ఇది వాత్స్యాయనప్రణీతము.)

కామాంకుశము. సం. వి. అ. పుం. ౧. నఖము, గోరు. ౨. మగగుఱి.

కామాంగము. సం. వి. అ. పుం. మామిడిచెట్టు.

కామాంధ. సం. వి. ఆ. స్త్రీ. కస్తూరి.

కామాంధము. సం. విశే. (అ. ఆ. అ.) కామముచేత గ్రుడ్డి యైనది, మదులుచేత కన్నుగాననిది. వి. అ. పుం. కోయిల.

కామాక్షి. సం. వి. ఈ. స్త్రీ. ౧. దేవీమూర్తిభేదము. ౨. వాద్యవిశేషము.

వ. ... కామాక్షులు ముఖవీణలు పిల్లఁగ్రోవులు
దండెలు డక్కీలు... ప్రబంధ. ౬౦౪.

౩. యోగులు ధరించు ఆభరణవిశేషము.

సీ. అపరంజిపసిఁడికామాక్షులు డామూఁపుపై
గొండ్లి గావించుయోగపట్టె. వేం. పంచ.
౮. ౧౦౧. (౨, ౩. అర్థములు తెనుఁగుననే కాన్పించుచున్నవి. ఇది ౩. వ అర్థమున అచ్చతెనుఁగుప్రబంధమునను గనఁబడుచున్నది.)

సీ. కడునొప్పుసంకులు కామాక్షికవ గాఁగ...
యయా. ౩. ౪౬.

కామాటము. వి. (క. కామాట) మోటపని, కూలిపని.

మ... భానుపుత్రాదులకున్, వినుమీ చంపక పట్టి
తెచ్చి దినము న్నీయింటికామాటపుం, బనికిం
జొచ్చెద మన్నదాఁక నిదె చెంపల్ వైతు
మత్యుద్ధతిన్. రామా. ౭. ౧౭౪.

జ: కామాటి.

కామాటి. విశే. (కామాటము + ఇ-త. కామాట్టి. క. కామాటి) మోటపని చేయువాఁడు, కూలిపని చేయువాఁడు.

కామాతురుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) కామార్తుఁడు, విరాళి గొన్నవాఁడు.

కామాత్మజుఁడు. సం. వి. అ. పుం. ప్రద్యుమ్నుని కొడుకు, అనిరుద్ధుఁడు.

కామాధిష్ఠానము. సం. వి. అ. న-కామమునకధిష్ఠానము-ఇంద్రియమనోబుద్ధులు.

కామాయుధము. సం. వి. అ. న. ౧. మన్మథునికైదువు. ౨. మగగుఱి. పుం. మామిడిచెట్టు.

కామాయువు. సం. వి. స్. పుం. గరుడుఁడు. (త్రి. ని.)

కామారి. సం. వి. ఇ. పుం. ౧. శివుఁడు. ౨. విటమాక్షిక ధాతువు.

కామాల=కామెర. వి. (సం. కామలా. త. కామాలై) కన్నులు పచ్చనగురోగవిశేషము.

సీ...పసిరిక యనఁ, గామాల యనఁగను గామలాభిధ మీఱు...ఆం. భా. ౨. ౧౨౬.

కామాలిక. సం. వి. ఆ. స్త్రీ-కామోద్రేకమును గలిగించునది-సుర, మద్యము. (వాచ.)

కామాలు(భు)వు. సం. వి. ఉ. పుం. రక్తకాంచనముకి.

కామి. వి. (అగుధాతువుయొక్క వ్యతిరేకభావార్థకరూపము.)

(కాకపోవుట)

ఉ. చీటికిమాటి శేకపథసీమ మెలంగఁగఁ బాత్రగామి శ్యం, గాటకవీథి శేఁగె ... నైష. ౩
౯౩.

(తగకుండుట.)

క. విను హవ్యకవ్యములు మ,జ్జనభోజనములును
విప్రజాతివనిత దాఁ, బనిసేయ నడపునది
య,ప్పనులకుఁ బెఱసతులు గామి బ్రాహ్మణుఁ
డు నృపా. భార. ఆను. ౨. ౨౪౦.

కామి. సం. విణ. (న్. నీ. న్.) ౧. కాముకుఁడు, మిక్కిలి మరులు గలవాఁడు. ౨. కోరిక గలవాఁడు. వి. ఈ. స్త్రీ. రతిదేవి. న్. పుం. ౧. స్త్రీకి వశుఁడగుమగఁడు. ౨. సారసము, బెగ్గురుపక్షి. ౩. పావురము. ౪. చక్రవాకము, జక్కవ. ౫. చటకము, పిచ్చుక. ౬. ఋషభము అనుఓషధి.

కామించే. సం. స. క్రి. ౧. మోహించు, వలచు.

వ... తొల్లి యక్కామినిం గామించి దానిచేత
నిరాకృతుం డైనవాఁడు కలి యనునొక్క
గంధర్వుండు... మార్క. ౫. ౧౦.

౨. కోరు.

(శ్రీరంగపురవర్ణనము.) సీ. కామించు దేవర్షిగ
ణము లేపెనుఁబ్రోల శ్వపచపక్షిమృగాదిజం
తువృత్తి. వైజ. ౧. ౪౨.

కామిని. సం. వి. ఈ. స్త్రీ. ౧. ఆఁడుది. ౨. మిక్కిలి వలపు గలస్త్రీ, ప్రియసంగమమునందు మిక్కిలి యాస గలయాఁడుది. ౩. సుందరి, అందకత్తె. ౪. భీరువు, పిఱికియాఁడుది. ౫. మ్రానిపసుపుకీ. ౬. వంద, బదనికకీ. ౭. ఆఁడుజక్కవ. ౮. ఆఁడు పావురము. ౯. ఆఁడుబెగ్గురుపక్షి. ౧౦. మద్యము, సుర.

కామినీశము. సం. వి. అ. పుం. శోభాంజనవృక్షము, మునగకీ. (కల్ప.)

కామీనము. సం. వి. అ. పుం. రామపూగము, నిడుపుతొడిమ గలపోఁకకీ.

కామీలము. సం=కామీనము.

కాముఁడు. సం. వి. అ. పుం. మన్మథుఁడు.

కాముకకాంత. సం. వి. ఆ. స్త్రీ. మాధవీలత, పువ్వులగురివెందకీ.

కాముకము. సం. వి. అ. పుం. ౧. పిచ్చుక. ౨. అశోకవృక్షము. ౩. శింశుప, ఇరుగుడుకీ. ౪. తినాసము, నెమ్మికీ. ౫. మాధవీలత, పువ్వులగురివెందకీ.

కాముకుఁడు. సం. విణ. (అ. ఆ. అ.)-ధనాదులందు-ఇచ్ఛ గలవాఁడు. (అ. ఈ. అ.) మైథునేచ్ఛ గలవాఁడు.

కామెర=కామాల.

ఉ. కన్నులు వాఁచి తోయములు గాఱెడునేని
మరీచిఁ బిప్పలిన్, సున్నగ నూఱి పెట్టనొక
నొప్పియుఁ బుట్టదు కామెరైనయా, కన్నుల
గుంటల్ రసము కాటుకపట్టుచుఁ దద్రసం
బుతోఁ, గన్నులఁ బెట్టఁ గామెరలు గ్రక్కు
నఁ దీఱు దినాష్టకంబునన్. సహదేవశిక్ష. ౧.
౧౦౨. (చి. ని.)

కామేశ్వరి. సం. వి. ఈ. స్త్రీ. దుర్గాభేదము.

కామేశ్వరుఁడు. సం. వి. అ. పుం. పరమేశ్వరుఁడు.

కామ్యకర్మము. సం. వి. న్. న. స్వర్గాదికామ్యవిషయములను గోరువాఁడు చేయఁదగుకర్మము. (జ్యోతిష్టోమాది.)

కామ్యమానము. సం. విణ. (అ. ఆ. అ.) కోరఁబడుచున్నది.

కామ్యము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కోరఁదగినది. ౨. కోరికతోఁ జేయఁబడునది, ఐచ్ఛికము. (వ్యతి- నిత్యనైమిత్తికములు) ౩. కమనీయము, సుందరము, చక్కనిది. (కల్ప.) వి. అ. న. ౧. అశ్వమేధాదికామ్యకర్మము. ౨. రాగి, తామ్రము. (వై. ని.)

కామ్లము. సం. విణ. (అ.ఆ.అ.) ఇంచుక పుల్లనిది. వి. అ. న. ఇంచుకపులుసు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కాయ. వి. (√కాయు. త. క. కాయ్. తు. కాయి. మ. కావు.) ౧. చెట్టు తీఁగ మున్నగునవి కాచెడు కాయ; శలాటువు, పచ్చికాయ.

శా... గుమ్మడికాయయంత యగుముత్తెం బై... ఆము. ౪. ౨౧౩.

ఉ. పాయక వేరు వెల్లఁకియుఁ బండులు నొండులు గూరగాయలుం, గోయుచు... కు. సం. ౬. ౬౯౨.

సీ. ... శలాటు వగును, గాయన ... ఆం. భా. ౨. ౩౯.

౨. వీణ కమర్చినసొఱకాయ.

సీ. వీణెలగవుసెనల్ వెడలించి చెఱఁగుల మెఱుఁగు రాఁ గాయలమీఁదఁ దుడిచి. హరిశ్చ. ౨ ౧౦౬.

సీ. శశికాంతమణిపేటి జాజువాఱఁగఁ గాయ లుత్తుంగకుచపాళి నత్తమిల్ల. మనుచ. ౨. ౨౭.

౩. కిణము, రాపిడివలన శరీరమునం దేర్పడిన కాయ.

ఉ. కన్నులసన్నలం బనులు గైకొని వారక చేయుచుండుటన్, మున్నటు లున్నపాణితలముల్ బలుగాయలు గాచెఁ జూచి తే. భార. విరా. ౨. ౨౨౧.

వ. ... ఎడపనికావటిమోపులకతనం గంది కాయలు కాచి వంగినవలుదమూఁపులును ... హరి. పూ. ౫. ౧౪౨.

౪. శిశువు, బిడ్డ. (ఈయర్థ మాలంకారికము.)

ఉ... నాలు గేన్, గాయలు గాయ వచ్చెలువ గర్భమునం దెటువంటిపాపమో. వేం. పంచ. ౧. ౫౮౮.

౫. నేత్రరోగవిశేషము.

ద్వి. పల్లమీసములు నేర్పడుకాయకన్నుఁ, బిల్లిగడ్డంబును నల్లనిమేను. బస. పు. ౩. ౧౧౧౬ పం.

౬. చెడిపోయినధాన్యము.

(వ్యవ) కాయయు పొల్లును లేని వడ్లు.

౭. జూదము, మొ. ఆడునపు డుపయోగించుసారె లోనగునది. (శ. ర.)

కాయధాన్యము = కాయనుండి పుట్టుధాన్యము. (మినుములు పెసలు, మొ—వడ్లు వరగలు మున్నగునవి గడ్డిధాన్యములు.)

సీ. సెనగలు గోదుమల్ మినుములుఁ దిలలు ముద్గములు మున్నగఁ గలకాయధాన్యములు... ఉ. రా. ౮. ౧౬. శుక. ౩. ౪౮౧.

కాయోపండో (డొ) = సఫలమో విఫలమో.

క... కాయోపండో, కలయూపు చెప్పు మనపుడు, ఫలియించును గోర్కి పాఱఁగొట్టుము వగలన్. భోజరా. ౩. ౨౫౯.

సీ. పాలఁతి కాయోపండో పోయినపని యన్నఁ జిలుకమాటకు నవ్వుసొలపుఁ దేట. విజ. వి. ౨. ౧౪౧.

(వ్యవ) నీకొఱకు చూచి చూచి నాకన్నులు కాయలు కాచినవి.

కాయపెండలము = పెండలపుకాయ, పెండలపుతీఁగయొక్కకాయ.

(చెంపకాయ తలకాయ పిల్లకాయ మొట్టికాయ మున్నగునవి యాయాస్థలములందుఁ జూచునది.)

జ: కాయకంటి, కాయకన్ను.

కాయకంటి. వి. (కాయ + కన్ను) కుబేరుఁడు. (శ. ర.)

కాయకన్ను. వి. (√కాయ) కాయకాచినకన్ను. (శ. ర.)

కాయకము. వి. (క. కాయక. త. కాయకమ్.) జీవనోపాయము, జీవనవ్యాపారము; వ్యాపారము, వృత్తి.

ద్వి. కాయకంబులు పెక్కు గఱచుటఁ జేసి, వేయువిధంబుల విత్త మార్జించి. బస. పు. ౫.౯ పం.

గీ. అనఘుఁ డొకనాఁడు తొల్లిటియట్ల నేఁగి, లింగ మెప్పటిపాద నుంచి లీలఁ గాయ, కంబు సేయుచునుండంగఁ గష్టకర్మ, చిత్తు లొకకొం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దఱది చూచి చెలఁగి నగుచు. చెన్న. ౩. ౨౦౨, ౧౯౫.

ఉ. కానకు నంపత ప్పెఱుఁగుగబ్బి మెకంబులు సేరఁ గారుపో, తేనుఁగుదాయ యెల్గు పులి యేసినయే టుసివోయెఁ బోయిన, న్మానితి నిస్సిరో యనుచు మాకులకాయక మైన వేఁట... కసు. ౪. ౫౭.

కాయక్లేశము. సం. వి. అ. పుం. ౧. దేహమునకుఁ గలుగుబాధ. ౨. దేహపరిశ్రమము.

కాయజలము. సం. వి. అ. న. మూత్రము.

కాయజుఁడు. సం. వి. అ. పుం. మన్మథుఁడు, మరుఁడు.

కాయబంధనము. సం. వి. అ. న. ౧. మొలదట్టి, నడుముకాసె. ౨. చేతనాధిష్ఠితమై దేహారంభహేతు వగుశుక్లశోణితసంయోగవిశేషము.

కాయమానము. సం. వి. అ. న. ౧. దేహపుఁగొలఁది, దేహపరిమాణము. ౨. పర్ణకుటీరము, ఆకుటిల్లు. ౩. పందిరి. ౪. వేశ్యాగృహము. ౫. కేళీగృహము. (వై. ని.)

కాయము. వి. బాలెంతలకిచ్చెడుమందు.

చ. చెలువకు బిడ్డకుట్లు విలసిల్లఁగ భిల్లపురంధ్రు లంతలోఁ, బిలువరె మంత్రసానిఁ దలపెట్టరె కాయముఁ గూర్ప లేమకున్, జలకము గాఁపరే కొలను చయ్యనఁ ద్రవ్వరె మందగామినిన్, నిలువఁగనీకురే యనుచు నేర్పరులై కడు సంభ్రమింపఁగన్. కాళ. ౩. ౨౬. ఇందు. ౨. ౫.

కాయము. సం. విణ. (అ. ఆ. అ.) ప్రజాపతిదేవతాక మైనది. (హవిరాది) వి. అ. పుం. న. ౧. దేహము. ౨. స్కంధము, చెట్టుబోదె. ౩. సమూహము. ౪. మూలధనము, మొదలు, అసలు. ౫. స్వభావము. ౬. గృహము. ౭. లక్ష్యము, గుఱి. ౮. తంతులు తప్ప తక్కినవీణాభాగము. న. కనిష్ఠాంగుళిమూలస్థానము. (దీనిని ప్రజాపతితీర్థ మందురు.) పుం. ప్రాజాపత్య మనెడివివాహభేదము.

కాయవలనము. సం. వి. అ. న-కాయమును గప్పునది-కవచము.

కాయస్థ. సం. వి. ఆ. స్త్రీ. ౧. ధాత్రి, ఉసిరికī. ౨. హరీతకి, కరకī. ౩. కాకోలి, కాయకొల్లిī. ౪. ఏలకిī. ౫. తులసిī.

కాయస్థుఁడు. సం.వి. అ.పుం. ౧. పరమాత్ముఁడు. (హేమ. ని.) ౨. కరణము, లెక్కలు వ్రాయునతఁడు. (పరశురాముఁడు క్షత్రియవంశసంహారమును జేసినపుడు గర్భిణి యయియున్న యొకక్షత్రియస్త్రీ దాల్భ్యుని శరణుచొచ్చి యతనియాశ్రమములో దాఁగుకొనెను. అతనికిని పరశురామునకును జరిగినసంభాషణముపిదప ఆమెగర్భమం దున్నశిశువును రక్షించుటకు పరశురాముఁ డంగీకరించెను. ఆశిశువు చిత్రగుప్తవంశమందలి వారిచేఁ బెంపఁబడి వారివృత్తియైనలెక్కలు వ్రాయుపని వృత్తిగాఁ గైకొనెను. ఆశిశువుయొక్కవంశ్యు లప్పటినుండియు కాయస్థు లని చెప్పఁబడుచున్నారు.)

కాయాగ్ని. సం. వి. ఇ. పుం. జీర్ణశక్తిని గలిగించుజఠరాగ్ని.

కాయిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. ప్రత్యహవృద్ధి, రోజువడ్డి. (కే. ని.) ౨. తాకట్టు పెట్టినఎద్దులు ఆవులు మున్నగువాని నుపయోగించుకొని ఆరూపమునఁ బుచ్చుకొనువడ్డి.

కాయికము. సం. విణ. (అ. ఈ. అ.) శరీరమునకు సంబంధించినది. (పాపాది)

కాయు^{1}. స. క్రి. (త. క. కాయ్.) ప్రసరింపఁజేయు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వ.... చందురుండు కందర్పదిగ్విజయకీర్తిస్ఫూర్తియుం బోనియచ్చవెన్నెలవిచ్చలవిడిం గాయం దొడంగె. కాశీ. ౩. ౨౩.

క. ఇనుఁ డెండ గాయ శంకిలు. భా.రా.బాల. ౧౨౬. వరాహ. ౪. ౨౯.

అ. క్రి. (ఎండ, వెన్నెల) ప్రసరించు.

సీ...ఒకదీవిఁ బేరెండ యుబ్బి కాయు. కాశీ. ౧. ౧౨౯.

ఆ. పిండిఁ జల్లినట్లు పండువెన్నెలలు గా,యంగఁ దొడఁగెఁ జెలువ మమర నంత.కళా.౮. ౧౬.

కాయు^{2}=కాచే^{1} స. క్రి. రక్షించు.

గీ. ధీయుతుఁ డటంచు నలువ దీర్ఘాయు వొసఁగి,కాయు రఘునాథవిభు వజ్రకాయుఁ గాఁగ. విజ. వి. ౧. ౪.

మ...హయమేధంబున్ ఘటింపం దలం,చి విసంఖ్యధ్వజినీ పరంపర నుదీచీప్రాచ్యవాచీప్రతీ,చ్యవధిక్షోణికి యజ్ఞముక్తహరిఁ గాయం బంపి...వరాహ. ౧. ౧౨౯.

కాయు^{3}=కాచే^{2}. స. క్రి. (కాయలు, మొ.) కాచు.

(వ్యవ) ఆచెట్టు వేయికాయలు కాసినది.

శా. కాయం జొచ్చె రసాలముల్ విరహులాకంపింపఁ గాఁ గోయిలల్,గూయం జొచ్చె మనోజదిగ్విజయ మాఘోషించుచుం దుమ్మెదల్,మ్రోయం జొచ్చె. ద్వా. ౭. ౧౨.

అ. క్రి. (కాయలు, మొ.) పుట్టు, బయలుదేఱు.

ఉ....నాలు గేన్,గాయలు కాయ వచ్చెలువ గర్భమునం దెటువంటిపాపమో. వేం.పంచ. ౧. ౫౮౮.

(వ్యవ) ఆచెట్టున నాలుగుకాయలు కాసినవి.

కాయువు(య్వు). వి. కాంక్ష, ఇచ్ఛ; అనురాగము, కామము.

సీ. ఇచ్ఛ కాయువు కోర్కి యేఁకట కోరిక యాస యం చనఁగఁ జెన్నలరుఁ గాంక్ష. ఆం. భా. ౧. ౧౩౭.

చ. కర మనురాగ మల్లమునఁ గ్రమ్మఁగ నమ్మృగిపుచ్ఛమూలము, న్గరమున నంటుచు న్నృపతి కామవికారము నొందె వీఁకఁ ద,త్పరమతియై తనుం దివుచుపార్థివుచిత్త మెఱింగి యేల నీ,కరమునఁ బుచ్ఛమూల మిటు కాయ్వునఁ బట్టెదు మేదినీశ్వరా.మార్క. ౫.౨౩౨.

సీ. అంగుళంబుల నల్ల నలకలు గబళించి కెమ్మోవియాని యెక్కింతుఁ గాయ్వు. భార. విరా. ౨. ౩౧౦.

సీ. రాగోత్కటమున సైరణ లేక మానినిఁ గాయ్వునఁ బైపడి కవయఁ దలఁచు. కు. సం. ౫. ౫౨౪.

కార. వి. కాసమర్దముకే.

సీ...బలుసు కార కసివెంద యన నొప్పు కాసమర్దంబు...ఆం. భా. ౨. ౬౩.

కార. సం. వి. ఆ. స్త్రీ. ౧. చెఱ, బంధనము. ౨. చెఱసాల. ౩. వీణకరివె, ప్రసేవకము. ౪. దూతిక. ౫. స్వర్ణము. ౬. కారిక, శ్లోకరూప మగుసూత్రము. (వి.ని.) ౭.పీడ,కాజియ.(త్రి.ని.)

కారంజము. సం. విణ. (అ. ఈ. అ.) కరంజవృక్షసంబంధమైనది, కానుగుచెట్టునకు సంబంధినది (ఫలతైలాది)

కారండవము. సం. వి. అ. పుం. కన్నెలేడిపిట్ట.

కారంధమి. సం. వి. న్. పుం. ౧. కంచుపనివాఁడు. ౨. ధాతువాదరతుఁడు. (మే. ని.)

కారంభ. సం. వి. ఆ. స్త్రీ. ప్రియంగువు, ప్రేంకణముకే.

కారకము. సం. విణ. (అ. రికా. అ-సమాసాంతములందే) కర్త,చేయునది.(ఉదా: శాంతికారక

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ము,మొ.) వి. అ. న. ౧. (వ్యాక) క్రియానిష్పాదక మగుకర్తృకర్మాదిషట్కము. (ఇవి కర్త,కర్మము, కరణము, సంప్రదానము, అపాదానము,అధికరణము అని ఆఱు.) ౨. కర్త్రాదులను గూర్చి చెప్పువ్యాకరణభాగము. ౩. కరకాజలము, వడగండ్లనీరు.

కారకవిభక్తి. సం. వి. ఇ. స్త్రీ. (వ్యాక) కర్మాది బోధక మగువిభక్తిభేదము.

కారకహేతువు. సం. వి. ఉ. పుం. కారకరూప మగుహేతువు, ఉత్పాదకహేతువు. (కుండకు మట్టివలె-వ్యతి.జ్ఞాపకహేతువు.నిప్పునకు పొగవలె)

కారగ్గి. వి. (కారు^{3}+అగ్గి.) కార్చిచ్చు, దవానలము.

గీ. ఎగ్గతంబునఁ దాను గారగ్గిఁ గాలె, నటె...
భార. ఆశ్ర. ౨. ౧౬౩.

ఉ. వెగ్గల మైనకూర్మి నరవిందదళాయతనేత్ర
కొండకా,రగ్గి పటీరకాష్ఠములయందు రవు
ల్కొనఁ జేసి...కాశీ. ౫. ౧౫౯.

కారడుగు. వి. (కారు^{1}+అడుగు) రెండవపంట. (బ్రా.)

కారణ. సం. వి. ఆ. స్త్రీ. ౧. యాతన, తీవ్రవేదన. ౨. ప్రేరణ, పురికొలుపుట.

కారణకారణము. సం. వి. అ. న. ౧. కారణమునకుఁ గారణము, దూరకారణము. (ఘటమునకు కులాలునితండ్రివంటిది) ౨. పరమేశ్వరుఁడు. ౩. పరమాణువు. సం. కిరా. ౧౭. ౩౫.

కారణమాల. సం. వి. ఆ. స్త్రీ. ఒకఅర్థాలంకారము. (ఇందు పూర్వపూర్వములకు ఉత్తరోత్తరములు గాని ఉత్తరోత్తరములకు పూర్వపూర్వములు గాని హేతువులుగా నుండును- ఉదా: నరకము పాపమువలనఁ గలుగును. పాపము దారిద్ర్యమువలనఁ గలుగును-నీతిచే ఐశ్వర్యము కలుగును. ఐశ్వర్యముచే ఈవి కలుగును.)

కారణము. సం. వి. అ. న. ౧. (క్రియానిష్పాదకమగు) హేతువు. ౨. వధము. ౩. సాధనము,కరణము. ౪. ఇంద్రియము. (కల్ప.)

కారణశరీరము. సం. వి. అ. న. (వేదాంత) అజ్ఞానరూప మగుశరీరము; స్థూలసూక్ష్మశరీరములకు లోపల నున్నదై దేహాంతరమును గలిగించుటకుఁ గారణ మగుశరీరము.

కారణికుఁడు. సం. విశ. (అ. ఈ. అ)-కారణములను గొని విచారించువాఁడు-పరీక్షకుఁడు.

కారణోత్తరము. సం.వి. అ.న. వాది యుపన్యసించినవిషయమును సత్యముగా నంగీకరించి దానికిఁ బ్రాతికూల్యమును సాధించుకారణములను జెప్పు ఉత్తరము.

కారపుఁజెక్క. వి. (కారము^{1}+చెక్క) ద్రాక్షుత్వక్కు. (శ. ర-దాల్చినిచెక్క?)

కారపుఁబడుగు. వి.(కారము^{1}+పడుగు)గట్టినూలిపడుగు.(శ.ర.)

సీ. కారంపుఁబడుగులు కండెలకప్పెర...హంస.
౨. ౧౧.

కారపుఁబూస. వి. (కారము^{1}+పూస.) సెనగపిండిలో కారము కలిపి చమురులో వేఁచి చేయుభక్ష్యవిశేషము.

కారము^{1}. వి. (సం. క్షారః. ప్రా. కారం. క. కారవు. త. కారమ్) ౧. షడ్రసములలో నొకటి, కటువు.

క. తరుణికి ధాత్రీపతికిని, బరిచుంబనవేళ దంత
పరిపీడన మి,క్షురసంపుఁ బానకములో, మి
రియపుఁ గారంబు వోలె మెచ్చొనరించెన్.
నైష. ౭. ౧౭౦.

౨. చాడు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చ...బుద్ధితోఁ, బోరయనిపాతకంబులు సబుద్ధికపుణ్యములన్ నశించు నం,బరమునఁ బట్టినట్టి మలపంకము గారములోన నద్దఁగా,విరిసినయట్లు నమ్ము మిది వేదము సెప్పిన నేను జెప్పితిన్. భార. శాం. ౩. ౩౬౪.

౩. నూలు తడిపెడునొకానొక ద్రవద్రవ్యవిశేషము. (శ. ర.) ౪. బిడ్డలకుఁ బోసెడునొకానొక మందు.

సీ. బలుబూటకపుఁదల్లిప్రాణంబు లుగ్గుగా నెమ్మితోఁ జిటిబొజ్జ నిండఁ ద్రావి, పసిఁ దహతహపెట్ట ముసరెడుకార్చిచ్చుఁ గారంపుమందుగా నారగించి. చమ. ౧. ౩౨.

విణ. కటువైనది.

చ. వలపులు గ్రమ్మఁగాఁ బొగచి వండినకారపుఁగాయగూర ల,ప్పళములు ... అర్కపుత్రము,ఖుయ్యాలు రఘురామబంతిఁ బ్రియ మొప్ప భుజించి సుఖించి రెంతయున్.ఉ.రా. ౫. ౨౮౮.

కారపుమన్ను=చూడు. ఆం. భా. ౨. ౫.

జ: కారపుఁజెక్క, కారపుఁబడుగు, కారపుఁబూస.

కారము^{2}. ఒకానొక తద్ధితప్రత్యయము.

ఉదా:నుడికారము, కొలగారము.

కారము. సం. వి. అ. పుం. ౧. చేఁత, పని, కార్యము.(ఉదా:పురుషకారము)౨.యత్నము, పూనిక. (శిశు. ౧౯. ౨౭.) ౩. బలము. ౪.సురతము, రతి. ౫. వధము. ౬. నిశ్చయము. ౭. పూజోపహారము, బలి. ౮. హిమాచలము. ౯. సుంకము, పన్ను. ౧౦. ఒకధ్వనిని గాని వర్ణమును గాని చెప్పునప్పుడు వచ్చుప్రత్యయము. (ఉదా:అకారము, ఫూత్కారము.)

కారయిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) చేయించువాఁడు.

కారయితవ్యము. సం. విణ. (అ.ఆ.అ.) చేయింపఁ దగినది.

కారయిల్లు. మి. వి. ఔ. (కార + ఇల్లు) కారాగృహము, చెఱసాల.

తరలము. ఖలుఁడు గంసుఁడు పెద్దకాలము కారయింట నడంచె... భాగ.౧౦.పూ.౧౩౦.

కారవము. సం. వి. అ. పుం.-'కా' అని కూయునది-కాకి.(త్రి.ని.)

కారవల్లి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. కారవేల్లము,కాఁకరకీ. (వాచ.)

కారవి. సం. వి. ఈ. స్త్రీ. ౧. శతపుష్ప, సదాపకీ. ౨. రుద్రజటకీ. ౩.ఇంగువమ్రానియాకు.(వై.ని.) ౪. నల్లజీలకఱ్ఱ. ౫. దీప్యము, ఓమము. ౬. క్షుద్రకారవేల్లము, పొట్టికాఁకరకీ. ౭. ఆఁడుకాకి.

కారవేల్లము. సం. వి. అ. పుం. కాఁకరకీ.

కారస్కరము. సం. వి. అ. పుం- చావును గలిగించునది-విషముష్టి, ముసిఁడికీ.

కారస్కరాటిక. సం. వి. ఆ. స్త్రీ. కర్ణజలౌకము, చెవి దూఱుపాము, చిన్న జెఱ్ఱి.(త్రి.ని.)

కారాకు. వి. (కారు^{1} + ఆకు) జీర్ణపర్ణము, పండుటాకు.

క. వైరమున నులిచి త్రెంపక,కారాకులు డుల్లినట్లు కర్మము లెల్లం,దార పెడఁబాయ వలయుట,సారకృపం దెలియఁ జెప్పె శౌరి యతనికిన్. భార. భీష్మ. ౧. ౨౦౪.

ద్వి. కారాకు సుడిగాలి గడువడిఁ ద్రిప్పు,తీరున వాని దిర్దిర మింటఁ ద్రిప్పి. రం. రా. సుం. ౨౬౨ పా. ౧౪ పం.

కారాకూరము. విణ. క్షుభితము, కలఁత నొందినది.

క.ఆరీతిఁ బారువము పో,సారంగధరుండు తోడి జననాథసుతుల్,సారెకుఁ గేకలు వేయఁగఁ,

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గారాకూర మయి మనసు కళవళపడఁగన్.
సారంగ. ౨. ౩.

స్రగ్ధర. కారాకూరంబులై రాక్షసులహృదయ
ముల్ గాడ్పడన్ రామునాజ్ఞన్. ఉ. రా.
౧. ౧౨౬.

వి. నిర్బంధము; క్షోభము.

శా...కా,రాకూరంబులు చేసినం గదలి నే రా
నిచ్చటన్ బ్రాణముల్,శోకార్తుం దుది నా
దువేలుపునకై బొంక న్నిజం బింతయున్.
కాశి. ౩. ౮౨.

మ...ఏకడ నినున్ వీక్షింపలే కున్కి మా,రద
శన్ వేఁగెడుకాంత నింత పెనుఁగారాకూర
ముల్ సేసె నీ,ముదిపగ్గు...పరమ. ౩. ౨౭౧.

(పెనుఁగారాకూరముల్ సేసెన్=ఎక్కువక్షోభపెట్టెను.)

కారాగారము. సం. వి. అ. న. చెఱసాల.

(ఇట్లే కారాగృహము, మొ.)

కారాగుప్తుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) చెఱఁబెట్టఁ బడినవాఁడు, బంది.

కారాట. వి. వ్యాపనము. (శ. ర.)

కారాడు. స. క్రి. తోలు, నడుపు.

గీ. హైమరథములఁ దోలి గంధాంధభద్ర,కరు
లఁ గారాడి దుముదారుగా హయాళిఁ,జేరు
వకు నూకి భటులకుఁ జేయి వీచి,యభ్యమిత్రీ
యదైవసైన్యంబు గదిసి. దశా. ౨. ౩౮౮.
(ప్రయోగాంతరము లేదు.)

కారాపాలుఁడు. సం. వి. అ. పుం. చెఱసాలయధికారి.

కారామణులు. మి. వి. బ. (√కారు⁴?) నల్లబొబ్బరలు. (బ్రౌ)

కారాయిక. సం.వి.ఆ. స్త్రీ.బలాక,ఆఁడుకొక్కెర.

కారావరుఁడు. సం. వి. అ. పుం. ఒకసంకీర్ణజాతివాఁడు, నిషాదునకు వైదేహస్త్రీయందు పుట్టినవాఁడు.

కారావు. వి. (కారు³+ఆవు) అడవియావు.(బ్రౌ)

కారి. ఒకానొకతద్ధితప్రత్యయము.

ఉదా: మాటకారి,చలపకారి,కతలకారి.

కారి. సం. విణ. (న్. ణీ. న్.) చేయువాఁడు. (ఈయర్థమున నిది సమాసాంతముననే ఉండును. ఉదా: కార్యకారి.)-ఇ-శిల్పి, కారువు. (మే. ని.) వి. ఇ. స్త్రీ. క్రియ, పని.

కారించే. సం. స. క్రి. బాధించు, పీడించు.

సీ. కొంచక నీరిలో ముంచుచు నెత్తుచుఁ గారిం
చి తీరంబు సేరఁ బెట్టు.భార.ఆది.౫.౧౬౬.
(ప్రాఁతప్రతిపా.)

ఉ. ...నీ వడియాసల వచ్చి రిత్త గా,రింపక మా
ను మాతనిచరిత్రము నీకును మాకు వింతయే.
భార. ఉద్యో. ౧. ౩౧౪. భాగ. ౧౦ ఉ.
౫౪౭.

కారిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. క్రియ,చేయుట. ౨.శిల్పము. ౩.శ్లోకరూపమగుసూత్రము. ౪.హింస, యాతన. ౫. నటునిపెండ్లాము, నటయోష. ౬. ఒకవిధమైనవడ్డి, వృద్ధిభేదము, కారిత.

కారికము. విణ. (క. కారికె.త.కారిక్కమ్.)అనాహతము, చలువ చేయనిది, క్రొత్తది. (వస్త్రము-శ.ర, బ్రౌ.)

కారిజేము. వి. (సం. కాలేయమ్) కడుపులో కుడిప్రక్క నుండెడుమాంసఖండవిశేషము, కాలఖండము.

ఆ...సన్నగూర కారిజంబు క్రొవ్వు,పొదలుమారి
షములు పొసఁగుకజ్జంబులు,నంబుజాతగంధు
లనువుపఱచి. రుక్మా. ౩. ౨౨౬.(శ.ర.పా.)

వ...ఎఱచిలో మే లేటి కారిజమున్ గందనకాయ
క్రొవ్వు మొద లగుమిగులమెత్తనిపలలభిత్తం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బు లందుఁ గ్రుందుకొనం గ్రుక్కి...మనుచ. ౪. ౬౦.

కారిత. సం. వి. ఆ. స్త్రీ. అప్పు పుచ్చుకొన్నవాఁడు తనయక్కఱకొలఁదిని స్వయముగా ఏర్పఱచుకొన్న ఎక్కువవడ్డి, ఒడఁబాటువడ్డి. (శ్లో. ఋణికేన తు యా వృద్ధి రధికా సంప్రకీర్తితా, ఆపత్కాలే కృతా నిత్యం సా తు స్యాత్కారితా మతా. వాచ.)

కారితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. చేయింపఁబడినది. ౨. హింసింపఁబడినది. ౩. చెఱఁ బెట్టఁబడినది.

కారిసము. వి. (సం. కార్శ్యం) బాధ.

గీ. ఓతపస్విని సుకృతసంయుతచరిత్ర, వినుము
కడునార్త యగుదీనిఁ గనికరంబు, దొఱఁగి
యే మివ్విధమున నత్యుగ్రభంగిఁ, గారిసంబు
లఁ బెట్టెడికారణంబు. శ్రీరం. ౪. ౭౭౭.
(ప్రయోగాంతరము లేదు.)

కారీరము. సం. విణ. (అ. ఈ. అ.) కరీరసంబంధమైనది.

కారీరి. సం. వి. ఈ. స్త్రీ. వర్షముకొఱకు చేయు ఇష్టిభేదము.

కారీషము. సం. వి. అ. న. ఎఱుపిడుకలప్రోగు.

కారు^{1}. వి. (సం. కాలః. క. కాఱు.) ౧. కాలము, సమయము.

సీ. ఎచ్చోటఁ దీర్ఘంబు లేకారు జనుల కిచ్ఛామా
త్ర భోగమోక్షప్రదములు. భీమ. ౩. ౬౫.

ఉదా:- ననకారు.

౨. (త. కార్. క. కాఱు.) వర్షాకాలము.

సీ. కారు చిత్తడి తొలుకారు తొలుకరి నా వర్షర్తు
సంజ్ఞయై పరఁగుచుండు. ఆం. భా. ౧. ౮౬.

క. కారనువీరుఁడు మెఱుఁ గను, దోరసిఁ బాం
థు లనురిపులఁ దునిమినఁ దద్దే, హోరుణబిందు
లు దొరిఁగెనొ, ధారణి నన నింద్రగోపతతి
విలసిల్లెన్. కు. సం. ౬. ౭౫౮.

క. దొరసినక్రొక్కారున భా, సురశాద్వలతలము
లొలిఁ జూడఁగ నొప్పెన్, మరకతమణిగణ
ములు భా, స్వరముగఁ దాపించియున్న జగతి
యుఁ బోలెన్. భా. రా. కిష్కిం. ౩౮౪.

౩. జ్యేష్ఠాదిమాసచతుష్టయము, కందాయము.

సీ. ఆయతి కారు కందాయ మనంగ జ్యేష్ఠాదిమాస
చతుష్టయంబు దనరు. ఆం. భా. ౧. ౮౬.

మ... సారసారణులు తత్కేదారకోదారస, స్య
ము ముక్కారును బండఁజేయు ... వసు. ౧.
౧౧౦.

౪. ఎండకాలమందు చల్లెడువరిధాన్యము.

ఉదా: కారువడ్లు. (శ. ర.)

౫. జీర్ణము, పండినది. (చూ. కారాకు.)

౬. వయసు.

ఉదా: వా రందఱు నొకకారువారు. (శ. ర.)

౭. ఏఁడు, సంవత్సరము.

(వ్యవ) ఇది నాలుగుకారులగిత్త.

జ: కారడుగు, కారాకు, కారుమెఱుఁగు, కారుమొగులు.

కారు^{2}. వి. ౧. ఒగరు. ౨. ఉప్పు.

(వ్యవ) నూతినీళ్లు కారెక్కినవి.

విణ. ౧. ఒగరైనది.

ద్వి. కసుగాయ ద్రెంచినఁ గా రగుఁ గాక. (ప్రా)

౨. ఉప్పనిది.

ఉదా: కారునీళ్లు.

జ: కారుకొను^{1}.

కారు^{3}. వి. కాను, అడవి.

చ. అదియును గాక కోలుపులి నైనను గారెను
పోతు నైన ను, న్మదకరి నైన నుగ్రమృగవా
ఘుని నైనను గిట్టి ముట్టి పట్టును ... భార.
విరా. ౧. ౮౩.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

విణ. దున్ననిది. (పొలము.)

సీ...తఱచు వాన,కారుపొలంబునఁ గల్గె నేని యుఁ గొల్చు గావింప నేర్చునే యేవిధమున, పల నేర్పడఁగ దున్నఁ బొలములో నైనవర్షంబు లేకున్న ధాన్యంబు లగునె ... భార. సౌ. ౧. ౩౧.

జ: కారగ్గి, కారావు, కారుకంది, కారుకొను2, కారుకొమ్ముమెకము, కారుకొల్లి^{2},కారుకోడి,కారుక్రమ్ము^{2},కారుగచ్చ,కారుగోఁగు,కారుచిచ్చు, కారుజనము, కారుదున్న,కారునూవు,కారుపసరము, కారుపెసర, కారుపోఁక, కారుపోతు, కారుబుడమ, కారుమినుము, కారుమునగ, కారుసంపెఁగలు, కారూటి, కారూరు,కారెనుము, కారేలకి.

కారు^{4}. వి. (క. కారు. త. కాల్) ౧. నలుపు. (చూ. కారుకొను3) ౨. తాంబూలము వేసికొనుటవలన పట్టెడుగార.

సీ.కోరమీసముతీరు నోర వీడెపుఁగారు నోరచూపులసౌరు నొఱపు దనర. చెన్న. ౮.౨౬౪.

కారుపాఱు=నలుపెక్కు.

ద్వి. పడఁతివీనులచెల్వుపడమంగరామి, నుదుగ కెంతయు వ్రేఁగుచుండె శష్కులులు, తెఱవ మెఱుంగు వాతెఱజోక గాక, తఱిదప్పి చివురు లెంతయుఁ గారుపాఱె. ద్వి. తి.సా. ౧. ౭ పా. ౨౬ పం.

జ: కారుకొను^{2}, కారుక్రమ్ము.

కారుండి. సం. వి. ఈ. స్త్రీ. జలౌకసము, జలగ.

కారుండిక. సం. వి. ఆ. స్త్రీ=కారుండి.

కారుఁడు. సం. విణ. (అ. ఈ.అ_ఇది సమాసాంతమందే ఉండును.) చేయువాఁడు.

ఉదా: గ్రంథకారుఁడు, కుంభకారుఁడు, మొ.

వి. అ.పుం.౧.పతి.౨.యతి, సన్న్యాసి. (శా.ని.)

కారుకంది. వి.(√కారు^{3})వనతువరి,అడవికంది‡.

గీ. వనతువరి దోఁచుఁ గారుకందనఁగ...ఆం. భా. ౨. ౬౪.

కారుకొ(ర్కొ)ను^{1}. అ. క్రి. (√కారు2) ఒగరెక్కు.

సీ. తమ్మికెంపులకు నెత్తావి గూర్పనితప్పు చివురులు గార్కొనఁ జేయుఱవ్వ. అచ్చ. రా. ఆర. ౨౧.

కారుకొ(ర్కొ)ను^{2}. అ. క్రి.(√కారు^{3}-కాఱుకొను అని శ.ర. కాని దానికి నిర్ధారకప్రయోగములు లేవు) ౧. అతిశయించు.

మ. మదభృంగాలకకాంతి కారుకొన కుంభద్గుచ్ఛవక్షోజసం,పద రాణింపఁగ...జాహ్నవీ. ౨. ౧౦౯.

౨. విజృంభించు;వ్యాపించు, క్రమ్ము.

క. కరితురగసమితిఁ గార్కొని, కురువీరులమొనలు మొగులుకొమరునఁ గవియన్, శరవేగంబున నరుఁడు,ద్ధురమారుతచండభంగి దోఁపఁ దెరల్చెన్. భార.విరా. ౮. ౨౭౦.

క. కారుకొని మేఘమాలా,కారంబునఁ జాలనొప్పెఁ గౌరవసైన్యం,బారూఢవీరరసవి, స్ఫారంబై యంతఁ దోఁచెఁ బాండవబలమున్. భార. భీష్మ. ౨. ౧౬౯.

కారుకొ(ర్కొ)ను^{3}. అ. క్రి. (√ కారు^{4}) నల్లవాఱు.

గీ. గర్భగోళస్థితుం డైనకాలకంఠు,కంఠహాలహలచ్ఛాయకాళిమంబు, నాభిబిలమున వెడలి కన్పట్టినట్లు, కమలపత్త్రేక్షణకు నారు గారుకొనియె. కాశీ. ౮. ౪.

కారుకొమ్ముమెకము. వి. (√కారు^{3})దుప్పి. (శ. ర.)

కాఱుకొట్రి=కారుకొల్లి^{1}. (శ. ర.)

కారుకొల్లి^{1}. వి. (సం. కాకోలీ)కలిగొట్టు‡.(బ్రౌ, శ. ర.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కారుకొల్లి^{2}. వి. (√కారు3) అడవియులవ, వనకుళుత్థముకీ.

గీ. ... తప్పెట కారుకొల్లి,మాడి యనఁగ వనకు
ళుత్థ మగు మహేశ. ఆం. భా. ౨. ౫౭.

కారుకో(ర్కో)డి. వి. (√కారు^{3}) వనకుక్కుటము, అడవికోడి.

గీ.... కారుకోళ్లు,కన్ను దెఱవనికస్తురిగమిశిశు
వులు ... ఆదిగాఁ దెచ్చి పతి కుపాయనము
లిచ్చి. పి.శకుం. ౧.౯౭.

క. కుక్కలలో శబరులలోఁ, గక్కురచిమ్మటల
లోనఁ గార్కోళులలోఁ, బక్కణముగుడి
సెనకుమను, గుక్కిపయిం జచ్చె నతఁడు
ఘోరవ్యాధిన్. శివరా. ౪. ౪౬. ఆం.భా.
౨. ౯౨.

కారుక్రమ్ము^{1}. అ. క్రి. (√కారు^{4}) కార్కొను, నల్లనగు.

సీ. గరళంపుఁగప్పునఁ గారుక్రమ్ముచు నున్నయ
ఉత ముత్తెపుఁగంటసరి యమర్చి. జాహ్నవీ.
౧. ౧౩౧.

కారుక్రమ్ము^{2}. అ. క్రి. (√కారు^{3}) దట్టముగా వ్యాపించు.

సీ.నిగిడి యీగులకెంపుసెలకట్టు గలచోటఁ గల్వ
కావిరి కారుక్రమ్ముచోట. పాండు. ౩. ౧౫౭.

కారుగచ్చె. వి. (√కారు^{3}) వాగుజి, బావంజికీ.

సీ. కారుగచ్చనఁగను గ్రాలు వాకుచియును...
ఆం. భా. ౨. ౫౫.

కారుగోఁగు. వి. (√కారు^{3}) కొండగోఁగుకీ.

వ... నిమ్మపండ్లయచ్చపుఁబచ్చడాలు చాల స్నే
ఉచుం గారుగోఁగులపైఁ బర్వ...యయా.
౪. ౧౩.

కారుచి(ర్చి)చ్చు. వి. (కారు^{3}+చిచ్చు) అడవిలో చెట్లు ఒండొంటితో రాచుకొనుటవలనఁ గలిగిననిప్పు, దవానలము.

చ. ... అ,క్కొలఁది నుదారసారరణకోవిదబా
హులు లోకపాలకుల్, గలసిరి కారుచిచ్చు
నకు గాడ్పులు దోడగుచంద మొందఁగన్.
ఉ. హరి. ౧. ౨౨.

క. కార్చిచ్చు గవిసి మృగతతి, నేర్చుకరణి ...
భార. భీష్మ. ౩. ౨౮౭.

కారుచే(ర్చే). స. క్రి. (√కాఁడు)కాఁడించు, నాటించు.

చ. కవవటు డించి యే గుసుకఁగా సురె గొంప
లఁ గార్చి...అను. ౬. ౭౧. (శ. ర,వ్రాఁత
ప్రతి పా-తార్చి అని ముద్రి. పా.)

కారుజేనము. వి. (√కారు^{3}) శణపుష్పిక, గిలకచెట్టు.

కారుజము. సం. వి. అ. పుం. ౧. కలభము, ఏనుఁగుపిల్ల. ౨. వల్మీకము, పుట్ట. ౩. నాగకేసరముకీ. ౪. గైరికధాతువు. ౫. సురుఁగు. ౬. కారునువ్వు, అడవినువ్వుకీ. (హేమ. ని.) ౭. శిల్పిచిత్రము, శిల్పక్రియ. (చెక్కుట చిత్తరువువ్రాయుట లోనగుపని.)

కారుణికుఁడు. సం. విశ. (అ. ఈ. అ.) కనికరము గలవాఁడు, కృపాళువు.

కారుణ్యము. సం. వి. అ. న. దయ, కనికరము.

కారుణ్యముసేయు. మి.స.క్రి. దయసేయు, ఇచ్చు.

మ... ఈనరేం,ద్రసుతుం డొండొకభార్య నొ
ల్లక ఫణీంద్రాయున్న వాఁ డమ్మహా,లసఁ గా
రుణ్యము సేయు మీతనికి నుల్లాసంబు సంధిల్లఁ
గన్. మార్క. ౩. ౭.

కారుదున్న. వి. (√కారు^{3}) అడవిదున్నపోతు,వనమహిషము.

సీ. కారెనుపోతనఁ గారుదున్న యనంగ వనమ
హిషం బొప్పు...ఆం. భా. ౨. ౭౩.

కారునువ్వు. వి. (√కారు^{3}) అడవినువ్వు, జర్తిలముకీ.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కారుప(ర్ప)సరము. వి. (కారు³ + పసరము.) అడవిపసువు.

చ...కాఁకల నిండి పొంగు కార్పసరపుఁ బాలచే నివురఁ బాఱిన నివ్వరియోగిరంబుతో, మసలు నెలుంగు రాచలుపమంటలఁ గాల్కఱకుట్లనంజుడుల్, మెసవి...చంద్రా. ౨. ౪౬.

కారుపెసర. వి. (√ కాఱు³) అడవిపెసర, ముద్గపర్ణి. ఆం. భా. ౨. ౨౩౫.

కారుపోఁక. వి. (√కాఱు³) అడవిపోఁక, శైలపూగము.

కారుపో(ర్పో)తు. వి. (√ కాఱు³) వనమహిషము, అడవిదున్న.

మ. పులులున్ సింగములున్మదేభములుఁ గార్పోతుల్...ఇందు. ౨. ౫౧.

ద్వి...పోరాడెడికారుపోతులును. నవ. ౧. ౪౭ పా. ౬పం.

కారుబుడమ. వి. (√కారు³) అడవిబుడమ, తీవ్రగంధము.

కారుమినుము. వి. (√కారు3) మాషపర్ణి. ఆం. భా. ౨. ౬౮.

కారుమునగ. వి. (√కారు3) అడవిమునగ, వనశిగ్రువు. ఆం. భా. ౨. ౪౪.

కారుమె(ర్మె)ఱుఁగు. వి. (√కారు¹) వర్షాకాలపుమెఱపు.

క. కారుమెఱుం గన మరుదే, వేఱియుఁ దా నఁగఁ బైఁడివిరిదం డన బం, గారపుబొమ్మనఁగా సిం, గారంబున దేవయాన కడుఁ జెలువొందెన్. యయా. ౪. ౯౧.

సీ. కార్మెఱుంగున కిట్టికళ గలదే...ఉ. రా. ౪. ౧౮౯.

కారుమొ(ర్మొ)గులు. వి. (కారు¹ + మొగులు) వర్షాకాలమేఘము.

వ...ఉప్పరంబునన్ గప్పుకొని మిగుల మెఱయు కారుమొగుళులవలన దిగునగణిత జలధారలతీరునన్...ఉ. రా. ౨. ౬౧.

వ. కార్మొగులు తెగలను గని...వసు. ౨. ౧౧.

కారువు. సం. విణ. (ఉ.ఉ, స్త్రీ.ఉ.) ౧. చేయువాఁడు. (హేమ. ని.) ౨. శిల్పి. వి. ఉ. పుం. ౧. విశ్వకర్మ. ౨. ఇంద్రుఁడు. (కే. ని.) ౩. శిల్పము. (హేమ. ని.)

కారుసంపెఁగలు. వి. బ. (√కారు³) ధాన్యభేదము. ప్రబంధ. ౧౧౨.

కాఱూటి. వి. (కాఱు³ + ఊటి.) వన్యవృక్షవిశేషము. (దీనిపండ్లు నిమ్మకాయలంతలై నల్లనై యుండును. ఇవి యభక్ష్యములు. దీనిమ్రాను దూలములు మొదలగువాని కుపయోగించును. చి. ని.)

కాఱూరు. వి. జా. (కాఱు³ + ఊరు-క. కాఱూరు) అడవిపల్లె.

వ. ... వల్లియలు వైచి కోడెలం బట్టి పెనఁచి కాఱూళ్ల జట్టికాఱులకు వశంబు సేయుబరవసంబెసంగఁ గ్రుమ్మరువారును ... హరి. పూ. ౫. ౧౪౨.

కారె. వి. క్షారతృణము, ఒకవిధ మగుగడ్డి.

సీ. క్షారతృణం బగుఁ గారె నా ... ఆం. భా. ౨. ౭౬.

కారెనుము. వి. (√కాఱు³) వనమహిషము.

వ. ఉపరిప్రదేశంబులఁ గారెనుపపెంటపట్ల నీరాఱు నేఱుపిడుకలదాళ్లిడి. మనుచ. ౪. ౬౦.

కారెనుపోతు=కారెనుము. ఆం. భా. ౨. ౮౩.

కారెము. వి. నీరుతోఁడుట కుపయోగించునొక సాధనము. ద్వి. పరమ. ౪. ౨౬౫ పా.

కారెమెత్తు=కారెముతో నీళ్లు తోఁడు.

చ. బడలినవార లింపనుకఁ బాదులు త్రవ్వియుఁ గారె మెత్తియున్, మడవలు దీర్చియుం బిద

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ప మార్చియుఁ గాలువ లేర్పరించియున్.
విప్ర. ౩. ౭౪.

కారేణవము. సం. విణ. (అ.ఈ.అ.)కరేణువునకు సంబంధించినది. (పాలు, మొ.)

కారేలకి. వి. (కారు³+ఏలకి) ఏలాపర్ణి*.(శ.ర.)

కారోత్తరము. సం. వి. అ. పుం.సురామండము,కల్లుతేట. (రూ. కారోత్తమము.)

కార్కరకము. సం. వి. అ. పుం. పాలనురుఁగు.

కార్కవాకవము. సం. విణ. (అ. ఈ. అ.) కృకవాకువునకు (=కోడికి) సంబంధించినది.

కార్కశ్యము. సం. వి. అ. న. ౧.కర్కశభావము, కఱకుఁదనము, కఠినత్వము. ౨. నిర్దయత్వము, క్రూరత్వము.

కార్చు(ఉచే). స. క్రి. (√కాఱు¹) కాఱఁజేయు, స్రవింపఁజేయు.

చ. అలికులవేణి యోర్తొకనిహస్తముల న్ముఖమజ్జ
నాంబువుల్, గలఁతియ యెత్తిపోయ నవి
గార్చుచు నుండె నతండు దోయిటన్. నైష.
౬. ౧౧౨.

సీ.కనుదోయి బాష్పముల్ గార్పఁ బోదు.గంధ.
౯౬.

కార్జము=కారిజేము. (శ. ర.)

కార్ణము. సం. విణ. (అ. ఈ. అ.) కర్ణమునకు సంబంధించినది. వి. అ. న. ౧. చెవిగులిమి. ౨. చెవిపోఁగు.

కార్తయుగము. సం. విణ. (అ. ఈ. అ.) కృతయుగమునకు సంబంధించినది.

కార్తవీర్యుఁడు. సం. వి. అ. పుం-కృతవీర్యునికొడుకు-కార్తవీర్యార్జునుఁడు. (ఇతఁడు హైహయదేశపురాజు. జమదగ్నికామధేనువును బలవంతముగా హరించుటచే నతనికొడుకగుపరశురామునిచే హతుఁడయ్యెను.)

కార్తస్వరము. సం. వి. అ. న. ౧-కృతస్వర మనెడిగనిలోఁ బుట్టినది-స్వర్ణము, బంగారు. ౨. ఉమ్మెత్త*.

కార్తాంతికుఁడు. సం. వి. అ. పుం-కృతాంతమును (=సిద్ధాంతమును) ఎఱిఁగినవాఁడు-జ్యౌతిషికుఁడు, జోస్యుఁడు.

కార్తికము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. కృత్తికానక్షత్రమునకు సంబంధించినది. ౨. కార్తికమాసమునకు సంబంధించినది. వి. అ. పుం. ఒకానొకమాసము.

కార్తికి. సం. వి. ఈ. స్త్రీ. కార్తికపూర్ణిమ.

కార్తికికము. సం. వి. అ. పుం. కార్తికమాసము.

కార్తికేయుఁడు. సం. వి. అ. పుం-కృత్తికాపత్యము-కుమారస్వామి, కందుఁడు.

కార్తె. వి. (సం. కృత్తికా)౧.కృత్తికానక్షత్రము.

సీ. కార్తెఁ బాయస మబ్జగర్భునితార మాషము
లు...భార. అను. ౨. ౩౮౭.

౨. (సం. క్రాంతిః=సంక్రాంతి) సూర్యుఁ డుండు నక్షత్రము; అందు సూర్యుఁ డుండుకాలము. ఉదా: చిత్తకార్తె, మొ.

కార్త్స్న్యము. సం. వి. అ. న. కృత్స్నభావము, సాకల్యము.

కార్దమము. సం. విణ. (అ.ఈ.అ.) కర్దముచేత వర్ణాంతరమును పొందినది. (వస్త్రాది)

కార్దమికము. సం=కార్దమము.

కార్పటము. సం. వి. అ. పుం. ౧. కర్పటము,చినిఁగినవస్త్రము. ౨. జతువు, లక్క.

కార్పటికుఁడు. సం.వి.అ. పుం. ౧-చింపికావిగుడ్డ గట్టుకొని తిరిగెడివాఁడు-తైర్థికుఁడు.౨.తీర్థము మోసికొని తెచ్చి యిచ్చుటచేత బ్రతికెడువాఁడు. ౩. తీర్థము మోసికొనిపోయెడు బాటసారి. ౪. కోమటి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్లో.ద్విత్రాణ్యహాని సంభ్రామ్య స కార్పటికసత్తమః. కాశీఖండము. ౩౦.అధ్యా. (శ.ర.)

కార్పటుఁడు. సం. వి. అ. పుం-జీర్ణవస్త్రము కట్టుకొని యాచించువాఁడు-అర్థి, యాచకుఁడు.

కార్పణ్యము. సం.వి.అ.న-కృపణభావము-౧. పేదఱికము. ౨. పిసినిగొట్టుతనము. ౩. దీనత్వము.

కార్పాసనాసిక. సం. వి. ఆ.స్త్రీ. తర్కువు, నూలువడికెడుకదురు.

కార్పాసము. సం.విణ. (అ. ఈ. అ)-ప్రత్తికి సంబంధించినది-నూలు,-చీర, మొ. వి.అ.పుం. న. ౧. ప్రత్తికాయ. ౨. ప్రత్తి. ౩. నూలు. ౪. వస్త్రము. ౫. కాగితము.

కార్పాససౌత్రికము. సం. విణ. (అ.ఈ.అ.)ప్రత్తినూలిచేతఁ జేయఁబడినది. (వస్త్రాది.)

కార్పాసాస్థి. సం.వి.ఇ.న. ప్రత్తిగింజ.

కార్పాసి. సం.వి.ఈ.స్త్రీ. ప్రత్తిచెట్టు.

కార్పాసిక. సం. వి. ఆ. స్త్రీ. ప్రత్తిచెట్టు.

కార్పాసికము. సం. విణ. (అ.ఈ.అ.) ప్రత్తితో చేయఁబడినది. (నూలిబట్ట, మొ.)

కార్మణము. సం.విణ. (అ.ఈ.అ.) ౧. పనియందు సమర్థమైనది. ౨. నెఱవేఱుదాఁక పనిచేయునది. ౩. కర్మసంబంధమైనది. వి.అ.న. ఓషధ్యాదులచేత చేసెడియుచ్చాటనాదిక్రియ, చిల్లంగి

కార్మారకము. సం.వి.అ.న. కమ్మరిపని.

కార్మారుఁడు. సం.వి.అ.పుం.శిల్పి, కర్మకారుఁడు; కమ్మరి.

కార్మికము. సం. విణ. (అ. ఈ. అ) చిత్రసూత్రములచే నిర్మింపఁబడినచక్రస్వస్తికాదిచిత్రములు కలది. (వస్త్రము.)

శ్లో.కార్మికే రోమబద్ధే చ త్రింశద్భాగః క్షయో మతః. యాజ్ఞ. వ్యవ. ౧౮౦. (కార్మికం కర్మణా చిత్రేణ నిర్మితమ్. యత్ర నిష్పన్నేపటే చక్రస్వస్తికాదికం చిత్రం సూత్రైః క్రియతే తత్కార్మికమిత్యుచ్యతే. మితాక్షర.)

కార్ముఁడు. సం. విణ. (అ. ఈ. అ.) కర్మశీలుఁడు, కర్మముచేయుస్వభావముగలవాఁడు.

కార్ముకము. సం. విణ. (అ. ఆ. అ.) పనియందు నేర్పరి. (మే. ని.) వి. అ. పుం. ౧. మహానింబము, పెద్దవేముకీ. ౨. వెదురుకీ. ౩. శ్వేతఖదిరము, వెలిచండ్రకీ. ౪. హిజ్జలము, ఎఱ్ఱగన్నేరుకీ. న.౧. విల్లు. ౨. (జ్యోతి) ధనూరాశి. ౩. తూలస్ఫోటనము, దూది యేకెడివిల్లు.

కార్య. సం. వి. ఆ. స్త్రీ. కాకీవృక్షము,వాకుఁడుకీ.

కార్యకరము. సం. విణ. (అ.ఈ.అ.) పని చేయునది.

కార్యకాఁడు. మి. విణ. (కార్యము+కాఁడు)కార్యము నెఱవేర్చుకొనువాఁడు.

ఆ. ప్రతిన వలదు వైరిపట్టున నృపతికి, దండు వె
డలఁ దీరకుండుఁ దీరుఁ,గాక యుండి యుం
డి కాలాంతరమున నొఁ,గార్యకాఁడొ యం
కకాఁడొ నృపుఁడు. ఆము. ౪. ౨౬౩.

కార్యకారణభావము. సం. వి. అ. పుం. ఒకటి కార్యముగాను మఱొకటి కారణముగాను ఉండెడిసంబంధము.

కార్యదర్శి. సం. విణ. (న్. నీ.న్.) పని నిర్వహించువాఁడు.

కార్యపుటుఁడు. సం. వి. అ. పుం. ౧.క్షపణకుఁడు. ౨. ఉన్మత్తుఁడు, పిచ్చివాఁడు. ౩. అనర్థకరుఁడు. (వి. ని, మే. ని.)

కార్యము. సం. విణ. (అ. ఆ. అ.) కర్తవ్యము, చేయఁదగినది. వి. అ. న. ౧. కర్మము, వ్యాపారము, పని. ౨. ప్రయోజనము. ౩. ఆవశ్యకత, అ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క్క-ఱ. ౪. వ్యాజ్యము, అభియోగము. ౫. హేతువు. (హేమ. ని.) ౬. జన్యము, పుట్టినది. (వ్యతి. కారణము.) ౭. (జ్యోతి) జన్మలగ్నమునకు దశమస్థానము. ౮. (నాటక)కథ తేల్చుట, కథాపర్యవసానము.

కార్యశబ్దికుఁడు. సం. వి. అ. పుం-శబ్దము నిత్యము కాదు జన్య మని వాదించువాఁడు-నైయాయికుఁడు. (వాచ.)

కార్యస్థానము. సం. వి. అ. న. కార్యము నడపు చోటు, కచేరి.

కార్యి. సం. విణ. (న్. ణీ.న్.) ౧. పని కలవాఁడు, ఉద్యోగి. ౨. కార్యార్థి, ఒక ప్రయోజనమును గోరువాఁడు. ౩. వాజ్యమునం దున్నవాఁడు, వివాదయుక్తుఁడు. ౪.(వ్యాక) స్థాని, దేనికి ఆదేశము వచ్చునో అది.

కార్యికుఁడు. సం. విణ. (అ. ఆ. అ) కార్యి, వ్యాజ్యమునం దున్నవాఁడు. (వాది లేక ప్రతివాది.) మను. ౭. ౧౨౪.

కార్వాకు, వి. క్షుద్రతృణవిశేషము. హంస. ౫. ౪౫.

కార్శానవము. సం. విణ. (అ. ఈ. అ.) కృశానుసంబంధ మైనది. (జ్వాల, వేఁడి, మొ.)

కార్శ్యము. సం. వి. అ. న-కృశత్వము-౧. బక్కతనము. ౨. తగ్గుదల. ౩. సన్నఁదనము, సూక్ష్మత్వము. పుం. ౧. సాలవృక్షము, మద్ది!. ౨. లకుచము!. ౩. కచోరము!.

కార్షకుఁడు. సం. విణ. (అ.ర్షి కా. అ) దున్నుకొని బ్రతుకువాఁడు, కాఁపువాఁడు, కృషీవలుఁడు.

కార్షాపణము. సం. వి. అ. పుం. న. ౧. పదియాఱుపణములయెత్తు. ౨. కర్షమెత్తువెండిటంకము. న. ధనము.

కార్షాపణికము. సం. విణ. (అ. ఈ. అ.)-కార్షాపణ మిచ్చి కొనినది.

కార్షి. సం. వి. ఈ. స్త్రీ. సుకందరాలత, ప్రాఁచిలీఁగ, నాఁచు!.

కార్షికము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. ఒకకర్షమునకుఁ గొనఁబడినది. ౨. కర్షమెత్తు గలది. ౩. కర్షణమునకు (=దున్నుటకు) అర్హ మైనది. వి. అ. పుం. కార్షాపణము, కర్షమెత్తువెండిటంకము.

కార్షికుఁడు. సం. విణ. (అ.ఈ.అ.)=కార్షకుఁడు.

కార్షుఁడు. సం. విణ. (అ. ఈ.అ.)=కార్షకుఁడు.

కార్ష్ట్యము. సం. వి. అ. న. కృష్టత్వము, దున్నఁబడియుండుట.

కార్ష్ణము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. కృష్ణునకు సంబంధించినది. ౨. .వ్యాసునకు సంబంధించినది. ౩. కృష్ణమృగమునకు సంబంధించినది. ౪. కృష్ణదేవతాక మైనది. (హవిరాది.)

కార్ష్ణి. సం. వి. ఇ. పుం-కృష్ణునిఅపత్యము-౧. మన్మథుఁడు, ప్రద్యుమ్నుఁడు. ౨. శుకుఁడు. ఈ. స్త్రీ. శతావరి, పిల్లపీఁచర!.

కార్ష్ణ్యము. సం. వి. అ. న. కృష్ణత్వము, నల్లఁదనము.

కాఱియ^{1}. వి. (సం. కారికా. ప్రా. కారి ఆ.) బాధ, కష్టము.

క. వేఱొకవిలు గొని విమతుఁడు, దూఱఁగ హ
రిమేన నాటెఁ దొమ్మిదియమ్ముల్, మా కెను
బదింటఁ బొదివెం, గాఱియ గా మఱియుఁ
బఱపె గమిక్రొనఁ దూపుల్. హరి. ఉ. ౧.
౧౫౭.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉ. పాటినఁ జూచి కౌరవనృపాలుఁడు సూతత
నూజుతోడ నీ, కాటియ మద్బలంబునకుఁ
గాఁదగునే వివిధాస్త్రసంపదల్, మీఱిననీవె
సూడఁగ...భార. కర్ణ. ౩. ౧౦.

క. కాటియలఁ బడుచు... రసిక. ౩. ౧౧౦. కే
యూర. ౩. ౨౬౯.

జ: కాటియపడు, కాటియపెట్టు.

కాటియ². వి. నలుపు.

సీ. కటి కట్టి కాటియు కటియ నల్లన నల్పు కప్పు
కం దనఁగను నొప్పుఁ గృష్ణ,వర్ణంబు...ఆం.
భా. ౧. ౧౦౮.

విశ. నల్లనిది.

కాటియవ(ప)డు. అ. క్రి.(√కాటియ1) బాధ
పడు.

క. మనుజు వరింపక మనుజాం,గన మనుజాశను
వరించి కాటియపడునే.భా.రా.సుం.౨౨౨.

కాటియవె(పె,ఁబె)ట్టు. స. క్రి. (కాటియ¹+
పెట్టు.) బాధపెట్టు.

ఉ...మేన్, గాటియవెట్టి యైన నొడికంబుగ
వండుదు నెల్లకూరలున్. భార. విరా. ౧.
౭౭.

చ. కటికితనంబు మాన్చి చటుకాకువిడంబముఁ
గూర్చి లజ్జ సం,కటపడఁ జేసి యర్థిఁ గడుఁ
గాటియపెట్టినపాతకంబు... నైష. ౩. ౯౪.

వ...కాటియం బెట్టు...మనుచ. ౩. ౫.

కాఱు¹. అ. క్రి. (సం. క్షర్.) ౧. స్రవించు.

శా. మోముల్ వెల్వెలఁ బాఱఁ గన్నుఁగవ నా
మోదాశ్రువుల్ గాఱ...కన్గొనిరి దైత్యుల్
దంభనారాయణిన్. దశా. ౨. ౨౫౫.

చ...చెక్కులను దద్దయు ముద్దులు గాఱు మో
మున,న్వల పలరారు...నీలా. ౨. ౧౫.

౨. రాలు.

ఉ...నయనకోణములన్ దహనస్ఫులింగముల్,
గాఱఁగ...హరి.పు. ౪. ౧౪౪. కేయూర.
౧. ౬౦.

జ: కార్చు.

కాఱు². వి. (త. కార్.) అజ్ఞానము.

క. వేఱుగఁ గనినం బ్రకృతికిఁ, జాఱ విడిచిన
ట్ల తనదుసుజ్ఞానము న,క్కాఱు విడిచి తన
కం టెను,మీఱ నొకటి లేమి గాన్ప మెయి
కొనవలయున్. భార. అను. ౪. ౨౦౨.
(ప్రయోగాంతరము కనఁబడలేదు.)

బ. ౧. పరుషోక్తులు, కఠినోక్తులు.

ఉ. ఆఱడిపోకయున్ ఫలము నందుటయున్ గని
పల్క నేరమిన్, మాఱటనోరిదాన నయి
మాటలు చిత్తమునందు నిల్ప కేఁ,గాఱులు
ప్రేలెదన్...భార. ఉద్యో. ౩. ౧౦౭.

క. కడు నుడికి మదంబ కొన్నికాఱులు వలికెన్.
పరమ. ౩. ౨౫౪.

౨. అసత్యవచనములు.

ఆ. ఇవమునూడుకొలపుటేలికల్ మున్నెందుఁ,
గాఱు లాడి రనినకత యెఱుంగ. అచ్చరా.
అయో. ౩౦.

విశ. ౧. నీచము, దూష్యము, నింద్యము; క్రూర
ము, పరుషము.

గీ. ఆతఁ డెఱుఁగఁడు గాక యీయద్రిభేది,
గౌతమునియింటఁ జేసినకాఱుగోష్ఠి. హర.
౭. ౨౧.

సీ. ...ఇట్లు. గీ. గా వనెడివారి వేదముల్ గాఱు
వేద,ములు మతంబు లసమ్మతంబులు...అని
గేలిగొందురు విమలమతులు. వరాహ. ౫.
౯౭.

ఆ. తల్లి పాఱనైచి తరల నన్యులపంచ, బ్రతికి
కూఁతపట్టి కొతుక కీవు, కన్ను లెఱ్ఱచేసి య
న్నులఁ గని కాఱు,కూఁత లఱచె దేమి కోకి
లంబ. రసిక. ౪. ౧౭౦.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౨. వ్యర్థము.

(వైకుంఠవర్ణనము.) సీ. ఘుట మంచుఁ బట మంచుఁ గాఱుయుక్తులఁ బెంచుమస్తతార్కికుల కు దూర మగుచు. కళా. ౭. ౨౨౦.

జః కాఱొడ్డెము, కాఱొడ్డెకాఁడు.

కాఱు³. వి.౧. సందంశకము, పట్టుకాఱు.

మ. ప్రతిసూర్యం డనుకమ్మటంబు మఘవద్బాణాస మన్కాఱు రో,హిత మన్పేరిటియూఁదుఁగ్రోవి... జలసాన్నారిబెడంగున న్దనరెవర్షావేళ విన్నంగడిన్. చంద్రా. ౪. ౧౮.

గీ. మీఱు సందంశకము పేరు కా ఱనంగ. ఆం. భా. ౨. ౨౯౭.

కాఱు⁴. విణ. దట్టమైనది, సాంద్రము.

క. కాఱడవిఁ బఱచుమృగముల...భార. ఆది. ౪. ౧౯.

(శివవర్ణనము.)సీ. లోలుకడఱాఱాపసలు గెబ్బనర్తిఁచేఁ డెద్దడిగుబురుకాఱిర్లప్రొద్దు. అచ్చ. రా. బాల. ౭.

కాఱొడ్డెకాఁడు. విణ. (కాఱొడ్డెము+కాఁడు) పరుషవచనము లాడువాఁడు.

క. చాడుఁడు కొండీఁడు దుర్భా, చారి కృతఘ్నుండు నింద సలిపెడువాఁడున్, గాఱొడ్డెకాఁడు బుణియును, బారము ముట్టంగ లేరు బహుముఖములన్. శేష. ౩. ౨౬౯.

కాఱొడ్డెము. వి. (√కాఱు²) పరుషోక్తి.

సీ...కాఱొడ్డెము పరుసు పరుసన యనఁగ నిష్ఠురము వెలయు. ఆం.భా. ౧.౧౧౮.

శా. కన్నుంగ్రేవలఁ గెంపు దోఁప నదిరా కాఱొడ్డెమా నేను జెప్ప న్నివిప్పని కొప్పుకోమి యిది నీపాండిత్యమో...చం.రా. ౫.౬౧.

(ఇట 'ఎదురాడుట' అని భావము.)

కాల. సం. వి. ఆ. స్త్రీ. ౧. దుర్గ. ౨. నీలిచెట్టు. ౩. సుషేణిక, నల్లతెగడ. ౪. సుషవి, నల్లజీలకఱ్ఱ. ౫. మంజిష్ఠ. ౬. అశ్వగంధ, పెన్నేరు.

కాలంజరము. సం. వి. అ. పుం. ౧. పర్వతభేదము. ౨. యోగిచక్రమేళకము, యోగుల సమావేశమగుచోటు. (విల్యమ్సు.)

కాలంజరి. సం. వి. ఈ. స్త్రీ. చండి, పార్వతి.

కాలంజరుఁడు. సం. వి. అ. పుం. ౧. శివుఁడు. ౨. భైరవుఁడు.

కాలక. సం. వి. ఆ. స్త్రీ. కాలకేయు లనుఅసురుల యొక్క మాత, దక్షునికూఁతురు.

కాలకంజము. సం. వి. అ. న. నీలోత్పలము, నల్లకలువ.

కాలకంటకము. సం. వి. అ. పుం. ౧. ఒకానొక పక్షి, దాత్యూహము, కూకురుగుండె. ౨. పీతసారము, వేఁగిస.

కాలకంఠకము. సం. వి. అ. పుం. ఒకానొకపక్షి, దాత్యూహము, కూకురుగుండె.

కాలకంఠము. సం. విణ. (అ. ఆ, ఈ. అ.) నల్లని కంఠము కలది. వి. అ. పుం. ౧. నెమిలి. ౨. కలవింకము, పిచ్చుక. ౩. దాత్యూహము, కూకురుగుండె. ౪. ఖంజనము, కాటుకపిట్ట. ౫. పీతసారము, వేఁగిస.

కాలకంఠుఁడు. సం. వి. అ. పుం.-విషము త్రాగుటచే నల్లనికంఠము కలవాఁడు-శివుఁడు.

కాలకందకము. సం. వి. అ. పుం. నీరుపాము.

కాలకచువు. సం. వి. ఉ. స్త్రీ. నల్లకంద.

కాలకము. సం. విణ. (అ. లికా. అ.) నల్లనిది. వి. అ. పుం. ౧. పుట్టుమచ్చ. ౨. అలగర్దము, నీటిపాము. ౩. జతుకము, లక్క. ౪. కంటినల్లగ్రుడ్డు. ౫. (బీజగ)అవ్యక్తరాశిసంజ్ఞాభేదము. న. ౧. యకృత్తు, కారిజము. ౨. కాలశాకము, కటివేము.

కాలకర్ణి. సం. వి. ఈ. స్త్రీ. అలక్ష్మి, పెద్దమ్మ.

కాలకలాయము. సం. వి. అ. పుం. నల్లనిగుండ్రని సెనగలు, నల్లబటానీలు.

కాలకాలుఁడు. సం. వి. అ. పుం. శివుఁడు.

కాలకీలము. సం. వి. అ. పుం. కోలాహలము, కలకలము. (వాచ.)

కాలకుంఠుఁడు. సం. వి. అ. పుం. యముఁడు.

కాలకూటము. సం. వి. అ. పుం. న. పాలసముద్రమున పుట్టి శివునిచే త్రాగఁబడినహాలాహలవిషము.

కాలకృతుఁడు. సం. వి. అ. పుం-కృతకాలుఁడు-సూర్యుఁడు.

కాలకృత్తు. సం. వి. త్. పుం. సూర్యుఁడు. (త్రి. ని.)

కాలకేయులు. సం. వి. అ. పుం. బ. కాలకాపుత్రులగురాక్షసులు.

కాలక్షేపము. సం. వి. అ. పుం. ౧. కాలము వెళ్లఁబుచ్చుట, ఉబుసుపోక. ౨. విలంబము, జాగు.

కాలఖంజనము. సం. వి. అ. న. కాలిజము.

కాలఖండము. సం=కాలఖంజనము.

కాలగ్రంథి. సం. వి. ఇ. పుం. సంవత్సరము.

కాలఘాతి. సం. విశే. (న్. నీ. న్.) కాలక్రమమున చంపునది. (విషము, మొ-విల్యమ్స్.)

కాలచక్రము. సం. వి. అ. న. చక్రాకారముగా తిరుగుచుండుకాలము.

కాలచింతకుఁడు. సం. వి. అ. పుం-కాలము నాలోచించువాఁడు-దైవజ్ఞుఁడు, జోస్యుఁడు.

కాలజ్ఞము. సం. వి. అ. పుం. ౧. కోడి. ౨. కోయిల.

కాలజ్ఞానము. సం. వి. అ. న. ౧. జ్యోతిశ్శాస్త్రము. ౨. యుక్తకాలము నెఱుఁగుట. 3. మృత్యువును తెలుపుచిహ్నభేదము.

కాలజ్ఞుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) ఉచితసమయమును తెలిసినవాఁడు. వి. అ. పుం. జోస్యుఁడు.

కాలటుక. వి. (కాలు^{2}+అటుక) కుండ లుంచుటకై రెండుమొనలు ఇరుప్రక్కలగోడలయందు పాదిగి యాఁతగా కాళ్లుంచి అడ్డముగా నమర్చినవ్రాను. (శ. ర.)

కాలతాలము. సం. వి. అ. పుం. తమాలము, చీకటిచెట్టు‡.

కాలతిందుకము. సం. వి. అ. పుం. కాకితుమికి‡.

కాలత్రయము. సం. వి. అ. న. భూతభవిష్యద్వర్తమానము లనుమూఁడుకాలములు.

కాలధర్మము. సం. వి. అ. పుం. ౧. మృతి, మరణము. ౨. కాలముయొక్కస్వభావము.

కాలనేమి. సం. వి. ఇ. పుం. ౧. (హనుమంతునిచేత హతుఁడైన) ఒకానొకరాక్షసుఁడు. ౨. (విష్ణునిచేత హతుఁడైన) ఒకానొకరాక్షసుఁడు.

కాలపక్వము. సం. విశే. (అ.ఆ.అ.) కాలముచేతనే పరిపాకము నొందినది. (ఫలము, మొ.) మను. ౬. ౨౧.

కాలపర్ణము. సం. వి. అ. పుం. తగరవృక్షము, నందివర్ధనము‡.

కాలపర్ణి. సం. వి. ఈ. స్త్రీ. ముష్యాకుపాన్న, విదారిగంధ‡.

కాలపాలకము. సం. వి. అ. న. కంకుష్ఠమృత్తిక.

కాలపాశము. సం. వి. అ. పుం. ౧. యమునిపాశాయుధము. ౨. ఉరిత్రాడు.

కాలపాశికుఁడు. సం. వి. అ. పుం. ౧. యముఁడు. ౨. ఉరితీయువాఁడు.

కాలపీలువు. సం. వి. ఉ. పుం. కాకితుమికి‡.

కాలపృష్ఠము. సం. వి. అ. పుం. ౧. ఒకజాతిఇఱ్ఱి. ౨. రావులుఁగు. న. ౧. కర్ణునివిల్లు. ౨. విల్లు. (హేమ. ని.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కాలపేషి. సం. వి. ఈ. స్త్రీ. శ్యామలత, ప్రేంకణముకీ.

కాలప్రభాతము. సం. వి. అ. న. శరదృతువు. (త్రి. ని.)

కాలభాండిక. సం. వి. ఆ. స్త్రీ. మంజిష్ఠకీ.

కాలభైరవుఁడు. సం. వి. అ. పుం. శివాంశమున పుట్టి కాశియం దున్న ఒకానొక దేవత.

కాలమానము. సం. వి. అ. పుం. ౧. కృష్ణార్జకము, నల్లగగ్గెరకీ. ౨. కృష్ణతులసికీ. (వాచ) న. కాలపరిమాణము, కాలముయొక్కకొలఁది.

కాలమాలము. సం. వి. అ. పుం. కృష్ణార్జకము, నల్లగగ్గెరకీ.

కాలము. సం. విణ. (అ. ఈ. అ.) నల్లనిది. (అ.ఆ.అ.) క్రూరము. వి. అ. పుం. ౧. నలుపు. ౨. వేళ, తఱి, ప్రొద్దు. ౩. కంటినల్లగ్రుడ్డు. ౪. కోయిల. ౫. (సంగీత.) ఒకకాలమానము, తాలప్రమాణవిశేషము. ౬. మరణము, చావు. ౭. ఎఱ్ఱచిత్రమూలముకీ. ౮. తాటిచెట్టు. ౯. కాసమర్దము, కసిందకీ. ౧౦. మూఁడు అనుసంఖ్య. ౧౧. రాలము, మద్దిచెట్టుజిగురు. న. ౧. ఇనుము. ౨. కాలీయక మనుగంధద్రవ్యము. ౩. కక్కోలకము, తక్కోలముకీ.

కాలగోచరుఁడగు=మృతి నొందు.

ఆ. అట్లు తపముసేసి యద్దేవువరమునఁ, బుత్రదళ
కలబ్ధిఁ బొంది కొంత, కాలమునకు వారు కాల
గోచరులైన...వాసిష్ఠ. ౨. ౧౫౧.

కాలముఖము. సం. వి. అ. పుం- నల్లనిముఖము కలది-కొండముచ్చు.

కాలముచేయు. మి· అ. క్రి. (కాలము+చేయు) కాలధర్మము నొందు, చచ్చు.

క. అని నిశ్చయించి హస్తం, బున జలములు పూని
తల్లి పొమ్మని ప్రోక్షిం, చిన మాయగోవు పసు
చుం, గను గ్రుడ్లం దిరుగవేసి కాలము చేసెఁ.
వరాహ. ౧౦. ౪౦.

కాలమూలము. సం. వి. అ. పుం. ఎఱ్ఱచిత్రమూలముకీ.

కాలమేషి. సం. వి. ఈ. స్త్రీ. ౧. మంజిష్ఠ, మంజిటితీఁగ. ౨. సుషేణిక, నల్లతెగడకీ. ౩. సోమరాజి, కారుగచ్చకీ.

కాలమేషిక. సం. వి. ఆ. స్త్రీ=కాలమేషి.

కాలయవనుఁడు. సం. వి. అ. పుం. ఒకానొకయవనరాజు. (ఇతఁడు కృష్ణుని తఱుముకొని వెళ్లి ఒకగుహలో నిద్రించుచున్న ముచుకుందుని కృష్ణుఁడనుభ్రాంతిచే కాలితో తన్ని అతఁడు కనువిచ్చి చూచుటచేత దగ్ధుఁడయ్యెను.)

కాలయాపనము. సం. వి. అ. న. ౧. కాలవిలంబము, జాగు. ౨. కాలము గడపుట, ఉబుసుపోక.

కాలయోగము. సం. వి. అ. పుం. ౧. కాలముయొక్కకూడిక, కాలసంబంధము. ౨. విధి, దైవము.

కాలరాత్రి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. ౧. ప్రళయకాలము. ౨. చీకటిరేయి. ౩. దుర్గామూర్తిభేదము. ౪. భీమరథి అనెడునది. ౫. యమునిభగిని. ౬. దీపావళ్యమావాస్య. ౭. మనుష్యునియాయువున డెబ్బదియేడవసంవత్సరమునందు ఏడవమాసములో ఏడవనాఁటిరాత్రి.

కాలరి. వి. (కాలు^{2}+అరి) ౧. పదాతి, కాలిబంటు.

సీ. చేగలమెకములఁ జెండుబెం డొనరించి కా
లరిపౌఁజుల నేలఁ జమరి. అచ్చ. రా. సుం.
౧౦౮.

౨. దూత, వార్తాహరుఁడు.

వ...మనము వెసగలకాలరుల వేగం బుచ్చి కల్య
కేకయజరాసంధతనయ ధృష్టకేతుప్రభృతు
లయినభూపతులకును వారివారిబంధుమిత్ర

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

జనంబులకు నెఱింగించుట కార్యంబు. భార. ఉద్యో. ౧. ౩౭.

శ్లో. శల్యస్య ధృష్టకేతోశ్చ జయత్సేనస్య వా విభో, కేకయానాం చ సర్వేషాం దూతా గచ్ఛంతు శీఘ్రగాః. సం. భార. ఉద్యో. ౪. ౮. ప్రబోధ. ౨. ౫౧.

౩. పథికుఁ డిచ్చుపన్ను, అసుపు.

సీ... కాలరి నాఁగ నసుపు నాఁగ, నభిగంతృభాగధేయము చెలంగును... ఆం. భా. ౨. ౧౯-౨.

కాలరుద్రుఁడు. సం. వి. అ. పుం-కాలరూపుఁడగురుద్రుఁడు-కాలాగ్నిరుద్రుఁడు (కల్ప.) కాలరూపప్రళయాగ్నిరూపరుద్రభేదము. (వాచ.)

కాలలవణము. సం. వి. అ. న. బిడాలవణము.

కాలలుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) కాలకము కలవాఁడు, పుట్టుమచ్చ గలవాఁడు.

కాలలో(లౌ)హము. సం. వి. అ. న. ఇనుము; ఉక్కు.

కాలవృంతము. సం. వి. అ. పుం. కుళుత్థము, ఉలవౝ.

కాలవృంతి. సం. వి. ఈ. స్త్రీ. పాటల, కలిగొట్టుౝ.

కాలశాకము. సం. వి. అ. పుం. కృష్ణనింబము, కఱివేముౝ.

కాలశేయము. సం. వి. అ. న-కలశమునందుండునది-మజ్జిగ.

కాలసర్పము. సం. వి. అ. పుం. నల్లత్రాఁచు.

కాలసారము. సం. వి. అ. పుం. కృష్ణసారము, నల్లఇఱ్ఱి. న. పీతచందనము, పచ్చగందపుమ్రానుౝ.

కాలసూత్రము. సం. వి. అ. న. ౧. నరకభేదము. ౨. మృత్యుహేతు వగుసూత్రము. (ఉరిత్రాడు, మొ.)

కాలస్కంధము. సం. వి. అ. పుం. ౧. తమాలము, చీకటిమ్రానుౝ. ౨. తిందుకము, తుమికిౝ. ౩. వకుళము, పొగడౝ. ౪. జీవకము, వేఁగిసౝ. ౫. ఉదుంబరము, మేడిౝ.

కాలస్థాలి. సం. వి. ఈ. స్త్రీ. పాటలి, కలిగొట్టుౝ.

కాలహరణము. సం. వి. అ. న. విలంబము, జాగు.

కాలహాని. సం. వి. ఇ. స్త్రీ=కాలహరణము.

కాలహీనము. సం. వి. అ. పుం. లోధ్రము, లొద్దుగుౝ.

కాలాంజనము. సం. వి. అ. న. మిక్కిలి నల్లని దగునొకయంజనవిశేషము.

కాలాంజని. సం. వి. ఈ. స్త్రీ. రేచని, తెల్ల తెగడౝ. (ఇది విరేచనకారి.)

కాలాండజము. సం. వి. అ. పుం-మిక్కిలి నల్లని పిట్ట-కోయిల.

కాలాంతకుఁడు. సం. వి. అ. పుం. శివుఁడు.

కాలాంతరము. సం. వి. అ. న. ౧. మఱియొకకాలము. ౨. కాలమునకు కాలమునకు నడుమ నుండువ్యవధానము.

కాలాంతరవిషము. సం. వి. అ. పుం-కోపకాలమునందుమాత్రము విషముగలది-మూషికాది.

కాలాగ(గు)రువు. సం. వి. ఉ. న. కృష్ణాగరువు, నల్లఅగలుౝ.

కాలాగ్ని. సం. వి. ఇ. పుం. ౧. ప్రళయాగ్ని. ౨. పంచముఖరుద్రాక్షము.

కాలాతిక్రమము. సం. వి. అ. పుం. యుక్తకాలము కడచిపోవుట. (ఇట్లే కాలాతిక్రమణము, కాలాతిపాతము, కాలాత్యయము, కాలాతిరేకము, మొ.)

కాలాతీతము. సం. విణ. (అ. ఆ. అ.) కడచిన యుక్తకాలము కలది, యుక్తకాలము దాఁటినది. (కృషి, మొ.) వి. అ. న. కాలాతిక్రమము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్లో. కాలాతీతే వృథాసంధ్యా వంధ్యస్త్రీమైథునం యథా. (వాచ.)

కాలాత్ముఁడు(త్మ). సం. వి. న్. పుం-కాలరూపుఁడు-పరమేశ్వరుఁడు.

కాలానునాది. సం. వి. న్. పుం. ౧. తుమ్మెద. ౨. చటకము, పిచ్చుక. ౩. కపింజలము, కవుఁజు. ౪. చాతకము, వానకోయిల.

కాలానుసారకము. సం. విణ. (అ. రికా. అ.) కాలము ననుసరించి పోవునది. వి. అ. న. ౧. తగరము, నందివర్ధనముకీ. ౨. పీతచందనముకీ.

కాలానుసారి. సం. విణ. (న్. ణీ. న్.) కాలము ననుసరించి వెళ్లువాఁడు. వి. న్. న. ౧. శైలజము, జాతిపువ్వు, సిలాజిత్తు. ౨. సరళద్రవము, దేవదారునిర్యాసముతో చేసినధూపద్రవ్యము.

కాలానుసార్యకము. సం =కాలానుసార్యము.

కాలానుసార్యము. సం. వి. అ. న. ౧. శైలేయము, జాతిపువ్వు, సిలాజిత్తు. ౨. శింశుప, ఇరుగుడుకీ. ౩. తగరము, నందివర్ధనముకీ. ౪. సుగంధిద్రవ్యవిశేషము.

కాలాపము. సం. వి. అ. పుం. సర్పభోగము, పాముయొక్క పడగ.

కాలాయసము, సం. వి. అ. న. ఇనుము.

కాలావధి. సం. వి. ఇ. పుం. గడువు, మితి పెట్టిన కాలము.

కాలి(ళి). సం. వి. ఈ. స్త్రీ. ౧. క్షీరకీటము, పాలలోఁ బుట్టుపురుగు. ౨. నల్లసిరా. ౩. పార్వతి. ౪. నల్లనిక్రొత్తమబ్బు, కృష్ణనవమేఘము. ౫. నల్లనియాఁడుది. ౬. సత్యవతి. (వ్యాసునితల్లి.) ౭. రాత్రి. ౮. అగ్నియొక్క సప్తజిహ్వాలలో నొకటి. ౯. కాలరాత్రి. (యమునిచెల్లెలు.) ౧౦. నింద, దూఱు. ౧౧. బొగ్గు. ౧౨. వృశ్చికాళి, తేలుకొండికీ. ౧౩. ఉపోదకి, దుంపబచ్చలికీ. ౧౪. కారవి, నల్లజీలకఱ్ఱకీ. ౧౫. తువరి, తొగరిమన్ను. (వై. ని.) ౧౬. తొమ్మండ్రు శివశక్తులలో నొకతె. ౧౭. భ్రూకుటి, బొమముడి. ౧౮. సప్తమాతృకలలో నొకతె. ౧౯. పిప్పలికీ. న్. పుం. సూర్యుఁడు.

కాలిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. పార్వతి. ౨. ద్రౌపది. ౩. ఆఁడుకాకి. ౪. బొగ్గు. ౫. నలుపు. ౬. నూఁగారు, రోమావళి. ౭. మేఘావళి, మబ్బులగుంపు. ౮. వానమబ్బు; క్రొత్తమబ్బు. ౯. (క్షుద్రలోహములకూడికవలనఁ గలిగిన)బంగారునందలిదోషము. ౧౦. సుర, మద్యము. (కల్ప.) ౧౧. నెలనెలకు ఈయవలసినవడ్డి. ౧౨. జటామాంసికీ. ౧౩. పటోలశాఖ, పొట్లకొమ్మ. ౧౪. కరక, హరీతకికీ. ౧౫. కాకోలి, కారుకొల్లికీ. ౧౬. (క్రమముగా వాయిదాలమీఁద)ఇయ్యఁదగినవస్తువునెల. ౧౭. శ్యామాపక్షి, నల్లపిచ్చుక. ౧౮. క్షీరకీటము, పాలలోఁ బుట్టుపురుగు. ౧౯. హిమసంహతి.(త్రి.ని.)౨౦. ఇంచుకనలుపుచాయగలవస్త్రాది. ౨౧. నల్లసిరా. ౨౨. కుబ్జ, మఱుగుజ్జగుకన్య. ౨౩. అశ్వదంతరేఖ. ౨౪. సూక్ష్మజీరకము, సన్నజీలకఱ్ఱకీ. ౨౫. (లజ్జాదులచేత) వెలవెలఁబోవుట, వివర్ణత. ౨౬. చిక్రోడము, ఉడుత. ౨౭. తువరి, తొగరిమన్ను. ౨౮. వృశ్చికపత్రము, తేలుకొండికీ.

కాలికంచేము. వి. (√ కాలు²) బాలక్రీడావిశేషము, ఇసుకలో కాలితో కంచమువలె పలములు చేసి యాడుకొను నొకయాట.

సీ. కాలికంచంబును గట్టెగుఱ్ఱము ... గీ. అకట
యగచాట్లప్రాఁతనై యాడుకొనుచు. హం.
౩: ౧౪౬.

కాలికము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. కాలము చేతఁ జేయఁబడినది. ౨. కాలభవము, కాలము వలనఁ బుట్టినది. ౩. కాలమునకుఁదగినది. వి. అ. పుం.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౧.క్రౌంచపక్షి.౨.బొగ్గు.న.౧.కృష్ణచందనముకే. ౨. వైరము, పగ.

కాలిడు. అ. క్రి. (కాలు^{2} + ఇడు) చొచ్చు, ప్రవేశించు.

(ద్యూతవర్ణన.) ఉ. నట్టులు రెండుఁ దాన జతనంబునఁ జేకొని యున్నయిందులం,గట్టి నృపాలుసారెలకుఁ గాలిడ నెందును జోటు లేక ...భోజరా. ౭. ౧౩౦.

కాలిత్రోవ, కాల్ద్రోవ. వి. (కాలు^{2} + త్రోవ) -ఒకఁడుమాత్రము నడచిపోవుటకు వీలైనమార్గము-నడకమార్గము.

సీ...కాలిత్రోవ యన నేకపది...ఆం.భా.౨.౯.

స్రగ్విణి. దండకారణ్యమధ్యంబుకాల్ద్రోవలో, గుండ నేఁ గవ్వపుంగొండకుం బోవ...ప్రబోధ. ౫. ౯౮.

కాలి(ళి)దాసుఁడు. సం. వి. అ. పుం. ఒకానొక సుప్రసిద్ధసంస్కృతకవి.

కాలినడ. వి. (కాలు^{2} + నడ.) పాదచారము. (శ.ర.)

కాలిని. సం. వి. ఈ. స్త్రీ. ఆర్ద్రానక్షత్రము.

కాలిపుట్టువు. వి. (కాలు^{2} + పుట్టువు) పాదజుఁడు, శూద్రుఁడు. (శ. ర.)

కాలిబంటు. వి. (కాలు^{2} + బంటు) పదాతి. (శ.ర.)

కాలిబోను. వి. (కాలు^{2} + బోను) మృగములకాళ్లు తగులుకొనుటకు ఒడ్డియుండెడియురితో సంతనపఱచిన మ్రానియంత్రము.

వ...మృగయుండు బిస యొడ్డి సంఘటించినకాలిబోనులం బడి వెగడక యద్దాకు వీడ్చుకొని యూరములఁ దఱియంబడి...మనుచ. ౪. ౩౭.

కాలిమ. సం. వి. న్. పుం. ౧. నలుపు. ౨. వివర్ణత. (రూ. కాలిమము.)

కాలిముల్లు. వి. (కాలు^{2} + ముల్లు) కాలిలో గ్రుచ్చుకొన్నముల్లు.

గీ. అనిమిషులగుండెలోఁ గాల మఖిలలోక, నేత్రమున నాటి వేధించునెరసు గాలి,కాలిముల్లు కుభృత్పాలిపాలిపిడుగు, రావణుఁడు డిందె భువనముల్ రక్తిఁ జెందె. ఉ. రా. ౧. ౧౪౯. (కాలిముల్లు:- కాలిముల్లువంటివాఁడు, బాధకుఁడు అని భావము.)

కాలిమూఁక = కాలుబలము. (√కాలు^{2}.)

సీ. నూటి కొక్కఁడె చాలి మేటిమగంటిమిఁ గాలుద్రవ్వుచు నుండుకాలిమూఁక. రంగా. ౧. ౧౩౭.

కాలియ. వి. పిశాచము.

ఉ.కాలియ పట్టినట్లు గడుఁ గంది కృశుండయి వీడి వెంద్రుక,ల్దూలఁగ లాంఛనధ్వజముతో లగుడంబు తగ న్ధరించి ప్రే,తాలయ మెల్లఁ ద్రిమ్మరుచు నాయతు లన్నియుఁ గొంచు రాజు పె,న్మాలతనంబు నొందెఁ గొఱ మాలినదైవము చెద్ది నక్కటా. మార్క. ౧. ౨౩౬.

కాలీకము. సం. వి. అ. పుం. క్రౌంచపక్షి.

కాలీచి. సం. వి. ఈ. స్త్రీ. యమునివిచారణస్థానము, యముఁడు పాపుల విచారణసేయుపట్టు. (వై. ని. త్రి. ని.)

కాలీయకము. సం. వి. అ.న. సుగంధిద్రవ్యవిశేషము. పుం. దారుహరిద్ర, మ్రానిపసుపుకే.

కాలు^{1}. అ. క్రి. ౧. మండు, ప్రజ్వలించు.

గీ. సతివియోగాగ్ని మనములో సంతతంబుఁ, దగిలికొని కాల దానికిఁ దనుపు సేయఁ,దలఁచియో...హిమగిరికి నీశ్వరుఁడు వచ్చె. కు. సం. 3. 330.

౨. దగ్ధమగు; తప్తమగు.

చ. అడపాడ గాన రాక తెగటారియుఁ గాలిన యట్టిప్రోదుకై,వడి...మనుచ. 3. ౪౬.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉ. కాన ననర్థమూల మగుకాలిననీమమతావికా
రముల్,మానుట మేలు...ప్రబోధ. ౫. ౨౫.
(ఇట నిందాసూచకము.)

ఆ. అధిపుఁ జెట్టలాడె నని దక్షుఁ గని సతి,కడ
రుకోపవహ్ని నొడలు గాలె,వగవ నల్లె యె
ట్టివారికిఁ బ్రియనిరా,కరులఁ గాంచి యొడ
లు గాల కున్నె. కు. సం. ౨. ౧౮౯.

కాల్వడి=తుపాకులు ప్రేల్చుటయందలివేగము.

మ...తుపాకిమంది యెదురెక్కంబాటి వేట్లాడి
కా,ల్వడి మీఱంగ థమంథమంథీమిథీమి
ధ్వానంబు మిన్నంటఁగన్. చంద్రా. ౬. ౮౩.

జ: కాలుకొను^{1},కాలుకొల్పు,కాలుచు,కాల్పు.

కాలు^{2}. వి. జా. (క. కాలు. త. కాల్. తు. కాడు.)

౧. పాదము, అడుగు.

ఆ.సాతులోని కుటికి జనముల నున్మద,లీల నేలఁ
బెట్టి కాలఁ జమర. భార. శాం. ౩. ౪౮౪.

చ...అందినన్ సిగయు నందక యుండినఁ గా
ళ్లు వట్టుకొం,దువు...విజ. వి. ౩. ౫౧.

ఉ...కాళులు గడ్డి...హంస. ౩. ౧౦౬.

౨. నాల్గవవంతు, పాతిక.

ఉదా: ముక్కాలు.

గీ...వారి కుదయించెఁ దనయ యోర్తు,మూల
నక్షత్రమునయందు మొదటికాలఁ, గేంద్ర
మున నాంగిరసుఁ డుండఁ జంద్రవదన. కా
శీ. ౫. ౩౨౬.

౩. మంచము మున్నగువానికోడు.

ఉ. భృంగి దలంపఁగాఁ బరమభృత్యుఁడు నర్మ
సఖుల్ పిశాచముల్, కంగటికాలు నమ్మఁ
దగుకైదువు...జై. భా. ౫. ౭౫.

౪. పద్యచరణము.

సీ...ఈమూఁటి కక్షరంబులు సమం బన్నికాళ్ల.
అప్ప. ౪. ౧౭౧, ౨౨౫.

కాలుకొన్నంత=కాలితోనడవఁగలిగినంత.

సీ. కాలుకొన్నంతయుఁ గడు వేగమునఁ బాటి
కనుకని దెసలందుఁ గాడుపడియు. నిర్వ. ౪.
౮౬.

వ.అమ్మేటి జోటియుం దానును ఘోటకంబునుం
దత్కాలోచితాహారంబులం దృప్తి సలిపి కా
లుకొన్నయంత నేల యరిగి. విక్ర. ౬. ౧౦౦.

కాలుతక్కువవాఁడు=వడిగా నడువ లేనివాఁడు.

గీ. కాలు తక్కువవారలు గలయఁ జెదరి,వెనుకఁ
బడి పోవు చెడఁ దన్నుఁ గని భయమునఁ,
బ్రాణదానంబు వేఁడినఁ బార్థుఁ డభయ,హ
స్త మిచ్చుచు దయ పెనుపారఁ బలుకు.భార.
విరా. ౫. ౨౨౫.

కాలాఁగు=కాలునిలుపు, ఉండు, విశ్రమించు.

గీ...మధ్యాహ్న మయ్యెను దేవ యిచట,నేఁడు
కాలాఁగి మామండపాఁడి చూచి,గోరసముఁ
బాయసంబులు నారగించి, నిగ్రహం బయి
న మము మన్నింపవలయు. పి. శకుం. ౧. ౧౨౩.

జ: కాలటుక, కాలరి, కాలికంచము, కాలిడు, కాలిత్రోవ, కాలినడ, కాలిపుట్టువు, కాలిబంటు, కాలిబోను, కాలిముల్లు, కాలిమూఁక, కాలుకొను^{2}, కాలుచ్చు, కాలుదివియ, కాలుద్రవ్వు, కాలుద్రొక్కు, కాలుపలము, కాలుబలము, కాలుమడఁచు, కాలుమానిసి, కాలురి, కాలువల, కాలుసాఁచు, కాలూఁదు, కాల్కడ, కాల్కడియము, కాల్గజ్జె, మొ.

కాలుఁడు. సం. వి. అ. పుం. ౧. శివుఁడు. ౨. యముఁడు. ౩. విశ్వేదేవవిశేషము. ౪. శని.

కాలుకొను^{1}. అ. క్రి. (√కాలు^{1}) కాలు. (చూ. కాలుకొల్పు.)

కాలుకొ(ల్కొ)ను^{2}. అ. క్రి. (కాలు^{2}+కొను) కాలుమోపు; నెలకొను.

వ...విష్ణునిమాయవలన నెందును గాల్కొని ని
లువ సంబళింపక శతసహస్రసంఖ్యలయేండ్లు
చరియించి...హరి. ఉ. ౯. ౯౭.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గీ.అంత కంతకు నెక్కుచు సంతమసముఁ,గాలు కొననీక చంద్రుండు గ్రాలె నధిప. భార. ద్రో. ౫. ౨౭౫.

గీ. కాలుఁ డాదిగ దేవసంఘంబు నెల్లఁ, గాలు కొనకుండ నెగుచు విక్రమధనుండుఁ, గాల వశమున నిజబాహుగర్వ ముడిగి, కాలగోచరుఁ డయ్యె నక్కాలనేమి. కు. సం. ౧౨. ౮౮౦.

కాలుకొల్పు. స. క్రి. (√ కాలుకొను¹) కాలు కొనఁ జేయు.

(మండించు)

మ. జలజాప్తోగ్రమయూఖపుంజెపసుకిన్ సప్తాశ్వకాంతోపల,మ్ముల సోఁకించి తదుద్గతాగ్నిలవమున్ బోధించి వాత్యానవా, నిలవేగంబునఁ గాలుకొల్పి పతగానీకంబు పాకంబుగా, నలరించెన్ సమయాఖ్యపాచకుఁడు భూతాహారసంప్రాప్తికిన్. శుక. ౩. ౪౪౯.

కాలుచే(ల్చు). స. క్రి. (√కాలు¹) కాలఁజేయు.

(దహించు)

చ... భూరిశిఖావళి ఖాండవంబున,ల్గడఁ గడుఁ బర్వఁగాఁ బెఱిగి కాల్పఁ దొడంగె హుతాశనుండు... భార. ఆది. ౮. ౨౫౯.

క... బ్రహ్మబలమ బల మిలఁ,గనుగొన నీక్షత్త్రబలము గాల్పనె యనుచున్. భా. రా. బాల. ౫౭౭. (ఇట నిందాసూచకము)

గీ. బ్రహ్మవిజ్ఞానమును నట్ల ప్రజ్వరిల్లి, శుభము నశుభము నొకటిగా సుడిసి కాల్చు. భీమ. ౫. ౧౮౮. (ఇట 'నశింపఁజేయు' అని భావము.)

కాలుచ్చు. వి. (కాలు² + ఉచ్చు) ఒక వేఁటసాధనము, పశుపక్ష్యాదులకాళ్లు తగులుకొనునట్లొగ్గుడుఉరి.

క. మిడిబోనులఁ గాలుచ్చులఁ,బడఁదోలియు... గేళ్లన్,వడి గలజింకల నెల్లన్, బొడిచిరి కడుఁ జెంచులు ... యయా. ౨. ౧౯.

కాలుదివియ. వి. (కాలు² + దివియ) నడచువారికి దారి చూపుటకై యుపయోగించుకాఁగడా; కాఁగడా.

ఆ. వారు సంభ్రమించి వడిఁ గాలుదివియలు, గొనుచు...నృత్తశాలఁ జొచ్చిరి ... భార. విరా. ౩. ౪.(ప్రాఁత ప్రతి. చి.ని. పా.)

కాలుద్ర(ల్ద్రి)వ్వు. అ. క్రి. (కాలు² + త్రవ్వు) -వృషభాదులు దర్పాదులచే - కాలితో నేలను త్రవ్వు; కారణము లేకయే (కలహమునకు) సిద్ధపడు.

ఆ. అధికదర్పయుక్తమై బలీవర్దంబు,నగముదరి విదారణంబుసేయఁ, గాలుద్రవ్వునట్లు గడు బలాఢ్యులతోడ, నేచి వీఁడు విగ్రహింపఁ దొడఁగె. భార. సభా. ౨. ౧౮౩.

గీ...వ్యాఘ్రము...కాలుద్రవ్వుచు నుండెఁ దత్సాలమూల,మున...విక్ర. ౩. ౮౦.

ఆ. కయ్యమునకు వలదు కాల్ద్రివ్వ నధిప సా,మమున భేదమునను మార్తమనము, మెత్తఁ జేసి చెఱుచు మెఱువడిఁ దప్పించు, కొను తెఱంగెఱింగికొనుట మేలు. భార. శాం. ౨. ౨౮౨.

క...ముట్టినపగఱసాంపు నడఁచుట యొప్పున్, విను కయ్యమునకుఁ గాల్ద్రివ్వనఁ బాటిలు దురిత మెట్టివిభునకునైనన్. భార. శాం. ౩. ౧౫.

కాలుద్రొ(ల్ద్రొ)క్కు. స. క్రి. (కాలు² + త్రొక్కు) ౧. పెండ్లియాడు. (పెండ్లిలో వధూవరులొకరికా లొకరు త్రొక్కుట యాచారము. ఈ యాచార మిప్పుడు శూద్రులలోఁ దఱచు కాన్పించుచున్నది.)

సీ. దివిజెలయాలికై తెగునన్నదమ్ములం దగ్రజుఁ గాల్ద్రొక్కినట్టిజంత. చం. రా. ౨. ౭౪.

ఇట్లే: చరణము త్రొక్కు.

(గంగావర్ణనము)సీ.సకలరత్నాకరస్థానమై యు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఘ్నాంగునంబుధీసుని జరణంబుద్రొక్కె.(అడిదము సూరకవిచాటువు.)

౨. వెంబడించు.

గీ. చెలువ నిను రాజకీరంబు చెట్టపట్టెఁ, గలికి నిను రాజహంసంబు కాలుద్రొక్కె,మంచిశకునంబు లివిగో నామాట చూడు,కన్నెయీలోనఁ బెండ్లి గాఁగలదు నీకు. విజ. వి. ౨. ౧౫౯.

అ. క్రి. కాలూఁదు, నిలిచియుండు.

గీ. పూసపాటిమహాస్థానభూమియందుఁ, గాలుద్రొక్కఁగ నోడుఁ జండాలుఁ డైనఁ, గదలుమిట మాని దివిజగంగాథవాని. (అడిదము సూరకవిచాటువు.)

వి. వివాహము, పెండిలి.

గీ...వి,వాహనామంబు పెండ్లి చేపట్టు కాలు, ద్రొక్కు పెండిలి యనఁగ ... ఆం. భా. ౨. ౧౮౮.

కాలుపలము. మి.వి.(కాలు^{2} + పలము)పలములో నాల్గవభాగము.

సీ. కరిసె యనంగను గాలుపలం బొప్ప...ఆం. భా. ౨. ౨౬౯.

కాలుబ(ల్బ)లము. మి. వి. (కాలు^{2} + బలము- క. కాలుబల) కాలితో నడచెడిసేన, పదాతిబలము.

ఆ. చదిసెఁ గాలుబలము చామరచ్ఛత్రకే,తువులు నాయుధములుఁ దునియ లయ్యె. భార. భీష్మ. ౨. ౧౬౫.

సీ ... కాల్బలముల గీటడంచి ... మార్క. ౭. ౧౦౪. హరి. పూ. ౪. ౯౮.

కాలుమ(ల్మ)డుఁచే. అ. క్రి. (√కాలు^{2})మూత్రవిసర్జనము చేయు.(శ.ర.)

కాలుమానిసి. వి. (కాలు^{2} + మానిసి) పాదచారియైనమనుష్యుఁడు; పదాతి.

వ.ఆకౌతుకు వీఁడు గాలుమానిసి యగుటం జేసి మనకు నొప్పింప వెరవు గాదయ్యెడు నను దుర్విచారంబున. భార. భీష్మ. ౩. ౯౮.

సీ... మొగ్గ నేసుంగుఁ బడుకాలుమానిసియును. భార. ద్రో. ౩. ౪౭.

కాలురి=కాలుచ్చే. (కాలు^{2} + ఉరి.)

క. వెలివాఱుదు గాలురులును, వలలుఁ దెరలు దీమములును ... వేఁట కాండంబుఁ దెపఁగ౯. ఉ. హరి. ౪. ౨౨.

కాలువ(ల్వ). వి. (సం. కుల్యా. క. కాలువె. త. కాల్వాయ్.) ౧.అల్పమైనకృత్రిమనది, కుల్య; కుల్య పాఱుటకు త్రవ్వినమార్గము.

గీ.లోనిజాతొట్టి నిండి కాలువగఁ జాఁగె.ఆము. ౬. ౭.

ద్వి. శ్రీరాముకార్యంబు సేయంగఁ బూని,వారిధి పిల్లకాల్వయుఁ బోలె దాఁటె. రం. రా. సుం. ౨౪౦ పా. ౧ పం.

(వ్యవ)నీరు వచ్చుటకై కాలువ త్రవ్వుచున్నారు.

౨. పరంపర.

సీ. అలిగి యర్జునుఁడు వాలంపకాలువ లోలి నడరించుటయు...భార. భీష్మ. ౩. ౨౩౪.

కాలువ(లు)గట్టు= కాలువవలె నెడతెగక ప్రసరించు.

వ. ఇట్లు మధుసూదనుం డేయుసాయకంబులు గాలువలుగట్టి గట్టి మెయిమఱువులు చించియు...ఉ. హరి. ౧. ౧౪౭.

కాలువల. వి. (కాలు^{2} + వల) పసుపక్ష్యాదులకాళ్లకుఁ దగులుకొనుటకై వేఁటకాండ్రు పన్నెడు వల.

వ...కాలువలల నురుల బోనుల దీమంబులం జిగురుఁగండెల వేయించి సారమేయంబుల విడిపించిన...పి. శకుం. ౨. ౧౪. వరాహ. ౪. ౮౫.

కాలుష్యము. సం. వి. అ. న. ౧.(కోపాదులవలన

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మనస్సునకుఁ గలుగు) కలఁక, అప్రసన్నత. ౨. (బురద లోనగువానివలన జలాదులకుఁ గలుగు) మాలిన్యము.

కాలుసా(చా)ఁచే, కాల్సా(ల్చా)ఁచే. అ. క్రి. (కాలు² + చాఁచు) ౧. ప్రయాణమగు.

(కైటభాసురుఁడు)మ. వరుణున్ గుహ్యకనాథు గెల్చి తనకున్ వారిచ్చుకై కానుకల్, కరుణం గైకొని బ్రహ్మపట్టనముపైఁ గాల్సాఁచి యద్దిక్కునన్.

వ. రాజర్షిగణసేవితుండై యున్నధాతకు నమస్కరించి... శేష. ౪. ౯౦, ౯౧.

౨. యత్నించు; సిద్ధపడు.

సీ. ఎవ్వండు నీచిత్త మెరియించుచున్నాఁడు కైవల్యపదవికై కాలుసాఁచి. గీ. ఆనతిమ్ము మహేంద్ర...హర. ౩. ౪౪.

సీ. పాపాత్మునకుఁ బారుపత్తె మియ్యఁగ రాదు చాలనిపనికిఁ గాల్చాఁప రాదు. రామలిం. ౫౧.

కాటికిఁ గాళ్లు చాఁచుకొని యుండు=చావ సిద్ధముగా నుండు.

(వ్యవ) కాటికి కాళ్లు చాఁచుకొని యుండి వాఁడు మరల పెండ్లిచేసికొన్నాఁడు.

కాలూఁదు. అ. క్రి. (కాలు² + ఊఁదు) ౧. కాలు పెట్టు, కాలుమోపు.

వ... సౌధాగ్రంబునందు నటియించు కేతనపటాంచలంబునం జలంబు గొని యొక్క కాకి గాహనమునకై కాకారవంబుతోడం గాలూఁదఁ దలంచి యనువు గాక చీకాకుపడుచున్నయది. నైష. ౫. ౧౨౭.

౨. ఆఁగు, ఎక్కువకాల ముండు.

క...ఏ,పట్టునఁ గాలూఁదక నిజ,పట్టమున కరుగుదెంచి పార్థివుఁ గాంచెన్. విక్ర. ౨. ౨౨౬.

౩. ప్రవేశించు, చొచ్చు.

క. బాలత్వ మెడలి తరుణిమ,కాలూఁదఁగఁ జిత్తభవవికారంబులు మైఁ, గీలుకొని త్రుళ్లఁజేయఁగఁ,బాలసుఁడై దురితవితతి పాల్పడి పోవున్. వాసిష్ఠ. ౧. ౧౧౪.

కాలేయకము. సం. వి. అ. పుం. ౧. దారుహరిద్ర, మ్రానిపసుపుకీ. ౨. నల్లఅగలు. (వాచ.)న. పీతచందనము, పీతవర్ణసుగంధికాష్ఠము. (కల్ప.)

కాలేయము. సం. విణ. (అ. ఆ. అ.) కలియుగమునకు సంబంధించినది. న. ౧. యకృత్తు, కాలిజము. ౨. నల్లఅగలు కీ. ౩. పీతచందనము, పీతవర్ణసుగంధికాష్ఠము.(వి.ని. కల్ప.)

కాలేయుఁడు. సం. వి. అ. పుం. దైత్యభేదము, కాలకేయుఁడు.

కాల్క(ల్గ)డ, కాలికడ. వి. (కాలు² + కడ)కాళ్లకడ, పండుకొనునప్పుడు కాళ్లుంచుకొనుశయ్యాభాగము.

గీ. అతఁడు పవడింప మును కౌరవాధినాథుఁ,డరిగి తలయంపిదెస నున్నతాసనమున,నుండెఁ బదపడి కాల్కడయొద్ద కల్లఁ,జని వినమ్రుఁడై నిలుచుండె సవ్యసాచి. భార. ఉద్యో. ౧. ౬౫.

చ. అడుగులయందు శౌచవిధి యాత్మ నొనర్పఁ దలంప కీవు కా,ల్గడ దలయంపి గా నిదుర గైకొన...హరి. పూ. ౧. ౮౭.

కాల్క(లిక)డియము. వి.(కాలు² + కడియము) పాదవలయము, అందె.

క. అని చీనిచీనాంబర, ఘనమణిహారములు మేలుకాల్కడియంబు,ల్గొనబున్ మెఱుఁగుంగరములు, చన వమరఁగ నిచ్చి పసుప సముచితరీతిన్. హంస. ౧. ౭౯.

కాల్గ(లిక)జ్జ. వి.(కాలు² + కజ్జ)అడిగజ్జ,పాదుక.

ద్వి. సరణార్తి సరణార్తి సరణార్తి యనుచుఁ, గర మర్థి వారిచేఁ గాల్గజ్జ గొనుచు. పండితా. దీక్షా. ౪౧ పా.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కాల్ద(లుద)న్ను. అ. క్రి. (కాలు^{2}+తన్ను) -కాలు నిలుపు-కదలక నిలుచు.

సీ. అచటికి వేగంబ యరుగక యిచటఁ గాల్దన్ని యుండెడునట్టిధైర్య మెందుఁ,గలదు...భార. మా. ౯౭.

కాల్న(లిన)డ. వి. (కాలు^{2}+నడ) కాలినడక, పదసంచారము.

సీ. ఏ మెల్ల నుండ నీ విట్లొంటిఁ గాల్నడ నేఁగుచున్కికిఁ గత మెద్దియొక్కొ. భార. భీష్మ. ౧. ౧౫౮.

విణ. కాలితో నడచి పోవుటకు వీ లయినది.

చ...సూర్యునిదీప్తికి వాఁడి మించెఁ గా,ల్నడలయి యేఱు లింకె విపినంబు దహించె దవాగ్ను లత్తఱిన్. జాహ్నవీ. ౨. ౧౨౩.

కాల్పకము. సం. వి. అ. పుం. కర్చూరము, కచోరము.

కాల్ప(లుప)డు. అ. క్రి.(కాలు^{2}+పడు)చిక్కుకొను.

ఆ. జ్ఞానుల మని యెంచి చపలాత్ము లగువారు, తెలివిలేక తమ్ముఁ దెలియలేరు, కష్టగహనమందుఁ గాల్పడి యున్నారు,విశ్వ... వేమన.౩. ౯౩. (ప్రయోగాంతరము లేదు.)

కాల్పనికము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. కల్పితము, కల్పనచే పుట్టినది. ౨. ఆరోపితము, అసత్యము.

కాల్పము. సం. వి. అ. పుం. కర్చూరము.

కాల్బ(లిబ)ందము. వి. (కాలు^{2}+బందము) -చె ట్టెక్కుటకై -కాలికి వేయుబందము, బందపుత్రాడు.

(ఈడిగవానివర్ణనము.) మ...కట్లొనిచ్చిన పిఱుందం గొమ్ము కాల్బందమున్. చెన్న. ౫.౨౫౨.

కాల్మ(లిమ)డి. వి. (కాలు^{2}+మడి)- కాలు మడుఁచుకొని విడుచునది-మూత్రము, ఉచ్చ.

సీ. మనువులు పసులకాల్మడిఁ బ్రుచ్చె... హరి. పూ. ౬. ౫.

సీ. కలిగొట్టువే రావుకాల్మడిచే నూతి విడెము లోఁ దగిలింప వెలఁది చిక్కు. హంస. ౫. ౧౩౦.

కాల్యా. సం. వి. ఆ. స్త్రీ. ఎదపదను గలగోవు.

కాల్యకము. సం. వి. అ. పుం. కచోరము.

కాల్యము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ప్రాప్తకాలము, దేనికి యుక్తమైనకాలము వచ్చినదో అది. (శీతాది) ౨. కాలభవము, కాలమున కలుగునది. న. ప్రాతఃకాలము,కల్యము, వేకువ. (కల్ప.)

కాల్పు(లుపు). వి. (√కాల్చు) కాల్చుట.

క. ఈకోఁతల కీరోఁతల,కీకాల్పుల కీయవస్థ కేమోపుదు మే,మీకన్న బిడ్డలము మా,కీకాలము దిక్కు మీరె యిఁకఁ బ్రోవఁ దగున్. సానందో. ౮. ౧౭.

గీ. జననిజఠరాగ్ని కాల్పులఁ దనువు దూలి. సానందో. ౮. ౬౨.

కాల్పువడు=కాల్పఁబడు, కాల్పును బొందు.

చ. చిరముగ నొల్పు వడ్డవరసింహునికంటెను పెద్దవే... కాల్పువడ్డజముకంటెను పెద్దవె నీవు...కు. సం. ౮. ౮౩౨.

కాల్వురు. వి. బ.(√కాలు^{2})పదాతులు,కాలిబంట్లు.

సీ.వరరథ మొక్కండు వారణ మొక్కండు తురగముల్ మూఁడు కాల్వురును నేవు,ను... భార. ఆది. ౧. ౭౦.

వ. రథికులు రథికులం బొదివి కయ్యంబు సేయఁ గాల్వురు కాల్వురం బెరసి పోట్లాడ నందడి నొండొండ మొనవు పెంధూళు లెగసి. హరి. ఉ. ౬. ౧౨౮.

కాల్దెరువు, కాలి తెరువు. వి. (కాలు^{2}+తెరువు)= కాలిత్రోవ.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉ... యూపసం,ఘంబులసంపడి న్నదువఁ గా ల్దైరు వైనను లేక సాఘర,మ్యంబును శత్రుభీషణము నై పుర మొప్పచు నుండు నెప్పుడుఙ. జై. భా. ౨. ౫.

కాళ=కాశె.

సీ. కాశె కాళ యనంగఁ గాహళి విలసిల్లు. ఆం. భా. ౧. ౧౨౯.

ద్వి. తాళముల్ తాళముల్ దండడిగొనఁగఁ,గాళలుఁ గాళలుఁ గలసి ఘూర్ణిల్ల. పండితా. పర్వ. ౩౫౮ పా.

కాళం(ళాం)జి=కాళంజిక. వి. (సం. కలాచీ. క. కాళంజి, కాళాంజి. త. కాళాంజి) తమ్మపడిగము, తమ్మ యుమియుపాత్రము.

సీ.కాళింది వేడ్కతోఁ గాళంజిఁ దాల్ప జాంబవతి తములపాకు మడిఁచి యొసఁగ. ప్రభా. ౨. ౧౫.

సీ. కాళాంజి పట్టునిక్కలికి గాడేంద్రనందన దీని లెస్సగా మనుపవమ్మ. రాజ. చ. ౩. ౨౦౨. ఆం. భా. ౨. ౧౬౮. రా. వి. ౨. ౬౦.

కాళఁజిక=కాళంజి.

వ.వన్నెలాఁడులు చిన్నారికెంగేలుఁజిగురులఙ గనకకలశంబులుఁ గాళంజికలు...మునైన్నవి ధరించి. ఉ. రా. ౮. ౩౧౩.

కాళ(ల)యుక్తము. సం.వి.అ.పుం.ఒకసంవత్సరము. (వాచ. విల్యమ్సు)

కాళి(లి)ంగము. సం. విణ. (అ. ఈ. అ.) కళింగ దేశమునకు సంబంధించినది. వి. అ. పుం. ౧. నేలగుమ్మడికాయ. ౨.గజము,ఏనుఁగు. ౩.సర్పము,పాము. న. కరబూజాకాయ.

కాళి(లి)ంగి. సం. వి. ఈ. స్త్రీ. రాజకర్కటి, పెద్దదోసకాయ.

కాళి(లి)ంగిక. సం. వి.ఆ. స్త్రీ. త్రివృత్తు, తెగడకాయ.

కాళి(లి)ంగుఁడు. సం. వి. అ. పుం. ౧. కళింగ దేశస్థుఁడు. ౨. కళింగదేశపురాజు.

కాళి(లి)ందము. సం. విణ.(అ.ఈ.అ.) ౧.కళింద పర్వతసంబంధమైనది. ౨. కాళిందీనదికి సంబంధించినది. వి. అ. న. కాళింగము, కరబూజాకాయ.

కాళి(లి)ంది. సం.వి.ఈ.స్త్రీ. ౧. యమునానది.౨. ఎఱ్ఱతెగడకాయ. ౩.కృష్ణునిఅష్టభార్యలలో నొకతె.

కాళి(లి)ందీభేదనుఁడు. సం. వి. అ. పుం. బలరాముఁడు.

కాళి(లి)ందీసువు. సం. వి. ఊ. స్త్రీ-కాళిందిని(=యమునను)కన్నది-సంజ్ఞాదేవి, సూర్యునిభార్య. పుం- కాళిందిని కన్నవాఁడు-సూర్యుఁడు.

కాళిక. సం. వి. ఆ. స్త్రీ. కాలిక, పార్వతి.

కాళి(లి)యుఁడు. సం.వి. అ.పుం.సర్పవిశేషము. (పడగలమీఁద నాట్యము చేసి శ్రీకృష్ణుఁడు దీని పొగరడఁచెను.)

కాళె(ళియ)=కాళ.వి.(సం.కాహళికా.క.కహళె. త. కాళమ్.) బూరగొమ్ము, వాద్యవిశేషము.

క. పొలఁతుక చిఱుతొడలం గా,శెలు వోలమి ...యయా. ౪. ౫౦.

ద్వి. కనకతప్పెటఁ జిత్రగతుల వాయింపఁ,గాళెలు మించుహెగ్గాళెలు సన్న,గాళెలు కౌతు లగ్గలముగా మొరయ. అ. మ. క. ౪. ౧౯౮ పా. ౨౨ పం.

కాళ్లజెఱ్ఱి. వి. ($\sqrt{}$కాలు^{2}) కర్ణజలూక. ఆం. భా. ౨. ౮౮.

కావచికము. సం.వి.అ.న. కవచము దొడిగినవారిసమూహము.

కావచ్చు. అ. క్రి. ($\sqrt{}$అగు)౧.అగుటకు సిద్ధమగు.

క. ఈవంశము విచ్ఛేదము, గావచ్చినఁ గులము నిలుపఁగా సత్యవతీ, దేవివచనమున సంతతిఁ,

గావించెను వ్యాసుఁ డనుజగత్కర్త దయన్.
భార. ఆది. ౯. ౭. ఆము. ౬. ౬౬.
(వ్యవ) సూర్యోదయము కావచ్చినది.
౨. కానోపు.
(వ్యవ) ఆదొంగ వీఁడే కావచ్చును.

కావడి. వి. ఔ. అనా. (ప్రా. కావడీ. తు. క. త. కావడి.) నీళ్లు లోనగునవి మోయుటకై రెండుకొనలను ఉట్లమర్చినవెదురుబద్ద, వీవధము.
ఆ...కావళ్ల నెత్తించి...భార. మా. ౧౮౯.
సీ...బలుగావళులును...భార. మా. ౨౫.
వ...కావడుల నుంచియు...మనుచ. ౪. ౬౦.
ఉ...అతి,శ్రాంతుని నన్నుఁ గావట దిసంతులు
గొట్టుచు మోచు కేఁగుచో. ఆము. ౬.౭౪.
గీ...ఉదర,పోషణంబునకై యూరిపొంత దోస,
తోఁటఁ గావించెఁ గావడిపాటు పడుచు.
శుక. ౩. ౩౮౬.
ఉదా: కావడివట్లు.
జ: కావడించు.

కావడించే. స. క్రి. (√కావడి) కావడిలోఁ బెట్టు.
వ. భూయిష్ఠంబు లగుమృగములఁ దెగఁజూచి
యేచి కన్నిచ్చకు వచ్చు పెక్కునంజుడులు
చేవ డించక కావడించి ప్రాద్దస్తమించునం
తకు నిజనిశాంతంబునకుఁ బఱతెంచునపుడు.
పాండు. ౩. ౭౫.
గీ. ఒకఁడు కుంతానఁ బగవానియురము గ్రుమ్మ,
వెంటనే యాతఁ డీఁటెచే నెళ్లఁ బొడువ,నె
లసె నిద్దఱు నిలిచిననిలువు కదన,కాళికై కా
వడించినకాను కనఁగ. కువల. ౨. ౧౩౬.

కావరము=కావలము.

వి. (గర్వము, మదము.)
క. గోవింద యతఁడు మంత్రులుఁ, గావరమునఁ
జక్క వినరు కార్యవచనముల్. భార. ఉ
ద్యో. ౩. ౨౭. (ప్రాఁతప్రతి పా-కావరములు.
ముద్రి. భాల. వ్యా.)
క. అంబుధి జలంబు కణమా,త్రం బైనం గైటభుం
డు దనకే ల్పాతా,ళంబున నిడి పయి వామ
క,రంబునిచి ధరిత్రి కావరంబున మోచెన్.
సిద్ధశేషధర్మము. ౪౫. (చి. ని.)
గీ. కిన్నర స్త్రీలఁ జూచి లంఘింపఁ బాఱుఁ,గావ
రం బెత్తి యుద్దామకామవికృతి,వాయుజవ
ములు రవి తేరివారువములు. కాశీ. ౩. ౧౦.
ఆం. భా. ౧. ౧౩౩.
జ: కావరి, కావరించు, కావరుఁడు.

కావరి=కావరుఁడు. (కావరము+ఇ)
(ధూర్తుఁడు.)
సీ. చెడుగు గావరి నీచు చెరికి కేడ ములుచ,వే
రజ్జ మనఁ ధూర్తు పేరు వెలయు. ఆం. భా. ౩. ౮.

కావరించే. అ. క్రి. (√కావరము) కావరముగలవాఁ డగు, గర్వించు.
గీ. అంత నక్కాంత నింతంత యనఁగ రాని,త
మకమున న్నవ్విభుండు గాంధర్వసంజ్ఞ,మగు
వివాహంబుచేత నిం పావహిల్లఁ,గా వరించె
మనోజుండు గావరించె. పరమ. ౨. ౩౫.
వ...యుద్ధంబు సేయుకోలాహలంబు కౌతూహ
లంబుఁ గల్పింపఁ గావరించి విరించిపట్టివి
పంచి పట్టి బెట్టుగాఁ బుట్టుగీతంబులం దల
పెట్టె. ఉ. రా. ౨. ౬౧.

కావరుఁడు=కావలుఁడు. విశే. (√కావరము) కావరము గలవాఁడు.
గీ. శతముఖుం డనుఘోరరాక్షసవరేణ్యుఁ,డ
ప్రతిద్వంద్వదోర్బలుఁడై సరోజ,గర్భువర
ములఁ జేసి లోకములఁ గలఁచెఁ, గావరుం
డు ప్రతాపలంకావరుండు. సీతావి. ౧. ౬౨.
భార. ఆర. ౬. ౬౨.

కావలము=కావరము. వి. ౧. దురాచారము.
ఉ. నావుడు దానవేశ్వరుఁడు నందనుఁ జూచి
గురుండు చెప్పిన,ట్లీవు పఠింతు గాని యిఁక

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నెన్నఁడు నాకు విరోధి యైనల,శ్రీవిభుఁ బ్రస్తుతించెదు సుమీ మనవంశములోన లేని యీ,కావల మేల నామహిమకంటెను వాని మహత్త్వ మెక్కుడే. వి. పు. ౨. ౨౭౬.

౨. పాపము.

గీ. దేవపూజలఁ బొలివోనికావలములు, బ్రాహ్మణోపాస్తిఁ జెడిపోనిపాపచయము, లచ్యుతానంత గోవింద హరి మురారి, యని తలంచిన యప్పుడే యడఁగిపోవు. వి. పు. ౩. ౧౩౫. నైష. ౭. ౧౯౬.

౩. మదము.

విణ. మదించినది, కావరము.(ఇది 'బల్లిదము'వంటిది.)

కావలయు. అ. క్రి. (√అగు - కాన్ + వలయు.)

౧=వలయు. (ఇట "కాన్" అనుదానికి విశేషార్థము లేదు.)

(క) ఇష్టమగు.

క. కావలసినవర మిచ్చెద...విప్ర. ౫. ౮౨.

(చ) ఆవశ్యక మగు.

గీ...కాపు కావలయు నెడల. ఇందు. ౨. ౫.

౨. అగు, సంబంధము కలిగియుండు.

సీ. జనకుండు సుతుఁడును జన్నంబు సేసిన వనితవా రేమి కావలయు నీకు. గీ.వావివరుసలు గణియింప వచ్చితేని,వనిత మాతోడ మాటాడ వశమె నీకు. ఉ. రా. ౪. ౨౧౬.(ఏమి కావలయు=ఎట్టిబంధువు లగుదురు.)

౩. గర్హణమును దెలుపును.

క. మాతాపితృవర్జితుఁడగు, నీతని కే నెట్లు బిడ్డ నిచ్చితి నకటా,నాతప్పు గాక యిది దా,నీతనితప్పెట్లు నాకు నిటు కావలయున్. కాశీ. ౮. ౪౯.

అవ్య. ద్ర. కాఁబోలు.

(ఊహను దెలుపును.)

వ. కచుండు ... నిహతుండయ్యెం గావలయు. భార. ఆది. ౩. ౧౧౫.

కావలి. వి. (√కాచే^{1}-క. త. తు. కావల్) రక్షణము, కాపు. (బ్రా.)

విణ. రక్షకుఁడు.

క. వెలిదుంఘుః డిచ్చటికిఁ గావలి నే నుండంగఁ జొచ్చువారుం గలరే. ఉ.హరి. ౨.౧౩౭.

వ...ద్వారదేశంబులచావళ్లం గావళ్లుండి ప్రొద్దు వోక రక్కసులవేల్పులకయ్యంబులు నెయ్యంబులం జెప్పికొనుచున్న... మహాద్వారపాలకవీరులును...భాగ. ౭. ౪౪౮.

కావలియగు=రక్షకుఁడగు; రక్షకులగు.

వ. మీ రెల్లను వలయు నెడల నిలిచి భీష్మునికిఁ గావలి గావలయు ననిన. భార. భీష్మ. ౧.౧౮౪.

కావలియుండు=రక్షకుఁడుగా నుండు; రక్షకులుగా నుండు. మై. ౨. ౧౫౬.

కావలివె(పె)ట్టు=౧. రక్షకునిగా నుంచు; రక్షకులనుగా నుంచు.

వ.నీతమ్ముండు పెద్దమొగసాలం జాలుమానుసులం గావలివెట్టి యభ్యంతరంబు ప్రవేశించి యుండె. భార. శల్య. ౨. ౨౬.

౨. బంధించు.

శా. వ్రేలుంగొమ్మలు నేల దారసిలినన్ వెళ్లంగ రాకుండఁగా,లోలోఁ ద్రిమ్మరునాలిగాడ్పులు పగళ్లన్ రేలుఁ బూఁదావులన్,జాలన్ మ్రుచ్చిలిపోవఁ బట్టుకొని పజ్జన్ బచ్చగండార్లలో,సోలన్ గావలిపెట్టె నామని యనన్ జూపట్టె లేఁదోఁటలన్. యయా. ౪. ౭. (ప్రయోగాంతరము కనఁబడలేదు.)

కావళులువె(పె)ట్టు=రక్షకులనుగా ఉంచు.

గీ. పదిలముగఁ గావళులు పెట్టి...నిరం. ౪.౮౦.

కావలికాఁడు. విణ. (కావలి+కాఁడు-క. కావలిగాఱ) రక్షకుఁడు, కాచువాఁడు.

చ...రాజరత్నము పరమేశ్వరుండు పటునాథుఁడు కావలికాఁడు ...కాళ. ౧. ౬౩.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మ...కన్నగాండ్రు విని రాజద్వారముల్ సొచ్చి కా,వలికాండ్రం గనుఁబ్రామి ... కాశీ. ౪ ౫౨.

కావలివాఁడు=కావలికాఁడు.(కావలి+వాఁడు.)

ఉ. కావలివారిఁ దోలి యొసకంబున గోవులఁ బట్టికొంటి నం,చీవెడమాట లేల ... భార. విరా. ౪. ౧౭౨.

కావలుఁడు= కావరుఁడు. విశ. కావలము గలవాఁడు.

(మదము గలవాఁడు, గర్వి.)

ఉత్సా.పోరి చూచి సత్తకన్ను బొత్తకన్ను నింగితా,కారముల నెఱుంగు దీవు కావలుండవై యహం,కారవృత్తి నీశునల్కక న్నెఱింగి తప్పఁబో,నేర వైతి...కు. సం. ౫. ౫౫౭.

ద్వి. రావణుఁ డట ఘోరరణకళాకేళిఁ, గావలుఁ డగుచు దిక్పాలుర నెల్లఁ, బఱచినతొల్లింటిభంగముల్ ... రం. రా. సుం. ౨౬౧. పా.౧౫. పం.

ఉ. కావలుఁ డైనవీఁడు తగుకార్యముపట్టునె వీనికెమ్మెయిం,జావు నిజంబు...భార. విరా. ౨.౬౭.(ప్రాఁతప్రతి పా-కావలమైన.ముద్రి. భాల. వ్యా.)

కావలె=కావలయు. (చూ.వలె.)

(ఆవశ్యక మగు.)

(వ్యవ) ఆపుస్తకము నాకుఁ గావలెను. ఇమ్ము.

(గర్హణమును దెలుపును)

ఉ... భవిష్యదర్థముల్, గానని నా మనంబునకుఁ గావలె నిట్టివిషాదవేదనల్. నరస. ౨. ౪౬.

కావా. వి. (హిం. కావా) అశ్వములమండలాకారగతి.

క. ఆపనములఁ గీరావలి,యావలితగతిన్ భ్రమించుసందం బలరెన్,గావా తిరిగెడుమారుని, మావులు నా నప్పుడు నికటమండలగతులన్.

పెద్దనభద్రాపరిణయము. ౧. ౪౧ పా.(ప్రాఁత ప్రతి.)

కావారము. సం. వి. అ. న. శైవాలము,నాఁచు.

కావారి. సం. వి. ఈ. స్త్రీ. గడ్డి మున్నగువానిచే నిర్మింపఁబడినగొడుగు. (త్రి. ని.)

కావి. వి. (క. త. తు. కావి) ౧. ఎఱుపు.

గీ. కావి జా జెఱ్ఱన యెఱుపు జేవురు తొవ,రనఁగ రక్తాఖ్య నెలయు...ఆం. భా. ౧. ౧౦౭.

౨. కాషాయవస్త్రము, ఎఱ్ఱబట్ట.

సీ. కావి యంచనఁగను గాషాయమై యొప్పు... ఆం. భా. ౨. ౧౫౪.

(వేశ్య) సీ. కమలాతనూజరాగరసంపునడబావి జలజాస్త్రుబెక్కెంపుసన్నకావి. వైజ. ౧. ౧౦౨.

ఉ. ఇందునిభాస్య మైతొడవు లేల ధరింపవు నున్న కావు లీ,వెందును మాన లేవు దెలుపేటికిఁ గట్టితి...పారి. ౧. ౧౧౫.

విశ. ఎఱ్ఱనిది, అరుణము.

గీ...పోటులఁ దొరఁగురక్తాంబుధార,లంగమెల్లను గప్పిన నప్పు డొప్పెఁ, గావిసెలయేఱు లెల్లెడఁ గలయఁ బర్వఁ,బొలుచుకులపర్వతంబుచాడ్పున నతఁడు. భార. శల్య. ౨.౧౦౧.

వ...కావి యగుమోవియు...హర. ౩. ౨౩. విక్ర. ౧. ౧౩౯.

జ: కావిగొను, కావిగోఁచిదారి, కావితాలుప్ప, కావిఱాయి.

కావించే. స. క్రి. (√అగు) కాఁజేయు,అగునట్లు చేయు.

౧. కలిగించు, లభింపఁజేయు.

క. సేవితమై జనులకు నది, గావించు ననూనధర్మకామార్థంబుల్. భార. అర. ౨. ౨౫౩.

౨. చేయు, చలుపు.

క. దురితము కావించి తొలఁగుదునె పరమునకున్. అము. ౩. ౪౬.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గీ. చంద్రగుప్తుండు గావించె సరసగోష్ఠి, వట్టి
మ్రాఁకులఁ జిగురులు పుట్టునట్టు. విక్ర. ౧.
౧౧౨.

౩. సిద్ధము చేయు.

గీ. ఓగిరంబులు గావించు నొప్పు గాఁగ. కాశీ.
౩. ౨౧౨.

౪. సృజించు; నిర్మించు; రచించు.

సీ. ప్రళయకాలంబున జలముల విష్ణుండు యోగని
ద్రారతి నొందిమేలు,కాంచి లోకంబులు గా
వింపఁ దలఁప నహంకార మెసఁగె...భార.
శాం. ౬. ౪౮౯.

సీ. పెలుచ నల్లిండ్లు నిల్పెద నన్న నదలించుఁ
జెలువు గావింప నెంచినను గసరు. విప్ర.
౩. ౧౫.

క. నీ విప్పు డాంధ్రభాషం, గావించుచు నున్న
చంపుకావ్యమ్ము...వి. పు. పీఠి. ౨౫.

౫. నెఱవేర్చు, సఫలము చేయు.

మ...భవదిష్టం బేను గావింతు...పారి.౪.౧౨.

౬. ఆరోపించు.

గీ. మిత్రభేదంబు సేయ నమిత్రుఁ డెవ్వఁ,డట్లు
సౌమిత్రికిని గోప మడర నన్ను, నహితుఁ
గాఁ జెప్పినాఁడొ నాయందు దోష, మొం
డు గావించి యాతండు మండువాఁడొ.భా.
రా. కిష్కిం. ౪౫౩.

కావిగొను. అ. క్రి. (కావి+కొను) ఎఱ్ఱనగు,ఎఱ్ఱపడు.

క. ఈవిధమున నతికరుణము,గా వనరుహనేత్ర
కన్నుఁగవధవళరుచుల్,గావిగొన నేడ్చి...
మనుచ. ౨. ౮౧.

కావిగోఁచిదారి=కావితాలుపు. వి. (కావి+గోఁచి+దారి) సన్న్యాసి. ఆం.భా.౨.౧౮౬.

ఇక్లే:-కావిపుట్టగోఁచులసామి. ఆం. సం. మాన.
౨.

కావితాలుపు(ల్పు). (కావి + తాలుపు) సన్న్యాసి, కాషాయధారి. (శ. ర.)

కావిరి. వి. ౧. నలుపు, కృష్ణవర్ణము.

ఉ. నావుడు రోషవహ్నివలనం బొగ రేఁగినభం
గి మోమునం, గావిరి పర్వ నంగమునఁ గంప
ము నివ్వటిలంగ...ఉ. హరి. ౫. ౨౧౬.

౨. పొగవంటి నల్లనిపదార్థము. (ఇది ఉత్పాతములలో నొకటి.)

ద్వి. కప్పు మీఱినయట్టికావిరి విరిసెఁ,గప్పె నల్ల
డలఁ జీకట్లు సాంద్రముగ. ద్వి. పరమ. ౨.
౧౧౫. పా. ౯పం. (చి. ని. పా.)

సీ. తేరివాజులు మ్రొగ్గె దెసలఁ గావిరి గప్పె బ
హుచిత్రమేఘముల్ బయల నిండె. భా.రా.
ఆర. ౧. ౧౭౨.

తోటకము. మొరసెన్ సురగోముఖవాద్యత
తుల్,నెరసెన్ మలయానిలలోలగతుల్,విరి
సెన్ బలుకావిరి నల్దెసలన్,గురిసెన్ విరుల
గ్గురులగ్నమునన్. సమీర. ౨. ౧౨౨.

విణ. నల్లనిది.

ద్వి.కావిరిచీకటుల్ గవిసె లోకముల.విష్ణు.పూ.
౩ ఆ. (శ.ర.)

కావిరిబొట్టు. వి. (కావిరి + బొట్టు) పీడాపరిహారార్థము శిశువులకు పెట్టెడునల్లనిబొట్టు.

సీ. ఫాలభాగంబుపైఁ బరఁగుకావిరిబొట్టు కా
ముని గెల్చినకన్ను గాఁగ. ఆ... బాలలీలఁ
బ్రౌఢబాలకుండు, శివునిపగిది నొప్పె శివు
నికిఁ దనకును, వేఱు లేమిఁ దెల్ప వెలయు
నట్లు. భాగ. ౧౦. పూ. ౨౯౮. ("కావలిబొట్టు" పాఠాంతరము అని శ. ర-అప్పుడు కావలిగా నుంచుబొట్టు అని వ్యుత్పత్తి.)

కావిజాయి. వి. (కావి+జాయి) ఎఱ్ఱనిసుద్దజాయి, జేగుఱుజాయి. (శ. ర.)

కావిళము. వి. చేఁప? మొసలి?

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. రమణీయ మైనట్టిరాచిల్కకత్తళా విలసిల్లుడగరకావిళముపడగ. గంధ. ౧. ౬. (డగరకావిళము=మగకావిళము.)

కావు¹. వి. ౧. రోదనధ్వని కనుకరణము.

క...చంటిపాపఁడు, కాటుకకన్నీరు దొరుఁగఁ గావున నేడ్చె౯. వేం. పంచ. ౪. ౪౪౪.

ఉ. ఎత్తిలి కావుకావు రని యేడ్చి తదీయపయోధరాగ్రముల్, కుత్తుక దాఁకఁ బీల్చికొని... హరి. పూ. ౫. ౧౫౦.

కావు². వి. ౧. తిలకవిశేషము.

(క) దొంగలు తా మితరులకుఁ గనఁబడకుండుటకై పెట్టుకొనెడుతిలకము.

సీ...కావుబొట్టు, జిలుఁగుఁగన్నపుఁగత్తి బలపంబు... వేం. పంచ. ౩. ౧౯౯.

గీ. కావు ములుబంతి సికముల్లు గద్దగోరు...ధరించి. ప్రబంధ. ౭౫౯.

(చ) దయ్యాల విడిపించుమాంత్రికులు ధరించెడుతిలకము.

క. కందుబలుకావుఁ బెట్టుక, చెందొవరామాంత్రికుండు చీకటిదయ్యా,లం దఱుమ బూదిఁ జల్లిన,పొందిక వెన్నెల చెలంగె బుధులు నుతింపన్. ప్రబంధ. ౭౨.

-ట-(త.కావు)పిల్లలకు రక్షార్థము పెట్టుతిలకము.

సీ. కనుదోయిఁ దిన్నగాఁ గాటుక దీరిచి నుదుటిపై నునుఁగావు కుదురుకొల్పి.చంద్రా.౨.౩.

౨. బొట్టు, తిలకము.

సీ. తెల్లజిల్లెడు వేరు పిళ్లారిదివెగూఁడు గాజుటద్దము కావుకరపటంబు. బహు. ౫. ౧౨౯.(కావుకరపటము=బొట్టుపెట్టె, స్త్రీలు తిలకాది సామగ్రి యుంచుకొనెడుపెట్టె.)

౩. వశీకరణముకై పెట్టుకొనెడియంజనము.

శా...చెలి నేత్రాబ్జంబుల న్వాళ్యల,క్ష్మీమూలం బగు కావు నించె నన నుంచెం గజ్జలం బింతికి౯. వసు. ౫. ౧౧౮.

కావు³. వి. పాఁతఁబ లోనగువాని పైకప్పు.

వ... ఎసరుగాఁ దేట లగు లేటినల్లలు గుమ్మరించి లవణకణసంచయంబు నించి లావుగాఁ గావుఁ గప్పి. మనుచ. ౪. ౬౦.

క. ఇం దుండి పోఁగువాఱుం,డం దంపు వ్వలల నొడ్డుఁ డవ్వలియోడా,లం దుండి కావు గప్పుఁడు,ముండటఁ గెలఁకులను నిలిచి మున్నరక మెయి౯. కవి. ౪. ౭౨.

కావు వేయు=గాలి చొరకుండ గడ్డి మున్నగునవి కప్పి పచ్చికాయలు పండ వేయు.

(వ్యవ) వేయిమామిడికాయలు కావు వేసినారు.

కావువచ్చు=కావు వేయుటచే పండు.

(వ్యవ) బుట్టలో పండ్లు కావువచ్చినవి. కావున తీయవచ్చును.

కావుట=కావుడు. (√అగు) వి.అగుట. (ఇది అగు ధాతువుయొక్క భావార్థకరూపము.)

చ...ఇది సిద్ధము గావు టెఱింగి భక్తి నెవ్వఁడు ధరణీసురోత్తములఁ బూజలఁ దన్పుచు నల్ల నోడుదు౯. భార. ఆది. ౧. ౧౩౮.

క. జీవుఁడు మత్స్యమ వేతుఁడు, గావు టెఱుఁగ వలయు దృఢముగా...భార.శాం.౬.౩౮౫.

కావుడు=కావుట.

చ...వారమృతాత్ములు గావు డొప్ప దే.కు.స. ౭. ౯౯౪.

కావుత=కాత. ద్రు. అగుధాతువుయొక్క ఆశీరాద్యర్థక ప్రత్యయాంతరూపము.(ఇది ప్రాయికము గా ఆశీరర్థమున తద్ధర్మార్థక క్రియలకు అనుప్రయుక్త మగును.) ఆశీరర్థకము.

ఉ... అంబ కృతిప్రభుఁ బ్రోచుఁగావుత౯. శాం. ౧. ౧౫.

ఉ...శాంబరీ,భిల్లుఁడు కృష్ణరాయల కభీష్టసు ప్రతిపాది గావుత౯. మనుచ. ౧. ౨.

కావున=కాన. అవ్య. ద్రు. (√ అగు) హేతువు దెలుపును.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉ. పోరిత మైన నింతకును బుట్టు మహాపద గావునన్ ధరిత్రీరమణాగ్రగణ్యా గణుతించి యవశ్యము పొం దొనర్పవే. భార. ఉద్యో. ౩. ౨౬౨.

కావృకము. సం. వి. అ. పుం. ౧. కోడి. ౨. చక్రవాకము, జక్కవ. ౩. పీతమస్తకపక్షి, పచ్చతలగలయొకజాతిపిట్ట. (కల్ప)

కావేరము. సం. వి. అ. న. కుంకుమపు౿.

కావేరి. సం. వి. ఈ. స్త్రీ. ౧–కవేరపుత్రి–దక్షిణహిందూస్థానమందలి యొకనది. ౨. నెలయాలు, వేశ్య. ౩. పసుపు౿.

కావ్యా. సం. వి. ఆ. స్త్రీ. ౧. పూతన, ఒకరాక్షసి. ౨. బుద్ధి. (మే. ని.)

కావ్యము. సం. వి. అ. న. ౧. కవికృత మగుగ్రంథము, కబ్బము. ౨. సుఖము.

కావ్యలింగము. సం. వి. అ. న. ఒకానొకఅర్థాలంకారము.

కావ్యార్థాపత్తి. సం. వి. ఇ. స్త్రీ. ఒకానొకయర్థాలంకారము.

కావ్యుఁడు. సం. వి. అ. పుం. శుక్రుఁడు.

కాశకము. సం. విణ. (అ. శికా. అ.) ౧. ప్రకాశించునది. ౨. ప్రకాశింపఁ జేయునది. వి. అ. పుం. కాశము, జెల్లు౿. (కల్ప)

కాశగర్భము. సం. వి. అ. పుం. అశ్వవాలకతృణము, ఒకవిధ మగు జెల్లు౿.

కాశము. సం. వి. అ. పుం. న. జెల్లు౿. న. జెల్లుపువ్వు. పుం. ౧. ప్రభ. ౨. తుమ్ము. ౩. కాసము, దగ్గు.

కాశాదని. సం. వి. ఈ. స్త్రీ. కాసర౿. ఆం. భా. ౨. ౭౦. (ఇది సంస్కృతనిఘంటువులలోఁ గానరాదు.)

కాశాల్మలి. సం. వి. ఇ. స్త్రీ. కూటశాల్మలి, కొండబూరుగు౿. (కల్ప.)

కాశి. సం. విణ. (న్. నీ. న్.) ౧. ప్రకాశశీలుఁడు, ప్రకాశించువాఁడు. (ఈయర్థమున సమాసాంతమున నుండును.) ౨. కాసరోగము కలవాఁడు. వి. ఇ, ఈ, స్త్రీ. వారాణసి, గంగాతీరమందలి ఒకప్రసిద్ధనగరము. ఇ. పుం. ౧. సూర్యుఁడు. ౨. ప్రకాశము.

కాశిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. కాశి. ౨. పాణినిసూత్రములకు వామనజయాదిత్యులు చేసినవృత్తివిశేషము.

కాశికము. సం. విణ. (అ. ఆ, ఈ. అ.) కాశియందు పుట్టినది, మొ.

కాశీనాథుఁడు. సం. వి. అ. పుం. విశ్వేశ్వరుఁడు, శివుఁడు.

కాశీప్రయాగలు. సం. వి. అ. పుం. బ. ధాన్యభేదము. ప్రబంధ. ౧౧౨.

కాశీస(శ)ము. సం=కాసీసము. (వాచ.)

కాశు(సు)వు. సం. వి. ఊ. స్త్రీ. ౧. శక్తిరూపమైనఅస్త్రము. ౨. వికల మగువాక్కు, స్పష్టముకానిమాట. ౩. రోగము. ౪. బుద్ధి. ౫. దీప్తి, కాంతి.

కాశూ(సూ)కారము. సం. వి. అ. పుం–కాసువును(=వికలవాక్కును) కలిగించునది–గువాకము, పోఁక౿.

కాశూల. సం. వి. ఆ. స్త్రీ. వేశ్య.

కాశ్మద్వీపము. సం. వి. అ. పుం. గంభారి, గుమ్ముడు౿.

కాశ్మరి. సం. వి. ఈ. స్త్రీ. గంభారి, గుమ్ముడు౿.

కాశ్మర్యము. సం. వి. అ. పుం=కాశ్మరి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కాశ్మీరజన్మము. సం. వి. న్. న. కుంకుమపువ్వు.

కాశ్మీరము. సం. విణ. (అ. ఈ. అ.) కాశ్మీరదేశసంబంధమైనది. వి. అ. పుం. ఒకానొకదేశము. న. ౧. కుంకుమపువ్వు. ౨. టంకము, కాసెయులి.

కాశ్మీరి. సం. వి. ఈ. స్త్రీ. ౧. గుమ్ముడుᶠ. ౨. కపిలద్రాక్షᶠ. (రాజ. ని)

కాశ్మీర్యము. సం. విణ. (అ. ఆ. అ.) కాశ్మీరదేశమందున్నది; కాశ్మీరదేశమందు కలిగినది. వి. అ. న. కుంకుమపువ్వు.

కాశ్యపము. సం. వి. అ. న. మాంసము.

కాశ్యపి. సం. వి. ఇ. పుం. ౧. అనూరుఁడు. ౨. గరుడుఁడు. ఈ. స్త్రీ. భూమి.

కాశ్యపుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) కశ్యపునకు సంబంధించినవాఁడు. వి. అ. పుం. ౧. ఒకానొక ఋషి. ౨. కణాదుఁడనుముని.

కాశ్యపేయుఁడు. సం. వి. అ. పుం. ౧. సూర్యుఁడు. ౨. గరుడుఁడు. ౩. వేల్పు, త్రిదశుఁడు. ౪. రాక్షసుఁడు.

కాశ్యము. సం. వి. అ. న. మద్యము.

కాషము. సం. వి. అ. పుం. ఒరగల్లు.

కాషాయము. సం. విణ. (అ. ఈ. అ.) కషాయవర్ణము గలది, ఎఱ్ఱనిది, కావివన్నె గలది. వి. అ. పుం. కషాయవస్త్రము, కావిబట్ట.

కాష్ఠ. సం. వి. ఆ. స్త్రీ. ౧. దిక్కు. ౨. పదునెనిమిది ఱెప్పపాట్లకాలము. ౩. సీమ, అవధి, మేర. ౪. స్థితి, ఉనికి. ౫. ఉత్కర్షము, అతిశయము. ౬. మ్రానిపసుపుᶠ. ౭. కశ్యపునిభార్యలలో నొకతి.

కాష్ఠకదళి. సం. వి. ఈ. స్త్రీ. అడవియరఁటిᶠ.

కాష్ఠకము. సం. వి. అ. న. అగరువు, అగలుᶠ.

కాష్ఠకీటము. సం. వి. అ. పుం. జీర్ణమగుమ్రానియందు కనఁబడు నొకపురుగు, మ్రాను తొలుచుపురుగు, ఘుణము.

కాష్ఠకుట్టము. సం. వి. అ. పుం. పక్షిభేదము, వడ్రంగిపిట్ట, మ్రానిపోటుపులుఁగు.

కాష్ఠకుద్దాలము. సం. వి. అ. పుం. ఓడలోనినుకికి గోఁకుటకై కఱ్ఱతో చేసినగుద్దలి.

కాష్ఠజంబువు. సం. వి. ఊ. స్త్రీ. నేలనేరేడుᶠ.

కాష్ఠతంతువు. సం. వి. ఉ. పుం. మ్రానియందు కనుపట్టుసన్ననితంతువువంటిపురుగు.

కాష్ఠతక్షకుఁడు. సం. వి. అ. పుం. వడ్రంగి.

కాష్ఠదారువు. సం. వి. ఉ. పుం. దేవదారువుᶠ.

కాష్ఠద్రువు. సం. వి. ఉ. పుం. పలాశము, మోదుగుᶠ.

కాష్ఠపాటల. సం. వి. ఆ. స్త్రీ. సితపాటల, తెల్లకలిగొట్టుᶠ.

కాష్ఠపాటలి. సం. వి. ఈ. స్త్రీ=కాష్ఠపాటల.

కాష్ఠమఠి. సం. వి. ఈ. స్త్రీ. చితి, సాద.

కాష్ఠమల్లము. సం. వి. అ. పుం. శవయానము, పాడె.

కాష్ఠము. సం. వి. అ. న. కఱ్ఱ.

కాష్ఠమౌనము. సం. వి. అ. న. సంజ్ఞలచేతనైనను స్వాభిప్రాయమును దెలుపనిమౌనము.

కాష్ఠలేఖకము. సం. వి. అ. పుం. కాష్ఠకీటము, మ్రాను తొలుచుపురుగు.

కాష్ఠలోహి. సం. వి. న్. పుం. ఇనుము మున్నగు లోహములపొన్నుతో కూడినమ్రానిగుదియ.

కాష్ఠవల్లిక. సం. వి. ఆ. స్త్రీ. కటుక, కటుకరోహిణిᶠ.

కాష్ఠశారిబ. సం. వి. ఆ. స్త్రీ. తెల్లసుగంధిపా, తెల్లమామెనᶠ.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కాష్ఠాంబువాహిని. సం. వి. ఈ. స్త్రీ. ఓడలో చొచ్చిననీళ్లను వెలికి పాఱఁబోసెడుదొన్నె వంటిమ్రానిబొక్కెన.

కాష్ఠి. సం. విణ. (న్. నీ. న్.) బహుకాష్ఠయుక్తుఁడు, కఱ్ఱలు మిక్కుటముగాఁ గలవాఁడు.

కాష్ఠిక. సం. వి. ఆ. స్త్రీ. చిన్నకట్టె, చిదుగు.

కాష్ఠికుఁడు. సం. విణ. (అ. ఆ. అ)=కాష్ఠి. వి. అ. పుం. కట్టెలమోపరి.

కాష్ఠీల. సం. వి. ఆ. స్త్రీ. కదళి, అరఁటి♣.

కాష్ఠీలము. సం. వి. అ. పుం. రాజార్కము, రాచజిల్లేడు♣.

కాష్ఠోదుంబరిక. సం. వి. ఆ. స్త్రీ.కాకోదుంబరిక, కాకిమేడి♣.

కాస=కాసె^{1}.

గీ. బొమిడికంబులు వెట్టి జోళ్లమరఁ దాల్చి,చ
ల్లడంబులు దొడిగి కాసలు బిగించి,జముదళం
బులు చెక్కి బల్లెములు పూని,వెడలి రప్పుడు
పెక్కుండ్రు వేఁటకాండ్రు. కవిరా. ౨. ౮౧.

శా. చల్లాడంబులమీఁదటన్ బిగువుకాసల్ కట్టి
...అని. ౮. ౩౮. (శ. ర. పా.)

జ: కాసించు.

కాసందీవటిక. సం. వి. ఆ. స్త్రీ. వేళవారభేదము, ఒకవిధ మగువంటసంబారము.

కాసఘ్నము. సం. విణ. (అ. ఈ. అ.) కాసమును హరించునది.

కాసఘ్ని. సం. వి. ఈ. స్త్రీ.కంటకారి, వాకుఁడు♣.

కాసజిత్తు. సం. వి. త్. స్త్రీ. భార్గి, బారంగి♣.

కాసనాశిని. సం. వి. ఈ. స్త్రీ. కర్కటశృంగి♣.

కాసమర్దకము. సం. వి. అ. పుం. కసింద♣.

కాసమర్దనము. సం. వి. అ. పుం. పటోలము, చేఁతిపొట్ల♣.

కాసమర్దము. సం. వి. అ. పుం. పీతపుష్పి, కసింద♣.

కాసము. సం. వి. అ. పుం. క్షవథువు, దగ్గు.

కాసర=కాఁచర. వి. కాశాదని♣.

గీ...కాసర యనఁ గాఁచ,ర యనఁ గాశాదనీస
మాహ్వయ మగు భవ. ఆం. భా. ౨. ౭౦.

వ...ఎల్లులసిల్లెఁ గాసర గాచె దోస దోరగిలం
బాఎ...కాశీ. ౩. ౨౩.

కాసరము. సం. వి.అ.పుం. మహిషము,ఎనుపోతు.

కాసరలు. వి. బ. శాలిధాన్యవిశేషము. ప్రబంధ. ౧౧౨.

కాసలనా(ల్నా)డు. వి. దే. (సం. కోసలః?) ఒకానొక దేశము. (ఇందుండి వచ్చినబ్రాహ్మణులను కాసలనాటివా రందురు.)

ఉ...ఆ,కాసలనాటివారికనకాంగిని జూచితి నీ
ళ్లరేవునన్. వీథి. ౧౮.

క. కాసల్నాటను శ్రేష్ఠుఁడు, మీసాలప్పయ్య
గారిమేనల్లుఁడు...క్రీడా. ౮౮.

కాసా. వి. దాసీసంతతి.

సీ. సాదువిశ్వేశ్వరశర్మమాన్యంబుల నెలమిఁ గా
సాలంజె కిచ్చినావు. చంద్ర. వి. ౧.౩౨.

కాసారము. సం. వి. అ. పుం. సరస్సు, కొలను.

కాసారి. సం. వి. ఇ. పుం. కాసమర్దము, కసింద♣.

కాసాలువు. సం. వి. ఉ. పుం. కాసకందము, కోంకణదేశప్రసిద్ధ మగుఆలుకభేదము, ఒకజాతిగెనసుదుంప.

కాసి. సం. విణ. (న్. నీ. న్.) కాసరోగి, దగ్గు కలవాఁడు.

కాసించు. స. క్రి.(√కాస) కాసెగా కట్టు;కట్టు, ధరించు.

సీ. కరకంచువలిపెంబు గట్టిగాఁ గాసించి వెలి
త్రాడు కాసెపై బలయఁ జుట్టి.ద్వా.౭.౮౫.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. పులితోలు పచ్చడంబుగ మొలఁ గాసించి సర్వాంగములను భస్మంబుఁ బూసి. ద్వా. ౭. ౧౦౪.

కాసీడు. వి. (కాసె² + ఈఁడు) కాసెవాఁడు, జాతిపనివాఁడు.

ద్వి. సున్నంబు నిటిక రాసులుగఁ బెట్టించి, పనులు సేయంగ నుప్పరలఁ గాసీల. ప్రభు. ౩. ౭౨ పా. ౧౩ పం.

గీ... ఒక్క, నాఁడు కాసీల కిట్లను నయము మీఱ. పరమ. ౫. ౪౭.

కాసీసము. సం. వి. అ. న. కాశీసము, ఉపధాతుభేదము, అన్నభేది. (వాచ)

కాసు. వి. ౧. పదునొకండుఅణాల యెత్తు గలబంగారపునాణెము.

ఉదా: కాసులపేరు.

౨. (సం. కాచః. క. త. కాసు) దుగ్గాణిలో పదియవపాలు, దమ్మిడిలో నైదవవంతు. (దుగ్గానిలో నాల్గవభాగము. శ. ర)

గీ... తనకుఁ దా నబ్బినట్టి, కాసు పదివేలనిష్కముల్ గాఁ దలంచి. భాగ. ౧౦ ఉ. ౯౬౫.

ద్వి. మరగి చొచ్చినయట్లు మత్తపోవనము, సురుఁగక చొచ్చి కాసుగ నన్నుఁ గొనక. ద్వి. హరిశ్చ. పూ. ౧౧౯౭. (కాసుగఁగొనక:- అణుమాత్ర మైనను లక్ష్యముసేయక.)

గీ. తావు గాసంతె చాలు... రా. వి. ౨. ౮౦. (కాసంత=కొంచెము.)

౩. పైకము, ధనము.

గీ. చల్లఁగాఁ జేతికా సెల్ల డుల్లి ... నిరం. ౨. ౧౨౭.

కాసె¹(సియ)=కాస. వి. (సం. కచ్ఛా) ౧. కాసెకోక, దట్టి.

మ. జిగిమైసొంపును దమ్మిమైమఱువు డాచేఁ గల్వచేకత్తియుఁ, సిగఁ బూమొగ్గలతాయెతుల్ చిగురుకాసెం జెక్కినం జాలఁ బొల్పగుమ న్గెదఁగి కేకువంకియును జాయల్ మీఱఁగాఁ బూవుఁదీఁ, గెగుదెం దా వలరాచయొంటరి కడుం గేరించుచుం జిమ్మినన్. యయా. ౫. ౮౪.

క... కట్టై బిగియం, దనకాసియ వారిరాశి దాఁటెడు తెగువన్. రామా. ౬. ౭౩.

౨. కచ్ఛభేదము, కుచ్చెల.

సీ... కచ్ఛభేదాభిధాన మెసంగుఁ గాసె కుచ్చెల కుచ్చె... అనంగ... ఆం. భా. ౨. ౧౫౩.

జ: కాసెనిలుకడ, కాసెవోయు.

కాసె². వి. ౧. జాతిపనివాఁడు.

సీ. గ్రావకారుఁడు కాసె కాసెవాఁ డనఁదగు .. ఆం. భా. ౨. ౨౭౪.

౨. రాయి తొలిచెడుపని. (శ. ర.)

జ: కాసీఁడు, కాసెయులి, కాసెవాఁడు.

కాసెనిలుక(ల్క)డ. వి. (√కాసె¹) మల్లబంధవిశేషము, ముప్పదిరెండువిన్నాణములలో నొకటి.

వ... గళకత్తెరయు నృసింహంబును గాసెనిలుకడయు ననుముప్పదిరెండువిన్నాణములును ... ప్రబంధ. ౮౭. హంస. ౧. ౨౦౬.

సీ. కాసెనిల్కడ గళకత్తెర జోడింపు నరసింగము... గీ. అంజమెడపట్టు నాఁగఁ జెన్నలరుచుండు, ముప్పదియు రెండు విన్నాణములకుఁ బేళ్లు. ఆం. భా. ౨. ౨౦౯.

కాసెయులి. వి. (కాసె² + ఉలి.) టంకము, ఱాయి తొలుచుట కుపయోగించుపనిముట్టు.

ఆ. గట్టుఱాలఁ దెచ్చి కాళ్లఁ జేతులఁ ద్రొక్కి, కాసెయులులచేత గాసిచేసి, మొరపఱాల కెఱఁగుమొప్పెల సే మందు, విశ్వ... వేమన. ౩. ౨౩౭.

గీ... టంక మొప్పగును గాసె, యులి యనఁగ ...ఆం. భా. ౨. ౩౦౦.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కాసెవాఁడు=కాసీఁడు. (√కాసె^{2}.)

సీ. గ్రావకారుఁడు కాసె కాసెవాఁ డనఁ దగు... ఆం. భా. ౨. ౨౭౪.

కాసెవోయు. అ. క్రి. (కాసె^{1}+పోయు)-వస్త్రము-గోఁచివలె వెనుక చెక్కు. (శ. ర.)

కాస్మర్యము. సం. వి.అ.పుం.గంభారి, గుమ్ముడు£.

కాహల. సం. వి.ఆ.స్త్రీ.కాహళవాద్యము,బాకా.

కాహలా(ళా)పుష్పము. సం వి.అ.పుం. దుత్తూరము, ఉమ్మెత్త£.

కాహళ(ల)ము. సం. విశ.(అ.ఆ.అ.) ౧. అసభ్యము, పామరము. (మాట.) ౨. శుష్కము, ఎండినది. ౩. ఖలము, చెడ్డది. ౪. భృశము, పెల్లయినది. వి. అ. పుం. ౧. పిల్లి. ౨. కోడి. ౩.శబ్దము, సద్దు. న. ౧. అవ్యక్తవాక్యము. ౨.బాకా.

కాహళ(ల). సం. వి. ఆ. స్త్రీ. ౧. పెద్దఢక్క. ౨. బాకా. (వై. ని.)

కాహళి(లి). సం. వి. ఇ. పుం. శివుఁడు. ఈ.స్త్రీ. ౧.కాహళ, బాకా. ౨. జవ్వని, యువతి, తరుణి.

కాహళి(లి)క. సం. వి. ఆ. స్త్రీ. కాహళి, బాకా.

కాహళి(లి)కుఁడు. సం. వి. అ. పుం. కాహళి యూఁదువాఁడు.

క. త్రికవులకుఁ జతుష్కవులకుఁ,బ్రకటంబుగ
నెందు నీవ రాజ వనుచుఁ గా,తుకమునఁ
గాహళికునిపోలికఁ దాఁ దద్బిరుదకాహళి
క పూరించెన్. పరమ. ౫. ౯౧.

కాహి. సం. వి. ఈ. స్త్రీ.కుటజము, కొడిసెచెట్టు.

కి

కి=క. ప్ర. ద్రు. (షష్ఠీవిభక్తియందు 'ఇ, ఈ, ఐ, లకు తరువాత ప్రాయికముగా 'కి' యును మిగిలినయచ్చులతరువాత 'కు'ను వచ్చును. ఉదా: హరికి, స్త్రీకి, పైకి-ప్రాయికమనుటచే 'నీకు, ఈకు, మీకు' ఇత్యాదులయందు రాదు.)

౧. సంబంధసామాన్యమును తెలుపును. (ఈయర్థమున క్రియతో నన్వయముండదు.)

క...కరుణా,నిపుణుఁడ వై నీమఱఁదికి, నపరా
ధశతంబు సైఁపు మయ్య యుపేంద్రా.భార. సభా. ౨.౫౯. (మఱఁదికి=మఱఁదియొక్క)

౨. సంబంధవిశేషమును దెలుపును.

(క) స్వస్వామిభావసంబంధము.

(వ్యవ) వాని కైదు మేడ లున్నవి.

(చ) అవయవావయవిభావసంబంధము.

(వ్యవ) పక్షికి ఱెక్కలు రెం డుండును.

(ట) జన్యజనకభావసంబంధము.

(వ్యవ) అతని కిద్దఱు కొడుకులు గలరు.

(త) తృతీయావిభక్త్యర్థకము.

చ...బుక్కభూ,పతికి సముండు లేఁడు తలఁ
పఁగ భువనంబున నేగుణంబులఁగ. కళా. పీఠి. ౨౧. (భూపతికి=భూపతితో.)

మ. సిరికిఁగ జెప్పఁడు...భాగ. ౮. ౯౬. (సిరికి=సిరితో.)

క...అతఁడు దండ్యుఁ డండు రవనీపతికిఁగ.భార. అను. ౪. ౧౩౬. (అవనీపతికి=అవనీపతిచేత.)

(ప) చతుర్థీవిభక్త్యర్థకము. ఆము. ౫.౧౪౩.

(వ్యవ) ఇది తలనొప్పికి మంచిమందు.

(తలనొప్పికి=తలనొప్పి పోవుటకొఱకు.)

(గ) పంచమీ విభక్త్యర్థకము.

క...దాని కధికము గలదే.భార.శాం.౬.౫౯౯.

(దానికి=దానికంటె.)

క. ధర్మసుతుఁ డోడ్డి శకుని క,ధర్మస్థితి నోటువడియె...భార. సభా. ౨. ౨౭౯. (శకునికి=శకునివలన)

(జ) సప్తమీవిభక్త్యర్థకము.

గీ. ఎఱుకు విలువిద్యకలిమికి హీనుఁ డయ్యెఁ,

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బార్థునకు...భార. ఆది.౫.౨౪౪.(విలువిద్య కలిమికి=ధనుర్విద్యాసంపద్విషయమున.)

(డ) నిర్ధారణార్థకము, లోపల.

గీ. అన్నదానంబు ధర్మంబు లన్నిటికిని, ముఖ్యము...భార. అను. ౪. ౨౬౭.

(ద) పైకి, మీఁదికి; పైని, మీఁద.

గీ. కరికి లంఘించుసింహంబుకరణి మెఱసి. భాగ. ౧. ౨౨౨.

గీ...ఇది చాల నబల దీని,కలుగఁ జనదు... భార. ఆది. ౬. ౨౧౭.

మఱికొన్ని ప్రయోగవిశేషములు.

ఆయూరి కీయూరు అయిదు కోసులు.

వానికి వీఁ డెంతో వీనికి వాఁడును అంతే.

మాటిమాటికి లేచిపోకుము.

కింక=కినుక. వి. (√కినియు^{1}) ౧. కోపము.

ఉ. పంకజనాభ మాపడినపాటులు రాజ్యము గోలుపోకయుం,గింకకు మూలమై...భార. ద్రో. ౩. ౧౩. భాగ. ౧౦ ఉ. ౨౬౫.

౨. బాధ, పీడ.

ఉ. పంకరుహాంబకుండు మదిఁ బాయక లో వెతఁ బెట్ట నాత్మప, ర్యంకలతాంతకోరకము లాతనిక్రొమ్మెఱుఁగారుతూపులై, కింకలఁ బెట్టఁగా...వి. నం. ౨. ౨౦.

౩. రోగము, తెగులు. ('పసులను మేఁకలను చంపెడురోగవిశేషము' అని శ. ర. 'మారిమొదలైన అంటురోగము' అని బ్రౌ.)

గీ... తెవులు, కింక నా రోగసంజ్ఞయై కెరలుచుండు. ఆం. భా. ౨. ౧౨౪.

కింకపట్టు=పోరుపెట్టు.

(వ్యవ)పిల్లవాఁడు కింకపట్టి యేడ్చుచున్నాఁడు

కింకనీళ్లుతీయు=పిల్లలు పోరుపెట్టుట మానుటకై ఎఱ్ఱనీళ్లు దిగఁదుడిచి పాఱఁబోయు.

(వ్యవ)పిల్ల యేడ్చుచున్నది. కింకనీళ్లుతీయుము.

కింకరి. సం. వి. ఈ. స్త్రీ. కింకరునిభార్య.

కింకరుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) పరిచారకుఁడు, సేవకుఁడు, దాసుఁడు.

కింకిణి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. ౧. క్షుద్రఘంటిక,చిఱుగంట; గజ్జె. ౨. వికంకతవృక్షము, పుల్లవెలఁగకీ. ౩. ఘంటారవ, గిలకచెట్టు, గిలిగిచ్చకీ. ౪. పుల్లద్రాక్షకీ.

కింకిణీకము. సం. వి. అ. పుం. చిఱుగంట; గజ్జె. (శ్లో. కింకిణీకవిభూషితాన్. హరివంశము.)

కింకిర. సం. వి. ఆ. స్త్రీ. రక్తము, నెత్తురు.

కింకిరము. సం. విణ. (అ. ఆ. అ.) ఎఱ్ఱనిది. వి. అ. పుం. ౧. గుఱ్ఱము. ౨. కోయిల. ౩. తుమ్మెద. ౪. ఎఱుపు, రక్తవర్ణము. ౫. ఏనుఁగుకుంభస్థలము.

కింకిరాటము. సం=కింకిరాతము.

కింకిరాతము. సం. వి. అ. పుం. ౧. చిలుక. ౨. కోయిల. ౩. అశోకవృక్షము.

కింకిరాతు(టు)ఁడు. సం.వి.అ.పుం. మన్మథుఁడు.

కింకిరాలము. సం.వి. అ.పుం. బర్బురము,తుమ్మకీ.

కింకిరి. వి. (√కింక ?) ౧. కోపము, కింక. (చూ. కింకిరిపడు.) ౨. ఏవ, రోఁత; రోఁతపని.

ఉ. పంకజమున్ దొఱంగి తదుపాంతచరన్మధుపప్రసక్తికిన్,గొంకిరుపాదిరూపములకున్ జననాథునివింతయక్కుపైఁ, గింకిరి గాఁగలచ్చి తిలకించి యజస్రము నుండుఁగాక ని, శ్శంకఁ జగత్యవిశ్వమనుజప్రభుపుణ్యకటాక్షదృష్టులన్. కావ్యా. ౧. ౨.

ద్వి. అప్పుడు నందనుఁ డాయోగివరుని,చీరపైఁ గింకిరి చేయ గోరక్షుఁ, జేర రమ్మని పిల్చి చేతికిఁ బుత్త్రు, నిచ్చి గోరక్షక యీరోఁతఁ గడిగి, తెచ్చి యిమ్మనుటయు ... నవ. ౪. ౧౩౬ పా. ౪ పం.(కింకిరిచేయు:-విష్ఠించు, మలవిసర్జనముచేయు అనిభావము.)

జ: కింకిరిపడు, కింకిరిపాటు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కింకిరిపడు. అ. క్రి. (కింకిరి+పడు.) ౧. కోపించు.

క. అతఁ డెంత రేఁగి తిట్టిన,మతిఁ గింకిరిపడక యపుడు మా టాడక యూ,నత యగుచు నస్పతివ్రత,యతని నతిశ్రేష్ఠుఁగాఁగ నాత్మఁ దలఁచుచున్. మార్క. ౨. ౧౫౭.

ద్వి. భరతుండు నాకంటె భక్తుండు మీకు, నతనిఁ బట్టముగట్టుఁ డాత్మఁ గైకేయి, కృతకంబులకు నింకఁ గింకిరిపడకు. రం. రా. అయో. ౧౧౪ పా. ౧౮ పం.

౨. అసూయపడు.

ద్వి. జగతిలోపల హరిశ్చంద్రభూవిభుఁడు,పొగడొందె నేమి తాఁ బొగడొందఁ డేమి, బొంక కుండిన నేమి బొంకిన నేమి, కింకిరిపడి పరికింప నా కేల. ద్వి. హరిశ్చ. ఉ. ౨౮౧౩ పం.

౩. రోఁతపడు, ఏవగించు.

ద్వి. అడరుదుర్గంధాన కణుమాత్రమైనఁ, గింకిరిపడక శంకింపక ధైర్య,మింకక చండాలునింటికి నేఁగి. ద్వి. హరిశ్చ. ఉ.౧౫౭౪పం.

కింకిరిపాటు. వి. (√కింకిరిపడు) కింకిరిపడుట. (కోపపడుట, కోపము.)

సీ. నగుమొగంబుల కాని నాతి నీదెస నెప్డుఁ బతులకుఁ గింకిరిపాటు లేదు. భార. అర. ౫. ౨౯౧. ఉ. హరి. ౩. ౧౪.

కింకిరుఁడు. సం. వి. అ. పుం. మన్మథుఁడు. (విల్యమ్సు.)

కింక్షణుఁడు. సం. విణ. (అ. ఆ. అ)-ఒకక్షణము పోయిన నేమి యని యనుకొనువాఁడు, కాలము విలువ తెలియనివాఁడు-సోమరి, అలసుఁడు.

కింగళింపు. వి. మల్లవిద్యాసంబంధ మగుషోడశోపవీతములలో నొకటి. హంస. ౧. ౨౦౬.

కింగాణె. వి. కొఱగానిపని.

ద్వి. కింగాణి మును చేయ దంగన చూడు. ద్వి. భాగ. ౪. ౧౧౦౪. (బ్రౌ.)

కింగిరి. విణ. అల్పము. (శ. ర.)

కించే. వి. మనోవ్యథ.

ఉ... ఈతని కుత్తరంబు నే,నెవ్వగ నిత్తుఁ జిత్తమున కేమియుఁ దోఁపదు కించ పుట్టె...సానందో. ౩. ౩౯.

కించిజ్జ్ఞుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) కొంచెము తెలిసినవాఁడు, అల్పజ్ఞానము గలవాఁడు.

కించిత్కరము. సం. విణ. (అ. ఈ. ఆ.) కొంచెము చేయునది, కొంచెము ఉపయోగించునది.

కించిత్తు. సం.అవ్య.అల్పము, ఇంచుక;అల్పముగా.

(వ్యవ) ఇందు లాభము కించిత్తయినను లేదు.

క. కొంచక వేఁడుము తగ న,ర్పించెద నిపు డెద్దినీయభీష్టము నాకున్,గించిత్తయిన మనోథ న,వంచన మిచ్చోట లే దవశ్యం బనినన్. జై. భా. ౮. ౨౦౯.

క. కించిత్తు నల్లి కుట్టిన, మంచమునకుఁ బెట్లు వచ్చు మహిలో సుమతీ. సు. శ. ౩౯.

గీ.ఏల కించిత్తు నన్నెంచఁ డితఁ డటంచు.దశా. ౬. ౧౦౧.

కించిన్మాత్రము. సం. విణ. (అ. ఆ. అ.) కొంచెపాటిది.

కించిలికము. సం=కించులుకము. (కల్ప)

కించే=క్రించే. విణ. (సం. కించిత్. ప్రా. కించి.) అల్పము, నీచము.

వ...ఆజ్ఞాభంగంబు గావించునక్కించు నొక్కించుకంతయు విచారింపక పట్టుకొనిపోయి మత్పురోహితులముందఱం బెట్టి రండు... జై. భా. ౪. ౧౨౨. ఉ. రా. ౪. ౧౬౩.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కించులుకము. సం. వి. అ. పుం. మహీలత, ఎఱ్ఱి, వానపాము.

కింజము. సం. వి. అ. న. కింజల్కము, అకరువు.

కింజలము. సం. వి. అ. పుం=కింజము.

కింజల్కము. సం. వి. అ. పుం. కేసరము, అకరువు. న. ౧. ఆకాశము. (వై. ని.) ౨. నాగకేసరపుష్పము. (కల్ప)

కింతుఘ్నము. సం. వి. అ. పుం. బవాదికరణములలో నొకటి. (రూ. కింస్తుఘ్నము. విల్యమ్సు.)

కిందముఁడు. సం. వి. అ. పుం. పాండురాజును శపించినయొకానొక ఋషి.

కిందాసుఁడు. సం. వి. అ. పుం. కుత్సితుఁ డగుదాసుఁడు.

కింద=క్రింద. (క. త. మ. కీఴ.)

(వశము, అధీనత.)

ద్వి. చేకొని నామాటఁ జేసితి గాన,నీకింద రాజ్యంబు నిత్యమై యుండు,ననుచు నాపూరుని నభిషిక్తుఁ జేసి. రం. రా. ఉ. ౧౩౩ పా.

కింపచానుఁడు. సం=కింపచుఁడు.

కింపచుఁడు. సం. విణ. (అ. ఆ. అ.)-కొంచెము వండుకొనువాఁడు-లోభి, పిసినిగొట్టు.

కింపాకము. సం. వి. అ. పుం ౧. విషముష్టి, ముసిఁడి ౘ. ౨. మహాకాలము ౘ.

కింపాకుఁడు. సం. విణ. (అ. ఆ. అ.)-తక్కువమనఃపరిపాకము గలవాఁడు-మూఢుఁడు.

కింపురుషము సం. వి. అ. పుం. భారతాదివర్షములలో నొకటి.

కింపు(పూ)రుషుఁడు. సం. ౧=కిన్నరుఁడు. ౧.అర్థము. (కే. ని.)

శ్లో. పుష్పాసవాఘూర్ణితనేత్రశోభి, ప్రియాముఖం కింపురుషశ్చుచుంబ. కుం. సం. ౩. ౩౯.

౨. దేవయోనివిశేషము.

శ్లో. గంధర్వకింపూరుషకిన్నరా జగుః. సం. భాగ. ౯. ౨౦. ౨౦.

కింపురుషేశ్వరుఁడు. సం. వి అ. పుం. కుబేరుఁడు.

కింప్రభువు. సం. వి. ఉ. పుం. కుత్సితప్రభువు.

కింభర. సం. వి. ఆ. స్త్రీ. నలి యనుగంధద్రవ్యము, గువ్వగుత్తుక ౘ.

కింరాజము. సం. విణ. (న్. న్, ఆ, జ్ఞీ. న్.)కుత్సితరాజు గలది. (దేశము.)

కింరాజ్. సం. వి. న్. పుం. కుత్సితరాజు.

కింవదంతి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. జనశ్రుతి, లోకప్రవాదము. (కల్ప)

కింవరాటకుఁడు. సం. వి. అ. పుం-ఒకగవ్వ పోయిన నేమి అనుకొనువాఁడు, డబ్బు విలువ తెలియవాఁడు-అతివ్యయము చేయువాఁడు.

శ్లో. నృపతే కింక్షణో మూర్ఖో దరిద్రః కింవరాటకః. హితో. ౨. ౯౧.

కింశారువు. సం. వి. ఉ. పుం. ౧. సస్యశూకము,వరిమున్నగువానిముల్లు, యవాద్యగ్రము. ౨. బాణము. ౩. రాపులుఁగు.

కింశుక. సం. వి. ఆ. స్త్రీ. జ్యోతిష్మతి, మానేరు, ఎక్కుడుతీఁగ ౘ.

కింశుకము. సం. వి. అ. పుం. ౧-చిలుకముక్కువంటి పువ్వులు గలది-మోదుగు ౘ. ౨. నందివృక్షము.

కింశులుకము. సం. వి. అ. పుం. మోదుగు, పలాశము ౘ.

కిక(కా)కిక. వి. నవ్వుటయం దగుధ్వని కనుకరణము.

చ. కికకికనవ్విరి...భల్లా. ౨ ఆ. (శ. ర.) చంద్రా. ౨. ౧౨౭, ౩. ౬.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చ...మఱుంగున నష్ట సుగ్రహుం,డునికి యె ఱుంగమి న్నగియె నుండఁగ లే కితఁడుం గి కాకికఁ. కళా. ౮. ౧౭౧.

కికి, సం. వి. ఇ. పుం. కొబ్బెరచెట్టు. ఇ, న్. పుం. ఈ. స్త్రీ. పాలపిట్ట.

కికిదివము. సం. వి. అ. పుం=కికీదివి. (రూ. కికీది వము. కల్ప)

కికీదివి. సం. వి. ఇ. పుం. చాషము, పాలపిట్ట. (రూ. కికిదివి, కికిదీవి, కికీదీవి.)

కికురించే=కిక్కురించే. స. క్రి. (√ కికురు) ౧. మోసపుచ్చు, వంచించు.

ఆ.కృష్ణుఁ జూడు మనుచుఁ గికురించి పరుమ్రోల, మేలిభక్ష్యరాశి మెసఁగు నొకఁడు. భాగ. ౧౦ పూ. ౪౯౬.

సీ.కికురించి రిచ్చి పుచ్చుకొనుచోటులవార లాఁ కకు లోను గా కప్పు లీక.మనుచ.౩.౧౨౯. సారంగ. ౨. ౧౧౩.

౨. పోఁగొట్టు, హరించు.

సీ. చెలువవేనలి చిమ్మఁజీకటిఁ గికురింపఁ జంద్ర సూర్యుల నుంచెఁ జామ యొర్తు. వసు. ౫ ౧౧౬.

అ. క్రి. తప్పించుకొని తిరుగు, నక్కినక్కి తి రుగు.

క. తీపు గలకజ్జ మన్యుఁడు, గోపింపఁగ నొడిసి పుచ్చుకొని త్రోపాడం, బైపడి యది గొని యొక్కఁడు,క్రేపులలో నిట్టు నట్టుఁ గికురిం చు నృపా. భాగ. ౧౦ పూ. ౪౫౮.

కికురింత=కికురింపు. వి. (√ కికురించే) ౧. మోస ము చేయుట; మోసము.

గీ...కికురింపు కికురింత యనఁగఁ జెల్లు, వంచన కరణ మగుచు...ఆం. భా. ౨. ౨౯౨.

౨. దాఁగుట. (చూ. కికురింతలాట.)

కికురింతలాట. వి. (కికురింతలు + ఆట) దాఁగిలి మూఁతలాట.

సీ. స్వర్బాల లాచెట్లశాఖలచాటున సంతరింతు రు కికురింతలాట,లు... చెన్న. ౫.౩౭౮.

కికురింపు=కికురింత. ఆం. భా. ౨. ౨౯౨.

కికురు=కిక్కురు[1]. వి. వంచన, మోసము.

సీ...వంచన మెసంగు. గీ. జుడుఁగు క్రుక్కు కి కురు పిక్కు జుణుఁగు మొఱఁగు,డనఁగ... ఆం. భా. ౨. ౨౯౨.

జ: కికురించు, కికురింత, కికురింతలాట, కికురిం పు, కికురువెట్టు, కికురువాడుచు.

కికురువె(పె)ట్టు. స. క్రి. (√కికురు). కికురించు, వంచించు; త్రోసివేయు.

గీ. దశరథకుమార నీవిడుతప్పుటడుగు, లుల్లమున నమ్మఁగాఁ జాల మొండు రెండు,తప్పుటడు గుల మును జగత్త్రయముఁ గొంటి,బలిఁ గికురు వెట్టి యని బుధుల్ పలికి రపుడు. రామా.౩. ౧౪౫.

ఆ. అతనిచేత నున్న యమృతకుంభము నూచి,కె రలు వొడిచి సురలఁ గికురువెట్టి,పుచ్చుకొనిరి యసురపుంగవు లెల్లను, మాఱు లేనిబలిమి మానవేంద్ర...భాగ. ౮. ౨౯౫.

కికురువా(పా)డుచే=కికురించే.

స. క్రి. (వంచించు.)

క. పోరుదురు కికురువాడుచుఁ, దూఱుదురు భయంబు లేక తోరపుటిరవుల్, జాఱుదురు ఘనశిలాతటి,మీఱుదు రెన్నంగ రాని మెలఁ కువల నృపా. భాగ. ౧౦ పూ. ౪౩౧.

కిక్కస. వి. త్రోవివంటి తృణవిశేషము, నలము**౯.**

సీ.కిక్కస యనఁగఁ జెంపెక్కను నలసంజ్ఞ... ఆం. భా. ౨. ౭౫.

కిక్కిశము. సం. వి. అ. పుం. క్రిమివిశేషము. (ఇది కేశనఖదంతములకు హాని కలిగించును.)

కిక్కురించే=కికురించే. స. క్రి. (√ కిక్కురు[1]). వంచించు, మోసపుచ్చు.

ఆ. చేతికొండ యొకనిచే నిచ్చి తలనున్న, కొం
డదొంతి కుదురుకొన నమర్చి, మగుడ నడుగ
వాఁడు నగచుల్ నగ వానిఁ, గిక్కురించి
పోయి వెక్కిరించు. భా. రా. యు. ౨౬౭.

ద్వి. కిన్నరబ్రహ్మయ్యఁ గిక్కురించితివో, కన్నడ
బ్రహ్మయ్యఁ గను మొఱఁగితివో. పండితా.
మహిమ. ౩౦౬ పా.

కిక్కురింత=కికురింత. (√కిక్కురించే)

కిక్కురు^{1}=కికురు. వి. మోసము, వంచన. (చూ. కిక్కురువెట్టు.)

జ: కిక్కురించు, కిక్కురింత, కిక్కురువెట్టు.

కిక్కురు^{2}. వి. అల్పమైనకంఠధ్వని కనుకరణము.

కిక్కురుమనక=నిశ్శబ్దముగా.

క. కిక్కురు మనక కమృతంబుం, గ్రక్కులు పెట్టు
దురు సురలు...హర. ౬. ౧౨౨. వేమన. ౩.
౧౦౫.

కిక్కురువెట్టు=కికురువెట్టు. స. క్రి. (కిక్కురు^{1}+పెట్టు) వంచించు, మోసపుచ్చు.

ఉ. చక్కఁదనంబు జవ్వనము జాణతనంబును
గల్గి శీవిఁ బెం, పెక్కినదాన నంచు నొకయిం
చుక గర్వము పర్వ నన్నిటుల్, గిక్కురువె
ట్టఁ జూచెదు చెలీ పదమా ఘుద మార నింక
నా, చక్కెరవింటివంటుననుఁ జాయలకోరుల
నేమి యయ్యెదో. రసిక. ౩. ౯౦.

కిక్కెస. అవ్య. ద్రు. గట్టిగా, బిగియునట్లు.

దండకము...భయభ్రాంతుఁ డై పాఱి నుంకించు
నక్కించుఁ గంసుం ద్రిలోకీనృశంసు న్ని
యుద్ధక్రియాపద్ధతిం గిక్కెసన్ గొంకు క్రో
ల్నొక్కి...పారి. ౩. ౩౮. (ప్రయోగాంత
రములేదు. వి. మిక్కిలి కదియిక అని శ.ర.)

కిఖి. సం. వి. ఇ. పుం. కోఁతి. (త్రి. ని.) స్త్రీ. సృగాలిక, కొంకనక్క, చిన్నజాతినక్క.

కిగ్గాడి. విశే. (సం. కీకటః. క. కిగ్గ=అల్పము.) అల్పము; నీచము; పనికిమాలినది, అప్రయోజకము.

గీ. పూని కర్ణాత్మజుఁడు వృషసేనుఁ డాశ్వ, హయ
ము దాఁటించినట్టివాఁ గల్లయదిగో, నాఁటి
కది యబ్బురము గాని వీటిలోని, నేఁటికిగ్గా
డిగుఱ్ఱాలు దాఁటుచుండు. కళా. ౮. ౧౩౩.

ఉ...కీ, లూడినయందెలోడ బిగి యూడినతాలి
మితోడ వచ్చెఁ గి, గ్గాడియుఁ బోలెఁ గామ
గవి గాఁడిఁ గలయ్య నృపాలువీటికిన్. సు
ద. ౩. ౪.

సీ. తనవిడిదికి రంభ నపుపనై తని తిట్టుకిగ్గాడి
యసురకుఁ గేలు మొగిచి. ప్రభా. ౧. ౭౮.

సీ. అప్రయోజకసంజ్ఞ యలరుచుండును గొఱ
గానివాఁ డనఁగఁ గిగ్గాడి యనఁగ. ఆం. భా.
౩. ౨౭.

జ: కిగ్గాడికాఁడు.

కిగ్గాడికాఁడు=కిగ్గాడి. (కిగ్గాడి+కాఁడు-స్వార్థము) (అప్రయోజకుఁడు.)

క. కిగ్గాడికాండ్రె యొప్పుదుం, దగ్గరిసంపదలఁ
బొదలఁ దామని యకటా, బస్గవ మండెను
...శుక. ౩. ౨౮౦.

కిచే. వి. ౧. (పక్షులు కోఁతులు లోనగువాని) కూఁతయందగుధ్వని కనుకరణము. (దీని యామ్రేడితరూపము కిచకిచ.)

ద్వి. అచలంబుపైకి గుండనక చెట్టనక, కిచకిచ
ధ్వనులతోఁ గిచకొట్టుకొనుచు, నెగఁబ్రాఁకి
యెక్కుచో...రం. రా. కిష్కిం. ౧౯౮ పా.
౨౫ పం.

౨. చక్కిలిగింత.

ఉదా: వీఁడు నాకు కిచకిచలు పెట్టుచున్నాఁడు.

౩. చక్కిలిగింతవలనఁ గలుగుజలదరము.

(వ్యవ) చక్కిలిగింత పెట్టినచో పిల్ల కెంలో కిచకిచ.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కిచకిచలాడు, కిచకిచమను=కిచకొట్టు.

జ: కిచకొట్టు.

కిచేకొట్టు. అ. క్రి. (కిచ + కొట్టు). కిచకిచమని ధ్వని చేయు.

ద్వి. కిచకిచ ధ్వనులతోఁ గిచకొట్టుకొను మ.రం. రా. కిష్కిం. ౧౯౭ పా. ౨౫ పం.

సీ. పూవుగుత్తులవంటిపూపచన్నులు గోళ్ల నది మినఁ గిచకొట్టునట్టివేళ. శుక. ౧. ౨౧౧.

కిచుకు. వి. ధ్వనివిశేషమున కనుకరణము. (ఆమ్రేడితరూపము 'కిచుకుకిచుకు')

(పాము.) వ...నీరంబున ననర్గళప్రచారంబునఁ బేరెంబులు వాఱుచు నొడిసి యొడిసి బడలు పడంగఱచి కిచుకుకిచుకు రనక కతిపయదినంబులకు జలపాదావశేషంబుగా నిఖిలభేకంబులన్ భక్షించి...వేం. పంచ. 3.3౮౦.

కిచ్చడి. వి. (క. త. కిచ్చడి. హిం. కిచిడీ.) నానావస్తువులు చేర్చివండుచిత్రాన్నవిశేషము.

వ...చారులుఁ దియ్యగూరలుఁ బచ్చడులుం గిచ్చడులును బజ్జులుం గిజ్జులును... కాశీ. ౮. ౧౯౫.

సీ. సద్యోఘృతంబులుఁ జక్కెర లుక్కెఱల్ పచ్చళ్లు కిచ్చళ్లు పాయసములు. ఉ. రా. ౬. ౧౨౨.

కిచ్చిలి. వి. (క. కిచిలి. త. కిచ్చిలి.) ఒకజాతినారింజకీ. (బ్రౌ)

కిటకిట. వి. (త. కిడుకిడు) పండ్లుకొఱుకుట మున్నగువానియందగుధ్వని కనుకరణము.

వ...జటిలుండు గిటకిటం బండ్లు గొఱికి హుమ్మని...మనుచ. ౫. ౧౯.

సీ. శ్రుతులు విజ్జోడైనచోఁ దంత్రి బిగువుగాఁ బీడించి కిటకిట బిరడఁ ద్రిప్పు. వైజ. ౧. ౧౧౭. దశా. ౨. ౨౬.

క. అటు నిటును జూణిఁగి మెల్లఁగఁ, గిటకిట యని మేను వడఁకఁ గికురించి కుభృ,త్కటకతటవిటపివిటప,చ్ఛటమఱుఁగున కేఁగి డాఁగి శంకరుఁ డంతన్. పార్వ. ౪. ౧౨౪.

కిటకిటమను=కిటకిటయనుధ్వని చేయు.

క. కిటకిటమన రదనపటలి గీఁటుచుఁ బలికెన్. దశా. ౬. ౭౨.

కిటకిటలాడు = క్రిక్కిఱిసియు, సమ్మర్దముగా నుండు.

(వ్యవ) అక్కడ జనులు కిటకిటలాడుచున్నారు. అతనియిల్లు బిడ్డలతో ఎప్పుడును కిటకిటలాడుచుండును.

కిటి. సం. వి. ఇ. పుం. సూకరము, పంది.

కిటికీ. వి. (హిం. ఖిడ్కీ.) గవాక్షము, సోరణము. (శ.ర, వా)

కిటిభము. సం. వి. అ. పుం-పందివలె నల్లగా నుండునది-౧. కేశకీటము, పేను. ౨. నల్లి. న. పాముకాటువలనియుపద్రవవిశేషము.

కిటుకు. వి. ౧. అకార్యము, దుష్కృత్యము.

చ. కటకట మిమ్మువంటిగుణగణ్యులఁ బుణ్యులఁ జెప్పరానిసం,కటములఁ బెట్టి యెట్టికొఱగాములు చేసితిఁ బెక్కు నాకు నీ,కిటుకున నేమి మేలు కలిగెన్...వి. పు. ౮. ౯౪.

౨. కపటము.

సీ...కపటాఖ్య విలసిల్లు గబ్బి గౌరు,గబుసు కైపు కిటుకు కాడు డబ్బు కవుడు డంబనంగ... ఆం. భా. ౧. ౧౩౭.

3. మర్మము, రహస్యము.

(వ్యవ) రామునకు విభీషణుఁడు లంకలోనికిటుకులన్నియును చెప్పెను.

౪. చిక్కు.

ద్వి. కపటనాటకుఁ డైనకౌశికుఁ డాత్మఁ, గృపమాలి నినుఁ బట్టి కిటుకులు వెట్టి. ద్వి. హరిశ్చ. పూ. ౧౭౮౨ పం.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కిట్టకము. సం=కిట్టము.

కిట్టము. సం. వి. అ. పుం. న. (వై.ని.) మలసామాన్యము.

(క) దేహమలము.

శ్లో.వసా శుక్రమ సృఙ్మజ్జా కర్ణవిణ్మూత్రవిణ్ణఖాః,
శ్లేష్మాశ్రుదూషికాస్స్వేదో ద్వాదశైతే నృ
ణాం మలాః. (అమరసుధ.)

(చ) లోహాదిధాతుమలము, చిట్టెము.

(ట) నూనె మొదలగువానియడుగుమడ్డి.

కిట్టవర్జితము. సం. వి. అ. న. శుక్లము, రేతస్సు.

కిట్టాలము. సం. వి. అ. పుం. ౧. తామ్రకలశము, రాగిపాత్ర. ౨. లోహమలము, ఇనుపత్రుప్పు.

కిట్టికోల. వి. ఇఱికించుటకుఁగా నొకతట్టు కొనలఁ జేర్చికట్టి చిన్నకోలలతో నేర్పఱుపఁబడినసాధనము. (శ. ర.)

కిట్టిమము. సం. వి. అ. న. క్షారోదకము, ఉప్పునీరు.

కిట్టు. స. క్రి. ౧. చంపు.

ఉ. కిట్టుదుఁ గర్ణశల్యు లనుకీటములం గరతాడనంబులం,బెట్టుదు నేలఁ గౌరవులఁ బీనుఁగుపెంటలు గాఁగ...భార. కర్ణ. ౩. ౨౬౧.

౨. సమీపించు, కదియు.

చ...ఉగ్రమృగనాథుని నైనను గిట్టి ముట్టి బె,ట్టిదముగఁ గాలఁ గేలను గడించిమగంటిమియుల్లసిల్లఁ బ,ట్టుదు...భార. విరా.౧.౭౩.

గీ...కిట్టెను డాసెను గదిసెఁ గవిసెఁ, జేరె డగ్గఱె ననఁ దారసించె ననఁగ, వెలయు... ఆం. భా. ౩. ౧౨౮.

సక్రి. అక్రి. కవియు, తాఁకు.

మ. మురదైత్యుండు... దేవవ్రాతముం గిట్టి ము,ష్కరుఁడై కుండలముల్ హరించె... ఉ.హరి. ౧. ౭౫.

(దుర్యోధనుఁడు ద్రోణునితో నన్నమాట.)

మ...భీమాగ్రజుం డాజిఁ గి,ట్టినఁ బట్టం గడునగ్గమైనయెడఁ గ్రేడింతెప్డు...భార. ద్రో. ౧. ౩౭౭.

సీ. ఉద్భటప్రతిభటవ్యూహంబుపైఁ గిట్టి యస్త్రశస్త్రముల నాటాడఁ గోరు. కృ. శసం. ౩. ౭౩.

కిట్టుకొను=చేరుకొను.

క.కుఱుమూఁకలు గూడఁ గిట్టికొని తమలోనన్.

వ. మదీయవృత్తాంతంబు చెప్పికొనుచున్నంత. దశకు. ౬. ౧౧౦, ౧౧౧.

కిణము. సం. వి. అ. పుం. ౧. కఠినవస్తుస్పర్శముచే హస్తాదులందు కాచెడికాయ. ౨. శుష్కవ్రణము, ఎండినపుండు, గాయపుకాయ. ౩. మాంసపుగ్రంథి, కంతి.

కిణి. సం. వి. ఇ. స్త్రీ. అపామార్గము, ఉత్తరేను£.

కిణిహి. సం. వి. ఈ. స్త్రీ. ౧. అపామార్గము, ఉత్తరేను£. ౨. కటభి,నల్లగినియ£. ౩. తెల్లగినియ£.

కిణ్వము. సం. వి. అ. పుం. న. సురాబీజము£. న. ౧. పాపము. ౨. మద్యము చేయుట కుపయోగించునానావస్తుసముదాయము. ౩.పిణ్యాకము, తెలికపిండి.

కిత. వి. దేవతార్పణముకై కళ్లమున నొకదెసను బోసెడుమూఁడుదోసిళ్లధాన్యరాశి. (శ. ర.)

కితవము. సం. వి. అ. పుం.దుత్తూరము,ఉమ్మెత్త£.

కితవుఁడు. సం. విశ. (అ. ఆ. అ.) ౧. వంచకుఁడు, మోసగాఁడు. ౨. ఖలుఁడు, దుష్టుఁడు. ౩. ఉన్మత్తుఁడు,పిచ్చివాఁడు. వి. అ. పుం. జూదరి.

కిత్తనార. వి. చాఁగనార.

కిత్తలి. వి. (క. కిత్తళె. తు. కిత్తలి) కిచ్చిలి£. (బ్రా)

కిత్రి=కిత్తు. (శ. ర, చి. ని.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. అలికనేత్రముకిత్తి యాఁరజ్యమానమై యొప్ప
లసందుల నిప్పు లుమిసె. హర. ౭. ౭౯.

కిత్తు. వి. (ప్రా-క. త. కిచ్చు.) అగ్గి, నిప్పు.

సీ. నీటిబిడ్డఁడు కిత్తు నిప్పు...సాం.ని. దేవ.౧౨.
వేంక. దేవ. ౧౮. ఆం. భా. ౧. ౮౯.

కిదుకు. అ. క్రి. మూలుగు.

సీ. మేల్కొన్న తెఱఁగున మెల్లనఁ గను విచ్చి
క్రేఁగంటఁ జూచుచుఁ గిదికి నీల్గి. భాగ.
౧౦ పూ. ౨౨౫.

క. నిదురించినశిశు వాఁకొని,కిదుకుచుఁ జను గో
రికెరలి కిసలయవిలస, న్మృదుచక్రచాపరే
ఖా,స్పదపదమునఁ దన్నె నొక్కబండిన్
దండిన్. భాగ. ౧౦ పూ. ౨౫౦.

ద్వి. వత్తు నేనును నన్ను వదలక తిగిచి, యెత్తు
కొమ్మనుచుఁ బెల్లెసఁగు దైన్యమునఁ, గిదు
కుచుఁ జిన్ని కెంగేలఁ బైకొంగుఁ, గదియిం
చి బుడిబుడికన్నీరు చెచ్చి. ద్వి. హరిశ్చ.
పూ. ౨౩౮౨ పం.

కినియు¹. స. క్రి. అ. క్రి.(క. కినిసు). ౧. కోపించు.

గీ. అనిన ధృతరాష్ట్రుఁ డాపగాతనయు భక్తి,నను
నయించి రాధేయునిఁ గినిసి ప్రియము, దోఁ
పఁ దా నిట్టు లనియె...భార. ఉద్యో. ౧.
౨౫౫.

ఉ. అత్తఱి భీష్మముఖ్యు లగునచ్చటివృద్ధజనంబు
లెల్ల నో,రెత్తక యూరకుండిరి మహీశ్వరు
చిత్త మెఱుంగ కున్కఁ దా,నొత్తి కుమారు
లం గినియ నోపఁడ ... భార. ఉద్యో. ౧.
౩౮౬.

చ. అనిమిషనాథ మున్ బదరికాశ్రమతాపస
పంక్తిముందటన్,గినిసి ప్రతిజ్ఞ చేసి రణకే
ళికి నప్పుడ పోవువాఁడనై, పనివడి నేఁద
లంచితి సుపర్ణుని...ఉ. హరి. ౧. ౧౩౭.

చ...భవ, త్తనయుఁడు గంధసింధురవితానము పై
నడరించి భీమసే,నుని గినియించె...భార.
ద్రో. ౧. ౩౧౦.

సీ. కినిసి బిడౌజుఁ డాగ్నేయాస్త్ర మడరింప నది
శార్ఙ్గి తేజంబునందు డించె. పారి. ౫. ౩౦. వ
రాహ. ౧౧. ౧౦.

౨. ద్వేషించు.

గీ. అఖిలవిషయానభిస్నేహుఁ డగుచు శుభము,
నొంది మురియక యశుభంబు నొంది కినియ,
కుండు నెవ్వాఁడు సమత నప్పండితుండు,
సంస్థితప్రజ్ఞుఁ డగు సూరిజనవరేణ్య. సీతా
రా. ౩. ౧౮౨.

శ్లో. యస్సర్వత్రానభిస్నేహస్తత్తత్ప్రాప్య శుభా
శుభమ్, నాభినన్దతి నద్వేష్టి తస్య ప్రజ్ఞా ప్ర
తిష్ఠితా. గీత. ౨. ౫౭.

జ: కింక, కినుక¹,కినుకకాఁడు,కినుపు,కినువడు.

కినియు². స. క్రి. సమీపించు. (ప్రా, శ. ర.)

గీ. కినిసి పాణినాళీకంబు సోనుపుటయును,నంత
లోఁబడ కదియు మోహప్రకటన,మాని త
న్ననిచినయతిమానతుంగ,తరు నెనసి తోన
గ్రహణగోచరతఁ దొఱఁగె.హ.న. ౨. ౮౭.
(నలపక్షమున)

జ: కినుక².

కినుక¹(న్క–)=కింక.

వి. (కోపము, అలుక, కనలు)

చ. కినుక మనంబునం గదిరి క్రీడి పితామహు
విల్లు ప్రేల్మిడిం, దునిమి...భార. విరా. ౫.
౧౭౬.

గీ. అనిన విని కిన్కఁ బూనినయలఁతినగవు, చె
లువు మొగమున కొకక్రొత్తపోలు పొనర్పఁ,
బుండరీకాక్షుఁ డగు చెల్లఁ బోయి యప్పు,
డరుణకమలాక్షుఁ డగుచు మురాంతకుండు.
భార. ఉద్యో. ౩. ౩౬౮.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ...కినుక యనంగను గిన్క యనఁగ...గీ...త
వరుఁ గోప,ము...ఆం. భా. ౧. ౧౩౫.

కినుక². వి. (√కినియు²) అఱ్ఱాడుట.

చ...అవ్వికచపంకజలోచన పాంథ యిందు ర,
మ్మనుటయు నిల్లు చేకొనెద వద్దిర మత్పతి వ
చ్చువేళ నీ,కినుకలు సాగ విచ్చుట జగే యన
నాతఁడు భీతచిత్తుఁడై. శుక.౩.౧౯౬.(చూ.
౧౯౫.)

కినుకకాఁడు. విశ. (√కినుక¹) కోపము గలవాఁడు, కోపశీలుఁడు. (శ. ర.)

కినుపు. వి. (√కినియు¹) కోపము.

క. అని సామంతులపంతపుఁ,బెనుగాడ్పులఁ దరత
రంబు పెరిఁగెడునసురే,శునికినుపుఁగడలి మొ
రసెనో, యనఁ దగి ప్రస్థానభేరి యంతట
మ్రోసెన్. కవిక. ౨. ౧౪౩.కాశీ.౪.౧౪౭.

కినువ(న్వ)డు. అ. క్రి. (కినుపు + పడు) కోపపడు.

క. జన్నములు సేయునెడఁ బ,క్వాన్నంబులు
గుడుచు చుండు మధిపతి నిన్నున్, జన్నియ
విడిచె రణముతటి, మిన్నక కినువడక పొమ్ము
మీగృహమునకున్. భార. విరా. ౪.౨౧౭.

చ. జనకునిఁ గన్నఁ గిన్వడుదు సభ్యుల బంధులఁ
గాంచినం గడున్, గనలుదుఁ దల్లిదిక్కునను
గౌరవబుద్ధి యొకింత లేదు నా,కు... హరి.
పూ. ౯. ౭౧.

కిన్నర. సం. వి.ఆ.స్త్రీ.ఒకజాతివీణె. (విల్యమ్సు.)

ఉ...మే,ల్కిన్నరఁ జెంతఁ జేరి యొకకిన్నర
కంఠి యొసంగ నయ్యెడన్. చంద్రికా. ౨.
౯౫.

కిన్నరకంఠ. సం. వి. ఆ. స్త్రీ=కిన్నకంఠి.

కిన్నరకంఠి. సం. వి. ఈ. స్త్రీ-కిన్నరులకంఠస్వరమువంటికంఠస్వరము గలది-మధురకంఠముగల స్త్రీ; స్త్రీ.

శ్లో. కిమిదం కిన్నరకంఠి సుప్యతే. సం. రఘు.
౭. ౬౪.

కిన్నరము. సం. వి. అ. న. భారతాదివర్షములలో నొకటి.

కిన్నరి. సం. వి. ఈ. స్త్రీ. ౧. వీణాభేదము. (కే.ని, నై. ని.) ౨. కిన్నరస్త్రీ.

సీ. తతవాదకసమీరహతకిన్నరీరుతుల్ కిన్నరీరు
తులు నేకీభవించె. వసు. ౧. ౧౪౯.

కిన్నరుఁడు. సం. వి. అ. పుం. ౧. నరముఖమును అశ్వశరీరమును గలదేవయోనివిశేషము.

శ్లో. బింబోష్ఠం బహుమనుతే తురంగవక్త్ర,శ్చుం
బంతం ముఖమిహకిన్నరం ప్రియాయాః.శిశు.
౪. ౩౭.

౨. దేవయోనివిశేషము.

శ్లో. గంధర్వకింపూరుషకిన్నరా జగుః. సం.భాగ.
౭. ౨౦. ౨౦.

కిన్నరేశుఁడు. సం. వి. అ. పుం. కుబేరుఁడు.

కిన్నెర. వి. (సం. కిన్నరా) వీణావిశేషము.

(సరస్వతీవర్ణనము.) సీ. శృంగారకుసుమంబు
చిన్నిచుక్కలరాజు పసిఁడికిన్నెరవీణ పలు
కుఁదోడు. నైష. ౧. ౫.

సీ. వదరుపల్కులు గాక తుది సాటివచ్చునే కి
న్నెరకాయ లీచన్నుఁగవకు.హంస.౧.౨౧౦.

కిప్యము. సం. వి. అ. పుం. పురీషమున పుట్టుక్రిమి భేదము.

కిమిచ్ఛకుఁడు. సం. విశ. (అ. చ్ఛకా. అ)-భోజనాదిసమయములందు-ఏమికావలెను ఏమికావలెను అని అడుగువాఁడు.

శ్లో. సుమనోమోదకై రత్నైర్హిరణ్యేన చ భూ
రిణా,గోభిర్వస్త్రైశ్చ రాజేంద్ర వివిధైశ్చ కిమి
చ్ఛకైః. సం. భార. శాం. ౩౮.౧౮.(కిమిచ్ఛ
సి కిమిచ్ఛసి ఇతి పృచ్ఛద్భిః-వ్యాఖ్యా.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కిముకా(ఖా)బు. వి. (హిం.కంఖ్వాబ్) బంగారు పువ్వులతోఁ గాని వెండిపువ్వులతోఁ గాని కుట్టినవిలువ గలయొకవిధమైనపట్టుబట్ట.

చ. కళుకుఁబసిండికట్న పుజగాపయి తాణి మెఱుం
గుఁగండెపూ,వులకిముకాబుజంటిహారువున్
బడఁగొట్టువెడందపావడన్ ... మల్లుపు. ౪.
౧౭.

సీ. పులితోలుసరిగపూవులహెచ్చుకిముఖాబు గొ
ప్పతమాసుగా నొప్పఁజేసి. పార్వ. ౫. ౧౪౯.

కిముడు. విశే. కొంచెము, అల్పము.

సీ. సైకంబు కొంచెము సన్నంబు తోడెము చి
ఱు కిము డనదు లే చిఱుత లేఁత. గీ. కొద్ది
యన్ను వనంగను గొఱలు నల్ప,ము... ఆం.
భా. ౩. ౧౬.

కిమ్మను. మి. అ. క్రి - ప్రశ్న వేయు - నోరెత్తు, మాటాడు. (దీనికి వ్యతిరేకమందే ప్రయోగము.)

సీ. కళలు వెచ్చము గాని కలువనెచ్చెలికానిము
రువుఁ గిమ్మననీని మోమువాని. సారంగ. ౩.
౧౦౭.

ఉ...ఇందుబింబమున్, గిమ్మననీదు మోము...
మనుచ. ౩. ౬.(ఇట ఔపమ్యవాచకము.)

కిమ్మీరము. సం. విశే. (అ. ఆ. అ.) చిత్రవర్ణము గలది, నానావర్ణములు కలది. వి. అ. పుం. ౧. చిత్రవర్ణము. ౨. నాగరంగము, నారింజ‡.

కిమ్మీరుఁడు. సం. వి. అ. పుం. ఒకానొక రాక్షసుఁడు. (వీఁడు భీముని చే హతుఁ డయ్యెను.)

కిమ్ము=ఇమ్ము^{1}. (౧. అర్థము. చూ.) ప్రీతి.

ఉ. కమ్మనిజున్ను మంచినెయి గట్టిది మీఁగడ
తోఁ బెరుంగు చొ,క్కమ్మగుజున్నుఁ బాలు
చిలుకన్ మిసి దీసినవెన్నముద్ద వె,చ్చమ్ముల కై
దునాల్గుదివసాలకు మాడలముల్లె లిమ్మెయిం,
గిమ్ములఁ దెచ్చి యిచ్చు రతికిం బతిమాలుచుఁ
బల్చు నిచ్చలున్. హంస. ౨. ౧౧౧.

కియాహము. సం.వి.అ.పుం.ఎఱ్ఱగుఱ్ఱము.(వై.ని.)

కియ్య. వి. (కిందు+య) అక్షరముక్రింద వ్రాయు యకారము.

గీ...కియ్య యనఁగ, నడరును యకారనామం
బు...ఆం. భా. ౨. ౧౭౮.

కియ్యవడి=కియ్య. వి. అక్షరము క్రిందియకారము. (శ. ర.)

కిరకము. సం. వి. అ. పుం. పందిపిల్ల.

కిరకుఁడు. సం. వి. అ. పుం. లేఖకుఁడు, లేకరి. (వాచ.)

కిరడు. వి. బెస్తలు సవారి మోయునపుడు నడచునడకలలో నొకటి. ప్రబంధ. ౬౦౫.

కిరణమాలి. సం. వి. న్. పుం. సూర్యుఁడు.

కిరణము. సం. వి. అ. పుం. మయూఖము, వెలుఁగు.

కిరత్. సం. శత్రు. ౧. కప్పుచున్న. ౨. చిమ్ముచున్న, చల్లుచున్న. ౩. హింసించుచున్న.

కిరము. సం. విశే. (అ. ఆ. అ.) విక్షేపకము, చల్లునది. వి. అ. పుం. ౧. పంది. ౨. విష్ఠాదులు విసర్జించు ప్రదేశము, మఱుఁగుదొడ్డి.

కిరాటిక. సం. వి. ఆ. స్త్రీ. శారిక, గోరువంక.

కిరాటుఁడు. సం. వి. అ. పుం. ౧. వైశ్యుఁడు, కోమటి. ౨. మ్లేచ్ఛుఁడు.

శ్లో...ద్వౌ తు కిరాటస్స్యాన్మ్లేచ్ఛే వణిజి చాపి.
(కే. ని.)

కిరాతకము. సం. వి. అ. పుం. నేలవేము‡.

కిరాతతిక్తము. సం. వి. అ. పుం. నేలవేము‡.

కిరాతము. సం. వి. అ. పుం. ౧. ఒకానొక దేశము. ౨. ఒకజాతిచేఁప. ౩. భూనింబము, నేలవేము‡.

కిరాతి. సం. వి. ఇ. స్త్రీ. గంగ. ఈ. స్త్రీ. ౧. కిరాత

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

స్త్రీ, బోయత. ౨. కుంటెనకత్తె. ౩. దుర్గ. ౪. గంగ.

కిరాతిని. సం. వి. ఈ. స్త్రీ. జటామాంసికీ.

కిరాతుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) పొట్టివాఁడు. వి. అ. పుం. ౧. నెమిలిపించెము ధరించి యడవి యందు తిరిగెడిబోయ, ఎఱుకు. ౨. మ్లేచ్ఛుఁడు.

కిరి. సం. వి. ఇ. పుం. ౧-నేలను త్రవ్వునది-పంది. ౨-నీళ్లను చిమ్మునది-మేఘము. స్త్రీ. అటని, ధను ష్కోటి (వై. ని.)

కిరీటము. సం. వి. అ. పుం. న. మకుటము, రాజు లు తలను దాల్చు భూషణవిశేషము.

సా: కిరీటముపెట్టినతలకు సుళ్లడుగ నేల.

క. చెలులార మీదువిద్యా,విలసనములమహిమ
నేఁడు వింతగఁ జూడన్,వలెనె కిరీటము వె
ట్టిన,తలకున్ సుళ్లడుగఁ బోవఁ దగునే
యెందున్. వాల్మీకి. ౩. ౬౭.

కిరీటి. సం. విశే. (న్. నీ. న్.) కిరీటము దాల్చిన వాఁడు. వి. న్. పుం. ౧. ఏనుఁగుయొక్క దంత మూలము. (వై. ని.) ౨. అర్జునుఁడు.

కిరీటిక. సం. వి. ఆ. స్త్రీ. జీవక మనెడిగంధద్రవ్య ముకీ.

కిరీటిపచ్చ. వి. (కిరీటి+పచ్చ-కిరీటిశబ్దము గారు డశబ్దభవము అని శ.ర.) గరుడపచ్చ, మరకతము.

సీ. గోమేదకంబులకుట్టిమంబులతోఁ గిరీటిపచ్చ
లవితర్దికలతోడ. వరాహ. ౪. ౧౧౧. ద్వి.పర
మ. ౩. ౨౪౪ ప.

కిరుదెస. వి. (సం. గృధ్రసీ.) రొండియందు కలుగు నొకవాతరోగము.

సీ. గృధ్రసి పేరగుఁ గిరుదెస యనఁగను...ఆం.
భా. ౨. ౧౨౬.

కిరుసు. వి. (త. కిరుచు.) ఇరుప్రక్కల వాయి గలి గి వాట మగునొకవిధమైనకత్తి.

గీ. అనుచుఁ జెల్వపుఁ జెంగల్వయరిదికిరుసు, దు
రుసుమాస్టీని బదరి యయ్యరుసుపట్టి,గురుసు
మదోత్సనుని దూఱి గరుసు మీఱి, పేరెము
లు వాఱెడుమరుత్కుమారు ననియె.కువల.
౪. ౩౧. (చెంగల్వయరిదికిరుసుదురుసుమా
స్టీఁడు= చెంగల్వకత్తిగాఁగల మొనగాఁడు,
మన్మథుఁడు.)

గీ. విరహినెత్తుట జొత్తిల్లుకిరుసు లనఁగ, నరుణత
రుణప్రవాళంబు లచటచటఁ, గ్రమ్మ బు
తురాజు నిండోలగంబుచేసె, మదనసేనాధి
పత్యసంపదలఁ బొదలి. కార్తిక. ౪.౫౬౭.

కిరుసుఁగత్తి=కిరుసు. కళా. ౭. ౧౨.

కిరుసుఁగైదువు=కిరుసు. చంద్రా. ౨. ౭౫.

కిర్మి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. ౧. పలాలము, గింజలేని వరిపోఁచ, మో. ౨. గృహము. ౩. స్వర్ణపుత్త్రిక, బంగారుబొమ్మ (మే.ని.)

కిర్మీరత్వక్కు-(చము). సం. వి. చ్. పుం. నాగరంగము, నారింజకీ.

కిర్మీరము. సం=కిమ్మీరము.

కిర్మీరితము. సం. విశే. (అ. ఆ. అ.) చిత్రవర్ణము గలదిగాఁ జేయఁబడినది.

కిర్మీరుఁడు. సం. వి. అ. పుం=కిమ్మీరుఁడు.(వాచ)

కిఱుకిఱు. వి. రథనేమిధ్వన్యనుకరణము. (శ.ర.)

కిఱు1=కిఱ్ఱు. (చూ)

జ: కిఱుఁ జెప్పు.

కిఱు2=చిఱు. విశే. (క. కిఱు) అల్పము. (దీనికి వ్యస్తప్రయోగము లేదు.)

సీ. నూఁగారు వొదలుమేనులతోడ నెరకునై కి
ఱుకూఁత లిడ నాలకింప లేదు. వేం. పంచ.
౧. ౨౪౭.

ద్వి... మోవి, కెందలిరాకుమైఁ గిఱునవ్వు నెఱ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఝ. ద్వి. పరమ. ౨. ౭౮ పా. ౧౪ పం. (చి. ని.పా.)

కిఱుఁజెప్పు = కిఱ్ఱుఁజెప్పు. వి. (కిఱు^{1} + చెప్పు.) కిఱ్ఱుమని ధ్వనిచేయు చెప్పు.

మ. తతి నాక్రాంతసమస్తలోక బలిదైత్యధ్వంసి యో దేవ నీ, యఱకా లుద్ధతి రాహుమండలము బ్రహ్మాండంబుతో నొత్తినం, గుఱుగుఱ్ఱం చెడసంది బిట్టొఱలునఘోరాహి నీయంఘ్రికిన్, గిఱుఁజెప్పైనవిధంబు నామనములోఁ గీలించినట్లయ్యెడున్. నైష. ౭. ౧౨౪. చెన్న. ౩. ౩౧.

కిఱుకు = కిఱ్ఱు. వి. చెప్పులు మున్నగువానిధ్వని కనుకరణము.

ద్వి. కిఱుకుఁజెప్పులు...అ. మ. క. ౧. ౮౯పా. ౧౬ పం.

క. అన విని వా రిది యగు నని, చనుటయు నానాఁటిరేయి శయ్యపయి న్నా,ధుని ప్రక్కనుండి తమి రేఁ,గినఁ జిత్తిని చనియెఁ దలుపు గిఱు కనకుండన్. శుక. ౨. ౧౨౮.

కిఱుదు. విశ. (క. కిఱుదు) న్యూనము, తక్కువ.

గీ. ఒకట నుదయాద్రి కస్తాద్రి కొక్కజంగ, దాఁటఁ జాలియుఁ గిఱుదుగా దాఁటి యోడె, దానవుఁడు...దశా. ౭. ౧౮.

చ. యతివరులార నీలనిషధాద్రులు తక్కినవర్షభూధర, ప్రతతులలోన మిక్కిలియుఁ బ్రస్తుతి గన్నవి లక్షయోజనా, యతములు వీనిఁ గూర్చి కిఱుదైనవి చాఁపున హేమకూటప, ర్వతమును మంచుఁగొండయును ద్వాదశవింశతియోజనంబులన్. వరాహ. ౧౦. ౧౦౭.

జ: కిఱుదుకట్లు.

కిఱుదుకట్లు. వి. బ. (√ కిఱుదు) కుమ్మరవాఁడు కుండలపై చేయునొకవిధమైనపని. హంస. ౪. ౧౩.

కిఱ్ఱు. వి. చెప్పులు మున్నగువానిధ్వని కనుకరణము. (వృత్తియందు వికల్పముగా ద్విత్వలోపము– చూ. కిఱుఁజెప్పు, కిఱ్ఱుఁజెప్పు.)

సీ. నిద్దమా కుచ్చులయుద్దాలు గిఱ్ఱని మ్రోయఁగా నుల్లాసమునఁ జెలంగి. ద్వా. ౧౦. ౭౩.

గీ. పాదములఁ గిఱ్ఱుకిఱ్ఱని పలుకుచుండు కుచ్చు లుద్దాలు...హంస. ౩. ౯౦. శుక. ౩. ౮౪౩.

గీ. గమనజవమున నుఱ్ఱాడుకావ డదరి, కిఱ్ఱుకిఱ్ఱని భుజమునఁ గేళి సల్ప. హంస. ౧. ౧౬౨.

సీ. తలుపు కిఱ్ఱనకుండ...కాశీ. ౮. ౧౦౯.

జ: కిఱ్ఱుఁజెప్పు, కిఱ్ఱుఁబాగాలు, కిఱ్ఱుగానుఁగత్రిప్పుళ్లు.

కిఱ్ఱుఁజెప్పు = కిఱుఁజెప్పు. (కిఱ్ఱు + చెప్పు)

ఇట్లే:- కిఱ్ఱుమెట్టు. (శ.ర.)

కిఱ్ఱుఁబాగాలు. వి. బ. (కిఱ్ఱు + పాగాలు) కిఱ్ఱుపావుకోళ్లు. వైజ. ౨. ౮౪.

కిఱ్ఱుగానుఁగత్రిప్పుళ్లు. వి. బ. (కిఱ్ఱు + గానుఁగ + త్రిప్పుళ్లు.) బాలక్రీడావిశేషము.

సీ. గచ్చకాయలు కిఱ్ఱుగానుఁగత్రిప్పుళ్లు గుఱ్ఱపెక్కుడు మంటిగూండ్లు...హంస. ౩. ౧౮౫.

కిలకించితము. సం. వి. అ. న. (కిల = అలీకేన. కిం = ఈషత్. చితం = రచితం. కల్ప) స్త్రీలశృంగారచేష్టావిశేషము, అభీష్టతమసంగమమువలని యుబ్బాచేఁ గలుగు స్మితాదులకూడిక.

శ్లో. స్మితశుష్కరుదిత హసితత్రాసక్రోధశ్రమాదీనామ్, సాంకర్యం కిలకించితమభీష్టతమసంగమాదిజాద్ధర్షాత్. సా. ద. ౩. ౧౦౧.

కిలకిల = కిలాకిల. వి. (క. కిలకిలా) నవ్వుట మున్నగువానియందగుధ్వని కనుకరణము. (ఇది 'కిల' కు ఆమ్రేడితరూపము.)

క. కలువలు కిలకిల నవ్వెన్. సారంగ. ౨. ౧౫౨.

చ...బల్, సకినలకూఁకలన్ గిలకిల న్నగుమోహనశయ్య నున్నెడన్...వసు. ౫. ౬౮.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. వలసినయెడకుఁ గమ్మలు వ్రాయువ్రాయసంబులవారిగంటాలకిలకిలలును. కువల. ౨.౧౧౦.

చ...గ్రక్కున బాహువు లప్పళించుచున్,గిలకిల నార్చుచున్ జెలఁగి కేరుచు...ఉ. రా. ౮.౧౩౦.

సీ. చెలఁగుచుఁ గిలకిలల్ గులుకుకోవెలలకు...యయా. ౪. ౧౫, ౫. ౭౧.

జ: కిలకిలమను, కిలకిలలాడు, కిలకొట్టు, కిలారించు, కిలారుచు.

కిలకిల. సం. వి. ఆ. స్త్రీ. ౧. హర్షధ్వని. ౨. వీరుని సింహనాదము.

కిలకిలమను=కిలకిలలాడు. (కిలకిల+అను-వా)

కిలకిలలాడు. అ. క్రి. (కిలకిలలు+ఆడు) కిలకిలమనిధ్వని చేయు.

చ...సారెసారెకుం,గిలకిలలాడుచు న్నిగులఁ గేకలు గొట్టుచు రింతె కాని...నీలా. ౨. ౭౧.

చ...దీనితోఁ,గిలకిలలాడుచున్ మదనకేళిఁ బెనంగెడిభాగ్య మెన్నఁడో.మృ.వి.౨.౬౨.

కిలకొట్టు. అ. క్రి. (కిలకిల+కొట్టు.) కిలకిలధ్వని చేయు.

ద్వి. చెలికత్తెయలపించుఁ జేరఁ జీరుచును, గిలకొట్టి యంతలోఁ గేరి నవ్వుచును. ద్వి. పరమ. ౨. ౫ా పా. ౧౪ పం.

సీ...కిలకొట్టి నవ్వి నవ్వాలయఁజేసి. చంద్రా. ౨. ౫. ఘటికా. ౨. ౧౧౪.

కిలము. సం. వి. అ. పుం. ఆట, క్రీడ.

కిలరము=కిలారము. వి. పసువులమంద.

వ... శ్రీభీమేశ్వరమహాదేవరకిలరమున చామియబోయువంటియయు ... కొమ్మబోలతల్లియయు బెరసినబోలవసమునం బెట్టిన ఎడ్లు ౫౦... ద.శా. ౪. ౧౦౧౨.

వ. ... శ్రీభీమేశ్వరమహాదేవరకిలరమున...బెట్టిన ఇన్నఎడ్లు౫౦ ...ద.శా. ౪.౧౦౧౮.

కిలాకిల=కిలకిల.

(నవ్వుటయం దగుధ్వని కనుకరణము.)

మ ... గౌరీకాంత సారెం గిలా,కిల నవ్వ న్మదమొందుదంతిముఖునిం గీర్తించి నర్తించెదన్. కువల. ౧. ౮.

చ... నలకూబరుఁ డేమి నేరమే, పలుకవె యంచు బొమ్మచెయి వట్టిన రంభ నగుం గిలాకిలన్. దశా. ౧. ౭౫.

కిలాటము. సం. వి. అ. పుం. ఇగురఁ గాఁగి గడ్డకట్టినపాలు.

కిలాటి. సం. వి. న్. పుం. వెదురు. ఈ. స్త్రీ=కిలాటము.

కిలాతము. వి. గుజ్జము.

ఉ. విన్నన నేఁగుతామరలవిందు కిలాతపునీడలెప్పుడున్, వెన్నెలరాచతాలఁ గని వెళ్లక నీళ్ల మునింగి యున్న వీ,మన్ను లటంచుఁ జెంచెతలు మాటికి నమ్ముల నేసి నాటమిన్, మిన్నక సిగ్గునం గదలి మెల్లనఁ బోవుదురిండ్లపట్లకున్. యయా. ౨. ౩౯.

కిలారము=కిలరము, కీలరము, కీలరు, కీలారము. వి. పసువులమంద.

సీ...అడరు గోవు,లమ్ము మంద యనఁ గిలారమ్మునా...ఆం.భా. ౨.౨౬౧. ద.శా.౪.౧౦౧౦.

జ: కిలారి.

కిలారి=కీలారి. వి. (కిలారము+ఇ) గొల్లవాఁడు.

సీ...గోపాలకుం'డొప్ప గొల్లవాఁడు, గొల్లఁడు కీలారి గొల్ల కిలారి పసులగాపరి యనంగ... ఆం. భా. ౨. ౨౬౧.

కిలారించు=కిలారుచు. అ. క్రి. (√ కిలకిల)౧. కిలకిలమనిధ్వని చేయు. (శ.ర.)౨. బొబ్బరించు.

వ...పండ్లు గొఱుకుచు నార్భటించుచుం గిలారించుచు దక్షిణోత్తరసముద్రంబు లుప్పొంగి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఘోషించుచు వచ్చుభంగిఁ బోరు మండ ... వేం. మా. ౩. ౮౨.

కిలారుమే(ర్చు)=కిలారించే.

(బొబ్బరించు)

ఉ.సింగము గాలివెంబడిన చేరి కురంగముఁ బట్టునట్లు చంద్రాంగదు జీవముల్ గొని కిలార్చెద బెట్టుగ నిన్నుఁ దీర్చెదన్.చంద్రా.౬.౧౦౨.

సీ. దేవతల్ డయ్యంగ దిక్కులు వ్రయ్యంగ నప్పటప్పటికిఁ గిలార్చుకొనుచు ... ఉ. రా. ౬. ౧౨౦.

కిలాసఘ్నము. సం. వి. అ. పుం-కిలాసరోగమును పోఁగొట్టునది-ఆఁగాకరకీ.

కిలాసము. సం.వి.అ.న. క్షుద్రకుష్ఠరోగము,సోబె.

కిలాసి. సం. విశే. (న్. నీ. న్.) సిధ్మలుఁడు, సోబె రోగము గలవాఁడు.

కిలింజకము. సం=కిలింజము.

కిలింజము. సం. వి. అ. పుం. ౧. చాఁప,కటము. ౨.కాశాదిరజ్జువు,అల్లు మున్నగువానితో పేనిన త్రాడు. ౩. సూక్ష్మదారువు. (త్రి. ని.)

కిలిమము. సం. వి. అ. న. దేవదారువుకీ.

కిలు(ల)ము=చిలుము.(బ్రౌ,వా-క.కిలుబు,కిలబు.)

కిల్బిషము. సం. వి. అ. న. ౧. పాపము. ౨. అపరాధము, తప్పు. ౩. రోగము. (హేమ.ని.)

కిల్లా. వి. (హిం. ఖిల్లా. క. కిల్లె.) కోట.

శా.లామాఖానుకుమంద మొక్కఁరుఁడె కిల్లా లెల్ల లగ్గల్ గొనెన్. రంగా. ౨. ౮౮.

క.హల్లా సేయుదు బొబ్బిలి,కిల్లా తజ్జయము నీకుఁ గీల్కొల్పుదు...రంగా. ౨. ౫౮.

కిల్లాకు. వి.(కిల్లా+ఆకు? కిల్ల+ఆకు.శ.ర-త. కిళ్లాక్కు.) ఖండపత్రిక, చీటి, పుర్కోణి; ఆజ్ఞాపత్రము.

సీ...కిల్లాకు చీటి,యన ఖండపత్రిక యలరుచు... ఆం. భా. ౨. ౧౭౭.

ఉ...మనువంశచంద్రుకిల్లాకునఁ బంపు సేతురు మహామహీసురాసురలోకపాలకుల్. ఉ. హరిశ్చ. ౮. ౨౧౭.

సీ. మడుపులు చుట్టి యేర్పడఁగ గోరులు వెట్టిలలి మీటు మరునికిల్లాకు లనుచు. శశాం. ౨. ౭౬.

క. ముల్లోకంబుల నేలుదు, బల్లిదుఁడను గింకరులు సుపర్వులు నాకుం,గిల్లాకుపంపు సేయన్. రామా. ౫. ౧౬౬.

కిల్లి. వి. మల్లబంధవిశేషము, ముప్పదిరెండువిన్నాణములలో నొకటి, ఒకవిధమైన జెట్టిపట్టు.

సీ...సరిబిత్తరము కిల్లి. గీ. చాగు సమసీసము తడకాల్ సందుసీస, మంజమెడపట్టు నాఁగఁ జెన్నలరుచుండు, ముప్పదియు రెండువిన్నాణములకుఁ బేళ్లు. ఆం. భా. ౨. ౨౦౯.('కిర్లి' బ్రౌ, శ.ర. పా.)

వ...చేవయుఁ గందనంబును గిల్లియుఁ దుట్టును బరిపోటును...మల్లుపు.౩.౬౯. ప్రబంధ.౬౭.

కివకివ. వి. కోకిల పావురము మున్నగుపక్షులధ్వని కనుకరణము.

వ...కివకివఁ గూయు కోయిలలయూరజంబులకును...కువల. ౧. ౧౬.

సీ. కిచకొట్టు బకదారికివకివల్ చెవిఁ గుల్కు... శుక. ౧. ౨౧౮.

కివ్వ్. అ. క్రి. మడియు, చచ్చు. (బ్రౌ)

కిశ(స)రము. సం. వి.అ.పుం.న. సుగంధద్రవ్యభేదము.

కిశోరము. సం. వి. అ. పుం. ౧. గుఱ్ఱపుపిల్ల;శిశువు, శాబకము. (ఉదా:- సింహకిశోరము, మార్జాల కిశోరము.) ౨. తైలపర్ణియనుఓషధికీ.

కిశోరుఁడు. సం. విశే. (అ. ఈ. అ.) పదునొకండేడ్లకు పదునైదేండ్లకు నడుమనుండువయసు కలవాఁడు. (వాచ.) వి. అ. పుం. సూర్యుఁడు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కిష్కింధ. సం. వి. ఆ. స్త్రీ. వానరరాజధాని.

కిష్కుపర్వము. సం. వి. న్. న- కిష్కువు ఎడము గలకణుపులు గలది-౧. చెఱకుఀ. ౨. వెదురుఀ. ౩. పోటగళము, కిక్కసకసవుఀ.

కిష్కువు. సం. విణ.(ఉ.)కుత్సితుఁడు.వి.ఉ.పుం. స్త్రీ. ౧. జేన, వితస్తి. ౨. నలువదిరెం డంగుళములకొలఁది. ౩.మూర. ౪. ప్రకోష్ఠము,ముంజేయి. (మే. ని, వై. ని.)

కిసమస. వి. వ్యథ, బాధ.

క. గుసగుసలువోయి వలపుల,కిసమస లని తెలిసి రసికకిసలయపాణుల్, బిసకిసలకుసుమవిసరము,వెస మసలక తెచ్చి శిశిరవిధిలాలస లై. విజ. వి. ౩. ౩౬.

కిసరు. వి. (క. కిసరు.) దృష్టిదోషము.

చ.కిసలయపాణి లేఁతనునుఁగెంజిగురాకు మెఱుంగుమోవికిన్, గిసరు దొలంగిపో వలసి కేళివనాంతరలక్ష్మి బోటియై,మసిఁ జిటిబొట్టుపెట్టె వనుమాడ్కిఁ దదాననవాససంపదన్, భసలకిశోరకంబు గనుపట్టెడు నల్లదె పల్లవాధరా. రాజ. చ. ౨. ౧౪౪.

ద్వి. ఎన్నిక శాస్త్రంబు లింతియ కాని, యన్నిశాస్త్రములు రావా మీకు ననుచుఁ, జదివింప వచ్చినశాస్త్రుల నెల్లఁ, జదివింపఁగాఁ జూచి సతియును బతియుఁ,గిసరు దాఁకకయుండఁ గించిత్తు నొసల,మసిబొట్టుఁ బెట్టి ముమ్మాఱుఁ దూపాడువ. ప్రభు. ౨. ౪౨పా. ౨౩ పం.

కన్కిసరు=ఒకరికలిమిని చూచి సహింపలేమి, చూపోపమి.

క. ఒసఁగి రగస్త్యార్ఘ్యములం, గొసరి జను ల్వార్ధినీరు గ్రోలితి పీనీర్, ససికై మా కిమ్మని కన్కిస రుడుగం గావ నప్పగించెడుమాడ్కిన్. ఆము.౪.౧౬౯.

కిస(శ)లము. సం. వి. అ.న. పల్లవము,చిగురాకు. (త్రి.ని.)

కిస(శ)లయము. సం=కిసలము.

కిసాలము. సం. వి. అ. న=కిసలయము.

సీ. తరుణారుణాంశుబంధురరసాలకిసాలపటలి వక్షఃకౌస్తుభంబు గాఁగ. ఇందు. ౨. ౪౨.

కిసాలు. వి. నవ్వుటయం దగుధ్వని కనుకరణము. (బ్రా)

సీ. కానుపై నలరారునూనూఁగునూఁగారు ననుఁ గస్తురిరేఖ యనుచుఁ దుడుచుఁ,దరుణులలో నాటతమిఁ గిసాలున నవ్వి చెలి చల్లువిరు లని చేతు లొడ్డు. మృ. వి. ౧. ౫.

కిసిమిసి. వి. (హిం. కిష్మిష్) లఘుద్రాక్షఀ.

వ...తిన్న నిసురపొన్న గున్నలనీడలజాడలఁ గిసిమిసితీవలత్రోవల నెత్తమ్మికొలంకులకెలంకుల వచ్చివచ్చి... మృ.వి. ౨. ౯౯.

కిసుక. వి. (సం. కృషిః) కృషి, సేద్యము.

సీ...కృషిసంజ్ఞ మీఱుఁ గిసుక దుక్కి యన... ఆం.భా. ౨.౨౩౩. (ప్రమాణాంతరము కనఁబడలేదు.)

కీ

కీఁచే. వి. (కోఁతులు మున్నగువాని) ధ్వని కనుకరణము.(దీనికి ఆమ్రేడితరూపము 'కీఁచుకీఁచు')

చ...వేదనన్, వనచరకాంత బెట్టులికి నాథుని కౌఁగిలి వాసి కీఁచుకీఁ,చని కడు బమ్మరించు చు...భోజరా. ౯. ౫౪.

జ: కీఁచుబిళ్ల, కీఁచుబుఱ్ఱ, కీఁచురాయి.

కీఁచేబిళ్ల. వి. (√కీఁచే.) అదిమినపుడు కీఁచుకీఁచనునట్లు లోపల ఇల్లుపెట్టి కుట్టిన బటువుతలగడ. (శ. ర.)

కీఁచేబుఱ్ఱ(అ). వి. (√కీఁచే)అదిమినప్పుడు కీఁచుకీఁ చని ధ్వని చేయుతలగడ.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చ... గిలుకుచప్పరకోళ్లమంచపుహాళహాళులును చెలివక్కె ఱెక్కదూది మెత్తలో నత్తమిల్లు కీఁచుబుఱ్ఱలకూఁతలును... రాధికా. ౪.౯౬.

౨. బాల్యక్రీడావిశేషము.

సీ... గిలకలు చిటికలు కీఁచుబుఱ్ఱలు... గీ. అకటయగచాట్లప్రాఁత నై యాడుకొనుచు.హంస. ౩. ౧౪౬.

కీఁచేరాయి. వి. (√కీఁచే). ఝిల్లి, ఇలకోడి, చిమ్మట.(బ్రౌ,వా.)

కీఁచేలాడు. అ. క్రి. (కీఁచేలు + ఆడు.) వాదులాడు, కలహించు. (బ్రౌ.)

(వ్యవ) అత్తకోడండ్రు ఇద్దఱును ఎప్పుడును కీఁచులాడుకొనుచుందురు.

కీకటము. సం. వి. అ. పుం. ౧. దేశవిశేషము. ౨. గుఱ్ఱము.

కీకటుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నిర్ధనుఁడు, లేద. ౨. అతిలోభి, పిసినిగొట్టు.

కీకశుఁడు. సం. వి. అ. పుం. చండాలుఁడు, మాలవాఁడు.

కీకసము. సం. విణ. (అ. ఆ. అ.) కఠినము. వి. అ. పుం. నులిపురుగు. న. అస్థి, ఎముక.

కీకసాస్యము. సం. వి. అ. పుం. పక్షి.

(ఇట్లే: కీకసముఖము, మొ.)

కీచకము. సం. వి. అ. పుం. బొంగువెదురు, గాలి పోసికొని మ్రోఁగెడివెదురుక.

కీచకుఁడు. సం.వి. అ.పుం. సింహబలుఁడు. (వీఁడు విరాటుని బావమఱఁది. భీమునిచే చంపఁబడెను.)

కీటకము. సం. విణ. (అ. ఆ. అ.) కఠినము, నిష్ఠురము. వి. అ. పుం. క్రిమి.

కీటకుఁడు. సం. వి. అ. పుం. మాగధుఁడు, వంశవీర్యాదులను స్తోత్రముచేసి జీవించువాఁడు.

కీటఘ్నము. సం. వి. అ. పుం-పురుగులను చంపునది-గంధకము.

కీటజ. సం. వి. ఆ. స్త్రీ. ౧. లాక్ష, లక్క. ౨. మాచికాయ.

కీటజము. సం. వి. అ. న-క్రిమికోశోద్భవము-పట్టు, కౌశేయము.

కీటపాదిక. సం వి. ఆ. స్త్రీ. హంసపదిక.

కీటమణి. సం. వి. ఇ. పుం. ఖద్యోతము, మిడుఁగురుఁబురుగు. (వాచ.)

కీటమాత. సం. వి. ఋ. స్త్రీ. హంసపదిక.

కీటమారి. సం. వి. ఈ. స్త్రీ. హంసపదిక.

కీటము. సం. వి. అ. పుం. పురుగు. విణ. అ. పుం. నీచము. (చూ. ఋషభము.)

ఉదా: పక్షికీటము, ద్విపకీటము, మొ.

కీటరాజము. సం. వి. అ. పుం. పృథుకంఠము, కుమ్మరపురుగు.

కీటు. వి. గోడ పెట్టునప్పుడు ఒకతడవ వేయుమట్టిముద్దలవరుస, మట్టిగోడయొక్క ఖండము.

(కిరాతుఁడు రాజుతో నన్నమాట) సీ. కీటు దిద్దెడుచోటఁ గేవలమృగనాభి మనుముద్దసరి సుమ్ము మనుజనాథ... రా. వి. ౩. ౪౦.

కీడాడు. స. క్రి.(కీడు+ఆడు) నిందించు,దూఱు.

మ...నను దోర్లీలాసమగ్రుండ నై,యనిలో నిల్వఁగ లేనినీ విటులు కీడాడంగ నర్హుండవే. భార.కర్ణ. ౩. ౮౬.

ఆ...గురునిఁ గీ,డాడుటయ వధించు టగుటఁ జేసి. భార. కర్ణ. ౩. ౧౦౦. (ప్రాఁతప్రతి పా.) మనుచ. ౪. ౮౯.

కీడు. వి. (బ. కీడులు, కీళులు, కీళ్లు-క. కీట్. త. కీళ్. తు.కీడ్.) ౧. అశుభము.

క. కర్మములు మేలు నిచ్చును,గర్మంబులు కీడు నిచ్చు...భాగ. ౧౦. పూ. ౩౨.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సా: కీ డెంచి మే లెంచు మన్నాఁడు.

౨. అకార్యము, దుష్కృత్యము.

గీ. అడవి గోవులకై కాల్చు టధ్వరమునఁ, బసువుఁ జంపుటయును... కీడులు గావు వత్స. భార. శాం. ౧. ౩౦౨.

(చంద్రమతిని తెగవ్రేయ వలసివపుడు హరిశ్చంద్రుఁ డనుమాట) ద్వి...నాకేలు సాఁగ, దీకీడుఁ గావింప నిది తప్పత్రోవ, యేక్రియ గల దింక నేమి సేయుదును. ద్వి. హరిశ్చ. ఉ. ౨౩౫ పా. ౨౪౬౮ పం.

౩. నాశము; చేటు, హాని.

క. మనుసహితు లైన మునులం, గనుఁగొని యమ్మాను గరము గారవమున ని,ట్లనుఁ బ్రశయంబునకీడునఁ, జనకుండఁగ మీరు రక్ష సలిపితిఁ గరుణన్. భార.ఆర.౪.౨౩౧.

తరువోజ... మీఁదు పరికింపకున్నఁ గీడ్పాటిల్లకున్నె. భార. స్త్రీ. ౨. ౫౯.

గీ. ఇంత పల్దు వాద మీకాకి యొక్కటి, యొక్క రాతి రిచట నున్నమాత్రఁ, గీడు సేరు ననుచుఁ గీనువగొట్టుట, యిద్ది వెఱపు గాక యెఱుక యగునె. కేయూర. ౩. ౪౧.

౪. అపకారము, సెబ్బర, చెడుగు.

సీ. పూజానమస్కారములకుఁ బాత్రములు బ్రాహ్మణులు వారలకుఁ గీడాచరించి, వాసవుండును జెడు...భార. అను. ౫. ౩౩౬.

మ. గురుభీష్మాదులు సూచుచుండ సభ మీకుం గీడు నాఁ డట్లు ను,ష్కరులై చేసిరి యంత సేసియును బశ్చాత్తాపముం బొంద నో,పరు ...భార. ఉద్యో. ౩. ౩౬.

౫. తప్పు, నేరము, అపరాధము.

గీ. కృష్ణ కృష్ణ యనంత యేకీడు లేదు, వీరిదెస వెఱ్ఱులై వీరు తారు తమకుఁ, దీర్ప రానియీ పెనుఁజిచ్చుఁ దెచ్చుకొనిరి, కరుణ నీవి ప్రవర్యులఁ గావ వలయు. నృసిం. ౪. ౧౧౯. పాండు. ౫. ౨౧౯.

౬. కసటు, మాలిన్యము.

గీ. తామ్ర మాదిగఁ గలయట్టిధాతుచయముఁ, గొలిమి నిడి యూఁదఁ గీడెల్లఁ బోలియునట్లు, ప్రాణపవననిగ్రహమునఁ గ్రాఁగిపోవు, వనఘ యింద్రియజనితదోషాదు లెల్ల. మార్క. ౩. ౩౧౫.

౭. పాపము, దురితము.

సీ. అధ్యాత్మవిధులచే నడఁగనిదురితంబు దానము శ్చేసినఁ బోనికీడు. వి. పు. ౩. ౧౩౫.

క. అది పాపము దానికి నా,మది నెప్పుడు వగతు విమలమానస యక్కీ,డు దొలంగునట్లుగా స,త్పదార్థదానములు సేయు తాత్పర్యమునన్. భార. అశ్వ. ౧. ౧౫౩.

విణ. ౧. దుష్టము, చెడ్డది.

క. తొమ్మిది-చిల్లులబొందిన్, గ్రమ్మెడుమలములను గీడుకంపులుఁ జెడుఁ బు,ణ్యమ్ము గలుగఁ బ్రాతస్స్నా,న మ్మెప్పుడుఁ జేయుఁబుధజనంబుల కెల్లన్. విజ్ఞా.ఆచా. ౪౮.(కీడుకంపు = దుర్వాసన.)

ఉ. అక్కట ధర్మనందనునియాస్యమునం దొకనాఁడుఁ గీడుప, ల్కొక్కఁడు లేదు... భార. ఉద్యో. ౨. ౬౩.

౨. అధమము, తక్కువది.

సీ... సక్తుప్రస్థనలఘుధర్మంబు నేమియుఁ బోలదీయశ్వమేధ మనిన. గీ...నీ వేమిట నిష్టాధ్వ,రంబుఁ గీ డంటి చెప్పుము ప్రస్ఫుటముగ. భార. అశ్వ. ౪. ౨౧౯.

ద్వి. త్రిపురారిఁ గొల్వనిద్విజముఖ్యుఁ డైన,శ్వపచాధములకంటెఁ జాలంగఁ గీడు. బస. ప్ర. ౭. ౨౯౬ పం. కు. సం. ౩. ౨౫౧.

౩. హానికరము, అనర్థకరము.

(భీష్ముఁడు అర్జునునితో అన్నమాట) ఉ...నీవం నివైరము గీ డని చెప్పఁ జెప్ప నీ,కారవరాజు మానఁడు... భార. భీష్మ. ౩. ౪౩౩.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శా...కోమలి యోర్వలేక వలవంతం బద్మినీజా
తికిం,గీడౌనుగ్రశిఖామణిం బలికె నత్కిణా
నులాపంబులన్. వసు. ౪. ౨౬.

గీ. సురలయాఁకటికూడు మ్రుచ్చులకుఁ గీడు,రి
క్కలకు ఱేఁడు వెలుఁగులయిక్కజోడు.క
విజ. ౩. ౭౯. దశా. ౨.౧౧౪.

౪. అనర్హము, అనుచితము, తగనిది.

గీ. కాన సత్క్షత్రియులకు భైక్షంబు కీడు. ఆము.
౩. ౬౨.

జ: కీడాడు,కీడుపడు,కీడుపలుచు,కీడుపాటు,
కీడ్వెట్టు.

కీడుప(వ,డ్ప,డ్వ)డు. అ.క్రి.(కీడు+పడు) ౧. తక్కువపడు, లొజ్జగు.

క.తనకు నెడ రైవతతి మా,లనికం బెం గీడువడు
నలజ్జత నది వా,సినయపుడ మఱచి కుజనుఁ
డు,దనుఁ బట్టపురాజుగాఁగఁ దలఁచు మన
మునన్. కేయూర. ౩. ౨౮. (కీడువడు:-తక్కువ యని యనుకొను అని భావము.)

క...భీమునకు నం,దొలుఁ గీడ్పడఁ దొడఁగి రు
ద్ధతులు రాజసుతుల్. భార. ఆది. ౫.౧౬౪.

౨. వశమగు, లొంగు.

(భగవద్వర్ణన) మ...కాలంబుఁ గర్మంబు నా,త
నికిం గీడ్వడియుండుఁ గావున నచింత్యం
బుల్ తదాకారముల్. హరి. ఉ. ౯. ౯౨.

౩. దైన్యమునొందు.

సీ. మనమున భీష్ముఁడిట్లని వితర్కించుఁ బాండ
వుల నాయొక్కవింటన కడంగి, గెలువనే
వీరికిఁ గృష్ణుండు ప్రాపు గాకున్న నింకది
యట్టు లుండనిమ్ము, కృష్ణుఁ దోడుగఁ గొని కీ
డ్పడి వీరలు వచ్చినఁ జెప్పితి వధవిధంబు.
భార. భీష్మ. ౩. ౩౯౬.

౪. అణఁగు, డాఁగు.

ఉ. బాహులచాయయున్ గమనభంగియు నర్జు
నునట్ల దీన సం,దేహము లే దితండు తన తేజ
ము డాఁపఁగ మత్స్యభూమిభృ,ద్గేహమునం
దుఁ జేడి యనఁ గీడ్పడి యుండెనొ కాక
యీకురు,వ్యూహముతోడికయ్యమున కొం
డొకరుం డిటు లొంటి వచ్చునే. భార. వి
రా. ౪. ౭౬.

౫. ఓడు, పరాజితుఁడగు.

సీ. ఉమరోమరాజితో నొరసి కీడ్పడినచందము
న భూపాహులు తలలు వంప. వరాహ. ౬.
౪౬.

౬. చిన్నఁబోవు.

క. నకులసహదేవనయశా,స్త్రకళావేదిత్వమునకు
జను లనురాగా,ధికులై మిమ్ముం గొనియా,
టకు నాతఁడు మనసు గీడ్పడం జింతిల్లున్.
భార. శాం. ౧. ౧౭.

౭. క్రుంగు.

చ. కినిసితి నేని యిద్ధరణిఁ గీడ్పడఁ ద్రొక్కుదు
నంఘ్రులన్ దివం,బును దిశలుం బగుల్తు...
హరి. పూ. ౫. ౯౦.

౮. చచ్చు, నశించు.

శా. స్వర్ఘంటాపథసీమ నిల్చి యమరుల్ సంతో
ష మందన్ మహో,నిర్ఘాతోగ్రరఘూత్తమా
స్త్రనిహతి న్నికేటికిన్ గీడ్వడన్, దీర్ఘక్రోధ
ము మాని మానిని ధరిత్రీపుత్రి నిమ్మా...రా
మా. ౭. ౨౦౩.

కీడుప(డ్ప)ఱు(ఱ)చే. స. క్రి. (√ కీడుపడు) కీడుపడఁజేయు.

(లొంగఁదీయు.)

గీ.అట్లు వచ్చునాగదఁ గని యచటియోధు,లలికి
తమతమమీఁదన యడరు ననియుఁ, దలఁచి
యొదిఁగిరి రారాజుఁ దలఁపరైరి,ప్రాణభయ
మెట్టివారిఁ గీడ్పఱుపకున్నె. భార. భీష్మ.
౩. ౫౮.

(పోఁగొట్టు.)

ద్వి. తెరువులు దొలఁగించి ధృతులు గీడ్పఱచి.
ద్వి. హరిశ్చ. పూ. ౧౬౬౦ పం.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. పట్టెనామంబుఁ గీడ్పఱచి నూతనవిభూతిని
త్రిపుండ్రంబులు దీర్పవచ్చు. శుక.౩.౮౯.
(ఇట 'తుడిచివేయు' అని భావము.)

(అణఁచు, అణఁగఁద్రొక్కు.)

క. వెఱపింపఁ బోయి వెఱచిన, తెఱఁగునఁ దా
వేఁడికొనఁ బతి న్వెనుకొనియెం, దెఱవ తన
యల్క కడుఁ గీ,డ్పఱచి విజృంభించువిరహ
పరితాపము చేన్. ప్రభా. ౫. ౧౪౨.

క. శరనిధినినాదనిభ మగు, పురఘోషము గీడుప
ఱచి పొలుపుగఁ గడు న,ప్పురవరమునను మ
హీసుర, వరవేదాధ్యయనరవ మవారిత మ
య్యెన్.భార.ఆది.౮.౭౫.(ప్రాఁతప్రతిపా.)

(-స్త్రీని- చెఱచు.)

చ. చెఱగొనిపోయి యాత్మపురిఁ జేర్చి దశాననుఁ
డేసరేఁగి కీ,డ్పఱచినసీతఁ దెచ్చుకొని భా
వజు త్రిక్కుల కొగ్గి యెగ్గుసి,గ్గెఱుఁగక కూ
డినాఁ డినకులేశ్వరుఁ డక్కట క్షత్త్రధర్మ
ముల్, మఱచెనొ యంచు నన్నుఁ బ్రజ మా
టికి దూఱెడు నేమి దెల్పుదున్. ఉ. రా.
౬. ౨౧౦.

కీడుపా(డ్పా)టు. వి. (√కీడుపడు) కీడుపడుట.

(తక్కువతనము, హైన్యము.)

క. మేలొనరింపఁగ దొరకొను, మేలిమి గలచా
య కీడు మెయికొని చేయున్, లోలత్వరహి
త చాయకుఁ,జాలం గీడ్పాటు వొలయుచం
దము వచ్చున్. భార. శాం. ౫. ౪౧౫.

(కష్టము, శ్రమము.)

చ.ఇది గడుముద్దరాలు పను లేమియుఁ జేయఁగ
నేర దెంతయున్,మృదు వొక కీడుపాటునకు
మేకొనఁ జాలదు...భార. విరా. ౧. ౧౦౩.

(ఓటు, అపజయము.)

క. దనుజులకు మేలుచేయును, ననిమిషులకుఁ గీ
డుపాటు నగుచుండుట నె,మ్మనమున నూ
హించి తలఁకి,ధనదుండు దొలంగె నా త్తఱి
యుం దానున్. హరి. ఉ. ౧౦. ౧౪౬. (మే
లు+చే+ఉను=గెలుపును.)

(చేటు, హాని.)

మ. క్రియ గోల్పోయి తపంబు పెద్దఱికమున్ గీ
డ్పాటునం బొంది య,న్వయముం గంది క
లంగి ... నిన్ భక్తైకరక్షాస్ఫుర,ద్దయు దేవే
శు నుపాశ్రయించితిమి...హరి.ఉ.౪.౮౦.

(దైన్యము.)

సీ. ఎలుఁగు గద్గదికఁ దొట్రిల నేడ్చు విడు మని
ప్రార్థించు మాటఁ గీడ్పాటు దోఁప. భార.వి
రా. ౪. ౮౦.

(పరాభవము, అవమానము.)

శా. గంగానందనుఁ డాది గాఁగఁ గురుసంఘం
బెల్ల సంగ్రామధా,త్రిం గూలెం బతి యొ
క్కరుండుఁ బటుకాంతేయప్రతాపంబు పే,
ర్మిం గీడ్పాటున కోర్చి పాఱె విధి నామేఁ
బ్రాణముల్ నిల్పె...భార. శల్య. ౨. ౨౧.

(అశుభము.)

గీ. చేటు చేట్పాటు గీడ్పాటు చెట్ట కీడు, నేగి
చెడిది సిలుగు నాఁగఁ జెలఁగు నశుభ,ము...
ఆం. భా. ౧. ౯౯.

కీడేరము. సం. వి. అ. పుం. తండులీయశాకము, చి
త్రికూరకీ.

కీడ్వె(డుపె)ట్టు. స. క్రి. (కీడు+పెట్టు)=కీడ్ప
ఱుచు.

(తక్కువఁజేయు, అధఃకరించు)

సీ. విక్రమక్రమమున వివ్వచ్చుతోఁ బ్రతివెట్టి
న బలిమిఁ గీడ్వెట్టువాఁడు. దశకు. ౧. ౭౫.

కీత. విణ. (క. కీతు=చిన్నముక్క.)తక్కువ,నికృ
ష్టము. (ఉదా:-కీతనేల, కీతకుంచము.)

కీదృక్కు. సం. విణ. (శ్) ఎటువంటిది.

కీదృశము. సం.విణ. (అ.ఈ.అ.)=కీదృక్కు.

కీనము. సం.వి.అ.న. మాంసము. (వై.ని.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కీనాశము. సం. వి. అ. పుం. ౧. వానరము, కోఁతి. ౨. అగ్ని.

కీనాశుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కర్షకుఁడు, దున్నెడువాఁడు. ౨. పిసినిగొట్టు, లోభి. ౩. భృతకుఁడు, కూలివాఁడు. (శే. ని.) ౪. రహస్యముగాఁ జంపెడువాఁడు. ౫. కృతఘ్నుఁడు. ౬. క్షుద్రుఁడు. వి. అ. పుం. ౧. రాక్షసుఁడు. ౨. యముఁడు.

కీరకము. సం. వి. అ. పుం. ౧. వృక్షవిశేషము. ౨. చిలుకపిల్ల.

కీరకుఁడు. సం. వి. అ. పుం. క్షపణకుఁడు, బౌద్ధసన్న్యాసి. (విల్యమ్సు.)

కీరము. సం. వి. అ. పుం. చిలుక. బ. కాశ్మీర దేశము.

కీరితి. వి. (సం. కీర్తిః.) యశము.

సీ. ఎవనికీరితి కుభృద్ధవకుభృద్ధరబుధకరిసైంధవస
మిద్ధహరిణరుచిర, ము...హంస. ౧. ౧౫.

కీరేష్టము. సం. వి. అ. పుం—చిలుకలకుఁ బ్రియమైనది—౧. మామిడి కీ. ౨. ఆఖోటవృక్షము, కొండగోఁగు కీ. ౩. జలమధూకము, నీటియిప్ప కీ.

కీర్ణము. సం. :విణ. (అ. ఆ. అ) ౧. ఆచ్ఛన్నము, కప్పఁబడినది. ౨. విక్షిప్తము, చిమ్మఁబడినది. ౩. హింసితము, నొప్పింపఁబడినది. ౪. చెదరినది.

కీర్ణి. సం. వి. ఇ. స్త్రీ. ౧. విక్షేపము, చిమ్ముట. ౨. చెదరుట. ౩. కప్పుట. ౪. హింసించుట.

కీర్తకుఁడు. సం. విణ. (అ. ర్తికా. అ.) కీర్తించువాఁడు.

కీర్తన. సం. వి. ఆ. స్త్రీ. ౧. కథనము, చెప్పుట. ౨. పొగడిక. ౩. యశస్సు, కీర్తి.

కీర్తనము. సం. వి. అ. న. ౧. కథనము, చెప్పుట. ౨. స్తుతి, పొగడిక.

కీర్తనీయము. సం. విణ. (అ. ఆ. అ.) కీర్తింపఁదగినది.

కీర్తయత్. సం. శత్రృ. కీర్తించుచున్న.

కీర్తయిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ)=కీర్తకుఁడు.

కీర్తి. సం. వి. ఇ. స్త్రీ. ౧. ఖ్యాతి. ౨. ప్రసాదము, అనుగ్రహము. ౩. నైర్మల్యము, తేట. ౪. కర్దమము, బురద. ౫. విస్తారము, విరివి. ౬. దీప్తి, జిగి. ౭. ధ్వని. ౮. కథనము, చెప్పుట.

కీర్తించే. సం. స. క్రి. స్తుతించు, పొగడు.

గీ. చెలులు పగతురు నెవ్వని చెలితనంబు, కలిత
నంబుఁ గీర్తింతురు కడఁగి యెపుడు, నట్టిపు
త్రునిచే సుగుణాఢ్యులార, పుత్రవంతుఁడు
నాఁ బెంపుఁ బొందుఁ దండ్రి. మార్క. ౨.
౨౬౮.

కీర్తితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. చెప్పఁబడినది. ౨. స్తుతింపఁబడినది. ౩. ఖ్యాతము, ఖ్యాతినొందినది.

కీర్తితవ్యము. సం=కీర్తనీయము.

కీర్తిభాక్కు(జుఁడు). సం. విణ. (జ్). ఖ్యాతినొందినవాఁడు. వి. జ్. పుం. ద్రోణుఁడు. (కల్ప)

కీర్తిశేషము. సం. విణ. (అ. ఆ. అ)—కీర్తియేశేషముగా కలది—మరణించినది. వి. అ. పుం. మరణము. (కల్ప.)

కీర్త్యమానుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) కీర్తింపఁబడుచున్నవాఁడు.

కీర్త్యము. సం=కీర్తనీయము.

కీర్యమాణము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. చిమ్మఁబడుచున్నది. ౨. హింసింపఁబడుచున్నది.

కీల. సం. వి. ఆ. స్త్రీ=కీలము.

కీలక. సం. వి. అ. పుం. ప్రభవాదిసంవత్సరములలో నొకటి.

కీలకము. వి. కీలు, మర్మము. (శర, వా)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కీలకము. సం.వి.అ.పుం. ౧. స్తంభము. ౨. పసులఁగట్టెడుకొయ్య, గుంజ. ౩. విస్ఫోటము, పొక్కు. (వై.ని.) ౪. మంత్రాంగములలో నొకటి. (మంత్రాంగములు మూఁడు:-బీజము,శక్తి, కీలకము.) ౫. చీల.

కీలకుఁడు. సం. విణ. (అ.లికా.అ.) కీలించువాఁడు.

కీలత్. సం.శత్రు. కీలించుచున్న.

కీలనము. సం.వి.అ.న. కీలించుట.

కీలనీయము. సం=కీలితవ్యము.

కీలము. సం.వి.అ.పుం. ౧.మంట,అగ్నిశిఖ.౨.కఫోణి, మోఁచేయి. ౩. మేకు, గసిక, శంకువు. ౪. స్తంభము. ౫. లేశము. ౬. బాహువు, చేయి.

కీలరము=కిలారము.

సీ. అమరారి తనపేరియచ్చులు వెట్టించి సురధేనుసమితిఁ గీలరముసేసె. కు. సం. ౪. ౩౬౮. (కీలరముచేయు=మందగాఁజేయు.)

కీలరి. విణ.(కీలు+అరి) కీ లెఱిఁగినవాఁడు.(శ.ర.)

కీలరు=కిలారము.

ద్వి. కీలరుఁ బొడగాంచి కినియుచు దొడ్డి,పలుగాఁడి నిడి...బస.పు. ౮.౭౧౫ పం.

కీలరువాఁడు=కీలారి, పసులకాపరి.

ద్వి. ఏలేసు కేతయ్య కీలరువాఁడో, మోళిగమారయ్య మూలబండరువో. పండితా. పురా. ౧౫౬ పా.

కీలారము=కిలారము. వి.(సం.కీలాలః=పసువు. క. కీలార.) పసువులమంద.

గీ. నాఁటె మందారతరువులు తోఁటలందు, వలఁతిసురభులఁ గీలారములకు నిచ్చె. భీమ. ౫. ౭౮.

క. ఆరా జొకనాఁ డా కీ,లారముపసిఁ జూడవచ్చి లావణ్యతను,శ్రీరుచుల నొప్పి సింహకి,శోరము క్రియ నున్న క్రేపుఁ జూచి ముదమునన్. భోజరా. ౬. ౩౧౩.

జ: కీలారి.

కీలారి=కిలారి. వి. (కీలారము+ఇ) గొల్లవాఁడు.

సీ. ... గోపాలకుం డొప్ప గొల్లవాఁడు, గొల్లఁడు కీలారి గొల్ల కిలారి పసులకాపరి యనంగఁ జెలఁగుచుండు. ఆం. భా. ౨. ౨౬౧.

క. కీలారితనమునకు నేఁ,జాలుదు నని కొలిచి మత్స్యజనపాలుకడన్, మే లగునడవడిఁ దంత్రీ,పాలుం డను పేరితోడఁ బరఁగుదు నధిపా. భార. విరా. ౧. ౧౦౦.

సీ. కీలార్లు పెరుఁగునుం బాలు మందలనుండి వడి తెప్పు మాపుఁ గావడులఁ దేర. చంద్ర. ౨. ౧౧౫.

కీలాలజము. సం. వి. అ. న. మాంసము.

కీలాలపుఁడు. సం.వి.అ.పుం-రక్తముత్రాగువాఁడు. రాక్షసుఁడు.

కీలాలము. సం.వి.అ.పుం. పసువు. (కల్ప). న. ౧. నెత్తురు. ౨. నీళ్లు. ౩. అన్నము. ౪. అమృతము. (కే.ని.)

కీలి. సం. విణ. (న్. నీ. న్.) కీలించువాఁడు.

కీలించు. సం.స.క్రి.(ఇది 'కీల' అను సంస్కృతధాతువునుబట్టి తత్సమముగా గ్రహింపఁబడెను.కాని ఆం. భా.యయాతి. గ్రంథములలో నుండుటఁ బట్టి తెలుఁగుగా కూడ కనఁబడుచున్నది.) ౧.తగిలించు. (శ. ర.) ౨. పట్టుకొను.

వ. కుర్కురకుమారయుగళంబును...గళనిగళనియమితంబుగఁ గేలఁ గీలించి... పాండు.౩. ౭౯.

౩. కదియఁబట్టు, దగ్గఱగాఁ జేర్చు.

మ. కటిచేలంబు బిగించి పింఛమునఁ జక్కంగొప్పు బంధించి దో,స్తటసంస్ఫాలన మాచరించి చరణద్వంద్వంబుఁ గీలించి త,త్కుటశాఖాగ్రముమీఁదనుండి యుఱికెన్ గోపాల

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సింహంబు ది,క్తటముల్ మ్రోయ హ్రదంబు
లో గుభగుభధ్వానం బనూనంబుగన్.భాగ.
౧౦ పూ. ౬౩౭.

౪. ఘటిల్లఁజేయు, కూర్చు; పెట్టు.

సీ...కమ్మచెంగలువవిరుల,తో మాలె లలకలు దు
వ్వి...గీ...ధమ్మిల్లవలయంబునడుగునందుఁ,
గొంతసే పర్థిఁ గీలించి...ఆము. ౫. ౩౮.

సీ. ముత్యాలపేరులు మొగపుఁదీఁగెయు బన్న
సరములు గీలించె జాణ యోర్తు.యయా.౪.
౯౦.

సీ. కేళియందనురక్తిఁ గీలించుఁ గూర్మి నెచ్చెలి
కత్తెయనఁగ నేలలితగాత్రి. చం. రా. ౬.
౧౦.

గీ. పెట్టెఁ గీలించె నాఁగను వెలయుచుండు,నుం
చె ననుపల్కునకు...ఆం. భా. ౩. ౧౩౦.

క. ఆలలన యొక్కదినమునఁ, దాలవనంబునకుఁ
బోవఁ దమకించి తలం,గీలించె మధుఘటము
తన, నీలాలకబంధమునకు నెఱపుగ నెసఁ
గన్. సురా. ౩౩.

కీలిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ)=కీలకుఁడు.

కీలితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. బద్ధము,కట్టఁబడినది. ౨. మేకు గొట్టి బిగింపఁబడినది; జాతకీలము, మేకులు గలది. ౩. శూలప్రోతము, కొఱత వేయఁబడినది. ౪. స్థాపితము, నాటఁబడినది. (స్తంభాది) వి. అ. న. బంధము.

కీలితవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) కీలింపఁదగినది.

కీలు. వి. (క. కీలు. త. కీల్.) ౧. సంధి, అతుకు; మర్మస్థానము.

ఉదా: వానికి కీళ్లు పడిపోయినవి. ఇది కీళ్లనొప్పులకు మంచిమందు.

సీ. సడలుఛత్రములు కీలెడలుగాత్రములు మ్ర
గ్గెడుకరములు తునిఁగెడుశిరములు..ఉ.రా.
౪. ౩౩౨.

ద్వి. కీళ్లెల్లఁ దప్పి మ్రగ్గినరథంబులును.రం.రా.
౪౨౨ పా. ౬ పం.

సీ. తేరిని మావులఁ దెగటార్చి మఱియును నెఱఁ
గీలు నో నేయ ... అచ్చ.రా.యు.౩౧౭.

౨. కీలకము, గుట్టు, కిటుకు, మర్మము.

వ. ఒక్కశాఖాగ్రంబు రెండుగాఁ జీరివైచి వా
ని నట్లు చీరి చంపు మని సంజ్ఞగాఁ జూపిన న
తండు నాకీలు దెలిసి యవక్రపరాక్రముం
డై మాగధుం బడఁ ద్రోచి... భాగ. ౧౦ ఉ.
౭౪౨.

క. లోకంబున నాకీటం, బాకైటభవైరి యెల్ల
యాత్మలకు నభీ,ష్టాకాంక్ష యొక్కచందమ,
యాకీ లెఱుఁగంగ వలదె హృదయములో
నన్. నైష. ౩. ౧౩౯.

౩. కపటచేష్ట.

సీ....కన్ననఁ గీలనఁ గపటచేష్ట. ఆం. శే.౫౫.

ఉ. కీలెలుఁగున్ ఘటించి పరికింపక పండుక
యుండి పల్కెయా,త్రాలసదుర్విచారులము
రాత్రి జనించిన నేఁడు తావకీ,నాలయమం
దు మే మిదె సుఖాప్తిని సుప్తి యొనర్చి రే
పుషః,కాలమునందుఁ బోయెదము కారుణికో
త్తమ పండనీయవే. హంస. ౪. ౨౩౪. (కీలె
లుఁగు=కృత్రిమస్వరము.)

౪. సీల.

క. మనపెద్దతోఁటలోనికిఁ, జని యయ్యెడ మె
లఁగఁ గీలు జరిగిన నచ్చో,టన పడియె నొ
క్కయందియ. దశకు. ౧౦. ౧౫౯, ౧౬౩.

౫. మర.

మ. ఒకమాణిక్యముబొమ్మ యొట్టినగకీలో జాఘు
వాజాలవ,ల్లిక బాగాల్ కపురంపుటాకుమ
డుపుల్...అందీయ నతండు... కైకొనియె
...విజ. వి. ౧. ౧౦౬.

౬. ఉపాయము.

క. విని నృపకన్యారత్నము, తనమదిఁ దలపోసి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చూచి దానికి నొకకీల్, గనియెను బుద్ధి చతుర్గుణ, మనుట సతులయందు నిశ్చితార్థ మనంగన్. భోజరా. ౯. ౧౦౩.

క. లాలనము సేయుచుందన, యాలయమున కెత్తికొని రయంబునఁ జని యే, కీలున నెవ్వరు నెఱుఁగం, జాలనియెడ డాఁచి దుఃఖిఁచాడ్పున నుండెన్. కేయూర. ౩. ౧౭౮.

౬. రీతి, విధము.

ఉ. కిన్నరకంఠి యొ ట్టిడినకీలునఁ గాశిపురంబునందు భి, క్షాన్నము లేదు నీయడుగులాన నిజంబుగ విన్నవించెదన్. కాశీ. ౬. ౧౬౮.

౭. ముడి.

(కృష్ణుఁడు) గీ. ఒకత వలువకీ లెడలించి యొర్తు కడకుఁ, గొనుచుఁ బోయి యుల్లాస మింపానరఁ గొఱలు. హరి. పూ. ౭. ౩౧.

౮. మ్రానులోనగువానిపై పూసెడియొకానొక ద్రవద్రవ్యము.

ఉదా: తాటిపట్టెలకు కీలుపూసినారా. (శ. ర.)

జ: కీలరి, కీలుఁగొప్పు, కీలుకత్తి, కీలుకాఁడు, కీలుకొను, కీలుకొలుపు, కీలుగంటు, కీలుచు, కీలుజడ, కీలుటోడ, కీలుబొమ్మ, కీలుబొమ్మరము, కీలుముడి.

కీలుఁగొ(గ్గొ)ప్పు. వి. (కీలు+కొప్పు) కేశబంధవిశేషము.

సీ. కీలుఁగొప్పు...నైష. ౭. ౧౧౨.

గీ. శ్రవణకహ్లారముకుళంబు జాఱకుండ, విరులకీల్గొప్పు వదిలి కైపెక్కకుండ, నెత్తె శృంగారకందుకం బెత్తినట్లు, కైటభారాతి మందరక్ష్మాధరంబు. హర. ౯. ౪౫.

సీ. సొగసుగాఁ బూదండ చొన్పినకీల్గొప్పు జాఱఁగా నొకచేత సరదుకొనుచు. వీథి. ౨౫.

కీలుకత్తి. వి. (కీలు+కత్తి) మరకత్తి, మడతకత్తి. (బ్రౌ.)

కీలుకాఁడు. వి. (√కీలు) మరత్రిప్పువాఁడు.

సీ. కీలుకాఁ డెడలింపఁ గడసినబొమ్మలకైవడిఁ బటుతురంగవ్రజంబు. గీ. వికటముగఁ ద్రెళ్లై...భార. ద్రో. ౩. ౯౨.

కీలుకొ(ల్కొ)ను. అ. క్రి. (కీలు+కొను) ౧. తగులుకొను, చిక్కుకొను, అంటియుండు.

క. తోలు దిగవిడిచి నాగము, లీలఁ బొలుచు మాడ్కిఁ గర్మలేపముఁ దనతోఁ, గీలుకొననీక వెలుఁగు ని, రాలంబనబోధఘనుఁడు... భార. శాం. ౪. ౩౫౭.

(ఆదివరాహవర్ణనము.) సీ. ఖురపుటంబునఁ గీలుకొని మేరుకుధరంబు మువ్వలోపలిజాతిమురువు వడయ. శివరా. ౧. ౯౧.

చ...చంచువునఁ గీల్కొనుచిల్వ ఖలీనమైతగన్. దశా. ౨. ౧౬౪.

౨. గ్రుచ్చుకొను, నాటు.

క. వాలిక మెఱుంగుఁదూపులు, నాళీకాసనుఁడు గినుక నారాయణుపైఁ, గీలుకొనఁ జేసి యార్చెను...శివరా. ౧. ౭౯.

గీ. బాహ్యమునఁ గొంత కొంత యభ్యంతరమునఁ, గీలుకొని యున్న మదనబాణాళివోలె. నైష. ౯. ౫.

౩. కూడుకొను, అతుకుకొను, కలిసికొను.

ఆ. సత్యతపునివ్రేలు సమిధలతోఁ గూడఁ, దెగినవిధము భస్మ మెగయువిధము, ధరణిఁ బడ్డతునుక తనుదానె కీల్కొన్న, విధముఁ దెలియ విన్నవించుటయును. వరాహ. ౧౨. ౨౮.

౪. ముడిపడు.

చ. జనితరతిత్వరం జెలులసన్నిధిఁ బయ్యెదయంటుభర్తపైఁ, గినిసి యదల్పుమై బొమలు గీల్కొనఁ జేసి...కవిక. ౪. ౧౬౯.

౫. ఒప్పు; ఉండు.

క. వైతాళికు లప్పుడు మృదు, గీతామృతవచనరచన గీలుకొన యశో, దాతనయు మేల్కొ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లుపఁ బ్రా,భాతికరమణీయరాగఫణితులు సెలఁగెన్. పారి. ౨. ౫౪.

గీ. మొలకచిగురులు మొగ్గలు పూలు తేనె,పింది
యల్ గాయలు ఫలంబు లెందు వనులఁ,గీలు
కొనెఁ బికభృంగముల్ కీరతతులు, మొద
లుగాఁ గల్గుద్విజరాజి ముదముఁ జెంద. ఇందు. ౨. ౪౧.

గీ. నృపతిచేతికి మీఁదుగా నెలఁతచేయి, గీలు
కొనఁజేసె నొకపేరఁటాలపడఁతి. నైష.౬.
౯౦, ౮. ౧౭౧.

కీలుకొ(ల్కొ)లుపు. స. క్రి. (√ కీలుకొను). కీలుకొనఁజేయు.

౧. లగ్నముచేయు, తగులుకొనఁజేయు; బంధించు.

శా...కౌతుకపరీతాలోకజాలంబులన్, బాలా
రత్నము కీలుకొల్పె ముద మొప్పన్ విశ్వ
భూపాలుపై. కావ్యా. ౪. ౫౭.

చ.కలికి యొకర్తు...కటిఁ బూని మేఖలా,వలయ
ము గీలుకొల్ప మఱివన్ ... రామా. ౪.
౧౪౮.

౨. నాటుకొనఁజేయు.

క. వాలికతూపులు మేనం,గీలుకొలిపి నొంప...
భార. కర్ణ. ౨. ౨౪౨. జై. భా. ౫.౧౮౦.

౩. పెట్టు; ఘటించు, కూర్చు.

గీ. ఒకతె ముంగరముత్తె మీ నొక్కయతివ,
యందుకొని కేలికెంజాయ నరుణమైనఁ,
గాంచి దాడిమబీజశంకను గరాగ్ర,కేళికా
కీరముఖమునఁగీలుకొల్పె.రామా.౪.౧౪౯.

సీ. కీలుగంటిది యేల పోలఁగా నునుఁగొప్పుఁ గీ
ల్కొల్పుకొమ్మంచు గీజుపోరు. శుక. ౨.
౪౫౬. నైష. ౫. ౨౪.

౪. నిలుపు.

గీ. అతనివామాంకమున రతి నావహించి, ప్రోల
నుడురాజు బుతురాజుఁ గీలుకొల్పి. వసు.
౩. ౧౬౯.

చ. గురువుల నాత్మఁ గీల్కొలిపి ఘోరతపోని
యమానుషక్తుఁడై...వరాహ. ౭. ౯౫.

౫. తాల్చు, వహించు.

సీ. పసిడిదిండి మెకపురక్కసితోలు మొలఁ జుట్టి
కేల ముమ్మొనవాలు గీలుకొలిపి. నీలా.౧.౧౩.

వ. త్రిశూలంబు కేలం గీలుకొల్పి. భీమ. ౫.౮.

౬. అమర్చు.

సీ. నీలికాసెలమీఁదఁ గీలుకొల్పినయట్టినెలవం
కకత్తులతళుకు లెసఁగ. చిత్రభా. ౩.౧౨౮.
చం. రా. ౬. ౩.

౭. కలిగించు.

శా. కీడొక్కింతయుఁ జెందనీక ప్రియము ల్గీ
ల్కొల్పుచున్ వచ్చెదన్...హరి. పూ. ౭.
౨౪౦.

క. హల్లాచేయుదు బొబ్బిలి, కిల్లా తజ్జయము
నీకుఁ గీల్కొల్పుదు...రంగా. ౨. ౫౪.

కీలుగం(ల్గం)టు. వి. (√ కీలు). కేశబంధవిశేషము, దూముడి, జాఱుముడి.

చ...కేశపా,శముఁ దడియొత్తికొంచుఁ గటిసం
ధి నటింపఁగఁ గీలుగంటు లం,దముగ నమర్చి
...కాశ. ౪. ౧౧౮.

సీ. వాల్గంటి కీల్గంటు వైచి వచ్చినచెల్వ జడ య
ల్లుకొనునాఁటిసౌరు జౌరు.విజ. వి. ౩. ౧౩.
ఆం. భా.౨.౧౪౫.

కీలుచు(ల్చు). స. క్రి. (√కీలు)=కీలించు.
(ధరించు, తాల్చు.)

(సిద్ధునివర్ణన) సీ. చిఱుత కెంజడలఁ గీల్చినజాతి
పటికంబు గళమున రుద్రాక్షకంఠమాల. వేం.
పంచ. ౪. ౧౦౧.

ద్వి. అసమానవదనచంద్రాంకురం బనఁగఁ, బసని
ముత్తియపుఁబాపటచేరు గీల్చి. ద్వి. పరమ.
౫. ౪౨౯ పా.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కీలుజే(ల్జె)డ. వి. (√కీలు) స్త్రీలు వేసికొనునొకవిధమైనజడ.

చ...నీదుహృదయేశుఁడు వచ్చె నటంచు విన్న
నెక్కుడునెన రొందఁ గీలుజడఁ గోసి నివా
ళి యొనర్పుము...శుక. ౨. ౨౩౨.

సీ...సత్యకీల్జడకుఁ బూసరులు చుట్టి. ఉ. రా.
౧. ౮౮.

కీలుటోడ. వి. (√కీలు). యంత్రములచే నడిచెడి పడవ, నౌకావిశేషము.

వ...తురంగంబులు తరంగంబులుగా ... పల్లకీ
లు కీలుటోడలుగాఁ బాలసముద్రంబు...తర
లివచ్చినట్లుండె. మృ.వి. ౩. ౮౩, ౩౭ పొ.

కీలుపడు. అ. క్రి. తగులు. (చూ. కీలుపఱచు-శ. ర.)

కీలుపఱ(ఱు)చే. స. క్రి. తగులఁజేయు.

గీ...యౌవనలీలావికాసహాస, హేలనాదులఁ జి
త్తంబు గీలుపఱచి. భాగ. ౫. ౧. ఆ. (శ.ర.)

కీలుబొ(ల్బొ)మ్మ. వి. (√కీలు.) మరబొమ్మ, జంత్రపుబొమ్మ.

చ. తెలిమగఱాలికంబములఁ దీరినబంగరుకీలు
బొమ్మ. ఉ. రా. ౧. ౩౧౭.

(రుక్మిణీవర్ణన.) సీ. హరినీలమణిమనోహరమంది
రస్తంభముల వినోదించుకీల్బొమ్మవోలె. ఉ.
హరి. ౨. ౭౩.

కీలుబొ(ల్బొ)మ్మరము. వి. (√కీలు.) మరబొంగరము.

సీ. కీల్బొమ్మరము జాలె గిఱ్ఱునఁ ద్రిమ్మరు తెఱఁ
గున...ప్రబంధ. ౧౦౯, ౧౧౧.

కీలుము(ల్ము)డి. వి. (√కీలు.) కీలుగంటు, జాఱుముడి.

సీ...కేశబంధము పేర్లు కీల్ముడి క్రొమ్ముడి కీలుగం
టు. గీ. నూనెముడి వెన్నుగంటన...సాం.
ని. మాన. ౧౮.

కీల్యమానము. సం. విణ. (అ. ఆ. అ.) కీలింపఁబడుచున్నది.

కీల్యము. సం=కీలితవ్యము.

కీశపర్ణము. సం. వి. అ. పుం. అపామార్గము, ఉత్తరేను [illegible].

కీశపర్ణి. సం. వి. ఈ. స్త్రీ=కీశపర్ణము.

కీశము. సం. విణ. (అ. ఆ. అ.) నగ్నము, దిస్సమొలది. వి. అ. పుం. కోఁతి.

కీశవల్లి. సం=కీశపర్ణి.

కీశుఁడు. సం. వి. అ. పుం. సూర్యుఁడు.

కీస. విణ. (క. కీసు.) తక్కువ, అల్పము.

ఉదా: కీసయరఁటి, కీసపాలు.

అవ్య. కొంచెము, కించిత్తు.

గీ. రత్నపుర మని గల దొకరాజధాని,కిన్నరా
ధీశు నగరికిఁ గీస వెలితి. శివరా. ౨. ౩.

గీ...సంధ్య వార్వనిబ్రాహ్మణుండు, కీస తక్కువ
శూద్రుండు కేవలంబు. కాశీ. ౫. ౨౧౮: రా
మా. ౩. ౧౩౯.

కీసర వి. తిత్తి లోనగువానిలోపలిపొర. (శ. ర.)

చ. ముదుకరుమాలుగుడ్డ భుజమూలమునం గడి
తంబు మీఁదఁ బ్రాఁ, తది యగుదుప్పటంబు
మొలఁ ద్రాసును గీసర యుండుతిత్తి సన్నది
నెలవంక నామము...హంస. ౮. ౧౫౬.

విణ. అల్పము. (ఉదా: కీసరపాలు, మొ-శ.ర.)

కు

కు=కి.౧.(చూ.)సంబంధసామాన్యమును దెలుపును. (ఈయర్థమున క్రియతో నన్వయ ముండదు.)

శా. నాకుం దమ్ముఁడు మీకు నెచ్చెలి ... హిర
ణ్యాత్ముండు... భాగ. ౭. ౩౦. (నాకు=నా
యొక్క.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౨. సంబంధవిశేషమును దెలుపును.

(క) స్వస్వామిభావసంబంధము.

ఉదా: నాకు పదివేలరథము లున్నవి.

(చ) అవయవావయవిభావసంబంధము.

ఉదా: అండజమునకు పక్షములు రెండు.

(ట) జన్యజనకభావసంబంధము

ఉ. ధన్యుల కాసుభద్రకు శతక్రతుపుత్రున కుద్భవించె స,మ్మాన్యయశుండు పుత్రుఁ డభిమన్యుఁడు...భార. ఆది. ౭. ౨౨౮.

(త) ద్వితీయార్థకము.

చ. చిరముగ బ్రహ్మకుం దపము సేసి యనంతుఁ డనంతధారణీ,భరగురుకార్యసక్తుఁ డయి... భార. ఆది. ౨. ౧౨౭. (బ్రహ్మకు=బ్రహ్మను గూర్చి, బ్రహ్మనుద్దేశించి)

(ప) తృతీయార్థకము.

క...ఆంధ్రకవితా,పితామహుఁడ వెవ్వ రీడు పేర్కొన నీకున్. మనుచ. ౧. ౧౪. (నీకు=నీతో.)

చ... దేవకీ,తనయుఁడు పారిజాతవసుధారుహముం దనరాజధానికిం,గొని చనఁ బూని యాతరువు కూఁకటివేళ్లకుఁ బెల్లగించి కై,కొని బలమున్ జలంబు నొడఁగూడఁగఁ బోవఁగనున్నయత్తఱిన్. వి. పు. ౭. ౧౨౪. (వేళ్లకు=వేళ్లతోఁ గూడ)

క. శాంతనవుఁడు భీష్ముండు ప్ర,శాంతుఁడు దత్క్రతువు సూచి సంతుష్టుండై, యంతకతనూజునకు ధృతి,మంతున కత్యంతధర్మమతికి ట్లనియెన్. భార.సభా. ౨. ౩. (తనూజునకు=తనూజునితో)

(వ్యవ) ఆచేను ఎండకు ఎండుచున్నది. (ఎండకు=ఎండచేత)

(గ) చతుర్థ్యర్థకము.

చ. కురువిభురాజసూయమునకున్ ధన మిచ్చిరి రాజు లెల్ల...భార. సభా. ౧. ౨౬౨.(రాజసూయమునకు=రాజసూయమునిమిత్తము.)

సీ. జాతినిద్దంపువజ్రాలకమ్మలడాలు గండపాండిమకుఁ గైదండ యొసఁగ. దశా. ౨. ౨౫౩.

(జ) పంచమ్యర్థకము.

క...నాక కాదీ,త్రిలోకముల కధికుఁ జూచితిమి యొకయెఱుకున్.భార.ఆది.౪.౨౩౯. (నాకు=నాకంటె.)

క. నన్ను మును పీవు గాచితి,నిన్నుం జెఱ కేను బాపి నిలిపితి నాకై,మున్ను గలకరుణ మఱవక, మన్నింపుము నాకు నంతమానము చాలున్. కేయూర. ౮. ౧౧౫. (చెఱకు=చెఱనుండి)

(డ) సప్తమ్యర్థకము.

శా. ఈపాండిత్యము నీకుఁ దక్క మఱి యెందేఁ గంటిమే...మనుచ. ౨. ౬౮. (నీకు=నీయందు.)

చ...కోమలి నీ కనురక్త...భార.ఆర.౨.౨౧౬. (నీకు=నీయెడల)

(ద) పైని, మీఁద.

క. గొఱియలపిండునకుఁ గవియుకోల్పులిక్రియ...భార. భీష్మ. ౧. ౨౯౬.

క. నీకడుపున జన్మించుట, నాకుం గొడుకయ్యె నితఁడు నాసుతునకు సు,శ్లోకా యలుగందగునే,నీకు...భార. శాం. ౪. ౮౫౮.

(బ) మాఱుగా, బదులుగా.

చ. కనకము ధేనువుల్ మణినికాయము లిచ్చెదనేమియైనఁ ద,క్కను మది కిష్ట మైనయది గోరుము గోవున కంచుఁ జేరి...భార. ఆను. ౨. ౮౨౯.

మఱికొన్నిప్రయోగవిశేషములు.

ఇంతకును వాఁడు వచ్చినఁ గదా పెండ్లి యగుట.

అంత కింత యైనది యింత కెంత కానున్నదో.

కు. సం. అవ్య.వృత్తియందు ఉండి పాపనిందాల్పాద్యర్థముల నిచ్చును.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉదా: కుజనుఁడు, కుతర్కము, కుగ్రామము, మొ. అజాదిపదములకును రథవదశబ్దములకును సముదాయముచేత జాతి వాచ్యమగునపుడు తృణశబ్దమునకును ముందున్న దీనికి కదాదేశమువచ్చును.

ఉదా: కదశ్వము, కదుష్ణము, కద్రథము, కద్వదుఁడు, కత్తృణము, మొ.

సందర్భానుసారముగా నొకానొకప్పుడు దీనికి కాకవాదేశములును వచ్చును.

ఉదా: కాపురుషుఁడు, (రూ. కుపురుషుఁడు) కోష్ణము, కవోష్ణము, కాక్షము, కాపథము, మొ.

వి. ఉ. స్త్రీ. భూమి. (దీనికి తెనుఁగున వ్యస్త ప్రయోగము లేదు. ఉదా: కుజము, కుతలము, కుధరము, మొ.)

కుంక. వి. ౧. బాలవిధవ. (చి. ని, శ.ర - చూ. కుంకముండ.) ౨. విధవ.

ఆ. కాంత కుంక యైనఁ గానికులం బైనఁ, బాయలేక విటుఁడు బ్రమసి యుండు. వేమన. ౨. ౧౫౦. సాం. ని. మాన. ౩౮.

౩. నిందావాచకముగా నుపయోగింపఁబడును.

(వ్యవ) ఓరికుంకా నీవు నన్నేమి చేయఁగలవు. ఆకుఱ్ఱకుంకలు అల్లరి చేయుచున్నారు.

జ: కుంకముండ.

కుంకటి=కూఁకటి. వి. ౧. జుట్టు. ౨. పిల్లజుట్టు. (శ. ర.)

విణ. ప్రధానము.

ఉదా: కుంకటివేరు. (శ. ర)

కుంకముండ. వి. (√కుంక) బాల్యమునందే వైధవ్యము ప్రాప్తించిన స్త్రీ.

ఉత్సా. కన్నవారివంకవారిఁ గానఁ బ్రాణనాథుఁడున్, మున్నె చచ్చె నేను గుంకముండ నెట్టు లేఁగుదున్. వేం. పంచ. ౮. ౮౮.

కుంకుడు. వి. ఫేనిలము. (దీనికాయలతో తలరుద్దుకొందురు.)

సీ... కుంకుడన ఫేనిలసంజ్ఞ యౌ... ఆం. భా. ౨. ౮౮.

గీ. ... కుంకుడుపండులనుదు వనంగఁ, బలపలని పొందు రాంబుదపంక్తు లమరె. ఆము. ౮. ౧౫౭.

జ: కుంకుడుఁబురుగు.

కుంకుడుఁబురుగు(వు). వి. (కుంకుడు+పురుగు) కుంకుడుకాయలను పట్టెడు నొకానొకయెఱ్ఱని పురుగు.

కుంకుని. సం=కుంకుమి. (వాచ)

కుంకుమ. వి. (సం. కుంకుమమ్. క. కుంకుమ. త. కుంకుమం.) ఘుసృణము, లేపద్రవ్యవిశేషము; బొట్టు పెట్టుకొను రాగద్రవ్యవిశేషము.

ఉ. గుబ్బలిపట్టిగబ్బివలిగుబ్బల జొబ్బిలుతావి కుంకుమన్, గబ్బుకొనంగఁ జాలునెదఁ గప్పి నబెబ్బులివన్నె పచ్చడం, బబ్బురమైతనర్పఁ బ్రమథావలి యుబ్బుచు వెంట నంటఁగా, గిబ్బవయాళి తేజి దుమికించుచు వచ్చె మహేశుఁ డత్తఱిన్. దశా. ౨. ౬౭.

చ. ఉరమున నున్న కుంకుమ మదుజ్జ్వలరోషకషాయవీక్షణ, స్ఫురదరుణాంశుపుంజ మనిబొంకితి... నరస. ౨. ౧౩.

గీ... ఘుసృణంబు దనరుచుండుఁ, గుంకుమయనంగ... ఆం. భా. ౨. ౧౬౦.

మ. పురసౌధోన్నతకేతుపట్టనల నంభోజారిపద్మాప్తులం, దిరనై కప్పు దలిర్పఁ బద్మవసనల్ హేలాగతి న్మిత్త్రుఁడం, చు రవి న్గుంకుమ నింపఁగా నరుణుఁడై చూపట్టెఁ గాదేని భా, స్కరబింబంబునఁ గందు చెందునె గదా జాబిల్లియందు న్వలెన్. చంద్రా. ౧. ౧౭.

(శ. ర. 'కుంకుము' అను ఉదంతరూపమును గ్రహించి యీపద్యము నుదాహరించెను. కాని యి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ట'కుంకుమ'అనియు ననవచ్చును. అదంత మనుటకు ఆం. భా. యు, కుంకుమపువ్వు అనుపదమును నిర్ధారకములుగా నుండుటచే అదంతరూపమే గ్రహింపఁబడెను.)

జ: కుంకుమపువ్వు.

కుంకుమపూవు(పువ్వు). వి. (కుంకుమ+పువ్వు) కాశ్మీరజన్మము.

సీ. ... కుంకుమపూ వనఁ గుంకుమ మగు...ఆం.
భా. ౨. ౧౬౧.

ఉ. సంకుమదంబుఁ గస్తురియుఁ జాఁదుఁ బటీర
ముఁ గప్పురంబునుం, గుంకుమపువ్వునుం బు
నుఁగు గొజ్జెఁగనీరు... నైష. ౭. ౧౧.

వ. ...పగడపుఁగోళ్లపట్టెమంచంబులు పఱపు
గలకుంకుమపూఁబఱపులు...దశా. ౧. ౧౪.

కుంకుమము. సం. వి. అ. న. కుంకుమపువ్వుI.

కుంకుమాద్రి. సం. వి. ఇ. పుం. కాశ్మీరదేశములో నుండునొకానొకపర్వతము.

కుంకుమి. సం. వి. ఈ. స్త్రీ-కుంకుమవర్ణము గలది-మహాజ్యోతిష్మతీలత, పెద్దమాసేరుతీఁగI.

కుంగు=క్రుంగు. అ. క్రి. వంగు;తగ్గు. (చూ. కుంచు)

జ: కుంచు.

కుంచత్. సం. శత్రు. పంగుచున్న.

కుంచనము. సం. వి. అ. న. ౧. సంకోచము, ముడుఁగుట; ముడుఁచుట. ౨. వంగుట; వంచుట. ౩. వక్రత్వము, వంకర. ౪. నేత్రరోగవిశేషము.

కుంచనీయము. సం=కుంచయితవ్యము.

కుంచఫల. సం. వి. ఆ. స్త్రీ. కూశ్మాండి, గుమ్మడిI.

కుంచెము. వి. (త. కుంజం) ప్రస్థము, నాలుగుమానికలప్రమాణము గలకొలతపాత్రము.

సీ. ప్రస్థనామంబుగాఁ బరఁగుఁ గుంచ మనంగ
... ఆం. భా. ౨. ౨౭౦.

క. విను మొకకుంచెఁడుధాన్యము, దన కాయతి
గల్గునతఁడు దాని నొసఁగినన్, ధనకోటి గల్గు
వాఁడ,ద్ధన మొసఁగిన నొక్కరూప తత్తత్ఫ
లముల్. భార. అను. ౫. ౨౧౧.

కుంచయత్. సం. శత్రు. పంచుచున్న.

కుంచయిత. సం. విణ. (బు. త్రీ. బు.) వంచువాఁడు.

కుంచయితవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) వంపఁదగినది.

కుంచి. సం. వి. ఇ. పుం. అష్టముష్టిప్రమాణము, ఎనిమిదిపిడికిళ్లపరిమితి గలమానము.

కుంచిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. కుంచెకోల, బీగము తీసెడిపంకరయినుపకమ్మి. ౨. గురిజ, గుంజI. ౩. వంశశాఖ, వెదురుకొమ్మ. ౪. మహీలత, ఎఱ్ఱ. ౫. కృష్ణజీరకము, నల్లజీలకఱ్ఱI. ౬. మేంథి, మెంతిచెట్టు.

కుంచిత. సం. విణ. (బు. త్రీ. బు.) వంగువాఁడు.

కుంచితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ముడిఁగింపఁబడినది. ౨. ముడిఁగినది. ౩. వక్రము, వంకరైనది. వి. అ. న. ౧. తగరపుష్పము, నందివర్ధనపుష్పము.

కుంచియ(చె). వి. (సం. గుచ్ఛః? క. కుంచ. త. కుంజం.) ౧. కుచ్చు.

గీ. పీలికుంచెతలాటంబు పేరోజంబు, మణుల
మొగముట్టు వన్ని సాహిణి యొకండు, కర్త
యెదుటికిఁ గొనివచ్చె గంధవాహ, బాంధ
వం బగునొకమహాసైంధవంబు. మనుచ. ౪.
౨౮. (పేరోజములోని శ. ర. పా.)

వ... కొదమతట్టువగుంపుకాలికొలందికి వ్రేలు
లాలుకుంచెలు గీలించినగవ్వదండలగంటల
నలంకరించి...ఆము. ౪. ౩౫.

౨. (సం. కుంచికా. ప్రా. కుంచి ఆ) చామరము; ఈఁగలుమున్నగువానిని తోలుకొనుసాధనము.

చ. అతులితభక్తిఁ బూర్వదిశయందు ననుగ్రహ
యన్వధూటి దాఁ, గుతుకము మీఱఁగాఁ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బసిఁడికుంచియ వైచుచుఁ గొల్వుసేయు...
కళా. ౮. ౨౩౦.

ద్వి. పాలసుకై జుమ్మనిపాలయుమక్షికలఁ, గుంచియతోఁ జోఁపుకొనుచు...ద్వి. హరిశ్చ. ఉ. ౧౩౮౯పం.

౩. నుత్తిగాఁ గట్టిననెమిలిపురికట్ట.

సీ. లావణ్యలహరి కళానిధి కనకాంగి మనకురంగి మదాళి మణిశలాక, కాలంజి యడపంబు తాళవృంతము గిండి కుంచె వింజామరఁ గొంచు నడువ. రా. వి. ౨. ౬౩.

చ...తనకుంచెయుఁ గృష్ణమృగాజినంబునున్, బలుకులు వీచుచుం గలహబంధుఁడు నారదుఁ డాడె వేడుకన్. భార. సభా. ౨. ౩౧. దశా. ౨. ౨౬౦.

౪. సాలెవాఁడు పడుగు సరిచేసెడుసాధనము.

సీ. కుంచె మగ్గపుగుంత గూటంబు పగ్గంబు పరఁ బెట్రొక్కుడుపట్టె పలక దోనె. హంస. ౨. ౧౧.

సీ. ఆసువోసెడువానిహస్తంబుకీలిని గుంచెదీసెడుదానికొమరు మిగుల. హంస. ౧. ౨౨౦.

సీ. ...కుంచిక లనరుసు గుంచె యనఁగ.ఆం.భా. ౨. ౨౯౬.

౫. చిత్తరువులు వ్రాసెడుతూలిక. (శ. ర.)

౬. కుచ్చెళ్లు పెట్టినవస్త్రము.

ద్వి. స్థిరచిదానందవీచికఁ బోలుకుంచె, మఱియొకభుజమున మార్మ్రోయంగ. విష్ణు. ఉ. ౫. ఆ. (శ. ర.)

౭. గోడకు వెల్లవేయుట కుపయోగించుసాధనము, మట్ట. (శ. ర.)

జ: కుంచెకోల.

కుంచే=క్రుంచే. స. క్రి.(√కుంగు)కుంగఁజేయు. (వంచు)

ఉ. కొంచెముగా నిజాంగకము కుంచి ధరిత్రికి నంతయంత లం, ఘించిన లేచువంతిఁ బిరికించుజనంబులు...కవిక. ౨. ౧౭౧.

(తగ్గించు.)

చ. అన విని వజ్రి మండిపడి యౌ నవు నారద... దానికి నేన గర్వమురం, బెనిచితి నిన్నినాళ్ల నీఁకఁ బెద్దఱికం బొకయింత కుంచెదన్. నిరం. ౮. ౩౫.

సీ. కులగోత్రములవారి చెలువుఁ గుంచఁ డొకింత ప్రాజ్యసామ్రాజ్యభారము వహించి. పె. ౪ కుం. ౧. ౧౩.

ఉ...చూపులున్, మించులఁ గుంచు...రా.వి. ౮. ౯౦. (ఇట ఔపమ్యద్యోతకము.)

కుంచెకోల. వి. (√ కుంచె) ౧. కుంచిక, తలుపులోపలిగడియ తీయుటకు వేయుటకు నుపయోగించు ఇనుపవంకరకోల.

ఆ. కొడవ లనెడుకుంచెకోలచే వక్షఃక, వాటమిపుడు తెఱచి వామదేవు, గర్భగేహమందుఁ గానంగఁ జేసితి, వౌర యెంతఘనుఁడ వాల్మ దేవ. చెన్న. ౩. ౮౩౬.

సీ. ఏదేవుకనుదోయి హిమధామసోదరీకుటికా కవాటంబుకుంచెకోల. రా. వి. ౧. ౨౮.

౨. ఒకవిధ మగుబాణసంచు.

గీ. రోవసీసరసీజాలపావపద్మ, కుముదరూపములై కుంచెకోలగములు, చెలఁగ బిరుసులు పగలువత్తులును నమరఁ, బరఁగుబహుచిత్రబాణవైభవము గనుచు. ప్రబంధ. ౭౭.

కుంచ్యమానము. సం. విశే. (అ. ఆ. అ.) వంపఁబడుచున్నది.

కుంచ్యము. సం=కుంచయితవ్యము.

కుంజము. సం. వి. అ. పుం. న. ౧. నికుంజము, పొదరిల్లు. ౨. గజదంతము, ఏనుఁగుకొమ్ము. ౩. గజహనువు, ఏనుఁగుకటుమర.

కుంజర. సం. వి. ఆ. స్త్రీ. ౧. ధాతకి, ఆరెకీ. ౨. పాటల, కలిగొట్టుకీ.

కుంజరచ్ఛాయము. సం. వి. అ. న. యోగభేదము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

(కృష్ణపక్షత్రయోదశినాఁడు సూర్యుఁడు హస్తయందును చంద్రుఁడు మఘయందు నుండును.)

కుంజరము. సం.వి.అ.పుం. ౧-ప్రశస్తమైన హనువులును దంతములును గలది-ఏనుఁగు. ౨. కేశము, వెండ్రుక. ౩. -ఏనుఁగుతొండమువలె నుండునది-హస్తనక్షత్రము. విణ. అ. పుం. శ్రేష్ఠము. (ఈయర్థమున సమాసపూర్వపదముగా నుండదు)

కుంజరాలుకము. సం.వి.అ.న.ఆలుకవిశేషము,ఒకజాతిగెనసుక.

కుంజరాశనము. సం.వి.అ.పుం.అశ్వత్థము,రావిక.

కుంజరాసనము. సం. వి. అ. న. (యోగ) ఆసనభేదము.

కుంజరి. సం.వి.ఈ.స్త్రీ. హస్తిని, ఆఁడేనుఁగు.

కుంజలము. సం.వి.అ.న. కాంజికము, పులియఁబెట్టిన కడుగునీరు.

కుంజవల్లరి. సం.వి.ఈ.స్త్రీ.నికుంజికామ్లవృక్షము.

కుంట=గుంట. వి. (సం. కుండమ్. క. కుంటె. త. కుంటం.) ౧. అల్పతటాకము,నీరు నిలుచుపల్లము.

గీ. కుంట గుంట యనంగఁ జేర్కొనఁగ వచ్చు, నల్పమైనతటాకము...ఆం.భా. ౧.౧౬౨.

ఉ. ... ఎందు మం,దాకిని నిర్ఝరాకృతి నుదారగతిం జనుదెంచు నెల్ల ర,త్నాకరుఁ బొందఁ గాక యహహా చన నేర్చునె చొటిపుంటకుక్. పి. శకుం. ౩. ౬౪.

౨. కొలను. (శ.ర.) ౩. చెఱువు. (శ.ర.)

ఆ. ఇంట నుండఁ గూడ దిప్పుడ కొని చని, గుంట నైనఁ బెద్దకుంట నైనఁ, బెంట నైన వైచి యింటికి నరుగుదెం, డనఁగ నద్దుకుస్తు లాలకించి. వేం. పంచ. ౫. ౪౨.

౪. భూపరిమాణవిశేషము. (శ.ర, బ్రౌ.)

కుంటకుఁడు. సం. విణ. (అ.టికా.అ.) స్థూలుఁడు, బలుపు గలవాఁడు.

కుంటమూలము=గుంటమూలము. వి.కడదూలమున కును గోడకును అడ్డముగా నుంచుచిన్నదూలము. (శ. ర.)

కుంటముక్కు. వి. మత్స్యభేదము.

ద్వా. ౧. ౨౨౧. హంస. ౪. ౧౯౭.

కుంటి=కుంటు. విణ. పాదవికలుఁడు;పాదరహితుఁడు.

సీ. ఖంజుఁడు కుంటి నాఁగ...ఆం.భా. ౨.౧౨౨.

గీ. నీప్రతాపంబు దనవలె నిఖిలతమము,నడఁపఁగా లేదొ తా నేల యడుగుదెంచుఁ, గుంటిసారథితో నల్లకుముదవైరి. నరస. ౫. ౧౭౯.

కుంటికుదుపు=కుంటి, పంగువు.

గీ. కుంటికుదుపు లశక్తులు కుష్ఠరోగు,లంధులును వృద్ధులును బాలు రాదిగాఁగఁ,గాశి కరుగంగ లేనిబికారు లెల్ల,మోక్షమును బొందుదురు గాక దక్షవాటి. భీమ. ౫. ౨౧.

శ్లో. అశక్తాః కాశికాం గంతుం పంగవోంధాశ్చ కుష్ఠినః. సం. భీమ.

ఉ. దేవత లెల్లఁ దక్కఁగలదీవులకున్ దివి కేఁగునట్టిచోఁ, బోవఁగ లేక కుంటికుదుపుంజిఱువేల్పులు దైత్యదానవుల్, సేవకులై మహీవిభునిచే నధికారనియోగవృత్తికై, జీవితమంది నిల్చిరి త్యజింపఁగఁ జాలక జన్మదేశముల్. కాశీ. ౫. ౨౯౧.

గీ. అపుడు జంబూతరుద్వీపవిపులయందు, వాసికెక్కినయద్దివోదాసునాజ్ఞ, గొంది సందిని నొకకుంటికుదుపుఁ బేద,యనవ బూతంబు నుండనీరైరి భటులు. కాశీ. ౫. ౨౯౭.

జ: కుంటిగాము.

కుంటిగాము. వి. (కుంటి + గాము) శనిగ్రహము. (చి. ని, శ. ర.)

కుంటు. అ. క్రి. (సం. కుంట్. క. కుంటు) ౧.పాదవైకల్యముచేత వక్రముగా నడచు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

(వ్యవ) ముల్లు విఱిగినదా యేమి అట్లు కుంటుచు
న్నావు.

౨-కుంఠితమగు-పోవు.

చ. తొలఁగెఁ గడంక వ్రీలె ధృతి దూలె వివేక
మడంగె బుద్ధి బ్రెగ్గిలె నభిమాన మేఁగెఁ ద్రప
గెంటె నయంబు భయంబు గుంటె గా,సిలె
బిగి తారె మేర కులశీలము గ్రుంగె...చంద్రా.
౪. ౧౭౦.

వి. కుంటుతనము.

సీ. ధర్మము నాల్గుపాదంబులఁ జరియించు నేయు
గంబునఁ గుంటొకింత లేక. దశా. ౭. ౮౦.

గీ. గుంటికా లొందుధర్మువుకుంటు మాన్ప. కకు.
౧. ౬౦.

విణ. పాదవికలుఁడు; పాదరహితుఁడు.

క. వింటి కదా నీతనయుని, కొంటెతనము వీరి
మాని కుటిలాలక న,క్కుంటునకు నిత్తు రఁట
యిటు, వంటివి పో పెక్కునోళ్ల వారలమా
టల్. భోజరా. ౫. ౩౩౧.

గీ. కుంటు వినతామహాదేవికొడుకుఁ గుఱ్ఱ, సవితృ
సారథి కట్టెఱ్ఱచాయఁ దెలుప, నరుణుఁ డు
దయించెఁ బ్రాగ్దిశాభ్యంతరమున. కాశీ. ౧.
౧౨౧.

ఞ: కుంటుగించు,కుంటుపఱుచు,కుంటుపిచ్చుక,
కుంటువడు, కుంటువాఱు.

కుంటుగించు. అ. క్రి. (√కుంటు)కుంటు. (శ.ర)

కుంటుపఱుచు. స. క్రి. (√ కుంటుపడు) కుంటు
పడఁజేయు.

(చెఱచు, పాడుచేయు.)

సీ. బ్రహ్మచర్యము గుంటుపఱుచుమాణవకుండు
పాడి దప్పినధరాపాలకుండు. శివధ. ౪. ౭౮.

సీ... పెనుఁగొండ సాధించెఁ గోవెలనెల్లూరు గుం
టుపఱిచెఁ, గుండాణి విదళించె గొడుగుచిం
త జయించె బాగూరు పంచముపాడుచేసె.
పరాహ. ౧. ౩౦.

కుంటుపిచ్చుక=పిచ్చుకకుంటు,పిచ్చుకుంటు. విణ.
(కుంటు+పిచ్చుక) పాదరహితుఁడు, పంగువు.

సీ. తాపస నెద్ది యాధార మా దివిఁ బ్రాఁకుపి
తృవర్యులకుఁ గుంటుపిచ్చుకలకు. గీ. నట్టిగృ
హమేధిధర్మంబునందు...పాండు. ౫. ౨౬౧.

కుంటువ(ప)డు. అ. క్రి. (√కుంటు) ౧. కుంటి
యగు, నడుపలేని దగు.

క. అరయఁగ నాలుగువిధములఁ, బరఁగుఁ జతు
ష్పాదవృత్తిఁ బరఁగినగోవుల్, దొరయుచు
నం దొకఁ డెడలిన, నరవర సద్ధర్మవర్తనము
గుంటువడున్. భార.అను. ౪. ౨౭౫. (గో
పక్షమున.)

ఉ. వాలిక మించుఁ గన్గొనలవాకిట నల్లన సంచ
రింపనుం, జాలక చాలఁ గుంటువడెఁ జారు
నిరీక్షణఖంజరీటముల్. నైష. ౨. ౧౧౨.

శ్లో. అజని పంగురపాంగనిజాంగణ,భ్రమికణేపి
తదీక్షణఖంజనః. సం. నైష. ౪. ౪.

౨. ఆఁగు, నిరుద్ధమగు.

(గంగావతరణము.) వ...కమఠపతివీఁపుచిప్పఁ
దాఁకి యుప్పరం బెగసి జగదండకర్పరం
బునఁ గుంటువడి మగుడు వేగం బడరఁ బుడ
మికి డిగి నలుగడల నెల్లివిరిసి...చం. రా. ౩.
౨౫.

౩. తగ్గు, క్షీణించు, కుంఠితమగు.

మ. గురుదర్పోద్ధతి నిట్లు మర్మములు గీలొక్క నే
యఁగా శౌర్యవి,స్ఫురణాహంకరణంబు కుం
టువడి యచ్చో నేదుచందంబునన్, శరసం
వేధితదేహుఁడై నిలిచె విష్వక్సేనసూనుండు
...జై. భా. ౫. ౧౭౮.

క. తొంటినడ గుంటువడినం, బంటుతనము గుం
టుపడక పరుషధ్వనితో, మింటికి నిమ్నగ
నంగిటి, గుంటదనుక నోరు దెఱచికొని యు
న్ముఖుఁడై. రామా. ౭. ౧౫౫.

౪. చెడు, భగ్నమగు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మ. అపు డుద్దాలకుఁ డాగ్రహించి నిజభార్యం జూచి నిర్భాగ్యురా,ల పవిత్రం బగుపార్వణంబు నవలీలం బెంటపై వైచి కుం,టువడం జేసితి శ్రాద్ధకర్మము...జై. భా. ౮. ౧౦౧.

సీ. ఉలపాంకురము లేర్చి యులుపవట్టెడుపూన్కిఁ గుళపల్లవాహృతి గుంటువడియె.పాండు. ౫. ౨౩౮.

౫. తెగు, ఖండితమగు.

గీ.ఘనభుజుండు సుమిత్రనందనుఁడు జిష్ణుఁ,డరిఁగరము గుంటువడ నేయ ననుజు గెలుపు, గాంచి మోదించె నరత నటించుచక్రి. రాఘవ. ౮. ౧౬౯. (భారతార్థమున.)

కుంటువాఱు. అ. క్రి. (కుంటు + పాఱు) మొక్కపోవు, బలహీన మగు.

సీ. గుదియఁ జేకొనెఁ దద్దఁ గుంటువాఱి జముండు కుదిరె రక్కసుఁడు సోఁకుడుఁదనమున. అచ్చ. రా. బాల. ౬౭. (శ. ర. పా.)

కుంటెన. విణ. (సం. కుట్టనీ.) నాయికానాయకులను గూర్చువాఁడు; కూర్చునది. (చూ. కుంటెనతనము.)

వి. తార్చుట, తార్పు, నాయికానాయకులనడుమ చేయుదూతకృత్యము.

చ. తనసరిచాకెతల్ తనకు దాపుగ వారల కెల్లఁ దాను గుం,టెనలు వహించుకొంచు నెఱపెక్కులు నిండి విడెంపుఁజొక్కులున్...కనఁబడ నవ్వధూటి పతికన్నులు మూసి చరించు నిచ్చలున్. శుక. ౩. ౧౦౯.

చ. నెలకొను జూటసారతటినీనవకైరవిణీవధూటితో, లలితసుధాంశుఁ గూర్చినతలంబునఁ బార్వతిఁ గూడి యబ్ధికిం, గలయికకుంటెనల్ నడుపఁగాఁ బని పూనినయాశపాలకుం,డల శివుఁ డిచ్చుఁగావుతఁ జిరాయువు నారనభూపమౌళికిన్. కువల. ౧. ౩.

కుంటెననడచు=కుంటెనగాఁ బ్రవర్తించు, నాయికానాయకులకు దూతకృత్యము నడపు.

సీ. గుఱు తంటిమా నీకు గుఱు తెక్కడిది భక్తి నంబికిఁ గుంటెననడచినావు. నిరం. ౩. ౨౯.

కుంటెనపంపు, కుంటెనయంపు = కుంటెనగాఁ బంపు.

ఉ...నీచుపొత్తునన్,బ్రాఁతి మెసంగి తీవు మునుభర్తఁడు కుంటెనపంపఁ బోతి...కాశీ. ౩. ౧౦౦.

సీ...కుంటెన నిన్నంపెఁ గోర్కె నొకఁడు.రా. వి. ౨. ౭౦.

కుంటెనపో(వో)వు=కుంటెననడచు.

ద్వి. వేయేసిమాడలు వెల యొసంగుచును, గుంటెనవోవుచుఁ గొలిచి యాలంజె,యింటికి నంబెన్న యేఁగఁ దానేఁగు,చు...పండితా. మహిమ. ౨౭౧ పా.

ద్వి. ఎడపక ముప్పది యేండ్లు నిచ్చలును, గొనకొని నంబికిఁ గుంటెనపోవు,చును వచ్చుచును సముత్సుకత మైనడచు. పండితా. మహిమ. ౨౭౨ పా.

జ: కుంటెనకత్తె, కుంటెనకాఁడు, కుంటెనకుచ్చులు, కుంటెనతనము, కుంటెనపని, కుంటెనముడి, కుంటెనీఁడు.

కుంటెనకత్తె(త్తియ). విణ.(కుంటెన+కత్తె) తార్పుకత్తె.

సీ. ... కుట్టనీనామధేయంబు తాపికత్తియ యననెడఁ,కత్తియ యనఁ బొంతకత్తియ యనఁగఁ గుంటెనకత్తియ యనంగఁ దనరు ... ఆం. భా. ౨. ౧౧౦.

కుంటెనకాఁడు. విణ.(కుంటెన+కాఁడు) తార్పుకాఁడు.

క. మనసిజుఁ డిద్దఱకును గుం,టెనకానితనంబు చేసెడిన్...విక్ర. ౭. ౫౮.

సీ. సిగ్గింతయును లేక చెల్లెలికై దాను గుంటెనకాఁడైనకొంటె యితఁడు. కలు. ౪. ౭౩.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కుంటెనకుచ్చెలు. వి. బ. (√కుంటెన?) ఈడ్పులనెడుకర్ణభూషావిశేషము. (శ. ర.)

కుంటెనతనము. వి. (కుంటెన + తనము) నాయికానాయకులను దార్చుపని.

వ...ఏ నయ్యంగనం గోరి వరియింపం బోవుచున్నాఁడ నమ్మచ్చెకంటికిం గుంటెనతనం బెట్లు సేయ నేర్తు...నైష. ౩. ౬౬.

కుంటెనపని=కుంటెనతనము.

క. ఆరయ సమయోచితవా,చారచనప్రౌఢి మిగుల సడిసన్నది కా,వేరియ కుంటెనపని కదిగడి,దేటినయది పంపవలయు దీనినె యనుచున్. వైజ. ౪. ౨౯. అని. ౩. ౯౭.

కుంటెనముడి. వి. (√కుంటెన) తాటాకులపుస్తకముదారమునడుమ నుండెడుముడి. (శ. ర.)

కుంటెనీఁడు=కుంటెనకాఁడు.(కుంటెన+ఈఁడు)

సీ. కుంటెనీలకు నిచ్చి కోడిగీలకు నిచ్చి మిన్నకవారకామినుల కిచ్చి. విక్ర. ౮. ౧౨౪.

కుంటేళ్లు. వి. బ. స్త్రీకర్ణభూషావిశేషము.

సీ. కడియాలు కుంటేళ్లు గంటలొడ్డాణంబు ...

గీ. మొదలు గలసొమ్ములను దాల్చి మురిపెమమర. చంద్ర. వి. ౨. ౨౦.

కుంఠకుఁడు. సం. విణ. (అ. తికా. అ.) ౧. క్రియామందుఁడు, పనిచుఱుకుఁదనము లేనివాఁడు, సోమరి. ౨. మూర్ఖుఁడు.

కుంఠత్. సం. శత్రు. మొక్కపోవుచున్న.

కుంఠన. సం. వి. ఆ. స్త్రీ=కుంఠనము.

కుంఠనము. సం. వి. అ. న. ౧. మొక్కపోవుట. ౨. మొక్కపోవునట్లు చేయుట.

కుంఠము. సం. వి. అ. న. మొక్కవోయిన ఆయుధము, మొనపోయినఆయుధము.

కుంఠయత్. సం. శత్రు. మొక్కపోఁగొట్టుచున్న.

కుంఠి. సం. విణ. (న్. నీ. న్)=కుంఠకుఁడు.

కుంఠిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ)=కుంఠకుఁడు.

కుంఠితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. మొక్కపోయినది, వాఁడి తగ్గినది. ౨. మూర్ఖము, మూఢము.

కుంఠుఁడు. సం. విణ. (అ. ఆ. అ) ౧. సోమరి, క్రియామందుఁడు. ౨. మూర్ఖుఁడు, మూఢుడు.

కుంఠ్యమానము. సం. విణ. (అ. ఆ. అ.) మొక్కపోఁ గొట్టఁ బడుచున్నది.

కుండ. వి. (సం. కుండమ్. క. కుండ. త. కుండం.) ౧. మృదాదిభాండము, మట్టి మున్నగువానితోఁ జేసినపాత్ర.

ఆ. కుండ పగిలెనేని క్రొత్తది కొన వచ్చు,భూతలంబునందుఁ బొందుగాను,గూలఁబడినవుఁడు కుదురుట యరు దయా. వేమన. ౧. ౭౪.

సీ...కుండ నాఁగ మృదాదిభాండ మెసఁగు. ఆం. భా. ౨. ౨౪౫.

క...పూఁ,జెండులపసయును బంగరు,కుండలమెఱుఁగు న్వెలందిగుబ్బల కడఁగున్. నీలా. ౨. ౨౪.

౨. వర్తులమైనభాండము.

గీ...వర్తులభాండ మెసఁగుఁ, గుండ యన... ఆం. భా. ౨. ౨౪౬.

౩. మేడలు మున్నగువానిమీఁద ఎత్తెడు కలశాకారము గలయలంకారవిశేషము.

సీ. కంబాలఁ జీని-చీనాంబరంబులు చుట్టి గోపురంబులఁ బైఁడికుండ లెత్తి. విక్ర. ౪. ౧౩౬.

౪. ఇరుసు తగిలించెడుబండిచక్రమునడిమిగుబ్బ.

వ...మున్ను కొండొక క్రుంగినచక్రంబు కుండమునుంగం దిగఁబడిన... భార. కర్ణ. ౩. ౩౫౦.

(బ) ఏనుఁగుకుంభములు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. కుండలు దాల్చి కన్గొనల నీరొలుకఁ జేతులఁ జాఁపుకడయేనుఁగులను రోసి. గీ. పుడమి చెలి సేరె సిరులఁ బెంపడరి యరిది, తేజు గాంచినయాచాల్పు తేర్లదొరను. అచ్చ.రా. బాల. ౪౬.

కుండకడుపు = బానకడుపు, కుండవలె గుండ్రముగా నుండుకడుపు.

మ. నిడుమోముం గుఱుగేలుఁ గుండకడుపు న్నీలత్వముᳶ...మార్క. ౧. ౨౨౪.

జ: కుండగోఁకరి, కుండప్రోఁగులు, కుండబంతి, కుండమార్చు, కుండమార్పు, కుండవీనులజోదు, కుండానుగు, కుంపెరుఁగు.

కుండంగము. సం.వి.అ.పుం.కుడుంగము, పొదరిల్లు.

కుండకీటుఁడు. సం.వి.అ.పుం. ౧.పతితబ్రాహ్మణీపుత్రుఁడు, చెడిపోయినబ్రాహ్మణస్త్రీకొడుకు.౨.దాసిని కామించినవాఁడు. ౩. చార్వాకమతము ననుసరించువాఁడు, నాస్తికుఁడు.

కుండకీలుఁడు. సం. వి. అ.పుం. నీచుఁడు,అధముఁడు.

కుండగోఁకరి. విణ. (కుండ+గోఁకరి.) వంటవాఁడు, ఔదనికుఁడు.

ద్వి. కుండగోఁకరిఁ జేసి కువలయేశులకు,వండిపెట్టఁగఁ జేసి ... ద్వి. నల. ౨. ౨౦౦ పం.

కుండగోళకము. సం.వి.అ.న. ౧.కాంజికము,కలి. ౨. కుండగోళకులసముదాయము.

కుండగోళము. సం.వి.అ.న.కాంజికము,కలి.(విల్యమ్స.)

కుండపాయ్యము. సం.వి.అ.పుం-దీనియందు కుండతో సోమపానము చేయుదురు-ఒకానొకయాగము.

కుండప్రోఁగులు. వి. బ. (√కుండ)ఒకవిధమైన చెవిపోఁగులు.

సీ. కుండప్రోఁగులు చిప్పగొడ్డండ్లు సెలగోల లొప్పారుపలువంకయుంగరములు. గీ. కలిగి... మొల్లముగఁ జేరి రచటికి గొల్ల లెల్ల. నీలా. ౩. ౪౯.

కుండబంతి. వి. (కుండ+బంతి) కందుకక్రీడావిశేషము,రెండు ఎత్తుఱాలమీఁద ఒకకఱ్ఱ యుంచి దానిని బంతితో కొట్టుచు ఆడెడియాట. (వా)

కుండమార్చు. స.క్రి. ఒకటి నిచ్చి మఱియొకటిని బుచ్చుకొను. (శ. ర.)

కుండమార్పు. వి. (√ కుండమార్చు.) ఒకటి యిచ్చి మఱియొకటి పుచ్చుకొనుట, వినిమయము.

సీ.చండాంశుసుతుపోల్కిఁ గుండమార్పులు గాక వాసవమణిభాతిఁ ద్రాస మంద. గీ. కొసఁగ నేర్తువు యాచకవ్యూహమునకు. నరస. ౫. ౧౯.

కుండము. సం.వి.అ.న. ౧.కుండ,మట్టి మున్నగువానితో చేసినపాత్రము.౨.నిప్పులగుండము. ౩. దేవఖాత మగుజలాశయము. (ఇది తఱచు దేవాలయములకు సంబంధించియుండును. ఉదా: అగస్త్యకుండము, మొ.) ౪. మానభేదము.

కుండలన. సం. వి. ఆ.స్త్రీ. సున్న చుట్టుట. సం. నైష. ౧. ౧౪.

కుండలము. సం.వి.అ.పుం. న. ౧. కర్ణభూషణము. ౨.పాశము,త్రాడు. ౩.వలయము,గుండ్రన.(మే. ని.)

కుండలి. సం.విణ.(న్.నీ.న్) ౧. పోఁగులు గలవాఁడు. ౨. గుండ్రనిది, వలయాకారము గలది. వి. న్. పుం. ౧.పాము.౨.నెమిలి.౩.చిత్రమృగము, చాఱలదుప్పి. ౪. వరుణుఁడు. ౫.కోవిదారము, కాంచనముᳶ. ఈ.స్త్రీ.౧.గుడూచి,తిప్పతీఁగᳶ. ౨. తీక్ష్ణపత్త్ర,ఉప్పిᳶ. ౩.(యోగ)కుండలీశక్తి. ౪. కుండలాకారనృత్యము,గొండ్లి.

గీ. దండలాసకవిధమును గుండలియును,త్రెక్క—

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ణంబు తెఱంగును బేరణంబు. భార.విరా.౧. ౨౪౦.

కుండలించే. సం. స. క్రి. ౧. సున్నచుట్టు.

గీ. అతనికీర్తిప్రతాపంబు లవనిఁ గలుగ, నేల యివి యంచు మదిలోన నెపుడు దలఁచు, న పుడ పరివేషమిషమున నబ్జసూర్య,మండల ముల విధాత్రృండు గుండలించు. నైష.౧.౫౬.

క. పురకాంతలకౌనులకుఁ, సరిపడ దని బ్రహ్మ యాకసము నారసి వే,సరి దానిఁ గుండలించి న,సరణిఁ దివి ముట్టి యచటిసాలం బమరుఁ. చంద్రా. ౧. ౩.

౨. వలయాకార మగునట్లు వంచు.

గీ. కోపమునఁ జాపముం గొని కుండలించె. చం. రా. ౭. ౧౨౪.

కుండలిని. సం. వి. ఈ. స్త్రీ. ౧. గుండ్రనిభక్ష్యవిశేషము. (జిలేబి) ౨. గుడూచి, తిప్పతీఁగ. (కల్ప) ౩. మూలాధారమందలి షట్చక్రములనడుమనున్న దేవీ భేదము.

కుండలీకరణము. సం. వి. అ. న. సున్నచుట్టుట.

కుండవర్ధనము. సం. వి. అ. న. ఒకానొక పుష్పజాతి.

ద్వి. పొన్నలు బొగడలు బొండుమల్లియలు, కుండవర్ధనములు కొండగోఁగులును, బండిగురివెందలు పారిజాతములు. ప్రభు. ౨. ౧౭౯. ౭ పం.

కుండపీనులజోదు. వి. (√కుండ) కుంభకర్ణుఁడు.

క. గుఱువెట్టుచుఁ గొండవలె, న్వెఱఁ గొప్పఁగనున్నకుండపీనులజోదుఁ. అచ్చ. రా.యు. ౨౨౫.

కుండానుగు. వి. (కుండ+ఆనుగు) కుండవంటిగుండ్రనికాయలు కాచుఆనుగు, గోరక్షతుంబికి.

కుండాశి. సం. విశే. (న్. నీ. న్.) కుండగోళకుల యన్నముచే బ్రతుకువాఁడు.

శ్లో. అమృతే జారజః కుండో మృతే భర్తరి గోళకః, యస్తయోరన్నమశ్నాతి స కుండాశీతి కథ్యతే. (వాచ)

వి. న్. పుం. ధృతరాష్ట్రపుత్రులలో నొకఁడు.

కుండి. సం.వి.ఈ. స్త్రీ. ౧. కమండలువు, గిండి. ౨. స్థాలి.

కుండిక. సం.వి.ఆ. స్త్రీ. ౧. పిఠరము, స్థాలి. ౨. కమండలువు, గిండి.

కుండినము. సం. వి. అ.న. విదర్భదేశపు రాజధాని.

కుండీరుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) బలవంతుఁడు. వి. అ. పుం. మనుష్యుఁడు. (కల్ప.)

కుండు. వి. ౧. మొక్కలు వేయుట కుపయోగించు మట్టిపాత్రము.

మ. అలమాకందము కుండ్ల దింపఁ దగు నియ్యంట్లొక్కచో వేయఁగా, వలె సంపంగికిఁ ద్రవ్యటం బిడ వలెఁ ... విప్ర. ౨. ౬౯.

౨. పాదుము మొదలైనవి నూఱుట కుపయోగించుపాత్రము. ౩. నీరు నిలువచేసి యుంచుటకు కట్టినచిన్నకుండము.

కుండుఁడు. సం. వి. అ. పుం. మగఁడు బ్రదికి యుండఁగా అంకుమగనికి పుట్టినకొడుకు.

కుండ్రృణాచి. సం. వి. ఈ. స్త్రీ. ౧. తెల్లబల్లి. ౨. ఒకజాతిపక్షి. (వై. ని.)

కుండోధ్ని. సం. వి. ఈ. స్త్రీ. కుండవలె పెద్దపొదుఁగు గలయావు.

కుంతము. సం. వి. అ. పుం. ౧. ప్రాసము, ఈఁటె; బల్లెము. ౨. గవేధుక, అడవిగోదుమకి. ౩. మత్కుణము, నల్లి. ౪. ఉగ్రత, కోపస్వభావము. (వి.ని.)

కుంతలపక్షము. సం. వి. అ. పుం. కేశసమూహము.

కుంతలము. సం. వి. అ. పుం. ౧. కేశము, వెండ్రుక. ౨. చషకము, పానపాత్రము. ౩. లాంగలము, నాఁగలి. ౪. యవలు. ౫. హ్రీబేరము, కురువేరుకి. ౬. (సంగీ) ధ్రువకతాళభేదము. బ. ౧.

వింధ్యపర్వతమునకు దక్షిణముననుండు నొకానొకదేశము. ౨. మధ్యదేశమునందలి యొకదేశము. (కే. ని, వై. ని.)

కుంతలవర్ధనము. సం. వి. అ. పుం. భృంగరాజము, గుంటగలగర✻.

కుంతలిక. సం. వి. ఆ. స్త్రీ. పెరుఁగు వెన్న లోనగువానిని కోయుకత్తి, ఛురిక. ౨. వాలమను గంధద్రవ్యము, కురువేరు✻.

కుంతలోశీరము. సం. వి. అ. న. వాలమను ఓషధి, కురువేరు✻. (వాచ)

కుంతి. సం. వి. ఇ. పుం. ౧. ఒకానొక దేశము. ౨. క్రథునికొడు కగుఒకరాజు. ఈ. స్త్రీ. ౧. పృథ, పాండురాజుభార్య. ౨. రేణుకయనుగంధద్రవ్యము✻. ౩. గుగ్గిలపుచెట్టు. ౪. సల్లకి, అందుగు✻.

కుంతిభోజుఁడు. సం. వి. అ. పుం. ఒకయాదవరాజు, కుంతిని పెంచుకొన్నతండ్రి.

కుంద. వి. (క. కుంద) స్తంభము. (శ. ర, బ్రౌ.)

కుందకము. వి. (క. కుందక. త. కుందకమ్) ౧. అభ్యంతరము, అడ్డు. ౨. లోపము. (శ. ర, బ్రౌ.) ౩. సేద్యము చేయక విడిచిపెట్టినభూమి.(బ్రౌ.)

కుందకము. సం. వి. అ. పుం. ౧. కుందము, మొల్ల✻ ౨. సంబరేను. ✻.

కుందటీల. వి. పక్షివిశేషము.

సీ. ...సాళ్వము డేగ గూడ బా తుల్లంగి కుందటీల...ఆ....ఆది యైనపక్షు లతఁడు దీర్చు. హంస. ౩. ౧౩.

కుందనము. వి. (క.కుందణ.త.కుందనమ్.) అపరంజి, పరిశుద్ధమైనబంగారము.

సీ. ...పరిశుద్ధచామీకరాఖ్యలు చనుఁగడాని, మేలిమి యపరంజి జాళువా కుందనం బుదిరినా...ఆం.భా. ౨.౨౭౬.

గీ.దశశతాక్షుఁడు దొడుగుకుందనపుఁబైఁడి,కంకటముఁ బోలు...నైష. ౬. ౧౦౬.ఆం.సం.స్థా.౩౫. సాం.ని. స్థా.౬౭.

కుందమము. సం.వి.అ.పుం. బిడాలము, పిల్లి.(త్రి.ని.)

కుందము. సం.వి.అ.పుం.న. మొల్ల✻.న. మొల్లపూవు. పుం. ౧. కుబేరునినవనిధులలో నొకటి. ౨. ఒకానొకగంధద్రవ్యము✻. ౩. కరవీరము,గన్నేరు✻. ౪.శస్త్రమార్జకయంత్రము, ఆయుధములు సానఁబెట్టుయంత్రము.

కుంది. వి. (త.కుందాణి) ౧.దంచునప్పుడు ధాన్యము చెదరిపోకుండ గుంటచుట్టు నమర్చుఱాతికుదురు. (శ. ర,బ్రౌ.) ౨. కుందెన, ధాన్యము దంపుకొనుఱోలు.

గీ. కుంది కుందెన యనఁగను గొఱలు వ్రీహ్యు,లూఖలము...ఆం.భా. ౨. ౨౩౯.

౩. ఒకవిధ మగుదీపపాత్రము. (వా)

కుందించు. స. క్రి. (√కుందు) కుందఁజేయు.

౧. బాధపెట్టు.

వ...రేలునుం బగళ్లునుం బాయక నిరంతరపథపరిశ్రాంతులం గుందించియు క్షుత్పిపాసాపరవశత్వంబు నొందించియు...హరిశ్చ.౩.౨౮.

వ... బాదరాయణుండు కాలోచితకృత్యంబులు నిర్వర్తించి గమనోన్ముఖుండై కాశీవియోగజనితవేదనాభరంబు దుస్సహంబై యంతరంగంబుఁ గుందింప నెట్టకేలకు నేటి కెదురీఁదువిధంబున శిష్యులుం దానును...చనువాఁడై...భీమ. ౨. ౫౦.

౨. తక్కువపఱచు, న్యూనపఱచు.

శా. పాపాత్ముండు మదాంధుఁ డాతులువ నీపంపెట్లునుం జేయఁగా,నోపం డడ్డము సెప్ప రెవ్వరును మానోద్రేకముఁ గర్వముం, గోపంబుం దనుఁ ద్రిప్ప నాప్తజనులం గుందించుటం బోయిన,ట్లే పోనిత్తురు... భార. ఉద్యో. ౩. ౪౫.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౩. తపింపఁజేయు.

శా. క్రోధం బప్రతికారమై హృదయముం గుందింప...భార. విరా. ౨. ౨౭౫.

కుందిక. వి.(కుందు+ఇక-ఇది 'పొందిక' వంటిది.) కలఁత, క్షోభము.

సీ. కలశపయోరాశి చిలుకుకవ్వపుఁగామకుంది కబ్బనినాఁడు మందరంబు. పి.కసు.౧.౩౯.

కుందికట్టు=కుందికాళ్లు. వి. (√కుందు) బాల్యక్రీడావిశేషము.

సీ. పసిఁడిసోపనములపైఁ గుందికట్టుకై కడుసుద్దులైనజక్కవలకవలు. యయా. ౩. ౫౫.

కుందికాళ్లు=కుందికట్టు. వి. బ. బాల్యక్రీడావిశేషము.

సీ. కోలక్రోఁతులుఁ బిల్లఁగ్రోల్లుఁ దూరనఁగోలలందలంబులు మఱి కుందికాళ్లు. గీ. ఆదిగా శైశవక్రీడ లాడి రపుడు, రామకృష్ణులు గోపదారకులఁ గూడి. వి. పు. ౭. ౨౦౨.

కుందిల్లు(లు). అ. క్రి.(√కుందు)కుందు నొందు. (క్రుంగిపోవు, డిల్లపడు.)

మ... ఆమునీంద్రాంగనా, కుల మత్యాకులవృత్తి నుండె వనటం గుందిల్లి చింతించుచున్. కస. సం. ౧౦. ౪౦౭.

కుందు. అ. క్రి. (క.కుందు) ౧. చింతించు; శోకించు, ఏడ్చు.

గీ. ఏకమై యట్లు ముప్పురహృదయములును, గుంద కానందవారిధియందుఁ దేలె. హర. ౨. ౧౧౫.

ఆ. బ్రహ్మచర్యమునఁ దపంబున నుత్తమ, దానములను బడయఁ దలఁచునట్టి, గతులకంటె సౌఖ్యకారిణి యగుగతిఁ, బొందు నీసుతుండు గుంద నేల. భార. ద్రో. ౨. ౨౩౪. (చూ. ౩౨౧.)

౨. తపించు, ఉడుకు.

గీ. అట్లు దమలోనఁ దగుమాట లాడి యాడి, కోపరసవేగమునఁ గుంది కుంది పగలఁ, బొంది పొంది పురందరనందనుండు, నచ్యుతుండు నారాత్రి యెట్లైకి చెపుమ. భార. ద్రో. ౨. ౩౧౯.

సీ. ...ముం దెంత పెనువంతఁ గుందెనో పిల్లఁగ్రోవి. నీలా. ౧. ౧౦౯.

౩. బాధపడు, నొగులు.

క. బలవంతుఁడు పై నెత్తిన, బలహీనుఁడు ధనము గోలుపడినయతఁడు మ్రుచ్చిల వేమవాఁడుఁ గామా, కులచిత్తుఁడు నిద్రలేక కుందుదు రధిపా. భార. ఉద్యో. ౨. ౨౧.

మ. నిఖిలస్తుత్యభుజప్రతాపనిధి వౌసిమీఁద దండెత్తివ, చ్చె ఖిలుం డైనదశాననుం డతనితో సిద్ధంబు యుద్ధం బగున్, శిఖరిన్ మేషము దాఁకి కుందుగతి నీచే వందురున్ ... ఉ. రా. ౩. ౩౧౮.

౪. తగ్గు, క్షీణించు.

గీ. అలుక బొంకు క్రూరత శుచితాపగమము, గురువిరోధ మాయువుఁ గడుఁ గుందఁజేయు. భార. అను. ౫. ౧౩౦.

సీ. పెనుమంచు మీఁదఁ బర్విన వికాసము దప్పి చెలువు గుందినసరోజినివిధమున. భార. విరా ౧. ౨౯౪.

౫. క్రుంగు.

చ. సురవిశిఖప్రయోగములు సూపఁ దొడంగిన నేల దిర్దిరం, దిరిగెఁ బయోనిధుల్ గలఁగె దిగ్గజముల్ మద మేది గుందె ... భార. ఆర. ౪. ౯౪.

౬. కాంతిహీన మగు.

సీ. కైరవకాననోత్కరములు కడుఁ గుందఁ గంజపుంజంబులు కణఁక నొంద. విక్ర. ౨. ౧౦౭.

గీ. రసికశేఖరుఁ డారాజు రాజవదన, కందికుం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దినసెమ్మోముకళ లెటెంగి, కడుఁ బ్రియ మె
లర్పఁ గౌఁగిట నిముడుకొని సు,ఖానుభవ
లీలఁ బవళించె నంబుజాక్షి. శుక. ౧. ౨౧౮.

౬. కాలు చక్కఁగా నేల నానించక నడచు.
(శ. ర,వా.)

వి. ౧. దుఃఖము.

గీ. ఉదయగిరిదుర్గమునఁ దమోభ్యుదయబలము,
గూల్పఁగా నొడ్డినపిరంగిగుం డనంగ, గుం
డుఁబుల్గులమదికుందు చెందుమందు, తోఁచె
నెత్తమ్మివిరివిందు తూర్పునందు. రా. వి. ౩.
౨౫.

గీ. కలువలకు విందు తామరగములకుందు,దీధితు
లసీమ రోహిణీదేవిప్రేమ, లోకహితకారి
యాచక్రవాక వైరి. చిత్రభా. ౪. ౧౧౬.
(కుందు:-దుఃఖకారి అని భావము.)

౨. న్యూనత, తక్కువ; క్షీణత.

ఉ. నెచ్చము వెట్టు మన్నఁ బదివేలకు నుద్దరు
వొల్ల రర్థముల్, దెచ్చిన శేషనాదలలదివ్య
మణుల్ వలె నన్న విల్వాలన్, హెచ్చును
గుందు నాడుకొన కిత్తురు లాభము కోర కె
న్నఁగా, నెచ్చటఁ గోటికిం బడగ యెత్తని
వైశ్యులు గల్గ రప్పురిన్. పి. శకుం. ౧. ౬౭.

ఉ. వచ్చినవాఁడు ఫల్గునుఁ డవశ్యము గెల్తు మ
నంగ రాదు రా,లచ్చికినై పెనంగిన బలంబు
లు రెండును గెల్వ నేర్చునే, హెచ్చగుఁ
గుందగుం...భార. విరా. ౪. ౨౩౪. (కుం
దు:-అపజయము అని భావము.)

క. కావున వారలనటనా,ప్రావీణ్యము హెచ్చుఁ
గుందుఁ బ్రకటించుటకై, దేవరఁ దోడ్కొ-
ని రమ్మని,దేవేంద్రుఁడు పని చె...విక్ర. ౨.
౬౭.

ఉ. కందును గుందు లేనిశశికాంతి వహించిన
నెమ్మొగంబుతోఁ, జెందొవ ఱేకులం జులుక
చేయుజటావళితో...భోజరా. ౧.౧౨౯.

విణ. ౧. న్యూనము.

గీ. తక్కువ కొఱంత పొచ్చెము తగ్గు కుందు,కొ
దవ లొచ్చు కొదుక యనఁ బొదలు న్యూన,
ము...ఆం. భా. ౩. ౨౪.

౨. పొట్టి.

గీ. పొఱటివీఁపు నీఁచవోయిన చేతులుఁ,గుదియఁ
బడ్డ మెడయుఁ గుందుకాళ్లు, గుజ్జుపాదవు
నైనకోమలి నొక్కతె, గంధపాత్రహస్తఁ
గాంచె నెదుర. పద్మ. ౫. ౨౫౭.

జ: కుందించు, కుందిక, కుందికట్టు, కుందికాళ్లు,
కుందిల్లు, కుందుకొను, కుందువడు, కుందెనగి
ఱి, కుందెనగుడి.

కుందుఁడు. సం. వి. అ. పుం. వెన్నుఁడు, విష్ణువు.
(కల్ప.)

కుందు(ది)కొను. అ. క్రి=కుందు. (కుందు+కొ
ను-స్వార్థమున.)

(చింతిల్లు)

సీ. ఇంక నాల్గావంబు లిడనైతిఁగా యంచుఁ గు
మ్మరి నెమ్మదిఁ గుందికొనఁగఁ, గుడుము రూ
కల కెల్లఁ గొననైతిఁగా యంచు శేరి తీఱని
యారివేర మంద. శుక. ౨. ౯౮౩.

కుందురము. సం. వి. అ. పుం. ఒకానొకగంధద్ర
వ్యము‡.

కుందురు. వి. తృణవిశేషము.

గీ. కనుము కుందురు గరిమిడి గఱిక ... మొదలు
గాఁ బూరి రవళింపఁ బొదలు వెడలు. ప్ర
బంధ. ౨౦౧. హంస. ౯. ౪౯.

కుందురుకము. సం=కుందురువు.

కుందురుకి. సం. వి. ఈ. స్త్రీ. అందుగు, సల్లకి‡.

కుందురువు. సం. వి. ఉ. పుం. స్త్రీ. ఒకానొకగం
ధద్రవ్యము, కుందురము‡.

కుందుఱెల్లు. వి. (√కుందు) కాళము‡. (త్రా)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కుందువడు. అ.క్రి.(కుందు+పడు)కుందునొందు.
(డిల్లపడు)

వ...కొందఱు దుష్టమతులు లేమిఁ గుందువడిన భర్త నధికకార్పణ్యంబు పచరించి సర్పిర్లవణతైలతండులాదులకై సిబ్బితివఱుతురు... కాశీ. ౨. ౭౯.

(బాధపడు, పీడ నొందు.)

సీ. కలికిగుబ్బలపెంపుఁ గనఁ జాలఁ దమి గాంచి కోకముల్ రాజుచేఁ గుందువడియె. చంద్రి. ౩. ౧౫.

కుందువు. సం.వి.ఉ.పుం. మూషికము. స్త్రీ.ఒకానొకగంధద్రవ్యము, కుందురువుకీ. (కల్ప)

కుందె(దియ)న. వి. ౧. ఉలూఖలభేదము, ధాన్యము దంపెడుఱోలు, కుంది.

ఉ. భాసురరక్తిమైఁ గలమపాళికఁ గుందెన నించి కంకణౌ,ఘాసమనిస్వనాళి వెలయంగ నయోగ్రము లూని సువ్వి సు,వ్వీ సువి సువ్వి లాలి యని వింతగఁ బాడుచు దంచి పుణ్యగో,త్రాసురకామినుల్ సతిశిరంబున సుంకులు చల్లిర త్తఱిన్. చంద్రి. ౬. ౧౬.

ఉ. విప్పుగుతమ్మికుందెనల వేడుక నర్కకరప్రభాంగనల్, పుష్పాడిరాజనాలు వలపుల్ వెదచల్లఁగ నించి సారెఁ జాల్, దప్పక దంపనెత్తుముసలచ్ఛటలో యనఁ జూడ వింతయై, యొప్పెఁ దదంతరాళపతదుత్పతదుద్ధతషట్పదావళుల్. ల. వి. ౪. ౧౨౭.

గీ. కుంది కుందెన యనఁగను గొఱలు వ్రీహ్యు,లూఖలము...ఆం.భా. ౨. ౨౩౯.

౨. కూర్చుండ లేనిపసిబిడ్డలు కూర్చుండుటకై యేర్పఱచు నొకవిధ మగుతొట్టె.

సీ. పసిఁడికుందియనలోపలఁ బట్టుపొత్తులయొత్తున నొఱగి కూర్చుండ నేర్చె. వి పు. ౭. ౧౨౫.

౩. ఒకానొకచెట్టు. (శ.ర.)

కుందెనగిఱి. వి. (√కుందు)కుందెనగుడి, బాలక్రీడావిశేషము.

సీ. ... గుడుగుడుగుంచాలు కుందెనగిఱి. హంస. ౩. ౧౪౬.

కుందెనగుడి. వి. (√ కుందు.) కుందెనగిఱి, బాలక్రీడావిశేషము.

సీ. 'చిట్లపొట్లాకాయ సిరిసింగణావత్తి గుడుగుడుగుంచాలు కుందెనగుడి. కాళ. ౩. ౩౩.

కుందెలు=కుందేలు. వి. దే. (చూ. కుందేటికొమ్ము) శశము, చెవులపిల్లి.

ఉ... వంటయిల్, కుందెలు సొచ్చె... భార. ఆది. ౬. ౧౮౬.

ఆ. వేఁటకానియిల్లు వెఱవక కుందెలు, సొచ్చినట్టు లెదిరి వచ్చి తీవు. కు. సం. ౧౨.౮౬౭.

జ: కుందెవల.

కుందెవల=కుందేటివల. వి. (కుందెలు+వల)

క. మెడవల సన్నపువల త్రో,పుడువల డొంకవల మింటపుక్కిడివల దాఁ,టుడువల సింగిలవనుకువ, లెడవల కుందెవల లాదు లెసఁగెడివలలున్. హంస. ౪. ౧౮౫.

కుందే(దె)టికొమ్ము. వి. (కుందేలు+కొమ్ము.) ౧. శశశృంగముకీ.

గీ... కుందేటికొమ్మనంగఁ, బరఁగు శశశృంగనామంబు గరళకంఠ. ఆం. భా. ౨. ౬౬.

౨. శశవిషాణము, చెవులపిల్లికొమ్ము; చెవులపిల్లికొమ్మువంటిది. (అసంభవమును దెలుపును.)

గీ. తిరిగి కుందేటికొమ్ము సాధింప వచ్చుఁ, జేరి మూర్ఖులమనసు రంజింప రాదు. భర్తృ.నీతి. ౫.

మ. వసుధన్ గుందెటికొమ్ము తెచ్చుకొనఁగా వచ్చుం బ్రయత్నంబునన్. మల్లభూ.నీతి.౫.

గీ. ఆచకోరాక్షి నిలు వెల్ల సాభిలాషఁ, ది

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వీక్షింపఁ గలిమి కుందేటికొమ్ము. తపతీ. ౨. ౬౦.

కుందేటితాల్పు. వి. (√ కుందేలు) శశధరుఁడు, చంద్రుఁడు.

గీ. వచ్చి యవ్వేఁడివేలుపువంగడంపు, నేల మొలత్రాటినిండుఁగుందేటితాల్పు, ప్రోల నిల్చి కరంబు ప్రేముడి దలిర్ప, వెరవుతోఁ బల్కెఁ గేలుఁదామరలు మొగిచి. అచ్చ.రా. యు.౧౫౫, ౫౧౦.

కుందేటివల. వి. (కుందేలు + వల). కుందేళ్లను పట్టుకొనుట కుపయోగించువల.

వ...దొడ్డివల లేటివల కుందేటివల పందివల... మొదలుగా వలయువలలును...కాశ.౩.౪౬.

కుందేలు. వి=కుందెలు.

గీ. జనకుఁ డగుదుగ్ధవార్ధి కుచ్చైశ్శ్రవంబు, గలిగె నైరావణంబును గలిగె నట్టి, తనకు గారాబుఁ బట్టికి వనజవైరి, కొక్క కుందేలు గలుగుట యువిద యరుదె. నైష. ౭. ౧౭౨.

గీ. ... చెవుల,పోతు కుందే లనంగను ఖ్యాతి గాంచు, శశసమాఖ్యలు...ఆం.భా.౨.౭౫.

గీ... కుందేళ్ల నుందురువుల...మనుచ.౪. ౫౧.

జ: కుందేటికొమ్ము,కుందేటితాల్పు,కుందేటివల.

కుంపటి. వి. (క.కుంపటి. త.కుంపిడుసట్టి) అంగారధాని, నిప్పు లుంచెడుపాత్రము.

క. నీమగని తేజమున ను,ద్దామశమసమగ్రుఁ డనఁగఁ దగి కుంపటిలోఁ, దామర మొలచినక్రియఁ ద,న్నీ మునినిభుఁ డైనసుతుఁడు నీ కుదయించున్. నృసిం. ౩. ౧౨౮.

క. ... కుంపటిలోఁ,దామరలుం బోలె నట్టిరతి నొప్పారెన్. ఆము. ౨. ౬౯. ఆం. భా. ౨. ౨౪౧.

కుంపె=కంపె. వి. తాంబూలపాత్రము.

సీ. తాంబూలపాత్రంబు తబుకంచనంగను గంపె యంచనఁగను గుంపె యనఁగ. ఆం.భా. ౨. ౧౬౬.

కుంపెన. వి. కర్ణభూషావిశేషము.

సీ. చెవులపువ్వు బొగడ బవిరె రారేక కుంపెన రావిరేక మర్వనఁగఁ గర్ణ,భూషావిశేషము లొప్పెల్చు...ఆం.భా. ౨. ౧౪౭.

కుంపెరుఁగు. వి. (కుండ+పెరుఁగు-శ. ర.) ద్రప్సము, దధిభేదము.

గీ. కుంపెరుఁగు నాఁగ ద్రప్స మగును... ఆం. భా. ౨. ౨౫౯.

కుంబ. సం.వి.ఆ.స్త్రీ. ౧. యజ్ఞభూమికి చుట్టునిడిన కంచె. ౨. ముదుగయినశాటిక.

కుంభ. సం. వి. ఆ. స్త్రీ. వేశ్య.

కుంభకము. సం. వి. అ. పుం.౧. ఊపిరి బిగఁబట్టుట. (ప్రాణాయామమున కిది యొకయంగము.) ౨. స్థాలి, కుండ.

కుంభకర్ణుఁడు. సం. వి. అ. పుం-కుండలవంటి చెవులు కలవాఁడు-ఒకానొక రాక్షసుఁడు, రావణునితమ్ముఁడు.

కుంభకామల. సం. వి. ఆ. స్త్రీ. ఒకజాతికామాల రోగము.

కుంభకారము. సం. వి. అ. పుం. కుక్కుభము, గంపపులుఁగు, అడవికోడి.

కుంభకారి. సం. వి. ఈ. స్త్రీ. ౧. కుమ్మరిపెండ్లాము; కుమ్మరది. ౨.కుళత్థిక, అడవిఉలవకీ. ౩. కుళత్థాంజనము. ౪. మణిసిల.

కుంభకారిక. సం. వి. ఆ. స్త్రీ=కుంభకారి.

కుంభకారుఁడు. సం. వి. అ. పుం-కుండలు చేయువాఁడు-కులాలుఁడు, కుమ్మరి.

కుంభఘోణము. సం. వి. అ. పుం.తంజాపురమండలమందలి యొక ప్రసిద్ధపట్టనము. (ఆ. ని.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కుంభచక్రము. సం. వి. అ. న. (జ్యోతి) చక్రభేదము, కుంభాకారచక్రము. (ఇది ప్రయాణమందలి శుభాశుభములను దెలుపును.)

కుంభతుంబి. సం. వి. ఈ. స్త్రీ. అలాబూభేదము, ఒకజాతిసొఱ‡.

కుంభదాసి. సం. వి. ఈ. స్త్రీ. ౧. కుంభిక, తీఁగపాఁచి, నాఁచు‡. ౨. కుట్టని, కుంటెనకత్తె.

కుంభపాదుఁడు. సం. విణ. (అ. పదీ. అ.) శ్లీపదరోగి, ఏనుఁగుకాలివాఁడు.

కుంభము. సం. వి. అ. పుం. ౧. ఘటము, కుండ. ౨. ఏనుఁగుకుంభస్థలము. ౩. (జ్యోతి) ఒకానొకరాశి. ౪. ఇరువదిద్రోణములకొలత. ౫.(యోగ) ప్రాణాయామముయొక్క అంగవిశేషము, కుంభకము.(దీనియందుశ్వాసము నిరోధింపఁబడును.) ౬.హృదయరోగవిశేషము. ౭.౧.గుగ్గిలపుచెట్టు. ౨. త్రివృత్తు, తెల్లతెగడ‡. (కల్ప.)

కుంభముద్ర. సం. వి. ఆ. స్త్రీ.(యోగ) ఒకానొకముద్ర.

శ్లో.దక్షాఙ్గుష్ఠం పరాఙ్గుష్ఠే క్షిప్త్వా హస్తద్వయేన
తు,సావకాశామేకముష్టిం కుర్యాత్సా కుంభ
ముద్రికా. (వాచ)

కుంభయోని. సం. వి. ఇ. పుం-కుండయందు పుట్టినవాఁడు-౧. అగస్త్యుఁడు. ౨. ద్రోణుఁడు. ౩. వశిష్ఠుఁడు. (కల్ప)

కుంభల. సం. వి. ఆ. స్త్రీ. బోడతరము‡.

కుంభసంధి. సం. వి. ఇ. పుం.ఏనుఁగుకుంభస్థలముల నడిమిసందు, విదువు. (త్రి. ని.)

కుంభాండము. సం. వి. అ. న. గుమ్మడి‡.

కుంభాండి. సం. వి. ఈ. స్త్రీ. బూడిదగుమ్మడి, తెల్లగుమ్మడి‡.

కుంభాధిపుఁడు. సం. వి. అ. పుం. శనిగ్రహము.

కుంభాభిషేకము. సం. వి. అ. పుం. క్రొత్తగా గుడి కట్టించి యందు ప్రతిష్ఠచేసినవిగ్రహమునకు కుంభమునం దుదకము నిండుగఁ బోసి మంత్రపూత మయినయాయుదకముచేత చేయించెడు స్నానము.

కుంభి. సం. విణ. (న్. నీ. న్.) కుంభము కలది. వి. న్. పుం. ౧. ఏనుఁగు. ౨. కుంభీరము, మొసలి. ౩. కులాలుఁడు, కుమ్మరవాఁడు. ౪. గుగ్గిలము‡. ౫. విషకృమిభేదము. ఈ. స్త్రీ. ౧. ఉఖ, వంటకుండ. ౨. భూపాటలి, నేలకలిగొట్టు; కలిగొట్టు‡. ౩. కుంభిక, తీఁగపాఁచి, నాఁచు‡. ౪. కట్ఫలము, పినగుమ్ముడు‡. ౫. పర్పటము, పాపట‡. ౬. పరివ్యాధము, నీటిప్రబ్బ‡.

కుంభించు. సం. స. క్రి. (ఊపిరి)బిగఁబట్టు,ఆఁపు.

వ...మఱియు నిడయందుఁ బూరించి కుంభించి
పింగళనాడిని విడిచి మరలఁ బింగళనాడిఁ
బూరించి కుంభించి యిడయందు విడువవల
యును...వేం. మా. ౩.౯౮.

కుంభిక. సం. వి. ఆ. స్త్రీ. ౧.తీఁగపాఁచి,నాఁచు‡. ౨. పాటల, కలిగొట్టు‡. ౩. ద్రోణపుష్పి,తుమ్మి‡. ౪. ఒకానొకనేత్రరోగము. ౫. వేశ్య. ౬.కట్ఫలము, పినగుమ్ముడు‡.

కుంభిని. సం. వి. ఈ. స్త్రీ. ౧. భూమి, నేల. ౨.కరిణి, ఆఁడేనుఁగు. ౩. జయపాలవృక్షము, భద్రదంతి‡.

కుంభిపాకి. సం. వి. ఈ. స్త్రీ. కట్ఫలము, పినగుమ్ముడు‡. (కల్ప)

కుంభిలుఁడు. సం. వి. అ. పుం. ౧. దొంగ. ౨.శ్లోకార్థమును దొంగిలించువాఁడు. ౩.శాలమత్స్యము, వేగముగా పోవునొకజాతిచేఁప. ౪.శ్యాలుఁడు, పెండ్లాముతోడఁబుట్టినవాఁడు.

కుంభీకము. సం. వి. అ. పుం. ౧. పున్నాగము‡. ౨. కుంభిక, తీఁగపాఁచి, నాఁచు‡.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కుంభీకుఁడు. సం. వి. అ. పుం. నపుంసక భేదము.

కుంభీధాన్యకుఁడు. సం. వి. అ. పుం=కుంభీధాన్యుఁడు.

కుంభీధాన్యము. సం. వి. అ. న. సంవత్సరమునకు చాలునంత కుండలలో నిలువచేసుకొన్నధాన్యము.

కుంభీధాన్యుఁడు. సం. వి. అ. పుం. సంవత్సరమునకు కావలయునంత ధాన్యము కుండలలో నిలువ చేసికొనుగృహస్థుఁడు.

కుంభీనసము. సం. వి. అ. పుం. పాము.

కుంభీనసి. సం. వి. ఈ. స్త్రీ. ౧. రావణునిపినతల్లి కూఁతురు.(లవణాసురునితల్లి.) ౨.ఆఁడుపాము.

కుంభీపాకము. సం. వి. అ. పుం. నరకవిశేషము. (ఇందు ఆవమందలికుండలవలె పాపులు కాల్పఁబడుదురు.)

కుంభీరకుఁడు. సం. వి.అ.పుం.చోరుఁడు ,దొంగ.

కుంభీరమక్షిక. సం. వి. ఆ. స్త్రీ. ఒకజాతిఈఁగ.

కుంభీరము. సం. వి. అ. పుం. నక్రము, మొసలి.

కుంభీరాసనము. సం. వి. అ. న. (యోగ)ఆసనభేదము.

శ్లో.పాదోపరి పదం దత్త్వా శీర్షోపరి కరద్వయమ్,
తిష్ఠేద్దణ్డాకృతిర్భూమౌ కుమ్భీరాసనముచ్యతే. (వాచ.)

కుంభీరుఁడు. సం. వి. అ. పుం. చోరుఁడు,దొంగ.

కుంభీలకుఁడు. సం=కుంభీరకుఁడు.

కుంభీలము. సం=కుంభీరము.

కుంభీలుఁడు. సం.వి.అ.పుం.౧. కుంభిలుఁడు, దొంగ.౨.శ్లోకార్థమును దొంగిలించువాఁడు.(వై.ని.)

కుంభుఁడు. సం. వి.అ.పుం.౧. వేశ్యాపతి,విటుఁడు. (వై. ని) ౨. కుంభకర్ణునికొడుకు.

కుకభము. సం. వి. అ. న. మద్యము. (కల్ప)

కుకరుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) కుణి, ఈచవోయినచేతులు కలవాఁడు.

కుకీలము. సం.వి. అ. పుం-భూమికి మేకువంటిది-పర్వతము, కొండ. (త్రి. ని.)

కుకుందరము. సం. వి. అ. న. స్త్రీలపిఱుఁదిమీఁది గుంట. పుం. కుక్కపొగాకు!.

కుకుటము. సం. వి. అ. పుం. బూరుగు, శాల్మలి!.

కుకురము. సం. వి. అ.పుం.౧.కుక్కురము,కుక్క. ౨. గ్రంథిపర్ణము, గండివనము!. ౩. దశార్హదేశము.

కుకూటి. సం. వి. ఈ. స్త్రీ, న్. పుం. శాల్మలి, బూరుగు!.

కుకూలము. సం. వి. అ. పుం. తుషానలము, కుమ్ము, ఉముకనిప్పు. న. ౧. గసిక నాటినగుంట. ౨.కవచము.

కుకోలము. సం. వి. అ. పుం. కోలి, రేఁగు!.

కుక్క. వి. (సం. కుక్కురః. ప్రా. కుక్కుర. త. కుక్కన్, కుక్కల్.) వేఁపి, శునకము.

క. వెడగోఁతల నెత్తురొలుకఁ, బడఁద్రోచిన వ
చ్చి కుక్కపదుపు వెనుకకుఁ, జడిసెఁ గబ
ళింప నొల్లక...భార. శాం. 3. ౫౦౭.

గీ...కంకటి మైలచీరఁ, బఱచి విడె మొల్లరే
యంచుఁ బలుకరింపఁ, గుక్కకూఁతుర వల
దంచు వెక్కిరించు. శుక. ౨. ౮౫౭. (ఇట
నిందావాచకము.) ఆం.భా. ౨. ౨౯౦.

ఇప్లే:-కుక్కలకొడుకు.

సా: కుక్కతోఁక పట్టుకొని గోదావరి యీఁదినట్లు.

విశే. అల్పము, నీచము. (ఇది 'కాకి'వంటిది)

ఉదా: కుక్కపొగాకు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

జః కుక్కగొడుగు, కుక్కగొర్రె, కుక్కచ్చు, కుక్కతొలసి, కుక్కపాల, కుక్కబూరుగు, కుక్కమూతిపిందె, కుక్కమేడి, కుక్కలకట్టు, కుక్కల్లి, కుక్కవాయింట.

కుక్కగొడుగు. వి. (√కుక్క) ఛత్త్రాకము, పుట్టగొడుగుః. (శర, వా.)

కుక్కగొర్రె. వి. (√కుక్క) అడవిగొర్రె. (బ్రౌ)

కుక్కచ్చు, కుక్కయచ్చు. వి. (కుక్క + అచ్చు) కుక్కయాకృతి గలవాఁత, కుక్కముద్ర.

క. చంపినవానిని సరిగాఁ, జంపుట తగు విప్రుఁ డైనఁ జంపక పతిత, త్సంపదఁ గొని తలగొఱిగి ప, దంపడి కుక్కచ్చు వేసి దండింపఁ దగున్. విజ్ఞా. ప్రా. ౬౪.

గీ. కల్లజూదరి మెడఁ బాసికలు దగిల్చి, కుక్కయచ్చిడి దండుగఁ గొనుట నీతి. విజ్ఞా. ప్రా. ౪౧.

కుక్కతొలసి. వి. (√ కుక్క) ఫణిర్జకము, మరువముః.

ఆ. తొలసి కుక్కతొలసి తోరపువాఁకుడు, గలగరయును గుంటగలగరయును. చికి. ౨. (చి. ని-కుక్కతొళసి. శ.ర.)

కుక్కపాల. వి. (√ కుక్క) వటపత్రిః. (వన్యలతావిశేషము. ఇది పాలతీఁగను బోలి యుండును ఆకులు మాత్రము సోగవట్రువలై యుండును. చి. ని.)

సీ. ... కుక్కపా లన వటపత్త్ర పరఁగుచుండు. ఆం. భా. ౨. ౬౬.

కుక్కబూరుగు. వి. (√కుక్క) ఒకజాతిబూరుగుః. హంస. ౪. ౧౧.

కుక్కముల్లు. వి. దద్రురోగవిశేషము. (బ్రౌ)

కుక్కమూతిపిందె. వి. (√ కుక్క) కాపుడిగినపుడు కలిగెడు కుక్కమూతివంటిమూతి గలపిందె. (శ. ర.)

ఉదా: చెట్టు చెడుకాలమునకు కుక్కమూతిపిందెలు పుట్టును.

కుక్కమేడి. వి. (√కుక్క) కాకోదుంబరిక, కాకిమేడిః. (శ. ర.)

కుక్కలకట్టు. వి. (√ కుక్క) చోరసాధనవిశేషము, కుక్కలు మొఱుఁగకుండఁ జేయువస్తువిశేషము. చెన్న. ౩. ౨౯౪.

కుక్కల్లి. వి. (కుక్క + అల్లి) వన్యవృక్షవిశేషము. (చి. ని.)

కుక్కవాయింట. వి. (√ కుక్క) శ్వానబర్బరముః.

గీ. కుక్కవాయింట నాఁగఁ బెంపెక్కు శ్వాన, బర్బరాభిధ... ఆం. భా. ౨. ౨౬౭. (బ్రౌ. పా.)

కుక్కి. వి. త్రాళ్లు వదులై పల్లముపడినమంచము; అల్పఖట్వ.

ఉ. ...నీవు ని, స్తేజము నొంది యల్పనిగళింగొఱమాలినకుక్కిమీఁద నీ, యోజ ననాథుపాటువడ నోగిత మైతె మదీయవల్లభా. భోజ రా. ౫. ౨౮౮.

క. కుక్కలలో శబరులలోఁ, గక్కురచిమ్మటులలోనఁ గార్కొకులలోఁ, బక్కణముగుడిసెనడుమను, గుక్కిపయిం జచ్చె నతఁడు ఘోరవ్యాధిన్. శివరా. ౪. ౪౬. ఉ. హరిశ్చ. ౪. ౧౩.

సీ. ...రాజిలు నల్పఖట్వ కుక్కియనంగ... ఆం. భా. ౨. ౧౬౪.

విశ. నిమ్నము, లోఁతైనది.

ద్వి. ఆకుక్కినూతిలో నారీతి నున్న, యాకవిసుతఁ గాంచి యద్భుతం బంది. ద్వి. భాగ. ౯ స్కం. (శ.ర.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

జ: కుక్కివడు.

కుక్కిదము. విణ. (క్రుక్కు?) క్రిక్కిఱిసినది;దట్టము, సాంద్రము.

ఆ. ఉవిదమానసమున నుప్పొంగి పలరసం, బొక్కపెట్ట తటిమి కుక్కిదంబు, గాఁగ నిండి తాల్మి కట్టవిసెనొ యన, వెడలె నశ్రువారి వెల్లిగొనుచు. కు. సం. ౫. ౨౦౬.

ఉ. తారకుఁడుఁ భుజాబలమదంబున షణ్ముఖుమీఁద నేసె నా,నారుచిరాస్త్రసంహతి రణంబునఁ గ్రిక్కొని కుక్కిదంబు గాఁ.కు.సం. ౧౨. ౯౧౫.

కుక్కివడు. అ. క్రి. (కుక్కి+పడు)కుక్కియగు, నేఁతసడలి పల్లమగు, దిగఁబడు.

ఆ. కుక్కివడిన మిగులఁ గొంగోడువోయినఁ, గుఱుచయైన విఱిగి కొంచెమైన, మలినమైన నేఁత పలుచనైనను నల్లు,లున్న నుల్కమంచ మొప్ప దండ్రు. వి. పు. ౮. ౨౧౫.

కుక్కుటకము. సం=కుక్కుటము.

కుక్కుటకుఁడు. సం. వి. అ. పుం. ఒకసంకీర్ణజాతివాఁడు, నిషాదస్త్రీయందు శూద్రునకుఁ బుట్టినవాఁడు.

కుక్కుటధ్వజుఁడు. సం. వి. అ. పుం-కోడిపడగవాఁడు-కుమారస్వామి.

కుక్కుటమండపము. సం. వి. అ. పుం. (కాశియందున్న) ముక్తిమండపము.

కుక్కుటమస్తకము. సం. వి. అ. పుం. చవ్యము‡.

కుక్కుటము. సం. వి. అ. పుం. ౧. కోడి. ౨. కుక్కుభము, అడవికోడి. (వాచ)

కుక్కుటవ్రతము. సం. వి. అ. న. భాద్రపదశుక్లసప్తమియందు చేయువ్రతవిశేషము. (ఇది సంతానార్థము స్త్రీలు చేయుదురు. దీనినే లలితాసప్తమీవ్రతము అనియు అందురు.)

కుక్కుటశిఖము. సం. వి. అ. పుం. కుసుంభవృక్షము, కుసుమచెట్టు.

కుక్కుటాండము. సం.వి.అ.న.కోడిగ్రుడ్డు.

కుక్కుటాసనము. సం. వి. అ. న. (యోగ)ఆసనభేదము.

శ్లో. నిజహస్తద్వయం భూమౌ పాతయిత్వా జితేన్ద్రియః,పద్భ్యాం బద్ధం యత్కరోతి కూర్పరద్వయమధ్యగం, సవ్యాపసవ్యయుగళం కుక్కుటాసనముచ్యతే.(రుద్రయామళము-వాచ.)

కుక్కుటి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. దంభచర్య, కపటపునడవడి.ఈ. స్త్రీ. ౧.ఆఁడుకోడి. ౨. శాల్మలి, బూరుగు‡.

కుక్కుటీవ్రతము. సం=కుక్కుటవ్రతము.

కుక్కుభము. సం.వి.అ.పుం. అలజము,గంపపులుఁగు, అడవికోడి.

కుక్కురము. సం.వి. అ.పుం. కుక్క. న. గ్రంథిపర్ణి, గండివనము‡.

కుక్కురవాక్కు. సం.వి.చ్.పుం-కుక్కవలె ధ్వని చేయునది-సారంగమృగము, ఒకజాతిలేడి.

కుక్కురి. సం.వి.ఈ.స్త్రీ. ఆఁడుకుక్క.

కుక్షము. సం వి.అ.పుం. ఉదరము,కడుపు. (కౌముది.)

కుక్షి. సం.వి.ఇ.పుం. ౧.జఠరము, కడుపు.౨. మధ్యభాగము. 3. కత్తియొఱ.

కుక్షింభరి. సం.విణ.(ఇ) ఆత్మంభరి,స్వోదరమాత్రపూరకుఁడు.

కుక్షిరంధ్రము. సం.వి.అ.పుం. నలము, కిక్కసకసవు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కుక్షిశూలము. సం.వి.అ.పుం.న.కడుపులోఁ గలిగెడురోగవిశేషము. (వాచ)

కుఖనకము. సం.వి. అ.పుం-భూమిని త్రవ్వునది-౧. ఎలుక. ౨. పంది.

కుగ్రామము. సం.వి. అ. పుం. పల్లెటూరు. (రాజుగాని ఆహితాగ్ని గాని వైద్యుఁడు గాని ధనికుఁడు గాని నది గాని లేనియూరు-విల్యమ్సు.)

కుచండి. సం.వి. ఈ.స్త్రీ. మూర్వాలత, చాఁగ.

కుచందనము. సం. వి. అ.న.౧-వాసన లేనిచందనము-ఎఱ్ఱగంధము,రక్తచందనము. ౨. కుంకుమపువ్వు. ౩. పత్త్రాంగము, రక్తచందనమువలె నుండు కాష్ఠవిశేషము.

కుచఫలము. సం.వి.అ.పుం. దానిమ్మ.

కుచము. సం.వి.అ.పుం. స్తనము, చన్ను.

కుచరుఁడు. సం.విశే.(అ.ఆ.అ.) పరులదోషములను చెప్పువాఁడు.

కుచాంగేరి. సం.వి.ఈ.స్త్రీ.చుక్కకూర.

కుచాగ్రము. సం. వి. అ. న. చూచుకము, చనుమొన.

కుచితము. సం.విశే.(అ.ఆ.అ) పరిమితము,కొలఁదిపాటిది.

కుచేల. సం. వి. ఆ. స్త్రీ. విద్ధకర్ణి, చిఱుబొద్ది.

కుచేలము. సం. వి. అ. న. ౧-భూమికి వస్త్రమైనది-సముద్రము.

శ్లో. కాచాయ నీచం కమనీయవాచా, మోచాఫలస్వాదుముచా న యాచే, దయాకుచేలే ధనదత్కుచేలే,స్థితేఽకుచేలే శ్రితమాకుచేలే.

౨. కుత్సితచేలము.

కుచేలుఁడు. సం. విశే. (అ. ఆ. అ.)మాసినట్టిగాని చినిఁగినట్టిగాని వస్త్రములు కట్టువాఁడు. వి. అ. పుం. ఒకానొకఋషి, శ్రీకృష్ణుని మిత్త్రుఁడు.

కుచ్చెల=కంచెల.

చ. కలువలు కొప్పున న్నగు మొగంబునఁ గస్తురిబొట్టు పట్టుకుచ్చెలయును జంద్రకావిబుసాపనివల్వయు మైరహింపఁగా. శుక. ౧. ౭౫.

కుచ్చెలి=కుచ్చెలి. వి. కోలి, రేఁగు.

సీ. కుచ్చలి యంచనఁ గుచ్చెలి యనఁగను గోలియటన్నను గోలి యొప్పు. ఆం. భా. ౨.౮౪. హంస. ౪. ౧౩౨.

కుచ్చెలిగంత. వి. యోగులును యోగినులును ధరించెడుబొంత.

ఉ....వెలివన్నెపట్టునూ,లుక్కుచ్చులు గల్గి యొప్పుతనకుచ్చలిగంతయుఁ గక్షపాలలో,నచ్చపురత్నపేటి నిడినట్టి మహాఘుటికా ప్రకాండముల్. పరమ. ౧. ౧౭౧.

సీ...గుబ్బ,చనుదోయి వన్నెకుచ్చలిగంత డాపలికరమునందు విభూతికక్షపాల. రాజ.చ.౨. ౯౪.

కుచ్చెలిబొంత=కుచ్చలిగంత.

సీ. నలుపగుకలువమొగ్గలు జడల్గా నాఁచుపాలపైనకుచ్చలిబొంత గాఁగ. గీ. జోగురాలును బోలెను సొబగు మీఱు,కొలను గాంచిరి మదిలోనికోర్కు లలర. యయా. ౩. ౫౬. పరమ. ౧. ౧౭౫.

కుచ్చితము. విశే. (సం. కుత్సితః. ప్రా. కుచ్ఛిలో. క.కుచ్చిత. త.కుచ్చితమ్.) నీచము, అల్పము, కుత్సితము.

ఆ. వలయుపదవియందు నిలిచి నారాజ్యమం,తయును జక్కఁబెట్టి నయము విక్ర,మంబు నడపునంతమానిసి నై యుండి, కుచ్చితంపుబ్రదుకు కోరఁదగునె. భార. విరా. ౧.౨౭౨.

సీ. ... అధిప నీపలికినయట్ల కరముఁ, గుచ్చితంబైనట్టి కోమటికులమున జన్మింపు మీ వని శా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పమిచ్చి. మార్క. ౭. ౨౩౬. ఉ. హరి. ౫. ౩౦౧.

౨. నీచత్వము, కుత్సితత్వము.

ఉ. కుచ్చిత మేమి గూడు సమకూడిన రాజ్యము వీటఁబుచ్చఁగా,వచ్చిన లాభ మేమి... వేం. పంచ. ౩. ౧౩౭.

కుచ్చితుఁడు. విణ. కుజనుఁడు, దుష్టుఁడు.

గీ. కఱటి యడిగొట్టు పలుప యేపరి గరాసు, చెనఁటి చెన్నఁటి కూళ కుచ్చితుఁడు మొండి, కట్టె నాఁగను గుజనాఖ్యగాఁ జెలంగు. ఆం. భా. ౩. ౭.

ఉ. అచ్చటఁ దొల్లి పార్వతి వయస్యలతో జలకేళిఁ దేలఁగాఁ, గుచ్చితులైన రక్కసులు కొందఱు కామినులై జలంబులోఁ,జొచ్చిన నిందుఁ జొచ్చి పురుషుల్ నిజ మిట్టులె యాదు రంచు లోఁ,హెచ్చినకిన్క నట్లు శపియించి తిరోహిత యయ్యె నయ్యెడన్. ఉ.రా.౫. ౧౬౩.

కుచ్చిళ్లు. వి.బ. (కుచ్చెళ్లు. శ.ర – కుచ్చిలి. చి. ని.) బాలికాక్రీడావిశేషము. (ఇదియే గూఢమణిక్రీడ యండ్రు అని చి. ని.)

మ. దినముల్ కొన్ని చనంగ నంతఁ గడు నర్థిం బొమ్మపెండిండ్లు గు,జ్జెనగూళ్లచ్చనగండ్లు పింపిళులు కుచ్చిళ్ల్ గీరనంగింజలో,మనగుంటల్ కనుమూసిగంత నలుగంబాలాటలో నైన ఖే,లనముల్ ...కళా. ౬. ౨౦౨.

కుచ్చు. వి. (సం. గుచ్ఛః. ప్రా. కుచ్ఛ. క. త. మ. కుచ్చు. తు. కుచ్చి.) ౧. పువ్వులు మొదలగువానిగుత్తి.

సీ. ...కుచ్చన గుత్తి యన గుని యనఁగ గుచ్ఛాఖ్య దనరు. ఆం. భా. ౨. ౮౦.

౨. పట్టు మున్నగువానికుచ్చు.

ఉదా: పాలకీకుచ్చు, కుచ్చుపాగా, మొ.

(బ) ౧. స్త్రీలు జడయందు చేర్చి అల్లుకొనెడి భూషణవిశేషము. (శ.ర.)

సీ. బటువుముత్యములపాపటబొట్టు రాకిడి జడబిళ్లలును గుచ్చులడరి వెలుఁగ. వేం. మా. ౧. ౧౩౦.

౨. కొనచెవి నుంచుకొనెడి భూషావిశేషము. (శ. ర.)

జ: కుచ్చుమీను, కుచ్చులమెకము.

కుచ్చుమీను. వి. (√కుచ్చు) పెద్దతోఁక గలచేఁప. (చి. ని, శ. ర.)

కుచ్చులమెకము. వి. (కుచ్చులు+మెకము) చమరీమృగము. (శ. ర.)

కుచ్చె. వి. ౧. కుచ్చెల, పింజె, మడత.

సీ...కచ్ఛభేదాభిధాన మెసంగుఁ గానె కుచ్చెల కుచ్చె కచ్చె పింజె,చుంగు రింగు నెఱిక చింగు నెఱి యనంగ...ఆం. భా. ౨. ౧౫౩.

౨. కెంపుపని.

సీ..: కెంపుపని కుచ్చె యనఁగ వెలయు. ఆం. భా. ౨. ౨౭౭.

కుచ్చెతీయు. స. క్రి. (రత్నములను) సానఁబట్టు. (శ. ర.)

కుచ్చెల. వి.(బ.కుచ్చెలలు,కుచ్చెళ్లు–సం.కచ్ఛః.)

౧. కుచ్చె, పింజె, మడత.

చ. ...సరిగంచుచల్వకు,చ్చెల లపరంజిమెట్టియల జీరఁగ నందెలు మ్రోయ సోయగం,బొలుకఁగ వచ్చె నత్తఱి రఘూత్తము చిత్తము తత్తఱింపఁగన్. ఉ. రా. ౬. ౧౬౧.

మ. తళుకుంగుబ్బలఁ బైఁట వేయు మని కాంతల్ దూఱ హాలామదా,కులితస్వాంత యొకర్తు వేగ జిలుఁగుంగుచ్చెళ్లకొంగెత్తి గు,బ్బలపైఁ గప్పిన బైలువడ్డజఘనప్రాంతంబు వీక్షించి ... దశా. ౮. ౧౨౩. ఆం. భా. ౨. ౧౫౩.

౨. పావడ, గాగర.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. మెఱుఁగుఁగుచ్చెలమీఁద జరతాబుపని మీ
ఱుచెంగావిరంగారుచీరఁ గట్టి. హంస. ౧.
౧౨౦.

౩.పిడుకలు చొప్ప మొదలగువానిప్రోఁగు,రాశి.

గీ. ... రుబ్బు,ఱోలు పిడుకలకుచ్చెల దాలిగుం
త,దనర నిరతంబు వెలయు నాతనిగృహంబు.
శుక. ౨.౪౦౭. (పిడుకలకుచ్చెల=పిడుకల
గూడు.)

సీ. ...కుచ్చెల యన రాశి కొలుచుండు. ఆం.
భా. ౨. ౨౩౦.

౪. ఎనిమిదిగొఱ్ఱులకొలఁది, భూపరిమాణవిశేష
ము. (బ్రౌ.)

కుచ్చెలి=కుచ్చేలి. ఆం.భా.౨.౬౪.

కుచ్ఛము. సం. వి. అ. న. కుముదము, తెల్లగలువ.
(వాచ.)

కుజంభ(భి)లుఁడు. సం.వి.అ.పుం. కన్నపుదొం
గ, సంధిచోరుఁడు.

కుజనుఁడు. సం.వి.అ.పుం.కుత్సితపురుషుఁడు.

కుజప్రియము. సం. వి. అ. పుం-కుజగ్రహమున
కిష్టమైనది-విద్రుమము, పగడము.

కుజము, సం.వి.అ.పుం-భూమినుండిపుట్టునది-చె
ట్టు.

కుజలము. సం.వి.అ.న. పులికడుగు.

కుజవారము. సం.వి.అ.పుం. మంగళవారము.

కుజుఁడు. సం.వి.అ.పుం-భూపుత్రుఁడు-౧.నరకా
సురుఁడు. ౨. అంగారకుఁడు.

కుజ్ఝటి. సం.వి.ఇ,ఈ.స్త్రీ.పొగమంచు. (విల్యమ్సు)

కుటంకము. సం. వి. అ. పుం.ఇంటికప్పున కుపయో
గించుగడ్డిలోనగునది.

కుటంగకము. సం. వి. అ. పుం. ౧. ఛది, పటల
ము, ఇంటికప్పు. ౨. ఆకులు లోనగువానిచే ఆ
చ్ఛాదితమైనగృహభేదము.

కుటచము. సం. వి. అ. పుం. కుటజము, కొండమ
ల్లెకీ. (వాచ.)

కుటజము. సం. వి. అ. పుం. ౧. కొండమల్లె, కొ
డిసెచెట్టు. ౨. అగస్త్యవృక్షము, అవిసెకీ.

కుటజుఁడు. సం. వి. అ. పుం-కుండయందు పుట్టిన
వాఁడు-౧. అగస్త్యుఁడు. ౨.ద్రోణుఁడు. ౩. వశి
ష్ఠుఁడు.

కుటన్నటము. సం. వి. అ.పుం. శ్యోనాకము,దుం
డిగముకీ. న. కైవర్తీముస్తకము,కైవడిముస్తెకీ.

కుటపము. సం. వి. అ. పుం. ౧. ఇంటితోఁట. ౨.
ధాన్యమానవిశేషము,కుడవము. న.పద్మము.

కుటపుఁడు. సం. వి. అ. పుం. ముని.

కుటము. సం. వి. అ. పుం. న. కలశము, కుండ.
పుం.౧.దుర్గము, కోట.(కల్ప.)౨. చెట్టు.౩.గృహ
ము;క్షుద్రగృహము,గుడిసె.(శే.ని.) ౪.కొండ.

కుటరము. సం. వి. అ.పుం.తరిగంబము,చల్లరాడు.

కుటరుణ. సం. వి. ఆ. స్త్రీ. త్రివృత్తు, తెగడకీ.

కుటరువు. సం. వి. ఉ. పుం. ౧. పటగృహము, డే
రా. ౨. ఒకజాతిసింహము. (వై. ని.)

కుటలము. సం. వి. అ. న. పటలము, ఇంటికప్పు.

కుటహారిక. సం. వి. ఆ. స్త్రీ. దాసి, పనికత్తె.

కుటాక. వి. పక్షివిశేషము.

సీ. కూఁకటికువ్వె కుటాక కళ్కు కరడు నల్లచి
కాఁడును జల్లపిట్ట. గీ.యనఁగ నిట్లని పక్షిభే
దాఖ్య లలరు.ఆం. భా. ౨. ౯౭.

కుటి. సం. విశే. (ఇ) కౌటిల్యము కలవాఁడు. (వై.
ని.) వి. ఇ. పుం. ౧. దేహము. ౨. చెట్టు. ఇ,
ఈ. స్త్రీ. ౧. కౌటిల్యము, వంకర. ౨.గుడిసె.ఈ.
స్త్రీ. ౧. కుంభదాసి, నీళ్లు మోయుపనికత్తె. ౨.
మురయనుగంధద్రవ్యముకీ. ౩. మద్యము.(హే
మ. ని.) ౪. చిత్రగుచ్ఛము, పలురంగులు గల

పూలగుత్తి. ౫. ఇనుము. (వై. ని.)

కుటిచరము. సం. వి. అ. పుం-(జలములో) వంకరగా నడుచునది-జలసూకరము. (వాచ.)

కుటితము. సం. విణ. (అ. ఆ. అ.) కుటిలము, వంకరైనది.

కుటిరము. సం. వి. అ. న. కుటీరము, క్షుద్రగృహము. (కల్ప)

కుటిల. సం. వి. ఆ. స్త్రీ. ౧. నది.(హేమ. ని.) ౨. స్పృక్కయనుగంధద్రవ్యము. (మే. ని.)

కుటిలము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. వంకరైనది; మెలికలు తిరిగినది. ౨. ఋజువు కానిది, కపటము కలది. (ఉదా: కుటిలహృదయుఁడు, మొ.) వి. అ. న. తగరపుష్పము, నందివర్ధనపుపూవు.

కుటీచకుఁడు. సం.వి. అ. పుం-గుడిసెలో నుండుటచేతనే తృప్తి నొందువాఁడు - సన్న్యాసిభేదము. (కుటీచకుఁడు బహూదకుఁడు హంసుఁడు పరమహంసుఁడు అని సన్న్యాసులు నలువురు.)

కుటీరము. సం. వి. అ. పుం. గుడిసె.

కుటుంగకము. సం=కుటంగకము.

కుటుంబము. సం. వి. అ. పుం. న. ౧. పోష్యవర్గము, పెండ్లాము బిడ్డలు లోనగువారు. ౨. బంధువు, చుట్టము. ౩. జ్ఞాతి. ౪. సంతతి, సంతానము. ౫. నామము, పేరు. (వాచ.) ౬. వర్గము, సమూహము.

కుటుంబి. సం.విణ. (న్. నీ. న్)కర్షకుఁడు, దున్నుకొని బ్రదుకువాఁడు.(కల్ప.) వి. న్.పుం.గృహస్థుఁడు. (కల్ప.)

కుటుంబిని. సం. వి. ఈ. స్త్రీ. ౧. మగఁడును బిడ్డలును గలస్త్రీ. ౨. కుటుంబములసమూహము.

కుటుఁడు. సం.వి.అ.పుం. శిలాకుట్టకుఁడు,ఱాలుమలుచువాఁడు. (శే.ని.)

కుట్టకము. సం.వి. అ.పుం. (గణిత) గుణకాంకవిశేషము.

కుట్టకుఁడు. సం.విణ. (ఆ.ట్టికా.అ.) ఛేదించువాఁడు.

కుట్టడము. వి. (√కుట్టు.) కుట్టుపని.

సీ. అవికకుట్టడపుఁదోరపునిగ్గుజంటీలు తనులతా
ద్యుతికిఁ గైదండ యొసఁగ. శుక. ౧. ౨౦౦.
(శ.ర.పా.)

కుట్టన. సం.వి.ఆ.స్త్రీ=కుట్టనము.

కుట్టనము. సం.వి.అ.న.౧.ఛేదనము. (చెక్కుట,మలుచుట, మొ) ౨.కుత్సనము, నిందించుట. ౩.ప్రతాపనము, కాఁచుట, వెచ్చచేయుట. ౪. గుణనము,గుణించుట.

కుట్టని. సం.వి.ఈ.స్త్రీ. ౧. కుట్టిని, కుంటెనకత్తె. ౨. ఛేదనసాధన మగుకత్తిపీట,మొ.

శ్లో. కుట్టనీ పేషణీ చుల్లీ ఉదకుంభీ చ మార్జనీ,
.పంచసూనా ఇతి ఖ్యాతాస్తాభి స్స్వర్గం న
గచ్ఛతి.

కుట్టనీయము. సం=కుట్టయితవ్యము.

కుట్టమితము. సం. వి. అ. న. దంతపీడనాదులచే కోపభావ మభినయించినను లోపల మిక్కిలి యానందము పొందునట్టిస్త్రీలయొక్క శృంగారచేష్టావిశేషము.

శ్లో. కేశస్తనాధరాదీనాం గ్రహే హర్షేపి సం
భ్రమాత్,ప్రాహుః కుట్టమితం నామ శిరఃక
రవిధూననమ్. సా. ద. ౩. ౧౧౧.

కుట్టయత్. సం. శత్రు. ఛేదించుచున్న.

కుట్టయమానము. సం. విణ. (అ. ఆ. అ.) ఛేదించుచున్నది.

కుట్టయిత. సం. విణ. (ఋ.త్రీ.ఋ)=కుట్టకుఁడు.

కుట్టయితవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) ఛేదింపఁదగినది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కుట్టహారిక. సం. వి. ఆ. స్త్రీ. దాసి, పనికత్తె. (హ లా. ని.)

కుట్టాకము. సం. విణ. (అ. ఈ. అ.) ఛేదించునది.

కుట్టారము. సం. వి. అ. పుం. కొండ. న. ౧. రతి. ౨. కంబళము.

కుట్టారుగ. వి. (కుఱు+ఆరుగ) క్షుద్రకోద్రవము౯. (బ) ధాన్యవిశేషము.

మ. గురుగుం జెంచలిఁ దుమ్మి లేఁదగిరిసాకుం దిం
త్రిణీపల్లవో,త్కరముం గూడఁ బొరంటి
నూనియలలోఁ గట్టావికుట్టారుగో,గిరముల్
మెక్కి...ఆము. ౪. ౧౩౪.

కుట్టావలు. వి. బ. (కుఱు + ఆవలు) సర్పవిశేషము. (శ. ర.)

కుట్టితము. సం. విణ. (అ. ఆ. అ.) ఛేదింపఁబడినది.

కుట్టిని. సం=కుట్టని.

కుట్టిమము. సం. వి. అ. పుం. న. ౧. శిలారత్నాది నిబద్ధభూమి, నెలకట్టు. ౨. కుటీరము, గుడిసె. పుం. దానిమ్మ౯. (రా. ని.)

కుట్టీరము. సం. విణ. (అ. ఆ. అ.) ఛేదకము. వి. అ. పుం. కొండ.

కుట్టు. స. క్రి. (త. కుత్తు.) ౧. (వస్త్రపర్ణాదులు) కుట్టు.

వ. ... మూర కొక్కండును జేన కొక్కండును
గాఁ గుట్టినడొల్లుటుల్లారు లుల్లసిల్లఁ బల్లించి
నపల్లంబులపై...ఆము. ౪. ౩౫.

సీ. నునుఁబోఁకపొత్తిఁ గుట్టినదొప్పగమితోడ
... ఆము. ౧. ౭౬.

౨. (చీమ, తేలు, తుమ్మెద, మొ.) కుట్టు.

గీ. మధువుఁ గొన నుత్సహించినమనుజుఁ బట్టి,
కుట్టి నిర్జించుమధుకరకులమునట్లు. భార. ఆర.
౧. ౨౫౧.

౩. గ్రుచ్చు.

వ. ...పిశితఖండంబు లొండొండ యుచ్చెత్తుగా
నాకుఁబొత్తరలం గట్టియు గదులు గుట్టియు
...మనుచ. ౪. ౬౦.

౪. (చెవులు, మొ.) కుట్టు.

ఉదా: ఆపిల్లవానికి చెవులు కుట్టినారు.

౫. (అంకురము మున్నగువానిని) పొడుచు.

చ. గుమురులు గట్టి యీరికలు గుట్టి ప్రవాళము
వట్టి కింకతో,నమలక మ్రింగి... ఆమని కే
యుఁబవల్ వడిఁ గూయుఁ గోవెలల్. కు.
సం. ౪. ౪౬౩.

వి. ౧. సీవనము, కుట్టుట; కుట్టినదారము.

సీ. జంటముత్తెపుఁగుట్టుజంటిసైకల నంటి లిసి
గుబ్బచన్నులు పిక్కటిల్ల. ఉ. రా. ౬. ౧౩౧.

ఉ. గుత్తపుఁదాపితాఱవికకుట్టు పటుక్కన వి
చ్చె రంభకు౯. కృ. శకుం. పీఠి. ౧. ౮౦.

౨. (కడుపులో పుట్టెడు) నొప్పి, బాధ.

క. అడుకులు దిన్నట్లగునే, కడుపునఁ గుట్టెత్తి
పుసు గడుఁ బఱచితి నాఁ,డొడ లెఱుఁగక
పాండుసుతుల, నుడిగి మడుఁగవలసె నిప్పు
డొకసాత్యకిచే౯. భార. ద్రో. ౪. ౮౯.

క. తలనొప్పి కడుపుఁగుట్టుం, బలుగుఱుపుం గాళ్ల
తీపు పాటించుచు...శుక. ౨. ౨౦౫.

౩. ప్రొయ్యిలో క్రిక్కిఱిసియుండుబూడిదలో నగునది. (శ. ర.)

౪. కుట్టఁగా ఏర్పడి శరంధ్రము.

(వ్యవ) చెవికుట్లు మూసికొనిపోయినవి.

జ: కుట్టడము, కుట్టుకాఁడ, కుట్టుచేఁదు, కుట్టుదాసు, కుట్టుడు, కుట్టుతేలు, కుట్టుపోయు, కుట్టుసూ.

కుట్టుకాఁడ. వి. (√కుట్టు) కుట్టుపోఁగు. (శ. ర.)

కుట్టుచేఁదు. వి. (√కుట్టు) కొరడా ?

చ. గురుసతిఁ గూడుఁగట్టునకుఁ గొంకనిమోహ
వియోగినీసము,త్కరములకీడు చూచుటకు
దర్పకుఁ రేఁ పెడుకుట్టుచేఁదు తె, మ్మెరలకుఁ
దోడు చిత్రగతి మిన్నులఁ బాఱెడుమాయ

లాఁడు పె,న్నిరు లనుపోఁడు కాలుకొని యేర్చువెలుంగులవీడు వీఁడువో. వరాహ. ౪. ౨౪.

కుట్టుడాకు. వి. (కుట్టుడు+ఆకు) కుట్టినవిస్తరాకు.

కుట్టుడు. వి. (√ కుట్టు) కుట్టుట. (శ.ర)

కుట్టుతేలు. వి. (కుట్టు+ తేలు) ౧. క్షుద్రుఁడు. ౨. కంటకము, ముల్లు.

గీ. కుట్టుతే లనఁ గంటకక్షుద్రు లగుదు,రు... ఆం. భా. ౩. ౪౮. (ప్రాఁతప్రతిపా.)

కుట్టుపోఁగులు. వి. బ. (√ కుట్టు) చెవులకు పెట్టుకొనుఉంగరమువంటి వట్టిపోఁగులు. (శ. ర.)

కుట్టుపోయు. స. క్రి. (కుట్టు + పోయు) కుట్టు. (శ. ర.)

కుట్టుసురు. వి. (కుఱు+ఉసురు) కొంచెము మిగిలియున్నప్రాణము. (శ. ర.)

కుట్టూరుపు(ర్పు). వి.(కుఱు+ఊరుపు) కొంచెము మిగిలియున్నయూర్పు, కొనయూపిరి.

కుట్టె(ట్టియ). వి. గుదస్థానము. (శ. ర.)

కుట్మ(డ్మ)లము. సం. విణ. (అ. ఆ. అ.) విరియునది,వికసించునది.వి. అ. పుం. ౧. మొగ్గ; అరవిరిమొగ్గ. ౨. మొగ్గవంటిబాణపుములికి. న.నరకవిశేషము. (ఇందలివారు యంత్రరజ్జువులచే పీడితులగుదురు-వాచ)

కుట్మ(డ్మ)లితము. సం.విణ.(అ.ఆ.అ.)జాతకుట్మలము, మొగ్గలుకలది;సగమువిరిసినమొగ్గలుకలది. (వాచ)

కుట్ట్యమానము. సం. విణ. (అ. ఆ. అ) ఛేదింపఁబడుచున్నది.

కుట్ట్యము. సం=కుట్టయితవ్యము.

కుట్ర. విణ. అల్పము.

ఉ. ... వెడంద సోగ యై,నట్రిలుకన్నుదోయి నిడువాలుఁగుఱుల్ బటువుంబిఱుందు లేఁ,గుట్రనునుంగవుల్ గలుగుకోమలి యై యది ప్రోల నిల్చినన్. విజ. వి. ౨. ౪౮.

౨. భయంకరము, ఘోరము.

శా. ఓసామీ యిటువంటికొండదరిలో నొంటింబులుల్ సింగముల్, గాసిం బెట్టెడుకుట్రవట్టడవిలోఁ గల్జువ్విక్రీనీడ నే,యాసం గట్టితి వేటిగడ్డ నిలు ... కాశీ. ౩. ౬౫.

వి. మాయపన్నుగడ, ద్రోహబుద్ధితో చేసెడుపన్నిక. (బ్రౌ.)

ఉదా:- వారందఱును కలిసి వానిపై కుట్ర పన్నుచున్నారు.

కుట్రపువాఁడు. వి. కుట్టుపని చేయువాఁడు, సౌచికుఁడు. (శ.ర, బ్రౌ.)

కుఠరము. సం.వి.అ.పుం. ౧.కుటరము,తరిగంబము. ౨. తుంగముస్తె.

కుఠాకువు. సం.వి.ఉ.పుం.దార్వాఘాటము,వడ్రంగిపిట్ట.

కుఠాటంక. సం.వి.ఆ.స్త్రీ=కుఠాటంకము.

కుఠాటంకము. సం.వి.అ.పుం. కుఠారము,గొడ్డలి.

కుఠారకము. సం.వి. అ.పుం. చిన్నగొడ్డలి.

కుఠారము. సం.వి.అ.పుం. ౧.పరశువు, గండగొడ్డలి; గొడ్డలి. ౨. చెట్టు. (కల్ప)

కుఠారి. సం.వి.ఈ.స్త్రీ. గండగొడ్డలి.న్.పుం-గండగొడ్డలి కలవాఁడు-పరశురాముఁడు.

కుఠారువు. సం.వి.ఉ.పుం. ౧.చెట్టు.౨.కోఁతి.౩.శస్త్రకారుఁడు,కైదువులుచేయువాఁడు.(వాచ)

కుఠి. సం.వి.ఇ.పుం. ౧.చెట్టు. ౨. కొండ.

కుఠికము. సం.వి.అ.పుం.కుష్ఠము, చెంగల్వకోష్టు.

కుఠేరకము. సం.వి.అ.పుం.౧.నందివృక్షము.౨.శ్వేతతులసి. ౩. పర్ణాసము, నల్లగగ్గర.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కుఠేరజము. సం. వి.అ.పుం. శ్వేతతులసి.(కల్ప)

కుఠేరము. సం.వి.అ.పుం. ౧. అగ్ని. ౨.పర్ణాసము, నల్లగగ్గెర. ౩. శ్వేతతులసి.

కుఠేరువు. సం.వి.ఉ.పుం. చామరవాతము, వింజామర వీచుటవలన పుట్టుగాలి.

కుడంగము. సం.వి.అ.పుం.న.పొదరిల్లు.(నై.ని.)

కుడతా. హిం.వి.చొక్కా. (శ.ర-కుడితిని.వా.)

కుడవము. సం.వి.అ.పుం.ధాన్యమానవిశేషము,మానిక. (ఇది ప్రస్థములో నాల్గవవంతు-రూ. కుడపము.)

కుడి. వి. (√కుడుచే-క.త.మ. కుడి.) ౧.కుడుపు, ఆహారపదార్థము. (చూ. కుడిముట్టు.)

క. కడుపున కందియునందని, కుడి...నా.పంచ. ౮.౧౦౦.(శ.ర.పా-కుడుపుల.ముద్రి.)

౨. కుడిభాగము.

క. వేదండముతొండముసరి, కోదండముఁ దివియు నెడమఁ గుడి నిబిడజ్యా,నాదము రోదసి నిండఁగ, భేదించుఁ గండశిలలఁ బృథుబాణములన్. మనుచ. ౮. ౯.

గీ. తొడరి బడిబడి నెడవింటఁ గుడియెడముల, నడరి వడి నేయుకతివేల్పుకొడుకు ... నీలా. ౩. ౧౪.

విశ. వామేతరము, దక్షిణము, వలపలది.

ఉదా:-కుడిచేయి, కుడికాలు, కుడివైపు, మొ.

సీ.తామరపగవాఁడు దయితుండుఁ గూడి నీబడి చూపుఁ గుడిచూపుఁ బరిఢవింప. ఉ. హరి. ౧.౧౧౯. భీమ. ౬. ౬౭.

కుడి. సం.వి.ఇ.పుం. దేహము.

కుడితి. వి.బియ్యము లోనగువానికడుగునీరు.

సీ. తండులక్షాళనోదకము రాజిల్లుసు గుడితి యనంగను గడు గనంగ. ఆం. భా. ౨. ౨౪౦.

సీ. వలఁ బడ్డమీను వైవడి నిప్పు ద్రొక్కినకోఁతిభాతిని వెఱ్ఱిగొన్నకుక్క,పద్ధతిఁ గుడితిలోఁబడినమూషికమట్లు శ్లేష్మంబులో నీఁగలీల... చంద్ర. వి. ౧. ౯౨.

ఉదా:-మినుపకుడితి, మొ.

కుడినీరు. వి. (కుడి+నీరు) త్రావఁదగినజలము, పానీయము.

ద్వి. ఎడనీరు నెడనెడ నింపుసొంపైన, కుడినీరు వరుసఁ జేకొనుచు వడ్డింప. అ. మ. క. ౪. ౨౮౯ పా. ౪ పం. దశా. ౭. ౨౭౫.

చ.తళుకుఁబసిండియోవరులు దంతపుఁజావడులర్చనాగృహం,బులు గుడినీరుమేడలును భోజనశాలలు...దాఁటి...వసు. ౮. ౭౨.

కుడిపి. విశ.(సం.కుహూపి)కురూపి,అంగవికలుఁడు.

క. గ్రక్కున వెలువడి తనచేఁ,జిక్కులగుదివోలె నున్నసురుచిరహారం, బక్కుడిపియమర్చైచుచుఁ,దక్కక చేతండ్రఁ బ్రాలు తలపైఁబోసెన్. భోజరా. ౪. ౩౮౧.

కుడిపించే. స. క్రి=కుడుపు. (√కుడుచే)

(తినిపించు)

గీ. హరిణవత్సంబులకు మీరు కరుణతోడఁ,బాయసాన్నంబు గుడిపింప భక్తిఁ జూచి.హర. ౧. ౭.

కుడిమివాఁడు. వి. ౧. పాములవాఁడు. ౨. విషవైద్యుఁడు. (బ్రా.)

కుడిముట్టు. వి. (కుడి+ముట్టు) భోజనపాత్రము, కంచము.

క. తొడవులు చివికినయెమ్ములు, గుడిముట్టు కపాల మిల్లు గుడి ముడియెద్దె,క్కుడు ... కు. సం.౭.౫౭౦.

కుడియడుగుపరువడి. వి. (√ కుడి) పండ్రెండు పరువడులలో నొకటి. ('పదునాల్గువిసరులలో నొకటి' అని హంస.౧. ౨౦౬.)

వ...ఎడమడుగుపరువడి కుడియడుగుపరువడి...

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మొదలుగాఁ గలపదిరెండుపరుపడులును... ప్రబంధ. ౮౭.

కుడియోరభృంగి. మి. వి. (√కుడి) పంద్రెండు దండలలో నొకటి.

వ...ఎడమయోరభృంగి కుడియోరభృంగి భృంగపటలము... మొదలుగాఁ గలపదిరెండుదండలును... ప్రబంధ. ౮౭.

కుడిశము. సం. వి. అ. పుం. మత్స్యవిశేషము.

కుడుక. వి. (త.కుడుక్కై.) ౧.పాత్రము. (గిన్నె, మొ.)

క. కుడిచేత మాంసఖండము, లెడకేలను మద్యరసహిత మగుకంచుం,గుడుకయు ధరించి ముదమున,వడవణఁకులు గొనుచు నతఁడు వచ్చెం గుడికిన్. శివరా. ౪. ౩౮.

ద్వి. కడుపారఁ జనుఁబాలు గుడిపి పసిండి,కుడుకతో వెండియుఁ గొన్ని చే నిచ్చి.బస.పు. ౬. ౧౨౦ పం.

క. చాలఁగ నిచ్చలు వెన్నయుఁ,బాలుం గుడుకగొని తల్లి పట్టికి సెలవిన్, వ్రేలిడి యింతింతియకాఁ, గ్రోలించును వెరవుతోడ రుచి గొలుపు క్రియన్. హరి.పూ.౫.౧౯౩.('గుడుక' శ.ర.పా.)

౨. తక్కెడతట్ట, తక్కెడసిబ్బి.

గీ. గువ్వ యున్నట్టికుడుక యెక్కుడుగఁ దూఁగ, మాంసఖండంబు కుడుకలో మఱియు నించి, మఱియు నట్లైన నీక్షించి మదిఁ జెలంగి, త్రాసుపై నిల్చెఁ దాన యుద్ధరణివిభుఁడు. శేష. ౨. ౮౬.

కుడుచు(డ్చు). స.క్రి.(క.మ.త. కుడి)౧.తిను,భుజించు.

సీ....భీమ,దవ్వులఁ జూచి నిత్యము నాకు నియమించి కొనివచ్చుకూ డేల కుడిచె దీవు. భార. ఆది. ౬. ౨౯౨.

సీ. పళ్లెరంబులఁ గుడ్చుబ్రాహ్మణు లతిపుణ్యు లెనిమిదివేలు సమిద్ధమతులు. భార.అర.౫.౩౦౬.

ఆ. మెసవెఁ దినియెఁ గుడిచె మెక్కె బోనసేసెను, నమలె నారగించె నా భుజించె, నసుటి. కాఖ్య లగుచు నలరారుచుండును. ఆం. భా. ౩. ౧౧౭.

౨. త్రాగు, పానముచేయు.

ద్వి. మంచి గొప్పైనకమండలువునను, గొంచక యుంచి తాఁ గుడుచునాపాలు, వాచేరఁ బట్టి భూవరకుమారునకు, వాచవిగా సిద్ధవరుఁడు ద్రాగించి. ద్వి. సారంగ.౨.౯౮పా.౧౬ పం.

సీ. మును మహీధేనువుచను వత్సమై కుడ్చి వస్తుసంపూర్ణమై వఱలువాఁడు. కు.సం.౮.౯౬౫.

చ...పాలు తమ కిచ్చునె యెచ్చట నైన లేఁగలన్,గుడువఁగ నీనిచోఁ గెరలి గోవులు తన్నును గాక భాస్కరా. భా.శ.౪.

౩. (సుఖదుఃఖాదులు) అనుభవించు; పొందు, చెందు.

గీ.కర్మఫలములు గుడిచినఁ గాని పోవ,వంటివానిఁ బ్రాయశ్చిత్త మపహరించు. భార. అను. ౫. ౧౧౬.

గీ. ...తొంటి,యట్ల యిడుమలఁ గుడువఁ బోనడువ వలయు. భార. విరా. ౩. ౯౦.

వ...పితృధనం బగురాజ్యంబు ... ఈరెండుదా అంగులవారికిం బంచి కుడువం దగుటయు... భార. ఉద్యో. ౧. ౧౨.

సీ. మేదినీనృపతి...క్రూరుఁ డగునేని లోకంబు బెగడు గుడుచు. భార. శాం. ౨. ౧౮౭.

వ...మరులు గుడిచినపోల్కి...కాశీ.౨.౧౩౭.

కుడిచికూర్చుండి=తినికూర్చుండి, నిర్వ్యాపారముగా, పనిలేక, నిర్నిమిత్తముగా; పొగరెక్కి.

గీ. కుడిచికూర్చుండి క్రొవ్వునఁ బుడమి యేన్ని

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పడఁతిఁ దెచ్చుట నిట్టిచేడ్పాటు లొదవె. అచ్చ. రా. యు. ౪౫౨.

గీ. ఆగడంబున బ్రహ్మస్వ మపహరించి, తెచ్చి పుణ్యంబు సేయంగఁ దివురు టెల్లఁ, గుడిచి కూర్చుండి శిలఁ దెప్పకొయ్యఁ జేసి, జలధి లో నీఁదులాడంగఁ దలఁచినట్లు. జై. భా. ౧. ౬౮.

గీ. కుడిచికూర్చుండి నెలఁ దెచ్చికొంటి మొకటి, యెన్న నెక్కుడిద్వారక యెక్కుడిగద, సాంబు లివి విన్నఁ బెనుచేటు స్వామిచేత, నసురులకుఁ బగవీడఁట యాపురంబు. ప్రభా. ౪. ౧౬.

జ: కుడి, కుడినీరు, కుడిపించు, కుడిముట్టు, కుడియదుగుపసువడి, కుడిమోరభృంగి, కుడుపరి, కుడుపు.

కుడుపరి. విణ.(కుడుపు + అరి) కుడుచువాఁడు.

(తినువాఁడు, భుజించువాఁడు)

సీ. తెలికడలిని గరువలికుడుపరిదొరపఱుపుపయి నిదురఁ గొఱలునుఱేయ.అచ్చ.రా.ఆర.౧౧౪.

కుడుపు(డ్పు). స. క్రి. (√కుడుచే.) కుడువఁజేయు, కుడిపించు.

(అనుభవింపఁజేయు.)

క. ... అతులపుణ్యవతిఁ గృష్ణను మీ,వా రెల్లఁ జూడఁ బఱచిన, క్రూరపుఁబాపము ఫలంబు గుడుపక యున్నే. భార.ద్రో. ౫. ౩౦.

వి.(త.కుడిప్పు)౧.భోజనము; భోజనపదార్థము.

గీ. కుల్యయందుఁ ద్రిరాత్రంబు గుడుపు దక్కి, శౌచి యై యఘమర్షణజపముఁ జేసి, యశ్వమేధఫలముఁ బొందు ననఘ నరుఁడు. భార. అను. ౨. ౮౭.

క. కడుపునఁ బుట్టినకూరిమి,కొడుకున్ సుకుమారమూర్తిఁ గులవర్ధనునిన్, మెడఁ గోసి చంపి నంజూడు,గుడుపుల జోగులకుఁ బెట్టుక్రూరులు గలరే. హర. ౨. ౭౫.

క. బడబాగ్న్యనలాగస్త్యులు,కుడిచినకుడు పఱుగఁ జేసి కుశలప్రదుల,య్యెడు మాకు ననుచు వలచేఁ,గడుపు నిమిరి చదువ గట్టికండ్లుం గమరున్. విజ్ఞా. ఆచా. ౮౨.

వ...గనగననినిప్పులం జముకు చిప్పిలం గాల్చిన కమ్మకఱకుట్లుం జట్రాతిపయి గాట్రేనికిం గుడుపు వెట్టి...మనుచ. ౪.౬౦.(ఇట నైవేద్యము అని భావము.)

౨. అనుభవించుట, భుక్తి.

గీ. కొంచె మైనను దగఁ బంచి కుడుపు మేలు.భార. ఉద్యో. ౨. ౪౭.

క.కుడుపుం బత్రము సాక్షియుఁ,గడుమేల్ రెండైన మే లొకటియైనను మే,లొడఁబడ నివి లేకున్నను, జెడ విడువక సత్య మర్థిఁ జేయింపఁదగున్. విజ్ఞా. వ్యవ. ౩౨.

గీ... మెసవుట యారగింత,యారగింపు కుడుపు నాఁగ నలరు భుక్తి. ఆం. భా. ౨. ౨౬౦.

౩. జీవిక, జీవనోపాయము.

వ... గంధచర్చావీటీచర్వణభూషణాంబరధారణం బెల్ల నన్యునికొఱకుఁ గాని యాత్మార్థంబు గాదు పడపు గుడుపు గాఁ బరఁగుపడంతుల కిది మర్యాద...జాహ్నవీ. ౪. ౫౪.

కట్టికుడుపు=బంధించి అనుభవింపఁజేయు,తప్పకుండ అనుభవింపఁజేయు.

క. తొలుజన్మంబునఁ జేసిన,కొలయును బుణ్యంబుఁ గట్టికుడుపక యున్నే. సారంగ.౨.౩౩.

కుడుపుడుగుట=పస్తు, ఉపవాసము.

ఆ. దైన్యమునకుఁ ద్రోవ దలఁప నస్తైన్యంబు,కుక్షి వంచనంబు గుడుపుడుగుట, బుద్ధి యైనయట్లు భోగింప నేర్చుట, సార మైనబోధిసత్త్వమతము. నైష. ౭. ౮౫.

కుడుము. వి. (క. కుడుబు, కుడుంబు)మోదకము, భక్ష్యవిశేషము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క. ఎదిరిం దమయట్టుల కా,మదిఁ దలఁచినఁ బో
నఁగుఁ గాక మాకుం గుడు మిం,డిదె మీరు
వ్రక్కఁ గొనుఁ డని, చదు రడిచిన మనసు
పొందు చక్కంబడు నే. భార. ఉద్యో. ౧.
౩౧౨.

సీ...కుడు మన మోదకం బడరు...ఆం. భా. ౨. ౨౫౬.

కుడుముల తిండికాఁడు = మోదకభక్షకుఁడు, వినాయకుఁడు. ఆం. సం. దేవ. ౧౨.

కుడ్యమత్స్యము. సం. వి. అ. పుం. గృహగోధిక, బల్లి. (కల్ప)

కుడ్యము. సం.వి.అ.న. ౧.భిత్తి,గోడ. ౨. లేపనము, పూఁత. ౩. కౌతూహలము. (మే. ని.)

కుణంజము. సం. వి. అ. పుం. వనవాస్తూకము‡. (వాచ.)

కుణంజరము. సం.వి.అ.పుం. చక్రవర్తికూర‡.

కుణకము. సం.వి.అ.పుం. పిల్ల.

వ....మఱియు నాభరతుండు నిత్యనైమిత్తికక్రియాకలాపంబు నిర్వర్తించునెడ నంతనంత లేచి హరిణకుణకంబుం జూచుచు... భాగ. ౫. ౧. ౧౦౫.

వ. ... తస్య హవా ఐణకుణక ఉచ్చైస్తరాం తస్మిన్ కృతనిజాభిమానస్య. సం. భాగ. ౫. ౮. ౫.

కుణపము. సం.విణ.(అ.ఆ.అ) ౧.కుత్సితము, చెడ్డది. ౨. పూతిగంధి, కంపుగొట్టునది. వి. అ. పుం. ౧. శవము,పీనుఁగు. ౨.అస్త్రవిశేషము. ౩.కృమి, పురుగు. న. పూయము, చీము. (మే.ని.)

కుణపి. సం.వి.ఈ.స్త్రీ. విట్కారిక, పీతిగోరువంక.

కుణము. సం.వి.అ.పుం. కాకి.

కుణి. సం.విణ.(ఇ) కుకరుఁడు, ఈచవోయిన చేతులు గలవాఁడు. వి. ఇ. పుం. ౧.నందివృక్షము. ౨. వికలహస్తము, ఈచవోయిన చేయి. (కే. ని.)

కుణిందము. సం.వి.అ.పుం. శబ్దము.

కుతకుత. వి. ఉడుకుట మొదలగువానియందలిధ్వనికనుకరణము.

(వ్యవ) అన్నము కుతకుత ఉడుకుచున్నది.

వేసఁగిలో శరీరము కుతకుత లాడును.

కుతగుఁడు. విణ. దుష్టుఁడు ?

ద్వి. వ్రతతత్పరతఁ బ్రీతి వర్తింపుచుండఁ, గుతగులై జైనులు గూడి యయ్యార, భక్తుఁ డొక్కఁ డితనిఁ బాఱఁగఁ దోలు,యుక్తులెట్లని పెక్కు లూహించి చూచి. బస. పు. ౬. ౨౩౩ పం.

కుతనువు. సం. విణ. (ఉ.) కురూపి, వికృతదేహము గలది. వి. ఉ. పుం. కుబేరుఁడు.

కుతపము. సం. వి. అ. పుం. ౧. ఎద్దు. ౨.నువ్వులు. పుం. న. ౧. వాద్యవాదకసామగ్రి. (వై.ని.) ౨. మేఁకబొచ్చుతో నేసినకంబళి. ౩. దర్భ. ౪. పగటియొక్క పదునేనుభాగములలో నెనిమిదవ భాగము. ౫. దేహళి, కడప. (కే.ని.)

కుతపుఁడు. సం. వి. అ. పుం. ౧. బ్రాహ్మణుఁడు. ౨. సూర్యుఁడు. ౩. అగ్ని. ౪. భాగినేయుఁడు,తోడఁబుట్టినదానికొడుకు. ౫. అతిథి.(కే.ని.)

కుతి. వి. (క. కుది) శోకము, దుఃఖము.

సీ...చుమ్మ కుతి జాలి చూకురు కస్తి నా శోక మొప్పు. ఆం. భా. ౧. ౧౩౫. (ప్రాఁతప్రతి, వ్రాఁతప్రతి పా.)

కుతిక=కుతుక, కుత్తిక, కుత్తుక. వి. కంఠము, గొంతు.

ఆ. కుతికఁ బిసికి చంపి గురువుప్రాణముఁ గొని, యావు నఱికి భ్రూణహత్య చేసి, నట్టినరులు రోధమను నరకంబునఁ, బడుదు రవధి లేని పాపములను. వి. పు. ౩. ౧౧౨.

క...కుతికబంటితోయములు... శేష. ౪.౯౪.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గీ. కుతిక మోఘఁగ నెత్తురుల్ గ్రోలి క్రోలి. దశా. ౨. ౪౩౫.

జ: కుతికంటు.

కుతికంటు=కుత్తుకంటు. వి. (కుతిక+అంటు) నాగవల్లినాఁడు పెండ్లికొమార్తకు మెడను గట్టెడి యాభరణవిశేషము.

సీ. ఉల్లిపూసలపేరు హురుముంజిముత్యాల కుతికంటుదాపునఁ గొమరుమిగుల. కవిరా. ౨. ౧౭౨.

సీ...కంఠభూషావిశేష. గీ.మాను గుతికంటు... ఆం. భా. ౨. ౧౪౭.

కుతికిలఁబడు=కుదికిలఁబడు. అ. క్రి. (కుతికిలన్+పడు) క్రుంగఁబడు, కూలఁబడు.

వ...మేర మీఱన్ దిన్నయెరల నన్నుకొని యరగన్ను వెట్టి బోరకడన్ బొటమరింపన్ గూరుకుచున్ గుతికిలం బడునవియును... మనుచ. ౪. ౨౮.

ద్వి. మసలక యాతనిమణికట్టు పట్టి, కుదియఁదాఁకించినఁ గుతికిలఁబడియె. పల్నాటివీరచరిత్రము. ౨౫౧. (బ్రౌ.)

కుతికిలు=కుదికిలు.(చూ. కుతికిలఁబడు.)

జ: కుతికిలఁబడు.

కుతినీ=కుత్తిని. వి. (హిం. ఖుతినీ.) ఒకవిధ మగు పట్టుబట్ట.

సీ. కుతినీగుడారు తళ్కుఁబసిండికుండలు జరబాజుచందువా...రసిక. ౩. ౧౪౧.

సీ. చందువా ముత్యాలజాలీలు కుతినీతలాడ దంతపుఁబావజోడు...రసిక. ౪. ౪. ప్రబంధ. ౬౦౫.

కుతిల(ము)=కుదిల. వి. బాధ, దుఃఖము.

సీ. విను నృపాలక యాళ్లవెంబడి దేవరగుళ్లపంచలఁ జేరి కుతిల గుడిచి. హరిశ్చ. ౪.౧౯౧.

ఆ. అనుచు వెచ్చనూర్చు నయ్యింతిలోఁ బుట్టు, మతము లుగ్గడించుఁ గుతిల కుడుచు, మరలి పోవఁ జూచి విరహాగ్నిశిఖలచేఁ, దిరుగు మరులుకొనుచు దివిజవిభుఁడు. పద్మ. ౩. ౨౧.

చ. అతఁడును బుత్త్రపౌత్త్రవిలయంబునఁ బుట్టిన శోకవహ్నిచే, వెతపడి ప్రాణముల్ విడువ వేఁడుచు నుండె నటన్న వానికిన్, మఱి నిజమర్త్యో నేని మనమన్కృత మంతయుఁ దీఱు నాత్మకున్, గుతిలము మాను నాఖలునకున్ మృతి గల్గదు గాని యేమిటన్. ప్రబోధ. ౫. ౫.

ఉ. ధీరుల నింద్రముఖ్యు లగుదిక్పతులం గుతిలాలఁ బెట్టున, వీరుఁడు బాణుఁ డేమిటికి వియ్యపుటిచ్చకుఁ దెచ్చు మర్త్యులన్. ఉ. హరి. ౫. ౧౫౭.

జ: కుతిలగొను, కుతిలపడు, కుతిలపఱుచు, కుతిలపాటు, కుతిలవెట్టు.

కుతిలగొను. అ. క్రి. (కుతిల+కొను) కుతిలపడు, బాధపడు, దుఃఖపడు.

ఆ...దైత్యరాజతనయ, దొడరి దేవయానిఁ ద్రోపించె వలు వీక, క్రుంగి నూతిలోనఁ గుతిలగొనఁగ. భాగ. ౯. ౫౨౩.

కుతిలపడు=కుదిలపడు. అ. క్రి. (కుతిల+పడు) బాధపడు, దుఃఖపడు.

క. మితి గడచిన ఋణదాతలు, వెతవెట్టఁగ నూరుచొరక వెలివెలిఁ దిరుగున్, దతిఁ గూడు లేక యాఁకటఁ, గుతిలపడు నతండు గువ్వకుత్తుకతోడన్. పాండు. ౩. ౨౦.

క. అడుగక యున్నను నాలిం, గొడుకుల రక్షింపలేక కుతిలపడుచు నెప్పుడుఁ బేదలనుగలనరు, నెడ రుడుపఁగ వలయు ... భార. అను. ౨. ౩౪౦.

సీ...అద్దేవదేవుఁడు పోషకుఁడు సువ్వె మది వేల కుతిలపడఁగ. వేం. పంచ. ౨. ౧౬౭.

కుతిలపఱుచు. స. క్రి. (√కుతిలపడు.) బాధపడఁజేయు, బాధించు.

క. పాపంబు లేని కులసతిఁ, గోపంబునఁ గుతిలప

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఋచుకుత్సితునకుఁ ద,త్పాపంబులు బహుతరపరి, తాపం బిహపరములందు దరికొల్పు నృపా. హరి. ఉ. ౯.౭౭.వరాహ.౮.౧౭.

కుతిలపాటు. వి. (√కుతిలపడు)బాధ.

సీ. ఎఱుఁగఁడు మత్తిల్లి పరఁటిపుట్టువు గ్రుక్కగొనినయప్పుడు గలకుతిలపాటు. యయా. ౧. ౨౩.

కుతిలవె(పె)ట్టు. స. క్రి. (కుతిల+పెట్టు) పీడించు, బాధపెట్టు.

ఆ...అరాజకత్వ,దోషజాత మైనదురితబాహుళ్యంబు, కుతిలపెట్ట భూమి యతలమునకుఁ, బోవ ...భార. శాం. ౨. ౪౯.

సీ. కయ్యాన జక్కులగమికాని ముక్కంటిఁ గుతిలవెట్టుటయు నీకతనఁగాదె. యయా. ౩. ౯౩.

కుతుక=కుతిక.

సీ. చేత ముమ్మొనవాలు చిలువసూడిగములు నొసల మిక్కిలికన్ను విసపుఁగుతుక. రాజ. వి. ౩. ౧౯౦.

కుతుకము. సం. వి. అ. న=కౌతుకము.

కుతుపము. సం. వి. అ. పుం. చేతిసిద్దె. పుం. న. కుతపకాలము. (కల్ప.)

కుతువు. సం. వి. ఊ. స్త్రీ. సిద్దె.

కుతూణకము. సం. వి. అ. పుం. బాలుర నేత్రరోగవిశేషము.

కుతూహలము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ప్రశస్తము, శ్రేష్ఠము. ౨. ఆశ్చర్యకరము, అబ్బురము. వి. అ. న. ౧. కుతుకము, అనుభవింపనిద్రవ్యమునందలియభిలాష. ౨. (అలం)నాయికకు మనోజ్ఞవస్తువును జూచుటయందుఁగల లోలత్వము. ౩. సంతోషము. ఉ. చ. ౧. ౨౦.

కుతూహలి. సం. విణ. (న్. నీ. న్.) కుతూహలము గలవాఁడు.

కుతూహలితుఁడు. సం. విణ. (అ. ఆ.అ)=కుతూహలి.

కుతృణము. సం. వి. అ. న. కుంభి, నాఁచుకీ.

కుత్కీలము. సం. వి. అ. పుం. కుకీలము,కొండ.

ఉ. వీలక కాలజిత్ప్రముఖవీరులు మున్న కుశాసు గాహలిన్, గూలిరి రక్తధారలు బుగుల్లొన లక్ష్మణుమ్రోల ధాతుక,త్కీలము నాల్గువంకల నతిత్వరమాణసమీరవర్తనో, న్మాలితసంప్రఫుల్లసుమనోభరకింశుకవాటి కైవడిన్. జై. భా. ౬. ౧౭౭. అప్ప. ౩. ౧౨౬.

కుత్తిక=కుతిక. (క. కుత్తిగె.)

గీ. హత్తి మిత్తిచందంబున హత్తి వెసఁద,కత్తిఁగుత్తికను బిజానఁ గత్తిరించి, సత్తి మత్తిల్ల బలిచేసె సత్తినొక్కఁ, డవనిపతి యిచ్చమేలుమే లనుచు మెచ్చ.చంద్రా. ౨. ౪౪.

కుత్తిని=కుతిని.వి.(త.కుత్తిని.) ఒకరకముపట్టుబట్ట.

సీ. రత్నకంబళ్లు సూరత్తుకుత్తినిపట్టుపెండ్లు నేమంతిపూఁజెండ్లు గంద,వొడులు ధూపములు పుష్పాదులు...సానందో. ౧. ౧౪ పా.

కుత్తుక(ము)=కుతిక. వి. కంఠము.

క. ... శోకము,గూరన్ గద్గదిక నెలుఁగు గుత్తుకఁ దగులన్. భార. భీష్మ. ౨. ౩౬౮.

లయగ్రాహి...కుత్తుకలబంటి యగు నెత్తురులు దోయిళుల,నెత్తి చవిఁ గ్రోలుచును...భార.స్త్రీ. ౧. ౪.

ఉ.ఒత్తుగ మాంసము న్మఱుఁగుటోగిరమున్ ఘృతశర్కరాదులున్, గుత్తుకబంటిగా మెసఁగి ... హరిశ్చ. ౧. ౧౮౦.

సీ. నిరసనకాష్ఠసన్నిభకరంబులతోడఁ గడుఁబొడు వౌ కుత్తుకములతోడ. శ్రీరం. మా. ౧౦. ౨౦. ఆం. భా. ౨. ౧౮౧.

ఒక్కకుత్తుకగు. (చూ. ఒక.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

జ: కు త్తుకంటు.

కుత్తుకంటు=కుతికంటు. (కుత్తుక+అంటు)

(అగడ్త వర్ణన) సీ. ధర కుంకుమాంకకంధరఁ దా ల్చికొన్నకట్టాణిపూసలకుత్తుకం టనంగ. రా. వి. ౧. ౬౨.

కుత్స. సం.వి.ఆ.స్త్రీ. నింద, దూఱు.

కుత్సకుఁడు. సం. విణ. (అ.త్సికా. అ.) నిందించు వాఁడు.

కుత్సన. సం.వి.ఆ.స్త్రీ.నిందించుట,దూఱుట.

కుత్సనము. సం. విణ (అ.ఆ.అ.) నిందించునది. వి. అ. న. నింద, దూఱు; నిందించుట, దూఱుట.

కుత్సనీయము. సం.విణ. (అ.ఆ.అ.) నిందింపఁదగినది.

కుత్సయమానము. సం. విణ. (అ. ఆ. అ.) నిందించుచున్నది.

కుత్సయత. సం.విణ.(ఋ.త్రీ.ఋ)=కుత్సకుఁడు.

కుత్సల. సం. వి. ఆ. స్త్రీ. నీలిచెట్టు.

కుత్సించే. సం. అ. క్రి. రోఁతపడు.

సీ. కుత్సింపకుం డెట్టు లుత్సర్గవిణ్మూత్రలాలా ద్రవశ్లేష్మజాలమునకు. కాశీ. ౪. ౧౭.

స. క్రి. దూఱు. (బ్రౌ, శ. ర.)

కుత్సితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నిందితము, దూఱఁబడినది. ౨. నికృష్టము, కీడ్పడినది. వి. అ. న. ౧. నింద, దూఱు. ౨. కుష్ఠము, చెంగల్వకోష్టుకి. ౩. ఋణము, అప్పు. (కే. ని.)

కుత్సితవ్యము. సం=కుత్సనీయము.

కుత్స్యమానము. సం. విణ. (అ. ఆ. అ.) నిందింపఁబడుచున్నది.

కుత్స్యము. సం=కుత్సనీయము.

కుథ. సం. వి. ఆ. స్త్రీ.కుథము,ఏనుగుమీఁదఁ బఱచెడిచిత్రకంబళము,

కుథము. సం. వి. అ. పుం. దర్భకి. పుం. న. ఏనుఁగుమీఁదఁ బఱచెడిచిత్రకంబళము.

కుథాకువు. సం. విణ. (ఉ) పరోత్తాపి, ఇతరులను తపింపఁజేయువాఁడు. వి. ఉ. పుం. ౧. కోఁతి. ౨. సూర్యుఁడు.

కుదప. వి. రొంపిదుక్కి. (శ. ర.)

కుదరము. సం. వి. అ. పుం. గుజ్జము. (వై. ని.)

కుదాలము. సం. వి. అ.పుం-భూమిని చీల్చునది-కుద్దాలము, గుద్దలి.

కుదికిలఁబడు=కుతికిలఁబడు. అ. క్రి. చదికిలఁబడు, పిఱ్ఱలు నేల నానునట్లు కూలఁబడు.

ద్వి. తలకొన్న కోప మంతట నిల్వ లేక, వెఱచి వాపోవుచు వెసఁ బాఱె తండ్రి, మఱుఁగు చొచ్చినసుకుమారుఁ గుమారుఁ, గుదికిలఁబడ రెట్టఁ గుదియించి తిగిచి. ద్వి.హరిశ్చ.ఉ. ౭౦౧ పం. పండితా. పురా. ౭౩ పా.

కుదికిలు=కుతికిలు. అ. క్రి. పిఱ్ఱలు నేల నానునట్లు కూలఁబడు.

వ...అచ్చొరవకు వాసుదేవుండు నీసకంబునం బొడిచిన శైనేయుండు కుదికిలి గదను డాకేలఁ దాపించిన...ఉ. హరి. ౩. ౬౪. (వీరేశ. పా.)

ద్వి. ఒక్కఁడు గుదికిల నుర్విపైఁ ద్రోచె. ద్వి. హరిశ్చ. ఉ. ౭౪౭ పం.

జ: కుదికిలఁబడు.

కుదినము. సం. వి. అ. న. ౧-భూభ్రమణముచేతఁ గలుగుదినము - సావనదినము, సూర్యోదయము మొదలుకొని మరల సూర్యోదయమువఱకు పట్టు కాలము. ౨. చెడ్డదినము.

కుదియి(ది)ంచే=కుదుచే. స. క్రి.(√కుదియు) కుదియఁజేయు.

౧. అదుము, నొక్కు.

సీ. కుచము లురంబునఁ గుదియించి క్రమమున నిఱిసినకౌఁగిట నింపొనర్తు. భార. విరా. ౨. ౩౧౦.

౨. తగ్గించు.

క. అన్యతభయము నాజిజయముఁ, గొనియెడుతమకంబుపెంపు గుదియింపఁగఁ బాం,డునరేంద్రునగ్రతనయుం, డనుమానము వాయఁ బెట్టి యస్త్రగురునితోన్. భార. ద్రో. ౫. ౩౧౪.

ఆ. మొదలఁ బెనిచి పిదపఁ గుదియింప నెవ్వాఁడుఁ, దనదులోంటిహీనదశఁ దలంపఁ, డలుగుఁ గాన శీల మరయుచుఁ గ్రమవృద్ధిఁ, బెనిచి వేళవేళఁ బనులు గొనుము. ఆను. ౪. ౨౦౮.

౩. అడ్డగించు, ఆఁపు.

క. నదిరయము వారణేంద్రుఁడు, గుదియించినయట్లపోలెఁ గురువర దైన్యా,స్పద మగువిషయోల్లాసముఁ, గుదియించును యోగసిద్ధిగురుహృద్బలుఁడున్. భార. శాం. ౫. ౫౮౨.

శ్లో. తదేవచ మహాస్రోతో విష్టమ్భయతి వారణః, తద్వద్యోగబలం లబ్ధ్వా వ్యూహతే విషయాన్ బహూన్. సం. భార. శాం. ౩౦౬. ౨౩.

క. శరవర్షము నామీఁదం, గురిసిన నే నాకసమునఁ గుదియించితి నా, యరదంబుపొంతకునన,చ్చెరువుగ నొకబాణ మైనఁ జేరకయుండన్. భార. ఉద్యో. ౪. ౩౧౬.

సీ. కుదియించునది నెట్టుకొని యింద్రియవ్యాప్తి మనసుచాంచల్యంబు మాన్పునదియు. కాశీ. ౭. ౧౧౯.

౪. నియమించు, లొంగఁజేయు, వశపఱచు.

క. ... మనసు దూలకయుండన్, మృడ వినుము బుద్ధిఁ గొని యెక్కుడునిష్ఠను వలయు దానిఁ గుదియింపంగన్. భార. అను. ౪. ౨౦౮.

గీ. అనఘ శబ్దాదివిషయంబులందుఁ దగిలి, యిచ్చఁ జరియించు నెప్పుడు నింద్రియములు, బుధుఁడు దత్స్వభావముఁ దనబుద్ధి నెఱిఁగి, యేమఱక వానిఁ దగఁ గుదియింప వలయు. భార. ఆర. ౫. ౮౮.

శ్లో. ఇంద్రియాణాం ప్రసంగేన దోషమృచ్ఛత్యసంశయమ్, సంనియమ్య తు తాన్యేవ తతస్సిద్ధిమవాప్నుయాత్. సం. భార. ఆర. ౨౧౫. ౨౧.

౫. బిగించు, బిగఁబట్టు.

ఉ. ఇంచుక కేలవాగె గుదియించిన సంద్రము దాఁటుచున్ జమా,యించిన నేల గ్రక్కదల నిట్టటుగా వడిఁ ద్రొక్కుచున్ దువా,ళించిన గట్టు గుట్టనక లెక్కకు మిక్కిలి దవ్వు వాఱుచున్, మించినవారువంబు లట మీఱుచుఁ ద్రిమ్మరు నెన్నియేనియున్. యయా. ౧. ౧౦.

శా. నానావీథిగతిప్రభేదవిహృతిన్ సంతృప్తుఁడై కాంతుఁ డిం,పూనన్ వాగె గుదించినన్ బురుషకప్రోన్నమ్రపూర్వాంగమై, కానంగాఁ బడియెన్ మరుజ్జవన మాగంధర్వ మర్కాశ్వసం,తానస్పర్ధను మిన్ను వ్రాఁకెను క్రియన్ దా నెంతయుం జూడ్కికిన్. ప్రభా. ౨. ౩౭.

౬. మరలించు, త్రిప్పు.

సీ. ...ఏ నెట్లు పలికితి వది యట్ల కాక తప్పదు మహీశ,యెన్నఁడుఁ గావున నిచ్చినశాపంబు కుదియింప నెమ్మెయిఁ గొలఁది గాదు. మార్క. ౭. ౨౦౪.

౭. దుఃఖపెట్టు.

ద్వి. పగ్గెల నిచ్చలు బాములఁ బెట్టి,యిడుమలఁ గుదియించి యించుకసేపు, నెడపక పనులు సేయించుచు నుండె. ద్వి. హరిశ్చ. ఉ. ౧౨౦౯ పం.

౮. అణఁచు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క. ... కోపో,ద్దీపితులై వారలయా,టోపముఁ గుదియించి రతిపటుప్రదరములన్. భార. భీష్మ. ౩. ౧౩౦.

సీ. అలసతఁ జూపునొయ్యారంపునడపులు వనమయూరములగర్వముఁ గుదింప. జై. భా. ౮. ౭౩.

కుదియు. అ. క్రి. ౧. క్రుంగు, దిగఁబడు.

ఆ. ...కడును వ్రేఁగు,గలుగునట్టివంటకట్టియ మోపట్టు, గుదియ మోచి తెచ్చెఁ గురువరేణ్యా. భార. అశ్వ. ౩. ౭౨.

సీ. తనయున్నగిరి బెట్టు తాఁచి బిట్టెగసిన నది శేషపడగలఁ గుదియ నదుమ. భా.రా.అర. ౨. ౧౧౮.

౨. ఆఁగిపోవు; ఉపశమిల్లు.

సీ. మది నిగిర్చినమాట మగువ నీపెంపునఁ గుదిసి నా నాలుకతుదికి రాదు. భార.విరా.౨.౪౭.

క. మరుదస్త్రమేయ గుహ్యక,శరమున వారించె నతఁడు సరభసముగ ను,ద్ధురశిఖిబాణం బేసిన,గురుఁడు వరుణవిశిఖనిహతిఁ గుదియం జేసెన్. భార. ఉద్యో. ౪. ౩౨౫.

౩. వెనుదీయు, జంకు.

ద్వి. తెంపు మీఱఁగ నాశ దెగఁ గోసి దీనిఁ,గొంపలోపల వెళ్లఁగొట్టుదు ననుచుఁ, గుదియక కరతిత్తి గొని దాని వ్రేయ, నది చెడిపోవను నందంద మోఁదె. ద్వి. హరిశ్చ. ఉ. ౧౧౨౮ పం.

౪. తగ్గు.

ద్వి. కుదియనికడకతోఁ గోరి యాకాశ,నది నాడఁ బోయిననాగకన్యకలు,చని చని మగుడ రసాతలంబునకుఁ, జనుదెంచుగతి వర్షజలధార లమరె. రం.రా.కిష్కిం. ౨౧౯ పా. ౨౯ పం, అయో. ౧౨౩ పా. ౮ పం.

౫. చెడు, పాడగు.

సీ. నెట్టెంబు సుట్టిన నెమ్మిపించెముదండకొనరేక యొక్కింత కుదియకుండ. హర. ౬. ౪౫.

౬. నశించు, పోవు.

ద్వి. ... చన్నులమీఁదఁ,గాఱుకన్నీరుఁ గర పల్లవమునఁ, గదిసినచెక్కును గలికిలేనవ్వు, గుదిసినచూపును ...ద్వి.హరిశ్చ.ఉ.౨౦౮౦ పం.

౭. వ్యర్థమగు, పనికిమాలినదగు.

(వజ్రాయుధము) క. అది యొకఁడుఁ జేయఁజాలక,విదళితశైలమగుతనదువిలసనమచటం,గుదియుట తనకుం దెలిసిన, మద మఱి గిరిభేదికడకు మగుడం జనియెన్. భార. అను. ౧. ౨౫౮.

౮. కుందు, దుఃఖించు.

(చంద్రోపాలంభనము.) చ....పాంథకోటి నా, పదఁ గుదియంగఁ జేయునది పౌరుషరేఖయటంచు నెంచవే. కకు. ౩. ౧౧౬.

౯. సంకుచితమగు, ముడుఁగు.

ద్వి. పవనుఁడు కోపంబు పట్టలేకప్పు,డవయవంబులఁ జొచ్చి యాతలోదరులఁ, గుదియంగఁ దిగిచినఁ గుబ్జలై...రం. రా. బాల. ౩౩ పా. ౨౮ పం.

గీ. ...దృష్టి చక్కఁగా నిలిపి పిడికి,లించి కరములు తాఁ గుదియించి గునుకు,పరువునను దాఁటె బలుఁడు తొంబదియడుగులు. దశా. ౯. ౧౩.

కుదియఁబట్టు,కుదియఁగఁబట్టు=బిగియఁబట్టు.

గీ. కూల్చి వాలంబు మెడఁ జుట్టి కుదియఁబట్టి, జన్నభూమికి బలి ద్రిప్పి సకలభూత,కోటి వినుతింపఁ బెల్లార్చి కూఁకలిడఁగ,విసరినైచిన హతుఁ డయ్యె విహ్వలించి. మైరా. ౩.౬౩.

ఆ. మేఁకఁ గుదియఁబట్టి మెడచన్ను గుడిచిన, నాఁకలేల దీఱు నాశ గాక. వేమన. ౧౨౨.

(శ్రా)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వ. ...తచ్చమూసామజంబులం జూచి యేచిన వెఱం బాఱుతమయెక్కిరింత లెక్కికొని వాగె లిరుగేలం గుదియఁబట్టిన నిలువ కయ్యుత్సవం బీక్షింప వచ్చిన ప్రజలం ద్రొక్కుచుం బోవ...ఆము. ౪. ౩౫.

చ. ...మానసం,బనుతురగంబు బోధమహితాత్మవివేకపునూలిత్రాట న,ల్లన కుదియంగఁ బట్టను దలంచుచు ... భాగ. ౧౦ ఉ. ౧౨౨౬.

కుదియఁబడు=దిగఁబడు, కూలఁబడు.

(వార్ధకవర్ణనము.) సీ.యౌవనస్తంభహైన్యంబున దేహంబు గుమిలి గుడారు నాఁ గుదియఁబడఁగ. దశా. ౨.౧౩౯. (దుర్బలమగు అని భావము.)

ఆ. పాఱటివీఁపు నీఁచవోయిన చేతులుఁ,గుదియఁబడ్డ మెడయుఁ గుందుకాళ్లు, గుజ్జుపాడవు నైనకోమలి నొక్కతె, గంధపాత్రహస్తఁ గాంచె నెదుర.పద్మ.౯.౨౯౭.(కుదియఁబడ్డ మెడ=పొట్టి మెడ.)

కుదియఁబెట్టు=కృంగఁజేయు, కూల్చు.

సీ. జముదాడి నుడుగక జముదాడి యుడిపించి గుదియ నేఱుల తేనిఁ గుదియఁబెట్టి. అచ్చ. రా. యు. ౪౮౪.

జ: కుదియించు.

కుదిర. వి. (సం. కుదరః. క. కుదిరె.త.కుదిరై. తు. కుదురె. మ. కుతిర.) గుఱ్ఱము.

సీ. వెలిపట్టునిద్దంపుఁదళుకులపుట్టంబు మెలపారు పులుఁగుభంజకులకుదిర.కవిస. ౧ ఆ. (శ.ర.)

కుదిరిక. వి. (√కుదురు) ౧. అమరిక, పొందిక. ౨. నిలుకడ. 3. నెమ్మది, స్వస్థత.

ఉదా: వాఁడు కుదిరిక లేనివాఁడు.
కుదిరిక లేనివానికి చదువురాదు.
మనస్సునకు అణుమాత్రపుఁగుదిరికయు లేదు.

కుదిల=కుతిల. (చూ. కుదిలపడు, మొ.)

జ: కుదిలపడు, కుదిలపఱచు.

కుదిలపడు=కుతిలపడు. (చూ.కుదిలపఱచు.)

కుదిలపఱ(ఱు)చే=కుతిలపఱచే.(√కుదిలపడు)

(బాధపెట్టు.)

సీ. నృపతిపై మఱి యామినీచరపతి యెనుబదిచిల్కు లడరించి కుదిలపఱిచె. రసిక. ౬.౩౪.

సీ. బ్రహ్మాదులకుఁ జేయరాని కైంకర్యంబు లీడేఱనిట్లు రంగేశ్వరునకు, నొనరించి బుద్ధిమంతులు గాక వీరలు కూలికై నన్నిట్లు కుదిలపఱచు,చున్నారు...పరమ. ౫. ౪౭.

కుదిలించే. స. క్రి. (√కుదులు) విదుర్చు.

వ ..పాదపాద మని సొవిదల్లులు హస్తపల్లంబులు పట్టి తివిచిన నప్పంకజాక్షి కంకణఝుణఝుణాత్కారంబుగాఁ గెంగేలు కుదిలించి తివిచికొని...కాశీ. ౬. ౨౨౮.

కుదిలిక. వి. (√ కుదులు) కుదులుట. (శ. ర.)

కుదుకనగోలు. క్రి. విణ అన్యాయ్యముగా?(వి. వంచన-శ. ర.)

(హరిశ్చంద్రుఁడు నక్షత్రకునితో నన్నమాటలు.)

ద్వి...ఇంకనైనఁ, గుదుకనగోలు గైకొనక నా ధనము వదలుము...ద్వి.హరిశ్చ.ఉ.౧౨౭౬.

ద్వి. ఆలిని బుత్రుని నంగడిఁ బెట్టి, కాలకౌశికుఁడనుకష్టున కమ్మి,కూర్చినధన మెల్లఁ గుదుకనగోలు, నేర్పునఁ గైకొంటి. ద్వి.హరిశ్చ.ఉ. ౧౩౨౮ పం.

కుదుచే=కుదియించే.

(అణఁచు, పోఁగొట్టు.)

సీ. నాకాధిపతి యైననహుషుని తేజంబు గుదిచి పాముగ భూమిఁ గూలనైచె. భా. రా. అర. ౧. ౮౬.

(బిగఁబట్టు;నొక్కు.)

గీ. తోఁకఁ ద్రొక్కినభుజగేంద్రువీఁక సటలు, గుదిచి పెఱికినసింగంబుకొదమమూడ్కి, దండ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తాడనకుపితోగ్రపుండరీక,భంగిఁ గృష్ణుండు రోషించి పలికె నిట్లు. చిత్రభా. ౬. ౧౬౫.

సీ. ఖలభేదికరి దొడ్డికై పట్టఁ జే సాఁచుడు శివు నూతి వెనఁచి చే సేతఁ బట్టి,కుదిచి రాఁ దిగు చుడు...కు.సం.౧౦.౪౩౧.యయా.౨.౨౪.

(బంధించు)

క. నాపాదంబులు గుదెచిన,పాపంబున...దశకు. ౩. ౧౧౨. (చూ. ౩. ౧౩.)

కుదుచుకొను=విలవిలఁ గొట్టుకొను, తన్నుకొను.

ఆ. చేతఁ దొడికి క్రిందిసెలవి కేలను బట్టి,యసమ లీల ముష్టి విసరి పొడువఁ, గులిశనిహతిఁ గూలుకొండ కైవడి నిలఁ, గూలి కాళ్లు గుదుచుకొనుచుఁ జచ్చె. పద్మ. ౯. ౧౯౩.

కుదుప^{1}. వి. వంచన, మోసము.

చ. ఎఱుఁగనియట్ల యున్న నసురేశ్వరుఁడప్పుడు గాలుఁ జేయు లా,వతి రభసంబునం గుదుప నక్కడ నిక్కడ నూడఁ జూచి మై,గిఱుపఁగ నవ్విశక్తి యెఱిఁగించుట నెమ్మదిఁ గోరి వాని మై,నుఱుసుఱు మ్రుక్క నొక్క బలసూదన సూనుఁడు ప్రక్కదాపునన్. నిర్వ. ౮.౭౪. (శ.ర.)

కుదుప^{2}. వి. (నెత్తురు, పెరుఁగు, మొ.) పేరుకొన్న ముద్ద.(చిన్నముద్ద-చి. ని-దుర్మాంసఖండము. శ. ర-రూ. కుదప. బ్రా, వా.)

క. అత్తఱి వెన్నెలచేఁ దళు,కొత్తునజాండమున ఋక్షయుక్చంద్రుఁడు భా,స్వత్తక్రకలశిఁ గుదుపల,మొత్తముతోఁ దేలువెన్నముద్దం బోలెన్. బహు. ౩. ౫౮.

కుదుపు. (బ్రా, వా.) స. క్రి. కదలించు.

ఉదా: బండి కుదుపుచున్నది.

పొగపులో వేసి కూర కుదిపినారు.

వి. కదలిక, చలనము.

ఉదా: బండికుదుపుచే నడుము నొప్పి పెట్టినది.

కుదుము. వి. కందు, పాప.

క...తలమాసు(సి?) వోని నెత్తురుకుదుమున్, నే నానిఁ జేసి రజ్జున,దానవపతిమీఁద నడవఁదగునే నీకున్. కు. సం. ౧౦. ౫౩౦. ('ముద్ద' అని వ్యాఖ్య. ప్రయోగాంతరము లేదు. 'కందున్' అనియు ననవచ్చును.)

కుదురు. అ. క్రి. (క. కుదురు. త. కుదిర్.) ౧. కుదురుపడు, నెలకొను.

సీ. గుబ్బపాలిండ్లను గుదెరెఁ గ్రొంజెమటలు తీరై నచెక్కిళ్లు తెలివి దప్పె. గంధ.౨౧౨,౧౪౮.

౨. సరిపడు, పొసఁగు.

ఉదా: వానికిని వీనికిని సంధి కుదుర లేదు. వీనితో బేరము కుదురదు. ఆమెమెడకు ఈపట్టెడ కుదుర లేదు. వైశ్వదేవమునకును వారపుభోజనమునకును కుదురదు. ముసలిమగనికిని పడుచుపెండ్లామునకు నెట్లు కుదురును.

౩. స్థిరపడు.

ఉదా: మొన్ననే వానికి పెండ్లి కుదిరినది.

౪. లభ్యమగు, దొరకు.

ఉదా: వానికిఇంతవఱకును ఇల్లు కుదిరినదికాదు.

ఆవిద్యార్థి కింకను వారములు కుదుర లేదు.

౫. చక్కఁబడు, బాగుపడు.

ఉదా: వానికి వ్రాఁత యింతవఱకు కుదురలేదు.

౬. ఉపశమిల్లు, మాను.

క. మందు దినఁ గుదురు రోగము. వేమన.౧.౬౦.

సీ. అతని పేరురమున నంటి కుమ్మక గాని గుబ్బం పొగ రెట్లు గుదురు నమ్మ. కలు. శ. ౧౯.

వి. జా, అనా. ౧. పాదు, ఆలవాలము.

క. పెనుఁగుదుట నిడినమాత్రం,బున నవమాలికయుఁ బోలెఁ బొలుపొంది రతం,డును నస్నిగ్ధయు నేకా,సనమున నున్న పుడు నూత్నసౌభాగ్యమునన్. భార. విరా. ౫. ౪౦౨.

సీ. ఈనీరజానన దాన కుదురు చేసి వలయుబీజము లెల్ల మొలవఁ బెట్టె. కు. సం. ౮ ౭౫౦.

సీ. క్రొవ్వారుజవ్వాదికుదురునఁ బెరిఁగినచేమంతి యన్నదే కోమలాంగి. విక్ర. ౫. ౧౯.

౨. మొదలు, మూలము.

సీ. కులపర్వతంబులు కుదురులు కదలి సంఘులు వాసి తటములు దునిసి పడఁగ. హరి.ఉ.౯. ౨౨౦.

సీ. కుదురు నిండినచిన్నిగుబ్బచన్నులమీఁద ముత్యాలత్రిసరంబు మురువుఁ జూప. భీమ. ౧. ౧౦౪.

౩. వంశము. (బ్రౌ)

(వ్యవ) వారందఱును ఒక్కకుదుటిలోనివారే.

౪. ఆస్పదము, స్థానము;ఆశ్రయము,ఆధారము.

ఉదా: ఇంతసేపటికి వానిప్రాణములు కుదుటఁబడినవి.

గీ. ఓపి ధర్మార్థకామంబు లొకటి నొకటి, నాశమొందింపకుండంగ నడప వలయుఁ, గాక ధర్మంబు సెడ నర్థకామములను, గోరుపురుషుండు నిందకుఁ గుదురు గాఁడె.భార.శల్య. ౨. ౩౦౨.

క. ఆనెలఁతభాగ్య మెట్టిదొ, కాని ప్రవాసైకవృత్తిఁ గాంతుఁడు చనినం, దా నుండెఁ బుట్టినింట మ,నోనిగ్రహమునకు నెల్లనుం గుదురగుచున్. భోజరా. ౩. ౬౫.

క. కోపము గల్గినచోటను,బాపము వర్తిల్లుఁ బాపపరులకుఁ గోప,వ్యాపారంబులె తోఁచును, గోపము పాపంబు నొక్కకుదురై నడచున్. వి. పు. ౧. ౧౯.

క. కరితురగరథపమితిఁ బొం,పిరివోయెడు నాదులక్ష్మి పెంపున కెల్లన్, సరసిరుహవదన నీవకు,దురుగా నొనరించెదం గుతూహల మెసఁగన్. భార. విరా. ౨. ౧౨౨.

౫. నెలవు, ఉనికిపట్టు.

ద్వి. వే యేల తగ బసవా యనఁ బరఁగు, నీయక్షరత్రయం బిటు లొక్కమాటు, చదువు నెవ్వం డేని ముదముతో నతని, వదనంబు శివునకుఁ గుదురు తాను...బస. పు. ౧. ౧౦౩ పం.

చ. అలఘువినూత్నరత్నముల కన్నిటికిం గుదురై నరోహణా,చలపతికీర్తి నీ వఖిలసద్గుణరాసుల కాలవాలమై...విక్ర. ౪. ౧౪.

౬. అగసాలెవానికుంపటి.

గీ. బొమ్మయును పేరియగసాలె పూఁటచెలిని, గోరి యలరించుటకుఁ జవల్కుదుటఁ గాఁచి, నీట ముంచినమేటివన్నియపసిండి, పూదె యనఁ గ్రుంకకడలిలోఁ బ్రొద్దువ్రాలె.నీలా. ౩. ౩.

౭. చుట్టకుదురు. (బ్రౌ.)

౮. నిలుకడ, స్థైర్యము, స్వస్థత.

ఉదా: వానిమనసున కెంతమాత్రమును కుదురు లేదు.

౯. కుదిరిక, పొందిక.

మ. ... ఈమేనిలోఁ, గుదురీకన్నులబెళ్కులీ తళుకుఁగిల్గొప్పున్నశృంగారము...ఉ.రా. ౪. ౧౯౦.

౧౦. వరుస.

క. అరచందమామ నేలిన,దొరగా నెన్నుదురు నెన్నుదురు బిత్తరికిన్, బరువంపుమొల్లమొగ్గల, దొరగాఁ బల్కుదురుఁ బల్కుదురు జవ్వనికిన్. విజ.వి. ౨. ౭౮.

విణ. ౧. స్థిరము, కదలనిది.

క. కుడితొడపై వామపదం, బిడి యితరముమీఁద నితర మిడి నిశ్చలతం, గడుఁ గుదురై కూర్చుండుట, పుడమి న్వీరాసనాఖ్యఁ బొలుచు మహాత్మా. కళా. ౫. ౧౫౪.

ఉదా:- వాఁడొకచోట కుదురుగాఁ గూర్చుండఁడు.

జ: కుదిరిక, కుదురుకొను, కుదురుకొలుపు, కుదురుచు, కుదురుపడు; కుదురుపఱుచు, కుదురుపాటు, కుదురుసేయు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కుదురుకొ(ర్కొ)ను. అ. క్రి.(√కుదురు) ౧. నెలకొను, ఉండు; ప్రవర్తిల్లు.

సీ. కేతకీతతిఁ గల్గుకృతవికాసస్ఫూర్తి కుందవాటి
కలపైఁ గుదురుకొనియె. కవిక. ౨. ౬౧.

క. ఉదరము లోకంబులకును, సదనం బగు నె
ఱేఁగి శివుఁడు చటులవిషాగ్నిం, గుదురుకొ
నఁ గంఠబిలమునఁ, బదిలంబుగ నిలిపె సూ
క్ష్మఫలరసముక్రియన్. భాగ. ౮. ౨౪౫.

ఉ. వన్నియ మీఱ నన్నగరివాడలమేడలఁ గ్రీ
డలం గుదు,ర్కొన్న మెఱుంగుమిన్నలతకూ
నలకుం జెలులై నిలింపవి, ద్యున్నిభదేహ
లిత్తు రళితుండవియుక్తవితీర్ణభూరుహో,త్ప
న్నసమగ్రసౌరభనితాంతలతాంతగుళుచ్ఛక
చ్ఛటల్. వేం. పంచ. ౧. ౫౨.

౨. స్థిరపడు, పాదుకొను; స్వస్థమగు.

చ. కుదురుకొనెన్ గిరీంద్రములు కూర్మకులా
గ్రణి జీవనస్థితిం, బొదలె...విక్ర. ౨.౭౦.

(రెండర్థములకును ఇదియే యుదాహరణము.)

౩. నిలుచు, నిలుకడ గలిగియుండు.

సీ. అడవిలోఁ గడువడి యుడుగనియడుగులు
కదలక యీచాయఁ గుదురుకొనెనె. వాల్మీ.
౨. ౧౨౧.

౪. కలుగు.

గీ. అధ్వగులు కోడిగములకై యాకు లెల్లఁ, ద్రెం
చి శాఖావితానము ద్రుంచి వైవ, మోడుపడి
యుండె నది నిల్వ నీడ పట్టుఁ, గొమ్మయును
లేమి తనయందుఁ గుదురుకొనఁగ. శుక. ౩.
౪౩౯.

కుదురుకొలుపు(ల్పు). స. క్రి.(√కుదురుకొను) నిలుపు, నెలకొల్పు.

గీ. తురగమేధంబుఁ జేసి కౌతుకముతోడఁ, గు
రుకులంబున సత్కీర్తి గుదురుకొలుపు. జై.
భా. ౧. ౬౧.

గీ. మానసాంబుజకర్ణికామధ్యమునను, గొన్ని ది
నములు శశిమౌళిఁ గుదురుకొల్పి, మీఁదిగా
డ్పుఁ గ్రిఁగాడ్పుతో మేళవించి, భానుశశి
మార్గములు గట్టువఱపి తగను. పి. శకుం. ౨.
౧౧౩.

సీ. కనుదోయిఁ దిన్నగాఁ గాటుక దీరిచి నుదు
టిపైనునుఁగావు కుదురుకొల్పి. చంద్రా. ౨. ౩.

కుదురుచే(ర్చు). స. క్రి. (√కుదురు) కుదురఁ జేయు.

(ఉపశమిల్లఁజేయు, మానుపు.)

ఉదా: ఆవైద్యుఁడు మూఁడుదినములలో వానికి వ్యాధి కుదిర్చినాఁడు.

కుదురుప(ర్ప)డు. అ. క్రి. (కుదురు+పడు) ౧. స్థిరపడు.

సీ. మత్పాదభక్తి యాత్మను జనించినమాత్రఁ గొ
నసాగి జ్ఞానంబు గుదురుపడును. దశా. ౧.
౨౨౨.

౨. కట్టుపడు.

గీ. పరమమునిమానసాలానబంధనమునఁ, గుదురు
పడ కుండుయాదవకుంజరంబు. పారి. ౫. ౮౦.

౩. తేఱు, స్వస్థమగు.

చ. వెలలి హజార మానృపతి వేల్పులు దవ్వుగ
దాఁకఁ జూచి మూ,ర్ఛిలి సచివోపచారము
లఁ జేసి కుదుర్పడి...కకు. ౪. ౧౬౧.

౪. నెలకొను.

సీ. కుదురుపడెను నెలకొనెను డెక్కొనెనన నే
కార్థములు గాఁగ నెసఁగుచుండు. ఆం. భా.
౩. ౯౯.

కుదురుప(ర్ప)ఱు(ఱ)చే. స. క్రి. (√కుదురుపడు.) ౧. నెలకొల్పు, నిలుపు.

సీ. భూభృదుద్ధరణవిస్ఫూర్తి నాఁడును నేఁడు
గోరక్షణఖ్యాతిఁ గుదురుపఱిచె. పారి. పీఠి.
౧౮.

క. అన విని కిరీటి కర్ణను, తునిమస్తము రథముపైఁ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గుదుర్పఱచి మదిం, గనలుచు ...జై. భా. ౩. ౩౮. (ఇట'పెట్టుకొను'అని భావము.)

గీ...ఎదఁ దాల్మి గుదురుపఱుపఁ,జాల కసురులు పఱచి రిత్ష్వాకుతిలక. ఉ.రా. ౩.౩౪౬.

౨. ధరించు, తాల్చు; పెట్టు, అమర్చు.

సీ....ఎదఁ బున్కసరములు కుదురుపఱిచి.నీలా. ౧.౧౩.

సీ. కీలుఁగొప్పునఁ బైఁడి గేదంగి ఱేకులు గొనలు గానంగరాఁ గుదురుపఱచి. నైష. ౮. ౧౧౨.

౩. కలిగించు, ఘటించు.

సీ. వసివాడు దేరియున్న సరోజరాజికిఁ గుముద సౌభాగ్యంబుఁ గుదురుపఱిచి. కవిరా. ౫. ౨౧౮.

కుదురుపాటు. వి. (√కుదురుపడు) స్థైర్యము,నిలుకడ.

గీ. కొసర నెఱుఁగనికూరిమి కుదురుపాటె,ఱుఁగనిదిట్టంబు నిలుక డెఱుఁగనిమనము,నై పతికిఁ దమి రేఁచె నత్యధికలీల, నంగనామణి నూతనసంగమంబు. చంద్రా. ౭. ౧౪౮.

కుదురుసే(చే)యు. స. క్రి. (√కుదురు)చక్కఁజేయు, బాగుపఱుచు.

సీ. వ్రేలివంకరమాత్ర వీఁగ నొత్తఁగ లేఁడు కుదురుసేయఁ గలండె గూనువీఁపు. రామలిం. ౬౩.

కుదులు. అ. క్రి. ౧. (నిద్రనుండి మేలుకొనునపుడు) కదలు.

ద్వి. నాపతి భూపతి నాపాటుఁ జూడ,నోపక నాచీర నొకసాము చించి, యది కట్టి నను విడనాడి పోయినను, గుదులుచు నే మేలుకొని లేచి విభుని,గానక యేడ్చుచు...ద్వి. నల. ౪. ౨౨౨.

౨. అదురు, చలించు. (శ. ర.)

జ: కుదిలించు, కుదిలిక, కుదులుకొను.

కుదులుకొను. అ. క్రి. (√ కుదులు-స్వార్థమున 'కొను') ౧. కంపించు, వడఁకు.

క. అది యత్తెఱఁగున నతనిం, గదియంబడనిచ్చి వెఱపు గలదానిగలిన్, గుదులుకొను నేల బుసకొ,ట్టెద వను నే నెట్లు చేపడిలి నను నడలున్. వేం. పంచ. ౪. ౫౦౨.

౨. విలవిలఁగొట్టుకొను ?

ద్వి ... బాలుఁ,బడవైచి కుదులుకోఁ బదముల నూఁది, మెడ ద్రొక్కి...నవ. ౪. ౧౩౯ పా. ౧౧ పం.

చ...వెలంగమ్రానితోఁ, జదియఁగ నొక్కఁబెట్టుగొని చంపెఁ గుమారుఁడు వేఁగ రక్కసుం, గుదులుకొనంగ బాలకులు కో యని యార్వ నఖర్వలీలతోన్. భాగ. ౧౦ పూ. ౪౩౫.

కుదువ. వి. (త. కుదువై.) ౧. తాకట్టు, ఆధి.

సీ. తాకట్టు కుదువ యుద్దర వారకం బీడనంగను నాధి చెలంగుచుండు.ఆం.భా.౨.౨౨౯.

సీ. ధనవారములు చోరతతులపా లయ్యెను సొమ్ములు కుదువను సొగసి చనియె. శుక. ౨. ౩౭౦.

౨. న్యాసము, దాఁచుకొన్నధనము.

గీ. కుదువ యనఁగను నుపనిధి పొదలు శర్వ. ఆం. భా. ౨. ౨౭౬.

కుదువపెట్టు=తాకట్టుపెట్టు,ఆధివెట్టు.

సీ. విత్తంబు చాలనివిభవంబు కొఱగాదు కుదువపెట్టఁగ రాదు కుందనంబు. రామలిం.౪౯.

కుదృష్టి. సం..విణ. (ఇ) కుదృష్టికలవాఁడు. వి.ఇ. స్త్రీ. ౧. దుర్బలమగుచూపు. ౨. దృష్టిదోషము,కనుఁబాటు. ౩. పాషండాదిదర్శనము, అవైదికసిద్ధాంతము.

కుదేహుఁడు. సం. విణ. (అ. ఆ. అ) కుత్సితదేహము గలవాఁడు. వి. అ. పుం. కుబేరుఁడు.

కుద్దాల(ర)ము. సం. వి. అ. పుం-భూమిని చీల్చునది-౧.గుద్దలి. ౨. కోవిదారము, కాంచనము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కుద్రంక(గ)ము. సం. వి. అ.పుం. ౧. కావలికాచుటకై మంచెమీఁదఁ గట్టినయిల్లు.

కుద్రవము. సం. వి. అ. పుం. కోద్రవము, అరుగలు, ఆళ్లు.

కుధరము. సం. వి. అ. పుం-భూమిని ధరించునది-కొండ.

కుధాన్యము. సం. వి. అ. న. కుత్సితధాన్యము. (ఆళ్లు, చామలు, కొఱ్ఱలు, మొ.)

కుధ్రము. సం.వి. అ.పుం-భూమిని ధరించునది-కొండ.

కునఖము. సం.వి.అ.పుం.గోళ్లకు పుప్పి కలిగించెడి రోగవిశేషము.

కునఖి. సం. విణ. (న్. నీ. న్.) కునఖరోగము గలవాఁడు.

కునటము. సం. వి. అ.పుం. శ్యోనాకభేదము,ఒకవిధమగుదుండిగము౹.

కునటి. సం. వి. ఈ. స్త్రీ. ౧. మణిసిల. (నేపాలదేశపుమణిసిల. వై. ని.) ౨. ధన్యాకము, దనియాలు. ౩. నైపుణ్యములేని ఆటకత్తె. (కల్ప.)

కునదిక. సం. వి. ఆ. స్త్రీ. చిన్నయేఱు. సం.పంచ. ౧. ౨౬.

కునలి. సం. వి. న్. పుం.అగస్త్యవృక్షము,అవిసె౹ (త్రి. ని.)

కునాభి. సం. వి. ఇ. పుం. ౧. వాత్య, సుడిగాలి. (త్రి. ని, వాచ.) ౨. నిధిభేదము.

కునాశకము. సం. వి. అ. పుం. యాసము, తీఁటకసింద౹.

కునాళిక. సం. వి. ఆ. స్త్రీ. పక్షిశాల. (వై.ని.)

కునికిపడు. అ. క్రి. నిద్రచే తూఁగిపడు. (చూ. కునికిపాటు.)

కునికిపాటు. వి. (√కునికిపడు) నిద్రచే తూఁగిపడుట, ప్రమీల, తంద్ర.

(వ్యవ) కూర్చుండి వాఁడు కునికిపాట్లు పడుచున్నాఁడు.

కునిస్టి. విణ. కుంటివాఁడు.

సీ. ఖంజుఁడు కుంటి నాఁగఁ గునిస్టి నాఁగఁ
దోఁచును...ఆం. భా. ౨. ౧౨౨.

కునుకు(నుక్కు). అ. క్రి. ౧. నిద్రచే తూఁగు, తూలు.

ఉదా: వాఁడు కూర్చుండి కునుకుచున్నాఁడు.

౨. తగ్గు, నిస్తేజ మగు.

ఉదా:- దీపము కునుకుచున్నది ఎగసనఁ ద్రోయుము.

వి. అల్పనిద్ర.

సీ. ధన మున్న నృపవహ్నితస్కరభయచింతఁ
గునుకు కంటికి రాక కుందుచుండు. రామలిం. ౯.

ఆ. ఈతఁ డనెడుమాట లెల్ల బూటకములు,కూ
లి సేయుచుండి కునుక్కఁ జెందె. చెన్న. ౩.
౮౨౭.

(దుర్జనవర్ణనము) సీ. చోర నేమఱించి ముంచు
కొను ప్రవాహంబు కునుకువట్టినఁ జుట్టుకొను
దవాగ్ని. రామలిం. ౩౧.

జ: కునికిపడు, కునికిపాటు.

కున్న=కున్నె, కూన. వి. (సం.కుణక౹. క.కున్ని.త. కుంచు. తు. కిన్ని.) బుడుతఁడు, శిశువు.

క. నిన్నింతవానిఁ జేసిన, యన్నాలుగుమోముల
తఁడు హరిపాక్కిటియం, దున్నవెలిదమ్మి
యీనిన,కున్న యగుట తెలిసి విడువు కోప
ము తండ్రీ. నృసిం. ౪. ౨౯.

ద్వి. పున్నెంబు సేసినపాలఁతులు నెలల, నెన్నఁ
దొమ్మిది మోచి కున్నలఁ గంద్రు. బస. పు.
౧. ౩౪౭ పా.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

జ: కున్నఁడు.

కున్నఁడు. వి. (√ కున్న) బాలుఁడు, బిడ్డఁడు. (బ్రౌ, శ.ర.)

కున్నె=కున్న.

ఉ. వెన్నెలవన్నెలాఁడి సెలవి న్నెలకో ల్పెడు నవ్వుఁబువ్వుచాల్, క్రొన్నెలకున్నెలాగునఁ దళుక్కను నిక్కనయున్న నెన్నొసల్, పెన్నెలమన్నెలందమును బేర్కొను బిత్తరిమోముఁదమ్మియున్, మిన్నెలమిన్నెలంతతలమిన్నమిటారపుఁగొనుదీఁగయున్. రా. వి. ౮. ౯౧.

కుపకము. వి. శకటభేదము.

ద్వి. కొల్లారుబండ్లును గుపకపుబండ్లు, గొల్లెవలందు నెక్కనుచాఁపబండ్లుఁ, గర మర్థితో నెక్కి...ద్వి. భాగ. ౨. ౩౨ పా.

వ... ద్రౌపదీప్రముఖవధూజనంబులనుం దక్కనుంగలభరతభార్యల నందలంబులను గుపకంబుబండ్లను నిడికొని...భార. ఆశ్ర. ౨. ౨౭. (ప్రాఁతప్రతులపాఠము.)

కుపథము. సం. వి. అ. పుం. కానిత్రోవ, చెడ్డదారి.

కుపసము=కుప్పసము.

(అవిక)

సీ. గురుపత్ని నా కొక్కకుపసంబుఁ గుట్టుము చలిగాలి యొడలిపైఁ బొలయకుండ. కాశీ. ౫. ౮౦.

(పాముకూసము)

ద్వి. తనరారునాయంపతండంబుఁ జూడు, కుపసంబు లూడ్చినక్రూరసర్పముల, నుపమింప ననువులై యొడియు రాఘవుని. రం. రా. యు. ౩౭౮ పా. ౯ పం.

కుపితుఁడు. సం. విణ. (అ.ఆ.అ) కోపించినవాఁడు.

కుపిని. సం. వి. న్. పుం. కైవర్తుఁడు, జాలరి, చేఁపలవాఁడు. (త్రి. ని.) ఈ. స్త్రీ. చిన్నచేఁపలను పట్టువల, మావు. (విల్యమ్సు)

కుపీలువు. సం. వి. ఉ. పుం. కాకేందువు, కాకితుమికికి.

కుప్రాయుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) కుత్సితుఁడు, అధముఁడు, నిందితుఁడు.

కుప్ప[1]. వి. (క. కుప్ప. త. కుప్పల్) ౧. (ధాన్యము మన్ను మున్నగువాని) రాశి, ప్రోగు.

ఉదా: వడ్లకుప్ప, మట్టికుప్ప, పేఁడకుప్ప, మొ.

సీ. చక్రవాకంబులచందంబు గొనివచ్చి కుప్పలు సేసిన ట్లొప్పు మెఱసి. భార. విరా. ౨. ౪౨.

గీ. ప్రోక యనఁ బ్రోవనంగను బ్రోగు నాఁగఁ, గుప్ప యన రాసి యనఁగను గువ్వ యనఁగ, రాశి యగు...ఆం. భా. ౨. ౧౦౧.

ఉ. పప్పును బిండివంటలును బాయసముల్ ఘృతముల్ గుడంబులుం, గుప్పలు గాఁగఁ జొట్టునను గూర్పఁగ...భీమ. ౨. ౧౩౯.

కుప్పలుగట్టు=కుప్పలుగా నేర్పడు, ప్రోగులుగా నేర్పడు.

ఉ... పెక్కులు ద్రెళ్లెఁ బీనుఁగుల్, కండలుఁ బ్రేవులుం గలిసి కాలువలై యొసలారె నెత్తురుల్, కుండలచారుమస్తములు గుప్పలుగట్టెఁ బురంబువీథులన్. కేయూర. ౨. ౧౧౬.

కుప్పలుగొను=కుప్పలగు, రాసులగు.

ద్వి...రాక్షసులఁ, జప్పళ్లు తఱుచుగా సంగ్రామభూమిఁ, గుప్పలుగొన సుకల్ గూల్చుటఁ జూచి. రం. రా. ఉ. ౫౭ పా. ౧౦ పం.

కుప్పతెప్పలుగా=ప్రోగుప్రోగులుగా.

గీ. కప్పురపుగంది వనిలోనఁ గలయ మెలఁగుఁ, గప్పురపుటంటిబోదెల నుప్పతిల్లి, కుప్పతెప్పలుగా రాలుకప్పురంబుఁ, దననగవుఁగప్పురంబును దడఁబడంగ. మృ. వి. ౨. ౧౪.

కుప్పలుఱుకు= కుప్పలుకుప్పలుగా ఉఱుకు; మిక్కిలి వ్యాపించు.

సీ. తాటంకమణిభానుధాళధళ్యంబులు చెక్కు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉద్దములపైఁ జిందులాడ,నవ్యహారప్రభానై గనిగ్యంబులు కుచపర్వతంబులఁ గుప్పలుఖు క. చిత్రభా. ౨. ౭౬.

జ: కుప్పఁగూర, కుప్పకోలుగొను, కుప్పగూలు, కుప్పగూల్చు, కుప్పతించు, కుప్పతిలు, కుప్పనఁగూర, కుప్పనఁగూరు, కుప్పవడు.

కుప్ప². వి. (ఇది ప్రతు లన్నిటియందును పరుషాది గాఁ గనఁబడుచున్నది.గుప్ప?) పాణివిశేషము. (ఇది 'పుడిసిలి,కమికిలి'వంటి మానవిశేషము.)

సీ ...పాణివిశేషంబు పరఁగును గమి,కిలి కుప్పలప్ప పట్టిలి యన...ఆం. భా. ౨. ౧౪౧.

కుప్పఁగూర(లు)=కుప్పనఁగూర. క్రి.విణ. (√కుప్ప¹). కుప్పకుప్పలుగా,ప్రోగుప్రోగులుగా.

చ. ఎడగని యబ్బలంబు గడు నేర్తెఱఁ గిట్టి మహాస్త్రశస్త్రముల్, గడువడిఁ గుప్పఁగూరగఁ జలంబునఁ బైఁ దొరఁగింప ... భార. ద్రో. ౩. ౧౫౨.

గీ. నీవు భీష్మునకలికినఁ బోవ దేను, గలుగ వెఱపేల యతనిపైఁ గవియు మెయిది,కొని మదీయబాణంబులఁ గుప్పఁగూర, పఱపి కూల్చెద నీతనిఁ బటురయమున. భార. భీష్మ. ౩. ౩౩౫.

మ. ...సముద్యద్వేగుఁడై తోలి తొ,ప్పఱఁ జెట్టైన్ శరజాలమున్ బిఱుఁదఁ గుప్పంగూర నాటించుచున్. నిర్వ. ౫. ౮౮.

చ. హిమగిరిసానుదేశమున నెక్కుడు వైభవ ముల్లసిల్ల య,జ్ఞము దగఁ జేసి భూమిసురసంఘము లెల్లను దృప్తిఁ బొంద హే,మ మొసఁగెఁ గుప్పఁగూరలు సమగ్రకుతూహలుఁడై కనత్సువ,ర్ణమయగృహక్రియోపకరణప్రకరంబులు నిచ్చె భక్తితోన్. భార. అశ్వ. ౧. ౩౧.

కుప్పకోలుగొను. అ. క్రి. (√కుప్ప¹) నిండుకొను, మెండగు.

వ... ఆర్తరవంబులు కుప్పకోలుగొన గర్జించు తెఱంగు లెఱింగికొని ... కంచివీరశరభకవి కృతహరిశ్చంద్రోపాఖ్యానము. ౩.౬౧.(బ్రౌ)

కుప్పగూలు. అ. క్రి. (కుప్ప¹+కూలు) కుప్పగా కూలు, ప్రోగుగా పడు.

సీ. అస్తోకతరతారకస్తోమములతోన గోపురంబులమణుల్ గుప్పగూల. భా. రా. యు. ౪౯౭.

ఉ. వాహనసూతయోధరథవర్గము లొక్కటఁ గుప్పగూల నా,కోహకపాతముల్ బెరయ మ్రోయుచు దంతులు మ్రొగ్గ... భా. రా. యు. ౫౩౧.

సీ. మీఱుచు నేట్లామకారుపోతులకొమ్ముచప్పళ్లఁ బులుఁగులు కుప్పగూల. యయా. ౧. ౪౪.

కుప్పగూల్చు. స. క్రి. (√కుప్పగూలు) కుప్పలుగాఁ బడవేయు, రాసులుగాఁ గూల్చు.

గీ. నిరతిశయముగ నార్పులు నింగి ముట్టఁ, గుప్పగూల్చె నిశాచరకోటి నపుడు. భా. రా. యు. ౧౯౬౫.

ద్వి. సేనాసమేతుఁడై చెలఁగి ప్రేరేఁప, వానినాతనిసేన వడిఁ గుప్పగూల్చె. రం. రా. ఉ. ౭౪ పా. ౨౪ పం.

కుప్పట. వి. ఒకవిధమైనకూలి? (ఇది 'కూలి'శబ్దమునకు అనుప్రయుక్తమై కన్పట్టుచున్నది.)

క. ఆయిండ్లఁ గూలి కుప్పట, లాయముగా నొరునధీనరై మనునొకవ,శ్రీయసి వేఁగినమతిలోఁ, బాయనితమి మ్రొక్కి నిలువఁబడి యిట్లనియెన్. వేం. పంచ. ౫. ౪౩.

కుప్పటగురిగింజ. వి. బాలక్రీడావిశేషము.

సీ. దాఁగిలిమూఁతలు తనుబిల్ల యాలంకి కుప్పటగురిగింజ కొండకోఁతి. హంస. ౩. ౧౪౬. (బ్రౌ. పా. 'గుబ్బటగురిగింజ' ముద్రి. పా.)

కుప్పతించు. స. క్రి.(√కుప్ప¹) కుప్పలుగా పడఁజేయు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మ...క,న్గొలుకుల్ నిప్పులఁ గుప్పతింప...సమీర. ౭. ౧౨౭.

కుప్పతిలు(ల్లు). అ. క్రి. (√కుప్ప^1) కుప్పలు గాఁబడు,ప్రోగుగాఁ బడు.

క. అప్పుడు కన్నుల నిప్పులు,గుప్పతిలఁగఁ గెరలి పండ్లు గొఱుకుచు వాఁడా,చొప్పునన వచ్చినన్నిటఁ, దప్పక వీక్షించి ప్రల్లదంబునఁ బలికెన్. వేం. పంచ. ౧. ౬౦౭.

కుప్పతిలఁబడు=కుప్పతిలు.

ఉ. కూలినభద్రనాగములు కుప్పతిలంబడు తేరులున్ ధరన్,వ్రాలెడుఘోటకంబులు నవారణ మ్రగ్గెడువీరయోధులున్...జై. భా. ౫. ౫౭.

కుప్పనఁగూర(లు)=కుప్పఁగూర. క్రి. విణ. కుప్పకుప్పలుగా, ప్రోగుప్రోగులుగా.

క. అప్పుడు గురుతనయాద్రిం, గప్పఁగ వజ్రోపమానకాండములు వెసం,గుప్పనఁగూర వఱప నరుఁ, డప్పరుసఁదనమున కోర్చి యతఁడు పెనంగెన్. భార. కర్ణ. ౨. ౨౯౮.

క. అప్పుడు సతియును బతియును, నొప్పుగ సమదృష్టి నుండి రుచితాసనులై,కుప్పనఁగూరలుగా మరుఁ,డప్పువ్వులకోల లేయ నద నయ్యెనన్. భోజరా. ౭. ౧౨౫.

కుప్పనఁగూరు. స. క్రి. (√కుప్ప^1) గుంపుగూడు.

ఉ. అప్పుడు శౌరిఁ జూచు ప్రమదాతిశయంబు హృదంతరంబులం, జిప్పిల సంభ్రమించి కయిసేయు తెఱంగ యథాతథంబు గాఁ,గుప్పనఁగూరి యొండొరులఁ గూడఁగ నీక కడంగి వేలుపుం, గప్పురగంధు లెక్కిరి ధగద్ధగితోన్నతహర్మ్యరేఖలన్. పారి. ౩. ౧౧.

కుప్పము. వి. (క. కొప్ప. త. కుప్పమ్.) ౧. గ్రామము, ఊరు.

సీ. ఊరు కుప్పము గ్రామ మొప్పు ... ఆం. భా. ౨. ౨౩.

౨. పల్లెవాండ్రగూడెము, బెస్తపల్లె. (శ. ర.)

కుప్ప(లు)వడు. అ. క్రి. (√కుప్ప^1) ౧. కుప్పగాఁగూడు, ప్రోగగు, పుంజీభవించు.

క. నరపతి గని యరు దందఁగ,ధరఁ బ్రేవులు గుప్పవడఁగఁ దనుఁ గొట్టినచు,ల్లరముకుతిక గఱచుక తా,సరిచావుగఁ జచ్చె నొక్కజాగిలమచటన్. చంద్రా. ౨. ౯౪.

క. అప్పుడు తపసులు తమలో,డెప్పరమా తీఱెనేమిటికి నిఁక నిచటం, గుప్పలువడి నిలువఁగ రం,డెప్పటి తావులకె పోద మిందఱ మనుచున్. వరాహ. ౧౦. ౩౪. అచ్చ. రా. యు. ౯౦.

౨. స్తంభించు.

సీ. కాళ్లు కుప్పవడంగఁ గదలఁజాలక యట్టె నిడుముసుంగిడి శయనించు చెలువ. దశా. ౪. ౪౫.

కుప్పసము=కుపసము,కుబుసము^{1},కూసము. వి. (సం. కూర్పాసః. ప్రా. కుప్పాసో. క. కుప్పస. త. కుప్పాయమ్.) ౧. కంచుకము.

(క) చొక్కా.

సీ. తపసుఁ గ్రొవ్వాఁడి బెబ్బులికోఱ చేయమ్ము గుత్తంపు టెలుఁగుతో లుక్కుప్పసంబు. చంద్రా. ౨. ౩౮.

క. తొడిగినకుప్పస మూడ్చిన,పసుపున నారాజుమేన పసియించినయా,కడిఁది రుజ లెల్లఁ బాసిన,నొడ లొప్పె సువర్ణభాతి నుజ్జ్వల మగుచున్. భోజరా. ౧. ౧౩౭.

ఉ. వెన్నెలకుప్పసం బిడినవింతవిలాసము వాసికెక్కఁగాఁ, గిన్నరకంఠి యొర్తు మరుకీర్తియుఁ బోనిపటీరపంకము, న్విన్నను వొప్పఁగా నలఁదె నిద్దపుఁజాయ మెఱుంగునం బదా,ర్వన్నెపసిండితోడ నొరవచ్చు నృపాలునియంగకంబులన్. నైష. ౬. ౫౦. (వెన్నెలకుప్పసము = వెన్నెలవంటి సన్నని తెల్లచొక్కా.)

(చ) ఱవిక.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉ. కుప్పసము ల్వదల్చి వలిగుబ్బల నొత్తిరి...అధీకు...కామినుల్. ఆము. ౫. ౧౦౪. రా. వి. ౫. ౮౫.

౨. పాముకూసము.

క. మంగళచరిత్ర యగుసీ,తాంగన నపవాదభీతుఁ డగునాకుఁ ద్యజింపంగ నగు నేఁడు దుష్టభు,జంగము తనప్రాఁతకుప్పసం బూడ్చుగతిన్. జై. భా. ౬. ౪౨. విప్ర. ౧. ౮౫. ఆం. భా. ౧. ౧౪౭.

కుప్పి^{1}. వి. అవాక్పుష్పి, సదాపక్షీ.

ఆ. కుప్పియాకు నూఱి గొంతుపోఁకం దేసి, మూఁడుదినము లియ్య ముబుచయుయున,చలువ వేఁకి దీఱు ఛర్ది గాకున్నను, నిది విచిత్ర మను చు నెల్ల రనఁగ. చికి. (చి. ని.) హంస. ౪. ౧౦.

కుప్పి^{2}=కుప్పె.

సీ...కాచము విలసిల్లు గా జనంగఁ, బింగాణి కుప్పికుప్పియ కుప్పె యనఁగను దత్కృతచషకాఖ్య తనరుచుండు. ఆం. భా. ౨. ౨౭౦.

కుప్పించు. అ. క్రి. (క. కుప్పిసు.) ౧. దూఁకుటకు ముందు కాళ్లు కదియఁబట్టి నేల నదుము.

సీ. బిట్టూని కుప్పించుపృథుపాదములవడి శేషాహిఫణములు సెదరిపాఱ. భా. రా. సుం. ౫౧౭.

(మాయాకురంగము) సీ. చందురునిత్తితో సమరంబునకు నేఁగుపగిదిఁ గుప్పించి యుప్పర మెగయును. భా. రా. ఆర. ౨. ౫౩.

సీ. కుప్పించి యెగసినఁ గుండలంబులకాంతి గగనభాగం బెల్లఁ గప్పికొనఁగ. భాగ. ౧. ౨౨౨.

౨. దుముకు, దూఁకు.

మ...అంఘ్రు లిఱియంగాఁ బెట్టి బిట్టూఁది గ్రక్కున నక్కొండ యడంగఁ ద్రొక్కి పయికిం గుప్పించి లంఘించుచోన్. రామా. ౬. ౯౩.

వ...అహ్వాలదిండియొడయఁడు కొండపైనుండి కుప్పించుకోదమసింగంబు తెఱంగునఁ బుడమి కుఱికి...అచ్చ. రా. యు. ౩౭౫.

సీ. ఉప్పరం బెగసి వే కుప్పించి రథరథ్యరథికులఁ దుమురుగా రాచి వైచు. రాజ. చ. ౨. ౮౫.

కుప్పిగంతు. వి. (√కుప్పించు?) చిన్నదుముకు,చిన్నగంతు.

శా...ఈవీటఁ బోరాడుటల్, వ్రేతల్ నూఁకఁ గుప్పిగంతు లిడుటే వీక్షింపు గోపార్భకా. భాగ. ౧౦ పూ. ౧౩౩౮.

సీ. అబ్ధి లంఘించినహనుమంతు ముందఱ గణన కెక్కునె కుప్పిగంతు లెల్ల. హరిశ్చ. ౧. ౧౪౬.

(బ) బాలక్రీడావిశేషము.

సీ. కుప్పిగంతులు పిడిగ్రుద్దులాటలు పిల్లదీవులు గొబ్బిళ్లు గూవనాలు. గీ. ఆదిగా శైశవక్రీడ లాడి రపుడు, రామకృష్ణులు గోపదారకులఁ గూడి. వి. పు. ౮. ౨౦౨.

జ: కుప్పిగంతుగొను.

కుప్పిగంతుగొను. అ. క్రి. (కుప్పిగంతు+కొను) దుముకు, గంతువేయు.

ఆ. వ్యోమకేశుజడలనుండి యవ్వాహిని,కుప్పిగంతు గొనినఁ గ్రుంగె ధరణి. భోజరా. ౮. ౩౯.

కుప్పీలు. వి. బ. బాలికాక్రీడావిశేషము. (శ. ర.)

కుప్పె(ప్పియ)=కుప్పి^{2}. వి. (సం. కూపీ. క. త. కుప్పి.) ౧. కాచాదిపాత్రవిశేషము.

గీ. గాజుకుప్పెలఁ గస్తూరికాజలంబు,కర్ణికారాంబపై నించెఁ గర్ణమోటి. భీమ. ౫. ౧౧౫.

వ. ...కప్పురంపుఁగుప్పెలం గొప్పరించినసరసమధురసంబులు...పారి. ౨. ౫౨.

ఆ. గాజుకుప్పెలోనఁ గడఁగుమ దీపం బ,దెట్టు లుండు జ్ఞాన మట్టు లుండుఁ, దెలిసినట్టివారి దేహంబులందును... వేమన. ౧. ౯.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౨. గిండి లోనగువానిమీఁదిమూఁత.

క. చాలఁగ నమృతము బాలుఁడు, గ్రోలుటకై ని
నిచి కనకకుంభంబులపైఁ, నీలపుఁగుప్పెలు
నిలిపిన,పోలికఁ జను మొనలఁ గప్పు పాలఁతి
కి నొప్పెన్. నృసిం. ౩. ౧౩౨.

౩. సవరమునకు మొదట నుండు గ్రంథి.

గీ.అడర బెడఁ గైననిడువాలుజడ సడల్చి,కుప్పె
గన్పడ సవరంపుఁగొప్పుఁ బెట్టి, మురియు
ముంగిట నిలుచుండి మొలకనగవు,లెసఁగ వి
టభాగ్యరేఖ యాహేమరేఖ. హంస. ౧.
౨౧౬.

గీ. కడియములు కెంపురవలయుంగరము వెండి,
కుప్పెసవరంబు కుఱుమాపుకూనలమ్మ,చీర...
శుక. ౨. ౪౧౧.

౪. గొడుగుమీఁదిగుబ్బ, బొగడ.

ద్వి. పెదపెద్దపసిఁడికుప్పెలు మీఁద నొప్పఁ,బ్ర
విమలం బగునెనుబది వేలసంఖ్య,ధవళాతప
త్రముల్ దనుజులు పట్ట. రం.రా.యు.౩౪౯
పా. ౨౨ పం.

౫.ఇత్తడి లోనగువానితోఁ జేసి యెద్దుకొమ్ముకొ
నఁ దగిల్చెడితొడుగు. (శ. ర.)

౬. కత్తియొఱకు చివర నమర్చుతొడుగు.

సీ. కోశాంతకోశాదిగుప్తిభూషలు కుప్పె యన
నరడాయన నగుఁ గ్రమముగ. ఆం.భా. ౨.
౨౧౫.

౭. (ఔషధముయొక్క) ఉండ.

(వ్యవ) వసంతకుసుమాకరము కుప్పెలుకట్టియ
మ్ముచున్నారు.

జ: కుప్పెకోల.

కుప్పెంట. వి. హరితమంజరి, మూరుకొండకీ. (శ.
ర, వా.)

కుప్పెకోల. వి. (కుప్పె+కోల.) బాణవిశేషము,
క్షుద్రకము. ('అలుఁగు లేనిబాణము' అని బ్రౌ.)

సీ. కవిసిన నతఁడు వికర్ణురథ్యంబులఁ గూల్చి
యాతనిపయిఁ గుప్పెకోల,లిరువది నాటింప
...భార. భీష్మ. ౨. ౩౯౩.

వ...సాత్యకి తఱిమి మనమొన నుఱుముచేయం
దొడంగిన ద్రోణుండు మార్కొని యిరువదే
నుకుప్పెకోలల నతనిచేత నేటులువడి ...
భార. ద్రో. ౩. ౨౭౦.

శ్లో. సాత్యకిః పంచవింశత్యా క్షుద్రకాణాం స
మార్పయత్. సం. భార. ద్రో. (శ. ర.)

ద్వి. అప్పటనుండి యాయతనుండు నృపునిఁ, గు
ప్పుచున్నాఁడు పూఁగుప్పెకోలలను. ప్రభు.
౬౬ పా. ౨౦ పం.

కుప్యత్. సం. శత్రు. కోపగించుచున్న.

కుప్యము. సం. వి. అ. న. వెండి బంగారు కాక
తక్కినలోహము.

కుప్యశాల. సం. వి. ఆ. స్త్రీ. వెండి బంగారు కాక
తక్కినధాతువులచే పాత్రాదులు చేయుకొట్టు,
కాంస్యాదిపాత్రనిర్మాణశాల.

కుప్రియము. సం. విణ. (అ. ఆ. అ.)జఘన్యము,
అధమము, నింద్యము. (హలా. ని.)

కుప్లవము. సం. వి. అ. పుం. తృణాదులచే నిర్మిత
మగు తెప్ప.

కుబుసము^{1}=కుప్పసము.

(చొక్కా.)

ఆ. పుణ్యపాపకర్మపుంజనిబద్ధమై, తొడిగినకుబు
సంబువడువు దాల్చి, జీర్ణ మగుచు నుండుచె
నఁటి దేహంబున,యందు నీవు మమతఁ బొం
ద వలదు. మార్క. ౩. ౧౦౪.

(నిలువుటంగీ.)

గీ. కావికుబుసంబు జలకుండికయును బూని. మ
నుచ. ౧. ౫౯.

(పాముయొక్కకూసము; చర్మము.)

సీ. కుప్పస మనఁగను కుబుసం బనంగను గంచుక
నామంబుగాఁ జెలంగు. ఆం.భా. ౧.౧౪౮.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. కుబుసంబు విడిచినకోడమనాగము లేవ దొన వెడల్చినపువ్వుఁదూపుసరణి. పరమ.౨.౩౧.

(వాసుకివర్ణనము) సీ. పగిలి బీఁటలువాఱి తగడెత్తెఁ గుబుసంబు తోరంపువెల్లుల్లితునుకలట్ల. భీమ. ౪. ౧౩౦.

ఉ. ... మహా,భీలముగాఁగ వ్యాళవిభుఁ బెన్బలుఁ గీడ్చినమాడ్కి నీడ్చె న,బ్బాలిశుఁ గాలభైరవుఁడు పైకుబుసం బొకపోరువెత్తఁగన్. పాండు. ౪. ౨౯౪.

కుబుసము². వి. తలుపునకు క్రిందుమీఁదుల నుంచెడికూచము. (శ.ర-తలుపు ఉతక.అని బ్రా.)

కుబేరకము. సం. వి. అ. న. కుత్సితదేహము,కురూపము. (వై.ని.) పుం. నందివృక్షము.

కుబేరాక్షము. సం. వి. అ. పుం. బాలక్రీడావిశేషము.

సీ. క్రీడించు నొకవేళఁ దోడిబాలురఁ గూడి యక్షిణగతిఁ గుబేరాక్షకేళి. పాండు. ౪. ౧౩౪.('వెన్నెలకుప్పలయాట'అని వ్యాఖ్య)

కుబేరాక్షి. సం.వి.ఈ.స్త్రీ.పాటల,కలిగొట్టుచె.

కుబేరాద్రి. సం.వి.ఇ.పుం. కైలాసము.

(ఇట్లే: కుబేరగిరి, మొ.)

కుబేరుఁడు. సం.విణ.(అ. ఆ. ఆ.) కుత్సితదేహముగలవాఁడు. వి.అ.పుం.ధనదుఁడు,పైఁడిఱేఁడు. (ఇతఁడు విశ్రవసునకు ఇలబిలయందుఁ బుట్టినవాఁడు. రావణునకు సవతితల్లికొడుకు. మూఁడుకాళ్లును ఎనిమిదిపండ్లును మెల్లకన్నును గలవికృతదేహమువాఁడు-కల్ప)

కుబ్జ. సం.వి.ఆ.స్త్రీ. కంసునిగట్టువాలు,కంసునినగరిసైరంధ్రి.

కుబ్జకంటకము. సం. వి. అ.పుం. శ్వేతఖదిరము,వెలిచంద్రచె. (రా. ని.)

కుబ్జకము. సం. వి. అ. పుం. ౧. తినిశము, నెమ్మిచె. ౨. మిక్కిలి పరిమళము గలపువ్వులతోఁ గూడినవృక్షవిశేషము, గొజ్జఁగచె. (ఇదియే 'గులాబి' అని యొకరు.)

కుబ్జము. సం. వి. అ. పుం. ౧. గూను. ౨. వంపుకత్తి. ౩. అపామార్గము, ఉత్తరేనుచె.

కుబ్జిక. సం. వి. ఆ. స్త్రీ. ఎనిమిదేండ్లయీడు గలకన్య.

కుబ్జుఁడు. సం. విణ. (అ. ఆ. అ) గడులుఁడు,గూనవాఁడు.

కుబ్రము. సం. వి. అ. న. ౧. వనము, అడవి. ౨. హోమకుండము. ౩. కుండలము. ౪. తంతువు. ౫. శకటము, బండి. ౬. గృహము.

కుబ్రహ్మ. సం. వి. న్. పుం=కుబ్రహ్ముఁడు.

కుబ్రహ్ముఁడు. సం. వి. అ. పుం. కుత్సితబ్రాహ్మణుఁడు.

కుభృత్తు. సం. వి. త్. పుం. ౧-భూమిని భరించువాఁడు-రాజు.౨-భూమిని భరించునది-కొండ.

కుమారకము. సం. వి. అ. పుం. తిక్తశాకము, ఉలిమిరిచెట్టు.

కుమారజీవము. సం. వి. అ. పుం. పుత్రజీవకవృక్షము.

కుమారపాలనుఁడు. సం.విణ. (అ. ఆ. అ.) పిల్లలను రక్షించువాఁడు. వి. అ. పుం-పిల్లవాఁడుగా నుండి ప్రజాపాలనము చేసినవాఁడు-శాలివాహనుఁడు.

కుమారభృత్య. సం. వి. ఆ. స్త్రీ. (వైద్య) కుమారరక్షణోపాయము, బాలకులను బెంచువెరవు.

కుమారము. సం. వి. అ. పుం. ౧. చిలుక. ౨. వరుణవృక్షము, ఉలిమిరిచె. ౩. సింధునదము. ౪. బాలగ్రహభేదము. ౫. శుద్ధసువర్ణము, చొక్కపుబంగారు.

కుమారయువు. సం. వి. ఉ. పుం. యువరాజు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కుమారవాహిం. సం. వి. న్. పుం. నెమిలి.

కుమారవ్రతము. సం. వి. అ. న. నిత్యబ్రహ్మచర్యము, మరణపర్యంత ముండు బ్రహ్మచర్యనియమము.

కుమారసువు. సం. వి. ఊ. స్త్రీ-కుమారస్వామిని కన్నది-౧. పార్వతి. ౨. గంగ. పుం. అగ్ని.

కుమారి. సం. విశే. (న్. ఈ. న్) =కుమారులుగలవాఁడు.వి.ఈ.స్త్రీ. ౧.కూఁతురు. ౨.కన్య, పెండ్లి కానిపడుచు. ౩.ఆఁడు లేడి.(వై.ని.)౪.పార్వతి. ౫. నదీభేదము. ౬. శ్యామాపక్షి. (రా. ని.) ౭. జంబూద్వీపముయొక్క అంశ మగుకుమారికాఖండము. (కన్యాకుమారి. హేమ. ని.) ౮.నవమాలిక, విరజాజి‡. ౯.ఘృతకుమారి, కలబంద‡. ౧౦. అపరాజిత, విష్ణుక్రాంత‡. ౧౧. పిన్నగోరంట‡. ౧౨.పీతసహ, పచ్చగోరంట‡. ౧౩. పెద్దయేలకి‡. ౧౪. కుస్తుంబురువు, కొత్తిమిరి‡. (శే. ని.)

కుమారిక. సం.వి.ఆ.స్త్రీ=కుమారి. వి.

కుమారిలు(ల్లు). అ. క్రి. ౧. కుములు, రాఁజు.

ఆ. జ్ఞాతికులము నార్చి నూతఁ బోయక నాము,
డెంద మించుకైన డిందుపడదు, కానరాదు
గాని లోనఁ గుమారిలు,చున్న దిపుడు రోష
హుతవహంబు. ప్రబోధ. ౨. ౬౮.

౨. (లోలోపల) తపించు, ఉడుకు.

క. మానవతి యిట్లు మానని, మానక్రోధములచేఁ
గుమారిలి చింతా,ధీనగతి నుండ...పారి. ౧. ౧౧౪.

ఉ. మాను దురంత వేదనఁ గుమారిల నేల పసిండి
కొండవి,లాకానివర ప్రసాదమునఁ గల్గినవా
నికి హాని వచ్చునా. సారంగ. ౩. ౨౨౬.
ప్రభా. ౩. ౧౨౪.

కుమారుఁడు. సం. విశే. (అ. ఈ. అ)-అందమున మన్మథుని క్రిందుపఱచువాఁడు- సుందరుఁడు. వి. అ. పుం. ౧. కొడుకు. ౨ (నాట్యోక్తియందు) యువరాజు. ౩. స్కందుఁడు, కొమరసామి. ౪. అయిదేండ్లలోపలిబాలుఁడు. ౫. అశ్వవారకుఁడు, గుఱ్ఱపువాఁడు.

కుమారోపవాహము. సం. వి. అ.పుం-కుమారస్వామి రెండవవాహనము-కుక్కుటము, కోడి.

కుమాలకము. సం. వి. అ. పుం. సౌవీరదేశము.

కుమి=కుమ్మి. వి. కుసూలవిశేషము, ధాన్యాదు లుంచుకొనునొకవిధమగుపాణక.

సీ...కుసూలాభిధ గాదె యనంగను గరిసె యనఁ
గఁ. గీ. దద్విశేషసమాఖ్యలు దనరుచుండుఁ,
గొట్టు కూటు పాడక కుమి బొట్ట యనఁగ.
ఆం. భా. ౨. ౨౪౦.

కుమిలించే. స. క్రి. (√కుములు) కుములఁజేయు.
(ఉడికించు.)

సీ. చెలిపాదములఁ బెట్టి చిగురులు గుమిలించి
ఘనభీతిఁ గనెఁ బికకంఠి యొకతె. చంద్రా.
౪. ౧౬౫.

కుముఖము. సం. వి. అ. పుం. సూకరము, పంది.
(వై. ని.)

కుముటు. వి. ౧. కాసభేదము.

గీ...కాసంబు పేరు దనర్చుచుండు,నుబ్బస మనం
గ దగ్గ నుక్కిస మనఁ,గాసభేదము కుము
టు నాఁగను దనర్చు. ఆం. భా. ౨. ౧౨౬.

౨. వాంతికి ముందు కంఠబిలమున నెత్తువికారము. (శ. ర.)

అ.క్రి.వాంతికి ముందు కంఠమున వికార మెత్తు. (శ. ర.)

కుముద. సం. వి. ఆ. స్త్రీ. ౧. గంభారి, పెదగుమ్ముడు‡. ౨. కుంభిక, నాఁచు‡. ౩. సాలపర్ణి, ముయ్యాకుపొన్న‡. ౪. కట్ఫలము, పినగుమ్ముడు‡. ౫. ధాతకి, ఆరె‡.

కుముదఖండము. సం. వి. అ. న. ౧. కుముదషండము, తెల్లగలువతంపర. ౨. తెల్లగలువతుమక.

కుముదఘ్ని. సం. వి. ఈ. స్త్రీ-కలువలను చంపునది-ఒకానొకవిషక్షీరవృక్షము.

కుముదబాంధవుఁడు. సం. వి. అ. పుం. చంద్రుఁడు.

కుముదము. సం. వి. అ. పుం. న. (శే. ని.) ౧. కైరవము, తెల్లగలువ. ౨. రక్తపద్మము, ఎఱ్ఱదామర. ౩. రూప్యము, వెండి. ౪. దమనకము, బ్రహ్మజటయనెడియోషధి౯. పుం. ౧. నిరృతిదిక్కునందలి యేనుఁగు. ౨. కర్పూరము. ౩. శివునిశంఖము.

కుముదాకరము. సం. వి. అ. పుం. కలువ లుండుచోటు. (సరస్సు, మొ.)

కుముదాభిఖ్యము. సం. వి. అ. న. వెండి.

కుముది. సం. వి. ఈ. స్త్రీ.కట్ఫలము,పినగుమ్ముడు౯.

కుముదిక. సం. వి. ఆ. స్త్రీ=కుముది.

కుముదికము. సం. విణ. (అ. ఆ. అ) కుముదములు గలది. (సరస్సు, మొ.)

కుముదిని. సం. వి. ఈ. స్త్రీ. ౧. తెల్లగలువతీఁగ౯. ౨. తెల్లగలువ లుండుచోటు. (కొలను, మొ.) ౩. తెల్లగలువతంపర, కుముదసమూహము.

కుముదినీనాయకుఁడు. సం. వి. అ. పుం.చంద్రుఁడు, కలువలఱేఁడు.

కుముదుఁడు. సం. విణ. (ద్). ౧.సంతోషహీనుఁడు. ౨. కృపణుఁడు, లోభి. వి. అ. పుం. ౧. ఒకానొకవానరుఁడు. ౨. ఒకానొకనాగుఁడు. (వీని చెల్లెలు కుముద్వతి రామపుత్రుఁ డగుకుశునిభార్య.) ౩. ఒకానొకదైత్యుఁడు.

కుముద్వంతము. సం. విణ. (త్.ద్వతీ.త్.) చాల కుముదములు గలది. (సరస్సు, మొ.)

కుముద్వతి. సం. వి. ఈ. స్త్రీ. ౧. తెల్లగలువతీఁగ. ౨. తెల్లగలువలసమూహము. ౩. తెల్లగలువ లుండుచోటు (సరస్సు, మొ.) ౪. ఒకానొకనది. ౫. కుశునిభార్య. (కుముదనాగుని చెల్లెలు.)

కుములు. అ. క్రి. ౧. రాఁజు, రవులు.

సీ. పూరజం బని చాల బొంకించి యమ్మోకు
మిలి నిగ్గులు దేరుకుమ్ము గుప్పి. చంద్రా. ౪. ౧౬౮.

౨. (లోలోపల) తపించు, ఉడుకు.

గీ. సవతి యాడినమాటలు సారెఁ దలఁచి, కొను
చుఁ బేర్చినదుఃఖాగ్నిఁ గుములు చుండె. భాగ. ౪. ౨౨౬.

ద్వి. వాలుఁగన్నుల నీళ్లు వఱదలై పాఱఁ, గొడు
కున్న చందంబుఁ గుములుచుఁ జూచి. ద్వి. సారంగ. ౨. ౮౨ పా. ౧౬ పం.

క. అని బుజ్జగించి యొయ్యన, నెన రంటినమన
ముతోడ నెచ్చెలి పలుకన్,దనలోఁ గుము
లుచు సీమం,తిని పై నిగనిగ వెలుంగునెలఁ
గని పలికెన్. చంద్రా. ౫. ౮౨.

౩. సడలు, బిగివీడు.

సీ. యౌవనస్తంభహైన్యంబున దేహంబు కుమిలి
గుడారు నాఁ గుదియఁబడఁగ. దశా. ౨. ౧౩౯.

కుమ్మకు. వి. (హిం. కుమ్మక్.) సహాయము, తోడు. (శ.ర-'కుమ్మక్కు'అని వా.)

కుమ్మర. వి. కుండలు మున్నగునవి చేసి జీవించెడి జాతి, కులాలజాతి.

ఉదా: కుమ్మరవాఁడు, కుమ్మరది, మొ.

విణ. నలుపు, నల్లనిది.

ఉదా: కుమ్మరగువ్వ, కుమ్మరపానిక, మొ.

కుమ్మరస్వరూపములు = కుమ్మరి చేయుకుండలు మున్నగుపాత్రములు. (బ్రౌ)

జ: కుమ్మరగువ్వ, కుమ్మరచెట్టు, కుమ్మరత, కుమ్మరపురుగు, కుమ్మరపానిక, కుమ్మరపోలికి, కుమ్మరసాన, కుమ్మరసారె, కుమ్మరసారెచక్కు,కుమ్మరావము, కుమ్మరి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కుమ్మరగువ్వ. వి.(కుమ్మర+గువ్వ.)పక్షివిశేషము, ఖంజరీటము. (శ. ర.)

కుమ్మరచెట్టు. వి. (√కుమ్మర) ఒకానొకచెట్టు.(శ. ర, బ్రౌ.)

కుమ్మరత. వి. (కుమ్మర+త) కుమ్మరది, కులాలస్త్రీ. (శ. ర, బ్రౌ.)

కుమ్మరపురుగు(రువు, ర్వు). వి. (√ కుమ్మర) కుమ్మరవానివలె ఎల్లప్పుడు మట్టిలో నుండుపురుగు, యమకీటము.

ఉ. కుట్టకయున్న వృశ్చికముఁ గుమ్మరపుర్వని
యందురే కదా. (భట్టుమూర్తిచాటువు.)

కుమ్మరపానిక. వి. (కుమ్మర+పానిక) కృష్ణముంజముశీ.

సీ...కుమ్మరపానిక నాఁగను గృష్ణముంజ మొప్పు.
ఆం. భా. ౨. ౬౮.

కుమ్మరపోలికి(ల్కి). వి. (కుమ్మరపోలిక-శ. ర.) వృక్షవిశేషము.

సీ...గుమ్మడు మోవి తపసియుఁ గుమ్మరపోల్కి
గుగ్గిల మెఱ్ఱపోల్కి వేగి. హంస. ౮. ౧౧.

కుమ్మర(రి)సాన=కుమ్మరసారె. వి.(కుమ్మర+సాన) కులాలచక్రము. (బ్రౌ)

సీ. ఘనవర్తులావర్తగర్తభాగముల దిర్దిరను గుమ్మ
రసానరీతిఁ దిరుగు. దశా. ౧. ౯౯౫.

కుమ్మర(రి)సారె=కుమ్మరసాన. వి.(కుమ్మర+సారె) కులాలచక్రము, కుమ్మరవాఁడు కుండలు చేయుట కుపయోగించుచక్రము.

గీ. ధాత్రి కుమ్మరిసారెవిధమునఁ దిరిగె. భార.
ఉద్యో. ౮. ౧౧౬.

చ. ... అత్తురగ ముల్మకచక్రనయావలంబిస్రై,
తిరుగురయంబుచేత నెడ త్రెవ్వక కుమ్మరిసా
రెచాడ్పునం, బరఁగె... ప్రభా. ౨. ౩౮.

ఉ. కుంభిని దిద్దిరం దిరిగెఁ గుమ్మరిసారెవిధంబు
నన్ ...హరిశ్చ. ౧. ౧౭౧.

(బ) బాలక్రీడావిశేషము.

సీ. తుమ్మెదరేఁపుల్లు కుమ్మరసారెలు బందారుబస
వన్న పత్తికాయ. గీ...ఆడుకొనుచు.హంస.
౩.౧౮౬.

కుమ్మరసారెచేక్క. వి-కులాలచక్రాకృతిగలనక్షత్రము-విశాఖానక్షత్రము. (బ్రౌ, శ.ర)

కుమ్మరావము. వి.(కుమ్మర+ఆవము)కుమ్మరి కాల్చుట కేర్పఱచినకుండలు లోనగువానిదొంతర.

గీ. చక్రి పాడమంగఁ బార్థివస్థానమయ్యె, నోరి
మీవంశమందుఁ దాఁ గోర్వఁ జాలు, వారిఁ
జూపుము కుమ్మరావమున రాగి,ముంత రేఁబం
గఁ గలవె నీకింత యేల. ఉ. హరి. ౩. ౮౭.
రా. వి. ౫. ౯౯.

కుమ్మరి. వి.(కుమ్మర+ఇ-సం.కుంభకారః.ప్రా.కుంభఆరో, కుంభారో. క. కుంబఱ, కుంబాఱ) కుంభకారుఁడు, కుమ్మరవాఁడు.

సీ. ఇంక నాల్గావంబు లిడనైతిఁ గా యంచుఁ గు
మ్మరి నెమ్మదిఁ గుందికొనఁగ. శుక. ౨. ౫౬౩.
ఆం. భా. ౨. ౨౭౨.

కుమ్మరి కొకయేఁడు గుదె కొకపెట్టు=కుమ్మరి యొకయేఁడు పడినశ్రమము ఒక్కకఱ్ఱదెబ్బతో వ్యర్థమగును.

క. ఇది పెక్కేఁడులు పట్టెన్,సదనంబులు గట్టి
నాకు శంభునికొఱకున్, దుదిఁ గుమ్మరి కొక
యేఁడును,గుదె కొక పెట్టన్నమాటకున్ సరి
వచ్చెన్. కాశీ. ౨.౯౯.

కుమ్మరి కొకయేఁడు గుదియ కొకనాఁడు=కుమ్మరి యొకయేఁడు చేసినపని కఱ్ఱ ఒక్కనాఁడు చెఱుపఁ గలదు.

ఆ. గతము చేసినట్టికర్మబంధము లన్ని,విరిసిపోవు
సత్యగురునివలన,కుమ్మరి కొకయేఁడు గుదియ
కు నొకనాఁడు. వేమన. ౨. ౧౨౭.

కుమ్మరించే=క్రుమ్మరించే. స.క్రి-కుమ్మరిలఁ జేయు-

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కుండ మున్నగువానినుండి జలాదిపదార్థములను అధికముగా వెలువఱుచు; మిక్కుటముగా వెలువఱుచు.

మ. తనతోయం బినరశ్ము లెత్త నిల వాత్యారేణు
మూర్తి న్మహేం,ద్రునకుం జెప్పఁగ మ్రుచ్చఁ
బట్ట దివమందు న్విల్ఘుటింపన్ భయం,బునఁ
దద్రశ్మిసహస్రము స్వెస డిగెంబో డాఁగి
వే గుమ్మరిం,ప నన్ ధారలు దోఁచె మించు
వెలిఁగింప న్మబ్బు లన్వొల్లిపై. ఆము. ౪.౭౩.
(వ్రాఁతప్రతి పా.)

వ... గంధపాడిపాలుపును గుమ్మరించుధమ్మిల్లమల్లి
కాహల్లకవాసంతికాజాతికేతకీకుందకుసుమ
గంధంబులును... భీమ. ౧.౧౧౮.

సీ. గ్రుచ్చి చేతుల మేను ముచ్చుట్టు రాఁ జుట్టి
దొమ్మియార్పులతావి గుమ్మరించి. కవిక. ౪.
౧౬౬.

(వ్యవ) బిందెలోని అన్న మంతయు చాఁపలో కుమ్మరించినాఁడు.వర్షము కుండలతో కుమ్మరించినట్లు కురియుచున్నది. వండినకూర యంతయు వానికే కుమ్మరించినాఁడు.

జ: కుమ్మరింపు, కుమ్మరిలు.

కుమ్మరింపు. వి. (√కుమ్మరించే.) ౧. కుమ్మరించుట. (బ్రా.) ౨. మల్లబంధవిశేషము, ముప్పదిరెండువిన్నాణములలో నొకటి.హంస.౧.౨౦౬.ఆం.భా. ౨. ౨౦౯.

కుమ్మరిలు(ల్లు)=క్రుమ్మరిలు.అ. క్రి.(√కుమ్మరించే) కుండలు లోనగువానినుండి జలాదులు ఒక్కసారిగాపడు; రాలు. (శ.ర.)

సీ. ... మిడిగ్రుడ్డుల నిప్పులు కుమ్మరిలఁగ. హరి.
పూ. ౫. ౧౪౯. (శ. ర. పా.)

కుమ్మి=కుమి. వి. కుకూలవిశేషము, ఒకవిధ మగుపాణక.

(లోభివర్ణనము) సీ. మూసి ముల్లడిచి కుమ్ములకొబ్బుపై మెత్తు లూడ్వఁడు పస్తైన నుండుఁ
గాని. పాండు. ౪. ౧౪౯.

చ. పడఁతిరో నిత్య మైమగుసుభక్తుల కన్న మొ
సంగి కాని వే,కుడువవు నీగృహంబునను గు
మ్ములు గాదెలు లేవు... చెన్న.౪.౯౯.పండి
తా.దీక్షా. ౪౪ పా.

కుమ్ము[1]=క్రుమ్ము. స క్రి. (క. త. కుమ్ము.) ౧.నలఁగఁ గొట్టు; దంచు.

సీ. గోడలు ప్రాయంగఁ గుమ్మి గంధంబున మేదిం
చినట్టిజవ్వాదియడుసు. యయా. ౧. ౪౮.

గీ. భూసురక్షేత్రము హరించుబుద్ధి నెవ్వఁ, డడ్డ
పెట్టును వానిని యమునిదూత, లినుపరోళ్ల
ను బడవైచి యినుము గాఁగఁ, గుమ్ముచుందు
రు సతతంబు గోడు కుడుప. శేష. ౩. ౩౮.

క. తమ్మాకు రెండుపట్టులు,కుమ్మి యజాక్షీరములను
గూర్చి వడిచి చా,రొమ్ముగఁ ద్రిదినంబులు
గొనఁ,బమ్మినరేచీక పెల్లఁ బాయున్ వేగన్.
చికి. (చి. ని.)

౨. పొడుచు.

సీ. ఈవంకి నేవంక నే వంకవోకుండఁ గోటా
నఁగోటులు గుమ్మినాను. ష. చ. ౨. ౫౯.

ఉదా: ఆవు నన్ను కుమ్మినది.

వి=కుమ్మె. పోటు, దెబ్బ.

సీ. గుబ్బకుమ్ముల నెదల్ గుమ్మెలువోఁ గ్రుమ్మి గట్టి
గా బిగియారఁ గౌఁగిలించి. ఘటికా. ౨.
౧౧౬.

గీ. ప్రతిబలము ప్రేయుతిరుగుమత్తాళ్లకతనఁ,గు
మ్ములానినబంగారుగోడలు... కువల. ౩.౧౭.

జ: కుమ్ముపురువు, కుమ్ములాను.

కుమ్ము[2]. వి. పొట్టునిప్పు, కుకూలము.

సీ. పూరజం బని చాల బొంకించి యమ్మకో కుమి
లి నిగ్గులు దేరుకుమ్ము గుప్పి.చంద్రా.౪.౧౬౮.

ఆ. చేఁతరాసియయినఁ జించలం బయినను, గు
మ్మునందుఁ గ్రుక్కి సమ్మదమునఁ,గట్టఁ బోలిసి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పోవుఁ గరి నపవిత్రంపు,గడ్డలైన నీరు గాలుచున్న.చికి. (చి. ని.) ఆం. భా. ౨.౨౪౨.

కుమ్ముగాఁచు=కుమ్ముదగ్గఱ చలి పోవుటకై శరీరము కాఁచుకొను.

గీ.అత్తయును గోడలును గుమ్ములాడుఁ గుమ్ము,గాఁచుచోటికి మకరసంక్రాంతివేళ. శివరా. ౪. ౨౭.

కుమ్ముపురువు(గు). వి. (√ కుమ్ము1.) ఒకజాతిపురుగు.

గీ. కుమ్ముపురువు చిక్కుపురువు గుంతపురువు. ప్రబంధ. ౧౩౦.

కుమ్ములాడు=క్రుమ్ములాడు. అ. క్రి. (కుమ్ము^{1}లు+ఆడు) పోట్లాడు, పోరు.

గీ.అత్తయును గోడలును గుమ్ములాడుఁ గుమ్ము,కాఁచుచోటికి మకరసంక్రాంతివేళ. శివరా. ౪. ౨౭.

సీ. కూలె నొక్కుమ్మడిఁ గొమ్ముకత్తులకొద్దిఁ గుమ్ములాడి మదాంధకుంజరములు. చంద్రా. ౬. ౭౫.

కుమ్ముసుద్ది. వి.సంకేతవృత్తాంతము,గూఢార్థముగలవృత్తాంతము. (శ.ర, బ్రౌ.)

కుమ్మె=కుమ్ము^{1}. వి. పోటు, పొడుపు; నొక్కు.

క. కుమ్మెలు దాఁకినబంగరు,బొమ్మరములయొమ్మెఁ గడకుఁ బొమ్మనురేఖా,సమ్మిళిత స్తనకుంభత,టమ్ము దిటమ్ముగను జూపి డగ్గుత్తికలోన్. సారంగ. ౨. ౨౩౦.

ఉ. క్రమ్మి చతుష్ఖురిం జమురు కాలువలై ప్రవహింప రోమపుం,గుమ్మెలఁ బార్శ్వభూజములు గూకలు పత్తులు గా ముఖంబునం,దుమ్ములు రేఁగ మై మఱచి దున్నుచు ముస్తలఁ దెచ్చి కుంజముల్,గొమ్ములఁ జిమ్ముదాని నొకఘోరవరాహముఁ గాంచి యాత్మలోన్. వేం. పంచ. ౨. ౧౦౫.

సీ. క్రొవ్వాఁడికొనగోటికుమ్మెలు బిగియించు చెంపపెట్టు కపోలసీమ వెలుఁగ. చంద్రా. ౩. ౨౭.

కుమ్మెలువోవు=నొక్కులుపడు; గంటులుపడు.

సీ. బిగువుఁగౌఁగిళ్లచేఁ బ్రియుబాహుపురలొత్తి కుమ్మెలువోయినకుచతటములు. ప్రభా. ౫. ౬౨.

సీ. గుబ్బకుమ్ముల నెదల్ గుమ్మెలువోఁ గ్రుమ్మి గట్టిగా బిగియారఁ గౌఁగిలించి. ఘటికా. ౨. ౧౧౬.

చ. ఎఱుఁగదు లేఁతమోవిచిగు రెంతయుఁ గుమ్మెలువోవ నొక్కుటల్. శశాం. ౩. ౯౬.

కుయి=కూయి. వి. మొఱ.

ఆ. ఎట్లు బ్రదుకువార మెందుఁ జేరెదువార,మధిప వినఁగఁ దగదె యాడుకుయులు. భాగ. ౧౦ పూ. ౯౯౫. కృ. శకుం. ౩. ౧౪౭.

విణ. రక్షకము. (చూ. కుయిపోవు.)

జ: కుయిపోవు, కుయోమొఱ్ఱో.

కుయిపోవు. అ. క్రి.(కుయి+పోవు) రక్షకముగాపోవు.

సీ. పసులకై కుయిపోయి పరులశస్త్రములచే ననిలోన సమసినయట్టివాఁడు. గీ. దినకరాత్మజునీపురంబునకు రాఁడు. రుక్మా. ౨. ౧౦౧.

కుయోమొఱ్ఱో=కుయ్యోమొఱ్ఱో.

ద్వి. రక్కసిపలెనె ధారణి పిక్కటిల్ల, మొక్కలంబునఁ గుయోమొఱ్ఱో యనంగ. ద్వి.సారంగ. ౩. ౧౫౮ పం.

కుయ్యి=కూయి.

(మొఱ, ఆర్తధ్వని.)

ఆ. అనద నైతి నిచట నాలికుయ్యాలింపుఁ, దక్కట మీరు గలుగ నాక్రమించి, నన్నుఁ గట్టి సూతనందను లిమ్మెయి,వెఱపు లేక భంగపఱచువారు. భార. విరా. ౩. ౧౯.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

(దీనాలాపము; అల్పవచనము.)

క. కుయ్యాడక నాముందఱఁ,గయ్యమునకుఁ గా
లుదువ్వఁ గడఁగెను దీనిన్, దయ్యాలకు బలి
వెట్టెద, వ్రయ్యాలుగా నఱికి యెల్లవారును
జూడన్. మొ. రా. సుం. ౭౦.

క. ఇయ్యెడవి వీని నేబలు, దయ్యంబులు వ్రేసె
నొక్కొ తరలక యుండన్, డయ్యఁ డొకిం
తయు మనతోఁ, గుయ్యన నొల్లండు కన్నుఁ
గొన తెఱవంగన్. వాల్మీ. ౨. ౧౨౦.

జ: కుయ్యిడు, కుయ్యో మొఱ్ఱో.

కుయ్యిడు=కూయిడు. అ. క్రి. (కుయ్యి + ఇడు.) –కోపాదులచే – కేకలువేయు, అఱచు; మొఱ పెట్టు.

ద్వి.అంత్యజుఁ డంత్యజుఁ డనుచుఁ గుయ్యిడెద,
రంత్యజునకుఁ జొర నది యెట్లు వచ్చు.పండి
తా. దీక్షా. ౪౩ షా.

మ. అవు బావా యమృతంబు ముందు మనదైత్య
శ్రేణికిం బంతునో,దివిజుల్ కుయ్యిడకుండ
ముం దొసఁగి యందే కొంత తర్వాత దా,న
వదైత్యాసురరాక్షసావళులకున్ వడ్డింతునో
... దశా. ౨. ౩౫౪.

ఉ. కుయ్యిడ శక్తి లే దుదరగోళములోపల ను
న్నవాఁడ ది,క్కెయ్యది...భాగ. ౧. ౨౮౦.

స. క్రి. మొఱవెట్టియడుగు.

క. ఆఁకట మలమల మాఁడుచుఁ, దేఁకువ చెడి
చేతు లొగ్గి దీనత్వమునన్,గాకముగతి వా
పోవుచు, గోకర్ణక్షేత్రజనులఁ గుయ్యిడఁ
దొడఁగెన్. బ్రహ్మో. ౨. ౬౪.

కుయ్యో మొఱ్ఱో(ఱో)=కుయో మొఱ్ఱో. వి. (భయదుఃఖాదులందు చేయు) ఆర్తధ్వనియొక్క అనుకరణము.

ఉదా: కొట్టక పోయినను వాఁడు కుయ్యో మొఱ్ఱో యనుచున్నాఁడు.

మ... ఈ,శునిదౌవారికు లడ్డపడ్డఁ దల మంచం
జొచ్చి కుయ్యో మొఱో,విను మాలింపుము చి
త్తగింపుము దయన్ వీక్షింపు మం చంబుజా,
సనముఖ్యుల్ గని రా ర్తరక్షణకళాసంరంభు
నిన్ శంభునిన్. భాగ. ౮. ౨౧౯.

కురంక(కు)రము. సం. వి. అ. పుం. సారసపక్షి, జెగ్గురుపిట్ట.

కురంగకము. సం=కురంగము.

కురంగనాభి. సం. వి. ఇ. పుం.మృగనాభి,కస్తూరి.

కురంగమము. సం. వి. అ. పుం.కురంగము,జింక.

కురంగము. సం. వి. అ. పుం. ౧. జింక. ౨. ఇంచు కంత యెఱుపువన్నె గల పెద్దయిఱ్ఱి.

శ్లో. కురంగ ఈషత్తామ్రస్స్యాదృరిణాకృతికో మహాన్.(ఆ. ని)

౩. కోఁతి. న. ౧. వెండి. ౨. తీర్థభేదము.

కురంగాక్షి. సం. వి. ఈ. స్త్రీ. లేడికన్నులవంటి కన్నులు గలస్త్రీ; స్త్రీ.

కురంగి. సం. వి. ఈ. స్త్రీ. ఆఁడులేడి.

కురంగిక. సం. వి. ఆ. స్త్రీ. ముద్గపర్ణి, పిల్లపెసరకే.

కురంజి. వి. ఇరువదినాలుగుస్త్రీరాగములలోనొకటి.

సీ... సలలి,త బిలాహరి కురంజి ధన్యాసి...హం
స. ౫. ౧౨౩. ప్రబంధ. ౯౫.

కురంజియోమము. వి.ఒకానొకయోమము.(శ్రా, వా.)

కురంటకము. సం=కురంటము.

కురంటము. సం.వి.అ.పుం.పీతఝింటి,పచ్చపువ్వులగోరంటకే.

కురంటిక. సం.వి.ఆ.స్త్రీ. పచ్చపువ్వులగోరంటకే.

కురండము. సం.వి.అ.పుం.౧. సాకరుండవృక్షము. ౨. అండవృద్ధి, బుడ్డ.

కురక. సం.వి.ఆ.స్త్రీ. సల్లకి,అందుగుకే.

కురచిల్లము. సం.వి.అ.పుం. కర్కటము, ఎండ్రి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కురటుఁడు. సం.వి.అ.పుం. చర్మకారుఁడు, మాదిగవాఁడు.

కురము^{1}=కురుము^{1}. వి. పశువులకుఁ గలుగుశీతరోగము.(శ.ర.)

కురరము. సం.వి.అ పుం.ఉత్క్రోశము,పక్షివిశేషము.(లకుముకిపిట్ట అని కొందఱు. పెన్నడపులుఁగు అని కొందఱు.)

కురరాంఘ్రి. సం.వి.ఇ.పుం. దేవసర్షపముకీ.

కురరి. సం.వి.ఈ.స్త్రీ. ౧. స్త్రీపక్షివిశేషము.(ఆఁడులకుముకి అని కొందఱు. ఆఁడుపెన్నడపులుఁగు అని కొందఱు.) ౨. మేషి,ఆఁడుగొఱ్ఱె.(వై.ని.)

కురవకము. సం.వి.అ.పుం. ౧.ఎఱ్ఱగోరంటకీ. ౨.ఎఱ్ఱచేమంతికీ.

కురస. సం. వి. ఆ. స్త్రీ. గోజిహ్వా, బెండకీ.

కురసము. సం.విణ. (అ.ఆ.అ.) చెడ్డరసము గలది. వి.అ.పుం. ౧.మద్యవిశేషము. ౨.చెడ్డరసము.

కురాడ(ళ)ము. వి. మంచపుపందిరిగుడ్డ.

ఉ. పట్టుతలాడయున్ హాళఁదిపచ్చనునుంబఱ
పింద్రగోపపుం, బట్టుకురాడముం ...కన్న
యానృపతిమంచముపై సతు లుంచి రచ్చె
లిన్. పాంచా. ౫. ౧౦.

చ. బటువులు తాపితాపఱపుపట్టుతలాడయు
మీఁదఁ జల్వదు,ప్పటి పయిఁ జప్పరంపుజిగి
బంగరువ్రాఁతకురాళముం గుఱుం,గటఁ బడి
గంబుఁ గంచుదివెగంబముఁ గల్గినపట్టెమంచ
ము,త్కటరుచి నించ మించురతిధామముఁ
జేరితి నిర్భయంబునన్. శుక. ౪. ౨౨. చంద్రా. ౪. ౬౦.

కురాసాని. వి. ఒకానొక దేశము.

మ. అలుకన్ ఘోటకధట్టికాఖురపుటీహల్యన్
గురాసాని పు,చ్ఛలువో దున్ని చలచ్చమూ
గజమదాసారప్లుతిం గీర్తిపు,ష్కలసస్యం బి
డి యేకధాటి బళిరా కట్టించి తౌ దృష్టికే,
దులఖానోగ్రకపాల మర్థపహారిద్భూజాంగ
లశ్రేణికన్. ఆము. ౧. ౪౨.

కురాసానిగండవోడి = కురాసానిదేశసంబంధమైనబుక్కా.

ఉ. ఆనగరంబుగంధవహుఁ డంగడివీథుల నా
డుచుం గురా,సానిపిసాళిగండవోడి సన్న
పుఁగుంకుమపూవుఁబోఁచ లే,మేనియుఁ
జొచ్చి యెత్తికొని యిచ్చకు వచ్చినత్రోవఁ
బోవఁగా,నా నని కట్టి పెట్టి యొకఁ డైన మ
ఱుంగిడఁ డెంత ముద్దొకో. కకు. ౧.౧౩౯.

కురాసానియోమము=కురాసానిదేశములోఁ బుట్టుఓమము.

గీ. చనుఁ గురాసానియోమ మంచన యవాని,
కాభిధ...ఆం.భా.౨.౫౬. ప్రబంధ.౭౪౦.

కురాహము. సం. వి. అ. పుం. నల్లనిపిక్కలును ఇంచుకతెల్లనివన్నెయుఁ గలగుఱ్ఱము. (కల్ప.)

కురి. సం. వి. ఈ. స్త్రీ. తృణధాన్యభేదము.

కురిచీ(ర్చీ). వి. (క. త. కుర్చి. హిం. కుర్సీ.) కూర్చుండుట కుపయోగించునున్నతపీఠవిశేషము.

సీ...వట్టివేళ్లసురఁటీలు మేలైవఁడికురిచీలు...
రసిక. ౧. ౭౧.

కురిచీపీఁట=కురిచీవలె ఎత్తుకాళ్లు గలపీఁట. మృ.వి. ౩. ౬౫.

కురిడి. వి. లోపల నీ రింకినకొబ్బెర. (శ. ర, బ్రౌ. 'కురిడీ' వాడుక.)

కురిమింద. వి. ఒకవిధ మగునత్తగుల్ల, శంబూకవిశేషము.

సీ...నత్త,గుల్ల చుట్టుసుగుల్ల కురిమింద నాఁచు
డుగవ్వ ముఱుండము కాకిచిప్ప. హంస.౪. ౧౮౭.

కురిమిడి. వి. మడిచుట్టు వేసినకట్ట, గనిమ. (శ.ర, బ్రౌ.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కురియించే, కురించే. స. క్రి. (√ కురియు. ఇది కుదియించు, కుదించు - కదియించు, కదించు వంటిది.) ౧. వర్షింపఁజేయు, కురియఁజేయు.

మధ్యా. భూమి కనావృష్టి యైన... తనదివ్యపృథుసాయకముల, సామజావలి నేయునట్లు మేఘసంచయముల నేసి, భూమికిఁ గురియించె వర్షములు సస్యముల్ వృద్ధిఁ బొంద. భార. ఆర. ౩. ౨౦౬.

చ. ...వేలుపుం, గొమిరెలు కల్పభూజనవకోరకముల్ గురియించిరో యనన్. విక్ర. ౪. ౨౦౭.

క. పరుసఁదనము మెయి నరి గొనఁ, జొరఁ దగదది పొదుఁగు గోయుచొప్పగు విను పాల్గురియించుకొనఁ దలంచిన, నరయ వలదె గోవుఁ బ్రజయు నట్టిద యధిపా. భార. శాం. ౨. ౨౯౯. (ఇట 'పుష్కలముగా నిచ్చునట్లు చేయు' అని భావము.)

ఉ. అంతఁ బతివ్రతాగుణమహత్త్వముఁ జూచి సురల్ ప్రమోదితస్వాంతత యొప్పఁ గ్రొవ్విరులవానఁ గురించిరి భామమీఁద ... భోజరా. ౫. ౩౨౩.

చ. ... దేవత లెల్ల వారిపై, సుకరముగాఁ గురించి రతిచోద్యముగా నమృతంపువర్షముల్. సీతా. వి. ౪. ౧౫౦.

కురియు(ర్యు). అ. క్రి. ౧. వర్షించు.

సీ. వలసినయప్పుడ వానలు కురియుట సస్యసమృద్ధి ప్రశస్త మయ్యె. భార. ఆది. ౫. ౩.

క. మినుమినుకుమినుకు మనియెం, బెనుమినుకుల బరణి ధరణి బిట్టూటాడెన్, వననిధులు విరిసెఁ గురిసెన్, గనగనగన మనుచు నిప్పుకలు గుప్పలుగన్. పాండు. ౫. ౧౭౭.

మ. చెవికిం గేలివసంతకోత్పలదళశ్రీలై కపోలంబులన్, నవకాలాగురుపత్రరేఖలయి మేనం గమ్మకస్తూరియై, ధవళాంభోరుహనేత్రపైఁ గురిసె నుద్యల్లీల సీమంతపున్, నవనాజ్యాహుతిహోమసంప్రభవచంచద్వహ్నిధూమచ్ఛటల్. శివరా. ౨. ౫౭. (ఇట 'అధికముగా వ్యాపించు' అని భావము.)

చ. ఉడుగక యేడురాత్రులు మహోద్ధతి వానలు గుర్యఁ జూచి... పద్మ. ౯. ౨౩౧.

ద్వి. శివదుందుభులు మ్రోసె దివిఁ బుష్పవృష్టి, యవిరళంబై కుర్య నంత భర్గుండు. పండితా. దీక్షా. ౪౭ పా.

౨. (జీర్ణమైనగృహాదులు) ఉటియు.

ఉదా: ఆయింటిపెణక కురియుచున్నది.

స. క్రి. వర్షింపఁజేయు, కురియించు.

వ. నందినియు... అంగవిక్షేపంబున నంగారవృష్టిఁ గురియుచు... భార. ఆది. ౭. ౧౦౬.

చ... వాఁడుపలమహోగ్రవర్షము సముద్ధతిమైఁ గురిసెన్ గుమారుపై. నిర్వ. ౧౦. ౨౬.

సీ. పలుకంగ నేర్తురు పాటలాధరముల మొల్కలేనగవులు ముద్దు గురియ. భీమ. ౧. ౯౪. (ఇట 'అధికముగా కలిగించు' అని భావము.)

వ... విశ్వామిత్రు నతిప్రీతిం బూజించి వానికిని వానిసేనకును నభిమతంబు లైనయాహారంబులు గురియ నందిని యనుతనహోమధేనువుం బంచిన... భార. ఆది. ౭. ౯౫. (ఇట 'అధికముగా నిచ్చు' అని భావము.)

చ. సురలకుఁ గల్పభూరుహము-చొప్పునఁ గోరినకోర్కు లన్నియుం, గురియుదు వీవు నీతపమగోచర మిట్టిదనంగ... హరి. ఉ. ౨. ౧౫౬. (ఇట 'అభీష్టార్థములను పుష్కలముగా నిత్తువు' అని భావము.)

మహాస్రగ్ధర... రుష నయ్యమరాగ్రేసరుం డంప మ్రబ్బుల్, ధృతిమై బాల్వానఁ గుర్యన్... అప్ప. ౪. ౨౩౩ పా.

జ: కురియించు.

కురీరము. సం. వి. అ. న. మైథునము.

కురుంటకము. సం.వి.అ.పుం. కురంటకము, పచ్చగోరంటిః.

కురుంటము. సం=కురంటము.

కురుంటి. సం.వి.ఈ.స్త్రీ. ౧.దారుపుత్తలిక, కఱ్ఱబొమ్మ. ౨. బ్రాహ్మణి, బ్రాహ్మణునిభార్య. (విల్యమ్సు)

కురుండము. సం=కురుంటము.

కురుంబ. సం.వి.ఆ.స్త్రీ. ద్రోణపుష్పి,ఏనుఁగుతుమ్మిః.

కురుంబము. సం.వి.అ.న.జంబీరభేదముః.(వాచ.)

కురుంబి. సం.వి.ఈ.స్త్రీ. సైంహళీవృక్షము,సింహళపిప్పలిః.

కురుంబిక. సం.వి.ఆ.స్త్రీ. ౧.సైంహలి, సంహళపిప్పలిః.౨.ద్రోణపుష్పి,ఏనుఁగుతుమ్మిః.

కురుజె. వి. ౧. దూలముమీఁదిగుజ్జు.

చ....మదనచేతులచాతురి నెయ్యపుంగురుం,జువిదలు దార్ప విష్ణుపద మొత్తఁ బురిన్ గృహలక్ష్మి నూత్నతన్. ఆము. ౨. ౧౭.

౨.(క.కురుజు) స్థిరరథము, రథమువలె ఎత్తుగా కట్టినయొకవిధమైనకట్టడము.(మంచె-శ.ర)

సీ. ...కురుజు నా స్థిరరథ మగు.ఆంభా.౨.౧౬.

చ.పసిఁడికురుంజులన్ మెలఁగుబంగరుబొమ్మలఁ జూచుదేవతా,ప్రసవసుగంధులన్ ధ్వజపరంపరఁ బిల్చి వివాహవీటికా,విసర మొసంగ ... వసు. ౪. ౬౬.

చ. అరుదటు చూడఁగా నమరె నంచులఁ గ్రందుగఁ గుందనంపుఁ బెన్, గురుఁజులమీఁదఁ దార్కొనినక్రొత్తగుపుత్తడిబొమ్మ లెల్లెడన్, సొరిదిని జేనిసోబనపుసొంపు గనుంగొన వచ్చినట్టియు,చ్చరపువుఁబోండ్లచందమునఁ జక్కఁదనంబులసొంపు పెంపునన్.యయా.౮. ౧౪౩.

సీ. శృంగారము లెసంగ బంగారపు మెఱుంగుఁబోండ్లు కురుఁజులపై గొండ్లి సలుప.సారంగ. ౨. ౧౯౦.

ఉ. అప్పుడ వారు తీర్పరుల నందులకున్ సమకూర్ప జాళువా, యొప్పులకుప్పలై మెఱయుచుండెడు మేరువులున్ గురుంజులున్,జప్పరముల్ వితానములు సర్వము నాయితపెట్టి ... విజ. వి. ౨. ౮౯.

విణ. (క. కుబుజు) వామనుఁడు, గుజ్జు, పొట్టివాఁడు.

సీ. కుబుచ కొట్ర కురుఁజు కొటిక...తింగణాయనఁగను వామనాఖ్య దనరు. ఆం. భా. ౨. ౧౨౩. (బ్రౌ. పా.)

కురుకందకము సం. వి. అ. న. మూలకము, ముల్లంగిః.

కురుకు=కూరుకు. వి. నిద్ర.

గీ...కూర్కొన నిదుర నా నిద్దు రనఁగఁ, గురుకనఁగ నిద్ర ... ఆం. భా. ౧. ౧౮౧. (బ్రౌ. పా.)

కురుక్షేత్రము. సం. వి. అ. న. ఒకపుణ్యక్షేత్రము. (ఇది ఇప్పటిఢిల్లిప్రాంతమున నున్నది.ఇందే భారతయుద్ధము జరిగెను.)

కురుక్షేత్రయోగము. సం.వి.అ.పుం. ౧. (జ్యోతి) యోగభేదము. (ఒకసావనదినమందు తిథిత్రయము నక్షత్రత్రయము యోగత్రయము కూడియుండుట.)౨.కురుక్షేత్రమందు మృత్యువు కలుగు నని సూచించు గ్రహయోగభేదము.

కురుచిల్లము. సం. వి. అ. పుం. కుళీరము, పీత, ఎండ్రి.

కురుజాంగలము. సం=కురుక్షేత్రము. (వాచ)

కురుజీ. వి. చిన్నకంట్లము. (శ. ర.)

కురుజె. వి. ౧. ఒకజాతి డేగ.

గీ. మృగయు లంతటఁ దెచ్చిరి లగుడు గిడ్డు, జాలె జలకట్టె కణుజు వేసడము బైరి,కురుజా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నోరణ మనుడేగకొలముసాళు,వములఁ బిలుపుకు వేఁటకు వచ్చువాని. పి.శకుం.౧.౧౧౦.

౨. ఈఁకలు రాల్చినపక్షి.

గీ. గూఁటిగు వ్వన నణు జనఁ గురు జనంగ,నీఁకరాల్చినపక్షి యౌా నిందుమాళి. ఆం. భా. ౨. ౯౭.

3. ఒకవిధమైనబాణసంచు.

వ...కురుజాలు కుండబిఱుసులు సంపెంగపూల బిఱుసులు... మొదలైనబాణవిద్యలవై ఖురులు ...హంస. 3. ౨౯.

కురుజోతేనె. వి. ఒకరకపుతేనె.(స్వచ్ఛ మైనతేనె. బ్రౌ.)

గీ. కురుజుతేనెయఁ గా దిది కుసుమరసము. శశాం .3. ౮3.

వ. ... మునురుతేనె పూఁదేనె జుంటితేనె పుట్టతేనె కట్టుతేనె కురుజుతేనె...ప్రబంధ.౧౧౨.

కురుటి. సం. వి.న్. పుం. గుఱ్ఱము.

కురుడి. వి. (సంగీ) స్వరస్థాయిభేదము.

ద్వి. కురుడి మోడామోడి పారి రవాళంబు...ఆదిగా సాగయుతాయములు... బస. పు. 3. ౯౮౨ పం. ('కురడ మోడామోడిపారి ధువాలంబు' ప్రాఁతప్రతి.౬౧ పా. ౧౮ పం.)

కురుత. వి. ఒకవిధ మైనచేఁప. (బ్రౌ)

కురుతము. సం. వి. అ. పుం. ౧. పెద్దవెదురుగంప.

౨. చెడ్డధ్వని.

కురునదిక. సం.వి.ఆ.స్త్రీ. చిన్నయేఱు.

కురుప. వి. అజాజీవుఁడు,మేకలవాఁడు.

గీ. ... కురుప యనఁగఁ,దగును మేఁకలవానిపేరు...ఆం. భా. ౨. ౨౭౮.

కురుపిశంగిల. సం.వి.ఆ.స్త్రీ.గోధ,ఉడుము.

కురుబిల్వము. సం. వి. అ. పుం. పద్మరాగమణి, కెంపు.

కురుమ¹=కురుము. వి.పసురోగవిశేషము. నప. ౧. ౮౧ పా. ౧ పం.

కురుమ². వి. (క.కుఱుంబ,కుఱుబ.) ౧. గొఱ్ఱెబొచ్చుతో కంబళ్లు నేయుగొల్లజాతి.

ఉదా: కురుమవాఁడు. (శ. ర.)

౨. నిడు పైన గొఱ్ఱెబొచ్చు. (బ్రౌ)

కురుమపొట్టేలు = దేహమునందు నిడుదబొచ్చుగలమగగొఱ్ఱె. ప్రబంధ. ౧33.

కురుమము. సం.వి.అ.పుం. ౧. శిల్పి.౨.భాజనము, పాత్రము. (కే.ని.)

కురుమగొఱ్ఱె=దేహమునందు నిడుదబొచ్చుగలగొఱ్ఱె. (చి.ని,బ్రౌ-కురుపగొఱ్ఱె-శ.ర.)

కురురాజు. సం.వి.అ.పుం. దుర్యోధనుఁడు.

కురురాట్టు. సం.వి.జ్.పుం.దుర్యోధనుఁడు.

కురులము. సం.వి. అ.పుం. ఫాలస్థితచూర్ణకుంతలము, ముంగురులు.

శ్లో. తే లలాటే భ్రమరకాః కురులా భ్రమరాలకాః. వై. ని. కే. ని.)

కురులి. సం.వి.ఈ.స్త్రీ.లక్ష్యవేధము,(విలుకాండ్రు) బాణములతో లక్ష్యమును గుఱిచూచి కొట్టుట. (కే.ని.)

కురులు. వి.బ.(సం.కురులః.ప్రా.కురిలో.క.కురుళ్. త.కుఱుళ్.) ౧.అలకములు;శిరోజములు,తలవెండ్రుకలు.

సీ. అలకలు కురు లన నలరును బహుతచే...ఆం. భా. ౨. ౧౮౫.

సీ. ఇందుబింబముమీఁదికందుచందంబునఁ గురులు నెమ్మొగమున నెరసియుండ. భార. విరా. ౨. ౧3౭, ౧౫౬.

సీ ...కొదమతేఁటులఁ గేరుకురులవాఁడు.నీలా. ౧. 33.

సీ. కొప్పు మెల్లన విచ్చి కురులు చిక్కడలించి తల యంటె నేర్పుతోఁ బొలఁతి యొక్త యయా. ౮. ౭౯.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

జ: కుఱువేరు.

కురువ. వి. (క.కుఱుప=కొండ.) మెరక, ఉన్నతస్థలము? (కొండమీఁద నేర్పడినకాలిత్రోవ. శ. ర, బ్రౌ.)

ద్వి. మెల్లన సాగుచు మెట్టుమెట్టుచును, గొల్లముల్ డిగ్గుచుఁ గురువ లెక్కుచును.పండితా. పర్వ. ౩౪౮ పా.

కురువకము. సం=కురవకము. (వాచ)

కురువడములు. వి. బ. ధాన్యవిశేషము.

సీ. నివ్వరుల్ ... కురువడాల్ కంటసరులు హంస. ౪. ౧౨౮.

కురువర్షము. సం.వి.అ.న.ఉత్తరకురుభూమి.(నవవర్షములలో నొకటి.)

కురువిందము. సం.వి.అ.పుం.౧.కోలతుంగముస్తె, నిడుముస్తెకీ. ౨.మాషము,మినుములు. ౩. దర్పణము, అద్దము.౪.హింగుళము,ఇంగిలీకము.౫.వ్రీహివిశేషము. ౬.పద్మరాగమణి.

సీ. సలలితమత్తకోకిలలోచనద్యుతి నలరారుఁ గురువింద మనెడికెంపు. రత్నపరీక్ష. ౧౧.

కురువి(బి)స్తము. సం. వి. అ. పుం. పలమెత్తుస్వర్ణము, నాలుగుకర్షములయెత్తుబంగారము.

కురువు. సం. వి. ఉ. పుం. ౧. అజమీఢునిమనుమఁడగునొకచంద్రవంశపురాజు. ౨. ఒకానొకఋత్విక్కు. ౩. జంబూద్వీపమందలినవవర్షములలో నొకటి. ౪. అన్నము. ౫. కంటకారిక, వాఁకుడుకీ. ౬. ఒకదేశము. (కే. ని-ఇది డిల్లిప్రాంతమున నున్నది.)

కురువృద్ధుఁడు, సం.వి. అ.పుం. భీష్ముఁడు.

కురువేరు. వి. (కురులు+వేరు-క. కుఱువేరు.) కేశము, హ్రీబేరముకీ.

గీ. ... హ్రీబేరవాచకముగఁ, బొసఁగుఁ గురువేరనంగ...ఆం.భా. ౨.౬౧.

సీ. కల్వరేకులమిద్దెఁ గావించి యాచుట్టుఁ గురువేరువడి గట్టి విరుల తేనెఁ,బూసి...య.మా. ౫. ౯౮. ఉ.రా. ౩. ౨౦౧.

కురూపము. సం.విణ. (అ. ఆ. అ.) వికృతరూపము గలది. వి.అ.న. వికృతరూపము.

కురూప్యము. సం.వి.అ.న. రంగము, తగరము.

కుర్కుటము. సం. వి. అ.పుం.కుక్కుటము,కోడి.

కుర్కురము. సం.వి.అ.పుం. కుక్క.

కుర్ణజము. సం.వి.అ.పుం. కులంజనవృక్షము,దుంపరాష్టముకీ.

కుర్దనము. సం=కూర్దనము.

కుర్పరము. సం. వి. అ. పుం. ౧.కూర్పరము,మోఁచేయి. ౨. జానువు, మోఁకాలు. (మే.ని.)

కుర్వత్. సం. శత్రు. చేయుచున్న.

కుర్వాణుఁడు. సం. విణ. (అ. ఆ. అ) చేయుచున్నవాఁడు. వి. అ. పుం. భృత్యుఁడు, పనిచేయువాఁడు.

కుఱుఁగలి. వి. ఔ. సమీపము, చేరువ.

వ. అనిన గంధర్వుండు పెద్దయుం బ్రొద్దు విచారించి యిచ్చోటికిఁ గుఱుంగట నుత్కచం బను పుణ్యతీర్థంబునం దపంబు సేయుచున్నవాని ధౌమ్యుం డను బ్రాహ్మణుని...భార. ఆది. ౭. ౧౫౬.

చ...అ,క్కుఱుఁగట శోకజాస్రువులఁ గోయను నేడ్పులు నుప్పతిల్లెడున్. జై.భా.౧.౫౪.

విణ. సమీపస్థము, చేరువైనది.

వ...ప్రభాసం బనుతీర్థంబునకుఁ జని యందులకు ద్వారావతిపురంబు కుఱుంగలి యని విని...భార. ఆది. ౮. ౧౬౩.

క. చాలఁ గుఱుంగటిమడుఁగుల,గాలాపు న్వేఁటలాడఁగా దొరకినబ,ల్మీలు చవిఁ దేల్చె నపుడా,పాలెంబునడిగినబక్కబంప్రౌతులనున్.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కువల. ౨. ౧౦౯.

కుఱుకుఱు. విణ. (√ కుఱ్ఱ) అత్యల్పము, మిక్కిలి తక్కువైనది.

క. కుఱుకుఱువేలుపుఁదెఱవలఁ, జెఱవట్టినయటు
లె తెలివి చెడి రామునితోఁ,నుఱక పగ దె
చ్చుకొంటివి,కొఱవిం దల గోఁకుకొనఁగఁ
గోరెదుకరణిన్. అచ్చ. రా. సుం. ౫౦.

క. ఈకవితాదోషోత్కర, మేకడ నీ వొసఁగు
మాడ్కి నియ్యక ఖలులో, నాకుఱుకుఱుదాత
లకు మ,హాకుకవు లొనర్చుకృతులయందు వ
సించున్. నరస. ౪. ౪.

క. పఱతెంచి వనము వెఱుకుచు, కుఱుకుఱురక్క
సుల నొక్కకొందఱఁ గేలన్, విఱుచుట
యిటు చిక్కుట ని,న్నెఱుకపడం జూచు
టకుఁ జుమీ దనుజేశా. రామా. ౬. ౨౩౪.

:**కుఱు.** విణ. (క. త. కుఱు-వృత్తియందు 'కుఱుచ' శబ్దముయొక్క అంత్యవర్ణము లోపింపఁగా మిగిలినరూపము. అచ్చులు పరమగునపుడు 'ఱ' వర్ణమునకు 'ద్విరుక్తటకారము' ఆదేశ మగును. ఉదా: కుఱుమొల్ల, కుట్టుసురు, మొ.) పొట్టి.

సీ...అరుణాయతాక్షుఁడై కుఱుగద్దెబిల్లఁ బ్రకో
ష్ఠమునిచి. ఆను. ౪. ౫౭.

సీ. దూడలు పెనుమూవకోడెలు కుఱుగాఁడిగి
త్తలు...శుక. ౨. ౪౦౭.

క్రి. విణ. కొంచెముగా.

ద్వి. ముఱముఱమని పట్టుఁబుట్టంబు విడిచి,కుఱు
మాసి యున్నట్టికోకను గట్టి. ద్వి. సారంగ.
౩౫ పా. ౮౨౨ పం.

కుఱుమాపు(డు)=కొంచెముగా మాసినది.

సీ. నిసువుపై పసుపునూనియజిడ్డు లంటినచిటిక
మ్మికుఱుమాపుఁజీరతోడ. శుక. ౪. ౩౭.

క. వలపలిదిక్కున కించుక, మలఁగంగాఁ దుఱు
మిడి కుఱుమాపుడుఁబుట్టం,బలవడఁ గట్టి జ
రతవ,ల్కలమున నెవ్వీఁగుఁజన్నుఁగవ గప్పి
తగన్. భార. విరా. ౧. ౨౯౧.

వ... సంధ్యాకాలంబున మసకమసకచీకటిం గు
ఱుమాపుడుంబుట్టంబు ముసుంగువెట్టుకొని
...నైష. ౮. ౧౪౧.

కుఱుకు. వి. ప్రోగు, రాశి.

మ.కుఱుకుల్ గట్టె భటాంగకంబులు రణక్షోణిం
బ్రవాహంబులై,పఱచెన్ నెత్తురు భూతకో
టి విహరింపన్ బ్రస్తుతింపన్ సురల్.భార.
ద్రో. ౪. ౭౩.

ద్వి. కొఱఁకులు మాని పక్షులు గూండ్లు సేరెఁ,గు
ఱుకులు గట్టి చీకురువాయు లడరె. ద్వి. హరి
శ్చ. పూ. ౧౭౪౨ పం. భార. స్త్రీ. ౨. ౩.

కుఱుకొను. అ. క్రి. త్వరపడు. (ఆంధ్రధాతుమాల.)

సీ. ...కుఱుకొని కుఱఁగలి కుఱుపు వ్రణము...
అప్ప. ౨. ౧౯౮.

కుఱుగడ. వి. (కుఱు+గడ) ఒకానొక యుద్ధసాధనము.

వ. ... విఱిగి పడినకుఱుగడలును...జై. భా. ౫.
౨౦.

కుఱుచే. వి. (క. కుఱుమ.) ౧. అచిరకాలము, అల్పకాలము.

వ.... ప్రాణభయంబు మనుష్యుల మగువాకు నేఁ
డైన మీకు మఱునాఁడైన నవలినాఁడైనఁ
దుద యుగాంతంబునం దైన నిడుపుగుఱుచల
నెప్పుడుఁ దప్ప దంతవత్త్వంబునకుఁ దారత
మ్యం బేమి...ఆను. ౬. ౩౧.

౨. హ్రస్వ మైనయచ్చు.

క. కుఱుచలపైయరబిందులు, నెఱయఁగ నూఁది
నను జెల్లు... ఆంధ్రభాషాభూషణము. ౫౮.

౩. అశ్వగతి భేదము.

చ. పతి యల తేజి నెక్కి నరపాలురు గొల్వ హ
యాధిరోహపాం,డితి సరిదాఁట్లు జోడనలు
నిబ్బరమున్ రవగాలు వేడెముల్, జవనము

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మీఱఁ జూపి కుఱుచల్ వడి నూకి మలంచి
వైచుచున్, జతురులు మెచ్చఁగాఁ జనియె
శైలనివాసులు త్రోవ నూపఁగన్. చంద్రా.
౨. ౬౦.

సీ. ఇలమీఁదఁ దనయాజ్ఞ చెలియలికట్టగా నిలిపి
నగతిఁ గుఱుచలను మలఁచి. ప్రబంధ. ౧౭౫.

౪. న్యూనత, కొదవ.

సీ. ... లొచ్చు కొద కడమ,కుఱుచ యొచ్చెము
తగ్గు కొంచెము తక్కువ కుందు కొదవ లో
ను కొద్ది యనఁగ, మెఱయు న్యూనత పేళ్లు...
సాం.ని.మాన.౪౦.

విణ. (వృత్తి యందు దీనికి కొన్ని యెడల అంత్య వర్ణలోపము-చూ.కుఱు.) ౧.హ్రస్వము,పొట్టిది; చిన్నది; లఘువు, చులుకనిది.

సీ. కుఱుచ చేతులు మిడిగ్రుడ్లును గడుకొన్నతఱి
టులు మఱి చుంచుతలలు నమర. భార. ఆర.
౧. ౩౦౦.

సీ. కుఱుచ కొట్ర కురుఁజు...గీ...అనఁగను వా
మనాఖ్య దనరు. ఆం. భా. ౨. ౧౨౩. సాం.
ని. మాన. ౫.

ద్వి. కుఱుచమంటల జీబుకొని యున్నకసవు,
చుఱచుఱఁ గమరంగ ... ద్వి.హరిశ్చ. పూ.
౨౨౩౧ పం.

ద్వి. నిను విచారింపక నీపుత్త్రి నైన, ననుఁ గుఱు
చగఁ జేసె నరనాథుఁ డనిన. రం. రా. ఉ.
౧౩౨ పా. ౫ పం.

కుఱుచలు ద్రొక్కు=చిందులు ద్రొక్కు, నర్తించు.

చ...హారముల్,కుఱుచలు ద్రొక్క ముంగురులు
గ్రొం జెమటన్ బదనెక్క వేలుపుం,దెఱవ
యొకర్తు చేదిజగతీపతికిన్ శిర సంటె వేడు
కన్. వసు. ౫. ౬౫.

కుఱుచసేయు, కుఱుచకావించు = తక్కువపఱుచు.

వ...నీవును నాపలుకులు గుఱుచసేయక నీపెం
పునుం బ్రకటంబుగా నయ్యుత్తరకుమారు
నకు రథంబు గడప నియ్యకొని ... భార. వి
రా. ౪. ౨౯.

ఉ. సత్తుగ నోఁచ నెట్లుఁ బలిసంగతికిం బ్రతి
రూపమేని నా,చిత్తముపూనికం గుఱుచసే
సినసోలములో డినన్ బ్రియో,ద్వృత్తవిశాల
వక్షమునఁ దేఱెదునట్లుగ వ్రాసి చూపి నా,
యుత్తలపాటు మాన్పు మది నూఱడి వెన్నె
లచిచ్చు చొచ్చెదన్. కవిక.౩.౧౦౬.విక్ర.
౨. ౩౫.

శా...ఈబుడు తెంత నన్గుఱుచకావింపన్ దను
నెత్తురే. అను. ౬. ౧౦౯.

జ: కుట్టారిక, కుట్టుసురు, కుట్టూరుపు, కుఱుగడ, కుఱుచపడు, కుఱుచపఱుచు, కుఱునువ్వు, కుఱుపంది, కుఱుమట్టము, కుఱుమాఁడు, కుఱుముష్టి, కుఱుమొల్ల.

కుఱుచేపడు. అ. క్రి. (√కుఱుచే) తగ్గు. (శ. ర.)

కుఱుచపఱుచే. స. క్రి. (√ కుఱుచేపడు) కుఱుచపడఁజేయు.

(తగ్గించు)

గీ. వివృతవక్త్రంబు సూప నవ్వీరవరుఁడు, మఱి
పయోదముగతి మేను కుఱుచపఱిచి. భా.
రా. సుం. ౪౭.

కుఱునువ్వు. వి. (√కుఱు) తిలసస్య భేదము,చిన్న జాతినువ్వు. హంస. ౪. ౧౨౬.

కుఱుపంది. వి. (కుఱు + పంది)వనవరాహ భేదము, ఒకజాతి అడవిపంది.(ఇది జేనెఁడుపొడవై పిడి వెల్తిమూరెఁడునిడుదయై యుండును.పచ్చికమాత్రము మేయును. చి.ని-'ఒకవిధమైనలేడి' అని బ్రా.)

కుఱుపు. వి. (క. కురు.త.కురుప్పు.) అల్పవ్రణము.

గీ.వఱలుఁ గుఱు పనఁగాను నల్పవ్రణంబు.ఆం.
భా. ౨. ౧౨౯.

కుఱుమట్టము. విణ. (√ కుఱు) పొట్టిగాను పుష్టి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గాను ఉన్నది ('కుదిమట్టము' అని వా.)

క. వెఱచుచు వంగుచు వ్రాలుచు ... కుఱుమట్ట
పుఁబొట్టిపడుగు కొంత నటించెన్. భాగ.
౮. ౪౩౮.

మహాస్రగ్ధర. మెఱుఁగారుంగోరఁ జిమ్మున్ ఖి
డుఁగుఱు లెగయన్ మేదినీభృద్దృషత్తుల్,
కుఱుమట్టంబైనతోఁకం గొని విసరు వెసం
గూలఁగా సాలపంక్తుల్ ... వరాహ. ౧౨.
౩౨.

ద్వి. ఉన్మత్తవేషంబు నొప్పఁగాఁ దాల్చి, కుఱుమ
ట్టపంగంబు కుంటిపాదంబు, పరికిమీసంబు
లు పల్లవెండ్రుకలు... ప్రభు. ౫.౧౫౫ పా.
౧౨ పం.

కుఱుమాఁడు. వి. (కుఱు+మాఁడు) ఇంటిమూల కప్పు. (శ.ర, బ్రౌ.)

కుఱుముష్టి. మి. వి.(√కుఱు) చిన్నజాతిముసిఁడి చెట్టు. ద్వి. సారంగ. ౨. ౮౦ పా. ౨ పం.

కుఱుమొల్ల. వి.(కుఱు+మొల్ల)ఒకజాతిమొల్లకీ.

సీ. ఘనసారగుణ యిదే కర్పూరపేటిక కుఱు
మొల్లవిరు లివే కుందరదన. ఇందు.౬.౧౨౦.

కుఱువు. వి. ఊరువు, తొడ.

గీ. కుఱువు తొడ యన నూరువు పరఁగుచుండు.
ఆం. భా. ౨. ౧౩౪.

వ... మఱియదియునుం గాక స్త్రీభాగంబైన డా
పలికుఱు వెక్కక పురుషభాగంబై పుత్త్రారో
హణయోగ్యంబైననావలపలికుఱు వెక్కితి
గావున నాపుత్త్రునకు భార్య వగు మనిన...
భార. ఆది. ౫. ౧౩౮.

గీ. పాణిపుటశీధుపాత్రంబుఁ బాఱవైచి, కుఱు
వుపై నున్నకిన్నర నుఱుకఁ ద్రోచి. పాండు.
౪. ౧౩౬.

కుఱ్ఱ. విశ. ౧. చిన్నది, లేఁతవయస్సు గలది.

ఉదా: కుఱ్ఱవాఁడు, కుఱ్ఱది, మొ. (కొన్నిచోట్ల సమాసోత్తరపదముగా నుపయోగింపఁబడినది. చూ. అల్లుఁగుఱ్ఱ, కొడుకుఁగుఱ్ఱ, మొ.)

వి. ౧. బాలుఁడు, పిల్లవాఁడు. ఆం.భా.౨.౧౧౮.

ఆ. కోరు మెద్దియైనఁ గుఱ్ఱ నీవు. భాగ.౭.౩౭౦.

౨. కొడుకు.

గీ. ఎన్నఁ గొమరులు కల్గక యున్నవారి, కింపు
నందును నెమ్మది పొందదనుచుఁ, బుడమివేలు
పుఁబెద్దలు నుడువుచుందు;రట్లగుటఁ గుఱ్ఱ లేఁ
క నాకు నబ్బ వలయు. అచ్చ.రా.బాల.౪౧.

ద్వి. మాకుఱ్ఱఁ జూడక మనుఁ గొని కాలు,శోకా
గ్నులాఱవు చూపవే వాని. రం.రా.అయో.
౧౨౪ పా. ౨౯ పం.

జ: కుఱకుఱ.

కుఱ్ఱఁడు. వి. బాలుఁడు, పిల్లవాఁడు.

క. గుఱ్ఱముఁ గొనిపో బుద్ధుల, కుఱ్ఱఁడ మాతాత
యొద్దకున్ నీతండ్రుల్, వెఱ్ఱులు నీకై రకె
యీ,మిఱ్ఱున గంగాజలంబు మెలఁగ కుక్ష
మగున్. భాగ. ౯. ౨౧౪.

క. తొఱ్ఱులఁగాచిననందుని,కుఱ్ఱనిచరితామృతం
బు గొనకొని చెవులం,జుఱ్ఱంగఁ దనివి గలుగు
నె. భాగ. ౧౦పూ. ౬౩౩.

విశ. చిన్నవాఁడు, లేఁతవయసువాఁడు. (చూ. కుఱ్ఱ. విశ.)

సీ. కొడుకుఁగుఱ్ఱఁడు చన్ను గుడువ కట్లుంట వి
చారించి మేదరసాని యపుడు. పరమ. ౧.
౧౩౯.

కుఱ్ఱి. వి. గోవు, ఆవు.

చ. ... రాజ్యముం, గొన నగునయ్య యిచ్చెడిపి
కుఱ్ఱికి...భార.ఆది.౭.౧౦౧.

సీ. జగములు మూఁడును సంతోషమును బొందెఁ
గుఱ్ఱులు చన్నులఁ గురిసెఁ బాలు. భాగ.౧౦
పూ. ౯౪౦.

మత్త. ... నాలుగేన్పాఁడికుఱ్ఱుల నీఁడె పీనికిఁ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బాలు ద్రావుచు నుండఁగాన్. భార. ఆది. ౫. ౨౧౮.

గీ. ...గోవు కుఱ్ఱి,యావు నాఁగను ... ఆం. భా. ౨. ౨౬౨.

వలపులకుఱ్ఱి=కామధేనువు.

క. వనచరులనుజూచుచు నటఁ,జని జనపతి కాం
చె నొక్కచక్కనియిఱ్ఱిన్, మునిపతిపెంపు
డుబుఱ్ఱిని,వనమునఁ జరియించువేళ వలపుల
కుఱ్ఱిన్. పి. శకుం. ౨. ౧౮.

కుఱ్ఱు. అ. క్రి. (త. కుఱ్ఱు) కూయు, అఱచు. (శ. ర, బ్రౌ.) వి. కూఁత.

సీ. పెల్లుగాఁ బొలుచుపూరేళ్లకుఱ్ఱులసద్దు దొడ్డ
యాబెళగువ్వ లొడ్డురవళి. చంద్రా. ౨. ౮౧.

కులంజనము. సం=కులంజము.

కులంజము. సం. వి. అ. పుం. దుంపరాష్ట్రము‡.

కులంభరు(లు)ఁడు. సం. వి. అ. పుం. చోరుఁడు, కన్నపుదొంగ. (వాచ.)

కులకంటకుఁడు. సం. వి. అ. పుం. వంశమునకు కంటకమువలె బాధహేతు వైనవాఁడు.

కులకము. సం. వి. అ. న. ౧. నాలుగింటికి పైఁగా నుండి ఒకక్రియతోముగిసెడు పద్యసమూహము. ౨. పటోలలత, చేఁదుపొట్ల‡. 3. సమూహము. ౪. అల్పసమాసములు గలగద్యబంధము. పుం. ౧. కాకేందువు, కాకితుమికి‡. ౨. వల్మీకము, పుట్ట. 3. మరువకము, మరువము‡.

కులకరుఁడు. సం. వి. అ. పుం. కులమునకు మూలపురుషుఁడు.

కులకర్కటి. సం. వి. ఈ. స్త్రీ. చిత్రకూటప్రాంతమందలి యొకజాతిదోస‡.

కులకుండలి. సం=కులకుండలిని.

కులకుండలిని. సం. వి. ఈ. స్త్రీ. (తంత్ర) మూలాధారమందు ఆఁడుపామువలె నున్న శివశక్తిభేదము.

కులకుఁడు. సం. విణ. (అ. ఆ. అ) ౧. కులశ్రేష్ఠుఁడు. ౨. శిల్పికులప్రధానుఁడు, పనివాండ్రలో పెద్ద.

కులకుల. వి. క్షుద్రక్రిములబాహుళ్యమును సూచించుటయం దుపయోగింపఁబడుఅనుకరణము. (వ్యవ) వానితలనిండ పేలు కులకులలాడుచున్నవి. ఈపుచ్చుపండ్లలో పురుగులు కులకులలాడుచున్నవి.

కులక్కము. సం. వి. అ. పుం. కరతాళి, తాళము వేసెడి కంచువాద్యము.

కులక్షయ. సం. వి. ఆ. స్త్రీ. శూకశింబి, దూలగొండి‡.

కులగిరి. సం. వి. ఇ. పుం. కులాచలము, కులపర్వతము.

కులగురువు. సం. వి. ఉ. పుం. కులాచార్యుఁడు.

కులఘ్నుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) వంశఘాతకుఁడు, వంశమును నాశముచేయువాఁడు. (మనుష్యుఁడు)

కులజము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. గొప్పకులమునఁ బుట్టినది, గొప్పకులముది. ౨. కులక్రమమునఁ గలిగినది, వంశపరంపరలచే లభించినది.

కులట. సం. వి. ఆ. స్త్రీ. ౧. కులము విడిచి పోవునది-అసతి, అంకుటాలు. ౨. పతివ్రత యగుభిక్షుకి.

కులటి. సం. వి. ఈ. స్త్రీ. మనశ్శిల. (కల్ప)

కులటుఁడు. సం. వి. అ. పుం-ఒకకుటుంబమునుండి మఱియొకకుటుంబమునకు వెళ్లువాఁడు-దత్తపుత్రుఁడు.

కులతంతువు. సం. వి. ఉ. పుం. వంశవర్ధకుఁడు, వంశమందుఁ బుట్టి సంతానముచే ఆకులమును వర్ధిల్లఁజేయువాఁడు.

కులతిథి. సం. వి. ఇ. పుం. స్త్రీ. చతుర్థి, అష్టమి, ద్వాదశి, చతుర్దశి-వీనిలో నేదేనియొకతిథి. (తిథులు కులము లనియు అకులము లనియు కులాకులము లనియు మూఁడువిధములు. ద్వితీయాదశమీషష్ఠు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లు తప్ప తక్కినసరితిథులు కులతిథులు. పాడ్యమి మున్నగు బేసితిథులు అకులతిథులు. ద్వితీయాదశమీషష్ఠులు కులాకులతిథులు.)

కుల(ళ)త్థ. సం. వి. ఆ. స్త్రీ. వనకులత్థము, అడవియులవలు. (పాఠాంతరము. కుళత్థ.)

కుల(ళ)త్థము. సం. వి. అ. పుం. ఉలవలు. (పాఠాంతరము. కుళత్థము.)

కుల(ళ)త్థిక. సం. వి. ఆ. స్త్రీ.(పాఠాంతరము.కుళత్థికా.) ౧. చక్షుష్య, కులత్థాంజనము. ౨. వనకులత్థము, అడవియులవలు. ౩. ఉలవగింజవలె నుండుకాటుకఱాయి.

కులదీపకుఁడు. సం. విణ. (అ. పికా. అ.) కులమును ప్రకాశింపఁజేయువాఁడు, కులమునకు వన్నెతెచ్చువాఁడు.

కులదేవత. సం. వి. ఆ. స్త్రీ. ఇలువేల్పు, కులక్రమముగా నుపాసింపఁబడుదేవత.

కులద్రుమము. సం. వి. అ. పుం. శ్లేష్మాతకము మొదలగువానిలో నొకటి.

శ్లో. శ్లేష్మాతకః కరఞ్జశ్చ బిల్వాశ్వత్థకదమ్బకాః,
నిమ్బో వటోదుమ్బరా చ ధాత్రీ చిఞ్చా
దశ స్మృతాః. (వాచ.)

కులనక్షత్రము. సం. వి. అ. న. శతతార, ఆర్ద్ర, మూల, అభిజిత్తు-ఇవి తక్క మిగిలినవానిలోని సరినక్షత్రములలో నొకటి. (నక్షత్రములు కులము లనియు అకులము లనియు కులాకులము లనియు మూఁడువిధములు. భరణి, రోహిణి, పుష్యము, మఘ, ఉత్తర, చిత్త, విశాఖ, జ్యేష్ఠ, పూర్వాషాఢ, శ్రవణము, ఉత్తరభద్రపద ఈ పదునొకొండును కులనక్షత్రములు. అశ్విని, కృత్తిక, మృగశీర్షము, పునర్వసువు, ఆశ్లేష, పుబ్బ, హస్త, స్వాతి, అనూరాధ, ఉత్తరాషాఢ, ధనిష్ఠ, పూర్వభద్రపద, రేవతి ఈ పదుమూఁడును అకులనక్షత్రములు. ఆర్ద్ర, మూల, అభిజిత్తు, శతతార ఈనాలుగును కులాకులనక్షత్రములు.)

కులనాశము. సం.వి.అ.పుం.౧.వంశముయొక్కనాశము. ౨.లొట్టియ, ఉష్ట్రము. (వాచ)

కులపతి. సం.వి.ఇ.పుం. ౧.వంశశ్రేష్ఠుఁడు. ౨.పదివేలశిష్యులను అన్నదానాదులచేఁ బోషించి యధ్యయనము చేయించుబ్రహ్మర్షి.

శ్లో. మునీనాం దశసాహస్రం యోఽన్నదానా
దిపోషణాత్, అధ్యాపయతి విప్రర్షిరసౌ కు
లపతిః స్మృతః. (వాచ.)

కులపత్త్రము. సం. వి. అ. పుం. దమనకము, దవనము.

కులపరంపర. సం.వి.ఆ.స్త్రీ.వంశక్రమము.

కులపర్వతము. సం.వి.అ.పుం.కులగిరి.(ఇవి యేడు)

శ్లో. మహేన్ద్రో మలయస్సహ్యశ్శుక్తిమాన్ గన్ధ
మాదనః, విన్ధ్యశ్చ పారియాత్రశ్చ సప్తైతే కు
లపర్వతాః. (త్రి.ని.)

కులపాలకము. సం. వి. అ. పుం. ఒకజాతినారింజ, కమలాఫలము.

కులపాలకుఁడు. సం. విణ. (అ. లికా. అ.) వంశపాలకుఁడు.

కులపాలి. సం. వి. ఈ. స్త్రీ. కులవతి, కులస్త్రీ, మంచికులమును శీలమును గలయాఁడుది.

కులపాలిక. సం. వి. ఆ. స్త్రీ=కులపాలి.

కులపుత్త్రుఁడు. సం. వి. అ. పుం. వంశోద్ధారకుఁడగుపుత్త్రుఁడు.

కులపురుషుఁడు. సం. వి. అ. పుం. ౧.కులీనుఁడు, మంచికులమువాఁడు. ౨. కులమునకు మూలపురుషుఁడు.

కులభార్య. సం. వి. ఆ. స్త్రీ. సాధ్వి యగుపెండ్లాము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కులభృత్య. సం. వి. ఆ. స్త్రీ. ౧. గర్భిణికి చేయు పరిచర్య. ౨. వంశమును బోషించుట.

కులము. సం. విణ. (అ. ఆ. అ.) తిలకకుసుమపరిమళము గలది. (వై. ని.) వి. అ. న. ౧. వంశము, అన్వయము. ౨. సజాతీయప్రాణిసమూహము, తెగ. (ఉదా: విప్రకులము, పక్షికులము.) ౩. గృహము, ఇల్లు. ౪. జనపదము. ౫. దేహము. ౬. ఋషులకు చేయుజలతర్పణము. పుం. ౧. తిలకపుష్పపరిమళము. (వై. ని.) ౨. మార్జాలము, పిల్లి. (కే. ని.)

కులవంతుఁడు. సం. విణ. (త్. వతీ. త్.) కులీనుఁడు, గొప్పకులమువాఁడు.

కులవారము. సం. వి. అ. పుం. మంగళవారశుక్రవారములలో నేదేనియొకటి. (వారములు ఆకులవారము లనియు కులవారము లనియు కులాకులవారము లనియు మూఁడువిధములు. ఆది సోమ, గురు, శని వారములు అకులవారములు. మంగళ,శుక్రవారములు కులవారములు. బుధవారము కులాకులవారము.)

కులవిద్య. సం. వి. ఆ. స్త్రీ. వంశక్రమాగత మగు విద్య.

కులవిప్రుఁడు. సం. వి. అ. పుం.వంశక్రమముగా వచ్చినపురోహితుఁడు. (ఇల్లే: కులబ్రాహ్మణుఁడు, మొ.)

కులవృద్ధుఁడు. సం. వి. అ. పుం. కుటుంబమునందు పెద్దవాఁడు.

కులవ్రతము. సం. వి. అ. పుం. న. వంశపరంపరగా ఆచరింపఁబడువ్రతము.

కులశ్రేష్ఠి. సం. వి. న్. పుం. శిల్పికులప్రధానుఁడు, పనివాండ్రలో పెద్ద. (అమరము)

కులసంభవుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) మంచి వంశమందుఁ బుట్టినవాఁడు, బీజ్యుఁడు.

కులసత్త్రము. సం. వి. అ. న. పిత్రాదిక్రమముగా సహస్రవర్షము లనుష్ఠింపఁ దగుయాగవిశేషము.

కులసౌరభము. సం. వి. అ. న. మరువకము, మరువముః.

కులస్త్రీ. సం=కులపాలి.

కులహం(హుం)డకము. సం. వి. అ. పుం. జలావర్తము, నీటిసుడి.

కులాంకురము. సం. వి. అ. పుం. కులముయొక్క ఉత్తరాభివృద్ధికి హేతు వైనసంతానము.

కులాంగన. సం. వి. ఆ. స్త్రీ=కులస్త్రీ.

కులాంగారుఁడు. సం. వి. అ. పుం - కులమునకు బొగ్గువంటివాఁడు - వంశదూషకుఁడు, వంశమునకు అపకీర్తి తెచ్చువాఁడు.

కులాయము. సం. వి. అ. పుం. ౧. నీడము, పక్షిగూఁడు. ౨.గృహము, ఇల్లు. ౩.స్థానము,చోటు.

కులాయిక. సం.వి.ఆ.స్త్రీ - గూండ్లు కలది - పక్షిశాల, పక్షు లుండుటకు కట్టినశాల.

కులాలము. సం.వి.అ.పుం. ౧.కుక్కుభము,గంపపులుఁగు, అడవికోడి. ౨. కౌశికము, గ్రుడ్లగూబ. (హేమ. ని.)

కులాలి. సం.వి.ఈ.స్త్రీ.౧.కుల్థవిశేషము. (అమరసుధ.) ౨. వనకుల్థము,అడవియులవలు. (రా.ని.) ౩. కుమ్మరవానిభార్య. ౪. కుమ్మరది.

కులాలిక. సం.వి.ఆ.స్త్రీ.౧.కుమ్మరిపెండ్లాము. ౨.కుమ్మరది.

కులాలుఁడు. సం.వి.అ.పుం. కుంభకారుఁడు,కుమ్మరవాఁడు.

కులాహము. సం. వి. అ. పుం. ౧.ఇంచుక పసుపువన్నెయు నల్లని మోఁకాళ్లును గలఅశ్వము. ౨.కృకలాసము, తొండ. ౩. శాకభేదముః.

కులి. సం. విణ. (న్.నీ.న్.) మంచికులమువాఁడు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వి.న్.పుం.కొండ.(వాచ)ఇ. పుం. చేయి. (శ్లో. కులిర్వాస్తో భుజాదళః.త్రి.ని.)ఇ,ఈ. స్త్రీ. కంటకారిక,వాఁకుడుకీ. ఈ. స్త్రీ. పత్నియొక్క జ్యేష్ఠ భగిని, వదినె. (వై. ని.)

కులింగదృక్కు. సం.వి.శ్.స్త్రీ. యక్షాక్షి,గచ్చచెట్టు.

కులికము. సం.వి.అ.పుం. ౧.ఒకానొక చెట్టు. ౨.అష్టమహానాగములలో నొకటి.౩.రవ్యాదివారములందు వచ్చుదుష్టకాలము.

ఉదా: కులికవేళ, కులికకాలము.

కులికి(ల్కి)ంచే. స.క్రి. (√కులుకు.) కులుకఁజేయు.

(ఒయ్యారముగాఁ గదల్చు.)

మ....గుబ్బచ,న్నులు గుల్కించు మెలంతలున్ ...మల్లభూ. వైరా. ౫౬.

కులికుఁడు. సం.విణ. (అ.ఆ.అ.) కులశ్రేష్ఠుఁడు.

వి. అ. పుం. ౧. శిల్పికుల ప్రధానుఁడు, పనివాండ్రలో పెద్ద. ౨. సమానవంశమునఁ బుట్టినవాఁడు, జ్ఞాతి.

కులిరు. వి. (క. కుళిర్) చల్లఁదనము.

కులిరుగొను=శీతల మగు, చల్లఁబడు.

క. కొలవేసులు నెలదూఁడులుఁ,దలిరులు నీహార వారిఁ దడిపి నయమునన్, గులిరుగొన మేన నొత్తిరి,లలనలు పార్వతికి శీతలక్రియ లెలయన్. కు. సం. ౫. ౬౨౮. (ప్రయోగాంతరము లేదు)

కులిశద్రుమము. సం. వి. అ. పుం. స్నుహి, జెముడుకీ.

కులిశధరుఁడు. సం. వి. అ.పుం-వజ్రమును ధరించినవాఁడు-ఇంద్రుఁడు.

కులిశనాయకము. సం. వి. అ. పుం. సురతబంధభేదము. (కులిశనామకము అని కొందఱు.)

కులిశము. సం. వి. అ. పుం. న-ఇంద్రుని చేతియందుండునది; పర్వతములను పగులఁగొట్టునది-వజ్రాయుధము. పుం. ౧. మత్స్యవిశేషము. ౨. అస్థిసంహారవృక్షము, నల్లేరుకీ.

కులీనకము. సం. వి. అ. పుం. వనముద్గము, అడవిపెసరకీ.

కులీనసము. సం. వి. అ. న. నీరు. (వై.ని.)

కులీనుఁడు. సం.విణ. (అ.ఆ.అ.) ఉత్తమకులమునఁ బుట్టినవాఁడు.

కులుఁడు. సం.వి.అ.పుం.కులికుఁడు,శిల్పికుప్రధానుఁడు, పనివాండ్రలో పెద్ద. (కల్ప)

కులుకము. సం. వి. అ. న. జిహ్వామలము, నాలుకపాఁచి. (త్రి. ని.)

కులుకు(ల్కు). అ. క్రి.(క.కులుకు.త. కులుక్కు)

౧. శృంగారముగా కుదులు, నీటుగా కదలు, గునియు.

వ. ... చెదరినముంగురులు చక్కదువ్వుచు నల్లనల్లనం గులుకుచు...శశాం.౩.౨౧.

చ. బలువగపారువాపలుకు పల్కఁగ వచ్చునో కుల్కవచ్చునో, చెలువుని చెంగటం బయి చెంగటఁ బోలెఁ గురంగలోచనా. శుక. ౧. ౮౪౦. ఇందు. ౫. ౧౦౩.

౨. మురియు.

క. కొండయనుఁగుఁగూఁతుఁ గలిసి కులికెడునొరకున్. అచ్చ. రా. బాల. ౨౩. వేం. మా. ౧. ౬౮.

౩. ప్రకటమగు.

గీ. వాసుకి ననంతశక్తినివాసుఁ బిల్వ,నంపి యిట్లని పలికెఁ బ్రియంబు గులుక.దశా. ౨.౧౬౮.

గీ. అనుచు నఖిలాంగశృంగార మభినుతించు, గతిఁ దులాకోటిమణికోటికాంచిదామ, కింకిణీగణకంకణాకీర్ణకలక,లారవమ్ములు గుల్క నొయ్యార మొలుక. సారంగ. ౨. ౪౬.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౪. ఒప్పు, ప్రకాశించు.

వ. ... సంక్రందనచందనగంధ్యలికఫలకంబునం గులుకుకర్పూరతిలకంబులోఁ దులఁదూఁగి ...ఉ. రా. ౪. ౧౬౩.

దరువు. ఉరమున వల్లకి గుల్క, నదియు హరినామమే వరుసఁ బల్క. మృ. వి. ౧. ౧౩.

స. క్రి. ౧. వెదచల్లు, చిమ్ము; బయలుపఱుచు, ప్రకటించు.

(నరసింహస్వామి) చ...ద్విజవేషముతోడ వచ్చె నా,గరదధిగంధముల్ గులుకుకట్టు ప్రసాదపుమాటతోడుతన్. పరమ. ౪. ౨౨౮. (శ. ర. పా.)

సీ. కొదలుమాటలు తేనె గులుకుచుఁ బలుకుచో మోహనం బగువింతముద్దుఁ జెలువు. గీ. కలిగి ... కళా. ౬. ౧౯౬.

చ...చీకటుల్,గులికెడునీలిడట్టి... కువల. ౪. ౨౦౨.

సీ. వలపులు గులుకుచెంగలువ క్రొవ్విరుల రేకులు గానరా నేసకొప్పు ముడిఁచి. వరాహ. ౩. ౧౧౧.

ఉ. భూవరముఖ్యుసన్నిధికిఁ బోయెడుమామిడి పండ్లపుట్టికల్, మోవఁగఁ గూలిఁ బుచ్చుకొని మూఢతఁ గుల్కెడుగ్రామ్యచేష్టితం, బావహిలంగ నేఁగి...కళా. ౬. ౧౫౭.

౨. పోయు; వేయు.

సీ. గొజ్జంగపూఁదేనె కులికి మేదించినకమ్మఁగస్తురి మేనఁ గలయ నలఁదు. కాశీ. ౩. ౧౧౭. క్రీడా. ౪౩.

క. గంబూర కులికి...పన్నీటన్, బింబోష్ఠి యతనిపాదా,బ్జంబులు గడిగించెఁ గూర్మిసకియలచేతన్. సారంగ. ౨. ౫౪. విక్ర. ౭. ౯౬.

౩. కదలించు.

సీ. ఉబ్బుబుగ్గల నొక్కి యొయ్యనొయ్యనఁ గేలఁ గెమ్మోవిఁ గులికి సీత్కృతులు సలిపి. చంద్రా. ౨. ౫.

గీ. ఎఱ్ఱగా నగ్నిఁ గాఁగినయినుపయిసుకఁ,గులికి పోయుఁడు వీనిముక్కునను జెవుల. కాశీ. ౩. ౧౫౨.

౪. రంగరించు.

గీ. పల్మఱును దేఁటిచిన్నిపాపలకుఁ గులికి, ప్రవ్వఁ దేనియ నుగ్గులు పోసి పోసి. యయా. ౪. ౨౫.

౫. పూయు.

చ. అలఘుతదీయఖేయముల నాడెడునన్నలగుబ్బచన్నులన్, గులికినయేణనాభినవకుంకుమసంకుమదాంకపంకసం,కలితవిలేపముల్గరఁగి గమ్మని కమ్మనితావు లీన...హ. న. ౧. ౧౦.

౬. తాఁకించు ?

క. తల దలతోఁ దాఁకించినఁ,దల మీఱుం గాలు గాలఁ దాఁకించిన మి,క్కిలి కాలు గలుగుఁ జేతులఁ, గులికినఁ దనచేయి మీఁ దగున్ వ్రేటునకున్. ఉ. హరి. ౬. ౧౦౬.

వి. ౧. శృంగారపుఁగుదిలిక.

గీ. దానితిన్నని నునుఁబల్కు దానికుల్కు, దానియొయ్యారమును మెచ్చి తాల్మి నిలుప, లేక వరుణుండుగూడ స్ఖలించెఁ దేజ, మదియు మునుపటిఘటమందె యతిప యుంచె. ఉ. రా. ౬. ౩౭౪.

వ. ... మేలి మైనకులుకుల రసికజనంబులమనంబుల మరులుకొలుపన్ జాలి... మనుచ. ౫. ౧౦౧.

౨. విలాసము; అందము, ఒప్పు.

సీ. బిత్తరము కులుకు బెడఁగు...హొయ లనఁగ విలాస మొప్పుచుండు. ఆం. భా. ౧. ౧౩౯.

సీ. ఫలభంగములు సేయుపనిఁ బూనెదరు గదా కులుకులా యివి మీకుఁ జిలుకలార. కృ. శకుం. ౨. ౨౦౯.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మ...ఏరాయధరామృతం బొసఁగిన న్నన్నింప
రా యంచు దైన్యరసం బుప్పతిల న్నెలంత
వలవంతం గుల్కులం జిల్కుపాం,డరగండ
చ్యుతబాష్పధార కొనగోటన్ మీటుచుం
బల్కఁగన్. సారంగ. ౨. ౧౨౯.

చ...కులుకు చల్లెడుచూపులు...కవిరా. ౫.౩౧.

(బ) కుమ్మరి కుండలపై చేయుశిల్పము. (ఒకవిధ మగునకిషీపని) హంస. ౫. ౧౩.

విణ. ౧. శృంగారపుఁగుదిలిక గలది.

సీ. గుత్తంపుఱవిక దా హత్తకుండఁగఁ జేసి కల
పంబు కులుకుగుబ్బలను బూయు. హంస. ౧.
౧౨౬.

వ. కొందఱు కులుకులాఁడులు తమకులుకుగుబ్బ
లం బోలకున్న నీళ్లు మోయించి రనఁ జాలు
జాళువాగిండ్లు పూని కెలంకులం గొలువుసే
య...ఉ. రా. ౫. ౨౪౯.

సీ. వసివాళ్లు వాడెడువదనాబ్జములతోడ వలపుఁ
దెల్పెడుకుల్కు టెలుఁగుతోడ. పరమ. ౪.
౧౦౧.

౨. మనోజ్ఞము, ఒప్పిదము, అందమైనది.

సీ. కులుకుఁబాయపురాచతలిరాకుఁబోఁడులు...
నీలా. ౧. ౨౭.

సీ. నగుముద్దుమోమున మృగనాభితిలకంబు కులు
కుడాల్ సిరులు ముంగురుల నొరయ.దశా.౧.
౭౧.

కుల్కుఁదనము=అందము.

గీ. కుందనముఁ గేరుచెక్కుకుల్కుందనంబు, ప
ల్లవము నవ్వుచరణసంపల్లవంబు. చంద్రా.౫.
౧౨౫.

జ: కులికించు, కులుకులాఁడి.

కులుకు(ల్కు)లాఁడి. వి.(√కులుకు) విలాసములు గలస్త్రీ;స్త్రీ.

గీ. ... సింగార మొలుక ముద్దుఁ,జిలుకకడ ని
ల్చెఁ గోమటికులుకులాఁడి. శుక.౧.౧౪౯.

వ. ... చిలుకలవలెఁ బలుక నేర్చినకొందఱు కు
లుకులాఁడులు...ఉ.రా.౫.౨౪౯.

చ. ... అ,ప్పలుకులకుల్కులాఁడి నను భవ్యకవి
త్వధురీణుఁ జేయుతన్. భోజసుతా. ౧. ౬.
(పలుకులకుల్కులాఁడి=పలుకులవెలంది, స
రస్వతి.)

కులుక్కుగుంజ. సం.వి.ఆ.స్త్రీ. ఉల్కాగ్ని,కొఱవి నిప్పు. (కల్ప)

కులుప. వి. (త. కుసుప్పై=వాఁపు.) శోఫవ్యాధి, వాఁపు.

(వేశ్యామాతృవర్ణనము.)

ద్వి. వెలికుఱికినకండ్లు వ్రేలుచన్నులును, గులుప
వట్టినమేను కోఁతి మొగంబు. ద్వి. పరమ.౪.
౨౯౯ పా.

కుల్మాషము. సం.విణ. (అ. ఆ. ఆ)శబలము,చిత్రవర్ణము గలది. (కే.ని.) వి. అ.న. కాంజికము, పులియఁబెట్టిన కడుగునీరు. పుం. ౧. అలసందెలు,బొబ్బరలు. ౨. మినుములు లోనగువానిగుగ్గిళ్లు. ౩. కురువిందమణి. ౪.యవపిష్టము. ౫.సూపభక్తము, పులగము. ౬. శబలము,చిత్రవర్ణము. (కే.ని.)

కుల్య. సం.వి.ఆ.స్త్రీ. ౧.కృత్రిమసరిత్తు,కాలువ. ౨. జలప్రణాళి, తూముకాలువ. ౩. జీవంతిక,తిప్పతీఁగకే. ౪. నది,ఏఱు. (నై.ని.) ౫. సాధ్వి, క్రొత్తడి. (హలా. ని.)

కుల్యము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. సత్కులమునఁ బుట్టినది. ౨. మాన్యము, గొప్పది. ౩. కులమునకు హితమైనది. వి. అ. న. ౧. అస్థి,ఎముక. ౨. మాంసము. ౩. శూర్పము, చేట. ౪. అష్టద్రోణపరిమాణము.

కుల్లిమి=కుల్లెము. వి.ఒకజాతిమలుఁగుపాము, పాఁపమీను. (బ్రా.)

కుల్లెము=కుల్లిమి. (బ్రా.)

కుళము. వి.(త.కుళమ్=చెఱువు)కొలను, చెఱువు.

గీ. ఇవి మహాశక్తులివి జ్యోతులివి మఠంబు,లివి

య మణిమయపుందంతు లివి కుళంబు,లివి సువర్ణాశ్మసముదయం బివి తటంబు, లనుచుఁ జేర్వేరఁజూపుచు నరిగి యంత. చెన్న. ౩. ౪౫.

కుళాయ=కుళ్లాయి.

మ. తలహాంబట్టుకుళాయలుం దళుకునిద్దామొంట్లు...దశా. ౭. ౧. ౩౩. ఉ. రా. ౫. ౨౭౦.

కుళాయి=కుళ్లాయి.

గీ. పొత్తములు మేల్కుళాయి పల్ముత్తియంపుఁ,బోఁగులును ... కల్గి ముంగిటికి వచ్చి, నిలిచె వడి నొక్కనాడెంపునేలవేల్పు. నీలా. ౧. ౬౦. ఆం. భా. ౨. ౧౫౫. భాను. ౪. ౬౦.

కుళి(లి)ంగము. సం. వి. అ. పుం. చటకము, పిచ్చుక.

కుళి(లి)ంగి. సం. వి. ఈ. స్త్రీ. కర్కటశృంగి.

కుళిరము. సం. వి. అ. పుం. ౧. కర్కటము, ఎండ్రి. ౨. (జ్యోతి) కర్కటరాశి.

కుళీరము. సం=కుళిరము.

కుళుపు. వి. రాజావర్తమనుమణివిశేషము. (బ్రౌ.) ఉంగరమునకు పొదిగెడువిశాల మగుమణివిశేషము. (శ. ర.)

చ. సరసిజసంభవుండు పురసారసగేహినికిన్ రచించున,చ్చెరు వగునీలపుంగుళుపు చెక్కిన మేలిపసిండిముద్దుటుం,గర మన మింటితో నొరయికన్ గనుపట్టెడు గోపురస్ఫుర,ద్గురుతరశాతకుంభరుచిగుంభితసాలము వీట మిటుగన్. చంద్రా. ౧. ౮.

కుళ్లా(ల్లా)=కుళ్లాయి.

లయగ్రాహి...దోర,త్నాంగదము కుంకుమతరంగముల గుప్ప జిగి వొంగుబురుసాపనిబెడంగు గలకుళ్లా, నింగికిఁ దళత్తళ లొసంగ ... రా. వి. ౨. ౩౯.

శా. కుల్లా వెట్టితిఁ గోక సుట్టితి మహాకూర్పాసముం దొడ్గితిన్ ... తల్లీ కన్నడరాజ్యలక్ష్మి దయ లేదా నేను శ్రీనాథుఁడన్. (శ్రీనాథుని చాటువు.)

గీ. ప్రబలు వస్త్రముకుటము కుల్లా కుళాయి,యనఁగ...ఆం.భా. ౨. ౧౫౫.

కుళ్లాయి=కుళాయ, కుళాయి, కుళ్లా, కుళ్లాయ. వి. (సం. ఖోలకః. క.కుల్లాయి.త.కుల్లా) చిన్నటోపి.

సీ. పరిజనంబులు వీఁచుసురఁటి తెమ్మెరల బంగరువ్రాఁతకుళ్లాయికళలు గదల. చంద్ర. ౨. ౯౩.

ద్వి. తల యున్నఁ గుళ్లాయి తగిలింపవచ్చు. ద్వి. సారంగ. ౧. ౧౯ పా. ౧౨ పం.

కుళ్లాయ=కుళ్లాయి.

క. తల గలిగినఁ గుళ్లాయలు, గల వేవగనైన నీవు గలిగినఁ దాదృ,క్కులరవము లెన్నియైనం, గలిగెడుఁ బోకు మని యడ్డకా ల్వేయంగన్. సారంగ. ౨. ౧౬. (శ.ర. పా–కుళ్లాయులు. ముద్రి.)

కుళ్లు=క్రుళ్లు. అ. క్రి. ౧. (కాలాతిక్రమణముచే ఫలాదులు) చెడు, పాడగు.

ఉదా: మామిడిపండు కుళ్లినది.

గీ. రాజముఖులార వరముఖాంభోజలార,చారుబిసబాహులార రంభోరులార, కందఁగానేల ముడుఁగుచుఁ గుంద నేల,కుళ్లఁగా నేల తలవంపుగొళ్ల వేల. చంద్రా. ౪. ౨౫౮. (రెండవయర్థమునకుఁ గూడ ఇది యుదాహరణము.)

౨. (మనస్సులో) దుఃఖించు, తపించు.

ఆ. కొండఱాళ్లు దెచ్చి కోరికఁ గట్టిన,గుళ్లలోనఁ దిరిగి కుళ్ల నేల,పాయ రానిశివుఁడు ప్రాణిగ్గై యుండంగ. వేమన. ౨. ౧౮౯.

వి. ౧. చింత, అంతస్తాపము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

(వ్యవ) ఆకుళ్లుతో వాఁడు సగమయి పోయినాఁడు.

౨. కాపట్యము, కాలుష్యము.

ఉదా: వాఁడు మనస్సులో కుళ్లు పెట్టుకొని మాటలాడుచున్నాఁడు.

౩. కుళ్లినపదార్థము; మాలిన్యము.

(వ్యవ) ఆతూములో కుళ్లు అంతయు తీసివేయుము. ఒడలికుళ్లు. బట్టలకుళ్లు.

విణ. కుళ్లినది, చెడిపోయినది.

గీ. కుళ్లుఁదిత్తికిఁ గవిసినకుక్క వోలె. రామలిం.
౭౩.

కుళ్లుకుళ్లు. వి. దగ్గునప్పుడు కలుగుధ్వనియొక్క అనుకరణము.

గీ...కుళ్లుకుళ్లున దగ్గుకొనుచు,నుండు మనుజుండు
జర తన్ను నిండ ముంప. శివధ. ౫. ౬౭.

కుళ్లుకొను=క్రుళ్లుకొను. అ. క్రి. (√కుళ్లు-స్వార్థమున 'కొను') కుళ్లు,(మనస్సులో)దుఃఖించు,పరితపించు.

సీ. గొఱియమందల నించుకొననైతిఁగా యంచు
గొల్లవాఁ డూరకే కుళ్లుకొనఁగ. శుక. ౨.
౫౬౩.

కుళ్లుపోతు=క్రుళ్లుపోతు. విణ. దుఃఖశీలుఁడు,మనస్సులో నెప్పుడును తపించువాఁడు. (శ. ర.)

కువ=కువ్వ. వి. (త. కువై.) ౧. కుప్ప, రాశి.

క. వివిధాస్త్రకోవిదుఁడు వా,సవి వానిరథంబుఁ
బార్ష్ణి సారథుల మహిం,గువలుపడ నేసె...
భార. ఆది. ౬. ౭౨.

౨. పాఁతఱ. (బ్రౌ.)

కువంగము. సం.వి.అ.న. సీసము.

కువకాలుక. సం. వి. ఆ. స్త్రీ. ఘోలీశాకము, చేఁతరాసికీ.

కువకువ. వి. కోకిలధ్వన్యనుకరణము.

చ. నునుఁజిగురాకు మేయుతఱి నోరికెలంకులఁ
దేఁటి గుట్టినన్, వనతరుశాఖలన్ గువకువ
ధ్వనిఁ బాఱు పికాంగనన్ దికం, బనునయ
మొప్ప మాన్పగతి నాత్మముఖంబు ముఖం
బుఁ జేర్చి చుం,బన మొనరించె...మనుచ.
౩. ౭౨.

కువజ్రము. సం.వి.అ.న. వైక్రాంతమణి.

కువము. సం.వి.అ.న. ౧.ఉత్పలము,కలువ.

కువరము. సం.విణ. (అ.ఆ.అ.) ఒగరు గలది.వి.అ.పుం. తువరము, ఒగరు.

కువలము. సం.వి.అ.న. ౧.ఉత్పలము, కలువ.

౨. బదరీఫలము,రేఁగుపండు. ౩.ముత్యము.(మే.ని.) ౪. జలము. ౫.సర్పోదరము, పాముకడుపు. (వాచ.)

కువలయము. సం. వి. అ. న. ౧. ఉత్పలము,కలువ.

౨. నల్లగలువ. పుం. న. భూమండలము.

కువలయాపీడము. సం.వి.అ.పుం. ఒకయేనుఁగు.

(ఇది కృష్ణునిచే చంపఁబడిన కంసునియేనుఁగు.)

కువలయాశ్వుఁడు. సం.వి. అ.పుం. ధుంధుమారుఁడను రాజు.

కువలయిని. సం.వి. ఈ. స్త్రీ.నల్లగలువతీఁగె. ౨.కువలయసమూహము.

కువలయేశుఁడు. సం. వి.అ.పుం.౧.కలువలఱేఁడు, చంద్రుఁడు. ౨.భూమండలాధిపతి,రాజు.

కువలి. సం. వి. ఈ. స్త్రీ. రేఁగుకీ.

కువలేశయుఁడు. సం. వి. అ. పుం-నీటియందుఁ బరుండువాఁడు-విష్ణువు.

కువాటము. సం. వి. అ. పుం. తలుపు, కవాటము. (వై. ని.)

కువాడము=కువ్వాడము, కువాళము^{1}. వి. ౧. కపటచేష్ట.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ద్వి. లోకంబులో లేనిలోటతాఁటకత్తె, నీకువాడమ్ము లన్నియు మాకుఁ దెలియుఁ, గైకొని మేఁకలఁ గాచిరా పొమ్ము, నీకంటె మిక్కిలి నెఱజాణ నేను. ద్వి. హరిశ్చ. ఉ. ౧౯౦౪ పం.

౨. కాపట్యము.

ఆ. నీకువాడ మెల్ల నిన్నరాతిరి గంటి, నమ్మచెల్ల నిన్ను నమ్మరాదు, నవ్వ గాదు రేయి నాప్రక్కలోనుండి, కలవరింప లేదె చెలుల నెల్ల. శృంగారరాధామాధవసంవాదము. ౧. ౪౧.

కువాడి=కువాళి. (కువాడము + ఇ.)

ద్వి. క్రచ్చఱ ద్వీపాంతరంబుననుండి, వచ్చిన యట్టికువాడివడ్రంగి, యవగడం బైనయీ యాలయం బిట్లు, సవరించె నని సవసవ గాఁగ వింటి. ద్వి. పరమ. ౬. ౫౨౩ పా.

కువాదుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. పరులదోషమును ప్రకటించువాఁడు. ౨. దుర్భాషలాడువాఁడు. ౩.కుత్సితవాదము చేయువాఁడు.

కువాళము¹=కువాడము. వి. కపటచేష్ట.

చ. తెలిసితి హా యి దంతయును దేవరపట్టపు దేవి కైతవం,బలసుతుఁ బాడి దప్పినను నాజ్ఞయొనర్పఁగ లంచ మిచ్చి వే, పిలిచి తలార్ల చేత ననిపించిన దిట్టుల నీకువాళముల్, దెలియక వెట్టిరాజ యిది లెస్స నిజం బని నమ్మినాఁడవే. సారంగ. ౩. ౨౦౬.

విణ. కపటి, కుత్సితుఁడు.

గీ. తాడిమ్రానుక్కు మీఱంగ నూడఁ బెఱికి,యక్కువాళంపురక్కసుఁ డెక్కుకొన్న,యరద మఱవఱ లోనరింప నలిగి వాఁడు, వాని నెన్నొసలుఱక నొవ్వంగ నేసె. అచ్చ. రా. సుం. ౧౧౯.

జ: కువాళి.

కువాళము². వి. వాహనము లోనగువాని గొనెన.

సీ...వాహనాద్యాచ్ఛాద్యవస్త్రసంజ్ఞ,తనరుఁ గువాళ మంచనఁగ...ఆం. భా. ౨. ౧౫౯.

జ: కువాళించు.

కువాళి=కువాడి. విణ. (కువాళము¹ + ఇ) మోసగాఁడు.

చ...వేడ్కకాఁ డగుచు నక్కట యీకొఱగామి చేమమ్ము, జెఱుప నుపాయ మెంచి యిలు చేర్చెను దేవరసొమ్ముఁ దెచ్చి యీ,యఱవకువాళి యింత యురి యీ నని కానక మోసపోయితిన్. వైజ. ౪. ౯౫.

కువాళించు. స. క్రి. (√ కువాళము²)- గొనెనగాఁజేయు-కప్పు.

మ. ప్రకటస్నేహ మెలర్ప నాతనిపయిం బద్మావతీకాంత వా, లికక్రొవ్వాఁడి మెఱుంగుఁజూపుల నివాళించెన్ గువాళించుచున్. విక్ర. ౭. ౨౪.

కువాహులము. సం. వి. అ. పుం. లొట్టియ.

కువిందుఁడు. సం. వి. అ. పుం.తంతువాయుఁడు, సాలెవాఁడు.

కువిచిలు. వి. మృత్పాత్రవిశేషము.(బ్రా). హంస. ౫. ౧౨.

కువృత్తి. సం. వి. ఇ. స్త్రీ. చెడ్డనడవడి.

కువృత్తికృత్తు. సం. విణ. (త్) కువృత్తిని చేయువాఁడు. వి. త్. పుం. పూతికరంజము, నెమిలడుగు.

కువేణి. సం.వి.ఇ,ఈ.స్త్రీ.మత్స్యధాని, చేఁపలబుట్ట.

కువేలము. సం. వి. అ. న. కువలయము, కలువ. (కే. ని.)

కువ్వ=కువ. వి. ౧. రాశి, ప్రోగు.

వ... పెన్నెలఁ జెన్నలరువెన్నెలకువ్వలమవ్వంబున నివ్వటిల్లు తెల్లజల్లుల నుల్లసిల్లుబల్లిదంపు జల్లి మెకంబులును...ప్రబంధ. ౧౮౬.

గీ. ప్రోక యనఁ బ్రోవనంగను బ్రోగు నాఁగఁ, గుప్ప యన రాసి యనఁగను గువ్వ యనఁగ, రాశి యగు... ఆం. భా. ౨. ౧౦౧. అ. మ. క. ౫. ౨౨౨ పా. ౨౪ పం.

౨. పాఁతఱ. (బ్రౌ)

కువ్వాడము=కువాడము. (శ. ర, బ్రౌ.)

కుశ. సం. వి. అ. పుం. న. దర్భ. ఆ. స్త్రీ. ౧. గుఱ్ఱపుకళ్లెము, వాగె. ౨. అరణి. (వై. ని.) ౩. రజ్జువు, త్రాడు.

కుశపము. సం. వి. అ. పుం-దీనితో నీరు త్రాగుదురు-పానపాత్రము.

కుశము. సం. వి. అ. పుం. ౧. ఒకద్వీపము. ౨. యోక్త్రము, పలుపు. న. ౧. జలము. ౨. హ్రీబేరము, కురువేరు. (కే. ని.)

కుశలప్రశ్నము. సం. వి. అ. పుం. క్షేమము నడుగుట.

కుశలము. సం. విణ. (అ. ఆ. అ) ౧. చతురము, నేర్పుగలది. ౨. క్షేమము గలది. ౩. శుభమైనది. ౪. పుణ్యమైనది. వి. అ. న. ౧. క్షేమము. ౨. శుభము. ౩. పుణ్యము. ౪. పర్యాప్తి, సమృద్ధి, పూర్ణత.

కుశలి. సం. విణ. (న్. నీ. న్.) కుశలము గలవాఁడు.

కుశస్థలము. సం. వి. అ. న. కన్యాకుబ్జదేశము.

కుశస్థలి. సం. వి. ఈ. స్త్రీ. ద్వారక.

కుశాంగుళీయము. సం. వి. అ. పుం. పవిత్రము, దర్భలతో చేసినయుంగరము.

కుశాక్షము. సం. వి. అ. పుం. కోఁతి. (వాచ.)

కుశాగ్రబుద్ధి. సం. విణ. (ఇ)-కుశాగ్రమువంటిబుద్ధిగలవాఁడు-చుఱుకైనబుద్ధి గలవాఁడు.

కుశాగ్రము. సం. వి. అ. న. దర్భమొన.

కుశాగ్రీయము. సం. విణ. (అ. ఆ. అ) కుశాగ్రమువంటిది, వాఁడి యైనది. (బుద్ధి, మొ.)

కుశాసనము. సం. వి. అ. న. దర్భాసనము.

కుశి. సం. వి. ఈ. స్త్రీ. ౧. ఫాలము, నాఁగటికఱ్ఱు. ౨. ఇనుముతో చేసినవస్తువు. (కే. ని.) ౩. భగ్నాస్థిబంధము, విఱిగినయెముకలు అతుకుకొనుటకు కట్టినకట్టు. (వై. ని.)

కుశిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. ఫాలము, నాఁగటికఱ్ఱు. ౨. గవేధుక, అడవిగోదుమకీ.

కుశికము. సం. వి. అ. పుం. ౧. నూనె మొదలగువాని మడ్డి. ౨. అక్షము, తాండ్రకీ. ౩. సర్జవృక్షము, మద్దికీ.

కుశికుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) మెల్లకంటివాఁడు. వి. అ. పుం. ఒకానొక ఋషి. (ఇతఁడు విశ్వామిత్రుని తాత. వాచ)

కుశీదము. సం. వి. అ. న. ౧. కుసీదము, ధనము వడ్డికిచ్చి బ్రతుకువృత్తి. ౨. రక్తచందనముకీ.

కుశీలవుఁడు. సం. వి. అ. పుం. ౧. నటుఁడు. ౨. వంది, బట్టువాఁడు. ౩. గాయకుఁడు. ౪. యాచకుఁడు. ౫. వాల్మీకి.

కుశుఁడు. సం. విణ. (అ. ఆ. అ) ౧. పాపిష్ఠుఁడు, కుత్సితకర్మము చేయువాఁడు. ౨. మత్తుఁడు, మదించినవాఁడు. వి. అ. పుం. రాముని పెద్దకొడుకు.

కుశేశయము. సం. వి. అ. న- నీటియం దుండునది-పద్మము, తామర. పుం. ౧. సారసపక్షి. ౨. కర్ణికారముకీ.

కుషాకువు. సం. వి. ఉ. పుం. ౧. కోఁతి. ౨. అగ్ని. ౩. సూర్యుఁడు.

కుషితము. సం. విణ. (అ. ఆ. అ.) జలమిశ్రితము, నీటితో కలపఁబడినది.

కుష్ఠకేతువు. సం. వి. ఉ. పుం. మార్కండిక, నేలతంగేడుకీ.

కుష్ఠగంధి. సం. వి. ఇ. న. ఏలావాలుకము, నూఁగుదోసకీ.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కుష్ఠగంధిని. సం. వి. ఈ. స్త్రీ. అశ్వగంధ, పెన్నేరుః.

కుష్ఠఘ్నము. సం. విణ. (అ. ఈ. అ.) కుష్ఠవ్యాధిని పోఁగొట్టునది. (ఔషధము.) వి. అ. పుం. ౧. హితావలిః. ౨. ఖదిరము, చంద్రః. చేఁతిపాట్లః.

కుష్ఠఘ్ని. సం. వి. ఈ. స్త్రీ. ౧. వాయువిళంగముః. ౨. కాకోదుంబరికః. ౩. వాకుచి, కారుగచ్చః.

కుష్ఠనాశిని. సం. వి. ఈ. స్త్రీ. సోమరాజి, కారుగచ్చః.

కుష్ఠనుత్తు(దము). సం. వి. ద్. స్త్రీ. భారద్వాజి, అడవిప్రత్తిచెట్టు.

కుష్ఠము. సం. విణ. (అ. ఆ. అ.) భూమియందుండునది. వి. అ. పుం. న. ౧. వ్యాధివిశేషము. (ఇది పదునెనిమిదివిధములు గలది.) ౨. చెంగల్వకోష్టుః. (శే. ని.)

కుష్ఠసూదనము. సం. వి. అ. పుం. ఆరగ్వధము, ఱేలః.

కుష్ఠహంత. సం. వి. ఋ. పుం. హస్తికందము, ఒకవిధ మగుకందః.

కుష్ఠహంత్రి. సం. వి. ఈ. స్త్రీ. వాకుచి, కారుగచ్చః.

కుష్ఠహృత్తు. సం. వి. ద్. పుం. విట్ఖదిరము, దుర్గంధము గలచంద్రః. (వెలితుమ్మ. అనికొందఱు.)

కుష్ఠారి. సం. వి. ఇ. పుం-కుష్ఠమును పోఁగొట్టునది-౧. గంధకము. ౨. విట్ఖదిరము, దుర్గంధము గలచంద్రః. (వెలితుమ్మ అనికొందఱు.) ౩. చేఁతిపాట్లః. ౪. ఖదిరము, చంద్రః.

కుష్ఠి. సం.విణ.(న్.నీ.న్) కుష్ఠరోగము గలవాఁడు.

కుష్ఠితుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) కుష్ఠరోగము గలవాఁడు.

కుష్మలము. సం. వి. అ. న. ౧. ఛేదనము, కోఁత. ౨. ఛాదనము, కప్పుట. ౩. వికాసము, విరియుట.

కుష్మాండము. సం. వి. అ. పుం. ౧. కర్కారువు, గుమ్మడిః. ౨. దేవతాగణవిశేషణము. ౩. భ్రూణము, గర్భపిండము.

కుష్మాండి. సం. వి. ఈ. స్త్రీ. ౧. కర్కారువు, గుమ్మడిః. ౨. ఉమ, నల్లఅగిసెః.

కుసి. వి. (క. కుసి.) మంచపుకోడు మున్నగువానిరంధ్రములలో చొనుపుటకు సన్నముగా చెక్కినపట్టై మున్నగువానిచివర, పట్టికాగ్రము; అవయవములసంధి.

సీ. ...కుసి కూచ మనఁ బట్టికాగ్రమై యలరుచుండు. ఆం. భా. ౨. ౧౬౪.

సీ. పసిబాలుఁ డగునాఁడ బండిరూపముదైత్యవీరునిఁ గుసులకు విఱుగఁ దన్నె. చిత్రభా. ౫. ౧౭౨.

క. కసరి పొదరిల్లు వెడలఁగ, నొస లొకతలిరాకు దాఁకె నునుగాడ్పునకున్, భసలగుణ మెక్కువెట్టఁగఁ, గుసుమశరాసనునివిల్లు కుసులకు విఱిగెన్. కకు. ౧. ౧౭౯.

గీ. కొమ్ముతాఁకులఁ గుసులకుఁగూల మబ్బులు... చిక్కువడక చరించు నం దొక్కకరటి. రా. వి. ౩. ౪౯.

కుసిగుంపు. వి. (√కుసి?) శ్రమము, బాధ.

ద్వి. అని తనకొంగు చయ్యనఁ జుట్టి పట్టి, కొని పోకు మని కుసిగుంపు గావింప. ద్వి. పరమ. ౭. ౫౪౫ పా. ౪ పం.

చ. ...నాకు నీ, కొలు విఁకఁ జాలు నన్నుఁ గుసిగుంపులఁ బెట్టు వధింపఁ జూచుఁ గే, వలనరకంబు గా కొలుచువారికి దుష్ప్రభుసంశ్రయం బిసీ. వేం. పంచ. ౧. ౪౨౯.

క. రుసివంటిదాన న న్నీ, కుసిగుం పొనరించి యేమి గుడిచెదు పాపం, బసివోలెఁ దాఁకు నిను

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నే,నుసురన్నం జాలుఁ జాలు నోహో యను డుఁ. వేం. పంచ. ౧. ౨౫౨. (కుసిగుంపాన రించు=బాధపెట్టు.)

కుసిగుంపునడక=అలసగమనము, మందగమనము.

ద్వి. కుసిగుంపునడకలకో డెబాఁపతలు,అసమాన గతి వచ్చి...అ. మ. క. ౫. ౨౩౬ పా. ౨౪ పం.

కుసితము. సం. వి. అ. పుం. జనపదము, దేశము.

కుసితాయి. సం. వి. ఈ. స్త్రీ=కుసిదాయి.

కుసితుఁడు. సం. వి. అ. పుం. వడ్డివ్యాపారమువలన బ్రదుకువాఁడు.

కుసిదము. సం=కుసీదము.

కుసిదాయి. సం. వి. ఈ. స్త్రీ. కుసిదుని పెండ్లాము.

కుసిదుఁడు. సం=కుసీదుఁడు.

కుసిలించే=కుసులు.అ. క్రి.(√కుసులు) అతృప్తిచే ఖేదపడు, మనోవ్యాకులత నొందు. (శ. ర, బ్రౌ.)

కుసిలింత. వి. (√ కుసిలించే) అతృప్తిచేఁ గలిగిన ఖేదము, మనోవ్యథ. (శ. ర, బ్రౌ.)

కుసీద. సం. వి. ఆ. స్త్రీ. ధనము వడ్డి కిచ్చి బ్రదుకు స్త్రీ.

కుసీదము. సం. వి. అ. న. వడ్డివ్యాపారమువలన జీవించుట.

కుసీది. సం. విశే. (న్. నీ. న్)=కుసీదుఁడు.

కుసీదికుఁడు. సం. విశే. (అ. ఆ. అ)=కుసీది.

కుసీదుఁడు. సం. విశే. (అ. ఆ. అ) వృద్ధిజీవి, వడ్డిచేత బ్రతుకువాఁడు.

కుసుంబా. వి. (సం. కుసుంభః. త. కుసుంబా.) కుసుంభవర్ణము, ఎఱుపు మించినపసుపువన్నె.

సీ. కనకపుష్పముల నొప్పినకుసుంబాపాగ రాణింపఁ గల్కి తురాయి మెఱయ. వేం. మా. ౧. ౧౩౪.

ద్వి. పసిమి గుల్కెడుకుసుంబాపాగఁ జుట్టి,వెసబంగరపురంగువిరులంగి దొడిగి. మృ. వి. ౧. ౩౨.

కుసుంభము. సం. వి. అ. పుం. ౧. మహారజనవృక్షము, కుంకుమచెట్టు. ౨. కమండలువు. స. ౧. కుంకుమపువ్వు. ౨. బంగారు.

కుసుంభరాగము. సం. వి. అ. పుం. ౧. కుంకుమపూవుయొక్క ఎఱుపు. ౨. కుంకుమపూవువలనఁ గలిగినయెఱుపు. ౩. కుంకుమపూవువంటి యెఱుపు. ౪. నాయికానాయకులపూర్వానురాగభేదము, కుసుమపూవువన్నెవలె పైకి శోభించినను హృదయమున గాఢముగా లేక తుదకు వీడిపోవు అనురాగము. (నాయికానాయకులపూర్వానురాగము త్రివిధము:-౧. నీలీరాగము=పైకి మిగుల శోభింపకున్నను హృదయమున గాఢముగా నుండి ఎన్నటికిని చెడనియనురాగము. ౨. మంజిష్ఠారాగము=పైకి మిగుల శోభించునదియు ఎన్నటికిని చెడనిదియు నగుననురాగము. ౩. కుసుంభరాగము. చూ. ౪.అర్థము.)

కుసుని. విశే. వామనుఁడు.

సీ. కుఱుచ కొట్ర కురుఁజు కొటిక కుసుని... వామనాఖ్య దనరు. ఆం.భా. ౨.౧౨౩.(బ్రౌ. పా-కుసులి. ముద్రి. పా.)

కుసుమ=కుసుమము. వి. (క. కుసుమ్బె.త. కుసుంబం.) ౧.ఒకజాతిపూలమొక్క. (బ్రౌ-ఒకజాతిచెట్టు. శ. ర.) ౨. సస్యవిశేషము. బ. ధాన్యవిశేషము.

సీ. గోదుమ పెదనువ్వు కుఱునువ్వు తెలినువ్వు కుసుమ వెల్లగిసెయు గోఁగు జనము. హంస. ౪. ౧౨౭.

౩. సస్యకుసుమము, సుంకు.

సీ. సస్యకుసుమసంజ్ఞ చను సుంకనంగను గుసుమనాఁగను...ఆం. భా. ౨. ౨౩౭.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౪. (సం. కుసుంభః) కుసుంభవర్ణము, ఎఱుపు మించినపసుపువన్నె.

మ. కుసుమం జెట్టినచీరకొంగు వొలయం గ్రొ
వ్వారుఫాలిండ్లపైఁ, ద్రిసరంబుల్ పొలుపార
...క్రీడా. ౮౬.

గీ. కుముదకేదారముననుండి క్రొత్తవిరియు, కమ
లషండంబులకు వేడ్కఁ గాఁపువచ్చు, కొద
మతుమ్మెదకడకెక్కఁ గుసుమవెట్టె, నభిన
వంబైన ప్రథమసంధ్యాగమంబు. నైష. ౮. ౫.

౫. పుండునందలి మొలక. (బ్రౌ.)

కుసుమపూవు=కుసుంభపుష్పము.

సీ. కంకేళిచిగురాకు గర్ణపూరముఁ జేసి కుసుమ
పూవులధూళి కురులఁ దాల్చి. ౫. ౩౭.

సీ. కుసుమపూ వనఁగఁ దగును గుసుంభాభిధ...
ఆం. భా. ౨. ౧౬౧.

జ: కుసుమపూరాజనాలు.

కుసుమధన్వుఁడు. సం. వి. న్. పుం. మన్మథుఁడు, పూవిలుతుఁడు.

కుసుమపురము. సం. వి. అ. న. పాటలీపుత్రమనుపట్టనము.

కుసుమపూరాజనాలు. వి. బ (కుసుమపూ + రాజనాలు.) ధాన్యవిశేషము. హంస. ౪. ౧౨౮. ప్రబంధ. ౧౧౨.

కుసుమము=కుసుమ.

(ఎఱ్ఱరంగు.)

క. కుసుమం బద్దినవిధమునఁ, బసుపున హత్తించి
నట్లు బంగారమునం, బసనిచ్చినగతి సంధ్యా,
వసరంబున నింగి యరుణవర్ణం బయ్యెన్. నై
ష. ౮. ౧౫౭.

చ. అలకనిజీబులోఁ గుసుమ మద్దినపావడ దోఁ
ప...మనుచ. ౬. ౩౧.

(బ.) ధాన్యవిశేషము.

సీ. బలుతీఁగెమల్లె లుపార్జించితిమి చాలఁ గుసు
మముల్ చులుకఁగాఁ గూర్పలేమె. కవిజ.
౧. ౧౩. ఆము. ౧. ౬౬.

కుసుమము. సం. వి. అ. పుం. న. ౧. పువ్వు. ౨. స్త్రీరజస్సు. ౩. ఫలము, పండు. ౪. నేత్రరోగవిశేషము, కంటిలో వేయుపూవు. (శే. ని.)

కుసుమాంజనము. సం. వి. అ. న. ఇత్తడిమలము నుండి తీయఁబడి పుష్పాకారముగనుండుకాటుక.

కుసుమాకరము. సం. వి. అ. పుం. ౧. తోఁట. ౨. పూగుత్తి. ౩. వసంతర్తువు.

కుసుమాగమము. సం. వి. అ. పుం. వసంతర్తువు, ఆమని.

కుసుమాధిపము. సం. వి. అ. పుం. చంపకము, సంపెఁగ.

కుసుమాలుఁడు. సం. వి. అ. పుం. దొంగ. (కల్ప)

కుసుమాస్త్రుఁడు. సం. వి. అ. పుం. మన్మథుఁడు, పూవిలుతుఁడు.

(ఇట్లే: కుసుమాయుధుఁడు, కుసుమబాణుఁడు, కుసుమశరుఁడు, మొ.)

కుసుమించు. సం. అ. క్రి. పుష్పించు. (బ్రౌ.)

కుసుమితము. సం. విశే. (అ. ఆ. అ.) జాతకుసుమము, పువ్వులు పూచినది.

కుసుమేషువు. సం. వి. ఉ. పుం. మన్మథుఁడు, పుష్పబాణుఁడు.

కుసురుకొను. అ. క్రి. (త. కుసూర్=ఉపేక్ష, అలక్ష్యము.) ఉపేక్ష వహించు?

వ. అని తఱిమి యడుగుచున్న రతిముఖవికారం
బు గని మనసిజుండు మనంబునం గుసుకొ
నుచుఁ జిఱునవ్వు నవ్వుచు నిట్లనియె. కు. సం.
౪. ౪౧౪.

కుసులు=కుసిలించు. అ. క్రి. అతృప్తిచే ఖేదపడు, మనోవ్యాకులత నొందు. (శ. ర, బ్రౌ.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

జ: కుసిలించు, కుసిలింత.

కుసుల్లు. వి.బ. దండకడియములు, స్త్రీభుజాలంకారములు. (ప్రా.)

సీ. అలికభాగమునఁ జింతాకువెడల్పుగఁ బూసఁగించుకొన్నవిభూతిరేఖ, సందిట నిరువంక నొందుపైఁడికుసుళ్ల నందంబు నొందురుద్రాక్షపూస. గీ. అమర జంగము రాలయ్యె నఖిలపల్లవావశీకృతసమ్మోహ యలయశోద. శుక. ౨. ౩౨.

కుసువు. సం. వి. ఊ. పుం. గండూపదము, ఎఱ్ఱ, వానపాము.

కుసూలము. సం. వి. అ. పుం. ధాన్యముపోసెడు గాదె; పాణక, ము.

కుసృతి. సం. విశే. (ఇ) దుర్వృత్తి కలవాఁడు, చెడ్డనడవడి గలవాఁడు. వి. ఇ. స్త్రీ. ౧. చెడ్డనడవడి, శాఠ్యము. ౨. ఇంద్రజాలము. (కల్ప)

కుస్టు. కుష్ఠరోగము.

సీ. ... కుష్ఠ,ములు మనఁ గుస్టనఁ బులు మన విలసిల్లు...ఆం.భా. ౨.౧౨౮.(ప్రాఁతప్రతిపా)

కుస్తరించు. స. క్రి. ౧. లాలించు, బుజ్జగించు.

గీ. సహ్యకన్యాతటోద్యాన చందనద్రు,కుంజముల నీలకుంతలఁ గుస్తరించి, కంతుసామ్రాజ్య మేలించి...ఆము. ౬. ౧౩౫.

వ. ... కంఠంబుఁ జఱచి మొగంబు దుడిచి ప్రస్తుతులఁ గుస్తరించి...మనుచ. ౪. ౧౧౫.

౨. ఊఱడించు, అనునయించు, ఓదార్చు.

గీ. కూఁతు నొండొకచందానఁ గుస్తరించి, యార్తి వారించి... వేం. పంచ. ౪. ౩౩౩.

గీ. పారలి యేడ్చుచు నుండ నబ్బోటు లేల,కస్తిపడెదమ్మ యని యెత్తి కుస్తరింప. సారంగ. ౩. ౪౨. రం.రా. ఉ. ౧౩౨పా. ౭ పం.

౩. శాంతిపఱుచు.

ఉ. ఇంచుక ప్రొద్దుపోకడప నెవ్వరితో నుబుసేమి చెప్పుదుం, బంచశరవ్యథం దలఁకుభావము నేగతిఁ గుస్తరింతు...విక్ర. ౬. ౩౮.

౪. సమాధానపఱుచు,ఒప్పించు.

గీ. సమ్మదంబున వసుమంతుఁ దుమ్మరించి, కూర్మిబంధుల నందఱఁ గుస్తరించి, గోలయుఁ బతివ్రతాధర్మశీల యనుచుఁ, బ్రాణపద మైన యిల్లాలిపజ్జఁ జేరి. శుక. ౧. ౯౮.

ఆ. దానిఁ బట్టఁ బూనుకొజిబీజు గనుఁగొని,సాని నిట్లు సేయఁ జనదు నాకుఁ, గూర్మి మీఱ మీరు కుస్తరించిటు తోడి, తెచ్చి కూర్పవలయు నిచ్చలముగ. చంద్ర. వి. ౩. ౩౨.

౫. (లాలనార్థము) చఱచు, చేతితో తట్టు.

చ. కనఁదగు తెల్లమానికపుఁగప్పుల నొప్పెడుచప్పరాలలోఁ,దనపాడ వైనసిడఁ గని తాళకయేనుఁ గటంచుఁ గొమ్ములన్, జెనకఁగ వచ్చి కోటపయిఁ జేసినముత్తెపుసింగపుంగమిన్, గనుఁగొని తాలు వేల్పుదొరగారలఁ డొదలఁ గుస్తరింపఁగన్. యయా. ౧. ౭౭. (శ. ర. పా.)

గీ. మస్తకము దువ్వి పలుమాఱుఁ గుస్తరించి,సమరసముఁ జూపి మెల్లనె సముతుపఱచి, వాగె బిగియించి తమ్మినూల్ వాగె సడలి,పన్నె సోఁకిన ముందఱఁ బఱవ దయ్యె. చంద్రా. ౩. ౬౬.

౬. సేవించు.

గీ. కోటిపల్లీశు కోమలాంఘ్రులకు మ్రొక్కి, కుండలాముఖతీర్థంబుఁ గుస్తరించి, భీమమండలి దాపలఁ బెట్టుకొనుచు, గౌతమీగంగలవణాబ్ధిఁ గౌఁగిలించె. భీమ. ౧. ౨౧.

౭. తాల్చు.

రగడ. కుటిలాలకములమీఁదఁ జిన్నిపువుఁ గుస్తరించు నచ్చుగ మణికర్ణిక. కాశీ. ౬. ౧౨౬.

సీ. సీమంతపథమునఁ జేర్చుకక్క సవరించి కుచలపైఁ జిన్నిపూ గుస్తరించి. కాశీ. ౭. ౧౪౭.

౮. ఆచ్ఛాదనముచేయు, కప్పు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ.హురుముంజినుత్యాలయొరగుపాగ మెఱుంగు నొసలిబిత్తరిబొట్టు ముసుఁగు వేయ, జాతినీల పుఁదాళిచాకచక్యప్రభల్ కస్తూరి నెఱిపూఁతఁ గుస్తరింప. సారంగ. ౧. ౭౯.

౯. ఉల్లాసపెట్టు, సంతోషపెట్టు. (చూ. కుస్తరింపు.)

౧౦. ఆజ్ఞాపించు.

సీ. బిరుదువస్త్రాదులఁ జేర్వ్యర నాడాడ ముస్తాదుగా నిల్వఁ గుస్తరించి. రంగా. ౨.౧౯౮.

జ: కుస్తరింపు.

కుస్తరింపు. వి.(√కుస్తరిఁచే.)ఉల్లాసము.

ఉ.మారునిమాయపంపు దినమానము మేల్ సడలింపు జారిణీ,జారులకుస్తరింపు జలజంబులకుం జలవంపు...కనఁగాఁదగెఁ జీకటిగుంపు పెంపుగాన్. ల. వి. ౪. ౪౧.

కుస్తుంబరి. సం.వి.ఈ.స్త్రీ.ధాన్యాకము,కొత్తిమిరికీ

కుస్తుంబురువు. సం. వి. ఉ. న=కుస్తుంబరి.

కుస్తుభుఁడు. సం. వి. అ. పుం. ౧.విష్ణువు. ౨.సముద్రుఁడు.

కుహ. సం.వి. ఆ. స్త్రీ. కటుకరోహిణికీ.

కుహకజీవి. సం. విణ. (న్.నీ.న్) మాయాజీవి.

కుహకము. సం. వి. అ. న-ఆశ్చర్యమును కలిగించునది-౧. ఇంద్రజాలము, మాయ. ౨. వంచన, మోసము.

కుహకస్వనము. సం.వి.అ.పుం-ఆశ్చర్యకర మగు ధ్వని కలది-కుక్కుటము, కోడి.

(ఇట్లే: కుహకస్వరము.)

కుహకుఁడు. సం. విణ. (అ.ఆ.అ.) ౧. ఇంద్రజాలికుఁడు. ౨. వంచకుఁడు, మాయకాఁడు.(వాచ.)

కుహన. సం.వి.ఆ.స్త్రీ. కపటచర్య,దంభచర్య. (దంభముచే కావించుధ్యానమానాది.)

కుహనము. సం.విణ.(అ.ఆ.అ.) ౧. ఈర్ష్య గలది. ౨. మాయ గలది, వంచకము. వి. అ. పుం. ౧. ఎలుక. ౨. వల్మీకము, పుట్ట. న. ౧. ఒకరకముమట్టికుండ. ౨.కాచభాజనము, గాజుపాత్ర.(మే. ని.) ౩. మాయ.

కుహరము. సం. వి. అ. న. ౧. రంధ్రము, బెజ్జము. ౨. గుహ. ౩. కోటరము, తొఱ్ఱ. ౪. కంఠము, గళము. ౫. కంఠధ్వని, ఎలుఁగు. ౬. చెవి. ౭. సామీప్యము. (కల్ప.)

కుహరితము. సం. వి. అ. న. ౧. శబ్దము. ౨. పికాలాపము, కోయిలకూఁత. ౩. రతికూజితము.

కుహళి. సం. వి. ఇ. పుం. ౧. పూగపుష్పిక, వివాహాదులందు ఈయఁబడుతాంబూలము, మొ.(విల్యమ్సు)

కుహోళ. సం. వి. ఆ. స్త్రీ. కాహళి, బాకా.

శ్లో. కాహళీ తు కుహోళా స్యాత్. అ. పా. ప్ర. నాట్య. (శ. ర.)

కుహికుహి. సం. వి. ఇ. పుం. కాసరోగులు దగ్గునపుడు పుట్టెడుధ్వనియొక్క అనుకరణము.

గీ. ఘూకరవములచాడ్పున ఘోరవృత్తిఁ, దనరు ఘనకాసకుహికుహిధ్వనులవలన, భావజుఁడు వెళ్లిపోయినపాడుమేడ, పగిదిఁ గాన్పించు ముదుసలిపడఁతి యొకతె. కళా. ౩.౮౩.

కుహుఁడు. సం. వి. అ. పుం. కుబేరుఁడు.

కుహువు. సం. వి. ఊ. స్త్రీ. ౧. చంద్రకళ కానరానియమావాస్య. ౨. కోకిలధ్వని. ౩. హిమవత్పర్వతజాతనదీవిశేషము.

కుహూకంఠము. సం. వి. అ.పుం-కుహూ అనెడి ధ్వని కంఠమునఁ గలది-కోకిల.

(ఇట్లే: కుహూముఖము, మొ)

కుహూలము. సం. వి. అ. న. సశల్యభూమిచ్ఛిద్రము, గసికలు నాటినగుంట. (వాచ)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కుహేళి. సం. వి. ఈ. స్త్రీ. దట్టమైనమంచు, మూడమంచు.

కూ

కూ=కూయి.

(మొఱ్ఱి)

ఆ. అకట యాఁడుకూయు నాలకూయును లాఁతి, వారకైన నరయ వలయు ననిన, నన్నుఁ గీచకుండు దన్నంగ నెట్టులు, సూడ నేర్చె ధర్మసూనుఁ డపుడు. భార. విరా. ౨. ౧౭౭.

జ: కూపెట్టు, కూయిడు.

కూఁక. వి. ౧. కూఁత.

ఉ. క్రొవ్వునఁ గూయుకోయిలలకూఁకలు శారికలాడుమాటలున్. శుక. చ. ౨. ౧౯. యయా. ౮. ౧౨.

౨. అఱపు, బొబ్బరింత.

గీ. తోఁక యల్లార్చి కేవునఁ గూఁకఁ బెట్టి, దోరణము డిగ్గి పోరికిఁ దొడరునెడల. అచ్చ. రా. సుం. ౧౦౭.

౩. ఆర్తధ్వని.

సీ. ఒకమూల డాఁగి మేదకుఃకూఁకలు విని కలఁగి పయ్యెద మేనిఁ గప్పువెలఁది. దశా. ౮. ౮౫.

(బ) చీవాట్లు. (చూ. కూఁకలువేయు.)

అరగూఁకపెట్టు=అర్ధక్రోశప్రమాణము.

గీ. ఇంక వణీశైలమునకు వైకంకమునకు, నడుమ బిల్వవనం బంత నిడుపు వెడలు, పునను గనుపట్టుఁ బంకజవనము దాని, చెట్టులకు నెల్ల నరగూఁకపెట్టు పొడుపు. వరాహ. ౧౦. ౧౨౬.

కూఁక(లు)పెట్టు=౧. అఱచు, బొబ్బపెట్టు.

క. ఆఁకట మలమలమాడుచుఁ, గూఁకలు వెట్టుచును బయటఁ గుపలయసురుల, జ్జాఁకల నుండఁగ నీకీ, వీఁకన్ భుజియింపఁ దగునె విప్రవరేణ్యా. శేష. ౧ ఆ. (శ. ర).

ఉ. ... దిశల్ వడఁ గూఁక వెట్టుచున్. రామా. ౬. ౧౦౯.

౨. కూయు.

క. సురగాలి యెదురు వీచెను, వఱ డొక్కటిఁ గూఁకవెట్టె వసుమతి వణఁకెన్, ఉరగంబులు పొడచూపెను, హరిణసమూహంబు త్రోవ కడ్డము దాఁటెన్. మై. ౨. ౩.

కూఁకలిడు=౧. కూయు.

గీ. తలిరుఁబోఁడుల డెందము ల్తల్లడిల్లఁ, గూఁకలిడుకొంచు నెంతయుఁ గొఱఁత లేక, యాగడంబునఁ బురి విచ్చి యాడెదేమి, యక్కటా నెమ్మి నీయాట యడవిఁ గలయ. నీలా. ౩. ౨౭.

౨. కేకలువేయు.

క. నాకొడుకును నాకోడలు, నేకతమునఁ బెనఁగఁ బాము నీతఁడు వైవం, గోక లెఱుంగక పాఱెనఁ, గూఁకలిడెన్ నీసుతుండు గుణమె గుణాఢ్యా. భాగ. ౧౦ పూ. ౩౨౫.

కూఁకలువేయు=౧. (పిలుచుటకు) కేకలు వేయు.

సీ. తెరువడ్డుకట్టంగ మరునికింకరులకుఁ గూఁకలు వేయునో కోకిలంబు. పి. శకుం. ౩. ౩౫.

౨. చీవాట్లుపెట్టు.

ఉదా: వానిని నేను కూఁకలువేయుదును లే.

జ: కూఁకరించు, కూఁకవేటు.

కూఁకటి=కుంకటి. వి. (సం. కూటకః) ౧. శిఖ, జుట్టు.

ఆ. వాఁడి యైనకత్తివాతియమ్మునఁ గొని, పగతు శిరము చెక్కు లెగయ గొఱిగి, నరుల కెల్లఁ జూడ నవ్వగునట్లు గాఁ, గలయ నైదుగూఁకటుల నొనర్చె. భార. ఆర. ౬. ౨౫౦. (చూ. సం. భార. ఆర. ౨౭౩. ౧౦, ౧౯.)

ఉ. ముద్దులమాటలున్ జిఱుతమోమున నున్నని లేఁతచెక్కులున్, గొద్దిగ నున్నవెన్నడుముఁ గూఁకటి కందక ఫాలపట్టికన్, విద్దెము నేయుముంగురులు విప్పగు నెప్పలగొప్పకన్నులున్, బ్రొద్దొకవింతయై యమరెఁ బుష్పసుగంధికి బాల్యవేళలన్. అని. ౨. ౨౧.

౨. నెమలిజుట్టు, చూడ.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. పురి యనఁ బింఛంబు మెఱయు జుట్టు సిక
మంచు సిగ కూఁక టన నుల్లసిలు శిఖ. ఆం.
భా. ౨. ౯౬.

౩. జుట్టువెండ్రుకలు, శిరోజములు.

సీ. జడలయల్లిక యూడ్చి సంపెంగనూనియఁ
బిన్నకూఁకట్ల జొబ్బిలఁగ నంటి. హర. ౨.
౧౦౮.

౪. కాకపక్షము, జుల్పా.

సీ. ఉదకబిందుకలాప ముట్టియుట్టిపడంగఁ గ
ర మొప్పుముద్దుకూఁకట్లతోడ. కాశీ. ౪.
౬౯.

శ్లో. లోయార్ద్రికాకపక్షాగ్రమ్. సం. కాశీ.

సీ. కూఁకటి యనఁ జిప్పకూఁకటి యనఁ గాక
పక్షంబు...ఆం. భా. ౨. ౧౪౫.

౫. కూఁకటివేరు, తల్లి వేరు.

ఉ. ఇత్తరళాక్షి మేనిజిగి యేలిక మేలిక దానిపైఁ
డి కీ, గుత్తపుగుబ్బలాఁడిజడ కూఁకటి చీఁక
టిమూలదుంప కీ, పుత్తడిబొమ్మకన్నుఁగవ
పోలిక వాలికగండుమీల కీ, బిత్తరిముద్దునె
మ్మొగము పిన్నమ పున్నమచందమామకున్.
విజ. వి. ౨. ౧౦౭.

౬. ప్రధానము. (చూ. కూఁకటివేరు.)

కూఁకటిప్రాయము = పిల్లజుట్టువయసు, లేఁబ్రాయము.

క. ఈరీతి మనిరి క్రమమున, నారఘుకులతిలకు
లనుదినాభ్యుదయతనూ, చారిమఁ గూఁకటి
ప్రాయము, వా రై గురుమాతృభక్తివశమాన
సులై. రామా. ౩. ౧౪౮.

కూఁకటిరత్నము=చూడామణి, తలమానికము.

ఉ. చీఁకటికానచిచ్చు భవుచేలకుసుంభము తూ
ర్పుఁగొండకున్, గూఁకటిరత్నమబ్జరమకూరి
మిపంట చకోరరాజిపే, రాఁకటిమంట శో
ణకిరణావళిగంట రథాంగకేళికిన్, దేఁకువ
పెంట మింటఁ జనుదెంచె దినేంద్రుఁడు
కాలఘంటయై. కాశీ. ౪. ౯౮.

కూఁకటివేళ్లతోఁ బెఱుకు=నిర్మూలము చేయు.

ఉ. కాఁక నెదిర్చి సంగరముఖంబున హెచ్చిన
రాజవంశముం, గూఁకటివేళ్లతోఁ బెఱికి...
జై. భా. ౧. ౬౪.

కూఁకటుల్ గొలిచి చేయుట=జుట్లు(=తలలు)కొలిచి పెండ్లిచేయుట, వధూవరులు ఈడుజోడుగా నుండునట్లు చూచి పెండ్లి సేయుట.

ఉ. ...కమనీయకౌతుక, శ్రీవిధిఁ గూఁకటుల్
గొలిచి చేసినకూరిమిసోమిదమ్మ సౌ, ఖ్యావ
హ యై భజింప...మనుచ. ౧. ౫౩.

జ: కూఁకటికువ్వె, కూఁకటిమువ్వ, కూఁకటి
మూఁగ, కూఁకటివేరు.

కూఁకటికువ్వె. (శ. ర-కూఁకటిగువ్వ. బ్రా.) వి.
(√ కూఁకటి) ఒకానొకపక్షి.

సీ. కూకటికువ్వె కుటాకకక్కు...గీ. అనఁగ ని
ట్లని పక్షిభేదాఖ్యలలరు. ఆం.భా.౨. ౯౭.
(కూఁకటిగువ్వ-ప్రాఁతప్రతిపా.)

కూఁకటిమువ్వ. వి. (√కూఁకటి)ఒకానొకపక్షి,
ధూమ్యాటము.

సీ. ... ధూమ్యాట మెసఁగును గూఁకటిమువ్వ
నాఁ గూఁకటిమూఁగ యనఁగ. ఆం. భా.౨.
౯౧.

క. గువ్వలు కౌఁజులు కూఁకటి, మువ్వలు లావుక
లు కోళ్లు పూరేళ్లు మొదల్, క్రొవ్వినపులుఁ
గులగమి నో, ళ్లువ్విళ్లూరంగ నప్పు డుర్విన్
బ్రాలెన్. ఇందు. ౨. ౮౦.

కూఁకటిమూఁగ. వి.౧=కూఁకటిమువ్వ. ఆం.భా.
౨.౯౧. ౨. భరద్వాజపక్షి. ఆం.సం.తిర్య.౧౫.

కూఁకటివేరు. వి. (√ కూఁకటి) కుంకటివేరు, తల్లి
వేరు.

క. ... మోహముఁ బట్టి తునుమాడక యీ, పిల్లలఁ
దునుముట కూఁకటి, వేళ్లుండఁగ ముసిఁడికొ
నలు విఱుచుట గాదే. ప్రబోధ.౫.౩. పండి
తా. పర్వ. ౩౧౨ పా.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కూఁకరించు. స. క్రి. (√కూఁక) కూఁకలు వేయు, చీవాట్లు పెట్టు.

సీ... శేఁచి వారలఁ గూఁకరించి పోవు. సత్యభామాసాంత్వనము. ౪. ౫౮.

కూఁకవేటు. వి. (√కూఁక) ఒకజాతిపాము.

సీ. కూఁకవేటులు చిల్వగులియలు త్రాఁచులు పెరజులు గుఱ్ఱపుఁ బెరజులచటఁ. గీ. గలవు తక్కిన బెట్టిపోతులును ... ద్వా. ౮. ౯౮. (కూటబెట్టు-బ్రౌ. పా.)

కూఁకు=క్రుంకు. అ. క్రి. అస్తమించు.

సీ. ... కూఁకె నాఁ గనుపట్టుఁ గ్రుంకె ననుట. ఆం. భా. ౩. ౯౬.

ఆ. మూఁక గూడి ప్రొద్దు గూఁకుదాఁక. ష. చ. ౩. ౧౨౫. ఉ. హరివ. ౪. ౧౩.

కూఁకుడు=కుంకుడు. వి. (క. కూగటి.) కుంకుడు చెట్టు. (చి. ని.)

సీ. ... చీకిరేను కూఁకుడు నెమ్మి ప్రేంకణమ్ము. హంస. ౪. ౧౧.

కూఁత. వి. (√కూయు) ౧. అఱపు, కేఁక.

సీ. మొన్నఁ బారాశర్యముని కోట రాఁ గూఁత లెగయించి వెరవేఁకి యెత్తఁజేసె. కువల. ౨. ౮౦.

సీ. పాటఁ బాటిగఁ బాడి పరభృతమ్ముల రేఁచి కూఁతలు వేయించెఁ గొమ్మ యొకతె. చంద్రా. ౩. ౯౬.

౨. మొఱ, ఆర్తధ్వని.

వ...అట్లు కూఁత ముట్టి పట్టుకొని...కళా. ౩. ౧౫౩. (కూఁతముట్టి = కూఁతననుసరించి వచ్చి.)

గీ. మొఱ్ఱ యన మొఱ యనఁగ వాపోక యనఁగఁ, గూయి నాఁ గూఁత నాఁగ నాక్రోశ మొప్పు. ఆం. భా. ౧. ౧౧౫.

౩. ప్రలాపము, ప్రేలుడు.

చ. తలఁకక యోసి యేమిటికితల్ దల పెట్టినదాన విచ్చటం, దెలియము గాని 'ప్పు పెనఁద్రిమ్మరి కూఁతలదానవే కదా. కళా. ౫. ౫౦.

గీ. ఇచ్చినను నేమి వినయోక్తు లెఱుఁగవలయు, గడుసుఁగూఁతల సత్కీర్తి గలుగఁబోదు. వేణు. ౫౬.

పోటుకూఁత=వీరాలాపము.

క. అని పలుక మఱియు నాతఁడు, మన సీయక యున్నఁ జూచి మంచిది పతి చే, నిమఁడుని మించెద ననుఁ గనుఁ, గొనరా యని బోటి పోటుకూఁతలు వెట్టెన్. శుక. ౨. ౫౩౨.

సా: ఇతఁడు కూఁతకరణము గాని వ్రాఁతకరణము గాఁడు:- మాటల ప్రోగు గాని పనిచేయ లేఁడని భావము.

కూఁతలిడు=కూయు.

వ...దుంపదూండ్లు మెసవి విసువక కూఁతలిడు కొదమరాయంచలును... నీలా. ౩. ౧౦.

కూఁతలువెట్టు=కేఁకలు వేయు, అఱచు.

ఉ. బందులఁ బట్టి చోరకులు బాధ యొనర్పఁగ ధారణీసురుల్, గుంది సమస్తసంపదలు గోల్పడి కానలలోన నుండఁగాఁ, గొంద ఱెకింగి కట్టి వెసఁ గొట్టుచు భంగము లెల్లఁ జేయఁగాఁ, గొందల మంది యేడ్చుచును గూఁతలు వెట్టెద రాలకింపుఁడీ. వి. పు. ౨. ౧౩౦.

కూఁతకెదువు. వి. (√కూఁత) శంఖము. (శ. ర.)

కూఁతనేల. వి. (√కూఁత) కూఁతవేటుమేర, కోసునేల, క్రోశము.

సీ. ... కూఁతపట్టునేల యనంగఁ గూఁతనేల యనంగఁ గ్రోశము...ఆం. భా. ౨. ౯.

కూఁతపట్టు. వి. (√కూఁత.) కూఁతవేటుమేర. (శ. ర.)

కూఁతపట్టునేల. వి. (√కూఁత) కూఁతనేల, క్రోశము. ఆం. భా. ౨. ౯.

కూఁతవేటుమేర. వి. (√కూఁత)-కూఁతవేసినచో వినఁబడునంతదూరము-కోసుదూరము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. బ్రహ్మర్షు లధివసింపఁగఁ గోరుకొనుచోట వీటికోటకుఁ గూఁతవేటు మేర. గీ. విరివినగరు వినిర్మించె విశ్వకర్మ. కసు. ౨. ౮.

ఇట్లే: కూఁతవేటుదూరము.

సీ. విను మిచ్చటికిఁ గూఁతవేటుదూరంబునఁ గల దొక్క హ్రదము నిర్మలజలంబు. హరిశ్చ. ౩. ౬౫.

కూఁతు=కూఁతురు. వి. (ఈశబ్దమునకు మొదట 'ఆఁడుశిశువు' అనునర్థమే యుండి కాలక్రమమున 'పుత్రిక' అనులాక్షణికార్థము కలిగినట్లు కనఁబడుచున్నది. ఇట్లే 'కొడుకు' శబ్దమునకు మొదట 'బాలుఁడు' అనునర్థమే యుండి పిదప 'పుత్రుఁడు' అనులాక్షణికార్థము కలిగినట్లు కనఁబడుచున్నది. ఈరెండుశబ్దములకుఁ గలరెండర్థములును భట్టారకుని కవిత్వమందే కానవచ్చుచున్నవి. ఇటీవల వీనిలాక్షణికార్థములే ప్రచారములోనికి వచ్చినవి.) ౧. ఆఁడుశిశువు, బాలిక.

వ. అంత నేము శిష్యగణంబులతోడ ... చని యమ్మాలినీపులినతలంబున శకుంతరక్షితయైన కూఁతును... ఎత్తికొని వచ్చి శకుంతరక్షిత యగుటంజేసి శకుంతల యను నామం బిడి కరంబు గారవంబునఁ బెనిచితిమి. భార. ఆది. ౪. ౪౭.

౨. పుత్రిక, కొమార్తె.

సీ. పడసిరి పలువురఁ గొడుకులఁ గూఁతుల... భార. ఆది. ౩. ౫౧.

మ. వినుమీ మానవనాథుకూఁతునకు నువ్విళ్లూరు నీరాజనం,దనుఁడు...దశకు. ౪. ౪౩.

సీ...గంధర్వనాథులకూఁతులు...హరి. ఉ. ౪. ౧౪౯. ఆం. భా. ౨. ౧౧౧.

కూఁతురు=కూఁతు. చూ. (ప్రాచీనశాసనములు పెక్కింటిలో నీశబ్దము గురురేఫయుతముగా నున్నది.) వి. ఔ. ౧. ఆఁడుశిశువు, బాలిక. (చెలికత్తెలు సుగాత్రితో అనినమాటలు.)

ఆ. నలినవదన యెన్ని నాళ్లైనఁ జిన్నికూఁ,తురవుగావు నీవు తొడఁగి పతికిఁ, దగినసేవ సేయ కగునె...కళా. ౪. ౬౭.

౨. పుత్రిక, కొమార్తె.

సీ...పుత్రికాహ్వయ మొప్పఁ గూఁతు కొమారిత కూఁతు రనఁగ. ఆం. భా. ౨. ౧౧౧.

గీ. ఆతనూజుల కందఱు కనుజ యైల,తాంగి దుశ్శల యనుకూఁతు రమరఁ బుట్టె. భార. ఆది. ౫. ౧౦౮.

ఉ...నీ,కూఁతురి నీయఁ జూడఁ గలుగుం గద... పార్వ. ౫. ౭౨.

చ...ఇత్తు నీ,తనియనుజత్రయంబునకుఁ దక్కిన కూఁతురులన్ భవత్కృపన్. రామా. ౪. ౯౬. (చి. ని. పా.)

౨. స్త్రీ, ఆఁడుది.

ఆ.కొడుకుఁ గాంచు రాచకూఁతు రెద్దానికి,నట్టి పనికి నుచిత మైనసమయ,మొదవెఁ దడయుటింక నొప్పదు...భార. ఉద్యో. ౩. ౧౯౯.

సా: కూఁతుళ్లఁ గన్నమ్మకు కుర్చీపీఁటలు కొడుకులఁ గన్నమ్మకు గోడపంచలు.

పెండ్లికూఁతురు=వధువు, పెండ్లికొమార్తె.

మ...పెండ్లికూఁ,తురిఁ గావించిరి పేరటాండ్రు మహిభృత్పుత్రిన్ బ్రమోదంబునన్. కులశేఖరమాహాత్మ్యము. ౪ ఆ. (చి. ని.)

జ: కూఁతురుబుడమ.

కూఁతురు(రి)బుడమ. వి. (కూఁతురు+బుడమ) ఏలావాలుకము, నూఁగుదోసకీ.

సీ... తెలియంగఁ దగును నూదోస రేణుకలు కూఁతురుబుడమన. గీ. వాలుకమ్మని...ఆం. భా. ౨. ౬౧.

గీ. బొల్లిపూసరయును సోమవల్లి చేఁతి,పొట్ల బిల్వంబు కూఁతురిబుడమ పెసలు, గాఁచి గుడమున లేహ్యపాకముగఁ జేసి,ఘృతయుతం బైనఁ గాసలు క్రిందుపడును. చికి. (చి.ని.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కూకి(కీ). వి. ౧. పారావతము, పావురము.

గీ. కూకివగపల్కు వల్కు బెళ్కుచును గుల్కు,
నట్టె మెఱుఁ బ్రాలు సుఖపులాహరిని సోలు,
ముద్దులను బెట్టు దబ్బఱమోడి పెట్టు, నంత
మెల్లఁగ గడిదేరి యాయొయారి. మల్లుపు.
౪. ౯౨.

గీ. పరఁగు నొడ్డీలు కూకీలు పల్లటీలు, పావురాలు
ను బకదార్లు పావురములు, నాఁగఁ గలరవ
పక్షిబృందముల పేళ్లు. ఆం. సం. తిర్య. ౧౩. అ
హ. ౩. ౧౯. వేంక. తిర్య. ౯౭.

౨. పారావతవిశేషము.

క. మేలైనలకోరీ లొ, డ్డీలున్ ... బకదార్లును గూ,
కీలు ననెడు పేరులం దగినపార్వములన్. సా
రంగ. ౧. ౧౧౬.

సీ. పారావతంబగుఁ బావురాయి యనంగ ... త
ద్భేదములుగాను దనరుచుండును ... ఒడ్డీకూకి
బకదారిదూరబారు లనంగ ... ఆం. భా. ౨.
౭౯.

కూకీపల్కులు=మణితధ్వనులు, రతికూజితములు.

సీ. మణితవాచకము లై మనుఁ బావురాపల్కు
లనఁగఁ గూకీపల్కు లనఁగ ... ఆం. భా. ౨.
౧౭౦.

కూకు. వి. ఆమిక్ష, పాలవిఱుగు.

సీ. ... ఆమిక్షసంజ్ఞ యై యలరుఁ గూకు, పాలవి
ఱుగు నాఁగ ... ఆం. భా. ౨. ౧౬౨.

జ: కూకులువత్తులగు.

కూకుదుఁడు. సం. వి. అ. పుం. అలంకృతురాలగు కన్యను వరునకు సత్కారపూర్వకముగా దానము సేయువాఁడు.

కూకురుగుండఁగి= కూకురుగుండె. (శ. ర, బ్రౌ, చి. ని.)

కూకురుగుండె. వి. దాత్యూహము, పక్షివిశేషము.

సీ. దాత్యూహసంజ్ఞ యై తనరుఁ గూకురుగుండె
నాఁగ ... ఆం. భా. ౨. ౯౩.

కూకులువత్తులగు. అ. క్రి. (కూకులు + వత్తులు + అగు). తుత్తునియలగు; చెదరు.

ఉ. క్రమ్మి చతుష్ఖురిం జముదు కాలువ లై ప్రవ
హింప రోమపుం, గుమ్మెలఁ బార్శ్వభూజము
లు గూకులువత్తులుగా ముఖంబునన్, దుమ్ము
లు రేఁగ మై మఱచి దున్నుచు ముస్తలఁ దే
ల్చి కుంజముల్, గొమ్ములఁ జిమ్ముదాని నొక
ఘోరవరాహముఁ గాంచి యాత్మలోన్.
వేం. పంచ. ౨. ౧౦౫.

ఉ. కుంభిరదప్రహారములఁ గూకులు వత్తులునైన
మిన్ను ... వేం. పంచ. ౧. ౪౯. (చి. ని. పా.)

ద్వి. నెట్టన నిష్టలు నిలిపెడుబుషుల, గుట్టు లన్ని
యును గూకులువత్తు లయ్యె, నిట్టి దుర్దశ రాక
కేమికారణము. ప్రభులిం. ౧. ౩. ౨౦పా. ౨౦
పం.

క. చిలువదళవాయు లప్పుడు, తలబీకనకాయ లై
యథాయథ లై కూ, కులువత్తులు నై మొనక
ల, నిలువక శేషాహికడకు నెటి చెడి పా
ఱన్. జై. భా. ౬. ౧౦౨.

కూగు. వి. (క. కూగు=కూఁత) కూఁతవేటుదూరము, క్రోసు?

ద్వి. కూగెంట నొక్కొకకూటంబు గలదు, యో
గీంద్రసిద్ధనియుక్తంబు లవియు. పండితా.
పర్వ. ౩౭౪ పా.

కూచేము. వి. (క. కూచ.) ౧. గుంజ, స్తంభము.

సీ. గందంపుఁగూచముల్ పొందించి కుసువేళ్ల నల
వగాఁ గట్టినయట్టిమహిమ. రా. వి. ౩. ౭౧.

౨. కుసి, మంచము మున్నగువానిపట్టెయొక్క సన్ననిచివర, పట్టికాగ్రము.

సీ. పట్టె యంచనఁ దగుఁ బట్టిక కుసి కూచ మనఁ
బట్టికాగ్ర మై యలరుచుండు. ఆం. భా. ౨.
౧౬౪.

కూచము. సం. వి. అ. పుం. ౧. కుచము, స్తనము.
. (కల్ప)౨.హస్తి,ఏనుఁగు. (కే.ని.)

కూచి¹. విణ. (క. కూచి.) ౧. విరిసినది, వికసించినది.

గీ. నల్లప్రజపై సరగ దండు వెళ్లఁ దలఁచి, రాజు
వేయించు వెలిగుడారం బనంగఁ, దోఁచెఁ
బాండిమ ప్రాచిఁ దోడ్తోన యందుఁ, గువల
యదళమ్ము లప్పుడు గూచి యయ్యె. సారంగ.
౨. ౧౬౧.

౨=కూచీ.(హిం. కూచ్) దండ యాత్ర. (చూ. కూచిచేయు.)

జ: కూచిచేయు.

కూచి². విణ.(త.కూచ్చు) వాఁడియైనది,నిశితము.

ఉ. చూచుతటి న్మనోభవుఁడు చొచ్చి పరస్పర
వీక్షణంబు లన్,గూచి మెఱుంగుబల్చిలుకుఁ
గోలలపాలయి నొచ్చి యెందు నా,హా చన
లేనియానరవరాత్మజాలం జిగురాకుఁగత్తి చేఁ,
గాచుట లేక యప్డు నఱక న్దొడఁగె న్వడి నజ్జు
నజ్జుగన్. చంద్రా. ౨. ౧౩౯.

వి. వాఁడిమి,శౌర్యము.

శా. ఔనే తార సెబాసు మెచ్చ వలె నాహా నీ
గుణం బింకిటన్, వానిం జూచిన నీకు ని
న్నుఁ గనుఁగొన్న న్వానికిన్ శోకసం,ధా
నం బొందఁగఁ జేసినప్పుడు గదా నాకూచి
లేకున్నచో, నేనే రంభనె యచ్చరల్ వా
గడఁగా నీపేరువం బిల్వవే. కువల. ౫. ౪౭.

కూచి. సం.వి.ఈ.స్త్రీ.౧.కూచిక,తూలిక.(కౌముది)
౨.స్త్రీ. ౩. ఆఁడేనుఁగు. (కే.ని.)

కూచిక. సం.వి.ఆ.స్త్రీ.౧.తూలిక,చిత్తరువు వ్రాయు
వాగటు. ౨. తాళపుఁజెవి.

కూచి(చీ)చేయు. అ. క్రి. (√కూచి¹) దండువెడలు.

వ. ... అపు డుభయపార్శ్వవర్తులై బలసి కలసి
కొలిచి యున్నచంద్రాదుల విలోకించి పయ
నంబై రండు పొండని పంచి కూచిసేయ ని
యమించి యంతఃపురంబుఁ బ్రవేశించి ...
చంద్రా. ౩. ౫౨.

సీ. కూచిసేయింపఁగాఁ జూచె నందమొ యేల
వైదుష్యఁ డెఱుంగఁడే శార్ఙ్గలతిక, వెలిగుడా
రంబుల నిలిపె నందమొ యేల బాణుఁ డె
ఱుంగఁడే బంధురగద. చంద్ర. ౫. ౧౨౫.

శా. రాచక్రంబున మేలుబంతి యనఁగా రాజి
ల్లునారాజు కూ,చీచేయించి సమంచితాత్మ
బలవత్సేనాసమేతంబుగా. రంగా. ౨. ౫౯.

ఇట్లే:-కూచిగావించు.

గీ.:.కూచిగావింప...రా. వి. ౨. ౬౭

కూచిమతము. వి.సాతాని మతములలో నొకమతము. (బ్రా.)

సీ.తనది కూచిమతంబు తమ్ముఁడు బౌద్ధుండు సర్వే
శ్వరమతంబు షడ్ధునిది. వేణు. ౬౯.

కూచిమారము. వి. పోకిరితనము. (బ్రా)

ద్వి. కుటిలకుత్సితములు కూచిమారములు, మటు
మాయతనములు మందుమ్రాఁకులును, నటమ
టంబులును మున్నైనచెయ్దములు. ప్రభులిం.
౨. ౫౦ పా. ౭ పం.

కూచిమారుఁడు. సం. వి. అ. పుం. ౧. పురుషజాతులు నాల్గింటిలో నొకజాతివాఁడు.

సీ. మన సీక మందుల మాయల మరగించి కారిం
చు నాకూచిమారు నొల్ల. కు. సం. ౭. ౧౪౫.

౨. కామశాస్త్రగ్రంథకర్తలలో నొకఁడు.

మ. స్మరవాత్స్యాయనకూచిమారకృతశాస్త్రగ్రం
థసందర్భముల్, పరిశీలించినవాఁడ...నైష.
౨. ౫౬.

కూచీ=కూచి¹. (చూ. కూచిచేయు)

కూజనము. సం=కూజితము. (వై.ని.)

కూజము. సం. వి. అ. పుం=కూజితము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కూజా. వి.(హిం.కూజా) పాత్రవిశేషము. (శ.ర)

కూజితము. సం. వి. అ. న. అవ్యక్తధ్వని.

కూటకము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. కపటమైనది. ౨. కల్లయైనది, నిజముకానిది. వి. అ. పుం. ౧. మురయను గంధద్రవ్యము. ౨. కబరి, కొప్పు. న.౧. నాఁగటిదుంప,గొడగ,ఏఁడికోల లేని నాఁగలి. ౨. ఫాలము, కఱ్ఱు.

కూటకృత్తు. సం. విశే. (త్) ౧. కపటము పన్నువాఁడు, వంచకుఁడు. ౨. తప్పుపత్త్రము తప్పునాణెము లోనగు నవి కల్పించువాఁడు. వి.త్. పుం. ౧. కాయస్థుఁడు. ౨. శివుఁడు.

కూటఖడ్గము. సం.వి. అ. పుం. లోపలఖడ్గము గల కఱ్ఱ, కఱ్ఱకత్తి.

కూటజము. సం. వి. అ. పుం. కుటజము, కొండమల్లె.

కూటపాకలము. సం. వి. అ. పుం. ఏనుఁగులకు వచ్చెడి ఒకవిధ మగుజ్వరము.

శ్లో. అభిహన్తి హన్త కథమేష మాధవం,సుకుమారకాయ మనవగ్రహ స్స్మరః. అచిరేణ వైకృతవివర్త్తదారుణః, కలభం కఠోర ఇవ కూటపాకలః. మాలతీ. ౧. ౪౨.

కూటపాలకము, సం. వి. అ. పుం. కుమ్మరి ఆవము. (వాచ)

కూటపాలకుఁడు. సం.వి.అ.పుం. కుమ్మరి. (వాచ)

కూటపాశము. సం.=కూటబంధము.

కూటబంధము. సం. వి. అ. పుం. బోను;వల;గాలము.

కూటమానము. సం.వి.అ.పుం. ౧.తప్పుతూనిక; తప్పుకొలత. ౨. తప్పుమానము. (తప్పుతూనికత్రాయి,తప్పుమానిక, మొ.)

కూటమి. వి. (√ కూడు^{2}-క. కూట.త. కూటం.) ౧. కూడిక, చేరిక; స్నేహము, చెలిమి.

సీ. ఎలమిఁ బొల్పగుయూథికలకు సంతలకూటములకును మఱి విచ్చు మొగ్గ లొదవె. ఆము. ౪. ౧౨౩.

మ. ...ప్రకృతి నచ్ఛం బైనసన్మార్గి యె,న్నఁటికిన్ గూటమివంకవచ్చువికృతిన్ మన్నుండు గానేర్చునే.మనుచ.౩. ౨౪. దశా.౨.౧౫౫.

౨. స్త్రీపురుషులకలయిక, సంభోగము.

గీ.చంద్రముఖితోడికూటమి జన్మఫలము.విక్ర. ౩. ౪౭.

చ. సరివల పైనకూటమికి సాటిఁక లేదు గదా తలంపఁగన్. సారంగ. ౩. ౧౫౦.

గీ.కొఱలుఁ గవయుట కూడిక కూటమి కల,యిక యనన్ రతి...ఆం. భా. ౨. ౧౮౭.

కూటము. (రూ. కూటాము. అని శ. ర, బ్రౌ). వి. (√కూడు^{2}) ౧. చావడి.

క. ...భూభృ,త్తిలకము వచ్చెన్ హితనృప,కులకముతో భోజనంపుఁగూటంబునకున్. రా. వి. ౨. ౯౬.

క. చని యది వడ్డింపఁగ భో,జనకృత్యము దీర్చి యంత జలజాప్తుఁడు గ్రుం,కిన దానికన్నుసన్నం,గని కూటములో వసించెఁ గంకటిమీఁదన్. శుక. ౨. ౫౨౪.

౨. కొలువుకూటము, సభాభవనము.

క. అలుకుఁడు మృగమదమున ప్ర,గ్గులు పెట్టుఁడు గప్పురమునఁ గుంకుమమున గో,డలు పూయుఁడు మణిదామక,ములు గట్టుఁడు పెద్ద కూటమున సొంపారన్. భార. ఉద్యో. ౩. ౧౫౨.

౩. కూటమి, స్త్రీపురుషులకలయిక, సంగమము.

క. చని తత్కేళీగేహం,బున నొకమగనాలికూటమునకై కనుగూ,ర్కనియొక్కజాములోనిం,పునఁ బొదలుచు నుత్తరంపుమాలరమించెన్. శుక. ౩. ౬౧౨.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కూటము. సం. విణ. (అ. ఆ. అ) ౧. మిథ్యాభూతము, అసత్యము, కల్లయైనది; కృత్రిమమైనది. ౨. కపటము గలది. ౩. నిశ్చలము, చలింపనిది. ౪. నిందితము, తుచ్ఛము. ౫. కొమ్ములు విఱిగినది. (పసువు-కే.ని). వి. అ. పుం. న. ౧. కపటము, కైతవము. ౨. అసత్యము, బొంకు. ౩. దంభము, డాబు. ౪. మాయ, గారడము. ౫. పాపము. (కే.ని) ౬. పర్వతశృంగము, కొండకొమ్ము. ౭. (అన్నాదుల)ప్రోగు, రాశి. (ఉదా: అన్నకూటము, అభ్రకూటము, మృత్యుకూటము, మొ.) ౮. కత్తి, ఫాలము. (కే. ని). ౯. ఏళ్లు లోనగువానిని పట్టుయంత్రభేదము, బోను. ౧౦. పురద్వారము, గవను. ౧౧. దాగలి. ౧౨. సమ్మెట. ౧౩. ఆకాశము. (కే. ని.) ౧౪. ఒకవిధ మగు బాణము. ౧౫. అగ్రము, కొన. ౧౬. పుంజము, సమూహము. సం. భాగ. ౧౧. ౬౩. పుం. ౧. ఇల్లు. ౨. కాసెయులి.

కూటముత్యము. మి. వి. (కూటము+ముత్యము.) కృత్రిమమౌక్తికము, చేఁతముత్యము. (బ్రౌ-కూటిముత్యము. శ. ర.)

కూటయుద్ధము. సం. వి. అ. న. ౧. వినోదార్థము చేసెడియుద్ధము. ౨. అధర్మయుద్ధము.

కూటశాల్మలి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. ఇ. పుం. కృష్ణశాల్మలి, కొండబూరుగుఁ.

కూటసాక్షి. సం. వి. న్. పుం. తప్పుసాక్ష్యము చెప్పువాఁడు.

కూటస్థము. సం. విణ. (అ. ఆ. అ)-కూటమువలె నిర్వికారముగా నుండునది-ఎల్లకాలము పరిణామాదులు లేక యేకరూపముగా నుండునది. వి. అ. న. వ్యాఘ్రనఖ మనుగంధద్రవ్యము, పులిగోరుఁ.

కూటస్థుఁడు. సం. వి. అ. పుం. ౧-కూటమందు(=అగ్రమందు) ఉండువాఁడు - వంశమునకు మూలపురుషుఁడు. ౨-కూటమువలె నిర్వికారముగా నుండువాఁడు-పరమాత్మ.

కూటాఖ్యానము. సం. వి. అ. న. ౧. కల్పనాకథ. ౨. అసత్యము చెప్పుట.

కూటాగారము. సం. వి. అ. న. ౧. మేడమీఁది యిల్లు, చంద్రశాల. ౨. క్రీడాగృహము. ౩. కపటగృహము, కల్లయిల్లు. (వాచ.)

కూటాయువు(స్సు). సం. వి. స్. పుం. గుగ్గిలపుఁజెట్టు.

కూటార్థభాష. సం. వి. ఆ. స్త్రీ. కల్పనాకథ. (వాచ.)

కూటార్థము. సం. వి. అ. పుం. ౧. లోపల మఱియొక యర్థము గలిగియున్న బాహ్యార్థము. ౨. కల్పితార్థము.

కూటికుప్పలు. వి. బ. (√ కూడు^{1}) ధాన్యవిశేషము.

వ... ఏఱుమల్లెలు మునిమనోహరాలు వెండిగుండ్లు బొంతమడమలు కూటికుప్పలు కారుసంపెఁగలు ... ప్రబంధ. ౧౧౨.

కూటినీళ్లు. వి. బ. (√కూడు^{1}) పుల్లనీళ్లు, ఆరనాళకము. (శ. ర, బ్రౌ.)

కూటు. వి. ధాన్యము పోయుటకు వెంటితో నేర్పఱచినగాదె, పురి. (శ.ర.)

సీ. ... తగుఁ గుసూలాభిధ గాదె యనంగను గరిసె యనఁగఁ. గీ. దద్విశేషసమాఖ్యలు దనరుచుండుఁ, గొట్టు కూటు పాడక కుమి బొట్ట యనఁగ. ఆం. భా. ౨. ౨౪౦.

కూటువ. వి. (√కూడు^{2}-సం. కూటః) ౧. గుంపు; ప్రోగు, రాశి.

క. తోపలార కోదమజక్కవ, కవలార కడింది సోయగపుఁదుమ్మెదకూ, టువలార మీ రిపుడు మా, నవలారతనంబుఁ జూచినారే చెపుఁడా. అచ్చ. రా. ఆర. ౮౭.

క. తులువతొలువేల్పుకూటువ, బలితపుఁ బెన్నొగులుఁ జాలుపయ్యెరకుఁ దగఁ. నీలా. ౧. ౨౦.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ద్వి. గుగ్గులుతరువులకూటువ లరసి, యగ్గలంబుగ మహిషాక్షిసాధించి. పండితా. పురా. ౧౨౬ పా.

క. వీటీపాటీరాగరు, హాటకతాటంకమణిమయాభరణంబుల్, గూటువలుగ నిడియెద నిఁక, జోటీ మాటాడి ముద్దు చూపంగదవే. రసిక. 3. ౭౦.

౨. సాంగత్యము, కూటమి.

(వెన్నెల) వ. ... చుంబనం బిడఁబోయి కెంగేల నదరంట వాటువడుకాముకులవెలవెలపాటుకూటువం గోటికిఁ బడగ లెత్తి...మనుచ. 3. ౨౭.

కూటువలుగొను, కూటువలుగూడు = గుంపులుగూడు.

క. వీటఁ గలచేడె లెల్లను, హాటకమణిఘటితతుంగహర్మ్యాగ్రములం, గూటువలుగొనుచుఁ జూచిరి, పాటించి విశాలవక్షుఁ బద్మదళాక్షున్. భాగ. ౧౦ పూ. ౧౨౪౭.

మ. ...క్ష్మాదేవతాముఖ్యు లె,ల్లను మోదంబున నవ్యధూవరుల మ్రోలం గూటువల్గూడి డా,కొని సర్వే మునయస్సురా గ్రహయుతాః కుర్వంతు వామ్మంగళ,మ్మని లగ్నాష్టకము ల్పఠించిరి...రసిక. ౬. ౧౯౭.

కూటువమూఁక. వి. (కూటువ + మూఁక) ప్రోత్సాహపఱచి యక్కడక్కడ వెదకి తెచ్చినపిఱికిబలము.

చ. అడవులఁ గొండలం బడి మహాపద యూ పఱిచన్నవారి ని,ప్పుడు గొనివచ్చి గృష్ణుఁ డొకప్రోవుగఁ గూటువమూఁకఁ గూర్చినం, బొడుతురె పాండునందనులు భూవర యేటికి నింతభీతి...భార. ఉద్యో. ౨. ౨౦౭.

ద్వి. కూటువమూఁకలు పాటి యై కూడఁ, జాటించి తెచ్చినసభలును సభలె. పండితా. వాద. ౧౮౬ పా.

కూటువసరులు. వి. బ. (√కూటువ) ఒకవిధమగుహారము.

ద్వి. కాటుక చెదరి కన్గవనీరు జాఱఁ, గూటువసరులఁ జిక్కువడ హారములు, జమిలిముత్యపుబొట్టు సరి దూలి చెదర. పద్మ. 3. ౨౧. (ప్రౌ)

కూటువు=కూటువ.

(గుంపు.)

సీ. చవులతోఁ జెంగావపువులతో నసుఁబుట్టువులతోఁ జిలుకకూటువులతోడ. అచ్చ. రా. ఆర. ౨౬.

(స్త్రీపురుషులసాంగత్యము)

కళాశాస్త్రము. ౧. ౯.

కూడ. అవ్య. ద్రు. (కూడుధాతువుయొక్క యుషన్నాద్యర్థకరూపము-త. కూడ. క. కూడె.) ౧. సహార్థకము.

క. భీమునిఁ దత్సోదరులను, భూమీశ్వర యిపుడ పట్టి పారిపుచ్చెద ను,ద్దామత మ్రింగెదఁ గృష్ణుని,తో మిత్రగణంబుతో సుతులతోఁ గూడన్. భార. ద్రో. ౫. ౨౧౦. ఆం. ప్రా. 3. ౮౦.

౨. సముచ్చయార్థకము.

గీ. తారకాధీశ్వరుండుఁ జింతామణియును, గూడ దుగ్ధాంబునిధిలోనఁ గూలుఁగాక. హర. ౬. ౨౪.

క. మదిరాక్షీ యేతత్కథ, కోదవ యగుటలేగనుకడమ గూడఁ బలికెద, స్మదమున విని హష్టని...శుక. ౧. ౨3౭.

3. సైతము, ఏనియు, ఐనను.

(క) అపకర్షమునకు.

ఉదా: ఉండ నిల్లు కూడ లేదు. వారు త్రాగుటకు మంచినీళ్లు కూడ నీయరు.

(చ) ఉత్కర్షమునకు.

ఉదా: వాఁడు రాజును గూడ ధిక్కరించిన

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

టలాడును. జ్ఞానులు స్వర్గభోగమును గూడ లెక్క సేయరు.

కూడఁబడు. అ. క్రి. (కూడన్ + పడు-స్వార్థమున) ౧. కూడు, చేరు.

క. అభిమన్యువివాహమునకుఁ, బ్రభువర్గం బెల్లఁ గూడఁబడి యుండఁగ నా,సభ నీకై యేఁ బలికితి...భార. ఉద్యో. ౧. ౮౯.

క. ఇత్తెఱఁగున సభలోపలఁ, తత్తఱమునఁ గూడఁబడినదర్పితసామం, తోత్తములలో నవిపదుఁడు,మత్తద్విపలీల మనసు మండ నిటు లనున్. ఉ. హరి. ౫. ౨౯౬.

౨. ముడుఁగఁబాఱు, ముడుఁగు.

గీ. కొన్ని దేశంబు లీఁదచేఁ గూడఁబడియె. కాశీ. ౧. ౧౩౮.

౩. స్వస్థమగు, కుదురుపడు.

వ...తండ్రి యాదాదిమాటకుం జెవి యొగ్గి చెదరినచిత్తంబు కూడంబడ నచ్చెరువడి యుపలక్షించుచు నుండె...దశకు. ౩. ౫౨.

కూడఁబాఱు. అ. క్రి. (కూడన్ + పాఱు-స్వార్థమున) కలిసికొను, ఏకమగు.

ఆ. వారు సంభ్రమించి వడిఁ గాలుదివియలు, గొనుచు నులివు మిగులఁ గూడఁబాఱె,నృత్తశాలఁ జొచ్చిరి... భార. విరా. ౩. ౪. (ప్రాఁత ప్రతి. చి. ని. పా.) ఉద్యో. ౧. ౧౪౨.

కూడఁబెట్టు. స. క్రి. (కూడన్ + పెట్టు-త.కూట్టివై.) ౧. సమావేశము చేయు, ఒకచోఁగూర్చు.

చ. అని తనవంగడం బగుధరాధిపమంత్రిపదాతివర్గముం,బనివడి కూడఁబెట్టి...ఉ. హరి. ౩. ౫.

సీ...పజలు, మిడుక నవ్వెంద్రుకయడుగులదొరయెల్లనాడెంపుఁబాఱులఁ గూడఁబెట్టె.అచ్చ. రా. బాల. ౫౪.

౨. నిలువచేయు.

క. కట్టక కుడువక యొరులకుఁ, బెట్టక తమతండ్రి గూడఁబెట్టినసిరి...విక్ర. ౨. ౧౬౩.

ద్వి...కొలుచులు గూడఁబెట్టు...అ. మ.క. ౧. ౯ పా. ౧౨ పం.

సీ...కుశపవిత్రంబులు గూడఁబెట్టు. హర. ౩. ౩౬.

౩. సంధానము చేయు, కలుపు, తార్చు.

(వేశ్యామాతృవర్ణనము)వ...తగవు గోరియుంబోలెఁ గూడఁబెట్టుచు...కవిక. ౪. ౧౧౩.

కూడముట్టు. స. క్రి. (√కూడు²)-తఱిమి-కలిసికొను.

ఆ. ఆత్మజవము నచ్చి హరిణంబు డిగి భీతిఁ, బాఱఁ గాళ్లు రాక పవనుఁ డసుర, లెగిచి కూడముట్టనెకిరింతయుఱినోరి,గఱిక దిగిచి నోరఁ గఱచుకొనియె. కవిక. ౨. ౧౨౦.

వ. ... హేమాంగదుండు చనినజాడ యరసి యతిత్వరితగతిం జని కూడముట్టిన నాభీలంబైన యాకలకలం బాలించి...విక్ర. ౬. ౮౯.

కూడలి. వి. (త. కూట్టల్. క.కూడల్.) ౧. నద్యాదులు కలసినచోటు.

సీ. కయ్య కాలువ యనఁ గనుపట్టుఁ గుల్య కూడలి యన సంభేద మలరుచుండు. ఆం.భా. ౧. ౧౬౪.

ద్వి. వినియె నంతయు నట సనియెఁ గూడలికిఁ, గనియె సద్గురువు సంగయదేవు నచట. బస. పు. ౮. ౯౮౩ పం,౧.౬౨౨,౫౯౧ పం.

౨. ఎల్ల, అవధి.(చూ. కూడలిజాయి.)

జ: కూడలిజాయి, కూడలివాయి.

కూడలిజాయి. వి.(కూడలి+జాయి)ఎల్లజాయి, సరిహద్దుజాయి. (శ.ర.)

కూడలివాయి. వి. (కూడలి+వాయి)రెండుపంచలు కలిసినమూలయం దేర్పఱచిననీటిదారి. (శ. ర.)

కూడిక. వి.(√కూడు²-త.కూడుతై) కూడుట.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

(పొందిక.)

క. ...మారెటె,పండులసోయగను జక్కవలకూడిక ... వెలఁదిగుబ్బల కడఁగున్. నీలా. ౨. ౨౪.

(రతి, సంభోగము.)

గీ. కొఱలుఁ గవయుట కూడిక కూటమి కల,యిక యసన్ రతి...ఆం.భా. ౨.౧౬౮.

కూడిమాడు. అ. క్రి. (√కూడు²) కలసి మెలసి యుండు, అనఁగి పెనఁగి యుండు.

గీ. ... మృగేంద్ర, పోతకంబులు నాలక్రేపులను గడుపుఁ,గట్టికొని కూడిమాడ నక్కజము చెంది. సి. శకుం. ౨. ౪౯.

చ. తలఁపఁగ రాజశేఖరుఁ డతండు తలోదరి సర్వమంగళా, కలితవు నీవు మీర లోకగాత్రము కైవడిఁ గూడిమాడుచున్, వెలఁగుట యొప్పుఁ గా కలుగఁ జెల్లునె నీకు...నరస. ౩. ౧౪౬.

సీ. తోడికన్నెలు దానుఁ గూడిమాడి చరించు సురపొన్ననీడలఁ జూచిచూచి...గీ. హృదయవీథిక నెట్లు భరించువాఁడ. రాజ. చ. ౨. ౩౫.

స. క్రి. రమించు, కూడు.

సీ. కలధన మెల్లఁ బోకడఁ బెట్టి సన్న్యాసి యై బిచ్చమెత్తనియగ్రజుండు. గీ. లేఁడు ధరలోన రతిసేనఁ గూడిమాడి, యున్న విటులందు...హంస. ౫. ౧౨౦.

కూడివచ్చు. అ. క్రి. (√కూడు²) లాభము కలుగు, కలిసివచ్చు.

ఉదా:- వాని కావ్యాపారములో నాలుగువేలు కూడివచ్చినవి.

కూడు¹. వి. జా. (√ కుడుచే-క. త. కూళు) అన్నము, తిండి.

గీ. కుడుచు నెడ వాని పెనువ్రేలు కూటిలోనఁ,దునిసిపడి యున్న...భార. ఆది. ౬. ౨౫౭.

క. సేరు పలలుండు గూడుం,జీరయు నిడి సాకతంబు సేసినఁ జాలున్. భార.విరా.౧.౨౧౯. ఆం. భా. ౨. ౨౫౬.

సా: కూటికి తక్కువ యైన కులమునకుఁ దక్కువయగునా? కానికూడు తిన్నను కడుపు నిండ లేదు.

కూటిపే(బీ)ద = తిండిలేనిది; తిండిలేనివాఁడు. (ఇది ‘పాలబీద’వంటిది.)

సీ. రతుల నేరుపులేని రామ జారయుఁ జోరకుమతి యానెలనాఁగ కూటిపేద. గీ. యైనమృగనేత్ర... రతి యొనర్పఁగఁ గొఱగాదు రసికులకును. వి. పు. ౪. ౨౨౦.

చ. పడమర పెట్టునయ్యుడుకుఁ బ్రాలన మొల్లక కూటిపేదలై, బడలిక నూడునచ్చిలువ వ్రగ్గములన్...ఆను. ౨. ౪౯.

క. అంతట మగనికి సన్నం, బింత యిడక పండినట్టి చెల్లను జారో,పాంతములఁ జేర్ప నాతఁడ,నంతవ్యథఁ గూటిబీద యై నెవ్వగలన్. శుక. ౩. ౩౫౫.

జ: కూటికుప్పలు, కూటినీళ్లు, కూడునీరు.

కూడు². అ. క్రి. (క.త.కూడు) ౧. గుమిగాఁజేరు, సంఘీభవించు.

వ. ... అక్కూడినపాషండషండంబు తలవంచుకొని పోయిన...ఆను. ౪. ౬౫.

౨. కలిసియుండు.

వ. ...దివ్యాభరణంబులతోడం గూడి పార్వతి సర్వలోకనయనోత్సవకర యయ్యె...హర. ౪. ౮౩.

౩. కలుగు, సంభవించు.

ఉ. అరసపాను లై గరిమ నచ్చటఁ ద్రిమ్మరుచున్నవారికిం, జేరవు రోగముల్ చెమట చెందదు మేనులఁ బూతిగంధమున్,ఘోరజరాదిదోషములుఁ గూడవు...వి.పు. ౩. ౩౦.

సీ. కుహనాకిటికి లక్ష్మికుచకుంభములమీఁదికుంకు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మంబున నుసుల్కొనఁగఁ గూడె. భీమ. ౧. ౩౪.

౪. సమకూడు, లభించు.

చ. బలము లపారముల్ ధరణిభర్తయుఁ బర్యటనంబువంక నాఁ,కలిఁగొనినాఁడు వేగిరమె కావలె భోజన మెట్లు కూడు... వరాహ. ౪. ౧౦౩.

౫. శక్యమగు, సాధ్యమగు.

గీ. వచ్చి యరరనిరోధంబువలనఁ జూచి, కాంతుచేష్ట యెఱింగి చేగడియ దివియఁ, గూడ దత్తఁగ రా దింకఁ గోరివచ్చు, చెనఁటిచుట్టాల చేత బజీత నగుదు. శుక. ౨. ౧౨౭.

మ....సహియింపం గూడునే యింద్రజి, ద్బలమవ్వీరుఁడు సచ్చె నీకు హిత మాపాదించు సౌమిత్రిచేన్. ఉ. రా. ౧. ౧౫౭.

౬. యుక్తమగు, తగు.

పద్మకము. కొడుకుపల్కు విని కూడదు నాక దురాత్ముఁడై, కడఁగి మీకు నపకారము సేసి ధరిత్రి వె,ల్వడఁగఁ బంచెఁ గడుఁ బాపమతిన్ ధృతరాష్ట్రుఁ డె,య్యెడల దుర్జనుల నేమఱి నమ్మఁగఁ బోలునే. భార. ఆది. ౬. ౨౨౭.

ఉ. రాజగృహంబుకంటె నభిరామముగా నిలుగట్టఁ గూడ,దు... భార. విరా. ౧. ౧౨౩.

క...కూడునె యిల్లాలి నన్నుఁ గొట్టం దిట్టన్. వేం. పంచ. ౪. ౪౨౯.

౭. చాలు, సమర్థమగు.

వ...గుట్టు చెడి యిట్టట్టు మెదలం గూడక తట్టిం బడినపులుఁగులగతిఁ గొట్టుమిట్టాడి ... కృష్ణ. ౩. ౩౭.

వ...నిప్పు ద్రొక్కినచందంబున మిట్టిపడి...ఇట్టట్టు తరలి పోఁ గూడక యావ ద్రావినవాని గతి నారటించుచున్న ...సారంగ. ౩. ౨౯.

౮. సంబంధించు.

ఉదా: అది నలుగురతోఁ గూడినపని గాని యొకనిపని గాదు. ఇది పెద్దవారితోఁ గూడినవ్యవహారము.

స. క్రి. ౧. పొందు, చెందు.

క. వాడక వ్రాలక తెవుళులఁ, గూడక తగ నల్లగెఱలు కొని నవకము లై, చూడఁగ భద్రము లగుచును, వీడెన్ సస్యంబు లిడుమ వీడెం బ్రజకున్. భాగ. ౧౦ పూ. ౭౫౭.

చ...నేఁడు నా,కురుకుల మెల్లఁ బావనతఁ గూడె నిజం బని కౌఁగిలించినన్. జై. భా. ౮. ౧౩౧. ఆం. భా. ౩. ౧౧౯.

౨. కలుపు, సంకలితము చేయు.

సీ. లఘువులక్రింది వెల్లను గూడి వెండియు నొక్కటి గలుపుక యుగ్గళింప. గీ. నైనసంఖ్య వృత్తము...అప్ప. ౪. ౧౪౯.

ఉదా: ఈమూఁడంకెలను కూడి మొత్తము చెప్పు.

స. క్రి. అ. క్రి. ౧. చేరు; కలియు.

గీ. త్రుంకఁ బాఱుసహస్రాంశుఁ గూడ లేక, వెనుకఁ జిక్కినజరదంశువితతి వోలె. నైష. ౨. ౪౦.

మ. మరువాలారుశరంబులం దొరఁగుకమ్మందేనెతోఁ గూడి య,య్యరవిందాక్షికిఁ బక్షిపుంగవగవీహైయంగవీనంబు ని,ర్భరహర్షంబు నొనర్చె మున్ను రుచిసౌరభ్యంబులం బిమ్మటన్,మురియం ద్రోయుచు నించె నెమ్మనమునన్ మూర్ఛాసముచ్ఛాయమున్. నైష. ౨. ౯౯.

౨. రమించు, సంభోగించు.

క...లోపాముద్రం, జూచి మునీంద్రుఁడు మన్మథ,గోచరుఁడై దానిఁ బ్రీతిఁ గూడఁగఁ దివిరెన్. భార. ఆర. ౨. ౩౩౧.

గీ. పిడుతలో నాయకుఁడు దాఁచిపెట్టినట్టి,మాడ లర్పించి వానితోఁ గూడి మెలఁగె. శుక. ౩. ౧౩౧.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

జ: కూటమి, కూటము, కూటువ, కూటువమూఁక, కూటువసరులు, కూటువు, కూడ, కూడఁబడు, కూడఁబాఱు, కూడఁబెట్టు, కూడముట్టు, కూడిక, కూడిమాడు, కూడివచ్చు, కూడుకొను, కూడుదల, కూరిచి, కూరిమి, కూరిమికత్తియ, కూరిమికాఁడు, కూరుచు, కూరుచుండఁబడు, కూరుచుండఁబెట్టు, కూరుచుండు, కూరుచుకొను, కూరుచుకోలు, కూరుపరి, కూరుపు, కూర్పించు.

కూడుకొ(డ్కొ)ను=కూడు.

స. క్రి. (కూడు, చేరు; స్నేహితునిగాఁ జేసికొను.)

వ...అనిలనందనుం డొక్క మడువున మధురశిశిరజలంబులఁ బానంబుసేసి యుల్లసిల్లి యాద్రుపదపుత్త్రుం గూడుకొనియె...భార.భీష్మ. ౨. ౩౮౩. ద్వా. ౧. ౧౬౬.

గీ...నిహీనులఁ గూడుకొంట,వ్యసనిరై యుంట చల ముంట వలదు పతికి.ఆము.౪.౨౫౨.

(రమించు)

ఆ. అతని కేమి కొఱఁత పతిహితంబునఁ బ్రాణ,

మిచ్చినాఁడు దివికి నేఁగినాఁడు, రమణుఁ

డగుచు నచట రంభాదిసతులఁ గూడ్కొన

కమున్న నన్నుఁగూడ ననుపు. ద్వా. ౧౧. ౧౫౧.

కూడుదల. వి. (√కూడు²-క. కూడుపలె. త.కూడుదల్.) లాఘము.

క. వేడు కలర భూదేవికిఁ, గ్రోడాకారంబుఁ

జూపి కులికెదుహరికిం, గ్రీడాచల మొప్పిన

చోఁ, గూడుదలయ గాదె యటకుఁ గొని

చో మ్మింకన్. వేం. మా. ౧. ౬౭.

కూడునీరు. వి. (√కూడు¹) గంజి.శుక.౩.౧౦౩.

కూడ్యము. సం=కుడ్యము.

కూణి. సం. విశ. (ఇ) కుణి, ఈచవోయినచేతులవాఁడు.

కూణిక. సం. వి. ఆ. స్త్రీ. వీణాదండ.(వై.ని.)

కూణితము. సం. విశ. (అ. ఆ. అ.) ౧. మూయఁబడినది. ౨. ముడువఁబడినది.

కూణితేక్షణము. సం. వి. అ.పుం-మూయఁబడిన కన్నులు గలది-శ్యేనము, డేగ.

కూదరుఁడు. సం.వి. అ. పుం-కుత్సితజన్మము గలవాఁడు-జాతివిశేషము. (ముట్టుత యగుబ్రాహ్మణస్త్రీకి మొదటిదినమున ఋషిసంగమమువలనఁ బుట్టినవాఁడు-కల్ప.)

కూద్దాలము. సం.వి.అ.పుం.కుద్దాలవృక్షము,కాంచనముశ్రీ.

కూన¹=కున్న. వి. (చూ.కొంచెము-సం. కుణకః.)

౧. పశుపక్ష్యాదుల శిశువు; శిశువు.

గీ. నిసు వనంగను బిల్ల నా నిసుఁ గనంగఁ, గూన

యనఁ గందు నాఁగను గొదమ యనఁగఁ, ది

ర్యగర్భకములుగాను దెలియవలయు, నాప

చారిక మన్యాఖ్య లౌట శర్వ. ఆం. భా. ౨. ౯౯.

ద్వి. ...పులులను వాని,కూనలకును జన్నుఁగుడిపెడులేళ్లు. ద్వి. హరిశ్చ. పూ. ౮౪౩ పం.

సీ. పందిపెంటికి నైదు పదియుఁ గూనల నిచ్చి... నీలా. ౧. ౧౧౧.

ద్వి. గట్టిగా భాగ్యంబు గలవధూమణికిఁ, బుట్టక

నా కేల పుట్టితి కూన. ద్వి. హరిశ్చ. ఉ. ౧౮౩౬ పం.

క. కూనలఁ గానలకుఁ బనుపుకొన నేరుతునే.

అచ్చ.రా. బాల. ౧౦౨.

క...తొలఁగిపోవ రాదా యెట కే,నో కూన...

కళా. ౩. ౭౬. వాసిష్ఠ. ౨. ౧౨౦.

విశ. చిన్నది, లేఁతది.

నెలకూన=బాలచంద్రుఁడు.

గీ. పగడ మిగురాకు నిలఁజట్టుఁ. బసఁటులఁ గరి,

కుంభములఁ దమ్మి నెల నెలకూనఁ గపుర,మ

బ్జముల మీల మొగులుఁ గాలాహిఁ బసిఁడి, సంపెఁగలఁ గూర్చి నలువ నిర్మింపఁబోలు. వసు. ౨. ౩౩.

లతకూన=౧. లేఁదీఁగ.

సీ. కనుఁగొంటి లతకూన నని డాయుఁ గాకున్న నభినవతరలతావాప్తిఁ దెలుపు. వసు. ౩. ౪౨. (మూఁడవయర్థమునకును నిదియే యుదాహరణము)

౨. తీఁగ.

గీ. తీఁగ తీఁగియ లతకూన తీఁగె యనఁగఁ, దనరు లత పేరు... సాం. ని. స్థా. ౫౭.

౩. కన్నె పడుచు.

జ: కూనగుంత, కూనరాగము, కూనలమ్మ, కూనలమ్మచీర.

కూన². వి. కంటిలో పెరుఁగుదుర్మాంసవిశేషము.

(వ్యవ) వానిరెండుకన్నులలోను కూనలు పెరిఁగినవి.

కూనగుంత. వి. (√ కూన¹) మీటమొదలు ఆనెడుపల్లము. (శ. ర.)

గీ. వ్రాను మీటుగ నెగయ గోమాయు వప్పు, డేకతాళ ప్రమాణ మ ల్లెగసి కూన, గుంతలోఁ బడి గ్రుడ్లు వెల్కుఱుక నాల్క, నడుము గఱచుక యఱచుచు బెడిసి మడిసె. హంస. ౧. ౧౯౩.

కూనరాగము. వి. (√కూన¹) లోలోపల మెల్లఁగా పాడుకొను రాగము.

(వ్యవ) కూనరాగము తీయలేనిమగవాఁడును కుడుములు వండలేనియాఁడుదియును ఉండరు.

కూనలమ్మ. వి. (కూన¹లు+అమ్మ=సంతతి నిచ్చుదేవత.) ఒకానొకగ్రామదేవత. (చూ. కూనలమ్మచీర.)

కూనలమ్మచీర. వి. (కూనలమ్మ+చీర) కూనలమ్మకు ఇష్టమైనచీర, గళ్లు గలఒకవిధముగుచీర.

గీ. ... కుఱుమాపుకూనలమ్మ, చీర కుడిపైఁటలో పలిసిస్తుఱవిక, యొసఁగఁ జరియించు నిట్టులయ్యెమ్మెలాఁడి. శుక. ౨. ౪౧౧.

ఇట్లే:- కూనలమ్మపటము.

సీ. క్రొత్తకమ్ములతోడి కూనలమ్మపటంబుఁ గటివిప్పగా రెండు కట్లు కట్టి. వైజ. ౩. ౧౦౦.

కూపకచ్ఛపము. సం=కూపకూర్మము.

కూపకము. సం.వి.అ. పుం. ౧. చెలమ. ౨. గుంత; పిఱుఁదిమీఁదిగుంత, కుకుందరము. (హేమ. ని.) ౩. తెరచాఁపకొయ్య. ౪. చితి, శవమును దహనము చేయుటకు పేర్చినకట్టెలప్రోగు. ౫. నూనెసిద్దె.

కూపకూర్మము. సం. వి. అ. పుం. ౧. నూతిలోని తాఁబేలు. ౨-నూతిలోని తాఁబేలు తా నుండు నూయి తప్ప ఇతరప్రపంచ మెఱుఁగనట్లు తా నుండుతావు తప్ప ఇతర ప్రపంచము నెఱుఁగనివాఁడు-అల్పవిషయాభిజ్ఞుఁడు. (వాచ.)

కూపమండూకము. సం.వి.అ.పుం. ౧.నూతిలోని కప్ప. ౨-నూతిలోని కప్ప తా నుండు నూయి తప్ప ఇతరప్రపంచ మెఱుఁగనట్లు తా నుండుతావు తప్ప ఇతరప్రపంచము నెఱుఁగనివాఁడు-అల్పవిషయాభిజ్ఞుఁడు.

కూపము. సం.వి. అ. పుం. ౧.నూయి. ౨. గుంట. ౩. గుణవృక్షకము, ఓడ తెరచాఁపకొయ్య. ౪. దానము చేయుటకు నలంకరించినకన్య, పెండ్లికూఁతురు. (కే. ని, వై. ని.)

కూపయంత్రఘటి. సం. వి. ఈ. స్త్రీ. గిరకకు సంబంధించిన చేఁద, కుండ, బొక్కెన, మొ.

కూపయంత్రఘటిక. సం. వి. ఆ. స్త్రీ=కూపయంత్రఘటి.

కూపయంత్రఘటికాన్యాయము. సం. వి. అ. పుం. న్యాయవిశేషము. (చూ. న్యాయము.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కూపయంత్రము. సం. వి. అ. న. నూతిగిరక ఏతము, మో.

కూపాం(గ)కము. సం. వి. అ. పుం. రోమాంచము, గగుఱు. (వాచ)

కూపా(వా)రము. సం. వి. అ. పుం. సముద్రము. (కల్ప.)

కూపి. సం. వి. ఈ. స్త్రీ. ౧.పాత్రవిశేషము,కుప్పె. (కల్ప.) ౨. అల్పకూపము. (శే. ని.)

కూపిక. సం. వి. ఆ. స్త్రీ. జలమధ్యస్థితశిల.(మే.ని.)

కూపెట్టు. అ. క్రి. (కూ + పెట్టు) ౧. (భయదుఃఖాదులచే) అఱచు.

క. లాపించె ధనదువదనముఁ, గూపెట్టఁగఁ గాలకంఠుకొడు కుత్తరవే, దీపాషాణాంచలమున ...కాశీ. ౭. ౯౦.

శా. కూపెట్టంగ మహీసుపర్వుల మెడల్ గోసెంబరస్త్రీరతిం, బ్రాపించెన్... నీపితామహుఁడు...వరాహ. ౨.౯౮.

౨. మొఱపెట్టు.

క...విపన్నుల్, కూపెట్టిన విని తీర్పుము... ఆము. ౪. ౨౦౪.

క. చుట్టాలకుఁ దెల్పుదు మదిఁ, దొట్టినకినుకం దలార్లతోఁ జెప్పుదుఁ గూ,పెట్టుదు దొరముందర నను, బట్టకు మని పఱవ నతఁడు బరువ గుభీతిన్. శుక. ౧. ౪౫౨.

స. క్రి. ౧. (బిగ్గరగా) పిలుచు.

క. తలుపు సడలింపు మనుచుం, గులభామను మాంత్రికుండు కూపెట్టినచోఁ,దలఁకెడివ్యాపారిమన,శ్చలనము పో వీఁపుఁ జఱచి సంభ్రమ మొదవన్. హంస. ౩. ౧౦౫.

౨. (స్తుత్యాదులు బిగ్గరగా) చేయు.

ఉ...పద్మజుఁ గూర్చి యేఁగి కూ,పెట్టిరి హస్తముల్ మొగిచి పెద్దయెలుంగునఁ దద్గుణస్తుతుల్. హర. ౩. ౧౧.

కూప్యము. సం. విణ. (అ. ఆ. అ.) నూతియందలిది; నూతిలో పుట్టినది. వి. అ. పుం. పాంసులవణము.

కూబరము. సం. విణ. (అ. ఆ. అ.) రమ్యము, సుందరము. వి. అ. పుం. న. ౧. యుగంధరము, నొగ. ౨. గంత్రి, కంబలావృతరథము. (వై. ని, శే.ని.)

కూబరి. సం. వి. న్. పుం. రథము; బండి. ఈ.స్త్రీ. కంబలావృతరథము. (హలా. ని.)

కూమము. సం. వి. అ. న. కొలను, సరస్సు.

కూయి=కుయి, కుయ్యి, కూ. వి. (√కూయు).౧. కూఁత, అఱపు.

ఉ. కూయఱఁ జంపి యేనుఁగులకొమ్ములు నెమ్ములు గొంచు...కు. సం. ౬.౬౯౨.(కూయఱ=కూఁత రాకుండునట్లు.)

౨. మొఱ, ఆర్తధ్వని.

గీ. మమ్ము రక్షింపు మని పలుమాఱుఁ గూయి, నాఁడుకూయి వీతెంచిన నానరవరుఁ, డోడకోడకుఁ డే నుండ నొకఁడు మిమ్ము, నకట యన్యాయవృత్తిమై నలఁపఁగలఁడె. మార్క. ౧. ౧౪౬. ఆం. భా. ౧. ౧౧౫.

౩. ఆర్తిసందేశము, భయవార్త.

వ... నేఁడు కౌరవులు పసులం బట్టిరని కూయి వచ్చిన...భార. విరా. ౪. ౨౭.

ఉ. ఇక్కడఁ గూయి చెప్పుటకు నెంతయు మారపుఁజొప్పు మార్చి పో,నిక్కడ వైప్రసట్టడవి యిక్కడఁ జేరువ నూరు పల్లె లే,దు... కాళ. ౪. ౬౬.

విణ. రక్షకము, కుయి.

చ. అసమున మీఁ దెఱుంగక మహాగ్రహవృత్తిఁ గడంగి చెచ్చెరం,బసులకుఁ గూయిగాఁ జనియెఁ బాపఁడు ... భార. విరా. ౫. ౨౩౪.

కూయివచ్చినవారు = ఆర్తిసందేశమును దెచ్చినవారు.

వ...అప్పుడుపాలపుంగవుం డెక్కడెక్కడయు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

..నియక్కూ యివచ్చినవారు తెరువువెట్టనతిత్వరితంబుగ నరిగె...హరి. పూ. ౭. ౨౯.

కూయిడు. అ. క్రి. (కూ + ఇడు)-భయదుఃఖాదులచే-అఱచు; మొఱపెట్టు.

క. ఆయెడ సఖు లొకఁ డొక్కఁడు, కూయిడి జతగూడ కెడసి గుసుకుపరువులం, బోయిరి చెంగటియూరుల, కాయూరవ్యూఁడు హిరణ్యుఁడ ట్లతిగతితోన్. హంస. ౪. ౨౨౨.

ఉ...జయ,శ్రీకమనీయ హా రఘువరేణ్య త్రిలోకశరణ్య నాయెడన్, నీకుఁ బరాకు సేయఁదగునే యని యాపికవాణి కూయిడన్. చం. రా. ౫. ౭౧.

ఉ. కూయిడఁ జొచ్చె మన్మథునకుం గలకంఠమదాళిదంపతుల్,కో యని...రామా.౧.౧౯౨.

కూయు. అ. క్రి. (క. కూగు.త.కూవు.)౧.అఱచు.

చ. తెరువరులైనయట్టిపరదేశమహీసురు లర్థవాంఛఁ ద,త్పురమున కేఁగుదేర వెడదోస్యములం బచరించి వారు ని,ర్భరగతి నోడఁ గూయుఁ దమబాపఁడె గెల్చె నటంచుఁ గాఁపుల,చ్చెరువడ నాదుకంటికి దిసింతురె వీరని యాతఁ డుబ్బునన్. శుక. ౨. ౪౩౮.

క. మాసె నభోమణి నక్కలు,గూసెన్...భార. విరా. ౪. ౮౬.

గీ. కొక్కరోకో యటంచును గోళ్లు గూసె. హర. ౭. ౧౩౭.

సా: కూసెడుగాడిద వచ్చి మేసెడు గాడిదను చెఱచినది.

౨. మొఱపెట్టు.

గీ. తలలు దఱిగి పూజించినదర్పలీల, నెసఁగువీరుఁడు నీశైల మెత్తఁబోయి, బాహు లిఱుకంగఁ దాల్మిని బాసి కూసె. హరి. ఉ. ౬.౯. హంస. ౩. ౧౪౪.

౩. వదరు, ప్రేలు.

గీ. నూనృతమె కాని నాలుకఁ జొనుపనట్టి, నాయకాగ్రణి దబ్బఱ ల్గూయ సాగె. నిరం. ౪. ౬౨.

(వ్యవ) ఇప్పుడు కూసినకూఁతలు మరలఁ గూయుము.

జ: కూఁత, కూఁతకైదువు, కూఁతనేల, కూఁతపట్టు, కూఁతపట్టునేల, కూఁతవేటుమేర.

కూర. వి.(త. కఱి.)౧. తోఁటకూర వంకాయ మొదలగు అపక్వశాకపదార్థము. (దీని భేదములు:- ఆకుఁగూరలు, పూవుఁగూరలు, కాయకూరలు, దుంపకూరలు.)

సీ.ఆకు పువ్వును గాయ లాదిగా నివి యెల్లఁ గూర యంచనఁగను మీఱుచుండు.ఆం. భా.౨. ౬౨.

ఉ...కూరగాయలుం, గోయుచు...కు.సం. ౬. ౬౬౨.

గీ. కూరగాయ కట్టియ విల్చికొనఁగ వలసి, యూనికి...హరి. పూ. ౬. ౫. జై. భా. ౪. ౯౬.

౨. పండినశాకము, పక్వశాకము.

మ...కూరలు చల్లనారవె మహాత్మా యోగిచూడామణీ. హర. ౨. ౧౩౧.

చ...ఓరి మనుజాధమ నిచ్చలుఁ దెచ్చువంటకం,బును నులివేఁడికూరలు నపూపములున్ గొనిరా కహంకృతిన్.విక్ర. ౫. ౨౧౯.

కూటికూరకు చంద్రహాసము పూనుట=అల్పకార్యముకై యధికసాధన ముపయోగించుట.

గీ. ఒండు విలు పూని యతిదర్ప మొలయ నగ్ర,జన్మఁ గని కూటికూరకుఁ జంద్రహాస,మలవుమైఁ బూనఁబడె నంచు నళనికల్ప,మగుళరం జేసి యార్చె నయ్యసురవరుఁడు. రుక్మా. ౫. ౨౬.

కూరాకుచేయు=వధించు,చంపు.

గీ. పులులఁ జట్టలుచీరి దుప్పులను లేళ్ల, నేకలమ్ములఁ గ్రమ్మి కూరాకుసేసి, యమరఁ జమరులఁ బట్టి పాలార్తు మిపుడు, సామి చూడుము నీ బంట్లసత్తు వనుచు. సారంగ. ౧.౯౦.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కూరాకైయుడుకు=కూరాకువలె నుడుకు, తపించు.

క. ఈరీతిఁ గడుపునొప్పిం, గూరాకైయుడికి గోడు గుడుచుచు నుండా, లారి యొకనాఁడు నిజర,క్షారససంఘటకు ఘటకుఁ గనుఁగొని పలికెన్. వేం. పంచ. ౪. ౫౬౦.

జ: కూరపసుపు.

కూరట. వి. పొరలుట. (శ. ర, బ్రౌ.)

కూరపసుపు. వి. (√ కూర) కూరలలోఁ జేర్చెడు పసుపు. (శ. ర.)

కూరము. సం. వి. అ. పుం. న. అన్నము.

కూరముక్కు. వి. మత్స్యవిశేషము. హంస. ౪. ౧౭౮.

కూరాడు. వి. ఔ. ధాన్యామ్లము, కలి, పులియఁబెట్టినకడుగునీరు.

సీ. కూరాడు కలి నాఁగ మీఱు ధాన్యామ్లము... ఆం. భా. ౨. ౨౫౦.

గీ. తేరు లన్నియుఁ గూరాటితేరులుగను, గుఱ్ఱముల నెల్లఁ గావేరిగుఱ్ఱములుగ, నేనుఁగుల నెల్ల వెడరూపుటేనుఁగులుగ, దళము లన్నియు మఱి హరిదళము గాఁగ.

వ. ఇట్లు సమయింపం జూచి బలంబుపై కుఱికి ...మొ. రా. సుం. ౧౮౪, ౧౮౫.

కూరిచి(ర్చి)=గుఱిచి, గుఱించి. అవ్య. ('కూరుచు' ధాతువునకు క్త్వార్థకరూపము. ఇది ద్వితీయావిభక్తిపై చేరియుండును.) గుఱించి, ఉద్దేశించి.

క. వనజాక్షుఁ గూర్చి జన్నము, లొనరించిన సుగతి గలుగు...దశా. ౩. ౧౮౭.

క. అమ్మగువ చపలఁ గూరిచి, యమ్మా భువి నాఁట దానవైన న్నీవే, యమ్మహితసాహసము నా, కిమ్మా నాకోర్కు లెల్ల నీడేఱుటకున్. శుక. ౩. ౫౯౩.

(ఈక్రింది ప్రయోగమునందు వ్యవహితముగాఁ గూడఁ గానిపించుచున్నది.)

క. జనవినుతముగాఁ బెక్కు స, వనములు దనుఁ దాన కూర్చి వైదికయుక్తిం, బొనరించుచు ననురాగము, మనమునఁ దళుకొత్త దైత్యమర్దనుఁ డెలమిన్. భాగ. ౧౦. ఉ. ౧౩౨౦.

కూరిమి(ర్మి). (√కూర్చు-క. కూర్మె.) ౧. ప్రేమ, స్నేహము; వాత్సల్యము.

సీ. నెయ్యము నెయ్యమి నెమ్మి నేస్తము నెనరెలమి మే లుక్కూరిమి చెలిమి యరితి. గీ... అనఁ బ్రేమ దోఁచును...ఆం. భా. ౧. ౧౩౬.

క. కూరిమి గలదినములలో, నేరము లెన్నఁడును గలుగ నేరవు మఱి యా, కూరిమి విరసంబైనను, నేరములే తోఁచుచుండు...సు.శ. ౩౭.

ఆ. బుజ్జగించి కూర్మి పొంపిరివోవఁగ, హితమితోక్తిఁ బుత్త్రి కిట్టు లనియె. హర. ౪. ౫.

౨. స్త్రీకి పురుషునిమీఁదఁ గాని పురుషునకు స్త్రీమీఁదఁ గాని యుండుననురాగము, వలపు.

క. వారిజలోచన నీపైఁ, గూరిమి గలమగని వెదకికొను మొఱ ననఁడే. భార. ఉద్యో. ౧. ౩౫౦.

విణ. కూరిమి గలది, ప్రియము.

గీ. కూర్మియనుజన్మహృదయంబుకోర్కి యెఱిఁగి. కాశీ. ౧. ౧౨.

ఉ. ... మా, యమ్మ భవాని సంయమికులాగ్రణి కూరిమిబిడ్డ నిచ్చి రా, పొమ్మన వచ్చితిన్ ...రాజ. చ. ౨. ౯౫.

కూరిమి(ర్మి) కత్తియ(త్తె). విణ. (√కూరిమి) కూర్మి గలది.

క. అటువంటికూర్మికత్తియ, కుటిలాలక నెడపె నేమొకో యది విధిసం, ఘటనము గావలె... కువల. ౪. ౧౬౫.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కూరిమి(ర్మి)కాఁడు. విణ. (√ కూరిమి) కూర్మి గలవాఁడు.

(ప్రియుఁడు)

చ. అడుగుల నంటి యూరువుల నాని నితంబము లంది నాభినిం, బుడికి వళుల్ స్పృశించి కుచముల్ వడి ముట్టి సరోవతంస మ,ప్పడఁతు లఁ గూర్మికానివలె బంధురకంకణకర్ణికావళిం,దడవుచు నిల్పి కైకొనియెఁ దన్మయతం బ్రతిబంధవైఖరిన్. కృ. శకుం. ౨. ౧౬౮.

కూరు¹. అ. క్రి. ౧. కలుగు.

క. ...శోకము,గూరన్ గద్గదిక నెలుఁగు గుత్తుకఁ దగులన్. భార. భీష్మ. ౨. ౩౬౪.

క. ...వగ మనమునఁ గూర...నిర్వ. ౩. ౧౦౪.

౨. మునుఁగు, నిమగ్నమగు.

ఉ. దారుణపాశబంధనవిధానములన్ నరకార్ణవంబులోఁ, గూరిననన్ను నేఁడు చెడకుండ నొనర్చినపుణ్యమూర్తులన్. భాగ. ౬.౧౪౨.

౩. క్రుంగు, అడఁగు.

క. ఓరమణి యిట్టు లేటికి,హారమణీభూష లిడక యసురుసు రనుచున్, దీఱనిచింతాభరమునఁ, గూరెద వి త్తెఱఁగు పేరుకొనుమా తెలియన్. ప్రబంధ. ౭౩౩.

౪. చొచ్చు, దూఱు.

సీ. ఎమ్ములఁ గూరి మూత్రమ్ములలో నూరి ప్రేవుల లో నక్కి మావిఁ జిక్కి గీ. తల్లిగర్భంబులోఁ బ్రాణి తల్లడిల్లు. శివధ. ౫. ౧౨.

ఉ. ...కడు నొప్పెడు మేనులు వాఁడికైదువుల్, గూరఁగ నాటినం బుడమిఁ గూలుట కక్కట యోర్వ వచ్చునే. భార. ఉద్యో. ౩. ౨౬౮.

స. క్రి. ౧. పొందు.

చ. ...కైకొను మన్న నతండు ప్రీతి నె,క్కొన భుజియించి వెండియును గూరఁడ తృప్తి... భార. ఆశ్వ. ౪. ౨౩౩.

క. ...కుజనులు వృద్ధిం,గూరుదురు సాధుజనులకు, దారుణదుర్దశలు పొందు...హరి.ఉ.౯.౩౯.

౨. (మందు మొదలగువానిని) గట్టించు, దిట్టముగా నొక్కు; క్రుక్కు.

ఉదా: పిరంగిలో మందు కూరినారు.తల్లి బిడ్డకు కూరికూరి అన్నము పెట్టినది.

జ: కూరుకోను.

కూరు²=కూరుకు. అ. క్రి. నిద్రించు.

లయగ్రాహి...కా,శ్మీరకృతసేతువులదారిఁ జనుచో నచటఁ గూరుకలహంస లగడై రొదలు సేయన్. వసు. ౨. ౨౨.

కూరుమొన=నిద్రించుసేన.

గీ. కూరుమొన పెట్టినట్టులు గొంద ఉజ్జ్వ,లాయుధములు గంకటములు నమర నున్నఁ, జూచి చావనివా రని చూడు చేర, నరుగ నున్నవి కంకగృధ్రాదు లలికి. భార.స్త్రీ.౨.౨౦. (క్రూరుమొన=వాఁడియైన మొన అని శ. ర.-'కూరుకుచునున్నయట్టులు' అని కరాల,భా.ల. వ్యా.పా.)

జ: కూరుకు, కూరుకుపాటు, కూర్కువాఁడు.

కూరుకు(ర్కు)=కూరు². అ. క్రి. ౧. నిద్రించు; కునుకు, కాంతిమాంద్యము నొందు.

మ. అదె నాబిడ్డలఁ బట్టి దొంగలు మహాహంకారులై కొంచు ను,న్మదులై పోయెద రడ్డపాటునకు సామర్థ్యంబునన్ హీనుఁడై, కదలం డీమగపంద కూరుకుగతిం గన్మూసి గుర్వెట్టుచున్. భాగ. ౯. ౪౦౫.

చ. కుడుచుచుఁ బవ్వళించుచును గూర్కుచు మేల్కనుచున్ రమించుచున్, బడుచును లేచుచు న్నరుఁడు భావమునం దవిముక్తిసీమ సం,గడిఁ బ్రవహించుశ్రీగగనగంగఁ దలంచి త్యజించుఁ బాపముల్. కాశీ. ౫. ౪౦.

ఉ. ... ఘృత మతిమాత్ర వోసినం, గూరికిగూర్కు యాత్షణమ గొబ్బున మండినదీపమో యనన్. నైష. ౩. ౧౧౬. (శ. ర. పా.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౨. మాఁతపడు, నిఘాలితమగు.

గీ. ఆదిగర్భేశ్వరుం డైనయవ్విభునకు, వ్రాను
వడి మేను బహుతరగ్లాని నొంది, కన్ను
గూర్కెడునంత నగ్గహనభాగ, మేలు బేతా
ళుఁ డతిదుర్నిరీక్షుఁ డగుచు. శుక. ౧. ౧౯౦.

వి. నిద్ర.

క. కంటికిఁ గూరుకు రా దాఁ,కంటికిఁ దుది లే
దు చిక్కకయె యెట్లుందుర్. శుక. ౩.
౪౧౧.

సీ. నగఘర్షకండూయనముసౌఖ్యమునఁ గూర్కు
పట్టుకూర్మము గుఱుపెట్టె ననఁగ. వరాహ.
౮. ౬౧. ఆం. భా. ౧. ౧౪౧.

కూరుకి(ర్కి)డు=కన్నుమాఁతవేయు.

చ. వనిఁ జరియించి యిచ్చటికి వచ్చి ముదంబు
నఁ బువ్వుసెజ్జ నిం,పున శయనించి యుండు
తఱిఁ బొందుగఁ గూర్కిడినంతలోపలన్.

చ. ఒకకలఁ గంటి...బిల్హ. ౨. ౩౬, ౩౮.

కూరుకు(ర్కు)పాటు. వి. (√ కూరు²) కునికి
పాటు, తంద్ర.

సీ. శత్రులఁ దలయూఁచి జంకించుటలు మాని
కూర్కుపాటులఁ దూఁగి కూరువారు. వరా
హ. ౧౧. ౧౨౬.

కూరుకొ(ర్కొ)ను. అ. క్రి. (√కూరు¹-స్వా
ర్థమున 'కొను'-త. కూఱుకొళ్.) ౧. కలుగు.

మ...కూర్కుల్ కూర్కొనెన్ గంట వె,ల్వ
లఁబాఱెన్ ముఖచంద్రమండలము పా
ల్చెన్ నోరు మృద్గంధగం,ధిలమై కోసలక
న్యకున్...రామా. ౩. ౯౩.

౨. దిగఁబడు, దించుకొని పోవు.

ఉదా: వానికాలు ఇసుకలో కూరుకొని పోయి
నది. బండిచక్రములు ఊబిలో కూరుకొని పోయి
నవి.

స. క్రి. క్రుక్కు.

సీ. ఏగురార్గురచల్దు లెలమిఁ బన్నిదమాడి కూ
ర్కొని కూర్కొని కుడుచు నొక్కఁ,డు...
భాగ. ౧౦ పూ. ౪౯౬.

ఉ...శకుంతలాధరపుటామృతపూరము లూర్పు
పుచ్చ కేఁ, గుత్తుకబంటిగాఁ గడఁగి కూ
ర్కొని కూర్కొని త్రావకుండినన్. పి. శకుం.
౩. ౧౬౪.

సీ...ఏను శంతనుసుతుండు,గురుఁడును విదురుం
డుఁ గూర్కొని కూర్కొని చెవులఁ బోయ
మె సవిశేషకార్య. గీ. వచనములు...భార.
స్త్రీ. ౧. ౧౪౨.

కూరుచే(ర్చే). స. క్రి. (√కూడు2)౧. చేర్చు;
కలుపు.

చ...ఉద్ధుర,ధ్వనిఁ బఠియింపఁ జొచ్చెఁ బ్రణ
వంబునఁ గూర్చినమంత్రరాజమున్. కాశీ.
౨. ౧౪౮.

చ... ఎ,క్కుడుతమకంబుతోడఁ దల గ్రుచ్చి
కవుంగిటఁ గూర్చె నత్తఱిన్. కళా. ౪. ౯౯.

సీ. భసిత మెన్నఁడొ కాని ప్రతిదినంబు నలందు
మలయజంబు కురంగమదముఁ గూర్చి. భీమ.
౧. ౧౧౫.

౨. సంధానముచేయు, సంఘటనచేయు.

(సుదేష్ణ కీచకునితో నన్నమాట.) ఆ. ఇంత దల
ర నేల యెమ్మెయినైనను, గొమ్మ నలవరించి
కూర్చు టరుదె. భార. విరా. ౨. ౭౦.

గీ. నలుని దమయంతితోఁ గూర్పఁ దలఁచియు
న్న,ధాత...నైష. ౧. ౭౦.

౩. మిత్రులుగాఁ జేయు, మైత్రిచేఁ గలుపు.

ఉ. కాననభూమికిం జనుట కారుణికోత్తమ నీ
వెఱుంగవే,కాన సహించి పాండవులఁ గౌర
వులం దగఁ గూర్ప నేర్పునన్. భార. ఉ
ద్యో. ౩. ౮౫.

౪. అదుకు; ఏకముచేయు.

క. తనుమధ్యవళీభంగము,లను గూర్పఁగ నవి
యూఁ దత్కులముల యగుటఁ గం,తునియిడి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నపత్త్రికే కనఁ, జనునొడ్డాణమున నడుము చామకు నమరున్. ఆము. ౪. ౨౬.

సీ. చందురునునుఁగాంతి కం దేర్చి కూర్చి బాగు నకుఁ దెచ్చినయట్లు గొమరు మిగిలి. భార. విరా. ౨. ౪౨.

౪. అంటించు;(వింట)సంధించు;లగ్నము చేయు.

గీ. వస్త్రములు తైలమున ముంచి వహ్నిఁ గూర్చి. హర. ౨. ౩౦.

ఉ. భావజుఁ డప్పు డున్మదనబాణము తియ్యనివింటఁ గూర్చుచో. నైష. ౧. ౬౯.

ఉ...షడక్షరమంత్రము జిహ్వఁ గూర్చి వా,చాటత సత్యసత్త్వుఁ డగుశాంభవయోగివరేణ్యుఁడు...భీమ. ౫. ౨౫.

౫. (అలంకారముగా) పెట్టు.

(శివు నలంకరించుట) సీ...మాహేశి రుద్రాక్షమాలఁ గూర్చె. హర. ౮. ౭౬.

ఉ...సురాంగనాజనం, బజ్జగతీమహేంద్రు శిరసంట నలుం గిడ బుజ్జపంబునన్, మజ్జనమార్పఁ గల్పకుసుమంబులు గూర్పఁ గడంగి రయ్యెడన్. వసు. ౪. ౬౩.

౬. కూడఁబెట్టు, నిలువచేయు.

గీ. కొంద అర్థము వారిక కూర్చి యిచ్చి,రి.... భార. ఆది. ౬. ౧౩౨.

క. మీపెద్దలు కూర్చినని, క్షేప మొకటి...ఆము. ౮. ౧౯౭.

౭. పొందించు; చెందఁజేయు.

గీ. దండ్యు దండింపకుండు టదండ్యు దండ,నంబు గూర్చుట విప్రమనంబు నొచ్చు, నట్టిపని సేఁత...నూ హింస ధరణిపతికి. భార. అను. ౪. ౫౫.

ఉ. చెప్పెడి దేమి నాకుఁ గలజీవన మంతయు నీక కూర్చి యెల్లప్పుడు నిన్నుఁ బాయక ప్రియాచరణం బొనరింప నేర్తు...వసు. ౨. ౧౩౦.

౯. సమావేశము చేయు, ప్రోగుచేయు.

గీ. రయముతో వారు నాత్మీయ మయినమిత్ర, బంధుపరివారతతిఁ గూర్చి ప్రౌఢి మెఱయ. రాఘవ. ౮. ౬౬.

క. మన కిదియే సమయం బిఁక,నని నన్యనిశాటకోటి నణఁగింప నటం,చును వజ్రి కుమారునిఁ జూ,చిన మంచిదె యనుచు నలఁడు సేనలు గూర్చెన్. దశా. ౮. ౩౫.

౧౦. (కార్యమును) సంఘటన చేయు, ఒడఁగూర్చు.

గీ. బుద్ధిమంతుండు పోకలఁ బోయినాఁడు, కూర్చ విప్పంగ నోపు నాకొడుకుఁగుఱ్ఱి. కాశీ. ౫. ౪౫.

౧౧. రచించు; కల్పించు.

సీ. శ్రుతిపురాణోపసంహిత లేర్చి కూర్చితి సకలకథాసారసంగ్రహంబు. ఆము. ౧. ౧౩.

సీ. పటుచమత్కారగుంఫన మొప్ప ద్రౌపదీపరిణయం బేజాణ ప్రౌఢిఁ గూర్చె. జాహ్నవీ. ౧. ౧౫.

క...కన్గవ,తళుకులు వేఱొక్క పుష్పదామముఁ గూర్పన్. దశా. ౨. ౧౮.

౧౨. కలిగించు; కావించు, చేయు.

క. అఱకాలను విఱిగినములు, కుఱు చైనను బిదపఁ జీము గూరిచెడుగలిన్. ప్రబోధ. ౨. ౮౯.

సీ. కువలయానందంబు గూర్చుచల్లనిరాజా ... వసు. ౧. ౨౧.

సీ. కలపంబు లభినవగంధంబులుగఁ గూర్చి తనువున నలఁదుదు ననువు గాఁగ. భార. విరా. ౧. ౧౦౬.

ఉ. కొందల మేల బాల మనకూర్చుసపర్యకు మెచ్చి యిందిరా,నందనుఁ డిందు సన్నిధి యొనర్చెఁ జామీ...వసు. ౩. ౧౭౮.

౧౩. (వస్త్రాదులు) కుట్టు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ద్వి. ఇంతవానికి నీకు నిట సూదిఁ బూని, గంతబొంతయుఁ గూర్పఁ గారణం బేమి. ద్వి. పరమ. ౨. ౭౪ పా. ౪ పం.

అ. క్రి. ౧. ఇష్టుఁడగు; ప్రియపడు.

క. కౌరవులకుఁ బాండవులకు, నారయ నీ వొక్కరూప యసదృశధర్మా, చారుండవు రాజునకుం, కూరుతు కత మేమి యిట్లగుటకుం జెపుమా. భార. ఉద్యో. ౩. ౨౧౮.

క. ధనలుబ్ధుల మ్రుచ్చులఁ గూ, ర్పనివారలఁ బగఱవలనివారల ధృతి చా, లనివారల దుర్జనులం, బనుపవుగా రాజకార్యభారము దాల్పన్. భార. సభా. ౧. ౪౦.

మ. హరి మేనల్లుఁడు గొంతికూర్చుమనుమం డస్మత్తనూజుండు...భార. ద్రో. ౨. ౨౩౬.

గీ. వాఁడు నాకూర్చిరక్షింపవలయువాఁడు. భాగ. ౭. ౬౬౧. (నాకూర్చిరక్షింపవలయువాఁడు=నేను ప్రియపడి రక్షింపవలసినవాఁడు.)

౨. కూడికగావించు, సంఘటనచేయు.

ఉ. కూర్చుట నూత్నరత్నమునకుం గనకంబునకుం దగున్ జనా, భ్యర్చిత మైనభారత మపారకృపాపరతంత్రవృత్తిమైఁ, బేర్చినదేవదేవునకుఁ బ్రీతిగ నిచ్చుట సర్వసిద్ధి నా, నేర్చినభంగిఁ జెప్పి వరణీయుఁడ నయ్యెద భక్తకోటికిన్. భార. విరా. ౧. ౨౭.

కూరుచే(ర్చ)ండఁబడు. అ. క్రి. (√ కూరుచేండు-స్వార్థమున 'పడు') కూలఁబడు, చతికిలఁబడు.

ఆ. వలుఁదనారసంబు వక్షంబు దూఱంగ, నేయుటయును బాండవేయుఁ డార్తిఁ, గూరి నిలువలేక కూర్చుండఁబడి సూతు, నరదమెగువు తొలఁగ ననియె నధిప. భార. కర్ణ. ౨. ౩౭౧.

గీ. ఇంత పాపంబు సేయంగ నెత్తికొందు, మయ్య రాజ్యలోభఁబున నఖిలబంధు, జనుల వధియింపఁ దొడఁగితి మని రథంబు, మీఁదఁ గూర్చుండఁబడియెఁ జే యూఁదికొనుచు. భార. భీష్మ. ౧. ౧౭౭.

కూరుచే(ర్చ)ండఁబెట్టు. స. క్రి. (√ కూరుచేండు) కూర్చుండఁజేయు.

గీ. అప్పు డొకబోటి నృపునిపాదాంతికమున, రెండుసందిళ్లు పట్టి కూర్చుండఁబెట్టి. కళా. ౮. ౧౪౫.

ఇట్లే: కూర్చుండఁగఁబెట్టు.

మ... అనేకరత్నఖచితస్వర్ణాగ్రసింహాసనం, బున్నఁ గూర్చుండఁగఁబెట్టి భక్తిపరతం బూజించి రవ్యగ్రులై. భీమ. ౪. ౭౯.

కూరుచే(ర్చ)ండు. అ. క్రి. (√కూరుచే)ఉపవిష్టుఁడగు, ఆసీనుఁడగు.

చ. నడచుచుఁ గూరుచుండుచును...కాశీ. ౫. ౪౦.

క. చని ధర్మసుతుఁడు సింహా, సనమున భీమాదులాత్మసముచితరుచిరా, సనముల సభాస్థలిం గయి,కొని పంచాగ్నులును బోలెఁ గూర్చున్నంతన్. భార. విరా. ౫. ౩౧౬.

గీ...జన్నయసిద్ధమంత్రి, కొలువు గూర్చుండి నను వేడ్కఁ బిలువఁ బంచి. విక్ర. ౧. ౧౯.

కూరుచే(ర్చ)కొను. స. క్రి. (√కూరుచే) ౧. సంపాదించు.

సీ. మెఱుఁగుఁజుక్కలచాయ మించు నీతెల్లని గురువెండపే రెందుఁ గూర్చుకొంటి. శై.భా. ౩. ౮౪.

౨. సమావేశముచేసికొను, ప్రోగుచేసికొను.

వ. అచ్యుతుండు సురాసురులం గూర్చుకొని మందరాచలంబు పెఱికి తెచ్చునది...హర. ౬. ౪౦.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౩. మిత్త్రునిగాఁ జేసికొను.

క. బలవంతు లైన దైత్యులు, గొలువఁగ నున్నాఁడు బలిని గూర్చుక కలశీ,జలధి మథియింపుఁడు...దశా. ౨. ౮౭.

౪. అనుగ్రహపాత్రునిగాఁ జేసికొను.

క. నేరిచిన నేరకున్నను, గూరుచుకొని రాక మీరె కోపించిన నె,వ్వా రిఁక మాకు శరణ్యులు. దశా. ౨. ౩౭.

౫. వెంటఁబెట్టుకొను.

వ. ... ఆనలినాసనుండు వెన్నునిం గూర్చుకొని మాసమీపమునకు వచ్చి మమ్మిట్లు సన్నుతించె. హర. ౬. ౩౨.

కూరుచే(ర్చే)కోలు,కూరిచి(ర్చి)కోలు. వి. (√కూరుచేకొను.) కూర్చుకొనుట.

(కలియఁగట్టుకొనుట)

చ. నరవరుఁ డేము సంగరమునం బడకున్కి యెఱుంగఁ డక్కటా,బరవస మేది వచ్చెఁ బిదపన్ వినియున్ మముఁ గూర్చికోలు దు,స్తరమనుబుద్ధి నిప్పటికి శత్త్రులఁ గన్మొఱఁగం దలంచి యా,వెరవున డాఁగె సర్వపృథివీపతి దుర్దశ నిట్లు పొందునే. భార. శల్య. ౨.౧౭.

కూరుప(ర్ప)రి. విణ. (కూరుపు + అరి) కూర్చువాఁడు.

(రచయిత)

క. అని యెల్లవేల్పులం జే,ర్కొని కబ్బము కూరుపరుల గురునిఁ గడంకం, గొనియాడి యచ్చతెలుఁగునఁ, బనివడి కబ్బంబుఁ గూరుపన్ గడఁగునెడన్. అచ్చ.రా.బాల.౧౨.

వి. పూర్వమధ్యతంతుబంధము, నారియందు బాణము సంధించెడుచోటు. ఆం.భా.౨.౨౧౧.

కూరుపు(ర్పు). వి. (√కూరుచే) కూరుచుట.

(కుట్టు)

వ. ... తొడిగినట్టిసరిగకంగులకూరుపుఁబనికవురుపరకాశామొంటిపొరబిగువునిడుపుఁగాసెల... ప్రబంధ. ౭౮.

కూర్కు(రుకు)వాఁడు. విణ. (కూర్కు+వాఁడు) నిద్రాళువు, నిదురపోతు.

గీ. ...కూర్కు,వాఁ డనంగను నిద్రానువర్తి పేరు. ఆం. భా. ౩. ౧౧.

కూర్చము. సం.విణ. (అ. ఆ. అ.) కఠిన మైనది.

వి.అ.పుం.న. ౧.కుశముష్టి,పిడికెఁడుదర్భలు. ౨. మయూరపుచ్ఛము. ౩. భ్రూమధ్యము, కనుబొమలనడిమిభాగము. ౪. కనుబొమలనడిమివెండ్రుకలు. ౫. శ్మశ్రువు, పెరిఁగినగడ్డము మీసమును. ౬. తల. ౭. కైతవము, మిష. ౮. దంభము, డంబము. ౯. వికత్థనము,పొగడికొనుట.౧౦.ముఱికితుడిచివేయుటకై వట్టివేళ్లు వెండ్రుకలు లోనగువానితో ఏర్పఱిచినకుంచె.

కూర్చలుఁడు. సం.విణ.(అ.ఆ.అ.) మీసమును గడ్డమును గలవాఁడు.

కూర్చశిరస్సు. సం.వి. స్. న. ౧.పాదస్కంధము, మీఁగాలు. ౨. కరస్కంధము, మీఁజేయి. (విల్యమ్స్)

కూర్చశీర్షము. సం.వి.అ.పుం. ౧. నారికేళము,కొబ్బరకీ. ౨. జీవక మనుగంధద్రవ్యముకీ.

కూర్చశేఖరము. సం. వి. అ. పుం. నారికేళము, కొబ్బరకీ.

కూర్చిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. కుట్మలము, మొగ్గ. (మే. ని.) ౨. కుంచెకోల. ౩. చిత్తరువువ్రాసెడితూలిక. ౪. సూచి, సూది. ౫. మస్తుపిండము, గడ్డకట్టినమీఁగడ.

శ్లో. కూర్చికా మస్తుపిండే స్యాత్సూచి తూలిక
యోరపి, కవాటస్యాంకుశే చాపి. (కే.ని.)

కూర్దనము. సం.వి.అ.న. ఖేల, క్రీడ.

కూర్దని. సం.వి. ఈ. స్త్రీ. చైత్రపూర్ణిమ.(ఆనాఁడు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

జనులు కామదేవోత్సవము చేయుదురు.)

కూర్పము. సం.వి. అ. పుం. కనుబొమలనడిమిభాగము.

కూర్పరము. సం.వి.అ.పుం.౧.మోఁచేయి.౨.మోఁకాలు.

కూర్పాసకము. సం. వి. అ. పుం. ౧.అవిక.౨.అరచట్ట,పొట్టిచొక్కా.

కూర్పాసము. సం.వి.అ.పుం. ౧.కంచుకము, అవిక. ౨. అరచట్ట,పొట్టిచొక్కా.౩.వారవాణము, కవచము.

కూర్పించే. స.క్రి.(√కూర్చు) కూర్పఁజేయు. (నిర్మింపఁజేయు.)

సీ. మలిపించె బంగారముల దేవగృహములు కూ
ర్పించె నట్టిండ్లు కుందనమున. భీమ. ౫. ౮౭.

కూర్నిసాతు. వి.(హిం. కూర్ణిశాత్.) సలాము, వందనము.

గీ. గుడిగుడీధూమపానవిఘూర్ణమాన, చకితదృగ
పాంగు హైదరుజంగుఁ గాంచి, నజరు గుజ
రానుపఱచె సొన్నాకడాని,జాలె మాతఁడు
కూర్నిసాతు చేసి. రంగా. ౨. ౮౫.

కూర్మపృష్ఠము. సం. వి. అ. పుం. అమ్లానము, తెల్లపెద్దగోరంటకీ. (చేమంతికీ.అని కొందఱు.) న. ౧. శరావము, మూఁకుడు. ౨. తాఁబేటివీఁపుచిప్ప.

కూర్మము. సం. వి. అ. పుం. ౧-మందమైననడకగలది-కచ్ఛపము, తాఁబేలు. ౨. ఒక ఉపవాయువు. ౩. విష్ణునిద్వితీయావతారము. ౪. (మంత్ర) ఒకానొకముద్ర. ౫. (నాట్య) అభినయహస్తవిశేషము. ౬. గొలుసు మున్నగువాని చేత కట్టుపీనుఁగుపాదముయొక్క భాగము.

శ్లో. కూర్మస్సంధానభాగస్స్యాత్. (వై. ని.)

కూర్మి. సం. వి. ఈ. స్త్రీ. ఆఁడుతాఁబేలు.

కూలంకష. సం. వి. ఆ. స్త్రీ-ఒడ్డును ఒరయునది-నది, ఏఱు.

కూలంకషము. సం. విణ. (అ. ఆ. అ.) ఒడ్డును ఒరయునది.(వెల్లువ, నది, మొ.)—('కూలంకష ప్రజ్ఞ' మొదలగుచోట్ల కూలంకషశబ్దము లక్షణచే పూర్ణార్థకము.) వి. సముద్రము. (త్రి.ని.)

కూలఁబడు. అ. క్రి. (కూలన్ + పడు) కూలు. (విఱిగిపడు.)

ఉ. కూలఁబడెన్ దిశల్ కుధరకూటము లుర్వికి
రాలె నేల పా,తాళము వ్రాఁక వ్రీలె...రా
మా. ౮. ౬౧.

సీ. ఆజానులంబివక్షోజతాడనములఁ గులభూధ
రంబులు కూలఁబడఁగ. దశా. ౪. ౨౦౨.

(చదికిలఁబడు)

మ. అలరెం దత్తనువుల్ ధరం బడుట భూతాక్ష
ప్తిచే నెట్టిమో,పులు నేలం బడ వైచి కూలఁ
బడు కాపు ల్వోలె నప్పట్టునన్. కుచల. ౨.
౧౪౧.

(చచ్చు)

చ. పలుకఁ దొడంగి రప్పుడమిపట్టిఁ గనుంగొని
నీకి దేటికిం, జలమునఁ జావ నీమగనిసత్తువ
యీపొలిమేరఁ జొచ్చి రాఁ,గల దని చూచి
తో ఖరుఁడు గాఁ డటు గూలఁబడంగ శంక
రో, జ్వలరజతాచలోత్థనశాతశిఖోన్నఖ
రుండు మానినీ. రామా. ౬. ౧౩౯.

కూలము. సం.వి.అ.న.౧.గట్టు,ఒడ్డు.౨.ప్రాంతము, సమీపప్రదేశము. ౩.తటాకము, చెఱువు.౪.సేనయొక్క వెనుకటిభాగము. ౫. స్తూపము, మట్టిలోనగువాని దిబ్బ.

కూలముద్రుజము. సం. విణ. (అ.ఆ.అ.) ఒడ్డును భేదించునది. (నదీగజాదికము)

కూలముద్వహము. సం.విణ.(అ.ఆ.అ.)గట్లనంటి ప్రవహించునది. (నద్యాది)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కూలమ్ము. వి. (కూలు² + అమ్ము) బాణవిశేషము.

క. కూలమ్మున నొకఁడు సరి,త్కాలమ్మున ఖడ్గి నేసి కోయని యార్చెన్. చంద్ర. ౨.౮౧.

కూలవతి. సం. వి. ఈ. స్త్రీ. నది, ఏఱు.

కూలార్చు. స. క్రి. (√కూలు¹.) కూల్చు, చంపు.

ద్వి. కుటిలు గజాసురుఁ గూలార్చి వ్రచ్చి, నటనకుఁ జొచ్చుట నాల్గవలీల. పండితా. వాద. ౨౨౫ పా.

కూలి. వి. (క.త.మ.తు.కూలి) ౧. చేసినపనికి ప్రతిఫలముగా నిచ్చెడుధనము, భృతి, జీతము.

ఉ. కూలికి నూనె లంటి కలగూరలకై పాల మెల్లఁ జుట్టి...శుక. ౨. ౩౬౩.

చ. చదువులు చెప్పి చూచి మఱి సారెకుఁ గూలికి లెక్క వ్రాసి చూ,చి...హంస. ౮. ౩౦.

సీ. బాడిగ కూలి సంబళము జీత మనంగ వేతన సంజ్ఞయై ఖ్యాతిఁ జెందు. ఆం. భా. ౨. ౩౦౩.

౨. పన్ను.

గీ. నీవు మాధర్మములలోన నృపవరేణ్య, కూలి యాఱవభాగంబు గొనుచు మమ్ముఁ, గావఁ బూనినకతమునఁ గాదె యొందు,చింత యెఱుఁగక రేలు నిద్రింతు మేము. మార్క. ౫. ౧౩౭.

కూలిచదువుచెప్పువాఁడు = డబ్బు పుచ్చుకొని విద్య గఱపువాఁడు, భృతకోపాధ్యాయుఁడు.

గీ. ... గ్రామయాజ,కుండు పరపూర్వపెని మిటి కూలిచదువు, చెప్పువాఁడును శ్రాద్ధవర్జితులు సుమ్ము. వరాహ. ౫. ౫౫.

కూలిపని=కూలికి చేయుపని, భృతకవృత్తి.

సీ. కూలిపనులు చేయ హాలికవృత్తికి నోపుదు వీకృత్య ముచిత మగునె. హరిశ్చ. ౮. ౧౦౯.

కూలిపనివాఁడు=కూలికిఁ బని చేయువాఁడు, భృతకుఁడు.

క. ధాసుఁడు భృత్యుఁడు నెంతయు, వాసిగఁ బని చేయువారు వారలలోనన్, దాసుఁడు విలిచినభటుఁ డు,ద్భాసితభృత్యుండు కూలిపనివాఁ డెందున్. విజ్ఞా. ప్రా. ౩౬.

(వ్యవ) వాఁడు కూలి నాలి చేసికొని బ్రదుకుచున్నాఁడు.

జ: కూలికాఁడు, కూలియాలు, కూలివాఁడు.

కూలి. సం. విణ. (న్. నీ. న్.) కూలములు గలది. (నదము, మొ.)

కూలించే=కూలుచే.

(డుల్చు, రాల్చు.)

సీ. ఆళరముఖనిభం బాళర మటు దాఁకఁ బవనాభిహతిఁ దూలుబంధుజీవ,కుంజంబుపువ్వులఁ గూలించువిధమున నవనవక్షతజబిందువులు దొరఁగఁ, జేయుచు...పాండు. ౫. ౧౯.

కూలికాఁడు. వి. (√ కూలి-క. కూలికాఱ) కూలిపని చేయువాఁడు, కూలివాఁడు.

చ...ఘాసము లూడ్చుకూలికాం,డ్రకు...వేం. పంచ. ౧. ౬౭౧.

కూలిని. సం. వి. ఈ. స్త్రీ. ౧. నది. ౨. సౌవీరాంజనము.

కూలియాలు. వి. జా. (కూలి+ఆలు) వెలయాలు, వేశ్య.

చ...రొక్క మీఁ గలుగువాఁడె మనోజుఁడు కూలియాలికిన్. కు. సం. ౭. ౧౮౩.

కూలివాఁడు. వి. (√కూలి.) కూలిపని చేయువాఁడు, జీతగాఁడు.

సీ. వైతనికుండు సంబళకాఁ డనఁగ జీతగాఁడనంగను గూలివాఁ డనఁ దగు. ఆం. భా. ౨. ౨౭౭.

కూలు¹. అ. క్రి. ౧. పడు.

మ. ...వామాక్షి తత్సూతు ను,ద్ధతి నేసెన్ దలనేలఁ గూల నొకటన్...ఉ.హరి. ౧.౧౬౯.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గీ. పక్షపాతులు నరకకూపానఁ గూలు,మసు...
వరాహ. ౧౦. ౭౫.

క. ...వెసరోఁజుచుఁ గీ,లాలము ముక్కున వా
తం, గూల నతఁడు గూలి తన్నికొనుచుం జ
చ్చెన్.భా.రా.యు.౯౯౧.(కూలు:-కాఱు
అని భావము.)

౨. భగ్నమగు, విఱుగు.

ఉ.అన్నలు దమ్ములైనమను నంపఱ నొక్కనినం
బునం గృపన్, మన్ననసేయ వేలయనిన్
నను నూరక తిట్టెఁ దిట్టినన్, దన్నిలఁ దన్ని
నన్ దనపనంబులు గూల శపించె నిట్టికో,
పోన్నతి బుద్ధిఁ దల్లులకు యుక్తమె పుత్రకు
లన్ శపింతురే. వి. పు. ౪. ౩౨.

౩. ధ్వస్తమగు, పాడగు.

గీ. వెడలిపోయితి నిర్వీథివెంట నరుగు,పెండ్లివా
రలఁ జూడ నాపిన్నతనము,గూల నింతటిలో
వట్టికోప మెత్తి,తలుపు బిగియించె మగఁడే
మి తలఁచినాఁడొ. శుక. ౨.౧౩౧, ౨౭౫.

౪. చచ్చు, మరణించు.

ఉ. కూలెడువారె పాండవులు ఘోరపుఁబోర
నొకం డొకండ యీ, చాలెడువార లెల్ల
మును చావఁ గ్రమంబున సేన లన్నియుం,
గూలఁగఁ గౌరవుల్ పిదపఁ గూలుదురు...
భార. ఉద్యో. ౨. ౨౭౧.

ఉ. బాలకులార రండు మనప్రాయపుబాలురు
గొండ లుర్విపైఁ,గూలుట గంటిరే గుఱుఁడు
క్రూరుఁ డనర్థచయంబునందు దు,శ్శీలత నర్థ
కల్పనము చేసె...భాగ. ౭. ౨౧౨.

జ: కూలఁబడు, కూలార్చు, కూలించు, కూలుచు.

కూలు². వి. లవిత్రమూలము; పిడిలో నమర్చెడు
కత్తిలోనగువాని మొదటిభాగము.

సీ. ... కూలు నాఁగ లవిత్రమూల మొప్పు. ఆం.
భా. ౨. ౨౩౧.

(వ్యవ) బల్లెము కూలులోనికి విఱిగినది.

జ: కూలమ్ము.

కూలుచే(ల్చు)=కూలఁచే. స. క్రి. (√కూలు¹)
కూలఁజేయు.

(పడఁగొట్టు)

క. వాలమ్ములు పది మేనం, గీలించిన నాతఁడత
నికేతనము ధరం, గూలిచి చాపము ద్రుంచి
న. భార. ద్రో. ౧. ౧౯౭.

సీ...పక్వఫలాగతతులఁ గూల్చు. ఉ. రా. ౨.
౧౪౫.

(త్రోయు, పడవేయు.)

సీ. ... పరిపాటికొంపలోఁ గూల్పక యీమర్గ
మునఁ ద్రోయ నేల యనుచు. శుక. ౩. ౮౨౫.

(భగ్నముచేయు; ధ్వస్తమొనర్చు; చెఱచు, పాడుచేయు.)

గీ. నందకము గూల్చు యాదవునందకంబుఁ,శాం
చజన్యంబుచేతఁ దత్పాంచజన్య, మడఁగు
శార్ఙ్గంబుచేఁ జెడు నతనిశార్ఙ్గ, మిసుమసేయు
దె గద గోపుఁ డెత్తుగదను. ఉ. హరి. ౩. ౭.

సీ...జల్లిపల్లె సమగ్రశక్తిఁ గూల్చె. పారి. పీఠి.
౨౩.

గీ...ఎన్ని,కాఁపురంబులు కూల్చితో కద య
టంచుఁ, బలుక...శుక. ౩. ౨౦౧.

(పోఁగొట్టు, అడఁచు, శమింపఁజేయు.)

గీ. ఇతనియధరామృతంబు నాయిచ్చ దీరఁ,గ్రో
లఁగాఁ గాని తాపంబుఁ గూల్పఁజాల. బిల్హ.
౨. ౧౨౮.

(చంపు, వధించు.)

ఆ...బొంకుమాట లాడి గురునిఁ,గూల్ప నేర్చిన
ట్టి క్రూరాత్ముఁ డేగతిఁ, బోవువాఁడు సెపుమ
బుధవరేణ్యా. భార. శాం. ౧. ౧౯౯.

క. మం డెడుబలునారసమున, గుండియ పగులంగ
నేసి కూల్చితి దీనిన్. హర. ౭. ౮౩.

కూల్యము. సం. విణ. (అ.ఆ.అ) ౧. కూలభవము,గట్టుననున్నది. ౨. కూలజాతము,గట్టునపుట్టినది,

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కూళ=కూళఁడు. విణ (సం. క్రూరః. క. కూళ. త. కూళై.) ౧. క్రూరుఁడు.

చ. ...పూ, విలుతుఁడు కూళ వాఁడి డెడు వేదన కోరువఁ జాల... రసిక. ౩. ౮౯.

సీ. కూళతోల్వేలుపుఁగూటువగాటంపుటవుల మేటిపయ్యరయనుంగు. అచ్చ. రా. బాల. ౬౩.

౨. కుజనుఁడు, చెనఁటి, కుత్సితుఁడు.

మ. ...వక్తఁ బ్రల్లదుఁ డనున్ దేజస్వి గర్వాధికుం, డనుఁ గూళెవ్వరి మేలనున్ సురభిమల్లా... మల్లభూ. నీతి. ౪౩.

శ్లో. తత్కో నామ గుణో భవేత్స గుణినాం యో దుర్జనైర్నాంకితః. సం. భర్తృ. నీతి. ౪౩.

గీ. కఱటి యడిగొట్టు పలువ యేతరి గరాసు, చెనఁటి చెన్నఁటి కూళ కుచ్చితుఁడు మొండి, కట్టె నాఁగను గుజనాఖ్యగాఁ జెలంగు. ఆం. భా. ౩. ౭. హంస. ౫. ౧౧౩.

౩. మూఢుఁడు, అవివేకి.

గీ. పాణియాహారకబళంబు పాఱనైచి, కూర్పరము నాకు పెనువెఱ్ఱికూళ వోలె. కాశీ. ౨. ౧౧౦.

క. లోలత విటుఁ డైనం దా, నేలా తల్లులసృజించు నిటు వేశ్యలకుం, గీ లెఱుఁగక చెఱిచెను విధి, కూళయి గొడ్రాలు బిడ్డకుట్టే మెఱుఁగున్. వైజ. ౩. ౧౨౬.

౪. దీనుఁడు, కృపణుఁడు, దరిద్రుఁడు.

ఉ. కూలికి నూనెలంటి కలగూరలకై పొల మెల్లఁ జుట్టి ప్రా,ల్మాలక యాత్మబంధుజనులం దఱియం జని ప్రాఁతబట్టకై, కూళతనంబునం బ్రభులకుం దనుమర్దన మాచరించియున్, వ్రాలుడు ప్రొద్దుతోడ గృహవాటికిఁ జేరు నతండు నిత్యమున్. శుక. ౨. ౩౬౩.

జ: కూళఁడు, కూళమారి.

క్రూళఁడు=కూళ. (√ కూళ - ఇది అన్మథ్యముగా కొన్ని ముద్రితపాఠములందు కలదు. చి. ని., శ. ర. లందును కొన్ని ముద్రితపాఠములందును ఉన్మథ్యముగాఁ గలదు. దేనికిని నిర్ధారక ప్రయోగములు కనఁబడవు.) విణ. ౧. అవివేకి, మూఢుఁడు.

మ. చతురుం డంచు నిలింపసంయమి దెసన్ సస్నేహమై యుండు మా, మతి మున్నెప్పుడుఁ గూళఁడయ్యె నకటా మాబోఁటిసత్త్వాఢ్యులం, దతిహాస్యంబుగ నిట్లు పల్కఁ దగునే... హరి. పూ. ౫. ౮౮. (ప్రాఁత ప్రతి. పా.)

ఉ. లాలితరూపయౌవనవిలాసమనోహరయై తనర్చునీ, లాలక నిద్రవోవఁ గని యాదటఁ గౌఁగిట మేలుకన్పఁగాఁ, జాలక యాత్మఁ దక్కనవిచారము లొందఁగ నూరకుండునా, కూళఁడు కామరాజ్యమునకున్ వెలి గాఁడె తలంచి చూడఁగన్. షోడ. ౨. ౫౧.

౨. లుబ్ధుఁడు, పిసినిగొట్టు.

క. పండుగ పబ్బం బైనను, గొం డని యొకకాసు నీనికూళుని సీసీ, లందును వెడలఁగఁ దోలుము, బండాటను వీనివలపు పనికా దిచటన్. భల్లా. ౫ ఆ. (శ. ర.)

కూళమారి. విణ. (√ కూళ.) దుష్టశీలుఁడు.

గీ. కూళమారి విధాత చేకూర్చె నిటుల. ప్రబంధ. ౬౫౫.

కూవరము. సం=కూబరము.

కూష్మా(శ్మా)ండము. సం. వి. అ. పుం. ౧. పిశాచభేదము. ౨. గుమ్మడికీ. ౩. గర్భస్థపిండవిశేషము.

కూసము=కుప్పసము.

(నిర్మోకము, పాముయొక్క పైతోలు.)

ఉ. బచ్చెన లూడి ధూసరవిభాపరిభాసురలీలఁ గన్గొనన్, మెచ్చు ఘటింప శేనిరమణీయపుఁ గంబములన్ దనర్చు, దృచ్చపలేక్షణాప్రతిమలందు సడల్చినపాముకూసముల్, గ్రచ్చ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఱ నుత్తరీయతను గాంచుచు నున్నవి తత్కుచోపరిక్. రఘు. ౯. ౧౧.

(చోక్కా.)

ఆ. పాగ పచ్చడంబు పైకిఁ గూసంబును, పోఁగు
లుంగరములు బొజ్జకడుపు, గలిగినట్టివానిఁ
గందురు చుట్టముల్. వేమన. ౨. ౨౧.

కూహా. సం. వి. ఆ. స్త్రీ. కుజ్ఝటి, మంచు.

కూహకుఁడు. సం=కుహకుఁడు.

కూహన. సం=కుహన.

కృ

కృంతత్. సం. శత్రృ. కత్తిరించుచున్న; ఖండించుచున్న.

కృంతత్రము. సం.వి.అ.న. లాంగలము,నాఁగలి.

కృకణము. సం. వి.అ.పుం. ౧. క్రకరము,కక్కెర పక్షి. ౨. క్రిమి. ౩. కృకరము, దేహమందలివాయుభేదము.

కృకము. సం. వి. అ. పుం. కంఠము, కుత్తుక.

కృకరము. సం. వి. అ. పుం. ౧. కక్కెరపక్షి. ౨. తుమ్మును గలిగించు దేహస్థవాయువిశేషము. ౩. చవ్యము Ŧ. ౪.కరవీరము, గన్నేరు Ŧ. (వై.ని.)

కృకల. సం. వి. ఆ. స్త్రీ. పిప్పలి Ŧ.

కృకలాస(శ)ము. సం. వి. అ. పుం. సరటము, తొండ; ఊసరవెల్లి.

కృకవాకువు. సం. వి. ఉ. పుం. ౧. కోడి. ౨. నెమిలి. ౩. సరటము, తొండ;చిత్రభింబము, ఊసరవెల్లి.

కృకాటిక. సం. వి. ఆ. స్త్రీ. కంఠపశ్చాద్భాగము, మెడయందలి ఎత్తైనప్రదేశము.('ఘాట,ముచ్చిలిగుంట' అని కొందఱు.)

కృకూలాసము. సం=కృకలాసము. (కల్ప)

కృచ్ఛ్రప్రాణుఁడు. సం. విణ. (అ. ఆ. అ) ౧. ప్రాణాపాయములో నున్నవాఁడు. ౨. కష్టపడి జీవించువాఁడు. (విల్యమ్సు)

కృచ్ఛ్రము. సం. విణ. (అ. ఆ. అ) ౧. కష్టమైనది. ౨. పాపయుక్తము. వి. అ. పుం. న. ౧. సాంతపనాదివ్రతము. ౨. కష్టము,దుఃఖము; బాధ, పీడ. పుం. మూత్రకృచ్ఛ్రరోగము. న.పాపము.

కృచ్ఛ్రారి. సం. వి. ఇ. పుం. బిల్వభేదము, ఒకజాతిమారేడు Ŧ.

కృచ్ఛ్రార్ధము. సం. వి. అ. పుం. ఆఱుదినములు చేయఁదగినవ్రతవిశేషము.

శ్లో. సాయం ప్రాతస్తథైకైకం దినద్వయమయాచితం, దినద్వయం చ నాశ్నీయాల్ కృచ్ఛ్రార్ధసోఽభిధీయతే. (కల్ప.)

కృణువు. సం. వి. ఉ. పుం. చిత్రకరజాతి, ముచ్చిజాతి.

కృతకము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కృత్రిమము, కల్పితమైనది. (ఉదా:కృతకపుత్రుఁడు=కల్పితపుత్రుఁడు,పెంపుడుకొడుకు.) ౨. నిజముకానిది, కపటమైనది.

కృతకాద్రి. సం. వి. ఇ. పుం-క్రీడించుటకొఱకు నిర్మింపఁబడినపర్వతము-చేఁతగట్టు.

కృతకాముఁడు. సం. విణ. (అ. ఆ. అ.) అవాప్తకాముఁడు, కోరికలు నెఱవేఱినవాఁడు.

కృతకృత్యుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) విహితకృత్యమును చేసినవాఁడు, కృతార్థుఁడు. (ఇట్లే: కృతక్రియుఁడు, కృతకార్యుఁడు.)

కృతక్షణుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. లబ్ధావకాశుఁడు, సమయము దొరకినవాఁడు. ౨. నియతసమయముకొఱకు తహతహతో నెదురుచూచువాఁడు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వ. వయం సర్వే సోత్సుకాః కృతక్షణా స్తిష్ఠామః. సం. పంచ. ౧.

కృతఘ్నుఁడు. సం. విణ. (అ.ఆ.అ.) చేసినమేలు మఱచువాఁడు.

కృతచ్ఛిద్ర. సం. వి. ఆ. స్త్రీ-లోపల రంధ్రము గలది-కోశాతకి, బీఱకీ.

కృతజ్ఞము. సం. వి. అ. పుం-చేసినమేలు మఱవనిది-కుక్క. (మే. ని.)

కృతజ్ఞుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) చేసినమేలు స్మృతియం దుంచుకొనువాఁడు.

కృతత్ర. సం. వి. ఆ. స్త్రీ. త్రాయమాణలత, కలుఁగానుగుకీ.

కృతదాసుఁడు. సం. వి. అ. పుం. నియతకాలము వఱకు దాసుఁడనుగా నుందు నని చేరినవాఁడు.

కృతనిశ్చయుఁడు. సం. విణ. (అ. ఆ. అ)-చేయఁబడిన నిశ్చయము గలవాఁడు-నిశ్చయము చేసికొన్నవాఁడు.

కృతపడు. మి. అ. క్రి. (కృతము + పడు) గతించు, కడచు.

వ... దేవా వినుము వగచినం గృతపడినకార్యం
బు గ్రమ్మఱం బొడమునే డెందంబు గుందు
నంతియ కాక... భార. కర్ణ. ౧. ౨౨౬.

కృతపుంఖుఁడు. సం. విణ. (అ.ఆ.అ.) శరాభ్యాసమందు నిపుణుఁడు, విలువిద్యయందు నేర్పరియైనవాఁడు.

కృతపూర్వము. సం. విణ. (అ. ఆ. అ) పూర్వకృతము, పూర్వము చేయఁబడినది.

కృతపూర్వి. సం. విణ. (న్. ఈ. న్.) పూర్వము చేసినవాఁడు.

కృతప్రతిజ్ఞుఁడు. సం. విణ. (అ. ఆ. అ) ప్రతిజ్ఞ చేసినవాఁడు.

కృతఫల. సం. వి. ఆ. స్త్రీ. కోలశింబి, ఒకానొక లత కీ. (విల్యమ్సు)

కృతఫలము. సం. వి. అ. న. కక్కోలము కీ. (వాచ)

కృతబుద్ధి. సం. విణ. (ఇ)౧. శిక్షితమైనబుద్ధి గలవాఁడు, పండితుఁడు, ప్రాజ్ఞుఁడు. ౨. స్థిరచిత్తుఁడు. వి. ఇ. స్త్రీ. ౧. శిక్షితమైనబుద్ధి. ౨. స్థిరచిత్తము.

కృతమతి. సం. విణ. (ఇ) ౧. నిశ్చితమనస్కుఁడు. ౨. విద్వాంసుఁడు.

కృతమాలము. సం. వి. అ. పుం. ఆరగ్వధము, ఱేల కీ.

కృతము. సం. విణ. (అ.ఆ.అ)౧. చేయఁబడినది. ౨. సంపాదింపఁబడినది. ౩. జనితము, పుట్టింపఁబడినది. ౪. అభ్యస్తము, అలవాటు చేయఁబడినది. (ఉదా: కృతాస్త్రుఁడు.) ౫. సిద్ధము చేయఁబడినది, పక్వము. (ఉదా: కృతాన్నము) ౬. హింసితము, నొప్పింపఁబడినది. ౭. పర్యాప్తము, చాలినది. ౮. నియమితము. (ఉదా: కృతకాలము.) వి. అ. పుం. న. కృతయుగము. న. ౧. ఉపకారము, చేసినమేలు. ౨. ఫలము. ౩. కృత్యము, చేఁత, పని. ౪. అన్నాదిరూపహవ్యము. (వై. ని.)

కృతముఖుఁడు. సం. విణ. (అ. ఈ, ఆ. అ.) ౧. పండితుఁడు. ౨. నిపుణుఁడు, నేర్పరి.

కృతలక్షణుఁడు. సం. విణ. (అ. ఆ. అ) ౧. గుణములచేత ప్రసిద్ధి చెందినవాఁడు. ౨. కృతయుగలక్షణములు గలవాఁడు.

ఉ. కోప మొకింత లేదు బుధకోటికిఁ గొంగుఁ
బసిండి సత్యమా, రూపము తారతమ్యము లె
ఱుంగు స్వతంత్రుఁడు నూతనప్రియా, టోప
ము లేనినిశ్చలుఁ డిటుల్ కృతలక్షణుఁడై

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చెలంగఁగా, ద్వాపరలక్షణుం డనఁగ వచ్చునొకో యలధర్మనందనుక్. విజ. వి. ౧. ౨౩. (ఇది పైరెండర్థములకు నుదాహరణము.) ౩. కృతచిహ్నుఁడు, గుఱుతిడఁబడ్డవాఁడు.

కృతవర్మ(ర్ముఁడు). సం. వి. న్. పుం. యదువంశ్యుఁ డగు ఒకానొక క్షత్రియుఁడు.

కృతవిద్యుఁడు. సం. విణ. (అ. ఆ. అ) అభ్యస్తవిద్యుఁడు, విద్య నభ్యసించినవాఁడు, పండితుఁడు.

కృతవీర్యుఁడు. సం. విణ. (అ. ఆ. అ) వీర్యవంతుఁడు. వి. అ. పుం. చంద్రవంశ్యుఁ డగునొక రాజు, కార్తవీర్యార్జునునితండ్రి.

కృతవేతనుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) చేసిన పనికి కూలి పుచ్చుకొనువాఁడు. (దాసాది) ఇట్లే: కృతభృతికుఁడు.

కృతవేది. సం. విణ. (న్. నీ. న్) చేసినమే లెఱిఁగినవాఁడు, కృతజ్ఞుఁడు.

కృతవేధకము. సం. వి. అ. పుం. శ్వేతకోశాతకి, తెల్లబీఱ♣.

కృతవేధన. సం. వి. ఆ. స్త్రీ. కోశాతకి, బీఱ♣.

కృతశిల్పుఁడు. సం. విణ. (అ. ఆ. అ) అభ్యసింపఁబడినశిల్పవిద్య గలవాఁడు; శిల్పమునందు నేర్పరి.

కృతశ్రముఁడు. సం. విణ. (అ. ఆ. అ) -శాస్త్రశిల్పాదులందు-పరిశ్రమము చేసినవాఁడు.

కృతసాపత్నిక. సం. వి. ఆ. స్త్రీ. అధివిన్న, తాను బ్రతికియుండఁగా మరల పెండ్లాడినభర్త గలస్త్రీ.

కృతహస్తుఁడు. సం.విణ. (అ. ఆ. అ) గుఱి తప్పక యేయువాఁడు, విలువిద్యయందు నేర్పరి; నేర్పరి.

కృతాంజలి. సం. విణ. (ఇ) చేమోడ్చినవాఁడు. వి. ఇ. పుం.౧. లజ్జాలువు,సోఁకుడుముడుఁగు.♣. ౨. కూర్చినదోసిలి.

కృతాంతము. సం. విణ. (అ.ఆ. అ)-చేయఁబడినఅంతము గలది-౧. ముగింపఁబడినది. ౨. నశింపఁజేయఁబడినది. వి. అ. పుం. ౧. సిద్ధాంతము. ౨. పాపము, అశుభము. ౩. దైవము, భాగ్యము, అదృష్టము. ౪. శనివారము. ౫. భరణీనక్షత్రము.

కృతాంతుఁడు. సం. వి. అ. పుం. ౧. యముఁడు. ౨. శని.

కృతాత్ముఁడు. సం. విణ. (న్. ఆ, న్. న్) ౧. శిక్షిత మగుమనస్సు గలవాఁడు, మనస్సును లోఁబఱచుకొన్నవాఁడు. ౨. శుద్ధాంతఃకరణుఁడు, నిర్మల మగుమనస్సు గలవాఁడు.

కృతాయాసుఁడు. సం. విణ. (అ. ఆ. అ) ఆయాసము నొందినవాఁడు.

కృతార్థుఁడు. సం. విణ. (అ. ఆ. అ)-నెఱవేర్పుకొన్న పని గలవాఁడు-కృతకృత్యుఁడు.

కృతాలయము. సం. విణ. (అ. ఆ. అ) వాసస్థానము నేర్పఱచుకొన్నది. వి. అ. పుం. కప్ప.

కృతావధానుఁడు. సం. విణ. (అ. ఆ. అ) సావధానుఁడు, ఎచ్చరిక గలవాఁడు.

కృతాస్త్రుఁడు. సం. విణ. (అ. ఆ. అ) అస్త్రములందు శిక్షితుఁ డైనవాఁడు, అస్త్రవిద్యయందు నేర్పు గలవాఁడు.

కృతాహారుఁడు. సం. విణ. (అ. ఆ. అ) ఆరగించినవాఁడు, భోజనము చేసినవాఁడు.

కృతి. సం. విణ. (న్. నీ.న్) ౧-నెఱవేర్చుకొనిన పని గలవాఁడు-ధన్యుఁడు. ౨. కుశలుఁడు, నేర్పరి. ౩. పండితుఁడు. వి. ఇ. స్త్రీ. ౧. చేయుట. ౨. క్రియ, పని. ౩. ప్రబంధము, గ్రంథము. ౪. ప్రయత్నము. ౫. హింస. ౬. ఇర్వది యను సంఖ్య. (ఉదా: కృతికరుఁడు=ఇరువది చేతులు గలవాఁడు, రావణుఁడు.) ౭.(ఛంద)ఒక్కొక్క-

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పాదమునకు ఇరువది యక్షరములు గల ఒకానొక ఛందస్సు.

కృతుఁడు. సం. వి.అ. పుం. కూటికి పని సేయుదాసుఁడు. (నై. ని.)

కృతోదకుఁడు. సం. విణ. (అ. ఆ. అ) ౧. స్నానము చేసినవాఁడు. ౨. ఉదకకర్మ మాచరించినవాఁడు, తర్పణము విడిచినవాఁడు.

కృత్తము. సం. విణ. (అ. ఆ. అ) ఛేదింపఁబడినది.

కృత్తి. సం. వి. ఇ. స్త్రీ. ౧. (మృగాదుల) తోలు, చర్మము. ౨. భూర్జపత్త్రము, బుజపత్త్రి కీ. ౩. చెట్టుపట్ట. ౪. కృత్తికానక్షత్త్రము. (మే. ని.) ౫. కత్తిరించుట, ఖండించుట.

కృత్తిక. సం. వి. ఆ. స్త్రీ. అశ్విన్యాదులయందు మూఁడవనక్షత్త్రము. (వాచ-ఇది నిత్యబహువచనాంతమని వై. ని.)

కృత్తికాభవుఁడు. సం. వి. అ. పుం. కార్తికేయుఁడు, కుమారస్వామి.

కృత్తివాసుఁడు. సం. వి. స్, అ. పుం. తోలుదాలుపు, శివుఁడు. (సకారాంతమైనపుడు రూ. కృత్తివాసుఁడు.)

కృత్తు. సం. విణ. (త్) చేయువాఁడు. (ఈయర్థమున సమాసాంతమునందే యుండును. ఉదా: పుణ్యకృత్తు, మొ.) వి. త్. పుం. (వ్యాక) విశేష్యవిశేషణరూపములు ఏర్పడుటకై క్రియలపైవచ్చుప్రత్యయము. (కృదంతములు=క్రియాజన్యవిశేష్యవిశేషణరూపములు. ఉదా: మొలక, వాలిక, గమనము, బంధకుఁడు, మొ.)

కృత్య. సం. వి. ఆ. స్త్రీ. ౧. క్రియ, పని. ౨. అభిచారక్రియవలనఁ బుట్టినదేవతామూర్తి భేదము.

కృత్యము. సం. విణ. (అ. ఆ. అ) ౧. చేయఁదగినది. ౨. క్రుద్ధము, కోపగించినది. ౩. లుబ్ధము, లోభయుక్తము. ౪. భీతము, జడిసినది. ౫. విద్విష్టము. ౬. అవమానితము, పరాభవింపఁబడినది. ౭. ఛేదింపఁదగినది. (శే. ని.) వి. అ. న. కార్యము, పని; ప్రయోజనము. (కల్ప) పుం. (వ్యాక) తవ్యదాదిప్రత్యయము.

కృత్రిమధూపకము. సం. వి. అ. పుం. అనేక పరిమళవస్తువులు కూర్చి చేసినధూపద్రవ్యము.

కృత్రిమపుత్రకము. సం. వి. అ. పుం. వస్త్రాదులచేత చేయఁబడినబొమ్మ.

కృత్రిమపుత్త్రుఁడు. సం.వి. అ. పుం. ధనక్షేత్రాదులందు ఆశ కలిగించి పెంచుకొన్నమాతాపితృవిహీనపుత్త్రుఁడు.

ఇట్లే: కృత్రిమసుతుఁడు, మొ.

కృత్రిమము. సం. విణ. (అ.ఆ.అ) స్వాభావికము కానిది, కల్పితము. (ఉదా: కృత్రిమమైత్త్రి.) వి. అ. పుం. సిహ్లకము, చిల్లమడ్డి. న. ౧. బిడలవణము, ఒకరకముఉప్పు. ౨. కాచలవణము, గాజుప్పు. ౩. రసాంజనము.

కృత్స్నము. సం.వి. అ.న. ౧. నీరు. ౨. సమూహము. (వాచ.)

కృత్స్నము. సం.విణ. (అ.ఆ.అ.) సమస్తము, అంతయు. వి. అ. న. ౧. నీరు. ౨. కుక్షి, కడుపు.

కృదంతము. సం.వి. అ. పుం. కృత్ప్రత్యయము కడపటఁ గలపదము. (చూ. కృత్తు.)

కృదరము. సం. వి. అ. పుం. కుసూలము. (శౌణక, గాదె, మొ.)

కృప. సం. వి. ఆ. స్త్రీ. ప్రత్యుపకారమును గోరక పరులదుఃఖమును బోఁగొట్టవలెననెడి యిచ్ఛ, దయ, కనికరము.

కృపణము. సం. వి. అ. పుం. క్రిమి, పురుగు. న. దైన్యము.

శ్లో. వక్తుం నత్వాహముత్సహే సకృపణం దేహీతి
దీనం వచః. (వాచ)

కృపణుఁడు. సం. విణ. (అ. ఆ. ఆ.) ౧. నిర్ధనుఁడు, బీద. ౨. లోభి, పిసినిగొట్టు. ౩. కుత్సితుఁడు. ౪. మందుఁడు, వివేకము లేనివాఁడు.

కృపవాఁడు. మి. విణ. దయను బొందినవాఁడు, అనుగ్రహపాత్రుఁడు.

ఉ. ఎవ్వనిమూర్తి నార్తి యొకయించుక లేదు సభాంతరంబులం, దెవ్వఁడు పూజ్యుఁడై మెఱయు నీజను లెల్ల సదా విధేయులై, యెవ్వని నాశ్రయింపుదు రహీనవచోవిభవాభిరాముఁడై, యెవ్వఁడు తేజరిల్లు నతఁ డెప్పుడు నీ కృపవాఁడు భార్గవీ. వి. పు. ౧. ౨౦౩.

కృపసే(చే)యు. మి. స. క్రి. దయచేయు, దయతో నిచ్చు.

చ. ...అమ్మకుందుఁ డే, తనయుఁగ నాకు నీశిశువుఁ దాఁ గృపసేసె నటంచు హృష్టుఁడై. ఆము. ౫. ౫.

౨. దయతో నుపదేశించు.

సీ. మ్రొక్కి నా కైహికాముష్మిక సౌఖ్యప్రదాయి మంత్రము కృపచేయవలయు. వరాహ. ౧౨. ౪౬.

కృపాణము. సం. వి. అ. న.-కృపను పోఁగొట్టునది-ఖడ్గము, కత్తి.

కృపాణి. సం. వి. ఈ. స్త్రీ. ౧. కర్తరి, కత్తెర. ౨. ఛురిక, చురకత్తి.

కృపాణిక. సం. వి. ఆ. స్త్రీ. ఛురిక, చూరకత్తి.

కృపాళు(వు)ఁడు. సం. విణ. (ఉ) కనికరము గలవాఁడు.

కృపి. సం. వి. ఈ. స్త్రీ. కృపాచార్యుని చెల్లెలు, ద్రోణుని భార్య.

కృపీటపాలము. సం. వి. అ. పుం. ౧. కేనిపాతము, ఓడతెడ్డు. ౨. సముద్రము. ౩. వాయువు.

కృపీటము. సం. వి. అ. న. ౧. ఉదరము, కడుపు. ౨. జలము. ౩. ఇంధనము, కట్టియ, సమిధ.

కృపీటయోని. సం. వి. ఇ. పుం. అగ్ని, నిప్పు.

కృపుఁడు. సం. వి. అ. పుం. కృపాచార్యుఁడు. (అశ్వత్థామకు మేనమామ, చిరంజీవులలో నొకఁడు.)

కృమి. సం. వి. ఇ. పుం. ౧. క్రిమి, పురుగు. ౨. కడుపులో నులిపురుగులు పుట్టెడురోగము. ౩. గాడిద. ౪. లక్క.

కృమికంటకము. సం. వి. అ. న. ౧. వాయువిడంగము*. ౨. ఉదుంబరము, మేడి*.

కృమికము. సం. వి. అ. పుం. చిన్నక్రిమి.

కృమికర్ణము. సం. వి. అ. పుం. చెవిలో క్రిములు పుట్టురోగము.

కృమికోశము. సం. వి. అ. పుం. పట్టుకాయ.

కృమికోశోత్థము. సం. వి. అ. న. కౌశేయము, పట్టుబట్ట.

కృమిఘ్న. సం. వి. ఆ. స్త్రీ. హారిద్ర, పసుపు. (కల్ప)

కృమిఘ్నము. సం. విణ. (అ. ఈ. అ) క్రిములను చంపునది. (మనుష్యేతరము—మనుష్యకర్తృకమైనపుడు-అ. ఆ. అ.) వి. అ. పుం. ౧. వాయువిడంగము*. ౨. పలాండువు*. ౩. కోలకందము, ఒకజాతిదుంప*. ౪. పారిభద్రము, వేము*. ౫. భల్లాతకము, నల్లజీడి*.

కృమిఘ్ని. సం. వి. ఈ. స్త్రీ. ౧. ధూమపత్ర, పాగాకు*. ౨. విడంగము*.

కృమిజ. సం. వి. ఆ. స్త్రీ. లాక్ష, లక్క.

కృమిజగ్ధము. సం. వి. అ. న. అగురువు, అగలు.

కృమిజము. సం=కృమిజగ్ధము.

కృమిజలజము. సం=కృమిశంఖము. (రా. ని.)
(ఇట్లే: కృమివారిరుహము. రా. ని.)

కృమిణము. సం. విణ. (అ. ఆ. అ.) క్రిములు గలది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కృమిదంతకము. సం.వి.అ.పుం. పంటిలో క్రిములుగలిగించురోగము, దంతరోగభేదము.

కృమిపర్వతము. సం. వి. అ. పుం. పుట్ట.

కృమిఫలము. సం.వి.అ.పుం.ఉదుంబరము, మేడి‡. న. మేడిపండు.

కృమిరిపువు. సం.వి.ఉ.పుం. వాయువిళంగము‡. ఇట్లే: కృమిశత్రువు.

కృమిల. సం. వి. ఆ. స్త్రీ. బహుప్రసవ యగుస్త్రీ, పెక్కుబిడ్డలు గన్నయాఁడుది.

కృమిలము. సం=కృమిణము.

కృమిలిక. సం.వి.ఆ.స్త్రీ. ఎఱ్ఱరంగు వేసిననారబట్ట.

కృమిశంఖము. సం. వి. అ. పుం. శంఖభేదము.

కృమిశుక్తి. సం. వి. ఇ. స్త్రీ. జలశుక్తి,నీటియందలి గుల్ల, శంబూక.

కృమిూలకము. సం.వి. అ.పుం. వనముద్గము,అడవిపెసర‡.

కృశము. సం. విణ. (అ.ఆ.అ.) ౧.బక్కది,చిక్కినది. ౨.సూక్ష్మము, సన్నము. ౩.అల్పము,కొంచెపాటిది, చిన్నది. ౪. క్షీణదశలో నున్నది.

కృశర. సం. వి. ఆ. స్త్రీ=కృశరము. (కల్ప)

కృశ(స)రము. సం.వి.అ.పుం. నూవులు బియ్యము కలిపి వండినపక్వాన్నము.

కృశల. సం. వి. ఆ. స్త్రీ. కేశము, వెండ్రుక.

కృశశాఖము. సం. వి. అ. పుం. పర్పటము, పాపటచెట్టు.

కృశాంగము. సం. విణ. (అ. ఈ, ఆ. అ.) కృశించిన అంగములు కలది.

కృశాంగి. సం. వి. ఈ. స్త్రీ.ప్రేంకణము,ప్రియంగులత‡.

కృశానురేతసుఁడు. సం. వి. స్. పుం-అగ్నియందు రేతస్సును వైచినవాఁడు- శివుఁడు. (రూ· కృశానురేతుఁడు.)

కృశానువు. సం. వి. ఉ. పుం. ౧. అగ్ని, నిప్పు. ౨. చిత్రమూలము‡.

కృశాశ్వి. సం.వి.న్. పుం-కృశాశ్వుఁ డనువానిచే రచింపఁబడిననటసూత్రము అధ్యయనముచేసినవాఁడు-నటుఁడు, నట్టువుఁడు.

కృశి(యి)ంచు. సం. అ.క్రి.క్షీణించు, సన్నగిల్లు.

మ... కృశించె మే నరుచి యాలో మించె నారుల్లసిం,చె నురుశ్రాంతి జనించె గర్భము రహించె న్మించె నిట్టూరుపుల్. ఉ. రా. ౧. ౧౮౧.

గీ.తనువు కృశియింప శాంతితోఁ దపము సేయు. ఉ. రా. ౫. ౧౮౩.

స. క్రి. కృశింపఁజేయు, క్షీణింపఁజేయు.

(యమునిమాట) క. హరిపాదభక్తులై యీ,శ్వరనిందయు శంభుచరణసంసేవకులై, హరినిందయుఁ గావించిన,దురితాత్ముల లేదు దప్పిలోఁ గృశియింపఁ౯. రుక్మా. ౨.౨౬, ౨౭.

కృశిక. సం. వి. ఆ. స్త్రీ. ఆఖుకర్ణిలత,ఎలుకచెవి‡.

కృశోదరము. సం. విణ. (అ. ఆ, ఈ. అ.) సన్నని నడుము కలది.

కృశ్యత్. సం. శత్రు. కృశించుచున్న.

కృషకము. సం. వి. అ. పుం. ౧ వృషభము, ఎద్దు. ౨. ఫాలము, నాఁగటికఱ్ఱు. (మే. ని.)

కృషకుఁడు. సం. విణ. (అ. షికా. అ.) కర్షకుఁడు, దున్నువాఁడు. (మే. ని.)

కృషత్. సం=కర్షత్.

కృషాణుఁడు. సం. వి. అ. పుం. సేద్యగాఁడు, కర్షకుఁడు. (వాచ.)

కృషి. సం. వి. ఇ. స్త్రీ. కరిసనము, సేద్యము.

కృషికము. సం.వి.అ.పుం. ఫాలము,నాఁగటికఱ్ఱు.

కృషికుఁడు. సం.విణ.(అ.ఆ.అ.) సేద్యకాఁడు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కృషీవలుఁడు. సం=కృషికుఁడు.

కృష్టపచ్యము. సం. విణ. (అ.ఆ.అ.) దున్నినపొలమునందు పండునది. (ధాన్యాది.)

కృష్టపాక్యము. సం.విణ. (అ.ఆ.అ.) దున్నినపొలమున పండింపఁబడునది. (ధాన్యాది)

కృష్టము. సం.విణ.(అ.ఆ.అ) ౧.ఆకర్షింపఁబడినది, ఈడ్వఁబడినది. ౨. దున్నఁబడినది.(నేల) వి.అ.న. ౧. కర్షణము,దున్నుట. ౨.లాగుట. ౩.కృశించుట.

కృష్టి. సం.వి.ఇ.పుం.పండితుఁడు. స్త్రీ. ౧. ఆకర్షణము, ఈడ్చుట, లాగుట. ౨. దున్నుట. ౩. కృశించుట.

కృష్ణ. సం.వి.ఆ.స్త్రీ. ౧.కృష్ణానది. ౨.ద్రౌపది. ౩. యమునానది. ౪. దుర్గ. ౫. అగ్నిజిహ్వాభేదము. ౬. ద్రాక్షకీ. ౭. నీలికీ. ౮. పిప్పలికీ. ౯. నల్లగలిజేరుకీ. ౧౦.నల్లజీలకఱ్ఱకీ.౧౧.గుమ్మడికీ.౧౨.కటుకరోహిణికీ.౧౩.శారిబాభేదము,ఒకజాతిమామెనకీ.౧౪.రాజసర్షపముకీ. ౧౫.పర్పటికీ.౧౬.కాకోలి,కారుకొల్లికీ.౧౭.సోమరాజి, కారుగచ్చకీ. ౧౮. కృష్ణతులసికీ. ౧౯. అతివిష, అతివసకీ. (కే. ని.)

కృష్ణకందము. సం.వి. అ.న-నల్లనిదుంప గలది-ఎఱ్ఱగలువకీ.

కృష్ణకము. సం.వి.అ.న. నల్లయిఱ్ఱితోలు.

కృష్ణకర్ముఁడు. సం.విణ.(న్)దురాచారవంతుఁడు, పాపకర్ముఁడు.

కృష్ణకాకము. సం. వి. అ. పుం. మాలకాకి, బొంతకాకి.

కృష్ణకాయము, సం. విణ. (అ.ఆ.అ.) నల్లని దేహము గలది. వి.అ.పుం. ౧.మహిషము,దున్న. ౨.నల్లని దేహము.

కృష్ణకాష్ఠము. సం. వి. అ. న.కాలాగరువు,నల్లనియగలు.

కృష్ణకోహలుఁడు. సం.వి.అ.పుం. జూదరి.(త్రి. ని.)

కృష్ణగంగ. సం.వి.ఆ.స్త్రీ. కృష్ణానది. (రా. ని.)

కృష్ణగంధ. సం.వి.ఆ.స్త్రీ.శోభాంజనము,మునగకీ.

కృష్ణగతి. సం.విణ.(ఇ) దురాచారుఁడు.వి.ఇ.పుం. కృష్ణవర్త్మ, అగ్ని.

కృష్ణగర్భము. సం. వి. అ. పుం. కట్ఫలము, పినగుమ్ముడుకీ.

కృష్ణచంచుకము. సం. వి. అ. పుం-నల్లనిముక్కుగలది-చణకము, సెనగకీ.

కృష్ణచూడిక. సం. వి. ఆ. స్త్రీ-నల్లనిఅగ్రముగలది-గురిజ, గురివెందకీ.

కృష్ణచూర్ణము. సం. వి. అ. న. లోహమలము, ఇనుపత్రుప్పు.

కృష్ణజట. సం. వి. ఆ. స్త్రీ. జటామాంసికీ.

కృష్ణజీరకము. సం. వి. అ. పుం. నల్లజీలకఱ్ఱకీ.

కృష్ణతండుల. సం. వి. ఆ. స్త్రీ. కర్ణస్ఫోటాలత.

కృష్ణతామ్రము. సం. వి. అ. న. గోశీర్షచందనము, నల్లగాను ఎఱ్ఱగాను నుండుచందనము.

కృష్ణతారము. సం. విణ. (అ. ఆ. అ) నల్లనికనుగ్రుడ్లు గలది. వి. అ. పుం. హరిణము, ఇఱ్ఱి.

కృష్ణత్రివృత. సం. వి. ఆ. స్త్రీ. నల్లతెగడకీ.

కృష్ణదంత. సం. వి. ఆ. స్త్రీ. కాశ్మరీవృక్షము, గుమ్ముడుకీ.

కృష్ణదేహము. సం. విణ. (అ. ఆ. అ.) నల్లనిదేహము గలది. వి. అ. పుం. ౧. తుమ్మెద. ౨. నల్లని దేహము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కృష్ణద్వైపాయనుఁడు. సం. వి. అ. పుం. వ్యాసుఁడు.

కృష్ణధ(ధు)త్తూరము. సం. వి. అ. పుం. నల్లయుమ్మెత్త‡.

కృష్ణధనము. సం. వి. అ. న. ద్యూతాదిదుర్వ్యాపారములచే గడించినధనము.

కృష్ణనింబము. సం. వి. అ. పుం. సురభిచ్ఛదము, కఱివేఁపచెట్టు.

శ్లో. కృష్ణనింబః కాలశాకః కైడర్యః సురభిచ్ఛదః. (షట్స్కంధనిఘంటువు.)

కృష్ణనీలా(లము)లు. సం. వి. అ. పుం. బ.ధాన్యవిశేషము.

సీ. మందిగండ్రలు నాగమల్లెలు తీఁగెమల్లెలు కృ
ష్ణనీలాలు వెలువడాలు. హంస. ౪. ౧౨౮.

కృష్ణపర్ణము. సం. వి. అ. పుం. మహాపిండీతకము, పెద్దమంగ‡.

కృష్ణపర్ణి. సం. వి. ఈ. స్త్రీ. కృష్ణతులసి, నల్లతులసి‡.

కృష్ణపాకఫలము. సం. వి. అ. పుం. కరమర్దము, కలివె‡.

కృష్ణపాకము. సం=కృష్ణపాకఫలము.

కృష్ణపుష్పము. సం.విణ.(అ.ఆ.అ.) నల్లనిపువ్వులుగలది. వి. అ. పుం. నల్లయుమ్మెత్త‡.

కృష్ణపుష్పి. సం. వి. ఈ. స్త్రీ. ప్రియంగువు‡.

కృష్ణఫల. సం.వి.ఆ. స్త్రీ. సోమరాజి, కారుగచ్చ‡.

కృష్ణభూమము. సం. వి. అ. పుం. నల్లరేగడనేలగలదేశము.

కృష్ణభేద. సం.వి.ఆ.స్త్రీ. కటుకరోహిణి‡.

కృష్ణభేది. సం. వి. ఈ. స్త్రీ=కృష్ణభేద.

కృష్ణము. సం.విణ. (అ.ఆ.అ.) ౧. నల్లనిది. ౨.భీతము, వెఱచినది. ౩. అసుభము. వి. అ. పుం. ౧.నలుపు. ౨. కాకి. ౩. కోయిల. ౪. కలివెచెట్టు. ౫. అగ్ని. ౬.బహుళపక్షము. ౭. వ్రీహిభేదము. ౮. మేఘము. ౯. కలియుగము. ౧౦. నల్లత్రాఁచు. ౧౧. నల్లయిఱ్ఱి. ౧౨. ఒకజాతియెలుక. న. ౧. మరిచము, మిరియము. ౨. ఇనుము. ౩.నీలాంజనము, సౌవీరాంజనము. (రా. ని.) ౪. కాలాగురువు, నల్లఅగలు. (కల్ప) ౫. సీసము. ౬. పాపము. (కే. ని.)

కృష్ణముఖము. సం.విణ. (అ.ఆ, ఈ.అ.) నల్లనిముఖముగలది. వి.అ.పుం. కొండమ్రుచ్చు.

కృష్ణమూలి. సం.వి.ఈ.స్త్రీ. శారిబావిశేషము, ఒకజాతిమామెన‡.

కృష్ణయజుర్వేదము. సం.వి. అ.పుం. తైత్తిరీయకయజుర్వేదము.

కృష్ణరక్తిక. సం.వి.ఆ.స్త్రీ. గుంజ, గురివెంద‡.

కృష్ణరాయఁడు. సం. వి. అ. పుం. విజయనగరాధీశుఁడగు ఒకప్రభువు.

మ...దీర్ఘాయువు నిచ్చుఁగావుత గుణాంభోరా
శికిం కృష్ణరా,యనికిన్ వారణరాజవక్త్రుఁడు
కృపాయత్తైకచిత్తాబ్జుఁడై. పారి. ౧. ౩.

గీ. ...అచ్యు,తాంశసంభవుఁ గృష్ణరాయక్షితీం
ద్రు. మనుచ. ౧. ౩౧.

మ. అలపోత్రిప్రభుదంష్ట్ర భోగివరభోగాగ్రా
ళిరా లుద్భటా,చలకూటోపలకోటిరూపుచె
డ నిచ్చల్ రాయఁగా నైనమొ, క్కలు
భూకాంతకు నున్న నయ్యె నరసక్ష్మాపాలు
శ్రీకృష్ణరా,యలబాహామృగనాభిసంకుమద
సాంద్రాలేపపంకంబునన్. మనుచ. ౧. ౩౫.

కృష్ణల. సం. వి. ఆ. స్త్రీ. గురివెంద‡.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కృష్ణలవణము. సం.వి.అ.న. ౧.గాజుప్పు.౨.సౌవర్చలవణము.

కృష్ణలోహము. సం. వి. అ. న. అయస్కాంతము, సూదంటుఱాయి.

కృష్ణలోహితము. సం. వి. అ. పుం. నలుపును ఎఱుపును కలసినరంగు, ధూమ్రవర్ణము, బూడిదరంగు.

కృష్ణవర్త్మ. సం. విణ. (న్. న్, ఆ. న్) ౧. దుష్టవర్తనము గలవాఁడు, చెడ్డనడవడిగలవాఁడు. వి. న్. పుం. ౧-నల్లనిమార్గము గలవాఁడు-అగ్ని. ౨. రాహువు. ౩. చిత్రమూలము, చిత్రకము‡.

కృష్ణవల్లి. సం. వి. ఈ. స్త్రీ. ౧. కృష్ణతులసి‡. ౨. కర్కటి, దోస‡. ౩. శారిబాభేదము, ఒకజాతి మామెన‡. ౪. ఒకజాతిదూడపాల‡.

కృష్ణవల్లిక. సం. వి. ఆ. స్త్రీ.జతుకాలత,కోరింద‡.

కృష్ణవానరము. సం. వి.అ.పుం. కొండమ్రుచ్చు.

కృష్ణవృంత. సం. వి. ఆ. స్త్రీ. ౧. కుబేరాక్షి, కలిగొట్టు‡. ౨. మాషపర్ణి, కారుమినుము‡.

కృష్ణవేణ(ణ్ణ). సం. వి. ఆ. స్త్రీ=కృష్ణవేణి. రా. ని. కాశికావృత్తి. ౨. ౧. ౨౧.

కృష్ణవేణి. సం. వి. ఈ. స్త్రీ. కృష్ణానది. సం. భాగ. ౫. ౧౯. ౧౮. సం. భార. సభా. ౯. ౨౪.

కృష్ణశకుని. సం. వి. ఇ. పుం. ౧. కాకి. ౨. నల్లనిపక్షి.

కృష్ణశృంగము. సం. వి. అ. పుం. దున్నపోతు.

కృష్ణసఖము. సం. వి. అ. పుం. అర్జునవృక్షము, మద్ది‡.

కృష్ణసఖి. సం. వి. ఈ. స్త్రీ. నల్లజీలకఱ్ఱ‡.

కృష్ణసఖుఁడు. సం. వి. అ. పుం. అర్జునుఁడు.

కృష్ణసర్షపము. సం. వి. అ. పుం. నల్లావ‡.

కృష్ణసార. సం. వి. ఆ. స్త్రీ. శింశప, ఇరుగుడు‡.

కృష్ణసా(శా)రము. సం. వి. అ. పుం. ౧. నల్లయిఱ్ఱి. ౨. ఇరుగుడు, శింశప‡. ౩. జెముడు‡.

కృష్ణస్కంధము. సం. వి. అ. పుం. తమాలము, చీకటిమ్రాను.

కృష్ణాంజని. సం. వి. ఈ. స్త్రీ. కాలాంజనీవృక్షము, అడవిప్రత్తి‡.

కృష్ణాగురువు. సం. వి. ఉ. న. నల్లయగలు.

కృష్ణాచలము. సం. వి. అ.పుం-కృష్ణునకు ప్రియమగుకొండ-రైవతకపర్వతము. (కల్ప)

కృష్ణాజినము. సం. వి. అ. న. నల్లయిఱ్ఱితోలు.

కృష్ణాధ్వుఁడు. సం. వి. న్. పుం. కృష్ణవర్త్మ, అగ్ని.

కృష్ణాభ. సం. వి. ఆ. స్త్రీ. కాలాంజని, అడవిప్రత్తి‡.

కృష్ణామిషము. సం. వి. అ. న-రంగునందు కృష్ణునితో స్పర్ధగలది-ఇనుము.

కృష్ణాయసము. సం. వి. అ. న. ఇనుము.

కృష్ణార్జకము. సం. వి. అ. పుం. ౧. నల్లగగ్గెర‡. ౨. నల్లతులసి‡.

కృష్ణాలువు. సం. వి. ఉ. పుం. కాలాలువు, నల్లగెనసు‡.

కృష్ణావాసము. సం. వి. అ. పుం-కృష్ణునినివాసస్థానము-అశ్వత్థము, రావి‡.

కృష్ణాష్టమి. సం. వి. ఈ. స్త్రీ. శ్రావణకృష్ణపక్షాష్టమి, గోకులాష్టమి.

కృష్ణిక. సం. వి. ఆ. స్త్రీ. నల్లావ‡.

కృష్ణిమ(ము). సం.వి.న్.పుం. నల్లఁదనము.

కృష్ణుఁడు. సం.వి.అ.పుం. ౧. దేవకీవసుదేవులకొడుకు. ౨. వేదవ్యాసుఁడు. ౩.అర్జునుఁడు. ౪.పర

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మాత్న. ౫.శూద్రుఁడు. (కే.ని.)

కృష్ణేక్షువు. సం.వి.ఉ.పుం. నల్ల చెఱకు.

కృష్ణోదుంబరిక. సం.వి.ఆ.స్త్రీ. కాకోదుంబరి, కాకిమేడి.

కృష్యమాణము. సం.విణ.(అ.ఆ.అ) ౧.దున్నఁబడుచున్నది. ౨.లాగఁబడుచున్నది.

కృష్యము. సం=కర్షణీయము.

కౢ

కౢప్తకీల. సం.వి.ఆ. స్త్రీ. వ్యవస్థాపత్త్రము, నియమపత్త్రము. (దస్తావేజు, మొ.)

కౢప్తధూపము. సం.వి.అ.పుం. సిహ్లకము, చిల్లమడ్డి.

కౢప్తము. సం.విణ.(అ.ఆ.అ.) ౧. రచితము, నిర్మితము. ౨. సమర్థము. ౩. ఛిన్నము, ఖండింపఁబడినది.

శ్లో. కౢప్తకేశనఖశ్మశ్రుః...మను.౪. ౩౫.

కౢప్తి. సం. వి. ఇ. స్త్రీ. ౧. కల్పనము, రచించుట. ౨. అవధారణము, నిశ్చయము. ౩. ఏర్పాటు.

కౢప్తికము. సం. విణ. (అ. ఆ. అ) ప్రక్రయము, కొనుట. (హలా. ని.)

కె

కె. విణ. వృత్తియందు 'కెంపు' శబ్దముయొక్క లుప్తశేషము. (చూ. కెంపు. విణ.)

కెంగట. (చి. ని.) వి. తాటిటెంక.

సీ...కెంగటంచనఁగఁ జెలంగుఁ దాళ, బీజాభిధానంబు...ఆం. భా. ౨. ౭౮.

కెంచేము. విణ. దిట్ట?

క. కాంచిన ననసానాగడ, కెంచపుమాస్టీఁడు బెట్టు గెరలుచుఁ జెలిఁ బై, కొంచు నెదఁ దటాయించన్, గొంచించక మొగలిఱేకుగుమ్మితిఁ జిమ్మెన్. ఉ. హరిశ్చ. ౪. ౧౧౪.

వ. వారాంగనలకటాక్షమార్గం బపేక్షించుచిరుదుకెంచపుమాస్టీలచాలును ...ప్రబంధ. ౭౮.

కెందమ్మి. వి. (కెంపు+తమ్మి.) ఎఱ్ఱదామర, రక్తోత్పలము.

సీ. కెందమ్మి చెందమ్మి కెందామర యన రక్తోత్పలసంజ్ఞలై యొప్పుచుండు. ఆం. భా. ౧. ౧౬౪. పారి. ౩. ౨౪.

కెందామర=కెందమ్మి. నైష. ౮. ౭౧. ఆం. భా. ౧. ౧౬౪.

కెందోగ(వ). వి. (కెంపు + తోగ) ఎఱ్ఱకలువ, హల్లకము. ఉ. రా. ౬. ౬౧.

కెంపు. వి. ౧. పద్మరాగమణి.

సీ. మృగనేత్ర పెదవితో సొగసుఁ బూనఁ గడంగి కెంపు నీరసము చెక్కించుకొనియె. వసు. ౨. ౪౫.

సీ. పద్మరాగాభిధ పరఁగుఁ గెంపన...ఆం.భా. ౨. ౨౭౭. శశాం. ౩. ౪౩.

౨. రక్తిమ, ఎఱుపు.

క. వెండియు నుడుగక రవిసుతుఁ, డొండొండ నిశాతసాయకోత్కరము సము,ద్దండతఁ బైనించిన నా,ఖండలనందనుఁడు గెంపు గనుఁగవఁ గదురన్. భార. విరా. ౫.౧౦౬.

సీ. కెంజడల్ పై వ్రాలి కెంపు లీన విపంచి మొరయించునారదముని యనంగ. రా. వి. ౩. ౯.

౩. దంతక్షతము.

చ....విడికెంపుకెంపు మీ,ఱు మెఱుఁగుమోవి పైఁ జూఱుచుఱుక్కను కెంపులకుం దలంకఁగన్. దశా. ౭. ౧౫౬.

సీ. దంతక్షతంబు రత్నం బగుఁ గెంపు నాన్... ఆం. భా. ౩. ౫౪.

విణ. (క.త. కెమ్పు. మ. కెంబు—వృత్తియందు మీఁదివర్ణములు వైకల్పికముగా లోపించి 'కె' యనునది మిగులును. దానికి కొన్ని

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యెడల సమాగమమును, కొన్నియెడల పరమగుహల్లునకు ద్విత్వమును వచ్చును. ఉదా: కెంగేలు, కెంజడ, కెంధూళి, కెన్నురువు, కెమ్మోవి, మొ.) ఎఱ్ఱనిది.

చ... మేటివిల్లు వే, కొని కనుదోయి గెంపుగ న
కుంఠితవిక్రమ మొప్పఁ ద్రుంచె నా, తని
ఘనకార్ముకంబు...భార. కర్ణ. ౩. ౧౬౩.
(కెంపుగ౯=ఎఱ్ఱనిదికాఁగా.)

సీ. తెలిదమ్మివిరియింటి తెలిగంటి కెంపువా తెర
సొంపె పవడంపుఁదీఁగెగుంపు. దశా. ౧.
౧౬౪.

కెంగుచ్చు. ఆము. ౪. ౯౨.
కెంగేలు. భార. విరా. ౨. ౩౧౦.
కెంజడ. మనుచ. ౧. ౫౯.
కెంజాయ. భార. భీష్మ. ౨. ౨౨.
కెంజిగు(వు)రు. ఉ. రా. ౬. ౧౭. కళా. ౫.౫౫.
కెంపారు=ఎఱ్ఱనగు.

మ. ఘనకాద్రోద్ధతి భద్రకాళిక కటాక్షజ్యో
త్స్న గెంపార సుహ్వాని వక్త్రంబు బిగించి
యాఁదుటయు...కాశీ. ౬. ౨౨౭.

కెంపెక్కు=కెంపారు.

ఉ... నేల కెం, పెక్కుచు వచ్చె...భార. వి
రా. ౨. ౩౧౯.

కెంబువ్వు. అచ్చ. రా. యు. ౩౨౩. బిల్హ. ౨.
౧౯.
కెన్నురువు. ఆము. ౪. ౧౦౦.
కెమ్మోము. దశా. ౩. ౧౦౪.
కెమ్మోవి. నైష. ౨. ౨౬.
జ: కెందమ్మి, కెందామర, కెందొగ, కెంపుకంటి, కెంపుగాము, కెంపుసవతు, కెంబసుపు.

కెంపుకంటి. వి. (కెంపు + కన్ను)-ఎఱ్ఱనికన్నులు గలది-కోయిల. (శ. ర, బ్రౌ.)

కెంపుగాము. వి. (కెంపు + గ్రాము)- ఎఱ్ఱనిగ్రహము-కుజుఁడు, అంగారకుఁడు. (శ. ర, బ్రౌ.)

కెంపుసవతు. వి. (కెంపు+సవతు)-కెంపుతో సమాన మైనది-స్వాతీనక్షత్రము. (శ. ర.)

కెంబసుపు. వి. (కెంపు+పసుపు) కుంకుమము.

సీ. ననుపుగా దువ్వి తీర్చినకెంపు బాలేందుపస
మీఱునొసటి కెంబసుపుబొట్టు. శుక. ౨.
౪౨౩.

కెకరించు. అ. క్రి. అభిలషించు, కోరు. (బ్రౌ.)

ద్వి. లోలత నఱచేతిలో నిమ్మపండు, లీలఁ బో
షింప లాలితవైభవమున, సుకసుకంబున
నుండి స్రుక్కక చావఁ, గెకరించెదవు విధి
గెలువ నీవళ మె. నవ. ౧. ౬౮పా. ౧౬పం.

కెచ్చెలితనము. వి. అల్లరి, దొమ్మి, (బ్రౌ.)

కెడ=కడ. వి. (ఇట్లు పరుషాది గా శ. ర—గెడ? చూ. అగ్గెడ.) ౧. పార్శ్వము, ప్రక్క.

గీ. కృపుఁడు వృషసేనుఁడును వారి కెడన కూడి,
పార్థతనువునఁ దూపులు పఱపిరి...భార.
ద్రో. ౪. ౩౦౩. (శ. ర, ప్రాఁతప్రతులపాఠ
ము. 'గెడన' అని వావిళ్లప్రతిపాఠము.)

గీ. లలితకలకంఠకోలాహలంబు లెసఁగ, దళ
ముకొని రెండుగెడలఁ గాదంబకోటి, గొ
ల్వ రాచిల్కసాంబ్రాణిగుఱ్ఱ మెక్కి, దర్ప
కుఁడు పాంథజనులపై దండువెడలె. ఉ.రా.
౪. ౧౫౬.

సీ...పార్శ్వసంజ్ఞ, కెల ననఁ గెలఁ కనఁ గెడ
యన బగి యనఁ బ్రక్కయనంగఁ గన్ప
ట్టు...ఆం. భా. ౨. ౧౩౭. (ప్రాఁతప్రతిపా)

౨. దిక్కు.

సీ. ఇటు వల్లెత్రాటిమిక్కుటపుఁ డెక్కురికీబుకెడ
గొప్పతిప్ప వీక్షించినాఁడ. ప్రబంధ. ౧౪౯.

జ: కెడగూడు.

కెడగూడు. అ. క్రి. (√ కెడ) ౧. కూడు, గుంపగు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ద్వి. గుడికి నేతెంచునయ్యెడఁ బురజనులు,గెడ
గూడి తన్నిరుగెలఁకులఁ గొలువ. బస. పు.
౪. ౨౦౯ పం.

౨. ప్రక్కనుండు.

సీ. నెఱి లేక నీతోడు నీడ యై గెడగూడి పరఁగి
నన న్నింత యెరవు సేసి. కు. సం. ౫. ౬౦౨.

కెడపు. స. క్రి. (√ కెడయు-త. కిడప్పు) కెడయఁ జేయు.

౧. పడఁజేయు, పడవేయు, కూల్చు.

చ. మిడుక మదగ్రజన్ముఁ గుళవీఁదికిఁ గట్టుక
పోయి బావిలోఁ, గెడపితి పట్టిని న్నిపుడు
గీటణఁగింపక పోవ నిత్తునే. జై. భా. ౩.
౧౦౯.

(చంద్రకిరణములు) సీ. కెరలి చీకటిమ్రాను గెడ
పంగ నిక్కినసమయగజంబుదంతము లనంగ.
పారి. ౨. ౩౬.

౨. విసరివేయు, త్రోయు.

క. ఒకతూపున రఘువీరుఁడు, మకరాకరమధ్య
సీమ మారీచు సురాం,తకుఁ బడఁ గెడపి సు
బాహున్, బ్రకటశిలీముఖముఖాగ్ని భస్మ
ము చేసెన్. రామా. ౪. ౫౦.

౩. చంపు.

క. తొడిగిననాపటుబాణము,కడుఘోర మమో
ఘ మంతకర మగుటను నే,విడువను దొడిఁ
బడ నెవ్వనిఁ, గెడపునొ యని సంశయమున
గిరిచరవర్యా. భా. రా. కిష్కిం. ౧౯౩.

క. ఈహరిణనయనఁ గెడపిన, స్త్రీహత్యయుఁ గె
డప కున్నఁ జెచ్చెర స్వామి,ద్రోహంబును
బాటిల్లెడు, నూహించిన నాకు నెద్ది యుచి
తము చేయన్. హరిశ్చ. ౫. ౧౪౩.

౪. పాడుచేయు, నాశనముచేయు.

స్రగ్ధర. చించెం జెండాడె మట్టెం జిదిమె విఱి
చెఁ గ్రొచ్చెన్ విఘట్టించె దంచెన్,ద్రుంచెం
జక్కాడె మోఁదెం దొడసెఁ గెడపె నత్యు
ద్ధతిం గాళికాపూః, పంచక్రోశీధరిత్రీపరిధిఁ
గరిసురప్రత్యనీకుండు హేలా,సంచారోద
గ్రభంగిన్ జలముకొని వనీసౌధవప్రాట్టవీ
థుల్. కాశీ. ౬. ౧౨౬.

౫. హరించు, పోఁగొట్టు.

గీ. అచ్యుత యనంత గోవింద యనెడునామ,కీర్త
నం బాపథం బాచుఁ గెడపఁ జాలు,రోగజా
లంబు లెల్ల నారూఢిగాఁగఁ, దథ్య మీమాట
దప్పదు ధర్మపుత్ర. శేష. ౧. ౫౧.

కెడయాడు. అ. క్రి. (కెడ+ఆడు.) నడయాడు, సంచరించు.

సీ. ఈహంసయానంబు నింతయొప్పయి యున్నె
యతివ యిక్కడఁ గెడయాడె నేని. పోడ.
౭. ౩౯.

కెడయిక. వి. (√ కెడయు) ౧. పాటు, పతనము. (శ. ర.) ౨. చావు, మరణము. (శ. ర.)

కెడయు. అ. క్రి. (క. త. కెడు) ౧. విఱిగిపడు; పడు, కూలు.

క. కూలెడుగుఱ్ఱంబులు ధర,వ్రాలెడు నేనుఁగులుఁ
గెడయురథములు నై ... భార. భీష్మ. ౩.
౩౫౩.

ద్వి. ఉత్తరుఁడును మూర్ఛ నొరగె వావురము,
లెత్త లేకను నప్పు డిలమీఁదఁ బడియెఁ,గెడ
సిన వీక్షించి క్రీడి యేతెంచి, కడు వేగ హ
రులవాగలు పట్టి యెత్తి. ద్వి. భార. విరా.
౨. ౪౪ పా.

క. రక్కసకుఁ దాను నెక్కుడు, రక్కస యై
కృష్ణుఁ డిట్లు క్రౌర్యావేశం, బక్కజముగఁ
బచరింపఁగ, నక్కుటిలాసురియుఁ గెడసె
హా యనుచు భువిన్. హరి. పూ. ౫. ౧౫౧.

౨. ఛిన్నమగు, తెగు.

సీ. వరములు వడయంగ శిరములు గెడయంగఁ
బంక్తికంఠుఁడు వీరిపాలఁ గనియె. ఉ. హరి.
౨. ౧౭౧.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౩. చచ్చు, మరణించు.

మ. కెడసెన్ దుప్పులు డింకవేసి చెలుఁగుల్ గిట్టెన్ బులుల్ సింగముల్, కడగొట్టెన్ ... సారంగ. ౧. ౧౦౭.

క. అంగిరసుఁడ నీకేటికి, సంగరము తపస్వివరులసవనము హుతముల్, మ్రింగినలా వకట యిచటి,కిం గొఱయే తొలఁగు మెదిరి కెడయక నాచేన్. హరి. ఉ. ౮. ౭౯.

౪(=ఎడయు.)పాయు, ఎడ మగు.

గీ. ఎడసెఁ బురివిచ్చె నెడమయ్యెఁ గెడసెఁ జెంగెఁ, బాసెఁ గేడించె నాఁగను బరఁగుచుండు, వీడె ననుటకు...ఆం. భా. ౩. ౮౫.

జ: కెడపు, కెడయిక, కెడవు, కెడ్బెరసు.

కెడవు. వి. (√ కెడయు) పాటు, పతనము. (శ. ర, శ్రా.)విణ. ప్రక్కకు పడినది, ఒఱిగినది. (చూ. ఒడ్డగెడవు.)

క. విడువిడుఁడని ఫణి పలుకఁగఁ,గడుభరమున మొదలఁ గుదురు గలుగమిఁ గెడవై,బుడబుడరవమున నఖిలము, వడవడ వడఁకఁగ మహాద్రి వనధి మునింగెన్. భాగ. ౮. ౧౯౯.

తలకెడవుగన్=తలక్రిందుగా.

వ. భగ్నచరణంబులై తలకెడవుగం ద్రెళ్లినతురంగకళేబరంబులం గవుంగిలించుకొని ... పారి. ౫. ౧౩.

కెడ్బెరసు. విణ. (కెడ+బెరయు=కెడగూడు?-క. బెరసు=కూడిక, కలయిక.) సంకీర్ణము, కలసినది.

క. దురమున మెడ దొడ దల మొల,బరి శిర మురమక్కు ప్రక్క... కె,డ్బెరసై యేర్పడకతిభీ,కరమయ్యె జముండు కుడిచి క్రక్కినభంగిన్. కు. సం. ౧౧. ౭౬౦, ౬౯౪.

కెరగొట్టు. అ. క్రి. (కెరలు+కొట్టు. శ. ర.) కిలకిలఁబలుకు.

సీ... కెరగొట్టె ననఁగను గిలకిలఁబలి, కెనసెడి మాట యా...ఆం. భా. ౩. ౯౭.

కెరలించు=కెరలుచు.

(ప్రకోపింపఁజేయు, ఉద్రేకింపఁజేయు.)

గీ. సోయగము గాంచి తిలకించి సొబగుమించి, మరులు గెరలించి కెరలించి మదిఁ గరంచి, యఱమరలు దీఱ లాలించి యామతించి,కలికితొలికూటమి విభుండు తులకరించె. కృ. శకుం. ౩. ౫౦.

సీ. కొనగోరు నాటించి కూర్మి పాటించి నాతమకంబుఁ గెరలించుతలిరుఁబోఁడి. శశాం. ౪. ౫౯.

(కోపింపఁజేయు.)

ఉ. ఇంకిటు నిన్ను నమ్మనను నేమిటికిం గెరలించె దెంతయుం,బొంకము గానియీవలనిబొంకులు మాచవి గావు రుక్మిణీ,పంకజపత్రనేత్రకును బ్రాణపదంబులు గాని వల్లవీ,కింకర చాలుఁ జాలు నడికింపకు నింపకు లేనికూరుముల్. పారి. ౧. ౧౨౬.

(బాధించు.)

క. రాచిలుకా కోమలిదెసఁ, జూచితె శ్రుతికటువులనెడు శుకనామము నీ,కేచాడ్పునఁ దగు వల దిఁక, మాచెలిఁ గెరలించి తేనిమాటలు వచ్చున్. విజ. వి. ౩. ౫౮.

గీ. కీలిఁ గబళించి యాతమ్మిచూలి మించి, శూలిఁ గెరలించి యుగ్రగ్రహాలి నొంచి, యెందు నున్నను దెత్తు నీయిందువదన,వదన ననుఁ జూడు మదవద వదలి యధిప. రామా. ౫. ౨౭౭.

కెరలియాడు. అ. క్రి. (కెరలి+ఆడు)ఉత్సహించు.

గీ... బాణాసురుండు,దనుజసుందరీసహితుఁడై మనసులోనఁ, గెరలియాడుచు మధుపానకేళిఁ దేలి,యాహవముఁ గోరుచుండె...ఉ. హరి. ౫. ౪౭.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కెరలు(ర్లు). అ. క్రి. (క. కెరళు) ౧. ప్రకోపించు; అతిశయించు; పొంగు.

గీ. కుడుపుపైఁ గుడ్చు దిననిద్రఁ గూరు సురత, పరత నొందుఁ బెల్లాయాసపడు విమూఢుఁ, డతని బాధించు దోషత్రయంబు గెరలి. భార. అశ్వ. ౧. ౧౧౬.

గీ. ...అవ్వధూటిఁ, బర్ణశాలాంతరముఁ జేర్చి బ్రాహ్మణుండు, కెరలుకోర్కులఁ గందర్పకేళిఁ దేలె. మనుచ. ౬. ౩౫.

చ. కెరలు స్రవంతి...ఆము. ౪. ౧౫౦.

(వ్యవ) పసరు కెర్లి వాంతిరూపముగాఁ బైకి వచ్చినది.

౨. విజృంభించు, చెలరేఁగు.

సీ. ఒండొరులసరోషహుంకృతిఁ గెరలుచుఁ గెరలి తూపులవాన గురిసి కురిసి. రాఘవ. ౪. ౨౨౫, ౨౩౧.

గీ. గొంటుగాఁ గోయిలలు రేఁగి కుమ్ములాడు, మొనసి వలితెమ్మెరలు కెర్లి పెనఁగులాడు. కువల. ౩. ౯౫.

౩. కోపించు, చిరాకుపడు.

చ. ...మాంసముల్, సెరపుచు యజ్ఞవిఘ్న మవలీల నొనర్తురు సారెసారెకుం, గెరలి శపింప వారిఁ బరికించి తపోవ్యయ మోర్వలేమి చేన్. భా. రా. బాల. ౧౭౩.

గీ. అనఘచారిత్ర యెవ్వ రేమన నొకింత, కెరల నిసుశీల సంపన్న గేస్తురాలు. సారంగ. ౩. ౪౬.

పంచచామరము...మ జెట్ల వచ్చి సారెసారె నన్నుఁ గెర్లఁ జేయ రాక పొమ్మిఁకన్. విప్ర. ౪. ౫౯.

౪. సంభ్రమించు, తత్తఱపడు.

చ. కెరలక క్రమ్మఱింప నడుగెంటనె నిల్చి నొకింత నూకినన్, శరనిధు లేడు దాఁటు మెయి చాఁచి చివుక్కున నుక్కు మీఱి సంగరమున గాయ మైనపతిఁ గాచుఁ జళింపక తత్పురీహరుల్...పాండు. ౧. ౧౧౪.

ద్వి. వరకపీంద్రులు మహావంశవర్ధనులు, కెరలి పాఱుదురె ప్రాకృతులచందమున. రం. రా. యు. ౪౦౮ పా. ౬ పం.

౫. ఒలుకు.

క. ...వినోదమ్మగుకథ వినియెదె యని, కమ్మనిచక్కెరలు కెరలఁగా నిట్లనియెన్. శుక. ౪. ౧౦౭.

౬. వ్యాపించు, ప్రసరించు.

గీ. నియతిచేతఁ గదర్థితుం డయిన ధైర్య,వరుని ధైర్యగుణంబు మాన్పంగఁ దగమె, క్రిందు సేయంగఁబడినట్టికృష్ణపఘుని, కీల లెం దైన మీఁదుగాఁ గెరలుఁ గాదె. భర్తృ. ౧. ౭౭.

౭. భ్రమించు, తిరుగు, దొర్లు.

చ. పరిమిళితప్రవాళనవపట్టపటధ్వజచూతనూతనస్మరరథరాజమున్ భ్రమరజాలగుణాంచితపాంసుచక్రముల్, గెరల మహాబలంబు దరలింప లతావనితాళి యువ్వలే, మరువపుబంతులట్ల శుకమండలి యాడెడిఁ గంటె పైపయిన్. వసు. ౩. ౧౩౫.

౮. కూయు, రుతము చేయు.

గీ. ప్రమదమునఁ దేఁటు లెలుఁ గెత్తి పాడుచోట, శారిక లనంగశాస్త్రముల్ చదువుచోటఁ, గీరకలకంఠములు క్రొవ్వి కెరలుచోటఁ, బావురములారజంబులు పలుకుచోట. మనుచ. ౩. ౧౧౧. (శ. ర. పా.-‘కేరు’ ముద్రి.)

జ: కెరగొట్టు, కెరలించు, కెరలియాడు, కెరలుకొను, కెరలుచు, కెరలువోడుచు.

కెరలు(ర్లు)కొను. అ. క్రి. (కెరలు+కొను.) చెలరేఁగు.

గీ. వఱలదిక్కుల నెంచి దుర్వార మైన, కీడు మేలును దెల్పుచుఁ గేక లిడుచుఁ, గెర్లికొను

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చును దనపేరు కేరికొనుచు, వచ్చె నచటికి
డుబుడక్కవాఁడొకండు. హంస. ౨. ౨౭.

కెరలుచే(ల్చ)=కెరలించే. స.క్రి.(√కెరలు)
కెరలఁజేయు.

౧. ఎగయఁజేయు.

సీ. విరహచింతాగ్ని నివ్విధిఁ గెరల్పుదు నన్నప
గిదిఁ బద్మపరాగ మెగయఁగొట్టి. గీ... విహ
రింపఁ దొడఁగె మందానిలంబు. వరాహ. ౩.
౭౫.

౨. వ్యాపింపఁజేయు.

ఉ...ధైర్యముం జెదరి చెంత సఖీమణిఁ గాంచి
వింటివే, తమ్ములదాయరూపు నెఱతావిఁ గెర
ల్చువసంతునేపు నా,కమ్మనివిల్తుకోపుఁ జెన
కం గలచక్కనిమోహనాంగునిన్, గొమ్మరొ
చూడవమ్మ నలకూబరుఁడా యితఁ డంబుజా
ననా. ఉ. హరిశ్చ. ౪. ౧౧౫.

౩. ఉత్సాహపెట్టు.

చ... పృథుభీషణబాహుల సాళువంబులన్,ద
డవి కెరల్చుచున్ జనిరి నాథుని మ్రోల నృ
పాలనందనుల్. మనుచ. ౪. ౩౦.

౪. తమకింపఁజేయు.

ఉ. ఆమధురంపుసొంపు కడు నాత్మఁ గెరల్ప...
కళా. ౬. ౧౨౪.

౫. కోపింపఁజేయు.

చ. హరి నరయన్ గురుం డనుప నత్తఱి సాగరు
లుర్వి రోసి వే,సరి ధరఁ ద్రవ్వి త్రవ్వి బలిస
ద్మగు లై హరిబుద్ధి దక్కి చి,క్కర మునిము
చ్చ టంచు గమకింపులచేఁ గపిలుం గెరల్చి
త,ద్గురుతరకోపదీపమునకున్ శలభాకృతిఁ
జెంది రందఱున్. చం. రా. ౩. ౧౪.

కెరలువొడుచే. అ. క్రి. (కెరలు+పొడుచు) ౧.
విజృంభించు.

ఆ. అతని చేత నున్న యమృతకుంభము నూచి, కె
రలువొడిచి సురలఁ గికురువెట్టి,పుచ్చికొనిరి
యసురపుంగవు లెల్లను, మాఱు లేనిబలిమి
మానవేంద్ర. భాగ. ౮. ౨౯౫.

౨. వర్ధిల్లు, పెరుఁగు (శ. ర.)

(లేడిపిల్ల) గీ. గరిమ నీగతి మెల్లనఁ గెరలువొడి
చి, చెలఁగి యాడంగ భరతుండు చిత్తమం
దు,సంతసిల్లుచు నుండె...భాగ.౫.౧.౧౦౭.

కెలఁకు. స. క్రి. ౧. కదలించు, రేఁపు.

వ...ఇందులకుం బొందుపడు ప్రత్యుత్తరంబుల
వీనిఁ గెలఁకిన బుద్ధిక్షోభంబుగా నింతకంటె
నేమి యబద్ధంబు వినంబడునో... ఆము. ౬.
౩౬.

ద్వి ... ఆఱినపుండ్లు గోలలను,గెలఁకినక్రియ...
పండితా. మహిమ. ౨౯౧ పా.

ద్వి...కెలఁకెదు సుతుచావు...పండితా. మహి
మ. ౨౯౧ పా. (ఇట 'స్మృతికిఁ దెమ్ము' అని
భావము.)

౨. ఊడఁబెఱుకు, పీఁకు.

వ ... భగునికన్నులు కెలఁకి పూషుపండ్లు వెకె
కి...కాశీ. ౭. ౯౫. (శ. ర. పా_'కెలికి'
ముద్రి)

సీ. పరదారదర్శనాదరము లౌనేకనుల్ కెలఁకఁ
గఁ గాని నాకినుక పోదు. మల్లుపు. ౩. ౩౫.

కెలను. వి. జొ. (దీని 'ను' వర్ణమునకు ఏకత్వమున
వికల్పముగాను బహుత్వమున నిత్యముగాను బిం
దుపూర్వక 'కు' వర్ణము వచ్చును.) ౧. పార్శ్వ
ము, ప్రక్క.

సీ ... పార్శ్వసంజ్ఞ, కెల ననఁ గెలఁకన...కన్న
ట్టు...ఆం.భా. ౨.౧౩౮.(ప్రాఁత ప్రతిపా.)

క. కెలఁకులఁ బిఱింది దెసయుం, గలయం బరికిం
చి...భార. విరా. ౨. ౩౨౭.

క. బలఁగము గల భూపాలుఁడు, గెలనిమహీశ్వ
రులబుద్ధికిని వ్రేఁగగుచున్. భార. శాం.౨.
౩౫౮.

మ.తళుకున్ ముత్తెపుఁగొల్వుకూటమున నిద్రాసిం
గపుంగద్దెపైఁ,గొలువై యుండె నురాసురా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దులు కెలంకుల్ చేరి సేవింపఁగా ... దశా. ౫. ౨౯.

౨. దాపు, సమీపము.

గీ. కెలను దా పంజ దగ్గఱ క్రేవ పొంత, యంచ యొద్ద నా నికటాఖ్య లగు మహేళ. ఆం. భా. ౩. ౨౧.

గీ... కెలన నున్న, చిన్న ముద్దులసిరియాళ సెట్టి కనియె. హర. ౨. ౬౩.

౩. దిక్కు, దెస.

చ. కురిసెఁ బ్రచండవృష్టి ఘనఘోషము లెల్ల కెలంకులన్ భయం,కరములు గా... భార. ఆర. ౩. ౨౯౬.

విణ. ౧. సమీపస్థుఁడు.

ఆ. ఆవులింత తుమ్ము హాసంబు నిష్ఠీవ,నంబు గుప్త వర్తనములు గాఁగఁ, జలుప వలయు నృపతి గొలు వున్నయెడల బా,హిరము లైనఁ గెలని కెగ్గు లగుట. భార. విరా. ౧. ౧౩౬.

౨. ఎదుటివాఁడు, పోటిగాఁడు.

గీ. కెలని నోడించువిధముఁ దా గెలుచువిధముఁ, దలఁచుకొనుచును రాజ్యతంత్రంబు చాగు, రీతిఁ గోల్పడి యంచితఖ్యాతిఁ బాయు, నెరప నొప్పదు జూదంబు నృపకుమార. పి. శకుం. ౪. ౧౭౪.

కెలయు. అ. క్రి. ౧. కేరు, చెలరేఁగు.

సీ... కట్టుకొంగు. గీ. తొలఁగి జఘనంబు కనిపింపఁ గెలసి నవ్వు. దశా. ౮. ౧౯౦.

క. జగడాఁగ యొకతె దిట్టుచు, మగువా నాసరికి నీఁదుమా యన నదియున్, మొగ మెగఁ జేయుట కెలయుట, తగినది గద యాఁతనీళ్లఁ దగుసతి కనియెన్. రా. వి. ౩. ౧౨౦.

౨. వేడుకపడు, ఉత్సాహము నొందు.

గీ. కెలసి నెలపుల్గుగములు గ్రుక్కిళ్లు మ్రింగఁ, గ్రమ్ముకొని వచ్చువెన్నెలచెమ్మ యనఁగఁ, దొలుతెలుపు దోఁచెఁ దూర్పునఁ ద్రుళ్లుమబ్బ, నుసురునకుఁ జెట్టుబలితంపు టెసరువోలె. చంద్రా. ౫. ౫౩.

౩. విఱ్ఱవీఁగు, గర్వించు, నిక్కు.

సీ. నిలుచుండి చంక చేతులు కట్టుకొనువాఁడె కొలువ రా రే మంచుఁ గెలయ సాగె. కువల. ౨. ౨౪.

ద్వి. కెలయుచు నిను నీవె కీర్తించుకొనెదు, కులజుండు తనుఁదానె కొనియాడుకొనునె. రం. రా. ఆర. ౧౭౭ పా. ౧౫ పం.

౪. కసరుకొను, కోపపడు.

సీ. స్త్రీలఁగా నందఱ సృష్టింపరై తి రంచును నుపధాతలఁ జూచి కెలయు. దశా. ౪. ౧౧౯.

కెలవు. వి. అనురాగము, వలపు.

క. పలువుర కొకభామినిపైఁ, దలఁపును నొకవారసతికిఁ దగఁ బలువురపై, వలపును మృగవిహగాదుల, కెలవు రసాభాసమయ్యె క్షితి నెట్లన్నన్. నరస. ౩. ౧౪౪.

క. గుఱిచేసి గిన్నెఁ బంపిన, తరువాతను మల్లి పంపఁ దగ దంపినచోఁ, మఱి మిమ్ముఁ గొదవ చేసిన, తెఱఁ గగుఁ గెలవులును మీమదిం గడు నెడయున్. విప్ర. ౪. ౬౩.

కెలసము. వి. (క. కెలస) ౧. పని, కృత్యము.

వ. పాండవులం బరిమార్చుపని నేఁడ చేయక మఱి చేసిన రారాజు నిర్గతప్రాణుం డైన నాకెలసం బెవ్వరి కెక్కెడు ... భార. సౌ. ౧. ౨౪.

వ. నాకుం దగిన కెలసంబు గంటి దీని కింతకు మై కొంటిఁ దాంబూలంబు దయసేయుము...కు. సం. ౪. ౪౧౦.

క. చిక్కినలగుడంబునఁ దల, వ్రక్కలుగా మోఁది చంపి వైచిరి మఱియుం, బెక్కుఝషంబులఁ బట్టిరి, యక్కెలసము మాని తనిసిరి ... వేం. పంచ. ౧. ౭౧౯.

౨. అక్కఱ, కావలసినపని, అభీష్టకృత్యము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉ...ఏను నీ,చుట్టమ నై భుజాబలముసొంపున
నీకెలసంబు దీర్చెదం,జట్టన నన్నుఁ బంపుము
భృశంబుగ నెయ్యది కార్య మిత్తఱిన్. భార.
ఆర. ౫. ౨౨౭.

చ...భవచ్చరణంబులఁ గొల్వ వచ్చితిం, గెలస
ము దీనికంటెఁ బరికింపఁగ నెయ్యది నాకుఁ
జెప్పుమా. వేం. పంచ. ౧. ౧౬౬.

౩. నిమిత్తము, హేతువు.

చ.బలుసెగ నించువిల్లడుగుఁబట్టినదే యిపు డా
కుబూదిగెం,పులఁ ద్రిరుచిత్వ మూఁది మరు
ముష్టిబిగిం దివిఁ గ్రాయుమాత్తికం,బుల జడి
జొమ్మనం దొరఁగుఁబో యిదియింద్రుని దేని
పుట్టరాఁ,గెలసమొ నాఁగఁ బోల్వ్యలుజిగింగ
రకాస్రుతి నొప్పె మేఘముల్. ఆము. ౪.
౯౬.(కెలసమొ=హేతువేమి.)

౪. సేవ, ఉపచారము.

సీ...దివిజగణంబులు నెరపులై యీశుండు పుర
ము లేయఁ. గీ.దలఁచినంతన బోరనఁ దమకుఁ
దార,వచ్చి కెలసంబు సేసినవారె కారె. కు.
సం. ౨. ౧౬౦.

ద్వి. ఏకాంతమున హాటకేశ్వరం బేఁగి,యాకాం
క్షఁ గెలసంబు లర్పించువారు. పండితా.
పర్వ. ౩౬౨ పా.

కెల్లగించు. స. క్రి. ౧. పెల్లగించు. (శ. ర.) ౨.
రేఁచు. (శ. ర.)

కెల్లుమలఁగు. అ. క్రి. పరాఙ్ముఖమగు, పెడమొ
గము పెట్టు.

గీ. శైలసుతయును... శేకరాలోకనంబులఁ గె
ల్లుమలఁగి. హర. ౩. ౭౧.

కెళకుళి=కేళాకూళి.

(క్రీడాసరస్సు).

సీ. ఈకెళకుళిలోన నెలనాఁగ ప్రోదిరాయంచ
లకవల నిందించియాడె. షోడ. ౭. ౩౭.(శ.
ర.పా.)

కెళవు. వి. ౧. ప్రక్క, పార్శ్వము.

చ. అని వినిపింప నప్పు డమరాధిపసూనుఁడు
వచ్చి ధర్మనం,దనునకు నమ్రుఁడై కెళవునన్
భజియింప ముదశ్రుపూరలో,చన యయి
కుంతి...జై. భా. ౭. ౧౨౩.

గీ. ఊరు పాడైనఁ గెళవులయూళ్లకుజికి, మె
సవ దొరఁకొంటెఁ బ్రజ మారి మసఁగినట్లు.
మనుచ. ౫. ౨౬.

౨. దూరము.

క.అనఘుఁడు సత్త్వమె రూపై,జనియించినవాఁ
డు వీఁ డసాధ్యుం డీవే,శను బ్రద్యుమ్నా
దుల నిట,నునిచి మనము కెళవు లోలఁగి
యుండుద మనుచున్.జై.భా.౫.౫౩.(చూ.
౫౪.)

కెళాకుళి=కేళాకూళి.

(క్రీడాసరస్సు.)

సీ. ఈకెళాకుళిచెంత రాకేందుబింబాస్య తివిరి
యంచకు నడ ల్దిద్దుమండె. రసిక. ౩. ౧౧౮.

కెళాకూళి=కేళాకూళి.

(క్రీడాసరస్సు)

గీ. తావితమ్మికెళాకూళిదండ నొప్పు, గొప్పవ
న్నీటికాల్వకు నుప్పరిగకు, నతులజలసూత్ర
మిడినట్టియద్భుతంబుఁ, గాంచి రాజన్యమూ
ర్ధన్యకన్యఁ బొగడె. రా. వి. ౩. ౭౧.

కెళ్లుకొను. స. క్రి. (త. కెళ్లు=తిను.) నోటవైచు
కొను.

వ. వెండియు నొండెడలం గుంభముక్తముక్తాఫల
శర్కరిలంబు లగు నేనిక మెదళ్లు కెళ్లుకొని
యు నమలి చవిగొన లేక మరల వెడలఁ గ్ర
క్కుడాకినీగణంబులును...కవిక.౨.౧౯౮.

కెవనిబంటు. వి. (త. కెవుని=గవను, కోటగుమ్మ
ము.) గవనిబంటు, కోటగుమ్మము కాచువాఁడు,
ద్వారపాలకవిశేషము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వ... రాయబారులు సుగ్రాణంపుఁదెగలు కెవని బంటులు వేశ్యాజనంబు లనియెడు డెబ్బది రెండు వినియోగంబులవారలు నలుచెఱఁగు లఁ గొలిచి రాన్... ప్రబంధ. ౭౮.

కెవ్వు. వి. ఆర్భటయం దగు నుల్లాసాదిసూచకధ్వని కనుకరణము.

గీ. శంకరుఁడు నందిపై నెక్కి హుంకరించి, యతిశయార్భటిఁ గెవ్వన నార్చి పేర్చి. అని. ౪. ౪౬. (బ్రౌ, ముద్రి. పా. 'క్రేవు' శ.ర. పా.)

వ...ఉఱుము లురుముఖబృంహితంబు లనియు రేసి యేసగాఁ దివిసి తడవిండ్ల నేసి కెవ్వునం గూసి డాసి...వసు. ౨.౧౧. ('క్రెవ్వు' ముద్రి. పా.)

కే

కే. వి. ఉత్సాహమును దెలుపుధ్వనికనుకరణము.

క. ... నీప్రియతనయుం, డోయమ్మ కడవ లన్నియుఁ, గే యని బోరగిలఁ ద్రోచి కేరుచు వచ్చున్. హరి. పూ. ౫. ౨౧౨.

ఉ...భస్మము మేన నలంది కెంజడల్, భూమిని వ్రాల శూలమును బూనుక కే యని గంతు లేయునా, స్వామినిఁ జూచు నెచ్చెలికిఁ బైనెవ రావెఱవేఁకిఁ దీర్పఁగన్. పార్వ. ౪. ౯౪.

కేందుకము. సం. వి. అ. పుం. గాలవవృక్షము, లొద్దుగుకి.

కేందువు. సం. వి. ఉ. పుం. తిందుకము, నల్లతుమికి.

కేంద్రము. సం. వి. అ. న. (జ్యోతి) ౧. వృత్తక్షేత్రముయొక్క మధ్యస్థానము. ౨. లగ్నమును దానికి చతుర్థసప్తమదశమస్థానములును.

కేఁగో. వి. నెమిలికూఁతకు అనుకరణము.

క. లేఁగొదమనెమిలి పల్కెడుఁ, గేఁగో యని వైళ్య మనకు గెలు పగుఁ జుమ్మీ. క్రీడా. ౫౨.

కేక. వి. (సం. ప్రా. కేకా. క. కేకె.) ౧. నెమిలికూఁత.

సీ... కేక కేక యనంగను దనరు... ఆం. భా. ౨. ౯౬.

౨. అఱపు, పెద్దకూఁత.

క. ఆకేతిఁ బాఱువము పో, సారంగధరుండు తోడిజననాథసుతుల్, సారెకుఁ గేకలు వేయఁగఁ, గారాకూర మయి మనసు గళవళపడఁగన్. సారంగ. ౨. ౩.

జ: కేకరించు, కేకరింత, కేకించు.

కేక. సం. వి. ఆ. స్త్రీ. నెమిలికూఁత.

కేకటగెమ్మటలు. వి. బ. వేళాకోళములు.

ద్వి. కర మనురక్తియు కారణంబుగను, గిరిజేశుఁ గేకటగెమ్మట లాడి,యును సరసము చేసి యును గేలి చేసి,యును...పండితా.మహిమ. ౨౭౩ పా.

కేకయము. సం. వి. అ. పుం. ఒకదేశము.

కేకయి. సం. వి. ఈ. స్త్రీ. కేకయదేశాధిపతికూఁతురు; కైక.(దశరథునిభార్యలలో నొకతె.భరతునితల్లి.)

కేకరము. సం. వి. అ. న. మెల్లకన్ను. (వాచ.)

కేకరాక్షి. సం. వి. ఇ. న. మెల్లకన్ను; కడకన్ను.

శా. మానిక్రోధవిధూతపత్త్రముల మామాతో సపత్త్రల్గదా, కానీ రం డని కేకరాక్షిరుచిమొక్క ల్ప్రక్కలన్ శార్ఙ్గతూ,ణానల్పాహిపకల్పకాండతతులం దారం బురిం బొల్చునా, జానేయంబులు ఫేనహాస మిడి కైజామోర లల్లాడ్చుచున్. ఆము. ౨. ౨౬.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కేకరాక్షుఁడు. సం. విణ. (అ. ఈ. అ) మెల్లకంటివాఁడు.

కేకరించు. అ. క్రి.(√ కేక-క. కేకరిసు.) ౧. కేకలు వేయు.

ద్వి. క్రీడించి మలయుచుఁ గేకరించుచును. నవ. ౩ భా. (శ. ర.)

౨. గొంతుక సవరించుకొనుచు సకిలించునట్లు ధ్వని చేయు.

ఆ. వచ్చి మదికి మెచ్చువచ్చునచ్చెలిబడా, వగలఁ జూచి వింతపదము వాడి, కేకరించి కొన్నిపోకలు పోయి య,చ్చెడెచూపు దన్నుఁ జేరకునికి. శుక. ౧. ౪౨౭. ప్రబంధ. ౭౮౮.

స. క్రి. గద్దించు, అదలించు.

సీ. ఇంచునీటిని గేకరించుచల్లనిమాట జాబిల్లితోఁ బొందుఁ జలుపుమోము. గంధ. ౧౯౯. (ఇట ఔపమ్యమును దెలుపును.)

కేకరించు. సం. అ. క్రి. కడగన్నుపెట్టు.

గీ. కనియుఁ గాననివిధమున ననఘుతేజుఁ, డెఱిఁగియును నెఱుంగనిభంగి నింద్రుదిక్కుఁ, గేకరించియుఁ జూడక కృష్ణుఁ డంచి, తాసనుం డయి యుండె ననాదరమున. హరి. పూ. ౭. ౧౯౬. (శ. ర. పా.)

కేకరింత. వి. (√ కేకరించు). ౧. కేకలు వేయుట. (శ. ర.) ౨. గొంతు సరి చేసికొనునపుడు కలుగుశబ్దము.

సీ. ఒదవెడుగాద్గద్య మదిరిపాటునఁ బల్కరింపఁ బుట్టెడుకేకరింత దెలుప. ఆము. ౫. ౬౦.

కేకరుఁడు. సం. విణ. (అ. ఆ. అ) మెల్లకంటివాఁడు. (వాచ.)

కేకాలి. సం=కేకావలము.. (వై. ని.)

కేకావలము. సం. వి. అ. పుం-కేకలుగలది-నెమిలి.

కేకి. సం. వి. న్. పుం=కేకావలము.

కేకించు. అ. క్రి. (√ కేక) కేకలువేయు, (మయూరము) ధ్వనిచేయు.

గీ. మెఱసి క్రొవ్వేణివెంటిపై నెఱసి పొలయ, నడలు దరికొని వావిరి నఱుచుచుండెఁ, గాననెల్లఁ జెలంగ గ్రక్కదల మదము, దగిలి కేకించుపురినమ్మిపగిదివోలె. కు. సం. ౫. ౫౬౫.

కేకి(క)సలు. వి. బ. ౧. పరిహాసము చేయునపుడు కేకలు వేయుచు కొట్టుచప్పటలు.

మత్తకోకిల...దొడ్డక్రొవ్విరిబంతులన్, వాలిరువ్వుచు లీల నవ్వుచు వారివారికి వారిలోఁ, గేలిఁ దేలుచుఁ జాలఁ బ్రేలుచుఁ గేకసల్ వడిఁ గొట్టుచున్. రాజ. చ. ౨. ౧౬౦.

౨. నమస్కారములు, మ్రొక్కులు.

రగడ. శ్వేతాద్రిస్థలి సింహాలోచనున కెలమిని గేకిస లిచ్చుచు భక్తిని. హంస. ౪. ౨౧౩.

గీ. విరుల కేటికిఁ జేరెద విరులతరులఁ, గిసలములకేల యింత కేకిసల మసలఁ, బొగడ దండజయాన యీపొగడదండ, దవన మవనంబుసవరింప దవనతాంగి. బహు. ౨. ౪౧.

కేకి(క)సగొట్టు, కేకి(క)సలుగొ(ల్గొ)ట్టు=పరిహాసము చేయునపుడు కేకలు వేయుచు చప్పటలుకొట్టు; కేకలు వేయుచు చప్పటలు గొట్టినవ్వు.

ఉ. కేకిసగొట్టి యోర్తు గిలిగించిన నొక్కవిలోలనేత్ర లీ,లాకలకంఠకూజితముల న్నగ... చంద్ర. ౪. ౧౭.

చ. వనిత యొకర్తు మున్నొకని గవాక్షతలంబున నింతు లుండుటం, గనుఁగొనఁ జోటు లేమి నొకకార్యము పేరిట బాల నోర్తు వం, చనఁ దొలఁగంగఁ బిల్చి రభసంబునఁ దల్పతిజాలకంబు చే,కొని హరిఁ జూచెఁ గేకిసలుగొట్టుచు బోటులు దాని నవ్వఁగన్. పారి. ౩. ౧౨. ('కేకసలుగొట్టు' శ్రా. పా.)

వ. ఆకసంబుఁ గేకసల్గొట్టి కాకుసేయుట కానునుఁగౌనులు... ప్రబంధ. ౪౦.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ...కేకసల్గొట్టె నాఁ గేకలువేయుచుఁ గేలు దట్టి. గీ. నవ్వుట చెలంగు ... ఆం. భా. 3. ౯౪.

కేకి(క)సలాడు=కేకిసలుఁగొట్టు.

గీ. వృష్ణిభోజాంధకులు కురువీర యిట్లు, రేఁగి మద్యపానం బొనరించి ముదముఁ, బొంది కేకిసలాడుచుఁ బోఁదువడని, పలుకు లెసఁగంగఁ దిరిగి నవ్వులు సెలంగ. భార. మౌ. ౮౧.

ఉ. కాక మదీయవాక్యములు గైకొన నొల్లక మోరత్రోపునన్, గేకసలాడుచుం జనినఁ గింకరసైన్యములోడఁ గూడి యేఁ, జేకొని మిమ్ము గెల్చి యతిచిత్రమహాఘనమేతుఁ డైనయా, లోకవినిందితున్ నరకలోకముఁ జేర్చెదఁ బంత మొప్పఁగన్. మత్స్యపురాణము. 3. ౯౭.

కేటత్రాడు. వి. జా. యమపాశము.

క. పితరదొర కేటత్రాటం, జతనంబునఁ దివియ మిగుల జడుపున నెదలో, వెత కుడుచుతపసి బిడ్డని, బ్రతికించి యసంబు గన్నబల్లిదున కొగిన్. నీలా. ౧. ౨౨.

కేటాయించే=ఖేటాయించే. స. క్రి. వేఱుపఱుచు. (శ. ర, వా.)

కేడ. విశే. (త. కేడన్.) ధూర్తుఁడు.

సీ. చెడుగు గావరి నీచు చెరికి కేడ ములుచ బేరజమన ధూర్తుపేరు వెలయు. ఆం. భా. 3. ౪.

కేడించే=క్రేడించే. స. క్రి. ౧. తొలఁగించు.

గీ. లేచి మెలపునఁ దాను గీలించియున్న, మెట్టుసడలించి వాకిటఁ బెట్టినట్టి, తడకఁ గేడించి పొదరునఁ దార్చిభూమి, సురశిఖామణి యటు తొంగి చూచునపుడు. విప్ర. 3. ౬౭.

ద్వి. క్రిందటిగాలిగాఁ గేడించి రథము, నందు పాటునఁ దోలు మనుచుఁ దోలించి. ద్వి. హరిశ్చ. పూ. ౬౯౧౪పం.

౨. అలక్ష్యముసేయు, సరకుగొనకుండు.

వ... బాణుండు సాత్యకిం గేడించి ప్రళయాగ్నియుం బోలె విజృంభించి ... భాగ. ౧౦ ఉ. ౮౧౭.

శా. శృంగారాదిరసోదయంబునకు సంసిద్ధాస్పదం బైనత, ద్రంగన్నాయకనాయికానిచయముం దత్తద్గుణశ్రేణిచేఁ, బొంగార న్వివరింతు నేర్పడ సముద్భూతప్రబోధాత్ము లెల్లం గేడింపక యాదరింపుఁడు దృఢోల్లాసంబు శోభిల్లెడున్. కావ్యా. 3. ౨.

అ. క్రి. ౧. తొలఁగు, అపసరిల్లు; యుద్ధమునుండి తొలఁగు.

సీ. పట్టరాదీతనిపరుపగ్గలం బని భావింపఁగా సమీపమున నిలుచు, నదరి పార్శ్వంబుల కడ్డంబు వచ్చినఁ గేడించి యిట్టటుఁ గికురువెట్టు. భాగ. ౧౦ పూ. ౧౬౨౪.

సీ. ఘృతశుద్ధి గావించి కేడింపఁజేయక కులటను సతిగఁ గైకొనెడువాఁడు. పార్వ. ౨. ౧౨౩.

(కేడింపఁజేయక:-బహిష్కరింపక.)

(చాణూరుఁడు కృష్ణునితో నన్నమాటలు)

సీ. కేడించి కుంభిని క్రిందికిఁ బోరాదు మనుజసింహుఁడ నని మలయ రాదు. భాగ. ౧౦ పూ. ౧౩౮౦.

సీ. మొన పేర్చి వైరులు మోహరించినవేళఁ గేడింపకప్పుడె గెలుచు టొండె. నా. పంచ. ౧. ౨౯౧.

జ: కేడించుకొను.

కేడించేకొను= కేడించే. (కేడించే + కొను - స్వార్థమున.)

(పాఱిపోవు.)

సీ. జోడించినసివంగి కేడించుకొనునిట్టె వెనుకగాఁ గుట్టూర్పు విడిచి త్రెళ్ల. గీ...ఒకమహానినద మెగసె. కకు. ౮. ౯౭.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కేడువాఱు. అ. క్రి. (క. త. కేడు=నాశనము.) నశించు, చచ్చు.

గీ. సారథులు వ్రాలఁ గొమ్ములు చదిసి కూలఁ,బ
క్కరలు వ్రీలఁ గరవాలపటలి తూలఁ,గే
డువాఱంగ నవి పోరు ఖేచరాళి,హర్షమునఁ
జూడఁ గాఁ బొమ్మ లాడినట్లు. కువల. ౨. ౧౪౫. (కేడివాఱు-ముద్రి)

కేడెము=కేవడము. వి. (సం. ఖేటకమ్. ప్రా. శేడ అం. త. శేడయం.) ఖేటకము, డాలు, పలక.

సీ. తలబొమిడికము కత్తళము కేడెము కత్తి యా
దిగాఁ గలవి ముస్తీ దొనర్ప. ఉ. రా. ౪. ౨౭౮.

సీ... ఖేటక మెసఁగును గేడె మనఁగ... ఆం. భా. ౨. ౨౧౬.

కేణిక. సం. వి. ఆ. స్త్రీ. పటకుటి, గుడారము.

కేతకము. సం. వి. అ. పుం. ౧. మొగలిఽ. ౨. ధ్వజము, జెండా. ౯. మొగలిపువ్వు.

కేతకి. సం. వి. ఈ. స్త్రీ. ౧. పచ్చపూమొగలి, గేదఁగిఽ. ౨. గేదఁగిపూవు. ౩. మాలతి, జాజిఽ. ౪. నదీవిశేషము, సువర్ణముఖి.

శా. మాలూరచ్ఛదనోత్పలాబ్జసితపద్మశ్రేణిభారం
బు శుం,డాలగ్నం బొనరించి హస్తి శశిజూ
టప్రాంతమం దుంచి త,త్కాళన్యస్తమణుల్
పడం దుడిచి కేతక్యాపగం గ్రుంకుచుఁ, గే
లన్నీరముఁ దెచ్చి మై దొడసి భక్తిం బూ
జనల్ సేయఁగన్. కాశ ౪. ౧౭౩.

ఉ. ఆతఁడు కేతకీతటినియందు నిజాంగము దోఁ
చి తత్పయో,ధౌతసమస్తదేహుఁ గలధౌత
మహీధరగేహు నర్చనో, పేతునిఁ జేయ ...
కాశ. ౪. ౧౫౦.

కేతనము. సం. వి. అ. న. ౧. గృహము, ఇల్లు. ౨. నిమంత్రణము, శ్రాద్ధాదులందు భోజనమునకు పిలుపుట. ౩. ధ్వజము. ౪. చిహ్నము. ౫. కృత్యము, కర్జము. ౬. చాపము, విల్లు. (శే. ని.)

కేతుతార. సం. వి. ఆ. స్త్రీ. ధూమకేతువు, తోఁకచుక్క.

కేతుభము. సం. వి. అ. పుం. మేఘము.

కేతుమాలము. సం. వి. అ. పుం. న. నవవర్షములలో నొకటి. (కల్ప.)

కేతురత్నము. సం. వి. అ. న. వైడూర్యమణి.

కేతువు. సం. వి. ఉ. పుం. ౧. నవగ్రహములలో నొకటి (ఇది ఛాయాగ్రహము.) ౨. టెక్కెము, జెండా. ౩. చిహ్నము. గుఱుతు. ౪. కాంతి. ౫. ధూమకేతువు. ౬. అగ్ని. ౭. కిరణము. ౮. రోగవిశేషము. ౯. శత్రువు. ౧౦. తక్కిలిచెట్టు, వైజయంతికఽ. విశే. ఉ. పుం. శ్రేష్ఠుఁడు.(విలమ్సు)

శ్లో. మనువంశకేతుం. సం. రఘు. ౨. ౩౩.

కేదరము. సం. వి. అ. పుం. ఒకానొకవృక్షము. (కల్ప)

కేదరుఁడు. సం. విశే. (అ. ఆ. అ) కేకరుఁడు, మెల్లకంటివాఁడు. (అమరసుధ.)

కేదారకటుక. సం. వి. ఆ. స్త్రీ. ఒకజాతికటుకరోహిణిఽ.

కేదారకము. సం. వి. అ. పుం. ఒకజాతివడ్లు.

కేదారగౌళ. సం. వి. ఆ. స్త్రీ. ముప్పదిరెండువపూసకరాగములలో నొకటి.

సీ. కాంభోజి కేదారగౌళ శోకవరాళి పున్నాగ
గుమ్మకాంభోజి ... హంస. ౫. ౧౨౪.

కేదారజము. సం. వి. అ. న. ౧. ఒకజాతివడ్లు. ౨. పద్మకాష్ఠము, ఓషధివిశేషము ఽ.

కేదారము. సం. వి. అ. పుం. న. వరిమడి. పుం. ౧. హిమవత్పర్వతప్రాంతమం దున్న ఒకానొక కొండ. ౨. ఆలవాలము, పాదు. ౩. ఒకానొకపుణ్యక్షేత్రము.

కేదారుఁడు. సం. వి. అ. పుం-భార్య తలయందు గలవాఁడు - గంగాధరుఁడు, శివుఁడు.

కేనము. వి. ౧. మాయ, వంచన.

వ. నిజనందనలం బుజ్జగించి వెలయాలి కేనంబు లలవడ నోజగొల్పుచు...కు. సం. ౭.౧౪౧.

ద్వి. కేన మేటికిఁ గందిగింజనుగాఁపు, వానిని
వేఁప కెవ్వలఁ జవి గాద, యనుమాట నిజమ
య్యె...ద్వి. పరమ. ౫౩౨ పా. ౧౧ పం.

౨. (క. కీన=అల్పము.) న్యూనత, కొఱఁత.

ఉ...గాం, గేయుఁడుఁ దారకాసురుఁడుఁ గేన
ము లేకని సేసి కీసునన్ .కు.సం.౧౨.౯౨౫.

కేనారము. సం. వి. అ. పుం. ౧. తల. ౨. కపోలము, చెక్కిలి. ౩. సంధి, కీలు. ౪. కుంభినరకము. (మే.ని.)

కేనిపాతకము. సం=కేనిపాతము.

కేనిపాతము. సం. వి. అ. పుం- పడవ నడిపించునపుడు నీటియందు వేయఁబడునది-అరిత్రము, ఓడత్రెడ్డు.

కేమద్రుమము. సం. వి. అ. పుం. ఒకానొకజాతకయోగము.(చంద్రునకు ధనవ్యయస్థానములయందు గ్రహములు లేకుండుట.)

కేయూరము. సం. వి. అ. న - భుజశిరస్సున నుండునది-అంగదము, భుజకీర్తి. పుం.రతిబంధవిశేషము.

కేరజే(ర్జ)ము=కేరిజే. వి. పక్షివిశేషము.

గీ. కారుకోళ్లును గాఁజులుఁ గక్కెరలును, బా
రువములుఁ బూరేళ్లును గేరజములు, గువ్వ
లును మొదలుగ లెక్కకొలఁది మీఱఁ,గల
వు పులుఁగులు నేతులు గ్రక్కఁ గ్రొవ్వి. చి
త్రభా. ౩. ౧౨౨.

గీ. అంచలు నెమిళ్లు కేర్జము ల్పంచవన్నె, చిలు
కలు పికాదిశకునము ల్గలసి పలుక. హంస. ౫.
౧౪౩.

సీ. గిజిగాఁడు పూరేడు కేర్జంబు పొన్నంగి....
గీ. అనఁగ నిట్లని పక్షిభేదాఖ్య లలరు. ఆం. భా.
౨. ౯౭.

కేరడము. వి. (√ కేరు.) ౧. వక్రోక్తి, వంకరమాట; పరిహాసము, గేలి.

గీ. తప్పు గలభర్త మ్రోల సోత్ప్రాసఫణితిఁ, గేర
డము లాడుసతి మధ్యధీర...నరస. ౨. ౨౯.

శ్లో. ప్రియం సోత్ప్రాసవక్రోక్త్యా మధ్యా ధీరా
దహేద్రుషా. సా. ద. ౩. ౬౧.

గీ. క్రేణి యనఁ దచ్చన యనంగఁ గేరడ మన,
గేలి యన మేల మన మందెమేల మనఁగ,నా
ట యనఁ ద్రస్తరి యనఁగ హాళి యనఁగఁ,
బొలుచుఁ బరిహాసములు ... ఆం. భా. ౧.
౧౩౯.

చ ... నెచ్చెలుల్, పకపక నవ్వి కేరడపుఁబ
ల్కులు పల్కఁగ నెట్టకేలకున్ ...చంద్రా.
౨. ౧౪౫.

౨. చతురోక్తి, చమత్కారపుమాట.

గీ. ఇటుల నజ్జారశేఖరుఁ డేలఁ బట్టి, యింటిలో
నున్న వస్తువు లెదురువెట్టి, వలపులకుఁ జిక్కి
కేరడములకుఁ జొక్కి, సంగమసుఖంబు కొ
న్నాళ్లు జరిపెఁ గన్నె. హంస. ౨. ౧౧౨.

౪. తిరస్కారము,

సీ. యదుపుంగవున కింత యపకార మొనరించి
దేవతావిభుఁ డైన దిగులు చొరఁడె ... అ
ద్దేవుమనుమని నద్దిరా యెటు చూతు ననక
కేరడ మెవ్వఁ డలవరించె. ఉ. హరి. ౫.
౭౨.

౫. తిరస్కారపుమాట.

ఉ. బాడబహూరునిం జెనకుపార్థివు లెవ్వ రటం
చుఁ గేరడం,బాడ బలా యి దేటిమద మం
చు భృగూద్వహగర్వవార్ధికిన్, బాడబ మా
ప్రతాపము గనంబడఁ జేసి... ఉ. రా. ౧.
౯౦.

క. అనవుడు నుడుగక మిక్కిలి, కినుకం గేరడ
ము లాడ గేలిగఁ గొనుచున్, విని విని వేసరి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యోర్వక, యొనసినవగతోడఁ గూడ నీపడు చనియెన్. యయా. ౩. ౭౯.

గీ. ఇలని కెక్కుడిసామ్రాజ్య మేడ బ్రదుకు, చెడియెఁ దెక తేర యనుచుఁ గేరడము లాడె. వేం. పంచ. ౧. ౩౬౯.

(పావురము) లయగ్రాహి. పేరెములు వాఱుచు సమీరునిహుటాహుటినిఁ గేరడము లాడుచు మహారయముతో న,య్యారె యన మీఱి ...సారంగ. ౧. ౧౨౧. (ఇట ఔపమ్యద్యోతకము)

కేరడము చేయు=తిరస్కరించు.

సీ. అయ్యంతి తనపాపలందు మిక్కిలికూర్మి బెరయ సంజ్ఞాదేవిబిడ్డ లయిన. గీ. మువ్వురను గేరడముసేయ నవ్విధంబు, సైఁప లేక యొకప్పుడు శమనుఁ డలిగి, చరణ మమ్మాఱు దల్లిపైఁ జాఁచెఁ దన్న. హరి. పూ. ౧. ౧౭౭.

కేరడించు. స. క్రి. (√ కేరడము) కేరడము చేయు. (వక్రార్థము కలదానినిగాఁ జేయు; పరిహసించు.)

సీ. కడు మెఱయింపకే కటకంబు లన మ్రోయుఁ గటకము ల్యుభయత్నగరిమ ననుచుఁ. గీ. జెలి పలుకుఁ గేరడించుచు...వసు. ౫. ౭౬.

సీ. తక్షకసముదగ్రదంష్ట్రాగళద్విషకీలికీలాక్రీడఁ గేరడించి. గీ. యబ్ధి నావిర్భవించి యాహరవిరించి, మఘవదమరాశరవరాళిమదికి జాలి, గ్రుచ్చె...హాలాహలంబు. లక్ష్మీ. ౧. ౧౨౪. (ఇట ఔపమ్యద్యోతకము.)

కేరళము. సం. వి. అ. పుం. దేశవిశేషము.

కేరళి. సం. వి. ఈ. స్త్రీ. ౧. కేరళస్త్రీ. ౨. జ్యోతిర్గ్రంథవిశేషము. ౩. హోర, రాశిలో సగముభాగము.

కేరళుఁడు. సం. వి. అ. పుం. కేరళదేశస్థుఁడు.

కేరించు. అ. క్రి. (√ కేరు) విజృంభించు, చెలరేఁగు.

మ...పూవుఁదీఁ, గెగుదెం దా వలరాచయొంటరి కడుం గేరించుచుం జిమ్మినన్. యయా. ౫. ౨౪. (శ. ర. పా.)

కేరింత. వి. (√ కేరించు) నవ్వు.

గీ. నగవు నవ్వు కేరింత నాఁ దగును హాస,ము ...ఆం. భా. ౧. ౧౩౧.

కేరింతలుగొట్టు=ఉత్సాహముతోఁ గూడినకేకలు వేయు.

(వ్యవ) వాఁడూరక కేరింతలుగొట్టుచున్నాఁడు.

కేరిజ=కేరజము.

సీ. పిచ్చుక కేరిజ బెగ్గురు వడ్రంగి...ప్రబంధ. ౨౩౪.

కేరు. అ. క్రి. ౧. ఉత్సాహపడు.

క. భృత్యులఁ దీర్పరులైనయ,మాత్యులఁ గన్గొని ప్రమోదమతి నఖిలజన, స్తుత్యముగ మంగళోచిత, కృత్యము లొనరింపుఁ డనినఁ గేరుచు వారున్. రుక్మి. ౨. ౧౬.

౨. ఉల్లాసముతో నుండు.

సీ. కోరి కాంతులతోఁ జకోరికల్ రతిఁ గేరి... మనుచ. ౩. ౨౩.

క. పొంగుచు మూఁడు జగంబులు, రం గెసఁగఁగ నేలుచుండి వ్రాలనిబలుదీ,విం గేరెడు నీకిపుడా, బంగరుఁ జిటిపాప చెలిమి పాటిల వలదే. అచ్చ. రా. ఆర. ౩౨.

౩. ఉల్లాసముతో పలుకు; ఉల్లాసముతో కూయు.

చ...కుచంబు లోరగా, వెలువడఁ బైఁట వేయు నెఱవింతగఁ గేరు మరులొక్కనంగ బె,స్కులు గొనఁ జూచు లేనివగలుం గొని మాటికిఁ గుల్కు గోటిచి,మ్ములు నొనరించు నవ్వెలఁది మోహపుఁబాయమువానిఁ జూచినన్. హంస. ౧. ౨౧౭.

గీ. కీరకలకంఠములు క్రొవ్వి కేరుచోట. మనుచ. ౩. ౧౧౧.

౪. కుతూహలపడు, తమిగొను.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చ... ఉ,గ్మలి మఱియొర్తు వేనలిని గంధము మెత్తి మిటారిగుబ్బలన్, గలయఁ బ్రసూనమాలికలు గట్టి హరింగనఁ జేరెఁ గేరుచున్. రుక్మి. ౪. ౨౬.

౪. చెలరేఁగు.

చ... కువలయాధిపుపాటలు పాడినంగరం,బలరుచుఁ గేరి కేరి నగు నవ్వులపాటలు పాడినంగరం,బలయుచు నేడ్చు లోకు లవురా పతిభక్తి యటంచు నవ్వఁగన్. కళా. ౬.౧౯౪.

చ... నీ,కిల నొకరుండు సాటి గలఁడే యన బెట్టుగఁ గేరి నవ్వుచున్. ఉ. రా. ౪. ౧౯౯.

స. క్రి. ౧. ఎగతాళిచేయు.

వ... సంగడీలం జీరువారును సంగరభీరులం గేరువారును ...పారి. ౮. ౬౬.

ఉ. ఊరక చుట్టుకొన్నఁ గమలోత్పలపంక్తులు వాడు నంచునో, యేఱును గూర్చి చుట్టితివ యెంతటిజాణవు మేలుమేలు నీ, నేరుపు మెచ్చవచ్చు నని నిచ్చలు మచ్చిక శంభుఁ గేరు నీ,హారగిరీంద్రకన్యక దయామతిఁ గోర్కులు మా కొసంగుతన్. ఉ. రా. ౧. ౮.

౨. నిందించు, దూషించు.

శా. మారుం జేర్కొని దూఱు గంధవహుఁ జల్మఱుం దుటారించి వే,సారుం జైత్రునిఁ గేరు ... శుక. ౧. ౩౧౮.

౩. చులుకఁజేయు, లాఘవపఱచు,తిరస్కరించు.

గీ. వారకన్యక యని నీవు కేరవలదు, దీనితో నాకు నేస్తంబు పూని కూర్చెఁ,గడఁకమై మిత్రవరుఁడు సంకరమనీషి. చంద్ర. వి. ౧. ౨౩.

క. రంగుగ నెన్నడుమున ని,న్నుం గేరె నటంచుఁ గినుక నూల్కొన గరితన్, గ్రింగితివో నిక్కంబుగ, సింగమ కలచంద మెల్లఁ జెపుమా సరగన్. అచ్చ. రా. ఆర. ౯౧.

చ...క్రొమ్మొగులువన్నియఁ గేరును గొప్పుతీరహా...నీలా. ౨. ౧౯. (ఇట జౌపమ్యద్యోతకము.)

వి. శిశురోదనధ్వన్యనుకరణము.

ఉదా: పాలు లేక పసివాఁడు కేరుకేరు మని ఏడ్చుచున్నాఁడు. కుక్కను జూచినతోడనే పిల్లవాఁడు కేరుమన్నాఁడు.

జ: కేరడము, కేరడించు, కేరించు, కేరింత, కేరుకొను, కేరుచు, కేరుపు.

కేరుకొను. స. క్రి. (√ కేరు) ఉత్సాహముతో చెప్పుకొను.

గీ...కీడు మేలును దెల్పుచుఁ గేక లిడుచుఁ,గర్లికొనుచును దనపేరు కేరికొనుచు, వచ్చె నచటికి డుబుడక్కవాఁ డొకండు. హంస. ౨. ౨౭.

అ. క్రి. ఉత్సహించు.

వ...ఒండొరులఁ గడవం గేరికొను బేతాళబాలికాజనంబులవలనను...పారి. ౪. ౧౩.

కేరుచే=కేరు. (చూ. కేరుపు.)

కేరుపు. వి. (√కేరుచే) కేరుట, విజృంభణము.

క. గారాబునఁ బెరిఁగినళ్ళం,గారాంబుధి గాని గడుసు గా దొకనాఁడున్, గేరుపుల గాసిఁ బెట్టెదు,నూ రాసుత చూడ నూనసుకుమారసుమీ. పాంచా. ౪. ౧౪. (శ. ర. పా.)

కేలకుఁడు. సం. వి. అ. పుం. ప్లవకుఁడు, కత్తివాదరమున్నగువానిపై నాట్యము చేయు నర్తకుఁడు. (కల్ప.)

కేలాసము. సం. వి. అ. పుం. స్ఫటికము. (వాచ.)

కేలికుంచిక. సం. వి. ఆ. స్త్రీ. భార్యానుజ, స్యాలిక, మఱఁదలు. (వై. ని.)

కేలు. వి. జౌ. అనా. (సం. కలిః.) ౧. హస్తము, చేయి.

సీ. నడు మింత యని కేలఁ దొడికి పట్టినధాతయంగుళిరేఖ లబ్జాస్యవళులు. నైష. ౨. ౧౪.

చ. అన విని నవ్వి యవ్వికసితాంబుజలోచన

పైఁటకొంగు కే,లున నులివెట్టుచుం దళుతళుక్కనుచూపులఁ జూచి...శుక. ౨. ౪౬౯.

గీ. కట్టినాఁడఁ గేలఁ గంకణంబు. పాండు. ౪. ౧౦౫.

క ... ఇరు, గేలులఁ గనుపట్టు నతనికిని దివ్యములై ... వి. పు. ౩. ౧౦౧.

మ. తళుకొత్తున్ ... కేల్లింతికిన్. ఆము. ౫. ౨౦. కళా. ౧. ౩.

౨. తొండము.

(గజవర్ణనము). సీ. చలువచే ద్వారవేదు లెఱింగి నిల్చి తజ్జనజిఘృక్షుకుఁ గేలు సాఁచి సాఁచి. ఆము. ౨. ౨౪. వసు. ౧. ౧౦౭.

జ: కేలుదండ, కేలుమెకము, కేలుమొగుచు, కేలుమొగ్గ, కేలుమోడుచు, కేలుమోడ్పు, కేలువిడుచు, కేలుసాఁచు, కేలొసఁగు.

కేలుదండ= కైదండ. వి. (√కేలు) (హస్తావలంబము.)

చ... రఘూద్వహుం డతిరయంబున లక్ష్మణుకేలుదండతో ...

సీ...అందలం బెక్కి... దశా. ౭. ౨౮, ౨౯.

కేలుమెకము. వి. (కేలు + మెకము) ఏనుఁగు, హస్తి.

గీ. పద్మరాగంపుబోదెలపడుకటింటి, సన్నసున్నంపుఁదిన్నియచందుచుట్టు, మెట్టికలనీలపుంగేలుమెకముదోయి, పరఁగి యొప్పారు గొప్పయుప్పరిగ కరిగి. రా. వి. ౫. ౮౫.

కేలుమొగుచే. అ. క్రి. (√కేలు) నమస్కరించు.

గీ. ... ఉత్పలాక్షి, కృష్ణవర్త్మకు భక్తిమైఁ గేలు మొగిచి. హరిశ్చ. ౩. ౧౩౦.

కేలుమొగ్గ. వి. (కేలు+ మొగ్గ) అంజలిబంధము, చేమోడ్పు. (శ. ర, బ్రా.)

కేలుమో(ల్మో)డుచే(డ్చే). అ. క్రి. (√ కేలు) కేలుమొగుచు, నమస్కరించు.

గీ. కప్పురము దబ్బపండులు నిప్పుపువ్వు, మొదలుగాఁ గానుకలు పెట్టి మ్రోల నిలిచి, పలికిరిట్లని కేల్మోడ్చి ప్రభునిఁ గూర్చి. రసిక. ౧. ౬౪, ౨. ౧౦౬.

కేలుమో(ల్మో)డ్పు. వి. (కేలు+మోడ్పు) నమస్కారము. ఆం. భా. ౨. ౧౭౫.

కేలువిడుచే. అ. క్రి. (√కేలు)-హస్తసంజ్ఞచేత అనుజ్ఞయిచ్చు-ఆజ్ఞాపించు.

ఆ. పన్ని వేగిరించుపరనిజధ్వజినులఁ, జూచి కోప మేచి త్రోచి యపుడు, పోర నొండొకంటిఁ బొడుచుట కవనీశ, విబుధరిపులు గేలు విడుచుటయును. కవిక. ౨. ౧౫౧.

కేలుసాఁచే. అ. క్రి. (కేలు + చాఁచే.) యాచనార్థము చేయి చాఁచు.

సీ. శ్రీకాంత దా నయ్యెఁ బ్రియు నిరోధింపదుక్రిందై విరోధికిఁ గేలుసాఁప. వసు. ౧. ౬౫.

కేలొసఁగు. అ. క్రి. (కేలు+ఒసఁగు.) కేలుమోడ్పొసఁగు, నమస్కరించు.

రగడ. వ్యాఘ్రపురస్థలియందు మహాబాహుస్వామికిఁ గేలొసఁగెద హితముగ. హంస. ౪. ౨౧౩.

కేళకుళి=కేళాకూళి.

గీ. కేళికాగారములపొంతఁ గేళకుళులఁ, జొరవెఱచుజోటి యెట్టులిచ్చోటిమేటి, లేటగొజ్జంగపూనీటియేటికాల్వ, దాఁట నోపెనొకదరమ్ము బోటులార. రసిక. ౪. ౪౪.

కేళకూళి=కేళాకూళి.

సీ. కుక్కుటేశ్వరుకేళకూళి నుద్భవమైనమణికర్ణిక నొనర్చి మజ్జనంబు. భీమ. ౩. ౧౮౯.

కేళాకుళి=కేళాకూళి.

సీ ... క్రీడాఖాతమై కనుపట్టుఁ గేళాకూళి యనఁగఁ గేళాకుళి యన. ఆం. భా. ౧. ౧౬౩.

కేళాకూళి=కేళాకుళి, కేళకూళి, కేళకుళి, కళా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కుళి, కెళాకూళి, కెళకుళి. వి. క్రీడాఖాతము, క్రీడాసరస్సు.

శా. ఆకప్రంపుటనంటిమూఁకనడిచాయన్ మించుపన్నిటికే,ళాకూళిన్ దిలకించి యూపరిని
జెల్వం బైనచెంగల్వరా, జాకట్టుం దెలిచల్వ దిన్నె గని యూరా యెంత సౌఖ్యప్రదం, బై
కన్పట్టిన దీప్తలం బనుచు దైత్యస్వామి యం దుండఁగన్. ఉ. రా. ౪. ౧౬౬.

కేళి. సం. వి. ఇ. పుం. ఇ, ఈ. స్త్రీ. ౧. ఆట, క్రీడ. ౨. స్త్రీపురుషులవిహారక్రీడ. ౩. పరిహాసము. ౪. స్త్రీ. భూమి. (వాచ.)

కేళిక. వి. (శ. ర. ను బట్టి యిది తెనుఁగుగా గ్రహింపఁబడినది-సం. కేళికా. త. కేళిక్కై.) నృత్యము, నాట్యము.

చ... జ, కిన్నెణి కొరవంజి మేళములఁ గేళిక సల్పి
రి... రామా. ౨. ౧౩౧. (శ. ర. పా.)

ద్వి. చాఁగు బళా యనుశబ్దముల్ మ్రోయఁ, గాఁ
గేళికలతోడఁ గరమర్థి నేఁగి. బస. పు. ౭. ౧౫౪.

కేళిక. సం. వి. ఆ. స్త్రీ=కేళి.

కేళికము. సం. వి. అ. పుం. అశోకము.

కేళికల. సం. వి. ఆ. స్త్రీ. ౧. సరస్వతివీణె, కచ్ఛపి. (వాచ)

కేళికిల. సం. ఆ. స్త్రీ. రతి, కామునిపత్ని.

కేళికిలుఁడు. సం. విశే. (అ. ఆ. అ) పరిహాసము చేయువాఁడు. వి. అ. పుం. (నాటక) విదూషకుఁడు.

కేళికీర్ణము. సం. వి. అ. పుం. లొట్టియ, ఉష్ట్రము.

కేళినాగరుఁడు. సం. వి. అ. పుం. భోగప్రధానుఁ డగునాగరనాయకుఁడు.

కేళిముఖము. సం. వి. అ. పుం. పరిహాసము. (త్రి. ని.)

కేళివృక్షము. సం. వి. అ. పుం. కదంబవృక్షవిశేషము. (కల్ప.)

కేళిశీలుఁడు. సం. విశే. (అ. ఆ. అ) పరిహాసకుఁడు, పరియాచకము చేయుస్వభావము గలవాఁడు.

కేళిశుషి. సం. వి. ఇ. స్త్రీ. భూమి.

కేళిసచివుఁడు. సం. వి. అ. పుం. ఆటచెలికాఁడు, నర్మసఖుఁడు. (విదూషకుఁడు, మొ.)

కేవడము. వి. ఒకవిధమైనడాలు, ఖేటకభేదము.

సీ... ఖేటక మెసఁగును గేడె మనఁగఁ, దద్భేద
నామమై తనరును జిల్లొటి కేవడ మంచన
...ఆం. భా. ౨. ౨౧౬.

సీ. మిహిపసిండిపరుంజు మొహదా కెలంకుల
తావు గుజ్జరిసేఁత కేవడంబు. మనుచ. ౪. ౨౮.

కేవరి. విశే. (కేవు^{2} + అరి) కేవు పుచ్చుకొను వాఁడు. (బ్రౌ.)

కేవర్తుఁడు. సం. వి. అ. పుం- నీటియందు వర్తించువాఁడు-కైవర్తుఁడు, జాలరి. (కల్ప)

కేవలద్రవ్యము. సం. వి. అ. న. మరీచము, మిరియము.

కేవలము. సం. విశే. (అ. ఆ. అ) ౧. కృత్స్నము, సమస్తము. ౨. ఏకము, అద్వితీయము; అసహాయము. ౩. అచ్చము, మఱియొకదానితోఁ గూడనిది.

శ్లో. కాతర్యం కేవలా నీతిః శౌర్యం శ్వాపదచేష్టి
తం. సం. రఘు. ౧౭. ౪౭.

వి. అ. న. అవధారణము, నిర్ణయము.

కేవలుఁడు. సం. విశే. (అ. ఆ. అ) సామాన్యుఁడు, సాధారణుఁడు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క. ఈమత్స్యపతి సహాయము,గా మాకుం దీర్పరానికార్యము గలదే, సామాద్యుపాయపరుఁడు,ద్దామభుజాబలయుతుం డితఁడు కేవలుఁడే. భార. ఉద్యో. ౧. ౩౦.

క... సాత్యకియు... కృష్ణాసోదరులుఁ దలఁపఁ గేవలులె నృపా. భార. ఉద్యో. ౨. ౧౭౮.

కేవు^{1}=కెవ్వు. వి. ఆర్చుటయం దగుఉల్లాసాదిసూచకధ్వని కనుకరణము.

ఉ. ఆవలరాయరాహుతుఁ డహంకృతిఁ బచ్చని జెక్కపక్కెరన్, ఠీవి వహించుతేజిని వడిం దుమికింపుచు నుగ్రమూర్తియై, కేవున నార్చి తూటి నటికెన్ యతిహృద్ధృతి ఖండఖండముల్, గా వరకేతకీకుసుమగర్భదళోజ్జ్వలఖడ్గధారచేన్. కవిరా. ౪. ౧౨౬. అచ్చ. రా. యు. ౨౮౭.

కేవు^{2}. వి. (హిం. కేవు) ఓడకూలి. (శ.ర,బ్రౌ,వా.) జ: కేవరి.

కేశకారము. సం. వి. అ. పుం. ౧. గుఱ్ఱమువెండ్రుకలను కత్తిరించుకత్తెర. (వై.ని.) ౨. ఇక్షుభేదము, ఒకజాతిచెఱకు!.

కేశకీటము. సం. వి. అ. పుం. పేను.

కేశగర్భము. సం.వి.అ.పుం. కబరి, కొప్పు.

కేశఘ్నము. సం. వి.అ.న-వెండ్రుకలు పోఁగొట్టునది-ఇంద్రలుప్తకము,బట్టతల; పేనుకొఱుకుట.

కేశచ్ఛిత్తు. సం.వి.ద్.పుం. మంగలి. (రూ. కేశచ్ఛిదుఁడు.)

కేశచ్ఛిదుఁడు. సం.వి.అ.పుం. మంగలి. (వాచ)

కేశజాహము. సం.వి.అ.న. కేశమూలము,వెండ్రుకకుదురు.

కేశటము. సం. వి. అ. పుం. ౧. ఛాగము, మేఁక. ౨. పేను. ౩. మన్మథునిశోషణబాణము. ౪. శోణకవృక్షము, దుండిగము!.

కేశటుఁడు. సం.వి.అ.పుం. ౧. భ్రాత. ౨. విష్ణువు.

కేశనామము. సం. వి. న్. న. హ్రీబేరము, కురువేరు!.

కేశపక్షము. సం.వి.అ.పుం. కేశసమూహము.

కేశపర్ణి. సం.వి.ఈ.స్త్రీ. అపామార్గము,ఉత్తరేను!.

కేశపాశము. సం=కేశపక్షము.

కేశపాశి. సం.వి.ఈ.స్త్రీ. సిగ.

కేశబంధము. సం.వి.అ.పుం. ౧. క్రొమ్ముడి, కొప్పు, కీలుగంటు, జడ, మొ. ౨. కేశములను బంధించు సాధనము. (త్రాడు, మొ.)

కేశభారము. సం=కేశపక్షము.

కేశమథని. సం.వి.ఈ.స్త్రీ. శమి, జమ్మి!.

కేశమార్జకము. సం. వి. అ.న -కేశములను దువ్వునది-దువ్వెన.

కేశమార్జనము. సం.వి.అ.పుం. కంకతిక,దువ్వెన.

కేశము. సం.వి.అ.పుం. ౧.తలవెండ్రుక. ౨.గుఱ్ఱము సింగము లోనగువాని మెడవెండ్రుక,జూలు. ౩. కిరణము. ౪.యోని,ఆఁడుగుఱి. పుం.న. హ్రీబేరము, కురువేరు!. (కే.ని, మే.ని.)

కేశముష్టి. సం. వి. ఇ. పుం. మహానింబము, పెద్దవేము!.

కేశరంజనము. సం.వి.అ.పుం. భృంగరాజము,గుంటగలగర!.

కేశరచన. సం.వి. ఆ.స్త్రీ. వెండ్రుకలు దువ్వి కొప్పు మొదలగువానిని పెట్టుట.

కేశరచనము. సం.వి. అ.న=కేశరచన.

కేశరాజము. సం.వి.అ.పుం. భృంగరాజము,గుంటగలగర!.

కేశరుహా. సం.వి.ఆ.స్త్రీ. ఒకజాతిదంతీవృక్షము!.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కేశవము. సం.వి.అ.పుం. పొన్నI. (కల్ప)

కేశవర్ధని. సం.వి.ఈ.స్త్రీ. సహదేవీలతI.

కేశవాలయము. సం.వి.అ.పుం.అశ్వత్థము, రావిI.

కేశవావాసము. సం=కేశవాలయము.

కేశవుఁడు. సం. విశ. (అ.ఆ.అ.) ప్రశస్తమైనకేశములు గలవాఁడు. వి. అ. పుం-కేశియనురాక్షసుని చంపినవాఁడు-విష్ణువు. (వాచ)

కేశవేశము. సం.వి.అ.పుం. కేశబంధము. (కొప్పు, సిగ, ముడి, జడ, మొ.)

కేశహంతృఫల. సం. వి. ఆ. స్త్రీ-రోమములను పోఁగొట్టుపండ్లు గలది-శమి, జమ్మిI.

కేశహస్తము. సం=కేశపక్షము.

కేశాంతము. సం. వి. అ. పుం.కేశచ్ఛేదనకర్మము, గోదానము. (ఇది బ్రాహ్మణులకు పదియాఱవయేఁటను క్షత్త్రియులకు ఇరువదిరెండవయేఁటను వైశ్యులకు ఇరువదినాలుగవయేఁటను చేయుకేశచ్ఛేదనసంస్కారము.) మను. ౨. ౬౫.

కేశాంతికము. సం. విశ. (అ.ఆ.అ.) వెండ్రుకలవఱకు నుండునది, తలయెత్తుపాడుగు గలది.

కేశాకేశి. సం. అవ్య. ఒండొరులవెండ్రుకలు పట్టుకొని చేయునది. (యుద్ధము-చూ. కచాకచి.)

కేశారుహా. సం. వి. ఆ. స్త్రీ. సహదేవీలత. (వాచ)

కేశార్హా. సం.వి.ఆ.స్త్రీ. మహానీలి, పెద్దనీలిI.

కేశి. సం.విశ. (న్. నీ. న్.) మంచివెండ్రుకలు గలవాఁడు. వి. న్. పుం. ౧. కృష్ణునిచే చంపఁబడిన ఒకరాక్షసుఁడు. ౨. సింహము. ఈ. స్త్రీ. ౧. నీలిI. ౨. భూతకేశిI. ౩. అజలోమI.(కల్ప.) ౪. చూడ, సిగ. (వై. ని.)

కేశిక. సం.వి.ఆ. స్త్రీ.శతావరి,పిల్లపీఁచర,చల్లగడ్డI.

కేశికుఁడు. సం.విశ. (అ.ఆ.అ.) మంచివెండ్రుకలు గలవాఁడు.

కేశిని. సం.వి.ఈ.స్త్రీ. ౧. మంచివెండ్రుకలు గలస్త్రీ. ౨. ఒకరాక్షసి, కైకసి. (రావణకుంభకర్ణాదుల తల్లి.) ౩. దుర్గ. ౪. చోరపుష్పి,కడిలముI.౫.జటామాంసిI. (కల్ప.)

కేశుఁడు. సం.వి.అ.పుం. ౧. వరుణుఁడు. (హే మ. ని.) ౨. విష్ణువు.

కేశ్యము. సం.విశ.(అ.ఆ.అ.) కేశములకు హితమైనది, వెండ్రుకలకు నలుపు లోనగువానిని గలిగించునది. వి. అ. పుం. భృంగరాజము, గుంటగలగరI. న. కృష్ణాగురువు, నల్లఅగలు.

కేసర. సం. వి. ఆ. స్త్రీ. కార్పాసము, ప్రత్తిచెట్టు. (కే. ని.)

కేసరము. సం. వి. అ. పుం. న. ౧. సింహములో నగువాని మెడమీఁదిజూలు. ౨. కింజల్కము. పుం. ౧. నాగకేసరముI. ౨. పున్నాగము, పొన్నI. ౩. వకుళము, పొగడI. (కే.ని.) న. ౧.ఇంగువ. ౨. బంగారు. ౩. కాసీసము, అన్నభేది. (కల్ప.)

కేసరపూరకము. సం.వి.అ.పుం. మాతులుంగము, మాదిఫలముI.

కేసరాచలము. సం. వి. అ. పుం. మేరుపర్వతము. (వాచ)

కేసరామ్లము. సం.వి.అ.పుం. మాతులుంగము,మాదిఫలముI.

కేసరి¹. వి. మృగవిశేషము, ఖేచరము.

సీ. ... కేసరి యన ఖేచర మగు...ఆం. భా. ౨. ౯౫. (బ్రౌ, శ. ర. పా-కిసరి. ప్రాఁతప్రతివ్రాఁతప్రతులపాఠము.)

కేసరి². వి. ఒకవిధ మగువరిపైరు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

(బ. కేసరులు-ర్లు-) ఒకజాతి ఎఱ్ఱపట్లు. (బ్రౌ.)
వ. ...కస్తూరినిగరాలు ముత్తెసరు లేనుఁగుకొమ్ములు గంగాజలములు కేసరులు చంద్రవంకలు ...ప్రబంధ. ౧౧౨.
సీ. సన్ననూమలు పచ్చగన్నేర్లు గోదండరాము ల్కేసర్లు రాయసర్లు. హంస. ౪. ౧౨౭.

కేసరి. సం. వి. న్. పుం. ౧. హనుమంతునితండ్రి. ౨. సింహము. ౩. గుఱ్ఱము. ౪. పొన్నకీ. ౫. నాగకేసరముకీ. ౬. రక్తశిగ్రువు, ఎఱ్ఱమునగకీ. ౭. బీజపూరము, మాదిఫలముకీ. విణ. న్. పుం. శ్రేష్ఠుఁడు. (ఈయర్థమున సమాసపూర్వపదముగా నుండదు. చూ. ఋషభుఁడు.)

కై

కై¹=కయి¹. వి. (క. కై, కయి. త. కై.) హస్తము, చేయి.
మ. ...చిలుకన్ గై నుంచకే చిల్కపల్కులో నీపల్కులో కాంచ లేము ... ఉ. రా. ౬. ౫౬.
క. కైకా నీపూనినపని, కై కా కై కందినట్టియునుఁ గుంగొడుకి, ట్టై కానల కేఁగెడు ... అచ్చ. రా. అయో. ౯౪. ఆం. భా. ౨. ౧౩౭.
౨. తొండము. (చూ. కేలు, చేయి.)
జ: కైకట్టు, కైకలవాఁడు, కైకానుక, కైకాసము, కైకూడు, కైకొను, కైకొలుపు, కైకోల, కైకోలు, కైచాఁపులు, కైచెఱ, కైజీతగాఁడు, కైజీతము, కైతప్పు, కైదండ, కైపడు, కైపదను, కైముడి, కైమోడుపు, కైలాగు, కైలాటము, కైవడి, కైవసము, కైవీఁగు, కైసడు, కైసాటిమక్క, కైసేఁత, కైసేయు.

కై²=కయి². ప్ర. (కు+ఐ-ఇది ఉభయయుతుల లోనిది)-చతుర్థీవిభక్తిప్రత్యయము-కొఱకు.
(క) ప్రయోజనమును తెలుపును.
క. కమలాపతిఁ గొల్తు ముక్తికై విభు ననఁగన్. నరస. ౪. ౨౪.
గీ. అనఘ మామామ శకుని నాకై కడంగి, జూద మాడెను నీతోడ...భార. సభా. ౨. ౧౭౪.
గీ. అమరతటినీతనూజు పైయలుకఁ జేసి, యనికిఁ జొరవటె యల్లైన నతఁడు సచ్చు, నంతదాఁకఁ బాండవులకై కొంత సమర, కేలి వేడుకఁ జలుపుట వోలదొక్కె. భార. భీష్మ. ౧. ౧౬౩. (ఇట 'పక్షమున' అని భావము)
(చ) హేత్వర్థకము.
గీ. అదియుఁ గాక మరుత్తుండు యజ్ఞవేళ, నుచిత దక్షిణ లర్పించి యున్నధనముఁ, గొల్లవిడిచిన బ్రాహ్మణు లెల్లఁ దనిసి, విడిచి రర్థంబు దీనికై వెఱవ నేల. జై. భా. ౧. ౭౩.
(ట) దెసకు, వైపునకు.
ఉ ... అ,త్యంతముఁ దత్తఱిల్లఁగఁ దదాననముం దనకై మరల్చుచున్. కళా. ౫. ౧౪.

కై³=కయి³.

కైంకర్యము. సం. వి. అ. న. సేవ, ఊడిగము.

కైక=కయిక. వి. (సం. కైకేయీ.) దశరథునిభార్యలలో నొకతె.
క. కైకా నీపూనినపని, కై కా కై కందినట్టియునుఁగుంగొడుకి, ట్టై కానల కేఁగెడు నిఁక, వేకడ నీవంటితులువ లేరీ పుడమిన్. అచ్చ. రా. అయో. ౯౪.
సీ. ... కైకేయి వెలయును గైక యనఁగ. ఆం. భా. ౨. ౧౦౫.

కైకట్టు=కయికట్టు. వి. (కై¹+కట్టు) సందర్భము.
సీ. సందర్భసంజ్ఞయై చనును గైకట్టన ... ఆం. భా. ౧. ౧౧౨.

కైకయి. సం. వి. ఈ. స్త్రీ. కేకయరాజుకూఁతురు; కైక, కైకేయి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కైకయుఁడు. సం.వి.అ.పుం. కేకయదేశపురాజు. (రూ. కేకయుఁడు.)

కైకలవాఁడు=కయికలవాఁడు.వి.(√కై1.) తంతువాయభేదము.

సీ. తంతువాయాభిధ దనరు మగ్గరి యన...తద్భే
దము ల్తొగటవాఁ డనఁగను సాలీఁ డనంగను
సాలె యనఁగ ... కైకలవాఁ డనఁగను ...
ఆం. భా. ౨. ౨౭౩.

కైకసి. సం.వి.ఈ.స్త్రీ. రావణాదులమాత, కేశిని.

కైకానుక(న్క)=కయికానుక.(కై1+కానుక-త. కైక్కాణి.)

(రాజాదులఁ జూడఁ బోవునపుడు కొనిపోయెడుద్రవ్యము, ఉపాయనము.)

మ. పులిగోరుల్ పెరతేనె కస్తురి మెకంబుల్ పు
న్గుజవ్వాజిపి,ల్లులు... సెలవిండ్లున్ బాఱవా
తంపక,ట్టలుఁ గైకానుక లిచ్చి బోయదొర
బిడ్డల్ గాంచి రాభూవిభున్. రామా. ౨. ౫.

గీ. నీకుఁ గైకాన్కఁ జేసెద నేఁడు దానిఁ,దత్త
నూజులకంఠరక్తంబు గ్రోలు.శుక.౨.౨౭౯.

(బహుమానము; లంచము.)

గీ. గుండ్లపేరును గైకాన్క కోరి సేతు,నమ్మ నా
విన్నపంబు నీ వాలకించి,వాని ననుఁ గూర్ప
నీనేర్పు పూని మెఱసి. హంస. ౨. ౩౬.

కైకాసము=కయికాసము. వి.(√కై1) రాయిడి, బాధ.

క. చేసెదువలరాయని కై,కాసములకుఁ గాక జ
డిసెఁ గాఁపుంగొడుకున్, లోసుదతిఁ దె
చ్చుటకు ని,ద్రాసక్తుని మీఁటెఁ జన్నుద్రావె
డుకొడుకున్. వేం. పంచ. ౮. ౮౭౭.(ప్రయోగాంతరము లేదు.)

కైకూడు=కయికూడు. (√కై1)

కైకేయి. సం.వి.ఈ.స్త్రీ.కేకయరాజకూఁతురు; కైక,దశరథునిమూఁడవభార్య, భరతునితల్లి.

కైకేయుఁడు. సం.వి.అ.పుం. కేకయదేశపురాజు.

కైకొను=కయికొను. స. క్రి. (√కై1. త. కైక్కొళ్.) ౧. ధరించు;స్వీకరించు,పుచ్చుకొను; పట్టుకొను, గ్రహించు.

శా. శ్రీకంఠా నిను నీవు నేమఱకుమీ చిత్తంబు
రంజించెదన్, నాకద్వేషుల డాఁగురించుట
కునై నాఁ డేను గైకొన్న కాం,తాకారంబు
జగన్నిమజ్జనము నీకై చూచెదేఁ జూపెదన్
...భాగ. ౮. ౩౯౧.

చ. పొడువుగ నెల్లయంగడులఁ బ్రోవులువోసిన
నూత్నరత్నముల్, కడఁక ననేకవేషములు
గైకొని వచ్చినయర్థికోటికిన్,బిడికిళు లాది
గాఁగ బలివెట్టుచు రెప్పడు వైశ్యభామి
నుల్...విక్ర. ౧. ౬౮.

గీ. కైకొనుము దీని నని యిచ్చె నాకవనిత, పూ
ర్ణచంద్రనిభాస్య కప్పావుదండ. నైష. ౩.
౧౨౦.

చ. ... ప్రదక్షిణార్చియై,యకలుషలీలఁ గైకొ
నియె హవ్యవహుండు హవిర్విభాగమున్. భీ
మ. ౫. ౩౯.

ఉ. ...తా గురుజనంబులు కుంకుమ సంకుపాంక
ముం, బోలెడుచల్వయుం బసుపుముద్దయుఁ
గైకొని తోడ రా మహో,కేళిరథాంగ యైన
నదికిం జని మజ్జనమాడి వేడుకన్. శుక. ౧.
౮౨౨.

చ. అనవుడు బోయ యిట్లను శుకాంగనతో నడ
లంగ నేల నీ,తనయులఁ జంప నేను బిసితం
బులు బ్రాఁతియె నాకు వీనిఁ గై,కొని వెలవె
ట్టువారికడకుం జని యమ్ముదు... కేయూర.
౮. ౬౬.

౨-పాణిగ్రహణముచేయు-వివాహమగు, పెండ్లియాడు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చ. భవదనుజాత్మజ న్వసునృపాలుఁడు గైకొను నెల్లి నేఁట...వసు. ౪. ౪.

ఆ. తనకు సదృశుఁ డైనతరుణునిఁ గైకొంట, రాజసుతకుఁ దగవు రాజవదన. భాగ. ౯. ౬౨౦. విక్ర. ౪. ౫౪.

౩. భావించు, ఎంచు.

గీ. ... గెల్పు గెల్పుగ మదీయ, బుద్ధి గైకొనదయ్యెడు సిద్ధముఖ్య. భార. శాం. ౧. ౬.

సీ. అఖిలసైన్యములు సహాయులు గూడంగఁ గృష్ణుచే నపజయక్లేశ మొంది, యే మని తనవీటి కేఁగె నమ్మగధేశుఁ డకట యిమ్మెయిఁ దన యంత మేటి, యవనీపతుల కెల్ల నగ్రణి యనిఁ బాఱిపోక కర్జంబుగఁ గైకొనంగఁ, జనునె...హరి. ఉ. ౨. ౩.

౪. ధ్యానించు.

శా. ... శృం,గారాగారము మంగళాచలపతిం గైకొందుఁ జిత్తంబునన్. గంధ. ౧.

౫. లక్ష్యపెట్టు,సరకుగొను,పాటించు;ఆదరించు.

క. తనకొలఁది నుపాయంబులు, పొనరిచి ధనవంతుఁ డగుట భూపగుణము ని,ర్ధనుని నిజప్రజయును గై,కొనదు విరోధులును సరకుగొనరు కుమారా. భార. శాం. ౩. ౧౭౩.

మ. దయ నాయాడినమాట గైకొనవు సంతాపంబుఁ దెచ్చుం జుమీ. భార. ఉద్యో. ౪. ౪౭.

క. ఏకాధివాసమైత్రిం, జేకొను మేఖలకు హితము చెప్పుతలఁపునం, బోకుము నీ వెన్నఁడు నది, కైకొనదు హితోక్తి తెలియఁగా లేదు మదిన్. కేయూర. ౩. ౨౬౪.

గీ. తప్పు సేసితి రిట్టులు దగునె వీర, లేమిగతిఁ బల్కినను నది యెల్ల మనము, గైకొన వలయుఁ గా కిట్లు గాదుగూడ,దని నిషేధించు టొప్పునె మనుజనాథ. భార. విరా. ౫. ౨౭౫.

౬. అంగీకరించు, ఒప్పుకొను.

క. ఆకుహనాభూసురుఁ డపు, డాకాంతలసరససమ్మదాలాపములన్, గైకొనుచు ముదితహృదయుం,డై కేళీవనము వెడలి యరిగి కుఱఁగటన్. మనుచ. ౩. ౧౧౦.

క. తగుమాట లాంబికేయుం,డగు నని కైకొనునె యెన్నఁ డైనను...భార. ఉద్యో. ౧.౩౧౫.

౭. ఆక్రమించు, వశపఱచుకొను.

చ. మదగజరాజకుంభముల మచ్చరికించు చుకోజకుంభముల్, కదిసి కలంత మేరయుఁ గైకొని యున్నవి యెల్లవారికిన్, విదితము గాఁగ నిట్టితటి నీచెలి డెందమునందు నేమియుం, గదలక మాకు నుండ నవకాశము లేదు గదే కళావతీ. నైష. ౮. ౬౫.

వ. ...వారి ప్రధానులు స్వామిద్రోహంబులు చేసి రాజ్యంబులు గైకొని యేలం గలవారు...వి. పు. ౬. ౩౯౫.

మ. కొనియెం గంచుకముల్ సముద్భటనటఝ్ఘోటీభటప్రౌఢిఁ గై,కొనియె న్వేడుక జీడికోట యహితక్షోణీశు లల్లాడ...కాశీ. ౧. ౩౩.

౮. అవలంబించు, పూను.

సీ. ఏఁడు గాలం బయ్యె నేను నిరాహారఘోరవ్రతంబుఁ గైకొన్నవాఁడ. హర. ౨. ౫౩.

౯. పొందు, చెందు.

చ. అడుగులయందు శౌచవిధి యాత్మ నొనర్పఁ దలంప కీవు కా,ల్గడ దలయింపి గా నిదుర గైకొన నే నది యంతరంబు గాఁ, గడఁగి మదంతహేతు వగుగర్భము నొంచితి...హరి. పూ. ౧. ౮౭.

మ. ...కాశీశ్వర నీలకంఠ యనుచున్ మ్రాఁగన్నవాటిల్లఁ ద,త్కలశీసూనుఁడు మూర్ఛఁ గైకొనుఁ గ్రమక్షామాక్షరోల్లాసియై. కాశీ. ౨. ౧౫౪.

౧౦. అనుభవించు.

చ. అదియును గాక పూర్వకృత మైనయఘంబు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లు వ్యాధిరూపమై,పొదివినఁ దాను గైకొనక పోవునె... భోజరా. ౧. ౧౦౬.

సీ. ప్రాణేశ పతికి మున్పరలోక మరిగెడు చెలువ లేతపములు చేసిరొక్కొ,వల్లభ చూచితే వైధవ్య మెక్కొంతవడియైనఁ గైకొన వలసె నాకు. భా. రా. యు. ౩౯౨.

గీ. అసమసింహాసనస్థుఁడై యఖిలరాజ్య,వైభవంబులు గైకొంచు వఱలువాఁడు, నియతిమై గాలిఁ గ్రోలెడు నేఁడు నహహ, యధిప యతఁడు మహాభోగి యనుట నిజము.కవిక. ౬. ౩౯.

౧౧. భక్షించు, తిను.

ఉ. కల్లరిత్రాఁచు నిప్పుకలు గైకొనుకేకిచకోర పాళికిం,జెల్లినఁ జెల్లుఁ గాక సరసీజబిసంబులిగుళ్లు మేసి భా,సిల్లెడుమీ కయో విషము చిల్కఁగ వేఁడిమి గుల్కఁ బల్కఁగాఁ, జెల్లునె యోమరాళపిక శేఖరులార వచింపుఁడింపుగన్. విజ. వి. ౩. ౫౭.

ఉ ... వాడుమోములుం, బొందువడంగ సాంద్రతరభూరుహపంక్తులచల్లనీడలం, గందఫలాదిఖాద్యములు గైకొని కొండొక నిల్చి వెండియున్. భా. రా. యు. ౨౭౧. శుక. ౧. ౪౨౩.

౧౨. పట్టు, అనుసరించు.

వ. మాధవుండు ... కరినగరంబు పెంచెరువు గైకొని... చనిచని...భార. ఉద్యో.౩.౧౪౫.

మ. చరమాశాంతరవీథిఁ గైకొని సరోజాతప్రియుం డేఁగఁగా...విక్ర. ౨. ౧౧౫.

అ. క్రి. ౧. పూను, ఉద్యమించు.

క. మాకుం బుణ్యము సాలమి,గా శేమి జగత్త్రయంబుఁ గావం బ్రోవం,గైకొన్న నీవు సకలవి,వేకివి మాదుఃఖ మెఱుఁగవే మధుమథనా. ఉ. హరి. ౪. ౯౬.

౨. కలుగు ?

క. ఏకరి దనకు నపాయము, గైకొనఁగాఁ దనదు మూర్ధకంపము సేయన్, లోకమున కపుడు సకలమ,హీకంపము పుట్టు నట్టియిభరాజంబున్. భా. రా. బాల. ౪౨౦.

కైకొలుపు=కయికొలుపు. స. క్రి. (√ కైకొను) కైకొనఁజేయు.

(సమ్మతింపఁజేయు)

క. నావుడు మానరనాథుఁడు, గేవలపురుషుండె వాఁడు కీడొందుపనుల్, గావించునె మది బెదరం,గా వల దని చెప్పి దొరలు గైకొలుపుటయున్. భోజరా. ౪. ౭౪. (చూ.౭౩.)

కైకోల=కయికోల. వి. (కై^{1} + కోల-త. కైక్కోళన్.) గుడ్డలు నేసికొని బ్రతికెడు ఒకానొకజాతి. (ఉదా: కైకోలవాఁడు, కైకోలది. శ. ర.)

కైకోలు=కయికోలు. వి. (√ కైకొను). కైకొనుట.

(అంగీకారము)

సీ. నీవ కా కెవ్వరు నేర్తు రీపని కియ్యకొ మ్మని యతని కైకోలు వడసి. భాగ. ౮. ౧౯౨.

(గ్రహణము, గ్రహించుట)

శా. గంగం దాల్చితి వుత్తమాంగమున నన్ గైకోలు గావించి త,ర్ధాంగీకారము...నరస.౧. ౫. (శ. ర. పా- కైకోలుగావించు = గ్రహించు.)

(ప్రతిజ్ఞ)

క. నేలయు నుదకముఁ దేజము, గాలియు నాకసము నెఱుఁగఁ గాచితి నాకై,కో లిదె రెండాడఁగ నా,నాలుక మీకులమువారినాలుక యటులే. ద్వా. ౫. ౧౯౮.

కైచోఁపులు. వి. బ. (కై^{1} + చాఁపులు) నమస్కృతి. (శ. ర.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రగడ...నిబిడస్థలిలో నిబిడాకార, స్వామికి మతిఁ గైచాఁపు లొసంగుచు. హంస. ౪. ౨౧౩.

కైచెఱ=కయిచెఱ. విణ. (కై^{1}+చెఱ) చేతిలో బంది యైనది.

క. ఏచినతననిడువాలువి,లోచనముల చెలువమునకు లోఁగి జలజముల్, కైచెఱయిచ్చెననంగే,లీచాలితనలిన మాకలికి ధరియించున్. వరాహ. ౧౧. ౫౦.

కైజో=కయిజో. వి. (పార్సీ. ఖైజ్.) వాఁగెను వెనుక కీడ్చి కట్టుట. (శ. ర)

క. ఆకోలాహల మరు దని, యాకర్ణింపుచు విభుండు హయము డిగి హుసా,రై కైజా చేసి మహా,నోకహతలమున నిలిచి కనుంగొనుచుండన్. చంద్రా. ౨. ౧౧౧.

శా. కైజా చేసినబొండుమల్లెవిరిబల్ఖుండాజగాజోదు తే,జీజాడం దల వాంచి బోటిచెఱఁగుం జే గట్టిగాఁ జుట్టి ను,న్నాజుంగంబముచాటున న్నిలిచి క్రేఁగంట న్ననుం జూచునం,భోజాతాక్షిని సెజ్జకుం దిగుచు నేర్పుల్ గల్గునే మీఁదటన్. కువల. ౪. ౯౯.

సీ. లాయంబులోనిలులాయంబుపైఁ గాలుఁ డెక్కుడునరునిపై రక్కసుండు, కైజా యమర్చినక్రంబుపై వరుణుండు...శ్రీరం. మా. ౪. ౯౧.

జ: కైజామోర.

కైజోమోర=కయిజోమోర. వి. (కైజా + మోర.) ౧. హయశీర్షకంపనము.

సీ...కైజామోర యన హయశీర్షకంపనము వెలయు...ఆం. భా. ౨. ౨౦౦.

౨. కళ్లెముతో వెనుకకు బిగించినమూతి.

సీ. హయనాథుఁ డంపినహరులు కైజామోర లార్చుచుఁ బతికి జోహారుసేయ. వసు. ౧.౧౫.

సీ. అనికి వేలుపుఁదేజి నలరు కైజామోరయల్లార్చుచేఁ జీరుహయకులముల. చంద్రి. ౬. ౭౫.

శా... పురిం బొల్చు నా,జానేయంబులు ఫేనహాస మిడి కైజామోర లల్లార్చుచున్.ఆము. ౨. ౨౬.

కైజీతగాఁడు=కయిజీతగాఁడు. విణ. (కైజీతము + కాఁడు) భృతకుఁడు; భృతకయోధుఁడు.

ఆ. కాననంబుబలముఁ గైజీతగాండ్రను, నైనయట్టిబలము లాఱు నరసి. భార. ఆశ్ర. ౧. ౮౩.

కైజీతము=కయిజీతము. వి. (కై^{1}+ జీతము) ఎప్పటి కప్పు డిచ్చుజీతము.

గీ. ఒకని నొకఁ డెచ్చరించుచుఁ జికిలియొఱలు, పాఱనైచుచు వడిఁ జోరఁబాఱువారు,నగుచుఁ గైజీతములవార లనికి నిగిడి. కువల. ౨. ౧౪౩.

సీ.అఖిలసీమామూల మైనదుర్గమ్ము లుంబళికలు గలకమ్మవెలమదొరలు,చేతి కై దేసివేల్ శివరాయలవరాలనెలకట్టడలపటాణీల్ గరీబు,లూళ్లాయములమీఁద హౌరపుత్తరువు గన్నరాయ కైజీతంబురాయవారు... రా. వి.౫.౧౩.

విణ. శపథాయుధనిషేవి, వెనుకకు తిరుగ నని యొట్టుపెట్టుకొని యుద్ధము చేయువాఁడు, సంశప్తకుఁడు.

సీ. శపథాయుధనిషేవి చనును గైజీత మంచనఁగను...ఆం. భా. ౨. ౧౭౫.

మ...బోయల్ దాయలై పాయక,ప్పురవీథిన్బరవీరుల న్నడుమ గుంపుల్ గూడి కైజీతముల్, దఱుమన్ బర్విడి స్వామిపుష్కరిణితీర్థంబందు వే గ్రుంకినన్. ప్రబంధ. ౮౯౮.

కైజో=కయిజో, కైదు, కయిదు. వి. కపింజలము, కాఁజు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. కాఁ జనఁ గై జనఁగాఁ గపింజల మొప్ప... ఆం. భా. ౨. ౯౪. సుద. ౩. ౧౯౪.

గీ. కఱకుటంఘ్రుల నిఱికించి గజ్జె గదలఁ,గఱికి నెఱినెఱికో లెమ్మకయును విఱుగ,విఱిచె వడిఁ గైజు నొక పెద్దవేసడంబు. మనుచ. ౪. ౫౭.

కైటభ. సం. వి. ఆ. స్త్రీ. దుర్గ. (త్రి. ని.)

కైటభారి. సం. వి. ఇ. పుం. విష్ణువు, వెన్నుఁడు.

కైటభి. సం. వి. ఈ. స్త్రీ=కైటభ. (త్రి. ని.)

కైటభుఁడు. సం. వి. అ. పుం. ఒకరాక్షసుఁడు. (విష్ణుదేవుఁడు నిదురించుచుండఁగా నతనికర్ణములనుండి కైటభుఁడును మధుఁడును పుట్టి బ్రహ్మదేవుని చంపఁ బోవఁగా విష్ణువు వారిని సంహరించెను.)

కైటర్యము. సం. వి. అ. పుం. ౧. భూనింబము, నేలవేము చె. ౨. కట్ఫలము, పినగుమ్ముడు చె. ౩. పూతికరంజము, నెమిలియడుగు చె. ౪. మదనవృక్షము, ఉన్మత్త చె.

కైడర్యము. సం. వి.అ. పుం. ౧=కైటర్యము. ౨. కృష్ణనింబము, కఱివేము చె.

శ్లో. కృష్ణనింబః కాలశాకః కైడర్యః సురభిచ్ఛదః. షట్స్కంధనిఘంటువు.

కైత=కయిత.

ఉ. పూఁత మెఱుంగులుం బసరుఁబూపబెడంగులు చూపునట్టి వా, కైతలు...(పెద్దనచాటువు)

జ: కైతగాఁడు.

కైతకము. సం. విణ. (అ. ఈ. అ) మొగలిసంబంధమైనది. (పువ్వు, మొ.)

కైతగాఁడు=కయితగాఁడు. వి. (కైత+కాఁడు.) కవిత్వము చెప్పువాఁడు, కవి. వేణు. ౨౨.

కైతప్పు=కయితప్పు. వి. (కై^{1}+తప్పు). చేతిపొరపాటు; పొరపాటు, ప్రమాదము.

సీ. కంగుకంగున నేలఁ గైతప్పుగాఁ బడువేఁటమ్ము లేఱక దాఁటి దాఁటి. మనుచ. ౪. ౧౦౩.

ఉ. అప్పుడ మాక్తికాంజలిఁ బ్రియంబునఁ జేయుచు దేవ నిన్న కై,తప్పునఁ జేరె నీహయము తండ్రికి నోర్వక పోదు బిడ్డఁడే,యొప్పమిఁ జేసె నేనియు ననూనకృపామతి నన్నుఁ జూచి యీ,తప్పు సహింపు మంచు వసుధాస్థలిఁ జాఁగిలి మ్రొక్కెఁ గ్రమ్మఱన్. జై.భా. ౫. ౧౬౭.

కైతవము. సం. వి. అ. పుం. ధుత్తూరము, ఉన్మత్త చె. న. ౧. వైడూర్యమణి.-కితవునిధర్మము-౨.జూదము. ౩.పందెము,పణము. ౪.కపటము.

కైతవుఁడు. సం. వి. అ. పుం. ౧. జూదరి.౨.మోసగాఁడు. (వాచ.)

కైదండ=కయిదండ. (కై^{1}+దండ.)

(హస్తావలంబము, చేయూఁత; ఊఁత.)

సీ. అర్ధరాత్రంబున నల్లాడనాథుండు దానె యెవ్వనికిఁ గైదండ యొసఁగె. హర. ౧. ౧౫.

సీ. కైదండ లిచ్చి రాకలువరాయనిఁ దెచ్చియందు మీఁదట నుంచె నతివ యోర్తు. యయా. ౪. ౯౩.

సీ. గంధేభఘంటికాఘణఘణల్ ఘనబృంహితధ్వానములకుఁ గైదండ యొసఁగ. దశా. ౨. ౩౮౮. (ఇట 'బృంహితములను హెచ్చుచేయు' అని భావము.)

కైదారకము సం. వి. అ. న. కేదారసమూహము.

కైదారికము. సం=కైదారకము.

కైదార్యము. సం=కైదారకము.

కైదు=కయిదు. వి. కైజు.

క. కఱుకును గంకమును గాకి కక్కెర కైదున్. ప్రబంధ. ౨౩౦.

కైదువ(వు)=కయిదువ. వి. ౧. ఆయుధము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ... కైదువ యనఁగను గత్తి యనఁగ, నాయుధ మెప్పు...ఆం. భా. ౨. ౨౧౧.

చ. కరమున శైలభేది యగు కైదువ యున్న శచీకళత్రుఁడో...హరిశ్చ. ౪. ౭౧.

క. ...పారి మిడుఁగులు లెగసి కైదువులపాడి రా లెన్. భార. ద్రో. ౫. ౫౧.

క. పాడిచిన కైదువునకుఁ జము,రిడఁగా వలదు ...మనుచ. ౪. ౧౯.

ఉ... తెల్లని మోముగుజ్జమును తెల్లనిమామయుఁ దెల్ల కైదువున్, దెల్లని కోడలుం గలుగు తెల్లనికూఁతురితండ్రిఁ గొల్చెదన్. రుక్మా. ౧. ౬౦.

౨. వాఁడి యైనఅంచు.

చ. జిలిబిలిపాలు జాలుకొను చెక్కులతెక్కును మద్దికాయలున్, గళుకులరావిరేక చిఱుగజ్జియ లందియ లైదు కైదువల్, గలయపరంజిబిళ్ల తుది గన్ బులిగోరును బుట్టువెండ్రుకల్, చెలఁగెడుపట్టి పండువులు చేసెఁ దగన్ ఎలిదండ్రికంటికిన్. రా. వి. ౨. ౨౧.

౩. శ్యేనవిశేషము, ఒకజాతిడేగ ?

సీ. ఈమించు కైదు వాల్లెన్ని గల్గినసైనఁ దిత్తి దీసినమాడ్కిఁ ద్రెంచి పట్టు. చంద్రా. ౨. ౭౭.

పిడుగు కైదువు=వజ్రాయుధము. వసు. ౫. ౩౬.

కైప(వ)డు=కయిపడు. అ. క్రి. (కై^{1} + పడు) కైవ్రాలు, క్రిందికొఱగు.

వ ... ఒకయింటిమచ్చెకంటి పంచాశద్వర్ష దేశీయ పలితసారం బైనవేణికాభరంబు కైవడ... కలమధురవీణాక్వాణపాణింధమం బైనయెలుంగెత్తి ... చేరం బిలిచిన ... భీమ. ౨. ౧౧౦.

కైపదము=కయిపదము. వి. (కై^{1} + పదము - ప్రా. కయిపద.) కవితాశక్తిని పరీక్షించుటకై పూరింప నిచ్చెడిపద్యాంశము, సమస్య.

ఉ. కైపద మిచ్చువారలును గ్రక్కునఁ బద్యము చెప్పువారలున్, రూపితసంస్కృతాదిపదరూఢి యెలర్ప మహాప్రబంధముల్, వేపాసఁగంగఁ బల్కి పృథివిం బ్రథితంబుగఁ జేయువారు ధా, రాపురమందె కాక కలరా మఱి తక్కినపట్టనంబులన్. భోజరా. ౨. ౫౦.

కైపు=కయిపు. వి. (త. కయిప్పు)౧. మత్తు, మైకము, లాహిరి.

గీ. విరహకాలంబు మరుబాణవితతిఁ గొన్న,గంటు లన్నియుఁ బ్రియుఁ గూడి కైపు మిగిలి, పెనఁగునెడ నెట్టవిరిసె నా వనితమేనఁ, గలయ నవనఖదంతవిక్షతము లడరె. కు.సం.౮. ౧౭౮. రా. వి. ౨. ౨౭.

౨. సురాభేదము, సారాయి.

సీ. కల్లనంగ సురాఖ్య చెల్లును గైపు సారాయి సారా నాఁగ రహిఁ దనర్చుఁ, దద్విశేషంబు...ఆం. భా. ౨. ౩౦౩.

౩. కపటము.

సీ...కపటాఖ్య విలసిల్లు గబ్బి గౌరు, గబును కైపు కిటుకు కాఱు డబ్బు కవుడు డంబనంగ...ఆం. భా. ౧. ౧౩౮.

౪. ఉద్రేకము, విజృంభణము.

క. దీప మణఁగఁ జీకటియును, గోప ముడుగ శాంతిగుణముఁ గోల్కొను క్రియ నాటోపోద్భటముగ వేసవి, కైపు సడలఁ దోఁచెఁ గారుకాలము దళమై. పాండు. ౪. ౧౯.

చ... తేఁకువ వచ్చువిరోధిసేనలన్, మరలఁగఁ దోలుచో నిలిచి మార్కొనువీరులఁ దాఁకి వీఁక జర్జరితము గాఁ బడం బొడిచి చంపక చిత్తము కైపు వోవునే. కు.సం. ౧౧.౬౧౯.
(ఇట 'కోపోద్రేకము' అని భావము)

౫. అందము, సౌందర్యము, ఒప్పిదము.

ఉ. కారుమెఱుంగులం దెగడు కైపున నొప్పెనెలంత లంత బం,గారపుఁబల్లెరంబుల పగన్

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నను ముత్తెపుముగ్గులోన నిం, పారెడు కెంపు
దివ్వియల నందపుఁ గెందొడవుల్ చెలంగఁ
గా, నారతు లిచ్చి రప్పుడు యయాతికి లేనగ
వొప్ప నర్తిలిన్. యయా. ౮. ౧౦౩.

సీ. పేరోలగంబున్నఁ జేర్చు కైపులతోడ నచ్చర
పూఁబోఁడు లరుగుదేర. యయా. ౫. ౧౫౫.

ఉ. ఎల్లరు నంత మేలుకొని యిందుముఖుల్ ముఖ
మజ్జనాదికం, బల్లనఁ దీర్చి కైపుగఁ దుకూలాంబ
రముల్ మణిభూషణావళుల్, మల్లెసరంబు
లున్ బరిమళంబులుఁ దాలిచి... రామా. ౨. ౧౦౭.

౬. విధము.

సీ. పొల్లు గావించు కైపున రథుల్ రథముల నడిపి
నుగ్గాడిరి కడఁకఁ గరుల. చంద్రా. ౬. ౧౦౦.

గీ. రావణునిఁ జెట్టవట్టిన రాజ్యలక్ష్మి, కైపు తోఁ
పించు లంకపొంకంబు గాంచి. రామా. ౬. ౧౦౩.

కైపెక్కు= ౧. మత్తిల్లు; అలసుఁ డగు, సోమరి యగు.

ఉదా: వాఁడు కైపెక్కి యున్నాఁడు.

గీ. జనులు మున్న కైపెక్కి యశక్య మని మ, నం
బులోపల స్రుక్కి కార్యంబునందుఁ, బూని
యుద్యోగ మొనరింపరేని యెట్లు, దానిసఫల
తాఫలతలు దారు గండ్రు. మార్క. ౩. ౮౭.

౨. వీడు, వదలు; చెదరు.

సీ. కబరికాభారంబు గైపెక్కి విరులతో నవటు
భాగంబుపై నత్తమిల్ల. కాశీ. ౧. ౩.

గీ. శ్రవణకహ్లారముకుళంబు జాఱకుండ, విరుల
కీల్గొప్ప వదలి కైపెక్కకుండ, నెత్తె శృం
గారకందుకం బెత్తినట్లు, కైటభారాతి మం
దరక్ష్మాధరంబు. హర. ౬. ౮౫.

కైముడి=కయిముడి. వి. (కై^{1} + ముడి) వాద్యవిశేషము, తాళము.

గీ. తనరుఁ జుయ్యంకి కైముడి యనఁగఁ దాళ,
ము... ఆం. భా. ౧. ౧౨౯.

సీ. గాలికొమ్ములు డోళ్లు కైముళ్లు రుంజలు ...
మొ. రా. యు. ౩. ౨౬.

కైముతికన్యాయము. సం=కైముత్యన్యాయము.

కైముత్యన్యాయము. సం. వి. అ. పుం. ఒకానొక న్యాయము. (చూ. న్యాయము.)

కైమోడుపు(డ్పు)=కయిమోడుపు. వి. (కై^{1} + మోడుపు.) నమస్కారము.

రగడ. మాహారమం దసమానత విడిసినకాలమే
ఘునకుఁ గైమోడుపు లని. హంస. ౮. ౨౧౩.

కైరఁడు=కయిరఁడు. వి. (క. కయిర) అశ్వవిశేషము. (శ. ర.)

మ... మాహేంద్రచాపంబు మో, హనరత్నంబుల
వాగెత్రాడు వడగం డ్లాస్యస్రవత్ఫేన మై, త
నరం దజ్జలదంబు కైరఁ డెగయున్ ధారావి
హారంబులన్. వరాహ. ౧౦. ౯౩.

గీ. బిగువుపదిలంబు చూచి గంభీరవృత్తి, మ్రొక్కి
పొన్నంకవన్నియ ద్రొక్కి నిక్కి, సరవిఁ గై
రని నెక్కి యుత్సాహలీల, పిక్కటిల్లఁగఁ
ద్రొక్కించి యెక్కువగను. ప్రబంధ. ౧౯౮.

కైరవడి=కయిరవడి. వి. (సం. ఖాదిరవటీ.) తాంబూలముతోఁ గూడ నుపయోగించుకొనుటకు కాఁచు లోనగువస్తువులు చేర్చి చేసినయుండ, కాఁచువడియము, ఖాదిరఘుటిక.

సీ... ఖాదిరవట మొప్పను గైరవడి యన ...
ఆం. భా. ౨. ౧౬౭.

సీ. కప్పురగందంబు కైరవళ్ పట్టీలు తట్టుపునుం
గును... ప్రబంధ. ౫౭.

గీ. కాఁచువడియంబు లనఁగను గైరవళ్ల, నంగ
ఖాదిరఘుటిక లనంగదమన. ఆం. శే. ౫౫.

కైరవము. సం. వి. అ. న. తెల్లగలువ.

కైరవి. సం. వి. న్. పుం. చంద్రుఁడు. ఈ. స్త్రీ. వెన్నెల.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కైరవిణి. సం. వి. ఈ. స్త్రీ. ౧. తెల్లగలువతీఁగ. ౨. తెల్లగలువలసమూహము. ౩. తెల్లగలువ లున్న కొలను.

కైరవుఁడు. సం. వి. అ. పుం. ౧. కితవుఁడు, జూదరి. ౨. శత్రువు. (మే. ని.)

కైరాతము. సం. విశే. (అ. ఈ. అ.) ౧. కిరాత సంబంధ మైనది. ౨. కిరాత దేశభవము. వి.అ.న. ౧. ఒకజాతిచందనపుమ్రాను. ౨. భూనింబము, నేలవేము.

కైరాతుఁడు. సం. వి. అ. పుం. బలవంతుఁ డగు పురుషుఁడు. (కల్ప.)

కైలాగు=కయిలాగు. వి. (√కై^{1} -త. కైలాగు.) హస్తావలంబము, చేయూఁత; ఊఁత.

క. మునుకలు గంగానదిలో, నొనరించుటకన్న భాగ్య మున్నదె యనుచున్, మును కలుగంగా దిగి పరి,జనములు కైలా గొసంగ స్నానోన్ముఖుఁడై. విజ. వి. ౧. ౫౫.

మ. అని సంతోషితచిత్తుఁడై బహువిధవ్యాపార మాధుర్యలీ,ల నుతింపం దనపాణిపల్లవము కైలా గిచ్చి యమ్మానిఁ ద,ద్ఘనగేహప్రతిహార గేహళిఁ జేరంగాఁ బంపి తా నాత్మర,మ్యనిశాంతంబున నుండె రంగపతి పద్మాదిప్రియాసక్తుఁడై. విప్ర. ౪. ౭౬.

కైలాట(ము)=కయిలాట. వి. ౧. మాయోపాయము; మాయ, మోసము.

ఉ. ... తానును గజాస్యుఁడు లక్ష్మియుఁ జేసినట్టి కై,లాటమునన్ ఘటిల్లె సకలార్థము దేవర యాజ్ఞ పెంపునన్. కాశీ. ౬. ౧౪౧.

ఉ. ... కై,లాటము చేసె దేటికి బళా పికమా యిఁక మాను ... వేం. పంచ. ౪. ౧౯౨.

మ. కని చిల్కుం దన పెంటి గాఁ దలఁచి యాకైలాటపుంబుల్గు గ్ర,క్కున మిన్నందినమేడ మీఁదికిఁ దళుక్కుంగాంతితో జాతి ... సారంగ. ౧. ౧౨౯.

వ. అవ్వోయవ్వ కడుపుకూటికి దబ్బ జాడిలి నని తలంచి యుండావే అది కల్ల గాదు కైలాట గాదు తరకటబరకట గాదు తబ్బిబ్బు గాదు... వేం. మా. ౫. ౩౭.

౨. కీడు.

గీ. చూడక మొగంబు త్రిప్పి మాటాడ కిపుడు, చే దిగిచి పట్టుక పరాకు చేసినపుడె,యేమి పుట్టునో కైలాట మింక మీఁద, మగువ దయ లేక విడనాడఁ దగునె నీకు. విజ. వి. ౨. ౧౯౭.

జ: కైలాటకత్తె, కైలాటకము, కైలాటకాఁడు.

కైలాటకత్తె(త్తియ)=కయిలాటకత్తె. విశే. (√కైలాట) మాయలాడి, మాయావిని.

కైలాటకము=కయిలాటకము. వి. (√కైలాట) మాయోపాయము; మాయ, మోసము.

సీ. పనిలేనిపనికై నఁ బాటి కైలాటకంబులు నేయుమునిఁ గన్న ప్రోడవేల్పు. చిత్రభా. ౪. ౧౨౦. ప్రబంధ. ౫౨.

కైలాటకాఁడు=కయిలాటకాఁడు. విశే. (కైలాట + కాఁడు) మాయాశీలుఁడు, మాయావి; దుష్టుఁడు.

సీ.... తపశికాఁ డనఁగఁ గైలాటకాఁ డనఁగను డక్కరి యనఁ. గీ. డంకనంగను మాయావి పొంక మగును. ఆం.భా. ౨. ౨౭౬.

గీ. కల్లరియు గొంటు కైలాటకాఁడు చెడుగు, ...కూళ గడుసన వర్తిల్లుఁ గుజనుపేళ్లు. ఆం. సం. మాన. ౧౧.

కైలాటము=కయిలాటము. వి. (√కై^{1}) నమస్కారము.

రగడ. ఉత్తలతలమున నుత్తమహరికిని ఘనతరభక్తిని గైలాటము లని. హంస. ౪. ౨౧౩.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కైలాసకి=కయిలాసకి. వి. నాట్యవిశేషము.

ఉ.... కై,లాసకి పేరణీవిధము లాఁగులు జక్కిణి చిందుకోల్వాణుల్, బాసలు కోపుఁజాపులును బాట పదాభినయంబు లేకయున్, వాసికి మీఱ నాట్యకలనన్ బ్రకటించెను హావభావముల్. శ్రీరం. మా. ర. ౧౬౨.

కైలాసము. సం. వి. అ. పుం-కేలాసము(=స్ఫటికము)వలెఁ బ్రకాశించునది-వెండికొండ.(ఇది శివునకును కుబేరునకును ఉనికిపట్టు.)

కైలు=కయిలు. వి. (హిం. కైల్) పండినధాన్యము కొలత. (శ. ర.)

జ: కైలుదారుఁడు.

కైలుదారుఁడు=కయిలుదారుఁడు. వి.(√కైలు) కైలు చేయించెడియధికారి.

కైళము. సం. వి. అ. న. ౧. వేడుక, వినోదము. ౨. కేళీసమూహము.

కైవడి=కయివడి. వి. (కై^{1}+వడి) ౧. కరజవము, చేతివడి, చేతిచుఱుకు.

గీ. కైవడి యనంగఁ దగు రీతి కరజవంబు. ఆం. భా. ౩. ౫౨.

క. కైవడి మెకములఁ గ్రుమ్మెడి, కైవడి మాయావచేవ కనఁబోయెదు గా, దేవర మాదేవరవలె, వేవేగమె సామి వేఁట విచ్చేయవయా. సారంగ. ౧. ౭౬.

౨. ప్రకారము, రీతి; పోలిక, సామ్యము.

క. ... మెకములఁ గ్రుమ్మెడి, కైవడి... సారంగ. ౧. ౭౬. ఆం. భా. ౩. ౫౨.

చ...పాలలోఁ బడినబల్లులకైవడి నెల్లవెంటలన్, జెడితిమి వేయు నేల సరసీరుహసంభవ దుష్టదైత్యుచేన్. హర. ౩. ౧౫.

క. విను మలుక వొడమి మిక్కిలి, కను దెఱచిన త్రిపురవైరికైవడి యీయర్జునునందుఁ దోఁచుచున్నది.... భార. భీష్మ. ౨. ౯౩.

ఆం. భా. ౨. ౩౦౨.

కైవడిముస్తె=కయివడిముస్తె. వి.(సం. కైవర్తముస్తా.) తుంగముస్తెకీ.(శ. ర.)

కైవర్తకుఁడు. సం. వి. అ. పుం=కైవర్తుఁడు.

కైవర్తము. సం. వి. అ. న. కైవడిముస్తె, తుంగముస్తెకీ.

కైవర్తి. సం. వి. ఈ. స్త్రీ. కైవడిముస్తెకీ. (కల్ప)

కైవర్తుఁడు. సం. వి. అ. పుం-నీటియందు వర్తించువాఁడు-చేఁపలఁ బట్టువాఁడు, జాలరి.

కైవల్యము. సం. వి. అ. న-కేవలత్వము, ఐక్యము-౧. ఒంటరి యగుట, ఏకాకిత్వము. ౨. (రెండుపదార్థములు) ఒకటిగా అగుట. ౩. నిర్వాణము, మోక్షము.

కైవళి=కైవడి.

(ఉపమ, పోలిక.)

సీ. కైవడి కైవళి కయివడి కాఁడువు ... పోలిక యనఁగఁ బొల్పొందు నుపమపేరు. ఆం. భా. ౨. ౩౦౨.

కైవసము=కయివసము. విణ. (కై^{1}+వసము) -హస్తగతము-వశము, స్వాధీనము.

క. కావేరిని స్మరియించినఁ, గావేరిని దీర్థమాడి కావేరినదిన్, సేవించిన వారలకున్, గైవసమగుఁ గ్రతుఫలంబుఁ గైవల్యంబున్. శేష. ౮. ౧౭౨.

సీ. వరుఁడు గైవస మైనవనిత స్వాధీనభర్తృక ... నరస. ౨. ౮౦.

కైవారపుఁజెయ్యి=కయివారపుఁజెయ్యి. వి. (కైవారము^{1}+చెయ్యి) నమస్కారవిశేషము.

రగడ. తనరుశరణ్యస్థలముశరణ్యస్వామికి నిడె కైవారపుఁజెయ్యని. హంస. ౮. ౨౧౩.

కైవారము^{1}=కయివారము^{1}. వి.(త. కైవారమ్.) స్తోత్రము, పొగడ్త.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వ...హరసఖవీరభటహరిణశార్దూలుండును సురరాజశూరపరివారవారివాహపవనుండును ననుకైవారంబులు సెలంగ నరకాసురుఁడు... ఉ. హరి. ౧. ౪౫.

సీ. కైవార మనఁగఁ బొగడ్త యనఁగఁ. గీ. బొగడిత యనంగఁ బొగడు నాఁ బొగడిక యన, మెప్పు నా మెచ్చు నాఁగను మీఱు వినుతి. ఆం.భా. ౧. ౧౧౪.

సీ. మొనలకైదువవాఁడు మినుకుఁగైవారముల్ మెచ్చువాఁ డని బీర మెచ్చువాఁడు. అచ్చ. రా. బాల. ౧౩.

గీ. అనుచుఁ గైవార మొనరించునవ్వలంతి, మన్ను వేలుపు మేల్బంతిమదికి మీఱ, వేస్కలొనగూర్చి పనిచి ... నీలా. ౨. ౪౨.

మ. బలభిద్వహ్నియమప్రచేతసులకున్ బ్రహ్మేయు వే మెల్లనుం, గలిభూపాలునియొద్దిపాఠకుల మీకైవారదుర్భాషణం, బులకుం గాని యతండు మెచ్చఁడు దయాబుద్ధిం బరాధీనవృత్తుల నిశ్చేదల మమ్ముఁ గావఁ దగు నీద్రోహంబు లేకుండఁగన్. నైష. ౭. ౮౫.

(ఈ ప్రయోగముతో. శ.ర. దీనిని తత్సమముగా గ్రహించెను. కాని శ్రీనాథునకు సంస్కృతసమాసమున సంస్కృతేతరపదములఁ జేర్చునలవాటు గలదు. ఇట్లే 'హేరాళ' పదమునుగూడఁ బ్రయోగించినాఁడు.

క... వసియించున్, హేరాళక్రీడాసం, చారిణి నూకాంబ భక్తజనరక్షణకై. భీమ. ౧. ౧౦౦.

'కయివారము' అను రూపాంతర ముండుటచేతను అచ్చ తెనుఁగు గ్రంథములలో నుండుటచేతను సంస్కృతనిఘంటువులలో లేకపోవుటచేతను దీనిని ఆచ్ఛికముగా గ్రహించుటయే యుక్తము)

కైవారముచే(సే)యు=స్తుతించు, పొగడు.

క. నావుడు నిది యా సంజయ, కైవారముసేసె దీవు కౌంతేయుల... భార.ఉద్యో. ౨. ౨౨౭.

క. మీవా రెల్లను బెలుచం, గైవారము సేసి రతనిఁ గౌరవనాథా. భార. ద్రో. ౩. ౧౩౬.

జ: కైవారపుఁజెయ్యి, కైవారి.

కైవారము²=కయివారము². వి. చుట్టుసంకొలఁది. (చి.ని.) పరిధి, గుండ్రనివానిచుట్టుకొలఁది. (బ్రా) ఉదా: నూతికైవారము, ప్రహరికైవారము, మొ.

కైవారి=కయివారి. వి. (కైవారము¹ + ఇ - ఇది ఒయారివంటిది.) స్తోత్రపాఠకుఁడు, కైవారముచేయువాఁడు, వంది.

మ. కమలాక్షస్మరఘస్మరాబ్జభవులుం గైవారులంభోధిపూరములుం బుక్కిటిసాము గోత్రగిరివర్గమ్ముం గనత్కందుకాభము...హరి. పూ. ౧. ౪.

సీ. సారిది సంజాతుఁడై సూతుండు నాఁ జనుమనియెఁ దన్ముఖకాలమునన జనన, మొంది మాగధుఁడు నా నొప్పుసంయమియు నయ్యబ్జనాజ్ఞఁ గైవారులై దివిజుల, నలరించుపని నున్కి...హరి. పూ. ౧. ౧౧౫.

కైవా(వ్రా)లు=కయివాలు. అ. క్రి. ౧. వంగు, ఒఱగు.

ఉ...బలుసుఁబంధులచాయఁ దనర్చి పండి కైవ్రాలినరాజనంబులకు వచ్చుశుకంబులఁ జేరనీక...విక్ర. ౪. ౩౫.

గీ. ప్రొద్దు కైవాలువాఁక నప్పాలఁతు లుండి, యేమొ సర్వేశ్వరుం డిట్లు తామసించె, ననుచుఁ జింతించుచున్న ... శుక. ౩. ౫౩.

౨. పక్ష్యాదులు క్రిందికి దిగు, వ్రాలు.

సీ. నఖపాళి బెడఁగు మాన్పకు మంచు నుడులు గైవ్రాలె నా స్పటికాక్షమాలిక దగ. ఉ. రా. ౩. ౧౦౩.

౩. పడు.

శా. కంఠేకాలపదారవిందములపైఁ గైవ్రాలి లోలాక్షునిన్, ధుంఠీశు న్వినుతించి భైరవుం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మోడ్పుంగేలుతోఁ డాసి నై, కుంతస్వామికిఁ
జాఁగి మ్రొక్కి ... చంద్ర. ౩. ౭౨.

వ... పన్నీరు నించినయన్నీరుతిత్తు లొత్తె వియ
త్తలంబునం బాటి కైవ్రాలుధారల వాద్యంబు
లుదడిసిన ... అను. ౪. ౩౫.

౪. గలించు, కడచు.

గీ. ప్రాయ మింతకు మిగులఁ గైవ్రాలకుండఁ, గా
శికాఖండ మనుమహాగ్రంథ మేను, దెనుఁగు
చేసెద ... కాశీ. ౧. ౭.

౫. మ్లానమగు, వాడు.

క. వ్రాలిన ఱెప్పలు వెఱఁ గై, వ్రాలినహృదయాం
బుజంబు వసుమతి మీఁదన్, వ్రాలినచూపులు
మొగమున, వ్రేలంగను ముక్కుమీఁది వ్రేలుం
దనరన్. సారంగ. ౨. ౨౫౫.

జ: కైవాలుచు.

కైవా(వ్రా)లుచే(ల్చే)=కయివాలుచే. స. క్రి. (√కైవాలు) కైవ్రాలఁ జేయు. (శ. ర, శ్రా.)

కైవీఁగు=కయివీఁగు. అ. క్రి. (కై^{1}+వీఁగు.) చేయుచున్న పని నుండి మరలు, పనిమాను.

వ. అంత నుభయబలంబులుం గైవీఁగి నిజశిబిరం
బుల కరుగునవసరంబున...కు.సం.౧౧.౭౭౩.

(ఇట 'యుద్ధకృత్యము మాని' అని భావము.)

కైవు=కయివు. వి. కైపు, మత్తు.

కైవెక్కు=మత్తిల్లు.

క. నావుడు మురారి నవ్వుచు, నావేఁదుఱు నూ
ఱడించి యనుచితము మహీ, దేవునిఁ జంపుట
యనుచుం, గైవెక్కినవాని మేను కరమున ని
మిరెన్. ఉ. హరి. ౨. ౧౫౦.

కైశికము. సం. వి. అ. న. వెండ్రుకలసమూహము. (కొప్పు, సిగ, మొ.)

కైశికి. సం. వి. ఈ. స్త్రీ. ౧. శృంగారకరుణరసానుకూల మగు నొకకావ్యవృత్తి. ౨. దుర్గ.

కైశోరము. సం. విణ. (అ. ఈ. అ) కిశోరసంబంధమైనది. వి. అ. న. వయోవిశేషము. (పదునొకండు మొదలు పదునేనేండ్లవఱకు ఉండువయస్సు అని కొందఱు. పదునొకండు మొదలు ఇరువదియేండ్లవఱకును ఉండువయస్సు అని కొందఱు. పండ్లు వచ్చినది మొదలు మూఁడుసంవత్సరముల వఱకును ఉండువయస్సు అని మఱికొందఱు.)

కైశ్యము. సం=కైశికము.

కైసడలు=కయిసడలు. అ. క్రి. (కై^{1} +సడలు) కైవ్రాలు, ఒఱగు, వంగు.

ఉ. వేనలి పాటపాటనరవెండ్రుకతోఁ దిలతండు
లాన్వయ, శ్రీ నటియింపఁ గైసడలి వ్రేఁకని
చన్నులు పాలవంకలై, కా నసియార్ప... కా
శీ. ౭. ౧౫౯.

కైసరుఁడు. వి. (సం. కవీశ్వరః.) కవి.

సీ. కబ్బపుఁజేఁతరి కయి కైసరుఁడు మాటలల్లు
వాఁ డను పేళ్లు చెల్లుఁ గవికి. సాం. ని. మాన. ౬.

కైసాటిచుక్క=కయిసాటిచుక్క. వి. (కై^{1}+సాటి+చుక్క)-చేతియాకృతి గలనక్షత్రము-హస్తనక్షత్రము. (శ. ర.)

కైసేఁత=కయిసేఁత. వి. (√కైసేయు) అలంకరించుట.

క. గరిత లలంకృతి సేయఁగ, గరువపు మురువపుడు
హెచ్చి కన్నియ దనరెం, బరియణపుం గైసేఁ
తల, నరపతి యొఱపతిశయిల్లునటనఁ జెలం
గెన్. విజ. వి. ౨. ౧౩. ఆం. భా. ౨. ౧౪౬.

కైసేయు=కయిసేయు. స. క్రి. (కై^{1}+చేయు.)

౧. అలంకరించు.

క. ఆసమయమునఁ గుమారిం, గైసేసి తదీయజన
నిఁ గాన్పించి చకోరీసుదతి సుప్రయాణ,
శ్రీసూచన చేసి ప్రణతి సేయించుటయున్.
విక్ర. ౪. ౧౯౨.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉ. ...కై,సేసికొనం గడంగె... విక్ర. ౭. ౭౨.

ద్వి. పురము కైసేయించి...అ.మ. క. ౫. ౨౪౩ పా. ౨. పం.

౨. పూజించు, అర్చించు.

మ. తనకుం దాన ప్రతిష్ఠితుం డయినయాదక్షాధ్వరధ్వంసి నే,మును పూజించితిఁ బిమ్మటన్ హరియు నంభోజాతగర్భుండునుం, గని కైసేసిరి యంతమీఁద సురలున్ గంధర్వులుం జేరి య,ర్చనముల్ సేసిరి మీరు చేయుఁడు తగన్ సమ్యక్సమారాధనల్. భీమ. ౪. ౨౦౩.

కొ

కొంకనక్క. వి. (కొంకు + నక్క=పిటికినక్క-బ్రా.) క్షుద్రజంబుకము, చిన్నజాతినక్క.

ఉ. చీమలుఁ గాకులుం గ్రిములు జింకలు నక్కలుఁ గొంకనక్కలున్. భార. అశ్వ. ౨. ౧౧౭.

గీ...కొంకనక్క యనఁగ, క్షుద్రజంబుక మంచు నెంచుకొనఁ దగును. ఆం. భా. ౨. ౮౩.

ఆ. కొంకనక్క చావ గొట్టి లేమిటి కేడ్చు. వేమన. ౨. ౫౮.

కొంకర. వి. (క. కొక్కి) వంకర, వంపు, వక్రత్వము. (చూ. కొంకరలుపోవు.)

విణ. వక్రము, వంకరయైనది.

క. ఎక్కడి మొఁగ మెక్కడిపాడు, వెక్కడిరూపేడగమన మెక్కడికంఠం, బెక్కడ వినము కనుంగొన,మిక్కొంకర మెకము ననుచు నేడ్తెఱ దానిన్. వేం. పంచ. ౧. ౪౭౬.

వంకరకొంకరమాటలు=అడ్డదిడ్డపుమాటలు.

వ...ఈబ్రహ్మచారి శంకరునిగుఱించి యింకను వంకరకొంకరమాట లాడ నుంకించుచున్నవాఁడ ... హర. ౪. ౩౩.

జ: కొంకరలుపోవు,కొంగోడు,కొంగోడుపడు, కొంగోడువోవు.

కొంకరలుపోవు. అ. క్రి. (√ కొంకర.) శైత్యాదులచే వంకర యగు, మెలికలుతిరుగు.

చ. నినుఁ డనచంక నైచుకొని నీరనిధానచతుష్టయంబునన్, జని చని సాంధ్యకృత్యములు సల్పెడునంతనుఁ ద్రిప్పి తెచ్చి పెం,పున నట వైచి కొంకరలుపోయిననీమెయి చక్కనొక్కి పో, ననిచిన వాలినందనుఁడ నంగదుఁడన్ దశకంఠ వింటివే. రామా. ౭. ౨౫౮.

కొంకరపంకరలువోవు=కొంకరలుపోవు.

ద్వి ... ఈశ్వరుని, నడుమటు వీఁగి యున్నది యొక్కదెసకు, వారక కొంకరవంకరలయ్యి, గౌరీశు చేతులు పూరించినవియు. బస. పు. ౩. ౫౬౩. పం.

కొంకి=క్రొంకి. వి. (క. కొంకి) ౧. వస్తువును లాగికొన నుపయోగించునట్లు వెదురు మున్నగువానికి చివరఁ గట్టుపుల్ల, మొ.

వ. ఇవ్విధంబున వెడలం దిగిచి బ్రదికించి కొంకిగలనిడుపు వెదురునం జేఁద పుచ్చి నీరు దిగిచి యబ్బాలునిదప్పి దీర్చి... దశకు. ౧౧. ౭౮.

౨. అందనిపండ్లులోనగువానిఁ గోయుటకు ఉపయుక్తముగా పంకరచిల్లదోఁపినకోల, దోఁటి. (శ. ర.)

౩. చోరసాధనవిశేషము;యుద్ధసాధనవిశేషము.

ఉ. కత్తియు నీలిచీరయును గంకటి రజ్జువు నారసంబు ముల్,గుత్తియు వాటురాలినుము గొంకియు నక్షత లొల్కిబూదియున్. చెన్న. ౩. ౨౯౪. బస. పు. ౫. ౩౩౮ పం.

వ...పౌండ్రభూపాలుండు యదువీరునగరంబు కలుఁగోట వికటంబుగా వలుఁదటంకంబుల నఱకించియు దంచనపుగుండ్లం బడవైచియుఁ గొంకి క్రమ్ముడు దగరు మొదలుగాఁ గలసాధనంబులచేఁ జీకాకు పఱిచియు...ఉ.హరి. ౩. ౩౬.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౪. వంపుచీల. (శ. ర.)

౫. కాలిమడమపైభాగము.

సీ. మడమ యంచనఁగను మనుఁ బార్ష్ణి కొంకి నాఁ దదుపరి దేశమై తనరుచుండు. ఆం. భా. ౨. ౧౩౫.

చ. కవవటు డించి యే గునుకఁ గా నుఱెఁ గొంకులఁ దార్చి కూలుడు, న్నివిడినబొజ్జపై మిగులునిద్దపుదోవతిదట్టి డొల్లి రాఁ, దివిచి పెనంగ గల్లుపముఁ ద్రెంచి యనంతునిగంట్ల కూనపుం, జెవులు గ గౌద కట్టు గసె చేరుల టెక్కియు దోఁపు నొల్చి పోన్. ఆము. ౬. ౭౧.

(బ) ౧. ముచ్చిలిగుంటకు ప్రక్క నుండెడియెముకలు. (ఉదా: మెడకొంకులు. శ. ర, బ్రౌ.)

౨. మోఁకాలిచిప్పకు లోతట్టు రెండుప్రక్కల నుండెడియెముకలు. (శ. ర.)

కొంకిగోరు=కొంకివంటిగోరు, వంకరగోరు.

సీ. బూరుగుకాయఁ బోల్ బోరలు లవిటులకొన కత్తెరలకట్లు కొంకిగోళ్లు. ప్రబంధ. ౧౩౦.

ఇట్లే: కొంకివ్రేళ్లు.

సీ. బొక్కఱొమ్ములు లోఁతుఁబొట్టలు మిడిగ్రుడ్లు గూనివీఁపులు నిడుఁగొంకివ్రేళ్లు. ఉ. హరి. ౨. ౧౨౨.

కొంకిసిగ=కొంకివలె వంకరగా నుండుసిగ.

వ... చెవులసంకులు లోవంకభుజంబులు కొంకిసిగలు గావిదుప్పటులు నొప్ప... ఆము. ౪. ౩౫.

కాలికొంకులు=డేగ మొదలగుపక్షులకాళ్లయందలి కొంకివంటివంకరగోళ్లు. (బ్రౌ.)

కొంకి(కు)కొను. అ. క్రి. =కొంకు. (√కొంకు-స్వార్థమున 'కొను')

(వెనుదీయు)

ఉ... అనుమానములో నొకకొంత గొంకికొం, చక్కట నీ కొకందులకు నచ్చిక లేక మెలంగ విష్ణుదా, సెక్కడిభర్త గాఁగ సృజియించె వజుం డని హేలనవ్వుచున్. హంస. ౧. ౭౯.

కొంకు. అ. క్రి. ౧. భయపడు, జడియు, ఉలుకు.

గీ. వచ్చి యచ్చండశర్మ తా వాకిటికడ, నిలిచి తనయగ్రమహిషినిఁ బిలువఁగా నె, గుండె జల్లని చతురుండు కొంకుచుండ, నతని నెట్లింతి యిలు వెళ్లననుప వలయు. హంస. ౩. ౧౮౪.

గీ. కుచభరంబున నడుము కొంకుచు వడంక, నూలు దోఁడుచు వేడ్క నవ్వాలుఁగంటి. హంస. ౨. ౨౨.

క.... కాననాంతమున ప్రుచ్చులకుం, గొంకి యసహాయతను నే, వంకకు నరిగితివో ... విక్ర. ౮. ౧౨౮.

౨. సంకోచించు; వెనుదీయు.

ఉ. ఇట్టిది క్రూరకర్మమని యించుక కొంకక లక్కయింటఁ జి, చ్చొట్టితి మాయజూదమున నుత్తము ధర్మజుఁ దూలఁబుచ్చితి ... భార. శల్య. ౨. ౧౩౪.

శా... ఆచిర్తొండనంబీశ్వరుం, డేమిన్ గొంకక పెట్టు జంగములకున్ హేరాళ మిష్టాన్నముల్. హర. ౨. ౨౭.

క. క్రుంకె నెల మరుఁడు వేఁటకుఁ, గొంకె నుడూచ్చయము డొంకెఁ గుముదంబులడా, లింకెఁ దిమిరోత్కరంబు త, లంకె రవిచ్ఛవియు దివిఁ దొలంకెఁ గడంకన్. బహు. ౨. ౧౦.

వి. ౧. భయము, జడుపు, బెదరు.

ఆ. తలఁకు పుట్టెఁ గొంకు గొలఁదికి మీఱె వె; న్నాటు దోఁచె ముట్టుపాటు దొడరె. భార. విరా. ౨. ౧౦౬.

ఆ. ఓరి దోసకారి యుడుగనిక్రొవ్వునఁ, బెల్లు మీఱి జగముతల్లి యైన, ప్రొద్దుఁగొలపుసామిముద్దియ నిటు లేల, కొంచుఁ బోయె దిపుడు కొంకు లేక. అచ్చ. రా. ఆర. ౬౯.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౨. సంకోచము.

క. తెఱవ యొడఁబాటుమాటం, బఱివోయిన కొంకుతోడ బ్రాహ్మణుఁ గొని కన్యఁ గగు నెడకు నరిగె...భార. అను. ౧. ౭౮.

చ ... మానక వేచని మంతనంబున, న్వనితలు కొంకుతో భయమునన్ వినిపించిరి యేమి మాయయొ, మనుజవరాగ్రగణ్య మణిమాలిక గర్భముఁదాల్చె నింతగన్.ఉ.హరిశ్చ.౨.౯౮.

౩. వంకర, కొంకర. (చూ. కొంకువోవు)

చ. పదములకొంకు వోఁ బిసికి ప్రక్కలస్రుక్కడలించి దంశవం,శదమనవృత్తి నిం పొసఁగి సాస్న నఖంబుల దువ్వి నెత్తురుల్, చిదికెడు గండ్ల భూరజముచిల్క...పాండు.౪.౨౩౬.

కొంకుకొసరు=సంకోచము;జంకు. (ఈరెండుపదములును సమానార్థకములు. చూ. కొసరు. ౮. అర్థము.)

గీ. సింహబలుఁ డత్యుదగ్రుఁడై చిగురుఁబోఁడి, పజ్జఁ గడు వడిఁ దగిలి కోపంబు గదుర, నొడిసి తల పట్టి తిగిచి మహోగ్రవృత్తిఁ, గొంకుకొసరింపకయు లేక కూలఁ దాఁచె. భార. విరా. ౨. ౧౨౭.

గీ. గోత్రపరిపంథితోఁ గొంకుకొసరు లేక.కువల. ౮. ౬౬.

క. అని రంభ సిగ్గువడఁ బల్కిన దానికిఁ గొంకుకొసరు లేక దశముఖుం, డనుమానింపక యిట్లను...నిర్వ. ౬. ౬౭. విక్ర. ౩. ౯౭.

జ: కొంకనక్క, కొంకికొను, కొంకుపడు ,కొంకుపాటు, కొంకువోవు.

కొంకుప(వ)డు. (బ్రా.)అ. క్రి. (√కొంకు)భయపడు; సంకోచించు; వెనుదీయు.

కొంకుపాటు. వి. (√కొంకుపడు)౧.భయపడుట; భయము.

సీ. పరులు తిట్టినచోటఁ బ్రత్యుత్తరము లేక ప్రాణహానికిఁ గొంకుపాటు లేక.గీ...అపుడ విద్వత్ప్రబంధంబు ననుకరించె,జారిణీజారవరహస్సంగమములు. కవిక.౮. ౧౦౭. (శ. ర. పా.)

౨. సంకోచపడుట; సంకోచము.

చ...వాని చెంతకున్, గుతుక మెలర్పఁగాఁ జని శకుం గని కోమలి కొంకుపాటుతోఁ, గొతుకుచుఁ బల్కె...హంస. ౩. ౨౨౦.

కొంకు(లు)వోవు. అ. క్రి. (√కొంకు). ౧. (శీతబాధాదులచే) కొంకరలుపోవు, వంకరయగు.

గీ. కొన్ని దేశంబు శీవముచేఁ గొంకువోయె. కాశీ.౧.౧౩౭. (దేశములు=దేశములోని ప్రాణులు.)

చ...ఆపదం, బొరయకయుండఁ జేయుము ప్రభూతపుసీతునఁ గొంకువోయెడున్. భార. శాం. ౩. ౩౧౩. (ఈతఁడు అనుకర్తృపదము అధ్యాహార్యము.)

ద్వి. కొంకులువోక లోవంకలు గాక,పొంకంబు దప్పక పొందులు చెడక ...అక్కజం బగుచుఁ, బాదము ల్తొల్లింటిభాతిని నమర. పండితా. పురా. ౯౩. పా.

కొంగ. వి. (సం. క్రుఞ్.) ౧. క్రౌంచపక్షి.

గీ. కొంచ కొంగ యనంగను గ్రౌంచ మెసఁగు. ఆం. భా. ౨. ౯౩.

౨. బకము.

సీ. కొక్కరా లనఁగను గొక్కు లనంగను గొక్కెర లనఁగను గొంగ లనఁగఁ, బరఁగు నభిఖ్యలు బకవిహంగములకు...ఆం. సం. తిర్య. ౧౨.

గీ...కొంగ యన బకంబు. సాం. ని. తిర్య.౭౯.

(గేలుకొంగ, గుడికొంగ, పినిగలకొంగ, పూఁగొంగ, సంకుబుడ్డికొంగ, దోసికొంగ-ఇవి కొంగలలోని భేదములు అని క్రొత్తబ్రా.)

కొంగమెడ=పొడుగు మెడ.

కొంగకాళ్లవాఁడు = ఎత్తైనమోఁకాళ్లు గలవాఁడు, ఊర్ధ్వజానువు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

జ: కొంగగొడ్డలి, కొంగవాలు.

కొంగగొడ్డలి. వి. (కొంగ+గొడ్డలి) త్రవ్వెడుసాధనవిశేషము. (దీనిచివర కొంగముక్కువలె నుండును. బ్రౌ.)

కొంగవాలు. వి. (√కొంగ) మాలమాదిగలు ధరించెడికత్తి; ఒకవిధమైనకత్తి.

క. నరియాళుచేతికత్తికి,నరు లందఱు పేరుపెట్టి
నారు ధరిత్రిన్,మఱి కొంగవా లనంగను,ది
రుమలపై నుండుదేవదేవ ముకుందా. (దేశ్య
నామార్థకోశము.)

సీ. మాతంగుఁ డగువానిచేత నుండెడికత్తి కొంగ
వా లనఁగఁ జెలంగుచుండు. ఆం. భా. ౨.
౨౯.

(పందివేఁట) ఉ. కుక్కల నొంపఁ జూచి మఱి
కొందఱు కొన్నిటిఁ గొంగవాలులన్,బక్క
లు సించినన్...యయా. ౨. ౧౦.

సీ. పంకిలిబ్బిదొరలా వంకిలి నొందించి కొంగవా
లున గట్లగొంగ గెలిచి.అచ్చ.రా.యు. ౪౭౪.

(వేశ్యావర్ణనము) వ...మదనుముద్గరంబు లన శం
బరారికతారంబు లన నంగభవుకొంగవాలు
లన...భీమ. ౧. ౧౧౭.

కొంగు. వి. చెఱఁగు, చేలాంచలము.

గీ. అట్టికర్ణునిఁ గొంగున నగ్ని డాఁచి,నట్టు లె
మ్మెయి డాఁచితోయమ్మ చెపుమ. భార.స్త్రీ.
౨. ౧౭౮.

ద్వి. పొంగి చిచ్చులుకంగఁ బోవుచుఁ జీర,కొం
గోసరించుపెన్వెంగలియట్లు. బస. పు. ౩.
౧౧౪౦ పం. ఆం. భా. ౨. ౧౫౨.

సా: కొంగు తగిలినను కొంత వాసియే.

కొంగుపసిఁడి,కొంగుబంగ(గా)రము= -కొంగునఁగట్టినబంగారము- ఇది ఒకరు ఈయ నక్కఱలేకుండ తనకు తానే లభించు ఉత్తమపదార్థమునకు ఉపమానముగా ఉపయోగింపఁబడును.

క. తనుఁ గన్నతండ్రి సెప్పిన, పని సేసిన సుగ
తి కొంగుపసిఁడియ కాదే.భాగ. ౯. ౫౫౭.

చ. విటులకుఁ గొంగుబంగరము వేడుకకాండ్ర
కుఁ బట్టుఁగొమ్మ యు,త్కటతరమన్మథార్తుల
కుఁ గల్పకుజంబు...హంస. ౧. ౨౧౫.

క. రామానుజయ్యదాన, ప్రామాణికముద్ర కొం
గుబంగార మగున్. పాండు. ౧. ౬౫.

కొంగుబత్తెము = కొంగున ముడుఁచుకొనుబత్తెము,ధాన్యరూప మైనకాపుకూలి.(దీనిని వినాయకునిచేట యందురు)

చ...నిలిచినకుప్పకావలికి నిల్పుదు రప్పురిఁగొం
గుబత్తెపుం, గొలువున కీయకొల్పి హాలికుల్
బికిరంబు పొసంగువేలుపున్. చంద్రా. ౧.
౨౫.

కొంగుముడి= ౧. భార్యాభర్తలు నద్యాదులందు స్నానము చేయునపుడు ఇరువురబట్టలకొంగులు కలిపి వేయుముడి.

చ. తిరుమలకంచిపుష్పగిరితీర్థములుం జని కొం
గుముళ్లతో, వరములు దంపతుల్వడయ వా
రక కాన్కలు వైచి...హంస. ౨. ౮౫.

౨-కొంగున వేసికొనినముడి- ఇది సిద్ధముగా నున్నపదార్థమునకు ఉపమానముగా ఉపయోగింపఁబడును.

ఉ. అంగన నాకుఁ గొంగుముడియై తగు నీ విపుడి
చ్చునీవి త,న్వంగి భవన్మనోజ్ఞమధురాధరకాం
చనకాంచికాస్థలుల్,తంగెటిజున్ను ముంగిటి
నిధానము నా నటుగానఁ బాయతె, నంగజు
నాన నాదుహృదయం బెఱుఁగున్ వల పం
బుజానవా. రామా. ౪. ౧౬౨.

చ...శుభప్రసంగ మం,గనకు నొసంగఁ గొంగు
ముడి గాదె భవద్వచనంబు నావుడున్.వసు.
౩. ౪౩.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కొంగుముడి వేసికొను=నిశ్చయ మని యెంచుకొను.

క. మది తహతహ విడిచి యిఁకన్, ముదమున సతులార కొంగుముడి వేసికొనుం, డిదె నేఁటి మాపటికిఁ గూర్చెద వాలాయముగ నేను బ్రియులను మిమ్మున్. ప్రభా. ౫. ౮౫.

జ: కొంగుపఱచు, కొంగుమాయు.

కొంగుపఱ(ఱు)చే. అ. క్రి. (√కొంగు) రతికి సిద్ధ మగు; సిద్ధ మగు.

గీ. వార లెల్లను బంగారువంటినిచ్చుఁ, బాసి పలుగాకులకుఁ గొంగుపఱచు చెలుల, నంటి పత్రింప వాని కేమాయె...శుక. ౨. ౧౨౦.

గీ. గుట్టు నానయు విడనాడి కొంగుపఱచి, యగడుపడి పడిచి పడసినట్టిపసిఁడి, కటకటా యేమిటికి నెక్క గడనవంక, నేమి గంటిని దొడుసు నా కేమి యనుచు. విప్ర. ౩. ౭౧.

గీ. కవుల కీఁగలజాతి యొక్కటియు లేదు, వితరణము వైశ్యులకుఁ బెండ్లివేళఁ గలదు, కొంగుపఱచిరి నృపతు లాకూటికొఱకు. రామలిం. ౨౩.

ఇట్లే:-కొంగొడ్డు.

గీ ... కాసువీసములకై యబ్బినట్టి, పురుషులకు నెల్లఁ గొంగొడ్డి పొట్టపోసి, కొనెడి వెలయాలి బ్రదు కిట్టి దనఁగ నేల. పరమ. ౩. ౨౦౭.

కొంగుమాయు. అ. క్రి. (√ కొంగు) చెఱఁగు మాయు, బహిష్ఠ యగు. (శ. ర.)

కొంగొంగు. వి. కొంగలు చేయుధ్వనికి అనుకరణము.

సీ...కొంగలు చెలఁగి కొంగొంగు రనఁగ. హర. ౫. ౧౬.

కొంగోడువడు=కొంగోడువోవు.

(ఒడ్డగిల్లు, ఒఱగు.)

సీ. కలఁగి వారిధులపంకము నివ్వటిల్లెను గులపర్వతములు కొంగోడువడియె. మై. ౨.౩౭.

కొంగోడువోవు=కొంగోడుపడు. అ. క్రి. (కొంగోడు + పోవు) కోడు విషమము గా నుండుటచే మంచము మున్నగునవి యొఱగు.

ఆ. కుక్కిపడిన మిగులఁ గొంగోడువోయినఁ, గుఱుచ యైన మిగులఁ గొంచె మైన, మలిన మైన నేఁత పలుచనైనను నల్లు,లున్న నుల్కమంచ మొప్ప దండ్రు. వి. పు. ౩. ౨౧౫.

కొంచే=క్రొఁచే. వి. (సం. క్రౌంచః. ప్రా. కొంచో. క. కొంచ.) క్రౌంచపక్షి.

సీ. పసిఁడికీల్బొమ్మ మీపజ్జ నేఁగదు!గదా కొంచలార కొలంకుటంచలార. అచ్చ.రా.ఆర. ౮౬. ఆం. భా. ౨. ౯౩.

కొంచగట్టు=క్రౌంచపర్వతము. అచ్చ.రా.యు. ౨౦౯.

ఇట్లే: కొంచగుబ్బలి. ఆం. సం. దేవ. ౧౩.

కొంచదీవి=క్రౌంచద్వీపము. (శ. ర)

కొంచమొగ్గరము=క్రౌంచవ్యూహము. (శ. ర)

కొంచసారము=(క్రౌంచపక్షిధ్వనివంటిధ్వని గలది.) సప్తస్వరములలో నాల్గవది, మధ్యమస్వరము. (శ. ర.)

కొంచించే= కొఁచే. అ. క్రి. (√కొంచే-స్వార్థమున 'ఇంచు') సంకోచించు,

క. కొంచింపక వడిఁ బెన్నిధిఁ, గాంచినపేదయునుబోలె ఘనతరహర్షో, దంచితమానసుఁడై యా, పంచాననమధ్యఁ జేరి పలికెన్ బ్రేమన్. రసిక. ౫. ౧౩౯.

మ ... పుత్త్రుం డటం,చును గొంచింపక వీని నొంచుఁ డిపుడు...దశా. ౪. ౧౭౧.

కొంచే=కొంచించే, కొఁజే.అ.క్రి.(సం. కుఞ్చ్)

౧. భయపడు; సంకోచించు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లయగ్రాహి....పతిన్ బ్రా,ర్థించుచు జలేభులకుఁ గొంచుచు ఖగాళి బెదరించుచుఁ జెలంగిరి వాసించుచు లతాంగుల్. ఉ. రా. ౩. ౨౧౪.

క. క్రోధుఁడు హింసను గని దు,స్సాధాటోపమున మల్లచఱచుచు వినుమా, యోధర్మపత్ని నీ వను, సాధనమున నెట్టివారిఁ జంపుదుఁ గొంచకన్. ప్రబోధ. ౨. ౬౬.

రగడ. కొమ్మ యిది నిజంబు పలుకఁ గొంచెఁ గొంచెపఱచి ప్రేమ. వరాహ. ౩. ౯౨.

ఉ. కొంచక యంబుధిం బడినకొండలపత్త్రము లూడ్చదయ్యె నూ,అంచులకత్తి...వసు. ౩. ౧౦౭.

౨. మందగించు.

మ. కనుఁగొన్నంతనె కన్యకామణికి లేఁగా నింత గాన్పించెఁ జ,న్మొనలన్ నీలిమ యావరించె ముఖపాండుశ్రీ మిటారించెఁ గు,ల్కు నడల్ గొంచె...ఉ. రా. ౧. ౧౮౧.

వి. ౧. కొంకు, సందేహము.

ఆ. ఓరి దోసకారి కూరిమిసైదోడ,వనుచు నిన్ను నమ్మి యకట పగతు,తోడఁ బోరొనర్పఁ దొడఁగినచోఁ గికు,రించి రాఁగఁ జనునె కొంచు లేక. అచ్చ. రా. కిష్కిం. ౨౯.

౨. తక్కువ, లోపము.

గీ. వేలుపులఱేఁడు దన కొకవెల్లమొదవె,గల దనుచు నిక్కు నింతియు కాని యిట్లు,గలవె పలుపన్ని యలగిడ్డికదుపు లంచు, నెంచుచుండు నతం డెందుఁ గొంచు లేక. నీలా. ౧. ౪౮.

౩. మదము, గర్వము.

మ. ముదితల్ కొందఱు కెంపురాబురటకొమ్ముల్ పూని యేతేర నీ,ట దళత్పంకజనేత్ర యోర్తు తననీడన్ జూచి యాకార కొం,చు దలిర్పన్ జెలి యెవ్వతో పగలు పంజుల్ మించ నేతెంచె నే,నిదిగో దాని జయింతు నంచు దుమికెన్ హేలావతుల్ నవ్వఁగన్. చంద్రా. ౪. ౨౪౫.

౪. ముఱికి చెమట.

సీ...పరఁగుఁ గొం చనఁగను ముఱికి చెమట.ఆం. భా. ౧. ౧౪౦.

విణ. తక్కువ, అల్పము.

ఆ. ఆట్ల పఱచువారిఁ బొల్లెము గా మర,లించి సోఁకుఱేఁడు గొంచు గాని,కినుకతోడ నతనిఁ గనుఁగొని బొమముడు,లదర నిట్టు లనుచు నుదరి పలికె. అచ్చ. రా. యు. ౧౦౦.

జ: కొంచించు, కొంచుఁడు.

కొంచేఁడు. విణ. (√ కొంచే) అల్పుఁడు, కించు.

శా... ప్రత్యర్థిసంహారుఁ డా,భల్లూకేంద్రుఁడు జాంబవంతుఁడు తలంపన్ గొంచుఁడే... సీతావి. ౧. ౧౦౫.

కొంచెకత్తె. విణ. (కొంచెము + కత్తె.) అమాయికురాలు.

గీ. రాజముఖి కొంతపడికిఁ దారావధూటి, సొగసు నెమ్మోముఁ దప్పక చూచి పేర్మి, నువిద నీ వెంతకొంచెకత్తెవె జయంతుఁ,గాపు సేసి నగరితవు కావె నీవు. కుచల. ౪. ౧౭౩. (ఇట వ్యతిరేకలక్షణచే 'జాణ, నేర్పరి' అని భావము.)

కొంచెకా(గా)ఁడు. విణ. (కొంచెము + కాఁడు) అల్పుఁడు, సామాన్యుఁడు.

వ... కించిజ్జ్ఞనై జడమతి నన్నుం గొంచెగానింగాఁ దలంచి సీతం జూడఁ బోవఁ దెరువైన నొసంగవైతివి...ఉ. రా. ౮. ౧౧౨.

సీ. నీకుఁగాఁగాఁ జేడె చేకూరినదిగాక కొంచెగానికి సమకూడు టెట్లు. బహు. ౫. ౧౦౮.

శుక. ౨. ౨౮౫.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కొంచెతనము. వి. (కొంచెము+తనము) తక్కువతనము, సూక్ష్మత్వము.

ఆ. కలికికురులనిడుపు కన్నులవెడలుపు, గుబ్బదోయిహెచ్చు గొనబుఁగౌను, కొంచెతనము పిఱుఁదుఁగొపునను బొక్కిలి, లోఁతు నెన్ననెన గలుగుట యరిది. అచ్చ. రా. ఆర. ౨౩.

కొంచెతనముసేయు=అవమానపఱచు.

గీ. అలిక మరచందురునిలోడఁ జెలిమిచేయఁ, దియ్యపలుకులఁ దేనెలు వియ్యమంద, నడపు లంచలఁ గొంచెతనంబుచేయఁ, గమలగంధిమనోహరాకార మలరె. కేయూర. ౪. ౧౩౫.

కొంచెపడు. అ. క్రి. (కొంచెము+పడు) ౧. తక్కువయగు, కొఱఁతనొందు.

వ. తండ్రీ నీప్రసాదంబున నన్నియు సమకూరెడుంగాక కొంచెపడియెడునే... భోజరా. ౬. ౧౯౧.

౨. సన్నగిల్లు, కృశించు.

సీ. కడువొడ్డకటితటి కడుఁ గొంచెపడియుండె నతనాభి యొకటి యున్నతి వహించె. చంద్రా. ౧. ౯౭.

౩. లాఘవము నొందు, తేలికయగు.

క. ఒరునొద్ద కేఁగి హైన్యము, పరికింపక వేఁడి కొంచెపడియెడుకన్నన్, మరణం బుత్కృష్టంబు...శివధ. ౫. ౯౪.

గీ. నీదుపరమపతివ్రతానియతి కెదరి, కొంచెపడెఁ దారకలలోనఁ గాంచు మనెడి, కరణి నిజపత్నితోన భూవరసుతుండు, తగ నొనర్చె నరుంధతీదర్శనంబు. ఇందు. ౬. ౬౨.

౪. తగ్గిపోవు, క్షీణించు.

గీ. క్రూరసంతతి వెలయునే కొంచెపడక, విరివిగా ధర్మసంతతి వెలసినట్లు. నీతి. ౫౯.

౫. వ్యర్థమగు, నిష్ఫలమగు.

గీ. తరుణి నీచేత మదనతంత్రంబు లెఱుఁగఁ గోరి యున్నాఁడ నాయాస కొంచెపడక, యుండ సురత సుఖాంభోధి నోలలార్చి, యిం,పు సొంపార నన్ను మన్నింప వలయు. వి. పు. ౨. ౨౧౭.

కొంచెపఱుచు. స. క్రి. (√కొంచెపడు) కొంచెపడఁజేయు.

(తగ్గించు, తక్కువచేయు)

క. అప్పుడు చతురంగంబుల, నుప్పులు కులగోత్రగరిమఁ గొంచెపఱుచఁగా, నుప్పొంగి మానసంబులఁ, గప్పరపడి భూతములు జిఘత్సాపేక్షన్. జై. భా. ౫. ౯౩.

(తక్కువపఱచు, లాసువపఱచు; చెఱచు, హాను చేయు.)

సీ. భూభరణక్రియాస్ఫురణఁ గుంభీనసక్రోడేనములనైనఁ గొంచెపఱుచు. వి. పు. ౫. ౬౫.

గీ. మానసంబున ధర్మమేమఱకుమమ్మ, మఱికి నెక్కువనీసరిసతులలోన, వాసి గనుమమ్మ కులశీలవర్తనములు, కొంచెపఱుపక మను విచారించుమమ్మ. వరాహ. ౨. ౧౨౪.

కొంచె(చియ)ము. విశే. (కొంచెము, కొండిక, కొండుక, కొండొక, కొంత, కొందఱు, కొన్ని అను శబ్దములలోని పూర్వభాగమైన 'కొన్' అనునది కించిదర్థక మగుఒకానొకశబ్దముయొక్కలుప్తశేషరూప మనియు, అందలికకారముమీఁది ఒకారము ఉకారముగా మాఱి 'కుంచు' శబ్దమందును, ఊకారముగా మాఱి 'కూఁతు,కూఁతుర, కూన' శబ్దములందును, చేరినట్లును ఊహింపఁదగి యున్నది - సం. కించిత్. క. కొంచ, కొంజం. త. కొచ్చై.) ౧. (ప్రమాణామునందు) అల్పము, తక్కువది.

సీ. కొంచెపుటశనంబు గొనుచు సంగంబులఁ బాసి యింద్రియములపజ్జఁ జనమి. భార. శాం. ౬. ౩౮.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క. లేమ మొనలు కరము గొంచెము, లమేయము
లు పగఱమూఁకలు...హరి. ఉ. ౨. ౧౯.

గీ. చింత యేటికి మన కింక నెంత కార్య, మైనఁ
బవమాననూనుఁడు పూనుకొన్న, సులభత వ
హించు నితఁడె కావలయు నన్న, గోష్పదము
కంటె మున్నీరు కొంచియంబు. చం. రా.
౬. ౯౨.

౨. సుకరము, తేలిక యైనది, చులుకనిది.

క... అన్మానినితోఁ బొందు కొంచెమా యొన
గూడన్. శుక. ౪. ౧౬.

క. తెలిసిన నేఁడును తెలియని, యలవైనం బో
కు కొంచెమా పరపురుషుం, గలయుటలు...
శుక. ౧. ౪౪౭.

వి. ౧. న్యూనత, కొఱఁత, లోటు.

ఉ...నీకు నీ, కొంచెము వచ్చు పెల్ల హరిఁ గోరి
నుతింపుమి నార్యపూజితా. భాగ. ౧. ౯౫.

ఉ...సూనులన్, గాంచనివారు సద్గతులు గాం
చ రటంచు శ్రుతుల్ వచించు నా, కొంచె
ము దీసివేసి సుతుఁ గోవిదు నిచ్చి కృతార్థుఁ
జేయవే. శేష. ౪. ౨౧. వి. పు. ౧. ౬౫.

౨. అల్పకాలము, అచిరకాలము.

ఉ. మేరుగిరీంద్రచాపునియమేయకృపారసపూ
ర్ణదృష్టి నీ, కూరిమిపట్టిపైఁ గలదు కొంచెము
లోనసె కాయసిద్ధికిం, గారణ మున్న దాత
నికిఁగా మదిఁ గుందకుఁడీ...సారంగ. ౩.
౨౫౧.

౩. సంక్షేపము, సంగ్రహరూపము.

క. అని మన్వాదులు విస్తర, మునఁ జెప్పినమర్మ
ధర్మములు గొంచెమునన్, వినిపించిన ... వ
రాహ. ౯. ౧౩౧.

కొంచెపువాఁడు=అల్పుఁడు.

క. వీరితలం పెఱిఁగిన గాం, ధారీతనయుఁడు సు
హృద్వితానముఁ గూర్చుం, బోరఁబరిమార్తుఁ
గొంచెపు, వారై యున్నెడన యని యవశ్య
ముఁ గడఁకన్. భారత. ఉద్యో. ౧. ౧౪.

ఉ. వంచన నన్యకాంతఁ గొనివచ్చినతుచ్ఛుని మీ
దశాననుం, గొంచెపువానిఁగాఁ దలఁచుకొ
మ్మిట నల్పులు లేరు...భా. రా. యు. ౧౦౩౭.

జ: కొంచెకత్తె, కొంచెకాఁడు, కొంచెతనము,
కొంచెపడు, కొంచెపఱుచు, కొంచెముచే
యు, కొంత, కొందఱు, కొందాఁక, కొని,
కొన్నాళ్లు, కొన్ని, మొ.

కొంచె(చియ)ముచేయు. స. క్రి. (కొంచెము+
చేయు.) ౧. తక్కువపఱుచు, అవమానించు.

సీ. శ్యామోదయము కొంచియముచేయ నేతెంచి
శ్యామోదయమును హెచ్చఁగఁ దనర్చె. చం
ద్రి. ౪. ౪౫.

౨. వంచించు, మోసపుచ్చు.

ఉ... ఈమమున్, గొంచెముచేసి త్రాడ్గొటికికోఁ
దలపోసెదు మెచ్చితి న్నినున్. ఆము. ౬. ౪౦.

కొంజే=కొంచే. అ. క్రి. భయపడు; సంకోచించు.

క. కంజదళాక్షుఁడు వెదకెను, గొంజక తేఁగల
నపారగురుతృణవనికా, పుంజంబుల...భాగ.
౧౦ పూ. ౫౦౫.

క. అంజక బాలకుఁ డనియును, గొంజక దయ
మాలి రాజకుంజర యంతన్, గుంజరమును
డీకొలిపెను, గుంజరపాలకుఁడు గోపకుంజరు
మీఁదన్. భాగ. ౧౦ పూ. ౧౩౧౨.

కొంట. వి. (√ కొను) కొనుట. (అనుప్రయుక్త
మైన 'కొను' ధాతువునకును రూప మిట్లైలుం
గునది. ఉదా: కనుఁగొంట, కైకొంట, పైకొంట,
మొ. శ. ౪)

కొంటె. విణ. (త. కొండి.) అకార్యకరణశీలుఁడు,
దుష్టుఁడు, ధూర్తుఁడు.

క. కొంటివి మాహృదయంబులు, గొంటివి మానం
బు లజ్జఁ గొంటివి వలువల్, గొంటి విఁక నెటు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సేసెదో, కొంటెవు గద నిన్ను నెఱిఁగికొంటిమి కృష్ణా. భాగ. ౧౦ పూ. ౮౨౨. హంస. ౫. ౧౧౩.

జ: కొంటెతనము.

కొంటెతనము. వి. (√కొంటె) దౌష్ట్యము, ధౌర్త్యము, అకార్యము.

ఉ. తుంటఁట కార్ముకంబు కఱదొట్టిన తేంట్లఁట
వింటినారి చే, యంటిన వాడుతూపులఁట...
కాయము లేదఁట నీకు లోకముల్, కొంటె
తనంబునన్ గెలిచికోలిది యచ్చెరియంబు
మన్మథా. కృ. శకుం. ౨. ౧౬౯.

క. వింటి కదా నీతనయుని, కొంటెతనము వీరి
మాని కుటిలాలకన, క్కుంటునకు నిత్తు రఁట
యిటు, వంటివి పో పెక్కునోళ్లవారలమా
టల్. భోజరా. ౫. ౩౩౧.

కొండ. వి. (క. కొండ) ౧. పర్వతము.

సీ. ఏకొండశిఖరాగ్ర మీక్షించినంతన భవబం
ధములఁ బెడఁబాపఁ గల్గు. విక్ర. ౧. ౧౯౬.

౨. ఆకాశము.

(వ్యవ) కొండమీఁదిచుక్కలు. కొండంతయు ఎఱుపెక్కినది.

౩. ఘనకార్యము, గొప్పపని.

క. కొండ ధరించుట నాకొక, కొండా ...హరి.
పూ. ౬. ౧౬౯.

క. దండిని బ్రహ్మాండంబులు, చెండుల క్రియఁ బట్టి
యెగురఁ జిమ్మెడుహరికిన్, గొండఁ బెకలించి
యెత్తుట, కొండొకపని గాక యొక్కకొం
డా తలఁపన్. భాగ. ౧౦ పూ. ౯౧౮.

విణ. గొప్పది, ఘనము.

గీ. తా నెఱింగియు నీజాతిగానిదాని, మాట లెల్ల
ను గొండగా మదిఁ దలంచి, యల్ల నడురేయి
గిన్నె యిట్లుంప నేల, కుడిచి కూర్చుండి నను
బాళి గొలుప నేల. విప్ర. ౮. ౬౬.

కొండఁ ద్రవ్వి యెలుకను బట్టు (కొను)=స్వల్పఫలముకై యెక్కుడు శ్రమ నొందు.

ఉత్సా. ... ఇప్పుడీవు చెప్పినట్టికష్టపా, టెంత
దానవైన ఘుటిక నినుము పసిఁడి యాటదా,
నెంత వినుము కొండఁ ద్రవ్వి యెలుకఁ బట్టు
టిది సుమీ. పరమ. ౧. ౧౮౬.

గీ. ఎంతదవ్వులనుండియో యేఁగుదెంచి, కడఁకు
నెతుకులకై యింత కష్టపడెదుఁ, గటకటా
యమ్మహీసురాగ్రణివిధంబు, కొండఁ ద్రవ్వి
యు నెలుకను గొనుట యయ్యె. కుచేల. ౨.
౧౧౨.

గోరంతలు కొండం (డలం)తలు చేయు=అల్పవిషయమును అధికముగాఁ జేయు.

(వ్యవ) వాఁడు గోరంతలు కొండంతలుచేయును.

ఉ. ... గో, రంతలు కొండలంత లగునట్లుగఁ జే
సితి మంచు...అము. ౫. ౬౬.

కొండఁజేయు=పెద్దచేయు.

సీ. ఈకొండ మణికాంచనాకారరుచి గాంచెఁ
గొండ లెల్లను దనుఁ గొండఁజేయ. విక్ర. ౨.
౧౫.

కొండపట్టు=పర్వతములకుఁ బాఱిపోవు.

ఉ. గద్దియ డిగ్గి కశ్యపుని గాదిలిసూనుఁడు గొం
డపట్టినన్ ...కాశీ. ౭. ౨౧.

సా: కొండ తలక్రిందఁ బెట్టుకొని జాలకొఱకు వెదకినట్లు.

జ: కొండంగి, కొండఁజేయు, కొండకంది, కొండకాకి, కొండకాలువ, కొండకోఁతి, కొండగుమ్ముడు, కొండగుఱుసు, కొండగొనుగు, కొండగొఱ్ఱె, మొ.

కొండంగి. వి. (√కొండ) కొండముచ్చు, గోలాంగూలము.

సీ. కొండముచ్చనఁగను గొండంగి యనఁగ గో
లాంగూల మెసఁగును...ఆం. భా. ౨. ౮౩.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ద్వి. కటకటా కాటికిఁ గాళ్లు సాఁచియును, విటలనంబులజాడ విడువఁ డీబడుగుఁ,గొండంగి వీని' వెక్కురుఁ దలదఱుగ. ద్వి. హరిశ్చ. ఉ. ౧౦౫౯. ('కొండెంగ' శ.ర. పా.)

కొండకంది. వి. (√కొండ) సస్యవిశేషము,ఒకజాతికందిశీ. (బ్రా, శ. ర.)

కొండకాకి. వి.(√కొండ)ఒకజాతికాకి,అద్రికాకము.('మాలకాకి' అని చి. ని.)

కొండకాలువ. వి. (√కొండ) సెలయేఱు, ఝరము.

కొండకోఁతి. వి.(√కొండ)బాలక్రీడావిశేషము.

సీ. దాఁగిలిమూఁతలు తనుబిల్లయాలంకి గుబ్బట గురిగింజ కొండకోఁతి. హంస. ౩. ౧౪౬.

కొండగుమ్ము(ము)డు. వి. (√ కొండ) ఒకజాతిగుమ్ముడుశీ. హంస. ౪. ౧౧.

గీ. మూఁడువేళ లపామార్గమూలములును, గుండలీమూలరజమును గొండగుముడు, వేఁడినీళ్లను సేవింప వికృత మైన, కఠినశూలలు పాలివోవు గ్రంథు లణఁగు. (చికి-చి. ని.)

కొండగుఱుతు. వి. (√కొండ) సాధారణ మైనగుఱుతు. (శ.ర,వా.)

కొండగొనుగు. వి. (√ కొండ) వృక్షవిశేషము, అక్షోటముశీ. (శ. ర.)

కొండగొఱ్ఱె (ఱ్ఱియ,ఱె,ఱియ.) వి.(కొండ+గొఱ్ఱె.) రోహిషము, కొండలయం దుండెడు ఒకజాతిగొఱ్ఱె.

సీ...కొండగొఱ్ఱెల మన్నిగొనియెఁ గొన్ని. పి. శకుం. ౨. ౧౫.

సీ. కొండగొఱియ నాఁ దగును రోహిషాభిధ... ఆం. భా. ౨. ౭౫.

గీ. కోఁతితో మైత్రి వాటించుఁ గొండగొఱియ, యార్వశేయునిపుణ్యాశ్రమాంతరమున. కాశి. ౨. ౪౩.

స్రగ్ధర. చెండాడెన్ గొండగొర్లన్ జెలగె నెలుఁగులన్ ... యయా. ౨. ౩౨. (ఇందలి 'గొర్లు' అను రూపము చింత్యము.)

కొండగో(ఁగు)ను. వి. (√కొండ-బ.కొండగోఁగులు.) ౧. కర్ణికారము, ఒకానొక చెట్టు. (చూ. వసు. ౩. ౧౪౬, ౧౪౮.)

సీ. కొనరి వావిలిఁ గొండగోఁగును ననిపించె మూర్కొని మాటాడి ముదిత యోర్తు. యయా. ౪. ౧౯.

౨. కందరాళముశీ.

గీ. కందరాళము కొండగోఁ గనఁగఁ గొండ,గో ననఁగఁ బరఁగు...ఆం.భా. ౨. ౪౩.

కొండచిలువ. వి. (కొండ + చిలువ.) కొండపాము, గోనసము.

వ ... యాతుధానుం డనుకొండచిలువ నొడియ ...మనుచ. ౪. ౧౧౫.

సీ. కొండచిలువ యన గోనసం బగు...ఆం.భా. ౧. ౧౪౮.

కొండచీమ. వి.(√కొండ)ఒకజాతిచీమ.(శ.ర.)

కొండచూలి. వి. (కొండ+చూలి.) హిమవత్పుత్రి, పార్వతి. వేమన. ౨. ౨౨౨.

ఇట్లే: కొండరాచూలి: వీర. ౧. ౧.

కొండపట్టి. ద్వి. హరిశ్చ. ఉ. ౨౬౮౩ పం.

కొండజువ్వి. వి. (√కొండ) ఒకజాతిజువ్వి, కలుజువ్విశీ.

ద్వి. గుది గొన్న జువ్వులు కొండజువ్వులును,ముదిరినమోదుగుల్ ములుమోదుగులును. ద్వి. పరమ. ౨. ౫౪ పా. ౭ పం.

కొండజెఱ్ఱి. వి. (√ కొండ) ఒకజాతి పెద్దజెఱ్ఱి. (ఇది మూఁడుమూళ్లనిడుద యై యెఱ్ఱనల్లకట్లు గలిగి అరజేనకొలఁదికాళ్లు గలిగి యుండును.ఇది జంతువులను దఱిమి కఱచును. దీనివిషముచే జంతువు మేను బ్రద్దలై చచ్చును-చి. ని.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కొండజొన్న. వి. (√ కొండ) ఒకవిధ మగుజొన్నకి. (శ. ర.).

కొండతంగే(గె)డు. వి. (√ కొండ) ఒకజాతితంగేడుకి. (శ. ర.)

కొండత్రిమ్మరి. వి. (కొండ + త్రిమ్మరి) కోఁతి. ఇట్లే: తిప్పత్రిమ్మరి, మలత్రిమ్మరి, మొ. (బ్రౌ, శ. ర.)

కొండదాసరి. వి. (కొండ + దాసరి) ముష్టి యెత్తుకొని జీవించు ఒకజాతిదాసరి.

గీ. తనదుచెల్లెలి దొడ్డభూధవున కిచ్చి, యతనివలనను సిరి గాంచునంతకంటె, సారమై తోఁచుఁ గొండదాసరితనంబు. రామలిం. ౭౮.

కొండనాలుక(ల్క). వి. (కొండ + నాలుక) -పైనుండునాలుక-ఉపజిహ్విక, ఘంటిక.

సీ. ఎచ్చోట నుచ్చిచ్చు నేఁ డేసినాల్కలు కొండనాల్కలదాఁకఁ గోఁతపడియె. భీమ. ౩. ౩౭.

కొండపగతుఁడు. వి. (√ కొండ) ఇంద్రుఁడు.

సీ. కొండపగతుపట్టికోడలినిండు వేఁకటిఁ గాచినట్టిచేకత్తివాఁడు. రా. ని. ౧. ౭౧. (శ. ర. పా.)

కొండపలుకు. వి. (కొండ + పలుకు) పర్వతగుహయందలి ప్రతిధ్వని.

గీ. కొమరుఁ బిల్వనియాలపల్కు కొండపల్కు, పట్టిఁ జూడనినును గ్రుడ్డు పెట్టుగ్రుడ్డు. చంద్రా. ౧. ౫౩.

కొండపిరడి. వి. (√ కొండ) పిండికొండచెట్టు. (దీనియాకులు రాలను పిండి చేయును.)

సీ. కొండపిండి యనంగఁ బిండికొండ యనంగ నగభేదిసంజ్ఞ గానలరుచుండు. ఆం. భా. ౨. ౬౫.

కొండపిచ్చుక. వి. (కొండ + పిచ్చుక) ఒకజాతిపిచ్చుక.

సీ... కొండపిచ్చుక పానకోయిలయును. హంస. ౩. ౧౨.

కొండప్రత్తి. వి. (√ కొండ) ఒకజాతిప్రత్తికి. (శ. ర.)

కొండబరిగె(వరగ?) వి. (√ కొండ) సస్యవిశేషముకి.

సీ. జడకొఱ్ఱి కొఱ్ఱలు చామలు వెలిచామ కట్టాకి కారికె కొండబరిగె, బరిగె ... హంస. ౪. ౧౨౭.

కొండబూరుగ. వి (కొండ + బూరుగ.) కూటశాల్మలికి.

వ... కొండబూరుగమ్రానిచేవకోజడుల ద్రిప్పుడులును పూలతురాయీల రాణించుచేకత్తుల గిలగిలలును ... ప్రబంధ. ౭౮.

గీ... కొండబూరుగ యనఁ, గాను జనుఁ గూటశాల్మలి ... ఆం. భా. ౨. ౪౭.

కొండబెండ. వి. (√ కొండ.) ఒకజాతిబెండకి. (బ్రౌ.)

కొండమల్లయ్య. వి. (కొండ + మల్లయ్య.) శ్రీశైలమల్లికార్జునుఁడు, శివుఁడు.

సీ. కొండమల్లయ్యచే నుండు నందును గాని జింకను గాన మేవంక నైన. యయా. ౧. ౧౦౬.

కొండమల్లె(ల్లియ). వి. (√ కొండ) ఒకజాతిమల్లె, గిరిమల్లికకి. (శ. ర.)

కొండమామిడి. వి. (√ కొండ) ఒకజాతిమామిడి, కోశామ్రముకి. (శ. ర.)

కొండమారేడు. వి. (√ కొండ) ఒకజాతిమారేడుకి. (శ. ర.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కొండము. వి. (ఇట్లే పరుషాదిగా. బ్రా- సం. కుండమ్. ప్రా. కొండమ్. త. కుండం.) గుండము.

గీ. ...కుండాఖ్య నెలయు,చుండు గుండ మనంగ
ను గొండ మనఁగ. ఆం. భా. ౨. ౨౪౧.

కొండముక్కిడి. వి. (√ కొండ) ఒకజాతిముక్కిడి, వృక్షవిశేషము. హంస. ౪. ౧౧, ౧౩౫.

కొండముసువ. వి. (√ కొండ.) కొండమ్రుచ్చు. (చి. ని, శ. ర)

కొండమ్రు(ము)చ్చు. వి. (కొండ + మ్రుచ్చు.) నల్లనిముఖము గలపెద్దకోఁతి, గోలాంగూలము.

ప. ...నేల యీనినటుల మున్నీరు వెల్లివిరసినవై
ఖరిఁ బుట్టియిసుళ్లకరణిఁ గాకులజోకఁ గొం
డమ్రుచ్చులబాగున... ప్రబంధ. ౮౭౭.

ఆ. కోఁతిఁ బట్టి తెచ్చి కొత్తపుట్టము గట్టి, కొండ
ముచ్చు లెల్లఁ గొలిచినట్లు, నీతిహీనులొద్ద
నిర్భాగ్యు లుందురు... వేమన. ౨. ౬౪.

కొండయల్లుఁడు. వి.(√కొండ)-హిమవంతునియల్లుఁడు-శివుఁడు. చిత్రభా. ౫. ౧౦.

కొండయిప్ప. వి. (√కొండ) గిరిమధూకముకీ. (చి. ని.)

కొండయెక్కు,కొండెక్కు. అ. క్రి. (కొండ+ఎక్కు) ౧.ఉన్నతస్థితికి వచ్చు,అతిశయము నొందు.

ద్వి. బ్రహ్మచారిని లోకపావనాత్ముండ,బ్రాహ్మణుఁడ
ను బీదబాపఁడఁ గాను,హరికృపఁ గల్గు సర్వై
శ్వర్యములును,గొఱంత లే దిప్పుడే కొండయె
క్కెదవు,ఇపు డేమి చెప్పెదు నీమేను నీది,తప
ము చా లెమ్మ నాతరుణివి గమ్ము. మృ. ౨. ౨. ౬౮.

౨. మిట్టెక్కు , గర్వముచే బిఱ్ఱబిగియు.

గీ. కరుణ జగములఁ బ్రోచుటో తురగ మెక్కి,ఘన
రిపులఁ గొట్టుటో తురుష్కవధ యెంత, కొండ
యెక్కెదు బతిమాలుకొనినకొలఁది. సిం. నార.
౧౮.

౩. (వ్యతిరేకలక్షణచే) ఆఱు, ఆఱిపోవు.

(వ్యవ) దీపము కొండెక్కినది.

కొండరాగి. వి. (√ కొండ) ఒకజాతిరావిచెట్టు. (ఇది పుల్లమామిడివంటిది. దీనికాయలు ఉప్పున ఊరఁబెట్టి అన్నములో నంజుకొందురు -చి. ని.)

కొండరాయఁడు. వి. (√కొండ)పర్వతరాజు, హిమవంతుఁడు. వీర. ౩. ౧౦౭.

కొండరావి=కొండరాగి. (√ కొండ) హంస. ౪. ౧౧.

కొండరి. వి. (కొండ+అరి) పర్వతీయుఁడు, కొండవాఁడు, కిరాతుఁడు, బోయ.

చ. వెఱవక యున్నవార లిట నెత్తితనం బిది గాదె
కొండరుల్ చు,ఱు కొకయింత లేక మనుజుం
దమదేవత కిందు నిత్యముం, జెఱు పొనరింతు
రిప్పు డది నేగి విదేసులఁ బట్టుచున్నవా, రె
ఱుఁగఁగఁ జెప్పితి న్వెదలి యేఁగుఁడు ప్రాణ
ముసద్దగల్గినన్. ద్వా. ౧౧. ౧౯, ౨౬.

కొండఱేఁడు. వి. (కొండ+ఱేఁడు) హిమవంతుఁడు.

ఆ. కొండఱేనికూఁతు కుసుమాపచయకేళిఁ, బో
వుఁ బ్రతిదినంబు... భోజరా. ౫. ౧౯౧. వే
మన. ౨. ౨౨౨.

కొండలరాయఁడు. వి. (√కొండ)-ఏడుకొండలకధిపతి-వేంకటేశ్వరుఁడు.

సీ. కొండలరాయనిఁ గొలుమకవులకు బంగారం
బుముడుపు మోఁకాళ్ల ముడుపు. ప్రబంధ. ౨౪.

కొండల్లము. వి. (√కొండ) ఒకజాతిఅల్లము,తృణపుష్పికకీ. (శ. ర.)

కొండవంగ. వి. (√కొండ) ఒకజాతివంగకీ. (బ్రా)

కొండవాఁడు. వి. (√కొండ)పర్వతీయుఁడు,కిరాతుఁడు, బోయ. ('కొండవారు' అనిశ.ర.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కొండవీడు. వి. దే. (కొండ+వీడు) ౧. కైలాసపట్టనము.

గీ. కొండవీ డేలువేలుపుఁ గూడి పాల,కడలినడు
చక్కి బలుమానికములవీఁ,బుడుకమ్రాఁకులు
మారేళ్లు వొదలి పొదలు,కడిమిపూఁదోఁటలో
నాడుగరితఁ దలఁతు. అచ్చ.రా. ౧.౨.

౨. ఆంధ్రదేశములోని ఒకపట్టనము.

సీ. మజి కొండవీ డెక్కి మాన్కొని నలి యైనయ
లకసవాపాత్రు నంటి రాఁజె. ఆము. ౧. ౩౬.

కొండవీటిచేఁత్రాడు = కొండవీటిలోని లోఁతు నూతులనీరు తోఁడుటకుపయోగించుచేఁత్రాడు. (ఇది అతిదీర్ఘవిషయమునకు ఉపమానముగా వాడఁబడును)

ఉదా: ఈకథ ఎప్పటికిని తెగక కొండవీటిచేఁత్రాడువలె నున్నది.

కొండసంపెఁగ. వి. (√కొఁడ)ఒకజాతిసంపెఁగ. హంస. ౪. ౧౧.

కొండసూడు. వి. (కొండ + సూడు) గోత్రవైరి, దేవేంద్రుఁడు. అచ్చ. రా. కిష్కిం. ౨౫.

కొండాట[1]**(ము).** వి. (√ కొండాడు[1]) ౧.స్తుతి, పొగడిక.

శా... ఉన్నపురముల్ గొండాటకర్హంబులే.కాశీ. ౧. ౧౭.

వ. వృథా కొండాటములు మాని శౌర్యంబులు పూని యనిఁ జేసినఁ గాని పోనీయ మనువారును ... ల. వి. ౧. ౮౬.

౨. అన్యచింత లేక ఒకదానియందు మనస్సు లగ్నముచేయుట, వ్యాసంగము.

ద్వి. ...తదంగ,సౌకుమార్యంబు లోచనపర్వ మొదవఁ,గైకొని చూడవు గాని చూచినను, నది యె కొండాటమూ నన్నియు మఱచి. నవ. ౪. ౧౩౬ పా. ౧౪ పం.

గీ. హరునితోడిద కొండాటమైలతాంగి, యుగ్ర
తాపంబు సైరింపకున్నఁ జావి. వీర. ౧.
౧౭౫.

కొండాట[2]**(ము).** వి. (√కొండాడు[2])కలహము, పోరు.

క. అని కెలసి పులుకుపులుకునఁ, దడుఁ జూడు
జూడఁ బట్టి తన్నెం గొట్టెన్,దనివి సనఁ దిట్టె
ననలుం, గొనలుగ రొద మగనిఁ దెగనికొండా
టమునన్. వేం. పంచ. ౪. ౪౬౭.

౨. బాధకము.

శా... చూడు నేఁ, డీకొండాటపు టెల్కయు
ల్కలుఁగ క్లేపార భక్షించెడిన్. వేం.పంచ. ౨. ౯౦.

కొండాడు[1]**=కొనియాడు.** స. క్రి. (√ కొను-సం. కొండాడు.) పొగడు, స్తుతించు.

ఉ. చేడియ యీనృపాలకులశేఖరు సంతతదానశీలుఁ గొం, డాడఁగ వేయి నోళ్లు వలె నంచు వచించితి నప్పుడు ... రాజ. చ. ౩. ౧౩౩.

సీ. కొనియాడెఁ బొగడెను గొండాడె నగ్గించెన
నఁగను వినుతించె ననుట దోఁచు. ఆం. భా.
౩. ౧౨౪.

కొండాడు[2]**=కోరాడు.** అ. క్రి. ౧. కొట్లాడు, జగడమాడు. (చూ. కొండాట[2])

(వ్యవ) నీపెండ్లికోసము నేను నెలదినములనుండి వానితోఁ గొండాడుచు నే యున్నాను.

౨. దుమ్ము రేగఁజేయు.

సీ. కోరాడెఁ జిరిమెను గొండాడె నాఁగను దు
మ్ము రేఁచె నటంచుఁ దోఁచు మంచు. ఆం. భా.
౩. ౧౩౨.

జ: కొండాట[2].

కొండి. వి. ౧. తేలుతోఁక.

సీ ... తేలనఁగను వృశ్చికంబు ... తత్పుచ్ఛనామమై తనరుఁ గొండి యనంగ ... ఆం. భా.౩.
౭౭.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౨. తేలుతోఁకచివర నుండుముల్లు. (బ్రా.)

౩. పీతడెక్క.

క. అక్కర్కటముండఁగ నల, కొక్కెర దత్తరస మెలిచికొని తినుసదిరియై, ముక్కెత్తి చూచు నాలో, నొక్కుఁకుసఁ గొండ్ల నిటికి యొత్తెన్ గళమున్. వేం. పంచ. ౧. ౩౨౬.

౪. ఱెక్కతలుపుసంచులయం దమర్చు తేలుతోఁ కవంటియినుపగొండ్లెము. (శ. ర.)

కొండిక=కొండొక. (చూ. కొంచెము.) విణ. (ప్రమాణవయోభాగ్యాదులందు) కొంచెము, అల్పము.

క. దండితబలినై జగములు, నిండఁ జెఱఁగుచున్న వేళ నీయడుగున భూ, మండల మతినూత్నాకృతిఁ, గొండికమచ్చయును బోలెఁ గొమరొందు హరీ. పాండు. ౨. ౬౦.

సీ. మెండుగా బలిసి భూమండలాఖండల కొండిక కుండిక నుండఁగూడ. గీ. దింత నిర్బంధమైన చో నెటుల నోర్తు. దశా. ౧. ౧౪౧.

సీ. మీతండ్రి యింట నేఁ బ్రీతిఁ గొండికనాఁడు చెలులతో నాడుచు ... మార్క. ౫. ౨౪౦.

క. కొండికప్రాయంబు ... వరాహ. ౪. ౧౩౫.

క. కొండికలము మన కెంతటి, దండి గలుగు నధిక వస్తులతి హరి కొసఁగన్, గొండంత దేవునకు మఱి, కొండంతయుఁ బత్రి యిడెదు కుశలులు గలరే. కుచేల. ౧. ౧౧౦.

వి. బాలుఁడు; బాలిక.

సీ. దొర దాల్చురవణముల్ తోడుగఁడే భృత్యుండు కొండిక వ్రాయఁడే గురుఁడు వ్రాయ. రామలిం. ౩౫.

క. ఒండుకొద లేదు తూరుపుఁ, గొండపయిం బ్రొద్దు వొడిచెఁ గొమ్మా యిఁక నేఁ, డెండఁ బడ కుండఁ గూఁతుం, గొండిక యన కంపవలయుఁ గూరిమి ననుడున్. యయా. ౪. ౧౨౬.

కొండికనగవు=మందహాసము. వరాహ. ౧౦. ౭౪.

కొండికవాఁడు=చిన్నవాఁడు, బాలుఁడు.

ఉ ... ఇప్పుడీ, కొండికనాని నమ్మి పగగో లిది కార్యమె మీకు శౌర్యమే. కు. సం. ౧౦. ౫౨.

కొండియుఁడు. వి. (√ కొండియము.) కొండెము చెప్పువాఁడు.

ఉ. క్రూరుఁడు లోభియున్ శఠుఁడుఁ గొండియుఁడున్ జడుఁడున్ గృతఘ్నుఁడున్, నేరని వాఁడు బొంకరియు నిందకు నోర్చునతండుఁ బందయున్, ధీరత లేమి దుర్నయ మతివ్యసనత్వముఁ గల్గువారలుం, జేరువ నున్కి భూపతికిఁ జెట్ట యొనర్చు నరేశ్వరోత్తమా. భార. శాం. ౩. ౮౬౭.

సీ. కొండెకాఁ డనఁగను గొండెగీఁ డనఁగను గొండియుఁ డనఁ బిశునుండు వెలయు. ఆం. భా. ౩. ౧౩. ప్రబంధ. ౬౭౩.

కొండీ. వి. కొక్కెము. (బ్రా.)

కొండీఁడు. విణ. (కొండెము+ఈఁడు-క. కొండెగ. త. కొండుణి.) కొండెము చెప్పువాఁడు.

సీ. కొండీని నాలుక రెండుగాఁ జీరెడునలఖగంబులఁ జూడు మవనినాథ. మార్క. ౨. ౯౫.

గీ. అనృతవాదుల కొండీల యన్యమంది, రాన్నభోక్తల మర్యాద నడఁచువారి, విశ్వసించినచోఁ ద్రుంచివేయునట్టి, ఖలుల జిహ్వాలు గోతురు కాలభటులు. శేష. ౩. ౩౩.

ద్వి. వికలుండు గొండీఁడు వెదకిన నైన, నొకఁడు మందునకైన నూరిలో లేఁడు. బస. పు. ౧. ౫౮౯ పం.

కొండుక=కొండొక. (చూ. కొంచెము.)

విణ. (చిన్న; చిన్నవాఁడు.)

వ. ... అర్జునుకొండుకనాఁటిపరాక్రమగుణసంపదలు వైశంపాయనుండు జనమేజయునకుం జెప్పె... భార. ఆది. ౫. ౨౫౯.

వ. ... చిత్రాంగదుండు బాల్యంబున గంధర్వనిహ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తుండయిన వానికిం గొండుకవాని విచిత్రవీర్య రాజ్యాభిషిక్తుం జేసి ... భార. ఆది. ౪. ౧౧౩.

ఆ. ... వారిలోఁ, బరశురాముఁ డాదిపురుషమూర్తి, దండితాహితుండు గొండుక యయ్యును, దద్ద గుణములందుఁ బెద్ద యయ్యె. భార. ఆది. ౩. ౬౦.

కొండె(డియ). వి. స్త్రీ పురుషులు తలయొక్క పురోభాగమున వేసికొనెడుసిగ, ముందుసిగ.

చ. ... కొం, డెలపయి కమ్మ గ్రామ్యతరుణీతతి డించిన పేఁపగంపలం, దళ మగు మన్న చెంగలువదండల ... ఆము. ౧. ౬౫.

గీ. కురులు సవరించి విరులతోఁ గొండెఁ గట్టి, మేలుచందురకావిరుమాలు చుట్టి, సరిగెజిగివల్వ మేన మెచ్చంగఁ దాల్చి, మెఱయుభూషల నొడలిపై మెఱయఁజేసి. వేం. మా. ౪. ౨౪౫.

సీ. చందురులో నున్నకందుఁ దా మఱఁగించు తేవఁ జెందలలకొండియలు చెలఁగ. విప్ర. ౧. ౬౭.

గీ. కేశబంధవిశేషాఖ్య గేరుఁ గ్రొమ్ము,డి యన వెద యన నూనెముడి యనఁ గొండె, యనఁగఁ గీల్గం టనఁగఁ జొల్లె మనఁగ నభవ. ఆం. భా. ౨. ౧౪౫. రా. వి. ౧. ౬౨.

కొండెఁడు. విణ. (కొండెము+వాఁడు) కొండెము చెప్పువాఁడు, చాడీ చెప్పువాఁడు.

క. ధరఁ గాఁపు కొండెఁ డైనను, గరణాలకు బ్రతుకు లేదు గదరా సుమతీ. సు శ. ౭౫. వేమన. ౩. ౧౪౯.

కొండెకత్తె(త్తియ). విణ. (కొండెము + కత్తె) చాడీలు చెప్పునది. (ఆఁడువి-శ. ర.)

కొండెకా(గా)ఁడు. విణ (కొండెము+కాఁడు) చాడీలమారి, కొండెములు చెప్పువాఁడు.

సీ. కుమతియుఁ జొట్టంబుఁ గొండెకాఁడు ప్రియుండు కరుణావిహీనుండు కార్యదక్షుఁ,డు ... రామలిం. ౧౧.

ఆ. కొండెగాఁడు చావఁ గొంపదనుకఁ బోవ, వంతు కింతె గాని వగపు లేదు, కొంకనక్క చావ గొఱ్ఱె లేమిటి కేడ్చు... వేమన. ౨. ౫౭. ఆం. భా. ౩. ౧౩.

కొండెగీఁడు. విణ. (√కొండెము-క.కొండెగ.) కొండెము చెప్పువాఁడు.

సీ. కొండెకాఁ డనఁగను గొండెగీఁ డనఁగను గొండియుఁ డనఁ బిసునుండు వెలయు. ఆం. భా. ౩. ౧౩.

కొండె(డియ)ము. వి. (క.కొండె.త.కొండియమ్) చాడీ, ఇతరులపై లేనిపోని నేరములు చెప్పుట, పైశున్యము.

సీ. ... గురుజనంబుల,నిందించు టాగమనిందశవీయవిక్రయవిధి తద్వ్యలేఖనము గొండి,యము ...గీ...ఆర్యకోటి, నిరయహేతువులుగఁ జెప్పు నృపవరేణ్యా. భార. ఆను. ౨. ౬౧.

గీ. విను మరక్షితమంత్రంబు విరిసిపోవుఁ, గొండియంబున సఖ్యంబు గ్రుంగిపోవు. నా. పంచ. ౧. ౧౪౪.

సీ వినఁగోరఁ డొకనాఁడు వీనుల కింపుగాఁ గొలుమవారలమీఁదికొండెములను. మొ.రా.బాల. ౨౧.

సీ. అత్తమామల కెదురాడుదుశ్చారిణి వావివర్తన లేనివాడవదినె, కొండేలఁ గొంపలు గూల్చు పాతకురాలు బలి భిక్ష మిడనినిర్భాగ్యురాలు. శ్రీరం. మా. ౫. ౩౪.

ఉ. ఓనృప నాఁడుఁ జూడ నలయుగ్మలి నీసుతు నిన్ మనోహరా, నూనవిలాసుఁ జూచి నిలుపోపక పట్టిన లోను గామి నెం,తే నెగులాని వానిఁ బొలియింపఁగ మాయలు పన్నె నిట్లు కొం, డేనను ధర్మరాజులను నిక్కముగా మిముఁ జెప్ప నేటికిన్. సారంగ. ౨. ౨౪౬.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కొండెపుఁగొఱవి=కొండెములమారి.

ద్వి. మిండతల్కత్తికి మిగిలినగొంట్లు,కొండెపుఁ గొఱవులు... పండితా. పురా. ౧౧౬ పా.

కొండెపుఁదపసి=(కొండెములు చెప్పుముని)నారదుఁడు.

సీ. చలిగొండవెలిగట్టుచాయల గిలుబాడి కొండెంపుఁదపసిఁ గైకొనక చెలఁగి. గీ ... పాఁపరాయఁడు నెగడె నీప్రాంతమందు. చిత్రభా. ౫. ౧౦.

జ: కొండియుఁడు, కొండీఁడు, కొండెఁడు, కొండెకత్తె,కొండెకాఁడు, కొండెగీఁడు, కొండేలమారి.

కొండెవల. వి.చేఁపలు పట్టుటకు ఒక్కఁడే వేసెడు వల. (శ. ర.)

కొండేలమారి. విణ. (√కొండెము.)చాడీగొట్టు.

సీ. కడకుఁ బోయిన నొక్కకడఁ బరుండఁగ రాదు మఱఁదలు కొండేలమారిబసివి. అహ. ౩. ౪౩.

కొండొక=కొండిక, కొండుక. విణ. (చూ. కొంచెము-సం. కుణకః.)౧. చిన్నవాఁడు; చిన్నది.

క. అకటకట యుత్తరుఁడు కొం,డొక కాంభోజుండునుం గడున్ బాలుఁడు... భార. స్త్రీ. ౨. ౭౪.

సీ. ఇవ్విధంబునఁ గాంచి హృదయేశుమన్ననఁ బెనుచుచు నుండ నబ్బిసరుహాక్షి, కొండొకసవతియు గురుతరధర్మరక్షణశీలత న్ననుగుణవిధేయ. రాఘవ. ౪. ౮౪.

౨. కొంచెము, అల్పము.

క. ద్యూతజ్ఞులదెసఁ గొండొక, ప్రీతియుఁ గలదు ,..భార. విరా. ౧. ౨౦౮.

వ. ... కొండొకయు నుపేక్ష లేక ... భార. విరా. ౩. ౭౮.

క. దండిని బ్రహ్మాండంబులు,చెండులక్రియఁ బట్టి యెగురఁ జిమ్మెడుహరికిన్, గొండఁ బెకలించి యెత్తుట,కొండొకపని గాక యొక్కకొండా తలఁపన్. భాగ. ౧౦ పూ. ౯౧౪.

౩. పొట్టి, హ్రస్వము.

గీ. బాలుఁ డొక్కండు కొండొకకోల సేతఁ,బట్టుకొని ... భార. ఆది. ౬. ౨౬౦.

ఉ. కొండొకవాలమున్ గుఱుచకొమ్ములు నన్నువలైనవీనులున్ ...క్రాలఁగాఁ, దొండము లేని భద్రకరితో నెనయైనవనీవరాహమున్.విక్ర. ౩. ౮౫.

క్రి. విణ=ఒండొక^{౨}. ౧. ఇంచుక, కొంచెము.

క. ద్యూతక్రీడకుఁ గొండొక, నేతుం గపటమున నొవ్వనిజనంబులు నా,చేతిధన మెల్లఁ గొని పరి,భూతి యొనర్చిన విరక్తి పుట్టి వెడలితిన్. భార. విరా. ౧. ౧౯౬.

వ. కౌంతేయాగ్రజుఁడు గురుబలంబు గనుంగొని కొండొక విన్ననై వివ్వచ్చు నాలోకించి... భార. భీష్మ. ౧. ౧౨౪.

౨. కొంచెముసేపు; కొంచెముదూరము.

వ. ...తొలంగఁద్రోవ రానిలేమికి నొండొకయుపాయంబు మదిం దోఁపమికిం గొండొక చింతించి...విక్ర. ౨. ౧౭౭.

వ. ఏనును భక్తిమయుం బగుసాష్టాంగదండప్రణామం బాచరించి కొండొక దొలంగి... భార. విరా. ౧. ౧౩.

కొండొకనవ్వు=చిఱునవ్వు, మందహాసము.

గీ. అనినఁ గొండొకన వ్వొలయంగఁ జూచి,యింద్రనందనుఁ డాతని కిట్టులనియె, నేను గలుగంగ నీ కేమి...భార.విరా. ౫. ౧౧౪.

కొండ్ర. వి. ఒకసారి చాలు చుట్టినకొలఁది గలపొలము, చుట్టుదున్నినచాలునడిమినేల; పొలము.

క. కురియు నెల మూఁడువానలు,సురభులు చన్నవిసి పితుకు సుకృతముజరుగున్,ధరఁ గొండ్రవేలు పండును, బరఁగుం బురుషాయుషంబు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ప్రజలకు నెల్లన్. కాశీ. ౪. ౨౯౯.

గీ. వఱపుదోసంబు వాయంగ వాన గురియుఁ, గొండ్రలం బండు నారంభకోటు లెల్ల. భీమ. ౩. ౧౪౨. రా. వి. ౫. ౭౨. ఆం. భా. ౨. ౨౩౩.

ఒకకొండ్రయెత్తు=ఒకచాలుదున్ను.

సీ. ఓర్చునాఁగలి గూర్చి యొకకొండ్రయెత్తిన ఫణిరాజుతలగుట్టు బయలుపడ దె.కకు.౧.౧౨౯.

జ: కొండ్రకైదువు.

కొండ్రకైదువు. వి.(కొండ్ర+కైదువు)హలము, నాఁగలి.

గీ. కొండ్రకైదువుబల్లిదుకూర్మితోడు. రా.వి. ౧. ౮౧. (శ. ర. పా.)

కొంత. స. (చూ. కొంచెము- కొంచెము + అంత) ఇంచుకంత.

క. కాంతేయులబారిం బడ, నింతియ సిరిచాలు రాజ్య మెల్లను దారై, పొంత ననుఁ బెట్టుకొని యొక, కొంత యొసఁగి రేని సట్టికూ డేమిటికిన్. భార. శల్య. ౨. ౧౩.

గీ. క్రూరబుద్ధియై తొడఁగినఁ గొంత కొంత, విని యు వినమి ... దశకు. ౧౧. ౧౩౬.

వ. అమ్మంత్రిమాటను గొంత గాఁ బ్రసంగించి యిట్లనియె. దశకు. ౧౧. ౭౭.

కొంతము. వి. (సం. కుంతః. ప్రా. కొంతో. క. కొంత. త. కుందం.) ఈఁటె, బల్లెము.

క. ఎంత జితేంద్రియు లైనను, నెంత సదాచారులైన నేకాంతమునం, గాంతలసంగతి నుండినఁ, గంతునికొంతాలపాలు గా కుండుదురే. విక్ర. ౩. ౬౦.

క. గొంతాన నొకఁడు బెబ్బులిఁ, గొంతానం జిదిమి మెచ్చికొనఁ జేసినచో ... శుక. ౧. ౧౮౨. కు.సం.౧౧.౬౯౬.

కొంతపుమొగ్గరము = కుంతాకారముగా నుండు వ్యూహము.

సీ. పాలుపొందఁగా జెల్లు పూఁచినవిధమున మును కొని కొంతంపుమొగ్గరంబు. కు. సం. ౧౧. ౬౬౦.

విరికొంతపువేల్పు=పుష్పాయుధుఁడు,మన్మథుఁడు.

క. అంతట నొకనాఁ డింతులు, సంతసమునఁ గొల్వఁ బైఁడిజగ్గి లెపైఁ జే, మంతులమాడువులో విరి, కొంతపువే ల్పనఁగ రాజు కొలువున్నయెడన్. యయా. ౫ ౪౫.

కొందఱు. స. బ. (చూ.కొంచెము- 'కొంత' శబ్దమునకు మహన్మహత్యర్థకరూపము) కొంతసంఖ్య గలవారు.

మ. మును నీవెన్నితి విక్రమాఢ్యు లని మమ్ముం గొందఱన్ ...భార. ద్రో. ౨. ౨౯౪.

చ. ... చిట్టకంపుఁ ద్రాగుడు గని సన్నల న్నగిరి కొందఱు పాంథుఁ బ్రపాప్రపాలికల్. ఆము. ౨. ౫౯.

గీ. అందఱందఱు కొందఱు ముందఱ యన...శకటరేఫంబు లుడురాజ శకలనాళి. సర్వలక్షణసారసంగ్రహము.

కొందలపడు. అ. క్రి. (కొందలము+పడు) ౧. కలఁతపడు, సంక్షోభించు.

(సైంధవునిమాటలు) క. పెదవులు దడుపుచుఁ గాళ్లన్, గుదివడ పడఁకుచు మనంబు గొందలపడఁగా, నిది యేటిమాట లాడెదఁ, దుదిఁ బార్థుఁడు గానకుండఁ దొలఁగన వలయున్. భార. ద్రో. ౨. ౨౯౨.

చ. నలువురు గుప్పుగుప్పునను నాలుగుమూలలనుండి దూఁకి వ్రచ్చలవిడిఁ బాఱసాగినను సాహస మొప్పఁగఁ దద్విభుండు గొం,దలపడి చూచి వీ రెవరు దాఁచక చెప్పుము చెప్పకున్న నగ్గలమున ని న్వధింతు నని కత్తిని దా నొఱదూసి పల్కినన్. హంస. ౩. ౧౧౦.

౨. దుఃఖించు, శోకించు.

చ. అలఘుఁడు వాలి రామవసుధాధిపుఘోరశరీ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ముఖంబుచే, నిలిగినవేఁడిమాట విని యెంతయు నుల్లము జల్లనంగఁ గొం,దలపడి తార యంగదుఁడుఁ దాను మహీస్థలి వ్రాలి...భా. రా. కిష్కిం. ౨౬౬.

క. అందులకుఁ జాల భయపడి, యందఱు మడుగులకు వ్రాలి యతిదీనతతోఁ, గొందలపడ నపుడాతని, డెందము గైకొనియె నక్కటికపుం బెంపున్. విజ. వి. ౨. ౫౮.

కొందలపఱుచు. స. క్రి. (√ కొందలపడు) కలఁత పెట్టు.

క ...విభుం డమానుషతేజోధనుఁ డగుసహదేవుఁ గనుం,గొని యిట్లను వగలు మిగిలి కొందలపఱుపన్. భార. విరా. ౧. ౯౮.

కొందలపాటు. వి. (√కొందలపడు.) కలఁత, సంక్షోభము.

సీ. అందంద కదిరెడుకొందలపాటు చేఁ దలఁకుచు నునికికి నిలుకడయును. భార. విరా. ౨. ౩౧౫.

చ. ముదిపాలదిండిచేటు తమమూఁకల కొందలపాటు వేల్పుమ,న్నెదొరలగెల్పునీటు గని...ఉ. రా. ౪. ౩౦౬.

కొందలపెట్టు. స. క్రి. (కొందలము + పెట్టు.) ౧. కలఁత నొందించు, కలవరపెట్టు.

సీ. రాజ్యాంగములయందు రమణ మమత్వంబు ప్రబలమై పాటునఁ బడఁగ నీక, డెందంబు నెవ్వగఁ గొందలపెట్టెడు నకట ... మార్క. ౬. ౨౨.

క. మీవెంట వత్తునే నై, రావణనాగంబు నెక్కి రయ మొప్పంగా, దేవగణంబులతోడను, గోవిందునిమంద లెల్లఁ గొందలపెట్టన్. భాగ. ౧౦ పూ. ౯౦౩.

౨. బాధపెట్టు.

చ...నీవలన వరంబు లిట్లు గని వాలినదైత్యుఁడు మమ్ము నింక నే,కొలఁదుల నైఁచునే కరము కొందలపెట్టక యెట్లుఁ గావునం, దలఁపు మొకింత శాత్రవవధనంబువిధంబు త్రిలోకనాయకా. హరి. పూ. ౪. ౨౨.

కొందలము. వి. (త. కొందళం.) ౧. క్షోభము, కలఁత.

మ. కలఁగెం దోయధిసప్తకంబు గిరివర్గం బెల్ల నూటాడె సం, చలతం బొందె వసుంధరావలయ మాశాచక్ర మల్లాడెఁ గొం,దల మందెం ద్రిదశేంద్రపట్టనము పాతాళంబు ఘూర్ణిల్లె ... భార. విరా. ౪. ౧౮౨.

ఉ. ఎందును నెవ్వ్యసం బడనియెంతయుఁ గష్టముపాటు వచ్చినం, గొందల మంది పాండువిభుకోడలు దవ్వుల నున్ననన్ను గో,విందుఁడ కావు మంచుఁ బలవించుట యోఁగఁగ రానియప్పు వో, లెం దలపోయ వ్రేఁ గయి చలింపక యున్నది యెప్పుడున్ మదిన్. భార. ఉద్యో. ౨. ౧౨౯.

౨. సంతాపము, విచారము.

చ. కలఁగుచు నేయుపాయమును గానక నిన్నను నీతనూజుఁ గొం,దలమున విక్రయించు వసుధాధవుఁ డెవ్వరికైనఁ జెచ్చెరన్. హరిశ్చ. ౩. ౨౫౭.

౩. బాధ.

చ. ... తనకుఁ దోడ్పడువారలు లేక నన్ మదిం, దలఁపఁడె యత్తఱిన్ రిపువధంబున కెద్దియు తండ్రి యేను గొం,దలమునఁ బొందకుండ నని తాఁ బలుమాఱును జీర కుండునే. భార. ద్రో. ౨. ౨౪౮.

సీ. ... కొందలంబు, సలుపు నోవి యనంగఁ జను వ్యథ...ఆం. భా. ౧. ౧౫౦.

౪. సందియము, సంశయము.

క. కొందఱు గలఁ డందురు నినుఁ, గొందఱు లేఁ డందు రతఁడు గుణి గాఁ డనుచుం, గొందఱు గలఁ డని లేఁ డని, కొందల మందుదురు నిన్ను గూర్చి మహేశా. భాగ. ౭. ౨౨౫.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

జ: కొందలపడు, కొఁదలపఱుచు, కొఁదలపాటు, కొందలపెట్టు, కొందలించు.

కొందలించే=కొఁదలపడు. (√ కొఁదలము.) (కలఁతపడు.)

వ. అప్పుడు పందికదుపులవెనువెంటం దవిలి కొం దలింపం జిందఱవందఱగాఁ జేసి యేసి యట చనఁ జన...ఉ. హరి. ౪. ౨౫.

కొందాఁక. అవ్య. ద్రు. (కొంత+దాఁక) కొంతప ర్యంతము, కొఁతవఱకు.

మ. కులకాంతాకరసంగమంబు మఱియుం గొం దాఁక నాకాంక్షసే,యులలాటాక్షుని ... ప రాహ. ౬. ౨౮.

కొందు. స. క్రి. (త. కొందు=పొడుచు) పొడుచు. ('నజ్జుగా నఱకు,నలినలిగాఁ గొట్టు' శ.ర, బ్రా.)

గీ. మోదమున నైదుతూపులపాదుసాహి, తమ్మిదో దుమ్మిఁ గొంది డెందమ్ము గ్రుమ్మి, క్రమ్మకొని దొమ్మి సేసిన సొమ్మసిల్లి, యమ్మహామహుఁ డి ట్లను నెమ్మనమున. ఉ. రా. ౮. ౪౫౬.

కొంప. వి. లొంప, అల్పగృహము, బీదయిల్లు; ఇల్లు.

సీ. ... అల్పగృహము, కొంప లొం పనఁ దగు... ఆం. భా. ౨. ౧౪.

సీ. అరిభయంకరలంక యం బేదకొంపయే కోపిం చుకొనిపోయి కొఱవిఁ జూఁడ. రామా. ౮, ౮.

శా. కొంపం బోరుదయించి రావు గద నాకుం జెప్పవమా నీకథల్. వేం. పంచ. ౪. ౪౨౫.

(వ్యవ.) ఇంతపని చేయుటకు నీకొం పేమి మునిఁ గినది. వాఁడు దానికొంప తీసినాఁడు.

జ: కొంపచెఱుపు.

కొంపచెఱుపు. విణ. (√కొంప)-కొంప చెఱుచు వాఁడు-పలుగాకి, దుష్టుఁడు.

గీ. కొంటె కసుమాలమును దూబ కొంపచెఱుపు. హంస. ౫. ౧౧౩.

కొకిబికి. విణ. వికృత మైనది.

సీ. కొకిబికివేసంపుగూనిమూఁపులమీఁద మూఁడు పంగలయూఁటె మోపినాఁడు. మనుచ. ౪. ౮౩.

వ. ... కొకిబికిమొకంబునఁ జికిబికినెండ్రుకలు జుంజుఱుఁగొప్పునం జెదరి యుప్పరం బెగ య...విప్ర. ౪. ౨౪. జాహ్నవీ. పీఠి. ౨౦.

కొకిబికికాలు=తప్పటడుగు, తప్పనాట్యము.

క. తకిట తకతక యటం చని, యొకజతి యేడక్ష రాల నున్నది యది యా,దికి సరిపడ నటి యింపుము, గొకిబికిగా లైన బిరుదు గొనుమా వెన్కన్. పార్వ. ౫. ౧౯౯.

కొక్కరాయి. వి. (త. కొక్కు) బలాక, కొక్కెర.

సీ. పొటిపిట్ట యుల్లంకి పొన్నంగి తీతువు గున్నం గి యేట్రింత కొక్కరాయి. ప్రబంధ. ౨౩౪.

సీ. ... బలాక కొక్కెర యనంగఁ, గొక్కరాయి యనఁ బెంపెక్కు ను...ఆం. భా. ౨. ౯౪.

కొక్కరించే. స. క్రి. (క. కొక్కరిసు=౧. పరిహా సముచేయు. ౨. బెదరించు.) ౧. (కోఁతులు)వెక్కి రించు; వెక్కిరించు.

(వానరవర్ణనము.) ద్వి. కొనచెవుల్ ఊక్కించి కొక్కరించుచును...రం.రా.సుం. ౨౮౪పా. ౫పం.

(నటవర్ణనము) ద్వి. మోఁకాళ్లు దొడలును ముడివ ర్చుకొనుచుఁ, గూఁకటి గిలుపుచుఁ గొక్కరిం చుచును. పండితా. పర్వ. ౩౮౧ పా.

౨. బెదరించు, జడిపించు.

చ. మనుకులచంద్రుఁ డట్టియెడ మాతలి దెచ్చినవా సవీయకాం,చనరథ మెక్కి యెక్కిడినచా పముతోఁ బ్రతిఘాచలద్విలో,చనములతో యుగాంతయమశాసను కైవడి మించువేల్పు లన్, గనుఁగొని కొక్కరించుదశకంఠు నెదు ర్పడి పోరునయ్యెడన్. దశా. ౮. ౨. ౧౫౧.

౩. (పక్షులు) కాళ్లతో కెల్లగించు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గీ. కుప్పలై యున్న యెఱు వెల్లఁ గొక్కరించి. నా. పంచ. ౩. ౨౭౧. (శ. ర. పా.)

జ: కొక్కరింత.

కొక్కరింత. వి. (√కొక్కరించే.) కొక్కరించుట. (శ. ర.)

కొక్కి=గొగ్గి. విశే. ఎచ్చుతగ్గులు గలది.

సీ. కాంతరో నీతావికావిమో విటు వానికొక్కి దంతంబుల నొక్కఁ దగునె. హంస. ౧. ౯౧.

వి. విషమస్థితి.

చ....ఫణిపుంగవుఁ జేఁదు దలంగ మట్టి ది,క్కులు పగిలించి బ్రహ్మ నొకకొక్కికిఁ దెచ్చెద వీక్షణంబునన్. మై. ౩. ౩౬.

కొక్కిరిబిక్కిరి. వి. చీకిలిమాకిలి, వంకరటింకర.

ఉదా: వాని వ్రాఁత కొక్కిరిబిక్కిరిగా నుండును.

కొక్కిస=కొక్కెస¹. వి. మల్లబంధవిశేషము.

వ. ... కక్కి కొక్కిస డొక్కెర... ఆది యగు ముప్పదిరెండువిన్నాణంబులనాణెంబు పరీక్షించి ... హంస. ౧. ౨౦౬. ఆం. భా. ౨. ౨౦౯. ప్రబంధ. ౮౯౦.

కొక్కు¹. వి. పందికొక్కు.

సీ. ...కొక్కన గరిమిడికొక్కనంగను బందికొక్కనంగ. గీ. మూషికాభిధలగు...ఆం. భా. ౨. ౭౬. రం. రా. సుం. ౨౬౪ పొ. ౨౮ పం.

ఆ. కొక్కు తిండియాసఁ జిక్కి చచ్చినయట్లు. వేమన. ౧. ౨౦౧.

జ: కొక్కురాతు.

కొక్కు². వి. ఒకానొకయాట. (వా.)

కొక్కురో(రొ)కో=కొక్కొరోకో, కొక్కొక్కొ, కొక్కొక్కో. వి. కోడికూఁతయొక్క అనుకరణము.

గీ. అప్సరస్త్రీనికేతనాభ్యంతరములఁ, గొక్కురో కో యటంచును గోళ్ల గూసె. హర. ౮.౧౩౮.

క. ఱెక్కలు విదిల్చి లావులు, ముక్కుకొనందుప్పి మోదమునఁ గంధరముల్, మిక్కిలి దిక్కుగనుంగొనఁ, గొక్కురొకో యనుచుఁ గోళ్ల కూయం దొడఁగెన్. శుక. ౧. ౧౪౫. నైష. ౭. ౮౯.

కొక్కురాతు, కొక్కుహుజోమాదు. వి. (√కొక్కు.) మూషకవాహనుఁడు, విఘ్నేశ్వరుఁడు.

గీ. గుజ్జువేలుపు పిళ్లారి కొక్కురాతు ... అన వినాయ,కునకుఁ బేళ్లొప్పును సుగంధికుంతలేశ. ఆం. భా. ౧. ౪౩. అచ్చ. రా. బాల. ౨౧.

కొక్కెర. వి. పెద్దకొంగ, మహాబకము; బలాక.

వ. ఒక్కమహాబకంబు వచ్చె. అది పద్మభవునకుం బ్రసాదపాత్రం బగుచు నాళీజంఘుండను రాజధర్ముండు నను పేళ్లం బరఁగు. ఆకొక్కెరకు నమ్మఱ్ఱి నివాసంబై యుండు...భార. శాం. ౩. ౪౮౭.

ద్వి. కొక్కెర బెగ్గురు కొంగ రాపులుఁగు, కక్కెర యాడెలు కన్నియలేడి, వెలిచె లావుక యాదివేర్వేఱుజాతి, పులుఁగు లన్నిటిఁ బొరివుచ్చి ...ద్వి. హరిశ్చ. పూ. ౬౨౯.

సీ...బలాక కొక్కెర యనంగఁ, గొక్కరాయి యనఁ బెంపెక్కును...ఆం. భా. ౨. ౯౪.

కొక్కెస¹=కొక్కిస. వి. మల్లబంధవిశేషము.

సీ. కలియక తాలుమాలుల డింకి దొరలించి మిసిమినున్నొడలఁ గొక్కెస ఘటించి. కవివేల్పుశతకము. ౫౮. (చి. ని.) మల్లుపు. ౩. ౬౯. ప్రబంధ. ౭౮ పం.

కొక్కెస². వి. ఒకానొక చెట్టు. (శ. ర.)

కొక్కొక్కొ=కొక్కురోకో.

క...కొక్కొక్కొ యనుచుఁ గోడి కూయఁ దొడంగెన్. వరాహ. ౪. ౧౬౪.

కొక్కొరో(రొ)కో=కొక్కురోకో.

ఉ...మ్రోసెఁ గొక్కొరో,కో యని కుక్కుటస్ఫుర

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దకుంతితకంఠకఠోరనాదముల్. విక్ర. ౬. ౭౩.

సీ. కొక్కొరోకో యని కుక్కుటంబులు కూసె. కాశీ. ౩. ౨౩౫. (శ. ర. పా.)

కొక్కొకో=కొక్కురోకో.

శా. కొక్కొకో యని కుక్కుటచ్ఛటలెలుంగుల్ రెచ్చె నల్దిక్కులన్. బహు. ౩. ౯౪.

కొజ్జా. వి. (హిం. ఖోజా.) షండుఁడు, రాణివాసపుఁగాపలివాఁడు.

సీ. వీథులఁ దిరుగంగ వెసఁ దలారులు పట్టి కొజ్జాను జేసిరో...భోజరా. ౪. ౩౧౯. వేంక. మాన. ౩౧. (ఖోజ్జా. ముద్రి.)

కొటారము=కొటారు.

(కళ్లము)

క. వింటె యిటువంటి త్రిమ్మరి, పంటకొలంబునకె కాదు పాటింపఁగ వ్రాల్గంటులఁ గలదా సాబగుల, పంటకొటారంబు కళలపంజర మనఘా. ఉ. హరిశ్చ. ౪. ౭.

గీ. తోఁట చేను కొటారంబు దొడ్డి యనెడు, నాసలన్నియు నిసుమంత లయ్యె...వసు. ౨. ౧౪౯.

జ: కొటారి.

కొటారి. వి. (కొటారము+ఇ) ఉగ్రాణపువాఁడు, కోష్ఠాధికారి. (శ. ర.)

కొటారు=కొటారము, కొట్టరువు. వి. (సం. కోష్ఠాగారమ్. క. కొట్టార. త. కొట్టారమ్.) ౧. కొట్టు.

సీ. ... కొటారు. గీ. కొట్ట మని పల్కఁగాఁ దగుఁ గోష్ఠగృహము. ఆం. భా. ౨. ౧౫.

సీ. కాయధాన్యంబులకణఁజముల్ బియ్యంపుగరిసెలు దినుసులు గలకొటార్లు. హంస. ౨. ౨౬.

౨. ఉప్పు మొదలగునవి రాసులుగానుండెడుచోటు, కళ్లము.

ఉదా: ఉప్పుకొటారు, మొ.

ఉ. చూతమె డాసి పక్వతరశుక్తిపుటాంతరదృశ్యమౌక్తిక, వ్రాతము లై వెలుంగుగరువంపుఁ గొటారుల నొప్పు తామ్రపర్ణీతటమట్లు జీర్ణదళబృందసమావృతపాండురప్రసూ, నాతిమనోజ్ఞమూలముల నర్థి నెసంగుమధూకసాలముల్. మనుచ. ౩. ౮౦. వసు. ౧. ౯౪.

౩. ఆస్పదము, స్థానము.

సీ...జూదరి యెబ్బెరాసె గాతలకొటారు, మగని కంటినెరసు... చెన్న. ౨. ౨౪.

చ...ప్రాయపుం, గలిమికొటారి దే కద జగాజిగి పైఁడిపెటారి మారుచే, నలుకకటారి యంచు శకటారి నుతించు మిటారి మించఁగన్. ముకుంద. ౩. ౨౦౬.

కొటి(ట్టి)క¹. వి. (సం. కుటీ. త. కుడి). గ్రామము; పట్టనము.

గీ. పల్లె కొట్టిక కొటిక పుప్పమ్ము నాఁగ, నూరనఁగ గ్రామనామంబు లొప్పుచుండు. ఆం. సం. స్థా. ౪.

సీ. నిటలాక్షుగుడి లేనికొటిక నున్నయతండు నిల్లడఘన విూక యేఁచునతఁడు. జై. భా. ౧. ౮౬.

ద్వి. ఈకొట్టికకు విప్రుఁ డెట్లు చేరెడిని, గైకొని బ్రతుక నేగతి గల దెంక: ద్వి. హరిశ్చ. ఉ. ౫౨౭ పం.

సీ. జక్కులరాయిక్కఁ జొక్కునెక్కటియుద్దికడిఁదిముక్కొటికసోఁకుడులవెగులు. అచ్చ. రా. బాల. ౮. (ముక్కొటికసోఁకుడులు=త్రిపురాసురులు)

కొటిక². విణ. వామనుఁడు, పొట్టివాఁడు.

సీ. కుఱుచ కొట్ర కురుఁజు కొటిక కుసుని...అనఁగను వామనాఖ్య దనరు. ఆం. భా. ౨. ౧౨౩.

కొటికాఁడు=కొట్టికాఁడు. (√కొటి)

(వధ చేయుకింకరుఁడు.)

ఉ...కుమారుఁడు శౌరి నెమ్మదిన్, గట్టిగ నిల్పి నప్డు గొటికాండ్రు కృపన్ వలకాలిపిల్లవ్రేల్, ముట్టఁగఁ గోసి మంత్రివకుముందటఁ బెట్టిరి కృతప్రణాములై. జై. భా. ౮. ౪౧. (శ. ర. పా.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కొట్టకొన. వి. (√కొన) అన్నిటికి కొన. (శ. ర.)

కొట్టడి(డీ). వి. (సం. కోష్ఠః. ప్రా. కొట్ఠ. త. కొట్టడి.) సరకు లుంచెడుగది, కొట్టు.

చ. పరఁగెడురస్తకొట్టడులు భద్రముగా నొగి బీగముద్రలన్, గరిమ నొనర్చి ... హంస. ౧. ౧౧౯.

సీ. గౌళముల్ పచ్చాకు కచ్చూరములు చాల నించినకొట్టడీ ల్మించి యేఁగి. హంస. ౧. ౮౧.

కొట్టము=కొట్టాము. వి. (సం.గోష్ఠమ్.ప్రా. గొట్ఠం) ౧. గోవులు ఏనుఁగులు గుఱ్ఱములు మొదలగువానినుంచెడిసాల, పశుశాల; శాల, చావడి.

ఉ. ఏ నిఁక నేమి చెప్పిన మహీపతి బొంకుగ నెంచు నెందు రా, జానుమతంబు ధర్మమని యండ్రుగదా బుధు లైన నేమి యె,ద్దీనె నటన్నఁ గొట్టమున నేర్పడఁ గట్టు మటన్న చందమే, కానఁగ నయ్యె... సారంగ. ౨. ౨౭౬.

సీ. పాడు వైనముప్పంచఁ బొలుచునట్లుగ నేనుఁగులకు గుఱ్ఱములకుఁ గొట్టములును. భార. ఉద్యో. ౧. ౯౩.

గీ. ... తగు శాల కొట్ట మంచనఁగ నభవ. ఆం.భా. ౨. ౧౩.

గీ. ముమ్మర మ్మైనయారివేరమ్ము మదికిఁ, బుట్టి యతఁడేఁగెఁ దలవరికొట్టమునకు. నైజ. ౪. ౬౬.

౨. కొట్టు, సరకు లుంచెడిగది.

గీ. కొట్ట మని పల్కఁగాఁ దగుఁ గోష్ఠగృహము. ఆం. భా. ౨. ౧౫.

కొట్టరువు=కొటారు. వి.ధాన్యాదు లుంచెడికొట్టు.

ద్వి. బోరన మ్రోయుచప్పుడు వినఁబడఁగ, సౌరాష్ట్రనాథుఁ డాశ్చర్యం బెలర్పఁ, దివిరి కొట్టరువుగాదియ ప్రచ్చికొనుచు, భువిఁ బ్రతిష్ఠండయ్యె... బస. పు. ౬. ౬౭౧ పం.

ద్వి. ... సోమేశుఁ డాదినముతొల్నాడు, మడఁపులేఖయు నందిపడగయుఁ గొనుచుఁ, బడిహారిక్రియఁ బట్టపగలె యేతెంచి, కొట్టరువునఁ బళ్లు గొల్పించుచుండ.బస.పు. ౬. ౬౪౭ పం.

కొట్టాము=కొట్టము.

(పసుశాల)

క. సానులకు గబ్బిబెబ్బులి, పూని కనుంగొనిన వాఁడు పోనీఁడు గదే, హాని యొనరించు హాలత, కూన సరగఁ బాఱిపొమ్ము కొట్టామునకున్. చంద్ర. వి. ౨. ౬౪.

కొట్టి(టి)=కోటి^{2}. (చూ. కొట్టికాఁడు, కొటికాఁడు.)

జ: కొటికాఁడు, కొట్టికత్తె, కొట్టికాఁడు.

కొట్టికత్తె. వి. (√ కొట్టి) పరిచారిక, సేవకురాలు.

వ...గుత్తులమొడచిగుళ్లు వలపంత వేఁడిమిం బొరలుకాంతలయిగురుఁబాన్పులకుఁ గొట్టికత్తెలు పుడికినన్...పూచినయశోకభూజాతపోతంబులును... కేయూర. ౪. ౫౦.

కొట్టికాఁడు=కొటికాఁడు. వి. (√ కొట్టి) వేగులవాఁడు, చారుఁడు.

క. హరిణాజినోత్తరీయుఁడు, నిరాయుధుఁడు నగుచు నతని నెల వగునడవిన్, జొరఁ గొట్టికాండ్రు డెక్కెముఁ, బరికించి యెఱింగి కలయఁబడి కూఁత లిడన్. అను. ౩. ౨౬. ('కోటికాఁడు' పాఠాంతరమని శ. ర.)

వ...మృగములు నెలువడుటకు హరిచ్ఛదచ్ఛటావృతశిరఃకటిధనుష్కోటులై కొట్టికానిం జూపెట్టుకొని యెదురుమాటలు గాకుండ నుండి... మనుచ. ౪. ౩౭.

కొట్టించు. స. క్రి. (√కొట్టు[1]) కొట్టఁజేయు.

(పడఁగొట్టించు.)

సీ. నట్టింట దేవళ్ల పెట్టెఁ బెట్టినతిన్నెఁ గొట్టించి నెసఁ బందిగూఁడు చేసె. శుక. ౩. ౫౦.

(మ్రోఁగింపఁజేయు)

వ...పణవమృదంగదుందుభిప్రముఖతూర్యంబులు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గొట్టించియుఁ గావళులు పట్టించియు...మనుచ. ౪. ౩౭.

కొట్టివేయు. స. క్రి. (√కొట్టు¹) ౧. పడఁగొట్టు, కూల్చు.

క. దళవాయితోడఁ గోటకు, వెలుపటియిల్లిల్లు గొట్టివేయించి పిరం,గులు లగ్గంబులమీఁద,న్నిలిపింపఁగఁ బనిచి నిగుడు నెవ్వగతోడన్. కుచల. ౩. ౩.

౨. తగ్గించు, తీసివేయు.

(వ్యవ) వడ్డి కొట్టివేసి నాయొద్దనుండి మూలధనము మాత్రమే పుచ్చుకొన్నాఁడు.

౩. (గణిత) వ్యవకలనము చేయు.

ఉదా: ఎనిమిదిలోనుండి మూఁడు కొట్టివేయఁగా అయిదు మిగులును.

౪. అననుకూలముగా పరిష్కరించు.

ఉదా: వ్యాజ్యము కొట్టివేసినాఁడు.

కొట్టు¹. స. క్రి. (త. కొట్టు) ౧. తాడించు, ప్రహరించు.

క. జననాథ యేమి చెప్పఁదుఁ,గనలుచు నవ్వగ్గుతపసి కటము లదరఁగాఁ, దనచేతి నాగబెత్తముఁ, గొని పసరముఁ గొట్టినట్టు గొట్టె నదయుఁడై. మనుచ. ౪. ౯౫.

వ. ...సముల్లోలకల్లోలహల్లీసకప్రభూతఝుంఝూనిలంబులు చఱచి కొట్టినం గూలువారును ... వరాహ. ౭. ౫౮.

(క) చఱచు.

చ. పాలమరు లందుఁ గూఁత లిడ భూసురు లన్నదివార్చి వార్చి మ్రాఁకులతుద లెక్కి చప్పటులు గొట్టి యదల్పఁగ...ఆము. ౩. ౨౨.

(చ)-కొట్టి-వాయించు, మ్రోఁగించు.

ఉదా: డంకాకొట్టు, డప్పుకొట్టు, జేగంటకొట్టు.

౨. (కొట్టి) చంపు.

ఉ. ...దైత్యుల నూఁచముట్టుగాఁ, గొట్టిన శౌర్యధుర్యునకుఁ గోసలరాజతనూజనెయ్యపుం, బట్టికి రామభద్రునకుఁ శ్రైపయిఁ జేకుఱుఁగాక భద్రముల్. జై. భా. ౬. ౫౫.

గీ. ... హాయి యనుచు, నిందిరను గూడియుంటివీ వింటికన్న, గుడి పదిల మంచు యవనులఁ గొట్టవయ్య. సిం. నార. ౨.

౩. కూల్చు, పాడుచేయు.

గీ. ...చుట్టు,ముట్టి బెట్టుగఁ దురకలపట్టనములు, గొట్టి సాధించ వలయు గగ్గోలుపడఁగ. కృష్ణ. ౨. ౮౬.

౪. వెళ్లఁగొట్టు, పోఁద్రోలు.

క. పెట్టితిరి చిచ్చు గృహమునఁ, బట్టితిరి తదీయభార్యఁ బాడడవులకుం, గొట్టితిరి వారు మనుపఁగ, నెట్టన భరియింప వశమె యీప్రాణములన్. భాగ. ౧. ౩౧౨.

గీ. ఇటుల నయ్యంబ మనసులో నీసుఁ బెట్టి, యాఁకలిని గట్టి దప్పుల నవలఁ దట్టి, నిద్దురను గొట్టి వైరాగ్యనియతిఁ బట్టి, యుగ్రతపమును జేయుచు నుండె నచట. పార్వ. ౪. ౪౨.

౫. పగులఁగొట్టు, బ్రద్దలుగొట్టు.

సీ. నీళ్లు వెల్లువగట్టి నికటాగ్రహారధరాసురుల్నాళికేరములు గొట్ట. శుక. ౩. ౪౪౨.

౬. కోతికివేయు.

చ ... అవ్వని నేమతి నిద్రవోవఁగా, నెలుకలు గొట్టె నేమొ సిగలు...కకు. ౫. ౧౭.

(వ్యవ) పుస్తకము లన్నియు చెదలు కొట్టినవి. చిమ్మట చీర కొట్టివేసినది.

౭. చేయు, కావించు.

మ. భరమై తోఁచుకుటుంబరక్షణకుఁ గాఁ బ్రాస్తాలి చింతన్ నిరం,తరతాళీదళసంపుటప్రకరకాంతారంబునం దర్థపున్, దెరువాటుల్ దెగి కొట్టి తజ్జ్ఞపరిషద్విజ్ఞాతచార్యక్రియా, నిరసుండై కొఱంతంబనున్ గుకవి పృథ్వీశ్వరున్ మీపక్షితిన్. మనుచ. ౧. ౮.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉ. ...వనిన్ దెరువాటులు గొట్టి కొట్టి మే, న్వెం
చి విరక్తి దాసరివి నిన్నుఁ గదా యయినాఁడ
వు...ఆము. ౬. ౪౦.

౮. ఛేదించు.

ఉదా: పూలతోను కాయలతోను ఉన్న చెట్టు కొట్టఁగూడదు.

౯. ఇది ప్రేరణార్థమందు 'చేయు' ధాతువువలె కొన్నితుమున్నర్థకముల కనుప్రయుక్తమగును.

ఉదా: చెడఁగొట్టు, పోఁగొట్టు, చెదరఁగొట్టు, విడఁగొట్టు, మొ.

౧౦. అనుకరణశబ్దముల కనుప్రయుక్తమై 'ఉచ్చరించు, అను, పలుకు' అనెడియర్థము నిచ్చును.

(చూ. రాకొట్టు, చీకొట్టు, కిలకొట్టు, కిచకొట్టు, బుసకొట్టు, ఊఁకొట్టు, మొ.)

౧౧. ఆడు, తిట్టు.

ద్వి. ఈసాన్నలాపుని యిటు గాలకుండఁ, జేసిన
వాఁడె పో శివయోగివర్యుఁ,డనుచు వీతెఁడిగొ
ట్టులందఱుఁ గొట్ట, వినుచుండె రామయ్య వి
న్నఁదనమున. ప్రభు. ౩.౮౩ పా. ౨ పం.
(చూ. పద్యప్రభు. ౩. ౪౧ పా.)

అ. క్రి. ౧. తగులు, తాఁకు.

తరల. అరిగి తత్కపటంపుధేనువు నల్లనల్లన మళ్ల
లోఁ, దిరుగుచున్ వడి గాలి గొట్టినఁ ద్రెళ్లు
చున్ మఱి లేచుచున్. వరాహ. ౧౦. ౩౮.

(వ్యవ) వానికి వడ గొట్టినది, ఎండ కొట్టినది, బిడ్డకు సందు కొట్టినది, మొ.

౨. ఎక్కువగా కలుగు.

సీ. ... పార్థివేంద్ర, యాఁకలి గొట్టి నే నడిగిన
యన్నంబుఁ బెట్టింపుము ... దశా. ౬. ౭౧.

వి. ౧. దెబ్బ, ప్రహారము; తాఁకుట.

గీ. ఇట్లు కొట్టినకొట్టున నెఱ్ఱవాఱె, పుష్పకోమలధవ
ళకపోలతలము, కరుణ పుట్టించె రాహువు గ
ఱచి విడువఁ, దొరఁగు నెత్తురుతోడి చందురునిప
గిది. వరాహ. ౨. ౧౩౫.

గీ. కలికిచందోయి నెదిరెడికలన నేమొ, గంధగజ
కుంభపాళికిఁ గలిగెఁ జెట్లు, కలిగె బంగారు
బొంగరమ్ములకుఁ గట్లు, కలశముల కెల్ల మును
మున్నె గలిగెఁ గొట్లు. ఇందు. ౨. ౧౮౯.

చ. మిడిమిడియెండ కొట్టునను మేనులు పెట్లుచు
నుండ నేలపై, నడుగుల దుమ్ము కుమ్మువలె నంటు
కొనన్...వాల్మీకి. ౨. ౯౦.

౨. దండోపాయము.

సీ. ...కొఱలు నవలఁ, జతురుపాయంబులసంజ్ఞమై
మం చీఁగి వేలు కొట్టిన నాల్గు వేలువేఱ. ఆం.
భా. ౨. ౧౯౦.

కంపుకొట్టు=వాసనవేయు.

దారులుకొట్టు=దారిదోఁపిడి చేయు.

అచ్చుకొట్టు=ముద్రించు.

సున్నముకొట్టు=వెల్లవేయు.

డాబులుకొట్టు=బడాయులుకొట్టు, బడాయిమాటలాడు.

ఈఁతకొట్టు=ఈఁదు.

ఊరుకొట్టు=ఊరు దోఁచుకొను.

వానినోటిలో మన్ను గొట్టినాఁడు=వానిజీవికకు భంగము కలిగించినాఁడు.

కొట్టినపిండి=బాగుగఁ దెలిసినది, అతిపరిచితమైనది.

ఉ. కోమలి నాకు నెట్టియెడఁ గొట్టినపిండి సమస్త
లోకముల్, నీమది కింపులైనయవి నిర్భరశ
క్తిని దే సమర్థుఁడన్. కళా. ౬. ౩౬.

ఉదా: రామాయణము వానికి కొట్టినపిండి.

జ: కొట్టించు, కొట్టివేయు, కొట్టుకొను, కొట్టుపడు, కొట్టుమిట్టాడు, కొట్టుమిట్టిపడు, కొట్టులాట, కొట్టులాడు, కొట్లమారి.

కొట్టు^{2}. వి. (సం. కోష్ఠః) సామగ్రులుంచెడుగది.

సీ. కొట్లు బేహారులగొనబుటంగడులంద తఱచు
గానొందెడు ముత్తులుపులంద. అచ్చ. రా. బా
ల. ౪౭.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కొట్టు^{3}. వి. ఒకానొక చెట్టు.

వ...కొడిసెల నొడిసెల నందుగుల నిందుగులఁ గలుగొట్లఁ గొట్ల...పి. శకుం. ౨. ౧౪.

కొట్టుకొను. అ. క్రి. (√కొట్టు^{1}) ౧. సంచలించు, కదలు.

(వ్యవ) గాలిలో బట్ట కొట్టుకొనుచున్నది.

౨. ఆందోళించు, డోలాయమానమగు.

(వ్యవ) కొడుకు కే మగునో యని వానిప్రాణాలు కొట్టుకొనుచున్నవి.

౩. శ్రమపడి పనిచేయు.

(వ్యవ) నీ వెంత కొట్టుకొనినను ఇంతకంటె నెక్కువ ధనము రాదు. కొట్టుకొని కొట్టుకొని వచ్చినాఁడు గనుక పండుకొనినవెంటనే వానికి నిద్ర పట్టినది.

౪. బాధపడు.

(వ్యవ) వంట కొంచె మాలస్య మైనయెడల పిల్లలు ఆఁకలిచే కొట్టుకొందురు.

సా: బుఱ్ఱ కొట్టుకొనిపోవుచుండఁగా పోఁగులకేడ్చినట్లు.

(వాడుకలోని విశేషప్రయోగములు.)

వాఁడు వాకిటఁ గొట్టుకొనుచున్నాఁడు కొంచెము బిచ్చమువేసి పంపుము. వారును వీరును కొట్టుకొనుచున్నారు. ఉప్పెనచే ఊళ్లు కొట్టుకొనిపోయినవి. పేలపిండి గాలికి కొట్టుకొనిపోవుచున్నది. ప్రవాహములోఁబడి వాఁడు కొట్టుకొనిపోవుచున్నాఁడు.

కొట్టుప(వ)డు. అ. క్రి. (కొట్టు^{1} + పడు) ౧. దెబ్బలుపడు, తాడిత మగు.

ఉ. కూలినచోటఁ గొట్టుపడి కుందినచోట ... విష్ణుభవదూరునిఁ జేర్కొనిరేని మీఁద స, క్కాలుని యాతనావితతిఁ గానరు పూనరు దుఃఖభారముల్. భాగ. ౬. ౧౨౩.

క. కొట్టువడి యటకు మునుపే, తిట్టుంబడి యేడ్చునాదు దెసఁ గని మదిలోఁ, గట్టలుక వొడమి నాసఖు, లిట్టనిరి మునీంద్రుతోడ నెత్తినచెలుచన్. మనుచ. ౪.౭౬. వేం. పంచ.౪. ౪౭౩.

౨. బాధపడు, పీడిత మగు.

క. అట్టిమహాదారిద్ర్యము, దొట్టిన హరిశర్మ ధృతియుఁ దూలక తృష్ణం, గొట్టుపడకుండఁగాఁ దన, పట్టుపుటిల్లాలిఁ గష్టపడి పోషించెన్. హంస. ౨. ౧౫౧.

౩. వ్యయమగు. (శ. ర.)

కొట్టుమిట్టాడు. అ. క్రి. (కొట్టు^{1} + మిట్టి + ఆడు) అతిశయించు; నిరంకుశముగా మిట్టాడు, స్వేచ్ఛగా సంచరించు.

సీ ... ఆఁకలి కొట్టుమిట్టాడంగ ... భాగ. ౯. ౧౦౧.

క. రక్కసులు వేడబంబుల, మిక్కిలి నాముకొని కొట్టుమిట్టాడంగా, నక్కట యొక మెకమునకై, యిక్కానల నొంటిఁ దిరుగు టిది తగవగునే. యయా. ౨. ౫౭.

కొట్టుమిట్టిపడు = కొట్టుమిట్టాడు. అ. క్రి. ఎగిరిపడు, మిడిసిపడు.

ఉ. దిగ్గన లేచి నిబ్బరము దీటుకుచంబుల నాఁగలేక తాఁ, బగ్గకుఁ గొట్టుమిట్టిపడు పైఁటచెఱంగ లానేల జాఱఁగన్. ఉ. హరిశ్చ. ౪. ౨౬.

కొట్టులా(ట్లా)ట. వి. (√కొట్టులాడు) కలహము, జగడము.

క. నీ కేమి యాతఁ డాతఁడుఁ, బైకొని మార్కొనిన నిన్నుఁ బ్రార్థించి రటో, యీ కొట్లాటలు దీర్పఁగఁ, నాకాధిపతనయ యనుచు నారదుఁ డనియెన్. అహ. ౧. ౧౦౫.

గీ. పికిలిపిట్టలఁ గొట్లాటఁ బెట్టి చూచు. కువల. ౫. ౯.

కొట్టులా(ట్లా)డు, కొట్టాడు. అ. క్రి. (√కొట్టు^{1}) ౧. ప్రహరించుకొను; జగడమాడు, పోట్లాడు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రగడ. జలజనాళముల విశాలసరసలీలఁ గొట్టులాడి. రా. వి. ౩. ౧౨౧.

సీ. అంత కంతకు నంకురాది సకర్తృక మనుచుఁ గొట్లాడువేదాంతికులును. రా. వి. ౨. ౭౫.

గీ. చుట్టములలోన నొప్పమి పుట్టినప్పు, డడ్డపడి వారితోడఁ గొట్లాడియైన, దాని నుడుపంగఁ జూరకున్నవానిఁ గ్రూర,కర్ముఁ డని చెప్పుదురు కర్మకాండవిదులు. భార. ఉద్యో. ౩. ౨౪౨.

౨. బాధపడు.

క. కట్టా త్రికరణ మెఱుఁగఁగఁ,బుట్టినదురితముల నపుడ పాలియింపనియా,కట్టేఁడి దేహం బుడిగినఁ,గొట్టాడును బిట్టు నరకకూపంబులలోన్. భాగ. ౬. ౪౩.

కొట్టె. వి. (త. కొట్టు.) ఒకవిధ మైనగాదె.

సీ...తగుఁ గుసూలాభిధ గాదె యనంగను గరిసె యనఁగఁ. గీ. దన్విశేషసమాఖ్యలు తనరుచుండుఁ, గొట్టె కూటు పాడక కుమి బొట్ట యనఁగ...ఆం. భా. ౨. ౨౪౦.

కొట్నము. వి. (ఇది 'కట్టు' ధాతువునకు 'కట్నము' వంటిది. √ కొట్టు^{1}-క. కొట్టణ, కొట్ణ.) ౧. వడ్లుమున్నగువానియొక్క దంపు.

ద్వి... నేఁ డాదిగా మీరు గూడి, చని వీరబాహునిసదనంబునందు, వెట్టిఁ గొట్నము నీళ్లు వెలయంగఁగసవు,కట్టెలు నివి యాదిగాఁ గలపనులు, పగ లెల్లఁజేసి ... ద్వి. హరిశ్చ. ఉ. ౧౬౬౧ పం.

మ. సాలపుందస్మేరసోగలేఁదలిరు మోసుల్ పూరజం బెంతయున్,గలయం బర్వఁగఁ దావిక్రొవ్విరిఁ గడంకన్ వ్రాలుచున్ దేలుచున్, వెలసెన్ మాధవకాననేందిరలపెండ్లిం దీవపూఁబోఁడులు,త్కళికన్ గొట్నము తేఁటిపాటలెసఁగంగా దంచుకీలిం జెలీ. చంద్రా. ౪. ౨౧౫.

౨. ఊడిగము. (శ. ర.)

శా. ఇట్టట్టెందును బోవ రాక వగతో నెల్లప్పుడున్ వేలుపుల్,వెట్టిం గొట్నముఁ జేయ... యయా. ౨. ౬౩.

క. అనవుడు భూతంబులు మా,కును మీకృపఁ జేయ వెట్లు కొట్నంబుల మ,మ్మను బట్ట నోపు నేయవి, యని పదముల కెఱఁగి పలికి రంతయుఁ దెలియన్. మై. ౩. ౨౯.

కొట్నములపాటలు=పెండ్లిలో కొట్నములుదంచు నపుడుపాడుపాటలు.

వ. అప్పుడు గప్పురగంధులు పెండ్లికొట్నంబులపాటలు పాడి రఁట యెటువలెను. మృ. వి. ౩. ౫౯.

కొట్నము(లు)దంచు = పెండ్లిలో స్త్రీలు పలురకములవడ్లు కలిపి పాటలు పాడుచు దంచు.

పాట. చెలియ రావె చేడె రావె చిన్ని రావె పొన్న రావె, నెలఁది రావె కొట్నములు వేగ దంచుము॥ గరుడవాహనములు మంచి గోరికుంకుమములు రత్న,సరులు పచ్చగన్నేరులు సన్నదినుసులు, కలయఁ గూర్చి ... దంచిరి. మృ. వి. ౩. ౬౦.

కొట్ర^{1}. వి. పిండి లోనగువాని నుడుకఁ బెట్టుటకు పెట్టినయెసరు.

వ...కీచకతండులంబులం బిండికొట్టి కొట్రఁ బోసి యుప్పి గొప్పలుగాఁ జేసి యావించినకుడుములబానలు...కాశీ. ౩. ౩౬.

కొట్ర^{2}. విణ. వామనుఁడు.

సీ. కుబుచ కొట్ర కుఱుఁజు...గీ...అనఁగను వామనాఖ్య దనరు...ఆం. భా. ౨. ౧౨౩.

కొట్ల(ట్టుల)మారి. విణ. (√కొట్టు^{1}) కొట్లుపడు స్వభావము గలవాఁడు, దెబ్బలు తినుస్వభావము గలవాఁడు.

సీ. తాళముల్ చూడఁ గీర్తనపాత్రము లటంచుఁ గొట్లమారుల జోడుగూర్పఁ దగునె. గీ...గబ్బిచన్గుబ్బగవకు, చంద్రా. ౪. ౧౨౮.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కొడతము=కొణతము^{1}. వి. కుక్క మున్నగువాని మెడకుఁ గట్టి పట్టుకొను కఱ్ఱ.

క. కొడతములు విచ్చి కుక్కల, విడుచుచుఁ బెను
వలల నిగుడ విప్పుచుఁ గడఁకన్, వెడవెడ నా
ర్చుచు నటనమునఁ, గడువడి వలవేఁటకాండ్రు
గవిసిరి వెలుచన్. పద్మ. ౧. ౧౧౩.

కొడమ. వి. ముఖభాగమునందు కట్టు లేక నడుమ వలవలె నల్లిక గల యూఁతవంటి మత్స్యగ్రహణ సాధనవిశేషము.

గీ. కొడమ తిఱ్ఱడకొడమ ద్రొబ్బుడుపటంబు, చాఁ
ప యెత్తెల గూడయు...హంస. ౪. ౧౨౪.

క. వలలం గాలంబులఁ గొడ, మల నూఁదులఁ జువ్వ
లను గ్రమంబున...ప్రబంధ. ౧౯౪.

కొడవలి. వి. జా. అనా. (బ. కొడవలులు, కొడవళులు, కొడవళ్లు, కొడవండులు, కొడవండ్లు) లవిత్రము, కక్కులు గలిగి వక్రాకారమై గడ్డి మున్నగునవి కోయుట కుపయోగించు నొకానొక పనిముట్టు.

క. కడునియతిఁ దపము చేయుచు, నడవికి నొకది
నమునందు నరిగి సమిత్తుల్, కొడవంటఁ గో
యునురవడిఁ, దడఁబడి తనవామహస్తతర్జని తె
గినన్. వరాహ. ౧౨. ౨౪.

గీ...సత్త్వమును రజస్సును దమస్సు, ననఁగ గుణ
ములు...ఒండుమెయిఁ దెగ విట్టలముగ, నొ
లయు వైరాగ్య మనుకొడవలిన కాని. భార.
శాం. ౪. ౧౯౨. ఆం. భా. ౨. ౨౩౧.

కొడస=కొడిసె. వి. (సం. కుటజః) కుటజము, కొండమల్లె.

గీ...కొడస, కొడిసె యనఁ గుటజం బగు...ఆం.
భా. ౨. ౫౦.

కొడి. వి. (సం. కోటిః. ప్రా. కోడి. క. కుడి) ౧. దీపశిఖ; దానినుండి వెడలుపొగ.

సీ. కొడిఁ బుట్టుకాళిమాంకురపు మేఘములను మె
ఱుఁగులై చూపుఁ గ్రొమ్మించు లలర...గీ. ఆరతు
లొసంగు దివ్యకన్యకలు ధన్య,మతులు గ్రీడిం
తు రయ్యుత్తమస్థలమున. పాండు. ౨. ౧౩౬.

క. శ్రీకమలగృహము మోము వి, లోకింపఁగ దీప
కళికలు కనుంగవ యౌ, నా కొడి వాఁడిసన్న
పు, రేకలు నా బొమలు సుందరికిఁ జెలువొం
దున్. పి. శకుం. ౨. ౧౬౯.

౨. దీపపువత్తి మున్నగువానియొక్క దగ్ధాగ్రము, కాలినచివర.

ఉదా: దీపపుకొడి, పొగచుట్టకొడి.

(వ్యవ) కొడి కత్తిరించుటచేత దీపము బాగుగా వెలుఁగుచున్నది.

౩. లక్షణము, చిహ్నము.

ఉదా: చవుటికొడి నేల. (వ్రా.)

౪. జెండా ?

ఉదా: కొడిస్తంభము=ధ్వజస్తంభము. (వ్రా)
కొడివేయు=జెండాయెత్తు. (వ్రా)
జ: కొడివడు.

కొడిగ(గె)=కొణిగ. వి. ముంజూరు, చూరుముందుభాగము.

ద్వి. అది మీఱఁగానీక యపరంజికొడిగ, ముదు
రుఁగెంపులపాళముగ నెండ గాయ. రం. రా.
సుం. (చి. ని.)

సీ. పాడిమగటాచందుకొడిగె నంటినజాలిరేకోలి
టాగోడజాజుటాకు. ఘటికా. ౨. ౬౬.

కొడిద=కొడిసెలి. వి. బొట్టనవ్రేలు కాక తక్కిన నాలుగువ్రేళ్లను వంపఁగా నేర్పడినచేర.

గీ. భాసిలు నికుబ్జచతురంగుళీసమాఖ్య, కొడిద కొ
డిదిలి యనఁగ రక్షోవిదారి. ఆం. భా. ౨. ౧౪౦.

కొడిది(ద్ది). వి. ఒకానొక చెట్టు. (శ. ర, వ్రా.)

సీ. కొడిదిపూసల నంటుకొలిపిన మొలత్రాడు తల
దుడ్డు చీరణంబులపాదియును. ఆ ... అమర
నాకస్మికంబుగా, మందనుండి యింటిమగఁ
డు వచ్చె. వేం. పంచ. ౧. ౫౯౭.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. సగుణు గప్పనిచంద్రనిష్పంకైపడి నున్న దీకొ
డ్డీపూసనీ కెవ్వఁడిచ్చె. జై. భా. ౩. ౭౪.

కొడిదిలి=కొడిద, కొణిద¹, కొణిదిలి. వి. ౧. బొటనవ్రేలు కాక తక్కిననాల్గువ్రేళ్లను వంపఁగా నేర్పడినచేర.

గీ. భాసిలు సకజ్జచతురంగుళీసమాఖ్య, కొడిద
కొడిదిలి యనఁగ రక్షోవిదారి. ఆం. భా. ౨.
౧౪౦.

చ. పుడమిని రాచయిండ్ల మఱి పుట్టునె యీవగ
కొమ్మ యమ్మరో, కొడిదెఁడు నెమ్మొగంబు
తళుకుందెలికన్నులు చేరెఁడేసి గా... బహు.
౪. ౧౦౬. చంద్రా. ౧. ౭౯.

కొడిమె¹. వి. ౧. అపనింద.

సీ... అయ్యబ్జముఖియు. గీ. మిగుల వెఱఁగంది
యంతట నగుచు మీరు, సృష్టికర్తలెట్టైనను
జేయఁగలరు, మదికి పలసినయట్ల చేయుదు
రుగాని, పట్టికొడిమెలు నాకును గట్టఁ జన
దు. కళా. ౫. ౫౬.

౨. అనృతము, అసత్యము.

సీ. బూతు నా బూమె నా బూక నా బూటక
మ్మనఁగను వేడబ మనఁగఁ గొడిమె. గీ. యనఁ
గను నబద్ధసంజ్ఞయై యలరుచుండు. ఆం. భా.
౧. ౧౧౮.

౩. పాపము, దోషము.

క. కడు నరుదుగ నీయెడ నీ, యడుగుంగొన యం
త సోఁకినంతనె చెడుగుం, గొడిమెలు విడి
చని క్రమ్మఱ, మడఁతితనం బొదవె నాకు
మానిసిమిన్నా. అచ్చ. రా. బాల. ౧౪౯.

జ: కొడిమెలాఁడు.

కొడిమె². వి. చేఁపలబుట్ట, కువేణి.

సీ...కువేణి చెలంగుఁ గొడిమె యంచనఁగను...
ఆం. భా. ౧. ౧౫౯.

కొడిమెలాఁడు. విణ. (కొడిమె¹లు + ఆఁడు.) పాపాత్ముఁడు. (శ. ర, బ్రా.)

కొడివడు. అ. క్రి. (√ కొడి) క్రుంగు ?

సీ ... దృష్టికధికగోచరంబు. ఆ. గాఁగఁ బన్ని
నిలిచెఁ గాయ్వుతో దానవ, కులబలంబు సే
ల కొడివడంగ. కు. సం. ౧౧. ౬౪౯. (ప్ర
యోగాంతరము లేదు. ఇంకను విచార్యము.)

కొడిసె¹=కొడస.

గీ. కొడిసెవిరులకమ్మఁదనంబు గొఱలి కొండ, సె
లల జాలుతుంపురు మోఁచి మెలఁగుచున్న,
గాడ్పుమురిపంబు నెందును గలిగి యెల్ల, వా
రిమనసులు వేడ్కల మూరిఁబోయె. హరి.
పూ. ౯. ౬౮.

గీ... కొడస, కొడిసె యనఁ గుటజం బగు ...
ఆం. భా. ౨. ౫౦.

జ: కొడిసెపాల.

కొడిసె². వి. మత్స్యవిశేషము, ఒకవిధ మగు చేఁప.

సీ. కొఱ్ఱమీలను దండ్రికొలువు లెంకలకిచ్చె వా
లుగలను సంగడీలకిచ్చె ...కొడిసెలఁ బరిహా
సకులకు నిచ్చె. ద్వా. ౧. ౨౪౦.

కొడిసెపాల. వి. (√కొడిసె¹) కొడిసెకాయ, ఇంద్రయవము.

గీ...కొడిసెపాల, నాఁగ నింద్రయవము దోఁచు
నాగభూష. ఆం. భా. ౨. ౫౦.

కొడుఁగురు=కొణుఁగురు. వి. ౧. దీపముయొక్క చిట్టెము, దీపకిట్టము. (చి. ని, శ.ర.)

౨. (శైత్యాదులచే శరీరమునకుఁ గలుగు) వంకర. (చూ. కొడుఁగురువోవు)

జ: కొడుఁగురువోవు.

కొడుఁగురువోవు=కొణుఁగురువోవు. అ. క్రి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

(కొడుఁగురు+పోవు) - శైత్యాదులచే-వంకర పోవు, మెలికెలుతిరుగు.

(గిజిగాఁడు) చ... సీతునం, గొడుఁగురుపోయి యున్నసఖుఁ గ్రోఁతిఁ గనుంగొని చాలఁ గుందుచున్. కేయూర. ౩. ౨౭౦.

కొడుకఁడు=కొడుకు. వి. బిడ్డఁడు, కొడుకు.

క. కొడుకఁడు నాపాదిగిటిలోఁ, జెడిపోయిన నాఁటనుండి చెలియా తెలియం,బడ దేవార్తయు నతఁడే,పడువున నెచ్చోట నిలిచి వర్తించెడినో. భాగ. ౧౦ స్క. ౩౨.

కొడుకు=కొడుకఁడు. వి. (చూ. కూఁతు.) ౧. మగశిశువు, బాలుఁడు.

ఆ. ఘనభుజుండు రాధ యనుదానిపతి యొక్క, సూతుఁ డరుగుదెంచి చూచి రత్న, పుంజభరిత మయినమంజసలో నున్న, కొడుకు దానితోన కొనుచు వచ్చి. భార. ఆది. ౫. ౩౧.

వ ... సాత్వతియు నబ్బాలు బలదేవుచేతికి నెత్తుకొన నిచ్చి తదనంతరంబ నారాయణు చేతికి నిచ్చిన.

క. అక్కొడుకు నబ్జనాభుం, డక్కజముగ నెత్తికొనుచు నందఱుఁ జూడన్, గ్రక్కున నొక్కట నడఁగెను, మిక్కిలిచేతులును వానిమిక్కిలికన్నున్. భార. సభా. ౨. ౫౬, ౫౭. ఆం. భా. ౨. ౧౧౮.

౨. పుత్త్రుఁడు.

క. పొడువునఁ బ్రాయంబునఁ గడుఁ, గడిఁదిబలంబునను జూడఁగా నసదృశు నీ,కొడుకని యీతని నెంతయు, నెడమడుగుగఁ జూపఁ దెత్తె యిందఱు నగఁగాన్. భార. ఆది. ౪. ౧౦౦.

గీ. కూఁతురై పుట్టి పదపడి కొడుకుఁదనము,గాంచి భీష్ముని నాజిరంగమునఁ జంపు, నట్టియుజ్జ్వలాపత్యంబు పుట్టు నీకుఁ, దప్పదిది యని రుద్రుండు చెప్పి చనియె. భార. ఉద్యో. ౪. ౩౭౦.

౩. పురుషుఁడు, మగవాఁడు.

క. చేసెకువలరాయరికై, కాసములకుఁ గాకజడిసెఁ గాఁపుంగొడుకా,లో సుదతిఁ దెచ్చుటకని,ద్రాసక్తుని మాటెఁ జన్నుద్రావెడుకొడుకున్. వేం. పంచ. ౪. ౪౮౮.

కొడుకుఁగుబ్జ=కుబ్జవాఁడైనకొడుకు.

గీ. ధర్మతనయాదు లైననీతమ్ములకును, ధార్తరాష్ట్రులకును నీవ తగువిభుండ, వేలు మాలోకమెల్ల నీ కేల రాధ, కొడు కితం డనుతెక్కువ కొడుకుఁగుబ్జ. భార. ఉద్యో. ౪. ౫౯.

క. కొడుకుంగుబ్జకుఁ జనుఁబా,లిడి ... వేం. పంచ. ౪. ౪౯౧.

సా. కొడుకు బ్రదికియుండవలె కోడలు ముండమోయవలె నన్నట్లు.

జ: కోటరము, కోటవికము, కోడంత్రము, కోడంత్రికము, కోడవికము, కోడలికనము, కోడలు.

కొడుపు. వి. డంకా జేగంట మున్నగువానిని వాయించుకోల, కోణము.

గీ. క్రొమ్మెఱుఁగుఁదీఁగె తళుకులకమ్మపసిఁడి,కొడుపుతాఁకుల ఘూర్ణిల్లె ఘోరభంగి,దర్పకోద్దండదండయాత్రకును బోలె, భూరితరమేఘమాలిక పేరిభేరి. రామా. ౬. ౭.

సీ. మసిబొట్టుబోనాన నసలుకొల్పినకన్ను కొడుపుచేఁ దాటించు నెడపఁదడప. క్రీడా. ౧౩౬.

ఉ. అంగదఁ దత్స్వయంవరమహామహవైభవకేలిహజాతికిన్, గ్రంగన ఘుంటపైఁ గొడుపు వ్రాలుట యెన్నఁడొ నాఁటనుండియున్, సంగరమున్ గరంబుగ మనంబున భావనసేయరైరి యా, మంగళకార్యనిష్ఠు లయి మర్త్యమలోకమున న్మహీపతుల్. నైష. ౩. ౨౫.

౨. బలపము లోనగువానికడ్డి.

వ. ఈబలపపుఁగొడుపున వలసినయన్నిలెక్క

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లోడ్డి వ్రాసి యీలాతపుఁగోల సవ్యహస్తంబునఁ బట్టి ముట్టించిన నన్నియు నీవు దలంచినప్రాణులై నిల్చి నీవు చెప్పినపని చేయు ...ద్వా. ౮. ౧౧౩. ఆము. ౨. ౫౪.

౩. తంబుఱ వీణె మున్నగుతంత్రీవాద్యములు వాయించుటకు వ్రేలికిఁ దగుల్చుకొనులోహపు గోరు. (శ. ర, బ్రౌ.)

౪. జంతికలు చేయుగొట్టము (బ్రౌ.)

౫. అప్పడాలు మున్నగునవి ఒత్తుగుండ్రనికఱ్ఱ. (బ్రౌ)

ప్రత్తికొడుపు=ప్రత్తికాయలోనిజడ, విడి.

సీ. శయనించె నొకచోట శ్రవణనక్షత్రంబు
గుంటిమీఁదటి ప్రత్తికొడుపువోలె. కాశీ. ౧. ౧౩౮.

జమ్ముకొడుపు=జమ్ముకండె, జమ్ముకంకి, జమ్మువెన్ను. (బ్రౌ.)

కొడుము. వి. తీర్థపుబిందె.

క. కొడు మెత్తుకొఱకు గుడికిన్, నడుచున్ వెలపడుచు నాభినామమునం గ్రొమ్ముడిసౌరు న్మడి చేరు, న్వాడి జాఱుం బైఁట వింతవగఁ గనిపింపన్. శుక. ౩. ౧౭. ('కొడుమెత్తుకొఱకున్=తిరుమజ్జనపుసేవయందు తీర్థపుబిందె నెత్తునప్పుడు కావించునుత్సవమునకు' అని కథాసందర్భమును బట్టి తోఁచుచున్నది.)

కొణజేము=కొణజా. (బ్రౌ.)

కొణజా. వి. వాకిటికావలియిల్లు, ద్వారమును మాత్రము సంరక్షణముచేయుపంచ. (బ్రౌ, శ. ర. "కొంజా" అనివాడుక.)

కొణతము^{1}=కొడతము.

సీ. బిరుదు గల్గినయింటఁ బెరిఁగినం గొణతంబు
విప్పినంతనె కుక్క వెదకుఁ జెప్ప. వేణు. ౩౬.

కొణతము^{2}, కొణత. వి. మల్లసాధనవిశేషము.

మ. అమరం గ్రొవ్వరి తేనెజాలుకొణతా లందంద లాగించి పాంకముగం బుప్పొడిమట్టిలోఁ బొరలి పీఁకన్ బోఁకపూమొగ్గగోతములం ద్రొబ్బి సమీరమల్లుఁ డనువొందన్ మావిపూలోడిఁ ద్రిప్పమెయిన్ గోకిలబాలుఁ డెంచికొను సొంపుల్ గుల్కునాదంబులన్. శశాం. ౨. ౧౧౭.

సీ. మనును జెట్టి యనంగ మల్లాభిధానంబు...తత్సాధనంబులై తగుఁ గంబము కొణత...ఆం. భా. ౨. ౨౦౭. ప్రబంధ. ౮౨.

కొణిఁగె. వి. దిబ్బ, కుప్ప.

వ...మగరాలగోడలనీడలం దుఱంగలించుక్రీడాపులినంపుఁగొణింగెలఁ జెలంగురంగుల మెలంగువెలుంగులు...కృష్ణ. ౧. ౨౦.

కొణిగ(గె)=కొడిగ. వి. ముంజూరు, చూరుముందటిభాగము.

సీ. పగడాలకొణిగలనిగనిగ ల్వజ్రంపుజగతి శ్రేవల నెఱజాజు నింప. వసు. ౨. ౨౩.

సీ. నెలవులై చెలువారునిలువుల విలసిల్లి కొణిగఁ బారావతకులము వదర. మనుచ. ౬. ౩.

ద్వి. గోమేదకంబులకొణిగెలుబవిరి, గా మల్చి పైవజ్రగార యొసంగి. రం. రా. బాల. ౭౩పా. ౮ పం.

చ. చెదరి కపోతముల్ గొణిగ చేరక తారకవీథిఁ బాఱఁగా...వసు. ౪. ౬౩.

కొణిగచూరు=కొణిగ.

సీ. దోఁపుచూరనఁగను దోఁచు నంతశ్ఛది కొణిగచూరనఁగ నగు న్వలీకము...ఆం. భా. ౨. ౨౧.

కొణిగె. వి. నమస్కారము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శగడ. గోవర్ధనమునఁ గోలునై గన్పడు, గోపవేషునకుఁ గొణిగె లొనన్పచ్చు ... హంస. ౪. ౨౧౩.

వ...తులసీవనముంపలిగ వాసనునః గొణిగె... ప్రబంధ. ౮౮౦.

కొణిద^{1}=కొడిద. (బ్రౌ.)

కొణిద^{2}. వి. మనుష్యజాతివిశేషము. (శ. ర, బ్రౌ.)

కొణిదిలి=కొడిదిలి.

ద్వి. ఎనయు నిద్దర నెల్ల నేలినన్నృపులు, గొనిపోయిరే నేలఁ గొణిదెఁడం తైన. ద్వి. హరిశ్చ. పూ. ౧౪౨౭ పం. భా. శ. ౮.

కొణుఁగురు=కొడుఁగురు. వి. ౧. దీపముయొక్క చిట్టెము. (శ. ర.) ౨. (శైత్యాదులచే శరీరమునకుఁ గలుగు) వంకర. (చూ. కొడుఁగురువోవు.)

కొణుజో=కొనుజో. వి. పిడుఁజు, పశువులదేహమందు చేరి రక్తము పీల్చెడిజంతువిశేషము. (శ. ర, బ్రౌ.)

కొతి(త్రి)మిరి. వి. (సం. కుస్తుంబరీ. ప్రా. కొతుంబరి. త. కొత్తమల్లి. క. కొత్తుమురి.) దనియపుమొక్క, ధాన్యాకముః.

సీ...కుస్తుంబరి దనర్చుఁ గొతిమిరి యన. ఆం. భా. ౨. ౨౪౯. అ. మ. క. ౫. ౨౪౮ పా. ౧౬ పం.

జః కొతిమిరిపురుగు.

కొతిమిరిపురుగు. వి. (√ కొతిమిరి) దీపములోఁ బడి చచ్చునొకవిధమైనపురుగు. (ఇది దీపములోఁ బడికాలునప్పుడు కొత్తిమిరివాసన కొట్టును గనుక ఇట్టిపేరు వచ్చినది. బ్రౌ.)

కొతుకు=కొదుకు. అ. క్రి. ౧. జంకు, వెనుదీయు.

ఆ. తల్లి పాఱవైచి తరల నన్న్యులపంచ, బ్రతికి కూఁతపట్టి కొతుక కీవు, కన్ను లెఱ్ఱచేసి యన్నులఁ గని కాలు, కూఁత లఱచె దేమి కోకిలంబ. రసిక. ౪. ౧౭౦.

చ. అతితరమారఘోరవిశిఖాగ్నిశిఖాపరితాపభీతి న, య్యాతివలమిన్న నిన్నిచటికంపెడిచో మఱి యేమి పల్కెనీ, మతిఁ గొతుకంగ నేల చెపుమా...శుకమా రయంబునన్. రసిక. ౫. ౪౬.

౨. వర్ణలోపముగా మాటాడు, మాటలునములు. (శ. ర.)

వి. సంకోచము, జంకు. (శ. ర.)

విణ. వర్ణలోపము గాని పదలోపము గాని కలది, గ్రస్తము (౧. పదము. ౨. వాక్యము.)

సీ. గచ్చు కొతుకు నాఁగ గ్రస్తాఖ్య విలసిల్లు. ...ఆం. భా. ౧. ౧౧౫.

జః కొతుకుపడు.

కొతుకుపడు. అ. క్రి. (కొతుకు+పడు) ౧. (మాట) లుప్తవర్ణము గాని లుప్తపదము గాని అగు. (శ. ర.)

౨. తగ్గు, తక్కువ యగు.

క. అతనికి మంజుల యనఁగా, సతి యొక్కతె గలదు దానిసరి యెన్నుటకుం, గొతుకుపడు రతికిఁ జతురత, యితరల నిఁక నెన్న నేల యిందునిభాస్యా. హంస. ౨. ౮౦.

కొత్తడ(ళ)ము=క్రొత్తడము. వి. (త. కొత్తళమ్. క. కొత్తళ.) కోటబురుజు.

ద్వి. తఱుచైనయట్టికొత్తడములతోడ, నిరవైన ముందఱియిట్టికకోట, పడమటివాకిఁ తేర్పడఁ గాచి యుండు, రెడపక రాక్షసు లెనుబదికోట్లు. రం. రా. యు. ౩౦౩ పా. ౧౫ పం.

చ. తలఁకునఁ గోటనల్గడలఁ దల్పులు వేల్పులు మూసి డాసి కొ, త్తళములపై నలంగములఁ దార్కొని మార్కొని...ఉ. రా. ౪. ౨౭౨.

సీ...సాలావయవాఖ్య కొత్త, ళ మ్మన...ఆం. భా. ౨. ౧౨.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కొత్తెము. వి. తాటిపండునందు విత్తు లేనికండ. (శ. ర.)

కొత్తెమ్మ(మ). వి. యోగిని, యోగాభ్యాసము చేయునాఁడుది. (బ్రౌ.)

కొత్తెమసాని=యోగిని యను స్త్రీ.

వ... ప్రత్యక్షీకృతమోక్షలక్ష్మీవిశేషంబులం బోని యనశనవ్రతశుష్కీభూతంబు లగు మేనులుం గలకొత్తెమసానులును ... విప్ర. ౨. ౧౪.

కొత్వాలు. వి. (హిం. కోత్వాల్) పోలీసుఅధికారి. (శ. ర.)

గీ. ఎఱుక గలవానిశరబడి వేఁగునపుడు, కరముల సిఖాలుచేసి ముష్కరతురుష్కు, లవలఁ బోష్మని కొత్వాలు కప్పగింతు, రచ్చటికిఁ జేరఁ బరులకు నలవి కాదు. కృష్ణ. ౨. ౧౨౩.

కొద=కొదవ. వి. (√కొదవ) ౧. కొఱఁత, లోపము, న్యూనత.

సీ. కూడుసీరకు నింటఁ గొద లేక యుండునే ... హర. ౨. ౫౧.

క. చదలేటినీటఁ దడుపక, కొద లేటికిఁ దీఱు సగరుకొమరుల కని ప్రే,మ దిగంతచరుఁడు గరుడుఁడు, మది వంత యడంప నంతమంతుం డంతన్. చం. రా. ౩. ౧౬.

౨. అక్కఱ, తమి, ఆశ.

క. ఇది గాంధర్వవివాహము, సుదతీ మన కిపుడు సాక్షి సూర్యుఁడె యన నో, ముదుకఁడ నీకొద తీఱిన, వదలెద వే నొల్ల ననుఁ బ్రవాళాధరయున్. భోజరా. ౭. ౧౧౫.

వ... జాఱినపయ్యెదలు దారినపేరెదలు కొలఁది గడచినసద్దులు కొద దీఱనిసుద్దులు గలిగి యయ్యెడ ... సమీర. ౩. ౧౭౮.

౩. సంకోచము, జంకు.

చ. ఎదఁ గొద లేక మ్రుచ్చులని యెట్లు వచించితి రెల్లధర్మసం, పదలకు మూలమైనహరిభక్తుల్కిప్పడ కాదు వారికిం,దుద నొకచోటఁ బాటిలదు దొంగతనం బని యేను బాస చేసెద ... పరమ. ౩. ౭౧.

౪. శేషము, మిగులు.

గీ. అనిన లాఁతుగఁ గోల్పోక నతఁడు రాజు, రడ్డిఁ గను నని కొదయుఁ దీర్పంగ మగిడి, యంతఁ బరియును బైప్రజ కలికి పాటి, పోవ వాఁడును వెడపోట్లు పొడిచి చనియె. ఆను. ౬. ౪౩. (శ. ర. పా.)

కొదమ. వి. తిర్యగర్భకము, పశుపక్ష్యాదులపిల్ల; శిశువు.

గీ. నిసు వనంగను బిల్ల నా నిసుఁ గనంగఁ, గూన యనఁ గందు నాఁగను గొదమ యనఁగఁ, దిర్యగర్భకములు గాను దెలియ వలయు, నౌపచారిక మన్యాఖ్య లౌట శర్వ. ఆం. భా. ౨. ౯౯.

సీ. త్రాళ్లఁ బట్టింపంగఁ దఱి యైనకొదమల సంచులెఱింగి శిక్షించు నేర్పు. భార. విరా. ౧. ౯౫.

పులికొదమ. భార. ద్రో. ౨. ౮౯.

అంచకొదమ. నైష. ౬. ౨౨.

తేఁటికొదమ. పారి. ౨. ౬౩.

లేడికొదమ. హర. ౫. ౫౫.

వేఁడివేలుపుఁగొదమ = సూర్యశిశువు.

చ ... వేఁడివేలుపుం, గొదమలు దావపావకునికుఱ్ఱలు ... వానరవీరులు ... రామా. ౭. ౧౮౦.

విశే. ౧. తరుణము, పడుచని. (పశుపక్ష్యాదికము)

సీ. గోడిగజాతిలోఁ గొదమపెంటుల నేర్చి మావుల హత్తించుమార్దవంబు. భార. విరా. ౧. ౯౫.

కొదమతుమ్మెద. నైష. ౮. ౫.

కొదమపులి. కకు. ౧. ౧౨౭.

కొదమపాయము. ఘటికా. ౨. ౨౬.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౨. బలిష్ఠము, దృఢము.
సీ. కొదమగుబ్బలదానిఁ గ్రొమ్మించుఁ గ్రమ్మించు
నెమ్మేనినిగనిగన్నిగలదాని. దశా. ౨. ౧౦.
౩. లేఁత; పిన్న, చిన్న.
సీ. సౌరభోల్లాసముల్ జాతి గ్రుంగఁగఁ జేరె
నలరారుకొదమక్రొవ్వులను నెలను. ఆము. ౫.
౧౩౯.
సీ. ధుంఢివిఘ్నేశునిష్ఠురకంఠవేదిపైఁ గొదమచు
క్కలరాజఁ గుస్తరించు. భీమ. ౨. ౪౪.
ఉ. సోరణగండ్ల రాఁ గొదమచుక్కలు పట్ట స
తుల్కవాటముల్, చేరుప ... ఆము. ౨.
౧౩.
కొదమతనము = చిన్నతనము, లేఁబ్రాయము.
గీ. కొదమతనమున నొప్పారి పిదప గండు, మెఱసి
పొదలెడుమృగనాథు తెఱఁగు దోఁప. హరి.
పూ. ౬. ౧౭౫.
కొదమయెండ = ఈరెండ, లేఁతయెండ.
గీ. కొమరుఁబ్రాయంపునూనూఁగుఁగొదమయెండ,
ప్రాచి కభినవమాణిక్యపదక మయ్యె. కాశీ.
౧. ౧౨౩.
కొదమపిడుగు = తీక్ష్ణమైనపిడుగు. (బ్రౌ.)
పిడుగుఁగొదమ = కొదమపిడుగు.
ఆ. కొడుకుపాటుఁ జూచి కోపించి కాళింగ, ప
తి రయమునఁ దేరు వఱపి భీముఁ, బొదివి పి
డుగుఁగొదమపోనినారసము బి,ట్టేసె నది
యతండు వేసెఁ దునియ. భార.భీష్మ.౨.౬౫.
జ: కొదమరి.

కొదమరి. విణ. (కొదమ + అరి) పిల్లలు గలది.
ద్వి. మద మత్తి ధృతి మాలి మదగజేంద్రంబు,కొద
మరిపందిచన్గుడుచునే దేవ. పండితా. మహి
మ.౨౬౦ పా.

కొదరు. అ. క్రి. ౧. అతిశయించు.
(ఉపాకన్యవర్ణనము) సీ. కోర్కులతమకంబు కొ
దరియుఁ దాలిమిపొందున నందఁద క్రిందువ
డఁగ. హరి. ఉ. ౭. ౧౭౩.
౨. చెదరు. (శ.ర.) ౩. లేఁగు (శ.ర.) ౪. ప్రాపె
డికలమునుండి సిరావలె చిందు. (బ్రౌ.)

కొదలించు. స. క్రి. (√కొదలు) కుదించు, తగ్గిం
చు, సంకుచితముచేయు.
సీ. నెడతొక్కుఁబలుకుల వినిపించుఁ గొదలించుఁ
గలయు వల్లభుపల్కు పలుకుపొంత. కు.సం.౯.
౩౪౬.

కొదలు. విణ. (క. కొదలు.) ౧. మందము, అల
సము.
గీ...సారెఁ శైల్లుబ్బుయువజనశ్రమజలాబ్ధి,నీను
డుకొన దక్షిణము వాసి యేఁగుదెంచెఁ, గొద
లునడతోడఁ బవమానకుంభజుండు. చంద్ర.
౩. ౧౦౭.
౨. అవ్యక్తము, అస్ఫుటము.
సీ. కొదలుమాటలు తేనె గులుకుచుఁ బలుకుచో
మోహనం బగువింత ముద్దుఁ జెలువు కళా.౬.
౧౯౬.
గీ. సుకవిసంస్తుత్యు శంభుదాసుని నుతింప, నేర్తు
నే రైన నేను వర్ణింతు నతని, చిన్నిమనుషు
డఁ గావునఁ జిఱుతవాండ్ర, కొదలుపలుకులు
ముద్దుసేయుదురు గాదె. విప్ర. ౧. ౧౨.
జ: కొదలించు, కొదలుపడు.

కొదలుప(ల్ప)డు. అ. క్రి. (కొదలు+పడు)=
కొదపడు.
(న్యూనత నొందు, కొఱఁతపడు)
ఉ. ఇమ్ములఁ దోడ నాడుచెలు లేమను చుండు
దురొక్కొ యిప్డు నా, తమ్మునిముద్దుమాటలు
గొదల్పడఁ బల్కెడుచిల్కబోద ని,త్యము
బొత్తునం గుడుచునర్తిలి చేడ్పడు ... విక్ర.
౫. ౧౦౫.

కొదవ=కొద. వి. ౧. కొఱఁత, లోపము.
గీ. నేను మీదాన నగుట మీగానకథలు, పడిన

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నవ్వేళఁ గొదవలు దడవ రేమొ. కళా. ౨. ౪౩.

గీ. ఇది యెఱుంగక యున్న నా కేమి కొదవ, నీకుఁ దెలియక యుండుట నీతి గాదు. శుక. ౩. ౨౮౩.

౨. లేమి, దారిద్ర్యము.

సీ. ఉదరపోషణమున కుర్వీశులను వేఁడి కొదవచేఁ గుందుమఁ గొన్ని నాళ్లు. వేణు. ౩౩.

౩. తక్కువపాటు, న్యూనత, అపమానము.

ద్వి. ఇదె నాదుముఖభంగ మీక్షింపు నాదు, కొదవ నీకొదవగాఁ గోర్కి భావింపు. రం. రా. అర. ౧౭౯ పా. ౪ పం.

గీ... ఆర్తశరణ్య నీప్రాపు గలిగి, యుండఁగా నిట్టి కొఱవ మా కొదవ నేల. రామా. ౩. ౭౫.

౪. సంశయము, సందేహము.

గీ... అతని, తీర్థయాత్రయుఁ దపమును దేటపఱుప, నొదవినపుడు గదా మదికొదవ దీఱు. కళా. ౨. ౧౫౮.(చూ. ౧౫౭.)

౫. అపరాధము, నేరము, తప్పు.

గీ. బుజముపై నొక్కరోఁకలి పూని పట్టి, వదరుకొనుచును గసరుచుఁ జెదవు లదరఁ, గొదవలెన్నుచుఁ దాఁ గన్నకూఁతు రున్న, తావునకు వచ్చె నలదేవదేవితల్లి. వి. ప్ర. ౪. ౧౯.

చ. అన విని యంత యేమిటికి నానతి యిచ్చెద రిన్నినాళ్లుఁ ద,ద్దనుజుని నొంచి మీపద ముదారముదాకృతి నొందఁజేయకుం, డినయది నాకు నేరమవునే కద యీకొదవన్ సహించి న,న్ననుపుఁడు వానిఁ బట్టి నుఱుమాడెద నొద్దికఁ జెల్లఁజేసెదన్. కువల. ౨. ౬౧.

౬. న్యూనము.

గీ. తక్కువ కొఱంత పొచ్చెము తగ్గు కుందు, కొదవ లొచ్చు కొదుక యనఁ బొదలు న్యూన,ము... ఆం. భా. ౩. ౨౪.

జ: కొద, కొదవచేయు, కొదవడు, కొదవపడు.

కొదవచేయు. స. క్రి. (కొదవ + చేయు) చిన్నఁబుచ్చు, అవమానించు.

క. కుఱిచేసి గిన్నెఁ బంపిన, తరువాతను మళ్లి పంపఁదగ దంపినచో, మఱి నిన్నుఁ గొదవచేసిన, తెఱఁ గగుఁ గెలవులును మీమదిం గడు నెడయున్. వి. ప్ర. ౪. ౮౩.

కొదవ(ప)డు. అ. క్రి. (కొద + పడు) ౧. న్యూనత నొందు, కొఱఁతపడు.

క. యాగము కొదవడకుండఁగ, సాగింపుఁడు యుష్మదీయసవనానలకుం, డాగతవినీలధూమస,మాగమమున దనుజమశకమండలి ప్రగ్గున్. పి. శకుం. ౩. ౧౦౭.

౨. తగ్గు, క్షీణించు; ఎత్తువడు.

సీ. ముదిమిచే లావెల్లఁ గొదవడ్డఖరుని ద్రుంపుటయు నీళ్లకు నడ్డువోయుటయును. అచ్చ. రా. యు. ౨౫౫.

క. కదలు రదనములు పదములు, కుదివడు జవసత్త్వమింకుఁ గొదవడుఁ జూపుల్, వదనంబు స్రుక్కుఁ జిక్కున్, ముదిమి సుమీ రోఁత ... సుద. ౨. ౧౩౭.

సీ... కొఁడవడ్డయేనుఁగుఁగొదమవోలె. దశకు. ౩. ౪.

౩. విచ్ఛిన్నమగు, ఎడతెగు.

సీ. కొదవడ్డకౌరవక్షోణిపాలవతంసవంశంబు నిలిచె నెవ్వానివలన. వరాహ. ౧. ౯.

౪. మిగులు, శేషించు.

క. కలయం ద్రిమ్మరి మేదినిఁ, గలవీరుల నోర్చి జయముఁ గైకొంటి మను,ష్యులు నీకెదురే యింకం, గలదే కొదవడ్డచో టఖండితశౌర్యా. నిర్వ. ౫. ౩౯.

కొదవపడు=కొదపడు. అ. క్రి. (√కొదవ) (కొఱఁతపడు, తక్కువపడు)

సీ... తత్ప్రతిమ యంతయు మన కబ్బినఁ బనులన్నియుఁ గొదవపడక సాగు. పరమ. ౫. ౧౪.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క. రంగద్విలాసకుబ్జా,లింగనతోషిత మదీయలీలాసేవా, సాంగత్యవచనరచనల, భంగుల నేమైనఁ గొదవపడెనో యుపేంద్రా. విప్ర. ౪. ౩౭.

(భంగమగు, చెడు.)

క. కొదవపడియెఁ బని యనుచు, న్మది జాలిం దూలి వర్ధమానుఁడు దానిన్, వదినుండి మనుచు నందుల,కు దయాపరతంత్రుఁ డగుచుఁ గొండఱ నిలిపెన్. వేం. పంచ. ౧. ౯౬.

కొదుక. విణ. న్యూనము, తక్కువ.

గీ. తక్కువ కొఱంత పొచ్చెము తగ్గు కుందు, కొదవ లొచ్చు కొదుక యనఁబొదలు న్యూన,ము...ఆం. భా. ౩. ౨౪.

కొదుకు=కొతుకు. అ. క్రి. ౧. జంకు, భయపడు; వెనుదీయు.

క. ఆలంకి యాడుకైవడిఁ, గోలాటం బేయుమాడ్కిఁ గొదుకక కవలై, యాలమునఁ జిడుగుడాడెడు,పోలిక నిరువాఁగు జగడమునఁ గలఁబడియెన్. చంద్రా. ౬. ౮౪.

క. తనకు ననిష్టం బగునో, యని కొదుకుట శంక ...నరస. ౩. ౫౭.

సీ. అడిగినఁ గొదుకక పుడమివేల్పులకు నిచ్చలుఁ బాఁడిమొదవులఁ జాల నొసఁగు. నీలా. ౧. ౪౯.

ద్వి. ఇది యుడుగఁగ వచ్చు నిది రా దటంచుఁ, గొదుకక వర మేఁటికొను మిత్తు ననిన. ద్వి. పరమ. ౨. ౧౦౦ పా. ౨౦ పం.

౨. వర్ణలోపముగా మాటాడు, మాటనమలు.

క. బ్రదికినబలిదైత్యేంద్రుం, డెదఁ దనయపజయముఁ దలఁచి యెంతయు వెతచేఁ, గొదుకుచు నిట్లని పలికెన్, ద్రిదశాహితగురుని న్యాయనిష్ఠురఫణితిన్. దశా. ౫. ౫.

జ: కొదుకుకొను.

కొదుకుకొను. అ. క్రి. (కొదుకు+కొను- స్వార్థమున.)

(జంకు, భయపడు.)

గీ. అల్లనల్లన హరి హరి హరి యటంచు, గోఁయూనఁబోలె నొదుఁగుచుఁ గొదికికొనుచు, ఓష్ఠపదభక్తి మూర్తీభవించె ననఁగఁ, జకితహరిణాక్షి దాసరిసాని యయ్యె. విప్ర. ౩. ౩.

కొదుపు. స. క్రి. (త. కుదప్పు) ఏదేని నోట వేసికొని మ్రింగకుండ ఊరక నమలు. (శ. ర-ఊటం చు.-బ్రా.)

కొద్ది=కొలఁది.

వి. (పరిమితి, పరిమాణము.)

ద్వి. ఇలువేల్పులకుఁ బూజ లిచ్చెదువారు, కలకొద్ది దానముల్ గావించువారు. రం. రా. అయో. ౭౭ పా. ౧౯ పం.

ఉ. ముద్దియమోహ మెంతటిదొ మోహనరూపవిలాస వింటె యే, సుద్దుల నొల్ల దెవ్వరినిఁ జాడఁగ నొల్లదు సొమ్ములొల్ల దే,ప్రొద్దు విడెంబు చల్వలును భోజన మొల్లదు నిద్ర యొల్లదీ, కొద్దికిఁ బచ్చవిల్తునిలకోరుల నేమగుచున్నదో కదా. శశాం. ౪. ౧౦౬.

సీ. తమికొద్ది నధరబింబము గంటిపడనీక మొనపంటి నొక్కింత మోపు మనుచు. అని. ౩. ౧౬. జాహ్నవీ. ౩. ౯౬. దశా. ౫. ౨౮.

(శక్తి)

గీ. వైచి సరగునఁ గ్రమ్మఱ పచ్చి తలుపు, మూసి గడె పెట్టి యిఁక మునిముచ్చుకాన, యిటు మొగం బైన నాకొద్ది యెఱిఁగె దనుచు, నింకికిని వచ్చె నవ్విటకంటకియును. విప్ర. ౪. ౩౧.

వ...రాళ్ల నొడిసెలలఁ బెట్టి చేకొద్దిఁ ద్రిప్పి తీవ్రుటివ్వున ఱువ్వుచు...సానంకో. ౨. ౨౪ పా.

సీ. మొలవంకికొద్ది బెబ్బులిని గెల్చినవాఁడు గరిగె నీముంజేతిగవ్వదండ. చంద్రా. ౨. ౫౮.

విణ. (అల్పము, కొంచెము.)

ద్వి. కొద్దిగా ముత్తెంపుగొనబుపజ్రాల, మద్దికాయ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లడాలుమలయఁ జెక్కిళ్లు. ౯౦. రా. బాల. ౨౦ పా. ౩౦ పం.

(పాటిది, ప్రమాణము కలది.)

సీ. తాళములంతలై తగ నిమ్మపండులకొద్దులై బొం
గరాలుద్ది గాంచి. ప్రబంధ. ౮౧౦.

(వ్యవ) కొద్దివారు గొప్పవారు. కొద్దిమంది.

జ: కొద్దికాఁడు.

కొద్దికాఁడు. విణ. (కొద్ది+కాఁడు.) క్షుద్రుఁడు, అల్పుఁడు.

సీ. కొద్దికాఁడనఁగను క్షుద్రుండు తగు ... ఆం. భా. ౩. ౧౩.

కొన. వి. (క. కొనె. త. కొనై.) ౧. చివర, కొస.

ఆ. నెలరువాలుదీవియల సల్లసల్లార్చు, సోర్ణగండ్ల
యందుఁ జొచ్చి సుడిసి, తిరిగి వేగుఁబోక తె
మ్మెర లెలప్వేఁగ, కొనలవంక లొత్తు ననలఁ ద్రో
చు. భార. ఉద్యో. ౨. ౧౧౨.

ద్వి. కని బౌద్ధుఁడంత నుత్కటకోపవహ్ని, కొన
లను దనుదాన గొని కాలుచుండ. పండితా. వా
ద. ౧౮౭ పా. (వహ్నికొన=అగ్నిశిఖ.)

క. కొనఁ గనని పాపకర్ముఁడు, తను నాహారాదివిధు
లఁ దనుపఁడు మేయన్, జననీఁడు కాలు గ
ట్టున్, మనుటయుఁ జచ్చుటయుఁ గాదు మద్వి
ధ మనఘా. వేం. పంచ. ౪. ౫౭౫.

౨. వృక్షాదులచివరకొమ్మ, అగ్రశాఖ.

చ. భయ మనులొల్లికన్ విమలభావవసుంధరఁ బె
ల్లగించి భక్తి యనెడువిత్తుఁ బెట్టి ప్రతధీనది
సమ్మదవారిఁ జల్లఁగా, నయమున నంకురించుమ
ననల్ గొనలై యొలమిం జెలంగి త, న్మయము
గఁ బ్రాఁకె నంచనఁగ నారులమైపులకంబు లే
ర్పడెన్. కాళ. ౪. ౧౨౨.

చ. ... ఉగ్రత మహాబలురాకకు నోర్వఁ జాల
నా, తని నొకభంగి గెల్తు నని తాఁ దలపోసి హ
రించె నాకులుం, గొనలును జొంపముల్ నిడు
దకొమ్మలు రే యగుడున్ రయంబునన్. భార.
శాం. ౩. ౩౬౪.

౩. గుఱ్ఱపుజూలు, కేసరము.

సీ. తేజినా నున్నతవాజిరై విలసిల్లు... గీ. కొన
యనఁగఁ గేసరం బొప్పు... ఆం. భా. ౨. ౧౬౮.

కొనచీకటి=వేకువ నుండులేఁజీకటి.

గీ. అంతఁ దొలుకోడి గూయ నయ్యతిపాదుఁ, డా
త్మశిష్యులఁ దెలుపుచు నరిగె నదికి, నింద్రుఁడు
ను గొనచీకటి నింతియిల్లు, సొచ్చి నెమ్మేను బూ
ణుకంగ సుందరియును. జాహ్నవీ. ౪. ౭౬.

నడుకొన=నడిమిప్రదేశము.

క. అనుచు నొడఁబాటు లేకున్నను నయ్యుత్త
రుని నొగలనడుకొన నిడి తా, నను రథ మె
క్కి రథికుఁడయి, చనియె నరుఁడు జమ్మి సేర
సమ్మదలీలన్. భార. విరా. ౪. ౭౪.

వ. ...సకలచతురంగంబులం బూఁచున ట్లొనర్చి
యొక్క మోహరంబుగా నమర్చి యందగ్ర
భాగంబునం దాను నిలిచి యిరుగెలంకుల నశ్వ
త్థామసౌబలుల నునిచి నడుకొన శల్యు నిలిపి
యన్నరేంద్రుండు వెన్నుదన్ని నిల్చునట్లు సే
సె ... భార. ద్రో. ౫. ౧౪౨.

సీ. కుతలంబునడుకొనఁ గొలకొండగా నిల్పి శర
నిధి ద్రొచ్చిరి సగరసుతులు. కు. సం. ౧. ౫౭.

కొనరిక్క = రేవతీనక్షత్రము.

క. కొనరిక్క పేరిపాలఁతుక, పెనిమిటినై నాఁగలి
యును బెనుఁదాటిపిడంబును బూని తవలి
కాంద్రన్, దునిమి పుడమిపడఁతి ద్రేఁగు ద్రో
యుదువు గదా. అచ్చ. రా. బాల. ౧౫౭.

కొనగోరు = గోటికొన, నఖాగ్రము. భీమ. ౧.
౧౧౦. రాజ. చ. ౨. ౧౦౮.

కొనముక్కు = నాసికాగ్రము. వైజ. ౪. ౭౮.

కొనరెట్ట = హస్తాగ్రము. రం. రా. అయో. ౭౫
పా. ౫. పం.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కొనబావిలీ = చెవికొనయందు ధరించెడిభూషావిశేషము. (వా)

జ: కొట్టకొన, కొనలిడు, కొనలునిగుడు, కొనలువాఱు, కొనలుసాగు, కొనలొత్తు, కొనసాగించు, కొనసాగు.

కొనటి, కొనటివాఁడు. విణ. కురూపి.

గీ... రూపవిహీనులు దారు రూపు, గలిగి తోలు మేనఁ గొనటులఁ బలికినారు. భార. ఆను. ౫. ౯౩.

గీ. ...కన్యఁ, గులజ నై నను రోగిణిఁ గొనటిఁ జెనఁటిఁ, బరిణయంబగు టొప్పదు...మార్క. ౩. ౨౩౯.

గీ. బుద్ధిమంతునివలన దుర్బుద్ధు లధికు,వలన హీనులు రూపసివలనఁ గొనటి, వా రసూయలు సేయుదు రీరసమున... భార. శాం. ౩. ౬౦.

కొనకొనఁగోడి. వి. బొల్లికోడి, జలకుక్కుటము.

గీ. కొనకొనంగోడి యేట్రింత కొంకనక్క, నమిలి యీ నాలుగిటిదర్శనంబు లెస్స. క్రీడా. ౫౨.

సీ. చక్రస్తనప్రకాశమునకు ఫేనంపుఁగొం గిడి కొనకొనఁగోళ్ల గొణఁగి. ఆము. ౪. ౧౯౩. సుద. ౩. ౧౯౭.

కొనలిడు. అ. క్రి (కొనలు + ఇడు) వర్ధిల్లు, అతిశయించు.

క. ... క్రియ్య దొకయించు కైనన్, డయ్యదు కొనలిడియెఁ దృష్ణ... భాగ. ౯. ౫౬౬.

కొనలునిగుడు. అ. క్రి. (కొనలు + నిగుడు.) కొనలొత్తు, వర్ధిల్లు, అతిశయించు.

ఆ. వాఁడు నతనిరాక పోఁడిగ నిజబుద్ధి, నెఱిఁగి యతనియున్నయెడకు వచ్చి, పరమభక్తి మ్రొక్కి ధరణీసురేశ్వరుఁ,గుశల మడిగి ప్రియము గొనలునిగుడ. భార. ఆర. ౫. ౨౯.

క. అత్తలకు మ్రొక్కి తక్కటి, క్రొత్తడులందఱకుఁ బ్రియము గొనలునిగుడఁ గా,నత్తఱిఁ దిలకించె పరవ,నూత్తమ యై సత్యభామ యుజ్జ్వలగరిమన్. హరి. ఉ. ౪. ౨౨౧.

కొనలువాఱు. అ. క్రి. (కొనలు + పాఱు) వ్యాపించు, ప్రసరించు.

వ...నిజగరుత్కనకరేఖామయూఖంబు లాఖండలారిదిక్కునకు నక్కజంపు టెలమిం గొనలువాఱి యుద్దీపించు ప్రద్యుమ్నప్రతాపవైభవంబునుంబోలెఁ జాల నాలోకనీయంబు లగుచుండ. ప్రభా. ౨. ౧౦౫.

కొనలుసాగు. అ. క్రి. (కొనలు + సాఁగు?) ౧. కొనసాగు, వర్ధిల్లు.

గీ. గోపకాంతలయాసలు కొనలుసాగు,చందమునఁ గోర్కు లెంతయు సందడించెఁ, గడుపులోపల సర్వలోకములు నిడిన, బాలకునితల్లి యైన యప్పద్మముఖికి. వి. పు. ౬. ౪౬.

గీ. ఇవ్విధంబున బ్రాహ్మణుం డెఱిఁగియెఱిఁగి, తిరుగుచుండఁగఁ బెక్కువత్సరము లరుగఁ, గలుగుదురు పుత్త్రు లిద్ద ఱక్కాలమునకుఁ, గుండగోళకవంశంబు కొనలుసాగ. కాశీ. ౬. ౨౩౪.

౨. వ్యాపించు, ప్రసరించు.

వ. ... అనవుడుఁ గనుంగొనలఁ గొనలుసాగుకనలున కనుకూలం బైనహృదయంబు సదయంబుగా నొనరించి... కాశ. ౧. ౫౬.

కొనలొత్తు. అ. క్రి. (కొనలు + ఒత్తు) వర్ధిల్లు.

ద్వి. కొనిపోయె వేడ్కలు కొనలొత్త నపుడు, విను తార్క్ష్యపాద్యాదివిభులఁ బూజించి. రం. రా. బాల. ౨౫ పా. ౨౦ పం.

కొనసాగించే. స. క్రి. (√కొనసాగు) కొనసాగఁ జేయు.

(వృద్ధిచేయు, పెంచు.)

మ. ధన మార్జింపుము నార్జితం బయినతద్ద్రవ్యంబు చేరంబుచేఁ, గొనసాగింపుదు వడ్డివాసివలనన్ గూర్తున్ మఱిం గొంత... ప్రబోధ. ౪. ౩౩.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కొనసాగు. అ. క్రి. (కొన + సాఁగు?) ౧. ప్రసరించు, వ్యాపించు; ప్రవహించు.

గీ. కాలమనుకువిందుఁడు చంద్రికాపటంబు, నేయఁ బన్నినమగ్గమొకో యనంగ, నవమయూఖాళి గొనసాగి మిన్నుల నొప్పె, విధుఁ డమరవానిగృహాభిత్తి వివర మనఁగ. కళా. ౮. ౧౪.

చ. నొసలను ముంగురుల్ చెదర నూల్కొని ముక్కరడాలు మోవిపై, వెసఁ గొనసాగ ... జాహ్నవీ. ౧. ౧౮౬.

సీ. ముజ్జగమ్ముఁ బవిత్రముగఁ జేయుతీర్థమ్ముఁ గొనసాగఁ జేసినయనఘమూర్తి. విజ. వి. ౧.౧౨౭.

౨. వర్ధిల్లు, పెరుఁగు, అతిశయించు.

ఆ. కొడుకుఁ గన్న వేడ్క గొనసాగ రోహిణిఁ, జీరఁ బంచి చిత్రచేలములను, మండనముల నిచ్చి మన్నించె నందుండు. భాగ. ౧౦ పూ. ౧౯౭.

వ. నాబంధువర్గంబు బంధువర్గపుఁడీఁగయుంబోలెఁ గొనసాగి బ్రదుకుం గాక యని యాశీర్వదించి ... కాశీ. ౪. ౧౬౯.

సీ. మత్పాదభక్తి యాత్మకు జనించినమాత్రఁ గొనసాగి జ్ఞానంబు గుదురుపడును. దశా. ౧.౨౨౨

౩. పూర్తియగు; నెఱవేఱు, సఫలమగు.

గీ. అమ్మహాపూజ గొనసాగినట్టులైన, సంగరంబున గెల్పునేశత్రునైన, విఘ్న మొందిననోడు సవ్విధము మత్త, చిత్తుఁ డాట గణింపక చేయఁ దొడఁగె. ఉ. రా. ౩. ౨౦౪.

గీ. ...అశక్తులైన,వారిచేఁతలు కొనసాగి వచ్చునెట్లు. వరాహ. ౧౧. ౨౮.

గీ. వేలుపులవేల్పు మా మొఱ యాలకించి, కనికరపుఁజూడ్కిఁ గనుఁగొని; గాట మగుచు, నెదలఁ బొదలెడునళు కెల్లఁ బ్రిదిలపఱిచి, సాఁకవే కోర్కు లిఁకఁ గొనసాగఁ జేసి. అచ్చ. రా. బాల. ౬౯.

కొని=కొన్ని.

క. మనుజపతి యివ్విధంబునఁ, దనచెలియింటికిని మ్రుచ్చుఁ దప్పన నొప్పిం, చినయట్టుల మదిని సరకు, గొనక మఱచి యున్నయెడను గొనిదినములకున్. నిర్వ. ౭.౬౩.

(హల్లు పర మగుచో 'ఇ'కారము లోపించుటయుఁ గలదు)

ఉ. కొన్ని గొణంగి కొన్గినిసి కొన్ని తుటారములాడి...పాండు. ౮. ౧౮౭.

కొనితెచ్చు. స. క్రి.(కొని+ తెచ్చు)తీసికొనివచ్చు.

వ. భగీరథుం డనురాజన్యుండు కపిలముని ప్రదీప్తకోపానలదగ్ధు లగుసాగరుల నిరయంబువలన నుద్ధరించుటకై తపోవిశేషంబున మందాకినిం గొనితేర...కాశీ. ౪. ౨౮.

క. తోరపులత్తుకచాయల,వారువములు గట్టి మహిషవరకేతువు నె,ల్వార సమకట్టి తే రా,సారథి గొనితేర నెక్కె సంరంభమునన్. ఉ. రా. ౩. ౩౮౩.

చ. ఇతరులు రాకమున్న యది యెక్కడఁ బెట్టినదానవో సుశీ,ఘ్రతఁ గొనితెమ్ము తల్లిఖుతుఁ గన్నులఁ జూచినదాఁక నామనం,బతిముదితంబు గాదు...ప్రభా. ౧. ౧౩౬.

కొనిపించు. స. క్రి. (√ కొను) కొనఁజేయు.

(విలువకు పుచ్చుకొనఁజేయు.)

ఉదా: మగనిచే ఆమె జరీచీర కొనిపించినది.

కొనిపెట్టు. స. క్రి. (కొని+ పెట్టు) కొనియిచ్చు, విలిచియిచ్చు.

సీ. మురువుతో నామేలిముసుఁగు దీసినవేళఁ గొనిపెట్టు మందునో కుప్పసంబు. గంధ. ౧౩౧.

కొనిపోవు, కొంపోవు. స. క్రి. (కొని+పోవు) అపహరించు; తీసికొనిపోవు.

క. నాచిన్నిముద్దుఁగూఁతురు, నాచక్కనితల్లి వీథి నడయాడఁగ న,న్నీచు కొనిపోయె సాళ్వము, రాచిలుకం గొంచుఁ బోవుక్రమమునఁ దండ్రీ. రాజ. చ. ౨. ౩౧.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క. చంపినఁ జంపుము న న్నటు, గొంపోకుండినను జాలు కొసర కదయకన్, జంపిన నక్కొనికటిన మతి, కొంపోయిన నెంద చెట్లగుదురో యెఱుఁగన్. ప్రభా. ౩. ౧౪౩.

ఇట్లే: కొనిచను, కొంపుఁజను, కొంచేఁగు, కొంచుఁబోవు.

క. శౌరి యిదె పారిజాతము, గోరికఁ గొనిచనుమ మనలఁ గొనిపోఁ డని లోఁ, గూరిన నెవ్వగఁ దక్కిన, భూరుహములు మసురసాత్రుపూరము నించెన్. పారి. ౪. ౫౨.

చ. భామినితోడ నిట్లనియెఁ బద్మదళాక్షుఁ గానఁ బోయెదన్, గోమలి బల్దరిద్రులము కొంచుఁ జనన్ మన కద్ది వస్తు వా, స్వామికి నిష్టమైన యది సంగతియే చన రిత్తచేతులన్, భూమిపు లొద్దకున్ సతులపొందులకున్ గురు లున్నచోటికిన్. కుచేల. ౧. ౧౦౩.

శా. ... నా, కుం గాంతాజనులం దగంగఁ బురికిం గొంచేఁగు టర్హం బగున్. భార. శల్య. ౨. ౨౧.

క... రాచిలుకం గొంచుఁబోవు... రాజ.చ. ౨. ౩౧.

కొనియాట. వి. (√కొనియాడు) కొనియాడుట.

(శ్లాఘనము)

ఉ. ... అ, త్యాదరవృత్తి మీరు విజయాశ ననుం గొనియాటఁ జేసి యాఁ, గాదన కియ్యకొంటి ...భార. ద్రో. ౧. ౮౩.

క. నకులసహదేవనయశా, స్త్రకళావేదిత్వమునకు జను లనురాగా, ధికులై మిమ్ముం గొనియా, టకు నాతఁడు మనసు గీడ్పడం జింతిల్లున్. భార. శాం. ౧. ౧౭.

(ఆచరించుట)

సీ. తలఁపంగ నాద్యమై తనకుధర్మమ మెప్పుఁ గొనియాట నాస్తికగోష్ఠిఁ జనమి... గీ...ఇన్నియును శిష్టచరితంబు లిద్ధచరిత. భార. ఆర. ౫. ౪౪.

(కొలుచుట)

క. కడుఁ గ్రొత్తలు నీ విటు నను, బడుగుం బాటించి మిన్ను ప్రాఁకించెదు నీ, యడుగులఁ గొనియాటకుఁ బను, పడి నారము నీకు మమ్ముఁ బాడియె పొగడన్. హరి. ఉ. ౯. ౫౨.

కొనియాడు=కొండాడు. స. క్రి. (కొని+ఆడు.)

౧. మెచ్చు, పొగడు, స్తుతించు.

క. తనపలుకు లోక మెల్లను, గొనియాడఁగఁ దగిన లోకగురుఁడు... భార. ఆది. ౭. ౨౪౬.

చ. హరుఁ జెడనాడి వీరిఁ గొనియాడెదు పెద్దవు నీవు... కు. సం. ౨. ౧౬౬.

౨. గౌరవించు, ఆదరించు; పాటించు, లక్ష్యపెట్టు.

చ. ... నీగురువుఁ బోల్తి తగం గొనియాడు మెట్లు నె, ప్పె నటులు భక్తిమై నడవు... భార. విరా. ౧. ౨౫౨.

సీ. కుంతీమహాదేవికోడండ్రలోపల నగ్గలంబుగఁ గొనియాడఁ బరఁగి. భార. విరా. ౨. ౨౧౬.

క. అనినఁ బితృదేవతలు మా, కును నీకును నరకగతి యగుం జుమ్మీ నీ, మనమున మావచనంబులు, కొనియాడక విడిచితేని కులజలధిశశీ. మార్క. ౭. ౧౯.

౩. భజించు, సేవించు, కొలుచు.

క. ... నీవు నివ్విధములజనములం, గొనియాడుము వారలు శో, భనము లొసంగుదు రఘంబుఁ బాపుదురు కృపన్. భార. ఆను. ౨. ౧౩౬.

సీ. స్వర్గకాములు పితృవర్గంబుఁ గొనియాడి యిహలోకసుఖలీల లెల్లఁ గాంచి. హరి. పూ. ౨. ౧౩౦.

౪. కాపాడు, రక్షించు, పోషించు.

గీ. ...అతనిపుత్రకులు దాని, నెంగిసులు పెట్టి కొనియాడ నెలమిఁ బెరిఁగి. భార. కర్ణ. ౨. ౫౪.

క. విను మగ్గోవిందుఁడు సఖుఁ, డును బంధుఁడుఁ గార్యకర్మఠుఁడునై నిన్నుం, గొనియాడుమండ దురితం, బను పేరును గలదె నీకు ననఘచరిత్రా. భార. శాం. ౩. ౪౯.

క. విను భక్తియు వెఱపుఁ గలిగి, యపజన్ములు వె

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ద్దవాని నారాధింపన్, జనవర యతండు తమ్ము
లఁ,గొనియాడన్ సిరికిఁ బట్టగుదు రుజ్జ్వలులై.
భార. అను. ౮. ౧౩౨.

మూ: సహ్యేషాం వృత్తిదాతా స్యాత్సచైతాన్
ప్రతిపాలయేత్, కనిష్ఠాస్తం నమస్యేరన్ సర్వే
ఛందానువర్తినః. సం. భార. అను. ౧౬౨. ౧.
రం.రా. కిష్కిం. ౨౧౬ పొ. ౨౩ పం.

౫. అవలంబించు; ఆచరించు.

చ. ఇది శతవృద్ధమాజనని యిప్పుడు మృత్యువుఁ
బొందె నిట్లు నే,యుడుదు కులప్రయుక్తమ
గుచున్న సనాతనధర్మ మిత్తెఱంగ దహనకర్మ
మొల్ల మది గానిదిగా మును నిశ్చయించి మా,
మొదలిటివా రొనర్చువిధమునుం గొనియాడితి
మేము నియ్యెడన్. భార. విరా. ౧. ౧౬౯.

క. విను రాజు లెట్టిధర్మము, గొనియాడుదు రట్ల
నడచు గుఱుకొని ధాత్రీ, జనము ...హరి.పు.
౨. ౭౭.

క. అనిన నతఁ డిట్టిధర్మము, కొనియాడక వ్రతము
లొండు గోరి నడపఁ గాఁ,బని యేమి...భార.
శాం. ౬. ౫౦౮.

౬. తలపోయు.

క. విధివశమునవచ్చినకీ,డఘములు గొనియాడి వ్రేఁ
గులై విపులభవాం, బుధి మునుఁగుదురు ...
భార. అను. ౧. ౯.

శ్లో. కోహ్యాత్మానం గురుం కుర్యాత్ ప్రాప్తవ్యే
సతి చింతయన్, ప్లవం తే ధర్మలఘువో లోకేం
భసి యథా ప్లవాః, మజ్జంతి పాపగురవః శస్త్రం
స్కన్నమివోదకే. సం. భార. అను. ౧. ౨౨,
౨౩.

కొనివచ్చు. స. క్రి. (కొని + వచ్చు) తెచ్చు.
(తీసికొనివచ్చు)

గీ....సాహిణి యొకండు, కర్తయెదుటికిఁ గొనివ
చ్చె గంధవాహ, బాంధవం బగుఘోటకమహాసైం
ధవంబు. మనుచ. ౮. ౨౭.

(పైఁడి చేఁప) సీ. తనసంతతికి పేఁతఁ గొనివచ్చు
రీతి దిక్కరిశరీరంబులగరుల నాను. దశా. ౧.
౨౭౯.

కొను. స. క్రి. (త. కొళ్.) ౧. గ్రహించు.

(క) పట్టుకొను.

తరళము...ఏను తీర్థము లీసము ద్రతటంబునన...
వీని నెన్నఁడు నాడనో, డుదురు సన్మను లిందుఁ
గోల్మొసడుల్ గొనున్ వడిఁ జొచ్చుదున్. భా
ర. ఆది. ౭. ౧౮౭.

సీ. గంధర్వకామినీకాముకవ్రాతంబు లాతాలఁ గొ
ని మోఁది లజ్జఁ గొంద్రు. హర. ౫. ౧౦.

ఉ. ముందల పట్టినట్లు తనముఖ్యతరాస్త్రము గొన్న
దేవకీ,నందనుఁ జూచి...పారి. ౫. ౩౭.

(చ) తీసికొను; తీసికొనిపోవు.

ఆ. ... అతివపిండుఁ, గరులఁ దురగములను నరదం
బులను గొని, యరుగు దెంచె ... భార. మూ.
౧౪౫.

క. చని సంప్రార్థించి యతనిఁ,గొని రుద్రునిఁ గాం
చి నీసఖుం డీతఁడు వ,చ్చినకార్యము కృపతో
డను,విను మని దండంబు లెఱిఁగు వినిపించెఁ ద
గన్. భార. శాం. ౩. ౧౧౨.

(ట)-ధనాదులు-ప్రతిగ్రహించు; పరిగ్రహించు,
స్వీకరించు.

గీ. కపిల యిచ్చినవానిన కాదు నిజము, కొన్నవా
నిని బుణ్యాత్ముఁడుగఁ జేయు. భార. అను.
౩. ౧౦౩.

క. విను మిచ్చెద నని యీమియుఁ, గొనియెద నని
పలికి పిదపఁ గొనకునికియు న,త్యనృతంబులు
సత్యవ్రత,మునకుం దొలఁగంగ మనకు భూవర
తగు నే. భార. శాం. ౮. ౧౫౦.

క. కా కేమి తన్నుఁ దిట్టెనె, కోకిల తన కేమి ధన
ము కో కొమ్మనెనే,లోకము పగ యగుఁ బరు
సని, వాకునఁ జుట్ట మగు మధురవాక్యమువల
నన్. కవిక. ౨. ౭.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క. వే కందమూలఫలములు, కోకొం డని యొసఁగ
నందికొని నమలి కపుల్. భా. రా. కిష్కిం.
౬౫౫.

(త) లోఁగొను, ఇముడ్చుకొను.

గీ...సముద్రంబులోన బుజ్జి, నైవఁ గొన్నంత గొ
నుఁ గాక...భార. భీష్మ. ౨. ౨౮౨.

౨. అపహరించు; హరించు.

క. ఆమిష మని దానిం గొనఁ, గా మది సమకట్టి
యొక్క ఖగ మాఖగమున్, వ్యోమమునఁ దాఁ
క...భార. ఆది. ౩. ౨౯.

గీ. ... బ్రాహ్మణధనంబు గొనుట ధర్మంబు గాదు,
మనుజపతులకుఁ దగియెడిమానికంబు, గాన వి
డుచుట నీతిమార్గంబు గాదు. వరాహ. ౫. ౫.

క. ఉన్నఁ గని యప్పుడఁతి యో, యన్న విడువు
భుజగనాథు ననవుడు నతఁ డీ,పిన్నాతని ప్రా
ణంబులు, గొన్నది యిది దీనియసుబుఁ గొని
యొద ననియెన్. భార. అను. ౧. ౭.

౩. ఆధారముగాఁ జేసికొను; అనుసరించు.

గీ. ... ఎవ్వరిఁ గొని యతండు, కౌరవులమీఁద నె
త్తి రాఁ గలుగువాఁడు. భార. ఉద్యో. ౨
౧౬౯.

క. తమతమదేశంబులకై, మిముఁ గొని పాండవుల
గెలుచుమెయికోలున భూ,రమణులు గొంద
ఱు వచ్చిరి...భార. భీష్మ. ౧. ౩౧.

గీ. పురము వెడలి గోమతి యనుపుణ్యతటిని, నడుము
కొని చని యారాజనందనుండు, దీనియావల ది
సనొకో ద్విజకుమార,వరులయూ రని యడుగం
గ వారు సేరి. మార్క. ౩. ౬౬.

౪. కావించు, చేయు.

క. వడి దొనఁ దిగుచుట దొడుగుట, వెడలం దెగ గొ
నుట శరము విడుచుట గానం, బడక విలు గుడు
సువడుటయు, నుడుగక రక్కసులు పడుటయు
ను గానఁబడున్. భా. రా. అర. ౧. ౨౭౪.
(తెగగొను=జ్యాక్లృప్తిచేయు.)

చ. ధనువుల నిట్లు బాణములు దారుణలీల సమర్చి
బద్దెగల్, గొని నిగిడింప...భా. రా. అర. ౨.
౨౭౪.

౫. పొందు, ప్రాపించు. (ఇది పెక్కుపట్ల విశేష్యముల కను ప్రయుక్తమై ఈయర్థముతో శబ్దపల్లవక్రియగా ఏర్పడుచున్నది. ఉదా: తెవులుగొను, భయముగొను, ముదలుకొను.)

గీ. కుసుమధనువున నెవ్వండు గొను విజయము. భా
గ. ౧౦ ఉ. ౧౦.

ఉ. ... సురేశ్వరాదులం, బన్నములాడి నీమగని
పక్షము పల్కెదు గాక బేల నీ,కొన్నమదు
ల్జగజ్జనులు గొందురె వ్రాత్యులఁ బూజ్యులం
దురే. కు. సం. ౨. ౧౬౯.

క...ఈతటినిం, గనుఁగొను పుణ్యుఁడు మిక్కిలి,
కను గొను నెన్నుదుట నెన్నఁగాఁదర మగునే.
దశా. ౧. ౧౨౩. పాండు. ౧. ౭౧.

౬. లక్ష్యముగాఁ జేయు, గుఱిగాఁ జేయు.

ద్వి. ... ఇంద్రజిత్తు, పసిఁడిపింజల నొప్పుబాణ
ము ల్దొడిగి, గోముఖుం డనువానిఁ గొని కాఁడ
నేసె. రం. రా. ఉ. ౭౫ పా. ౧౭ పం.

౭. లక్ష్యపెట్టు, సరకుసేయు.

క. కొనరు బుధులమాట నాస్తికులు వినయనిధీ.
భార. శాం. ౬. ౨౨౫.

చ. ... భుజశక్తి నెవ్వరిం, గొనక కరంగి రజ్జపలు
కుల్ గడుఁ బెక్కులు పల్కు దెప్ప నీ,వు ...
భార. మహా. ౪౪. భార. ద్రో. ౫. ౩౨. నృసిం.
౪. ౨౧.

౮. వశపఱచుకొను, ఆక్రమించు, స్వాధీనపఱు
చుకొను.

సీ. అభయంబు వేఁడిన నందఱఁ గృపఁ గాచి యేచి
యీపెన్నెలయెల్లఁ దాన, కొని యధ్వరములు
పెక్కొనరించి ...భార. శాం. ౧. ౨౩౮.

చ. బలిమిఁ దదీయు లప్పుడు సభామునిముఖ్యుల చె
ట్టఁ బట్టి యా, తలఁ బడవైచుచుం డమకుఁ దా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మెయవారణఁ దత్తదాసనం,బులు గొని కూరుచుండిరి ...ప్రభా. ౧. ౮౨.

గీ. ఇందు ర మ్మన్నచోట ని ల్లెల్లఁ గొనుట. కుచేల. ౨. ౨౩.

౯. తాల్చు, ధరించు.

క.నలువదితొమ్మిది రూపం,బులు గొనియుం బుష్పగంధములు మోవఁగ లే, కలసియుఁ దెమ్మెరలానుం,బలుమఱు యువజనము మేనిపులుచని చెమటల్. పాండు. ౧. ౧౮౫.

సీ.కొమ్ముకత్తులమెఱుంగులనెల్ల పావడల్ గొనునది మస్తేనుఁగులచయంబు. కుచేల. ౨. ౧౨౭.

౧౦. పూను.

క. విను మప్పలుకులు పాటిగఁ, గొని దుర్యోధనుని తోడఁ గొంటిని బగ...భార. కర్ణ. ౩. ౬౦.

ఆ. హితజనంబు లెదుర నీతని కెడ లైనఁ, బ్రాణమిత్తు ననుచుఁ బ్రతినఁ గొంటి. జై. భా. ౮. ౯౦.

౧౧. కలియు, కూడు, చేరు.

సీ. కమలకాననమధ్యకలహంసవిభుభాతిఁ గూర్మి నెచ్చెలిపిండు గొని చెలఁగుచు. పాండు. ౨. ౩౧. కేయూర. ౪. ౧౬౫.

౧౨. తలఁచు, ఎంచు.

క. అది రవి గ్రుంకుటగాఁ గొని,మద మెసకం బెసఁగ నార్చి మనసైన్యంబుల్, వొదలె...భార. ద్రో. ౪. ౩౧౬.

ఆ. దనుజుఁ డనుచు మనుట తప్పుగాఁ గొనకుమీ. రుక్మా. ౫. ౧౬.

క. కటకట మనవా రిది దుర్ఘటముగఁ గొని యెంత చింతఁ గావించెద రెప్పటి కింక నేను మే మెంతటిపగయును దీర్ప లేమె తమయాజ్ఞపసన్. ప్రభా. ౨. ౫౫.

౧౩. నెఱవేర్చు, సాధించు.

క. రాణింపఁ బల్కి తనపని, జాణై కొను ... ఆము. ౪. ౨౬౯.

ద్వి.పెనుపొందఁగా సామభేదదానములఁ,గొన రానికార్యంబు గొనకొనె నేని,మఱిగదా దండంబు. రం. రా. యు. ౨౯౯పా. ౧ పం.

౧౪. తెచ్చుకొను, తెచ్చిపెట్టుకొను.

చ. కిలకిల నవ్వు మోవిపలుగెంటుల దీటుఁ గుచంబు లోరగా, చెలువడఁ బైఁటవేయు నెఱివింతగఁ గేరు మరుల్కొనంగ బెళ్కులు గొనఁ జూచు లేనివగలుం గొని మాటికిఁ గుల్కు... హంస. ౧. ౨౧౭.

౧౫. చేరనిచ్చు.

వ. ... క్రేపులం గొననియావులం దొలఁగంగట్టి పిల్లు పెట్టియు మందులు సల్లియుం జాల దుఃఖపఱిచి చేఁ పెఱింగించువారును. హరి.పు. ౫. ౧౪౨.

౧౬. (నృత్తాదులను) ప్రయోగించు.

క. మద్దెలసద్దున నీతని, నిద్దురమఱ్చెల్లఁ బోవ నేర్పు మెఱయ నే,నిద్దముగ దేశిఁ గొనియెద,నొద్దికగా నుండుఁ డనుచు నొనరిచి సఖులన్. వాల్మీకి. ౩. ౧౨౨.

౧౭. భుజించు, తిను.

క. విను మధురాహారంబులు, గొనుటయుఁ బెక్కండ్రు నిద్రగూరినయెడ మేల్కొని యునికియుఁ గార్యాలో,చనముఁ దెరువు నడచుటయును జన దొక్కనికిన్. భార. ఉద్యో. ౨. ౩౮.

క. తనుయాత్రకుఁ గా నశనము, గొనుఁ బూర్ణముగాఁ గొనండు...భార. శాం. ౫. ౩౨౧.

౧౮. త్రాగు.

క. శ్రీపాదంబులు గడిగెను, శ్రీపాదోదకము గొనియె...హర. ౨. ౧౨౪.

క.ఎనుబదియేఁడులవార్ధక,మునఁ బ్రాక్తనశక్తి యుడిగిపో దాతనికిన్, దినియెడిది పెద్దమాంసము, కొనియెడియది కల్లు మనసుక్రొవ్వెట్టుడుగున్. శివరా. ౪. ౧౫.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చ... అన్న మేమియుం, గుడువదు నీరముం గొనదు...భాగ. ౧౦ పూ. ౧౮౨౯.

౧౯. నెలకుఁదీసికొను, నిలుచు.

క. ఏ మస్మైద మనినఁ బృథివి, యోమనుజాధీశ కొనుట యొప్పెడు తెరు వెం, దేమియును నెగ్గు లేదీ, భూమిసురులకోర్కెఁ దీర్చిపుచ్చుము ప్రీతిన్. భార. అశ్వ. ౪. ౯౫.

సీ...అస్మైద నూఱుగోవుల కెవ్వరేఁ గొనుఁడు... హరి. పూ. ౨. ౪౦.

౨౦. ఖండించు, నఱకు.

చ... ఎ,క్కుడునెన రాహుమస్తకముఁ గొన్న సుదర్శనదేవుఁ గొల్చెదన్. ఆము. ౧. ౯.

౨౧. కొట్టు, వ్రేయు.

సీ. కొనె మాఱెఁ జదిపె నాఁగను గొట్టె నని తోఁచు...ఆం. భా. ౩. ౧౩౨.

మ ...భీమపార్థులును గో కొమ్మంచు నొక్కుమ్మడిన్, గవియన్ ... భార. భీష్మ. ౩. ౩౯. మార్క. ౧. ౧౩౫.

౨౨. నాటు, కాఁడు.

చ. ఒకబలుతూ పురంబు గొని యుచ్చిచనం గరమల్గి యేయుఁడున్. భార. ద్రో. ౫. ౧౮౩.

చ. హలధరుఁ డేకలవ్యహృదయంబు గొనన్ ఘనశక్తి వైచినన్. ఉ. హరి. ౩. ౧౦౬.

ద్వి.పరతేర నొకకొయ్య యరకాలు గొన్నఁ,జురచుర నరములు స్రుక్కఁ దివుచుడు. పండితా. పురా. ౧౩౨. పా.

అ. క్రి. ౧. నెలకొను, ఉండు.

చ.మనమునఁ గొన్న నెవ్వగలు మాన్పి ఘటింతురు కావ్యసమ్మదం, బనఘకథాముఖంబున హితాహితబోధ .మొనర్తు రింపుగాఁ,గనుఁగొనుకంపె సద్భుతముగా నెఱిఁగింతు రతీంద్రియార్థముల్, ఘనమతు లెల్లవారికి నకారణమిత్రులు గారె సత్కవుల్. కవిక. పీఠి. ౭.

౨. పనికివచ్చు, చెల్లు, సాగు.

ఆ. కుటిలబుద్ధు లిచటఁ గొనవు నెట్టన ఘన, దోర్బలంబు మెఱసి తొడర వలయు, నతఁడు గాండివమున నడ్డసాళులు వైవఁ, దురుల సంపవాన గురియుఁ గాని. భార. విరా. ౪. ౯౮.

మ. అనిశం గ్రోధకపాయితాత్ముఁడయి మిథ్యాశల్ప నీవాఁడుముల్, గొన విచ్చే నని మండలీకృతరణతోఁ దండనిర్ముక్తశ,స్త్రనికాయంబుల సేనలన్ గడపి... జై. భా. ౫. ౧౦.

౩. అతిశయించు, విజృంభించు; వ్యాపించు.

సీ. పరితాపశిఖిశిఖ ల్దరికొని వనములోఁ గార్చిచ్చులై కొని కాలుచుండు. కు.సం. ౫. ౬౫౧.

చ. గనగన నెల్లప్రొద్దుఁ గొని క్రాలెడువేఁడిమిఁ బేర్చుభర్తమే, నెనయును దగ్గఱన్ సయిఁపకెంతయు భీతి నొదుంగుచున్ ... హరి. పూ. ౧. ౯౬౮.

౪. అగు, ఏర్పడు.

ద్వి.గుంపులుగుంపులుగొని తన్ను దూఱ,సాం చేరి రామునిసుద్ది చెప్పుచును. రం. రా. అయో. ౧౨౧పా. ౨౯పం. (గుంపులుగుంపులుగొను= గుంపులుగుంపులుగా ఏర్పడు.)

౫. ఇది సకర్మకక్రియలకు ఆత్మనేపదార్థమునందును అకర్మకక్రియలకు స్వార్థమందును అనుప్రయుక్తమగును.

ఉదా: చంపికొను, కొట్టుకొను, దాఁగుకొను,పండుకొను, మొ.

చంపికొను:-

చ. ... భీ,ష్ముని నెసకొల్పి సేనలకు ముఖ్యుఁడ వీవని యుబ్బఁజేసి యీ,నునఁ దలపెట్టి చంపికొనఁ జూచె సుయోధనుఁ డింత నేమనున్. భార. ఉద్యో. ౪. ౨౦౮.

రవులుకొను:-

సీ. ...అవుల నాపాటూన్నర రవులు కొనియె. ఆము. ౧. ౩౬.

(కోన్, కోఁగన్, కోఁగాన్, కొంచు, కొన్న, కోక, కోని, కొందుకు, కొంద్రు, కొండురు, కొంద్రు, కొమ్ము, కో, కోకొమ్ము, కోవయ్య మొదలగు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

విశేషరూపములు వ్యాకరణములనుబట్టియు ప్రయోగములనుబట్టియు గ్రహింపవలయును. కొన్ని ప్రయోగము లీక్రింద ఈయఁబడినవి.

చూచికొండము=చూచికొందము.

ఆ. ... చూచి,కొండ మెల్లపనియు రండు వేగ. భార. మా. ౧౭౩.

కొండ్రు=కొందురు.

సీ. ... మీలయట్టుల బలవంతు లల్పులఁ దమకు నాహారములుగఁ.గీ.గొండ్రు భూపతి లేకున్న మండ్రె జనము,లు...భార.శాం. ౨. ౨౪౪.

కొండు=కొనుఁడు.

ఉ. కొండని వేడ్కతోఁ బసిఁడికొండ ధనార్థుల కెల్లఁ బంచి యీ,కుండుట...నైష. ౧.౪౧.

కొండ్రు=కొనుదురు.

శా. స్వామిద్రోహము వాపికొండ్రచట... కాశీ. ౬. ౩౭.

చవిగొను=౧. రుచిచూచు, ఆస్వాదించు.

సీ.ఏమి దాఁ జవిగొన్న హృదయేశుకెమ్మోవి దోఁపక యది మున్న దోఁపకుండె. కళా. ౬. ౨౧౮.

౨. తిను; అనుభవించు.

మ. వివిధాజ్యాహుతిధూపదీపములు నైవేద్యంబు నీయగ్ని మున్,జవిగొన్ బిమ్మట భుక్తిముక్తులు నవశ్యప్రీతిగా నెప్పుడున్,జవిగొండ్రం బురుహాసనాచ్యుతమహేశానాదిబృందారక, ప్రవరుల్ ...కాశీ. ౩. ౨౦౬.

తెవులుగొను, తెవుళులుగొను=రుగ్ణమగు, వ్యాధిగ్రస్తమగు. భార. ఆది. ౪. ౪౩, అను.౪.౨౧౮.

భయముగొను=భయపడు. భార. ఆర. ౨.౯౮.

భుక్తిగొను=భుజించు. కాశీ. ౨. ౭౪.

జ:కొంట,కొండాట^{1},కొండాడు^{1},కొనితెచ్చు, కొనిపించు, కొనిపెట్టు, కొనిపోవు,కొనియాట, కొనియాడు,కొనివచ్చు, కొనుగోలు^{1},కొనుబడి, కొనుమొదలు, కొలువు^{4}, కో^{2}, మొ.

కొనుఁగోలు^{1}. వి. (√కొను) కొనుట, క్రయము. (శ. ర.)

కొనుగోలు^{2}. వి.నాట్యయోగ్యతద్ధిత్తాదిశబ్దోచ్చారణము.

మ. ఏకతాళంబున వీరమర్దళరవం బేకంబుగా నట్టువుల్,ధికతోంతత్తకఝుంకుఝుంకుకిణతోం ధత్తాంకియల్లోధకు,ధ్ధికుతెత్తెయ్య ధిమికుక్కుతక్కుధిగుతాంధిత్తాత్తతాళంబులన్, గకుబంతంబులు మాఱుపల్కకొనుగో ల్గన్పట్ట నప్పట్టునన్. ప్రబంధ. ౯౮.

కొనుజో=కొణుఁజో. వి. పిడుఁజు, పసులదేహమందు చేరి రక్తము పీల్చెడిజంతువిశేషము.

సీ. ఎరువు తిప్పలుగొని యెల్లమఁదలు గొనుజెక్కి మేపులచోటు ద్రొక్కఁబడియె. హరి. పూ. ౬. ౪.(శ. ర.ప్రాఁతప్రతిపా-కొనుజెక్కి=కొనుజలుపట్టి.)

కొనుబడి. వి. (√కొను) కొనుగోలు, క్రయము. (శ. ర.)

కొనుమొదలు. వి. (√కొను) క్రయధనము,కొనుటకిచ్చినసొమ్ము. (శ.ర,బ్రౌ.)

కొన్నాళ్లు. వి. బ. (కొన్ని+నాళ్లు) కొన్నినాళ్లు, కొన్నిదినములు, కొంతకాలము.

గీ. మున్ను కొన్నాళ్లు పలుగాకిమూఁకలోనఁ, గలసిమెలఁగిన తెఱఁ గెల్లఁ గానిపింపఁ,జేడియలమీఁద గ్రుడ్లబ్బసేయ రాకు,కోయిలా యింక నీయిల్లు గూలిపోను. నీలా. ౩. ౨౪.వసు. ౧. ౧౨౩.

కొన్ని=కొని. స. జా. (చూ. కొంచెము-'కొంత' శబ్దమునకు అమదర్థకబహువచనరూపము) కతిపయార్థకము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. బాగాలు వెస నొక్కపద్మాక్షి యొసఁగిన వెగ్గ
లం బని కొన్ని వెడల నుమిసి. మనుచ. ౩. ౬౬.

ఉ. కొన్నిటిఁ బాగ్ద్వ్యముల్ నలియఁ గొన్నిటి
వీపులు పిండిపిండిగా, నన్నిటి భీముఁ డుద్భ
టగదాహతి నేనిక వేఁటలాడఁగన్. భార.భీష్మ. ౨. ౨౧౧. (ప్రాఁతప్రతులపాఠము.)

ద్వి. ... మఱికొన్ని వేల్పులు...బస.పు.౪.౩౧౩. (ఇట మహన్మహాత్త్యర్థకముగా నుపయోగింపఁబడినది.)

కొపురు. వి. (సం. గోపురమ్.) ౧. శిఖరము.

క. దాఁటుటయుఁ గొండకొపురులు, బీఁటలువా
ఱెం గడిందిబీతున జేజే, దాఁటు పడంకం
బాఱెను, గాటపుఁబయ్యెరల మొగులు గడ
లకుఁ బాఱెన్. అచ్చ. రా. కిష్కిం. ౧౦౨.

౨. ఉన్నతి.

ఆ. ... గొనబుఁగొను, గొంచెతనముఁ బిఱుఁదుఁ
గొపురును బొక్కిలి, లోఁతు నెన్న నెనగలు
గుట యరిది. అచ్చ.రా.ఆర.౨౩. (శ.ర.పా)

కొపెర=కొప్పెర. వి. పెద్దమూతి గలపాత్రము.

సీ. సారాయికొపెరగంజాపాడుల్ దెమ్మంచు
హరిణితోఁ గడు నెగ్గులాడి రనుచు.కువల.౧.౪౧.

కొప్పరము=కొప్రము. వి. ౧. శిఖరము, అగ్రము. (శ. ర.) ౨. మూఁపు.

గీ. కొప్పరము మూఁ పటంచన నొప్పు నంస, ము
... ఆంభా. ౨. ౧౩౭.

క. అప్పుడు భయవిస్మయములు, ముప్పిరిగొన న
శ్వశిరుఁడు ముందటఁ బైపై, నుప్పరము లెగ
యుగరుడుని, కొప్పరమున నున్న కపటగోవిం
దునకున్. వరాహ. ౧. ౧౪౨. ఉ. హరి. ౬. ౧౦౯.

విణ. విజృంభితము, ముమ్మరము.

ఉ. ... రోగముల్, కొప్పర మైనచో...దా.శ. ౧౬.

జ: కొప్పరించు, కొప్పరింత.

కొప్పరించే. అ. క్రి. (√కొప్పరము) ౧. విజృంభించు; అతిశయించు.

వ. ...అడిదంబులు జళిపించిన ఝణఝణఝంకారంబులుం దదీయపరస్పరఘర్షణత్రేంకారంబులుం దిమహుంకారంబులును ముప్పిరిగొనం గొప్పరించియు... అదలించియుం గదలించియుఁ బోరునవసరంబున... అవ్వీరద్వయంబు గనుంగొని...ఉ. హరి. ౪. ౨౫౬.

వ. రేవెలుంగు రాచిప్పలం గప్పురంపుఁగుప్పెలం గొప్పరించినసరసమధురసంబులు నించి ... పారి. ౨. ౫౨.

౨. (కోపాదులచే) రోమాంచము కలది యగు.

సీ. కొప్పరించఁగ మింటఁ గ్రొవ్వాఁడి రోమ
ముల్ చొచ్చి వచ్చినతోలు లుక్కగుంపు.
చంద్రా. ౧. ౭౫.

సీ. గాలి సోఁకిన నైనఁ గనలి మైఁగొప్పరించి త
టాన నట బయల్ సెలసికొనుచు. చంద్రా. ౨. ౯౨. ఉ. రా. ౭. ౪౧౩.

౩. పండ్లిగిలించు. (బ్రౌ)

ద్వి. కొప్పరింపుచుఁ బండుకోఁతి యై యుండె.
అభిమన్యుచరిత్ర. ౧౭౪.

స. క్రి. నిండుగాఁ బోయు.

సీ. దైవతైర్థికులు మందాకినీతోయముల్ గొప్ప
రించిన గాజుకుప్పె లనఁగ...గీ...కనుపట్టెఁ
దారకాసముదయంబు. విప్ర. ౩. ౨౮.

కొప్పరింత. వి. (√ కొప్పరించే) అతిశయము; విజృంభణము. (శ. ర.)

కొప్పు^{1}. వి. (త. కొప్పు.) ౧. స్త్రీధమ్మిల్లము, కబరి, వేనలి.

చ. ... మోమున, న్వల పలరారుఁ గ్రొమ్మొగులువ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

న్నియఁ గేరును గొప్పుతీ రహో, చిలుకలకొల్కి సౌరు నెతేఁ జెప్పఁగ నల్పకునైనఁ దీరునే. నీలా. ౨. ౧౯. దశా. ౬. ౩౪.

౨. మగవానిసిగ, జుట్టుముడి.

ఆ. అగ్నిదాహభీతి నంగారపర్ణుండు, బమ్మరిల్లి నేలఁ బడిన వానిఁ, గొప్పు పట్టి యీడ్చుకొని వచ్చె ధర్మజా, కడకు నింద్రసుతుఁడు కడిమి మెఱసి. భార. ఆది. ౭. ౪౪.

౩. ఇంటికప్పుయొక్క యూర్ధ్వభాగము; ఉన్నతస్థానము.

గీ. చని యధిశ్రయణిని వహ్నిసంగ్రహించి, యింటినడికొప్పు తగిలించి యెఱుఁగనట్లు, ముంగిటికిఁ బోయి...శుక. ౩. ౩౧౪.

క. లలిఁ గొప్పెక్కించితి మధుపుల శుకుల నడుగుపఱచితి పుష్పాస్త్రా మా,లలకును మంచంబులు బాఁ,పలకును బీఁట లనుమాట బళి నిజమయ్యెన్. చంద్రా. ౫. ౯౧.

౪. (వింటి) కొన, గనయము, కోపు.

చ. తెగువ మనోభవుండు తియతియ్యనిసింగిణి వింటికొప్పునన్, దగిలిచె దత్తువాటివనితాచికురంబులఁ బోలుశింజినిన్. భీమ. ౫. ౯౫.

సీ. కబరియు శిఖయును గార్ముకాగ్రంబును గొప్పని పల్కఁగా నొప్పుచుండు. ఆం. భా. ౩. ౬౧.

జ: కొప్పుగొలుసులు, కొప్పువల.

కొప్పు^{2}. వి. నాట్యవిశేషము, కోపు.

గీ. పెక్కువగజక్కిణీ కొప్పు ద్రొక్కి నొక్క, చక్కనిమిటారి నరపతు లొక్కి చూడ. దశా. ౭.౧.౨౯౭. ('కోపు' అనియును చదువవచ్చును.)

కొప్పుగొలుసులు. వి. బ. (√ కొప్పు^{1}) కొప్పునకు నుభయపార్శ్వములయందు పెట్టుకొనుగొలుసులు, ఆభరణవిశేషము. (వా)

కొప్పువల. వి. (కొప్పు^{1} + వల) వాలపాశ్యావిశేషము. ('తలవెండ్రుకలను బంధించునట్టిముత్యాలసరము' బ్రౌ.)

సీ. ...తనరును వాలపాశ్యావిశేషములు నూసకతురాయి, ముత్యాలకుచ్చు కొప్పువల పాపటబొట్టు జిలిబిలి జల్లియుఁ జేరుచుక్క, యనఁగ...ఆం. భా. ౨. ౧౪౭.

గీ. చెవులపూవులు బవిరలు చేరుచుక్క, కొప్పువలయును సవరించి కొప్పు మీఱ, భూషణములకుఁ దా నొకభూషణ మయి, పడఁతి యపుడొప్పెఁ గన్నులపండు వగుచు. కళా. ౭.౬౬.

గీ. బవిరలును గొప్పువలయును బడఁతి యోర్తు, దిద్దె...యయా. ౪. ౮౯.

కొప్పెర=కొపెర. వి. (సం. కర్పరః.) ౧. కటాహము, కాఁగు; వెడల్పుమూతి గలచిన్నపాత్రము.

గీ. ఇట్టిసేవలతో నమ్మహీశ్వరుండు, వెడలుచును శంఖలిఖితు లనెడిపురోహితుల నియోగించి రానివారలను వైవుఁ,డరసి కాఁగినచమురుఁ గొప్పెరలలోన. జై. భా. ౪. ౧౧౦.

సీ. ధనముకొప్పెరదండఁ బెనుభూత మున్నట్లు గంగదరిని మొసలి గాచినట్లు. వైజ. ౩. ౧౨౫.

గీ. పసిఁడికొప్పెర లాతంబు పచ్చకోల, జోగపట్టియు కకపాల జోలెసంచి, కలికికాటుక గీర్బొట్టు పలుఁగు పేరు, జాతి గాఁ దాల్చి నెఱిమిండజంగ మగుచు. హర. ౫. ౪౦.

౨. తలపుఱ్ఱె.

క. అప్పుడు విడువక వ్రేసెం, గుప్పున నడునెత్తి పగులఁ గొట్టఁగ వెడలెం, గొప్పెర నెత్తురు భీమున, కప్పాండవలోచనములు నశ్రులు గాఱన్. దశా. ౭. ౧౫౭.

కొప్రము=కొప్పరము. వి. శిఖరము.

ఉ. పున్నమచందురుం దెగడుపొంకపుమోముల రాచకన్నియల్, గ్రొన్నెలతాలమేలిపనికొప్రపుమేడల నాటలాడ...నీలా. ౧. ౨౭.

కొబ్బెర=కొబ్బెర. వి. ౧. నారికేళము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉదా: కొబ్బరకాయ, కొబ్బరపండు.

సీ. కోఁతి కొబ్బరకాయ కొన కెక్క పడఁద్రో
యు దానిజలంబులు ద్రావఁగలదె. రామలిం.
౧౭.

ఉ. మ్రొక్కఁ లోఁనర్తు...చక్కెర కొబ్బరపండు
లుండ్రముల్, మెక్కెడుపాఁపజందెముల మే
టికి...నీలా. ౧. ౭.

౨. కొబ్బరకాయలోనిభోజ్యపదార్థము, పేశము.

గీ. చాఱపప్పును గసగసాల్ జాజికాయ, సెనగ
లనుములు పత్రియు మునగపువ్వు, కొబ్బర
యు మందపాలతోఁ గూర్చి త్రావి, యుబ్బుద
బ్బరకాఁడు నీ కబ్బు టగునె. ప్రబంధ. ౬౪౧.

సీ. ... కొబ్బరనఁ గొవ్వెర యటంచనఁగఁ ద
త్పేళ మెసఁగు...ఆం. భా. ౨. ౭౮.

క. తరణిదళరసమునను గొ,బ్బెర నిండన్ రాచి
రాచి పెట్టిన దళవా,సరములకు మస్తకీలక,
మురళి సుకేశములు మొలచు మొదలిటెనియ
తిన్. చికి. (చి. ని.)

జ: కొబ్బరపూవు, కొబ్బరయుండ.

కొబ్బరపూవు. వి.(√కొబ్బర) మొక్క మొలచిన కొబ్బరకాయలో ఉండవలె నుండు మెత్తనిపదార్థము. (బ్రౌ)

కొబ్బరయుండ. వి. (√కొబ్బర.) భక్ష్యవిశేషము, పూండము. (శ. ర.)

కొమ¹=కొమ్మ¹. వి. శాఖ. (శ. ర.)

కొమ²=కొమ్మ².

(ఆఁడుది, స్త్రీ.)

క. కమలముల నుజ్జగించుం, గుముదంబుల బుజ్జగిం
చుఁ గొమచూపులు పు,న్నమచందమామవె
లుఁగుల, కొమ రంతయుఁ బణికి పుచ్చుకొనఁ
బోలుఁ జుమీ. విజ. వి. ౧. ౧౩౩.

క. కొమ నాము మీఱఁ బైకొని, సుమనారాచం
బు లేసి న్రుక్కింపకు... మదకీరగమన శంబ
రదమనా. రసిక. ౪. ౧౬౬.

కొమరసామి. వి. (చి.ని,శ.ర–సం.కుమారస్వామి) కుమారస్వామి.

లయగ్రాహి. హైమవతిపట్టి నఖిలామరశరణ్యు
నతకామితకరున్ గొమరసామి భజియిం
చెన్. కాశీ. ౪. ౩౦౨.

సీ. కొక్కరోకో యని కొమరసామిరథంబు కం
ఠంబు సాఁచి క్రేంకార మిచ్చె. భీమ. ౨. ౫౮.

సీ. ... అల్లదె కొమరసామయ్యనగరు. క్రీడా.
౧౪౯. ('కొమరుసామయ్య' ముద్రి.)

కొమరాలు. వి. ఔ. (కొమరు + ఆలు) ౧. యువతి, జవరాలు; స్త్రీ.

సీ. కొమరాలిసిబ్బెంపుగుబ్బపొందమ్మి మొగ్గలు పే
రెదకుఁ జేర్పఁ గలిగెనేని. పె. శకుం. ౨. ౮౭.

గీ. ... మిత్రమోహార్తిఖిన్న, తమ్మికొమరాలు ప
త్రనేత్రములు మోడ్చె. వేం. పంచ. ౪.
౨౩౪.

౨. సుందరి, అందము గలస్త్రీ.

ఆ. చాల ముద్దరాలు జవరాలు కొమరాలు. భాగ.
౯. ౭౨.

క. ఆలవు బాలవు గడుఁ గొమ, రాలవు గోమలివి
ముద్దరాలవు...కు. సం. ౬. ౬౭౨.

కొమరిత=కొమారి, కొమారిత, కొమార్త. వి.(సం.కుమారీ. త. కుమరి)కూఁతురు, దుహిత.

గీ. ...అతనునారాచ మైన, రాచకొమరితఁ బాం
చాలిఁ జూచునపుడు. పాంచా. ౨. ౩౧.

కొమరు¹. వి. (సం. కూబరః. క. కొమ్మె.) ౧. మనోజ్ఞత, సొంపు, ఒప్పిదము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఆ. సోయగంబు సొబగు జోక మురువు కొమరు, చెలువు తీరు సౌరు పొలుపు చెన్ను, చక్కఁదనమనంగ సౌందర్య మొప్పను...ఆం. భా. ౩. ౪౧.

సీ. వదనంబుకొమరు భావనఁజేసి వేలుగా నుదుటిపెం పలకలఁ బొదువఁబడఁగ. భార. విరా. ౫. ౨౨౭. ఉ. రా. ౧. ౨౧౦.

౩. విధము.

క. కరితురగసమితి గాక్కొని, కురువీరుల మొనలు మొగులుకొమరునఁ గవియన్. భార. విరా. ౪. ౨౬౦.

ద్వి. రెండుహస్తము లెత్తి రెక్కలతోడి, కొండతివ్వన వచ్చుకొమరు దీపింప. రం. రా. బాల. ౨౬ పా. ౯ పం.

విశ. ౧. మనోహరము, మనోజ్ఞము, చక్కనిది.

క...హయరత్నము త,ద్విమలోదధితీరంబునఁ, గొమరుగ నేకతమ యిచ్చఁ గ్రుమ్మరుచున్నన్. భార. ఆది. ౨. ౨౮.

గీ. చిఱుచెమటఁ జేర్చువింత క్రొమ్మెఱుఁగుతోడఁ, గొమరుమే నొప్ప...కళా. ౪. ౯౮.

౨. (సం. కుమారః) పసుచువాఁడు; పసుచుది.

గీ. పాటితూమున రసము దైవాఱఁ గొలిచి, కొమరుజంగమునకు నిచ్చెఁ గోర్కి తీఱ. హర. ౧. ౨౩.

లయగ్రాహి. లేనికొమరుందనము లేని చెలువంబును...కళా. ౪. ౪౯. (కొమరుందనము=యౌవనము.)

కొమరుమిగులు=అందగించు, ఒప్పు, చెన్నొందు.

సీ. చందురునుఁ గాంతికం దేర్చి కూర్చి బాగునకుఁ దెచ్చిన యట్లు గొమరుమిగిలి. భార. విరా. ౨. ౫౨.

సీ. రమణీయమౌక్తికరత్నహారంబులు కుచకుంభములమీఁదఁ గొమరుమిగులు. విక్ర. ౧. ౭.

కొమరారు=కొమరుమిగులు.

(సూర్యోదయవర్ణనము) సీ. చక్రవాకద్వయసంతతి యెఱకలకొమరారుకెంజాయఁ గ్రొత్తఁ జేసి. భార. ఉద్యో. ౨. ౧౧౪.

సీ. కొండంతకల్మిచేఁ గొమరారియుండియు నుపవాసమున నుండె నువిదకుచము,లు...చంద్రా. ౨. ౧౨౩.

కొమరొందు=కొమరుమిగులు.

క. కొమరుం బ్రాయము మిక్కిలి, కొమరొందెడు దినముఁ గ్రొత్తక్రొత్తగ నెలమిన్.కళా. ౪. ౪౮.

సీ. సర్వపర్వతకులసార్వభౌముం డనఁ గొమరొందుపడమటికొండదండ. విక్ర. ౨. ౧౦౨.

జ: కొమరుఁదనము, కొమరుఁబాయము.

కొమరు^{2}. వి. (చూ. కొమరేఱు-సం. కుమారః.) కుమారస్వామి.

క. కొమరు సా మన సేనాని కొమరుమిగులు ... ఆం. సం. దేవ. ౧౩. సాం. ని. దేవ. ౭.

కొమరుఁడు^{1}=కొమారుఁడు. (సం. కుమారః. ప్రా. కుమారో.) ౧. పుత్రుఁడు, కొడుకు.

సీ. ... కన్నకొడుకు కొమారుఁడు కొమరుఁ డనఁగఁ బుత్రాభిధానంబు...ఆం. భా. ౨. ౧౧౧.

ద్వి. అమలకీర్తులఁ బుణ్యుఁ డగువిభాండకుని, కొమరుండ ఋశ్యశృంగుండు నా పేరు. రం. రా. బాల. ౧౨ పా. ౨౪ పం.

౨. పురుషుఁడు, మగవాఁడు.

ఉ. కొండొకసేపు నిల్చి చనుకోరిక రాకొమరుండు...విక్ర. ౩. ౬౭.

౩. కౌమారవయస్సువాఁడు, యౌవనమునకు పూర్వవయస్సువాఁడు. ఆం. భా. ౨. ౧౧౭.

కొమరుఁడు^{2}. వి. (సం. కుమారః) కుమారస్వామి.

చ. కొమరుఁడు సామి కొంచముల గొట్టినజాణఁ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

డు...బారకే,ళ్లమరినవాఁడు వా నగు గుహాఖ్యలు...ఆం. భా. ౧. ౪౪.

కొమరుఁదనము. వి. (√కొమరు^{1}) యౌవనము.

లయగ్రాహి ... తోఁచున్, లేనికొమరుందనము లేనిచెలువంబు...కళా. ౪. ౪౯.

కొమరుఁబ్రాయము. వి. (కొమరు+ప్రాయము.) యౌవనము, పడుచుఁదనము.

వ. ... గాటంపుమరునాటలకుం దివురుకొమరుఁబ్రాయంపుందుటారికత్తియలును...నీలా. ౩. ౧౦.

ఇట్లే: కొమరునాఁడు, కొమరుఁబ్రాయము.

మ. ...కొమరునాఁడే చెల్లె మా వైఖరుల్. కకు. ౪. ౨౬.

క. ... కొమరుంబ్రాయము మిక్కిలి, గొమరొందెడు...కళా. ౪. ౪౬.

కొమరులు. వి. బ. మేలుదూలముమీఁదిగుజ్జులు. (శ. ర, బ్రౌ-కొమరలు అని వాడుక.)

కొమరేలు. వి. ఔ. (√కొమరు^{2}.) పీఠికాపురసమీపముననుండు కుమారారామగ్రామమున నుండుదివ్యవాహిని, స్వామిపుష్కరిణి.

సీ. కొమరేటికల్యాణకమలషండంబుల సౌరభ్యభారంబు సంతరించి. భీమ. ౨. ౬౨, ౬౩.

కొమారి=కొమరిత.

(స్త్రీ)

గీ. ఆకొమిరెప్రాయపుమిటారిరాకొమారి,యడుగులను వ్రాలి ... చంద్రా. ౪. ౯౧.

కొమారిత=కొమరిత.

(పుత్రిక, కూఁతురు.)

క. చెలువంబు గలకొమారిత,గలిగినయందులకు ఫలము గాదే విభవో,జ్జ్వలమతిబలధృతిలీలా, కలితుఁడ వగునీకు నొసఁగఁ గాంచుట లనఁగన్. సమీర. ౨. ౫౩.

ఉ. ... బోటి వచ్చి యో,పల్లవపాణి ని న్బిలుపఁబంపిరి వన్నిట రాజుగారనం,బల్లకి యెక్కియాదొరకొమారిత...పాంచా. ౨. ౧౦.

కొమారుఁడు. వి. (బ. కొమారులు,కొమాళ్లు) ౧. కుమారుఁడు, పుత్రుఁడు.

సీ....కన్నకొడుకు కొమారుఁడు కొమరుఁడనఁగఁ, బుత్రాభిధానంబు... ఆం. భా. ౨. ౧౧౧.

మ ...తల్లిదండ్రుల్ మనం,బు విరాజిల్లఁగఁ గూడఁ బెట్టినధనఁబుల్ లోకమందున్ గొమా,ళ్లవిగా కెవ్వరి వమ్మ...సారంగ. ౨. ౭౫.

౨. పురుషుఁడు, మగవాఁడు.

గీ. కన్య దనకంటి కింపైనధన్య నొకనిఁ, గోరికొనుఁగాక రాచకొమారులందు. భోజసుతా. ౨. ౫౨. కళా. ౩. ౧౩౦.

కొమార్త=కొమరిత.

(కన్య)

చ. చెలువలచెంతకుం జనియె సిగ్గులపెండ్లికొమార్తయుంబలెన్. కుపల. ౨. ౨౭.

కొమిరె. వి. (సం. కుమారీ) ౧. కౌమారవయస్సున నున్నస్త్రీ, యౌవనమునకుఁ బూర్వవయస్సున నున్నస్త్రీ. ఆం. భా. ౨. ౧౦౬.

౨. యువతి, యౌవనము గలస్త్రీ.

క. అమరావతిఁ గలవేలుపుఁ,గొమిరెలలో నెల్ల రూపగుణశీలములం, గొమరారుదు...విక్ర. ౨. ౨౪౫.

ఉ. కొమిరెలు నీకు లేరె పది కోటులు వత్తుర కోరితేని...ఉ. రా. ౪. ౨౧౦.

౩. కూఁతురు, పుత్రిక.

చ. కొమిరె మనోవ్యథం బొగుల గ్రుచ్చి కవుంగిటఁ జేర్చి తల్లి...పసు. ౩. ౧౦౫.

౪. స్త్రీ.

గీ. మాను మీమోహ మని తెల్పి మానవేంద్రు, చిత్త మొగ్గించి యొకమాటఁజేసి రాచ,కొ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మిరె నిదురించుతఱి మందసమున నుంచి,వీడు
నెడలించుకొని తెచ్చువేళ నెదుట. శుక. ౧.
౩౭౫.

విణ. యౌవనముగలది.(స్త్రీ)

వ... కొమిరెహరిణలోచనలచలితకంకణసంకుల
క్రేంకారంబు లాననామోదమేదురాళిఝం
కారంబులబింకంబు లడంప...ఆము. ౪.౩౫.

కొమ్మ^{1}=కొమ^{1}. వి.(త.కొంబు,కొంబర్.) ౧.శాఖ.

సీ. అభ్రంకషాభోగ మగుమఱ్ఱికొమ్మను గట్టినవ్రే
లెడునుట్టి యెక్కి. విక్ర. ౨. ౪౪.

మ. హరిశౌర్యం డగురామభూవిభునితీవ్రాటో
పవద్వాహినీ, శరవేగంబున నాత్మమూలబల
ముల్జాఱన్ దళాడంబరం, బరుగం గొమ్మలు
వోవ లావఱి నిజామదుల్ వజీరు ల్భజిం,
తురు నమ్రత్వముఁ గానలో ముసలిమాను ల్గా
వితర్కింపఁగన్.వసు. ౧. ౪౫. ('పుత్రపౌ
త్రాదులు' అని ధ్వని.)

౨. (కోట గోపురము మున్నగువాని) శిఖరము,
శృంగము.

సీ. చీలలు చెదరి బచ్చెన చిట్టి వానలఁ గూలు
కొమ్మలతోడిగోపురములు. చంద్ర.౩.౪౮.

సీ. శ్రీకలితానూనచిత్రరేఖాయుక్తి కొమ్మలం
దును గోటకొమ్మలందు. విక్ర. ౭. ౧౩౩.

లయగ్రాహి. అన్నగముపై జరఠపన్నగపతిస్ఫుట
లన న్నెగసి కోటతుదల న్నెగడుకొమ్మల్.
మనుచ. ౫. ౩౦.

జ: కొమ్మత్రిమ్మరి, కొమ్మదాసరి, కొమ్మమెకము,
కొమ్మలువోవు.

కొమ్మ^{2}=కొమ^{2}. వి. ఆఁడుది, స్త్రీ; భార్య.

క. అమ్మేటివిద్య నాచే,నిమ్ముగ నంతయు నెఱింగి
నృప నన్ను వివా,హమ్మగు మనవుడు రెండ
వ, కొమ్మ మదిన్ బ్రేమ గడలుకొన నిట్లని
యెన్. మనుచ. ౬. ౧౮.

గీ. సేవకులపాలిసురశాఖిపూవుఁగొమ్మ, కోమలా
ర్ధేందుధరుకొమ్మ నోఁగులమ్మ. భీమ. ౧. ౯౮.

కొమ్మచెట్టు. వి. (√కొమ్మ^{1}?) వృక్షవిశేషము.(దీని
కఱ్ఱ కాఁగడావలె వెలుఁగును-బ్రా.)

కొమ్మత్రిమ్మరి. వి. (కొమ్మ^{1}+త్రిమ్మరి) వానరము,
కోఁతి.

గీ. మమ్ముఁ గొలువుము సుగ్రీవు మడిపి నీకుఁ, గొ
మ్మత్రిమ్మరినా డొనగూడఁజేతు. అచ్చ. రా.
యు. ౧౨౩. (శ. ర. పా.)

కొమ్మదాసరి. వి. (కొమ్మ^{1}+దాసరి) ఊరినడిమిచె
ట్టెక్కి బిచ్చముకొఱకుఁ గేకలువేయు ఒకజాతి
దాసరివాఁడు. (వా)

కొమ్మనగొజ్జపిండిచెట్టు. వి. పూతిక‡. (శ. ర.)

కొమ్మనగొలిమిడి. వి. మూలఫల‡. (శ. ర.)

కొమ్మనగోర. వి. వృక్షవిశేషము. (శ. ర-ఉపలభే
దకము, కొండపిండిచెట్టు. బ్రా)

కొమ్మనఁటి=కొమ్మనరఁటి. వి.(√కొమ్ము)-కొమ్ములవ
లె నుండుకాయలు గలఅనఁటి-కదళీవిశేషము‡.

గీ. పనసపండ్లీడపండ్లు కొమ్మనఁటిపండ్లు,కప్పుర
పుదబ్బపండులు నిప్పపువ్వు, మొదలుగాఁ
గానుకలు పెట్టి ప్రోల నిలిచి,పలికిరి...రసిక.
౧. ౬౪.

కొమ్మనరఁటి=కొమ్మనఁటి. వి. (ఇది 'కొమ్మనగోర,
కొమ్మనగులిమిడి'వంటిది.) కదళీవిశేషము ‡.

ఆ. తొలఁగఁబెట్టె రోషకిలికించితంబుతోఁ, గొ
మ్మనరఁటిపండ్లు గూర్మిమఱఁది. నైష. ౬.
౧౩౯.

కొమ్మమెకము. వి. (కొమ్మ+మెకము.) శాఖామృ
గము, వానరము, కోఁతి.

క. అనిన విని రాముతమ్ముఁడు, నెన రొదవఁగ నత
నిఁ జూచి నేర్పునఁ బలికెన్, విను కొమ్మమె

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కపుబలియుఁడ, గొనకొని మాచంద మెల్ల గుఱు తెఱిఁగింతుఁ. అచ్చ. రా. కిష్కిం. ౮.

కొమ్మలువోవు. అ. క్రి. (కొమ్మలు^{1}+పోవు.) అతిశయిల్లు.

చ. ... రతికోర్కులు గొమ్మలువోవ... విభుండును వారిజపత్త్ర నేత్త్రయుఁ, గడపల లేని కేలితమకంబున నుల్లము లుల్లసిల్లఁగాఁ. నిర్వ. ౮. ౭౩.

కొమ్మి. వి. అడవిలో పెరుఁగునొకవిధ మైనఫలవృక్షము. (దీనిపూవులు సువాసన గలవిగను ఆకులు కఱకు గలవిగను ఉండును. బ్రౌ)

గీ. కొమ్మిపం డ్లీఁతపండ్లును గొంజిపండ్లు, మేడిపండ్లును మొదలుగాఁ గూడిమాడి, చెంచెతలు దెత్తు రిత్తు విచ్చేయుమయ్య. కళా. ౩. ౬౯.

సీ. మామిడికాయయు మారేడుకాయయుఁ గొండముక్కిడికాయ కొమ్మికాయ. గీ. ... ఆది, యైనయూరుఁగాయలు గల వతనియింట. హంస. ౪. ౧౩౫.

కొమ్ము. వి. (క. త. కొంబు) ౧. పశుశృంగము, విషాణము.

ఉ. కొమ్ములఁ గ్రుమ్ములాడు మదఘోరవృషంబుల మాడ్కిఁ బోరుచో ...ఉ.రా. ౩. ౨౫౦.

క. పొడ చెదరి బూది చఱచిన, యొడళ్లతో నాల్గు రెండు నొకటియుఁ బ్రంగల్, వెడలినకొమ్ములబరువున, నడుగిడఁగా లేవు బలిసి యందలిదుప్పుల్. మనుచ. ౪. ౨౧.

సీ. ...శృంగంబు కొమ్మనఁ జెలఁగుచుండు. ఆం. భా. ౨. ౨౬౨.

౨. ఏనుఁగుదంతము.

ఉ. కొమ్ములు ద్రుంపఁబడ్డనవకుంభివిధంబునఁ గూలెఁ గుంభినిఁ. భా. రా. అర. ౧. ౨౨౪.

సీ. మదహస్తి నయినను నెదిరి కొమ్ములు పట్టి చదిలఁబడఁ ద్రోచుసత్త్వములును. విక్ర. ౧.౭౭.

౩. పందికోఱ, వరాహదంష్ట్ర.

సీ. నీటిలో మునిఁగిన నేలచేడియఁ గొమ్ముకొన నుబ్బ నెత్తినఘోణి పీవ. పారి. ౧. ౪౯.

౪. చొఱ మున్నగు చేఁపలముఖభాగమున అంపమువలె నుండుఅవయవము.

సీ. తిమితిమింగిలముఖ్యదీర్ఘ మత్స్యంబులఁ గొమ్మన గుములుగా గ్రుచ్చి యెత్తు. దశా.౧.౫౯.

సీ. బిరుదువజ్రపుగండ పెండార మై మీఱఁ గొమ్మన శేషాహి గ్రుచ్చి యెత్తు. దశా. ౧. ౨౨౫.

౫. బాలచంద్రరేఖయందలి రెండుకొనలలో నొకటి.

సీ. వర్షగర్భము నడవకపోయె విదియలఁ గుముదాప్తుదారణకొమ్ము దఱిఁగె. కాళ.౩.౧౪౯. (దారణకొమ్ము = నెలహెచ్చుతగ్గులను సూచించు కొన.)

౬. (విల్లు కావడిబద్ద తక్కిడదండె మున్నగువాని) కొన.

క. మృడుఁడు కనకాద్రిచాపము, గుడుసువడం దివియఁ గూడి కుశలప్రశ్నం, బడిగిరి యొండొరులను గని, కడకొమ్ముల నున్నయదితికద్రూతనయుల్. భీమ. ౪. ౧౩౪.

సీ. ధనువు క్రిందటికొమ్ము ధరణిపై మోపి మీఁదటికొమ్ము వామహస్తమునఁ బట్టి. భోజరా. ౫. ౨౭.

సీ. పెల్లులోహండికావళ్లకొమ్ముల వ్రేలుగిడ్డిమొత్తము నేతిలడ్డిగలును. ఆము. ౨. ౯౭.

౭. పసుపు లోనగువానినిడు పైనదుంప.

ఉదా: చాయపసుపుఁగొమ్ము, అల్లపుఁగొమ్ము, సొంటికొమ్ము, మొ.

౮. చిమ్మనగ్రోవి.

గీ. అనుచు నొకదిక్కు చేరి లావునను మీఱి,కొమ్మదగఁ బూని యుడుపాళిఁ గోర్కి నాని, చలము దొరలంగ నాడునెచ్చెలులఁ గదిసి, సఖులు సరసత జలకేళి సల్పి రపుడు.చంద్రా. ౪.౫౪౭.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చ...జీవితేశసమితి గొమ్ములం గరఁచి చల్ల... ఆము. ౫.౧౧౩.

౯. (పర్వత) శిఖరము.

క. గుబ్బలికొమ్మెక్కటి గడు,నిబ్బరమునఁ బెఱికి యాతనికిన్ వైచిన వాఁ,డుబ్బు సెడక మలద్రిమ్మరి,బెబ్బులిపై మొసలవాలు పేర్మిన్ వైచెన్. అచ్చ. రా. యు. ౨౪౧.

౧౦. కోటశృంగము, కోటకొమ్మ.

క. ఇమ్ముల నప్పురివప్రము,కొమ్ములపై నుండి పురముకొమ్మలు వేడ్కన్, దమ్ములచుట్టముపదజల,జమ్ములఁ బూజింతు రొగి నజస్రముఁ బ్రీతిన్. మొ. రా. బాల. ౪.

సీ...వరణశృంగమ్మగుఁ గొమ్ము నా... ఆం. భా. ౨.౧౨.

౧౧. కొమ్మ, వృక్షశాఖ.

ఉ. అం దొకకొండచేరువ సితాబ్జవనంబులతీరభూమి మా,కందముకొమ్మునన్ బిగియఁ గాళులు రెండుఁ దగిల్చి వ్రేలుచున్, గ్రింద హుతాశనార్చుల నఖేదమునం గబళించి మ్రింగుచు,న్నెందము కాంతి నొంద మహనీయతపంబొకఁ డాచరింపఁగన్. నిర్వ. ౧౦. ౭౧.

సీ. కలఁచుఁ బున్నాగంబు లలరుఁగొమ్ముల మహోన్నతి గలయనభీకమతుల నైన. హ.న.౨.౧౬. (నలార్థమున)

౧౨. చెలువుకొన, కలుఁజు, మరిగొమ్ము.

వ. సుకుమారుండు చెలువుకొమ్ముదాపలం బట్టుకొని విపినషండంబునడుము గాఁ బక్కణంబునకు దక్షిణంబుగా నొరసికొని పోయి ...శివరా. ౩. ౧౦౨.

గీ. పరమగర్వోన్నతము లురభ్రములు రెండు,చెలువుకొమ్మునఁ గయ్యంబు సేయుచుండె. వేం. పంచ. ౧. ౨౩౨.

౧౩. ఆందోళికాదండము, పల్లకీ మున్నగువానికి ముందువెనుకల నుండుదండె.

సీ. అపరంజి మొసలివాయనుసులశిరసుతోఁ గనుపులు తొమ్మిది గలుగుకొమ్ము,నలనూర్యపటము పొన్నాకెంపుసరిగ మేలుక్కట్టుపనుల హెచ్చుపట్టుఁగుచ్చు. రా. వి. ౨. ౪౩.

గీ...ఆందోళికకు సంజ్ఞ యందల మనఁ, గొఱలుఁ దదుభయదండంబు కొమ్మనంగ. ఆం. భా. ౨. ౨౦౧.

(వ్యవ) ఆనవారి ముందుకొమ్ము ముగ్గురును వెనుక కొమ్ము ఇద్దఱును పట్టి మోయుచున్నారు.

గీ. ఈచెలువ నన్నుఁ జేరిన నింక నెపుడుఁ, గొమ్ము దించకయుందు ముదమ్ము మీఱ. దశా. ౨. ౨౭౪. (కొమ్ముదించకయుండున్=ఎప్పుడును అందలములోఁ బెట్టి మోయుచునే యుండును.)

౧౪. ఊఁదెడివాద్యవిశేషము.

మ...వేణుస్వనం,బులు గావించుచుఁ గొమ్ము లూఁదుచు...భాగ. ౧౦పూ. ౭౨౫.

క. కొమ్ములనినదమ్ములు శం,ఖమ్ములశబ్దములు...రా. వి. ౫. ౬౦.

సీ. కొమ్ము నా వాద్యభేదమ్మును శృంగ మా...ఆం. భా. ౩. ౫౨.

౧౫. గొండ్లవాఁడు బందము తగిలించుకొనుటకై నడికట్టునకు అమర్చినవంకరకొయ్య. (వా.)

౧౬. బలము, సేన.

క. కొమ్మా దానవనాథుని, కొమ్మాహవమునకుఁ దోలఁగె గురువిజయము గై,కొమ్మా మెచ్చితి నిచ్చెదఁ,గొమ్మాభరణములు నీవు కోరిన వెల్లన్. భాగ. ౧౦ ఉ. ౧౮౭.

౧౭. ఉత్సాహము.

ఆ. అంత గోపసింహులుఁ దసురకొమ్ములు వట్టి,ధరణిద్రొబ్బి త్రొక్కి దైత్యభటుల, కొమ్ము వీడ సురలకొమ్ము వర్ధిల వాని,కొమ్ము నెఱికి మొత్తి కూల్చె నధిప. భాగ. ౧౦ పూ. ౧౧౪౪.

౧౮. హల్లునకుఁ జేర్చు ‘ఉ’కారచిహ్నము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గీ. కొమ్ముక్రారలు మఱి ద్వివర్ణమ్ము లగుట, వానియె
డమయి గురువులు వట్రుసుడులు, ప్రాణములు గా
న వానిడాపలను గల్గు, నక్కరము లెల్ల లఘు
వులు నిక్కముగను. అప్ప. ౪. ౯.

వాఁడు కొమ్ములు తిరిగినపండితుఁడు=వాఁడు గొప్పపండితుఁడు, పాండిత్యప్రౌఢి గలవాఁడు.

వానికి కొమ్ములు వచ్చినవి= వానికి పొగరెక్కినది.

ఉదా: ఇప్పుడు వానికి కొమ్ములు వచ్చినవి మనతో వాఁడు మాటలాడునా.

చెఱకుఁగొమ్ము=మరల మొక్క యగుటకు నాటెడుచెఱకుముక్క. (వా.)

జ: కొమ్మనఁటి, కొమ్ముకాఁకర, కొమ్ముకాఁడు, కొమ్ముచేఁప, కొమ్ముచోఱ, కొమ్ముటుడుము, కొమ్ముటేనుఁగు, కొమ్ముతేజి, కొమ్ముపెసర, కొమ్ముమాచకమ్మ, కొమ్ములుగలవేలుపు, కొమ్ములుసూపు, కొమ్మువాఁడు.

కొమ్ముకాఁకర. వి. (√ కొమ్ము) ఒకజాతికాఁకర, కారవేల్లవిశేషము. (శ. ర, బ్రౌ.)

కొమ్ముకాఁడు. వి. (కొమ్ము+కాఁడు) ౧. అగసాలెవాఁడు, కంసాలవాఁడు. ౨. వరాహము, పంది.

సీ. నరకహేతుహిరణ్యాహరణవృత్తిఁ జరించుకొ
మ్ముకాని భజించుకొదవ లెల్ల. వసు. ౧. ౬౨.

(పైరెండర్థములకుఁగూడ నిది యుదాహరణము.)

క. ఆకొమ్ముకాఁడు తొల్లిటి, యేకలమో కాక య
ముఁడో... ద్వా. ౭. ౧౯. (చూ. ౧౮.)

౩. కొమ్మాఁడెడువాఁడు, మాతంగసదృశుఁ డగు నొకజాతివాఁడు.

సీ. మాతంగసదృశుఁ డౌమనుజుండు తగు బోయఁ
డనఁగను గొమ్ముకాఁ డనఁగ... ఆం. భా. ౨.
౨౯. (శ. ర, బ్రౌ. పా.)

కొమ్ముచేఁప. వి. (√కొమ్ము) ఒకానొకయాఁడు మత్స్యము, శృంగి. (శ. ర.)

కొమ్ముచోఱ. వి. (√కొమ్ము) ముఖభాగమందు అంపమువంటికొమ్ము గలచోఱమీను.

క. కరములు ద్రెవ్వినఁ బండులఁ, గరాసి గఱచు
కొని రాద్రగతి నని మేషో,త్కరముఁ దెగఁ బ
ఱచె నొక్కఁడు, సురవాహినిఁ దఱియుఁ గొ
మ్ముచోఱయుఁ బోలెన్. వ. సం. ౧౧. ౮౨౬.

కొమ్ముటుడుము, కొమ్ములయుడుము. వి. (కొమ్ము+ఉడుము) కొమ్ము గలయుడుము, గోధికావిశేషము.

ఆ. కాలు ద్రవ్వి యునికిఁ గని కొమ్ముటుడుములఁ,
గఱచి తిగిచెఁ గొన్ని మొఱసడములు. చంద్ర.
౨. ౪౫.

క. ఒడ లుబ్బ నిక్కి ముందఱి, యడుగులు ధర నూఁ
ది చిందునలబలమునకున్, జడియ కొకగబ్బిగం
డె, కుక్కడుకడిమిన్ దివిచెఁ గ్రుంగి కొమ్ముల
యుడుమున్. మనుచ. ౪. ౫౩.

కొమ్ముటేనుఁగు. వి. (కొమ్ము+ఏనుఁగు) పురుషగజము, మగయేనుఁగు.

గీ. కొమ్ముటేనుంగు మొగ మైనకొడుకుఁ గుఱ్ఱ. హంస.
౩. ౨౫.

చ. మునుకొని దంష్ట్రికారుచులు ముందటిచీకటి
నెల్లఁ బాపఁగా, వెనుకఁ దమాలనీలనిజవిగ్ర
హదీప్తులు చిమ్మఁజీకటిం, బెనుపఁగఁ గొమ్ము
టేనుఁగు విభీషణతం జను దెంచు కైవడిన్, దను
జవరుండు వచ్చె... విక్ర. ౫. ౧౭౮.

ఉదా: పండితులలోఁ గొమ్ముటేనుఁగులు సభకు వచ్చిరి. (కొమ్ముటేనుఁగులు= కొమ్ముటేనుఁగులవంటివారు, గొప్పవారు.)

కొమ్ముతేజి. వి. (కొమ్ము+ తేజి=కొమ్ములు గలవాహనము) ఎద్దు, వృషభము.

సీ. పులితోలుహొంబట్టుఁబుట్టముల్ గలవారు కొ
మ్ముతేజుల నెక్కిగునియువారు. గీ... ప్రమథ
వీరులు గొల్చి రాబాహులేయు. పాండు. ౧.
౧౬౫.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కొమ్ముపెసర. వి. (√కొమ్ము) ఒకజాతిపెసరకి. (శ. ర.)

కొమ్ముమాచేకమ్మ. వి. (√ కొమ్ము) కొమ్ములుగల మాచకమ్మ. (శ.ర.- స్తనములు వచ్చియు ముట్టురానిది. బ్రౌ.)

కొమ్ములుగలవేలుపు(ల్పు). వి. (√ కొమ్ము) విఘ్నేశ్వరుఁడు.

చ.... కొమ్ములు గలవేల్పు విఘ్నతరుమూలములం
జెకలించుబల్లిదుం, డలగణభర్త యప్పసచివా
గ్రణి కీవుత మీప్సితార్థముల్. రాజ.చ.౧.౫.

కొమ్ములుసూపు. అ. క్రి. (కొమ్ములు + చూపు) ౧. కొమ్ములువేయు. ౨. ఎదిరించి మార్కొను.

సీ. కుంభోదకముఁ బోసి యంభోజముఖి వెంపఁ
జాతంబు కొమ్ములుసూపఁ దొణఁగె. విక్ర. ౪. ౧౫౬. (ఇది రెండర్థములకుఁ గూడ నుదాహరణము.)

కొమ్మువాఁడు. వి. (√ కొమ్ము) =కొమ్ముకాఁడు. (శ. ర.)

కొయగూర=కొయ్యగూర. వి. (కొయుగూర- శ. ర.) కొయ్యతోఁటకూర.

క. పెసరుంబ ప్పేమిటి కని, కసరు న్నెయి గొనఁ
డు పండుగను గొయగూరే, కొసరుం బలుచని
చల్లయె, మెసరుం గనఁ డతనిలోభమున కే
మందున్. బహులా. ౫. ౭.

గీ... కొయ,గూర చక్రవర్తము చిల్కకూర గో
ళి, కూర... హంస. ౪. ౧౩౩.

కొయ్య. వి. (√ కోయు?) ౧. కట్టె, దారువు.

వ...నెల్లికొయ్యలు దెచ్చి నుచ్చులంటించినన్
జెచ్చువెరుఁగుచిచ్చు లాత్రంపులన్ దవిలిం
చి చిముడ నుడికిన వెలువరించి... మనుచ. ౪. ౬౦.

సీ. తసరుఁ గొయ్య యనంగ దారుసమాఖ్యయై...
ఆం. భా. ౨. ౩౭.

ఆ. కొయ్యబొమ్మ తెచ్చి కొట్టిన గుణి యానె...
వేమన. ౨. ౧౩.

౨. స్తంభము, గుంజ.

ఉదా: ఓడకొయ్య, కట్టుఁగొయ్య, మొ.

౩. (=కొయ్యకాలు) కోఁతకోసినపరి మున్నగుసస్యములమ్రోడు.

గీ. వాడఁబాఱినయవి వక్రవనరుహములు, భాజ
నంబులలోన నిప్పచ్చరంబు, మీకు భిక్షాన్న
ములు లేమి నాకుఁ దెలిసెఁ, జేలపంటులఁ గొ
య్యలే చెప్పఁ గాదె. కాశీ. ౮. ౧౪౩.

౪. దంతము, పల్లు. (ఈయర్థము పామరులవాడుకలోనిది-అని బ్రౌ.)

గీ. కొయ్య లూడినపెండ్లికొడుకుకుఁ దెలినవ్వు విపి
నమండలిఁ గాయునెన్నె లయ్యె. వేం. పంచ. ౩. ౧౭౫.

౫. మొద్దు, మూర్ఖుఁడు.

ఆ. ఆలుబిడ్డ లేనియట్టిత్రిమ్మరి యగు, కొయ్య
గాక కుదుటఁ గూడునెట్టి, కుడుచువార లిట్టి
క్రొవ్విదంబులు సేయఁ, జొచ్చు టిచ్చగించి
చూతు రయ్య. భార. ఉద్యో. ౨. ౯.

ద్వి. మాయలు పన్నక మాదిగకొయ్యఁ, జూపుము
చూపు మెచ్చోట డాఁచితివొ. పండితా. దీక్షా. ౪౫ పా.

వినుపరానికొయ్య=వినిపింపరాని మొద్దు, చెప్పినమాట విననికఠినహృదయుఁడు. (వా)

కొఱుకరానికొయ్య=కఠినహృదయుఁడు. (వా)

విఱుగఁబాటుకొయ్య=గర్వశీలుఁడు. (వా.)

గుండగొయ్య=దుష్టుఁడు. (శ.ర- మొండివాఁడు, మూర్ఖుఁడు. బ్రౌ.)

జ: కొయ్యకాలు, కొయ్యగండ, కొయ్యగూర, కొయ్యదోడు, కొయ్యతనము, కొయ్యనగాఁడు.

కొయ్యకా(గా)లు. వి. (కొయ్య+కాలు) కో

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

న్న వరి మున్నగుసస్యములు కోయఁగా మిగిలిన మ్రోడు.

సీ... చేలపంటలు కొయ్యకాలె తెలుపు. రామ లిం. ౫౩.

కొయ్య(య)గండ. వి. (కొయ్య+కండ) కన్నులు మున్నగువానియందు పెరుఁగుదుర్మాంసము. (వా.)

కొయ్యగూర, కొయ్యతోఁటకూర = కొయ్యగూర. వి. (కొయ్య+కూర=ఒకవిధ మగుతోఁటకూర. బ్రా. కోయు+కూర=కొయ్యగూర. శ. ర.)

ఆ. కొయ్యగూరవేళ్లు కొమరు మించినపాట్లు, వేళ్లు వేలువేఱ వేఁడినీళ్ల, నూటె... చికి. ౨. (చి. ని.)

సా: కొయ్యతోఁటకూరకును సిగ్గులేదు కొడవటికిని సిగ్గులేదు. (కలహించుకొనినమనుష్యులు మరలఁ గలసికొన్నప్పుడు ఆక్షేపార్థ ముపయోగింపఁబడుసామెత.)

కొయ్యజోడు. వి. (కొయ్య+జోడు) బొండ, ద్రుపదము. (బ్రా.)

కొయ్యతనము. వి. (√ కొయ్య) ౧. ధార్త్యము, దౌష్ట్యము.

గీ. గోపికలఁ గృష్ణుఁ డలయించుకొయ్యతనము. ధనా. ౨. ౪౬.

గీ. కొయ్యతనమునఁ గోపించుఁ గొంతతడవు. వరాహ. ౧౧. ౭౬.

౨. దుష్టచేష్ట, కొంటెపని.

గీ. పట్టనములోన నీవు దర్పమునఁ జేయు, కొయ్యతనములు వీక్షించి కూర్మితనయ, నవ్వుదురు నిన్ను మొదల నానావిధముల, నవ్వుదురు దీక్షితుని ననంతరమ జనులు. కాశీ. ౪. ౯౪.

కొయ్యనగాఁడు=కొయ్య. విశే. (√కొయ్య.) (మూఢుఁడు)

ద్వి. కొఱగానిజఱభులకొయ్యనగాండ్ర, గొఱియలవార్తలు గూడునే త్రవ్వ. బస. పు. ౫. ౯౧వం.

కొరటబండి. వి. పివ్వంగులను దెచ్చెడుబండి.

ఉ. పన్నినసన్నపుం గొరటబండ్లపయిన్ గొనివచ్చుపివ్వఁగుల్. ఉదయనోదయము. ౩. ౭౩.

కొరడా. హిం. వి. చబుకు, జాటి.

క. రూకలకోమటికొడుకా, పోకలఁ బోయెదవ దేల పోరా పోరా, నీకుం గత్తె కొరడా, చేకొని కొట్టింతుఁ గొంటె చెనఁటి గరాసా. ౪హ. ౧. ౧౦౦.

కొరడు¹. వి. (క. కొఱను, కొరడు) వంకరగాఁ గాక ఋజువుగా నుండునింద్రధనుస్సు, రోహితము.

గీ. గుండె లవియ మింటఁ గొరడు వోఁచె. మై. ౨. ౪. ఆం. భా. ౧. ౭౨.

కొరడు². వి. పక్షివిశేషము. ('గ్రుడ్లగూబ' అని శ. ర.)

సీ... ఆడెలు తొగ గిజిగాఁడు కొరడు. సువ. ౩. ౧౯౪.

కొరద. వి. మత్స్యవిశేషము.

సీ. కొరదయుఁ గడిసె పాపర మట్టు మచ్చంగి... వేం. పంచ. ౧. ౨౯౪.

సీ. కొరద దాసరికొయ్య కొఱ్ఱమీనులన ముచ్చంగి బేడిస జెల్ల చాఱమీను. హంస. ౪. ౧౭౭. (శ. ర. పా.)

కొరనాసిగండు=కొర్నవగండు. వి. క్రూరమృగవిశేషము, దుమ్ములగొండి. (శ. ర, బ్రా.)

కొరవంజి. వి. (ఇట్లు దీనిని లఘురేఫముతో చి. ని, శ. ర- √ కొఱవ ?. క. కొఱవంజి=కొఱవజాతి స్త్రీ. త. కుఱవంజి=కొఱవజాతిస్త్రీ.) ౧. ఎఱుకసాని; ఎఱుకువాఁడు, కిరాతుఁడు.

శా. ఏయేభూములు చూచినావె కొరవంజీ మావ లావణ్యరే, ఖాయుక్తిం దగుకొమ్మ లెందుఁ గల రీక్షామండలిన్... శుక. ౧. ౧౭.

గీ. వేయు నేటికిఁ దరిమలవెండికొండ, తావిసుబ్బ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లకడగట్టుతావులందు, నప్పసం బుప్పతిల్లుచు మెప్పుఁ గన్న, యట్టికొరవంజు లెల్ల మాసుట్ట లయ్యె. ప్రబంధ. ౧౬౦.

క. పొదనుండి రొప్పు బెబ్బులి, కొదమం జే యిచ్చి పిలిచి కొరవంజి యొకం, డదరక కను చెదరక మది, జెదరక పదరకయ పుఱుచపి డెమునఁ గెడపెన్. చంద్రా. ౨. ౯౦.

౨. ఎలుకలు చేయునాట్యము; నాట్యవిశేషము.

క. ఎలుకో యెలుక యటంచుం,గొరవంజి నటించె నొక్కగురుకుచ చంకన్, బురుకుఁడు బంగరుబుట్టియు, సొరిదిం గొల్లాపురమ్మసుద్దులు వెలయన్. దశా. ౮. ౧. ౨౭.

సీ. చలుపుచున్నది ప్రోడజాడలఁ గొరవంజి యలతిలోత్తమ నృత్యనిలయసీమ. కవిరా. ౩. ౭౭.

కొరవి. వి.(సం. కురవకః)ఎఱ్ఱగోరంట, కురవకముక్.

సీ...కొరవి నాఁ గ్రోవి నాఁ గ్రొమ్మి నాఁగఁ, గురవకనామ మా...ఆం. భా. ౨. ౫౩. పి.శకుం. ౨. ౧౩౭. కాశీ. ౧. ౧౩౭.

కొర్నవగండు=కొర్ణగండు, కొరనాసిగండు. వి. క్రూరమృగవిశేషము, దుమ్ములగొండి.

చ...చెవులపోతులు కొర్నవగండ్లు... కస్తురిపిల్లులాదిగాఁ, గలమృగరాజి ... కానుక లంపెఁ దండ్రికిన్. కాశీ. ౩. ౪౭.

కొఱ¹=కొఱఁత. వి. (త. కుఱై) ౧ కొఱఁత,తక్కువ, లోపము, న్యూనత.

సీ. ... కొఱ యన నొప్పు తక్కువ చెలంగు. ఆం. భా. ౩. ౪౬.

౨. శేషము, మిగులు.

క. ముఱిముఱిచీకటిలో నం,దఱు రాజులు సమరముడిగి తగ నెల్లిటికిం, గొఱ గలకల నగు నడుపుఁడు, నెఱ వగుగోవర్ధనాద్రి నేలకు ననుచున్. ఉ. హరి. ౪. ౨౮౨.

విణ. (చూ. కొఱయగు) ౧. చిన్నది; తక్కువయైనది, అల్పము.

సీ.మునులభార్యల దోఁచుకొని పురోడాశంబు మెక్కి వేదులు గొఱచక్కలాడి. వరాహ. ౫. ౧౧౫. (కొఱచక్కలాడి=చిన్నచిన్నముక్కలు చేసి.)

రగడ. కొఱవివేక మగుఁ గొరవిన్ నన గొన.ఇందు. ౩. ౩౫. ప్రబోధ. ౫. ౧౭.

కొఱనెల=అర్ధచంద్రుఁడు, బాలచంద్రుఁడు. నవనాథ. ౨. ౮౯పా. ౧౧ పం.

కొఱనెలతూపు=అర్ధచంద్రబాణము.

చ. ... మఘుదైత్యహరుండు మహేంద్రుశింజినిం, గొఱనెలతూపునం దునిమి...పారి. ౫. ౩౧.

కొఱనోము=అల్పవ్రతము.

కొఱనోమునోఁచు=అల్పసుకృతము చేయు,తక్కువపుణ్యము చేయు.

గీ. జగతిఁ గొఱనోమునోఁచినజలజముఖుల,కూరిమిగణించి యతఁ డేల గారవించు.వసు.౪.౧౧౧.

జ: కొఱనవ్వు, కొఱప్రాణము, కొఱవోవు, కొఱసంది.

కొఱ². వి. ౧. శ్రేయస్సు, మంచి, మేలు.

క...ఏ,మోయి యిది నీకు మంచిదో,కో యాఁడుదియుసురుమన్నఁ గొఱ గాదు సుమీ. సారంగ. ౨. ౧౨౩.

క...పెం,గట్టడవి కయిన వెడలం,గొట్టింపుము చేయవేని గొఱ గాదు సుమీ. నీలా. ౨. ౬౦.

౨. వ్యాపారము, చేష్ట.

ద్వి. కంతునికొఱ రోసి కన్నులు మూసి,చింత లొక్కటిచేసి శివుఁ దలపోసి. ద్వి. హరిశ్చ. ఉ. ౬౩ పం.

౩. ప్రయోజము, పని.

సీ. ... కొఱ యనఁగాఁ బని... అప్ప. ౨౧౯౮.

(చూ. కొఱమాలు, కొఱముట్టు, మొ.)

౪. శిల్పము. (శ. ర.)

సీ. కొఱ మించుపగడంపుగుండ్రగంబంబులు ... అచ్చ. రా. అయో. ౪. ౪.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౫. అందము, ఒప్పిదము.

మణిగణనికరము. కలువలదొర కొఱగలతలవిరిగా ...మలయుచు జగముల మనుచునొడయఁడా. అచ్చ. రా. అయో. ౧౧౯. ఆం.భా. ౩.౪౬.

విణ. ౧. ప్రయోజనకారి, ఉపయోగకరము, పనికి వచ్చునది.

క. జవ్వనముం గలపుడు వెల,పువ్వుంబోడులకు ద్రవ్యములుగా కకటా, యెవ్వారికిఁ గొఱ యగుదురె, దన్నై ప్రాయంబు చనినతఱి వెలపడఁతుల్. పరమ. ౩. ౨౪౭.

క. అంధునకుఁ గొఱయె వెన్నెల. మనుచ. ౨.౫౬.

౨. ప్రియము, మనోహరము.

క. ... నీకున్, మడవక మాయట్టివారిమాటలు కొఱయే. భార. సభా. ౨. ౧౯౦.

క. తమ్ములదొర కైరవజా,తమ్ములచెఱ చక్రసంయుతమ్ములకొఱ...తపనుఁడు పొడమెన్. రా.వి. ౧.౮౦.

మ. ... గుబ్బచన్నులు గుల్కంచు మెలంతలున్ సొగసుకాండ్రున్ గూడ నానాటపా,టలవాండ్రుం గొఱ గాక రాజులకు నిస్తావంతు లౌత జ్ఞ లేల...మల్లభూ. ౩.౫౬.

౩. శ్రేయస్కరము.

వ. ...గురుభృత్యసామంతకాంత లగమ్యులు విష్ణుండు సర్వలోకగురుండు తత్పత్నీహరణప్రయత్నంబు కొఱ గాదు...వరాహ. ౧౧. ౫౭.

క. తఱచుగ మెకములఁ బొరిగొను,మఱపున వచ్చితిమి దవ్వు మనపొల మిట కి, త్తఱి నగునిమిత్తములు నృప,కొఱ గా విదె మనకుఁ బెద్దగొడవగు ననిసన్. మనుచ. ౪. ౬౩.

౪. అర్హము, యుక్తము.

క. చెలిమియు సంభాషణమును, బలిమి వివాహంబుఁ ద్రోపుఁ బాడియుఁ దమయం,తలవారితోన తగు నధి, కులహీనులతోడనైనఁ గొఱ గాదధిపా. భార. ఉద్యో. ౨. ౪౬.

క. ఈరీతిని మద్వల్లభుఁ, గోరిక మెడఁ గౌఁగిలించుకొని నీ వుండన్, సైరించుట కొఱ గాదిది, రా రమ్మిఁక నోర్వఁ జుమ్మ రావే యనుచున్. కళా. ౩. ౧౯౨. శుక. ౨. ౫౨౯.

౫. సమర్థము, చాలినది.

చ. ఒకఋషిచేత నాయుధసముత్కర మెల్లను సప్రయోగమం,త్రకముగ నభ్యసించి సమరంబునకుం గొఱ యైనవాఁడ... భార. విరా. ౩. ౧౫౦.

మ. సకియా నీమదిలోనిక్కోరిక ఘటించన్ లేక మోహాబ్ధివే,లకుఁ జేరం గొఱ గాక పంచవటిఁ జుట్లుం బెట్టునామీఁదికి, నక్కకు నీకున్ సమయంబె...చం. రా. ౫.౮౦.

కొఱగానివాఁడు=అప్రయోజకుఁడు.

సీ. అప్రయోజకసంజ్ఞ యలరుచుండును గొఱగానివాఁ డనఁగఁ గిగ్గాడి యనఁగ. ఆం.భా. ౨.౨౭.

జ: కొఱకు, కొఱగామి, కొఱమాలు, కొఱముట్టు.

కొఱ^{3}=కొఱ్ఱ^{2}. వి. పాఠీనము, ఒకజాతిచేఁప.

సీ. కొఱ కొఱ్ఱ యనఁగను బరఁగుఁ బాఠీనంబు... ఆం. భా. ౧. ౧౬౦.

కొఱఁకు=కొఱను. వి. బీడు, వివీతము.

గీ...కొఱఁ కనంగను బీడు నాఁ గొఱ ననంగఁ, గంచె యన సప్రహతభూమి కాఖ్య లెసఁగు. ఆం. భా. ౨. ౬.

కొఱఁత^{1}=కొఱ^{1}.వి. (త. కుఱై)తక్కువ,లోపము.

ఆ. ఎల్లచుట్టములును దల్లియుఁ దోడును, జెలియుఁ బరిజనంబుఁ జెలువ నీకు,గురువ యింక నొక్క కొఱఁతయు లే దిందుఁ, జేరి బ్రదుకు బుద్ధిగా రవమున. భార. విరా. ౧. ౨౫౩.

సీ. ఎక్కువదక్కువ లెన్నండు నొందక నిర్గుణత్వంబున నెఱయుఘనుఁడు, గురుతయుఁ గొఱఁతయు గుణసంగతి వహించు మనుకేళ చో

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ద్యమే మత్స్య మగుట. భాగ. ౬. ౮౯౩. ఆం. భా. ౩. ౨౪.

౨. అవమానము, అగౌరవము.

సీ. పారయఁ గల్గెనె పాండుపుత్రులసతి దుస్ససేనుండు సభను జేసినకొఱంత. విప్ర. ౪. ౪౯.

మ...తజ్జ్ఞపరిషద్విజ్ఞాతచౌర్యక్రియా, విరసుండై కొఱఁతం బడుం గుకవి పృథ్వీభృత్సమీపక్షితిన్. మనుచ. ౧. ౯.

౩. దోషము, తప్పు.

గీ. అనిన సంజయుఁ డిట్లను నకట కొడుకు, మీఁదఁ దప్పు పెట్టెదవు నీమీఁదికొఱఁత, నీకుఁ గానంగ వచ్చునె...భార. ఉద్యో. ౪. ౧౬౮.

క. నీకొడుకు నీకు నిచ్చితిఁ, గైకొనుము విరించి చిట్టకాలకు లోనై, నాకుఁ బగ యగుట నంగము, లేకున్నాఁ డతఁడు కొఱఁత లే దతనిపయిన్. ఉ. హరి. ౨. ౧౬౪.

౪. తరువాయి, శేషము.

వ. నియమాచరణంబునకు నొక్కసంవత్సరంబు గొఱంత గలదు...భార. విరా. ౧. ౩౧౩.

సీ...అన్న నీ వింతేల యడలెదు కాలపర్యయము నుడుప, వశమె యెవ్వరికిని వార్తలకొఱఁతఁ జెప్పము మాకు...భార. మౌ. ౧౯౭.

విణ. ౧. తక్కువ, న్యూనము, అల్పము.

గీ...కెరలి పంద్రెండువాలమ్ము లేసి, పద్మనాభుని నొప్పించి పార్థు నొకటి, కొఱఁతగా నూఱుశరముల నుఱక నొంచె. భార. కర్ణ. ౩. ౩౨౧.

గీ. శౌరి మేను కులస్థానపౌరుషముల, నేమిటఁ గొఱంత తెల్పుమా...దశా. ౨. ౧౯౦. ఆం. సం. మాన. ౭౩.

౨. మిగిలినది, శేషించినది.

క. కావింపు కొఱఁత కార్యము...దశకు. ౮. ౧౨౭.

జ: కొఱఁతపఱచు, కొఱఁతపడు, కొఱఁతవోవు.

కొఱఁత^{2}. వి. కొఱ్ఱు, శూలము.

సీ... కొఱఁత నాఁ దక్కువ కొఱ్ఱు వెలయు. ఆం. భా. ౩. ౪౮.

సీ...కొఱ్ఱుకుఁ గడమ కాఁ గొఱఁత యనఁగ. సాం. ని. నానా. ౬౮.

మ. భరమై తోఁచుకుటుంబరక్షణకుఁ గాఁ బ్రాల్మాలి చింత న్నిరం, తరతాళీదళసంపుటప్రకరకాంతారంబునం దర్థపుం, దెరువాటుల్ దెగి కొట్టి తజ్జ్ఞపరిషద్విజ్ఞాతచౌర్యక్రియా, విరసుండై కొఱఁతంబడుం గుకవి పృథ్వీభృత్సమీపక్షితిన్. మనుచ. ౧. ౯. (పైమూఁడు ప్రయోగములు నిర్ధారకములుగా నున్నను రూప మింకను విచార్యము.)

కొఱఁతప(వ)ఱచు. స. క్రి. (√కొఱఁతపడు) తక్కువపఱచు, న్యూనముచేయు.

సీ. కమలాక్షి నిడువాలుఁగన్నులు కుసుమాస్త్రుక్రొవ్వాఁడితూపులఁ గొఱఁతపఱప. వి. పు. ౨. ౧౯౮.

కొఱఁతవ(ప)డు. అ. క్రి. (కొఱఁత^{1} + పడు) తక్కువపడు, న్యూనమగు, హీనమగు.

క...విక్రమలీలం, గొఱఁతవడనీక కర్ణుఁడు, మెఱుఁగు లడరుశక్తి సురలు మెచ్చఁగ వైచెన్. భార. విరా. ౫. ౧౦౦.

సీ...తద్వృత్త మొకటి కొఱఁత, వడకుండఁ బ్రత్యక్షపరిచితం బైనది గాదె నీబుద్ధికి...హరి. పూ. ౧. ౪౬.

కొఱఁతవోవు అ. క్రి. (కొఱఁత^{1} + పోవు) తక్కువపడు, న్యూనమగు. (ఒకపట్టున నిది వ్యవహితము గాఁగూడఁ గనుపట్టుచున్నది)

ఉ...విదిశాపురి మించు నందు నే, వెంటఁ గొఱంత వోనిపృథివీసురుఁ డొక్కఁడు సోమశర్మ పే, రింట నెసంగు...శుక. ౨. ౧౪౪.

సీ. ఏమని మాటాడ నెన్నంగఁ దోడనే పోయెనే తనవ్రతంబులు కొఱంత. విప్ర. ౨. ౭౪.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కొఱకచ్చు. వి. (క. కొఱ.) కొఱవి,అలాతము,ఉల్ముకము.

చ.అలమరునాజ్ఞ శీతకరు నవ్వల రమ్మని చెప్పి గుంపులై, యలిబలముల్ వియోగిహృదయంబులు చూడఁగఁ దెచ్చినట్టివె,న్నెలకొఱకచ్చులో యనఁగ నిండినచీకటిమీఁద నింగిఁ జుక్కలు గనుపట్టె వచ్చి పొడకట్టె శశాంకుఁడు నంతఁ దూర్పునన్. రామా. ౨. ౯౪.

సీ...దర్పాంధ మద్దివాంధంబు గనలి. గీ. పసుపుజేగుఱుకొఱకచ్చు మిసిమి దేఱు, మిట్టకను గ్రుడ్లు మిడిమిట్లు మిడిసిపడఁగఁ,గంతఘూత్కారముల దిశల్ గలవరింప, గర్వదుర్లోకమునకుఁ గాకమున కనియె. వేం. పంచ. ౩. ౧౩౪.

కొఱకు. ద్రు. (కొఱ^2 + కు-చతుర్థీవిభక్తియందు వచ్చుప్రత్యయము.)౧. కై,కోసము.(ఉద్దేశనిమిత్తాద్యర్థములను దెలుపును.)

చ...మాకొఱకుఁగాఁ జనుదెంచి...భాగ.౧౦ఉ. ౧౦౦౮.

సీ. పరిభవంబునకునై ప్రతికారముగ వైరిఁ గూల్చితిఁ గాని నీకొఱకుఁ గాదు. భార. ఆర.౭. ౧౫౭. రం.రా.బాల.౧౦పా.౨౭ పం.

క...భవార్తి యడఁచెడుకొఱకై. కాళ. ౧. ౮౭.

౨. సంప్రదానార్థకము.

క. వేదోక్తవిధిని మే మా,యాదివిజులకొఱకె యిత్తు మధ్వరభాగం,బు...దశా. ౧. ౨౪౨.

కొఱకొఱ. వి. ౧. కోపము.

క. తెఱవలకడుపులలో నే,ర్తెఱఁ బెరిఁగెడుప్రోడ శేయిద్రిమ్మరిదొరపైఁ, గొఱకొఱ నూర్పులు నిగుడుచు,తెఱఁగున గాటంపుటూర్పుఁ దెమ్మెరలడరెన్. అచ్చ. రా. బాల. ౮౨.

క. పిఱికితనంబును జలమును, గొఱకొఱ యాలేనిగొనము... ఎఱుఁగఁ దతండించుకయిన నెల్లెడలందున్. నీలా. ౧. ౪౪.

౨. ద్వేషము, విరోధము.

వ...ఆమహాయోగిని విష్ణుభక్తి యది సదా మాతోడికొఱకొఱ మానదు కటకటా దాని నెన్నండును సాధింపలేక పోయితిమి ... ప్రబోధ. ౨. ౪౮.

విణ. కొఱకొఱ కలవాఁడు.

ఆ. ... పారిజాతంబు గొనునెడఁ, దొడరి వృత్రభేది నొడిచి తతఁడు, గొంత మనసునందుఁ గొఱకొఱ గాకున్నె, యోట సైఁచునే మహోన్నతుండు. హరి. ఉ. ౮. ౧౯.

ద్వి. కురునాయకునికొఱకొఱమాటలకును, హరిమేనబావను నాత్మఁ గైకొనక. అ. మ. క.౫. ౨౫౫ పా. ౨ పం.

జ: కొఱకొఱలాడు.

కొఱకొఱలాడు. అ. క్రి. (కొఱకొఱలు+ఆడు) చిరాకుపడు, విసుగుకొను.

క. బిఱబిఱ విభుకడ కరుగక, కొఱకొఱలాడెదవ దేమి గోరము మేల్మేల్, వెఱఁ గయ్యెడిఁగద నీచెడు, కఱదలు గనుఁగొన్న నెన్నఁగన్నెలమిన్నా. రసిక. ౫. ౧౬౩.

ద్వి. కొఱకొఱలాడుచుఁ గోపంబుతోడఁ,బరువిడిచనుదోయిబరువున నడుము, గడగడ వడఁకంగఁ గచభృంగపాళి, ముడివిడి యడుగుఁదమ్ములమీఁదఁ గవియ. మృ. వి. ౩. ౯౨.

కొఱగామి. వి. (√ కొఱ^2) ౧. అప్రయోజకత్వము, పనికిమాలినతనము.

క. కొఱ గానికొడుకు పుట్టినఁ, గొఱగామియకాదు తండ్రి గుణములుఁ జెఱుచున్... సు.శ. ౪౧.

౨. అకార్యము, దుష్టకృత్యము, చెడ్డపని;కొంటెచేష్ట.

సీ. ధార్తరాష్ట్రులకీడు దలఁపక సైంధవుకొఱగాము లెల్లను మఱచి తండ్రి, లేనియాశిసువుపై మానితంబైననీయక్కటికంపుఁజూపు వదరఁజేయు,ము...భార. అశ్వ. ౪. ౪౭.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క. వెఱవకు కలలోఁ జేసిన, కొఱగామికి వగచు చోట గుణరత్నను చేకుఱె నీకు నలిగి తన్నినఁ, బఱపుపయిం బడినయట్లు పద్మదళాక్షీ. ఉ. హరి. ౫. ౧౫౩.

క. పఱువాత లేచి నీదగు, కొఱగాములు చక్కఁ ద్రోచికొనఁ బోయె దినం,బు ... హరి. పూ. ౫. ౨౩౯.

౩. దౌష్ట్యము, చెడ్డతనము.

క. ఎఱుఁగుదు నేను సుయోధను, కొఱగామి యు నతనితోడఁ గూడినన్నృపు లం,దఱుఁ బగ మనమున నిడికొని, యఱుముటయును సంధి పొసఁగ దనియు మహాత్మా. భార. ఉద్యో. ౩. ౨౩౭.

శ్లో. దౌరాత్మ్యం ధార్తరాష్ట్రస్య క్షత్రియాణాం చ వైరితాం, సర్వమేతదహం జానన్ క్షత్తః ప్రాప్తోద్య కౌరవాన్. సం. భార. ఉద్యో. ౯౩. ౫.

సీ. చూచితే లక్ష్మణ సుగ్రీవుకొఱగామి యమ్మె యిఁ దనపగ యడఁచి మనము, కపిరాజ్య మిచ్చినఁ గైకొని యింద్రియసుఖముల నెంతయుఁ జొక్కి నేఁడు, మనదిక్కు దలఁపఁడు...భార. ఆర. ౭. ౩.

౪. దోషము, లోపము; తప్పు, నేరము.

క. ఇక్కొఱగాములలోపల, నొక్కటి నీచిత్తవృత్తి నొందెనో...భార. ఉద్యో. ౨.౨౧.

శ్లో. కచ్చిదేతైర్మహాదోషైర్న స్పృష్టోసి నరాధిప. సం. భార. ఉద్యో. ౩౩. ౧౫.

సీ. ...కొఱగాము లెన్నియో యెన్ని ... దశకు. ౪. ౮౨. కాశీ. ౩. ౨౧౬.

౫. అపాయము, హాని, విపత్తు.

వ...నన్నుఁ బ్రభావతి చూచి గుఱుతెఱింగె నేని చంద్రవతీగుణవతులకు నేమి కొఱగామి సంఘటిల్లునో యని తలంకెద...ప్రభా. ౪. ౨౨.

వ. ... శారదానందగురుం డొక్కరుండును దక్క నిక్కొఱగామి సక్కఁజేయు నెక్కడి వాఁడును గొఱ గాఁడ...విక్ర. ౩. ౧౦౬.

౬. దుర్నిమిత్తము, దుశ్శకునము.

క. ఆకొఱగాములఁ గనుఁగొని ... మనుచ. ౪. ౬౨. (చూ. ౬౧.)

ఉ. శాకునికప్రసంగ మిది సాహసికాదరణీయ మూనె చీ, కాకయి యూరకే యెగదిగం దలపోయుచు నున్నవారికిన్, గాక సదా మనోజయము గల్గినధీరులకున్ భయంబు లే, దే కొఱగాము లైన మము నింత యెఱుంగక మించి వచ్చునే. రామా. ౭. ౬౯.

కొఱడు. వి. ఔ. (త. కుఱడు) ౧. మ్రానిమ్రోడు, స్థాణువు.

ద్వి. ఈకొఱటన పత్తి కీగొడ్డునంద, ప్రాకటంబుగఁ బాలు వడయుదు ననుచుఁ, గుండ వేగమె కడ్గికొని వచ్చి పిదుకఁ, గుండ నిండఁగఁ బాలు గురిసె నాగొడ్డు, కొఱటనె పత్రి యంకురితమై పరఁగె ... బస. పు. ౨. ౪౪౭, ౪౪౯ పం.

ద్వి. అంకింప నీదుఘృణావిలోకనత, నంకురింపదె కొఱ డైన నాతుణమ...పండితా. పురా. ౧౫౮.

౨. స్తంభము ?

సీ. ఒకచోఁ దగుల్పడె నుపకార్యకొఱటికిఁ దర మైనరోహిణీతారకంబు. కాశీ. ౧.౧౩౮.

౩. ఆయుధవిశేషము, కొఱడుకోల.

ఉ. భూరిధృతిం బసిండిజలపోఁతకట్టార్లఁ గొఱళ్లఁ బూని యు,వ్వీరవరుల్ ...కళా. ౮. ౯౯.

విణ-స్థాణువువంటివాఁడు-మూర్ఖుఁడు.

క. ఎఱిఁగి యెఱిఁగి నీముందఱ, నఱగొడ్డెను చేసి పోయి రది గైకొన నీ, తెఱఁ గయినహంసడిభకులు, కొఱవిం దల బరికికొన్నకొఱడులు గారే. ఉ. హరి. ౪. ౧౦౬.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

జ: కొఱడుకోల, కొఱడుపాఱు, కొఱడువడు.

కొఱడుకోల. వి. (కొఱడు+కోల.) ఆయుధవిశేషము, కొఱడు.

చ. కొనలు మొనల్పడం గొఱడుకోలవిధంబున
దూయఁ జెక్కుచ,క్కనికుఱుమట్టపుంజిఱుతె
కట్టియ నోరి కొసంగి కొట్టనెత్తినమునికాళ్ల
గోళ్లు వడిఁ ద్రెంచి తటాలునఁ గుక్కప
ట్టెడం,గొని పులిఁ గట్టి పట్టె నృపకుంజరు
చెంగట నొక్కఁ డుద్ధతిన్. చంద్రా. ౨. ౯౫.

కొఱడుపాఱు=కొఱడువడు. అ. క్రి. (కొఱడు+పాఱు=కొఱడువలె నగు) కొయ్యపాఱు, చైతన్యహీన మగు. (శ. ర, బ్రా.)

ఇట్లే 'కొయ్యపాఱు, మొ. (వా)

కొఱడువడు. అ. క్రి. (కొఱడు+పడు) మ్రాన్పడు, నిశ్చేష్ట మగు.

పి...కొఱడువడుట...అప్ప. ౨. ౧౯౮.

కొఱనవ్వు. వి. (√కొఱ¹) చిఱునవ్వు, మందహాసము.

సీ. కొఱనవ్వు కపురంపుఁగ్రోవి యా నన నేల
గొనబువెన్నెలరాశి యనఁగ రాదె. బహు.
౫. ౫౨.

కొఱను=కొఱఁకు. వి. దే. (చూ. కలను) దున్నకుండ పసువులమేఁతకై విడిచిపెట్టిననేల, బీడు, వివీతము; అడవి.

గీ...కొఱఁ కనంగను బీడు నాఁ గొఱ ననంగఁ,
గంచె యన నప్రహతభూమి కాఖ్య లెసఁగు.
ఆం. భా. ౨. ౬.

క. కొఱనుగ నాఁగినపొలమును, నెఱయం గరిస
నము గల్గునేలయు సరి...విజ్ఞా. ప్రా. ౧౫.

క. సరసీరుహసంభవుచే, నరకుం డేవరము వడసి
నమ్మినవాఁడో, పురములు గైకొని కొఱఁకుల,
తెరువులఁ బట్టించె నన్ను దిక్పాలకులన్. ఉ.
హరి. ౧. ౧౨౯.

కొఱపము=గొఱపము. వి. (సం. క్షురప్ర. ప్రా. ఖురప్ప) గుఱ్ఱములను తోమెడుసాధనవిశేషము.

గీ. కొఱప మనఁగ క్షురప్రము పరఁగు ... ఆం.
భా. ౨. ౧౯౯. హంస. ౫. ౪౧.

కొఱప్రాణము. వి. (√కొఱ¹) కొనయూపిరి, కుట్టుసురు.

క...అఱితియొడపిన యూర్పుల్, పఱవ మిడిగ్రు
డ్లు వడఁకఁగఁ, గొఱప్రాణముతోడఁ దన్నికొ
నునమ్మెదవున్. ఆము. ౩. ౨౩.

ద్వి. అఱిమి కొందఱు చచ్చి రాహవక్షోణిఁ, గొఱ
ప్రాణములతోడఁ గొందఱు పడిరి. రం. రా.
ఉ. ౮౮ పా. ౧౨ పం.

కొఱమాలు. అ. క్రి. (కొఱ²+మాలు) ౧. పనికిమాలినదగు, నిరుపయోగమగు.

క. ఎఱిఁగినవారల మనుచును, గొఱమాలినయె
ఱుక లెఱిఁగి కొందఱు నీపే, రెఱిఁగియుఁ ద
లపఁగ నొల్లరు, పఱతు రధోగతులజాడఁ బ
ద్మదళాక్షా. భాగ. ౧౦ పూ. ౯౪.

(శీతకాలవర్ణనము) క. నెఱసురఁటి విశ్రమిం
పం, దఱి యై నెఱి మించుమంచుతాఁకుల జిగి
వా, తెఱ పిల్లగ్రోవిఁ బూనం, గొఱమాలెన్
వెలమిటారికూఁతురి తెగకున్. చం. రా. ౪.
౨౫.

౨. నీచమగు.

సీ. కొఱమాలి విస మిడ్డకఱకురక్కసిఁ జెండి ప
ఱపు మీఱెడిబండి విఱుగఁద్రొక్కి. నీలా.
౧. ౩.

౩. వికృతమగు.

(పిశాచవర్ణనము) సీ. కలి వోసి నాన్చినగ్రచ్చ
కాయలభంగిఁ గొఱమాలినట్టిదృగ్గోళకములు.
కాశీ. ౩. ౧౩౭.

కొఱముట్టు. వి. (√కొఱ²) పనిముట్టు, ఉపకరణము. (శ. ర, వా.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కొఱలు. అ. క్రి. ౧. కోపించు, రోషించు.

క. పిఱుఁదం గురుధరణీపతి, నఱచేతం బ్రాణములు ఘనారాతిబలం, బుఱని తెగువ ముందటఁ బెన్గొఱలుట చిత్తమునఁ బెట్టికొని విహరించెన్. భార. స్త్రీ. ౨. ౮౭.

౨. ఉండు, వసించు.

గీ. తపసిజాబిల్లిజవరాండ్రదండ నుండఁ, బుడమిపట్టికి మదిఁ గోర్కి పుట్టు బెఱఁగి, వేడ్క నొకపర్ణశాల గావించి యచటఁ, గొఱలె నారాచసింగంపుఁగొదమదోయి. రామా. ౫. ౬౫.

౩. వెలుఁగు, ప్రకాశించు.

సీ. క్రుంకుగుబ్బలిఁ బుట్టి కొఱలుచుఁ గడలవెంబడిఁ బ్రాఁకునెరగలిమంట లనఁగ. అచ్చ. రా. అయో. ౧౩.

చ. కొఱలెడి తేజుచేఁ బసిఁడిగుబ్బలియున్ మఱి వెండికొండయున్, గరఁగు నటంచు సంద్రములు కాఁకల నింకు నటంచు...యయా. ౩. ౧౫౯.

౪. అతిశయించు, మించు.

సీ...కొఱలురజస్తమోగుణములందు, వర్తించునీపాపవర్తికి నేరీతి మాధవుపదభక్తి మది వసించె. భాగ. ౬. ౪౪౦.

రగడ. కుఱుచ లైనను నిచ్చ మదమునఁ గొఱలు నీయేనుంగుగున్నలు, దొరయ నొకపరిపాటి దొరలకు దొరకవు...శుక. ౧. ౧౩౩.

౫. ఒప్పు.

ద్వి. కొఱలుమనోమయకోశంబులోన, మఱి తోఁచు విజ్ఞానమయకోశ మదియు. పండితా. వాద. ౧౯౮ పా.

సీ. తవణిల్లెఁ గొఱలె నడరెను...చనె నలరె ననంగ నొప్పె నన్మాటగాఁ జెప్పఁబడును. ఆం. భా. ౩. ౮౩. రాఘవ. ౧. ౧౨.

౬. నిండు, పూర్ణమగు.

సీ. కొఱ యనఁగాఁ బని కొఱలుట నిండుట. అప్ప. ౨. ౧౯౭.

స. క్రి. ౧. పొందు, పడయు.

క...బిడ్డ లీమువ్వురకున్, నెఱసినగారా మేమియుఁ, గొఱఁతపడకయుండ నడపి కొఱలుము శుభమున్. హరి. పూ. ౧. ౧౭౧.

సీ ... శాంతిఁ గొఱలి విప్ర. గీ. కులము దైవస్వరూపం బగుట మనంబు, నందు దృఢముగ నిల్పి తదాశ్రయమున, నెలయువాఁడ వైనను మేలు...భార. అను. ౫. ౩౫౩.

౨. కోరు, అభిలషించు.

క. ఎఱిఁగెడువారికి నైనను, గఱపక తక్క రుచిత ప్రకారము శుభముం, గొఱలుహితు లట్లగుట నందఱకును జెప్పంగ వలయుఁ దగియెడుబుద్ధుల్. భార. విరా. ౧. ౧౧౬.

చ....సనా, తన మగుమోక్షముం గొఱలి తా విడుచున్ గృహధర్మవర్గమున్. భార. శాం. ౫. ౩౧౦.

కొఱలుకొను=కొఱలు, ఒప్పు.

సీ. కలయంగఁ గుముదినీకుల మెల్ల నభినవకోశసంపత్తిఁ జేఁ గొఱలుకొనఁగ. కవిక. ౪. ౧౯౭.

కొఱవ. వి. ఒకానొక కొండజాతి.

ఉదా: కొఱవవాఁడు, కొఱవది. (శ. ర, బ్రౌ.)

జ: కొఱవత.

కొఱవత. వి. (కొఱవ + త) కొఱవజాతి స్త్రీ, కొఱవది. (శ. ర.)

కొఱవి. వి. కొఱకచ్చు, అలాతము, ఉల్ముకము.

గీ. కొఱవి ద్రిప్పినయొప్పున మెఱసెఁ బార్థు గాండివము ...భార. ఆర. ౬. ౨౨౬.

గీ. కోఁతిఁ దెచ్చితి వనఁ బోయి కొఱవిఁ దెచ్చినాఁడ నవుడు ముక్కులు నలుచుకొనిరి, కొలువువా రెల్ల నపుడు పక్కున నగుచు. దశా౭. ౨. ౯౭. ఆం.భా. ౨. ౨౪౨.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కొఱవితోఁ దలగోఁకుకొను, కొఱవితోఁ దలబరికికొను=బుద్ధిపూర్వకముగా కీడు తెచ్చుకొను.

గీ. ధరణి మఱియును బెక్కువిధంబులందు, బ్ర
హ్మవిదులైనబ్రాహ్మణప్రభులమహిమ, వినమె
యెఱిఁగి యెఱింగి సద్వినుతచరిత, కొఱవిగొని
వెఱ్ఱి నేతల గోఁకికొనఁగ. భార. ఆర. ౫. ౨౦.

క. ఎఱిఁగి యెఱిఁగి నీముందఱ, నఱగొడ్డెము చేసి
పోయి రదిగైకొన నీ, తెఱఁగయినహంసడిభ
కులు, కొఱవిం దల బరికికొన్న కొఱఁడులు గా
కే. ఉ. హరి. ౪. ౧౦౬.

జ: కొఱవికోల, కొఱవిచీమ, కొఱవిదయ్యము.

కొఱవి(ర్వి)కోల. వి. (√ కొఱవి) ఆగ్నేయాస్త్రము.

చ. చెలఁగి చెలంగి మానసము చిల్లులువోవఁగ నే
సె బాలికన్, వలపులరాచజోదు ప్రసవంబు
ల పేరిటికొర్వికోలలన్. పి. శకుం. ౩. ౧౬౯.

కొఱవిచీమ. వి. (కొఱవి+చీమ) పెద్దయెఱ్ఱచీమ. (శ. ర-ఇది కుట్టినయెడల కొఱవితో అంటించినట్లు మంట పెట్టును.)

కొఱవిదయ్యము. వి.(కొఱవి+దయ్యము)పిశాచభేదము.

గీ. గగన మనురుద్రభూమి నేకతమ తిరుగు, నద
రులుమి సెడికొఱవిదయ్యంబు వీఁడె. నైష.
౨. ౧౨౨. హరిశ్చ. ౫. ౧౦౧.

కొఱవోవు. అ. క్రి. (కొఱ¹+పోవు) డిల్లపోవు, సత్త్వహీనమగు..

వ. ... బ్రహ్మమాటకుం గొఱవోయినవాణి యేమి
టం దేఱె నని యడిగిన బ్రాహ్మణుం డిట్లనియె.

క. ప్రాణాపానంబులయెడ, వాణి నిలుచుఁ గానఁ
బ్రాణవాయు వొదవి తత్, క్షీణత్వ ముడిపె
... భార. అశ్వ. ౨. ౨౨, ౨౩.

కొఱసంది. వి. (కొఱ¹+సంది) ఆయము, జీవస్థానము.

క. పఱతెంచి కరి మదము నే, ర్తెఱఁ దొండం బె
త్తి వ్రేయ దెప్పతికమునన్, గొఱసంది తాఁ
కి నేలకు, నొఱగినసింగంపుఁగొదమయొప్ప
మరంగన్. నిర్వ. ౧౦. ౨౯.

క...పిడికిటఁ గొఱసం, ది గదు బెడిదముగఁ బొ
డిచెం, బగతుఁడు గను మిడిసి నేలఁ బడిత
న్నికొనన్. భార. విరా. ౨. ౩౫౧.

కొఱుకు. స. క్రి. (క. కొఱుకు. త. కొఱి.) కఱచు, దంశనము చేయు.

గీ. పటపటఁ గపాలపంక్తులఁ బగులఁ గొఱికి, బల
ము నెల్లను గడియలోపలను మ్రింగె. మనుచ.
౪. ౧౧౩.

వి. ౧. ఆహారము, ఎర, మేఁత; తినుట.

సీ. వడి సావియెఱుకు విన్ బడిగంట బలుమబ్బుఁ
గొక్కుగుంపుల కిడ్డకొఱుకు లనఁగ. గీ...చు
క్కలు వెలింగె. చంద్రా. ౭. ౫౨.

గీ. కొఱుకునకుఁ బోయి బడిగంటఁ గూలుకరణి.
నీతి. ౧౩. ('కొఱఁకు' ముద్రి.)

ఉ...కొఱుకు చూపుచు నొడ్డినబోను మేలుగా,
బో నని కాన కాసపడి పోవుచుఁ గూలదె కొ
క్కు భాస్కరా. భా. శ. ౩౦. ('కొఱఁకు'
ముద్రి.)

(కలభాషిణిమాటలు) గీ... ఆకొర్కి సాధించు
చింతఁ దక్కు, చింత యెఱుఁగక యేఁగుదెంచి
తిఁ గొఱుకుకుఁ, బోవ బడిగల్లు వడియె నోపా
లఁతి...కళా. ౩. ౯౭. ('కొరక' ముద్రి)

గీ. కొఱుకునకు లేక మూషకకోటి చేర, కునికి...
శుక. ౩. ౨౪౭.

౨. మేహరోగవిశేషము. (శ. ర)

ఉదా: కొఱుకుసవాయి.

పండ్లుకొఱుకు = కోపము చే పండ్లు పటపటలాడించు.

క. నేటుకొని పండ్లుకొఱుకుచుఁ, జీటికిమాటికిని
గసరు చిలుకం జిలుకా, బోటుల నలయించె
దు...నీలా. ౩. ౨౬.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. కలలోనిదిక్పాలకులమీఁదఁ జని మాఱుకొను
వారిఁ గని పండ్లుగొఱికికొనుచు. ఉ. రా. ౨. ౨౯౫.

(వ్యవ) డబ్బిమ్మని కుఱ్ఱవాఁడు నాప్రాణాలు కొఱుకుచున్నాఁడు. నన్ను వాఁడు కొఱుకుకొని తినుచున్నాఁడు(=మిక్కిలి బాధించుచున్నాఁడు.)

కొఱుతెనుఱుకు. అ. క్రి. (√కొఱ్ఱు) సాహసకృత్యముచేయు.

ఆ. కొఱుతెనుఱుకుఁ గాని కోఁడు కెన్నఁడును గా
ర్య,తంత్రమునకుఁ జొరఁడు... భార. స్త్రీ. ౧. ౧౮.

వ...కృష్ణుఁ డెప్పుడుం గొఱుతెనుఱుకుఁ బిన్ననాఁడునుం బిన్నకొలందులం బోయెడువాఁడు కాఁ డనువారును...హరి. పూ. ౮. ౨౯.

విశే. ౧. సాహసికుఁడు.

వ...నీచెప్పెడిధర్మంబులు కౌరవులకుం జెప్ప వలవదా వారలుగదా మీఁ దెఱుంగక కొఱుతెనుఱుకులై చెడు తెరువునం బోయెడువారు...భార. ఉద్యో. ౧. ౩౪౩.

గీ. చుఱుకుఁజూపునఁ గాలినకొఱుతెనుఱుకు, ను
ఱుకుఁజూపులఁ బుట్టించు నెఱుకువారి,యిఱు
కువలిగుబ్బపాలిండ్లయిగురుఁబోండ్ల, సేవ కిచ్చె
ద నీకు విచ్చేయవయ్య. కాళ. ౩.౮౧. (చుఱుకుఁజూపునఁగాలినకొఱుతెనుఱుకుఁ=మన్మథుని.)

౨. క్రూరుఁడు.

గీ. ముక్కు లేనిబోసిమొగమున వెడలెడి, నిడుద
యూర్పుతోడ నెత్తురొలుకఁ, జెలువ మగని
దిక్కు చేసన్నఁ జూపి యీ,కొఱుతెనుఱుకు
ముక్కు గోసె ననియె. విక్ర. ౮. ౧౬౦.

కొఱ్ఱ¹. వి. సస్యవిశేషము, ప్రియంగువుకే.

ఆ. కొఱ్ఱగింజ నోరఁ గొఱికియు నొకప్రొద్దు, చె
ఱుచుకొన్నవిధము కొఱఁత లైన, సిరులు న
మ్మి నీదుశ్రీపాదచింతన, మఱచి నాఁడ నెంత
మందమతిని. కుచేల. ౩. ౫౨.

గీ. కొఱలుచుండుఁ బ్రియంగువు కొఱ్ఱ యనఁగ.
ఆం. భా. ౨. ౨౩౪.

బ. ప్రియంగుధాన్యము.

సీ...కొఱ్ఱలు చామలు...హంస. ౪. ౧౨౮.

కొఱ్ఱ²=కొఱ³. వి. (త.కుఱవై) మత్స్యవిశేషము.

సీ. కొఱ కొఱ్ఱ యనఁగను బరఁగుఁ బాఠీనంబు...
ఆం. భా. ౧. ౧౬౦.

కొఱ్ఱమీను=కొఱ్ఱచేఁప.

సీ. కొరడు దాసరికొయ్య కొఱ్ఱమీ నులస ము
చ్చంగి బేడిస జెల్ల చాఱమీను. హంస. ౪. ౧౭౬. ప్రబంధ. ౧౯౫.

కొఱ్ఱు. వి. ఔ. (కొఱ్ఱులు, కొఱులు, కొర్లు, కొఱితిన్,కొర్తిన్,కొఱుతన్,కొర్తన్, మొ.దీని రూపములు.చూ.అఱ్ఱు.త.కొళు.)౧.ముల్లు;ఇనుపముల్లు.

క. సొలయక తూనిఁగలం గొ,ఱ్ఱులఁ బెట్టితి నీవు
నీచిఱుతకాలము...భార. ఆది. ౪. ౨౮౦.

సీ. లికుచావళికి వృత్తలీల చెన్నగుఁ గాక బొంగ
రంబులఁ గొర్తఁ బూన్ప వలదె...గీ. తెఱవపా
లిండ్లతోడ వాదించె నేని ... పె. శకుం. ౨.
౮౯.

౨. మేకు, శల్యము.

చ...ముల్లు వుచ్చి కొఱ్ఱడిచినచంద మయ్యె...
మనుచ. ౩. ౩౪.

౩. శూలము, వధసాధనవిశేషము.

గీ. పాతకులకొఱ్ఱు నట్టువపాలియదురుఁ, గ్రోవి భ
రతంపుటయగారిగుండెదివులు...శుక.౩.౨౦.

సీ ... యదువృష్ణిభోజాంధకవీరవరులఁ, గొఱ్ఱుల
నిడుఁడు...వి. పు. ౮. ౪౧౩.

క. నెఱి మాలి బందెవట్టిన,నఱిముఱిఁ జంపినను గ
జము నశ్వము మ్రుచ్చె,పఱిగొనిన నట్టివారలఁ,
గొఱులఁ దిగిచి చంపు టొప్పుఁ గువలయపతి
కిన్. విజ్ఞా. ప్రా. ౧౦౪.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ద్వి. పశుపరించుచుఁ గొర్లపాలు సేయుచును. బస. పు. ౬. ౨౨౪ పం.

ఆ. కొర్త వేయ దొంగ కోరినచంద మౌ. వేమన. ౨. ౩౧౩.

సీ. కొర్తిమీఁదను గొంతుకూర్చుండుకొనినట్లు ...వేణు. ౫౦.

కొర్తఁబడు=శూలప్రోతుఁడగు.

ద్వి. చంపి మాండవ్యుండు సరి గొర్తఁ బడియె. బస. పు. ౮. ౩౭౨ పం.

జ: కొఱుతనుఱుకు.

కొల¹. వి. (√కొలుచే¹) కొలత, (ధాన్యాదులను) కొలుచుట.

(వ్యవ) ధాన్యమును చౌకగానే యిచ్చును గాని వాఁడు కొలలో మోసము చేయును.

(సా) అంబటియేఱు వచ్చుచున్నది అత్తగారా యన కొలబుట్ట నాచేతిలోనే యున్నది కోడలా యన్నట్లు.

కొల². వి. (క. కొలె. త. కొలై.) ౧. హింస, వధ.

చ. మనసిజ దోస మాఁడుకొల మానఁగదయ్య తలంచి మ్రొక్కెదన్. చంద్ర. ౪. ౭౪.

౨. దోషము, పాపము.

క. తొలుజన్మంబునఁ జేసిన, కొలయును బుణ్యంబుఁ గట్టికుడుపక యున్నే. సారంగ. ౨.౩౩.

క. కొల యన దురితంబు పేరు ... ఆం. శే. ౨౧. శశాం. ౩. ౭౭.

౩. పగ, వైరము.

ద్వి. వనచరాధమ యోరి వాలికి నీవు, తనయుండవై తేని దశరథాత్మజుని, గొలిచితి బంటవై కొల యీఁగవైతి, చలమున నీతండ్రిఁ జంపి నాఁ డతఁడు. రం. రా. యు. ౩౪౯ పా. ౧ పం.

కొలఁకు=కొలను.

(చెఱువు, సరస్సు)

సీ...కొలను, కొలఁకు నాఁగ సరసి వెలయును... ఆం. భా. ౧. ౧౬౩.

చ... కమ్మనితమ్మికొలంకుతెమ్మెరల్, వొలయఁగ ...పారి. ౧. ౯౨.

కొలఁకువు=కొలను. వి. చెఱువు.

శా...వచ్చి నీటన్ గుభుల్, గుంభధ్వానములోఁ గొలంకువు గలంకుం బొందఁగాఁ జొచ్చి... భాగ. ౭. ౧౧౧.

ఉ...ఒకతమ్మికొలంకువుఁ గాంచి యచ్చటన్. కృ. శకుం. ౨. ౧౬౬.

కొలఁది=కొల్ది, కొద్ది. వి. ౧. పరిమాణము, మితి.

వ. జంబూద్వీపవిష్కంభంబుకొలఁది యెనుబది వేలు నాలునూఱుయోజనంబులు ... భార. భీష్మ. ౧. ౨౯.

క...అతనిబోధము, కొలఁది పరీక్షింపఁ దనకుఁ గోర్కి వొడమినన్. భార. శాం. ౬. ౧౯౧.

ఆ. నిద్ర పెంపు నిద్ర నిగ్రహించుటయును, గొలఁది మీఱుకుడుపుఁ గుడువమియును. భార. అను. ౫. ౨౬౩.

గీ...కొలఁది కెక్కు, డైనరిపుసైన్యకోటిలో... హరి. ఉ. ౩. ౧౧౨.

సీ. పన్నిరి మేరువు ల్బహుసంఖ్యలకొలందిఁ జంద్రసూర్యాకల్పశతముతోడ. వసు. ౫. ౬౪.

క. తలవెండ్రుక లెగఁగట్టెడు, కొలఁదిని నానృపకుమారకుఁడు కడిమి మెయిన్, నలుదెసలకరులగండ, స్థలఫలకములన్ లిఖించె జయశాసనముల్. నైష. ౧. ౬౨. (ఇట వయఃపరిమాణము.)

౨. అవధి, మేర.

క. తలఁపఁగ రిపులకు నిమ్మగు, కొలఁది గడచివచ్చితిమి యకుంఠితబాహా, బలము నెఱపఁ దఱి యయ్యెను...భార. విరా. ౪. ౮౩.

గీ. లస్తకంబునకొలఁదికి లక్ష్మణుండు, వెడఁదయమ్మున నభిమన్యువిల్లు దునియ, నేసి యార్చిన... భార. భీష్మ. ౨. ౭౫.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౩. శక్తి, సామర్థ్యము; శక్తితారతమ్యము; మహిమ, మహత్త్వము.

ఆ. ఇట్లు దొరలు నొవ్వ నేడ్తెఱఁ దనచేతి, కొలఁది సూపి క్రీడి సెలఁగి...భార. విరా. ౫. ౭౭.

ఆ. ఆఁడుదాన నబల నైన నే నించుక, యలిగి చూచుడును భయమునఁ దలరు, దుగ్రునుగ్రలోచనోద్భూతవహ్నికి, నెదిరి నిలువ నీకు నెంత కొలఁది. కు. సం. ౪. ౪౩౦.

క. కొలఁది యెఱుంగక కృష్ణులఁ, గలన గెలుతు ననియెదవు...భార. కర్ణ. ౨. ౩౫.

చ. కొలఁది యెఱుంగ కిట్టిపలుకుల్ వలుకం దగుఁ గాదు నాక...భార. ఆది. ౫. ౨౦౩.

క. నెలకొని వేసవిఁ జలువయుఁ, జలివేళల నుష్ణగుణము సముచితభంగిం, గలిగించునీలతాంతము, కొలఁదులు చెప్పంగ నిచ్చ క్రొత్తలు సుమ్మా. పారి. ౧. ౭౩.

౪. స్థితి, అవస్థ.

వ...హయదైత్యుఁడు...కుత్తుక యదరఁ దోఁకయెత్తి శకృన్మూత్రంబులు విడుచుచు నడిచి పడి యుసుఱు విడుచుకొలందికిఁ జేరి చేష్టఁ దక్కె...హరి. పూ. ౮. ౧౧౩.

౫. విధము, తెఱఁగు, రీతి.

క. నాకొడుకుల కెక్కడి బ్రదు, కేకొలఁదిఁ దలంప నిప్పు డెన్నినవీరా, నీకంబు నోర్వ వచ్చునె, యీకూడినసైనికులకు నే మనువాఁడన్. భార. ఉద్యో. ౨. ౨౩౫.

సీ. వెడత్రోవ మును చెప్పి వడి నవ్వఁ దిరుగునధ్వగుకొలందినె యపత్రపయు మరల. ఆము. ౪. ౧౭౩.

విణ. ౧. పరిమాణము గలది.

క. మెడ యొఱగఁ జేతికైదువు, వడ నిను నీ వెఱఁగకున్నభంగి గనియెఁ గ, వ్వడి యూరకుందునటె చె, ప్పెడుకొలఁదియె వానికరుణపెంపు కుమారా. భార. విరా. ౫. ౨౧౭.

స్రగ్ధర. ఖద్దిన్ జెండాడు మ్రాఁకుల్ కవుఁగిటికొలఁదుల్ కత్తి నొక్కొక్కఘాతన్. మనుచ. ౪. ౮.

౨. సాటి, సమానము.

చ...గు, బ్బలసిరు లన్నఁ జోద్యములు భవ్యతరాగ్రత నొప్పునవ్వియే, కొలఁదులు వాని కింక నొనగూడునె యున్నవి యెన్నియేనియున్. చమ. ౨. ౫౧.

గీ. కొమ్మనామాత్యతిక్కనికొలఁదిసచివుఁ, డింక నొక్కరుఁ డెన్నంగ నెందుఁ గలఁడు. దశకు. ౧. ౯౨.

౩. అల్పము, కొంచెము, తక్కువది; అల్పసంఖ్యాకము.

క...గంగాస్నానంబునఁ, దొలఁగం గలపాతకము చతుర్దశభువనం, బులుఁ గూడి చేయఁ జాలవు, కొలఁదియె గంగాతిశయము గుణరత్ననిధీ. జాహ్నవీ. ౩. ౬౨.

ద్వి. ఉన్నతస్తనకుంభయుగళభారమున, నన్నువు కాఁదీఁగెయసియాట కులికి, చెలువున నేమంబు చింతించె ననఁగఁ, గొలఁదిభూషణములు కొమరారఁ బూని. రం. రా. ఉ. ౬౦ పా. ౧౧ పం.

౪. శక్యము, సాధ్యము, తరము.

చ. దళితవిరోధి యిట్టి దని దాని తెఱం గెఱుఁగంగ బ్రహ్మకుం, గొలఁదియె తానవాఙ్మనసగోచర మద్భుతరూపము...భార. సభా. ౧. ౬౯.

గీ. కుండములసంఖ్య లెక్కింపఁ గొలఁది కాదు, వాపికలసంఖ్య లెక్కింప వలను గాదు, పద్మలోచన కాశికాపట్టణమున. కాశీ. ౬. ౨౦౫.

గీ. వలదు చాటితి నతఁడు నీకొలఁది గాఁడు, చేటుతటి గాన నీ కిట్లు చెడ్డబుద్ధి, పొడముచు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

న్నది...భా. రా. యు. ౧౪౩. (నీకొలఁది= నీకు సాధ్యుఁడు.)

కొలఁదికి డాయు=దగ్గఱకువచ్చు.

చ. నిలువక మెల్లఁ దాఱు నటు నిల్చిన మెల్పు న
టించుఁ బట్టఁ జే,యలఁతికిఁ జేరినం జిదిమిన
ట్టులు దూరము దాఁటుఁ గ్రమ్మఱం,గొలఁదికి
డాసినం బొదలు గొందులు సొచ్చు నడంగె
నన్న న,వ్వలఁ బొడనూపు మాటు గొని వ
చ్చిన వెండియు నుండు నొండెడన్.భా.రా.
ఆర. ౨. ౪౬.

నోరికొలఁదులు=నోటికివచ్చినమాటలు.

సీ. తోడిఁబడి సొమ్ముపోబడి యెఱుంగక నోరికొ
లఁదు లొక్కనిఁ జూచి పలికి రేని. విప్ర. ౫.
౪౦.

ద్వి. ఈరీతి సాధింప నెవ్వరివశము, నోరికొలం
దుల నుడువంగ నేల. ద్వి. ప్రభు. ౧౧౫సా.
౨౦ పం.

వేలకొలఁదులు=సమయానుకూలములు.

చ. శివుఁ డిటు రమ్మటంచు దయచేసినచోఁ దల
కెక్కితు గ్రవై,భవమునఁ జూచుచో నడుగు
వట్టితి వే మనవచ్చు నీగుణం, బవు నవు నం
దిన న్నిగయు నందక యున్నను గాల్లఁ బట్టు
కొం,దువు హరిణాంక వేలకొలఁదు ల్గద నీ
నడకల్ దలంపఁగన్. విజ. వి. ౩. ౫౧.

ఆకొలఁదులవాఁడు=అట్టివాఁడు.

క. అక్కట తప్పఁ దలంచితి, నక్కొలఁదుల
వాఁడె కృష్ణునల్లుఁడు పోరన్, స్రుక్కెనె
బాహాగర్వము, దక్కెనె నాకొడుకు మిన్న
దలపైఁ బడినన్. భార. ద్రో. ౨. ౨౪౭.
(సామాన్యుఁడు అని భావము.)

ఏకొలఁదులవాఁడు=ఎట్టివాఁడు.

క. బలవంతులబలములు న,గ్గల మగుబల మెదురఁ
గలుగఁగాఁ దీర్పడు నే, కొలఁదులవారికి
గర్వము,నిలుచునె నయమార్గవృత్తి నిలిచినభం
గిన్. భార. ఉద్యో. ౩. ౩౦౩. (ఏకొలఁదుల
వారికి=ఎంతగొప్పవారికిని.)

మాకొలఁదులు=మావంటివారు.

క. ఏ నొక్కటి యడిగెదఁ జెపు,మా నలినదళా
క్షి యనుడు మాకొలఁదులప,ల్కైన సదుత్తర
మిచ్చెద, నానతి యి మ్మనియె నది ప్రియం
బెసఁగంగన్. భార. అను. ౨. ౧౬౭. (మా
కొలఁదులపలుకు = మావంటివారు చెప్పఁదగినప
లుకు.)

ఎడకొలఁదిన్=అవకాశమునుబట్టి.

గీ. అసుర వధసాధనము రోయునపుడు గ్రద్ది,
తాఁచి తిరిగినఁ గృతముష్టి దండ నిలిచి,యెడ
కొలఁది వెన్కనడ నొయ్య నడచి నడచి...
అము. ౬. ౨౨.

శక్తికొలఁదిన్=శక్త్యనుసారముగా.

వ...శక్తికొలఁది శ్రుతదృష్టంబు లుపేక్షింపక ర
క్షణశిక్షణంబు లాచరించుచు ... ఆము. ౪.
౨౭౫.

సా: విత్తముకొలఁది వైభవము. పిండికొలఁదిరొట్టె.
జ: కొలఁదియిడు, కొలఁదివెట్టు, కొలఁదివేయు,
కొలవేరు.

కొలఁదియిడు=కొలఁదివెట్టు.

(లెక్కించు, గణించు)

క. కొలఁదియిడ రానిశరతతిఁ, బొలివోవక దేవ
శిల్పిఁ బొదివిన...హరి. ఉ. ౧౦. ౬౬.

కొలఁదివెట్టు. స. క్రి.(కొలఁది+పెట్టు) ౧.ఎంచు,
గణించు, లెక్కించు.

ఆ. వర్షధార లెన్న వచ్చు గంగావాలు, కలు గ
ణింప వచ్చు గగనవీథి, వెలుఁగుతారకములఁ
గొలఁదివెట్టఁగ వచ్చుఁ, గాని సతుల మనసు
గాన రాదు. భోజ. రా. ౪. ౨౪౭.

వ. కౌరవు లున్న చక్కటికిం గట్టెదురుగా నిలిచి
యెల్లవారి సైన్యంబులుం గ్రమంబునఁ గొలంది
వెట్టుకొనుచు నందఱకు సంజ్ఞలు నడియాలంబు
లుం గల్పించి...భార. భీష్మ. ౧. ౧౨౨.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. కొలఁదివెట్టఁగ రానికోలలు హరిమీఁద నేసె దిగ్భాగంబు లెల్లఁ గప్ప. హరి. ఉ. ౮. ౧౮౫.

౨. పరిమితముచేయు, కొంచెపఱచు.

సీ. పాడవుల సడిసన్నయొడళుల పెక్కుయమ్ముల పెంపు గగనంబు గొలఁదివెట్ట. భార. విరా. ౩ ౧౬౯. (ప్రాఁత ప్రతి పా.)

కొలఁదివేరు=కొలవేరు. వి. (కొలఁది+ వేరు) వట్టివేరు?

సీ...అరఁటి,మోసుల వీజనంబులు సేయు కొలఁది వేళ్లిరవుగాఁ గూర్చి చామరలు సేయు. కు. సం. ౫. ౬౧౭.

కొలకొండ. వి.(కొల¹ + కొండ) త్రవ్విన నేలలోఁతు తెలిసికొనుటకై నడుమ త్రవ్వకుండ వదలిపెట్టెడుమిట్ట.

సీ. కుతలంబునడుకొనఁ గొలకొండగా నిల్పి శరనిధి గ్రొచ్చిరి సగరసుతులు. కు. సం. ౧. ౫౨.

కొలకొల=గొలగొల. వి. (సం. కలకలః)

(పక్షులు మున్నగువానిధ్వనికి అనుకరణము.)

చ. కొలకొలఁ గూయు...కోకదంపతుల్. మను చ. ౩. ౬౨.

చ. అలరుఁ బురంబునన్ ... నీరుకో,క్కొలకొల మంచుఁ గ్రుంకుమెడగుంపులవంపులు దోఁప... పాల్చుపురాతనతీర్థకుండముల్. ఆము.౧.౯౧.

చ. కొలకొల మంచు మేఁతలకు గూఁడుల వెల్వడు పక్షిరావముల్. పారి. ౨. ౬౯.

సీ. సందడించుచు దశాక్షౌహిణీసైన్యంబు లనిశంబుఁ గొలకొల మనుచు నుండు. జై. భా. ౧. ౭౮.

చ.కొలకొల మంచు నుండు సితకోకనద ప్రభవ ప్రసూతనా,కొలు విది తొంటినాఁ డతిథికోటులసందడి... నైష. ౩. ౧౩.

కొలగాఁడు. వి. (కొల¹ + కాఁడు) ధాన్యాదులు కొలుచువాఁడు.

కొలగారము. వి. (√కొల¹) ౧. ధాన్యాదులు కొలిచినందుల కిచ్చుకూలి. (శ. ర, బ్రా.) ౨. కొలుచుట, కొలత. (బ్రా.)

కొలత. వి. (√ కొలుచు¹) ౧. పరిమాణము.(శ.ర.) ౨.(ధాన్యాదులను) కొలుచుట. (శ.ర.)

కొలనాడు. అ. క్రి. (కొలను+ఆడు.) తీర్థమాడు, స్నానముచేయు.

గీ. మేలితేనియ నిండినమెట్టతమ్మిఁ, జేరి కొలనాడి పుప్పొడిపేరిరత్న, పాసఁగ నవ్వలిక్రొవ్విరి పురుటియిల్లు, వింతగాఁ జెందుఁ జేఁటిబాలెంత కంటె. కువల. ౩. ౧౨౪.

సీ. పితృవనంబునదాఁకఁ బతివిమానము వెంటఁ గైసేసి కొలనాడఁ గదలుభంగి. గీ...చిచ్చులుకఁ బోవువికచరాజీవనేత్ర, కశ్వమేధంబు ఫలము తథ్యంబు గలుగు. కాశీ. ౨. ౭౬.

కొలను(ల్ను)=కొలఁకు, కొలఁకువు. వి. జా. (సం. కూలం. త. కుళమ్. క. కొళ - చూ.కలను.) ౧. చెఱువు, సరస్సు.

సీ. మరకతశైవలోత్కరముల విలసిల్లఁ గొల నని సన్మణిస్థలము సూచి. భార. సభా. ౧. ౧౨.

ఉ. వీటికి నాల్గువంకలను వెన్నెలతేటలఁ బోలు నీళ్లతో,హాటకపద్మమండితము లైనకొలంకులు చూడ నొప్పగున్. భీమ. ౧. ౭౬.

చ. పరిఖ నిజాశ్రయంబుపరిపాటిఁ దలిర్పఁ బదాఱువన్నెబం, గరువున నైనరాజ్యగృహకల్పన కర్ణికగాఁగ గంధసిం,ధురములు తేఁటులై మొరయఁ దోరపుఁగొమ్మలు ఱేకులట్లు గా, ధర యనుకొల్నిలో మొలచుతామరపూవనఁ గోట మీటగున్. పాండు. ౧. ౧౦౬.

గీ. కొలనఁ గరిడంపతులు పద్మకళికలొకటి, కొకటి యీనెత్తమకరంద మొలుక నమరె,సలళరత్నపద్మనిలయకు నెలమితోడఁ, గవగ నభిషేకమున కెత్తుకడవ లనఁగ. ఆము. ౮.౧౯౩.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౨. పుట్టినశిశువును స్నానముచేయించునపుడు ఆ స్నానోదకము పడుటకై కొలనివలెత్రవ్వినచిన్న గుంట.

గీ. కాయ మొనరింప జలకంబుఁ గాఁపఁ గెలనఁ,
గొలను ద్రవ్వింపఁ గాపు కావలము నెడల,
నరసి వేఁపాకు పురుటింట నెరయఁ జెక్కి,
హెచ్చరిక గల్గి యుండరే యింతులార. ఇం
దు. ౨. ౫.

ద్వి....అలివ యొకర్తు...కొలనిచక్కటిఁ బాదు
కొనుగద్దెపేఁట, నాసీనయై చరణాబ్జముల్
సాఁచి...అ.మ.క. ౨౪పా. ౧౦ పం.

వేలుపుఁగొలను=సురదీర్ఘిక, ఆకాశగంగ.

గీ. కాంచి చేరంగఁ జని మధుకైటభారి, రత్నసో
పానకలితమార్గముల డిగ్గి, కులసతియుఁ దాను
వేలుపుఁగొలను దఱిసె. పారి. ౪. ౨౮.

జ: కొలనాడు.

కొలపగ. వి. (కొలము+పగ) జాతివైరము.

చ. కొలపగ దీర్చుకోఁ దలఁచి...శుక. ౨ ఆ౪.
వేం. పంచ. ౩. ౧౯౫.

కొలపగతుఁడు. వి. (కొలము+పగతుఁడు) సహజశత్రువు

క. తల యెత్తి చూడ వెఱతురు, వెలవెలనై మాఱు
పలుక వెఱతురు నెఱయన్, జలియించి పఱతు
రిస్సీ, కొలపగతురు గారె యాచకులు లోభుల
కున్. వేం. పంచ. ౨. ౧౪౧.

కొలపెట్టు. స. క్రి. (కొల^{1}+పెట్టు) కొలతవేయు, కొలుచు.

వ...శేషవాసుకిముఖ్యమహానాగంబుల ముళ్లువేసి చుట్టినం గాని దీని మొదలివలను కొలపెట్ట రాదు...వరాహ. ౧౨. ౪౩.

కొలము. వి. (సం. కులమ్.) ౧. వంశము, అన్వయము. (వృత్తియందు వికల్పముగా అంత్యవర్ణలోపము-చూ. కొలసామి, మొ.)

ఉ. పుట్టువు నన్వవాయమును బుద్ధి నెఱుంగము
రాకొలంబునన్, బుట్టినవాఁడొ ... కిరా. ౨.
౭౯. (రాకొలము=క్షత్త్రియవంశము.)

గీ. మానికంబపు గద కూచిమంచికొలము,నం దర
య...నీలా. ౧. ౧౫.

౨. సజాతీయప్రాణిసముదాయము.

గీ. సడలువడనికడిందివొసఁగునయారి, బోరప్రాఁ
కుడుఁగొలములపులుఁగు ప్రోఁడ.అచ్చ.రా. బా
ల.౬౩.

సీ. కలకలఁ బల్కుచిల్కలకొలంబులఁ జాలనలరు
పొన్నల మూఁగి యలరు లాఁగి. యయా. ౪.
౧౫.

జ: కొలపగ, కొలపగతుఁడు, కొలసామి.

కొలవేరు=కొలఁదివేరు. (√కొలఁది)

క. కొలవేళులు నెలదూఁడులు, దలిరులు నీహారవా
రిఁ దడిపి నయమునన్...కు. సం. ౫. ౬౨.

కొలసామి, కొలముసామి. వి. (కొలము+సామి.) కులస్వామి, కులశ్రేష్ఠుఁడు.

క. అది యొక నాఁడంబరమునఁ, బదివేలు బకాది
వారిపక్షులు సనఁగా, నదె నాకొలసాము
వో, యెదరని యడ్డముగఁ బాఱె... శేయూ
ర. ౩. ౧౫౦.

క. జాలము నఱికి విహంగమ, జాలము బ్రదికించి
కొలముసాముల హేలా, లీలం గలపుటగమఁ
గొని, యాలఘుపతనకుఁడు మూషకాగ్రణి
కనియెన్. వేం. పంచ. ౨. ౪౩.

కొలారకము. వి. (√ కొల^{1}) కొలత.

గీ. కొలువడి కొలారకం బనఁ గొలుచుటకగు. వేం
క. మాన. ౬౨. (శ.ర.పా.)

కొలారము=కొల్లారు. (√ కొలారు-శ. ర.)

కొలారికము. వి. (√ కొల^{1}) ద్వంద్వయుద్ధము చేయ నున్నమల్లురకు కొలత చూచి కయిదువు లేర్పఱచుట.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గీ. ఒంటిపోట్లాటఁ గోరుచు నున్నయట్టి, మాసటీలకుఁ గైదువు లట్టుఁ జూచి, యేరుపఱచుట వెలయుఁ గొలారిక మన. ఆం. భా. ౨. ౨౦౬.

కొలారికమంపు=ద్వంద్వయుద్ధమునకై రమ్మని(కటారిని) పంపు.

ఉ. పంద గులామ నీవు నొకబంటవె గెంటనికిన్కతోడఁ బొ,రందరి చిక్కటారిని గొలారికమంపిననాఁటి కెచ్చటన్, బొందుగ దాఁగి యుంటివిర...అహ. ౧. ౧౦౨.

కొలారు=కొల్లారు. (శ. ర.)

జః కొలారము, కొలారుబండి.

కొలారుబండి=కొల్లారుబండి. (√కొలారు)

సీ. తండోపతండమై గండోపలము లుండుపథములందుఁ గొలారుబండ్ల నాఁగి. శుక. ౧. ౧౭౨.

కొలి. వి. బిల్లగోడు ఆడునపుడు బిల్లఁ బెట్టి కొట్టుటకుఁ ద్రవ్వినచిన్న పల్లము. (శ. ర.)

ఆ. కూడి గిరులఁ దరులు గొల్లంబుఁ బల్లంబు, నరసి మిట్ట పుట్ట లడవిఁ దడవి, యోపి తొలులఁ గొలులు నోలంబు సాలంబు,నూచి క్రొత్త గుంత చొచ్చి వచ్చి. ఉ. హరి. ౫. ౩౧౧. (శ. ర. పా.)

కొలికి(ల్కి). వి. ౧. కంటికొన. ('ముక్కు నంటిన కంటిమూల' అని శ. ర.–కాని బసవపురాణమును బట్టి కంటియావలితుద ఆవలితుద కూడ నర్థ మగుచున్నది.)

ద్వి. కొలుకులు రెండు నంగుళముల నడుమఁ, గలయఁగఁ గన్నెల్లఁ గొలుకులై కాఁగ,నక్కన్నుఁగొలుకులు నరచేత మూయఁ, బక్కిళ్లఁ బింజించి పాఱంగఁ దొడఁగె. బస. పు. ౩. ౮౮౭పం. (చూ. బస. పు. ౭౦౮ పం.)

ఉ. కోఱలు చప్పరించి కనుఁగొల్కుల నిప్పుక లొల్క నల్కమై, బోరున రొప్పి పైఁబడిన పోతరపుంగిటి...శుక. ౧. ౧౮౯.

౨. కొక్కెము, హారాదులకు ముఖభాగమున వంపుగా నుండుబంధనసాధనము; బంధము.

సీ. ఘనకిరీటంబులు గట్టిగా సవరించి కలితకుండలములకొలుకు లదిమి. దశా. ౨. ౧౭౩.

(ఉదా: తాళపుఁగొలికి, పలుపుఁగొలికి.)

క. పలుకుల నగవుల నడపుల,నలుకల నవలోకనముల నాభీరవధూ, కులములమనములతాలిమి, కొలుకులు వదలించుఘనునిఁ గొలిచెద మదిలోన్. భాగ. ౧. ౨౨౪.

౩. కంఠము, గొంతుక.

గీ. గొంతు గొంతుక కుత్తుక కొలికి బొండు, గనఁగఁ గంఠంబు చెలఁగును...ఆం. భా. ౨. ౧౪౧.

కొలికికిఁ దెచ్చు=లొంగఁదీయు.

ద్వి. అలవి మీఱినను త్తియంబుల నొక్క, కొలికికిఁ దెచ్చు నీకొమ్మపల్వరుస. అ. మ. క. ౨. ౯౭ పా. ౨ పం.

కొలికికివచ్చు=౧. ఫలోన్ముఖమగు.

వ. ఇద్దఱకు నీడయి యున్నది కార్యంబును గొలికికివచ్చినది శుభస్య శీఘ్ర మ్మని పెద్దలు పలుకుదురు గావున దీనికిఁ దడయ నేల. వీర. ౩. ౫౪.

౨. లొంగు.

ద్వి. నిను నేఁడు ముఖమున నెత్తురు ప్రామి,కొని గుల్లపఱుపక కొలికికిరావు. ద్వి. హరిశ్చ. ఉ. ౧౬౭ పం.

జః కొలికిచెప్పు, కొలికిపూస, కొలికిముడి.

కొలికిచెప్పు. వి. (కొలికి + చెప్పు) కొలికి గలపాదరక్ష, పాదరక్షాభేదము.

సీ...కొలికిచెప్పులు జమ్మగూడ లలఁతి, పిల్లఁగ్రోవులు...శుక. ౨. ౫౪౫.

కొలికి(ల్కి)పూస. వి. (√ కొలికి) కొలికికిఁ దగిలించెడుపూస.

మ. పాలుపారన్ శరదంగనాతిలక మంభోజాకరంపుంజొకా, కొలికిన్ దామరకొల్కిపూస వెసఁ గీల్కొఁజేసి క్రౌంచాద్రిఁ దొ,రలతీ

లం దగురెండుదార్లఁ జెలువారన్ వచ్చురా యంచబో, దలపేరన్ ధరియించి...చంద్రా. ౪. ౩౨.

కొలికిముడి. వి. (√ కొలికి) జాఱుముడి, వదులుముడి. (శ. ర, బ్రౌ.)

కొలి(ల్పి)పించు¹. స. క్రి. (√ కొలుచు¹)-ధాన్యాదికము-కొలువఁజేయు.

(వ్యవ) వాఁడు నాకు పుట్టెఁడుధాన్యము కొలిపించినాఁడు.

కొలి(ల్పి)పించు². స. క్రి. (√ కొలుచు²) కొలువఁజేయు.

(సేవింపఁజేయు.)

వ...కులగురుం డగునమ్మందాకినీనందనుండు వారి నభినందించి కొలిపించుకొని యుండె...భార. భీష్మ. ౩. ౪౨౦.

వ... ఇవ్విధంబున సుఖిం జేసి ననుం గొల్పించుకొని మఱియు దవ్వు సని యాకాశంబున కెగసిన...భార. ఆను. ౧. ౩౬౯.

కొలి(ల్పి)పించు³. అ. క్రి. (√ కొలుపు³) నాట్యయోగ్యతద్ధిత్తాదిశబ్దముల నుచ్చరించు.

కొలిమి(ల్మి). వి. (క. కొలిమె.) కమ్మరి మున్నగువారు లోహములు కాల్చుటకు నిప్పంచెడిగుంట.

సీ. కోపంబు గదిరినఁ గొలుముల కెన యైనకన్నుల నిప్పులు గడలుకొనఁగ. భా. రా. యు. ౧౩౨౫.

సీ. వసుమహీస్థలి కొల్మి ఘనకింశుకప్రసూనంబు లంగారవారంబులు...ప్రబంధ. ౪౪.

గీ. తామ్ర మాదిగఁ గలయట్టిధాతుచయముఁ, గొలిమి నిడి యూఁదఁ గీ డెల్లఁ బొలియునట్లు, ప్రాణపవననిగ్రహమునఁ గ్రాఁగిపోవు, ననఘ యింద్రియజనితదోషాలి యెల్ల. మార్క. ౩. ౩౧౫. ఆం. భా. ౨. ౨౯౯.

జ: కొలిమితిత్తి.

కొలిమితిత్తి. వి. (√కొలిమి) కొలిమి యూఁదెడి తిత్తి, భస్త్రి.

గీ. కొలిమితిత్తి యనంగను జెలఁగు భస్త్రి. ఆం. భా. ౨. ౨౯౯.

కొలుచు¹(ల్చు). స. క్రి. కొలతవేయు.

గీ. పాటితూమున రసము దైవాఱఁ గొలిచి. హర. ౧. ౨౩.

మ...త్రైవిక్రమ, స్ఫురణన్ మించఁ బదాంబుజం బొకటిచే క్షోణీస్థలిం గొల్చి...దశా. ౫. ౧౧౪.

ఉ...అవ్వధూటిక్రాల్గన్నులు చేరలం గొలువ కైవడి...నైష. ౮. ౩౯.

చ.... చందనపుమానికఁ గొల్చినమాళ్లు గల్గి కో, భిలుదురు రెడ్డిబిడ్డలు...శుక. ౨. ౪౦౬.

వి. ౧. ధాన్యము; వరిధాన్యము.

క. కొలు చపహరించునన్నరుఁ, డెలుకయుఁ బందియును నైనయీదుర్జననం, బులఁ బొందు...భార. ఆను. ౪. ౨౬౧.

గీ. నెట్టుకొని కొల్చు పోఁకకుఁ బుట్టెఁ దమ్మె, శ్రీరఘుస్వామి రాజ్యంబు సేయునపుడు. ఉ. రా. ౮. ౧౪౧.

సీ. దపసంబు కొలుచు నా ధాన్యంబు రాజిల్లు... ఆం. భా. ౨. ౨౩౬.

క. కొలుచు యవలు సెనగలు మినుములు తిలలావలు కుసుత్థములు మ్రుచ్చిలినన్. మార్క. ౨. ౧౧౪.

జ: కొల¹, కొలకొండ, కొలగాఁడు, కొలగారము, కొలత, కొలపెట్టు, కొలారకము, కొలారికము, కొలిపించు¹, కొలువడి.

కొలుచు²(ల్చు). స. క్రి. ౧. ఉపాసించు, ధ్యానించు.

ఉ ... సూరిచే, తోరుచిరాబ్జబోధనరతుం డగుదివ్యపరాశరాత్మజాం, భోరుహమిత్రుఁ గొల్చి... భార. ఆది. ౧. ౨౨.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క...నా,రాయణుఁడె పరంబు కొల్వ మతని నటంచుక౯. ఆము. ౪. ౭౪.

౨. సేవించు, ఓలగించు.

ఆ. గురుని గురుతనూజుఁ గొలిచి యయ్యిరువుర, నెమ్మి వడసెఁ దనదు నేర్పుపేర్మి. భార. ఆది. ౩. ౧౧౦.

క. శైలసుతాపతి భక్తుల, పాలిటిపెన్నిధి వసించు భక్తిం గొలుమీ. కాశ. ౩. ౫౬.

౩. నమస్కరించు.

గీ...కేల్మోగిచెఁ గొలిచె, నెఱఁగెఁ జేమోడ్చె ననన నమస్కృతి యొనర్చె, ననుట...ఆం. సం. మాన. ౩౧.

జ: కొలిపించు^{2}, కొలుపు^{2}, కొలువు, కొలువుకాఁడు, కొలువుడుకాఁడు.

కొలుపు^{1}(ల్పు). అ. క్రి. ౧. ఇష్టపడు, సమ్మతించు.

క. ఈయనతో రణ మిప్పుడు, సేయఁగ మది గొల్పదస్తశిఖరికిఁ జేరం, దోయజమిత్రుఁడు నేఁటికిఁ, బోయి మనము వత్త మెల్లిప్రొద్దున ననికి౯. భార. భీష్మ. ౨. ౨౫౨.

క. కావున నినుఁ బెడఁబాయఁగ, నోవిహగవరేణ్య కొలుపదుల్లంబు...కళా. ౨. ౧౭౯.

౨. సమ్మత మగు, ఇష్ట మగు.

క. ఈవేదమాట లెల్లను, గోపవివకుఁ డైననాకుఁ గొలుపవు... భార. ఆను. ౧. ౧౧.

ఉ...మత్స్వరో,దీరణమెత్తి కోలునకు నీడుగఁ బల్కెడువీణ లేద యెం,దారసి చూచినం గొలుప దాత్మకు దానను బాట మిక్కిలి౯. కళా. ౭. ౧౯౬.

౩. పనికివచ్చు, చెల్లు, సాగు.

ద్వి. తక్కువ నీవట్టితానకంబులును, గొలుపవు మాయెడఁ గుటిలవిచార. ద్వి. హరిశ్చ. పూ. ౧౮౭.

ఉ. మాయలు గల్గుదుష్టులకు మాయపుభంగులె మందు గాక ని,ర్మాయత నుల్లసిల్లెడుపరాక్రమలీలలు గొల్పు నెట్లు...భార.శల్య.౨.౫౨.

కొలుపు^{2}(ల్పు). వి. (√ కొలుచే^{2}) ౧. సేవ.

ఆ.... జంగమమల్లికా,ర్జునునికొలుపు మొసరు మునుఁగఁ గొనుట. కు. సం. ౧. ౧౨.

గీ. హరి యొకండ జగత్కర్త యఖిలభర్త, విశ్వసంహర్త భోక్త వివేకయోక్త, తలఁపుబలుపును గొలుపును దెలుపు నతని, దనన కావింప నగు నొండుదిక్కు వోక. నృసిం. ౪. ౧౦౩.

౨. నమస్కారము.

సీ. జోత చాఁగిలి కొల్పు జోహారు గిడిగిడి మోడుపు చేకూర్పు మ్రొక్కు మొగుపు...అమరుదండము పేళ్లు...సాం. ని. మాన. ౨౫.

వ...ద్వారవతియందలియాదవేంద్రునకుఁ గొలుపు వ్రజస్థానమందలిగోపీజనప్రియునకు గొబ్బిళ్లు...ప్రబంధ. ౮౮౦.

౩. గ్రామశక్తికి చేసెడియుత్సవవిశేషము.

గీ....తద్విశేషంబు లొప్పు...జాతర కొలు పన...ఆం.భా.౧.౧౪౩. (వ్రాతప్రతి పా.)

కొలుపు^{3}(ల్పు). అ. క్రి. (శ.ర.) నాట్యయోగ్యతద్ధిత్తాదిశబ్దముల నుచ్చరించు.

వి. కొనుగోలు, నాట్యయోగ్యతద్ధిత్తాదిశబ్దోచ్చారణము.

వ. కలమధురకిన్నరీనిక్వాణంబులరాణం ద్రాణఁజెఱుచువిన్నాణంపుఁగొల్పు లెలుంగులును...మనుచ. ౫. ౭౧.

జ: కొలిపించు^{3}.

కొలుపు^{4}. స. క్రి. కొనుధాతువునకు ప్రేరణరూపము.

(పురికొల్పు.)

క. అలిగి దశార్ణాధీశుఁడు, కొలిపెను భగదత్తుమీఁదఁ గ్రూరగజము...భార. భీష్మ. ౩. ౧౫౧.

ఆ. పోరు నడపె దృఢమనోరథహరికుంజ, రోగ్రబలము గొలిపి యాగ్రహమున. రాఘవ. ౪. ౧౨౧.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

(పుట్టించు, కలిగించు.)

క. చాలఁగ నిచ్చలు వెన్నయుఁ, బాలుం గుడుక గొని తల్లి పట్టికి నలవిన్, బ్రేలిడి యింతింతి యకాఁ, గ్రోలించును నెరవుతోడ రుచి గొలుపుక్రియన్. హరి. పూ. ౫. ౧౯౩.

మ. ...అ,గ్గలికన్ దార్కొని తీవ్ర బాణతతి యాకాశంబునన్ జీకటుల్,గొలుపన్ నిల్చి పెనంగి రయ్యహితులన్ ఘోరప్రకారంబులన్. హరి. ఉ. ౩. ౧౧౦.

చ. ...రామభద్ర చెవికిన్ జవి కొల్పు భవత్కవిత్వముల్. రామా. ౧. ౧౩౦.

(-కను-గీఁటు, గిఱుపు.)

చూ. కనుగొలుపు.

(వ్యాపింపఁజేయు, ప్రసరింపఁజేయు.)

ఉ. ఏటి గుఱించి పల్కు ఏను వేటికి నీభయమోశుభాంగి యె,ప్పాట భవత్సమాన మగుపాటి సరిన్నికరంబు లేదు వాః, పాటవ మొప్ప మత్పదముపైఁ బ్రవహింపు మదాజ్ఞ నన్న న,చ్చోట సపాటమై కడలిజోటియుఁ గొల్పె నిజప్రవాహమున్. పాండు. ౨. ౧౩౫.

కాటుకొల్పు=కాటుకొనఁ జేయు, కఱవఁజేయు, ఉసికొల్పు.

సీ. ఇవి కాటుకొల్పిన వృద్ధకూర్మమువీపుచి ప్పైపన నెఱచికై చింపఁ జాలు. మనుచ. ౪. ౩౧.

కొల్పుడుచేతులు = చేమోడ్పులు, నమస్కారములు.

రగడ. చైత్రకూటమున సరసతఁ గొల్వగు, గోవిందునకును గొల్పుడు చేతులు. హంస. ౪. ౨౧౩.

కొలువడి. వి. (√ కొలుచే^{1}) కొలత.

సీ. కొలువడి కొలారకం బనఁ గొలుచుట కగు. వేంక. మాన. ౬౭.

కొలువాసములు. వి. ఒకవిధ మగుచేఁప, రాజీవము. (శ. ర.)

కొలువు(ల్వు). వి. (√కొలుచే^{2}-త. కొలు) ౧. సేవ, పరిచర్య.

చ. ...ఏ,వపుఁగొలువైన నాకు నిలువన్ మది గొల్పదు గాన నిన్ను భూ,మిపతులలోన సాధుజనమిత్త్రుఁడు నా విని కొల్వ వచ్చితిన్. భార. విరా. ౧. ౧౯౬.

సీ. కొలు వటం చనఁగను వెలయు సేవావృత్తి... ఆం. భా. ౨. ౨౨౭.

౨. ఆస్థానము, రాజసభ.

క. అలయక యందఱుఁ జెప్పం,గలయంతయుఁ జెప్పి రతఁడు గటకటఁబడి య,క్కొలువు వెడలి పోయెన్... భార. ఉద్యో. ౪. ౭౦.

చ. ...కొల్వున కేఁగుదెంచి మ,న్ననఁ బ్రజవిన్నపంబులు వినంగదవయ్య... విక్ర. ౩. ౪౪.

సీ. ...ఆస్థానసంజ్ఞయై యలరు నోల. గీ. గమ్ము కొలువన... ఆం. భా. ౨. ౧౬౧.

౩. ఆస్పదము, స్థానము.

క. ఈపసిపాపని నిచ్చట,నీపెనుఁబామునకు నిట్టులెరసేసిన యీ,యాపదకుఁ గొలువుగాఁ గల, యీపాటున కేమి పాప మేఁ జేసితినో. హరి. పూ. ౬. ౩౨.

క. పాలఁతి సుపుత్రయు నిడుమకుఁ, గొలువుగ నట్టడవిలోనఁ గొడుకుం గాంచెన్. దళకు. ౨. ౯౦.

కొలువగు=సభ కలవాఁడగు, సభచేయు.(చూ. అగు. ౧౫ అర్థము.)

మ. ఖుసి మీఱన్ సురధాణ నిండుకొలువై కూర్చున్నచో...హర. పీఠి. ౨౨.

శా. ...సనకాదిసంయములు శశ్వద్వేదవేదాంతవిద్యావేదుల్ ప్రమదంబునం గొలువఁ గొల్వై యున్న యద్దేవునిన్. వి. పు. ౧. ౧౮౫.

కొలువిచ్చు,కొలువొసఁగు=కొలువగు,సభచేయు.

వ. విరాటుండును వెడలి వచ్చి బయలికొలువిచ్చుటం జేసి తదాస్థానంబు సేరం బోవునప్పుడు. భార. విరా. ౧. ౧౭౪.(బయలికొలువిచ్చు=బహిరంగసభచేయు.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. మిసిమిదువ్వలువ బన్నసరంబు మొగలి రేకులుఁ దాల్చి జామెక్కె కొలువొసంగి. ఆము. ౪. ౧౩౫.

కొలువుకూటము, కొలువుసాల, కొలువుహజారము=ఆస్థానమండపము, సభామందిరము.

క...కుకురాజే తెంచెఁ గొలువుకూటంబునకున్. భార. ఉద్యో. ౪. ౧౩౮.

ఆ. భావములు దలిర్ప సేవించియుండ న,క్కొలువుసాల యొప్పెఁ గురువరేణ్యా. భార. శాం. ౧. ౩౮౨.

చ. అలరులపాన్పు పచ్చడమునై నవరత్నమయాతపత్రమై, కొలువుహజారమై యలముకుందుని యిచ్చకు వచ్చినట్లనే, యలరుననంతకుండలి సహస్రముఖంబుల నాకు సూక్తిమం,డలి కృప చేసి ప్రోచుఁ గృతినాయకు గొబ్బురినారసింహునిన్. రామా. ౧. ౪.

కొలువుగూర్చుండు=కొలువునందుఁ గూర్చుండు, సభాసీనుఁ డగు.

గీ...జన్నయసిద్ధమంత్రి,కొలువుగూర్చుండి నను వేడ్కఁ బిలువఁ బంచి. విక్ర. ౧. ౧౯.

కొలువుసేసికొను = కొలువు కుదుర్చుకొను, సేవ సంపాదించుకొను.

క. కని కొలువుసేసికొని మా,లిని నాఁ జని సాధ్వి యిది మలీమసవృత్తం, బునపొంతఁ బోవ దెన్నఁడు, నను వ్రేఁకఁదనంబు దోఁచునట్లు చరింతున్. భార. విరా. ౧. ౧౦౬.

కొలువుదీర్చు=సభచేయు.

చ...పెద్దకొల్వుదీ,ర్చె నలువ యంచు నెంచి... దశా. ౧. ౨౬౩.

కొలువుమ్రొక్కు = సభతీర్చియున్న రాజాదులకు మ్రొక్కెడిమ్రొక్కు; మ్రొక్కు.

గీ. చేరి వేర్వేఱ బారులుతీరి కొల్వు, మ్రొక్కు మ్రొక్కిన వారలముఖముఁ జూచి. దశా. ౨. ౩౭౧.

వ. ధర్మపురియందలియోగానందునకుఁ గొల్వుమ్రొక్కు శ్రీకాకుళమందలి తెలుఁగురాయనికి దండము....ప్రబంధ ౭౭౦.

కొలువువిరియు=సభచాలించు.

గీ. కార్య మొక్కఁడు గనిన మాత్సర్యమున నొ, కండు గాదని ఖండించుఁ గన్నెఱింగి, యిరువురను గాదనక కొల్వువిరిసి మీఁద, నల్ల వాఁ డెన్నినది సేయ నగు శుభంబు. ఆము. ౪. ౨౨౮.

కొలువుసింగారమగు = కొలువుండుటకై (రాజాదులు) అలంకరించుకొను.

గీ. పొసఁగఁ గుంకుమగంధపుఁబూఁత రత్న,హారములు గానరా ముత్తియంపుటంగి, రహిఁ దొడిగి పెద్దపీతాంబరంబు నెలయఁ, గొలువుసింగారమయ్యె రఘుప్రభుండు. ఉ. రా. ౫. ౨౪౮.

కొలువుసేయు=సభచేయు; నివసించు.

గీ. భోగివశ మైన గేదంగిపూవునకును,వగచు మదిఁ గొన్ని బంధుజీవకలతాంత, గుచ్ఛములలోన నొకకొన్ని కొలువుసేయుఁ, దేఁటు లఖిలర్తుమయవనీవాటిఁ గమిచి. పాండు. ౧. ౧౭౧.

కొలువుకాఁడు=కొలువుడుకాఁడు. వి. సేవకుఁడు. (శ. ర.)

కొలువు(ల్వ)డుకాఁడు=కొలువుకాఁడు.

గీ... సేవకాఖ్య లగు జీత,గాఁడు కొల్వడుకాఁడనఁగాను...ఆం. భా. ౨. ౧౭౪.

కొలె=కోలె. అవ్య. ద్రు.

(మొదలుకొని.)

శా...భూపాలుఁ డా,రామక్షోణికిఁ జన్ననాఁటఁగోలె నిద్రాసౌఖ్యము ల్మానినాఁ, డేమో యంచు వచింప వింటిఁ దమలో నేకాంతలీలాగతిన్. వసు. ౪. ౮౬.

(ఉండి-పంచమ్యర్థకము)

చ. నృపవర పెక్కునాళ్లఁగోలె నిన్నుఁ గనుంగొ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నకున్నయట్టి మా,తపములు పండె ... భాగ. ౯. ౩౧౭.(వ్రాఁతప్రతి. పా)

కొల్ది=కొలఁది.

(విధము, రీతి.)

స్రగ్విణి....ఓపుత్ర నీవార్త దంభోళిరై, కూలఁ
గావ్రేయ కీకొల్ది నన్నేటికిన్, జాలినొందిం
చె నాజాడ యిం కెట్టిదో, తూలుమీతల్లికిన్
దుఃఖ మెట్లాఱునో. భాగ. ౬. ౪౫౩.

(పరిమితి, పరిమాణము)

ఉ...తమ్మిపె,న్గెడెము చాటు చేసి తొవనేజము
కొల్దికిఁ గ్రుమ్మి దిక్కుల,ల్లాడఁగ జాజిపూస
బళ మంది ఘనధ్వని మీఱ నార్చుచున్. చం
ద్ర. ౨. ౧౫౭. (తొవనేజముకొల్దికిన్=క
లువబాఁకు అంతయును శరీరములోనికిఁ దూ
ఱునట్లు.)

(శక్తి, బలము.)

మ... మేలుక్కానన్ బోసి తె,చ్చినదుడ్లన్ గుది
కోలలం దఱుముచున్ జేకొల్దులన్ మోఁది
...శ్రీరం. మా. ౩. ౯౭.

మ. నెడవింట న్నునువాఁడిపూఁములుకు లోలిం
గూర్చి బిట్టార్చి నె,వ్వడిఁ జేకొల్దిగఁ దీసి...
నీలా. ౩. ౧౩. (చేకొల్దిగన్ = చేతియొక్క
యావచ్ఛక్తితోడను.)

కొల్ల. వి. (త. కొళ్ళై. క. కొళ్ళె) దోఁపుడు.

ద్వి. ఏచి కొల్లకుఁ బోయి యెదు రెదు ర్గాను, బై
చీర గోల్పడ్డభావన దోఁచు. బస. పు. ౬. ౫౭౯
పం.

సీ. చెఱయుఁ గొల్లయు లూటి సీమలో లేకుండ
దండెత్తవలయు శాత్రవులమీఁద. నీతి. ౩౦.
ఆం. భా. ౨. ౨౨౩.

విణ. అతిమాత్రము, సమృద్ధము, పుష్కలము.

ఉ...ఫలియించెను గోరిక లెల్లఁ గొల్లగా. దశా.
౨. ౧౫.

క. ఎల్లరు మెచ్చనిమత్కృతి,నుల్లంబున మెచ్చుఁ
గాక యొకఁ డుష్ట్రకులం, బొల్లనిపల్లవితామ్ర
ము, గొల్లలుగాఁ బొగడ నొక్కకోయిల శే
దే. కవిక. పీఠి. ౨౦.

ఉదా: పదిరూపాయలు నాకు కొల్లకొల్ల (శ్రా)

కొల్లలుఁగొమ్ములువోవు=అధికమగు,అతిశయించు.

ఉ. ఇమ్మెయి నేమిటం గొఱఁత యించుక లేక చ
రించు చున్కికిన్, సమ్మద మంది నాదుగృహ
సంపద పొంపిరివోవనీక ము,ఖ్యమ్ముగ నిర్వ
హింపు మని యైహిక భూరిసుఖంబు గొల్లలుం,
గొమ్ములువోవఁగాఁ బనిచె గోమిని శక్తికుమా
రుఁ డర్థితోన్. దశకు. ౧౦. ౧౧౧.

కొల్లవట్టు=దోఁచు.

మ... ఈ,శ్వరభూభర్త పెడందకోటయపనాశ్వ
వ్రాతమున్ భీమసం,గరరంగంబునఁ గొల్లవ
ట్టుకొని వీఁకం గందుకూరీపురాం, తరసీమం
బునఁ జక్కఁగా నఱకె దుర్దాంతారిసంతాన
మున్. వరాహ. ౧. ౩౧.

జ: కొల్లకత్తె, కొల్లకాఁడు, కొల్లగొట్టు, కొల్లగొ
ను, కొల్లపడు, కొల్లపఱుచు, కొల్లపుచ్చు,
కొల్లపెట్టు, కొల్లరి, కొల్లవిడుచు, కొల్లవోవు,
కొల్లాడు.

కొల్లకత్తె. విణ. (√కొల్ల) కొల్లపెట్టునది(ఆఁడుది.-
శ. ర.)

కొల్లకాఁడు. విణ. (√కొల్ల)కొల్లవెట్టువాఁడు.

గీ. బల్లిదుం డయి చీకటికొల్లకాఁ డ,వక్రవిక్ర
మగతి దిశ లాక్రమింప. ఘటికా. ౨. ౧౪౦.
(చీకటికొల్లకాఁడు=చంద్రుఁడు)

కొల్లకొట్టు. స. క్రి. (√కొల్ల) ౧. కొల్లపెట్టు,
దోఁచుకొను. ౨. కొల్లగా సంపాదించు. (శ. ర,
బ్రౌ.)

కొల్లగొను. స. క్రి. (కొల్ల + కొను) కొల్లపెట్టు,
దోఁచుకొను; పుష్కలముగా పడయు.

మ. అపనీళత్రిదశేంద్రుచూపుబకి కన్యాగండపా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ళిద్వయీ, నవలావణ్యరసంబుఁ గొల్లగొని యంతటన్ జెంత ఘాలంపురా,జు విలోకించి చలించి కైకొనినయాసా మెల్ల ఘర్మాంబుకై, తవ మొప్పన్ జెసడించి తూఱెఁ గబరీతాపింఛకుంజాంతమున్. మనుచ. ౫. ౭౨.

గీ. ఇవ్విధంబున నిశ్శంక నేసకేఁగి, యెల్లవారును మోక్షంబుఁ గొల్లగొనఁగఁ, జూడఁ జాలక యింద్రాదిసురలు గూడి, కదలి వైకుంఠపతి సమ్ముఖమున కరిగి. వరాహ. ౧౦. ౧౩, ౨. ౮౬.

కొల్లపడు. అ. క్రి. (√ కొల్ల) కొల్లవోవు, అపహృతమగు. (చూ. కొల్లపఱచు.)

కొల్లపఱ(ఱు)చు. స. క్రి. (√కొల్లపడు) కొల్లపెట్టు, దోఁచుకొను.

గీ. ఆఫిరంగులరవళికి నానృపాలు, శిబిర మెల్లఁ జికాకయి చెదరఁ దొణఁగె, నవు డరాజకమైన తదావసథముఁ, గొల్లపఱచిరి కొల్లలుగ్గొల్లగాను. రంగా. ౩. ౨౬౫.

కొల్లపుచ్చు. స. క్రి. (చూ. కొల్లవోవు-√ కొల్లపోవు) ౧. చూఱగొను, అపహరించు.

గీ. విమలకాంచనరత్నాదివివిధవస్తు, కోటి నెల్లను నందంద కొల్లపుచ్చి, ప్రజలఁ జెఱపట్టి ... భాగ. ౧౦ ఉ. ౭౩౭.

౨. చెఱచు, భ్రష్టము చేయు.

గీ. స్త్రీలు దుర్జనగోష్ఠి వర్జించి కులము, శీలమును గొల్లపుచ్చక యోలి భర్తృ,వశత వర్తించిరేని వైవస్వతాల,యంబుఁ జొరక ప్రవేశింతు రమరపురిని. జాహ్నవీ. ౩. ౮౯.

కొల్లపె(వె)ట్టు. స. క్రి. (√కొల్ల) ౧. దొంగిలించు; దోఁచుకొను, కొల్లకొట్టు.

మ...ఏరా కృష్ణ వ్రేపల్లెలో, నను బాల్వెన్నలు కొల్లపెట్టితని యన్నన్ ..దశా. ౯. ౧౯౬.

మత్తకోకిల. ప్రల్లదంబున వేల్పు లుద్ధతిఁ బాటి రాజనివాసముం, గొల్లవెట్టి సమస్తవిత్తముఁ గ్రూరతం గొనిపోవఁగా. భాగ. ౮. ౨౨౫.

౨. పుష్కలముగా పడయు, అధికముగా సంపాదించు.

చ. దురితము లెన్ని చేసితినొ తొల్లిటిజన్మమునందుఁ గాశికా,పురమున సర్వజంతువులు భూరిపిముక్తులు గొల్లవెట్టఁగా, హరహర నెత్తిఁ జేతు లిడి యశ్రులు గన్నుల నుప్పతిల్లఁగాఁ, గరినిభయానతో నిదె పాకాలెద మిన్నులు పడ్డచోటికిన్. కాశీ. ౨. ౧౫౬.

కొల్లరి. విణ. (కొల్ల + అరి-ఇది 'కల్లరి'వంటిది) కొల్లగొనువాఁడు, దోఁపుడుకాఁడు.

గీ. కొల్లపఱచిరి కొల్లలుగ్గొల్లగాను. రంగా. ౩. ౨౬౫.

కొల్లవిడుచు. స. క్రి. (√కొల్ల)-కొల్లగాఁ గొన విడిచిపెట్టు- ౧. యథేచ్ఛముగా ననుభవింపనిచ్చు; పుష్కలముగా నొసఁగు.

గీ. అదియుఁ గాక మరుత్తుండు యజ్ఞవేళ, నుచిత దక్షిణ లర్పించి యున్న ధనముఁ, గొల్లవిడిచిన బ్రాహ్మణు లెల్లఁ దనిసి,విడిచి రర్థంబు...జై. భా. ౧. ౮౩.

గీ. కుమ్మరావంబుకడవలు కొల్లవిడుచు, బాలురకుఁ దియ్యపండులు పంచియిచ్చుఁ, జెలులుఁ దానును వ్రతములు సలుపుచుండుఁ, దామరసనేత్ర పుత్రసంతానకాంక్ష. శివరా. ౨. ౪౦.

౨. వశపఱచు, అధీనము చేయు.

గీ. కుంది తలపోఁతలకు మదిఁ గొల్లవిడుచు,విడిచి దరి దాపు లేమిఁ బెన్వేతల మునుఁగు,మునిఁగి యెవ్వరు పిలిచినఁ గినియు మిగుల,హరిసుతుండు ప్రభావతీవిరహవశత. ప్రభా. ౨.౧౧౧.

కొల్లవో(పో)వు. అ. క్రి. (శ.ర. కాని కావ్య.లోని సాధకప్రయోగమునుబట్టి 'కొల్లఁబోవు' అని గ్రహించుట యుక్తము-కొల్ల+పోవు) ౧. చూఱపోవు, అపహృతమగు.

సీ. వాడకంబులు గొన్నవార లేఁగిరి తోఁట లెల్లను బరులచేఁ గొల్లవోయె. శుక. ౨. ౩౬౦.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౨. చెడు, భగ్నమగు.

మ...నా,ది వృథాజన్మము గాదె నాతపము భక్తిం బాడు గాకున్నె యేల విచారింపఁగ నెల్లియున్ వ్రతము కొల్లంబోయినన్ జూచెదన్. కాశ. ౨. ౧౧౪.

కొల్వణి. వి. నాట్యవిశేషము.

ఉ. దేశివిధంబు రట్టణము దివ్యకళాసియుఁ గోలచారి కై,వాసకి పేరణీవిధము లాఁగులు జక్కిణి చిందుకొల్వణుల్, బాసలు కోపుఁ జూపులును బాట పదాభినయంబు లేకయున్, వాసికి మీఱ నాట్యకలనం బ్రకటించెను హావభావముల్. శ్రీరం. మా. ౪. ౧౬౨.

కొల్లాడు, కొల్లలాడు. స. క్రి. (కొల్ల + ఆడు)

౧. దొంగిలించు; దోఁచుకొను; హరించు.

గీ. మహిమ దీపింప విటవిటీమానధనము కీర్తనమునఁ గొల్లాడుకన్నగాఁడు. ధనా. ౧. ౩౪.

సీ. ఉపవీతములు ద్రెంచి యుక్వీసుకల నొంచి యగ్రహారములు కొల్లాడి కాల్చు. ఉ. హరిశ్చ. ౪. ౮౪.

మ...గొల్లగుబ్బెతలమానం బెల్లఁ గొల్లాడఁడో. దశా. ౧౦. ౮౦.

సీ. నల్లగల్వలచెల్వు కొల్లలాడుచు రూఢి కెక్కుచొక్కపుమేనిచక్కఁదనము. పరమ. ౩. ౮౦. (ఇట ఔపమ్యద్యోతకము.)

ద్వి. గోవిందుబీరంబుఁ గొల్లలాడెంతు. ద్వి. హరిశ్చ. పూ. ౧౨౪౦. (ఇట 'ఉడిగించు, పోఁగొట్టు' అని తాత్పర్యము.)

౨. కొల్లగా సంపాదించు, యథేచ్ఛముగాఁ బడయు.

క...కొ,ల్లాడిరి కైవల్యలక్ష్మి నమరులు మునులున్. కాశీ. ౨. ౩౭.

౩. యథేచ్ఛముగా ననుభవించు.

గీ. ఎనసెఁ గదవమ్మ నీమనోభీష్ట మితని, యలరుఁ బ్రాయంబు కొల్లాడు మనుమఁ బలికె. శుక. ౪. ౨౩.

కొల్లాబండి=కొల్లారుబండి. (శ. ర.)

కొల్లాయుపంచె. వి. చిన్నయంగవస్త్రము.(శ.ర.)
ఇట్లే 'కొల్లాయుగుడ్డ' (వా.)

కొల్లారము=కొల్లారు. (√కొల్లారు-శ. ర.)

కొల్లారు=కొల్లారము, కొలారము, కొలారు. వి. చతుశ్శాలము, నాలుగిండ్లబవంతి, నడుమ బయలును నాలుగుప్రక్కల కట్టడమును గలయిల్లు. (శ. ర, బ్రా.)

జ: కొల్లాబండి, కొల్లారుబండి, కొల్లారము.

కొల్లారుబ(ర్బ)ండి=కొలారుబండి, కొల్లాబండి. వి.(కొల్లారు + బండి-క.కొల్లారు. త.కులారి.) కంబళవాహ్యకము, కంబళముచేఁ గప్పఁబడినబండి.

గీ. పావ లటు మీటి కొల్లారుబండి యెక్కి, దురదురన రంభయింటికి నరిగి తనను, పయన మెఱిఁగించి సమ్మనపడనిదానిఁ, గుస్తరించుచు ననిపించుకొని యతండు. కువల. ౪. ౨౧౩.

సీ. కంబళవాహ్యకాఖ్యలగుఁ గొల్లార్బండి పాటబండి పహాయలుబండి యనఁగ. ఆం. భా. ౨. ౨౦౧.

కొల్లి. వి. ఒకానొక చెట్టు. (శ. ర, బ్రా.)

కొల్లు, కొల్లుకట్ట, కొల్లుగుంట. వి. నీళ్లగుంట. (బ్రా.)

కొళ్లు[1]. వి. దగ్గుటయం దగుధ్వని కనుకరణము. (ఆమ్రేడితమున 'కొళ్లుకొళ్లు')

సీ. గుబ్బుగుబ్బని కొళ్లుకొళ్లున దగ్గుచోఁ దవిలినచెవ్రలు చిందర్లువోవ. విప్ర. ౪. ౧౯.

కొళ్లు[2]. వి. బ. (సం. కుళుత్థః. త. కొళ్లు) ఉలవలు. (బ్రా.)

సీ. రవయుప్పు నీరుల్లిరసము నించినకొళ్లగంజి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కాఁగులగుంపు కడు రహింప. గీ...పానీయశాలయొప్పె. హంస. ౨. ౧౫౯.

సీ. కలదండిపసిఁ బిండి కాఁచి చేమిరి వెట్టి యొఱఁగకుండఁగఁ బట్టి యుట్టి నొట్టి,కొఱ్ఱసంకటి తోడఁ గూడునీళ్లిడి జాగు నెరపక బంటు బానిసలఁ బనిచి. వేం. పంచ. ౪. ౪౫౫.

కొవ్వెర=కొబ్బెర. వి. కొబ్బెరకాయయందలి పేసెము, గుంజు.

సీ...కొబ్బెరనఁ గొవ్వెర యటంచనఁగఁ దత్పేళ మెసఁగు. ఆం. భా. ౨. ౭౮.

కొస. వి. ౧. కొన, అగ్రము, చివర.

సీ. కొసవెండ్రుకలఁ బట్టి కూ వెట్ట సింగంబుఁ బట్టి తేకున్న నీబంటఁ గాను. వేం. పంచ. ౨. ౧౯౪.(కొసవెండ్రుకలు=వెండ్రుకలకొనలు)

౨. కొంగు.

గీ. కట్టి తోడి పూసి కైసేసి కౌతుకమునఁ,గొస దిగఁగ నీలిపుట్టంబు ముసుఁగు వెట్టి,గాజు లెగఁ ద్రోసి చప్పుడు గాకయుండ,వచ్చె నూర్వశి యర్జునావాసమునకు. హర. ౭. ౧౯౯.

విణ. కడపటిది, చివరది.

గీ. నిన్నుఁ జంపఁగఁ దలపోసి నీదుమంత్రి,వరులు గాచుచు నున్నారు వలదు గోత్ర,కలహమీ చెడుబుద్ధి యేకరణి నబ్బె,నన్న యింకొక్క కొసమాట యాలకింపు. మొ. రా. యు. ౧. ౨౩.

జ: కొసగలముత్తెము.

కొసగలముత్తెము. వి. (√ కొస) ముంతమామిడిపండువలె నుండుముత్యము. (ఈజాతిముత్తెము చాల విలువగలది. బ్రౌ.)

కొసరు. అ. క్రి. ౧.మాటిమాటికి కూయు.(చూ.వి. ౧. అర్థము.)

సీ. పారిజాతకలతాపల్లవంబులు మేసి కొసరెను ద్యానపుంస్కోకిలములు. హర. ౭. ౧౩౫.

గీ. కోకిలము పంచమశ్రుతిఁ గొసరినట్లు. క్రీడా. ౧౦౬.

౨. విజృంభించు.

చ. కొసరి వసంతకాలమునఁ గోయిల ద్రోల్చినభంగి నేడ్చె న,బ్బిసరుహనేత్ర ... కాశీ. ౫. ౧౭౮.

గీ. కల్పతరుపల్లవంబులు గమిచి మేసి, కోకిలం బెప్డు గూయునో కొసరి యనుచు. నైష. ౪. ౨౦.

౩. సంకోచించు; జంకు.

క. బోరనఁ బ్రత్యక్షంబై,కోరినవర మేమి యైనఁ గొసరక యిత్తున్. భాగ. ౧౦ ఉ. ౮౩౪.

ద్వి. అసమంజసుం డనునగ్రనందనునిఁ, గొసరక పురి వెళ్లఁగొట్టఁగా లేదె. రం. రా. అయో. ౧౧౦ పా. ౧౩ పం.

గీ. అనుచు హరిణాంకమూర్తి తీవ్రాంశుఁబోలెఁ, గొసర కగ్నిఁ బ్రవేశించెఁ గువలయాక్షి. కాశీ. ౫. ౧౭౦.

స. క్రి. (క. కొసరు) ౧. అపేక్షించు,కోరు; ప్రార్థించు, వేఁడు.

క. పెసరుంబప్పేమిటికని,కసరున్నెయి గొనఁడు పండుగను గొయకూరే,కొసరున్...బహు. ౫. ౮.

సీ. ధవుఁ గూర్మి కొసరుచున్నవివోలె ముఖరాళివనరుహాస్యములఁ బద్మినులు తెఱచె. మనుచ. ౫. ౪౦.

సీ. చెలికత్తెవలె లెస్స పలుకుచున్నది మావి నలచిల్కఁ బట్టి యిమ్మనుచుఁ గొసరు. దశా. ౮. ౧౮.

౨. (కొనువాఁడు) తా నిచ్చిన వెలకు సరిపడినసరుకుకంటె ఎక్కువగా నడుగు.

ఉ. ఎత్తులయొప్పకంటె సర మెత్తుటయొప్పఁగఁ జొక్కి విల్వకా,బొత్తిడిఁ బుప్పముల్ కొసర కూరక యున్కికి నల్ల నవ్వుచున్,విత్తము

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తోన చిత్తములు వేగ హరింతురు నేర్పు మీ
ఱఁగా...పుష్పలావికల్. విక్ర. ౧. ౭౩.

౩. ఆస్వాదించు, అనుభవించు.

(తుమ్మెదలు) గీ...సతిమోముతావిఁ గొసర ...
కాంచె నని యుస్సురను మహీకాంతుఁ డ
పుడు. వసు. ౩. ౭౫. (ప్రయోగాంతరము
లేదు.)

వి. ౧. అనులాపము, మాటిమాటికి పలుకుట.

గీ. కొసరు నా ననులాప ముల్లసిలుచుండు. ఆం.
భా. ౧. ౧౧౫.

౨. వాంఛ, కోరిక; ప్రార్థనము.

చ. కిసలయపత్త్రికన్ మకరకేతననూతనవార్త ల
న్నియుం,బొసఁగ లిఖించి యందుఁ దలపూవు
లుఁ దమ్మయు నాసచేయునా,కొసరు తెఱం గె
ఱింగి కుచకుంభములం బతిఁ దాల్చు నన్ను
సం,తసమున వ్రాసి యిచ్చినఁ గదా చెలికత్తె
ల కేను మ్రొక్కుదన్. ఉ. హరి. ౫. ౧౨౫.

ఉ. మ్రొక్కులు పల్కుమోడి విసరుల్కసరు
ల్కొసరుల్ సెలంగ...శశాం. ౩. ౯౬.

గీ...ఆత్మవిటులు, కొసరుఁబల్కులతో గ్రుచ్చి
గ్రుచ్చి యడుగ...కువల. ౫. ౧౦, ౩౬.

౩. సరకులు కొనువానికి అమ్మువాఁ డిచ్చు పెచ్చు.
(శ. ర., వా.)

౪. సంకోచము; జంకు. (ఈయర్థమునఁ బ్రాయిక
ముగాఁ బ్రయోగములందు 'కొంకు' పదముతోఁ
గూడి కన్పట్టుచున్నది - చూ. కొంకు.)

ఆ. వరుణదేవ నాకు పరవీరగుణముల,కొడుకు పు
ట్టెనేని గొడుకుఁ బట్టి,పశువుఁ జేసి నీవు పరి
ణమింపఁగ వేల్తుఁ,గొడుకు నీఁగదయ్య కొస
రు లేక. భాగ. ౯. ౧౯౪.

౫. సంశయము, సందేహము.

ద్వి. బసవనసుజ్ఞానభక్తిమార్గముల,కొసరులు దీర్ప
మాకును వశ మగునె. ప్రభులిం. ౪. ౧౦౫
పా. ౧౭ పం.

౬. విజృంభణము.

(కోడిపందెమువర్ణనము.) సీ... ఒంటిపెన్నునఁ
గొసరుడిపి యుడిపి. దశకు. ౯. ౩౩.

కొస్సె. వి. (సం. కుశః) దర్భ.

గీ. కొస్సె దబ్బన దర్భ లగున్ మహేశ. ఆం.
భా. ౨. ౬౫. (ప్రాఁత ప్రతి వ్రాఁత ప్రతులపాఠ
ము.)

కో

కో¹. వి. ౧. (యుద్ధములందు) ఉత్సాహసూచక
ముగా చేయుఅఱపునకు అనుకరణము. (దీనిఆమ్రే
డితరూపము 'కోకో')

క. ఏయుఁడు పొడువుం డడువుఁడు, వ్రేయుఁ
డనుచు వారు జాహ్నవీతనయుఁ గడున్,దా
యుడు మనసైనికులున్,గో యని తలపడ్డఁ
బోరు ఘోరం బయ్యెన్. భార. భీష్మ. ౩.
౪౦౯.

సీ. కో యని యార్చుచుఁ గుప్పించి దాఁటుచు నే
లలు వాడుచు నీల లిడుచు. అచ్చ. రా. యు.
౯౦.

౨. ఏడ్పునం దగుధ్వనికి అనుకరణము.

చ...అ,క్కుఱఁగట శోకజాశ్రువులఁ గోయ
ను నేడ్పులు నుప్పతిల్లెడున్. జై. భా. ౧. ౫౬.

క. అనుచుఁ దనూజుల నిద్దఱఁ, గొనగోటం గిల్లి
వాడు కో యని యేడ్వన్. శుక. ౨. ౨౪౬.

ఉ...కో,కో యని కూయఁగాఁ గుతిక కోసిన
లోకమువారు తిట్టరే. వి. పు. ౬. ౧౧.

౩. భయంకరముగా అఱచుటయందలిధ్వనికి అను
కరణము.

క. పని గల్గి నీరపాత్రము,గొని ముంగిటి కేఁగు
దెంచి కో యనుకూఁతల్,విని చేరిన వికృతా
కృతిఁ, గని యున్నాఁ డన్న యేమికతమో
యెఱుఁగన్. శుక. ౨. ౪౩౬.

౪. కోయిలకూఁతయందగుధ్వనికి అనుకరణము.

క. కోయిల లంతయుఁ గనుఁగొని,కో యని కూ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యంగఁ జిలుకగుంపులు కినుకం, బాయనినె
మ్మొగములఁ గెం,జాయలు దులకింప వెక్క
సంబుగఁ బల్కెన్. చిత్రభా. ౩. ౩౭.

౫. ఘోషకుఁడు (=చాటించువాఁడు) అఱచుచు చేయుధ్వనికి అనుకరణము.

ఉ...అంబుజబాంధవుఁ డస్తసీమకున్, బోయి
నఁ జూచి వేచినతమోవిభుఁ డంప దినాంత
యోధుఁ డీ,చాయఁ దదీయపత్నిఁ బిలుచం
బడనీడిచికొంచుఁ బోయెడుం,గో యనుమా
ఱ్కు నంతట శకుంతరవంబు సెలంగె నెల్లె
డన్. పారి. ౨. ౩౦.

కో³. (√కొను) కొన్నిపట్ల కొనుధాతువునకు ఆదేశముగా వచ్చునది. (ఉదా: కోవయ్య, కోకొమ్ము, కోరు, కోను, కోము, కోక, కోన్, మొ-చూ. కొను.)

ఉ. పమ్మినరక్తిచే నెనయుపల్లవకోటుల దూఱి
నేల కో,కొమ్మని కూడి క్రొవ్వలపుఁ గూర్చె
బళీ సుమనస్సమూహముల్. కృ. శకుం. ౧.
౭౩.

మ...కన్గోఁ జాలక...వసు. ౨. ౪౧.

ఉ...సద్గురుఁడు ముందుగఁ గైకొన కేను గోన
టం, చాజగతీశచంద్రుఁడు మహానియమం
బొనరించె మించుగన్. చెన్న. ౨. ౨౦౨.

కోంకణ. సం. వి. ఆ. స్త్రీ. రేణుక, జమదగ్నిభార్య, పరశురాముని తల్లి.

కోంకణము. సం. వి. అ. పుం. ఒకానొక దేశము. (ఇది సహ్యాద్రికిని సముద్రమునకును నడుమ నున్నది.)

కోంకృతి. సం. వి. ఇ. స్త్రీ. (కోడియొక్క) కోం అనుకూఁత.

ఉ. కోంకృతి పట్టనాంగణనికుంజకుటీకృకవా
కురాజిచే...వినంబడెన్. రామా. ౨. ౧౦౪.

క...కుక్కుటములు పక్కణమునఁ గోంకృతి సలి
పెన్. రామా. ౨. ౧౦౩.

కోఁగు. స. క్రి. గొలుకు. (శ. ర, బ్రౌ)

సీ...ముండనసంజ్ఞ యలరుచు నుండును గోఁగు
ట బోడింపు గొలుకుట యన. ఆం. భా.
౨. ౧౭౭.

కోఁచే. విణ. (త. కోశై.) పిఱికి, భీరువు.

ఆ. ఓరి కోఁచబంట యొక్కించు కేనియు, మగ
తనంబు లేక పగతుఁ జేరి,కొలుచుచుండి వా
లికొడుకు నంచిటువలెఁ, జెప్పకొనఁగ నీకు
సిగ్గు గాదె. అచ్చ. రా. యు. ౧౨౦.

క. అని తమదొర దూఱెడుధన,దుని మాఱిచప్ర
హస్తధూమ్రాక్షుకా, ద్యనిమిషరిపుమంత్రులు
మా,ర్కొని నిలువఁగ లేక చనిరి కోఁచతన
మునన్. ఉ. రా. ౩. ౪౯. ఆం. భా. ౨.
౨౨౧. వేంక. మాన. ౫౭.

వి. పిఱికితనము, భయము.

గీ.... ఉద్ధతులముల్కు,గారిసందర్శన మొనర్చె
గారవమునఁ, గోఁచ యొక్కింత లేక యా
రాచపట్టి. రంగా. ౧. ౧౬౮.

జ: కోఁచవాఱు.

కోఁచవాఱు. అ. క్రి. (కోఁచ+పాఱు) భయపడు, భీతిల్లు.

గీ...ఒకవానరంబు...ఆడెడుఁ దనుఁ జూచి కోఁ
చవాఱు,రక్కసుల నొక్కతోరణం బెక్క
నగుచు. రామా. ౬. ౨౦౩.

గీ...వేల్పు,రాచవారలు నాకత్తిఁ గోఁచవాఱి,
నిలఁ డనఁగ నెంత బలహంత యేల వంత.
చంద్రా. ౩. ౩౩.

చ. భిదురధరుండుఁ జక్రియును బెట్టుగ దీర్ఘవి
చార మింత చే,యుదురఁట దైత్యుఁ డెంత
బలియుండొ కదా యని కోఁచవాఱి కిట్లు
దుటున వానిఁ ద్రుంతు నను నొక్కనిఁ బంపి
న నంటి చాలదే, యిది నెర వైనబంటుతన
మిట్టిది నీక తగున్ గుమారకా. ప్రభా. ౨.
౫౯.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కోఁడు. స. క్రి. బియ్యము మొదలగువానిని చేట లోఁ బోసి ప్రక్కవాటుగా ఇటు నటు త్రిప్పు.

చ...కపర్ది వొసలు చూఁడుచుం దనుజుప్రేవులు
దోఁడుచు గాడ్పుకడ్పులో, గుసుకులు గోఁ
డుచు న్వరుణుగుండియఁ దేఁడుచు...కకు. ౫.
౧౨౩. (గుసుకులు=ధాన్యవిశేషము. గుసుకు లుగోఁడుచుఁ:-బాధ కలిగించుచు.)

కోఁత. వి. (√కోయు.) ఛేదనము, ఖండనము; హింస, బాధ.

క. వెడగోఁతల నెత్తు రొలుకఁ, బడఁద్రోచిన వచ్చి
కుక్కపదుపు వెనుకకుఁ, జడిసెఁ గబళింప
నొల్లక...భార. శాం. ౩. ౪౦౭.

ద్వి. కమలాక్షి తుచ్ఛభోగముల కాసించి, యము
నిచేఁ గోఁతల కమ్మ నే నోర్వ. ద్వి. సారం
గ. ౧. ౨౭ పా. ౨౨ పం.

(వ్యవ) అత్తగారికోఁతలు ఆమె పడలే కున్నది.

కోఁతపట్టు=కోఁత కోయ నారంభించు.

(వ్యవ) వారిచేను మొన్ననే కోఁతపట్టినారు.

కోఁతకువచ్చు=కోసెడిపదనికి వచ్చు.

(వ్యవ) ఇంక నెలకుఁ గాని యీచేను కోఁతకు రాదు.

కోఁతప(వ)డు. అ. క్రి. (కోఁత+పడు) ౧. ఖండితమగు, నఱకఁబడు.

సీ. ఎచ్చోట ముచ్చిచ్చు నేడేసినాల్కలు కొండ
నాల్కలదాఁకఁ గోఁతపడియె. భీమ. ౩.౩౮.

క. ఏయంగము గొని శూద్రుఁడు, పాయక విప్రు
నకుఁ దాను బాధకుఁ డగు వాఁ, డాయంగ
ము కోఁతపడక, పోయెద నన రాదు తనకు
భూపతిచేతఁ. విజ్ఞా. ప్రా. ౪౮.

౨. హింస నొందు, బాధిత మగు.

గీ. కుపితమానసుఁడై పృథా కోయఁ బనిచె, నకట
యిటువంటికువిభుఁ డెందైనఁ గలఁడె, కా
లుచేఁ గోఁతపడలేక కడకుఁ దొలఁగఁ, గా
లు చేఁ గోఁతపడఁజేసె నాలతాంగి. సారం
గ. ౩. ౧౨౦.

కోఁతి=క్రోఁతి. వి. (క. కోతి. త. కోంది) ౧. మర్కటము, వానరము.

సీ. కోఁతికి జలతారుకుళ్లాయి యేటికి విరజాజి
పూదండ విధవ కేల. రామలిం. ౩౩.

సీ. కోఁతి కొబ్బెరకాయ కొన కెక్కి పడఁద్రో
యు దానిజలంబులు ద్రావఁ గలదె. రామలిం.
౧౮.

ఉ...అకట కోఁతికి మానిక మేల...దశా. ౧.
౨౯౪.

సా: కులమింటికోఁతినైనను పెండ్లాడుట మంచిది(:-అందము లేకపోయినను కులీనురాలిని పెండ్లాడుట శ్రేష్ఠము.) తాఁ జెడ్డకోఁతి వన మెల్లఁ జెఱచినట్లు(:-తాను చెడుటయే కాక తక్కిన వారిని కూడ చెఱచుటను దెలుపును.) కోఁతిపుండు బ్రహ్మరాక్షసి యైనట్లు(:-చిన్నకష్టము పెద్దకష్టముగా పరిణమించుటను దెలుపును.) కోఁతికి కొబ్బరకాయ దొరకినట్లు(:-అనుభవింప లేనివానికి అనుభవయోగ్య మగుపదార్థము దొరకుటను దెలుపును.) నిప్పు ద్రొక్కినకోఁతికి సిప మెత్తినట్లు(:-స్వభావముచే చపలుఁ డైనవానికి మత్తి యొకచాపల్యకారణము గలుగుటను దెలుపును.)

చ...నిప్పు ద్రొక్కుకోఁ, తికి సిప మెత్తుచందమ
ది త్రిప్పుట కేరితరంబు భూవరా. రంగా.
౨. ౨౨౬.

జ: కోఁతికొమ్మంచి, కోఁతిగుమ్మకట్టు, కోఁతిపుల్లలు, కోఁతిమామిడి.

కోఁతికొమ్మంచి. వి. (√కోఁతి) బాలు రాడెడి యొకయాట. (బ్రా, వా.)

కోఁతిగుమ్మకట్టు=కోఁతికొమ్మంచి. (బ్రా.)

కోఁతిపుల్లలు. వి.బ. (√కోఁతి) మగ్గపుపలకదారములను మీఁదికిఁ దగిల్చెడిపుల్లలు. (శ. ర, బ్రా.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కోఁతిమామిడి. వి. (√ కోఁతి) కపీతనము, అంబాళము. (దీనిపండ్లు కోఁతికి ప్రియములు.)

కోఁదాడు. వి. దే. తాళవృక్షవిశేషము.

సీ. ముక్కు-దాడిమ బీజ మొగలింగ కోఁదాడు
...హంస. ౪. ౧౧.

సా: ఈఁదా డన్నచోఁ కోఁదా డనుట=ఎదురెత్తుగా ప్రవర్తించుట. (చూ. ఈఁదాడు.)

కోక. వి. వస్త్రము, బట్ట (వాడుకయందు స్త్రీవస్త్రపర్యాయమై యున్నది.)

ద్వి. కోక లుదుకుచుఁ జాకి క్రొవ్వి...బస. పు.
౪. ౧౦౧ పా. ౪౦ పం.

గీ. ఇట్లు వర్తించియును నాతఁ డేమియందుఁ,
గళవళముఁ జెందఁ గూడుఁ గోకయును లే
క. శుక. ౩. ౩౭౬.

గీ. అపుడు గురుభామ చిత్రాంగి యలమి బలిమి,
నొడిసి పట్టినఁ బైకోక విడిచి చనియె. సా
రంగ. ౨. ౧౩౨.

సీ. కులటులఁ గూడదు తొలఁగనీయదు పైఁట
మీఁగాళ్లపైఁ గోక మెలఁగనీదు. దశా. ౧౦.
౧౦౯.

కోకదేవము. సం. వి. అ. పుం. పావురము. (రా. ని.)

కోకనదము. సం. వి. అ. న. ౧-చక్రవాకములను కూయునట్లు చేయునది-చెంగలువ, ఎఱ్ఱకలువపూవు. ౨. చెందమ్మి, ఎఱ్ఱతామరపూవు. (మే. ని.)

కోకము. సం. వి. అ. పుం. ౧. జక్కవ, చక్రవాకము. ౨. తోఁడేలు. ౩. కప్ప. ౪. ఈఁతచెట్టు.

కోకిలము. సం. వి. అ. పుం. ౧. పికము, కోయిల. (నైష. ౪. ౨౦.) ౨. కొఱవి. ౩. ఛందోవిశేషము.

కోకిలాక్షము. సం. వి. అ. పుం. ములుగోలిమిడి.

కోకిలావాసము. సం. వి. అ. పుం. మామిడిచెట్టు.

కోకిలేక్షువు. సం. వి. ఉ. పుం. నల్లచెఱుకు.

కోకిలోత్సవము. సం.=కోకిలావాసము.

కోగెల=కోయిల^{2}, కోవెల^{2}. వి. (సం. కోకిలః. తు. కోగిల్) పికము, వనప్రియము. (చి. ని, శ. ర.)

కోచము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. సంకుచితమగునది, ముడుఁగునది. ౨. సంకోచింపఁ జేయునది, ముడుఁగఁ జేయునది. వి. అ. పుం. సంకోచము, ముడుఁగుట.

కోచే. వి. జలజంతువిశేషము. హంస. ౪. ౧౯౮.

కోచుఁడు. సం. వి. అ. పుం. జాలరివానికి కటికదానియందు పుట్టినసంకీర్ణజాతివాఁడు.

కోజాగరము. సం. వి. అ. పుం. ఆశ్వయుజపూర్ణిమ. (కోజాగర్తి=ఎవఁడు మేలుకొని యున్నాఁడు? అని లక్ష్మి ఆనాఁటిరాత్రి ప్రశ్నించును-కల్ప)

కోట. వి. (సం. కోటః. ప్రా. కొట్ట, కోట. క. కోటె.) ౧. దుర్గప్రాకారము, రాజధానిచుట్టునుండు ప్రహరి.

గీ. అమరు హాటకమయకవాటములతోడ, గురుత
రం బైనయవ్వీటికోటగవను. నైష. ౨. ౪౨.

సీ...ప్రాకార మగుఁ గోట యన ... ఆం. భా.
౨. ౧౨.

౨. చుట్టును ప్రాకారము కలిగి రాజవాసస్థానమగుపురము.

సీ. కోట యేమఱ కెప్డుఁ బాటించి గడ్డియు ఖా
ణంబు గొల్చును గట్టియలును, నేయి నూనె
యును నానాయుధమ్ములు నౌషధములు నా
భీలయంత్రములుఁ గూపములు లోనుగా
నందు వలయువాని సమగ్రములుగ సంపాదిం
చి...భార. శాం. ౨. ౨౯౪.

పెట్టనికోట=కట్టక యేర్పడినకోటవంటిది, అయత్నముగా లభించినరక్షణసాధనము.

ఉ. పెట్టనికోట నీకు హరి....భార. ఉద్యో. ౧.
౨౯౭.

తరల. వినుము కౌరవకోటికిం దనయిల్లు పెట్టని
కోటగా, నని యొనర్చి....భార. స్త్రీ. ౨.
౧౭౪.

కోటకొమ్మ=దుర్గప్రాకారశిఖరము.

గీ...పొల్పుఁ జూడఁ, బట్టనముకోటకొమ్మలపం
క్తి గగన, మండలశ్రీకి సంపంగిదండవోలె.
ఆము. ౨. ౫.

గీ...చెలఁగి కోట, కొమ్మలం దాడు తెఱగంటికొ
మ్మ లిడెడు, వేల్పుదొరమానికములు నవ్వీటఁ
దనరు. నీలా. ౧. ౩౧.

కోటఁడు. వి. (త. కోట్టాన్.) గ్రుడ్లగూబ.

క...కోటఁడు, పావకకీలాళిఁ గాలి భస్మం బ
య్యెన్. వేం. పంచ. ౩. ౩౪౧.

ఉ. ఘుక్కని మాటిమాటికిని గోటఁడు బల్కెడు
వామదిక్కునం, జొక్కటమై ఫలించు మన
శోభనకార్యము లెల్లఁ డిట్టిభా. క్రీడా. ౫౧.
ఆం. భా. ౨. ౯౧.

కోటకుఁడు. సం. వి. అ. పుం. ఒకానొకసంకీర్ణజాతివాఁడు. (వీనికి గృహకారకత్వము వృత్తి.)

కోటము. సం. వి. అ. పుం. ౧. దుర్గము, కోట. (కల్ప.) ౨. కౌటిల్యము, కుటిలత.

కోటర(ట్ర)ము=కోడంట్రికము. వి. (√ కోడలు.) కోడలితనము.

(స్నుషాత్వము, కోడంట్రికము.)

చ. అరయమిఁ జేసి కోడలన కప్పడు దాసిగఁ
జేసె నమ్మహా,పురుషునిపాలికిన్ బతులు వో
వఁగ వీరలతోన యేను జె,చ్చెరఁ జని కో
టరంబు దగఁ జేయుదునో యటుగాక పాడి
మై, వరవుడ మోపి చేయుదునొ వారికి మా
ధవ నిశ్చయింపుమా. భార. ఉద్యో. ౩.
౧౧౨.

సీ. వైవాహికక్రియావ్యసనంబు గొన్నేండ్లు గొ
న్నేండ్లు కోడంద్రకోట్రములును. వి. పు.
౫. ౧౮౭.

ఉ. రాయిడికత్తె లైనపెనుఁబ్రామిడియత్తలయిం
డ్లఁ గోట్రముల్, సేయుఁవిలాసిను లుమ్మనకు
పెందఁగ...విక్ర. ౬. ౭౩.

కోటరము. సం. వి. అ. పుం. న. నిష్కుహము, చెట్టుతొఱ్ఱ.

కోటరావణము. సం. వి. అ. న. తొఱ్ఱలున్నచెట్లు గలయడవి.

కోటరించు=కోరాడు.

(పంది ముట్టెతో నేల కెల్లగించు.)

సీ. చిఱుతలై గుఱుతరస్థితి రొప్పి కుప్పింపఁ
గోలమై లీలమైఁ గోటరించు. ల.వి.౨.౧౦౨.

కోటఱికము=కోడంట్రికము. వి. (√ కోడలు.)

(కోడంట్రికము, స్నుషాత్వము.)

చ. పలుకుఁబడంతి యేయువిదపజ్జలఁ గోటఱికం
బు సేయు. రామా. ౧. ౨. (శ.ర.పా)

కోటవి. సం. వి. ఈ. స్త్రీ. ౧. దిసమొలగలయాఁడుది, నగ్నిక. ౨. దుర్గాదేవి. (కల్ప)

కోటానఁగోటులు. వి. బ. (కోటులు + కోటులు-శ. ర.) పెక్కుకోటులు.

క. కాటుకకొండలకైవడిఁ, గోటానంగోట్లు మిం
ట ఘూర్ణిల్లుచు సం,స్ఫోటించు మేఘగణములు,
గాటంబుగ వృష్టి గురియఁ గరఁగి జగంబుల్.
మత్స్యపురాణము. ౨. ౩౧.

క. హాటకములు దక్షిణగాఁ, గోటానంగోటు లొ
సఁగి కుంభిని యెల్లం, బాటించి ధారవోసె
ను, హాటకగర్భప్రభావుఁ డగువరరుచికిన్.
విక్ర. ౫. ౧౩౦.

సీ. కొండలు మ్రాఁకులుఁ గోటానఁగోటులు పృథి
వి బీఁటలువాఱఁ బెలుకువాఱు. భా. రా. యు.
౨౬౩.

కోటి^{1}. వి. (సం. కోటిః.) నూఱులక్షలసంఖ్య.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

(ఈక్రిందిప్రయోగమునుబట్టి తెనుఁగుపదముగా గ్రహింపఁబడినది.)

క. తడవఁగ వసమా యందుల, నెడపనిసిరు లేరి కైన నెఱుఁగఁగ వచ్చునె, నోడువక కోటికి నెత్తిన, పడగలచేఁ గోమటిండ్లబంగరుమ్రిగల్. యయా. ౧. ౮౮.

కోటికిఁబడగయెత్తు = కోటీశ్వరుఁ డైనట్లు జెండా యెత్తుకొను, ధనాఢ్యుఁ డగు; ఘనుఁ డగు.

క. అన నిట్టిపలువయఱపుల,కును గోటికిఁబడగ యెత్తి గుఱి యగు పెద్దన్, నిను నమ్మరాదు గాక,ట్లొనరిచితే నిట్టిలంచ మొసఁగనె నీకున్. కళా. ౭. ౨౭.

కోటి². వి. వేగు, చారుఁడు.

కోటియిడు=చారుల నియమించు.

క. చెడ విఱిగి యడవిఁ బడి యెడ,నెడ గట్టులతుదలఁ గోటియిడి లోఁగడకున్, దడుకు వోడి పించి యాకుల,గుడిసెల వసియించె మంత్రి గురుభటయుతుఁడై. ఆము. ౩.౧౭.(శ.ర.పా.)

జ: కోటికాఁడు.

కోటి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. ౧. కోణము, అంచు. ౨. అగ్రభాగము, చివర. ౩. చాపాగ్రము, వింటికొప్పు. ౪. అతిశయము, పెంపు. ౫. సంఖ్యావిశేషము, నూఱులక్షలు. ౬. వర్గము, సముదాయము. (ఉదా: మనుష్యకోటి, ప్రాణికోటి, మొ.) ౭.వాదమునందు ఒకపక్షము. (ఉదా: పూర్వపక్షకోటి. కల్ప.) ౮. (గణిత.) భుజకర్ణభిన్న మగుక్షేత్రావయవరేఖా భేదము.

కోటికాఁడు. వి. (కోటి² + కాఁడు-స్వార్థమున.) వేగువాఁడు,చారుఁడు. (శ. ర.)

కోటిజిత్తు. సం. వి. త్. పుం-పండితకోటిని జయించినవాఁడు-కాళిదాసకవి.

కోటిపాత్రము. సం. వి. అ.న. కేనిపాతము, త్రెడ్డు.

కోటిరము. సం. వి. అ. పుం. ౧. జటాజూటము, ఋషులు తలపై కొమ్మువలె వేసికొనుజడలముడి. (ఆ.ని.) ౨. నకులము, ముంగిస ౩. ఇంద్రగోపకీటము, ఆరుద్రపురుగు.

కోటిరుఁడు. సం. వి. అ. పుం. ఇంద్రుఁడు.

కోటివర్ష. సం. వి. ఆ. స్త్రీ. స్పృక్క యనుగంధద్రవ్యము.

కోటిశము. సం. వి. అ. పుం. మట్టిగడ్డలు పగులఁగొట్టెడికొయ్య, లోష్టభేదనము.

కోటీరము. సం. వి. అ. పుం. ౧. కిరీటము,బొమిడికము. ౨. ఋషులు శిరసున కొమ్మువలె వేసికొను జడలముడి, జటాజూటము.

శ్లో. పాణౌ ఫణీ భజతి కంకణభూయమైశే,సోయం మనోహరమణీరమణీయముచ్చైః,కోటీరబంధనధనుర్గుణయోగపట్ట, వ్యాపారపారగమముం భజ భూతభర్తుః. సం. నైష. ౧౧. ౧౮.

కోటీశము. సం=కోటిశము.

కోటేరు. వి. విపరీతబద్ధలాఁగలము,దుక్కికి పోవునపుడు గాని దుక్కియై మరలివచ్చునపుడు గాని పణత మీఁదుగా కాఁడికి తగిలించిననాఁగలి. (దీనిని కవులు చక్కనిసోగముక్కున కుపమానముగా గ్రహింతురు.)

సీ. కోటేరనంగను గొఱలు విపర్యయబద్ధలాంగలసంజ్ఞ...ఆం. భా. ౨. ౨౩౨.

ద్వి. మీఁదైనయెద్దులమెడకాఁడిమీఁదఁ, గోటేరునైచి...పరమ. ౭. ౫౩౧ పా.

క. కోటేరు వెట్టిన ట్లా,పాటీరసుగంధినాస భాసిలు ననఘా. ఇందు. ౨. ౧౬౪.

సీ. మీటేరుపడి మంచికోటేరు వెట్టినముకువు చూపట్టెడుముక్కు చెక్కు. వాల్మీకి. ౩. ౧౧౭.

కోట్టము. సం.వి.అ.పుం.దుర్గపురము.(అమరసుధ.)

కోట్టారము. సం. వి. అ. న. ౧. దుర్గపురము. ౨. పావంచ, కొలనిమెట్టు. ౩. నూయి. (విల్యమ్సు.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కోఠము. సం. వి. అ. పుం. మండలాకారమైనమచ్చలు కలిగెడు ఒకజాతికుష్ఠరోగము.

కోఠరము. సం. వి. అ. పుం. అంకోలము, ఊడుగుచెట్టు.

కోఠరపుష్పి. సం. వి. ఈ. స్త్రీ. వృద్ధదారకము, బొద్దిచెట్టు.

కోడ. వి. ఒకవిధ మగునాఱు.

సీ. నా ఱటంచనఁగను మీఱు వాప్యాంకురావళి
కోడయనఁగను బొలుచుఁ దద్వి,శేషనామం
బు....ఆం. భా. ౨. ౩౫.(బ్రా.పా.)

కోడంగి=కోణంగి. (క. కోడంగి.)

ద్వి. కోడంగిగతి బాలుఁ డాడు మనంగ, వేడుక
మతిఁ దోలఁ కాడంగ నాడు. పండితా. పురా.
౧౬౬ పా.

కోడంట్రము=కోడంట్రికము. వి. (√ కోడలు.) (కోడఱికము, కోడలితనము, స్నుషాత్వము.)

క...ఓ,రమణీమణి నీకోడం,ట్రము నెఱుఁగరు
వారు యోగరసనిశ్చలతన్. కళా. ౭. ౮౯.
ఆం. భా. ౨. ౧౧౧.

కోడంట్రికము=కోడంట్రము, కోడఱికము, కోటఱికము, కోటరము. వి. (√ కోడలు) ౧. కోడలితనము, స్నుషాత్వము.

క...సకి నాతనుజునకు నీవు సతివై కోడం,ట్రిక
మెపుడు చేసితివి నీ,మొకమే నే నెఱుఁగఁ
జెల్పుము నిజంబు...ఉ. రా. ౮. ౨౦౬.

౨. కోడలిని అత్తవారు పెట్టుబాధ. (వా.)

కోడబడి. వి. భక్ష్యవిశేషము. హంస. ౧. ౧౦౫. (ముద్రి, బ్రా. పా-కోడిబడి. శ. ర. పా.)

కోడఱికము=కోడంట్రికము. (కోడలు+ఱికము) వి. (కోడంట్రికము, స్నుషాత్వము.)

సీ...కోడంట్ర మనఁగఁ గోడఱిక మంచన స్నుషాత్వ
మలరును...ఆం. భా. ౨. ౧౧౧.

కోడలితనము. వి. (√ కోడలు.) స్నుషాత్వము, కోండట్రము.

సీ. అత్తగారని బత్తి నడుగు లొత్తుచు శచీవన
జాక్షి కోడలితనము నెఱప. దశా. ౩. ౮౯.

కోడలు. వి. దే. (కొడుకు+ఆలు-శ. ర.) కొడుకుయొక్కభార్య, స్నుష.

క. సుందరి నాకోడంట్రుర,యం దభ్యర్హితపు నీవు
...భార. సభా. ౨. ౨౫౭.

క. లలితాంగిఁ బడసెఁ దనకో,డలిరూపముకం
టెఁ గడు బెడం గగురూపో,జ్జ్వలకాంతి గ
లుగుదానిన్...భార. ఆర. ౩. ౨౬౬.

సీ. అక్కటా హింసాదులైనకోడండ్రార యెక్కడ
నున్నారు...ప్రబోధ. ౫. ౭.

క. కల దాహ్లాద్రవసతి శశి,కల దా ననఁ జాలు
నొకవికారపుఁగోడల్,వలదాలోలకటాక్షాం,
చలదామనిబద్ధతరుణజనఖంజనయై. పాంచా. ౩.
౬౦. ఆం. భా. ౨. ౧౧౧.

సా. కోడలు నలుపైనచో కుల మెల్ల నలుపు. కొడుకు బ్రదితికియుండవలెను కోడలు ముండమోయవలెను.

కోడాడు=క్రోడాడు, కోరాడు. స. క్రి. ౧. కొమ్ములతోఁ బొడుచు.

వ. ఇవ్విధంబున నవ్వేదండంబు లొండొండ చండక్రీడన్ గోడాడుచుండ. నృసిం. ౮. ౮౭.

౨. అపహరించు.

మ...అమ్మాని శూలంబు చే,కొని నారాయణుప్రాణముల్ రణములోఁ గోడాడఁ జూడన్...
ఉ. హరి. ౬. ౮౫.

కోడి. వి. (సం. కుక్కుటః. ప్రా. కుక్కుడో. క. కోటి) కుక్కుటము, అజ్జవాలు.

గీ. కొక్కరోకో యటంచును గోళ్లు కూసె. హర.
౭. ౧౩౭.

సీ. ద్రవిణము పైపన్నిదము లొడ్డి మాత్సర్యగతిఁ
గోడిపందెము లక్కట్టువారు. వైజ. ౩. ౬౯.
ఆం. భా. ౨. ౯౨.

జ: కోడిపేఁట, కోడిజెప్ప, కోడిపోరు.

కోడిగ=కోడీ. వి. (త. కోడి=హాసము) ౧. హాసము,

సరము ?. (రత్నములు వస్త్రములు మున్నగువాని యొక్క ఇరువదింటిసమూహము. బ్రా. రత్నముల యిరువదింటిసంజ్ఞ. శ. ర.)

సీ. కోయచేడెకుఁ గెంపుకోడిగల నొసంగి గురి
గింజలను దీసి సరము గూర్చు. పార్వ. ౨.౨౩.

కోడిగము. వి. ౧. వంచన.

గీ...ఉర్వి చేరె, నడుగు చూపరిజడదారియొడయ
నింటి, కోడి కోడిగములవేల్పుప్రోడ యపుడు.
దశా. ౫. ౨౬.

క. వీడక యిట్టుల నాల్గై, దేఁడులు విహరించ గర్భ
మిరవుగ నిలిచెన్, వ్రీడాపతికిని నాహరి, కో
డిగ మే మనుచుఁ దెల్ప గుణరత్ననిధీ. ఉ. హ
రిశ్చ. ౨. ౯౧.

౨. విలాసచేష్ట, శృంగారచేష్ట.

సీ. కడఁకఁ జేసినకోడిగముల కెల్లను బ్రతి చెనకు
ట లోకకొన్ని దినములందు. అని. ౧. ౧౧౯.

ఉ... ఈ, కోఁతివిటుండు చేయునెడకోడిగము
ల్గని మాటి వత్తురే. భల్లా. ౫. (శ. ర.)

ఉ. కుక్కయుఁ బోలె వెంటఁబడి కోడిగ మాడ
క భావజార్తిచే, నిక్కడ నిల్వఁగాఁ దరమె
...చంద్ర. వి. ౧. ౭౦.

౩. గేలి, పరిహాసము.

సీ. అతులితవేదవేదాంతచర్చల బ్రహ్మనైనఁ గోడి
గమాడుహంసతతులు. చెన్న. ౧. ౨.

౪. కొంటెతనము.

గీ. అధ్వగులు కోడిగములకై యాకు లెల్లఁ, ద్రెంచి
శాఖావితానము ల్ద్రుంచినైవ, మోడుపడియుం
డె...శుక. ౩. ౪౩౯.

ద్వి. కినిసి బ్రాహ్మణుని శిక్షింప లే రనుచుఁ, జెనఁటి
కోడిగములు సేసి పోయెదవా. ద్వి. హరిశ్చ.
ఉ. ౬౫౫ పం.

విణ. దుష్టము.

గీ. కోడిగపుఁగంతుయాతన కోడి వజ్రి, కోడియై
కూసెఁ గొక్కొరోకో యటంచు. అహ. ౩. ౬౧.

చ. ఇననిభుఁడైనగౌతమమునీంద్రు వివేకము వీ
టిఁబుచ్చి యా, యనఘునిధర్మపత్నికి నహల్య
కు నాఱడి దేఁ దలంచి వం, చనగతిఁ గూయు
కోడిగపుజాతి...విప్ర. ౩. ౪౭.

౨. వ్యర్థము, నిరుపయోగము.

చ. పని మఱి లేనికోడిగపుబాఁపని నీ వొకప్రోది
సేసి పే, ర్కొని మను నావిలాసగుణరూఢి
నెఱుంగనియట్లు పన్నిదం, బని కడు మించ
నాడితివి యాడినమాటకుఁ దారసిల్లినన్, వెను
కకుఁ బోకు మంచుఁ జెలి వెండియు జంకెన
లుల్లసిల్లఁగన్. విప్ర. ౨. ౭౩.

వ. అతం డొక్కనాఁడు ... దాసీజనంబులు తన
కాచరించునూడిగంబులఁ గోడిగంబులం జేసి
కూడునీళ్లకుం బాసి గాసిపడుసమయంబున...
వేం. పంచ. ౩. ౧౭౬.

జ: కోడిగించు, కోడిగీఁడు.

కోడిగించు. అ. క్రి. (√ కోడిగము.) శృంగారచేష్టలు చేయు.

సీ. గొల్లయిల్లాండ్రతోఁ గోడిగించుటఁ జేసి పర
కామినీసహోదరతఁ జూప...గీ. కోరి తొలు
మేనఁ దనకైనకొదువ లెల్ల, మాన్చుకొన
వచ్చి భువనైకమాన్యలీల, నవతరించినకృష్ణుఁ
డౌ ననఁగ మించె, నరసవిభుకృష్ణరాయభూ
నాయకుండు. పారి. పీఠి. ౧౬.

స. క్రి. కోడిగముచేయు, పరిహసించు.

సీ. మండువేసవినాఁటిమార్తాండబింబంబు గోడి
గించుపసిండిగుబ్బతోడ. కాశి. ౪. ౨౯౪.

కోడిగీఁడు. విణ. (కోడిగము + ఈఁడు) కోడిగము చేయువాఁడు.

(కొంటెవాఁడు.)

సీ. తనరథంబునకు మాధవసత్యభామల గుఱ్ఱాలఁ జే
సినకోడిగీఁడు. వరాహ. ౨. ౯౦.

గీ. నాల్కపై నువ్వుగింజైన నానవట్టి, యారివే
రంపుఁదపసి కయ్యంబు కడుపు, కూడుగాఁ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

జేసి మెలఁగెడుకోడిగీఁడు...చిత్రభా.౫.౪౩. (శృంగారచేష్టాపరుఁడు, విలాసవంతుఁడు.)

సీ. కుంటెనీలకు నిచ్చి కోడిగీలకు నిచ్చి మిన్నక
వారకామినుల కిచ్చి. విక్ర. ౭. ౧౨౪.

కోడిపీఁట. వి. (కోడి+పీఁట) బండిపోలుగఱ్ఱచివర క్రింద ఎత్తుగా నుంచెడుమోపుడుకొయ్య, అనుకర్షము.

సీ. పంకరుహంబులు బండికన్నులు ... అశోకము
ల్గోడిపీఁట...కు. సం. ౪. ౪౩౯.

కోడిపోరు. వి. (√కోడి) కుక్కుటకలహము, ద్యూతభేదము. ఆం. భా. ౨. ౩౦౬.

కోడియ=కోడె.

వి. (కోడెదూడ, గిత్త, వత్సతరము.)

గీ. తలఁకి యోతండ్రి యాకోడియలను బట్టి. నీలా.
౨. ౬౨.

చ. గొఱియలమంద యాఁబసులగుంపు ... తఱుపు
లగాడి కోడియలదామెన గాదెలఁ గొల్చు
గల్గి యే, కొఱఁతయు లేక యుండు నొకగొల్ల
త...వేం. పంచ. ౧. ౫౮౬.

కోడిఱె(డ్రె)ప్ప. వి. (కోడి+ఱెప్ప.) కనుఱెప్పల యందు కలుగురోగవిశేషము.

ద్వి. చెప్పఁ జిత్రము గోడిఱెప్ప వెర్గినదొ, తప్ప
వోనొపునో తడికంటివిధము. బస పు. ౩.
౭౮౮ పం.

ద్వి. గ్రుడ్డికన్నారకన్ను కోడెఱెప్పకన్ను. పండి
తా. మహిమ. ౨౭౩. పా.

కోడీ=కోడిగ. (శ. ర.)

కోడు^{1}. వి. జా. (మంచములు మున్నగువాని) కాలు.

వ... పగడపుఁగోళ్లపట్టెమంచములు...దశా. ౧.
౧౪.

సీ....కోడనఁగ ఖట్వాంగ మెసఁగు.ఆం.భా.౨.
౧౬౪.

కోడు^{2}. వి. జా. ఊరివరినీటిపల్లము. (శ. ర, వాకుల్యావిశేషము. చి. ని.)

ఉ... కాల మెడచేసిన సేతము లెత్తి కాల్వలుం, బా
యలు కోళ్లు నూతులును బావులు రాట్నములుం
జలార్థమై, చేయఁగ నాయెఁ గాక మఱి చేయ
నినాఁడవి తామె పుట్టునే. ద్వా. ౬. ౭౦. శ్రీ
మ. ౩. ౨౨.

ఉదా: ఏళ్లును కోళ్లును ఏక మగునట్లుగా వర్షము కురిసినది.

కోడు^{3}. వి. రేఖ, గీఁత.

సీ. ఖట్వాంగరేఖలు గనుపట్టుఁ గోడు నా...ఆం.
భా. ౩. ౫౩.

కోడుతాఱు. అ. క్రి. పండినపైరు మిక్కిలి యొండు. (శ. ర, బ్రౌ.)

కోడె=కోడియ. వి. ౧. కాఁడికి మరపఁదగినమగదూడ, గిత్త. (శ. ర.) ౨. గోవుమున్నగువానిమగదూడ; ఎద్దు, వృషభము.

సీ... కోడె యనఁగఁ బెయ్య యనఁగ. గీ. గో
ప్రభృతి పుంస్త్ర్యపత్యముల్ ... ఆం. భా.
౨. ౨౬౨.

సీ. ఆదిశాక్వరము విహారంబు సలుపు నీకొండచె
పల గోవుకోడెవో లె. వరాహ. ౬. ౮౭.

ఉ...శూలపాణికిం, గా లోక టేమొ కుంటి
వలెఁ గన్పడుచున్నది లేక కోడె నే, వేళల నె
క్కుచుం దిరుగ వెట్టియె... పార్వ. ౪. ౯౨.

౩. విటుఁడు.

గీ. అడిగినంతయు రో యిచ్చినట్టికొత్త, కోడెఁ
జేకొని తను వెళ్లఁ గొట్టుటయును, బ్రాఁతిఁ దన
వల్పులంజియఁ బాయలేక, వ్రీడ యించుక
లేనిచేబోడిబొజుఁగు. కవిక. ౪. ౯౯.

విణ. తరుణము, పడుచుది.

క. మద మొదవుకోడెవిటులకు, హృదయపుటాం
తరములోన హేమాహేమిక, బదివేలమన్న

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఘులు పుట్టుదు రాసీమాటికుచపటుత్వము గ
న్నన్. హంస. ౧. ౨౧౨.

శా. కామాంధల్ వెలనాటికోడెవిధవల్... క్రీ
డా. ౨౦౯.

సీ. కోడెజక్కవగబ్బిగుబ్బచన్నులమీఁదఁ దరఁగ
పయ్యెదకొంగు పొరలి పడఁగ. దశా. ౯.
౧౩౦.

౨. మగది.

గీ...ఎవరి, నెదిరి కొమ్ములఁ గ్రుమ్ముచుఁ గదిసి కో
డె, తఱపులను బొడ్చుచు...నీలా. ౨. ౪౩.

(వ్యవ) ఆయావునకు పుట్టినది కోడెదూడా ?
పెయ్యదూడా ?

కోడెపాయము=తారుణ్యము, యౌవనము.

మత్తకోకిల. కోడెపాయపుగబ్బిగుబ్బెతఁ గూర్చి
వేలుపుఁబ్రోడ దాఁ,గోడిరై యొకరేయి కూ
యిడ...సమీర. ౧. ౨౧౪.

జ: కోడెకాఁడు, కోడెకొండ, కోడెగాడ్పు, కో
డెతనము, కోఁడెత్రాఁచు, కోడెరాతు.

కోడెకాఁడు. వి. (√కోడె) ౧. యువకుఁడు, తరుణుఁడు, పడుచువాఁడు.

ఆ. కోడెకాఁ డనంగ గోవాళ్లు నాఁగను, యువజ
నాఖ్య లొప్పుచుండు రెండు. ఆం. సం.మాన.
౭.

గీ...మించుఁబోండ్లఁ,గూడి జలకేళిఁ గావించు
కోడెకానిఁ, దలిరువిల్కాని నగుచక్కఁదన
మువాని. దశా. ౬. ౮౪.

౨. యౌవనమునకు పూర్వదశయం దున్నవాఁడు.

గీ. కోడెకాఁడు కొమరుఁ డనఁ గొండి కనఁగఁ,
దగుఁ గుమారుఁడు తరుణుఁడు దనరు వయసు,
వాఁ డనుచుఁ బలుకంగ...ఆం.భా.౨.౧౧౭.

౩. విటుఁడు, పల్లవుఁడు.

ఉ. ఎన్నఁడుఁ గాసు వీస మొక టిచ్చినవాఁడవు
గావు వీట నీ,వన్నియకోడెకాండ్రు తగ వార
వధూటులకై యొసంగునా,చిన్నెలు నీవు
చూచియు నిసీ తల వంపఁగ నేర వన్నిటన్,
చిన్నతనంబు దాల్చితివి పెద్దగ నిన్నిఁక నా
డ నేటికిన్. విప్ర. ౨. ౨౮.

సీ...గోవాళ్లు బొజుఁగు నాఁ గోడెకాఁడు. గీ.వె
చ్చకాఁడు ననుపుకాఁడు వేడ్కకాఁడు,లం
జెకాఁడు మిండఁ డనఁబల్లవుఁడు దనరు. సాం.
ని. మాన. ౭.

కోడెకొండ. వి. (కోడె+కొండ) హిమాలయపర్వతము. (పృథుచక్రవర్తి భూమిని ధేనువును గాను హిమవంతమును దూడనుగను జేసి రత్నములు నోషధులును పిదికె నని పురాణప్రసిద్ధి.)

ఉ. ఎన్నఁటిమాట నీ వెఱుఁగుదే తుహినాచల
కూట మేనకం, గన్నులఁ జూపి యంపసెగఁ
గ్రాఁచినకాఁకకుఁ జల్లఁజల్లఁ దా,రొక్కన్న
విరాళినాఁటివలిగొజ్జఁగనీటఁ జూమయ్య ధా
త్రికిం, బన్నినకోడెకొండ యొడఁబాటునఁ
దాల్చెఁ దదంక మిప్పుడున్. కకు. ౧.౧౯౪.

కోడెగాడ్పు. వి. (√ కోడె) లేగాలి, మందమారుతము.

సీ. నుఱుప శే లున్నవి నెఱయ ధైర్యంబును గం
దంపుమలకోడెగాడ్పుగములు. ప్రభా. ౫.
౧౮౪.

కోడెతనము. వి.(√కోడె) ౧. పడుచుఁదనము. ౨. విటత్వము.

ఉ. వచ్చి పురంబువాకిట రువారపుఁగోడెతనం
బుతోడఁ గ,న్నిచ్చకు వచ్చు చేడియల నెచ్చరి
కించుచు...విక్ర. ౭. ౭.

౩. జాణతనము, ప్రౌఢి.

(సీతారాములకేళీవర్ణనము.) సీ. సరులు చిక్కులు
దీర్చి జవ్వాజి కస్తూరి కులుకుగుబ్బలఁ బూయు
కోడెతనము. ఉ. రా. ౬. ౧౬౭.

కోడెత్రాఁచే. వి. (√ కోడె.) పడుచుత్రాఁచుపాము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. మంగలకత్తిపై నంగ ముంచినయట్లు కోడెత్రాఁచును ముద్దులాడినట్లు. వేణు. ౫౦.

(ఇట్లే కోడెపాము, కోడెనాగు.)

ద్వి. ఘన మైనయాపండు గసికాట్లుచేసి, యాడుచు మునుపటియవిధి పోనాడి, కోడెపామై యాడుకొనుచుండె నంత. ద్వి. శ. సా. ౨. ౬౬ పా. ౧౦ పం.

సీ. తమి నీలకంఠకంఠముల హారంబులబాగుఁ జూపెడుఁ గోడెనాగు లీడ. వాల్మీకి. ౩. ౧౪౩.

కోడెరాతు. వి. (√ కోడె) వృషభవాహనుఁడు, శివుఁడు.

సీ. ఇటు కోడెరాతుమై నిడ్డపామ్ములమేఁతసాంపు లీనెడుకొండఁ జూచినాఁడ. నరస. ౫. ౨౨.

(ఇట్లే కోడెవయాళివజీరుఁడు.)

చ. అలవి యెఱుంగ కొక్కపులి కల్గినవాఁడయి భీతిఁ జెంది యక్కొక్కలపగఁ దీర్చుకోఁదలఁచి కోడెవయాళివజీరుఁ డెప్పుడుఁ, మెలఁగెడు వ్యాఘ్రచర్మ మనుమీనెఱడాగు ధరించి శూరతాకలన భవత్కులంబునకుఁ గల్గదు జోడు మృగాన్వయంబునన్. శుక. ౨. ౨౨౪.

కోణంగి=కోడంగి. వి. (త. కోణంగి.) అంగములను వికారముగా చూపి జనులను నవ్వించుచు బిచ్చమెత్తుదాసరి.

ఉదా: కోణంగిచేష్టలు, కోణంగియాటలు.

సీ. ఆశించు నెపుడు నత్యాసక్తి నమ్మహానటుఁడు నేనగరిఁ గోణంగి యగుట. నైజ. ౧. ౪౨.

వ...గోవింద లిడుచు నెద్దులపైఁ దమ్మటమ్ములు తిడిమి తిడి మని మ్రోయ వ్రేయుచు వచ్చుకోణంగి దాసరులగంతులు గని. ప్రబంధ. ౭౮. హంస. ౩. ౨౯.

జ: కోణంగితనము.

కోణంగితనము. వి. (√ కోణంగి) కోణంగిచేష్ట, వెక్కిరింత. (బ్రౌ.)

కోణకుణము. సం. వి. అ. పుం-మంచపుమూలలఁ దిరుగునది-మత్కుణము, నల్లి.

కోణపుఁడు. సం. వి. అ. పుం-విదిక్కు పాలించువాఁడు-నైరృతుఁడు, మూలఱేఁడు.

కోణము. సం. వి. అ. పుం. ౧. ఇల్లు లోనగువాని మూల. ౨. (క్షేత్రగ) రెండురేఖలు కలియుచోటు. ౩. విదిక్కు, మూల. ౪. వీణ మొదలగువాద్యముల వాయించువింటివంటిసాధనము (కమానుము); గంట లోనగువాని వాయించెడుకొడుపు. ౫. అంచు, మొన. ౬. కుజగ్రహము. ౭. లగుడము, దుడ్డుఁగఱ్ఱ. ౮. వాద్యభేదము. (కల్ప) ౯. శనిగ్రహము.

కోణాఘాతము. సం. వి. అ. పుం. ౧. కమాను మొదలగువాదనసాధనములతో సారంగి మొదలగువానిని వాయించుట. ౨. బహుఢక్కలను బహుభేరులను ఒక్కసారిగా వాయించుట.

శ్లో. ఢక్కాశతసహస్రాణి భేరీశతశతానిచ, ఏకదా యత్ర హన్యన్తే కోణాఘాత స్స ఉచ్యతే. (భరతుఁడు.)

కోణాలగొంది. మి. వి. మిక్కిలి యిఱుకైనచీకటిమూల

మత్తకోకిల. జాలి దక్కి మతాంతరాళవిశాలవేదులయందుఁ గోణాలగొందిఁ దపంబు సల్పుజనంబుతాల్ములు దూలుఁ దద్బాలికాకులనిస్తులస్తనపాళికామృగనాభివా, తూలికాహతిఁ బక్వశాల్మలితూలికాశకలాకృతిన్. పాండు. ౫. ౨౯౬. (కోనాలగొంది. ముద్రి-ప్రయోగాంతరము లేదు.)

కోణిగి. వి. నతి, నమస్కారము.

వ... తులసీవనమందలిగదాధరునకుఁ గోణిగి కృతశౌచమందలి పాపహరునకుఁ దెలుచుట.... ప్రబంధ. ౮౨౦.

కోణే. వి. (క. కోణే.) అంతఃపురము.

శా. కోణేవాకిట వారి నిల్పి కులుకుంగుత్తంపుఁజన్గుబ్బలే, జాణల్ కొందఱు కుంచెగెండియడపాల్సాగింప...నృపాలుఁ డంతిపురముం జేరెం బ్రమోదంబునన్. కువల. ౨. ౪౮.

కోథము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. మథితము, తరువఁబడినది. ౨. గళితము, జాఱినది. వి. అ. పుం. ౧. నేత్రరోగభేదము. ౨. భగందరరోగవిశేషము. ౩. జాఱుట. ౪. మథించుట, చిలుకుట.

కోదండము. వి. (త. కోదండం. క. కోదండ.) బాలదండనసాధనము, నేరము చేసినబాలురు పట్టుకొని వ్రేలాడుటకై మీఁదఁ గట్టినత్రాడు.

గీ. తొడలు వడిపెట్టి కోదండ మడరఁ గట్టి, రెట్ట
లెగఁబెట్టఁ బట్టించు రేపు మాపు. హంస. ౩. ౧౪౧.

కోదండము. సం. వి. అ. న. ౧. విల్లు, ధనుస్సు. ౨. ధనూరాశి. పుం. ౧. కనుబొమ్మ. ౨. ఒకానొక దేశము.

కోదండి. సం. విణ. (న్. నీ. న్.) విల్లు కలవాఁడు, విలుకాఁడు.

కోదండరామములు. సం. వి. అ. పుం. బ. ఒక జాతివడ్లు.

సీ. సన్ననూదులు పచ్చగన్నేర్లు గోదండరామము
లేకసర్లు రాయసర్లు. హంస. ౪. ౧౭.

కోదారము. సం. వి. అ. పుం. ఒకజాతిధాన్యము.

కోద్రంగము. సం. వి. అ. పుం. మంచె.

శ్లో. కోద్రంగస్తు తమంగస్స్యాత్. అమరపద
పారిజాతము. (శ.ర.)

కోద్రవము. సం. వి. అ. పుం. కోరదూషము, ఆళ్లు.

కోన^{1}=కాన^{1}. వి. ౧. అడవి; తోఁట.

ఆ. గోల యిట్టికాఱుఁగోనలో నిన్నొంటి, డించి
చనఁగఁ జనునె,..అచ్చ. రా. ఆర. ౪౯.

చ...తిన్ననికన్నెమావిగుం, పునఁ బెనఁగొన్నమ
ల్లియలు పూచినకోనలు గాంచి యొక్క
చోన్. వసు. ౨. ౨౦.

౨. కోన యను దేశవిశేషము.

సీ. కోన బిట్టేర్చెఁ గొట్టానఁ దగిలె ... మనుచ.
౧. ౩౬.

జ: కోనతెంకి, కోన త్రిమ్మరి, కోనమనికిపట్టు, కోనమెకము.

కోన^{2}. వి. (సం. కోణః. క. కోణె. త. కోణమ్.)

౧. మూల.

ఉ...ఇండులకందువ శేఁగి గొందులుం, గోనలుఁ
జూచునంత...దశకు. ౫. ౬౧.

సీ. క్రొంజీకటులు గ్రమ్ముకోనలకోనల ఘన మైన
యోగిపుంగవులగవుల. సారంగ. ౩. ౨౩౨.
ఆంభా. ౨. ౩౦.

౨. లోయ, కొండసందు.

సీ. మందరశైలంబునందు నొకానొకకోనలోఁగా
నలో గుముఱు గాఁగ, బలసినవెదురుజొంపము
క్రింద...దశా. ౪. ౬౭.

వ...కారుపోతులకోలాహలంబులం బ్రతిశబ్దంబు
లీనుకోనలును...మనుచ. ౪. ౩౬.

౩. కొన, అగ్రము.

గీ... తెలికన్నుఁగోనలయెక్కిరింత, నెక్కి బలు
కొండఁ దూఁటువో నేయు మేటి. పాండు. ౧.
౧౬౧. (తెలికన్నుఁగోనలయెక్కిరింత=శుక్లా
పాంగ-మయూర-వాహనము)

ద్వి. తోన శ్రీరంగనాథుఁడు తెలిగన్నుఁ, గోనల
నమృతంబు గురియ నిట్లనియె. ద్వి. పరమ. ౫.
౪౨౫ పా.

జ: కోనఱేఁడు.

కోన^{3}. వి. గోసమూహము.

క... గో, బృందాహ్వాయంబు లలరన్, మందనఁ
గోన యన. ఆం. శే. ౩౨.

కోనతె(టె)ంకి=కోనమనికిపట్టు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క...రక్కసుఁ, డరు దందుచు...ఒకయినుపద్రుడ్డునఁ, బరిగొని యక్కోన తెంకిబంట్లఁ జదుముచుఁ. అచ్చ. రా. యు. ౨౮౪.

కోనత్రిమ్మరి. వి. (√ కోన^{1}) వనచరము, కోఁతి.

గీ. మంచి మెడకోనత్రిమ్మరిమన్నె గాని, కత యెఱింగింప...అచ్చ. రా. కిష్కి. ౯. (మంచి మెడకోనత్రిమ్మరి=సుగ్రీవుఁడు.)

కోనమనికిపట్టు. వి. (√ కోన^{1})వనౌకము, కోఁతి.

గీ ... కేసరి యనుకోనమనికిపట్టు,కలికి యంజన యనునది గన్నవాఁడ. అచ్చ. రా. కిష్కి. ౧౧.

కోనమలహారి. మి. వి. (సంగీ) రాగవిశేషము. ప్రబంధ. ౯౭.

కోనమెకము. వి. (√కోన^{1}) వానరము, కోఁతి.

సీ...మొసలి, కన్నులరాకాసిమిన్న కోనమెకంపుగుంపులఁ దార్కొని యంపవాన, గురిసె ...అచ్చ. రా. యు. ౩౧౧.

కోనఱేఁడు. వి.(కోన^{2}+ ఱేఁడు.) కోణపుఁడు, నైరృతుఁడు. (శ. ర.)

కోనాలకము. సం. వి. అ. పుం. న. సంఘసంచారియై నల్లతోఁకయు తెల్లకడుపును గలఒక జాతిజలపక్షి.

కోనాలక. సం. వి. ఆ. స్త్రీ=కోనాలకము.

కోనాలి. సం.వి.ఇ.పుం.ఇ,ఈ.స్త్రీ=కోనాలకము.

కోనెఱు=కోనేఱు.

క...చెఱువు మడువు లొండు కుంట చెలమ పడియ కో,నెఱు బుగ్గ వాఁగు...హంస. ౪. ౨౧౦.

కోనేఱు=కోనెఱు. వి. దే. (కోన^{1}+ఏఱు-త.క. కోనేరి) చుట్టు మెట్లు కట్టినసలుచదరపుఁజెఱువు, పుష్కరిణి.

సీ. నెగడుఁ బుష్కరిణి కోనే ఱనఁగ...ఆం. భా. ౧. ౧౬౨.

కోపకత్తె. మి. విణ. (కోపము+కత్తె.) కోపముగలది (స్త్రీ.)

సీ. సుక్షత్రియకులంబు నిక్షత్రముగఁ జేయుకొడుకుఁ గాంచినయట్టికోపకత్తె. క్రీడా. ౧౨౯.

కోపకుఁడు. సం. విణ. (అ. పికా. అ.) కోపించువాఁడు.

కోపగాఁడు. మి. విణ. (కోపము+కాఁడు) కోపము గలవాఁడు.

గీ. నినుఁ గలయుభర్త కోపగాఁ డనఁగ నేల. సారంగ. ౨. ౧౧౫.

క. ద్వైపాయనముని వెడలం, ద్రోపించినకోపగాఁడు ధూర్జటి...భీమ. ౪. ౧౩.

గీ. అన్న మీతండ్రి కోపగాఁ డౌనొ కాఁడొ. కాశీ. ౪. ౯౦.

కోపగించు. అ. క్రి. (సం.కోపః-ఇది 'చిత్తగించు' వంటిది.) కోపించు, కోపపడు.

సీ. మధుపసంగతిఁ గూడిమాడి నిద్రింపఁగాఁగినుకఁ బద్మిని కోపగించె ననఁగ. తపతీ. ౪. ౨౧.

గీ...ఆపడంతుక దెల్పినఁ గోపగించి. సారంగ. ౨. ౨౬౦.

కోపగిలు(ల్లు). అ. క్రి.(సం. కోపః) కోపగించు.

సీ. వేగ మూహింపుమీ విధుబింబముఖి కోపగిలినభావము సమ్మతిలినభావ. గీ. మనుచుఁ దను నెచ్చరింప...చంద్రా. ౩. ౭౬.

కోపన. సం. వి. ఆ. స్త్రీ. కోపము గలయాఁడుది, భామిని.

కోపనకము. సం. వి. అ. న. చోరక మనుగంధద్రవ్యము కీ.

కోపనకుఁడు. సం. విణ. (అ. నికా. అ.) కోపశీలుఁడు, కోపము గలవాఁడు.

కోపనము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కోపశీలము, మండిపడునది. ౨. కోపము గలిగించునది. ౩. వాతాదిదోషములను మిక్కుటముగా రేచునది. వి. అ. న. కోపగించుట.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కోపనీయము. సం=కోపయితవ్యము.

కోపము. సం. వి. అ. పుం. ౧. క్రోధము, కినుక. ౨. దేహమందలివాతాదిదోషములలో నేదేని మిక్కుట మగుట, ప్రకోపము. (ఉదా: పిత్తకోపము, వాతకోపము.)

కోపయిత. సం. విణ. (బు. త్రీ. బు.) కోపింపఁజేయువాఁడు.

కోపయితవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) కోపింపఁజేయఁ దగినది.

కోపలత. సం. వి. ఆ. స్త్రీ. కర్ణస్ఫోటాలత.

కోపి. సం. విణ. (న్. నీ. న్.) ౧. మిక్కుట మగు కోపము గలవాఁడు. ౨. కోపము గలిగించువాఁడు. ౩. వాతాదులను రేఁచునది. వి. న్. పుం. జలపారావతము, నీటిపావురాయి. (కల్ప)

కోపించు. సం. అ. క్రి. కోపగించు.

క. రక్కసుల రాజు నీతో, మిక్కిలి కోపించినాఁడు...భా. రా. యు. ౧౫౨.

ఆ. కొడుకుపాటు చూచి కోపించి కాళింగ, పతి రయమునఁ దేరు వఱపి ... భార. భీష్మ. ౨. ౭౫.

స. క్రి. కినియు.

మ. గురుశాస్త్రార్థగరిష్ఠు లైనబుధులన్ గోపింపఁగా రాదు ..మల్లభూ. నీతి. ౧౩.

క. ఆపడవాలును దమభటుఁ, గోపించుచుఁ గవులఁ బాతకుల శూరుల నా, లోపలఁ గూర్చుండఁగ నిడి, యాపాడి తగంగఁ దీర్పుఁ డని నియమించెన్. ద్వా. ౬. ౩౩.

కోపిత. సం. విణ. (బు. త్రీ. బు.)=కోపకుఁడు.

కోపితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కోపింపఁజేయఁబడినది. ౨. మిక్కుటముగా రేఁపఁబడినది. (వాతాది.)

కోపు. వి. (క. కోపు. త. కొప్పు.) ౧. నాట్యము తీరు, నాట్యగతి భేదము.

మ...నాలిగా, డ్పుల పేరం గలనట్టుపల్గుఱపఁ గోపుల్ చూపులేఁదీవపా, త్రలకయ్యామని పూవుముత్తెపుసరు ల్దాల్పంగ నిచ్చెం గడున్. యయా. ౪. ౧౨.

గీ. లాస్య మొనరించె నక్కమలాస్య యపుడు, కోపుకోపున దొర లెల్ల దోఁపు లొసఁగ. వైజ. ౧. ౧౨౮. ఉ. రా. ౪. ౧౬౯. ఆం. భా. ౧. ౧౩౦.

౨. సౌందర్యము, అందము, చక్కఁదనము.

ఉ. కమ్మనిపల్లుకోపుఁ జెనకం గలచక్కనిమోహనాంగునిన్, గొమ్మరొ చూడవమ్మ నలకూబరుఁడా యితఁ డంబుజాననా. ఉ. హరిశ్చ. ౪. ౧౧౯.

గీ. కత్తలానులయేపు పేల్కట్లకోపు, మదురుగోడలమెఱుపు వాల్మగలయొఱపు. రసిక. ౧. ౩౭. చంద్రా. ౩. ౨౮.

౩. బలము, శక్తి, సామర్థ్యము.

దండకము...మందరాగంబుఁ జెన్గోపున న్మాఁపునం దాల్పవా...కృ. శకుం. ౩. ౧౯౬.

గీ. ఏలికలవెంట వెస నంట నేపు రేఁగి, కోపు మీఱి జనోద్వృత్తిఁ గూడఁ బొంచి, యొందుఁ జొచ్చినఁ జోరనీయ కీడ్చి తెచ్చి, సలుగులను గూల్చె నొకకొన్ని జాగిలములు. శుక. ౧. ౧౬౦.

౪. నిమిత్తము, ప్రయోజనము.

చ...నే నహుషుబిడ్డఁడఁ బేరు యయాతి వేఁటకో, పున సవరించినన్ దెరలు బోనులు గైకొన కొక్కయిట్టి వచ్చినఁ జనుదెంచినాఁడ ...యయా. ౨. ౫౯.

౫. కడ, దిక్కు; పార్శ్వము, ప్రక్క.

ద్వి. భూపాల యీకొండపొంతపశ్చిమపుఁ, గోపున నొకమఱ్ఱి కొమ రొందుచుండు. రం. రా. అయో. ౧౨౪ పా. ౧౮ పం.

సీ. కరకంకణంబులు గల్లనఁ జెలు లిరుకోపులఁ జేరి వీచోపు లిడఁగ. కళా. ౪. ౧౪౨.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౬. విధము, రీతి.

ఉ. క్రోధము మూర్తిఁ గైకొనినకోపునఁ గాంచ నవేష్టనోజ్జ్వలో, త్సేధగదాధరుం డగుచుఁ జెచ్చెర రావణుమీఁది కేఁగఁగన్. ఉ. రా. ౩. ౨౪౧, ౮. ౧౧౨.

౭. పలకమీఁద వ్రాసెడికడ్డి, బలపము; కడ్డి. (శ. ర.) ౮. (వింటియొక్క) కొప్పు, కొన, కోటి.

సీ. ధనురగ్రమద్యన్యత్తావయవమ్ములు గొఱలుచు నుండును గోపు నాఁగ. ఆం. భా. ౩. ౬౨.

సీ...కోపు కొప్పు, నాఁ జను ధనురగ్రనామంబులు...సాం. ని. మాన. ౪౫.

చ...మృతసర్పము నొక్కటి వింటికోపునం,బనివడి తెచ్చి వైచె నటు బ్రహ్మమునీంద్రునియంసవేదికన్. భాగ. ౧. ౪౬౩. (శ. ర. పా.)

౯. మద్యము.

సీ...మద్యమ్ము పేళ్లు. గీ. తనరు సారాయి కోపన...వేంక. ౭౦. (శ. ర. పా.)

సీ...కోపు, సారాయి యనఁ జెల్లు వారుణీనామముల్...సాం. ని. మాన. ౪౭.

౧౦. సమయము. (శ. ర, బ్రౌ.)

౧౧. చేఁపలను గ్రుచ్చెడిసూది. (శ. ర, బ్రౌ.)

౧౨. దుకాణము. (బ్రౌ. చూ-కోపుదారుఁడు.)

౧౩. నిడివి, పొడుగు.

సీ. అష్టదిఙ్ముఖములం దష్టాంగములు మించఁ గోపు గాంచినవజ్రకూబరములు. దశా. ౫. ౧౪.

౧౪. (త. కూప్పుదల్.) నమస్కారములు.

వ...పినాకీ నీకు నమస్కారంబు కైలాసనిలయా నీకుఁ గోపులు పశ్యల్లలాటా నీకు నేటికోళ్లు...భీమ. ౩. ౨౧౧.

౧౫. మనోహరము.

ద్వి. దాఁపుర మేల బృందావనమందుఁ,గో పైన చెంగల్వకొలనిలోపలను. ద్వి. శ. సా. ౧. ౨౬ పా. ౧ పం.

చెఱువుకోపు=అలుఁగు, తటాకజలనిర్గమనమార్గము.

సీ. ములికికిఁ జెఱువుకోపునకు నల్గనఁ బొల్చు... సాం. ని. నానా. ౮౮.

జ: కోపుదారుఁడు, కోపుపరువడి, కోపువాఱు.

కోపుదారుఁడు. వి. (√కోపు) దుకాణము పెట్టువాఁడు. (పైనుండి సరకులను తెచ్చి యమ్మెడివాఁడు. శ. ర-వర్తకుఁడు. చి. ని.)

కోపుపరువడి. వి. (కోపు+పరువడి.) పండ్రెండు పరువడులలో నొకటి. (పదునాల్గువిసరులలో నొకటి-అని హంస. ౧. ౨౦౬.)

వ...ఎడమడుగుపరువడి కుడియడుగుపరువడి కదలుపరువడి దాఁటడుగుపరువడి కోపుపరువడి ... మొదలు గాఁగలపది రెండుపరువడులను. ప్రబంధ. ౭౮.

కోపువాఱు. అ. క్రి. (√ కోపు) అందగించు,రమ్య మగు. (శ.ర, బ్రౌ.)

కోప్యము. సం=కోపయితవ్యము.

కోమ[1]. వి. వల్మీకాగ్రము, పుట్టచివర.

సీ.... పుట్టన వల్మీక మొప్పుచుండుఁ. గీ. గోమ యనఁ దదగ్రభూమి యౌ...ఆం. భా. ౨. ౮. ద్వి. హరిశ్చ. పూ. ౧౯౬౨ పం.

కోమ[2]=**కొమ్మ.** వి. స్త్రీ, ఆఁడుది.

ఉ. మాయనుఁగుంజెలిన్ వెదకుమా యను నొప్పుఁ దుటారి చిక్కలే,మా యను...గద్దఱికారుజింక కో,మా యను...అచ్చ. రా. ౩౪. ౯౬. (శ. ర. పా-ప్రయోగాంతరము లేదు.)

కోమటి. వి. (సం. కార్పటికః. క. కోమటి. త. కోమట్టి.) వైశ్యుఁడు.

సీ. కోమట్లు మూఁడవకొలము వారన శేరులన వైశ్యనామము లదనరు నధిప, ఆం. సం. మాన. ౨.

చ. కొనుఁడు పరార్థ్యరత్నములు గోరినవానిన యిత్తుమత్తెఱం,గునఁ బచరింతు రంగడులఁ గోమటు లప్పురి సిద్ధరత్నముల్. భార. ఆది. ౮. ౬౩.

జ: కోమటీఁడు.

కోమటీఁడు=కోమటి. వి. (కోమటి+ ఈఁడు-స్వార్థమున.) వైశ్యుఁడు.

సీ...సంచిమూల్యము నిచ్చి సడి కోర్చి త్రైవర్ణికు లజంటఁ దిరుగనికోమటీఁడు...గీ. లేఁడు ధర లోన రతిసేనఁ గూడి మాడి,యున్నవిటులందు...హంస. ౫. ౧౨౦.

కోమలకము. సం. వి. అ. న. తామరతూఁడు.

కోమలము. సం. విణ. (అ.ఆ.అ.) ౧. మృదువు, మెత్తనిది. ౨. అందమైనది, సొగసైనది. ౩. ఇంపైనది, మనోజ్ఞము. వి. అ. న. ౧. నీరు. ౨. పగడమునందలి యొకానొకదోషము; కోమలదోషము గలపగడము.

వ. మఱియు జర్జరంబును గోమలంబును మలినంబును బ్రుప్పియు ననంబడు నాలుగుదోషంబులు గలవవి యెఱింగించెద. రత్న. ౬౫.

చ. బుడుపులు గల్గుజర్జరముఁ బూనినఁ బ్రాణము లుత్తరించు లే,మిడి నొదవించు వేదనలు మీఱఁగఁ గోమలనామవిద్రుమం, బెడపక ... రత్న. ౬౭.

కోమలి. వి. (సం. కోమలా. క. కోమలె.) చక్కఁదనము గలఆఁడుది; ఆఁడుది.

ఉ. తామరకెంపు లంతటను దాచినముక్కలిపీఁటమీఁదటన్,గోమలు లంతఁ బెండ్లికొడుకుందగ నుంచిన...యయా. ౪. ౧౦౪.

క...ఇత్తెఱఁ,గునఁ బలికిన నాలకించి కోమలి మిగులన్. నీలా. ౨. ౯౫.

సీ. ఎలనాగ కోమలి యింతి చెలువ చెలి వెలఁదుక మెలఁతుక వెలఁది మెలఁత...గీ...అన స్త్రీసమాఖ్యలు...ఆం.భా.౨. ౧౦౪.

జ: కోమలికము.

కోమలికము. వి. (√. కోమలి.) సౌందర్యము, చక్కఁదనము.

క. ఈముక్కీచెవు లీమొగ,మీమేలిమిపొలుపు గలదె యేచెలువకు నీ,కోమలిక మెఱుఁగుటకునై, రాముఁడు మెలఁగించి చూచె రమణీ నిన్నున్. భా. రా. అర. ౧. ౧౪౮.

సీ. మెఱుఁగాఱుముంజియు మేనికోమలికంబుఁ గడు దిట్టగుణము గుల్కెడు మొగంబు. కళా. ౪. ౪౪.

కోయ. వి. ఒకజాతికిరాతుఁడు, ఆటవికభేదము,ఒకజాతిబోయ.

గీ. బోయ నాఁగఁ గిరాతుఁడౌఁ గోయ చెంచు, పరికి యేనాది...అనఁ దద్భేదములుగఁ, బొల్చును వినంగ... ఆం. భా. ౨. ౨౮౬.

క. ఒడయా నీశేరిటియీ, బుడుతని కెన గానఁ గానఁ బురుడింపఁగ ని,క్కడిబోయలలో మఱి యె,క్కుడుచాయలమలల మెలఁగుకోయలలోనన్. చంద్రా. ౨. ౪౬.

జ: కోయత.

కోయత. వి. (కోయ+త.)కోయజాతిస్త్రీ.

గీ...కోయతల్ చెప్పుకొనఁగ, సకలమును విన్నవారము...ప్రబంధ. ౧౬౪.

కోయష్టి. సం. వి. ఇ. పుం. నీటిగంపపులుఁగు, నీటిబెళగువ్వ.

కోయష్టికము. సం. వి. అ. పుం. చీకుఁగొక్కెర, గ్రుడ్డికొంగ.

కోయిల^1=కోవెల^1. వి. (త. కోయిల్) ౧. దేవాలయము, గుడి.

ఉ... జైనుఁడున్, గొంచక యోరి సౌగతుఁడ కోయిలతొత్తులమారికాన మా,మంచిమతంబుగైకొనుము మానుము నీమత మన్న బౌద్ధుఁడున్. ప్రబోధ. ౩. ౨౭.(కోయిలతొత్తు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మారి=వేశ్యాలంపటుఁడు.)

౨. ఒకానొకదివ్యస్థలము.

క. కోయిలఁ దిరుమలఁ బెరుమా,కోయిలఁ దిరుప
తులఁ గుంభకోణాదికపు, ణ్యాయతనంబుల
మాయం,బై యెక్కడఁ బోయెనొకొ మురాం
తకుప్రతిమల్. కాశీ. ౫.౨౭౭.

కోయిల^2=కోవెల^2, కోగెల.వి. (సం.కోకిలః.ప్రా. కోఇల. త. కుయిల్. క.కుకిల్.) పికము.

చ. అలరులు గోసి కోసినవయస్యలఁ బల్మఱుఁ
గౌఁగిలించి కో,యిలలయెలుంగులోలిఁ గొ
ని ... డాఁగురిం,తలు హరితోడ నాడుదురు
తద్వనవీథులయందు గోపికల్.హరి. పూ. ౭.
౩౫.

క. తలిరాకుగుత్తిఁ దమిఁ గో,యిల చంచునఁ
జించి క్రోల్చె నీరీతి వియో,గులగుండియ లవి
యింపుదు, బలువిడి నని మరునియెదుటఁ బచ
రించె ననన్. పారి. ౩. ౮౯.

కోయు. స. క్రి. (క. త. కొయ్.) ౧. ఖండించు, ఛేదించు, నఱకు.

గీ. అపుడు మెడ గోయ ముని రోఁజు టాలకించి.
మనుచ. ౬. ౫౧.

ఉ. కానకుఁ గొంచుఁ బో యిపుడు కాళ్లను జేతు
లుఁ గోయుఁ డంచు లో,నూనినకిన్క రాజు
ముదుటుంగర మిచ్చెను...సారంగ. ౩. ౩౬.

గీ. ఆసలన్నియు మొదలంటఁ గోసియున్న, గోఁ
చికట్టున కటుపంటిగొడవ గడవ,రాక మెడఁ
జుట్టుకొనియె...పాండు. ౫. ౨౩౭.

౨. (పువ్వులు కాయలు ఆకులు మున్నగునవి) త్రుంచు.

రగడ. చనకుఁ డీఁక దవ్వులకు సఖులార పువ్వు
లకు,ననుచు నలరులు గోసి రతివ లల్లన డాసి.
మనుచ. ౩. ౭౮.

వ...అందనిమ్రాఁకులపండ్లు గోయం దలంచెద ...
నైష. ౨. ౬౩.

ఉ. అంటలు గట్టి చెల్కలకు నాండ్రును బిడ్డలుఁ
గూరఁ గోయఁ బో...ఆము. ౩. ౩౩.

కోసికొని (సుక)తిను=మరణబాధపెట్టు,మిక్కిలి బాధించు.

ఉ...నీగళము రాట్నమునం బిగియించి యుంచు
నో, కోసుకతిందునో యనినఁ గోమలినిశ్చల
ధైర్యధుర్యయై. శుక. ౨. ౩౪౩.

కోఁతలుకోయు, సొఱకాయకోఁతలుకోయు=ప్రజ్ఞలు పలుకు, బడాయిమాటలాడు. (వా)
జ: కోఁత, కోఁతపడు.

కోర. వి. (త. కోరం.) ౧. మద్యము మున్నగునవి త్రాగుపాత్రము; పాత్రము.

ఉ...కాంతయుఁ దాను నొక్కకో,రం దనుహార
దివ్యమదిరామధురామృతపానకేళి యు,సం
దయొనర్పఁగా ... నృసిం. ౩. ౯౮. భార.
మా. ౩౯.

సీ. సురవరు లమృతంబు వరుసఁ గ్రోలెడుకోర
కాముకశ్రేణికి ఖడ్గధార. చిత్రభా.౮.౧౧౦.

సీ. చంద్రకాంతపుఁగోరఁ జల్లనిపన్నీరఁ దొరఁ
గెడుకన్నీరు తుడిచి తుడిచి.విక్ర.౮.౧౬౨.
వి. పు. ౪. ౩౭౪.

౨. పళ్లెము.

గీ. లాస్య మొనరించె నక్కమలాస్య యప్పుడు,
కోపుకోపున దొర లెల్ల దోఁపు లొసఁగ, నా
యకుఁడు బాపురే బాపురే యటంచుఁ, గట్న
ములు పైఁడికోర బాగాలు నంప. వైజ. ౧.
౧౨౯.

ఉ. కూరిమిమంత్రితోడ నలకూబరుఁ డేకతమాడి
పెద్దబం, గారపుఁగోరఁ గల్పవనికాజనికాంత
ములైనచీరలున్, హారవిభూషణావళియు న
మ్మిథునంబునకుం బ్రియంబులో, నారదమౌని
చేత నదనం జదివించెఁ గుబేరుపేరుగాన్.మ
నుచ. ౫. ౯౬.

విణ. పెద్ద. (ముచ్చుగోర.)

(మఱికొన్నియర్థములకు-చూ. కోరదాడ, కోరసిగ, మొ)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

జ: కోరకావడి, కోరకొండె, కోరకొమ్ము, కోరగొను, కోరచూపు, కోరదాడ, కోరపాగ, కోరమీసము, కోరవాయి, కోరవాఱు, కోరవోవు, కోరసిగ.

కోరంగి. సం. వి. ఈ. స్త్రీ ౧. చిట్టేలకికి. ౨. పిప్పలికి.

కోరకము. సం. వి. అ. పుం. న. ౧. మొగ్గ. ౨. తామరతూఁడు. ౩. తక్కోలము కి. ౪. చోర మను గంధద్రవ్యము కి.

కోరకావడి. వి. (కోర + కావడి.) కొనలు పైకి వంగి ధనురాకారముగ నుండుకావడిబద్ద. (వా)

కోరకితము. సం. విణ. (అ. ఆ. అ.) సంజాతకుట్మలము, మొగ్గతోడిగినది. (లత, మొ.)

కోరకొండె=కోరసిగ. వి. బిడ్డలు లోనగువారికి ముఖపార్శ్వమున వేసెడుకొండె. (శ. ర.)

కోరకొమ్ము. వి. (√కోర) వాఁడియైనకొమ్ము. (బ్రౌ)

సీ. హోమకుండములపై కుతికి కొంకరకోరకొమ్ములఁ గోరాడుఁ గొంతతడవు. వరాహ. ౧౧. ౭౬.

కోరగించే. అ. క్రి. (ఇది 'కోపగించు' వంటిది–సం. కోరక.) ౧. మొగ్గతొడుగు, కోరకిత మగు.

సీ. జలదానిలంబునఁ బులకించెనో యనఁ గుటజభూజంబులు కోరగించె. విక్ర. ౪. ౩౧. హర. ౨. ౨౦.

౨. ఉదయించు, పొడుచు.

శా. నాళీకాప్తుఁడు గోరగించునటమున్ బ్రత్యూషకాలంబునన్ ...శృంగారపుం, గేళాకూళిని దీర్ఘమాడి...తపతీ. ౩. ౬.

౩. (కోపముచే) ఎఱ్ఱవాఱు, ఎఱ్ఱనగు.

ఉ. నా విని కోరగింప నయనంబులు విస్ఫురితాధరోష్ఠయై, యా వెడమాయలాఁడి... వేం. పంచ. ౪. ౪౬౬. (చూ. ౪౬౭, ౪౬౯.)

౪. (క. కోరయిను=మిఱుమిట్లుగొను.) మిఱుమిట్లుగొను, మిక్కిలి చెదరు.

సీ. మించుకన్నులు కోరగించు రాజాన్నంబు నుపమింప రానిసద్యోఘృతంబు. విక్ర. ౪. ౧౯౯.

చ. కనుఁగవ గోరగింపఁ బొడకట్టె సముజ్జ్వలసాంధ్యరాగముల్. పారి. ౨. ౩౧.

౫. ముడుఁగు, ముకుళిత మగు.

గీ. కోరగించినకడకంటికొలికిఁ జూచి, వాఁడివాలికపూఁదూపువంక దీర్చు, చొరగి రతిదేవి పాలిండ్ల నొత్తగిలిన, యించువిలుకాని వ్రాసినా రిడుపునందు. నైష. ౭. ౧౫౦. (చూ:– వ...కోరకితనేత్రత్రిభాగుండై...హర. ౫. ౩౯.)

౬. ఏడ్చు ? (స. క్రి. బాధించు ?)

గీ. కలిమిలేము లెఱుంగక గడుసువగల, బిడ్డ లింపైనవస్తువు లడ్డు లేక, కొంటెతనమునఁ దెమ్మంచుఁ గోరగింపఁ, దల్లి యేమియు నన లేక తల్లడించె. కుచేల. ౧. ౩౯.

కోరగొను=కోరవోవు. (కోర+కొను.)

(హేమంతర్తువునందు) ఉ...కాళ్లు నేలపైఁ, ద్రొక్కఁగ రాక కోరగొని తొట్రుపడంగ ... పద్మ. ౩. ౭౯.

కోరచూపు. వి. (√కోర.) క్రూరదృష్టి.

(కిరాతవర్ణనము.) సీ. కోరచూపులయెఱ్ఱచేరుగ్రుడ్డులవాఁడు...వరాహ. ౨. ౪౫.

కోరడి. వి. ఆవరణముగా వేసినపొడిమట్టిగోడ, కరగోడ. (శ. ర.)

కోరదూషము. సం. వి. అ. పుం. కోద్రవము, ఆరిక కి.

కోరదాడ. వి. (√కోర.) చప్పిదాడ, లోని కణఁగినదాడ. (బ్రౌ.)

సీ. ఆరేయి గల నెల్లవారును గోరదాడలును నల్లని మేను గలనెలంత, యొక్కతె యిలు సొచ్చి యువిదల నీడిచికొని పోవ ... కనిరి. భార. మా. ౨౫.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వ...కోరదాడలును బల్లమీసంబులును గుఱుచచేతులును...గలయొక్క బ్రహ్మరాక్షసుండు... జాహ్నవీ. ౪. ౨౦.

కోరపాగ(గా). వి. (√కోర) ఒకచెంత కొరగునట్లు చుట్టినతలపాగా. (వా)

కోరమీస(ము). వి. (√ కోర.) పెద్దమీసము.
(శ. ర-సూక్ష్మాగ్రము గలమీసము. బ్రౌ)
ఆ. మనుజరక్తసిక్తతనువును గోరమీసములు వృత్తలోచనములు... భార. అశ్వ. ౩. ౮౭.
గీ. కోరమీస మిడిగ్రుడ్లు...కలిగి. నైష. ౭. ౯౩.

కోరము. వి. (√ కోరు².) కొబ్బెర మున్నగునవి కోరుటకు ఉపయోగించుసాధనము. (వా)

కోరము. సం. వి. అ. పుం. ౧. అవయవాస్థిసంధివిశేషము.(వాచ) ౨. కోరకము, మొగ్గ. ౩. వృక్షాంకురము, చెట్టుమొలక. (కే.ని.)

కోరవాయి. వి. (కోర + వాయి) కోష్ఠమునందును శిరస్సునందును పుట్టువాతరోగము.
గీ...కోర,వాయి యనఁ గోష్ఠశీర్షస్థవాయు వొప్పు ...ఆం. భా. ౨. ౧౨౫.

కోరవాఱు. అ. క్రి. (కోర + పాఱు)-కోపముచే-ఎఱ్ఱవాఱు, ఎఱ్ఱనగు.
స్రగ్ధర. ఆసుద్యుమ్నాగ్రజన్ముండు... నేత్రాంతముల్ కోరవాఱన్, మీసంబుల్ దీటి పల్కెన్ మృగపరివృఢగంభీరనాదంబుతోడన్. పరాహ. ౩. ౨౦.

కోరవోవు. అ. క్రి. (కోర + పోవు) కొంకరలుపోవు.
ఉ...కే,దారజలంబు లర్థిమెయిఁ ద్రావి శరీరము కోరవోవఁగా, నాఱడి వొంద నేల...విక్ర. ౧. ౨౦౦.
గీ...ప్రత్యుద్గమాభివందనము లెలమి, నడపకుండిన మానినీ నన్నుఁ గన్న, నోరిమాటకుఁ దనకేమి గోరవోయె. భాగ. ౪. ౪౨.

కోరసిగ=కోరకొండె. వి. (√కోర)ఓరసిగ, ముఖపార్శ్వమున వేసెడుజుట్టుముడి.
(వేశ్యలు ఋశ్యశృంగుని గూర్చి యనుకొనుమాటలు) గీ. కోరసిగ వేయుచోటనే కొమ్ము పుట్టి,చెఱిచినది...రామా. ౨. ౧౧౦.
(దండనాయకవర్ణనము)సీ. చెవిచెంత కొరగ వేసినకోరసిగసందు తెల్లచెంగులబట్ట పెళ్లఁ గట్టి. నైజ. ౪. ౬౭.

కోరా. విణ. సంస్కరింపనిది, బాగుచేయనిది.(వస్త్రము, లోహము, మొ.)
మ. తలఁ గోరా ముడిగుడ్డయున్ దనరఁ బ్రాతకాలపుం దెప్పదున్. చెన్న. ౫. ౨౫౨.
జ: కోరాబంగారు.

కోరాడు=క్రోడాడు. స. క్రి.(కోరు² + ఆడు.)౧. (ఏనుఁగులు క్రీడార్థము దంతములతో గట్టు మన్నగువానిని) క్రుమ్ము.
క. జేగురుఁ గోరాడినమద,నాగంబులకీతి... కై. భా. ౭. ౧౬౭.
(కరులు) సీ. దిక్కూలములు మోచి రెక్కొండమని సుమీ యలదరుల్ దాము గోరాడుచుండు. సారంగ. ౧. ౭౨.
౨. (ఎద్దులు దున్నలు మొదలగునవి మదోత్సాహములచేతఁ గొమ్ములతో) కొట్టు.
సీ. ఈకొండ సెలయేఱు లీశ్వరువృషభంబు గోరాడుకూలముల్ గూడి యొప్పు. హరి. ఉ. ౬. ౮.
సీ. కొమ్ముల నుదకమ్ము గోరాడి వే చల్లి కలఁచి క్రీడింపనీ కాసరముల. పి. శకుం. ౩. ౪.
సీ. హోమకుండములపై కుక్షికి కొంకరకోరకొమ్ములఁ గోరాడుఁ గొంతతడవు. వరాహ. ౧౧. ౭౬.
౩. (పంది ముట్టెతో నేల మున్నగునవి) కెల్లగించు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. అవనీతలము మోర నలవోకఁ గోరాడుఁ ద్రోవ గట్టినఁ దప్ప ద్రోవ నుఱుకు... గీ ...అమ్మహాకోల మవనిగహ్వరము చొచ్చె. విక్ర. ౨. ౧౩౫. రామ. ౩౯౭.

౪. (ఎలుఁగులు, మొ నఖాదులతో)చీరు, చీల్చు.

వ...ఎలుంగులు గులుగులం బుట్టులు నిశితనిజనఖరకులిశకోటులం గోరాడ...మనుచ. ౪. ౩౭.

౫. (దుమ్ము లోనగువానిని) రేఁగఁజేయు.

గీ. ప్రాభవంబున దోర్దండబలము మెఱసి, గ్రొచ్చి కోరాడి త్రవ్వి రి కుతల మెల్ల. భాగ. ౯. ౨౦౫.

ఉ ... క్రేళ్లుదాఁటెడుమబాళులతోఁ దెలిదమ్మిధూళి గో,రాడిరి...లతాంగులు రాగరసైకమగ్నలై. రామా. ౧. ౨౦౬. ఆం. భా. ౩. ౧౩౨.

౬. పాడుచేయు.

(ద్వివిదుఁ డనువానరుఁడు) సీ. సరిదుపవనసరోవరములఁ గోరాడి మందలఁ గొందల మందఁ జేసి. భాగ. ౧౦. ఉ ౫౪౧.

కోరాబంగారు. వి. (√కోరా) అపరిశుద్ధమైన బంగారము, ఇతరలోహములతో కలసి వన్నె తగ్గిన బంగారము. (బ్రౌ, శ. ర.)

కోరింద. వి. లక్కగలిగెడియొకానొకతీఁగ.(శ.ర.)

సీ. ఇడిసినయిఱుపులయెడలఁ బొట్రేనుత్తరేనుగ సిండకోరిందపొదల. ఆము. ౬. ౧౩.

సీ. ఎడ నెడఁ బికిలిపూ లిడినసంకులపేర్లు కోరిందపూసలఁ గూడఁ దాల్చి. యయా. ౧. ౩౦.

కోరిక=కోరికి, కోరికె. వి. (√కోరు^{1}. త. కోరిక్కై. క. కోఱికె.) ౧. కోరుట; ఇచ్ఛ, వాంఛ, కామము.

క. కోరికయు నొల్లమియు లే,కేరూపున భూతములకు నెగ్గగు తెఱఁగుం, జేరక యకామవృత్తిఁ ద,పోరతి నున్నతఁడు బ్రహ్మముం బ్రాపించున్. భార. శాం. ౬. ౨౯౪.

క. ఈకథ యెవ్వరు చదివినఁ,గై కొన్నను విన్నఁ గోరికను వ్రాసిన వా,రేకాలము శంభునికృప, నాకల్పము గందు రైహికాముష్మికముల్. భల్లా. ౫. (శ. ర)

క...మీర లిచ్చట నునికిన్,సారెకుఁ గొల్వఁగ వత్తును,గోరికతోఁ గంసహర ముకుంద మురారీ. పారి. ౧. ౫౧.

౨. అభీష్టార్థము, వాంఛితార్థము; వరము.

ఉ. ఎక్కుడుభక్తితోఁ గొలువ నిచ్చెదఁ గోరినవారికోరికల్. దశా. ౧. ౨౪౫.

క...నీకు నెయ్యది, కోరిక యేతెంచినాఁడ గురుదక్షిణ యీ, భూరమణ వేఁడుము...ఆము.౩. ౫౪.

గీ. నలువ కోరిక లొసఁగెడినాఁడు...అచ్చ.రా. యు. ౯.

కోరికి(ర్కి)=కోరిక. వి. (√కోరు^{1}) ౧. వాంఛ, ఇచ్ఛ, అభిలాషము.

క. నీకోరికి యప్రతిహత,మేకార్యము గోరి వచ్చి తెఱిఁగింపుము...భార. ద్రో. ౨. ౧౬౧.

చ...ఇత్తెఱంగుగో,ర్కికిఁ గత మేమి పాండవుల గెల్చి ధరన్ సగ మీఁ దలంచితే. భార. ద్రో. ౧. ౧౦౯.

౨. వాంఛితార్థము, అభీష్టార్థము.

క. నాకోర్కి పిదపఁ జెప్పెద,లోకనుతా యొకటి యడుగ లోలత్వము చి,త్తాకలిత మయ్యె ... భార. శాం. ౬. ౫౯౬.

క. కొలిచినబంటులకోర్కులు, పాలు పానరఁగఁ బిదుకువేలుపున్నొదవునకున్. నీలా. ౧.౨౧. హరి. ఉ. ౨. ౧౫౬.

౩. చిత్తము, మనస్సు, ఇచ్ఛ.

ద్వి. ఇదె నాదుముఖభంగ మీక్షింపు నాము, కొదవ నీకొదవఁ గాఁ గోర్కి భావింపు,మనిన నచ్చెరు వంది యాత్మ భావించి, దనుజాధినాథుఁ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

డాదానవి కనియె. రం. రా. ఆర. ౧౭౯ పా. ౪ పం.

కోర్కులపంట=వాంఛితముల నిచ్చునది.

ఉ. ...ముం, గొంగుపసిండి భక్తులకుఁ గోర్కులపంట జగంబులందు మా, మంగళశైలవల్లభుసమం బగుదైవము లేదు చూడఁగన్. అని. ౧.౪౨.

కోరికిపడు=అపేక్షపడు, తమకించు.

మ. విని వీక్షించినదాఁక ముచ్చటపడున్ వీక్షించి గాఢోపగూ, హనలాభం బగుదాఁకఁ గోరికిపడున్...మల్లభూ. శృం. ౨౨.

కోరికె=కోరిక.

(ఇచ్ఛ, వాంఛ)

క. కేదారశ్రీగురువర, పాదాంభోజాతమునకుఁ బ్రణుతి యొనర్తున్, మేదిని మామకమానస, కేదారములందుఁ గోరికెలు ఫలియింపన్. తప తీ. ౧. ౬.

కోరితము. సం. విణ. (అ.ఆ.అ.) కోరకితము, మొగ్గతొడిగినది.

కోరు[1]. స. క్రి. (క. త. మ. తు. కోరు.) ౧. వాంఛించు, కామించు; వరించు.

క. కోరినవంటకములు నా, నేరిమిఁ దగ నెఱపి కొలుతు నిశ్చలభక్తిన్. భార. విరా. ౧. ౨౧౯.

ఉ. ...పరదారధనాదులఁ గోర నేని...మను చ. ౨. ౬౭.

ఉ. ఔర యి దేటియోజన మృగాయతలోచన నన్నుఁ గోరునో, కోరదొ...దశా. ౨. ౩౧౩.

౨. ప్రతీక్షించు, నిరీక్షించు, ఎదురుచూచు.

గీ. ...కొంత ధైర్య, శాలినై యుంటిఁ దన్నిదర్శనముఁ గోరి. దశా. ౧. ౧౬౫.

జ: కోరిక, కోరికి, కోరికె.

కోరు[2]. స. క్రి. చీరు; గీఱు.

సీ. తోరంపుఁగొమ్ములఁ గోరి చెండాడుచోఁ గడిఁదిచిచ్చునఁ ద్రోచి కాల్చుచోట. నృసిం. ౪. ౧౨౧.

(వ్యవ) కొబ్బెరకాయలు కోరి కూరవండుదురు.

వి. కామదండము, మగగుఱి.

గీ. గురునిసతి దాదియు ననంగఁ బరఁగువారిఁ, గవయుకష్టుండు గురుతల్పగామి వాఁడు, ఉత్తమబ్రాహ్మణుఁడు గాక యుండె నేని, చంప కాతనికోరును ద్రెంప వలయు. విజ్ఞా. ప్రా. ౧౦౭. (ఇట 'కోలను' అనియు చదువవచ్చును.)

శ్లో. ఆచార్యపత్నీం స్వసుతాం గచ్ఛంస్తు గురుతల్పగః, లింగం ఛిత్త్వా వధస్తస్య...యాజ్ఞ. ప్రా. ౨౩౩.

౨. గీచినకొబ్బెర మున్నగుపదార్థము.

(వ్యవ.) కొబ్బెరకోరుపూరణముపెట్టి బూరెలు వండినారు.

౩. (క. కోలు)-పంట మున్నగువానియందలి-భాగము, పాలు, వంతు.

క. కో రనఁ బా లన నంశం, బు...ఆం. శే. ౪౫.

ఉ. వైరులఁ జంపి భూప్రజకు వర్ధనముం గలిగించి పాడిమైఁ, గోరరి గొంచు సద్వ్యయము గోరి యొనర్చుట రాజధర్మవి, స్తారముగా బలారికి వచస్పతి చెప్పుట యప్రసిద్ధమే. భార. భీష్మ. ౩. ౩౦౯.

క. దున నియ్యకొన్నకృషికుఁడు, దునకయ యన్నని యొకని దున్నింపఁ దగున్, దునక దున నీయ కాఁగినఁ, గొనఁగా నగుఁ జేనియరియఁ గోరు నతనిచేన్. విజ్ఞా. వ్యవ. ౧౫౧.

సంగోరు=సగముపాలు.

మేటికోరు=పెద్దభాగము. (రైతునకు వెళ్లుభాగము. బ్రౌ.)

౪. (సం. కారః.) రాజాదుల కిచ్చుధనేతరవస్తురూప మైనకప్పము.

చ. అరులకుఁ గోరువెట్టితిఁ గదా నినుఁ దమ్ముఁడ వైరిఁ జంపి యె, వ్వరివలమూఁపుమీఁద విఱు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నైతు నయోధ్యకు నెట్లు పోవుదుర్, మఱలి సుమిత్ర న న్నడిగినం దలపంచుట యుత్తరం బె... రామా. ౬. ౩౬.

జ: కోరము, కోరాడు.

కోరురాజనాలు. వి. బ. ధాన్యవిశేషము. (బ్రౌ)

సీ....జిలకఱరాజనా ల్చింతపువ్వులు గోరురాజ నా ల్బుడదపోల్ రాజనాలు. హంస. ౪.౧౨౬.

కోర్ణగండు=కొర్నవగండు. వి. క్రూరమృగవిశేషము, దుమ్ములగొండి.

మ.... కోర్ణగండ్లు గుఱుపోతు లొక్కండగొట్టె ల్కారంగులు నెందెందుఁ గనుంగొనంగ వని లోఁ గోటానఁగోటుల్ నృపా. ఇందు. ౨. ౫౧.

కోఱ. వి. (సం. ఖురః. త. కోరప్పల్.) ౧. పల్లు, దంష్ట్ర.

చ. తమలము కెంపున న్మెఱుఁగు దాఁకినచెందిర కావికోఱలున్...ఒప్పమిండజంగము చను దెంచె... హర. ౧. ౧౫.

సీ. మెఱుఁగుఁగోఱలు డుల్ల మృత్యుదేవతనోరు దట్టించి యఱకాలఁ దన్నినాఁడు. భీమ. ౧. ౧౧౦.

(కాలనేమి) ఉ. కోఱలు దీటుచున్ నయనకోణ ములన్ దహనస్ఫులింగముల్, కాఱఁగ... హరి. పూ. ౪. ౧౪౪.

గీ...వాసుకికోఱలు వెఱుక...భార. విరా. ౪. ౨౧౩.

చ. బరవస మొప్ప గాలితడఁబాటు మెయిన్ గవి దూఱి యొక్కఁడు, ఱుక్కరము తమంబులో వెరఁజి కోఱలచేఁ గబళించి పొట్టపెం, జెర నుడు మంచుఁ దెచ్చి కని చేవ దొఱంగక ద్రుంచి వైచె...మనుచ. ౪. ౫౨.

కోఱలుతీసినపాము = కోఱలు తీసినపామువంటిది. (వా.)

కోఱకైదువ=దంష్ట్రాయుధము, పాము.

గీ. చలువ గలమట్టితొట్టిక్రిఁజట్టుమీఁద, నిలువ నందఱితోఁ గూడఁ బొలసు మెసవి, కోఱకైదువదు నెదారిగుఱుతుగట్టు, సామి సంతోసమున నున్నసమయమునను. ప్రబంధ. ౨౧౦. (కోఱకైదువదు నెదారి=సర్పరాజు, శేషుఁడు.)

జ: కోఱకొమ్ము, కోఱపల్లు.

కోఱకొమ్ము. వి. (కోఱ+కొమ్ము) సూదికొమ్ము, వాఁడిమొన గలకొమ్ము. (బ్రౌ)

సీ. మీఱినక్రొవ్వాఁడికోఱకొమ్ములఁ బుట్ట లాడ కాడకును గోరాడి యాడి. వి. పు. ౭.౩౦౪.

కోఱడము. వి. ౧. క్రోధము, కోపము.

చ. వడిగొని కాలకేయభటవర్గము ద్రోచినఁ దాను సేనలుం, గడఁగి నిశాచరేశ్వరుఁడు గ్రందుగఁ దాఁకి రణంబునందడిం, దొడిఁబడ ద్రెస్సెఁ దీవ్రతరదోరశనిం దను నీడఁబోక కో,ఱడము న బిట్టు గిట్టినమఱంది నెఱుంగక దుర్మదాంధుఁడై. నిర్వ. ౫. ౭౭. (చూ. ౭౮.)

౨. క్రౌర్యము.

గీ. బాలకునిఁ జంపఁ దలఁచుట పాప మనక, కోఱడంబున నొండొరు మీఱఁ బాఱి, వేఱు వేఱ యుపాయముల్ వెదకి వెదకి, కలయఁ బల్కుకిరాతులఁ గాంచి యచట. దశకు. ౨. ౭౧.

౩. ప్రతికూలవచనము.

చ. ధనదునియొద్ద కేఁగి యుచితంబుగఁ బల్కి పురంబుఁ బాసి పొమ్మని మును చెప్ప కోఱడము లాడిన మద్భుజశక్తి యంబుజా, సనవరశక్తి మూలబలశక్తి యెఱుంగఁగఁ జాటి చెప్పి రమ్మని చతురాతిభాషణుఁ బ్రహస్తునిఁ బుచ్చె సురారి లంకకున్. నిర్వ. ౩. ౯౯.

ఉ. జీజీకకల్లు ద్రావి మదసింధురగామిను లన్ని కేరియల్వాఱుచు గాఁడుగీతములు పాడుచుఁ బొల్పుగఁ గ్రాలి యాడుచున్, గోఱడమాడు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చం బతులకు న్వశవర్తులు గాక మేరకున్, మీఱుచు వన్యకాంతలు రమింతురు తద్విపినాంతరంబునన్. కు. సం. ౬. ౮౦౨. (ప్రాఁత ప్రతిపాఠము.)

కోఱపల్లు. వి. జా. (√కోఱ) మృగదంష్ట్రవలె వాఁడిమొన గలిగి పలువరుసలో ప్రక్క నుండుపల్లు. (వ్యవ) పిల్లవానికి ముందఱిపండ్లు వచ్చినవి కాని కోఱపండ్లు రాలేదు.

సీ. దేవేంద్రమదభేది తెలిచాయ గలకోఱపంటి మొనల్ సానఁబట్టుకొమ్ము. కువల. ౨. ౧౦౨.

కోల. వి. (క. త. మ. కోల్.) ౧. చేతికఱ్ఱ; కఱ్ఱ; బెత్తము.

గీ. బాలుఁ డొక్కఁడు కొండొకకోల సేతఁ, బట్టుకొని...భార. ఆది. ౬. ౨౬౦.

చ. కలికిపిసాళినవ్వు లెసఁగన్ వటుధూర్తులు కొందఱొండొరుం, దలకొన నెచ్చరించి తమదండపుఁగోలల నున్నమాఱుగోఁ, చులు వెసఁ బుచ్చి వైచి...ప్రభా. ౧. ౧౦౨. (దండపుఁగోల=దండముగా నుపయోగించుకఱ్ఱ.)

గీ... హెగ్గడికత్తెలరిది, పైఁడికోలలు పూని వే పదఁ డటంచుఁ, బల్లకీముందఱను బరాబరులు సేయ. యయా. ౪. ౧౪౭.

౨. (చెఱకు) గడ. (చూ. చెఱకుఁగోల.)

౩. (గొడుగు మున్నగువాని) కాము, దండము.

చ. గొడుగుల గాలిఁ గూల్చి మఱి కోలలతో డనపాఱనాన్చెఁ జే, ద్వడ జడి మేఘుఁ డట్లకట పాంథులపైఁ దన కెంత వైరమో. ఆము. ౪. ౧౨౯.

౪. పుల్ల, పుడుక.

క. వాలికపూములుకులఁ ద, త్కాలంబునఁ దొంటి యంపగంట్లును రేఁగెన్, జాలఁగ నురిసినపుండులు, కోలలఁ గెలఁకు టని యాళికుంతల కయ్యెన్. పి. శకుం. ౩. ౧౮౦.

౫. బాణము.

క. విందునిసారథి నొకకో, లం దునిమిన వాహములు గలంగంబడి...భార. భీష్మ. ౩. ౩౩.

ఆ. కుండసీరు ముంప ఘుమసుమన్వని విని, కుంభినిన దబుద్ధిఁ గోలఁ దొడిగి, కడిమి నేయ...భా. రా. అయో. ౧౮౬.

౬. కఱ్ఱకు ట్లుకాల్చుట కుపయోగపడుశూలము, ఇనుపసలాక.

సీ. చట్టువం బొకచేతఁ బట్టి ఖడ్గము సంకఁ దగిలించి సురియతో బిగియ ద్రిండు, గట్టిననుఁజేలక ప్పెంతయును జెన్ను సేయంగ దాపలిచేతియందు, జెడిదంపుఁగోలలు బెడఁగొంద...భార. విరా. ౧. ౨౧౧.

౮. శిశ్నము, మగగుఱి.

గీ. గుదమునం దేనుమాఱులుఁ గోల నొక్క, మాఱు దాపలిచేఁ బదిమార్లు రెండు, చేతులను నేను మాఱులుఁ బ్రీతి మన్ను, చమికి శౌచంబు చేయుట చదువఁదనము. విజ్ఞా. ఆచా. ౩౯.

విణ. దీర్ఘవృత్తము. (వ్యతి. గుండ్రము.)

ఉదా: కోలమొగము, కోలనిమ్మ, మొ.

కోలమూఁపు=ఎత్తైనమూఁపు.

సీ. బూరకాసులు నీచవోయిన చేతులుఁ గోలమూఁపులు గుదిగొన్నతొడలు. ఉ. హరి. ౨. ౧౩౨.

నేలకుఁగోలకుఁ దెచ్చు=(కొందఱను నేలఁ బడవైచు కొందఱను బాణములతో కొట్టు) పలువిధముల క్షోభపెట్టు. (క్రిందుమీఁదుచేయు. శ. ర, బ్రౌ.)

క. నకులుఁడు సహదేవుండును, బ్రకటభుజాస్ఫురణమున నరాతిబలము నే, లకుఁగోలకుఁ దెత్తురనో, రికివచ్చినయట్టు లాడిరే యిబ్భంగిన్. భార. కర్ణ. ౩. ౭౭.

గీ. కోలుమసఁగి గురుండు పాంచాలసేన, నేలకును గోలకును దెచ్చె...భార. ద్రో. ౫. ౩౦౧.

కోలకుఁదెచ్చు=బాణమునకు గుఱిసేయు.

(శ్రీరామావతారమున) గీ. కడలిఁ గోలకుఁ దెచ్చి నగబ్బి వీవ. పారి. ౧. ౪౯.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పా: కోల చేనికొట్టు, త్రాఁడు చేనికట్టు. (బ్రౌ)

జ: కోలకాఁడు, కోలక్రోఁతులు, కోలగగ్గెర, కోలజున్న, కోలజెముడు, కోలదబ్బ, కోలదివియ, కోలదివ్వె, కోలనిమ్మ, కోలపాల, కోలపొన్న, కోలమెఱుఁగు, కోలలవారు, కోలవస, కోలాకుపొన్న, కోలాట, కోలాటపుఁగమ్మ, కోలెమ్ము.

కోల. సం. వి. ఆ. స్త్రీ. ౧. చవ్య మనుగంధద్రవ్యము కీ. ౨. పిప్పలి కీ.

కోలంబకము. సం. వి. అ. పుం. వీణాశరీరము, వీణయొక్క సర్వాంగము.

కోలకందము. సం. వి. అ. పుం. కృమిఘ్నము, ఒకజాలిదుంప కీ. (రా. ని.)

కోలకము. సం. వి. అ. న. ౧. తక్కోలపుఁజెట్టు. ౨. మిరియము కీ. పుం. ౧. అంకోలము, ఊడుగు కీ. ౨. బహువారకము, విరిగి కీ.

కోలకాఁడు. విణ. (కోల+కాఁడు.) వేత్రధరుఁడు, చోపుదారుఁడు.

ద్వి. వెడనవ్వు గదుర భూవిభుని డాయుటయుఁ, గడురయంబునఁ గోలకాం డ్రదలింప, వడి ద్రేయవచ్చినవారి వారించి, పుడమీశుఁ డాతనిపోలిక దెలిసె. నవనాథ. ౪. ౧౩౧ పా.౧౩ పం.

సీ. అఖిలజీవుల నేర్చుయముఁడు నాముందఱఁ గోలకాఁడై యుండు వేళ యెఱిఁగి. సీతావి.౪. ౧౧౧.

కోలక్రోఁతులు. వి. బ. (కోల+క్రోఁతులు) బాలక్రీడావిశేషము, కోఁతికొమ్మంచి.

సీ. కోలక్రోఁతులు బిల్లగోళ్లు దూరనగోల లందలంబులు మఱి కుందికాళ్లు...గీ...ఆదిగా శైశవ క్రీడ లాడి రచట, రామకృష్ణులు గోపదారకులఁ గూడి. వి. పు. ౭. ౨౦౨.

కోలగగ్గెర. వి. (√ కోల) కాళ్లకు త్రాడు తగిలించి ఏద్దులను మూటకట్టుగా కట్టి పడవేయుట.

గీ. ఎద్ధులను గాళ్లు గట్టి క్రిం దేయు టొప్పుఁ, గోలగగ్గెర యనఁగ...ఆం. భా. ౩. ౩౨.

గీ. అసియుఁ బాత్రయుఁ దేఁ బంపి యాంత్రవల్లిఁ, గోలగగ్గెర ద్రోయఁ దత్కుజముతోడ, నొరగి రక్కసులతో దైన్యవిరహితముగ, ధర్మ మెఱిఁగించుసూక్తి నాతండు వలికె. ఆము. ౬. ౨౭. (శ. ర, బ్రౌ. పా-కోలగగ్గెరద్రోయన్=పసరమును కట్టి పడవేయునట్లు పడవేయఁగా)

కోలచ్చారి. వి. నాట్యవిశేషము.

ఉ. దేశివిధంబు రట్టణము దివ్యకలాసియుఁ గోలచారి... శ్రీరం. మా. ౪. ౧౬౨.

కోలజున్ను. వి. (√కోల.) ఒకరకముతేనె, ఔద్దాలకము. (శ. ర)

కోలజెముడు. వి. (కోల+జెముడు) ఒకవిధ మగు జెముడు, సింహుండభేదము కీ.

గీ. నేలతీఁటకసిందయుఁ గోలజెముడు ... మొదలు,గాఁ గలుగునట్టిచిఱుచెట్లఁ గాంచి యంత. హంస. ౪. ౧౦.

కోలదబ్బ. వి. (√ కోల.) ఒకజాతిదబ్బ కీ. (శ. ర.)

కోలదలము. సం. వి. అ. న. నఖ మనుగంధద్రవ్యము కీ.

కోలదివియ. వి. (√ కోల) కాఁగడా.

గీ. కోలదివియలవెలుఁగు దిక్కులకు నిగిడి, తొడరి పురవీథిఁ జీకటిఁ దొలఁగఁ దోల. దశకు. ౫. ౯౦.

కోలదివ్వె(వ్వియ)=కోలదివియ.

ద్వి...తలవరులు, కోలదివ్వెలవారిఁ గొంచు నవ్వీథిఁ, బదపదఁ డిదె దొంగపదపంక్తి చొప్ప, వదలకుం డని రాఁగ...ద్వి. హరిశ్చ. ఉ. ౨౩౧౯ పం.

కోలనిమ్మ. వి. (√ కోల) నిడుపుగా నుండుకాయలు గలఒకజాతినిమ్మ కీ. (శ. ర.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కోలపాల. వి. (√ కోల.) అర్కపుష్పిక ‡. (శ. ర.)

కోలపుచ్ఛము. సం. వి. అ.పుం-పందితోఁకవంటి తోఁక గలది-రాపులుఁగు.

కోలపొన్న=కోలాకుపొన్న. (కోల+పొన్న.)

సీ. కోలపొన్న యనంగఁ గొమరారుఁ బృశ్నిపర్ణి
యు...ఆం. భా. ౨. ౫౫.

కోలము. వి. (త.కోలమ్=ఆట.) నాట్యభేదము. (ప్రా.)

గీ. గగనరంగస్థలంబున మిగులఁ బ్రౌఢి, మనునఁ
గాళిక నిల్చి కోలము నటింపఁ, బొరి మొగం
బున రాలునిప్పకలనంగ, గుంపులై రాలె మ
హి నింద్రగోపతతులు. ఆము. ౪. ౯౭.

కోలము. సం. విణ. (అ. ఆ. అ.) ఖంజము,కుంటిది. వి. అ. పుం. ౧. పంది. ౨. తెప్ప. ౩.శనిగ్రహము. ౪. ఒడి. ౫. కౌఁగిలి. ౬. మూషికము, ఎలుక. న. ౧. అర్ధకర్ష మెత్తు. ౨. తక్కోలము ‡. ౩. రేఁగుఁబండు. ౪. త్రికటుకము. ౫. శుంఠి, సొంటి.

కోలమెఱుఁగు. వి. (కోల+మెఱుఁగు)నిలువుమెఱపు, ఐరావతి.

సీ. శివుదిక్కునందు వేకువఁ గోలమెఱుఁగులు మె
ఱసె...హరి. పూ. ౭. ౧౬౦.

వ. కోలమెఱుంగులతెఱంగున రంగు మీఱుబం
గారుజలపోఁత బెత్తంబులనటన ఘటిల్ల ...క
ళా. ౭. ౬౯.

కోలలవారు. వి. బ. (√ కోల) వేత్రధరులు, చోపుదారులు.

వ. సైనికులం బేరుకొని వాసి యెక్కించి పురికొ
లుపుకోలలవారియెలుంగులును...ఉ. హరి. ౩.
౨౭.

కోలవల్లి. సం. వి. ఈ. స్త్రీ. గజపిప్పలి ‡.

కోలవస. వి. (√ కోల) జటిల ‡. (శ. ర.)

కోలశింబి. సం. వి. ఈ. స్త్రీ. ఖట్వా, కంబళిచిక్కుడు ‡.

కోలాకుపొన్న. వి. (కోల+ఆకు+పొన్న) పృశ్నిపర్ణి, అంఘ్రిపర్ణిక ‡.

సీ...చిత్రమూలము నల్లతీఁగె కోలాకుపొన్న...
హంస. ౪. ౧౦.

కోలాట(ము). వి. (కోల+ఆట-త. కోలాట్టం.) హల్లీసకము, స్త్రీలు చేతికోలలతో తాళము వేయుచు పాడుచు మట్టుచు తిరిగి ఆడెడునొకవిధమగు ఆట.

సీ...కోలాట మనఁగ హల్లీసకం బలరుచుండు.
ఆం. భా. ౧. ౧౩౦.

గీ...నిద్దంపువేడ్కఁ,దవిలి కోలాట మాడుగంధర్వ
సతుల. చంద్రి. ౨. ౨౦.

వ...మోహనాంగులపొంకశృంగారంబులు నెఱ
పుచుఁ గోలాటంబాడ. ల. వి. ౫. ౭౪.

(ఈక్రింది ప్రయోగమున పురుషుల ఆటగా కూడ కనఁబడుచున్నది.)

సీ. కోలాటములు పిల్లఁగ్రోవులు గుమ్మడిక్రోవిహూఁ
తలు నూఁదుఁగ్రోవులు...గీ...ఆడుకొనుచుఁ,
జమువుపై సంధ్యపై నాస్థ చాల లేక, పొలఁతి
యాకీలి నేఁ బ్రొద్దుపుచ్చుచుండ. హంస. ౩.
౧౪౬.

కోలాటమునైచు=కోలాటమువేయు.

శా. గీర్వాణబాలామణుల్...పాడుచుం, గోలా
టంబులువైచి రాయతిశయుం గూర్తింగటా
క్షింపఁగన్. చంద్ర. ౨. ౧౩౯.

కోలాటపుఁగమ్మ. వి.(కోలాటము+కమ్మ)ఒకవిధమైననగ, కర్ణాభరణవిశేషము.

సీ.కడియాలుఁ బెక్కుజోకలముంగరములు ముం
గరయుఁ గోలాటంపుఁగమ్మజోడు. కళా. ౭.
౬౬. (ముంగరయును గోలాటకమ్మజోడు. పాఠాంతరము-శ.ర.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కోలారికము = కొలారికము. చూ. (త. కోలారిక్కమ్.)

కోలారికమంపు=ద్వంద్వయుద్ధమునకు రమ్మని (కటారిని) పంపు.

క. నూఱెలను నింద్రజుఁడు కో,లారికమంపిన నలందు లలితోల్లాసం, బారంగఁ గొదవపడెనా, యారీతియు మంచి దని ప్రియంబునఁ బలికెన్. కువల. ౫. ౫౫.

కోలాస. వి. (కోలు² + ఆస.) పేరాస, అత్యాశ.

ద్వి. కనుకనిఁ బ్రాణలింగప్రసాదంబుఁ, గొన నిత్తురే మీకుఁ గుటిలాత్ములార, కోలాస లేల పైఁ గొసరఁ గుంచంబు, గూలబడ్డట్లగు...బస. పు. ౬. ౫౬౯.

సీ...దర్శనములు కోలాసఁ గొనక...పి.శకుం. ౪. ౧౬౫.

కోలాసకత్తియ(త్తె). వి. (√ కోలాస) అత్యాశ గలయాఁడుది.

ద్వి. పుట్టినప్పుడ నేర్చుబుద్ధులపోక, కోలాసకత్తియ...ఆలంజెతల్లి. పండితా. పురా. ౧౨౨ పా.

కోలాహలము. సం. వి. అ. పుం. కలకలము, అలబలము, పెద్దరొద.

కోలి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. ౧. రేఁగు🌳. ౨. గంగరేఁగు🌳.

కోలు¹. వి. (√ కొను) ౧. అనుప్రయుక్తమైన కొనుధాతువునకు భావార్థకరూపము.

గీ. తమి నెమక్కోలుసేయు మాతల్లి చెలుల. కశా. ౬. ౬౨.

సీ. పొంగారుమైఁ దోఁచుశృంగారచేష్టలతమిఁ దెచ్చికోలుమాధ్వమున డాఁచి. మనుచ. ౩. ౯౬.

౨. కొల్ల.

క. మున్నును నేఁ గారణముగ, నన్నియిడుమలనుభవించి రనుజులు వీరిం,గన్నారఁ జూతుఁ గాని జ,గన్నుత భీష్మునకుఁ గోలుగా నీఁ జాలన్. భార. భీష్మ.౩. ౨౮౦.

జ: కోలుపడు, కోలుపుచ్చు, కోలుపోక, కోలుపోవు, కోల్పాటు.

కోలు². క్రి. విణ. (క. కోల్) మిక్కిలి. (చూ. కొలుమసఁగు.)

విణ. పెద్ద. (ఈయర్థమునఁ గొన్నిముద్రితప్రతులలో 'క్రోలు' అని గలదు.)

ఉదా: కోల్పులి, కోలుమొసలి, మొ.

జ: కోలాస, కోలాసకత్తియ, కోలుకాఁడు, కోలుకొను, కోలుకొలుపు, కోలుతల, కోలుపులి, కోలుమసఁగు, కోలుముందు, కోలుమొసలి.

కోలు³=కోలె². అవ్య. మొదలుకొని, ఉండి.

గీ. ఇప్పు డేఁడాదిగోల్ సామి యేఁగుదేమి, నేలయానినతెఱఁగున నోలి నెపుడుఁ,గడిమి నెడయాక తిరుగు మెకంబు లడవి. యయా. ౧. ౧౦౭.

కోలుకాఁడు. వి. (శ.ర. - √కోలు²? - క. కోలుగాఱ=బంటు. కోలకాఁడు?) ౧. సుంకరి క్రింది బంటు.

(సంతవర్ణనము) సీ. పెనుఁగోలుకాండ్రకు జనసమూహంబులగణుతి చూపెడునాయకప్రభుండు. హంస. ౨. ౪౮.

౨. కావలివాఁడు, కాపరి.

క. కనుఁగొనినమాత్ర నొండొరు, మనములు నొడఁబడిన వారి మఱియెక్కుడకుం, జనకుండ నడ్డుపెట్టఁగ, మనసిజుఁ డనుకోలుకాఁడు మాటికిఁ దఱిమెన్. విక్ర. ౮. ౨౫.

3. నియమించెడియధికారి.

క. పులి కోలుకాఁడు గావున, నలయక పరువెత్తేఁగి వాని ననుపఁగ నొకనాఁ, డొలసి యొక చెవులపోతుకుఁ, గలయఁగ నీవరుస యను

చు గ్రక్కునఁ జెప్పఁగ౯. నా. పంచ. ౧. ౨౮౬.

కోలుఁడు. సం. వి. అ. పుం. ఒకసంకీర్ణజాతివాఁడు.

కోలుకొ(ల్కొ)ను. అ. క్రి. (√ కోలు^{2}.) ౧. ఉత్సహించు.

ఉ. ...నీకటాక్షదృ, క్కోణముప్రాపున న్మరుఁడు గోల్కొని పంత మెలర్పఁగాఁ గొనె౯, బాణదశార్ధపాతమునఁ బావకుభూరిమనోభిమానము౯. నైష. ౮. ౩౧.

సీ. భద్రేభములు వీడుపడఁ దాఁకఁ గోల్కొని గుండెలు వగులంగఁ గ్రుమ్మి క్రుమ్మి. గీ. ...రణంబులో నేపు చూపె, భట్టి జగజెట్టి డీకొల్ప భద్రగజము. విక్ర. ౮. ౧౧౧.

౨. వర్ధిల్లు, వృద్ధి నొందు.

క. దీప మణఁగఁ జీకటియును, గోప ముడుగ శాంతిగుణముఁ గోల్కొనుక్రియ నా,టోపోద్భటమగు వేసవి,కైపు సడలఁ దోఁచెఁ గారుకాలము దళమై. పాండు. ౮. ౧౯.

చ. తనయుదరంబునం బొడమి తామ్రరుచిచ్ఛటలుల్లసిల్లఁ గో,ల్కొనుధరణీజసంతతికి...ఆము. ౫. ౧౧౬.

౩. (మూర్ఛాదిబాధలనుండి) తేలుకొను, స్వస్థత నొందు.

క. నరసూను నపుడు కర్ణజుఁ, డిరుమూఁడుశిలీముఖంబు లెద నించిన నొ,చ్చి రయంబునఁ గోల్కొని వా,నరదముఁ దునిమె౯ సకేతుహయసూతముగా౯. జై. భా. ౭. ౧౯.

క. దనుజేంద్రుఁడు గోల్కొ ననీ,కనిశముఁ బోఁద్రోలుచుండు సమరగణంబు౯. కు. సం. ౮. ౩౬౯.

గీ. కొంతమాత్రపుటీవి గా కింత లేసి, తలము తప్పి నయీవులు తగునె యియ్య,నిచ్చి మఱి కోలుకొన లేక యేపు దఱిఁగి, పోవఁ దెగడరె జనులు దుర్బుద్ధి యనుచు. హరిశ్చ. ౮. ౭౩.

కోలుకొలుపు. స. క్రి. (√ కోలుకొను) కోలుకొనఁజేయు.

(ఉత్సహింపఁజేయు, ప్రోత్సాహపఱుచు.)

సీ. రవిఁ దెత్తుమే నీకు రమణుఁడు గా నలకూబరుఁ దెత్తుమే కోలుకొలిపి. కు. సం. ౬. ౬౭౪.

కోలుకోలన్నలు. వి. బ. బాలికాక్రీడావిశేషము.

సీ. గుజ్జెనగూడులు కోలుకోలన్నలు గీరనగింజలు ...హంస. ౫. ౧౫౫.

కోలుత(ల్త)ల. వి. (కోలు^{2} + తల-త. కోలుదల్.) ఎదుట నిలిచి చేయుయుద్ధము; యుద్ధము; దెబ్బ.

వ. శకుని కడంగి యోధవరులతో మీరు కోల్తల సేయుం డేను బెడముట్టునఁ దాఁకి ధర్మనందనాదుల సమయించెద నంచు సముద్ధతిం గదిసె. భార. శల్య. ౧. ౩౩౭.

శ్లో. యుధ్యధ్వమగ్రతో యావత్ పృష్ఠతో హన్మి పాండవా౯. సం. భార. శల్య. ౨౨. ౨౬.

అ. ఆతఁడు పడిన నెండి యాసేనఁ గోల్తల, సేయ నొకఁడు లేమి సిద్ధము...భార. ఉద్యో. ౨. ౨౧౯.

శ్లో. భీమసేనే చ నిహతే కోన్యో యుధ్యేత భారత, పరేషాం తన్మమాచక్ష్వ యది వేత్థ పరంతప. సం. భార. ఉద్యో. ౫౫. ౬౧.

మ ...దనుజేంద్రుం డాత్మఁ జింతించి కో,ల్తలనేఁ జేసి జయింతు వైరి నని యాత్రాభేరి ప్రేయించిన౯. రామా. ౭. ౬౦.

క. భూరిబలఘోర మగునా,భూరమణునికోలుతలకుఁ బోవక భీష్మ,స్ఫారబలము ద్రోణునిదో,స్సారంబును నచ్చి నీదుసైన్యము పెనఁగె౯. భార. భీష్మ. ౨. ౧౦౯.

చ. గురుఁ డనుతీవ్రమారుతముకోల్తలకోర్వక ధర్మపుత్రబం, ధురబలవారిదోత్కరము దూలుడు...భార. ద్రో. ౧. ౨౬౯.

క. ఆకఠినపుఁ గోల్తలకుం, గాక కలంగఁబడి నాల్గు గడలకు విచ్చెం, జీకాఁకుపడుచు నంగమ, హీకాంతునిసేన లెల్ల నెంతయు భీతి౯. కళా. ౭. ౬౦.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కోలుత(ల్త)లసేయు = ౧. యుద్ధసన్నాహము చేయు; (యుద్ధమునకు) సన్నాహము చేయు.

గీ. మోహరించెను దండెత్తె మొనసె దాడి, చేసెఁ బోటాగ్గఁ గోల్తలచేసె ... అనఁగఁ జేళ్లొనరుచుండు, నాహవోద్యోగ మొనరించె ననుటకు...ఆం. శే. ౧౩.

వ. సుశర్మతమ్ముండు సంగతంబుగాఁ గోల్తలసేసి రథసమూహంబుతో విరాటవ్యూహంబు నెదురుకొని...భార. విరా. ౩. ౧౭౨.

మ. అనికిం గోల్తలసేయ వార్నడచుచో ... అచ్చ. రా. యు. ౨౩౯.

౨. యుద్ధము చేయుటకు ప్రోత్సహించు.

గీ. ఉన్నచోటన కదలక యున్నద్రోణ, భీష్ములును గోలుతలసేయఁ బెఱిగి సేన, చంద్రుఁ డుదయింపఁ బెరిఁగిననశరధియట్లు, తోడుతోడుతఁ బొంగారి చూడ నొప్పె. భార. భీష్మ. ౨. ౧౧౯.

౩. (సేనలను) నడపు.

క. సమరథుఁడు బిరుదు లక్ష్మణ, కుమారకుం డేచి మొనలఁ గోల్తలసేయున్, మిను నెల్ల మిగులుభుజగ,ర్వము మదముం గలఁడు కొనఁ డరాతుల నధిపా. భార. ఉద్యో. ౪. ౨౨౪.

శ్లో. లక్ష్మణస్తవ పుత్రశ్చ తథా దుశ్శాసనస్య చ. యుద్ధానాం చ విశేషజ్ఞౌ ప్రణేతారౌ చ సర్వశః. సం. భార. ఉద్యో. ౧౬౬. ౧౪, ౧౫.

కోలుప(ల్ప)డు. అ. క్రి. (కోలు^{1} + పడు) ౧. క్షీణించు, తగ్గు.

క. అలకాఁపువగలచిలుకల, కొలికికిఁ దమి యింత యైనఁ గోల్పడక మదం, బలరారి యుండ ...హంస. ౪. ౧౫౫.

౨. హింసింపఁబడు.

క. ద్రోణాచార్యునియుగ్రపు, బాణంబుల కోర్చి యతఁడు పశునంతకు న,క్షీణధృతి నసమసమర, క్షోణి నిలిచి కర్ణుచేతఁ గోల్పడియెఁ గదే. భార. కర్ణ. ౩. ౨౪. (శ.ర.పా.)

మ. అడవిం గోల్పడు ప్రాణి యెయ్యదియు లే కాటోప మేపారన, చ్చెడుగం డుగ్రతఁ దద్వ్రజంబు దెసకున్ శీఘ్రంబ యేతెంచె ... హరి. పూ. ౮. ౧౦౪.

౩. అపహృత మగు.

క. హరిభార్యలు బోయలచేఁ, బరిభవమునఁ బొంది కోలుపడి రని మదిలోఁ, బరితాప మొందకుము భూ,సురశాపము మున్న గలదు నూవారలకున్. వి. పు. ౮. ౨౭౩.

స. క్రి. = కోలుపోవు.

(పోఁగొట్టుకొను.)

చ. ...నిన్ననుం, బుడమిని దమ్ముఁ గోల్పడిరి పార్థిభవత్పతు లైనపాండవుల్. భార. సభా. ౨. ౧౪.

చ. ...కోల్పడి తీవును నీదుశీలమున్. భార. శాం. ౩. ౧౪౫.

క. బలవంతుఁడు పై నెత్తిన, బలహీనుఁడు ధనము గోలుపడినయతఁడు మ్రు,చ్చిల వేచువాఁడు గామా,కులచిత్తుఁడు నిద్ర లేక కుందుదు రధిపా. భార. ఉద్యో. ౨. ౨౧.

ఆ. ఆలికొఱకు ననుజుఁ గోలుపడితి. భా. రా. యు. ౫౭౪. భార. భీష్మ. ౧. ౮౦.

కోలుపుచ్చు. స. క్రి. (√కోలుపోవు.) కోలుపోవఁజేయు.

(పోఁగొట్టు; చంపు.)

చ. అనవుడుఁ గీచకుండు హృదయంబునఁ బొంగి లతాంగితోడ ని,ట్లను ధృతి గోలుపుచ్చెఁ గుసుమాయుధుఁ డేటివిచార మిట్టు వేఁ,ప నగునె...భార. విరా. ౨. ౨౬౩.

ఉ. ఏమటి రక్షసాలనిమృగేంద్రుని నక్కయుఁ గోలుపుచ్చు సం,గ్రామములోనఁ గన్గలిగి కానక తక్కిన నాశిఖండిచే, నీమనుజేంద్రుఁ గో

ల్పడమె...భార. భీష్మ. ౧. ౮౦.

చ...పూ,రుఁ గురుని రంతి రాఘువు మరుత్తునిఁ
గాలము కోలుపుచ్చదే. ఆము. ౨. ౮౦.

కోలుపు(ల్పు)లి. వి. (కోలు² + పులి) పెద్దపులి, వ్యాఘ్రము.

చ. అదియును గాక కోలుపులినైనను గారెనుపో
తునైన ను,న్మదకరినైన ను గ్రమృగనాథునినై
నను గిట్టి ముట్టి...పట్టుదు ... భార. విరా.
౧. ౮౩.

క... గొజెయలపిండునకుఁ గవియుకోల్పులిక్రి
య...భార. భీష్మ. ౧. ౨౯౬.

కోలుపోక. వి. (√కోలుపోవు) పోఁగొట్టుకొనుట.

సీ...అధిక,గుణుని సౌభద్రునిఁ గులభూషణంబుఁ
బాంచాలితనూజపంచకముఁ గోలు. గీ.పోకఁ
జేసియు గెల్పు గెల్పుగ మదీయ,బుద్ధి గైకొన
దయ్యె...భార. శాం. ౧. ౬.

సీ. భూసురదేవార్థములు పుచ్చికొనుట యర్థము
గోలుపోక బాంధవులచావు...గీ...వీన నొ
కటఁ, గార్శ్యపాండురత్వంబులు గలుగు నన
ఘ. భార. అను. ౪. ౩౮౬.

కోలుపో(ల్పో)వు=కోలుపడు. స. క్రి. (కోలు¹ + పోవు) పోఁగొట్టుకొను.

గీ... తొల్లిటిరాజవరులు, కాలవశమున నాయు
వుల్ గోలుపోయి...భాగ. ౧౨. ౧౭.

గీ...జంభారియెదురఁ, గాంతిసంపద గోల్పోయి
కలియుగంబు, సాధ్వసాతిరేకంబున జలదరిం
చె. నైష. ౭. ౯౫.

సీ. తాతలచేఁ బాలితం బైనమత్పురం బిటు కోలు
పోదునే హీనవృత్తి. మార్క. ౬. ౧౧.

అ. క్రి. చెడు.

గీ. ఇట్టు లగుట యెఱిఁగి యెల్లభంగుల రహ,స్యం
బు కోలుపోనియట్లు గాఁగ,నడరునీదుకోర్కి
కనురూప మెట్టిది,యట్టిభోగభంగి ననుభవిం
పు. భార. విరా. ౨. ౨౬౨. (రహస్యము కో
లుపోనియట్లు:-రహస్యము బయల్పడకుండున
ట్లు.)

చ. కినియుట మాను మేలె మునికిన్ గుపితత్వము
శాంతవృత్తి నా,యనునయ మాదరింపు విను
మల్పతపంబులచేతఁ గోలుపో,దునె మఱి య
ట్లు గాక యతిదుష్కర మైనతపంబు సంచి
తం, బనఁ దగు బ్రహ్మచర్యమును నాఁడిపోనె
కటా శపించినన్. భార. అశ్వ. ౩. ౩౫.

శ్లో. న చ మాం తపసాల్పేన శక్తోభిభవితుం ప్ర
మాన్. సం. భార. అశ్వ. ౫౩. ౨౪.

౨. మోసపోవు.

సీ. కోలుపోయె ననంగ బేలుపోయె ననంగ మో
సపోయె ననుట పోలుచు...ఆం. భా.౩.౯౭.

కోలుమ(ల్మ)సఁగు. అ. క్రి. (కోలు² + మసఁగు) కసిమసఁగు, మిక్కిలి విజృంభించు; అతిశయించు.

చ. కుపితయుగాంతరుద్రుగతిఁ గోలుమసంగినవాఁ
డు భీష్ముఁ డే,చి పటుభుజాబలంబు విలసిల్లఁ
గ మార్కొ నకున్కి యొప్పునే. భార.భీష్మ.
౨. ౧౩౮.

చ...అదినూ,కరములుపోలెఁ గోల్మసఁగి కైపునఁ
గొన్ని మదాంధగంధసిం,ధురములు..కు. సం.
౧౧. ౭౨౩.

సీ. కోలుమసంగెడుకోర్కుల వెనువెంటఁ బాలు
చు నునికికి నూఱటయును. ఆ. లేమిఁ దాల్మి
గొనఁగ లేక యలంపురి...భార. విరా. ౨.
౩౧౫.

స. క్రి. చంపు, కసిమసఁగు.

సీ. తండ్రి యధ్వరవిఘాతను బారిసమరినఁ గొడు
కు శంఖనఖాఖ్యుఁ గోలుమసఁగె. కకు. ౨.
౧౧౮.

కోలుముందు. వి.(కోలు² + ముందు) మిక్కిలిముందు, మున్ముందు.

గీ. లలితలావణ్యతారుణ్యలక్షణముల, నవరలక్ష్మి
యటంచు నయ్యబలమీఁద, నలిననాభుండు

. కనువేసినాఁడు గానఁ,గోలుముందుగ నీవ చేకొనఁగ వలయు. వరాహ. ౧౧. ౫౨.

కోలుమొ(ల్మొ)సడి, కోలుమొ(ల్మొ)సలి. వి. (కోలు+మొసడి) పెద్ద మొసలి.

తరలము...వీన నెన్నఁడు నాడనో,డుదురు సన్నులిందుఁ గోల్మొసడుల్ గొను న్వడిఁ జొచ్చుడున్. భార. ఆది. ౭. ౧౪౭.

సీ. మునుఁగుచోఁ నడుమఁ గోల్మొసలి మ్రింగె... కళా. ౪. ౧౪౨.

కోలె¹, వి. కొయ్యకాలు, వెన్నుకోసినకాఁడ. (శ. ర, బ్రా.)

కోలె² = కొలె. అవ్య. ద్రు. మొదలుకొని, ఉండి.

సీ. జనసుత దానివత్సంబు నిన్నటఁగోలె నుడుగక యఱచుచు నున్న యదియు. భార. ఆది. ౭. ౧౧౭.

సీ. గోగ్రహణంబునఁ గోలె....భార. ఉద్యో. ౩. ౯౨.

క. నినుఁ గనినప్పటఁ గోలె...భా. రా. అర. ౧. ౧౪౯.

గీ...పుట్టినకోలెను...భార. విరా. ౧. ౭౪.
(పుట్టినకోలెను=పుట్టినది మొదలుకొని.)

కోలెమ్ము, కోలెమ్ముక, కోలెముక. వి. (కోల + ఎమ్ము) కశేరుక, వెన్నెముక.

ఆ. నేలఁ బెట్టి వానికోలెమ్ము బల్లన, విఱిచి నడుము ద్రుంచి వీచి వైచె. భార. ఆది. ౬. ౨౧౫.

గీ. కఱకుటంఘ్రుల నిఱికించి గజ్జ గదలఁ, గఱికి నెఱినెఱిఁగోలెమ్ముకయును విఱుగ,విఱిచె వడిఁ గైజు నొక పెద్దవేసడంబు. మనుచ. ౪. ౯౭.

ఉ. కొన్నిటి నప్పళించుకొని కోలెముకల్ నుఱుమాడు నిట్టు ల,య్యన్నిటి నయ్యులూకము రయం బెసఁగ న్వధియించె భూవరా. భార. సౌ. ౧. ౧౭.

కోల్పా(లుపా)టు. వి. (√ కోలుపడు) కోలుపడుట.

(భంగము, చేటు.)

శా. కుంతీసూనుని చేతఁ గర్ణున కనిం గోల్పాటు వాటిల్లునే. భార. కర్ణ. ౩. ౨౭౫.

శ్లో. న చార్జునో జేష్యతి కర్ణమాహవే. సం.భార. కర్ణ. ౯౪. ౪౪.

(పోఁగొట్టుకొనుట.)

గీ. ధరణిరాజ్యముగోల్పాటుఁ దండ్రిచావు, నిష్టబంధువియోగంబు ... భా. రా. అర. ౧. ౨౧.

కోల్య. సం. వి. ఆ. స్త్రీ. పిప్పలి కీ.

కోళము. వి. (క. కోళ) బొండ, ద్రుపదము.

ద్వి. నూలిసంకెలఁ బాఱనూఁకి బంగారు, కోళంబులోఁ గాలు గ్రుచ్చిన ట్లయ్యెఁ,జిన్నసంసారంబు చీయని రోసి, పన్నుగాఁ బెట్టెఁ గాబాహ్యలంపటము. ప్రభులిం. ౩. ౭౩ పా. ౬ పం.

కోళిగి. వి. నతివిశేషము, నమస్కారభేదము.

వ...మాయాస్థలమందలిమధుసూదనునకుఁ గోళిగి ...ప్రబంధ. ౭౭౦.

కోళె. విశే. వెఱఁగుపడువాఁడు, విస్మితుఁడు.

సీ. కోళె నాఁగను వెఱఁగుపడువాఁ డనఁగను విస్మయాన్వితసంజ్ఞ వెలయుచుండు. ఆం. భా. ౩. ౯.

కోవ=క్రోవ. వి. ౧. (ముత్తెములు మున్నగువాని) సరము, హారము; పేట.

ఉ. క్రొత్తమెఱుంగుముత్తియపుఁ గోవయొ వాలుమెఱుంగుఁదీవయో...సుద. ౪. ౬౨.

సీ. అతిభోగభాగ్యంబు లనుముత్తియంబులసరులఁ గూర్చినకోవ శంభుసేవ. రాజశే. ౧. ౬౭.

౨. బిడ్డలకు గొంతుకయందుఁ గలిగెడురోగవిశేషము.

ద్వి. అఱిమియో కోవయో యంగిటిముల్లో. బస. పు. ౩. ౩౬౫ పం.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౩. కోమ, గోపురాకారముగా నుండుపుట్టచివర. (శ.ర.) ౪. వంశానుక్రమము.

ఉదా: ఆపిల్లకోవ మంచిది కాదు. (బ్రౌ.)

కోవలుపడవ్రాయు=పూసగ్రుచ్చినట్లు లిఖించు.

క. ఆవృషలీపతి యావజ్జీవంబుగ నంతనంతఁ జే
సిననానాంహోవిసరంబులు పటమునఁ, గో
వలుపడ వ్రాసి చిత్రగుప్తుఁడు దాఁచెన్.
పాండు. ౫. ౮౪.

కోవరము. విణ. గాఢము, అధికము.

క. ...వానిమాటలకు లో,లో వెడవెడ నగుచు
నింటిలోపలి కలయి,చ్ఛావతి పోయెం బో
యినఁ, గోవరపుం బ్రేమఁ గాఁపుఁగొడుకవ్వే
ళన్.

ఉ. కే లగలించి పట్టి రతికిం బిలువీఁకులు సేయ
...వేం. పంచ. ౪. ౪౯౮, ౪౯౭.

కోవి. వి. జాడు, క్షీణసస్యము.

సీ. కోవి యనఁగను గ్రోవి యనఁగ జాడనంగను
క్షీణసస్యంబు దగును. ఆం. భా. ౨.౨౩౮.

కోవిదారము. సం. వి.అ. పుం. ఎఱ్ఱకాంచనము †.

కోవిదుఁడు. సం.విణ. (అ.ఆ.అ) పండితుఁడు, విద్వాంసుఁడు.

కోవు. వి. ఆర్చుటయం దగుధ్వనికి అనుకరణము.

ఉ. కో వని యార్చినం దెసలఁ గుంజరముల్ చె
దరెన్...కాళ. ౨. ౩౫.

ఉ. ...కంతుఁడు గ్రుడ్డై, కో వని యార్చి లేఁ
జిగురుఁ గుంతముఁ గైకొని యడ్డగించునో. పి.
శకుం. ౩. ౩౪.

ఉ. కోవున నార్చి ... కకు. ౨. ౯౧.

కోవురము. వి.౧. ఉక్కళము, శత్రువుల రాకను దెలిసికొనుటకై ఉన్నతస్థలములందు ఉంచుకావలి. (శత్రువును పట్టుకొనుటకై పొంచెడిపొంచు. శ. ర, బ్రౌ.)

గీ. ఉదయగిరిమీఁదఁ గోపురంబుండి నిగుడు,నహి
తకవిరశ్మిచే బద్ధుఁడగుచుఁ దోడి,బలగ మైన
ట్టిచుక్కలవలస త్రోవఁ, జూప నేతెంచె నన
వేగుఁజుక్క వొడిచె. మనుచ. ౩. ౫౪.

౨. చెట్లపై కెక్కి వైరులనుచూచుట.

సీ. కోవురం బనఁ జెట్లకొన కెక్కి వైరులఁ జూ
చుట యర్థమై తోఁచియుండు. ఆం. భా. ౩.
౨౯.

కోవెల^{1}=కోయిల^{1}. వి. గుడి, దేవాలయము.

మ. అలచట్టుం దలచుట్టుఁ గన్గలికిఁ జేయం జాలు
రా వేల్పుఁ గో,వెలచుట్టున్ సుమనోవతంస
సరణిన్ వేంచేయఁ గాఁ జేసి... బహు. ౫.
౬౦.

ఉ. కోవెలపాఱుపత్తెమునకుం బనిఁ బూనియు
నేను సాధుసం, సేవయు దీనపోషణముఁ జేసి
తిఁ గావున నీభవంబునన్, భూవర జాతిసం
స్మరణము న్వహించితి ... ఉ. రా. ౮.
౨౬.

క. దేవాలయాహ్వయంబులు, కోవెల యన దేవ
ళంబు గుడి నా వెలయున్.ఆం.సం.దేవ. ౨౬.

కోవెల^{2}=కోగెల, కోయిల^{2}. వి. పికము.

సీ. తులకించుమూఁడవతోలిపల్లురవళి కోవెలకూఁ
తలకు నొక్కవింత నెఱప. యయా. ౨. ౫౦.

సీ. కోవెల చిగురాకుఁ గొఱికిన నాధునియధరం
బుఁ గంటుసేయంగ నెంచు. దశా. ౩. ౧౮.

కోశకారము. సం. వి. అ. పుం. ౧. పట్టుకాయలోనిపురుగు, పట్టుపురుగు. ౨.ఒకజాతి చెఱకు†.

కోశకారుఁడు. సం.వి.అ.పుం. ౧.కత్తియొఱలు చేయువాఁడు. ౨. నిఘంటువు చేయువాఁడు.

కోశకృత్తు. సం. వి. త్. పుం. ౧= కోశకారుఁడు. ౨=కోశకారము.

కోశచంచువు. సం.వి.ఉ.పుం. సారసపక్షి, బెగ్గురుపిట్ట.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కోశపాలుఁడు. సం.వి.అ.పుం. కోశరక్షకుఁడు,బొక్కసముపై అధికారి. (వాచ)
(ఇట్లే:కోశపాలకుఁడు,కోశనాయకుఁడు, మొ.)

కోశఫల. సం.వి.ఆ.స్త్రీ.మహాకోశాతకి,పెద్దబీఱకి.

కోశఫలము. సం. వి. అ. న. కక్కోలక మనుగంధద్రవ్యము. (కల్ప.)

కోశము. సం.వి.అ.పుం.న.౧.పాత్రము;పానపాత్రము. ౨.మందస, పెట్టె.౩.కత్తియొఱ. ౪.కప్పు, ఆచ్ఛాదనము. ౫. శింబ,మినుములు మొదలగువాని పొట్టు. ౬. సమూహము,రాశి. ౭.ఉగ్రాణము, కొట్టు.౮.భాండాగారము,బొక్కసము ఉండు చోటు. ౯.బొక్కసము,ధనౌఘము.౧౦.వెండిబంగారములు. ౧౧. నిఘంటువు. ౧౨.పుస్తకము. ౧౩. మొగ్గ.౧౪. జాజికాయ. ౧౫. జాజికాయ మున్నగువానిపైబరడు. ౧౬.పట్టుకాయ.౧౭.ఆఁడుగుఱి. ౧౮. ముష్కము, వృషణము. ౧౯. గ్రుడ్డు. ౨౦. (వేదాంత)పంచకోశములలో నేదే నొకటి.(అన్నమయము,ప్రాణమయము, మనోమయము, విజ్ఞానమయము,ఆనందమయము - ఇవి పంచకోశములు) ౨౧. ఇల్లు. ౨౨. ఆశయము,తిత్తి. (శ్వాసకోశము, మొ.) ౨౩. దివ్యములలో నొకటి, స్నానము చేసి తడిబట్టలతో ఉగ్రదేవతలను పూజించి దేవతలను స్నానము చేయించినయుదకము త్రావుచు చేయుప్రమాణము. ౨౪. మామిడికాయ మున్నగువానిలో నుండు టెంక. న. మేఘము, మబ్బు. (కే.ని.)

కోశలికము. సం.వి.అ.న. కౌశలికము,లంచము.

కోశాగారము. సం.వి.అ.పుం.న. భాండాగారము, బొక్కసము.

కోశాతకి. సం.వి.ఈ.స్త్రీ.౧.ఆవడకి. ౨.పొట్లకి.౩. బీఱకి.

కోశాధ్యక్షుఁడు. సం.వి.అ.పుం. ౧. బొక్కసముపై అధికారి. ౨. కుబేరుఁడు.

కోశామ్రము. సం. వి. అ. పుం. కొండమామిడికి.

కోశి. సం.వి.ఈ.స్త్రీ. పాదుక, చెప్పు.

కోషము. సం=కోశము.

కోషి. సం=కోశి.

కోష్ఠపాలుడు. సం. వి. అ. పుం. ౧. ఉగ్రాణముపై అధికారి, కొట్టున కధికారి. ౨. కొట్టుకావలివాఁడు.

కోష్ఠము. సం.వి.అ.పుం. ౧. ఉదరమధ్యము,కడుపులోనిభాగము. ౨. గృహమధ్యము,ఇంటిలోపలిభాగము. ౩. సామగ్రు లుంచెడుకొట్టు. ౪.గాదె, పాణక, మొ.

కోష్ఠాగారము. సం. వి. అ. న. సామగ్రు లుంచు కొట్టు.

కోష్ఠాగారికుఁడు. సం. వి. అ. పుం. సామగ్రులకొట్టుపైఅధికారి.

కోష్ఠాగ్ని. సం. వి. ఇ. పుం. జఠరాగ్ని.

కోష్ణము. సం. విణ. (అ. ఆ. అ.) ఇంచుక వేఁడిగలది, నులివెచ్చనిది. వి. అ. న. ఇంచుక వేఁడి, నులివెచ్చన.

కోసము=కోసరము. అవ్య. ౧. కొఱకు, నిమిత్తము.

ఉ. భూసుతకోస మేఁగనుక బొంకితి నేనియుఁ
బెద్దకాలముం,జేసిననాతపంబు రహిఁ జెందక
నిష్ఫల మా...ఉ. రా. ౮. ౮౬.

సీ. పలరాజుకోసమై యలవసంతుఁడు గుంపుసేసి
నచిలుక తేజీ లనంగ. ఉ. రా. ౧. ౧౬౯.

ద్వి. కోరికతో దీనికోస మిందులకు, సారంగధ
రుఁడు రా సం దాయె నేఁడు. ద్వి. శ. సా.
౧. ౧౪ పా. ౨౨ పం.

౨. కారణముచేత.

క. పాదినప్పయు నేనును బన్నిదమాడినకోస

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మీతనిం దెచ్చితి నా, కొదవపని దీఱె ...
నైజ. 3. ౯౬.

కోసరము=కోసము. (క. కోసర.)
(నిమిత్తము, కొఱకు.)

సీ. కూటికోసరము నేఁ గొఱగాని జనులచేఁ బలు
గద్దరింపులు పడఁగవలసె. నరసింహశతకము. ౫౨.

సీ. ముక్తికోసరము నేమ్రొక్క వేఁడెదఁగాని దం
డిభాగ్యమునిమిత్తంబుగాదు. నరసింహశతకము. ౭.

కోసల. సం.వి.ఆ.స్త్రీ. అయోధ్యాపురము.

కోస(శ)లము. సం.వి.అ.పుం. ఒకానొక దేశము.

కోస(శ)లుఁడు. సం.వి.అ.పుం. ౧. కోసలదేశవాసి. ౨. కోసలదేశాధిపతి.

కోసు^{1}=క్రోసు. వి.(సం. క్రోశః. ప్రా.కోసో.) క్రోశము.

గీ. ఎట్టు పాసితి వాస్థలం బేనుకోసు,లు...భీమ.
౨. ౮౮.

కోసు^{2}. విణ. దీర్ఘము, పొడుగైనది.

ఉదా: కోసుముత్తెము. ఇల్లు కోసుగాఁ గట్టినారు. (బ్రా)

కోష్టు. వి. (సం. కుష్ఠమ్.) చెంగల్వకోష్టు,ఒకానొక మందుచెట్టు, పారిభాష్యము.

కోహళము. సం.వి.అ.పుం. ౧. కాహళ మనువాద్యము. ౨. ఒకజాతిమద్యము.

కోహళుఁడు. సం. వి. అ. పుం. నాట్యశాస్త్రప్రవర్తకుఁ డైనయొకముని.

కోహో. వి. పరిహాసము చేయుటయందగుధ్వని కనుకరణము.

వ. ... కేలు చఱచి కోహో యని గేలిసేయుగణి
కాకదంబంబులచప్పటులు...ఆము. ౪. 3౫.

కౌ

కౌంకణము. సం.వి.అ.పుం. కోంకణదేశము.

కౌంకణుఁడు. సం.వి.అ.పుం. ౧. కోంకణదేశాధిపతి, ౨. కోంకణదేశవాసి.

కౌంతి. సం.వి.ఈ.స్త్రీ-కుంతిదేశముననుండునది. రేణుక యనుగంధద్రవ్యము.

కౌంతికుఁడు. సం.వి.అ.పుం. ఈఁటెకాఁడు, కుంతమును ఆయుధముగా పట్టువాఁడు.

కౌంతేయుఁడు. సం.వి.అ.పుం. కుంతికొడుకు.

కౌంభకారి. సం.వి.ఇ.పుం. కుమ్మరవానికొడుకు.

కౌఁగిలి=కవుఁగిలి. వి. పౌ. ౧. భుజాంతరము, క్రోడము.

సీ. ఇటరమ్ము నన్నుఁ గౌఁగిటఁ జేర్చు కొడుక
... భార. శల్య. ౧. ౧౮.

మ. పొలఁతుల్ గౌఁగిట గ్రుచ్చియెత్తి తలఁబ్రా
లోఁపోయించునవ్వేళ...పారి.పీఠి.౪.

ఉ. కౌఁగిటి కాస చేసి నొడికాఱితనంబున ని
న్నుఁ దేల్చి రా,రాఁ గొఱగానివాఁడ నయి
...ఉ. హరి. ౧. ౬౪.

౨. ఆలింగనము.

ఉ. మోమటు ద్రిప్ప నేమి యొకము ద్దిడరాదె
లతాంగి ప్రేమమై, వేమఱుఁ గౌఁగి లియ్యఁ
గదవే బిగిచన్గవ లొమ్ముఁ గ్రుమ్ముచు౯. ఇందు.
౬. ౧3౫.

జ: కౌఁగిలించు, కౌఁగిలింత, కౌఁగిలింపు.

కౌఁగిలించు=కవుఁగిలించు. స. క్రి. (√కౌఁగిలి.)
౧. ఆలింగనము చేయు.

గీ. ఇష్టమానస మైనయాహేమఖగము, నలుని
మానస మానందజలధియందుఁ, గర్ణశష్కులి
కలశంబుఁ గౌఁగిలించి, యీఁదజేయుచు మృ
దుభాష నిట్టు లనియె. నైష. ౨. ౭.

సీ. తరళతాటంకరత్నప్రభారింఛోళి గండస్థలం

బులఁ గౌఁగిలింప. కాశీ. ౧.౩. (ఇట 'ఆవరించు' అని భావము.)

కౌఁగిలింత=కవుఁగిలింత. వి. (√కౌఁగిలించే) ఆలింగనము.

చ. హృదయము లెప్పుడుం గదియు కే తఱ చావె
డకౌఁగిలింతలన్. ఆము. ౨. ౬౨.

చ. ... వేమఱుఁ గౌఁగిలింత చేన్, గలయక యు
న్నఁ దాళఁ గలనా... చంద్రి. ౪. ౪.

కౌఁగిలింపు=కవుఁగిలింపు. వి. (√కౌఁగిలించే.) ఆలింగనము.

సీ. ... కరఁగింప నేరని కౌఁగిలింపు. చంద్రా. ౯.
౧౪౯.

కౌఁజు=కవుఁజు. వి. (సం. కపింజలః) కపింజలము, పక్షివిశేషము.

ఆ. కారుకోడి కౌఁజు కక్కెర పూరేడు... పిట్ట
లెల్ల గూండ్ల బిట్టు చెలఁగ. యయా. ౧. ౧౧౩.
హంస. ౩. ౧౨.

కౌఁగిలు=కవుఁగిలు.

కౌకృత్యము. సం. వి. అ. న. ౧. అకార్యము చేయుట. ౨. పశ్చాత్తాపపడుట. (మే. ని.)

కౌకౌ. వి. కాకధ్వని కనుకరణము.

శా. ప్రాతఃకాలము వాయసంబు పణి నాపత్యోక్త
శాస్త్రంబులోఁ, దాతజ్ఞానులు చెప్పుఁ డెవ్వ
యనుచందం బొప్పఁ గౌ కౌ యనం, జాతు
ర్యం బలరార నుత్తరము విస్పష్టంబుగాఁ గో
కిల,వ్రాతం బిచ్చెఁ దుహీ తుహీ యని గృహా
రామప్రదేశంబులన్. నైష. ౭. ౧౯.

కౌక్కుటము. సం. విణ. (అ. ఈ. అ.) కుక్కుటసంబంధమైనది.

కౌక్కుటికుఁడు. సం. వి. అ. పుం. ౧. (పురుగులు మొదలగువానిని త్రొక్కకుండుటకై) కుక్కుటమువలె క్రిందికిఁ జూచుచు నడచునట్టియతి. ౨. కపటము కలవాఁడు, వంచకుఁడు, దాంభికుఁడు.

కౌక్షము. సం. విణ. (అ. ఈ. అ.) కుక్షిసంబంధమైనది.

కౌక్షింభర్యము. సం. వి. అ. న. కుక్షింభరిత్వము, పొట్టపోసికొనుట.

కౌక్షేయకము. సం. వి. అ. పుం-కుక్షికి దగ్గఱగా ఉంచుకొనఁబడినది-ఖడ్గము, కత్తి.

కౌచే=కవుచే.

(చేఁపమీఁదిపొలుసు, శల్కము; జంతువులచర్మముపొట్టు.)

మ. దివిజద్వేషి సుదారనారిచరమూర్తిం ద్రుంచి
చాతుర్య మొప్ప వడిం జౌకపుఁదెల్లకౌచు
గమిదంభం బొంద మైఁ దాల్చి వే,దవిసుద్ధా
క్షురపంక్తి ... ఆము. ౪. ౧౮.

సీ. క్రొవ్విన పందులఁ గొన్నిటిఁ గమలిచి కత్తిజా
లను జివ్వి కౌచు గడిగి. ప్రబంధ. ౨౧౦.

(మాంసము.)

మ. ... కౌచు దొ,బ్బగుదుల్ చన్నులు హేమ
కుంభములె... మల్లభూ. వై. ౧౬.

శ్లో. స్తనౌ మాంసగ్రంథీ కనకకలశావిత్యుపమి
తౌ. సం. భర్తృ. వై. ౧౬.

(దుర్గంధము)

సీ. ఏరాజు వివిధపుష్పారాధనమున గంగాధరుతల
మీఁదికౌచు మానె. నరస. ౧. ౩౫.

కౌచుమేపరి=మాంసము తినువాఁడు.

సీ... పలలాశి కౌచుమేపరి యనఁదగు. ఆం. భా.
౩. ౬.

కౌటకికుఁడు. సం. వి. అ. పుం. మృగపక్ష్యాదులను చంపి మాంసమును విక్రయించి జీవించుకసాయివాఁడు.

కౌటతక్షుఁడు. సం. వి. అ. పుం. తనయింటనే యుండి పని చేయువడ్రంగి, స్వతంత్రుఁడైనవడ్రంగి. (వ్యతి. గ్రామతక్షుఁడు.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కౌటికుఁడు. సం.విణ. (అ.ఈ.అ.) ౧. వలతో తిరుగువాఁడు. ౨. కపటముతో వర్తించువాఁడు. వి. అ. పుం. మృగపక్ష్యాదులను చంపి విక్రయించి జీవించుకసాయివాఁడు.

కౌటిలికుఁడు. సం. వి. అ. పుం. ౧-కుటిలగతిచే మృగములఁ బట్టువాఁడు-వేఁటకాఁడు. ౨-కాలుతో నిప్పులను గ్రహించువాఁడు-కమ్మరి.

కౌటిల్యము. సం.వి.అ.న. ౧.వంకర. ౨.కపటము.

కౌటిల్యుఁడు. సం. వి. అ. పుం-కుటిలుఁడు-చాణక్యుఁడు.

కౌటుంబము. సం.విణ.(అ.ఈ.అ.) ౧. కుటుంబమునకు కావలయునది. (ద్రవ్యము, మొ.) ౨. కుటుంబసంబంధమైనది.

కౌటుంబికుఁడు. సం. విణ.(అ.ఈ.అ.) ౧.కుటుంబభరణము చేయువాఁడు. (ఇంటిపెద్ద, యజమానుఁడు.) ౨. కుటుంబములోనివాఁడు.

కౌటుఁడు. సం.విణ. (అ.ఈ.అ.)౧.సొంతయింటవసించునది; స్వతంత్రమైనది, స్వేచ్ఛగలది. ౨.ఇంటఁ బెరిఁగినది, పెంపుడైనది.౩.కపటముతో కూడినది. ౪. బోనులో నున్నది.

కౌడీలు=కవుడీలు. వి. బహు. నమస్కారము.

వ. ... భక్తలోచనమందలిభవఘ్నస్వామికిఁ గౌ
డీలు గోమంతపర్వతమందలిశౌరికి మోడ్పుఁ
గేలు... ప్రబంధ. ౧౧౦.

కౌడు=కవుడు.

(కపటము)
ఆం. భా. ౧. ౧౩౯.

కౌడువు=కవుడువు. వి. మాదిరి, కైవడి.

సీ. కైవడి కైవలి కయివడి కౌడువు మాదిరి పోలి
క మాడ్కి పురుడు, పోలిక యనఁగఁ బొ
ల్పొందు నుపమ పేరు...ఆం.భా. ౨. ౩౦౨.

కౌణపదంతుఁడు. సం.వి. అ.పుం. శాంతనవుఁడు, భీష్ముఁడు. (త్రి.ని.)

కౌణపుఁడు. సం.వి.అ. పుం-శవములను తినువాఁడు-రాక్షసుఁడు, రక్కసి. ౨-కోణమును పాలించువాఁడు-నైరృతుఁడు,మూలఱేఁడు.

కౌణ్యము. సం.వి.అ.న. చేతులు ఈచవోవుట.

కౌతుకము. సం.వి.అ.పుం. ౧. అనుభవింపనిద్రవ్యమును గూర్చినయాశ, తహతహ. ౨. పెండ్లియందు చేతఁ గట్టుకొనెడితోరము. ౩. ఉత్సవము, పండుగ. ౪. సంతోషము. ౫. వేడుక,వినోదము. ౬. వరుసగా వచ్చిన మేలు, కల్యాణపరంపర. ౭. ఇచ్ఛ, కోరిక.

కౌతుకాగారము. సం.వి.అ.న. క్రీడాగృహము.

కౌతుకి. సం. విణ. (న్. నీ. న్.) కౌతుకము గలవాఁడు.

కౌతుకితుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) కౌతుకము గలవాఁడు, తమి గలవాఁడు.

కౌతూహలము. సం=కుతూహలము.

కౌదాలికుఁడు. సం. వి. అ. పుం. ఒకసంకీర్ణజాతివాఁడు.(జాలరివానికి చాకలదానియందు పుట్టినవాఁడు-కల్ప.)

కౌద్దాలికుఁడు. సం. విణ. (అ. ఈ. అ) గుద్దలితో త్రవ్వుకొని జీవించువాఁడు.

ఉ...సత్కవుల్, హాలికులైన నేమి గహనాం
తరసీమలఁ గందమూలకౌ,ద్దాలికులైన నేమి
నిజదారసుతోదరపోషణార్థమై. భాగ.పీఠి.

కౌద్రవికము. సం. వి. అ. న. సౌవర్చలవణము.

కౌద్రవీణము. సం.వి.అ.న. ఆళ్లు పండుభూమి.

కౌను¹=కవును¹. (చూ.) వి. ౧. నడుము,మధ్యము.

ఉ...ఇందుబింబముఁగా,గి మ్మననీదు మోము కి
క్రేపులు మూఁపులు కౌను గానరా,దమ్మకచెల్లి
వానివికచాంబకముల్ శతపత్త్రచైత్రముల్.
మనుచ. ౩. ౬.

సీ. అన్నవకౌఁదీఁగయందంబు మది నిల్పు జఘన
చక్రంబుపైఁ జలుపు దృష్టి. భార. ఆది. ౩.
౩౭.

చ. అను వగుకౌనుఁదీఁగె లసియాడఁ బయోధర
ము ల్వణంకఁగా. భీమ. ౫. ౧౦౩.

౫. లస్తకము, ధనుర్మధ్యము, వింటినడుము.

చ. పిడికెఁడుకౌనుఁ గొప్పఁ గని ప్రేమఁ ద్రివ
క్ర సమాంగిఁ జేసి తేఁ, బిడికెఁడుకౌనుఁ గొ
ప్పఁ బయిపెచ్చుగుణంబును గంటి నంచు నే,
ర్పడఁగ నిజత్రివక్రతయుఁ బాపఁగ మ్రొ
క్కెడునాసుమాలిపై, జడిగొన నమ్ము లీను
హరిశార్ఙ్గధనుర్లత గాచుఁ గావుతన్. ఆము.
౧. ౭.

కౌను^{2}=కవును^{2}.

కౌపము. సం. విణ. (అ.ఈ.అ) కూపసంబంధమైనది. (జలము, మొ.)

కౌపీనము. సం. వి.అ.న. ౧. అకార్యము, పాపము. ౨. గుహ్యాంగము. ౩. గోఁచి.

కౌబేరము. సం. విణ. (అ. ఈ.అ.) కుబేరసంబంధమైనది. (దిక్కు, మొ.) వి. అ. న. ౧. చెంగల్వకోష్టు ౯. ౨. ఒకదినుసుపిండివంట.

కౌబేరి. సం. వి. ఈ. స్త్రీ. కుబేరుఁ డున్నదిక్కు, ఉత్తరదిక్కు.

కౌబ్జము. సం.విణ. (అ. ఈ.అ.) కుబ్జునకు సంబంధించినది.

కౌంభకార్య. సం. వి. ఆ. స్త్రీ. కుమ్మరవానికూఁతురు.

కౌమారకము, సం.వి.అ.న.వయోవస్థాభేదము, కౌమారము.

కౌమారము. సం. విణ. (అ.ఈ.అ.) ౧. కుమారునకు సంబంధించినది. ౨. కుమారస్వామికి సంబంధించినది. వి.అ.న. ౧. అయిదేండ్లవఱకు నుండు వయస్సు. (మూఁడవసంవత్సరము మొదలుఎనిమిదవసంవత్సరమువఱకు నుండు వయస్సు అని కొందఱు. పదునాఱు సంవత్సరములవఱకునుండు వయస్సు అని కొందఱు. ముప్పది సంవత్సరములవఱకు నుండువయస్సు అని మఱికొందఱు.)

కౌమారి. సం. వి. ఈ. స్త్రీ. ౧. బ్రహ్మచర్యమున నుండువానిని పెండ్లియాడిన స్త్రీ. ౨. సప్తమాతృకలలో ఒకతె.

కౌమారికేయుఁడు. సం. వి. అ.పుం. కానీనుఁడు, పెండ్లికానిదానికి పుట్టినకొడుకు.

కౌమారుఁడు. సం.వి. అ.పుం. అవివాహితకన్యను పెండ్లియాడినపురుషుఁడు.

కౌముదము. సం.వి.అ.పుం. కార్తికమాసము.

కౌముది. సం.వి. ఈ.స్త్రీ. ౧-కుముదములను ప్రకాశింపఁజేయునది-వెన్నెల.-భూజనులను సంతోషపెట్టునది-౨. కార్తికపూర్ణిమ. ౩. ఆశ్వయుజపూర్ణిమ. ౪. ఉత్సవము, పండుగ. ౫. కార్తికోత్సవము. (త్రి. ని) ౬. దీపోత్సవతిథి.

కౌముదీవృక్షము. సం.వి.అ.పుం. దీపపుసెమ్మె, దీపస్తంభము.
(ఇట్లే: కౌముదీద్రుమము, మొ.)

కౌమోదకి. సం.వి.ఈ.స్త్రీ. విష్ణుని గద.

కౌరవము. సం.విణ. (అ. ఈ.అ.) కురువులకు సంబంధించినది.

కౌరవుఁడు. సం.వి. అ. పుం. కురువంశపువాఁడు.

కౌరవ్యుఁడు. సం.వి.అ.పుం.౧. కురువంశపువాఁడు. ౨. కురుదేశపురాజు.

కౌరు=కవురు.

కౌర్ప్యము. సం.వి.అ.పుం. వృశ్చికలగ్నము.

కౌలటినేయుఁడు. సం.వి.అ.పుం. భిక్షుకియు పతివ్రతయు ఐనదానికొడుకు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కౌలటేయుఁడు. సం. ౧=కౌలటినేయుఁడు. ౨=కౌలటేరుఁడు.

కౌలటేరుఁడు. సం. వి. అ. పుం. కులటాపుత్త్రుఁడు, ఱంకుటాలికొడుకు.

కౌలము. సం. విణ. (అ. ఈ. అ.) కులమునకు సంబంధించినది. (ఆస్తి, మొ.) వి. అ. న. శాక్తేయమతము; శాక్తేయమతగ్రంథము.

కౌలవ. సం. వి. అ. పుం. (జ్యోతి.) బవాదికరణములలో ఒకటి. (చూ. కరణము.)

కౌలాలకము. సం. విణ. (అ.ఆ.అ) కుమ్మరిచే చేయఁబడినది. (మూఁకుడు, మొ.)

కౌలికము. సం. విణ. (అ.ఈ.అ.) వంశపరంపరగా వచ్చినది. (ఆచారము, మొ.)

కౌలికుఁడు. సం. వి. అ. పుం. కౌలుఁడు, పాషండుఁడు.

కౌలీనము. సం. విణ. (అ.ఆ.అ.) కులక్రమాగతము, వంశపరంపరగా వచ్చినది. (ఆచారము, మొ.) వి. అ. న. ౧. నింద, అపవాదము. ౨. కుకార్యము, నిందింపఁదగినపని. ౩. పశుపక్షిసర్పములపోట్లాట. ౪. యుద్ధము, జగడము. ౫. కులీనత్వము, గొప్పవంశమునందలిపుట్టుక. ౬. గుహ్యావయవము.

కౌలు=కవులు. వి. (హిం. ఖౌల్. క. కవులు, కౌలు. త. కవుల్.) ౧. రాజాదులు ప్రజలు మున్నగువారికిచ్చునొడంబడిక, అభయపత్త్రము.

సీ... కౌలన నభయపత్త్రాభిధ యలరుచుండు. ఆం.
భా. ౨. ౧౮౮.

గీ. సాహెబును బావు నీవనుజంకు వొడమి, కౌ
లు గావలె ననుటయే కంటకంబె. రంగా. ౨.
౧౭౧, ౧౫౫.

క. మే లైనసరకు లాతని, కౌలున దిగు మాట నిజ
ము కలవాఁ డగుటన్. శుక. ౧. ౮౭.

కౌలుఁడు. సం. వి. అ. పుం. ౧. శాక్తేయమతావలంబి. ౨. శాక్తేయమతాచారము నెఱిఁగినవాఁడు. ౩. సత్కులమున పుట్టినవాఁడు. (వాచ.)

కౌలేయకము. సం. విణ. (అ. ఆ. అ.) మంచికులమున పుట్టినది. (మే.ని) వి. అ. పుం. కుక్క.

కౌళ(ళు)త్థము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. ఉలవలకు సంబంధించినది. ౨. ఉలవలతో చేయఁబడినది. (భక్ష్యాది.)

కౌళ(ళు)త్థీనము. సం. వి. అ. న. ఉలవలు పండుభూమి.

కౌశలము. సం. వి. అ.న. ౧. క్షేమము, సుఖస్థితి. ౨. నేర్పరితనము.

కౌశలి. సం. వి. ఈ. స్త్రీ. ౧. కుశలప్రశ్నము, క్షేమాదుల నడుగుట. ౨. కానుక.

కౌశల్యము. సం=కౌశలము.

కౌశాంబి. సం. వి. ఈ. స్త్రీ-కుశాంబుఁ డనువానిచే నిర్మింపఁబడినది-ఒకపట్టనము.

కౌశిక. సం. వి. ఆ. స్త్రీ. పానపాత్త్రము. (వాచ)

కౌశికఫలము. సం. వి. ఆ. పుం-కోశమం దున్నఫలము కలది-నారికేళము, కొబ్బెరచెట్టు.

కౌశికము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. ఒఱయందుంపఁబడినది. ౨. గ్రుడ్లగూబకు సంబంధించినది. ౩. కుశికవంశమున పుట్టినది. వి. అ. పుం. ౧. గ్రుడ్లగూబ. ౨. గుగ్గిలపుఁజెట్టు. ౩. ముంగిస. ౪. మజ్జ, నెనడు. ౫. శృంగారరసము. (త్రి.ని)

కౌశికి. సం. వి. ఈ. స్త్రీ. ౧. ఒకనది. ౨. దుర్గ.

కౌశికుఁడు. సం. వి. అ. పుం. ౧. విశ్వామిత్త్రుఁడు. ౨. పాములవాఁడు. ౩. ఇంద్రుఁడు. ౪. కోశాధ్యక్షుఁడు. ౫. నిఘంటువు తెలిసినవాఁడు. (హేమ.ని.)

కౌశేయము. సం. వి. అ. న. ౧-పట్టుకాయనుండి బయలుదేఱినది-పట్టు. ౨. పట్టుబట్ట. (రూ. కౌషేయము.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కౌసలేయుఁడు. సం. వి.అ.పుం-కౌసల్యకొడుకు- రాముఁడు. (కల్ప)

కౌసల్య. సం. వి. ఆ. స్త్రీ. కోసలదేశపురాజుకూఁతురు, దశరథునిజ్యేష్ఠపత్ని, రామునితల్లి.

కౌసల్యాయని. సం. వి. ఇ. పుం. రాముఁడు, కౌసల్యకొడుకు.

కౌసీదము. సం. విణ. (అ. ఈ. అ) కుసీదసంబంధమైనది.

కౌసీద్యము. సం. వి. అ. న. ౧. కుసీదభావము, వడ్డిజీవనము. ౨. ఆలస్యము. ౩. తంద్ర, కునికిపాటు.

కౌసుంభము. సం. విణ. (అ. ఈ. అ) ౧. కుంకుమపూవుతో చేయఁబడినది. ౨. కుంకుమపూరంగు వేయఁబడినది.వి.అ.పుం.అరణ్యకుసుంభము.(రా.ని)

కౌసుమము. సం. విణ.(అ.ఈ.అ.) కుసుమసంబంధమైనది. వి. అ. న. ౧. మకరందము, పూఁదేనె. ౨. పుష్పపరాగము, పుప్పొడి. ౩. పుష్పాంజనము,ఒకవిధమైనకాటుక.

కౌసృతికుఁడు. సం. వి. అ. పుం -కుమార్గమున పోవువాఁడు-తవశికాఁడు,వంచకుఁడు, మోసకాఁడు.

కౌస్తుభము. సం. వి. అ. పుం. ౧-కుస్తుభమందు(=సముద్రమునందు) పుట్టినది- విష్ణువక్షస్స్థలమునందలి మణి. ౨. ఒకజాతినూనె. ౩.(తంత్ర.) వ్రేళ్లతో పట్టునొకవిధమగుముద్ర.

క్ర

క్రంగు=కంగు$_{2}$. వి. (త. కటంగు=మ్రోఁగు) గంట మొదలగువానిధ్వని కనుకరణము.

ఉ. అంగదుఁ దత్స్వయంవరమహామహవైభవకేళి
హూతికిన్, గ్రంగన గంటపైఁ గొడుపు వ్రా
లుట యెన్నఁడొ నాఁటనుండియున్. నైష.
౩. ౨౫.

ద్వి. క్రంగున వజ్రంబు గదిసినకొండ, భంగి శబ్దము వుట్టఁ బ్రభు విట్టు లనిరొ. ప్రభు. ౪.
౧౨౫ పా. ౨౦ పం.

చ... క్రంగనఁ దనుదాన మ్రోయుజయఘంటిక
...విక్ర. ౫. ౧౨౫.

క్రంచేఱ=క్రచ్చేఱ. క్రి. విణ. ద్రు. (క్రంచు+అఱన్)

(శీఘ్రముగా)

క... ఉమేశాస్త్రమునం, గ్రంచఱ నంతకుపురి
కేఁ, గించితిఁ బౌలోమకాలకేయాసురులన్.
భార. అర. ౪. ౭౬.

(ఎడతెగకుండ)

సీ. క్రంచఱ నీరిలో ముంచుచు నెత్తుచుఁ గారించి
తీరంబు సేరఁజెట్టు. భార. ఆది. ౫. ౧౬౬.

క్రంత^1. వి. పెండ్లికొడుకువారు పెండ్లికూఁతునకుఁ దీసికొనుపోవు ప్రధానద్రవ్యము.(కంతే-వా.)

వ... అభిమన్యునకు శృంగారంబు సేయించి...
మణిగణంబులు నంబరనికరంబులుఁ బుష్పపుం
జంబులు ఫలప్రచయంబులు లోనుగాఁ గల
యోగ్యవస్తువుల విస్తరిల్లినక్రంత నడవ...
భార. విరా. ౫. ౩౭౯.

గీ. దగ్గఱె ముహూర్తవేళ యోదశరథేంద్ర,యే
ల యాలస్య మని యూను లెచ్చరింప, మహిత
మణిహేమవస్తుసామగ్రి మెఱయఁ, గ్రంత
నడిపించి తామును గదలి రపుడు. రామా. ౪.
౧౧౪.

ద్వి. క్రంతలు గొని పుణ్యకాంతలు నడువ. రం.
రా. బాల. ౮౫ పా. ౨౧ పం. నైష. ౬.౬౭.

క్రంత^2=కంత. వి. (సం. గర్తః) ౧. సందుత్రోవ; త్రోవ; రథ్య, రాజవీథి.

సీ. రచ్చలు క్రంతలు రాజమార్గంబులు విపణిదే
శంబులు విశదములుగఁ, జేసిరి... భాగ. ౧౦
పూ. ౧౮౧౮.

చ. చొరనిబిలంబులున్ వెడలఁ జూడనిక్రంత
లుఁ గాలు రాపడం, దిరుగనిత్రోవలున్ ...జీ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రుఁగనిచీరలుం గలవె చేరినయాసురకోటి క
చ్యుతా. ఉ. హరి. ౧. ౧౩౧.

ఉ. అంతట లంకలోనఁ దగ నక్కడ నక్కడ వా
డవాడలం, గ్రంతలఁ గ్రంతల న్నిలిచి క్రచ్చ
అమూఁకలు గట్టి...భా. రా.యు. ౧౪౬౧.

వ...ఈమహోత్సవంబులలో నిట్టిగలబలు సేయు
దురే మీయట్టి బలుబంట్లకు సందిక్రంతలజ
గడంబులు వల దని తోడ్కొని చని...ద్వా.
౭. ౩౦. (సందిక్రంతలజగడములు:_అల్పకల
హములు అని భావము.)

మ. ప్రజ లెల్లం బురిఁ గ్రంతక్రంతల మహోపా
పంబుగాఁ బల్కెడుᳮ. హర. ౨. ౭౯.

సీ...క్రంతలఁ బన్నీరు గలయఁ జల్లి. నీలా. ౩.
౪౯.

౨. రంధ్రము, చిల్లి.

మ. ఇనజుం డేకశరాసుఁ డయ్యుఁ బదివే లేసెᳮ
శితాస్త్రంబు లం,దున మే నంతయుఁ గ్రంత
లైన దశవక్త్రుం డంత మూర్ఛిల్లి...ఉ. రా. ౩.
౩౫౩.

ఉ...నృపాలదేహముᳮ, గ్రంతలు చేసి చొచ్చె
విశిఖంబులు...జై. భా. ౨.౬౯.

చ...కనుఁ గ్రంతల ముంతలఁ బోసినట్లు బో,రనఁ
గడు బాష్పపూరములు గ్రమ్మఁగ నేడ్చుచు
...పాండు. ౩.౯౧.

౩. రచ్చ, సభ.

ద్వి. తనజాడ తెలిసి క్రంతకుఁ దీసి రేని,మనము
న బెదరక మానంబు విడిచి,కట్టుఁ గొట్టును బ
డి...ద్వి. హరిశ్చ. ఉ. ౬౪౩ పం.

క్రందకుఁడు. సం. విణ. (అ.దికా.అ) ౧. ఏడ్చు
వాఁడు. ౨. ఏడ్పించువాఁడు.

క్రందత్. సం. శత్రు. ౧ స్పర్ధచే యోధులు యుద్ధ
మునకుఁ బిలుచుకొనుచున్న. ౨. ఏడ్చుచున్న.

క్రందనము. సం. వి. అ. పుం. పిల్లి. (వాచ.) న.
౧. రోదనము, ఏడ్పు. ౨. ధ్వని. (వై. ని.) ౩. స్ప
ర్ధచేత యోధులు యుద్ధమునకు పిలుచుకొనుట.
(అమరసుధ.)

క్రందనీయము. సం=క్రందితవ్యము.

క్రందయత్. సం. శత్రు. ఏడ్పించుచున్న.

క్రందయిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ)ఏడ్పించు
వాఁడు.

క్రందిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ) ఏడ్చువాఁడు.

క్రందితము. సం. వి. అ. న=క్రందనము.

క్రందితవ్యము. సం విణ. (అ. ఆ. అ.) స్పర్ధచే
యోధులు యుద్ధమునకుఁ బిలువఁ దగినది.

క్రందిల్లు(లు). అ. క్రి. (√క్రందు)౧.మ్రోఁగు

క. అందముగ వీరకాహళ, దుందుభినిస్సాణశంఖ
తూర్యంబు లొగిᳮ, గ్రందిల్లె ... వీర. ౪.
౧౬౧.

౨. కేకలు వేయు.

క. స్కందగణేశులు దోడై, క్రందిలి యురుదెసలఁ
దలుమ గణనాథబలం, బందంబు చెలఁగి యా
ర్పుల, సందడి మి న్నంది కృష్ణుసైన్యముఁ దాఁ
కెᳮ. పద్మ. ౧౦. ౧౬౩.

క్రందు. అ. క్రి. (సం. క్రంద్)౧.మ్రోఁగు (చూ.
క్రందిల్లు) ౨. విలపించు.

గీ ... కృతఘ్ను నుగ్రకంటకసముదయముమీఁ
దఁ, గ్రంద నదిమియు మఱియు దుఃఖములఁ
బెట్టు, తెఱఁగు లెన్ని యన్నింటను బఱుకు
రధిప. భార. అను. ౪. ౨౬౩.

వి. ౧. క్రందనము, మొఱ్ఱ.

సీ...క్రం దనఁగాఁ దగుఁ గ్రందనంబు.ఆం.భా.
౨. ౨౨౩.

౨. అతిదారుణ మైనధ్వని.

సీ. సిరిఁ బాసియును నొక్కచింతయు లేక వీము

క్రందడంగిన జలధివోలె. భార. శాం. ౪. ౪౧౨.

సీ...అతిదారుణధ్వని ఱంపన ఱంతన ఱంపి యనఁగఁ గ్రందన విలసిల్లు...ఆం.భా.౧.౧౨౧. భార. ద్రో. ౨. ౩౩౫.

౩. సందడి, సమ్మర్దము.

సీ. ఉత్సవసందర్శనోత్సకు లై పోయి కడుఁబెద్ద ప్రొద్దరెయ్యిఁ గొడుకు లేల, మసలిరొ కారవుల్ విసువక వైరంబు గావించుపాపస్వభావు లెఱిఁగి, క్రందునఁ జంపిరొ...భార.ఆది. ౬. ౨౦౬.

ఉ. కామవిలోభకస్పృహల గర్వపరంపర క్రందువాసి హృ,త్తామరసస్థితుండగుసదాశివుఁగాంచి...హరి. పూ. ౧. ౧౦.

౪. ఉపద్రవము.

గీ. బహువిధంబులఁ బగతుర బరవసమున, నిత్తెఱంగునఁ గలుగుక్రందెల్ల నోర్చి,నిల్చి గెల్చిన సత్కీర్తి నెగడుఁ గాక. భార. విరా. ౪. ౭౨.

గీ. ఏల ద్రేపల్లెపెద్దవారిట్లు వెఱ్ఱి,గొనిరి కృష్ణుఁ బోనిచ్చినఁ గ్రూరు లైన, రక్కసులు లోను గాఁ జేయుక్రందు లెల్ల, నుడుపఁ దమకు దిక్కైనవాఁ డొరుఁడు గలఁడె. హరి. పూ. ౮. ౧౮౧.

ద్వి.కలహంబు గానోపుఁ గ్రందు గానోపుఁ,బ్రళయంబు గానోపుఁ బ్రజలకు నింక. పండితా. మహిమ. ౨౫౯ పా.

౫. అతిశయము.

చ. ... చూడ్కు లా,కులపడి చూపుపండువులు గోరఁగఁ గోర్కుల క్రందు చేష్టితం,బులఁ దడఁబెట్ట భావములపూఁపు బయల్పడ వారి నిద్దఱన్, బలసి మరుండు తుల్యరసపాకమతీపులు ప్రోల్చె విన్కలిన్. హరి. ఉ. ౩. ౮.

క. ... ప్ర,స్పందితపాఠకరవముల, క్రందునధర్మజుఁడు మేలుకనియె నరేంద్రా. భార. ద్రో. ౩. ౭.

క్రందుగన్=౧. అధికముగా.

వ. ... ఆఁదంద క్రందుగా మందుచేదివియలు చెందొవలును గా...మనుచ. ౫. ౬౧.

౨. ఒక్కుమ్మడిగా.

సీ. విందానువిందులు గ్రందుగ వెసఁ గుంతిభోజుని నాతనిపుత్రుఁ దాఁకి,రి...భార. భీష్మ. ౧. ౨౭౭.

క్రందగు=గుంపగు.

మ...గుభాలునన్ లకుముకుల్ క్రందై పడున్ లేచు...ఆము. ౧. ౫౬.

క్రందుసేయు=భేదముపుట్టించు.

ఆ. సూతపుత్రు యితఁడు నాతలఁ బెద్దమో, పెత్తి నమ్మియున్నయిట్టిచోటఁ, గ్రందు సేయ నాకుఁ గాదని సైరించి,యున్న బ్రతికి తింక నూరకుఁడు. భార. ఉద్యో. ౪. ౨౯౧.

శ్లో. సముద్యతోయం భారోమే సుమహాన్ సాగరోపమః, మిథో భేదో నమే కార్యస్తేన జీవసి సూతజ. సం. భార. ఉద్యో.౧౭౮.౩౧.

క్రందొనరించు=విరోధించు.

ఉ... వారి త్రిప్పలం,గ్రందొనరించి... దశకు. ౯. ౪౫.

జ: క్రందిల్లు, క్రందుకయ్యము, క్రందుకొను, క్రందుపఱుచు, క్రందుపాటు, క్రందువడు.

క్రందుకయ్యము.వి.(√క్రందు) సంకులయుద్ధము, దొమ్మిజగడము.

చ. అనవుడుఁ గ్రందుకయ్యమున నప్పటికిన్ మనవారు లాఁతివా,రని మది నేర్పరింప వసమమ్మ...నిర్వ. ౫. ౧౨౪.

వ... ఉభయబలంబులు నురవడించి కలయన్ బెరసినం గ్రందుకయ్యం బయ్యె ... భార. కర్ణ. ౧. ౧౮౭.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క. వడిఁ గదియ రెండు మొనలకుఁ, గడు నచ్చెరువయిన క్రందుకయ్యం బయ్యెన్. భా. రా. యు. ౬౫౧.

క్రందుకొను. అ. క్రి. (క్రందు+కొను) ౧. అతిశయించు; బహుళ మగు, తఱచగు.

చ. కని వినయంబు గ్రందుకొనఁగాఁ బ్రణమిల్లి ...జై. భా. ౭. ౭౪.

సీ. భీషణోత్తమహయహేషావిఘోషంబు గరిబృంహితస్ఫూర్తిఁ గ్రందుకొలుప. భాగ. ౬. ౩౬౯.

వ. సమయసముత్థానంబునం గ్రందుకొను రాజనందనులయందియల మొరపంబులతోడ గెడ బెరసి. నైష. ౬. ౨౯.

గీ. సంతతరిరంసపరమహంస ప్రమోద, కారణమహావికస్వరకమలచక్ర, పూర్ణసదమలసరసు లేపురమునందుఁ, గ్రందుకొనుచుండు నాచిదానందనగరి. ప్రబోధ. ౧. ౩౯.

౨. నిండు.

ఉ. ... ఎల్లచోటులులుం, గ్రిక్కిఱియంగఁ గ్రందుకొని కీశబలంబులు ... భా. రా. కిష్కిం. ౫౧౩.

సీ. చూడ్కికి వ్రేఁకమై సురవిమానములచే గగనమార్గం బెల్లఁ గ్రందుకొనియె. పారి. ౫. ౬౭.

౩. మూఁగు, గుమిగూడు.

చ. పొడగన వేళ యబ్బె నని పొంగి కళింగళకాంగముఖ్యుల, య్యెడ నెడ యాక క్రందుకొని యెల్లెడల న్వెడలంగ...వసు. ౧. ౧౪౭.

వ. ద్రవ్యంబుఁ దెచ్చి యిచ్చుమనుస ల్లగువర్షధరులచేతులకుం గ్రందుకొని చేసాఁచిన ... ఆము. ౪. ౫౩.

క్రందుపఱుచు. స. క్రి. (√ క్రందుపడు) కప్పు.

సీ. తులసీపలాశమంజులదామకంబులు గౌస్తుభపదకంబుఁ గ్రందుపఱుప. కాశీ. ౫. ౧౧౨.

క్రందుపాటు. వి. (√ క్రందుపడు) సమ్మర్దము, క్రందు.

గీ. ఇవ్విధంబునఁ గ్రందుపాటింప దైన, భీష్మకటకనీసైన్యంబు భీమబలిమిఁ, జేసి యాసేనయును నప్డు సిక్కువడక, పోరె నేమని చెప్పదుఁ గౌరవేంద్ర. భార. భీష్మ. ౨. ౧౧౩.

క్రందువ(ప)డు. అ. క్రి. (క్రందు+పడు) ౧. సంకులము గాఁ బడు, గుంపు గాఁ బడు.

సీ. ధరణీతలంబు పాతాళంబునకుఁ గ్రుంగ నడువ నింగికి నెత్త నతఁడె చాలు, గ్రహతారకాఘంబు మహిఁ గ్రందువడ రాల్ప నవి పొందువడ నిల్ప నతఁడె చాలు. భా. రా. అర. ౧. ౨౪౯.

౨. మూఁగు, గుంపగు.

క. ఇలఁ గోలఁ దట్టుమన్ సం, బళి సంబళి యనుచుఁ గ్రందుపడుజనములకున్, దొలఁగుమ కొదుఁగుచు నాభూ, తలపతికడ కరుగుదెంచి తా నిట్లనియెన్. మార్క. ౧. ౨౨౫.

క్రంద్యమానము. సం. విణ. (అ.ఇ.అ.) ౧. యుద్ధమునకుఁ బిలువఁబడుచున్నది. ౨. ఏడ్పింపఁబడుచున్నది.

క్రంద్యము. సం=క్రందితవ్యము.

క్రంప=కంప.

చ. కడఁక యెలర్ప నొడ్డకును గ్రంపలు నైచియు ...హరి. పూ. ౬. ౨౫. భార. అను. ౩. ౨౩౫.

క్రకచ. సం. వి. ఆ. స్త్రీ. కేతకి, మొగలి. (త్రి.ని.)

క్రకచచ్ఛదము. సం. వి. అ. పుం-ఱంపమువంటి ఆకులు గలది-మొగలి.

క్రకణము. సం. వి. అ. పుం. కక్కెరపక్షి. (కల్ప)

క్రకచపత్త్రము. సం. వి. అ. పుం. ౧. శాకవృక్షము, తేఁకు (రా.ని.) ౨. మొగలి (వాచ)

క్రకచపాత్తు. సం. వి. ద్. పుం-ఱంపమువంటిపా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దములు గలది-ఊసరవెల్లి; తొండ.

క్రకచము. సం. వి. అ. పుం. న. ఱంపము. పుం. వెణుతుఱుకీ.

క్రకరము. సం. విణ. (అ. ఆ. అ.) దీనము. వి. అ. పుం. ౧. కక్కెరపక్షి. ౨. ఱంపము. ౩. వెణుతుఱుకీ.

క్రక్కస=కర్కసము. విణ.

(కఠినము)

ఉ ... తామరచూలిదేని యా,క్రక్కసజవ్వనిం
గరము గారవ మొప్పఁగఁ జూచి యిట్లనున్.
నైష. ౫. ౧౧౬.

జ: క్రక్కసపడు.

క్రక్కసపడు=కక్కసపడు. అ. క్రి. (క్రక్కస+పడు.)

(కఠినమగు)

క. తక్కినయాదనుజాంశజు,లక్కడఁ బడియున్న
శవము లటు ద్రొక్కుచుఁ బో, నిక్కుచుఁ జని
గంధర్వులు, గ్రక్కసపడి కొట్టి రమితగదలం
దలలన్. వేం. మా. ౩. ౧౧.

క్రక్కించు. స. క్రి. (√ క్రక్కు) క్రక్కఁజేయు.

(కడుపులోనిది వెలిపుచ్చు; వెడలించు)

ఉ...బా,ధించి మనుష్యమాంసములు దింమను
గ్రొవ్వితి వాని నెల్లఁ గ్ర,క్కించెద... భార.
ఆది. ౬. ౨౯౪.

ద్వి. ఈప్రొద్దు వానిఁ గుయ్యెడ సిగఁబట్టి, వీపుతోఁ
టంతయు విడిపించి యెదుట,దక్కించి పోయి
నధన మెల్ల మగుడఁ,గ్రక్కింపకున్న నే కల
హకంఠికనె. ద్వి. హరిశ్చ. ఉ. ౧౦౮౦ పం.

మ...భవద్దర్పంబు గ్రక్కింతు...ఉ. హరి. ౪.
౨౬౫. (పోఁగొట్టు అని భావము)

క్రక్కు=కక్కు¹. స. క్రి. కడుపులోనిది వెలిపుచ్చు; వెడలించు.

క. నలుఁ దొల్లి యాక్రమించిన, కలి కర్కోటక
విషంబు గ్రక్కుచు నొడలన్, వెలువడి నలు
నకు విహితాం, జలియై తన్నెఱుఁగఁ జెప్పెఁ
జంచలుఁ డగుచున్. భార. అర. ౨. ౧౮౭.

గీ. కఱకుమిడిగ్రుడ్లు నిప్పులు గ్రక్కుదృష్టి. భాగ.
౧౦ ఉ. ౯౩౯.

మ. గద లన్యోన్యసమాహతిన్ మిడుఁగుఱుల్ గ్ర
క్కంగ సారించుచున్. భార. ద్రో. ౧.౧౭౫.

వి. వ్యాధివిశేషము, ప్రచ్ఛర్దిక.

గీ...క్రక్కనఁ జరిది యంచనఁగఁ దనరు, చుం
డుఁ బ్రచ్ఛర్దిక...ఆం. భా. ౨.౧౨౮.

జ: క్రక్కించు, క్రక్కుపడు.

క్రక్కుప(వ)డు. అ. క్రి. (√ క్రక్కు) స్ఖలితమగు, తొట్రుపడు.

సీ. ఆక్రోశపరిదేవనాక్షరవ్రాతంబు కంఠగద్గదిక చేఁ
గ్రక్కువడఁగ. హర. ౩. ౯౨.

క్రక్కెర=కక్కెర. (శ. ర)

క్రచ్చెఱ=క్రంచెఱ. క్రి. విణ. ద్రు. (క్రచ్చు+అఱన్-ఇది ఉభయవసులలోనిది. చూ. కావ్యా. ౮. ౬౯) ౧. అమోఘముగా, నిష్ఫలము గాకుండ

ఉ. ఇచ్చెద శక్తి నీకు విను మేర్పడ నాజి మదీయ
శత్రులం, గ్రచ్చఱఁ జంపి చంపి యది గ్రమ్మఱి
చేతికి వచ్చుచుండు...భార. ఆర. ౮.౩౬౯.

౨. స్పష్టముగా.

చ. అహిపతికంకణుండు తనయల్లుఁడు గా మదిఁ
గోరి నిష్ఠతోఁ, దుహినధరాధరేంద్రుఁడు చతు
ర్దశదివ్యమహాబ్దముల్ సుమ,స్సహముగఁ జేసె
నయ్యెడఁ బ్రచండతపం బచటన్ శివుం డను,
గ్రహమున నుద్భవించె నని క్రచ్చఱఁ బల్కుఁ
బురాణసంహితల్. భీమ. ౩. ౧౬౦.

౩. ఎల్లప్పుడు, సతతము.

చ. ఎఱిఁగితి నేను నిన్ను విబుధేంద్రుఁడ వీవు జ
గత్త్రయంబు గ్ర,చ్చఱ భవదీయరక్షణమునం
ద వెలుంగుచునుండు...భార. అర. ౮.౩౬౬.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౪. శీఘ్రముగా.

చ. తఱియగునంతకున్ రిపునదగ్రత సైఁచుట నీతి నీవు నా, కఱపినయట్ల చేయుము తగం జనియాతనిఁ గాంచి నన్నునే, తెఱఁగున నైనఁ బొందఁగ మదిం దలపోఁతయ కగ్గె నేని క్ర, చ్చఱమునివర్గవాహనుఁడవై చనుదె మ్మను మంతఁ దీఱెడున్. భార. ఉద్యో. ౧.౧౭౬.

చ... క్ర, చ్చఱఁ దనక్రేవ నున్నఘనచాపముఁ దాల్చి...భా. రా. యు. ౧౪౪౧. ఆం.భా. ౩. ౭౧.

౫. అనాలోచితముగా.

చ. చిఱుతతనంబునం దగవు చిత్తమునం దలపోయలేక మం, దఱ నటు వోవనిచ్చితిఁ బితామహుఁడున్ జనకుండు నింకఁ గ్ర, చ్చఱ నిలఁబంచి చక్కసగ మక్కడ నెవ్వరి కేని మద్బలం, బెఱుఁగక యీఁదలంచినను నే నది యేటికి సమ్మతించెదన్. భార.ఉద్యో ౩. ౩౬౧.

౬. ఇది సందర్భమునుబట్టి సవిలాసముగా మున్నగునర్థముల నిచ్చును.

ఉ. క్రచ్చఱ వేఁట వచ్చి యిట కణ్వమహామునిఁ జూచి పోవఁగా, వచ్చితిమి ... భార. ఆది. ౪. ౨౭.

క్రచ్చె. వి. ౧. ధాన్యాదులం దలిపనికిమాలినపదార్థము. (పొల్లు, మొ.)

గీ. గూనివాఁడును బిచ్చుకకుంటు గుజ్జుఁ, గొలుచులమ్ముచోఁ గ్రచ్చులు గలిపి...పూర్వభవమున లాభంబుఁ బొందినారు. భార.ఆను.౫.౧౦౪.

౨. పేనినత్రాడు లోనగువానియం దుపయుక్తముకానితృణాదులయంశము. (శ. ర)

౩. కోపము.

క. పచ్చుటయుఁ గాక నోరికి, వచ్చినయ ట్లేపురేఁగి పదరుచుఁ జూడ్కిన్, గ్ర చ్చెగయఁ బోవుచున్నాఁ, డచ్చెరు విది తెలియఁ జెప్పుమా నా కనుడున్. వేం. పంచ. ౧. ౬౦౨.

౪ (=కచ్చు^{4}.) కాంక్ష, కోరిక.

గీ. మెట్టవాల్పిట్టరా పేనిదిట్టవేల్పు, క్రచ్చులోఁ డఁగూర్చి మము నిచ్చ గాచుఁ గాత. అచ్చ. రా. బాల. ౧.

సీ. కటిపేల్పుచూడ్కి జక్కర లుబ్బిపాఱక బలుఁ గ్రచ్చుఁ బైరులు పండఁ గలవె. నీలా.౧.౧౦౩.

స. క్రి. చుట్టుకొను.

వ...మచ్చరం బెచ్చం బెచ్చుపెరుఁగం బెచ్చెరం జొచ్చి క్రచ్చి...పులుఁగు కలగుండువఱచి చఱచినం గనలి దనుజుండు ... రామా. ౫. ౧౯౯.

జ: క్రచ్చఱ, క్రచ్చుకొను.

క్రచ్చెకొను. స. క్రి. (√ క్రచ్చె) ౧. చుట్టుకొను; ఆక్రమించు, ఆవరించు.

క. వచ్చి వసురాజశేఖరుఁ, డిచ్చినముద్రికలతాంగియెదుట నిడి చెలుల్, గ్రచ్చుకొని యడుగ నిట్లను, నచ్చేడియ దనయుదంత మాద్యంతము గన్. వసు. ౪. ౫౭.

ఉ. వచ్చుసువర్ణగౌరి జనవర్యకుమారి విలోచనంబులన్, గ్రచ్చుక పట్టి యచ్చటిధరాపతిసూనునికాయ మయ్యెడ, న్మెచ్చి నుతించె...చంద్రి. ౫. ౩౬, ౪. ౧౦౭.

౨. కదియు, చేరు.

వ... పెచ్చుపెరుఁగునచ్చపుఁబచ్చలచాయలు మెచ్చులుసేయఁ బచ్చికల మచ్చికల విచ్చలవిడిఁ గ్రచ్చుకొని మెసవ నుంకించునంకంపురాజింక జంకించి...వసు. ౨. ౧౧.

క్రతుద్రుహుఁడు. సం. వి. హ. పుం-క్రతువులను పాడుచేయువాఁడు- రాక్షసుఁడు.

క్రతుధ్రుక్కు. సం=క్రతుద్రుహుఁడు.

క్రతుధ్రుట్టు. సం=క్రతుద్రుహుఁడు.

క్రతుధ్వంసి. సం. వి. న్. పుం-దక్షయజ్ఞమును ధ్వంసముచేసినవాఁడు-శివుఁడు, జన్నపుగొంగ.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క్రతుపతి. సం. వి. ఇ. పుం. యజ్ఞకర్త, యజమానుఁడు.

క్రతుభు(క్కు)జుఁడు. సం. వి. జ్. పుం. దేవత, జన్నపుఁదిండి.

క్రతురాజము. సం. వి. అ. పుం. ౧. రాజసూయము. ౨. అశ్వమేధము.

క్రతురాట్టు(టు). సం. వి. జ్. పుం=క్రతురాజము.

క్రతువిక్రయి. సం. విణ. (న్. ఈ. న్) ధనమును దీసికొని క్రతుఫలమును ఇతరులకు ధారపోయువాఁడు.

క్రతువు. సం. వి. ఉ. పుం. ౧. యజ్ఞము. ౨. విష్ణువు. ౩. ఒకానొక ప్రజాపతి.

క్రథత్. సం. శత్ర. హింసించుచున్న.

క్రథనము. సం. వి. అ. న. ౧. హింస. ౨. ఛేదనము, నఱకుట.

క్రథనీయము. సం=క్రథితవ్యము.

క్రథిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ.)=క్రాథకుఁడు.

క్రథితవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) హింసింపఁ దగినది.

క్రథ్యమానుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) హింసింపఁబడుచున్నవాఁడు.

క్రథ్యము. సం=క్రథితవ్యము.

క్రన్న=క్రన్నన. క్రి. విణ. ద్రు. ౧. శీఘ్రముగా.

తరల. తరుణి ద్రౌపది యిట్లు పాండవధార్తరాష్ట్రుల
దైనళీ,కరపరస్పరకోపవేగము గ్రన్నఁ బా
చి విపత్తిసా,గరనిమగ్నుల నుద్ధరించె...నిజే
శుల...భార. సభా. ౨. ౨౬౮.

౨. పిమ్మట.

గీ...మున్ను తన్నోటు,వడియెనో నన్ను మున్నో
టువడి విభుండు, గ్రన్నఁ దన్నోటువడియె
నో యన్న నాకు, నెఱుఁగఁ జెప్పుము దీని నీ
వెఱుఁగుదేని. భార. సభా. ౨. ౨౦౯.

౩. మరల.

ఆ. ఇన్నరేంద్రుచేత మున్న గృహీతమై, యున్న
నాకరంబు గ్రన్న నింక, నొరుల కర్హ మగు
నె...భార. ఆది. ౩. ౧౬౮.

క్రన్నన=క్రన్న.

(శీఘ్రముగా, చయ్యన.)

గీ...క్రన్నన నన,నప్పళ మన బిరాన నా నొ
ప్పుచుండు, ఝడితిపదతుల్యములు గాను జం
ద్రమౌళి. ఆం. భా. ౩. ౭౧.

(పిమ్మట)

మానిని. కన్నుల నిప్పులు రాలఁగ నిట్లను గర్వమున
న్విహగాధమ నీ,యన్నకు మృత్యువు నన్ను నె
ఱుంగవె ప్రాణము లిప్పుడు వ్రాల్చెద నం,చు
న్నతశాతకృపాణము ద్రిప్పుచు నుగ్రతఁ దాఁ
కిన నిద్దఱకున్, గ్రన్నన శక్రసుపర్ణులకయ్య
ము కైవడి ఘోరరణం బొదవెన్. మార్క. ౧.
౩౭.

క్రమకము. సం. విణ. (అ. మికా. అ) ౧. సక్రమము, క్రమము కలది. ౨. పోవునది, వెళ్లునది.

క్రమకుఁడు. సం. వి. అ. పుం. ౧. వేదమందలి క్రమపాఠమును దెలిసినవాఁడు. ౨. వేదమందలి క్రమపాఠమును జదువుచున్నవాఁడు. (కల్ప)

క్రమణము. సం. వి. అ. పుం. గుఱ్ఱము. న. ౧. పాదము. ౨. పాదవిక్షేపము, అడుగిడుట. (శే. ని.)

క్రమము. సం. వి. అ. పుం. ౧. అడుగిడుట, పాదవిక్షేపము. ౨. అడుగు. (శే. ని.) ౩. జరుగుట. (ఉదా: కాలక్రమము) ౪. వరుస. ౫. అనుష్ఠానము, ఆచరణము. (శిశు. ౧౪. ౫౩. వితతక్రమే =విస్తృతానుష్ఠానే-మల్లి. వ్యా.) ౬. కల్పము, విధి. (మే. ని-శే. ని.) ౭. అఱుముట, ఆక్రమించుట. ౮. బలిమి, శక్తి, సామర్థ్యము. (వి. ని.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౯. పద్ధతి, ప్రకారము, విధము.

(రేణుః) శ్లో. నేత్రక్రమేణోపరురోధ సూర్యమ్. సం. రఘు. ౬. ౩౯. (నేత్రక్రమేణ=బట్టవిధమున)

సీ. వల్లంబు పోనాడువైశ్యునికేవను గాలు గాలి నపిల్లిక్రమము దోఁప... గీ. ఎనసి చరియించు వీట నాహేమరేఖ. హంస. ౧. ౨౨౦.

౧౦. ఒకవిధమగు వేదపాఠము. ౧౧. విన్యాసము. (వాచ.) ౧౨. కంపము, వణఁకు. (వి. ని.)

క్రమించే=క్రమియించే. సం. స. క్రి. ౧. అతిక్రమించు, దాఁటు.

శా. మందాక్షాంచలము ల్గ్రమించి కులధర్మస్రోత సుల్ దాఁటి త,న్నిందాభీతిమహాటవు ల్గడచి పొందెన్ బుంశ్చలీకోటి ని,స్సంఁదేహస్ఫురణ న్భుజంగనివసత్సాంకేతికస్థానముల్, కందర్పం డనుమంత్రదేవత సమాకర్షింపఁగా నయ్యెడన్. అని. ౩. ౧౪.

౨. చంపు.

సీ...ఆచక్రధరుని,జర యనురాక్షసి వెరవునఁ బట్టి క్రమించఁ బోం డని చెప్పి ... భార. మౌ. ౧౦.

౩. కడపు, వెళ్లఁబుచ్చు.

మ. ఘననిష్ఠన్ జలపాయియై పటుతటిత్కాంతిచ్ఛటన్ బెంజడల్,దనరన్ మించె సహస్రవర్షము లనంతక్షాంతివాతాశనం,బున వేయేండ్లు క్రమించె మే నచలమున్ బోలన్ నిరాహారుఁడై,తను వాశింపక యేండ్లు వేయుఁ గడపెన్ త్రైలోక్య మారా యనన్.ఉ.రా. ౧. ౨౧౭.

ఉ. చిత్తము వంచుటో హరి భజించుటొ బంధము లూడ్వ ధైర్యపుం,గత్తి ధరించుటో నియతి గైకొని మించుటొ యాత్మఁ గాంచుటో, చిత్తజరోగముల్ పెనుచు నీ కనుమాలపుఁ దోలుబొమ్మతో,హత్తుట లేమి పొమ్మన కహమ్మలు మూఁడు వితా క్రమించితిన్. సవార. ౩. ౨౪౯.

క్రమికము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. క్రమముగా వచ్చినది. ౨. వంశపరంపరగా వచ్చినది. (వాచ.)

(క్రమిత,క్రామత్, మొదలగురూపములు 'అతిక్రమిత , అతిక్రామత్' మొదలగురూపములవలె గ్రహించునది.)

క్రమియించే=క్రమించే. సం. స. క్రి.

(అతిక్రమించు, దాఁటు.)

ఉ...అ,వ్వీరుఁడు ద్వారషట్క మతివేగమునన్ గ్రమియించి సప్తమ,ద్వారము సేరఁగాఁ జని ప్రధానుఁడు దెల్పినయట్ల యచ్చటన్. ఉ. రా. ౪. ౯.

(కడపు, వెళ్లఁబుచ్చు.)

చ...ఇంచుకయుఁ గంటికిఁ గూరుకు రాక శయ్యపైఁ, బొరలుచు లేచుచున్ మరలఁ బొందుచుఁ గూర్కక భంగి నవ్విభా,వరిఁ గ్రమియించె రావణుఁ డవారితశోకసమాకులాత్ముఁడై. భా. రా. యు. ౬౩౦.

క్రముకము. సం. వి. అ. పుం. ౧. గువాకము,పోఁకచెట్టు. ౨. ఎఱ్ఱలొద్దుగు ¥. ౩. గంగరావి ¥. ౪. నాగముస్తె ¥. ౫. ప్రత్తిచెట్టు. న. పోఁకకాయ.

క్రమువు. సం. వి. ఉ. పుం. పోఁకచెట్టు.(వాచ)

క్రమేలకము. సం=క్రమేలము.

క్రమేలము. సం. వి. అ.పుం. ఉష్ట్రము, ఒంటె.

క్రమ్మన=గ్రమ్మన. అవ్య. ద్రు. శీఘ్రముగా.

గీ...పుడమి పగులఁ, బెల్లగిలి కూలెఁ దరువ్రు గొల్ల లెల్లఁ, గూడఁబడి రఖ్ఖు కొందలు గోపసతులు, చూచి క్రమ్మనఁ బాటి యశోదతోడ. హరి. పూ. ౫. ౨౪౩.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క. తమ్ములతో నపు డాస్థా,నమ్మునఁ గొలువుండి ధర్మనందనుఁడు ప్రమో,దమ్మునఁ దమ్ముఁడ రమ్మని, క్రమ్మనఁ గదియంగ భీముఁ గౌఁగిటఁ జేర్చెన్. జై. భా. ౩.౫.

చ. చనునెడ దాని మన్మథపిశాచము సోఁకిన నొచ్చె నంచుఁ దూ,యని పలుమాఱుఁ దూఁపొడిచి యల్లనఁ బుప్పొడి రక్ష వెట్టి క్ర,మ్మన నధరామృతంపు బలుమం దొకయించుక యిచ్చి మించులం, బొనరినచూపులం బడిసిపో నటు నైచుచుఁ గౌఁగిలించుచున్. విక్ర. ౪. ౫౯.

క్రమ్మఱ, క్రమ్మఱఁగ. అవ్య. ద్రు. (√ క్రమ్మఱు) ౧. పునరర్థకము, మరల.

క. క్రమ్మఱ రథ మెక్కి బలి,ష్ఠమ్మగుచాపంబు దాల్చి సంకర్షణుఁ డ,స్త్రమ్ములు పఱఁగించి రణా,గ్రమ్మునఁ బలువుర వధించెఁ గాఢ్యులఁ గడిమిన్. హరి. ఉ. ౩. ౧౨౫.

క. ... చచ్చి క్రమ్మఱఁ,బుట్టినచందమున... నైష. ౨.౪. ఆం. భా. ౩. ౬౯.

౨. వాక్యాలంకారము.

క. ...సురముని, క్రమ్మఱ నాకస్మికమ్ముగా నచ్చటికిన్.

క. చనుదెంచి యమ్మురారికి...ఒక్కదివ్యకుసుమమ్మొసఁగెన్. పారి. ౧. ౪౫, ౪౬.

క్రమ్మఱి. అవ్య. (√ క్రమ్మఱు) పునరర్థకము, క్రమ్మఱ, మరల.

గీ. మగుడఁ గ్రమ్మఱఁ గ్రమ్మఱి మరల సారె, నెండి మాటికిఁ దిరుగ నా వెలయును బున,రర్థకముగ...ఆం. భా. ౩. ౬౯.

క్రమ్మఱించే=క్రమ్మఱుచే. స. క్రి. (√ క్రమ్మఱు.) మరలించు, త్రిప్పు.

ఉ. ... విప్రుఁ డోపు నో,పం దతిశాంతుఁ డయ్యు నరపాలుఁడు శాపము గ్రమ్మఱింపఁగన్. భార. ఆది. ౧. ౧౦౦.

చ. అనిలజవంబునం బఱచున మ్మదనాగ మెదిర్చి క్రమ్మఱిం,చినపరికాఁడపోలెఁ గురుసింహవరూథము నిట్లు గ్రమ్మఱిం,చునె యితఁ డంచునుం దగిలి చూపఱు సాళ్వమహీశవిక్రమం, బొనరఁగ నల్లడం బొగడుచుండిరి విస్మయాసక్తచిత్తులై. భార. ఆది. ౪. ౨౦౬.

సీ. పులినోరికండరై పోయినమనభానుమతిఁ గ్రమ్మఱించినయతఁ డితండు. రాజ. చ. ౨.౧౧౨.

సీ. రోసారుణాత్ములరుచులును సిందూరకాంతియు రవిదీప్తిఁ గ్రమ్మఱింప. భార. విరా. ౩. ౧౬౭. (ఇట ఔపమ్యద్యోతకము.)

క్రమ్మఱిల్లు(లు)=క్రమ్మఱు. (√ క్రమ్మఱు) (మరలు; మరలివచ్చు.)

చ. పఱచిన దేవకీసుతుఁడు పక్కన నవ్వినఁ గ్రమ్మఱిల్లి నైఁ,దఱచుగ రోమహర్షణ ముదంచితభక్తిభరాకులత్వ మేఁ,ర్పఱచుచుఁ గేల్మొగిడ్చి పలుపల్కులతెఱ్ఱలసన్నవెన్నెలన్, బఱపుచుఁ బ్రస్తుతించె మునిబంగవిభంజను భక్తరంజనున్. పాండు. ౪. ౧౦.

ఉ. గౌరి వివాహమై కుసుమకార్ముకుఁ గ్రమ్మఱిలంగఁ జేసి బృం,దారకవర్గము న్నిజపథంబున కన్పి హిమాచలంబుపైఁ,బారిషదవ్రజంబు దను భక్తి భజింపఁగ నాదరించె సం,సారసుఖంబు శంకరుఁడు...హర. ౫. ౩.

వ. అతిపరుషపవనసంపాతాహతం బైన దీపంబునుంబోలె నీపరమమిత్త్రుండు క్రమ్మఱిలండుసుమ్మీ. హర. ౩. ౯౩. (పై రెం డుదాహరణములందును 'పునర్జీవితుఁ డగు' అని భావము.)

క్రమ్మఱు. అ. క్రి. నివర్తిల్లు, మరలు; మరలివచ్చు; మరలిపోవు.

మ. పఱచున్ దవ్వుగఁ జేయలంతి నిలుచుం బట్టీక యాసాసలం, బిఱువోవున్ ... క్రమ్మఱి చూచుం జెవి దార్చి నిల్చు...మాయామృగంబిమ్ములన్. భార. అర. ౬. ౩౨౪.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉ. అమ్మైన సొచ్చుచొప్పు తెలియన్ విని నం
తియకాని యిమ్ములం, గ్రమ్మఱుభంగి వాఁడు
వినఁగానఁడు...భార. ద్రో. ౨. ౨౩౫.

క. ఈవేళ బలియు నతనిం, బోవిడిచితి పొమ్ము
పాడిఁ బోయినరాజ్యం, బేవిధిఁ గ్రమ్మఱు
నావెర, వీవెర వని వ్రేలు మడఁచి యేర్పడఁ
జెపుమా. ఆను. ౩. ౪౪.

గీ. ఎలమి నెవ్వనిగృహమున కేఁగుదెంచి, యఫలి
తాశుఁడై క్రమ్మఱు నట్టియతిథి, తనదుదుష్కృ
త మాగృహస్థునకు నిచ్చి, యతనిసుకృత మం
తయుఁ గొని యరుగుఁ బుత్ర. మార్క. ౩.
౧౫౯.

మ. ... నీకు నెం,తటివాఁ డైన నెదిర్చి ప్రాణము
లతోఁ దాఁ గ్రమ్మఱన్ లేమి ప్ర,స్ఫుట
మోఘూప యరాతిచేష్టలు భవద్భ్రూభంగప
ర్యంతముల్. రాఘవ. ౩. ౧౦౯.

జ: క్రమ్మఱి, క్రమ్మఱే, క్రమ్మఱించు, క్రమ్మఱిల్లు,
క్రమ్మఱుచు.

క్రమ్మఱుచే=క్రమ్మఱించే.

(మరలించు, త్రిప్పు.)

చ. అక్కజ మైనచెల్వమున నాత్మకు వ్రేఁగయి
పొల్చుపార్థుపై, నెక్కొనుచూడ్కిఁ గ్రమ్మ
ఱుప నేరక యూరక నిల్చె...భార. విరా.
౨. ౨౩.

గీ.అనుటయును వార లామాట లాదరించి, క్రమ్మ
ఱుప రాదు పలు కమోఘమ్ము మాకు. భీమ.
౪. ౧౨౯.

ఉ. ...ధర్మనందనుఁడు గ్రమ్మఱిచెన్ యమువీర
కోపముల్. భార. ఆర. ౩. ౧౭౦. (ఉపశమి
ల్లఁజేయు అని భావము.)

క్రమ్మించే. స. క్రి. క్రమ్మఁజేయు. (√క్రమ్ము)

(వ్యాపింపఁజేయు.)

సీ. కొదమగుబ్బలదానిఁ గ్రొమ్మించుఁ గ్రమ్మించు నె
మ్మేనినిగనిగన్ని గలదాని. దశా. ౨. ౧౦.

సీ. వెలిడాలు గ్రమ్మించువిచ్చుకత్తులవేల్పు మూఁ
క లెల్లెడలఁ గ్రమ్ముకొని నడువ.దశా.౨.౧౯.

క్రమ్ము. అ. క్రి. ౧. వ్యాపించు, ప్రసరించు; ప్రవ
హించు; కాఱు.

చ. కరమున నున్నశూలమునఁ గ్రమ్ము మెఱుఁగు
లు శత్రుసైన్యభీ,కరములు గా...భార.భీష్మ.
౩. ౧౦౭.

ఉ...రక్తజలంబు పైపయిం, గ్రమ్మఁగఁ గూలె
...భా. రా. ఆర. ౨. ౩౯౧.

క. గ్రమ్మన నెత్తురుటేఱులు, గ్రమ్మ నఖండప్ర
చండకాలానలకీ,లమ్ములఁ దెగడు మెఱుఁగువా,
లమ్ముల నక్షౌహిణీత్రయము మడియించెన్.
జై. భా. ౭. ౧౬౧.

గీ. రమణి పొరిఁబొరిఁ గన్నీరు క్రమ్మఁ జుట్టు,మె
లఁగి కాకుల గ్రద్దలఁ దోలఁగ నడుచు,చున్న
యది...భార. స్త్రీ. ౨. ౬౪.

౨. కవియు, పైఁబడు; పడు.

క. పతి పురికొలిపిన నమపస,నతిశయ ముగఁ బొం
గుజలధి యనఁ గ్రమ్మినయు,ద్ధతబలము నిలిచె
నమ్మా,రుతి సెలియలికట్టక్రియ నిరూఢస్థితి
యై. భార. భీష్మ. ౨. ౨౧౭.

ఉ. తోరపుటల్క నారిపులు కొమ్మిగఁ జైపయిఁ
గ్రమ్మ వారి లీ,లారణవృత్తిఁ గిట్టె...రాఘవ.
౨. ౨౧.

౩. ఉబుకు.

గీ. ఆరమాకాంతరూపరేఖాతిశయముఁ, గాంచు
హరి కప్పు డంతరంగమున నిండి, వెలికిఁ గ్ర
మ్మినయనురాగజల మనంగ,స్వేద మానంద
బాష్పముల్ చెలువమయ్యె. దశా. ౨. ౭౬౩.

౪. అతిశయించు, అధిక మగు.

క. గొనయంబు నెక్కఁ ద్రోచిన, గొనయంబున కె
క్కకున్నఁ గ్రమ్మినతమకం,బున విల్లు విడిచి
వేఱొక,యనిమిషభటుఁ డనికి వెడలె నడిన
ముఁ గొనుచున్. పారి. ౪. ౭౧.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౫. కలుగు, పుట్టు.

సీ. ఒకసింహ ముగ్రమై యుటికి గుఱ్ఱమ్ము నాతనిఁ
జంపి బలుకండ యనుతలంపు, గ్రమ్మ రత్నము
నోరఁ గబళించునంతలో నేతెంచి మృగపతి
నెలుఁగుఱేఁడు, జాంబవంతుఁడు మహాస
త్త్వుండు వధియించి...హరి. పూ. ౩. ౧౭౭.

చ. మలయసమీరణాభిహతి మ్రాఁకుల నాకులు డు
ల్లి డుల్లి...కుట్మలములు గ్రమ్మి క్రమ్మి...కు.
సం. ౪. ౪౪౩.

స. క్రి. ౧. కలియు, కూడు.

మ. మతిఁ గ్రీడారతి గల్గెనేని సకలక్ష్మాపుణ్యదే
శాళి గాంచి తపస్స్ఫూర్తి మెయిం గృశించి
వనరాశిం జెందుమా బోట్లనుద్ధతిచేఁ గ్రమ్మఁ
గ నేల నీకుఁ గఱవే తారుణ్యలావణ్యజృంభి
తరంభాదినిలింపభామలన భూభృన్మాళి రా
గాంధుఁడై. వసు. ౨. ౧౩౬.

౨. (పక్షులు ఱెక్కలతో గ్రుడ్లను) కప్పు,
పొదుగు.

ఉ. తమ్మి పతంగపత్ని తమిఁ దాల్చినపాండుర
కోరకాండముల్, గ్రమ్మి నిమీలితచ్ఛదపరం
పరచేఁ బ్రసవాప్తివేళ రా, నిమ్ముగ వాని నొ
య్య విరియించిన హేతుగుణాప్తిఁ బాంధవ,
ర్గమ్ముల నేఁచు తేఁటిపిలుక ల్వెడలెన్ సహజా
సితచ్ఛవిన్. వసు. ౪. ౧౩౪.

౩. ఆవరించు, చుట్టుకొను.

గీ. పొదివెఁ గవిసెను గ్రమ్మె నాఁ బొలుచు నావ,
రించె ననుమాట గాను...ఆం. భా. ౩. ౧౧౭.

౪. చుట్టు.

(రథవర్ణనము) సీ. జత గూర్చి తారవజ్రాలఁ బమ్మి
నకమ్మి గ్రమ్మినమణిరథాంగములగములు. వ
సు. ౧. ౧౪౪.

జ: క్రమ్మించు, క్రమ్ముకొను, క్రమ్ముదల, క్రమ్ము
దెంచు, క్రమ్ముపడు.

క్రమ్ముకొను. అ. క్రి. (క్రమ్ము + కొను-స్వార్థ
మున.)

(మూఁగు)

సీ. దర్పకునెఱరాతుఁదనము పేర్మికిఁ గ్రమ్ముకొను
సతేజఃకీర్తిఘనము లనఁగ... గీ...జలదపథము
న నుండి భూస్థలికి డిగ్గు, హంసములు వర్ణనాసీ
మ సతకరించె. ప్రభా. ౨. ౪౧.

క్రమ్ముదల. వి. (√క్రమ్ము) ౧. క్రమ్ముట. (శ. ర.)
౨. కప్పుట, మఱుఁగుపఱచుట. (బ్రౌ.)

క్రమ్ముదెంచు. అ. క్రి. (క్రమ్ము+తెంచు- స్వా
ర్థమున) క్రమ్ము.

(వ్యాపించు.)

(నృసింహవర్ణనము) సీ. ప్రళయాభ్రచంచలాప్ర
తిమభాస్వరములై ఖరనఖరోచులు గ్రమ్ముదే
ర. భాగ. ౭. ౨౯౧.

(త్రోసికొనివచ్చు.)

చ. కనుఁగొని దర్పమంథరముగా నతఁ డిట్లనుఁ
బాండవాగ్రజన్మనకు వడిం జెనంగఁగ న
నుం బవనాత్మజుఁ జూచు వేడ్క నిజ్జనతతి
యంత కంత కిటు సందడిగాఁ దనయిచ్చఁ
గ్రమ్ముదెంచునొ యుపవేశనిశ్చలతఁ జూచి
న మే లఖిలప్రియంబుగన్. భార. శల్య. ౨.
౨౩౧.

(ఉబుకు)

గీ. గాఢసంస్పర్శభంగులు గలుగునట్టి, హోమసమ
యకృత్యంబుల నొదవి సౌఖ్య, రసము పెన్నిట్టి
పొరిఁబొరిఁ గ్రమ్ముదేర, సమ్మదాంబుధిఁ దేలి
సతియుఁ బతియు. భార. విరా. ౫. ౪౦౨.

(వెడలు, ఉద్గత మగు)

చ. బెగడక శూల మెత్తికొని భీమతరంబుగ నో
ర మంటలుం, బొగలును గ్రమ్ముదేర మును
బోరన మృత్యువు వచ్చి ... భా. రా. యు.
౧౪౮౨.

క్రమ్ముపడు. అ. క్రి. (క్రమ్ము+పడు.)

(మూఁతపడు.)

గీ. ఘనుఁడు గృహమేధి పెరటిలోఁ గ్రంతఁ
జూచి, క్రమ్ముపడ మంచి దొకరేఁగుకొమ్మ వే
యు, మనుచు భృత్యునిఁ బలుకంగ నంబుజా-

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క్షి,వానిగొడ్డలి నడబావిలోన వైచె. గంధ. ౬౬.

క్రయణము. సం. వి.అ. న. కొనుట, విలుచుట.

క్రయణీయము. సం=క్రేయము.

క్రయపత్త్రము. సం=క్రయలేఖ్యము.

క్రయపెట్టు. మి. స. క్రి. (క్రయము+పెట్టు) వెలకు పెట్టు, అమ్మఁజూపు.

సీ. పొరుగూళ్లఁ గలమాన్యభూముల ధాన్యంబుఁ గ్రయపెట్టి విడుచు...నిరం. ౨. ౨౬.

క్రయము. సం. వి. అ. పుం. ౧. వెల. ౨. (వెలయిచ్చి) కొనుట, కొనుగోలు.

క్రయలేఖ్యము. సం. వి. అ. న. క్రయమును సూచించుపత్త్రము.

క్రయవిక్రయికుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) క్రయవిక్రయములచే జీవించువాఁడు.

క్రయారోహము. సం. వి. అ. పుం-కొనుటకు వచ్చుచోటు-హట్టము, అంగడివీథి.

క్రయించు. సం. స. క్రి. (సరకును వెలయిచ్చి) కొను, విలుచు. (శ.ర)

క్రయికుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) (సరకును వెలయిచ్చి) కొనువాఁడు, విలువకాఁడు. (వై. ని.)

క్రయ్య=కయ్య.

(కుల్య, కాలువ)

ఉ. ...కృత్తవానరశిరశ్చరణాదులు నేమిఘట్టనం, గ్రయ్యలు గట్టి యున్నరుధిరస్థలులుం బలితాస్త్రపంక్తులుం, గయ్యపునేల నుగ్రగతిఁ గానఁబడం దఱుచయ్యె నెంతయున్. భా. రా. యు. ౬౯౪.

ఆ. అధికబలము గెల్చి యవనీపతులు గొంద, ఱతివిహీనరిపులయాక్రమమున, మడిసి రకటజలధి వెడలి సన్నపుఁగ్రయ్య, మునిఁగి రూపడంగుజనులమాడ్కి. భార. సా. ౨. ౧౪.

క్రయ్యాట=కాలువయూట, కాలువనీరు.

ద్వి. ఇందులక్రయ్యాట లీప్సితార్థంబు, లందిచ్చురసరసాయనసుధావారి. పండితా. పర్వ. ౩౧౩ పు.

క్రయ్యఁబడు. అ. క్రి. (క్రయ్యన్+పడు-స్వార్థమున) ౧. కలియఁబడు; చొరఁబడు.

క. నెయ్యమున నడిగిపుచ్చుట, యియ్యకొనక యర్థి మీఱక యార్షాపరుఁడై, కయ్యమున గెలిచి కన్యకఁ, గ్రయ్యంబడి చేసికొనినరాక్షస మయ్యెన్. విజ్ఞా. ఆచా. ౧౦౦. (బలాత్కారము గా అని భావము.)

క. ఒంటి చరింపకు పొలమున, నింటికిఁ గడుఁ బ్రొద్దు గలుగ నేతెంచుచు రా, వెంటఁబడి పాడుచు గోవుల, జంటఁ జనకు క్రయ్యఁబడకు సందడి యగుచోన్. భోజరా. ౬. ౩౨.

౨. కలియు, కూడు.

క. వెయ్యేం డ్లయ్యెను నీతోఁ, గ్రయ్యంబడి యున్నవాఁడ...భాగ. ౯. ౫౪౪.

క్రయ్యఁబాఱు. అ. క్రి. (క్రయ్యన్+పాఱు) కలయఁబాఱు.

(గంగ) వ... మానిని యన లోఁతు సూపక గరిత యన నడిచప్పుడు సేయక ముగుద యన బయలుపడక ప్రమద యనఁ గ్రయ్యంబాఱుచుఁ బతివ్రత యన నిట్టట్టు చనక...ప్రవహించి. భాగ. ౯. ౨౩౦.

క్రయ్యము. సం. విణ. (అ. ఆ. అ) కొనుటకు అంగడియందు సిద్ధపఱుపఁబడినది.

క్రయ్యు. అ. క్రి. కలియు.

(గంగావర్ణనము) వ ... ముద్దుఁజందురులోడ నెయ్యంబునఁ గ్రయ్యు నడరి చొప్పు దప్పక సాగి చనుదెంచుసుధార్ణవంబుకైవడిఁ బెంపు గలిగి...భాగ. ౯. ౨౩౦.

జ: క్రయ్యఁబడు, క్రయ్యఁబాఱు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క్రల్లపడు. అ. క్రి. దగ్ధమగు, కాలు.

క. తరు లెల్లఁ గ్రల్లపడఁగా, విరళములై నీడ లున్నవిధ మొప్పె నహ,స్కరరుచులతోడఁ దలపడి,యకవరలై తుమురుతుమురులై పడినక్రియన్. హరి. పూ. ౬. ౩౬. (శ. ర. పా.)

క్రవ్యఘాతనము. సం. వి. అ. పుం-మాంసముకొఱకు చంపఁబడునది-లేడి, జింక.

క్రవ్యము. సం. వి. అ. న. మాంసము, పొల.

క్రవ్యాత్తు. సం. విణ. (ద్) మాంసమును తినువాఁడు. వి. ద్. పుం. ౧. రాక్షసుఁడు. ౨. మాంసమును తినుజంతువు. (పులి, గ్రద్ద, మొ.)

క్రవ్యాదము. సం. వి. అ. పుం. ౧. మాంసమును తినుజంతువు (పులి, గ్రద్ద, మొ.) ౨. రురువు, నల్లచాఱలు గలదుప్పి. (కల్ప.)

క్రవ్యాదుఁడు. సం. విణ. (అ. ఆ. అ) మాంసమును తినువాఁడు. వి. అ. పుం. రాక్షసుఁడు.

క్రవ్యాశి. సం. విణ. (న్. నీ. న్.) వి. న్. పుం=క్రవ్యాత్తు.

క్రశితము. సం. విణ. (అ. ఆ. అ.) కృశీకృతము, కృశింపఁజేయఁబడినది.

క్రశిమ(ము). సం. వి. న్. పుం. కృశత్వము, బక్కటిల్లుట.

క్రష్ట. సం. విణ. (ఋ. ష్ట్రీ. ఋ.) ౧. కృశించువాఁడు. ౨. లాగువాఁడు. ౩. దున్నువాఁడు.

క్రష్టవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. దున్నఁదగినది. ౨. లాగఁదగినది.

క్రా

క్రాంతదర్శి. సం. విణ. (న్. నీ. న్.) ఇంద్రియాతీతవిషయజ్ఞానము కలవాఁడు, సర్వజ్ఞుఁడు.

క్రాంతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. పోయినది, వెళ్లినది. ౨. ఆక్రాంతము, వ్యాప్తము. శిశు. ౪.౩. వి. అ. పుం. గుఱ్ఱము. న. ౧. పోవుట, వెళ్లుట. ౨. అడుగు, చరణము. ౩. (జ్యోతి) ఏకనక్షత్రమున చంద్రునితో మఱియొక గ్రహము కలియుట.

క్రాంతి. సం. వి. ఈ. స్త్రీ. ౧. పోవుట. ౨. అడుగిడుట, పాదవిక్షేపము. ౩. మీఱుట, అతిశయించుట. ౪. అణుచుట,ఆక్రమించుట. ౫. ఖగోళమండలిసూర్యమార్గము.

క్రాంతికక్షము. సం. వి. అ. పుం. ఖగోళమండలిసూర్యమార్గము.

క్రాంతిమండలము. సం. వి. అ. న=క్రాంతికక్షము.

క్రాంతివలయము. సం. వి. అ. న. పుం=క్రాంతికక్షము.

క్రాంతివృత్తము. సం. వి. అ. న=క్రాంతికక్షము.

క్రాఁక=కాఁక. (√క్రాఁగు-శ. ర.)

క్రాఁగు=కాఁగు. అ. క్రి. ౧. దగ్ధమగు, కాలు; తపించు, మండు; పరితాప మొందు.

ఉ. కౌరవకోటి దర్పమునఁ గానక నిన్నుఁ బరాభవించి దు,ర్వారభవత్ప్రతాపశిఖిఁ గ్రాఁగెమదిన్ వగ పేల దీనికిన్. భార,శాం.౧.౯౩.

క. ఈగంగాదికతీర్థము,లీఁగంగా నీవు తమసమిద్ధాంబువులం, దోఁగెడువారల గనగనఁ,గ్రాఁగెడునంగారసింధుకల్లోలములన్. పాండు. ౧. ౧౫౦.

సీ. పరదేసులై భూమిఁ దిరిగెడివారును గతి లేకయాఁకటఁ గ్రాఁగువారు. వి. పు. ౪. ౧౫౪.

౨. పోవు, నశించు.

ఆ. కడుఁ బ్రసిద్ధ మిదియుఁ గర్కోటకుని దమ,యంతిఁ బుణ్యమూర్తి యైననలుని, నుతచరిత్రుఁ డైనఋతుపర్ణుఁ గీర్తింపఁ, గలిభయంబు లెల్లఁ గ్రాఁగు నధిప. భార. అర.౨.౨౩౦.

గీ. క్షత్త్రవధ నైనపాపంబు గ్రాఁగ వలయుఁ,గడఁ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గి నాకును సద్గతి గలుగ వలయు. భార. ఆర. ౨. ౨౬౨.

సీ. ఘనతపోనియతిఁ గ్రాఁగనికలుషంబులు జపము సేసిన నశించనియఘంబు,లు... గీ. అచ్యుతానంత గోవింద హరి మురారి,యని తలంచినయప్పుడే యడఁగిపోవు. వి. పు. ౩. ౧౩౯.

౨. కాఁగు, పెద్దబాన.

సీ...క్రాలుఁ గటాహంబు క్రాఁగనంగ. ఆం. భా. ౨. ౨౪౫.

గీ. క్రాఁగుపై మ్రుగ్గు తెలినిగ్గుఁ గ్రాఁగి పొంగ,సాగుపాలని పై నీరు చల్లి చల్లి, యల్లుకొనునట్టివెన్నెల నల్లుకొన్న, యన్నుమిన్నలు విహరించిరన్నివగల. రా. వి. ౩. ౧౩.

క్రాఁగిపోవు=క్రాఁగు.

(నశించు.)

గీ. తామ్ర మాదిగఁ గలయట్టిధాతుచయము,గొలిమి నిడి యూఁదఁ గీడెల్లఁ బొలియునట్లు, ప్రాణపవననిగ్రహమునఁ గ్రాఁగిపోవు,ననఘ యింద్రియజనితదోషాదు లెల్ల. మార్క. ౩. ౩౧౯.

జ: క్రాఁక, క్రాఁగుడు, క్రాఁచు.

క్రాఁగుడు=కాఁగుడు. వి. (√క్రాఁగు) తపించుట, తపనము. (శ. ర.)

క్రాఁచు=కాఁచు. స. క్రి. (√క్రాఁగు) ౧. కాల్చు; కరఁగించు; తపింపఁజేయు.

సీ. పటుతరం బగుచటచ్చటరవం బెసఁగంగ మ్రాఁకులుఁ బొదలును గ్రాఁచికొనుచు...గీ...పరఁగె, నద్భుతోద్భవం బైనమహానలంబు. భార. ఆశ్ర. ౨. ౧౫౧.

చ...త్రిజగంబులకన్నలబ్రహ్మవిష్ణురు,ద్రమహిమ లొక్కటైకలయఁ గ్రాఁచినయుండ త్రివేదమూలకం,ద మని నుతింప నొప్పెసఁగెఁ దామరసప్రియబింబ మత్తఱిన్. నిర్వ. ౬. ౭౭.

గీ. తపనతపనీయ మాతపతాపవహ్నిఁ,గ్రాఁచుకాలకళాదుష్పూత్కారచయమొ, నాఁగఁ దగెఁ బశ్చిమానిలోగ్రాగమంబు. కృ. శకుం. ౧.౩౦.

వ...వాద్యంబులు తడిసిన విద్యోపజీవులు పుష్కరంబులు గ్రాఁప నగ్గి రోయుచుండ...ఆము. ౪. ౩౫.

సీ. కనకగిరిస్ఫూర్తిఁ గరఁచె గౌతమిఁ గ్రాఁచె...

గీ ... కృష్ణ,రాయబాహుప్రతాపజాగ్రన్మహాగ్ని. మనుచ. ౧. ౩౭.

౨. నశింపఁజేయు, పోఁగొట్టు; చంపు.

క. నను నీస్తవమున నెవ్వం, డనుదినమును భక్తితో సమాహితమతియై, వినుతించు నతనియాపద,లనయంబును నే నసంశయంబుగఁ గ్రాఁతున్. మార్క. ౬. ౨౩౧.

గీ. విప్రకడుపులో నున్నయవ్వీరు ననుజుఁ, బిలిచె రమ్మని వాతాపి ప్రియముతోడ,జీవితుండయివాఁడు చెచ్చెరను విప్రు,కడుపు వ్రచ్చుచు వెలువడి క్రాఁచె విప్రు. భార. ఆర. ౨. ౩౨౦.

౩. పీడించు.

శా. ఆచారంబు జితేంద్రియత్వము విధేయత్వంబు లజ్జాగుణ, ప్రాచుర్యంబును నామనష్టము లిగుర్ బక్ష్మాంకితంబుల్ దృఢ,భ్రూచాపచ్యుతముల్ శ్రవఃపథగతంబుల్ తన్విదృగ్బాణముల్, క్రాఁచ న్జాగినయంతలో సురభిమల్లా...మల్లభూ. శృం. ౭౪.

క్రాఁచిపుచ్చు=క్రాఁచు, నశింపఁజేయు.

గీ. సప్తగోదావరమునీట జలకమార్చి, పుష్పగంధాక్షతంబులఁ బూజసేసి, కలిభవం బైనకలుషంబుఁ గ్రాఁచిపుచ్చి, మర్త్యుఁ డొందును వేగం బమర్త్యపదవి. భీమ. ౩. ౧౧౯.

క్రాకచికుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) ఱంపపుఁ గోఁతగాఁడు.

క్రాథకుఁడు. సం. విణ. (అ. థికా. అ.) హింసించువాఁడు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క్రాథము. సం. వి. అ. పుం. హింస, వధము.

క్రాయకుఁడు. సం. విణ. (అ. యికా. అ.) క్రేత, కొనువాఁడు.

క్రాయు. అ. క్రి. కాండ్రించు.

సీ. ధవళలాంగూలపల్లవచాలనంబులు గాముసీచ్ఛాయలఁ గ్రాసి యుమియు. కాశీ. ౪. ౨౬౯.

సీ. ధర్మరాజు లటన్న దబ్బరశే తిట్టుఁ గంబమయ్యా యటన్నఁ గ్రాసి యుమియు. శుక. ౩. ౪౯.

స. క్రి. ౧. కక్కు.

ఉ. మ్రింగియుఁ గ్రాయు నచ్చిలువ మెత్త విషం గనుగందకుండఁగన్. నైష. ౭. ౧౮౩.

క. కొలఁది యెఱుంగక తిని కో,కిలకామిని వెడలఁ గ్రాసెఁ గిసలయఖండం,బులు... వరాహ. ౩. ౭౭.

౨. ఉమియు.

ఉ... నె,త్తురు చవిచూచుఁ గండలు తుథూ యని క్రాయు... పిశాచవిభుండు ... ఉ. హరి. ౨. ౧౨౪. అచలా. ౨. ౭౧.

క్రార=క్రారవడి. వి. (క్రయ్యు+ర-శ. ర.) జడ్డయై ఒకయక్షరముతోఁ గలియురేఫము.

గీ. కొమ్ముక్రారలు మఱి ద్వివర్ణమ్ము లగుట, వాని యెడమవి గురువులు వట్రసుడులు, ప్రాణములు గాన వానిడాపలను గల్గు,నక్కరము లెల్ల లఘువులు నిక్కముగను. అప్ప. ౪. ౪౯.

గీ...క్రార,గిలక యన రేఫ మెసఁగును... ఆం. భా. ౨. ౧౭౮.

క్రారవడి=క్రార. వి. (క్రార + వడి-స్వార్థమున) జడ్డయై ఒకయక్షరముతోఁ గలియురేఫము. (శ. ర, బ్రౌ.)

క్రాలు. అ. క్రి ౧. చలించు, కదలు.

ఉ. ఆళియుఁబోలె నిప్పుడు వనాళి యమార్గమునంజరించుని,న్నోలలితాంగి కా దనుచు నున్నది మందసమీరణంబులం,గ్రాలుప్రవాళమంజరులు కమ్రకరంబులవిభ్రంబు గా, బాలరసాలపుష్పరసపాయివనప్రియకంఠహుంకృతిన్. నైష. ౨. ౪౭.

వ... ఈరాజునీరాజనకరణంబులకు రం డనుచు నమరకాంతలఁ బిలుచునోజం గ్రాలునూతనకేతనంబులును...భా. రా. అయో. ౧౦.

౨. సంచరించు, తిరుగు.

క. నేలకు నల్లెఁడుపాడువునఁ, గ్రాలుచ మును మెఱయుగురునిరథచక్రము ల,క్కాలంబున సమరజయ, శ్రీలోపము దెలియ నంటసిలఁ బడియె నృపా. భార. ద్రో. ౫. ౩౧౮.

గీ. ఆలజాలంబు నీరిపై నాడుజాడ, గాలిపడగ యాకసమునఁ గ్రాలుత్రోవ, నిదురలోపలఁ గలఁ దోఁచునీడ పిదపఁ, గానవచ్చునె యప్పుడ కన్నఁగాక. ఉ. హరి. ౫. ౧౧౦.

౩. ప్రవర్తిల్లు; వర్తిల్లు.

చ. గుణ మిది దోష మిట్టి దని కొంత యెఱింగినఁ గాక యిట్లు ని,ర్గుణతయ పట్టి క్రాలుతమకుం దగువారలు సెప్పుసౌమ్యభా,షణము నిరర్థకంబు...నిర్వ. ౬. ౬.

క. కైలాసనగమునందును,గ్రాలెడుప్రావృట్పయోధరము చందమునన్, లాలితకటిభాగంబున,నీలాంబర మమరు రామునిం బొడగాంచెన్. వి. పు. ౮. ౩౩౯.

సీ. మడుఁగులోపలఁ జొచ్చి కడుపార నుదకంబు గ్రోలంగ దిగ నందుఁ గ్రాలుమొసలి, పాదముల్ కబళించి పట్టిన ... మొ. రా. యు. ౨. ౮౪.

౪. చెదరు.

ఉ. కాలమునాఁటిమృత్యువుముఖంబునఁ బోలెను విస్ఫులింగముల్, గ్రాలఁగ దేవసంఘములు గంపము నొంద...భాగ. ౬. ౪౨౫.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౫. క్రమ్ము.

గీ. గళితశృంఖలలయ్యు నకాలనిద్ర, గనుఁగవలఁ
గ్రాలఁ దమయంతిఁ గదల వయ్యె, దారుణా
ధోరణప్రయత్నమునఁ గాని, నముచిమథనుని
వీటి శుండాలఘటలు. పారి. ౪. ౬౭.

౬. అతిశయించు; విజృంభించు.

గీ. దేవలోకజిగీషచేఁ ద్రిపురహంతు, కామకా
మాంతకోద్భటాకారు లగుచు, లంక విడిచి మ
నోవీథి శంక విడిచి, యసురు లుత్సాహములు
గ్రాల నరుగువేళ. ఉ. రా. ౨. ౩౦.

క...అతఁడు బలువిలు గొని, క్రాలుచు నాభీమ
ముఖ్యరథికుల నొంచెన్. భార. ద్రో. ౪. ౨౯.

౭. సంచలించు, క్షోభపడు.

ద్వి. ఏలె వధూమణి యెన్నిచందములఁ, గ్రాలు
చునున్నాఁడఁ గటకటా యనవు. రం. రా. ఆర. ౧౮౭ పా. ౧౩ పం.

౮. ఒప్పు.

శా. ప్రాలేయాంశుమరీచినిర్మలతనూభాగంబుఁ
గృష్ణాజిన, వ్యాలోలామలయజ్ఞసూత్రములు
నంసాసక్తవీణాలతా, లాలిత్యంబు లలాటి
కారుచులుఁ గ్రాల న్నారదుం డిచ్చలం, గై
లాసంబుననుండి వచ్చె...ఉ. హరి. ౩. ౯.

సీ...క్రాలెను వఱలెఁ దుఱంగలించె ... అనంగ
నొప్పె నస్మాటగాఁ జెప్పఁబడును. ఆం. భా. ౩. ౮౩.

జ: క్రాలుఁగన్ను, క్రాలుకొను, క్రాల్గంటి.

క్రాలుఁగ(ల్గ)న్ను. వి. ఔ. ౧. చంచలేక్షణము, లోలనేత్రము.

శా...లోలోపల వేడుకల్ నిగుడ సిగ్గుల్ దేఱు
నొయ్యారపుం, గ్రాలుంగన్నులఁ గ్రొమ్మెఱుం
గులు దొలంకన్ మందయానంబులో, నాళీ
లానిలయంబు చేయుదురొకో నాళీకపత్త్రేక్ష
ణల్. వరాహ. ౪. ౮.

సీ. ఇందీవరంబుల నీను క్రాల్గన్నులశరదిందుముఖు
లు చామరము లిడఁగ. మనుచ. ౧.౧౨.

౨. రోగవిశేషయుక్తమైన నేత్రము.

ద్వి...వ్రంగుడుకన్ను, క్రాలుఁగన్నును నీరు గా
ఱెడికన్ను. పండితా. మహిమ. ౨౭౩ పా.

క్రాలుకొను. అ. క్రి. (క్రాలు+కొను-స్వార్థమున) =క్రాలు.

(ప్రకాశించు)

వ...కరంగుకురంగధరకాంతకందళంబులజలజలని
తెలినీటిజాలునం గ్రాలుకొనుచు నచ్చవెన్నెల
విచ్చలవిడిఁ జెచ్చుపెరిఁగి...వసు. ౪.౨౩.

క్రాల్గంటి. వి. (రూ. క్రాలుఁగంటి-క్రాలు+కన్ను) తరళాక్షి, చంచలాక్షి; స్త్రీ.

క...కోర్కుల్, బిట్టొదవెఁ బిఱుఁదులుం జన్ను,
కట్టులుఁ గడు బలిసె నపుడు క్రాల్గంటుల
కున్. అచ్చ. రా. బాల. ౭౬.

ఆ...వలపుఁ, గాఁక బలిత మయ్యెఁ గ్రాల్గంటి
కి...నీలా. ౩. ౩౬.

క్రి

క్రి=క్రీ. విణ. క్రిందిది. (చూ. క్రిందు. విణ)
ఉదా: క్రిందల, క్రియ్యాట.

క్రించే=కించే. విణ. ౧. అల్పుఁడు, నీచుఁడు; అల్పము, నీచము.

ఉ. వంచన రాముదేవిఁ గొనివచ్చినయట్టులు గా
దు రోరి న, క్తంచర నన్ను నాహవముఖంబు
న డాయుట లన్న నయ్యరే, క్రించ సహోద
రుం గరము గీడ్పడి మానవు చేతఁ బొంచి యే,
యించుట గాదు లే...భా. రా. యు. ౪౮౪.

క. క్రించా మూఢుని నినుఁడ, క్కించుట యన నెం
త సింధుకీలాలమునన్, వంచింపఁబడరె మ
న్నొక, వంచక మభిజాతకమతవల్లభు చేతన్.
వేం. పంచ. ౪. ౫౧౮.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గీ.పాడిమానిసు లండ్రు నిస్సాలు నోకనిఁ,బోడివి
రిస్సిరో పెక్కండ్రు ప్రోడ లిదియు, మగఁ
టిమియె క్రించుపని కిట్లు దెగినయప్పు,డుల్ల
ములు వారలకు నెట్టు లుండెనొక్కొ. భార.
స్త్రీ. ౨. ౭౬.

౨. దుష్టుఁడు.

ఉ. వారలు వాలిపంపునన వచ్చినవా రనుశంక
నామదిన్, వారక నాటి యున్నయది వాలి
యు నాయెడఁ గ్రించు రాజు లే,పార ననేక
మార్గముల నప్రియులం దెగఁ జూతురు ...
భా. రా. కిష్కిం. ౧౧.

ఉ. కాన లెఱుంగ వీవు బలుగాములుఁ బాము
లుఁ గ్రించుచెంచులున్, దానవమాయలుం గ
లపథంబులు...భా. రా. అయో.౪౩.

జ: క్రించుఁడు, క్రించుఁదనము.

క్రించేఁడు=క్రించే, కించే. విణ. (√క్రించే) నీచుఁడు, అల్పుఁడు.

మ ... నిన్నుఁ గఠినస్వాంతంబుతోఁ గాననం,
బునఁ ద్రోయించినతప్పు చాలక జగంబుల్
చూచి శోకింపఁ గ్రించునిచందంబున రచ్చఁ
బెట్టితి నటంచున్ డాఁగి పో నేల...నీనగు
మొగంబుం జూపవే జానకీ. ఉ.రా.౮.౯౬.

క్రించేఁదనము. వి. (క్రించు+తనము.) అల్పత్వము, నైచ్యము.

క...కమనీయగుణ,స్తోమ నిజభామ నొల్లక, ధా
మమున నటించెఁ గ్రించుఁదనమున జడుఁడై.
భాగ. ౬. ౧౦౬.

ఉ...నీ,ప్రేమకు వచ్చుదాసులకుఁ గ్రించుఁదనం
బున నెగ్గు చేసితిన్. భాగ. ౯. ౧౧౬.

క్రిందంటు=అడుగంటు. (క్రిందు + అంటు) (నశించు.)

ఉ. మంటకుఁ జేరి కామిడుతపాడ్కి నశింపక మ
త్కుమారిమే, నంటియు నింటి కేఁగి చద
లంటినదుర్మతి సేనతోడఁ గ్రిందంటఁగ మం
టివాన గురియం గల దేడుదినంబులు ... ఉ.
రా. ౭. ౩౩౭.

క్రిందల. వి. (క్రిందు+తల) క్రిందగుతల.

సీ. మోముఁదమ్మికిఁ దేఁటిమొత్తమై పొగ పర్వ
వ్రేలుఁ గ్రిందల గాఁగ వృక్షశాఖ. పాండు.
౨. ౨౯. (క్రిందలగాఁగ=తలక్రిందుగా, అ
ధోముఖముగా.)

క్రిందు. వి. ఔ. ౧. అధోభాగము, దిగువ.

గీ. నాభికందంబు క్రిందట నలినగంధి,కుండలీశక్తి
దేవత యుండు నెలవు. కాశీ. ౨. ౧౨౫,౧౨౭.

క.ఊఁడుకొనఁబడుమధూళిక,యోడికలకుఁ గ్రిం
దఁ గ్రమ్మియుండెడు తేంట్లన్, నీడలు తిరిగి
యుఁ దిరుగని,జాడఁ దరు ల్వ్రాలిచె నవ్వసం
తపువేళన్. ఆము. ౫. ౧౩౭.

దండకము. చాగంపుబల్రక్కసుం గ్రిందికి ద్రొ
క్కువా. నీలా. ౨. ౪౧. (క్రిందికిన్:-పా
తాళలోకమునకు అని భావము.)

౨. పూర్వకాలము.

(నరకంబులను) వ. అతనితోడఁ గ్రిందటఁ బదిత
రంబులవారును ముందటఁ బదితరంబులవారు
ను బొందుదురు. భాగ. ౧౦ ఉ. ౪౮౧.

౩_అధస్థితి_వశము.

సీ. తాను రుక్మిణి యయ్యుఁ దగ దన దాత్మ నాయ
కుఁ డొకనరు క్రింద హరులఁ బట్టె. వసు. ౧.
౬౫.

ఉదా: అతని క్రిందఁ బనిచేయుట కష్టము.

విణ. (వృత్తియందు వికల్పముగా'ందు'లోపించును.అట్టియెడల కొన్నిపట్ల నుగాగమమును,కొన్నిపట్ల మీఁదివర్ణమునకు ద్విత్వమును, కొన్నిపట్లలుప్తశేషమునకు దీర్ఘమును వచ్చును.)

ఉదా: క్రిందల, క్రీఁగడుపు,క్రియ్యాట, క్రీనీడ.

౧. అధోభాగమం దున్నది.

గీ. ...క్రిందటివ్రయ్య భువియు మీఁది,వ్రయ్య

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దివియును...హరి.పు. ౧. ౫౩.

సీ. చరమాంగపీఠికాస్థాపితశేషుండు కితవకచ్ఛప
రాజు క్రిందిమట్టు. హర. ౬. ౮౦.

గీ. చచ్చిపోయినవారికై చాల వగల, దుఃఖపడు
దురు మఱునాఁడు తొడరి చనరొ, తాము
బ్రదుకుట కేది తథ్యంబు తడవ, వనిత క్రిం
దాకుమీఁదాకువాసి గాదె. కుచేల. ౧. ౭౦.

౨. తక్కువ.

సీ. శ్రీకాంత దానయ్యుఁ బ్రియు నిరోధింపదు
క్రిందై విరోధికిఁ గేలు సాఁప. వసు. ౧.
౬౫.

సీ. అజసమాగమనవిఖ్యాతి వచింపవే యంచలనడక
క్రిందౌను గాని, చక్రేశ్వరకథాప్రసక్తి గ
ణింపవే మలయమారుతధాటి నిలుచుఁ గాని.
ఇందు. ౩. ౨౮.

౩. కడచినది.

ఉదా: క్రిందటిరేఁడు, క్రిందటినెల.

(వ్యవ) మంచి చెడ్డ క్రిందఁ బరిణమించినది. (చెడ్డ క్రింద=చెడ్డగా)

జ: క్రిందంటు, క్రిందల, క్రిందుపడు, క్రిందుపఱుచు, క్రిందుసేయు, క్రిగ్గాలి, క్రియ్యాట, క్రీఁగడుపు, క్రీఁదొడ, క్రీఁబడు, క్రీగాడ్పు, క్రీగోరు, క్రీనీడ, క్రీనీరుసేల, క్రీవాడ.

క్రిందుప(వ)డు. అ. క్రి. (√ క్రిందు) ౧. తక్కువయగు, తగ్గు.

సీ. బ్రతుకుభాగ్యము క్రిందుపడఁగఁ బాఁపన
యిండ్ల కరిగి యాఁకటికిఁ గూడడిగె ననుచు.
శుక. ౨. ౫౮౪.

ఆ. వెల్లివిరిసెఁ జెంటివిద్యలు మగవిద్య, లడుగువ
ట్టెఁ గ్రిందువడిరి బుధులు, హీనజాతిపురుషు
లెచ్చిరి...వేం. పంచ. ౨. ౧౩౨.

ఉ. అంతట లజ్జ క్రిందుపడ నత్యధికంబుగ మించి
మానసా, భ్యంతరపూర్ణ మైనపతిభక్తికతంబు
నఁ దల్లిమాట యొ,క్కింతయుఁ దాను గైకొన
క...కళా. ౮. ౯౮.

౨. లోఁబడు, లొంగు.

చ. పగవాఁడైనను వచ్చి క్రిందుపడి శాఁత్రా
ర్థించినఁ వానికిం, దగుసంభావన లిచ్చి ప్రో
చ్చుటయె పో ధర్మంబు...వి. పు. ౬. ౧౬౧.
మనుచ. ౩. ౫౦.

౩. ఓడు.

సీ. బిరుదంటివా నీకు బిరుదెక్కడిది పాండునృప
కుమారునకుఁ గ్రిందుపడినావు. నిరం.౩.౨౯.

సీ. పలుచందములఁ జిందములఁ గ్రిందుపడఁజేసి
నెలతాల్పుబలు వేల్పు చెలువు నవ్వి. గీ... లవ
యసం జెల్లకడల, వెలుఁగ...నీలా. ౧. ౮౫.
(ఇట ఔపమ్యద్యోతకము) హర. ౪. ౧౪౯.

క్రిందుపఱు(అ)చు. స. క్రి. (√ క్రిందుపడు) క్రిందుపడఁజేయు.

౧. అధస్థితముగాఁ జేయు.

మ...లం, ఘనచాతుర్యము నింగి క్రిందుపఱుప
గా వానరానీకముం, గినుకం బొంగుచు...
భా.రా.యు. ౧౮౨౪.

౨. భంగపఱుచు, అవమానపఱుచు.

సీ. అసుదైత్యుఁ బోరిగొనె నడరి వత్సకుఁ ద్రుంచె
గిరి యెత్తి దేవేంద్రుఁ గ్రిందుపఱచె. భాగ.
౧౦ పూ. ౧౩౨౭.

౩. ఓడించు.

సీ. బ్రహ్మ మధ్యస్థుఁడై పరికింపఁ గుండలీశ్వరుఁ
గ్రిందుపఱిచినశాబ్దికుండు. వరాహ. ౯.౮౩.

సీ. విమలధైర్యంబున హిమమహీధర మేరుమందరా
ద్రుల నైనఁ గ్రిందుపఱుచు. వి. పు. ౫. ౬౫.
(ఇట ఔపమ్యద్యోతకము)

క్రిందుసే(చే)యు. స. క్రి. (క్రిందు+చేయు) క్రిందుగాఁజేయు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

(అధోముఖముగఁ జేయు)

గీ. నియతిచేతఁ గదర్థితుం డయినధైర్య,పరునిధైర్యగుణంబు మాన్పంగఁ దరమె,క్రిందుసేయంగఁబడినట్టికృష్ణపథుని, కీల లెందైన మీఁదుగాఁ గెరలుఁ గాదె. భర్తృ. ౧. ౭౭.

(తక్కువపఱచు)

చ. అనుడు నగస్త్యుఁ డిట్లనియె హైమవతీసుతుతోడఁ దోడిస,న్మును లలరంగ నోయనఘమూర్తిసమస్తముఁ గ్రిందుచేసి మిం,చినబలువేల్పుఁ దీర్ఘమును క్షేత్రము నొక్కెడఁ గూడియుం డెనే,ని నిరుపమాదృతిం దెలిపి నీవు మముం గరుణింపఁగాఁ దగున్. పాండు. ౧. ౧౫౨.

క్రిక్క. వి. వంది, బట్టు.

గీ...బట్లు, క్రిక్క లనఁ బాఠకాఖ్యలు గేరుచుండు. ఆం. భా. ౨. ౧౮౬.

మ...అభ్రవిభ్రమము నేలా సర్వలోకాశ్రయ, క్షమతం జేర్చుచళుక్యవిశ్వవిభుశశ్వద్దానధారాజలౌ,ఘముతో సాటికిఁ బాటిసేసెదవు క్రిక్కా చక్కఁ దర్కింపుమా. కావ్యా. ౭. ౬౩.

సీ. పసిఁడిజీరాపట్టెపనికీలుటందియ లడుగుఁదమ్ములఁ గ్రిక్కలట్ల తనర. మల్లుపు. ౪. ౫౭. వేంక. ౩౦.

క్రిక్కటిల్లు(లు). అ. క్రి. కంపించు.

శా. క్షోణీచక్రము గ్రిక్కటిల్లఁగ దిశల్ ఘూర్ణిల్ల దట్టించుచున్, జాణూరుం డతిభీషణస్ఫురణతో శార్ఙ్గిన్ వెసం దాఁకి ... పద్మ. ౯. ౩౨౧.

క్రిక్కిఱి. విణ. (ఇది వృత్తియందే కనఁబడుచున్నది-√ క్రిక్కిఱియు.) మిక్కిలి యిఱుకైనది, కొంచెమైన ఎడము లేక యుండునది.

ఉ. క్రిక్కిఱిచన్నుదోయియిరుగ్రేవలకాంతియుఁ బంచబాణుఁ గ్రొ,వ్వెక్కఁగఁజేయ హస్తయుగ మెత్తి...నైష. ౭. ౧౯౪.

క్రిక్కిఱించు. స. క్రి. (√ క్రిక్కిఱియు-చూ. ఇఱించు) క్రిక్కిఱియఁజేయు.

(ఎడము లేకుండఁ జేయు)

క. పలుకు నెడఁ బార్థుసేనా,కలకలములు నిజపురోపకంఠసరణిది,క్కులఁ గ్రిక్కిఱింప ... జై. భా. ౮. ౧౨౭.(శ. ర.పా-'నిండిచు'అని భావము)

వ. ...నడిచెక్కఁ గ్రిక్కిఱించుచు నొక్కయెడం గాలువొడిచి ముక్కున నక్కంఠహారతరళంబు నొక్కుచు ... పాండు. ౪. ౨౩౭. ('ముడుఁచు' అని భావము)

క్రిక్కిఱియు. అ. క్రి.(క్రిక్కు+ఇఱియు. శ.ర-ఇది ఉభయయతులలోనిది. చూ. కావ్యా.౭.౬౯)

౧. ఎడము లేకయుండు, నిండు.

ఉ. దిక్కులు నాకసంబు జగతీతలభాగము నెల్ల చోటులుం, గ్రిక్కిఱియంగఁ గ్రందుకొని కీశబలంబులు వెన్క ముందటం, బెక్కువిధంబులన్ నడువ భీకరభంగులఁ గ్రొవ్వు లారఁగా, నక్కజ మంద వచ్చి ప్లవగాధిపుపట్టనమెల్ల ముంచినన్. భా. రా. కిష్కిం. ౫౧౩.

క. క్రిక్కిఱిసినశరములలో ... కు. సం. ౧౧. ౭౪౩.

చ. తఱిమి సుశర్మఁ గిట్టి యతిదారుణభంగి రణంబు సేయ వాఁ, డుఱక నిశాతసాయకము లొక్కమొగిం బది మేనియందుఁ గ్రి,క్కిఱియఁగఁ జేసి నాలుగిట నేసెఁ దురంగములన్... భార. విరా. ౩. ౨౧౫. కవిజ. ౩. ౧౭. కు.సం. ౮. ౯౬.

౨. చేరు, కూడు.

సీ...కూడె బెరసెఁ గ్రిక్కిఱిసెను బెనఁగె దొరసె, నంటెఁ గదిసెఁ జేరె నన నంటె నని తోఁ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చు...ఆం. భా. ౩. ౧౧౯.

క్రిక్కు=కిఱుకు^{2}. వి. త్రిప్పు. (శ. ర)
జ: క్రిక్కిఱి, క్రిక్కిఱించు, క్రిక్కిఱియు, క్రిక్కొను.

క్రిక్కొను=క్రిక్కిఱియు. అ. క్రి. (క్రిక్కు+కొను.)

(నిండు)

సీ. తళుకొత్తుమిన్నేటితరఁగలఁ గ్రమ్ముక్రొన్నరు
వులఁ గురులపై విరులఁ బెనుప, మెఱుఁగులఁ
గ్రిక్కొనుకొఱనెలఁ గేతకిదళములతో వేణి
నెలవు కొలుప. కు.సం. ౩. ౨౬౯.

క. మృదుబలము లుర్విఁ గ్రిక్కొన,విడిసిన...కు. సం. ౮. ౮౭.

క్రిగ్గాలి. వి. (క్రిందు+గాలి)తూర్పుగాలి.(బ్రౌ)

ద్వి. పరఁగినపెనుగాలిబలుపునఁ జేసి, చిరిఁగిన శ్రే
కులఛిద్రపుష్పములు, క్రిగ్గాలి దూలఁ దాఁకి
నఁ బొంగి తుదలు, బుగ్గరించినయట్టిమొగ్గపు
ష్పములు...కావని వర్జించి ... బస. పు. ౪.
౧౨౫ పం.

క్రితము. వి. పూర్వము, మునుపు.

ద్వి. క్రితము నీప్రాణపరిత్యాగమునకు, మఱి మె
చ్చి యవసరోచిత మిచ్చి నన్ను. బస. పు. ౭.
౯౩౭ పం.

చ. ఇటక్రిత మెన్నితోయముల నిందుముఖీముఖ
శేషమద్యముల్, గుటుకునఁ గ్రోల నీకుటిలకుం
తలయెంగిటిమాధ్విఁ గల్గువి, స్ఫుటమధురత్వ
వాసనలు చూడరు గాక దివౌకసుల్ సుధా,
ఘుటికలలోనిమేలు మఱి కోరుదురే యిది క్రో
లఁ గల్గినన్. ప్రబోధ. ౩. ౫౬.

(వ్యవ) ఈపని నాలుగునెలలక్రితము జరిగినది. ఇంతకుఁ గ్రితము వానిని నేను చూడ లేదు.

క్రిమి. సం. వి. ఇ. పుం=కృమి.

క్రిమ్మిఘ్న. సం. వి. ఆ. స్త్రీ. పొగాకు ♣.

క్రిమిఘ్నము. సం. వి. అ. పుం. వాయువిడంగము ♣.

క్రిమిఘ్ని. సం. వి. ఈ. స్త్రీ. సోమరాజి, కాచగచ్చ ♣.

క్రిమిజ. సం. వి. ఆ. స్త్రీ. లాక్ష, లక్క.

క్రిమిజము. సం. వి. అ. న. అగురువు, అగలు ♣.

క్రిమిజాతము. సం. వి. అ. న. ౧ లత్తుక. ౨. లక్క.

క్రిమిజాపము. సం. వి. అ. పుం. అగురువు, అగలు ♣.

క్రిమిశత్రువు. సం. వి. ఉ. పుం. బాడిశచెట్టు.

క్రిమిశాత్రవము. సం. వి. అ. పుం. దుర్గంధముగలచంద్ర ♣. (వెలితుమ్మ అని కొందఱు)

క్రిమిశైలము. సం. వి. అ. పుం.వల్మీకము, పుట్ట.

క్రియ. సం. వి. ఆ. స్త్రీ. ౧. ధాత్వర్థము. ౨. చేయుట. ౩. చేష్ట, వ్యాపారము, పని. ౪. శిక్ష, విద్యాభ్యాసము. ౫. నిష్కృతి, ప్రాయశ్చిత్తము. ౬. పూజ. ౭. చికిత్స. ౮. వ్యవహారసాధనములగుసాక్షిలిఖితపత్త్రాది. ౯. ఉపాయము. ౧౦. సాధనము, ఉపకరణము. ౧౧. ఆరంభము. ౧౨. విధము. (ఈయర్థము తెనుఁగున నే కలదు.)

సీ. అలికిడి మేల్కొనుతని ధృష్టద్యుమ్నుఁ బట్టిన
క్రియఁ దలపట్టి యీడ్చి.భార.సౌ.౧.౧౬౮.

క్రియగొను. మి. అ. క్రి. ౧.కలుగు,ఒనగూడు.

క. ఉడుగక మే మహితముఁ బలి,కెడువారము
నీవు హితవు క్రియగొనఁగాఁ బ,ల్కెడువాఁ
డవు...భార. ఆది. ౮. ౪౦.

౨. పూను.

ద్వి. ఒనర ముందర శిరంబుండ మోఁకాలి, కిని
సేస పెట్టంగఁ గ్రియగొనినట్లు. పండితా. దీ
క్షా. ౬౯ పా.

క్రియము. సం. వి. అ. పుం.(జ్యోతి) మేషరాశి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క్రియాకారుఁడు. సం. విశే. (అ. ఈ. అ) పనిసేయువాఁడు. వి. అ. పుం. క్రొత్తశిష్యుఁడు. (త్రి.ని.)

క్రియాకారము. సం. వి. అ. పుం. ప్రతిజ్ఞ.

క్రియాద్వేషి. సం. విశే. (న్. ణీ. న్) వ్యవహారమందు సాక్షిలిఖితపత్త్రాదులకు వ్యతిరేకముగాఁ జెప్పు ప్రతివాది.

శ్లో. అన్యవాదీ క్రియాద్వేషీ నోపస్థాతా నిరుత్త
రః,ఆహూతప్రపలాయీ చ హీనః పంచవి
ధః స్మృతః. (వాచ.)

క్రియాపవర్గము. సం. వి. అ. పుం. కార్యసమాప్తి, పూనినకార్యముయొక్క ముగియుక. సం. కిరా. ౧.౧౪.

క్రియాపాదము. సం. వి. అ. పుం. వ్యవహారాంగములు నాల్గిటిలో మూఁడవది.

క్రియాభ్యుపగమము. సం. వి. అ. పుం. సేద్యము మున్నగువానియందు భూస్వామియు రయితు మున్నగువారును చేసికొనెడిఒడంబడిక.

క్రియావంతుఁడు. సం. విశే. (త్.వతీ.త్) పనియందు పూన్కి గలవాఁడు, క్రియాసక్తుఁడు.

క్రియావసన్నుఁడు. సం. విశే. (అ. ఆ. అ) సాక్ష్యములు మొదలగువానిమూలమున వ్యాజ్యమునందు ఓడినవాఁడు.

క్రియావిశేషణము. సం. వి. అ. న. క్రియతో అన్వయించువిశేషణము.

క్రియాసమభిహారము. సం. వి. అ. పుం. ౧. పని మరలమరల చేయుట. ౨. పని అధికముగా చేయుట. ౩. పనిని మరల మరల అధికముగా చేయుట. శిశు. ౨. ౪౩.

క్రియ్యు=క్రుయ్యు. అ. క్రి. కృశించు.

క. క్రొక్కారుమెఱుఁగు మేనులుఁ, గ్రిక్కిఱిసిన
చన్నుఁగవలుఁ గ్రిస్సిననడుముల్. భాగ. ౪.
౨౬౫.

సీ. ఒడిసి భక్షించిన నున్నమీనము లెల్ల ఖిన్నం
బులై వగఁ గ్రిస్సియున్న. భాగ. ౧౦ పూ.
౮౦౮.

క్రియ్యూట. వి.(క్రిందు+ఊట) క్రిందియూట.

గీ. ఏకమై కాలువలు గట్టి యేకహేలఁ,బఱవ నం
దలి క్రియ్యూటపసిమి తేటఁ, బండు నవ్వీట
ముక్కారుఁ బసిఁడి గాఱు,సరసధాన్యంబు మం
చిరాజనపుఁజేల. పాండు. ౧. ౧౧౭.

క్రీ

క్రీ. విశే. క్రిందిది. (చూ. క్రిందు. విశే.)

క్రీఁగడుపు. వి. (క్రిందు+కడుపు) వస్తి, పొత్తికడుపు.

సీ...పొత్తి,కడుపు క్రీఁగడుపు నాఁగను వస్తి చె
న్నొందు...ఆం. భా. ౨. ౧౩౬.

క్రీఁదొడ. వి.(క్రిందు+తొడ) క్రిందితొడ, తొడఅడుగుభాగము.

గీ. కర్ణునుత్సంగమున మస్తకంబుఁ జేర్చి,గురుఁడు
నిద్రింప వికృతాతిఘోరరూప, మళక మని
యెడునొకకీట మద్దినేంద్ర,తనయుక్రీఁదొ
డఁ దొలిచె సత్వరముగాఁగ. భార. శాం. ౧.
౨౧.

క్రీఁబడు. అ. క్రి. (క్రిందు + పడు) తక్కువయగు.

సీ. సురకరి యీయద్రిఁ జరియించునేనుంగుఁ
గొదమలఁ గ్రీఁబడ్డకొదమయొక్క.మార్క..
౧. ౯౭. (కృతఘడు–శ.ర.పా)

క్రీగాడ్పు. వి. (క్రిందు+గాడ్పు)-క్రిందిగాలి–అపానము.

గీ. మానసాంబుజకర్ణికామధ్యమునను, గొన్నిదివ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ములు శశిమాళిఁ గుదురుకొల్పి, మీఁది గాడ్పుఁ
గ్రీగాడ్పుతో మేళవించి, భానుశశిమార్గములు
గట్టువఱపి తగను. పి. శకుం. ౨. ౧౧౩.

క్రీగోరు. వి. జా. (క్రిందు + గోరు)-క్రిందనున్నగోరు-కాలిగోరు.

శా. చేటం బేటముగా నిభంబు కరిణిం బ్రేమంబు
తోఁ జేరి...క్రీ,గోటస్తే యొరయున్ ...
కు. సం. ౧. ౧౦౦.

క్రీడ. సం.వి.ఆ.స్త్రీ.౧. బంతులు మున్నగువానితో ఆడుఆట. ౨. ప్రియులు మున్నగువారు చేయుపరిహాసము. ౩.అవజ్ఞ,అనాదరము. (మే.ని) ౪. విహారము.

క్రీడత్. సం. శత్రు. క్రీడించుచున్న.

క్రీడనకము. సం. వి. అ. న. క్రీడాసాధనము. (ఆటబొమ్మ, మొ.)

క్రీడనము. సం. వి. అ. న. ౧. ఆట. ౨. ఆటబొమ్మ.

క్రీడనీయకము. సం=క్రీడనకము.

క్రీడము. సం. వి. అ. పుం. పరిహాసము. (కల్ప.)

క్రీడాగృహము. సం. వి. అ. న. కేళీగృహము.
ఇట్లే క్రీడామందిరము, మొ.

క్రీడానారి. సం. వి. ఈ. స్త్రీ. వేశ్య, ఆటవెలఁది.

క్రీడారత్నము. సం. వి. అ. న. ౧-ఆటలలో శ్రేష్ఠమైనది-రతి, సంభోగము. ౨. క్రీడార్థమైనరత్నము.

క్రీడావనము. సం. వి. అ. న. ఉద్యానము, ఆటతోఁట.
ఇట్లే క్రీడాకాననము, మొ.

క్రీడి. వి. (సం. కిరీటీ. ప్రా. కిరీడి) అర్జునుఁడు.

సీ...వేగంటికొమరుఁడు వెన్నునంటు, వెన్నుమ
చ్చదునీఁడు విప్వచ్చు కవ్వడి గెలుపుపేరుగ
లాఁడు క్రీడి యనఁగ, నర్జునునామంబు లగు
...సాం. ని. దేవ. ౧౬. భార. విరా. ౪. ౧౫.

క్రీడించు. సం. అ. క్రి. ౧. విహరించు.

సీ. ఏకాంతమునఁ దనయిచ్చఁ గ్రీడింప దర్పకుఁ
జాసి వచ్చినరతి యనంగ. మార్క. ౨. ౨౯౪.

౨. రమించు.

మ...ఎలమిం గ్రీడింపు నాతో మనోహరకేళీ
గతి నెందుఁ బోకుము సుహృద్వ్యామోహము
ప్పొంగఁగన్. మార్క. ౪. ౨౪౦.

క్రీడిత. సం. విణ. (ఋ. త్రీ.. ఋ) క్రీడించువాఁడు, విహరించువాఁడు.

క్రీడితము. సం. వి. అ. న. క్రీడ.

క్రీణత్. సం. శత్రు. కొనుచున్న.

క్రీణానుఁడు. సం. విణ. (అ. ఆ. అ) కొనుచున్నవాఁడు.

క్రీతకుఁడు. సం. వి. అ. పుం. ధన మిచ్చి కొన్న కొడుకు, క్రీతుఁడు.

క్రీతము. సం. విణ. (అ. ఆ. అ.) వెల యిచ్చి కొనఁబడినది, విలువఁబడినది.

క్రీతి. సం. వి. ఇ. స్త్రీ. కొనుట.

క్రీతుఁడు. సం. వి. అ. పుం. తల్లిదండ్రులనుండి కొనఁబడినపుత్త్రుఁడు. (వీఁడు పన్నిద్దఱుపుత్త్రులలో నొకఁడు.)

క్రీనీడ. వి. (క్రిందు+నీడ)క్రిందినీడ.

గీ. లతల క్రీనీడఁ దిలతండులితము లగుచుఁ, గాంత
యానిందుశేఉేనికరము లమరు. నైష. ౮.
౧౭౪.

క్రీనీరునేల. వి. (క్రిందు+నీరు+నేల) అనూపము, జలప్రాయదేశము.

గీ. నీరుముం పనఁ గ్రీనీరునేల యనఁగ, ఖ్యాతి
గాంచు ననూపంబు మాతృభూత. ఆం. ఖా.
౨. ౭.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క్రియమాణము. సం. విణ. (అ. ఆ. అ) కొనఁబడుచున్నది.

క్రీవాడ. వి. (క్రీంచు + వాడ.) పాటిపాలు. (శ. ర)

క్రు

క్రుంకించు. స. క్రి. (√క్రుంకు) క్రుంకఁజేయు. (అస్తమింపఁజేయు)

గీ. అనుచుఁ గ్రుంకింప రాని ప్రొద్దరసి యరసి. భార. విరా. ౨. ౩౧౪.

క్రుంకు. అ. క్రి. ౧. మునుఁగు; స్నానముచేయు.

చ. ఇటు తగునే సుయోధన...ఏమిటికిఁ గ్రుంకితి నీళ్లను జావు దప్పునే. భార. శల్య. ౨. ౫౪.

గీ. కణఁకఁ గాంతేయమున వృద్ధగంగఁ గ్రుంకి. కాశీ. ౩. ౧౬.

౨. అస్తమించు.

సీ...కూఁకె నాఁ గనుపట్టుఁ గ్రుంకె ననుట. ఆం. భా. ౩. ౯౭.

క. మాయరవి యేల క్రుంకఁడొ,కో యను నిట్టేల తడసెనో యను...భార. విరా. ౨. ౩౧౨.

గీ...ప్రొద్దు గ్రుంకెడుదాఁకఁ బోరు జరుపు, చున్న విజయహాని జనింప కున్నె...రాఘవ. ౪. ౧౭౪.

౩. చచ్చు, మృతి నొందు.

శా. శంకాకీర్ణమనస్కు దానవరిపుల్ చక్రాయుధుం డింతతోఁ, గ్రుంకెం బో యని భీతు లైరి యచటన్...ఉ. హరి. ౬. ౧౮౦.

వ. దనుజులు మనుజులం జుట్టుముట్టి బలిమి నలమి యలిగి యలుఁగులతోడం గూడ మ్రింగినఁ గ్రుంకక. రాజ. చ. ౨. ౭౪.

సీ. క్రుంకె నేఁగెను బోయె డింకవేసెను మ్రగ్గె ననఁ జచ్చె ననుమాట కాఖ్య లయ్యె. ఆం. భా. ౩. ౮౭.

౪. గ్రుచ్చుకొను.

ఉ. కోఱలసంధి నెంపములు గ్రుంకిన నంత దినక్రమంబునన్, మీఱిననొవ్వి భుక్తిఁ గొన నేరక యాననగహ్వరంబునన్, గాఱెడులాల తోడఁ బులి గ్రచ్చఱి లోఁబడి యుండ మ్రానిపైఁ, గూఱినవంత నొక్క ద్రుమకుట్టవిహంగము దాని కిట్లచున్. కేయూర. ౩. ౧౧౫.

౫. అడుగునకుఁ బోవు.

మ...రవిదీప్తిం గ్రుంకి పాతాళగహ్వరముం దూఱినవాని...ఆము. ౨. ౬౬.

వి. అస్తమయము.

సీ. తమియు మత్సరము డెందమున నంతంతకుఁ బొడమి కానఁడు ప్రొద్దుపొడుపుఁ గ్రుంకు. పి. శకుం. ౪. ౧౬౪.

క్రుంకిడు, క్రుంకులిడు=స్నానముచేయు.

శా. ఏయేతీర్థములందుఁ గ్రుంకిడితిరి...మనుచ. ౧. ౬౮.

సీ. తెల్లవాఱె నటంచుఁ దివిరి యజ్ఞన్నిగట్టేటి పొంతకుఁ గ్రుంకులిడఁగఁ జన్న. అచ్చ. రా. బాల. ౧౪౬.

క్రుంకువెట్టు, క్రుంకులువెట్టు=౧. క్రుంకిడు, స్నానముచేయు.

ఉ. చొచ్చి చనంగ భోగవతి చొప్పున నొప్పు స్రవంతి యుండఁగా, నచ్చటఁ గ్రుంకువెట్టి వెస నవ్వలి కేఁగి...భోజరా. ౫.౨౨౨.

సీ. యజ్ఞతటాకంబునందుఁ గ్రుంకులు వెట్టి బ్రహ్మర్షి పితృతృప్తిఁ బ్రస్తరించి: భీమ. ౩.౧౧౭.

౨. క్రిందికి వంగు.

గీ. ఎట్లు గ్రుంకులువెట్టుచు నేచి పట్ట, నీక యొట పాఱె నేనిఁ బోనీక శరము, పాలువడఁ జేసి తెమ్ము భూపాల యొప్పఁ, జారుతర మైనయీ మృగచర్మ మైన. భా. రా. ఆర. ౨. ౩౭.

తప్పఁ గ్రుంకు=తప్పించుకొను.

గీ. నాకు వెఱచి కైలాసయానంబు పేరఁ, గొంత

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కాల మస్మెయిఁ దప్పఁ గ్రుంకిపోయి, తీవు లేకున్నఁ జూనె మహావిభూతి, మెఱయ వచ్చియు నీయూరు సెలుపనైతి. హరి. ఉ. ౬. ౨౦౭.

గీ. తప్పఁ గ్రుంకెడునెర వాత్మఁ దలఁచి తలఁచి. దళకు. ౫. ౯౧.

జ: క్రుంకించు, క్రుంకుఁగడలి, క్రుంకుగట్టు, క్రుంకుడు, క్రుంకుడుగట్టు.

క్రుంకుఁగడలి. వి. (క్రుంకు + కడలి) పశ్చిమసముద్రము.

గీ. నీట ముంచిన మేలివన్నియపసిండి, పూదె యనఁ గ్రుంకుఁగడలిలోఁ బ్రొద్దు వ్రాలె. నీలా. ౩. ౩.

క్రుంకుగట్టు=క్రుంకుడుగట్టు. వి. అస్తపర్వతము, పడమటికొండ.

క. ఈవిధమున నయ్యామవ, తీవైభవ మొప్పమిగుల దృష్టించుచు ని, ద్రావశత శయ్యాకుం జను, కైవడి రేరాజు గ్రుంకుగట్టున కరిగెన్. వైజ. ౧. ౧౧౦.

చ. పెనిమిటి యైనవెన్నుఁడొగిఁ బ్రేముడి నిచ్చినఁ బుట్టు గ్రుంకుగ, ట్లనుదనరెండుచేతుల నొయారము మీఱఁగ నేలకొమ్మ దా, ల్చినపవడంపుఁజుట్టలుఁగుఁ జిందమునుంబలెఁ జూడ నొప్పెనం, తను దగఁ దూర్పునన్ వెనుకఁ దమ్ములవిందును జందమామయున్. యయా. ౫. ౩౦.

ఇట్లే క్రుంకుగుబ్బలి, మె.

సీ. క్రుంకుగుబ్బలి...అచ్చ. రా. అయో. ౧౩.

సీ. క్రుంకుమల...ప్రబంధ. ౧౬౧.

సీ. క్రుంకుమెట్టు...యయా. ౨. ౭౦.

చ...క్రుంకుమెట్టు.. పారి. ౨. ౩౨.

సీ...అస్తాద్రి పడమటికొండ, క్రుంకుఁగొండ యన నగు...ఆం. భా. ౨. ౨౮.

క్రుంకుడు. వి. (√ క్రుంకు.) (అస్తమయము.) చూ. క్రుంకుడుగట్టు.

క్రుంకుడుగట్టు=క్రుంకుగట్టు. వి. అస్తాద్రి.

సీ. నెలతాల్పుదేవర యలిగినఁ బని గాదు వెండిగుబ్బలి దేక యుండనిండు...వలి రేయిఁ బగలును నడక గానఁగ రాదు పుట్టుగ్రుంకుడుగట్లు నెట్టి రండు. యయా. ౩. ౩౪.

క్రుంగఁబడు=క్రుంగు. అ. క్రి. (క్రుంగన్+పడు-స్వార్థమున) దిగఁబడు, క్రిందికి పోవు.

ఆ. ధరణి గ్రుంగఁబడఁగఁ ద్వరతోడ దవ్వగాఁ, దుంగభంగి నిడుదచెంగ లిడుచు. భా. రా. కిష్కిం. ౪౩౧.

క్రుంగిలు(ల్లు)=క్రుంగు. (√ క్రుంగు) ముడుఁగు, సంకుచితావయ మగు.

ఉ. ఇగ్గడు వెన్కకుం బయికి నీడ్చినఁ బైఁట దొలంగఁజేయఁ గే, లొగ్గడు రెమ్మి పోఁకముడి యూడ్చినఁ గ్రుంగిలి రెండుకొంగులుం, బిగ్గ నడంచుచున్ విడిచిపెట్టదు బాల ననంబ నేమి యా, సిగ్గుకు సిగ్గు లే దిటులు సేసినపిమ్మట నుండ వచ్చునే. విజ. వి. ౨. ౩౦.

క్రుంగు. అ. క్రి ౧. దిగఁబడు.

సీ. ఆకాశవాహినీసైకతంబుల ఖురాంచలటంకములు గ్రుంగ జడనుపడిన. కాశీ. ౩. ౧౨.

౨. అడఁగు.

సీ. క్రుద్ధకుంభోద్భవభ్రూలతాకౌటిల్యవికృతిఁ గ్రుంగనినాఁటివింధ్యశిఖరి. నైష. ౧. ౩౫. దశా. ౧. ౨౬౧.

౩. తగ్గు; నశించు; మరణించు.

ఉ. కోపము పొంగుఁ గ్రుంగు నొకకొన్నిదినంబులు...దశకు. ౫. ౨౩. ఆం. భా. ౩. ౮.

సీ. పరమసాధుజనంబుభావంబు లుప్పొంగఁగఖలచారిత్రులబలిమి గ్రుంగె. కళా. ౪. ౧౨౩.

శా. కాశీదేవనదీజలంబులను గ్రుంకం గ్రుంగు సర్వాఘముల్. సురా. ౨౦.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. సమయుట యీల్గుట చావు చక్కడఁగుట
క్రుంగుట త్రుంగుట కూలుట...మిత్తి పెన్ని
దుర నా మీఱును మరణము. ఆం. భా. ౨.
౨౨౫.

౪. వంగు, క్రింది కొదుఁగు; పొట్టిదగు.

(మల్లయుద్ధవర్ణనము) సీ...బలువిడి వాఁడు పై
నడరిన జరగక యువనిఁ గ్రుంగి, నిలుచు...
భార. విరా. ౨. ౧౫.

మ. చరమాశాంతరవీథిఁ గైకొని సరోజాతప్రి
యుం డేఁగఁగా, సరి నంతంతకుఁ గ్రుంగి క్రుం
గి కనకస్తంభంబు చిత్రంబుగా, సరసీపూర
సమస్థితం బగుటయున్ సర్వంసహాధీశుఁ
డున్, వెరవారం దిగి వచ్చి యప్పురిని దా
విశ్రాంతచేతస్కుఁడై. విక్ర. ౨. ౧౧౯.

క్రుంగిపోవు=క్రుంగు.

(నశించు)

గీ. కొండియంబున సఖ్యంబు గ్రుంగిపోవుఁ, గరి
నభాషలఁ బడిపోవుఁ గాతరుండు. నా. పంచ.
౧. ౧౪౪.

(హీనసత్త్వుఁ డగు.)

(వా) వాఁడు కష్టములచేత క్రుంగిపోయినాఁడు.

జ: క్రుంగఁబడు, క్రుంగిలు.

క్రుంచ. సం. వి. ఆ. స్త్రీ. ౧. ఆఁడుకొంచ, ఒకవిధ మైనఆఁడుకొంగ. ౨. ఆఁడుహంస.

క్రుంచము. సం. వి. చ్. పుం. ౧. క్రౌంచము, కొంచ, ఒకవిధ మైనకొంగ. ౨. హంస, అంచ.
అ. పుం. ౧. కొంచపిట్ట, ఒకవిధమైన కొంగ. ౨. ఒకవిధమైనవీణె. ౩. క్రౌంచపర్వతము, కొంచగుబ్బలి.

క్రుక్కించు. స. క్రి. (√ క్రుక్కు) క్రుక్కఁజేయు.

(అదిమించు, కూరించు)

వ...కేదారపంకంబులోనఁ గానరాకుండ సువర్ణమయంబైన బేరంబుఁ గ్రుక్కించి... పరమ. ౫. ౨౬.

క్రుక్కిదము. విణ. (√ క్రుక్కు) ౧. నిండినది.

ఉ. అక్కజమై మహార్ఘనివహంబు సదుక్తులు మె
చ్చఁ జూచినన్, గ్రుక్కిద మైనసత్కృతి
...కు. సం. ౧. ౩౮.

౨. పూడినది.

ద్వి. గ్రక్కున భస్మంబు గాబురంధ్రంబు, గ్రు
క్కిదంబై కట్టుకొని కీలుకొనుడు. పండితా.
పురా. ౧౩౪ పా.

క్రుక్కు. స. క్రి. (క. కుక్కు) ౧. (పేను మొదలగువానిని) బొటనవ్రేలిగోటితో నొక్కు.

గీ. ఎలయుసీత్కారములతోడ నీళ్లు గ్రుక్కి,
యంటుసొంటులు పరికించి యంట్లఁ బొడిచె,
గోరుముక్కుల దిగమువ్వ తూరుపెత్తి, నెలు
లఁ గలిగినపేల నన్నింటిఁ దిగిచె. పాండు.
౩. ౩౦.

సీ. కన్నగాం డ్రగుచు నగళ్లు ప్రవేశించి యం
దు నెంతటివార లడ్డమైనఁ. ఆ. జక్కడఁ
చుచుఁ జేను గ్రుక్కినపాటిగా, నిష్ట మైన
యర్థ మెల్లఁ బడసి. ప్రభా. ౧. ౧౦౮.
(పేనుగ్రుక్కినపాటిగా:-కొంచెమైన నిత
రులకు తెలియకుండ, చప్పుడు లేకుండ)

౨. అడఁచు.

వ...కార్శ్యచ్ఛంగన్నీరు గ్రుక్కుకొని...ఆము.
౭. ౭౭.

సీ. పాడమురసావేశమున వచ్చునర్మోక్తు లాదవి
నాలుకకు రాకుండఁ గ్రుక్కి. మనుచ. ౩.
౯౬. నరస. ౧. ౭౪.

౩. అదుము, కూరు.

ఉదా: పిల్లలకు అన్నము క్రుక్కి క్రుక్కి పెట్టఁగూడదు.

౪. తూర్చు, చొప్పించు.

ఉ. అక్కమలాయతాక్షుఁడు భయంకరబాహు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వు దైత్యుకుక్షిలోఁ, గ్రుక్కినఁ దద్దయున్ బలిసి రోగ ముపేక్షలచేత మేనికిన్, వెక్కసమైనచందమున విహ్వలభావముఁ జేసి దేహమున్, వ్రక్కలు వాపి చంపె...వి. పు. ౭. ౩౨౪.

౨. వంచన, మోసము.

సీ...వంచన మెసంగు. గీ. జుడుఁగు క్రుక్కు కికురు పిక్కు జుణుఁగు మొఱఁగు, డనఁగ... ఆం. భా. ౨. ౯౨.

జ: క్రుక్కించు, క్రుక్కిదము, క్రుక్కుడు.

క్రుక్కుడు. వి. (√క్రుక్కు) ౧. క్రుక్కుట. (శ. ర.) ౨. పీడనము, అదుముట.

సీ...క్రుక్కు డదుము డొత్తు, డ మ్మొత్తు నాఁ బీడనమ్ము విరాజిల్లు...ఆం. భా. ౧. ౧౫౦.

క్రుచ్చు=కూర్చు. స. క్రి. (చూ. వా క్రుచ్చు)

క్రుత్తు. సం. వి. ధ్. స్త్రీ=క్రుధ.

క్రుధ. సం. వి. ఆ. స్త్రీ. కోపము, కినుక.

క్రుద్ధము. సం. విశ. (అ. ఆ. అ) కుపితము, కోపము నొందినది. వి. అ. న. కోపము.

క్రుధ్యత్. సం. శత్రు. కోపపడుచున్న.

క్రుమ్మరించు=కుమ్మరించు. స. క్రి. క్రుమ్మరిలఁ జేయు.

(అధికముగా ప్రసరింపఁజేయు.)

గీ. కమ్మనిపిసాళివలపులు గ్రుమ్మరించు, కమ్మజవ్వాదిఁ దలయంటెఁ గలికి యొకతె. వసు. ౫. ౧౦౯.

(అధికముగా వెలువఱుచు)

సీ. క్రోధపావకుఁ డుండుకుండంబు లన నేత్రగోళముల్ మంటలు గ్రుమ్మరింప. ఉ. రా. ౩. ౩౪౫.

(కుండలు లోనగువానినుండి యొక్కసారిగా జలాదులను పడఁజేయు.)

గీ. కడవలను గ్రుమ్మరించినవడువు దోఁపఁ, గురియుచుండంగ వఱదల గ్రుంతమిట్టు, లొక్క కొలఁదిగఁ బాఱె నీళ్లక్కజముగ. ద్వా. ౧౦. ౪౪.

జ: క్రుమ్మరిల్లు.

క్రుమ్మరిల్లు(లు)=కుమ్మరిలు. అ. క్రి. (√క్రుమ్మరించు) కుండ లోనగువానినుండి యొక్కసారిగా జలాదులు పడు; పడు.

క. భృంగీసంగీతస్వన, మాంగళ్యసుగంధకుసుమమంజరుల బజుల్, పొంగుమరందము నెపమున, శృంగారరసంబు గ్రుమ్మరిలుపొదరింటన్. కవిరా. ౨. ౧౬౧.

వ...చూర్ణంబు లైనకర్ణంబులును వ్రక్కలైన ప్రక్కలును మురిసినశస్త్రంబులును విరిసిన జోళ్లును గ్రుమ్మరిల్లినబొమ్మిడికమ్ములును గుంపులుగొను పడగలును...పద్మ. ౧౦. ౯.

క్రుమ్మరు. అ. క్రి. ౧. తిరుగు, సంచరించు.

ఆ. క్రూరవనమృగములు గ్రుమ్మరుచున్నయీ, విజనవిషమశైలవిపినభూమి. భార. ఆది. ౭. ౭౫.

క. ఇమ్మడుపు మానములతో, నిమ్ములఁ గూడాడి పెరిఁగి యిన్నాళ్లును బ్రేమమ్మున నుండితి నొంటిగఁ, గ్రుమ్మరలే నింక నన్నుఁ గొనిపోవఁగదే. నా. పంచ. ౧. ౨౨౬.

౨. విహరించు.

ఉ. ఈయెలదోఁట నుండఁ దగ దింకొకచక్కి వసింప నేఁగుఁ డో, ధీయుతులార పాండ్యనరదేవతనూభవ కేళికాగృహ, ప్రాయతనిందు నెప్డు నిరపాయమున న్విహరించుచుండు నేఁ, డాయెలనాఁగ గ్రుమ్మరుటకై యదె వచ్చెఁ దలంగుఁ డిత్తఱిన్. శుక. ౧. ౩౨౪.

వ...సుకన్య యనునది యిష్టసఖులతోఁ గ్రుమ్మరుచున్న...భార. ఆర. ౩. ౧౬౬.

౩. ప్రవర్తించు.

క. ఉరులింగము బోధించిన, కరణిన్ గ్రుమ్మరుచు వంటకట్టియు లోకమో, పరుదుగ వారలనే

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

హో,వరణములో బయలనుండి వైచుచు నుం
డెన్. చెన్న. ౫. ౨౨౪.

క్రుమ్ము=కుమ్ము^{1}. స. క్రి. పొడుచు.

వ. ఇట్లు మధుసూదనుం డేయుసాయకంబులు... నొసల్లు గ్రుమ్మియు...ఉ. హరి. ౧. ౧౪౭.

సీ. కంసారి ఓగియూరఁ గౌఁగిటఁ జేర్చిన గుబ్బ
లఁ గసిదీఱఁ గ్రుమ్మెఁ గొమ్మ. రాధికా. ౨. ౧౩౬.

దండకము. మ న్నంతయుం గొంచు బల్వాఁపరా
యిక్కకుం బ్రాఁకుబంగారపుంగంటిశేద్రి
మ్మరిం జన్నపుంబందివై చెండి వాల్గొమ్మునం
గ్రుమ్మవా ... అచ్చ. రా. యు. ౧౬౧. ఉ. రా. ౧. ౬౭.

వి. పోటు, పొడుపు.

సీ.కలుకుగుబ్బల ఱొమ్ముఁ గ్రుమ్ము లేర్పడ గ్రుచ్చి
తనివారఁ గౌఁగిట నలఁగి పెనఁగి. ఉ. హరిశ్చ. ౪. ౧౩౨.

క్రుమ్మడఁగించు=అడఁచు.

సీ. దయ పిఱిఁదికి వైచి నయము క్రుమ్మడఁగించి
బాంధవం బురివి పాపమునఁ బొదలి. దశకు. ౩. ౯.

క్రుమ్మెసలాడు=కుమ్ములాడు, పొడుచు.

మ... రాచబి,డ్డలునున్ వెల్మదొర ల్దురమ్మునకు
నొడ్డారించి క్రొవ్వాఁడి బాఁ,కులతోఁ గ్రుమ్మె
సలాడ సాగి రలుకన్ గోవిందశబ్దార్భటిన్.
రంగా. ౩. ౨౧౭.

జ: క్రుమ్మడు, క్రుమ్ముడుపడు, క్రుమ్ములాడు.

క్రుమ్ముడు.వి.(√క్రుమ్ము)పోటు,పొడుపు.(శ.ర.)

క్రుమ్ముడుపడు. అ. క్రి. (√ క్రుమ్ముడు) పోటుపడు. (శ. ర.)

క్రుమ్ములాడు=కుమ్ములాడు.అ. క్రి. (క్రుమ్ములు+ఆడు) పోట్లాడు.

గీ. కొసర కాఁబోతు నాఁబోతుఁ గ్రుమ్ములాడ,
నడిమియాఁబెయ్యగతి వచ్చె నాకు నిపుడు.
కాశీ. ౨. ౧౦౪.

ఉ. కొమ్మబెడంగుసొంపుఁ గనుఁగొన్నకనుంగవ
దత్తఱింపఁగా, నమ్మని యాఁప నోపక కపుడ
ల్లన ఱెప్పలు విచ్చుఁ గ్రమ్మఱం, గ్రమ్మఱఁ
గృష్ణకృష్ణ యని గ్రక్కున మోడ్చు మగు
డ్చుఁ గ్రమ్మఱం, గ్రమ్మఱ మూయు మన్మథ
వికారము ధైర్యముఁ గ్రుమ్ములాడఁగన్. కళా. ౩. ౧౯.

క్రుయ్యఁబాఱు= క్రుయ్యు. (క్రుయ్యన్ + పాఱు-స్వార్థమున.)

(కృశించు)

సీ. పలికి యెంతయుఁ గ్రుయ్యఁబాఱిన నునుఁజె
క్కు లందంద తడిపెడు నశ్రువారి. హరి. ఉ. ౩. ౪౭. (వావిళ్ల ప్రతిపా.)

క్రుయ్యు. అ. క్రి. (సం. కృశ్.) ౧. కృశించు; తగ్గు, క్షీణించు.

మ. మలినుండై కడు డస్సి క్రుస్సి...కు.సం.౧౦. ౪౫౬.

చ...తలల్ దిగవైచి నోరఁ ద్రే,గుడు దొరఁగం
గ నెంతయును గ్రుస్సి ఖురంబులు ప్రస్సి పు
ర్వ లు,గ్గడువుగఁ బాఱఁ దద్దయును గాఱి
యఁ బొందె వ్రజంబునన్ బసుల్.హరి.పూ. ౬. ౪౩.

క. నెయ్యేం డ్లయ్యును నీతోఁ, గ్రయ్యంబడి యు
న్నవాఁడఁ గామసుఖములం, గ్రుయ్య దొక
యించుకైనన్, డయ్యదు కొనలిడియెఁ దృష్ణ
నవపద్మముఖీ. భాగ. ౯. ౫౭౭.

మ. నినుఁ జింతించిన విన్నఁ జేసికొనినన్ నిర్మూ
లమై క్రుస్సి పా,పనికాయంబు వినష్ట మా
నఁట... భాగ. ౧౦ పూ. ౧౧౧౭.

౨. వెనుదీయు; వెనుకపడు.

ఉ. ఎయ్యెడఁ గయ్యముల్ గలవొ యెవ్వరు చి
వ్వల కుత్సహింతురో, క్రుయ్యక యంచుఁ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గోరి వెసఁ గ్రుమ్మరుచుండుదు నెందు నేను ...హరి. పూ. ౮. ౧౧౬.

వ.... తరుణతరుణీజనంబులు...వినోదంబుల నదటుమీఱి కడచి చనం బంగ్వంధజరఠప్రముఖులు క్రుస్సి యోలాకుపడ నెడనెడం గావలియై తగువారు నడిపింప...హరి. పూ. ౬. ౨౨.

జ: క్రుయ్యఁబాఱు.

క్రుళ్లగించే. అ. క్రి. (√ క్రుళ్లు)-మనస్సులో-దుఃఖించు. (శ.ర)

క్రుళ్లగింత. వి. (√ క్రుళ్లగించే) -మనస్సులో-దుఃఖించుట. (శ.ర)

క్రుళ్లు=కుళ్లు. అ. క్రి.

(అవియు, పగులు)

గీ. గుండియలు గ్రుళ్లఁ దన్నినఁ గ్రుక్కుమిక్కు,
రనక యాతనికినుక చల్లారనిచ్చి. శుక. ౩. ౬౩౩.

(-మనస్సులో-దుఃఖించు)

సీ. కోపశోకంబులఁ గ్రుళ్లుచుఁ దనలోన మండుచు దితి సాల మఱుఁగఁ దొడఁగె. భాగ. ౬. ౫౦౯.

జ: క్రుళ్లగించు, క్రుళ్లగింత, క్రుళ్లుపోతు.

క్రుళ్లుపోతు=కుళ్లుపోతు. విణ. (√ క్రుళ్లు.) క్రుళ్లగించుస్వభావము కలవాఁడు. (శ. ర)

క్రుశ్యమానుఁడు. సం. విణ. (అ.ఆ.అ) ౧. తిట్టఁబడుచున్నవాఁడు. ౨.పిలువఁబడుచున్నవాఁడు.

క్రుశ్వము. సం. వి. న్. పుం. ౧. నక్క. ౨. కొంగ. (కే. ని.)

క్రుశ్వరి. సం. వి. ఈ. స్త్రీ. ౧. ఆఁడునక్క. ౨.ఆఁడుకొంగ. (కే. ని.)

క్రుష్టము. సం. విణ. (అ. ఆ. అ) ౧. అఱచినది. ౨. యుద్ధాదులకు పిలువఁబడినది. ౩. తిట్టఁబడినది. ౪. ఏడ్చినది. వి. అ. న. ౧. కూఁత, అఱపు. ౨. ఏడ్పు. ౩. చప్పుడు, ధ్వని.

క్రూ

క్రూర. సం. వి. ఆ. స్త్రీ. ౧. రక్తపునర్నవ, ఎఱ్ఱగలిజేరు చె. ౨. బదరి, రేఁగు చె. ౩. కంటకారి, వాఁకుడు చె.

క్రూరకోష్ఠుఁడు. సం. విణ. (అ. ఆ. అ)-క్రూరమైనకోష్ఠము కలవాఁడు-బద్ధకోష్ఠుఁడు,మలబంధము గలవాఁడు.

క్రూరగంధము. సం. వి. అ. పుం-చెడ్డకంపు కొట్టునది-గంధకము.

క్రూరదృక్కు. సం. విణ. (క్) క్రూరమైనచూపు కలవాఁడు. వి. పుం. ౧. పిసునుఁడు, దుష్టుఁడు ౨. శని. ౩. అంగారకుఁడు. స్త్రీ. క్రూరదృష్టి, క్రూరమైనచూపు.

క్రూరధూర్తము. సం. వి. అ.పుం. నల్లఉమ్మెత్త చె.

క్రూరము. సం. విణ. (అ. ఆ. అ) ౧. కనికరము లేనిది. ౨. పరుసనిది, కఠినము. ౩. ఉగ్రము,భయంకరము. ౪. హింసకము, నాశము సేయునది. ౫. ఉష్ణము, వేండ్రము కలది. ౬. కఱకైనది. ౭. దరిద్రము, ధనము లేనిది. వి. అ. పుం. ౧. డేగ. ౨. కంకము, రాపులుఁగు. (రా. ని) ౩. (జ్యోతి)మేషాదిరాసులలో బేసిరాశి. ౪. అస్థి, ఎమ్ము. (కే.ని)

క్రూరరావి. సం. వి. న్. పుం. ద్రోణకాకము,మాలకాకి. (రా. ని)

క్రే

క్రే. (వృత్తియందు ‘క్రేవ’ శబ్దమునకు తుదివర్ణము లోపింపఁగా మిగిలినరూపము.)

ఉదా: క్రేఁగన్ను, మొ.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క్రేంకారము. సం. వి. అ. పుం=క్రేంకృతి. (రథనేమియొక్కధ్వని.) వ... తక్కినదండనాథులం దాను రథనేమీక్రేంకారభేరీభాంకారశింజినీటంకారవీరభటహుంకారంబులన్ వియత్తలంబు నొంది యెదుర్చుటయు ...శశాం. ౫. ౨౧.

క్రేంకారమిచ్చు=ధ్వనిచేయు, కూయు.

సీ. కొక్కొరోకో యని కొమరసామిరథంబు కంఠంబు సాఁచి క్రేంకారమిచ్చె. భీమ. ౨. ౨౮. (క్రొక్కారమిచ్చె. శ. ర. పా.)

క్రేంకృతి. సం. వి. ఇ. స్త్రీ=క్రేంకారము. ౧. శారికాదిధ్వని.

ఉ...కలారవ, క్రేంకృతి శారికాపికశుకీవిహగాదులచే వినంబడెన్. రామా. ౨. ౧౦౪.

చ. కలయఁగ వారిదేవతలు గాంచుసరోవరదంభదర్పణం,బులపయి దట్టపుంజిలుము వోవఁగఁ దారలకంచు గీయఁగా,బలె నలువంకలం గలయఁ బాయక తేలుచుఁ బద్మరేణువుల్, కలఁకులఁ బాసి పోఁ జెలఁగెఁ గ్రేంకృతు లిచ్చు మరాళమాలికల్. ఆము. ౪. ౧౮౦.

౨. నూపురాదిధ్వని.

చ... అందియల క్రేంకృతి గంకణమేఖలాధ్వనిం, బ్రకటముసేయ...కాశీ. ౪. ౧౫౪.

క్రేఁగన్ను. వి. దే. (క్రేవ+కన్ను) నేత్రాంచలము; కటాక్షము.

సీ... కడకన్నునంగఁ గ్రేఁగన్నునంగ. గీ. నను నపాంగంబు...ఆం. భా. ౨. ౧౪౪.

గీ. కడలికడనుండి మగిడి క్రేఁగంటిదృష్టి, యిడుచుఁ బాఱుచు జడదారియొడయు లపుడు. దశా. ౧. ౧౬౮.

సీ. క్రేఁగంటనైన వీక్షింపవు ... వరాహ. ౨. ౫౬. కాశీ. ౪. ౧౪౮.

క్రేఁగయి. వి. (క్రేవ+కయి) హస్తాగ్రము.

చ. మంచపుఁ గోడుతాలుపరిమన్కిబిడారపుమెట్టుఁ గ్రేఁగయిం,గొంచక యెత్తినట్టి నిను... అచ్చ. రా. యు. ౧౩. (క్రేగయి-శ.ర.పా.)

క్రేఁటు. అ. క్రి. ౧. గొంతు సవరించుకొనుటకై ఒకవిధ మగుధ్వని చేయు, సకిలించు. (శ. ర.)

వ. ఉష్మలిక యింత యేటి కనుటయు నబ్బోటి గ్రేఁటుచు నిట్లనియె. మనుచ. ౬. ౯.

౨. తొట్రుపడు.

ఉ...అమాసచీకటిం, గ్రేఁటుచు నేఁగుదెంచె నడురేయిని జోరుఁడు కన్నపెట్టఁగన్. భల్లా. ౧. (శ. ర.)

వి. గద్గదకంఠమును బాగుచేసికొనుటకై చేసెడి ధ్వని, సకిలింత.

సీ. తత్సాధుకృద్ధ్వని దనరును గ్రేఁ టన...ఆం. భా. ౧. ౧౨౨. (గ్రేఁటు-అని.బ్రౌ)

జ: క్రేఁటుకొను.

క్రేఁటుకొను=క్రేఁటు. అ. క్రి. (క్రేఁటు+ కొను-స్వార్థమున) (గొంతు సవరించుకొనుటకై యొకవిధ మగుశబ్దము చేయు)

క...గండఫలకభాగఁబులపైఁ, గాటుకకన్నీరొలుకఁగ, మాట నెడలఁ గ్రేఁటుకొనుచు మానిని పలికెన్. మనుచ. ౩. ౯౨.

(వరూథిని) క...అతనిఁ జుఱచుఱఁ, గోపమునం జూచి గ్రేఁటుకొనుచుం బలికెన్. మనుచ. ౨.౬౯.

క్రేఁదొట్టు. అ. క్రి. (క్రేవ+తొట్టు) గట్టొరయు.

వ. ఇరువురగదలును మసకంబునం బెనంగుపాములపగిదిం దాళించుపాసికలపోలికఁ గ్రేఁదొట్టు కరళ్లకైవడిఁ గలయబెరయ...ఉ. హరి. ౩. ౬౪. (కైతొట్టు. ముద్రి-క్రేతొట్టు. శ. ర. పా.)

క్రేగాలి. వి. (క్రేవ+గాలి) ప్రక్కగాలి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ద్వి. సంపంగెక్రేగాలిఁ జలియించు తేఁటి, గుంపులగతి...అ. మ. క. ౨. ౬౭. ౨౩ పం.

క్రేడి^{1}. వి. సంబావులోఁ గలసినకారు లోనగు ఎఱ్ఱవడ్లు. (శ. ర.)

క్రేడి^{2}=క్రేళి.

(పరిహాసము - చూ. క్రేడిసేయు.)

జ: క్రేడించు, క్రేడిసేయు.

క్రేడించు=క్రేణించు, కేడించు. స. క్రి. (√క్రేడి^{2}.) ఉపేక్షించు, అలక్ష్యము చేయు.

గీ. తమ్ము వరియింపకునికి దీర్ఘమ్ము రోఁజు,నహులఁ గ్రేడించి నడచిరి యానధరులు. నైష. ౫. ౩౦.

అ. క్రి. తొలఁగు.

క... విప్రుతోడ మెయికొని పోరి,ట్లమ్ముపడనేటి కని వి,వ్వచ్చుఁడు గ్రేడించి యొండువలనికి నడచెన్. భార. భీష్మ. ౨. ౩౦౪.

క. ఓడితిమె మేము రణమునఁ, గ్రీడికిఁ గ్రేడించి రాక గెలుపే యతఁ డె,చ్చో డాఁగి పోయెనొకో మా,తోడిబవర మిట్లు తాను దొలఁగినఁ జెడునే. భార. ద్రో. ౧. ౩౭౪. ప్రభా. ౩. ౩౮.

క్రేడిసేయు=క్రేణిసేయు. స. క్రి. (క్రేడి^{2} + చేయు) పరిహాసముచేయు.

వ...విలయమార్తాండమండలంబు వేఁడిమిం గ్రేడిసేయు మూఁడవబాణంబు తూణంబునం దిగుచునప్పుడు. జై. భా. ౫. ౪౨. (శ. ర. పా- ఔపమ్యద్యోతకము.)

క్రేణి=క్రేడి^{2}. వి. ౧. ఉన్నతపదము, పెద్దయధికారము.

క. మించి ధనమానఁ బ్రజ నెరి,యించుమ రాత్ములకుఁ గ్రేణి యిచ్చుట పతి కూ,హించిన నిండినచెలువవి,యించి శకులకులము సంగ్రహించుట గాదే. కవిక. ౨. ౧౯.

౨. పరిహాసము.

ఉ. నారి యొకర్తు చొక్కపునవల్ గలచక్కని చిన్నపొన్నకుం, జేరి ప్రసూనగుచ్ఛము లశేషము గోసియుఁ గ్రేణి నోర్తు నీ,భూరుహ మెక్కు మన్న నగి పూచఁగఁ జేయుదు నాకెంతయున్, మేరువు గాదు నా నదినమేమన నందగి పూచెఁ గ్రమ్మఱన్. చమ. ౧. ౬౮. (శ. ర. పా.)

క్రేణివట్టు=పొందు ?

గీ. పరమకళ్యాణి యాపగాంభస్త్రివేణి, రాజశేఖావతంసు గారాపురాణి, సమధికప్రీతిఁ దేలియా సత్యవాణి, సేవలత్వశుభశ్రేణి గ్రేణివట్టె. కాశీ. ౩. ౯౦.

జ: క్రేణించు, క్రేణిసేయు.

క్రేణి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. ౧. (వెలయిచ్చి)కొనుట. (విల్యమ్ము) ౨. భూమి మున్నగునవి ఇంతకాలమునకు ఇంత ద్రవ్యము ఇచ్చెద మని ఫలభోగమునకై పరిగ్రహించుట. (కే.ని.)

క్రేణించు=క్రేడించు. స. క్రి. (√క్రేణి.) అలక్ష్యము చేయు, తిరస్కరించు.

సీ. పూఁబోఁడి యిపుడు నాపూబంతు లింక నీపాలింటి వనుచు డాపంగఁ దగునె, కమలమెక్కటి నేను గానుకఁగా నిచ్చినఁ గనుసన్నఁ గ్రేణింపఁ జను నె సకియ. గీ. యనుచు నెఱప్రౌఢ మేలంబు లాడుకొనుచు, నంగసౌందర్యసంసూచనాభిరామ, చాటువాచాలసత్క్రియాసరణి మీఱి, గిల్లి రప్పుడు సఖులు రాగిల్లి విరులు. రామా. ౧. ౧౮౮.

క్రేణిసేయు=క్రేడిసేయు. స. క్రి. (√క్రేణి.) పరిహసించు, తిరస్కరించు.

ఉ. ... కాంచనహర్మ్యతుంగశృంగమ్ములరశ్మిరేఖలు ప్రకాశములై కడఁ బర్వి తత్సమీ,పమ్మునఁ బొలుచున్నఘనపంక్తులయం దచిర

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ద్యుతిప్రతా,నమ్ములఁ గ్రేణిసేయుచు ననారతమున్ విలసిల్లుఁ దత్పరిన్. భార. ఆది. ౭. ౮౧. (ఇట ఔపమ్యద్యోతకము.)

ఉ. కాయజుఁ గ్రేణిసేయు ననఁ గౌశికు మీఱు ననంగ విభ్రమ,శ్రీయును బెంపునుం గలుగఁ జేసి విధాతృఁడు పేడిఁ జేసెనే. భార. విరా. ౧. ౨౩౪.

ఇశ్లే: క్రేణియొనర్చు.

ఉ. ... మేనకఁ గ్రేణియొనర్చుప్రాయపుం, జేడియ లబ్బురం బయినచెంగలువల్ తగఁ జల్లిరండలున్. యయా. ౪. ౧౫౬. (ఇట ఔపమ్యద్యోతకము.)

క్రేత. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) వెలయిచ్చి కొనువాఁడు, విలువకాఁడు.

క్రేతవ్యము. సం=క్రేయము.

క్రేపు. వి. ౧. దూడ, వత్సము.

సీ. దూడ నాఁ గ్రేపు నాఁ దోఁచును వత్సంబు... ఆం. భా. ౨. ౨౬౨.

క. అరి మిగులఁ గొనుట క్రేపులు, పొరిమాలం బిదికినట్ల భూవర...భార. శాం. ౨. ౩౭౯.

క...క్రేపులరూపముల నేఁ జరించెద ననుచున్. భాగ. ౧౦ పూ. ౫౧౦.

౨. (పర్వత) శిఖరము.

ఉ. ...ఇందుబింబమున్, గిమ్మనసీదు మోము గిరి క్రేపులు మూఁపులు కౌను గానరా,దు ... మనుచ. ౩. ౬.

జ: క్రేపుఁగుఱ్ఱ.

క్రేపుఁగుఱ్ఱ. వి. (√ క్రేపు) చిన్నదూడ.

సీ. ధారిణీగవికి రత్నమహౌషధంబులు చేఁపు పుట్టించిన క్రేపుఁగుఱ్ఱ. వరాహ. ౧౦. ౪౭.

క్రేయము. సం. విణ. (అ. ఆ. అ.) కొనఁదగినది. (సరకు)

క్రేయో. వి. వెడలఁగొట్టుటయం దగుధ్వని కనుకరణము.

శా. ... ఈ,యోషిద్బాడబులన్ ధనంబుఁ గొని క్రేయో యంచు మర్త్యాళి దు,ర్భాష ల్వల్కఁ బురంబులో వెడలఁ బంపం బాడి ... భల్లా. ౩ ఆ. (శ. ర.)

క్రేళ్లు. వి. బ. ౧. బాహుళ్యము, అతిశయము.

సీ. రోహణాద్రియుఁ బెక్కురూపు లై యున్నట్లు క్రీడాచలంబుల క్రేళ్లు గలిగి. భా. రా. యు. ౨౨౮౧.

౨. గంతులు; పర్వులు. (చూ. క్రేళ్లుదాఁటు, క్రేళ్లుదోలు, మొ.)

క్రేళ్లుచూ(సూ)చు=క్రేళ్లువాఱఁజూచు, చంచలముగాఁ జూచు.

ఉ...సత్యసంతతుల్, వెచ్చపుఁగూరుముల్ పరిఢవింపఁగ నేరరు నేర రబ్జసం,పచ్చటులంబులై మెఱయుబచ్చెనచూపులఁ గ్రేళ్లుచూడఁగన్. పి. శకుం. ౨. ౧౬౦.

సీ. అచిరాంశురుచు లేమి యని వానిదెసఁ దప్పఁ జూచుభావనఁ గ్రేళ్లుసూచు నతివ. కు. సం. ౭. ౬.

క్రేళ్లుచూపులు=చంచలదృష్టులు.

సీ. క్రేళ్లుచూపులకలికితనంబుపస నేర్చె...కళా. ౬. ౨౦౦.

క్రేళ్లుత్రుళ్లు=క్రేళ్లుఱుకు.

సీ. తల వాంచి బెళుకుఁజూపులు క్రేళ్లుత్రుళ్లఁగఁ దెఱమఱుంగున నిల్చునొఱపుఁ జూచి. కువల. ౪. ౭౧.

జ: క్రేళ్లుదాఁటు, క్రేళ్లుదోలు, క్రేళ్లుద్రిప్పు, క్రేళ్లుబ్బు, క్రేళ్లుఱుకు, క్రేళ్లువాఱు, క్రేళ్లుసను, క్రేళ్లెగయు.

క్రేళ్లుదాఁటు. అ. క్రి. (క్రేళ్లు+దాఁటు) ౧. ఎగిరిపడు.

ద్వి...మీలు,క్రేళ్లుదాఁటుచు మాటికిని సముల్లోల,కల్లోలములఁ దేలుక్రమముఁ గన్గొంటె. విష్ణు. పూ. ౨ ఆ. (శ.ర.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౨. గంతులిడు; దుముకు.

చ. ...కపీంద్రులు దిక్కు లార్పులం, బఱియలు సే
యుచున్ బ్రమరి పాఱుచుఁ గేరుచుఁ గ్రేళ్ల
దాఁటుచున్. భా. రా. యు. ౨౭౩.

సీ. అడ్డంబునిడుపుటాఁబడ్డలగతి మనుఁబిల్లు డొం
కలనుండి క్రేళ్లదాఁట. మనుచ. ౨.౬. రాజ.
చ. ౩. ౧౬౧. ప్రబోధ. ౧. ౫౯.

ఇట్లే: క్రేళ్లగదాఁటు.

ఉ. ... ఉదగ్రశిలాచలభూరిశృంగముల్, గేల
ధరించి వల్లడలఁ గ్రేళ్లగదాఁటుచు నార్పులం
దెసల్, వ్రీలఁగఁ జేయుచున్...భా. రా. కి
ష్కిం. ౫౪౨.

క్రేళ్లుదోలు. స. క్రి. (క్రేళ్లు+తోలు) పరుగులెత్తించు.

వ. అని పలికి సమరప్రకారంబునం దేరు క్రేళ్లు
దోలి పాంచాలబలంబులపయి నడరె. భార.
భీష్మ. ౩. ౩౬౭.

క్రేళ్లుద్రిప్పు. స. క్రి. (క్రేళ్లు+త్రిప్పు.) గంతులువేయించు.

మ... కోర్కులు క్రేళ్లుద్రిప్ప...మనుచ. ౨.
౩౦.

క్రేళ్లుబ్బు. అ. క్రి. (క్రేళ్లు+ఉబ్బు) అతిశయించు.

సీ. అలజలంబులు ధాత్రి నవఘళింపక మున్నె
క్రేళ్లుబ్బు వారియకీర్తిపంక, మాపంకసంకరం
బంకురింపక మున్నె పొడము నసత్కీర్తి పుం
డరీక, ము...నరస. ౫. ౧౦౨.

క్రేళ్లుఱుకు. అ. క్రి. (క్రేళ్లు+ఉఱుకు). ౧. ఉఱుకు, దూఁకు.

క. చఱినుండి తొలఁగ నుఱికెడు, నెఱసింగపుఁ
గొదమ వోలె నిబ్బరముగఁ గ్రే,ళ్లుఱికెం దా
లఁగం బగతుని, యాఱుకటనుండి భువిమీఁది
కబ్బలియుండున్. హరి. పూ. ౬. ౧౦౫.

క. ఆలోనం గురుధరణీ, పాలుఁ డడరి ప్రేయు
టయును బవనసుతునిపై, సోలె నది గాఁ
డాపతి, కేలీవిభ్రమము దోఁపఁ గ్రేళ్లుఱికె
నృపా. భార. శల్య. ౨. ౨౬౫.

౨. ఎగిరిపడు, మిడిసిపడు; గంతులిడు.

వ. చకితకురంగశాబంబుకరణిం గ్రేళ్లుఱుకుచేడి
సమీలకరణిం బ్రేక్షణప్రభాజాలంబులు వ
లుగడలం గడలుకొన...కృ. శకుం. ౨. ౪౦.

సీ. కేలిమై నొక్కట లీలఁ గ్రేళ్లుఱికెడువాలుగ
సోగలమేలు డించి. భార. విరా. ౨. ౭౩.
(శ. ర. పా)

సీ. హయము క్రేళ్లుఱుకునో యని రెండుగడలం
దు వాగెఁ బట్టిరి మత్స్యవత్సపతులు. కళా.
౬. ౬౨.

క్రేళ్లువాఱు. అ. క్రి. (క్రేళ్లు+పాఱు) గంతులువేయు.

ద్వి. బల్లిదుల్ మాశివభక్తులే యనుచుఁ, గ్రేళ్లువా
ఱుచు నాడుక్రియఁ బాడి యాడు. బస. ప్ర.
౧. ౪౨౦.

ఉ...లోచనప్రభా, జాలము క్రేళ్లువాఱఁగఁ గు
చద్వితయంబు చలింపఁ జొక్కుచున్, వా
లుచు సారెకు న్మరలి చూచుచుఁ జేరె నికుంజ
గేహమున్. కృ. శకుం. ౨. ౪౭.

గీ. మలఁగి గజకంధరము ద్రుంచి తొలఁగ నుఱికి,
కెంపు దళుకొత్త వాలుతోఁ గ్రేళ్లువాఱు,
నావృకోదరుపైఁ గవియంగఁ జేయి,వీచె సేన
కుఁ గాళింగవిభుఁడు గడఁగి. భార. భీష్మ.
౨. ౬౦.

క్రేళ్లుసను. అ. క్రి. (క్రేళ్లు+చను) క్రేళ్లుదాఁటు, ఎగిరిపడు.

సీ. హస్తులగదురున కడరి నిల్వక క్రేళ్లుసనహ
యంబులమణిస్యందనములు. భా. రా. యు.
౫౧౭.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క్రేళ్లెగయు. అ. క్రి. (క్రేళ్లు+ఎగయు) మీఁది కెగురు,పై కెగురు.

క... శే లాగిఁ దెగి యలుఁగుతోన క్రేళ్లెగసి వడిం, దూలె... కు. సం. ౧౧. ౭౨౫.

క్రేవ. వి. ౧. ప్రక్క,పార్శ్వము. (వృత్తియం దంత్యవర్ణలోపము. చూ. క్రే.)

వ. కయ్యంబు కలరూపంతయుఁ గనుఁగొనుటకు మింటిక్రేవ నున్న వెరవు గా దనుపరుసున సవిత్రుండు చక్కనిమింటికిం జనుదెంచె. భార. భీష్మ. ౩. ౩౮౬.

క. క్రేవల నేకాంగులు రా... ఆము. ౨. ౯౬.

క. ఇరుక్రేవల నందకశార్ఙ్గరథాంగగదాయుధములు రాఁ దొడఁగె... పారి. ౨. ౪౪.

౨. సమీపప్రదేశము, దగ్గఱ.

గీ... క్రేవ పొంత, యంచ యొద్ద నా నికటాఖ్య యగు... ఆం. భా. ౩. ౨౧.

౩. ప్రదేశము, చోటు.

చ. అలకలఁ జిన్నిపూ వలికినంతన మోము సెమర్చుఁ జన్నుఁగ్రేవల మృదుపత్త్రభంగములు వ్రాయుడుఁ గా నసియాడు ... కోమలి మరుప్రసవాస్త్రహతిం జలింపదే. కు. సం. ౫. ౬౧౨.

ఉ. తాళఁగ లేక తాల్మి చెడి తల్లడమందుచు లేచి సేలపై, వ్రాలుచు... కే లెడఁ జేర్చుచుం జలువక్రేవల కేఁగుచు నీరు ద్రావుచున్. చెన్న. ౫. ౧౩.

కన్నుఁగ్రేవ, కంటిక్రేవ=కంటిపార్శ్వము, కంటికొన.

శా. కన్నుంగ్రేవలఁ గెంపు దోఁప ... చం. రా. ౫. ౬౧.

ఉ... కంటిక్రేవ... భార. భీష్మ. ౨. ౩౦.

జ: క్రే, క్రేఁగన్ను, క్రేఁగయి, క్రేఁదొట్టు, క్రేగాలి, మొ.

క్రై

క్రైలు. వి. ధాన్యము నుఱిచి కొలుచుట, ఒబ్బిడి.

వ... క్రైలుగ నఱికి పగఱం జిఱ్ఱుముఱ్ఱాడుసహజసాహసులును... ఉ. హరి. ౪. ౨౨౯. (ఇక్కడ క్రైలుగ ననఁగా సర్వనాశముగ ననియర్థము. గ్రంథములయం దిట్లు రేఫసహితముగా నిది కానఁబడుచున్నది—శ. ర.)

జ: క్రైలుదారి.

క్రైలుదారి. వి. (√క్రైలు.) క్రైలు చేయించెడి యధికారి. (శ. ర.)

క్రొ

క్రొ. విశే. (వృత్తియందు క్రొత్తశబ్దముయొక్క లుప్తశేషము. చూ. క్రొత్త.)

క్రొంకి=కొంకి.

(యుద్ధసాధనవిశేషము.)

గీ. పాశము ల్వెట్టి క్రొంకులు బ్రద్దపఱుఁ, గత్తి గొంతంబు లాడిసెల్లుఁ గత్తళములు, నారసములును విండులు నగరిలోనఁ, బెట్టి ... ఉ. హరి. ౨. ౯౨.

(చోరసాధనవిశేషము)

చ... కొయ్యయు నురి క్రొంకి నారసము... దశకు. ౫. ౪౨.

మత్తకోకిల... గ్రద్దగోరును గ్రొంకియున్. ద్వా. ౧౦. ౧౧౯.

క్రొంచే=కొంచే. (సం. క్రౌంచః. ప్రా. కొంచ) క్రౌంచపక్షి.

ఉ. ఱెక్కలు సించి కంఠమున ఱేకులు వాపి శిరంబు వ్రచ్చి పేరుక్కనఁ గ్రొంచచంద మగునొడ్డు గలంగఁగఁ జేసి... భార. భీష్మ. ౨. ౩౦.

క్రొంజాయ. వి. (క్రొత్త+చాయ) నూతనకాంతి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ.రంజిల్లునపరంజిక్రొంజాయకమ్మడాల్తసుకుఁ జెక్కులమీఁదఁ దాండవింప. ఇందు. ౪. ౧౬౩.

క్రొంజిగురు. వి. (క్రొత్త+చిగురు) లేఁతచిగురు.

సీ. పావనవైజయంతీవనమాలిక గ్రొంజిగురొత్తిన గుజ్జుమావి... గీ. అనఁగఁ జూపట్టె జలధికన్యాలలామ, పద్మనాభునిఘనభుజాభ్యంతరమున. దశా. ౨. ౨౭౨.

క్రొంజిగురులవిల్కాఁడు. వి. (√క్రొత్త)-లేఁజిగురువిల్తుఁడు-మన్మథుఁడు. ఆం. భా. ౧. ౮౪.

క్రొంజిలుఁగుఁజేల్వ. వి. (క్రొత్త + జిలుగు + చల్వ) క్రొత్తదియైన సన్నపువస్త్రము.

చ. జలకములాడి క్రొంజిలుఁగుఁజల్వలు దాలిచి పుణ్యవేదిపై, నెలకొని సంధ్య వార్చి జపనిష్ఠలు దీర్చి కృతాగ్నిహోత్రుఁడై. ఉ. రా. ౫. ౨౮౬.

క్రొఁజీకటి. వి. (క్రొత్త + చీకటి) మునిచీకటి, మసకచీకటి.

మ.నటదీశానశిరస్తటత్రుటితరత్నచ్ఛాయఁ గల్లోలినీ, విటమధ్యంబున వ్రాలె నభ్రమణి తద్వేగాభిపాతోన్నమత్పటుపాథోలవధారఁదార లెగసెం దద్బిందుసంతానితో, త్కటసంధ్యానలధూమకందళములై కన్పట్టెఁ గ్రొంజీకటుల్. వసు. ౮. ౧౦.

క్రొందమ్మి=క్రొత్తమ్మి. (శ.ర.)

క్రొందావి=క్రొత్తావి. వి. (క్రొత్త + తావి) నూతనపరిమళము.

క. కుందనపు బిందియల హరి, చందనతరుఖండవహ్నిసంతప్తంబై, క్రొందావు లొల్కు పన్నీ, టం దగ జలకంబొనర్చి...హంస. ౫. ౩౬౬.

క్రొంబట్టు. వి. (క్రొత్త + పట్టు) క్రొత్తపట్టు.

సీ. బెడఁగుఁజెంగావిచల్లడముపై బిగియించి కట్టిన క్రొంబట్టుదట్టి దనర. దశా. ౬. ౨౬.

క్రొంబని. వి. (క్రొత్త + పని) వింతయగుశిల్పము, అపూర్వశిల్పము. ఇందు. ౬. ౧౩౧.

క్రొంబూవిలుకాఁడు. వి. (క్రొత్త+పూ+విలుకాఁడు) మన్మథుఁడు, పుష్పధన్వుఁడు.

ఉ...క్రొం,బూవిలుకాని సాహిణపుఁ బ్రోపరి యామని వచ్చె నత్తఱిన్. కృ. శకుం. ౧. ౬౧.

క్రొంబెరుఁగు. వి. (క్రొత్త+పెరుఁగు) నూతనదధి.

సీ. పెక్కులాగులఁ గదంబించుజున్నులతోడఁ జేరి చాఁకొన్న క్రొంబెరుఁగుతోడ. పి.శకుం. ౧. ౧౩౫.

క్రొంబొగ. వి. (క్రొత్త + పొగ) నూతనధూమము. భా. రా. యు. ౨౧౯.

క్రొక్కారము. వి. కోడికూఁత.

సీ.కార్కోడిగముల క్రొక్కారంబుసందడి...చంద్రా. ౨. ౭౧. (శ. ర. పా-క్రొక్కారము. చి. ని. పా-కోకారము. ముద్రి. పా)

క్రొక్కారు. వి. (క్రొత్త+కారు) వర్షాకాలము. కవిక. ౬. ౧౯.

క్రొక్కారుమెఱుఁగు=వర్షాకాలపుమెఱపు. భార. విరా. ౨. ౭౩. నైష. ౩. ౭౭.

క్రొగ్గంటి. వి. (క్రొత్త+గంటి) క్రొత్తగాఁ బడిన గాయము.

సీ. బయలపైఁ గ్రమ్మెడునరుణధారలు దమమేనిక్రొగ్గంటులలోనఁ జొచ్చి. కు. సం. ౧౧. ౬౦౨.

వ...ఆపాదచూడంబుగా నొదవినక్రొగ్గంట్లనును గక వెడలు క్రొన్నెత్తుట జొత్తిల్లి...కవిక. ౨. ౧౯౬.

క్రొత్త. (వృత్తియందు మీఁదివర్ణములు వికల్పముగా లోపించి 'క్రొ' అనునది మిగులును. దీనికి కొన్నియెడల నుమాగమమును కొన్నియెడల పరమగుహల్లునకు ద్విత్వమును వచ్చును. ఉదా: క్రొంబసిఁడి, క్రొంబులకలు, క్రొక్కారు, క్రొగ్గంటి, క్రొగ్గండి, క్రొన్నెల, క్రొమ్మేఘము, మొ.) విణ. అపూర్వము; నూతనము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క...తద్ధా,రుణకలలీవృష్టి మిగులఁ గ్రొత్త యగుచు వీ,క్షణముల కత్యద్భుతకా,రణ మై తనరార...

ఆ. చెలువ యీయపూర్వకలలీ ప్రవర్ష మెక్కడిది...కళా. ౬. ౯, ౧౦.

ఉ.వారివిహారవేళఁ జెలువా చెలువారెడునీచనుంగవన్,సారపుఁదారహారములచందముఁ గైకొనుఁగావుతం జమ,త్కారము క్రొత్తయై మెఱయ...అంబుపృషత్కదంబముల్. నైష. ౫. ౧౦౮.

గీ...క్రొత్త మిహి హాస యనఁగ మీఱును నవంబు...ఆం. భా. ౩. ౨౩.

శా...అవి వినంగాఁ గ్రొత్త లౌ చుండు...భాగ. ౧౦ పూ. ౧౬౮౨.

క్రి. విశ. క్రొత్తగా.

సీ. క్రొత్త దోమినదంతకోరకంబులయందుఁ దాంబూలరాగంబుతళుకు గూర్చి. క్రీడా. ౧౩౪.

వి. అపూర్వత.

ఉ. ఆఱురసంబులం జవులయందుల క్రొత్తలు పుట్టనిచ్చలున్, వేఱొకభంగిఁ బాకములు విన్నను వొప్పఁగఁ జేసిచేసి న,న్నెఱఁగ బానిసీని నొకనిన్ బురిఁగాననియట్లు గాఁగ మేన్,గాఁజియపెట్టి యైన నొడికంబున వండుదు నెల్లగూరలున్. భార. విరా. ౧. ౭౭.

సీ... ప్రబంధంబులు గ్రొత్తలు పుట్టించుకొని లిఖింప. విక్ర. ౧. ౨౦.

క్రొత్తచేయు = అలవాటు లేమిచే వికృతి గలిగించు.

క. తపతపలాడుచుఁ బాఱెడు, క్షపణకునిం జూచి బుద్ధసంయమి సిద్ధా,ధిప మధురసపానం బీ, చపలునికిం గ్రొత్తచేసి సంకటపఱిచెన్. ప్రబోధ. ౩. ౬౦.

జ: క్రొ, క్రొంజాయ, క్రొంజిగురు, క్రొంజిగురులవిల్కాఁడు, క్రొంజిలుఁగుఁజల్వ, క్రొంజీకటి, క్రొందమ్మి, క్రొందావి, క్రొంబట్టు, క్రొంబని, క్రొంబూవిలుకాఁడు, క్రొంబెరుఁగు, క్రొంబోగ, క్రొక్కారు, క్రొగ్గంటి, క్రొత్తపడు, క్రొత్తమగఁడు, క్రొత్తముట్టు, క్రొత్తమ్మి, క్రొత్తవఱుచు, క్రొత్తావి, క్రొన్నన, క్రొన్నురుఁగు, క్రొన్నెత్తురు, క్రొన్నెల, క్రొమ్మావి, క్రొమ్మించు, క్రొమ్ముడి, క్రొమ్మెఱుఁగు, క్రొమ్మేఘము, క్రొవ్వాఁడి, క్రొవ్విరి, క్రొవ్వెడ, మొ.

క్రొత్తడ(ళ)ము=కొత్తడము. వి. కోటబురుజు.

సీ. ... క్రొత్తడంబులతోడఁ గోట దీర్చి ... పి. శకుం. ౪. ౧౭౭.

సీ. క్రొత్తడంబులకెంపు క్రొత్తడంబులరంగు నింగికిఁ దోఁపువన్నియలు నింప. యయా. ౧. ౩.

సీ. మందసంబులు దేవి మాడుపుల్ పాడగని క్రొత్తడంబులు చూచి కోటగవఁకు, లారసి ... అచ్చ. రా. సుం. ౮.

క్రొత్తడి. వి. ౧. సాధ్వి, పతివ్రత.

సీ. ... సాధ్వి తనరుచుండుఁ గ్రొత్తడి యనంగ. ఆం. భా. ౨. ౧౧౬.

౨. మగనాలు, పతిపత్ని.

క. అత్తలకు మ్రొక్కి తక్కటి, క్రొత్తడు లందఱకుఁ బ్రియము గొనలునిగుడఁగా, న త్తఱిఁ దిలకించె వరవ,ధూత్తమ యై సత్యభామ యుజ్జ్వలగరిమన్. హరి. ఉ. ౪. ౨౨౦.

చ. ... అది పుణ్యచరిత్రకులాగ్రగణ్య క్రొ,త్తడి సకలంబుఁ జూడ సభ దైన్యముఁ బొందుటఁ జూచి పొక్కితిన్. భార. ఉద్యో. ౩. ౧౮౭.

సా: రంకుటాలికిఁ గ్రొత్తడిసుద్దులు పెచ్చు. (క్రొత్తడిసుద్దులు=పతివ్రత చెప్పునట్టిమాటలు.)

క్రొత్తప(వ)డు. అ. క్రి. (క్రొత్త + పడు) క్రొత్తయగు. (చూ. క్రొత్తవఱుచు.)

క్రొత్తమగఁడు. వి. (క్రొత్త + మగఁడు) జారుఁడు.

ఆ. కోళ్లు మాయ దుద్దుగొంగడి పఱచిన,మంచమునకుఁ గ్రొత్తమగనిఁ గొనుచుఁ, గులుకునడల న

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఱగి కూర్చుండె దానిక్రిం,దింటిమగఁడు దాఁగు మెఱుఁగ లేక. వేం. పంచ. ౩. ౨౭౨.

క్రొత్తముట్టు. వి. (క్రొత్త+ముట్టు) ౧. నూలిపోఁగు. (వడుక నారంభించినపుడు ఏకుననుండి పురిలేక సాఁగఁదీసి కదురున కంటించెడునూలు-శ.ర)

గీ. క్రొత్తముట్టన నూలుపోఁగును సమర్త, పొలు
చును...ఆం. భా. ౩. ౪౭.

సీ. కళ్యాలఁ బదిలంబు గానిగుత్తింబులఁ గ్రొత్తము
ట్టున కియ్యకోలుపువెరవు భార.విరా.౧.౯౫.

౨. సమర్త. ఆం. భా. ౩. ౪౭.

క్రొత్తమ్మి. వి. (క్రొత్త+తమ్మి.) క్రొత్తగా వికసించినపద్మము. పి. శకుం. ౩. ౧౭౫.

క్రొత్తన(ప)ఱుచు. స. క్రి. (√క్రొత్తపడు)క్రొత్తపడఁజేయు.

(నూతనముగాఁ జేయు.)

మ. ప్రమదం బాననకాంతిఁ గ్రొత్తపఱుపం బా
దాతిఘూయిష్ఠసైన్యముతో భీముఁడు...సమ
రక్రీడకు వచ్చె...భార. భీష్మ. ౧. ౧౦౫.

క్రొత్తావి=క్రొందావి.

సీ. పరువంపుగుత్తులఁ బ్రన్ననిపాలిండ్లు మవ్వం
బుఁ దమలోన మార్చికొనఁగఁ, జిందులేనియ
లును జెమటచిత్తడియును గ్రొత్తావి తమలోన
బిత్తరింప. పి. శకుం. ౨. ౬౧.

క్రొన్నన. వి. (క్రొత్త+నన) క్రొత్తనన.

(క్రొత్తమొగ్గ)

ఉ...పనిఁ దోఁచెఁ గ్రొన్ననల్. ఆము.౫.౧౧౪.

క్రొన్ననలొత్తు=పల్లవించు, చిగుర్చు.

ఉ. కుంతల నొంద కెంతయును గ్రొన్ననలొత్తుని
జావలోకనో,త్కంఠ నతిప్రయత్నమునఁ ద
త్కృతి నిట్లు పఠింప...పరమ. ౫. ౧౧౪.

క్రొన్ననఁబోఁడి=ననఁబోఁడి, స్త్రీ.నీలా.౧.౧౧౬.

క్రొన్ననవింటివాఁడు=పూవిల్తుఁడు,మన్మథుఁడు. విక్ర. ౧. ౧౦౭.

క్రొన్నురుఁగు. వి.(క్రొత్త+నురుఁగు)నూతనఫేనము. పరమ. ౧. ౬౩.

క్రొన్నెత్తురు. వి.ప్రా.(క్రొత్త+నెత్తురు)క్రొత్తనెత్తురు.

వ...క్రొగ్గంట్లనుబుగక వెడలుక్రొన్నెత్తుట కొ
త్తిల్లి....కవిక. ౨. ౧౯౭.

క్రొన్నెల. వి. (క్రొత్త+నెల) బాలచంద్రుఁడు, ఒక్కకళగలచంద్రుఁడు. దశా. ౩. ౪౬.

బ. చెక్కిళ్లయందును దొడలయందును మీఁజేపలందును గావించెడునఖక్షతములు.

గీ...మీఁజెయిఁ జెక్కిటపు దొడకడ,నిలుపనవి
క్రొన్నెల లనఁగఁ జెలఁగుచుండు. వేంక.౭౫.

క్రొన్నెలతాలుపు=చంద్రశేఖరుఁడు, శివుఁడు. రాజ. చ. ౧. ౫.

క్రొమ్మావి. వి. (క్రొత్త+మావి) క్రొత్తమామిడిచెట్టు. ఉ. రా. ౩. ౬౬.

క్రొమ్మి. వి. ఎఱ్ఱగోరంట ఙ.

సీ...కొరవి నాఁ గ్రోవి నాఁ గ్రొమ్మి నాఁగఁ, గుర
వక నామ పూ...ఆం. భా. ౨. ౫౩.

క్రొమ్మించు. వి.(క్రొత్త+మించు)౧.నూత్నకాంతి. హర. ౫. ౪౪.

౨. క్రొత్తమెఱపు. నీలా. ౨. ౨౭.

క్రొమ్ముడి. వి. (క్రొత్త+ముడి. శ. ర-కురులు+ముడి=క్రుమ్ముడి అని కొందఱు) కేశబంధవిశేషము.

ఉ. ద్రోవది బంధురం బయినక్రొమ్ముడి గ్రమ్మన వి
డ్చి...భార. ఉద్యో. ౩. ౧౧౪.

గీ. కేశబంధవిశేషాఖ్య గేరుఁ గ్రొమ్ముడి యన...
ఆం. భా. ౨. ౧౪౫.

క్రొమ్మెఱుఁగు. వి. (క్రొత్త + మెఱుఁగు) ౧. క్రొత్తమెఱపు, తొలకరిమెఱపు.

క. ఉఱు ముఱిమి మూలగాడ్పులు, చఱచి విసఁ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

జొచ్చె మదనసంహారుదెసఁ గ్రొ, మ్మెఱుఁ గుద్భవించె...హర. ౨. ౧౬.

చ. పవడపుఁదీవలో తళుకుబంగరుబొమ్మలో క్రొమ్మెఱుంగులో...నీలా. ౧. ౪౦.

౨. క్రొత్తకాంతి.

గీ. ఇంక నొకవింత యాదానవేంద్రు కడిఁది, మేనఁ బుట్టినపుట్టఁ గ్రొమ్మెఱుఁగుగోళ్ల, గ్రొచ్చి తేనియఁ గైకొనునిచ్చ నిచ్చ, యచ్ఛభల్లంబు లచ్చట నచ్చుపడఁగ. దశా. ౪. ౨౯.

క్రొమ్మేఘము. వి. (క్రొత్త+మేఘము) క్రొత్త మేఘము.

సీ. పుష్కలావర్తకంబులు లోనుగాఁ గలక్రొమ్మేఘములు వృష్టి గురియుచుండ. భీమ. ౩. ౭౬.

ద్వి... క్రొమ్మేఘంబు గర్జిల్లి కురియ. రం. రా. ఉ. ౩౯ పా. ౧౬ పం.

క్రొయిపు=కైపు ?. (చూ. క్రొయిపెక్కు)

జ: క్రొయిపెక్కు.

క్రొయిపెక్కు. అ. క్రి. కైపెక్కు, వదలు, వీడు.

సీ. క్రొయిపెక్కి జాఱినక్రొమ్ముడిలోపలివిరులు తుమ్మెదలకు విందుపెట్ట. కాశీ. ౫. ౧౧౯. (చి. ని. పా.)

క్రొళ్లు=కొళ్లు. వి. దగ్గుటయం దగుధ్వని కనుకరణము.

చ. గుదియను గేల నూనుకొని క్రొళ్లున దగ్గుచు నోటితుంపురుల్, చెదరఁ గ్రమంబుఁ జెప్పుచును శీతనగాత్మజఁ జేర ... పార్వ. ౪. ౮౬. (ప్రయోగాంతరము లేదు)

క్రొవ్వాఁడి. విణ. (క్రొత్త+వాఁడి) మిక్కిలి వాఁడి యైనది.

శా. ప్రారంభం బొకయింత లేకయు: దృణప్రాయంబు నట్లొందఁగాఁ, గ్రూరాసిం దెగ నేసె నో నతికినో క్రొవ్వాఁడియంపంబుచే ... హర. ౬. ౮౯.

వి. మిక్కిలివాఁడిమి, తీక్ష్ణత.

ద్వి. బెదరక వదలక పిదపిద గాక, క్రొవ్వాఁడి సూపక క్రూరత లేక. పండితా. దీక్షా. ౮౧ పా.

క్రొవ్వారు. అ. క్రి. (క్రొవ్వు+ఆరు) బలియు; అతిశయించు; సారవంతమగు.

శా. క్రొవ్వారుంజనుదోయి వ్రేఁగునకు నాగోరంతకా నంతయుఙ్, జవ్వాడంగ... భాను. ౪. ౪౪.

గీ. విరిసెఁ గ్రొవ్వారి నాగకేసరపుఁబువ్వు, మీఁది ధూపంబుభంగిఁ దుమ్మెదలు వెడలె. భీమ. ౫. ౯౮.

సీ. క్రొవ్వారుజవ్వాదికుమకునఁ బెరిఁగినచేమంతి యున్న దే కోమలాంగి. విక్ర. ౫. ౧౯.

క్రొవ్విదము. వి. (క్రొవ్వు+ఇదము) ౧. దుష్కార్యము, దుశ్చేష్ట.

ఆ. ఆలు బిడ్డ లేనియట్టిత్రిమ్మరి యగు, కొయ్య గాక కుదుటఁ గూడు వెట్టి, కుఱుచవార లిట్టిక్రొవ్విదంబులు సేయఁ, జొచ్చు టిచ్చగించి చూతు రయ్య. భార. ఉద్యో. ౨. ౯.

చ...క్రొ, వ్విదములు దక్కు మీపలుకు విష్ణుఁడు లక్ష్మియు విన్న మెత్తురే. కు. సం. ౪. ౪౨౧.

౨. బలియుట, బలుపు.

ఉ. చన్నులక్రొవ్విదంబుఁ గటిచక్రపుఁ బెంపును మోవికెంపు...పద్మ. ౩. ౭.

విణ. పరువమునకు వచ్చినది, పరిపాకదశకు వచ్చినది.

సీ. విరియ నూఁకించుక్రొవ్విదపుమల్లియ మొగ్గ లెలతావిఁ జొక్కించునిక్కలందు...గీ. తిరిగి తిరిగి...నృసిం. ౩. ౬౫.

క్రొవ్విరి. వి. (క్రొత్త+విరి) క్రొత్త పువ్వు. నైష. ౭. ౧౮౧.

క్రొవ్వు. అ. క్రి. ౧. గర్వించు, మదించు.

సీ. వినుము దంభోద్భవుం డను రాజు దన కెను రెవ్వ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రు లేరంచుఁ గ్రొవ్వి ... భార. ఉద్యో. ౩. ౨౮౭.

గీ. గొఱ్ఱె క్రొవ్వియు సెలకట్టెఁ గొఱికినట్లు, కటకటా మీవివేకంబు గాడుపడఁగ. భీమ. ౪. ౫౩.

౨. వాఁడియగు, తీక్ష్ణమగు.

ఉ... తదీయమస్త్రముం, గ్రొవ్వినమచ్ఛరంబునన కూల్చెద...ఉ. హరి. ౩. ౪౩.

౩. బలియు; అతిశయించు.

ఉ. క్రొవ్వినగట్టినిబ్బరపుగుబ్బచనుంగవలున్ ... హరిశ్చ. ౧. ౧౦౨.

చ... నిర్మలసౌధసువర్ణజాలకం,బుల వెడలుం గిరీశగళమాలిహలాహలకాంతిఁ బోలి గు,గ్గులుమహిషాక్షవాసనలఁ గ్రొవ్వినమంగళధూపధూమముల్. కాశీ. ౧. ౪౯.

వి. ౧. శరీరమందలిధాతువులలో నొకటి.

గీ...వస చెలఁగుఁ గ్రొవ్వు నా... ఆం. భా. ౨. ౧౩౨.

గీ...వాయు వంగంబులందు దుర్వ్యాప్తిఁ గదిరి,నొవ్వుఁ దెవులును బుట్టించుఁ గ్రొవ్వు సెఱచు. భార. ఆశ్వ. ౧. ౧౭౬.

ఆ...ఆఁ,కొని ముసిండి దినినఁ గ్రొవ్వు లావుఁ, గలుగునయ్య...భార. ఉద్యో. ౩. ౩౩౩.

౨. మదము, గర్వము.

క. ఇవ్విధమున శినివీరుని, క్రొవ్వు చెఱచి పాండుపుత్రకులబాణంబుల్, నివ్వటిలసిక నలువుర, నవ్వీరుఁడు నొవ్వ నేసె నద్భుతభంగిన్. భార. శల్య. ౧. ౨౨౮.

ఉ...భూసురుఁడ నేఁ బ్రవరాఖ్యుఁడఁ ద్రోవ దప్పితిన్, గ్రొవ్వున నిన్నగాగ్రమునకుం జనుదెంచి...మనుచ. ౨. ౩౯. ఆం. భా. ౧. ౧౩౩.

౩. సారము, నిగ్గు.

సీ. వనజాక్షిచూపులు వలరాజుతూపులు క్రొత్తవెన్నెలలోని క్రొవ్వు నవ్వు. విక్ర. ౧. ౧౧౯.

సీ. పూవుబంతులు యవ్వపాలఁతుల తెలినవ్వు కలికివెన్నెల క్రొవ్వు గనుట యొకటి. కువల. ౪. ౧౩౨.

౪. పుష్టి, బలుపు.

ఉ. కోమలతామ్రచూళికలక్రొ వ్వెఱసంజకుఁ బ్రోదివెట్ట ని,స్సీమకఠోరతారయుతిఁ జెట్టుపలాఱ్చుచు నఱ్ఱు లెత్తి వి,శ్రామముపోలెఁ గూసె శిలసచ్ఛరమాచలకూటపక్కణ,గ్రామటికాపకీరశిఖరంబులఁ గుక్కుటచక్రవాళముల్. నైష. ౮. ౧౫౩.

౫. మదోక్తులు, పొగరుఁబోతుమాటలు.

చ. జలజభవాచ్యుతాదిసురసంఘము లెల్లను భక్తియుక్తులై, కొలుచుమహేశు నీచపలకుత్సిత విప్రుఁడు వచ్చి నోరఁ గ్రొ,వ్వులు పలుకంగ ...కు. సం. ౭. ౮౮౬.

క్రొవ్వడఁగించు=మద ముడుగఁ జేయు.

ఉ...అని నాకు నశక్యమె కర్ణశల్యులం,గ్రొవ్వడఁగించుట...భార. కర్ణ. ౩. ౨౬౨.

క్రొవ్వెక్కు=మదించు, గర్వించు.

ఉ. క్రిక్కిఱిసి చన్నుదోయియిరుక్రేవలకాంతియుఁ బంచబాణుఁ గ్రొ,వ్వెక్కఁగఁ జేయ హస్తయుగ మెత్తి... కొప్పు వెట్టుచోఁ,జొక్కులఁ బెట్టె భూవరునిచూపులఁ గోమలిబాహుమూలముల్. నైష. ౭. ౧౯౪.

జ: క్రొవ్వారు, క్రొవ్విదము, క్రొవ్వుగొను, క్రొవ్వెడ.

క్రొవ్వుగొను. అ. క్రి. (క్రొవ్వు+కొను) మదించు.

సీ. పరువంపుఁజినుకులపసఁ గ్రొవ్వుగొని తేలగిలఁ బడువానకోయిలలమొప్పు. హరి. పూ. ౯. ౬౮.

క్రొవ్వెద. వి. (క్రొవ్వు+వెద) కబరి, కొప్పు.

సీ...కబరికిఁ దుఱుము. గీ. కొప్పు క్రొవ్వెద మాల నా నొప్పుఁ జెల్లు. ఆం. భా. ౨. ౧౪౫.

గీ. నెఱులు కురులు వెండ్రుకలు నా నెఱిక లనఁగ,

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గొప్పు తుఱు మన వేనలి క్రొవ్వెద యనఁ, గే
శధమ్మిల్లములు మించు...ఆం. సం. మాన.౧౬.

క...చెం,గలువలు క్రొవ్వెదకు వేఱొకర్తు ఘటిం
చెన్. ఆము. ౬. ౧౨౯.

క్రో

క్రోంచము. సం. వి. అ. పుం. క్రాంచపర్వతము.(వాచ.)

క్రోఁతి=కోఁతి. వి. (క. తు. కోతి. త. కోది) వానరము, కోఁతి.

ద్వి. అక్రూరతకుఁ గాక యగచరుల్ పఱవ,నో క్రోఁ
తులార మీ కులుక నేమిటికి,నాజిలో ఖరుని
నుక్కడఁచినయట్టి, రాజుమీఁదనె కాని రా
దునాయమ్ము...ఇదె మహాకాయుండ నేతెం
చినాఁడ. రం. రా. యు. ౩౭౬పా. ౨౩ పం.

సీ. వలఁ బడ్డమీనుకై వడి నిప్పు ద్రొక్కనక్రోఁతి
భాతిని వెఱ్ఱిగొన్న కుక్క,పద్ధతి...చంద్ర.వి.
౧. ౯౨. ఉ. రా. ౩. ౨౭౬.

క్రోఁతిని బ్రహ్మరాక్షసుని జేయుట:-కొలఁదిదానిని గొప్పగాఁ జేయుట.

ఆ. వీరధర్మ మిట్లు విడిచి విభీషణ,రాజునెదుట
దాశరథులఁ బొగడఁ, బాడి యగునె క్రోఁతి
బ్రహ్మరాక్షసుఁ జేయ, వచ్చినాఁడ వెంతవా
రు వారు. భా. రా. యు. ౧౧౯.

క్రోడ. సం. వి. ఆ. స్త్రీ. ౧. ఱొమ్ము. ౨. ఒడి. ౩. గుఱ్ఱపుఱొమ్ము.

క్రోడపాదము. సం. వి. అ. పుం. తాఁబేలు.

క్రోడము. సం. వి. అ. పుం. ౧. పంది. ౨. కోటరము, చెట్టుతొఱ్ఱ. (వాచ) న. ౧. ఱొమ్ము. ౨. ఒడి. ౩. గుఱ్ఱపుఱొమ్ము. ౪. లోపలిభాగము.

మ...నాభిపం, కరుహక్రోడమిళిందబృందము...
ఆము. ౧. ౫.

మహాస్రగ్ధర.గళగర్తక్రోడనిర్యత్కహకహనినదో
ద్గాఢహాసంబు...మనుచ. ౪. ౯౫.

క్రోడాడు=కోరాడు.

(-ఏనుఁగు, వృషభము మొదలగునవి-కొమ్ములతోఁ బొడుచు)

క. ఏడాసపొన్నకొమ్ములు, గ్రోడాడెమునడవిగా
రుకోదమలు మోద, క్రీడఁ దనరుచాడ్పునఁ
బై,నోడిక లయి పుప్పొఁదేనె లురలఁగ నొ
ప్పెన్. హరి. పూ. ౭.౧౧౭.

వ. నెదయూవులవెనుకం దగిలి యొండొంటిం జేర
నీక బలియుఱంకెలం బొదివి కాలుద్రవ్వి క్రో
డాడుచు...హరి. పూ. ౫. ౧౪౨.

సీ. గోడలఁ గ్రోడాడి కోవెలల్ నుగ్గాడి ... నీ
లా. ౩. ౫౫.

(-పంది ముట్టెతో నేల-కెల్లగించు)

వ. మహాదేహంబు లగువరాహంబులు చొచ్చి
ఘోషంబుల నెల్లచోట్లుం గ్రోడాడం దొ
డంగె. హరి. పూ. ౬. ౧౦.

క్రోడించే. సం. స. క్రి.(సం. క్రుడ?=నిమజ్జనే) మథించు.

గీ. నవమతిస్ఫూర్తిఁ గ్రోడించినాఁడ వఖిల,కావ్య
లక్షణలక్ష్యసాగరము నెరయ,నిన్ను వేర్వేఱ
యింక వర్ణింప నేల,ప్రోడ వన్నిట సర్వాయమా
డసుకవి. మై. ౧. ౧౮.

క్రోడీకరణము. సం. వి. అ. న. ఆలింగనము.

శ్లో. ఆలిఙ్గనముపగూహన,మాహుః పరిరంభణం ప
రిష్వంగం, ఆశ్లేషమంకపాలీం,క్రోడీకరణం చ
తుల్యార్థమ్.(హలా. ని.)

క్రోడీకరించే. సం. స. క్రి. ౧. ఒకటిగాఁ జేర్చు. (శ. ర.) ౨. గ్రహించు, తెలిసికొను.

వ. ఇట్లు యౌవనప్రాదుర్భావంబై తేజరిల్లి శా
స్త్రంబులు క్రోడీకరించి పురాణంబులు హృద్గ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లంబులు గావించి నీతులు విస్తరంబుగాఁ దెలిసి...సారంగ. ౧. ౮౩.

క్రోడీకృతి. సం. వి. ఇ. స్త్రీ=క్రోడీకరణము.

క్రోడుఁడు. సం. వి. అ. పుం. శని. (మే. ని.)

క్రోధకుఁడు. సం. విణ. (అ. ధికా. అ.) ౧. కోపించువాఁడు. ౨. కోపముఁ గలిగించువాఁడు.

క్రోధన. సం. వి. అ. పుం. ఒకానొకసంవత్సరము. ఆ. స్త్రీ. కోపవతి, కోపము గలయాఁడుది.

క్రోధనము. సం. వి. అ. న. కోపించుట; కోపము.

క్రోధనీయుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) కోపింపఁ జేయఁ దగినవాఁడు.

క్రోధనుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) కోపము గలవాఁడు.

క్రోధము. సం. వి. అ. పుం. ౧. కోపము, కినుక. ౨. (అలం) రౌద్రరసముయొక్క స్థాయిభావము.

క్రోధమూర్ఛితము. సం. వి. అ. పుం. చోరమను గంధద్రవ్యము.

క్రోధమూర్ఛితుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) కోపముచేత ఒడలెఱుంగనివాఁడు.

క్రోధయిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) కోపింపఁ జేయువాఁడు.

క్రోధయితవ్యుఁడు. సం=క్రోధనీయుఁడు.

క్రోధాళువు. సం. విణ. (ఉ.) కోపశీలుఁడు, కోపించుస్వభావముగలవాఁడు. (వాచ, విల్యమ్సు)

క్రోధి. సం. విణ. (న్. నీ. న్.) కోపము గలవాఁడు. వి. న్. పుం. ౧. ఒకానొకసంవత్సరము. ౨. మహిషము, దున్నపోతు. ౩. కుక్క.

క్రోధించు. సం. అ. క్రి. కోపగిల్లు.

సీ. క్రోధించి సూక్ష్మాపరాధంబునకు నైనఁ గావింతు రెప్పుడు జీవహింస. వరాహ. ౯. ౧౨౪.

క్రోద్ధ. సం. విణ. (ఋ. ద్ధ్రీ. ఋ) కోపించువాఁడు.

క్రోయు. స. క్రి. (సర్పము, వహ్ని, మొ. జిహ్వలు) చాఁచు.

క. నాలుకలు గ్రోయుచు విష,జ్వాలలు నిగుడంగ నుగ్రసర్పద్వయ మా,భీలాకృతి నుండఁగ ...భార. ద్రో. ౨. ౩౭౧.

ద్వి. వాసుకి మెచ్చక వాలునాలుకలు, గ్రోచెడు నన్నట్టిఘోరసర్పంబు. బస. పు. ౬. ౪౨౪౦.

(కృష్ణుఁడు కుంతితో నన్నమాట) గీ. నాలుకలు గ్రోయుసర్జునానలము దఱిసి, యొరగొనం గని సంతృప్తి యొసక మెసఁగు. భార. ఉద్యో. ౪. ౧౨.

క్రోలించు=క్రోల్చు^{1}. స. క్రి. (√ క్రోలు) క్రోలఁ జేయు.

(త్రాగించు.)

సీ. హరులపగ్గము లూడ్చి యంబువుల్ గ్రోలించి సారథి దరిఁ దరుచ్ఛాయ నిలుప. చం. రా. ౪. ౬౭. హరి. పూ. ౫. ౧౯౩.

క్రోలు. స. క్రి. ౧. త్రాగు, పానముచేయు.

మ... మే లైనమద్యం బుద,గ్రగతిం గ్రోలి... రామా. ౭. ౧౪౩.

ఉ. ఎత్తిలి కావుకావు రని యేడ్చి తదీయపయోధరాగ్రముల్, కుత్తుకదాఁకఁ బీల్చికొని క్రోలెఁ గ్రమంబునఁ జన్నుఁబాలతో, నెత్తురు మున్ను గాఁగ గణనీయము లైచనుసప్తధాతువుల్. హరి. పూ. ౫. ౧౫౦.

గీ. మావికడ నిల్చి విరులనెత్తావిఁ గ్రోలు. మను చ. ౩. ౩౧. (ఇట 'ఆఘ్రాణించు' అని భావము.)

చ...తియ్యనినీరు గ్రోలి...హర. ౩. ౩౨.

చ...క్రోలెఁ జెదవిడ మదవిహ్వలితాంతరంగయై. దశా. ౩. ౭౯.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చ. పొలఁతుకకాంతి యింత పొలివోవఁగనీ కెస
లారుతారని,శ్చలతఁ గడంగి క్రోలికొనఁ జా
లుటఁ గీచకముఖ్యలోచనం,బులు నయనం
ప్రధాన మనుపూర్వవచస్థితి దప్పకుండఁగా,
నెలమి వహించెఁ దక్కుఁగలయింద్రియవర్గ
ము ధిక్కరించుచున్. భార. విరా. ౨. ౩౫.
(ఇట 'అత్యాదరముతో చూచు' అని భావ
ము.)

౨. భక్షించు, తిను.

క. నాలుకలు రెండు నిన్నుం, గ్రోలనె కల్పించె
నలువ ఘోరాహికి న,న్నాలిగ్రహ మపుడ
తెగఁ దినఁ,జాలదు మృదుపవన విరహిజనదు
రితమునన్. మనుచ. ౩. ౫౧.

క. తలిరాకుగుత్తిఁ దమిఁ గో,యిల చంచునఁ జిం
చి క్రోలె నీకీతి వియో,గులగుండియ లవియిం
పుదు,బలువిడి నని మరునియెదుటఁ బచరించె
నన్. పారి. ౩. ౪౯.

౩. మ్రింగు.

(మత్స్యావతారము) సీ. ఉగ్రసత్త్వాహార ముప
శమించుటకు నా బడబానలముఁ గ్రోలి పాఱ
విడుచు. దశా. ౧. ౨౭౯.

వి. ౧. పద్మాదినాళము; క్రోవి, గొట్టము.

సీ. క్రోవి యనంగను గ్రోలు నా నాళ మూ...ఆం.
భా. ౧. ౧౬౫.

ఉ. బెబ్బులి గొంతుక్రోల్ గఱచి ... ఆము. ౩.
౨౦.

క. అమలగతిఁ గరముఁ గ్రోలుగ, నమరిచి మాని
తతపోమయాధికశక్తిన్,ధమనక్రియ నొన
రించిన, నమితగుణా చెప్పఁ జిట్ట లయ్యెను
దానన్. భార. ఆశ్వ. ౧. ౨౧. (చూ. ౨౨,
౨౩.)

సీ. కనకంపుఁగ్రోళులు గొని ముంచి కాశ్మీరజల
ము లొండొరులపైఁ జల్లువారు. కు. సం. ౯.
౨౫౦. (క్రోళులు=చిమ్మన గ్రోవులు)

౨. జాడు, క్షీణసస్యము.

సీ...కోవి యనంగను గ్రో లనంగ, జా డనంగ
ను క్షీణసస్యంబు దగును ... ఆం. భా. ౨.
౨౩౮.

జ: క్రోలించు, క్రోలుకసవు, క్రోలుచు.

క్రోలుకసవు. వి. (√ క్రోలు) తృణవిశేషము, నడ
ము కీ. (శ. ర.)

క్రోలుచే^{1}(ల్చే)=క్రోలిఁచే. స. క్రి. క్రోలఁజే
యు.

(త్రాగించు)

ఉ. వీనులతేనె యై కురియ వింతగఁ గావ్యరసం
బుఁ గ్రోల్చి య,మ్మానవకోటికిం బరమమానత
మానఁగఁ జేసె...నృసిం. పీఠి. ౮.(శ.ర.పా.)

క్రోలుచే^{2}(ల్చే). స. క్రి. ౧. పఠించు; అభ్య
సించు.

శా. ఆసాయంబుగ నానిశాత్యయముగా నామ్నా
యముల్ క్రోల్చుచో, నాసీనప్రచలాయితం
బయిన లే దాహా వితర్కింపఁగన్. పాండు.
౫. ౧౮౧.

గీ. క్రోల్చె యోగంబు...శివరా. ౨ ౭౨.

౨. (కోకిల మున్నగునవి)పాడు, గానము చేయు.

ఉ. కోయిల పంచమస్వరము క్రోల్చినభంగిని వి
ద్ధకంచిరా,మాయణ మాఱుకాండములు న
చ్యుతజాగర వేళఁ బాడు నా,రాయవితంతు
రత్నము...క్రీడా. ౧౮౦.

అ. క్రి. (కోకిల,మొ.) కూయు.

చ. కొసరి వసంతకాలమునఁ గోయిల క్రోల్చిన
భంగి నేడ్చె న,బ్బిసరుహనేత్ర...కాశీ. ౫.
౧౬౮.

ఉ. మానక యుబ్బి గబ్బులుఁగు మాటికిమాటికిఁ
గ్రోల్చెఁ గొమ్మపై ... హర. ౨. ౧౭. (క్రో
ల్చె-ముద్రి.)

క్రోవ=కోవ. వి. ౧. సరము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. ఆన్నులతలమిన్న యాణిముత్తెపుఁ గ్రోవ ... నీలా. ౨. ౨౭.

ఉ... సురాంతకు భాగ్యరత్నపుం, గ్రోవ యనం దనర్చిన త్రికూటము సుమ్మిని లక్ష్మణాగ్రజా. రామా. ౭. ౧౪౦. (శ. ర. పా)

౨. రోగవిశేషము, దర్పామయము.

సీ... క్రోవ యనఁగ దర్పామయంబు చెలంగు... ఆం. భా. ౨. ౧౨౮.

క్రోవి¹. వి.(క. తు. కోవి) ౧. గొట్టము; పద్మాదుల నాళము.

గీ. తియ్యపూఁ దేనియల క్రోఁ దీనిమోవి. నైష. ౩. ౧౭౦.

మ. రతులన్ సీధురసంబుక్రోవు లగువారస్త్రీలకెమ్మోవులన్, మతి నుప్పొంగుచుఁ గ్రోలి... ప్రబోధ. ౨. ౩.

సీ. క్రోవి యనంగను గ్రోలు నా నాళమూ ... ఆం. భా. ౧. ౧౬౫.

౨. ఆనుపోసెడిగొట్టము.

సీ. పరిపరి యచ్చులు చరికుండ యూడిత చీడు డబ్బలు దండె నాడె క్రోవి. హంస. ౨. ౧౧.

౩. తుపాకి.

సీ. చేతిక్రోవులు వైచి భీతుచెయ్యెలఁ బాఱె ఒగ్గుపాడై తుపాకిమూఁక. రా. వి. ౫. ౧౫.

ద్వి. క్రోవులు జబురుజంగులు పిరంగులును. అ. మ. క. ౩. ౧౭౧ పా. ౧౪ పం.

౪. భూమిలోపల నీళ్లు వచ్చుట కేర్పఱచినమార్గము. (శ. ర)

చ. కొలఁకుల వాఁగులన్ నదులఁ గ్రోవుల బావుల నిర్ఝరంబులన్, గలయఁగ రోసి రోసి ... భార. ఆర. ౪. ౩౩౨.

౫. బుడ్డి; బరణి.

సీ. కపురంపుబరణి చిల్కులదివ్వెకంబంబు నిల్వుటద్దంబు పన్నీటిక్రోవి. నీలా. ౩. ౯౦.

ద్వి. కులికి కస్తురివీణెఁ గోసినకరణిఁ, దెలికప్పురపుఁ గ్రోవి తెఱచినకరణి. అ. మ. క. ౧౯ పా. ౭ పం.

సీ. తలిరులేమావిక్రొత్తజవాదిబలుఁ గ్రోవి వలపులదీవి చెంగలువబావి. అచ్చ. రా. బాల. ౧౩౬.

౬. మూస, లోహములు కరఁగెడిపాత్రము.

క. వనరాసు లేడు నుప్పరి, పెనమున నీరులుప బోలెఁ బెల్లున నుడిగెన్, గనకాద్రి క్రోవిలోపలి, కనకంబునుబోలె నీరుగాఁ గరఁగె వడిన్. కు. సం. ౬. ౮౧౨.

ఉ. కాలకశాదుఁ డెండ యనుకాంచనరేణువు ప్రత్యగాశ నాఁ, గ్రాలెడుక్రోవిఁ గూర్చి కరఁగంగ...కళా. ౮. ౯.

౭. కంఠనాళము.

గీ. కొండ జీనతనూజాదుల క్రోవిలోనఁ, బ్రాణములు గల్గఁ దెలియుండి బ్రతికెవ మన, నీలగజముఖ్యబల మదె నిగిడి పొదివె, శాత్రవుని నంచుఁ గొండలు సంతసిలఁగ. రాఘవ. ౪. ౧౫౫.

౮. రంధ్రము.

సీ. చెదలుఁ బ్రువ్వు లతనిఁ బొదుగఁ బుట్టలు వెట్టెఁ బుట్టక్రోవులలోనఁ బుట్టెఁ జెట్లు. వాల్మీకి. ౩. ౧౪౦.

క్రోవి². వి. (సం. కురవకః) కురవకము, ఎఱ్ఱగోరంటి.

సీ...కొరవి నాఁ గ్రోవి నాఁ గ్రొమ్మి నాఁగఁ, గురవకనామ మూ...ఆం. భా. ౨. ౫౩.

మానిని. ఏచి తనర్చి తలిర్చిన క్రోవుల...భార. ఆది. ౪. ౨౦.

మ. విను మింతు ల్దిలకంబుఁ జంపకముఁ గ్రోవి న్నిందువారంబు ... ఊహించి కన్గొన మోమెత్తఁగఁ గౌఁగిలించుకొన మూర్కొ...ననుచున్...పారి. ౪. ౯.

క్రోశకుఁడు. సం. విణ (అ. శికా. అ.) ఆక్రోశించువాఁడు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క్రోశత్. సం. శత్ర. ఆక్రోశించుచున్న.

క్రోశతాళము. సం. వి. అ. పుం-క్రోసువఱకు వినిపించుధ్వని కలది-ఒకరకము పెద్ద భేరి.

క్రోశధ్వని. సం. వి. ఇ. పుం=క్రోశతాళము.

క్రోశనము. సం. విణ. (అ. ఆ. అ.) అఱచునది, కూయునది. (అ. ఈ. అ.) అఱచుటకు సాధనమైనది, కూయుటకు సాధనమైనది. వి. అ. న. కూఁత, అఱపు.

క్రోశనీయము. సం=క్రోష్టవ్యము.

క్రోశము. సం. వి. అ. పుం. ౧. ఏడ్పు, రోదనము. ౨. ఆహ్వానము, పిలుపు. ౩-కూఁత వినిపించునంత దూరము-వేయిదండముల పరిమితి; రెండువేలదండముల పరిమితి.

శ్లో. చతుర్హస్తో ధనుర్దండో నాలికా తద్యుగేన
చ, క్రోశో ధనుస్సహస్రేణ...(వాచ.)

శ్లో. హస్తైశ్చతుర్భిర్భవతీహ దండః, క్రోశస్సహ
స్రద్వితయేన తేషాం. (లీలావతి.)

క్రోశ్యము. సం=క్రోష్టవ్యము.

క్రోష్ట. సం. విణ. (ఋ. త్రీ. ఋ)=క్రోశకుఁడు.

క్రోష్టవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. తిట్టఁదగినది. ౨. పిలువఁదగినది.

క్రోష్టుపుచ్ఛిక. సం. వి. ఆ. స్త్రీ. కోలపొన్న చె.

క్రోష్టువిన్న. సం. వి. ఆ. స్త్రీ. నక్కతోఁకపొన్న చె.

క్రోష్టువు. సం. వి. ఉ. పుం. జంబుకము, నక్క.

క్రోష్ట్రి. సం. వి. ఈ. స్త్రీ. ౧. ఆఁడునక్క. ౨. నల్లనేలగుమ్మడి చె. ('తెల్లనేలగుమ్మడి' అని కొందఱు) ౩. లాంగలి, నీరుపిప్పలి చె.

క్రోసు=కోసు. వి. (సం. క్రోశః) క్రోశము. (౩. అర్థము. చూ.)

గీ. అపుడు వారాణసీక్షేత్ర మైనక్రోసు, లంత
మేర యుపద్రవం బందకుండు. కాశీ. ౨. ౫౧.

క్రౌ

క్రౌంచదారణుఁడు. సం. వి. అ. పుం. ౧. గుహుఁడు, కుమారస్వామి. ౨. పరశురాముఁడు. (కుమారస్వామియు పరశురాముఁడును దీనికి తూఁటు పొడిచిరని పురాణకథ.)

క్రౌంచము. సం. వి. అ. పుం. ౧. కొంచపిట్ట, ఒకవిధ మగుకొంగ. ౨. ఒకానొకపర్వతము, కొంచగుబ్బలి. ౩. ఒకానొకద్వీపము.

క్రౌంచాదనము. సం. వి. అ. న-క్రౌంచములచే తినఁబడునది-౧. తామరతూఁడు. ౨. చించోటకము తృణము. ౩. పిప్పలి చె. (మే. ని.)

క్రౌంచాదని. సం. వి. ఈ. స్త్రీ. పద్మబీజము, తామరపూవులోనిగింజ. (రా. ని.)

క్రౌర్యము. సం. వి. అ. న. క్రూరభావము, క్రూరత్వము.

క్రౌశశతికుఁడు. సం. వి. అ. పుం. ౧. నూఱుక్రోసులు నడచువాఁడు. ౨. నూఱుక్రోసులదూరమునుండి వచ్చి కలసికొనఁదగినవాఁడు. (ఉపాధ్యాయుఁడు, మొ.)

క్ల

క్లమకము. సం. విణ. (అ. మికా. అ.) ౧. బడలునది. ౨. బడలించునది.

క్లమథము. సం=క్లమము.

క్లమము. సం. వి. అ. పుం. బడలిక, శ్రమము.

క్లమి. సం. విణ. (న్. నీ. న్.) బడలినది.

క్లమిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ) బడలువాఁడు.

క్లా

క్లాంతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. బడలినది. ౨. వాడినది, వడలినది. శాకుం. ౩. ౨౮.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క్లాంతి. సం. వి. ఇ. స్త్రీ. క్లమము, బడలిక.

క్లామ్యత్. సం. శత్రు. బడలుచున్న.

క్లి

క్లిందత్. సం. శత్రు. ఏడ్చుచున్న.

క్లిందమానుఁడు. సం. విశే. (అ. ఆ. అ) ఏడ్చుచున్నవాఁడు.

క్లిందయత్. సం. శత్రు. ఏడ్పించుచున్న.

క్లిందయమానుఁడు. సం. విశే.(అ.ఆ.అ.) ఏడ్పించుచున్నవాఁడు.

క్లిద్యత్. సం. శత్రు. తడియుచున్న.

క్లిన్నము. సం. విశే. (అ. ఆ. అ) ఆర్ద్రము, తడిసినది.

క్లిన్నవర్త్మము. సం. వి. న్. న. నీరు క్రమ్ముట దురదపెట్టుట మొదలగుగుణములు గలకంటిరోగము.

క్లిశితము. సం. =క్లిష్టము. విశే.

క్లిశ్యత్. సం. శత్రు. క్లేశపడుచున్న.

క్లిశ్యమానము. సం. విశే. (అ.ఆ.అ.) ౧. క్లేశము నొందుచున్నది. ౨. క్లేశపెట్టఁబడుచున్నది.

క్లిష్టము. సం. విశే. (అ.ఆ. అ.) ౧. క్లేశము చెందినది, నొవ్వు నొందినది; దారిద్ర్యాదులచేత బాధనొందినది. ౨. క్షీణించునది, మందమైనది.

శ్లో. హిమక్లిష్టప్రకాశాని జ్యోతీంషీవ ముఖాని వః. సం. కు. సం. ౨. ౧౯.

౩. చెదరినది.

శ్లో. అర్ధపీతస్తనం మాతురామర్దక్లిష్టకేసరం, ప్రక్రీడితుం సింహశిశుం బలాత్కారేణ కర్షతి. శాకుం. ౭.౧౮.

౪. వాడినది, చెడినది.

శ్లో. ఇదముపనతమేవంరూపమక్లిష్టకాంతి. శాకుం. ౫. ౧౯.

౫. అత్యల్పము.

శ్లో. స్వప్నో ను మాయా ను మతిభ్రమో ను, క్లిష్టం ను తావత్ఫలమేవ పుణ్యం. శాకుం. ౬. ౧౦.

వి.అ.న. ౧. పూర్వోత్తరవిరుద్ధమైనవాక్యము. ఉదా: నాతల్లి గొడ్డురాలు.

౨. దూరమైనయర్థము కలవాక్యము.

క. దూరార్థము క్లిష్టం బగు, ధారణిఁ బవనాశనేం
ద్రధరమకుటాలం, కారమణి జనకవరపు, త్రీ
రమణకుమారరూపదీపితుఁ డనఁగన్. నరస. ౪. ౧౬.

క్లిష్టి. సం. వి. ఇ. స్త్రీ. ౧. నొవ్వు, బాధ, వేదన. ౨. కొలువు, సేవ.

క్లీ

క్లీతకము. సం. వి. అ. న. అతిమధురము I. (కల్ప)

క్లీతకిక. సం. వి. ఆ. స్త్రీ. నీలిచెట్టు.

క్లీబము. సం. వి. అ. న. నపుంసకలింగము.

క్లీబుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) ౧. పుంస్త్వము లేనివాఁడు, మగతనము లేనివాఁడు. ౨. విక్రమము లేనివాఁడు, పౌరుషము లేనివాఁడు; పిఱికి. వి. అ. పుం. నపుంసకుఁడు.

క్లే

క్లేదకము. సం. విశే. (అ. దికా. అ.) తడుపునది. వి.అ. పుం. కఫము.

క్లేదనము. సం. విశే. (అ.ఆ.అ.) తడుపునది. (అ.ఈ. అ.) తడుపుటకు సాధనమైనది. వి. అ. పుం. కఫము. న. తడుపుట.

క్లేదనీయము. సం. =క్లేదితవ్యము.

క్లేదము. సం. వి. అ. పుం. ౧. ఆర్ద్రత, తడి. ౨. ఉపద్రవము, నొగులు. ౩. పుంటినుండి కాఱునది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క్లేదయత్. సం. శతృ. తడుపుచున్న.

క్లేదయమానుఁడు. సం. విణ. (అ. ఆ. అ) తడుపుచున్నవాఁడు.

క్లేదిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ)=క్లేదకము. విణ.

క్లేదితవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) తడుపఁదగినది.

క్లేదువు. సం. వి. ఉ. పుం. ౧. చంద్రుఁడు. ౨. క్షేత్రము. ౩. శరీరము. ౪. భంగము. (కే. ని.)

క్లేద్యము. సం=క్లేదితవ్యము.

క్లేశకుఁడు. సం. విణ. (అ. శికా. అ.) బాధపెట్టువాఁడు.

క్లేశనీయము. సం=క్లేశితవ్యము.

క్లేశము. సం. వి. అ. పుం. ౧. దుఃఖము. (కల్ప) ౨. కోపము. ౩. వ్యవసాయము, ప్రయత్నము. ౪. సేవ. ౫. (యోగ) పంచక్లేశములలో నొకటి. (౧. అవిద్య. ౨. అస్మిత. ౩. రాగము. ౪. ద్వేషము. ౫. మరణభయము–ఇవి పంచక్లేశములు. కల్ప)

క్లేశిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ)=క్లేశకుఁడు.

క్లేశితము. సం. విణ. (అ. ఆ. అ.) నొప్పింపఁబడినది, బాధితము, పీడితము.

క్లేశితవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) క్లేశపెట్టఁదగినది.

క్లేశ్యము. సం=క్లేశితవ్యము.

క్లై

క్లైతికికము. సం. వి. అ. న. మద్యము.

క్లైబ్యము. సం. వి. అ. న. ౧. నపుంసకత్వము, పేడితనము. ౨. విక్రమములేమి, పిఱికితనము.

క్లో

క్లోమము. సం. వి. అ, న్.న. నీరుతిత్తి. (మా. శం. భా. ౨. ౧౩౨.)

క్వ

క్వంగువు. సం. వి. ఉ. పుం. కంగువు, కొఱ్ఱలు.

క్వణత్. సం. శతృ. ధ్వనిసేయుచున్న.

క్వణనము. సం. వి. అ. న=క్వాణము.

క్వణము. సం. వి. అ. పుం=క్వాణము.

క్వణిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) ధ్వనిచేయునది.

క్వణితము. సం. వి. అ. న=క్వాణము.

క్వథత్. సం. శతృ. కాఁచుచున్న.

క్వథనము. సం. వి. అ. న. (నీరు, మొ.) కాఁచుట.

క్వథనీయము. సం=క్వథితవ్యము.

క్వథిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ) క్వాథకుఁడు.

క్వథితము. సం. విణ. (అ. ఆ. అ.) చక్కఁగా కాఁపఁబడినది.

క్వథితవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) కాఁపఁదగినది.

క్వథ్యమానము. సం. విణ. (అ. ఆ. అ.) కాఁపఁబడుచున్నది.

క్వా

క్వాచిత్కము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. క్వచిద్భవము, అక్కడక్కడ సంభవించునది. ౨. కాదాచిత్కము, అప్పుడప్పుడు కలుగునది.

క్వాణకము. సం. విణ. (అ. ణికా. అ.) ౧. మ్రోఁగునది. ౨. మ్రోఁగించునది.

క్వాణనీయము. సం=క్వాణితవ్యము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క్వాణము. సం. వి. అ. పుం. వీణాభూషణఘంటాదులమ్రోఁత; మ్రోఁత.

క్వాణయత్. సం. శత్ర. మ్రోఁగించుచున్న.

క్వాణయమానము. సం. విణ. (అ. ఆ. అ.) మ్రోఁగించుచున్నది.

క్వాణయిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) మ్రోఁగించువాఁడు.

క్వాణితవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) మ్రోఁగింపఁదగినది.

క్వాణ్యమానము. సం. విణ. (అ. ఆ. అ.) మ్రోఁగింపఁబడుచున్నది.

క్వాణ్యము. సం=క్వాణితవ్యము.

క్వాథకుఁడు. సం. విణ. (అ. థికా. అ.) కాఁచువాఁడు.

క్వాథము. సం. వి. అ. పుం. ౧. (వైద్య) కషాయము. ౨. బాధ.

క్వాథోద్భవము. సం. వి. అ. న. దార్వీక, అంజనవిశేషము.

క్వాథ్యము. సం=క్వథితవ్యము:

క్ష

క్షంత. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) క్షమిత, ఓర్పరి, సహిష్ణుఁడు.

క్షంతవ్యము. సం. విణ. (అ. ఆ. అ) ౧. ఓర్వఁదగినది. ౨. మన్నింపఁదగినది.

క్షణద. సం. వి. ఆ. స్త్రీ. ౧-ప్రజలకు తీఱిక నిచ్చునది; యువజనులకు ఉత్సవము నిచ్చునది-రాత్రి. ౨. పసుపు.

క్షణదము. సం. వి. అ. న. నీరు. (వాచ)

క్షణదుఁడు. సం. వి. అ. పుం. మౌహూర్తికుఁడు, జోస్యుఁడు. (మే. ని.)

క్షణద్యుతి. సం. వి. ఇ. స్త్రీ. మెఱపు.

క్షణనము. సం. వి. అ. న. ౧. వధము, కొల. ౨. గాయపఱచుట.

క్షణనిశ్శ్వాసము. సం. వి. అ. పుం. సముద్రములోని ఒకవిధమైన పెద్దచేఁప.

క్షణప్రకాశ. సం=క్షణప్రభ.

క్షణప్రభ. సం. వి. ఆ. స్త్రీ. తటిత్తు, మెఱపు.

క్షణభంగురము. సం. విణ. (అ. ఆ. అ.) క్షణమాత్రములో నశించునది.

క్షణము. సం. వి. అ. పుం. ౧. అత్యల్పకాలము. ౨. ముహూర్తము. ౩. గడియలో ఆఱవపాలు. ౪. నిర్వ్యాపారత్వము, తీఱిక, తీఱుబడి. ౫. తఱి, అవసరము. ౬. ఉత్సవము. ౭. అస్వతంత్రత, పరాధీనత. (కే. ని.) ౮. పున్నమ మొదలగుపర్వము. (మే.ని.)

క్షణరామి. సం. వి. న్. పుం. పావురము. (కల్ప)

క్షణవిధ్వంసి. సం. విణ. (న్. నీ. న్) క్షణములో నశించునది. వి. న్. పుం. సృష్టియందేదియును ఎప్పుడును ఏకరూపముగా నుండదనియు జగత్తు ప్రతిక్షణము నశించి పుట్టుచుండు ననియు చెప్పెడి యొక తెగనాస్తికుఁడు.

క్షణి. సం. విణ. (న్. నీ. న్.) ౧. అవకాశము కలది, తెఱపి కలది. ౨. క్షణికము, క్షణమాత్ర ముండునది. ౩. ఉత్సవము కలది.

క్షణించె. సం. స. క్రి=క్షణియించె. (శ. ర.)

క్షణిక. సం. వి. ఆ. స్త్రీ. మెఱపు.

క్షణికము. సం. విణ. (అ. ఆ. అ.) నశ్వరము, క్షణకాల ముండునది.

క్షణితువు. సం. వి. ఉ. పుం. వ్రణము; గంటి. (వై. ని.)

క్షణిని. సం. వి. ఈ. స్త్రీ=క్షణద. (వాచ.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క్షణియించు. సం. స. క్రి.(భోజనమునకు రమ్మని) ప్రార్థించు.

వ. అయ్యా నీ వతిథివి మాయింటం గృతభోజనుఁడ
వై పొమ్మని క్షణియించిన. భార.ఆది.౧.౯౯.

క్షతజము. సం.వి. అ.న.-గాయమునుండి పుట్టినది- ౧. నెత్తురు, రక్తము. ౨. చీము, పూయము. (కల్ప.)

క్షతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. గాయపడినది. ౨. చింపఁబడినది; చీల్పఁబడినది. ౩. క్షీణించినది, నాశము నొందినది. ౪. బాధింపఁబడినది. ౫. కొట్టఁబడినది. వి. అ. న. ౧. గాయము, గంటి. ౨. అపాయము, ఆపద. ౩. విదారణము,-చీల్చుట. ౪. దెబ్బ. ౫. బాధ, నొగులు. ౬.(జ్యోతి) లగ్నమునకు ఆఱవరాశి.

క్షతయోని. సం. వి. ఇ. స్త్రీ. కన్యాత్వము చెడిన స్త్రీ.

క్షతహరము. సం. వి. అ. న-గాయములను మాన్పునది-అగలు, అగరువు క.

క్షతి. సం. వి. ఇ. స్త్రీ. ౧. గాయము, గంటి. ౨. ఛేదించుట, ౩. నష్టి,నాశము. ౪.క్షీణత్వము, తగ్గుట.

క్షతోదరము. సం. వి. అ. న. గ్రహణీరోగము.

క్షత్త. సం. వి. ఋ. పుం. ౧. ద్వారపాలకుఁడు. ౨. సారథి. ౩. శూద్రస్త్రీయందు క్షత్త్రియునకుఁ బుట్టినవాఁడు. (పారథైనుకుఁడు, క్షత్త్రియస్త్రీయందు శూద్రునకుఁ బుట్టినవాఁడు అని కొందఱు. ఆయోగవుఁడు, వైశ్యస్త్రీయందు శూద్రునకు పుట్టినవాఁడు అని కొందఱు. పారశవుఁడు, శూద్రస్త్రీయందు బ్రాహ్మణునకు పుట్టినవాఁడు అని కొందఱు) ౪. దాసీపుత్రుఁడు. (విదురుఁడు, మొ.) ౫. బ్రహ్మ. ౬. చేఁప. ౭. దూత, రాయబారి. ౮. ముసలము, రోఁకలి. ౯. రుద్రుఁడు, శివుఁడు. విణ. (ఋ. త్రీ. ఋ) ౧. మృతుఁడు. ౨. అవినీతుఁడు. (శే. ని.)

క్షత్తు. సం. వి. త్. స్త్రీ. ౧. చంపుట, ౨. చించుట; చీల్చుట. ౩. నొప్పించుట, బాధించుట. ౪. గాయము.

క్షత్త్రబంధువు. సం. వి. ఉ. పుం. నీచక్షత్త్రియుఁడు; క్షత్త్రియుఁడు. మను. ౨. ౩౮, ౧౨౭.

క్షత్త్రము. సం. వి. అ. న. ౧. క్షత్త్రియవర్ణము, రాచకులము. ౨. ధనము. ౩. నీరు. ౪. మేను,శరీరము. (కల్ప)

క్షత్త్రి. సం. వి. న్. పుం. రాచకొలమువాఁడు, రాచవాఁడు. (విల్యమ్సు). ఈ. స్త్రీ. క్షత్త్రియస్త్రీ, రాచది.

క్షత్త్రియ. సం. వి. ఆ. స్త్రీ. క్షత్త్రియజాతిస్త్రీ, రాచది.

క్షత్త్రియ(యి)క. సం. వి. ఆ. స్త్రీ=క్షత్త్రియ.

క్షత్త్రియాణి. సం. వి. ఈ. స్త్రీ. క్షత్త్రియస్త్రీ, రాచది.

క్షత్త్రియి. సం. వి. ఈ. స్త్రీ క్షత్త్రియుని అసవర్ణభార్య.

క్షత్త్రియుఁడు. సం. వి. అ. పుం. క్షత్త్రియజాతియందుఁ బుట్టినవాఁడు, రాచవాఁడు.

క్షత్త్రుఁడు. సం. వి. అ. పుం. క్షత్త్రియుఁడు, రాచవాఁడు. (శే. ని.)

క్షప. నం. వి. ఆ. స్త్రీ. ౧-వ్యాపారముల నాఁపివేయునది-రాత్త్రి, రేయి. ౨. పసుపు.

క్షపణకుఁడు. సం. వి. అ. పుం. బౌద్ధసన్న్యాసి. ౨. విక్రమాదిత్యుని యాస్థానమున నుండెడినవరత్నములలో నొకఁడు.

శ్లో. ధన్వంతరిక్షపణకామరసింహశంకు, బేతాళ
భట్టఘటకర్పరకాళిదాసాః, ఖ్యాతో వరాహ
మిహిరో నృపతేస్సభాయాం, రత్నాని వై వ
రరుచిర్నవ విక్రమస్య. (కల్ప)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క్షపణము. సం. వి. ఆ. న. ఉపవాసము. మను. ౪. ౨౨౨.

క్షపణుఁడు. సం. వి.అ.పుం. బౌద్ధసన్న్యాసి.(కల్ప) విశే. (అ. ఆ. అ) నిర్లజ్జుఁడు. (త్రి. ని)

క్షపణ్యువు. సం. వి. ఉ. పుం. తప్పిదము, దోషము.

క్షపము. సం. వి. అ. పుం. నీరు. (వాచ.)

క్షపాకరము. సం. వి. అ. పుం. కర్పూరము.

క్షపాకరుఁడు. సం. వి. అ. పుం-రాత్రిని చేయు వాఁడు-చంద్రుఁడు.

క్షపాటుఁడు. సం. విశే. (అ.ఆ.అ) రాత్రి సంచరించువాఁడు. వి. అ. పుం. రాక్షసుఁడు.

క్షపానాథుఁడు. సం. వి. అ. పుం. రేఁడు, చంద్రుఁడు.

క్షమ. సం. వి. ఆ. స్త్రీ. ౧. ఓర్పు. ౨. మన్నింపు. ౩. నేల, భూమి.

క్షమకుఁడు. సం. విశే. (అ. మికా. అ.) క్షమించువాఁడు.

క్షమణీయము. సం=క్షంతవ్యము.

క్షమమాణుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) క్షమించుచున్నవాఁడు.

క్షమాపణ. సం. వి. ఆ. స్త్రీ=క్షమాపణము.

క్షమాపణము. సం. వి. అ. న. క్షమింప వేఁడుకొనుట.

శ్లో. క్షమాప యైకపదయోః పదయోః పతతి ప్రియే,
శేముస్సరోజయనానయనారుణకాంతయః. ర
స. ౧౦౫. పా.

శ్లో. బ్రహ్మాంస్త్వం గచ్ఛ భద్రం తే నాభాగతన
యం నృపం, క్షమాపయ మహాభాగ తతశ్శాం
తిర్భవిష్యతి. సం. భాగ. ౯. ౪. ౬౪.

క్షమి. సం. విశే. (న్. ణీ. న్.) ౧. సహిష్ణువు, ఓర్పరి. ౨. మన్నించువాఁడు. ౩. శక్తుఁడు, చాలిన వాఁడు.

క్షమించే. సం. స. క్రి=క్షమియించే.

(మన్నించు)

గీ. అన్న నీమాట జవదాఁటి యాడితి మని,యలు
క సేయక ప్రతివాదములు క్షమించి, యనుమ
తి యొసంగు మిపుడె మదాంధు లగుసు, ధాం
ధుల జయించి వచ్చెద మనుచుఁ బలికె. ఉ.
రా. ౨. ౨౫.

క్షమిత. సం=క్షంత.

క్షమితము. సం. విశే. (అ. ఆ. అ.) క్షమింపఁబడినది.

క్షమితవ్యము. సం=క్షంతవ్యము.

క్షమియించే. సం. స. క్రి. ౧. సహించు, ఓర్చు.

క. క్షమియించువారిఁ గని చాలమి నెట్టును కై
ననుం దలంప ననూన,క్షమయ కడు మెఱయు
తోడ వృత్తమరూపము గోరువారు దాత్త
రు దానిన్. భార. ఉద్యో. ౨. ౪౦.

౨. మన్నించు.

క. ఎఱుకని యెఱుఁగక నిన్నున్,మఱసన నెఱి
రితిని దీని మఱవుము నన్నుం, గఱకంఠా
క్షమియింపుము,నెఱి నెవ్వరి కెఱుఁగ నగునె
నీచరితంబుల్. భార. ఆర. ౧. ౩౨౬.

౩. శమింపఁజేయు, అడఁచు.

క. అలయక నిమిత్తజం బగు,నలుకను క్షమియిం
చి శాంతుఁ డగుపురుషుం డిమ్ముల రక్షింపఁగ
నోపునె,పొలుపుగ ధర్మార్థకామములు సమము
లుగాన్. భార. ఆది. ౬. ౧౪౩.

క్షముఁడు. సం. విశే. (అ. ఆ. అ.) ౧. సహించువాఁడు, ఓర్పరి. ౨. శక్తుఁడు, సమర్థుఁడు, చాలినవాఁడు. (ఉదా: కార్యక్షముఁడు,నిర్మూలనక్షముఁడు) ౩. అర్హుఁడు, తగినవాఁడు. (ఉదా: స్పర్శక్షముఁడు, నిందాక్షముఁడు,స్తుతిక్షముఁడు, మొ.) ౪. హితుఁడు.

క్షమ్యమాణుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) క్షమింపఁబడుచున్నవాఁడు.

క్షయ. సం. వి. ఆ. పుం. ప్రభవాదిసంవత్సరములలో కడపటిది. (వాచ)

క్షయకాసము. సం. వి. అ. పుం. క్షయరోగపుదగ్గు.

క్షయణము. సం. విణ. (అ. ఆ. అ.) క్షీణింపఁజేయునది. (అ.ఈ.అ.) క్షయింపఁజేయ సాధనమైనది. వి. అ. న. వాసస్థానము, ఉనికిపట్టు.

క్షయత్. సం. శత్ర. క్షయించుచున్న.

క్షయము. సం.వి. అ. పుం.౧.అపచయము, తగ్గుదల. ౨. ప్రళయము. ౩.క్షయరోగము, అఱుఁదెవులు. ౪. ఇల్లు. ౫.హింస. ౬. గమనము. ౭: నివసించుట, ఉండుట. (కే. ని.)

క్షయి. సం. విణ. (న్. ణీ. న్.) ౧. నశించునది; తగ్గునది. ౨. క్షయరోగము గలది. వి. న్. పుం. చంద్రుఁడు.

క్షయించే. సం. అ. క్రి. క్షీణించు.

వ. అతనితపంబు భిన్నభాండగతంబైనక్షీరంబు
చందంబున క్షయించు. భాగ. ౪. ౪౩౨.

క్షయిష్ణువు. సం. విణ. (ఉ) ౧. నశించునది. ౨. తఱుఁగునది.

క్షయ్యము. సం. విణ. (అ. ఆ. అ.) క్షయింపఁజేయ శక్యమైనది, నశింపఁజేయ శక్యమైనది.

క్షరణము. సం. వి. అ. న. ౧. స్రవించుట, కాఱుట. ౨. స్వేదనము, చెమర్చుట. ౩. నశించుట.

క్షరత్. సం. శత్ర. ౧. స్రవించుచున్న. ౨. నశించుచున్న.

క్షరము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. స్రవించునది, కాఱునది. ౨.నశించునది. వి. అ. పుం. మేఘము, మబ్బు. న. నీరు.

క్షరి. సం. విణ. (న్. ణీ. న్.) క్షరణము గలది. (కల్ప) వి. న్. పుం. వానకారు, వర్షాకాలము.

క్షరించే. సం=క్షరియించే.

క్షరిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ)=క్షారకము.

క్షరితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. స్రవించినది, కాఱినది. ౨. నశించినది. వి. అ. న. ౧. కాఱుట. ౨. నశించుట.

క్షరియించే. సం. అ. క్రి. ౧. నశించు. ౨. స్రవించు, కాఱు. ౩. పుట్టు.

క. క్షరమండ్రు దానివలనను, క్షరియించినతత్త్వ
ములను...భార. శాం. ౬. ౬.

క్షవకము. సం. వి. అ. పుం. ౧. రాజిక, నల్లావశీ. ౨. అపామార్గము, ఉత్తరేనుశీ.

క్షవధువు. సం. వి. ఉ. పుం. ౧. తుమ్ము. ౨. దగ్గు.

క్షవము. సం. వి. అ. పుం. ౧ తుమ్ము. ౨. దగ్గు. ౩.నల్లావశీ.

క్షవిక. సం. వి. ఆ. స్త్రీ. ఒకజాతివాఁకుడుశీ.

క్షా

క్షాంతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. సహిష్ణువు, సహనస్వభావము కలది. ౨.మన్నింపఁబడినది; సైఁపఁబడినది.

క్షాంతి. సం. వి. ఇ. స్త్రీ. ౧. ఓర్పు,క్షమ. ౨.మన్నించుట. ౩. భూమి, నేల. (వై. ని.)

క్షాంతువు. సం. విణ. (ఉ) ఓర్పుగలవాఁడు, సైఁచువాఁడు. వి. ఉ. పుం. తండ్రి.

క్షాత్రము. సం. విణ. (అ. ఈ. అ.) క్షత్రియునకు సంబంధించినది. వి. అ. న. ౧. క్షత్రియసమూహము. ౨. క్షత్రియధర్మము.

క్షాత్రి. సం. వి. ఇ. పుం. క్షత్రియునకు ఇతరవర్ణస్త్రీయందుఁ బుట్టినవాఁడు.

క్షామము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కృశము, సన్నగిల్లినది, చిక్కినది. ౨. అల్పము,చిన్నది, అస

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ము. వి. అ. న. ౧. కఱవు. ౨. నాశము.

క్షామ్యత్. సం. శత్రు. క్షమించుచున్న.

క్షామ్యము. సం=క్షంతవ్యము.

క్షాయకము. సం. విణ. (అ. యికా. అ.) క్షయించునది.

క్షాయమాణము. సం. విణ. (అ. ఆ. అ) క్షయింపఁజేయుచున్నది.

క్షాయయత్. సం. శత్రు. క్షయింపఁజేయుచున్న.

క్షాయ్యమాణము. సం. విణ. (అ.ఆ.అ) క్షయింపఁజేయఁబడుచున్నది.

క్షారకము. సం. విణ. (అ. రికా. అ) ౧. స్రవించునది. ౨. నశించునది. వి. అ. పుం. ౧. పసరుమొగ్గ. ౨. (పక్షులు మత్స్యములు మున్నగువానిని వేసెడి) బుట్ట.

క్షారకుఁడు. సం వి. అ. పుం-క్షారకము (=బట్టలకు పెట్టుకారము) ఉపయోగించువాఁడు-చాఁకలవాఁడు. (వాచ.)

క్షారణము. సం. విణ. (అ. ఆ. అ) ౧. స్రవింపఁజేయునది. ౨. నశింపఁజేయునది. వి. అ. న. ౧. మద్యములుబట్టిఁబట్టితీయుట. ౨. స్రవింపఁజేయుట. ౩. నశింపఁజేయుట. ౪. గర్హణము, నింద. (వై. ని.)

క్షారము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. స్రవించునది, కాఱునది. (వాచ.) ౨. తిక్తలవణరసమిశ్రణముచేతఁ గలిగినరసము గలది. వి. అ. పుం. ౧. క్షరణము, కాఱుట. ౨. బూడిద. ౩. బెల్లము, గుడము. ౪. గాజు, ఒకవిధమగుమన్ను. ౫. సర్జికాక్షారము, సజ్జాకారము. ౬. యవక్షారము. ౭. తిక్తలవణరసమిశ్రణముచేతఁ గలిగినరసము. (కే. ని.) ౮. ఉప్పు. (మే. ని.) ౯. కారము, కటువు. (త్రిరాత్రముభయోరధశ్శయ్యా బ్రహ్మచర్యం క్షారలవణవర్జనం చ-ఆపస్తంబసూత్రము.) ౧౦. టంకణము, వెలిగారము. ౧౧. బిడలవణము. (వాచ)

క్షారయత్. సం. శత్రు. ౧. స్రవింపఁజేయుచున్న. ౨. నశింపఁజేయుచున్న.

క్షారాచ్ఛము. సం. వి. అ. న. సాముద్రలవణము, సముద్రపుటుప్పు.

క్షారిక. సం. వి. ఆ. స్త్రీ. ఆఁకలి.

క్షారితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ఉప్పునుండి యావిరిరూపమునఁ దీయఁబడినది. ౨. స్రవింపఁజేయఁబడినది. ౩. నశింపఁజేయఁబడినది. ౪. అపవాదగ్రస్తము, మోపఁబడిననింద కలది.

క్షారోదము, సం. వి. అ. పుం. ఉప్పుసముద్రము.

క్షార్యమాణము. సం. విణ. (అ. ఆ. అ) ౧. స్రవింపఁజేయఁబడుచున్నది. ౨. నశింపఁజేయఁబడుచున్నది.

క్షాళకుఁడు. సం. విణ. (అ. ఇకా. అ) కడుగువాఁడు; శుద్ధి చేయువాఁడు.

క్షాళన. సం. వి. ఆ. స్త్రీ. కడుగుట; శుద్ధిచేయుట.

క్షాళనము. సం. విణ. (అ. ఆ. అ.) కడుగునది. (అ. ఈ. అ.) శుద్ధి చేయుటకు సాధనమైనది. వి. అ. న. కడుగుట. పుం. యూపవిశేషము. (వై. ని.)

క్షాళనీయము. సం=క్షాళయితవ్యము.

క్షాళము. సం. విణ. (అ. ఆ. అ.) కడుగునది; శుద్ధి చేయునది.

క్షాళయత్. సం. శత్రు. కడుగుచున్న; శుద్ధిచేయుచున్న.

క్షాళయమానము. సం. విణ. (అ. ఆ. అ.) కడుగుచున్నది; శుద్ధిచేయుచున్నది.

క్షాళయిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ)=క్షాళకుఁడు.

క్షాళయితవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) కడుగఁదగినది; శుద్ధిచేయఁదగినది.

క్షాళితము. సం. విణ. (అ. ఆ. అ.) కడుగఁబడినది; శుద్ధిచేయఁబడినది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క్షాళ్యమానము. సం. విణ. (అ. ఆ. అ.) కడుగఁబడుచున్నది; శుద్ధిచేయఁబడుచున్నది.

క్షాళ్యము. సం=క్షాళయితవ్యము.

క్షి

క్షితము. సం. విణ. (అ. ఆ. అ) ౧. క్షయము నొందినది, నశించినది. ౨. హింసింపఁబడినది. వి. అ. న. ౧. నాశము. ౨. హింస.

క్షితి. సం. వి. ఇ. స్త్రీ. ౧. భూమి, నేల. ౨. ఉనికిపట్టు, ఇల్లు. ౩. నాశము. ౪. ప్రళయము. ౫. క్షయము, తగ్గుదల.

క్షితిధరము. సం. వి. అ. పుం. పర్వతము, నేలతాలుపు.

క్షితిపతి. సం. వి. ఇ. పుం. రాజు, నేలఱేఁడు.

క్షితివ్యుదాసము. సం. వి. అ. పుం. సారంగము, నేలమాలె.

క్షిద్రము. సం. వి. అ. పుం. ౧. తెవులు. ౨. పశ్వాదులకొమ్ము (వాచ)

క్షిద్రుఁడు. సం. వి. అ. పుం. సూర్యుఁడు. (వాచ)

క్షిప. సం. వి. ఆ. స్త్రీ. క్షేపణము, చిమ్ముట, విసరివైచుట.

క్షిపకుఁడు. సం. విణ. (అ. పకా. అ.) ౧. చిమ్మువాఁడు, విసరువాఁడు. ౨. నిరాకరించువాఁడు. వి. అ. పుం. విలుకాఁడు.

క్షిపణువు. సం. వి. ఉ. పుం. గాడ్పు.

క్షిపణ్యువు. సం. విణ. (ఉ) ౧. మంచిపరిళము గలది. ౨. వ్యాపించునది, నెఱయునది. వి. ఉ. పుం. ౧. శరీరము, మేను. ౨. వసంతర్తువు. ౩. మంచి పరిమళము.

క్షిపత్. సం=క్షిప్యత్.

క్షిప్తము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. త్రోయఁబడినది; విసరివైవఁబడినది. ౨. విడువఁబడినది. ౩. అలక్ష్యముసేయఁబడినది, తిరస్కరింపఁబడినది. ౪. ఉంపఁబడినది. ౫. కలఁగినది, వ్యాకులము. (మనస్సు)

క్షిప్తి. సం. వి. ఇ. స్త్రీ. ౧. త్రోయుట; విసరివైచుట. ౨. నిరాకరించుట. ౩. (గూఢార్థాదులు)బయలుపఱచుట.

క్షిప్నువు. సం. విణ. (ఉ) ౧. త్రోయువాఁడు; విసరివైచువాఁడు. ౨. తిరస్కరించువాఁడు, నిరాకరించువాఁడు.

క్షిప్యత్. సం. శత్రు. ౧. చిమ్ముచున్న, త్రోసివేయుచున్న. ౨. నిరసించుచున్న. ౩. (కాలమును) కడపుచున్న. ౪. కదల్చుచున్న.

క్షిప్యమాణము. సం. విణ. (అ.ఆ.అ.) ౧. చిమ్మఁబడుచున్నది, త్రోసివేయఁబడుచున్నది. ౨. నిరసింపఁబడుచున్నది. ౩. కడపఁబడుచున్నది. (కాలము) ౪. కదల్పఁబడుచున్నది.

క్షిప్రము. సం. విణ. (అ. ఆ. అ.) వేగవంతము, వడిగలది. వి. అ. న. ౧. ముహూర్తమునందు పదునైదవపాలు. ౨. బొటనవ్రేలికిని చూపుడువ్రేలికిని నడిమిభాగము. క్రి. విణ. అ. న. శీఘ్రము.

క్షిప్రశ్యేనము. సం. వి. అ. పుం. భారద్వాజపక్షి, ఏట్రింత.

క్షియ. సం. వి. ఆ. స్త్రీ. ౧. క్షయము, తగ్గుదల. ౨. ధర్మవ్యతిక్రమము.

క్షీ

క్షీణము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. తఱిఁగినది. ౨. కృశించినది, సన్నగిలినది. ౩. నశించినది. ౪. అల్పము, కొంచెమైనది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క్షీణవాసి. సం. వి. న్. పుం-పాడుపడినయిండ్లలో నివసించునది-పావురము.

క్షీణించు. సం. అ. క్రి. ౧. తఱుఁగు. ౨. కృశించు, సన్నగిల్లు. ౩. నశించు.

క్షీబుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) మద్యాదులచే మత్తు నొందినవాఁడు, మత్తిల్లినవాఁడు.

క్షీరకంఠుఁడు. సం. విణ. (అ. ఆ, ఈ. అ.) పాలు కంఠమునఁ గలవాఁడు. వి. అ. పుం. పాలు త్రావు పసిబిడ్డఁడు.

క్షీరగ్రాహి. సం. వి. న్. పుం. ఇంద్రనీలమణి భేదము.

క. సారం బగునీలము గో,క్షీరములం దిడఁగ నది
యుఁ గృష్ణము నైనన్, క్షీరగ్రాహి యనంబ
డు, నారలోన్నత్తమము దాల్ప నమరుల కమ
రున్. రత్న. ౬౭.

క్షీరద్రుమము. సం. వి. అ. పుం. ౧. పాలుగలచెట్టు. ౨. అశ్వత్థము, రావిచె.

క్షీరధాత్రి. సం. వి. ఈ. స్త్రీ. పాలిచ్చుదాది.

క్షీరనీరన్యాయము. సం = క్షీరోదకన్యాయము. (చూ. న్యాయము.)

క్షీరనీరము. సం. వి. అ. న. ౧. క్షీరనీరములసముదాయము. ౨-క్షీరనీరములవలె కలియునది-గాఢాలింగనము, బిగికౌఁగిలి.

క్షీరపాణ(న)ము. సం. వి. అ. న. పాలుత్రావుట. (కల్ప)

క్షీరపాణి(ని). సం. వి. ఈ. స్త్రీ. పాలుత్రాగెడిపాత్రము. (కల్ప)

క్షీరపాణుఁడు. సం. వి. అ. పుం. ఉశీనరదేశస్థుఁడు. (ఈదేశస్థులు తఱచు పాలు త్రాగుదురు.)

క్షీరము. సం. వి. అ. పుం. న. ౧. దుగ్ధము, పాలు. ౨. చెట్లు మొదలగువానినుండి కాఱు తెల్లని ద్రవము. ౩. నీరు. (శే. ని.)

క్షీరమోరట. సం. వి. ఆ. స్త్రీ. చేకొణవచె.

క్షీరవికృతి. సం. వి. ఇ. స్త్రీ. ౧. కూర్చిక, పాలవిఱుగుడు. ౨. జున్ను.

క్షీరవిదారి. సం. వి. ఈ. స్త్రీ. నల్లనేలగుమ్ముడుచె. (కల్ప)

క్షీరవృక్షము. సం. వి. అ. పుం. ౧. పాలుగలచెట్టు. ౨. న్యగ్రోధము, మఱ్ఱిచె. ౩. ఉదుంబరము, అత్తిచె. ౪. అశ్వత్థము, రావిచె. ౫. మధూకము, ఇప్పచె.

క్షీరశరము. సం. వి. అ. పుం. ఆమిక్ష, పాలవిఱుగుడు, కూకు.

క్షీరశుక్ల. సం. వి. ఆ. స్త్రీ=క్షీరవిదారి. (కల్ప)

క్షీరాబ్ధి. సం. వి. ఇ. పుం. పాలసముద్రము.

క్షీరావి. సం. వి. ఈ. స్త్రీ. దుగ్ధిక, చిఱుపాలచె.

క్షీరాశము. సం. విణ. (అ. ఆ. అ.) పాలు త్రాగునది. వి. అ. పుం-పాలును నీరును కలిసి యుండునప్పుడు పాలు విభజించి త్రాగునది-హంస.

క్షీరాహ్వము. సం. వి. అ. పుం. సరళవృక్షము.

క్షీరి. సం. విణ. (న్. ణీ. న్.) పాలు గలది.

క్షీరిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. పాలచెట్టు. ౨. పాలతో వండినవంటకము, పరమాన్నము.

క్షీరిణి. సం. వి. ఈ. స్త్రీ. ౧. పీతదుగ్ధచె. ౨. వరాహక్రాంతచె. ౩. దుగ్ధికచె. (కల్ప)

క్షీరేయి. సం. వి. ఈ. స్త్రీ. పాలు బియ్యమును చక్కెరయును కలిపిచేసినవంటకము, పరమాన్నము.

క్షీరోదకన్యాయము. సం. వి. అ. పుం. న్యాయములలోనొకటి. (చూ. న్యాయము.)

క్షీరోదము. సం. వి. అ. పుం. పాలసముద్రము.

క్షు

క్షుందత్. సం. శత్రు. పాడిచేయుచున్న.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క్షుందానము. సం. విణ. (అ.ఆ. అ.) పొడిచేయుచున్నది.

క్షుణ్ణము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. పొడిసేయఁబడినది; నలఁగఁగొట్టఁబడినది. ౨. నలఁగినది.(మార్గము, మొ.) ౩. అభ్యస్తము, అలవాటుపడినది.

క్షుణ్ణుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) వ్యుత్పన్నుఁడు, (శాస్త్రాదులందు) నిరూఢప్రజ్ఞుఁడు.

క్షుతము. సం. వి. అ. న. తుమ్ము.

క్షుతాభిజననము. సం. వి. అ.పుం.–గాటు చే తుమ్ములు కలిగించునది–నల్లావ ‡.

క్షుతి. సం. వి. ఇ. స్త్రీ. తుమ్ము.

క్షుత్తు. సం. వి. ద్. స్త్రీ. పొడిసేయుట. ధ్. స్త్రీ. బుభుక్ష, ఆఁకలి. త్. స్త్రీ. తుమ్ము.

క్షుద్యమానము. సం. విణ. (అ. ఆ. అ.) పొడిచేయఁబడుచున్నది.

క్షుద్ర. సం. వి. ఆ. స్త్రీ. ౧. ఈఁగ. ౨. తేనెటీఁగ. ౩. అంగహీన యగుఆఁడుది. ౪. వేశ్య. ౫. జగడమాడుస్త్రీ, గయ్యాళి. ౬. చాంగేరి, పులిచింత ‡. ౭. వాఁకుడు ‡. ౮. అడవిగోదుమ ‡.

క్షుద్రకము. సం. వి. అ. పుం. బాణవిశేషము, కుప్పెకోల.

శ్లో. అథైనం పంచవింశత్యా క్షుద్రకాణాం సమాచినోత్. సం. భార. భీష్మ. (శ. ర.)

శ్లో. సాత్యకిః పంచవింశత్యా క్షుద్రకాణాం సమార్పయత్. సం. భార. ద్రో. (శ. ర.)

క్షుద్రకులిశము. సం. వి. అ. పుం. వైక్రాంతమణి

క్షుద్రఘంటిక. సం. వి.ఆ. స్త్రీ. చిఱుగంట; గజ్జె.

క్షుద్రచందనము. సం. వి. అ. న. రక్తచందనము, ఎఱ్ఱచందనము ‡.

క్షుద్రదంశిక. సం వి. ఆ. స్త్రీ. చిన్నయడవియీఁగ'

క్షుద్రమూలకము. సం. వి.అ.న.పిన్నముల్లంగి ‡.

క్షుద్రశంఖము. సం. వి. అ. పుం. నత్తగుల్ల.

క్షుద్రిక. సం. వి. ఆ. స్త్రీ. చిన్నజోరీఁగ.

క్షుద్రుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నీచుఁడు, అధముఁడు. ౨. క్రూరుఁడు, హింసించువాఁడు. ౩. దరిద్రుఁడు, బీదవాఁడు. ౪. కృపణుఁడు, లోభి.

క్షుధ. సం. వి. ఆ. స్త్రీ. ఆఁకలి.

క్షుధాభిజననము. సం. వి. అ. పుం–ఆఁకలి పుట్టించునది–నల్లావ ‡.

క్షుధితము. సం. విణ. (అ. ఆ. అ.) ఆఁకలిగొన్నది.

క్షుధునము. సం. వి. అ. పుం. ఒకానొకమ్లేచ్ఛజాతి.

క్షుధ్యత్. సం. శత్రు. ఆఁకొనుచున్న, ఆఁకలిగొనుచున్న.

క్షుపము. సం. వి. అ. పుం. కుఱుచకొమ్మలును ఊడలును గలచెట్టు.

క్షుబ్ధము. సం. విణ=క్షుభితము. వి. అ. పుం. ౧. కవ్వము. ౨. ఒకానొకరతిబంధము. (కల్ప)

క్షుభము. సం. విణ. (అ. ఆ. అ.) కలఁతపెట్టునది, క్షోభపెట్టునది.

క్షుభితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కలఁగినది, వ్యాకులము. ౨. భయపడినది.

క్షుభ్నత్. సం. శత్రు. క్షోభ మొందుచున్న.

క్షుభ్యత్. సం=క్షుభ్నత్.

క్షుభ్యమాణుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) క్షోభపెట్టఁబడుచున్నవాఁడు.

క్షుమ. సం. వి. ఆ. స్త్రీ. ౧. నీలిచెట్టు. ౨. అతసి, అగిసె ‡. ౩. శణము, జనము ‡.

క్షురకము. సం. వి. అ. పుం. ౧. గొలిమిడి ‡. ౨. పల్లేరు ‡. ౩. బొట్టుగు ‡.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క్షురకర్మము. సం. వి. న్. న. క్షౌరము, గొఱుగుట.

క్షురధానము. సం. వి. అ. న. మంగలపొది.

క్షురప్రము. సం. వి. అ. పుం. ౧. గుఱ్ఱపులాడము వలె అర్ధచంద్రాకార మగుఅలుఁగు గలబాణము, అర్ధచంద్రబాణము. ౨. కొడవలి, లవిత్రము.

క్షురభాండము. సం=క్షురధానము.

క్షురమర్ది. సం. వి. న్. పుం. నాపితుఁడు, మంగలి.

క్షురము. సం. వి. అ. పుం. ౧. మంగలకత్తి. ౨. గొరిజ, డెక్క. ౩. బాణము. ౪. గొలిమిడికి. ౫. పల్లేరుకి.

క్షురముండి. సం=క్షురమర్ది.

క్షురి. సం. వి. న్. పుం. మంగలి. ఈ. స్త్రీ. ౧. కత్తి, సురియ; చూరకత్తి. ౨. మంగలకత్తి.

క్షురిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. కత్తి; చూరకత్తి. ౨. మంగలకత్తి.

క్షురిణి. సం. వి. ఈ. స్త్రీ. మంగలది.

క్షుల్లకము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. అల్పము, స్వల్పము. ౨. నీచము. ౩. పామరము, మూఢము. ౪. చిన్నది, కనిష్ఠము. ౫. శేద. వి. అ. పుం. నత్తగుల్ల.

క్షే

క్షేత. సం. విశే. (ఋ. త్రీ. ఋ.)=క్షాయకము.

క్షేత్రకరుఁడు. సం. విశే. (అ. ఈ. అ.) క్షేత్రాజీవుఁడు, పొలమువలనజీవించువాఁడు.

క్షేత్రకృత్తు. సం. విశే. (త్)=క్షేత్రకరుఁడు.

క్షేత్రజుఁడు. సం. వి. అ. పుం. ద్వాదశపుత్రులలో నొకఁడు, భర్తయనుజ్ఞచేత భార్యకు మఱియొకనివలనఁ బుట్టినవాఁడు.

క్షేత్రజ్ఞుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) నేర్పరి. వి. అ. పుం. ౧. జీవుఁడు. ౨. పరమాత్మ. ౩. సేద్యకాఁడు. ౪. వటుకభైరవమూర్తి, ఒకదేవతామూర్తి.

క్షేత్రపాలుఁడు. సం. విశే. (అ. ఆ. అ.)-క్షేత్రమును పాలించువాఁడు-౧. పొలముకాపరి. ౨. పుణ్యక్షేత్రమును కాచువాఁడు. (భైరవుఁడు, మాధవుఁడు, మొ.)

క్షేత్రఫలము. సం. వి. అ. న. (గణిత) క్షేత్రము యొక్క-చదరపుకొలత.

క్షేత్రము. సం. వి. అ. న. ౧. వరిమడి. ౨. నేల. ౩. స్థానము, ఉనికిపట్టు. ౪. పుణ్యస్థలము, యాత్రాస్థానము. ౫. పెండ్లాము. ౬. యోని, భగము. ౭. శరీరము. ౮. ఆకాశము. ౯. గృహము. ౧౦. (గణిత) త్రికోణము చతుష్కోణము మున్నగురేఖారూపము. ౧౧. (జ్యోతి) రాశి. ౧౨. బృందము, సమూహము. ౧౩. నక్షత్రము. (కే. ని.) ౧౪. పట్టణము. (వై. ని)

క్షేత్రాజీవి. సం. విశే. (న్. నీ. న్.)=క్షేత్రాజీవుఁడు.

క్షేత్రాజీవుఁడు. సం. వి. అ. పుం. పొలమువలన బ్రతుకువాఁడు, సేద్యకాఁడు.

క్షేత్రి. సం. విశే. (న్. ణీ. న్.) క్షేత్రముకలవాఁడు. వి. న్. పుం. ౧. సేద్యకాఁడు. ౨. పెనిమిటి. ౩. జీవుఁడు. ౪. పరమాత్మ.

క్షేత్రికుఁడు. సం. విశే. (అ. ఆ. అ) వి. అ. పుం=క్షేత్రి.

క్షేత్రియము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. క్షేత్రమునకు సంబంధించినది. ౨. మడియందుఁ బుట్టితీసి వేయఁదగినది. (కలుపు.) ౩-దేహాంతరమున కుదుర్పఁదగినది-కుదుర్ప రానిది. (రోగము, మొ.)

క్షేత్రియుఁడు. సం. వి. అ. పుం. పరదారరతుఁడు, పరస్త్రీసక్తుఁడు.

క్షేపకము. సం. విశే. (అ. పికా. అ.) ౧. త్రోయునది, వైచునది; విసరునది, ఉవ్వునది. ౨. కదల్చునది. ౩. దూఱునది. ౪. నిరసించునది. ౫. ప్రక్షిప్తము, నడుమఁ జొప్పింపఁబడినది. (వాక్యము,

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గ్రంథభాగము, మొ.) ౬. (గణిత) సంకలనీయ సంఖ్యావిశేషము.

శ్లో. భాజ్యో హారః క్షేపకశ్చాపవర్త్యాః కేనా
ప్యాదౌ సంభవే కుట్టకార్థమ్. (లీలావతి.)

క్షేపణము. సం. విణ (అ. ఆ. అ.) ౧. చిమ్మునది, త్రోయునది. ౨. కదల్చునది. ౩. నిరసించునది. (అ. ఈ. అ.) క్షేపణసాధనమైనది. వి. అ. న. ౧. త్రోయుట, వైచుట; విసరుట, ఉవ్వుట. ౨. (కాలము) కడపుట, జరుపుట. ౩. నిరసించుట. ౪. దూఱుట.

క్షేపణి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. ౧. తెడ్డు. ౨. చేఁపవల. ౩. ఒడిసెల.

క్షేపణీయము. సం. విణ. (అ. ఆ. అ) ౧. చిమ్మఁదగినది, త్రోయఁదగినది ౨. కదల్పఁదగినది. ౩. జరుపఁదగినది. (కాలము.) ౪. నిరసింపఁదగినది. వి. అ. న. భిండిపాలము, విడిచివాటుగుదియ.

క్షేపము, సం. వి. అ. పుం. ౧. చిమ్ముట, త్రోయుట; ఏయుట. ౨. (కనుబొమ, మొ. వానిని) కదల్చుట, అల్లాఱ్చుట. ౩. ప్రేరించుట. ౪. గర్వము, కావరము. ౫. మీఱుట, ఉల్లంఘించుట. ౬. విలంబము. ౭. దూఱు. ౮. నిరసనము, అనాదరము. ౯. లేపనము, పూఁత. ౧౦. పూలగుత్తి. (త్రి. ని.)

క్షేపిమము. సం. వి. న్. పుం. మిక్కిలివడి. (సూ. క్షేపిమ.)

క్షేపిష్ఠము. సం. విణ. (అ. ఆ. అ) క్షిప్రతమము, మిగుల వడి గలది.

క్షేపీయము. సం. విణ. (స్. యసీ. స్.) క్షిప్రతరము, ఒకదానికంటె ఎక్కువవడి గలది.

క్షేప్తృ. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) ౧. త్రోయునది, వైచునది; విసరునది, ఉవ్వునది. ౨. కదల్చునది. ౩. దూఱునది. ౪. నిరసించునది.

క్షేప్తవ్యము. సం. విణ=క్షేపణీయము.

క్షేప్యము. సం. విణ=క్షేపణీయము.

క్షేమ. సం. వి. ఆ. స్త్రీ. దుర్గ, పార్వతి.

క్షేమంకరుఁడు. విణ. (అ. ఆ. అ.)= క్షేమకరుఁడు.

క్షేమకరుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) క్షేమము చేయువాఁడు.

క్షేమకారి. సం. విణ (న్. ణీ. న్.) క్షేమము కలిగించువాఁడు. వి. న్. పుం. గరుత్మంతుఁడు. (బ్రౌ)

ఆ. క్షేమకారి దీర్చెఁ జెలరేఁగి యనుకూల, మారుతంబు వీచె...అని. ౪. ౩౬. (ఈయర్థము సంస్కృతనిఘంటువులలో లేదు.)

క్షేమకారుఁడు. సం. విణ. (అ. ఈ. అ)=క్షేమకరుఁడు.

క్షేమకృత్తు. సం. విణ. (త్) క్షేమము చేయువాఁడు.

క్షేమతండులములు. సం. వి. అ. పుం. బ. ప్రయాణకాలమందు వట్టిచేతులతోఁ బోక యింటినుండి కొలఁదిగాఁ గట్టికొనిపోయెడిబియ్యము.

సీ...శాలిక్షేమతండులములు. ఆము. ౨. ౯౭.

క్షేమము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. క్షేమమును కూర్చునది. ౨. క్షేమము గలది. వి. అ. పుం. న. ౧. కుశలము. ౨. కలిగినది రక్షించుకొనుట. (లేనిది సంపాదించుట యోగము అనఁబడును.) ౩. మోక్షము. ౪. చోరమను గంధద్రవ్యము.

క్షేమ్యము. సం. విణ. (అ. ఆ. అ.) కుశలయోగ్యము, సేమమునకు తగినది.

క్షై

క్షైణ్యము. సం. వి. అ. న. క్షీణత్వము, క్షీణమగుట.

క్షైత్రజ్ఞము. సం. విణ. (అ. ఈ. అ.) క్షేత్రజ్ఞసంబంధమైనది వి. అ. న. ఆత్మస్వరూపజ్ఞానము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క్షైత్రము. సం. విణ. (అ. ఈ. అ.) క్షేత్రసంబంధమైనది. వి. అ. న. ౧. క్షేత్రము. ౨. క్షేత్రముల సమూహము.

క్షైప్రము. సం. వి. అ. న. క్షిప్రత్వము, శీఘ్రత, త్వర.

క్షైరేయము. సం. విణ. (అ. ఈ. అ.) క్షీరముతో సంస్కరింపఁబడినది, పాలతో వండఁబడినది.

క్షో

క్షోడము. సం. వి. అ. పుం. ౧. ఆలానము, ఏనుఁగును కట్టుకంబము. (కల్ప). ౨. ధామార్గవము, ఆవడకీ. (వై. ని.)

క్షోణి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. ౧. భూమి, నేల. ౨. (గణిత) ఒకటి అనుసంఖ్య. 3. మౌంజి, ముంజతృణముతో నల్లిన బ్రహ్మచారి మొలత్రాడు.

క్షోత్తృ. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) పిండిచేయువాఁడు; పొడిచేయువాఁడు. వి. ఋ. పుం. రోఁకలి, మొ.

క్షోత్తవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) పొడిచేయఁదగినది; పిండిచేయఁదగినది.

క్షోదకము. సం. విణ. (అ. దికా. అ.) పొడిచేయునది; పిండిచేయునది.

క్షోదక్షమము. సం. విణ. (అ ఆ. అ.) ౧. పొడిసేయుటకుఁ దగినది; పిండిచేయఁదగినది. ౨. సూక్ష్మపరీక్షణమునకు తగినది.

క్షోదనీయము. సం=క్షోత్తవ్యము.

క్షోదము. సం. వి. అ. పుం. ౧. పొడిసేయుట; పిండిచేయుట. ౨. పొడి; పిండి.

క్షోదితము. సం. విణ. (అ. ఆ. అ.) పొడిసేయఁబడినది; పిండిచేయఁబడినది. వి. అ. న. పొడి; పిండి.

క్షోదిమము. సం. వి. న్. పుం. క్షుద్రత, సూక్ష్మత్వము. (రూ. క్షోదిమ.)

క్షోదిష్ఠము. సం. విణ. (అ. ఆ. అ.) క్షుద్రతమము, మిక్కిలిక్షుద్రము.

క్షోదీయము. సం. విణ. (స్. యసీ. స్.) క్షుద్రతరము.

క్షోద్యము. సం=క్షోత్తవ్యము.

క్షోధకుఁడు. సం. విణ. (అ. ధికా. అ.) ఆఁకొన్నవాఁడు.

క్షోద్ధృ. సం. విణ. (ఋ. ద్ధ్రీ. ఋ.)=క్షోధకుఁడు.

క్షోభకుఁడు. సం. విణ. (అ. భికా. అ.) ౧. క్షోభపెట్టువాఁడు. ౨. క్షోభపడువాఁడు.

క్షోభణము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. క్షోభపెట్టునది. ౨. క్షోభపడునది. (అ. ఈ. అ.) క్షోభమునకు సాధనమైనది. వి. అ. న. కలఁచుట, వ్యాకులపెట్టుట. పుం. మన్మథునిపంచబాణములలో నొకటి.

క్షోభణీయము. సం=క్షోభయితవ్యము.

క్షోభమాణుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) క్షోభించుచున్నవాఁడు.

క్షోభము. సం. వి. అ. పుం. ౧. చలనము, కదలుట; కదలిక. ౨. వ్యాకులత, కలఁత. 3. కదల్చుట, రేఁపుట.

శ్లో. జ్వలతి చలితేంధనోగ్నిర్విప్రకృతః పన్నగః
ఫణాం కురుతే, ప్రాయస్స్వం మహిమానం
క్షోభాత్ప్రతిపద్యతే జంతుః. శాకుం. ౬.౩౧.

క్షోభయత్. సం. శత్రు. క్షోభపెట్టుచున్న.

క్షోభయమాణము. సం. విణ. (అ. ఆ. అ.) క్షోభపెట్టుచున్నది.

క్షోభయిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) క్షోభపెట్టువాఁడు.

క్షోభయితవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) క్షోభపెట్టఁదగినది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క్షోభించు. సం. అ. క్రి. కలఁతపడు (శ.ర.)

క్షోభిత. సం. విణ (బు. త్రీ. బు.) క్షోభపడు వాఁడు.

క్షోభితము. సం. విణ. (అ. ఆ. అ.) కలఁతపెట్టఁబడినది.

క్షోభ్యము. సం=క్షోభయితవ్యము.

క్షౌ

క్షౌద్రజము. సం. వి. అ. న-తేనెవలనఁబుట్టినది-మైనము.

క్షౌద్రము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. క్షుద్రునకు సంబంధించినది. ౨. తేనెటీఁగలకు సంబంధించినది. వి. అ. పుం. చంపకము, సంపెంగకే. న. ౧. అల్పత్వము. ౨. నీచత్వము. ౩. తేనె. ౪. నీరు. ౫. ధూళి, పాంసువు.

క్షౌద్రమేహము. సం. వి. అ. పుం. మధుమేహ మనురోగము.

క్షౌద్రేయము. సం. వి. అ. న. సిక్థకము, మైనము. (రా. ని.)

క్షౌమము. సం. విణ. (అ. ఈ. అ.) అగిసెసంబంధమైనది(బట్ట.) వి. అ. పుం. న. ౧. పట్టువస్త్రము. ౨. మేడ మున్నగువానిమీఁదిగది. న. నారచీర.

క్షౌరము. సం. వి. అ. న. ముండనము, వపనము.

క్షౌరి. సం. వి. ఈ. స్త్రీ. మంగలకత్తి.

క్షౌరికుఁడు. సం. వి. అ. పుం. మంగలి.

క్ష్ణు

క్ష్ణుతము. సం. విణ. (అ. ఆ. అ) వాఁడిచేయఁబడినది, సానఁబట్టఁబడినది.

క్ష్మా

క్ష్మా. సం. వి. ఆ. స్త్రీ. ౧. నేల. ౨. (గణిత.) ఒకటి యనుసంఖ్య.

క్ష్మాజము. సం. వి. అ. పుం. చెట్టు.

క్ష్మాజుఁడు. సం. వి అ. పుం-భూపుత్త్రుఁడు-౧.నరకాసురుఁడు. ౨. అంగారకుఁడు.

క్ష్మాతము. సం. విణ. (అ. ఆ. అ.) కంపించినది, వణఁకినది.

క్ష్మాపితము. సం. విణ. (అ. ఆ. అ.) కంపింపఁజేయఁబడినది, వణఁకింపఁబడినది.

క్ష్మాభృత్తు. సం. వి. త్. పుం. ౧. కొండ. ౨. రాజు.

క్ష్మాయిత. సం. విణ. (బు. త్రీ. బు.) కంపించువాఁడు, వణఁకువాఁడు.

క్ష్వి

క్ష్వింకము. సం. వి. అ. పుం. ఎఱ్ఱని మొగము గల కోఁతి. (వై. ని)

క్ష్విణ్ణము. సం విణ. (అ. ఆ. అ.) ౧. జిడ్డుగలది. ౨. ముక్తము,విడువఁబడినది.

క్ష్వే

క్ష్వేడ. సం. వి. ఆ. స్త్రీ. ౧. సింహనాదము,యుద్ధమందు వీరుని పెడబొబ్బ. ౨.వెదురుసలాక, వెదురుగసిక.

క్ష్వేడనము. సం. వి. అ. న. సింహనాదము,యుద్ధవీరుని పెడబొబ్బ.

క్ష్వేడము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కుటిలము, వంకరైనది. ౨. దురాసదము,పొందరానిది. వి.అ. న. ౧. ఆపడపువ్వు, చేఁదుబీఱపూవు. ౨. ఎఱ్ఱజిల్లేడుకాయ. పుం. ౧. ధ్వని, మ్రోఁత. ౨. విషము. ౩. ఒకానొకకర్ణరోగము. (వే. ని.)

క్ష్వేడితము. సం=క్ష్వేడనము.

క్ష్వేళ. సం. వి. ఆ. స్త్రీ. ౧. క్రీడ. (కల్ప) ౨. సింహనాదము, యుద్ధవీరుని పెడబొబ్బ.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క్ష్వేళనము. సం. వి. అ. పుం. విషము.

క్ష్వేళి. సం. వి. ఈ. స్త్రీ=క్ష్వేళ.

క్ష్వేళిక. సం=క్ష్వేళ.

క్ష్వేళితము. సం. వి. అ. న=క్ష్వేళ.

ఖ

ఖ. సం. ఒకానొకయక్షరము. వి. అ. పుం. సూర్యుఁడు. న. ౧. ఆకాశము. ౨. స్వర్గము. ౩. ఇంద్రియము. ౪. క్షేత్రము, పొలము. ౫. నక్షత్రము ౬. (క్షేత్రగ) బిందువు, బొట్టు. ౭. సుఖము. ౮. జ్ఞానము. ౯. బ్రహ్మము. ౧౦. (గణిత) శూన్యము, సున్న. (మే. ని.) ౧౧. పట్టనము. ౧౨. ఛిద్రము, కన్నము. ౧౩. గృహము, ఇల్లు. (కే. ని.) ౧౪. లగ్నమునకు పదియవ రాశి. (కల్ప) ౧౫. అభ్రకము. (రా. ని.)

('ఆకాశము' అనునర్థమునఁ దక్క మిగిలినయర్థములందుఁ దెలుఁగున వ్యస్తప్రయోగము గనఁబడదు.)

ఉ. ఖంబు గదే కవున్ శ్రుతిసుఖంబు గదే నుడి షట్పదీమయూ, ఖంబు గదే కచంబు విశిఖంబు గదే నిడువాలుఁజూపు శం, ఖంబు గదే గళంబు...రుక్మి. ౫. ౬౦.

ఖంకరము. సం. వి. అ. పుం. ముంగురులు. (కల్ప)

ఖంగు=కంగు². వి.౧. గంట మ్రోఁగుట తుపాకి ప్రేలుట మున్నగువానియం దగుధ్వనికి అనుకరణము. (దీనిఆమ్రేడితరూపము. 'ఖంగుఖంగు')

గీ. ఘంట ఖం గని మ్రోయ...హంస. ౨. ౪౮.

వ... పెట్లుఁగ్రోవులవరుసలఖంగుపెళీల్ ఢిమిరింగుకకీల్ ఢమీల్ ఢాంగుఖణీల్... ఢాంఢంకరణ శబ్దంబు లబ్దంబులగర్జితంబులఁ దర్జించి ...ప్రబంధ. ౭౮౮.

ఉ. కచ్ఛపరాజువెన్నెముక ఖంగునఁ దాఁకని గట్టు లేదు...రామా. ౭. ౧౩౨.

గీ. కంచు గీసిన తెఱఁగున ఖంగు రనఁగఁ, జేడియలు గూడి ధవళముల్ పాడుచుండ. చమ. ౩. ౯౦.

సీ. ఒండొంటిఁ గొట్టుచో ఖండాలు ఖంగుఖంగునఁ దాఁకి పెనుమిణుఁగురులు గ్రక్క. కళా. ౮. ౬౬.

సీ. ఎప్పుడు చూచిన నెడపక ఖంగుఖం గనుచు కుక్కుటులుల మహాస్వనంబు. పరమ. ౫. ౪౦.

ఉ. రా. ౪. ౫౦. వరాహ. ౯. ౧౪౭.

ఖంగుఖంగు. వి. ఆయుధము మున్నగుకఠినపదార్థము లొకదానితో నొకటి తాఁకినపుడు కలుగు ధ్వనికి అనుకరణము.

ఉత్సా...వాద్యఘోషభీషణంబుగా, నిబ్బరంపు టార్భటిన్ జనించెనంత నెల్లచో, డబ్బుడుబ్బుఖంగుఖంగుతంగుతింగు మన్ధ్వనుల్. కళా. ౮. ౧౦౯.

ఖంగురింగు. వి. చిన్నపిరంగులధ్వనికి అనుకరణము.

వ... పిరంగులధింధిమ్ములు జబురుజంగులఖంగురింగులు గుంటిక్రోవులడబ్బుడుబ్బులు... ప్రబంధ. ౭౮౮.

ఖంజ. సం. వి. ఆ. స్త్రీ. ఛందోవిశేషము.

ఖంజఖేటము. సం. వి. అ. పుం. ఖంజరీటము, కాటుకపిట్ట.

ఖంజఖేలము. సం=ఖంజఖేటము. (త్రి. ని.)

ఖంజన. సం. వి. ఆ. స్త్రీ. సర్షపి, ఖంజనాకారస్త్రీ పక్షివిశేషము. (వాచ, కల్ప.)

ఖంజనము. సం. వి. అ. పుం. కాటుకపిట్ట.

ఖంజనిక. సం=ఖంజన.

ఖంజపాదము. సం. వి. అ. పుం. బాలక్రీడావిశేషము, గంజనగాలు.

ఖంజము. సం. విశే. (అ. ఆ. అ.) ఒకకాలు కుంటిదైనది, ఏకపాదవికలమైనది.

ఖంజరి. సం. వి. ఈ. స్త్రీ. వాద్యవిశేషము. (ఈపదమీ క్రిందియుదాహరణమునమాత్రమే కాన్పించుచున్నది.)

సీ. కాహళదుందుభిఖంజరీమర్దళ భేరీరవంబులు
బోరుకలఁగ. భాను. ౪. ౬౪.

ఖంజరీట(క)ము. సం. వి. అ. పుం. కాటుకపిట్ట.

ఖండ. సం. వి. అ. పుం. గర్భాధానాదివిధిప్రతిపాదకగ్రంథము. (ఇది దర్భాదులలో చేర్పఁదగును.)

ఉ... శ్రోతులఁ దప్పపట్టుదున్, ఖండల ముష్టి వి
ప్పఁగని నవ్వుదు వెండి ప్రయోక్తలన్...
ఆము. ౬. ౬౭.

ఖండకథ. సం. వి. ఆ. స్త్రీ. చిన్నకథ.

ఖండకర్ణము. సం. వి. అ. పుం. రక్తాళువు, ఎఱ్ఱదుంప, తియ్యగెనుసుకీ.

ఖండకావ్యము. సం. వి. అ. న. చిన్నకావ్యము, మహాకావ్యలక్షణము లన్నియు లేనికావ్యము.

శ్లో. ఖణ్డకావ్యం భవేత్కావ్యస్యైకదేశానుసారి
చ. యథా మేఘదూతాది. సా. ద. ౬. ౩౨౯.

ఖండకాళువు. సం. వి. ఉ. న. రక్తాళువు, ఎఱ్ఱదుంపకీ.

ఖండకుఁడు. సం. విణ. (అ. డికా. అ) ఖండించువాఁడు. వి. అ. పుం. గోళ్లు లేనివాఁడు.

ఖండజము. సం. వి. అ. పుం. ఒకదినుసుచక్కెర.

ఖండధార. సం. వి. ఆ. స్త్రీ - ఒకదళమునందే వాఁడికలది - కత్తెర.

ఖండనము. సం. విణ. (అ. ఆ. అ) - ఖండించునది - ౧. త్రుంచునది. ౨. విఱుచునది. ౩. (వాదాదులను) నిరాకరించునది. ౪. నాశము సేయునది. (అ. ఈ. అ.) ఖండనసాధనమైనది. వి. అ. న. ౧. భేదించుట. ౨. విఱుచుట. ౩. కఱచుట, కొఱుకుట. (ఉదా: అధరోష్ఠఖండనము.) ౪. యుక్తులచే (వాదము మొదలగువానిని) నిరాకరించుట. ౫. భంగము, విచ్ఛిత్తి. ౬. ఒకానొకగ్రంథము, వితండాగ్రంథము. (ఇందు సర్వమతములును ఖండింపఁబడును.)

ఖండనీయము. సం = ఖండితవ్యము.

ఖండపరశువు. సం = ఖండపర్శువు.

ఖండపర్శువు. సం. వి. ఉ. పుం. ౧. దంతములు విఱిగినఏనుఁగు. ౨. రాహువు. ౩. సున్నముపూయువాఁడు. ౪. ఖండామలక ము సెసునుండు. ౫. పరశురాముఁడు. ౬. శివుఁడు. (మే. ని.) ౭. గండగొడ్డలి.

ఖండప్రళయము. సం. వి. అ. పుం. చిన్నప్రళయము, స్వర్గమునకుఁ గాక భూమ్యాదిలోకములకు మాత్రము కలుగుప్రళయము.

ఖండమానము. సం. విణ. (అ. ఆ. అ) ఖండించుచున్నది.

ఖండము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ఖండించునది. ౨. ఖండింపఁబడినది. ౩. కొఱవడినది, తక్కువపడినది, అసంపూర్ణము. (విల్యమ్సు) వి. అ. పుం. న. ౧. అర్ధము, సగము. ౨. భాగము, ఏకదేశము; తునుక, ముక్క. పుం. ౧. పులకండము, కండచక్కెర. ౨. రత్నదోషము. న. ౧. ఒకజాతిఉప్పు. ౨. ఒకజాతి చెఱకు కీ. (విల్యమ్సు)

ఖండమోదకము. సం. వి. అ. పుం. ఒకజాతిచక్కెర.

ఖండయత్. సం. శతృ. ఖండించుచున్న.

ఖండయమానము. సం = ఖండమానము.

ఖండయిత. సం = ఖండిత. విణ.

ఖండయితవ్యము. సం = ఖండితవ్యము.

ఖండలవణము. సం. వి. అ. న. ఒకజాతిఉప్పు.

ఖండవికారము. సం. వి. అ. పుం. చక్కెర.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఖండశర్కర. సం. వి. ఆ. స్త్రీ. కండచక్కెర, పులకండము.

ఖండసరులు. మి. వి. బ. వస్త్రవిశేషము.

సీ. జాళీలు చెఱఁగులు సామంతవిధులును గావులు దిసిలీలు ఖండసరులు. ధనా.౩. ౩౮.

ఖండా. వి.(చి.ని, శ.ర–సం. కరండః.) పెద్దకత్తి.

క...కడు నుద్దండశరచండమతియై, ఖండా యొఱ డుస్సివైచి కర మెత్తుటయున్. శుక. ౧. ౧౨౦.

ఉ. లేఁజిగురాకునిద్దపుగలీబున నుంచినతమ్మిరేకు ఖండా జళిపించి మారుఁడు ... దశా. ౭. ౨౧౧.

సీ. ఒండొంటిఁ గొట్టుచో ఖండాలు ఖంగు ఖంగునఁ దాఁకి పెనుమిణుఁగుఱులు గ్రక్క. కళా. ౮. ౬౬.

ఖండాభ్రము. సం. వి. అ. న.౧. చెదరినమబ్బు.౨. దంతక్షతవిశేషము. (మే. ని)

ఖండించే. సం. స. క్రి. ౧. ఖండములు చేయు.

శా. చండక్రోధ మెలర్పఁ జండిక వెస న్నస్త్రాస్త్రవర్షంబున, న్ఖండించె న్దనుజాస్త్రశస్త్రములు ...మార్క. ౬. ౯౦.

౨. (వాదాదికము) నిరాకరించు.

ఖండిక. వి.౧. చిన్నపల్లె. (శ.ర–ఇది శ్రీనాధునిచే సంస్కృతపదముగా ప్రయోగింపఁబడినది)

సీ...గ్రామఖండిక...భీమ. ౫. ౮౦.

౨. పన్నులేకుండ గుత్తకిచ్చినభూఖండము. (బ్రా)

ఖండికము. సం. వి. అ.పుం.౧. కలాయము, బటానిగింజ. ౨. కక్షము, చంక.

ఖండిత. సం. విణ.(ఋ.త్రీ.ఋ) ఖండించువాఁడు. వి. ఆ.స్త్రీ. ౧. నాయకుఁడు రాత్రి మఱియొకదానియింటికిఁ బోయి సంభోగచిహ్నములతో రాఁగాఁ జూచి కోపము నొందిననాయిక.(ఇది ఎనమఁడ్రునాయికలలో నొకతె.

శ్లో. పార్శ్వమేతి ప్రియో యస్యా అన్యసంభోగచిహ్నితః, సా ఖణ్డితేతి కథితా ధీరైరీర్ష్యాకషాయితా. సా. ద. ౩.౭౫.

ఖండితము. సం. విణ (అ. ఆ. అ)-ఖండింపఁబడినది–౧. నఱకఁబడినది; విఱువఁబడినది. ౨. పోఁగొట్టఁబడినది, నశింపఁజేయఁబడినది. ౩. (యుక్తులచే) నిరాకరింపఁబడినది. (వాదము)

ఖండితవ్యము. సం. విణ. (అ. ఆ.అ) ఖండింపఁదగినది.

ఖండిని. సం. వి. ఈ. స్త్రీ–నవఖండములు గలది–భూమి.

ఖండీ. వి. (హిం. ఖండీ) పుట్టి. (శ. ర.)

ఖండీరము. సం. వి. అ. పుం. పీతముద్గము, పచ్చపెసలు.

ఖండ్యమానము. సం. విణ. (అ. ఆ. అ) ఖండింపఁబడుచున్నది.

ఖండ్యము. సం=ఖండితవ్యము.

ఖండ్రిక=ఖండిక.

(పన్నులేకుండ గుత్తకిచ్చినభూఖండము.)

క. ఏనాఁటి యగ్రహారమొ, మానాఁటికి మాన్యమాయె మాపని దీరన్, మీనాఁట ఖండ్రికాయెను, నానాఁటికిఁ దీసికట్టు నాగంభట్టూ. (చాటువు)

ఖక్ఖటము. సం. విణ. (అ. ఆ. అ.) కఠిన మైనది, గట్టిది. (విల్యమ్సు.)

ఖగమనము. సం. విణ. (అ. ఆ. అ.) ఆకాశగమనము గలది, ఆకాశమునఁ బోవునది. వి. అ. న. ఆకాశగమనము. పుం. ౧. పక్షి. ౨. బాణము.

ఖగమము. సం=ఖగము.

ఖగము. సం. విణ. (అ. ఆ. అ) ఆకాశమునఁ బోవునది. వి. అ. పుం. ౧. పక్షి. ౨. గాలి. ౩. సూర్యాదిగ్రహము. ౪. బాణము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఖగుఁడు. సం. వి. అ. పుం. ౧. సూర్యుఁడు. ౨. వేలుపు, దేవత.

ఖగోళము. సం. వి. అ. పుం. ఆకాశగోళము.

ఖగోళవిద్య. సం. వి. ఆ. స్త్రీ-ఆకాశగోళమును గుఱించి తెలుపువిద్య-జ్యోతిశ్శాస్త్రము.

ఖగ్గడము. సం. వి. అ. పుం. ఒకజాతితృణము.

ఖచకుఁడు. సం. విణ. (అ. చికా. అ.) ఖచించువాఁడు.

ఖచనము. సం. విణ. (అ. ఈ. అ) ఖచించుటకు సాధనమైనది. వి. అ. న. ఖచించుట.

ఖచనీయము. సం=ఖచితవ్యము.

ఖచమసుఁడు. సం. వి. అ. పుం. చంద్రుఁడు. (త్రి. ని.)

ఖచరము. సం. విణ. (అ. ఈ. అ.) ఆకాశమందు సంచరించునది. వి. అ. పుం. ౧. పక్షి. ౨. మబ్బు. ౩. గాలి. ౪. సూర్యాదిగ్రహము. ౫. పాదరసము.

ఖచరి. సం. వి. ఈ. స్త్రీ. ౧. రాక్షసస్త్రీ. ౨. దుర్గ. ౩. ఖేచరీముద్ర, యోగశాస్త్రప్రసిద్ధమగు ముద్రావిశేషము.

ఖచరుఁడు. సం. వి. అ. పుం. ౧. సూర్యుఁడు. ౨. వేలుపు. (గంధర్వుఁడు, విద్యాధరుఁడు, మొ.) ౩. రాక్షసుఁడు.

ఖచించు. సం=ఖచియించు.

వ...బంగరువుపల్లవంబులపైఁ జెల్లు ఖచించిన నానావిధనూత్నరత్నప్రభాపటలంబులతోడం జొకళింపుచు నింద్రాయుధంబులతోడం దోడుచూపుచు గంగాతరంగంబుల తెఱంగు దాల్చువారువంబులును...ఉ.హరి. ౪.౨౧౩.

ఖచిక్క=కచిక్క. వి. ౧. చిలుకలు మొదలగునవి కొఱుకుటయుం దగుధ్వనికి అనుకరణము. (ఆమ్రేడితరూపము 'ఖచిఖచిక్క')

చ. జిలిబిలి రెక్కలార్చుచు ఖచిక్కన ముక్కునఁ బక్వదాడిమీ, ఫలయుగళంబు నొక్కనొక బాలశుకంబురకంబుఁ జూచి వా, బలిమి నదల్చుచు న్విరులబంతి నెలంతుక దాని నేసె...కృ. శకుం. ౨. ౩౩.

౨. కుమ్ముటయుం దగుధ్వనికి అనుకరణము.

ఉ. కేరఁగ రాదు నవ్వ గిలిగింతలు వెట్టఁగ రాదు చెక్కులం, జీరఁగ రాదు గుబ్బలు ఖచిక్కనఁ గ్రుమ్మఁగ రాదు...హంస. ౧. ౯౪.

౩. బాణాదులు నాటుటయుం దగుధ్వని కనుకరణము.

ఉ ... అప్పాటినిన్ ఖచిక్కరని పూములుకుల్లది నాట నేసి నీ, నాటకశాలబోట్లచరణంబులఁ జాఁగిలి మ్రొక్కఁ జేసెదన్. పార్వ. ౨. ౧౩౧.

సీ. ఖచిఖచి క్కంచని...మల్లుపు. ౧. ౫౯.

ఖచిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ)=ఖచకుఁడు.

ఖచితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. చెక్కఁబడినది, పొదుగఁబడినది, తాపఁబడినది. ౨. సంయుక్తము, కూడినది. ౩. వ్యాప్తము.

ఖచితవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) ఖచింపఁదగినది.

ఖచియించు. సం. స. క్రి. చెక్కు, పొదుగు, తాచు.

క. ఖచియించినవజ్రంబుల, రుచులను బొలుపారు సీవిరులు బెరయంగన్. భార. ఉద్యో. ౪. ౧౨౩.

ఖచ్ఛత్. సం. శత్రు. ఖచించుచున్న.

ఖచ్యమానము. సం. విణ. (అ. ఆ. అ) ఖచింపఁబడుచున్నది.

ఖజ. సం. వి. ఆ. స్త్రీ. ౧. కవ్వము. ౨. వ్రేళ్లు చాఁపినచేయి. ౩. దర్వి, త్రెడ్డు. ౪. చిలుకుట, మథించుట. ౫. చంపుట. ౬. యుద్ధము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఖజకము. సం. వి. అ. పుం. కవ్వము.

ఖజపము. సం. వి. అ. న. నెయ్యి.

ఖజము. సం. వి. అ. పుం. ౧. కవ్వము. ౨. చిలుకుట, మథించుట. ౩. త్రెడ్డు, దర్వి.

ఖజాక. సం. వి. ఆ. స్త్రీ. ౧. త్రెడ్డు, గరిఁటె. ౨. అసతి, అంకుటాలు.

ఖజాకము. సం. వి. అ. పుం. ౧. పక్షి. ౨. వైశాఖము, చల్లకవ్వము. న. ౧. ఆకాశము. ౨. శరీరము.

ఖజానా. వి. (హిం. ఖజానా) ధనాగారము.

మ. తరువుల్ పాలనసేయుచుండు నెడలన్ ధర్మప్రకారంబు సుం,దరమై పర్వఁగ నచ్చటచ్చట జమీన్దారుల్ దివాణాన కొ,ప్పరులై క్రమ్మర సీమ లెల్ల ఖిరదాబాదాను గావింపుచున్, సరకారర్థము దస్తుసేయుఁడు ఖజానా నింపుఁ డింపొందఁగన్. రంగా. ౧. ౧౪౧.

ఖజిక. సం. వి. ఆ. స్త్రీ. త్రెడ్డు, గరిఁటె; మిళ్లి.

ఖజ్యోతి. సం. వి. స. పుం=ఖద్యోతము. (కల్ప)

ఖటకటాహకము. సం. వి. అ. పుం-ఉమియుపాత్రము-తమ్మపడిగము.

ఖటకము. సం. వి. అ. పుం. పిడికిలి.

ఖటకాముఖము. సం. వి. అ. పుం. చూపుడువ్రేలికిని నడిమివ్రేలికిని నడుమ నున్న బాణముయొక్క పిడిని బొట్టనవ్రేలితోను ఉంగరపువ్రేలితోను బిగియఁబట్టునట్టిహస్తవిన్యాసవిశేషము.

శ్లో. జ్యాకృష్టిబద్ధఖటకాముఖపాణిపృష్ఠ, ప్రేంఖన్నఖాంశుచయసంవలితోంబికాయాః, త్వాం పాతు...కటాక్షః. అమరుకము. ౧. (వాచ-'కటకాముఖ' పాఠాంతరము.)

ఖటకుఁడు. సం. వి. అ. పుం. ఘటకుఁడు, పెండ్లి సంధానములు చేయువాఁడు. (విల్యమ్సు)

ఖటక్కిక. సం. వి. ఆ. స్త్రీ. పక్షద్వారము, ప్రక్కనుండుద్వారము, దిడ్డివాకిలి. (విల్యమ్సు)

ఖటము. సం. విణ. (అ. ఆ. అ) కఠినము. వి. అ. పుం. ౧. శ్లేష్మము, తెమడ. ౨. అంధకూపము, పాడునూయి. ౩. ఆయుధవిశేషము. ౪. టంకము, ఉలి. ౫. నాఁగలి. ౬. పచ్చిక, గడ్డి. ౭. కాఠిన్యము.

ఖటి. సం=ఖటిని. (వై. ని.) వి. ఇ. పుం. పాడె, శవవాహనము. (త్రి. ని.)

ఖటిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. బలపము, సుద్దముక్క. ౨. కర్ణరంధ్రము. ౩. వీరణము, అవురుగడ్డి.

ఖటికము. సం. వి. అ. పుం. ముష్టి, పిడికిలి.

ఖటిని. సం. వి. ఈ. స్త్రీ. బలపము, సుద్దముక్క, కఠిని. (రా. ని.)

ఖట్ట. సం. వి. ఆ. స్త్రీ. ఖట్వ, మంచము. (కల్ప)

ఖట్టాశము. సం=ఖట్టాసము.

ఖట్టాసము. సం. వి. అ. పుం. గంధమార్జాలము, పునుఁగుపిల్లి.

ఖట్టి. సం. వి. ఇ. పుం. స్త్రీ. పాడె, శవవాహనము.

ఖట్టిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. క్షుద్రఖట్వ, చిన్నమంచము. ౨. గద్దె. ౩. శవవాహనము, పాడె. (కల్ప)

ఖట్టికుఁడు. సం. వి. అ. పుం. వేఁటకాఁడు; పిట్టవేఁటకాఁడు.

ఖట్టేరకుఁడు. సం. విణ. (అ. ఆ. అ) ఖర్వుఁడు, పొట్టివాఁడు.

ఖట్వ. సం. వి. ఆ. స్త్రీ. ౧. పర్యంకము, మంచము. ౨. (వైద్య) ఖట్వాకారము గల వ్రణబంధము. ౩. కోలశింబి, కంబళిచిక్కుడుకా.

ఖట్వాంగధరుఁడు. సం. వి. అ. పుం. శివుఁడు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఖట్వాంగము. సం. వి. అ. పుం. శివునియాయుధవిశేషము.

ఖట్వాంగి. సం. వి. న్. పుం. శివుఁడు.

ఖట్వాప్లుతుఁడు. సం=ఖట్వారూఢుఁడు.

ఖట్వారూఢుఁడు. సం. విశే. (అ. ఆ. అ)-మంచమెక్కినవాఁడు- ౧. జాల్ముఁడు, దుర్వినీతుఁడు. ౨. మూఢుఁడు.

ఖట్వీక. సం. వి. అ. స్త్రీ. మంచము; చిన్న మంచము.

ఖడి. సం. వి. ఈ. స్త్రీ. బలపము, సుద్దముక్క.

ఖడిక. సం. వి. ఆ. స్త్రీ=ఖడి.

ఖడువు. సం. వి. ఉ, ఊ. స్త్రీ. పాడె, శవవాహనము.

ఖడ్గకోశము. సం. వి. అ. పుం. కత్తియొఱ.

ఖడ్గధేనువు. సం. వి. ఉ. స్త్రీ. ౧. చూరకత్తి, చిన్నకత్తి. ౨. ఆఁడుఖడ్గమృగము.

ఖడ్గపత్త్రము. సం. వి. అ. న. కత్తివాదర. పుం. నరకమందలియొక చెట్టు, అసిపత్త్రముః. (దీనియాకులు కత్తులవలె నుండును.)

ఖడ్గపిధానము. సం. వి. అ. న. కత్తియొఱ. (హలా. ని.)

ఖడ్గపుత్త్రిక. సం. వి. ఆ. స్త్రీ. అసిపుత్త్రి, చూరకత్తి, చిన్నకత్తి.

ఖడ్గఫలము. సం. వి. అ. న. కత్తివాదర.

ఖడ్గబంధము. సం. వి. అ. పుం. ఒకజాతిచిత్రకవిత్వబంధము. (దీనియందు శబ్దములు ఖడ్గరూపముగా ఏర్పఱుపఁబడును.)

ఖడ్గము. సం. వి. అ. పుం. ౧. కత్తి. ౨. ఒకానొక మృగము. ౩. ఖడ్గమృగముకొమ్ము. న. ఇనుము.

ఖడ్గారీటము. సం. వి. అ. పుం. కేడెము, డాలు.

ఖడ్గారీటుఁడు. సం. వి. అ. పుం. అసిధారావ్రతము పూనినవాఁడు.

ఖడ్గాహ్వము. సం. వి. అ. పుం. ఖడ్గమృగము.

ఖడ్గి. సం. విశే. (న్. నీ. న్) కత్తిగలవాఁడు. వి. న్. పుం. ఖడ్గమృగము.

ఖడ్గికుఁడు. సం. వి. అ. పుం. ౧. ఖడ్గధారి, కత్తి చేతఁ బట్టువాఁడు. ౨. కటికవాఁడు.

ఖడ్గీకము. సం. వి. అ. న. కొడవలి.

ఖణి. వి. మ్రోఁగుటయందగుధ్వనికి అనుకరణము. (ఆమ్రేడితరూపము. 'ఖణిఖణి')

ద్వి. వడి మీట ఖణిఖణి వాఁగుమ గిరుల, బెడఁ
గుఁ గైకొనుజిగిబిగిచన్నుఁగవల... మెఱుఁ
గుఁబోఁణులు సంభ్రమించి యంతంత. ఆ.
మ. క. ౫. ౨౬౭ పా. ౧౦ పం.

ఖణిల్లు(లు). వి. (చూ. ఖణీలుఖణిలు). ఎద్దు అంకె వేయుట ఖడ్గాదులు విఱుగుట మున్నగువానియందగుధ్వనికి అనుకరణము. (ఆమ్రేడితరూపములు-ఖణిల్ ఖణిల్లు, ఖణిఖణిల్లు.)

సీ. అలవోకవలె ఖణి ల్లని అంకె వైచిన రోదసీ
కుహరంబు భేదిలంగ. భాగ. ౧౦ ఉ. ౪౦౩.

ద్వి. వెస ఖణి ల్లని అంకె వేసి కుప్పించు, బసవ
రాయని నెక్కి...ద్వి. హరిశ్చ. ఉ. ౨-౮౬.

సీ. అడిదంబు జళిపించి మెడమీఁద వైచిన నది
ఖణి ల్లనుచు రెండయ్యె నపుడు. దశా. ౪.
౧౮౮.

ఉ. ఆఁటది నేర్పుతో వగలయందముఁ జందముఁ
జూపఁ బూని కో, లాటము వేయుకైవడిని
లాలితదృక్తరళప్రభావళుల్, పాటిగఁ బోఁ
గువెంబడినిఁ బార్శ్వములం జరియింప వస్త్ర
ముల్, ధాటిగ నేయునప్పలకతట్టున బెట్టు
ఖణిల్ఖణి ల్లనన్. హంస. ౨. ౧౩.

గీ. మినమినల్కుంకుమపురేఖ మించు లొల్క,
ఖణిఖణి ల్లని మెట్టియ లల్కడు రహింప.
హంస. ౫. ౩౮౦.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఖణీలు=ఖణిల్లు.

(తుపాకులు ప్రేలుటయందగుధ్వనికి అనుకరణము)

ప్రబంధ. ౭౮౮.

జ: ఖణీలుఖణిలు.

ఖణీలుఖణిలు. వి. (ఖణీలు+ఖణిలు) ఎద్దు అంకె వేయుట మొదలగువానియం దగుధ్వనికి అనుకరణము.

చ. ఫణిపతిహారభావభవభస్మసుధాకరభూషితా
ళికే, క్షణధవళప్రభాకలితసానుచరద్వృష
భాధిపుౝ ఖణీల్, ఖణిలున అంకెవేయ కె
లుఁగౝ సమకూడదు చూడ నన్నగా, గణి
తరుచిప్రసారము జగత్త్రయగాహకమై వెలుం
గఁగౝ. కాశీ. ౪. ౧౪౩.

ఖతమాలము. సం.వి అ.పుం. ౧. పొగ. ౨. మబ్బు.

ఖత్తు. వి. (హిం.ఖత్తు.) ౧.రీతి. ౨.ఉత్తరము.(శ.ర)

ఖదత్. సం. శతృ. ౧. తినుచున్న. ౨. హింసించుచున్న.

ఖదికలు. సం. వి. ఆ. స్త్రీ. బ. లాజలు, పేలాలు.

ఖదిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) ౧. భక్షించువాఁడు. ౨. హింసించువాఁడు.

ఖదిర. సం. వి. ఆ. స్త్రీ. ౧. లజ్జాలువు, అత్తపత్తి చె. ౨. ముఁడుఁగుఁదామర చె.

ఖదిరపత్రి. సం. వి. ఈ. స్త్రీ. సోఁకుడుముడుఁగు, లజ్జాలువు, అత్తపత్తి చె.

ఖదిరము. సం. వి. అ. పుం. ౧. గాయత్రి, చంద్ర చె. ౨. ఒకజాతితేలు.(శే. ని-దీనివిషమునకు చికిత్స లేదు.)

ఖదిరసారము. సం. వి. అ. పుం. కాఁచు, కవిరి.

ఖదిరుఁడు. సం. వి. అ. పుం. ౧. ఇంద్రుఁడు. ౨. చంద్రుఁడు.

ఖద్ది. వి. (క. కద్ది=కోరిక ?-కిటిలు) బలము

స్రగ్ధర. ఖద్దిౝ జెండాడుఁ బ్రాపుఁల్ కవుఁగిటి
కోలఁదుల్ కత్తి నొక్కొక్క గారౝ. మను
చ. ౪. ౭. (గ్రద్దౝ = గ్రద్దనౝ-అని శ్రా.
వ్యా-ప్రయోగాంతరము లేదు)

ఖద్యోతనుఁడు. సం. వి. అ. పుం. సూర్యుఁడు.

ఖద్యోతము. సం. వి. అ. పుం. మిడుఁగుఱుఁబురుగు.

ఖద్యోతుఁడు. సం. వి. అ. పుం. సూర్యుఁడు.

ఖధూపము. సం. వి. అ. పుం. పయి కెగురవేసెడిబాణపంచు.

ఖనకము. సం. వి. అ. పుం. ఎలుక.

ఖనకుఁడు. సం. విణ. (అ. నిశా. అ) ౧. త్రవ్వెడువాఁడు. ౨. భూమివిత్తజ్ఞుఁడు, భూమియందలి పాఁతులు నిధులు కనిపెట్టువాఁడు.(శే. ని)-వి. అ. పుం. ౧. కన్నపుదొంగ. ౨. క్షత్రియస్త్రీయందు మాగధునివలనఁ బుట్టినవాఁడు. (శే. ని)

ఖనత్. సం. శతృ. త్రవ్వుచున్న.

ఖననము. సం. వి. అ.న.౧. త్రవ్వుట. ౨. పూడ్చుట, పాఁతిపెట్టుట.

ఖననీయము. సం=ఖనితవ్యము.

ఖనమానము. సం. విణ. (అ. ఆ. అ) త్రవ్వుచున్నది.

ఖని. సం. వి. ఇ, ఈ. స్త్రీ రత్నములు పుట్టెడుచోటు, గని.

ఖనిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ)=ఖనకుఁడు. విణ.

ఖనితవ్యము. సం. విణ. (అ. ఆ. అ) త్రవ్వఁదగినది.

ఖనిత్రకము. సం=ఖనిత్రము.

ఖనిత్రము. సం. వి. అ. న.౧.గడ్డపాఱ.౨.సుద్దలి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఖన్యమానము. సం. విణ. (అ. ఆ. అ) త్రవ్వఁబడుచున్నది.

ఖపరాగము. సం. వి. అ. పుం. చీకటి.

ఖపుటుఁడు. సం. వి. అ. పుం. అన్నము ఆకులోఁ బెట్టుకొనక చేతఁ బెట్టుకొని భుజించువ్రతము గలవాఁడు. (వై. ని.)

ఖపురము. సం. విణ. (అ. ఆ. అ) అలసము, సోమరియయినది. వి. అ. పుం. ౧. పూగపట్టము, పోఁకపట్టు. ౨. పోఁకచెట్టు. ౩. మ్రానిబంక. ౪. భద్రముస్తము కీ. ౫. బాలము, కురువేరుకీ. ౬. గంధర్వనగరము. (ఇది ఆకాశమునఁ గనఁబడినపుడు అశుభము కలుగును.) ౭. దైత్యపురభేదము. న. ౧. ఘటము, కుండ. (హేమ. ని.) ౨. పోఁకకాయ. (కే. ని.)

ఖపుష్పము. సం. వి. అ. న. ఆకాశపుష్పము. (శశవిషాణాదులవలె నిది అసంభవవస్తువునకు ఉపమానముగా గ్రహింపఁబడును.)

ఇట్లే: ఖకుసుమము, మొ.

ఖభము. సం. వి. అ. న. గ్రహము. (విల్యమ్సు)

ఖర. సం. వి. అ. పుం. ప్రభవాదులలో ఒకానొక సంవత్సరము. ఆ. స్త్రీ. డావరడంగి కీ.

ఖరకరుఁడు. సం. వి. అ. పుం. చండాంశువు, సూర్యుఁడు

ఖరకుటి. సం. వి. ఈ. స్త్రీ. ౧. గాడిదలకొట్టము. ౨. వాఁడి గలకత్తులుండుచోటు, క్షౌరశాల.

ఖరకోణము. సం. వి. అ. పుం. తిత్తిరపక్షి, తీతువుపిట్ట.

ఖరణసుఁడు. సం. విణ. (-స్-అ. ఆ. అ) వాఁడి యైనముక్కుగలవాఁడు, గద్దముక్కువాఁడు.

ఖరదళ. సం. వి. ఆ. స్త్రీ. మేడి కీ.

ఖరదూషణము. సం. వి. అ. పుం. ఉమ్మెత్త కీ.

ఖరనాళము. సం. వి. అ. న-కఱకైనకాఁడ గలది-తామర, పద్మము.

ఖరపాత్రము. సం. వి. అ. న. ఇనుపపాత్రము.

ఖరపాదాఢ్యము. సం. వి. అ. పుం. వెలఁగ కీ.

ఖరపుష్ప. సం. వి. ఆ. స్త్రీ. వాయింట కీ.

ఖరపుష్పము. సం. వి. అ. పుం. మరువముకీ.

ఖరప్రియము. సం. వి. అ. పుం. కఠినవస్తువులయందిష్టము గలది-పావురము. (ఇది రాలు తినుట సుప్రసిద్ధము.)

ఖరమంజరి. సం. వి. ఈ. స్త్రీ-వాఁడి యైనయెన్నులు గలది-ఉత్తరేను కీ.

ఖరము. సం. విణ. (అ. ఆ. అ) ౧. గట్టిది, పరుసనిది, బిరుసైనది. ౨. వాఁడిమి గలది. ౩. వేఁడిమి గలది, వేండ్రమయినది; తీక్ష్ణము, చుఱుకు గలది. ౪. క్రూరమయినది. వి. అ. పుం. ౧. గాడిద; వేసడము, కంచరగాడిద. ౨. కంకపక్షి, రాబందు. ౩. కాకి. ౪. కురరపక్షి. న. ౧. వేఁడిమి. ౨. వాఁడిమి.

ఖరాబు. విణ. (హిం. ఖరాబ్) చెడ్డవాఁడు.

సీ...ఖరాబు కూళ బందెలమారి ముండటిపాపా
లముద్ద ధగిడి. హంస. ౫. ౧౧౩.

ఖరాబ్దాంకురకము. సం. వి. అ. పుం-మేఘములు తీవ్రముగా ఉఱిమినపుడు పుట్టునది-వైడూర్యమణి.

ఖరాలికము. సం. వి. అ. పుం. ౧. మంగలపాది. ౨. ఇనుపబాణము. ౩. తలాఁపి, తలగడ.

ఖరాలికుఁడు. సం. వి. అ. పుం. మంగలి.

ఖరాశ్వ. సం. వి. ఆ. స్త్రీ. ఓమము కీ.

ఖరింధముఁడు. సం. విణ. (అ. ఆ. అ) =ఖరింధయుఁడు. (ఆ. ని.)

ఖరింధయుఁడు. సం. విణ. (అ. ఈ. అ) గాడిదపాలు త్రాగువాఁడు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఖరిక. సం. వి. ఆ. స్త్రీ. పొడి చేసిన ఒకానొక కస్తూరి.

ఖరీదు. వి. (హిం. ఖరీద్.) వెల. (శ. ర.)

ఖరీవృషము. సం. వి. అ. పుం. ఖరము, మగగాడిద. (కాశికావృత్తి. ౬. ౨. ౧౪౪.)

ఖరుఁడు. సం. వి. అ. పుం. ఒకరక్కసుఁడు.

ఖరువు. సం. విశే. (ఉ.) ౧. దురాచారుఁడు, నిషిద్ధకార్యములఁ జేయువాఁడు. ౨. తెల్లనిది. ౩. క్రూరము. ౪. తీక్ష్ణము. వి. ఉ. స్త్రీ. భర్తను వరించు కన్య. పుం. ౧. దర్పము. ౨. మన్మథుఁడు. ౩. ఈశ్వరుఁడు. ౪. గుఱ్ఱము, హయము. ౫. దంతము, పల్లు. ౬. నరుఁడు, పురుషుఁడు. ౭. (సంగీ) గీతభేదము. ౮. నారి, స్త్రీ. ౯. తెలుపు.

ఖర్చు. వి. (హిం. ఖర్చ్) వ్యయము. (శ. ర, వా)

ఖర్జనము. సం. వి. అ. న. గోఁకుట.

ఖర్జిక. సం. వి. ఆ. స్త్రీ. కొఱుకురోగము, ఉపదంశరోగము.

ఖర్జురము. సం. వి. అ. న. రజతము, వెండి.

ఖర్జువు. సం. వి. ఊ. స్త్రీ. ౧. తీఁట. ౨. చిట్టీఁదు చె. ౩. ఒకానొక పురుగు.

ఖర్జూరకము. సం. వి. అ. పుం. వృశ్చికము, తేలు. (విల్యమ్సు)

ఖర్జూరము. సం. వి. అ. పుం. ౧. ఖర్జూరపుచెట్టు. ౨. తేలు. న. ౧. వెండి. ౨. ఖర్జూరపుపండు. ౩. హరిదళము. ౪. ఖలము. (మే. ని.)

ఖర్జూరి. సం. వి. ఈ. స్త్రీ. ఈఁతచె. (చూ. ఆం. భా. ౨. ౭౯.)

ఖర్పరము. సం. వి. అ. పుం. ౧. బిచ్చమెత్తెడు చిప్ప. ౨. తలపుఱ్ఱె. ౩. కుండపెంకు. న. పాలతుత్తము.

ఖర్పరి. సం. వి. ఈ. స్త్రీ. పాలతుత్తము.

ఖర్పరుఁడు. సం. వి. అ. పుం. ౧. దొంగ. ౨. మోసకాఁడు, వంచకుఁడు

ఖర్బూజము. సం. వి. అ. న. కరబూజా, ఫలశ్రేష్ఠము. (కల్ప, విల్యమ్సు)

ఖర్వటము. సం. వి. అ. పుం. న. ౧. ఒకప్రక్క గ్రామమును నొకప్రక్క నగరమును గలదిగాను నదీగిరిసమాశ్రయము గలదిగాను నుండుగ్రామభేదము. ౨. చతుశ్శతగ్రామమధ్యస్థలము. (కల్ప)

ఖర్వము. సం. విశే. (అ. ఆ. అ) ౧. పొట్టిది. ౨. అధమము. వి. అ. పుం. న. ౧. సంఖ్యావిశేషము. (౧౦,౦౦౦,౦౦౦,౦౦౦.) పుం. కుబేరునినవనిధులలో నొకటి.

ఖలకము. సం. వి. అ. పుం. కుండ. (వాచ)

ఖలతి. సం. విశే. (ఇ. ఇ, ఈ. ఇ.) బట్టతలవాఁడు.

ఖలతికము. సం. వి. అ. పుం. ఒకానొకకొండ.

ఖలపువు. సం. విశే. (ఊ. ఊ. ఉ.) కళ్లమూడ్చువాఁడు.

ఖలము. సం. వి. అ. న. ౧. నేల, భూమి. ౨. చోటు. ౩. తక్రవిశేషము. ౪. కల్కము, చమురు మున్నగునవి తీసివేసిన తెలికపిండి, మో. పుం. ౧. ధుత్తూరము, ఉమ్మెత్తచె. ౨. తమాలముచె. ౩. వెదురుచె. ౪. కల్వము. ౫. యుద్ధము. పుం. న. కళ్లము. (కే. ని.)

ఖలమూర్తి. సం. వి. ఇ. పుం. పాదరసము.

ఖలి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. నూనె మొదలగువానికడుగుమడ్డి, కల్కము.

శ్లో. స్థాల్యాం వైడూర్యమయ్యాం పచతి తిలఖ
లీం చాందనైరింధనౌఘైః. సం. భర్తృ. నీతి.
౯౭.

ఖలినము. సం=ఖలీనము. (కల్ప)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఖలిని. సం. వి. ఈ. స్త్రీ. ౧. కళ్లములసమూహము. ౨. ఖలులసమూహము. ౩. తాలమూలి🌳. (కల్ప)

ఖలీకారము. సం. వి. అ. పుం. ౧. అపకారము. ౨. బాధించుట, నొప్పించుట. ౩. పరిభవించుట, అనాదరము చేయుట. ౪. భర్త్సనము, బెదరించుట.

ఖలీకృతి. సం. వి. ఇ. స్త్రీ=ఖలీకారము.

ఖలీనము. సం. వి. అ. పుం. న. గుఱ్ఱపుకళ్లెము.

ఖలుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. అధముఁడు. ౨. క్రూరుఁడు, దుర్జనుఁడు. ౩. నీచుఁడు. వి. అ. పుం. సూర్యుఁడు.

ఖలూ(ళూ)రిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. శస్త్రాభ్యాసము, గరిడీ.

చ..మంటిక్రై,పారల రథీశుఁ డీకమలబుద్ధి ఖళూ
రికఁ దక్క వజ్రదోః, పరిఘవశీకృతాన్యవర
పాలకులప్సరిరాకుమారకుల్. ఆము. ౨.౩౪.

౨. శస్త్రాభ్యాసప్రదేశము, గరిడీసాల.

సీ. ఒకయంఘ్రి గగనగంగకు ఖళూరిక నొక్క
యడుగు వేదములకు విడిదిఁ జూప. ప్రబంధ.
౫౧౨.

ఖల్య. సం. వి. ఆ. స్త్రీ. ౧. కళ్లములసమూహము. ౨. ఖలులసమూహము.

ఖల్లము. సం. వి. అ. పుం. ౧. జాతికల్వము. ౨. పల్లము, గొయ్యి. ౩. తోలు. ౪. తోలుతిత్తి. ౫. చాతకము, వానకోయిల. ౬. కాలువ, కయ్య. ౭. వస్త్రవిశేషము.

ఖల్లి. సం. వి. ఈ. స్త్రీ. కాలుసేతులందు పోట్లు గలిగించునొకానొకరోగము.

ఖల్లిక. సం. వి. ఆ. స్త్రీ. మంగలము, వేఁపుడుచట్టి.

ఖల్లీటుఁడు. సం. విణ. (అ. ఆ. అ) బట్టతలవాఁడు. (విల్యమ్సు)

ఖల్వాటుఁడు. సం. విణ. (అ. ఆ. అ) ఇంద్రలుప్తము గలవాఁడు, బట్టతలవాఁడు. (విల్యమ్సు)

ఖళిఘెళి. వి. పిరణము వాయించుటయం దగుధ్వని కనుకరణము.

సీ. ఘెళఘెళపిరణా ల్ఖళిఘెళి వాయించి... హంస. ౨. ౪౯.

ఖళీఘెళి. వి. కోడిపుంజులు తన్నుకొనునపు డగుధ్వని కనుకరణము.

చ...చిక్కె వేసి సళ్లిరి మఱి పో యటంచును
ఖళీఘెళిఁ బుంజులు దన్నులాడఁగ౯. హంస.
౩. ౨౧౬.

ఖశము. సం. వి. అ. పుం. హిందూదేశమునం దుత్తరమున నున్న పర్వతమయ దేశము.

ఖశయము. సం. విణ. (అ. ఆ. అ.) ఆకాశమునం దుండునది.

ఖశీరము. సం. వి. అ. పుం. హిందూదేశమున ఉత్తరమునందలియొకానొక దేశము.

ఖశీరుఁడు. సం. వి. అ. పుం. ౧. ఖశీరదేశాధిపతి. ౨. ఖశీరదేశవాసి.

ఖశ్వాసము. సం. వి. అ. పుం-ఆకాశమునకు ఊపిరివంటిది-గాలి.

ఖష్పము. సం. వి. అ. పుం. ౧. కోపము. ౨. బలాత్కారము.

ఖసతిలము. సం. వి. అ. పుం. గసగస🌳.

ఖసము. సం. వి. అ. పుం. ౧. తీఁట, గజ్జి. ౨=ఖశము. ౩. గసగస🌳.

ఖసూచి. సం. విణ. (ఇ)-అడిగిన ప్రశ్నమును మఱపించుటకు ఆకాశమును చూపువాఁడు;సమాధానము చెప్పలేక ఆకాశమును చూచువాఁడు-ప్రతిభలేనివాఁడు. (ఉదా: వైయాకరణఖసూచి=చెడ్డవైయాకరణుఁడు, వ్యాకరణమును మఱచిపోయినవాఁడు.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఖస్కసము. సం. వి. అ. పుం. గసగసకీ. న. గసగసలు.

ఖస్కసరసము. సం. వి. అ. పుం. అహిఫేనము, నల్లమందు.

ఖస్ఫటికము. సం. వి. అ. పుం. ౧. సూర్యకాంతమణి. ౨. చంద్రకాంతము, చలువఱాయి.

ఖా

ఖాండవప్రస్థము. సం. వి. అ. పుం. పాండవులు హస్తినాపురమునుండి వెడలినతరువాత నివసించిన చోటు.

క. నెమ్మిఁ జని ఖాండవప్రస్థమ్ము నివాసమ్ముఁ జేసి ...భార. ఆది. ౮. ౬౭.

ఖాండవము. సం. వి. అ. పుం. ౧. పులకండము, పటికబెల్లము. ౨. (మిఠాయి మున్నగు) భక్ష్యపదార్థము, తినుబండము. న. ఇంద్రునియొక్క యొకానొకవనము. (ఇది కురుక్షేత్రమందలిది. దీనిని కృష్ణార్జునులసాహాయ్యమున అగ్ని దహించె నని భారతకథ.)

ఖాండవికుఁడు. సం. వి. అ. పుం. పిండివంటలు చేయువాఁడు, మిఠాయి మున్నగునవి చేయువాఁడు.

ఖాండికుఁడు. సం=ఖాండవికుఁడు.

ఖాచకుఁడు. సం. విణ. (అ. చికా. అ.) ఖచించువాఁడు.

ఖాచ్యము. సం=ఖచితవ్యము.

ఖాజికము. సం. వి. అ. పుం. లాజలు, పేలాలు.

ఖాట. సం. వి. ఆ. స్త్రీ. శవవాహనము, పాడె.

ఖాటము; సం. వి. అ. పుం=ఖాట.

ఖాటి. సం. వి. ఇ. స్త్రీ. ౧. శవవాహనము, పాడె. ౨. అసద్గ్రాహము, పెంకెపట్టు. ౩. కిణము, కాయ. (మే. ని.)

ఖాటిక. సం=ఖాట.

ఖాణము=ఖాణా. వి. (సం. ఖాదనం. హిం. ఖావా అశ్వాదులకుఁ బెట్టెడి యులవలు లోనుగాఁ గల భక్ష్యము, దాణా.

సీ. బంగారుకొనచెక్కపక్కెరనెత్తమ్మిహూఁ
లఖాణంపుఁదురికి నడుమ. ఉ. హరిశ్చ.
౧౩౧.

క. ఏణాక్షి నపుడు వెడసిం, గాణిం గొని య
దూపుగమిఁ జక్కెరయే, ఖాణముగాఁ గ
గినకం, ఖాణపుదొర పింజ పింజఁ గాఁడఁగ
సెఁ. విజ. వి. ౧. ౬౨.

ఖాణా=ఖాణము.

మ. ...లేగుజ్జుపొ, న్నలు పున్నాగము లై
జిగురుఖాణా మేటికిన్ మెచ్చుగాన్.
౨. ౧౧౪.

ఖాతకము. సం. వి. అ. న. అగడ్త.

ఖాతకుఁడు. సం. వి. అ. పుం. అధమర్ణుఁడు, పడినవాఁడు.

ఖాతభువు. సం. వి. ఊ. స్త్రీ-త్రవ్వుటవలన నే డినది-అగడ్త.

ఖాతము. సం. విణ. (అ. ఆ. అ) త్రవ్వఁబడిన అ. న. ౧. గోయి. ౨. అగడ్త. ౩. పుష్కరిణి, నేలు. ౪. గుహ. ౫. త్రవ్వుట.

ఖాతి. సం. వి. ఇ. స్త్రీ. త్రవ్వుట.

ఖాతీరు. వి. లక్ష్యము.

శా. రంగారాయఁడు మామొలాజుమకై
కేటికిం జిక్కునా, బంగాళాపురగౌత
టనటద్బంహిష్ఠధాత్రీసు లెల్లం గూర్చి
మదనుజ్ఞఁ జెంది హితలీల న్వమ్మునిష్ఠ
జొక్కంగా నండొకో వెల్లబిడ్డ మహ
ఖాతీరుకుం దేఁడొకో. రంగా. ౨. ౮.

ఖాత్రము. సం. వి. అ. న. ౧. గుద్దలి. ౨. ము. ౩. దారము. ౪. అడవి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఖాదకుఁడు. సం. విణ. (అ. దికా. అ) ౧. తినువాఁడు. ౨. తినిపించువాఁడు. వి. అ. పుం. అప్పు పుచ్చుకొనువాఁడు.

ఖాదత్. సం. శత్ర. తినుచున్న.

ఖాదతమోదతా. సం. వి. ఆ. స్త్రీ. తినుఁడు సంతోషింపుఁడు అని ప్రేరేఁచుట. (వాచ)

ఖాదనము. సం. వి. అ. పుం. పల్లు. న. ౧. తినుట. ౨. ఆహారము, తిండి.

ఖాదము. సం. విణ. (అ. ఆ. అ) తినునది. వి.అ. పుం. ౧. తినుట. ౨. ఆహారము, తిండి.

ఖాదయితృ. సం. విణ. (ఋ. త్రీ. ఋ) తినిపించువాఁడు.

ఖాదితృ. సం. విణ. (ఋ. త్రీ. ఋ) తినువాఁడు.

ఖాదితము. సం. విణ. (అ. ఆ. అ.) తినఁబడినది.

ఖాదిరము. సం. విణ. (అ. ఈ. అ.) ఖదిరవృక్షమునకు సంబంధించినది. వి. అ. పుం. రంగదము, కవిరి, కాఁచు.

ఖాదుకము. సం. విణ. (అ. ఆ. అ) హింసాశీలము, హాని చేయునది.

ఖాద్యము. సం. విణ. (అ. ఆ. అ) తినఁ దగినది. వి. అ. న. మిఠాయి మొదలగుతినుబండము.

ఖానకము. సం=ఖనకము.

ఖానకుఁడు. సం=ఖనకుఁడు.

ఖానము. సం. వి. అ. న. తినుట. (వాచ)

ఖాని. సం=ఖని.

ఖానికము. సం. వి. అ. పుం. న. గోడకన్నము.

ఖానిలుఁడు. సం. వి. అ. పుం. కన్నపుదొంగ.

ఖానుఁడు, ఖాను, ఖాన. వి. (హిం. ఖాన్.) ౧. తురుష్కప్రభువు.

శా. ఆమాటల్ విని ఖానుఁ డర్థకృత మానత్యాశదీపింపఁగా. రంగా. ౨. ౪౭.

సీ. ఉడుగనివి భ్రాంతిఁ దడగాల్లుపడ నిల్చుఖానులు డాఁగఁ జీకటులు చేసె. వసు. ౧. ౪౬.

సీ. అభిభూతఖానమల్కావిష్కృతాయశోధ్వాంతసంతతి కాత్మ సంతసిల్లి. నరస. ౨. ౨౦.

౨. ఇది ఒక తెగతురుష్కులపేర్లతుదఁ జేర్పఁబడును.

క...అమీనుఖానుసింగంబునకున్. యయా. ౧. ౪౪.

క. నెరయునమీన్ఖాన సింగిణీసుల్తానా. యయా. ౩. ౧.

గీ. మేలుసిరు లందునట్టియమీనుఖాన, యొడయఁడొకనాఁడు నిండుఁ బేరోలగమున. యయా. ౧. ౬.

ఖానోదకము. సం. వి. అ. పుం-త్రాగుట కుపయోగించునీరు కలది-కొబ్బరచెట్టు. (త్రి. ని)

ఖాయము. విణ. (హిం. ఖాయం) స్థిరము, శాశ్వతము. (శ. ర, వా.)

ఖారము. సం. వి. అ. పుం=ఖారి.

ఖారి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. పుట్టి,పరిమాణవిశేషము. (ప్రాఁతలెక్కలలో పుట్టి యనుటకు 'ఖ' అను గుఱుతు కలదు.)

ఖారింపచము. సం. విణ. (అ. ఆ. అ) పుట్టి పరిమితి గలబియ్యము మున్నగునవి వండెడునది. (పాత్రము.)

ఖారికము. సం. విణ. (అ. ఈ. అ)=ఖారీకము. వి. అ. న. మహాపారేవతము, పెద్ద ఈడెతీ.

ఖారీకము. సం. విణ. (అ. ఆ. అ) పుట్టెఁడువిత్తులు విత్తఁ దగినది. (పొలము)

ఖారీవాపము. సం=ఖారీకము.

ఖారీవాపుఁడు. సం. విణ. (అ. ఆ. అ) పుట్టెఁడువిత్తనములు చల్లువాఁడు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఖార్కారము. సం. వి. అ. పుం. గాడిదయోండ్ర.

ఖార్వ. సం. వి. ఆ. స్త్రీ. త్రేతాయుగము.(విల్యమ్సు)

ఖాలత్యము. సం. వి. అ. న. ఇంద్రలుప్తరోగము, బట్టతల.

ఖాలీ(ళీ). విణ. (హిం. ఖాలీ) ఉత్తది.

గీ. అట్టిపలు కాలకించి దమ్మన్న యనియెఁ, గోట
ఖాలీయొనర్చుట కేటిసబబు.రంగా.౨.౧౪౯.

(వ్యవ) వాఁడు ఖాళీస్థలము కొన్నాఁడు.

ఆయుద్యోగము ఇపుడు ఖాళీగా నున్నది.

ఖామందు=ఖావందు. (శ. ర.)

ఖావందు. వి. (హిం. ఖావంద్.) ప్రభువు, నాయకుఁడు, యజమానుఁడు.

శా... మేల్గడీ, ఖాలీచేసి యథేచ్ఛ నేఁగు మని
మీఖావందుకున్ వ్రాయుమీ. రంగా. ౨. ౧౪౮.

మ. అధికారంబు నహించి వచ్చినసుబా వామీఁ
ద ఖావందవు...రంగా. ౨. ౧౭౪.

ఖాసా. విణ. (హిం. ఖాస్) సొంతమైన. (శ. ర)

ఖిందానము. సం. విణ. (అ. ఆ. అ) ఖేదపడుచున్నది.

ఖిఖి. సం. వి. ఇ. పుం. కిఖి, కొంకనక్క.

ఖిదిరుఁడు. సం. వి. అ. పుం. ౧. చంద్రుఁడు. ౨. తపస్వి. ౩. దరిద్రుఁడు. (కల్ప)

ఖిద్యమానము. సం. విణ. (అ. ఆ. అ) ఖేదపడుచున్నది.

ఖిద్రుఁడు. సం. వి. అ. పుం. దరిద్రుఁడు.

ఖిన్నము. సం. విణ. (అ. ఆ. అ) ౧. ఖేదము నొందినది, దుఃఖము నొందినది. ౨. దైన్యము నొందినది.

ఖిలము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. దున్ననిది. (నేల.) ౨. ఉత్సన్నము, చెడినది. వి. అ.న. శేషము, మిగిలినది.

శ్లో. అలం దగ్ధైః ద్రుమైర్దీనైః ఖిలానాం శివమస్తు
వః. సం. భాగ. ౬. ౪. ౧౬.

ఖిలీభవించు. సం. అ. క్రి. ఖిలమగు, చెడు.

వ... త్రివర్గనాశంబున నుభయలోకమార్గంబును
ఖిలీభవించు...కాశీ. ౫. ౨౯౮.

ఖు

ఖుంగాహము. సం. వి. అ. పుం. నల్లనిగుఱ్ఱము. (కల్ప)

ఖుడకము. సం. వి. అ.పుం. గుల్ఫము, చీలమండ.

ఖుదా. వి. (హిం.ఖుదా=స్వయంభువు, దేవుఁడు.) దేవుఁడు.

గీ...రాయలతోఁ బోరి గెలువ మనకు, వశమె
యైన ఖుదా యున్నవాఁ డటంచు. కృష్ణ. ౩.
౨౬. రంగా. ౨. ౨౫౨.

ఖుద్దున. క్రి. విణ. (హిం. ఖుద్) సొంతముగా. (శ. ర.)

ఖురణసుఁడు. సం. విణ. (-స్-అ.ఆ.అ) బుఱ్ఱముక్కువాఁడు.

ఖురప్రము. సం. వి. అ. పుం=క్షురప్రము.

ఖురము. సం. వి. అ. పుం. ౧. గొరిజ. ౨. నఖమనెడుగంధద్రవ్యము. ౩. మంగలకత్తి. ౪. మంచపుకోడు.

ఖురళి. సం. వి. ఈ. స్త్రీ. సాము.

ఖురాకము. సం. వి. అ. పుం. పశువు, జంతువు.

ఖురాలకము. సం. వి. అ. పుం. ఇనుపబాణము,గొరక.

ఖురాలికము. సం. వి. అ. పుం. ౧. మంగలపొది. ౨. ఇనుపబాణము. ౩. తలాఁపి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఖుర్దనము. సం. వి. అ. న. కుర్దనము, క్రీడ, ఆట.

ఖులాసా. హిం. వి. సౌఖ్యము, నెమ్మది. (శ. ర.)

ఖుల్లకము. సం. విశే. (అ. ల్లికా. అ) ఖుల్లము.

ఖుల్లమము. సం. వి. అ. పుం. ఘంటాపథము, బాట.

ఖుల్లము. సం. విశే. (అ. ఆ. అ) ౧. అల్పము, క్షుద్రము. ౨. దరిద్రము. ౩. నిష్ఠురము. ౪. దుష్టము. ౫. కనిష్ఠము, చిన్నది. (ఉదా: ఖుల్లపితామహుఁడు. కల్ప)

ఖుల్లసు. వి. (హిం. ఖులాస్) వివరము. (శ. ర.)

ఖుసీ. వి. (హిం. ఖుషీ) సంతోషము.

మ. ఖుసి మీఱఁగా సురధాణనిండుఁగొలు వై కూర్చున్నచో ...హర. ౧. ౨౨.

ఖూ

ఖూబు. అవ్య. (హిం. ఖూబ్) సెబాసు, బళీ.

మ. అవురా వా తెఱ లేట ఖూబు పిఱుఁదొయ్యారంబు మజ్ఝారె చ,న్గవతళ్కుల్ ...ప్రబంధ. ౪౫౪.

ఖే

ఖేగమనము. సం. విశే. (అ. ఆ. అ) అకాశమునఁ బోవునది. వి. అ. న. ఆకాశగమనము. పుం. కాలకంఠపక్షి.

ఖేచరము. సం=ఖచరము.

ఖేచరి. సం=ఖచరి.

ఖేచరుఁడు. సం=ఖచరుఁడు.

ఖేటము. సం. విశే. (అ. ఆ. అ) ౧. అధమము, గర్హ్యము. ౨. వృద్ధిజీవి, వడ్డిచేత బ్రతుకునది. వి. అ. పుం. ౧. పంటకాఁపు లుండెడుపల్లె. ౨. కఫము. ౩. గ్రహము. (రవ్యాది) ౪. సునందకము, బలరామునిగద. పుం. న. ౧. ఆఖేటము, వేఁట. ౨. చర్మము. న. ౧. గడ్డి. ౨. డాలు.

ఖేటాయించే=కేటాయించే. స. క్రి. (హిం. ఖేటా) వేఱుపఱుచు. (శ. ర.)

ఖేటి. సం. విశే. (న్. నీ. న్) ౧. పౌరుఁడు, పట్టనవాసి. ౨. కాముకుఁడు.

ఖేటించే. స. క్రి. (హిం. ఖేటా) విడిచిపెట్టు.

మ...మీ రాకోట ఖేటింపుఁ డ,న్నపథము ల్దప్పినవల్కు వల్కుఁ దగునే పాశ్చాత్యలోకేశ్వరా. రంగా. ౨. ౧౭౪.

ఖేటితానుఁడు. సం. వి. అ. పుం. వైతాళికుఁడు, స్తోత్రపాఠములతో మేలుకొలుపువాఁడు.

ఖేదకుఁడు. సం. విశే. (అ. దికా. అ) ౧. ఖేదపడువాఁడు. ౨. ఖేదపెట్టువాఁడు.

ఖేదనము. సం. వి. అ. న. ౧. దైన్యము, విన్నఁదనము. ౨. బడలిక. ౩. బాధ. ౪. దారిద్ర్యము.

ఖేదనీయము. సం=ఖేదయితవ్యము.

ఖేదము. సం. వి. అ. పుం. ౧. దైన్యము, విన్నఁదనము. ౨. బడలిక, అలయిక. ౩. బాధ, పీడ. ౪. దారిద్ర్యము, లేమిడి. ౫. రోగము.

ఖేదయత్. సం. శత్రు. ఖేదపెట్టుచున్న.

ఖేదయిత. సం. విశే. (ఋ. త్రీ. ఋ) ఖేదపెట్టువాఁడు.

ఖేదయితవ్యము. సం. విశే. (అ. ఆ. అ) ఖేదపెట్టఁదగినది.

ఖేదించే. సం. అ. క్రి. ఖేదపడు.

వ...అంగదుండు విన్నఁదనంబు సెంద హనుమంతుండు ఖేదింప లక్ష్మణుండు వగలం బొగుల ... భా. రా. యు. ౨౩౭౪.

ఖేదితము. సం. విశే. (అ. ఆ. అ) ౧. బాధితము, నొప్పింపఁబడినది. ౨. కలఁతపెట్టఁబడినది. ౩. ఖేదముగలది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఖేద్యము. సం=ఖేదయితవ్యము.

ఖేయము. సం. విణ. (అ.ఆ.అ) ఖననీయము, త్రవ్వఁదగినది. వి. అ. న. పరిఖ, అగడ్త. పుం. నీళ్లు పాఱుటకు వీలుగాఁ గట్టినఆనకట్ట.

శ్లో. సేతుశ్చ ద్వివిధో జ్ఞేయః ఖేయో బద్ధ్యస్తథై
వ చ, తోయప్రవర్తనాత్ఖేయో బద్ధ్యస్స్యాత్త
న్నివర్తనాత్. (అని నారదుఁడు. సం. విజ్ఞా.
వ్యవ. వ్యాఖ్య-శ. ర.)

ఖేల. సం. వి. ఆ. స్త్రీ. క్రీడ, ఆట.

ఖేలనము. సం. వి. అ. న. ౧. కదలుట, అల్లల్లాడుట. ౨. క్రీడ, ఆట. ౩. క్రీడాసాధనము. (చదరంగము మున్నగువానియందలికాయ, నెత్తపలక, మొ.)

ఖేలని. సం. వి. ఈ. స్త్రీ. శారిఫలము, నెత్తపలక.

ఖేలము. సం. విణ. (అ. ఆ. అ) ౧. క్రీడించునది, ఆడునది; విలాసయుక్తము. ౨. చలించునది, అల్లల్లాడునది. వి. అ. పుం. వేణువు, నెదురుకీ. (కే. ని.)

ఖేలి. సం. విణ. (ఇ) ఆకాశమునఁ బోవునది. వి. ఇ. స్త్రీ. క్రీడ, ఆట. పుం. ౧. బాణము. ౨. జంతువు. ౩. పక్షి. ౪. సూర్యుఁడు. ౫. గీతము. (విల్యమ్సు)

ఖేల్లాహము. సం. వి. అ. పుం. తెల్లనితోఁకయు జూలును గలకపిలవర్ణపుగుఱ్ఱము. (మే. ని.)

ఖేసరము. సం. వి. అ. పుం- ఎగురుదానివలె త్వరగాఁ బోవునది-కంచరగాడిద.

ఖై

ఖై(కై)ది(దీ). వి. (హిం. ఖైదీ) చెఱలో నుంచఁబడినవాఁడు. (శ. ర, వా.)

ఖై(కై)దు. వి. (హిం. ఖైద్.) చెఱ, కారాగృహము. (శ. ర, వా.)

ఖైలికము. సం. విణ. (అ. ఈ. అ)-ఖిలమందలిది-అనుబంధమున నున్నది.

ఖో

ఖోంగాహము. సం. వి. అ. పుం. తెలుపును గోదుమరంగును గలగుఱ్ఱము. (వై. ని.)

ఖోటి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. నేర్పుకత్తె, జాణ; మాయలాఁడి.

ఖోడుఁడు. సం. విణ. (అ. ఆ. అ) కుంటివాఁడు. వి. అ. పుం. శని. (వై. ని)

ఖోరము. సం=ఖోలము. (కల్ప)

ఖోలకము. సం. వి. అ. పుం. ౧. శిరస్త్రాణము. ౨. పుట్ట. ౩. పూగకోశము, పోఁకగుల్ల. ౪. పాకము. (కల్ప)

ఖోలము. సం. విణ. (అ.ఆ. అ) కుంటిది. (కల్ప)

ఖోలి. సం. వి. ఇ. స్త్రీ. తూణము, అమ్ములపొది.

ఖోల్ముకము. సం. వి. అ. పుం-ఆకాశమున కొఱవివలె ఎఱ్ఱగా నుండునది-అంగారకగ్రహము.

ఖ్యా(క్శా)త. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) చెప్పువాఁడు.

ఖ్యాతగర్హణుఁడు. సం. విణ. (అ. ఆ. అ) అపగీతుఁడు, ప్రసిద్ధమైననింద గలవాఁడు. (వై. ని, అమరము.)

ఖ్యా(క్శా)తము. సం. విణ. (అ. ఆ. అ) ౧. చెప్పఁబడినది. ౨. ప్రసిద్ధము, వాసి కెక్కినది. ౩. ఘోషితము, చాటఁబడినది. వి. అ. న. ౧. ప్రకటనము, చాటుట. ౨. చెప్పుట.

ఖ్యా(క్శా)తవ్యము. సం. విణ. (అ.ఆ.అ) చెప్పఁదగినది.

ఖ్యా(క్శా)తి. సం. వి. ఇ. స్త్రీ. ౧. ప్రసిద్ధి, వాసి. ౨. చెప్పుట. ౩. ప్రశంస, పొగడ్త. ౪. (వేదాంత) జ్ఞానము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఖ్యా(క్యా)నము. సం. వి. అ. న. చెప్పుట.

ఖ్యా(క్యా)నీయము. సం=ఖ్యాతవ్యము.

ఖ్యాపకము. సం. విణ. (అ. పికా. అ) ౧. తెలుపునది, చెప్పునది. ౨. ప్రకాశకము, బయలుపఱచునది.

ఖ్యాపనము. సం. వి. అ. న. ౧. ప్రకటించుట, తెలుపుట, బయలుపుచ్చుట. ౨. ప్రసిద్ధముచేయుట, ప్రసిద్ధిపఱచుట.

ఖ్యే(క్యే)యము. సం=ఖ్యాతవ్యము.

గ

గ. ఉభ. ఒకానొకయక్షరము.

గ. సం. వి. అ. పుం. ౧. గంధర్వుఁడు. ౨. విఘ్నేశ్వరుఁడు. న. గానము. ఆ. స్త్రీ. గాథ-నానార్థరత్నమాల-(దీనికి తెలుఁగున వ్యస్తప్రయోగము లేదు.)

గంగ. విణ. పెద్ద. (చూ. గంగడోలు.)
జ: గంగడోలు, గంగరావి, గంగరేను.

గంగ. సం. వి. ఆ. స్త్రీ. ౧. భాగీరథి, హిమవత్పర్వతమునుండి ప్రవహించుచున్నయొకానొకనది; నది, ఏఱు.
గీ. మిన్న యాగౌతమీగంగ వన్నె కెక్కు. రసిక. ౬. ౧౭౩.
౩. ఉదకము, నీరు.
ఉదా: ఈబావిగంగ మంచిది. నేను వానియింట ఇంత గంగయైనను త్రాగలేదు. (బ్రౌ- ఈయర్థము తెనుఁగుననే కలదు.)

గంగక. సం. వి. ఆ. స్త్రీ=గంగ.

గంగడోలు. వి. (√గంగ. క. గంగదొవల్) ౧. గళముక్రిందితోలు, గళకంబళము, ఆవులకును ఎడ్లకును మెడక్రింద వ్రేలాడెడిపెద్దతోలు.
వ. వెడఁదవీపులును దోరంపుగంగడోళ్లును సైవ్రాలువృషభంబులదర్పవికారంబులవలనను... హరి. పూ. ౫. ౧౪౨.
సీ. శరధులు నాలుగు గొరిజపట్టులు గాఁగ సైలింపనది గంగడోలు గాఁగ. నరస. ౧. ౫౭.
౨. పెద్దడోలు.
సీ. సాస్నయుఁ బెద్దడోల్చను గంగడోలన... ఆం. భా. ౩. ౪౭.

గంగనమ్మ. మి. వి. ఒకానొకగ్రామదేవత.
గీ. గొప్పచింబోతుకదుపులఁ గూర్చి నీకు, గావు వెట్టింతుఁ జుమ్మి యోగంగనమ్మ. నీలా. ౧. ౧౧౩.

గంగనురుఁగులు. మి.వి. బ-గంగలోని నురుఁగులవలె నుండునవి-భక్ష్యవిశేషము.
ద్వి. వరుగు లప్పడములు వడియముల్ గంగ, నురుఁగులు... ప్రభులిం. ౪. ౧౫౦పా. ౧౯పం.

గంగమయిల. వి. నలుపు. విణ. నల్లనిది. (బ్రౌ.)
గంగమయిలావు=నలుపును పసుపును గలసినవర్ణము గలయావు. (శ. ర.)

గంగమ్మ. మి. వి. (గంగ + అమ్మ) ౧. గంగనమ్మ. (శ. ర.) ౨. గంగాదేవి.
గీ. విమలడిండీరఖండశండములతోడ, మురువు తీవియు నామోదమును జవంబు, వడువు నొప్పంగ గంగమ్మ నడువవమ్మ. భీమ. ౪. ౧౭౫.

గంగరావి. వి. (√గంగ) బ్రహ్మదారువు†.
రగడ. రమణ నెసఁగెడుగంగరావులను రావులను ...భాను. ౨. ౬౯.
సీ...గంగరావి యంచనఁగను బ్రహ్మదారు...ఆం. భా. ౨. ౪౨. (దీనిపూవులు పెద్దవిగను పసుపుపచ్చగను ఉండును. బ్రౌ.)

గంగరేను, గంగరేఁగు. వి. (బ. గంగరేఁగులు-√గంగ) పెద్దకాయలు గలయొకజాతిరేఁగు†. (దీనిపూవులు పెద్దవిగను పసుపుపచ్చగను ఉండును. బ్రౌ.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ...జానపండులు గంగరేనుపండ్లు. కాళ.౩.౬౯.

గీ...కర్కంధువు దనర్చు గంగరేఁ గ,నంగ... ఆం. భా. ౨. ౪౫.

గంగసిందూరము. మి. వి. బొట్టు పెట్టుకొనుటకు ఉపయోగించునొకజాతిసిందూరము. (వా)

గంగాక. సం. వి. ఆ. స్త్రీ=గంగ.

గంగాజలములు. సం. వి. అ. న. బ. ధాన్యవిశేషము.

సీ. అర్థిఁ బ్రయాగంబు లార్జింప నార్జింపఁగా నోప మెట్లు గంగాజలంబు,లు ... క.విజ. ౧. ౧౩.

గంగాద్వారము. సం. వి. అ. న-గంగ భూమి కవతరించినప్రదేశము-హరిద్వారము, మాయాపురి.

గంగాధరుఁడు. సం. వి. అ. పుం. ౧. మిన్నువాఁకతాలుపు, శివుఁడు. ౨. సముద్రుఁడు. (త్రి. ని.)

గంగాపుత్రుఁడు. సం. వి. అ. పుం. ౧. భీష్ముఁడు. ౨. కుమారస్వామి. ౩. గంగాతీరమున యాత్రికులచే స్నానాదిక్రియలు చేయించుబ్రాహ్మణుఁడు. ౪. ఒకానొకసంకీర్ణజాతివాఁడు.

గంగాళము. వి. (క. గంగాళ. త. కంగాళం.) ౧. మూతివెడలుపు గలపెద్దపాత్రము.

సీ...తతముఖభాండాఖ్య తనరు బాన,పవ్వ గంగాళము...ఆం. భా. ౨. ౨౪౬.

ఉ. వేళమె కోడికూఁత యగువేళలఁ జల్దిభుజించి బండ్లు గం,గాళము కూడునీరు చవుకారముఁ దేవిడియంపుఁజొక్కులో,మైలలమోపు వీపున నమర్చినరేవుగుఱ్ఱాని నెక్కి వ,య్యాళిగఁ బోవు వాఁడు...శుక. ౩. ౧౦౩.

౨. భోజనపాత్రము.

గీ. మగనిఁ గూర్కకు మనుచు నమ్మాయలాఁడి, వెడఁదగంగాళమునఁ గూడు గుడిచి లేచి. వేం. పంచ. ౪. ౪౫౬.

గంగి. వి. సాధు వైనయావు.

ద్వి. మంచిగంగులపాలు మఱిఁగంగఁ గాఁచి. బస. పు. ౩. ౪౧౩ పం.

విశే. సాధు వైనది; పూజ్యము.

ఉత్సాహ...గంగిగోవువంటిసాదుబాఁపనిన్ నినున్, జనునె పలుప యనఁగ...కళా.౭.౩౦.

శా. అన్నా చెల్లెల నయ్యెదన్ విసువు నీకన్నంబు వెట్టింతు నా,హృన్నాథున్ ద్విజు గంగికత్తి నకటా హింసింప నేలయ్య...భాగ. ౯. ౨౪౬.

జ: గంగిరెద్దు, గంగెద్దు, గంగెద్దులాట.

గంగిక. సం. వి. ఆ. స్త్రీ=గంగ.

గంగిరెద్దు. వి. (గంగి + ఎద్దు)=గంగెద్దు.

సీ. గంగిరెద్దుకు లేవె ఘనతూర్యరావముల్ కలిమి గల్గదె వారకామినులకు. రామలిం. ౧౦.

గంగెద్దు=గంగిరెద్దు. వి. (గంగి + ఎద్దు) దాసరులు శృంగారించి యాడించునట్టియెద్దు, దేవవృషభము.

గీ. వెలయు గంగెద్దు నా దేవవృషభసంజ్ఞ. ఆం. భా. ౨. ౨౬౧.

గంగెద్దులాట. వి. (√ గంగెద్దు) గంగెద్దువేషము వేసికొని యాడెడియాట, బాలక్రీడావిశేషము.

సీ. బండ్లికలును జొప్పబెండ్లమంచంబులు గంగెద్దులాటలు ... గీ. అకట యగచాట్లప్రాఁతలై యాడుకొనుచు. హంస. ౩. ౧౪౬.

గంగోలము. సం. వి. అ. పుం. గోమేదకమణి.

గంజే. వి. కృషికి యోగ్యమైనభూమి. (శ. ర.)

గంజ. సం. వి. ఆ. స్త్రీ. ౧. గుడిసె. ౨. కల్లుదుకాణము, కల్లుపాక. ౩. మద్యభాండము, కల్లుకుండ. ౪. గని. ౫. గంజాయి.

క. శిలముఁ బట్టియు గంజా,హాల లుపాంసనభజించునధముల బైటం,జాలఁడు వైవన్...ఆము. ౪. ౪౭.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గంజెనగాలు. వి. బాలక్రీడావిశేషము.

సీ. గంజనగాలన ఖంజపాదక్రీడగాఁ జెలంగు ...ఆం. భా. ౨. ౩౦౭.

గంజనము. సం. విణ. (అ. ఆ. అ) తిరస్కరించునది.

గంజము. సం. వి. అ. పుం. ౧. గని. ౨. భాండాగారము, బొక్కసము. ౩. గోష్ఠము, పసులసాల. ౪. హట్టము, అంగడి. ౫. తిరస్కారము.

గంజా=గంజాయి. వి. (త. కంజా. హిం. ఘంజా.)

సీ. సారాయికోహెర గంజాపాడు ల్దెమ్మంచు నంగండు ల్వాడిఁ గొల్లలాడి రనుచు. కువల. ౧. ౪౧.

గంజాయి=గంజా. వి. ౧. కైపు పుట్టించునట్టి ఒకానొక మొక్క. ఆం. భా. ౨. ౭౩.

౨. గంజాయిచెట్టుఆకు. ఆం. భా. ౨. ౪౧.

౩. కైపు గలుగుటకై గంజాయిపత్తిరితో చేయు పదార్థము, బంగు.

ద్వి. గంజాయి దినె నేమి కలు ద్రావె నేమి. ద్వి. హరిశ్చ. ౨. ౧౯౯ పా. ౧౪౫౧ పం.

సీ. బంగు గంజాయి నాఁ బరఁగుఁ గలంజాఖ్య ...ఆం. భా. ౨. ౩౦౪.

గంజి. వి. (సం. కాంజికమ్. త. కంజి. క. తు. గంజి.) అన్నము వార్చినరసము.

సీ. తలఁ బడ్డగుదియదెబ్బలఁ బాఁతమసి యిడియంబలిగంజిండ్ల నడుగువారు. ఆము. ౬. ౯౫. ఆం. భా. ౨. ౨౫౦.

జ: గంజిగుల్ల, గంజితోరక.

గంజిక. సం. వి. ఆ. స్త్రీ=గంజ.

గంజిగుల్ల. వి. (గంజి + గుల్ల) నీటిబుగ్గవలె లేచెడి బొబ్బ. (శ. ర, బ్రౌ.)

గంజితోరక. వి. (√ గంజి) గంజిమీఁదిమీఁగడ. (శ. ర.)

గంజే. వి. కూరలు మున్నగునవి అమ్మువీథి, బజారు. (చి. ని, శ. ర.)

గంట[1]. వి. (సం. ఘంటా. క. గంటె.) ౧. ఘంట, వాద్యవిశేషము.

గీ. గజముపై గంట వేయించి కలయ వీటఁ, జాటఁగాఁ బంచె నతఁడు...రామా. ౯. ౨౫.

(నందివర్ణనము.) సీ. కనకాచలేంద్రంబు గళమునఁ గట్టినకమనీయ మగుపైఁడిగంట గాఁగ. కు. సం. ౯. ౨౨.

౨. కింకిణి, అలంకారముగా ధరించుచిఱుగంట.

సీ. గంటలమొలనూలు కడిఁదిమొద్దాణంబు నంగరఁబులు వెట్టె నపిడ యోర్తు. యయా. ౪. ౯౯.

౩. రెండునరగడియలకాలము.

(వ్యవ) రేయింబవలును ఇరువదినాలుగుగంటలు.

౪. ఒకగడియ. (చూ. గడియారము.) ఆం. భా. ౩. ౫౩.

జ: గంటలమ్మ, గంటవేఁట.

గంట[2]. వి. (క. గంటికె) గడ్డిదుబ్బు, తృణస్తంబము.

గీ. గంట యనఁ బైరుదుబ్బును ఘటిక యొప్పు. ఆం. భా. ౩. ౫౩. (ప్రాఁతిప్రతిపా.)

ఉ. కాలునిదున్న నంది నయి గంటయు దున్నకమంటినా మహా, కాలునినంది దున్న నయి కర్దమమగ్నత లేక మంటినా, హాలికు లెన్నఁడుం దెగనియాపలచేలును జొడుమళ్లునుం, గాలలి నేల సాగి రిలఁ గల్గుపసిం గొని పేస మున్నగన్. ఆము. ౪. ౧౨౪.

గీ. జొల్లుగంటల నాఁబోతు లుల్లసిల్లె. ఆము. ౪. ౧౫౬.

వ...ఏ మాతనిపితృపితామహులము మాపట్టినయవురుగంటవే ళ్లెల్లం గాలుండు మూషకవ్యాజంబునఁ దరతరంబ కొఱికిన నొక్కవేర తక్కి యున్నది. భార. ఆది. ౨. ౧౪౩.

శ్లో. వీరణస్తంబకే లగ్నాః సర్వతః పరిభక్షితే. మూషకేన నిగూఢేన గర్తేస్మిన్నిత్యవాసినా. సం. భార. ఆది. ౧౩. ౧౭.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గంటకట్టు=గంట యేర్పడినది యను,దుబ్బుకట్టు. (శ. ర.)

గంటకత్తి=సస్యనాశము.

సీ. గంటకత్తి యనంగఁ గనుపట్టు నాశంబు ... ఆం. భా. ౨. ౨౩౭.

గంటము. వి. (త. గంటం.) ఉక్కు మున్నగువానితోఁ జేయఁబడి తాటాకులమీఁద వ్రాయుట కుపయోగించుసాధనము.

గీ. పసిఁడిగంటాన...భీమ. ౧. ౮౦.

చ. గడియకు నూఱుపద్దెములు గంటము లేక రచింతు ... నే, నడిదమువాఁడ నూరనసమాఖ్యుఁడ నా కొకరుండు సాటియే. (చాటువు) ఆం. భా. ౨. ౧౮౯.

గంటలమ్మ. వి. (గంట¹లు+అమ్మ) ఒకానొకగ్రామదేవత. (శ. ర.)

గంటవేఁట. వి. (గంట¹+వేఁట) రాత్రి యాడెడిఒకవిధ మగువేఁట, మృగయావిశేషము. (ఇందు దీపములను చిఱుగంటలను ఉపయోగింతురు. బ్రౌ.)

గీ. ముంగివేఁ టేదువేఁట సివంగివేఁట, యిఱ్ఱివేఁటయు గఁటవేఁ టెద్దువేఁట, మొదలుగాఁ గలవేఁటలయద నెఱింగి, తిన్నఁ డొక్కొక్కతూరు వర్తింపఁ దొడఁగె. కాళ. ౩. ౪౭.

గీ. గంటవేఁటలఁ దిరుగాడుకఱకు టెఱుకు, మూఁక...వేం. పంచ. ౪. ౨౪౦.

గంటవేఁటరి=గంటవేఁట యాడువాఁడు.

ద్వి. వెడవిల్తుఁ డనుగంటవేఁటరి గూఁట, నిడినవి వియపోలె నిరుఁ డస్తమించె. అ. మ. క. ౨. ౮౭ పా. ౫ వం.

గంటి. వి. (√గంటు) ౧. గాయము, క్షతము.

సీ... విను మొక్కనాఁ డత్తపస్వి వ్రేల్నాటి దర్భ. ఆ. గంటిఁ నూరయసను గాఱిన వర్తించె, నతఁడు తపముసిద్ధి కాత్మఁ బొంగి. భార. శల్య. ౨. ౧౬౦.

శ్లో. క్షతేః కిల కరే రాజంస్తస్యశాకరసో ద్రవత్. సం. భార. శల్య. ౩౯. ౩౮.

ఉ. పంటికొలందిఁ జక్కెరలపానక మూరెడు కావిమోవిఁ బ్రెన్గంటి యొనర్చి గుబ్బ లెద గట్టిగఁ జేర్చి కవుంగిలించి...రసిక. ౪. ౧౪.

౨. రంధ్రము, కన్నము.

సీ. క్రౌంచాచలముపోటుగంటిఁ దూఱినరాజహంసము ల్వడి హళాహళులు సేయ. విజ. ౬. ౩. ౨౫.

క. తోడిఁదొడిఁ గ్రోవులప్రవ్వల, విడిచి దివిరు లార్చి గంటివెలుఁ గాలోనన్, బడకుండఁ కెలులు మాటఁగ,నొడయని క్రియ నుల్కు లేక యొకరుఁడు సొచ్చెన్. ద్వా. ౧౦. ౧౨౨.

గంటిసేయు=క్షతముచేయు, గాయము గలదిగాఁ జేయు.

సీ. కోవెల లిగురాకుఁ గొఱికిన నాథుని యధరంబు గంటి సేయంగ నెంచు. దశా. ౩. ౧౭.

గంటిపఱుచు. స. క్రి. (√గంటిపడు) గంటిపడఁ జేయు.

(రంధ్రముపడఁ జేయు)

సీ. ఈసంకుమదగంధి యీదాడిమవనంబుఁ గాపాడుఁ జిలుకలు గ్రమ్మకుండ ... గీ. ఫలసముత్కరములు గంటిపఱుచు ననుచు. చంద్రా. ౪. ౧౯౩.

గంటివ(ప)డు. అ. క్రి. (గంటి+పడు)

(గాయముపడు)

లయగ్రాహి. వెంటఁ బడి పట్టుకొని గొంటుకన మేర్పడఁగ, గంటివడఁ దాఁచుచు మగంటిమి దలిర్పన్. భా. రా. యు. ౧౪౩౦.

వ. ఒండొరువుల మఱుపెట్టి చూచు నెలగోలుమూపుల నితరేతర ధైర్యంబులు గంటిపడ...పా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౮. ౨. ౫౨. (క్షీణ మగు అని భావము) అని. ౩. ౧౬.

గంటివెట్టు. స. క్రి. (గంటి + పెట్టు) గంటిపడఁ జేయు.

(బొట్టెపెట్టు)

క. నేఁటి కిది గంటివెట్టఁగ, నేటికి నీబోయ వింట
నిడ్డనరము లీ,పూఁటఁ గడపఁ జాలవె యొక,
నాఁటం బ్రాణంబు సనునె నవసినమాత్రన్.
కేయూర. ౩. ౧౪౩.

గంటీలు=గంట్లు. (క. గంటు) వి. బ. కర్ణవేష్టనవిశేషము, ఒకవిధ మగుచెవిప్రోఁగులు.

సీ...ప్రోఁ గన గర్ణ వేష్టనసంజ్ఞయై వెలయుఁ దద్వి,
శేషాభిధానమై చెలఁగు గంటీ లొంట్లుపోఁ
గులు చాకట్లు నాఁగ...ఆం. భా. ౨.౧౪౭.

గీ. గిలుకుమట్టెలు గంటీలు జిలుఁగుఱవిక, సన్న
మావేయికన్నులచలువచీర, పసిమిఁ జిల్కెడు
ముంజేతిపచ్చ లమర, దుడ్డెతనమునఁ దిరుగా
డు రెడ్డిసాని. హంస. ౪. ౧౩౭. నవనాథ. ౧.
౫౮ పా. ౧౬ పం.

గంటు. స. క్రి. గాయపఱచు, గాయము గలవానినిగాఁ జేయు.

ఉ. వేఁదుఱుగొన్నమానవుని వేమఱు గంటియు
బిట్టు కాల్చియున్, మోఁదియు నీటఁ ద్రొక్కి
యును మున్కొని తీర్పఁ గడంగువెజ్జునట్లు
... నృసిం. ౫. ౧౨.

వి. (సం. గ్రంథిః. క. గంటు) ౧. గంటి, గాయము, క్షతము.

సీ. చికిలిచందురకావిచిగురాకుమనుమోవి నంటిన
మొనపంటిగంటుఁ జూచి. శుక. ౧. ౨౨౬.

౨. ముడి, గ్రంథి.

(క) హృదయగ్రంథి.

చ. దగదగ మంచుఁ గ్రొమ్మెఱుఁగుఁదండముకైవడి
గంటు లాఱుచుం, బగుల మనంబు చించుకొని
మానిని విద్య యనంగఁ బుట్టి ... ప్రబోధ.
౫. ౧౦౭.

సీ. బంధత్రయంబునఁ బవనంబు మధ్యమనాళిమా
ర్గమునకు నూలుకొలిపి, గంటు లాఱుఁ బగు
ల్పఁ గడు హెచ్చువహ్నిచే మీఁదికుండలిక
న్య మేలుకొలిపి. వరాహ. ౧౦. ౫౪.

(చ)-వెండ్రుకల-ముడి.

ఆ. బలియుఁడపుడు వెండ్రుకలు పాచి ముడిచి
గం, టెసఁగఁ దాల్చి వీరరసికవృత్తి, నుద్ధతుం
డు మల్లయుద్ధప్రసాధనం, బమర నిలిచె వే
డ్క నమితబలుఁడు. భార. సభా. ౧. ౨౦౦.

గీ. తోయజానన మఱియోర్తు ధూప మొసఁగి, గో
వజవ్వాది పంకించి కురులు దువ్వి, గంటుగా
వైచి...పార్వ. ౫. ౧౨౯.

(ట) సంచియొక్క-ముడి.

మ... పెలుచం గంటు పుటుక్కునం దునిసి వే
పృథ్వింబడెం జాలె... ఆము. ౪. ౩.

౩. గనుపు, పర్వము.

సీ...కన్ను కనుపు గంటు గను పంచనఁగఁ బర్వ,
గీ. మమరు...ఆం. భా. ౨. ౮౪.

జ: గంటి, గంటిపఱుచు, గంటివడు, గంటివెట్టు, గంటువెట్టు, గంట్లకచోరము, గంట్లకానుగు.

గంటుబారంగి. వి. (క. గంటుబారంగి.) బారంగి, భార్గి, ఓషధివిశేషము.

గీ ... బారంగి గంటుబారంగియుఁ జిఱుతేఁ క
నఁగ భార్గి వెలయును...ఆం. భా. ౨. ౫౪.

గంటువెట్టు. స. క్రి. (గంటు+పెట్టు) ముడివడఁ జేయు, ముడుచుకొను.

వ. ఏనిట్టిదాని వినం జాల ననుచు మొగంబు గం
టువెట్టుకొని దిగ్గన లేచి పోయె. భార. ఉద్యో.
౩. ౮౩.

శా. చన్నే వానిపరాభవంబునకు నుత్సాహంబు
సేయంగ నీ,కన్నన్ మోములు గంటువెట్టు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కొని రోషాయత్తుఁడై యత్తఱిన్. నిర్వ. ౩. ౧౦౮.

గంటె¹. వి. గఱిఁటె.

గీ...గంటె గఱిఁటె నా మనుసు గంటి ... ఆం. భా. ౨. ౨౪౩.

ఆ. గంగిగోవుపాలు గంటెఁడైనను జాలు. వేమ. ౧. ౧౦౫.

గంటె². వి. సజ్జపైరు, సస్యవిశేషము. కీ.

వ...గంటెకొఱ్ఱతలుచును...భీమ. ౩. ౫౮.

బ. సజ్జలు, ధాన్యవిశేషము.

గంటెకామ. వి. ఒకానొకచెట్టు. (శ.ర.)

గంట్లకచోరము. వి. (√ గంటు.) షడ్గ్రంథికకీ. (శ.ర.)

గంట్లకానుగు. వి. (√ గంటు.) షడ్గ్రంథము, ఒకజాతికానుగు కీ. (శ.ర, చి. ని.)

గంట్లము. వి. గర్భిణులకు పెట్టుసూడిద ?

సీ. పూలతేనెలయందుఁ జూలాలిగోర్వంకపిండు
గంట్లంబులు పెట్టి పెట్టి. యయా. ౪. ౨౫. (శ.ర. పా-గెంట్లంబులు. ముద్రి.ఇంకను విచార్యము.)

గంట్లు. వి. బ=గంటీలు. (చూ. అనంతునిగంట్లు.)

గండ¹. వి. (సం. గండః. క. గండ=౧. శూరుఁడు. ౨. మగఁడు. త. కండన్=౧. శూరుఁడు. ౨. మగఁడు) శూరుఁడు, వీరుఁడు; మగఁడు.

ఉభయరగండ (గండఁడు)=గజపతులకు అశ్వపతులకు మగఁడు.

సీ. విమతకీర్తిప్రతాపములు నీచే సమకట్టు నే
యుభయరగండబిరుద. నరస. ౫. ౨౦.

చ. ఉభయరగండ తావకరణోగ్రజయానకము
ల్గుభుల్గుభు,ల్గుభు లని మ్రోయఁగా భవదకుంఠి
తవీరభటు ల్ప్రభుల్ప్రభు,ల్ప్రభులని శత్రు
భూపతులపైఁ జోరఁబాఱ నెడ న్విభుల్విభు,
ల్విభు లని సంభ్రమింపుదురు వేడ్క నభర్వ
సుపర్వభామినుల్. నరస. ౨. ౭౯.

మూరురాయరగండ (గండఁడు)=గజపతులకు అశ్వపతులకు నరపతులకు మగఁడు.

గీ. మూరురాయరగండపెండారమణిమ, రీచిరిం
చోళిఁ గలయు నావృతము లగుచు, నంకపాళి
నటద్దుకూలాంచలములు, చిత్రమాంజిష్ఠవిభ్ర
మశ్రీ వహింప. మనుచ. ౧. ౧౨.

గండరగండ(గండఁడు)=శూరులకెల్ల శూరుఁడు.

గీ...మేనగట్టురాకన్నియయును, గలుగుజగమున
గండరగండవేల్పు. అచ్చ. రా. యు. ౫౯౯.
నరస. ౫. ౨౦.

జ: గండకత్తెర, గండగొడ్డలి, గండగొడ్డలితాల్పు, గండపెండరము, గండపెండారము, గండపెండెము, గండపెండెరము.

గండ². వి. మ్రొక్కుబడి. (చూ. గండదల, గండదీపము.)

జ: గండదల, గండదీపము.

గండఁడు=గండ¹.

(శూరుఁడు, వీరుఁడు; మగఁడు)

క. గండఁడు శంభుద్రోహర, గండఁడు మహి న
న్యద్దైవగండరులకుఁ దా,మిండఁ డగువీరభ
ద్రుఁడు, దండెత్తె...వీర. ౫. ౭౯. (ద్రోహరగండఁడు=ద్రోహులకు మగఁడు-రెండర్థములకు నిదే యుదాహరణము.)

గండకత్తెర. వి. (గండ¹ + కత్తెర.) మెడను కత్తిరించుకొనెడి యొకవిధమైనకత్తెర; వాఁడియైన కత్తెర.

క. ఈ మెఱుఁగుగండకత్తెర, చే మిడిదల యిచ్చు
సాహసికుఁడు శిరం బ,ట్లే మగుడఁగ నదుకు
కొనం,గా మని చంపుఁ దనుఁ జంపఁ గడఁ
గినవానిన్. కళా. ౬. ౪౩.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ద్వి. దండి పెద్దలమనో ధైర్యంపులతకు, గండకత్తెర దీనికలికివాల్చూపు. విష్ణుమాయావిలాసము. ౪. (శ.ర.)

గండకము. సం. వి. అ. పుం. ౧. ఒకవిధమైనశిశుభూషణము, పులిగోరుపదకము. ౨. ఖడ్గమృగము. ౩. అంతరాయము. ౪. విద్యాభేదము. (మే. ని.) ౫. అశ్వకంఠాలంకారము. (వై. ని.) ఝషకులార్భకము, చేఁపపిల్ల.

ఆ. కన్నతల్లి కన్నఁ గరుణ శే దొక వేళఁ, బట్టిఁ బట్టి తివియుఁ బార్థివేంద్ర, గండకముల కిట్టి గండముల్ గల విఁకే, మనఁగ వచ్చు నెట్లు మనఁగవచ్చు. దశా.౧. ౧౩౬.

గండకి. సం. వి. ఈ. స్త్రీ. ౧. గంగానదికి ఉపనదియగుఒకయేఱు. ౨. ఆఁడుఖడ్గమృగము.

గండకీపుత్రము. సం. వి. అ.పుం. సాలగ్రామశిల.

గండకుసుమము. సం. వి. అ. న. ఏనుఁగుచెక్కిలినుండికాఱుమదము.

గండగొడ్డలి. వి. దే. (గండ^1 + గొడ్డలి. త. కండకోడలి.)

సీ. పులుల మొత్తంబుల బోనులఁ జొరఁ ద్రోలి గండగొడ్డండ్లచేఁ జెండి చెండి. రసిక. ౧. ౧౧౦.

ద్వి. గండగొడ్డట రాజకంఠనాళములు, చెండిచెండాడివైచినబడలికయొ. ద్వి. పరమ. ౨. ౧౨౪ పా. ౧ పం.

సీ. ఖండపరశు వొప్పు గండగొడ్డలి యన...ఆం. భా. ౨. ౨౧౬. (ప్రాఁతప్రతిపా.)

జ: గండగొడ్డలితాల్పు.

గండగొడ్డలితాల్పు. వి. (గండగొడ్డలి + తాల్పు) పరశురాముఁడు.

సీ. బలురాచమిన్నపోఁజుల బిట్టు సెలవినగండగొడ్డలితాల్పు గండడంచె. అచ్చ. రా. యు. ౨౨.

గండగ్రామము. సం. వి. అ. పుం. పెద్దగ్రామము. (విల్యమ్సు)

గండదల. వి.(గండ^2 + తల.) మ్రొక్కుబడికి ఇచ్చెడితల, బలిగా ఇచ్చెడితల.

సీ. మును బావమఱఁదు లిమ్ముల నంబికకు గండదల లియ్య నిరువురతరుణు లపుడు, ప్రార్థింపనద్దేవి ప్రత్యక్షమై వీరిప్రాణంబు లిచ్చెదఁ బాసియున్న,బొందులు దలలును బొందింపుఁ డనిన...భోజరా. ౫. ౨౪౯.

గండదీపము. మి. వి. (గండ^2 + దీపము) మ్రొక్కుబడిదీపము.

క. ఆనాతిఁ జూచి తలవరు, లే నెలఁతయొ గండదీప మెత్తఁగ వచ్చెన్, బోని మ్మని కనుఁగొన న,మ్మానిని గుడి సొచ్చి కనియె మగనిన్ మగువన్. శుక. ౨. ౪౯౫.

గండపెండరము=గండపెండారము.

సీ. పొసఁగ నాదలల పూనొచ్చమిడికమ్ములఁ బూని డాకాల గండపెండర మమర్చి.అచ్చ.రా. యు. ౨౦౩.

గీ. పెద్దపీతాంబరము గండపెండరంబు.దశా. ౬. ౨౫౦.

గండపెండారము=గండపెండరము, గండపెండెరము, గండపెండెము. (గండ^1 + పెండారము.) వి. శూరులు కవులు మొదలగువారు కాలను బిరుదుగా ధరించెడుఅందె.

సీ. డాకాలిగండపెండారంబుదాపున బొమ్మలై వైరిభూభుజులు వ్రేల. కాశీ. ౧. ౪౫.

సీ. జేజేలయెకిమీలఁ జెక్కినగండపెండారంబు పదమునన్ గండుమీఱ. దశా.౩.౧౮౭.

గండపెండె(డియ)ము=గండపెండారము.

సీ. తోలువేల్పురాప్రతిమలచెక్కడపుగండపెండెంబు డాకాల దండిఁ జూప. ఉ. రా. ౨. ౪౨, ౭. ౨౯౭.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గండపెండె(డే)రము=గండపెండారము. (క.గండపెండేర.) ఆము. ౬. ౯౮.

సీ. దండగా మగరాలు దాపినబలితంపుగండపెండెరము డాకాలఁ గ్రాల. రసిక. ౧. ౪౮.

సీ. బిరుదైనకవిగండపెండేరమున కీనెతగుదని తానె పాదమునఁ దొడిగె.(పెద్దనచాటువు)

గండభేరుండము. సం. వి. అ. పుం. ౧. రెండుతలలు మూఁడుకన్నులును గల పక్షివిశేషము. (సంస్కృతనిఘంటువులందు భేరుండశబ్దమే కాని యీశబ్దము కనఁబడదు)

శ్లో. వజ్రతుండం వజ్రనఖం వజ్రపక్షం మహాబలం, గండభేరుండవదనం ద్విశీర్షంభీమవిక్రమం. జ్వాలాకరాళవదనం త్రినేత్రం శత్రునాశనం, అనేకకోటిశరభాన్ భక్షయంతం ముహుర్ముహుః. ఏవం ధ్యాయేన్మహావిష్ణుం గండభేరుండరూపిణమ్). మంత్రశాస్త్రము.)

౨. మృగవిశేషము.

వ. మఱియు సింహఋషభశార్దూలగండభేరుండభల్లూకవరాహాదిమృగంబుల నఖండపరాక్రమంబున ఖండించి...రుక్మా. ౩. ౧౦౦.

గండమాల. సం. వి. ఆ. స్త్రీ. మెడచుట్టు గడ్డలు లేచెడివ్యాధివిశేషము.

గండమాలము. సం. వి. అ. పుం=గండమాల.

గండము. సం. వి. అ. పుం. ౧. కపోలము, చెక్కిలి. ౨. ఏనుఁగుచెక్కిలి. ౩. బుద్బుదము, నీటిమీఁది బుగ్గ. ౪. పొక్కు; కుఱుపు; పుండు; కాయ, కిణము. ౫. గుఱుతు. ౬. ఖడ్గమృగము. ౭. అశ్వకంఠభూషణము. ౮. (జ్యోతి) అశ్విన్యాదినక్షత్రములదుష్టఘటికలు. ౯. దుష్టనక్షత్రఘటికాజననమునఁ గలుగుహాని. (ఉదా: మాతృగండము, పితృగండము, మొ.) ౧౦. గుండ్రాయి. ౧౧. (జ్యోతి) విష్కంభాదియోగములలో పదియవది. ౧౨. కవచము. ౧౩. పుంజెఁడుగవ్వలు, నాలుగుగవ్వలు. (కే. ని.) ౧౪. గర్వము. ౧౫. (నాటక)వీథ్యంగములలో నొకటి. విణ. ప్రశస్తము, శ్రేష్ఠము. (ఇది సమాసమందే-విల్యమ్సు)

గండమూర్ఖుఁడు. సం. విణ. (అ. ఆ. అ) అతిమూర్ఖుఁడు.(విల్యమ్సు)

గండరించు. స. క్రి. (√ గండరువు)-పడియచ్చుమున్నగువానిచే విగ్రహాదులను-నిర్మించు, రచించు, చేయు.

క. పరువడిఁ గులగిరు లిడి వా,రిరుహాసనుఁ డొసరి గండరించెనొకో నాఁ,గర మమరి తత్పురంబున, నురుతరమణిహర్మ్యనికర మోలి వెలుంగున్. కు. సం. ౭. ౯౪౩.

గీ...ప్రళయకాలానలమున,గండరించినరూపంబుకరణి భీముఁ, డతిభయంకరాకారత నతిశయిల్లె. భార. విరా. ౨. ౧౩౪.

సీ. కాంచనమణిగణచంచలరోచులఁ గాంతనెమ్మోముగా గండరించి. విక్ర. ౭. ౪౪. మార్క. ౩.౯౩. (శ. ర. పా-సంతరించి.ముద్రి)

ఆ. క్రి. ఉదయించు, పుట్టు.

సీ. నిండుఁబున్నమనాఁడు గండరించినచంద్రమండలశ్రీలతో మాఱుమలయ, భద్రవిద్యోతాతపత్రంబు గ్రాలుచు మిన్నేటితరఁగల మెఱుపుగొలుప ... గీ. సాటి సెప్పంగ రాని రాజసముతోడ, నింద్రుఁ డొప్పారె వైభవసాంద్రుఁ డగుచు. భాగ. ౬. ౨౬౦.

గండరుఁడు=గండఁడు?

క...మహి నన్యదైవగండరులకుఁ దా,మింపఁ డగువీరభద్రుఁడు, దండెత్తె...వీర. ౪. ౭౯.

(ఇట సంస్కృతసమాసమున ప్రయోగింపఁబడినది.)

గండరులు. వి. బ. (సం. ఖండః ?)తునుకలు. (శ. ర.)

గండరువు=గండారము. వి. పడియచ్చు, ఒత్తిరూపమేర్పఱచుటకై తొలిచి చేసినయచ్చు; అట్టియచ్చునఁ దీసినప్రతికృతి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క. కరువున గండరువునఁ జి,త్తరువున నినచంద్ర
రుచులఁ దారలరుచులన్, హరిహరధాత్రాదుల
కీ,హరిణమునరిరూపు వడయ నలవియె యెం
దున్. భా. రా. అర. ౨. ౩౩.

క. వెన్నెలపోఁతపనులో యన, వెన్నెలగండరు
వుపనులవిధమున మీఁదన్, వెన్నెలనీరు వఱ
పిరనఁ, గన్నులకింపొసఁగె నిల సకలరూప
ములున్. నిర్వ. ౬. ౫౩.

చ. కరువునఁ బోసిరో విధునికాంతి సుధాబ్ధితరం
గఁ దెచ్చి గం,డరు వొనరించిరో హరుజ
టాస్థలికిం దోడ నైనయేటిపె,న్నురువునఁ జే
సిరో యన మనోజ్ఞసితచ్ఛవి నుల్లసిల్లుసుం,దర
తురగోత్తమంబు దవ్వుదవ్వులఁ గాంచిరి చా
రులోచనల్. భార. అను. ౧. ౧౮౩.

గండవడము=కండవడము. (శ. ర.)

క. ఉండిరి కాంతయుఁ బతియును,గండవడము
మాటునందుఁ గడు నింపులతో, నిండినవే
డ్కలు తనరఁగ, నొండొరులం జూడఁ గ
న్నులువ్విళులూరన్. షోడ. ౮. ౬౧. విప్ర.
౪. ౩.

గండశిల. సం. వి. ఆ. స్త్రీ. పెద్దబండ.

గండశైలము. సం. వి. అ. పుం. కొండనుండి జాఱిపడిన పెద్దఱాయి.

గండసాహ్వయ. సం. వి. ఆ. స్త్రీ. గండకీనది.

గండాంగము. సం. వి. అ. పుం. ఖడ్గమృగము.

గండాడు. అ. క్రి. (గండు+ఆడు)-మగపని చేయు-రమించు.

క. చండాలితో ద్విజుం డొగి, గండాడిన వక్షు
మున భగము వ్రాసి తగన్, దండువు గొని దే
శంబున,నుండకయుండంగ నడుచు టుచిత
ము పతికిన్. విజ్ఞా. ప్రా. ౧౨౬.

గండారము=గండరువు.

ఉ ... అ,చ్చెరువకఁబముం గదిసి చిత్తరువో క
రువో యనంగ గం,డారపుబొమ్మవోలె నచ
టం గదలించుక లేక యుండఁగన్. ఉ.
హరి. ౧. ౬౦.

వ... గండారంబులబొమ్మలరహిని మానులకేవను
జక్కఁగా మేనుల నిసుమంత గదలనీక నిలు
చువారును... ప్రబంధ. ౭౮౮.

గండారు. వి. చెఱసాల.

శా. వ్రేలుంగొమ్మలు సేల దారసిలినన్ వెళ్లంగరా
కుండఁగా, లోలోఁ ద్రిమ్మరునాలిగాడ్పులు
పగళ్లన్ రేలుఁ బూఁదావులన్, జాలన్
ముచ్చిలిపోవఁ బట్టుకొని పజ్జన్ బచ్చగండా
ర్లలో, సోలన్ గావలిపెట్టె నామని యనన్
జూపట్టె లేఁదోఁటలన్. యయా. ౪. ౭.
(ప్రయోగాంతరము లేదు)

గండాలి. సం. వి. ఈ. స్త్రీ. ౧. తెల్లగఱిక. ౨. సర్వాక్షీలత.

గండి. వి. (తు.మ.క.గండి) ౧.రంధ్రము,బిలము.

గీ. సరియ యన గండి యనఁగను సరె యనంగ,బ
డిలి యన దుంక మన రంధ్ర మడరు ... ఆం.
భా. ౧. ౧౪౫.

ఉ. సన్నపుగండి యొక్కటి రసాతలమార్గము
వోలె నిమ్నమై... భోజరా. ౫. ౭౫.

వ...నవ్యనారాచభిన్నదేహంబులయి దిగ్గనఁ గ్రొ
గ్గండ్లవలన వెడలురక్తస్యందసందోహంబులతో
...భాగ. ౧౦ పూ. ౧౫౫౯. వేం. పంచ. ౩.
౨౦౦.

గండిచేయు=కన్నము కలదిగా చేయు.

గీ. త్రిపురసంహార మొనరించునపుడు హరుఁడు,
బండికల్లుగ నీమేను గండిచేసె, నదియు సెల
వాటి తెగటాఱవైతి చంద్ర,యకట రోహి
ణియెడ నపథ్యమునఁ జేసి. మనుచ. ౩ ౪౦.

౨. గుంట.

సీ...అకురాలుపుగండ్లయందు...మనుచ.౬.౨౭.
ఆము. ౫. ౧౧౭.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౩. సందు, అవకాశము.

ఉ. ...వాఁడును వానియెమ్ములన్, గీఱఁగ నొండువిండ్లుగొని కిన్కయెలర్పఁగ నేసి కెమ్మెయిం, దీఱద గండి గాంచి నను తేఱపథంబునఁ బోవ వారికిన్ భార. ద్రో. ౩. ౪౩.

జ: గండిదొంగ.

గండి. సం. వి. ఇ. పుం. స్కంధము, వేళ్లు మొదలు కొమ్మలవఱకు నుండు మ్రాని భాగము.

గండిక=గండి. (శ. ర.)

గండిక. సం. వి. ఆ. స్త్రీ. గులకఱాయి.

గండిదొంగ. వి. (గండి+దొంగ) కన్నపుదొంగ.

గీ. వీఁడె పో వ్రేలగిముల వెన్న జున్ను, గముఱఁ గొల్లగ మెక్కినగండిదొంగ. నీలా. ౩. ౫౨.

సీ. ...గండిదొంగనఁ గన్నకాఁడనంగఁ, దగు సురంగాకారితస్కరనామంబు...ఆం. భా. ౨. ౨౭౧.

గండివనము. వి. (సం. గ్రంథిపర్ణమ్) గ్రంథిపర్ణము కీ.

సీ. ...గ్రంథిపర్ణంబు పాల్పగు గండివనము, నాఁగ ...ఆం. భా. ౨. ౬౨.

గండీరము. సం. వి. అ. పుం. ౧. ఏఱుపంగ కీ. ౨. తురుజకూర కీ. వ. చిత్రికూర కీ.

గండీరి. సం. వి. ఈ. స్త్రీ. జెముడు కీ.

గండీరుఁడు. సం. వి. అ. పుం. శూరుఁడు.

గండు. వి. (సం. గండః. క. గండు) ౧. మగతనము, మగటిమి, పౌరుషము; బలము, శక్తి, సామర్థ్యము.

తే. మగతనంబన గండన మగటిమి యనఁ, బౌరుషంబున కాఖ్యలై పరఁగుచుండు. ఆం. సం. మాన. ౫౭.

క. గండున రాధాతనయుఁడు, రెండు దినంబులు పెనంగి...భార. అశ్వ. ౩. ౧౨౪.

క. పాండవులును పాంచాలురు, దండిమగలు వారు నూడఁ దలఁకక నిన్నున్, ఖండనమునఁ బడ వైవఁగ, గండు గలుగు టద్భుతంబు... భార. స్త్రీ. ౨. ౭౭.

౨. మగజాతిజంతువు, పసుజాతిలో మగది; మగకుక్క.

సీ. గండనఁ బోతనఁ గాను దిర్యక్పుప, హాఖ్యయౌ...ఆం. భా. ౨. ౧౦౦.

ఆ. గూనివీపు లమర గొణఁగి తిట్టుచు నేపఁ, గఱచినట్టికుక్కగండ్లనంగ, మూలినరపమానసముల బోయమునుసల్లు, పందివలలు మోచి పఱచిరప్పుడు. మనుచ. ౪. ౩౬.

క. ఒడ లుబ్బ నిక్కి ముంచటి, యడుగులు ధర నూఁది చిందునలబలమునకున్, జడియ కొకగబ్బిగండె, క్కుఁడుఁ గడిమిన్ దివిచెఁ స్రుంగి కొమ్ములయుడుముల్. మనుచ. ౪. ౯౩.

చ. ...నులివెచ్చ పెన్నురువు నెత్తురు ద్రావుచు వేఁటదీర్పఁగాఁ, బులితలగుండుగండఁడనఁ జొల్చినగండిది భూవరోత్తమా. చంద్రా. ౨. ౭౫.

౩. గర్వము.

ఉ. ...దుర్గమదోర్బలు లమ్మహాత్మకుల్, గండున బెట్టుపైఁబడుట కార్యము గాదు ... భార. సౌ. ౧. ౨౨.

సీ. ఒండు చూడండు మూష్టుండు మండు నటించుఁ దొండరై గండాటియుండె ధనదుఁడు ... ఉ. రా. ౩. ౧౪౧.

౪. కోపము.

గీ. అని గయాళించికొనుచు హస్తాంబుజముల, నరిరుపాపని దురదుర నరిగి తొట్ల, లోనఁ బడవైచి మొగమునఁ బూనుగండు, తోడ బొమముడి నిగుడ నత్తోయజాక్షి. శుక. ౪. ౪౩.

విశే. మగజాతిది, మగది.

ఉదా: గండుఁదుమ్మెద, గండుమీను, గండుఁబిల్లి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. చంచలఁ జిగురాకుఁ జించి యాడుచు నలి
వెలుఁగించుగండుఁగోయిలలసొంపు. భార.
అను. ౧. ౧౮౧.

గండడఁగు=బలహీనుఁ డగు.

క...భీమసేనుఁ దాఁకి...నొంచిన, గండడఁగక
యతఁడు...భార. ద్రో. ౪. ౧౫౩.

గండడఁగించు=గండడఁచు, నశింపఁజేయు.

చ... కైటభదానవభేది యంతరంగము వెడలిం
చెఁ గాని నిను గండడఁగింపకపోయె నింది
రారమణిఁ దలంచి రాత్రిచర రాగనిమగ్నుల
కేడ ధర్మముల్. వసు. ౪. ౩౨.

చ...క్రోధకామముల గండడఁగించి...ఉ. హరి.
౪. ౮౭.

గండడఁచు=ఓడించు, లోఁగఁదీయు.

సీ. ఎదిరించుకరికైన బెదరించుహరికైన గండడం
పఁగఁ జాలుగుండెదిటము. ఇందు. ౧. ౧౫౨.

గండుమిగులు=విజృంభించు; ఒప్పు.

క. పాండవపాంచాలాదులు, గండుమిగిలి బెట్టు ద
ళముఁ గౌరవబల మొం,డొండ కలంగెడు న
ద నీ,పండితనము సూపి కావఁ దగుతఱి వ
చ్చెన్. భార. ద్రో. ౫. ౯౫.

వ...శిఖండి గాంగేయునకుఁ గట్టెదురుగా నిలి
చి గండుమిగిలి యొప్పె ... భార. భీష్మ. ౧.
౧౩౦.

సీ. వికటాస్థిహారముల్ విషధరమాలికల్ గజచర్మ
వసనంబు గండుమిగుల... గీ... మదమత్తవృ
షభ మెక్కి, రుద్రుఁ డీవేళ మెలఁగెడు రౌద్ర
ముగను. దశా. ౩. ౫౨.

గండుమీఱు=శక్తిహెచ్చు.

వ...అమ్మహాభాగుండు గండుమీఱి... తనుచ్ఛా
యాపూరంబున నక్కానన వెలింగించుచు ...
మనుచ. ౨. ౭౭.

గండుమెఱయు=గండుమిగులు.

వ. నిండువెలమగండు గండుమెఱసి యేతేరఁ జేటి
చూచినతోఁ గమఁగువ...రాజ. చ. ౩. ౧౪౨.

వ. అన్నలుండు ... సంపూర్ణపూర్ణిమాచంద్రబి
బంబు విడంబింపం జాలునెమ్మొగంబునకుం
గళంకాలంకారశంక నంకురింపంజేయం జా
లుకోమలశ్మశ్రురాజి విరాజిల్లం గండుమెఱ
సి... నైష. ౧. ౬౭.

జ: గండాడు, గండుఱాయి, గండువావిలి.

గండుఁడు. సం. వి. అ. పుం. శూరుఁడు. (కే. ని.)

గండుఱాయి. వి. (గండు+ఱాయి) మగఱాయి, వజ్రము.

సీ. గండుఱానిగ్గుచొకాటంపుమొగముట్టుతోఁ గకేఁ
కలపతాణి దుమికి యాడ. ఉ. హరిశ్చ. ౩. ౧౩౧.

గండువావిలి. వి. (గండు+వావిలి.) వృక్షవిశేషము.

సీ. కలఁజువ్వి వావిలి గండువావిలి యేఱుమద్ది
మద్దియును...హంస. ౪. ౧౧.

గండువు. సం. వి. ఉ. పుం. ఉ, ఊ. స్త్రీ. తలగడ.

గండూపదభవము. సం. వి. అ. న. సీసము. (కల్ప)

గండూపదము. సం. వి. అ పుం. కించులుకము, ఎఱ్ఱవానపాము.

గండూపది. సం. వి. ఈ. స్త్రీ. శిలి, ఆఁడువానపాము.

గండూష. సం. వి. ఆ. స్త్రీ=గండూషము. (కే. ని)

గండూషము. సం. వి. అ. పుం. న. ౧. పుక్కిలింత. ౨. పుడిసిలి. ౩. ఏనుఁగుతొండముచివర. (వై. ని.)

గండూషించు. సం. స. క్రి. పుక్కిలించు.

వ...కాదంబరి గండూషించి...మనుచ. ౩. ౨౮.

గండె=గెండె. వి. (సం. గడః. తె. కెండ్రె) మత్స్యవిశేషము; మత్స్యము.

ఉ...పిత్తడికాసు మల్గుమీ, నల్లెయు గండె రా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

య్య పర కాదిగఁ జేపలఁ బట్టె... ప్రబంధ. ౧౯౫.

సీ. తాను సురమానినృపతనుల్ దాల్చి యకట,
కామినీలతి నుడికించుకంటె నట్టె, గండెము
ను నల్లదాసరి గాఁడుఁగిరియు,హరియు నై పో
వృటయ మంచి దనుయుగంబు. ఆము. ౫.౪౧.

గండోలము. సం. వి. అ. పుం. ౧. గుడము, బెల్లము. ౨. గుడకము, బెల్లముతో వండిన ఔషధవిశేషము. ౩. కబళము, నోరుపట్టుముద్ద.

గండోలి. సం. వి. ఈ. స్త్రీ. కణుఁదుకీఁగ. (వై.ని.)

గండ్ర¹. విణ. ౧. ధృష్టుఁడు. (శ.ర, వా.) ౨. పెద్దది. (చూ. గండ్రచీమ.) బ. ౧. పరుషము.

శా. తండ్రీ నాకు ననుగ్రహింపఁగదె వైద్యం బంచుఁ బ్రార్థించినన్, గండ్రల్ గా నటు లాడి ధిక్కృతులఁ బోకాల్మంటివి...మనుచ. ౫. ౧౬.

౨ గట్టివి, పొల్లుకానివి.

గీ. నుతిపి తూర్పెత్తి కడలకు బిరుసు దిగిచి, గండ్రలుగఁ జేసి రాశి పొంకముగ నిలిపి. శివధ. ౫. ౮.

జ: గండ్రచీమ, గండ్రనూఁక.

గండ్ర². వి. (సం. ఖండః.) ఖండము, ముక్క.

సీ.గనె గండ్ర గండ్రిక గనియ యటంచన నిష్వాదిఖండము లెన్నఁ దగును. ఆం. భా. ౨. ౬౫.

ద్వి. గండ్రలుగాఁ గొట్టెఁ గాళ్లను ... పండితా. పురా. ౯౭ పా. అని. ౪.౮౫.

జ: గండ్రించు.

గండ్రచీమ. వి. (గండ్ర¹+చీమ) ఉలంకలము, పెద్దనల్లచీమ. (శ. ర.)

గండ్రనూఁక. వి. (గండ్ర¹+నూఁక) పెద్దనూఁక, పెద్దతండులఖండము. (వా)

గండ్రపురి. వి. పోటికత్తి ? (గాయపడినవానికిఁ జేయు నుపచారము.) సీ. పతయూను వగుబొంది పడకుండుటకు గండ్రపురు లిచ్చ్యగతిఁ జాలఁ బొత్తులునిచి. పాండు. ౩. ౫౭. (గండ్రపురి=ఊఁతకోల-వ్యాఖ్య)

గండ్రించు. స. క్రి. (√గండ్ర²) ఖండించు, నఱుకు, గండ్రలుగాఁ జేయు.

క...వానితల యిలఁ గూలం, గండ్రించువేల్పుపగతుం, డింద్రగమారయ్య నితని నెన్నఁగఁ దరమే. చెన్న. ౫. ౨౫౦.

గండ్రిక=గండ్ర². వి. (సం. ఖండకః) ఖండము, ముక్క.

స్రగ్ధర...గండ్రికల్ చేసి నేలన్, నిండించెన్ దుప్పలన్ బన్నిదమున నొకటిన్ లేక యుండంగ నచ్చోన్. యయా. ౨. ౩౨.

సీ.గనె గండ్ర గండ్రిక గనియ యటంచన నిష్వాదిఖండము లెన్నఁ దగును. ఆం. భా. ౨.౬౫.

గంత. వి. (సం. కంథా. త. కందై. క. కంతె.) ౧. కంథ, బొంత.

గీ...కంథ మీఱు బొంత,గం తన... ఆం. భా. ౨. ౧౫౮.

౨. చినిఁగినవలువ.

ద్వి. ఇంతవానికి నీవు నిటు నూది ప్రాని,గంత బొంతయుఁ గుట్టఁ గారణం బేమి. ద్వి. పరమ. ౨. ౮౪ పా. (చి. ని. పా.)

౩. ఎద్దులు లోనగువానిమీఁద వేయుగోనె, మెత్త. (నందివాహనవర్ణనము.) ద్వి. పస మించుమువ్వలుఁ బసిఁడిగంటలును, బసిదిండిగంతయుఁ బాఁపపట్టెడము...కలిగి...ద్వి. పరమ. ౨. ౬౭ పా.

౪. కనఁబడకుండ ఎద్దులకన్నులకు కట్టెడువస్త్రాదికము, కనుమూఁత.

(వ్యవ) ఎద్దును గంతలు గట్టి గానుఁగాడించును.

సా: గంతకుఁ దగినబొంత:- దేనికిఁ దగినది దానికి దొరకు నని భావము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క. భోగేచ్ఛ నాపఁ గల్గిన, నీగతిఁ జరియింప నేటికింటనె యున్నన్, సాఁగదె మున్నిటివిట సం,భోగము గంతలకుఁ దగినబొంతలు లేవే. నైజ. ౨. ౧౦౧.

గంత. సం. విణ. (బు. త్రీ. బు) ౧. పోవువాఁడు. ౨. పొందువాఁడు.

గంతవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) పొందఁ దగినది.

గంతు^{1}. వి. (క. గంకు) ప్లుతగతిభేదము.

గీ...ప్లుతగతిభేదంబు జంగ గంతు,దాఁటు పల్లటీ దుముకు నాఁ దనరు...ఆం.భా.౨.౧౯౭.

వ...త్రుళ్లి గంతు లిడుగబ్బిబెబ్బులులనలఁగుడుల ... మనుచ. ౪. ౩౬.

చ... కనీనికాద్యుతులు గంతులువైవ ... గంధ. ౪౩.

ఉ...గంతుల,స్తోకత వేసి యొక్కయెడఁ జూచి సమగ్రపుదృష్టి లేకయే,కాకవి కావుకావుమని కాకవిధంబు వహించు నిద్ధరన్. ఇందు. ౧. ౧౩.

బ. త్రుళ్లు, మిడిసిపాటు.

మానిని. అంత మదింపకువే యని పల్కిన నంత మదింపకువే యనుచున్, గంతు లడంచెద లెమ్మని పల్కిన గంతు లడంచెద లెమ్మనుచున్. కళా. ౩. ౧౯౫.

(చంద్రోపాలంభము) ఉ... పూర్వపక్షుపుం, గంతుల కేమి చూచెదవుగా తుది నీబహుశాస్త్రి ఖేదముల్. వసు. ౪. ౨౭.

(సూర్యాస్తమయవర్ణనము) ఉ...రథాంగపంక్తికిన్, గంతులు దీఱె నుత్పలవనంబుల నాడఁగఁ జేర భృంగముల్. వాల్మీకి. ౩. ౯౭.

గంతుఁబరువు = గంతులు వేయుచుపరుగెత్తుపరుగు.

క. ఆచీకటి వెనుతగిలినఁ,బ్రాచీదిశనుండి గంతుఁబరువున రవి భ,ర్మాచలమునుఁకత్రోవను, వేచనియెం గాక...భాగ. ౧౦ పూ. ౧౨౯౩.

జ: గంతుగొను.

గంతు^{2}. వి. సమూహము, గుంపు.

ఆ. కత్తిగొంటు లైనయత్తగంతు. కు. సం. ౭. ౧౩౫.

రగడ. కలికి కలికిలతలను దుమ్మెదగంతుగంతులు చూడు...వాల్మీకి. ౩. ౧౧౪.

గంతుగొను. అ. క్రి. (గంతు^{1}+కొను) ౧. దుముకు, దాఁటు.

వనమయూరము ... రక్కసులు సిగ్గుడిగి భూమిన్, గంతుగొని పాఱి రపకారపరు లార్వన్. భాగ. ౮. ౩౬౭.

క...ధరణికి, గంతుగొనె న్వడిని బంక్తికంధరుఁ డలుకన్. మో. రా. యు. ౨. ౩౬.

౨. చచ్చు.

మ...గిట్టెన్ పులుల్సింగముల్, కడగొట్టెన్ మనుఁబిల్లు గంతుగొనె ... సారంగ. ౧. ౧౦౬. ఆం. సం. మాన. ౫౩. ఆం. భా. ౩. ౭౬.

గంతువు. సం. వి. ఉ. పుం. పోవువాఁడు, వెళ్లువాఁడు.

గంత్రి. సం. వి. ఈ. స్త్రీ. కంబళావృతరథము. (వై. ని.)

గందపట్టె^{1}(ట్టియ). వి. (సం. స్కంధపట్టికా. ప్రా. ఖంధవట్టిఆ. క. గందపట్టిగె.) తలుపుమీఁద నమర్చెడియడ్డుకొయ్య.

గీ...గంద, పట్టె నా స్కంధపట్టిక పఱలు ... ఆం. భా. ౨. ౨౧.

మ... ఆధాత్రీశువక్షఃకవా,టముపై నె ప్డాకొ గందపట్టెగతి నుండన్ నాదుకేల్సేర్చుటల్. కళా. ౬. ౧౧౦.

క. బలిసద్మద్వారేంద్రో,పలఫలకకవాట మనఁగఁ బరఁగె సరసి యూ,ర్ములు గందపట్టియలుగాఁ, జెలఁగు...చంద్ర. ౪. ౨౮.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గందపట్టె²(ట్టియ). వి. (గందము + పట్టె) గందముతోఁ బెట్టినరేఖ.

గీ. ఉదుటుగుబ్బలు గలతల్పుటురము నూచి, గండపట్టెలు నూచి బంగారు నూచి, పీటివాకిటి చోటునే విడువ కెపుడు, నుట్లునెట్టుచు నుందురు సోమరవులు. అను. ౨. ౧౦.

గీ. గందపట్టె యనంగను జందనాను, లేపనకవాటపట్టికల్ మీఱు ... ఆం. భా. ౩. ౫౪.

(ఇవి 'గందపట్టె¹'కుఁ గూడఁ బ్రమాణములు.)

గందపుఁగొండ. వి. (గందము+కొండ) మలయాచలము.

చ...అ,య్యాళికచ సేదఁదేర్చె నపు డందపుగందపుఁగొండపయ్యెరల్. రా. వి. ౩. ౭౦.

ఇట్లే గందపుమెట్టు, మొ. ప్రబంధ. ౪౭.

గందపుమ్రాను. వి. ఔ. (గందము+మ్రాను.) చందనవృక్షము.

చ. ననిచినగుజ్జుమావికెలనం దగుగందపుమ్రానికొమ్మలం, బెనఁగొనియున్నమల్లికలపెక్కువ గన్గొని...విప్ర. ౩. ౫.

గందపా(వొ)డి. వి. (గందము + పొడి-త. కందప్పొడి.) గంధచూర్ణము, బుక్కా.

సీ. బలుకప్పురంపుఁదిప్పలు వితర్దులుగాఁగఁ బుప్పొడుల్ వలిగందపొడులు గాఁగ. రసిక. ౨. ౧౪.

గీ...గంధమార్ణంబు చెలఁగు బుక్కా మనంగ, గందవొడి యనఁగాను బుక్కా యన భవ. ఆం. భా. ౨. ౧౬౨.

సీ. అలరుగుత్తులనిండ నలరుపుప్పొడి గుబ్బకవలపై నలఁదుగందవొడిఁ బోల. చంద్రి. ౨.౭౩.

గందము. వి. (సం. గంధః) ౧. చందనవృక్షము.

ద్వి. గందంపుఁగొమ్మలఁ గాలాహి చుట్టు, చందంబునను...ద్వి. పరమ. ౪. ౩౨౯ పా.

౨. చందనపుచెక్క మొదలగునవి అఱుగఁదీయఁగా వచ్చులేపనద్రవ్యము.

ఉ. గందపుఁబూఁత...శుక. ౨. ౯౬.

గీ. గంద మందంద డెందంబునందు నలఁది. విక్ర. ౪. ౧౫౯.

ఉదా: మంచిగందము, సాంటిగందము, మొ.

౩. వాసన; సువాసన.

ఆ. కంపు గబ్బు గౌలు గందంబు వల పన,గంధ మెప్పు...ఆం. భా. ౧. ౧౦౬.

ఉ. కమ్మనియూర్పు గాడుపులగందముఁ గ్రోలఁగ వచ్చి.. హర. ౩. ౭౧.

ఉ...క్రొత్తకప్రపుం,గందముచందముం దెగనఁ గన్నియనెమ్మెయితావి...నీలా. ౧. ౫౭.

జ: గందపట్టె², గందపుఁగొండ, గందపుమ్రాను, గందపొడి.

గందొడివాఁడు. వి. (తోలుబొమ్మలాటలోని) హాస్యగాఁడు; హాస్యగాఁడు.

సీ. పూల్గట్టుసాతాని బోడి కుంగర మిచ్చు గందొడివానికి విందు సేయు. హంస. ౫. ౧౩౪.

గంధకము. సం. వి. అ. పుం. ఉపధాతువిశేషము, ఒకమందుదినుసు.

గంధకారి. సం. వి. ఈ. స్త్రీ. ముసుఁగుఁదామర!.

గంధకారిక. సం. వి. ఆ. స్త్రీ. వాసనద్రవ్యముల వాయితపఱచుపనికత్తె, సైరంధ్రి.

గంధకాళి. సం. వి. ఈ. స్త్రీ. యోజనగంధి, సత్యవతి. (వ్యాసునితల్లి.)

గంధకాష్ఠము. సం. వి. అ. న. అగురువు!. (త్రి. ని-శంబరచందనము. రా. ని.)

గంధకుటి. సం. వి. ఈ. స్త్రీ. మురయనుగంధద్రవ్యము!.

గంధగజము. సం. వి. అ. పుం. గజవిశేషము.

శ్లో. యస్యగంధం సమాఘ్రాయ నతిష్ఠన్తి ప్రతిక్రి

పాః,సవై గంధగజో నామ నృపతే ర్విజయావహః. (ఆ. ని.)

ఇట్లే గంధద్విపము, మొ.

గంధచేలిక. సం. వి. ఆ. స్త్రీ. కస్తూరి (రా. ని, త్రి. ని)

గంధజ్ఞ. సం. వి. ఆ. స్త్రీ. ఘ్రాణేంద్రియము, ముక్కు.

గంధతూర్యము. సం. వి. అ. న. యుద్ధమున వాయింపఁబడు భేరి మొదలగువాద్యము.

గంధతైలము. సం. వి. అ. న. ౧. చందనమునుండి తీసినఅత్తరువు. ౨. సువాసన గలనూనె.

గంధదారువు. సం. వి. ఉ. న. అగలు🌳.

గంధధూళి. సం. వి. ఇ. స్త్రీ. కస్తూరి.

గంధనకులము. సం. వి. అ. పుం. చుంచు. (వాచ)

గంధనము. సం. వి. అ. న. ౧. ఉత్సాహపెట్టుట. ౨. ప్రకాశనము, బయలుపఱచుట. ౩. హింసించుట, బాధించుట. ౪. సూచించుట. ౫. ఉద్వర్తనము, నలుఁగుపెట్టుట.

గంధనాకులి. సం. వి. ఈ. స్త్రీ. సర్పాక్షి 🌳.

గంధనాళి. సం. వి. ఈ. స్త్రీ. ముక్కు. (త్రి. ని.)

గంధనిలయ. సం. వి. ఆ. స్త్రీ. ఒకజాతిమల్లె 🌳.

గంధపత్ర. సం. వి. ఆ. స్త్రీ. శటి, ఒకవిధ మగుకచోరము 🌳.

గంధపత్రి. సం. వి. ఈ. స్త్రీ. ౧. అజమోద, ఒకజాతిఓమము 🌳. ౨. అశ్వగంధ, పెన్నేరు 🌳.

గంధపలాశి. సం. వి. ఈ. స్త్రీ=గంధపత్ర 🌳.

గంధపలాశిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. పసుపు. ౨. గంధపత్ర, శటి🌳.

గంధపాషాణము. సం. వి. అ. పుం. గంధకము.

గంధపిశాచిక. సం. వి. ఆ. స్త్రీ. గుగ్గిలము మున్నగువానిధూపము.

గంధపుష్ప. సం. వి. ఆ. స్త్రీ. నీలి 🌳.

గంధపుష్పము. సం. వి. అ. పుం. ౧. వేతసము, ప్రబ్బ 🌳. ౨. కేతకము, మొగలి 🌳. ౩. అంకోలము, ఊడుగు 🌳. ౪. బహువారకము, విరిగి 🌳.

గంధఫలి. సం. వి. ఈ. స్త్రీ. ౧. ప్రేంకణము 🌳. ౨. సంపెఁగ మొగ్గ.

గంధబంధువు. సం. వి. ఉ. పుం. మామిడిచెట్టు.

గంధమాదనము. సం. విశే. (అ. ఈ. అ.) సుగంధముచే పరవశము చేయునది. వి. అ. పుం. నల్లని పెద్దతుమ్మెద. ౨. గంధకము. పుం. న. ఒకానొకకొండ. (ఇది మేరువునకుఁ దూర్పుననున్నది. సుగంధివనములకు ప్రసిద్ధము.) న. గంధమాదనపర్వతమందలి ఒకానొకయడవి.

గంధమాదని. సం. వి. ఈ. స్త్రీ. ౧. మద్యము, సారాయి. ౨. బదనిక 🌳.

గంధమాదిని. సం. వి. ఈ. స్త్రీ. ౧. లక్క. ౨. మురయనుగంధద్రవ్యము 🌳.

గంధమార్జారము. సం. వి. అ. పుం. ఖట్టాసము, పునుఁగుపిల్లి.

గంధము. సం. వి. అ. పుం. ౧. సువాసన; వాసన. ౨. లేశము, సూక్ష్మాంశము. ౩. గంధకము. ౪. అఱుగఁదీయఁగా వచ్చినలేపనద్రవ్యము, గందము. ౫. సంబంధము. ౬. గర్వము.

గంధమూలము. సం. వి. అ. పుం. కులంజనము🌳.

గంధమూలి. సం. వి. ఈ. స్త్రీ. గంట్లకచోరము🌳.

గంధమూషి. సం. వి. ఈ. స్త్రీ. చుంచు.

గంధమూషికము. సం. వి. అ. పుం. చుంచు. (త్రి. ని.)

గంధమృగము. సం. వి. అ. పుం. ౧. పునుఁగుపిల్లి. ౨. కస్తూరీమృగము.

గంధమోదనము. సం. వి. అ. పుం. గంధకము.

గంధమోహిని. సం. వి. ఈ. స్త్రీ.-గంధముచే మోహింపఁజేయునది-సంపెఁగమొగ్గ.

గంధరసము. సం. వి. అ. పుం. బాలెంతబోళము, గోపము.

గంధరసాంగకము. సం. వి. అ. పుం. సరలనిర్యాసము, దేవదారువృక్షముయొక్క బంక.

గంధరాజము. సం. వి. అ. పుం. ౧. ఒకానొకపూలచెట్టు. ౨. ఒకజాతిమల్లెİ. ౩. ఒకవిధమైనగుగ్గిలము, కణగుగ్గులువు. ౪. జవాది యనుగంధద్రవ్యము. ౫. చందనపుమ్రాను.

గంధర్వనగరము. సం. వి. అ. న. ౧. గంధర్వుల పురము. ౨. భూమియందు ఎండమావులవలె ఆకాశమందు తోఁచుమిథ్యానగరము. (ఇది కనఁబడినపుడు అశుభము కలుగును.)
ఇట్లే గంధర్వపురము, మొ.

గంధర్వము. సం. వి. అ. పుం. ౧. కడఁతి, ఒకజాతిమృగము. ౨. గుఱ్ఱము. ౩. అంతరాభవసత్త్వము, మరణమునకును తిరిగి జన్మించుటకును మధ్యకాలమున యాతనాశరీరము ధరించినప్రాణి. ౪. మగకోయిల.

గంధర్వవిద్య. సం. వి. ఆ. స్త్రీ. సంగీతవిద్య.

గంధర్వవేదము. సం. వి. అ. పుం. సామవేదోపవేదము, సంగీతమూలగ్రంథము.

గంధర్వహస్తము. సం. వి. అ. పుం. ఆముదపుచెట్టు.

గంధర్వుఁడు. సం. వి. అ. పుం. ౧. దేవయోనివిశేషము. ౨. పాటపాడువాఁడు, గాయకుఁడు.

గంధలత. సం. వి. ఆ. స్త్రీ. ప్రియంగువు, ప్రేంకణముİ.

గంధవతి. సం. వి. ఈ. స్త్రీ.-గంధము గలది-౧. భూమి, నేల. ౨. మత్స్యగంధి, సత్యవతి. (వ్యాసుని తల్లి.) ౩. మద్యము. ౪. అడవిమల్లెİ. ౫. మురయనుగంధద్రవ్యముİ. ౬. వాయుదేవునిపురము.

గంధవహ. సం. వి. ఆ. స్త్రీ.-గంధమును గ్రహించునది-నాసిక, ముక్కు.

గంధవహాయనము. సం. వి. అ. న. వాతాయనము, గవాక్షము, కిటికీ.

ఉ. వచ్చుతఱిం బురాంగనలు వారక నొండొరులాజ్ఞ మీఱి మేల్, మచ్చులు చేరియుఁ గృహసమంచితగంధవహాయనంబులన్, విచ్చుగహత్తియుఁ నెడలి వీథుల రచ్చల బాలుదీరియుఁ, ముచ్చట మీఱఁ దద్విభవముఁ మది మెచ్చుచుఁ జూచునయ్యెడన్. ఉ. హరిశ్చ. ౪. ౨౨.

గంధవహుఁడు. సం. వి. అ. పుం.-గంధముఁ గొనిపోవువాఁడు-వాయువు, గాలి.

గంధవాహ. సం=గంధవహ.

గంధవాహము. సం. వి. అ. పుం. కస్తూరీమృగము.

గంధవాహుఁడు. సం=గంధవహుఁడు.

గంధశుండిని. సం. వి. ఈ. స్త్రీ.-దుర్గంధము గలముట్టె గలది-గంధమూషి, చుంచు.

గంధశేఖరము. సం. వి. అ. పుం. మృగమదము, కస్తూరి.

గంధసరులు. ని. వి. బ. ధాన్యవిశేషము.

సీ. కుసుమపురాజనాల్గుత్తిబల్గుత్తులు కస్తూరిపట్టెలు గంధసరులు. గీ ... ఆదియగుపేరుగలుగు వడ్లు...హంస. ౪. ౧౭.

వ...పచ్చదినసరులు గంధసరులు మద్దిగండ్రలు ...ప్రబంధ. ౧౧౨.

గంధసారము. సం. వి. అ. పుం. ౧. చందనముİ. ౨. ఒకజాతిమల్లెİ.

గంధసోమము. సం. వి. అ. న. తెల్లగలువİ.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గంధహారిక. సం. వి.ఆ. స్త్రీ. గంధకారిక, సైరంధ్రి.

గంధాఖువు. సం. వి. ఉ. పుం. చుంచు.

గంధాఢ్యము. సం. విణ. (అ. ఆ. అ) గంధముతో నిండినది. వి. అ. పుం. ౧. చందనవృక్షము. ౨. నారింజ కీ. న. ౧. చందనము. ౨. జవాది యనుగంధద్రవ్యము.

గంధామ్ల. సం. వి. ఆ. స్త్రీ. అడవిమాదిఫలము కీ.

గంధారము. సం. వి. అ. పుం. ఒకానొక దేశము.

గంధాశ్మము. సం. వి. న్. పుం. గంధకము.

గంధి. సం. విణ. (ఇ) గంధము గలది. (ఉత్, పూతి, సు, సురభి, శబ్దములుపూర్వపదములుగా నున్నట్టిదియును ఉపమానవాచకము పూర్వపదముగా నున్నట్టిదియు నగుపరిమళవాచకగంధశబ్దమునకును ఉత్తరపదమగు అల్పార్థకగంధశబ్దమునకును బహువ్రీహిసమాసమున ఇకార మంతాదేశమయి 'గంధి' యను రూపము గలుగును- ఉదా: సుగంధి పుష్పము, పద్మగంధి స్త్రీ, ఘృతగంధి భోజనము= నేయి కొంచెము గలభోజనము.) వి. న్. పుం. నల్లి.

గంధికము. సం. విణ. (అ. ఆ. అ.) గంధము గలది. వి. అ. పుం. గంధకము.

గంధికుఁడు. సం. వి. అ. పుం. పరిమళద్రవ్యముల నమ్మువర్తకుఁడు.

గంధిని. సం. వి. ఈ. స్త్రీ. ముర యనుగంధద్రవ్యము కీ.

గంధో(ధా)తువు. సం. వి. ఉ. పుం. పునుఁగుపిల్లి.

గంధోత్తమ. సం. వి. ఆ. స్త్రీ. మద్యము, కల్లు.

గంధోలి. సం. వి. ఈ. స్త్రీ. ౧. కణుఁదుకీఁగ. ౨. కచోరము కీ.

గంప. వి. (క. గంపె.) వెదురు లోనగువానితో నల్లినపాత్రము, కండోలము.

చ... పేఁపగంపలన్, దళ మగుచున్న చెంగలువ దండల... ఆము. ౧. ౭౫.

సీ... కండోల మెసఁగును గంప యనఁగ. ఆం. భా. ౨. ౨౪౦.

జ: గంపపులుఁగు, గంపసిడి.

గంపపులుఁగు=గబ్బులుఁగు. వి. (గంప+పులుఁగు) కుక్కుభము, అడవికోడి. (వీనిని గంపలతో తెచ్చి అమ్ముదురు-బ్రౌ.)

సీ... కుక్కుభంబు గబ్బులుఁగు గంపపులుఁ గనఁగ, వఱలు... ఆం. భా. ౨. ౯౭.

గంపసిడి. వి. (√ గంప) గ్రామదేవతకు మ్రొక్కు చెల్లించుటకై మనుష్యుని గంపలోఁ గూర్చుండఁ బెట్టి యాడించెడుసిడి. (చూ. సిడి.)

గంబుర(ము)=కప్పురము.

ఉ. కారు మెఱుంగు రాచిలుక కస్తురిపిల్లి పదాఱువన్నెబం,గారము రస్తుకుప్ప తెలిగంబుర వెన్నెలలోని తేట యొ,య్యారపుఁ డెంకి యందముల కన్నిటికిం దగుపట్టుఁగొమ్మ సిం,గారపుదొంతి యైనకులకాంత నయో యెడఁబాయ నేర్తునే. శుక. ౧. ౯౪.

సీ... గంబూర గంబుర గంబురా గంబురమ్ము గంబూరమ్మన మ్మను ఘన,సారము... ఆం. భా. ౨. ౧౬౨.

గంబురా=కప్పురము.

శా. శ్రీవిన్నాణపుగుబ్బచన్నుల నయూరే గంబురా గుప్పి ము,క్తావల్లుల్ ఘటియించె దేమి శశికిన్ దారాప్రయుక్తంబనే, భావంబో యని పల్కు కల్మి చెలి సంభావించు కాంచీపురీ, దేవుం డీవుత సీనయార్యమణికిన్ దీర్ఘాయురారోగ్యముల్. శశాం. ౧. ౧. ఆం. భా. ౨. ౧౬౨.

గంబూర(ము)=కప్పురము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గంధమోహిని. సం. వి. ఈ. స్త్రీ.-గంధముచే మోహింపఁజేయునది-సంపెఁగమొగ్గ.

గంధరసము. సం. వి. అ. పుం. బాలెంతబోళము, గోపము.

గంధరసాంగకము. సం. వి. అ. పుం. సరలనిర్యాసము, దేవదారువృక్షముయొక్క బంక.

గంధరాజము. సం. వి. అ. పుం. ౧. ఒకానొకపూలచెట్టు. ౨. ఒకజాతిమల్లె!. ౩. ఒకవిధమైనగుగ్గిలము, కణగుగ్గులువు. ౪. జవాది యనుగంధద్రవ్యము. ౫. చందనపుమ్రాను.

గంధర్వనగరము. సం. వి. అ. న. ౧. గంధర్వుల పురము. ౨. భూమియందు ఎండమావులవలె ఆకాశమందు తోఁచుమిథ్యానగరము. (ఇది కనఁబడినపుడు అశుభము కలుగును.)

ఇట్లే గంధర్వపురము, మొ.

గంధర్వము. సం. వి. అ. పుం. ౧. కడఁతి, ఒకజాతిమృగము. ౨. గుఱ్ఱము. ౩. అంతరాభవసత్త్వము,మరణమునకును తిరిగి జన్మించుటకును మధ్యకాలమున యాతనాశరీరము ధరించినప్రాణి. ౪. మగకోయిల.

గంధర్వవిద్య. సం. వి. ఆ. స్త్రీ. సంగీతవిద్య.

గంధర్వవేదము. సం. వి. అ. పుం. సామవేదోపవేదము, సంగీతమూలగ్రంథము.

గంధర్వహస్తము. సం. వి. అ. పుం. ఆముదపుచెట్టు.

గంధర్వుఁడు. సం. వి. అ. పుం. ౧. దేవయోనివిశేషము. ౨. పాటపాడువాఁడు, గాయకుఁడు.

గంధలత. సం. వి. ఆ. స్త్రీ. ప్రియంగువు, ప్రేంకణము!.

గంధవతి. సం. వి. ఈ. స్త్రీ.-గంధము గలది-౧. భూమి, నేల. ౨. మత్స్యగంధి, సత్యవతి. (వ్యాసుని తల్లి.) ౩. మద్యము. ౪. అడవిమల్లె!. ౫. మురయనుగంధద్రవ్యము!. ౬. వాయుదేవునిపురము.

గంధవహ. సం. వి. ఆ. స్త్రీ.-గంధమును గ్రహించునది-నాసిక, ముక్కు.

గంధవహాయనము. సం.వి.అ.న.వాతాయనము,గవాక్షము, కిటికీ.

ఉ. వచ్చుతఱిం బురాంగనలు వారక నొండొరులాజ్ఞ మీఱి మేల్,మచ్చులు చేరియుం గ్రహసమంచితగంధవహాయనంబులన్, విమ్మగహత్తియున్ వెడలి వీథుల రచ్చల బాలుదీరియున్, ముచ్చట మీఱఁ దద్విభవమున్ మది మెచ్చుచుఁ జూచునయ్యెడన్. ఉ.హరివం. ౪. ౨౨.

గంధవహుఁడు. సం. వి.అ. పుం-గంధమును కొనిపోవువాఁడు-వాయువు, గాలి.

గంధవాహ. సం=గంధవహ.

గంధవాహము. సం. వి. అ. పుం. కస్తూరీమృగము.

గంధవాహుఁడు. సం=గంధవహుఁడు.

గంధశుండిని. సం. వి. ఈ. స్త్రీ.-దుర్గంధము గలముట్టె గలది-గంధమూషి, చుంచు.

గంధశేఖరము. సం. వి. అ. పుం. మృగమదము, కస్తూరి.

గంధసరులు. మి. వి. బ. ధాన్యవిశేషము.

సీ. కుసుమపూరాజనాల్గుత్తిబల్గుత్తులు కస్తూరిపట్టెలు గంధసరులు. గీ ... ఆదియగుపేరుగలుగు వడ్లు...హంస. ౪. ౧౭.

వ...పచ్చదినసరులు గంధసరులు మద్దిగంట్రలు ...ప్రబంధ. ౧౧౨.

గంధసారము. సం. వి. అ. పుం. ౧. చందనము!. ౨. ఒకజాతిమల్లె!.

గంధసోమము. సం. వి. అ. న. తెల్లగలువ!.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గంధహారిక. సం. వి. ఆ. స్త్రీ. గంధకారిక, సైరంధ్రి.

గంధాఖువు. సం. వి. ఉ. పుం. చుంచు.

గంధాఢ్యము. సం. విణ. (అ. ఆ. అ) గంధముతో నిండినది. వి. అ. పుం. ౧. చందనవృక్షము. ౨. నారింజ కీ. న. ౧. చందనము. ౨. జవాది యనుగంధద్రవ్యము.

గంధామ్ల. సం. వి. ఆ. స్త్రీ. అడవిమాదిఫలము కీ.

గంధారము. సం. వి. అ. పుం. ఒకానొక దేశము.

గంధాశ్మము. సం. వి. న్. పుం. గంధకము.

గంధి. సం. విణ. (ఇ) గంధము గలది. (ఉత్, పూతి, సు, సురభి, శబ్దములుపూర్వపదములుగా నున్నట్టిదియును ఉపమానవాచకము పూర్వపదముగా నున్నట్టిదియు నగుపరిమళవాచకగంధశబ్దమునకును ఉత్తరపదమగు అల్పార్థకగంధశబ్దమునకును బహువ్రీహిసమాసమున ఇకార మంతాదేశమయి 'గంధి' యను రూపము గలుగును - ఉదా: సుగంధి పుష్పము, పద్మగంధి స్త్రీ, ఘృతగంధి భోజనము = నేయి కొంచెము గలభోజనము.) వి. న్. పుం. నల్లి.

గంధికము. సం. విణ. (అ. ఆ. అ.) గంధము గలది. వి. అ. పుం. గంధకము.

గంధికుఁడు. సం. వి. అ. పుం. పరిమళద్రవ్యముల నమ్మువర్తకుఁడు.

గంధిని. సం. వి. ఈ. స్త్రీ. ముర యనుగంధద్రవ్యము కీ.

గంధో(ధా)తువు. సం. వి. ఉ. పుం. పునుఁగుపిల్లి.

గంధోత్తమ. సం. వి. ఆ. స్త్రీ. మద్యము, కల్లు.

గంధోలి. సం. వి. ఈ. స్త్రీ. ౧. కణుఁదుకీఁగ. ౨. కచోరము కీ.

గంప. వి. (క. గంపె.) వెదురు లోనగువానితో నల్లినపాత్రము, కండోలము.

చ... పేఁపగంపలన్, దళ మగుచున్న చెంగలువ దండల...ఆము. ౧. ౭౫.

సీ...కండోల మెసఁగును గంప యనఁగ. ఆం. భా. ౨. ౨౮౦.

జ: గంపపులుఁగు, గంపసిడి.

గంపపులుఁగు=గబ్బులుఁగు. వి (గంప+పులుఁగు) కుక్కుభము, అడవికోడి. (వీనిని గంపలతో తెచ్చి అమ్ముదురు-బ్రా.)

సీ...కుక్కుభంబు గబ్బులుఁగు గంపపులుఁ గనఁగ, వఱలు...ఆం. భా. ౨. ౯౭.

గంపసిడి. వి. (√ గంప) గ్రామదేవతకు మ్రొక్కు చెల్లించుటకై మనుష్యుని గంపలోఁ గూర్చుండఁబెట్టి యాడించెడుసిడి. (చూ. సిడి.)

గంబుర(ము)=కప్పురము.

ఉ. కారుమెఱుంగు రాచిలుక కస్తురిపిణె పదాఱువన్నెబం, గారము రస్తుకుప్ప తెలిగంబుర వెన్నెలలోని తేట యు, య్యారపుఁ డెంకి యందముల కన్నిటికిం దగుపట్టుఁగొమ్మ సిం, గారపుదొంతి యైనకులకాంత నయో యెడఁబాయ నేర్తునే. శుక. ౧. ౯౮.

సీ...గంబూర గంబుర గంబురా గంబురమ్ము గంబూరమ్మన మ్మను ఘన, సారము...ఆం. భా. ౨. ౧౬౨.

గంబురా=కప్పురము.

శా. శ్రీవిన్నాణపుగుబ్బచన్నుల నయారే గంబురా గుప్పి ము, క్తావల్లుల్ ఘటియించె దేమి శశికిన్ దారాప్రయుక్తం బనే, భావంబో యని పల్కు కల్మి చెలి సంభావించు కాంచీపురీ, దేవుం డీవుత సీనయార్యమణికిన్ దీర్ఘాయురారోగ్యముల్. శాం. ౧. ౧. ఆం. భా. ౨. ౧౬౨.

గంబూర(ము)=కప్పురము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. ఏపీట సతులపాలిండ్లపై గంబూర నవహారము లచిప్పకవుచు మాన్చు. ఆము. ౨. ౩.

సీ. మొత్తమై మారుతాయత్తమై గంబూర మెగయ వితానముల్ బిగియ వలదు. వసు.౧.౧౪౧. ఆం. భా. ౨. ౧౬౨.

జ: గంబూరరాజనాలు.

గంబూరరాజనాలు. వి.బ. (√గంబూర) ధాన్యవిశేషము.

సీ. సంపంగెపూవడ్లు జాజిరాజనములు గంబూరరాజనాల్కన్నెసరులు. హంస. ౪. ౧౨౭.

గంభారి. సం. వి. ఈ. స్త్రీ. గుమ్మడుకీ.

గంభీరము. సం. విణ. (అ. ఆ. అ) ౧. లోఁతుగలది. (నది, మొ.) ౨. దురవగాహము, గ్రహింపరానిది. (హృదయము అర్థము, మొ.) ౩. మంద్రము.(ధ్వని) వి. అ. పుం. ౧. తామరకీ. ౨. జంబీరము, నిమ్మకీ.

గంభీరవేది. సం. వి. న్. పుం. తోలుఊడునట్లును నెత్తురు కాఱునట్లును మాంసము ముక్కలుగా పడునట్లును బరిగోలలలోడను అంకుశములతోడను పొడిచి యెంత బాధ పెట్టినను ఒడలెఱుంగకుండునట్టియేనుఁగు; చిరకాలమునకు శిక్షను గ్రహించుఏనుఁగు.

గంభీరిమ(ము). సం. వి. న్. పుం. గాంభీర్యము.

గగన(నే)చరము. సం. విణ. (అ. ఈ. అ) ఆకాశమునఁ దిరుగునది. వి. అ. పుం. ౧. పక్షి. ౨. గ్రహము. ౩. రాశిచక్రము.

గగనము. విణ.(చి.ని,శ.ర-సం.ఘనమ్?గహనమ్?) దుర్లభము.

సీ.గగనఘంటాపథక్రమణశీలున కెంత గగనమయ్యె లతాంగి కానుఁజదలు. వసు. ౩. ౯౯.

ద్వి. వేఁడెదఁ గాదేని వెడలునాయంప, వాఁడిమిసైనను వార్ధి నింకింతు,బంధింతుఁ గాదేని పవనతనూజ, కంధిదాఁటుట యెంత గగనంబు నాకు. రం. రా. యు. ౨౭౦ పా.౧౦౫౦.

గగనము. సం. వి. అ. న. ౧. ఆకాశము. ౨. (గణిత) శూన్యము, సున్న.

గగురు=గగ్గురు, గగురుపు. వి. భయహర్షాదులచేత మేనివెండ్రుకలు నిక్కఁబొడుచుట, రోమాంచము.

సీ. పులకలనంగను బులకరమనఁగను గగ్గురనంగను గగురనంగ,గరుడాల్పనంగను బరఁగు రోమాంచంబు...ఆం. భా. ౧. ౧౪౧.

జ: గగురుపాటు, గగురుపాఱు, గగురుపాడము, గగురుపొడుచు, గగురుపొడుపు.

గగురుపా(ర్పా)టు. వి. (√గగురు) రోమాంచము.

గీ. గగురుపాటును వడఁకును గానిపింప, నెల్లసుమనోవితానంబు నెనసి కొల్వ,మంచుజిగిపట్టి పొగడ విరించనుండు, గరుణఁ బౌలస్త్యజనకు సాక్షాత్కరించె. ఉ. రా. ౧. ౨౨౧.

సీ. పైరుపచ్చలతాళి మీఱ మొల్కలగగుర్పాటుఁగంచుక మూనె రత్నగర్భ. ఉ. రా. ౧ ౧౩౬.

గగురుపా(ర్పా)ఱు. అ. క్రి. (గగురు+పాఱు) గగురుపాటు కలది యగు.

మ. కమలాకామినిపాణిపంకజము సోఁకన్ మై గగుర్పాఱ న,క్కమలాక్షుం డనిశంబు సాత్త్వికమునన్ గన్పట్టియున్ సద్విలా,సమునన్ సాత్త్వికమూనె...ఉ. రా. ౭. ౩౧౧. సాం. ని. మాన. ౨౪.

గగురుపు(ర్పు)=గగురు. వి. రోమాంచము.

ఉ.గుప్పున నప్పు డప్పడఁతిగుబ్బలు మించె గగుర్పుతూర్పునన్. చంద్రా. ౬. ౧౪౨.

గగురుపొ(ర్పొ)డము. అ. క్రి. (గగురు+పొడము) గగురు గలది యగు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

(యోగసిష్ఠనివర్ణన) చ.జోటజోట ధారగా వడియుచుం గడలెత్తుసుధారసంబు గ్రుం,గుటగుట నప్పటప్పటికిఁ గ్రోలుచు నాలుగురెండు మూలలన్,గుటిలత దాల్చుభోగిని గగుర్పొడమిఁచుచు దక్షిణశ్రవ,స్తటవిసరత్పయోదనినదంబునఁ జొక్కుచు మబ్బు గ్రక్కుచున్. పాండు. ౪. ౪౮.

గగురుపా(ర్పొ)డుచే. అ. క్రి. (గగురు + పాడుచు) రోమాంచిత మగు, పులకించు; (రోమములు) నిక్కు.

సీ. ...పులకలొత్తెను గగుర్పొడిచె... గీ....అనఁగఁ దగును రోమాంచనామముల్ ... సాం. ని. మాన. ౨౪.

చ...సమ్మదాశ్రులన్, దొలఁచినయట్లు వోయెడుఁ గనుంగవకాటుక బేఁటులెత్తుఁ జె,క్కులమకరీవిలాసము గగుర్పొడువన్ హరిఁ జూచువేళ...పారి. ౩. ౧౨.

గీ. కైదువలు విడిచి యొడళ్లు గగురుపాడువ,నంత నంతఁ గకాపిక లైనవారిఁ,గని ముకుందుఁడు కుబేరునిఁ గదిసి యేసెఁ, బ్రతిభయాశీవిషోపమబాణతతుల. ఉ. హరి. ౧. ౪౧.

ఉ. గుబ్బమెఱుంగుఁజన్గవ గగుర్పొడువన్ ...మనుచ. ౨. ౨౮.

క... మెయి గగుర్పొడువఁగ...పారి. ౧.౧౨౨.

మహాస్రగ్ధర ... కాంచెన్, శలసంతానంబు మేనన్ గగురుపాడిచి కన్పట్ట నున్నట్టి యేదున్. కళా. ౬. ౧౬.

గగురుపా(ర్పొ)డుపు=గగురుపాటు. (√గగురుపాడుచే.)

సీ. మొగలిపూఁబొదలు మోమునఁ జేర్చుచీరగాఁ బూరిమోసులు గగుర్పొడుపు గాఁగ...గీ. నేలప్రోయాలు దనముద్దుఁజూలిఁ దలఁచి, తెఱపి గనరానివంతలఁ గొఱలి యొఱలె. అచ్చ. రా. కిష్కిం. ౬౬.

గగ్గు. వి. గద్గదిక, డగ్గుత్తిక.

సీ. గగ్గు నా వెలయు గద్గదిక ... ఆం. భా. ౧. ౧౨౨.

అ. క్రి. సంకోచించు. (శ. ర.)

గగ్గుఁరు=గగురు. వి. రోమాంచము.

సీ. పులక లనంగను బులకర మనఁగను గగ్గురనంగను గగు రనంగ,గరుదాల్పనంగను బరఁగు రోమాంచంబు...ఆం. భా. ౧. ౧౪౧.

గగ్గులకాడు. వి. జా. (గగ్గులు+కాడు) ధాన్యము రాల్చినకంకులరాశి. (శ. ర.)

విణ. ౧. చెల్లాచెదరైనది; నిస్సారము.

సీ. తలలు పీడంగ విద్యాధరు ల్పఱచిరి గగ్గులకాడైరి ఖచరపతులు. పారి. ౫. ౩౭.

సీ.గగ్గులకాడైరి కలఁగి రోటాజేరి వెలవెల్ల నైరి నివ్వెఱఁగుపడిరి. హర. ౩. ౧౦.

క. చదిపెం గాలుబలంబుఁ, గదిమెన్ గుఱ్ఱంబుపౌఁజు గగ్గులకాడై,చెదరంగ...కాళ. ౨. ౪౧. కాశీ. ౭. ౮౭.

౨. చెదరఁగొట్టునది.

ఉ. సిగ్గునకుం దికాపికలు చిత్తసమున్నతి పేరివార్తకున్, గగ్గులకాళ్లు శంకలకుఁ గన్కని యెగ్గులఁ బుట్టునల్కకున్, సగ్గిసముగ్గిసల్ నిలుపు సైరణకున్ గననీనియెత్తికో,ళ్లగ్గజయానకుం బతికి నయ్యె యథేష్టరహఃప్రసంగముల్. కవిక. ౩. ౨౨౯.

గగ్గులకాటఁగల్పు=నాశము చేయు, పాడు చేయు.

ఉ. డగ్గఱె యెవ్వఁడో కటకటా శివలింగము మీఁదిరత్నముల్,గగ్గులకాటఁగల్పి ములుకంపలు తీవలు వెట్టె నేఁడు...కాళ. ౨. ౧౧౦.

గగ్గులకాడులుగావించు=వధియించు.

సీ. గగ్గులకాడులుగావించె ముగియించె...గీ... అనంగఁ బొందగు వధించె, ననుటకు సమాఖ్యలై...ఆం. భా. ౩. ౧౨౩.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గగ్గులు. వి. బ. నుఱిచినకంకులు. (శ. ర.)

జ: గగ్గులకాడు.

గగ్గెర. వి. ఒకానొక చెట్టు. (ఇది తెల్లగగ్గెర, నల్లగగ్గెర అని ద్వివిధము.)

గీ. దవనమును గగ్గెరయు బిల్వదళము లాది,యైన పూజార్హవస్తువు లపుడు దెచ్చి, వంతులకుఁ గొంపపాడువుగా వైచుటయును. ఉ. రా. ౩. ౨౦౧.

గగ్గోలు. వి. ౧. క్షోభము, కలఁత; అల్లరి.

గీ. అపుడు గొందఱు మృగయు లయ్యడవిఁ దూఱి, ఘోరముగ నెల్లకడల గగ్గోలు గాఁగఁ, గూఁత లిడి చోఁపుటయు మృగకులము గలఁగి,బయలువెడలినఁ గాంచి యప్పార్థివుండు. రసిక. ౧. ౧౦౮.

గీ. గొల్లవాడల నెల్ల గగ్గోలు పుట్టి ... నీలా. ౩. ౫౫.

గీ. గొల్లుగాఁ గూఁక లిడుచు గగ్గోలు సేసి, లేవకుండిన విసిగి యాలెంక లినుప,ద్రుడ్ల గుదియలఁ బిడికిళ్ల రోఁకళ్లలను, మొత్తి ... అచ్చ. రా. యు. ౨౨౬.

౨. పరాక్రమము, శక్తి?

గీ. బేలుపోవనిపాలదిండ్ల నూలుకొనుచు, దీలుపడఁ గొట్టునట్టిగగ్గోలువాఁడ. ప్రబంధ. ౨౨౪. (ప్రయోగాంతరము లేదు)

గగ్గోలుగ=౧. అధికముగా.

ఉ...గ,గ్గోలుగ నుప్పతిల్లె బిగిగుబ్బలపైఁ బులకాంకురావళుల్. గంధ. ౬౩.

౨. ఆకస్మికముగా?

క. ఈరీతి మెలఁగువారల,దారుల్ విని రాజుకొడుకు ధవళాఖ్యాకుం,డౌరా గగ్గోలుగ న,న్నారిపయిం బడును నని ఘనం బగుప్రేమన్. శుక. ౨. ౨౧౫.

జ: గగ్గోలుపడు.

గగ్గోలుప(వ)డు. అ. క్రి. (√ గగ్గోలు) ౧. క్షోభపడు, కలఁత నొందు.

(పురూరవుఁడు)గీ...ఏఁగెఁ జటులపటహ, ఘూర్ణితధ్వని దిశలు గగ్గోలుపడఁగ. కవిరా. ౩. ౧౪.

ద్వి. నే నొక్కరుండ నన్నిటఁ దోడొకరిఁ, గానక బెగడి నల్గడలు చూచుచును, బడలుచు గగ్గోలువడి మోకటిలుచు. విష్ణు. పూ. ౩. ఆ. (శ. ర.)

౨. అతిశయించు.

వ...నీలంపుగిగ్గులు గగ్గోలుపడుకొనపావిరిం గాఁగిలించిన పొగడగుంపులనట్టనడుమ...కువల. ౪. ౯౨.

గచ్చ=గ్రచ్చ. వి. (త. గళత్చి క. గజ్జిగె.) మహాక్షికీ.

ఆ. ఇచ్చువానియొద్ద నీనివాఁ డుండినఁ, జచ్చుఁగాని యీవి సాగనీఁడు, కల్పతరువుక్రింద గచ్చచెట్టున్నట్లు... వేమన. ౨. ౬.

సీ. గచ్చ గ్రచ్చనఁ జెల్వు గాంచుఁ గాచస్థాలి...ఆం. భా. ౨. ౪౯. (ఈయర్థము కాచస్థాలీశబ్దమునకు సంస్కృతనిఘంటువులలో లేదు.)

జ: గచ్చకాయలు.

గచ్చకాయలు. వి. బ. (√గచ్చ) గచ్చకాయలాట, బాలక్రీడావిశేషము.

సీ. గచ్చకాయలు కిట్టు గానుఁగ త్రిప్పట్లు, గుజ్జిపెక్కుడు మంటిగూండ్లు ... హంస. ౩. ౧౪౭.

గీ. గచ్చకాయలు దాఁగిలిమ్రుచ్చులాట, బంతిపెకమాట చిందఱపఱపులాట, లనెడు శైశవదుర్వృత్తి నధిగమించి. ప్రబంధ. ౭౧౩.

గచ్చ¹. వి. (క. గచ్చు=గార.) ౧. బంగారము సున్నము మొదలగువానిపూఁత.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. పసిఁడిగచ్చుమర సోపానముల్ మూఁటఁదుంగిత విశాలితయుఁ జిత్రితయు నైన, సభ... ఆము. ౪. ౫౭.

చ. ఇలఁ గలవస్తుసంతతుల కెల్లను గచ్చిడుమాస్వభావపాటలరుచి కేమె వేఱె యొకడాలిఁక వచ్చునె లక్కనీట మమ్మలమిన దెంతముగ్ధ యిది యంచుఁ బదాబ్జము లంగుళీముఖంబుల నగునట్లు మించునఖము ల్మెఱయన్ గొమరారు నింతికిన్. ఆము. ౫. ౩౪.

గీ. పచ్చవిలుతునినడయాముగచ్చుకోల, పూనిక నవ్వేల్పుఁజిగురాకుఁబోఁడియు నల, మౌనిపరమేశ్వరుని యాశ్రమంబుఁ జేరి. చంద్రా. ౩. ౧౭౨. ప్రబంధ. ౨౭.

౨. గోడ లోనగువానికి పూయుటకై యిసుక చేర్చి దంచినసున్నము, గార.

గీ. కాలగుణయుక్తి మింటిచక్కటికి నెగయ, వాసవునిపట్టి పాదువుగా వైచి యాడు,గచ్చు చమరినదారుచక్రంపుబిళ్ల, వోలె నొయ్యనఁ బ్రాచి లేఁబ్రొద్దు పొడిచె. మనుచ. ౫. ౪౦.

౩. కాంతి.

(కృష్ణుఁ డను మేఘము) ఉ. క్రాలెడుపచ్చపట్టునునుగచ్చుల క్రొమ్మెఱుఁగై చలింప... హరి. పూ. ౬. ౧౧౬. (శ. ర. పా.)

౪. కపటము.

వ... పెచ్చు మల్లాడియు గచ్చులుసేసియు హెచ్చుకత్తులు దూసియు... ప్రబంధ. ౨౭౦.

గచ్చుగ=కపటముగ.

క. వచ్చి యిది యేమి చెలియని, విచ్చలవిడి వీపుఁ జఱచి వెఱవకు మని లోఁ, జొచ్చిన భయమున నదరిన, గచ్చుగ నిట్లనియె గోపకన్యక పతితోన్. హంస. ౨. ౧౨౪.

జ: గచ్చులాఁడి, గచ్చువిచ్చుగు.

గచ్చె^{2}=గ్రచ్చె. విణ. గ్రస్తము, వర్ణలోపము గాని పదలోపము గాని కలిగినది.)పదము వాక్యము.)

ఆ. గచ్చు కొతుప నాఁగ గ్రస్తాఖ్య విలసిల్లు. ఆం. భా. ౧. ౧౧౭. (శ.ర.పా)

౫. బ. దంభములు,డాబులు.

సీ. గెలువని రాజుకు బలుగచ్చులును మెండు నెలమి వంధ్యకు మైథునేచ్ఛ మెండు. వేణు.౧౬.

జ: గచ్చువడు.

గచ్చెలాఁడి. విణ. (గచ్చు^{1}లు + ఆఁడి)మాయలాఁడియగుస్త్రీ; స్త్రీ.

వ... మందరంబుఁ దెచ్చి పాతిపాతి సముద్రంబుఁ ద్రచ్చి చేఁజొచ్చినయమృతంబు గచ్చులాఁడికి మెచ్చి చూఱవుచ్చి వియచ్చరులకు నోగిరం బిచ్చి తమ్ముఁ గట్టఁ ద్రాళ్లు తామే తెచ్చికొని రనువారును...లక్ష్మీ. ౨.౭౬.

ఉ...ఇటు వచ్చినయచ్చరగచ్చులాండ్రలో, నేరుచిరాంగి చక్కనిది ... అహ. ౧.౭౨.

గచ్చెవడు. అ. క్రి. (√గచ్చె^{2}) లోపించు?

క. చొచ్చి శివదివ్యలింగముఁ, గ్రుచ్చి బిగియ నంటఁ బొదివికొని తనవెంటన్, వచ్చుజముఁ దలఁచి తాలిమి, గచ్చువడఁగ నతఁడు భీతగతి నిట్లనియెన్. శివలీలావిలాసము. ౨.

గచ్చెవిచ్చెగు. అ. క్రి. (గచ్చు^{1} + విచ్చు + అగు) కార్యము వికలమగు; వికలమగు.

గీ. ఆఱుమూఁడయ్యె గచ్చువిచ్చయ్యె ననఁగ, జెడిసె బుసివోయె ననఁగను జెడియె ననఁగ,నాఖ్యలగుఁ గార్యవైకల్యమయ్యె ననుటకు... ఆం. శే. ౯.

గీ. ఆటుల జయభేరికారవం బతిశయింపఁ, జెలఁగి చను దెంచునతనికోల్తలకుఁ గాక, బెదరి బెదరి కలంగి కన్ జెదరి తొలఁగి, గచ్చువిచ్చయ్యెఁ బారశీకవ్రజంబు. కృష్ణ. ౩. ౩౯.

గచ్ఛత్. సం. శతృ. పోవుచున్న.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గజే. విణ. (సం.గజః) పెద్ద.(దీనికి వృత్తియందే ప్రయోగము కలదు. చూ. గజనిమ్మ)

జ: గజదండ, గజదొంగ, గజనిమ్మ, గజయీఁత.

గజకందము. సం. వి. అ. పుం. హస్తికందము, ఒక జాతిదుంపకీ.

గజకర్ణి. సం. వి. ఈ. స్త్రీ. ఓషధివిశేషము. (వాచ)

గజేగజే. వి. వడఁకుటయందగుఅనుకరణము.

ద్వి. కడు భయంబున వాఁడు గజగజ మేను,వడఁక దైన్యంబున వాసవు కెరఁగి. నవనాథ. ౩. ౨౨౬ పా. ౧౭ పం.

గజగామిని. సం. వి. ఈ. స్త్రీ. ఏనుఁగువలె నడచు స్త్రీ; స్త్రీ.

గజచ్ఛాయ. సం. వి. ఆ. స్త్రీ. ౧. పుణ్యకాలవిశేషము, శ్రాద్ధోచిత మగుసూర్యగ్రహణకాలము.

శ్లో. సైంహికేయో యదా భానుం గ్రసతే పర్వసంధిషు,గజచ్ఛాయా తు సా ప్రోక్తా తత్ర శ్రాద్ధం ప్రకల్పయేత్. (కల్ప.)

౨.ఏనుఁగుయొక్క ఛాయ.

గజచ్ఛాయము. సం. వి. అ. న. ఏనుఁగుయొక్క ఛాయ. పుం. మహిషము, దున్నపోతు.

గజత. సం. వి. ఆ. స్త్రీ. గజసమూహము.

గజేదండ. వి. (గజ+దండ) మల్లవిద్యావిశేషము, పదిరెండుదండలలో నొకటి.

వ...అవ్వీరుఁడు సమదండ గజదండ కుక్కుటపుదండ మొదలుగాఁ గల పదిరెండుదండలయ ఖండపాండిత్యంబు దెలిసి...హంస. ౧. ౨౦౬. మల్లుపు. ౩. ౬౯.

గజదంతము. సం. వి. అ. పుం. ౧.ఏనుఁగుదంతము.

౨. బట్టలు మొదలగునవి ఉంచుటకు గోడకు కొట్టినకొయ్య. (వాచ.)

గజేదొంగ. వి. (గజ+దొంగ) పెద్దదొంగ, గొప్పదొంగ. (బ్రౌ, వా.)

గజనిమీలనము. సం. వి.అ.న-ఏనుఁగువలె కన్నులు మూసికొనుట-౧. చూచియు చూడనట్లుండుట. ౨. కపటము, వంచన.

గజనిమీలిక. సం. వి. ఆ. స్త్రీ=గజనిమీలనము.

గజేనిమ్మ. వి. (గజ+నిమ్మ-క. గజనింబ) లకుచము, పెద్దనిమ్మకీ.

గీ. నిమ్మ యంచనఁగా జంభలమ్ము దోఁచు,నదియె గొప్పైన గజనిమ్మ యనఁగఁ దగును. ఆం. భా. ౨. ౪౨.

రగడ. నెలకొనుచుఁ బ్రబలుగజనిమ్మలను నిమ్మలను. భాను. ౨. ౬౯.

గజపతిలాగీలు. మి. వి. బ. ధాన్యవిశేషము.

వ...కాఱుసంపెఁగలు కందర్పభోగులు గజపతిలాగీలు బొందడీలు... అనునూటనాలుగుతెగలపైరులచేరుడుబియ్యంపువట్టిపసాదంబులు.. ప్రబంధ. ౧౧౨.

గజపిప్పలి. సం. వి. ఈ. స్త్రీ. పిప్పలీభేదముకీ.

గజపుటము. సం. వి. అ. పుం. పుటము వేయుటకై గజములోఁతు త్రవ్వినగోయి. (వాచ)

గజబంధని. సం. వి. ఈ. స్త్రీ. ఏనుఁగుసాల.

గజబంధిని. సం=గజబంధని.

గజభక్ష్య. సం. వి. ఆ. స్త్రీ-ఏనుఁగులు తినఁదగినది-సల్లకి, అందుగకీ.

గజమాచలము. సం=కరిమాచలము. (కల్ప)

గజేము. వి. (సం. గజః. హిం.గజ్) ఇనుపసలాక, ఇనుపయూఁచ; తుపాకిలో మందు దట్టించెడి యినుపసలాక. (వా)

గజము. సం. వి. అ. పుం. ౧. ఏనుఁగు. (భద్రము, మంద్రము మృగము అని గజజాతులు మూఁడు. త్రివిధగజములకును మానభేదముచే అరాళము, అత్యరాళము, మధ్యము, కనిష్ఠము, వామనము

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అని నామములు గలవు. మఱియు పిష్టకము, వ్యాళము, పూతనము, మాతృకము, మాయుకము, పంచమంగళము మున్నగు గజభేదము లనేకములు కలవు. గజముయొక్క శిరఃపిండములు కుంభములు. కుంభముల క్రిందిచోటు ఆరక్షము. కుంభముల నడిమిచోటు విదువు. చెక్కిలి కటము. నొసలు అవగ్రహము. కనుగ్రుడ్డు ఈషిక. కడగంటిచోటు నిర్యాణము. కర్ణమూలము చూళిక. దంతమూలము కరీరిక. దంతమధ్యము శంఖము. అడ్డముగా విసరఁబడినకొమ్ముదెబ్బ పరిణామము. నొసటిబుడిపి వాతకుంభము. వాతకుంభము క్రిందిచోటు వాహిత్థము. వాహిత్థము క్రిందికొమ్ములలోపలిచోటు ప్రతిమానము. తొండము శుండ. తొండముచివర కర్ణిక. తొండమున వచ్చుతుంపురు వమథువు. ముఖమునందలిబొట్ల(=పొడల)గుంపు పద్మకము. మూఁపు ఆసనము. మేఢ్రము కకుదము. మోఁకాలు ప్రోహము. మోఁకాలిక్రిందిచోటు సందానము. పిక్కకుముందుచోటు అయస్కారము. ప్రక్కచోటు పక్షభాగము. ముందఱిచోటు దంతభాగము. ముందటికాళ్లపిక్కలు మొదలుగాఁ గలచోటు గాత్రము. వెనుకటికాళ్లపిక్కలు మొదలుగాఁ గలచోటు అపరము. మెడను గట్టెడు గొలుసు కలాపకము. కాళ్లఁ గట్టెడుగొలుసు త్రిపది. నడుమునఁ గట్టెడుమోకు వరత్ర. దీనిని ఆయితముసేయునపుడు మెడను గట్టెడుత్రాడు సజ్జన. వీపుమీఁదఁ బఱచుకంబళము విధానము. గంత శారి. ఇది నీళ్ల మునుఁగుట నిర్వాణము. దీనిఅలంకారము శృంగారము. దీనినిఁ బట్టుటకు త్రవ్వెడుపల్లము అవపాతము. దీనికిఁ గలిగెడు పిత్తజ్వరము పాకలము. మదము దానాదికము.) ౨. ఎనిమిది అనుసంఖ్య. 3. మూఁడడుగులపరిమాణము, ముప్పదియాఱంగుళములు. (శ్లో. సాధారణనరాఙ్గుళ్యా త్రింశదఙ్గుళకో గజః. అనువాక్యము ననుసరించి ముప్పదియంగుళములు.)

గజమోటనము. సం. వి.అ. పుం-ఏనుఁగును హింసించునది-సింహము. (విల్యమ్సు.)

గజయాన. సం. వి. ఆ. స్త్రీ. ఏనుఁగునడకవంటినడక గలస్త్రీ; స్త్రీ.

గజేయీఁత. వి. (గజ+ఈఁత) గొప్పయీఁత. (వా.)

గజరిపువు. సం. వి. ఉ. పుం. ౧. సింహము, ఏనుఁగుగొంగ. ౨. గజాసురశత్రువు, శివుఁడు.

గజేరుగజేరులువోవు. అ. క్రి. (గజరుగజరులు+పోవు) పులకరించు.

క. జవరా లగుకాపాలిని,కవుఁగిటఁ దన మేను గజ
రుగజరులువోఁగా, నవిరళసుఖమున హృద
యం,బివతాళింపంగ బౌద్ధుఁ డిట్లని పలికెన్.
ప్రబోధ. 3. ౪౬.

(భిక్షుః-సానందం పరిష్వజ్య రోమాంచమభినీయ జనాంతికం. అహో సుఖస్పర్శా కాపాలినీ. సం. ప్రబోధ. 3.)

గజసాహ్వయము. సం=గజాహ్వయము.

గజాజీవుఁడు. సం. వి. అ. పుం-ఏనుఁగువలన బ్రతుకువాఁడు-మావంతుఁడు, మావటీఁడు.

గజాననుఁడు. సం. వి. అ. పుం. వినాయకుఁడు, ఏనుఁగుమోముసామి.

గజాశనము. సం. వి. అ. పుం. అశ్వత్థము♣. న. తామరవేరు.

గజాహ్వా. సం. వి. ఆ. స్త్రీ. ౧. గజపిప్పలి♣. ౨. హస్తినాపురి.

గజాహ్వము. సం=గజాహ్వయము.

గజాహ్వయము. సం. వి. అ. న. హస్తినాపురము.

గజిబిజి. వి. ౧. క్షోభము, కలఁత, కలవరము.

చ. గజిబిజి లేక యుబ్బక యఖండితశౌర్యము
నస్త్రవీర్యమున్,భుజబలముం బొగడ్త వడ...
భార. భీష్మ. ౨. 33.

క...నిత్యమును హరిన్,గజిబిజి లేక తలంచిన,ను
జనులకును నతనియందుఁ జొరఁగా వచ్చున్.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

భాగ. ౧౨. ౭. (ఇట మనశ్చలనము అని భావము.)

క. గజదైత్యుఁ డివ్విధంబున, గజిబిజి సేయంగఁ గాశికానగరమునం, బ్రజనితభయకంపమునం, బ్రజ తామరపాకునీళ్లభంగిఁ దలంకెన్. కాశీ. ౯. ౧౭౬. (శ.ర.పా.) భార. ద్రో. ౪. ౨౮౫.

౨. తమకము; ఉద్రేకము.

వ... పరదేశం బాపోశనంబుగొనం దమకించుతనబలంబుగజిబిజి యుడిపికొని గోగణంబుల యగపా టూహించి... భార. విరా. ౩. ౧౩౧.

ద్వి. మంగళశివకథామహితసంగప్ర, సంగతి గొన్నివాసరములు సలిపి, కల్యాణమున కభిగమనంబు సేయఁ, గల్యాణమున భక్తిగజిబిజి పుట్టె. పండితా. మహిమ. ౧౦౧ పా.

౩. అల్లరి.

క. అజుఁ డరుగుదెంచి గురునిన్, రజనీకరుఁ గాంచి యిట్టిరచ్చలు గలవే, గజిబిజి వల దని తారా, గజయానం జేరఁబోయి గ్రక్కునఁ బలికెన్. శశాం. ౫. ౧౨౭.

గీ. పొదువు పోనీక పట్టుము భూమిదేవ, వర్యయనుకొంచు వచ్చి కవాటముగడె, యెడపి నంతనె తద్భర్త యింతితోడ, నెవ్వఁ డీతండు గజిబిజి యేమి యనుచు. హంస. ౫. ౨౪౨.

౪. సందడి, ప్రాణిసమూహధ్వని.

సీ. కామాదిఖగములగజిబిజు లడఁగ దేహాభిమానాదిత్యుఁ డస్తమింప. సీతారా. ౧. ౧౪౭.

వ... తదుగ్రతకుం గాక చీకాకుపడు ప్రజలగజిబిజు లాలించుచు గౌడపతి ... కళా. ౮. ౭౩.

వ. అత్యవసరంబునఁ గళాపూర్ణుఁడు తదాగమనంబున కెదురుచూచుచుండి వారిగజిబిజి కొంతచేరువను వినంబడిన... కళా. ౭. ౧౨౦.

౫. మ్లానత, వాడుట.

క. భుజగర్వ మడఁగఁ జుట్టిన, భుజగాస్త్రము లిట్టు నట్టుఁ బోరలంబడినన్, గజిబిజి లేదు మొగంబున, మఱి బాపురె వీనిఁ బోల మగలుం గలరే. ఉ. హరి. ౫. ౨౭౦.

౬. పీడ, బాధ.

చ... వైరజపులతాంతబాణుఁడు కరస్థితపల్లవఖడ్గధారచే, గజిబిజి చేసె నేని మఱి కార్యము దప్పు నటంచు గొబ్బునన్. రాజ. శే. ౩. ౮౩.

విశే. ౧. కలవర మొందినవాఁడు; కలవర మొందినది.

క... చాలఁ గలకలపడుచున్, గజిబిజి యైరి సభాస్థలిఁ, బ్రజ లెల్లను బొట్టివడుగుఁ బాఁపనిరాకన్. భాగ. ౮. ౫౩౪.

వ. అని తెగువం బలికిన నమ్మునుప గజగజ వడంకి గజిబిజియై యంతరంగంబున నిట్లని చింతింపం దొడంగె. సురా. ౮౮.

౨. పోయినది.

క. పాలఁతుక నిజదయితునకై, కలమానధనంబు చాల గజిబిజి గాఁ దా, నిలువడియును గులగతియును, దలఁపమియు త్రపావినాశదశ యనఁ బరఁగున్. కావ్యా. ౨. ౭౬.

౩. నలఁగినది.

సీ. ఈగుబ్బ లిఁకమీఁద నాగోటికొనధాటి గదిసిన గజిబిజి గాక యున్నె. కువల. ౩. ౫౪.

జ: గజిబిజించు, గజిబిజిపడు.

గజిబిజించు. అ. క్రి. (√ గజిబిజి.) ౧. కలవరపడు, కలఁతపడు.

వ. అట్టియెడఁ దదీయసైన్యంబు గజిబిజించిన. ఉ. హరి. ౩. ౭౮.

౨. గడబడచేయు.

ద్వి. చనుదెంచి ముష్టికచాణూరముఖ్యు, లెనయు రంగస్థల మెల్లఁ దారగుచు, భుజ మప్పళింపుచుఁ బోరి విజృంభించి, గజిబిజింపుచు నం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

డఁగా నంతలోన. ద్వి.భాగ. ౩. ౫౧ పా.

గజిబిజిపడు. అ. క్రి. (గజిబిజి + పడు) కలఁత నొందు.

క. గుజగుజలువోవువారును, గజిబిజిపడువారుఁ జాలఁ గలకలపడుచున్, గజిబిజి యైరి సభాస్థలిఁ, బ్రజ లెల్లను బొట్టివడుగుఁబాఁపనిరాకన్. భాగ. ౭. ౫౩౪.

గజ్జ. వి. తొడసందు, వంక్షణము.

సీ. గజ్జ నాఁ దనరు వంక్షణము...ఆం. భా. ౨. ౧౩౬.

(హనుమంతుఁడు) క. జలనిధులు జానుదఘ్నం, బులు గాఁ గులగిరులు గజ్జపాదువులు గాఁ దా, రలు దలపువ్వులు గా ది,క్కులు కడవం బెరిఁగెఁ గనకకుధరముభంగిన్. భా. రా. సుం. ౩౦౭.

జ: గజ్జదుముకు.

గజ్జదుముకు. వి. (గజ్జ+దుముకు) మల్లవిద్యావిశేషము. (ఇది లోగజ్జదుముకు, వెలిగజ్జదుముకు-అని ద్వివిధము)

వ... లోవెలిచూరణగజ్జదుముకునలుకు లనునలుకులును...మల్లుపు ౩. ౬౯.

వ. ... లోవెలిగజ్జదుముకుచూరణనలుకు మొదలైనయిరువగలనలుకులు... ప్రబంధ. ౮౭.

గజ్జి. వి. (సం. కచ్ఛూః) కచ్ఛువు, తీఁటకుఱుపు.

సీ...గజ్జి, చిడుము నా ఖర్జువు చెలఁగును...ఆం. భా. ౨. ౧౨౯.

గజ్జియ(జ్జె). వి. క్షుద్రఘంటావిశేషము, ఒకవిధమగుచిఱుగంట.

ద్వి. చెందమ్మిరేకులఁ జెనకుపాదములఁ, జెందినపసిఁడిగజ్జియలు నందియలు. ద్వి. పరమ. ౧. ౩౪ పా.

ద్వి. అంత నొయ్యన దోఁగియాడంగ నేర్చె,నంత బంగరుగజ్జియలును...ద్వి. పరమ. ౫. ౩౮౮.

ఉ.చక్కనితండ్రి పాదజలజంబుల గజ్జెలు మ్రోయ ముందుమా,చక్కి నటింతు విప్పు డొకసారి యు నాడవు...ఉ. రా. ౧. ౧౭౪.

సీ...బురజ చిఱుగంట మువ్వ గజ్జె యన క్షుద్ర, ఘంటావిశేషముల్ గన్పట్టుచుండును...ఆం. భా. ౨. ౧౫౧.

జ: గజ్జెగొలుసు.

గజ్జు. వి. మదము.

గజ్జుపట్టు=మదించు; అధిక మగు.

ద్వి. కర్మజాడ్యము మాని గావింతురేని, మర్మంబుఁ జెప్పెద మఖ మొనర్చుటకు, గజ్జుపట్టిన యహంకారంబు పశువు, రజ్జువు వాయుపూరకమె యూపంబు,మనసు జ్ఞానమె యగ్ని... ప్రభు. ౪. ౧౩౫ పా. ౧౯ పం.

గజ్జురేఁగు=మదించు.

(శరదృతువర్ణనము) గీ. ఎల్లు శోభిల్లె మంకెన లుల్లసిల్లె, కాలకంధరవాహంబు గజ్జురేఁగె. పాండు. ౪. ౩౮.

జ: గజ్జులాఁడు.

గజ్జూరము. వి. (సం. ఖర్జూరః) ఖర్జూరము.(శ.ర.)

గజ్జులాఁడు. విణ. (గజ్జులు+ఆఁడు)గర్వి, మదించినవాఁడు.

వ అని యర్జునుండు పల్కిన నాగజ్జులాఁడు మోఱకంబున మొగ మడ్డంబు గదల్చి...హర. ౮. ౬౧.

గజ్జెగొలుసు. వి. (గజ్జె+గొలుసు) స్త్రీపాదాభరణవిశేషము, పాఁజేబులు. (శ. ర.)

గటక. వి. ౧. పిండితోఁ జేసినజావ, అంబలి. (శ. ర, బ్రౌ.) ౨. లేపనార్థము నూనె యుడికించినపిండి. (చి. ని, బ్రౌ.)

గట్ట. వి. (సం. ఘట్టనా) సిద్దనోటికి వేసి గట్టించెడు బిరడ. (శ. ర.)

గట్టన. వి. (సం. ఘట్టనా) గట్టించుట. (శ.ర,వా.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

*గట్టము. విణ. గట్టిది.

చ. పరువు లిడంగ నాత్మఖురపాతములం గనకాద్రి చెంగటం, గర మపరంజి రామెరసుగట్టపు నేలలు చూర్ణితంబులై, ఖురళికలట్లయాట బలఘోటకకోటికి సేదదేఱఁగాఁ, బొరలుట కయ్యెడం వెదకఁబో వలదయ్యె రజఃప్రదేశముల్. కవిక. ౨. ౧౦౦.

గట్టి. విణ. (క. గట్టి) ౧. కర్కశము, కఠినము; దృఢము.

సీ. కలిమి దిల్కులకొల్కి గబ్బిగుబ్బలగట్టితన మెఱింగినయురస్థలము మెఱయ. దశా. ౫. ౪౬.

గీ. బుద్ధ నీగట్టిహృదయసంపుటముఁ దాఁకి, కుంఠితము లయ్యె మరునంపకోల లెల్ల. నైష. ౮. ౧౩౯.

గీ. గట్టి కటికి యనంగఁ గన్పట్టు దృఢము. ఆం. భా. ౩. ౨౩.

౨. బిగువైనది, సడలనిది.

క. అని పొగడుచు నొయ్యారపు, టనువున జడలల్లి జిలుఁగు లగుపయ్యెదలం, జనుకట్లు గట్టిగట్టిగ, ననిమిషకాంతలు లతాంతహరణోత్సుకలై. మనుచ. ౩. ౮౩.

౩. గుల్లకానిది; తఱచైనది, దట్టమైనది.

గీ...గట్టివరహా...శుక. ౩. ౫౦.

సీ...గట్టికమ్మిదుప్పటి...శుక. ౨. ౨౪౧.

౪. అధికము.

గీ. అట్టిశ్రీపర్వతము చూచినట్టివారు,గట్టిపుణ్యంబు చేసినయట్టివారు. విక్ర. ౧. ౧౯౭.

౫. నిశ్చితము, నిజము.

ఆ. ఇతనికడుపు వ్రచ్చి యిందెప్డు రత్నంబుఁ, గాంచిరేని తనదుకడుపు వ్రత్తు,రఱక చంపి పోదు రూరక విడువరు, కడుపు వ్రచ్చు టెట్లు గట్టి తనకు. కేయూర. ౩. ౩౩౧.

౬. దిట్ట.

సీ. వేదశాస్త్రంబులు వెదకి కానఁగ లేనిగట్టి ప్రేతలతోఁ గట్టువడియె. భాగ. ౧౦స్క.౬౯౦.

వి. ౧. గట్టితనము, దృఢత్వము.

ఉదా: ఇనుపపెట్టెయొక్క గట్టి కఱ్ఱపెట్టెకు రాదు.

౨. పొల్లు కానిగింజ.

(బలరామునిమాటలు) గీ. మాగధాధమ బహుసైన్యమర్దనమున, కేమ రోఁకలి గైకొంటి నిది నిజంబె, యింక మీలోన గట్టి పొల్లేరుపఱచి, చెఱుగఁ జక్రంబె చాలదె. శ్రీహరికీ.దశా. ౯. ౫౦.

౩. శౌర్యము.

ఉ. ముందర రాజుఁ బుచ్చి బలముల్ గలయంబడి గోవ్రజంబులన్, దండడివెట్టుకుంచుఁ బిఱుఁదన్ నడిపింపఁగఁ బంచి గట్టిమై, వందఱు నింతకున్ వెనుకరై మొన లేర్చ చనంగ ...భార. విరా. ౪. ౧౮౪.

సీ...కడిమి యుక్కు కఱకు గట్టి కడిఁది. గీ. నాఁగ శౌర్యాభిధానంబు గాఁగఁ జెలఁగు. ఆం. భా. ౨. ౨౨౧.

౪. ధృతి, ధైర్యము.

గీ...ఉదుటు గట్టి, దిట్ట మురిది బిగువు నాఁగ ధృతికిఁ బేళ్లు. ఆ. సం. మాన. ౫౩.

౫. కణిక.

సీ. హరిహరబ్రహ్మమహానుభావంబు లొక్కటిగాఁగఁ గరఁగినగట్టి యనఁగ. భార. విరా. ౨. ౨౪౧. (ప్రాఁతప్రతి, చి. ని. పా)

౬. బాలురు వ్రాసికొనుప్రానిపలకలమీఁద బొగ్గుపొడి పసరు కలిపి పూయుపూఁత.

ఉ. దేవిత మోమక్షీరసము తేటఁ బొసంగఁగ గట్టివెట్టి యం,కావళి వ్రాయఁగాఁ దొడఁగె నంబరసంపుటకాంతరంబునన్, బూవిలుకానిశౌర్యగుణముల్ హరిణాంకుఁడు ముత్తియంబులం, దావడముల్ రచించినవిధంబున పక్షటికాముఖంబులన్. నైష. ౮. ౧౭౦. (వేమ.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పా- ప్రాంతప్రతులపాఠమునుబట్టియు కట్టించు అనుగుంటూరుమండలము వాడుకనుబట్టియు 'కట్టిపెట్టు'గా గ్రహించి కట్టించు అనునర్థము చెప్పుటమంచిదని తోఁచెడిని. కట్టించు=బొగ్గుపొడి పసరు మొదలగువాని చేత-పలకకు-పూయుపూఁత. గుఁటూరువాడుక.)

గట్టిగ(గా)=౧. కఠినముగా.

ఉ. గట్టిగ నుండుకొండలును...నీలా. ౨. ౨౩.

౨. శ్రద్ధతో, సావధానముగా.

క. అటు లేనియుఁ జెప్పెద నీ, పాటిపాటితలపోఁత లెల్లఁ బోవ నడువు మా, రట ముడుగు నెమ్మనము నొ,క్కటిగా నొనరించి గట్టిగా విను మధిపా. పాండు. ౫. ౫౦.

౩. పూర్ణముగా.

క. ఇట్టిదినంబులు ముప్పది, నెట్టన పద్మజున కొక్కనెల యట్టి నెలల్, గట్టిగఁ బండ్రెండగు సమ, యట్టిసమలు నూఱు బ్రహ్మయాయుస్సు సుమీ. వి. పు. ౧. ౭౧.

౪. స్పష్టముగా.

ఉ. ...వంశ మెల్లఁ బూ,తమ్మగు నీదుచర్య నని ధాతపడంతియె యానతిచ్చె స్వ,ప్నమ్మున వచ్చి తావకగుణంబులు చూచినయట్లు గట్టిగన్. కళా. ౪. ౧౨౬.

క. చిట్టుములు పుట్టెఁ దాఁగను, పట్టికి నిటమీఁద ధర్మపథమున నిటులం,బుట్టెడు నరుచి యటంచున్, గట్టిగ జనములకుఁ దెల్పి కైవడి దితికిన్. దశా. ౩. ౧౦౬.

౫. బాగుగా అనునట్లు.

సీ. హీరకుట్టిమభూము లిసుక నేల లటంచు గట్టిగా నడుగులు పెట్ట వెఱచు. దశా. ౧. ౨౭౨.

౬. నిశ్చితముగ.

క. అట్టియుపాయము నీకుం, దట్టిన నృపుపొందు మాట దలఁపుము లేదా, గట్టిగ నీమగఁ డెటేఁగిన, యట్టయినను సిగ్గుపాటు లేఁగద చెలియా. హంస. ౨. ౧౨౭.

౭. నిశ్చలముగ, కదలకుండఁగ.

క. తగ మేహనంబుపై స,వ్యగుల్ఫ మిడి దానిపైఁ దదన్యం బిడి గ,ట్టిగఁ గూర్చుండుట యోభ, వ్యగుణా మోక్షాసనాఖ్యమై పెంపొందున్. కళా. ౫. ౧౫౭.

౮. రూఢము.

ఉదా: పద్యము గట్టిగా రాలేదు.

౯. దగ్గరగా.

ఉదా: గట్టిగా మాటలాడినఁ గాని నాకు వినఁబడదు.

గట్టివైసుది=ప్రౌఢ.

గీ...గట్టివైసుదియుఁ బ్రోడ యనఁగఁ దనుఁ బ్రౌఢ. సాం. ని. మాన. ౧౩.

గట్టివాఁడు=దిట్ట, సమర్థుఁడు. (మహత్త్యమహావర్థకరూపము 'గట్టిది')

ఆ. గట్టివాఁడ వగుటఁ గార్ముకనిపుణత, గలుగుట శరవిద్య ఘనుఁడ వగుట, ధైర్యశాలి వగుట శౌర్యధురీణుఁడ, వగుట నిన్నెఱుంగనయ్యె నేను. రామయామాత్యకృతగయోపాఖ్యానము. ౨ ఆ.

ఉదా: వాఁడు గణితశాస్త్రములోఁ జాల గట్టివాఁడు.

జ: గట్టిపాఱు, గట్టివ, గట్టివా, గట్టివాతనము, గట్టివాయి.

గట్టించే. స. క్రి. (√ గట్టి? క. గట్టిసు.) గట్టన చేయు.

సీ. గందపుఁబొడి వైచి గట్టించి యందుపై నెలరాలఁ గట్టిన నెలవునందు. యయా. ౫. ౯౮.

గట్టినబోది. వి. బాలక్రీడావిశేషము.

సీ. చిడుగు డువ్వలపోటి చెండు గట్టినబోది యల్లియుప్పనఁబట్టె లప్పళాలు. కాశ. ౩. ౩౩. ప్రబంధ. ౬౧౩.

గట్టిపాఱు. అ. క్రి. (గట్టి+పాఱు) గట్టిపడు, బెదరుతీఱు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గీ. వాఁడు నానాఁటి కభివృద్ధి వఱలఁ బెరిఁగి,కా
కలను దేటి గడి మీఱి గట్టిపాఱి, రాలుగాయత
నాన బేరజపుదారి, నారితేఱియు బలుగుంట
మారి యయ్యె. హంస. ౫. ౧౧౦.

గట్టిల్లు. అ. క్రి. (సం. ఘట్) సమకూడు, సంభవించు, ఘటిల్లు.

ద్వి. సెట్టికిఁ గర్తంబు తిట్టు దేవరకు,గట్టిల్లె నింతి
య కావున మఱియు, భక్తుని మ్రింగినపచ్చిర
క్కసుఁడు,భక్తుని జంపఁ బాల్పడుసూనగాఁ
డు. బస. పు. ౪. ౬౪౩ పం. (ప్రయోగాంతరము కనఁబడలేదు.)

గట్టివ=గట్టివా.

విణ. (ధూర్తుఁడు.)

ఉ. గట్టిచేఁతలుం బసలుఁ గల్లతనంబులు నీవు పు
ట్టఁగాఁ, బుట్టినవి...పారి. ౧. ౧౨౭.

గట్టివా. విణ. (గట్టి+వా) ౧. మాటకారి.

(కార్తవీర్యార్జునిక్రీడావర్ణనము)

గీ. గట్టివా యొక్కఁడె సహస్రకరుని మీఁదఁ, ద
ఱుచు గాక్కొను శైవాలసమము నించి, తలఁ
పనిది యొక్కటియె యయుక్తం బటంచు,వి
భుఁడు చిఱునవ్వు నవ్వ నవ్వించె సఖుల. ఉ.
రా. ౩. ౨౧౫.

౨. కఠినమైనవాక్కు గలది,పరుషమైనవాక్కు గలది; ధూర్తురాలు; దుష్టురాలు.

గీ.తవిలి పలుమఱుఁ జెవులు చీఁదఱగొనంగ,బిట్టు
మొరసెడు వస త్రాగినట్టు లిట్టి, గట్టివాజాడ
లెట్టుగాఁ బట్టువడియె, బెట్టుగా నిన్ను వెనఁ
జెఱఁ బెట్టెయుసను. నీలా. ౩. ౨౯.

మ...లోఁ దాల్మి యూఁ,దనిఁబాడం బులకాంకు
రంబు లొనకూడం గట్టివాయింతి వే,చని
యవ్వాకిటి కడ్డమై నిలిచి కాంక్షం బట్టఁగాఁ
బోయినన్. సారంగ. ౨. ౯౩.

చ. ఉడుగక బుత్తిముత్తులిడ నోపి యొసళ్లఱి
లేక యుండఁగాఁ,గడు నెదలోఁ దలంచుకొ
ని గాటపుమక్కువఁ బ్రోదిసేయున,య్యొసదు
నిఁ బాసి యాగడపుటోజలఁ ద్రిమ్మరుసట్టిగ
ట్టివా,పడఁతుక యెయ్యెడన్ దలఁచఁ బాసిన
వెండ్రుక గాదె యెన్నఁగన్. అచ్చ. రా. అ
యో. ౭౨.

౩. దుష్టుఁడు.

దండకము...కన్నతోలొబ్బట్టైనిం బట్టి యిట్టట్టు
గా బిట్టు దట్టింపుచుం జెట్టులం బెట్టులగ్గట్టి
వారక్కసు న్వొక్కసంబైనపేరుక్కులోను
క్కుఁ గంబంబునం బుట్టి గిట్టింపవా...అచ్చ.
రా. యు. ౧౬౧.

౪. దిట్టఁడు.

సీ. పెనుఁబాఁపపేరు వేసినగట్టివా కుంభిదైత్యా
వరోధవైధవ్యదాయి. వరాహ. ౬. ౪౯.

వి. ధూర్తస్త్రీ, గట్టివాయి.

సీ. గట్టివా జంత ఱాఁగ గయ్యాళి యనఁగను ధూ
ర్తయోషాభిధ దోఁచుచుండు. ఆం. భా. ౨.
౧౧౭.

గట్టివాతనము. వి. (గట్టివా+తనము) గయ్యాళితనము, ధార్ష్ట్యము.

వ. వెంటవెంట వచ్చు నిజచ్ఛాయలం గని తెమ్మనం
త నంతఁ జూపెట్టుక వచ్చుకొంటని తెమ్మికం
టు లని యప్పట్టున గట్టివాతనంబులు గనుప
ట్టఁ దమనేరమి వారిపై నారోపించి ...చం
ద్రా. ౫. ౬౩.

గట్టివాయి=గట్టివా.

వి. (ధూర్తస్త్రీ, గయ్యాళి.)

క. వంచాడించక తాలిమి, డించక బిగు వెదలి
దల్లడించక మదిలో, నించుక యైనను దాఁ జ
లి,యించక యాగట్టివాయి యిట్లని పలికెన్.
సారంగ. ౩. ౨౦౬.

సీ. గట్టివాయి యనంగ గయ్యాళి యన ఱాఁగ యు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

న ధూర్త సతికిఁ నాహ్వాయము లమరు. ఆం. సం. మాన. ౪. సాం. ని. మాన. ౫.

గట్టివాలు. వి. ('గట్టువాలు' అని శ. ర. కాని భారతాదులపెక్కుప్రతులపాఠమును బట్టియు, కన్నడమును బట్టియు 'గట్టివాలు' అని గ్రహింపఁబడినది-క. గట్టి=పరిమళద్రవ్యములయొండ. వల్తి- స్త్రీప్రత్యయము. గట్టివల్తి=సైరంధ్రి, గంధకారిక.) సైరంధ్రీజాతిస్త్రీ, పరులయింట నుండి గంధపుష్పములచే నలంకరించుస్వతంత్రస్త్రీ; గంధపుష్పాదుల నమ్ముస్త్రీ.

ఆ. ఏను గట్టివాలు నైన నా కెవ్వరు, కడుపుకూడు
వెట్టి కట్టఁ జీర, యిచ్చి సాకతమున నేలుదు
రట్టివా, రలకుఁ బనులు సేసి మెలఁగుబుద్ధి.

క. వచ్చితి ... భార. విరా. ౧. ౨౯౭, ౨౯౯

సీ. గట్టివాలై లక్ష్మి గైసేయుచున్నది చేరి యంతః
పురస్త్రీజనముల. కాశీ. ౮. ౫౮.

(కుబ్జ అనినమాట) మ. కలపం బెవ్వరు గూర్చి తెచ్చి
నను నిక్కం బొల్లఁ డెల్లప్పుడున్, జలకంబా
డి మదాగమంబ మదిలోన న్వార్చుఁ గంసుం
డు రా, జెలమిన్ మెచ్చినగట్టివా లిది యనన్
హృద్యక్రియావిద్యఁ జే, శలనై యుండుదు
...హరి. పూ. ౯. ౨౭. కాశీ. ౨. ౧౪౬.

గీ. ఏకజాతిసుమంబు లనేకజాతి, కలితసుమనఃక
దంబమ్ముగా నొనర్చి, వలచి తరితీపు పుట్టించి
పిలుతు రర్థి, గట్టివాలుపడంతు లప్పట్టనమున.
తపతీ. ౧. ౬౧.

చ. దల మగుచంద్రఖండములు దారలు సాంకవ
మొప్పపాణిపాటల మగుదంతపుంగరవటంబు
శశాంకుఁడు గుంకుమైనచీ, రలజిగి కెంపుగా
బయటిరథ్యల నొప్పదు రిందుకాంత వే, దులప
యి సంధ్యయే బహుతఁ దోఁచె నన న్సురి గ
ట్టివాల్సతుల్. ఆము. ౨. ౨౩. చంద్రా. ౧.
౩౬.

గట్టు. వి. ౧. పర్వతము.

ఆ. గాడ్పువేల్పుపట్టి గట్టెక్కి యుక్కునఁ, జా
చె నూటి నేటిజోటిమగని, భావిసేతు వచ్చు
పడ లంకకడకును, సూత్రపట్టుమాడ్కిఁ జా
డ్కి వెలుఁగ. రామా. ౬. ౯౨.

సీ... గట్టు నాఁ దీరనగంబు లలరు. ఆం. భా. ౩. ౫౩.

౨. తీరము, ఒడ్డు. ఆం. భా. ౩. ౫౩.

గట్టులమొకిమీఁడు=అద్రిరాజు, హిమవత్పర్వతము. రామ. ౨౧౩.

గట్టురాజల్లుఁడు=శివుఁడు. రామా. ౧. ౪౩.

గట్టుచాటునిక్షేపము=పర్వతముక్రింద నుండునిధి. (అసాధ్యము, వశము గానిది అని భావము)

గీ. జనమనోరమ ధాన్యమాలిని గళావ, తియుఁ ది
లోత్తమ పూర్వచిత్తయుఁ బ్రమోహి, మొ
దలుగా నింతులకుఁ జింత యొదవె నశని, చిత్త
మది గట్టుచాటునిక్షేప మనుచు. కవిరా. ౩.
౪౭.

జ: గట్టుఁద్రిమ్మరి, గట్టుతాలుపు, గట్టుదాయ, గట్టుపట్టి, గట్టురాచూలి, గట్టులరాయఁడు, గట్టులఱేఁడు, గట్టువిలుకాఁడు, గట్టువిల్తుఁడు, గట్రాచూలి, గట్లసూఁడు.

గట్టుఁద్రిమ్మరి. వి. (గట్టు+త్రిమ్మరి.) మలత్రిమ్మరి, వానరము, కోఁతి.

క. ఉమ్మలిక యుడిగి తద్దయు, నెమ్మదితో నుండు
మిపుడు నీ చెంతకు బ్రీ, ర మ్మొదవఁగ నగ్గట్టుం
ద్రిమ్మరిమొన గానిఁ బట్టి తెచ్చెద నెలమిన్.
అచ్చ. రా. సుం. ౧౨౭, ౧౧౨.

గట్టుతాలుపు. వి. (శ. ర-గట్టు+తాలుపు) నగధరుఁడు, విష్ణువు.

సీ. మశకపంక్తులయట్లు మాత్త రుద్ధతిఁ జూప గ
ట్టుతాలుపు చెట్టు బెట్టుఁ జెందె, మకరవైఖరి
వైరినికరంబు చెలరేఁగ వనజనాభుఁడు వార్థి
వహి వహించె. ఉ. రా. ౨. ౫౦. ('గట్టుఁదా
లుపు' ముద్రి)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గట్టుదాయ. వి. (గట్టు+దాయ) గోత్రభిత్తు, దేవేంద్రుఁడు.

గీ. బమ్మయ మ్మేర్చి యజ్జగబంటుమీఁద, నైవనది సంపఁ జాలక వానిఁ గుదియఁ,గట్టివైచిన మేనల్లఁబట్టివైచి, తండ్రికడ నిల్పె నగ్గట్టుదాయసూఁడు. అచ్చ. రా. సుం. ౧౩౨. (గట్టుదాయసూఁడు=ఇంద్రజిత్తు.)

గట్టుపట్టి. వి. (గట్టు+పట్టి) ౧. మైనాకుఁడు.

సీ. గట్టుపట్టినిఁ జెట్టపట్టి చట్టుప లేలినట్టి జెట్టినిఁ గ్రోలుదిట్టతపము. ఆచలా. ౩. ౪౧.

౨. పార్వతి. వరాహ. ౯. ౫౮.

గట్టురాచూలి. వి. (గట్టు+రాచ+చూలి.) హిమవత్పుత్రి, పార్వతి.

దండకము... ఈశునిల్లాలవై యున్న యాగట్టురాచూలివి న్నీవ కావే... రాజ. చ. ౨. ౮౯.

గట్టుల(ల్ల)రాయఁడు=గట్టులఱేఁడు. సాం. ని. స్థా. ౫౫.

గట్టుల(ల్ల)ఱేఁడు. వి. (√గట్టు) హిమవంతుఁడు, నగాధిపుఁడు. (శ. ర.)

గట్టువిలుకాఁడు. వి. (√ గట్టు) శివుఁడు. అచ్చ. రా. సుం. ౧౫౨.

గట్టువిలుతు(ల్తు)ఁడు=గట్టువిలుకాఁడు. ఆం. సం. దేవ. ౬.

గట్రాచూలి=గట్టురాచూలి.

శా. ఎట్రా శేషుఁడు పోతరించి సభలో నెగ్గాడె నా రత్న మీఁ, డట్రా వాసుకితక్షకాదిధృతరాష్ట్రామాత్యకర్కోటకుల్, చుట్రా నిల్తురు గాక నన్ను సమరక్షోణిన్ విజృంభించి యా,గట్రాచూలివిభుం డెదిర్చిన నహంకారంబు వారించెదన్. జై. భా. ౭. ౯౨.

(ఇట్లే 'గట్లఱేనిబిడ్డ' ఆం. భా. ౧. ౪౦.)

గట్లసూఁడు. వి. (√ గట్టు) గోత్రభిత్తు, దేవేంద్రుఁడు.

(ఇట్లే గట్లగొంగ.) అచ్చ. రా. యు. ౪౭౪, కిష్కిం. ౮౬.

గడ^{1}. వి. (సం. కాండః. క. గడె.) ఇక్షురంభాదికాండము.

సీ. ఇక్ష్వాదికాండాఖ్య యెసఁగును గడ యన... ఆం. భా. ౨. ౭౫.

సీ. కమలపుపాళంబు గాలాపుఁప్రాదుగాఁ గాలోగ్రదండంబు గడయఁ గాఁగ. కు. సం. ౧౦. ౫౩౫.

సీ. పరిభూతబిసపద్మభాతులు చేతులు కదలికాయుగళంబుగడలు దొడలు. భా. రా. సుం. ౧౫౩.

౨. యుద్ధసాధనవిశేషము. (ఈఁటె ?)

సీ. విరివిరియై మేఘముల్ పెరిఁగివచ్చినదోకఘనపతాకలశతాంగములు హత్తి, నెదురుపాదల్ పేర్చువిధమునఁ గనిపించుగడలపౌఁజులు సమగ్రముగఁ గూడి. విజ. వి. ౩. ౧౫౨.

గీ. గడలపౌఁజులరొద లిరుగడలఁ జెలఁగ, దొరలనందఱు మన్ననల్ దొరల ననిచి. సారంగ. ౨. ౧౯౦.

౩. ఓడకంబము, తెరచాఁపకొయ్య.

క. గడ కట్టినయోడపగిది ... శివయోగసారము. ౨. ఆ. (శ. ర.)

జ: గడచీల, గడసాదన.

గడ^{2}. వి. (సం. ఘటా. ప్రా. ఘడ.) సమూహము.

సీ. మక్కువఁ దేఁకువ దక్కి లోఁ దవిలి యాడెడుచక్రవాకపుగడలతోడ. నిర్వ. ౮. ౫౩. (శ. ర. పా.)

గడ^{3}. ప్ర. చేర్వాదులకంటె వచ్చు నొకానొకప్రత్యయము. (చూ. అత్తుగడ, చేరుగడ, మొ.)

గడగడ. వి. (త. కడకడప్పు) వడఁకుట మున్నగువానియందగుఅనుకరణము.

క. గడగడ వడఁకెడు మేన,న్నిడువెంట్రుక నెట్ట... ఉ. హరి. ౬. ౯౬.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ద్వి. కూటమి నొకజోడుకోడలై యున్న,నాఁటి సఖ్యము మది నాటి ప్రేరేఁప, గడగడ వసుదేవుకడ కేఁగె నతఁడు. అ. మ. క. ౧. ౨౬ పా. (వడివడిగా వెడలు అని భావము.)

గడగడపఱచు=వణఁకింపఁ జేయు, భయపెట్టు.

ద్వి. కనకరేఖాకాంతి గడగడపఱచు, తనువల్లికయు వీణఁ దలపించు నెలుఁగు. రం. రా. ఉ. ౭౦ పా. ౭ పం. (ఇట ఔపమ్యమును తెలుపును.)

జ: గడగడలాడు.

గడగడలాడు. అ. క్రి. (గడగడలు + ఆడు) వడఁకు.

ఉదా: వాఁడు నన్నుఁ జూచిన గడగడలాడును. (శ. ర, వా.)

గడచీల. వి. (√ గడ^{1}) ఏతపుబానయం దమర్చి యుండెడుదండెపుఁబీఁటలు తగుల్చుటకు గడతల నుండెడుచీల,కుండ గట్టెడుచోట ఏతపుగడకొనకు అమర్చుచీల. (శ. ర.)

గడన^{1}. వి. (√ గడించే^{1}. సం. ఘటనా) సంపాదనము, ఆర్జనము.

క. గడన గలమగనిఁ జూచిన, నడుగులకును మ
డుఁగు లిడుదు రతివలు తమలో,గడ నుడుగు
మగనిఁ జూచిన,నడపీనుఁగు వచ్చె ననుచు న
గుదురు సుమతీ. సు. శ. ౪౩.

క. నీ వీవైష్ణవు విటునిం,గావించిన లంజెతనపుగ
డన విడిచెదన్, గావింప లేకయుండిన, నీవు
న్విడిచెదవె యనిన నెలఁతుక యొప్పెన్.
వైజ. ౨. ౩౦. బహు. ౫. ౪.

గడన^{2}. వి. (√గడించే^{2}. సం. గణనా) ౧. ఎన్నిక, లెక్క.

సీ. లక్షించి మలయశైలమ్ముఁ దేఁ డని కాని గం
ధసారమునకు గడన లేదు. జై. భా. ౫. ౧౬౭.

౨. స్తోత్రము.

ఆ. అనిన రౌద్రరసము మనమున నడరంగఁ, బడ
గ యెత్తునురగపాలురేఖ, నెనయఁ జేతిసారెఁ
గొని ప్రేసెఁ బతి పేడి,గడన యడుగు మన్న
నుడుగ వనుచు. భార. విరా. ౫. ౨౫౯.

౩. దొంగమేపు.

గీ...గడన యనఁగ,లంప మన దొంగమేపు చెలం
గు నభవ. ఆం. భా. ౩. ౩౫.

గడనకత్తె=గడనచేడియ. (శ. ర-గడన^{1}+కత్తె)

గడనచేడియ. వి. (గడన^{1}+చేడియ) బోగముది, వేశ్య.

గీ. దొరలు మన్నీలు చెలులు బందుగులు జెట్లు,
బంట్లు కబ్బంపుఁగూర్పరు ల్పాళెగాండ్రు, గ
డనచేడియ లూడిగీల్ గాణలొజ్జ,బాఁపన
య్యలు దీర్పరు ల్బలసి కొలువ. నీలా. ౨.
౪౯.

గడనము. వి. (క. గడణ) గడ, సమూహము.

క. పిడుగు లయి తాఁకు నలుగడ, జడనిధులై ముం
చు గోత్రశైలములై పై,పడుఁ జదియఁ గా
రుమొగుళుల, గడనములై కప్పఁ బన్నగము
లై చుట్టున్. కు. సం. ౧౨. ౯౬౩.

గడప=కడప. వి. దేహళి, ద్వారముయొక్క క్రింది కమ్మి. (వా, చి. ని, శ. ర.)

సీ...గడప యన దేహళీసంజ్ఞ యడరు నభవ.ఆం.
భా. ౨. ౧౭.

గడబడ, గడిబిడి. వి. (హిం. గడ్ బిడ్.) ౧. అల్లరి. (శ. ర.) ౨. తొందర, బాధ. (బ్రౌ)

గడము. వి. కుండ లోనగువానిమూఁత, గడి.

గీ ... గడి యన గడంబు, నాఁగను ఘటాదికపి
ధాన మా గిరీశ. ఆం. భా. ౧. ౭౬.

గడము. సం. వి. అ. పుం. ౧. తెర. ౨. వెలుగు,కంచె. ౩. అగడ్త. ౪. విఘ్నము. ౫. గండెచేఁప. ౬. ఒకానొకదేశము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గడలవణము. సం=గడోత్థము.

గడవం(మం)చె. వి. (శ. ర-గడ1 + మంచె?-హిం. ఘరోంచి.) మూటలు మున్నగునవి పెట్టుటకై కోళ్లు అమర్చినచట్టము.

గడసాదన. వి.(గడ^1 + సాదన) సాము,వ్యాయామము. (శ. ర.)

గడసియ. వి. ౧. అటుక. ౨. మచ్చు, మిద్దె. ౩. మదురు. (చి. ని.)

గడసిల్లు. అ. క్రి. కడనుండు, చివరదగు? (గడిసిల్లు=క్రుంగు ? చూ. గడిసిలఁబడు)

సీ. ఎవ్వాఁడు వింధ్యాద్రి నిట్టింకులింకించె గంభీరహుంకారగర్జనమున ... గడసిల్లుధర యొడ్డగెడ వైన నెవ్వాఁడు త్రాసుపైఁ గట్లెచందమున పంచె. భీమ. ౨. ౭౭.

గడసె. వి. ౧.గడసియ, అటుక. (అప్ర-శ.ర.)

గడి^{1}. వి. (క. గడి) ౧. సీమ, పొలిమేర; సరిహద్దు; మితి, మేర.

క. పొలిమేరన గడి యనఁగాఁ, బొలిమెర యన నెల్ల యనఁగఁ బోలును సీమా,స్థలనామధేయములు...ఆం. భా. ౨. ౨౪.

క. పరఁగును నచ్చట వాహిని, విరజ యనఁగ మిగుల నొకటి విమలామృతని, ర్భరపూర్ణ యగుచు నది గడి,పరమపదమునకు భవప్రపంచంబునకున్. పరమ. ౧. ౨౪.

క. అడవులు గడిదేశము లవి, దడములుగాఁ బెంపుమా...ఆము. ౪. ౨౫౬.

ఆ. కలఁగి తేఁటవోదు గడి దప్ప వెలిచును, నీటికుప్పనీరు నేటుమనసు. అచ్చ. భా. ౪. ౫౮.

చ. ఎదిరినయోబశౌరినరసేంద్రునికీర్తి నిజాంశుపంక్తికిన్, మదనవిరోధి భీతుఁడయి మార్గ్యాన కేఁగినఁ దద్రథంబు ద,త్పదనము నాక్రమించి రభసంబున నావృషభాధిపధ్వజున్, నెదకఁ జుమీ యజాండముల వే వెదలెం గడి లేనియీసునన్. నరస. ౪. ౬౭.

౨. చదరంగపుబల్ల మున్నగువానిమీఁద గీచినయిల్లు.

ఉదా: చదరంగపుగడి.

౩. దరి, సమీపము.

క. తరుగుల్మాదులమలువునఁ, దరతరమ చలించి గడికిఁ దారుచుఁ బురసం,హరు నెయిదఁ జొచ్చెఁ గాముఁడు...కు. సం. ౫. ౪౯౩.

౪. కుండ లోనగువానిమూఁత, గడము.

గీ...గడి యన గడంబు,నాఁగను ఘటాదికపిధాన మూ గిరీశ. ఆం. భా. ౧. ౭౬.

౫. (రెండురెండుపశువులకు) ఒక్కొక్కకాలుచేర్చి వేసెడిబందము. (చూ. గడిత్రాడు)

౬. మర్యాద, కట్టుబాటు.

గీ. వాఁడు నానాఁటి కభివృద్ధి వఱలఁ బెరిఁగి,కాకలను దేటె గడి మీటె గట్టిపాటె, రాలుగాయతనాన బేరజపుదారి, నారితేటియు బలుగుంటమారి యయ్యె. హంస. ౫. ౧౧౦.

జ: గడికాళ్లువేయు, గడిత్రాడు, గడిదేఱు, గడిదొంగ, గడిపోతు.

గడి^{2}=గడీ. వి. దుర్గము, కోట. (చి. ని.)

క. ఆబొబ్బిలిగడిపై తేఁటఁ,గా బురుజులపై నెసంగు నాగ్నేయకళా,క్షీబదయోమయ మైనయ,రాబాసాం పన్న నెన్నరా దెవ్వరికిన్. రంగా. ౨. ౨౭.

గడి. సం. వి. ఇ పుం. గిత్త, కోడెదూడ.

గడి(యి)ంచు^{1}. స. క్రి. (సం.ఘట్). ౧. సంపాదించు, ఆర్జించు.

ద్వి...నూటపదార్లు,గడియించి యౌవనకాలంబునందు. ద్వి. సారంగ. ౨. ౬౮ పా. ౨౩ పం.

చ. పుడమి సమస్తవర్ణములపొల్తులు నీలువు దప్పిలంజెలై, పడిచి గండింతు రర్థములు...వరాహ. ౯. ౧౨౬.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ద్వి.గోఁచి గట్టిన నాఁటఁ గోలెఁ బీనుఁగుల, మోచి గడించినమూలధనంబు...ద్వి. హరిశ్చ. ఉ. ౮౮౮ పం.

౨. కల్పించు.

మ... దో,సము సుమ్మెందు నిరాపనిందలు గడించన్...సారంగ. ౩. ౧౨.

చ. అటు దలఁ డౌర యెంతటిమహాత్ములు మీరలు నాదుమీఁద నా, కటకట మీవచోరచనకౌశల మోహభువనప్రపంచసం,ఘటనధురీణ యన్న నగి కామిని యిం దిపు డేమి గాంచి యీ,కిటుకు గడించి పల్కె దెఱఁగింపుము కల్గిన నాకు నావుడున్. కళా. ౫. ౩౮.

జ: గడన^1, గడనకత్తె, గడనచేసియు.

గడి(యి)ంచు^{2}. స. క్రి. (సం. గణ్) గణన సేయు, పాటించు.

క. వెడదెరువు లిచటఁ జెల్లవు, పుడమి నహహ దొంగ లానపాడిచినఁ గోకల్, విడుతురె గడింతు నే యెక్కడిగతిమాలినపిశాచికవో నీమాటల్. కళా. ౩. ౧౯౩.

ద్వి.వడు గని యిది యేమి గడియించె దీవు,జడుఁ డ నెట్లయితి వీశ్వరునిఁ గొల్చియును, బరమాత్మ గురునిగాఁ బడసి దుర్నరుల, గురు లని తలఁచుట నరకంబు గాదె.బస.పు.౧.౪౨౫పం.

గడికాళ్లువేయు. స. క్రి. (√గడి^{1})-రెండు రెండు పశువులను-ఒక్కొక్కకాలు చేర్చి లంకెవేయు.

ఉదా: ఆవులను పొలములో గడికాళ్లువేసి రా. (శ. ర.)

గడితపడు. అ. క్రి. (గడితము+పడు) గట్టిపడు, ఘనీభవించు.

గీ... వలరాచమేపుడుకంటివేల్పు,జడలలోనుండి వడియుచు గడితపడిన, తేటవేలుపుటేటిపెన్నీటిబొట్టు, లనఁగఁ జొక్కలు కనుపట్టె... యయా. ౨. ౭౧.

గడితము. విశే. (సం.ఘటితం. ప్రా. ఘటిఅ) ౧.ముదురైనది, మోటుది; చిక్కనిది, తఱచైనది.

సీ. గడితంపుజెలుఁగుతో లక్కప్పిన నొప్పారుబలు తేరు వేయి మావులు వహింప. హరి. ఉ. ౭. ౨౧౩.

సీ. పచ్చియేనికతోలుపచ్చడంబుఁ ద్యజించి గడితంపుఁబట్టుపచ్చడము గట్టు. హర. ౫. ౫.

సీ. కుండబొజ్జలక్రింద ద్రిండుగా బిగియించి గడితంపుమడుఁగులు గట్టినారు. నైష. ౭. ౬౩.

౨. అధికము, మిక్కుటము; పెద్దది.

క...పదివేలముద్దుఁదలిరుంబోఁడు, ల్గలిగెద రిటు వలె గడితపు,వలవంతం జెంది కంద పలుమ నృపాలా. రసిక. ౩. ౧౪౧.

గీ...జగములు గడితంపుఁగనికరంపుఁ, బెంపు రాణింప నెపుడు పాలింపుచుండు. రసిక. ౧. ౨.

సీ. గడితంపుఁగీల్జడ కటిమండలంబునఁ బలుదెఱంగుల లాస్యకలన నెఱప. రసిక. ౫. ౧౩౩.

క. బెడిదపుటడిదముఁ గైకొని, గడితపుటొఱ దుస్సి వాఁడిఖడ్గము చేతన్ ... జడ గోసి యతండు వేగ చనియె లతాంగీ. శుక. ౨. ౨౨౩.

వి. ౧. తఱచు, బాహుళ్యము.

క. పిఁడుతలగడితము తోలుకరి,పిడుగులబెడిదంబు చిలువపిండులపడియున్. అచ్చ. రా. యు. ౩౨౫.

౨. సాంద్రత్వము, చిక్కన.

క. పడఁతుక యొక్కతె పోఁగుల, గడితము గల చల్వవల్వ గైకొని...పార్వ. ౫. ౧౨౫.

౩. ముదుగుఁదనము, మోటుఁదనము. (శ. ర.)

జ: గడితపడు.

గడిత్రాడు. వి. దే. (√గడి^{1})-రెండు రెండు పశువులను-ఒక్కొక్కకాలు చేర్చి లంకెవేసెడుపలుపు. (చి. ని, శ. ర.)

గడిదల. వి. ఒకవిధమైనయాయుధము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క...కూలిరి గడిదలలు దాఁకి కుంభినిమీఁదన్. కు. సం. ౧౧. ౬౯౬.

వ...గడిదల లూని జళిపించియును ... ప్రబంధ. ౭౮౮.

గడిదేఱు. అ. క్రి. (గడి¹ + తేఱు) నిపుణుఁ డగు, ఆరితేఱు.

గీ. ఆరితేఱె ననం గడిదేఱె ననఁగఁ, గసిమసం
గె ననంగ నాఖ్యలు దనర్చు, నిపుణుఁ డయ్యె
నటంటకు...ఆం. శే. ౩౫.

క. వెడవెడ దుర్వ్యవహారపు, నడవడి గడిదేఱి గు
రుజనము శిక్షింపన్, గడుసువడి విప్రతన
యుఁడు...పాండు. ౩. ౧౪.

గీ. జారవిద్యలఁ గడు గడిదేఱి యామి,టారి వి
డిపడ్డమరు లేజిదాడి మీఱి. శుక. ౨. ౧౦౧.

గడిదొంగ. వి. (√గడి¹) గడిదేఱినదొంగ, నిపుణుఁ డగుచోరుఁడు. (బ్రౌ)

గడిపోతు. వి. (గడి¹ + పోతు) ఆఁబోతు.

ద్వి. ఉడుగక వాతఁ గ్రొవ్వులుకంగఁ గుడిచి,
గడిపోతువలె మేనికండలు వెంచి. ద్వి. హరిశ్చ. ఉ. ౫౪౮ పం.

గడియ¹(డె). వి. ౧. అర్గళము, తలుపునకు నడ్డగా వైచుకఱ్ఱ.

సీ...అర్గళాఖ్య,గడియ నాఁ దగును...ఆం.భా. ౨. ౨౨.

గీ...తలుపు,మూసి గడియ బిగించెద మోసపోక. శుక. ౨. ౧౨౨.

గీ. అతివ బంగారునఱలోని కరిగి మిగులఁ, బెరుఁ
గుసిబ్బితిచే గడెఁ బెట్టుకొనియె. యయా. ౫. ౩౪.

గడియలుపడు=గడియలు వేసినట్లగు.

క. ఉడుగనిపస్తులఁ జెవులను, గడియలుపడ మే
ను వడఁక...పాండు. ౩. ౧౦౩.

గడియ²(డె). వి. (సం. ఘటికా) ౧. ఘటిక, ఇరువదినాల్గునిమిషములకాలము.

గీ. గడె గడియ నాఁగ ఘటిక యా...ఆం. భా. ౧. ౯౪.

చ. గడెలు పదాఱు చెల్లె ననఁగా విని...కువల. ౨. ౪౭.

౨. ముహూర్తము, అల్పకాలము.

గీ. కంతుశత్రు జయించెద గడియలోన. దశా. ౩. ౩౭.

గీ. గడియతడవులోఁ బొడిపొడిగా నొనర్చె. హరి. ఉ. ౬. ౧౯౯.

జ: గడియకుడుక.

గడియకుడుక. వి. (గడియ² + కుడుక) గడియలను దెలుపుపాత్రవిశేషము. (ఇది అడుగున చిల్లులు గలిగియుండి తేలికగా నుండును. ఇది నీటిలో తేల విడువఁగా క్రిందిచిల్లులనుండి నీరు పోసికొని ఒకగడియసేపటికి మునుఁగును. దీనిబట్టి పూర్వము కాలమానమును దెలిసికొనెడివారు.)

ఆ. గడియకుడుకభంగి గ్రహరాజు జలధిలో,వ్రా
లె...ద్వా. ౪. ౨౩౯.

గీ. గడియకుడుక మునుంగుట గని గురుండు, తె
ల్లవాఱెడు నని పఱతెంచి పలుక. కువల. ౨. ౧౨౫.

గడియారము. వి. (క. గడియార. త. గడికారం. తు. గడియాళ్) గడియలు తెలుపుయంత్రవిశేషము; కాలము తెలుపుయంత్రవిశేషము.

మ. ఉడువీథిన్ శిఖరావలంబి యగునంధ్రోర్వీ
శుమోసాలపై, గడియారంబున మ్రోసె రెం
డెనిమిదుల్ ఘంటాఘణాత్కారముల్...
క్రీడా. ౧౫౫.

ఉ. ఆనలినాయతాక్షుగడియారమునం దళిసాటి
కాజిఘాం,సానికతప్రసూనశరచాపగుణధ్వ
నులో యనంగ ఘం,టానినదంబు లయ్యెడ వి
నంబడియెం గుపితాబ్జలోచనా,మానసముల్వ
లింపఁ బ్రథమప్రహరాపగమప్రశంసలై.
పారి. ౨. ౫౦.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ద్వి. ఒక్కొక్కగడియ కొక్కొక్కపండు వ్రాలు, నక్కజం బగు గడియారవృక్షములు, ఒక్కొక్కగడియ కొక్కొక్కమాటు చెలఁగు, నక్కజంబగుగడియారశైలములు. బస. పు. ౩.౧౦౦౫, ౧౦౦౬ పం. (ఇటవృత్తియందు 'ము' వర్ణలోపము.)

(వ్యవ)గడియారము పండ్రెండుగంటలు కొట్టినది.

గడిసిలఁబడు. అ. క్రి. (బొమ్మ) భారాదులచే క్రుంగఁబడు. ('గరిసిలఁబడు' అని బ్రౌ)

సీ. ఇగురుమేఁతల నొగ రెక్కఁ గోకిలకును వడి బొమ్మ గడిసిలఁబడియె నేని... గీ...బట్టబయలగు గర్వరేఖ,విషమసాయక...పి.శకుం. ౩. ౧౯౦.

గడీ=గడి^{2}.

గీ. రావువారిగడీమీఁద రాచవారి, పనుపునఁ బరాసువారు కోపంబుఁ జేసి.రంగా. ౨.౧౨౨.

గడు=గడ్డు. (చూ. గడుఁగాయ, గడుమన్నెము.)

జ: గడుఁగాయ, గడుమన్నెము.

గడుకము. సం. వి. అ. పుం. భృంగారము, బంగారుగిండి; గిండి.

గడుఁగాయ. విణ. (గడు+కాయ) రాలుగాయ, తుంటరి. (వా)

గడుమన్నెము. వి. (గడు + మన్నెము) గడ్డుమన్నెము, లోమన్నెము. (వా)

గడురుఁడు. సం=గడులుఁడు.

గడులుఁడు. సం. విణ. (అ. ఈ. అ) కుబ్జుఁడు, మఱుగుజ్జు. (విల్యమ్సు.)

గడువు. వి. (క. గడువు)-కాలముయొక్క-అవధి, మేర.

గీ. గడువనఁగ మేర యనఁగ నుగ్గడి యనంగ, నడరు మర్యాద...ఆం. భా. ౨. ౧౯౧.

ద్వి...కొన్ని,దినములు గడు విడి...ద్వి. పరమ. ౭. ౫౪౬ పా.

ద్వి. ఆగడువుకు రానియట్టివానరుల, వేగంబె తలదెగ వ్రేయుము నీవు. రం. రా. కిష్కిం. (చి. ని.)

గడువు. సం. విణ. (ఉ) కుబ్జుఁడు. వి. ఉ. పుం. ౧. బల్లెము. ౨. గిండి. ౩. ఎఱ్ఱి, వానపాము. ౪. మెడమీఁదికంతి. ౫. కంతివలె నిరర్థక మగుపదార్థము.

గడుసరి. విణ. (గడుసు+అరి-క. గడుసరి) ౧. కఠినము; కఠినుఁడు.

ద్వి. నమ్మిక పుట్టించి నయములు నేసి, గడుసరిమనసులు గరఁగించి వుచ్చి. ద్వి. హరిశ్చ. ఉ. ౬౧౯ పం.

సీ...కఠినాత్ముఁ డొప్పఁచు గడుసరి యన. ఆం. భా. ౩. ౧౨.

౨. మాయలమారి, వంచకము.

క. అడుగులు తొట్రుపడంగా, నడ లొందినయూదియపోలె నయ్యెయెడలన్,బుడమిఁ బడి మ్రొగ్గిలేచుచు, గడుసరి యగుశశక మొయ్యఁ గదియం బోవన్. నా. పంచ. ౧. ౨౫౪. నైజ. ౪. ౯౪.

౩. దుష్టుఁడు, కూళ.

క. ఒకయెడ నేనొకజన్నము, గడు వేడుకతో నొనర్పఁగడఁగిన నెపుడున్, గడుసరిరక్కసు లిరువురు, దొడరి వడిన్ జెఱుపుచుందురు చల మెదపన్. ఆచ్చ. రా.బాల.౯౫.

ద్వి. గొడవగొట్టులు ముడివిడుపులు చాల, గడుసరు లగ్గయ్యంపుఁగ్రచ్చలు...పండితా. పురా. ౧౧౬ పా.

౪. అసాధ్యుఁడు. (శ. ర, బ్రౌ.)

గడుసు. విణ. (క. గడుసు. త. కడిదు) ౧. కఠినము, గట్టిది.

కవిరాజ ....గడుసుఁజనుంగవ ... కవిరా. ౫. ౨౪౫.

గీ. గడుసుఁబిక్కలు గలిగినమడమ లమర, వెంట

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నిరువంకఁ జెంపుడువేఁపు లరుగ. శుక. ౨. ౪౧౨.

సీ. గడుసైన పెనుమొద్దు గాలికి వెఱచునా విఱుగఁ గాచినమ్రాను వెఱచుఁ గాక. రామలిం. ౨౪.

౨. కుజనుఁడు, కూళ.

ఆ. ఆతతాయి గడుసు నన్యదేశ్య నధర్ము ... ఆము. ౪. ౨౦౯.

గీ. కూళ గడుసన వర్తిల్లుఁ గుజను పేళ్లు. ఆం. సం. మాన. ౧౧.

వ...నీవు చని యీనడుమ నంకురితదర్ప లగుచు నెదుర్పడం గడంగుగడుసుదొర లెక్కడెక్కడం గలరో వారి నుక్కడంచి ... కశా. ౭. ౨౬౭.

౩. గాఢము, అధికము; హెచ్చైనది.

(రతివిలాపము) క. పుడమిఁ బడి పొరలి తనునొక్కఁడు చుట్టం బనుచు నెత్తఁగా లేకునికిన్, గడు సగుశోకము నెమ్మది, నడఁగక మెల్లఁగ వరాళి కారంభించెన్. పార్వ. ౩. ౭౪.

౪. అసాధ్యము. (శ. ర.)

వి. ౧. కాఠిన్యము. (శ. ర.) ౨. మొండితనము. (చూ. గడుసుపడు.)

గడుసురాలు=గడుసుఁదనము గలస్త్రీ.

ఆ. ఎవ్వరిగుణములును నేమన్న మానవు,చక్కఁజేయ రాదు కుక్కతోఁక, గడుసురాలు మగని గంపఁ బెట్టమ్ము రా. వేమన. ౧. ౧౬.

జ: గడుసరి, గడుసుఁదనము, గడుసుపడు.

గడుసుఁదనము. వి. (√ గడుసు) ౧. కాఠిన్యము.

గీ. కైక యేపిఁకఁ బవలించు లేకలేక, కలిగినకకుత్థ్సవంశశేఖరునిమృదుల,తను వయో యీను నెనయునీమనసుకంటె, గడుసుఁదనమొందునుపలసంఘముల యందు. చం. రా. ౪. ౨౯.

౨. మోటుఁదనము.

సీ. రాఁ గూడ దని పల్కురమణువెంబడి చేరి కానలో విహరించు గడుసుఁదనము, మాయామృగమువెంట మగఁడు పోవఁగ దంటపు అఁది నంపిననాఁటిమంకుఁదనము..కృ.శకుం. పీఠి. ౫౦.

౩. ధార్ష్ట్యము.

వ...మీర లీమ్రుచ్చుల నెచ్చరికం గనుపెట్టుకొని యుండుఁ డనుటయు నుదిరిపడుచు నప్పడుచులు గడుసుఁదనంబున నతని నధిక్షేపించి. ప్రభా. ౧. ౧౦౭.

గడుసుప(వ)డు. అ. క్రి. (గడుసు+పడు) మొండితనము వహించు, బండ యగు.

క. వెడవెడ దుర్వ్యవహారపు, నడవడి గడిదేఱి కుజనము శిక్షింపన్, గడుసువడి విప్రతత యుఁడు, సడి కోరిచి వంగపరకచాటున్ మానెన్. పాండు. ౩. ౧౪. (శ.ర.పా. 'వంక పరక' ముద్రి. పా)

క. అడుగఁ దగువాని నడిగిన, నిడినయెడన్ గొసరఁ గొసర నీలే ననఁగా, గడుసుపడి యాన చేఁ దా, నడిగిన దుర్మార్గవృత్తుఁ డను రాకేమా. వేమన. ౨. ౧౯౪.

గడెకారి. (ఇది అరవము అని శ.ర.కాని అరవనిఘంటువులలోఁ గానరాదు) వి. బల్లెము గలవాఁడు; పోకిరి. (శ.ర.పోకిరి అనునర్థమున 'గడేకారి'వా)

గడేరము. సం. వి. అ. పుం. మేఘము.

గడోత్థము. సం. వి. అ. న.గడదేశమునఁ బుట్టుతాతియుప్పు.

గడోలము. సం. వి. అ. పుం. ౧. గ్రాసము, కబళము. ౨. గుడము, బెల్లము.

గడ్డ. వి. (సం. గండః. క. గడ్డె.త. కట్టి.) ౧. వ్రణము.

ఉదా: నెత్తురుగడ్డ.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౨. దుంప, మూలము.

సీ. మోరకగ్గల మైనకోఱచేఁ దుంగగడ్డలు ద్రవ్వుకిటిరాజు చెలిమి వీడి. కార్తిక. ౧. ౫పా.

౩. మంటిపెల్ల, లోష్టము, బెడ్డ.

క. ఘనతర మగుప్రాగౌరవ,మున మునిఁగినఁ బాప మఖిలమును రూపు సెడుం, బెనుపువయగ్గలికఁ బోఁగడు, గనినపయోరాశిఁ బడ్డగడ్డయుఁ బోలెన్. భార. అను. ౨. ౪౦. ఆం. భా. ౨. ౨౩౦.

౪. (ఏటియొక్క) ఒడ్డు.

ద్వి... కావేరి, ఘన వేగమున రెండుగడ్డలు జవురు, కొని పాఱ...ద్వి. పరమ. ౫౪౧ పా. ౩ పం.

శా. ఓసామీ ... నట్టడవిలోఁ గల్జువ్విక్రీనీడనే, యాసం గట్టితి వేటిగడ్డ నిలు...కాశీ.౩.౬౫.

గడ్డపెరుఁగు=గడ్డవలె నుండు పెరుఁగు. (వా.)

నడుగడ్డ=ద్వీపము, ఏటినడుమ నుండుదిబ్బ.

సీ. కావేరినడుగడ్డఁ గాఁపురంబుండుదు దివసాంతమున నిటఁ దిరిగి వత్తు. కకు. ౧. ౨౧౫.

చ. చరణవిహీనుఁ డట్టె ఘనసాగరభీకరవీచికాసము,త్కరపరిఖాంత మైననడుగడ్డకు వచ్చి నిజోదరాగ్నిచే, నెరియుచు నున్నయట్టితుది నెవ్వరికిం బడయంగ రానిసుం,దరి యిది పత్ని యయ్యెడిని దైవముచేఁతల కడ్డ మున్నదే. భోజరా. ౫. ౩౪౬.

జ: గడ్డపలుగు, గడ్డపాఱ, గడ్డప్రాయ్యి.

గడ్డపలుగు. వి. (√ గడ్డ) గునపము. (వా)

గడ్డపాఱ. వి. (గడ్డ+పాఱ-త. కట్టపారై) -గడ్డలు పెల్లగించునది-గునపము, ఖనిత్రము.

గీ. వాఁడు శల్యాసురుం డన వసుధఁ బరఁగు, శల్యరూపతనునికిఁ దచ్ఛలలచయము, గడ్డపాఱలకై వడిఁ గానిపించి, పేర్చుట ఖనిత్రశలుఁడని పేరు గలదు. కళా. ౬. ౨౭.ఆం. భా. ౨. ౨౩౦.

గడ్డప్రాయ్యి. వి. (గడ్డ+ప్రాయ్యి) గడ్డలతో నేర్పఱచినప్రాయ్యి. (శ. ర, వా.)

గడ్డము. వి. (క. గడ్డ) ౧. చిబుకము.

గీ... చిబుకాఖ్య యలరు గడ్డ, మనఁగ గద్దవ నాఁగ...ఆం. భా. ౨. ౧౪౨.

మ...తా నొక్కచే, తన కంఠంబును గౌఁగిలించి యొకచేతన్ గడ్డము న్బట్టి చెక్కునఁ జెక్కానుచు నొక్కచన్మోనయురఃకోణంబుతో రాయఁగన్. కళా. ౫. ౬౧.

౨. చిబుకశ్మశ్రువు, గడ్డముమీఁదిపాడుగుపాటివెండ్రుకలమొత్తము.

సీ...చిబుకశ్మశ్రు వడరు. గీ. గడ్డ మన... ఆం. భా. ౨. ౧౪౬.

సీ. నిగిడి పూఁత్రేకు బాగు గఁ గత్తిరించినగడ్డంబు కొన రొమ్ము గమ్మిరింప. నైష. ౭. ౯౩.

వ...అర్ధనారి గావునం బురుషుండు గాఁడు గడ్డంబు గలిగినకతంబున యోష గాదు ... కాశీ. ౭. ౪౭.

గడ్డరము. సం. వి. అ. పుం. గొఱ్ఱె.(వాచ.)

గడ్డరిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. ఉత్పత్తిస్థానము తెలియక ఎడ తెగకుండ ప్రవహించునొకానొకనది.

౨. మగగొఱ్ఱె ననుసరించి పోవు ఆఁడుగొఱ్ఱె. (వాచ-మగగొఱ్ఱెలచేత ననుసరింపఁబడు ఆఁడుగొఱ్ఱె-కల్ప)

గడ్డి. వి. కసవు, తృణము.

సీ...గడ్డి గాదము గవతము కసవు కవను, పుల్లు పూరి యనంగఁ జెల్లును తృణసంజ్ఞ ... ఆం. భా. ౨. ౭౬.

జ: గడ్డిపాము, గడ్డిపిట్ట, గడ్డిబొద్దు.

గడ్డిపాము. వి. (√ గడ్డి.) ఒకజాతిపాము. (శ. ర)

గడ్డిపిట్ట. వి. (గడ్డి+పిట్ట) పక్షివిశేషము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. పికిలిపిట్టలు గడ్డిపిట్టలు గొరలు బంగరుపిచ్చికల్పసుపుముద్ద. గీ.లాదిగాఁ గలుగుపులుఁగులు ...రసిక. ౧. ౬౩. (శ.ర.పా)

గడ్డిబొద్దు. వి. (గడ్డి + బొద్దు) ౧. చుట్టకుదురు. (శ. ర.) ౨. కొన్ని మోపులపరిమాణము గలిగి బండిమీఁదఁ దీసికొని వచ్చెడి పెద్దగడ్డికట్ట.

గీ. గడ్డిబొద్దువలెను మేను గానిపింప, బారకఱ్ఱల తెఱఁగున బాహు లలర, జనకయాగంబుఁ జూడవచ్చెను లలాట,సాంద్రతరరోమరేఖయాచంద్రరేఖ. చంద్ర. వి. ౧. ౬౯.

గడ్డు. విణ. ౧. అధికుఁడు, ఎక్కువవాఁడు.

సీ. అలు చైనవానియి ల్లాక్రమింపఁగఁ జూచుఁ డనకు గడ్డైనఁ బాదములు పట్టు. రామలిం. ౨౬.

౨. అసాధ్యము.

ఉదా: గడ్డురోగము.

క్రి. విణ. అధికముగా, మిక్కిలి. (చూ. గడ్డుబుకు)

వి. ఆధిక్యము, అతిశయము. (చూ. గడ్డుకొను)

జ: గడ్డుకొను, గడ్డుబుకు.

గడ్డుకొను. అ. క్రి. (గడ్డు+కొను.) అతిశయించు.

వ. యాదఃపతి మేదురామృతంబుజిడ్డున గడ్డుకొని నపూపాదిత్యువదనంబున నుప్పతిల్లుత్రుళ్లుమెఱుంగులు...భీమ. ౫. ౮. (శ. ర. పా.)

గడ్డుబుకు. అ. క్రి (గడ్డు+ఉబుకు.) ౧. పైపడు, కవియు.

వ. ఆనరకంఠీరవుండు... శరాసనకళావిశేషంబున నీసు నెఱపుచుం దెఱపి గొని రథంబు వఱపించి యొఱపుపఱపున నడ్డగించుపగఱయొడ్డు గడ్డుబికి చించుకొని...రాఘవ. ౪. ౧౫౨.

వ...గడ్డుబుక నీక యడ్డంబుగా నొడ్డుకొనియెదు నెదిరిపిడికిలి వాయం దట్టి...కళా. ౩. ౨౬౬.

౨. పాఱిపోవు, తప్పుకొనిపోవు.

వ...అడ్డగించి నించినయొడ్డువలలకు సడ్డించి వెడ్డునం బడక గడ్డుబికియు మృగంబు లనేకంబులు వొలియుటయును...ఉ. హరి. ౪. ౨౯.

గణకి. సం. వి. ఈ. స్త్రీ. గణకుని పెండ్లాము.

గణకుఁడు. సం. వి. అ. పుం. ౧. జోస్యుఁడు. ౨. కరణము, గ్రామపు లెక్కలు వ్రాయువాఁడు.

గణగణ. వి. (క.త. కణకణ.) ఘంటాధ్వనికి అనుకరణము.

సీ...గణగణ మొలనూలిగంట లులియ. ప్రబంధ. ౧౮.

గణచక్రకము. సం. వి. అ. న. సత్పురుషులసహభోజనము.

శ్లో. ధార్మికాణాం తు సంభూయ భోజనం గణచక్రకమ్. (త్రి. ని.)

గణదీక్షి. సం. వి. న్. పుం. పెక్కండ్రకుఁ బురోహితుఁ డగువాఁడు. (యాజ్ఞ. ౧. ౧౬౧.)

గణదేవతలు. సం. వి. ఆ. స్త్రీ. బ. గణములుగా నుండు దేవతావిశేషములు.

శ్లో. ఆదిత్యవిశ్వవసవస్తుషితా భాస్వరానిలాః, మరాజికసాధ్యాశ్చ రుద్రాశ్చ గణదేవతాః. (అమరము.)

గణద్రవ్యము. సం. వి ఆ. పుం. సాధారణద్రవ్యము, పెక్కురసొత్తు.

గణన. సం. వి. ఆ. స్త్రీ. ౧. ఎన్నిక. ౨. తలఁచుట.

గణనము. సం. వి. అ. న. ౧. ఎన్నిక, లెక్కపెట్టుట. ౨. భావించుట, తలఁచుట.

గణనీయము. సం. విణ. (అ. ఆ. అ) గణింపఁ దగినది.

గణపతి. సం. వి. ఇ. పుం. వినాయకుఁడు.

గణపూర్వుఁడు. సం. విణ. (అ. ఆ. అ) గ్రామణీ, గణమునందు ముఖ్యుఁడు.

గణము. సం. వి. అ. పుం. ౧. సమూహము. ౨. ప్ర

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మథులసమూహము. ౩. సేనావిశేషము. (ఇర్వదేడురథములు అన్ని ఏనుఁగులు ఎనుబదియొక్కగుఱ్ఱము నూటముప్పదియేవురు కాల్వురును గలసేన.) ౪. (ఛంద)మగణము, మొ. ౫. (వ్యాక) ఒక్కసూత్రముక్రింద వచ్చుపదాది. ౬. శబ్దము, ధ్వని. (శే. ని)

గణయత్. సం. శతృ. గణించుచున్న.

గణయితవ్యము. సం=గణనీయము.

గణరాత్రము. సం. వి. అ. న. పెక్కురాత్రులసమూహము.

గణరూపము. సం. వి. అ. పుం. జిల్లేడుకీ.

గణవృత్తము. సం. వి. అ. న. గణబద్ధ మగువృత్తము. (శార్దూలాది. వ్యతి. మాత్రావృత్తము.)

గణహాసము. సం. విణ. (అ. ఆ. అ) పెక్కురను పరిహసించునది. వి. అ. పుం. చోరమనుగంధద్రవ్యముకీ.

గణాచారి. సం. వి. న్. పుం. సివమెక్కి గంతులు వేయువాఁడు. (ఇది తెలుఁగుననే కలదు.) (వేశ్యామాతృవర్ణనము) సీ. తా నున్న శ్రేణి కంతటికి గణాచారి పెక్కు సుద్దులు మ్రోయు పెద్దబేరి. శుక. ౩. ౧౮.

గణాధిపుఁడు. సం. వి. అ. పుం. ౧. వినాయకుఁడు. ౨. శివుఁడు. ౩. ఒకసమూహమునకు ముఖ్యుఁడైనవాఁడు, గామిడి.

గణాన్నము. సం. వి. అ. న. ౧. పెక్కండ్రకొఱకు వండినయన్నము. ౨. పెక్కండ్రసొత్తయినయన్నము.

గణి. సం. వి. ఇ. స్త్రీ. గణనము, లెక్కించుట. పుం. సాంగముగా వేదాధ్యయనము చేసినవాఁడు. (నై. ని.)

గణి(యి)ంచు. సం. స. క్రి. ౧. లెక్కపెట్టు.

సీ... భూరజోంబుధిజలపరమాణుగణము. గీ. నైన గణియింపఁగా వచ్చుఁ గాని వినుము, తత్కృతయుగంబులోపలిదైత్యమథన, కృతచరిత్రంబు లన్నియు నెన్న రాదు, వనజభవునకు శతకోటివత్సరముల. వరాహ. ౫. ౪౬.

౨. ఎంచు, ఆలోచించు.

శా. దారస్వీకృతియు న్దయాభిరతియున్... దీనదా, సీరాజీసుతబాంధవాతురజనశ్రేణీసమృద్ధాన్నస, త్కారోదారతయు న్గణింప గృహికి న్ధర్మంబు లుద్యన్మతిన్. మార్క. ౩. ౧౪౫.

౩. లక్ష్యపెట్టు, పాటించు.

చ. వరద నిరీహయోగిజనవర్గసుపూజిత నీపదాబ్జముల్, నిరతము నంతరంగమున నిల్పి భవత్సదనుగ్రహాదిక, స్ఫురణఁ దనర్చునన్ను నతిమూఢు లవిద్యులు మున్నమంగళా, వరణుఁడటంచుఁ బల్కిన భవన్మతి నే గణియింప నచ్యుతా. భాగ. ౪. ౧౭౫.

౪. స్తుతించు, పొగడు.

మంజులగతిరగడ. నైమిశపుణ్యవనంబునఁ బొందినహరికిని మంగళహారతు లెత్తుచుఁ, దనరుహరిక్షేత్రంబున నెలకొనుసాలగ్రామస్వామి గణింపుచు. హంస. ౪. ౨౧౩.

౫. చూచు.

ఉ. ఎక్కడఁ జూచినన్ జనమదేభతురంగమనోజ్ఞరావ మే, దిక్కునఁ జూచినన్ మదవతీమృదుగానజతానమాన మే, చక్కి గణించినన్ వివిధచామరకేతనభూషణద్యుతుల్, మిక్కిలి వింతచందమయి మెచ్చొనరించె మహాద్భుతంబుగన్. ఇందు. ౫. ౬౮.

౬. ఉగ్గడించు, చెప్పు.

క. ఐన జను లాడుకొనియెడి, నానోక్తులు వినఁ దలంచి నన్నడిగిన మీ, యానకు వెఱచి గణించెన, భానుకులాధీశ వినుము పౌరులపలుకుల్. ఉ. రా. ౬. ౧౯౯.

చ. కినియమి సంగవర్జన మకించనభావము దాల్మి విప్రవా, సనము ప్రశాంతి యార్జవము శౌచ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ము సద్వ్రతనిష్ఠ భైక్షభో, జన మిల నిద్ర నేఁత కృప సంతతతత్త్వవిచింతనంబు మా, నిని యతిధర్మముల్ శ్రుతి గణించినభంగిన యేను జెప్పితిన్. భార. అను. ౫. ౧౮. భాగ. ౧౦ పూ. ౩౩౪.

గణిక. సం. వి. అ. స్త్రీ. ౧. వారాంగన, వేశ్య. ౨. ఆఁడేనుఁగు. ౩. అడవిమొల్లకి. ౪. నెల్లికి.

గణికారిక. సం. వి. అ. స్త్రీ. నెల్లికి.

గణితము. సం. విణ. (అ. ఆ. అ.) గణింపఁబడినది. వి. అ. న. ౧. గణించుట. ౨. లెక్క. ౩. గణితశాస్త్రము.

గణితి. సం. విణ. (న్. నీ. న్) ౧. గణించినవాఁడు, గణన చేసినవాఁడు. ౨. గణితశాస్త్రజ్ఞుఁడు.

గణుతి. వి. (సం. గణితమ్) ౧. ఎన్నిక, లెక్క.

(సంతవర్ణనము) సీ. పెనుఁగోలుకాండ్రకు జనసమూహంబులగణుతి చూపెడునాయకప్రభుండు. హంస. ౨. ౪౯.

౨. నుతి, స్తోత్రము.

క. గురుదేయాధికనిస్పృహ, ధరణీసురుఁ డర్థికామితధనాధికదా, యి రఘువు సాకేతజనో, త్కరముల కయ్యిరువురైరి గణుతి ఘటింపన్. రఘు. ౩. ౯౦.

శ్లో. జనస్య సాకేతనివాసినస్తౌ, ద్వావప్యభూతామభినంద్యసత్త్వౌ, గురుప్రదేయాధికనిస్పృహోర్థీ, నృపోర్థికామాదధికప్రదశ్చ. సం. రఘు. ౫. ౩౧.

౩. లక్ష్యము, లెక్క.

(అశ్వవర్ణనము) సీ. కసవుమోపరి గాలి గణుతియే మా కంచు నగినట్ల వదనఫేనముల రాల్చుఁ. శశాం. ౨. ౨౫.

జః గణుతించు.

గణుతించు. స. క్రి. (√ గణుతి) ౧. ఎంచు, భావించు.

క. యాగంబునందు శ్రద్ధా, యోగము గలయుచు శ్రద్ధ యొనరనిశుచి పు, ణ్యాగమసంపదఁ దుల్యులు, గా గణుతించిరి నిరూపకత నమరవరుల్. భార. శాం. ౫. ౨౪౭.

శ్లో. శుచేర శ్రద్దధానస్య శ్రద్దధానస్యచాశుచేః, దేవా విత్తమమన్యంత సదృశం యజ్ఞకర్మణి. సం. భార. శాం. ౨౭౦. ౧౦.

౨. లెక్కించు.

క. గుణనిధి యగుప్రహ్లాదుని, గుణము లనేకములు గలవు గురుకాలమునన్, గణుతింప నశక్యంబులు, ఫణిపతికి బృహస్పతికిని భాషాపతికిన్. భాగ. ౭. ౧౨౦.

౩. లక్ష్యపెట్టు, సరకుసేయు.

ఉ. దిగ్గన లేచిపోయె గణుతింపక వాఁడు వికోధలబ్ధికై, యగ్గలికంబునన్ మనల నందఱఁ జేరికిఁ జేకొనండు...నిర్వ. ౩. ౧౦౯.

౪. స్తుతించు, కొనియాడు.

సీ. గణుతింతు నిరవద్యగద్యపద్యనిబంధపరిశోక్షితస్థాణు భట్టబాణు. భీమ. ౧. ౭.

గణె(ణియ)ము. వి. వేషధారులు ధరించెడిలక్కసొమ్ము. (చి. ని, శ. ర.)

గణేయము. సం=గణనీయము. సం. నైష. ౩.౪౦.

గణేరుక. సం. వి. ఆ. స్త్రీ. ౧.కుంటెనకత్తె. ౨.పనికత్తె.

గణేరువు. సం. వి. ఉ. పుం. కర్ణికారము కి. స్త్రీ.౧. వేశ్య. ౨. ఆఁడేనుఁగు.

గణేశభూషణము. సం. వి. అ. న. సిందూరము.

గణోత్సాహము. సం. వి. అ. పుం-సజాతీయములగుంపుతోఁ గూడి తిరుగుటయం దుత్సాహము గలది-ఖడ్గమృగము.

గణ్యమానము. సం. విణ. (అ. ఆ. అ.) గణింపఁబడుచున్నది.

గణ్యము. సం. విణ. (అ. ఆ. అ) ౧. సంఖ్యేయము, లెక్కింపఁ దగినది. ౨. లెక్క సేయఁ దగినది, లక్ష్యము సేయఁ దగినది. ౩. గణములోఁ జేరినది.

గతపడు. మి. అ. క్రి. (గతము + పడు) ౧. కడచు. (శ. ర) ౨. చచ్చు.

ద్వి. హతశేషు లగు రాక్షసావళి సెప్ప, గతపడ్డయ మ్మహాకాయునిఁ దలఁచి. రం. రా. యు. ౩౭౮ పా. ౨౧ పం.

గతభర్తృక. సం. వి. ఆ. స్త్రీ. విధవ.

గతము. సం. విణ. (అ. ఆ. అ) ౧. పోయినది. ౨. కడచినది, గతించినది. ౩. చచ్చినది, నశించినది. ౪. ప్రాప్తము, పొందినది, చెందినది. ౫. జ్ఞాతము, తెలియఁబడినది, గ్రహింపఁబడినది. వి. అ. న. ౧. పోవుట. ౨. గతి, నడక. ౩. ప్రకారము, విధము. (కే. ని)

గతసన్నకము. సం. వి. అ. పుం. మద ముడిగినయేనుఁగు.

గతాగతము. సం. వి. అ. న. రాకపోకలు.

గతానుగతము. సం. వి. అ. న. ఒకరు ప్రవర్తించునటులు ప్రవర్తించుట.

గతానుగతికుఁడు. సం. విణ. (అ. ఆ. అ) ఒకరు ప్రవర్తించునటులు ప్రవర్తించువాఁడు.

శ్లో. తామేవానుగతా గతానుగతికాస్త్యక్తానురాగాః ప్రజాః. ముద్రా. ౬. ౫.

గతాయువు. సం. విణ. (స్) ౧. మృతుఁడు. ౨. వయసు గడచినవాఁడు, వృద్ధు.

గతి. సం. వి. ఇ. స్త్రీ. ౧. గమనము, పోక. ౨. నడక. ౩. త్రోవ. ౪. ఉపాయము. ౫. ఎఱుక, జ్ఞానము. ౬. స్థానము. ౭. నాడీవ్రణ మార్గము, నారిపుంటికంటిత్రోవ. (మే. ని, వి. ని.) ౮. ప్రమాణము.

శ్లో...మృగః క్షతః క్షణా, దనేన పూర్వం న మయేతి కా గతిః. సం. కిరా. ౧౪. ౧౫. (కా గతిః=కిం ప్రమాణమ్. మల్లి. వ్యా.)

౯. స్వరూపము.

శ్లో...న వయం నిరూపయితుమస్య గతిమ్. సం. కిరా. ౬. ౩౬. (గతిం=స్వరూపమ్. మల్లి. వ్యా.)

౧౦. విషయము.

శ్లో...మనోరథానామగతిర్న విద్యతే. సం. కు. సం. ౫. ౨౪. (అగతిః=అవిషయః. మల్లి. వ్యా.)

౧౧. పరిణామము.

శ్లో. దురధిగమా హి గతిః ప్రయోజనానామ్. సం. కిరా. ౧౦. ౪౦. (గతిః=పరిణతిః. మల్లి. వ్యా)

౧౨. శరణము, దిక్కు.

గీ...అందఱకు నీవ గతి గాక యన్యుఁ డొకఁడు, నీకు గతి యొనె సకలలోకైకనాథ. దశా. ౧. ౧౬౧, ౧౫౯.

౧౩. వలె; విధము, రీతి.

ద్వి. ఎన్నిక కెక్కి యీరేడులోకముల, వెన్నెల గతిఁ గీర్తి వెలిఁగించె ... ద్వి. హరిశ్చ. పూ. ౧౫౨ పం.

సీ. చంద్రమతీనాథుచందాన నలుని వైఖరిఁ బురుకుత్సునిగతిఁ బురూరవుని మాడ్కి ... శుక. ౧. ౧౦.

గీ...వీర, లేమిగతిఁ బల్కినను నది యెల్ల మనము, గైకొన వలయుఁ గాక...భార. విరా. ౫. ౨౭౫.

గతించు. సం. అ. క్రి. ౧. కడచు.

చ. వినయవిశేషహృద్య లగువిద్యలు నేర్చుట లేమనీతిచే, ధనమును గూర్ప లేదు తలిదండ్రులసేవయుఁ జేయలేదు ...... గొబ్బున సమయంబు కాకులకుఁబోలె గతించెఁ బరాన్నభుక్తులకా. భర్తృ. వైరా. ౪౭.

౨. చచ్చు. (శ. ర, వా)

గతిగొను. మి. అ. క్రి. (గతి + కొను) ఏకగతి కలది యగు.

క. కలికివఁదుమదనకదనపుఁ,బలుకులకలకలము చె
డఁగుపడు మేఖలము,వ్వాలరవళిఁ దగిలి గతిగొ
నఁ, గలకంఠి రతంబు సలుపుగమకము గని
యెఁ. భాగ. ౬. ౯౯.

గతిపడు. ద్వి. అ. క్రి. (గతి + పడు) లభించు.

క....వానితలఁ ద్రెంచి సము,త్కటముగ వనల
ములో నొ,క్కట వైవుము సిద్ధు లెల్ల గతిప
డు నీకుఁ. ద్వా. ౧౨. ౬౫.

గతిల. సం. వి. ఆ. స్త్రీ. ౧. వరుస, పరంపర. ౨. ఏ
ఱు, నది. ౩ వేత్రలత, పేము ఁ.

గతుకు[1]**=**కతుకు స. క్రి. (కుక్క మొదలగునవి)
కొంచెముకొంచెముగాఁ దిను; నాలుకతో కొం
చెముకొంచెముగాఁ ద్రాగు.

క. ప్రతిగృహము నెపుడుఁ దిరుగుచు, నతిశయ
మున భుక్తశేష మాతురమతినై, గతుకుచు
వీథుల నుండుచుఁ, గతిపయసంవత్సరములు గ
డపితి నచటఁ. బ్రహ్మో. ౨. ౧౨౮.

(వ్యవ) కుక్క గంజి గతికినది.

వి. ఎంగిలి తినుట. (శ. ర.)

గతుకు[2]**.** వి. గొయ్యి. (బ్రౌ, చి. ని.)

(వ్యవ) చీకటిలోఁ బోవుటచే గతుకులలోఁ బడి
వాఁడు.

గత్త(ము). వి. ఎరువు. (బ్రౌ, శ. ర.)

గత్తర. వి. ౧. క్రమము లేక కలిసిపోయి యుండు
ట. (బ్రౌ) ౨. ఉపద్రవము. (శ. ర)

గత్తు. వి. మూత్రగంధము. (శ. ర.)

గత్వరము. సం. విశే. (అ. ఈ. అ) ౧. పోవునది.
౨. నశించునది, నశ్వరము. ౩. కదచునది.

గద. సం. వి. ఆ. స్త్రీ. గుదియ, దుడ్డువలె నుండు
ఆయుధవిశేషము.

గదమాయించే. స. క్రి. గద్దించు. (శ. ర.)

గదము. సం. వి. అ. పుం. ౧. తెవులు, రోగము.
౨. ఉబ్బుము. న. విషభేదము. (వాచ)

గదయిత్నువు. సం. విశే. (ఉ) ౧. వాచాలుఁడు,
వదరుపోతు. ౨. కాముకుఁడు. వి. ఉ. పుం. కా
ముఁడు, మన్మథుఁడు.

గదాంబరము. సం. వి. అ. పుం. మేఘము. (త్రి. ని.)

గదాగ్రజుఁడు. సం. వి. అ. పుం–గదునియన్న–
విష్ణువు.

గదాధరుఁడు. సం. వి. అ. పుం. ౧. విష్ణువు. ౨.
ఒకతర్కగ్రంథకర్త.

గది. వి. ఇంటిలోపలియఱ. (శ. ర.)

(వ్యవ) నిన్న నేను మా మేడగదిలో పరుంటిని.

గది. సం. విశే. (న్. నీ. న్) ౧. గదను ధరించిన
వాఁడు. ౨. రోగి, తెవులు గలవాఁడు.

గదితము. సం. విశే. (అ. ఆ. అ) ౧. చెప్పఁబడి
నది. ౨. రోగము కలది.

గదుకు=కతుకు.

(కుక్క మొదలగునవి కొంచెముకొంచెముగాఁ
దిను; కొంచెముకొంచెముగా గ్రహించు.)

చ. కదిసిన నోరవోయి యొకకబ్బపుదొంతులస
త్పదార్థముల్, గదుకుచు నెట్టివారిఁ బొడగ
న్నను గుఱ్ఱని స్నేహసౌఖ్యముల్, మదికి నస
హ్యమై శునకమార్గమునం జరియించుచున్న
దు,ష్పదకవు లెల్ల మత్కవితఁ బట్టక దప్పు
లు విండ్రు గావుతఁ. వాసిష్ఠ. ౧. ౭. (పైరెం
డర్థములకును ఇది యుదాహరణము)

వి. ఎంగిలి తినుట. (శ. ర.)

గదుము. స. క్రి. అదలించు, గద్దించు.

సీ. అదలించె గద్దించె నడలించె ననఁగను గదిమె
నం చనుమాటగాఁ జెలంగు. ఆం. భా. ౩.
౧౨౮.

సీ. కాఱుపుల్ దిని యాము గవిసి మస్సోతులు కా
రుపోతులనైన గదుముఁ జూచు. సారంగ. ౧
౯.

చ...నిన్న నే, కద నినుఁ బట్ట మఱ్వ్వరకుఁ గట్టెద
నన్నది యందు కింతి దన్, గదిమికొనం దలం
కినది కన్నది విన్నది గాని దేమి చెప్పదు
...చం. రా. ౪. ౪౧.

గదురు. వి. (క. గదరు) దుర్గంధము, దుర్వాసన.

సీ. పులితోళ్లపై నాఱఁబోసినరక్తార్ద్రకరిశిరోము
క్తాళిగదురుకంపు. చంద్ర. ౫. ౧౨౧.

చ. మదమున సోమకాసురుఁడు మ్రుచ్చిలి యచ్చ
లమారఁ గొన్న ప్రాఁ, జదువులు తెచ్చి తజ్జఠర
సాంద్రతరాంత్రము లంట నంటఁబల్, గదు
రు దొలంగఁ గీర్తియనుగంగఁ దొలంచి ...
పాండు. ౨.౫౬.

విశే. విస్రము, పచ్చివాసన గలది.

ఆ...గదురు నాఁగ నగును విస్రాఖ్యయై.ఆం.భా.
౧. ౧౦౮.

సీ. జాళువాపైఠాణిసాలుఁ దూలఁగఁ జేసి గదు
రుతోల్కటిసీమఁ గదురుకొనియె. ఘటికా.
౧. ౧౫౩.

గద్గదము. సం. విశే. (అ. ఆ. అ.) డగ్గుత్తికపడినది. (స్వరము.)

గద్గదస్వరము. సం. వి. అ. పుం. ౧. డగ్గుత్తికపడినయెలుఁగు. ౨. ఎనుపోతు.

గద్గదిక. సం. వి. ఆ. స్త్రీ. డగ్గుత్తిక.

గద్గదితము. సం. విశే.(అ.ఆ.అ.)గద్గదస్వరముగలది.

గద్ద=గ్రద్ద. వి. పక్షివిశేషము, గృధ్రము. (చి. ని, శ. ర, వా.)

జ: గద్దగోరు, గద్దముక్కువాఁడు.

గద్దగోరు. వి. దే. (√గద్ద.) ౧. గద్దయొక్క గోరు. ౨.ఒకానొకచెట్టు. (దీనియాకులు గద్దగోరువలె నుండును.)

వ...ఇప్ప కప్పురమద్ది గద్దగోరు గోరంట వెలమ
యులిమిరి ... మొదలుగఁ బెక్కుతెఱంగుల
వ్రాఁకులు...పి. శకుం. ౨. ౧౪.

౩. చోరసాధనవిశేషము.(ఇది గద్దగోరువలె నుండును)

గీ. కావు మలుబంతి సికముళ్లు గద్దగోరు... తో
లునిచ్చెన మెదలు ముందుగ ధరించి. ప్రబంధ. ౮౫౯.

సీ. భవనదీపాహితభ్రమరహేటిక వాలుకాభస్త్రి
తలముళ్లు గద్దగోళ్లు... గీ... ఎఱ్ఱనికన్న ల
మర, దూరితత్రాసుఁ డపు డొక్క దొంగబం
టు. వేం. పంచ. ౩.౧౯౯.పరమ.౪.౧౭౪.

౪. ఒకవిధ మగుగొండ్లెము. (ఇది గద్దగోరువలె నుండును-వా.)

గద్దన. వి. గద్దింపు.

సీ...గద్దింపు నెలయుచు గద్దన యన. ఆం. భా.
౩. ౩౦.

గద్దముక్కువాఁడు. విశే. (గద్ద+ముక్కు+వాఁడు)-గద్దముక్కువంటిముక్కు గలవాఁడు-ఖరణసుఁడు, వాఁడిముక్కు గలవాఁడు. (శ. ర.)

గద్దఱి. విశే. ౧. నేర్పరి, నిపుణుఁడు.

చ. కరితురగాధిరోహముల గద్దఱులై విలువిద్దె
లందు నేర్పరులయి ... చం. రా. ౨. ౫౨.

౨. ఉద్ధతము, పొగరు గలది; పొగరు గలవాఁడు.

చ...గద్దఱిపంది నొకండు వెన్ను చేయుపరక
ముప్పిడిం బొడిచి యంటఁగఁ బట్టుచుఁ గో
ఱఁ గొట్టినన్, మెసలఁగ నీక తెచ్చినను మె
చ్చు లొసంగెను రాజు వానికిన్. యయా.
౨. ౧౧.

శా... ఇట్లంతే గద్దఱినై సుఖం దొలఁగి పోసి
వు...పరమ. ౫. ౩౬౩.

౩. దుష్టుఁడు; దుష్టము.

ఉ...తద్గృహసీమ వసింపనీయదీ,గద్దఱిగ్రద్ద చేరి
కలకాలము పోరెడిఁ బోరు మాన్పవే.ఉ.రా.
౮. ౨౩౦.

చ...చొక్కట మగునేపువాని కొకగద్దఱిజా
డలచేడెఁ గూరుచుం, గటకట తమ్మిచూలికొ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అగాములు బాములుగాఁ దలంచెదన్. నీలా. ౧. ౧౧౦.

క. ముద్దులపట్టివి నీ కీ,గద్దఱిచందముల మెలఁగఁ గా రాదు సుమా. నీలా. ౨. ౧౦౫.

౪. సాంద్రము, దట్టమైనది.

చ... ఆ,యత మగుచక్రవాళగిరియుంవలిగద్దఱి యంధకారమున్, సితనిజకీర్తిచంద్రికలచేత నతం డడఁగించు చుండఁగన్. సీమం. ౧. ౧౬౦. అప్ప. ౨. ౧౯౭.

జ: గద్దఱించు, గద్దఱికాఁడు, గద్దఱితనము.

గద్దఱించే. అ. క్రి. (√ గద్దఱి. క. గద్దరిసు, గద్రిసు) గర్జించు.

(ఆదివరాహవర్ణనము) సీ. కఠినవాలము బెట్టు గాలించి యొకచోటఁ గడిమిమై రొప్పుచు గద్దఱించు. హ. వరాహ. ౩. ౪.

గద్దఱికాఁడు. విణ.(గద్దఱి+కాఁడు-స్వార్థమున) గద్దఱితనము గలవాఁడు, ధీరుఁడు.

ఉ...ఇట్టిబ,ల్గద్దఱికాఁడు వాఁడిని జగంబులు గెల్చుట యేమి వింత...అచ్చ. రా. సుం.౧౨.

గద్దఱితనము. వి. (√ గద్దఱి) ధైర్యము.

క. పెద్దపులి వెడలి చనె నని,గద్దఱితనమునను నక్కకదుపులు పొదలో, నుద్దవిడిఁ జొచ్చి చిఱుతల,యొద్దం బడినట్టు లయ్యె నోయమరేంద్రా. దశా. ౪. ౪౦.

గద్దించే=గద్దఱించే. స. క్రి. అదలించు, బెదరించు.

ద్వి. ఎవ్వఁడు నావారి నెల్ల గద్దించి,దివ్వకు నామీఁదఁ జేచాఁచు... ప్రభులిం. ౩.౯౫ పా. ౨౪ పం.

సీ. గవి నున్నపులిఁ గన్నఁ గవిసి గద్దించి గొబ్బన నీడ్చి తేనోపుప్రోడ నేను. ఉ. రా. ౭. ౪౦౪.

సీ. అదలించె గద్దించె నడలించె ననఁగను గదిమెనం చనుమాటగాఁ జెలంగు. ఆం. భా. ౩. ౧౨౪.

జ: గద్దింపు.

గద్దింపు. వి. (√ గద్దించే.) అదలింపు.

గీ. అతనిగద్దింపులకు భయ మందువారు. కువ. ౨. ౬౯.

సీ...గద్దింపు వెలయూచు గద్దనయవ. ఆం. భా. ౩. ౩౦.

గద్దిగ. వి. గద్దియపైఁ బఱచుకంబళి, గద్దెకంబళి.

సీ. బటువుగద్దియలపైఁ బట్టుగద్దిగలఁ జనునదేశముల హిజాయు లమర. కువ. ౧. ౮౬.

గీ... సొగసులిద్దంపుఁబట్టుగద్దిగ వసించి. కువ. ౨. ౮.

(ఈపద మీగ్రంథముననే కానిపించుచున్నది.)

గద్దియ[1](ద్దె). వి. (సం. ఖట్టికా.) ౧. సింహాసనము.

గీ. క్షత్త్రియునిఁ దెచ్చి తొలితొలి గద్దియ నిడి, పట్టబద్ధుఁ గావించుచో...హరి.పూ.౧.౧౦౩.

సీ. ఉచితంబు లగుషోడశోపచారంబుల నాగద్దె కతిభక్తి నాచరించి. విక్ర. ౨. ౯౫.

క...మను, న్నాయకుఁడు నిల్పె సుమన,స్నాయకు సరిగద్దెమీఁద సౌహార్దమునన్.హర.౩.౪౦.

౨. పీఠము, పీఁట.

గీ... పీఠంబు దనరుచుండు, గద్దె గద్దియ పీఁట నాఁగను...ఆం. భా. ౨. ౧౬౫.

౩. పువ్వులలో నుండెడిమిద్దె, దుద్దు.

గీ. తమ్మిగద్దియదాకట గ్రమ్మి యట్టి, కొమ్మఁ గావింపఁ బోలు నెత్తమ్మిచూలి. వసు. ౨. ౩౨.

౪. సోద. (బ్రా, శ. ౪-సోదచెప్పెడిచోటు. వా.)

గద్దెకంబడి=గద్దెమీఁద వైచుకంబళి, గద్దిగ.

ద్వి...గద్దె,కంబళ్లు కప్పడికంబళ్లు గోర్పడంబులు...పండితా. పర్వ. ౩౪౬ పా.

గద్దియ[2](ద్దె). వి. (సం. గద్యాణమ్) బంగారునాణెము, వరహా.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. పదివేలమొదవులు పదివేలగద్దెలపసిఁడియు ని
ష్మహీపతుల కిమ్ము. భార. ఆర. ౨. ౩౪౪.
(శ. ర, కరాల. ప్రతులపాఠము.)

గద్దువ. వి. (క. గద్ద) గడ్డము, చిబుకము.

సీ.మడమలు మోపంగ మైలచీరలు గట్టి కర్ణముల్
మోపంగఁ గాటుక లిడి...వెడలి గద్దువ మో
వ వీడియంబులు చేసి కాంతుఁ జెంపలు మోవ
గంద మలఁదె. కవిక. ౪. ౯౪.

గీ. అమ్మ వగవకె యంచును నక్కుఁ జేర్చి, గద్దువ
ను బట్టుకొని వేఁడఁగాఁ దొడంగు. పార్వ.
౨. ౧౬౩.

గీ...చిబుకాఖ్య యలరు గడ్డ,మనఁగ గద్దువ నాఁ
గ...ఆం. భా. ౨. ౧౪౨.

గద్దెపొంకములు. వి. బ. పరువునకుఁ దగినగౌరవంపుమాటలు.

సీ. కలవి లేనివి కొన్ని కొలువునఁ గూర్చుండి గ
ద్దెపొంకాల్ చెప్పఁగలరు గాక. చంద్రా. ౩.
౪౬. (గద్దెపొంకము-శ. ర, చి. ని. పా.)

గద్యము. సం. విణ. (అ. ఆ. అ) చెప్పఁ దగినది.
వి. అ. న. వచనము. (వ్యతి. పద్యము.)

గద్యాణకము. సం=గద్యాణము.

గద్యాణము. సం. వి. అ. పుం. ౧. నలువదియెనిమిదిగురివెందగింజలయెత్తు. ౨. వరహా, ఒకబంగారునాణెము.

గద్యానకము. సం=గద్యాణము. (కల్ప)

గనగన=కనకన. వి.

(తపించుట యందలియనుకరణము.)

సీ. వేసవి గనగన వేఁగుచట్రాతిపై నగ్గి నల్లడ మం
డ నర్కుఁ జూచి. నిర్వ. ౩. ౬౩.

చ. గనగన నెల్లప్రొద్దుఁ గొని కాలెడువేఁడిమిఁ
జేర్చుభర్తమే, నెనయును డగ్గఱన్ సయిఁప
లెంతయు భీతి నొదుంగుచున్...హరి.పూ.౧.
౧౬౭. (ప్రాఁత ప్రతిపా).

(కోపముచే మండిపడుటయందలియనుకరణము.)

క. అనుటయు హంసుఁడు గనగనఁ, గనలి మదిం
జెలువు విడిచి కాలువఁ బొగడం, జను నే వీ
నికి నని యి,ట్లను...ఉ. హరి. ౪. ౧౯౬.

(త్వరితముగా చొచ్చుటయందగుననుకరణము.)

ద్వి. గడియ గ్రక్కునఁ బుచ్చి గజ్జనఁ దలుపు,
గడుఁ బాఱఁ దెఱచుచు గనగన ద్విజాలు, సొ
చ్చుదు నంతలో...పండితా. దీక్షా.౪౪పా.

విణ. ౧. గనగనయను కాంతి గలది. (కర్మధారయమున నిగాగమము.)

వ...మవ్వంపుదివ్వెలవలె నివ్వటిలుగనగననిమణు
లకై ...ఉ. రా. ౩. ౧౯౧.

వ...మినుకుమినుకు మనుగనగననిమణులఘృణు
లపెంపు శంపలసొంపలరింప... సమీర. ౩.
౧౭౯.

వ...గనగనని నిప్పులన్...మనుచ.౪.౬౦.

గనగనలాడుకుంపటి=గనగనమండునిప్పులు గల కుంపటి. సానందో. ౨. ౬.

గనప. విణ. (√ గనము?) పెద్దని; ఎత్తైనది.
(వృత్తియందే దీనికి ప్రయోగములు కనఁబడుచున్నవి)

సీ. కాంచి యుదంకుండు గ్రమ్మన దిగదాఁటి వె
నుకొనునంతకు గనపపుట్టఁ, జొచ్చె నయ్యుర
గము...భార. అశ్వ. ౩. ౧౦౫.

గీ. కావిసెలయేఱు లురిలెడుగనపకొండ,కరణి
నొందె బాణుఁడు బాహుకర్తనమున. హరి.
ఉ. ౯. ౨౧౨.

సీ. జాంబూనదచ్ఛాయచందంబువర్ణంబు గలిగిన
పలుచనిగనపమేను. భార. ఆశ్ర. ౨. ౪౦.
భార. శాం. ౪. ౪౦.

గనపర=గనిమెర. వి. గన్నెరుకి. (చూ. గనపరాకులు)
జ: గనపరాకులు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గనపరాకులు. వి.బ.గన్నేరాకమ్ములయొక్క అలుఁగులు. (వావిళ్ల, వేదము. వ్యాఖ్యలు.)

గీ...గనపరాకులు నిగిడ్చి, చెప్పటట్టులు శోధించి సిగలు విప్పి. ఆము. ౬. ౭౮. (గనపరాకులు నిగిడ్చి=గొడుగుల గన్నేరాకులువెలిపించి అని వ్రాఁతప్రతివ్యాఖ్య- 'కనపరాకులు=గన్నేరాకులవంటి అలుఁగులు.' అని బ్రౌ- ప్రయోగాంతరము కనఁబడలేదు)

గనము. విణ. (సం. ఘనమ్. క. గన.) అధికము.

సీ...పెను గొప్ప బలు పేరు పెద్ద దొడ్డ, గన మన నధికాఖ్య లొనరు...సాం. ని. మాన. ౪౯.

గనయము. వి. ౧. పోఁకముడి, నీవి.

గీ. నాతిగనయంబు వదలింప నాథుమీఁద, నాభిపంకజగంధ మన్నతిఁ జరించె,నన జుగుప్సాభిధాశ్లీల మయ్యె నింతి,కపుడు పొక్కిలిరోంపికం పర్థ మగుట. కావ్యా. ౬. ౯౧.

సీ. అనయంబుఁ దిన్ననియనువున గనయంబు ప్రిదులంగ మెలఁగి చొక్కఁదవఁజేయు. ఆ. నిక్కరంబు...భార. స్త్రీ. ౨. ౧౩౩.

౨. వింటికొప్పు.

క. గొనయంబు సెక్కఁ ద్రోచిన, గనయంబున కెక్కకున్నఁ గ్రమ్మినతమకం,బున విల్లు విడిచి వేఁబోక, యనిమిషభటుఁ డనికి వెడలె నడిదము గొనుచున్. పారి. ౪. ౭౧.

గని¹. వి. (సం. ఖనిః) ౧. ఆకరము, బంగారము మున్నగునవి పుట్టుచోటు; స్థానము.

గీ. గని యనఁగ నాకరం బగు ... ఆం. భా. ౨. ౩౨.

క. జనపదములు పురగిరులున్, గనులు వను ల్నదులు ... కనుఁగొనుచుఁ బోయి ప్రేలన్ లీలన్. హంస. ౫. ౩౪౭.

గీ. ...అధికశుభంబులకు భ,వత్ప్రసాదంబు గని కాదె వాసుదేవ. భార. శల్య. ౨. ౩౩౯.

మ...పచ్చనివిల్కానికి మామ చల్వగని పశ్యత్ఫలజూటాగ్రమో,హనరత్నంబు సుధాకరుండు...పారి. ౪. ౪౭.

౨. బిలము, రంధ్రము.

చ. అనవుడు నిప్పగోత్తమమునందు మహాబిలమొప్పుచుండు దా,నను గుహ యొక్క చెప్పుడును నవ్యముగాఁ గనుపట్టు నందులో, ననుపమమైనగుండు గలదందును నేడు బిలంబు లుండు న,గ్గనులఁ జరించుఁ దుష్టదలకై పసి నెప్పఁడు వానిప్రాణముల్. మై. ౩. ౧౨౧.

గని². వి. (సం. ఘనమ్.) గడ్డ, ముద్ద. (చూ. గనికట్టు)

జ: గనికట్టు.

గనికట్టు. అ. క్రి. (గని² + కట్టు) ఘనీభవించు, గడ్డకట్టు.

వ...సేవంతిపూఁబొదలచినుకున ననఘహిమశిలములు ... కస్తూరిమెకంబులమదభరంబులం దొరఁగు నాభీరక్తంబు లిగిరి గనికట్టిన నిగరములు గరఁచికొని పఱచి...వసు. ౨. ౧౧.

గనికెకుండలు. వి. బ. బాల్యక్రీడావిశేషము.

సీ...చొప్ప బెండ్లమంచంబులు గంగెద్దులాటలు గనికెకుండ,లు...హంస. ౩. ౧౪౬.

(ప్రయోగాంతరము లేదు-గరగకుండలు?)

గనిమ. వి. (పాదు మడి మున్నగువాని) గట్టు, సేతువిశేషము.

క. మహనీయమఘుఘుసీసం, గృహమునఁ గాలువలు వఱపి గనిమలుగ రజం,బహరహము నెఱపి మాను,న్నహకారము లయ్యె నచటిసహకారంబుల్. వసు. ౧. ౧౩౮. ఆం. భా. ౨. ౮.

మ. గనిమల్ దీఱిచి కాల్వలేర్పఱిచి ... బహు. ౨. ౨౦.

సీ. ఆడునుదుక్కులను మళ్లెడలఁ గాఁ బొఱలదుపై నగనిమలు నఱికి నఱికి, పైరుమునుఁగ గాద.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బలిసినచేలలోఁ దెరలక కలుపులుతీసితీసి. ఉ. హరిశ్చ. ౪. ౧౩.

గనిమెర=గనపర. వి. గన్నేరు ?.

ద్వి. గనిమెరపూఁజాయ గలుగునీర్కావి, గనుపట్టుశాటి మీఁగాళ్లతో నొరయ. ద్వి. పరమ. ౪. ౨౬౭ పా. ౧౧ పం. (చి. ని. పా.)

గనియ(నె). వి. (సం. కణికా) ఖండము, ముక్క.

సీ. గనె గండ్ర గండ్రిక గనియ యటంచన నిష్వాదిఖండంబు లెన్నఁ దగును. ఆం. భా. ౨. ౬౫.

గీ... మేని, గనియ లన్నియు సంధానకరణి నది కి. భా. రా. యు. ౧౧౨౦.

సీ... తనుపాయరసదాడిగనెలతోడ. ఆము. ౨. ౬౩.

ద్వి... సభవారు నట్టిదురాత్ము... గనెలుగాఁ జేతులుఁ గాల్గుఁ గోయింపఁ, జను నని... నవ. ౨. ౯౨ పా. ౧౩ పం.

గనివోటు. వి. (క. కణి=రాయి. త. కణె) ఆనవాలుకై ఱాళ్లమీఁద వరుసగా వేయు పోటు ?.

ద్వి... ఉలు లోలి నాటి, పసలు మించఁగ సూత్రపట్టినపగిది, విసుపక గనివోటు వేయువారలును ... అనిమిషశిల్పి, గని యోటువడుచుండ గనివోటు నైవ. ద్వి. పరమ. ౬.౫౧౫ పా.

గనివోటుకొట్టు=గనివోటుపడునట్లు కొట్టు ?.

సీ. ఎప్పుడు చూచిన నెడపక ఖంగుఖం గనునుక్కుటులులమహాస్వనంబు, బెడిదంపుటుడ్డీలు బిగియించి గనివోటు కొండ గొట్టెడుకట్టు గుండ్లరవము. పరమ. ౫. ౪౦.

గనీబు. వి. ఒఱ, ఖడ్గకోశము.

చ. కలకల నవ్వుచు నృపశిఖామణి పొన్నుగనీబులోనియు,ట్టలపు మెఱుంగుఁబాయలబెడంగుఁగటారి జకీన దూసి మం,త్రులు గన హూద్రుమస్తము కలుక్కునఁ ద్రుంచె... ఉ. రా. ౬. ౨౧౧.

గనుపు=కనుపు. వి. వెదురు చెఱకు లోనగువానియందు ఎడనెడ నుండుముడి, పర్వము.

సీ... కన్ను కనుపు గంటు గను పంచనఁగఁ బర్వ,మమరు... ఆం. భా. ౨. ౬౪.

గన్నెర=గన్నేరు.

రగడ. తలిరుఁబోఁడి నీతలఁపునఁ గన్నెఱ,పలుకు తేనెలకు వంపకు గన్నెర. రాజ. చ. ౨. ౧౪౯.

సీ. గొజ్జంగి యిజ్జాజిపజ్జం గిసల మొందునెలకకస్తురియు గన్నెరయుఁ బూచె. బహు. ౨. ౨౧.

గన్నెరాకమ్ము. వి (గన్నెరు+ఆకు+అమ్ము)-గన్నేరాకువంటియలుఁగు గలబాణము-బాణవిశేషము.

వ... అట్లు తాఁకుటయు వారల నతండు గన్నెరాకమ్ములఁ జీకాకుపఱిచె... భార. భీష్మ. ౩. ౨౧౯.

గీ. పసిఁడిపీఠంబుపై నుంచి పద్మనయనఁ, జెలువమగు గన్నెరాకమ్ము నేతి కిచ్చి. నైష. ౬. ౩౭.

గన్నెరు=గన్నేరు.

(గన్నేరుపువ్వు)

సుగంధి. చాలుఁ జాలు నెంత కైనఁ జాలు నున్న గన్నెరుల్. యయా. ౪. ౨౦.

ఉ. కన్నియ యెన్నియేండ్లు విరిగన్నెరులన్ హరుఁ బూజసేసిరో... రా. వి. ౪. ౨౩.

(గన్నేరుచెట్టు.)

సీ... కరవీర మలరును గన్నేరనంగను గన్నెరనఁగ. ఆం. భా. ౨. ౫౩.

(బ. ధాన్యవిశేషము.) వేంక. మాన. ౬౬.

గన్నేరు=గన్నెర, గన్నెరు. వి. కరవీరము ?.

సీ. గన్నేరుఁబూఁజాయఁ గనుపట్టుజిలుఁగైనసరిలకాషాయవస్త్రంబు గట్టి. నైష. ౭. ౧౦౩. ఆం. భా. ౨ ౫౩.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

(బ) ధాన్యవిశేషము. సాం. ని. మాన. ౫౨.

గప్పళించు. అ. క్రి. ఇనుకు.

సీ. ఇవి పొత్తి సొలసినమృగనాభిమృగినెత్తురులు
గప్పళించిననెలవు లయ్యె. రా. వి. ౩. ౫౩.
(ప్రయోగాంతరము లేదు)

గప్పాలు. వి.బ.(హిం. గప్) జంభాలు, అతిశయపు మాటలు. (శ. ర.)

గప్పు=గుప్పు[2]. వి. వాసనగొట్టుటయందలియనుకరణము. (ఆమ్రేడితరూపము-గప్పుగప్పు.)

(వ్యవ) వాఁడు రాఁగానే అత్తరువాసన గప్పుమని కొట్టుచున్నది.

రగడ. కప్పురంపుటనంటు లివిగో గప్పుగప్పునఁ
దావిఁజిల్కెడు. కిరా. ౩. ౨౦.

గప్పున=గుప్పున. క్రి. విణ. ద్రు. శీఘ్రముగా; అకస్మాత్తుగా.

సీ. పటచిత్రితాకారపతిరేఖ కనుడాయ విప్పు
టెప్పలచేత నప్పళించె, నప్పళింపఁగనీక గ
ప్పునఁ గనుదోయి నలమి పైఁబడ లజ్జ యడ్డ
కట్టె. చంద్రా. ౫. ౨౭.

(గుబ్బలు) ఉ. గప్పున వ్రాలఁగాఁ దివురుకై వడి
నుబ్బున నిబ్బరింపుచుఁ. చంద్రా. ౬. ౧౪౨.

సీ. చెలులు సిబ్బెంపుగుబ్బలఁ జిల్కుపన్నీట నెగ
సి గప్పునఁ గప్పి నిగుడుపొగల. చంద్రా. ౪.
౨౨.

గబగబ=గవగవ. (బ్రా.)

(వ్యవ) వాఁడు గబగబ పరుగెత్తుకొని వచ్చినాఁడు. వాఁడు గబగబ ఉత్తరము చదివినాఁడు. వాఁడు గబగబ పని చేసినాఁడు.

గబీలు. వి. గ్రుద్దుట నీళ్లలో నుఱుకుట మండుట కలఁత నొందుట మున్నగువానియందలి యనుకరణము.

(వ్యవ) వాఁడు గబీలున నొకగ్రుద్దు గ్రుద్దెను. వాఁడు నూతిలో గబీలున ఉఱికినాఁడు. ఆయడవి గబీలున మండుచున్నది. (శ. ర.) కడుపులో గబీలు మనుచున్నది.

క...అతనిఁ గనినంతనె నా, డెందము గబీలు మ
నియెఁ...అహ. ౩. ౮.

గబుక్కున=గవుకున.

(వ్యవ) వాఁడు గబుక్కున నూతిలో దూఁ
నాఁడు.

గబుసు. వి. కపటము.

సీ ... కపటాఖ్య విలసిల్లు గబ్బి గొరు, గబుసు
కైపు కిటుకు కాదు డబ్బు కవుదు డం ఒకం
గ...ఆం. భా. ౧. ౧౩౮.

గబ్బాటు[1]. వి. కలఁత. (శ. ర.)

గబ్బాటు[2]. విణ. వెల తక్కువైనది.(పసుపు కంద
చేమ గెనసు పెండలము మున్నగువస్తువు-శ.ర.)

గబ్బి. విణ. (గబ్బు+ఇ-క. గబ్బి) గర్వి; దుష్టుఁ

సీ...రాచ, బిడ్డయై యుండి గబ్బితనం బెఱుఁగఁ
డు...ఉ. హరి. ౫. ౨౭౮.

ఉ. ఆసతిఁ గూడి యాసరణి నన్య మెఱుంగక
యుండ నీసునం, గాసిలి తత్సపత్ని జరగబ్బి
తనంబునఁ జెంపఁ గొట్టుచుఁ, దా పెకత్రొ
ట్టి యప్పుడు దనర్చు రతిఁ ముఖచుంబనంబు
నుం, జేసెనొకో యనంగ నరసెం బతి కయ్యె
యిచోటు లంతటఁ. పరమ. ౨. ౪౬.

క. గబ్బిమరుం డొౌఱ పెఱుఁగక, గొబ్బునఁ గైఁ
బడును...విజ. వి. ౨. ౧౯౧.

౨. నిక్కినది, నిగిడినది.

వ...పలుకంబండినమారేడుపండ్లగారామఁ కైవ
చుగబ్బిగుబ్బలబెడంగును...హర. ౩. ౨౩.

(స్తనవర్ణనము.) సీ. కొనలుబ్బి గబ్బులై గుబ్బలై
యపరంజికుండలై కొండలై దండ నిండి. వ
రస. ౫. ౧౧౩.

౩. గొప్పవాఁడు, ఘనుఁడు.

గీ.కడలిఁ గోలకుఁ దెచ్చినగబ్బి వీవ.పారి.౧.౪౯.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

(మందరపర్వతము.) సీ.. కడలిరాయలలోఁతు గన్నగబ్బి. మనుచ. ౫. ౪౬.

౪. ధీరుఁడు.

గీ. ఒగి నిరాయుధహస్తుఁడై యొక్కరుండు,కాలయవనునికడ కేఁగి గబ్బితనము, వెలయఁ దనపేరు చెప్పి గర్వించి తన్నుఁ,దఱిమి పట్టంగ నోపినఁ దగిలి రమ్ము.

చ. అనుటయు...వి.పు. ౭. ౧౭, ౧౯.

౫. కపటము, కవుడు.

సీ... కపటాఖ్య విలసిల్లు గబ్బి గారు, గబుసుకై పు కిటుకు కాదు డబ్బు కవుడు డంబనంగ...ఆం. భా. ౧. ౧౩౭.

గబ్బిడా=గబ్బిలము.

సీ...గబ్బిలము గబ్బిడా గబ్బిలాయి చీకు,రాయనంగను దైలపాయికాఖ్యలు చెల్లు ... సాం. ని. తిర్య. ౭౧.

గబ్బిడాయి=గబ్బిలము.

గీ. గబ్బిడాయి యనంగను గబ్బిల మనఁ,దైలపాయిక చెన్నొందు దక్షశిక్ష. ఆం. భా. ౨. ౯౪.

గబ్బిలము=గబ్బిడా, గబ్బిడాయి, గబ్బిలాయి.వి. తైలపాయిక, ఇంటికప్పు మొదలగువానినుండి తలక్రిందుగా వ్రేలాడుఒకవిధ మగుపక్షి.

గీ. గబ్బిడాయి యనంగను గబ్బిల మనఁ, దైలపాయిక చెన్నొందు దక్షశిక్ష. ఆం. భా. ౨. ౯౪.

గబ్బిలాయి=గబ్బిలము. (క. గబ్బిలాయి)

సీ...గబ్బిలము గబ్బిడా గబ్బిలాయి చీకు, రాయనంగను దైలపాయికాఖ్యలు చెల్లు...ఆం. సం. తిర్య. ౭౧.

గబ్బిలి. వి. ఛా. పిడికిలి.

ఉదా: గబ్బేఁడుకూర తే. (శ. ర.)

గబ్బివాఁడు. విణ. (గబ్బి+వాఁడు) గబ్బితనము గలవాఁడు.

(కొంటెవాఁడు)

(కృష్ణుఁడు) ద్వి. మునియేఁటనే ... పడుచు, చనుగుబ్బ గోరొత్తి చనుగబ్బివాఁడు ఆ.మ. క. ౧. ౩౪ పా. ౧౦ పం.

గబ్బిస. వి. ఒకానొకమూలిక. (శ. ర.)

గబ్బు. వి. (సం. గర్వః. క. గబ్బు) ౧. గర్వము;పొగరు.

ద్వి. గబ్బున జైనమార్గమె యాది యనుచు, మెట్టిమాటోఁ బ్రతిఘట్టించి యాడ. బస. పు. ౬ ౫౫౯ పం.

చ. కడఁగి కుమారు పేరురము గబ్బును నుబ్బును దొంగలింపఁగాఁ, బొడిచెను... నృసిం. ౪. ౧౧౪.

సీ. కెరలించి యమృతంబు గిలకొట్టఁగా రాదె ముద్దుచూపెడివీరిమోవులందుఁ, బచ్చబంగారు కుప్పలుసేయఁగా రాదె గబ్బు మీఱినవీరి గుబ్బలందు. పాండు. ౧. ౧౧౬.

౨.(గజాదుల)మదము.(చూ.గబ్బుచెంకమేకము)

౩. గంధము; దుర్గంధము.

ఆ. కంపు గబ్బు గవులు గందంబు వల పస,గంధమొప్పు...ఆం. భా. ౧. ౧౦౮.

సీ...పొలగబ్బు...చంద్రా. ౨. ౭౭.

సీ. ఎడ లేక తఱచు వ్రేలెడుజిబ్బటీలచే గబ్బులు వెదచల్లుగర్భగృహము. చంద్ర. ౩. ౪౭.

జ: గబ్బి, గబ్బివాఁడు, గబ్బుకొను,గబ్బుచీకటి, గబ్బుచెంకమేకము, గబ్బుదేలు, గబ్బెక్కు.

గబ్బుకొను. అ. క్రి. (గబ్బు+కొను) గబ్బు కలది యగు.

(వాసనగొట్టు, పరిమళించు.)

ఉ. గుబ్బలిపట్టిగబ్బివలిగుబ్బలజొబ్బిలుతావికుంకుమ౯, గబ్బుకొనంగఁ జాలునెదఁ గప్పినజెబ్బులివన్నెపచ్చడం, బబ్బురమై తనర్పఁ బ్రమథావలి యుబ్బుచు వెంట నంటఁగా, గిబ్బప

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యాళి తేజి దుమికించుచు వచ్చె మహేశుఁ డత్తఱిన్. దశా. ౨. ౬౯.

గబ్బుచీకటి. వి. (గబ్బు + చీకటి.) గాఢాంధకారము. (శ. ర)

గబ్బుచెంకమెకము. వి. (గబ్బు + చెంక + మెకము)-మదము గాఱు చెంపలు గలమృగము-ఏనుఁగు.

సీ. గబ్బుచెంకమెకంబుగట్టికళవసంబు తుబుసంబు
గాఁ జేసికొన్నదంట. ఆం. భా. ౧. ౩౪.

గబ్బుదేఱు. అ. క్రి. (గబ్బు + తేఱు.) గబ్బుకలదియగు.

(అతిశయించు)

సీ. మెఱపులై మిట్టలై మిక్కిలి బటువులై క్రా
లుఁగన్నులచెన్ను గబ్బుదేఱ. గీ. పత్త్రిపతికే
తనునిపురః క్షేత్ర మూఁడె,యున్న శ్రీక్షేత్ర
పాలకు యోగిలోక,రమణు ముప్పదిరెండక్ష
రములమంత్ర,రాజము జపించి కొల్వ దొరకు
శుభములు. పాండు. ౨. ౯౧.

గబ్బులుఁగు=గంపపులుఁగు. (గంప + పులుఁగు.)

ఉ. మానక యుబ్బి గబ్బులుఁగు మాటికి మాటికిఁ
గ్రోల్చెఁ గొమ్మపై ...హర. ౨. ౧౮.

వ...కౌశికంబు డబ్బు గబ్బులుఁగు గాళి కనుఁబెం
టి పైఁడికంటి లోనగుతిర్యక్కులు భావిప్ర
యోజనసూచకంబులై యున్నయవి. ఆము.
౬. ౬౬. ఆం. భా. ౨. ౯౪.

గబ్బెక్కు. అ. క్రి. (గబ్బు + ఎక్కు) గబ్బుమీఱు, సాంద్రమగు, దట్టమగు.

ఉ...గ,బ్బెక్కినమబ్బు శైలగుహ లీఁగె దిశల్
వెలుఁగొందె నిక్కలన్, జక్కవజోళ్లు గేరె
జలజాతహితుం డుదయించెఁ దూర్పునన్.
వేం. పంచ. ౩. ౧౦౪.

గభస్తి. సం. వి. ఇ. పుం. ౧. కిరణము. ౨. సూర్యుఁడు. స్త్రీ. స్వాహా, అగ్నిదేవునిభార్య.

గభస్తిమంతుఁడు. సం. వి. త్. పుం. సూర్యుఁడు.

గభస్తిమాలి. సం. వి. న్. పుం. సూర్యుఁడు.

గభస్తిహస్తుఁడు. సం. వి. అ. పుం-కిరణములు చేతులుగాఁ గలవాఁడు-సూర్యుఁడు. (త్రి.ని.) (ఇట్లే గభస్తికరుఁడు, మొ.)

గభీరము. సం. విణ=గంభీరము. విణ.

గభీరిక. సం. వి. ఆ. స్త్రీ. గంభీరధ్వని నిచ్చుకాకభేరి, పెద్దఢక్క.

గభీరిమ(ము). సం. వి. న్. పుం. గాంభీర్యము.

గభోలికము. సం. వి. అ. పుం. గుండ్రనితలగడ.

గమకము. వి. ౧. యత్నము, పూనిక; ఉత్సాహము.

క. గమకమున నెదురుపగతురఁ, గొమరుంబాయ
ములవేల్పుఁ గొమ్మలఁ గడుఁ జుట్టములఁ గఁ
గూర్చెదు నేరుపు, సమకూరినరాయపక్షిసా
క్ష్యంబునకున్. యయా. ౧. ౪౨.

చ. సమదగజంబుపై కుఱుకుసామజవైరికి నాటి
పెట్టునా,గమకముఁ జూచి భూపతిముఖంబు
న వ్యాధులమూఁక నిల్వలే,కమితభయార్తి
నోరసిలె...సారంగ. ౧. ౧౦౦.

మ. గమకంబుల్ సెడి కైదువుల్ విడిచి ... ఉ.
రా. ౨. ౯౧.

౨. పుష్టి.

సీ...తాటిదండములు త్రోయంగ రెట్టలగమకము.
ప్రబంధ. ౮౨.

౩. నైపుణ్యము.

క. కలికిపరుమనకదనపుఁ, బలుకులకలకలము తె
డఁగుపడు మేఖలము, వ్వలరవళిఁ దగిలి గతిగొ
నఁ, గలకంఠి రతంబు సలుపుగమకము గని
యెన్. భాగ. ౬. ౯౯.

విణ. ౧. అధికము, ఉరువు, గొప్ప.

వ. ఇట్లు మ్రొక్కి శ్రేని నమ్మద్దియ గద్దెపై నుంచి
తద్దయు నుద్దవిడి నతనిమీఁదిశమకంబు గమ
కంబై పర్వ నతనిమదియుఁ దనపయిం దగులు
టం దెలిసి ...యయా. ౫. ౬౫.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మ. ప్రళయాభీలఘనాఘనారవసమారంభంబు
లౌపోటుఁగూఁ, తల దైత్యోదరముల్ ప
గిల్చి మఱి యంతన్ బోక తద్రక్తధా,రలు
గ్రోలన్ గమకంబుగాఁ దెఱచువక్త్రంబో య
నన్ జెజ్జ మిం,పలరం దాలుచు పాంచజన్య
ము మదీయాభీష్టముల్ సేయుతన్. చంద్రా.
౧. ౭.

వ...పాదసంవాహనాదికంబులఁ బతుల నిదుర
వుచ్చి గమకమ్ము లగుతమకమ్ములు తమకు నెత్తు
లునెట్ట నలఘుతరసాహసైకసహాయ లగుతా
పికత్తియలదాపుల సంకేతస్థలంబులకుం జేర
... చంద్రా. ౫. ౬౩.

౨. మనోజ్ఞము, సొంపైనది.

ద్వి. అందులఁ బంగరుహరువుచిత్తరువు, లందం
బుగాఁ దీర్చి హరినీలకరుల, గమి గమిచినప
టికంపుసింగముల, గమక మాసోపానగతుల
నేర్పఱచి. రం. రా. బాల.౭౩ పా. ౧౦ పం.

చ. కమికెఁడుగుబ్బచన్నుఁగవగాసికిఁ బాసిన
జాఱుపయ్యెదల్,గమకపువాలుఁగన్ను లెసఁ
గన్ బొసఁగించిరి కేళి బాలికల్. రా.వి.౩.
౮౮.

౩. స్థూలము.

గీ. ఒమ్ము గాత్రమ్ము గమకము హొమ్ము నాఁగ,
స్థూల మగు...ఆం. భా. ౩. ౨౦.

జ: గమకముగొను, గమకించు, గమకింపు.

గమకము. సం. విణ. (అ. మికా. అ) ౧. వెళ్లునది. ౨. తోఁపఁజేయునది. ౩. ప్రమాణములచే నిరూపించునది. వి. అ. పుం. (సంగీ) స్వరవిన్యాసభేదము.

గమకముగొను. అ. క్రి. (గమకము+కొను) యత్నముచేయు, యత్నించు.

క. పలికెద నని గమకముగొనుఁ, బలికినఁ గడు న
లుగువిభుఁడు ప్రతివచనములన్, బలుకఁ డని
నిలుచు శశిముఖి...భాగ. ౭. ౩౪౩.

గమకించే. అ. క్రి. (√ గమకము) ౧. యత్నించు, పూను.

ద్వి. చంద్రహాసం బెత్తి జానకి ప్రేయ,నింద్రారి
గమకింప ... రం. రా. సుం. ౨౫౨ పా. ౭
పం.

ఉ. చంచలనేత్రఁ గాంచి నృపచంద్రుఁడు మో
హము నిల్వ లేక చే,లాంచల మంటి శయ్య
కపు డల్లనఁ దార్చి కవుంగిలింప నుం,కించుఁ
బయంట నంట గమకించుఁ జలించుట దెప్ప
డెప్పు డం, చించుక సేపు లోన మెఱయిం
చు ననేకమనోవికారముల్ విజ. వి. ౨ ౨౭.

౨. మనోజ్ఞ మగు, ఒప్పు.

సీ. గమకించుచమరివాలము లోనఁ గీలించి యా
ప్పరంబుగ నోరకొప్పు దిద్ది. వైజ. ౪. ౩౦.

ద్వి... చిత్రాంగిఁ గనుఁగొని మ్రొక్కి, వినుతింప
వారాశివిధమునఁ బొంగి, గమకించుముత్యా
లగద్దెపై నుండి, దుమికి...ద్వి. సారంగ. ౧.
౨౨ పా. ౬ పం.

గమకింపు. వి. (√ గమకించే) గమకించుట.

(ఆదలింపు.)

చ. హరి నరయన్ గుఱం దనుప నత్తఱి సాగరు
లుర్వి రోసి వే,సరి ధరఁ ద్రవ్వి త్రవ్వి బలిస
ద్మగులై హరిబుద్ధి దక్కి చి,క్కిర మునిము
చ్చటంచు గమకింపులచేఁ గపిలుం గెరల్చి త,
ద్గురుతరకోపదీపమునకున్ శలభాకృతిఁ జెం
ది రందఱున్. చం. రా. ౩. ౧౪.

గమగమ. వి. (క. గమగమ.) ౧. పరిమళించుట కోపగించుట మున్నగువానియం దగుననుకరణము.

సీ. గమగమ వలచుచొక్కపుఁగమ్మఁగస్తురి నలఁగి
డె నొకమదనాగయాన. రసిక. ౧. ౭౧.

సీ. గమగమ మైకదంబములు గుబాళింప ...ప్ర
బంధ. ౧౮.

గీ. గమగమలకప్రపువిడెంబుగంధ మొలయ,మిన

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మినల్కుంకుమపు రేఖ మించు లోల్క. హంస. ౫. ౩౭౦.

క. అనుటయు హంసుఁడు గమగమఁ,గనలి మదిం జెలువు విడిచి కాలువఁ బొగడం, జను నే వీనికి నని...ఉ. హరి. ౪. ౧౭౬.

౨. సువాసన.

క. వలదుపవనవాసనలం, గలవిపఁబులిమృగమదాది కముగమగమలౌ, వెలుపల లోపల వలపులు, గలసునఁగప్పురపుబరణి గాకది పురమా. కకు. ౧. ౧౪౪.

జః గమగమించు.

గమగమించు. అ. క్రి. (√గమగమ) గమగమ యని వాసనగొట్టు.

గీ. కప్పురపువీడియపుఁదావి గమగమింప. శేష. ౪ ఆ. (శ. ర.)

గమథము. సం. వి. అ. పుం. త్రోవ.

గమథుఁడు. సం. విణ. (అ. ఆ. అ) పోవువాఁడు, యాత్రికుఁడు.

గమనము. సం. వి. అ. న. ౧. పోక, వెళ్లుట. ౨. ప్రయాణము. ౩. పొందుట. ౪. రమించుట. (ఉదా: అగమ్యాగమనము, మొ.)

గమనించు. సం. అ. క్రి. ౧. పయనమగు.

సీ. నడిచె నింద్రుండు కిన్నరకాహళులు మ్రోయ గమనించె శిఖి డిండిమములు మ్రోయ. వరాహ. ౨. ౭.

గీ. సకలజనులకుఁ బయనంబు చాటఁ బంచి,బలముఁ జదలంబు గదలింపఁ బంచి పెట్టి, తాను గమనింప సమకట్టి తత్ప్రథంబుఁ, దల్లి కెఱిఁగింప నిజనిశాంతమున కరిగి. జై. భా. ౨. ౧౦౬.

౨. చరించు, తిరుగు.

ద్వి. వసుధేశునొద్దనె వదలక నీవు, వసియింపఁ దగు నన్న వచ్చితి నేను, దలఁచినప్పుడు వచ్చి ధరియింతు రూపు, గలిగియుఁ బోడ లేక గమనింప నేర్తు రం. రా. ఉ. ౧౧౫ పా. ౧౯ పం.

౩. వెడలు, ఉద్గతమగు.

ద్వి. అమృతాన్నరుచి లోన నడఁగక వెలికి,గమనించె నన దేహకళ వెల్లఁబాఱె. రం. రా. బాల. ౧౯ పా. ౨౪ పం.

౪. కుతూహలపడు.

ఉ. నింతువు నాదుకోర్కి గమనింతువు కేళి కహర్నిశంబు...శశాం. ౪. ౭౦. (ఇట 'తలఁచు' అని శ. ర.)

స. క్రి. ౧. గ్రహించు; పాటించు.

(వ్యవ)అందఱు ఈవిషయము గమనింపవలయును. వాఁడు నే నెంత చెప్పినను నామాట గమనింపకున్నాఁడు.

౨. నడపు.

క...రథికుఁడు గమనించినపుడె రథ మరుగుత...వేమన. (బ్రౌ)

గమనిక. సం. వి. ఆ. స్త్రీ. అల్పమార్గము, సూక్ష్మవృత్తి; విధము.

వ...న చ అర్థశక్తిమూలే వ్యంజనే అనుమానకం కా,వ్యంగ్యవ్యంజకయోరవినాభావాభావాత్...నచాభిధావృత్తిః,సంకేతితార్థ ఏవ తస్యాః పరిచయ ఇతీయతీ గమనికా. ప్రతాపరుద్రీయము. కావ్యప్రకరణము. ౪౨ పా.

సీ...మంత్రవర్తనముఁ దంత్ర,గమనికయును విధము లైనదానవిధులు బహుళత్యాగములను లోక,సంస్తుతము లయ్యె...భార. ఆశ్వ. ౪. ౨౧౭.

వ...ముఖ్యవరాహంబుగమనిక నున్నతక్షముత్తై...భాగ. ౯. ౨౩౦. (శ. ర. పా. 'గరిమ' ముద్రి.)

వ...మృత్యుదేవతయెత్తునం గాలుపోలిక శమననిగమనిక నెదిరి...భాగ. ౧౦ పూ. ౧౩౯.

గమనీయము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. పొందఁ దగినది. ౨. తెలియఁ దగినది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గమము. సం. వి. అ. పుం. ౧. పోక. ౨. ప్రయాణము, పయనము; దండయాత్ర. ౩. త్రోవ. ౪. వివేచింపమి, ఆలోచనములేమి. ౫. ద్యూతభేదము, ఒకవిధమగు సాగటాలయాట. ౬. పొందుట. ౭. సంభోగము, రతి.

శ్లో. బ్రహ్మహత్యాసురాపానం స్తేయం గుర్వంగనాగమః. మను. ౧౧. ౫౪.

గమయత్. సం. శత్ర. ౧. నడపించుచున్న. ౨. పొందించుచున్న.

గమయిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ) ౧. నడిపించువాఁడు. ౨. పొందించువాఁడు.

గమయితవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నడిపింపఁ దగినది. ౨. పొందింపఁ దగినది.

గమాయించు. అ. క్రి. గమగమించు, పరిమళము గొట్టు, సువాసన గొట్టు.

మ. పరమాన్నంబులుఁ బిండివంటలును సూపంబుల్ గమాయించుపం,డ్లరసంబుల్ ... అని. ౧. ౧౦౫.

గమి. వి. ౧. సమూహము, గుంపు.

ఆ. కవలవారుఁ గొడుకుగమియుఁ బాంచాలవ,ర్గంబు వృష్ణివరులుఁ గడఁగి లేని, యొక్కమాత్రలోన నువ్వెత్తుగొనరె. భార. ఉద్యో. ౧. ౨౯.

గీ. మొగుడఁబాజిన యరవిందములను బాసి, గములు గములుగ మత్తభృంగములు గూడి, ధుంతివిఘ్నుశు చెక్కు లుత్కంఠఁ జేరె, నభినవంబైన యపరసంధ్యాగమమున. భీమ. ౨. ౨౯.

సీ. గమిఁ బాసి తలిరుజొంపమునకు మెయిమెయిఁ దాఁకంగఁ జనుపికదంపతులును. భార. విరా. ౨. ౩౦౬. ఆం. భా. ౨. ౧౦౦.

విణ. సాంద్రము, తఱచైనది. (శ. ర.)

క. నెఱి దగఁ దేజితమై గమి, మెఱుఁగు లడరు నారసమున మిక్కిలి వడి నే,ర్తెఱ మెఱయు నురము నొంచిన... భార. కర్ణ. ౩. ౫.

జః గమికత్తె, గమికాఁడు, గమిగూడు, గమిగొను.

గమి. సం. విణ. (న్. నీ. న్) పోవువాఁడు.

గమి(మియి)ంచు. సం. స. క్రి. ౧. చేరు.

వ... నీకుఁ దక్క నన్యులకు నాతాటక యున్న దేశంబు గమింప నశక్యంబు... భా. రా. బాల. ౨౩౭.

౨. రమించు, కూడు.

ఉ... అగమ్యాగమనంబునందుఁ బరిహారము చెప్పెద నింక బ్రాహ్మణ, స్త్రీ గమియింప రాజునకుఁ జెల్లదు... వరాహ. ౯. ౧౨౬.

ఆ. క్రి. వెళ్లు.

సీ. గమియింపు మిప్పుడు ఘనరభసంబునకడఁక వింధ్యాద్రినిగ్రహము సేయ. సేతు. ౩. ౧౬ పా.

ఉ... మజ్జనం, బాడి గమించి చొచ్చెను దదంతికరాజమరాళకూజితా, మ్రేడితకింకిణీరవపరిష్కృతఘోటము యజ్ఞవాటమున్. జై. భా. ౭. ౨౦౨.

ద్వి... ఏకలింగనిష్ఠాభక్తియుక్తిఁ, జనక దుష్పథములఁ జరియించు టెల్ల, రాజితాంచితరత్నరాజముండంగ, గాజు పెంచుక లేఱ గమియించినట్లు. బస. పు. ౭. ౧౫౧ పం.

గమికత్తె. వి. (గమి + కత్తె) అంతఃపురపరిచారికలలో ముఖ్యురాలు.

క. గమికత్తెలతో నపుడా, క్రమ మెఱిఁగింపంగ వారు గ్రక్కునఁ జేతః, ప్రమదప్రదమై యొప్పెడు, ప్రమదవనముఁ జేరి యపుడు ప్రమదం బెసఁగన్. శాం. ౪. ౧౬౪. (మా. ౧౬౩.)

గమికాఁడు. వి. (√గమి) ౧. ముఖ్యజనుఁడు.

గీ. అనుడు నందులో గమికాండ్రు రతనిఁ జూచి, దేవరకు నిట్టియక్కఱ దీర్పఁ గాక, యెన్నఁటికి మేము నీసొమ్ముఁ దిన్నవార, మిందఱము

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నని తమమూఁక లెల్లఁ జూపి. పరమ. ౫.౧౧.

౨. అధిపతి.

సీ. కయ్యాన జక్కులగమికాని ముక్కంటిఁ గుఱిలపెట్టుటలు నీకతనఁగాదె. యయా. ౩. ౯౪.

౩. అల్పసేనాధిపతి; సేనాధిపతి.

సీ... అల్పసైన్యాధిపతి యొప్ప జంగిలి గమి. గీ. కాఁ డనంగను... ఆం. భా. ౨. ౧౮౪.

క. అక్కరణిఁ బోరుటక్కరి,రక్కసిగమికాండ్రమువ్వర న్మానిసి చేఁ,డొక్కొక్కకఱకుటమ్మునఁ, జిక్కంగా నీక దలలు చిదిమెం గినుకన్. అచ్చ. రా. ఆర. ౧౪.

గమిగూడు. అ. క్రి. (గమి+కూడు) గుంపుగూడు.

సీ. రవి గ్రుంక ముకుళించురాజీవములఁ బాసి గమిగూడుతుమ్మెదకదుపనంగ...గీ...దండిచీకటితండంబు మెండుకొనియె. కువల.౪.౧౨.

గమిగొను. అ. క్రి. (గమి+కొను) ప్రోగువడు.

ఉ. ఈగతిఁ జూతురే తగులరే తగులే తగు లేమ లీధరన్,రాగదుఁ డైనవిశ్వనృపురాకయ పోతగురాక నాకులో,లో గమిగొన్న చూపుఁదొగలున్ దొగ లై విలసిల్లు దానిచే, సాగెడు నన్నరేంద్రునకు సద్ద్విజరాజకళాధరత్వమున్. కావ్యా.౨.౬౯.

క. వేఱొకవిలు గొని విమతుఁడు, దూఱఁగ హరి మేన నాఁటెఁ దొమ్మిదియమ్ముల్,మా ఱెనుబదింటఁ బొదివెం, గాఱియగా మఱియుఁ బఱపె గమిగొనఁ దూపుల్. హరి. ఉ. ౧. ౧౫౭. (అధికముగా అనిభావము.)

గము. సం. విణ. (అ. ఆ. అ—ఇది సమాసాంతమునందే యుండును.) ౧. పోవునది. (ఉదా: మార్గగము.) ౨. పొందునది. (ఉదా: కంఠగము.)

గమ్మత్తు. వి. (హిం. గమ్మత్) ౧. చమత్కారము.

క. గమ్మత్తు చిమ్మ నొకకథఁ,గ్రమ్మఱఁ దెల్పెదను వేణిఁ గ్రమ్మువిరులపైఁ,దుమ్మెదలు ఝుమ్మ ఝుమ్మనఁ, గొమ్మా తల యూఁచి మెచ్చుకొమ్మా వన్నన్. హంస. ౨. ౬.

౨. వేడుక. (శ. ర, బ్రా. మిశ్ర.)

గమ్మము. వి. (సం. ఘర్మః) చెమట.

వ. తనువునఁ జెమటలు గ్రిక్కిఱిసినమదనమాయావిలసనంబునం బొడమినప్రోడతనంబున నెంత గమ్మంబు గ్రమ్మెనని పతులకుఁ దెలియకుండం బలుకుచు...చంద్రి.౪. ౧౦౭. (ప్రయోగాంతరము కనఁబడ లేదు.)

గమ్ము=ఘుమ్ము. వి. వాసనకొట్టుట మున్నగువానియందగుననుకరణము.

చ. కలపపుఁదావి నల్గడల గ మ్మనఁగన్...ఉ.రా. ౬. ౧౬౧.

రగడ. గమ్ము రని పన్నీరు తొలఁకెనుఁ గంటివేయివి గాజుపనఁటులు. శుక. ౧. ౧౩౩.

ఉ. గమ్మనఁ గన్నునీ రొలుకఁగా నపు డిట్లను... భోజరా. ౫. ౪౭.

క. అని మారు దూఱుసమయం,బున గమ్మన పీచు వాతపోతమ్ముల...ల. వి. ౮. ౭౫.

గమ్మను=పరిమళించు.

ఉ. పూఁత మెఱుంగులుం బసరుఁబూపబెడంగులుఁ జూపునట్టివా,కైతలు జగ్గునిగ్గనెన గావలె గమ్మన గమ్మన న్వలెన్...(పెద్దనచాటువు)

గమ్యమానము. సం. విణ. (అ. ఆ. అ) ౧. పొందఁబడుచున్నది. ౨. తెలియఁబడుచున్నది.

గమ్యము. సం=గమనీయము.

గయ. సం. వి. ఆ. స్త్రీ. బీహారునందలియొకక్షేత్రము.

గయము. సం. వి.అ.పుం. ౧. ధనము. ౨.గృహము. ౩. అపత్యము. (కే. ని.) ౪.పశుభేదము. (మే.ని)

గయాళము=గయ్యాళము. (శ. ర.)

జ: గయాళి, గయాళించు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గయాళి=గయ్యాళి. (గయాళము+ఇ-శ. ర.)
విణ. (క్రూరము.)

గీ. సడలువడనికడిందిదోసఁగుగయాళి, బోరప్రాఁకుడుకోలములపులుఁగుఱేఁడ. అచ్చ. రా. బాల. ౬౩.

చ. దోసఁగులఁ బెట్టుచున్ జలముతో మగలం దెగనాడి యద్దిరా,యుసురులు గొందు రాగడపుటోజ గయాళులు గా వెలందుకల్. అచ్చ. రా. అయో. ౨౭.

(పదరుఁబోతు)

చ ... చిగురువిందులనీలిగయాళికిన్ హలా,హలగుళికాభదుర్దఘనాళికి నాళికి లోఁగి యాత్తలోన్. వసు. ౩. ౧౧౨.

క. ఆయన వినఁ బ్రేలెదరు సుఁ,డీ యిట్లు గయాళులార...కళా. ౪. ౬౨. రసిక. ౩. ౯౧.

వి. (ధూర్త స్త్రీ.)

సీ. గట్టివా జంత త్రాఁగ గయాళి యనఁగను ధూర్తయోషాభిధ దోఁచుచుండు. ఆం. భా. ౨. ౧౧౮.

గీ...గట్టివాయి,త్రాఁగ జంత గయాళియు నాఁగఁదనరు, ధూర్తవనితకు...సాం. ని. మాన. ౫.

గయాళించు=గయ్యాళించు. అ. క్రి. (√గయాళి.)
(ఉద్ధతిచూపు.)

మ. అనుచుం గంకణనిస్వనంబులు బెడంగై మ్రోయఁగాంచీకల,స్వనముల్ వీనులవిందు సేయనుదుటుంజన్నుల్ గయాళింప లో,చనదీప్తుల్ చెలఁగంగఁ బైకొనుసరోజాతాస్యతోడం గడం,కను గ్రీడింపఁ దొడంగె నత్తపసి రంగస్వామి ప్రేరేపఁగన్. విప్ర. ౩. ౭౯.

(పెద్దకేకలువేయు, అఱచు.)

గీ... అమ్మచెల్ల, వింత నావంటిదానికా యింత మాట.

గీ. అని గయాళించుకొనుచు హస్తాంబుజముల, నలుపుపాపని దురదుర నరిది తొట్ల,లోనఁ బడవైచి మొగమునఁ బూనుగండు,తోడ బొమముడి నిగుడ నత్తోయజాక్షి. శుక. ౪. ౪౨, ౪౩.

గయాళు. వి. సేద్యము చేయుటకు తగనిపొలము. (బ్రా, శ. ర-సేద్యము చేయనిపొలము. వా)

గయుఁడు. సం. వి. అ. పుం.౧. ఒకానొక రాక్షసుఁడు. ౨. షోడశమహారాజులలో నొకఁడు.

గయ్యాళము=గయాళము. వి. ధిక్కారపుమాట. (శ. ర.)

జ: గయ్యాళి, గయ్యాళించు.

గయ్యాళి=గయాళి. విణ. (గయ్యాళము+ఇ-క. గయ్యాళి. త. కైయాళి.) ౧. ధూర్తుఁడు; ధూర్తురాలు.

గీ. ఉద్ధతులు గొంట్లు పలుగాకు లుదురుమిడుకు, లాకతాయలు శఠులు గయ్యాళు లగుచు. హర. ౫. ౧౦.

౨. జగడగొండి.

సీ. కలహంబె కూడుగా మెలఁగెడుగయ్యాళి నిష్ఠురత్వము సూపునెఱకరాళి. శుక. ౩. ౧౭.

వి. ధూర్తస్త్రీ.

సీ. గట్టివాయి యనంగ గయ్యాళి యన త్రాఁగ యన ధూర్తసతికి నాహ్వాయము లమరు. ఆం. సం. మాన. ౪.

గయ్యాళించు=గయాళించు. అ. క్రి. (√గయ్యాళి) ధిక్కరించి మాటలాడు.

క. నీ విచ్చో మెఱెయత వై,కావరమున వలసినట్లు గయ్యాళింపం,గా వెఱచి పెద్దమొఱగా,నే వీరిని వారిఁ దగిలి యేలవచింతున్. కళా. ౩. ౨౨౨.

స. క్రి. ధిక్కరించు.

ద్వి. అనఁటికంబముల గయ్యాళించుతొడలు.ద్వి. హరిశ్చ. ఉ. ౩౫౫ పం. (ఇట ఔపమ్యవాచకము.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గర¹. వి. జూదమాడుట కుపయోగించుకొను ఒకవిధమైనపాచిక.

సీ. మేటిజూదరి యన వాటమై తివుటమై నాడుచుండుదు నే నహర్నిశములు, దృష్టియేమఱక సందియూ జాగరంబును దిగయును గరయునాఁ దేటపడిన,యచ్చులలోన నేయు చైచ్చనఁగైకొని మాటలాడినయట్లు వేటు గలుగ. ద్వా. ౧౦. ౭౨. (వ్రాఁతప్రతిపా.)

గర². వి. ముద్ద, గడ్డ. (చూ. గరవడు.)

జ: గరకట్టు, గరకొను, గరవడు.

గర³. వి. రేఖావిశేషము.

గీ. రేఁక యనఁగను రేఖయై రీతి గాంచు,గర యనఁగఁ దద్విశేషమై పరఁగుచుండు. ఆం. భా. ౨. ౩౪.

గర. సం. వి. ఆ. స్త్రీ. దేవతాళము, డావరడంగికే. (కే. ని.)

గరకట్టు. అ. క్రి. (గర² + కట్టు) గడ్డకట్టు.

ఉ. క్రమ్మెడుశోణితంబు గరకట్టఁగ... జై. భా. ౬. ౧౯౬.

గరకొను. అ. క్రి. (గర² + కొను) గరకట్టు, గడ్డకట్టు. (శ. ర.)

గరగ. వి. (సం. కరకః) ౧. నీళ్లు త్రాగుట లోనగువాని కుపయోగించెడుచిన్నపాత్రము.

గీ. గరగ లొసఁగిననరుఁడు భూసుకు లొనర్చు, నాచమనముఖకర్మంబులందు పష్ఠ,భాగఫల మొందు...భార. అను. ౨. ౩౭౭.

౨. ఘటము; గ్రామదేవతాఘటము.

సీ...గరగతో విమలోదకములు డించి. హర.౨. ౧౨౩.

ద్వి. వరుణుండు తనబల్మి వర్జించి వచ్చి, గరగకావడిమీఁఱఁగాఁ గాచియుండు. రం. రా.సుం. (శ. ర.)

(వ్యవ) వాఁడు అమ్మవారిఉత్సవములో గరగ నెత్తుకొని ఆడుచున్నాఁడు.

జ: గరగడ.

గరగడ. వి. (గరగ + గడ) నూనె మొదలయినవి చిన్ననోరు గలపాత్రములలోఁ బోయుటకు అడుగున అఁదోఁకవలె క్రోవి యమర్చి చేసినవిశాలముఖపాత్రవిశేషము. (బ్రౌ,శ. ర.)

గరగర. విణ. (దీనికి కర్మధారయమందు నిగాగమము వచ్చును.) ౧. మేదురము, చక్కనైనును పైనది. (చూ. గరగరనివాఁడు.)

౨. చక్కనైనది.

వ...గరగరని నెఱికురులు గుఱిగడవఁ బెరిఁగినవగుటం జేసి...మనుచ. ౩. ౯.

క. మెడమున్న నలఁచి యలకలు, ముడిగొని నిజపాణిపద్మములు గరగరగాఁ, గడుగుకొని తనకు మఱఁదలు,విడె మొసఁగుచుఁ బసిమిపసిఁడిపీవన వీవఁగా. పాండు. ౩. ౩౧. (పరిపుష్ఠముగా అని భావము.)

గీ. ఏను వంటలవాడనై యానరేంద్రుఁ,గొలిచి గరగరగాఁ గూడు గూర చిత్త,మునకు వచ్చినచందంబునన యొనర్చి, నేర్చి మెలఁగుదుఁ గరము వినీతి మెఱసి. భార.విరా. ౧. ౨౬.(రుచ్యముగా అని భావము.)

క్రి. విణ. చక్కఁగా, బాగుగా; పూర్తిగా.

ద్వి. సన్నబియ్యం బేర్చి జడికట్టకుండఁ, గన్నులకింపుగా గరగరఁ గాఁచి, మెతుకు మెతుకుతోడ మిళితంబు గాక, పదను గా వార్చినభవ్యాన్నములును. ప్రభులిం. ౪. ౧౪౦ పా. ౨పం.

క. తరితీపు లేనిమోహము, గరగరగా విడువవలయు...సు. శ. (బ్రౌ.)

౨. కాంతి, శోభ.

ద్వి. గాజుటోవరిలోన గరగర మీఱ, రాజిల్లునవపుష్యరాగరత్నముల. నవ.౧.౬౨పా.౧౯పం.

జ: గరగరన, గరగరనివాఁడు, గరగరిక.

గరగరన. విణ. (√ గరగర.) ౧. చక్కనిది, అందమైనది; అనుకూలమైనది.

క. అగురువుచిగురుఁబోఁడి సదా గరగరనై మనోజాతరమాగతిన్, సోగమెఱుంగు తెఱంగునఁ, దా గేహములోన మెలఁగుఁ దారుణ్యమునన్. వరాహ. ౮. ౧౯.

క. అది గరగర నగుపురుషుం, డెదుటం బడ వీఁడు జీవితేశ్వరుఁ డయినన్, మదిఁ గలదుఃఖం బెల్లను, దుదముట్టు నటంచు మోహదుర్దశ నొందున్. హంస. ౪. ౭౦.

చ. ...సర్వకార్యమున్, గరగర నయ్యె రమ్ము శశిఖండశిఖామణి యందు భక్తితోన్. కాశీ. ౬. ౭౦.

క. బిరు సింత గాక నడిమికి, మురియక ననుఁ బ్రాయి వడి చిముడఁబాఱక యే, బెరికియును లేక మిక్కిలి, గరగర నగునేఱుప్రాలకలమాన్నంబుల్. జై. భా. ౭. ౧౯౭. (రుచ్యమైనది అని భావము.)

౨. నునుపైనది.

ద్వి. ... నీరువెడలి, గరగరనైనచొక్కపురాతి మీఁదఁ, బరువడి నందంద పంక్తులు సాగి. ద్వి. సిం. భాగ. ౨. ౧౯ పా.

గరగరనివాఁడు. విణ. (గరగర + వాఁడు.) చక్కనైనున్ననైనవాఁడు, మేదురుఁడు.

గీ. గరగరనివాఁడు నవ్వుమొగంబువాఁడు, చూడఁ గలవాఁడు మేలైనసొబగువాఁడు, వావిమేనత్తకొడుకు గావలయు నాకు, నర్జునుండు పరాక్రమోపార్జునుండు. విజ. ని. ౨. ౧౬౪.

గీ. మేదురసమాఖ్య యా మినమిననివాఁడు, గరగరనివాఁడు నాఁగను గాలకంఠ. ఆం. భా. ౩. ౧౦.

గరగరిక=గరాగరిక. వి. (గరగర + ఇక) ౧. చక్కఁదనము, అందము.

గీ. చెలువ మెడ తుంటవిల్తునిచిందమరయ, నందు నిరుగడ వైచినకుందనంపు, సరులు పూఁబోఁడిచేతులు చాల నరయఁ, గాక యుండిన నీగరగరిక గలదె. యయా. ౪. ౪౨.

బంధురమా. గురుజఘనములును గుచములభరముం గొప్పలుగొప్పతనంబులు మే, గరగరికలు సిరి గల నగుమొగముల్ కల్కి మెఱుంగుఁగనుంగవలున్, దొరయఁగ వెలపడఁతులు విటధనముల్ దోఁతురు చొప్పడ నప్పురిలోన్. కళా. ౧. ౧౭.

౨. శృంగారరసము.

సీ. గరగరిక యన సింగార మనంగను శృంగారనామంబు చెలఁగుచుండు. ఆం. భా. ౧. ౧౩౧.

౩. అలంకారము.

ఆ. పతిప్రవాసవేళఁ బాటించుకొనవు నెమ్మేన గరగరికలు మెఱుఁగుఁబోఁడి. కళా. ౪. ౧౨౯.

౪. నైర్మల్యము.

సీ. ...పులుగడిగినముత్యములఁ బోలి గరగరికలు వహించి. శతకసంపుటము. ౧. ౨౩. (బ్రా.)

సీ. రతిరయచ్ఛిన్నసూత్రమునఁ జిక్కక ముత్తెములు రాల గరగరికలు వహింప. గీ. ...పలఁతు లప్పద్మముఖులు. ఆము. ౧. ౬౦. (మనోనైర్మల్యము, విచారములేమి అని భావము. గరగరిక=నైర్మల్యము. అని శ. ర, వ్రాఁతప్రతి వ్యాఖ్య-'సరకుగొనమి' అని వేదమువారి వ్యాఖ్య.)

౨. విధము.

క. పరదేశం బెఱుఁగక తగు, గరగరికన్ విడువ ముడువఁ గలిగి నడుమఁ బ్రేదటికము పాటిలి తిరియన్, విఱిగిననను బోఁటి కమరునే యింతైనన్. వేం. పంచ. ౨. ౧౩౧.

విణ. సుందరము, అందమైనది; పరిశుభ్రము.

చ. గరగరికైనదై నెనరు గల్గినదై నెఱనీటుకత్తె

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యై, పసపుపునింజుజవ్వనపుబాగరి నాగరికం పుఁబ్రోడ యై...శశాం. ౪.౭౦.

క. దొరకైనఁ జేదకైనన్, వెరవరియిల్లాలికైన వేశ్యకు నైనన్,గరగరికతనము బాగగు... కవిచౌ. ౪. ౬౧.

గరగు. వి. ఒకానొకచెట్టు. (దీనికాయను ఊరవేయుదురు.)

సీ. గరగుకాయయు ముల్కకాయ యందుగుకాయ లుసిరికకాయలు నుస్తెకాయ...గీ... ఆది,యైనయూరుఁగాయలు గల వతనిఖుంట. హంస. ౪. ౧౩౫.

గరజే. వి. (క.గరజు.హిం.గరజ్.) అక్కఱ. (చి. ని_గరుజు. శ. ర.)

గరణము. సం. వి. అ. న. ౧. మ్రింగుట. ౨. చల్లుట. ౩. విషము. (వాచ)

గరదము. సం. వి. అ. న. విషము. (వాచ)

గరదుఁడు. సం. విణ. (అ. ఆ. అ) విషముపెట్టువాఁడు.

గరభము. సం. వి. అ. పుం. గర్భము. (కల్ప)

గరము. సం. వి. అ. పుం. ౧. తెవులు. ౨. సేచనము, తడుపుట. ౩. మ్రింగుట. ౪. విషము. ౫. కృత్రిమవిషము,ఉపవిషము.(మే.ని.)౬. ఔషధచూర్ణము. ౭.గళము, కంఠము. న. ౧. (జ్యోతి) ఒకానొకకరణము. (కల్ప.) ౨. జలము. (శే. ని.)

గరలమురువులు. వి. బ. కుమ్మరవాఁడు కుండలపై చెక్కుఅలంకారవిశేషము. హంస.౫. ౧౩. (ప్రయోగాంతరములేదు. ఇంకను విచార్యము.)

గరళము. సం. వి. అ. పుం. న. విషము; సర్పవిషము.న.౧.గడ్డిమోపు.౨.పరిమాణవిశేషము.(వాచ)

గరళారి. సం. వి. ఇ. పుం_విషమునకు శత్రువు_గరుడపచ్చ.

గరవడ(ళ)ము. వి. మల్లబంధవిశేషము.

వ...అబ్బలానుజుం డుబ్బి గొబ్బున మేను వర్ధిల్ల నర్ధాంగంబున నుండి జానువుల నెత్తుచును రవడిం గరవడంబున నున్న నాదుర్నయుం డును బాల మేలు మేలని లీలం గాలు సారనిచ్చి త్రోచిన...భాగ. ౧౦ పూ. ౧౩౪౫.

చ... చేబయమున్, గరవళమున్ నృసింహముస గైకొని జెట్లను గాంచి వెంబడిన్. ప్రబంధ. ౮౧.

గరవసు. అ. క్రి. (గర^{2} + పసు) ఘనీభవించు,గడ్డకట్టు.

(కైలాసవర్ణనము) సీ.కరఁగు మెన్నఁడు లేక గరవడ్డలేమంచు దెచ్చి యున్నతము గాఁ దీర్చికొన్న. భోజరా. ౭. ౨౧౫.

గరవ్రతము. సం. వి. అ. పుం_విషజంతు వగుసర్పమును తినునది_నెమిలి.

గరాగరిక=గరగరిక. విణ. సుందరము.

మ. కుసురై యొప్పులకుప్ప యైతనువులో గోరంత యొచ్చెంబు లే,నిది యై నొవ్వనిజవ్వనంబు గల దై నిద్దంపుటొయ్యారి యై, మదనోజ్జీవి యై గరాగరిక యై మాణిక్యపుఁ బొమ్మయా, మదిరాక్షిన్ సృజియించునే నొకలెమన్నా హాత్మ్యముం జూడుమా. అహ. ౨. ౯.

గరాధిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. లాక్షాక్రిమి,లక్కపురుగు. ౨. లాక్ష, లక్క.

గరాసు. విణ. కుజనుఁడు, దుష్టుఁడు; దుష్టురాలు.

గీ. కరటి యడిగొట్టు పలువ యేశరి గరాసు, చెనఁటి చెన్నఁటి కూళ కుచ్చితుఁడు మొండి, కట్టె నాఁగను గుజనాఖ్యగాఁ జెలంగు.ఆం. భా. ౩. ౭.

గీ. గ్రామమున కెల్ల మాలిమికాఁడ వగుట,బ్రతికి పోతివి పోర బాఁపనగరాస. శుక.౨.౪౭౪.

ఉ.బిడ్డయొ పాపయో చిదిమి పెట్టినకై వడి నున్న నిన్నుఁ దా,సడ్డ యొనర్ప కవ్వలఁ బిశాచము వంటిగరాసుఁ గూడె నీ,యెడ్డెఁడు ... శుక. ౧. ౪౩౮.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క. సామీ పలుమఱు దేవర, కే మని వినిపింతు నింక నీఁగకు నిలియుం,బాముసకు బలియుఁ బెట్టక, యాముసలిగ రాను పిసిడి యై వర్తించున్. విప్ర. ౩. ౧౬. అహ. ౧. ౧౦౦.

గరిఁటె=గంటె. వి. (త. కరండి)-కఱ్ఱ ఇనుము మున్నగువానితోఁ జేసిన-తెడ్డు, కంబి.

గీ...గంటె గరిఁటె నా మనును గంబి. ఆం.భా. ౨. ౨౪౩.

ద్వి. నేయి గరింటెఁడున్ బోయక యున్న. పండితా. వాద. ౨౦౩ పా.

జ: గరిఁటెకామ.

గరిఁటెకామ. వి. (గరిఁటె + కామ) ఓషధివిశేషము.

గీ. కటుకరోహిణిఁ జనుఁబాలఁ గలయ నూఱి,కడుపునకుఁ బోసి యొడ లెల్లఁ గలయఁ జనురఁ, దీఱుఁ బాలీజ్వరంబు లీతీరు వసయు, గరిఁటెకామరసంబునఁ గలపి చముర. చికి. ౨. (చి. ని.)

గరిగ=గరగ. (బ్రా, చి. ని.) వి.చిన్నకుండ; కుండ.

క. ఊరుయుగం బను పేరన్, బాఱెడుబంగారు నీటివాఁకను రతియున్, మారుఁడును జిన్నిగరిగలు, సొరుగ ముంచి రనఁ జెలికి జానువులమరున్. అహ. ౨. ౫౦.

సీ...తగు గళంతిక గలంతె గరిగ యన. ఆం. భా. ౨. ౨౪౭.

ద్వి. పెరుఁగుబానలు పాలపేప్పులు తేనె,గరిగలు దెచ్చి దగ్గఱఁ బెట్టఁ గొంద,ఱను నియమింప ...ప్రభులిం. ౪. ౧౫౦ పా. ౧౫ పం. ('గరిగె' ముద్రి.)

సీ. పొంగులు రాఁ గాఁగి పొరలునూనియ ముంచి గరిగల వంచి యుక్కఱఁగఁ జల్లు. రంగా. ౩. ౯౬. ('గరిగె' ముద్రి.)

గరిగొను. అ. క్రి. అతిశయించు.

ద్వి ... ఇంద్రజిత్తు ... మాల్యములు, ధరియించి వహ్నికిఁ దగఁ బరిస్తరణ,మురుతోమరంబులు నుగ్రవస్త్రములు,గటి లేనిశరములు గావించి సలుపు, గరిగొన్న పెను మేఁకకంఠరక్తమున, నొగిఁ దాడిసమిధల హోమంబు సేయ. రం. రా. యు. ౩౫౯ పా. ౫ పం.

గరిడి(డీ). వి. (సం. ఖురళీ. క. గరడి, గరుడి) ౧. సాము.

గీ.అంత కంతకు వర్ధిల్లుహరికొమాళ్ల,బలఁగమున కిది చాల దన్తలఁపులోడఁ, దిరుగఁ గట్టించె మనుపైఁడిగరిడిసాల, యట్ల యున్నదియే వికచాబ్జవదన. కళా. ౩. ౧౩౦.

సీ. గరిడిసాదనల వేడ్కలఁ గొంత తడవు...కళా. ౭. ౩౪.

౨. సామునేర్చుకొనుచోటు, సాముకూటము; అభ్యాసస్థానము.

సీ.నికటఖుసూరికల్ నెగడును గరిడి నా...ఆం. భా. ౩. ౪౬.

చ. తళుకుఁబసిఁడిమోవరులు దంతపుఁజావడులు ...కెంపుటోడుబిళ్లలగరిడీలు శీతలశిలాతలముల్ ... వసు. ౪. ౭౨.

గీ. పద్మసంభవవైకుంఠభర్గసభలు, సాముగరిడీలు మాకు గోత్రామరేంద్ర. మనుచ. ౨. ౪౩.

గీ. దక్షవాటిక సకలవిద్యలకు గరిడి, దక్షవాటిక విభవంబు తానకంబు, దక్షవాటిక శివునియంతఃపురంబు. భీమ. ౬. ౧౦౫.

గీ. సర్వవేదపురాణశాస్త్రములగరిడి,సర్వపాపౌఘజలదఝంఝామరుత్తు, సర్వమోక్షములకును నాస్పదము కాశి. కాశీ.౭. ౨౮౯.

౩. సమీపము, సన్నిధి.

సీ. నికటఖభూరికల్ నెగడును గరిడి నా...ఆం. భా. ౩. ౪౬.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. ఆసవనక్షోణియందును సరసులగరిడి నిష్టపురా
ణపరిచితిఁ బ్రియ, మందెడుసమయంబున...
రాఘవ. ౨. ౧౯. (రామాయణార్థమున.)

గరిడికెక్కు=ఆరితేఱు.

ద్వి. హరునిభక్తులమూర్ధ్ని శిరమునఁ దాల్చి, గరిడి
కెక్కినయంక కాఁడును బోలె. పండితా. వాద.
౧౭౬ పా.

జ: గరిడిముచ్చు.

గరిడిముచ్చు. విశే. (గరిడి + ముచ్చు) ఆరితేఱిన
దొంగ.

గీ. సత్యభామయు భోజాత్మజయును హరియుఁ, గు
రువులుగ గానకళ లెల్ల గరిడిముచ్చుఁ, దనము
తో నేర్చితివి గద యనుమఁ బలికె. కళా. ౨.
౮౫.

గరిడియ. వి. (సం. కరండకః) వెదురుబుట్ట.

క. ఫలభారము దుర్భర మని, వెలఁది యచట నొ
క్కవృక్షవిటపంబున ని,మ్ముల గరిడియ దగిలి
చి... భార. ఆర. ౭. ౨౬౬.

గరిత=గర్త. వి. ౧. భార్య.

సీ. మూఁడుత్రోవలఁ బాటి మున్నిటిగరితగాఁ బ
రఁగు నే దేవునిపాదతటిని. ఉ.హరి.౨.౧౮౮.

గీ...గరిత యనఁగ నిల్లా లనంగ, గృహిణి చెలఁ
గును...ఆం. భా. ౨. ౧౦౫.

౨. పతివ్రత.

గీ. ఇంకఁ జెనిమిటి వీఁ డని యెఱుఁగ లేక, గరిత
గావున నిజనాథుఁ గానఁ గోరి, సుభగమతు
లార నానాథుఁ జూపుఁ డనుచు, నశ్వి దేవ
తల కపు డయ్యబల మ్రొక్కె. భాగ.౯.౬౦.

సీ...ఆతని దేవేరి సీతమ గడింది, గరితయ యేని జ
గంబుల కిది మేలు పని యేని యిమ్ముల్కి పఱ
చి చెనఁటి. గీ. పాలను మేపరిగమికానిఁ బొ
లియఁ జేయుఁ, గాత ... అచ్చ. రా. యు.
౩౫౬.

౩. ఆఁడుది.

ద్వి. కదలి నే రోఁకలి గైకొన్న నవలఁ, గదలును
రీవాడగరిత లందఱును. ద్వి. హరిశ్చ. ఉ.
౧౯౬ పం.

గీ. గరిత యతివ నాస్త్రీసమాఖ్యలు మహేశ. ఆం.
సం. మాన. ౯.

గరితము. సం. విశే. (అ. ఆ. అ) విషముగలది.

గరిబడు. అ. క్రి. కలియఁబడు, డీకొను.

సీ. ఖచిఖచిక్కించని గరిబడి మొనఁ జిమ్ముకొమ్ము
లేనుంగుల కొదఁగి చనక. మల్లపు. ౧. ౫౯.

గీ...నిజచ్ఛాయల ప్రతి,కరు లని గరిబడుటగ
ల్గుగంధకరులు. ప్రబంధ. ౫౩.

వ... హొంతకారులపైఁ బడి ముడిఁగి రెండు
మోఁచేతులపోటుల గరిబడుకీతులును...ప్ర
బంధ. ౭౯. (ఇది యింకను విచార్యము)

గరిమ(ము). సం. వి. న్. పుం. ౧. విధము. (ఈ
యర్థము తెనుఁగుననే కలదు.)

సీ. భరతునిలాగునఁ బరశురామునిభాతి రంతిదే
వునిభంగి రాముగరిమ. విక్ర. ౨. ౬౯.

౨. భారము, బరువు. ౩. గొప్పతనము, పెద్దఱిక
ము, గౌరవము.

ఉ. దైన్యము దక్కి దూత యుచితంబుగఁ బాం
డునృపాలుపాలు రా,జన్యవసుంధ ధర్మజుఁ
డు సమ్మతి వేఁడెడు నన్న లోకసా,మాన్యవి
ధిం దగంగ గరిమంబున నిచ్చినఁ బుచ్చికొంక
మ,న్యోన్యవిరుద్ధభాషణము లాడినఁ దక్షుల
మాతఁ డందెడున్. భార. ఉద్యో. ౧. ౩౨.

౪. ఉత్కర్షము, శ్రేష్ఠత. ౫. అణిమాద్యష్టైశ్వ
ర్యములలో నొకటి.

గరిమిడి^{1}. వి. పందికొక్కు.

సీ. చొరఁబడ్డముంగిస యూరిఁబడ్డగరిమిడి మునుప్ర
గా గొల్లున ముగిసిపోవ, జో డించినసివంగి కే
డించుకొనునిత్తి వెనుకగాఁ గుట్టాప్పు విడిచి
త్రెళ్ల...గీ...ఒకమహానినద మెగసె. కను.
౮. ౯౧.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గరిమిడికొక్కు=పందికొక్కు, గరిమిడి.

సీ...కొక్కన గరిమిడికొక్కనంగను బందికొక్కనంగ, మూషికాభిధ లగు ... ఆం. భా. ౨. ౭౬.

గరిమిడి². వి. గఱిక, దూర్వ; తృణవిశేషము.

సీ...గరిమిడి గఱిక నాఁగఁ జను దూర్వ. ఆం. భా. ౨. ౭౪.

గీ. కనుము కుందుఱు గరిమిడి గఱిక... మొదలు గాఁ బూరి రవలింపఁ బొదలు వెదలు. ప్రబంధ. ౨౦౧.

గీ...గఱిక...కుందుఱు గరిమిడి. హంస. ౫.౪౫.

గరివడె(డియ)ము. వి. (సం. ఖరవటకః) ఒకవిధ మగువడియము.

సీ. పాల్చుమాషాపూపము వడ యనంగను వడియమనంగను వటక మెసఁగు, గరివడె మనఁగను ఖరవటకం బొప్పు...ఆం. భా. ౨. ౨౫౫.

గరివించే. అ. క్రి. (సం. గర్వ) గర్వపడు, గర్వించు.

గీ. నేర్చె గరివింప మెప్పింప నేర్చె... కవిక. ౩. ౨౨౬. (శ. ర. పా. 'గరువించు' అని ముద్రితపాఠము. అపక్షమున - గరువము+ఇంచు. అనవలెను.)

గరిష్ఠము. సం. విశే. (అ. ఆ. అ) మిక్కిలి గురువు, మిక్కిలి బరువైనది. ౨. మిక్కిలి గొప్పది, శ్రేష్ఠమైనది.

గరిసియ=గరిసె. (చి. ని.)

గరిసె=గరిసియ. వి. (క. గరసె. త. కరిసై.) ౧. గాదె; పాణక.

సీ...కుసూలాభిధ గాదె యనంగను గరిసె యనఁగ. ఆం. భా. ౨. ౨౪౦.

సీ. భాండసంభారంబు పగిలించి గోడలు గోరాడి గరిసెలు కూలఁ దాఁకి. హరి. పూ. ౬. ౧౩౯.

గీ. భూమి నశ్రుతస్మృతదృష్టపూర్వ మైన, బహుళసంపత్పరంపర పాదుకొనిన, గరిసె యనఁ గోట మించఁగ గణన కెక్కె,నందుపై నుంచునిలువార మన దివంబు. చంద్రా. ౧. ౫.

సీ. కాయధాన్యంబులకణఁజము ల్బియ్యంపుగరిసెలు దినుసులు గలకొటార్లు. హంస. ౨.౨౬.

౨. మానవిశేషము, ఆఱువందలకుంచములపరిమాణము.

చ. గరిసెలవ్రాఁతె కాని యొకగంటెఁ డెఱుంగను మన్నె దేశముల్, దిరిగి యభీష్టవస్తువులు తెచ్చి భుజింతును సార్వకాలముఙ్, సుకుచి రసత్కవిత్వనిధినూరకవీంద్రున కేల గల్గెఁ గం,చరమును రేగ మేఁక మెడచన్నులపోలిక రెండుగ్రామముల్. (అడిదమునూరనచాటువు)

జ: గరిసెబావి.

గరిసెన. వి. భక్ష్యవిశేషము.

సీ... లడ్డువాల్ గుట్టలు గరిసెనప్రోఁగులు నతిసెమెట్టు, లప్పడాలకొటారులు...శ్రీరం. మా. ౬. ౧౧౦. (ప్రయోగాంతరము కనఁబడదు.)

గరిసెబావి. వి. (గరిసె+బావి.) ఒఱలు మున్నగువానికి బదులుగా చువ్వలతో గాదెవలె అల్లి నేలలోపలికి దింపి యేర్పఱచునొకవిధ మైననూయి. (శ. ర, బ్రౌ.)

గరీబు. విశే. (క. గరీబ. త. గరీబు. హిం. గరీబ్.) బీదవాఁడు, దీనుఁడు. (శ. ర.)

వి. మహమ్మదీయులలో నొకతెగ.

సీ. అఖిలసీమాపూల మైనదుర్గమ్ము లుంబళికలు గలకమ్మవెలమదొరలు, చేతి కై దేసివేల్ శివరాయలపరాలనెలకట్టడలపటాణీ ల్గరీబు,లు ... రా. వి. ౫. ౧౩. రంగా. ౨. ౩౯.

గరీయము. సం. విశే. (ప్. యసీ. ప్.) గురుతరము, మఱొకదానికంటె గురు వైనది.

గరు=గరుసు. వి. రోమాంచము, గగురుపాటు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ద్వి. ధరణి యంతయు రక్తధారలచేత, గరు పుట్టి నెత్తురు కాల్వ లై పాఱె. ద్వి. సారంగ. ౩. ౧౦౯ పా. ౬ పం.

(ఆదివరాహము.) సీ. కాఁడి పాఱిన మేనిగరులు ... శివరా. ౧. ౬౧.

జ: గరుదాల్చు, గరుదాల్పు, గరుపాటు, గరుపాటుమొన, గరుపాఱు.

గరుటా(ల)మంతుఁడు. వి. (సం. గరుత్మాన్.) గరుత్మంతుఁడు.

క. గరుటాలమంతుఁ డనఁగను, గరుడి యనఁగ బొల్లి నెమ్మొగముపిట్ట యనఁగ, గరుటామంతుం డనఁగను, గరుడుని పేళ్లొప్పు...ఆం. భా. ౧. ౫౩.

సీ. కంబమయ్యెరో మేలు గలిగింపు నీ కొక్కగరుటాలమంతుని గాను కిత్తు. యయా. ౨. ౩.

గరుడకంబము. మి. వి. (క. గరుడకంబ.) ౧. గరుడస్తంభము. ౨. నేరము చేసిన వారినిబంధించుటకై కొత్వాలుచావడియెదుట పాఁతఁబడినస్తంభము.

సీ. గరుడులను గరుడకంబాలఁ గట్టి గంధర్వుల గంధర్వతతుల నడిచి. ఉ. రా. ౨. ౨౯౭.

గరుడటెక్కెము. మి. వి. గరుడధ్వజము.

వ...ముత్యాలగొడుగులు గరుడటెక్కెంబులు కనకవేత్రంబులు బంగారుసురఁటులు...అమృతపూర్ణహైమకలశంబులు మొదలయినవి ధరియించి వివిధకైంకర్యపరాయణత్వంబున నగ్రభాగంబున నడచువారును...ఉ. రా. ౭. ౨౯౪. (ఇట ప్రకరణమునుబట్టి 'గరుడపచ్చలటెక్కెము' అని అర్థ మగుచున్నది.)

గరుడధ్వజుఁడు. సం. వి. అ. పుం. విష్ణువు.

గరుడపచ్చ. మి. వి. ౧. గారుత్మతము, ఆకుపచ్చవన్నె గలమాణిక్యము.

క. పని మెఱవడి నలరుగరుడపచ్చలచవికెన్. యయా. ౪. ౭౬.

(ఈ గ్రంథమునందు అచ్చతెలుఁగుపదముగా గ్రహింపఁబడినది.)

౨. గరుడపచ్చవన్నె గలవస్త్రవిశేషము.

గీ...గరుడపచ్చలు నేత్రముల్ తురగవల్లు...మొదలుగా వల్వలు ధరించి ముదితలపుడు. ప్రబంధ. ౨౮౨.

గరుడము. సం. వి. అ. పుం. ౧. గరుడాకారముగఁ గట్టినయిల్లు. ౨. గరుడాకారముగఁ బన్నినవ్యూహము.

గరుడసరులు. మి. వి. బ. ధాన్యవిశేషము. హంస. ౪. ౧౨౭.

గరుడస్తంభము. సం. వి. అ. పుం. విష్ణ్వాలయమునకు ఎదుట నుండెడిధ్వజస్తంభము.

గరుడాంకితము. సం. వి. అ. న. గరుడపచ్చ.

గరుడాగ్రజుఁడు. సం. వి. అ. పుం-గరుత్మంతుని యన్న-అనూరుఁడు.

గరుడాశ్మము. సం. వి. న్. పుం. గరుడపచ్చ.

గరుడి. వి. (సం. గరుడః) గరుత్మంతుఁడు.

క...గరుడి యనఁగ బొల్లినెమ్మొగముపిట్ట యనఁగ, గరుటామంతుం డనఁగను, గరుడుని పేళ్లొప్పు...ఆం. భా. ౧. ౫౩. కు. సం. ౭. ౨౯. నిర్వ. ౩. ౨౮.

జ: గరుడిరవుతు.

గరుడిరవుతు. వి. (√గరుడి) గరుడవాహనుఁడు, విష్ణువు. (శ. ర.)

గరుడుఁడు. సం. వి. అ. పుం. గరుత్మంతుఁడు, గరుడి. (ఇతఁడు కశ్యపప్రజాపతికి వినతయందుఁ బుట్టినవాఁడు.)

గరుడోత్తీర్ణము. సం. వి. అ. న. గరుడపచ్చ. (కల్ప.)

గరుత్తు. సం. వి. త్. పుం. పక్షము, ఱెక్క.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గరుత్మంతుఁడు. సం. వి. త్. పుం. ౧. గరుడుఁడు, గరుడి. ౨. అగ్ని.

గరుదాల్చు. అ. క్రి. (గరు+తాల్చు.) గగుర్పొడుచు.

ఉ. అప్పుడు రంభ చాల భయ మందుచు నమ్ముని
యుగ్రరూపముం, దప్పక చూడ, మేను గ
రుదాల్చుచు నున్నది...కళా. ౩. ౧౩.

గీ. జద్దుపడి యుండె నొకకొంత ప్రొద్దు వేడ్క,న
వయవంబులు గరుదాల్ప నచ్యుతుండు.శివరా.
౧. ౬౪. వైజ. ౨. ౧౩౮. కాశీ. ౨. ౧౪౯,
౩. ౧౨౧.

(ఇది వ్యస్తము గాను నన్వయింప వచ్చును. కాని ప్రయోగబాహుళ్యమును బట్టియు 'గరుదాల్పు' అనురూపమును బట్టియు ప్రత్యేకపదముగా గ్రహింపఁబడినది.)

గరుదాల్పు. వి. (√ గరుదాల్చు.) రోమాంచము, గగురుపాటు.

సీ. పులక లనంగను బులకర మనఁగను గగ్గురనం
గను గగురనంగ, గరుదాల్పనంగను బరఁగు
రోమాంచంబు...ఆం. భా. ౧. ౧౪౧.

గరుద్యోధి. సం. వి. న్. పుం.-ఱెక్కలతో యుద్ధము చేయునది-భారతీపక్షి. (వాచ.)

గరుపాటు. వి. (√ గరు) రోమాంచము.

చ. అన విని గుండె జల్లనఁగ నచ్చెరుపాటును ఱి
చ్చపాటు నెక్కొన గరుపాటునుం గదురఁ
గొండొక సేపటు లూరకుండి... శశాం. ౩.
౬౪.

సీ. మగనిచిన్నెలకు మార్మోగ మిడ్డచెలిమేనిగరుపా
టు లోకూర్మి కలిమిఁ దెలిపె. అచ్చ. భా. ౩.
౪౮.

గరుపాటుమొన. వి. (గరుపాటు + మొన)పంది ముట్టె. (శ. ర.)

సీ. అతిశీధుమదవికారత మేను లెఱుఁగనికరటుల
సఖ్య మగ్రాహ్య మనియు...గరుపాటుమొనఁ
ద్రవ్వి కడుపుఁ బోసికొనెడిపందితోఁ బొం
దు నిర్బంధ మనియు...గీ. ధరణి కరిఫణికిటి
ధరేశ్వరుల రోసి, విష్ణుసన్నిభు నమర్త్యవిభు
నిఁ జేరె. వేం. పంచ. ౧. ౭౩.

గరుపాఱు. అ. క్రి. (గరు+పాఱు) గగుర్పొడుచు.

క. కని యుత్తరుండు గరుపా,ఱిన మేనును దలఁకు
మనము ఱిచ్చపడిన చూ,పును నై తొట్రుపడు
చు ని,ట్లనియె...భార. విరా. ౪. ౫౧.

క. నరపతి యానందాస్రులు, గరసరసిరుహముల
నొత్తి కనుదనియఁగ న,య్యిరువురఁ జూచు
చు మేనులు, గరుపాఱఁగ గ్రుచ్చి యొక్క
కాఁగిటఁ జేర్చెన్. భార. ద్రో. ౫. ౧౬.

సీ...పులక లొత్తెను గగుర్పొడిచె గగురు. గీ.పా
ఱె గరుపాఱె మైమోజుపర్వె ననఁగఁ, దగు
ను రోమాంచనామముల్...సాం. ని. మాన.
౨౪.

గరుము. విణ. సులకజాలచేత గట్టియైనది.

ఉదా: గరుపనేల. (శ. ర-గరపనేల=ఎఱ్ఱనియిసుకనేల, గొడ్డునేల. (బ్రౌ,వా.)

గరువము¹. వి. (సం. గౌరవమ్.) ౧. గొప్పతనము, గౌరవము.

క. దూతీముఖమున గరువము, ప్రీతియుఁ బొద
లంగఁ గదియుఁ బ్రియము లరయఁ గా,ర్యా
తురతఁ దార పైకొను, పేతెరువునఁ గాదు
చూడు మిది నీబుద్ధిన్. హరి. ఉ. ౭. ౧౪౬.

(రావణుఁడు సీతతో ననినమాటలు) చ...నిను
మది నాదరించుటిది నీదగుభాగ్యము గాదె
యింతయున్, వనిత యెఱుంగవైతి గరువం
పువిచారము లేదు నీయెడన్. భార. అర.
౬. ౪౦౫.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౨. విస్తృతి, విరివి.

మ. గరువం బారఁగ నీకు నిన్నియును వక్కాణిం
చఁగా నేటికిన్, సురతిర్యఙ్మనుజాదిలోకము
లలోఁ జూపట్టు నానాచరాచరభూతంబు
లయందు నంద మగుస్త్రీసంజ్ఞల్ రమారూప
ముల్, పురుషాకారము లన్నియున్ హరిమ
యంబుల్ గా విచారింపుమీ. వి. పు. ౧. ౧౨౯.
(గరువం బారఁగ=విస్తరించి.)

విణ. విస్తృతము, సవిస్తరము.

చ. వనటఁ దొలంగఁ బెట్టి గరువంబుగఁ జెప్పుము
దీనిమూలమున్... భార. ఉద్యో. ౪. ౨౯౮.

౨. అధిక మైనది, అతిశయ మైనది; పెద్దది.

ఉ... ఈ, కాఁతకు వంశశీలగుణగౌరవయౌవన
రూపసత్కళా, వంతుఁడు కాంతుఁ డైన గ
రువంపుఁదపంబు ఫలంబు నొందుఁ బో ... వి
క్ర. ౬. ౫౧.

సీ. బహుళయాతాయాతపరిపాటిఁ బాటిల్లుగరు
వంపునిట్టూర్పు గాడ్పుతోడ. కాశీ. ౪. ౬౯.

ఉ. చూతమె డాసి పక్వతరశుక్తిపుటాంతరదృ
శ్యమౌక్తిక, వ్రాతము లై వెలుంగుగరువంపుఁ
గొటారుల నొప్పు తామ్రప, ర్ణీతటము ... మ
నుచ. ౩. ౮౯.

గరువము^{2}. వి. (సం. గర్వః.) గర్వము.

క. గరువము మురిపం బనఁగను, బరఁగున్ గర్వం
బు పేళ్లు... ఆం. శే. ౩౦.

ఆ. కల్లజింకఁ జిదిమె గండగొడ్డలితాల్పు, గరువ
మడఁచె నతనికడిమి యనదె. అచ్చ. రా. యు.
౧౧౬.

ఉ. ఎంతకు లేఁడు నారదమునీంద్రుఁడు శౌరి వి
నంగ రుక్మిణీ, కాంత వినంగ నేను వినఁగాఁ
బలికెం బతిఁ గూర్చుదాన నా, యంతటివా
రు లే రని యహంకృతి నెప్పుడు విఱ్ఱవీఁగు
చు, స్వంతున వచ్చుసత్యగరువం బిఁకఁ జెల్ల
దటంచు మానినీ. పారి. ౧. ౮౦.

గరువు^{1}. వి. ఖరభూమి, గట్టినేల.

ఆ. గరువు గరుసు నాఁగ ఖరభూమి విలసిల్లు.
ఆం. భా. ౨. ౪.

వ... అచ్చటన్ గ్రొచ్చి గరువునేలల గుంట లొ
నరించి... మనుచ. ౪. ౬౦.

జ: గర్వాడు.

గరువు^{2}. వి. చెంప.

చ. గరువున కొత్తఁ జెంగలువ కచ్చు ఘటించిన
మాళిఁ జొట్టెఁ జెం, దిరికచెఱంగునన్ బసిఁ
డితీఁగలు నించినజిల్గుఁ బాగ ... మనుచ. ౫
౫౮.

గరుసు^{1}**(రుస్సు)**. వి. (సం. కర్కశః. క. గరుసు)

౧. గరువునేల, కఠిన మైనభూమి.

ఆ. గరువు గరుసు నాఁగ ఖరభూమి విలసిల్లు. ఆం.
భా. ౨. ౪.

౨. గులకఱాయి.

(పురవర్ణనము) క. జల మిక్షుఫలరసంబులు, గలు
పంబురుహోత్పలములు గరుసులు ముత్యం, బు
లు మీలు మణులు సంకులు, నలి సస్యము చెఱ
కు రాజనపుఁ బొల మెల్లన్. కు. సం. ౭. ౯౨౫.

౩. తోలు, చర్మము.

సీ. దొనదొన మనునీఁగతుట్టెలరూ పేటుపడక
క్రొంపలను వ్రేలెడుగరుసులు. ఆము. ౫. ౧౭.

గరుసు^{2}**(రుస్సు)**. వి. ౧. మేర, మర్యాద, అవధి.

సీ. గరుసులు గడవంగఁ గదలి యల్లల్లన యొత్తుచు
నెడముల నుత్తరించి... ఆ... ఉగ్రభంగిగాఁ
బయోనిధు లొక్కటఁ, జెల్లు రేఁగి జగము వె
ల్లివొడిచె. భార. అర. ౪. ౨౨౮.

గీ. ధరణిధరములు గూలఁగ ధరణి వణఁక, జలధు
లుప్పొంగి కడవ గర్సులను సకల, భువనసంక్షో
భముగఁ జలంబును బలంబు, డిగక నలువుమైఁ
బోరె నాడియు బకంబు. మార్క. ౨. ౧౨.

చ. పరిభవచింత చిత్తమున బల్వుకొనం దలపోఁ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తలన్ పగల్, గరుసులు దాఁటనించుకయుఁ గఁటికిఁ గూరుకు రాక...భా.రా.యు.౭౩౦.

చ. సురపతి మార్గశీర్షమున శుద్ధచతుర్దశినాఁడు రోహిణిం, బొరసినసిద్ధయోగమున భూతల మిచ్చెఁ బయోధిగాతముల్, గరుసుగఁ దుల్యభాగయును గండ్రెడు లోనుగ దక్షవాటికా,వరునకు భీమనాధునకు వారవధూత్రిశతద్వయంబులతోన్. భీమ. ౫. ౮౩.

గరుసెక్కు=మేరమీఱు, పొంగు.

క. కని మనమునఁ గోరిక ని,క్క నితాంతానందవార్ధి గరుసెక్కఁగఁ జ,క్కనిసతి నాశిఖరికి మ్రొ,క్క నియోగించుమను మ్రొక్కి కౌతూహలి యై. వరాహ. ౧౦. ౪౭.

గర్గము. సం. వి. అ. పుం. ౧. వృషభము. ౨. వానపాము. ౩. (సంగీ) తాళవిశేషము.

గర్గరము. సం. వి. అ. పుం. ఒకజాతిచేఁప.

గర్గరి. సం. వి. ఈ. స్త్రీ. ౧. తరికడవ, పెరుఁగు చిలికెడుకుండ. ౨. కలశి, కుండ. ౩.పాలమున వేసికొనెడిపాక. (వై. ని.)

గర్గుఁడు. సం. వి. అ. పుం. ౧. ఒకానొకఋషి, బ్రహ్మమానసపుత్రులలో నొకఁడు. ౨. బృహస్పతివంశస్థుఁడును వితథునిపుత్రుఁడు నగు ఒకానొక ముని. (కల్ప)

గర్జ. సం. వి. ఆ. స్త్రీ. మేఘధ్వని;ధ్వని. (వై. ని.)

గర్జకుఁడు. సం. విణ. (అ.ర్జికా.అ)గర్జించువాఁడు.

గర్జత్. సం. శత్రు. గర్జించుచున్న.

గర్జన. సం=గర్జ. (వై. ని)

గర్జనము. సం. వి. ఆ. న. ౧. మేఘధ్వని; ధ్వని. ౨. కోపము. (మే. ని.)

గర్జము. సం. వి. అ. పుం. ౧. ఏనుఁగు. ౨. మేఘధ్వని; ధ్వని. (వై. ని.)

గర్జరము. సం. వి. అ.పుం.మూలకము, ముల్లంగి కీ.

గర్జి. సం. వి. ఇ. పుం. మేఘధ్వని; ధ్వని.

గర్జించు. సం. అ. క్రి. మేఘము ధ్వనిచేయు;ధ్వని చేయు, అఱచు.

(గేదరూపము దాల్చినరాక్షసి.) గీ. గోండ్రుగోండ్రని గర్జించుఁ గొంతతడవు, కోరచూపుల వీక్షించుఁ గొంతతడవు. వరాహ. ౧౧. ౮౬.

సీ. మునుపు జంగాలఁ జేసినభుజంగులఁ గన్న గర్జించి శునకమై కఱవ వచ్చు. వైజ. ౨. ౮౪.

గర్జితము. సం. వి. అ. న. మేఘధ్వని, ఉఱుము; ధ్వని. పుం. మదపుటేనుఁగు.

గర్జిలు(ల్లు). సం. అ. క్రి. ౧. ఉఱుము.

(కుశుఁడు) క...కదలె విలయకాలమేఘ మెదరి గ,ర్జిల్లెనన దిక్కు లద్రువఁగ, మల్ల చఱచు కొనుచు...జై. భా. ౬. ౧౩౫.

౨. మ్రోఁగు.

క... హతశేషచ,మూరక్షకసింహనాదములు గర్జిల్లన్. జై. భా. ౬. ౧౨౬.

౩. అఱచు.

లయగ్రాహి. నిర్జరవరప్రముఖదుర్జయుఁ డనం బరఁగుదుర్జయుఁడు...కనలి గర్జిలుచు వీఁకన్. వరాహ. ౫. ౨౬.

గర్త=గరిత.

(భార్య.)

చ. విను మొకబ్రాహ్మణుండు కులవృత్తము పెంపు దొఱంగి బోయదా,సి నొకత గర్తఁ జేసికొని...భార. శాం. ౩. ౪౭౨. ('ఆలి' పాఠాంతరము)

గర్తము. సం. వి. అ. పుం. ౧. పల్లము, గొయ్యి. ౨. పిఱుఁదులమీఁదిగుంత. ౩. త్రిగర్తదేశము.

గర్తాటము. సం. వి. అ. పుం-కన్నమునఁ దిరుగునది-౧. ఎలుక. ౨. పందికొక్కు.

గర్తిక. సం. వి. ఆ. స్త్రీ-గోయి కలది-సాలెవాఁడు నేఁతనేయుచోటు, తంతుశాల.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గర్దభగదము. సం. వి. అ. పుం. జాలగర్దభము, ఒకానొకచర్మవ్యాధి.

గర్దభము. సం. వి. అ. పుం. ౧. గాడిద. ౨. గంధద్రవ్యవిశేషము. న. తెల్లగలువ.

గర్దభాండము. సం. వి. అ. పుం. ౧. ప్లక్షము, కలుజువ్వి కీ. ౨. పిప్పలి కీ.

గర్దభాహ్వయము. సం. వి. అ. పుం. కుముదము, తెల్లగలువ.

గర్దభి. సం. వి. ఈ. స్త్రీ. ౧. ఆఁడుగాడిద. ౨. పేఁడపురుగు.

గర్ధన. సం. వి. ఆ. స్త్రీ=గర్ధనము.

గర్ధనము. సం. వి. అ. న. తృష్ణ, పేరాస.

గర్ధనుఁడు. సం. విణ. (అ. ఆ. అ) గృధ్నువు, పేరాసగలవాఁడు.

గర్ధము. సం. వి. అ. పుం. తృష్ణ, పేరాస.

గర్ధి. సం. విణ. (న్. నీ. న్.) పేరాస గలది.

గర్ధించే. సం. అ. క్రి. పేరాసపడు.

సీ... లోభంబ యది ... ధర్మంబు గలఁచి నరు
నిఁ, బ్రయిమాలి యేమిటి కయినను గర్ధించు
వానిఁగా సమకట్టు...భార. శాం.౩. ౩౯౯.

గర్ధితుఁడు. సం=గర్ధనుఁడు.

గర్భండము. సం. వి. అ. పుం. వృద్ధనాభి, ఊఁదబొడ్డు.

గర్భకము. సం. వి. అ. పుం. వెండ్రుకలలోపల ముడుచుకొన్నపూలదండ. న. రెండురాత్రులు, నిశాద్వయము. (వై. ని-పుం. నిన్నటిరాత్రియు నేఁటి పగలును నేఁటిరాత్రియును గలిసినకాలము. విల్యమ్సు)

గర్భకోశము. సం. వి. అ. పుం. స్త్రీశరీరమున భ్రూణముండుచోటు, గర్భాశయము.

గర్భచ్యుతి. సం. వి. ఇ. స్త్రీ. గర్భస్రావము, కడుపుపోవుట.

గర్భదరిద్రుఁడు. సం. విణ. (అ. ఆ. అ) పుట్టుకనుండియు దరిద్రుఁడైనవాఁడు.

గర్భదాసుఁడు. సం. వి. అ. పుం. దాసీపుత్రుఁడు, పుట్టుకనుండి దాసుఁడయినవాఁడు.

గర్భపాకి. సం. వి. న్. పుం. షష్టికము, అఱువదిదినములలో పండువరి కీ.

గర్భపాతము. సం. వి. అ. పుం. నాలుగుమాసముల పిదప గర్భము చెడిపోవుట.

గర్భము. సం. వి. అ. పుం. ౧. కుక్షి. ౨. భ్రూణము, కడుపులోనిపిండము. ౩. చూలు. ౪. శిసువు. ౫. గర్భారంభకాలము, చూలు కలిగినకాలము. ౬. అపవరకము, లోపలిగది. ౭. లోపలిభాగము. ౮. అన్నము. ౯. అగ్ని. ౧౦. పనసముల్లు. ౧౧. నాటకసంధులలో నొకటి, గర్భసంధి. ౧౨. అపత్యము, సంతానము. ౧౩. శుక్రము. ౧౪. సమూహము. ౧౫. సారము. ౧౬. బీజము. (శే. ని.)

గర్భవతి. సం. వి. ఈ. స్త్రీ. చూలాలు.

గర్భవాసము. సం. వి. అ. పుం. ౧. గర్భమందుండుట. ౨. గర్భరూపస్థానము.

శ్లో. అసకృద్గర్భవాసేషు వాసం జన్మ చ దారుణం.
మను. ౧౨. ౭౮. (గర్భవాసేషు=గర్భస్థానే
షు. కుల్లూకభట్టవ్యాఖ్య.)

గర్భవేదన. సం. వి. ఆ. స్త్రీ. ప్రసవవేదన, నీళ్లాడునప్పటి బాధ.

గర్భశంకువు. సం. వి. ఉ. పుం. చచ్చినపిండమును వెలికిఁదీయునొకశస్త్రము.

గర్భస్రావము. సం. వి. అ. పుం. గర్భము స్రవించుట, నాలుగుమాసములలోపల గర్భము జాఱిపోవుట.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గర్భస్రావి. సం. వి. న్. పుం. హింతాళము, ఈఁదాడు, ఒకజాతితాటిచెట్టు. (రా. ని.)

గర్భాంకము. సం. వి. అ. పుం. (నాటక) అంకమధ్యమున వచ్చుఅంకము.

గర్భాగారము. సం. వి. అ. న. ౧. గర్భాశయము. ౨. ఓవరి, లోపలిగది. ౩. పురుటిల్లు. ౪. దేవాలయములందు దేవతావిగ్రహ మున్నచోటు.

గర్భాధానము. సం. వి. అ. న. ౧. గర్భము కలిగించుట. ౨. రజస్వలానంతరము గర్భోత్పత్తికై కావించుసంస్కారవిశేషము.

గర్భావేక్షణము. సం. వి. అ. న. మంత్రసానితనము.

గర్భాశయము. సం. వి. అ. పుం. ౧. స్త్రీశరీరమున భ్రూణ ముండుచోటు. ౨. గర్భమును చుట్టుకొని యుండెడుసంచి, మావి.

గర్భాష్టమము. సం. విణ. (అ. ఈ. అ) గర్భారంభకాలము మొదలు ఎనిమిఁదవది. (నెల, ఏఁడు, మొ.)

గర్భి. సం. విణ. (న్. ణీ. న్) గర్భము గలది.

గర్భిణి. సం. వి. ఈ. స్త్రీ. అంతర్వత్ని, చూలాలు.

గర్భితము. సం. విణ. (అ. ఆ. అ) ౧. సంజాతగర్భము, గర్భము గలది. ౨. గర్భమునందు (లోపల) గలది. (ఉదా: నిందాగర్భితము, భావగర్భితము, మొ.) వి. అ. న. వాక్యమధ్యమున వాక్యాంతరము చెప్పుట అనుదోషము, వాక్యగర్భితము. (వాచ)

గర్భీకరించు. సం. స. క్రి. గర్భము(=అపత్యము)గాఁ జేసికొను; కడుపులో నుంచుకొను; ఆదరించు.

సీ. శక్తి గర్భీకరించక యుండెనే నరుంధతి నొక్కగతి నీ డనంగ వచ్చు, జనులు నిందింపమందునిఁ గాంచ కుండెనే ఛాయఁ గొంత సమంబు సేయ వచ్చు. ఉ. రా. ౧. ౩౯.

ద్వి. శర ణన్న పశువుల సత్కృపఁ గాచు, బిరుదు దలంచి గర్భీకరించుకొని, శరణార్థి యనుటయే చాలు నా కనుచుఁ, బరిపాలనము సేయభారంబు మీది. ప్రభులిం. ౩. ౧౦౧ పా. ౫ పం.

గర్భేశ్వరుఁడు. సం. విణ. (అ. ఆ. అ) ఆగర్భశ్రీమంతుఁడు, పుట్టుకనుండియు సంపన్నుఁ డైనవాఁడు.

గర్భోపఘాతము. సం. వి. అ. పుం. ౧. గర్భము చెడుట. ౨. మేఘములజలోత్పాదనశక్తి నశించుట. (వాచ)

గర్భోపఘాతిని. సం. వి. ఈ. స్త్రీ. అకాలసంయోగాదులవలన గర్భస్రావము నొందుఆవు.

గర్ముత్తు. సం. వి. త్. స్త్రీ. ౧. గంటె, తృణసస్యవిశేషము. ౨. బంగారు. ౩. లత, తీఁగ. (మే. ని.)

గర్వము. సం. వి. అ. పుం. ౧. అహంకారము, ధనవిద్యాదులవలనఁ గలుగుమదము, కావరము. ౨. (అలం) ముప్పదిమూఁడు వ్యభిచారిభావములలో నొకటి.

"రూపధనవిద్యాదిప్రయుక్తాత్మోత్కర్షాధీనపరావహేలనం గర్వః" (రస.)

౩. గర్వోక్తి, గరువపుమాట.

మ... వారికిఁ దగం బాలీక గర్వంబు లాడిన నిక్కం బగునల్క నర్జునుఁడు గాండీవంబు మోపెట్ట... భార. ఉద్యో. ౧. ౨౬౬.

గర్వాటుఁడు. సం. వి. అ. పుం. ద్వారపాలకుఁడు. (త్రి. ని.)

గర్వాడు, గరువాడు. అ. క్రి. (గరువు^{1} + ఆడు) మేపు మేయు.

సీ... గర్వాడె నాఁగ మేపు మేసె ననుట దనర్చును... ఆం. భా. ౩. ౯౭.

గర్వి. సం. విణ. (న్. ణీ. న్.) గర్వము గలవాఁడు.

గర్వించు. సం. అ. క్రి. గర్వపడు. వరాహ. ౧౧. ౬౨.

గర్వితుఁడు. సం. విణ. (అ. ఆ. అ) గర్వించినవాఁడు, గర్వము గలవాఁడు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గర్హ. సం. వి. ఆ. స్త్రీ. నింద, దూఱు.

గర్హకుఁడు. సం. విణ. (అ. ర్హికా. అ.) గర్హించువాఁడు.

గర్హణ. సం. వి. ఆ. స్త్రీ=గర్హణము.

గర్హణము. సం. వి అ. న. నింద, దూఱు.

గర్హణీయము. సం=గర్హ్యము.

గర్హమాణము. సం. విణ. (అ. ఆ. అ) నిందించుచున్నది.

గర్హించు. సం. స. క్రి. నిందించు, దూఱు.

వ...వారలు కొనియాడుమంత్రంబులు గర్హించితి...భార. ఉద్యో. ౧. ౨౦౧. మార్క. ౫. ౮౬.

గర్హితము. సం. విణ. (అ.ఆ.అ.) నిందింపఁబడినది.

గర్హ్యమాణము. సం. విణ. (అ. ఆ.అ.) నిందింపఁబడుచున్నది.

గర్హ్యము. సం. విణ. (అ. ఆ. అ) నిందింపఁ దగినది, దూఱఁ దగినది.

గర్హ్యవాది. సం. విణ. (న్. నీ. న్.) కద్వదుఁడు, తుచ్ఛసంభాషణము చేయువాఁడు.

గఱగఱ. వి. గఱుకుగా నున్నవస్తువును స్పృశించుటయం దగుననుకరణము.

(వ్యవ) చేతితో రాచినపుడు బల్ల గఱగఱలాడుచున్నది. అడుగు వేసినయెడల ఆయరుఁగు గఱగఱమనును.

గఱగోఱ వి. తక్కువ.

చ. తఱిమి సుశర్మ తమ్ములును దానును నాజికి న
న్నుఁ బిల్వ నే, నెఱుఁగనియట్టు లుండు టిది
యేపురుషార్థము వారి నెల్ల నే, త్తెఱ నుఱుమా
డఁ బంపుము కడిందిగఁ జూడకు నీకు నేమి
యుం, గఱగోఱ గాదు పోమి గడుఁ గష్టము
నాకు సుదాత్తమానసా. భార. ద్రో. ౧. ౨౨౩.

గఱి¹. వి. (సం. గరుత్. క. గఱి.)-పక్షి బాణము మొదలగువాని-పక్షము, ఱెక్క; ఈఁక.

సీ. అహితపన్నగభేదు లనిబలె గృహవిటంకప్రఁ
గలాపుల నొయ్య గఱులు నిమిరి. ఆము. ౨. ౩౮.

మ...విచక్రుండు నత్తఱి నేసెం దెగ నిండ నా
రసమునన్ దైత్యారివక్షంబునం, గఱి దోఁ
పన్ హరియున్ భుగుల్భుగులుగాఁ గ్ర
క్కె న్వెసన్ నెత్తురుల్. ఉ.హరి.౮.౨౩౧.

గీ. జనవిభుఁడు నాట సవ్యాపసవ్యగతులఁ, దిరు
గుచో గర్లతూపులు బరులు రెంటఁ, గట్టికమ
పట్టె ఱెక్కలు గలమహామహీధరంబువిధం
బున నేకలంబు. వరాహ. ౮. ౮౩.

సీ. పర్జన్య శరణంబు ప్రాపించి గఱులతోఁ జదలఁ
గ్రుమ్మరుశిలోచ్చయచయంబొ. కృ. శకు.
౧. ౩౭.

సీ. సరి లేనిమంచిగుజ్జరి నేఁతపట్టయుఁ బఱ పైన
రాయంచగఱులపఱుపు. ఉ. రా. ౬. ౧౬౦.

జ: గఱిచిలుకు.

గఱి². విణ. గఱుకు. (చూ. గఱిగమ్మ.)

వి. గఱుకుఁదనము.

పిల్లినాలుకకు గఱి ఎక్కువగా నుండును. (వా.)

జ: గఱిగమ్మ, గఱిచిప్ప.

గఱిక. వి. దూర్వ, ఒకరకముగడ్డి.

వ... మెత్తనిగఱిక మేసి పోసరించి... బెదరుకోదమతట్టువగుంపు... ఆము. ౪. ౩౫. సాం. ని. స్థా. ౬౧.

జ: గఱికచెక్క, గఱికమోడిచెక్క, గఱికమూదుఱు.

గఱికచెక్క. వి. (గఱిక + చెక్క) పచ్చికతోడి మట్టిపెల్ల, పచ్చికపెల్ల. (శ. ర.)

గఱికమోడిచెక్క=గఱికచెక్క. (బ్రౌ, శ. ర.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గఱికసూదులు. వి. బ. (గఱిక + సూదులు) శాలిధాన్యవిశేషము. (శ. ర.)

గఱిగమ్మ. వి. (గఱి^{2} + కమ్మ) అంపమువలె గఱుకుటంచులు గలతాటికమ్మ. (బ్రౌ, వా)

గఱిచిప్ప. వి. (గఱి^{2} + చిప్ప) ముత్యపుఁజిప్ప. (శ. ర.)

గఱిచిలుకు. వి. (√గఱి^{1}) ఱెక్కలు కట్టినబాణము.

క... గఱిచిలుకులు విండ్లు లోనుగాఁ గొంచు వెసన్. యయా. ౧. ౪౨.

ఇట్లే: గఱికట్టియ. అచ్చ. రా. యు. ౩౬౪.

గఱుకు. వి. కొడవలిలోనగువానికక్కు. (శ. ర.)

విణ. రూక్షము, నునుపు గానిది.

ఉదా: వానిచెయ్యి గఱుకుగా నున్నది. బల్ల గఱుకుగా నున్నది.

గఱుగు. వి. ఒకానొకచెట్టు. (శ. ర, బ్రౌ)

గఱువ. విణ. (సం. గురుః. పా. గరు. క. గరువ) ౧. గౌరవము గలది, మర్యాద గలది.

వ. ... జూదరియాలికి గఱువతనం బెక్కుడియది ...భార. విరా. ౨. ౧౫౩.

క. నీగూబజంకెలకు ను,ద్వేగపడం గుసుమశరుఁడె విటసింహుఁడు వే,వేగ కమలాక్షిఁ దెచ్చెద,వో గఱువతనంబు వాసి పో నెంచెదవో. నిరం. ౩. ౩౧.

౨. గాంభీర్యముకలది, గంభీరము.

గీ. ధీరమై యిట్లు సమ్మదపూరమునకు, గఱువతనమునుబలితంపుఁగట్ట వెట్టి, వెలఁది యెఱుఁగనియదివోలె వికృతి లేక,యల్ల నెప్పటియట్టుల యఱుగుటయును. భార. విరా. ౩. ౫౫.

౩. పెద్ద, వృద్ధుఁడు; గొప్పవాఁడు.

(కర్ణుఁడు వికర్ణునితో నన్నమాటలు) ఆ. ఎల్లవారు నెఱుఁగ నొల్లనిధర్మువు,చేల నీకుఁ జెప్ప నేలవలసెఁ, జెఱుతవాని కింత గఱువతనం బిది, చన్నె వృద్ధజనము లున్నచోట. భార. సభా. ౨. ౨౨౭.

శ్లో. త్వం ను కేవలబాల్యేన ధార్తరాష్ట్ర విదీర్యసే,యద్బ్రవీషి సభామధ్యే బాలః స్థవిరభాషితమ్. సం. భార. సభా. ౯౦. ౨౯.

వ...మిక్కిలి నక్కఱపడి వేఁడక ప్రోడలగుగఱువ లిరువు రేకాంతమాడుచోటి కేటికిఁ బోయెదవు... ప్రభా. ౩. ౯౨.

చ...గఱువల్ చవిగానికథల్ వచింతురే. ప్రభా. ౩. ౫. ఉ. రా. ౫. ౫౩.

౪. ప్రౌఢము.

వ...రాగవల్లరి యాగఱువతనంబులాగు లెగరితలందును మున్ను కన్నవిన్నయవియె దీనికఱుదు లెంత యఱుదులు చూచితే యంచు నాయంచపై నాదరాహ్లాదమేదురనిరీక్షణంబుల నీక్షించి... ప్రభా. ౩. ౫౨.

గఱ్ఱు. వి. త్రేఁచుటయందలిధ్వని కనుకరణము.

గీ... మనసిజారాతి మ్రింగి గఱ్ఱనఁగఁ ద్రేఁచె. కాశీ. ౪. ౨౩౭.

సీ. గ్రహణవేళలయందు రాహు వాహరించి తృప్తిమై గఱ్ఱునఁ ద్రేఁచెనేని. నైష. ౨. ౧౨౩.

గీ. ఆత్మసంతానములతోడ నారగించి,శాకినీ డాకినీ భూతజాత మంతఁ,దనివి పుట్టిన గఱ్ఱుగఱ్ఱునను ద్రేఁచె. చంద్రా. ౬. ౧౦౦.

గఱ్ఱె. వి. మత్స్యములఁ బట్టెడుసాధనవిశేషము. (దీని ఆకారము తిత్తివంటిది. కాని యిది మిక్కిలి పెద్దది. శ. ర.)

గల. వి. ౧. అందెలు మొదలగునవి కదలునపుడు గలిగెడిధ్వని కనుకరణము. (దీనికి ఆమ్రేడితమందే ప్రయోగములు గలవు.)

గీ. గజ్జియలమ్రోఁత గలగలగల యటంచు. మల్లుపు. ౪. ౬౫.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చ. గలగల మ్రోయునందెలును గజ్జెలు మువ్వలు పైఁడియుంగరం,బులు...కళా. ౬. ౧౯౯.

ద్వి. కంకణంబులు గలగల మ్రోయుచుండ. అ. మ. క. ౧. ౩౭ పా. ౧౭ పం.

౨. వృక్షాదులు కదలుటయం దగుధ్వని కనుకరణము.

ఆ. గగనభాగ మెంత గల దంతట నగంబు,లాడఁ జొచ్చెఁ దెచ్చునపుడు గపులు, వరుస కెగుర నెగుర వైవఁగా గలగలఁ, గటకకాననములు గ్రక్కదలఁగ. రామా. ౮. ౧౨౮.

వ...గలగ లనఁ జెట్లు గదలింపుచు వెనుక ముందరఁ జూపి మెలఁగుచుఁ జెనఁగులాటం జెలంగుచుఁ ఓక్కటిల్లుమర్కటంబులును ...ప్రబంధ. ౧౭౬.

గలఁతియ(తె). వి. (సం. గళంతికా. క.గణతిగ) గిండి, చెంబు.

చ. అలికులవేణి యో ర్తొకనిహస్తముల న్ముఖమజ్జనాంబువుల్, గలఁతియ యెత్తి పోయ నవి గార్చుచు నుండె నతండు దోయిటన్ ...సైష. ౬. ౧౧౨.

సీ...తగు గళంతిక గలం తె గరిగ యన. ఆం.భా. ౨. ౨౪౮.

గలతరించు. అ. క్రి. (మేను) జల్లు మను.

(ఉదా: నాకు ఒళ్లంతయు గలతరించుచున్నది- శ. ర, చి. ని.)

గలబ. వి. (హిం. గలబా. బ్రౌ. మిశ్ర.) అల్లరి;జగడము; దుండగము.

వ...ఎల్లజనులం గూర్చుండ నిడి గలబ పుట్టకుండ నెడనెడం దలవరుల నిలిపి ... ద్వా. ౮. ౬౪.

సీ. గలబ గాకుండ వేల్పుల నొక్కనొకనిఁగా ధనరాజు వెలినుండి యనుపువాఁడు. కువల. ౨. ౬౧.

వ...ఈమహోత్సవంబులలో నిట్టిగలబలు సేయుదురే మీ యట్టి బలుబఁట్లకు సందిక్రంతజగడంబులు వల దని...ద్వా. ౮. ౩౦.

ద్వి. క్రతుకర్మములకు విఘ్నములు గావించి, క్షితిమీఁద గలబలు చేయఁ డెల్లెడల.ద్వి.భాగ. ౮. (శ. ర.)

జ: గలబరించు.

గలబరించు. అ. క్రి. (√గలబ) ౧. డోఁకపుట్టు.

గీ. గగనయానవేగంబున గలబరించి, కడుపు నిండంగఁ గ్రోలినకమలమధువుఁ, గ్రక్కెనో నాఁగ గగనమార్గంబునందు, భానుబింబంబు రక్తాతపంబుఁ గాసె. శివరా. ౩. ౯౨.

౨. కలఁగు.

(ఉదా: నాకు బుద్ధి గలబరించుచున్నది. శ. ర.)

గలి. సం. వి. ఇ. పుం. బలము గలిగియును బరువు మోయనిఎద్దు. స్త్రీ. లత. (వాచ)

గలిజే(జె)రు, గల్జే(ల్జె)రు. వి. పునర్నవ, మూలికావిశేషము.

సీ. గలిజె రనంగను గలిజే రనంగఁ బునర్నవసంజ్ఞగా నమరియుండు. ఆం. భా. ౨. ౬౯.

సీ...గలిజేరు గుంటగల్జేరును దంతి బందారు నేల,తంగెడు...హంస. ౪. ౧౦.

సీ...గలిజెరు బరివెంక గగ్గెర...చికి. ౨. (చి.ని)

గలిబిలి. వి. ౧. సందడి, రొద.

క...మానులు దమలో,గలిబిలి చాలించి కన్నుఁగఱవులు దీఱన్, గొలువను మ్రొక్కను బొగడన్, దలఁపులు పురికొలుపఁ జూచుతఱి... శ్రీరం. మా. ౬. ౨౮.

౨. కలఁత, క్షోభము.

క. ఎలమి గలలక్ష్మి యొకనికిఁ, గలిగిన నది పంచికుడువఁగాఁ గూడి య నే,కులు పెక్కుభంగులం గలి,బిలి సేయుదు రతనిమనను భేదించి తగన్. దశకు. ౧౧. ౭౯.

౩. నలఁగుడు.

సీ. రాజితబహువిధరథసమూహముఁ బొచ్చి గలి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బిలి యగునట్లు గలఁచి కలఁచి. భార. విరా. ౫. ౫౯. (గజిబిజి. శ. ర. పా.)

గలీబు. వి. (హిం. గలాఫ్: బ్రా. మిశ్ర.) ౧. తల గడ మొదలగువానికి తొడుగుగా సెన. (శ. ర, వా) ౨. ఖడ్గకోశము, కత్తియొఱ.

ఉ. ఆజనకేంద్రుకన్యరుచిరాంగవిలాసముఁ జూచినంతలోఁ, లేఁజిగురాకునిద్దపుగలీబున నుంచినతమ్మిరేకుఖం,డా జళిపించి మారుఁడుత టాలునఁ బేరెదఁ జూచి వైవఁగా, రాజన్య పాలశేఖరుఁడు రామనృపాలుఁడు సాక్కెనెమ్మదిన్. దశా. ౬. ౨౧౧.

౩. కత్తియొఱకు తొడుగుగవుసెన.

సీ. కోశసమాచ్ఛాదికొఱలు గలీబన...ఆం. భా. ౨. ౨౧౫.

గల్భము. సం. విణ. (అ. ఆ. అ) ౧. దిట్టమైనది. ౨. గర్వముగలది.

గల్ల[1]. వి. పొల్ల. (శ. ర.)

గల్ల[2]. వి. మాదిగవాఁడు తోలు నానవేసెడిచట్టి. (శ. ర.)

గల్లకము. సం. వి. అ. పుం. ౧. చషకము, మద్యపానపాత్రము. ౨. ఇంద్రనీలమణి.

గల్లచాతురి. సం. వి. ఈ. స్త్రీ. చెక్కిలిక్రింద నుంచుకొనుగుండ్రనిచిన్నదిండు.

గల్లము. సం. వి. అ. పుం. గండస్థలము, చెక్కిలి.

గల్లు. వి. భూషణాదులు మ్రోఁగుటయందగుధ్వని కనుకరణము.

సీ. గల్లున నందియల్ గదలంగ నదిదన్నెఁ గాంతయక్కజ మశోకంబ యగును. కళా. ౩. ౨౫.

సీ. కరకంకణంబులు గల్లనఁ జెలు లిరుకోపులఁ జేరి వీచోపు లిడఁగ. శశాం. ౪. ౧౪౨.

(ఆమ్రేడితరూపము 'గలుగల్లు, గల్లుగల్లు')

చ...కంకణావలి గలుగల్లనంగఁ బటువంగమ కించె లతాంగి సిగ్గునన్. కృ. శతకం ౩. ౩౪.

వ. అల్లనల్లన యోగపాదుకాయుగళంబు గల్లుగల్లన మ్రోఁగ...హర. ౫. ౫౧.

సా: వైద్యుని సంచిలో గల్లు మనఁగానే రోగి యింటిలో గొల్లుమన్నారు.

గల్వర్కము. సం. వి. అ. పుం. ౧. స్ఫటికము. ౨. ఇంద్రనీలమణి. (పద్మరాగ మని కొందఱు.) ౩. చషకము, మద్యపానపాత్రము.

గళంతి. సం. వి. ఈ. స్త్రీ=గళంతిక.

గళంతిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. జారీ; గిండి, చెంబు. ౨. ధారాపాత్ర,లింగముపై అభిషేకార్థము వ్రేలాడఁగట్టెడుపాత్రము.

శ్లో. దేవాలయేషు యే దద్యుర్బహుధారా గళంతికాః. సం. కాశీ. ౧౨. ౫౫.

గళకంబము. సం. వి. అ. పుం. ఆవులకును ఎడ్లకును మెడక్రింద వ్రేలాడుతోలు,సాస్న,గంగడోలు.

గళకత్తెర. మి. వి. (గళము+కత్తెర) మల్లబంధవిశేషము, ముప్పదిరెండువిన్నాణములలో నొకటి.

వ...పాదగళాప్తియు గళకత్తెరయుఁ గాళనిల్కడయు నృసింహంబు నాది యగుముప్పదిరెండు విన్నాణంబులనాణెంబు పరీక్షించి ... హంస. ౧. ౨౦౯. మల్లుపు. ౩. ౯౭. ప్రబంధ. ౬౮. ఆం. భా. ౨. ౨౦౭.

గళకము. సం. వి. అ. పుం. ౧. కంఠము. ౨. ఒక జాతిచేఁప.

గళగండము. సం. వి. అ. పుం. గండమాల, మెడచుట్టు గడ్డలు లేచెడువ్యాధివిశేషము.

గళగళ. వి. ౧. ఉదకము పోయుట పుక్కిలించుట వడిగా చెప్పుట మొదలగువానియందగుధ్వనికి అనుకరణము.

సీ. సలిలంబు గళగళఁ దలలమీఁదటఁ బోసి బుజ్జికాయల నెత్తిపాడిచి పొడిచి...వాల్మీకి. ౨. ౭౯.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ద్వి. చెలువార వాసిల్లుశీతలోదకము, లలరుచు గ్రుక్కుగ్రుక్కనఁగఁ ద్రావుచును,బూరించి గళగళఁ బుక్కిలించుచును. పండితా. దీక్షా. ౪౨ పా.

గీ. అతఁడు తొలునాఁడు చదివినయంతపట్టు, గళగళని చెప్పెఁ దండ్రి యక్కజము నొంద. పరమ. ౫. ౧౬౦. (శ. ర. పా.)

౨. గొలుసులధ్వనికి అనుకరణము.

సీ. గళగళధ్వనులతోఁ గంతశృంఖల లూడ్చి సుడివడఁ గుక్కల నడవిఁ గలిపి. మనుచ. ౪. ౧౦౩.

గళగ్రహము. సం. వి. అ. పుం. ౧. (గెంటుటకు) మెడపట్టుకొనుట, గొంతుక పట్టుకొనుట. ౨. కంఠరోగభేదము. ౩. తిథివిశేషము.

శ్లో. కృష్ణపక్షే చతుర్థీచ,సప్తమ్యాదిదినత్రయం, త్రయోదశీచతుష్కంచ, అష్టావేతే గళగ్రహాః. (వాచ)

గళగ్రాహి. సం. విణ. (న్. ణీ. న్) ౧. గొంతుక పట్టుకొనువాఁడు. (శత్రువు.) ౨. ఎదుటివారిగళధ్వని విని మరల కూయునది, 'కో' యనిన 'కో' యనునది. (కోయిల)

మ. తిలకింపం బ్రతిపక్షి రాచిలుక జాతిద్వేషి చైత్రుండు పూ,విలుచేదాల్పు సదా మధువ్రతగుణాన్వితుండు ప్రాణంబుదా,యలు గాడ్పుల్ శశి యంకకాఁడు పిక మయ్యయ్యో గళగ్రాహి యి,బ్బలవద్ద్వేషులలోన నెట్లు విహరింప న్వచ్చు నాబోఁటికిన్. వి. నం. ౨. ౧౨౨.

౩–గళముచే గ్రహించువాఁడు–దొరకిన దెల్లహరించువాఁడు.

గళద్వారము. సం. వి. అ. న. నోరు, వాయి.

గళనము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. జాఱునది. ౨. స్రవించునది, కాఱునది. వి. అ.న. ౧. జాఱుట. ౨. స్రవించుట, కాఱుట.

గళము. సం. వి. అ. పుం. ౧.కుత్తుక. ౨. సాలవృక్షనిర్యాసము, సజ్జరసము. ౩. ఒకానొకవాద్యము. ౪. మత్స్యభేదము, ౫. జెల్లుగడ్డి, బృహత్కాశము †.

గళమేఖల. సం.వి.ఆ.స్త్రీ.కంఠాభరణము,కంటె.

గళవార్తుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ఆరోగ్యవంతుఁడు, మిక్కిలి తిని యఱిగించుకొనఁ జాలువాఁడు.

శ్లో. దృశ్యంతే నైవ తీర్థేషు గలవార్తాస్తపస్వినః. (వాచ)

గళవిద్రధి. సం. వి. ఇ. పుం. కుత్తుకలోనివ్రణము.

గళశుండిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. కొండనాలుక. ౨. తాలుగతరోగవిశేషము. (కల్ప)

గళస్తని. సం. వి. ఈ. స్త్రీ. ఆఁడుమేఁక.

గళహస్తము. సం. వి. అ. పుం. ౧. త్రోయుటకుఁ గాని పిసుకుటకుఁ గాని మెడమీఁద వేసినచేయి. ౨. అర్ధచంద్రబాణము.

గళహస్తితుఁడు. సం. విణ. (అ. ఆ. అ) గెంటుటకుఁ గాని పిసుకుటకుఁ గాని మెడ పట్టుకొనఁబడినవాఁడు.

గళాంకురము. సం. వి. అ. పుం. గళరోగవిశేషము, కంఠమున మాంసపుమొలకలు బయలుదేఱు రోగము. (కల్ప)

గళానిలము. సం. వి. అ. పుం. మత్స్యభేదము. (త్రి. ని.)

గళితకము. సం. వి. అ. పుం. నాట్యవిశేషము.

గళితకుష్ఠము. సం. వి. అ. న. వ్రేళ్లు మొదలగునవి పడిపోవునట్లు చేయుకుష్ఠరోగము.

గళితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. జాఱినది. ౨. పడినది. ౩. కాఱినది. ౪. సడలినది, ప్రిదిలినది. ౫. క్షీణించినది,తఱఁగినది. ౬. తినఁబడినది,మ్రింగఁబడినది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గళేగండము. సం. వి.అ. పుం- మెడక్రింద వ్రేలాడుమాంసపుముద్ద కలది-ఒకానొకపిట్ట.

గళోద్భవము. సం. వి. అ. పుం. అశ్వగళమున పుట్టెడు రోచమాన మనుసుడి. (త్రి. ని.)

గళౌఘము. సం. వి. అ. పుం. గళవిద్రధివంటికంఠరోగభేదము. (వాచ)

గళ్య. సం. వి. ఆ. స్త్రీ. గళములసమూహము. (వాచ.)

గళ్ల=కళ్ల. (శ. ర, బ్రౌ.)

గళ్లె=కళ్లె. (బ్రౌ.)

గళ్లెము. వి. పాలపిట్టవంటి లేఁతకొబ్బెర. (శ.ర)

గవఁకు=గవను.

సీ...గవఁకు గవను నాఁగఁ గలవు గోపురసంజ్ఞలు ... ఆం. భా. ౨. ౨౧.

గవగవ=గబగబ. వి. శీఘ్రముగా కవియుట పరుగెత్తుట మున్నగువానియం దగుఅనుకరణము.

క. గవయిం గవయీడై తమిఁ, గవయం గవయంబు మీఁద గవగవఁ గవియం, గవియించిన జాగిలములఁ, గవియంగానీఁడు భర్త కరుణాన్వితుఁడై. కృ. శకుం. ౧. ౬౬.

గవతము. వి. కసవు.

సీ...గడ్డి గాదము గవతము కసవు కవను, పుల్లు పూరి యనంగఁ జెల్లును దృణసంజ్ఞ ... ఆం. భా. ౨. ౭౬.

గవను=గవఁకు. వి. జా. (బ. గవఁకులు-చూ. కలను) పురద్వారము, గోపురము.

సీ...వికిరరోమోద్గమంబు. గీ. లళ్వకరికలభాదులయందుఁ గానఁ, బడు గవంకుల వాపోవుఁ బట్టపగలు, మొగి వజిల్లు ... భా. రా. యు. ౯౪.

ఉ. తారలు బూరగొమ్ములును దప్పెటలున్ బటహంబులున్ బదుల్, నూఱులు వేలు మ్రోయ గవనుల్ వడి వెల్వడి హత్తి యుత్తర, ద్వారముపంకఁ దార యిరువంకలఁ బోఁజులు దీర్చి రయ్యెడన్. రామా. ౯. ౬౯. (ఇట బహువచనమున 'గవనులు' అనురూపము కూడఁ గనుపట్టుచున్నది.)

సీ. కుంభనికుంభముఖ్యులతోడ నలకుంభకర్ణుండు దూరుపుగవనియందు. ఉ. రా. ౪. ౨౬౭. పి. శకుం. ౧. ౧౩౨. ఆం. భా. ౨. ౨౧.

గవనికాపరి = పురద్వారపాలకుఁడు. నీలా. ౨. ౪౭.

గవయము. సం. వి. అ. పుం. గురుపోతు, వనవృషభము.

శ్లో. వనగొర్గవయః ప్రోక్తో బలభద్రో మహాగవః. (రా. ని.)

గవయి. సం. వి. ఈ. స్త్రీ. ఆఁడుగవయము.

గవర. వి. (సం. గౌరః. ప్రా. గఉరో.) కొంచెమెఱుపు, ఈషద్రాగము.

విణ. కొంచె మెఱ్ఱనిది, ఈషద్రక్తము.

ద్వి. రవరవతాంబూలరాగంబుతోడ, గవరలై యున్నచక్కనిదంతములును. ద్వి. పరమ. ౩. ౧౭౭ పా. ౬. పం. (చి. ని. పా. 'గవరన' ముద్రి. పా.)

జ: గవరన.

గవరన. వి. (√ గవర.) ఈషద్రాగము, కొంచె మెఱుపు.

విణ. కొంచె మెఱ్ఱనిది, ఈషద్రక్తము.

సీ. కడుపు మండించు నాకఁటిచిచ్చు సెగ దాఁకి గవరలై యున్న కన్గవలవాఁడు. నైష. ౭. ౫౩.

గవలము. సం. వి. అ. పుం. మహిషము, దున్నపోతు.

న. దున్నపోతుకొమ్ము.

గవలి. సం. వి. ఈ. స్త్రీ. మహిషి, గేదె.

గవాంపతి. సం. వి. ఇ. పుం. ౧. ఎద్దు. ౨. పసులకాపరి. ౩. సూర్యుఁడు. ౪. అగ్ని.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గవాక్షము. సం.వి.అ.పుం-దేనినుండి సూర్యాదుల కిరణములు లోపలికి వ్యాపించునో అది-కిటికీ.

గవాక్షి. సం. వి. ఈ. స్త్రీ. ౧. పిన్నపాఁపరకీ. ౨. బుడమకీ.

గవాక్షితము. సం. విణ. (అ.ఆ.అ) కిటికీ గలది.

గవాగ్రము. సం. వి. అ. న. గోవులసమూహము.

గవాదనము. సం. వి. అ. న. పసులు మేయుగడ్డి.

గవాదని. సం. వి. ఈ. స్త్రీ. ౧. పసులకసవుతొట్టి. ౨. పెద్దపాఁపరకీ.

గవామృతము. సం. వి. అ. న. గోక్షీరము, ఆవుపాలు.

గవావికము. సం. వి. అ. న. ఆవులయు గొఱ్ఱెలయు సముదాయము.

గవాశ్వము. సం. వి. అ. న. గోవులయు గుఱ్ఱములయు సమూహము.

గవాహ్నికము. సం. వి.అ. న. ఆవునకు ఒకదినమునకు సరిపడినయాహారము.

గవి. వి. (క. గవి. త. కెవి. హిం. గవ్హా.) ౧. గుహ.

గీ... చెలఁగును గుహ,గవి యనఁగ...ఆం. భా. ౨. ౩౨.

సీ. ఎదురు నోరెత్తంగ నిత్తుమే తము నంచుఁ గొండలగవులలో గుండ్లు గొట్టి. రామా. ౭. ౩౮.

మ. గవిలో బెబ్బులి డాఁగి గ్రుడ్లు మెఱమంగాఁ గాంచి రా జేసె...మనుచ. ౮.౮౬.

౨. గుంట, ఖాతము.

సీ. గాతము గవి యన ఖాతంబు ...ఆం. భా. ౧. ౧౮౬.

గీ. ఊఁతయలజల్లఁ జెఱువుల నుండ రాక,కార్తాసళ్లునెగళ్లును గవులు విడిచి,తరలి చెంతల నూతిగుంతల వసించె. వేం. పంచ. ౧. ౨౯౮.

గవిల. వి.(సం. కపిలా.) కపిలగోవు.

వ...ఈధర్మ్మువునకు నెవరేని విరోధము సేసిరేని గంగ్గ కఱుత వెయి గ్గవిలల వధియించినారు. దా. శా. ౪. ౧౧౩౩.

వ...ఆచంద్రతారకముగా నిచ్చె దీనికి విలంబము వుట్టించినవాండు గంగ్గకఱ్ఱ వేయి గవిలల బొడిచినవాండు వారణాసి వ్రచ్చినవాండు. శ్రీ. శా. ౪.౯౫౯.

గవిలెము. వి. గందములో రాచి కలిపెడువిత్తు. (శ. ర-సోపువంటిపరిమళపదార్థము. బ్రౌ.)

గవుండ్లవాఁడు=గౌండ్లవాఁడు. వి. సారాయమ్మువాఁడు.('కల్లు గీచువాఁడు' అని కొందఱు.శ.ర-మహాత్యార్థకరూపము 'గవుండ్లది')

గవుఁడు=గౌఁడు.

గవుకున. అవ్య. ద్రు. తొందరతో, ఆలోచింపకుండఁగా. ('గబుక్కున' వా.)

గీ. అట్టినన్నును జేరి భయంబు లేని, పొలుపుతో నున్న దీపువుఁబోణి చెంత, ననుచు గవుకునఁ బట్టరా దరయ వలయు, యోజన యొనర్చి సేయుట రాజనీతి. శుక. ౨. ౨౮౯.

గవుడపేరు=గౌడపేరు. వి. కంఠభూషావిశేషము.

సీ. తరుణి హైహయరాజదంతాస్థిపటులంబు గవుడపేరుగఁ జేసి కట్టె నలుకే...క్రీడా.౧౨౫. ('గవడ' అపముద్రి.)

గవుడసరము=గౌడసరము.

ద్వి. ముత్తెపుఁబేరులు ముంగామురములు,నొత్తులు గాజులు నొడ్డెనపనులు,గవుడసరాలు బంగారుకడెములు, సవరనిరత్నాలసందిదండలును, ప్రభులిం. ౮. ౧౮౩ పా. ౧౬ పం.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గవుద=గాద.

(చిబుకము.)

సీ. ...ముక్కు, నువుఁబువ్వు చెవులు శ్రీల్ నునుఁబండ్లు మొల్ల లధర మిగు ర్చెక్కు లద్దములు గవుద, తాటిగింజ మెడ చిందము వ్రేళ్లు పగడముల్ కరము లబ్జములు .... ప్రబంధ. ౩౯౮.

జ: గవుదకట్టు.

గవుదకట్టు=గాదకట్టు. (గవుద+కట్టు.)

గవుర=గార.

గవురు^{1}=గారు^{1}.

గవురు^{2}=గారు^{2}.

గవురు^{3}=గారు^{3}.

గవులు=గాలు.

(గంధము, వాసన.)

ఆ. కంపు గబ్బు గవులు గందంబు వల పన, గంధమొప్పు...ఆం. భా. ౧. ౧౦౬.

(దుర్గంధము.)

చ. పొలసుగవుల్ కడుం గదురఁ బొట్టకుఁ గగ్గెనటంచు నార్చుచున్, సొలయక వచ్చుతాటకఁ గనుంగొని రాజడదారి...యయా. ౩.౭.

గవుళి=గాళి.

గవుసెన=గౌసెన. వి. వీణ విల్లు మొదలగువానికి తొడుగుగలీబు.

గీ. ఘనకుచము లనుకిన్నెరకాయలకును, బట్టుపయ్యెద గవుసెనబాగు సూప, సకలసౌభాగ్యలక్షణచారుమహిమ, నుల్లసిల్లెడుకన్యక నోర్తుఁదెచ్చి. వి. పు. ౨. ౧౯౬.

ద్వి. శివసూత్రములు గవుసెనలవస్త్రములు. పండితా. పర్వ. ౩౪౬ పా.

చ...నీ,లవసనపున్నుసుంగు పొదలంగఁ బ్రభావతి వచ్చె నత్తఱిన్, గవుసెనలోపలం జకచకల్ గలదర్పణలక్ష్మిఁ గేరుచున్. శుక. ౨. ౩౦౫. విక్ర. ౮. ౧౦౧. హరి. ఉ. ౩. ౧౫౯. వరాహ. ౬. ౪౪.

గవేధుక. సం. వి. ఆ. స్త్రీ=గవేధువు.

గవేధువు. సం. వి. ఉ. స్త్రీ. అడవిగోదుమలు. (వై. ని, అమరము.)

గవేషకుఁడు. సం. విణ. (అ. షికా. అ.) వెదకువాఁడు.

గవేషణ. సం. వి. ఆ. స్త్రీ. గవేషణము, వెదకుట.

గవేషణము. సం. వి. అ. న=గవేషణ.

గవేషము. సం. విణ. (అ. ఆ. అ) వెదకునది. వి.అ. పుం. వెదకుట. (వాచ)

గవేషయత్. సం. శత్రు. వెదకుచున్న.

గవేషయమాణము. సం. విణ. (అ. ఆ. అ) వెదకుచున్నది.

గవేషయిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ)=గవేషకుఁడు.

గవేషించు. సం. స. క్రి. వెదకు. (బ్రా, శ. ర.)

గవేషితము. సం. విణ. (అ. ఆ. అ) వెదకఁబడినది.

గవేష్యమాణము. సం. విణ. (అ. ఆ. అ.) వెదకఁబడుచున్నది.

గవ్య. సం. వి. ఆ. స్త్రీ. ౧. గోసమూహము. ౨. రెండుకోసులు ౩. గోరోజనము. (వై. ని.)

గవ్యము. సం. విణ. (అ.ఆ.అ.) ౧. గోసంబంధమైనది. ౨. గోవునకు హితమైనది. ౩. గోవికారమైనది. (పంచగవ్యములు:- పాలు, పెరుఁగు, నెయ్యి, పంచితము, పేఁడ.) వి. అ. న. ౧. పసులు మేయుపాలము. ౨. అల్లెత్రాడు. ౩. రాగద్రవ్యభేదము. (కే. ని)

గవ్యూతము. సం. వి. అ. న=గవ్యూతి. (వాచ)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గవ్యూతి. సం. వి. ఇ. స్త్రీ. ౧. రెండుకోసులు. ౨. ఒకకోసు. (వాచ.)

గవ్వ. వి. వరాటిక, కపర్దకము. (దీనిని చిన్ననాణెముగా వాడుదురు.)

వ...గవ్వదండలగంటల నలంకరించి...ఆము. ౪. ౩౫.

గీ...గవ్వ యనఁగ వెలయు, చుండును వరాటమై ...ఆం. భా. ౧. ౧౬౧.

గవ్వచాకము = పుంజెఁడుగవ్వలు, నాలుగుగవ్వల మొత్తము.

మ. చరమాశానికషోపలాంచలమునన్ సంధ్యాప్రకాశోదయం, బొరఁ గావించి విరించిచేఁ గొనినసూర్యం డన్పదార్వన్నెబం, గరపుంబూదియకై వియద్విపణి వేడ్కం గాల మన్నచ్చచ్చె,చ్చెరఁ జెల్లించినగవ్వచాక మన మించెం దారకాచక్రముల్. నైష. ౮. ౧౫౯.

శ్లో. అస్తాచలేఽస్మిన్ నికషోపలాభే సంధ్యాకషోల్లేఖపరీక్షితో యః, విక్రీయ తం హేళి హిరణ్యపిండం, తారావరాటానియమాదిత ద్యౌః. సం. నైష. ౨౨. ౧౩.

జ: గవ్వసరులు.

గవ్వసరులు. వి. బ. (గవ్వ+సరుఁ.) ధాన్యవిశేషము. హంస. ౪. ౧౨౭.

గస. వి. (సం. కాసః. త. కశం) ఉబ్బసము. (శ. ర- 'కంఠములోనినస' అని చి. ని.)

గసగస. వి. (క. గసగసె. త. కసకసా. హిం. కష్ ఖాష్.) సస్యభేదము ః. (దీనివిత్తులు నల్లమందువిత్తులందురు.)

వ...గసగస యొసక మెసఁగె...కాశీ. ౩. ౨౩.

బ. (గసగసలు, గసగసాలు.) గసగసవిత్తులు, అహిఫేనబీజములు.

గీ. జాజికాయలు జాపత్రి చాఱపప్పు, సెనగలనుములు గసగసల్ మునగపువ్వు, మదనవిత్తులు కొబ్బెర మందపాలు,నూవి త్రాగిన మదముబ్బుఁ జేయువేళ. హంస. ౫. ౧౩౧.

ఆ. వెనుకఁబ్రాలు పాలివదనికల్ గసగసాల్,జల్లిమెకపుఁబాలుఁ జాఱపప్పు. యయా. ౧. ౧౦౩. ఆం. భా. ౨. ౧౬౧.

గసాబు. వి. తుపాకివంటి యుద్ధసాధనవిశేషము.

ద్వి. క్రోవులు జబురుజంగులు పిరంగులును, బుసక్రోవులును గసాబులు తుపాకులును, వసుధలీలగ నొక్కవడిఁ గాల్చి ... ఆ. మ. క. ౩. ౧౮౧ పా. ౧౫ పం.

గసి^{1}. వి. శంకుభేదము, ఒకవిధమగు మేకు; ఒకానొక వేఁటసాధనము.

సీ...వసి గసి మేకన వసుధ శంకు. గీ. భేదనామంబు లగుచు శోభిల్లును ... ఆం. భా. ౨. ౨౧౭.

ద్వి. మునుకొని యాతనిముక్కుఁ గ్రోళ్లంచు, ఘనమైనపాఱలు గసులుఁ బెట్టియును. రం. రా. యు. ౩౯-౫ పా. ౧౨ పం.

ఆ...వసులు గసులు...ఆది గాఁగఁ దెచ్చి రాటవికులు. పి. శకుం. ౧. ౧౧౬. హరిశ్చ. ౨. ౬.

జ: గసిక.

గసి^{2}. వి. (క. గసి) కాఁచిననెయ్యి లోనగువానియడుగునకు దిగుమడ్డి.

సీ...గసి నాఘృతాదికల్కంబు దనరు. ఆం. భా. ౨. ౨౫౯.

గసిక. వి. (√గసి^{1}) ౧. త్రవ్వుటకనువుగా కొన చెక్కినకొయ్య. (శ. ర, వా) ౨. శూలము, శలాక.

ద్వి...మానవమాంస,ఖండంబు లొండొండ గసికల గ్రుచ్చి,కమ్మఁగాఁ గాల్చి చంకను బెట్టి మెసఁగి. ద్వి. హరిశ్చ. ఉ. ౧౬౨౪.

౩. మొన యేర్పడునట్లు చెక్కినకొయ్యబాణము.

గీ. అలయ దూరస్థితు నృపాలు నసముబుద్ధిఁ, దవిలి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తగనికోర్కులు గోరి తివిరి మొగ్గ,గసికలకుఁ
జాల నగ్గమై యెసఁగ...హ. న. ౨. ౬౬.
గీ. గసికకోలలు గొని భిల్లబిసరుహాక్షు, లడవిఁ ది
రుగుదు రాత్మ నాయకులఁ గూడి. కాళ. ౩.
౧౫.

గసిబిసి=గజిబిజి.

విణ. (చెల్లాచెదరు, మిక్కిలిచెదరినది.)
చ... అసురులమాయ లన్నియును నబ్జదళాక్షుఁ
డు వచ్చినంతటన్, గసిబిసియై నిరర్థ మయి
గ్రక్కునఁ బోయెను నిద్ర నొంది సం,తస
మున మేలుకొన్నగతిఁ దాల్చి చెలంగిరి వే
ల్పు లందఱున్. భాగ. ౭. ౩౪౩.

(తాఱుమాఱు, వ్యత్యస్తము.)
క. లసితాలంకృతిసంధులు,గసిబిసియై చెదరకుం
డఁ గల్పించినఁ బొం,దెసఁగెడుసంయోగం
బది, రసికులు నరసింహసంకరం బనఁ బరఁ
గున్. కావ్యా. ౩. ౯.
ద్వి...బిజ్జలుని,నొసలిరేఖలు గసిబిసిచేసి రాజ్య,
మసమాక్షుకవిలియ నటు తుడిపించి. బస. పు.
౮. ౯౧౫ పం.

(కలఁగినది)
(మన్మథుఁడు)గీ...అయ్యవనివిభుని, వ్రతము ల
న్నియుఁ గొనిపోయి వఱదఁ గలిపి, చిత్త మం
తయు గసిబిసి చేసి విడిచె. భోజరా. ౮.౧౦౦.
సీ. పలునొక్కులను జిక్కువఱపకు మని మ్రొక్కు
కుసుమకోమల గసిబిసి యొనర్చి. మృ. వి. ౧.
౪౫.

గస్తాలు. వి. బ. మల్లవిద్యావిశేషము.
వ...బసికీలు గస్తాలు పుటంబు లనునట్టివరుసల
వితంబులును...మల్లుపు. ౩. ౬౯. ఆం. భా.
౨. ౨౦౮.

గస్తీలు. వి. బ. (గస్తు+ఈలు.) కావలివారు.
ఉదా: పైగస్తీలు వచ్చినారు. (శ. ర.)

గస్తు. వి. (హిం. క. గస్తు.) -రాత్రివేళ దొంగతన
ము లోనగునవి జరుగకుండుటకై కావలివారు-
ఊరు తిరిగి కాచుకావలి.
ద్వి. ఆలీలఁ గొఱవిదయ్యంబుల దివ్వె, కోలలవా
రిఁగాఁ గొని గస్తు దిరిగి. ద్వి. హరిశ్చ. ఉ.
౧౬౬౭ పం.
గీ. కుశలగతి మజ్జనములాడి కుడిచి కట్టి, ప్రజలు
నిద్రించి రయ్యర్ధరాత్రవేళ, ఖడ్గఖేటకపాణి
యై గస్తు దిరిగెఁ, బెద్దతలవరి కింకరోపేతుఁ
డగుచు. వేం. పంచ. ౩. ౯౮.
సీ. కడు గడీపై నలంగముచుట్టు నెల్లెడ గస్తు గ్రు
మ్మరునట్లు గట్టిపఱచి. రంగా. ౨. ౯౭.
జ: గస్తీలు.

గహనము. సం. విణ. (అ. ఆ. అ) ౧. నిబిడము, దట్టమైనది. ౨. దుష్ప్రవేశము, చొరరానిది. ౩. దుర్బోధము, ఎఱుఁగ రానిది. వి. అ. న. ౧. అడవి; దట్టమయిన అడవి. ౨. గుహ. ౩. దుఃఖము, కాఱియ. ౪. జలము.

గహ్వము. సం. వి. అ. న. ౧. గాంభీర్యము. ౨. దుర్గము, పోవ నలవి గానిచోటు.

గహ్వరము. సం. విణ. (అ. ఆ. అ) ౧-గాంభీర్యము గలది-లోఁతయినది. ౨.దుష్ప్రవేశము, చొరరానిది. వి. అ. పుం. పొదరిల్లు. న.౧.దంభము.౨. అడవి. ౩. గుహ. ౪.ఏడ్పు. ౫. జలము. ౬.గాంభీర్యము, గుట్టు. (కే. ని.)
క. కులభామిని యేమైనను, గలుగుకొలఁది నింటి
లోన గహ్వరమునఁ బ్రొ,ద్దులు గడపునె ప్రి
యమున నా,నెలఁతుక నీపంపు నేయ నేర్చ
నె చెపుమా. కుచేల. ౨.౭౩.

గహ్వరి. సం. వి. ఈ. స్త్రీ. ౧. గుహ. ౨. భూమి, నేల.(విల్యమ్సు.)

గా

గా. ఇది మహద్వాచకములకు అప్రయుక్తమై నీచత్వమిత్రత్వములను దెలుపును.(ఇదిపరముకునపు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

డుపూర్వాచ్చునకు 'ఇ' ఆదేశ మగును. దీనిని 'ఇగా' అని కొందఱు గ్రహించిరి. సంబుద్ధియందు 'గ' అను రూపము గూడ నుండును.)

సీ... ప్రశ్న చెప్పఁగ మాలపాపిగాఁడు. వేణు. ౨౫.

ఉ... భా, గోతులబుచ్చిగానికి... (చాటువు)

క. జగములు వొగడఁగ నెగడిన, జగబంటరి కొ
మరుఁ డయ్యు జతనమునఁ గటా, పగ దీఱుప
నోపవు నీ, మగతన మేమిటికిఁ దులువమాఁ
ద్రిమ్మరిగా. అచ్చ. రా. యు. ౧౨౨.

క... గోపాలిగ రమ్మటంచుఁ గొడుకుఁ బిలిచెఁ.
అహోబలపండితీయము. 3౫౬ పొ.

గాంగము. సం. విణ. (అ. ఈ. అ) గంగది, గంగకు సంబంధించినది.

గాంగాయని. సం. వి. ఇ. పుం=గాంగేయుఁడు.

గాంగుఁడు. సం=గాంగేయుఁడు.

గాంగేయము. సం. వి. అ. న. ౧. బంగారు. ౨. కనకావ్హయము, ఉమ్మెత్త ౩. పుం. ఒకవిధ మగు చేఁప.

గాంగేయుఁడు. సం. వి. అ. పుం- గంగాపుత్రుఁడు- ౧. భీష్ముఁడు. ౨. కుమారస్వామి.

గాంగేరుకి. సం. వి. ఈ. స్త్రీ. బీఱ ౩.

గాంజికాయనము. సం. వి. అ. పుం. వర్తిక, మీనవల్లంకిపిట్ట.

గాండివము. సం=గాండీవము.

గాండివి. సం=గాండీవి.

గాండీవము. సం. వి. అ. పుం. న. ౧. అర్జునునివిల్లు. ౨. విల్లు. (మే. ని.)

గాండీవి. సం. వి. న్. పుం. అర్జునుఁడు.

గాండ్రించే. అ. క్రి. (ముఖము) ఉబ్బు. (శ.ర.)

గాండ్రు. వి. పులి యఱచుటయం దగుధ్వనికి అనుకరణము.

వ... పాఱమ్ములు బొమ్మకలంకులం గాఁడ గాండ్రు గాండ్రు మని రొప్పి నొప్పి కుప్పరంబుగా వియత్తలంబునకు విల్లెత్తుపాడు వెగసి... మనుచ. ౪. 3౬. (బ్రా. పా- కాంద్రుకాండ్రు. శ. ర. పా)

గాండ్రుపెట్టు=గాండ్రుమను.

ద్వి. మండ్రాటముగ నిట్టివూంసంబు మెసవి, గాండ్రుపెట్టెడు పెద్దగండు మెకాలు. ద్వి. సారంగ. ౨. ౮౦ పొ. ౧౨ పం.

గాండ్ల. వి. నూనె అమ్మి జీవించెడుజాతి. (చూ. గాండ్లవాఁడు.)

జ: గాండ్లవాఁడు.

గాండ్లవాఁడు. విణ. (√గాండ్ల) గాండ్లజాతివాఁడు. (మహత్వార్థకరూపము 'గాండ్లది')

వ... కటిక బట్టు జెట్టి దేండ్ర తొగట గాండ్లవారును... హంస. 3. ౨౫.

గాంతువు. సం=గంతువు.

గాందిని. సం. వి. ఈ. స్త్రీ. ౧. గంగానది. ౨. కాశిరాజుకూఁతురు. (శ్వఫల్కునిభార్య. అక్రూరునితల్లి.)

గాంధర్వము. సం. విణ. (అ. ఈ. అ) గంధర్వసంబంధమైనది. వి. అ. పుం. ౧. వధూవరులు పరస్పరేచ్ఛచేతఁ జేసికొనువివాహము. ౨. సంగీతవిషయక మగునొకయుపవేదము. 3. దినమునొక్కపదునేనుభాగములలో నేడవది. ౪. సుత్త్రము. న. సంగీతము, గానము, పాట.

గాంధర్వి. సం. వి. ఈ. స్త్రీ. ౧. వాక్కు, భాష. ౨. దుర్గ. (విల్యమ్సు)

గాంధర్వుఁడు. సం=గంధర్వుఁడు.

గాంధారము. సం. వి. అ. పుం. ౧. (సంగీత) స్వరవిశేషము. ౨. సిందూరము. 3. ఒకానొకదేశము. న. గంధరసము, బాలింతబోళము.

గాంధారి. సం. వి. ఈ. స్త్రీ. ౧. గంజాయి. ౨. ధృ

తరాష్ట్రునిభార్య. ౩. యవాసము, తీఁటకసిందరీ. ౪. పుం. శకుని. (ఇతఁడు దుర్యోధనునికి మేనమామ.)

గాంధారేయుఁడు. సం. వి. అ. పుం. గాంధారీపుత్త్రుఁడు. (దుర్యోధనాది)

గాంధికము. సం. వి. అ. న. గంధద్రవ్యము.

గాంధికుఁడు. సం. వి. అ. పుం. గంధద్రవ్యములమ్ము పురుషుఁడు. (వాచ)

గాంభీర్యము. సం. వి. అ. న. ౧. లోఁతు. ౨. (క్రోధశోకాదులచే) వికారము నొందకుండుట.

గాఁజేర¹. వి. ఒకానొకదుంప.

ఆ... పెండల, మల్ల ముల్లి పసుపు ముల్లంగి వెల్లుల్లి, గాఁజరయును మొదలుగాఁగఁ గలవు... హంస. ౮. ౧౩౧.

గాఁజేర². వి. (సం. కలంజః) పొగాకు.

సీ. గంజాయి యనఁగను గాంధారి చెన్నొందు గాఁజర యంచనఁగాఁ గళంజ, మగు...ఆం. భా. ౨. ౭౩.

గాఁడి. వి. (త. కాడి) ౧. తొలిచి కాని త్రవ్వి కాని నిడుపుగా ఏర్పఱచినపల్లము. (చూ. గాఁడిప్రొయ్యి) ౨. నిపానము, పసులు నీరు త్రాగుటకు గాఁడి యేర్పడ ఱాతితో కట్టినతొట్టి.

(యమునావర్ణనము.) గీ. ప్రతిదినముఁ గ్రోల నిది గాఁడిబావి గాదె, కృతశకృత్కరినందగోబృందమునకు, క్షేత్ర మిది గాదె దివసకృజ్జలజమునకు. వేం. పంచ. ౩. ౧౨౧. ఆం. భా. ౧. ౧౬౨.

౩. పసులను కట్టుచోట కసవు వేయుటకు పలకలు లోనగువానితో గాఁడిగా నేర్పఱచినస్థానము.

(అమరావతీపురవర్ణనము.) గీ. కామగవిఁ గట్ట నిది గదా గాఁడిపట్టు. ఉ. రా. ౮. ౨౫౯.

(ఈశ్వరవర్ణన) గీ. విషగళుఁడు గాఁడిఁ గట్టినవేల్పుటావు, హాటకాచలధన్వి సిద్ధాంజనంబు... భక్తులకును. పి. శకుం. ౮. ౮.

జ: గాఁడిప్రొయ్యి.

గాఁడిప్రొయ్యి. వి. (గాఁడి + ప్రొయ్యి.) గాఁడి త్రవ్వి ఏర్పఱచినప్రొయ్యి. (వా)

గాఁడు. వి. ౧. కండూతి, దురద.

గీ... దూల జిల నవ నస గాఁడు దురద యనఁగఁ, బరఁగుఁ గండూతి...ఆం.భా. ౨.౧౭౯.

౨. కామమదము. (శ.ర.)

గాగర. వి. స్త్రీలు కట్టుకొను పావడ. (శ. ర. 'గాగరా' చి. ని, వా.)

గాజరము. సం. వి. అ. న. పచ్చముల్లంగి ఈ.

గాజాపరుఁజే. వి. ఖడ్గాదిముష్టిసంగ్రాహ్యతలము, కత్తి మొదలగువానిపిడి.

సీ... ఖడ్గాదిముష్టిసంగ్రాహ్యతలము. గీ. జరపరుంజు ననంగను బరఁగు నదియె, చనును నెమ్మిలిపరుఁజు గాజాపరుఁ జన. ఆం. భా. ౨. ౨౧౫. (శ. ర. పా)

గాజే. వి. (సం. కాచః. క. గాజు.) ఇసుక కరఁగించి చేసినయొకపదార్థము, కాచము.

గీ. వలచుఁ గస్తూరినిగరాలతలుపు దెఱవ, గాజుటోవరిలో ధూపగంధలహరి. నైష. ౭. ౧౫౪.

ద్వి. గాజు పెంచుక లేఱ గమియించినట్టు. బస. పు. ౨౦౧ పా. ౧౫ పం.

క... వంటచెఱకుఁ దెచ్చుచుఁ బురనా, రీజనులకమ్మి యాతఁడు, గాజు గడపినట్లు దినము గడపుచు నుండెన్. శుక. ౩. ౨౮౬. ఆం. భా. ౨. ౨౯౦.

౨. గాజుతో చేసినహస్తవలయము; హస్తవలయము.

ఉదా: నీవు పురుషుఁడవా? గాజులు తొడిగించుకొని యింటఁ గూరుచుండుఆఁడుదానవా?

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గీ. గాజు లెగఁద్రోసి చప్పుడు గాళియుండ, వచ్చె నూర్వశి యర్జునావాసమునకు. హర. ౬. ౧౧౯.

సీ. సడలి ముంజే వ్రాలుజాఱువా పైఁడిగాజులు పైకి నెగఁద్రోయుచో విలాస,ము...దశా. ౨. ౩౭౦. ఉ. హరి. ౮. ౧౫౬.

జ: గాజుకడియము, గాజుకప్పెరలు, గాజుకుప్పె, గాజుకొప్పెర, గాజుపడు, గాజుప్పు, గాజులవాఁడు, గాజువాఱు.

గాజుకడియము. వి. (√గాజు) గాజుతో చేయఁబడినకడియము.

ఆ. భూజనంబు నేలు రాజు మగం డయ్యు, గాజుకడియ మనెడిగతి చెలంగె. కుచేల. ౨. ౧౧౦.

బ. ధాన్యవిశేషము.

వ... ఊఁదుఘుటికలు గాజుకడియములు జాజికుసుమలు...అనునూటనాలుగువగలపైరులు... ప్రబంధ. ౧౧౨.

గాజుకప్పెరలు. వి. బ. (గాజు+కప్పెరలు) ధాన్యవిశేషము.

సీ...గాజుకప్పెరల్ కురువడాల్ కంటసరులు... గీ...ఆది యగుపేరు గల్గువ డ్లతనియింట,నుండు...హంస. ౮. ౧౨౯.

గాజుకుప్పె. వి. (గాజు+కుప్పె.) కాచపాత్రవిశేషము.

సీ. చేదివ్వె ప్రతిమ చౌసీతిబంధములమేల్కట్టు గొజ్జఁగినీటిగాజుకుప్పె. గీ. కలరతాగారము నను...వైజ. ౩. ౬౮.

ఆ. గాజుకుప్పెలోనఁ గడఁగుచు దీపంబ,దెట్టులుండు జ్ఞాన మట్టు లుండుఁ, దెలిసినట్టివారి దేహంబులందును...వేమన. ౧. ౯.

గాజుకొప్పెర. వి. (గాజు+కొప్పెర) గాజుతో చేసినపాత్రవిశేషము.

గీ. గాజుకొప్పెర యనఁగను గర్పర మగు. ఆం. భా. ౨. ౨౮౫.

గాజుపడు=గాజువాఱు. (గాజు+పడు.)
(కాంతిహీన మగు)

ఉ. ఆజగదేకవీరుఁ డగునర్జునుఁడు...పదునార్వుర నొక్కపెట్టునం, గాజుపడంగఁ గూర్చె ...చిత్రభా. ౬. ౧౨౧.

గాజుప్పు. వి. (గాజు + ఉప్పు) ఒకానొకఉప్పు, కాచలవణము. (శ. ర.)

గాజులవాఁడు. వి. (గాజులు+వాఁడు) గాజులమ్మెడుబలిజె. (శ. ర, వా.)

గాజువాఱు. అ. క్రి. (గాజు+పాఱు) కాంతిహీన మగు, గాజుపడు.

గీ. నెఱయ నర్మిలి నెనయు నీనెమ్మొగంబు, ఘనభుజంగవిషవ్యాప్తి గాజువాఱె, రాహుకబళితరోహిణీరమణుమాడ్కి, నుండఁ గనుఁగొని యే నెట్టు లుందుఁ గుఱ్ఱ. మార్క. ౧. ౨౫౮.

ఉ. కందవు గాజువాఱవు వికారము నొందవు... దీర్ఘనిద్రల ధరిత్రి శయించినజంతుదేహముల్. కాశీ. ౩. ౧౦౫.

గీ. గాజువాఱదు చరణపంకజయుగంబు, హస్తతలములకెంజాయ లడఁగిపోవు. హరిశ్చ. ౫. ౩౯.

గాజె(జియ)=గాదియ. వి. (సం. గంజః) కుసూలము,ధాన్యము మొదలగునవి పోసికొనుటకు ఏర్పడినచిన్న బొట్టె. (శ. ర, చి. ని.)

గాటము. విశే. (సం. గాఢమ్. క. గాట.) అధికమైనది; సాంద్రము, దట్టము.

గీ. గాటమగుచలివేళను నీటిలోన, భార్గవుఁడు ఘోర మైనతపం బొనర్చె. పరమ. ౧. ౧౧౨.

(ఆదిమత్స్యవర్ణనము.) మ. తపఃపుంజాయకడాని మైపొడలు నిద్రామిసలున్ వేయిగో,ఱులు గాటంపుగఱుల్...దశా. ౧. ౨౧౧.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ద్వి. పాటలాతింత్రిణీప్రముఖవృక్షముల, గాట మానదవుల...ద్వి. హరిశ్చ. పూ. ౫౯౬.

సీ. గాటంబుగా నిర్లగవియు దేహమువాఁడు కడు నక్కళించినకడుపువాఁడు. వరాహ. ౨. ౪౫.

గాటు. వి. (సం. కటుః) ౧. కటువు, కారము.

గీ...గాటు, కార మెుల్ల్బొల్లున యనంగఁ గటువు వెలయు. ఆం. భా. ౧. ౧౦౪.

౨. (తీవ్ర మగు) వాసన.

సీ. బొట్టుకస్తురినీటు పట్టుబల్వాలెవాటుదొట్టుగంధపుగాటుఁ దొంగలింప. చెన్న. ౪. ౨౬౪.

విణ. ౧. కారము కలది.

ఉదా: మిరెపకాయ చాల గాటుగా నున్నది.

౨. తీవ్ర మగువాసన గలది.

ఉదా: పొగాకు గాటుగా నున్నది.

గాడి. విణ. (సం. గాఢమ్) గాటము.

రగడ. గాడిగ వెన్నెల గాయఁగఁ దరువుల, నీడలఁ బొడవెన్నెలలు...బిల్హ. ౨. ౨౯. (ప్రయోగాంతరము లేదు.)

గాడిద(డ్ద). వి. (సం. గార్దభః. త. కళుదై.) గాలిగాఁడు, ఖరము.

చ. గాడిదరూపు దాల్చి యుముకల్ దినుచుండఁగఁ జూచి యుల్లసంబాడెదు శక్ర...భార. శాం. ౪. ౩౯౬.

సీ. జాతైనబారాహజారతేజికిఁ గాక కటకుల కల్లంబు గాడ్ద కేల. వేణు. ౬౪. ఆం. భా. ౨. ౨౬౬.

జ: గాడిదకాళ్లవాఁడు, గాడిదపులి.

గాడిదకాళ్లవాఁడు. విణ. (√ గాడిద) ముట్టుమోఁకాళ్లవాఁడు, ముడికాళ్లవాఁడు, సంజ్ఞువు. (శ. ర.)

గాడిదగడపర. వి. ఒకానొకయోషధి, పిండీతకము?

గీ. పొదలుఁ బిండీతకమ్ము గాడిదగడపర, చాగరాడి వెలికి యటంచన...ఆం. భా. ౨. ౬౫.

సీ...గాడిదగడపర కన్నెకొమరు. హంస. ౪. ౧౦.

గాడిదపులి. వి. (√ గాడిద) దుమ్ములగొండి, కొర్నవగండు. (శ. ర.)

గాడీ. వి. (హిం. గాడీ) బండి; రథము. (బ్రా. మిశ్ర, వా.) శ. ర. ఈపదము దే. వి. గా 'గాడి' అను రూపాంతరముతోను 'రథవిశేషము' అనునర్థముతోను గ్రహించి యాక్రిందిభారతమును ప్రమాణముగా నిచ్చినాఁడు.

సీ...చిత్రలలిత, గతి నొప్పనేనూఱుగాడీలు...భార. ఆది. ౭. ౨౨౧. ఒకప్రాఁతప్రతిలోఁ గూడ పాఠ మిట్లే యున్నది. కాని దీనికి మూల మగు సం. భార. ఆది. ౨౪౭. ౪౧. శ్లోకమునుబట్టి 'ఏనూఱుగాడిదలను' అను భా. ల. వ్యా. పాఠమును, ముద్రితపాఠమును యుక్తముగాఁ గనఁబడుచున్నవి. 'గాడీలు' అను పాఠము గ్రహించినయెడల రథములు రెండుమార్లు చెప్పఁబడుటయు గాడిదలమాట లేకపోవుటయు సంభవించును.

గాడుపు(డ్పు). వి. వాయువు, గాలి.

సీ. ఏచి యీచెవిగాడుపు పాచెవిఁ బోవంగ ...పాండు. ౨. ౨౯.

సీ...చల్లనిగాడ్పు...భార. ఆది. ౪. ౨౩. ఆం. భా. ౧. ౫౯.

జ: గాడుపుచూలు, గాడుపుతండ్రి, గాడుపుసంగడీఁడు, గాడ్పుతూపు, గాడ్పుదిండి.

గాడుపుచూలు(లి). వి. (గాడుపు + చూలు) ౧. హనుమంతుఁడు.

క...తులువతోలువేలుపులం, గాడుపడఁ దఱిమి యార్పుచు, గాడుపుచూలీఁడు సొచ్చె గాటపుఁగినుకన్. అచ్చ. రా. సుం. ౧౭౧.

గీ... గాడ్పుచూలి యి ట్లీవమనూడు, గ్రుంకునం
తకు నొదిఁగి యక్కొండ నున్న. అచ్చ. రా.
సుం. ౨.

౨. భీముఁడు.

ఇశ్లే:- గాడుపుకొడుకు, మొ.

క. ... గర్వ మడంచి విడిచె గాడ్పుకొడు కొ
గిన్. రాఘవ. ౪. ౩౩.

గాడుపుతండ్రి. వి. (గాడుపు + తండ్రి) ఆకాశము.

క. అపు డగ్గివన్నె తొలువే,లుపు తన నెమ్మేని మం
టలు గడిందిగ గా,డుపుతండ్రిఁ బొదువఁ
గోఁతిప,దుపుపై నరదంబు నెమ్మితోఁ బఱపు
టయున్. అచ్చ. రా. యు. ౪౯౦.

గాడుపుసంగడీఁడు. వి. (గాడుపు + సంగడీఁడు) వాయుసఖుఁడు, అగ్ని.

గీ... ఇంద్రజితుండు దీవి,కరిగి గాడుపుసంగడీఁ
డలర నొక్క,దండ వేలిమి యొనరింప... అ
చ్చ. రా. యు. ౧౩౭.

ఇశ్లే:- గాడ్పుచుట్టము.

మ. జముఁడో వేల్పుల ఱేఁడొ నీళ్లదొరయో చా
గంపురాయండొ వి,క్కొమరుండో విసదారి
తాల్పరియొ సోఁకుంబెద్దయో గాడ్పుచు,ట్ట
మొ... అచ్చ. రా. సుం. ౧౫౧.

గాడ్పుతూపు. వి. (గాడ్పు + తూపు) వాయవ్యాస్త్రము.

చ... గాడ్పుతూపు నె,వ్వడిఁ బఱఁగించి చేయి
దగ వైచెఁ గడిందిగ రాముఁ డత్తఱిన్. అ
చ్చ. రా. యు. ౨౪౬.

గాడ్పుదిండి. వి. (గాడ్పు + తిండి) పవనాశనము, సర్పము, పాము.

(గురుస్తుతి) సీ. ఏదంట యొసఁగునున్నూబది దోస
పుఁదుల్య గాడ్పుదిండులకు వాకట్టుమందు.
అచ్చ. రా. బాల. ౧౧.

గాడ్పుదిండిములికి = నాగాస్త్రము.

ఆ. సోలి యపుడె తెలిసి సోఁకుజో దెంతయు,
నులికి గాడ్పుదిండిములికి నైవ. అచ్చ. రా.
యు. ౩౫౩.

గాఢము. సం. విణ. (అ. ఆ. అ) ౧. అవగాఢము, అవగాహనము చేయఁబడినది. (నద్యాది) ౨. అవగాహనము చేసినది, మునిఁగినది. ౩. గుత్తమైనది, బిగువైనది. (గాఢాలింగనము, గాఢాంగదము, మొ.) ౪. దట్టమైనది. ౫. క్రిక్కిఱిసినది. ౬. మిక్కుటమైనది, అధికము.

గాణ. వి. (సం. గాయనః. ప్రా. గాఅణో. క. గాణ.) పాటకాఁడు; పాటకత్తె.

సీ. గాణ యుంచనఁగను గాయకాభిన చెల్లు..
ఆం. భా. ౨. ౨౭౬.

ఉ. వీణియ మట్టి పంచశరవిక్రమము ల్వచరిం
చుగీతముల్, గాణతనంబు మీఱఁ బలుకంగ
లభాగ్యము నాకుఁ గల్గునే. చంద్ర. ౪. ౧౧౨.

వ... కలమధురకిన్నరీనిక్వాణంబులరాణం బ్రా
ణఁ జెఱుమనిన్నాణంపుఁ గొల్పు బెళుంగుల
ను వేల్పుగాణలు పాడులక్ష్మీనారాయణులక
ళ్యాణంపుఁ బాటలం దీటుకొను తిన్ననిరవం
బులున్ గలసి... మనుచ. ౫. ౬౧.

గాణపతము. సం. విణ. (అ. ఈ. అ) గణపతికి సంబంధించినది.

గాణిక్యము. సం. వి. అ. న. గణికలసమూహము, వేశ్యాసమూహము.

గాణీ. వి. (సం. గాయనీ. క. గాణి) గాయకురాలు, పాటకత్తె.

వ... మఱియు నిక్కలాచలసంతానంబు సంతాన
కుసుమవాసనాసమాగతసారంగసంగీతభంగీత
రంగంబు లుపాంగంబులుగాఁ బాడువేల్పు
గాణీలపాణీరితమాణిక్యవీణామధురరాణా
మృతంబులఁ గరఁగి... వసు. ౨. ౧౧.

క. ఐదువ గాణీలను భా,పాదన గేయముల పేర భార

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తి సతిపై, మోదమున ధవళవర్ణప్రాదుర్భావంబు నెఱపెఁ బలుమఱు నచటన్. వసు. ౪. ౧౨౬.

గాణు. వి. హాని.

క. రాణించిననీకౌఁగిటఁ, బ్రాణేశ్వర నాకు మగుడఁ బ్రాయము వచ్చెన్, జాణలగువారికూర్మికి, గాణు గలుగ నేర దెంతకాలంబునకున్. ప్రబోధ. ౨. ౭౫.(ప్రయోగాంతరములేదు)

గ. మిథ్యాదృష్టిః:-మహారాజ! అహమపి సాంప్రతం నవయౌవనా సంవృత్తా. న ఖలు భావానుబంధః ప్రేమా కాలేనాపి విఘటతే... సం. ప్రబోధ. ౨. ౯౧ పా.

గాణుఁడు. వి. (సం. గాయనః) గాయకుఁడు, పాటగాఁడు.

(గంధర్వవర్ణనము) శా. పక్షంబుల్ లలిఁ దాల్చు కీరనిభదీవ్యద్వాణులున్ గాణులున్. హరి. ఉ. ౭. ౧౨౦.

గాత. వి. (సం. ఘాతః) ౧. దెబ్బ, వ్రేటు, పెట్టు.

స్రగ్ధర...ఖద్దిన్ జెండాడుమ్రాఁకుల్ కవుఁగిటికొలఁదుల్ కత్తి నొక్కొక్క గాతన్. మనుచ. ౮.౫.(ఖద్ది క్రింది ౮.౮.పా)

పంచచా.కటారికానిగాత చేత...రా.వి.౮.౮౭.

౨. ద్రోహము.

సీ...ఎబ్బెరాసి గాతలకొటారు. ఆ. మగనికంటి నెరసు పగలాఁడి. చెన్న. ౨. ౨౮.

గాత. సం. విణ. (ఋ. త్రీ. ఋ) గానము చేయువాఁడు, పాడెడువాఁడు.

గాతము. వి. (సం. ఖాతమ్. క. గాతాము)పల్లము, గోయి.

సీ. గాతము గవి యన ఖాతంబు ... ఆం. భా. ౧. ౧౮౬.

మ. సలుగుల్ ముట్టెలఁ దుంగవేళ్లు పెకలించన్ జెందుగాతాల దిక్కులు గంపింపఁగఁ బడ్డ యేనుఁగులపైఁ గుప్పించి సింగంపుఁబిల్లలు ...చంద్రా. ౨. ౬౮.

గాతవ్యము. సం. విణ. (అ. ఆ. అ) పాడఁదగినది.

గాతి^{1}. వి. (సం. ఘాతిః. క. గాతి) దెబ్బ, చఱపు.

గాతిగొను=కొట్టు.

సీ. ... దేవరాడ్వాహనదండి, యాతుపాళిమరుత్తుల గాతిగొనిన, ధనదుఁ జెందిరి...వరాహ. ౬. ౧౩౦.

గాతి^{2}. వి. గ్రాసము.

గీ. చెఱకులను బెల్లమును జూపి చిన్నవాండ్రఁ, జంపి తొడవులు గొని వచ్చుసాహసమునఁ, బాపముల కెల్ల నొడికట్టి పాయ కెపుడు, శ్వేతుఁ డీరీతి లంజియ గాతికొఱకు. భల్లా. ౩. (శ. ర.)

మ. అగసంస్తంభనహానిగాతి కటు డాయం గాక యార్వాగ్నికిన్, దెగ నాడన్ వసపోనిదుర్యశపుటబ్ధిన్ శక్యమా దాఁటఁగన్. చం. రా. ౬. ౯౦.

శ్లో. అకలశభవలేహ్యాం దుశ్శమం బాడబాద్యైః సం. చం. రా. కిష్కిం. ౯౦.

గాతు. వి=అగాదు.

గాతుగావించు=అగాదు చేయు, ప్రేల్చు.

(సైనికులు) గీ. లెక్క కెక్కుడు గాఁ దూఁగు రేకలాలు... పిరంగు, లొక్క మొగి గాతు గావింపనుక్కు మెఱసె, గుండ్లగుంపులు జడివాన గురిసినట్లు. రంగా. ౩. ౬౬.

గాతుగా=తప్పకుండ.

ద్వి. బేతాళు నొక్కనిఁ బిలిచి నీ వింక, గాతుగా నాకొల్వుకాఁడవై వీరిఁ, గొట్టి యిందఱఁ బనిగొనుచు నిచ్చోటఁ, బెట్టింపు తగుమంచెఁ బెంపార ననిన. ద్వి. హరిశ్చ. ఉ. ౧౬౭౯ పం.

జః గాతుకలఁగు.

గాతుకలఁగు. అ. క్రి. (గాతు + కలఁగు- ఇది బోరుకలఁగువంటిది.) ఖేదిల్లు, పగులు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క...శౌరి తామ్రధ్వజునిన్...గద గొని మస్తకము
గాతుకలఁగఁగ నడిచెన్. జై. భా. ౭.౧౭౯.

గీ. కాద్రవేయులకన్నులు గాతుకలఁగ, భీకరజ
యానకము చఱపించుటయును. వరాహ. ౧౧.
౧౨౧.

సీ. కణఁత లెల్లను గాతుకలఁగి దిక్కరులకుఁ బొ
టపాటుఁ గన్నీటిబొట్లు పడియె. రామా. ౮.
౭౪.

గాతువు. సం. విణ. (ఉ) ౧. రోషణుఁడు, కోపి.
౨. గాయకుఁడు. వి. ఉ. పుం. ౧. గంధర్వుఁడు.
౨. మగకోయిల. ౩. గండుఁదుమ్మెద. (మే. ని.)
౪. అన్నము. స్త్రీ. పృథివి, భూమి. (కే. ని.)

గాత్రము. విణ. స్థూలము.

గీ. ఒమ్ము గాత్రమ్ము గమకము హొమ్ము నాఁగ,
స్థూల మగు...ఆం. భా. ౩. ౨౦.

వి. కంఠము; కంఠస్వరము.

సీ. రహి వుట్ట జంత్రగాత్రముల రాల్గరఁగించు వి
మలగాంధర్వంబు విద్య మాకు. మనుచ. ౨. ౪౩.

గాత్రము. సం. వి. అ. న. ౧. కళేబరము, శరీరము. ౨. అంగము, అవయవము. ౩. ఏనుఁగుయొక్కముందటిపిక్కలు లోనగుచోటు, గజాగ్రజంఘాది దేశము. (మే. ని.)

గాత్రసంకోచి. సం. వి. న్. పుం.–అవయవములను సంకోచింపఁజేయునది–నల్లతొండ. (రా. ని)

గాత్రానులేపని. సం. వి. ఈ. స్త్రీ. పరిమళము గలలేపనద్రవ్యము.

గాథ. సం. వి. ఆ. స్త్రీ. ౧. చరిత్రము. ౨. గానము, పాట. ౩. ప్రాకృతభాష. ౪. (ఛంద) ఒకానొకవృత్తము. (మే. ని.)

గాథకుఁడు. సం. విణ. (అ. థికా. అ.) గాయకుఁడు, పాడెడువాఁడు.

గాద¹. వి. ౧. కదుము, బొప్పి, గాదము.

ఉ...మేను పెనుగాదలు గట్టఁగ వ్రేసికొంచుఁ
ద, న్మై చ్చకయున్న వానిఁ గని మేగరు దా
ల్పఁగ నిట్లు వల్కె నన్. వాసిష్ఠ. ౨. ౧౯౨.
('గ్రాద' శ. ర. పా.)

౨. చెమటకాయలతిఱచు. (శ.ర.)

గాద². వి. (సం. గాథా) వృత్తాంతము, సమాచారము.

గీ...తత్ప్రాణసఖులు, దేవకీదేవి కీమాట దెల్పకు
న్నఁ, గా దనుచుఁ జేరి చెలి యున్నగాద
దెలిపి,రి... విజ. వి. ౩. ౬౮. (ప్రయోగాం
తరము కనఁబడ లేదు.)

గాద³=గాదము².

సీ. పైరు మునుఁగ గాద బలిసినచేలలోఁ దెరలక
కలుపులు దీసి తీసి. ఉ. హరిశ్చ. ౪. ౧౩.

గాదము¹. వి. గాద, కదుము, ఘాతభవగ్రంథి.

గీ. గాద మనఁగను బొప్పి నాఁ గదుము నాఁగఁ,
దగును ఘాతభవగ్రంథి...ఆం. భా. ౨. ౧౩౦.

గాదము². వి. కసవు, గడ్డి.

సీ. గడ్డి గాదము గవతము కసవు కవను, ఫుల్లు
పూరి యనంగఁ జెల్లును దృణసంజ్ఞ...ఆం.
భా. ౨. ౭౬.

చ. అలఘుబలాఢ్యుఁ డయ్యును దయాళువు గా
వున శాంతచిత్తుఁడై, నిలిచినతండ్రికాలమున
నెమ్మది గాదములోనిదోసకాయలువలె ను
న్న రాజులు బలారిభయంకర నిన్న నట్లు
కాఁ, దలఁచిరి దాడివెట్టి భుజదర్పముఁ జూపు
ము వేయు నేటికిన్. వరాహ. ౩. ౨౪.

గీ...గాదమున మాటుపడి యున్నకాయవోలె.
విక్ర. ౪. ౬౦.

గాదిలి. వి. ౧. కూర్మి, ప్రేమ.

గీ. అలరుఁ జుట్టము కూర్మి గాదిలి యనంగ. ఆం.
భా. ౩. ౪౬. ఆం. శే. ౬.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౨. చుట్టము. ఆం. భా. ౩. ౪౬.
౩. ప్రియుఁడు, భర్త; ప్రియురాలు, భార్య.
ఉ...ధర్మభా, గమ్ములకర్త భారతికి గాదిలి ము
వ్వురతొల్త పేరు...హరి. పూ. ౧. ౩.
ఉ...అల్కతోఁ, గన్నుల నిప్పు లొల్క హరు
గాదిలి దక్షునిఁ జూచి యిట్లనున్. కు.సం.౨.
౧౬౩.
విణ. ప్రేమపాత్రము.
సీ. కాశిరా జనువానిగాదిలికూఁతులఁ గవలవా
రల నతికాంతిమతుల. భార. సభా. ౧.౧౩౫.
(తల్లి కొడుకును పిల్చుట) ద్వి...యక్షేశసఖుని
సన్నిధిఁ బ్రసాదంబు గొనఁగ నాగాదిలి
రావె. బస. పు. ౪. ౪౪౬ పం.

గాదియ(దె)=గాదె.
సీ. ఎదురుమాఱినపందిఁ గదిసి గాదియక్రిందివం
దికొక్కని మోరఁ బట్టి కడపు...గీ. అధిప
దేవరబంటు గన్నట్టివట్టి...రా. వి. ౩. ౪౫.
ద్వి. గంభీర మగుకొల్చుగాదెలలోన ... వండి
తా. దీక్షా. ౪౪. పా.
సీ...కుసూలాభిధ గాదె యనంగను గరిసె య
నఁగ. ఆం. భా. ౨. ౨౪౦.

గాధము. సం. విణ. (అ.ఆ.అ) మెరకగా నున్నది, లోఁతు లేనిది. (వ్యతి. అగాధము.) వి. అ. న.౧. లోఁతు లేనిచోటు, మెట్ట, మెరక. ౨. స్థానము, చోటు. ౩. లిప్స, సంపాదింప నిచ్ఛ.

గాధి. సం. వి. ఇ, న్. పుం. విశ్వామిత్త్రునితండ్రి.

గాధేయుఁడు. సం. వి. అ. పుం. గాధిపుత్త్రుఁడు, విశ్వామిత్త్రుఁడు.

గానము. సం. వి. అ. న.౧. పాట. ౨. ధ్వని.(శే.ని.) ౩. పోవుట. ౪.స్తుతి. (వాచ.)

గాని. సం. విణ. (న్. నీ. న్.) ౧. పోవువాఁడు.౨. పొగడువాఁడు. ౩. పాడెడువాఁడు, గానము చేయువాఁడు. (వాచ)

గానిని. సం. వి. ఈ. స్త్రీ. కంఠస్వరము తేటపఱచునట్టియొకమూలిక, వచ, వస †. (వాచ)

గానుఁగ(న్గ)=గానుఁగు. (క. గాణ. త. కాణమ్.) నూనె చెఱకురసము మున్నగునవి తీయుయంత్రము.
సీ. తిలయంత్రసంజ్ఞయై యలరు గానుఁగ యన...
ఆం. భా. ౨. ౩౦౨.

గానుఁగరోఁకలి=గానుఁగాడుట కుపయోగించు రోఁకలి.
చ...తదంగము లొండొకటిం బొరింబొరిం, గది
యఁగ నొక్కి నొక్కి పెనుగానుఁగరోఁకట
నిక్షుఖండముల్, చిదుపుతెఱంగునం జిదియఁ
జేయుదు...పరమ. ౧. ౭౯.

గానుఁగపట్టె=గానుఁగ ఆడునపుడు గానుఁగవారు కూర్చుండుపలక.
ఉ. ఈనలినాక్షి దాఁ దిరుపుటెద్దుఁ బ్రతోదము
మోపి రొప్పుచున్, గానుఁగపట్టెపైఁ దిరుగుఁ
గట్టెఁడి టిట్టిభ మందరాద్రిమం,థానకమధ్య
మానతిమిధామజలభ్రమిమండలం బధి,ష్ఠాన
ముగా భ్రమించునలసంపద చేడియఁ బోలకుం
డునే. క్రీడా. ౧౦౩.

గానుఁగఱోలు=ఱోటివలె నుండు గానుఁగభాగము.
సీ. బూరుగుపెనుమ్రానుపాడవు గానుఁగఱోటివల
ము దేహము దాకవంటినోరు. చంద్ర. వి.౧.
౭౫.

గానుఁగు(న్గు), గానువు=గానుఁగ. వి.నూనె లోనగువానిని దీసెడియంత్రము.
క...అతనివంశం బెల్లన్, గానువునఁ బెట్టి యా
ర్చిన, నేనియుఁ జాల దిది పెద్దయే దక్షునకున్.
కు. సం. ౨. ౨౯. (చూ. కల్లుగాన్గు.)

గానుఁగు(గ)ది=తిలఘాతుకురాలు.
ఉ. మీనవిలోచనంబులుకు మీటిన ఖంగనుగుబ్బ
చన్నులున్ ...మంద యానముం,గా నొనరిం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చి దీని గణికామణిఁ జేయక నిర్దయాత్ముఁడై, గానుఁగదానిఁ జేసినవికారవిధిం దలమొత్తఁ గాఁదగున్. క్రీడా. ౧౦౪.

గానుఁగు(గ)వాఁడు=తిలఘాతుకుఁడు.

సీ...తిలఘాతుకుం డొప్పఁ దెలికవాఁడు, గానుఁగవాఁడన...ఆం. భా. ౨. ౨౭౫.

గానుఁగాడు=(నువ్వులు మొదలైనవి) గానుఁగలోఁ బెట్టి ఆడు.

(వ్యవ) దినమునకు ఎన్నినువ్వులు గానుఁగాడుదురు.

సా: గానుఁగుఱోటిలో చేయి పెట్టి పెరుమాళ్లకృప యన్నట్లు.

జ: గానుఁగుఁబిండి.

గానుఁగు(న్గ)ఁబిండి. వి.(గానుఁగు+పిండి) తెలికపిండి, పిణ్యాకము.

క.దుండిగపాకుం గానుఁగుఁ,బిండియు నుపకడఁ బొరఁటి ప్రేమం దినఁగా, రెండయిదుదినములకుఁ దా,ముండుట లేదనుచుఁ బోవు నుగ్రపు బల్లల్. (చికి. చి. ని.)

సీ...తిలపిష్టమున కగుఁ దెలికపిండి. గీ. గాన్గఁబిండి యనంగ...సాం. ని. మాన. ౪౬.

గాబ=గాబము. వి. తృణవిశేషము. (శ. ర)

ఉదా: ఇక్కడ గాబ యెక్కువగా పెరిఁగినది.

ద్వి. గాబకోరిందలఁ గడు దట్టమైన. ద్వి. పరమ. ౬. ౪౯౯ పా. ౪ పం.

గాబము=గాబ. (శ. ర.)

గాబరా. వి. (హిం. గాబరా. బ్రా. మిశ్ర.) భయము, తొందర, కలవరము. (శ. ర.)

గాబాగూబీ. వి. అడావుడి, గడబడ.

క. నీబానిసతొత్తిది దయ,చే బాసల నిచ్చి చాలఁ జేపట్టు మీఁకన్, గాబాగూబీ నేయక, నీబంటిని గూడు గుడుపు నిత్యము సామీ. చంద్ర. వి. ౩. ౧౪౭.

గాబు. వి. మూతివెడల్పు గలపెద్దపాత్రము, కొప్పెర.

గీ. గాబు కొప్పెర యనఁగను గర్పర మగు...ఆం. భా. ౨. ౨౪౫.

సా: గాబు వచ్చి కడముంతలోఁ దూఱినట్లు.

గామ. వి. పిపీలికావిశేషము. (శ. ర.)

ద్వి. ఓసి యమంగల్య మొదవ నేడ్చెదవొ,యీసంధ్యప్రొద్దు మాయింటిముందటను, గలగొని చీమల గామలవలెను, జెలఁగుచు ముందఱ శిశువు లాడఁగను. ద్వి. హరిశ్చ. ఉ. ౧౭౯౪ పం.

గామి. సం. విణ. (న్. నీ. న్.) ౧. పోవునది. ౨. పొందునది.

గామిడి. విణ. (సం. గ్రామణీః) ౧. శ్రేష్ఠుఁడు, ఉత్తముఁడు.

మ...ఊరిగా,మిడిబాఁపల్ చనుదెంచి రద్ద్రుపద భూమీభర్తయిల్ చేరఁగన్. పాంచాలీ. ౪. ౩౭.

క. కడకడయొడయనిముంగై, కడియపుసన్నైత్తఁ బండుగామిడి మన్నుం,బడఁతుకకై యిష్వాసి, యొడ లూనినవాఁడు నూనె యుక్కు దలిర్పన్. అచ్చ. రా. బాల. ౯౬.

౨. పీనము, బలిసినది.

ఉ. మోమఖిలంబుఁ గన్నుఁగవ ముచ్చట మీఱఁగ వక్షమంతయున్, గామిడిచన్నుదోయి కనుఁగొను సమస్తము మిన్న...బిల్హ. ౩.౬౭.

౩. గయ్యాళి.

ఉ. ఆమహితాత్ముఁ డొక్కనెలయాలికి మిక్కిలి తాను గూర్చువాఁడై మమత న్మెలంగుచు నొకప్పుడు నేమియు నీయకున్నచో, గామిడి దానితల్లి విటకంటకి యిల్వెడలింప వంచెచే, భామినియింటిపంచ బహుభంగులఁ జింతిలుచుండ నవ్విటిన్. విప్ర. ౪. ౪౨.

౪. దుష్టము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ద్వి. నామీఁదికొమ్మేల నఱకెదు రోరి,గామిడిగొల్ల యీకాననంబునను, మాకు నీడై యున్న యీకొమ్మె కాని, చేకొని నఱకంగఁ జెట్టులు లేవె. బస. పు. ౩. ౧౧౨౫ పం.

ఉ. ఏ మనుదాన నేకరణి నే మనుదాన వియోగ సాగరం, బే మని యీఁదుదాన గతి యే మని పల్కెడువారిఁ గాన హా,గామిడిదైవ మీవితముగా మిడిమేలపుఁజేఁత నిర్దయన్, సీమలు గానిసీమలకుఁ జెల్వఁడ యేఁగఁగఁ దెచ్చె నక్కటా. శశాం. ౨. ౧౩౩.

జ: గామిడికత్తె, గామిడికాఁడు, గామిడిపంది.

గామిడికత్తె=గామిడి. (గామిడి + కత్తె - స్వార్థమున)

(దుష్టురాలు)

ఉ. సీమపాలంతు లెల్లఁ దమచేతికి వచ్చినదాఁక నోయి నా,సామి వితీర్ణికర్ణ యన సాగుదు రంతటిలోన నోయి నీ,గ్రామము నామ మెయ్యది యొకో యనఁ జూతురు కూఁతు రావగన్, గామిడికత్తె గాదు మిముఁ గన్నులఁ గప్పకొనంగ నేరుచున్. బహు. ౫. ౧౨౨.

గామిడికాఁడు. వి. (గామిడి + కాఁడు) వరాహయూథపము,పందికదుపునకు మొనగాఁడైనపంది.

గీ. పంది సలు గేకల మ్మనఁ బరఁగు ఘృష్టి, తనరు గామిడికాఁ డనఁ దద్గణేశుఁ,డు...ఆం. భా. ౨. ౭౨.

గామిడిపంది=గామిడికాఁడు. (గామిడి+పంది)

సీ. ఘురఘురధ్వనులతోఁ గోఱలకొనఁ జిమ్ము గామిడిపందులఁ గని తొలఁగక.మల్లు పు.౧.౫౯.

గాము. వి. (సం. గ్రహః) ౧. పిశాచము.

ఆ... బూచి,గాము సోఁకుసత్తి గాలి దయ్యము బూత,మనఁ బిశాచసంజ్ఞ లలరు నభవ. ఆం. భా. ౧. ౬౩.

గీ. నిప్పు ద్రొక్కినరీతిని నిలువ దెచట,గాము సోఁకినరీతిని గలవరించు,విఱిగి తల మిన్ను పడినట్లు విన్నఁబోవు, భావజునిధాటిఁ గలఁగి రాధావధూటి. రాధికా. ౨. ౧౯.

చ. కలువలగోము జక్కవలగాము వియోగులబాము...చంద్రుఁడు దోఁచెఁ దూర్పునన్. ఘటికా. ౨. ౧౮౩. (ఇట 'పీడించువాఁడు' అని భావము.) భార. సౌ. ౧. ౧౫౬.

౨. సూర్యాదిగ్రహము.

సీ... నాలు,గపలగనంబున నన్నిగాములును మేల్చూడ్కులఁ దనరార వేడ్కఁ బొదలి, మొదలివెలంది రామునిఁ గాంచె...అచ్చ. రా. బాల. ౭౮.

గీ. కాముఁ డనఁగ నెంత గండుఁగోయిల యెంత, సోముఁ డెంత గాలి నేమ మెంత,భీము రాము గాముఁ బాముఁ బ్రార్థించిన, భామ వారిగర్వభంగ మగును. కవిరా. ౩. ౧౫౩.

గాములమేటి=సూర్యుఁడు, గ్రహపతి.

ఉ. గాములమేటి లోకములకన్ను తమమ్ములమిత్తి యామినీ,భామ తొలంగుబావ ... భానుఁడు తూర్పునఁదోఁచె నత్తఱిన్.కృ.శకుం.౩.౫౭.

ఇట్లే: గాములఱేఁడు.

ద్వి. కలువలపగవాఁడు గాములఱేఁడు. ద్వి. హరిశ్చ. పూ. ౨౨౦౧ పం.

గాముకము. సం. విణ. (అ. ఆ. అ) పోవునది.

గాముకోసు. వి. ఊరిచుట్టుకోట. (చి. ని.)

గాయకము^{1}. వి. (త. కాయకం = వ్యామోహము) మాయ, వంచన.

గీ. చాయవాటులు సన్నలు గాయకములు, మెచ్చులును దచ్చనలు పొరపొచ్చెములును, దగవులును వారకాంతావితానములకు, జలజలోచనలార నైసర్గికములు. కాశీ. ౪. ౩౦.

విణ. వంచకము.

గీ. ఓసి పాపాత్మురాల నీ వేసదారి,గాయకపుసుద్దు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లెల్ల నాకాశవాణి, తెలుప విని వచ్చి ...సారంగ. ౩. ౨౦౮.

ద్వి. మృత్యువు గిత్యువు మెసవంగ వెఱచు,నత్యం
తవజ్రమయం బగు నిదియు, గాయకంబులు
వల్కఁగా లేము గాని, కాయసిద్ధులు చూపఁ
గలము మే మనిన. ప్రభులిం. ౮. ౧౨౮ పా.
౨౩ పం. (గాయకములు:-కపటవచనములు.)

గాయకము². విణ. ప్రియము, ఎక్కువవెల గలది.

ఉదా:ఈయేఁడు మిరెపకాయలు గాయకముగా నున్నవి.

గాయకుఁడు. విణ. ప్రౌఢుఁడు.

ఉ. ప్రాయపుగాయకుల్ వెలనెపాన నెగాదిగఁ
జూడ నేర్పు లౌ,రా యివి దండమీఁదఁ గొ
సరం దొరఁకొంటిరి మంచిసాములే, పో యి
టు లైనచో సరసము ల్గద మా కిపు డంచు న
ప్పురిం, గాయజుతూపు లమ్ముదురు కందువమా
టలఁ బుప్పలావికల్. విజ. వి. ౧. ౧౮.

ఉ. గాయకుఁ డొక్కగాయకశిఖామణి యాయె
డఁ దద్గురున్ విప,ర్యాయతవృత్తి వర్తిలు ప్రి
యవ్రతనూనునిఁ గాంచి వైశ్యరా,ధేయ సు
ధీజనావలివిధేయ భవత్సుతుఁ డిచ్చినట్టికా,
శేయముఁ గంటె దానగుణశేఖరుఁ డంచుఁ బ
దంబు వాడినన్. బహు. ౫. ౧౪౮.

గాయకుఁడు. సం. విణ. (అ. యికా. అ) ౧.పాట పాడువాఁడు. ౨. నర్తకుఁడు, నటుఁడు.

గాయత్. సం. శత్రు. గానము చేయుచున్న.

గాయత్రి. సం. వి. ఈ. స్త్రీ. ౧. ద్విజులు సంధ్యోపాసనయందు జపించుమంత్రవిశేషము; దేవతావిశేషము. ౨. ఆఱుఅక్షరములఛందస్సు. ౩. ఖదిరము, చంద్రకీ.

గాయనము. సం. వి. అ. న. పాడుట; పాట.

గాయనుఁడు. సం. విణ. (అ. ఈ. అ)పాట పాడువాఁడు.

గాయమానము. వి. శస్త్రవిద్యాభేదము, ఒకవిధమగుసాదన.

వ...లోబిత్తరియు వెలిబిత్తరియు సర్వాంకుశం
బును మొదలుగాఁ గలపదిరెండుగాయమానం
బులును... ప్రబంధ. ౬౭.

సీ...సాదకాఁ డనఁగను శస్త్రదక్షుఁ. గీ.డలరుఁ
దద్విద్య సాదన యనఁగ నెగడు, నలుకు పరు
వడి గాయమానంబు విసరు,మొన లనంగను ద
ద్భేదములు చెలంగు. ఆం. భా. ౨.౨౦౫.

గాయము. వి. (క. గాయ. త. కాయం) కత్తిలోనగువానితాఁకునఁ గల్గుదెబ్బ, క్షతి, నలుకు.

శా...అతఁడున్ రాకాసి మేల్బంతిపైఁ,దేజారం
బెడిదంపునారసము లెంతేని న్వడి న్వైరి
మే,న్గాజుంబూసకు సందు లేక కదియం గా
యంబులం జేసినన్. ఆచ్చ. రా. యు. ౫౦౩.

క. ఇవి పందికొమ్ముగాయము, లివి సింగపుఁగోఱ
జీర లివి యేనుఁగుపో,ట్లివి పులిగోరులచెనకు
లు, నువుగింజకుఁ జోటిడదు తనువు గనుము
నృపా. రా. వి. ౩. ౮౭.

గాయముచేయు=గాయము కలదిగాఁ జేయు.

వ...కయ్యంబునఁ బాఱఁ బాఱఁ గాయంబు గా
యంబుసేసి ...ఆము.౬.౯౬. (వ్రాఁతప్రతి.)

గాయము. సం. వి. అ. పుం. ౧. పాడుట.౨. పాట,

గార¹. వి. (సం. క్షారః. క. గారె. త. కారై.)౧. గోడలోనగువానిపూఁతకై ఇసుకఁ జేర్చి దంచినసున్నము.

సీ. కంకర బెఁదడి గార సోద యనంగ లేపవిశే
షమై తోఁపఁ దగును. ఆం. భా. ౨.౧౬.

సీ. చికిలిప్రాఁగెంపుటిట్టికలగోడలు వెట్టి వజ్రంపు
గారలపను లొనర్చి. ఉ. రా. ౨. ౯౨.
పాండు. ౫. ౨౯౮.

౨. డాఁగు, మఱక.

ఉదా: తాంబూలపుగార.

౩. పట్టు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉదా: కంటికి నల్లమందుగార వేసినారు.

౪. రత్నదోషవిశేషము.

క. ఈరత్నమునకుఁ బ్రుప్పియుఁ, గారయుఁ గర్కశము ననఁగఁ గసరులు మూఁడే, పారు నవి యెల్లఁ దెలియక, వారక ధరియింప జగతి వల దెవ్వరికిన్. రత్న. ౨౭.

జ: గారకాఁడు.

గార^{2}. వి. ౧. ఇంగుది, ఒకానొకచెట్టు. (దీనికి సాలగ్రామనిఘంటువులో 'జలజంతువినాశక' మనుపర్యాయపదము కలదు. సాల.ని.౬౭౦ పా)

గీ. గాలములు వైచువా రవి కావటంచుఁ, బెనువలల వేయువా రవి పనికిరావటంచు వడి గారచెక్కకై యఱచువారు, నైనయసురుల కనియె మత్స్యంపుమూర్తి. దశా.౧.౨౬౯.

సీ... గార యనంగ నలరు నింగు.గీ.దియు...ఆం. భా. ౨. ౪౮.

౨. గారచెక్కతో తీసినగంధము.(ఇది త్రాఁగిన చేఁపలు మత్తెక్కి పడిపోవును. బ్రౌ.)

గీ. గారఁ ద్రావినమీనుసంగతి మనోజ, వేదన నతండు పొరలఁ దన్వియు నెఱింగి, తనవలకుఁ జేరెఁబో బోడిదాస రనుచు, డెందమునఁ జాల సంతస మందె నంత. వైజ. ౨. ౧౪౦.

ఆ. వలలు దాఱ నింక వచ్చి జాలరివేఁట, కాఱునేఱు గలఁచి గారవెట్టి, మిడిసిపోవనీక మెడఁ బట్టుకొనియెద, రప్పు డెందుఁ జొత్తు ననఘుచరిత. భాగ. ౭. ౬౯౬. ద్వి. తి. సా. ౪౨ పా. ౧౧ పం. దశా. ౧. ౧౫౪.

గారపిండి=గారకాయలపిండి.

ద్వి. మొనసి తిలోదకములు వోసి వగలు, పెనఁగొన మఱి గారపిండిచేఁ బుణ్య, ధను లర్థిఁ బిండప్రదానము ల్చేసి. రం. రా. అయో.౧౩౭ పా. ౨౯ పం.

గారకాయ=ఇంగుదీఫలము; గారకాయలో మందుకూరి చేసిన ఒకానొకబాణసంచు.(వా)

గారనూనె=ఇంగుదీతైలము, గారకాయలనుండి తీయునూనె.

గార^{3}. వి. ఒకజాతిచేఁప. (బ్రౌ)

గారకాఁడు. వి. (గార^{1}+కాఁడు) నూసరి,గచ్చుపని చేయువాఁడు.

సీ...మీఁఱు నూసరి యన గారకాఁడు ... ఆం. భా. ౨. ౨౭౨.

గారడము. వి. (సం.గారుడమ్. క. గారడ. త. కారడం) ౧. విషమంత్రము. (శ. ర.) ౨. మాయ.

గీ. గారడపురక్కసుని నెందుఁ గానకుండి, రి... అచ్చ. రా. యు. ౩౨౮.

క. తలఁపున నిది గారడ మని,తలఁపకు మాసింగఁడల్లతరిగొండదరిన్, దల మోచి తెచ్చినవి యివి,తల నుంచుము పసిఁడితాయెతల నుంచి నృపా. శుక. ౧. ౧౫.

జ: గారడి, గారడీ, గారడీఁడు.

గారడి. వి. (గారడము+ఇ)పాములు పట్టువాఁడు, గారడీఁడు.

గీ. వ్యాళసంగ్రాహినామమై వఱలు గార,డీఁడ నంగను బాములవాఁ డనంగ, గారడి యనంగ...ఆం. భా. ౧. ౧౪౭.

గారడీ=గారడము. వి. (√ గారడము. క. గారడి) ఇంద్రజాలము; మాయ. (బ్రౌ, వా)

గారడీఁడు. వి. (గారడి+ఈఁడు-స్వార్థమున) ౧. గారుడమంత్రము తెలిసినవాఁడు, పాములవాఁడు.

ఆ. అను వెఱింగి భూపుఁ డనుపామఁ బట్టియా, డించు మంత్రి గారడీనికరణి. ద్వా. ౧. ౧౯౪.

గీ. వ్యాళసంగ్రాహినామమై వఱలు గార,డీఁడ నంగను బాములవాఁ డనంగ, గారడి యనంగ ...ఆం. భా. ౧. ౧౪౭.

౨. (గారడీ+ఈఁడు) ఐంద్రజాలికుఁడు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గీ. ఐంద్రజాలికసంజ్ఞయై యలరుచుండు, గారడీఁ
డన...ఆం. భా. ౨. ౨౮౯.

గారము. వి=గారవము.

(అపేక్ష; వలపు.)

సీ. కందుకక్రీడపై గారంబు పచరించుహస్తాబ్జము
లఁ బూనె సతీమాల. హర. ౪. ౧౧.

(ఆకాశవాణిమాట) ద్వి. సకియ నీయింటికి సారం
గధరుఁడు, ఒకపావురమువెంట నుటికి రా లే
దె, రాఁగానె నీవు గారముచేయ లేదె, బా
గుగా నీకాళ్లఁ బడి మ్రొక్క లేదె. ద్వి. శ. సా.
౩. ౧౦౪ పా. ౧౨ పం.

(మైత్రి.)

గీ. పొం దొరిమె పొత్తు గారము పొందిక యనఁ,
బరఁగుచుండును మిత్రభావంబు... ఆం. భా.
౨. ౧౮౬.

విణ. అధికము.

క. సూరెల ముదికాముదిసిం, గారము గార మయి
పాముకన్వలె మెఱుఁగుల్, వాఱుచెలువారు
నొక తెలి, పారువ మిట వ్రాలె వెలుఁగువడి వడిఁ
జూడన్. సారంగ. ౨. ౨౧౯.

గారవము=గారము, గారాబము, గారాము. వి. (సం. గౌరవమ్. ప్రా. గారవం.) ౧. గౌరవము, ఆదరము.

ఆ. మత్స్యవిషయరాజ్యమహిమకు యుక్తుఁడు,
గాఁ దలంచె నేని గారవమున, నట్లు చేసి భక్తి
ననుచరింతు నమాత్య, సుతసుహృద్భటార్య
యుతము గాఁగ. భార. విరా. ౧. ౧౮౮.

౨. గొప్పతనము.

సీ. నిండుఁగొల్వున నను గూర్చుండి ధర్మజుతోడఁ
గార్యంబు దెలిపెడిగారవంబు. దశా. ౧.౯౪.

౩. ప్రేమ, అనురాగము; వాత్సల్యము.

క. ఈరాజు రాజముఖియును, గారవమునఁ గల
సి మెలసి కందర్పసుఖ, శ్రీరతులై విహరించె
ద, రీరీతిని మనము నునికి యెంతయు నొప్పన్.
విక్ర. ౯. ౮౫.

క. ఆరాజర్షియు దానికిఁ, గారణ మమ్మునియు గాఁ
బ్రకాశజ్ఞానో, దారమతి నెఱిఁగి కన్నియ,
గారవమునఁ గొని పులస్త్యుకడకుం జనియెన్.
నిర్వ. ౨. ౨౯.

౪. ముద్దు, లాలనము.

గీ. చెంచుఁజిలుకరాకుఁ బోణులచేఁత లెల్ల, నళిన
యింతురు పర్ణశాలాంతరములఁ, దండ్రు లెం
దేని చనునప్డు తల్లు లెదుర, గారవము సేయ ము
నికన్యకాజనంబు. హర. ౫. ౩౯.

౫. రీతి, విధము.

సీ. శిబిపోలిక మరుత్తుచెల్వునను దిలీపుకరణి సు
హోత్రునిగారవమున. విక్ర. ౨. ౬౫.

జ: గారవించు, గారవిల్లు.

గారవించు. స. క్రి. (√ గారవము) గారవము చేయు.

(ఆదరించు.)

గీ. నాకుఁ బ్రాణంబుప్రాణమై నన్నుఁ దన్న, కాఁగ
భావించి యాదేవి గారవించు. భార. విరా.
౧. ౩౧౬.

చ. అనవుడు నక్క రాఁ బనిచి యప్పులి గౌఁగి
టఁ జేర్చి బాష్పముల్, గనుఁగవఁ గ్రమ్మ నున్
బలుకులం దగఁ బెద్దయు గారవించినన్. భా.
ర. శాం. ౩. ౯౪.

(గౌరవముచేయు.)

శా...నన్నన ఘ శ్రీనాథాఖ్యునిం బిల్చి, సత్కా
రం బొప్పఁగ గారవించి పలికెన్ గంభీరవా
క్ప్రౌఢిమన్. నైష. ౧. ౧౨.

(లాలనచేయు)

సీ. తనమంజులాలాపతతిఁ గూడి భాషించుకీరం
బు నొక కేల గారవించి. విక్ర. ౨. ౨౯.

సీ...కార్తికేయుని శూలి గారవించి, ముద్దాడు
నెడ...ఉ. హరి. ౫. ౬.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గారవిల్లు(లు). అ. క్రి. (√ గారవము) గారవము నొందు.

(లాలనమును పొందు)

(బభ్రువాహనుని శైశవవర్ణన.) సీ. తనవంశకర్త నుత్పలబాంధవునిఁ బోలుఁ గరము లర్మిలిఁ జాఁచి గారవిలుట. విజ. వి. ౨. ౮౦.

(అనురాగమునొందు, వలపుఁ జెందు.)

క. చెలువా పదివే లైనను, విలువా నినుఁ జూచి గారవిలువారలకున్. చంద్ర. ౮. ౧౧౮.

(గౌరవము నొందు)

ఉ. ...తమ్ములు గల్గి గారవిలుధన్యులసంపద కేటి లెక్క...ల. వి. ౩. ౫౫.

గారాబము. వి=గారవము.

(వాత్సల్యము.)

(రేవతి)ఆ.ఏఁటఁ బెంచుదానిఁ బూఁటఁ బెంచె నటంచు, జనులు పల్కు పలుకు సత్యముగను, గన్నతల్లి మిగుల గారాబమునఁ బెంపఁ, బెరిఁగెఁ జైత్రలతిక పెంపు మీఱ. దశా. ౭. ౭౦.

(గొప్పతనము)

క. వారలలోఁ గౌసల్యా, నారీమణి యఖిలపావనశ్రీమద్గ,ర్భరూఢలక్షణంబుల,గారాబముఁ జెంద విభుఁడు గడు రంజిల్లన్. రామా. ౩. ౭౧.

విణ. ప్రేమాస్పద మైనది, ప్రియము.

సీ. రాజశేఖరునిగారాబంపుఁబూఁదోఁట విపులామహాదేవివెల్ల చేల...గీ... అంబురాశి. చిత్రభా. ౫. ౫.

గారాబు. విణ. ప్రియము.

గీ. సోమమకుటునిగారాబుజోటి యైన, దక్షవాటికఁ బ్రతిమహోత్సవమునందు. భీమ. ౩. ౬౨.

సీ. కమలాప్తసారథిగారాబుఁదమ్ముండు ...పారి. ౨. ౬౧. అచ్చ. రా. యు. ౮౬౧.

గారాము. వి=గారవము.

(గొప్పతనము)

సీ. మారేడుపండులగారాము సెఱచునీయొలచన్నుఁగవ వేడుకలఁ బొనర్చె. భార. అను. ౧. ౫౦.

శా. ఈరూపే కలలోపలం గలసె న స్నేరూపునం జేరు నా, కీరూ పింతటిమేటిరూపసికిఁ దా నిల్లాలుగా నోమున,గ్గారా మేలలితాంగికిం గలుగు...ఉ. హరి. ౫. ౧౫౫.

(ఆదరము.)

క. ఆరాజు సేయునెయ్యము, గారామును జెప్పెదీవు గడుఁ దీపుఖగా. భార. ఉద్యో. ౧. ౩౮౦.

(మరియాద, గౌరవము.)

ఆ.విగతనాథ లైనమగువలగారాము, సెడక యుండునట్లు నడపికొనుచు. భార. మా. ౧౬౫.

(కామోద్రేకము)

శా. ఆరామామణిమీఁది ప్రేమమున నిట్లారామసీమాసరో,వారంబు ల్దిలకించి యందు నతిదుర్వారంబులై మీఱుభృం,గారావంబులచే ననంగరుజ వొంగారం గురంగాక్షిశృం,గారాగారముఁ జేరి తాల్మి నిలుపంగా రాక గారామునన్. వసు. ౩. ౭౩. (చూ. ౭౮.)

విణ. అనుఁగు, ప్రియ మైనది.

సీ...భూరిశ్రవసుఁడు నీదు, గారాపుఁబట్టి... భార. స్త్రీ. ౨. ౧౨౬.

శా... మారయకుఁ బుణ్యాచారభీమాంబకు,గ్గారా మైనతనూజు నన్నఘు శ్రీనాథాఖ్యునిం బిల్చి...నైష. ౧. ౧౨. నీలా. ౧. ౧౨.

(గౌరవపాత్రము)

క. దేవకియును రోహిణియును, రేవతియును రుక్మిణియును బ్రియము లెసఁగ సం,భావనలొనర్ప గారా,మై వెలసె బలీంద్రుపౌత్రి యదుతతి కెల్లన్. హరి. ఉ. ౭. ౨౯౯.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గారిత్రము. సం. వి. అ. న. అన్నము. (కల్ప)

గారు. వి. పౌ. ఇది తఱచుగా స్త్రీసమములగునేక వచనాంత దేశ్యశబ్దములకుఁ గొన్నింటికి చివరఁ జేర్పఁబడి పూజ్యతను దెలుపును.

ఉ... కూరిమియల్లు నంపుచో, నెట్టివిషాద మాత్మనుదయించెనొ మామ నత్తగారికిన్. నైష. ౨. ౪.

గీ. కదిసి నిలుచున్న సౌమిత్రి వదినెగారి, జిలుఁగు నవ్వులు మగపాలచిలుకతాళి, ననఁగి పెనఁగఁ ద్రిలోకమోహనవిలాస, ధాముఁడై మించె సీతాభిరాముఁ డపుడు. ఉ. రా. ౬. ౧౯౯.

ద్వి... మసణయ్యగారు... పండితా. దీక్షా. ౬౦పా.

ఉదా: నాయఁడుగారు, సోమయాజులుగారు.

ఉ. నన్నయభట్టుగారు యజనం బొనరించినచోట జమ్మిచెట్టున్నది... (చాటువు)

గారుడము. సం. విణ. (అ. ఈ. అ) ౧. గరుడాకారము గలది. (వ్యూహము, మొ.) ౨. గరుడసంబంధమైనది, గరుడుఁడు దేవతగాఁ గలది. (అస్త్రమంత్రాది) వి. అ. పుం. న. ౧. గరుడపచ్చ. ౨. విషమంత్రము. ౩. గరుడాస్త్రము. ౪. గరుడవ్యూహము. ౫. బంగారు. ౬. గరుడపురాణము.

గారుడికుఁడు. సం. వి. అ. పుం. విషవైద్యుఁడు, పాములవాఁడు.

గారుత్మతము. సం. విణ. (అ. ఈ. అ) ౧. గరుడాకారము గలది. (వ్యూహము, మొ.) ౨. గరుడుఁ డధిదేవతగాఁ గలది. (అస్త్రము, మొ.) వి. అ. న. గరుడపచ్చ.

గారె. వి. భక్ష్యవిశేషము, మినపపప్పు రుబ్బి చేసెడివడ.

సీ. గారెలు బూరెలు చాఱులు మోదులుఁ గమ్మని మాంసముల్ ఘుమ్మనుచు. ఉ. రా. ౬. ౧౨౨.

మ. కుడుముల్ గారెలు బెల్లమండెఁగలు... రామా. ౨. ౧౧౫.

సా: కడుపు నిండినవానికి గారెలు చేఁదు.

గార్గ్యుఁడు. సం. విణ. (అ. గ్రీ. అ) గర్గునివంశమున పుట్టినవాఁడు.

గార్దభము. సం. వి. అ. పుం. గర్దభము, గాడిద.

గార్ధ్యము. సం. వి. అ. న. పేరాస, తృష్ణ.

గార్ధ్రము. సం. విణ. (అ. ఈ. అ.) గృధ్రసంబంధమైనది. వి. అ. న. బాణము.

గార్భము. సం. విణ. (అ. ఈ. అ.) గర్భసంబంధమైనది.

గార్భిణము. సం. విణ. (అ. ఈ. అ.) గర్భిణికి సంబంధించినది. వి. అ. న. ౧. గర్భిణీసమూహము. ౨. సీమంతోన్నయనము, గర్భిణీసంస్కారవిశేషము. (శే. ని.)

గార్హపతము. సం. విణ. (అ. ఈ. అ.) గృహపతిసంబంధమైనది. వి. అ. న. గార్హస్థ్యము, గృహస్థధర్మము.

గార్హపత్యము. సం. వి. అ. పుం-గృహపతితో నిత్యము కూడి యుండునది- అగ్నిహోత్రభేదము, శ్రౌతాగ్నులలో నొకటి. (గార్హపత్యము, ఆహవనీయము, దక్షిణాగ్ని అని శ్రౌతాగ్నులు మూఁడు.) న. గృహపతిత్వము, గార్హస్థ్యము.

గార్హము. సం. విణ. (అ. ఈ. అ) గృహసంబంధమైనది.

గార్హస్థ్యము. సం. వి. అ. న. ౧. గృహస్థాశ్రమము. ౨. గృహస్థుఁడు ప్రతిదినము నడపింపవలసినపంచయజ్ఞములు, మొ.

గాలగాఁడు. వి. (గాలము + కాఁడు.) గాలము వేసి చేఁపలు పట్టువాఁడు.

సీ... పాపనిర్ముక్తుఁడై మఱి యోగ మాచరింపఁగ యోగ్యుఁ డగు నరుండు. గీ. మనసు పట్టుట ముఖ్యపుటనువు దాని, కామిషము గాలగాని కట్లట్లు... భార. అను. ౫. ౨౫౬.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గాలనము. సం. వి. అ. న. ౧. వడఁబోయుట. ౨. ద్రవింపఁజేయుట, కరఁగించుట. ౩. శాపము, తిట్టు.

గాలపుఁజువ్వ. వి. (గాలము + జువ్వ) చేఁపలను బట్టుటకుపయోగించుసన్నని పొడుగైనరెమ్మ. (బ్రౌ)

గాలము=గాలాము. వి. (సం. గాలమ్. క. తు. గాళ.) ౧. చేఁపలను బట్టుటకు ఉక్కుకమ్మితో వంకరగాఁ జేసినసాధనము, బడిశము. (దీని భేదములు:- ఉంటగాలము, గోరుగాలము, మొ.)

సీ...బడిశ మెసఁగు,గాల మంచనఁగను. ఆం.భా. ౧. ౧౫౯.

ఆ. నీళ్లలోని చేఁప నెఱి మాంసమాశకు, గాలమందుఁ జిక్కి కూలు నట్టి, యాశ పుట్టి మనుజుఁ డారీతిఁ జెడిపోవు...వేమన. ౧. ౫౫.

చ. కలువలవిందు జక్కవలగాలము తమ్ముల కెల్ల వైరి చు,క్కలచెలికాఁడు...భా. రా.యు. ౨౭౪౬. (ఇట 'బాధకుఁడు' అని భావము.)

గీ. అనిమిషులగుండెలో గాలము...ఉ. రా. ౧. ౧౪౯.

౨. నూతిలోని చేఁద మున్నగునవి తీయుట కుపయోగించుసాధనము. (వా)

జ: గాలగాఁడు, గాలపుఁజువ్వ.

గాలము. సం. వి. అ. పుం. ౧.గళనము.౨.మదనము, 'ఉమ్మెత్త'. న. ౧. ఉమ్మెత్తకాయ. ౨. బడిశము, గాలము. (కే. ని.)

గాలవము. సం. వి. అ. పుం.లొద్దుగు,లోధ్రము.

గాలాము=గాలము.

సీ. వాలారుగోరు మేల్ గాలాము చేసె నేడేడే హిరణ్యాసుశిశుకమునకు ... గీ. ఆనృహర్యక్షువర్యుండు...పాండు. ౨. ౧౩౬.

క. చాలఁ గుఱుంగటిమనుఁగుల, గాలాపు న్వేఁట లాడఁగా దొరకినబ,ల్మీలు చవిఁ దేల్చె నపుడా,పాలెంబున డిగినబక్కబంట్రౌతులనున్. కుచల. ౨. ౧౦౮.

గాలి. వి. (క. గాళి. త. కాల్. తు. ఘాళి) ౧. వాయువు.

సీ. కమ్మనిచల్లనిగాలి మెల్లన వీచె హోమానలంబు సెన్నొంది వెలిఁగె. భాగ.౧౦ పూ.౧౦౫. ఆం. భా. ౩. ౫౩.

౨. మృగాదివేద్యగంధము, పసి.

సీ. ఇవి గాలి గనిన మూకవరాహదనుజేంద్రు నైన జుట్టెంటిలో నాఁగఁ జాలు. మనుచ.౪.౩౧.

(సూకరము) సీ. ఎగుచుకూఁతలు ముట్టె యెత్తి బిట్టాలించి గమికిఁ గన్నా కయి గాలి యరయు. మనుచ. ౪. ౪౨.

౩-వాయురూపమున నుండునది-పిశాచము.

క. అన విన వదరకువే యీ,తని కేమియు లేదటంచు దానిపిలుందన్, జని వీరుఁ డతనియాకృతిఁ, గని త్రోవం గాలి సోఁకెఁ గావలె ననుచున్. శుక. ౨. ౫౩౯.

సీ.పవనపిశాచము ల్పరఁగు గాలి యనంగ...ఆం. భా. ౩. ౫౩.

౪. పసువులకు తగిలెడివ్యాధివిశేషము. (దీనిభేదములు:-కాలుగాలి, నాలుకగాలి.)

కాలుగాలి = పసువులకు గొరిజలయందుపుండుపడెడివ్యాధి, గాలికుంటు. (వా)

నాలుకగాలి=పసువులకు నాలుకయందు పుండుపడెడివ్యాధి. (దీనినే 'నోటిగాలి' యందురు.)

క. తైలంబు కోద్రవాన్నము, మాలిమితో నేడుమార్లు మంత్రించియు గో,జాలంబులకును బెట్టిన,నాలుకగాళ్లంట వండ్రు. ... పసువైద్యశాస్త్రము. ౮౯.

గాలితేరెక్కుమన్నీఁడు=(మలయవాయువు రథముగాఁ గలప్రభువు) మన్మథుఁడు. ఆం. భా. ౧. ౪౫.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గాలిపాట=నేర్చుకొనకుండ వినికివలన వచ్చిన గానము. (వా)

గాలిబ్రతుకు, గాలిజీవనము = స్థిర మైనజీవనోపాయము లేనిబ్రతుకు. (బ్రౌ)

గాలికవణంబుమేపుడు=పవనాశనము, పాము. అచ్చ. రా. యు. ౨౯౩.

జ: గాలిఁబుచ్చు, గాలిఁబోవు, గాలికుంటు, గాలికొమ్ము, గాలిగంగలు, గాలిగాఁడు, గాలిగుడి, గాలిగూఁడు, గాలిగొను, గాలిగోపురము, గాలిగ్రుడ్డు, గాలిచీర, గాలిచూలు, గాలిధిండి, గాలిద్రిమ్మరి, గాలినెచ్చెలి, గాలిపంట, గాలిపటము, గాలిపడగ, గాలిపిశాచము, గాలిబిళ్ల, గాలిమాట, గాలిమెకము, గాలిమేఁతరి, గాలివాన, గాలివేఁత.

గాలి. సం. వి. ఇ. స్త్రీ. ౧. నింద. (వై. ని.) ౨. శాపము, తిట్టు. (విల్యమ్సు, ఆ. ని.)

గాలించే. స. క్రి. ౧. నీళ్లలో పోసి బియ్యములో నగువానిని రాళ్లు రాకుండ పైకి తీయు. (బ్రౌ)
౨. శోధించు, వెదకు.

సీ...కోటగవఁకు, లారసి బలితంపుఁదేసులు గాలించి...అచ్చ. రా. సుం. ౪.

మ...వీఁక నొక్కట లంకాదినిశాటకోటి నుదధింగాలించి కారించెదన్. భా.రా.సుం.౧౨౭.

గీ. మేఁక మెడచన్నులకుఁ బాలు మేడిపూలు, లేవు త్రిభువనములను గాలించి చూడ. వేణు. ౪౫.

జ: గాలింపు.

గాలింపు. వి.(√గాలించే) శోధనము,వడఁబోఁత.

సీ...వడిఁగట్టు గాలింపు కడుగు డేరు. గీ. పలుపనఁగ శోధనాభిధ వరఁగుచుండు. ఆం. భా. ౨. ౨౫౨.

గాలిఁబుచ్చే. అ. క్రి. (√గాలిఁబోవు) గాలిఁబోవఁజేయు.

(వ్యర్థముచేయు.)

శా. వాలుం గేలున నంటఁ బట్టుకొని జీవం బింత నిస్సారమే,యేలా సాహస మింత క్రూరమతివై యేకాంత మిక్కానలో, గాలింబుచ్చెదు పౌరుషం బిది వినం గానం గదున్ దోసమీ, బేలుం జెయ్దికతంబు చెప్ప నిను సంప్రీతాత్మునిం జేయుదున్. దశకు. ౬. ౬.

గాలిఁబోవు. అ. క్రి. (√ గాలి) ౧. గాలికి కొట్టుకొనిపోవు; నశించు.

గీ. గాలిఁబోయెడువరుగాకుగతిఁ గరంబు, తూలిపోయెడునెమ్మేనితోడఁ జనుచు, విప్రవర్యుండు కన్నులవిందు గాఁగ, వీక్షణముచేసె రుక్మిణీవిభుపురమ్ము. కుచేల. ౨. ౭.

(చంద్రోపాలంభనము.) సీ. ఎప్పుడు జంకించు హృజ్జాతశింజినిఁ గావరంబునఁ దన్ను గాలిఁబోవ. వరాహ. ౪. ౨౧.

౨. వ్యర్థమగు.

ఉ...వాఁ,డాయతశక్తి నన్ను నిట నంకిలివెట్టిన పుడ్రామభూ,నాయకునాజ్ఞ గైకొనిననావని చెల్లక గాలిఁబోవదే. భా. రా. సుం. ౭౧.

గాలికుంటు. వి. (గాలి+కుంటు) పశువులకు గొరిజలయందు పుండుపడెడువ్యాధి. (శ. ర.)
(వ్యవ) వారిగేదెకు గాలికుంటు తగిలినది.

గాలికొమ్ము. వి. (గాలి + కొమ్ము) వాద్యభేదము.

సీ. గాలికొమ్ములు డోళ్లు కైముళ్లు రుంజలు... మొ. రా. యు. ౩. ౨౬.

గాలిగంగలు. మి. వి. బ. (√ గాలి) పిశాచరూపము గలక్షుద్రస్త్రీదేవతలు.

క. ఆతతిఁ దన్నగరీపతి, జాతర సాటించెఁ బసవిసర మనితరసా, ధ్యాతతవాతామయని, ర్ఘాతాహతిఁ దూల గాలిగంగల కెల్లన్. పాండు. ౩. ౭౩.

గాలిగాఁడు. వి. (గాలి+కాఁడు)- గాలివలె అంతటను దిరుగునది- గాడిద.

చ. ...అనఘులఁ, గృష్ణజన్మమున నావసుదేవుఁడు మీఁద పెత్తుగాఁ, గనుఁగొని గాలిగానికడకాళ్లకు మ్రొక్కఁడె నాఁడు భాస్క-రా. భా. శ. ౩౮.

సీ... రేవుగుఱ్ఱము గాలిగాఁడు, గాడిద యనఁగను ఖరము రాగిలుచుండు...వేంక. ౯౪.

గాలిగుడి. వి. (గాలి + గుడి) సూర్యచంద్రులకుఁ జుట్టు నేర్పడెడుమండలము, పరివేషము. (శ.ర)

గాలిగూఁడు. వి. (గాలి+గూఁడు) గాలికి ఆఱుటకై గూఁడువలె ఏర్పఱచిన పనలకుప్ప. (వా)

గాలిగొను. అ. క్రి. (గాలి+కొను) గాలిచే తడియాఱు.

వ... తిత్తొలిచి గాలిగొన వైచినకుక్క-కలిమంబుఁ గనుంగొని...భార. శాం. ౩. ౨౮౫.

గాలిగోపురము. మి. వి. (గాలి+గోపురము) మిక్కిలి యెత్తుగా నుండుదేవాలయపుగోపురము.

గాలిగ్రుడ్డు. విణ. (గాలి+గ్రుడ్డు) ౧. అవివేకి, తెలివిమాలినవాఁడు. (బ్రా.) ౨. షేద. అప్ర. (శ.ర.) వి. ౧. గ్రుడ్డువలె ఎండమావులలో గానఁబడుధూమవికారము. ౨. హనుమంతుఁడు. (చి. ని.)

గాలిచీర. వి. (గాలి+చీర) ౧. తెరచాఁప.

సీ. అఖిలభూతదయాపరాయణత్వము లిపికాఁడు వైరాగ్యంబు గాలిచీర. గీ... మురారిచరణరాజీవభక్తి, గౌరవం బను పేరోడ...వరాహ. ౫. ౭౬.

౨. గాలి చొరకుండునట్లు కన్నమునకు కప్పెడు చీర, చోరసాధనవిశేషము.

మత్త. గాలిచీరయు నొల్కిబూడిద గ్రద్దగోరను గొంకియున్, గోలయున్ వెలుఁగార్చు పుష్పలక్రోవి ముండులబంతియున్, మైలమందులకొయ్యగత్తెర మాఱుఁగన్నపుఁగత్తియున్, నీలిదిండును నల్లపూఁతయు నేర్పు తోడుగ మ్రుచ్చులున్. ద్వా. ౧౦. ౧౧౮.

గాలిచూలు(లి). వి. (గాలి+చూలు) ౧. అగ్ని. ౨. భీముఁడు.

గీ. తుంగమదువున నాడుమాతంగవిభుని, భంగి భవదీయసైన్యంబు బడలువడఁగ, లీల నిస్సంభ్రముం డయి కేలి సలిపె, గాలిచూలప్డు గగనచరాలి వొగడ. భార. భీష్మ. ౨. ౨౨౨.

౩. హనుమంతుఁడు.

ఇట్లే:- గాలిపట్టి.

సీ...కడిఁదిపులుఁగు, నకుఁ దగినట్టిచందము దీర్చియరుగుచుఁ బంపచేరువ గాలిపట్టిఁ గాంచి. యయా. ౩. ౨౧.

గాలితము. సం.విణ. (ఆ.౩.అ) ౧. వడఁబోయఁబడినది; వస్త్రాదులలో పోసి మెత్తనిది క్రిందికి దిగునట్లు చేయఁబడినది. (పిండి, మొ-ఉదా: వస్త్రగాలితము, మొ.) ౨. కరఁగింపఁబడినది.

గాలిదిండి. వి. (గాలి+తిండి)-పవనాశనము-సర్పము.

గీ. మీలు కప్పలు తాఁబేళ్లు గాలిదిండ్లు, మొసళులెండ్రులు నెగడులు మొదలు గలుగు, నీరుద్రిమ్మరిపదుపులు...అచ్చ. రా. యు. ౩.

గాలిద్రిమ్మరి. వి. (గాలి+త్రిమ్మరి)-గాలిరూపమునఁ దిరుగునది-పిశాచము.

సీ. ఏమీ పిశాచంబ యీశ్వరుండే నిన్ను భేదబుద్ధినిఁ బంపఁ బ్రేరకుండు, కాక భూసుర యేను గర్త నే యయ్యాతనను మతి మ్రింగెద నంటి నిన్ను...గీ. గాలిద్రిమ్మరి యీశుండకల్మషుండు, హింసఁ జేయించునే కాలమింతె గాక, యోరి వినరోరి జాలిమాత్రోపజీవి, కాలమని యీశుఁ డని వేఱు గాదు ... శ్రీరం. మా. ౬. ౧౧.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గాలిని. సం. వి.ఈ.స్త్రీ.(మంత్ర) ముద్రావిశేషము.

గాలినెచ్చెలి. వి. (గాలి+నెచ్చెలి) వాయుసఖుఁడు, అగ్ని. ఆం. సం. దేవ. ౧౮.

గాలిపంట. వి. (గాలి+ పంట) నిర్ణయము లేనిపంట. (శ. ర.)

గాలిపటము. మి. వి. (గాలి+పటము) ౧. పిల్లలు గాలిలో నెగురవేసికొనుటకై కాగితము మున్నగువానితోఁ గట్టినపటము, గాలిపడగ.

మ. అనుదారత్ రఘువీరుఁ డొక్కతటి బాల్య
క్రీడ మారీచము, ష్కరుమే నాశుగయుక్తి
గాలిపటముంగా వింట నాడింపుచున్. చంద్రా. ౧. ౨౧. శుక. ౩. ౪౪౬.

౨. బాలక్రీడావిశేషము, గాలిపటముతో ఆడుడుకొనుఆట.

సీ...దోఁపిల్లు గాలిపటంబు సరిచేసి పుటచెండు
చాకిమూట. హంస. ౩. ౧౪౭.

గాలిపడగ. వి. (గాలి+పడగ) గాలిపటము.

గీ. ఆలజాలంబు నీటిపై నాడుజాడ, గాలిపడగ
యాకసమునఁ గ్రాలుత్రోవ, నిదురలోపలఁ గ
లఁ దోఁచునీడ పిదపఁ, గానవచ్చునె యప్పు
డకన్నఁ గాక. ఉ. హరి. ౫.౧౧౦.

గాలిపిశాచము. మి. వి. (గాలి+పిశాచము) గాలిరూపమున నుండుపిశాచము. వేం.పంచ. ౧.౨౪౩.

గాలిబిళ్ల. వి. (గాలి+బిళ్ల) గాదలు వాఁచెడురోగవిశేషము, గాదబిళ్ల. (బ్రౌ, వా)

గాలిమాట. వి. (గాలి+మాట) లోక ప్రవాదము, జనశ్రుతి.

సీ. మలయమారుత మైన మెల్లఁతేఁ దెచ్చు నటన్నఁ
గానరా దదియును గాలిమాట. తపతీ.౨.౬౯.

గాలిమెకము. వి. (గాలి+ మెకము)-వాయువునకు వాహన మైనమృగము-లేడి, వాతాయువు.

సీ. తడవింట నేయక తఱిమి గాలిమెకంబు నును
రుతోఁ గొనివచ్చునసమజవము. రా. వి. ౩. ౪౭.

గాలిమేఁతరి. వి. (గాలి+ మేఁత+అరి)-వాయువు ఆహారముగాఁ గలది-పవనాశనము, పాము.

సీ. కప్పఁగుత్తుకవాఁడు గాలిమేఁతరియందెజోటి
వాఁ డరమెయిజోటివాఁడు. అచ్చ. రా. బాల. ౧౩.

ఇశ్లే:- గాలిమేపరి.

సీ. ఘనవృషభేంద్రుండు గాలిమేపరిపిండు వాజి
గా భూషణరాజి గాఁగ. చెన్న. ౨. ౮౬.

గాలివాన. వి. (గాలి + వాన) గాలితోడివాన, ఝంఝ.

వ...అప్పు డప్పువ్వుఁదోఁట గాటంపుగాలివాన
చేత నేకీడునుం బొరయకునికి జనులు వెఱఁ
గందుచుండిరి... కళా. ౪. ౯౩.

గాలివేఁత. వి. (గాలి+వేఁత) ౧. గాలికొట్టుట. ౨. జ్వరభేదము (శ. ర.)

గాలోడితము. సం. వి. అ. న. పరీక్షణము, వాగ్విమర్శనము.

గాలోడితుఁడు. సం. విణ. (అ. ఆ. అ) ౧. మత్తుగొన్నవాఁడు, కై పెక్కినవాఁడు. ౨. తెవులుగలవాఁడు. ౩. మూఢుఁడు, తెలివి లేనివాఁడు.

గాలోడ్యము. సం. వి. అ. న. పద్మబీజము.

గాళకుఁడు. విణ. (క. గాళక) ౧. దిట్టఁడు, ధీరుఁడు.

ఉ. గాళకు లాపురీభటశిఖామణు లెక్కటియు
క్కుతునక్క లా,ఖీలత రాశనుల్ చిదిమిపెట్టి
నబంటులు...విజ. వి. ౧. ౧౦.

౨. ప్రౌఢుఁడు.

ఆ. అనుచు నెల్లవేల్పులను గొల్చి మును కబ్బ,
ములను గన్నగాళకులను దలఁచి. నీలా. ౧.౧౧.

ఆ. గోల గాని మిగుల గాళకురాలు గా,దింతి...
నీలా. ౩. ౧౦౦.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గాళుచేయు=కాడుచేయు. స. క్రి. (క. గాళు= నాశము, పాడు.) నాశముచేయు, ధ్వంసము చేయు, పాడుచేయు.

సీ. ఆటతిప్పలు ప్రచ్చి పాటబండులు గూల్చి కట్టువ లన్నియు గాళుచేసి. అచ్చ. రా.సుం. ౯౫.

గావల్గణి. సం. వి. ఇ.పుం-గవల్గణునికొడుకు-సంజయుఁడు. (వాచ)

గావు. వి. (త. కావు.) బలి.

గీ. గొప్పచింబోతుకదుపులఁ గూర్చి నీకు,గావు వెట్టింతుఁ జుమ్మ యోగంగనమ్మ. నీలా. ౧. ౧౧౩.

గావుకేక=(బలి యిచ్చునపుడు వేయుకేక) పెద్ద కేక. (వా)

జ: గావుకొను, గావుపట్టు.

గావుకొను. స. క్రి.(గావు + కొను) బలి పుచ్చుకొను.

చ. గొఱియల మేఁకపోతులను గొమ్ముపొటేళ్లను గావుకొందువు...కాళికేశ్వరీ. వీథి. ౮౧.

గావుకోడి. వి. మూలికావిశేషము. (శ. ర, బ్రౌ)

గావుప(వ)ట్టు. స. క్రి. (గావు+పట్టు) ౧.చంపు.

సీ. కడుఁదురీఁగయుఁ బోలె వడిఁ దోలి కఱచి యీకస్తూరిదుప్పుల గావుపట్టు...గీ.అని... వేఁటకాండ్రు, మెచ్చి పొగడుచు మెకముల మీఁద గొలుసు, లులిపి జాగిలముల నుసికొలిపి రపుడు. సారంగ. ౧. ౯౨.

సీ. హోమకుండములు నిర్ధూమధామంబులు గావించి పసువుల గావుపట్టి. వరాహ. ౫. ౧౧౫.

౨. నాశముచేయు.

ద్వి. పొదలెడుపురుషార్థముల గావుపట్టి, మదము మాత్సర్యంబు మట్టి మల్లాడి విష్ణు. పూ. ౩ ఆ. (శ. ర.)

వి. గట్టిపట్టు, కార్యము ముగియువఱకు ఒక్కపట్టుగా పట్టినపట్టు. (చి. ని,శ. ర)

గాసటబీసట. వి. సలక్షణముగానిచదువు. (శ. ర.)

ఉ. భాసురభారతార్థములభంగులనిక్క మెఱుంగ నేరమిం,గాసటబీసటే చదివి గాథలు త్రవ్వు తెనుంగువారికిన్, వ్యాసముని ప్రణీతపరమార్థము తెల్లగఁ జేసినట్టియ, జ్ఞానకల్పులం దలఁతు నాద్యుల నన్నయతిక్కనాఖ్యులన్. నృసిం. పీఠి. ౯.

గాసము. వి. (సం. గ్రాసః.) ఆహారము, తిండి; బత్తెము.

సీ. నల్లదేవరకోలఁ బల్లె లేసినమేటి విసము గాసము గాఁగ మెసఁగుజియ్య. శివధ. ౩. ౬౫.

క. మీసము పస మగమూతికి, వాసము పస యిండ్లకెల్ల వనితల కెల్లన్, వేసము పస బంట్రౌతుకు, గాసము పస...కవిచౌ. శ. ౯౦. రా. వి. ౫. ౫.

గాసి. వి. (క. తు. గాసి) వ్యథ, వెత.

ఉ... అ,య్యో సరసీరుహాక్షి మదయోగభరంబున నిట్లు ఖిన్నయై, గాసి వహించియున్నది... శుక. ౧. ౧౨౪.

సీ... వంత గాసి వెతారము కాఱియ వెత,బారి నొగులు నొప్పి బాద నెగులు నొవ్వి వందుర దురపిల్లు కొందలంబు,సలుపు నోవి యనంగఁ జను వ్యథ ... ఆం. భా. ౧. ౧౪౦. రా. వి. ౨. ౭౦.

విణ. ౧. నష్టము, నశించినది, చెడినది.

గీ... బేహార మాడు,టయును గోరక్ష గావించుటయును మొదలు,గాఁగ బ్రతికడుతెరువులు గాసి గావె. భార. శాం. ౨. ౨౫౫.

గీ. కర్ణశకునిదుశ్శాసనుల్ ఘనులు గాఁగఁ, దఱచి వారలఁ గొని మమ్ము గెలుచువాఁడ,వై మనంబున శంకింప కట్లు కీడు,చేసి తాపూఁపు దప్పిన గాసి యైతి. భార. శల్య. ౨. ౫౯.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౨. వ్యర్థము, పనికిమాలినది.

చ...నీదగుసహాయతఁ గౌరవసేన రూపుమా,పు
ట యవలీల నాకు ననుఁ బొల్లుగఁ జేయుట నీ
కుఁ బాడియే,కటకట నాపరాక్రమము గా
సిగఁ జక్రము చేత నంటితే. భార. భీష్మ. ౨. ౧౬౧.

౩. నలఁగినది.

సీ. కమ్మక్రొవ్వారిసరుల్ గాసియై యసియాడ బలు
కీలుఁ గొప్పులఁ బట్టి యీడ్చి. ఉ. రా. ౪. ౯౩.

జ: గాసించు, గాసిఁబడు, గాసిఁబఱచు, గాసిఁబెట్టు, గాసిలు, గాసిసేయు.

గాసించు. స. క్రి. (√గాసి) గాసిలఁజేయు.

(బాధించు, క్లేశపఱుచు)

క. చేసినమే లెఱుఁగుదు రొరు,గాసింపరు కుచ్చి
తంపుఁగఱద లెఱుఁగ ర,త్యాసక్తసౌహృదు
లు స,త్యాసీనులు సురలు వార లపకారకులే.
ఉ. హరి. ౫. ౩౦౧.

ద్వి. గాసించి వీరి నిక్కడ నాకు నేన,చేసేతఁ
బట్టి శిక్షించితి నేని,యీజాడ తన కేల యె
ఱిఁగింప వనుచు,రాజు విన్నను నపరాధంబు
వచ్చు...ద్వి. పరమ. ౪. ౩౩౪ పా. ౮ పం.

గాసిఁబడు. అ. క్రి. (√గాసి) ౧. బాధపడు, దుఃఖపడు.

సీ. హోమాజ్యగంధోర్మి కుద్వేగ మొందుచుఁ గ్ర
తుధూమములచేత గాసిఁబడుచు. నైష. ౭. ౧౨౩.

క. హా సుకుమార కుమారక,హా సుగుణనిధాన నీ
కు సర్వం బఁటరా,గాసిఁబడఁజేసి మమ్మున్,
బాసి చనఁగ నేమి తప్పు పాటిలెఁ జెపుమా.
ఉ. రా. ౭. ౧౮౨.

శ. స్త్రీ సంతోషించు తెఱం, గాసపడని మనసు
గలుగునట్టియధముఁ డి,చ్చో సడిఁ గనుఁ జని
యచ్చో, గాసింబడు జమునిభటులు గాటి
యవెట్టన్. భార. అశ్వ. ౪. ౨౨౮.

౨. చెడు.

క. ఆసమయమున రహస్యము, గాసింబడకుండ
బుద్ధిగౌరవమున నా,రాసుకుని బాలచంద్రి
క,చేసన్నలఁదొలఁగఁ బంచెఁ జెలిలోఁనూ
డన్. దశకు. ౩. ౧౧౭.

గాసిఁబఱు(ఱ)చు. స. క్రి. (√గాసిఁబడు) గాసిఁబడఁజేయు.

(పీడించు)

సీ. కవజక్కవల పెక్కు గాంచునీచనువోయి కలి
కి యేకతినుండు గాసిఁబఱిచె. ఉ. రా. ౪. ౨౨౭.

(బాధపెట్టు)

సీ. బహురూపులను మీఱి పర్ణశాలలు దూఱి క
డఁగి మునిస్త్రీల గాసిఁబఱచు. ఉ. హరిశ్చ. ౪. ౮౪.

(నాశముచేయు, చెఱుచు.)

వ...గడుసరిదానవులు పసిమి గలపసిఁడి కాస
చేసి పడఁద్రోసి గాసింబఱచినప్రాసాదంబు
లును...ఉ. హరి. ౧. ౫౩. (వీరేశ. పా.)

గాసిఁబెట్టు. స. క్రి. (√గాసి) ౧. దుఃఖపెట్టు, శ్రమపెట్టు, బాధపెట్టు.

క. ఆసభ నమ్మెయి నీదు,శ్శాసనుఁ డపహసించుపు
త్రసతిఁ గ్రూరాత్ముం,డై సంక లేక పెద్దయు,
గాసింబెట్టంగ ...భార. స్త్రీ. ౨. ౫౬.

క. ఆసాసల వచ్చితి నను, గాసింబెట్టి యది యడ
విఁ గలసెను మృగయా,వ్యాసక్తుఁడు వగచున్ద
న,యేసినమృగ మనఘ తప్పి యేఁగుటకుఁ గ
డున్. భార. శాం. ౩. ౧౫౩.

సీ. వేల్పుఁగన్నియల నేవేళ దేశీయంపుబిట్టుఁజేఁ
తల గాసిఁబెట్టువారు. నరస. ౫. ౯౦.

౨. ధ్వంసముచేయు, చెడఁగొట్టు, చెఱుచు.

గీ...ఏకాంత మంతయు గాసిఁబెట్టఁ, గడఁగి...
దశకు. ౬. ౮౨.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గాసిలు(ల్లు). అ. క్రి. (√గాసి) ౧. శ్రమపడు, ఆయాసపడు; కష్టపడు, బాధపడు.

ఉ. గాసిలనీక రాసుతులఁ గౌశికుఁ డాఁకలి నీరువట్టు నా,యాసము లేనిమంత్రము... కృప చేసి కృతార్థులఁ జేసె నెంతయున్. రామా. ౪. ౨౮.

ఉ. ఈసునఁ బుట్టి డెందమున హెచ్చినశోకదవానలంబుచే, గాసిలి యేడ్చెఁ బ్రాణవిభుకట్టెదుటన్ లలితాంగి...పారి. ౧. ౧౩౩. (ఇటఁ'తప్తమగు'అని భావము.)

క. వాసవనందనుఁ డెంతయు, గాసిలి యున్నాఁడు మనలఁ గని యించుకయుం, దా సైరణ సేయఁడు...భార. విరా. ౪. ౨౩౦.

౨. క్షీణమగు, తగ్గు.

చ...నామనంబునఁ గడింది భయంబు జనించె దక్షిణాం,గనికరముల్ చలించె ధృతి గాసిలె మే నవశత్వ మొందె...ఉ. రా. ౬. ౨౩౬.

౩. కోపమొందు.

ఉ...అంతకు మున్నడి ద్రెవ్వి మీయెడన్, గాసిలియుండుయాదవనికాయము సైఁపదు రాజసూయమున్. ఉ. హరి. ౪. ౧౨౮.

ఉ. ఆసమయంబునన్ మనసిజారి లలాటతటీనటీభవ,ద్భ్రూసముదగ్రుఁడై తనసుతుం గడకన్నులు జేవురింపఁగా, గాసిలి చూచి వీఁడు సురకాంతల నాసభలోన వెఱ్ఱులం, జేసెఁ దనూవిలాసములచే నని భీషణభాషణార్భటిన్. వరాహ. ౬. ౫౮. వి. పు. ౭. ౨౪౩.

గాసి(చే)సేయు. స. క్రి.(గాసి+చేయు)౧. బాధపెట్టు.

ఉ. భంగముతోడ నున్న ననుఁ బంపు విరాటుని మీఁద భూమికిం, జెంగట నుండు నావయినజీతపుటాళ్లులు సంతతంబు వా,నిం గడు గాసి సేయునతనిం జెలుపన్ దటి యయ్యె...భార. విరా. ౩. ౧౧౮.

శ్లో. రాష్ట్రం మమాసకృద్రాజన్ రాజ్ఞా మాత్స్యేన బాధితమ్. సం. భార. విరా. ౩౨. ౩౭.

గీ. పదియు నొక్కండ్ర రుద్రులఁ బాఱవిడిచె, గాసిచేయక కాకోలకంఠుపట్టి, తండ్రిపేరివా రగుట చిత్తమునఁ దలఁచి. కాశీ. ౭.౮౫.

౨. ధ్వంసముచేయు, పాడుచేయు.

చ...సమస్తభూజముల్, బలువిడి గాసిచేసి బహుభంగుల నిట్టులు ద్రుళ్లు చున్నెడన్. భా. రా. సుం. ౫౪౦.

చ. వననిధి దాఁటి లంకయును వానివనంబును గాసిచేసి నం,దనుఁ దెగఁ జూచి వచ్చినవిధం బదియల్పులచేతఁ దీరునే, జనకజఁ గాంతుమే యసమసాహసుఁ డీతఁడు లేక తక్కినన్. నిర్వ. ౭. ౧౩౨.

గాహనము. సం. వి. అ. న. ౧. స్నానము, మునుఁగుట. ౨. చొచ్చుట.

గాహమానుఁడు. సం. విణ. (అ.ఆ.అ.) ౧. ప్రవేశించుచున్నవాఁడు.

శ్లో. బ్రహ్మావర్తం జనపదమథచ్ఛాయయా గాహమానః. మేఘ. ౧. ౪౮.

౨. స్నానము చేయుచున్నవాఁడు.

గాహము. సం. విణ. (అ. ఆ.అ.) ౧. మునుఁగునది, క్రుంకునది. ౨. చొచ్చునది. వి. అ. పుం. ౧. అవగాహనము, మునుక. ౨. ప్రవేశము, చొచ్చుట.

గాహిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) ౧. మునుఁగువాఁడు, స్నానము చేయువాఁడు. ౨. చొచ్చువాఁడు.

గాహితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ప్రవేశింపఁబడినది. (నద్యాది) ౨. నిమగ్నము, మునిఁగినది.

గి

గి=గీ. అప. నిందయందు ఆమ్రేడితశబ్దముయొక్క ఆద్యక్షరమునకు వచ్చెడియాదేశము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చ. హరి గిరి వహ్ని గిహ్ని మతి యంతకు గింతకు దైత్యు గీత్యు వా,ర్వరు గిరు గాడ్పు గీడ్పు ధనవల్లభు గిల్లభు ... భా. రా. యు. ౯౦౮.

క...నీవు గినిసిన, వరముల గిరములను బ్రదుకు వారే కుమతుల్. ఉ. హరి. ౮. ౧౦౭.

గింగురు. వి. ౧. వింటినారినుండి బాణము వెడలుట మున్నగువానియందగుధ్వనికి అనుకరణము.

ద్వి. కొదమనాగముఁ బోనికోల మిణ్గుఱులు, పెదరంగ దొనఁ దీసి శింజినిఁ దొడిగి, తెగ గింగురనఁ బాపి దృష్టి సంధించి, తెగ నేయుటయు ...ద్వి. హరిశ్చ. పూ. ౭౧౫.

౨. పెద్దధ్వని వినునప్పుడు చెవులలోఁ గలుగుధ్వనికి అనుకరణము.

ఉదా: ఆరొద వినఁగానే నాచెవులు గింగురుమన్నవి.

గింజ. వి. బీజము, విత్తు.

ఉ...గుమ్మడిగింజతెఱంగు...ఆము. ౫. ౯౦.

సీ. వీడెంపుబలుకెంపు విరిసి వెన్నెలగాయ వరిగింజ నొకటఁ బల్వరుసఁ దోమ. ఆము. ౧.౬౦. ఆం. భా. ౨. ౩౯.

గింజు. స. క్రి. విదిలించు, చిమ్ము.

ద్వి. జయకాముఁ డలుఁగులు జళిపించి చిమ్ము, క్రియఁ గరచరణముల్ గింజి యాడుచును. అ. మ. క. ౧. శివ పా. ౨౦ పం.

జ: గింజుకొను.

గింజుకొను. స. క్రి. (√గింజు)-కాళ్లు-విదిలించు, చిమ్ము.

శా...మీఁజేతులం గన్నులిం, పారం దోముచుఁ జేవఁ బూని పిఱుఁ దొయ్య న్మీఁది కల్లార్చుచున్, శ్రీరమ్యాంఘ్రియుగంబు గింజుకొనుచుం జెల్వంబు రెట్టింపఁగన్. హరి. పూ. ౫. ౧౭౦.

వ...అక్కాంచనహంసంబు ...ఎగయ నుంకించుచుఁ జంచుపుటంబునఁ బాణిపల్లవంబులు గఱచుచుఁ జరణంబులు గింజుకొనుచు...నైష. ౧. ౧౦౧.

అ. క్రి. కాళ్లు చేతులు విదిలించుకొను, గిజగిజలాడు; శ్రమపడు.

వ. చండికాసముద్దండపాశంబునం దగులువడి గింజుకొనుచును గాళ్లను పన్నినవల్లం బడి తన్నుకొనుచున్నఁ బోతులకీతి నుండిరి...వరాహ. ౧౧. ౧౦౫.

(వ్యవ) వాఁడు ఎంత గింజుకొన్నను చను వంటలేదు.

గింటెన. వి. దింటెన చూ.

సీ...గింటెన యనఁగను దింటెన యన, గిరికర్ణి చెలువొందు...ఆం. భా. ౨. ౫౬.

గింటెము=గెంటెము. (క. త. గింట.) జమిరిపోఁగు నేఁతబట్ట, రెంటెము.

గీ. మడతపసిమిడిగింటెముల్ మంజిడిజిగి, దోమతెరమంచములు హాసంతులు జవాని, యగలుసిరులు చిన్నెలు గాఁగ నతఁడు గడపెఁ, జలినెలలు తద్వ్యఘూసచశరణుఁ డగుచు. కళా. ౭. ౧౪౧.

విణ. దట్టమైనది, సాంద్రము; అధికము.

సీ. పసిఁడిగింటెంపుదుప్పటికప్పు లోహోహా కమ్మఁగస్తురితిలకమ్ము బళిర. వాల్మీ కి. ౩. ౧౫౧.

సీ. రింగులువాఱ గైరికపుగింటెంపుఁబచ్చడము గటిప్రదేశమునఁ గట్టి. వరాహ. ౬. ౮౦.

ఉ. గెంటని ప్రేమ మేను పులకించెఁ గిరీటికిఁ బూలొసంగి వ్రాల్గంటి గిఱుక్కునం దిరుగఁ గమ్మని కస్తురితావి గ్రమ్ముకో, గింటెపుగబ్బిసబ్బుజిగిన్ వెలిఁ జిమ్ము నొయ్యారి జిల్గుఁబయ్యంటచెఱంగొకింత దనయంగముపై నటు సోఁకినంతటన్. విజ. వి. ౨. ౧౩౮.

గిండి. వి. (సం. కుండీ. క. త. గిండి) భృంగారము, సన్నని మెడ గలపాత్ర. (చెంబు, జారీ, మొ.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గీ...భృంగారు గిండి నాఁ జను ... ఆం. భా. ౨. ౧౯౩.

సీ. గొడుగు పావలు కేలఁ గొని నాగ్నజితి యుండ జలములగిండి లక్షణ వహింప. ప్రభా. ౨. ౧౫.

సీ. తళుకుబంగరుగిండ్లు దులకించువిరిచెండ్లు నడఁగించుపాలిండ్ల నమరుదాని. ఉ. రా. ౨. ౨౬౬.

(వ్యాసునివర్ణన.) గీ. కేల మున్నీటిక్రొన్నీటిగిండివాని. చంద్ర. ౩. ౨౧.

సీ. నీరధీశ్వరుఁడు పన్నీటిగిండి ధరింప మృగవాహనుఁడు తాళవృంత మూన. దశా. ౨. ౧౨౭.

గిందుకము. సం. వి. అ. పుం. క్రీడాకందుకము, ఆటబంతి. (వాచ, విల్యమ్సు.)

గిచ్చు. స. క్రి. ౧. గీచు. (శ. ర, బ్రౌ) ౨. (గోళ్ళతో) గిల్లు. (వా)

గిజేగిజే. వి. (క. గిజి) ౧. క్షోభము, కలవరము. (చూ. గిజగిజపడు.) ౨. కాళ్లుచేతులు విదిలించుటయం దగుఅనుకరణము.

ఉదా: వాఁడు మూర్ఛ వచ్చి గిజగిజ తన్నుకొనుచున్నాఁడు.

గిజగిజయగు=కలఁత నొందు.

క. గజవదనాదులు గాంచిరి, నిజరక్షితసీమఁ గాలనియమితభృత్యా, వ్రజకృతబహువిధబాధల, గిజగిజయగుశూద్రభక్తుఁ గీలితదేహున్. శ్రీరం. ౩. ౫౨౨.

ద్వి. ఒందంగఁ బాదాగ్ర మూఁది నటింపఁ, గ్రిందటికూర్మంబు గిజగిజగాఁగ. బస. పు. ౩. ౬౧౦ పం.

జ: గిజగిజకుడుచు, గిజగిజపడు, గిజగిజలాడు.

గిజేగిజేకుడుచే=గిజేగిజేలాడు. (గిజగిజ+కుడుచు)

సీ. కదలించి యెత్తఁగాఁ గడు నశక్తుండయి గిజగిజకుడిచె నక్కేకయుండు. చమ. ౩. ౮౩.

గిజేగిజేపడు=గిజేగిజేలాడు. (గిజగిజ+పడు)

క...చిలుకులు, గిజిగొనఁ బఱపుటయు వాఁడు గిజగిజపడుచున్. అచ్చ. రా. యు. ౨౧౮. (గిజగిజకొను-శ. ర. పా)

గిజేగిజేలాడు. అ. క్రి. (గిజగిజలు+ఆడు) క్షోభపడు, కలవర మొందు.

వ ... ధవళకిరణుకిరణంబులు చుఱుకుచుఱుకన మర్మంబు లంటిన గజగమన గిజగిజలాడి తాళఁజాలక మూర్ఛ గ్రమ్మి సొమ్మసిలిన...మృ. వి. ౨. ౭౪.

గిజగిజలాడుకొను=గిజగిజలాడు.

ద్వి. కినుకతోఁ బలికిన గిజగిజలాడు,కొనుచు నింటికి వచ్చి కొంకుచు నుంటి. ద్వి. తి. సా. ౨. ౨౮ పా. ౨౬ పం.

గిజేరు=గిజారు. వి. ౧. బీజము, గింజ.

గీ...బీజాఖ్య పరఁగు విత్తు,విత్తనము గింజ గిజరన...ఆం. భా. ౨. ౩౯.

ఉదా: గిజరువంకాయ.

౨. మామిడిపండు లోనగువానియం దుండుపేసము. (శ. ర, బ్రౌ.) ౩. కోడిగ్రుడ్డులోనిపచ్చని పదార్థము. (బ్రౌ.)

గిజిగాఁడు=గిజ్జిగాఁడు. వి. (క. గిజు గార.) పక్షివిశేషము.

సీ. గిజిగాఁడు పూరేడు కేర్జంబు పొన్నంగి...

గీ...ఇట్లని పక్షిభేదాఖ్య లలరు...ఆం. భా. ౨. ౯౭.

గీ...ఒకకులాయము ఘటించుఁ, గాని గిజిగాఁడు మాడువు గట్టఁ గలఁడె. వి. నం. ౧. ౧౩.

ఉ...శృం,గారవనద్రుమాళి గిజిగాఁడులు గూఁడులఁ జేర్చు...మనుచ. ౧. ౩౬.

గిజిబిజి. వి. నమలుటయం దగుఅనుకరణము.

చ. అజునివరంబుకల్మి నిటలాక్షమహోక్షముఁ దాఁకి గెల్చు దిగ్గజములమోపు మూఁపురముగాఁ గొన నోపు సురాసురాస్త్రముల్,

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గిజిబిజిఁ బిప్పిగా నమలు గిత్త దడీయము దాదృశంపుట, క్కజములు తేరగిబ్బల ప్రకారము లాతఁ డజేయుఁ డెమ్మెయిన్. కకు. ౫. ౬౨.

గిజేరు=గిజేరు. (శ. ర, బ్రౌ)

గిజ్జిగాఁడు=గిజిగాఁడు. వి. పచ్చపిట్ట, బంగారుపిచ్చుక. (శ. ర, బ్రౌ)

గిజ్జే. వి. భక్ష్యవిశేషము.

వ ... పచ్చడులుం గిచ్చడులుం బజ్జులుం గిజ్జులున్ వడియఁబులుం గడియఁబులును...కాశీ. ౬. ౧౭౫. (చి. ని. పా.)

గిట. వి. కృశించుటయం దగుఅనుకరణము. (ఆమ్రేడితరూపము-గిటగిటగిట)

క. పెటపెటపెటఁ గాసె న్రవి, పటపటపట మనుచు గిరులు పగిలెన్ రగిలెన్, జిటచిటచిట మనుచున్ వని, గిటగిటగిట మనుచు జనము గృశియించె సెగన్. రా. వి. ౫. ౯౭.

గిటక. విణ. పొట్టివాఁడు.

సీ. పొట్టి మొట్టి గిటక పొదిటి పొదడు...ఠింగణా యనఁగను వామనాఖ్య దనరు... ఆం. భా. ౨. ౧౨౩.

గిటగిట^{1}=కిటకిట. వి. ౧. పండ్లుగీఁటుటయం దగు ననుకరణము.

ద్వి. గిటగిటఁ బండ్లను గీఁటి కాశికుఁడు, చిటచిట మిడుఁగుర్లు చెదర వీక్షించి. ద్వి. హరిశ్చ. పూ. ౧౧౭౩ పం.

౨. (నడుము) వడఁకుటయం దగుననుకరణము. (చూ. గిటగిటమను)

జ: గిటగిటమను.

గిటగిట^{2}. విణ. కృశము, సూక్ష్మము. (వృత్తియందు నిగాగమము)

క...కీల్జడ నటి, యింపన్ గిటగిటనికా నొకింత చలింపన్. విజ. వి. ౩. ౬౯.

గీ. మఱియు నయ్యిందుబింబాస్యమందగతియుఁ, గటిభరముపొంకమును గిటగిటనినడుము, మెఱుఁగుఁజెక్కులు వళులు గంభీరనాభి, సొంపుఁ జూపఱ్ఱకొకవింతయింపు నొసఁగె. పరమ. ౩. ౧౨౫.

జ: గిటగిటన.

గిటగిటన. విణ. (√గిటగిట^{2}) ౧. అల్పము, హీనము.

వ...మహేంద్రనిషధద్రోణంబులు దరిద్రాణంబులు హేమకూటంబు గిటగిటన తక్కఁజిఱుకొండలం జేర్కొనం గారణం బేమి...కాశీ. ౧. ౧౦౦.

౨. మృదులము, సుకుమారము.

ద్వి. కటకట భార మెక్కడనుండి వచ్చె, గిటగిట నైనయాకీరవాణికిని ... ద్వి. హరిశ్చ. ఉ. ౯౧౭ పం.

౩. కృశము.

వ...ఈబోటి... పుటపాకనికాశం బగుకాఁకం జీకాకుపడి నాఁడునాఁటికి నగుచున్నట్ల గిటగిట నగుచున్నది...ఆము. ౫. ౫౫.

౪. కొంచెము, చాలనిది.

వ...చదువ దొరఁకొనిన నరునకుఁ గాలంబు నాలంబు విఘ్నంబు లఖిలోద్యమఘ్నంబు లందులకు సామగ్రి గిటగిటన కొంతెఱుక నగుమదంబు పుటపుటన...ఆము. ౧. ౬౭. (వ్రాఁత ప్రతి పా.)

గిటగిటమను=కిటకిటమను. అ. క్రి. (గిటగిట^{1}+అను) వణఁకు.

క. చనుఁగవవ్రేఁగున గిటగిట, మనునెన్నడు మేమి యగునో యనియెడిశంకన్, గనకపుఁగట్లిడినాఁడో, వనజాసనుఁ డనఁగ వనితవళు లింపెసఁగున్. ప్ర. భా. ౨. ౭౩.

గిట్ట. వి. ౧. ఖురము, డెక్క.

గీ...గొరిజ డెక్క, గిట్ట యన ఖురనామంబు గేరుచుండు...ఆం. భా. ౨. ౧౯౬.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౨. బాణము.

వ...మైందునిఁ జొవంచగిట్టల గజు నెనిమిదికోలలఁ గుముదు నైదమ్ముల ... అచ్చ. రా. యు. ౩౬౪.

సీ. చేరి యెక్కినచోటఁ బూరి మెక్కినచోట భయదోక్తి దయుశక్తిఁ బరఁగఁ జూపె, గిట్టఁ బూనినచక్కిఁ బుట్ట లానినచక్కి గురుశక్తి యురుభక్తి గుదురుపఱచె...రా. వి. ౫.౧౨.

గిట్టించే¹. స. క్రి. (√గిట్టు¹) ౧. చంపు.

దండకము...బల్గట్టివారక్కనున్ నెక్కసం బైన పేరుక్కుతో నుక్కుఁగంబంబునం బుట్టి గిట్టింపవా...అచ్చ. రా. యు. ౧౬౧.

౨. భేదించు.

ద్వి. తనయుఁడు పిన్నని తలపోయ పలదు, కినిసినఁ గొండలు గిట్టింప నోపు. అ.మ.క. ౧. ౩౫ పా. ౨౨ పం.

గిట్టించే². అ. క్రి. (√గిట్టు²) గిట్టుబడియగు. (శ. ర-చూ. గిట్టింపు².)

గిట్టింపు¹. వి. (√గిట్టించే¹) చావు. (శ. ర.)

గిట్టింపు². వి. (√గిట్టించే².) గిట్టుబడి. (శ.ర,వా)

గిట్టు¹. అ. క్రి. చచ్చు.

ఆ. వీరు కలియుగమున వేయేండ్లలోపలఁ, బుట్ట గిట్టఁ గలరు భూవరేంద్ర. భాగ. ౯. ౬౭౨.

మ. కెడసెం దుప్పులు డింకవేసె నెలుఁగుల్ గిట్టెన్బులుల్ సింగముల్, కడగొట్టైన్...సారంగ. ౧. ౧౦౮.

౨. చెడు, నశించు.

సీ. గుట్టు పోనిచ్చిన గిట్టుఁ బెద్దఱికంబు, దుర్వ్యయపరుఁ డైనఁ దొలఁగు మిసిమి. రామలిం. ౪౭.

జ: గిట్టించు¹, గిట్టింపు¹.

గిట్టు². అ. క్రి. ౧. చాలు.

ఉదా: కూలి గిట్టినచో ఈపని చేయుము. గిట్టనిచో మానుకొనుము.

౨. అనుకూలమగు; ఇష్టమగు; సరిపడు.

ఉదా: ఆనీళ్లు నాకు గిట్ట లేదు. ఇంగువ నాకు గిట్టదు. మావా రిక్కడకు వచ్చుట మీకు గిట్టదు. మాకును వారికిని గిట్టదు. వారు నాకు గిట్టనివారు.

జ: గిట్టించు², గిట్టింపు², గిట్టుబడి.

గిట్టుబడి. వి. (గిట్టు² + బడి) అమ్మకమునందలిలాభము. (శ. ర.)

గిడస. విణ. పొట్టి, గిటక, వామనము. (బ్రా, శ.ర.)

గిడిగిళ్లు. వి. బ. నమస్కారము.

వ...చిత్రకూటమండలిరాఘవునకు గిడిగిళ్లు నంది గ్రామమండలిరాక్షసఘ్నునకు జేజే... ప్రబంధ. ౭౭౦. హంస. ౪. ౨౧౩.

గిడిబిడి. వి. (క. గిడిబిడి.) వాద్యవిశేషము.

వ...తప్పెట గిడిబిడి తుడుము...మొదలైనహృద్యానవద్యవాద్యవిశేషంబులు. హంస.౩.౨౯.

గీ. వేల్పుగిడిబిళ్లు మొరయఁ గ్రొవ్విరులు గురియ. సుద. ౨. ౮౬.

గిడియ. వి. పటహవిశేషము.

సీ...తమ్మటం బనఁగను దమటం బనంగను దమటాభిధానంబు దనరుచుండుఁ. గీ. దుడుమనంగను దముకు నా గిడియ యనఁగ, నరగజమనంగఁ దద్భేదనామము లగు. ఆం. భా. ౧. ౧౨౮.

గిడుగు. వి. కామ లేనిగొడుగు, కామ అక్కఱలేనిగొడుగు. (శ. ర.)

గిడ్డ. విణ. (క. గిడ్డ.) పొట్టి, వామనుఁడు.

గీ...కుఱుచ తింగణ గిడ్డ గిఱిక గుజ్జు, పొట్టి యన వామనాఖ్య లౌ...సాం. ని. మాన. ౫.

వి. వామనమూర్తి, విష్ణ్వవతారభేదము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రగడ. మీను తాఁ బేల్పంది మానిసి మెకము గిడ్డ
యు నేలవేల్పును...అచ్చ. రా. యు. ౬౪.

గిడ్డంగి. వి. (క. త. గిడ్డంగి.) ౧. సరకు లుంచి యమ్మెడియిల్లు. ౨. చెఱసాల. (శ. ర.)

గిడ్డజొన్న. వి. చిఱుజొన్న, చిన్నగింజలజొన్న ఈ. (బ్రౌ).

గిడ్డతనము. వి. పొట్టితనము, వామనత్వము. (బ్రౌ)

గిడ్డి. వి. (సం. గృష్టిః. క. త. గిడ్డి.) పొట్టియావు; ఆవు.

సీ...కేరు వామనగవి గిడ్డి యనఁగ ... ఆం. భా.
౨. ౨౬౩.

ఉ. ఏనికమోముబూమియు వహించి చరించుచు
నుండుకామధు, గ్ధేనువు ధుంతి కాశి నిది తె
ల్లము వేల్పులగిడ్డి కానినాఁ, డీనునె మోక్షత
ర్ణకము...కాశీ. ౬. ౬౧.

విణ. గిడ్డ, పొట్టిది.

సీ...ఆవు పొట్టియు గిడ్డి యనఁ జెలంగు ... ఆం.
భా. ౩. ౪౬.

గిడ్డు. వి. (క. గిడుగ) శ్యేనవిశేషము.

క...సాళ్వంబులు గి,డ్డులు మొదలుగఁ గలవిడివేఁ,
టలపులుఁగులు పదనుతో మిటారింపంగౝ.
యయా. ౧. ౪౦.

గీ. మృగయు లంతటఁ దెచ్చిరి లగుడు గిడ్డు,జాలె
జలకట్టె కణుజు వేసడము బైరి...అనుడేగ
కులము...పి. శకుం. ౧. ౧౧౦.

గిత్త. వి. ఎద్దుపట్టనికోడె, ఆర్షభ్యము; వృషభము.

సీ. గిత్త నా గిబ్బ నాఁ గెరలు నార్షభ్యము ...
ఆం. భా. ౨. ౨౬౨.

సీ. గిత్తతత్తడివాఁడు బుత్తిముత్తు లిడంగఁ జాలు
వాఁ డౌదల జాలువాఁడు. అచ్చ. రా. బాల.
౧౩.

గిద్ద. వి. సోలలో నాలుగవభాగము. (శ. ర, వా.)

గిద్దు. వి. శ్యేనవిశేషము.

సీ. జలకట్టె గిద్దు చెంచడ మన శ్యేనభేదములు...
ఆం. భా. ౨. ౯౦.

ద్వి. ఎద్దు లిఱ్ఱులు పిడియేనుఁగు పెద్ద,గిద్దులు డేగ
లు గేరజంబులును...ప్రభులిం. ౪. ౧౩౧పా.
౧౭ పం. ప్రబంధ. ౧౯౧. కాళ. ౩. ౪౬.

గినియు. వి. కటభి ఈ. (బ్రౌ, శ. ర)

గినుమాడు. స. క్రి. (గినుము+ఆడు) వంచించు.

మ. తను నాప్యాయితుఁ జేసి రేపు గృహకృత్యం
బు ల్వానర్పం దొడం,గినతల్లిం గినుమాడి త
ప్పడుగులం గ్రీడారతిం బోయి ... హరి.
పూ. ౫. ౧౯౬. (శ. ర-ప్రయోగాంతరము
లేదు. గిలుబాడు ?)

గినుము. వి. వంచన. (శ. ర-చూ. గినుమాడు)

జ: గినుమాడు.

గిన్నె(న్నియ). వి. (త. గిణ్ణి. క. గిణ్ణిల్.) లోహాది పాత్రము.

గీ. సాని యీశానియై మహోత్సవమునందుఁ, గేలి
నవచంద్రకాంతపుగిన్నె పూని ... భీమ. ౧.
౧౦౪.

ఆ...పైఁడిగిన్నె...దశా. ౪. ౧౩౭.

సీ. నెరపుగా నూటెగిన్నియల నించినయట్టియకిరి
కుంకుమ నించినట్ల యుండె. కువల. ౫. ౩౭.

క...అగ్గిన్నియ జి,య్యాలకడకుం గొని చనఁగా...
నైజ. ౪. ౭౩. ఉ. హరి. ౩. ౭౬.

౨. చషకము, పానపాత్రము.

గీ. గిన్నె యన డబ్బు రనఁ గోర యన్నఁ జషక,
ము...ఆం. భా. ౨. ౨౪౪.

గిబ్బ=గిత్త. వి. ౧. ఎద్దు, వృషభము.

ఉ...మదించి అంకెలిడుపోటరిగిబ్బలతేని నెక్కి
యీ,శానుఁడు వచ్చె...పారి. ౪. ౭౪.

వ...వడి గలగిబ్బలం బూన్చినశకటంబులు...భా
గ. ౧౦ పూ. ౨౧౧.

౨. ఎద్దుపట్టనికోడె, ఆర్షభ్యము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. గిత్త నా గిబ్బ నాఁ గెరలు నార్షభ్యము ... ఆం. భా. ౨. ౨౬౨.

విశ. (ఋషభశబ్దమువలెనే ఉత్తరపద మగునపుడు) శ్రేష్ఠవాచకము.

క. చన్నులు జక్కవగిబ్బలు...నీలా. ౧. ౫౫.

సీ. కలిమిగుబ్బెతమిన్నగబ్బినిబ్బరపుబ్బుగుబ్బలా జక్కవగిబ్బజోడు. దశా. ౧. ౧౬౪.

గిబ్బడాల్దొర=వృషభధ్వజుఁడు, శివుఁడు.

సీ. గిబ్బడాల్దొరగుండు కబ్బంపుఁబ్రోయాలు లిబ్బిగుబ్బెతయబ్బ బొబ్బమెకము. అచ్చ. రా. యు. ౫౯౨. (గిబ్బడాల్దొరగుండు=కైలాసపర్వతము.)

గిబ్బబాబాజోదు=వృషభవాహనుఁడు, శివుఁడు. అచ్చ. రా. ఆర. ౫౯.

గిబ్బరౌతు = వృషభవాహనుఁడు, ఈశ్వరుఁడు. పార్వ. ౨. ౧౭౫.

గిర. సం. వి. ఆ. స్త్రీ. వాక్కు. (త్రి. ని.)

గిరక. వి. ౧. నూలిరాట్నము, ఘటయంత్రము. (శ. ర-గిఱక. చి. ని. గిలక. వా)

౨. నూలిరాట్నముయొక్కచక్రము.

సీ. తంతుసంతతిసముత్పాదనయంత్రంబు రాట్నమంచనఁగను రహికి నెక్కుఁ,దద్బద్ధసూత్రంబు తగు పడి యంచన గిరక నా భ్రమకంబు పరఁగు చుండు. ఆం. భా. ౨. ౨౯౪. (గిఱక. ప్రాఁత ప్రతిపా.)

గిరగిర. వి. తిరుగుట మొదలగువానియందగుధ్వనికి అనుకరణము.

చ... ప్రచండమండలా,గ్రము జళిపించుచున్ గిరగిర న్దిరుగ న్నెగవైచి పట్టుచున్. కళా. ౬. ౧౪.

సీ. బరుల నఖంబుల గిరగిర గోఁకుచుఁ బోరిఁబోరి ఫలములఁ గఱచివైచు.భాగ. ౧౦ ఉ. ౫౪౪. దశా. ౧. ౨౨౫.

గిరణము. సం. వి. ఆ. న. మ్రింగుట, గిలనము.

గిరదా. వి. (హిం. గిర్దా) గుండ్రనిజుట్టును చుట్టియుండువెండ్రుకలు. (శ. ర-గిరజా. వా)

గిరవు. వి. ౧. కుదువ, తాకట్టు.

సీ. కనుదోయి మెఱుఁగులు కంతుతూపులకడ గిరవుగాఁ బెట్టితే హరిణనయన. విక్ర. ౭. ౬౨.

చ...అరుణంపుబొండ్లములనారికెడంబులు వజ్రకుట్టిమం,బగుపథముం జెలంగు భవనాహృతశేషితరత్నరక్షక,భృగతరుసంతతిం బ్రథమభార్యఁ బురిం గిరవుంచె వార్ధి నాన్. ఆము. ౧. ౫౪.

౨. కానుక, ఉపాయనము.

(కిరాతకన్యావర్ణనము) గీ. హరిణకరిహరిచమరంబు లక్షికుంభ, మధ్యవాలాకృతులు దెచ్చి మనుపుకొఱకు,భిల్లపతియింట గిరవులు పెట్టెననఁగ, దృక్కుచవలగ్నచికురచారిమల నొప్పు. వరాహ. ౨. ౧౧౩.

రగడ...కోరి గిరవులువెట్టి కొలుచుజగతీపతులు ...పి. శకుం. ౩. ౨౨౫.

గిరస. విశ. పంద, పిఱికి, సమరభీరువు. (శ. ర.)

గిరాకి. విశ. (హిం. గిరాన్.) వెల యధికమైనది, ప్రియమైనది. (శ. ర.)

గిరాటువేయు. స. క్రి. ఉవ్వు. (శ. ర, వా)

గిరి. సం. విశ. (ఇ) పూజ్యమైనది. వి. ఇ. పుం. ౧. పర్వతము. ౨. నేత్రరోగవిశేషము. ౩. అచ్చనగాయ. (వై. ని.) ౪. (గణిత) ఏడుఅనుసంఖ్య. ౫. మేఘము. ౬. పాదరసమందలియొకానొకదోషము. ౭. కొండలు సన్న్యాసులనామములతుదిని జేర్పఁబడుబిరుదు. (ఉదా: ఆనందగిరి, మొ.) ౮. తంత్రమతానుసారి యగుసన్న్యాసి. ౯. ప్లక్షము, జువ్వి. (శే. ని.) స్త్రీ. మ్రింగుట.

గిరిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. చిట్టెలుక. ౨. వసురాజుభార్య.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గిరికంటకము. సం. వి. అ. పుం-గిరులకు శత్రువు-వజ్రాయుధము. (త్రి. ని.)

గిరికదంబము. సం. వి. అ. పుం. ఒకజాతికడిమిచె.

గిరికర్ణి. సం. వి. ఈ. స్త్రీ. దింటెనచె.

గిరికర్ణిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. భూమి, నేల. (త్రి. ని.) ౨. దింటెనచె.

గిరిగి(ర్గి)ట. వి. (క. గిరిగట, గిర్గట=చక్కని ధ్వని లేనిసంగీతపుఁ బనిముట్టు.) ఒకానొకసంగీతపుఁబనిముట్టు. (బ. ఆడునపుడు వాయించెడుకంచుతాళము అని శ. ర.)

ద్వి. మఱి మును ల్వంచినమహితోరగంబు, గిరిగిట గాఁ బట్టిక్రియ నాడునాఁడు. పండితా. వాద. ౨౩౯ పు.

ద్వి. గెడగూడి పసిఁడి గిర్గిటకేళికలను, గడునొప్పుసాన్నలికపురంబువారు. బస. పు. ౨. ౭౩ పం.

ద్వి...పసిఁడిపానంబు, గిరిగిటల్గాఁ బట్టి కేళికల్ సేయు. (భల్లా. ౨ ఆ. శ. ర)

గిరిజ. సం. వి. ఆ. స్త్రీ. ౧. పార్వతి. ౨. పర్వతకదళి, కొండయరఁటిచె. ౩. మల్లెతీఁగ. ౪. నిమ్నగ, నది. (కే. ని.)

గిరిజము. సం. విశే. (అ. ఆ. అ.) కొండయందుఁ బుట్టినది. వి. అ. న. ౧. అభ్రకము. ౨. లోహము, ఇనుము. ౩. శిలాజిత్తు. ౪. గైరికము, కావిఱాయి.

గిరిజామలము. సం. వి. అ. న. అభ్రకము.

గిరిజ్వరము. సం. వి. అ. పుం. ఇంద్రునివజ్రము.

గిరిధరుఁడు. సం. వి. అ. పుం. విష్ణువు, గట్టుతాల్పు.

గిరిధాతువు. సం. వి. ఉ. పుం. గైరికము.

గిరిపుష్పకము. సం. వి. అ. న. శిలాజిత్తు.

గిరిప్రియ. సం. వి. ఆ. స్త్రీ. చమరి, ఆఁడుచమరమృగము. (రా. ని)

గిరిభిత్తు. సం. వి. ద్. పుం. ౧. ఇంద్రుఁడు. ౨. వజ్రాయుధము.

గిరిమల్లిక. సం. వి. ఆ. స్త్రీ. కుటజము, కొండమల్లెచె.

గిరిమృత్తు. సం. వి. ద్. స్త్రీ. గైరికధాతువు. (త్రి. ని.)

గిరియకము. సం=గిరీయకము.

గిరియాకము. సం=గిరీయకము.

గిరిరాజు. సం. వి. అ. పుం. హిమవంతుఁడు.

గిరివేము. మి. వి. కొండవేముచె. హంస. ౪. ౧౧.

గిరివ్రజము. సం. వి. అ. న. ఒకపట్టనము. (ఇది మగధదేశమందలిది. జరాసంధునిరాజధాని.)

గిరిశయుఁడు. సం. వి. అ. పుం. శివుఁడు.

గిరిశుఁడు. సం=గిరిశయుఁడు.

గిరిసారము. సం. వి. అ. పుం. ౧. లోహము, ఇనుము. ౨. తగరము. ౩. మలయపర్వతము. (మే. ని.)

గిరిసెము. వి. (సం. శిరీషః) దిరిసెనము, శిరీషముచె.

సీ...దిరిసెము గిరిసెము దిరిసెన మనఁ, జనుశిరీషాఖ్య...ఆం. భా. ౨. ౪౯.

గిరిస్తని. సం. వి. ఈ. స్త్రీ. భూమి. (వై. ని)

గిరిస్రవ. సం. వి. ఆ. స్త్రీ. నిర్ఝరము, సెలయేఱు.

గిరీయకము. సం. వి. అ. పుం. అచ్ఛనగాయ, గిరి. (వై. ని)

గిరీశుఁడు. సం. వి. అ. పుం-కైలాసపతి-శివుఁడు.

గిఱక. విశే. గిటక, పొట్టి. (బ్రౌ, శ. ర.)

జ: గిఱకతాడు.

గిఱకతాడు. వి. దే. (గిఱక+తాడు) హింతాలము, ఈఁదాడుచె. (బ్రౌ, శ. ర.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గిఱి. వి. (క. గిఱి) వలయాకారపురేఖ.

మ...దైత్యేశుఁ డయ్యాటలోఁ, గొనిపోయెన్ గిఱి దాఁటి రాము...భాగ. ౧౦ పూ.౧౩౧.

మ...తనచుట్టు న్గిఱి గీసె నాఁగఁ బరిధిన్ ఖద్యోతుఁ డొప్పె న్దివిన్. పె. శకుం. ౩. ౫౦.

జ: గిఱికొను, గిఱికొలుపు, గిఱిపిల్లాఁడి.

గిఱికొ(గొ)ను=గ్రిక్కొను. స. క్రి. (√గిఱి)

౧. చుట్టుకొను, పరివేష్టించు.

గీ...గిఱికొనెను బ్రహ్మఁ బరికొనె గ్రిక్కొనెనన,వెలయు వేష్టించె ననుటకు వేదవేద్య. ఆం. భా. ౩. ౧౧౮.

క. ఉఱక మదీయాంగంబులు,గిఱిగొన నట్లేయుటయును ... భార. ఉద్యో. ౪. ౩౨౦.

౨. ఆవరించు.

క. అఱవఱ లైనరథంబులు... కూలినకరులున్, గిఱికొనియె న్సమర మేదినీతల మెల్లన్. భార. భీష్మ. ౨. ౨౩౬.

అ. క్రి. ౧. వ్యాపించు, పర్వు.

క. దిక్కులనుండి ధరిత్రిం, గ్రిక్కిఱిసి మహాతమంబు గిఱికొనె...విప్ర. ౩. ౩౦.

చ. మెఱుఁగులు గర్జితంబులును మిక్కిలి సోనయుఁ గల్గుమేఘముల్, గిఱికొన నొప్పునాకసములీల...భార. ద్రో. ౧. ౨౮౭.

౨. ప్రవహించు.

గీ. ఉడుగ కందంద త్రావుచో నురముమీఁద,పఱదలై క్రొత్తనెత్తురు గిఱిగొనంగఁ,గత్తుముల నున్నకుణపంబు కఱచి కఱచి, పలలకబళంబు మెసఁగుచు భయదభంగి. హరిశ్చ. ౩. ౭౧.

౩. అధికముగా కలుగు.

క...కేళీవనదర్శనేచ్ఛ గిఱికొన మెలఁగెన్. ఉ. రా. ౪. ౧౪౮.

క. ఈవియుఁ జల్లఁదనంబును, గేవలసౌందర్యగుణము గిఱికొనఁగఁ గళా,భావుకుఁ డైననృసింహ,త్మావల్లభుఁ డమరుఁ బూర్ణచంద్రోపముఁడై. నరస. ౫. ౧౩.

క. తెఱవ పులకాంకురంబులు, గిఱికొన నవ్వేళఁ జూడ్కికి ముదం బొసఁగెన్...నైష. ౬.౬. జై. భా. ౪. ౧౧౭.

౪. స్థిరపడు.

క. ఈలీల నిజపదార్చన, కేళీతత్పరత నతఁడు గిఱికొని యుండన్, నాళీకగేహినీకుచ, పాళీలోలుండు రంగపతి మదిలోనన్. విప్ర. ౨. ౩౪.

గిఱికొలుపు. స. క్రి. (√ గిఱికొను) గిఱికొనఁజేయు.

(క్రమ్ముకొనఁజేయు.)

క. మఱియును శరశతకము మెయి, గిఱికొలిపిన వృష్ణివరుఁడు గినియఁగ లే శే,పఱి యున్నఁ జూచి యార్చుచు, మెఱసిరి నీతనయు లుబ్బు మిగిలి నరేంద్రా. భార. ద్రో. ౩. ౨౮౧.

గిఱిపిల్లాఁడి. వి. (గిఱి + పిల్లాఁడి) స్త్రీలు కాలి మూఁడవవ్రేలను ధరించెడు పిల్లాణి. (శ. ర.)

గిఱుకు. స. క్రి. (త. గిఱుక్కు)౧. అక్షరములు బటువుగా వ్రాయక వంకరకొంకరగా గీచు. (శ. ర-గిలుకు. వా.)౨. (తప్పువ్రాఁతను) తుడుచు. (శ. ర.) వి. తుడుపు. (శ.ర.)

గిఱుక్కు. వి. శీఘ్రముగా మరలుట మొదలగువానియందగుఅనుకరణము.

చ...గిఱుక్కున న్మరలి వ్రేసె...చంద్రా. ౨. ౧౦౨.

చ...భయ మంది గిఱుక్కున మోముఁ ద్రిప్పుచో...దశా. ౨. ౩౧౫.

సీ. చేరి మాటాడక చెలి గిఱుక్కున నేఁగ మతి చుఱుక్కని చాల వెతలఁ జెంద. శశాం. ౨. ౭౬.

గిఱుపు(ర్పు)=గిలుపు. స. క్రి. ౧. (కను) గీఁటు.

చ...ఆతఁడుం, దెఱపి యొకింత గాంచి ఘనతీవ్రశరంబున నారిఁ ద్రుంచి క,న్గిఱిపినమాత్ర

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లోన నతనిం బటుబాణచతుష్కయుగ్మ మే,
ర్తైఱఁ దొడి మార్వి గ్రమ్మఱ ఘటించు నె
డన్ వడి నేసి యార్చినన్. భార. విరా. ౫. ౧౮౧.

శా...శ్రీభీమేశ్వరస్వామి ని,ష్ప్రత్యూహం బ
గుసౌహృదంబున హరిబ్రహ్మోములన్ భ్రూల
తా,ప్రత్యుద్బోధనసంజ్ఞ చేసి కను గిర్పం
జాగె...భీమ. ౫. ౧౧౨.

౨. కదలించు, చలింపఁజేయు.

చ...అసురేశ్వరుఁ డప్పుడు గాలుఁ జేయు లా,
వతి రభసంబునం గుమప నక్కడ నిక్కడ
నూడఁ జూచి మై, గిఱుపఁగ నవ్వి శక్తి యె
ఱఁగించుట నెమ్మదిఁ గోరి వానిమై, సుఱసుఱ
స్రుక్క నొక్క బలసూదనసూనుఁడు ప్ర
క్కదాపునన్. నిర్వ. ౭. ౬౮.

సీ. తురగరూపము దాల్చి తోఁక యల్లాడ్చుచుఁ
గర్ణముల్ గిఱుపుచుఁ గడుఁ జెలంగి, హేషిం
చుచును...మార్క. ౫. ౩౫౯.

౩. దువ్వు, సవరించు.

సీ. హరిమ్రోల వినతాంగుఁ డై యున్నయురగారి
యెఱకలు పలుమాఱు గిఱిపి గిఱిపి. నృసిం. ౧. ౫౮.

గిఱ్ఱు. వి. ౧. గుండ్రముగాఁ దిరుగుటయం దగుననుకరణము.

సీ. మఱఁదు వైచినపైఁడిహరువు బొంగరమట్లు బ
లువిడి గిఱ్ఱున బ్రమరి దిరుగు. మల్లుపు. ౮. ౬౫.

సీ. కీల్బొమ్మరము జాలె గిఱ్ఱునఁ ద్రిమ్మరు తెఱఁ
గున... ప్రబంధ. ౧౦౯.

౨=గిఱుక్కు.

గీ. బఱులకండూతికై రాయఁబడినతరువు, తునిసి
వెళ్లున విఱిగి గిఱ్ఱునను మరలి, పక్కనను రెం
డు తునియలై పడఁగఁ గొట్టె, భీకరం బగు
నొకదొడ్డసూకరంబు. చంద్రా. ౨. ౯౨.

జ: గిఱ్ఱుపుఱుగు.

గిఱ్ఱుపురుగు. వి. (గిఱ్ఱు + పుఱుగు) చెట్లయం దుండి యెల్లప్పుడు గిఱ్ఱు మని కూయునట్టియొకపుఱుగు. (శ. ర.)

గిల. వి. గిలక మున్నగువానిధ్వని కనుకరణము.

(మా. గిలక, గిలకొట్టు, మొ—ఆమ్రేడితరూపము 'గిలగిల')

చ. అలరగళస్థలింగ మపు డాత్మకరంబున నిల్పి
వింతగా, గిలగిల నాఁగ గిల్క యొకకేలఁ గ
దల్పఁగ... చెన్న. ౫. ౧౯౮.

గీ... చలువచలువ, పెళపెళ ల్గిల్కుమట్టెలగిలగి
లల్ ర,హించ రాయంచకడ నిల్చెఁ జంచ
లాక్షి. హంస. ౩. ౫౮.

ద్వి. మువ్వల గిలగిల మొఱయ జాడించి, క్రొవ్వన
నుప్పాంగుకొమరుసాళ్వముల. అ. మ. క. ౫.
౨౨౧ పా. ౨౭ పం.

గిలగిలలుగ నార్చు=గిలగిలధ్వని వచ్చునట్లు ఆఱఁబెట్టు, తడియేమియు లేనియట్లు ఆఱఁబెట్టు.

క. గుళిగ లోనరించి నీడన్, గిలగిలలుగ నార్చి
నారికేళపుబుఱ్ఱన్, జెలువొంద దాఁచి మే
హం,బుల ననుపానముల నీయఁ బోవున్...
(చికి. ౨. చి. ని.)

జ: గిలక, గిలకచెట్టు, గిలకబండి, గిలకసరము, గిలకొట్టు, గిలగిలచెట్టు, గిలగిలలాడు.

గిలక(ల్క). వి. (√గిల. క. గిలకె-కొన్నిప్రతులలో గిలుకయని ఉన్మధ్యరూపము కనఁబడుచున్నది.)

౧. గిలగిలమని మ్రోఁగెడుబాల్యక్రీడాసాధనము.

సీ. జలదేవతాపుత్రికలు దాల్ప నిచ్చినగిలకలక్రీ
యఁ జెందొవలు దనర్ప. రాజ. చ. ౨. ౧౫౨.

చ...గిలగిల నాఁగ గిల్క యొకకేలఁ గదల్పఁగ
...చెన్న. ౫. ౧౯౮.

౨. గిలగిలమని మ్రోఁగెడుఇనుపరేకుబిళ్ల.

గీ. పసిఁడిగిలకలచేర్కోల... కాశీ. ౩. ౧౨.

గీ. గిలక లున్న వెదురు కేలఁ బట్టి...నా. పంచ.
౨. ౭౮.

౩. రేఫముయొక్క రూపాంతరనామము, వలపల గిలక.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గీ. మొదల రేఫాక్షరంబు నాపిదప దాని, జడ్డ యును గూర్చి యొకటిగాఁ జదువుకొనుచు, ముందు జడ్డయు వెస రేఫమునకు బదులు, గిల క విభజించియు లిఖింతు రలఘుమతులు. అప్ప. ౨. ౪౧.

౪. కాలిచీలమండకు వెనుక నుండుభాగము.

(వా) గిలకలలో వాఁపు పుట్టినది.

౫. ఆంత్రరోగవిశేషము. (వా)

౬. బాలక్రీడావిశేషము.

సీ...గిలకలు చిటికలు కీఁచుబుఱలు...గీ...అక
ట యగచాట్లప్రాఁత నై యాడుకొనుచు.
హంస. 3. ౧౪౮.

గిలకలపండుగ=బడిపిల్లలు నవరాత్రములలో గిలకలు పట్టుకొని తిరిగెడియుత్సవము.

గిలకచెట్టు. వి. (√గిలక) ఘంటారవకీ.

సీ. గిలగిలచెట్టు నా గిలిగింతచెట్టు నా గిలిగిచ్చ
చెట్టన గిలకచెట్టు,టన్న ఘంటారవ యా
ను...ఆం. భా. ౨. ౫౭.

గిలకట. వి. ఒకానొకయోషధి.

సీ. కుండలిద్వయమును గుముదును నేలతంగేడు
త్తరేనియు గిలకటయును. (చికి. చి. ని)

గిలకబండి. వి. (√ గిలక) చిన్నచక్రములబండి (శ. ర.)

గిలకరించే. స. క్రి. ౧. చిలుకు, మథించు.

క. తెఱవం బెట్టినబానల, పెరువులు మును గిలక
రించి పేర్చినవెన్నల్,నురువు లెగఁగ్రోలి...
హరి. పూ. ౫. ౨౦3.

సీ. దుగ్ధాబ్ధి గిలకరింతురె నిలింపులు తొల్లి యీ
యాసవముచవి యెఱిఁగిరేని. రుక్మా. 3. ౨3౧.

౨. గిలకొట్టు. (శ. ర.)

గిలకసరము. మి. వి. (√గిలక.) స్త్రీలు ధరించెడు ఆభరణవిశేషము.

ద్వి. కెంపులముక్కాఱ గిలకసరంబు, సొంపుతో
వజ్రాలజోడుహారములు. ద్వి. శ. సా. ౧. ౧3
పా. ౧౪ పం.

గిలకొట్టు. స. క్రి. (గిల+కొట్టు) ౧. కలుపు, రంగరించు.

ఉ. పాలడలోనఁ బోసి చనుఁబాలు నెయిం గిల
కొట్టి కాళ్లపై,బాలకు నుంచి. సారంగ. ౧.
౪౪. (శ. ర. పా.)

౨. వ్రేళ్లతో చిలుకు.

సీ. కరలించి యమృతంబు గిలకొట్టఁగా రాదె
ముద్దుఁ జూపెడివీరి మోవులందు. పాండు. ౧.
౧౧౭.

3. వ్రేళ్లతో పుణుకు.

సీ. గిలకొట్టి యట్టె చక్కిలిగిలి యని పెట్టి కిలకొ
ట్టి నవ్వి నవ్వొలయఁజేసి. చంద్రా. ౨. ౫.

గిలగిలచెట్టు. వి. (√ గిల) గిలకచెట్టు. ఆం. భా. ౨. ౫౭.

గిలగిలము. సం. వి. అ. పుం. మకరము, మొసలి. (వాచ)

గిలగిలలాడు. అ. క్రి. (√గిల)క్షోభ నొందు;బాధచే తన్నుకొను. (బ్రా, వా.) ఉదా: ఆపిల్లవాఁడు అన్నమునకు గిలగిలలాడుచున్నాఁడు. ఆదూడ ఆదెబ్బతో గిలగిలలాడి చచ్చినది.

గిలగ్రాహము. సం. వి. అ. పుం. మొసలి. (కల్ప)

గిలనము. సం. వి. అ. న. గిరణము, మ్రింగుట.

గిలము. సం. విణ. (అ. ఆ. అ) మ్రింగునది. వి. అ. పుం. జంబీరము, నిమ్మకీ.

గిలాబ. వి. (హిం. గిలాబ) గచ్చుచేయుట. (శ.ర)

గిలి. వి. (క. త. గిలి.) భయము.

ఉదా: పులి పోయినను గిలి పోలేదు.(బ్రా,శ.ర.)

గిలి. సం. వి. ఇ. స్త్రీ. గిరణము, మ్రింగుట.

గిలిగించే. స. క్రి. గిలిగింత కలదానినిగా చేయు, గిలిగింతపెట్టు.

చ. వెలికిలి సెజ్జమీఁదఁ గడు విప్పుగ కన్నులచా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

య లొప్పఁ జె,క్కిలి గిలిగించి వ్రేతలు న
గింపఁగ నుండుట...హరి. పూ. ౮.౧౩౪.

ఉ. కేకిసకొట్టి యొర్తు గిలిగించిన నొక్కవిలోల
నేత్ర లీ,లాకలకంఠకూజితముల న్నగ...
చంద్ర. ౪. ౧౬.

జ: గిలిగింత, గిలిగింతచెట్టు.

గిలిగి(ల్గి)ంత. వి. (√గిలిగించే) చక్కిలిగింత.

గీ...ఓసరసిజాక్షి, యేను జెక్కిలి గిలిగింతలిడు
టఁ దలఁతె. నైష. ౮. ౮౭.

ఉ. కేరఁగ రాదు నవ్వ్య గిలిగింతలువెట్టఁగ రాదు
చెక్కులం,జీరఁగ రాదు...హంస. ౧. ౯౪.

మ. తనకుం గౌఁగిలి యీవొకప్పుడును నాథా
నీకరస్పర్శనం,బున గిల్గింతలె యంచుఁ బద్మిని
కరాంభోజంబున న్మందమం,దనటద్వాయుచ
లద్దళాంగుళులు గన్పట్టంగ నవ్వెల్గురా,యని
రారా యని పిల్చె నాఁ దగె ద్విరేఫాద్యంత
దీర్ఘధ్వనుల్. విజ. వి. ౧. ౧౩౯.

గిలిగింతవాఱు=గిలిగింత పెట్టిన ట్లగు,గులగులమను.

గీ. పాలు వోయించుకొని యాకృపాళుమూర్తి,
శూలినాంచారి పాలిండ్ల మాచకముఁ, పాల
చేఁపున గిలిగింతవాఱుటయును, మెత్త మెత్త
న నఱచేత నొత్తికొనుచు. హర. ౨. ౯౫.

గిలిగింత(లు)వోవు=గిలిగింత కలది యగు, చలించు.

గీ. ఎదుట జలకేళి గావింపఁ దదఖిలాంగ,ములు
నిరీక్షించి గిలిగింతవోవుమనసు, నిలుప లేని
కతంబున నిర్గమించెఁ,జరమధాతువు శైలని
ర్ఝరము వోలె. వరాహ. ౧౧. ౮౧.

వ... అదియు ... గొప్పచనుగుబ్బలు ఱొమ్మునఁ
గాఁడిపాఱ బిగియఁ గౌఁగిలించిన వాఁడు...
అంతఃకరణంబు గిలిగింతలువోవ నర్హాంత య
ర్హాంతయనుచు నంతకంతకు నింద్రియవికా
రంబు బలవంతంబై సంధిల్ల. ప్రబోధ. ౩.౫౧.

గిలిగింతచెట్టు. వి. (√ గిలిగింత.) గిలక చెట్టు.ఆం. భా. ౨. ౫౬.

గిలిగిచ్చెచెట్టు. వి. గిలకచెట్టు. ఆం. భా. ౨. ౫౬.

గిలిగిలి^{1}. వి. గిలిగింత.

చ. అలికులవేణి యొర్తొకనిహస్తముల న్నఖమజ్జ
నాంబువుల్,గలఁతియ యొత్తిపోయ నవి గా
ర్చుచు నుండె నతండు దోయిటన్, నెలకొని
దానిక్రొమ్మెఱుఁగునిద్దపుఁజెక్కులు ముద్దువె
ట్టుకొఁ,గెళవులవారిచూపుగిలిగిల్లు మొఱంగఁ
గ వేళఁ గోరుచున్. నైష. ౭.౧౧౨.

గిలిగిలి^{2}. వి. మంచము సకినలధ్వనికి అనుకరణము.

క. ఒకచోటఁ బువ్వుఁబందిరి, యొకచోఁ జప్పర
ము దూఁగుటుయ్యెల యొకచో, సకినలగిలి
గిలిమంచం,బొకచోఁ గప్పురపుఁబలుఁగుటో
వరియొకచోన్. నైష. ౬.౧౪౮.

గిలిగిలించే. స. క్రి=గిలిగించే. (చూ. గిలిగిలింత.)

జ: గిలిగిలింత.

గిలిగిలింత. వి. (√ గిలిగిలించే.) గిలిగింత.

సీ. లలిఁ గపోలంబులు గిలిగిలింతలువుచ్చి నవ్విం
పఁ గలకల నవ్వి నవ్వి. హరి. పూ. ౫.౧౯౦.
(గిలిగిలింతలువుచ్చు = గిలిగిలింతలు కలవానిఁ
గాఁ జేయు.)

గిలితము. సం. విణ. (అ. ఆ. అ) మ్రింగఁబడినది.

గిలుకరించే. అ. క్రి. (√ గిలుకు) మ్రోఁగు.

గీ. కలికిచూపులు వీనులఁ బలుకరింప, సాలపునడ
పుల నందియ ల్గిలుకరింప. చంద్రా. ౩. ౯౨.
('గిలకరించు' శ. ర.పా.)

గిలుకు(ల్కు). వి. ౧. మట్టెలు మొదలగువానిధ్వనికి అనుకరణము.

మ. చరణాబ్జంబుల గిల్కుమట్టెలరొదల్ సంధిల్ల
...చం. రా. ౫. ౩౭.

వ...గిలుకుటందియరవళితో ... ఉ. రా. ౫.
౨౪౮.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ...గిలుకుమువ్వలకోలఁ గేలఁ బట్టి...హర. ౫. ౫౫.

సీ. గిల్కుగిల్కన మ్రోయుకింకిణీగుచ్ఛంబు తాళమానంబుతో మేళవింప. క్రీడా. ౧౩౬.

౨. ధ్వని.

సీ. అంతరాంతరములం దస్థిబృందంబులు పెళపెళమనియెడుగిలుకు లెసఁగ. భీమ. ౪. ౧౩౭.

జ: గిలుకరించు.

గిలుపు. స. క్రి=గిలుపు.

(-కన్ను-గీఁటు.)

వ...కన్నియ మొఱంగి యచ్చెలులు విభునకుం గన్ను గిలిపి యొండొరు లొక్కొక నెపంబునం జనిరి...రామా. ౪. ౧౫౬. (శ. ర. పా) అప్ప. ౪. ౪౨౧.

(ఆడించు)

ద్వి. మోఁకాళ్లు దొడలును ముడివర్చుకొనుచుఁ, గూఁకటి గిలుపుచుఁ గొక్కరించుచును. పండితా. పర్వ. ౩౮౧.

గిలుబా(ల్బా)డు. స. క్రి. (గిలుబు+ఆడు) ౧. అపహరించు.

సీ. ఇందు గీసినరీతి నించుకించుక చేరి గిలుబాడుఁ దల్లిపైఁ గలపసిండి. పాండు. ౩. ౧౬.

సీ. గేదంగివాసనల్ గిలుబాడి నునుసురపొన్న పువ్వులవలపులు గ్రహించి. గీ. చలువతెమ్మెర యమ్మేటి శ్రమము మాన్చె. ఉ. రా. ౪. ౧౬౮.

ఉ. వేడుకతో విమర్దకుఁడు విశ్వసనీయుఁ డనంగఁ జాలి తా,నీడయుఁ బోలెఁ దోఁ దిరిగి నెయ్యముకల్మి విధంబు దెల్పఁగా,నీడగుమాటలం బనుల నిచ్చలు నిచ్చకు వచ్చుభంగి గి,ల్బాడి తదంతరంగము బయల్పడ మా కెఱిఁగించు నిచ్చలున్. దశకు. ౬. ౨౬. (గ్రహించు అని భావము.)

౨. వంచించు.

ద్వి. వనజాక్షి యొక్కతి మనసుఁ బంపుడును, జని మనోహరునితోడను రమియింపఁ,దను గిలుబాడెఁ గదా మనం బనుచు,నెనయ నపుంసకం బిల మనశ్శబ్ద, మనినపాణినిసూత్ర మాలి సేయుమనును, వనిత గోపించుడు వచ్చె నమ్మనను. పండితా. దీక్షా. ౮౮ పా.

౩. ఏఱు, ఎన్ను.

సీ కేసరి ధూమ్రాక్షు గిలుబాడుకొనె వానరేశ్వరుండు ప్రహస్తు నేఱికొనియె. రామా. ౮. ౨౭.

గిలుబు. స. క్రి. అపహరించు.

సీ. మేటిజూదరి యన వాటమూతి పుటమై నాడుచుండుదు నే నహర్నిశంబు...గీ. తలఁపుగతి వచ్చుఁ గోరినదాయ మనఁగ, శకునిజూదంబు దీనియచ్చొకొ యనంగ,గెలుపు నాయదె కానొడ్డు గిలుబ నేర్చి, యెల్లపిడికిళ్ల విడిపించియేన కొందు. ద్వా. ౧౦. ౭౭. చంద్రా. ౫. ౧౦౪.

౨. దొంగతనము, చౌర్యము.

సీ. పరఁగుఁ దెక్కలి యన బందిపోటనఁగను గిలుబనఁగాను లంకింపు నాఁగ, దాఁపర మనఁగను...చౌర్యంబు...ఆం. భా. ౨. ౨౯౨.

జ: గిలుబాడు, గిలుబుకొను, గిలుబుచేయు.

గిలుబుకొను. స. క్రి. (గిలుబు + కొను) దొంగిలించు.

రగడ. గురివెంద నదె గిలుబుకొనియెఁ బయ్యెర దొంగ. మనుచ. ౩.౭౪.

సీ. తనుఁ జూడ వచ్చినఁ గనికరంబును లేక కలసొమ్ము లెల్లను గిలుబుకొనుట. రామ. ౩౬౬.

గిలుబుచేయు. స. క్రి. (గిలుబు+చేయు.) అపహరించు.

సీ.తలిదండ్రులకు సమ్మతంబుగా నతిథిసత్క్రియయటంచు నొకింత గిలుబుచేయు. నిరం. ౨. ౨౬.

సీ...కృతవీర్యునర్థంబు గిలుబుచేసి, కొని దాఁచి యున్నవా రని భార్గవుల నెల్లఁ బలికిన...

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

భార. ఆది. ౭. ౧౩౨. (శ. ర. ప్రాఁత ప్రతుల. పా.)

గిల్ల. విణ. మెల్ల,కంటి కడకు ఒఱిగినది, కేకరము. (చూ. గిల్లకన్ను, మొ.)

జ: గిల్లకన్ను, గిల్లచూపు.

గిల్లకన్ను. వి. జౌ. (గిల్ల+కన్ను.) మెల్లకన్ను.

సీ. వింతవానిఁ గటాక్షవీక్షణంబునఁ జూచుకిసల
యోష్ఠి వహించు గిల్లకన్ను. కాశీ. ౨. ౮౦.

శ్లో. కటాక్షయతి వా న్యం వై కేకరాక్షీతు సా
భవేత్. సం. కాశీ.

గిల్లచూపు. వి. (గిల్ల+చూపు.) మెల్లచూపు.

ద్వి. పిల్లికన్నులు బల్ల పెరిఁగినకడుపు, గిల్లచూ
పులుఁ జాల గిఱికొన్న బొచ్చు. నవనాధ. ౩.
౧౦౭ పా. ౧౯ పం.

గిల్లు. స. క్రి. ౧. (గోళ్లతో) త్రుంచు.

సీ. పెనువ్రేలికొనగోర బిసరుహాసను మోముఁ
గెందమ్మివిరివోలె గిల్లినాఁడు. భీమ. ౧.౧౧౦.

రగడ. కొమ్మ వేగిర మేటికే కొనగోర గోరఁటవి
రులు గిల్లుము. పారి. ౪. ౧౬.

చ...గోరు మోపి గి,ల్లనిచిగురాకు లాలితవిలాస
నికేతన మాలతాంగి దా,ననుభవకర్త యేఘ
నుఁడొ యావిధియత్న మెఱుంగనయ్యెదన్.
పి. శకుం. ౨. ౧౫౭.

౨. (నఖములతో) క్షతముచేయు, గిచ్చు.

క. అనుచుఁ దనూజుల నిద్దఱఁ, గొనగోటం గిల్లి
వారు కో యని యేడ్వన్. శుక. ౨. ౨౫౭.

వి. నఖక్షతము. (శ. ర.)

జ: గిల్లుడు.

గిల్లుడు=గిల్లు. వి. (√ గిల్లు.) నఖక్షతము. (శ.ర.)

గివుఱు. స. క్రి. గీఱు.

గీ. వెడలుబీ ఱెండకును శరద్వృక్షము డిగి, వార్షి
కమె యెక్కి త్రోటి నిర్వంకపక్షతులను గి
వుఱుచు వెట్టిచూపుల నురంబు, కెలఁకులు గ
నుంగొనుచుఁ గానఁ గేకు లుండె. ఆము.౪.
౧౮౧. (శ. ర. పా. 'నివురు' ముద్రి. పా.)

గిసుకు. వి. తుమ్ముటయం దగుఅనుకరణము.

ద్వి. భసితంబుఁ బూయంగ గిసుకునఁ దుమ్మె,నా
వేమవిభుఁడు శతాయుష్య మనుచు.పండితా.
పురా. ౧౬౮ పా.

గీ

గీ¹=గి. అప. నిందయందు దీర్ఘాది యైనయామ్రేడితశ
బ్దముయొక్క ఆద్యక్షరమునకు వచ్చెడియాదేశము.

చ...అంతకు గింతకు దైత్యు గీత్యు...భా.రా.
యు. ౯౦౪.

మ...ఇంకన్ సాత్యకిన్ గీత్యకిన్...ఉ.హరి.
౪. ౧౩౨.

గీ². వి. ఘంటాధ్వనికి అనుకరణము.

ఉ...వరించి రా,భామిను లందఱున్ గుసుమబా
ణుఁడు గీ యని ఘంట వ్రేయఁగాన్.భాగ.
౯. ౧౭౭.

గీఃపతి. సం. వి. ఇ. పుం. ౧. బృహస్పతి. ౨. చదువరి, పండితుఁడు.

గీంద్రు. వి. పెద్దచప్పుడు వినుటవలన చెవులలో కలిగెడుధ్వనికి అనుకరణము,

గీంద్రుమను=గింగురుమను.

క. వినువక చను నెమకెదున,ప్పుసిపావఁడు తల్లి
దాపుఁ బాయుటఁ గడు వెక్కసపడుచు
సారెసారెకు, నసురుసురై చెవులు గీంద్రు
మన వాపోయెన్. వేం. పంచ.౪. ౪౩౩.

గీఁక. వి. (సం. ఘీంకారః.) బృంహితము, ఏనుఁగు ఘీంకారము.

క. గజము మద ముడిగి తిరుగుచు, గుజగుజనై గీఁ
క పెట్టఁ గులిశము నేలన్, భజన చెడి విడిచె
నింద్రుఁడు...భాగ. ౬. ౪౦౭.

గీ...గీఁక, యనఁగ ఘీంకారనామధేయంబు చె
లఁగు...ఆం. భా. ౨. ౧౯౪.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

జ: గీపెట్టు.

గీఁకు. స. క్రి. గోరు మొదలగువానితో గీచు.

ద్వి. కోదమసింగములను గోరి తుండముల, ముదమున నొయ్యనఁ బుడుకు నేనుఁగులు, వానిచెక్కులతీఁట వక్రనఖాళిఁ,బూని గీఁకుచు నున్న పులులును...ద్వి.హరిశ్చ. పూ. ౮౪౧ పం.

గీఁటు. స. క్రి. ౧. (పండ్లు) కొఱుకు, దీఁటు.

ద్వి. గిటగిటఁ బండ్లను గీఁటి కౌశికుఁడు, చిటచిట మిడుఁగుర్లు చెదర వీక్షించి. ద్వి. హరిశ్చ. పూ. ౧౧౭౩ పం.

చ...గిటగిటఁ గొఱ లుద్దవిడి గీఁటుచు రొప్పుచుఁ గొప్పరించుచున్, గిటిగణ మేఁగుదేర ...ద్వా. ౭. ౨౬. వరాహ. ౨. ౧౩౨.

౨. (కన్ను) గిఱుపు, గిలుపు.

క. మును దక్షుఁ డభవుఁ బలుకఁగఁ, గనుగీఁటిన భగునిఁ బట్టి కన్నులు పెకలిం,చెను నందీశ్వరుఁడు...భాగ. ౪. ౧౧౯. ఉ.హరి.౫.౫౯.

౩. చిమ్ము.

క...కంటినీరు గీఁటి యతనిపై, ధూళి వెసఁ దుడిచి...వాసిష్ఠ. ౪. ౪౦.

౪. మీటు.

చ...లేజవరాలు చెక్కు గీఁ,టిన పస వల్చు బాలకుఁడు డెందమునం గలఁగంగ నేర్చునే. నైష. ౧. ౧౮.

చ. తనమృదుగీతికాపరిణతధ్వనివై ఖరిఁ బల్కుమంచు మిం,చినరహిఁ జేతివీణియకుఁ జెక్కులు గీఁటుచు నేర్పుచున్నదో, యన నఖరాంకురంబుల నయమ్మునఁ దంత్రులు మీటి గానమిం,పొనరఁగఁ జేయువాణి ప్రతిభోన్నతుఁ జేయుతఁ గృష్ణరాయనిన్. పారి. పీఠి. ౫.

ఉ...కుమారుని మక్కువ మీఱ నేడ్చు రాఁ,జెక్కులు గీఁటి యెత్తి యెదఁజేరిచి ముచ్చటఁ దీఱునట్లుగా, నక్కట ముద్దులాడ వలదా ...సారంగ. ౧. ౧౧.

౫. చీల్చు.

చ...ధరిత్రి కొమ్మునం, దలవడ మాటి రక్కసుని యంగము గీఁటి బలీంద్రునిన్ రసా,తలమున మాటి...దా. శ. ౩౩.

వెడల(ఁగ)గీఁటు=వెడలఁగొట్టు, తఱిమివేయు.

క. ఏటికి నీ రాచరికం, బాఁటది మొఱవెట్టఁ బసువు లాతురపడ నో,యాఁటదని లేచి దొంగల, గీఁటవు వెడలంగ శవము క్రియ నుండెదిదే. భాగ. ౯. ౪౦౭.

గీఁత. వి. (√ గీయు) ౧. రేఖ, గీటు. (శ.ర.) ౨. గీయుట. (చూ. గీఁతకత్తి, మొ.)

గీఁతకట్టె(ట్టియ). వి. (గీఁత+కట్టె) వడ్లవాఁడు నాములు తీర్చుటకై ఉపయోగించుపనిముట్టు,కత్తికాసు. (శ. ర, బ్రా.)

గీఁతకత్తి. వి. (√ గీఁత) గీఁతగీసెడికత్తి, ఈండ్రవానికత్తి. చెన్న. ౫. ౨౫౨.

గీచే=గీయు. (శ. ర)

మ. కనకాంగీమణి కంచు గీచినగతిన్ గంఠంబు మీఱన్ జటాం, తనిరూఢ ప్రతిపాక మొందినపులస్త్యబ్రహ్మవేదధ్వనిన్,విని...ఉ.రా. ౧. ౧౭౦.

గీజె. వి. పేఁకులాట. (బ్రా)

జ: గీజుపోరు.

గీజెపోరు. అ. క్రి. (గీజు + పోరు) ౧. విరామము లేకుండ జగడమాడు.

సీ. కీలుగం టిది యేల పోలఁగా నునుఁగొప్పు గిల్కొల్పుకొమ్మంచు గీజుపోరు ... శుక. ౨. ౪౫౬.

౨. మిక్కిలి మారము చేయు.

గీ.శిశువులు...చిఱుదిండి గని యిడి తెమ్మటంచు, గీజుపోరుట కెద పెల్లగిల్లఁ బొగిలి, పాలఁతి యూరార్ప నతఁడు కాఁపురము సేయు. శుక. ౩. ౨౪౪.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గీటడ(ణ)ఁగించే=గీటడఁచే. స. క్రి. (√ గీటడఁగు.) చంపు; నశింపఁజేయు.

(కంసునిమాటలు) సీ...ఉగ్రసేను మామయ్య గీటడఁగించి పినతండ్రి దేవకుఁ బిలుకుమార్చి ...భాగ. ౧౦ పూ. ౧౧౬౧.

దండకము ... భీమకోపంబున న్లోకవిద్రావణున్ రావణు న్ధాటిచే గీటణంగింతు పంచు...కృ. శకుం. ౩. ౧౫౭. భార. విరా. ౨. ౧౩౫.

తే.ఉత్కంఠరమ సంకునో అపు గీటడఁగించి వెలిద మ్మిశుటుములఁ జూలుకఁ జూచి. గీ...ఉల్లసిల్లె, మహిత పెద్దాడసూరయామాత్యపూళి. పె. శకుం. ౧. ౪౩. (ఇట ఔపమ్యవాచకము.)

గీటడఁగు. అ. క్రి.(గీటు^{2}+అడఁగు) చచ్చు;నశించు.

సీ...యాదవు లెల్లను నమ్ముసలము, నద్భుతశక్తి గీటడఁగుదురు...భార. మా. ౧౦౮.

తే...సౌబలుఁడు గీటడఁగెను లూకుండు మడిసె ...భార. శల్య. ౧. ౯.

చ...మహాత్మ మీరు చెప్పినపరమార్థతత్త్వమున పెంపున నాహృదయంబులోనఁ గల్గినయవివేక మంతయును గీటడఁగెన్ సుఖి నైతి... వి. పు. ౩. ౩౬౪.

గీటడ(ణ)ఁచే=గీటడఁగించే.

(చంపు.)

గీ. మేటిమగని ఘటోత్కచు గీటడఁపఁడె, యట్టి జెట్టికిఁ బోరఁ జా వెట్టిభంగి,నయ్యె...భార. కర్ణ. ౧. ౪౨.

క...మన,కీచకు లందఱను రాత్రి గీటడఁచెరహ,స్యోచితవిధమున గంధ,ర్వాచరణము పేర భీముఁడు...భార. విరా. ౫. ౩౩౧.

గీటు^{1}. వి. గీఁత, రేఖ. (శ. ర, వా.)

జ: గీట్లబ్రద్ద.

గీటు^{2}. వి. ౧. (క. కీటు=అనాదరము.) అనాదరము, ఉపేక్ష. (చూ. గీటునఁబుచ్చు.)

౨. గర్వము. (బ్రౌ)

జ: గీటడఁగించు, గీటడఁగు, గీటడఁచు.

గీటునఁబుచ్చే. స. క్రి. ౧. అనాదరించు, ఉపేక్షించు.

క. విని విననివానిచందం,బున గీటునఁబుచ్చి ... జై. భా. ౮. ౩౯.

వ. అని తలంచుచుఁ గీచకునిమాటలు గీటునంబుచ్చి యొండుపలుకులు జరపిన...భార. విరా. ౨. ౪౨.

సీ...కులము గీటునఁబుచ్చి వలను దప్పి, శౌచంబు వదలి...దశకు. ౩. ౯. భార. సౌ. ౨. ౭౭.

౨. పోఁగొట్టు.

వ. ఆతండు భీమసేనపక్షపాతంబున నశనిచింత గీటునంబుచ్చె...భార. శల్య. ౨. ౩౧౦.

గీట్లబ్రద్ద. వి.(√గీటు1) కాగితములు లోనగువానియందు గీట్లు వేయుటకు ఉపయోగించుకోల. (శ. ర.)

గీత. సం. వి. ఆ. స్త్రీ. ఆధ్యాత్మికతత్త్వవిషయమై ప్రశ్నోత్తరరూపమున నుండు గ్రంథము. (ఉదా:భగవద్గీత,రామగీత,శివగీత,పాండవగీత,మొ.)

గీతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. గానము చేయఁబడినది, పాడఁబడినది. ౨. పలుకఁబడినది, చెప్పఁబడినది. వి. అ. న. ౧. గానము, పాట. ౨. (ఛంద.) పద్యవిశేషము. (ఈయర్థము తెనుఁగుననే కలదు) అప్ప.క. ౨౦౪.

గీతమోది. సం. విణ. (న్. నీ. న్) గానముచే సంతోషించువాఁడు. వి. న్. పుం. కిన్నరుఁడు.

గీతి. సం. విణ. (న్. నీ. న్.) ౧. గానము చేయువాఁడు. ౨. సంగీతముతో చదువువాఁడు. వి. ఇ. స్త్రీ. ౧. పాట. ౨. (ఛంద) వృత్తభేదము.

గీదుపోరు=గీజోపోరు.

సీ. దోసాన కలిగిన నోసి పో లెమ్మనుఁ బేదసాదలఁ బ్రోవ గీదుపోరు.గీ...అయ్య ననుఁ గన్న కొయ్య గయ్యాళి తల్లి. విప్ర. ౩. ౧౫.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గీపెట్టు. అ. క్రి. (గీఁక+పెట్టు) ౧. (ఏనుఁగు)ఘీంకారము చేయు.

సీ. కేల్గల మెకములగీపెట్టుటలును మావులసకిలింత లగ్గలపుఁ దేర్ల,రొదలు కాలరులయార్పులు వాయిదమ్ములమ్రోఁతలు నొక్కపై...అచ్చ. రా. యు. ౩౨౨.

౨. మొఱపెట్టు.

క...క్రేపుల గోపాలసుతులఁ గృష్ణునితోడన్, గీపెట్టఁగ మ్రింగెద నని, పాపపురక్కసుఁడు త్రోవఁ బడి యుండె నృపా. భాగ. ౧౦ పూ. ౪౬౭.

సీ. అలమి గీపెట్టింతు మలుకఁ గోఱలు నూఱిపై వచ్చుభూదారపతులనైన. హ. న. ౨. ౧౯.

దండకము...అత్యుగ్రమై యొక్కరావంబు పుట్టెన్ జెళా రంచు బ్రహ్మాండభాండంబు వ్రీలెన్...నానామహాభూతసంఘంబు గీపెట్టె...దశా. ౪. ౨౩౨.

౩. మ్రోయు, ధ్వనిచేయు.

క. మదిరాక్షి జంఘులంగజు, గదలగు నూహింపఁగావు కాహళులైన,న్నదుకు వడక గీపెట్టక...ఉన్నే. పాండు. ౩. ౧౭౨.

గీము. వి. (సం. గృహమ్? గేహమ్? క. గీబు.) ఇల్లు; నివాసము, ఉనికి.

సీ. ఎడపక గీమున కేతెంచువిందుల కెలమి వల్వలును సొమ్ములు నొసంగు. నీలా. ౧. ౪౯.

శా. సామీ దేవర పేరు సెప్పికొని యీసంద్రంపుఁ బెన్గోనలో, గీము ల్గైకొని చుట్టపక్కములతోఁ గీడెన్నఁడున్ లేక మా,భూమి న్గల్గిన వేఁటతోడఁ గడుపుల్ పూరింతుము ... చంద్ర. ౨. ౬.

గీమువేల్పు=గృహదేవత, ఇలువేల్పు.

క...వేనోములు నోఁచి గీమువేల్పుల కన్నో, కానుకలు నించి కాంచిన,కూనలఁ గానలకుఁ బంపుకొన నేరుతునే. అచ్చ. రా. బాల. ౧౦౨.

బలిగీము=బలిసద్మము, పాతాళము.

చ. క్షితి నుదయంబుఁ జెంది బలిగీమునకు న్వడి వేరువాటి...చం. రా. ౨. ౭౨.

గీయు=గీచే. స. క్రి. ౧. చివ్వు, చెక్కు.

సీ. గీసి గొజ్జఁగనీరు పోసి నూఱిన క్రొత్త చిఱుబంతి పసుపులో చేవ నలఁది. హర. ౨. ౧౦౮.

గీ. వలువ సన్నంబుగా దీనినడుము గీసి, యౌవనమునకు నిచ్చె నాయంశ మెల్ల,నది యుపాదానముగఁ గదా యిది సృజించె,నున్నతము లైన యేతత్పయోధరముల. నైష. ౩. ౧౯౧.

వ...మఱియునుత్తాలంబు లగు తాలంబులం గిరాతజాలంబులు గీసి...చంద్రా. ౨. ౭౪.

౨. గోఁకు.

చ. కలయఁగ వారిదేవతలు గాంచుసరోవరదంభదర్పణం,బులపయి దట్టపుంజిలుము వోవఁగఁ దా రలకంచు గీయఁగా,బలె నలుపంకలం గలయఁ బాయక తేలుచుఁ బద్మరేణువుల్, కెలఁకులఁ బాసి పోఁ జెలఁగెఁ గ్రేంకృతు లిచ్చుమరాళమాలికల్. ఆము. ౪. ౧౭౦.

క. ఆసమయంబునఁ గాంస్యము, గీసినగతి ... ఒక్కనుడి వినఁబడియెన్. ఉ. రా. ౭. ౧౨౬.

౩. గంటమున్నగునవి కొడుపున్నగువానితో రాచు.

వ...అంచెచప్పుడున్ గింకిణీరవంబును నుఱుమగీసినగతిన్ దేఁటి మ్రోసినక్రియ...మనుచ. ౪. ౧౧౫.

౪. అలుగఁదీయు.

సీ. ఇందు గీసినరీతి నించుకించుక చేరి గిలుబాఁడు దల్లిపైఁ గలపసిండి. పాండు. ౩. ౧౬.

౫. బలపము మున్నగువానితో పలక మున్నగువానిపై గీచు. (శ. ర.)

జ: గీఁత, గీఁతకట్టె, గీఁతకత్తి.

గీరథుఁడు. సం. వి. అ. పుం.-రథమువలె వడిగలవాక్కు గలవాఁడు-బృహస్పతి. (త్రి. ని.)

గీరన(నం)గింజే. వి. బాల్యక్రీడావిశేషము.

సీ. తూరనతుంకాలు గీరనగింజలు పిల్లదీ వాలంకె బిల్లగోడు. కాశి. ౩. ౩౩.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మ...పింపిళ్ళులు కుచ్చిళ్ గీరనంగింజలో,మనగుంటల్ కనుమూసిగంత నలుగంబాలాట ... కళా. ౬. ౨౦౨.

సీ...గీరనగింజ కొండకోఁతి...హంస. ౩. ౧౮౬.

ఉ. చారుచిరత్నరత్నమయ సౌధముల న్బురి వైశ్య కన్యక,ల్గీరనగింజ లాడుతఱి...శశాం.౨.౧౯.

గీర్ణము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. మ్రింగఁబడినది. ౨. వర్ణింపఁబడినది; పొగడఁబడినది.

గీర్ణి. సం. వి. ఇ. స్త్రీ. ౧. వర్ణింపుట; స్తోత్రము. ౨. నిగరణము, మ్రింగుట.

గీర్దేవి. సం. వి. ఈ. స్త్రీ. వాగ్దేవి, సరస్వతి.

గీర్పతి. సం=గీఃపతి.

గీర్బాణుఁడు. సం=గీర్వాణుఁడు.

గీర్వాణకుసుమము. సం. వి. అ. న. దేవకుసుమము, లవంగము.

గీర్వాణుఁడు. సం. వి. అ. పుం-వాక్కు బాణముగాఁ గలవాఁడు; వేదశాస్త్రరూపవాక్కును వివరించి చెప్పువాఁడు; స్తుతిరూప మగుమంత్రాదికము వినఁ గోరువాఁడు- దేవత, వేల్పు.

గీఱ. వి. (√గీఱు) గీఁత, రేఖ.

రగడ. కన్నెచంటిముంటిగీఱఁ గన్నఁ గన్నతల్లిదిట్టు...వరాహ. ౩. ౯౨.

గీఱు. అ. క్రి. నాటు, గ్రుచ్చుకొను.

చ...ద్రౌపది నింతకాల మప్పలుకు లలంచుచుండె మదిఁ బాయవు గీఱినయమ్ము లట్ల...భార. ౩. ౩౬.

ఉ...వృకోదరుండు పదితూపులు పాములు పుట్టలోనికిం, దూఱినయట్లుగాఁ బ్రబలకోర్బల మేర్పడ నేయ నెమ్ములన్, గీఱిన మూర్ఛ వచ్చి యొఱగెన్...భార. భీష్మ. ౨. ౩౯౭.

సీ. పాంచాలి నవమానపఱచిన తెఱఁగును నయ్యింతి వెనుక రా నడవఁ గలయు, ధర్మజుచన్నచందంబును మది గీఱి యుండక మఱపెట్టు లొలసె నీకు...భార. ఆశ్ర. ౧. ౧౧౭.

స. క్రి. ౧. (పండ్లతో) చీకు.

సీ. ఎఱచి గీఱిన జీర లేర్పడఁ దునుముట్టఁ జీకిన నులిపచ్చికీకసము. ఆను. ౬. ౧౩.

౨. ఛేదించు.

వ...ఇట్లు మధుసూదనుం డేయు సాయకంబులు ...మర్మంబులు గీఱియు...ఉ.హరి.౧.౧౮౭.

౩. భేదించు.

క...గీఱునె సాత్త్వికులబుద్ధి గిల్బిషచయముల్. నృసిం. ౧. ౯౫.

౪. (గోళ్లతో కుఱుఱు) దువ్వు.

ఉ. చేరఁగ రార నీకురులు చిక్కడలించెద నంచు నేర్పుతో, సారసగంధి పిల్చి బిగిచన్నులు వెన్నున నాన నిల్పి శృం, గారపువింతమాటల వికావిక వాని నగించి నవ్వుచుం,గూరిమి మీఱ గీఱి కొనగోటఁ జిటుక్కన నొక్కఁ జొక్కఁగన్. శశాం. ౨. ౭౮.

శా. పన్నీటన్ నయనంబు లొత్తఁ దనువుం జాటీరపంకంబుతోఁ, జెన్నారం బదనిచ్చె గీఱి సిగ వేసెన్ దాయెతు ల్సొట్టె...హంస.౧.౪౫.

జ: గీఱ, గీఱుగాజు, గీఱుడు, గీఱునామము, గీఱుబొట్టు.

గీఱుగాజు. వి. (√గీఱు) ఒకవిధ మైనగాజు. (శ. ర.)

గీఱుడు. వి. (√గీఱు) ౧. గోఁకుడు. ౨. ఛేదనము. (శ. ర.)

గీఱునా(ర్నా)మము. వి. (గీఱు+నామము)గోటితో గీఱి తీర్చెడిబొట్టు.

సీ. తెఱవ కస్తురిచుక్క దీర్చి వచ్చిన చెక్కు గీఱునామము నాఁటితీరుఁ గేరు...విజ. ౨.౩. ౧౩.

సీ. నెలరేక నుదుటిపై నీటైనకమ్మఁగస్తూరిగీర్నామంబు సౌరు మీఱ. ఇందు. ౧. ౨౦.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గీఱుబొ(ర్బొ)ట్టు=గీఱునామము.

గీ. వెలయ మృగనాభి గీఱ్బొట్టు వెట్టినారు...నైష. ౭. ౬౩.

గీ. కలికికాటుకగీఱ్బొట్టు పలుఁగుపేరు, జాతి
గాఁ దాల్చి నెఱమిండజంగ మగుచు... హర. ౫. ౪౦.

గీవు=గిరవు. అప్ర. (శ. ర.)

గీష్పతి. సం=గీఃపతి. (ఈశబ్దము పాణినీయమునకు విరుద్ధము.)

ఉ...గీష్పతి యేమి చెప్పె నిటక్రింద బలారికిఁ
గామవిక్రియా,దుష్పథవృత్తి కిన్ ... నైష. ౪. ౨౭.

గు

గుంజే. వి. (క. గుంజె) ౧. స్తంభము.

సీ. వికలంపుఁదెడ్లపోలికడొంకుచేతులు పందిలి
గుంజలపగిదికాళ్లు. ప్రబంధ. ౬౨౨.

౨. రాట్నముయొక్క అవయవము. (ఇది స్తంభమువలె నుండును.)

క. వడిదారము చెవులుం ద్రొ,క్కుడుపలకయు
దిండు కదురు గుంజలునుం ద్రొ,క్కుడుబొమ్మ
యునుం ద్రిప్పుడు,పుడుకయునుం గలుగురా
ట్నములు గైకొనుచున్. శుక. ౨. ౪౧౯.

గుంజ. సం. వి. ఆ. స్త్రీ. ౧. గురిజ, గురివెందకీ. ౨. రెండుగోదుమగింజలయెత్తు. ౩. అవ్యక్తమధురధ్వని. ౪. తప్పెట, వాద్యభేదము. ౫. గంజ, కల్లుదుకాణము. (వాచ) ౬. ఉప్పళము, ఉప్పుఁబట్టి.

గుంజత్. సం. శతృ. అవ్యక్తమధురధ్వని చేయుచున్న.

గుంజనము. సం. వి. అ. న. అవ్యక్తమధురధ్వని.

గుంజెనుసుఁగు. స. క్రి. పరిహాసముచేయు. (శ.ర.)
వి. ఎలుఁగుగొడ్డాట. (శ. ర.)

గుంజము. సం. వి. అ. పుం. ౧. అవ్యక్తమధురధ్వని. ౨. గుచ్ఛము, పూలగుత్తి.

గుంజాటన. మి. వి. వ్యసనము. (శ. ర.)

గుంజిక. సం. వి. ఆ. స్త్రీ. గురివెందపూస.

గుంజితము. సం. వి. అ. న. అవ్యక్తమధురధ్వని.

గుంజిలి¹. వి. గోపనము, దాఁపురము. (చూ. గుంజిలిపెట్టు¹.)

జ: గుంజిలిపెట్టు 1.

గుంజిలి². వి. (బ.గుంజిళ్లు) చేతులు కట్టుకొని రెండుకాళ్లు చేర్చిపెట్టి కూర్చుండి లేచుట. (బ్రౌ, శ. ర.)

సీ. గుంజిళ్లు పెట్టించుకొనుమేటి పిళ్లారి కుడుము
దాలుపు పెద్దకడుపువేల్పు. సాం. ని. దేవ. ౨.

జ: గుంజిలిపెట్టు².

గుంజిలిపెట్టు¹. అ. క్రి. (గుంజిలి¹ + పెట్టు) గోపనముచేయు, దాఁచు.

ఉ. కావరమెత్తి యిట్టు తనుఁ గాఱియపెట్టుచు
నున్నదాని ని,చ్ఛావతిఁ జూచి లేచి రభసం
బున రెడ్డన పల్కె నోసి నీ,చేవ యెఱింగి కా
దె మును చెప్పక గుంజిలిపెట్టి యున్కి నీ,వే
వల దన్న వేఁడుకొనవే మఱి యేనయి చెప్పి
నాఁడనే. వేం. పంచ. ౪. ౪౬౯.

గుంజిలిపెట్టు². అ. క్రి. (గుంజిలి² + పెట్టు) గుంజిళ్లుతీయువానివలె పైకిఁ బోవుచుఁ గ్రిందికి వచ్చుచుండు.

క. పెంజెమట జాఱ దోవతి, పింజెలు మాటికిని
గాళ్లఁ బెనఁగొనఁ గడుపుల్, గుంజిలివెట్టఁగ
వేలుపు,లంజెలఁ గూడంగఁ జని హాళాహాళి
మెఱయన్. వాల్మీకి. ౩. ౬౧.

గుంజో. స. క్రి. (క. గుంజా.) ౧. (వల, మొ.) జాడించు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శా. తారాప్రోష్ఠులఁ గాలసూతుఁడు వియద్వార
శి వేఁటాడి ప్రా,ణ్హారంభం బనుబుట్టఁ బెట్టి ను
లి వాయుం గుంజి యీఁ దాఁటఁ జై,న్నార
న్వైచినజాలమో యనఁగ శోభాకించనత్వం
బునన్,దారానాయకమండలం బమరె నస్త
గ్రావకూటంబునన్. కాశీ. ౪. ౯౬.

సీ. అని చిన్నకూఁకటిఁ బెనఁచినజడ పట్టి గుంజి
యీడిచి చెంపఁ గొట్టి తిట్టి.హరిశ్చ.౫.౧౭.

౨. లాగు, బలాత్కారముగానీడ్చు. (బ్రౌ, చి.ని. ధాతుమాల.)

సీ.కరముష్టిదండ మొక్కఁడు తీసి పోనైచె నంజ
కొక్కఁడు శిఖ గుంజి యడిచె. హరిశ్చ. ౪. ౧౬౨.

౩. ఉదుకు; బట్ట ఉదికినట్లు కొట్టు.

సీ... అయ్యోడకుఁ జీరలు గుంజునొక్కచాకిత
యీఁ దా నొంటి వచ్చి. భోజరా. ౪.౧౪౫.

ఉ...భక్తవ,స్త్రావళి గుంజుచో... చెన్న. ౩.౧౯౭.

సీ. పాదంబు లిరుచేతఁ బట్టి గుంజుండు జర్జరితం
బుగా వీనిఁ జట్టురాత. కాశీ. ౩. ౧౫౮.

వి. ౧. ఈఁతచెట్టు తాటిచెట్టు మున్నగువాని మొవ్వు.

(దుర్భిక్షవర్ణనము.) గీ...ఈఁత, గుంజు మొదలు
గఁ దిన దొరఁకొనియె జనము. కాశీ. ౩.౧౫౧.

౨. తాళపేశము.(తాటితేగ మొనయందు బుఱ్ఱలో నుండెడుగిజురు. శ. ర.)

గీ. తాళపేశంబు గుంజనఁ బోలు నభవ. ఆం.
భా. ౨. ౮౮.

౩. ఫలాదులలో అనుకుగా నుండుసారము,గుజ్జు. (బ్రౌ)

జ: గుంజుకొను, గుఁజేలాడు.

గుంజేకొను. స. క్రి. (√గుఁజే)లాగుకొను.(బ్రౌ)

గుంజేలాడు. అ. క్రి. (√గుఁజే) పెనఁగులాడు. (బ్రౌ.)

గుంట=కుంట.

(చిన్నగొయ్యి, గుంత.)

వ...గరువునేలల గుంట లొనరించి ... మనుచ. ౪. ౬౦.

(చిన్నచెఱువు, అల్పతటాకము.)

గీ. కుంట గుంట యనంగఁ బేర్కొనఁగ వచ్చు,
నల్పమైనతటాక మార్యాసమేత. ఆం. భా.
౧. ౧౬౨. ఆము. ౪.౨౩౬.

(కొండ్ర)

గీ. ప్రబలు సీతానివృత్తి కొండ్ర యన గుంట,య
నఁగ...ఆం. భా. ౨. ౨౩౩.

(భూపరిమాణవిశేషము. శ. ర, బ్రౌ.)

జ: గుంటక, గుంటకలగర, గుంటక్రోవి, గుంటగలిజేరు, గుంటచాళ్లు, గుంటమాలము, గుంటనక్క, గుంటప్రొయ్యి, గుంటమారి, గుంటుబడు.

గుంటక. వి. (√గుంట-క. కుంటె) దున్ని విత్తులు చల్లినవెనుక నేల సవరచేయుసాధనము. (చి.ని, శ. ర, బ్రౌ.)

సీ. గుంటక నాఁగను గొఱ్ఱు నా...పరఁగును గృ
షి,సాధనభేదముల్ ... ఆం. భా. ౨. ౨౩౩.

గుంటకలగర. వి. (√ గుంట) భృంగరాజము f. ఆం. భా. ౨. ౬౯. (గుంటగలగర-శ.ర,చి.ని.)

గుంటక్రోవి. వి. (గుంట + క్రోవి) ఒకరకముపిరంగి. (చి. ని-గుంటక్రోవ. బ్రౌ, శ. ర.)

గీ...గుంటక్రోవి,జబురుజంగి తుపాకి జజా యనం
గ, వెలయు నగ్ని ప్రసారణాఖ్యలు మహేశ.
ఆం. భా. ౨. ౨౧౭.

గుంటగలిజే(జ్లే)రు. వి. (గుంట+గలిజేరు) గుంటకలగర, భృంగరాజము f.

గీ. గుంటగలిజేరు కలగర గుంటకలగ,ర యనఁ జె
న్నొందనా భృంగరాజసంజ్ఞ.ఆం.భా.౨.౬౯.

సీ... గలిజేరు గుంటగజ్లేరును. హంస. ౪. ౧౦.

గుంటచాళ్లు. వి. బ. (గుంట+చాళ్లు)బాలక్రీడా విశేషము.

సీ...పుట్టచెండ్లుప్పనఁబట్టె లాలంకులు గుడుగు
డుగుంచాలు గుంటచాళ్లు... గీ. ఆదిగా కై

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వక్రీడ లాడి రచట, రామకృష్ణులు గోపదా
రకులఁ గూడి. వి. పు. ౭. ౨౦౨.

గుంటదూలము=కుంటదూలము. (శ. ర.)

గుంటనక్క. వి. (గుంట + నక్క) చిన్నజాతినక్క, కిఖి. (శ. ర.)

గుంటప్రొయ్యి. వి. (గుంట + ప్రొయ్యి.) గుంట త్రవ్వి యేర్పఱచిన ప్రొయ్యి. (శ. ర)

గుంటమారి. విణ. (గుంట + మారి) దుర్మార్గుఁడు.

గీ. వాఁడు నానాఁటి కభివృద్ధి వఱలఁ బెరిఁగి,
కాఁ కలను దేఱి గడిమీఱి గట్టిపాఱి, రాలు
గాయతనాన బేరజపుదారి, నారితేఱియు
బలుగుంటమారి యయ్యె. హంస. ౫. ౧౧౦.

గుంటలుపడు. అ. క్రి. (√ గుంట.) పల్లమగు, లోఁతగు.

వ...వెన్నంటుకొనినయుదరంబులు గుంటలుపడిన కన్నులు...దశా. ౨. ౫౩.

గుంటి. వి. ౧. చేనిభాగము. (శ. ర.) ౨. దున్నుట మొదలగువాని కేర్పఱచుకొన్న భూభాగము. (బ్రౌ, శ. ర.)

గుంటిక్రోవి. వి. (గుండు + క్రోవి.) ఒకవిధమైనతుపాకి.

వ...పిరంగులధింధిమ్ములు... గుంటిక్రోవులడబ్బడుబ్బులు...ప్రబంధ. ౭౮౮.

గీ. క్రోవులను గుంటిక్రోవులఁ గోటమూఁక, యల
ముఖంబునఁ దొట్టినబలము నెల్ల, మంగలము
లోని పేలాలమాడ్కిఁ బేల్చె. రా.వి. ౫. ౨౨.

గుంటు. వి. ఒకజాతియాయుధము.

గుంటుకాఁడు=గుంటు అనునాయుధముకలవాఁడు.

సీ. ఎంపనుర్పడు నేయు నేనిక కాని ముక్కొయ్య
లువడ వ్రేయుగుంటుకాని. కు. సం. ౧౧.
౬౧౦.

గుంఠనము. సం. వి. అ. న. ౧. కప్పుట. ౨. పూయుట.

గుంఠితము. సం. విణ. (అ. ఆ. అ) ౧. కప్పఁబడినది. ౨. పూయఁబడినది.

గుండ^{1}. వి. ౧. గుడ్డ, బట్ట.

సీ. ఎండగట్టినకావిగుండలకెంజాయ చిగురుజొం
పంబుల చెన్నుఁ బెంప. యయా. ౨. ౫౦. (శ.
ర. పా-'ఆఱఁగట్టినకావిచీరల' ముద్రి.పా.)

గుండ^{2}. (సం. గుండకః) పొడి. (శ. ర, వా.)

జః గుండాను.

గుండ^{3}. ప్ర. ద్రు. పంచమీవిభక్తి ప్రత్యయము.

గీ. కైకొనక సమిధలు తొంటికరణిఁ గోయు,
చుండె ఖండితతర్జనిగుండ నెత్తు, రెముక మొ
దలుగ లేదయ్యె నించు కైన, భూతియె వెడ
లె నార తపోవిభూతి. వరాహ. ౧౨. ౨౫.

స్రగ్విణి. దండకారణ్యమధ్యంబు కాల్ద్రోవలో,
గుండ నేఁ గవ్వపుంగొండకుం బోవ...ప్ర
బోధ. ౫. ౯౮.

గుండఁగి. వి. సలిలకుక్కుటము, నీరుకోడి.

గీ. సలిలకుక్కుటనామంబు వెలయు నీరు,కోడి
యనఁ బుల్లగొర కన గుండఁగి యన. ఆం.
భా. ౨. ౯౨.

గుండఁడు. వి. (క. గుండ) బంటు, దాసుఁడు.

సీ. బానసీఁ డన బంటు వరవుఁడు గుండఁడు
నాఁగ దాసాఖ్యలు గాఁగఁ దనరు. ఆం.భా.
౨. ౨౮౮.

ఉ. గుండనికిం బసిండిపనిగో రడిబండకు వెండి
తాయెతుల్, లండికిఁ జేకడెంబు పదిలంబుగ
గుమ్మెతకాని కందెలున్, బెండెము బాడుగో
లునకు భృత్యునకు న్మైడనూలు చాటుకో, దం
డున కుంగరాలు మొలత్రాడులు గుంటెనకాని
కియ్యఁగన్. హంస. ౫. ౧౩౬.

సీ. అకతాయ బికారి యడిబండ గుండఁడు మొం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

డికట్టై గులాము మెప్పె గోపు. హంస. ౫. ౧౧౩.

గుండకము. సం. విణ. (అ. ఆ. అ) మలిన మైనది. వి. అ. పుం. ౧. పొడి, గుండ. ౨. స్నేహపాత్రము, చమురుపాత్రము. ౩. అవ్యక్తమధురధ్వని.

గుండక్రియ. సం. వి. ఆ. స్త్రీ. ఒకానొకరాగము.

సీ. గుజ్జరి మలహరి గుండక్రియ వరాళి దేవగాం
ధారియు... ప్రబంధ. ౯౫.

గుండగొయ్య. వి. దుష్టుఁడు. (శ. ర–'మూర్ఖుఁడు' అని బ్రా)

గుండము. వి. (సం. కుండం. త. కుంటం.) నిప్పుల గుంట.

ద్వి. ఈగుండములు సొచ్చి యెలమిఁ జుట్టియును,
జాఁగిలిపడియుండు సర్పముల్ పెక్కు. రం. రా. యు. ౨౯౦ పా. ౨౦ పం.

సీ. అవఅవ మండు నెఱ్ఱనిచంద్రమల్లెలచోద్యంపు
గుండాలు చొచ్చువారు. క్రీడా. ౧౪౨.

౨. (నద్యాదుల)లోఁతుభాగము.

సీ. చామచన్నులతోడ సరివత్తు మని కోకములు
దండిగుండాన మునిఁగెనేని, యతివమై దొ
రయుదు నని సువర్ణశలాక వహ్నిలోపలఁ
జొచ్చి వచ్చెనేని... విక్ర. ౫. ౧౭౦.

ఉ. గాములమేటి లోకములకన్న తమమ్ములమిత్తి
యామినీ,భామ తొలంగుబావ సెకవాఁకల
గుండము... కృ. శకుం. ౩. ౮౯.

గుండము. సం. వి. అ. పుం. వాసన గలయొకవిధమైనగడ్డి.

గుండా. వి. ధీరుఁడు. (బ్రా, శ. ర.)

గుండాడు. స. క్రి. (గుండ^2 + ఆడు) గుండగాఁ జేయు, పొడిచేయు.

సీ. దుండగంబునఁ బూల గుండాడ వికలితవృత్తిఁ
గల్పకవాటి వీటిఁబోయె. వరాహ. ౧౦.౧౮.

గుండారోచని. సం. వి. ఈ. స్త్రీ. ; కాంపిల్యము, కంపిల్లము [illegible].

గుండారోచనిక. సం. వి. ఆ. స్త్రీ=గుండారోచని.

గుండాల. సం. వి. ఆ. స్త్రీ. ; జలోద్భూశ, ఒకవిధమైనగడ్డిదుబ్బు.

గుండాసిని. సం. వి. ఈ. స్త్రీ. ఒకవిధ మగుగడ్డి.

గుండికము. సం. వి. అ. పుం. (బియ్యము మొదలగువాని) పిండి.

గుండిగ. వి. (సం. కుండికా. త. కుండిగై.) వెడల్పు నోరు గలలోహపాత్రము. (శ. ర)

గుండితము. సం. విణ. (అ. ఆ. అ) ౧. పొడిసేయఁబడినిది, పిండిసేయఁబడినది. ౨. కప్పఁబడినది.

గుండీ. వి. (క. గుండ. త. గొండి) బొత్తాము. (శ. ర.)

గుండు. వి. ఔ. (సం. గండః. క. గుండు. త. కుండు.) ౧. గుండ్రపురాయి; పెద్దఱాయి.

సీ. వర్తులశిల పేరు వఱలు గుం డనఁగను ... ఆం. భా. ౨. ౨౯.

గీ. కోపమున హలధరుఁ డొకగుండు వైవ. భాగ. ౧౦ ఉ. ౫౪౪.

గీ. నల్లసేనపుగుండులు నడచినట్లు. ఉ. హరి. ౪. ౨౬.

గీ. అంటుకొనె నధ్వరాశ్వ మగ్గుంటితోడ. శై. భా. ౪. ౭౬. పాండు. ౫. ౨౪౦.

౨. తూనికఱాయి. (శ. ర.)

౩. పిరంగి తుపాకిలోనగువానిగుండు.

వ... పౌండ్రభూపాలుండు యదువీరునగరంబు కలుకోట ... దంచనపుగుండ్లం బడవైచియు ...ఉ. హరి. ౩. ౩౬.

౪. ఉండ, గోళకము.

గీ... గుం డన నుండ నా నమరు గోళ, కాఖ్య... ఆం. భా. ౨. ౨౭౫.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౫. పర్వతము.

సీ. ఒంటిగా మడికాసుగుంటిపైఁ గూర్చుండి సంజకెంజాయ జెన్జడలు దాల్చి. నరస. ౨. ౧౪౯. అచ్చ. రా. సుం. ౫౭.

౬. నగలలో నమర్చెడుఱాయి.

సీ... రెండుగుండ్లముంగరలు మైజాఱుచీరలు. శుక. ౨. ౩౩౨.

౭. మోటకు కట్టుగుండు, కపిలెగుండు. (శ.ర.)

౮. లంగరు.

సీ. జడిదంపుగాలిచే జెదరి యెత్తినచాఁప విడిచి గుండ్లను డిగవిడుచుటయును. దశకు. ౧౦. ౬౩.

విణ. గుండ్రనిది, వర్తులము. (చూ. గుండుసున్న, గుండుఁబులుఁగు.)

జ: గుఁటిక్రోవి, గుండుఁబులుఁగు, గుండుకొను, గుఁడుగిలు, గుండుగుత్త, గుండుజల్ల, గుండుసున్న, గుండ్రాయి, గుండ్లుబెండ్లాడు.

గుండుఁబులుఁగు(గ్లు). వి. (గుండు+పులుఁగు) చక్రనాకపక్షి.

గీ. గుండుఁబుల్గులమదికుందు చెండుమందు, దోఁచె నెత్తమ్మివిరివిందు... రా. వి. ౩. ౨౯.

గుండుఁబులుఁగులవేఁటకాఁడు=కోకారి, చంద్రుఁడు.

(వెన్నెలవర్ణనము) వ... గుండుంబులుఁగులవేఁటకాఁడు కాముకసంకేతనికేతనగచ్ఛదిచ్ఛాభతులపై నైచినపువ్వువలలచి మ్మన... బహు. ౩. ౫౯.

గుండుకొను. స. క్రి. (గుండు+కొను.) చుట్టుకొను, ఆవరించు.

క. గుండుకొని చూచుమానిసి, తండముఁ దలఁగంగఁ ద్రోచి తత్కరి వెస నా, చండాలుఁ దెచ్చి భూజన, మండలి కభిషిక్తుఁ జేసె మంత్రులు చూడన్. వాసిష్ఠ. ౪. ౧౦౩.

గుండుగిలు. అ. క్రి. (√ గుండు) చుట్టచుట్టుకొనిపడు.

వ... అయ్యుభయబలంబులుఁ దలపడునప్పుడు కొండలపాటులం జదియువారును దరువుల వ్రేటుల వ్రాలువారును గండశైలంబులతాఁకున గుండుగిలువారును ... భా. రా. యు. ౧౪౩౨.

చ. జయమునఁ బొంగి పెల్లుగ నిశాచరవల్లభుఁడార్వ సేనలుం, బ్రియమున నొక్కపెట్ట నలిరేఁగి నభంబు పెలంగ నార్చినన్, భయమున దండు గుండుగిలఁ బాఱుడు నాసమవర్తి యెంతయున్, రయమున నుద్భటారుణతురంగసమాహరథాధిరూఢుఁ డై. నిర్వ. ౫. ౫౮.

గుండుగుత్త. వి. (గుండు+గుత్త) సమస్తస్వాతంత్ర్యములతో నిచ్చెడుగుత్త. (శ. ర)

గుండుజేల్ల. వి. (గుండు+జల్ల) పెద్దగంప. (శ.ర.)

గుండుములుపుగాఁడు. వి. పక్షివిశేషము. (బ్రౌ. శ. ర.)

గుండుసున్న. వి. (√ గుండు) గుండ్రనిసున్న.

(వ్యవ) వానికి లెక్కలలో గుండుసున్న వచ్చినది=వాఁడు లెక్కలపరీక్షలో తప్పిపోయినాఁడు.

గుండె(డియ). వి. (త. కుండి. క. గుండిగె.) ౧. గుండెకాయ, హృదయము; మనస్సు.

గీ. అనిమిషులగుండెలో గాలమఖిలలోక, నేత్రమున నాటి వేధించు నెరసు ... రావణుఁడు డిందె... ఉ. రా. ౧. ౧౪౯.

చ. కుజమున నున్నవానరునిగుండియ దండియశంబు నీకుఁ గా, భుజబలసార యిమ్ము కొనిపోయెద నాయెద దీర మత్ప్రియా, కుజ కన... వేం. పంచ. ౪. ౮౬. ఆం. భా. ౨. ౧౩౨.

సీ. ఎదిరించుకరి నైన బెదరించుహరి నైన గండడంపఁగఁ జాలుగుండెపటము. ఇందు. ౧. ౧౫౨.

౨. ధైర్యము.

సీ. పాండుపుత్రులబహిఃప్రాణంబు నుత్తమశీలసముగ్రఁ బాంచాలతనయఁ, గొనిపోవునంతటిగుం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

డె గల్గెనె విమోహాంధమానసుఁ డైనసైంధవునకు. భార. ఆర. ౬. ౧౯౭.

ఎన్ని గుండెలుకలవు:-ధైర్యము చాలదనిభావము.

సీ. అనిన గజగజ వణఁకుచు నయ్య రంగ, ధాముకోవెల మున్న తాతలతరంబు, నాఁటనుండియు మాకుఁ గాణాచి గాదె, యెన్ని గుండెలు గల వయ్యా యింతపనికి. వి ప్ర. ౫. ౧౭.

గుండెగూడఁ బెట్టు=మనసు ధృఢపఱచుకొను.

ఆ... వానియలుకకు నే నైన, గుండెగూడఁ బెట్టియుండ వెఱతు. వి. పు. ౧. ౧౫౭.

గుండెతల=వక్షము, ఱొమ్ము.

గీ. గుండెతల బిట్టు దన్నినఁ గూలుయుటను. దశకు. ౬. ౧౪౩.

గుండెలునీరగు=ధైర్యముచెడు.

క. చారులచే గాండీవి మహారథికులతోడ వచ్చెనని విని గుండెల్, నీరై సైంధవతనయుఁడు, పేరోలగముండి బిట్టు పిఱువడి చచ్చెన్. జై. భా. ౮. ౧౫౬.

గుండెపట్టుకొను=ధైర్యము తెచ్చికొను.

చ. మహాత్మా వినోదప్రవృత్తం బైనవాగ్వాదంబునకు నీదిగంబరునిమీఁద నింత తెగం బని లేదని ప్రియంబు చెప్పినఁ గాపాలికుండు పట్టెం బొఱలోపలఁ బెట్టిన జైనుండును గొంత గుండెపట్టుకొని యోయి సోమసిద్ధాంతాశాంతుండవై భవదీయదర్శనంబున భోగమోక్షంబులఁ గలతెఱం గెఱింగింపు మనిన...ప్రబోధ. ౩. ౪౦.

గుండెలుతీసినబంటు=భయస్థానమగుగుండె లే లేనివాఁడు, మహాధీరుఁడు. (వా)

నీగుండెలలో నిద్రపోయెదను:-న న్నెప్పుడును మఱవకుండునట్లు నీకు భయంకరుఁడనుగా నుందును. (చూ. తేఁడు)

జ: గుండెకాయ, గుండెవగరు.

గుండెకాయ. వి. (గుండె + కాయ) కాయవలెనుండుహృదయావయవము, కందనగాయ.

గీ... దొడ్డనారసమున గుండెకాయ, వసుల బిట్టేయుటయును...భార. ద్రో. ౩. ౯౫.

ఆ. కపటధర్మకంచుకంబున వెలసిరి, గాని సత్యపురుషకారపరులు, గారు పాండుసుతులు వారల నమ్మంగఁ, గాదు నేత గుండెకాయ యిడిన. భార. శల్య. ౨. ౩౯౭. వేం. పంచ. ౪. ౮౪.

గుండెవగరు. వి. (గుండె + వగరు) పసువులకువచ్చుశ్వాసరోగవిశేషము.

క. కలియును వెంపలివేరును, నలియంగా నులిచి ముక్కునస్యము సేయకన్, బెలు చగువగ్గువగరును, దెలివిగ మఱి గుండెవగరుఁ దీఱుం బసికిన్. గోచికి. ౧. (చి. ని.)

గుండ్ర¹. విణ.(‘గుండ్రము’నకు అంత్యవర్ణము లోపింపఁగా మిగిలిన రూపము. దీనికి వృత్తియందు నిగాగమము వికల్పముగా వచ్చును.) వర్తులము.

ఉదా: గుండ్రకడుపు, గుండ్రనికడుపు, గుండ్రమొగము, గుండ్రనిమొగము.

వి. బ. ౧. పిండి కొట్టి చెరుగఁగా వెనుకకు నిలిచినఉండలు. (శ. ర)

౨. రసముమున్నగునవి తీయుటకై చెఱకుమున్నగువానిని నొక్కురాట్నముకోలలు.

మ. ఇలకు న్వ్రేఁగు గఁ బండి తీరవనపుండ్రేక్షుచ్ఛటలీడ్పుల,గ్గలమై వ్రాల నురుస్వనంబులెసఁగంగాఁ ద్రిప్పు రాట్నంపుగుండ్రలు నాఁ దేనెకోలంకులం బొరలి పాఱ న్విచ్చుపంకేరుహంబుల నాడెం దొలుసంజఁ దేఁటివలయంబుల్లారఝుంకారముల్. ఆము. ౪. ౧౫౨.

ద్వి. గొనకొన్న రాట్నపుగుండ్రలకరణిఁ, బనిఁ బూని ఘనకర్మపరతంత్రు లగుచు, నరకంబులందు జన్మంబులయందుఁ, దిరుగుచు నిట్లు వర్తిలెడుజీవులకు. ద్వి. పరమ. ౧. ౨౪ పా. కు. సం. ౧౧. ౭౩౭.

౩. భ్రమణము, తిరుగుట. (చి. ని-చూ. గుండ్రించు.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గుండ్ర². వి. వృక్షవిశేషము. హంస. ౪. ౯.

గుండ్ర³=గూండ్ర. వి. ఘూకధ్వని, గ్రుడ్లగూబ కూఁత. (చి. ని.)

గుండ్రలుకొలుపు=(గ్రుడ్లగూబ) కూయు.

క. కాకంబులు వాపోయెడి, ఘూకంబులు నగరఁ బగలు గుండ్రలుకొలిపెన్. భాగ. ౧. ౩౪౨.

శ్లో...ఉలూకః కంపయన్మనః, ప్రత్యులూకశ్చ కుహ్వానై ర్విశ్వం వైశూన్యమిచ్ఛతః. సం. భాగ. ౧. ౧౪. ౧౫.

గుండ్రతుంగ. వి. (గుండ్ర¹ + తుంగ.) ఒకవిధమగుతుంగ, ముస్తాభేదము. (బ్రౌ, శ. ర)

గుండ్రన. వి. (√ గుండ్ర¹) వర్తులత. విణ. వర్తులము.

గుండ్రము. విణ. (సం. కుండలమ్) వర్తులము.

ఉదా: బొంగరము గుండ్రముగాఁ దిరుగును.

జ: గుండ్ర¹, గుండ్రతుంగ, గుండ్రన, గుండ్రించు.

గుండ్రాయి, గుండ్రా. వి. ఔ. (గుండు+రాయి)

౧. పెద్దరాయి.

క. గుండ్రాతిరూపుఁ గైకొని, తండ్రీ పెక్కేఁడు లిందుఁ దరలక యుంటివ్. అచ్చ. రా. బాల. ౧౪౮.

౨. సన్నెకల్లు.

శా...గుండ్రా డాఁచినఁ బెండ్లి యేమిటికిఁ జిక్కున్ గష్టముప్పింపచా. మనుచ. ౫. ౧౭.

(చూ. మ. సనెకల్ దాఁచినఁ బెండ్లి మానునొకొ...కాశీ. ౫. ౩౧౧.)

౩. పాత్త్రము. (శ. ర, బ్రౌ.)

గుండ్రించు. అ. క్రి. (√ గుండ్ర¹) ౧. తిరుగాడు, తిరుగు; తిరుగఁబడు.

గీ. నీవు మఱి యింటిలోన గుండ్రించుచున్నఁ, గడుపు నిండునె దొరఁ జేరి గాస మడుగు. శుక. ౨. ౩౭౧.

వ. ఇట్లు డాఁకి ... జంభాసురేంద్రుం గిట్టి ముట్టి మూదలించిన నతనిక విదల కబ్బగింపక గుండ్రించి...కు. సం. ౧౨. ౮౪౫.

౨. కడుపులో త్రిప్పు.

ఆ. గుండె నున్నమందు గుండ్రించి పడిపోవు, నంతఁ బాలు చక్కెరందుఁ గలిపి, త్రాగి రెండునాళ్లు తగుపథ్యమున నుండ, మందు తెవుల డంగు మనుజులకును. చికి. (చి. ని)

౩. త్రేఁచు.

ద్వి. తిని పులిపోతుపొందిక నన్ను లెక్కఁగొనఁ డింటిలోపల గుండ్రించుకొనుచు. ద్వి. పరమ. ౪. ౩౦౦ పా. (చి. ని. పా.)

జ: గుండ్రింపు.

గుండ్రింపు. వి. (√ గుండ్రించు) గుండ్రించుట. (శ. ర.)

గుండ్లకమ్మ. వి. నదీవిశేషము, ఒకయేఱు.

వ...తీర్థయాత్రాపరులకు సురతరువుకొమ్మ యగు గుండ్లకమ్మయు...కాశ. ౩. ౯౮౮.

గుండ్లుబెండ్లాడు. స. క్రి. (గుండ్లు+బెండ్లు+ఆడు) చలింపఁజేయు, కదలించు.

ద్వి...వాయువు లాగి లోకపంక్తు, లన్నియు గుండ్లుబెండ్లాడంగఁ దొణఁగె. రం. రా. ఉ. ౧౦ పా. ౧౪ పం.

గుంత=గుంట. వి. (సం. గర్తః) ౧. చిన్నగోయి, గుంట.

గీ. కార్మొసల్లు నెగళ్లను గప్పులు విడిచి, తరలి చెంతల నూతిగుంతల వసించెఁ, గెరలి వర్తిలునమ్మహాగ్రీష్మమునను. వేం. పంచ. ౧. ౩౦౮.

ద్వి. అంత కంతకు దట్టమై చెట్టు గుట్ట, గుంత మిట్టనుచుఁ గన్గొన రాక యపుడు. ద్వి. హరిశ్చ. పూ. ౨౧౩౬ పం.

౨. పిఱిఁదిమీఁదిగుంట, కూపకము. (శ. ర.)

విణ. పల్లమైనది, లోఁతైనది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గీ. గుంతమోమును గుజ్జుకేలు కుండకడుపు, మిట్ట పండ్లును...మార్క. ౫. ౧౪౧.

సీ. వక్షంబు గుంత యై వర్ష్మంబు పరుస నై తెఱ నోరఁ ద్రేవుడు తీఁగసాఁగ...కాశీ. ౬. ౪౧.

జ: గుంతపురువు.

గుంతపురువు. వి. (గుంత + పురువు) క్రిమివిశేషము.

గీ. కుమ్మపురువు చిక్కు పురువు గుంతపురువు, సుడిపురువు... ప్రబంధ. ౧౩౦.

గుందలము. సం. వి.అ.పుం. మద్దెలమ్రోఁత.

గుందాలము. సం=గుంద్రాలము.

గుంద్ర. సం. వి. ఆ. స్త్రీ. ౧. నాగముస్తె. ౨. ప్రేంకణము.

గుంద్రము. సం. వి. అ. పుం. కాకిచెఱకు, ఒకవిధమైనజెల్లు.

గుంద్రాలము. సం. వి. అ. పుం. చకోరపక్షి, వెన్నెలపులుఁగు.

గుంపించు¹. స. క్రి. (√ గుంపు - త. కుంపన్) కుప్పవేయు.

క. ఘూకంబు లున్న గుహకును, వాకిటఁ గాష్ఠములుఁ దృణము వడి గుంపింపన్, వేకదిసి చిరంజీవియు, దాకొని తనముక్కుకొఱవిఁ దగిలించె వడిన్. నా. పంచ. ౩. ౨౭౬. (శ.ర.పా.)

గుంపించు². స. క్రి. అతిక్రమించు. (శ. ర)

క. చంపినఁ జచ్చెద ననుచును, గంపింపక యొరిపలువ కఠినోక్తుల నన్, గుంపించెదు చావునకుం, దెంపరి యై పదరువాని తెఱఁగునఁ గుమతీ. భాగ. ౮. ౨౮౦.

గుంపు. వి. (సం. గుంఫః. ప్రా. గుంబో. క. గుంపు. త. కుంబు) ౧. సమూహము; ప్రోగు.

సీ. నిడుదపెన్నెఱిగుంపు జడగట్ట సగరుమ్మను మండు తపము గై కొనినచోటు. మనుచ. ౨. ౯.

మ...కూరగుంపు...ఆము. ౧. ౭౨.

సీ... పెనుగాలిగుంపు వీవ. శుక. ౧. ౧౭౮.

దండకము...గుంపులై యింతులం గూడి యాభీరులా దేవతా నేతకున్ జాతర ల్సేయ...పాటి. ౩. ౩౭.

చ. కరితురగాదిపుట్టనయు గాలియు నొంపదె యొంటి యున్నయ, త్తరువు ననేకభూరుహవితానము గుంపయి పేర్చి బాధలం, బొరయునె...భార. ఉద్యో. ౨. ౭౭.

౨. నూలు వడుకునపుడు నడుమ నడుమ వచ్చెడియుండ.

గీ. దివస మంత వితాపోయె నవుర రారె, గుంపు వంపును లేకుండ గుండుపోఁగు, గాఁ బదాఱింటితరమును గాఁగ నూలు, వడుకరే యంచు నొండొరుల్ నుడివికొనుచు. శుక. ౨. ౪౧౭.

గుంపులుగట్టు=గుంపులగు.

వ...పట్టనంబునఁ గాఁపురం బున్నవా రందఱుం దక్కఁ దక్కినవా రందఱు గుంపులుగట్టి... చనిరి. హర. ౨. ౨౮.

జ: గుంపించు¹, గుంపుగూడు, గుంపుగొను.

గుంపుగూడు. అ. క్రి. (గుంపు+ కూడు) మల్లడిగొను, గుంపుగాఁ జేరు.

గీ. గుంపుగూడెననెడి పలుకొప్పచుండు, మల్లడిగొనె ననంగను మాతృభూత. ఆం. భా. ౩. ౧౦౩.

గుంపులుగూడు=గుంపులుగాఁ జేరు.

క. గుంపులుగూడికొని విచా, రింపఁగ శాండిల్యుఁ డది యెఱిఁగి...వరాహ. ౧౦. ౩౫.

గుంపుగొను=గుంపుగూడు. (గుంపు+కొను)

సీ. రమణీయగతిఁ జకోరకుమారికలు గుంపుగొని యాడు వెన్నెలకుప్ప లనఁగ. వె. శకుం. ౨. ౧౭౩

(వృద్ధవేశ్య) గీ. గుంపుగొని చూచువారలఁ గొట్టఁ బూను, వెఱఁగుపడి యింటిబిడ్డల వెక్కిరించు...శుక. ౩. ౮౯.

గుంపులుగొను=గుంపులు గాఁజేరు.

క...కుంతీతనయుం, డనిఁ దనివి సనక గుంపులు, గొని యున్నెడ లరసెఁ గలయఁ గురుసైన్యమునన్. భార. విరా. ౫. ౧౭౭.

గుంపులుగుంపులుగొను = గుంపులు గుంపులు గాఁ జేరు.

ద్వి. గుంపులుగుంపులుగొని తన్ను జూచి, సొంపే ది రామునిసుద్ది చెప్పుచును. రం. రా. అయో. ౧౨౧ పు. ౨౯ పం.

గుంపెన^1. వి. ౧. గంతు.

(వేశ్యామాతృవర్ణన.) గీ. వెఱ్ఱి యన రాదు పైఁబడి వెక్కిరించు, గామి డన రాదు మొగమున గంటువెట్టుఁ, బెంకె యన రాదు వట్టిగుంపెనలు వేయు. శుక. ౩. ౨౧.

ఉ. లంపులమారిదాన నిను లాఁచుక మాదిగవాఁడు గోయ వే,కొంపకుఁ బొమ్మటంచు మిణుఁగుర్లు జనింపఁగఁ బండ్లు గీఁటి మైఁ,గంపము వుట్టఁ జేగుదియకట్టెను దిట్టుచుఁ గొట్టఁ బోతు బ,ల్గుంపెన నింటికై చనినఁ గుమ్మరి గాఁడిని గట్టెఁ గట్టినన్. హంస. ౫. ౬౬.

౨. విజృంభణము. (శ. ర) ౩. పోటు, దెబ్బ.

సీ. బిబ్బోకవతిగబ్బిగుబ్బగుంపెనసొంపు గనునురంబున దివ్యకవచ మొప్ప. శశాం. ౫. ౧౪. (బ్రౌ. పా.)

గుంపెన^2. వి. ఒకానొక చెట్టు.

గీ. కలికిమొలదేఁటికదుపుల కలికి యులికి,పెనలు గొనియెడుచిన్ని గుంపెనల కేఁగి, మరల కానట్టు మెట్టదామరలు చిదిమి,తోఁట నాడుచు మెలఁతుక లీన్నటు మెఱసి. యయా. ౪. ౧౫.

గీ. పూగముల నవ్యకుసుమపరాగ మెసఁగె, నిమ్మలందును లేఁతపూరెమ్మ లమరె, ననలఁ బెనఁగొనెఁ జిన్నిగుంపెనలగుంపు, లభినవం బగు నావసంతాగమమున. కవిజ. ౨. ౬.

గుంఫన. సం. వి. ఆ. స్త్రీ=గుంఫనము.

గుంఫనము. సం. వి. అ. న. ౧. కూర్పుట. ౨. మాటలు మొదలగువానిని చక్కఁగాఁ గూర్చుట.

(విధము — అనునర్థముతో 'గుంభనము' అని యొక తెనుఁగుకవి ప్రయోగించినాఁడు.)

క. కుంభీనసముఖు ప్రేలిన, గుంభనమునఁ గుంభిహస్తసురుతరధారా, రంభమున రేయుఁ బగలున్, గుంభద్రోణములుపట్టి కురిసె న్వానల్. కవిక. ౬. ౨౩.

గుంఫము. సం. వి. అ. పుం. ౧. కూర్పు; మాటలకూర్పు. ౨. బహుభాషణము. ౩. శ్మశ్రువు.

గుంఫించు. సం. అ. క్రి. గుంఫిత మగు.

(చెదరకుండు)

మ. అసురాధీశసమర్పితంబు లగులీలారామకల్పద్రుమ, ప్రసవంబుల్ కసుగందవయ్యో విలసత్పాటీరగోరోచనా, ఘుసృణాలేపనపంకితాకలన మై గుంఫించె నారాయణా, స్రసమజ్జృంభణ భీమలింగమునకున్ దైతేయరాట్స్వామికిన్. భీమ. ౪. ౧౪౬.

గుంఫితము. సం=గుఫితము.

గుంబము=గుమ్మము. (శ. ర)

గుగ్గిలము. వి. (సం. గుగ్గులః. క. గుగ్గిళ. త. మ. కుంగిలియం) ౧. గుగ్గులువు, గుగ్గిలపుఁజెట్టు.

సీ. గుగ్గిల మంచన గుగ్గులువు దనర్చు...ఆం. భా. ౨. ౪౫. హంస. ౪. ౧౧.

౨. గుగ్గులువృక్షపుబంక.

గీ. అగ్గి రవులించి యావాలు గుగ్గిలంబు,జీడిపుడకలు కానుగుచిదుగు లగరు. అచ్చ. రా. యు. ౪౩౮.

గుగ్గిళ్లు. వి. బ. (క. గుగ్గరి.) అభ్యూషము, ఉడికిన అనుములు మొదలగునవి.

సీ...అలసందగుగ్గిళ్లు కొణిదెఁడు ... బహు. ౫. ౧౬౩.

సీ. గుగ్గిళ్లనంగను గుల్మాషములు మాఱు ... ఆం. భా. ౨. ౨౫౩.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సా: ఇవి ఇనుపగుగ్గిళ్లు కాని అనుపగుగ్గిళ్లు కావు.

గుగ్గులము. సం. వి. అ. పుం. ౧. గుగ్గిలపుఁజెట్టు. ౨. గుగ్గిలము. (వాచ)

గుగ్గులుకుఁడు. సం. వి. అ. పుం. గుగ్గిలపువర్తకుఁడు.

గుగ్గులువు. సం. వి. ఉ. పుం=గుగ్గులము.

గుచ్ఛకణిశము. సం. వి. అ. పుం. ఒకవిధ మైనధాన్యము.

గుచ్ఛకము. సం=గుచ్ఛము.

గుచ్ఛపత్త్రము. సం. వి. అ. పుం. తాటిచెట్టు.

గుచ్ఛఫల. సం. వి. ఆ. స్త్రీ. ౧. కదళి, అరఁటి కీ. ౨. ద్రాక్ష కీ. ౩. అగ్నిదమని, వాఁకుడుకీ. ౪. కాకమాచి, కాఁచి కీ. ౫. నిష్పావి కీ.

గుచ్ఛఫలము. సం. వి. అ. పుం. ౧. రీఠాకరంజము, కుంకుడుకీ. ౨. కతకము, ఇందుగుకీ.

గుచ్ఛము. సం. వి. అ. పుం. ౧. పూలగుత్తి. ౨. మయూరపుచ్ఛము, నెమిలిపురి. ౩. ముప్పదిరెండు పేటలు గలహారము. ౪. తృణాదిస్తంబము, వరి మొదలగువానిదుబ్బు. ౫. పాద. ౬. సమూహము.

గుచ్ఛార్ధము. సం. వి. అ. పుం. పదియాఱుపేటలు గలహారము.

గుజగుంపు. వి. (√గుజగుజ?) ౧. అడావుడి.

మ. భుజగర్వంబున నాశరుల్ సురలు నంభోరాశిఁ ద్రచ్చన్ మహా,భుజగగ్రామణిమస్తపుచ్ఛముల నార్పు ల్మీఱ నందించునా,గుజగుంపు ల్గనయ్యె నీ నెలవు మాకున్ జూపు మంచున్ దమో,రజముల్ సత్త్వగుణంబుఁ బట్టి చలపోరన్ జూచుచందంబునన్. ల. వి. ౧. ౧౧౪.

౨. గుసగుస.

సీ. రమ్ము మారునిగుడారమ్ము మారు నిజమ్ము గుంపు చోటుల గుజగుంపు లేల. కువల. ౪. ౧౪౨.

గుజగుఁపుపెట్టు=అల్లరిపెట్టు.

ద్వి. గొల్లయిల్లాండ్రను గుజగుంపుపెట్టు, పల్లవాగ్రణిఁ బుణ్యు వసుదేవతనయుఁ, బొడగంటివే...ద్వి. సిం. భాగ. ౨. ౩౮ పా.

గుజగుజ. వి. ౧. గుసగుస.

ద్వి...గుజగుజలకు నెల్ల గుఱి యైతి నింక,నగుబాటు వట్రిల్లె నాతులలోన, మొగ మెత్త నేర్తునే...బస. పు. ౫. ౫౧ పం.

ద్వి. ఇది యేమి గుజగుజ లేకాంతములను,విదితంబుగా నాకు వినిపింపుఁ డనిన. ప్రభులిం. ౨. ౩౬ పా. ౧౦ పం.

౨. గజిబిజి. (చూ. గుజగుజలాడు. ౨. అర్థము.)

విణ. బాధితము. (చూ. గుజగుజయగు.)

జ: గుజగుజయగు, గుజగుజఱేకులు, గుజగుజలాడు, గుజగుజపోవు.

గుజగుజయగు. అ. క్రి. (√ గుజగుజ) బాధపడు.

గీ...గుజగుజ యైరి డస్సి,రొల్లఁబోయిరి....హర. ౩. ౧౦.

క. గజము మద ముడిగి తిరుగుచు,గుజగుజ యై గీఁకపెట్ట...భాగ. ౬. ౪౦౭.

గుజగుజఱే(రే)కులు. వి. బ. (√గుజగుజ.) బాలికా క్రీడావిశేషము.

సీ. గుజగుజఱేకులు గుజ్జెనగూళ్లును బొమ్మలపెండిండ్లు నమ్మనములు. దశా. ౮. ౮౧.హంస.౫. ౧౫౫. భోజసుతా. ౨. ౯.

గుజగుజలాడు. అ. క్రి. (గుజగుజలు+ఆడు) ౧. గుసగుసలాడు.

గీ...సభవార లందఱు నంత నంత, నల్ల నల్లన గుజగుజలాడుచుండి,రి...భార.విరా.౨.౧౪౬.

చ. గుజగుజలాడ వారిఁ గనుఁగోనల బిట్టదలించి...రాజ. చ. ౩. ౮౩.

౨. గజిబిజిపడు, త్రొక్కులాడు.

ద్వి. అతఁ డగస్త్యుని నల్లన గోఁకె,నాతఁడు జమదగ్ని నదిమె హస్తమున, నీవిధి నుత్తరం బీక యొండొరుల, నీవు నీ వని చూపి నిఖిలస్మ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నులు, గుజగుజలాడ ... ద్వి. హరిశ్చ. పూ. ౨౨౩ పం.

గుజేగుజే(లు)వోవు, గుజేగుజేలఁబోవు=గుసగుసలఁబోవు. అ. క్రి. (√గుజేగుజే) గుసగుసలాడు, రహస్యముగా మాటలాడు.

వ. అనుచుం గలదు లే దని పెక్కువిధంబులం దలపోసి గుజగుజలువోవు చుండుదురు...భార. విరా. ౨. ౨౦౧. (చూ. ౨౦౦.)

క. గుజగుజలువోవువారును, గజిబిజిపడువారు ...భాగ. ౮. ౫౩౪. (చూ. ౫౩౩.)

క. అని గుజగుజవోవుచు ని,వ్వని దప్పక దనుజలోకపాలునితోడన్, వినిపింప వలయు నని వే,చని బాణునిఁ జేరి మ్రొక్కి సద్వినయమునన్. భాగ. ౧౦ ఉ. ౩౬౭.

వ...బోటికత్తియలు...తమలోన గుజగుజలంబోవు చుండిరి...నైష. ౩. ౧౨౭.

గుజేరాతి=గుజేరీ, గుజ్జేరాతి, గుజ్జేరి. వి. (సం.ఘూర్జరః.) ౧. ఘూర్జరదేశము, గుజ్జరి.

ద్వి. చిత్రజజనకలక్ష్మీవివాహంబు, గుజరాతికెంపులగోడ లిఖింప. రం. రా. బాల. ౬౩ పా. ౧౬ పం. భాను. ౪. ౯౭.

౨. ఘూర్జరదేశభాష.

గీ. అరబి పారసి గుజరాతి యారె మచ్చ, తెనుఁగు కన్నోజి మొదలుగాఁ దెలిసి వ్రాయ,దారి గన్నట్టివాఁడు...యయా. ౧. ౪౬.

౩. నాట్యభేదము.

సీ. నాట్యభేదంబులనామము ల్దనరు జక్కిణి గుజరాతి పేరణు లనంగ. ఆం. భా. ౧. ౧౩౦.

సీ. కులిశాయుధునినిండుఁగొలువులో గుజరాతి మేలుకోపులఁ గొంత మెప్పు వడసి. ఉ. రా. ౪. ౧౬౫.

గుజేరానుపఱచే=గుజేరాయించే. స. క్రి. (హిం. గుజరానా) ఇచ్చు, సమర్పించు.

గీ. గుడిగుడీధూమపానవిఘూర్ణమాన, చకితదృగపాంగు హైదరుజంగుఁ గాంచి,నజరు గుజరానుపఱచె సాన్నాకడాని,జాలె మాతఁడు కూర్నిషాతు చేసి. రంగా. ౨. ౮౫.

గుజేరాయించే=గుజేరానుపఱచే.

మ...హైదరుజంగును...కని యాత్మ న్నివ్వెఱంగందుచున్, హితమున్ దెల్పుచు నర్జిదాస్తు గుజరాయించెన్...రంగా. ౨. ౧౪౭.

గుజేరీ=గుజేరాతి.

(ఘూర్జరదేశము)

రగడ. చెప్పఁ జూపఁగ రాదు ముక్కుముకీమ వీగుజకీతివాసులు. శుక. ౧. ౧౩౩. (శ.ర.పా.)

గుజాఱి. విశే. ధనవంతుఁడు. (శ. ర)

గుజేరు=గిజేరు. వి. పేశము, వేసము. (శ.ర.)

గుజ్జేరాతి=గుజేరాతి. (శ. ర)

గుజ్జేరి. వి. (క. గుజ్జరి) ౧. ఘూర్జరదేశము. (రూ. గుజ్జరి. శ. ర.)

సీ. సరి లేనిమంచిగుజ్జరి నేఁతపట్టుఁ బఱ పైన రాయంచగఱులపఱపు. ఉ. రా. ౭. ౧౭౦. చంద్రా. ౪. ౬౦.

౨. రంగులలో నొకటి.

రగడ. కంటకి గుజ్జరి మనుపులు మొదలుగఁ, గలిగినపలువన్నెలపుట్టంబులు. కవిక. ౩. ౧౯౫.

౩. (సంగీ) రాగభేదము.

సీ. గుజ్జరి మలహరి గుండక్రియ వరాళి...ప్రబంధ. ౯౫. హంస. ౫. ౧౨౪.

(బ.) ధాన్యవిశేషము.

వ...ఏడాకు మొలకలు గుజ్జరులు బిరుసులు ...అను నూటనాలుగువగలపైరుల చేరుడుబియ్యంపువట్టిపసాదంబులు...ప్రబంధ. ౧౧౨.

జ: గుజ్జరివాఁడు.

గుజ్జేరివాఁడు. వి. (√గుజ్జేరి.) ఘూర్జరదేశస్థుఁడు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. ...గుజ్జరివాఁ డన ఘూర్జరుఁ డగు. ఆం.భా. ౨. ౧౦౩.

గుజ్జు. విశ. (సం. కుబ్జః. ప్రా. కుజ్జో. క. గుజ్జు.) ౧. పొట్టివాఁడు, వామనుఁడు.

ఉ. బొజ్జగలయ్య యంద్రములభోగి మెఱుం గుఁబసిండిచాయబ, ల్గుజ్జు ... గణనాథుఁడు ...సుద. ౧. ౭.

గీ. గూనివాఁడును బిచ్చుకకుంటు గుజ్జు...భార. అను. ౫. ౧౦౪.

౨. చిక్కనిది.

సీ. గుజ్జుగాఁ గాఁచినగోక్షీరపూరంబు జమిలి మండెఁగలపైఁ జల్లిచల్లి. నైష. ౬. ౧౨౦.

(వెన్నెలపులుఁగులు) వ...ఇంచురసంబుల మించు గుజ్జువెన్నెలల నంజుకొన ... ఘటికా. ౨ ౧౪౬.

వి. ౧. వత్సతరము, కోడెదూడ.

సీ. మంకినాఁ బరఁగుబ్రాహ్మణుఁడు ధనేచ్ఛమై వర్తించు శిక్షింప వలయునట్టి,గుజ్జుదోయిని జట్టిగొని ప్రీతి లంకించియుండ లంకియతోన గండుమీఱి. భార. శాం. ౪. ౪౦.

గీ. పేఁటిగుజ్జులఁ గట్టినపాటబండి,యెక్కి శీఘ్రంబ మందకు నేఁగె నెలమి. హరి. పూ. ౫. ౧౪౧.

౨. అను కగురసద్రవ్యము.

క...కోకల నైవేద్యములను గుజ్జుల వన్యా,నేకఫలభక్ష్యశర్కర,శాకాదులఁ గడిమిమ్రానిజాతరఁ జేసెన్. శ్రీరం. మా. ౬. ౧౦౩.

౩. క్రొవ్వు, వస.

వ...దాక్షాయణీసుతుపొట్ట గుజ్జులుక మట్టి... కాశీ. ౭. ౯౫.

సీ. కోర కెవ్వఁడు పదాంగుష్ఠభాగంబున నుడురాజుపొట్ట గుజ్జులుక నూఁదె. కాశీ.౩.౩౨.

౪. కుబ్జదారువు, పొట్టికొయ్య.

సీ...గుజ్జు నాఁ దనరుఁ గుబ్జ,దారువు...ఆం.భా. ౨. ౨౩౩.

ఉదా: గుంటకగుజ్జు, దూలపుగుజ్జు, బండిపఱుపు గుజ్జు, మొ.

జ: గుజ్జుఁదనము, గుజ్జునోగిరము, గుజ్జుపొట్ల, గుజ్జుప్రాలు, గుజ్జుమామిడి,గుజ్జువేల్పు,గుజ్జెనగూడు.

గుజ్జుఁదనము. వి. (గుజ్జు + తనము) కుబ్జత్వము. (బ్రౌ)

గుజ్జునోగిరము. వి. (గుజ్జు+ఓగిరము) పులుసుగలిపినయన్నము. (బ్రౌ)

ద్వి. కుడుపున కియ్యెడ గుదగుద లేల, కుడికెఁడు దెత్తునా గుజ్జునోగిరము. బస.పు.౩.౪౨౬పం.

గుజ్జుపొట్ల. వి. (√గుజ్జు) పొట్టికాయలు కాచుపొట్ల. (శ.ర.)

గుజ్జుప్రాలు. వి. (√ గుజ్జు) ఒకజాతిబియ్యము. (బ్రౌ)

గుజ్జుమామిడి. వి. (గుజ్జు+మామిడి) పొట్టిరకము మామిడి, రాజామ్రము కీ.

సీ. గోరాజగమనుండు గుజ్జుమామిడిపండు కుసుమాస్త్రహరుఁడు ముంగొంగుపసిఁడి.పి.శకుం. ౪. ౪.

గుజ్జువేల్పు(లుపు). వి. (గుజ్జు + వేల్పు) విఘ్నేశ్వరుఁడు. భీమ. ౩. ౧౭౪. రామలిం. ౧.

గుజ్జెనగూడు. వి. (గుజ్జు+ఎన+కూడు-శ. ర.) ౧. బాలిక లాడుకొనెడిఒకయాట.

మ. దినముల్ కొన్ని చనంగ నంతఁ గడునర్థిం బొమ్మపెండిండ్లు గు,జ్జెనగూళ్లచ్చనగండ్లు పింపిళులు కుచ్చిళ్ గీరనంగింజ లో,మనగుంటల్ కనుమూసిగంత నలుగంబాలాటలో నైన ఖే,లనముల్ మీఱఁగ బోట్లతో నలరు శాలారత్న మెల్లప్పుడున్. కళా.౬.౨౦౨.హంస. ౫. ౧౫౫.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౨. బాలికలు బొమ్మలుపెట్టి యాడుకొనునపుడు వండెడివంటకము.

సీ. పాంచాలికాకేళిపక్వాన్ననామంబు గుజ్జన
గూడనఁ గొఱలుచుండు. ఆం. భా. ౨. ౨౫౮.

రగడ. చిఱుదేంట్ల కొసఁగ గుజ్జనగూళ్లు గొజ్జం
గ. మనుచ. ౩. ౭౪.

సీ. గుజ్జనగూళ్లను గొమ రొప్ప వండించి చెలుల
కుఁ బెట్టించుఁ జెలువు మెఱసి. భాగ. ౧౦
పూ. ౧౬౭౭.

గుటక. వి. (ప్రా. ఘుట్ట ఇ. క. గుటుకు=గ్రుక్క) ౧. ఒకసారి నోటఁ బోసికొని మ్రింగెడునీళ్లలో నగువానికొలఁది. (శ. ర.) ౨. ఒకసారిగా మ్రింగుట. (బ్రా.)

గుటకలు వేయు=ఉవ్విళ్లూరు; తమకించు.

(వ్యవ.) ఆపిల్ల పాయసము చూచి గుటకలు వేయుచున్నది.

వాఁడు ఆయువతిని చూచి గుటకలు వేయుచున్నాఁడు.

గుటగుట. వి. (త. కుడుకుడు) ౧. వ్యాఘ్రము భల్లూకము వరాహము మొదలగునవి చేసెడుధ్వనివిశేషమున కనుకరణము.

సీ. ఒకవాసరమున దైవికతీర్థ మాడుచో గుటగు
టమనుచు నాఁకొన్నకోలు, పులి తటంబునఁ
బ్రేఁపపొదనుండి మానిపుంగవుమీఁద నుఱి
కిన...వరాహ. ౮. ౭౦.

గీ. ఉల్ల మగలంగ నయ్యుగ్రభల్లుకంబు, గుటగుట
యటంచు రొప్పి యక్కుటిలుఁ గదిసి. శుక.
౧. ౪౧౦.

సీ. ఘనఘనాఘనసన్నహనకుహనాఘోణిఘోణా
పుటీగుటగుటలతోడ...గీ. అవఘళించి...ధణం
ధణారవము రత్న, సానుగుహలఁ బ్రతిధ్వను లీన
విజయ, పటహపటలంబు చఱపించి పటురయ
మున. వరాహ. ౩. ౨౬. యయా. ౨. ౭.

౨. అన్నము ఉడుకుట, నీళ్లు త్రాగుట లోనగువానియందలి ధ్వనికి అనుకరణము. (శ. ర) ౩. పెద్దటికపుమాటలు. (శ. ర)

క. కటకట గురువులతోనే, గుటగుటలా నేను
గోరుకోరిక వితగా, నటు నిటుఁ బ్రొద్దులు పు
చ్చుచు, నటమటఁ బెఱగాయసుద్దు లాడెద
వారా. శశాం. ౩. ౮౭.

వ...ఆటమటమ్మున విద్య గొనుటయుం గాక గు
టగుటలు గురువుతోనా యని...మనుచ. ౫.
౧౯.

సీ. గుబ్బెలుంగు ది దేల గురులతో గుటగుటల్
బిగియక చనఁగదే బిసరుహాక్షి. చంద్రా. ౬.
౧౩౫.

జ: గ్రుంగుటగుట.

గుటి. సం. వి. ఈ. స్త్రీ=గుటిక. (వాచ)

గుటిక. సం. వి. ఆ. స్త్రీ. ఉండ, మాత్ర; గుండ్రనిపదార్థము.

గుటికాంజనము. సం. వి. అ. న. ఒకవిధ మగుకాటుక. (వాచ)

గుటుకు(క్కు). వి. మ్రింగుట త్రాగుటయం దగుధ్వని కనుకరణము. (దీనిఆమ్రేడితరూపములు-గుటుకుగుటుకు, గుటుగుటుకు.)

క...విషము...మృడుఁడు గుటుకున మ్రింగెన్.
హర. ౬. ౬౯.

సీ. దారుణాఖండమార్తాండమండలము నుప్పొంగి
గుటుక్కున మ్రింగవచ్చు. నరస. ౫. ౧౩౦.

చ. ఇట క్రిత మెన్నితోయముల నిందుముఖీముఖ
శేషమద్యమున్, గుటుకునఁ గ్రోల...ప్రబో
ధ. ౩. ౫౬.

గీ. గుటుకుమనకుండ బ్రహ్మాండకోటి మ్రింగి. దశా.
౧. ౨౭౯.

సీ. బిగిచన్నుఁగవఁ గేలఁ బీడించి కబళించి గ్రు
క్క గ్రుక్కకు గుటుగుటుకుమనుచు...మేని
లో సత్త్వమెల్లఁ. గీ. ద్రావె... భాగ. ౧౦
పూ. ౨౨౫.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

జ: గుటుక్కను.

గుటుక్కను, గుటుక్కుమను. అ. క్రి.(గుటుక్కు+అను) చచ్చు. (బ్రౌ, శ. ర.)

(వ్యవ) వైద్యుఁడు వచ్చులోపలనే రోగి గుటుక్కుమన్నాఁడు.

గుట్ట^1. వి. (సం. గోత్రః. ప్రా. కోడో. క. గుట్ట.)

౧. పర్వతము.

సీ. వలిమెట్టు నాకుఁ గావలిపట్టు దేవర సామి గుట్టకు నేను సామి నొడయ. చంప్రా. ౨. ౪౫. ఆం. భా. ౨. ౨౬.

౨. ఉపలరాశి, ఱాతిగుట్ట. (చిన్నకొండ. శ.ర.)

(అశ్వవర్ణము.) ఉ...దువాళించిన గట్టు గుట్టనక లెక్కకు మిక్కిలి దవ్వు పాఱుచున్, మించినవారువంబులు...యయా. ౧. ౭౨.

వ...నలునిం బిలిచి నీవు వానరవీరులు తెచ్చియందిచ్చుగట్టుగుట్టలం గట్టకట్టిన వనధి కట్టువడు ... రామా. ౬. ౧౨౨. ఆం. భా.౩. ౫౩.

౩. రాశి, ప్రోగు.

సీ. కొట్టివైచినతల గుట్టలై కాటుకకొండలదండిని మెండు సూప. దశా. ౮. ౧౩౬.

సీ. చెడిపెను మృదుశయ్యఁ జేర్చిన విడిచి బల్పెంటగుట్టలఁ బవ్వళింపఁ జూచు. రామలిం. ౩౪.

గుట్ట^2. విణ. అఱుకువాఁడు, భీరువు.

గీ. ఉపలరాశియు నఱుకువాఁ డొప్పచుండు, గుట్ట యని పల్కఁగ...ఆం. భా.౩. ౫౩. (ప్రాఁత ప్రతి.)

గుట్టు. వి. (సం. గూఢమ్. క.తు. త. గుట్టు.) ౧. మర్మము, రహస్యము.

క. ఏమో యని యుంటిమి సుత్రామునిగుట్టెల్లఁ దెలిసె...దశా. ౬. ౮౦.

౨. ధైర్యము.

ఉ. వ్రీడ దొఱంగి యాహరివిరించిముఖుల్ శ్రమ నొంది గుట్టు పో,నాడరో పంచసాయకశరాహతిపాల్పడి పువ్వుఁబొన్పులన్, వాడరో...రాజ. చ. ౩. ౬౩.

౩. మోసము, వంచన.

ఉత్సాహ. గుట్టుతోడ నిట్లొసంగఁ గ్రోలి యేను నన్నుతో, గుట్టు పాఱి యుండునంతఁ గ్రుంకు మెట్టనెత్తపుం, జట్టుమీఁదఁ బ్రొద్దు చేరె... యయా. ౩. ౧౨౩. (చూ. ౧౨౨.)

గుట్టిచ్చు=మర్మము తెలియనిచ్చు.

వ ... గుట్టీక నలంగియు నత్తమామలచిత్తంబు వచ్చునట్లు భక్తిశక్తులు మెఱసి పాటులంబడు మఱందలిసౌందర్యంబు... పాండు. ౩. ౨౪.

గుట్టుచెడు=ధైర్యము చెడు.

వ. ఇట్టి తెఱంగునం బిట్టువడి గుట్టుచెడి గట్టువడిం జేరుటకై యగడితం బడి మునింగి దరిం జేరి...రా. వి. ౫. ౩౨.

గుట్టుపట్టు=హృదయము, గుండె.

ఉ. బాలవిరాళి నిట్లు సుమబాణశరాళికిఁ జంద్రచంద్రికా,పాళికి సన్నగాలికిని భావజా తేజివయాళికిన్ రవో,ద్వేలమదాళికిన్ బ్రసవదీప్తవనీఋతుమాళికి న్సదా,లోలత గుట్టుపట్టగల లోఁగి వచింపుచు నార్తిఁ జెందఁగన్. ఉ. హరిశ్చ. ౪. ౪౪.

జ: గుట్టుకీడు, గుట్టుసాకిరి.

గుట్టుకీడు. వి. (గుట్టు+కీడు) గూఢశత్రువు.

చ. పలుకులు వేయు నేమిటికిఁ బార్థివుఁ డాత్మభుజాభృతక్షమా,తలమున గుట్టుకీడు బహుధా యరయించి యడంచి ... ఆము. ౪. ౨౫౦.
(బ్రౌ. పా–'గుట్టుఁ బేడు' శ. ర, వ్రాఁతప్రతి. 'కుట్టుపేడు' వావిళ్ల.పా–'కుట్టుతేలు'? చూ.)

గుట్టుసాకిరి. విణ. (గుట్టు + సాకిరి) వాదితనవ్యవహారము గెల్చుటకొఱకు రప్పింపఁగా వచ్చి దాఁగియుండి ప్రతివాదియొక్కమాట లన్నియుఁ జక్కఁగా విన్న సాక్షి. (శ. ర)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గుడ. సం. వి. ఆ. స్త్రీ. ౧. గుళిక, ఉండ. ౨. జెముడుఁ. ౩. ద్రాక్షఁ. ౪. ప్రత్తిఁ. ౫. తర్జన్యంగుష్ఠాగ్రసంయోగవలయము, చూపుడువ్రేలికొనయు బొటనవ్రేలికొనయు దగ్గఱగా పట్టఁగా వలయాకారముగ నేర్పడుమధ్యప్రదేశము. (చూ. గుడాకేశుఁడు.)

గుడకము. సం. వి. అ. పుం. ౧. గుళిక, ఉండ. ౨. గ్రాసము, కబళము. న. బెల్లము; బెల్లముతోఁ జేసినమందు.

గుడగుడ. వి. ఉడుకుటయం దగుధ్వనికి అనుకరణము.

క. గుడగుడ నుడికెడునుదకము. ద్వా. ౮.౧౮౮.

గుడతృణము. సం. వి. అ. న. చెఱకుఁ.

గుడత్వక్కు. సం. వి. చ్. స్త్రీ.లవంగపుపట్ట.(వాచ)

గుడత్వచ. సం. వి. ఆ. స్త్రీ=గుడత్వక్కు.

గుడత్వచము. సం. వి. అ.న=గుడత్వక్కు.(కల్ప)

గుడదారువు. సం. వి. ఉ. పుం. న. చెఱకుఁ. (త్రి. ని.)

గుడపిష్టము. సం. వి. అ. న. ౧. చలిమిడి, బెల్లము కలిపినపిండి. ౨. బెల్లపుపాకములో పిండి కలిపి చేయునొకవంటకము. ౩. బెల్లపుపాడి.

గుడపుష్పము. సం. వి.అ. పుం.మధూకము,ఇప్పఁ.

గుడఫలము. సం. వి. అ. పుం. పీలువృక్షము.

గుడము. సం. వి. అ. పుం. ౧. బెల్లము. ౨.వకుళము, పొగడఁ. ౩. ఏనుఁగుకవచము. ౪. గ్రాసము, కబళము. ౫. అచ్చనగాయ, గోళము. (కే.ని,వై.ని.)

గుడలము. సం. విణ. (అ. ఆ. అ) బెల్లముతోఁ జేసినది. వి. అ. న. బెల్లపుసారాయి.

గుడశర్కర. సం. వి. ఆ. స్త్రీ. కండచక్కెర,పటికబెల్లము.

గుడాక. సం. వి. ఆ. స్త్రీ. ౧. తంద్ర, అలసత. ౨. నిద్ర.

గుడాకు. మి. వి. (గుడము+ఆకు-త. కుడుకుడా) బెల్లముతో మర్దించినపొగాకు. (శ. ర, బ్రౌ.)

చ. గుడిగుడి బ్రాగ బంగిజడఁ గూర్చినచిల్మగుడాకుముద్ద...పార్వ. ౨. ౯౮.

గుడాకేశుఁడు. సం. వి. అ. పుం—గుడాకా=అలసత్వమును. ఈశుఁడు=శాసించువాఁడు. అనఁగా సోమరితనమును అణఁచువాఁడు; గుడా=తర్జన్యంగుష్ఠాగ్రసంయోగవలయపరిమితిగల. కేశుఁడు=జుట్టుగలవాఁడు; గుడా=జెముడువలె మిక్కుటముగాఁ బెరిఁగిన. కేశుఁడు=జుట్టు గలవాఁడు—౧. అర్జునుఁడు. ౨. శివుఁడు.

గుడారము=గుడారు, గూడారము, గూడారు.వి. (క. గుడార.) ౧. పటకుటీరము, బట్టతో నేర్పఱిచినయిల్లు, డేరా.

మ... దంష్ట్రాంకురా,గ్రమునఁ ధారణి యొంటికంబముగుడారం బై తగఁ ద్వాదశా,ర్యమతేజోహతిఁ గంద కొప్పెసఁగుమాయాదంష్ట్రి నిన్నెన్నెదఁ. చంద్రా. ౧.౭౬.

చ. ... నాల్గువంకల గుడారము లెత్తిరి జీనిపట్టుప,గ్గములు బిగించి...వాల్మీకి. ౩. ౯౬.

సీ.కొఱలు గుడారము గూడారము గుడారు గూడా రనఁగను నాల్గు పటగేహ,నామధేయంబులు...ఆం. భా. ౨. ౨౫౯.

౨. గుడారమువలె నుండుచెవిభాగము, శ్రవణైకదేశము.

సీ. శ్రవణైకదేశ మాచ్ఛాదనగేహంబు మీఱుచు నుండు గుడార మనఁగ. ఆం. భా. ౩. ౫౪.

గుడారు=గుడారము. వి. వస్త్రగృహము, డేరా.

క...,అరిదిపనులపట్టుగుడారుల్...శుక. ౧.౧౦౦.

మ... పురిచెంతలఁ వెలిగుడార్వేయంగఁ బంచెఁ వెసఁ. కృష్ణ. ౨. ౧౪౬.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చ. గడలు గుడార్లు పగ్గములు కత్తులబోనులు గడ్డ
పాఱలున్,వడిఁ గొని మేటిదొమ్మరులు వచ్చి
రి బిళ్లమహీసపాలికిన్. చెన్న. ౨. ౨౧౯.

గుడి. వి. (క. గుడి) ౧. దేవాలయము; వర్తులదేవాలయము.

క. దేవాలయాహ్వయంబులు, కోవెల యన దేవ
ళంబు గుడి నా నెలయున్. ఆం.సం. దేవ. ౨౬.

గీ. కుప్పలను దిప్పలను వాళ్ల గుళ్ల నూళ్లఁ, దిరిగి
యాహార మందక సారిగి యరిగి. హంస. ౧.
౧౭౯.

క. మృదునకు మ్రొక్కఁగఁ బోయిన, గుడి మీఁ
దం బడినయట్లు...సుద. ౨. ౨౦.

సీ... దేవళంబు నా దేవాలయాఖ్యలై తేజరిల్లు,
గుడి కోవెల యనంగ నడరు వర్తులదీర్ఘ దేవా
లయములు...ఆం. భా. ౨. ౧౬.

౨. గుండ్రముగా నుండుగీఁత, గిఱి.

గీ. పరిఖ గుడి వోలెఁ దనచుట్టుఁ దిరిగియుండఁ,బ
రుల కేరికి గ్రహణగోచరము గాక, విషధ
రాధీశభాషితవిషమభాష్య, ఫక్కికయుఁబో
లె నొప్పె నప్పట్టనంబు. నైష. ౨. ౩౭.

సీ. సపరివేషంబైనచంద్రబింబమువోలె గుడి వ్రా
సి జానకి నిడినచోటు. సారంగ. ౧. ౧౦౯.

౩. పరివేషము.

సీ. పరివేషనామంబు భాసిల్లుచుండును గుడి య
నఁ బరిధి నా గుడుసు నాఁగ. ఆం. భా. ౧.
౭౨.

౪. ఇకారచిహ్నము.

క. చెవులు తలకట్టు లాచాఁ,పులు నైత్వోత్వము
లు మిత్రములు గుడిగవయున్, సుళిగవయు
నెత్వయుగమును, జెలు వగుచుట్టములు ద్వివి
ధళృంగౌత్వమ్ముల్. అప్ప. ౩. ౪౫.

౫. ఒకవిధమైనగుడారము.

సీ. గుళ్లు మంజీయలును గూడారములును బందిళ్లు
ను గలయ నెత్తించువారు. కు. సం. ౧౧. ౬౦౦.

మ. ఒడఁబాటించుక లేక నీమనసులో నుత్ఫుల్లప
త్రాక్షి యీ,యెడ నేకాదశి మాన కున్న నుతు
నిన్ హింసింపుమా యంచు మా,కడ నే యూం
డి వినంగ రానిపలుకుల్ క్ష్మాపాలకున్ బల్కు
టల్, గుడి నుండే గుడిత్రాళ్లు గోయుటయు
నాకుం జూడ నీచందముల్. రుక్మా. ౫. ౧౧౯.

౬. ఆఁడుగుడి. (చూ. గుడిముద్ర వేసికొను.)

(బ) బాలక్రీడావిశేషము.

గీ. గుళ్లు దాఁగిలిమ్రుచ్చులు గోడిపట్టె,లు...వి. పు.
౮. ౨౦౨.

సా: ఇంటికంటె గుడి పదిలము.

గుడిమ్రింగువానికి తల్పు లప్పడములు:- పెద్దపని చేయువానికి చిన్నపని చేయుట సులభము.

మ. పడఁతీ తల్లిని దండ్రిఁ జంపుట తృణప్రాయం
బు తోఁబుట్టులన్,మఱియుం జూదుట లెక్కఁ
గా దనిన జన్మజ్ఞాతికీటంబులన్, గడపం
బూనుట నాకు దొడ్డె గుడిమ్రింగేవానికిం ద
ల్పుల,ప్పడముల్...ప్రబోధ. ౨. ౬౮.

ఇట్లే:-గుడిమ్రింగువానికి నంది పిండివడియము.
గుడిమ్రింగువానికి లింగము పొప్పండివడెము.

గీ. ఎందు గుడిమ్రింగువానికి నంది పిండి,వడియ
మనుప లెక్కఁబుంగ వే పుడమిలోన. విక్ర. ౨.
౨౩౯.

గీ...యవనులు మిమ్ము నిట్లడలఁజేయ, నట్టివాం
డ్రకు ద్విజు లెంత యాఁగద గుడి,మ్రింగు
వానికి లింగ మూర్పిండివడెము. సిం. నార.
౩౬.

గుడి(కి)ముద్ర వేసికొను = బ్రహ్మచారిణిగా నుండు.

చ. జననము నందినం బురుషజన్మము కావలెఁ గా
క యాఁడుదై,నను గుడిముద్ర వైచికొనినంద
ను...శుక. ౨. ౫౦౬.

ఆ. గుడికిముద్ర వేసికొని కులమున వన్నె,వాని
గాంచి మాటవానిఁ జెఱఁగి, సానిమనువలంమ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

జాణ వై మగనాలి,పాటు కోర్చి తెట్లు పద్మన యన. ప్రబంధ. ౬౫౪.

జ: గుడికట్టు, గుడికొను, గుడిగుడి, గుడిచుట్టు, గుడిజెల్ల, గుడితిరుగుకొను, గుడిపడు, గుడిసాని.

గుడిక. సం=గుళిక.

గుడికట్టు. వి. (గుడి + కట్టు) గ్రామమునాలుగుదిక్కుల యెల్లలయేర్పాటు. (శ. ర.)

గీ. సరవి గుడికట్టుగాఁ జెంగ వెరసు వ్రాసి,యంతకము లేసి కులవర్గు లాయకట్లు, దీర్చి...హంస. ౪. ౨౯.

గుడికొను. అ. క్రి. (√ గుడి-త. గుడికొళ్) ౧. వ్యాపించు, క్రమ్ము.

క. వడముడి శల్యుని ... పడవైచినయెడ నొడలం,గుడికొనుదుమ్మతఁడు తుడుచుకొనుచుం జనియెన్. పాంచాలీ. ౨. ౬౮.

౨. గుండ్రముగాఁ దిరుగు.

సీ...గుడికొంచు గిఱ్ఱన నడరునుసులు. ఉ. హరిశ్చ. ౨. ౧౨౬.

౩. ఉబుకు, పైకివచ్చు.

క. అడలుచుఁ బెదవులు తడుపుచు, గుడికొనుకన్నీరు గ్రుక్కుకొనుచున్ ... సారంగ. ౩. ౧౬౪.

౪. అతిశయించు.

చ...నారచీరలుం, గొడుకులు దాను గట్టుకొని కూరలఁ గాయల త్రుత్తు మాన్పుచున్,గుడికొనువంత లేవగలుఁ గుందుచు నెంత నలంగి యున్నదో, యడవులలోన సీత...ఉ. రా. ౯. ౭౨.

గుడిగి. వి. (క. గుడిగి) మోఁకాలివఱకు తొడిగికొనువస్త్రకవచము. (శ. ర.)

గుడిగుడి. విణ. (√ గుడి) ఉబుకునది, పొరలి పొరలి వచ్చునది. ('అల్పము' అని శ. ర)

ద్వి. గుడిగుడికన్నీరు గ్రుక్కుచు నొండు, నుడువ నాలుక రాక నులివేఁడియూర్పు, లందంద నిగుడ...ద్వి. హరిశ్చ. ఉ. ౧౭౭ పం.

ద్వి. గుడిగుడికన్నీళ్లు గ్రుక్కుచుఁ గాంత,పడి లేచి యాతలవరుల నొప్పించి,మో మెత్తి బిట్టేడ్వ... ద్వి. శ. సా. ౨. ౭౬ పా. ౨౦ పం.

గుడిగుడీ. వి. హుక్కాగొట్టము.

సీ. ఎలమితో సోమయాజులపెద్దజారీలు గుడిగుడీలుగఁ జేసికొనెడివారు. సిం. నార. ౨౦.

గుడిచుట్టు. వి. (గుడి+చుట్టు) పరివేషము, సూర్యచంద్రులచుట్టు నేర్పడుమండలము. (బ్రౌ, శ. ర) అ. క్రి. ౧. (గుఱ్ఱము) మండలాకారముగాఁ దిరుగు, వేడెము తిరుగు. (బ్రౌ.) ౨. మండలాకారముగాఁ దిరుగు.

మత్తకోకిల. చూడ నీజగ మంతయున్ వెసఁ జుట్టి పట్టుక లీల నే,జోడు లేక రయంబునన్ గుడి చుట్టునట్టిస్వతంత్రతన్, గూడి యుండినకాలచక్రముఁ గోరి చూడనివాని శే,జాడఁ గల్గును గర్మసంగతిఁ జారుమోక్షపదం బిలన్. భాగ. ౬. ౨౩౬.

శ్లో. కాలచక్రం భ్రమత్తీక్ష్ణం దృఢం నిష్కర్షయజ్జగత్, స్వతంత్రమబుధస్యేహ కిమసత్కర్మభిర్భవేత్. సం. భాగ. ౬. ౫.౧౯.

గుడిజెల్ల. వి. (గుడి+జెల్ల.)మత్స్యవిశేషము.(బ్రౌ, శ. ర.)

గుడిదిరుగుకొను. అ. క్రి. (గుడి+తిరుగు+కొను-స్వార్థమున.) గుండ్రముగాఁ దిరుగు.

క. అమ్మాధవార్జునులఁ బెను,దుమ్ము పొదుగ రథము దిరుగఁ దొడఁగెఁ దడవుగా, బొమ్మరము తిరుగునురవడిఁ, గుమ్మరిసారె గుడిదిరుగుకొనెడు విధమునన్. జై. భా. ౫. ౩౫.

గుడిపడు. అ. క్రి. (గుడి + పడు.) గుండ్రమగు.

ద్వి. ఎడపక మరుఁడు సౌమేషువుల్ పఱప, గుడిపడు ... కోదండ మనఁగ, నలరువిల్తుని

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మామ యగుచందమామ, కళలతోఁ బూర్వ
నగంబుపై నిలిచె. అ. మ. క. ౨. ౭౭ పా.
౧౨ పం.

గుడిసాని. వి. (గుడి+సాని) దేవదాసి, దేవాలయములో ఆఁటపాటలు జరుపుబోగముది.

వ. ... పణ్డీశ్వరదేవరగుడిసానిబానమ్మకు....
దా. శా. ౪. ౧౧౩౦.

గుడిసె^{1}. వి. ఒకవిత్తు చింతపండు. (శ. ర.)

సీ. చింత యనంగను జించ యాఁ దత్ఫలైకాంశం
బు గుడిసె యంచనఁగ వెలయు. ఆం. భా.
౨. ౪౯.

గుడిసె^{2}. వి. (సం. కుటీరః.క.గుడిసిలు.త. కుడిసై.) కుటీరము, స్తంభములు గోడలు వెనుపట్టెయు లే కుండ తృణాదులతో నేర్పఱచినచిన్నయిల్లు.

గీ. అనుడు వాఁడు శుశ్రూషకుఁడై వసించె,గుడి
సె యొక దెసఁ గావించుకొని ముదమున.భా
ర. అను. ౧. ౨౯౬.

క. కులశీలమానుషాదులు,గలనరులకుఁ గాక కీర్తి
కష్టున కేలా,తలు పేల చాఁపగుడిసెకు ...
కవిచౌ. శ. ౩౭.

క. నీ వపుడు వీఁడు వాఁ డని, భావింపక గుడిసె
వైచి పరులం బొందన్. శుక. ౨. ౪౬. ఆం.
భా. ౨. ౧౪. హరి. పూ. ౬. ౨౫.

జ: గుడిసెవేటుది.

గుడిసె^{3}. వి. పక్షివిశేషము.

సీ. గున్నంగి కనకాక్షి గుడిసె...ఆ. ఆది యైనప
క్షు లతఁడు దీర్చె. హంస. ౩. ౧౨.

గుడిసెవేటుది, గుడిసెవేటు. వి. (√ గుడిసె^{2}) కులట.

సీ. గుడిసెవేటుది యన నడరుఁ గువేశ్యాఖ్య...
ఆం. భా. ౨. ౧౧౯.

సీ. పట్టపురాజు చేపట్టె యుంచంగానె గుడిసెవే
టుకు బారిగుణము రాదు. వేణు. ౯.

గుడుక్కు=గుటుక్కు. వి. మ్రింగుటయం దగు అనుకరణము. (ఆమ్రేడితమందు 'గుడుగుడుక్కు')

ద్వి. ఉడుగక వెడలునిట్టూర్పులతోడ, గుడుగు
డుక్కన మ్రింగు గ్రుక్కిళ్లతోడ. ద్వి. సం.
౫. ౧౦౧ పం.

గుడుగుడు. వి. (క.గుడుగుడు.త. గుడుగుడుప్పై)

౧. నడచుటయం దగునను కరణము.

క. అడుగులు పుడమిని వడి నిడి, గుడుగుడు మని
నడచి కొట్టుకొని...పార్వ. ౪. ౧౨౩.

౨. పరుగెత్తుటయం దగునను కరణము.

ఉదా: గుడుగుడు మని పరుగెత్తుకొని వచ్చెను.
(శ. ర, బ్రా.)

గుడుగుడుగుంచేము. వి. బాల్యక్రీడావిశేషము.

సీ. గొప్పపిఱుందు వ్రేఁగునఁ దడఁబడునడల్ గు
గుడుగుడుగుంచ మింపడర నాడ. నీలా. ౧.
౭౫.

వ ... గుడుగుడుగుంచంబు నోమనగుంటలు ...
భోజసుతా. ౨. ౮.

సీ...కన్నులకచ్చి గుడుగుడుగుంచాలు కుందెన
గిజి...గీ... అకట యగచాట్లపోతనై యా
డుకొనుచు...హంస. ౩. ౧౪౬. వి. పు. ౯.
౨౦౨.

గుడుగురావిలము. వి. పక్షివిశేషము.

సీ. కార్కొడిగుములక్రొక్కారంపుసందడి గుడు
గురావిలముల బెడఁగుసారము. చంద్రా. ౨.
౭౧. (శ. ర. పా)

గుడుప. వి. ముద్గరము,గుదియ.

గీ. గుదె గుదియ దుడ్డు గునుపము గుడుప యనఁగ,
ముద్గరము...ఆం. భా. ౨. ౨౧౬.

గుడుసు. విణ. (క. గుడుసు. త. కుండు.) గుండ్రము, వర్తులము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. గుడు సైనపూవింటఁ గూడి కమ్మనితూపు కటకాముఖపుఁ గేలఁ గరము మెఱయ. నైష. ౭. ౪౧.

మ. వడిఁ దూణమ్మున నమ్ము గైకొనుట తీవ్రస్ఫూర్తి సంధించు చే,గ్వడ లీలం దెగ వాపు చేయుట మదిం భావింపఁగా రాక విల్, గుడుసై యుండుటయుం బ్రచండగతి రక్షోవక్షముల్ వ్రయ్యుచ,ప్పుడు వా రొక్కటఁ గూలుప్రోఁతయు నభోభూభాగముల్ గప్పఁగన్. భా. రా. ఆర. ౧. ౨౦౯.

వి. ౧. పరివేషము.

సీ. పరివేషనామంబు భాసిల్లుచుండును గుడి యనఁ బరిది నా గుడుసు నాఁగ. ఆం. భా. ౧. ౮౨.

౨. (=గుడిసె^{2}) కుటీరము.

సీ...గుడిసె నా గుడుసు నా నీరెండు వెలయుఁ గుటీరమునకు. ఆం. భా. ౨. ౧౪.

౩. గుడి, ఇకారచిహ్నము.

గీ. గుడుసుపైఁ గ్రియనడుమ నాగుడుసు వచ్చి, భిన్నయతి యగు రానిచోఁ బెఱయతి యగు, నెదను లచ్చిని హరి ధరియించె ననఁగ, రిపుల నెల్లను బోర హరించె ననఁగ. అప్ప. ౩. ౮౦.

జ: గుడుసుకైదువజోదు, గుడుసుకొండ, గుడుసువడు, గుడుసువాలు.

గుడుసుకైదువజోదు. వి. (గుడుసు+కైదువ+జోదు) విష్ణువు, చక్రపాణి.

క. అని మొఱలిడుజేజేలం, గనుఁగొని యగ్గడుసుగుడుసుకైదువజో ది,ట్లనియెన్.... అచ్చ. రా. బాల. ౭౦.

గుడుసుకొండ. వి. (గుడుసు+కొండ) చుట్టుకొండ, చక్రవాళపర్వతము

గీ. ఒకగొడుగునీడ నీవు కీడుకుగ నడుపు, గుడుసుకొండకు లోనైనపుడమిఁ గలుగు, పజలకెల్లను బ్రియమైనపగిదిఁ బోలను, విందుగావించెదను వేఁటవెడలు సామి. చంద్రా. ౨. ౬౬.

గుడుసువ(ప)డు. అ. క్రి. (గుడుసు+పడు) ౧. గుండ్రమగు.

క. ఉఱక యడరి మెఱసినయే, ద్రొఱ నెఱయఁగ గుడుసువడి యతిస్ఫురితరుచిన్, మెఱసి ధనువనలవలయము, తెఱఁగునఁ జక్షుర్గతి ప్రతిహతిం జేసెన్. భార. కర్ణ. ౩. ౪౧.

క. మృదుఁడు కనకాద్రిచాపము, గుడుసువడం దివియ ... భీమ. ౪. ౧౩౪. హరి. ఉ. ౬. ౨౧౫.

౨. తగ్గు, తఱుఁగు, తక్కువపడు.

వ...లావు సెడి చేవ దఱిఁగి కడంకలు గుడుసువడి కడిమి పెంపు పోనాడి...హరి. పూ. ౬. ౧౨౯.

(క్షత్రియవర్ణనము) సీ. ఒకనితోఁ బెనఁగ నోపక భంగ మొందినవడముడిసత్త్వంబు గుడుసువఱచి. చంద్రా. ౧. ౨౧.

గుడుసువాలు. వి. (గుడుసు+వాలు) చక్రము.

గీ. చుట్టుకైదువు గుడుసువా ల్సుడియడినము, బటువుకత్తి నాఁ జక్రము నిటలనయన. ఆం. భా. ౧. ౫౨. అచ్చ. రా. యు. ౬౪.

గుడూచి. సం. వి. ఈ. స్త్రీ. తిప్పతీఁగ.

గుడేరము. సం. వి. అ. పుం. ౧. గుళిక, ఉండ. ౨. గ్రాసము, కబళము.

గుడ్డ^{1}. వి. (క. గుడ్డె. త. కుట్టై) ౧. వస్త్రఖండము.

సీ...గుడ్డ నా బట్ట నాఁ జెలువొందు వస్త్రఖండము...ఆం. భా. ౨. ౧౫౭.

౨. వస్త్రము. (శ. ర, వా) ౩. క్షేత్రఖండము; స్థానము.

గీ. గుడ్డవృత్తులు వృత్తులుఁ గొలుచుగుత్త, చేలు గ్రామాంశములు నాధినేల లెల్ల, జనపదుల కమ్మఁజూపు నిచ్ఛావిహార, వర్తి వాఁ డేమి గానున్నవాఁడో మీఁద. పాండు. ౩. ౧౬.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ద్వి. గుడ్డవ్వ భక్తికి గుడ్డయై పరఁగె. బస. పు. ౭. ౪౨౯ పం.

ద్వి. వ్రతినలగుడ్డ విశ్రుతభక్తిగడ్డ, వ్రతములపంట ...బస. పు. ౨. ౧౩౩ పం.

గుడ్డ^2. వి. (క. గుడ్డ=బాలుఁడు) బిడ్డ.

ద్వి. పొడ్డలబాచయ్యగుడ్డమో నంబి, బిడ్డఁడో నిమ్మవ్వపెంపుడుకొడుకొ. పండితా. పురా. ౧౫౬ పా.

గుడ్డము=గుడ్డాము. వి. చేను. (శ. ర.- క. గుడ్డ=పర్వతము.) పర్వతము ?

క. ఎడ్డెతనపుఁ గైసేఁతల, రడ్డులు నడచిరి పురస్సరద్భార్యముగా, గుడ్డంబుచక్కిఁ గట్టం, బడ్డమహాశక్తి దివ్యభవనంబునకున్. పాండు. ౩. ౭౫.

గుడ్డాము=గుడ్డము. (శ. ర.)

గుడ్డి. వి. అట్టచెమ్మఆటలో వెలికిలఁబడ్డయొంటికాయ. (శ. ర)

గుణ. సం. వి. ఆ. స్త్రీ. ౧. దూర్వీ. ౨. మాంసరోహిణీ. (కల్ప)

గుణకథనము. సం. వి. అ. న. ౧. గుణవర్ణనము. ౨. (అలం) మన్మథావస్థలలో నొకటి.

శ్లో. అభిలాషశ్చింతా స్మృతిగుణకథనోద్వేగసంప్రలాపాశ్చ, ఉన్మాదోథ వ్యాధిర్జడతా మృతిరితి దశాత్ర కామకృతాః. (సా. ద.)

గుణకము. సం. వి. అ. పుం. హెచ్చించుసంఖ్య, హెచ్చవేయుసంఖ్య.

గుణకారము. సం. వి. అ. పుం. ఆవృత్తి చేయుట, గుణించుట.

గుణకారుఁడు. సం. విశే. (అ. ఆ. అ) ౧. గుణమును కలిగించువాఁడు. ౨.-పాకభేదముచేత రసరూపగుణమును కలిగించువాఁడు-వంటవాఁడు. వి. అ. పుం. భీముఁడు. (త్రి. ని.)

గుణనము. సం. వి. అ. న. గుణించుట, హెచ్చవేయుట.

గుణని. సం. వి. ఈ. స్త్రీ. దార్ఢ్యముకొఱకు మరల మరల నావృత్తి చేయుట, నిరంతరాభ్యాసము, అనుశీలనము. (త్రి. ని.)

గుణనిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. నృత్యము. ౨. కంఠహారము, దండ. ౩. మరల మరల ఆవృత్తి చేయుట, నిరంతరాభ్యాసము. (శిస. ౨. ౭౫.) ౪. శూన్యము, సున్న.

గుణనీయము. సం. విశే. (అ. ఆ. అ) గుణింపఁదగినది. వి. అ. పుం. ఆవృత్తి, అభ్యాసము.

గుణపడు. మి. అ. క్రి. (గుణము+పడు) చక్కఁబడు. (శ. ర.)

గుణము. సం. వి. అ. పుం. ౧. గొనము, వస్తుధర్మము. ౨. మంచిగొనము. ౩. ప్రయోజనము, ఫలము. (‘కః స్థానలాభే గుణః’ సం. పంచ. ౨. ౨౩.) ౪. దారము; త్రాడు; మోకు, మొ. ౫. అల్లెత్రాడు, మౌర్వి. ౬. వాద్యములతీఁగ. ౭. (వైశేషిక) రూపాదిచతుర్వింశతిగుణములలో నేదే నొకటి. ౮. ఆవృత్తి, రెట్టి, మడుఁగు. (ఉదా: ద్విగుణము, త్రిగుణము, మొ.) ౯. గౌణము, అప్రధానము. ౧౦. ఉత్కర్షము, గొప్పతనము. (సం. కిరా. ౬. ౭.) ౧౧. ఇంద్రియము. ౧౨. ఇంద్రియవిషయము, భూతగుణము. ౧౩. మూఁడు అనుసంఖ్య. ౧౪. (వ్యాక) అ ఏ ఓ లకు సంజ్ఞ. ౧౫. (గణిత) గుణకము.

ప్రకృతిగుణములు మూఁడు:-సత్త్వము, రజస్సు తమస్సు.

భూతగుణములు అయిదు:-శబ్దము, స్పర్శము, రూపము, రసము, గంధము.

భగవద్గుణములు ఆఱు:-ఐశ్వర్యము, వీర్యము, యశము, జ్ఞానము, శ్రీ, వైరాగ్యము. (జ్ఞానము, శక్తి, బలము, ఐశ్వర్యము, వీర్యము, తేజస్సు. అని ప్రకారాంతరము.)

రాజనీతిగుణములు ఆఱు:-సంధి, విగ్రహము, యానము, ఆసనము, ద్వైధము, ఆశ్రయము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కావ్యగుణములు పది:-మాధుర్యము, ప్రసాదము, శ్లేష, సౌకుమార్యము, సమత, అర్థదీపనము, ఔదార్యము, కాంతి, ఓజస్సు, సమాధి.

వైశేషికగుణములు ఇరువదినాలుగు :- రూపరసగంధస్పర్శసంఖ్యాపరిమాణపృథక్త్వసంయోగవిభాగపరత్వాపరత్వగురుత్వద్రవత్వస్నేహశబ్దబుద్ధిసుఖదుఃఖేచ్ఛాద్వేషప్రయత్నధర్మాధర్మసంస్కారములు.

ధీరగుణములు పదునాల్గు:-దేశకాలజ్ఞత, దార్ఢ్యము, సర్వక్లేశసహిష్ణుత, సర్వవిజ్ఞానిత, దాక్ష్యము (=సమర్థత), ఓజస్సు(=బలము), మంత్రగోపనము, అవిసంవాదిత(=సందర్భానుకూల్యము), శౌర్యము, శక్తిజ్ఞత్వము, కృతజ్ఞత, శరణాగతవాత్సల్యము, అమర్షిత్వము, అచాపలము,(=చాపల్యములేమి) ధీరగుణములు ఎనిమిదని కొందఱు:-సర్వభూతదయ, క్షాంతి, అనసూయ(=ఈర్ష్యలేమి), శౌచము, అనాయాసము, మంగళము, అకార్పణ్యము (=ఔదార్యము), అస్పృహ. (వాచ)

గుణలయని. సం. వి. ఈ. స్త్రీ. పటకుటీరము, గుడారము, డేరా. (హలా. ని.)

గుణలయనిక. సం. వి. ఆ. స్త్రీ.=గుణలయని.

గుణవృక్షకము. సం. వి. అ. పుం. ఓడకంబము.

గుణాలయము. సం. వి. అ. పుం. గుడారము, డేరా.

గుణావర్తము. సం. వి. అ. పుం.-నూలు పట్టి త్రవ్వినగొయ్యి-గోడ మున్నగునవి కట్టుటకై త్రవ్వినగొయ్యి, పునాది. (ఇది నిఘంటువులలోఁ గనఁబడదు)

సీ. రఘువరేణ్యక్రోధరసము లంకకు ముట్టఁ గ్రొవ్వారుకాలువఁ ద్రవ్వె ననఁగ, నాగామిసేతుబంధానురూపంబుగాఁ జేయుగుణావర్తమో యనంగ... గీ. ఒకనిమిషమాత్ర మప్పుడయ్యుదధినడుమ, నఱకువడి తోఁచె...రామా. ౬. ౧౦౧.

గుణి. సం. విణ. (న్. నీ. న్) గుణము గలవాఁడు. వి. న్. పుం.-నారి కలది-విల్లు.

గుణింతము. వి. ౧.(సం. గుణితమ్.)హల్లులతో అచ్చులను హల్లులను జేర్చుట.

సీ. దండమ్మునను గుణింతముపెట్ట ర మ్మన్న నంగుళివ్రణ మాయె ననుచు జాణిఁగి. హంస. ౩. ౧౪౧.

౨. అంకెలను హెచ్చవేయుట. (బ్రౌ)

గుణితము. సం. విణ. (అ. ఆ. అ) ౧. (గణిత) హెచ్చవేయఁబడినది. (సంఖ్య) ౨. హెచ్చింపఁబడినది, అధికముగాఁ జేయఁబడినది.

గుణియించు, గుణించు. సం. స. క్రి. ౧. (గణిత) హెచ్చవేయు.

సీ...తద్గణము త్రిగుణిత మైన,వాహిని యగు దాని వడి మూఁట గుణియింపఁ బృతన నాఁ బరఁగుఁ దత్పృతన మూఁట. ఆ. గుణిత మైనఁ జము వగున్...భార. ఆది. ౧. ౭౦.

౨. పల్లెవేయు, ఋవ్వవేయు.

చ. ద్విజవరులన్ గుమారుల నతిప్రియదర్శను లైనవారి ఋ,గ్యజుషపదక్రమంబులు క్రియన్ గుణియించుచు వచ్చువారి న,గ్గజపురవల్లభుండు గని గ్రక్కున డాయఁగఁ బిల్చి...భార. ఆది. ౨. ౧౯౫.

క. శీతలమహీరుహచ్ఛా, యాతలకల్పితవితర్దికాసీనవటు,వ్రాతము గుణియింపఁగ శుక,పోతంబులు పనస కవలుపోయినఁ జెప్పన్. వరాహ. ౪. ౯౨.

ద్వి. సరి గూడి ఋగ్యజుస్సామవేదములు, పరఁగ గుణించెడు బ్రహ్మరాక్షసులు. ద్వి. హరిశ్చ. ఉ. ౧౬౫౦ పం.

౩. మరల మరలఁ దలపోయు, చింతించు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉ ... ఏ,కాంతమ కేళిశయ్యపయిఁ గాంత గు
ణించు మనోరథార్థముల్. శివరా. ౨. ౧౯.

గుణీభూతవ్యంగ్యము. సం. వి. అ. న.వ్యంగ్యము అప్రధానముగాఁ గలకావ్యము, మధ్యమకావ్యము.

గుణుఁడు. సం. వి. అ. పుం.వంటలవాఁడు.(త్రి.ని.)

గుణ్యము. సం. విణ. (అ. ఆ. అ) ౧. గుణింపఁ దగినది. ౨. ప్రశస్తగుణములు గలది.

గుత్త. వి. (క.గుత్తె,గుత్తిగె.త. కుత్తగై.) భూమ్యాదులను తగినఫలమిచ్చుటకు ఒప్పికొని అనుభవమున నుంచికొనుట.

సీ...ఊళ్లు గుత్త కీక. పి. శకుం. ౪. ౧౭౫.

ఉ...నీకొడుకుమూఢత మానుప వేల వాఁడుగో,
తొత్తులమారి యై గృహము ద్రొక్కక యొ
క్కకదానిఁ బూనికన్, గుత్తకు నంచు నుం
చుకొని కోకలు రూకలు జోక నీయఁగన్. ని
రం. ౨. ౪౮.

చ...వానిమేనిడా, ల్క్కమున కేను మేలువడి
గుత్తకు నిచ్చితి నేమి చెప్పుదున్. కువల. ౪.
౧౭౬.('మేను' అనుకర్మపదము అధ్యాహార్యము.)

విణ. గుత్తకుఁ దీసికొనఁబడినది.

సీ. ఆకుఁదోఁటలగుంపు పోఁకమ్రాఁకులు గుత్తచేలు
గొఱ్ఱెలకదు పాలమంద.గీ ...కలిగి కనుపట్టు
నాతనికాఁపురంబు. శుక. ౨. ౧౪౫.

ఉ. చిత్తరి పైఁడి యిచ్చువిటుఁ బిల్చు నటంచురు
కొంద ఱేరికో,గుత్తని కొంద ఱాడుదురు...
బహు. ౫. ౮౧.

జ: గుత్తకాఁడు, గుత్తగట్టు, గుత్తగొను, గుత్తజట్టి, గుత్తవట్టు.

గుత్తకాఁడు. వి. (√ గుత్త.) గుత్తకు పుచ్చుకొను వాఁడు.(శ. ర.)

గుత్తగట్టు. స. క్రి. (గుత్త+కట్టు.) గుత్త కిచ్చు.

ఆ. బత్తిఁ బత్తిరిడిన ముత్తిబుత్తులు రెండు, నొత్తి
గుత్తగట్టుచుండు రేఁడ. నీలా. ౧. ౧౧౮.

గుత్తగొను. స. క్రి. (గుత్త + కొను.) గుత్తగా పుచ్చుకొను.

క. ఇక్కలికి గుత్తగొనుఁబో, తక్కక దివి నిమిష
మున్న దైవతవిటులన్. కళా. ౩. ౭౩.

క. సురుచిరతరకనకలతా, గురురుచిసంపదల గు
త్తగొనులీలాసుం,దర మగునీమే నెక్కడ, హ
రహర నీయొంటిరాక యది యెట్లు చెలీ. జా
హ్నవీ. ౪. ౨౨.

గుత్తజెట్టి. వి. (గుత్త + జట్టి.) టోకున బేరము చేయుట. (చి. ని.)

గుత్తము. విణ.౧. ఎచ్చుతక్కువలు లేక సరిగా నుండునది, కచ్చితము. (శైక, మొ)

(జాగిలములవర్ణన.) వ...గుత్తంబు లగుమిగుల మె
త్తనిజలపోఁతతోలుపట్టెడలు మెడల నమర...
మనుచ. ౪. ౨౭.

సీ. గములుగా నెలనూడిగములుగాఁ జేతులదు
ముగాఁ దూండ్ల గుత్తములు చేసి.యయా.౫.
౧౦౦.

ఉ ... గుత్తపుఁదాపితాలవికకుట్టు పటుక్కున
విచ్చె రంభకున్. కృ. శకుం. పీఠి. ౧. ౮౦.

౨. కఠినము, గట్టిది.

వ...తదుదరకరకనికరములు జలజలఁ దొరంగినం
జూచి గుత్తంపుముత్తియంబు లని యేఱి ...వ
సు. ౨. ౧౧.

ఉ. చిత్తరి యొత్తు ముత్తియపుఁ బేసవలగ్నమున
న్ఘటించి కే,ల్గుత్తపుఁ జన్నుదోయి నొనఁగూర్చి
రయంబునఁ జూడవచ్చె రా, జోత్తము...
వసు. ౬. ౧౪.

ద్వి. ఏడ నెవ్వారు లేక యీరాజుతలనె, కూడెనే
యీబలుగుత్తంపుటప్పు. ద్వి. పారిళ్ళ. ఉ.
౪౫౪ పం. (ఇట తీర్పరాని దని భావము.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౩. (సం. గుప్తమ్. ప్రా. గుత్త.) గుప్తము, రహస్యము, గూఢము.

క. కోఱమాలినదుర్లక్షణ,కోఱ గా దిది నీకు నాలె
గుత్తంబుగ ని,జ్జఱభి వధించెద నీతో,నఱలేని
మనోజకేళి నలరెద నెలమిన్. భా. రా.౫౪.
౧. ౧౪౦.

సీ. వెలయెంత యీమల్లికల కని పలికించి గుత్తం
పుమోవిపల్లొత్తుఁ గాంచి. రా. వి. ౧. ౫౮.

గుత్తవట్టు=గుత్తగొను. (గుత్త+పట్టు)

సీ. పచ్చిచ్చిత్తితో ల్బబ్బెము చ్చాలమె ట్లందికొనఁ
దాన యూ రెల్ల గుత్తవట్టు. ఆము. ౬. ౬౯.

గుత్తి. వి. (సం. గుచ్ఛః. ప్రా. గుత్తి. క. గుత్తు. త. కొత్తు) ౧. పువ్వులు పండ్లు పూసలు లోనగువాని గుచ్ఛము.

సీ...కుచ్చన గుత్తియన గుదియనఁగ గుచ్ఛాఖ్య
దనరు. ఆం. భా. ౨. ౪౦.

ఉ...పురవరోపవనంబులు సొచ్చి యిచ్చఁ బూ,
గుత్తుల వ్రాలి తేనియలు కుత్తికబంటిగఁ గ్రోలి
లీలమై, నొత్తిలి మ్రోయుచింపు దపకొత్తుచు
నుండు మదాళిదంపతుల్. విక్ర. ౧. ౯౪.

సీ. పనసలు నీడలుఁ బండి గుత్తులుగట్టి వారక వా
నిపై వ్రాలి యుండు. కు. సం. ౮. ౯౩౦.

మ...మామిడిగుత్తులు... ఆను. ౧. ౬౬. (మామిడిగుత్తులు=మామిడిపూగుత్తులు)

గీ...గురివెందపూసలగుత్తి...పార. ౮. ౧౪౦.

క. కత్తులబోనులు దూఱుచు, గుత్తిగఁ బెక్కం
డ్ర నొకటి గొని మోయుచు ను,వ్వెత్తునఁ
బంటను దూలము, లెత్తుచ మఱి కొండ ఱాడి
రెలమి వహింపన్. చెన్న. ౨. ౨౨౪. భాగ.
౭. ౪౪౮.

౨. చీలమండ.

సీ. గుత్తులకోలఁదికిఁ గృత్తంబులై పడియున్న పా
దంబు లొక్కొక్కచోట. నిర్వ. ౪. ౬౧.

౩. మనికట్టుక్రిందిహస్తభాగము. (వా)

౪. వన్యవృక్షవిశేషము. (ఇది గురిగింజంతలై యెఱ్ఱనితియ్యనిపండ్లగెలలు గలిగియుండును. చి. ని.) హంస. ౪. ౧౧.

౫. (కవ్వముయొక్క)బిళ్ల.

వ...కొండకవ్వంబుగుత్తి జిఱజిఱం దిరుగువేగం
బునఁ జటచటాయమానంబులై బుగులుబుగు
ల్లనుచప్పుళ్లుప్పరం బెగసి...భాగ. ౭.౨౦౭.

జ: గుత్తికవ్వము, గుత్తిపండ్లు, గుత్తిబలుగుత్తులు, గుత్తిమల్లెలు, గుత్తులుగొను.

గుత్తిక=గుత్తుక. వి. అంఘ్రి, పాదము. (చూ. గుత్తికగువ్వ.)

జ: గుత్తికగువ్వ.

గుత్తికగువ్వ. (√ గుత్తిక.) వి. కపోతాంఘ్రి, గువ్వగుత్తికకీ. (శ. ర.)

గుత్తికవ్వము. వి. (గుత్తి + కవ్వము) వెదురుకొయ్యచివరను చీల్చి దారముతోఁ గట్టి యేర్పఱచినకవ్వము. (బ్రౌ, శ. ర.)

గుత్తిపండ్లు. వి. బ. (√ గుత్తి) గుత్తులుగుత్తులుగా పండెడుఒకవిధమైనపండ్లు. (శ. ర, బ్రౌ)

గుత్తిబలుగు(గ్లు)త్తులు. వి. బ. (√గుత్తి) ధాన్యవిశేషము.

వ ... పసుపుగన్నేర్లు గుత్తిబలుగుత్తులు రావిపూ
రాజనాలు... ప్రబంధ. ౧౧౨.

సీ. కుసుమపూరాజనా ల్గుత్తిబల్గుత్తులు కస్తూరిపట్టె
లు గంధసరులు. హంస. ౪. ౧౨౭.

గుత్తిమల్లెలు. వి. బ. (గుత్తి+మల్లెలు) ధాన్యవిశేషము.

గీ...కస్తూరిపట్టియలును, గుత్తిమల్లెలు ప్రౌఢిగాఁ
గూర్చి మఱియు, సకలజాతులఁ బోషింప శ
క్తి గలిగి,హాళికులు చైత్రుఁ బొగడుచు రవ్వ
రమున. భాను. ౧. ౯.

గుత్తుక=గుత్తిక. (చూ. గువ్వగుత్తుక)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గుత్తుగుత్తు. వి. మహాభయము కలిగినపుడు ప్రాణములు కొట్టుకొనుటకనుకరణము.

గీ. తలఁకి యున్నవా రున్నచోఁ దలలు గట్టి,కొనిరి మఱి ప్రాణములు గుత్తుగుత్తనంగఁ, జనిన శోకంబు క్రమ్మఱఁ దనుఁ బొదువఁగ, దేవకీదేవి మూర్ఛావిధేయ యయ్యె. హరి. పూ. ౯. ౧౩౨.

గుత్తులుగొను. అ. క్రి. (గుత్తులు + కొను) గుత్తులు బయలు దేఱు.

చ... కుసుమంబులు వాసన కెక్కి యెక్కి గు, త్తులుగొని పండి పండి వినుతుల్ దగ నారము లొప్పె నామనిన్. కు. సం. ౪. ౪౪౩.

గుత్సకము. సం. వి. అ. పుం. ౧. గుచ్ఛకము, పూగుత్తి. ౨. గ్రంథపరిచ్ఛేదము, స్తబకము.

గుత్సము. సం. వి. అ. పుం. ౧=గుచ్ఛము. (వాచ) ౨. గ్రంథిపర్ణముః. (మే. ని.)

గుత్సార్థము. సం=గుచ్ఛార్థము.

గుదకీలకము. సం. వి. అ. పుం. మూలవ్యాధి. (హలా. ని.)

గుదకీలము. సం=గుదకీలకము. (కల్ప)

గుదగుద. వి. పరితపించుటయం దగుననుకరణము. (చూ. గుదగుదపడు, మొ.)

బ. సందేహములు.

ద్వి. కుడుపున కియ్యెడ గుదగుద లేల, కుడికెఁడు దెత్తునా గుజ్జనోగిరము. బస. పు. ౩. ౪౨౬ పం. (ప్రాఁత ప్రతిపా.)

జ: గుదగుదపడు, గుదగుదమను, గుదగుదలాడు.

గుదగుదపడు. అ. క్రి. (గుదగుద+పడు) పరితాపపడు.

ద్వి. ఇది యేల వెడకత లిన్నియుఁ బన్న,గుదగుద పడక నెమ్మది నుండుఁ డనిన. బస. పు. ౭. ౫౬౫ పం.

గుదగుదమను. అ. క్రి. (గుదగుద+అను.) పరితపించు.

ద్వి. గుడి కేఁగ రామిని గుదగుదమనుచుఁ, గుమున క... బస. పు. ౬. ౨౬౪ పం.

గుదగుదలాడు. అ. క్రి. (గుదగుదలు+ఆడు) డగ్గుత్తికతో నేడ్చు. (శ. ర.)

గుదగ్రహము. సం. వి. అ. పుం. మలబంధము.

గుదపాకము. సం. వి. అ. పుం. గుదస్థానము వాఁచుట.

గుదభ్రంశము. సం. వి. అ. పుం. (అతిసారాదులచే) గుదము జాఱుట.

గుదము. సం. వి. అ. న. పాయువు, ముడ్డి.

గుదస్తంభము. సం. వి. అ. పుం. మలబంధము.

గుదాంకురము. సం. వి. అ. పుం. మూలవ్యాధి.

గుది. వి. (క. గుది) ౧. ఆకులు లోనగువానిసరము.

ఉదా: మఱ్ఱియాకులగుది.

చ. కరమున నున్నశూలమునఁ గ్రమ్మెఱుంగులు శత్రుసైన్యభీ,కరములుగా గజాశ్వభటకాయములన్ గుది గ్రుచ్చినట్లుగాఁ, జెరువుచు వచ్చువానిఁ గురుసింహుఁడు చూచి ... భార. భీష్మ. ౩. ౧౦౮.

చ. అదరులు వాఱునస్త్రముల నార్చి మహాసుర లేచియేసి పెన్,గుములుగ గ్రువ్వ దేవతలు కోల్తల కోర్వక పాఱి రయ్యెడన్. భాగ. ౬. ౨౭౩. భోజరా. ౫. ౩౪౧. కు. సం. ౨. ౨౧౧.

౨. పూలు మొదలగువానిగుత్తి.

క... మొగ్గల, గుములు తలిరుఁగొమ్మలందు గుదిగొని పొదలెన్. ఉ. రా. ౬. ౧౦. ఆం. భా. ౨. ౪౦.

ఉదా: తాళపుఁజెవులగుది.

౩. (సం. గ్రంథిః.) కంతి.

మ... రోఁతప,ట్లగుపూఁబోండ్లనితంబముల్ కర

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

టికుంభాభంబులే కాచుదొ,బ్బగుదుల్ చన్నులు హేమకుంభములె... మల్ల. నై. ౧౬.

శ్లో. స్తనౌ మాంసగ్రంథీ...సం. భర్తృ. వై. ౧౬.

౪. చీలమండ, గుల్ఫము.

సీ....గుది చీలమండనఁగ వెలయును గుల్ఫాహ్వయంబు. ఆం. భా. ౨. ౧౩౫.

౫. కొబ్బరచెట్టు మొదలగునవి ఎక్కునపుడు కాళ్లకు తగిలించుకొనెడుబంధము. (వా)

గుదులుకొనన్=గుదులుగట్టఁగ, అధికముగాఁగ.

సీ. ద్వేషణభీషణభాషణంబులఁ గూడి క్రొవ్వాఁడితూపులు గుదులుకొనఁగఁ. గీ. జించి చెండాడె భుజబలోదంచదహిత, హైహయాధీశ సేనల...దశా. ౬. ౧౧౫.

క. ఎదిరిన వాఁ డరదము వడిఁ, గదియంగాఁ దోలి తూపుగము లద్దొరపై, గుదులుకొన నేసి... అచ్చ. రా. యు. ౪౯౨.

జ: గుదికాలు, గుదికూర్పు, గుదిగఱ్ఱ, గుదిగుంజలు, గుదిగుంపులు, గుదిగొను, గుదిత్రాడు, గుదిత్రోయు, గుదివడు, గుదివెట్టు, గుదులువట్టు.

గుదికాలు. వి. (గుది + కాలు) చీలమండదిగువనుండుపాదమువెనుకటిభాగము, పార్ష్ణి.

సీ. తనియక యెదురెక్కి దయసేయుమని మ్రొక్కి గుదికాళ్లు వెన్నునఁ గూర్చి నొక్కి. శశాం. ౩. ౯౫.

గుదికూర్పు. వి. (గుది+కూర్పు) మాటలు లోనగువానికూర్పు. (శ. ర.)

గుదిగఱ్ఱ. వి. (గుది+కఱ్ఱ)-పరుగెత్తి పోకుండుటకై-దుష్టమగుగోవు మొదలగువాని మెడకుఁ గట్టెడుకఱ్ఱ. (బ్రౌ, శ. ర.)

గుదిగుంజేలు. వి. బ. (గుది + గుంజలు) పసులదొడ్డిలోనగువానిద్వారమందు నిలువుగాఁ బాఁతిన కంబములు. (బ్రౌ, శ. ర)

గుదిగుంపులు. వి. బ. (గుది + గుంపులు) గుదిగాగ్రుచ్చినగుంపులు.

గుదిగుంపులుచేయు=గుదిగ్రుచ్చు.

క. అది గనుక దివిజవేశ్యల,సదనంబుల నున్న మానిసంతతితలఁపుల్, గుదిగుంపులుచేసి మథిం,పది యవకాశంబు గలుగ స్వర్గమునందున్. నిరం. ౨. ౩౨.

గుదిగొను. అ. క్రి. (గుది+కొను) ౧. అతిశయించు.

సీ. కుచమండలంబున గుదిగొనుచెమ్మట విసరి పయ్యెదకొంగుఁ బొసఁగ వైచి. సురా. ౬౯.

ద్వి. మది వికారము గాంచె మై చెమ్మరించె, గుదిగొనె వలపు కోర్కులు సందడించె. వి. పు. పూ. ౩ ఆ. (శ. ర) హంస. ౩. ౩౪.

౨. దట్టమగు; స్థూలమగు.

క...మొగ్గల, గుములు తలిరుఁగొమ్మలందు గుదిగొని పొదలెన్. ఉ. రా. ౬. ౧౦.

సీ. బూరకాళులు నీచవోయినచేతులుఁ గోలమూఁపులు గుదిగొన్నతొడలు. ఉ. హరి. ౨. ౧౨౨.

౩. మూటకట్టుగాఁ గూలఁబడు.

(వీరబాహునివర్ణనము) మ. మదిరాపానవికారచేష్టలఁ గడున్ మత్తిల్లి రక్తాక్షుఁడై, యెదురుం దన్ను నెఱుంగ లేక మిగులన్ హేయంబు వాటిల్లఁగాఁ, బదముల్ తొట్రుపడంగఁ జొక్కుచు మతిభ్రాంతిన్ బడంబాఱుచున్, గుదిగొంచున్ వెడపాటఁ బాడుచు దురుక్తుల్ ప్రేలుచున్ సోలుచున్. హరిశ్చ. ౪. ౨౧౪.

౪. తడఁబడు.

క...పెదవులు దడుపుచుఁ బదములు, గుదిగొనఁ దత్తఱపుమాట గుత్తుక దగులన్, ముదుసలితనమున బెదరున, వదలినయంగములు మిగుల వడఁకఁ గడంకన్. ఉ. హరి. ౩. ౧౩౬.

క. పెదవులు దడుపుచుఁ బదములు, గుదిగొనఁగా నొక్కచోటఁ గూర్చుండి...శుక.౩. ౫౭౯.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గుదిత్రాడు. వి. ఛా. (గుది+త్రాడు.) దూడకాలికి కట్టుత్రాడు. (బ్రౌ, శ. ర.)

గుదిత్రోయు. స. క్రి. (గుది+త్రోయు.) కాళ్లు కట్టి త్రోయు.

ద్వి. ఆటఁ జనుచుండ మిథ్యాపరి భ్రాంతి, నటియించి సోలుచు నక్షత్రకుండు, గుదిత్రోసినట్లు హా గురునాథ యనుచుఁ, జదికిలఁబడి హరిశ్చంద్రుతో ననియె. ద్వి. హరిశ్చ. పూ. ౧౭౧౬ పం.

క. ఇదె యిచ్చెద నదె యిచ్చెదఁ, బదపదఁ డని యాసఁ జూపి పలుదెఱఁగుల నా, హృదయము నొప్పించితి వికఁ, గుదిత్రోసెద నేఁడు నిన్నుఁ గొంకక యిచటన్. హరిశ్చ. ౪. ౩౪.

గుదియ(దె). వి. (సం. గదా. క. గుదిగె.) ౧. గద, ముద్గరము.

గీ... ఆతనిశిరమ్ముఁ జేతి, గుదియఁ బగులంగ నొకవ్రేటుగొనియె సీరి. మార్క. ౧. ౧౩౫.

సీ... శేరుచుండు. గీ. గుదె గుదియ దుడ్డు గునుపము గుడుప యనఁగ, ముద్గరము... ఆం. భా. ౨. ౨౧౬.

ఆ. తర్కవిద్యలను బ్రతాపించి మోఁదిరి, గుదెల నెముక లెల్ల గుల్లలుగను. ప్రబోధ. ౫. ౯౯.

ఉపనిషత్ :– తతో దేవాయతనాన్నిర్గత్య గదాపాణిభిః పురుషైరతినిర్దయం తాడ్యమానాస్తా దిగన్తమతి క్రాన్తాస్సర్వాః. సం. ప్రబోధ. ౬. ౨౪.

౨. దండము, కఱ్ఱ; (యమ) దండము.

క. ఇది పెక్కేఁడులు పట్టెన్, సదనంబులు గట్టనాకు శంభునికొఱకున్, దుదిఁ గుమ్మరి కొకయేఁడును, గుదె కొకపెట్టన్న మాటకున్ సరి వచ్చెన్. కాశీ. ౨. ౯౯.

చ. గుదియను గేల నూనుకొని క్రొల్లగున దగ్గచు నోటితుంపరల్, చెదరఁ గ్రమంబుఁ జెప్పచును శీతనగాత్మజఁ జేర... పార్వ. ౪. ౬౭.

సీ. గుదియఁ జేకొని తద్ద కుంటి పాఱు జముండు ...అచ్చ. రా. బాల. ౬౮.

౩. గుదిగఱ్ఱ. (బ్రౌ, శ. ర.)

జ: గుదియకఱ్ఱలు, గుదియతాలుపు.

గుదియకఱ్ఱలు. వి. బ (గుదియ+కఱ్ఱలు.) గుదిగుంజల కడ్డముగాఁ జొప్పించెడుకఱ్ఱలు. (బ్రౌ, శ. ర.)

గుదియ(దె)తాలుపు. వి. (గుదియ+ తాలుపు) యముఁడు, దండధరుఁడు.

క. కొండలు పిండియొనర్తునొ, గం డెసఁగఁగ నలువగ్రుడ్లు గాలింతునొ వే, చెండుదునొ గుదియతాలుపు, కండలు గుండియలు వేల్పుగమి నొంపుదునో. అచ్చ. రా. సుం. ౨౩. ఆం. సం. దేవ. ౧౯.

గుదియతాల్పుతూపు= యామ్యాస్త్రము. అచ్చ. రా. యు. ౨౬౫.

గుదివడు. అ. క్రి. (గుది+ పడు)– గుదివేసినట్లగు– బద్ధమగు, కట్టువడు; స్తంభించు, స్తబ్ధమగు.

ఆ. నాగపాశబంధనంబుల గుదివడి, వారు వివిధబాణదారితాంగులై రథంబు పిడిచిరి... భార. కర్ణ. ౨. ౨౩౪.

మ... నిశ్చేష్టం బదద్వంద్వముల్, గుదివడ్డన్ బెగడొందియున్ ... భార. విరా. ౩. ౨౭.

చ. చెదరినకుంతలంబులును జిన్నిమొగంబును వింతకాంతియున్, బెదరినవాలుఁజూపులును బింకము చూపుచు నొప్పుమోవియుం, గుదివడుచున్న నెన్నడుముఁ గూరినదప్పియు మేననెల్లెడం, గదిరినదివ్యగంధమును గాంచి మునీంద్రుఁడు సంశయంబుతోన్. పద్మ. ౩. ౩౭.

గుదివెట్టు. స. క్రి. (గుది+ పెట్టు) కట్టు, బంధించు.

చ... ఒక్కయంచఁ గని బోరనఁ బట్టి సరోజనాళతంతుల గుదివెట్టి... దశకు. ౩. ౧౦౮.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గుదులుపట్టు. అ. క్రి. (గుదులు+పట్టు) కదలకుండ కూర్చుండుటచే కాళ్లు స్తంభించు, స్తబ్ధమగు. (వ్యవ) చాలసేపు కూర్చుండుటచే నాకాళ్లు గుదులుపట్టినవి.

గుదోద్భవము. సం.వి. అ. పుం-గుదమునఁ బుట్టునది-మూలవ్యాధి.

గుద్ద. వి. (సం. గుదమ్. క. గొద్ద) ౧. అపానము,పాయువు, ముడ్డి.

సీ. భారతకతలోన బాలరా జొక్కఁడు కుంభకర్ణునిబట్టి గుద్ద సించె. వేణు. ౫౮.

సీ...గుద్ద పిఱ్ఱి యనంగ గుదము దనరు. సాం. ని. మాన. ౧౯.

౨. యోని, ఆఁడుగుఱి. (వా-చూ. గుద్దబిల్ల.)

జ: గుద్దబిల్ల.

గుద్దబిల్ల(ళ్ల). వి. ఆఁడుపిల్లలమొలను గట్టెడిబిల్ల, అంగబిళ్ల. (వా

గుద్దలి. వి. ఔ. (సం. కుద్దాలః. క. తు. గుద్దలి. త. కుందాళం) వేళ్లు మొదలగునవి పెల్లగించెడిసాధనము, కుద్దాలము.

సీ. గుద్దండ్లనుం బెద్దగునపంబులను గోట యొండొండ త్రవ్వుట...హరి. ఉ. ౨. ౧౬.

చ. మును దమసీమ చేసికొని ముల్లిడి గుద్దట వెండి చేనిమెత్తన కయి వేరు వెల్లఁకియుఁ ద్రవ్వెడుకర్షకునట్లు...ఆము. ౪. ౨౧౯.

జ: గుద్దలించు, గుద్దలిగొను.

గుద్దలించే. స. క్రి.(√గుద్దలి.) ౧.గుద్దటితో త్రవ్వు; త్రవ్వు; త్రవ్వు, పెల్లడించు.

సీ...కొందఱు తోడుగా గుద్దలించి. గీ. పెన్నిధులు గాంచి వెరవునఁ బెల్లగించి. దశకు. ౩. ౫౩.

సీ. గురుపయోధరభారపరిణాహవిస్ఫూర్తి గుద్దలించుచు హేమకుంభగరిమ. భీమ. ౧. ౯౧. (ఇట ఔపమ్యవాచకము.)

గీ. ఏలయొన్నోతరంబుల నీడఁబడ్డ, పెద్దవావులు శోధించి గుద్దలింప, వారకాంతాజనములకు వావి గలదె. హర. ౭. ౧౨౮.

౨. వెదకు.

సీ...లోలార్కనగరిమోసాల వెదకి, దండపాణ్యాసవభాండేశ్వరంబులఁ గుక్కుటస్థానంబు గుద్దలించి. కాశీ. ౨. ౪౧.

గుద్దలిగొను. స. క్రి. (గుద్దలి+కొను) గుద్దలి పెట్టి త్రవ్వు; త్రవ్వు.

క. వటుమానససుక్షేత్రముఁ, గుటిలాలకచేష్టితముల గుద్దలిగొని యిట్టటు పాదుచేసి మోహపు,వటబీజము మరుఁడు నాటి వర్ధిలఁజేసెన్. వైజ. ౨. ౧౩౬.

(వరాహము.)చ. మునుకొని సస్యసంఘముల మోరను గుద్దలిగొంచు నెల్లెడం,దనపుమైఁ జరించు...విక్ర. ౨. ౧౨౯.

అ. క్రి. హాని చేయఁ దలఁచు.

వ... కురుకులంబునకు గుద్దలిగొని దుర్వ్యాతంబు నీవ తొడరితి...భార. శల్య. ౨. ౩౨౮.

ద్వి. కులమున కెల్లను గుద్దలిగొనియెఁ,గుల మెల్లఁ గొనిపోయి జలములోఁ గలిపె. పండితా. దీక్షా. ౪౩ పా.

గుధితము. సం. విణ. (అ. ఆ. అ.) చుట్టుకొనఁబడినది, క్రమ్మఁబడినది.

గుధేరుఁడు. సం. విణ. (అ. ఆ.అ) రక్షకుఁడు.

గునగున. వి. (త. కుణుకుణు.) వేగముగా నడచుటయందగుధ్వని కనుకరణము.

వ...కొందఱు గునగున నేఁగి చేరువఁ బుట్టలఁ జేరువారును... ప్రబంధ. ౭౮౮.

(వరాహవర్ణనము.) చ. గునగున వచ్చి లావరులఁ గొమ్ముల వ్రక్కలువాఱఁ జీరుచున్...విక్ర. ౨. ౧౨౯.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క. ఈపగిది నతఁడు గునగున,గోవన వెనువెంట న
రిగెఁ గొంకక...వి ప్ర . ౪. ౫.

గునప(న్ప)నకోడి. వి. వనకుక్కుటము.

సీ. గువ్వ గున్పనకోడి గోర్వంక కోయిల...ప్ర
బంధ. ౨౩౪.

గునపము. వి. గడ్డపాఱ, ఖనిత్రము.

గీ...బలితంపుటెనుపక ట్లమర నొప్పు, వెండిగున
పంబులో కాక వెండికట్ల, యినుపగునపంబు
లో యనఁ దనరి కురిసె, నెంతయును జిత్త
జల్లుగ నేదుముండ్లు. కళా. ౬. ౭. హరి.ఉ.
౨. ౧౬.

గునామొలనూలు. వి. బిడ్డలు కట్టుకొనుకటిసూత్రవిశేషము.

ఉ. కెంపులరావిరేక జుమికీల్ పులిగోరును జం
దమామ సొ,న్నంపుసరాలు గాజులు గునా
మొలనూల్ రవగజ్జె లందియుల్. భానుమ
ద్విజయము. ౧. ౬౯. (బ్రౌ, శ. ర.)

గునియు. అ. క్రి. ౧. నర్తించు, ఆడు; చలించు; ఊఁగు; చెదరు.

ద్వి. అంచితప్రీతిమై నాడెడివారు, కో యని
యార్చుచు గునిసెడివారు. పండితా. దీక్షా.
౫౫.

కవిరాజ... కుచాగ్రములన్, విరులు నటింపఁ
గుచుల్ గునియన్ ... వ్రజసుందరు లంద
అమందగతిన్. (చని.) భాగ.౧౦ ఉ.౪౭౭.

సీ. దురితాత్మురాలు మంథర సహింపఁగ లేక గు
నుకుపర్వున గూను గునియ నేఁగి. దశా. ౮.
౨. ౩.

వ.... కావళ్లు మోచికొని యొండొరులతోడం
బంతంబు లాడుచు గునిసి గునిసి నడుచువా
రును...వి. పు. ౮. ౧౪౮.

గీ. గునియుజార్సిగ చెక్కిట గోరు మోవిఁ, గెం
పులత్తుక నుదుర గంధంపుఁజిటులు, వాడప
సుపంటువలువతో వచ్చినట్టి, పుత్ర యిది
కానినడతకుఁ బులుఁగు గాదె. ప్రబంధ ౬౯౩.

౨. కులుకు.

(ప్రమథవర్ణన) సీ. పులితోలు హొంబట్టుఁబుట్ట
ము ల్గలవారు కొమ్ముతేజాల నెక్కి గునియు
వారు. పాండు. ౧. ౧౬౫.

జ: గునిసియాడు, గునుపు.

గునిసియా(సా)డు=గునియు. అ. క్రి. (గునిసి+ఆడు)

(నర్తించు, ఆడు; చలించు.)

సీ. వేడుకతోఁ బోరు సూడంగఁ గంటి నేనని
నారదుఁడు వొంగి గునిసియాడ.కు.సం. ౧౨.
౭౭౪.

సీ. కనకాద్రి సానుసంగతకేకినులభాతిఁ గ్రొమ్ము
ళ్లు వీపుల గునిసియాడ. భాగ. ౧౦ ఉ.౭౦౩.
కాళ. ౩. ౮౫.

ఉ. క్రొన్నెలవంటినెన్నుదుటఁ గుంతలముల్ గుని
సాడుచున్నయా, చిన్నికుమారుఁ గాంచి...
బ్రహ్మో. ౪. ౧౧౩ పా. (శ. ర. పా)

సీ. అట్టు నిట్టు దువాళి హవణింప నాసులోఁ గ్రో
వి నా వలిమెట్టు గునిసియాడ. బహు. ౩. ౬.

గునిసె=గొనిసె. విణ. పొట్టివాఁడు, వామనుఁడు.

సీ...మట్టసి మట్టము మట్టసము గొ,నను గొనప
గొనిసె గునిసె గిటక ఠింగణా యనఁగను వా
మనాఖ్య దనరు. ఆం. భా. ౨. ౧౨౩. (వ్రాఁత
ప్రతిపాఠము)

గునుకు^{1}(న్కు). అ. క్రి. మఁదముగా పరుగెత్తు; పరుగెత్తు.

గీ. క్రొవ్వి నడగొండకై వడి గునుకునొక్క, యొం
టిగాని మహీనాథుఁ డొదిఁగి యేయ.మనుచ.
౪. ౪౮.

గీ. వెదమొదవుకూడఁ బో లేనివెచ్చఁ గ్రొవ్వొ,
కల్ప మెడనూప వెడలెనో యనఁగ నెట్ట, శే
లకును గ్రుంగి తెచ్చుబుంకెలు నిగుడఁగ, మం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దగతి గున్కె వృషభముల్ మందపిఱుఁద. ఆము. ౪. ౧౬౯. (వ్రాతప్రతి. పా)

ద్వి. అని మడమలు మోవ కతిసంభ్రమమున, గునుకుచు...ద్వి. హరిశ్చ. ఉ. ౫౪౬ పం.

క. అని తలపోయుచుఁ దమలో, మునుకుచుఁ దికమకలుగొనుచు మురరిపుకడకుం, గునుకుచు గునుకుచు నేఁగిరి,ఘనరాక్షసుఁ గన్నకన్నుఁగవ బెగ్గిలఁగన్. భాగ. ౬. ౩౨౫.

వి. అల్పధావనము, మెల్లనిపరువు.

సీ.గునుకు డనంగను గును కనఁగా నల్పధావనసంజ్ఞయై తనరుచుండు. ఆం. భా. ౨. ౨౨౪.

జ: గునుకుడు, గునుకునడ, గునుకుపరువు, గునుకెత్తు.

గునుకు^{2}. వి. తృణవిశేషము.

సీ. చీమలు ప్రాలీడ్వఁ జివికినవెలుగుపట్టునఁ బండి యెండి క్రుంగినగునుకుల. ఆము. ౬. ౧౩. ప్రబంధ. ౨౦౦.

(బ). తృణధాన్యవిశేషము.

సీ...తృణధాన్యములు చెలంగు, గునుకులు దూసరు ల్గాలివె లనంగను...ఆం. భా. ౨. ౨౩౯. కాశ. ౩. ౧౫౧.

గునుకుఁబ్రాలు=గునుకుబియ్యము.

క. ఓలింగమ విను నివ్వరి,ప్రాలును నోడిపిల్లు గునుకుఁబ్రాలును వెదురుం, బ్రాలును సవరపుమెకముల, పాలును గల వచటు నీకుఁ బాయసమునకున్. కాశ. ౩. ౬౭.

వ...చమకీమృగంబులపాలకు ననుకూలంబైనగునుకుంబ్రాలపాయసంబులకుండలు... కాశ.౩. ౩౬.

గునుకుడు. వి.(√గునుకు^{1}.) అల్పధావనము. ఆం. భా. ౨. ౨౨౪.

గునుకునడ, గునుకునడుపు. వి. (√ గునుకు^{1}) మెల్లనినడక, మందగమనము.

గీ. ఒనరుదుప్పట్లు కడ నిల్పి గునుకునడల, నుచితనిజభాషణంబుల నొంటిమొంటి, హస్తమునఁబూని యొక్కాస్తి బెస్తబిడ్డ, లందలము నిల్పి రవనిపాలాగ్రసీమ. రా. వి. ౨. ౪౪.

గీ. కోరమీసము మిడిగ్రుడ్లు గునుకునడుపు, బెదరుఁజూపులుఁ గటిమేను గదురుకంపు, వలుఁద యొరచ్చులును గల్గి వచ్చె నెఱుకు,పాశెగాఁ డొక్కఁ డాచంద్రభానుకొలకు. చంద్ర. ౨. ౩.

గునుకుపరువు(ర్వు). వి. (గునుకు^{1} + పరువు.) మెల్లనిపరుగు, అల్పధావనము.

గీ. గోండ్రుగోండ్రని గర్జించుఁగొంతతడవు, కోరచూపుల వీక్షించుఁ గొంతతడవు, గునుకుపరువునఁ దిరుగాడుఁ గొంత తడవు,కొయ్యతనమునఁ గోపించుఁ గొంతతడవు. వరాహ. ౧౧. ౭౬.

సీ. దురితాత్మురాలు మంథర సహింపఁగ లేక గునుకుపర్వున గూను గునియ నేఁగి. దశా. ౭. ౨౦౩.

గునుకెత్తు=గునుకు^{1}.వి.(గునుకు^{1}+ఎత్తు)పరువెత్తు.

క. గునుకెత్తుచున్నగాడిదఁ, గనుఁగొని సింహంబు వలికె ఘటకునితో నీ,చనుఖరముఁ దఱిమికొన నా, తనువున వడి లేదు తెమ్ము దగ్గఱఁ జేరన్. వేం. పంచ. ౪. ౫౭౧.

గునుపము. వి. ముద్గరము, గద.

సీ...కేరుచుండును.గీ.గుదె గుదియ దుడ్డు గునుపము గుదుప యనఁగ, ముద్గరము ... ఆం. భా. ౨. ౨౧౬.

గునుపు. వి. (√గునియు.)విలాసము.(విలాసవిశేషము_శ. ర.)

సీ...గునుపు గొనబు మురిపము మురువు సొగసు ...హొయ లనఁగ విలాస మొప్పుచుండు. ఆం. భా. ౧. ౧౩౯.

గున్న. వి. (సం. కుణకః. క. గున్న.) ౧.పంది ఏనుఁగు హంస మున్నగువానిపిల్ల.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వ... పిఱుందం దిరుగుచిఱుగున్నలకు వెన్నాడు తోడేళ్ల సివంగులం దరిసి తిరిగి మొత్తి పోనొత్తి చరియించు నేకచరంబుల ...మనుచ. ౪. ౩౭. ద్వా. ౮. ౨౯. కకు. ౪. ౭౭.

గీ. మిన్ను ముట్టినయేనికగున్నలార. అచ్చ. రా. ఆర. ౮౬.

క...రాయంచల, గున్నలు...చిత్ర భా. ౨. ౧౦౮.

౨. క్షుపము, కుఱుచయైనకొమ్మలును ఊడలును గలచెట్టు; గుబురుగాఁ బెరిఁగిన (మామిడి మొదలగువాని) మొక్క.

సీ... గున్న యంచనఁగను క్షుపసమాఖ్య. ఆం. భా. ౨. ౩౬.

రగడ. కొఱలెఁ జిగురెలమావిగున్నలను ... రాఘవ. ౨. ౬.

వ... మెఱుంగుఁబోఁడులు చిన్నిపొన్నగున్నలం గని...ఉ. రా. ౪. ౧౬౩.

విశ. వామనము, పొట్టిది.

సీ. పొట్టి మొట్టిగిటక పొదిటి పొదడు గున్న... తింగణా యనఁగను వామనాఖ్య దనరు. ఆం. భా. ౨. ౧౨౩.

గున్నంగి¹. వి. పక్షివిశేషము.

సీ...గున్నంగి పోపిట్ట గూడబాతు...గీ. అనఁగ నిట్లని పక్షిభేదాఖ్య లలరు. ఆం. భా. ౨. ౯౮. హంస. ౩. ౧౨. ప్రబంధ. ౨౩౪.

గున్నంగి². వి. వృక్షవిశేషము.

గీ... గున్నంగి దిరిసెనంబు, మొదలుగాఁ గల్గు బహువిధభూరుహములు. హంస. ౪. ౧౧.

గుపిలుఁడు. సం. విశ. (అ. ఆ. అ) రక్షించువాఁడు. వి. అ. పుం. రాజు. (వాచ)

గుప్త. సం. వి. ఆ. స్త్రీ. ౧. సురతగోపనముచేయుపరకీయనాయిక. ౨. అంతఃపురస్త్రీ. ౩. దూలగొండి.

గుప్తగతి. సం. విశ. (ఇ) రహస్యమైనసంచారము గలవాఁడు. వి. ఇ. పుం. వేగులవాఁడు, చారుఁడు. స్త్రీ. రహస్యసంచారము.

గుప్తచరుఁడు. సం. విశ. (అ. ఈ. అ) రహస్యముగా సంచరించువాఁడు. వి. అ. పుం. వేగులవాఁడు, చారుఁడు.

గుప్తము. సం. విశ. (అ. ఆ. అ) ౧. రక్షితము, కావఁబడినది. ౨. గూఢము, దాఁపఁబడినది.

గుప్తి. సం. వి. ఇ. స్త్రీ. ౧. రక్షణము, కాపాడుట. ౨. దాఁచుట. ౩. మూయుట, కప్పుట. ౪. గొయ్యి త్రవ్వుట. ౫. పాఁతఱ; భూబిలము. ౬. చెఱసాల. ౭. రంధ్రము.

గుప్తుఁడు. సం. వి. అ. పుం. (ఇది సామాన్యముగా వైశ్యనామములతుదను జేర్పఁబడును.)

శ్లో. శర్మవద్బ్రాహ్మణస్యోక్తం వర్మేతి క్షత్రసంయుతమ్, గుప్తదాసాత్మకం నామ ప్రశస్తం వైశ్యశూద్రయోః. (విష్ణుపురాణము.)

గుప్పళించు. స. క్రి. ౧. (అడుగులు గంతులు) వేయు.

గీ. అప్పు డొప్పులకుప్ప కకుప్పవిభులఁ, దప్పకం దఱఁ బ్రభులఁ గందర్పనిభుల, గొప్పకన్నుల ఱెప్పలు విప్పి కనుచు, నిప్పపూదండఁ గొని నడల్ గుప్పళించె. పాంచా. ౨. ౧౬.

వ... నిప్పుకలచొప్పున ఱెక్క లప్పళింపుచుఁ గుప్పిగంతులం గుప్పళించునళులు గప్పికొనం జొప్పడుపూఁజప్పరమ్ముల... అచలా. ౨. ౬౪.

౨. చల్లు.

వ...ఇసుకమెసపునెలవులం బన్నినపసుపుటాకుంజప్పరంబులలోనం గుప్పళించినకప్పురంబుతోడికురువేరుపరిమళంబులును...పాండు. ౪. ౧౬.

౩. ఉప్పళించు, వస్త్రము మొదలగువానిని ఉసుము. (బ్రౌ, శ. ర.)

౪. కలిగించు, పుట్టించు.

సీ. కోడెమీలకు సిగ్గు గుప్పళించువినీలకైరవచ్ఛవిదాయి కన్నుదోయి. ఘటికా. ౧. ౨.

గీ. సోమబింబాస్యదశనవాసోమతల్లి, కొప్పుచంద్రిక నెఱిడాలు గుప్పళించె, జిలుఁగుఁబలుచనివా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సోవిశేషములకుఁ, జెన్నొసఁగుఁ గాదె యెటువంటికన్నె కలిమి. పాండు. ౩. ౧౯౦.

అ. క్రి. ౧. అతిశయించు.

చ. అరిగెలబంట్లచా లరిగె నప్పుడు చప్పుడు గుప్పళింపఁగాన్. రా. వి. ౨. ౫౪.

౨. పుక్కిలించు, గండూషము చేయు.

సీ. నవనీట గుప్పళించెను గళావతి యొర్తు జిగిమోవి బీఁటిక లెగయకుండఁ, బన్నీటిచాలు లోపల నేఁగె నొక్కతె పదయుగంబున గాసి యొదవకుండ. భాను. ౨. ౮౩.

గుప్పించే. స. క్రి. (గుప్పు1 + ఇంచు-స్వార్థమున)

౧. (అధికముగా) ఇచ్చు.

వ...కవినైగమికవాదివాంశికవైతాళికాదు లగు నర్థిజనంబులకు నర్థంబులు గుప్పించియు ... హర. పీఠి. ౭.

౨. గుప్పు, (బాణాదులను అధికముగా) ప్రయోగించు.

మ...కల్పాంతభై, రవభీమాకృతి నేచి భీష్ముఁడు శరవ్రాతంబు గుప్పించినన్. భార. భీష్మ. ౩. ౩౧౯.

ఉ...కో,పించి శితాస్త్రము ల్గవలు భీముఁడు సాత్యకియుం గడంక గు,ప్పించిన వానిఁ ద్రుంచి శరపీడితదేహులఁ జేసె వారలన్. భార. శల్య. ౧. ౧౯౨.

౩. కురియు, వర్షించు.

క. రప్పించి యధికసంభ్రమ, ముప్పొంగఁగ నందగోపుఁ డున్నవ్రజముపై, దెప్పరపుజాల వర్షము, గుప్పింపుఁడు గోగణములు గోపులు మడియన్. వి. పు. ౭. ౨౪౪.

గుప్పిలి. వి. జౌ. (√ గుప్పు^{1}) పిడికిలి.

వ...విప్పుగ నాగొప్పకన్నుంగవం గప్పుకొనం గప్పురంపురజం బొప్పుగ గుప్పుగుప్పున గుప్పిళ్లకొలందిగ గుప్పుచు...రసిక. ౩. ౧౪౩.

ఉ. కప్పురభోగివంటకము కమ్మనిగోదుమపిండివంటయున్, గుప్పెఁడుపంచదారయును గ్రొత్తగఁ గాఁచినయాలనే పెస,ర్పప్పును గొమ్మనల్లనఁటిపండ్లును నాలుగైదు నంజులున్, లప్పలతోడఁ గ్రొంబెరుఁగు లక్ష్మణయొజ్జల యింట రూకకున్. క్రీడా. ౧౬౬.

గుప్పు^{1}. స. క్రి. (క. గుప్పు.) ౧. (బాణాదులను అధికముగా) ప్రయోగించు.

క. శరములఁ జక్రంబులఁ దో,మరములఁ గుంతముల గుప్పి మానుగ ఖడ్గ, క్షురికాపాలపరిఘాము,ద్గరముసలపరశ్వధములఁ గప్పిరి కడిమిన్. నిర్వ. ౩. ౧౬.

ఉ. తమ్మి నయమ్ము దప్పఁ గుముదమ్ము ముదమ్మున నొప్పఁ జక్రవా,కమ్ములు జోడువిప్పఁ దమకమ్మునఁ బాంధులపై మరుండు పూ,టమ్ములు గుప్పఁ జీకటి భయంబు గ దిక్కులఁ గప్ప భాస్కరుం,డమ్మెయి నస్తమించె నుదయమ్మయి మించె నుడుప్రభావళుల్. కవిరా. ౫. ౧౮౩.

౨. (అధికముగా) పెట్టు, ఉంచు.

ఉ. చెప్పినఁ బ్రీతులై యతనిఁ జెచ్చెరఁ దోకొనిపోయి బూరెలుం,బప్పును నెయ్యిఁ బాయసముఁ బక్ష్యఫలాదులు నేత్రతృప్తిగా, గుప్పిరి మున్ పథశ్రమము గూరినమేనికి దప్పి దీఱునట్లు...భోజరా. ౭. ౨౨౬.

౩. (రోఁకలి రెండుచేతులఁ బట్టి బియ్యము లోనగువానిని) గట్టిగా దంచు.

చ. ... చందనపుఁబోటను నేనుఁగుఁగొమ్మురోఁకటన్, బ్రిదిలెడుకొప్పుతో వెదురుబియ్యము గుప్పునిజప్రియాంగనన్. వాల్మీకి. ౨. ౧౦౫.

౪. చల్లు; చిమ్ము.

సీ. కుంకుమ నేను నీగుబ్బల గుప్పితి నతనిఱొమ్మున గుప్పనైతిఁ గాదె. పార్వ. ౬. ౪.

సీ. పూయరే క్రొమ్మావిపూఁదేనె సతులార గుప్పరే కపురంబు కొమ్మలార. చంద్రా. ౪. ౧౬౩.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గీ. కప్పురపుఁదావి గుప్పు బాగా లొసంగి. కువల. ౫. ౧౦౮.

౫. పొడుచు.

ఉ... ధేనువుం, డాయఁగఁ బోయి వేడుక నొడల్గదలించుచు వాల మార్చుచుం, బాయక గుప్పుచుం గుడిచె బాలవృషంబు నిజాంశదుగ్ధముల్. భోజరా. ౬. ౨౧.

ఉ... వానియెద గబ్బిచనుంగవచేత నెప్పు డే, గుప్పదు గుప్పి వానిరతి కోరుట యెప్పు డటంచు నెంచుచున్. శుక. ౨. ౩౬౯.

౬. వర్షించు.

ద్వి. అప్పుడు దివినుండి యఖిలదేవతలు, గుప్పిరి మందారకుసుమవర్షంబు. ద్వి. శ. సా. ౩. ౧౨౦ పా. ౧౦ పం.

జ: గుప్పించు, గుప్పిలి, గుప్పుడు, గుప్పు తెప్పున, గుప్పున, గుప్పెఁడు.

గుప్పు². వి. (త. కుప్పెనల్) ౧. వాసనగొట్టుట మ్రోయుట మున్నగువానియం దగుననుకరణము.

వ... కప్పురంపుటనంటి గుప్పు మనన్ గప్పుతావులకుఁ దావలం బగుతావుల... ఉ. రా. ౬. ౨౪.

ఉ... దేవదుందుభులు గ్రక్కున ధింధిమినాదవైఖరిన్, గుప్పున మ్రోసె... శశాం. ౧. ౩౬.

౨. గ్రుద్దుట పొడుచుట త్రోయుట మున్నగువానియం దగుధ్వనికి అనుకరణము.

ద్వి. తప్పక రత్నాంగి తనయునిఁ జూచి, గుప్పుగుప్పున బొమ్ము గ్రుద్దుకొంచు... ద్వి. శ. సా. ౨. ౭౨ పా. ౮ పం.

సీ. జడలచుట్టు కుదిర్చి మెడలపై మోఁచేత గుప్పుగుప్పున సారె గుమికి గుమికి. వాల్మీకి. ౨. ౯౬.

సీ. మిట్ట నెక్కించి బల్మిగ నూకి పల్లాల గుప్పునఁ ద్రోతురు కొంతసేపు. సానందో. ౨. ౨౪ పా.

౩. దిగుట దూఁకుట లేచుట వెళ్లుట పడుట మొదలగువానియం దగుఅనుకరణము.

క. అరదము గుప్పున డిగి సో, దరికిం బ్రణమిల్లి... జై. భా. ౮. ౧౫౮.

ఉ ... త్రిదశాధిపుఁ డెంతయు నాగ్రహంబునన్, గుప్పున గద్దె డిగ్గి... దశా. ౫. ౨౩.

చ. నలువురు గుప్పుగుప్పునను నాలుగుమూలలనుండి దూఁకి వి, చ్చలవిడిఁ బాఱ సాగినను ... హంస. ౩. ౧౧౦.

సీ. తలయూఁచు నెదలోనఁ దలఁకి గుప్పున లేచుఁ జిలుకలఁ గొట్టు నెచ్చెలులఁ దిట్టు. రసిక. ౪. ౮.

క. అప్పుడమికాన్పు నెత్తుక, జప్పునఁ జనునకు నెగసి చేసినకడఁకన్, గుప్పునఁ జనుతఱి నొడయుఁడు, తప్పక యొకకోల వానితలఁ దెగ నేసెన్. అచ్చ. రా. అర. ౫.

వ... గుప్పుగుప్పునం బడుపిడుగులవడిన్... గుహాకుహరశయాళుబిలేశయంబులు భయంపడి... సమీర. ౩. ౧౬౮.

గుప్పుడు. వి. (√ గుప్పు¹) గుప్పుట, పోటు.

వ... ఇట్టికొమ్ముసింగోటలగుప్పుడులును... ప్రబంధ. ౭౮.

గుప్పుతెప్పున. క్రి. విణ. ద్రు. (√ గుప్పు¹.) అతిశీఘ్రముగా.

ఉ. అప్పుడు తద్వనాటి చలితాధర యై పరుగుప్పుతెప్పునన్, జప్పుడు గా నదల్చి పరసారసగంధులఁ బొంద నంచు నా, కొప్పునిబాసనిచ్చితి వహో యిటు లెంతకు నెత్తికొంటివి ...శుక. ౧. ౪౫౦.

గుప్పున. క్రి. విణ. ద్రు. (√ గుప్పు¹.) శీఘ్రముగా, వేగముగా; అకస్మాత్తుగా.

ఉ. అప్పచు లాడుచున్నగవు లాడుచు బారలు చాఁచి చాఁచి మా, యప్పలు వచ్చి రంచు నయల్గనుఁదమ్ముల మోడ్చి పిల్వఁగా, గుప్పునఁ ద

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ప్పతప్పటడుగున్నడల న్గొమరుండు పైప డుచున్, దప్పక చూచుతల్లికిని దండ్రికి ముచ్చ ట దీఱునట్లుగన్. చంద్రా. ౨. ౬.

ద్వి. గుప్పనఁ దెమ్మ పేర్కొని గ్రుక్కఁ డను చు. బస. పు. ౭. ౬౭౬ పం.

ఉ. అప్పడు వేళ గాఁ దెలిసి యచ్చెరువారఁగ మోడ్పుఁ గేలుతో, గుప్పన మ్రోల వ్రాలి రఘు కుంజరు సేమపువార్త మున్న గాఁ, జెప్పె... రామా. ౬. ౧౭౬.

గుఫితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కూర్పఁబడినది. (మాలికాది) ౨. రచింపఁబడినది. (కావ్యాది)

గుబక. వి. తలుపుగందపట్టెమీఁదిగుబ్బ. (బ్రౌ, శ. ర.)

గుబగుబ. వి. ౧. సముద్రతరంగములు మున్నగువానియొక్కధ్వనికి అనుకరణము.

సీ. గుబగుబధ్వనుల బల్ గుట్టలపైఁ బొర్లి మిడిసి క్రేళ్లుఱికి త్రుళ్లెడికరుష్లు. ఉ. హరిశ్చ. ౨. ౧౨౬.

౨. నీరు మొదలగునవి వచ్చుటయం దగుననుకరణము.

సీ. గుబగుబఁ గన్నీరు కొలుకుల నానుచో హెచ్చి నమైకాఁక నింకఁజేయు. సుదంతా. ౨. ౧౫౯.

౩. కోవెలపలుకుటయందలిధ్వని కనుకరణము.

సీ. గుబగుబ మని పల్కు కోవెలపల్కులు విని యివి నేర్తువా యనుచు నవ్వు. శశాం. ౨. ౮౬.

గుబాళించే. అ. క్రి. ౧. పరిమళించు; (సువాసన) కొట్టు.

శా. చెంగల్వల్ నెఱికొప్పునందు నొఱపై చెంతం గుబాళింపఁగా...విజ. వి. ౨. ౧౫౭.

శా. ... గుబాళించులేఁ, జెంగల్వన్... సారంగ. ౧. ౧౩౨.

సీ. మిక్కిలి కస్తూరిమృగముచందంబున మంచివాసన గుబాళించుదాని. సురా. ౪౪.

గుబిలి¹=గుమిలి. వి. (క. గుబిరి) కనకాక్షి, ఒకానొకశకున పక్షి.

గీ. వెలయుఁ గనకాక్షి సకినాలపులుఁగు గుబిలి, పైఁడికంటి నా...ఆం. భా. ౨. ౯౧.

గుబిలి²=గులిమి.

సీ. కర్ణమలనామ మొప్పును గులిబి నా గుబిలి నా గులిమి యనఁగ. ఆం. భా. ౨. ౧౩౪.

గుబిలిగాఁడు. వి. ఒకానొకపక్షి. హంస. ౩. ౧౨. (దీనికి పిదప నీపద్యమునందే 'కనకాక్షి' అని యున్నది. కావున నిది 'కనకాక్షి' గాక మఱియొక పక్షి యై యుండవలెను.)

గుబుకు=గుముకు. స. క్రి. (పిడికిటితో) పొడుచు. (శ. ర.)

గుబురు=గుమురు.

(సమూహము, గుంపు)

సీ...అత్తమ్ము దిమ్ము, గుబురు గుమురు గుంపు గుమి పిండు మొత్తము...గీ...వర్గు, వనఁగ వర్గము తగు...ఆం. భా. ౨. ౧౦౦.

క. వెఱచుచు వంగుచు వ్రాలుచు, నఱిముఱి గుబురులకుఁ జనుచు హరిహరి యనుచున్, మఱుఁగుచు నులుకుచు దిరదిరఁ, గుఱుమట్టపుఁబొట్టివడుగు గొంత నటించెన్. భాగ. ౮. ౫౩౮.

ద్వి. సరసమందారమంజరులు గోయుచును, గురివెందపందిళ్లగుబురు డాయుచును. విష్ణు. పు. ౨. ఆ. (శ. ర.)

సీ. తొలుకడ రాజాపసలు గెబ్బునర్తితోఁ దొడ్డది గుబురుకాటిర్ల ప్రొద్దు. అచ్చ. రా. బాల. ౮.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

జ: గుబురుకొను.

గుబురుకొను. అ. క్రి. (√ గుబురు) ౧. గుంపుకట్టు. (చూ. గుబురులుకొను.) ౨. సాంద్రమగు.

గీ. గుబురుకొనునట్టినీడలఁ గోఱలి తెరువు, చెంత
నొప్పారుఫలతరుశ్రేణు లొసఁగు, సుకృతగరి
మంబునకుఁ జాడ జోడుగావు, సద్గుణాకర
హయమేధశతము లయిన. జాహ్నవీ. ౩. ౩౨.

గుబురులుకొను=గుంపులుగట్టు.

క. మును రమ్యపదార్థంబులు, గొని వీథు లలంక
రించుకొని జనులు గనుం, గొనియెడువేడుక
గుబురులు, కొని యున్న పురంబుఁ జొచ్చెఁ
గొడుకుం దానున్. నిర్వ. ౫. ౧౪౧.

గుబులు. వి. ౧. గుప్పుమని కొట్టువాసన.

క. చొక్కపునడతోఁ దళుకుం, బుక్కాగుమగు
మలు తట్టుపునుఁగుగుబులు నల్, దిక్కుల నిం
డఁగ నెంతయుఁ, జక్కనికాళింది యనెడుజ
వ్వని వచ్చెన్. చమ. ౧. ౧౨. (శ. ర. పా)

౨. భయము. (శ. ర.) ౩. ఉన్మాదము, పిచ్చి.

(వ్యవ) వాఁడు గుబులెత్తి లేచిపోయినాఁడు.

జ: గుబులుకొను.

గుబులుకొను. అ. క్రి. (గుబులు + కొను) - వాసన - గుప్పున కొట్టు; పరిమళించు.

గీ...కమ్మఁదావి, గుబులుకొనుచున్న విడియంబు సా
బగుతోడ, రమణఁ జూపట్టుపుష్పకరండకుం
డు. విక్ర. ౮. ౭.

చ. గుమగుమవాసనల్ గుబులుకొన్నదనపుక్కిటిలో
నిపీడియం, బుమియ...సారంగ. ౩. ౧౫౨.

వ... చంచలలోచనలమైదీఁగలం గదంబించుపరిమళంబుల గుబులుకొనుచు సమీపంబునం గూర్చున్నమన్నెరాజులభూషణరత్నకిరణరాజులచే విరాజితం బగుకొలువుకూటంబు సొచ్చి ...ప్రబోధ. ౧. ౨౫.

గుబుసు. వి. కపటము. (శ. ర.)

గుబ్బ. వి. ౧. కుచము.

ఉ. కుప్పసము ల్వదల్చి వలిగుబ్బల నొత్తిరి వత్తి
వేగుజా, మిప్ప లలప్పగాడ్పుల కధీసు...అ
ము. ౫. ౧౦౪. ఆం. భా. ౨. ౧౩౭.

గుబ్బులకొమరాలు=గుబ్బెత, యువతి.

గీ. ఎల్లచిగురాకుఁబోండ్లకు నెంత వేడ్క, యంత
వేడుక దనలోన నతిశయిల్ల, నొక్కగుబ్బల
కొమరాలు చక్క వచ్చి, కనియె నొడ లెల్లఁ
గన్నులై మనుజవిభుని. నైష. ౬. ౬౬.

౨. తలుపుగందపట్టెలు మున్నగువానిమీఁదిబొగడ.

సీ. స్తనకవాటాంగము ల్దనరు గుబ్బ లనంగ...
ఆం. భా. ౩. ౪౪. ఆము. ౨. ౧౦.

సీ. బలుకంచుగుబ్బబోర్తలుపులు తీనెలవాకిలి న
డవ చావడియు మగులు. హంస. ౨. ౧౩౭.

ద్వి. మొల నున్న గంటలు మ్రోయఁ దాళంబు, లులి
య నొడ్డణము గుబ్బలు గజ్జియలును, ధ్వనియిం
ప...బస. పు. ౩. ౫౨౦ పం.

౩. గొడుగుమీఁదిగుబ్బ.

మ. హరిదోర్దండము గామ గుబ్బ శిఖరంబాలంబి
ముక్తామణుల్, పరఁగం జాఱెడుతోయబిం
దువులు...భాగ. ౧౦ పూ. ౯౨౧.

గీ. గుబ్బ నెట్టిన తెలిపట్టుగొడుగు...వరాహ. ౯.
౭౬. హరి. పూ. ౭. ౧౭౮.

౪. బాణమునలుఁగుక్రిందిగుబ్బ.

వ... ఒకటి రెండు మూఁడు గొరకల నెఱకులు గాఁడ గుబ్బకొలందికిం దిగ వైచి...మనుచ. ౪. ౧౧౫.

౫. గ్రంథి, కంతి.

గీ...గుబ్బ, బుడిపె... అనంగను బొసఁగు గ్రంథి.
ఆం. భా. ౨. ౭౪.

౬. పర్వతము, గుబ్బలి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉ...వడంకుగుబ్బపే,రు బ్బడఁగించి పాల్కడలి నోర్చి హసించు హాళాహళిం దగన్, గొబ్బురి వేంగళక్షితిపకుంజరుమంజులకీర్తిమంజరుల్. రామా. ౧. ౨౬. (ప్రయోగాంతరము లేదు)

విణ. గుండ్రమైనది.

ఉ. గుబ్బమెఱుంకుఁజన్గవ గగుర్పొడువన్ మది లోనఁ గోరికల్, గుబ్బటిలంగఁ జూచె నలకూబరసన్నిభు నద్ధరామరున్. మనుచ. ౨. ౨౮.

సీ. కుదురునిండినమించుగుబ్బచన్నులమీఁద జిలుఁగుదువ్వలువకం చెలయుఁ దొడిగి. నైష. ౬. ౨౨.

జ: గుబ్బకాయ, గుబ్బలాఁడి, గుబ్బసరము, గుబ్బెత.

గుబ్బకాయ. వి. (గుబ్బ+కాయ.) వీణకు అమర్చెడిసొఱకాయ.

సీ. తళుకునీలపుదట్టములువోలె నీడలు గానంగఁ దగుగుబ్బకాయ లమర ... గీ...వీణె యొకయింతి నిల్పెను వెలఁదియెదుట. వాల్మీకి. ౩. ౧౩౨.

సీ. వీణె వీణియ యన వీణాఖ్య రాజిల్లు... తంతి యనంగను దంత్రి వెలయు, నలరును గుబ్బకాయ యన నలాబువు...ఆం. భా. ౧. ౧౨౬.

గుబ్బటిల్లు(లు). అ. క్రి. ఘూర్ణిల్లు, తిరుగుడుపడు.

గీ. మంగలములోని ప్రేలాలమాడ్కిఁ జొక్కి, లిక్కడక్కడ పడ దిక్కు లెనిమిదియును, బగులఁ బాతాళతలము గుబ్బటిలఁ జెలఁగె, శౌరి పూరింప నప్పాంచజన్యరవము. ఉ. హరి. ౪. ౨౧౬.

చ. కలఁగెఁ బయోనిధు ల్గిరులు కంపము నొందెఁ జలించె భూమి ది,క్కులు వడఁకెన్ వియత్తలము గుబ్బటిలెన్ గ్రహతారకంబు లు,త్తల పడఁ జొచ్చె...భోజరా. ౪. ౭౭.

గుబ్బతిల్లు(లు). అ. క్రి. ౧. అతిశయించు.

ఉ...నీలకంఠములు మ్రోయు...షట్పదీ,మాలికఁ దోఁచునబ్బురప్రమబ్బులయబ్బులు గుబ్బతిల్లఁగన్. వసు. ౧. ౧౩౭.

క. అబ్బావికిఁ జేయేతం,బుబ్బుచుఁ దంబళి యొనర్చి యుత్సాహంబున్, గుబ్బతిలఁ గొన్ని చెట్లకు, నిబ్బరముగ జలము లెత్తి నిస్త్రాణుండై. హంస. ౧. ౧౮౬.

౨. ఉప్పొంగు, పొంగు.

క. బాలహరిణములఁ జూచిన, కోలుపులిగతిన్ మనంబు గుబ్బతిలఁగ...జై. భా. ౮. ౯౨.

చ. కులుకు లెసంగ నబ్బురపుగుబ్బలు గుబ్బతిలంగ...కంకణా,వళి గలుగ ల్లనంగఁ బఱవంగ మకించెలతాంగి సిగ్గునన్. కృ. శకుం. ౩. ౩౫.

౩. ఉడుకు, పరితపించు.

ద్వి. ...చిత్తజునిబారిఁ బడి యింటిలోన, నెక్కడ నింటివా రెఱఁగెద రనుచుఁ, గ్రుక్కుచు లోలోనె గుబ్బతిల్లుచును, నుండితి నిన్నాళ్లు నొకరీతి...ద్వి. పరమ. ౫. ౪౨౦ పా.

ద్వి... మాపడుచు, గొందలపడుచు లోగుబ్బతిల్లుచును... అతనితోడిద లోకమని కూడు నీళ్లు, మతిఁ దలంపక నేలమై శయనించు. ద్వి. పరమ. ౪. ౩౧౧ పా.

౪. ప్రజ్వలించు, మండు.

క. తమకంబు లేక కారుణ్యముఁ జూపకతఁడు కులాంగనాముఖవీక్షా, విముఖత్వ మిట్లు చూపిన, గుమగుమ మని శోకవహ్ని గుబ్బతిలంగన్. నిరం. ౨. ౯౯.

క. విను చల్లనిమాటలలో, మునిఁగి యలుక గుబ్బతిలు సముద్రజలములో, నన యుండి యాఱకప్పుడు, గనగన మనుబాడబాగ్ని కరణి నరేంద్రా. భార. శాం. ౩. ౨౬౩.

గుబ్బన. క్రి. విణ. ద్రు. శీఘ్రముగా, వేగముగా.

చ...గు,బ్బనఁ బతిచిత్తవృత్తిఁ గని భట్టి విదర్భుఁ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

డు దాను వేడుకన్. విక్ర. ౪. ౧౩౪.(శ.ర. పా.)

చ...గు,బ్బనఁ బతిదివ్యభవ్యమణిపాదుక లంఘ్రుల సంఘటించి యు,క్కనకపురంబు చొచ్చి... విక్ర. ౨. ౧౦౫.

గుబ్బలాఁడి. వి. (గుబ్బలు+ఆఁడి)-పెద్దగుబ్బలు గలది-యువతి.

ఉ. చక్కెర పెట్టవే వికచసారసలోచన మాటనే ర్పవే,చొక్కపుగుబ్బలాఁడి ననుఁ జొప్పడఁ శాణితలంబుఁ జేర్పవే, చెక్కులనిగ్గులాఁడి యని చిల్కలు పల్కు నృసింహా పూర్వపు, న్మక్కువ నీవిరోధినృపమందిరచిత్రవధూపరంపరన్. నరస. ౫. ౧౬౬.

గుబ్బలి. వి. పర్వతము, కొండ. ఆం. భా. ౨. ౨౬.

గుబ్బలిపట్టి=కొండకూఁతురు, పార్వతి. దశా. ౨. ౭౯.

గుబ్బలిరాకన్నియ=హిమవత్పుత్రి,పార్వతి. అచ్చ. రా. బాల. ౧౬౦.

గుబ్బలిఱేఁడు=హిమవంతుఁడు. రామా. ౧.౭౪.

గుబ్బలివిలుకాఁడు=మేరుధన్వుఁడు, శివుఁడు. అచ్చ. రా. యు. ౫౦౧.

గుబ్బసరము. వి. (గుబ్బ+సరము.) ఒకవిధమైన హారము.(పెక్కుదినుసుమణులు గ్రుచ్చినసరము. శ.ర.)

ఉ. ఏనికతోలుపచ్చడము సొమ్ములగుబ్బసరంబు ...పూనిన ప్రాఁతవేల్పుఁ గని ... ఉ. హరి. ౨. ౧౬౨. కళా. ౩. ౨౦౪.

గుబ్బిక. వి. పక్షులను పట్టుటకై యొగ్గెడుఒకవిధమైన ఉచ్చు.

గీ. జారకిరిపంక్తుల మాటు సరసశశక,ములకుఁ గట్టువ యుపకాంతముఖ్యచటక, సంఘములకును గుబ్బిక శంబరారి, ఘోరరణహారిజయభేరిఘోషనారి. హంస. ౨. ౭౩.

గుబ్బిరి. వి. వృక్షవిశేషము.

సీ...ఉత్తరేను గుబ్బిరి సంబరేను...గీ... మొదలు,గాఁ గలుగునట్టిచిఱుచెట్లఁ గాంచి యంత. హంస. ౪. ౧౦.

గుబ్బిలికాఁడు. వి. పక్షివిశేషము. (శ. ర)

గుబ్బు. వి. గుండె యదురుటయందగుననుకరణము.

ఉ...దానన గుండె గుబ్బు మన... కళా. ౪. ౨౦.

గీ.దండు సులభంబె పురుషవేదండులకును, గూచిగావింప గుండియల్ గుబ్బు రనఁగ, దిగినదివసంబుసరిప్రొద్దుదీఱు వేళ,కోదనాదరదూరులై యుండు టరుదె. రా. వి. ౨. ౬౭.

౨. సముద్రఘోషమున కనుకరణము.

ఉ. పారి సంభోనిధి గుబ్బుగుబ్బు రనుచున్ బోర్కల్గ దేవాసురుల్,ఖరశౌర్యోన్నతి గర్జితర్చిర సుధాకల్లోలినీవల్లభున్. వీర. ౩.౨౧౦.

౩. పగులునప్పటిధ్వని కనుకరణము.

వ...పెనుబొబ్బలం బ్రహ్మాండకటాహంబు నిర్భరం బయి గుబ్బుగుబ్బని యురల...భాగ. ౭. ౨౦౭.

గుబ్బెత=గుబ్బలాఁడి. వి. (గుబ్బ+ఎత) యువతి.

సీ. జవరాలు గుబ్బెత జవ్వని యనఁగను యువతిసమాఖ్యలై యొప్పు...ఆం. భా. ౨. ౧౦౬.

ఉ. సిబ్బితి మాని నేఁటినిశఁ జిత్తములోపలికాంక్ష దీఱఁ జ,న్గుబ్బల నొత్తి యేనె మును గ్రుచ్చి కవుంగిటఁ జేర్చెద న్విభున్, గొబ్బునఁ బట్టి దంతశిఖ నొక్కెద మోవియు నంచుఁ గోరునా,గుబ్బెత రేపు లెల్లఁ దఱిఁ గొంకు నిరంకుశలజ్జ పెంపునన్. ప్ర భా. ౫. ౯౯.

మ...కాఁపుగుబ్బెతల పెన్గుబ్బల్ ... ఆము. ౪. ౧౩౩.

గుభాలు=గుభేలు, గుభిల్లు, గుభులు. (చూ. గుభులు. రూ. గుబాలు. బ్రౌ.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వి. ౧. పడుట పగులుట దుముకుట మొదలగువానియందగుధ్వనికి అనుకరణము.

మ...గుభాలునన్ లకుముకుల్ క్రిందై పడున్ లేచు...ఆము. ౧. ౫౬. ('గుబాలునన్' శ. ర. పా.)

ఉ. భంగములై నగంబులు గుభాలునఁ ద్రెళ్లఁగ గర్ళ్లదాఁటుతో, నింగికిఁ బొంగువారిధి మునింగినభూవలయంబు...వరాహ. ౭. ౧౬.

చ. దరులు గుభాలునం బగుల...శేష. ౧ ఆ. ('గుబాలునన్' శ. ర. పా.)

చ. అని మొలవంకి దుస్సి సమరార్భటిఁ జావడి క్రిందికిన్ గుభా,లన దుముకన్...అహ. ౧. ౧౦౪.

౨. వాసనవ్యాపించుటయందగుననుకరణము.

చ...ముద్దుగాబుప,ల్కులఁ జెవికమ్మచేఁ దపుత ఘుక్కను చెక్కులఁ బట్టెఁ డేసి గుబ్బలఁ గనుచూపుమేరకు గుభాలను తావులు దీనికే తగున్. కువల. ౩. ౩౨.

గుభిల్లు=గుభాలు.

(వ్రాలుటయందగుననుకరణము.)

ఉ...దిక్కటాహముల్, పిక్కటిలంగఁ బెల్లున గుభిల్లున శుక్తిమతీస్రవంతి పే, రక్కున వ్రాలియోఁగె భువనావళి...వసు. ౨. ౧౪౬

గుభులు(ల్లు)=గుభాలు.

(నీరు మొదలగువానిలో రాయి మొదలగునవి పడుటయందలిధ్వని కనుకరణము.)

క. చని నూతిలోపల గుభు,ల్లన నొకగుండెత్తి వైచి యల్లనఁ గనుచాటున నిలువఁబడియె నిజమని, జనవల్లభుఁ డాత్మలో విచారము మీఱన్. శుక. ౨. ౧౩౫.

(దుముకుటయందగుధ్వని కనుకరణము.)

చ. రభసగతుల్ సెలంగ నతిరాజితకేళిసరోవరంబులో, గుభులుగుభుల్లునం దుమికి ... భాను. ౨. ౭౦.

(భేరి తుపాకి లోనగువానిధ్వని కనుకరణము.)

సీ. గంధవాహములు సుగంధంబు వెదచల్లె గుభులున దేవదుందుభులు మొరసె. జాహ్నవీ. ౧. ౯౪.

చ. ఉభయరగండ తావకరణోగ్రజయానకముల్గుభుల్గుభు,ల్గుభు లని మ్రోయఁగా భవదకుంఠితవీరభటుల్ర్వభుల్ర్వభు, ల్ర్వభు లని శత్రుభూపతులపైఁ జొరఁ బాఱ నెడ న్వ్యభుల్వ్యభు, ల్వ్యభు లని సంభ్రమింపుదురు వేడ్క నఖర్వసుపర్వభామినుల్. నరస. ౨. ౮౭.

వ... పెట్లుఁగ్రోవులవరుసలఖుఁగు పెఠీల్ ఢిమిఠిం గు కఠీల్ ఢమాల్ ఢాంగు ఖణీల్ గుభుల్ చఠాల్ ఢాంఢంకరణశబ్దంబు లబ్దంబులగర్జలఁ దర్జించి... ప్రబంధ. ౮౭.

(గుండెలు అదురుటయందగుననుకరణము.

సీ. అసుకుమానుసులగుండెలు గుభుల్లన...సారంగ. ౩. ౨౭.

గుభేలు=గుభాలు.

(ఉలుకుట మొదలగువానియందగుఅనుకరణము)

క. సలసలఁ గ్రాఁగెడు తైలము, కొలఁది యెఱుఁగఁ దలఁచు భంగి గుణరత్నసము,జ్జ్వలుఁడు గుభేలున నుఱికెను, జలనిధిలో నస్తమించుజలజాప్తుక్రియన్. ద్వా. ౬. ౧౩౫.

సీ. చిమ్మనఁ గ్రోవులఁ జిమ్ములాడుచుఁ దటంబునకు వెల్వడి గుభేలున నుఱుకుచు. పరమ. ౪. ౧౦౮.

క. చని నేలఁ గాఁడి క్రమ్మఱ,మనుకులమణి దొనకు వచ్చె మఘవాహితుఁడున్, దనపాటునఁ దేరొరగఁగఁ, బెనుగుబ్బలి పడినగతి గుభేలునఁ బడియెన్. రామా. ౭. ౨౯. ('గుబేలున' శ. ర. పా.)

(శిలాదులు కూలుటయందగుధ్వని కనుకరణము.)

సీ. నగశిఖాశిల లెగసి గుభేలు రనఁ గూలి ... రామా. ౬. ౯౯.

గుమంజి. వి. సుగంధిద్రవ్యవిశేషము.

రగడ. సంకుమదంబు గుమంజియుఁ బూతియుఁ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

జందనఖండంబులఁ గర్పూరము. కవిక. ౩. ౧౯౫. (ప్రయోగాంతరము లేదు.)

గుమగుమ. వి. (క. గుమగుమ) ౧. సువాసనకొట్టుటయందలియనుకరణము.

చ. గుమగుమ వాసన ల్గుబులుకొన్దనపుక్కిటిలోని వీడియం,బుమియు...సారంగ. ౩. ౧౫౨.

క. గుమగుమ యను నెత్తావులు, కోమ రము రెన్... విప్ర. ౧. ౨౪.

౨. గుమగుమ యనువాసన.

క. చొక్కపునడతోఁ దళుకుం, బుక్కా గుమగుమలు తట్టుపునుఁగుగుబులు నల్, దిక్కుల నిండఁగ నెంతయుఁ, జక్కని కాళింది యనెడి జవ్వని వచ్చెన్. చమ. ౧. ౫౨. (శ.ర.పా.)

౩. అగ్ని మండుటయం దగుననుకరణము.

క...గుమగుమ మని శోకవహ్ని గుబ్బతిలంగన్. నిరం. ౨. ౯౯.

గుమి¹. వి. ౧. సమూహము, గుంపు; రాశి, ప్రోవు.

ద్వి. వేడుకతో వినువీథిఁ జన్వారు, నాడకాడకు గుములై యేఁగువారు. రం. రా. యు. ౩౧౮ పా. ౨౧ పం. ఆం. భా. ౨. ౧౦౦.

సీ. చిమ్మఁజీకటి గ్రమ్ముక్రొమ్మావిగుమి నల్లిబిల్లిరు ద్రాక్షపందిళ్లనడుమ. ఉ. రా. ౩. ౬౬.

మ...వేళామాతి తత్కాలసం, భ్రమసంకీర్ణతరోరుహారమణివారం బేటి తా నొక్కచో,గుమిగాఁ బోసెనో నా మినుక్కరను వేగుంజుక్కఁ గంటే చెలీ. వసు. ౪. ౧౨౭.

౨. గుది.

సీ. తిమితిమింగిలముఖ్యదీర్ఘమత్స్యంబులఁ గొమ్మన గుములుగా గ్రుచ్చి యెత్తు. దశా. ౧. ౨౭౯.

౩. పొద.

వ...ఫలవృక్షంబులు వ్రేయ సమకట్టిన నేము వలదని యవ్వెదురుగుమి నూపినం బడ వ్రేసె... భా. రా. ఆర. ౧. ౧౨౫.

జ: గుమికట్టు, గుమికాఁడు, గుమిగూడు, గుమిగొను.

గుమి². వి. మడుఁగు.

తోటకము. జమునన్ గుమిఁ బా మని జంకక వే, దుముకన్...అచ్చ. భా. ౧. ౨౧ పా. (చూ. భాగ. ౧౦ పూ. ౬౩౫.)

గుమికట్టు=గుమిగూడు. అ. క్రి. (√గుమి¹) గుంపుగూడు, సంఘ మగు.

సీ. గోడలదాపున గుమికట్టి నిలిచిన...వసు. ౫. ౧౨౩.

గుములుగట్టు=గుంపులుగూడు.

వ...కురుపతివీటిజనంబులు గిరీటిపరాక్రమప్రకారంబులం దమదెస నానాదేశంబులచతురంగబలంబులు వొలిసిన పెల్లును నంతంత గుములుగట్టి చెప్పుకొను చుండ...భార. భీష్మ. ౨. ౧౬౬.

వ...పసులు పసులు నూఱులు నూఱులు వేలు వేలు గుములుగట్టి...మనుచ. ౪. ౩౮.

గుమికాఁడు. వి. (గుమి¹+కాఁడు.) కాకి,వాయసము.

సీ. గుమికాఁడు కాకి నాఁ గొఱలుఁ గాకము పేళ్లు...సాం. ని. తిర్య. ౭౨.

గుమిగూడు=గుమికట్టు. అ. క్రి. (√గుమి¹) గుంపు గూఁడు; ప్రోగగు.

చ. అటుదిభదానవారిఁ బద నైనమహిం గుమిగూడి పందు లం,తట వెస బుడ్డగింప బెడిదం బగు లోయలఁ బర్వి...చంద్రా. ౨. ౬౨.

వ...దైవనమస్కారంబులు దూరంబు చేసి పదుగు రైదుగురు గుమిగూడుకొని కోడెకాండ్రరూపాధిక్యహైన్యంబు లుపన్యసించు సామాన్యకన్యకలును...శుక. ౨. ౧౦.

క. క్రొక్కారు మెఱుఁగు లన్నియు, నొక్కెడ గు

మిగూడి నిల్చి యున్నవిధముగా ... ఉండెలచ్చి మేని మెఱుంగుల్. వేం. మా. ౧. ౧౩౧.

గుములుగూడు=గుంపులుగూడు.

గీ. ఏఱులై పాఱు నెత్తురు లెందుఁ జూడఁ, గొండలై పడుకండలు గుములుగూడి, దానికై పోరుభూత బేతాళతతులు, గలిగి భీకర మయ్యె సంగరము గరము. దశా. ౨. ౪౩౪.

గుమిగొను=గుమిగూడు. అ. క్రి. (గుమి ^{1} + కొను) గుంపుగూడు.

చ. గుమిగొని పైలఁబైలఁ బడికొంచు భటావళి చూడఁ బోవ వె,చ్చము గొనిపోవుదాదులు నిజంబు గనుంగొని...శుక. ౨. ౪౦.

గుమితి=గుమ్మితి. వి. ఆయుధవిశేషము.

శా. బాణా వంకిణిఁ బెద్దకత్తి గుమితిన్ బాణాసన ప్రౌఢిమన్...శశాం. ౨. ౧౭. (శ. ర. పా.)

గుమిలి=గుబిలి. వి. పక్షివిశేషము, కనకాక్షి. (శ. ర.)

గుముకు. స. క్రి. (త. కుముక్కు) పిడికిలి మోఁచేయి మొదలగువానితోఁ బొడుచు.

క. తముఁ దామె బెదరి పులుఁగులు, గుములై పైకెగసి యల్లుకొని కొమ్మతుదల్, గమకముగఁ దాఁకి తోటతోట, గుమికిన క్రియఁ ద్రెళ్లనేలకును వ్రేఁగగుచున్. చంద్రా. ౨. ౬౩.

సీ. జడలచుట్ట కుదిర్చి మెడలపై మోఁచేఁత గుప్పుగుప్పున సారె గుమికి గుమికి. వాల్మీకి. ౨. ౯౬.

గుముడు=గుమ్ముడు.

(ఒకవిధ మగు ఢేఁకుకీ.)

ద్వి. గొనబైన తేఁకులు గుముడు తేఁకులును. ద్వి. పరమ. ౨. ౫౪ పా. ౪ పం.

గుమురు=గుబురు. వి. సమూహము, గుంపు.

గీ. అచటిమణిచిత్రభూములు నచట నమరు, నమరతరువులగుమురులు నచటితీవ,లు...వసు. ౨. ౫.

ద్వి...మము వృథా చంప నిచ్చోట, సమకట్టితే యంచు సకలవానరులు, గుమురులు గుమురులై కూడి యొండొరులు. రం. రా. కిష్కి. ౨౩౧ పా. ౯. పం. చం. రా. ౪. ౬౩. ఆం. భా. ౨. ౧౦౦.

౨. కొమ్మలు చిగుళ్లు ఆకులు మొదలైనవానిసమూహము, విటపము.

వ... మొగలిగములగుమురులనడుమఁ బొడవులుగ దీపించుతోఁపుగుడారంబులచెలువు నలరించు చివురుటెలమావితండంబులును ... కళా. ౬. ౨౨౪.

విశే. సాంద్రము, దట్టము.

రగడ. గుమురు లగులేమావిచిగురులు గోయఁ గోయనికూసెఁ బికములు...పారి. ౪. ౧౬.

జ: గుమురుకొను, గుమురుగట్టు.

గుమురుకొ(ర్కొ)ను=గుమురుగట్టు.

సీ. కుఱుచలై గుమురులై గొనబులై లేఁబాఁప కొమ్మఁ జుట్టినజడల్ గుమురుకొనఁగ. పాండు. ౨. ౯౧.

చ. కరఁగినడెందముల్ విడుపుఁ గాననికోర్కులు పారవశ్యముం, బొరసిననిట్టచూపులు గుముర్కొనుముత్పులకాంకురావళుల్, చిరిఁగినసిగ్గులుం గలిగి...పాండు. ౩. ౬౯.

గుమురుగట్టు. అ. క్రి. (√గుమురు.) గుంపుగట్టు, గుంపగు.

క. హయముల మరల్పుమీ త,ల్లియు బంధులు నెడలు సంచలింప గుమురుగ,ట్టి యుసురుసూరు...భార. విరా. ౫. ౨౨౩.

గుమురులు(ర్లు)గట్టు=గుంపులుగట్టు.

చ. గుమురులుగట్టి యారికలు గుట్టి ప్రవాళము వట్టి కింకతో, నమలక మ్రింగి ...ఆమనిని రేయి పవల్ వడిఁ గూయుఁ గోవెలల్. కు. సం. ౪. ౪౬౩.

వ...గుముర్లుగట్టి వీరభద్రరణంబుఁ జూచి భీతచి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

త్తులై ప్రాణంబులు విడుచువారును...వీర.౪. ౧౬౨.

గుమ్మ[1]. వి. పాలు పిండునప్పుడు వచ్చెడుధార.

సీ..పాలు నాఁ బొల్చు బహుళత.గీ. క్షీర మను గుమ్మయనఁగఁ దద్ధార వెలయు. ఆం. భా. ౨. ౨౫౯.

సీ. కామధేనువు నడ్డకట్టి గుమ్మలు గ్రోలి యాఁబెయ్యా యిది మంచి దనెడువారు. రంగా. ౧. ౬౨.

క. వేలుపుటావును గుమ్మేఁడు,పా లడిగెడురీతి ధరణిపాల...అల్పదానము...అడుగ వచ్చితి నిన్నున్. హరిశ్చ. ౪. ౧౯౯.

జ: గుమ్మకాంభోజి.

గుమ్మ[2]. వి. (త. కుమ్మలి.) ఆఁడుది, స్త్రీ.

గీ. చెలువ దనచెల్మికత్తెలఁ బిలిచి నాకుఁ, గూర్చు గుమ్మ లెవ రెవ రీకొమ్మలందు, వారు సేకొని రక్షింప వలయు వీని. కు. సం. ౬. ౬౯౪.

ఉ. రంగమహీశుకొమ్మ జిగిరంగులబంగరుబొమ్మ సంపదల్,పొంగుచు నిచ్చుగుమ్మ పతిబ్రొమ్మెడఁబాయనిముద్దుగుమ్మ...అహ. ౧. ౨.

గుమ్మ[3]. వి. గాదె,కుసూలము; బొట్ట, కుసూలవిశేషము.

సీ. గాదె బొట్టయును దుగ్ధాసారమును ముద్దుగుమ్మయు వెలయును గుమ్మ యనఁగ. ఆం. భా. ౩. ౬౪.

గుమ్మఁడు. విణ. అలంకరించుకొనువాఁడు, అలంకారి.

సీ...గుమ్మఁడంచనఁగను జికిలికాఁ డనఁగ సొగసు,కాఁ డనంగను వన్నెకాఁ డనంగను నీటుకాఁ డనఁగా నలంకారి యొప్పు. ఆం. భా.౩. ౧౦.

గుమ్మకాంభోజి. మి. వి. (గుమ్మ[1] + కాంభోజి) ముప్పదిరెండునపుంసకరాగములలో నొకటి.

సీ. కాంభోజియును గుమ్మకాంభోజియును సింధురామక్రియయు నాదనామక్రియయు. ప్రబంధ. ౯౬. హంస. ౫. ౧౨౪.

గుమ్మటము. వి. (క. గుమ్మట. త. కుమ్మట్టం.) రాయి కాగితము మొదలగువానితో నిర్మించినదీపము గూఁడు.

మ. కుసువేరుల్ జగజంత్రొందెఱఁగురంగుల్ మీజుమేల్ బొమ్మచి, త్తరుబంగారుపటాలు నిచ్చలపునిద్దాకెంపుజాగుమ్మటాల్, మరువంపున్నీరిమల్లెపూసరులు చల్వల్ చిల్కుపందిళ్లు ...సానందో. ౩. ౪౬.

గుమ్మడి. వి. (సం. కూశ్మాండః. ప్రా. కుమ్హండే.) కూశ్మాండము ౕ.

శా...గుమ్మడికాయయంత యగుముత్తెంబై మనం బేర్చ... ఆము. ౪. ౨౨౨. (గుమ్మడికాయయంత యగుముత్తెంబై:-అస్వాధీనుఁడై అని భావము.)

క. అమ్మగువ గనుంగొనియెన్, ముమ్మరముగఁ బట్టెనామములు మైనెల్లన్, గ్రమ్మికొన నుట్టిఁ బెట్టిన, గుమ్మడికాయయును బోలెఁ గూర్చున్నతనిన్. వైజ. ౨. ౫౬. హర. ౨. ౯౯.

గుమ్మడికాయలో నావగింజయుఁ బోదు=గుమ్మడికాయలో ఆవగింజంతయుఁ బోలేదు:-కావలసినదానిలోఁ గొంచెమైనను గాలేదు అనిభావము.

సీ. ఇపు డేమి గంటి నా కెక్కడిసిద్ధసంకల్పత గుమ్మడికాయలోన, నావగింజయుఁ బోదు హంసి నాచింతాభరంబులో లేశమాత్రము నుడుగుట, గలదె యీవేళకుఁ దలపోసి చూచిన... ప్రభా. ౪. ౫౨.

గుమ్మడిమూట=గుమ్మడిపండువలె నుండుమూట.

ఉ. ప్రక్కలు వంచు వంచి మునిపండ్లను బండ్లను రాచు రాచి రొ,మ్మక్కలఁజేయుఁ జేసి తల యల్లనఁ గాసిల సందు సంది లో,చక్కికి నొక్కు నొక్కి యిరుచంబడ గుమ్మడిమూట

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గట్టి పీ, పెక్కు దువాళిచేసి చలి యిక్కడ నక్కడఁ బెట్టు వేసువన్. క్రీడా. ౪౬.

జ: గుమ్మడిగింజనామము.

గుమ్మడిగింజేనామము. వి. (√గుమ్మడి) తిలకవిశేషము, గుమ్మడిగింజవలె నుండుబొట్టు.

సీ. గీఱుచు గుమ్మడిగింజనామము దీర్తు... కువల. ౪. ౧౮౮.

ఇట్లే 'గుమ్మడివిత్తునామము' ప్రభా. ౪. ౧౩౭.

గుమ్మతీలు. వి. బ. కర్ణభూషావిశేషము, చెవితమ్మెల నుంచెడిసొమ్ము. (శ. ర.)

గుమ్మము. వి. వాకిలి, ద్వారము. (చి.ని, శ.ర.)

గుమ్మసరులు. వి. బ. ధాన్యవిశేషము.

వ...షష్టికములు గుమ్మసరులు ననునూటనాలుగువ గలపైరుల చేరుడుబియ్యంపువట్టివసాదంబులు ...ప్రబంధ. ౧౧౨.

గుమ్మితి(తీ)=గుమితి. వి.ఆయుధవిశేషము.

క...మొగలిఱేకుగుమ్మితిఁ జిమ్మెన్. ఉ. హరిశ్చ. ౪. ౧౧౪.

ఉ...మఱఁ డంతట నంతటఁ దమ్మిగుమ్మితిం, జేకొని వీఁకమై మొనలఁ జిమ్మఁ దొడంగెను గొమ్మ ఱొమ్మనన్. శాం. ౨. ౭౦.

చ. మదనునిగుమ్మితీమొనలు మాటికి మర్మములంటఁ బాఱెనన్...అహ. ౩. ౪౧.

గుమ్ము=ఘుమ్ము. వి. ౧. పరిమళించుట త్రిప్పుట మొదలగువానియందగు ననుకరణము.

సీ. పుణ్యావాసన పొంగి పొదలె నాఁ జెమట పైకొనఁ గప్పురపుఁబూఁత గుమ్ము రనఁగ. చంద్రి. ౬. ౫౦.

ఉ. గుమ్మనుకమ్మఁదెమ్మెరలకుం దులకించి... కృ. శకుం. ౧. ౭౩.

ఉ. వేలుపులున్నిశాచరులు వెండియుఁ గవ్వపుఁ గొండ వార్ధిలోఁ, దేలిచి గుమ్ముగుమ్మనఁగఁ ద్రిప్పఁగఁ జొచ్చిరి...హర. ౬. ౭౪.

ద్వి. నెమ్మేనఁ బొదలలో నిండినవిరుల, గుమ్మున జడివాన గురియించుదాని. అభిమన్యుద్విపద. (శ.ర)

గీ...కోదండకాండరవ మ,జాండభాండంబు గుమ్మని నిండుకొనియె. చం. రా. ౩. ౧౦౩.

సీ. అనిలాభిహతదక్షిణావర్తశంఖంబు గుంఫితంబై కేల గుమ్ము రనఁగ. (మొల్లచాటువు.)

గుమ్ముడు=గుముడు. వి. ౧. కుముదిక, ఱేఁకు 🌳.

గీ. గుమ్ము డనఁగను గుముదిక సమ్మతిపడు. ఆం.భా. ౨. ౪౬.

౨. ఒకవిధమగుఱేఁకు, కాశ్మర్యము 🌳.

గుమ్మెట=గుమ్మెత. (త. కుమ్మట్టం.) వి. కుంభవాద్యము, తుడుము.

వ...హూరి భేరి గౌరు గుమ్మెటతమ్మటంబు...లోనగునసంఖ్యాతవాదిత్రత్రితయపరంపరలు... ఆము. ౪. ౩౫.

సీ. తటపెటదిమికిటధ్వను లోలిఁ బుట్టింపఁ జాలు గుమ్మెట చంక వ్రేలుచుండ. క్రీడా. ౨౨౬. కాళ. ౩. ౩౬.

గుమ్మెత=గుమ్మెట.

సీ. గుమ్మెత యనఁగను గుంభవాద్యము దోఁచు... ఆం. భా. ౧. ౧౨౮. హంస. ౩. ౧౮౮.

జ: గుమ్మెతకాఁడు, గుమ్మెతగుడారము.

గుమ్మెతకాఁడు. వి. (గుమ్మెత+కాఁడు.) తుడుము వాయించువాఁడు.

ఉ. గుండనికిం బసిండిపనిగొ రడిబండకు వెండి తాయెతుల్, లండికిఁ జేకడెంబు పదిలంబుగ గుమ్మెతకాని కంచెలున్...హంస. ౫. ౧౩౬.

గుమ్మెతగుడారము. వి. (గుమ్మెత+గుడారము.) గుమ్మెతవంటిఆకారము గలగుడారము.

చ. తిరిగి యతండు వచ్చి... గుమ్మెతగుడారమునం గొలువుండి...కువల. ౨. ౮౬.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క...రంభోర్వసులున్,గుమ్మెతగుడారములకడ, ఘుమ్మనుకపురంపుజగతిఁ గూర్చుండితగన్. వాల్మీకి. ౩. ౧౦౧.

గుయ్యారము. వి. (సం.గుహ్యాగారమ్) కారాగృహము.

గీ. అడరుఁ గారాగృహంబు గుయ్యారము చెఱ, సాల బందిగ మనఁగను...ఆం.భా.౨.౨౨౬.

గురగుర. వి. ౧. పందికూఁత కనుకరణము.

సీ. గురగురధ్వనులు నిర్భరముగఁ బర్విన నెలసి బ్రహ్మాండంబు నెదురుమ్రోయు. హరి. పూ. ౪. ౧౬. (శ. ర. పా)

ద్వి. గరువునేలలఁ దుంగగడ్డలు త్రవ్వి, గురగుర మనుపందిగున్నలబార్లు. ద్వి. శ.సా. ౨. ౮౦ పా. ౧౪ పం. చెన్న. ౨. ౨౦.

౨. ఇట్టి చేసెడిధ్వని కనుకరణము.

ఆ...గురగుర,మనుచు వేఁటయిఱ్ఱు లరుగుదెంచె. చంద్ర. ౨. ౨౧.

గురణము. సం. వి. అ. న. యత్నము, పూనిక.

గురస్తు. వి. (సం. గృహస్థః) గృహస్థుఁడు, గేస్తు.

గీ. అమ్మనేఁజెల్ల బాఁపనయ్యా మఱేమి, రజ్జులాడెదు మంచిగురస్తు వగుదు. శుక. ౨. ౪౭౩.

సీ.రమ నేలినట్టిగురస్తు నందు రదేమొ నేలమిన్నులు గొల్వ నేర్చు టరుదె. శుక. ౩. ౨౩.

గురి. వి. అర్బుదఫలి, ములకతీ.

సీ... గురు గటం చన్నను గురి యనంగ,ముల కటం చన్న నర్బుదఫలి మనుచుండు ... ఆం. భా. ౨. ౬౪. ('అర్బుదఫలి' అనునది సంస్కృత నిఘంటువులలోఁ గాన రాదు.)

గురిగి=గురియ. ఆం. భా. ౨. ౨౪౭.

గురిగింజ. వి. (గురిజ+గింజ-త. కురువిఁదమ్.) గురిజపూస. (బ్రౌ, చి.ని, శ. ర.)

గురిజ. వి. (సం. గుంజా.) ౧. గురివెంద తీ.

సీ...గురిజ, గురివెంద నాఁగను గుంజాఖ్య విలసిల్లు...ఆం. భా. ౨. ౫౨.

సీ. భుజమధ్యమునఁ గ్రాలుభుజగహారంబులు గురిజపూసలగుబ్బసరులు గాఁగ... గీ...శంకరుండు కిరాతవేషంబు దాల్చి. హర. ౭. ౪౧.

౨. గురిగింజ.

సీ...ఈయచ్చగురిజపే రెందుఁ గలిగె. యయా. ౧. ౪౮.

ఆ. గురిజపేరు లబ్బుతఁ గోమరార ధరియించి, యడవిమొల్లలఁ గురులందుఁ జెరివి. ద్వా. ౧౧. ౬.

జ: గురిగింజ, గురివెంద.

గురియ=గురిగి, గురుగు౩. వి. అత్యల్పభాండము, ఆఁడుపడుచులుఆడుకొనుచిన్నపిడుత.

సీ...అత్యల్పభాండం బొప్పు గురిగి యంచనఁగను గురియ యనఁగ.ఆం. భా. ౨. ౨౪౭.(బ్రౌ, వ్రాఁత ప్రతిపా.)

గురివె(ర్వె)ంద. వి. (గురిజ+వెంద-శ. ర.) గుంజాలత, గురిజ తీ.

రగడ. వెల్లియై తొఱఁగె గురివెందలమరందములు. ఉ. రా. ౬. ౬౧.

గీ. ప్రమదదిక్కాంత కెంగేలఁ బట్టి యాడు, క్రొత్తగురివెందపూసలగుత్తి వోలె.హర. ౭.౧౪౦.

ఉదా: బండిగుర్వెంద.

గురు. వి. గవయమృగము.

సీ.కాఁచినగురునెయ్యి చేచాఁపఁ జాలినంతయుఁ గుమ్మరించి...పాండు. ౩. ౮౭.

ద్వి. గురువులువాఱెడిగురుమెకంబులును. నవ. ౧. ౪౭ పా. ౬ పం. రుక్మా. ౩. ౯.

జ: గురుపోతు.

గురుకారము. సం. వి. అ. పుం. పెద్దచేయుట, గొప్పగా భావించుట; పూజనము, ఆరాధనము.

గురుగు^{1}. వి. భక్ష్యవిశేషము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వ...చాఁపట్టు లిడ్డెనలు తేనెతొలఁకు గురుగు లేలకికాయలు...ప్రబంధ. ౧౧౨.

గురుగు^{2}. వి. ఒకవిధ మైనకూరాకు. (శ. ర, బ్రా.)

గురుగు^{3}=గురియ. (బ్రా, వా)

గురుగు^{4}. వి. ౧=గురి. ౨. శ్రీహస్తిని, భూరుండికీ.

సీ...శ్రీహస్తినీసంజ్ఞ చెలఁగు గురుగు, నాఁగ ... ఆం. భా. ౨. ౫౨.

౩. గురుకటము, ఒకజాతికూరాకు చెట్టు.

గీ. గురు గనంగను జెలఁగుచు గురుకటాఖ్య. ఆం. భా. ౨. ౭౩. ('గురుకటము' సంస్కృతనిఘంటువులలోఁ గాన రాదు.)

మ. గురుగుం జెంచలిఁ దుమ్మి...ఆము. ౪. ౧౩౪.

గురుఘ్నము. సం. వి. అ. పుం-గురుత్వము పోఁగొట్టునది- తెల్లఆవకీ.

గురుజే: వి. ఒకజాతికూరాకుచెట్టు, ఉత్తుండికీ.(శ. ర.)

ఆ.కటియజీలకఱ్ఱ గఱివేము గురుజ యిం,గువ ప్రవర్జనీయకోటి యగుట. భార. అను.౩.౧౮౯.

గురుజా. వి. వజ్రము. (బ్రా, చి. ని.)

సీ. పాలుచను వజ్రంబు మూలిరా లన మగరా లనంగను గురుజా లనంగ.ఆం. భా.౨.౨౭౮.

గురుజో. వి. తిరుగటికి కొట్టెడికుజ్జువంటికొయ్య. (వా)

గురుదైవతము. సం. వి. అ. పుం-బృహస్పతి దేవతాకము-పుష్యనక్షత్రము.

గురుపత్త్ర. సం. వి.ఆ. స్త్రీ-తొందరగా పక్వము కానిఆకులు గలది-చింత చెట్టు.

గురుపత్త్రము. సం. వి. అ.న. వంగము, తగరము.

గురుపోతు. వి. (గురు+పోతు.) పురుషగవయము.

సీ. తెరఁ మాఱి వెఱఁ బాఱు గురుపోతుపై నైనఁ బడి యెక్కి పొడుతు నీపాద మాన. మనుచ. ౪. ౩౫.

మ...కోర్ణగండ్లు గురుపోతుల్ కొండగొఱ్ఱెల్ కురంగులు సెం దెంబుఁ గనుంగొనంగ వనిలోఁ గోటానఁగోటుల్ నృపా. ఇందు. ౨. ౫౧. ఆం. భా. ౨. ౮౫.

గురుమర్దలము. సం. వి.అ.పుం.డిండిమవాద్యము.

గురురత్నము. సం. వి. అ. న. ౧- బృహస్పతికి ప్రియ మగురత్నము - గోమేదకము. ౨. పుష్యరాగమణి. ౩. శ్రేష్ఠుఁ డగుగురువు.

గురువారము. సం.వి. అ.పుం. బృహస్పతివారము.

గురువు. వి. పరుగు, ధావనము. (బ్రా-వేగపుపరుగు. శ. ర.) ఉదా: గురువుదేఱు, గురువులువాఱు.

జ: గురువుదేఱు, గురువులువాఱు.

గురువు. సం. విణ. (ఉ. ఉ, స్త్రీ. ఉ.) ౧. బరువైనది. (వ్యతి. లఘువు) ౨. గొప్పది, పెద్దది. ౩. దీర్ఘమైనది.(కాలాది) ౪.దుర్భరము,భరింపరానిది. (విరహాది) ౫.పూజింపఁదగినది.౬. (ఛంద) లఘువు కానిది. (అక్షరము) ౭. బలీయమైనది. ౮. దుష్పాకము,తొందరగా పక్వము కానిది. వి. ఉ. పుం. ౧. తండ్రి. ౨. కులజ్యేష్ఠుఁడు, కులముపెద్ద. ౩. తాత. (మాతామహపితామహులు) ౪. తండ్రితోడఁబుట్టినవాఁడు. ౫. అన్న. ౬. మేనమామ. ౭. ఉపాధ్యాయుఁడు.౮. ఆచార్యుఁడు, మంత్రోపదేశము చేసినవాఁడు. ౯. రాజు. ౧౦. కాపాడువాఁడు. ౧౧. బృహస్పతి, దేవగురువు. ౧౨. (మీమాంసకుఁడగు) ప్రభాకరుఁడు. ౧౩. పుష్యనక్షత్రము. ౧౪. మాలగొండికీ .(వాచ.)

గురువుదేఱు. అ.క్రి.(గురువు+తేఱు)-పరుగిడు-రక్తము మొదలైనది జిఱ్ఱున పైకి ఉబుకు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉ. త్రెవ్వేడుగంటులన్ గురువు దేఱుచు నెత్తురు రాకమున్న...భా. రా. యు. ౨౧౪౫.

గురువులువాఱు, గురువువాఱు. అ. క్రి. (గురువులు+పాఱు) ౧. పరుగెత్తు.

చ... తల్లిముందఱన్, గురువులువాఱు వ్రేకడుపుఁగుఱ్ఱఁడు మాకుఁ బ్రసన్నుఁ డయ్యెడున్. వీర. ౧. ౫.

సీ. విరులగుత్తులమీఁద గురువులువాఱుచు ముద్దిచ్చు తేఁటుల మొరపములకు. మార్క. ౫. ౭.

ద్వి. కరములఁ గొఱవులు గైకొని పేర్చి, గురువు వాఱెడు పెద్దకొఱవిదయ్యములు. ద్వి. హరిశ్చ. ఉ. ౧౬౪౩ పం.

౨. అతిశయించు; విజృంభించు.

క. నరుఁడును రాధేయుఁడు నొం,డొరువులతోఁ బెనఁగువేడ్క లుల్లంబులలో, గురువులువాఱఁగ నిల్చిరి...భార. ద్రో. ౧. ౧౩౫.

చ...క్రొవ్వునం, గురువులువాఱుకంటకులఁ గొండగవుల్ చొరఁ దోలి పౌరుషం, బటిముటిఁ గ్రాలఁ బింగళకుఁ డన్ మృగరాజు చరించు నచ్చటన్. వేం. పంచ. ౧. ౧౦౧.

౩. హర్షముచే ఉప్పొంగు, ఉబుకు.

చ... మై, గురువులువాఱఁ గేలఁ బుడుకన్ బెరమోముల నవ్వు నింపు వొం, పిరిగొనఁ గార్తికేయుఁడు కుభృత్సుత కుల్లము పల్లవింపఁగన్. కు. సం. ౧౦. ౪౮౬.

గురుసు. వి. ౧. మర్మము, ఆయువుపట్టు.

క. తురగముల సూతుఁ జంపినఁ, గురుపతి పాలివోక యతని గురుసున నేయన్. భార. ద్రో. ౫. ౧౯౫.

సీ. తాతగా రనువావిఁ దనవారితన మొప్పు గురుసు మోపకయుండ సరసమాడు. కాశీ. ౬. ౬౦. (గురుసుమోవకయుండన్:-మనస్సు నొవ్వకుండ అని భావము.)

౨. మూలము, కుదురు.

చ...గుండులెత్తి సత్వరగతిఁ గుంభముల్ వగుల దంతుల నైచుచు దంతకాండముల్, గురుసులఁ గూడి రాఁ దిగిచి ఘోరనిశాచరకోటి మోఁదుచున్...భా. రా. యు. ౬౭౮.

౩. పశురోగవిశేషము.

సీ. గురుసురోగము గొన్న గోవుల మాన్పంగఁ గలబందపలుకులు కడఁగి తెచ్చి. గోచికిత్స. ౧. (చి. ని) నవ. ౧. ౪౧ పా. ౧ పం.

గుర్గురింత. వి. అడవిపంది.

గీ. ఏకలము గుర్గురింత నెసఁగు దంష్ట్రి. సాం. ని. తిర్య. ౭౫.

గుర్జరము. సం. వి. అ. పుం. ఘూర్జరము, గుజరాతి దేశము.

గుర్వణఁగించే. స. క్రి. (గుర్వు + అణఁగించు) -ఆధిక్య మణఁచు-నశింపఁజేయు.

ద్వి. పూర్వజన్మార్జితభూరికర్మములు, గుర్వణఁగించునాకొడుక రావయ్య. బస. పు. ౪. ౪౩౧ పం.

గుర్వి. సం. వి. ఈ. స్త్రీ. గర్భిణి, చూలాలు.

శ్లో. ఆపన్నసత్త్వా గుర్వీ స్యాదంతర్వత్నీ చ గర్భిణీ. (హలా. ని.)

గుర్విణి. సం. వి. ఈ. స్త్రీ. గర్భిణి, చూలాలు.

గుర్వు. వి. ఆధిక్యము, అతిశయము. (చూ. గుర్వణఁగించు.)

విణ=అగుర్వు. (సం. గురు.) ౧. అధికము.

ఉ...మాలి యడ్డమై, బోరన వచ్చి యవ్విహగపుంగవకేతను నేసె నెంతయున్, గ్రూరము లైన యమ్ములను గుర్వుగ దానవు లుత్సహింపఁగన్. నిర్వ. ౩. ౨౫.

ద్వి. సర్వాంగసుందర శంకర యీశ, గుర్వగుసడి దొరకొనె నయ్య నీకు. బస. పు. ౩. ౭౯-౩పం. (ప్రాఁత ప్రతి. పా.)

౨. పూర్ణము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ద్వి. సర్వమాన్యము నీకు గుర్వగా నిత్తు, శర్వభ
క్తుండ వై చరియింపు మనుడు. బస. పు. ౪.
౨ పం. (గుర్వగా:-సర్వాధికారములతో.)

గుఱక. వి. (క. గుఱకె) ౧. నిద్రయందలిధ్వని, గుఱ్ఱు.

సీ. గుఱక యనంగను గుఱుపెట్టనంగను శోభిలు
చుండును సుప్తరవము. ఆం. భా. ౧. ౧౪౨.

క. సతి ప్రక్కఁ జఁడినప్పుడు, రతి కొగ్గక నిదు
రవోదురా యయ్యో నా,చతురుఁడ గుఱకలు
చాలున్, గతి చెప్పు మటంచు వానిఁ గడు
బాధించున్. శుక. ౨. ౧౦౭.

౨. కోపభయాదులు కలిగినపుడు వ్యాఘ్రాదులు చేసెడిధ్వని.

క. అని తెంపు చేసి కనకనఁ,గనుఁగొనల న్నిప్పు
లురలఁగా వాలము భూ,మిని దాటించుచుఁ
దద్గళ,మును జూచుచు గుఱక నుఱుకఁబో న
టు లున్నన్. శుక. ౨. ౨౫౨.

జ: గుఱకలిడు, గుఱకపెట్టు.

గుఱకలిడు. అ. క్రి. (గుఱకలు + ఇడు) గుఱకలుపెట్టు.

సీ...కోల్పులు లొప్పదరిండ్ల గుఱకలిడఁగ.మనుచ.
౨. ౭.

గీ...గుఱక,లిడుచు నిదురించు లేచు నల్గడలఁ ది
రుగుఁ, గుంభకర్ణుండు నడయాడుకొండకరణి
ఉ. రా. ౨. ౧౪౮.

గుఱక(లు)పెట్టు. అ. క్రి. (గుఱక + పెట్టు.) గుఱకలిడు, గుఱుపెట్టు.

గీ...పులివోలె గుఱకపెట్టి,నిదురవోవఁగ ...ఉ.
హరిశ్చ. ౪. ౧౫.

సీ. దిక్కరుల్ సెవు డొంద దేవతల్ వెఱ సెంద
బెట్టుగా గుఱకలుపెట్టుకొనుచు. ఉ. రా. ౨.
౨౯౫.

గుఱగుఱ=గులగుల. వి. (త. కుఱుకుఱుత్తల్.)ఒక విధమైనదురద. (శ. ర.)

విణ. దురద గలది.

చ. కరినివహంబు రాచకొనఁగాఁ జలియింపదు
బొడ్డుబంటిగాఁ, బెరిఁగినపుట్టలో వెడలుభీక
రభోగికులంబు ప్రాఁకఁగా, గుఱగుఱ గాదు
గడ్డమున గూఁడులు పెట్టినపక్షికోటిపెన్,
మొరప మెఱుంగ రెట్లు మునిముఖ్యునియా
తను వంచుఁ దాపసుల్. వరాహ. ౧౦. ౫౩.

గుఱము=గుఱ్ఱము. వి. (√గుఱ్ఱము) అశ్వము.

ఉ. మంది గుఱాలు నేనుఁగులు మావఁతులున్
...యయా. ౪. ౧౫౫.

క...నలువగుఱాలన్...పాండు. ౨. ౩౮.

గుఱాలగోచే. వి. (√ గుఱము) అశ్వపాలకుఁడు.

సీ. గుల్లా మన గుఱాలగో చనఁగా గులవ యనం
గఁ దగు నశ్వపాలకుండు. ఆం.భా.౨.౨౦౪.

(గోచి, గోచు అనియు ఛేదింపవచ్చును. గుఱాల గోవనంగా. వ్రాఁతప్రతిపా. ఇంకను విచార్యము.)

గుఱి. వి. (క. తు. గుఱి. త. మ.కుఱి) ౧. లక్ష్యము.

చ...పువ్వులఁటె చిక్కనిచక్కనియమ్ము లేయు
చో, గుఱి యఁటె చిత్తముల్... దశకు. ౩.
౧౨౯.

చ. తఱిమి ఘటోత్కచుండు బలదర్పము లేర్పడ
ద్రోణుమీఁద నే,త్తెఱ నడ తేరఁ గాంచి చను
దెంచి యలంబసుఁ డమ్మహాసురున్, గుఱి
యుఁగఁ జేసె శాతశరకోటికి ...భార. ద్రో.
౩. ౨౬౨. ఆం. భా. ౨. ౨౧౨.

౨. విశ్వాసము, నమ్మిక.

గీ. పఱలుకటివేల్పు మది నెంతు గుఱి దలిర్ప. నీ
లా. ౧. ౩.

(వ్యవ) వైద్యునిమీఁద గుఱి లేనివానికి వ్యాధి కుదురదు.

౩. గుఱుతు, చిహ్నము.

గీ. వసుధలో సెట్టిశ్రీగలవారి వేని, కరభములు
దాస్యములు చేయు సరసిజాక్షి,యూరువుల

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కెట్లటన్నఁ బైఁ దారు మోమ, గొడుగులును వల్లకలశము ల్గుఱులు గావె. ఆము. ౫. ౩౧.

౪. దృష్టాంతము, నిదర్శనము.

ఆ. గాలవుండ గుఱియుఁ గాఁడె మనకు. భార. ఉద్యో. ౩. ౩౦౫.

గీ. క్రౌంచ మొకకొన్ని గ్రుడ్డులు గాంచె మింట, నవి యహంసచ్ఛదాచ్ఛాదనానుభూతి, హంసతతు లయ్యెఁ గావన్న వరుణమూఁడ, గుప్తభుజగాళనాండము ల్గుఱులు గావె. ఆము. ౪. ౧౭౯.

౫. సాక్షి.

మ. నిజమేఁ బల్కెద బాహు లెత్తి శ్రుతివాణీజాహ్నవీగోపతి, ధ్వజఢుంఠీశగణేశ్వరు ల్గుఱిగ నోవారాణసీదేవి...నిన్ బోల నం,బుజగర్భాండమునందు లేవు నగరంబుల్ తీర్థరాజంబులున్. కాశీ. ౨. ౧౩౬.

తరళ. కడఁగి విన్నువెలుంగు దా గుఱి గాఁగ నబ్బలుకానలో, నడలుచున్న ననుం గనుంగొని యవ్వ డర్మిలి నూతిలో, వెడలఁదీయుచుఁ గేలు వట్టితివే కదా యిఁకఁ బెండ్లికిన్, గడమ లెల్లను సొంపులు...యయా. ౪. ౬౦. భా. రా. యు. ౨౩౬౬.

౬. నిర్ణయము, ఏర్పాటు.

క. నానెమ్మనమునఁ గలయును, మానము పరతత్త్వబోధమహిమ నుడుపు ప్ర,జ్ఞానిధి యీపల్కము నిం,పూనఁగఁ గైకొనుట యనుచు నొక గుఱి చేసెన్. పరమ. ౪. ౧౯. (శ. ర. పా.)

౭. యుక్తి, ఉపాయము.

చ. కటకట మీర లాడు పెనుఁగష్టపువిద్దెలు చూడఁ డాయె ము,చ్చటకుఁ బ నేమి పోద మని చామయ పల్కినఁ దత్తనూజ మా,ఱటనుర వేశ్యయో యనఁగ రాజిలుచుండెడి చెన్నసాని నీ,విటు వగఁ జెంద నేమిటికి నే గుఱిఁ జెప్పెద నంచు నిట్లనున్. చెన్న. ౨. ౨౩౦.

౮. పరిమితి, మితి; హద్దు; మర్యాద, గౌరవము.

ద్వి. అప్పుధనం బింత యని గుఱి నాకుఁ, జెప్పుము చెల్లింతుఁ జేకొను మనిన. ద్వి. హరిశ్చ. ఉ. ౧౪౭౯ పం.

సీ. ఏదేవుఁ డింతకు నింతయై యంతకు నంతయై గుఱి లేక యతిశయిల్లు. పాండు. ౫. ౫౭.

సీ. గుఱి మీఱి రోదసీకుహర మొక్కట ముంపనుప్పొంగు ప్రళయపయోధికంటె. ఉ. రా. ౫. ౧౪౧.

మ. మరుజాలిన్ గుఱి దప్పి శూర్పణఖ పల్మాఱిట్లు నిర్లజ్జయై...చం. రా. ౫. ౩౯.

౯. (=గిఱి) వలయాకారపురేఖ.

గీ. ఎలమి నిన్నాళ్లు సైఁచితి నింక సైనఁ, బుమ్మకొన్నట్టియ ప్పిచ్చి పొమ్మటంచు, హరిహయుఁడు భానుఁ జుట్టినగుఱి యనంగ, భీషణాటోపతను బరివేష మడరె. ఘటికా. ౨. ౪౧.

౧౦. కళంకము, మచ్చ.

సీ...గుఱిమచ్చ మచ్చము గుఱుతు చిన్నె, లక్కనం బనఁగఁ గలంకు...ఆం. భా. ౧. ౮౦.

జ: గుఱించి, గుఱించు, గుఱికట్టు, గుఱికాఁడు, గుఱికొండి, గుఱికొను, గుఱిచేయు, గుఱిపడు, గుఱియగు.

గుఱించి, గుఱియించి=కూరిచి. (√గుఱించు)

చ. అన విని యన్నరేశ్వరుఁడు హాసముతో నతనిన్ గుఱించి యి,ట్లను ... భార. శల్య. ౨. ౭౩. ముకుంద. ౩. ౨౭౯.

మ. నిరవద్యస్థిరభక్తితోడ ననుఁ గానీ శంభుఁ గానీ రమే,శ్వరుఁ గానీ గుఱియించి యెవ్వరట యీసారస్తవంబున్ జపిం,తురు...కాశీ. ౨. ౯.

గుఱించు, గుఱియించు. స. క్రి. (√ గుఱి) ౧. లక్ష్యముగా నుంచుకొను, గుఱిగాఁ జేసికొను.

వ ... అశేషమనీషిహృదయంగమంబుగా శబ్దం బనుసరించియు నభిప్రాయంబు గుఱించియు భా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వం బుపేక్షించియు రసంబు పోషించియు ...నైష. ౭. ౨౦౨.

క. అన మరలి చనిరి నమ్రా,నన లైనన లైదు నేర్పునను శరములఁ జే, సినవిలుకాఁడు గుటించిన, తనువుల హేతిప్రహేతితనయులు సనయల్. వరాహ. ౩. ౧౩౦.

౨. మితియిడు.

క. నగరిపురిపునగరుం ద,న్నగరీరథయూథసౌధనానావిధరు,గ్ధగధగలుఁ జూచువేడుక,చిగిరింప గుటింపరానిచిడిముడి పొడమన్. కువల. ౩. ౧౫.

అ. క్రి. సంకల్పముచేయు, తలపెట్టు.

గీ. అట్లు వైవాహికార్థకృత్యములు నెఱపి, నాలుగవనాఁడు సకలబాంధవులు చెలఁగ, నరవరాగ్రణి లోచనానంద మొదవ, నాగవల్లి యొనర్పుటకై గుటింప. రాజ. చ. ౩. ౧౮౪.

గుటికట్టు. వి. (గుటి + కట్టు) ౧. అంచు. (శ. ర.) ౨. మితి. (శ. ర.) ౩. కట్టుపాటు, ఏర్పాటు.

సీ. ఎఱుకవారల కెల్ల గుటికట్టుగా నిల్వ నొక్కచో టున్నది నిక్కముగను. వేం. మా. ౫. ౨౦. దశా. ౮. ౧౩౭.

గుటికాఁడు. విశే. (గుటి+కాఁడు) లక్ష్యము తప్పకుండ కొట్టువాఁడు, కృతహస్తుఁడు. (శ. ర.)

వి. ఱేఁడు, పతి.

క. చలిగుటికాఁడై నిగనిగఁ, గలువలచెలికాఁడు పుట్టెఁ గలశపయోధిన్. హర. ౬. ౮౯.

క. గుటికాఁడు రాక మన మీ,తరుణీభూసురులఁ బట్టఁ దగ దని చుట్టుం,బురిగొనుచుండిరి యాతల,వరు లంతట నదియు నతనివాంఛలు దీర్చెన్. శుక. ౨. ౪౯౦.

గుటిక్కొండి. వి. (గుటి+కొండి) ౧. ఆయము, జీవస్థానము. (శ. ర.) ౨. గుఱుతునకై కొండివలె కట్టినత్రాడు, మొ.

ద్వి. పెడబొబ్బ లిడునీదు పెడకట్టెబిడ్డ,కట్టినగుటికొండ్లు కట్టిన ట్లుండ,నే యెల్లఁ ద్రావు దంతిమెసంగువెలఁగ,కాయలగతి రిత్తకడవలే చిక్కి. అ. మ. క. ౧. ౩౫ పా. ౧౮ పం.

గుటిక్కొను. స. క్రి. (గుటి+కొను) లక్ష్యముగాఁ జేయు.

చ. తటి యనులోహకారకుఁ డుదగ్రతఁ బశ్చిమశైలశృంగమున్, గుటికొని వేలుపుందెరువు గొప్పపిరంగిని జాయమందులోఁ, గొఱలెడు విన్నమానికపుగుండు ఘటించి యగాదుచేసినన్, దఱచుగఁ గ్రమ్ముక్రొంబొగ లనంగ జగంబునఁ బర్వెఁ జీకటుల్. రసిక. ౪. ౯౫.

గుటిచి=కూరిచి. (√గుటించు?)

క. మధుమథనుఁ డాక్షణంబున, మధుర గుటిచి కదలి...హరి. ఉ. ౧. ౧౬౯.

మ. అతఁ డొక్కించుక నవ్వి నన్ గుటిచి యిట్లాశ్చర్యతాధన్యతా,మతికిం గారణ మేమి...హరి. ఉ. ౫. ౨౫.

సీ. అబ్జాసనుఁడు తన్ను నర్థిలో గుటిచి యజించుట గోరి సృజించె సురల. హరి. పూ. ౨. ౯౮.

గుటిచే(సే)యు. స. క్రి. (గుటి+చేయు) ౧. లక్ష్యముచేయు; ఉద్దేశించు.

సీ. గుత్తంపుగుబ్బలు గుటిచేసి వైచెఁ బయోజకుట్మలముల నొకతె నొకతె. కవిరా. ౪. ౯౫.

గీ. అన్యరాజన్యు గుటిసేసి యరిగె వాణి. నైష. ౫. ౧౪౬.

౨. దృష్టాంతముగాఁ జేయు.

సీ. నీచందమున నన్ను నెఱయ సేవించిన మద్భక్తులగుదురు మత్పరులకు, గుటిసేయ నీవ యోగ్యుఁడ వైతివి...భాగ. ౮. ౩౮౯.

౩. లక్ష్యపెట్టు, సరకుగొను.

సీ. ఇది యెంత లేదు నెమ్మది నిట్టివిఘ్నముల్ గుటిసేసి మనకేలి మఱవ నేల. కళా. ౩. ౨౧౩.

క...ని,న్నొకయించుకయును గుటిసే,యక యి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ష్మెయిఁ జెనకి తలఁకఁ డతఁడు సెడుమదిన్. రాఘవ. ౪. ౪౨.

గుఱిపడు. అ. క్రి. (గుఱి+పడు) పేరుపడు, ప్రసిద్ధి కెక్కు.

ద్వి. కొక్కోకమునఁ జాల గుఱిపడ్డరౌతు, చక్కరఖాణంపుసామ్రాణి నెక్కి. రఘునా. ౧౭ పా. ౧౩ పం.

గుఱియగు. అ. క్రి. (గుఱి+అగు) సమర్థుఁడగు.

మ. సరసీజాక్షునికూర్మిభక్తుఁడవు సంసారాబ్ధికిన్నావ యై, దరిఁ జేర్పన్ గుఱి యైనవాఁడు మురవిధ్వంసుండు నిన్ బ్రోవఁడే...కుచేల. ౧. ౫౧.

గుఱు. వి=గుఱ్ఱు. (√గుఱ్ఱు-చూ. గుఱుపెట్టు, ము)

గుఱుకు. వి. పశురోగవిశేషము.

సీ...పశువ్యాధిభేదాభిధ యొప్పచుండును నుంగిడి యనఁ,జరక నా గుఱుకు నా ... ఆం. భా. ౨. ౧౨౫. (బ్రౌ. పా. గుఱుక. ముద్రి)

గుఱుకొను. (శ.ర, చి.ని, బ్రౌ.) అ.క్రి. (ఇది క్త్వార్థకముగానే ప్రయోగములందుఁ గనఁబడుచున్నది.) ౧. యత్నించు, పూను.

క...విష మన్నముతో, గుఱుకొని పెట్టించె గాడ్పుకొడుకున కలుకన్.భార.ఆది.౫.౧౮౭. (గుఱుకొని:-బుద్ధిపూర్వకముగా అని భావము.)

చ. గుఱుకొని నేల వ్రక్కలుగఁ గ్రొచ్చియు మన్నులు మ్రింగియున్ శిలల్, వెఱికియు... భా. రా. బాల. ౪౦౯. భార. అశ్వ. ౨. ౧౬౩.

౨. అతిశయించు.

క...నలుగడలఁ బడ నవారితవృష్టుల్, గుఱుకొని కురియఁగఁ బంచెను, మఱియును నయ్యానలుమీఁద మఘవుం డలుకన్. భార. ఆది. ౭. ౨౮౦.

క. నెఱసంజఁ గ్రుంకుగుబ్బలి,చఱి జఱజఱ నినుఁడు డిగ్గజాఱుమఁ జనునా,శఱి నఱిముఱి నెగసినజే,గుఱుఘూళి యనంగఁ గెంపు గుఱుకొని పర్వెన్. ద్వా. ౪. ౯౮.

గుఱుగుఱ్ఱు. వి. (గుఱు + గుఱ్ఱు-శ. కుఱుకుఱుత్తళ్.)-పాము-ఒఱలుటయం దగుననుకరణము.

మ ... ఓ దేవ నీ,యఱకా లుద్ధతి రాహుమండలము బ్రహ్మాండమ్ముతో నొత్తినన్, గుఱుగుఱ్ఱం చెడసంది బిట్టొఱలునఘోరాహి నీయంఘ్రికిన్, గిఱుఁజె పైపైనవిధంబు నామనములోఁ గీలించిన ట్లయ్యెడున్. నైష. ౭.౧౨౫.

గుఱుతి(ర్తి)ంచే. స. క్రి. (√ గుఱుతు) ౧. ఆలోచించు.

సీ...తూమెఁ డిక్షురసమ్మున కన్నివలయుఁ, జేగాను గాడంగఁ జెఱకుదండము లని గుఱుతింపఁగా నూఱుకోల లైనఁ, జాలుఁ బొమ్మను బుద్ధి సంభవించెను...హర. ౧. ౨౦.

౨. ఆనవాలుపట్టు.

(వ్యవ) వాఁడు నన్ను గుర్తించినాఁడు.

గుఱుతిడు. స. క్రి. (గుఱుతు+ఇడు.) అపేక్షించు, కోరు.

ద్వి. ఫలములు గుఱుతిడుభక్తుల కెట్టు,లలవడు లింగనిరంతరసుఖము. బస. పు. ౫. ౧౯౯ పం.

గుఱుతు(ర్తు). వి. (క. గుఱుతు, గుర్తు.) ౧. ఆనవాలు, చిహ్నము.

క... లెస్సగ గుఱుతులు, కనుఁగొని ... దశా. ౮. ౨. ౯౧.

ఆ... విశ్వనాథదేవుతరుణి, గుఱుతు చెప్పి తన్నుఁ గొలువంగఁ బుత్తేర,వచ్చినాఁడ నేలవలదె తనకు. భీమ. ౩. ౯.

౨. ప్రసిద్ధి, కీర్తి.

గీ. గుఱుతు గలరాజు మంగయగురవరాజు. పాండు. ౧. ౭౦. (చూ. గుఱుతుపడు.)

౩. సాక్షి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క. ననుఁ జూడ రాఁడ దేహో, యని నిను దూఱికొను చుందు ననయము నాపై, నెనరు గలందుకు గుఱు తిదె, కనిపించెను మనము వేసుకలు గనఁ గల్గెన్. సారంగ. ౨. ౬౧.

౪. పరిమితి.

సీ. దిక్కెవ్వరును లేనిదీనుల సురలఁ గైకొన్ననీ కరుణకు గుఱుతు గలదె. నృసిం. ౫. ౧౪౨.

గీ...కఱకుఁదనమున దుర్భాష లఱచెనేని, విధవ పెనిమిటితోఁగూడ వివిధనరక, కూపబాధలఁ బడుఁ గడు గుఱుతు లేక. జై. భా. ౩. ౩౪.

౫. ఆస్పదము, స్థానము.

చ...ని, న్నెఱుకపడన్ మృగేంద్రునకు నింపుగఁ జెప్పి తదీయభక్తికిన్, గుఱుతుగ నిన్నుఁ జేసి...నా. పంచ. ౧. ౩౬౮.

క. విను మేఁకగొఱియలు మొదవు, లెనుములు తురగములు గజములిం దొకటియు రెం,డును మూఁడును నేనును నా,ఱును నేడును నుండునది గుఱుతు నీ కుండన్. మార్క. ౪. ౮౪. (చూ. ౮౩, ౮౫.)

౬. విధము.

వ...కొందఱు దొమ్మరులగుఱుతున నహహా యని బరితీఁగెలవెంబడి నెగఁబ్రాఁకువారును...ప్రబంధ. ౭౮౮. ('బడితీఁగె' ముద్రి.)

౭. లక్ష్యము, లెక్క, సరకు.

ఉ. ఈ విటు రమ్ము పొమ్మనుటయే గుఱు తింతియ కాక మాకు నీ, యీవు లదేమి గుర్తు విడెమే పదిలచ్చలు...వైజ. ౨. ౮౬.

క...ముది మది నెసఁదప్పి కోపమున నాడిన నీ, పది యెఱుకచేసికొని యుఱు,గునవా నేఁగాక యామె గుఱుతా నీకున్. వైజ. ౪. ౫౩.

౮. కళంకము, మచ్చ.

గీ...గుఱి మచ్చ మచ్చయు గుఱుతు చిన్నె, లక్కవం బనఁగఁ గళంకు...ఆం. భా. ౧. ౮౦.

గుఱుతగు=ఘనమగు.

ద్వి. గుఱుతైనసెలయేటిఘుమఘుమధ్వనుల, నుఱుము లటంచుఁ జెల్లుబ్బి... నెమలి, పొరిఁబొరి నాడెడు...రం. రా. అయో. ౧౩౫పా. ౨౬ పం.

గుఱుతుగ (గా)=౧. స్పష్టముగా.

ద్వి. నెఱతనంబును గల్గునేర్పరి యనుచు, గుఱుతుగ నలపరాంకుశముఖ్యమునులు, పలికినది వ్యప్రబంధరత్నముల, వలన నిచ్చలు విని... ద్వి. పరమ. ౩. ౨౩౭ పా.

౨. నిజముగా.

చ. గుఱుతుగ స్త్రీలకున్ మగలకున్ మది నిల్కడ లెందు లేవు నీ, వెఱుఁగనినీతియుం గలదె యేటికిఁ దత్తఱపాటు...సారంగ. ౨. ౧౪.

౩. శ్రద్ధతో, బాగుగా.

క. గుఱుతుగ విని యభిమన్యుని, వరతనయుఁడు శకునిఁ జూచి వాంఛలు నిగుడన్, బరికింపఁగ నెట్లయ్యెడుఁ, దరువాతిమహాకథావిధానం బనినన్. కుచేల. ౧. ౧౨౨.

జ: గుఱుతించు, గుఱుతిడు, గుఱుతుపడు, గుఱుతుపెట్టు, గుఱుతుమాట, గుఱుతెఱుఁగు.

గుఱుతుపడు. అ. క్రి. (గుఱుతు+పడు) ౧. తెలియు, విదితమగు,

ఆ. పర్వతవనవాసిపరిణామవర్తన, కూపవాసి కట్టు గుఱుతుపడును, బ్రహ్మనిష్ఠవెంటఁ బ్రాకృతుఁ డరుగునా... వేమన. ౧. ౧౫౩.

గుఱుతు(ర్తు)పెట్టు. స. క్రి. (గుఱుతు+పెట్టు.) చిహ్నితము చేయు.

(వ్యవ) పుస్తకములోఁ జదువ వలసినభాగములు గుర్తుపెట్టుము.

గుఱుతుమాట. వి. (గుఱుతు + మాట)-ప్రసిద్ధిగలమాట-లోకోక్తి, నానుడి.

గీ. ఎఱుక పిడికెఁడుధన మన్న గుఱుతుమాట, త

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ధ్య మా గాదె యెందైనఁ దాపసేంద్ర.కుచేల. ౧. ౪౬.

గుఱుతెఱుఁగు. స. క్రి. (గుఱుతు + ఎఱుఁగు) ఆనవాలుపట్టు, తెలిసికొను.

ఆ. అట్టియెడను బచ్చపట్టుదట్టీచేత, నొప్పుతనదు ప్రియుని నుజ్జ్వలంపు, కీవి నెఱపుచంద్రకావిదట్టీచేతఁ, బరుని గుఱుతెఱింగె సురవధూటి. కళా. ౩. ౨౬౭.

క...తుములమునను గుఱుతెఱుఁగక డా,సిననీ పెనిమిటిఁ దునిమితి, వెనుక నెఱిఁగి పొక్కిపడితి నెలఁదిరో యచటన్. ఉ.రా.౪.౧౦౪.

గుఱుపె(వె, ర్పె, ర్వె)ట్టు. అ. క్రి. (గుఱు + పెట్టు.) గుఱకపెట్టు.

సీ. బెట్టుగఁ బలుమాఱు నిట్టూర్పులిచ్చుచు భీకరంబుగ గుఱుపెట్టుకొనుచు...గీ... బ్రాహ్మణి సుప్తిఁ బొందె. హరిశ్చ. ౫. ౫౫.

మ...అజుండు...కేల్దలగడై యుండంగ నిద్రించుచున్, గుఱువెట్టం దొడఁగెన్ గలల్గనుచు నిర్ఘోషంబుతో భూవరా. భాగ.౮.౭౧౩.

శా...కాలుం గేలు నెఱుంగకున్నకరణిం గన్మోడ్చి గుర్వెట్టుచున్...భాగ. ౧౦ పూ. ౨౧౮. అచ్చ. రా. యు. ౨౨౫.

వి. గుఱక, సుప్తరవము.

సీ. గుఱక యనంగను గుఱుపెట్టనంగను శోభిలుచుండును సుప్తరవము. ఆం. భా. ౧. ౧౪౨.

గుఱుపొడుచు. అ. క్రి. (గుఱు + పొడుచు) గుఱకపెట్టు.

సీ. లంక సొచ్చితి మంచు హుంకారములు సెల్లఁగలవరించుచు బిట్టు తెలియువారు, వీచులతాఁకున నేచునర్ణవరవ మడఁగిపోవఁగ గుఱుపొడుచువారు. భా. రా. యు. ౨౭౬.

గుఱుము. వి. బీజము, గింజ. (శ. ర-గుఱుమ. చిని.)

క. జీవుఁడు శుక్లచ్ఛాయా,భావితుఁ డైనప్పుడు విష్ణు భావించుటకున్, దా నెరవరి యగుఁ దద్గత,భావ మొసఁగు గుఱుము లేనిపండగు నెలవున్. భార. శాం. ౫. ౪౨౧. (గుఱుమ. ముద్రి.)

సీ. కొందఱు పండులఁ గొఱికి కొందఱు గన్నగుఱుముల గువ్వల తెఱఁగు దోఁచ,నప్పటి కప్పటి కాననంబున నైచికొని...భార. అను. ౫. ౨౮.

గుఱ్ఱపుఁజుక్క. వి. (గుఱ్ఱము + చుక్క) అశ్వినీనక్షత్రము. (శ. ర.)

గుఱ్ఱపుఁదోఁకలు. వి. బ. (గుఱ్ఱము + తోఁకలు) ధాన్యవిశేషము. ప్రబంధ. ౧౧౨.

గుఱ్ఱపుఁబీఁట. వి. (గుఱ్ఱము + పీఁట) ద్వారబంధముమీఁద నుంచెడుగుఱ్ఱపుమూతికొయ్య. (శ. ర.)

గుఱ్ఱపుఁబెరజు. వి. (గుఱ్ఱము + పెరజు) ఒకానొకజాతిసర్పము.

సీ...చిల్వగుదియలు ద్రాఁచులు పెరజులు గుఱ్ఱపుఁబెరజులచటఁ, గలవు...ద్వా. ౮. ౯౮.

గుఱ్ఱపుసారము. వి. (గుఱ్ఱము + సారము) సప్తస్వరములలో నొకటి, ధైవతము. (శ. ర.)

గుఱ్ఱము=గుఱము. వి. అశ్వము.

సీ. కళ్యాలఁ బదిలంబు గానిగుఱ్ఱంబులఁ గ్రొత్తముట్టున కియ్యకొలుపు వెరవు. భార. విరా. ౧. ౯౫.

గీ...ఎంచి చూడ, లక్షగుఱ్ఱంబు గాదె బలంబు మనకు. కృష్ణ. ౩. ౨౪.

చూపుగుఱ్ఱము=చూపులకు మాత్రమే గుఱ్ఱమువలె కనఁబడి పనికి ఉపయోగింపనివాఁడు.

ద్వి. ఒకవిచారము మాకు నొదవె నీరాజు, నుకెవాసి పనిపంద చూపుగుఱ్ఱంబు. ద్వి. హరిశ్చ. ఉ. ౧౪౯౬ పం.

గుఱ్ఱపుఁజదువు=నెమరునకు రానిచదువు, స్మృతికి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కాని చదువు. (వా- గుఱ్ఱములు నెమరువేయుజంతువులలోనివి కావు.)

జ: గుఱ్ఱము, గుఱ్ఱాలగోచ, గుఱ్ఱపుఁజుక్క, గుఱ్ఱపుఁదోఁకలు, గుఱ్ఱపుఁబీఁట, గుఱ్ఱపుఁబెరజా, గుఱ్ఱపుసారము, గుఱ్ఱమెక్కుడు.

గుఱ్ఱమెక్కుడు. వి. (గుఱ్ఱము+ఎక్కుడు) బాల్యక్రీడావిశేషము.

సీ. గచ్చకాయలు కిఱ్ఱుగానుఁగ త్రిప్పుళ్లు గుఱ్ఱమెక్కుడు మంటిగూండ్లు...హంస. ౩. ౧౪౬.

గుఱ్ఱు. వి. ౧. కోపించుటయం దగు ననుకరణము.

చ. కదిసిన నోరవోయి యొరుకబ్బపుకొంతులసత్పదార్థముల్, గదుకుచు నెట్టివారిఁ బొడగన్నను గుఱ్ఱని స్నేహసౌఖ్యముల్, మదికి నసహ్యమై శునకమార్గమునం జరియించుచున్న దుష్పదకవులెల్ల...వాసిష్ఠ. ౧. ౭.

౨. నిద్రాధ్వని, గుఱక.

ఉదా: నేను గుఱ్ఱు పెట్టి నిద్రపోవుదును. శ్లేష్మతత్త్వము గలవారలకు నిద్రలో గుఱ్ఱు ఎక్కువ.

జ: గుఱు, గుఱుగుఱ్ఱు, గుఱుపెట్టు, గుఱుపాడుచు, గుఱ్ఱుగుఱ్ఱు.

గుఱ్ఱుగుఱ్ఱు. వి. ('గుఱ్ఱు'నకు ఆమ్రేడితరూపము) ౧. దగ్గునపుడు వచ్చెడిధ్వని కనుకరణము.

సీ. గుఱ్ఱుగుఱ్ఱని కొల్లుకొల్లున దగ్గుచోఁ దవిలినచెవులు చిందర్లువోవ. విప్ర. ౪. ౧౯.

౨. మూలుగుటయం దగుధ్వని కనుకరణము.

వ...గుఱ్ఱుగుఱ్ఱున మూల్గుచు... ప్రబంధ. ౭౮౮.

గుల. పం. వి. ఆ. స్త్రీ. స్నుహి ౯.

గుల. వి. దురద, గులగుల. (బ్రా, వా.)

గులక. వి. ఒకవిధమైనఱాయి, గులకఱాయి.

ఉదా: సన్నగులకభూమి. గులకరేగడభూమి. (బ్రా.)

గులకరములు. వి. బ. మొలకలు. (చూ. గులకరములుగొను.)

జ: గులకరములుగొను, గులకరించు^{2}.

గులకరములుగొను. అ. క్రి. (గులకరములు+కొను) మొలకలెత్తు, గులకరించు.

వ...నునుఁజెమటం దడంబడి పులకరములు గులకరములుగొన హృదయానందకందం బగుకందుకంబు కరారవిందంబునం దమర్చి ... అనంతవిభ్రమంబుల జగన్మోహిని యై విహరించుచు నున్న సమయంబున...భాగ. ౮. ౩౯౬.

గులకరించు^{1}. అ. క్రి. ధ్వనిచేయు, శబ్దించు.

సీ. సరసిజద్వయముపై మొరయుతుమ్మెదపిండువలెఁ గాళ్లగజ్జెలు గులకరింప. వరాహ. ౪. ౧౨౮.

గీ...అంది,యలు గులకరింపఁ గొంత దవ్వరిగి యరిగి. వరాహ. ౩. ౧౨౬. గంధ. ౧౮౬.

జ: గులకరింత.

గులకరించు^{2}. అ. క్రి. అంకురించు; వ్యాపించు; వెలువడు, నిర్గమించు.

వ...మేనం బులకలు గులకరింప...సురా. ౯౬. (బ్రా. పా.)

గీ. మొలకనగవులు మొగమున గులకరింప. చంద్రా. ౩. ౯౨.

సీ. ఆణిముత్తెపుసరు లల్లనఁ జలియింపఁ గుండలంబులకాంతి గులకరింప. మల్లుపు. ౩. ౬.

సీ. మునుఁగువెట్టిన నేమి ముత్యాలకమ్మలక్రొమ్మించులీలలు గులకరించె. క్రీడా. ౯౫.

స. క్రి. వెలార్చు, బయలుపఱుచు.

వ...నిజాననాంభోజభాజనంబులం జొట్టినమైరేయంబు మగలకుఁ ద్రావించునెడ వారు వాసనార్పితసహకారపల్లవం బని చక్కెరమోవి చుఱుక్కున నొక్కినన్...కమనీయసీత్కారకంఠనాదభేదంబులం గులకరించుచున్...వసు. ౪. ౨౩.

గులకరింత. వి. (√గులకరించు^{1}) క్షుద్రజలజంతువిశేషము. హంస. ౪. ౧౮౬.

గులగుల^{1}. వి. ౧. ఎలుఁగుబంటి పుట్ట కోరాడుటయం దగు ననుకరణము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వ...చీమకుఁ జెదలునకు నెలుంగులు గులగులఁ బుట్టలు నిశితనిజనఖరకులిశకోటుల న్గోరాడ ...మనుచ. ౪. ౩౭.

౨. పక్షులకూఁత కనుకరణము.

క. కలవింకకలకలాకుల, వలభీగర్భములు సౌధ
వాటములు పురం,బులయందుఁ దుహినవేళలఁ,
జలి గులగులఁ గూయునట్టిచందం బొందెఁ.
శివరా. ౪. ౨౧.

వ...బిడ్డలారా యేలాగున నతిక్షుత్పిపాసాకులంబు లై కులాయకూలంబులం గులగులం గూసెదరని విలాపంబు సేయుచు...నైష.౧.౧౦౯.

౩. దురద. (శ. ర, బ్రౌ.)

గులగుల². వి. చూర్ణము.

చ. వెలఁదినిఁ జూపు మంచుఁ దొలివేలుపురాయ
నియెమ్ము లొక్కటఁ, గులగులగా నడంతు
నొ...అచ్చ. రా. సుం. ౨౨.

(బ.) ముక్కముక్కలు.

స్రగ్ధర. క్రుద్ధుఁ గోత్రాచలంబుల్ గులగుల లయి
పో గోతముల్గుద్దులీలఁ. మనుచ. ౪. ౯.

వ...మిట్టకోలల గులగుల లైనకిరీటంబులనుండి రాలినవజ్రమౌక్తికరజోగణంబుచవి మరగి ముఱుగకుండ నుప్పుఁగండలు పెట్టఁ జూచుపిశాచమందగామినుల క్రందును... కాళ. ౨. ౬౨.

వ... గులగుల లై పడుకిరీటంబులును డొల్లుతలలును...భా. రా. యు. ౧౯౬౬.

గులగులయగు, **గులగులలగు**=శిథిలమగు, నలఁగినదగు.

చ... గులగులయయ్యె గబ్బినునుగుబ్బలు ముద్దు
మొగంబు వాడెఁ గెం,దలిరుకటారివానిబెడి
దంపుదురంబు విభుం డొనర్పఁగఁ. శుక. ౧.
౨౧౫.

క. అని శ్రీపతి యానతియి,చ్చిన మందల విడిచె
నతని సిద్ధవిభుఁడు వాఁ,డును గులగుల లై లా
వగ,లినమై విదిలించుకొనుచు లేచెఁ గిదుకు
చుఁ. పాండు. ౪. ౨౯౭.

సీ. కూర్మాధిపునివెన్ను గులగులల్గా బిట్టు మట్టుదు
మే మాటమాత్రలోన. రాజ. చ. ౨. ౫౭.

గులప. వి. అశ్వపాలకుఁడు.

సీ. గుల్లా మన గుఱ్ఱాలగో చనఁగా గులప యనం
గఁ దగు నశ్వపాలకుండు. ఆం. భా. ౨.
౨౦౪.

గులము. సం=గుడము.

గులాబి. వి. (హిం. గులాబ్) పుష్పవిశేషము. (శ.ర)

గులాము. వి. (హిం. ఘులామ్. క. గులామ.తు. గులామె.) ౧. దాసుఁడు, బానిస; దాసి.

క. ఇత్తడి పుత్తడి యగునే, తొత్తుది నగ లెన్ని
యిడిన దొరసా నగునే, యుత్తమకులుఁ డ
వునాదా, లత్తుకు సరి చేరినను గులాము గు
లామే. (అడిదముసూరనచాటువు.)

౨. బిచ్చము.

గీ. ధాన్యముష్టి గులామెత్తి దాన నిత్య,మేకతం
బునఁ దా స్వయంపాక మాచ,రించి సాపా
టుఁ జేయుదు నంచు నతని, మొఱఁగి తనయిం
టి కేఁగి ముమ్మలు భుజించు. వైజ. ౨.౧౨౨.

చ. లలనరో యెందు నీ విఁక గులామునకుఁ జ
న వద్దు...వైజ. ౨. ౧౨౯.

విణ. హీనుఁడు.

సీ. చెల్లుసెల్లముల కీక్షింప నిచ్చినసొమ్ము మగుడ
నీలేనికోమటిగులామ. వేం. పంచ.౧. ౭౬౩.

సీ. మానాభిమానముల్ మాని ప్రవర్తించుమంకు
గులాములు మంత్రు లైరి. వేణు.౩౫.

గులి. సం. వి. ఈ. స్త్రీ. ౧. ఉండ, మాత్ర; గోలీ, బాలు రాడుకొను చిన్నజాతియుండ. ౨. రోగభేదము.

గులింకము. సం. వి. అ. పుం. పిచ్చిక. (విల్యమ్సు.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గులిబి=గుళిమి. ఆం. భా. ౧. ౧౩౪.

గులిమి=గుబిలి², గులిబి. వి. కర్ణమలము, పింజూషము.

సీ... కర్ణమలనామ మొప్పను గులిబి నా గుబిలి
నా గులిమి యనఁగ. ఆం. భా. ౨. ౧౩౪.

జ: గులిమికదురు.

గులిమికదురు. వి. (గులిమి + కదురు) గులిమి తీసికొనెడుకదురు, గుళిమితెడ్డు. (శ. ర.)

గుల్ఫము. సం. వి. అ. పుం. చీలమండ.

గుల్మకేతువు. సం. వి. ఉ. పుం. అమ్లవేతసము, పుల్లప్రబ్బలికీ.

గుల్మము. సం. వి. అ. పుం. న. ౧. బోదెలేనితీఁగ, తుప్ప, మొ. ౨. పొద, గుల్మిని. ౩. ప్లీహము, ఎడమపార్శ్వమున నుండుపచ్చనిమాంసఖండము. (వై. ని.) ౪. ప్లీహము పెద్ద దగురోగము. (వై. ని.) ౫. తొమ్మిది రథములును తొమ్మిది యేనుఁగులును ఇరువదేడు గుఱ్ఱములును నలువదేవురు కాల్వురును గలసేన. ౬. సైన్యరక్షణము. (మే.ని) ౭. గ్రామరక్షకభటస్థానము, పల్లెయందలితాణా. (ఆ. ని.)

గుల్మమూలము. సం. వి. అ. న. అల్లముకీ.(వాచ)

గుల్మి. సం. విణ. (న్. నీ. న్) గుల్మరోగము గలవాఁడు.వి. ఈ. స్త్రీ. ౧. ఆమలకి, ఉసిరికకీ. ౨. లవలి, ఒకానొకతీఁగ. ౩. ఏలకి కీ. ౪.గుడారము, డేరా.

గుల్మిని. సం. వి. ఈ. స్త్రీ. ఉలపము, పొద.

గుల్యము. సం. విణ. (అ. ఆ.అ) మధురము, తియ్యనిది.

గుల్ల. వి. (సం. క్షుల్లకః) ౧.జలజంతువిశేషము,క్షుద్రశంఖము.

గీ. క్షుద్రశంఖము దనరారు గుల్ల యనఁగ. ఆం.
భా. ౧. ౧౬౧.

సీ...ఉలుచలఁ జిఱుతగుల్లల నమలుచు...గీ.తన
రుబకపంక్తులకు...ఆము. ౨. ౫౩.

౨. చింతపండు మొదలగువానిమీఁద నాచ్ఛాదకముగా నుండి కోశమువలె బోలుగా నుండుపదార్థము. (ఉదా: చింతగుల్ల, మొ.)

గీ...అన్నిశాచరుని నొడిసి, కాలు వట్టి మీఁదికి
నెత్తి నేలతోడ, నొడలు గుల్లలతిత్తిగా నుది
కి చంపె. భా. రా. యు. ౭౨౦. ప్రబోధ.
౫. ౯౯.

౩. బొబ్బ, పొక్కు. (శ. ర.)

౪. కప్పచిప్ప, శంబూక. (శ. ర.)

విణ. ౧. అల్పము.

క. ఇల్లాలు మెలఁగకున్నను, గుల్లా సౌఖ్యంబు ప
తికిఁ గొండంతైనన్, ఇల్లాలు మెలఁగుచున్న
ను, గొల్లా సౌఖ్యంబు పతికి గోరంతైనన్.
శేష. ౧. ౧౩౯.

౨. బోలు, గట్టిది కానిది.

ఉదా: గుల్లకంటె, గుల్లమురుగులు.

పెనుగుల్ల=శంఖము.

సీ. పునుకయుం బెనుగుల్లయును గేలుదమ్ముల నంచ
లమాడ్కిఁ బాటించువాఁడు. గీ...ముక్కం
టియును వెన్నుఁడును ననంగఁ, బొల్చునా
వేల్పు కబ్బంబుఁ బ్రోచుఁ గాత.ద్వా.౧.౪౦.

జ: గుల్లకాఁడు, గుల్లకావి, గుల్లకాసు,గుల్లనేఁత, గుల్లపడు, గుల్లపఱచు.

గుల్లకాఁడు. విణ. (గుల్ల + కాఁడు)-అంతస్సారము లేనివాఁడు - ఏమియు లేనివాఁడు, అకించనుఁడు.

'గుల్లకాఁడై మనయింటిగుఱుతు లడుగ వచ్చెని'
క్షేత్రయ. (శ. ర.)

గుల్లకావి. వి. (గుల్ల+కావి.) కొంచెము నీలపుడాలు గల ఎఱుపు. (చి. ని.)

సీ. నిజకటీతటిఁ జెక్కునీలంపుఁబిడిబాఁకు కనక
శాటిక గుల్లకావి గట్టి. బహు. ౪. ౧౩౧.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. తనతనూరుచిపైనిఁ దగ నుల్లసిలుగుల్ల కావి నాఁ
గనకాంశుకంబు దనర. రా. వి. ౧. ౧౫.

గుల్లకాసు. వి. (√ గుల్ల.) ౧. బోలుగాఁ జేసిన కాసు. (వా) ౨. అల్పమైన నాణెము, వెల తక్కువ నాణెము.

ఆ. ...వెంట గుల్లకాసును రాదు. వేమన. ౧. ౧౫౦.

సీ. ఆటమటించినఁ బట్టెఁడంత సాదము గాక
కాదేని యొకగుల్లకాసు గాక...గీ ... ఈగి
న్నె మమ్ము, వంటివారలు గొన నెంతవారల
య్యా. వి ప్ర. ౫. ౧౯.

గుల్లనేఁత. వి. (√ గుల్ల.) పలుచగా నేసిన నేఁత, బాగుగా గట్టన లేని నేఁత. (వా.)

గుల్లపడు. అ. క్రి. (గుల్ల + పడు) అవమానపడు. (చూ. గుల్లపఱచు.)

గుల్లపఱ(ఱు)చు. స. క్రి. (√ గుల్లపడు) అవమానపఱుచు.

ద్వి. నిను నేఁడు ముఖమున నెత్తురు ప్రామి, కొని
గుల్లపఱుపక కొలికికి రావు. ద్వి. హరిశ్చ. ఉ.
౧౬౭ పం.

గుల్లాము. వి. ౧. అశ్వపాలకుఁడు.

సీ. గుల్లా మన గుఱ్ఱాలగో చనఁగా గులప యనం
గఁ దగు నశ్వపాలకుండు. ఆం. భా. ౨. ౨౦౪.

౨. (=గులాము) దాసుఁడు.

ఆ. కూలి నాలి చేసి గుల్లాముపనిఁ జేసి, తెచ్చి
పెట్ట నాలు మెచ్చ నేర్చు. వేమన. ౧. ౬౩.

గుళి(లి)క. సం. వి. ఆ. స్త్రీ. ౧. ఉండ; మాత్ర; గోలీ. ౨. క్రీడాకందుకము, ఆటబంతి. ౩. ముత్తెము. (విల్యమ్సు)

గుళిగ. వి. (సం. గుళికా) ఘుటిక, ఉండ.

క. గుళిగ లోనరించి నీడం, గిలగిలలుగ నార్చి
నారికేళపుబుఱ్ఱం, జెలు వొంద దాఁచి మే
హంబుల ననుపానముల నీయఁ బోవున్...
చికి. ౨. (చి. ని.)

గుళుంఛము. సం=గుళుచ్ఛము. (కల్ప)

గుళుచ్ఛము. సం. వి. అ. పుం. గుచ్ఛము, పువ్వులు లోనగువానిగుత్తి.

గుళ్లు. వి. బ. కుందెనగుడి యను బాలక్రీడావిశేషము.

సీ. కుప్పిగంతులు పిడిగ్రుద్దులాటలు పిల్లదీవులు
గొబ్బిళ్లు గూవనాలు. గీ. గుళ్లు దాఁగిలిమ్రుచ్చు
లు గోడిపట్టెలు...వి. పు. ౮. ౨౦౩.

గువాకము. సం. వి. అ. పుం. పోఁకచెట్టు.

గువ్వ. వి. ౧. కపోతభేదము, అడవిపావురము. (శ. ర-దీని భేదములు :- కుసుకుటగువ్వ, పొడగువ్వ, పచ్చగువ్వ, చిటిగువ్వ, రాగువ్వ, ఎలుబొంతగువ్వ. బ్రౌ) హంస. ౩. ౧౩.

౨. పక్షి, పిట్ట.

సీ. పిట్ట పక్కి పులుఁగు జిట్ట గువ్వ యనంగఁ బ
క్షిసామాన్యమై పరఁగుచుండు. ఆం. భా. ౨.
౯౬.

జ: గువ్వకరి, గువ్వకరిగొను, గువ్వకుత్తుక, గువ్వకుత్తుకపడు, గువ్వకోలుకొను, గువ్వగుత్తి, గువ్వగుత్తుక, గువ్వరాయి.

గువ్వకరి. వి. (గువ్వ + కరి) విజృంభణము.

మ. తరుణి యొకర్తు పాదమునఁ దన్నినఁ గ్రొన్న
నగుంపునున్నిగిన్, మెఱసి యశోకభూజము
విమిశ్రితతత్పదయావకద్రవ,స్ఫురణమెచూ
పఁ దోడివిరిబోణులకుం బువు లంచుఁ దెల్పె
ని,ర్భరగతి వ్రాలునమ్మధుకరమ్ములు గువ్వకరిన్
నటింపఁగన్. భోజసుతా. ౩. ౨౬.

గువ్వకరిగొను. అ. క్రి. (గువ్వకరి + కొను.) విజృంభించు, రేఁగు.

సీ. పిడికెఁడుపూరికై బెడిదంపుసాహసం బెట్టు
చేసితి వని తిట్టువారు. గీ. నై దినంతులు గొ
ట్టుచు నమ్మునీంద్రు, గువ్వకరిగొని కడు వెఱఁ
గుడువఁబఱచి...వరాహ. ౧౦. ౪౧.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ద్వి. కలయఁ బౌరులు గువ్వకరిగొని దూఱఁ, దలవంచుకొని వీడు దడయక వెడలి. ద్వి.హరిశ్చ. పూ. ౧౬౮౫ పం.

క. అచ్చోటితీర్థవాసులు, వచ్చి తగునె నీకుఁ బుణ్యావాహిని నిటు వా, క్రుచ్చితి పని వడి నందఱు, గచ్చ కడలినట్లు గువ్వకరిగొని తిట్టన్. జై. భా. ౮. ౭౨.

గువ్వకుత్తుక. వి. (గువ్వ+కుత్తుక.) ఆఁకలిచేత కలుగుహీనస్వరము.

క. మితి గడచిన ఋణదాతలు, వెతవెట్టఁగ నూరు చొరక వెలి వెలిఁ దిరుగన్, దలఁ గూడు లేక యాఁకటఁ, గుతిలపడు నతండు గువ్వకుత్తుకతోడన్. పాండు. ౩. ౨౦.

గువ్వకుత్తుకపడు. అ. క్రి. (గువ్వకుత్తుక+పడు) -ఆఁకలిచేత హీనస్వరము గలవాఁ డగు-కృశించు.

ద్వి. నెవ్వగఁ గుందుచు నీరసాన్నములఁ, గ్రొవ్వి బల్తురె గువ్వకుత్తుకపడక. ద్వి. హరిశ్చ. ఉ. ౧౨౭౦ పం.

గువ్వకోలుకొ(ల్కొ-)ను=గువ్వకరిగొను.

గీ. కడుపు చుమ్మలుచుట్టఁగాఁ గన్నకన్నె,చిలుక నెడఁబాసి యేరీతి నిలుచువాఁడ, నెక్కడివివేక మన మంత్రు లెల్లఁ గదిసి, కువలయేంద్రునితో గువ్వకోలుగొనుచు.

గీ. మాను మీమోహ మని తెల్పి ... శుక. ౧. ౩౭౨, ౩౭౮.

గీ. గొంట వనియెఁ దిలోత్తమ గూర్మిఁ గొసరె, ధాన్యమాలిని పుంజికస్థల యదల్చె, దివిజకామిను లీరీతిఁ దిరుగువాఁజె, గువ్వకోల్కొంచుఁ దమలోన నవ్వుకొంచు. మనుచ. ౩. ౧౦౯. శుక. ౨. ౧౦౯.

గువ్వగుత్తి(క). వి. (√గువ్వ) కపోతాంఘ్రి ♣.

సీ. గువ్వగుత్తిక యన గువ్వగుత్తి యనంగఁ జనుఁ గపోతాంఘ్రి...ఆం. భా. ౨. ౬౫. (ప్రా-పా.) హంస. ౮. ౧౦.

గువ్వగుత్తుక. వి.(గువ్వ+గుత్తుక) కపోతాంఘ్రి ♣. (శ. ర.)

గువ్వరాయి. వి. (గువ్వ+రాయి) మొరపరాయి. (ప్రా)

గుసగుస. వి. ౧. రహస్యపుమాటలచప్పుడు (శ.ర.) ౨. సల్లాపము; గుసగుసధ్వనితోఁగూడినరహస్యపుమాట.

సీ...గుసగుస ముచ్చట యన,సల్లాపసంజ్ఞయై యుల్లసిల్లుచు నుండు...ఆం. భా. ౧. ౧౧౭.

గీ. చేరి చెవిలోన గుసగుస ల్చెప్పినట్లు,మోహమున వాని చెక్కిట మోముఁ జేర్చు. కళాం. ౨. ౭౩.

జ: గుసగుసలఁబోవు, గుసగుసలాడు.

గుసగుసలఁబోవు, గుసగుసలువోవు=గుసగుసలాడు. (√గుసగుసలు)

వ...నిన్న మనము విన్నది నిజంబై తోఁచుచున్నది చూడుఁడు చూడుం డని గుసగుసలంబోవువారును...ఉ. రా. ౬. ౩౮౩.

క. పాసఁగ దడి యనుచు మంత్రులు, గుసగుసలంబోవ రాజకుంజరుతోడన్. శుక. ౧. ౩౧౫. విజ. వి. ౩. ౩౭.

సీ. అపుడు వచ్చినవార లౌఁ జెలి యెవతె యీ కొమ్మ యంచును గుసగుసలువోవ. కువల. ౨. ౨౯.

గుసగుసలాడు=గుసగుసలఁబోవు. అ. క్రి.(గుసగుసలు+ఆడు.) ౧. రహస్యముగా మాటలాడు.

(వ్యవ) వా రిద్దఱు గదిలో గుసగుసలాడుచున్నారు.

వ...మాటిమాటికిఁ గొరవివిరిగుత్తిపై వ్రాలి యెగయుభసలపంక్తిఁ గొమ్మ పుష్పమంజరులు గ్రా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యముసలం బని గుసగుసలాడుచు... రా. వి. ౩. ౧౧౪.

చ. ముసిముసినవ్వు మోముపయి ముచ్చటలాడ ర
వంద మ్రోఁతతో,గుసగుసలాడ నంచగమి గూ
డఁ జనెన్ జెలి శౌరిమ్రోలకున్. ముకుంద. ౩.
౨౪౩.

గుహా. సం. వి. ఆ. స్త్రీ. ౧. కొండయందలిబిలము. ౨. దాఁగుట. ౩. పల్లము. ౪. హృదయము. ౫. బుద్ధి, మనీష. ౬. ముయ్యాకుపొన్న ‡.

గుహాము. సం. వి. అ. పుం. గుజ్జము.

గుహాషష్ఠి. సం. వి. ఈ. స్త్రీ-కుమారస్వామి జన్మించినషష్ఠి-మార్గశీర్ష శుక్లపక్షషష్ఠీతిథి, కుమారషష్ఠి.

గుహాశయము. సం. విణ. (అ. ఆ. అ) గుహయందు శయనించునది. వి. అ. పుం. ౧. పరమాత్మ. ౨. సింహము, మొ.

శ్లో. సింహవ్యాఘ్రవృకా ఋక్షతరక్షుద్వీపినస్త
థా,బభ్రుజంబుకమార్జాలా ఇత్యాద్యాస్స్యు
ర్గుహాశయాః. (కల్ప)

గుహీనము. సం. వి. అ.న. అడవి. (కల్ప.)

గుహుఁడు. సం. వి. అ. పుం. ౧. కుమారస్వామి. ౨. ఒకనిషాదరాజు. (రామునికి మిత్త్రుఁడు. శృంగిబేరపురమునకు రాజు.)

గుహేరుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) రక్షకుఁడు, కాచువాఁడు. వి. అ. పుం. కమ్మరి.

గుహ్యకుఁడు. సం. వి. అ. పుం. దేవయోనివిశేషము. (వీరు కుబేరునియనుచరులై యతనినిధులను రక్షింతురు)

గుహ్యకేశ్వరుఁడు. సం. వి. అ. పుం. కుబేరుఁడు.

గుహ్యదీపకము. సం. వి. అ. పుం-తాను గనఁబడకుండ వెలుతు రిచ్చునది-మిడుఁగుఱుఁబురుగు.

గుహ్యపుష్పము. సం. వి. అ. పుం-అంతఃకుసుమము, దాఁగినపువ్వులు గలది-అశ్వత్థము, రావి ‡.

గుహ్యము. సం. విణ. (అ. ఆ. అ) రహస్యమైనది. వి. అ. పుం. ౧. వంచన, దంభము. ౨. తాఁబేలు. న. ౧. ఏకాంతము, రహస్యవిషయము. ౨. మగగుఱి. ౩. ఆఁడుగుఱి.

గూ

గూండ్ర=గుండ్ర^{3}. వి. గ్రుడ్లగూబకూఁత. (శ.ర.) జ: గూండ్రించు.

గూండ్రించు. అ. క్రి. (√గూండ్ర)-గ్రుడ్లగూబ-కూయు. (శ. ర.)

గూఁటి. వి. (సం. ఘృష్టిః) పంది, సూకరము. (శ. ర.)

గూఁటిగువ్వ. వి. (గూఁడు+గువ్వ) ఈఁకలు రాల్చినపక్షి.

గీ... గూఁటిగువ్వన నణు జనఁ గుఱు జనంగ,నీఁ
కరాల్చినపక్షి యౌ నిందుపాళి. ఆం. భా.
౨. ౯౮.

గూఁడు. వి. జౌ. (బ. గూండ్లు,గూఁడులు. క. తు. గూడు. త. మ. కూడు) ౧. కులాయము, పక్షిగృహము.

క. తనరె బలిభుక్తతులు నిం,డినగ్రామశ్రీలకటిలీ
నీలము లగుటన్,గనియెఁ దృణగ్రాహితననఁ,
గొనుకసవులఁ జైత్యతరుల గూండ్లిడు భ్రమ
లన్. ఆము. ౪. ౧౩౨.

ఉ. క్రూరవనేభదంతహతకుడ్యపరిచ్యుతవజ్రపం
క్తిఁ బొ,ల్పారుమిడుంగుఱుంబురువు లంచు
వెసన్ గొనిపోయి పొంత శృం,గారవనద్రు
మాళి గిజిగాఁడులు గూఁడులఁ జేర్చు దీపి
కల్,గా రహిఁ గృష్ణరాయమహికాంతునిశా
త్రవపట్టనంబులన్. మనుచ. ౧. ౩౬.

సీ. చెవిగూఁట నెలకొన్నకవపిట్టకివకివల్ మొనసి

నాదబ్రహ్మమినుమడింప. చంద్రా. ౩. ౮౯.
ఆం. భా. ౨. ౯౯.

౨. గోడయందు దీపము మొదలగునవి యుంచుట కేర్పఱుపఁబడినగుంట.

గీ. తనగృహంబున గూఁటిలోఁ దలుపుమూలఁ,
బిడుతలో నాయకుఁడు దాఁచి పెట్టినట్టి,మా
డ లర్పించి...శుక. ౩. ౧౩౧.

౩. పంజరము.

సీ...గూఁడు, చాట పంజర మనఁ జను...ఆం.
భా. ౨. ౧౬౮.

క. అలనాఁటినన్ను మఱచితె, నిలు నిలుమీ తగి
నయాజ్ఞ నీ కిదె యనుచుం, బులుఁగుల శ్రేణి
మహేంద్రుం, డలుఁగులపెనుగూఁటఁ జిక్క
నట్టుగఁ జేసెన్. పారి. ౫. ౨౭.

౪. ఆకుగుడిసె. (శ. ర.)

౫. సులోచనము, మొ. పెట్టుకొనెడిగొట్టము.

ఉదా: సులోచనముగూఁడు, కత్తులగూఁడు. (బ్రౌ)

లక్కగూఁడు=౧. ఇంటిదూలము మొదలగువాని యందు పురుగులు నివసించుటకు మంటితో ఏర్పఱచుకొనెడిగూఁడు. (ఇది శుభసూచక మని వాడుక.) ౨. కుండలము మొదలగువానిలో రత్నములు స్థాపించుటకు ఏర్పఱచినగుంట.

చ. తొలుమలరాతితో నొరయుతూఱుపుఁదొ
య్యలిముత్తియంపుఁగుం, డలమునమానికంబు
పడినం గనుపట్టెడులక్కగూఁడు నాఁ, జలువ
లఱేనియప్పొడుపుఁ జాయఁ దొఱంగినకందు
దోఁచె...పారి. ౨. ౪౫.

వాడుకలోని ప్రయోగవిశేషములు :_ బండిగూఁడు గట్టిగా లేదు. కోళ్లగూఁడు. కుఱుపు గూఁడు పోసినది. ఱెక్కగూఁడు విఱుగఁ దన్నెను.

జ: గూఁటిగువ్వ, గూఁటికానుపు, గూఁడుపుట్టువు, గూఁడుబండి.

గూఁడుకానుపు(న్పు). వి. (గూఁడు+కానుపు) నీడోద్భవము, పక్షి.

దండకము...రాచూలి దా నప్పు డాగూఁడుకా
న్పుం దొరం గూర్చి డెందంబునన్ నిల్పుడున్
...అచ్చ. రా. యు. ౧౬౧, సుం. ౫౭.

గూఁడుపుట్టువు=గూఁడుకానుపు. (గూఁడు + పుట్టువు.)

గీ. అట్టు లెడ లేనికడిమిఁ గయ్యం బొనర్చు,జడ
బ్రతుకుగూఁడుపుట్టువుసామిమీఁదఁ, గినిసి
కైదువ కేల నంకించి రక్కసుండు గాల్లను
ఱెక్కలుఁ జెండివైచె. అచ్చ. రా. అర.
౭౫.

గూఁడుబండి. వి. (గూఁడు+బండి) గూఁడువలె చాఁప కట్టినబండి. (శ. ర.)

గూటము=గూటాము. వి. (సం. కూటః. క. తు. గూట) ౧. డేరామేకు.

చ. సమముగ మిట్టపల్లములు చక్కఁగఁ జేయుచుఁ
జొట్టునీరువా,టముఁ గని నాల్గువంకల గుడా
రము లెత్తిరి జీనిపట్టుప,గ్గములు బిగించి గూ
టములఁ గట్టి సరాతులఁ గూర్చి ముందటం,
గొమరగుపైఁడితీవపనికుట్టుఁజప్పరముల్ చె
లంగఁగన్. వాల్మీకి. ౩. ౯౬.

౨. గుంజ. (శ.ర.) ౩. వడ్లవాఁడు మాదిగవాఁడు దూదేకులవాఁడు మొదలగువారు ఉపయోగించెడుపనిముట్టు. (శ. ర, బ్రౌ.)

గూటాము=గూటము. (శ. ర.)

గూటిపఱమే. స. క్రి. కప్పిపుచ్చు.

గీ. ఆకెటుకు గూటిపఱచి గయ్యాళితపసి, యెంత
ప్రియములు సెప్పిన నియ్యకొనక, చంద్రభా
నుని పేరన్న సైఁప కట్లు, పక్షపాతంబు మీ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అనుపేక్షసేసె. చంద్ర. ౧. ౧౩౪. (ప్రయోగాంతరము లేదు)

గూడ. వి. (క. తు. గూడె. త. మ. కూడై) ౧. పుష్పములు మొదలగునవి యుంచెడిబుట్ట, సజ్జ.

సీ...విరుల,తోమాలెలు... గూడ నునుచు ...ఆము. ౫. ౩౮.

౨. భక్ష్యములు మొదలగునవి పెట్టికొనుబుట్ట.

క...పూరీలు...ఆదిగాఁ గలభక్ష్యంబులు గూడల నించి...హంస. ౧. ౧౦౫.

౩. వానకు తడియకుండ తలపైని వేసికొనెడిగూడ.

మ. వసతు ల్వెల్వడి వానకై గుడిసె మోవక్ రాక తా నానియే,వసగా నిల్చినజమ్ముగూడ... ఆము. ౪. ౧౩౩.

౪. దొప్ప.

చ...ఒకయోగికి భిక్షము తోలుగూడచేఁ, దివిచిన వేఁడిపాయసముఁ దెచ్చి రయంబునఁ బెట్టె...భోజరా. ౩. ౫౫.

౫. పల్లమునుండి మెరకకు నీళ్లు తోఁడెడివెదురుగూడ. (వా)

౬. జలసముత్క్షేపపాత్రము, ఓడలో చొచ్చిననీళ్లను తీసివేయుపాత్రము.

గీ...విలసిల్లు గూడ యనఁగ, జలసముత్క్షేపపాత్రంబు చంద్రమౌళి. ఆం. భా. ౧. ౧౫౭.

౭. వైష్ణవులు తిరుమణిపెట్టె మొదలైనవి ఉంచి చంకను తగిలించుకొనెడుతాటాకులబుట్ట, తిరుపగూడ. (శ. ర.) ౮. మత్స్యములను బట్టెడుసాధనవిశేషము. (శ. ర)

చెప్పుగూడ=చెప్పట్లమీఁద దొప్పవలె నుండు భాగము.

గీ. అనుచు నాల్గుదెసలు నరసి యెద్దియు సమకూడకున్నఁ జెప్పుగూడ యొకటి, తెచ్చి దానఁ దిగిచి తిగిచి మూఁకుటఁ బోసి,పెట్టెఁ బాయసంబు భిక్షుకునకు. భోజరా. ౩. ౪౬.

జ: గూడకట్టు, గూడకొంగ, గూడబాతు.

గూడకట్టు. వి. (గూడ + కట్టు) కచ్ఛము లేకుండ కట్టినబట్టకట్టు. (శ. ర, వా.)

గూడకొంగ. వి. (గూడ + కొంగ) పెద్దకొంగ. (బ్రా)

గూడపాల. వి. మామెన, శారిబ తీ. (శ.ర.)

గూడబాతు. వి. (గూడ + బాతు) పెద్దకొంగ. (బ్రా-బకవిశేషము. శ. ర.)

సీ...సాళ్వము డేగ గూడబాతుల్లంగి కుందటీల ...ఆది యైనపక్షు లతఁడు దీర్చు. హంస. ౩. ౧౩. ఆం. భా. ౨. ౯౮.

గూడారము=గుడారము. (త. కూడారమ్.)

సీ. కొఱలు గుడారము గూడారము గుడారు గూడారనఁగను నాల్గు పటగేహ, నామధేయంబులు...ఆం. భా. ౨. ౧౫౯.

ద్వి. గూడారములు దెరల్గొల్లెన ల్వన్ని, వేలములుదప్పక విడిసె నుత్సుకత. పండితా. పర్వ. ౩౫౦ పా. కు. సం. ౧౧. ౬౦౦.

గూడారు=గుడారము. ఆం. భా. ౨. ౧౫౯.

గూడెము=గోడెము. వి. బోయపల్లె, పక్కణము; పల్లె.

గీ. గూడె మని గోడె మని యనుకొందు రార్యు, లెల్లఁ బక్కణమునకు బాలేందుమౌళి. ఆం. భా. ౨. ౨౩.

మ. తుటుమై యొక్కటఁ గూడి గూడెపుఁగిరాతుల్ ...వేం. పంచ. ౨. ౧౯౨.

సీ. విన్నక్రొమ్ముడివాఁడు వెండిగుబ్బలిగూడె మేలువాఁ డుడివోని మేలువాఁడు. అచ్చ. రా. బాల. ౧౩.

ఉదా: గొల్లగూడెము, ఈంద్రగూడెము, మొ.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గూఢచారి. సం. విణ. (న్. ణీ. న్) గూఢముగా సంచరించువాఁడు.

గూఢచారుఁడు. సం. వి. అ. పుం. చారుఁడు, వేగులవాఁడు.

గూఢనీడము. సం. వి. అ. పుం-గూఢ మగుగూఁడు కలది-కాటుకపిట్ట.

గూఢపథము. సం. వి. అ. పుం. ౧. రహస్యమార్గము. ౨. అంతఃకరణము.

గూఢపాత్తు. సం. వి. త్. పుం=గూఢపాదము.

గూఢపాదము. సం. వి. అ. పుం-కానరానికాళ్లు గలది-పాము.

గూఢపురుషుఁడు. సం. వి. అ. పుం. చారుఁడు, వేగులవాఁడు.

గూఢపుష్పకము. సం. వి. అ. పుం. వకుళము, పొగడచె.

గూఢఫలము. సం. వి. అ. పుం. రేఁగుచె.

గూఢమణి. సం. వి. ఇ. స్త్రీ. బాలికాక్రీడావిశేషము.

శ్లో. రత్నాదిభిర్వాలుకాదౌ గుప్తైర్ద్రష్టవ్యకర్మ
భిః, బాలికాభిః కృతా క్రీడా నామ్నా గూ
ఢమణిస్స్మృతా.

గూఢమార్గము. సం. వి. అ. పుం. ౧. సారంగము. ౨. రహస్యమార్గము.

గూఢము. సం. విణ. (అ. ఆ. అ) రహస్యమైనది.

గూఢమైథునము. సం. వి. అ. పుం-గూఢమైనమైథునముకలది-కాకి.

గూఢవర్చస్కము. సం. వి. అ. పుం- గూఢమైనపురీషముకలది-కప్ప.

గూఢవల్లిక. సం. వి. ఆ. స్త్రీ. అంకోలము, ఊడుగుచె.

గూఢసాక్షి. సం. విణ. (న్. ణీ. న్) గుట్టుసాకిరి, ప్రతివాది చెప్పునది రహస్యముగాఁ బొంచి యుండి వినుటకై ఏర్పఱపఁబడినసాక్షి.

గూఢాంగము. సం. వి. అ. పుం. తాఁబేలు.

గూఢాంఘ్రి. సం. వి. ఇ. పుం- కానరానికాళ్లు కలది-పాము.

గూఢోత్పన్నుఁడు. సం. వి. అ. పుం. ఒకనిభార్యయందు మఱొకనికిరహస్యముగాఁబుట్టినకొడుకు. (ఇట్లే: గూఢజుఁడు, మొ.)

గూఢోత్ముఁడు. సం. వి. న్. పుం. పరమాత్మ.

గూథము. సం. వి. అ. న. విష్ఠ, పురీషము.

గూద. వి. (సం. గుదమ్. క. గూదె) క్రిందికి దిగినగుదము. (బ్రౌ)

గూన. వి. నతభాండము, లోఁతుకుండ.

సీ...నతభాండసంజ్ఞ గూన యనఁ బరఁగు. ఆం
భా. ౨. ౨౪౬.

చ...ఓపుగతి గూనల నూనియ నించి ... ఆము.
౧. ౭౩.

గూనివాఁడు. వి. (√గూను) గూను గలవాఁడు.

గీ. గూనివాఁడును బిచ్చుకకుంటు గుజ్జు...భార.
అను. ౫. ౧౦౪.

గీ...గూనివాఁ డనంగఁ, బరఁగుఁ గుజ్జుండు...
ఆం. భా. ౨. ౧౨౧.

గూను. వి. దే. (క. తు. గూను. త. మ. కూన్) వీపుమీఁద వంపుగా నున్నభాగము.

సీ. దురితాత్మురాలు మంథర సహింపఁగ లేక గు
నుకుపర్వున గూను గునియ నేఁగి. దశా. ౭. ౩.

సీ. బొక్కిఱొమ్ములు లోఁతుపాట్లు మిడిగ్రు
డ్లు గూనివీపులు నిడుఁగ్రొంకి వ్రేళ్లు. ఉ. హ
రి. ౨. ౧౨౨. కాశీ. ౩. ౧౩౭. ఆం. భా. ౨.
౧౨౪.

జ: గూనివాఁడు, గూనుగిలు, గూనువోవు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గూనుఁడు. సం. విణ. (అ. ఆ.అ) విష్ఠించినవాఁడు.

గూనుగిలు(ల్లు). అ. క్రి. (√గూను) వంగు.

గీ. అతివ దిరుగుఁ బ్రదక్షిణం బభవుగుడికిఁ, గుచ
భరంబున నరగౌను గూనుగిలఁగ. శివరా. ౨.
౨౧.

ద్వి...తత్కంధరమున, గూనుగిల్లఁగ నెత్తుకోలు
గుం డొకటి,గట్టి...నవనాథ. ౫. ౨౩౯పా.
౨ వం.

వ... చరణఘట్టనంబున ... కపటకిటిజరఠకమఠ
భుజగపరివృఢులు గూనుగిల్లఁబడన్...కాశీ.
౬. ౧౭౫. (ఇట 'పడు' స్వార్థమున.)

గూనువోవు. అ. క్రి. (గూను+పోవు) గూను కలది యగు.

సీ. అనిశంబు వీఁడు వాఁ డనక యెక్కఁగ వేల్పు
టేనుఁగునకు వీపు గూనువోయె. వరాహ.
౧౦. ౧౫.

గూబ¹. వి. (సం. ఘూకః. క. గూబె.) ౧. గ్రుడ్లగూబ.

క. ఎఱసంజ దాసనంబుల, తెఱఁగయ్యెను గూబ
లెల్లదెసలఁ జెలంగెన్,వఱదు లఱచె నుల్క
లు వడె, నెటి చెడి సురగాలి విసరె నిలువక
పెలుచన్. ఉ. హరి. ౨. ౨౪.

సీ. చీకటితప్పు నేసినసరోరుహనేత్ర గూబ యై
వసియించుఁ గోటరమున. కాశీ. ౨. ౮౦.

సీ. ఇరుగింటిదయ్యంబు పొరుగింటికిని గూబ యె
దురింటివారల కెదురుచుక్క. శుక. ౩. ౨౦.
(ఇట గూబవలె అశుభదాయకురా లని భావము.)

గూబజంకెన = గూబబెదరింపువంటి బెదరింపు, వ్యర్థమైన బెదరింపు.

ద్వి. కటకటా వెఱచునె కాలకౌశికుఁడు, కుటిల
విచార నీగూబజంకెనల. ద్వి. హరిశ్చ. ఉ.
౭౬౮ వం.

గూబ². వి. కర్ణమూలము.

ఆ...అతనిచెవులు గూబ లంటఁ బెటికి. రామా.
౮. ౧౪౮. ఆం. భా. ౨. ౧౪౪.

గూబతెడ. వి. మహాబలకీ. (దీనిపువ్వులు పసుపు పచ్చగా నుండును-బ్రౌ)

గీ... గూబతెడ నులితడ, యన మహాబల దనరు
వృషాధిరూఢ. ఆం. భా. ౨. ౫౬.

గూబరి. వి. మాదిగవాఁడు.

సీ...ఆసాది గోసంగి మాదిగ గూబరి యన, మా
తంగుఁ డగు...ఆం. భా. ౨. ౨౮౯.

గూబు. వి. అశ్వవిశేషము.

గీ. ఘోటకవిశేష మెసఁగును గూబు నాఁగ ...
ఆం. భా. ౨. ౧౯౬. (ప్రమాణాంతరము
లేదు.)

గూరణము. సం=గురణము.

గూర్జరము. సం=గుర్జరము.

గూర్దము. సం. వి. అ. పుం. దాఁటు, దుముకు, గంతు. (విల్యమ్సు)

గూవనాలు. వి. బ. బాలక్రీడావిశేషము.

సీ. కుప్పిగంతులు పిడి గ్రుద్దులాటలు పిల్లదీవులు గొ
బ్బిళ్లు గూవనాలు...గీ...ఆదిగా శైశవక్రీ
డ లాడి రపుడు, రామకృష్ణులు గోపదారకు
లఁ గూడి. వి. పు. ౭. ౨౦౨.

గూవాకము. సం=గువాకము.

గూషణ. సం. వి. ఆ. స్త్రీ. చంద్రకము, నెమిలిపురికన్ను.

గూహనము. సం. వి. అ. న.గోపనము,దాఁచుట.

గృ

గృంజనము. సం. వి. అ. పుం. ౧. వెల్లుల్లికీ. ౨. మధుశిగ్రువు, కారుమునగ కీ. ౩. గంజాయి కీ. న.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

విషదిగ్ధబాణముచేత .చంపఁబడినమృగముయొక్కమాంసము.

గృండివము. సం=గృండీవము.

గృండీవము. సం. వి. అ. పుం. ఒకజాతినక్క.

గృత్సుఁడు. సం. ని. అ. పుం. మన్మథుఁడు.(కల్ప)

గృధువు. సం. విణ. (ఉ) అభిలషించువాఁడు. వి. ఉ. పుం. కాముఁడు, మన్మథుఁడు.

గృధ్నువు. సం. విణ. (ఉ) లోభి.

గృధ్యము. సం. విణ. (అ. ఆ. అ) కోరఁదగినది. వి. అ. న. ఇచ్ఛ, కోరిక.

గృధ్రము. సం. విణ. (అ. ఆ. అ) కోరిక గలది. వి. అ. పుం. గద్ద.

గృధ్రసీ. సం. వి. ఈ. స్త్రీ.ఊరుసంధియందు కలిగెడువాతరోగము.

గృధ్రాణి. సం. వి. ఈ. స్త్రీ. పొగాకు f.

గృష్టి. సం. వి. ఇ. స్త్రీ.౧. తొలియీఁతఆవు.(ఇది జాతివాచకములతో సమసించునపుడు విశేషణమై 'తొలియీఁతది'అనునర్థమిచ్చుచు ఉత్తరపదముగా నుండును. ఉదా: గోగృష్టి=ఒకసారి ఈనినఆవు.వాశితాగృష్టి=ఒకసారి ఈనినఆఁడేనుఁగు.) ౨. ఒకబిడ్డను గన్నయాఁడుది. ౩. బదర, వారాహీకందము f.

గృహకచ్ఛపము. సం. వి. అ. పుం-కచ్ఛపాకారముగ ఇంట నుండునది-సన్నెకల్లు.

గృహకర్త. సం. వి. ఋ. పుం.ధూసరవర్ణము గలచిన్నపిచ్చిక.

గృహకారి. సం.వి.న్. పుం.ఒకజాతికణుఁదురీఁగ.

గృహగోధ. సం. వి. ఆ. స్త్రీ. ముసలి, బల్లి.

గృహగోధిక. సం=గృహగోధ.

గృహగోలిక. సం=గృహగోధ.

గృహచ్ఛిద్రము. సం. వి. అ.న. గృహకలహము. (విల్యమ్సు)

గృహదేవత. సం. వి. ఆ. స్త్రీ. ఇలువేల్పు.

గృహద్రుమము. సం. వి. అ. పుం. మేషశృంగి f. (వాచ)

గృహనాశనము. సం. వి. అ. పుం. అడవిపావురాయి. (ఇది యింట ప్రవేశించిన అశుభము కలుగును)

గృహనీడము. సం. వి. అ. పుం-ఇంటిలో గూఁడు కట్టుకొనునది-పిచ్చిక.

గృహపతి. సం. వి. ఇ. పుం. ౧. మంత్రి. (మే.ని.) ౨. ఎల్లప్పుడును అన్నాది దానములను చేయుగృహస్థుఁడు. (అమరసుధ.) ౩. యజమానుఁడు. ౪. సత్రయాగముచేయువారలలో ప్రధానుఁడు. ౫. అగ్నిహోత్రభేదము, గార్హపత్యము. ౬. కృషీవలుఁడు. ౭. గూఢచారుఁడు. విణ. (ఇ. ఇ, క్లీ. ఇ) గృహమునకు అధిపతి. (కే. ని.)

గృహప్రవేశము. సం. వి. అ. పుం. గృహమున ప్రవేశించునపుడు చేయుకర్మవిశేషము.

గృహబలి. సం. వి. ఇ. పుం. కాకాదులకు వేయుబలి.

గృహబలిప్రియము. సం. వి. అ. పుం. ౧. బకము, కొంగ. ౨. కాకి. ౩. పిచ్చిక.

గృహబలిభుక్కు. సం. వి. జ్. పుం=గృహబలిప్రియము.

గృహభూమి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. ఇల్లుకట్టుకొనుటకు ఏర్పడినభూమి, వాస్తువు. (హలా. ని)

గృహమణి. సం. వి. ఇ. స్త్రీ-ఇంటికి మణివంటిది-దీపము, దివ్వె. (వాచ)

గృహమాచిక. సం. వి. ఆ. స్త్రీ. జతుక, అజినపత్త్ర, గబ్బిలము. (త్రి. ని)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గృహము. సం. వి. అ.న.౧.ఇల్లు, ఊనికిపట్టు. ౨. గృహిణి,పెండ్లాము.౩. పేరు.(కల్ప) ౪.గార్హస్థ్యము, గృహస్థాశ్రమము. ౫. (జ్యోతి) రాశి; లగ్న చతుర్థరాశి. ౬. ఔపాసనాగ్ని. ౭. శైలేయము, శిలాజిత్తు. పుం. బ. ౧. భార్య. ౨. ఇల్లు. (కే. ని)

గృహమృగము. సం. వి.అ.పుం.శ్వానము,కుక్క. (కల్ప)

గృహమేధి. సం. వి.న్. పుం. గృహస్థుఁడు.

గృహమేధిని. సం. వి. ఈ. స్త్రీ. గేస్తురాలు.

గృహయాయ్యుఁడు. సం. వి. అ. పుం. గృహస్థుఁడు.

గృహయాళువు. సం. విణ. (ఉ) గ్రహీత, గ్రహించువాఁడు.

గృహవాటి. సం. వి. ఈ. స్త్రీ. గృహారామము, ఇంటితోఁ జేరినతోఁట, నిష్కుటము.

గృహస్థు. సం=గృహస్థుఁడు. (ఇది 'వృద్ధు' వంటిది)

గృహస్థుఁడు. సం.వి. అ. పుం.సాంగ వేదాధ్యయనము సలిపి గురుననుమతి గొని భార్యను పరిగ్రహించి ధర్మార్థకామముల నడపుచు వేదపాఠము వైశ్వదేవాదిహోమము అతిథిపూజ పితృతర్పణము భూతబలియు ననెడిపంచయజ్ఞములను చేయుచు ప్రవర్తించువాఁడు, రెండవయాశ్రమము నాశ్రయించినవాఁడు.

గృహస్థూణము. సం. వి. అ. న. నిట్రాడు, ఇంటినడిమికంబము.

గృహాగతుఁడు. సం. వి. అ. పుం- ఇంటికి వచ్చినవాఁడు-అతిథి.

గృహామ్లము. సం. వి. అ. న. కాంజికము, కలి.

గృహావగ్రహణి. సం. వి. ఈ. స్త్రీ. దేహళి,గడప.

గృహాశయ. సం. వి. ఆ. స్త్రీ. తాంబూలి, తములపాకుతీఁగ.

గృహాశ్మము. సం. వి. న్. పుం. సన్నెకల్లు.

గృహాశ్రమము. సం. వి. అ. పుం. గృహస్థాశ్రమము.

గృహాళిక. సం. వి. ఆ. స్త్రీ. బల్లి.

గృహి. సం. వి. న్. పుం.గృహస్థుఁడు.

గృహిణి. సం. వి. ఈ. స్త్రీ. ౧. ఇల్లాలు, భార్య. ౨. కణుఁదుకీఁగ. ౩. కలి,కాంజికము. ౪. దేహళి,గడప. (వై. ని)

గృహీతము. సం. విణ. (అ. ఆ. అ)- గ్రహింపఁబడినది-౧. పట్టుకొనఁబడినది. ౨. స్వీకరింపఁబడినది, తీసికొనఁబడినది. ౩. తెలిసికొనఁబడినది. ౪. ఒప్పుకొనఁబడినది. ౫. ధరింపఁబడినది. వి. అ.న. గ్రహించుట.

గృహీతి. సం. విణ. (న్.నీ.న్) గ్రహించువాఁడు. వి. ఇ. స్త్రీ. గ్రహించుసామర్థ్యము గలబుద్ధి.
శ్లో. ఊహాపోహక్షమా చార్వీ గృహీతిర్గ్రహణక్షమా. (అమరపదపారిజాతము. శ. ర)

గృహ్ణత్. సం. శత్రు. గ్రహించుచున్న.

గృహ్ణానుఁడు. సం. విణ. (అ. ఆ. అ) గ్రహించుచున్నవాఁడు.

గృహ్య. సం. వి. ఆ. స్త్రీ. పట్టనమునకు చేరువ నున్న పల్లె, శాఖానగరము, పేఁట. (హేమ. ని.) విణ. ఆ. స్త్రీ. వెలుపల నుండునది. (సేన, మొ.)
ఉదా: గ్రామగృహ్య సేన.

గృహ్యకము. సం. విణ. (అ. ఆ. అ) ౧. ఇంట నుండునది, పెంపుడైనది. (పక్షిమృగాది) ౨. పరాధీనము.

గృహ్యమాణము. సం. విణ. (అ. ఆ. అ.) గ్రహింపఁబడుచున్నది.

గృహ్యము. సం. విణ. (అ.ఆ. అ)-గ్రహింపఁ దగినది-౧. పట్టుకొనఁ దగినది. ౨. స్వీకరింపఁ దగినది, తీసికొనఁ దగినది. ౩. తెలిసికొనఁ దగినది. ౪.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఒప్పుకొనఁ దగినది. ౫. ధరింపఁ దగినది. ౬. గృహాసక్తము, పెంపుడైనది. (పక్షిమృగాది) ౭.ఇంట నుండునది. (పదార్థము) ౮. అధీనము, ఆయత్తము. వి. అ. పుం. ౧. పెంపుడుమృగము లోనగునది. ౨. ఇంటియందలి అగ్నిహోత్రము. న. ౧. స్మార్తకర్మబోధకమగు గ్రంథము. ౨. గుదము.

గె

గెంటరి. విణ. (గెంటు+అరి) వీరుఁడు.

రగడ. నెఱబిరుదుశూరులును నెనకెనయుగెంటరులు...పి. శకుం. ౩. ౨౨౫.

గెంటసము. వి. ౧. స్ఖలితోక్తి.

గీ. ఒప్పు గెంటస మన స్ఖలితోక్తిసంజ్ఞ. ఆం.భా. ౧. ౧౧౭.

౨. పరుషవచనము, నిష్ఠురోక్తి.

క. ...నన్నుఁ జన నీకున్నన్, జనవర నీమీఁద నభో,జన ముండుదు ననుచు గెంటసము లాడుటయున్. భోజరా. ౬. ౩౩౦.

గీ. అనుచు ననవింటి పెనుదంట నాడ రాని, గెంటసము లాడి...వసు. ౪. ౪౪.

ఉ...నా,వెంటనె రమ్ము నమ్ము మిది వేయివిధంబుల మేలు గల్గు ని,ష్కంటక మైననాపలుకుఁ గైకొన వేని హితంబు గూడ దీ,గెంటస మేల మీఁద బలుకీడు సుమీ వివరించి చూడఁగన్.కంచిశరభయ్య. హరిశ్చ.౩.౨౪౭.(బ్రౌ)

విణ. తీక్ష్ణము, వాఁడి.

సీ. పరఁగించు నప్పుటప్పటికిని గద్దపై గెంటసంబైన క్రేఁగంటిచూపు. వైజ. ౧. ౧౧౮.

గెంటించు. స. క్రి. (√గెంటు)౧. చలింపఁజేయు, కదల్చు.

వ. ఇవ్విధంబునఁ బ్రతిఘటించి గెంటింప రాని మగంటిమిం బెచ్చుపెరిఁగి ... కాశీ. ౪. ౨౨౧.

౨. తొలఁగించు.

క...ప్రభు వై, యంటకు నార్తులయాపద, గెంటింపఁగ ఫలము గాదె కీర్తి మృగాక్షీ.భాగ. ౮. ౨౩౩.

మహాస్రగ్ధర...జిఱజిఱన్ ద్రిప్పి వైచెన్ గదన్ వై, చినఁ దేజిన్ రాజు గెంటించెఁ దొలఁగ నది యచ్చెంతకాంతార మేర్చెన్. మనుచ. ౪. ౯౯.

౩. పాడుచేయు, నాశముచేయు.

శా...ఖాండవప్రస్థ మే,నుంటం జైద్యహితక్షితీశ్వరులు మాయోపాయు లై మత్పురిన్, గెంటింపం జను దేరఁ బోలుదురు పోనీ తేరు వేగంబునన్. భాగ. ౧౦. ఉ. ౮౮౭.

శ్లో. ఆహ చాహమిహాయాత ఆర్యమిత్రాభిసంగతః,రాజన్యాశ్చైద్యపక్షీయా నూనం హన్యుః పురీం మమ. సం. భాగ. ౧౦. ౭౭. ౮.

౪. కొట్టు.

క. కంటకులు నృపులు సూడఁగ,మింటం గంపించు యంత్రమీనముఁ గోలన్, గెంటించి మనము వాలుం,గంటిం జేకొంటి మతనికరుణన కాదే. భాగ. ౧. ౩౫౯.

గెంటు. అ. క్రి. (క. గెంటు) ౧. చలించు, కదలు; తొలఁగు.

మ. ధరణీమండల మమ్మహాంబునిధిమీఁద న్నిల్పి నల్దిక్కులన్,ధరణీధ్రంబులు గెంటకుండ నిడి యాధారంబుగాఁ గచ్ఛపే,శ్వరశేషాహులఁ గ్రిందఁ బూన్చి...వి. పు. ౧. ౮౦.

ఉ. గెంటనిప్రేమ మేను పులకించెఁ గిరీటికిఁ బూలొసంగి వా,ల్గంటి గిలుక్కునం దియగ... విజ. వి. ౨. ౧౩౪.

గీ. అవని యెల్లను నలువదియాఱువేలు,వత్సరంబులు నూత్నయౌవనము దనకు, గెంటి పోకుం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

డఁ బాలించెఁ గీర్తి వెలయ ... వి. పు. ౬. ౧౪౭.

చ...కుంతలుం,డు నిజపురోధ గాలవుఁ గనుంగొని రాజ్యముమీఁదికోర్కి గెం,టినది నిజంబు గాఁ దనువునీడకు మూర్ఖము గానరాదు...జై. భా. ౮. ౯౬.

౨. చెడు, భగ్నమగు.

మత్తకోకిల. వెంటవచ్చిన నీవు నాపయివేడ్కఁ జిక్కి తపఃక్రియల్, గెంటఁజేయ నెఱుంగ కుండినఁ గీడు వాసవుచేత...కళా. ౩.౨౫౭.

౩. తప్పిపోవు; తప్పు.

క. అంటలుగట్టుచు నొకటియు, గెంటక తల బోడి గాఁగఁ గేశము లూడన్.వరాహ.౧౨.౧౪.

మ...భవత్కుమారి పదివే ల్వర్షాలు జీవించు గెం,టక పద్నాల్గవయేఁటఁ జెందుఁ బతిగండం బంచు వాచించినన్. చంద్రా. ౩. ౧౪.

సీ. వనిత నీముఖకాంతి కెన యెందు లేదని గెంటక ద్విజరాజు నంట వచ్చు. సారంగ. ౨. ౨౦౪.

౪. వెనుదీయు, సంకోచించు.

ద్వి. దంటమాటలు గొన్ని తడవాటు వన్ని,గెంటక నోరార్చి గెల్వఁ జూచెదవు. ద్వి. హరిశ్చ. పూ. ౩౦౦ పం.

స. క్రి. నెట్టు, త్రోయు; (అప్పు, మొ.) తీర్చు.

గీ. మేటిరేద్రిమ్మరుల గెంటుపోటుబంటు. ఉ. రా. ౧. ౮౦. (‘జయించు’ అని భావము.)

ద్వి. గెంటక యీయప్పు గెంటి యీతులువ, బంటుగా నేలక పాయదు కోప,ము...ద్వి.హరిశ్చ. ఉ. ౧౪౭౭ పం.

౨. (అస్త్రము, మొ.) ప్రయోగించు.

చ. అరదం బొండొక టెక్కి విల్లు గొని పంచాస్త్రంబులం గెంటి భా,స్కరపాత్రుం దెరలించి చాప మలుకన్ ఖండించి ... జై. భా. ౫. ౧౧.

వి. చలనము, కదలిక.

ఆ. పడఁతి కలదె జాతి ప్రతిమకుఁ జక్కిలి, గింత నాదుధృతికి గెంటు లేదు. కళా. ౩. ౪౫.పాండు. ౨. ౫౫.

జ: గెంటించు, గెంటుపడు.

గెంటుప(వ)డు. అ. క్రి. (గెంటు + పడు) పోవు; తప్పిపోవు.

గీ. జంట వదలక తిరుగుమీవంటి చెలుల, వెంటఁ దిరిగెడిభాగ్యంబు గుంటువడియె, గెంటుపడఁ జూడుఁ డింకఁ దొల్లింటి నెయ్య,మింటి కేఁగుడు మీరు వాల్గంటులార. చంద్రా. ౪. ౧౬౯.

క...పవనజుఁడు గదాహతి నొకఁడున్,గెంటువడకుండఁ బీనుఁగుఁ, బెంటలు గావించె దివిజబృందము వొగడన్. జై. భా. ౩. ౧౦౫.

గెంటెము. వి. జంటనేఁతవస్త్రము, రెంటెము.

సీ... హొంబట్టుజిలుఁగుగెంటెంబుతోడ. మను చ. ౬. ౧౦౨.

సీ. పులితోలురెంటెంబు వెలిపట్టుగెంటెంబు కటిమండలంబున గరిమఁ దనర. రుక్మా. ౧. ౨౯.

విణ-రెట్టి అయినది-అధికము.

శా...మదిన్,గెంటెంపుంజల ముప్పతిల్ల...మను చ. ౫. ౧౪.

గెండె=గండె. వి. (సం. గండకః.) మత్స్యవిశేషము.

సీ...గెండె యంచనఁగను గండకంబు. ఆం.భా. ౧. ౧౫౯.

సీ. కొఱ్ఱమీలను దండ్రికొలువులెంకల కిచ్చె ... గెండెల బలుదుండగీల కిచ్చె. ద్వా. ౧. ౨౪౦. హంస. ౪. ౧౮౭.

గెగ్గలు. వి. గేలి, పరిహాసము. (అప్ర.శ.ర.-‘గెగ్గిలి’ బ్రౌ)

గెచ్చె. వి. మత్స్యవిశేషము. (బ్రౌ)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గీ. పుల్లరుజు గెచ్చె గండెయు బొమ్మడాయ. హంస. ౪. ౧౯౮. (గజ్జె. ముద్రి)

గెడ¹. వి. ౧. కడ, సమీపము; పార్శ్వము.

ఉ. ఆడెదునమ్మిఁ గన్గొనకుమమ్మ... తేఁటిగెడ నాలతి సేయకుమమ్మ ... కు. సం. ౫. ౬౧౦.

క. విను ప్రద్యుమ్నాదిభవ, త్తనయులగెడ నైన నేకతంబున నేకా, సనమున నుండుట దూష్యం, బని యెఱుఁగుము...భార. ఆర. ౫. ౩౨౦.

౨. జత. (చూ. గెడకత్తియ, మొ.)

సీ. వక్షస్థలంబున వనమాల గ్రాలంగ వెలిమావుగెడలవాగెలు ధరించి, నొగలపై హరి యొప్ప... భార. ఉద్యో. ౪. ౧౨౫.

క. కడు వేడ్కతోడ నీకుం, గొడుకయ్యెదునంతకంటెఁ గోర్కియుఁ గలదే, జడుఁడనక నన్నుఁ గైకొని, గెడసేయుము నన్నుఁ గార్తికేయునితోడన్. ఉ. హరి. ౫. ౧౩. (చి. ని, శ. ర. పా.)

౩. పోలిక, పగిది. (ఉపమావాచకము)

క. దొరయు గెడ జోడు పోలిక, సరి సంగడి యుద్ది యీడు సాటి పగిది నాఁ, గరణి యనఁ జాడ్పు చందం, బొరను పడుసు నాఁగ నుపమకొప్పున్ జెప్పున్. కావ్యా. ౫. ౧౬.

జ: గెడకత్తియ, గెడగూడు.

గెడ². వి. వేఁటకుఁ దగినసాధనవిశేషము.

క. వడదోళ్లును ముప్పిళ్లును, నడిదంబులు వెడఁదవాతియలుఁగులు పొదులున్, దడవిండ్లుఁ బందిగోళ్లును, గెడలున్ ధరియించి భటులు కెలఁకులఁ గొల్వన్. భల్లా. ౩ ఆ. (శ. ర.)

గెడకత్తియ. వి. (గెడ¹ + కత్తియ) చెలికత్తె, జతకత్తె.

చ. మెల పొదవించి తీవలకు మేనుల... పెక్కురే, ఖులఁ దమతోడ నాడుగెడకత్తియ కాఁ గయి నేసి రామనిన్. కు. సం. ౯. ౩౦౮.

గెడగూడు. అ. క్రి. (గెడ¹ + కూడు) జతగూడు, జతయగు; రతియందు కలియు.

క...పాపపుఁ, బోడ వగునిది గాదె యితనిఁ బొడవడఁగించెన్, గెడగూడ దీని నీతని, యొడలిపయిం బెట్టి కాల్చు టుచితం బరయన్. భార. విరా. ౩. ౧౨.

క. మిన్నదలఁ బాఱె ఖగపతి, యన్నదియును బాఱఁ దొడఁగె నవని యద్రువ నే, మున్నోతా మున్నో యని, పన్నిదమునకు గెడగూడి పాఱినభంగిన్. భోజరా. ౮. ౪౨.

గీ. ఉష్ణశీతాన్నకబళము లొకఁడు నూపఁ, బవలొ రాత్రియొ గెడగూడ నవసర మని, దాని కుత్తరమొకలతాతన్వి యిచ్చె, నధరబింబంబు విఱిచి సంధ్యాగమ మని. నైష. ౬. ౧౩౮.

గెదుము=గదుము.

మ...మృత్యువున్, గెదుమంగాఁ గలబాహువిక్రముఁడు సుగ్రీవుండు సామాన్యుఁడే. సీతావి. ౧. ౧౦౩.

గెనయు. అ. క్రి. వర్ధిల్లు.

చ...ఆపృథుండు దా, జననము నొందు పెట్టులు రసాసతి ధేనువుఁ జేసి లోకముల్, గెనయఁగ నేల పాలు పిదికన్ వినిపింపుము నాకు నేర్పడన్. వి. పు. ౨. ౯౭.

గెనుసు. (చి. ని, బ్రా-గెనసు. శ. ర) వి. (క. గెణసు) ఒకానొకదుంప.

గీ. తనుసుమధ్యమ గెనుసు చందనసుగంధి, పనసకాయ సునాస రంభాశలాటు, బిసరుహేక్షణ పెసరుఁబ ప్పుసదృశాంగి, పసిమిఁ గందనివంకాయ బంతి కిడియె. బహు. ౪. ౧౫. హంస. ౪. ౧౩౧.

గెబ్బు. స. క్రి. ౧. గెంటు. (బ్రా)

గీ. బొబ్బమెకమును నీరింకుమబ్బుచుబ్బు, గెబ్బుసంతతవిజయశేగీయమాన, మకుచుఁ జాళుక్య

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నారాయణాంకుఁ డైన, బుక్కరాజేంద్రురా
మభూభుజునియశము. రామ. ౨౧౩.

గీ. మబ్బునుబ్బు గెబ్బు బిబ్బోకవతి వేణి, మెఱుపు
నొఱపుఁ బఱపుఁ దెఱవ మేను. విజ. వి. ౧.
౭౪.

౨. చంపు.

గీ. వానకందువ మలలపై వ్రాలుమొగులు, చాలు న
రికట్టఁ జాల్చెంచుజవ్వనులకు, నిబ్బరపుఁదూ
పు తడవింటఁ బ్రబ్బఁజేసి, మబ్బుపైఁ బాఱు
మెకముల గెబ్బు చెంత. ఉ. రా. ౮. ౩౯౧.

సీ. అలమబ్బు వెలిఁద్రొబ్బుపాలగబ్బు గలయుబ్బు
తలబెబ్బులుల గెబ్బుఁ దరల కొకఁడు, పెను
వంకలను డొంకలను బంక మనుశంకఁ జనుజిం
క మను వింకఁ జదుపు నొకఁడు. చంద్రా. ౨.
౭౭.

వి. (సం. గర్వః. ప్రా. గవ్వో. పా. గబ్బో) గర్వ
ము.

సీ...గరువము పొగరు కావరము గెబ్బు. గీ. త్రు
ళ్లు క్రొవ్వు తిమురు త్రుక్కు మల్లరమ్ము, పొత
రం బేపు నా గర్వ మొప్పుచుండు. ఆం. భా.
౧. ౧౩౩.

గెఱ. వి. (శ. ర-క. గెఱ. తు. గెరె) రేఖ. ('కెఱ'
అని పరుషాదిగా. అప్పకవి. ౨. ౧౯౮.)

సీ. గెఱ వ్రాసి మాయ నంగీకరించినభంగి వసనంబు
గట్టక వచ్చువాఁడు. భాగ. ౧. ౫౧౬.

(కోడిపందెమువర్ణన) చ. చొరఁబడి కాంచి ప్రాఁ
తలను జుట్టియుఁ గత్తులు వేసి సందిటం, బెర
యఁగఁ బట్టి చెక్కు గఱపించి గ ఱేర్పడ
గీఁచి...స,ల్లిరి మఱి పో యటంచును ఖళీఫెళిఁ
బుంజాలు దన్నులాడఁగన్. హంస. ౩. ౨౧౬.

గెఱకట్టు=ఏర్పడినమండలరేఖ కలది యగు.

(కుచవర్ణనము) సీ. గెఱకట్టి కఱుకులై కెరలి పోఁ
కంతలై వింతలై చెంతల విరివిఁ జెంది. నరస.
౫. ౧౧౩.

సీ. గెఱకట్టుకొని బిట్టు నెఱేఁ జూపుచనులతోఁ
గడు సన్నగిలు చున్న కౌనుతోడ. రాధికా.
౧. ౯.

గెల=గొల. వి. (త. కులై) పండ్లయొక్కయు పూవు
లయొక్కయు గొల.

సీ. గెలలతీవియలమాడ్కిని నిడి వ్రాసినపైఠాణివలి
పంపుఁబాగఁ జుట్టి. చంద్రా. ౨. ౬౭. (చి.
ని. పా)

ఉ...గెల ల్సుగంధికదళీవనపంక్తుల నొప్పు నప్పు
రిన్. ఆము. ౧. ౬౯.

గెలిపి(ల్పి)ంచే. స. క్రి. (√ గెలుచే) గెలువ
జేయు.

(జయింపఁజేయు.)

క...తత్కరము న,వ్వి నిజంబుగ గెలిపించెద,ని
ను నెఱవకు మనియె...శుక. ౩. ౪౨.

ఉ...మదుక్తి తెఱంగు నేఁడు గె,ల్పించితివి...
ప్రభా. ౩. ౫౮.

గెలివి=గెలివిడి. వి. (త. కెలిప్పు) సంతోషము.

మ... ప్రియునిం గూర్ప స్మరుం డెంతయున్,
గెలివిం దానికిఁ బెండ్లివీడియము సాగింప న్న
దిం జూచెనో...చంద్రా. ౪. ౧౫౪.

క...వనితా యేమందు దానివగలో త్రుళ్లో,చెలు
కో తెలివో గెలివో, విను వెన్నకుఁ బండ్లు వ
చ్చువిత మాయెఁ గదే. రాధికా. ౩. ౧౬.

గెలివిడి=గెలివి. వి. ఉల్లాసము, సంతోషము. (చి.
ని, ౪. ౪)

గెలివివాఁడు. విణ. (√ గెలివి.) రవణుఁడు, గోల
చేయువాఁడు.

సీ...గెలివివాఁ డనఁగను జెలఁగు రవణుఁ,డు...
ఆం. భా. ౩. ౧౨.

గెలుచే(ల్చే). స. క్రి. (క. గెల్. త. కెలి.)౧.జ
యించు; నిగ్రహించు.

గీ. సర్వసేనాధిపత్యంబు నిర్వహింప,నీవు దక్క

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నిం దొక్కరు నీవ యరసి, చెప్పుమా కలఁ డేని రక్షింపు మమ్ముఁ, బూని పట్టంబు దాల్పుము పొడిచి గెలుము. భార. ఉద్యో. ౪. ౧౪౬.

మ...మాధవుఁ డమ్ముగాఁ బురము లక్ష్మికైకదోశ్శక్తి గె,ల్చినజో దీశ్వరుఁడు...నైష. ౧. ౨.

గీ. వాద మొనరించి గెలిచి...ఆము. ౨. ౭౫.

ఉ...వసంతకంతులన్, జక్కఁదనంబునం గెలువఁ జాలెడువాఁడు...మనుచ. ౨. ౩౫. (ఇట ఔపమ్యవాచకము.)

క. రోషము గెలిచినజనుఁడు వి,శేషస్థితి దివిజపదముఁ జేరున్...జాహ్నవీ. ౩. ౭౭.

౨. కడపు, పుచ్చు.

క. కంకుఁ డయి ధర్మజుఁడు వల,లాంకుం డై వాయుజుఁడు బృహన్నల యై ని,శ్శంకుఁడు పార్థుఁడు హయగో,కింకరు లై కవలుఁ దొల్లి గెలుపరె దినముల్. భోజరా. ౭. ౨౦౭. (శ. ర. పా.)

అ. క్రి. ౧. జయమును పొందు, సర్వోత్కర్షమున వర్తిల్లు.

మ. వినవచ్చెన్ వినువీథిదిక్కున సుధీవేద్యంబులై యింద్రవా,హన వర్థిల్లు పురంజయా మను కకుత్స్థా గెల్వు మన్వాక్యముల్. కళా. ౪. ౩౫.

౨. పోవు, వెళ్లు.

(సీత) గీ...జడలోనిరత్న మింద మనుచు, నిచ్చి తెలతెలవాఱఁగ వచ్చె గెలువు,మనిలజా యంచు దీవించి యనుపుటయును. రామా. ౬. ౧౯౭.

జ: గెలిపించు, గెలుపు, గెలుపుఁగంబము, గెలుపుకాఁడు, గెలుపుకొను, గెలువడి, గెలువము, గెల్పరి.

గెలుపు(ల్పు). వి. (√ గెలుచే) జయము.

గీ. ...జయము, గెల్పు గెలువడి గెలువము గెలుపనఁ దగు...ఆం. భా. ౨. ౨౨౩.

క. తోడు దొన లేనియప్పటి, క్రీడికొలఁదియట్టి దధిప కినియక విను మేఁ,బోడై రా నెదుర టగడుఁ, గీడు వలవ దుడుగవయ్య గెలు పరిది సుమీ. భార. ఉద్యో. ౩. ౩౪౦.

గెలుపుపేరవజీరు=విజయుఁడు, అర్జునుఁడు.

సీ. గెలుపుపేరవజీరుఁ గినిసినకప్పమైదువరాచ సెంచు మాదొడ్డివేల్పు. ప్రబంధ. ౧౬౦.

గెలుపులచ్చి=జయలక్ష్మి. ప్రబంధ. ౧౪౨.

గెలుపోటములు = జయాపజయములు. పి. శకుం. ౧. ౧౬౪.

గెలుపుఁగంబము. వి. (గెలుపు+కంబము.) జయస్తంభము.

వ...గుండ్రాజు దుండగపురాచతండంబులఁ జెండి మండలగ్రావంబుకెలంకుల గెలుపుఁగంబములు నిలిపె...వరాహ. ౧. ౨౦.

గెలుపుకాఁడు. విణ.(గెలుపు+కాఁడు)జేత,జయించువాఁడు.

ఆ. పగ యడంగె నంచు మిగుల డెందములోన, నలరి వేల్పురాచగెలుపుకాఁడు, దీవి కేఁగి గెలుపు తెఱఁ గెల్లఁ దండ్రికిఁ, దెలియఁ జెప్పి యెలమి నెలయఁజేసె. అచ్చ. రా. యు. ౧౫౨.

(వేల్పురాచగెల్పుకాఁడు=ఇంద్రజిత్తు)

గెలుపుకొను. స. క్రి. (గెలుపు+కొను) గెలుచు, జయించు.

చ. కలువల గండుమీలఁ దొలుకారుమెఱుంగుల నిండువెన్నెలన్, వలపులరాజుతూపు లగువారిరుహంబుల నొక్కయెత్తునన్, గెలుపుకొనంగఁ జాలుమృగనేత్రయపాంగనిరీక్షణద్యుతుల్...విక్ర. ౬. ౨౬.

గెలువడి. వి. (గెలుచు+వడి-త. కెలిప్పు.) జయము, గెలుపు.

గీ...జయము, గెల్పు గెలువడి గెలువము గెలుపనఁ దగు...ఆం. భా. ౨. ౨౨౩.

గెలువము. వి. (√గెలుచే) గెలుపు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క. తలఁకిరి తల లూఁచిరి... ఈ,నిలుకడ యీ తాలిమి యీ,గెలువం బీబుద్ధి యేరికిం గల దనుచున్. కకు. ౧. ౧౫౮. ఆం. భా. ౨. ౨౨౩.

గెల్వరి. విణ. (గెల్వ + అరి) గెల్చువాఁడు.

సీ. భక్తుండు గెల్వరి పరమేశుఁ డోటరి యనుటకు శ్వేతవాహనుఁడు సాక్షి. చెన్న. ౨. ౧౫౭.
(బ్రౌ. పా–గెల్పరి. ముద్రి.)

గెల్లి. వి. ఉప్పకుప్ప. (బ్రౌ, శ. ర.)

గెల్లు. వి. కలకలధ్వని, గొల్లు.

సీ...కలకలధ్వని దోఁచు నలబలం బన హాళాహాళి యనంగ,గొల్లన గొలకన గెల్లన రొద యన ...ఆం. భా. ౧. ౧౨౧.

జ: గెల్లుపడు.

గెల్లుప(వ)డు. అ. క్రి. (గెల్లు + పడు) ఱంకె వేయు.

క. వల్లియలు ద్రెంచుకొని బల,మెల్లం బెల్లగిలఁ జొచ్చి యెంతయు నలుకన్, గెల్లువడి సురభి హుంకృతి,మల్లడిగొనఁ బ్రజల మారిమసఁగఁ దొడంగెన్. పద్మ. ౮. ౨౩౭.

గే

గేండుకము. సం=గేందుకము.

గేందుకము. సం. వి. అ. పుం. కందుకము, బంతి.

గేడెకాళ్లవాఁడు. విణ. కొంగకాళ్లవాఁడు, సన్నముగాను పొడుగుగాను ఉండుకాళ్లు గలవాఁడు. (శ. ర–గేడికాళ్లవాఁడు. బ్రౌ)

గేదఁగి. వి. (సం. కేతకీ. క. గేదగి) ౧. మొగలీ.

ఉ. కేరును గేతకి న్మొగలి గేదఁగి యంచను పేరులు ...ఆం. భా. ౨. ౮౯.

(చంద్రకిరణవర్ణనము) సీ. చదలు గేదఁగితూర్పు తుదకొమ్మ నరవిరి యై కానుపించు పూరేకు లనఁగ. పారి. ౨. ౩౭.

౨. పచ్చపువ్వుల మొగలీ.

ద్వి. మోదుగు కలుజువ్వి మొగలి సంపెంగ,గేదంగియును నారికెడము వారిజము. ద్వి.శ. సా. ౨. ౮౯ పా. ౧౯ పం.

౩. మొగలిపూవు.

ఉ. భంగములై నగంబులు గుభాలునఁ ద్రెళ్లఁ గరళ్లదాఁటుతో,నింగికిఁ బొంగువారిధి మునింగిన భూవలయంబు కన్నెగే, దంగితుద న్వసించిన మద ప్రదసౌరభనిశ్చలీభవ,ద్భృంగముఁబోలఁ గొమ్ముకొన నెత్తె మురారి వరాహరూప మై. వరాహ. ౭. ౧౬.

సీ. క్రేఁగంటిచూపున గెఱగొన్న సన్న గేదంగి రేకుల కన్నదమ్ము లగుచు. ఉ. హరి. ౧. ౧౫౧. ఆము. ౪. ౧౧౪.

గేదె(గేదియ–చి. ని). వి. ౧. బఱ్ఱె, మహిషి.

గీ. పరఁగు నెనుపెంట్లు గేదెలు బఱ్ఱె లెనుము, లనఁగ మహిషీసమాఖ్యలు ధనదమిత్ర. ఆం. సం. తిర్య. ౧౦.

౨. పొట్టిబఱ్ఱె.

సీ. వామనమహిషి యై పరలు గేదె యనంగ ... ఆం. భా. ౨. ౨౬౪.

జ: గేదెచెలప, గేదెపడ్డ, గేదెపెయ్య.

గేదెచెలప. వి. (√ గేదె) మూఁడేండ్లయెనుపదూడ. (బ్రౌ, శ. ర.)

గేదెపడ్డ. వి. (గేదె+ పడ్డ.) ఇంచుమించుగా నాలుగేండ్లఎనుపదూడ. (బ్రౌ.)

గేదెపెయ్య. వి. (√ గేదె.) ఇంచుమించుగా రెండేండ్లఆఁడుగేదెదూడ. (బ్రౌ.)

గేయము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. గాతవ్యము, పాడఁ దగినది. ౨. గాత,పాడునది. వి. అ. న. గానము, పాట.

గేలి. వి. (సం. కేలీ. క. గేలి. త. కేళి.) అపహాసము, పరిహాసము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క. ఈగేలి వెలార్చెద బా,హాగర్వము మెఱయ
మిమ్ము నందఱను మహీ,భాగమునఁ గూల్చి...
భార. శల్య. ౨.౧౦౦. (చూ. ౯౭.)

గీ...పిడుగులకడిమి యెంత,యనుచు గేలిగ రచ్చ
ల నాడుకొనుచు, నేచి పచరింతు రచ్చటిరా
చవారు...యయా. ౧. ౧౪.

జ: గేలించు, గేలికొట్టు, గేలిగొను, గెలిపెట్టు, గేలిసేయు.

గేలించు. స. క్రి. (√ గేలి) గేలిచేయు, అపహసించు.

ద్వి. కృతశబ్దతంత్రధురీణుఁడై చంద్ర, శతముల
గేలించుచాయఁ గైసేసి ... పొలుపారు శేషుని
భోగంబునందు. ద్వి. పరమ. ౧. ౧౫ పా. ౬ పం.

గేలికొట్టు=గేలిగొను.

ఉ...రాజుల గణింపక తిట్టుచు గేలికొట్టుచున్.
పాంచా. ౨. ౫౨.

గేలిగొను=గేలికొట్టు. స. క్రి. పరిహసించు, పరిహాసముచేయు.

సీ... ఇంద్రుఁడు సనుదెంచి యేల యిచట, దుని
యెద వనిన నమ్మనుజాధిపతి తనకోర్కి సెప్పి
న గేలిగొనుచుఁ జనియె ... భార. శల్య. ౨.
౨౧౫.

శ్లో. అపహాస్య తతః శక్రో జగామ త్రిదివం పు
నః. సం. భార. శల్య. ౫౪. ౭.

సీ. కోకిలారవములు గోమలకిన్నరీగీతులు నొం
డొంటి గేలిగొనఁగ. హరి. ఉ. ౭. ౫౩.

(భార్గవవనవర్ణనము.) ద్వి. ఎలుకపిల్లలకుఁ జన్ని
చ్చు పిల్లులును, గలిగి యన్యోన్యరాగములతో
వైర,ములు మాని సురవనమును గేలిగొనుచు
...ద్వి. పరమ. ౨. ౫౩ పా. ౪ పం. (ఇట
ఔపమ్యవాచకము)

గేలిపెట్టు. స. క్రి. (గేలి+పెట్టు.) పరిహసించు, వేళాకోళము చేయు.

చ...హాసముల్, సలిపిరి గేలిపెట్టుచును జంపె
తులన్ జెలిపిండు వేసవన్. కవిక. ౪. ౯౧.

గేలిసే(చే)యు=గేలికొను. (గేలి+చేయు.)

ద్వి. పాలెల్లఁ బెంట్రుకపైఁ బోయఁ దండ్రి, గే
లిసేయుచు వచ్చికాలఁ దన్నుడును...బస. ప్రం.
౨. ౪౧౭ పం.

చ. అనుదితసూర్యహోము లగుయజ్వలప్రజ్వల
దగ్నిదీప్తు లొ,ద్ద నమరుసోమిదమ్మలమిథఃకష
ణోల్లసితస్తనంబులన్, దనరుచు గేలిచేసెఁ
గడుఁ దత్సమయాత్తపరస్పరోపగూ,హనరస
రంగదంగకరథాంగపతంగతతారుణమ్యుతిన్.
ప్రభా. ౫. ౫౯. అము. ౪. ౪౫.

ఇట్లే:- గేలియొనర్చు.

క. మై లై వచ్చిన మెత్తురు,కాలవశతఁ జేసి కీడు గ
దిరిన నతనిం, గేలియొనర్చుచుఁ జూతురు,
నాలిసతులమాట లంత నమ్మం గలదే. భోజ
రా. ౪. ౧౪.

గేష్ణువు. సం. విణ. (ఉ) ౧. పాడెడివాఁడు. ౨. నాట్యముచేయువాఁడు. (మే. ని.)

గేస్తు, గేస్తుఁడు. వి. (సం. గృహస్థః. క. గేస్త)

౧. గృహస్థుఁడు.

గీ. దినముఁ బోరిడు గాయకుఁ గనిన గేస్తు. దశా.
౨. ౬౨.

సీ...గృహస్థాభిధానం బిలువొర గేస్తు నా...
ఆం. భా. ౨. ౧౭౬.

సీ. కఱవు గేస్తులయిండ్లకప్పనేఁతలయంద సుడి
వడి కలఁగుటల్ మడుఁగులందు. అచ్చ. రా.
బాల. ౪౭.

౨. యజ్వ, సోమయాజి.

క. కలువలదాయయు నగ్నియు, నెలయును గేస్తుం
డుఁ జడలు నేలయు నీరున్, జలినట్టును రూ
పులుగాఁ, బొలుపొందెడువన్నె కాఁడ బూ
చులఱేఁడా. అచ్చ. రా. బాల. ౨౧౫.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గీ. మన్ను గేస్తుఁడు నగ్గియు మిన్ను నీరు,ప్రొద్దు
నెల గాడ్పు లెవ్వానిమూపు లయ్యె.నీలా. ౧.
౧౨.

౩. భర్త.

సీ. జంటమొగంబులసామిముద్దులకుఱ్ఱతల్లి గేస్తుఁడు
సిగఁ దాల్చుపువ్వు. రామ. ౩౫౧.

మ...పల్కుంబోటి గేస్తుండు...నీలా.౨.౧౯౯.

జ: గేస్తురాలు.

గేస్తురాలు. వి. (గేస్తు+ఆలు) ౧. ఇల్లాలు, మగనాలు, కులస్త్రీ.

మ...దర్పకజన్యంబున గేస్తురాల నయితిం బ్రా
వీణ్యహైన్యంబునన్. కువల. ౫. ౩౦.

గీ. అనఘచారిత్ర యెవ్వ రే మన నొకింత, కెరల
నిసుశీలసంపన్న గేస్తురాలు, అత్తరుణిఁ జూ
చి యపుడు నో రెత్తి పలికె. సారంగ.౩.౮౬.

౨. గృహిణి, భార్య.

గీ. తమ్ముఁడును గేస్తురాలును దాను నగరు, వెడలి
...అచ్చ. రా. అయో. ౮౨.

గీ. అలరు మెం డైననిండుఁబ్రాయంబుకలిమి, రస్త
మీఱుచు నాతని గేస్తురాలు. శుక. ౨. ౧౦౦.

గేహము. సం. వి. అ. న. గృహము, ఇల్లు.

గేహి. సం. వి.న్. పుం. గహస్థు, గేస్తు.

గేహిని. సం. వి. ఈ. స్త్రీ. గృహిణి, ఇల్లాలు.

గేహేక్ష్వేడి. సం. విణ. (న్. నీ. న్)-ఇంటమాత్రమే గర్జించువాఁడు-పిఱికివాఁడు, పంద.

గేహేదాహి. సం. విణ. (న్. నీ. న్.)=గేహేశూరుఁడు.

గేహేనర్ది. సం. విణ. (న్. నీ. న్)=గేహేక్ష్వేడి.

గేహేమేహి. సం. విణ.(న్. నీ. న్) -గృహమందే మూత్రవిసర్జనము చేయువాఁడు - సోమరి, అలసుఁడు.

గేహేశూరుఁడు. సం. విణ. (అ.ఆ.అ) -ఇంటనే బింకము లాడువాఁడు-పంద,పిఱికివాఁడు. (విల్యమ్సు)

గై

గైత. వి. కిరాతభేదము. (మిశ్రబ్రౌ)

సీ. వేసమన్నఁడ నీ వీకాన వెరఁజూము గైత నీ
వాజాడ గనఁగఁ జూపు. ప్రబంధ. ౧౯౩.

గైరము. సం. విణ. (అ. ఈ. అ) ౧. కొండయందైనది. ౨. గిరిసంబంధమైనది.

గైరికము. సం. వి. అ. పుం. న-కొండయందు పుట్టినది-పర్వతధాతువిశేషము,జేగుఱు. న. బంగారు.

గైరికుఁడు. సం. వి. అ. పుం. పర్వతీయుఁడు, కిరాతుఁడు.

గైరేయము. సం. విణ. (అ. ఈ. అ.) కొండయందు పుట్టినది. వి. అ. న.౧. సిలాజిత్తు. ౨. జేగుఱుఱాయి.

గొ

గొంగ. వి. పగతుఁడు, శత్రువు; సంహారకుఁడు.

సీ...వైరి. గీ. మనును...కంటనఁగ గొంగయన
నూఁడుకాఁ డనంగ...ఆం. భా. ౨. ౧౯౫.

చ. కువలయపర్వ మబ్జములగొంగ చకోరమనోర
థంబు...నిశామణి తూర్పునఁ దోఁచె...భా.
రా. సుం. ౧౭౦.

మ... వైరిమనుజేంద్రశ్రేణికిం గొంగ. నిర్వ.
౧. ౩౯.

గొంగడి=గొంగళి. (మహా. ఘోంగడె. క. గొంగడ) వి. కంబళి.

క. గొంగడు లెగురఁగ వైచుచుఁ, జంగున దాఁ
టుచును జెలఁగి చప్పట లిడుచున్, బొంగు
చుఁ గృష్ణునిఁ బొగడుచు... భాగ. ౧౦ పూ.
౮౩౭.

ద్వి. భృంగకాంతుల జడిపించువన్నియల, గొంగ

డి ముసుఁగిడికొని యిల్లు వెడలి. ద్వి. పరమ. ౫. ౩౫౩ పా.

క. శాకపుసరకులుఁ బోఁకలు, నాకులు గొంగళ్లు ...ప్రియ మయ్యె శీతకాలమునందున్. వేం. పంచ. ౧. ౮౭౬. ఆం. భా. ౨. ౧౫౮.

౨. పక్షివిశేషము.

సీ. గొంగడి కక్కెర గొక్కెర గొరవంక...వాంస. ౩. ౧౨.

జ: గొంగడిగాఁడు.

గొంగడిగాఁడు=గొంగడి. వి.(గొంగడి+కాఁడు-స్వార్థమున) పక్షివిశేషము.

వ. మఱియుఁ గైదు కక్కెర కారుకోడి లావుక వెలిచె నేలనెమిలి డాబ గొంగడిగాఁడు మొదలగుపక్షులు...చంద్రా. ౨. ౭౪.

గొంగళి=గొంగడి.

(కంబళి)

క. గొంగళి ముసుంగుతో నయ,సంగతి నిలు వెడలి పౌరజనవర్తన లె,ల్లం గనుఁగొనుచును... పరమ.౪. ౬.

గొంగళిపురుగు. వి. (గొంగళి+ పురుగు) కంబళి పురుగు. (శ. ర, వా.)

గొంజె. వి. గొడ్డుటావు, వంజ.

గీ. గొడ్డన వంజ నా గొంజ నా వంధ్య యౌ... ఆం. భా. ౨. ౨౬౩.

గొంజి. వి. ఒకానొక ఫలవృక్షము.

గీ. కొమ్మిపం డ్లీఁతపండ్లును గొంజిపండ్లు, మేడిపండ్లును మొదలుగాఁ గూడిమాడి, చెంచెతలు దెత్తు రిత్తు విచ్చేయవయ్య. కాళ. ౩. ౬౯.

గొంటరి=గొంటు¹. విణ. (గొంటు¹+ అరి-స్వార్థమున) ౧. దిట్ట.

ఉ. కోయిలపేరి గారడపుగొంటరి తా ఋతురాజు ముందటన్, మాయ వహించి లేఁజిగురుమారునికత్తులు మ్రింగ...శశాం. ౨. ౧౧౬.

౨. దుష్టము; దుష్టురాలు.

గీ. పెంపెడల నిట్టియెడ నీవు సొంపు సడలి,తుంటవిలుదంటగొంటరితంటలకును, దిన్నఁదన మఱి విన్ననై ఖిన్న వగుచు, వేడ్కఁ దొఱఁగంగ నేటికే వెలఁదిమిన్న.ఇందు. ౩. ౬.

వ...ఆగొంటరివెంటఁ దలవరులఁ గూర్చి మీ రిది చూపినజాడ వేశ్యమందిరంబున కరిగి కనకపాత్రం బిచ్చినవానిం బుచ్చుకొన్నదానిం బట్టి తెం డని పనిచిన...విప్ర. ౫. ౩౧.

౩. కఠినుఁడు.

సీ. గొంటరి ధాతకీకుసుమకోమలయంగ మలయంగఁజేయ నేచల మటంచు. హ. స. ౪. ౪౧.

ద్వి. ఇచ్చోటి కుండుండి యేల వచ్చితివి,వచ్చితింబో యిటువంటిగొంటరిని, గనుఁగొంటి నేలకో...ద్వి. పరమ. ౪. ౨౭౯ పా.

గొంటు¹=గొట్టు¹. విణ. (సం. కుంఠః) ౧. దుష్టము.

ఉ...ఈతఁడా, గొంటునిశాచరి న్వసుధఁ గూల్చుట వింటిమి కాదె యేర్పడన్. హరి. ఉ. ౪. ౨౩౩.

౨. వంచకుఁడు.

చ. కొడుకుల మందలోన నిడి గొంటుతనంబున మోసపుచ్చె నీ,బడుగును బట్టి చంపు టిది భావ్య మటంచుఁ గృపాణపాణి యై,వడి వసుదేవునిం దునుమ వచ్చినకంసునిఁ జూచి...భాగ. ౧౦ పూ. ౧౧౪౯.

౨. కఠినుఁడు, క్రూరుఁడు; ఘాతుకుఁడు.

సీ. నీపట్టు వదల వన్నిట గొంటు వని తిట్టునువిద బల్గిలిగింత నుబుకఁజేసి. మృ. వి. ౧. ౪౫.

లయగ్రాహి...వెంటఁ బడి పట్టుకొని గొంటుతన మేర్పడఁగ గంటి వడఁ దాఁచుమ మగంటిమి దలిర్పన్. భా. రా. యు. ౧౪౩౦.

ద్వి. మిండతల్కత్తికి మిగిలినగొంట్లు. పండితా. పురా. ౧౧౬ పా.

౩. దిట్ట.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గీ. కనకకశిపుని జనుప్రోలి కనుపుగొంటు, చాలి తానేకఘూకాంధ్య సంధ్య దోలఁగె. రా.వి. ౩. ౩.

జ: గొంటురి, గొంటుకాఁడు.

గొంటు². వి. (సం. ఘోంటా) మొద్దువక్క, బందనశేనివక్క.

క. పచ్చనియాకుం దానికిఁ, బుచ్చినగొం టొకటినమలు...బహు. ౫. ౯.

సీ. కపురవీడెము వెల్తి గానియానోరికిఁ గొఱమాలినట్టియీగొంటువక్క. వైజ. ౩. ౭౨.

గొంటు³. ప్ర. 'కలది, కలవాఁడు' అనునర్థమును దెలుపును. (చూ. తెవులుగొంటు.)

గొంటుకాఁడు. విణ. (గొంటు¹ + కాఁడు- స్వార్థమున.)

(కఠినుఁడు.)

'గొంటుకాఁడు మువ్వగోపాలరాయఁడు' క్షేత్రయ. (శ. ర.)

గొండము. వి. (సం. కుండః) కుండము, నిప్పులగుంట.

సీ...కుండాఖ్య వెలయుచుండు గుండ మనంగను గొండ మనఁగ...ఆం. భా. ౨. ౨౪౧.

గొండి. ప్ర. తాచ్ఛీల్యమున వచ్చును.

ఉదా:-లంచగొండి, మొ.

ద్వి. బొంకులపిడుగులు ఱంకులగొండ్లు ...వన్నెకత్తెలు వారవనితలు ... పండితా. పురా. ౧౧౬ పా.

గొండిలి(డ్లి). వి. (సం. క్రీడా.) ౧. ఆట.

గీ. గొండ్లి సలుపంగ ననుఁగుఁబూఁబోండ్లు గారు, తులువపాలయోగిరపుఁబొలంతుకలు గాని... అచ్చ. రా. అయో. ౭౭.

సీ. త్రుళ్లాట గొండ్లి నాఁ దోఁచును గ్రీడాఖ్య... ఆం. భా. ౧. ౧౪౦.

౨. కుండలాకారనృత్యము; నృత్యము.

ద్వి. కోలాటమును బాత్ర గొండ్లి పేరణియుఁ, గేళిక జోకయు లీల నటింప. బస. పు. ౧. ౫౨౯ పం.

సీ. తెరలెత్తి సప్తసాగరములుఁ బొరలంగ వరుణుండు గొండిలి పరిఢవింప, మొకములచాయ వేఱొకచందముగ నిల్చి కమలసంభవుఁడు పెక్కణ మొనర్ప. ఉ. హరి. ౪. ౨౧౬.

సీ. జలదేవతాహస్తచామరానిలములు కుటిలాలకములకు గొండ్లి గఱప. కాశీ. ౫. ౫౨. నైష. ౧. ౯.

౩. నర్తకి.

క. లలితగగనరంగంబున, నలయుక క్రొమ్మెఱుఁగు గొండ్లి యై యుండెడుచో, నలవడియె మొగులు తెరలును, బొలు పగువడగండ్లగములపుష్పాంజలులున్. హరి. పూ. ౬. ౧౦౭.

గీ. కుంతలాధీశుఁ డైనయవంతిదేవు, ననుగలంబగునొకవారిజాక్షి మంచి, గొండ్లి యన విని పిలిచి యక్కొమ్మనృత్త, మెంతయును వేడ్కఁ జూచె ననంతవర్మ. దశకు. ౧౧. ౧౨౩.

జ: గొండ్లికాఁడు.

గొండీలు. వి. బ. నతివిశేషము.

వ...కాళియహ్రదగోవిందునకు గొండీలు గోవర్ధనమందరిగోపవేషునకుఁ డెంకణాలు ...ప్రబంధ. ౮౮౦.

రగడ. ఆలరఁగఁ గాళియహ్రదతలమునఁ గలగోవిందునకును గొండీ లెన్నుచు... హంస. ౪. ౨౧౩.

గొండెము=గొండ్లెము¹.

సీ. కొట్లు బేహారులగొనబుటంగడులంద లెఱుచగా గొండెముల్ తలుపులంద... అచ్చ. రా. బాల. ౪౭.

గొండ్లికాఁడు. వి. (గొండ్లి+కాఁడు.)

(నటుఁడు)

సీ. కలగూటు లొక్కవంకను దొలంగుచు నుండ గొండ్లికాండ్రును గెలంకుల నటింప.... విప్ర. ౫. ౧౦.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గొండ్లెము¹=గొండెము. వి. ౧. తలుపుదిలుకు, తలుపు రాకుండ తగిలించుఇనుపగొలుసు.

ద్వి. లోని కేఁగెడునంతలోఁ దల్పు మూసి,పూని గొండ్లెముఁ బెట్టి పోయె నాశిష్యుఁడు... ద్వి. హరిశ్చ. ఉ. ౧౦౪౭ పం. ఆం. భా. ౩. ౫౧.

గొండ్లెము². వి. బండికుంపటి,ఒకచోటనుండి మఱియొకచోటునకుఁ దీసికొనివెళ్లుటకు ఉపయోగించు కుంపటి.

సీ. బండికుంపటి చిల్క పరఁగు గొండ్లె మనంగ...ఆం. భా. ౩. ౫౧.

గొంతరించు. అ. క్రి. అతిశయించు.

ఉ. కైపు వహించుఁ గోకనదకాంతులు చెంతల గొంతరింపఁగా, నాపుటభేదనంపుఁగమలాకరముల్ ...ల. వి. ౩. ౫౪. (ప్రయోగాంతరము లేదు.)

గొంతి. వి. (సం. కుంతీ. క. కొంతి) పాండురాజు పెద్దభార్య.

సీ. గొంతిమూఁడవపట్టికోడలినిండు వేఁకటిఁ గాచినట్టిచేకత్తెవాఁడు. రా. వి. ౧. ౪౧. భార. ఆశ్ర. ౨. ౪౨.

జ: గొంతెమ.

గొంతు=గొంతుక. వి. ౧. కంఠము.

గీ. గొంతు గొంతుక కుత్తుక కొలికి బొండు,గనఁగఁ గంఠంబు...ఆం. భా. ౨. ౧౮౧.

గీ. పెదవి పేఁ పెత్తు నాలుక పిడుచగట్టు,గొంతు తడిలీయు...దశా. ౨. ౧౩౬.

౨. కంఠధ్వని.

సీ. పెట్ట నేరనిరండ పెక్కువిద్యలఁ బెద్ద గొడ్రాలిముండకు గొంతు పెద్ద. వేణు. ౨౦. హంస. ౩. ౨౨౨.

గొంతుకూర్చుండు(కూర్చుండుకొను)=మోఁకాళ్లు గొంతుదాఁక అనునట్లు కూర్చుండు.

(వ్యవ) వాఁడు గొంతుకూర్చుండి భుజించును.

సీ. కొర్తిమీఁదను గొంతుకూర్చుండుకొనినట్లు నూతిపైఁ పసిబిడ్డ నునిచినట్లు. వేణు. ౫౦.

తడిప్రాఁతగొంతుఁగోయు=తెలియకుండ అపకారము చేయు.

క. ఉడుపతి హిమఘృణి చేఁబలెఁ, దడిప్రాఁతన్ గొంతుగోయుతగ వెచ్చఁగితివో, కడు మెత్తనితలిరాకులఁ, బడఁతుల మెడఁ గోసె దీవు బాపురె మదనా. పాంచా. ౩. ౬౫.

జ: గొంతుక, గొంతుకపోఁక,గొంతుమాఱు,గొంతుముడి.

గొంతుక=గొంతు. (గొంతు+ఉక.)

ఉ...బిట్టు గొంతుక, ల్గోసితి నల్లపూసకొఱకుం బదివేవురు పుణ్యభామలన్. వరాహ. ౪. ౪౫. జై. భా. ౬. ౧౪౫.

గొంతుకపోఁక. వి. (గొంతుక+పోఁక) గొంతుక ముందఱివైపు పోఁకవలె నుండెడియెముక, గొంతుముడి. (శ. ర.)

గొంతుమాఱు. వి. (√గొంతు) ముప్పదిరెండువిన్నాణములలో నొకటి, మల్లబంధవిశేషము.

సీ. కన్నాత చాంగణ కందణంబు తిణింగి గొంతుమాఱును జేబ కుమ్మరింపు ...గీ...నాఁగఁ జెన్నలరుమండు, ముప్పదియురెండువిన్నాణములకుఁ బేళ్లు. ఆం. భా. ౨. ౨౦౯. హంస. ౧. ౨౦౬. మల్లుపు. ౩. ౬౯.

గొంతుముడి=గొంతుకపోఁక. (√గొంతు-శ.ర.)

గొంతెమ(మ్మ). వి. (గొంతి+అమ) ఒకానొకగ్రామదేవత. (బ్రా)

(వ్యవ) గొంతెమ్మపండుగ.

గొంతెమకోరిక=అసాధ్యపుఁగోరిక.

గీ. చాలకుండిన నగుఁ బెట్ట బాలుఁ డితఁడు,కొసరి గొంతెమకోరికల్ గోరనేని, యిడకపోఁక బోల దిడఁ బోల దీరుదివియఁ,బేను రాకున్నె తైర్థికుల్ పెలుచ లండ్రు. పాండు. ౮. ౧౬౬.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గొంతెమగోరు. వి. (గొంతెమ + కోరు. శ. ర.) సారణి, లంజెసవరము ఈ.

సీ...సారణి గొంతెమగోరు లంజెసవర మన నగు ...ఆం. భా. ౨. ౭౦.

గొంది. వి. (క. గొంది) ౧. కొండయొక్క చిన్న మఱుఁగుచోటు, గిర్యల్పకోణము; మూల.

గీ. గొంది యనఁగను గిర్యల్పకోణ మొప్పు. ఆం. భా. ౨. ౩౧.

ఉ...ఉదయార్కు నిరాక నడంగెఁ జీకటు, ల్గొందుల సందుల న్గుహల గుట్టలఁ జెట్టులఁ జాటుమాటులన్. అని. ౩.౮౫.

క. పులి నమలెడుమాంసము వెర, వలవడఁ దా మపహరించి యానక్క కుని, మ్ముల నిల్వం గావించిన, నిలయంబున గొందిఁ బెట్టి నే ర్పారంగన్. భార. శాం. ౩. ౬౨.

చ. వెడలఁగనీక గొంది నిడి వేయువిధంబుల భంగపెట్టుచుం, జడకలు గట్ట నిచ్చి నిజసంపదకుం జొర నీక నిచ్చలుం, గడ నిడి కూడు వెట్టుచును గాసి యొనర్చుచు నేలతెంకి మై, నిడుగడ సేయఁగా వలయు నీలువు మాలినఱంకుటాండ్రకున్. విజ్ఞా. ఆచా. ౧౧. (చి.ని.పా)

౨. చిన్నసందు. (బ్రౌ, వా.) ౩. స్థానము.

గీ. కత్తివేల్పుమఱంది భోగములగొంది, రిక్కగమి మక్కువబొజుంగు రేవెలుంగు. కృ. శకుం. ౧. ౨౨.

చ. హరివిముఖాత్ము లన్యవిషయస్పృహచిత్తులఁ బాపవర్తులు, న్నిరయనిపాతహేతువును నింద్యచరిత్రము నైనదుష్కథా, నిరతిఁ జరించువారలును నేరరు పొందఁగ నిందిరామనో, హరచరణారవిందభజనాత్మకు లుండెడుగొందినారయన్. భాగ. ౩. ౫౦౮. (చి. ని. పా.)

౪. మహానసము, వంటయిల్లు. (చి. ని.)

గొగ్గి=కొక్కి. విణ. ఎచ్చుతగ్గులు కలది.

గీ. డొప్పచెవులును గొగ్గిపండులును గలిగి, యున్న మర్గ్రీవుఁడై వచ్చుచున్నవానిఁ, గలిమహారాజుఁ గనిరి దిక్పాలవరులు. నైష. ౭. ౯౩.

వి. ౧. ఎచ్చుతగ్గులుగా నుండుట, వైషమ్యము.

ఉదా: తాటియాకు గొగ్గి లేకుండ గీయ వలయును.

౨. శిరస్త్రము.

గీ...చను శిరస్త్రంబు గొగ్గి సీసకము బొమిడి, కం బనంగను ...ఆం. భా. ౨. ౨౦౪.

౩. ఎచ్చుతగ్గులు గలముత్తెము. (కొస గలముత్తెము. బ్రౌ)

సీ...మౌక్తికం బొప్పను...ముత్తియ మన...గీ. అదియ నెర డైన గొగ్గి యం చనఁగ నెలయు ...ఆం. భా. ౨. ౨౭౬.

గొజ్జేఁగ=గొజ్జఁగి, గొజ్జెఁగ. వి. (సం. కుబ్జకః. ప్రా. కుజ్జగో. క. గొజ్జగె) కుబ్జకము ఈ. (సేవంతికావిశేషము, ఉకులచేమంతి ఈ.చి. ని—పచ్చపువ్వులమొగలి, ఆఁడుమొగలి ఈ. బ్రౌ.)

సీ. గోరంటలును గొండగోఁగులు దేవకాంచనకుసుమములు గొజ్జంగవిరులు. ఉ. రా. ౩. ౨౦౧.

రగడ. చిఱుదేంట్ల కొసఁగె గుజ్జెనగూళ్లు గొజ్జంగ, యెఱుఁగ కది పూవంద నేల యిటు రజ్జంగ. మనుచ. ౩. ౮౪.

జ: గొజ్జఁగనీరు.

గొజ్జేఁగనీరు. వి. జౌ. (గొజ్జఁగ + నీరు.) పన్నీరు.

గీ. దేవకి యొసంగఁగా వసుదేవుఁ డపుడు, చంద్రకాంతపుగిండిగొజ్జంగనీటఁ, బసిఁడిపళ్లెములోఁ బదాబ్జములు గడిగి, తనదు మేనల్లునకుఁ గన్య ధారవోసె. విజ. వి. ౩. ౧౧౧.

ఉ... పెన్నెఱుల్, వేమఱుఁ జేతులం బిడిచి విప్పి విదిర్చి నఖాంకురంబులం, గోమలలీల దువ్వి తెలిగొజ్జఁగనీ రెడఁ జల్లి చల్లి ... పారి. ౨. ౧౦.

గొజ్జేఁగి=గొజ్జేఁగ.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. గొజ్జంగి యిజ్జాజిపజ్జం గిసల మొందునెలకె క
స్తురియు గన్నెరయుఁ బూచె. బహు. ౨ ౨౧.

సీ... కుబ్జంబు గొజ్జంగి గొజ్జెంగ నాఁజను...ఆం. భా. ౨. ౫౨.

జ: గొజ్జఁగిమంచు.

గొజ్జేఁగిమంచే=గొజ్జేఁగనీరు.

ఉ. గొజ్జఁగిమంచులన్ గలపి కూర్చినపుప్పొడితి
న్నెమీఁద...పూ, సెజ్జ ఘటించి...వసు. ౩. ౧౬౭.

గొజ్జేఁబ్రాలు. వి. బ. ధాన్యవిశేషము.

సీ...గౌరి,కుంకుమల్ రణపెండ్లికొడుకులు పిచ్చ
కగోళ్లు ప్రయాగలు గొజ్జాఁబ్రాలు. హంస.ర. ౧౨౭.

గొజ్జెఁగ=గొజ్జేఁగ.

ఉ. చెంగలువల్ సురంగములు శ్రీతులసీనిచయం
బుఁ గమ్మగొజ్జెంగలు లోనుగాఁగలవి శ్రీపతి
కర్పణసేయు నిచ్చలున్. పరమ. ౩. ౧౭౯.

గీ. సికను నెత్తావిక్రొత్తగొజ్జెంగసరులు, చుట్టు
నొకనీలవేణి యాక్షోణిపతికి. రసిక. ౧. ౮౧.

జ: గొజ్జెఁగనీరు.

గొజ్జెఁగనీరు=గొజ్జేఁగనీరు.

గీ. బహుళకస్తూరికామేఘపటలమునకు,శీకరాసా
ర మయ్యె గొజ్జెంగనీరు. భీమ. ౫. ౧౨౧.

గొటగొట. వి. పులి గోండ్రించుట మొదలగువాని యందలిధ్వని కనుకరణము.

ద్వి. గొటగొట గోండ్రించి కోఱ లాండొంటి,గ
టగటఁ దాఁకింప గర్భంబు నలఁగి. నవనాథ. ౩ భా. (శ. ర)

సీ. కోల్పులుల్ మంపిల్లి గొటగొట మని రొప్పె బ
లుసింగముల నైనఁ బట్టఁ జూచు. సారంగ.౧. ౬౭.

ద్వి. వడి జొల్లు సెలవుల వడియ నూరుపులు, నిడు
దలై గొటగొట నిగుడ ... ద్వి. హరిశ్చ. ఉ. ౧౯౪౭ వం.

గొట్టము. వి. (క. గొట్ట) ౧. వెదురు మొదలగువాని క్రోవి.

ఉదా: తుపాకిగొట్టము, వెదురుగొట్టము, మొ.

గొట్టె. వి. ఒకదినుసుగడ్డ, కశేరువు. (శ. ర.)

గొట్టు[1]=గొంటు[1]. వి. ౧. దౌష్ట్యము.

ద్వి.గొట్టు సేయఁగ దొరఁకొంటివే యనుచుఁ,బట్టి
నీ కది పాణిపద్మంబుఁ దట్టె. విష్ణు. ఉ. ౪ ఆ. (శ. ర.)

౨. అల్లరి.

గీ. ఆలు మగఁడును నియ్యారియఖుత నిలిచి, చ
లిది భుజియింప నాసొమ్ము సంగ్రహించె,గొ
ట్టుసేయక వీనిఁ జూపెట్టుకొనుచు,నిచ్చటికిఁ
దెచ్చితిమి పట్టుఁ డిప్పు డితని. శుక. ౩. ౫౭౬.

సీ. చెవు డనఁగా రాదు చేట యెత్తుక వచ్చు గ్రు
డ్డిక న్నన రాదు గొట్టుసేయు. గీ. వెత్తి యన
రాదు వైఁబడి వెక్కిరించు...శుక. ౩. ౨౧.

విణ. (క. గొట్టు) ౧. కఠినము.

వ... నట్టడవులలో మీపట్టపుదేవిని విడిచిపెట్టి వచ్చితి నని యీగొట్టుమాట దిట్టతనంబులో నధిపతిం జేరి యింక నెట్టు విన్నపంబుసేయుదు...ఉ. రా. ౬. ౩౪౩.

౨. భీకరుఁడు.

మత్త. అట్టివృత్రునిమీఁద దేవత లల్కుతోఁ బెను
మూఁకలై, చుట్టుముట్టి మహాస్త్రవిద్యలు నూపి
యేపున నేయ నా,గొట్టువీరుఁడు వార లేసిన
క్రూరశస్త్రము లన్నియుం,జట్టి పట్టుక మ్రిం
గి శూరత జోక నార్చె మహోగ్రుఁడై. భాగ. ౬. ౩౨౧

౩. దుష్టుఁడు, దుర్మార్గుఁడు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉ. గొట్టుఁదనానఁ దన్ వెడలఁగొట్టినదిట్టను ర
ట్టడంచుఁ దో,బుట్టువ నాట నొండనక పో
యితి...ఉ. రా. ౨. ౩౦౯. (శ. ర. పా.)

౪. విరోధి.

(చంద్రవర్ణనము) చ... జక్కవలగొట్టు చకోరు
లమేలియట్టు రే,పాలఁతుకతాళిబొట్టు...రా
వి. ౩. ౭.

గొట్టుగ(గా)=కఠోరముగా; పూర్ణముగా.

రగడ. గోర గోరఁట నించితివో కలిగొట్టు గొ
ట్టుగఁ గోయఁ బొసఁగవు...వసు. ౩. ౧౪౯.

గొట్టు^{2}. ప్ర. తాచ్ఛీల్యాద్యర్థమున వచ్చును.

ఉదా: గొడవగొట్టు (ఇట తాచ్ఛీల్యమున)
పిసినిగొట్టు. (ఇట స్వార్థమున.)

గొట్టు^{3}. (బ్రా). వి. గాలి, వాయువు.

క. మరుదాఖ్య లొప్పచుండును, ధర వినుచూలి
యన సోఁకుదయ్య మనంబ,య్యెర యన గొ
ట్టన నీఁ దనఁ, గరువలి యనఁ దెమ్మె రనఁగ
గాలి యనంగన్. ఆం. సం. దేవ. ౨౩.

గొట్టె. వి. ఘోటజటి ౯. (శ. ర.)

గొట్లె. వి. (సం. ఘోంటా) రేఁగుచెట్టు. (శ. ర.)

గొడఁగు=గొణఁగు. అ. క్రి. స. క్రి. ౧. ఎదుటివా
రికి వినఁబడకుండ నోటిలో నుచ్చరించు.

ఆ. అనుచు వేఁడుకొనిన హనుమంతునకుఁ గడు, న
గ్గి చల్లనయ్యె నాతఁ డంతఁ, గడఁకఁ బ్రాఁత
మినుకునుడువులు గొడఁగినఁ, గడిఁది మీఱ
బమ్మకట్లు వీడె. అచ్చ. రా. సుం. ౧౬౦.

చ...కకుత్థ్సుఁ డేటు నే,మఱక యిదే మొకో కు
లిశమంత్రము తప్ప గొడంగినాఁడనో, కొఱఁ
తలు పుట్టెనో శుచితకున్...కకు. ౫. ౧౩౦.

౨. కసరు.

సీ. కోరి కూడినభర్తఁ జేరుమింత నటంచు గొ
డఁగి పంచిరి పెంచుకొన్నవారు. కృ. శకుం.
౩. ౧౪౬.

సీ. గొడఁగుచుఁ దిట్టి పెంపుడుకీరముల రేఁచి వె
డతిట్లు తిట్టించెఁ బడఁతి యొకతె. చంద్రా.
౩. ౯౬.

౩. (పావురములు) కూయు.

చ. గొడఁగెడుపావురాలరొదఁ గూడి ప్రతిధ్వ
ను లిచ్చు కెంపుటా, కొడిగల వ్రేలు బంగరపు
గూఁడులఁ బల్కెడుచిల్కచాలుచే ... చం
ద్ర. ౪. ౪౯.

ముచ్చటల్ గొడఁగుకొను=ముచ్చలాడుకొను.

సీ. అగుదురా తోఁబుట్టు లళికుమారకులార కుకు
లతో ముచ్చటల్ గొడఁగికొనుఁడు. కకు.
౧. ౧౪౦.

గొడగ. వి. (సం. కూటకమ్)ఏడికోల లేనినాఁగలి.
(శ. ర.)

గొడగర. వి. చెప్పులు కుట్టి జీవించెడుజాతి.

ఉదా: గొడగరవాఁడు, గొడగరది. (శ. ర.)
జ: గొడగరి.

గొడగరి=గొడారి. వి. (గొడగర + ఇ) చర్మకా
రుఁడు, మాదిగవాఁడు.

ఆ. చాకి బోయవాఁడు జలగరి గొడగరి, కుక్క
సూనగాఁడు కోడి పంది, బొడ్డు క్రిందియంగ
ముల విప్రు సోఁకిన, నచటు గడుగ వలయు
నండ్రు బుధులు. విజ్ఞా. ఆచా. ౫౭.

గొడవ. వి. (క. గొడవె.) ౧. జోలి, సంబంధము.

గీ. అమ్మగొడ వేల యాగవయమ్మలకును, ఖడ్గ మం
కింపఁగా నేల ఖడ్గములకు, భల్ల మది యేల
యీయచ్ఛభల్లములకు, నయ్య యీబంతి సిక
బంతి యయ్యె నేని. చంద్రా. ౨. ౪౩.

వ. ఇట్లు తమకు వలయునెడఁ బడఁతులగొడవ త
డవనితమమొడయఁడు తమ్ము మిగులఁ గూడి
మాడి యుండమికి. హంస. ౫. ౭౨.

ద్వి ... మునులకు ఖడ్గతూణీర,కోదండశరముల

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గొడప యేమిటికి. రం. రా. కిష్కిం. ౧౯౮ పా. ౨౯ పం.

౨. కయ్యము, యుద్ధము; కలహము, తంపి.

సీ. గొడవ బవరము జగడ మాల మని యన యుద్ధ వాచకములై యొప్పచుండు. ఆం. భా. ౨. ౨౨౨.

(నారదుఁడు) సీ. పూసిగొండితనానఁ బోయి యెవ్వరికైన గొడవలు కావించుకొండెగాఁడు. వరాహ. ౯. ౨౬.

౩. అశుభము, కీడు.

గీ. వేలు గలవాఁడు మురియుచు మెసవ నేర్చి, గొడవ లాదవెడుతఱిఁ బోవ విడువఁ దగునె, తలఁప నసురులయొడయఁడై తనరుమగని, వెరవెఱింగిననా డెంపువెలఁదుకలకు. అచ్చ. రా. అయో. ౭౧.

౪. ఆపద, ఇడుమ.

క...ఇ,త్తఱి నగునిమిత్తములు నృప,కొఱగా విదమనకుఁ బెద్దగొడ వగు ననినన్. మనుచ. ౪. ౬౩.

౫. దుఃఖము, బాధ, పీడ.

గీ. మొదలివెన్నుఁడు పంటలముగుదగొడవ, లుడుపుకొఱ కిర్లగొంగవంగడమునందు, రాముఁడై పుట్టె...అచ్చ. రా. యు. ౧౯.

క. చంచలలోచన యెం దరు, దెంచెనొ ననుఁగానలేక దృఢబలవిలస, త్పంచశరనిశితవిశిఖా,కుంచితహృత్కమల యగుచు గొడవలు బెరయన్. రసిక. ౬. ౪౪.

౬. దోషము, తప్పు.

చ.అడుగక కాని డాఁచినపదార్థము లిచ్చుట నీతిగాదు నీ,వడిగితి కాన నిప్పుడు సమర్పణచేసితినింక నాయెడన్, గొడవలు లేవు ... వి. పు. ౬. ౩౩౯.

౭. అల్లరి.

(వ్యవ)ఇక్కడ గొడవ చేయవలదు. పామ్ము.

౮. కలఁత. (శ. ర.) ౯. అడ్డి, నిరోధము.(శ.ర.)

జ: గొడవగొట్టు.

గొడవగొట్టు. విణ. (గొడవ+గొట్టు^{2}) గొడవ చేయుస్వభావము గలవాఁడు.

ద్వి. గొడవగొట్టులు ముడివిడుపులు చాల,గడుసరుల్ కయ్యంపుఁగ్రచ్చలు ... వారవనితలు ...పండితా. పురా. ౧౧౬ పా.

గొడారి=గొడగరి.

ద్వి. మాలకు మాంసంబు మఱి గొడారికిని,దోలును నన్నట్లు...బస. పు. ౪. ౧౦౦ పం.

గొడిగ. వి. గులకఱాయి. (శ. ర.)

గొడియ(డె). వి. ౧. అందలముయొక్క ఒకానొకయవయవము.

సీ. సింహలలాటంబు జీవదంతంబులగొడియలు... దశా. ౭. ౧. ౨౯.

సీ. ఉదిరికంకణము లింపాసఁగుదంతపుగొడెల్ నయము మించినముస్నాబు పడము. రా.వి. ౨. ౪౩. చంద్రా. ౩. ౬౮.

౨. నేరము చేసినవానిచేతులకు వేయుబంధనసాధనము.

సీ. వీరభద్రారెడ్డివిద్వాంసుముంజేత వియ్య మందెను గదా నెదురుగొడియ. వీథి. ౪౮.

కోలాటగొడియలు=కోలాటపుకఱ్ఱలు.

ద్వి. నీలరుద్రులు హరికోలెమ్ము లెలమిఁ, గోలాటగొడియలకొమరున నేయ. పండితా. వాద. ౨౩౯ పా.

గొడివె. వి. ఇడుమ, కష్టము.

చ. అరదము దోలి వింట గొనయంబు దవిల్చి మెఱుంగుటమ్ము ల,బ్బరముగఁ బూన్చి యయ్యుత్తియబంటులనిద్దపుమేను లెల్ల వా,విరి నలియంగ నేసి గొడివెల్బెరయించిన సైఁపనోపక,బ్బిరుదుమగల్ వడిం బఱువువెట్టఁ దొడంగిన నంగదుం డొగిన్. అచ్చ. రా. యు. ౧౮౯.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క. అడవులఁ బదునాల్గేఁడులు, గొడిసెల కొడిగట్టి సాఁకుకొంటివి మమ్మా,బడలిక నిపు డిజ్జగడపుఁ,బుడమిం బవళించి నిదురవోయితొ తండ్రీ. అచ్చ. రా. యు. ౩౯౩.

గొడిసె. వి. ౧ (=గుడిసె^{1}.)పండినచింతకాయలో ఒకగింజ యుండుభాగము.

(వ్యవ) ఒకగొడిసె తీసి నోటిలో వేసికొని రుచి చూచినాను. ఈచింతపండు చాల రుచిగా నున్నది.

౨. చింతకాయ.

క. ఉడుపతి తనలో నమృతము, గడలుకొనియుఁ బెక్కు చవులు గానక కృశుఁడై, విడిచినకళలన్నియు నీ,గొడిసెలరూపమునఁ జింతఁ గొలువగఁ బోలున్. ద్వా. ౩. ౧౫౯.

గొడుగు(వు). వి. (క. కొడె. త. కుడై. మ. కుట)

౧. ఛత్త్రము, ఆతపత్త్రము.

సీ...గొడుగన గొడుపన ఛత్త్రాఖ్య యడరుచుండు. ఆం. భా. ౨. ౧౯౩.

క. జడి దాఁకి వడఁకుపసులకు, గొడుగుగ దివసంబు లేడు గోవర్ధనమున్, వడిఁ బెఱికి యట్లు దాల్చిన,కడిఁదిబలం బరయ హరికిఁ గలరే సదృశుల్. హరి. ఉ. ౮. ౨౩౭.

సా: ఏయెండ కాగొడుగు పట్టుట=సమయానుకూలముగా సంచరించుట.

౨. పావకోళ్ల బొంగరము మున్నగువానికి గొడుగుపలె నుండుగుబ్బ.

వ...అబ్బోటి హాటకమయం బైనగొడుగుపావలగిలకలు గులకరింప... భీమ. ౨. ౧౨౭.

క. అసమలసమానబిసరుహ, విసరలసద్ధూళికలితవిభ్రమదావ, ర్తసముదయం బానదిలోఁ, బొసఁగుం జలనరులగొడుగుబొమ్మరము లనన్.శుక. ౩. ౩౨౫.

౩. హస్తతలమం దుండుఛత్త్రాకార రేఖావిశేషము.

గీ. వసుధలో నెట్టిశ్రీ గలవారి వేని,కరభములు దాస్యములు చేయు సరసిజాక్షి, యూరువుల కెట్లటన్నఁ బైఁ దాకు మోచు, గొడుగులును నల్లకలశముల్ గుఱులు కావె. ఆము. ౫. ౩౧.

౮. కోటకొమ్మలు మున్నగువానిపై కట్టఁబడినగొడుగువంటికట్టడము.

ద్వి. క్రొత్తడంబులఁ గోటకొమ్మల గొడుగు, లెత్తించి...బస. పు. ౩. ౫౦౮ పం.

జ: గొడుగుగడ్డి, గొడుగుబల్ల, గొడుగుమెట్టెలు.

గొడుగుగడ్డి. వి. (గొడుగు+గడ్డి) గ్రుక్షికామంచి, అతిచ్ఛత్త్రము కీ. (శ. ర.)

గొడుగుబల్ల. వి. (గొడుగు + బల్ల) తలుపుమీఁది కుబుసము తిరిగెడుపట్టె. (శ. ర)

గొడుగుమెట్టెలు. వి. బ. (గొడుగు + మెట్టెలు) వాటముపెట్టి ఓరలు సన్నగాఁ దీర్చినవెడుపు మెట్టెలు. (శ. ర)

గొడ్డ. విణ. బిఱుసైనవాఁడు.

ద్వి. ఘుటికసిద్ధుఁడు తాయికొట్టినగొడ్డ,యటమటకాఁడు మహామాయలాఁడు. ద్వి. పారిశ్చ. ఉ. ౬౮౭ పం. (శ. ర.)

వి. బిఱుసు. (శ. ర.)

బ. బిఱుసుమాటలు,స్వోత్కర్షమును తెలుపుమాటలు.

ద్వి. తర మెఱుంగక నీవు తఱచుగా నిట్లు, గురువుఁ దుటూరించి గొడ్డ లాడెదవు. ప్రభు. ౩. ౪౮ పా. ౭ పం.

గీ. నాఁడు నేఁడును దమ కీడు లేఁ డటంచు,గొడ్డలాడుదు రొండొరు లొడ్డు లేక. రా. వి. ౧. ౫౮.

జ: గొడ్డతనము.

గొడ్డగము. వి. దుండగము, దుశ్చేష్ట.

గీ. స్వామి గుఱియుంచి పెక్కుయజ్ఞములు సల్పి, భూమిప్రజ లెల్ల నింద్రులై పోతరమున, గొడ్డగము లిట్లు చేయుంగ నడ్డపెట్ట, రాక బ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

హులనాయకం బయ్యె నాకపురము. వరాహ.
౧౦. ౧౫.

విశే. బాధకము.

క. గొడ్డగపుజరావ్యాధుల,కడ్డ మగున్ మృత్యు
దుఃఖహర మై మిగులన్,దొడ్డగు ముక్తిసుఖద
మగు, నొడ్డాణపుబంధ మెలమి యోగీంద్రుల
కున్. శివయో. ౩. ౭౪.

గొడ్డతనము. వి. (గొడ్డ+తనము) బిఱుసుఁదనము.

సీ. మఱచిరే సత్యభామామురారుల బండిగొడ్డులఁ
జేసినగొడ్డతనము. చంద్ర. ౩. ౧౭.

గొడ్డలి. వి. దే. (సం. కుఠారః.) ౧. చెట్లు మున్నగువానిని నఱకెడిసాధనము.

క. బెడిదముగఁ గత్తి గొడ్డటఁ, బొడువఁ దగినమ్రా
నఁ జిగురు వొడము...భార. ఉద్యో. ౨. ౬౧.

గీ...తగుం గుఠారము గొడ్డలి యన. ఆం.భా.౨.
౨౧౬.

సీ. పిడుకకుంపటు లాకుతడికలు ప్రోఁగుఁద్రా
శ్వాఁడిగొడ్డండ్లు మవ్వంపుటురులు.శుక. ౧.
౧౬౫.

౨. పరశువు, గండగొడ్డలి.

చ.పొలుపుగఁ గొండకట్టెలకుఁ బోయెడివానివిధం
బు దోఁప గొ,డ్డలి యిది యేమి దీన జగడం
బొనరింపఁగ వచ్చితే బళీ,బళి భృగురామ
...దశా. ౬. ౧౧౯.

గొడ్డు^{1}. వి. (క. గొడ్డు.) ౧. గొంజ, సంతతి లేనియావు.

సీ. గొడ్డన వంజ నా గొంజ నా వంధ్య యా...
ఆం. భా. ౨. ౨౬౩.

వ. ఆఁబోతుపంచితంబు మూర్కొనినను బై గాలి
వీచినను గొడ్డున కైనం జూలు నిలుచు ...
భార. విరా. ౧. ౨౮౬.

౨. గొడ్రాలితనము.

మత్త...నిను మేదినీ,గుప్తి కై కని యెట్టకేనియు
గొడ్డు పేఁగితి నంచు నే,సప్తవింశతివత్సరం
బులు సంతసంబున నుండితిన్.భా.రా.అయో.
౭౩.

గీ. గొడ్డు పేఁగి కనియెఁ గొడుకు నెంతయు మూ
ర్తి,మంతు నెలఁతలందు మహితభార్య, యొ
క్కతియ యశోద యుర్విపై ననుచు వ్రే,
పల్లెఁ బొగడి రెల్లపడఁతుకలును. హరి.పూ.
౫. ౧౬౫. కాశీ. ౪. ౮౭.

విశే.౧.వంధ్య,సంతతి లేనిది.(స్త్రీ,పశువు,మొ.)

ఉ...నాయెడఁ దప్పఁ బట్టదు మనంబున నాసతి
గొడ్డు గావునన్. వి. పు. ౬. ౨౨౧.

క. ఒడ్డును బొడువును రూపును,దొడ్డతనము గలి
గి ప్రజ్ఞతో మెలఁగని యా,బిడ్డను గనుకంటె
ను సతి,గొడ్డైనను మే లనంగఁ గుండుట గలి
గెన్. ద్వా. ౮. ౧౩౬.

౨. ఫలింపనిది. (చెట్టు, మొ.)

గీ...వంధ్యసంజ్ఞ, యగును గొడ్డన... ఆం. భా.
౨. ౩౫.

౩. ఫలము లేనిది, ప్రయోజనము లేనిది.

ఉదా: గొడ్డుమాటలు.

౪. కావలసినయితరవస్తువులు లేనిది.

ఉదా: గొడ్డన్నము, గొడ్డంబలి.

౫. శూన్యము, వట్టిది.

ఉదా: గొడ్డేఱు=నీళ్లు లేనియేఱు. (వ్రా, శ. ర.)

జ: గొడ్డుఁగాఁకర, గొడ్డుఁబోతు, గొడ్డురాలు,
గొడ్డువోవు, గొడ్డేఱు^{2}, గొడ్రాలు.

గొడ్డు^{2}. వి. పశువు. (ఆవు, ఎద్దు, మొ.)

ద్వి. ఎండినమ్రాఁకుల నిగురులు వొడమెఁ, గుంజ
నిండఁగఁ బాలు గొడ్డులు పితికె. ప్రభు. ౨.
౪౧ పా. ౧౩ పం.

సీ. అనివిలాపింప నూరార్చి యేటికిఁ గ్రేపుఁ బా
సి గొడ్డొఱలెడిపగిది నడలె,దు...జై. భా.
౬. ౨౬౫.

గీ. అహహా ముదిగొడ్డు నెక్కి భిక్షాటనంబుఁ,

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

జేయఁ బోవుట యదియు మేల్చాచు చువ్వె. హర. ౪. ౨౮.

చ. మడఁగి పఱుండఁ బ్రాసులక మంచపుఁగుక్కకి నిల్వ జెల్లుపు,ల్గుడిసెకు నొండు రెం డెనువ గొడ్లకు నోరికిఁ బోఁక వ్రక్కకున్, గుడుపఁగఁ గూటికి న్నోలకుఁ గోకకు సీదిరము... వేం. పంచ. ౧. ౪౩౩.

గొడ్డుఁగాఁకర. వి. (గొడ్డు^{1} + కాఁకర.)-గొడ్డుతనమునుపోఁగొట్టుకాఁకర-వంధ్యాకర్కోటకికీ. (సాల. ని. ౪౬౭ పా. చూ)

గొడ్డుఁబోతు. విణ. (గొడ్డు^{1} + పోతు^{2}) ౧. పిల్లలు లేనివాఁడు;పిల్లలు లేనిది;కాపు లేనిది,ఫలింపనిది.

ఉదా:- గొడ్డుఁబోతువాఁడు, గొడ్డుఁబోతుది, గొడ్డుఁబోతుచెట్టు, మొ.

౨. అప్రయోజకుఁడు. (శ. ర.)

గొడ్డురాలు=గొడ్రాలు. వి. ఔ. (గొడ్డు^{1} + ఆలు) వంధ్య యగుస్త్రీ.

చ...గొడ్డురాలి కిల నెక్కుడిమోహము లెంచి చూడఁగన్. సారంగ. ౩. ౫౦. ప్రబంధ. ౭౬౦.

గొడ్డువోవు. అ. క్రి. (గొడ్డు^{1} + పోవు) ౧. గొడ్రాలగు.

క. అని చదివి లవుఁడు రాఘవ, మనుజేశునితల్లి వీరమాతఁట సీతా,జనని కుశలవుల నిరువురఁ, గనియు నకట గొడ్డువోయెఁ గడపట ననుచున్. జై. భా. ౬. ౧౧౫.

౨. పౌరుషహీనుఁ డగు.

వ...వీర లందఱును గొడ్డువోయినవారలు పౌరుషంబు గలమానిసి యిం దెవ్వఁడు ...భార. ఉద్యో. ౧. ౩౫౨.

చ. మును మము గొడ్డువోయి రని ముష్కరతం జెడనాడినట్టిదు,ర్జనుల ... భార. శల్య. ౨. ౨౮౫.

౩. వ్యర్థ మగు.

చ...వీనిఁ బట్టి క్రొవ్వణఁ బఱిమార్పఁ జేసిన యుపాయము లన్నియు గొడ్డువోయె. నృసిం. ౪. ౧౩౫.

౪. సృష్టిలేక యుండు, ఉత్పత్తిలేని దగు.

గీ...సప్తార్ణవములు,నిండుకొని యుండఁగా రిత్త నింగితోడఁ, గొంతకాలంబు శూన్య మై గొడ్డువోయె. శివరా. ౧. ౫౧.

గొడ్డేఱు^{1}. స. క్రి. గుత్తకు తీసికొను, గుత్తయెత్తు. (బ్రౌ,శ.ర - దీనికి క్త్వార్థమందే ప్రయోగము కనఁబడుచున్నది.)

గీ. బొడ్డుపల్లెను గొడ్డేఱి మోసపోతి,నెట్లు చెల్లింతుఁ డంకంబు లేడునూర్లు. వీథి. ౪౮.

గొడ్డేఱు^{2}. విణ. వ్యర్థము. (గొడ్డు^{1} + ఏఱు?)

వ...రాకుండె నేని నేమును నీముపలియవ్వయుం గుడుత మటు గాక యొఱగొడ్డెంబులు వలికి నీపడ్డపాటు గొడ్డేఱు గా జిడ్డుపఱపం గలవార మె...హర. ౨. ౧౩౨.

శా...బిడ్డలు లేనియీబ్రతుకు గొడ్డే ఱయ్యెఁ జింతింపఁగన్. కవిక. ౧. ౩౮.

క్రి. విణ. ౧. వ్యర్థముగా.

గీ.... చెలియలికి నాకు గొడ్డేఱు కలఁక పుట్టె. క్రీడా. ౨౪౮. ప్రభు. ౮౩ పా. ౫ పం.

౨. దిక్కులేకుండఁగా.

క. ఒడ్డారించి విషంబున,కడ్డము చను దెంచి కావ నధికులు లేమిన్,గొడ్డేఱు మ్రంది రాలన,బిడ్డన నెడ లేక జనులు పృథ్వీనాథా. భాగ. ౮. ౨౧౭. (చి. ని. పా)

గొడ్డేఱు^{3}. వి. ఒకయడవిచెట్టు. (చి. ని.)

గొడ్రాలు=గొడ్డురాలు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. యతి మాచకమ్మ గొడ్రాలు దీక్షాపత్ని మగనిఁ
బాసినయింతి మరునిపాలు. నైష. ౭. ౧౩౮.

శా. గొడ్రా లైనవధూటిజన్మ మది పేర్కొన్ నిష్ఫ
లం బిమ్మహిన్. వైజ. ౧. ౬౩. ఆం. భా. ౨.
౧౦౬.

గొణఁగు=గొడఁగు.

(మాట వెడలనీక నోటనే ఉచ్చరించు.)

సీ. పిలిచి పెట్టనివన్యభిక్షు గైకొనువాఁడె కోరి
పెట్ట రటంచుఁ గొణఁగ సాగె. కువల. ౨. ౨౪.

ఉ...నాథు లో,లోన గొణంగి తిట్టుచు ...చె
న్న. ౨. ౪౬.

గీ. నోర జగములమొకిమీని పేరు సారె, గొణఁగు
చును వచ్చె జగడంపుఁగూటితపసి. అచ్చ.
రా. యు. ౧౫౪.

గొణగ=గొడగ. వి. ఏడికోల లేనినాఁగలి.(శ.ర.)

గొణగొణ. వి. గొణఁగుటయం దగుధ్వనికి అనుక
రణము. (శ. ర.)

జ: గొణగొణలాడు.

గొణగొణలాడు. అ. క్రి. (గొణగొణలు+ఆడు)
గొణగొణయను. (శ. ర.)

గొణిదే=గొణిద. (శ. ర)

గొణిద. వి. తలుపుగ్రందె తగిలించుటకై దారబం
దము లోనగువానినిలువులయందు బిగఁగొట్టినచీ
ల. (శ. ర-గొడిసె. వా)

గొతుపు. వి. నీలమణివిశేషము.

సీ. కప్పురా లనఁగను గనుపట్టు నీలము ల్గొతుపు
నాఁ దద్భేద మతిశయిల్లు. ఆం.భా.౨.౧౭౮.

గొత్తు^{1}. వి. (సం. గుచ్ఛః.) గుత్తి.(బ్రౌ, చి. ని.)

గీ. జలరుహాము పువ్వుగొత్తులు షట్పదాళి,లవలిద
శములఁ జూపితో యివి సహింప, నన్యవని
తాంగతులితంబు లౌటఁ దావ, శాంగసమము
లుగామి నోహంసయాన. దశా. ౭. ౨. ౬౮.

గొత్తు^{2}. వి. ౧. క్రమము, వరుస. ౨. నిశ్చయము.
(బ్రౌ)

గొత్తు^{3}. వి. పాసిపోయినవెన్న పాలు మొదలగువా
నికంపు. (బ్రౌ, శ. ర.)

గొద^{1}. వి. (సం. క్షుధా. ప్రా. ఖురా.త. కురై) ఆఁ
కలి, క్షుత్తు.

సీ. ఆఁకలి యన గొద యనఁగ నాకొంట నాఁగను
క్షుత్తుపేరు గాఁ దనరుచుండు. ఆం. భా. ౨.
౨౬౦.

జ: గొదగొను^{1}.

గొద^{2}. వి. (క. గొద) ౧. అతిశయము. ౨. త్వర.
(చూ. గొదగొను^{2}.)

జ: గొదగొను^{2}.

గొదగొద. వి. పగ, విరోధము.

క. నా విని విహగము లను నయ,కోవిద యాశంటి
కేల గొదగొద పాడమెన్,జా వేల వచ్చె నో
తువు,చే వానికి నింతవట్టు చెపుమా తెలి
యన్. వేం. పంచ. ౩. ౯౯.

గొదగొను^{1}. అ. క్రి. (√గొద^{1}) ఆఁకలిగొను.

సీ. కోల్పులి వీఁకమై గొదగొని లేళ్లకు నుఱుకు తె
ఱంగునఁ దఱియఁ జొచ్చి. భార. ఉద్యో. ౨.
౧౩౯.

ద్వి. అలమట చేతఁ జిత్రాంగి రాఘించి,గొదగొన్న
పులివలెఁ గొలువుకూటంబు, సదరంగ బిట్టు
అం తడరఁ గోపమునఁ, గాంతను జూచి భూ
కాంతుఁ డిట్లనియె. ద్వి. శ. సా. ౩. ౧౦౧
పా. ౧౨ పం.

క. గొదగొని సారంగంబుం, బొదివినసింగంబుక
రణి...హరి. పూ. ౯. ౧౩౯.

గొదగొను^{2}. అ. క్రి. (√గొద^{2}) ౧. విజృంభించు.
అతిశయించు; చెలరేఁగు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క. కదిసినబలములు విచ్చినఁ, గదుపులఁ జెదరంగ నీక గాండీవి వెసం,బొదివి యటు గడపె నవియును, గొదగొని తమపాలము సొచ్చె గోపాలురతోన్. భార. విరా. ౪. ౨౭౧.

ఉ...చను దెమ్మలె మ్మనన్, ప్రాగరిమఁబు వాపుచు నొకించుక లేవఁగఁ బూను మాను నా,లో గొదగొన్నసిగ్గునఁ జెలుల్ బలిమిం దను దివ్వఁ గోరుచున్. కళా. ౭. ౧౧౭.

క. ఒదవినకినుకం గొదగొని, గదగొని హలధరుఁడు రథముకఁడ్లును నొగలున్, జదిపి పతాకయు సారథి, విదారణము చేసి మిన్ను వ్రీలఁగ నార్చెన్. ఉ. హరి. ౪. ౨౪౬.

౨. త్వరపడు.

వ... రేయింటియాకఁటిపెల్లున గొదగొని కమిచి చంచువులం దిగిచి త్రుంచి యానుచు... భార. విరా. ౨. ౨౪౦.

గొదగొను³. స. క్రి. వహించు, తాల్చు.

సీ...పూనెఁ దాల్చెఁ దొడిగె మోచె నాఁగఁ.
గీ. దాల్చె నా గొదగొనె ననఁ దనరు నావహించె ననుమాట గా... ఆం. భా. ౩. ౧౧౯.

గొనకొను. (చి. ని, బ్రౌ.) అ. క్రి. ౧. ఉద్యమించు, పూను. (ఈయర్థమున 'కొనకొను' అనురూపము గూడ శ. ర. లో కలదు.)

క. తనబలము నెదిరిబలమును, మనమునఁ జింతింప కరుల మర్దించుటకై, గొనకొనినవాని కొప్పమి, జనియించుట తప్ప దంద్రు శత్రుని కైనన్. నా. పంచ. ౩. ౪౬.

చ...సధర్మవృత్తికిం, గొనకొనఁ డేని... భార. శాం. ౬. ౨౪౩. విక్ర. ౨. ౧౩౦.

౨. సమ్మతించు.

చ. జననముఁ జెప్పి యేఁ దెలుప సత్యము నుమ్మర కుంతిభాషణం,బని తనుజత్వజాతకృప నంబుజమిత్రుఁడు పల్కె నేమిటం, గొనకొన నేరఁడయ్యె నినుఁ గూడ సుయోధనుఁ బట్టి యట్టి కర్ణునకయి నీకు నేటికి మనోవ్యథఁ బొందఁగ నిట్లు పుత్రకా. భార. శాం. ౧. ౩౯.

౩. అతిశయించు.

ద్వి. గొనకొన్న ప్రేమమైఁ గొలువు చాలించి. రం. రా. ఆర. ౧౭౦ పా. ౩ పం.

చ...ధ్వనుల్, గొనకొని పర్వ ... హరిశ్చ. ౩. ౯౨. రం. రా. ఉ. ౨౩ పా. ౧౭ పం.

౪. నెలకొను.

చ. గొనకొని యమ్మహాత్ముఁడు వికుంఠపురంబున నున్నవాఁడు... భాగ. ౩. ౬౨౨.

రగడ. కుంభకోణమున గొనకొని కదలని శార్ఙ్గధరు నుపాసనచేసెద... హంస. ౪. ౨౧౩.

౫. తటస్థించు, సంభవించు.

ద్వి. పెను పొందఁగా సామభేదదానములఁ, గొనరానికార్యంబు గొనకొనె నేని, మఱి గదాదండంబు... రం. రా. యు. ౨౮౯ పా. ౧ పం.

౬. ఇది కొన్నిచోట్ల క్త్వార్థకరూపముతో వాక్యాలంకారముగా నుండును.

చ. గొనకొని వీఁడు నీకును శకుంతలకుం బ్రియనందనుండు చే,కొని భరియింపుము ... భార. ఆది. ౪. ౧౦౪.

చ...గొల్లఁడుం, గొనకొని ముద్దుఁగన్నియకుఁ గోరినయట్టిమగండు గల్గె నం,చును దనయాలుఁదాను నెదఁ జొక్కుచు నుండె ... నీలా. ౧. ౧౦౦.

చ. గొనకొని శోకవేగమునకున్ ...భా. రా. యు. ౧౫౫.

జ: గొనకొలుపు.

గొనకొలుపు. స. క్రి. (√గొనకొను) (పురికొల్పు, ప్రేరేఁచు)

క...విక్రమమునకుం, గొనకొల్పి తిట్లు వీరల... భార. ఆశ్ర. ౧. ౧౬౧.

గొనను=గొనప². ఆం. భా. ౨. ౧౨౩.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గొనప¹=గొనము. వి. అఱిగిననాఁగేలు, జీర్ణలాంగలము. (శ. ర.)

గొనప²=గొనను. విణ. పొట్టివాఁడు, వామనుఁడు.
సీ... గొ,నను గొనప గొనిసె గునిసె గిఱక ఱంగ
ణా యనఁగను వామనాఖ్య దనరు. ఆం. భా.
౨. ౧౨౩.
ఉదా: గొనపకోడి. (శ. ర.)

గొనబారు. అ. క్రి. (గొనబు+ఆరు) మనోజ్ఞమగు, సొగసగు.
సీ.కోకనదాకృతి గొనబారె నీకొమ్మ స్తననాభిబిల
ములు చరణయుగము. రసిక. ౩. ౮౨.
సీ. గొనబారునూఁగారు కొదమతుమ్మెద బారు...
నీలా. ౧. ౫౬.

గొనబు. విణ. ౧. మంజులము, సొగసైనది,
చ...గొన బగుముద్దుమోము సమకొన్న మెఱుం
గులకట్లదండయున్...శుక. ౩. ౧౦౫.
క...గొనబున్నెఱుఁగుంగరములు, చన వమరఁగ
నిచ్చి...హంస. ౧. ౮౯.
గీ. గొనబు తియ్యంబు జాను తిన్ననిది బాగు,చొ
క్కటం బన వెలయు మంజులసమాఖ్య. ఆం.
భా. ౩. ౧౪. నీలా. ౩. ౯౦.
౨. మధురము.
గీ. కుసుమరసమును గా దిది గొనబుజున్ను...శ
శాం. ౩. ౪౩.
౩. శ్రావ్యము.
గీ.గొనబుఁగోకిలరవములఁ గొంతసేపు.శశాం. ౪.
౬౭.
సీ. గొనబుఁబాటల నేర్పుఁ గుముదరసామోదసా
మోదమధుపశుద్ధాంతసమితి. వసు. ౩. ౨౭.
౪. సురభి, పరిమళించునది.
సీ. గొన బైనతట్టుపునుగనను గోడలు వైచి మంచి
గందంపుఁగంబములు నిల్పి. దశా. ౭. ౩౯.
౫. సొగసు, విలాసము.
సీ...గొనబు మురిపము ముద్దు సొగసు...హొయ లనఁగ విలాస మొప్పుచుండు. ఆం. భా.
౧. ౧౩౯.
జ: గొనబారు, గొనబుకాఁడు.

గొనబుకాఁడు. విణ. (గొనబు+ కాఁడు) సొగసు కలవాఁడు.
క. ఎన లేనిగొనబుకాఁడా, పెనుమినుకుందెగలు
వొగడు పేరిమివాఁడా. అచ్చ.రా.సుం.౧౭౧.

గొనము=గొనప¹. (బ్రా, శ. ర)
సీ...జీర్ణలాంగలసంజ్ఞ చెలఁగు గొనము. గీ. య
నఁగ...ఆం. భా. ౨. ౨౩౨.

గొనము¹. వి. (సం. గుణః) సౌశీల్యాదిగుణము.
చ. గొనములప్రోక నీయనుఁగుఁగూఁతురు దీనిత
లంపు మాన్పఁగా,మనకు నశక్యము...భార.
ఆర. ౮. ౧౭౪.
సీ. జడదారిరాయ యిజ్జగమున నాడెంపుగొనము
ను వాఁడియుఁ గనికరమును. అచ్చ. రా. బా
ల. ౨౭. ఆం. భా. ౧. ౯౭.

గొనము². వి. (సం. గుణః.) గొనయము, వింటి
నారి.
సీ...గొన మల్లె నారి నా గుణము పరఁగు. సాం.
ని. మాన. ౪౪. (ప్రమాణాంతరము లేదు)

గొనయము. వి. (సం. గుణః.) ౧. వింటినారి,
మౌర్వి.
క. అని వెస నాదివ్యశరం, బనూనమంత్రప్రకా
శ మగునట్టులు గా, గొనయమునఁ జేర్చి తిగిచి
నఁ,గని యశ్వత్థామ బాహుగర్వం బలరన్.
భార. ద్రో. ౩. ౨౦౪.
క...సింగిణి,గొనయం బెక్కించి ముల్కిఁ గూరి
చికడిమిన్. అచ్చ. రా. బాల. ౧౧౪. ఆం.
భా. ౨. ౨౧౧.
౨. ధనురగ్రము, గనయము, వింటికొప్పు.
సీ. ధనురగ్రగుణములు దను గొనయం బన...ఆం.
భా. ౩. ౫౧.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గొనిసె=గొనను. ఆం. భా. ౨. ౧౨౩.

గొనుగు=గొలుగు. వి. గుడఫలము. (శ. ర.)

గొప్ప. విశ. (వెల పరిమాణము మున్నగువానిలో) ఘనము, పెద్దది.

చ...పల్మఱుఁ గైకొని గొప్పతమ్మికం,పులు...నీలా. ౧. ౬౧.

సీ...కప్పలు గొప్పలు గలవు మ్రింగ. దశా. ౧. ౧౩౭.

సీ.గొప్పకన్నులవాఁడు కోదండగుణకిణాంకము లైనముంజేతు లమరువాఁడు. విజ. వి. ౨. ౧౬౪.

ఉదా:-ఆతఁడు అదృష్టమువలన గొప్పపదవికి వచ్చినాఁడు. వారికి గొప్ప పాండిత్యము కలదు.ఆయూరిలో గొప్పపెండ్లి జరిగినది.ఆయనమనస్సు చాల గొప్పది.

౨. గొప్పతనము.

(వ్యవ) వాఁడు గొప్పకోసము తంటాలుపడుచున్నాఁడు.

జ: గొబ్బండు.

గొప్పలు. వి. బ. ౧. మిరెపతోఁటమున్నగువానియందు కొంచె మెత్తుగా నుండెడుచోట్లు. (శ. ర.) ౨. గోపానసి, చూరుపట్టె. (చి. ని, శ. ర.)

గొబ. వి. (సం. గుహా. త. కెపి.) ౧. గుహ.

గీ. పఱచునురవడిఁ బొడమునిబ్బరపుమ్రోఁత,
కొండగొబ లెల్లఁ జొచ్చి యొండొండ పెరుఁగు. హరి. ఉ. ౫. ౧౬౧.

౨. గొంది, మూల.

క. మార్జాలంబులు చెలఁగుచు, గర్జించెను గొబల నుండి...ఉ. హరి. ౫. ౩౬.

గొబడి. వి. పక్షివిశేషము, ఒకానొకపక్షి.

సీ. జిట్ట గొబడి డాబ జీనువ వడ్రంగి గున్నంగి ...ఆం. భా. ౨. ౯౮.

గొబ్బండు. వి. (గొప్ప+పండు) పెద్దపండు.

సీ. పాకవేగారంభపరిపాటిఁ దమయంతిఁ బగిలిన పనసగొబ్బండ్లబేస,ము...పాండు. ౧.౧౧౮. (శ. ర. పా.)

గొబ్బన=గొబ్బువ. అవ్య. ద్రు. (త. గొబ్బెనల్) (శీఘ్రముగా.)

చ. విని సరసీరుహాక్షుఁ డతివిస్మితుఁ డై జలశూన్యకూప మ,ల్లన కదియంగ నేఁగి కృకలాసము నొక్క తృణంబుఁబోలె గొ,బ్బన వెడలించె వామకరపద్మమునన్ ... భాగ. ౧౦ ఉ. ౪౫౬.

చ...శుభస్య శీఘ్ర మనుపల్కు నిజం బొనరింపుమన్న గొ,బ్బనఁ బతిచిత్తవృత్తి గని భట్టి...

క ... శుభలగ్నము నిర్ణయించి ... విక్ర. ౪. ౧౩౪, ౧౩౫. భోజరా. ౪. ౧౬౭.

గొబ్బరము. వి. (క. గొబ్బర.) ఎరువు, చేలకు వేసెడిపెంట. (బ్రా, శ. ర.)

గొబ్బి^{1}. వి. (త. కొప్పి.) ౧. ధనుర్మాసదినములసాయంకాలములయందు గడపలకు ముందు బాలికలు పాటలు పాడి చేతులు తట్టుచు చుట్టివచ్చి జరిపించెడునొక వేడుక. (శ.ర.)

సీ...పొంగలికిఁ దేవలకును గొబ్బికిని...గీ...కొఱఁతపడకుండఁ గుండ లాకుమ్మ రిచ్చు.హంస. ౫. ౧౪.

౨. సమర్తాడినపుడు బాలికలు పాటలుపాడి చేతులు తట్టుచు చుట్టివచ్చి జరిపించెడునొక వేడుక. (శ. ర.)

గొబ్బి^{2}. వి. క్షురము, గొలిమిడి కీ. (దీనిపువ్వులు పచ్చగా నుండును.)

సీ...క్షురము విరాజిల్లు గొబ్బి యనంగను గొలిమిడి యన. ఆం. భా. ౨. ౫౬.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

జ: గొబ్బికాయలు.

గొబ్బికాయలు. వి. బ. (గొబ్బి² + కాయలు) ధాన్యవిశేషము.

సీ. గొబ్బికాయలు బలుగుత్తులు పాలమీఁగడలు శ్రీరంగాలు...గీ ...అదియగు పేళ్లు గలుగు వడ్లు...హంస. ౪. ౧౨౭.

గొబ్బిలి. వి. ఉపయోగము లేని ఒకానొక చెట్టు. (బ్రౌ)

గొబ్బిళ్లు¹. వి. బ. ౧. బాల్యక్రీడావిశేషము.

సీ. కుప్పిగంతులు పిడిగ్రుద్దులాటలు పిల్లదీవులు గొబ్బిళ్లు గూవనాలు. గీ ... ఆదిగా శైశవ క్రీడ లాడి రచట, రామకృష్ణులు...వి. పు. ౮. ౨౦౨.

సీ...బొమ్మరిండ్లు గుజగుజరేకులు గొబ్బిళ్లు... హంస. ౫. ౧౫౫.

(వీనుఁగు)మ...పులులం గాఁ రెనుపోతులన్ మృగములం బోనీక శిక్షించుచున్, గొలఁకు ల్సొచ్చి కలంచుచు న్గిరులపై గొబ్బిళ్లు గోరాడుచున్. భాగ. ౭. ౩౫. (గొబ్బిళ్లుకోరాడు= గొబ్బిళ్లవలె-బాల్యక్రీడావిశేషమువలె-కోరాడు అని తోఁచుచున్నది. శ. ర)

౨. ఒకానొకపాట.

సీ. బెడుకునందములు గొబ్బిళ్లపాటలు కొప్పు సవరించు నేర్పు చేసన్నవగలు. శుక. ౨. ౪౩౩.

ద్వి. చెలఁగి వీనులఁ గేలు సేర్చి గొబ్బిళ్లఁ, బలుతెఱంగులఁ గూడి పాడెడువారు. ఆ. మ. క. ౨. ౭౪ పా. ౩ పం.

గొబ్బిళ్లు². వి. బ. నమస్కారభేదము.

సీ... మ్రొక్కు దండము కేలుమోడ్పుఱఁగుకు, నాఁగఁ జెన్నొందును నతి తద్విశేషముల్ చేవిప్పు వెన్నెలచిన్ని పువ్వు, జోహారును జోహారు జోడాలు చెంగనాల్ డింగిళ్లు గొబ్బిళ్లు డెంకణాలు...ఆం. భా. ౨. ౧౮౫.

రగడ. వజ్రపురిని దావలమై చిక్కన, గోపప్రియునకు గొబ్బిళ్లనుచును. హంస. ౪. ౨౧౩.

గొబ్బున=గొబ్బన. అవ్య. దృ. ౧. శీఘ్రముగా.

సీ. తతవయోవిభవ కీలతకూన కాసన్న పున్నాగవిహృతి గొబ్బుననె యబ్బు. వసు. ౨. ౫౯.

మ...లే లె మ్మటం, చమితోత్సాహము మీఱ నెత్తె సురరాజ్యశ్రీసమాకర్షణ, క్రమపాండిత్యకలాపిచండిలభుజాకాండంబులన్ గొబ్బునన్. దశ. ౨. ౧౨౪.

సీ. జడితి గొబ్బున వేగ సరగు గ్రక్కున వడి వేగిర మనఁ దగు వేగమునకు. సాం.ని.మాన.౨౧.

౨. ఆకస్మికముగా.

ఉ...ఘృత మతిమాత్రఁ బోసినన్, గూరికి కూర్కి యాత్మణమ గొబ్బున మండినదీపమో యనన్. నైష. ౩. ౧౧౬.

సీ. మఱుఁగువెట్టక డెంద మెఱిఁగించుకైవడి గొబ్బునఁ బయ్యెదకొంగు సడల. విక్ర. ౧.౧౨౨.

గొబ్బుగొబ్బునన్=అతిశీఘ్రముగా, వేవేగ.

గీ. గొబ్బుగొబ్బునఁ దలలెత్తి కొండ ఱిందుఁ, జాడఁ జూడంగఁ బాగలు వీడి పడిన... సారంగ. ౧. ౧౨౩.

గొమలిరేకు. వి. మొగలిరేకు. (మొగలి-వర్ణవ్యత్యయముచే 'గొమలి' అయినదా?)

గీ. జాణ విప్రుండు సిగఁ దాల్చెఁ జందమామ, కొండనాలుక యగునొక్క గొమలిరేకు. క్రీడా. ౧౮౬.

గొయి=గోయి. (దీనికి ప్రథమైకవచనమందే ప్రయోగము.)

చ...అతఁ డప్పుడు ముందట నుయ్యి వెన్కలోఁ, తగుగొయి యున్నలాగయినఁ దల్లడమందె వణంకు మేనితోన్. విక్ర. ౩. ౭౧.

గొయ్యి=గోయి. (దీనికి ప్రథమైకవచనమందే ప్రయోగము. ఇది 'నుయ్యి' వంటిది)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గొరక¹. వి. (సం. ఖురాలకః.) ౧. ఇనుపబాణము, అమ్ము.

గీ...ఒక్క, యొంటిగాని మహీనాథుఁ డొదిఁగి యేయ, గొరక మే నుచ్చి ధరఁ గాఁడ శిరము విసరె, లేదసృక్పాన మనుచుఁ దెల్పెడు ననంగ. మనుచ. ౪. ౪౭.

సీ. చిన్న నేజయు నమ్ము చెలఁగును గొరక నా... ఆం. భా. ౩. ౪౪. మనుచ. ౨. ౬౧.

౨. చిన్నయీఁటె.

క...రాజు...ఉరస్థలి నపుడా పిడికిటిగొరక౯ వేయం, బిడికిటి బిట్టెగసి బిల్లమీటుగఁ బడియె౯. సారంగ. ౧. ౯౬. ఆం. భా. ౩. ౪౪.

జ: గొరకకట్టె.

గొరక². వి. (సం. ఖురాకః.) మృగవిశేషము. (శ. ర-కారెనుము, వనమహిషము. బ్రౌ.)

గొరక³. విణ. చింపిరి ?

వ. వికృతముఖంబును గొరకవెండ్రుకలును మిడిగ్రుడ్లును...జాహ్నవీ. ౪. ౨౦.

ఆ...గొరకవెండ్రుకలును గుఱుచ చేతులు నయ్యెఁ, దరుణులకుఁ బిశాచతనువు లొదవె. పద్మ. ౩. ౧౮౯.

గొరకకట్టె. వి. (గొరక¹+కట్టె.) అలుఁగు గలచేతి కఱ్ఱ. (శ. ర. చేతియీఁటె, చిన్నయీఁటె-బ్రౌ)

గొరగ. వి. (క. గొరగ=శైవభిక్షువు.) ౧. మైలారు అనుక్షుద్రదేవతను గొలిచెడియొకానొకమతము వాఁడు; ఆమతముది.

సీ. గొరగయై మైలారుఁ గొనియాడు నొకవేళ నొసలిపై బండారుపసుపుఁ దాల్చి. కాశీ. ౭. ౨౩౦.

గీ. వీరమైలారు దేవరవీరభటులు, గొండ్లియాడుచు నున్నారు గొరగపడుచు, నాడుచున్నది చూడు మర్ధాభినయము, తాను నెట్టికసీలంత గాని లేదు. క్రీడా. ౧౪౩.

౨. భిక్షుకుఁడు.

క. పులిహూడుతిండిగొరగం, గలిచియు నోచెల్ల యింత గల్పించెదు ... కు. సం. ౭. ౮౭౪, ౮౬౯.

౩. శివభక్తుఁడు.

ద్వి. గొరగ లుమ్మెత్తపత్తిరిఁ బూజసేయు, మరలెత్తి వచ్చితో యురుతరాటవికి. బస. పు. ౩. ౬౪౫ పం.

(శివభక్తుఁడగు రాజుశవమును చూచి ముసిఁడి చాడయ్య అన్నమాటలు.) ద్వి. డిగుడిగు గొరగ నాకగపడి తింక. బస. పు. ౫. ౪౪౭ పం.

గొరగొర. వి. వేగము. (శ. ర)

క. ఇరువంకలఁ దన్నుఁ బొదివి, గొరువంకలుఁ దుమ్మెదలును గోయిలలుం డ, క్కరిచిలుకలుఁ బురిపులుఁగులు, గొరగొర రా మరుఁడు వెడలెఁ గొమ్మఁ గలంప౯. నీలా. ౩. ౧౧.

సీ. గొరగొరఁ బరువిడి...రసిక. ౧. ౧౧౩.

గొరజే(ర్జె). వి. కాలిత్రోవ. (బ్రౌ)

గొరము. వి. మిట్ట.

ద్వి... వాఁగుల మడులఁ బల్లముల, గొరముల మడుఁగులఁ గొండలపరిని. నవనాథ. ౪౬.(బ్రౌ)

గొరవంక=గోరువంక.

సీ...శారికాఖ్య, గోరింక గోర్వంక గొరవంక గోరంక గోరువంక యనంగ మీఱుచుండు. ఆం. భా. ౨. ౮౯. (వ్రాఁతప్రతిపా.)

క. గొరవంకయాసమాటల, మరువంకఁ దలంకు గలిగె మగువకుఁ దమలో, వెర వింకనేమి కలదని, యిరువంకలఁ బొగిలి రప్పు డెంతయు వంత౯. విక్ర. ౭. ౬౧. (గొరువంక...వెరువింక. శ. ర. పా) విక్ర. ౭. ౪౯. యయా. ౨. ౨౪.

జ: గొరవంకరాజనాలు.

గొరవంకరాజనాలు. వి. బ. (√ గొరవంక) ధాన్యవిశేషము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వ...సుఖభోగులు సన్నసూదులు గొరవంకరాజ
నాలు కాటుకరేకులు ...ప్రబంధ. ౧౧౨.

గొరిజే=గొరిసె.

చ. గొరిజలత్రొక్కనం బ్రిదిలి కుండలిభర్త యొ
దుంగ...పోత్రివై,ధర చదలంబుగా నిడిన
తావకలీలఁ దలంతు మవ్యయా. నృసిం. ౩.
౩౬.

చ...ధరన్, గొరిజలు మోపి మోపవన ఘోట
కముల్ పడిఁ బాఱుచున్నవి...ప్రబోధ.౪.
౩౯. ఆం. భా. ౨. ౧౯౮.

గీ...మేకములు గెరలి బెదరి, గొరిజదాఁటుగఁ
బరుగెత్తి తిరిగి చూచె.... కువల. ౧. ౯౫.

గొరిసె=గొరిజే. వి. (సం. ఖురః. క. గొరిసె.)

చ. గొరిసెలయందముల్ గుఱుచకొమ్ములచందము
వెన్నుమందముల్... హరు వగుకామధేనువు
...దశా. ౨. ౨౨౪.

జ: గొరిసెగాలి.

గొరిసెగాలి. వి. (గొరిసె + గాలి.) పశువులగొరిసెలనడుమ పుండై పురుగులు పడెడివ్యాధి. (శ. ర.)

గొఱక. వి. ౧. అడవిదున్న, కారుపోతు. (బ్రౌ.)

౨. కారుపోతుయొక్క అఱుపు.

గీ.ఒక్కఁ డడుగెత్తి గొఱకవేయుచును డాఁచి,
నట్టరిగి పొంకిఁ గని వీకఁ బట్టుటయును,మృ
గయు లందఱుఁ జని వెల్వరించి నిశిత, కాం
డములఁ జెండి రొకపెద్దకారుపోతు.మనుచ.
౪. ౪౭.

గొఱకు. విణ. (సం. క్షుల్లకః) నీచుఁడు, దుష్టుఁడు.

గీ. తాను జెడుట గాక తక్కినవారినిఁ, జెఱుపఁ
జూచె నార గొఱకుఁబడుచు, వీని నెట్టులైన
విసువక పాలియింప,వలయు ... నృసిం. ౪.
౭౬.

చ. గొఱకుఁదనంబు మీఱ ధరఁ గ్రుమ్మరుచుండు
దు ...దశకు. ౩. ౧౧. విజ్ఞా. ఆచా. ౧౩౯.

గొఱపము=కొఱపము. వి. ౧. గుఱ్ఱమును తోముటకుపయోగించు పనిముట్టు.

వ...పిడుకగొఱపంబుతోమకంబునఁ బుటపుట
నై...కొడమతట్టువగుంపు...ఆము. ౪. ౩౫.

గీ. గొఱపమూ లేదు నీరార్చుగోడవ యెఱుఁగ,
గడ్డి వేయఁడు...శుక. ౩. ౪౦౭.

౨. (సం. క్షురప్రః.) కొఱపము, అర్ధచంద్రాకారబాణము.

ద్వి. కరగసంబులఁ ద్రెంచి కత్తులఁ గోసి, గొఱ
పంబులను డుస్సి కొఱవులఁ జూఁడి... రం.
రా. ఉ. ౫౨ పా. ౭ పం.

గొఱియపోతు. వి. (గొఱియ+పోతు) మేషము, మగగొఱ్ఱె.

గీ. మేర మీఱినగొఱియల మేఁకగముల, గొఱియ
పోతుల నతికి ప్రోగులుగ నిడ్డ,వెగ్గలపుఁబచ్చి
నంజుళ్లు...కడుపార మెసవి...అచ్చ. రా.
యు. ౨౩౧.

గొఱుగు(ర్గు). స. క్రి. (సం. క్షుర్.) క్షౌరము చేయు.

క. అలరుక్మి రుక్మవసనుఁడు, తలయును మూతి
యును గొర్గి తను విడుచుటకున్ ... భోజసు
తా. ౪. ౧౪౪.

చ...ధరణీపతి...నిష్ఠురభాష లాడి... తల గొ
ఱిగింపఁ బంచె నొకతప్పను గావరుగా నృ
పాలకుల్. కాళ. ౧. ౪౭. భాగ. ౧౦ పూ.
౧౮౮౦. ఆము. ౬.౮౧. భార. ఆర.౬. ౨౫౦.

వి. గొఱుగుట, వపనము.

గొఱుగులువడు=గొఱఁగఁబడినవగు.

చ. గొఱుగులువడ్డవెండ్రుకలు గ్రూరపుఁజూపులుఁ
గోరదాడలున్...కల్గిన బ్రహ్మరాక్షసుం,డు...
పద్మ. ౨. ౧౯౧.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గోఱుపడము=గోరుపడము. వి. నల్లకంబళము.

ద్వి. వఱదఁ బోవునెఱుఁగు గొఱుపడం బదుమ,
నెఱుఁగక యీఁత కాఁ డేఁగి పట్టుమను. బస. పు. ౩. ౧౧౩౭పం.

ద్వి. నెఱి నెన్నిమాఱులు నీళ్లలోపలను, గొఱుపడం బుదికిన మఱి తెల్ల నగునె. బస. పు. ౭. ౮౬౫పం. చెన్నబ. ౩. ౩౧.

గొఱె(ఱియ)=గొఱ్ఱె. వి. ౧. (సం. కురరీ. క. తు. కుఱి) మేషి; మేషము.

చ...గొఱెలొల్లు...చట్టులు చట్టిమూఁతలుం, గలుగుకులాలగేహము ప్రఘాణము చేరిరి పాండునందనుల్. పాంచా. ౨. ౪. భార. భీష. ౧. ౨౯౬.

క...గొఱియలపాఁడియును దఱి చగున్...భార. ఆర. ౪. ౨౯౫.

చ. గొఱియల మేఁకపోతులను గొమ్ముహాపేళ్లను గావుకొందు, వు...కాళికేశ్వరీ. వీథి. ౪౧.

౨. మూర్ఖప్రాణి, తెలివిమాలినజంతువు.

ద్వి. కొఱగానిజఱభుఁలకొయ్యనగాండ్ర, గొఱియలవార్తలు గూడునే త్రవ్వ. బస. పు. ౫. ౯౧ పం.

గొఱియలనూడు, గొఱియగొంగ=తోడేలు.

సీ...తోడేలు గొఱియలనూడ దన వృక మొప్పు ...సాం. ని. తిర్య. ౭౬. వేంక. తిర్య. ౯౫.

జ: గొఱియపోతు.

గొఱ్ఱు. వి. ఔ. ౧. దున్నినపొలమును చదునుచేయుసాధనము.

సీ. కోళ్లగూండ్లును గొఱ్ఱు కుఱుగాఁడి యేడికోలలు కాఁడి పలుపులు గలుగునటుక. శుక. ౨. ౪౦౮.

సీ. గుంటక నాఁగను గొఱ్ఱు నా... కృషి,సాధనభేదముల్ ...ఆం. భా. ౨. ౨౩౩.

౨. ముప్పదిరెండుమంటలకొలఁది. (శ. ర.)

గొఱ్ఱె(ఱ్ఱియ)=గొఱె.

సీ. కోకలున్ రూకలున్ గొఱ్ఱెలున్ బఱ్ఱెలున్ ...నీలా. ౨. ౪౧.

గీ. గొఱ్ఱె గొఱ్ఱియ యనఁగను గొఱలు మేషి. ఆం. భా. ౨. ౨౬౫.

(గొఱ్లు అనుబహువచనాంత మొక్కచోఁ గనఁబడుచున్నది.)

సీ. తొట్రించి గొర్లలోఁ దోడేలు సొచ్చినట్లీగబ్బి లేళ్ల నట్టిట్టు సేయు. సారంగ. ౧. ౯౨.

గొల=గెల, గొలక^{1}. వి. (బ. గొలలు, గొళ్లు-సం. గుచ్ఛః. క. గొలె. త. కులై.)
(పూవులు పండ్లు మొదలగువాని) గుత్తి.

చ...తొలుగుబ్బలిఁ గొండగోఁగుపూ, గొలయలరించె నాఁ బొడిచెఁ గోకనదాప్తుఁడు... పారి. ౨. ౬౯.

గీ. వాఱు చెట్టునఁ దనుదాన యూరఁబండి, నట్టిపరువంపురసదాడియరఁటిపంటి, గొలలు చక్కెర నెయ్యి మక్కువ నొసంగ. శుక. ౨. ౩౭.

సీ...మనసింహమధ్య గోరనె పూనుకొని కబంధము వాపె నీగజగమనఁ బొదివి. గీ. రాజముఖులార వరముఖాంభోజలార, చారుబిసబాహులార రంభోరులార, కందఁగా నేల ముడుఁగుచుఁ గుంద నేల, కుళ్లఁగా నేల తలవంపుగొళ్ల వేల. చంద్రా. ౪. ౨౫౮.

గొలక^{1}=గొల.

(పూలగుత్తి.)

గీ. పొడుపుమలపొన్నపై నెలపువ్వుగొలక, నెలకొన నొకింత నగియె నాఁ దెలుపు దోఁచె. హ. న. ౪. ౧౪.

బ. తాటిచన్నులు (శ. ర-గులకలు. వా)

గొలక^{2}. వి. కలకలధ్వని, గొల్లు.

సీ...కలకలధ్వని దోఁచు నలబలం బన హాళాహాళి యనంగ, గొల్లన గొలకన గెల్లన రొద యన ...ఆం. భా. ౧. ౧౨౧.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గొలగొల=కొలకొల. వి. ౧. కలకలధ్వని.

సీ. జమిలిముక్కాలిపిసాళిబల్లోఁతకుఁ గొదమ కోయిలచాలుగొలగొలలకు. గీ... మిగుల నెద నోడి యాడు నమ్మించుఁబోఁడి. నీలా.౩.౧౫.

౨. ధ్వన్యనుకరణము.

వ...కలికినునుసోగపలుకులకలకలంబున గొలగొలమను కౌతుకాగారంబు సొత్తెంచి. మనుచ.౫.౭౫.

గొలిమిడి. వి. క్షురము కీ.

సీ...గొలిమిడి సేరుబచ్చలి...హంస. ౪. ౧౦.

సీ...క్షురము విరాజిల్లు గొబ్బి యనంగను గొలిమిడి యన. ఆం. భా. ౨. ౫౬.

గొలివె. వి. తృణవిశేషము. బ.తృణధాన్యవిశేషము.

సీ...తృణధాన్యములు చెలంగు, గునుకులు దూసరుల్ గొలివె లనంగను ... ఆం. భా. ౨. ౨౩౯.

గొలుగు=గొనుగు. (బ్రౌ, శ. ర)

గొలుసు. వి. (క. గొలసు.) ౧. కుక్క మొదలగు వానిని గట్టెడుశృంఖల; సంకెల.

(జాగిలముయొక్కవర్ణన) వ...పసుపార్చి కట్టుఁగంబంబులకుం దార్చి బంధించినకుందనంపు గొలుసులు గల్లుగల్లుమనంగ. మనుచ. ౪. ౨౭.

సీ. శుకకదంబము గొలుసులచే నిబద్ధమై వారాంగనాగారకారఁ బడఁగ. ఆము. ౨. ౪౩.

౨. గొలుసువలె నుండి మెడ చేతులు మున్నగు వానియందు ధరింపఁబడెడి యాభరణవిశేషము.

సీ...గొలుసన లలంతికావిశేషం బగు ... ఆం. భా. ౨. ౧౪౯.

(వ్యవ)వాఁడుచేతిగొలుసులు తాకట్టుపెట్టినాఁడు.

గొలుసుకట్టువ్రాఁత, గొలుసుమోడివ్రాఁత=గొలుసువలె అక్షరములు కలిసియుండువ్రాఁత. (చి.ని.)

జ: గొలుసుగొను.

గొలుసుగొను. అ. క్రి. (గొలుసు+కొను) గొలుసువలె నుండు,ఒకదానితో నొకటి యంటి యుండు.

గీ. ఆదిశబ్దంబునకు మీఁద నడరుపదము, దగువిశేషణములతోడఁ దగిలి వరుస, గొలుసుగొని యర్థసంగతిఁ గూడెనేని, నదియు నేకావళీసంజ్ఞ నడరు నండ్రు. కావ్యా. ౬. ౨౧.

గొల్ల[1]. వి. (సం. గోపాలః. ప్రా. గోఆలా.క. గొల్ల) ౧. పసులమేపియు పాలు నెయ్యి అమ్మియు జీవించుజాతి.

ఉదా: గొల్లది. గొల్లవాఁడు.

సీ. గొల్లయిల్లాండ్రతోఁ గోడిగించుటఁ జేసి పరకామినీసహోదరతఁ బూన. పారి. పీఠి. ౧౭.

౨. గొల్లజాతివాఁడు, గోపుఁడు.

క...తా నప్పుడు గొల్ల మెచ్చెఁ దనకులకాంతల్. నా. పంచ. ౧. ౪౫౫.

ఉ. ఎక్కడిమాట గొల్లతన మించుకయేనియు లేదు నీదెసల్...భార. విరా. ౧.౨౪౧.ఉ.రా. ౨. ౨౨౧.

జ: గొల్లఁడు, గొల్లత, గొల్లపల్లె, గొల్లసివాలు, గొల్లెత.

గొల్ల[2]. వి. ౧. ద్వారపాలుఁడు.

క. ఇదియే మించుక వారిం, చెద మనుచుఁ గడంగ నీదు చిత్తమునకు రా,దదరిపడి మొన్న గొల్లల, నదటుఁ బొడిపించువాఁడ వైతి నరేంద్రా. పరమ. ౩. ౬౪.

సీ. వెలిహజారంబున నిలిచి గొల్లలు నిల్పఁ బలికి నే వచ్చుట దెలుపుఁ డనుచు, నవసరంబులవారి ననుసరించిన వారు సమయంబు గా దని జాగుచేయ. దశా. ౨. ౯౭.

౨. ధనపాలుఁడు, కోశాగారమును కాపాడువాఁడు. (శ. ర, బ్రౌ)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ద్వి. తొలుత మంత్రి పురోహితులు యువరాజు, దళవాయి గొల్ల లంతఃపురీకర్త. రం. రా. అయో. (శ. ర)

గొల్లఁడు. విణ. (√ గొల్ల^1) మూర్ఖుఁడు. (గొల్లవాఁడు మూర్ఖుఁ డగుట లోకప్రసిద్ధము)

క. ఒల్లనిసతి నొల్లనిపతి, నొల్లని చెలికాని విడువ నొల్లనివాఁడే, గొల్లండు కాక ధరలో, గొల్లండును గొల్లఁ డౌనె గుణమున సుమతీ. సు. శ. ౨౩.

వి. ఆలకాపరి, వ్రేఁడు.

క. గొల్లఁడు వ్యాధుఁడు రజకుఁడు, కల్లమ్మెడు వాఁడు లోనుగాఁ గొందఱు దా, రిల్లాల పరువందగు,నిల్లు నడపుచనవు దాని కిచ్చినకతన్. విజ్ఞా. వ్యవ. ౮౦. వేమన. ౨. ౨౯౪.

గొల్లజిడ్డు. వి. నాగిని ⚘.

గీ...నాగిని యగు, గొల్లజిడ్డన... ఆం. భా. ౨. ౬౬.

సీ...దొండతీఁగె ముల్లంగి గొల్ల,జిడ్డు... హంస. ౪. ౧౦. ('గొల్లజీఁడు' అని ముద్రి, శ్రా.పా)

గొల్లత. వి. (గొల్ల^1 + త) గొల్లది, గోపిక.

ఉ. గొల్లతల న్వ్రారాళి తగఁ గొల్పెడు కృష్ణుఁడు ...మొ. రా. పీఠి. ౩. హరి. పూ. ౫. ౨౨౩.

గొల్లదొండు. వి. మత్స్యవిశేషము.

గీ. అల్లెద మ్మువ్వఁజేఁపయు గొల్లదొండు, పరిగె రొయ్యాగియగుమీలఁ బట్టు నతఁడు. హంస. ౪. ౧౮౭.

గొల్లపల్లె(ల్లియ). వి.(గొల్ల^1 + పల్లె.) ఘోషము వ్రేపల్లె.

గీ...వ్రేపల్లె యనిన,గొల్లపల్లె యనంగను ఘోషమగును. ఆం. భా. ౨. ౨౩.

గొల్లము. వి. (చి. ని, శ. ర-క. కొళ) ౧. పడియ, నీళ్లగుంట.

గీ. కూడి గిరులుఁ దరులు గొల్లంబుఁ బల్లంబు, వరసి మిట్టపుట్ట లడవిఁ దడవి, యోపి తొలులు గొలులు నోలంబు సాలంబు, నూది క్రంత గుంతఁ జొచ్చి వచ్చి. ఉ. హరి. ౫. ౩౧౧. (శ. ర. పా.)

౨. (క. కొళ్ల) పల్లము.

ద్వి. మెల్లన సాగుచు మెట్టు మెట్టుచును, గొల్లముల్ డిగ్గుచుఁ గురువ లెక్కుచును. పండితా. పర్వ. ౩౪౮ పా.

ఆ...ఎల్లగుహలయందు, వెదకి యోలములు వివేకించి చఱుల భా,వించి గొల్లములకుఁ బంచె దృష్టి. భోజరా. ౫. ౫౩.

గొల్లసివాలు. వి. బ. (గొల్ల^1 + సివాలు.) గొల్లవాఁడు సివమెత్తి పాడెడుపాటలు.

సీ. ఒక్కఁడు పట్టుగా నూఁకొనఁ దబ్బిబ్బుపాటు గొల్లసివాలు పాడుకొనుచు. కువల. ౨. ౧౧౪.

గొల్లియన, గొల్లెన. వి. ఒకవిధమైనగుడారము.

క. పసిఁడిజలపోసనంబుల, నసమఱుచిం బొలుచు గొల్లియన లున్నతిఁ బెం,పెసఁగెం బసిండిగుబ్బలి, పసినిసుఁగులగతిఁ దదంకభాగస్థములై. కవిక. ౨. ౯౬. (శ. ర. పా)

మ...పుష్కరసరఃపార్శ్వంబునం దెల్లి గొ,ల్లెన లెత్తింతు...ఉ. హరి. ౪. ౨౦౬.

ద్వి. గూడారముల్ డేరల్ గొల్లెనల్ బన్ని. పండితా. పర్వ. ౩౫౦ పా.

జః గొల్లెనబండి.

గొల్లు. వి. ౧. కలకలధ్వని, గెల్లు.

సీ...కలకలధ్వని దోఁచు వలబలం బన హాహాళి యనంగ, గొల్లన గోల కన గెల్లన రొద యన...ఆం. భా. ౨. ౧౨౧.

గీ. గొల్లుగాఁ గూఁక లిడుచు గగ్గోలునేసి ...అచ్చ. రా. యు. ౨౨౭.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౨. నవ్వుట నక్క కూయుట మొదలగువానియందగుధ్వనికి అనుకరణము.

ఉ... గొల్లున నవ్విరి ప్రౌఢభామినుల్. భాను. ౨. ౭౮. ఉ. హరిశ్చ. ౩. ౩౦.

క. గొల్లునఁ గూసెడినక్కలు, పెల్లార్చి యదల్చ భూతబేతాళంబుల్. సానందో. ౨. ౮.

గొల్లుమను=౧. మిక్కుటమగు, అతిశయించు.

సీ. పాదుక ల్మెట్టుచోఁ బటువేత్రధరసౌవిదల్లసాహోధ్వనుల్ గొల్లుమనఁగ. ఇందు. ౨.౧౨౩.

౨. ఏడ్చు.

ఉ...కానకు రాఘవుండు పోఁ, గా నిపు డెంత పుట్టెఁ గడగండ్లనువార్తలు మిన్నుముట్టి బి, ట్టైనగ రెల్ల గొల్లుమన నాగత మయ్యెఁ బ్రభాత మంతటన్. చం. రా. ౪. ౮౫.

(వ్యవ) వానిప్రాణము పోయినతోడనే యింటిలో నందఱు గొల్లుమన్నారు.

గొల్లెత=గొల్లత. వి.(గొల్ల^{1} + ఎత)గొల్లది, గోపిక.

ద్వి.గొల్లెతరూపంబు గొల్లెతయిల్లు,గొల్లెతయున్నయుంకువయుఁ జెప్పటయు. బస. పు. ౨. ౫౨౫ పం. పండితా. దీక్షా. ౭౩ పా. వేం. పంచ. ౧. ౫౮౪.

గొల్లెనబండి. వి. (గొల్లెన + బండి) గూఁడుకట్టిన బండి.

ఉ. పల్లకులన్ మహోష్ట్రముల భద్రగజంబుల నందలంబులన్, గొల్లెనబండులన్ నడకగుఱ్ఱపుమోటులవేసడంబులన్, బెల్లుగ నెక్కి పౌరజనబృందము వోఁ బురినైదునాళ్లు భూ,వల్లభుఁ డుండి తాఁ గదలె వాయుజముఖ్యులతోడ వేడుకన్. జై. భా. ౨. ౧౧౩.

గొవరు. వి. తాపము. (చూ. గొవరువోవు.)

జ: గొవరువోవు.

గొవరువోవు. అ. క్రి. (గొవరు+పోవు)తపించు.

గీ. కొన్ని దేశంబు లెండచే గొవరువోయె. కాశీ. ౧. ౧౩౭. (శ. ర)

గొహారు. వి. ౧. అంతు, పెద్దమ్రోఁత.

సీ...అంతు గొహారు గోర పన వెలయు,నాఘోషణసమాఖ్య...ఆం. భా. ౧. ౧౧౫.

౨. బాధ.

పంచచామరము. జొహారు మీకుఁ జల్లఁగాఁగఁ జూడుఁ డోసమీరకం, జహారులార మంటమారి శంబరారిఁ గూడి నన్, గొహారుసేయనేల సారెకున్...సారంగ. ౨. ౧౯౦. (గొహారుసేయు=బాధించు) కువల. ౫. ౧౯. విజ. వి. ౩. ౪౯.

గో

గోండము. సం. వి. అ. పుం- వృషభముయొక్క అండమువంటిది-ఊబుకుబొడ్డు, పెద్దబొడ్డు.

గోండుఁడు. సం. విణ. (అ. ఆ. అ)-వృషభముయొక్క అండమువంటిబొడ్డు గలవాఁడు-ఊబుకుబొడ్డువాఁడు, పెద్దబొడ్డువాఁడు. వి. అ. పుం. కొండలందు నివసించునొకపామరజాతివాఁడు.

గోండ్రించే=గోండ్రిలు. అ. క్రి. (√గోండ్రు.) -ఎలుఁగు మొదలనవి-కూయు.

ద్వి. గొటగొట గోండ్రించి కోఱ లొంకొంటెఁ, గటకటఁ దాఁకింప గర్భంబు గలఁగి. నవనాథ.౩భా. (శ.ర)

గోండ్రింపు=గోఁడిరింపు. వి.(√గోండ్రించే)-పులి మున్నగువాని-కూఁత. (వా)

గోండ్రిలు(ల్లు)= గోండ్రించే. అ. క్రి.(√గోండ్రు.)-పులి మొదలగునవి-కూయు.

ద్వి. బిలముల గుహలందు బెబ్బులుల్ చిఱుత, పులులు గోండ్రిలుచుండు...ద్వి. నల. ౩.౧౧౯ పా. ౧౯ పం.

సీ. కినిసి గోండ్రిలుచుఁ జైకొనుపంచనఖముల బాదటీఁ బెల డింపపతిబి పతిబి.కృ.శతకం. ౧. ౬౧.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గోంద్రు. వి. (ఎనుపోతు, మొ.) అఱచుటయందగుధ్వనికి అనుకరణము. (ఆమ్రేడితరూపము—గోంద్రుగోంద్రు.)

చ... ఆ, కెళవుల నాడువాలభుజగిం గని గోంద్రని యంగలార్చుచున్...ఆము. ౩. ౧౯.

గీ. గోంద్రుగోంద్రని గర్జించుఁ గొంతతడవు, కోరచూపుల వీక్షించుఁ గొంతతడవు. వరాహ. ౧౧. ౭౨.

జ: గోండ్రించు, గోండ్రింపు, గోండ్రిలు.

గోఁకు. స. క్రి. గీఁకు, బరుకు. (శ. ర, చి. ని, బ్రా.)

గీ...శిరము గోఁకంగఁ దగ దిరుసేత...భార. అను. ౮.౧౦౨.

జ: గోఁకుడుపాఱ.

గోఁకుడుపాఱ. వి. దోఁకుడుపాఱ. (శ. ర, చి.ని)

గోఁగు=గోను. వి. (క. గోగి) ౧.కర్ణికారము, కొండగోఁగు.

చ...కోంకణంబు గోఁ,గును గనకంబు కేసరము గ్రోవియు వావిలి పొన్న మావియున్. వసు. ౩. ౧౮౨.

శ్లో. సల్లాపతః కర్ణికారః.

౨. ఊరగోఁగు, పీలువు.

సీ...గోఁగు బొట్టుగు చిక్కిగోఁగు కొండగోఁగు ...హంస. ౮. ౧౧. ఆం. భా. ౨. ౮౩.

జ: గోఁగులమ్మ.

గోఁగులమ్మ. వి. (గోఁగులు+అమ్మ) ఒకానొక గ్రామదేవత

గీ. దక్షవాటికపశ్చిమద్వారభూమిఁ, బ్రతివసించును సర్వాంగరమ్య యగుచు ... కోమలార్ధేందుధరుకొమ్మ గోఁగులమ్మ. భీమ. ౧. ౯౬.

గోఁచి. వి. కౌపీనము, కచ్చడము.

గీ. గోఁచి యనఁ గచ్చడం బన గోణ మనఁగ, బొట్ట మంచనఁ గౌపీనము దనరారు. ఆం. భా. ౨. ౧౫౭.

సీ. ముందటిది కుక్కిడి మొలత్రాటఁ దవిలినతోఁక గోఁచులవెంటఁ దూలువారు. ఉ. హరి. ౧. ౧౦౨. ప్రభా. ౧. ౧౦౨.

జ: గోఁచికట్టు, గోఁచికాఁడు, గోఁచిపాఁత, గోఁచిబాఁపఁడు, గోఁచివాఁడు.

గోఁచికట్టు. వి. (√ గోఁచి.) కౌపీనధారి, బ్రహ్మచారి.

గీ. ఆస లన్నియు మొద లంటఁ గోసియున్న, గోఁచికట్టున కటువంటిగొడవ గడవ, రాక మెడఁ జుట్టుకొనియె నూరక యకార్య, కరణశీలుర కెప్పాటఁ గలదె సుఖము. పాండు. ౫. ౨౩౬.

గోఁచికాఁడు. వి. (గోఁచి+కాఁడు) బ్రహ్మచారి. (శ. ర.) విణ. గోఁచిమాత్రము మిగిలినవాఁడు, దరిద్రుఁడు.

ద్వి. రాచకూఁతును గొని రవ్వ గాకుండ, దాఁచినమీమూలధన మెల్లఁ బెట్టి, గోఁచికాఁడై దానిఁ గొనుచు నేతెంచి. ద్వి. హరిశ్చ. ఉ. ౧౦౫౧పం.

గీ. అరివేరంబురీతి నిం దందుఁ దిరిగి, గోఁచికాఁడయ్యెబాఁపనకొడెకాఁడు. ప్రబంధ. ౭౫౮. భల్లాణ. ౫౪ (శ. ర.)

గోఁచిపాఁత. వి. (గోఁచి+పాఁత) గోఁచిగుడ్డ.

గీ. కుక్కిమంచము బొంతయు గోఁచిపాఁత, యూఁతకోలయుఁ గుంపటియును...శివధ. ౫. ౨౬.

గోఁచిపాఁతరాయఁడు=దరిద్రుఁడు.

ఆ. పేర్మి నదుకుగుండె పిక్కిచెవుడు లేక, ముండ వచ్చుఁ బేద యలుకు దక్కి, రమణ గోఁచిపాఁతరాయఁడు దొంగల, మిండఁ డనెడిమాటమేలు దెలిసి. కుచేల. ౩. ౮౭.

గోఁచిబాఁపఁడు. వి. (గోఁచి+బాఁపడు) బ్రహ్మచారి.

సీ. వడుగు నా గోఁచిబాఁపఁడు నాఁగ బ్రహ్మ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చారికిఁ జేల్లు నడచు ధరిత్రియందు.ఆం. సం. మా న. ౨. ద్వి. హారిశ్చ. ఉ. ౧౪౦౫ పం.

గోఁచివాఁడు=గోఁచికాఁడు. (గోఁచి+వాఁడు) (బ్రహ్మచారి)

(ఆంజనేయునిమాటలు.) గీ. ప్రతినవబ్రహ్మచ
ర్యాప్తి భవ్యతరత, పోబలంబునఁ గడు బీఱు
వోనిగోఁచి,వాఁడ ననుచు నిజానుభావంబుఁ
దెలిపి. హ. న. పీఠి. ౧౧.

గోఁజాట. వి. (√గోఁజా) గోఁజాడుట.(ఉదా: ఇదేమి ఎప్పుడు చూచినను ఈగోఁజాట-శ. ర.)

గోఁజాడు. స. క్రి. (గోఁజు + ఆఁడు-స్వార్థమున) పీడించి అడుగు. (ఉదా: ఏల ఊరక గోఁజాడుచున్నావు. శ. ర, బ్రౌ)

గోఁజు. వి. ౧. పీడ, బాధ.

ఉ. శైలవరేణ్యగర్భకలశాంబుధిరత్నమ కోడెప్రా
యపు,స్వేశఁ దపం బటంచుఁ దలపెట్టెడిగోఁ
జులు చూడఁ జాల...పార్వ. ౪. ౧౩౧.

౨. గోఁజాట, పీడించి అడుగుట. (శ. ర.)

స. క్రి. పీడించి యడుగు. (శ. ర.)

జ: గోఁజాట, గోఁజాడు.

గోఁటు. వి. ౧. కోకయంచున చేర్చి కుట్టెడుసన్నని సరిగపట్టె. (బ్రౌ, శ. ర.) ౨. ఒయ్యారము. (శ. ర.) ౩. రేఖ. (శ. ర.) ౪. హస్తభూషావిశేషము.

గీ...గోఁటు ముంగాముఱు వన,హస్తభూషావిశే
షంబు లలరుచుండు. ఆం. భా. ౨. ౧౪౯.

జ: గోఁటుకత్తె, గోఁటుకాఁడు.

గోఁటుకత్తె. విణ. (గోఁటు+కత్తె) ఒయ్యారము కలది. (శ. ర.)

గోఁటుకాఁడు. విణ. (గోఁటు+కాఁడు) ఒయ్యారము కలవాఁడు. (శ. ర.)

గోఁదు. వి. బందన, బంక. (శ. ర.)

గోఁదురు=గోఁదురు కప్ప. (శ. ర)

గోఁదురుకప్ప. వి. పెద్దజాతికప్ప, మండూకభేదము.

సీ...గోఁదురుకప్ప కప్ప...హంస. ౪. ౧౮౬.

గోకంటకము. సం. వి. అ. పుం. న. ౧. స్థపుటము, నిమ్నోన్నతప్రదేశము. ౨. గోవుగొరిజ,గోవుడెక్క. ౩. పల్లేరుకీ.

గోకర్ణము. సం. వి. అ. పుం. ౧. సర్పవిశేషము. ౨.జుత్తు,చాఁపఁబడినబొటనవ్రేలిఉంగరపువ్రేలి నడిమికొలత. ౩. దక్షిణదేశమందలి ఒకశివక్షేత్రము. ౪. కణుఁజు, మృగభేదము. ౫. అశ్వతరము, కంచరగాడిద. ౬. గణదేవతావిశేషము. ౭. ఆవుచెవియాకారము గలపాత్ర.

గోకర్ణి. సం. వి. ఈ. స్త్రీ- ఆవుచెవులవంటియాకులు గలది-మూర్వ, చాఁగకీ.

గోకిరాట. సం=గోకిరాటిక.

గోకిరాటిక. సం. వి. ఆ. స్త్రీ-కూయుచు పరువెత్తునది-శారిక, గోరువంకపిట్ట.

గోకిలము. సం=గోకీలము. (కల్ప)

గోకీలము. సం. వి. అ. పుం-భూమికి మేకువంటిది-౧. రోఁకలి. ౨. నాఁగలి. (కల్ప.)

గోకులము. సం. వి. అ. న. ఆవులమంద. ౨. గోష్ఠము, పసులసాల. ౩. వ్రేపల్లె.

గోకులికుఁడు. సం. విణ. (అ. ఆ. అ) ౧. అడుసునఁ బడినయావునకుఁ దోడ్పడనివాఁడు. ౨. కేకరుఁడు, మెల్లకంటివాఁడు. (మే. ని.)

గోకృతము. సం. వి. అ. న. గోమయము, ఆవుపేఁడ. (వాచ.)

గోక్షురము. సం. వి. అ. పుం. ౧. ఆవుగొరిజ. ౨. పల్లేరుకీ.

గోగృష్టి. సం. వి.ఈ. స్త్రీ.ఒకమాఱు ఈనినయావు.

గోగ్రంథి. సం. వి. ఇ. పుం. ౧. గోష్ఠము, పసులసాల. ౨. ఏఱుపిడుక. ౩. బెండకీ.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గోఘృతము. సం. వి. అ. న. ౧. ఆవునెయ్యి. ౨. -భూమికి నేయివంటిది-వాననీరు. (త్రి. ని.)

గోఘ్నుఁడు. సం. విశే. (అ. ఆ. అ) గోవును చంపినవాఁడు. (అమనుష్యకర్తృకమైనపుడు స్త్రీలింగమున ఈకారాంతము అగును.) వి. అ. పుం-ఆతిథ్యమున ఎవరికొఱకు గోవు చంపఁబడునో వాఁడు_అతిథి.

గోచందనము. సం. వి. అ. న. గోశీర్షమనుచందనము, పచ్చచందనము.

గోచరము. సం. విశే. (అ. ఈ. అ) ౧. భూచరము, భూమియందు తిరుగునది. (మనుష్యాది) ౨. పసులు మేయునది; పసులు తిరుగునది.)పొలము, మొ.) వి. అ. పుం. ౧. ఇంద్రియార్థము, ఇంద్రియములచే గ్రహింపఁబడువిషయము. (రూపరసాది) ౨. జ్ఞానాదివిషయము.

శ్లో. అవాఙ్మనసగోచరం. సం. రఘు. ౧౦. ౧౫.

౩. స్థానము.

శ్లో...పితృసద్మగోచరః. సం. కు.సం. ౫. ౭౭.

గోచరించు. సం. అ. క్రి. ౧. అగపడు.

చ...క్రీడసేయుమ, ర్కుటమిథునంబుమన్మథసుఖస్థితి దృష్టికి గోచరించినన్. సమీర. ౧. ౧౩౩. ఉ. రా. ౩. ౨౪౬.

౨. స్ఫురించు, తోఁచు.

సీ...భక్తు లెంచుమాట. గీ. దనమనంబున గోచరించిన నొకించు, కేనియు వివేక మెంచక ... సమీర. ౬. ౧౨౪.

వ...నామదికి గోచరించినంతయు వినిపించెద... భాగ. ౧. ౭౪.

గోచర్మము. సం. వి. న్. న. ౧. ఆవుతోలు. ౨. భూపరిమాణభేదము.

గోచారకుఁడు. సం. వి. అ. పుం. పసులకాపరి.

గోచారణము. సం. వి. అ. న. పసులను మేపుట.

గోచారము. సం. వి. అ. పుం. మేషాదిరాసులయందు సూర్యాదిగ్రహములసంచారము.

గోజరము. సం. వి. అ. పుం. ముసలియెద్దు. సం. భాగ. ౩. ౩౦. ౧౩.

గోజాగరికము. సం. వి. అ. న. కల్యాణము, మంగళము. పుం. వాఁకుడుకీ.

గోజిహ్వ. సం. వి. ఆ. స్త్రీ. ౧. గోవుయొక్కనాలుక. ౨. బెండ, ఎద్దునాలుకచెట్టు.

గోటదొర్లుడుకాయ. వి. (√గోరు) బాలక్రీడావిశేషము. హంస. ౩. ౧౮౬.

గోటాపన. వి. (పక్షి) కోఁక. (శ. ర.)

క. నేటుకొని పండ్లుకొఱుకుచుఁ, జీటికి మాటికిని గసరుచిలుకన్ జిలుకా, బోటుల నలయించెదు నీ, గోటాపనయెన్నఁడింక గూఁటం బడునో. నీలా. ౩. ౨౬.

గోటిచెనకు. వి. (గోరు+చెనకు) గోటినాటు, నఖక్షతము. ఉ. రా. ౪. ౨౨౧.

గోటినాటు. వి. (గోరు+నాటు) నఖక్షతము.

ఉ...చిక్కులువడ్డహారములు సిబ్బెపుగుబ్బలగోటినాటు లా, చక్కెరబొమ్మకున్ రతిరసస్ఫుటచిహ్నము లొప్ప వేకువన్. కవిరా. ౫. ౨౩౦.

గోడ. వి. (సం. కుడ్యమ్. క. గోడె) భిత్తి.

సీ...మేడలు గోడలు పాడుచేసి. అచ్చ. రా. సుం. ౮౫.

సీ. గోడదొల్చెడిజాఁగగుజ్జుపుఁజెఱకోదు గాటంపుటక్కుటికములపాదు. అచ్చ. రా. బాల. ౭. (గోడదొల్చెడిజాఁగ=ఎలుక) ఆం. భా. ౨. ౧౨.

సా:-౧. గోడకు పెట్టినసున్నము లంజెకు పెట్టిన సొమ్మును మరల రావు. ౨. గోడ పెట్టును చెంపపెట్టును కూడనా? ౩. గోడయున్న చిత్రము వ్రాయవచ్చును. ౪. గోడమీఁదిపిల్లివాటము.

జ: గోడకాలు, గోడచేర్పు.

గోడకాలు. వి. (√ గోడ) కరగోడ, ఇలుగు నాటుటకై పాడిమట్టితో చేర్పబడినగోడ. (శ. ర.)

సీ. కమ్మఁదేనియసీల్లు గట్టి పుప్పొడిమట్టి గోడకాల్దీర్చినప్రోడతనము. రా. వి. ౩. ౮౧.

గోడగించు. అ. క్రి. (త. గోడసై=ధ్వని.) శబ్దించు.

ఉ. వారణరాజయాన కనువారముఁ గుంతలమధ్యవీథి సిం,దూరము దూరమయ్యె మగతుమ్మెదప్రోడలు గోడగించుర్ఝుం, కారము కారమయ్యె...కవిక. ౩.౮౭.(ప్రయోగాంతరము లేదు.)

గోడచేర్పు. విణ. (√ గోడ) జడుఁడు.

ద్వి. ఈరాజు... మొండరి చల్లచప్పుడు గోడచేర్పు. ద్వి. హరిశ్చ. ఉ. ౧౧౯౯ పం.

గోడా(డ). వి. (సం. ఘోటః. హిం. ఘోడా) గుఱ్ఱము.

క. జోడనలు నిబ్బరంబులు, వేడెంబులు మెఱయ రాజు వేడుకతోడన్, గోడా దుమికింపఁగ జత,గూడిరి దొర లెల్ల భటులగుమి వెనుకొనియెన్. ఉ. రా. ౭. ౩౯౯.

చ... సెబా సగుగోడ యటంచు మెచ్చుచున్. ఇందు. ౨. ౫౬.

గోడాడు. అ. క్రి. (√గోడు) దుఃఖించు, విలపించు.

వ...కనకవతియుఁ గనుఁగవ నశ్రుపూరంబు దోరంబుగాఁ బెదవులం దడుపుచు మొగము వెలవెలఁబుచ్చుచుఁ గోడలిం గూడి గోడాడుచు. ద్వా. ౭. ౨౩౬.

ఉ. ఏడువ నేల తండ్రి తను వేమఱు కుండుఁడు తోడులార నే,నూడిదె తీర్తునంచుఁ బరశుద్యుతిభీముఁడు రాముఁ డుగ్రుఁడై,యోడక యర్జునాత్మభవు లున్నపురంబున కేఁగి చొచ్చి గో,డాడఁగఁ బట్టి చంపె వడి నర్జునజాతుల బ్రహ్మఘాతులన్. భాగ. ౯. ౪౮౩.

ద్వి. కూడెఱుంగక దగ గొంటిది చాలు, గోడాడ కిచ్చోటఁ గూర్చుండు మనుచు. అభిమన్యుద్విపద. (శ. ర)

గోడి. విణ. ౧. ఒడ్డగెడవు, ఒకప్రక్క క్రింది కొఱగి రెండవప్రక్క పైకి లేచినది. (చూ. గోడివడు) ౨. మొనపై కున్నది, కొనమీఁది కున్నది.

(పిశాచవర్ణనము) సీ. గూనివీపులమీఁద గోడియై బోబెత్తి తటిపడ్డకంకాళతండములును...గీ. కలిగి యిదె కోఁద బున్నారు గగనవీథి. కాశీ. ౩. ౧౩౮.

(వ్యవ) వాఁడు గోడిగా కాలక్షేపము చేయుచున్నాఁడు. (గోడిగా=జాగ్రత్తగా, మెలఁకువతో.)

జ: గోడివడు, గోడివెట్టు.

గోడిగ. వి. (సం. ఘోటికా) ఆఁడుగుఱ్ఱము.

సీ...బడబ గోడిగ నాఁగఁ బరఁగు చుండు. ఆం. భా. ౨. ౧౯౭.

సీ. గోడిగజాతిలోఁ గొదమ పెంటుల నేర్చి మావుల వాత్తించుమార్దవంబు. భార. విరా. ౧. ౯౫.

చ...తఱచుగ నీనుగోడిగలుఁ దత్పరిశూద్రుల కొప్పు నెప్పుడున్. విక్ర. ౧. ౭౬.

గోడిపట్టెలు. వి. బ. బాలక్రీడావిశేషము. (శ. ర.- కోడిపట్టులు=కోడియు పిల్లలు అనుఆట. బ్రౌ.)

గీ. గుల్లు దాఁగిలిముచ్చులు గోడిపట్టె, లేలపాటలు సరిబేసు లీలకూఁత, లాదిగా శైశవక్రీడ లాడి రచట, రామకృష్ణులు గోపదారకులఁ గూడి. వి. పు. ౭. ౨౦౨.

గోడివడు. అ. క్రి. (గోడి+పడు) ఒడ్డగెడ వగు, ఏటవాలగు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. తారకసుతుఁడు మందారుఁడు నా మహావీరుఁ
డు...ధారణీతలము గోడి,వడ నెత్తి వచ్చి...
కు. సం. ౧౨. ౭౦౭.

గీ. గోగణము ముంగలిగ నేల గోడివడఁగ, నడ
చుకౌరవరాజసైన్యంబు గనియె. భార. విరా.
౪. ౫౦.

చ.ఒకయడు గొక్కచక్కి నిడి యాఁదినఁదచ్చ
రణంబు నిర్ఝరో,దకములముంపునం దడియఁ
దద్గిరి గోడివడంగ లేచి యొం,డొకయడు గ
వ్వల న్నిలుప నుండె యథాస్థితి నర్ఘ్యపాద్య
పూ,ర్వకముగ రాఘవాప్తునకు వచ్చి యెదు
ర్కొనిపోయెనో యనన్. రామా. ౬. ౭౬.

(కలహంసము) వ... ఝాంకారితపతత్రధారావిహారంబుగ గోడివడి డిగ్గునప్పుడు...నైష. ౨. ౩౫.

గోడివెట్టు. స. క్రి (గోడి+పెట్టు) వంచు.(శ.ర)

గోడు=గోలు. వి. ౧. ఏడ్పుటయందగుధ్వని కనుకరణము. (ఆమ్రేడితరూపములు 'గోడుగోడు, గోడ్గోడు')

ఉ. మాడలు సంతరించుకొని మచ్చిక నెవ్వరి కీఁగ
లేక ప,ల్పీడలు మేనులం బొరయఁ బెక్కురు
చోరులు బాధపెట్టఁగా,గోడని యేడ్చుచున్
భ్రమలఁ గుందుశరీరుల నేను మెత్తునే...కు
చేల. ౩. ౧౦౨.

క...సెంజిలిం గృశించుచుఁ జిత్తం,బునఁ బట్టలే
క గోడ్గో,డున నేడ్చెన్ బాష్పములు క
డున్ వెడలంగాన్. పరమ. ౪. ౧౧౩.

క. ఆమాయలాఁడి యపు డా,కోమలి మొగముఁ
గని గోడుగోడున నేడ్వన్. శుక. ౨. ౪౨.

౨. (క. గోడు, గోళు) దుఃఖము,పీడ; రోదనము, ఏడ్పు.

క...అలమ టకరు గోడు,మ్మలిక వనట కుందు
నా నమరు దుఃఖాఖ్యల్. ఆం. శే. ౧౦.

క.పరమమునీంద్ర సమరమృత,కురువీరుల మామన
ములగోడుడుగ భవ,త్కరుణ వెలయ లోకం
బ,చ్చెరువందఁగఁ జూపవే విచిత్రపుమహి
మన్. భార. ఆశ్ర. ౨. ౯౨.

గీ. వనట యంగలారుపు వెత వంత గోడు,బాద
యంగద వగ పనఁ బరఁగుఁ బీడ. సాం. ని.
మాన. ౩౩.

సీ...కొఱలు రోదన మేడ్పు గోడు నాఁగ. ఆం.
భా. ౧. ౧౪౧.

సీ. ఎండినయాళ్ల గోడెఱిఁగింపఁ డెవ్వఁడుఁ బం
డినయూళ్లెన్నఁ బ్రాథు లంద,ఱు...రామ
లిం. ౪.

వ...ఈక్రూరుని చేతులు వెండికొండ క్రిందఁ జి
క్కిననాఁ డట్టె యడంగఁద్రొక్కి నుగ్గుచూ
చంబుసేయక మరల వరంబు లిచ్చి హరుండు
దమగోడుపోసికొనె ననువారును...ఉ. రా.
౪.౯౪. (తమగోడుపోసికొనె=తమ్ము ఏడ్పించిన పాపము గట్టికొనియె.)

గీ. లంజెతల్లు లనఁగ లక్షింపఁగా నిట్టి,కట్టిఁడుల
కు నలువ కరుణ లేక, బ్రాఁతిమాలినట్టి బ్రతు
కులు నిడుపుగాఁ, జేసి విటులగోడువోసికొని
యె. కవిక. ౪. ౧౧౦. (విటులగోడుపోసికొనియె=విటులను క్షోభపెట్టిన పాపముగట్టికొనియె.) వైజ. ౨. ౯౫.

గోడుసేయు=బాధపెట్టు.

సీ. కోటిచంద్రులడాలు గోడుసేయఁగఁ జాలు
మొగముకుంకుమచుక్క సొగసు గుల్క. వీ
థి. ౯. (ఇట ఔపమ్యద్యోతకము)

జ: గోడాడు.

గోడు(తు)ంబ. సం. వి. ఆ. స్త్రీ. ౧. పిన్నపాఁపర కీ. ౨. కర్కటీవిశేషము, నక్కదోస కీ. (వి. ని.)

గోడెము=గూడెము. వి. బోయపల్లె, శబరాలయము.

గీ. గూడెమని గోడెమని యనుకొందు రాప్య,

రెల్లఁ బక్కణమునకు బాలేందుహాళి. ఆం. భా. ౨. ౨౩.

గోణము, గోణాము=గోవణము. వి. (సం. కౌపీనమ్. ప్రా. కోపీనం) ౧. గోఁచి, కౌపీనము; రెండువైపులను త్రాళ్లు గలకౌపీనము.

గీ. గోఁచి యనఁ గచ్చడం బన గోణ మనఁగ, బొట్టమంచనఁ గౌపీనము దనరారు. ఆం. భా. ౨. ౧౫౮.

ఉత్సాహ...కావిగోణములు గట్టువారి సైన నగుచుఁ జిత్తజుండు చిత్తములు గలఁచి చెఱచు...శివ. ఉ. ౨. (శ. ర)

ద్వి. ఉంకించి యప్పు డయ్యొసపరిపువ్వు, కంకటిమీఁద దిగ్గన డిగ్గ నుఱికి, గోణంబుతో నెమిక్కుటపు వేగమున. ద్వి. పరమ. ౩. ౧౯౪పా. ౯ పం. వరాహ. ౩. ౧౦౯.

సీ. బంగారువ్రాఁత చెఱంగులగోణాము గళమున రుద్రాక్షకంఠమాల. కాళ. ౧. ౩౦.

జః గోణముదారి.

గోణముదారి. వి. (గోణము+దారి) కౌపీనధారి, సన్న్యాసి. (బ్రౌ)

గోణి. వి. ఎద్దు. (శ. ర.)

గోణి. సం. వి. ఈ. స్త్రీ. గోనె.

గోణిక. సం. వి. ఆ. స్త్రీ=గోణి.

గోత(తా)ము. వి. ౧. అల్పగోణీవిశేషము, ఒకవిధమైనచిన్నగోనె.

సీ... అసిమి గోతము సంచి యనఁగ నల్ప, గోణీవిశేషముల్ గొఱలు...ఆం. భా. ౨. ౨౬౬.

సీ. చిక్కము ల్తొలలు మాసినచింపిబొంతలు దామెనత్రాళ్లు గోతములు వెండ్రు,కలమోపులును ...చెన్న. ౨. ౨౦౪.

సీ...గోనెలు తణగాలు గోతములును. హంస. ౪. ౭౪.

౨. మల్లసాధనవిశేషము.

స్రగ్ధర. గ్రుద్దున్ గోత్రాచలంబుల్ గుబగులలయుపో గోతముల్ గ్రుద్దులీలన్. మనుచ. ౪. ౭.

(జెట్టులు సాధనచేయునప్పుడు జనపనారసంచులలో రాలు పోసి కుట్టి పిడికిళ్లతో పొడుచుదు. వ్యాఖ్య.)

సీ. మనుమ జెట్టి యనంగ మల్లాభిధానంబు ... తత్సాధనంబులై తగుఁ గంబము కొణత కటికెన లోఁడి సంగడము బాల. గీ. సంగడము నీలి గోతా మనంగఁగొన్ని...ఆం. భా. ౨. ౨౦౮. ప్రబంధ. ౭౨, ౮౭.

గోతి. వి. (త. కోదై) ఆఁడుది, స్త్రీ.

క. జ్ఞాతులయెడ గోవులయెడ, గోతులయెడ ధర్మమెడలి క్రూరుఁ డగుట కా,ర్యాతురవిప్రోపేక్షా,నీతి బిసము లవహరించునిపుణత యతయన్. భార. ఆను. ౩. ౨౩౪.

క. రోగికి సుహృదులఁ గన్గొనఁ,గా గుణ మెట్టిద గు నట్టి కైవడిఁ జేతో,రాగ మెలర్పఁగ నునికికి,నాగోతులు ప్రీతి నొంది యాతనితోడన్. భోజరా. ౩. ౨౪౪. ఆం. భా. ౨. ౧౦౪.

గోత్ర. సం. వి. ఆ. స్త్రీ. ౧. భూమి. ౨. గోవులసమూహము.

గోత్రకీల. సం. వి. ఆ. స్త్రీ-పర్వతములు కీలములుగా కలది-భూమి.

గోత్రపటము. సం. వి. అ. పుం. వంశవృక్షమును తెలుపుపటము.

గోత్రప్రవరుఁడు. సం. వి. అ. పుం. మూలపురుషుఁడు, వంశమునకు కూటస్థుఁడు.

గోత్రభిత్తు. సం. వి. ద. పుం-పర్వతములను భేదించువాఁడు-ఇంద్రుఁడు.

గోత్రభిదుఁడు. సం=గోత్రభిత్తు.

గోత్రము. సం. వి. అ. న. ౧. వంశము. ౨. విత్త

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ము,ధనము. ౩. గుంపు, సమూహము. ౪. పేరు. ౫. అడవి. ౬. పొలము, పరిమడి. ౭. దారి, బాట. ౮. గొడుగు. ౯. బలము. పుం. ౧. కొండ. ౨. మేఘము. (కే. ని.)

గోత్రస్ఖలనము. సం. వి. అ. న. ఒకరిని మఱియొకరిపేరితో పిలుచుట.

గోత్రస్ఖలితము. సం=గ్రోత్రస్ఖలనము.

గోత్రుఁడు. సం. విణ. (అ. ఆ. అ) ౧. గోవులను గాచువాఁడు. ౨. భూమిని రక్షించువాఁడు.

గోద. వి. ఎద్దు, వృషభము.

(కన్నప్ప అడవిలోనున్నశివలింగమును చూచి అన్నమాటలు.) ద్వి. ఎక్కుడుగోద నిన్నిక్కడ
వైచి, యెక్కడఁ బాఱెనో యేఁగెదఁ జెపు
మ. బస. పు. ౩. ౬౫౩ పం. (ఎక్కుడుగోద=వాహనమైనవృషభము.)

ద్వి. కోటయుఁ బడ్డదిగూడ నయ్యెక,వాటంబులు
ను జిక్కి వసుధఁ ద్రెళ్లినవి,యొడల నర్థముగొ
న్నయూమబోటి పుట్టు, పొడ లేదు శివునంద
యడఁగెనో కాక, భయ మంది యొంటి గోద
యు మీఁదఁ గసవు,వయిచుక యున్నది వన
రుచు నెదుర. బస. పు. ౩. ౪౯౩ పం.

జ: గోదరి.

గోద. సం. వి. ఆ. స్త్రీ. ౧. గోదావరి. ౨. శూడికొడుత్తనాచ్చియారు, ఆముక్తమాల్యద. (ఈమె వైష్ణవులకు ఉపాస్య యగునొక దేవత)

గోదంతము. సం. వి. అ. న. హరితాళము, అరిదళము.

గోదము. సం. విణ. (అ. ఆ. అ)గోవుల నిచ్చునది. వి. అ. పుం-దృష్టిని బాగుగా నుంచునది-మస్తిష్కము, మెదడు.

గోదరి. వి. (√ గోద) ముచ్చెవాఁడు, చర్మకారుఁడు.

సీ...చర్మకారాఖ్య పరఁగు గోదరి ముచ్చెవాఁ
డనంగ. ఆం. భా. ౨. ౨౯౩.

గోదానము. సం. వి. అ. న. బ్రాహ్మణునకు పదియాఱవయేఁటను క్షత్రియునకు ఇరువదిరెండవయేఁటను వైశ్యునకు ఇరువదినాల్గవయేఁటను చేయఁదగినసంస్కారవిశేషము, కేశాంతము. మను. ౨. ౬౫.

గోదారణము. సం. విణ. (అ. ఈ. అ) ౧. నాఁగలి. ౨. గుద్దలి.

గోదారి. వి. వెన్నకాఁచినమడ్డి. (బ్రా, శ. ర)

గోదావరి. సం.వి.ఈ. స్త్రీ. ఒకానొకనది,గౌతమి.

గోదావరిఁగలుపు=పాడుచేయు.

సీ. కులము గోదావరిఁగలిపి వేశ్యాసంగ మాసచేఁ
గావించితే సుపుత్ర. నిరం. ౨. ౮౩.

గోదుమ. (సం. గోధుమః. క. గోదుమె) వి. సస్యవిశేషము. బ. ధాన్యవిశేషము. ఆం. భా. ౨. ౨౩౪.

జ: గోదుమపూసలు.

గోదుమపూసలు. వి. బ. (గోదుమ+పూసలు) స్త్రీకంఠభూషావిశేషము. (శ. ర.)

గోదుహుఁడు. సం. విణ. (-హ్-అ.ఆ.అ) ఆవులను పాలు పితుకువాఁడు. వి. హ్, అ. పుం. గొల్లవాఁడు.

గోదోహని. సం. వి. ఈ. స్త్రీ. ఆవుపాలు పితుకుట కుపయోగించుపాత్ర.

గోద్రవము. సం. వి. అ. పుం. గోమూత్రము.

గోధ. సం. వి. ఆ. స్త్రీ. ౧. ఉడుము. ౨. అల్లెత్రాటిదెబ్బ తాఁకకుండుటకై ఉడుముయొక్కతోలితో కుట్టి చేతికి తొడిగికొనుకవచము. (కే. ని)

గోధనము. సం. వి. అ. న. గోకులము,గోవులగుంపు. పుం. స్థూలాగ్రము గలబాణము. (కల్ప)

గోధము. సం. వి. అ. న. గోధ, అల్లెత్రాటిదెబ్బ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తాఁకకుండుటకై చేతికి తొడుగుకొనుఉడుప తోలికవచము.

గోధాపది. సం. వి. ఈ. స్త్రీ. చెప్పుతట్ట¥.

గోధి. సం. వి. ఇ. పుం. ౧. అళికము, నొసలు. ౨. ఉడుము.

గోధుక్కు. సం. విణ. హ్, వి. హ్=గోదుహుఁడు.

గోధుమము. సం=గోధూమము. (కల్ప)

గోధూమము. సం. వి. అ. పుం. ౧. గోదుములు, ధాన్యభేదము. ౨. నారింజ¥.

గోధూళి. సం. వి. ఇ. స్త్రీ. గోవులు పొలమునుండి ఇండ్లకు వచ్చునపుడు దుమ్ము రేఁగెడివేళ,సాయంసంధ్యాకాలము.

గోధేనువు. సం.వి.ఉ. స్త్రీ.క్రొత్తగా ఈనినయావు.

క...కొను మిచ్చెద నీకు లక్షగోధేనువుల౯. భార. ఆది. ౭. ౯.

గోధేరుఁడు. సం. విణ. (అ. ఆ. అ) రక్షకుఁడు,కాచువాఁడు.

గోనంది. సం. వి. ఈ. స్త్రీ. బెగ్గురుపక్షి.

గోనర్దము. సం. వి. అ. పుం.౧. సారసము, బెగ్గురుపక్షి. ౨. దేశవిశేషము. ౩. కయివడిముస్తె¥.

గోనర్దీయుఁడు. సం. వి. అ. పుం–గోనర్దదేశమున పుట్టినవాఁడు–మహాభాష్యకారుఁడగుపతంజలి.

గోనసము. సం. వి. అ. పుం. ౧. కొండచిలువ. ౨. వైక్రాంతమణి.

గోనాసము. సం=గోనసము. (రా. ని.)

గోనియ=గోనె. (శ.ర.)

గోను=గోఁగు. (దీని 'ను' వర్ణకమునకు ఏకవచనమున వికల్పముగాను బహువచనమున నిత్యముగాను బిందుపూర్వకగువర్ణముఆదేశ మగును.) వృక్షవిశేషము, పీలువు¥.

గీ...తగు గోను గోఁగనఁగను సుపేలు.ఆం.భా. ౨. ౪౩.

సీ. పొన్న బొట్టుగు పోఁక పొగడ దాడిమ మి
ప్ప గుము డందు గురివెంద గోను రేను. వేం. పంచ. ౪. ౫౨౨.

గోనె=గోనియ. వి. (సం. గోణీ. ప్రా. గోణి.త. కోణి.) ధాన్యము మున్నగునవి నించెడిజనపవార సంచి.

సీ. హేరాదియొడ్డాదిభారాదులను వచ్చుగోనె
లు తణగాలు గోతములును. హంస. ౪.౬౪.

'కప్పురపుగోనెలు' కళా. ౭. ౨౫.

గోపకము. సం. వి. అ. పుం. బాలెంతబోళము.

గోపకుఁడు. సం. విణ. (అ. పికా. అ) ౧.రక్షించువాఁడు. ౨. దాఁచువాఁడు, కప్పిపుచ్చువాఁడు. ౩. గోవులను కాచువాఁడు. వి. అ. పుం. ౧. బహుగ్రామాధిపతి. ౨. గొల్లవాఁడు.

గోపతి. సం. వి. ఇ. పుం. ౧.ఆఁబోతు. ౨. స్వర్గాధిపతి, ఇంద్రుఁడు. ౩. భూపతి, రాజు. ౪.పశుపతి, శివుఁడు. ౫. అంశుమంతుఁడు, సూర్యుఁడు. ౬. దిక్పాలకుఁడు. ౭. గోవుల కధిపతి.

గోపదలము. సం. వి. అ. పుం. పోఁకచెట్టు.

గోపన. సం. వి. ఆ. స్త్రీ=గోపనము.

గోపనము. సం. వి. అ. న. ౧. కాపాడుట, కాచుట. ౨. దాఁచుట, కప్పిపుచ్చుట. ౩. దూఱుట, నిందించుట. ౪. కాంతి. ౫. ఈర్ష్య. ౬. కలఁత.

గోపనీయము. సం. విణ. (అ. ఆ. అ) ౧. రక్షింపఁదగినది, కాపాడఁదగినది. ౨. దాఁపఁదగినది, కప్పిపుచ్చఁదగినది.

గోపము. సం. వి. అ. పుం. ౧. బాలెంతబోళము. ౨=గోపనము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గోపానసి. సం. వి. ఈ. స్త్రీ. చూరుపట్టె, గొప్పలు.

గోపాయకుఁడు. సం. విణ. (అ. యికా. అ) ౧. కాపాడువాఁడు, కాచువాఁడు. ౨. కప్పిపుచ్చువాఁడు, దాఁచువాఁడు.

గోపాయనము. సం. వి. అ. న. ౧. రక్షణము, కాచుట. ౨. దాఁచుట, కప్పిపుచ్చుట.

గోపాయిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) ౧. కాచువాఁడు, కాపాడువాడు. ౨. దాఁచువాఁడు, కప్పిపుచ్చువాఁడు.

గోపాయితము. సం. విణ. (అ. ఆ. అ) ౧. రక్షితము, కావఁబడినది, ౨. దాఁపఁబడినది,కప్పిపుచ్చఁబడినది. వి. ఆ. న=గోపనము.

గోపాయితవ్యము. సం=గోపితవ్యము.

గోపాలము. సం. వి. అ. పుం. దాసరులు బిచ్చమెత్తునపుడు ఉపయోగించుపదము.

గీ...గోపాల మనుచు,వీథి కెవ్వారు సుడిసిన వె
క్కిరించు,నయ్యా ననుఁగన్నకొయ్యా గయ్యా
ళితల్లి. విప్ర. ౩. ౧౫.

గోపాలమెత్తు=బిచ్చమెత్తు. (బ్రౌ)

గోపాలకుఁడు. సం. విణ. (అ. లికా. అ) వి. అ. పుం=గోపాలుఁడు.

గోపాలధాని. సం. వి. ఈ. స్త్రీ. ౧-గోవులను గాచువా రుండుచోటు-గొల్లపల్లె. ౨. గోష్ఠము,పసులసాల.

గోపాలి. సం. వి. ఈ. స్త్రీ. ౧. గోపాలునిభార్య. ౨. బుడమకీ. ౩. వివాహదినములలో పెండ్లికొమరుఁడు పెండ్లికూఁతునకును పెండ్లికూఁతురు పెండ్లికొమరునకును పసుపు మున్నగువానితో పెట్టునలుఁగు. (వై. ని)

గోపాలిక. సం. వి. ఆ. స్త్రీ=గోపాలి.

గోపాలుఁడు. సం. విణ. (అ.ఆ.అ) గోవులను కాచువాఁడు. వి. అ. పుం. ౧. గొల్లవాఁడు. ౨. భూపాలుఁడు, రాజు. ౩. పశుపతి, శివుఁడు. ౪. కృష్ణుఁడు.

గోపి. సం. వి. ఈ. స్త్రీ. గొల్లది; గొల్లవానిభార్య.

గోపించు. సం. అ. క్రి. (సం. గుప్) ప్రచ్ఛన్నమగు, డాఁగు.

ద్వి. వనమునఁ బండ్రెండువత్సరంబులును, జన
గోప్యమై యొక్కసంవత్సరమును,నియతితో
గోపించి నేఁ డెల్లి వారు, రయ మొప్పఁ
గోపించి రా నున్నవారు. ద్వి. భార. విరా.
౧. ౧౧ పా.

గోపిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. వ్రేత, గొల్లది. ౨. కాపాడెడిస్త్రీ.

గోపిత. సం=గోపాయిత.

గోపితవ్యము. సం=గోపనీయము.

గోపిత్తము. సం. వి. అ. న. గోరోజనము.

గోపిలుఁడు. సం. విణ.(అ. ఆ. అ) ౧.రక్షించువాఁడు. ౨. దాఁచువాఁడు.

గోపీచందనము. సం. వి. అ. న. ఒకజాతిసుద్దమన్ను. (విల్యమ్సు)

గోప్రీతము. సం. విణ. (అ. ఆ. అ) గోవులచే త్రాగఁబడినది. వి. అ.పుం.ఖంజనవిశేషము, ఒకజాతి కాటుకపిట్ట.

గోప్రీథము. సం. వి. అ. న. జలాశయము. (కల్ప)

గోపు. విణ. మూఢుఁడు?

సీ. ఆకతాయి బికారి యడిబండ గుండఁడు మొం
డికట్టె గులాము మొప్పె గోపు. హంస. ౫.
౧౧౩.

గోపుఁడు. సం. విణ. (అ. ఆ. అ) ౧. రక్షించువాఁడు. ౨. దాఁచువాఁడు, కప్పిపుచ్చువాఁడు. ౩. గోవులను రక్షించువాఁడు. వి. అ. పుం. ౧.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గొల్లవాఁడు. ౨. భూపాలుఁడు, రాజు. ౩. గోవుల కధిపతి. ౪. బహుగ్రామాధిపతి.

గోపుచ్ఛము. సం. వి. అ.పుం. ౧. కొండముచ్చు. ౨. నలువదిపేటలు గలహారము. ౩. ఆవుతోఁక.

గోపురము. సం. వి. అ. న. ౧. పురద్వారము, గవను. ౨. దేవాలయద్వారము, దేవాలయముఖమున ఎత్తుగా కట్టినద్వారము. ౩. కైపడిముస్తె.

గోప్త. సం. విణ. (ఋ. స్త్రీ. ఋ) ౧. రక్షకుఁడు, కాచువాఁడు. ౨. దాఁచువాఁడు, కప్పిపుచ్చువాఁడు.

గోప్తవ్యము. సం=గోపితవ్యము.

గోప్యము. సం=గోపనీయము.

గోప్యుఁడు. సం. వి. అ. పుం. ౧. భృత్యుఁడు, సేవకుఁడు. ౨. దాసీపుత్త్రుఁడు. (కల్ప)

గోప్రచారము. సం. వి. అ. పుం. పసులు మేయుచోటు. యాజ్ఞ. ౨. ౧౬౬.

గోప్రతారము. సం. వి. అ. పుం. ౧. పశువులరేవు. ౨. సరయూతీరమందలియొక క్షేత్రము.

గోప్రవేశము. సం. వి. అ. పుం. గోవులు పొలము నుండి మరలివచ్చి యింట ప్రవేశించుట. ౨. గోవులు ఇంటికి వచ్చువేళ, సాయంసంధ్యాకాలము, మలుసంజవేళ.

గోమంతుఁడు. సం. విణ. (త్. మతీ. త్) గోవులు కలవాఁడు.

గోమక్షిక. సం. వి.ఆ. స్త్రీ-పశువులకు బాధ కలిగించు ఈఁగ-జోటీఁగ.

గోమతి. సం. వి. ఈ. స్త్రీ. ఒకానొకనది.

గోమయచ్ఛత్త్రము. సం. వి. అ. న. కుక్కగొడుగు.

గోమయప్రియము. సం. వి. అ. న. కుక్కగొడుగు.

గోమయము. సం. వి. అ. పుం. న. ౧. పేఁడ. ౨. పిడుక.

శ్లో...ఉపలశకలమేతద్భేదకం గోమయానాం. ముద్రారా. ౩. ౧౪.

గోమయోత్థ. సం. వి. ఆ. స్త్రీ. పేఁడపురుగు.

గోమాయువు. సం. వి. ఉ. పుం-వికృతముగా అఱచునది-జంబుకము, నక్క.

గోమారి. సం. వి. ఈ. స్త్రీ-పశువులను బాధించునది-పశువులకు పట్టెడిచెక్కపిడుఁదు. (ఈశబ్దము జంతుమారీశబ్దమువంటిది. కాని సంస్కృతనిఘంటువులలో కన్పడదు. మి. వి. అని శ. ర.)

గీ...పిడుఁదు నాఁగ,వఱలు గోమారి కైలాసపురవిహారి. ఆం. భా. ౨. ౮౮.

గోమి. సం. విణ. (న్. నీ. న్) గోవులు కలవాఁడు. వి. న్. పుం. నక్క. (మే. ని)

గోమించే. స. క్రి. (√గోము) గోముచేయు. (గారాముచేయు, ప్రేమించు.)

క. ఈమాడ్కి నమితభోగ, శ్రీ మెఱయఁగ నొక్క నాఁడు చిత్తమున నిజ,స్వామియుఁ దలిదండ్రులుఁదను,గోమించిన నడత దెలిసికొని యతఁ డెలమిన్. శుక. ౧. ౩౩౮.

గోమిడి. వి. ఒకజాతిపూరేడుపిట్ట. (బ్రౌ)

గోము. వి. ౧. సౌకుమార్యము.

క. కాకుండిన నీగోమును, నీకళుకు నైమిటారమీ తేటకళల్, లోకములఁ గలవె చెలువల, కాకమలజునేర్పు పొగడఁగాఁ దరమగునే. ఉ. హరిశ్చ. ౩. ౫౫.

సీ. చెలువ నీజిగిగోము గలమోము మఱివాని తొట్టినోరున ముద్దువెట్టఁ దగునె. హంస. ౧. ౯౧.

౨. వికాసము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చ. కుముదిని పొంగఁ బద్మినులగోము దొలంగ న
భస్థలిం జకో,రములు చెలంగఁ గోకనికరమ్ము
గలంగ విభుండు పూర్వభూ,గమున వెలింగ
...కృ. శకుం. ౨. ౧౯౫.

౩. గారాబము.

గీ. వానితలిదండ్రు లత్యంతవత్సలతను, బూఁట
పూఁటకు గోముచేఁ బొసఁగఁ బెంచి...హంస. ౧. ౧౫౪.

క. గోము మిగుల ప్రేపల్లెను, ధీమంతులు రామ
వాసుదేవులు బాల్య,శ్రీ మెఱసి...హరి.పూ.
౫. ౨౫౦.

క... ఆయమయును జేఁ,పునిజస్తన్యంబులచేఁ,
బెనిచెం గో మొప్ప నిట్లు పెరుఁగఁ గ్రమ
మునన్. ఆము. ౫. ౬.

౪. విధము, రీతి.

వ... పుష్పంధయస్తనంధయస్తోమంబుహోమధూ
మంబుగోమున నెసంగ...ఇందు. ౨. ౪౪.

౫. గౌరవము.

శా. దీపింపం గలయట్టిపుత్త్రుఁ గనుటన్ దీవ్యత్త
పశ్శీలుఁడీ, గోపాలుం డనఁ గీర్తితుండ నగు
నాగో మిమ్మెయి న్వమ్ముగాఁ,జూ పాత్మన్ గ
ణుతింప దైవము గడుం జూపోపదయ్యెం జు
మీ. హరి. పూ. ౭. ౩౩.

౬. గర్వము.

మ. అనిలో నింద్రునిగోము మాన్పి పెఱదేవానీక
ముం జీరికిం, గొన కీమూఁడుజగంబులం గలఁ
చి యత్త్రోభ్యుండనై యెందుఁ జేర్చినవాఁ
డన్...హరి. ఉ. ౪. ౧౩౯.

విశే. ౧. మృదువైనది, సుకుమారము.

సీ. మను మెత్తనిది గోము మవ్వ మనంగను మృదు
సంజ్ఞ...ఆం. భా. ౩. ౨౪.

౨. సుందరము, అందమైనది.

సీ. గోముగా నాకురుల్ గొప్పవెట్టినవార్త సకి
య చెప్పిన బన్నసరము లొసఁగె. కలు. ౪.
౨౬.

జ: గోమించు.

గోముఖము. సం. వి. అ. పుం. న. వాద్యవిశేషము.
పుం. ౧. మొసలి. ౨. సురంగావిశేషము; గోడ
యందు దొంగ లొకతీరుగాఁ ద్రవ్వినకన్నము.
(విల్యమ్సు) న. ౧. ఆలుకుటు. ౨. లోపల చేయి
పెట్టి జపమాలతో జపము చేయుటకు సాధనమైన
గోముఖాకారమూ సంచి. (కల్ప)

గోముఖి. సం. వి. ఈ. స్త్రీ. హిమాలయమున గంగ
ప్రవహించెడు కనుమ.

గోమూత్త్రిక. సం. వి. ఆ. స్త్రీ. చిత్రకవిత్వము
లోని యొకానొక బంధము.

శ్లో. వర్ణానామేకరూపత్వం యద్యేకాంతరమర్ధ
యోః, గోమూత్త్రికేతి తత్ప్రాహుః దుష్క
రం తద్విదోవిదుః. (కల్ప)

గోమృగము. సం. వి. అ. పుం. గనయము, గురు
పోతు.

గోమేదకము. సం. వి. అ. న. పుం. పీతమణి, పసుపువ
న్నె గలరత్నవిశేషము. (మే. ని-రా. ని)

గోమేదము. సం. వి. అ. పుం=గోమేదకము. (రా.
ని.)

గోమేదికము. వి. (సం. గోమేదకమ్) పసుపువన్నె
గలరత్నవిశేషము.

గీ. రమణ మీఱఁగ గోమేదికములు చాలఁ, జెలువ
మొప్పార నంచులఁ జేర్చి చేర్చి. యయా. ౪.
౧౧౬.

గోమేధము. సం. వి. అ. పుం. యజ్ఞవిశేషము.

గోయానము. సం. వి. అ. న. ఎడ్లబండి.

గోయి=గొయ్యి, గొయి. (సం. గర్తః) వి. ఔ. గ
ర్తము.

సీ... తెలిపుల్లు బురదగోతులకుఁ జచనె. నీలా.
౨. ౭౬.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గోయుగము. సం. వి. అ. న. ౧. గోద్వంద్వము, గోవులజత. ౨. ద్విత్వమున వచ్చు నొకానొక ప్రత్యయము. (ఉదా: గోగోయుగము=గోద్వయము. అశ్వగోయుగము=అశ్వద్వయము.)

గోర=గోరువంక¹.

సీ. పికిలిపిట్టలు గడ్డిపిట్టలు గోరలు బంగరుపిచ్చికల్ పసుపుముద్ద. గీ. లాదిగాఁ గలపులుఁగులు...రసిక. ౧. ౬౭.

గోరంక=గోరువంక¹. ఆం. భా. ౨. ౮౯. సాం. ని. తిర్య. ౭౮. వేంక. తిర్య. ౯౮.

గోరంకువు. సం. వి. ఉ. పుం. ౧. గోరువంకపిట్ట. ౨. దిసమొలవాఁడు. ౩. బట్టువాఁడు.

గోరఁట. వి. (సం. కురంటకః) ౧. ఒకజాతిచెట్టు.

సీ. మైద గోరంట నా మనుఁ గురంటకసంజ్ఞ ... ఆం. భా. ౨. ౫౩.

రగడ. కొమ్మ వేగిర మేటికే కొనగోర గోరఁటవిరులు గిల్లుము...పారి. ౪. ౧౬.

రగడ...తమి నీగోరంటకు నీగోరంటకు ... ఇందు. ౩. ౩౫. పారి. ౩. ౫౭.

౨. గోరంటాకు నూఱి పెట్టుటచేఁ గలిగినఎఱుపు.

సీ. గోరంటా గోళ్లనిక్కువపుఁగెంపో యని చెయి పట్టి నయమున సెజ్జ సేర్చి...మనుచ. ౬. ౮.

సీ...గోరంటఁ బొలుచు గోళ్లు. శుక. ౨. ౪౨౬.

గోరక్షకర్కటి. సం. వి. ఈ. స్త్రీ. చిర్భటి, బుడమకీ.

గోరక్షకుఁడు. సం. విణ. (అ. క్షికా. అ) వి=గోరక్షుఁడు.

గోరక్షణము. సం. వి. అ. న. పాశుపాల్యము, గోవులను రక్షించుట.

గోరక్షతుంబి. సం. వి. ఈ. స్త్రీ. కుండానుగుకీ.

గోరక్షము. సం. వి. అ. పుం. ౧. పాశుపాల్యము, పశులను కాచుట. ౨. నారింజకీ. ౩. ఋషభ మను ఓషధి.

గోరక్షుఁడు. సం. విణ. (అ. ఆ. అ) గోవులను రక్షించువాఁడు. వి. అ. పుం. ౧. గొల్లవాఁడు. ౨. శివుఁడు, పశుపతి.

గోరగించు. అ. క్రి. (√గోరము) భయంకరమగు. (చూ. గోరగింత.)

గోరగింత. వి. (√ గోరగించు) భయంకరత్వము, ఘోరకృత్యము.

గీ. గోరగింత యనంగను ఘోరత దగు. ఆం. భా. ౧. ౧౩౨.

గోరడి. వి. నఖక్షతము ? (√ గోరు?)

క. వెడలి సతి రతిఁ బెనంగిన, బడలిక నిట్టూర్పు తొట్రుపాటును జనుగో,రడి మోవికాటు చిమచిమ, జడి చెమట నటింపఁ జూపె సౌహానగతుల్. పాంచా. ౫. ౩౨.

గోరణము. సం. వి. అ. న. ఉద్యమము, పూనిక.

గోరతనము. వి. (గోరము+తనము) దౌష్ట్యము, దుశ్చేష్ట.

గీ. గోరతనములు మానరా కొడుకుఁగుఱ్ఱ. కాశి. ౪. ౯౧.

గోరప. వి. ఆఘోషణము, పెద్దధ్వని.

సీ. రట్టు రట్టడి అవ్వా రద్దిర ద్దుప్పతె అంతు గోహారు గోర పన వెలయు, నాఘోషణసమాఖ్య... ఆం. భా. ౧. ౧౧౫.

గోరపడు. అ. క్రి. (గోరము+పడు) విసుగుకొను?

క...కాసారాఖ్యుఁడు, రారమ్మని మిగుల నాదరమ్మునఁ జోటిం, పారనొసఁగెఁ గక్కస మని, గోరపడక యివి సుసాత్త్వికులచరితంబుల్. పరమ. ౧. ౮౪.

గోరము. విణ. (సం. ఘోరం.) ఘోరమైనది, భయంకరమైనది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. ఘోరాభిధానంబు గోర మనంగను ... ఆం. భా. ౧. ౧౩౨.

క... ఇదె నా, గోరంపుటుక్కు గదఁ గొని, బోరనఁ దల ప్రయ్య నడిచి పొరిగొని విడుతున్. నృసిం. ౪. ౩౯. శుక. ౩. ౭౮.

వి. ౧. ఆపద, ఇడుమ.

క. నగి యాతఁడు వదినె కనియెన్, మగువా బెగడంగ నేల మాయన్నకుఁ జే,టగపడియె నేని జేజేల్, ముగురును గడ లేనిగోరములపాల్గాకే. అచ్చ. రా. అర. ౪౭. ఆం. సం. మాన. ౫౯.

౨. ఘోరకృత్యము, దారుణకార్యము.

సీ. కొడుకునకై యిట్టిగోరంబు సేసినయింతి యీకైకేయి యేమి గనియె. భా. రా. యు. ౨. ౬౧౧.

క... కొఱకొఱలాడెద వదేమి గోరము మేల్మేల్ ...రసిక. ౫. ౧౬౩.

౩. బాధ.

చ. కలిగినవాఁడు గా మరునికన్నను వన్నియగల్గువాఁడు గా, కులమున మేటి గా సవతిగోరము గాన మటంచు నెంచి వేడ్కల కెదురేఁగుదున్ ...శుక. ౨. ౧౧౨.

జ: గోరగించు, గోరగింత, గోరతనము, గోరపడు.

గోరవంక=గోరువంక^{1}. వేంక. తిర్య. ౯౮.

గోరవము. సం. వి. అ. న. కుంకుమపువ్వు [illegible]. (విల్యమ్సు.)

గోరసము. సం. వి. అ. పుం. ౧. ఆవుపాలు. ౨. దధి, పెరుఁగు. ౩. కాలశేయము, మజ్జిగ, చల్ల.

గోరాటి. సం. వి. ఈ. స్త్రీ. శారిక, గోరువంక.

గోరింక=గోరువంక^{1}. (సం. గోరికా) ఆం. భా. ౨. ౪౯. సాం.ని. తిర్య. ౭౮.

గోరించే. అ. క్రి. ఎగయు. (చూ. గోరింపు.)

సీ. చెండు గోరించినచెలువున లివ మీఱి నొయ్యారమునఁ గొంత యుబికి యుబికి. శశాం. ౩. ౧౧౧.

జ: గోరింపు, గోరింపుబంతులు, గోరింపులాడు.

గోరింపు. వి. (√ గోరించే.) ఎగపు. (శ.ర.)

సీ. కసిడీఱకటు లేచి గ్రక్కునఁ దమి రేఁచి కుఱుచగోరింపులఁ గొంతసేపు. శశాం. ౪.౬౮.

గోరింపుబంతులు=చెండుగోరింపులు. వి. బ.(గోరింపు+బంతులు) బాల్యక్రీడావిశేషము.

సీ. పాదరింటిపట్టులఁ జదరంపునట్టులఁ బంతు గా గోరింపుబంతు లాడు. ఉ. హరిశ్చ. ౩. ౧౫.

గోరింపులాడు. స. క్రి. (గోరింపులు+ఆడు)-ఎగురఁగొట్టు-సంహరించు, చంపు.

సీ. తొలివేలుపులమూఁక దురములో గోరింపులాడి తాండవ మాడునట్లు గాదు. నిరం. ౩. ౯.

గోరిక. సం. వి. ఆ. స్త్రీ. రాజశారిక. (రాజని, కల్ప)

గోరు. వి. జా. (సం. ఖురః. ప్రా. ఘురు. క. ఉగిర్) ౧. నఖము.

సీ. రవయుంగరంబులరత్నాలదీప్తులు వాలారుగోళ్లపై జాలువాఱ. హర. ౫. ౪౪.

సీ. గోర నొక్కినఁ బాలు గాఱుకెంజెక్కుల... దశా. ౬. ౧౫.

ఉ...పూవులుగోట మీటుతఱి...ఆము. ౧. ౬౨.

౨. గద్దగోరు, చోరసాధనవిశేషము. ఆము. ౫. ౩౦.

౩. కదళీకేసరాగ్రవృత్తాంశము, అరఁటిపువ్వులలో కేసరములపైని గుండ్రముగా నుండుఉల్లిపొరవంటిపదార్థము.

గీ. కదళి దివియించె నాగ్రాంఘ్రికంబు లొడల, పెనుపు నెట్లన్నఁ బొరలసోవన నడంచు, కొన్నయాఁదోఁకపాటును గొప్ప విప్ప, మెఱయుగోర్మ్రుచ్చులును గెంపు గుఱులు గావె. ఆ. ము. ౫. ౩౦. (పైరెండవయర్థమునకు కూడ నిదియే ఉదాహరణము.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ...అనంటి నాఁ గదళికాహ్వయము లై పాదలు చుండు...తత్కేసరాగ్రవృత్తాంశంబు గోర నన్...ఆం. భా. ౨. ౫౭.

౪. తంతి మీటుటకు బంగారు లోనగువానితో చేసి వ్రేలికి తగిలించుకొనెడు ప్రతినఖము.

ఉ. కీరమనోజ్ఞవాణి యొకకిన్నరి కిన్నెర మీటి మీటి యొ, య్యారపులీల నేఁగి వసుధాధిపుఁ గన్గొనె జిల్గుఁబయ్యెదన్, హారముఁ జక్కఁ బెట్టెడు కుచాహితహస్తము పైఁడిగోళ్లు హిం,సారతి సేయుదర్పకునిసంపఁగెముల్కులువోలె మించఁగన్. మనుచ. ౫. ౬౪.

విణ. అల్పము, చిన్నది. (శ. ర.)

ఉదా: గోరుచిక్కుడు, గోరువెచ్చ.

గోరంత=కొంచెము.

క. క్షారము రసమును జమురును,గోరంతయు నాసపడక గోధూమమయా,హారములఁ జేయవలయుం, బారణ ధరణీతలంబె పళ్లెము గాఁగన్. వరాహ. ౭. ౬౦.

క...గో,రం తాలవ్యంబునఁ గొం,డంత ప్రయోజనము దప్పు ననఁగా వినమే. కళా. ౨. ౧౮౦.

ఉ...గో,రంతలు కొండలంత లగునట్టుగఁ జేసితి మంచు...ఆము. ౫. ౮౮.

(వ్యవ) వాఁడు ఎప్పుడును గోళ్లు గిల్లుకొనుచుఁ గూర్చుండును=గోళ్లుమీటు. (వా)

గోళ్లుమీటు:-ఏపనియు చేయకుండ సోమరిగానుండుటను సూచించును.

క. పనుల కొడల్వంగక కా,మిను లిద్దఱుఁ గూడి గోళ్లుమీటుచు దాదుల్, దినదినము మిసిమి యెడఁగాఁ, గనిపింతురు నున్నగచ్చకాయల కరణిన్. శుక. ౨. 333.

సా:-గోట నాపనికి గొడ్డలి ఏటికి.

చ. అన విని యట్ల చేయఁ దగు నం చనె నైరృతి కార్య మిందునన్, గొనకొన గోట నాపనికి గొడ్డలి యేటి కటంచుఁ బల్కెన,య్యనిలుఁడు ...శశాం. ౪. ౧౬౦.

గీ...ఇంతమాత్రమునకు నీతపం బేటికి,గోట నైనపనికి గొడ్డ లేల...తపతీ. ౪. ౧౧.

క...గోరం గడతేఱుపనికి గొడ్డలి యేలా... రుక్మా. ౨. ౧౨౮.

గోరుముక్కు=గోటికొన.

గీ. ఎలయుసీత్కారములతోడ నీళ్లు గ్రుక్కి,యంటుసొంటులు పరికించి యంట్లఁ బొడిచె,గోరుముక్కుల దిగ దువ్వి తూరుపెత్తి,నెఱులఁ గలిగినపేల నన్నింటిఁ దిగిచె. పాండు. 3. 30.

గోళ్లునాకు=సంతోషించు. (ఇది చంకలు కొట్టుకొనువంటిది.)

వ...అని చెప్పి నారదుండు సఫలమనోరథుండై గోళ్లునాకుచు నాకసంబున నదృశ్యుండై చనియె...వరాహ. ౧౧. ౭౫.

జ: గోటదొర్లుడుకాయ, గోటిచెనకు, గోటినాటు, గోరుగల్లు, గోరుగాలము, గోరుగొండి,గోరుచిక్కుడు, గోరుచీరణము, గోరుచుట్టు,గోరుముద్ద, గోరురాజనాలు, గోరువంక^{2}, గోరువెచ్చ, గోరొత్తు.

గోరుగల్లు=గోరుగొండి. (√ గోరు)వి.జా. (మంగలి గోళ్లు తీసెడి) ఇనుపసలాక.

ఆ. పదనుగోరుగండ్లఁ బదరక కొందఱు, కండ్లు వెతికి నిమ్మపండ్లు గ్రుచ్చి...సానందో. 3.౫౭ పా.

సీ. దూరవీక్షార్థి యీగోరుగంటు వ్యాతాక్షుఁ డయ్యు...కళా. 3. ౧౦౭.

గోరుగాలము. వి. (గోరు + గాలము) చేఁపలను బట్టుటకు ఉక్కుతో గోటివలె చేసినపనిముట్టు, బడిశభేదము. (శ. ర.)

గోరుగొ(గ్గొ)ండి. వి. (√గోరు) గోరుగల్లు.

ద్వి. బెదరుచు జనులు విభీతులై చూడ,గోరుగొండ్లను యామికులు గొని చేర.పండితా. మహిమ. ౨౫౦ పా.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ద్వి. దండిరై యామ్యహస్తంబున గోరు,గొండి పల్పటికంటికొల్కిలో నునిచి. పండితా. మహిమ. ౨౫౧ పా.

సీ. మెడ మెట్టి గోర్గొండి మెటికి పుచ్చుఁడు వీని గ్రుడ్లు చెక్కుల నెత్తురులు స్రవింప. కాశీ. ౩. ౧౫౨.

గోరుచిక్కుడు. వి. (గోరు + చిక్కుడు) ఒకచిన్నజాతిచిక్కుడు౯. (శ. ర.)

గోరుచీరణము. వి. (గోరు+చీరణము) గోటివలె కొనయందు వంపు గలయులి. (శ. ర.)

గోరుచు(ర్చు). స. క్రి. (బంతిని) కొట్టు.

మ. తరుణుల్ వీటిశిరోగృహాళి నిసి ముక్తాకందుకం బాడుచోఁ, గరకంజంబున జాఱి బంతి కడ కేఁగం దత్స్మృతిం జేరుచం,దురుఁ దద్బుద్ధి గ్రహించి గోర్పఁగఁ దదస్తోకాహతిం గందెఁ గా,కురుమాలిన్యము సత్కులాధిపతి కట్లొందున్ మదిన్ జూడఁగన్. చంద్రి. ౧. ౧౦౨.

మ...రఘువీరుఁడు...మారీచము,ష్కరు మేనాశుగయుక్తి గాలిపటముంగా వింట నాడించుచున్, సొరిదిం దక్కినదైత్యకోటితలబంతుల్గోర్చి మెప్పించె ... విశ్వామిత్రమౌనీశ్వరున్. చంద్రా. పీఠి. ౨౧.

జ: గోరుపు, గోరుపులాడు.

గోరుచు(ర్చు)ట్టు. వి. (గోరు+చుట్టు) గోటిచుట్టును లేచుకుఱుపు.

ఆ. సుజనవినుత గోరుచుట్టుపై రోఁకటి, పోటు దాఁకినట్లపో తలంప, మొదల శోకజలధి మునుఁగంగ నందుపై, నీవు పల్కినట్టినిష్ఠురోక్తి. హరిశ్చ. ౫. ౭౯.

క. వీఁక చెడ నీదుదూతలు, ప్రాఁకంగా నిప్పుడప్పుపైక మడుగునీ, తేఁకువ గోర్చుట్టుపయిన్, రోఁకటిపోటనెడుమాట రూఢం బయ్యెన్. శేష. ౩. ౨౬౩. తపతీ. ౪. ౪౯.

గోరుతము. సం. వి. అ. న-గోవుఅఱపు వినిపించునంత దూరము-రెండుకోసులదూరము.

గోరుప(ర్ప)డము=గొఱుపడము. వి.కంబళి;నల్లకంబళి; ఒకవిధమైనకంబళి.

సీ...కంబ. గీ. లంబు గొంగడి యనఁగను గంబళి యన,గోరుపడ మనఁగా ... ఆం. భా. ౨. ౧౫౭.

ఉ. భూరినదీప్రవాహమునఁ బోయెడినల్లని యచ్ఛభల్లమున్, గోరుపడంబుగాఁ దలఁచి... చెన్న. ౩. (శ. ర.)

(గొల్లనివర్ణనము) సీ. ఒడిసెల పాలకావడి నుచ్చుప్రాఁతలగుది మూఁపుపై వ్రేలుగోర్పడంబు. వేం. పంచ. ౧. ౫౯౭.

ద్వి...గద్దె,కంబళ్లు కప్పడికంబళ్లు గోర్ప,డంబులు ...పండితా. పర్వ. ౩౪ పా.

గోరుపు. వి. (√ గోరుచు.) గోర్చుట. (చూ. గోరుపులాడు.)

గోరుపులాడు. స. క్రి. (√ గోరుపు)-బంతి-కొట్టు.

చ. గురుకుచ గుబ్బచన్నుఁగవ గోరుపులాడును బుట్టచెండ్ల...చంద్రా. ౨.౧౨౨. (ఇట ఔపమ్యవాచకము.)

గోరుముద్ద. వి. (√గోరు) గోటిమీఁదికి తీసికొని పిల్లలకు పెట్టు అన్నముముద్ద. (వా.)

గోరురాజనాలు. వి. బ. (గోరు+రాజనాలు)ధాన్యభేదము.

సీ. జిలకఱరాజనా ల్చింతపువ్వులు గోరురాజనాలు...హంస. ౪. ౧౨౭.

వ... కస్తూరిపట్టెలు చెన్నంగులు శ్రీరంగాలు చింతపూలు గోరురాజనాలు ... ప్రబంధ. ౧౧౨.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గోరువ(ర్వ)ంక^{1}=గొరవంక, గోర, గోరంక,గోరవంక, గోరింక.(సం. గోరంకుః)వి. శారిక,గోర.

వ...జాళువాపంజరంబులఁ జిలుకపలుకులకు మాఱుపలుకుగోరువంకలవంకఁ జెలరేఁగి... ఉ. రా. ౬. ౧౫౮.

సీ...శారికాఖ్య, గోరింక గోర్వంక గొరవంక గోరంక గోరువంక యనంగ మీఱుచుండు. ఆం. భా. ౨. ౮౯.

గీ. గోరవంక గోరంక నా గోరువంక,యనఁగ శారికాహ్వయములు... వేంక. తిర్య.౯౮.సాం. ని. తిర్య. ౭౮.

గోరువంక^{2}. వి. (గోరు+వంక.) నఖక్షతము.

గీ. నఖక్షతశారికాభి, ధానములు గోరువంక నా ...ఆం. భా. ౩. ౬౦.

గోరువె(ర్వె)చ్చ. వి. (గోరు+వెచ్చ.) అల్పమైనవెచ్చఁదనము. (చూ. వెచ్చె) విణ. కొంచెము వెచ్చనిది.

సీ. ఉష్ణాంబువు లటంచు నొడ్డుకో గోర్వెచ్చజలముల నొకకల్కి జలకమార్చె. దశా. ౬. ౨౭.

సీ. గోర్వెచ్చచము రంటుకొనిరి మస్తకముల జలకమాడిరి నిశామిళితవారి. పాండు. ౩. ౭౪.

గోరొత్తు. అ. క్రి. (గోరు + ఒత్తు.) నఖక్షతము చేయు.

ద్వి. మునియేఁటనే పైఁడి ముడిచినపడుచు, చనుగుబ్బ గోరొత్తి చనుగబ్బివాఁడు. అ. మ. క. ౧. ౩౪ పా. ౧౧ పం.

సీ. గుజ్జుమామిడిబావ గోరొత్తనీవుగా యని చేతఁ జెనకె గయ్యాళి యొకతె. రామా. ౨. ౧౦౦.

ఇప్లే: గోరిడు, గోరులుంచు.

గీ. నాగవల్లీదళంబు నెన్నడుమఁ జీరి,మడఁచి యందిచ్చినపుడు గోరిడుమఁ గేల ... నైష. ౮. ౮౪.

సీ. చెలులలోతొడఁ బిఱుందుల గోరులుంచుచు మురువుతో నొకతెకుముద్దొసంగు. దశా.౮. ౪౧.

వి. నఖక్షతము.

సీ...గోరొత్తులకుఁ జనుగుబ్బ లొసఁగి. కళా.౭. ౧౬౧.

సీ. ఒఱపైన మెఱుఁగు గోరొత్తుసందులతోడ రాలుచుండెడిగంధరజముతోడ. భాను. ౨. ౩౯.

గోరోచన. సం. వి. ఆ. స్త్రీ. గోరోజనము.(పశువులపిత్తరసమునుండి తీయఁబడినయొకానొకపసుపుపచ్చనిపదార్థము-విల్యమ్సు- పీతవర్ణము కల గోమస్తకస్థశుష్కపిత్తము- కల్ప.)

గోరోచము. సం. వి. అ. న. హరితాళము, అరిదళము.

గోరోజనము. వి. (సం. గోరోచనా) గోరోచన.

సీ. గోరోజన మనంగ గోరోచనాభిధ ... ఆం. భా. ౨. ౧౬౩.

గోర్దము. సం. వి. అ. న. మస్తిష్కము, మెదడు.

గోర్పిళ్ళాడు. అ. క్రి. బంతివలె ఎగురు.

శా...ఆతండు...దంతిరథరథ్యవ్రాతము లేచ్చతులన్,గోర్పిళ్లాడ్చుచు వచ్చుచున్నఁ గని రక్షోనాథసేనాధిపుల్. రామా. ౬. ౨౦౬.

గోఱజేము. వి. కస్తూరి, ఇట్టిగోఱజము.

వ...అలికమ్ముల గోఱజంపుటారజంపుఁదిలకంబులు...ప్రబంధ. ౭౮.

గోల^{1}. విణ. ౧. ముగ్ధ; ముగ్ధుఁడు, తెలివిమాలినవాఁడు.

సీ. ముగ్ధకుఁ బేళ్లగు ముగుద యన ముద్దరాలు నా గోల నా బేల యనఁగ. ఆం. సం. మాన. ౪.

ఉ...విప్రవరుండు గోలయుఁగ, బాలుఁడుఁ గాన నప్పటికిఁ బైఁబడఁ గొంకెను...మనుచ. ౩. ౬౪.

సీ. ఖేదమోదంబులభేదంబు తెలియక గోలనై కడపితిఁ గొన్నినాళ్లు. వేణు. ౩౩.

వి. ఆఁడుది, స్త్రీ.

గీ...లేమ గోల యువిద చామ చాన ... ఆం. భా. ౨. ౧౦౪.

గీ. గోల లెచ్చట గాటంపుఁగోన లెచట, వలవ దుడుగుము పయనంబు తలిరుఁబోఁడి. అచ్చ. రా. అయో. ౭౭.

జ: గోలతనము.

గోల². వి. కలకలము.

(వ్యవ) ఏదియో గోల వినఁబడుచున్నది. పిల్లలు గోలచేయుచున్నారు.

గోల. సం. వి. ఆ. స్త్రీ. ౧. వట్రువ యగునీటికాఁగు. ౨. గుండ్రనిపదార్థము. ౩. గోలీ; చెండు. ౪. సిరా. (విల్యమ్సు.) ౫. మణిసిల, ఎఱ్ఱపాషాణము. ౬. చెలికత్తె. ౭. దుర్గ. ౮. గోదావరీనది.

గోలతనము. వి. (గోల¹+తనము.) ముగ్ధత్వము, మౌగ్ధ్యము.

గీ...ఇవ్వేళ యింత, గోలతన మేల నను నేలుకొనవె బాల. రసిక. ౫. ౧౭౨.

ఉ. గోలతనానఁ బల్కెదవు కుంభకుచాపరిరంభగుంఫనో,ద్వేలసుఖోదయం బనుభవింపనివాఁడవు గాన ... శశాం. ౩. ౭౦. విజ. వి. ౨. ౨౮.

గోలత్తిక. సం. వి. ఆ. స్త్రీ. ఖంజరీటి,ఆఁడుకాటుకపిట్ట. (వై. ని)

గోలాంగు(గూ)లము. సం. వి. అ. పుం-ఆవుతోఁకవంటితోఁక కలది-కొండముచ్చు, ఒకజాతికోఁతి.

గోలాసము. సం. వి. అ. పుం. కుక్కగొడుగు.

గోలించు. స. క్రి. చమురు పోసి వేఁచు. (శ. ర)

గోలిహము. సం.వి.అ.పుం.ముష్కకము ✻.(కల్ప)

గోలీ. వి. (సం.గోలకః.) బాలురాడుకొనుచిన్నరాతియుండ. (శ. ర.)

గోలీఢము. సం. వి.అ.పుం. ముష్కకము, మొక్కపుఁజెట్టు.

గోలు¹=గోడు. వి. ఏడ్పుటయం దగుధ్వని కనుకరణము. (దీనియామ్రేడితరూపము 'గోలుగోలు.')

వ...దృగ్గోళకంబుల వేఁడికన్నీరు వెడల గోలుగోలున నేడ్చినన్ ...నైష. ౧. ౧౦౮.

గోలు². వి. పేఁపబొద్దునకు ప్రక్క నేర్పఱచెడు సన్నని పేఁపబొద్దు. (శ. ర.)

గోలురించు. అ. క్రి. (పులి) కూయు. (శ.ర)

జ: గోలురింపు.

గోలురింపు. వి. (√ గోలురించు) వ్యాఘ్రగర్జధ్వని, పులికూఁత.

సీ...అగు గోలురింపన వ్యాఘ్రగర్జాధ్వని. ఆం. భా. ౨. ౮౨.

గోలెము. వి. బాన.

ఆ. మగని రాక యెఱిఁగి మగువ యొయ్యన ఱంకు, మగనిఁ దెచ్చి యింటిమఱుఁగునందుఁ, గల్లు గోలెమునను గదియించి యామీఁద, గంప దబ్బనెత్తెఁ గదలకుండ. భల్లా. ౧. (శ.ర)

గోలోకము. సం. వి. అ. పుం. వైకుంఠమునకు మీఁదుగా నుండి శ్రీకృష్ణునకు నిత్యస్థాన మగు నొకలోకము.

గోలోమి. సం. వి. ఈ. స్త్రీ. ౧. వేశ్య,వెలయాలు. ౨. తెల్లగఱికె✻. ౩. మరులుమాతంగి✻. ౪. వస✻. ౫. నేలగొలిమిడి✻.

గోళ(ల)కము. సం. వి. అ. పుం=గోళము.

గోళ(ల)కుఁడు. సం. వి. అ. పుం. గోళుఁడు, పెనిమిటి మరణించినతర్వాత అన్యపురుషునివలన కలిగినకొడుకు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గోళ(ల)ము. సం. వి. అ. పుం.న.౧. గోలీ,ఉండ; అచ్చనగాయ. ౨. భూమ్యాదిమండలము. ౩. వట్రువ, వలయము. పుం. ౧. బాలెంతబోళము. ౨. (జ్యోతి) ఒకరాశియందు ఆఱు గ్రహములు కూడుట అనుయోగము.

గోళాయంత్రము. సం. వి. అ. న. ఒకజ్యోతిషయంత్రము.

గోళి. వి. (సం. ఘోలీ.) ఒకానొకఆకుకూర.

గీ...కొయ్య,గూర చక్రవర్తము చిల్కకూర గోళి,కూర దుంపబచ్చలి తోఁటకూర...హంస. ర. ౧౩౩.

సీ. కుచ్చలి యంచనఁ గుచ్చెలి యనఁగను గోళి యటన్నను ఘోలి యొప్పు. ఆం. భా. ౨. ౮౪.

గోళుఁడు. సం. వి. అ. పుం. విధవకు ఱంకుమగనివలన పుట్టినకొడుకు. (వ్యతి. కుండుఁడు.)

గోళ్లకుతికంటు. వి. స్త్రీకంఠభూషావిశేషము.(శ. ర.)

గోళ్లగొండి. వి. తృణవిశేషము.బ.ధాన్యవిశేషము.

గీ. గునుకు లూదర్లు జరపటల్ గోళ్లగొండు, లల్లి బియ్యంబు వెదురుబియ్యంబు ... కాళ. ౩. ౧౫౧.

గోవ^{1}. వి. పురుషగవయము, గురుపోతు.

గీ...గవయమ్ము గోవ,నాఁగ గురుపోతు నాఁగఁ దనర్చు...ఆం. భా. ౨. ౭౫.

గోవ^{2}. వి. యౌవనము. (చూ. గోవాళ్లు) విశ. ౧. మనోజ్ఞము. (ఉదా: గోవపని, మొ. శ. ర.) ౨. పొగరుఁబోతు, అసాధువు.

వ. దూడలం గుడువ విడిచి దుగ్ధదోహనంబునకుఁ జేర వచ్చిన బెదరి పసులసందునం బాఱిపోవుగోవావుల వెనుదగిలి సాధుపశువులచాటునఁ బొంచి కూడముట్టి తలకోలలు వెట్టి యాఁగువారును...వి.పు. ౮. ౧౪౮.

ఉ. గోవపికవ్రజంబునునుఁగూఁతకు ... దశకు. ౬. ౩౩.

గోవమీఱు=అడ్డము లేక తిరుగు. (చి. ని.)

గోవమొలత్రాడు,గోవత్రాడు=పురుషులు మొలను ధరించుటకై వెండితీఁగెతోఁ గాని బంగారుతీఁగెతోఁ గాని అల్లఁబడినమొలత్రాడు. (బ్రౌ. వా.)

జ: గోవతనము, గోవాళ్లు.

గోవ^{3}. వి. పశ్చిమసముద్రతీరమందలి యొకపట్టనము. (బ్రౌ)

గోవతేజీ=గోవపట్టనపుగుఱ్ఱము.

సీ. నవవిధదివ్యరత్నంబు లేనుంగులు గోవతేజీల్పచ్చికుంకుమంబు. శుక. ౧. ౧౦౭.

గోవజవ్వా(వా)ది=గోవపట్టనపుజవ్వాది.

గీ. గోవజవ్వాది మొదలుగాఁ గొన్ని గలుగు, పరిమళద్రవ్యములు పెట్టె బంధురముగ. ధనా. ౩. ౩౯.

ఉ. గోవజవాది కస్తురియుఁ గుంకుమ గందము పైఁడిగిన్నెలన్. విజ. వి. ౩. ౧౯౧.

గోవంది(ద)ని. సం. వి. ఈ. స్త్రీ. ప్రేంకణము ౧.

గోవణము=గోణము. వి. (క. కోవణ. త. కోమణమ్.) కౌపీనము.

సీ. తాళవృంతమును వస్త్రములు గోవణములు నొసఁగి రోగార్తుల నుపచరించు. కాశీ.ర. ౬౧.

గీ. వృక్షశాఖాంచలంబుపై వ్రేలుచున్న, కోటి సంఖ్యలనీర్కావిగోవణములు ... కాశీ. ౨. ౫౫.

గోవతనము, వి.(గోవ^{2}+తనము) పొగరుఁబోతుఁదనము.

క. మీవీటిమ్రుచ్చు లేవురు, మావీటం గన్నపెట్టి. మణిభూషణముల్, గోవతనంబునఁ దెచ్చిరి, నీ విటు సేయించు టెల్ల నేరము కాదే.దశకు. ర. ౨౪.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గోవత్సము. సం. వి. అ. పుం. ఆవుదూడ.

గోవత్సాది. సం. వి. న్. పుం-ఆవుదూడలను తిను నది-తోఁడేలు. (కల్ప)

గోవర్ధనము. సం. విణ. (అ. ఆ. అ) గోవులను వృద్ధి నొందించునది. (అ. ఈ. అ) గోవులను వృద్ధిబొందించుటకు సాధన మైనది. వి. అ పుం. ఒకానొక కొండ. (ఇది బృందావనమందలిది. దీనిని కృష్ణుఁడు వ్రేలిపై ధరించె నని భాగవతకథ) న. ౧. గోవులను వృద్ధినొందించుట ౨. గోవృద్ధి.

గోవశ. సం. వి. ఆ. స్త్రీ. గొడ్డావు.

గోవాళ్లు(ళులు). వి. బ. (గోవ^{2} + వారలు. శ. ర.)

౧. యౌవనవంతుఁడు; యౌవనవంతులు.

ఆ. కోడెకాఁ డనంగ గోవాళ్లు నాఁగను, యువ
జనాఖ్య లొప్పుచుండు రెండు. ఆం. సం. మాన. ౮.

క. తిమిరంపువయసుగుబ్బల, కొమరాలవు నీకుఁ
దగినగోవాళ్ల మహిన్, నెమకి నగ రాదె ము
దిసిన, మముఁ జెనకిన నేమి గలదు మద మే
మిటికిన్. మనుచ. ౪. ౮౩.

మ... ఎఱుకుగోవాళుల్ ప్రసూనాశుగ, ప్రదర
ప్రేరితచిత్తవృత్తులగుచున్ భ్రాంతమ్ములం ద్రి
మ్మరన్. కాశీ. ౩. ౧౧.

౨. విటుఁడు; విటులు.

సీ. విటనామధేయ మా విటకాఁడు వేడుకకాఁడు
బొజుఁగు నన్నుకాఁడు లంజె, కాఁ డనఁగ నివి
యుఁ గాక గోవాళ్లనఁగా నొక్క శబ్దంబు గ
లదు బహుత... ఆం. భా. ౨. ౧౧౬.

వ... తమతమచెంగటికోడెప్రాయంపుగోవాళ్లకుఁ
దిరునాళ్లఁ జూచువేడుకలలోఁ బిసికిళ్లఫల
ము కల్పింప నుపాయంబు లెంచి... ప్రబంధ.
౭౮. వేంక. మాన. ౨౮. సాం. ని. మాన. ౮.

గోవిందద్వాదశి. సం. వి. ఈ. స్త్రీ. పుష్యనక్షత్రముతో కూడినఫాల్గునశుద్ధద్వాదశి. (కల్ప)

గోవిందుఁడు. సం. వి. అ. పుం. ౧. శ్రీకృష్ణుఁడు. ౨. గవాధ్యక్షుఁడు, గోసమూహాధిపతి. ౩. బృహస్పతి. (మే. ని.) ౪. గోవిందపాదుఁడు, శ్రీశంకరాచార్యులగురువు.

గోవికర్తుఁడు. సం. వి. అ. పుం. ౧-భూమిని చీల్చువాఁడు-సేద్యగాఁడు, కృషీవలుఁడు. ౨. గోఘాతుకుఁడు, కసాయివాఁడు.

గోవిట్టు. సం. వి. ష్. స్త్రీ=గోవిష్ఠ.

గోవిష్ఠ. సం. వి. ఆ. స్త్రీ. గోమయము, ఆవు పేఁడ.

గోవిసర్గము. సం=గోసర్గము.

గోవు. సం. వి. ఓ. పుం. ౧. ఆదిత్యుఁడు. ౨. వృషభము. ౩. ఒకానొకయజ్ఞము. ౪. ఒకానొకఋషి. ౫. గుఱ్ఱము. స్త్రీ. ౧. వాక్కు. ౨. దిక్కు. ౩. భూమి. ౪. ఆవు. ౫. ఆఁడుగుఱ్ఱము. పుం. స్త్రీ. ౧. స్వర్గము. ౨. వజ్రము. ౩. ఉదకము. (ఈయర్థమున బ. అని త్రి. ని.) ౪. కిరణము. ౫. నేత్రము. ౬. బాణము. ౭. రోమము, వెండ్రుక. ౮. పగ్గము. ౯. నారి, అల్లెత్రాడు-కే. ని-(దీనికి స్త్రీలింగమున తత్పురుషసమాసాంతమందు 'గవి' యనురూప మగును. ఉదా: పన్నగగవి= పతంజలి వాక్కు. కామగవి=కామధేనువు. పుంలింగమున తత్పురుషసమాసాంతమందు 'గవ' అనురూప మగును. ఉదా: దృఢగవము. తీక్ష్ణగవుఁడు=తీక్ష్ణమైనసూర్యుఁడు. ఇది సమాహారద్విగువునందు 'గవ' అనురూపము నొందును. ఉదా: పంచగవము. ఇది ఉపసర్జన మైనప్పుడు-బహువ్రీహి మొదలగువానియందు-'గు'అనురూపము నొందును. ఉదా: చిత్రగుఁడు. అతిగువు=గోవు నతిక్రమించినవాఁడు. గవాధ్యక్షుఁడు, గోఅధ్యక్షుఁడు, గోధ్యక్షుఁడు, గవేంద్రుఁడు మొదలగుపట్ల నితర విశేషములు వ్యాకరణమును బట్టి యెఱుంగునది.)

గోవృషభము. సం. వి. అ. పుం. ఆఁబోతు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గోవృషము. సం=గోవృషభము.

గోవ్రజము. సం. వి. అ. పుం. ౧. పసులసాల. ౨. పసులమంద.

గోశకృత్తు. సం. వి. త్. న. గోమయము, ఆవుపేఁడ.

గోశీర్షము. సం. వి. అ. న. చందనవిశేషము.

గోషా=ఘోషా. వి. (హిం. గోషా.) అంతఃపురము, రాణివాసము. (శ. ర.)

గోష్ఠము. సం. వి. అ. పుం. న. ౧. గోవులుండుచోటు, పసులసాల. ౨. వ్రేపల్లె, గొల్లపల్లె.

గోష్ఠశ్వము. సం. వి. అ. పుం. గోష్ఠమందలికుక్క. విణ. (అ. ఆ. ఆ)-పసులకొట్టమందలి కుక్కవంటివాఁడు-స్వస్థానమం దుండి పరులను తిట్టుచు ద్వేషించుచు నుండువాఁడు. (త్రి. ని.)

గోష్ఠి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. ౧. పరిషత్తు, సభ. ౨. సంఘము, సమాజము. ౩. సల్లాపము. ౪. కుటుంబములోఁ జేరినపోష్యవర్గము. ౫. (అలం) ఒక్క అంకముతో ముగియురూపకవిశేషము.

గోష్ఠీపతి. సం. వి. ఇ. పుం. ౧. సభాధ్యక్షుఁడు. ౨. గృహాధిపతి, ఇంటిపెద్ద.

గోష్పదము. సం. వి. అ. న. ౧ గోవుయొక్క అడుగుకొలఁది గల ప్రదేశము; గోవుగొరిసెచే నేర్పడినగుంట. ౨. గోవులు తిరిగెడిచోటు. (ఆవుపాదము మొదలగు అన్యార్థములందు 'గోపదము' అనియే రూపము.)

గోసంఖ్యుఁడు. సం వి. అ. పుం. గొల్లవాఁడు.

గోసఁగి. వి. (సం. గోహింసకః) ౧. మాదిగవాఁడు.

సీ... గోసంగి మాదిగ గూబరి యన, మాతంగుఁ డగు... ఆం. భా. ౨. ౨౮౯.

క. సంగీతఫలంబున గో,సంగీ సగ మైన దయ పొసఁగ నీవే... ఆము. ౬. ౬౪. ద్వి. హరిశ్చం. ఉ. ౧౫౭౧ పం.

గోసదృక్షము. సం. విణ. (అ. ఆ. అ) గోవుతో సమాన మైనది. వి. అ. పుం. గవయము, గురుపోతు.

గోసన=గోసు. వి. (సం. ఘోషణా. ప్రా. ఘోసణా. క. గోసణె.) ౧. చాటించుట. ఆం. భా. ౧. ౧౧౪.

౨. గోల, ఘోషము.

క. మాసొమ్ము మాకు నొసఁగిన, మీసొమ్ము మీకు మగుడ మీమాసొమ్ముల్ వాసి పడకుండ నూరక, గోసన యేమిటికి మార్చుకొనియెద మెండెన్. పి. శకుం. ౩. ౪౨.

గోసనపుచ్చు=౧. చాటించు, ప్రకటించు.

చ... దాసియున్, గొఱగొఱ వీట నెల్లెడల గోసనపుచ్చిన నర్థలుబ్ధుఁడై, యాఱమర మాని తద్విభుఁడు నాబలభద్రునిఁ బట్టఁ బంచినన్. దశకు. ౧౦. ౧౨౬.

౨. స్తుతించు, పొగడు.

మ. తనదుర్వారతరప్రతాపమునఁ జిత్తస్నేహముల్గట్టి సే,యునితం డెట్టివిదగ్ధుఁడో తలఁపనోహో యంచు లోకంబు గో,సనపుచ్చంగరమొప్పు దర్పకుఁడు రాజత్సుందరాకారుశో, భనసంపన్నుఁ గృతీశ్వరుం బ్రచురసౌభాగ్యాన్వితుం జేయుతన్. దశకు. ౧. ౭.

గోసము. సం. వి. అ. పుం. ౧. బోలము, బాలెంత బోళము. ౨. ప్రభాతము, వేకువ.

గోసర్గము. సం. వి. అ. పుం-ఆవులను మేఁతకు విడుచువేళ-గోవిసర్గము, ప్రభాతము.

గోసు. వి. (సం. ఘోషః) ౧. చాటింపు, గోసన.

గీ. గోసన యనంగ గోసు నా ఘోషణ మగు... ఆం. భా. ౧. ౧౧౪.

౨. దూఱు, నింద.

మ... ఈగో సేల చుట్టాలలోన్. హరి. పూ. ౫. ౨౩౪.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గోసడుచు=నిందించు.

మ. మనలన్ ధూర్జటితోడ గోసడిచి కామధ్వం
సి పట్టీక పొం,డని చంక్రాంకునిఁ జూపి పో
విడ సురేంద్రాదు ల్సరోజాక్షునిం,గని యెగ్గు
ల్ప్రకటించినం గినిసి లోకంబు ల్వినంగా
నతం, డనుమానింపక పూనె దైత్యకులసం
హారంబు గావింపఁగాన్. నిర్వ. ౨. ౯౩.

గోసెక్కఁగఁజేయు=తప్పుగా నెంచు ?

ఉ. అక్కట యేను వేడ్కపడి యానెడునాసవ
మర్థిఁ దేరఁగా, నొక్కనికృష్టుఁ బంచుటకు
నోపక చెప్పిన దీని నీవు గో,సెక్కఁగఁజేసి
నిన్ను నతిహీనవిధానియుక్తుఁ జేఁత గా,ని
క్కమ యుమ్మలించి తిది నెయ్యముతియ్యము
కల్మియే సఖీ. భార. విరా. ౨. ౯౭.

గోసెక్కించు=స్తుతించు, పొగడు.

క. కఱుదులమాటల మమ్ముం, గుఱుచవడుగ యేల
యింత గోసెక్కింపన్,నెఱయఁగ నీయిష్టము
మా, కెఱిఁగింపుము వేడ్క నిత్తు మెయ్యది
యైనన్. హరి. ఉ. ౧౦. ౨౪౩.

మ. హరి దాఁటించెఁ బురోపకంఠమున వాహ్యా
ళి ప్రదేశంబునం, దరరే యల్లయరెడ్డినంద
నుఁడు దొడ్డయ్యక్షమాధీశ్వరుం,డిరువైనాలు
గుమూళ్ల మేర యని గోసెక్కింపఁగా నేల
య,ద్ధరణీనాథునికీర్తి దాఁటెఁ గడు నుద్దం
డించి బ్రహ్మాండమున్. కాశీ. ౧. ౫౩. (చి.
ని. పా.)

గోసూత్రిక. సం. వి.ఆ.స్త్రీ.దామెన త్రాడు,పశువులను కట్టువేర్వేఱుపలుపులు గలనిడివిత్రాడు.

గోస్తనము. సం. వి. అ. పుం. ౧. ఆవుచన్ను. ౨. నలువదిపేటలు గలముత్యాలహారము.

గోస్తని. సం. వి. ఈ. స్త్రీ. ద్రాక్ష 🌳.

గోస్వామి. సం. వి. న్. పుం. ౧. గోవుల కొడయఁడు. ౨-జితేంద్రియుఁడు - కొన్ని పురుషనామములచివరఁ జేర్పఁబడుగౌరవనామము.(ఉదా:- బోపదేవగోస్వామి, మొ.) ౩. (నాట్యపరిభాషయందు) రాజకుమారుఁడు. (వై. ని, శే. ని.)

గోహత్య. సం. వి. ఆ. స్త్రీ. గోవును చంపుట.

గోహత్యగాఁడు. మి.విశే.గోహత్య చేసినవాఁడు.

సీ....న స్నెట్లుగా నిట్టిగోహత్య గానిఁ జేసి,రను
చు...వరాహ. ౧౦. ౬౫.

గోహరి. వి. పరాక్రమము. (శ. ర)

సీ. హరికిశోరములగోహరికి శోషిలనిదుర్వారగ
ర్వాటోపవీరభటులు. జై. భా. ౬. ౧౫౪.

గోహరీతకి. సం. వి. ఈ. స్త్రీ -మనుజులకు కరకకాయలవలె పసువులకు హితమును చేయునది- బిల్వము, మారేడు 🌳.

గోహిరము. సం. వి. అ. న. కాలిమడమ, పాదమూలము. (కల్ప)

గౌ

గౌండ్లవాఁడు=గవుండ్లవాఁడు. (సం. గోండః.)

గౌఁడు=గవుఁడు. వి. ౧.సారాయిఅమ్మువాఁడు.౨. కాఁపువారిపట్టపుపేరు. (శ. ర.)

గౌఁడుగీతములు=కల్లు దింపెడివారిపాటలు. (కు. సం. వ్యాఖ్య)

ఉ. జీఱికకల్లు ద్రావి మదసింధురగామిను లన్ని శే
రియ,ల్వాఱుచు గౌఁడుగీతములు వాడుచుఁ
బొల్పుగఁ గ్రాలియాడుచున్. కు. సం. ౬
౮౦౨.

గౌడ(ళ). సం. వి. ఆ. స్త్రీ. (సంగీ) స్త్రీరాగములలో నొకటి.

గౌడపేరు=గవుడపేరు.

గౌడము. సం. వి. ఆ.పుం.ఒకానొకదేశము. న. ఒకానొకపిండివంట, బెల్లముతో చేసినభక్ష్యము.

గౌడసరము=గవుడసరము. వి. స్త్రీభూషావిశేషము. ('చెంపసరము' అని శ.ర-కాని ఈక్రింది ఉదా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

హరణమునుబట్టి 'స్త్రీహస్తభూషావిశేషము' అని తోఁచుచున్నది.)

గీ. మెఱుఁగుఁదీఁగెయుఁ బెద్దముక్కఱయుఁ బె
ట్టి, దండతాయెతులును సందిదఁడ లునిచి,
కేల గాజులు గౌడసరాలు దొడిగి, ప్రేమఁ
గై సేసి...వైజ. ౪. ౩౦.

సీ...అణిముత్తెపుఁబేర్లు సందిదఁడలు నూడిగ
ములు గౌడసరములును. కళా. ౭. ౬౬.

గౌడి. సం. వి. ఈ. స్త్రీ. ౧. బెల్లమునుండి తీసినసారాయి. ౨. (అలం) రీతులలో నొకటి. (ఇది పరుషాక్షరబహుళమై సమాసబహుళముగా నుండును) ౩. (సంగీ) స్త్రీరాగవిశేషము. (కల్ప)

గౌడికము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. బెల్లమున కుపయోగించునది. ౨. బెల్లముతో చేయఁబడినది. వి. అ. పుం. చెఱకు [illegible]. న. మద్యవిశేషము.

గౌణము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. అముఖ్యము, అప్రధానము. ౨. ఔపచారికము, లాక్షణికము ౩. గుణసంబంధమైనది.

గౌణికము. సం. విణ. (అ. ఈ. అ) ౧. సత్త్వాదిగుణములచేత కలిగినది. ౨.అముఖ్యము. ౩.గుణములకు సాధనమైనది, గుణములను కలిగించునది. ౪. గుణముల నెఱిఁగినది. ౫. గుణములను చెప్పు గ్రంథమును చదివినది. (వాచ)

గౌణ్యము. సం. వి. అ. న. అప్రాధాన్యము, అముఖ్యత.

గౌతమి. సం. వి. ఈ. స్త్రీ. ౧.కృపి, ద్రోణునిభార్య. ౨. గోదావరి. ౩. బుద్ధునిబోధనము. ౪. గౌతమునిన్యాయశాస్త్రము. ౫. పసుపు. ౬. దుర్గ. ౭. గోమతీనది. ౮. గోరోజనము.

గౌతముఁడు. సం. వి. అ. పుం-గోతమవంశమున పుట్టినవాఁడు-౧. అహల్యాపతియు శతానందజనకుఁడు నగునొకఋషి. ౨. శతానందుఁడు. ౩. భరద్వాజుఁ డనుముని. ౪. కృపాచార్యుఁడు. ౫. మాయాదేవీపుత్త్రుఁ డగుశాక్యబుద్ధదేవుఁడు.

గౌద=గవుద. వి. ౧. చుబుకము, గడ్డము; దవుడక్రిందిభాగము.

సీ...ప్రసన్నత నొందికుబ్జ మువ్వంకలయొడలు
సక్కఁగ నొత్తి యునుపఁ దలఁచి, తత్పదం
బులమీఁదఁ దనపదంబులు ద్రొక్కి హస్తాంగు
ళిద్వయ మబలగౌద, క్రింద విప్పగ నిడి కృ
ష్ణుఁడు మీఁదికి నెత్తిన వక్రత లెల్ల మాని
...భాగ. ౧౦ పూ. ౧౨౭౭.

ఉదా: గౌదబిళ్లలు.

౨. గండస్థలము, చెంప.

సీ. చెక్కు చెక్కిలిచెంక చెంప గౌదయనంగ గం
డస్థలాఖ్యయై యుండు ... ఆం. భా. ౨.
౧౪౩.

జ: గౌదకట్టు.

గౌదకట్టు=గవుదకట్టు. వి. (గౌద + కట్టు) చెంపలను మూసి కట్టుట; చెంపలను మూసికట్టినకట్టు.

గీ. చెంపలను మూసి కట్టుట చెలఁగు గౌద,కట్ట
నంగను ...ఆం. భా. ౩. ౩౭.

చ...గౌదకట్టు గసచేరుల బెక్కియు దోఁపు
నొల్చి పోఁ. ఆము. ౬. ౮౧.

గౌధారము. సం. వి. అ. పుం. ఉడుముయొక్క పిల్ల.

గౌధూమీనము. సం. వి. అ. న. గోదుమలు పండెడుపొలము.

గౌధేయము. సం=గౌధారము.

గౌధేరము. సం=గౌధారము.

గౌనర్దుఁడు. సం=గోనర్దీయుఁడు.

గౌపుచ్ఛికము. సం. విణ. (అ. ఈ. అ) ౧. ఆవుతోఁక యిచ్చి కొనఁబడినది. ౨. ఆవుతోఁక పట్టుకొని దాఁటునది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గౌర=గవుర. వి. వర్తకుఁడు, బేహారి.

గీ. ఈడము వళంద బందర యింగిలీసు,కళము
మొదలైనపేఁటఁ గౌర లెల్ల,సౌరభద్రవ్యము
లు బేరసారమాడఁ, బిలువనంపిరి తమతమ
పేఁటలకును. హంస. ౧. ౧౧౨.

క. ఈరీతి సకలధర్మవి,చారుం డగునతనిమాట జ
వదాఁటక య,గ్గౌర మనుచున్నఁ దన్నగ,రీర
త్నం బేలునట్టినృపవరుఁ డెలమిన్. శుక. ౧.
౯౦.

గౌరక్ష్యము. సం. వి. అ. న. పాశుపాల్యము, పసులను కాచుట.

గౌరము. సం. విణ. (అ. ఈ. అ) ౧. తెల్లనిది. ౨. ఎఱ్ఱనిది. ౩. పీతము, పసుపుపచ్చనిది. ౪. స్వచ్ఛమైనది. వి. అ. పుం. ౧. తెలుపు. ౨. ఎఱుపు. ౩. పసుపు. ౪. తెల్లావకీ. ౫. ఏకశఫము గలఒకజాతిమృగము. న. ౧. పద్మకేసరము, ఆకరువు. ౨. కుంకుమపువ్వు. ౩. బంగారు.

గౌరవము. సం. విణ. (అ. ఈ. అ) గురుసంబంధమైనది. వి. అ. న. ౧. గురుత్వము, బరువు. ౨. గొప్పతనము. ౩. బహూకారము, మన్నన.

గౌరవించు. సం. స. క్రి. గౌరవము చేయు.

వ...ఐరావణకుంభికుంభాస్ఫాలనకర్కశం బగు
కరంబున వాస్తోష్పతి తన్ను సంస్పర్శించి గౌ
రవించిన మన్మథుండు మధుసహాయుండై హి
మవత్పర్వతంబు సేరం జనియె. హర. ౩.౫౩.

గౌరవితము. సం. విణ. (అ. ఆ. అ) పూజ్యము, గౌరవము కలది.

గౌరసర్షపము. సం. వి. అ. పుం. ౧. తెల్లావకీ. ౨. పరిమాణభేదము.

గౌరాస్యము. సం. వి. అ. పుం. తెల్లమొగమును నల్లదేహమును గలకొండముచ్చు.

గౌరి. సం. వి. ఈ. స్త్రీ. ౧. పార్వతి. ౨. ఎనిమిదేండ్లచిన్నది. (శ్లో. అష్టవర్షా భవేద్గౌరీ నవవర్షా తు రోహిణీ.) ౩. సమర్తాడనికన్యక. ౪. భూమి. ౫. పసుపు. ౬. మ్రానిపసుపు. ౭. గోరోజనము. ౮. వరుణునిభార్య. ౯. మల్లెతీఁగ. ౧౦. తులసికీ. ౧౧. మంజిష్ఠ, మంజిటికీ. ౧౨. తెల్లగటికకీ. ౧౩. వాక్కు. ౧౪. సువర్ణకదళికీ. ౧౫. ఒకానొకరాగము. (వాచ)

ఉ... భైరవి నాట తోడి... గౌరి బిళాహరీ ల
లితకన్నడగౌళ ముఖారి... చెన్న. ౨.౨౩౬.

గౌరికుంకుమలు. మి. వి. బ. ఒకజాతివడ్లు.

సీ...సీతాభోగసరులు గౌరి,కుంకుమల్ రణపెం
డ్లికొడుకులు...గీ...ఆది యగు పేరు గలుగు
వడ్లతనియింట,నుండు...హంస. ౪. ౧౨౮.

వ...సీతాభోగాలు గౌరికుంకుమలు నాగమల్లెలు
...ప్రబంధ. ౧౧౨.

గౌరిలము. సం. వి. అ. పుం. ౧. తెల్లావకీ. ౨. అయశ్చూర్ణము, ఇనుపపొడి.

గౌరీజము. సం. వి. అ. న. అభ్రకము.

గౌరీపట్టము. సం. వి. అ. పుం. శివలింగము నెలకొనియుండుపళ్లెరమువంటిపీఠము, పానపట్టము.

గౌరీలలితము. సం. వి. అ. న. హరితాళము, అరిదళము.

గౌరు[1]=గవురు. వి. ౧. ఏనుఁగు.

సీ...ఏనుంగు హత్తి గౌ రేనుఁ గేన్గు, నాఁగ
దంతావళనామ మూ...ఆం. భా. ౨. ౧౯౪.

ఉ...నీరు ద్రావుగౌ,రుం దెగి యుండు నిట్ల పగ
రోష మెలర్పఁగ నాఁడు నాఁటికిన్. భార.
అను. ౧. ౨౨౧.

గౌరుమోముదొర = గజాననుఁడు, విఘ్నేశ్వరుఁడు.

చ. ... నిచ్చలుం, బలితపుగౌరుమోముదొరపాద
యుగంబు శుభంబు లీవుతన్. చం. రా.౧.౭.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గారు². వి. కాహళి, బాకా.

వ...మారి భేరి గారు గుమ్మెటంబు ... లోనగున సంఖ్యాతవాదిత్రత్రితయపరంపరలు ... ఆము. ౪. ౩౫.

సీ. గారవ నేనుఁగు కాహళి విలసిల్లు ... ఆం. భా. ౩. ౪౮. హంస. ౩. ౨౯.

గారు³. వి. కపటము.

సీ...కపటాఖ్య విలసిల్లు గబ్బి గారు ... ఆం. భా. ౧. ౧౩౮.

గారుఁడు. సం. వి. అ. పుం. ౧. చంద్రుఁడు. ౨. బ్రహ్మదేవుఁడు. (శే. ని)

గాలక్షణికుఁడు. సం. వి. అ. పుం. గోలక్షణములు తెలిసినవాఁడు. ౨. గోలక్షణములను దెల్పుశాస్త్రమును చదివినవాఁడు.

గాలికము. సం. వి. అ. పుం. ముష్కకము, మొక్కపుఁజెట్టు.

గాలు=గవులు. వి. ౧. గంధము, వాసన.

చ...లేఁగపులితండము నెత్తుటిగాలుకై వాళా, వాళిమెయి రాఁగ...సారంగ. ౩. ౧౧౭.

ద్వి. మానిసిగాలుఁ బల్మఱు పసిగొనుచు...ద్వి. హరిశ్చ. పూ. ౨౦౨౯ పం.

౨. దుర్గంధము, దుర్వాసన.

గీ. మూఁడువేళలఁ బురువులఁ దోఁడివేసి, నీళ్లచే గాలు వోవంగ నెమ్మిఁ గడిగి. భల్లా. ౨ ఆ. (శ. ర.)

గాళము=గవిలెము? వి. వాసనకై అఱుగఁదీసి గంధములో కలిపెడుఒకానొకగింజ.

సీ. గాళము ల్పచ్చాకు కచ్చూరములు...హంస. ౧. ౮౧.

గాళి=గవుళి. వి. గృహగోధిక, బల్లి. (ఇది శకునమును సూచించును.)

వ...కౌశికంబు డబ్బు గబ్బులుఁగు గాళి కనుఁబెంటి పైఁడికంటి లోనగుతిర్యక్కులు భావిప్రయోజనసూచకంబులై యున్నయవి. ఆము. ౬. ౬౬.

గీ. బల్లి గౌళిన ముసలికిఁ బరఁగు సాంజ. సాం. ని. తిర్య. ౭౫. వేంక. తిర్య. ౯౫.

గాళి. సం=గాడి.

గాశతికుఁడు. సం. విశే. (అ. ఈ. అ) నూఱుగోవులు కలవాఁడు.

గాష్ఠీనము. సం. వి. అ. న. మునుపు గోవులమంద యుండినపట్టు.

గాసహస్రికుఁడు. సం. విశే. (అ. ఈ. అ) వేయి గోవులు గలవాఁడు.

గాసెన=గవుసెన. (సం. కోశః. త. కాచనై.)

క...నాదగు,కడిమియ నీసైన్యమునకు గౌసెన గాదే. భార. ఉద్యో. ౪. ౨౧౪. (గవుసెనవలె రక్షక మని భావము.)

ఉ. కట్టిననీలిదిండ్లు సెలకట్టియువిండ్లును విండ్లగౌసెనల్. మనుచ. ౪. ౩౩. కువల. ౫. ౩౭.

గ్ర

గ్రంథకుటి. సం. వి. ఈ. స్త్రీ. ౧. పుస్తకభాండాగారము. ౨. వ్రాసికొనెడిగది. (త్రి. ని.)

గ్రంథన. సం. వి. ఆ. స్త్రీ=గ్రంథనము.

గ్రంథనము. సం. వి. అ. న. ౧. కూర్పు, రచన. ౨. (పుష్పమాలిక, మొ. వానిని) గ్రుచ్చుట.

గ్రంథము. సం. వి. అ. పుం. ౧. కూర్పు, రచన. ౨. (పుష్పములు, మొ. వానిని) గ్రుచ్చుట. ౩. కావ్యాది. ౪. ధనము. ౫. అనుష్టుప్పు, ముప్పదిరెండక్షరములశ్లోకము. (వాచ)

గ్రంథి. సం. వి. ఇ. పుం. ౧. కంతి. ౨. గనుపు. ౩. ముడి. ౪. ముల్లె, బట్టకొంగున ముడివేయఁబడిన ధనము. ౫. అవయవసంధి, కీలు. ౬. గండివనము,

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గ్రంథిపర్ణము ౯. ౬. కౌటిల్యము. ౭. పుం. ౧. గ్రంథములు కలవాఁడు. ౨. గ్రంథములు చదువువాఁడు.

గ్రంథికము. సం. వి. అ. న. ౧. పిప్పలీమూలము, పిప్పలికట్టె. ౨. గ్రంథిపర్ణము ౯. ౩. గుగ్గులువు, మహిషాక్షము. ౪. కరీరము, వెదురు మొలక. (మే. ని.)

గ్రంథికుఁడు. సం. వి. అ. పుం. ౧. జోస్యుఁడు. ౨. సహదేవుఁడు, యుధిష్ఠిరునితమ్ములలో నొకఁడు. (మే. ని.)

గ్రంథిచ్ఛేదకుఁడు. సం. వి. అ. పుం. ముడియవిడుపుదొంగ, మూట విప్పి దొంగతనము చేయువాఁడు.

(ఇట్లే గ్రంథిచ్ఛేదుఁడు, గ్రంథిమోచకుఁడు, మొ.)

గ్రంథితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కూర్పఁబడినది. (మాల్యాది) ౨. రచింపఁబడినది. (గ్రంథాది.)

గ్రంథిపర్ణము. సం. వి. అ. న. ౧. గండివనము ౯. ౨. పచ్చాకు౯. ౩. మాచిపత్రి ౯.

గ్రంథిబంధనము. సం. వి. అ. న. ౧. ముడివైచుట. ౨. వివాహమున వధూవరులచెఱఁగులు ముడివైచుట.

గ్రంథిమూలము. సం. వి. అ. న. లశునము, వెల్లుల్లి౯. (రా. ని.)

గ్రంథిలము. సం. విణ. (అ. ఆ. అ) గనుపులు గలది. వి. అ. పుం. వెణుతురు ౯. న. ౧. పిప్పలివేరు. ౨. అల్లము౯.

గ్రంథిహరుఁడు. సం. వి. అ. పుం. మంత్రి.

గ్రండె. వి. దారబంధము లోనగువానినిలువులయందు బిగఁగొట్టినచీలకు తగిలించెడుతలుపులయందలియినుపపట్టె. (శ. ర.)

గ్రక్కతిలు(ల్లు). అ. క్రి. (భయాదులచే) వడఁకు, కంపించు, అదరు.

క. మ్రొక్కెదము సామి నీదయ, నెక్కెడనుం
బ్రొద్దుపొడుచు టెఱుఁగక నీవే, దిక్కని
యుందుము దాయలు, గ్రక్కతిలం గడుపు
చల్ల గదలక యుండన్. రామా. ౨. ౬.

ఉ...ధరిత్రియుం, గ్రక్కతిలంగఁ జొచ్చె వ
ధికంబుగ నొక్కత ముక్తకేశయై, మిక్కిలి
యేడ్చుచున్నయది మీఁదటికీ డది యేమి
పుట్టునో. భా. రా. యు. ౧౬౩౪.

సీ. నిజవేగజితమనోనిలజవవాజిసంహతి ధరాతల
ము గ్రక్కతిలఁ బర్వ. చిత్రభా. ౬. ౩౦.
సుద. ౫. ౫౭.

గ్రక్కదలు. అ. క్రి. (గ్రక్కు+అదలు-ఉభయయతులలోనిది.) ౧. కంపించు, అదరు.

చ. గదఁ గొని భీముఁ డంత్యలయకాలకృతాం
తుఁడపోలె నేల గ్రక్కదల నదల్చి నిల్చిన
నకంపితుఁడై మణిమంతుఁడు...భార. అర.
౪. ౧౭.

(అసురేంద్రసైన్యములు) క. పదపదఁ డంచు దిశ
లు గ్రక్కదలఁగ లేయెండచాయఁ గడు ను
గ్రములై, యెదురం గొందఱు గల రని, మది
నించుక సరకుగొనక మదమున నడచెన్. ని
ర్వ. ౮. ౯౨.

(లక్ష్మణుఁడు.) క. కదలె రభసమున ధర గ్రక్క
దలఁగ శేషుండు శిరము లల్లన వంపన్. భా.
రా. యు. ౧౩౧౦.

౨. భగ్నమగు.

చ...కలాపకుంతలలు కంతుశరవ్యథ మాన మెల్ల
గ్రక్కదలి కలంగకుండఁ దమకాంతునిఁ ద
చ్చెదమన్న...పరాహా. ౪. ౪౨.

గ్రక్కన=గ్రక్కున. క్రి. విణ. ద్రు. శీఘ్రముగా.

చ...పైచెఱంగు గ్రక్కనఁ జనునోయిఁ జేర్చు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చు మెఁగంబున లేఁజెమ రంకురింప... పారి. ౧. ౧౨౪.

మ...ధాత... గ్ర,క్కన లంకాపురి కేఁగెఁ జారణముఖుల్ గైవారము ల్సేయఁగన్. ఉ. రా. ౫. ౧౨.

మ. అని యూహించుసమీరపుత్త్రుని రయం బారన్ భుజంగాంబ గ్ర,క్కన మ్రింగ న్దశయోజనాయతముగా నాస్యంబు వే పెంచినన్. భా. రా. సుం. ౪౬.(చి. ని. పా.)

మ...ఆచంద్రహాసుండు...దే,వుని జక్రాబ్జగదాసిహస్తు...కాంచి గ్ర,క్కన మాణిక్యరథంబు డిగ్గి చని సాష్టాంగంబుగా మ్రొక్కినన్. జై. భా. ౮. ౧౩౦. దశా. ౧. ౩౦౪.

గ్రక్కు=కఱుక్కు. వి. తెగుట మొదలగువానియందగుఅనుకరణము.

ఆ. అన్నినెడఁదవాతియమ్ము లద్భుతముగ,నొక్క ముష్టిఁ దొడిగి గ్రక్కనంగ,నతఁడు లీలఁ దునిమె నందఱతలలును...భార.విరా.౫.౧౪౯.

జ: గ్రక్కదలు.

గ్రక్కున=గ్రక్కన. క్రి. విణ. ద్రు. ౧. శీఘ్రముగా.

చ. కరము సలంబు మీఱ దశకంఠునిమంత్రి ప్రహస్తుఁ డుగ్రుఁడై, కరముసలంబునం గడపె గ్రక్కున వేవురు యత్నులన్...ఉ. రా. ౩. ౩౭.

చ...దైవకృతంబులు మాన వంచు గ్ర,క్కున ననలప్రవేశమునకుం గృతనిశ్చయ యయ్యె నంతటన్. విక్ర. ౭. ౧౨౭. యయా. ౩.౯. ఆం. భా. ౩. ౬౧. దశా. ౨. ౭౫.

౨. వెంటనే.

సీ. గ్రక్కున సప్తపారావారవలయితక్షోణిమండలి వాన గురియదయ్యె. వరాహ. ౬. ౫౨. (చూ. ౫౦, ౫౧.)

౩. నిరంతరము, ఎడతెఱపి లేకుండఁగ.

ఉ. అక్కట నీయుదగ్రచరణాహతి కోరువ లేక యేగతిన్, స్రుక్కెనొ గట్టురాచకొమరుండలనాఁడు కపోతహుంకృతిన్, గ్రక్కున మూల్గుచున్ బిలముఖంబున నేఁడును గంపె నెత్తురుల్,గ్రక్కెడు ధాతువు ల్సెదరఁగా నరుణాంబుఝురీమిషంబునన్. వసు. ౨. ౯.

గ్రచ్చ=గచ్చ.

సీ. గ్రచ్చ గచ్చునఁ జెల్వుఁ గాంచుఁ గాచస్థలి ...ఆం. భా. ౨. ౪౯.

క. ఆచ్చోటితీర్థవాసులు, వచ్చి తగునె నీకుఁ బుణ్యవాహిని నిటు వా,క్రుచ్చితి వని పడి నందఱు,గ్రచ్చ గదలినట్లు గువ్వకరిగొని తిట్టన్. జై. భా. ౪. ౬౨.

జ: గ్రచ్చకాయ.

గ్రచ్చకాయ. వి. (గ్రచ్చ + కాయ) గ్రచ్చతీఁగెకాయ.

సీ. కలివోసి నాన్చినగ్రచ్చకాయలభంగిఁ గొఱమాలినట్టిదృగ్గోళకములు. కాశీ. ౩. ౧౩౮.

బ. బాలక్రీడావిశేషము.

సీ. డాఁగిలిమ్రుచ్చులాటలు గ్రచ్చకాయలు వెన్నెలకుప్పలు తన్నుబిల్ల. కాశీ. ౩. ౩౩.

గ్రచ్చ²=గచ్చ². విణ. (సం. గ్రస్తమ్-శ. ర)

గ్రథన. సం. వి. ఆ. స్త్రీ=గ్రథనము. (విల్యమ్సు)

గ్రథనము. సం. వి. అ. న. ౧. రక్తాదులు పేరుట, గడ్డకట్టుట. ౨. కూర్పు; గ్రుచ్చుట. ౩.(గ్రంథాదులు)రచించుట. (విల్యమ్సు)

గ్రథితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. రచింపఁబడినది. (గ్రంథాది) ౨. గ్రువ్వఁబడినది. (హారాది) ౩. కూర్పఁబడినది. ౪. పేరినది, గడ్డకట్టినది.

గ్రద్ద=గద్ద. వి. (సం. గృధ్రః. ప్రా. గద్ధో) గద్ద.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ...గృధ్రము గ్రద్ద నాఁగను దనర్చు. ఆం. భా. ౨. ౯౩.

సీ...కనుఁగొంటె ధ్వజముపై గ్రద్ద లాడె. ఉ. రా. ౬. ౨౩౫.

జః గ్రద్దగోరు, గ్రద్దముక్కువాఁడు.

గ్రద్దగోరు=గద్దగోరు. వి. పౌ.(గ్రద్ద+గోరు.) ౧. చోరసాధనవిశేషము.

(చోరవర్ణనము) మత్త. గాలిచీరయు నొల్కెబూడిద గ్రద్దగోరును గ్రొంకియున్...ద్వా. ౧౦. ౧౧౮.

క. బలపముఁ గన్నపుఁగత్తియు...గ్రద్దగోరును ...కత్తెరయును మొదలగువానిన్. పరమ. ౪. ౧౮౪.

౨. మల్లసాధనవిశేషము.

గీ...గ్రద్దగోళ్లు... చూరి బాణా ధరించు నవ్వీరుఁ డెపుడు. హంస. ౧. ౨౦౫.

గ్రద్దన. క్రి. విణ. ద్రు. శీఘ్రముగా.

క...అ,య్యిద్దఱుఁ దమరథముల పై, గ్రద్దన నిడికొని తొలంగఁగాఁ జని రథిపా. భార. భీష్మ. ౩. ౪౩.

గీ. త్వరితమున కొప్పఁ జేర్లు...గ్రక్కునను గ్రద్దన ననంగ...ఆం. సం. మా న. ౬౪.

గ్రద్దముక్కువాఁడు. వి. (√గ్రద్ద.) ఖరణసుఁడు, వాఁడిముక్కు గలవాఁడు.

సీ...బుజ్జముక్కువాఁ డన గ్రద్దముక్కువాఁ డనఁగను గ్రమముగా నలరుచుండ్రు, ఖురణసఖురణసుల్...ఆం. భా. ౨. ౧౨౧.

గ్రమ్మన=క్రమ్మన.

చ...ఈతని నీవును నేను నుండి మొ,క్కలమునఁ బోవ నీఁ దగదు గ్రమ్మన నెయ్దుము నిల్పు మవ్విభున్. భార. ద్రో. ౫. ౧౧౮.

క. గ్రమ్మన నెత్తురు టేఱులు, గ్రమ్మన్...అక్షౌహిణీత్రయము మడియించెన్. జై. భా. ౭. ౧౬౧. కు. సం. ౫. ౬౩౨. హరి. ఉ. ౧. ౩౬.

గ్రసనము. సం. వి. అ. న. ౧. కబళించుట, మ్రింగుట; తినుట. ౨. కబళము, గ్రాసము.

గ్రసి(యి)ంచు. సం. స. క్రి. ౧. కబళించు, మ్రింగు; తిను.

వ...అమ్మహాబలు నాకసంబు మ్రింగు నతివిశాలంబగు నవ్వియత్తత్త్వంబు మనంబు గ్రసియించు మనంబు నయ్యహంకారాధిష్ఠితపురుషుండు కబళించు...భార. శాం. ౬. ౮౮.

చ... సుం,దరహరినీలజాలము తృణంబు గ్రసించెఁ దదీయనైల్యభా, గురుకచమంజిమంబునకు నోడి...కవిజ. ౧. ౬౫.

౨. లోఁగొను, లోపల నడఁచుకొను.

చ. మనమున రాగలోభములు మత్సరముల్గడు నగ్గలింప న,జ్ఞులు గడు న్మమత్వమున సస్యములు న్నదులు న్నగంబులున్, వనములు వేఱువేఱ బలవంతులు లుబ్ధులునై కడంగి కై,కొనిరి తదీయకోపమునఁ గుంభిని యోషధులన్ గ్రసించినన్. మార్క. ౪. ౪౨.

౩. ఆకర్షించు. కవిజ. ౧. ౬౫.

గ్రసిష్ణువు. సం. విణ. (ఉ) ౧. మ్రింగువాఁడు; తినువాఁడు.

గ్రస్తము. సం. విణ. (అ. ఆ. అ) ౧. తినఁబడినది; మ్రింగఁబడినది. ౨. గ్రహింపఁబడినది, పట్టుకొనఁబడినది. ౩. ఆక్రాంతము. (ఉదా. రోగగ్రస్తుఁడు, మొ.) ౪. వర్ణలోపము గాని పదలోపము గాని కలిగినది. (మాట, మొ.)

గ్రస్తాస్తము. సం. వి. అ. పుం. గ్రహణకాలమధ్యమున-విడుపునకు ముందు-అస్తమించిన గ్రహము. (సూర్యాది) న. గ్రహణకాలమధ్యమున-విడుపునకు ముందు-సూర్యచంద్రు లస్తమించుట.

గ్రస్తి. సం. వి. ఇ. స్త్రీ=గ్రసనము.

గ్రస్తోదయము. సం. వి. అ. పుం. గ్రహణములో నుండఁగ సూర్యచంద్రు లుదయించుట.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గ్రహకల్లోలము. సం. వి. అ. పుం. రాహుగ్రహము. (త్రి. ని.)

గ్రహణము. సం. విణ. (అ. ఈ. అ) గ్రహింపసాధన మైనది. వి. అ. న. ౧. పట్టుకొనుట. ౨. ఆదానము, తీసికొనుట. ౩. తెలిసికొనుట. ౪. బుద్ధి. ౫. ఆదరించుట. ౬. ఉపరాగము, రాహుకేతువులు సూర్యచంద్రులను బట్టుట. ౭. బంది, చెఱపట్టఁబడినప్రాణి. ౮. చేయి. ౯. ఇంద్రియము. ౧౦. శబ్దము, పదము.

గ్రహణి. సం.వి. ఇ,ఈ. స్త్రీ. ౧–రోగిదేహమును గ్రహించునది–ప్రవాహిక, అతిసారరోగము. ౨. పిత్తధర యనెడికళ, జఠరాగ్ని కధిష్ఠానమగు నాడి. (ఇది చెడిపోయినచో గ్రహణీరోగము కలుగును.)

గ్రహణీయము. సం. విణ. (అ. ఆ. అ) గ్రహింపఁదగినది.

గ్రహణీహరము. సం. వి. అ. న–గ్రహణీరోగమును పోఁగొట్టునది–లవంగము.

గ్రహదశ. సం. వి. ఆ. స్త్రీ. (జ్యోతి) గ్రహమునకు నిర్ణీత మైనకాలము.

గ్రహనేమి. సం. వి. ఇ. పుం–గ్రహకక్ష్యలకు నేమివంటివాఁడు–చంద్రుఁడు.

గ్రహపతి. సం. వి. ఇ. పుం. ౧. సూర్యుఁడు. ౨. జిల్లేడు కీ. ౩. చంద్రుఁడు.

శ్లో. తస్య విస్తీర్యతే రాజ్యం జ్యోత్స్నేవ గ్రహ
పతేరివ. సం. భార. శాం. (వాచ)

గ్రహము. సం. వి. అ. పుం. ౧. సూర్యాది. ౨. గ్రహించుట. ౩. గ్రహణము, రాహుకేతువులు సూర్యచంద్రులను పట్టుకొనుట. ౪. నిర్బంధము, చెఱ. ౫. పూతనాదిపిశాచము. ౬. అనుగ్రహము. ౭. యజ్ఞపాత్రవిశేషము. ౮. ఆగ్రహము, పట్టుదల, విడువనిపూనిక. ౯. యుద్ధప్రయత్నము. ౧౦. రాహువు. ౧౧. నవసంఖ్య, తొమ్మిదియనుసంఖ్య.

గ్రహశాంతి. సం. వి. ఇ. స్త్రీ. జపారాధనాదులచే గ్రహపీడ నుపశమింపఁజేయుట.

గ్రహాధారము. సం.వి.అ.పుం. ధ్రువనక్షత్రము. ఇట్లే: గ్రహాశ్రయము, మొ.

గ్రహి(యి)ంచు. సం. స. క్రి. ౧. స్వీకరించు; కైకొను, తీసికొను, పుచ్చుకొను. ౨. పట్టుకొను.

సీ. లీలాద్రివన్యామహైలావళుల్ డాసి గ్రహి-
యించు విరులచాల్గగనలక్ష్మి. ఉ. రా. ౧. ౫౯.

గీ. పదియు నెనిమిది విద్య లీపద్మనయన, శ్రవణ
ములరెంట నర్థ మర్థము గ్రహించె, నంతరు
త్తీర్ణగంభీరహరిలేఖ, యదిగదా వీనులందుఁ
దొమ్మిదవలెక్క. నైష. ౩. ౧౮౪.

గ్రహిళుఁడు. సం. విణ. (అ. ఆ. అ) ౧. గ్రహించువాఁడు. ౨. కోపానురాగాదులచేఁ బుట్టినచలనము గలవాఁడు.

గ్రహీత. సం. విణ. (ఋ. త్రీ. ఋ)–గ్రహించువాఁడు–౧. పట్టుకొనువాఁడు. ౨. తెలిసికొనువాఁడు.

గ్రహీతవ్యము. సం=గ్రహణీయము.

గ్రా

గ్రాంథికము. సం. విణ. (అ. ఈ. అ) గ్రంథసంబంధ మైనది.

గ్రాఁజే. వి. ఒకజాతిచెట్టు.

గీ. కడిమి చిగిరించె గ్రాఁజవంగడము వనిచె, న
ఖిలహిత మైనమేఘోదయంబునందు. పాండు.
౪. ౨౧.

గ్రాద. వి. కదుము.

ఉ. క్రచ్చఱ నేఁగి మేను పెనుగ్రాదలు కట్టఁగ
వ్రేసికొంచు...వాసిష్ఠ. ౨. ౧౯౨.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గ్రామకుమారుఁడు. సం. వి. అ. పుం. ౧. ఊరివారిలో అందమైనవాఁడు. (వాచ) ౨. పల్లెటూరివాఁడు. (విల్యమ్సు)

గ్రామకూటుఁడు. సం. వి. అ. పుం. శూద్రుఁడు.

గ్రామఘాతము. సం. వి. అ. పుం. ఊరిదోఁపిడి. మను. ౯. ౨౭౪.

గ్రామచైత్యము. సం. వి. అ. పుం. ఊరివీథిలోని చెట్టు, రచ్చమ్రాను.

గ్రామటిక. సం. వి. ఆ. స్త్రీ. స్వల్పగ్రామము, పల్లె.

గ్రామణి. సం. విణ. (ఈ. ఈ. ఇ) -గ్రామమును గాని సంఘమును గాని నడపువాఁడు- ౧. ముఖ్యుఁడు. ౨. గ్రామాధిపతి. వి. ఈ. పుం. మంగలి. స్త్రీ. ౧. వేశ్య. ౨. నీలిచెట్టు.

గ్రామత. సం. వి. ఆ. స్త్రీ. గ్రామములసమూహము.

గ్రామతక్షుఁడు. సం. వి. అ. పుం. గ్రామమునకు అధీనుఁడైనవడ్రంగి.

గ్రామపాలము. సం. వి. అ. పుం. గ్రామరక్షకభటసముదాయము, గ్రామరక్షణార్థ మేర్పడినసేన.

గ్రామపాలుఁడు. సం. వి. అ. పుం. గ్రామాధిపతి; గ్రామరక్షకుఁడు.

గ్రామపురోహితుఁడు. సం. వి. అ. పుం. ఊరిపురోహితుఁడు.

ఇశ్లే: గ్రామయాజకుఁడు.

గ్రామప్రేష్యుఁడు. సం.వి.అ.పుం. గ్రామభృత్యుఁడు, ఊరివారి కందఱకును పని చేయుభటుఁడు.

గ్రామమద్గురిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. గ్రామయుద్ధము. ౨. శృంగీఝషము, మత్స్యభేదము. (మే.ని)

గ్రామము. సం. వి. అ. పుం. ౧. ఊరు. ౨. షడ్జాదిస్వరసముదాయము. ౩. శబ్దభూతగుణాదులకంటె పరమగునపుడు సమూహార్థము వచ్చును. (ఉదా: శబ్దగ్రామము, భూతగ్రామము, గుణగ్రామము, ఇంద్రియగ్రామము, మొ.) ౪. గ్రామ్యధర్మము, మైథునము. (వాచ)

సా:- గ్రామము క్రొత్తయైనఁ దనకర్మము క్రొత్తయగునా. కుచేల. ౨. ౧౧౩.

గ్రామముపని. మి. వి. గ్రామాధికారిత్వము, గ్రామణీత్వము.

సీ... గాయకుండు గ్రామముపనిఁ గుడుచునాతఁడు
గృహ, దాహి కుష్ఠము గలతనువునాతఁడు...
భార. అను. ౩. ౧౭౫.

గ్రామముఖము. సం. వి. అ. న. ౧. హట్టము, బజాఱు. (త్రి. ని) ౨. గ్రామద్వారము, గ్రామమునఁ బ్రవేశించుప్రదేశము.

గ్రామమృగము. సం. వి. అ. పుం. కుక్క.

గ్రామషండుఁడు. సం. వి. అ. పుం. మైథునశక్తిహీనుఁడు, నపుంసకుఁడు. (వాచ)

గ్రామసింహము. సం.వి. అ. పుం-గ్రామమున సింహమువంటిది-శునకము, కుక్క.

గ్రామహాసకుఁడు. సం. వి. అ. పుం. భగినీపతి, బావ.

గ్రామాంతము. సం. వి. అ. పుం. ఉపశల్యము, ఊరిపొలిమేర.

గ్రామాంతీయము. సం. విణ. (అ. ఆ.అ) ఊరిపొలిమేరలో నున్నది.

గ్రామాధానము. సం. వి. అ. న-గ్రామరక్షణమునకు అవలంబింపఁబడినది-వేఁట, మృగయ.

గ్రామి. సం. విణ. (న్. ణీ. న్.) ౧. గ్రామము కలవాఁడు. ౨. స్త్రీలంపటుఁడు, గ్రామ్యధర్మము కలవాఁడు. ౩. గ్రామవాసి, ఊరివాఁడు. ౪. గ్రామాధిపతి, ఊరిపెద్ద.

గ్రామికుఁడు. సం. వి. అ. పుం. గ్రామాధికారి.

గ్రామీణ. సం. వి. ఆ. స్త్రీ. ౧. నీలిక. ౨. పాలంక్యశాకము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గ్రామీణము. సం. విణ. (అ. ఆ. అ) ఊరిలోనున్నది; పల్లెటూరిది, నాగరకత లేనిది. వి. అ. పుం. ౧. కుక్క. ౨. కాకి. ౩. ఊరఁబంది.

గ్రామేయము. సం. విణ. (అ. ఈ. అ.) ఊరిలోనున్నది.

గ్రామేయి. సం. వి. ఈ. స్త్రీ. వేశ్య.

గ్రామ్య. సం. వి. ఆ. స్త్రీ. నీలిచెట్టు.

గ్రామ్యకర్కటి. సం. వి. ఈ. స్త్రీ. కూశ్మాండము, గుమ్మడి⚘.

గ్రామ్యకర్మము. సం. వి. న్. న. మైథునము, రతి.

గ్రామ్యకుంకుమము. సం. వి. అ. న. కుసుంభము, కుసుమపూవు. (త్రి. ని.)

గ్రామ్యధర్మము. సం. వి. అ. పుం. మైథునము, రతి.

గ్రామ్యము. సం. విణ. (అ. ఆ.అ)-గ్రామభవము- ౧. ఊరియందు పుట్టినది. ౨. ఉరియందు వసించినది. ౩. గ్రామమున పెరిఁగినది. (మృగము, వృక్షము, మొ- వ్యతి. వన్యము.) ౪. మూఢము, తెలివి లేనిది. ౫. ప్రాకృతము, పామరము, నాగరకత లేనిది. ౬. అసభ్యము, అశ్లీలము; వ్యాకరణదుష్టము, తప్పుది, అసాధువు, అపభ్రంశము. (మాట, మొ.) ౭. షడ్జాదిస్వరసముదాయసంబంధమైనది. వి. అ. పుం. ౧. ఒకానొకకావ్యదోషము. (ఇది శబ్దగతము అర్థగతము అని ద్వివిధము.) ౨. గ్రామమందలిపశువు. (పశువులు గ్రామ్యములు ఆరణ్యములు అని ద్వివిధములు. గోవు మేఁక గొఱియ గుఱ్ఱము మొదలగునవి గ్రామ్యపశువులు. ఋక్షవానరవ్యాఘ్రాదులు ఆరణ్యములు.) న. ౧. మైథునము. ౨. రతిబంధవిశేషము. ౩. అసభ్యమగుమాట.

గ్రామ్యమృగము. సం. వి. అ. పుం. కుక్క.

గ్రామ్యవల్లభ, సం. వి. ఆ. స్త్రీ. ౧. పాలంక్యశాకము⚘. (ఇది గ్రామ్యులకు ప్రియము) ౨. వేశ్య.

గ్రామ్యవాది. సం. విణ. (న్. నీ. న్) ౧. అపశబ్దములు మాటలాడువాఁడు. ౨. అసభ్యసంభాషణము చేయువాఁడు.

గ్రామ్యసుఖము. సం. వి. అ. న. మైథునము, రతి.

గ్రామ్యాశ్వము. సం. వి. అ. పుం. గర్దభము, గాడిద.

గ్రావము. సం. వి. న్. పుం. ౧. ఱాయి. ౨. కొండ. ౩. మేఘము. (విల్యమ్సు.)

గ్రాసము. సం. వి. అ. పుం. ౧. కబళము. ౨. ఆహారము. ౩. మ్రింగుట. ౪. మాటలాడునపుడు స్పష్టముగ తెలియకుండఁగ మాటలు గాని అక్షరములు గాని మ్రింగివేయుట. ౫. గ్రహణము, రాహుకేతువులు సూర్యచంద్రబింబములను మ్రింగుట.

గ్రాహకము. సం. విణ. (అ. హికా. అ.) ౧. గ్రహించునది. ౨. గ్రహింపఁజేయునది. వి. అ. పుం. డేగ.

గ్రాహకుఁడు. సం. వి. అ. పుం. పాములను పట్టుకొనువాఁడు, పాములవాఁడు.

గ్రాహము. సం. వి. అ. పుం. ౧. గ్రహణము, గ్రహించుట. (పట్టుకొనుట, తెలియుట, మొ) ౨. మొసలి. ౩. ఆగ్రహము, పట్టుదల.

గ్రాహి. సం. విణ. (న్. ణీ. న్) ౧. గ్రహించునది. (పట్టుకొనునది, తెలిసికొనునది, మొ.) ౨. మలబంధము కలిగించునది. వి. న్. పుం. కపిత్థము, వెలఁగ ⚘.

గ్రాహించే. సం. స. క్రి. స్పృశించు, తాఁకు.

శా. బాహాస్తంభచతుష్టయంబున మురప్రధ్వంసి
లంఘించి యు,త్సాహం బొప్పఁగ నెత్తె మం
దరమహీధ్రం బుద్ధతింగూటసం,దోహాంబుల్

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ద్రుహిణాండకర్పరము నున్మూలింపదిక్సీమలం,
గ్రాహింపం బతయాళునిష్ఠురమహాగండోపల
ధ్వానముల్. భీమ. ౪. ౫౮. (దిక్సీమలవఱకు వ్యాపించు అని భావము)

గ్రాహిణి. సం. వి. ఈ. స్త్రీ. ౧. ప్రతికూల యైన స్త్రీ. (భట్టి. ౫. ౯౩) ౨. క్షుద్రదురాలభ, చిన్న తీఁటకసింద ✽.

గ్రాహితము. సం. విణ. (అ. ఆ. అ) గ్రహింపఁజేయఁబడినది.

గ్రాహ్యము. సం=గ్రహణీయము.

గ్రి

గ్రిక్కొను=గిటికొను. స. క్రి. వేష్టించు.

గీ. గిటికొనెను బ్రహ్మ బరికొనె గ్రిక్కొనె నన,
నెలయు వేష్టించె ననుటకు వేదవేద్య. ఆం. భా. ౩. ౧౧౭.

గ్రీ

గ్రీవ(ము). సం. వి. ఆ. స్త్రీ-మ్రింగుటకు సాధనము; ఉమియుటకు సాధనము-మెడ, కంధరము.

గ్రీవి. సం. విణ. (న్. ఈ. న్.) ౧. నిడుద మెడ గలవాఁడు. ౨. అంద మైన మెడ గలవాఁడు. వి. న్. పుం. లొట్టిపిట్ట.

గ్రీష్మము. సం. విణ. (అ. ఆ. అ)-రసములను పీల్చునది-వేఁడి యైనది. వి. అ. పుం. ౧. వేఁడిమి. ౨. వేసంగి, ఎండకాలము.

గ్రీష్మసుందరము. సం. వి. అ. పుం. ఒకజాతిశాకము ✽.

గ్రీష్మి. సం. వి. ఈ. స్త్రీ. నవమల్లిక ✽.

గ్రు

గ్రుంగుటగుట. వి. (గుటగుట+గుటగుట) అమృతము మొదలగునవి అధికముగా త్రాగుటయం దగు ధ్వనికి అనుకరణము.

చ. జోటజోట ధారగా వడియుచుం గడలొత్తు
సుధారసంబు గ్రుం,గుటగుట నప్పటప్పటికిఁ
గ్రోలుచు...పాండు. ౪. ౪౮.

గ్రుంత=గుంత. వి. పల్లము.

గీ... పెద్దవాన ... కురియు చుండంగ వఱదలు
గ్రుంతమిట్ట,లొక్కకొలఁదిగఁ బాఱె నీళ్ల
క్కజముగ. ద్వా. ౧౦. ౪౪.

గ్రుక్క. వి. (√గ్రుక్కు) ౧. మ్రింగుట.

ఉ. గ్రుక్కకు గ్రుక్కకుం జవులు క్రొత్తలు సే
యఁగ నొక్కకొమ్మ పే,రక్కునఁ జేర్చి దాని
యధరామృత మానిన త్రాణఁ గాక యీ,యు
క్కకు నోర్చి యిప్పగిది నూపిరిఁ బట్టిన బొజ్జ
గల్గునే. చంద్రా. ౩. ౧౦౬.

సీ...గ్రుక్క గ్రుక్కకు గుటుగుటుకు మనుచు
నొకరెండు గ్రుక్కల నువిదప్రాణంబుల సైత
ము మేనిలోసత్త్వ మెల్లఁ. గీ. ద్రావె...భా
గ. ౧౦ పూ. ౨౨౫. హర. ౬. ౧౨౩.

౨. కంఠనాళరూప మగుపరిమాణవిశేషము; అది పట్టెడిజలము, మొ.

క. నాచనుఁబా లొకగ్రుక్కం,డో చిన్నికుమా
ర త్రావుము...భాగ. ౧౦ పూ. ౨౨౧.

సీ...కుండపుట్టుగుజోగి కొన్నగ్రుక్క. కవిరా.
౪. ౬౩.

క...మీఱ్, మ్రింగినగ్రుక్కన్వారిధి,కిం గొఱఁ
తయె...ఆము. ౬. ౬౪.

౩. ఊపిరి, శ్వాసము.

(వ్యవ) ఒక్కగ్రుక్కలో రెండుపనసలు చెప్పఁగలను. పిల్లవాఁడు గ్రుక్కపట్టి యేడ్చుచున్నాఁడు.

సీ. గడియరైనను గ్రుక్క విడువక హాయలు-
గా నవగడంబుగఁ దాన మనెడునేర్పు, పర
రాగములవింత సారనీక వ్యాప్తిమై మించుగా
రాగంబుఁ బెంచువింత. కువల. ౪. ౧౧౧.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గ్రుక్కగొను. స.క్రి.(గ్రుక్క+కొను)-గ్రుక్కగా కొను-త్రాగు.

ద్వి. అక్కజంబుగ నబ్ధి నాపోశనముగ, గ్రుక్కగొన్నట్టియాకుంభజుఁ డుండ. ద్వి. హరిశ్చ. పూ. ౩౦౨ పం.

(సముద్రుఁడు) సీ. ఎఱుఁగడు మత్తిల్లి పరఁటిపుట్టువు గ్రుక్కగొనినయప్పుడు గలకుతిలపాటు. యయా. ౧. ౯౫.

గ్రుక్కలుపెట్టు. స. క్రి. (గ్రుక్కలు + పెట్టు) -గ్రుక్కలుగా కొను-త్రాగు.

క. కిక్కురుమన కమృతంబును, గ్రుక్కలుపెట్టుదురు సురలు...హర. ౬. ౧౨౨.

గ్రుక్కలుమ్రింగు. అ. క్రి. (గ్రుక్కలు+మ్రింగు)-గుటకలు వేయు-౧. అపేక్షపడు.

చ. మునుకొని మూఁడుమూలలను మువ్వురు గ్రుక్కలుమ్రింగ...హంస. ౩. ౧౦౩.

౨. సంకోచించు.

ఉదా: ఏల గ్రుక్కలుమ్రింగెదవు. చెప్పుము. (శ. ర.)

గ్రుక్కిలి. వి. జా. గుటక, గ్రుక్క.

చందమామకుగ్రుక్కిలి = చందమామగ్రుక్కిళ్లు. (చూ)

గీ. చందమామకుగ్రుక్కిలాయిందువదన, వదనసామ్యంబు సేయంగ వాంఛ సేఁత. కవిక. ౩. ౪౯.

గ్రుక్కిళ్లుమ్రింగు, గ్రుక్కిల్ మ్రింగు=గ్రుక్కలుమ్రింగు. (గ్రుక్కిళ్లు+మ్రింగు.)

(నోరూరి గుటకలువేయు; అపేక్షపడు.)

శా... నిశాతబాణముల నాజో దేసె బేతాళముల్, గ్రుక్కిళ్ మ్రింగఁగఁ గ్రొత్త నెత్తురులవాఁగుల్ పాఱ...కాళ. ౨. ౫౧.

సీ. భోగించువారలఁ బుల్కుపుల్కునఁ జూచి మెల్లన గ్రుక్కిళ్లుమ్రింగువారు. సైష. ౭ ౫౩.

సీ. కోకిలవ్రాతంబు గ్రుక్కిళ్లుమ్రింగించుక్రొమ్మావిచిగురాకుగొడుగుతోడ. గీ... వచ్చె వలరాజు...హర. ౩. ౩౭. వసు. ౨. ౧౫౫. శుక. ౩. ౪౭౭.

గ్రుక్కు. అ. క్రి. గ్రుక్కలుమ్రింగు,(చెప్పుట కేమియు లేక) గుటకలు వేయు.

సీ. నిలునిలు మొకమాట గల దని నిలిపి పల్కుట కేమియును లేక గ్రుక్కి గ్రుక్కి. ప్రభా.౫. ౨౭.

౨. తొట్రుపడు.

క. వీనులకు సుధారసముల, సోనలు వర్షించుమృదులసుస్వరఫణితిం, దా నిట్టటు గ్రుక్కక పని, లేనిపునఃపదము లిడక లీల దలిర్పన్.

శా ... వ్యాసోక్తశాస్త్రంబు వ, క్కాణించెన్ ...ప్రభా. ౪. ౬౦,౬౧.

వి. జలాదులు త్రాగుటయందగుఅనుకరణము.(దీని ఆమ్రేడితము 'గ్రుక్కుగ్రుక్కు')

ద్వి. చెలువార వాసిల్లుశీతలోదకము, లలుచు గ్రుక్కుగ్రుక్క నఁగఁ ద్రావుచును. పండితా. దీక్షా. ౪౨ పా.

జ: గ్రుక్క, గ్రుక్కగొను, గ్రుక్కలుపెట్టు, గ్రుక్కలుమ్రింగు, గ్రుక్కిలి, గ్రుక్కిళ్లుమ్రింగు, గ్రుక్కుమిక్కనక, గ్రుక్కుమిక్కను.

గ్రుక్కుమిక్కనక, గ్రుక్కుమిక్కుమనక, గ్రుక్కుమిక్కురనక. అవ్య. (√ గ్రుక్కు) కిక్కురుమనక, నిశ్శబ్దముగా; నిశ్శబ్దముగా నుండి.

గీ. అడవిభయమున గ్రుక్కుమిక్కనక వెనుక, వెనుక కొదిఁగెడుతనప్రాణవిభునిఁ జూచి... శుక. ౩. ౨౮౭.

చ... తపోధనులున్ సురలు న్వెడంగుపా, టొలయఁగ గ్రుక్కుమిక్కుమన కుండి రొదుంగుచు నక్కడక్కడన్. ప్రభా. ౧. ౭౨.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గీ. గుండియలు గ్రుళ్లఁ దన్నిన గ్రుక్కుమిక్కు, రనక యాతనికినుక చల్లార నిచ్చి, విక్రమార్కుండు నిద్ర గావించుదనుక, వెడలి రారా దటంచును వేఁడుకొనియె. శుక. ౩. ౬౩౩.

గ్రుక్కుమిక్కను=బిక్కుబిక్కుమను. అ. క్రి. (√ గ్రుక్కు)-ఏకాకిత్వాదులచే-దిగులుపడు.

మ. అనుడుం బ్రాణసఖుల్ భయాకులితచిత్తాంభోజులై గ్రుక్కుమి,క్కనుచున్ శైత్యకృతోపచారగుణజన్యంబై విజృంభించుగెం,టనికోపంబునఁ దమ్ములం జులుకు ముట్టం జూచునా కన్య నే,ర్పునఁ జేరం జని పల్కు రిట్లని భయంబుం బ్రీతియుం దోఁపఁగన్. చంద్రా. ౪. ౧౭౦.

క. ఒక్కతనె గ్రుక్కుమిక్కని,దిక్కడసినరీతి నుండఁ దెరువరు లెవరో,యిక్కడకుఁ బండవచ్చిన,నక్కట ప్రాణమ్ము లుండె నధిపా యనినన్. హంస. ౪. ౨౩౬.

గ్రుచ్చు. స. క్రి. ౧. నాటించు.

శా...కృతవర్ముండు... నారాచంబులు పెక్కులొక్కమొగి మేనన్ గ్రువ్వ మూర్ఛిల్లె... భార. కర్ణ. ౧. ౧౬౫.

గీ...ఏడుబాణముల వి,రోధిసర్వమర్మంబుల గ్రుచ్చుటయును...హరి. ఉ. ౧. ౯౨. ఉ. హరి. ౩. ౨౯.

౨. గాఢముగాఁ బట్టుకొను, బిగియఁ బట్టుకొను.

సీ. ధర్మపుత్రునిపదద్వయమున కతిభక్తి నెఱఁగిన నిన్నతఁ డెత్తి గ్రుచ్చి, నిడుకేలఁ బెద్దయుఁ దడవుగాఁ గౌఁగిలింపఁగ...భార. ఉద్యో. ౩. ౩౫౩.

ఆ. గ్రుచ్చి కవుఁగిలించికొని యమ్మహీధర, సార్వభౌముదేవి...హర. ౪. ౫.

౩. భేదించు, చీల్చు.

చ...నరసింహమూర్తివై,కుటిలనఖాగ్రకుంచికల గ్రువ్వవె వానియురఃకవాటమున్. పారి. ౩. ౩౨.

౪. పెల్లగించు.

సీ. వలగొన్న బహురాజవంశగుల్మంబులఁ బలుతెఱంగుల గ్రుచ్చి పాఱవైచు. వసు. ౧. ౬౮. (గ్రొచ్చు?)

౫. (మాలిక, మొ.) కూర్చు.

సీ. నిల్వుటద్దము సూడ నెచ్చెలితో నాడ సరసోక్తులకు నవ్వ సరులు గ్రువ్వ. విక్ర. ౪. ౧౪౭.

క. వెరవున నూఁతల నెత్తెలఁ, గరముల మత్స్యములఁ బట్టి కడు సంతసముం, బొరయుచుఁ ద్రాళ్లం గ్రువ్వఁగఁ, గర మూహించి మదిఁ బ్రాప్తకాలజ్ఞుండున్. భార. శాం. ౩. ౧౯౩.

వ...మధుసూదనుం డేయుసాయకంబులు ...నరంబులు దోఁడియు నుదరంబులు వ్రచ్చియు నూరువులు గుది గ్రుచ్చియు మకుటంబులు విఱిచియు...ఉ. హరి. ౧. ౧౪౮.

౬. తూర్చు, చొనుపు.

ఆ. వేగపడుట మేలె వినుము కార్యము దీఱుఁ, దీఱకుండు దాని తెఱఁగు దగిన, యప్పుడాడరాదె యిప్పుడు ముకుఁద్రాటఁ, గాలు గ్రువ్వ నేల కమలనాభ. భార. ఉద్యో. ౩. ౨౨౦.

మ. తలఁ బక్షచ్చట గ్రుచ్చి బాతువులు కేదారంపుఁగుల్యాంతర,స్థలి నిద్రింపఁగ...ఆము. ౧. ౬౫.

ద్వి. రాత్రియు సూది దారంబు గ్రువ్వంగ, నేత్రములకు దృష్టి నెక్కొల్పు మనుఁడు. బస. పు. ౪. ౩౦౭.

౭. గ్రుచ్చి కౌఁగిలించు.

సీ...గ్రుచ్చెఁ దావులు సోఁకఁ గ్రోవి రెమ్మ. వసు. ౧. ౧౫౮.

అ. క్రి.: నాటు.

చ...భీ,కరముగ మూఁడు మూఁడు శితకాండములన్ దగ గ్రువ్వ నేసినన్. భాగ. ౪. ౩౨౫.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గ్రుచ్చిగ్రుచ్చి యడుగు=నొక్కి నొక్కి అడుగు.

వ. ఇంతకు మున్నది యెన్నండును విన్నది గాదు. ఇప్పు డెప్పగిది నొదవెఁ జెప్పు మని గ్రుచ్చి గ్రుచ్చి యడుగ...కళా. ౧. ౯౪.

క. వేమాఱు గ్రుచ్చి గ్రుచ్చిపు,డేమీ యడిగెద వు...విజ. వి. ౨. ౧౦౨.

గ్రుచ్చిగ్రుచ్చివిను=గ్రుచ్చిగ్రుచ్చి యడిగి విను.

క. ఈమేలివార్త నాచే,వేమాఱుఁ గ్రుచ్చిగ్రుచ్చివినుదనుకఁ గుల,స్వాముల కెంతయుఁ జింతా, సామగ్రీమంతములు నిజస్వాంతం బుల్. రామా. ౬. ౨౫౫.

పూసగ్రుచ్చినట్లు=జరిగినది జరిగినట్లుగా, యథాక్రమముగా.

క. కొమ్ములఁ గాళ్లం బిండిగఁ,గ్రుమ్మి మగిడిపోయి పూసగ్రుచ్చినగతి ముఁ,దమ్ముం బనిచినగోవుల,కమ్ముని తెఱఁ గెల్లఁ జెప్పి హర్ష మొనర్చెన్. భార. అను. ౩. ౮౯.

జ: గ్రుచ్చుకొను, గ్రుచ్చెత్తు.

గ్రుచ్చుకొను. అ. క్రి. (గ్రుచ్చు+కొను-స్వార్థమున) కాఁడు, తూఱు, నాటుకొను.

(వ్యవ) కాలిలో ముల్లు గ్రుచ్చుకొన్నది.

గ్రుచ్చెత్తు. స. క్రి. (గ్రుచ్చు+ఎత్తు) కలయఁ గలుపు.

సీ. గొజ్జంగినీరున గ్రుచ్చెత్తి కపురాన రంగు మీఱంగ నరంగు వైచి. చమ. ౧. ౭౭.

గ్రుడ్డి. విణ. (√ గ్రుడ్డు-క. కురుడు, కుడ్డు. త. కురుడన్. తు. కురుడు.) అంధుఁడు; అంధురాలు; అంధము, చూడ శక్తి లేనిది.

క. బిడ్డలకు బుద్ధి సెప్పని, గ్రుడ్డికిఁ బిండంబు వండికొని పొం డిదె...భాగ. ౧. ౩౧౩. ఆం. భా. ౨. ౧౨౦.

సీ...గ్రుడ్డవ్వ కో లూఁదికొని రాఁగ ... హర. ౨. ౭౮.

సీ...గ్రుడ్డిక న్నన రాదు గొట్టుసేయు. శుక. ౩. ౨౧.

గ్రుడ్డిపడు=అంధమగు.

గీ. కొన్ని దేశంబు లిరులచే గ్రుడ్డిపడియెఁ, గొన్ని దేశంబు లీఁదచేఁ గూడఁబడియె. కాశీ. ౧. ౧౩౮.

గ్రుడ్డివెన్నెల=కాంతిహీన మైనవెన్నెల. (బ్రౌ)

గ్రుడ్డిపాఠము=అర్థజ్ఞానము లేనిచదువు. (బ్రౌ)

గ్రుడ్డిదీపము=కాంతి లేనిదీపము. (బ్రౌ)

గ్రుడ్డిబేరము=తెలివితక్కువ బేరము. (బ్రౌ)

వి. గ్రుడ్డితనము, ఆంధ్యము.

సీ...అంధభావంబు గ్రుడ్డనఁగ వెలయు. ఆం. భా. ౨. ౧౨౪.

సా: గ్రుడ్డిలో మెల్ల. గ్రుడ్డికంటె మెల్ల మేలు. గ్రుడ్డెద్దు చేనఁ బడ్డట్టు. గ్రుడ్డికన్ను మూసినను తెఱచినను ఒకటే.

గ్రుడ్డింగిలాయి. వి. (గ్రుడ్డి+ఇంగిలాయి) ఒకజాతిఇంగిలాయి, మత్స్యవిశేషము. (శ. ర.)

గ్రుడ్డికామంచి. వి. (√ గ్రుడ్డి) గొడుగుగడ్డి, అతిచ్ఛత్రముక్. (శ. ర.)

గ్రుడ్డికాసు. వి. (గ్రుడ్డి+కాసు.) కాణవరాటకము, గ్రుడ్డిగవ్వ, చిల్లిగవ్వ.

మ. ఇలఁ ద్రవ్య న్నిధివాంఛ ధాతువితతుల్ హేమింప నూఁదుచున్ మహేశులఁ గొల్చున్ ...ఎందు గ్గ్రుడ్డికా సైన లే,దు...మల్లభూ. వైరా. ౩.

గ్రుడ్డికొక్కరాయి. వి. (√ గ్రుడ్డి) కోయష్టికము, చీకుకొక్కర. (శ. ర.)

గ్రుడ్డికొక్కెర. వి. (గ్రుడ్డి+కొక్కర) కోయష్టికము, గ్రుడ్డికొంగ.

సీ...కోయష్టికము గ్రుడ్డికొక్కర యన... ఆం. భా. ౨. ౯౪.

గ్రుడ్డివాటు. విణ. (√ గ్రుడ్డి) దైవికము. (శ. ర)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గ్రుడ్డు. వి. (క. గుడ్డు.) ౧. నేత్రగోళకము, కనుగ్రుడ్డు; తారక, నల్లగ్రుడ్డు.

సీ. చిప్పముత్యంబు రాల్చినభంగి నలవోక భగుని గ్రుడ్డులు ధరఁ బడగఁ జిదిమె. కాశీ. ౭.౯౪.

గీ... చేడియలమీఁద గ్రుడ్డెఱ్ఱసేయ రాకు.నీలా. ౩. ౨౫.

గీ. అండతారకలు గ్రుడ్డనఁగ మీఱు. ఆం. భా. ౩. ౫౩.

౨. పక్ష్యాదులయండము.

గీ...భావివృష్టికిని గ్రుడ్డు,తో మధురి మేచ్ఛ డిగు నెఱ్ఱచీమ లనఁగ. అము. ౨. ౭౦.

గీ. లెక్క లిడ రానిరాయంచజక్కిజోదు, గ్రుడ్డుఁ బనఁటులు నిండారుగొప్ప బొజ్జఁ, బూను పెనుదంట వ్రేపల్లెలోనఁ గల్గు, జున్ను పెరుఁగులు ముచ్చిలి జుఱ్ఱుచుండు. నీలా. ౧. ౭౯. ఆం. భా. ౩. ౫౩.

జ: గ్రుడ్డి, గ్రుడ్డింగిలాయి, గ్రుడ్డికామంచి, గ్రుడ్డికాసు, గ్రుడ్డికొక్కరాయి, గ్రుడ్డికొక్కెర, గ్రుడ్డివాటు, గ్రుడ్డుకానుపు, గ్రుడ్డెఱ్ఱ, గ్రుడ్లగూబ.

గ్రుడ్డుకానుపు. వి. (గ్రుడ్డు + కానుపు) అండజము.

(క) పక్షి.

(చ) సర్పము.

సీ. గ్రుడ్డుకానుపుఱేఁడు గ్రుడ్డుకానుపుఱేఁడు గుఱ్ఱంబు పాన్పునై కొమరుమిగుల.అచ్చ. రా. బాల. ౧. ౩. (పై రెండర్థములకు నిదియే యుదాహరణము.)

గ్రుడ్డెఱ్ఱ. వి. (గ్రుడ్డు+ఎఱ్ఱ.) కన్నెఱ్ఱ, కోపము.

గీ. ఎదురు కెను రేల కోపించె నిందుధరుఁడు, అకట గ్రుడ్డెఱ్ఱ బాదరాయణునిమీఁద. భీమ. ౪. ౧౨.

గ్రుడ్లగూబ. వి.(గ్రుడ్లు+గూబ)- పెద్దగ్రుడ్లు గల గూబ-ఘూకము.

గీ. గ్రుడ్లు మిడికించుచును గ్రుడ్లగూబరీతి, వేగ తనయిల్లు వెడలె నావృద్ధవేశ్య. శుక. ౩. ౩౦.

సీ. గ్రుడ్లగూబ పగటిగ్రుడ్డిగూబ ... గీ. యనఁగ ఘూకాభిధానంబు... సాం. ని. తిర్య. ౯౦.

గ్రుద్దు. స. క్రి. (క. గుద్దు.త. తు. మ. కుత్తు.) పిడికిటితో కొట్టు; శూలము మొదలగువానితో పొడుచు.

స్రగ్ధర. గ్రుద్దు న్గోత్రాచలంబుల్ గులగుల లయి పో గోతము ల్గ్రుద్దులీలన్. మనుచ. ౪. ౯.

గీ. అసుర వధసాధనము రోయునపుడు గ్రుద్ది, తాఁచి...ఆము. ౬. ౨౨.

సీ. హరి గర్వమును జెంద నట్టె శూలంబున గ్రుద్దట యెంచి దుర్బుద్ధి పోదొ. గీ. వారికం బెను బలియె యీబక్కబాఁపఁ,డు ... పార్వ. ౪. ౧౦౯.

గీ... గేదంగిచేయమ్ముకొద్ది గ్రుద్ది.చంద్రా.౩.౧౧౭.

వి. పిడికిటిదెబ్బ; పిడికిటిపోటు. (చూ. గ్రుద్దులాట)

(వ్యవ) వాఁడు నన్ను నాలుగు గ్రుద్దులు గ్రుద్దినాఁడు.

జ: గ్రుద్దుకత్తి, గ్రుద్దులాట, గ్రుద్దులాడు.

గ్రుద్దుకత్తి. వి. (గ్రుద్దు+కత్తి.) ఎఱుకలవాండ్రు వేఁటకై ధరించెడుఆయుధవిశేషము.

సీ. కావిలాగులు నీలికాసెలు వాగురుల్ గ్రుద్దుకత్తులు నల్లగొంగడీలు. రసిక. ౧. ౬౩. (చి. ని. పా.)

గ్రుద్దులాట. వి. (√ గ్రుద్దులాడు) యుద్ధము; గ్రుద్దులాడుట.

సీ.తనరును బెనఁకువ పెనఁగులాట యనంగఁ బెనయన గ్రుద్దులా టనిన యుద్ధ,ము... ఆం. భా. ౨. ౨౨౨.

పా:-మునుఁగులో గ్రుద్దులాట.

గ్రుద్దులాడు. అ. క్రి. (గ్రుద్దులు+ఆడు)ఒకరి నొకరు గ్రుద్దుకొనుచు పోట్లాడు, దెబ్బలాడు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

(వ్యవ) వారును వీరును గ్రుద్దులాడుచున్నారు.

గ్రుయ్యు=గ్రుచ్చు. స. క్రి. (బాణాదులను) నాటు.

గీ. కాఁడె గ్రుస్సెను దొలిచెను నాడె ననఁగ, నాటె ననుమాట కర్థ మా నాగభూష. ఆం. భా. ౩. ౧౨౨.

గ్రువ్వ=గువ్వ. (గ్రా)
(అడవిపావురము.)

గీ. గ్రువ్వ గద్ద దివ్యాఖుపుఁబ్రువ్వు గూబ, యిల్లు సొచ్చిన శాంతి సేయింప వలయు. భార. అను. ౪. ౧౧౯.

ఆ. ఫలము నినుము వెండిఁ బసిఁడి మ్రుచ్చిలి కొన్నఁ, గ్రోఁతి వాయసంబు గ్రువ్వ నీచ, కృమియు నగు...భార. అను. ౪. ౨౬౬.

గ్రె

గ్రెమ్ము. స. క్రి. సాఁగఁగొట్టు.

గీ. మేటిజమ్మేటియసటఁ గ్రొమ్మించుమించుఁ, బొదివి మదన ప్రతాపాగ్నిఁ బుటమువెట్టి, తమ్మిగద్దియదాకట గ్రెమ్మి యట్టికొమ్మఁ గావింపఁ బోలు నెత్తమ్మిచూలి. వసు. ౨. ౩౨.

గ్రై

గ్రైవము. సం.=గ్రైవేయము.

గ్రైవేయకము. సం. వి. అ. పుం. (అష్టాధ్యాయి. ౪. ౨. ౯౬. సూత్రములోని భాష్యాద్యుదాహరణములనుబట్టి పుంలింగముగా గ్రహింపఁబడినది. నిఘంటువులలో నపుంసకముగా నున్నది.) కంఠభూషణము, మెడను బెట్టెడు అలంకారము. (కంఠె, మొ.)

గ్రైవేయము. సం. విశే. (అ. ఈ. అ.) మెడయందున్నది. (అలంకారేతరము.)

గ్రైష్మకము. సం. విశే. (అ. ష్మికా. అ.) ౧. గ్రీష్మఋతువునందు పుట్టినది. ౨. గ్రీష్మఋతువునందు చల్లఁబడినది. (విత్తు, మొ.) ౩. గ్రీష్మమునందు చెల్లింపఁబడునది. (ఋణము)

గ్రైష్మము. సం. విశే. (అ. ఈ. అ) గ్రీష్మసంబంధమైనది.

గ్రైష్మి. సం. వి. ఈ. స్త్రీ. నవమల్లిక, విరజాజి తీ. (త్రి. ని.)

గ్రొ

గ్రొచ్చు. స. క్రి. (√గ్రొయ్యు-వ్రాఁతయం దిది పరుషాదిగా కూడ కన్పడుచున్నది అని శ. ర.)

౧. గ్రొయ్యఁజేయు, త్రవ్వు.

సీ. కుతలంబునడుకొనఁ గొలకొండ గా నిల్పి శరనిధి గ్రొచ్చిరి సగరసుతులు. కు. సం. ౧. ౫౨.

సీ. కట్టినకట్టలఁ బెట్టినమ్రాఁకుల గ్రొచ్చినబావులఁ గూపములను. విజ్ఞా. వ్యవ. ౧౪౭. నా. పంచ. ౧. ౫౧౦. భార. ఆది. ౭. ౧౩౩.

౨. చీల్చు, విదళించు.

స్రగ్ధర. గ్రొచ్చు న్రథ్యప్రజంబుల్ ఘుటఘుటరభటిన్ ఘోణియై...రాజ. చ. ౨. ౭౬.

సీ. కన్నుల వెడలెడికజ్జలధారలు కుచకుంకుమంబుల గ్రొచ్చి పాఱ. భాగ. ౧౦ పూ. ౯౭౪.

౩. (త్రవ్వి) పెటికివేయు, పెల్లగించు.

ద్వి. ఉటజపంక్తులఁ జొచ్చి యూపములఁ గ్రొచ్చి. ద్వి. హరిశ్చ. పూ. ౧౨౦౯ పం.

సీ. క్రూరారికోటీరకురువిందములఁ గాని కురువిందములనెందు గ్రొచ్చఁబోవు. గీ... కుపా. నావరాహమూర్తి. దశా. ౩. ౨౦౮.

గ్రొయ్యు. అ. క్రి. పల్లమగు.

గీ. అమహాత్ముఁడు ...ఇచ్చు, గోగణంబులగొరిజలఁ గ్రొస్సి యయ్యెఁ, గాడె యాసరోవరము జగన్నుతముగ. భార. అర. ౪. ౩౬౮.

జః గ్రొచ్చు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గ్ల

గ్లపనము. సం. విణ. (అ. ఆ. అ.) గ్లాని కలిగించునది. వి. అ. న. గ్లాని కలిగించుట.

గ్లస్తము. సం=గ్రస్తము.

గ్లహము. సం. వి. అ. పుం. ౧. జూదమునందలిపందెము, పణము. ౨. పాచిక. ౩. జూదమాడుట.

గ్లా

గ్లానము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. రోగము చేక్షీణించినది, గ్లాస్నువు. ౨. దీనము, విన్ననైనది. ౩. మ్లానము, వాడినది. వి. అ. న. ౧. దౌర్బల్యము, సత్తువ తగ్గుట. ౨. దైన్యము. ౩. తెవులు. ౪. మ్లానత్వము.

గ్లాని. సం. వి. ఇ. స్త్రీ. ౧. (శ్రమము మనస్తాపము క్షుత్పిపాసలు మొదలగువానిచేఁ గలిగిన) దౌర్బల్యము. (ఇది యొకవ్యభిచారి భావము. దీనివలన కంపము కార్శ్యము అనుత్సాహము మొదలగునవి కలుగును.) ౨. అశక్తి, అసమర్థత. ౩. తెవులు, రోగము. ౪. అలపు, బడలిక. ౫. మ్లానత్వము, వాడుట. ౬. క్షయము, హాని, నాశము.

శ్లో. ఆత్మోదయః పరగ్లానిర్ద్వయం నీతిరితీయతీ.
శిశు. ౨. ౩౦.

శ్లో. యదా యదా హి ధర్మస్య గ్లానిర్భవతి భారత. భగవద్గీత. ౧౪. ౭.

గ్లాస్నువు. సం. విణ. (ఉ) గ్లానుఁడు, రోగముచే కృశించినవాఁడు.

గ్లౌ. సం. వి. ఔ. పుం. ౧-కృష్ణపక్షమందు క్షీణించువాఁడు-చంద్రుఁడు. ౨. కర్పూరము.

గ్లో. సం=గ్లౌ.

ఘ

ఘ. సం, ఒకానొకయక్షరము. వి. అ. పుం. ౧. ఘుంట, గంట. ౨. ఘర్ఘరధ్వని. ఆ. స్త్రీ. ౧. మొలనూలు. ౨. ఘాతము, దెబ్బ. (మే. ని-దీనికి తెనుఁగున వ్యస్తప్రయోగము లేదు)

ఘుంట. సం. వి. ఆ. స్త్రీ. ౧. గంట, వాద్యవిశేషము. ౨. అఱువదినిమిషములకాలము. ౩. ఘుంటాపాటలి, మొక్కపుఁజెట్టు. ౪. అతిబల, ఒకజాతిముత్తవపులగముకీ. ౫. నాగబల, బీఱకీ.

ఘుంటాకము. సం. వి. అ. పుం. ఘుంటాపాటలి, మొక్కపుఁజెట్టు. (వాచ.)

ఘుంటాకర్ణుఁడు. సం. వి. అ. పుం-గంటలు చెవులకుఁ గట్టుకొనినవాఁడు-ఒకానొక శివభక్తుఁడు.

ఘుంటాతాడుఁడు. సం. వి. అ. పుం. ౧-కాలము తెలుపుటకు-గంటలు కొట్టువాఁడు. (వాచ.) ౨. ఒకానొక సంకీర్ణజాతివాఁడు. మను.౧౦. ౩౩.

ఘుంటాపథము. సం. వి.అ. పుం. ౧.పదిబారలు వెడల్పు గల బాట, రాజమార్గము.

శ్లో. దశధన్వన్తరో రాజమార్గో ఘుంటాపథః స్మృతః. కౌటిల్యుఁడు. (వాచ)

౨. మల్లినాథకృత మగుకిరాతార్జునీయవ్యాఖ్య.

ఘుంటాపాటలి. సం. వి. ఇ. పుం. మొక్కపుఁజెట్టు. (కల్ప)

ఘుంటాఫలకము. సం. వి. అ. పుం. న. చిఱుగంటలు గట్టినడాలు.

ఘుంటాబీజము. సం.వి.అ. పుం.జయపాలవృక్షము.

ఘుంటారవ. సం.వి.ఆ. స్త్రీ.గిలిగిచ్చ,గిలకచెట్టు.

ఘుంటాలి. సం. వి. ఈ. స్త్రీ. కోశాతకి, బీఱకీ.

ఘుంటిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. చిఱుగంట. ౨. కొండనాలుక.

ఘుంటువు. సం. వి. ఉ. పుం. ౧. ఏనుఁగునకుఁ గట్టుగంట. ౨. ప్రతాపము. (వాచ.)

ఘుండము. సం. వి. అ. పుం. భ్రమరము, తుమ్మెద.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఘట. సం. వి. ఆ. స్త్రీ. ౧. ఏనుఁగులసమూహము; సమూహము. ౨. గోష్ఠి, సభ.౩. ఘటన, కూర్చుట. (శే. ని.)

ఘటకక్రియ. సం. వి.ఆ. స్త్రీ.(తెనుఁగువ్యాకరణమున)కొన్నిధాతుజన్యరూపముల కనుప్రయుక్తమగు ధాతువు. (అగు, పోవు, మొ.)

ఇది కొన్నిపట్ల నిరర్థకముగాను కొన్నిపట్ల విశేషార్థకముగాను ఉండును.

ఉదా: రాఁడయ్యెను, వెళ్లిపోయెను. (ఇట నిరర్థకము) రాకపోఁడు. (ఇట విశేషార్థకము)

ఘటకము. సం. వి. అ. పుం. వనస్పతి, పూవులు లేకయే కాయలు కాచునది.

ఘటకర్పరము. సం. వి. అ. పుం. కుండపెంకు.

ఘటకర్పరుఁడు. సం. వి. అ. పుం. నీతిసారమను గ్రంథమును రచించినఒకానొక ప్రసిద్ధకవి. (ఇతఁడు విక్రమార్కునియాస్థానమందు నవరత్నములని ప్రసిద్ధికాంచినకవులలో నొకఁడు.)

ఘటకుఁడు. సం. విణ. (అ. టికా. అ) ఘటిల్లఁజేయువాఁడు.

ఘటగ్రహుఁడు. సం. విణ. (అ. ఆ. అ) నీటికుండలు మోయువాఁడు.

ఘటజుఁడు. సం. వి. అ. పుం-ఘటమందుఁ బుట్టినవాఁడు-౧. ద్రోణుఁడు. ౨.అగస్త్యుఁడు.(త్రి.ని.)

ఇట్లే: ఘటోద్భవుఁడు, మొ.

ఘటదాసి. సం. వి. ఈ. స్త్రీ. విటీవిటులను తార్చెడియింతి, తాపికత్తె, కుట్టెని. (త్రి. ని.)

ఘటన. సం. వి. ఆ. స్త్రీ=ఘటనము.

ఘటనము. సం. వి. అ. న.౧. ప్రయత్నము, పూనిక. ౨. సంభవము, కలుగుట. ౩. ఒడఁగూర్చుట. ౪. కూర్పు, యోజనము, కలుపుట.

ఘటపర్యసనము. సం. వి. ఆ. న. ప్రాయశ్చిత్తమునకు ఒప్పుకొననిపతితుని త్యజించుటకై బ్రతికియున్నపుడే వానికి ప్రేతకార్యము సేయుజ్ఞాతులు ఒకకుండను నీటితో నించి దానిని దాసిచే తన్నించి నీరొలుకఁబోయించుట యనుకర్మము.

ఇట్లే: ఘటవినయనము, మొ.

ఘటము. సం. వి. అ. పుం. ౧. కుండ.౨. కుంభము, ఏనుఁగుకుంభస్థలము. ౩. కుంభకము, సమాధివిశేషము, ఊపిరి లోనికి పీల్చి నిలుపుట. ౪. కుంభరాశి. ౫. శిఖరము. ౬. ద్రోణపరిమాణము. (శే. ని.)

ఘటయంత్రము. సం. వి. అ. న. ౧. నూతిగిరక. ౨. ఏతము, ఘటీయంత్రము.

ఘటశాసి. సం. వి. న్. పుం. ఘటికోపాధ్యాయుఁడు. (తార్కికుఁడు. ఆని. శ. ర, బ్రా-శాసనములలో 'ఘటిక' అనువిద్యాసంస్థ కలదని యుండుటచే 'ఘట' శబ్దము 'ఘటికా' శబ్దలుప్తశేషము కావచ్చునని తోఁచుచున్నది.)బస. పు. ౭. ౨౧౪ వం. ఆము. ౬. ౬౭. క్రీ.డా. ౨౫౭. (దీనికి 'ఘుడెశాసి, ఘుడియశాసి, ఘుడిశాసి' అనురూపములు కొన్నిచోట్ల కాన్పించుచున్నవి.)

ద్వి. సోమయాజులపెద్ది రామనభట్టు, దామోదరప్పన వామనకూచి, కేసనఘుడెశాసి కేమనపెద్ది. పండితా. దీక్షా. ౪౧ పా.

వ... శెబ్బనఘుడియశాసుల-ఖు ౨...ద. శా. ౪. ౬౬౭.

వ... కాండవశాఖతైత్తిరీయశాఖలు చదువించ్చెటిఘుడిశాసు లైనబ్రాహ్మణుల కిద్దఱకు నిబన్ధాలు మూండును...(దీనికి సంస్కృతము)

శ్లో. అత్యుత్కృష్టయజుశ్శ్రుతేరహరహః స్వాధ్యాయసత్రద్వయ, స్థిత్యై కాండవతైత్తిరీయకలసత్ శాఖాద్వయస్య క్రమాత్, అత్రాధ్యాపకవిప్రయోరపి పునర్వ్రిత్త్యైనిబంధ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

త్రయం, శ్రీమత్ ధన్యవదాన్యమాన్యచరిత స్సామంత్తచూడామణిః. ద. శా. ౬. ౯౦౪. (ఇంకను విచార్యము)

ఘటాఘటీలు. విణ. బ. గొప్పవారు.

శా. మాహాత్మ్యంబులు తేజముల్ విభవసంపత్తుల్ విమర్శింపఁగా, నోహో భేదము లేదు నిండుసభలో నొక్కింతమాత్రంబు హే,మాహేమీలు ఘటాఘటీలతిరథుల్ మాంధాత లీసాము లే,లా హీనాధికభావముల్ తడవ రాదంచున్ వితాకుండనై. వరాహ. ౧౦. ౭.

ఘటి. సం. విణ. (న్. నీ. న్) ఘటము గలవాఁడు. వి. ఈ. స్త్రీ. ౧. చిన్నకుండ, దుత్త. ౨. ఇరువదినాలుగునిమిషములకాలము, గడియ. ౩. గడియలు తెలుపుట కైనచిన్ననీటికుండ. న్. పుం. కుంభరాశి.

ఘటి(యి)ంచే. సం. స. క్రి. ౧. ఘటిల్లఁజేయు, చేయు.

క. నెలకొన్నభక్తి సద్గురు,కులచూడారత్న మగున ఘోరశివాచా,ర్యులదివ్యపాదపద్మం,బులకు నమస్కృతి ఘటించి పూతాత్ములమై. వరాహ. ౧. ౧౯.

మ. తమకార్యంబుఁ బరిత్యజించియుఁ బరార్థప్రాపకుల్ సజ్జనుల్, దమకార్యంబు ఘటించుచున్ బరహితార్థవ్యాపృతుల్ మధ్యముల్, దమకై యన్యహితార్థఘాతుకజనుల్ దైత్యుల్ వృథాన్యార్థభం,గము గావించెడువార లెవ్వరో యెఱుంగన్ శక్యమే యేరికిన్. భర్తృ. నీతి. ౬౫.

క. ఈలాగున రఘువీరనృ,పాలుఁడు సుగ్రీవు నెడఁ గృపాలుం డగుచున్, మేలు ఘటియించి కపిపద, మేలు మనుచు వాన కొక్కయెడ వసియించెన్. ఉ. రా. ౧. ౧౦౭.

౨. సంపాదించు.

చ. ...భోగపరుండు గావునన్,ధనము ఘటింపఁగాఁ దగువిధం బని చూచి...భార. శాం. ౩. ౪౮౨.

ఘటింధముఁడు. సం. విణ. (అ. ఆ. అ) ఘటవాద్యమును వాయించువాఁడు.

ఘటింధయుఁడు. సం. విణ. (అ. ఈ. అ) కుండెఁడునీరు, మొ. త్రాగువాఁడు.

ఘటిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. చిన్నకుండ, దుత్త. ౨. ఇరువదినాలుగునిమిషములకాలము, అఱువదివిగడియలకాలము. ౩. ముహూర్తము, రెండుగడియలకాలము. (వై. ని.) ౪. ఒకానొకవిద్యాసంస్థ. (చూ. ఘటికాసి.)

ఘటికము. సం. విణ. (అ. ఆ. అ) ఘటముచే నదిమొదలగువానిని దాఁటునది. వి. అ. న. నితంబము, తుంటి.

ఘటితము. సం. విణ. (అ. ఆ. అ) ౧. యోజితము, కూర్పఁబడినది. ౨. కలిగింపఁబడినది, ఒడఁగూర్పఁబడినది.

ఘటి(యి)ల్లు. సం. అ. క్రి. కలుగు.

ఉ. డెందమునం బ్రమోదము ఘటిల్లఁగ నమ్ముని శిష్యుఁ జూచి నీ,యందును సర్వభూతములయందును నిప్పుడు సౌహృదంబు నా,యందుఁ గుమార నిశ్చలితమైనది యీవిధ మేమియొక్కొ య,స్పందితపుణ్య యే నెఱుఁగఁ జయ్యనఁ జెప్పుము నాకు నావుడున్. మార్క. ౮. ౬౪.

సీ. ...భూతంబులయం దెల్ల దయ ఘటిల్లు. భార. శాం. ౫. ౨౨౭.

చ. డమరుకడిండిమప్రకటఠంకృతియుం గఠినాట్టహాసవి,భ్రమమును దాండవారభటిపాటవముం ఘటియిల్ల మాతృకా,సముదయభూతభైరవపిశాచనిశాచరడాకినీగణ, ప్రమథసమూహముల్ పొగడ భర్గుఁడు సంతసమందె నెంతయున్. భీమ. ౪. ౧౫౦.

ఘటీకారుఁడు. సం. వి. అ. పుం. కుమ్మరి.

ఘటీయంత్రము. సం. వి. అ. న. ౧. ఏతము. ౨. నీళ్లు చేఁదెడుగిరక. ౩. గడియలు తెలుపునట్టియొకయంత్రము, గడియారము.

ఘటోత్కచుఁడు. సం. వి. అ. పుం. భీమునకు హిడింబయందు పుట్టినయొకరాక్షసుఁడు.

ఘటోధ్ని. సం. వి. ఈ. స్త్రీ-కుండవంటిపొదుఁగు గలది-పెద్దపొదుఁగు గలయావు, గేదె, మొ.

ఘట్టకుటి. సం. వి. ఈ. స్త్రీ. సుంకము పుచ్చుకొను చోటు.

ఘట్టజీవి. సం. వి. న్. పుం. రేవుకడ పడవ మొదలగువానిచే ఏఱు మొదలగువానిని దాఁటించి బ్రతుకువాఁడు. (వీఁడు రజకునికి వైశ్యస్త్రీయందు పుట్టినసంకీర్ణజాతివాఁడు.)

ఘట్టన. సం. వి. ఆ. స్త్రీ. ౧. చాలనము, కదల్చుట. ౨. రాపు, ఒరపిడి. ౩. గట్టించుట. ౪. వృత్తి, బ్రతుకుఁదెరువు.

ఘట్టనము. సం. వి. అ. న=ఘట్టన.

ఘట్టము. సం. వి. అ. పుం. ౧. నద్యాదులరేవు. ౨. సుంకము పుచ్చుకొనుచోటు. ౩. చాలనము, కదల్చుట. ౪. రాపిడి.

ఘట్టించు. సం. స. క్రి. ౧. (బట్టలు) ఉదుకు.

ద్వి. ... చర్మ,పరిధానభక్తులపరిధానవితతి, గాని యొండుతుకఁడు వానిని నంటఁ,గా నీఁడు నితరుల ఘట్టించు నెడను. బస. పు. ౪. ౭౬ పం.

౨. (మోఁకాళ్లు మొదలగువానితో) పొడుచు.

సీ. మొగము పగుల వ్రేసి మోఁకాళ్ల ఘట్టించి... భా. రా. యు. ౧౭౧౫.

క. కడవసములఁ బ్రహరించిరి, యడిచిరి లాతముల మొత్తి రహిపలయములం,బిడికిళ్లను ఘట్టించిరి,తడఁబడ మృదుఘటులు దంపధనుకింకరులన్. శివరా. ౪. ౫౯.

ఘట్టితము. సం. విణ. (అ. ఆ. అ) ౧. చాలితము, కదల్పఁబడినది. ౨. రాపిడి చేయఁబడినది; గట్టింపఁబడినది. ౩. నిర్మింపఁబడినది. ౪. చిత్రపటాదులకు రంగు వేయుటకై యన్నపుగంజి మొదలగువానిని రాచి గట్టింపఁబడినది. (వస్త్రాదికము.)

ఘణఘణ,ఘణంఘణ=గణగణ.

ఉదా: ఘంట ఘణఘణ మ్రోఁగుచున్నది.

సీ. సాధారణవిహంగసంరావములు గావు మణికింకిణులఘణంఘణలు కాని. దశా. ౩. ౪౩.

ఘణిల్లు=ఖణిల్లు. వి. ౧. అంకె వేయుటయం దగున నుకరణము. (ఆమ్రేడితరూపము. 'ఘణిఘణిల్లు')

సీ. పరవృషభంబును బాఱఁదోలి ఘణిల్లురనుచు అంకెలు వైచుకొనుచు మీఱి. కిరా. ౨. ౨౫.

గీ. గంధలోభానుబంధిపుష్పంధయముల,ఝుంకృతులచే ఘణిల్లన అంకె లిడుచు, విషమశరుపేర జన్నియ విడిచి రనఁగఁ,గ్రొవ్వి చరియించు నవ్వీటఁ గోడెగాడ్పు. కవిక. ౧. ౨౫.
(గణిల్లు. శ. ర. పా)

౨. భూషణములు గంటలు మున్నగువానిధ్వనికి అనుకరణము.

సీ... భామాకరాంచన్మణీకంకణాళి ఘణిల్లురనఁగ. ఇందు. ౨. ౧౨౩.

క... హస్తలోహపటుతరకటక,శ్రేణి ఘణిల్లన ...రా. వి. ౨. ౫౬.

ద్వి. ఘణిఘణిల్లని మ్రోయుఘంటాస్వనములు. రం. రా. యు. ౩౫౭ పా. ౨౭ పం.

౩. కఠినపదార్థమును తునుముటయం దగుననుకరణము.

సీ. కుటిలోగ్రశతకోటికోటిసంఘాటమున్ శినిసి ఘణిల్లునఁ దునుమవచ్చు. నరస. ౫. ౧౩౦.

౪. కఠినవస్తుసంఘర్షణము చేఁ గలుగుధ్వని కనుకరణము.

సీ. అతిరయస్ఫూర్తిచే నరుగుచో నాడాడ గన

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శృంగములు ఘణిల్లనఁగఁ దాఁకు. దశా. ౧. ౧౯౫.

సీ. ఘణిఘణిల్లురటంచు గగనమార్గంబున వైమానికులవిమానములు తాఁక. దశా. ౩. ౧౧౦.

ఘతనము. సం. విణ. (అ. ఆ. అ) మారకము, హింసించునది. (వాచ)

ఘన. సం. వి. ఆ. స్త్రీ. ౧. మాషపర్ణి, కారుమినుముకీ. ౨. రుద్రజటకీ. అ. పుం. వేదపాఠవిశేషము.(ఇది ఈయర్థమున దర్భాదులలోనిది.)

ఘనకఫము. సం. వి. అ. పుం. కరక, వడగల్లు.

ఘనకాలము. సం. వి. అ. పుం. వర్షాకాలము.

ఘనగోళకము. సం. వి. అ. పుం. వెండిబంగారములు కలిసినమిశ్రలోహము.

ఘనచ్ఛదము. సం. వి. అ. పుం. శిగ్రువు, మునగకీ.

ఘనజ్వాల. సం. వి. ఆ. స్త్రీ. విద్యుత్తు, మెఱుము.

ఘనతాళము. సం. వి. అ. పుం. ౧. సారంగపక్షి, వానకోయిల. ౨. (సంగీ) తాళభేదము. (వాచ)

ఘనతోలము. సం. వి. అ. పుం. చాతకము, వానకోయిల. (త్రి. ని.)

ఘనత్వక్కు. సం. వి. చ్. పుం. శిగ్రువు,మునగకీ.

ఘననాభి. సం. వి. ఇ. పుం. ధూమము, పొగ.

ఘనపత్త్రము. సం. వి. అ. పుం. పునర్నవ, గలిజేరుకీ.

ఘనపల్లవము. సం. వి. అ. పుం. మునగకీ.

ఘనపాషండము. సం. వి. అ. పుం. మయూరము, నెమలి.

ఘనఫలము. సం. వి. అ.పుం.౧. వికంకటము కీ.(కల్ప.)౨.(గణిత)ఘనపదార్థములయొక్క గాని గోతులయొక్క గాని త్రివిధపరిమాణములను గుణింపఁగా వచ్చినలబ్ధము. (పొడుగు, వెడల్పు, ఎత్తు-పొడుగు, వెడల్పు, లోఁతు-పొడుగు, వెడల్పు,దళసరి-ఇవి త్రివిధపరిమాణములు.)

ఘనము. సం. విణ. (అ. ఆ. అ) ౧. దృఢమైనది, గట్టిది. ౨. నిబిడము, సాంద్రము, దట్టమైనది. ౩. గొప్పది. ౪. పెల్లు, అధికమైనది. వి. అ. పుం. ౧. మేఘము, మబ్బు. ౨. తుంగముస్తెకీ. ౩. సమూహము. ౪. విస్తారము, విరివి. ౫. లోహముద్గరము, ఇనుపగుదియ. ౬. సమ్మెట. ౭. శరీరము. ౮. అభ్రకము. ౯. కఫగంధము. ౧౦. దార్ఢ్యము, దిటవు. ౧౧. (గణిత) సమానమైనమూఁడుసంఖ్యలను గుణింపఁగావచ్చిన లబ్ధము.(మూఁడుఅనుసంఖ్యయొక్క ఘనము. ౩ X ౩ X ౩=౨౭) ౧౨. ముప్పదిరెండుముద్దలపరిమాణముగలభిక్షాన్నము, హంతకారద్వయము. (వై. ని.) న. ౧. నృత్యాది మధ్యమానము. ౨. కంచుతాళములోనగువాద్యము. ౩. తగరము. ౪. చెట్టుతోలు, పట్ట. ౫. తోడుపెట్టినపెరుఁగులో పైదియును అడుగున నున్నదియును గాక నడుమనున్న పెరుఁగు.

ఘనమూలము. సం. వి. అ. న. (గణిత) సమానమైనమూఁడుసంఖ్యలను గుణింపఁగా వచ్చిన లబ్ధమునకు మూలసంఖ్య. (౩ X ౩ X ౩=౨౭-ఇట ‘౩’ ఘనమూలము.)

ఘనరసము. సం. విణ. (అ. ఆ. అ) ౧. చిక్కనిరసముగలది. ౨. అధికరసముగలది. వి. అ. పుం. న. ౧. నీళ్లు. ౨. కర్పూరము. ౩. గడ్డకట్టినరసము. ౪. చెట్టుబంక. ౫. కషాయము. ౬. పీలుపర్ణి, చాఁగకీ.

ఘనవల్లి. సం. వి. ఈ. స్త్రీ. ౧. అమృతస్రవ, రుదంతికీ. ౨. మెఱుపుఁదీఁగ.

ఘనవల్లిక. సం. వి. ఆ. స్త్రీ=ఘనవల్లి.

ఘనవాతము. సం. వి. అ. పుం. ౧. నరకభేదము. ౨. మబ్బుమీఁదిగాలి. (వాచ)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఘనవాసము. సం. వి.అ. పుం.కూశ్మాండము, గుమ్మడికాయ.

ఘనసారము. సం. వి. అ. పుం. ౧. కర్పూరము. ౨. పాదరసభేదము. ౩. జలము.

ఘనసారోదయము. సం. వి. అ. న.సుగంధిద్రవ్యవిశేషము. (ఇది కర్పూరముతో చేయఁబడును.)

వ. అగరుచందనహరిచందనఘనసారోదయభాస్కరోదయమృగమదప్రముఖనిజవాసనల నానావకాశంబులు వాసించుచు నృపరత్నంబుఁ జేరునంత. ద్వా. ౩. ౨౦౬.

ఘనస్కంధము. సం. వి. అ. పుం. కోశామ్రము, కొండమామిడికాయ.

ఘనస్వనము. సం. వి. అ. పుం.తండులీయశాకము, చిల్లికూరకాయ.

ఘనహస్తము. సం. వి. అ. పుం. (గణిత) ఒకహస్తముపొడుగు ఒకహస్తమువెడల్పు ఒకహస్తము లోఁతు పండ్రెండుఅంచులు కలపరిమాణము.

ఘనాకరము. సం. వి. అ. పుం. వర్షాకాలము, వానకారు.

ఘనాకులము. సం. వి. అ. పుం. వాస్తూకశాకము, చక్రవర్తికూరకాయ.

ఘనాగమము. సం. వి. అ.పుం. వర్షాకాలము, వానకారు.

ఘనాఘన. సం. వి. ఆ. స్త్రీ. కాకమాచి, కాచికాయ.

ఘనాఘనము. సం. వి. అ.పుం.౧.వర్షుకమేఘము, కురియుమేఘము. ౨. హింసించునట్టిమదపుటేనుఁగు. ౩. అన్యోన్యఘట్టనము, ఒకటితో నొకటి రాచుకొనుట. (వాచ)

ఘనాఘనుఁడు. సం. వి. అ. పుం. ఇంద్రుఁడు.

ఘనాత్యయము. సం. వి. అ. పుం.శరత్కాలము.

ఘనామయము. సం. వి. అ. పుం-అపక్వమైనపుడు గొప్పరోగమును కలిగించునది-ఖర్జూరముకాయ.

ఘనాశ్రయము. సం. వి. అ. పుం. ఆకాశము.

ఘనీభవించే. సం. అ. క్రి. ముద్దకట్టు.

ఉ. పారదరాశి చంచలతఁ బాసి వసించెనో శైలమై సుధా,నీరధి నిల్చెనో కుముదినీపతికాంతి ఘనీభవించెనో, నా రజతాద్రి ముక్తిలలనామణికేళిసుధాంశుకాంతరా,జీరచితోరుసౌధగతిఁ జెల్వెసఁగు సన్మునిసిద్ధసేవ్యమై. కాళ. ౪. ౧౫౬.

చ. కడలి జనించుపూర్తి కనికాయము బాడబవహ్నికాఁకచే,నుడికి ఘనీభవించి పయి కుబ్బిననున్నపుముద్దయే సుమీ, యుడుపతి... సుదంతా. ౩. ౬.

ఘనోపలము. సం. వి. అ. పుం. కరకము, వడగల్లు.

ఘుమ్మ=గమ్మ.

(అధికముగా పరిమళించుటయందలి యనుకరణము.)

గీ. మధురతర శీతమధుపూరమహితకుసుమ,పరిమళమ్ములు ఘుమ్మని పరిమళించె. చంద్రా.౪.౭౭.

సీ. తనతనూసురభిళత్వము ఘుమ్మనఁ గ్రమ్మఁగొన గంధవహభావ మనిలుఁ డొందఁ. ఉ. రా. ౧. ౧౮౭.

సీ. మైనలందినకుంకుమప్రసారభ్యంబు బాహుమూలపుఁగదంబంపువలపు. గీ. కలసి యొకవింతవైఖరి ఘుమ్మురనఁగ. చంద్రా. ౪. ౧౦౦.

ఘరట్టము. సం. వి. అ. పుం. తిరుగలి.

ఘర్ఘర. సం. వి. ఆ. స్త్రీ. ౧.క్షుద్రఘంటిక, చిరుగంట. ౨. వీణాభేదము.

ఘర్ఘరము. సం. వి. అ. పుం.౧. తుషానలము, ఊఁకనిప్పు. ౨. పర్వతద్వారము, కొండకనుమ. ౩. ద్వారము; వాకిలి. ౪. గుడ్లగూబ. ౫. హాస్యము. ౬. ఒకానొకనదము.

ఘుర్ఘురిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. చిఱుగంట. ౨. ఒకానొకనది. ౩. పేలాలు. ౪. వాద్యవిశేషము.

ఘర్మచర్చిక. సం. వి. ఆ. స్త్రీ. చెమటకాయ.

ఘర్మజలము. సం. వి. అ. న. చెమట.

ఇట్లే: ఘర్మోదకము, మొ.

ఘర్మదీధితి. సం. వి. ఇ. పుం- వేఁడికిరణములు గలవాఁడు- సూర్యుఁడు.

ఘర్మము. సం. వి. అ. పుం. ౧. చెమట; ఊష్మము, ఉక్క. ౨. ఆతపము, ఎండ. ౩. వేఁడిమి, కాఁక. ౪. వేసఁగికాలము. ౫. ఏనుఁగుహృదయమునందలిమదము.

ఘర్మవిచర్చిక. సం=ఘర్మచర్చిక.

ఘర్మాంతకాముకి. సం. వి. ఈ. స్త్రీ- వర్షాకాలమందు కామము కలది- బలాక, కొక్కెరపక్షి.

ఘర్మాంతము. సం. వి. అ. పుం. వర్షాకాలము.

ఘర్షకము. సం. విణ. (అ. ర్షి కా. అ) ౧. రాచునది, ఒరయునది. ౨. రుద్దునది, తోమునది. ౩. మర్దనము చేయునది. ౪. స్పర్ధపడునది.

ఘర్షణము. సం. విణ. (అ. ఆ. అ) ఘర్షణము చేయునది. (అ. ఈ. అ) ఘర్షణసాధన మైనది. వి. అ. న. ౧. ఒరయిక, రాపిడి. ౨. మర్దించుట. ౩. రుద్దుట. ౪. స్పర్ధ.

ఘర్షణాలము. సం. వి. అ. పుం- నూఱుటకు సమర్థమైనది- పాత్రము, నూఱెడుగుండు.

ఘర్షణీయము. సం. విణ. (అ. ఆ. అ) ఘర్షింపఁదగినది.

ఘర్షత్. సం. శత్రు. ఘర్షించుచున్న.

ఘర్షము. సం. వి. అ. పుం. ౧. ఒరయిక, రాపు. ౨. మర్దించుట. ౩. రుద్దుట. ౪. స్పర్ధ. ౫. పాత్రము, నూఱెడుగుండు.

ఘర్షించు. సం. స. క్రి. ౧. ఒరపెట్టు. ౨. బాధపెట్టు, రాయిడిచేయు.

గీ. పెక్కుమాటల నిటు జాగుపెట్ట నేల, సాధ్వి
ఘర్షింప నొకఁ డెట్టు చాలఁగలఁడు, గంధవా
హంబు వెఱచు నక్కలువకంటి, పసుపుఁబ
య్యెద పాలిండ్లఁ బాయఁ దట్టి. కాశీ. ౨. ౭౭.

ఘర్షిణి. సం. వి. ఈ. స్త్రీ. పసుపు. (త్రి. ని)

ఘర్షిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ) ఘర్షించువాఁడు.

ఘర్షితము. సం. విణ. (అ. ఆ. అ) ౧. ఘర్షణముకలది. ౨. ఘర్షింపఁజేయఁబడినది.

ఘర్షితవ్యము. సం=ఘర్షణీయము.

ఘర్ష్యము. సం=ఘర్షణీయము.

ఘులము. సం. వి. అ. న. తక్రము, మజ్జిగ. (వాచ)

ఘుల్లు. వి. ౧. మువ్వలు కంకణములు మొదలగువాని ధ్వని కనుకరణము. (ఆమ్రేడితరూపములు- ఘుల్లుఘుల్లు, ఘులుఘుల్లు, ఘులుఘులు.)

చ. మలయపుగాలి రేలు వనమాలివిమానపతాక
ఘుల్లుమం, చులియఁ బసిండిమువ్వగమి నొ
క్కొకమాటు గదల్ప... ఆము. ౧. ౮౪.

గీ. గిలుకుటందెలు ఘుల్లన... దశా. ౨. ౩౫౫.

సీ. ఘుల్లుఘుల్లని రత్నకంకణంబులు మ్రోయ ...భీమ. ౩. ౬౨.

ఉ... ఘులుఘుల్లని మ్రోయ నందియల్... రామా. ౧. ౨౦౫.

సీ. ఘులుఘులు మని యందియలు మ్రోయ... సారంగ. ౩. ౨౪౬.

చ... గజ్జియల్, ఘులుఘులు ఘుల్లుఘుల్లు రనఁగా... ఇందు. ౨. ౬౭.

౨. సింహధ్వని కనుకరణము.

సీ. ఘుల్లురంచు నెదుర్చుకంఠీరవంబులఁ జంద్రహా
సంబులఁ జదిపి చదిపి. కృ. శకుం. ౧. ౬౧.

ఘుళ. వి. తరంగము మొలనూలు మున్నగువానిధ్వని

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కనుకరణము. (ఆమ్రేడితరూపములు. ఘళఘళ, ఘళఘళఘళ.)

సీ. అభ్రంకషంబులై యంభోధివీచికల్ ఘళ
ఘళఘళమంచుఁ గప్పికొనిన. దశా.౪.౨౧౩.

గీ. రవ్యమేఖలఘళఘళల్ ... ర,హించ రా
యంచకడ నిల్చెఁ జంచలాక్షి. హంస. ౩. ౫౪.

క. జలసేవనఘళఘళ ల,ప్పలములపళపళలు...
...ఏకీభవించె జనము నుతింపన్. బహు.౪. ౨౪.

సీ. ఘళఘళార్భటులతోఁ బళపళ మనువాన ధా
ర్తరాష్ట్రాది మహార్తి నింప. హంస. ౪. ౨౨౧.

ఘళుకుఘళుకు. వి. సాలెవానిపలక తాటించుటయం దగుధ్వని కనుకరణము.

వ. ...కోడెపాయంపునాడెంపుసాలెవాఁడు ఘళు
కుఘళుకు మనఁ బలక చులుకఁగాఁ దాటిం
చువాటంబున...చంద్ర. వి. ౩. ౧౩౧.

ఘస్మరుఁడు. సం. విణ. (అ. ఆ. అ) తిండిపోతు; చంపినవాఁడు. (ఉదా: మురఘస్మరుఁడు. మొ.)

ఘస్రము. సం. విణ. (అ. ఆ. అ) హింసించునది, వి. ఆ. పుం. దినము.న. కుంకుమపువ్వు. (త్రి.ని)

ఘా

ఘా. సం. వి. ఆ. స్త్రీ. ౧. కాంచి, మొలనూలు.౨. ఘాతము, దెబ్బ. (మే. ని-దీనికి తెలుఁగున వ్యస్తప్రయోగము కనఁబడలేదు.)

ఘాంటికము. సం. వి. అ. పుం.ధుత్తూరము, ఉమ్మెత్తకీ.

ఘాంటికుఁడు. సం. వి. అ. పుం. ౧. గంట వాయించువాఁడు. ౨. వేకువను గంట వాయించి రాజులను మేలొ్కలుపు వైతాళికుఁడు.

ఘాట. సం. వి. ఆ. స్త్రీ. పెడతల. (ముచ్చిలిగుంట-అనికొందఱు.)

ఘాటించే. సం. అ. క్రి. విజృంభించు.

ద్వి. ఘాటించి ఘోరమెకంబులు బిట్టు, గఱచిన
...నవ. ౧. ౪౧ పా. ౧౦ పం.

ఘాటిక. సం. వి. ఆ. స్త్రీ=ఘాట.

ఘాతకుఁడు. సం. విణ. (అ. తికా. అ) హింసించువాఁడు.

ఘాతనము. సం. విణ. (అ. ఆ. అ) ౧. చంపునది. ౨. చంపించునది. వి. అ. న. ౧. చంపుట. ౨.చంపించుట.

ఘాతము. సం. వి. అ. పుం ౧. ప్రహారము,దెబ్బ. ౨. మారణము, చంపుట. ౩-హననసాధనము-బాణము. ౪. లుంఠనము, దోఁపిడి. (మను. ౯. ౨౭౪.) ౫. హాని. (యాజ్ఞ. ఆచా. ౧౬౨.) ౬. ఉచ్ఛేదము. (ఉదా: విశ్వాసఘాతము.) ౭. (గణిత)గుణనము,గుణకారము;గుణింపఁగా వచ్చిన మొత్తము, లబ్ధము. ౮. (జ్యోతి) నైధనతార.

ఘాతి. సం. విణ (న్. నీ. న్) చంపినవాఁడు. (వృత్తియందు కర్మవాచకము పూర్వపదముగా నున్నపుడే ఈరూప మగును. (ఉదా: పితృఘాతి, పుత్రఘాతిని.) వి. ఇ. పుం. పక్షిబంధనము,పక్షులను పట్టువల.

ఘాతించే. సం. స. క్రి.హింసించు,చంపు.

క. ఆతఁడు ప్రసన్నుఁడై య,న్నాతి వరం బడు
గు మనిన నాకేసు ననిన్, ఘాతింపఁగ నోపె
డుసుతు,నాతతబలు నవ్వరాంగి యర్థించుట
యున్. హరి. పూ. ౧. ౭౯.

ఘాతిపక్షి. సం. వి. న్. పుం. డేగ.

ఘాతుకుఁడు. సం. విణ.(అ.ఆ. అ)=ఘాతకుఁడు.

ఘాత్యము. సం. విణ. (అ. ఆ. అ) ౧. చంపఁదగినది. ౨. (గణిత)గుణింపఁదగినది.

ఘారము. సం. వి. అ. పుం. సేచనము, తడుపుట.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఘారి. సం. వి. ఇ. స్త్రీ. రాత్రి. (వై. ని) న. (ఛంద) ఒకానొకవృత్తము. (వాచ)

ఘార్త్తికము. సం. వి. అ.పుం. నేతియందుఁ బక్వమైన గోధుమాదిపిష్టభక్ష్యము.

ఘాసకుందము. సం. వి. అ. పుం. పచ్చికబీడు. (వాచ)

ఘాసకూటము. సం. వి. అ. న. గడ్డివామి, గడ్డిమేటి. (విల్యమ్సు)

ఘాసము. సం. వి. అ. పుం. ౧. ఆహారము. (విల్యమ్సు) ౨. లేఁతపచ్చిక.

ఘాసి. సం. వి. ఇ. పుం. అగ్ని. (వై. ని)

ఘాసికుఁడు. సం. వి. అ. పుం. గుఱ్ఱమునకు గడ్డి తెచ్చువాఁడు. (వై. ని)

ఘి

ఘిరాయించు. స. క్రి. (హిం. ఘిరానా=ముట్టడించుట) ముట్టడించు.

గీ. అపుడ రంధ్రశ్రుతిప్రభునాజ్ఞ వడసి, తడసి
కొన కేఁగి పడవాళ్లు దండువెంట, గడి ఘిరా
యింపఁ బైనము ల్గం డటంచు, సైనికుల కెల్ల
మోహీము సాటి రపుడు. రంగా. ౩. ౮.

ఘీ

ఘీంకరించు. సం. అ. క్రి. (ఏనుఁగు) ధ్వనించు, ఘీంకారము చేయు.

చ. కనుఁగొని నీలదానవుఁడు గంధగజాకృతి
ఘీంకరించి వచ్చిన మృగరాజరూపమునఁ
జించె నఖంబులఁ గుంభముల్ ఘనా, ఘనఘ
నగర్భముక్తకరకల్ వలె మౌక్తికరాజి రాలఁ
గా, నని మొన వీరభద్రుఁడు భయంకరకంఠని
నాదరౌద్రుఁడై. వరాహ. ౬. ౧౧౨.

ఘీంకారము, సం. వి. అ. పుం.బృంహితము, ఏనుఁగుచేయుధ్వని.

వ... బెడిద మగుఘీంకారంబుల నంకురించినశంకాతంకంబుల...దశా. ౧. ౨౬౧.

ఘీంకృతి. సం. వి. ఇ. స్త్రీ.=ఘీంకారము.

ఘు

ఘుంటము. సం. వి. అ. పుం. చీలమండ.

ఘుంటికము. సం. వి. అ. న. ఏఱుపిడుక.

ఘుండము. సం. వి. అ. పుం. తుమ్మెద.

ఘుక్కు. వి. గుడ్లగూబకూఁత కనుకరణము.

ఉ. ఘుక్కని మాటిమాటికిని గోటఁడు పల్కెడు
వామదిక్కునన్. క్రీడా. ౫౧.

ఘుటము, సం. వి. అ. పుం. చీలమండ.

ఘుటి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. చీలమండ.

ఘుటిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. గుల్ఫము, చీలమండ. ౨. గుళిక, మాత్ర.

ఘుటికము. సం. వి. అ. పుం. ౧. చీలమండ. ౨. ఏనుఁగు గుఱ్ఱము మొదలగువానివెనుకకాలిని కట్టుశంకువు. (కే. ని)

ఘుణము. సం. వి. అ. పుం. మ్రాను తొలుచుపురుగు, నుసిపురుగు.

ఘుణలిపి. సం. వి. ఇ. స్త్రీ. ఘుణాక్షరము, నుసిపురుగు దొలువఁగా ఏర్పడినయక్షరము.

ఘుణాక్షరము. సం. వి. అ. న.=ఘుణలిపి.

ఘుమఘుమ, ఘుమంఘుమ. వి. ౧. శంఖధ్వనికనుకరణము.

క. ... ఖగే,శ్వరపక్షజనితవాతాం,కురపూర్త్తి
శంఖ మపుడు ఘుమఘుమ మ్రోసెన్. పారి. ౨.
౭౭.

వ.... విజయశంఖంములఘుమంఘుమలు పిరంగుల ధింధిమ్ములు... ప్రబంధ. ౭౮౮.

౨. గుహ మొదలగువానిలో గాలి చొచ్చునపుడు కలుగుధ్వని కనుకరణము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

(నెమిల్లు) సీ. ఘుమఘుమధ్వని గాలి గుహఁ జొరఁ బురి యొకించుక యెత్తి కని తలంచుకొని వంచి. ఆము. ౪. ౧౮౧.

3. ఉఱుముటయందగు ధ్వనికి అనుకరణము.

గీ... మొగిలు,ఘుమఘుమ నుఱిమె ... ఘటికా. ౨. ౪౨.

౪. తరంగములధ్వని కనుకరణము.

సీ. కిన్నరద్వంద్వసంభిన్నపంచమరాగనిర్యన్మహావేగనిర్ఝరాంబు,పతితప్రతిధ్వానభంగోరుఘుమఘుమఘుమఘుమాయితదిశాగోళకంబు..

గీ. ఐనహిమశైలపాదంబునందు ... హర. 3. 3౦.

శా. సాయంకాలనటన్మహానటజటాఝూటాటవీద్యోధునీ, స్ఫాయద్భంగఘుమంఘుమోపమితవాచాచాతురీధుర్యుఁ డై. శుక. 3. ౬౪౧.

ఘుమ్ము=గుమ్ము.

(అధికముగా పరిమళించుటయందలి యనుకరణము)

క. ఇమ్మాడ్కి జనానందక,రమ్ముగ వెన్నెలలు గాయ రంభోర్వసులున్, గుమ్మెతగుడారముల కడ, ఘుమ్మనుకపురంపుజగతిఁ గూర్చుండి తగన్. వాల్మీకి. 3. ౧౦౧.

(వీణాధ్వని కనుకరణము)

సీ. ఆపిమ్మట వియచ్చరీపాణివల్లకీగుంఫస్వరంబులు ఘుమ్మురనియె. వసు. ౫.3.

ఘురణము. సం. వి. అ. న. ధ్వని.

ఘురి. సం. వి. ఈ. స్త్రీ. పందిముట్టె.

ఘుర్ఘుర. సం. వి. ఆ. స్త్రీ. పందికూఁత.

ఘుర్ఘురము. సం. వి. అ. పుం. పందికూఁత.

ఘుర్ఘురి. సం. వి. ఈ. స్త్రీ. ౧. పందికూఁత. ౨. జలజంతువిశేషము.

ఘుర్ఘురించే. సం. అ. క్రి. ఘుర్ఘురధ్వనిచేయు, (పంది) కూయు.

సీ. పడిఁ గుక్కలంటంగ వచ్చిన మెడఁ ద్రిప్పి ఘుర్ఘురించుచు బయల్ కొమ్ముఁ జిమ్ము. మను చ. ౪. ౪౨.

ఘుర్ఘురిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. ఘుర్ఘురధ్వని. ౨. ఘుర్ఘురధ్వని గలవగర్పురోగము.

ఘులంచము. సం. వి. అ. పుం. అడవిగోదుమ.

ఘులఘులారవము. సం. వి. అ. పుం. ఒకజాతి పావురము.

ఘుషము. సం. విశ. (అ. ఆ. అ) ఘోషించునది, శబ్దించునది.

ఘుషితము. సం. విశ. (అ. ఆ. అ) ఘోషింపఁబడినది; ప్రకటింపఁబడినది, చాటఁబడినది.

ఘుష్టము. సం. విశ. (అ. ఆ. అ) ౧. పేనఁబడినది, (త్రాడు) ౨=ఘుషితము. (కల్ప)

ఘుష్టాన్నము. సం. వి. అ. న. సత్రాదులందు భోజనమునకు వచ్చువారు రండని బిగ్గరగా పిలిచి పెట్టినయన్నము, సత్రాన్నము. మను. ౪. ౨౦౯.

ఘుసృణము. సం. వి. అ. న. కుంకుమపువ్వు. (వై ని.)

ఘూ

ఘూకము. సం. వి. అ. పుం-'ఘూ' అని ధ్వని చేయునది-గ్రుడ్లగూబ.

ఘూకారి. సం. వి. ఇ. పుం. కాకి.

ఘూకి. సం. వి. ఈ. స్త్రీ. ఆఁడుగ్రుడ్లగూబ.

ఘూర్జరము. సం. వి. అ. పుం. ఒకానొకదేశము, గుజరాతి.

ఘూర్జరి. సం. వి. ఈ. స్త్రీ. ౧. ఘూర్జరదేశస్త్రీ. ౨. ఒకానొకరాగము.

ఉ... దేవగాం,ధారి వరాళి కన్నడ ధనాసరి ఘూర్జరి పూరి... చెన్న. ౨. ౨౩౬.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఘూర్జరుఁడు. సం. వి. అ. పుం. ఘూర్జరదేశపురుషుఁడు.

ఘూర్ణత్. సం. శత్రు. తిరుగుచున్న.

ఘూర్ణన. సం. వి. ఆ. స్త్రీ=ఘూర్ణనము. (వాచ)

ఘూర్ణనము. సం. వి. అ. న. ౧. భ్రమణము, తిరుగుడు. ౨. కునికిపాటు.

ఘూర్ణమానము. సం. విణ. (అ. ఆ. అ) తిరుగుచున్నది.

ఘూర్ణము. సం. విణ. (అ. ఆ. అ) ౧. భ్రాంతము, తిరుగునది. ౨. కునికిపడునది, తూఁగిపడునది. వి. అ. పుం. ౧. భ్రమణము, తిరుగుడు. ౨. త్రిప్పరోగము. ౩. గ్రీష్మసుందర మనుశాకము ఽ.

ఘూర్ణి. సం. వి. ఇ. పుం. భ్రమణము, తిరుగుడు.

ఘూర్ణితము. సం. విణ. (అ. ఆ.అ) ౧. భ్రాంతము, తిరుగుడుపడినది. ౨. భ్రమితము, త్రిప్పఁబడినది. ౩. ప్రచలాయితము, కునికిపాటుపడినది.

ఘూర్ణిల్లు. సం. అ. క్రి. ౧. తిరుగుడుపడు.

మ...కొం,దల మందెం ద్రిదశేంద్రు పట్టనము పా
తాళంబు ఘూర్ణిల్లె...భార. విరా. ౪.౧౭౨.

౨. ధ్వనించు, మ్రోఁగు.

వ. శుంభుండు త్రిభువనకుహరంబు నిండి నిజసిం
హనాదంబున ఘూర్ణిల్ల విలయసమయనిర్ఘాత
ఘోరంబుగా నార్చె...మార్క. ౬. ౨౦౧.

ఘూర్ణ్యమానము. సం.విణ. (అ. ఆ. అ.) భ్రామ్యమాణము, త్రిప్పఁబడుచున్నది.

ఘృ

ఘృణ. సం. వి. ఆ. స్త్రీ. ౧. కనికరము, దయ. ౨. జుగుప్స, రోఁత.

ఘృణాళువు. సం. విణ. (ఉ) కనికరము గలవాఁడు.

శ్లో. నిష్పాదితం తు కార్త్స్న్యేన భగవద్భిర్ఘృ
ణాళుభిః, సాధూచ్ఛిష్టంహి సర్వం మే ఆత్మ
నా సహ కిం దదే. సం. భాగ. ౪. ౨౨. ౪౩.
(వాచ)

ఘృణావాసము. సం. వి. అ. పుం. కూశ్మాండము, గుమ్మడి ఽ.

ఘృణి. సం. విణ. (న్. నీ. న్) ఘృణ గలవాఁడు. వి. ఇ. పుం. స్త్రీ. ౧. కిరణము, వెలుఁగు. ౨. జ్వాల, మంట. ౩. తరంగము, అల. ౪. నిదాఘము, గ్రీష్మము. ౫, పగలు.(శే.ని.)

ఘృతకోశాతకి. సం. వి. ఈ. స్త్రీ. నేతిబీఱఽ.

ఘృతమండలిక. సం. వి. ఆ. స్త్రీ. హంసపదిఽ.

ఘృతము. సం. విణ. (అ. ఆ. అ) ౧. తడుపఁబడినది. ౨. ప్రకాశించినది, వెలిఁగినది. వి. అ. పుం న. ౧. ఆజ్యము, నెయ్యి. ౨. నీరు. (శే. ని)

ఘృతాచి. సం. వి. ఈ. స్త్రీ. ౧. రాత్రి. ౨. ఒకఅప్సరస్త్రీని.

శ్లో. ఊర్వశీ మేనకా రంభా ఘృతాచీ చ తిలో
త్తమా, సుకేశీమంజుఘోషాద్యాఃకథ్యంతేఽ
ప్సరసో బుధైః.

ఘృతాచీగర్భసంభవ. సం. వి. ఆ. స్త్రీ. పెద్దయేలకిఽ. (వాచ)

ఘృతాహ్వము. సం. వి. అ. పుం- నేతివాసన గల జిగురు కలది-సరళముఽ. (త్రి. ని.)

ఘృతేశి. సం. వి. ఈ. స్త్రీ. ౧. తైలపాయిక, గబ్బిలము. ౨. ఎఱ్ఱచీమ.

ఘృతోదము. సం. వి. అ. పుం. నేతిసముద్రము.

ఘృష్టము. సం. విణ. (అ. ఆ. అ) ౧. ఒరయఁబడినది. ౨. రుద్దఁబడినది. ౩. మర్దితము, మర్దనముచేయఁబడినది. ౪. నూఱఁబడినది.

ఘృష్టి. సం. వి. ఇ. పుం. ౧. పంది. ౨. కిరణము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

స్త్రీ. ౧. ఘర్షణము. ౨. స్పర్ధ, పోటి. ౩. అపరాజిత ♣. ౪. వారాహి, పాఁచితీఁగ ♣.

ఘృష్టిల. సం. వి. ఆ. స్త్రీ. పృశ్నిపర్ణి, కోలపొన్న ♣.

ఘృష్యమాణము. సం. విణ. (అ. ఆ. అ) ఘర్షింపఁబడుచున్నది.

ఘో

ఘోంట. సం. వి. ఆ. స్త్రీ. ౧. పోఁక ♣. ౨. రేఁగు ♣.

ఘోటకబ్రహ్మచర్యకము. సం= తురంగబ్రహ్మచర్యకము.

ఘోటకము. సం. వి. అ. పుం. అశ్వము, గుఱ్ఱము.

ఘోటకారి. సం. వి. ఇ. పుం-గుఱ్ఱములకుశత్రువు- ౧. మహిషము, ఎనుము. ౨. కరవీరము, గన్నేరు ♣.

ఘోటము. సం=ఘోటకము.

ఘోటి. సం. వి. ఈ. స్త్రీ. గోడిగ, ఆఁడుగుఱ్ఱము.

ఘోటించు. సం. స. క్రి. ఊఁచు.

ద్వి. బెడిదంపుఁగోఁటులఁ బిరిగొన్న మెఱుఁగు, లడ
రంగ వదనగహ్వరములు విచ్చి, ఘోటించి
నేలతోఁ గొట్టి...ద్వి.హరిశ్చ.పూ. ౧౯-౬౯
పం.

అ. క్రి. తిరుగు.

క. వేఁటాడుచుఁ బురవీథుల, ఘోటింపుచు వా
రి లెక్కఁగొనఁ డెవ్వరి నీ, యాటోప మొప్ప
నాకపి, కీటంబును ద్రుంచి మమ్ముఁ గృపఁ బ్రో
వఁగదే. మై. ౩. ౩౧.

ఘోటిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. గోడిగ, ఆఁడుగుఱ్ఱము. ౨. పెద్దలోణీశాకము ♣. (దీనికి 'కర్కటి, తురంగి, చతురంగ' అనియుఁ బర్యాయములు గలవు.)

ఘోణా. సం. వి. ఆ. స్త్రీ. ౧. నాసిక, ముక్కు. ౨. మోర, ముట్టె. ౩. ప్రోథము, గుఱ్ఱపుముక్కు.

ఘోణసము. సం. వి. అ. పుం. గోనసము, కొండచిలువ. (వై. ని)

ఘోణి. సం. వి. న్. పుం-ఘోణ(=పెద్దముట్టె) కలది-పంది.

ఘోర. సం. వి. ఆ. స్త్రీ. ౧. రాత్రి. ౨. దేవతాళము, డావరడంగి ♣. ౩. (సాంఖ్య) రజోగుణముగలచిత్తవృత్తి. ౪. (జ్యోతి) ఉగ్రనక్షత్రములయందు వచ్చుసూర్యసంక్రమణము. (వాచ)

ఘోరదర్శనము. సం. విణ. (అ. ఆ. అ) భయంకరము. వి. అ. పుం. గ్రుడ్లగూబ.

ఘోరము. సం. విణ. (అ. ఆ. అ) భయంకరము. వి. అ. న. ౧. విషము. ౨. భయానకరసము. ౩. కుంకుమపువ్వు. పుం. నక్క. (శే.ని)

ఘోరరాసనము. సం. విణ. (అ. ఆ. అ) ఘోరమగుధ్వని గలది. వి. అ. పుం. నక్క.

ఘోరరాసి. సం. విణ. (న్. నీ. న్) ఘోరమగుధ్వని గలది. వి. న్. పుం. నక్క.

ఘోరవాశనము. సం=ఘోరరాసనము.

ఘోరవాశి. సం=ఘోరరాసి.

ఘోరుఁడు. సం. వి. అ. పుం. శివుఁడు.

ఘోలము. సం. వి. అ. పుం. న. నీళ్లు పోయకయే చిలికి చేసినమజ్జిగ, మథితము.

ఘోలి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. గోళి; ఒకజాతికూరాకు ♣.

ఘోష. సం. వి. ఆ. స్త్రీ. ౧. శతపుష్పి, సదాప ♣. ౨. మధురిక, అడవిసదాప ♣. ౩. కర్కటశృంగి ♣.

ఘోషకము. సం. వి. అ. పుం. చేఁదుబీఱ ♣.

ఘోషకుఁడు. సం. విణ. (అ.షి.కా.అ) ప్రకటించువాఁడు, చాటువాఁడు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఘోషణ. సం. వి. ఆ. స్త్రీ=ఘోషణము.

ఘోషణము. సం. వి. అ. న. ౧. ప్రకటించుట, చాటుట. ౨. ధ్వని.

ఘోషము. సం. వి. అ. పుం. ౧. ధ్వని. ౨. ఉఱుము. ౩. చాటుట, పలువురతోఁ జెప్పుట. ౪. గొల్లపల్లె. ౫. ఆవులమంద. ౬. మశకము, దోమ. ౭. చేఁదుబీఱకీ. ౮. కంచు. ౯. (వ్యాక) ఒకానొకవర్ణోచ్చారణబాహ్యప్రయత్నము.

ఘోషయిత్నువు. సం. విణ. (ఉ) ప్రకటించువాఁడు, చాటువాఁడు. వి. ఉ. పుం. ౧. బ్రాహ్మణుఁడు. ౨. వంది, బట్టువాఁడు. ౩. కోయిల.

ఘోషవతి. సం. వి. ఈ. స్త్రీ. వీణ.

ఘోషా=గోషా. (శ.ర,వా)

ఘోషించే. సం.స.క్రి. చాటించు; ప్రకటించు.

వ... నీవిజయంబు పురంబున ఘోషింప గోపాలురం బుచ్చు మనిన ... భార. విరా. ౫. ౨౩౧.

సీ. క్రతువులమొదలిభాగము రుద్రయోగ్యం బటంచు వేదములు ఘోషించుఁ గాన. పరాహ. ౫. ౧౨౧.

అ. క్రి. మ్రోయు, ఘోషిల్లు. (శ. ర.)

ఘోషిలు(ల్లు). సం. అ. క్రి. ధ్వనిచేయు, మ్రోయు.

చ. బెరసి మృదంగనిస్సహణభేరులు ఘోషిల మ్రోయుచున్...భా. రా. సుం. ౪౬౧.

ఘోషుఁడు. సం. వి. అ. పుం. గొల్లవాఁడు.

ఘ్రా

ఘ్రాణతర్పణము. సం. విణ. (అ.ఆ. అ) సురభి, మంచివాసన గలది. వి. అ. న. మంచివాసన.

ఘ్రాణము. సం. విణ=ఘ్రాతము. వి. అ.న. ౧.మూర్కొనుట, వాసనచూచుట. ౨. ముక్కు. (శే. ని.)

ఘ్రాణించే. సం. స. క్రి. ఆఘ్రాణించు, మూర్కొను, వాసనచూచు.

శా. ఉత్సాహంబున నొక్కపాఁడిమొదవై యూథంబు ఘ్రాణించుచున్, వత్సంబై తన వెంట బ్రహ్మ నడవన్ వైకుంఠుఁ డేతెంచి ...భాగ. ౭. ౪౦౦.

ఘ్రాత. సం. విణ. (ఋ. త్రీ. ఋ) ఆఘ్రాణించువాఁడు, వాసనచూచువాఁడు.

ఘ్రాతము. సం. విణ. (అ. ఆ. అ) మూర్కొనఁబడినది, వాసనచూడఁబడినది.

ఘ్రాతవ్యము. సం. విణ. (అ. ఆ. అ) మూర్కొనఁదగినది, వాసనచూడఁదగినది. వి. అ. న. వాసన.

ఘ్రాతి. సం. వి. ఇ. స్త్రీ. ౧. మూర్కొనుట, వాసనచూచుట. ౨. వాసన. ౩. ముక్కు.

ఘ్రాయమాణము. సం. విణ. (అ. ఆ. అ) ఆఘ్రాణింపఁబడుచున్నది.

ఘ్రే

ఘ్రేయము. సం=ఘ్రాతవ్యము.

ఙ

ఙ. సం. ఒకానొకయక్షరము. వి. అ. పుం. ౧. విషయము. ౨. విషయేచ్ఛ. ౩. భైరవుఁడు. (దీనికి తెనుఁగున వ్యస్తప్రయోగము లేదు.)

ఙవనము సం. వి. అ. న. ధ్వని; ధ్వనించుట.

ఙవమానము. సం. విణ. (అ.ఆ.అ) ధ్వనిచేయుచున్నది

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఝా

ఝావకుఁడు. సం. విణ. (అ. వికా. అ)=ఝోత.

ఝావయత్. సం. శత్ర. ధ్వని చేయించుచున్న.

ఝావయమానము. సం. విణ. (అ. ఆ. అ) ధ్వని చేయించుచున్నది.

ఝావయిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ) ధ్వని చేయించునది.

ఝు

ఝుతము. సం=జవనము.

ఝుతి. సం. వి. ఇ. స్త్రీ=జవనము.

ఝో

ఝోత. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) ధ్వని చేయునది.

శ్రీ సూర్యరాయాంధ్రనిఘంటువు

ద్వితీయసంపుటము

సంపూర్ణము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అనుబంధము

(ప్రథమసంపుటమునకు)

అ. ౪. ఏకాక్షరములు కాని మధ్యమపురుష క్రియలకు విభక్తి లోపించి 'రా' పరమందున్నప్పుడు వచ్చునది.

శ్లో. మధ్యమస్థే క్రియార్థే తు నిత్యమత్వమిహేష్యతే, నైకవర్ణస్య తు తథా రయోగస్య తథాగతేః. అథర్వణకారికావళి. క్రియా. ౨౭.

ఉదా: మానరా, చేయరా, పోరా, లేరా.

మ...ఆలకిం, పర యేరా యధరామృతం బొసఁగినన్ మన్నింపరా...సారంగ. ౨. ౧౨౯.

ఉ. ఏలర యాచలం బుడిగి యేలర...మనుచ. ౩. ౯౩.

అందలు. ౨. అర్థము.

వ...అందలుం గ్రమంబునం దేఱిరి ... భార. శల్య. ౧. ౧౦.

క. అనుటయు నాతం డందలు,కును మెలపునఁ జెప్పు...భార. శల్య. ౧. ౧౨.

క. దనుజుఁ బరిమార్చి యందలి,కిని దానవబాధఁ దీర్చి కృతకృత్యుండై...పి. శకుం. ౩. ౧౪౪.

అఖ్యాతి. ౨. భ్రమవిషయమున మీమాంసకమతము. (ఈమతమున 'ఇదం రజతం' అను భ్రమస్థలమున ఇదంపదార్థ మగుశుక్తికి ప్రత్యక్షము రజతమునకు స్మృతి అని జ్ఞానద్వయమును ఈ జ్ఞానద్వయమునకు భేదాగ్రహమును అటులే తద్విషయములకు భేదాగ్రహమును అంగీకరింపఁబడినవి. మఱియును రజతార్థికి ఇదంపదార్థమందు ప్రవృత్తి ఇదంపదార్థరజతములకు భేదాగ్రహము ఇదంపదార్థప్రత్యక్షము రజతస్మృతి అనుకారణత్రయమువలన కలుగును అని సమర్థింపఁబడినది)

అగపడు. ౫. సంభవించు, కలుగు.

క...మగువా బెగడంగ నేల మాయన్నకుఁ జే,టగపడియె నేని జేజేల్, ముగురును గడ లేనిగోరములపాల్గాకే. అచ్చ. రా. ౬౪. ౪౭.

అగలించే=అగల్చే.

(పెల్లగించు.)

ఉ... నామనసుపాఁ తగలించి ... విక్ర. ౪. ౧౦౪.

అగ్గువ.

గీ. చాటఁ గాఁ బంచె నతఁడు రాక్షసుల కల్లఁ, గ్రోఁతిమాంస మగ్గువ యయ్యెఁ గొనుఁ డటంచు. రామా. ౪. ౨౫.

అడరు. అ. క్రి. ౧౦. పడు.

గీ. అట్లు వచ్చునాగదఁ గని యచటియోఘ,లలికి తమతమమీఁదన యడరుననియుఁ, దలఁచి యొదిఁగిరి రారాజుఁ దలఁప రైరి, ప్రాణభయ మెట్టివారిఁ గీడ్పులుపకున్నె. భార. భీష్మ. ౩. ౫౭.

అణుజే. వి. ౨. ఈఁకరాల్చినపక్షి.

గీ. గూఁటిగువ్వన నణు జనఁ గురు జనంగ, నీఁకరాల్చినపక్షి యా నిందుమౌళి. ఆం. భా. ౨. ౯౪.

అధ్యాహారము. ౧. అర్థము.

(బుధునివర్ణనము)-సీ. ప్రతిబింబమోకాని రజనివల్లభున కధ్యాహారమోకాని యమృతరుచికి. కాశీ. ౪. ౧౯౧. (ఇట 'ప్రతిబింబము, సాటి' అని భావము)

అనిర్వచనీయఖ్యాతి. సం. వి. ఇ. స్త్రీ. భ్రమవిషయమున అద్వైతమతము. (అనిర్వచనీయ మనఁగా సదసద్విలక్షణము. 'ఇదం రజతం' అను భ్రమస్థలమున రజతము ప్రతీత మగుటవలన అసద్విలక్షణము. ప్రమోత్తరమున బాధింపఁబడుటవలన సద్విలక్షణము. కావున సదసద్విలక్షణమై శుక్తియందు రజతము విశేషణముగా భాసించును)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అనుచే.

అనిచిపుచ్చు=అనుమతించి పంపు, అంచిపుచ్చు. భార. శాం. ౩. ౩౮.

అనుగలము. వి. ఆశ్రయము, స్థానము.

క...ఉదారుండు లేమి కనుగల మయ్యెన్. దశ. ౫. ౬౧.

అనుప్రాసము.

సీ. ముక్కంటిదరహాసమున కనుప్రాసంబు ...గీ ...మంత్రియన్నయ దేవయ్యమహితయశము. భీమ. ౧. ౫౩. (ఇట 'ప్రతిబింబము, సాటి' అని భావము.)

అనుభాష. సం. వి. ఆ. స్త్రీ. అనువాదము.

సీ...నలువశుద్ధాంతంబున కనుభాష...గీ...మంత్రియన్నయదేవయ్యమహితయశము. భీమ. ౧. ౫౩. (ఇట 'ప్రతిబింబము, సాటి' అని భావము.)

అనుమానపడు. మి. అ. క్రి. అనుమానమునొందు, అనుకొను, ఊహచేయు.

ద్వి. ననుఁ జూడ రావని నాలోన నేను, ననుమానపడఁగ నేఁ డనుకూల మాయె. ద్వి. శ. సా. ౧. ౪౮౨ పం.

అన్మానించే. అ. క్రి. ఆలోచన కలవాఁడగు.

మ...మన మానఁడముఁ బొందెనిట్లగుడు నన్మానించి యే నత్తఱిన్, గనుదో యల్లన విచ్చి మేదినియు నాకాశంబునుం జూచితిన్. దశ కు. ౯. ౫.

('అన్మానించు' అనుసంశ్లిష్టరూపము 'అనుమానము' తెనుఁగనుటకు సాధకము. చూ. అనుమానము)

అన్ను. వి. ర. కన్య.

ఉ. అన్ను తలంచు రూపము హితాళి తలంచుఁ గులంబు తల్లి దా, నెన్ను నువస్తువుల్ వరుల నేర్చుతఱిన్...వక్కలంక వీరభద్రకవి కృత కుమారసంభవము. కవులచరిత్ర. ౩. ౩౯౬ పా.

శ్లో. కన్యా వరయతే రూపం మాతా విత్తం పితా శ్రుతం, బాంధవాః కులమిచ్ఛంతి...

అన్నువు.

(స్త్రీ.)

ఉ. అన్నువులార నావలపు నంగడిఁ బెట్టకురమ్మ ...ప్రదీపచరిత్రము. ౪. ఆ. కవులచరిత్ర. ౩. ౪౬౩ పా.

అన్వాదేశము.

(బుధునివర్ణనము)-సీ. వినిమయంబో కాని వినువకన్యాదేశమో కాని యత్రినేత్రోద్భవునకు. కాశీ. ౪. ౧౯౧. (ఇట 'ప్రతిబింబము, సాటి' అని భావము.)

అభిధాంతరము. సం. వి. అ. న. మాఱుపేరు, నామాంతరము.

(బుధుని వర్ణనము)-సీ. అభిధాంతర మొకాని యరవిందవైరికి...కాశీ. ౪. ౧౯౧.

సీ...అమృతాంబునిధి కభిధాంతరంబు. గీ...మంత్రియన్నయదేవయ్యమహితయశము. భీమ. ౧. ౫౩. (ఇట 'ప్రతిబింబము, సాటి' అనిభావము)

అమ.

(కొన్ని పురుషనామములతుదను 'అయ'కు మాఱుగాఁ జేర్పఁబడును.)

ఉ. ఆనరసింగభూపతి... కాంచె...భానునిభతేజునిఁ గృష్ణమరాజు నున్నతిన్. కళా: ౧. ౮౪, ౫౨.

అలుచే. వి. తిరస్కారము.

సీ. అలు చన నెల్లిద మనఁ జౌకయనఁ దిరస్కారంబు రాజిలు...ఆం. భా. ౧. ౧౩౪.

అల్లెదము. వి. మత్స్యవిశేషము.

గీ. అల్లెదం బుప్పఁజేఁపయు గొల్లదొందు, పరిగె

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రోయ్యాదియగుమీలఁ బట్టు నతఁడు. హంస. ౪. ౧౮౬.

అవధరించే. స. క్రి. ౫ (గ్రంథాదులు) రచించు.
గీ. బాలసఖుఁడవు శైవప్రబంధ మొకటి, యవధ
రింపుము నాపేర నంకితముగ. హర. పీఠి. ౧౨.

ఆట్లఁడు. విణ. ఖలుఁడు, ఉలిపికట్టె. (ప్రా)
సీ...ఖలుం డొప్పు నాట్లఁ డనంగ నులిపికట్టె,
యనఁగను బొట్లనీ యనఁ జెట్లకొఱవి నా...
ఆం. భా. ౩. ౧౩.

ఆడు. అ. క్రి. ౬. కాఁడు, గ్రుచ్చుకొను.
రగడ. చుఱుకు మనె వే ఱొక్కచోటఁ గంటక
మాడ. మనుచ. ౩. ౮౪.

ఆణి². వి. (సం. ఆణిః). ఇరుసుతుదిచీల.
సీ. చీలజంజడ యాణి చిలుక యంచనఁగ సం
ధానితకీలాఖ్య తనరు చుండు. ఆం. భా. ౨.
౨౦౩. (ప్రాఁత ప్రతి. పా.)

ఆత్మఖ్యాతి. సం. వి. ఇ. స్త్రీ. భ్రమవిషయమున క్షణికవిజ్ఞానవాదులయొక్కయు సౌత్రాంతికుల యొక్కయు మతము. (ఈమతమున భ్రమస్థలమున ఇదంపదార్థ మగు బాహ్యశుక్తియందు బుద్ధిరూపాత్మయొక్క ధర్మ మగురజతము-అనఁగా రజతాకార మగుజ్ఞానము-విశేషణమై భాసించును. అనఁగా ఆంతరజ్ఞానరూప మగురజతము అబహిస్థమైనను బహిస్థమువలె భాసించును.)

ఆరము. వి. (సం. ఆరామః) ఆరామము.
చ. మలయసమీరణాభిహతి మ్రాఁకుల నాకులు
డుల్లి డుల్లి క్రొమ్మొలకలు సాగి సాగి విరిమొ
నలఁ గెందలిరొత్తి యొత్తి కుట్మలములు గ్ర
మ్మి క్రమ్మి కుసుమంబులు వాసన కెక్కి యె
క్కి గుత్తులుకొని పండిపండి వినుతుల్ దగ
నారము లొప్పె నామనిన్. కు. సం. ౪.
౪౪౩.
సీ. ఏపునఁ జెలరేఁగి యేయుమనోజన్మ చెఱకువిల్
రెండుగా విఱిచి వైతుఁ, బలువలై పలుకుచి
ల్కలనాలుకల మ్రుల్లు విఱిచి యారములలో
వెడల నడుతు, మదమున మ్రోయుతుమ్మెదలఁ
జంపకలతాంతములలో మునుఁగంగఁ దఱిమి
వైతుఁ, దగులమై వీతెంచుపక్షిణాకాగంధవ
హు మహేంద్రనివాఁతఁ ద్రోతు. గీ. నేటి
కులికెదు నాయట్టిపోటి కలుగ, వెలఁది నీమది
లోపల వెఱవకుండు, మమ్మ ధైర్యంబు వదల
కు మమ్మ యెందుఁ, గత్తలము గల్గ మేనికిఁ గల
దె బాధ. (విక్రమసేనము. ౨. ఆ. కు. సం.
౪. ౪౪౩. వ్యాఖ్య.)

ఆరుణము. సం. విణ. (అ. ఈ. అ) అరుణునకు సంబంధించినది. వి. అ. న. ఆరణ్యకము, వేదము నందలి యొకభాగము.
మ. తుల లేకుండుస్వరూపరూపగుణభూతుల్దోఁ
చె నేతచ్ఛ్రుతి, న్దల మై లో వెలిఁ దానె
యున్కిఁ దెలిపె న్నారాయణం బారుణం,
బులసామాన్యవిశేషరీతి నిఖిలంబు న్శబ్దజాలం
బు నిర్మలనారాయణశబ్దమందునె తుదం బ
ర్యాప్తమయ్యె న్స్మృతిన్. ఆము. ౩. ౧౧.
గీ. త్రిసరకాస్వాదభవమదోద్రేకలహరి, ధరణి
దేవుఁ డామోజ మత్తా వహించి, యారుణా
లు పఠింపంగ నాలకించి, శంబరారాతి రతి
చేయి చఱచి నవ్వు. శివరా. ౩. ౧౪. (ఆర
ణాలు. అపముద్రి.)

ఆర్పు. వి. ౨. సింహనాదము.
సీ. ఆర్పు బొబ్బ యనంగ నగు సింహనాదంబు...
ఆం. భా. ౨. ౨౨౩.

ఇఁక.
చ...ఇందువై, నిఁగఁ బసిగోల గోలతన మేలను
మే లనుకూల మయ్యెడిన్. శకుం. ౨. ౧౪౦.

ఇరుచఁబడు. అ. క్రి. కుదియఁబడు.
ఉ...తల యల్లనఁ గాళ్లకు నందియంది లోఁ,చ
క్కికి నొక్కి నొక్కి యిరుచంబడ గుమ్మడి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మాట గట్టి వీ,పెక్కు దువాళిచేసి చలి యి
క్కడ నక్కడఁ బెట్టు వేసువన్. క్రీడా.
౪౫.

ఉగ్గు³. వి. (క. ఉగ్గు) అవ్యక్తవచనము.

ఉ. ఉల్లముఁ జూపుమాపు లన నొల్లనియుగ్గులు
విచ్చుసిగ్గులున్...కావ్యా. ౨. ౬౩.

ఉపరి. సం. అవ్య. మీఁదిది.

సీ. అటమీఁదఁ దారల కన్నిటి కుపరి యై రెండు
లక్షలశుక్రుఁ డుండి...భాగ. ౫. ౨. ౭౭.

క. మునిసప్తకమున కెగువం,దనరుచు...శింశుమా
రచక్రం,బనఁగా నిన్నిటికి నుపరి యగుచుం
డు నృపా. భాగ. ౫. ౨. ౬౨.

ఉప్పు². వి. ౨. ఊషరక్షేత్రము, చాటినేల.

సీ. చాడు కారపుమన్ను చవు డననూషరమృత్సం
జ్ఞ దోఁచుఁ దత్పృథివిపేరు,లుప్పనఁ జౌ
డన నూసర యన నొప్పు...ఆం. భా. ౨. ౬౩.

ఉరలు¹. అ. క్రి. ౩. వగులు. (చూ. గుబ్బు)

వ...పెనుబొబ్బలం బ్రహ్మాండకటాహంబు నిర్భ
రంబై గుబ్బు గుబ్బని యురల... భాగ. ౭.
౨౦౭.

ఉరి. వి. ౩. చోరసాధనవిశేషము.

చ...కొ,య్యయు నురి క్రొంకి నారసము... దశ
కు. ౫. ౬౨.

ఉఱు⁴. వి. పాము ఉఱుకునప్పుడు పుట్టెడిధ్వని.

ద్వి. మెఱుఁగుఁగోఱలురల వల్మీకముల్ వెడలి,
యుఱు పుట్టఁ గోమలను ఱికి...ద్వి. హరిశ్చ.
పూ. ౧౯౬౨ పం.

ఉల్లసమాడు. స. క్రి. ౨. పరిహాసముచేయు, గేలి
గొను. భార. శల్య. ౨. ౨౧౫. (సం. భార. శల్య.
౫౪. ౭.)

ఊడిగెము=ఊడిగము.

సీ...కిన్నరాంగన లూడిగెములు సేయ. చిత్ర
భా. ౪. ౫౯.

ఊసర. వి. (సం. ఊషరః.) ఊషరక్షేత్రము, చాటి
నేల. ఆం. భా. ౨. ౫.

ఎక్కించు. స. క్రి. ౭. (నారిని) సంధించు, కూర్చు.

శా.... ధా,త్రీశోత్తంసముఁ విల్లు వంచి గొనయం
బెక్కించి...చంద్ర. ౩. ౫౬.

ఎడ¹. విణ. ౪. ఎల, లేఁతది. (చూ. ఎడనీరు.)

వ...గుత్తులయెడచిగుళ్లు... కేయూర. ౪. ౫౦.

ఎల్ల².

గీ...ఎల్లపురుషుఁడు. కవిక. ౫. ౧౪౩.

ఎసలారు. (ఇది ఉభయయతులలోనిది. చూ. కా
వ్యా. ౮. ౬౯.)

ఏగాని. వి. ౨. రెండుదమ్మిడులు. (వా)

ఏడుచేకొను. అ. క్రి. (ఏడుచు+కొను-స్వార్థ
మున.) రోదనముచేయు, విలపించు.

ద్వి...ఆకోమలాంగి,తననాథుఁ బేర్కొని తా
నేడ్చుకొనుచు. ద్వి. నల. ౪. ౩౯౪. పం.

ఏనాఁడు=ఎన్నఁడు.

ఏఱు².

గీ. అరయ నుపహతి వాటిల్లినట్టిచోట,నాజ్యతై
లాభ్యుపేతభాండావలులకు,నేర్లనీళుల నొం
డె వేనీళ్ల నొండెఁ,గడువఁ దాఁ దోమిన నొం
డెఁ గలుగు శుద్ధి. మార్క. ౩. ౧౫౪.

ఒకానొక్క=ఒకానొక.

క... ఆలలనామణి కాఁగ,య్యాళి నొకానొక్క
వేళ ... పాటలన్ దగ నేర్పన్. శుక. ౧.
౪౩౩.

ఒక్కాస్తి. విణ. ఒక్కపరిమాణము గలది.

గీ. ఉచితనిజభాషణంబుల నొంటియొంటి,హస్త
మునఁ బూని యొక్కాస్తిబెస్తబిడ్డ,లందలము
నిల్పి రవనిపాలాగ్రసీమ. రా. వి. ౨. ౪౪.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఒడిదారము.

సీ. చెలువంపు నెఱికకుచ్చెలలపైఁ బచ్చరామొగ
పులమొడిదారములు వొసంగ. రఘునాథరామాయణము. ౨. ౧౦౮.

ఒడ్డాణము=ఒడ్డియాణము. ౨. ఆసనవిశేషము. శివయో. ౩. ౭౪. (చూ. గొడ్డగము.)

ఒనగూడు. స. క్రి. ౫. (రతియందు) కలియు.

ద్వి. ఉండితి నిన్నాళ్లు నొకరీతి నింక, నుండు టే
గతి వాని నొనగూడ కింతి. ద్వి. పరమ. ౫. ౪౨౦ పా.

ఓరపోవు. అ. క్రి. ౩. ప్రక్కకుఁ బోవు, తొలఁగు.

చ. కదిసిన నోరపోయి...వాసిష్ఠ. ౧. ౭.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అనుబంధము

(ద్వితీయసంపుటమునకు)

కంటసరులు. వి. బ. ధాన్యవిశేషము. హంస. ౪. ౧౨.

కక్కసపడు=క్రక్కసపడు. అ. క్రి. (కక్కసము + పడు) ఇతరులయెడ కఠినముగా ప్రవర్తించు. (బ్రా.)

కట్టువ. వి. పక్షులు మున్నగువానిని బట్టుటకై ఒగ్గినయొకవిధ మగుఉచ్చు.

గీ. జారకిరిపంక్తులకు మోటు సరసశశక, ములకుఁ గట్టువ యుపకాంతముఖ్యచటక, సంఘములకును గుబ్బిక శంబరారి, ఘోరరణహారిజయభేరి ఘోషనారి. హంస. ౨. ౭౩.

కనలు. స. క్రి. కోపించు.

గీ. ఒకతె వృద్ధకు మధుమూల్య మొసఁగుటరయ, లేక కొమ్మని మఱియొక్కరూక యొసఁగె, నొకతె గ్రోలియుఁ మైరేయ మెల్ల లెక్క, మరల నిమ్మని దాని వేమఱును గనలె. శుక. ౩. ౧౨౦.

కన్నియ^2(న్నె). వి. (సం. కర్ణీ.) పసువులను గట్టుట కుపయోగించునొకవిధ మగుత్రాడు. (వా)

కన్ను.

కన్నెఱ(ఱ్ఱ)=కోపము.

రగడ. తలిరుబోఁడి నీతలఁపునఁ గన్నెఱ, వలదు తేనెలకు వంపకు గన్నెర. రాజ.చ.౨.౧౪౯.

కప్పడికంబళి. వి. (కప్పడి=కప్పడి అనుగ్రామము-అని. బ్రా) కప్పడిగ్రామములో నేసినకంబళి.

ద్వి. గద్దెకంబళ్లు కప్పడికంబళ్లు...పండితా. పర్వ. ౩౪౬ పా.

కప్పురము.

కప్పురబాగాలు=తావిపోఁకపలుకులు.

సీ. కడు మంచిపోఁకలు కండ్రికల్ గావించి యుడుకుజలంబుల నునిచి నాన్చి, యెత్తి కొండొక యార్చి యొసఁగ మాకందవృంతోత్థనిర్యాసమం దూరఁబెట్టి, కర్పూరజలములఁ గలయఁగఁ దడిపి శ్రీఖండచూర్ణంబుతోఁ గలిసినట్టి, కస్తూరియసలునఁ గదియించి యుడికించి యేనియు నుడికింపకేని నీడఁ. గీ. బఱచి యాఱఁగఁబెట్టంగ వలయు నివి యె, సంగుఁ గప్పురబాగా లనంగ వీని, వీడియముతోడ సేవింపఁ బెరుఁగు సుఖము, వదనరుజలు డాఁకొనవు దీపనము గలుగు. (చి. ని)

కమరు^{1}, అ. క్రి. ౨. అఱుగు, జీర్ణమగు.

క. బడబాగ్న్యనలాగస్త్యులు, కుడిచినకుడు వఱుగఁ జేసి కుశలప్రదుల, య్యేడు మాకు ననుచు వలచేఁ, గడుపు నిమిరి చదువ గట్టికంట్లుం గమరున్. విజ్ఞా. ఆచా. ౭౨.

కయి^{4}=**కై**^{4}.

కలవరించు. స. క్రి. (నిద్రామోహాదులచే) మైమఱచి పలుకు.

ఆ...రేయి నా ప్రక్కలోనుండి, కలవరించ లేదె చెలుల నెల్ల. శృంగారరాధామాధవసంవాదము. ౧. ౪౧.

కాక్షము. సం. విణ. (అ.ఈ.ఆ)-కోపాదులవలన-కుచ్చితపుఁజూపు గలది.

కాలికము. సం. విణ. ౪. కాలమం దైనది.

కావలి. వి.

క. దేవుఁడు సాత్యకిఁ గనుఁగొని, నావచ్చినయంతదాఁక నగరమునకు నీ, కావలి సుష్ఠు సురబల, దేవసహాయుఁ డవు వైనతేయుని నెక్కన్. ఉ. హరి. ౬. ౧౫.

కిఱుకు^{2}. వి. త్రిప్పు.

చ. కిఱుకులఁ బెట్టి వీరి నడకించి లోలఁగుద మన్న వట్టిక, కుక్కతిలియ...జై. భా. ౬. ౨౩౪.

కిఱుకుపాడుచు=తిరుగు. భాగ. ౧౦ పూ. ౩౫౬.

కు. ౩. దేశకాలములందు అవధిని తెలుపును.

(దేశమునకు.)

ఉదా: పదిగజముల కొక్క మొక్క చొప్పున నాట వలయును.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

(కాలమునకు)

క...ఏ, డెనిమిదివసములకు నిట, సనుదెంచుక్
...భార. శాం. ౬. ౫౬౬.

కుంచిక. ౭. తూలిక. (కే. ని)

కుందు. స. క్రి. ౮. నఱకు, ఖండించు.

ఉదా: చొప్ప కుంది మాడకు వేయుము. (వా)

సీ. వండఁగాఁ గుందినవడువున మావటీల్ పాడిపిం
చి రిభముల విడిచి హయల. చంద్రా. ౬.౧౦౦.

కువ్వైన=గరగడ. (చి. ని, వా)

కెరలు. అ. క్రి. ౯. ఎగురు, ఎగయు. (చూ. కెర
లుచు. ౧. అర్థము)

వ...వసంతసారథి తిన్ననై యున్నక్రొన్ననముని
కోలఁ గదల్చి యదల్చినం గెరలి చెరలుకొట్టు
చు మిన్నులపైఁ బాఱుచిలుకవారువంబుల...
శ్రీరం. ౨. ౨౯౫.

కేరియ=కేరింత.

కేరియల్వాఱు=కేరింతలుగొట్టు.

ఉ. జీటిక కల్లు ద్రావి మదసింధురగామిను లన్ని
కేరియ,ల్వాఱుచు గాడుగీతములు వాడుచు
...కు. సం. ౬. ౭౦౨.

కేరు. స. క్రి. ౪. చెప్పు.

ఉ. కేరును గేతకి న్మొగలి గేదఁగి యంచను పేరు
లు...ఆం. భా. ౨. ౭౯.

కేళిక. వి. ౨. నాట్యవిశేషము.

ద్వి. కోలాటమును బాత్ర గొండ్లి పేరణియుఁ,
గేళిక జోకయు లీల నటింప. బస. పు. ౧.
౫౨౯ పం.

కై [4]=కయి[4]. వి. కుక్క మొఱుఁగుట కనుకరణము.
(దీని ఆమ్రేడితరూపము 'కైకై')

మ. కరుణాహీనత రాల రువ్వఁగను గైకైశబ్ద
ముల్ సేయుచుక్. బ్రహ్మో. ౨. ౧౩౦.

కొయ్య. వి. ౫. చోరసాధనవిశేషము.

చ...భ్రమరమ్ములక్రోలును మైలమందుఁ గొ,య్య
యు నురి గ్రొంకి నారసము నాదిగఁ గల్గినసా
ధనంబు ల,న్నియు...దశా. ౫. ౭౨.

కోవెల[1]. వి. ౨.దీర్ఘదేవాలయము, పొడవుగా నుం
డు దేవాలయము.

సీ... దేవళంబు నా దేవాలయాఖ్య యై తేజరిల్లు,
గుడి కోవెల యనంగ నడకు వర్తులదీర్ఘ దేవా
లయములు...ఆం. భా. ౨. ౧౬.

క్రమ్మఱ, క్రమ్మఱఁగ. ౧. అర్థము.

మ... వే,దవిశుద్ధాక్షరపంక్తిఁ గ్రమ్మఱఁగ వేధం
జేర్చెనో నాఁగఁ ద,ద్భువనం బబ్ధిసితాంబు
బిందు లలమం బ్రోద్యద్రుచిం దాఁటవే. ఆము.
౪. ౧౭.

క్రాయు. స. క్రి. ౩. దంచు.

వ...మాటిమాటికిఁ గొరవివిరిగుత్తిపై వ్రాలి యె
గయుభసలపంక్తిఁ గొమ్మ పుష్పమంజరులు
గ్రాయుముసలం బని గుసగుసలాడుచు...రా.
వి. ౩. ౧౧౪.

గడ్డ. వి. ౫. కరుడు, గట్టిపడినముద్ద.

ఉదా: అన్నపుగడ్డ, బెల్లపుగడ్డ, మొ.

గడ్డకట్టు=కరుడుగట్టు, ముద్దగట్టు.

(వ్యవ) అన్నము గడ్డగట్టినది.

గిజిగాఁడు. వి. ౨. పచ్చపిట్ట, హరితము. (శ. ర-
౧. అర్థములోని. వి. సం. ౧. ౧౩. మనుచ. ౧. ౩౬.
ఇట చదువుకొనవలెను.)

గులిమితె(త్రె)డ్డు. వి. (గులిమి + తెడ్డు.) గులిమి
తీసికొనుటకై వెండి లోనగువానితో చేసినతె
డ్డువంటిసాధనము.

గులివి=గులిమి. (వా)

గువిలి=గులిమి. (వా)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తప్పొప్పుల పట్టిక.

(ప్రథమసంపుటమునకు)

పారట.	ప్రక్క.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
27	1	23	అంటుసంటులు	అంటుసొంటులు
29	2	13, 14	ఆండె. చూ. అండియ. ఆండెము. చూ. అండియము.	“అండియ, అండియము” పదములలో ‘డె’ బ్రాకెట్టులో నుండుటచేత ఈరెండుపదములు లేవనుకొనవలెను.
41	2	34	దూరనఁగోల	దూరసగోల
46	2	29	గిటకిటన	గిటగిటన.
49	1	18	అంపవెల్లి.	అంపవెల్లి. వి.
,,	2	16	కొలువన	కొలుపన
51	2	13	అంబుకూఁర్మము=	అంబుకూర్మము. సం=
55	1	25, 26	౨. నిర్దేశము లేమిని దెలుపును. ‘ఏని, అయినను’ అనునర్థము ఇచ్చును.	౨. ఎట్టు, ఏమి, ఎన్ని, ఎవఁడు, ఏది మున్నగుశబ్దములకు అనుప్రయుక్తమై ‘అయినను’ అనునర్థము నిచ్చును.
111	2	32	అడిగొట్టు. వి.	అడిగొట్టు. విశే.
132	2	30	సీ.	గీ.
147	2	27	అధవా.	అథవా. ఈపదము సోదాహరణముగా 135.పారటలో ‘అథర్వఁడు’ పిమ్మట చదువుకొనవలెను.
,,	2	28	అధవా	అథవా
150	1	22	సీ.	గీ.
197	1	20, 21, 22, 23	అన్యథాఖ్యాతి. సం...గ్రహించుట.	అన్యథాఖ్యాతి. సం. వి. ఇ. స్త్రీ. భ్రమవిషయమున తార్కికమతము. (ఈమతమున‘ఇదంరజతం’అను భ్రమస్థలమున ఇదంపదార్థ మగుశుక్తియందు రజతము తాదాత్మ్యసంబంధముచే-రజతత్వము సమవాయసంబంధముచే - విశేషణమై భాసించును.)
212	1	1	అపా.	అప
243	2	13, 14	క. భూవల్లభకార్యార్థుల,మై వచ్చుటఁ జేసి. జై. భా. ౭. ౨౦౭.	ఈభాగము లేదనుకొనవలెను.
253	2	6, 7	౨. స్త్రీనామముల తుదనుజేర్పఁబడును. ఉదా: సీతమ్మ, వెంకమ్మ.	౨. స్త్రీనామముల తుదను కొన్ని పురుషనామముల తుదను జేర్పఁబడును. ఉదా: సీతమ్మ, వెంకమ్మ, కృష్ణమ్మపంతులు, మొ.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పుట.	ప్రక్క.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
280	1	34	౨. ఇమ్పుట, దానము.	౨. ఇమ్పుట, దానము. అర్పణచేయు=(అర్పణము + చేయు) ఇమ్పు. భీమ. ౫. ౩౦.
339	1	22	అవి. వి.	అవి. సం. వి.
356	1	11,12,13	అసత్ఖ్యాతి.సం....జగ్భ్రాంతి, మొ)	అసత్ఖ్యాతి. సం. వి. ఇ. స్త్రీ. ౧. భ్రమవిషయమున శూన్యవాదిమతము. (ఈమతమున 'ఇదంరజతం' అను భ్రమస్థలమున శశశృంగమువలె నత్యంతాసత్తగురజతము ఇదం పదార్థమగు శుక్తియందు విశేషణమై భాసించును.)
371	2	1	ఆంత్రి	ఆందో
380	2	7	(అ. ఈ. అ.) ౧.	(అ. ఆ, ఈ. అ.)
,,	,,	8	౨. అకాలమందుఁ బుట్టినది.	(అ. ఈ. అ.) అకాలమందు పుట్టినది.
,,	,,	10, 11	ఆకాలికి. సం. వి. ఈ. స్త్రీ-పుట్టినవెంటనే నశించునది-విద్యుత్తు, మొ॥ పు.	ఈపదము చదువుకొననక్కఱలేదు.
382	2	14	ప్రాఁతనై	పోతనై
432	1	2	గా చెంగవెరసి	గాఁ జెంగవెరను
436	2	29	కలదు)	కలదు) తపతీ. ౧. ౫౯.
433	1	31	(అ. ణికా. అ)	(అ. ణ్యకా. అ)
442	2	23	రాలుఁగాయ	రాలుగాయ
454	2	4	ఆఱుచే^{1}=ఆర్చె^{1}.	ఆఱుచే^{1}=ఆర్చె^{1}. చిత్రభా. ౭. ౯౧.
463	2	1	ఆలో	ఆళ.
483	2	28	ఆహూతప్రపలాయి. సం. వి. న్. పుం.	ఆహూతప్రపలాయి. సం. విశే. (న్. నీ. న్.)
438	1	4	అనతిదూరమున, సమీపమున)	అనతిదూరమున, సమీపమున; సులభముగా, సులువుగా.)
,,	1	22	భార. శాం. ౬. ౩౭౭.	భార. శాం. ౬. ౩౭౭. ఉ. ఇంతుల నేఁచుపాతక మదింతట నంతటఁ బోదు...వసు. ర. ౨౯.
500	2	9	ర. ఇది అనుదానియర్థము నిచ్చును.	ర. ఇది, ఇవి అనునర్థముల నిచ్చును.
,,	,,	17	ఆము. ౬. ౨౯.	ఆము. ౬. ౨౯. చ. వివిధములైన యశ్వములు వేలతరంబులు నీరుద్రావుచు,న్నవియును బోవుచున్నవియునైనవి యారయ నిందులోపలన్, సవనహయంబువచ్చుట కనంబడదు...జై. భా. ౨. ౧౬.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తప్పొప్పుల పట్టిక.

పుట.	ప్రక్క.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
506	2	16	ఇక్కపట్టు.(√ ఇక్క)	ఇక్కపట్టు.వి. (√ ఇక్క)
508	2	1	ఇక్ష్వా	ఇగి.
,,	,,	10	ఇక్ష్వాకువు.	ఇక్ష్వాకు(వు).
,,	,,	11	లలో నొకఁడు.	లలో నొకఁడు. సీ. మనువు నిక్ష్వాకు వేఁడిన...వై జ.౧. ౨౭.
515	1	26	ఈవిమ్రాను, ఈవుల మొదవు,	ఈవిమ్రాను, ఈవుల కెంపు, ఈవుల మొదవు,
545	2	20	శైత్యము.	శైత్యము. విణ. శీతలము.
,,	,,	22	శీతంబు...	శీతంబు గుణిగుణాఖ్యలఁ దగు.
546	1	8	లువ. ఆం. భా. ౧. ౭౧.	లువ. విణ. శీతలము. ఆం. భా. ౧. ౭౦.
549	1	4	ఇసుకదొందు.	ఇసుకదొందు. వి.
560	2	9	జ: ఈఁత ౩.	జ: ఈఁత౩, ఈనిక.
568	2	9, 10, 11	(అ. ఆ. అ-స్త్రీలింగమున ఈకారాంతము (ఉదా: ఈశ్వరీంసర్వభూతానాం. శ్రీసూక్తము అని వాచ.)	(అ. ఆ. అ-శే. ని.)
586	1	29	(శ. ర)	(శ. ర) పరమ. ౫. ౧౭౫.
597	1	18	జ: ఉడికించు,	జ: ఉడికించు, ఉడికిల్లు,
608	2	22	భాను. ౪. ౨౩.	భాను. ౪. ౬౩.
669	1	16	(ఆ.	(అ.
675	2	10	సీ.	గీ.
677	1	14	జ: ఉప్పు,	జ: ఉప్పు, ఉప్పుఁబడు,
698	1	6	కోఁతిఉబ్బు	కోఁతి, మొ. ఉబ్బు
702	2	23	ఉల్క.	ఉల్క(ము).
713	2	9	అని. ౧. ౭౩.	అని. ౧. ౭౩. జ: ఉస్సురస్సురు.
715	2	22	జ: ఊఁగాడు,	జ: ఊఁక౨, ఊగాఁడు,
723	1	16	(క. ఊడె) వి.	(క. ఊడె)
749	2	10	సీ. ఇది	సీ. ఇవి
765	2	32	(చూ. ఎగ్గడికత్తె)	(చూ. ఎగ్గడికత్తె) జ: ఎగ్గడికత్తె, ఎగ్గడికాఁడు, ఎగ్గడీఁడు.
781	1	34	మల్లబంధవిశేషము.	పదిరెండు పరువములలో నొకటి. (పదునాల్గువిసరులలో నొకటి అని హంస. ౧. ౨౦౬.)
782	2	2,3,4,5,6	వ. ఎడమడుగుపరువడి కుడియడుగుపరువడి కదలుపరువడి...కాళ్ల నిల్కడయు నృసింహంబును నాది యగుము	వ. ఎడమడుగు పరువడి కుడియడుగు పరువడి... మొదలుగాఁగల పదిరెండు పరువడులును...ప్రబంధ. ౨౭.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పుట.	ప్రక్క.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
			ప్పదిరెండువిన్నాణంబులనాణెంబు పరీక్షించి...హంస. ౧. ౨౦౬. ప్రబంధ. ౫౭.	వ. ఎడమడుగుపరువడి కుడియడుగుపరువడి కదలుపరువడి...ఇవి మొదలైన పదునాలుగువిసరుల మర్మంబుఁ జూచి...హంస. ౧. ౨౦౬.
834	2	18	భార. శాం. ౬. ౩౭౩.	భార. శాం. ౬. ౩౭౩. ఉ... సోమశర్మ పేరింట నెసంగు ... శుక. ౨. ౧౪౪. మనుచ. ౩. ౭౦.
840	2	10	పడు - ఈద్రావిడపదమును బట్టియు. శ. ర. నుబట్టియు సబిందుకముగా గ్రహింపఁబడినది. నిర్ధారక ప్రయోగములు కనఁబడలేదు) బాధించు.	పడు.) బాధించు. ఉ. ఏఁచునుపేంద్రునింబడక మిమ్మని రుక్మిణి మున్న దేవుఁడుం, బూఁచిన పూఁపు దప్పటకుఁ బోకలఁ బోవుచునుండు... ఉ. హరి. ౧. ౧౬౭.
851	2	13	ఏడాకులపొన్న.	ఏడాకు(ల)పొన్న.
,,	,,	14	కాశీ. ౩. ౨౩.	హరి. పూ. ౫. ౧౧౫. కాశీ. ౩. ౨౩.
867	1	29	(క. త. ఏరాళ)	(త.ఏరాళ.)
873	2	33	దశా. ౭. ౨౬౬.	దశా.౭.౨౬౬.ద్వి.పరమ.౪.౨౭౯పా.
899	2	34	=ఒక్కరిత.	= ఒక్కరిత.
900	1	11	ఒ,క్క అఁగని	ఒ,క్క అ గని
917	2	31	గవడ	గవుడ
919	1	8	గత్తిరిం	గత్తరిం
949	2	28	జ: ఒలి, ఒలుచు,	జ: ఒలి, ఒలిదామర, ఒలుచు,
950	1	33	(చూ. ఒలుకులువాలు)	(చూ. ఒలుకులువాలు) జ: ఒలికించు, ఒలుకులువాలు.
952	2	33	కువల. ౪. ౧౩౭.	కువల. ౪. ౧౩౭. జ: ఒళవరి.
967	1	8	ఓదనాదనిక=	ఓదనాదనిక. సం=
973	1	8	ఓరపార.	ఓరపారలు.
992	1	13	ఔషికుఁడు=	ఔషికుఁడు. సం=

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తప్పొప్పుల పట్టిక.

(ద్వితీయసంపుటమునకు)

పొరట.	ప్రక్క.	పంక్తి.	తప్పు.	ఒప్పు
10	1	2	కుత్తుకగళము;	కుత్తుక, గళము;
11	1	10	కండతుండములు	కండతుండములు, కడికండలు.
,,	2	12	=గండపడము.	=గండపడము. వి.
18	1	8	౪. ౭౫.	౪౭౫.
19	1	27	మహోఘనుఁడు	మహోఖలుఁడు
,,	2	15	పణకింప	పణఁకింప
20	2	2	యైనసెలలలేదు	యైనఁ జేల లేదు. (శ. ర. పా)
31	1	32	(చూ. శ. ర-గోండ్రించు)	(చూ. శ. ర-కటకట)
33	2	18	పట్టణవాసి	పట్టనవాసి
45	1	27	అగచాట్లప్రాఁతనై	అగచాట్లపోతనై
46	1	27	దిరుగుగాడు	దిరుగాడు
48	1	4	ధృష్టపార్శ్వ	ధృష్టఃపార్శ్వ
,,	,,	25	౧. ఇది	౧౧. ఇది
53	2	35	యధమగతి	యధమగతికి
79	2	1	కద	కదం
80	2	20	కదన్న=కద^1.	కదన్న(న్నా)=కద^1. (సంతాపమునకు)
,,	,,	35	కదమ్మ	కదమ్మ(మ్మా)
83	1	12	ముప్పదిరెండువిన్నాణములలో నొకటి, మల్లబంధవిశేషము. వ. ఎడమడుగుపరువడి కుడియడుగుపరువడి కదలుపరువడి ... నృసింహంబును నాదియగు ముప్పదిరెండువిన్నాణంబులనాణెంబు పరీక్షించి. హంస. ౧. ౨౦౬. ప్రబంధ. ౭౮.	పండ్రెండుపరువడులలో నొకటి. (పదునాలుగు విసరులలో నొకటి అని. హంస ౧. ౨౦౬.) వ...ఎడమడుగుపరువడి కుడియడుగుపరువడి కదలుపరువడి.... మొదలుగాఁగలపదిరెండుపరువడులును ... ప్రబంధ. ౭౮.
,,	2	19	(బంధించు, బిగించు; అతుకు)	(బంధించు,బిగించు;బంగారు, మొ.సాఁగఁగొట్టు. చిన్నయసూరిధాతుమాల.)
90	2	26	అగపడు.	అగపడు; ప్రత్యక్షమగు.
91	2	34	లో,కై	లో,కైక
96	1	30	కనుగీ(గ్లీ)టు	కనుగీ(గ్లీ)ఁటు.
,,	,,	33	గీటె	గీఁటె
,,	2	5	కనుగీటు	కనుగీఁటు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పొరట.	ప్రక్క.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
101	1	4	వి. ఔరసపుత్రుఁడు.	వి. (కన్న + కొడుకు) ఔరసపుత్రుడు.
102	2	11	పరమ. ర. ౧౮౪.	పరమ. ర. ౧౭౫.
104	1	13	కన్నియ	కన్నియ^{1}
,,	,,	2	కన్నియ + లేడి	కన్నియ^{1} + లేడి
110	1	25	కన్య=కన్నియ	కన్న=కన్నియ^{1}
113	2	26	కపురబాగాలు = కర్పూరముతోడి వక్కపలుకులు.	కపురబాగాలు = తావిపోఁకపలుకులు, కప్పురబాగాలు.
117	2	5	కప్పుఁదెరువుజాణక, ప్పుఁద్రోవరి,	కప్పుఁదెరువుజాణ, కప్పుఁద్రోవరి.
119	2	5	కప్పురబాగలు = కర్పూరముతోడి వక్కపలుకులు.	కప్పురబాగలు = తావిపోఁకపలుకులు, కప్పురబాగాలు.
122	2	13	కాలు	౧. కాలు.
,,	,,	17	జటాయుషః)	జటాయుషః-సం. భార. ఆర. ౨౭౩.౫౦)
125	2	15	కముఁజు=కాఁజు	కముఁజే=కాఁజే
132	2	30	కయిలాట=కైలాట	కైలాట(ము)=కైలాట
,,	1	32	(√కైలాట)	(√కయిలాట)
133	1	3	(కైలాట + కాఁడు)	(కయిలాట + కాఁడు)
139	2	10	గరడి,	గరము,
,,	,,	28	సి.	సీ.
144	2	17	ఆను. ర. ౧౮౯.	ఆను. ర. ౧౮౬.
149	1	7	(కరువాడు)	(కఱవాడు)
153	2	4	ఒకానొకచెట్టు	ఒకానొకచెట్టు. (చూ. కొండగోఁగు, గోఁగు)
155	2	5	మ్రానిపసుపు	మ్రానిపసుపు. I.
166	1	32	(√కఱ్ఱు)	(√కఱ్ఱు^{1})
,,	2	26	కఱ్ఱుగోల	కఱుగోల
167	1	33	జ: కఱదూపము.	జ: కఱకంఠుఁడు, కరదూపము.
168	1	20	జ: కఱ్ఱుగోల	జ: కఱుకుట్లు, కఱుగోల
176	1	26	విక్ర.	విప్ర.
,,	,,	34	జ: కలగూరగంప.	ఇది లేదనుకొనవలెను.
192	2	29	కలుపడము	కలువడము^{1}
193	2	2	ద్వి. హరిశ్చ. ౨౭౮౯ పం.	ద్వి. హరిశ్చ. ఉ. ౨౭౮౯ పం.
200	2	10	కళపట్టు= ౧. మూర్ఛనొందు,	కళపట్టు=మూర్ఛనొందు,
203	1	13	శ్రీరంగ.	శ్రీరం. మా.
210	2	28	గీ. కవుచ	ఆ. కవుచ
211	1	18	కవుఁదీఁగ, మొ.	కవుఁదీఁగ, కవునుఁదీఁగ, మొ.
213	2	11	సం. భాగ ౧౦ స్కం.	సం. భాగ. ౨. ర. ౧౭.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తప్పొప్పుల పట్టిక.

పుట.	ప్రక్క.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
217	1	27	గసిగఁదు	కసిగందు.
224	2	20	జారిజాత	పారిజాత
232	2	34	(కాఁపు+అది)	(కాఁపు1 + అది)
236	2	19	కాకితుండి	కాకతుండి
242	2	19	(√కఱచే)	(√కఱచే 1)
248	1	1	కాడు	కాడె
259	2	15	గుంటల్	గుంటగల్
267	1	27	జ: కారుకొను, కారుక్రమ్ము.	జ: కారుకొను3, కారుక్రమ్ము1.
,,	2	32	కాఱుకొట్టి.	కారుకొట్టి.
268	2	28	మార్క. 3. ౭.	మార్క. 3.౭౨.
273	1	8	జ: కాజీయపడు, కాటీయపెట్టు.	జ: కాటీయపడు, కాటీయవెట్టు.
274	1	6	జ: కాఱొడ్డెము, కాఱొడ్డెకాఁడు.	జ: కాఱొడ్డెకాఁడు, కాఱొడ్డెము.
278	2	31	ప్రాఁతనై	పోతనై
289	2	23	3. ఆ. (శ. ర)	3. ఆ.(శ.ర)
				జ: కావిరిబొట్టు.
304	1	31	కిన్నకంఠి.	కిన్నరకంఠి
307	1	13	కిలుకు	కిలుకు1
309	2	33	పదునొకం డేడ్లకు	పదునొకం డేండ్లకు.
311	1	7	ప్రాఁతనై	పోతనై
320	2	27	౧. (చూ)సంబంధ	(చూ) ౧. సంబంధ
329	1	14	కుడుంగము	కుడంగము
332	1	15,16,17,	సీ. కోలక్రోఁతులుఁ బిల్లగ్రోల్లుఁ దూరనఁగోలలందలంబులు మటికుందికాళ్లు. గీ. ఆదిగాశైశవ క్రీడలాడిరపుడు.	సీ. కోలక్రోఁతులు బిల్లగోళ్లు దూరన గోల లందలంబులుమటి కుందికాళ్లు. గీ. ఆదిగాశైశవక్రీడలాడిరచట.
337	1	6	చేనుకున్న	చేసికొన్న
342	1	10	గూడు)	గూఁడు.)
343	2	17	చుల్లీ	ఘుల్లీ
352	1	17	కుత్సయత	కుత్సయిత
355	2	12	పల్లంబులు	పల్లవంబులు
367	1	8	=కుమారులు	కుమారులు
373	1	4	కురము1	కురము
374	1	4	౧. వర్షింపఁజేయు	వర్షింపఁజేయు
375	1	12	సంహాళ	సింహాళ
,,	,,	14	కురుజా	కురుఁజా
,,	,,	20	కురుజా	కురుఁజా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పుట.	ప్రక్క.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
376	2	2	కురుము	కురము
379	2	13	కుట్టూరుపు, కఱుగడ,	కుట్టూరుపు, కఱు, కఱుగడ.
381	2	19	పరంపరలచే	పరంపర చే
382	1	12	కాటుకటాయి	ఒకానొకకాటుకటాయి.
387	2	1	చిన్నటోపి	టోపి.
388	1		రామలిం. ౭౩.	రామలిం. ౭౩. జ: కుళ్లుకొను, కుళ్లుపోతు.
,,	,,	23	విణ. దుఃఖశీలుఁడు,	విణ. (√కుళ్లు) దుఃఖశీలుఁడు.
389	1	11	సంవాదము. ౧. ౮౧.	సంవాదము. ౧. ౮౧. జ. కువాడి
391	2	5	విశేషణము.	విశేషము.
393	1	14	౫. ౩౭.	హర. ౫. ౩౭.
396	1	30	మాడుచు	మాఁడుచు
397	1	18	చీఁకటి	చీకటి.
401	1	4	౧. విరిసినది.	విరిసినది.
403	1	17	సం. భాగ. ౧౧. ౬౩	సం. భాగ. ౧౧. ౩౬
406	1	32	క. త.	క. కూళ్. త.
408	1	30	చోమ్మింకన్	పొమ్మింకన్
409	1	26	కూనరాగము. వి.	కూనరాగము. మి. వి.
410	1	2	నూతిగరకఏతము,	నూతిగిరక,ఏతము,
411	1	34	౩. వదరు, ప్రేలు.	స. క్రి. వదరు, ప్రేలు.
432	2	31	జ: కెడగూడు.	జ: కెడగూడు,కెడయాడు, కెడ్బెరసు.
434	1	14	కెడయిక, కెడవు, కెడ్బెరసు.	కెడయిక, కెడవు.
442	2	14	(విలమ్ను)	(విల్యమ్ను)
446	1	4	గీ.	ఆ.
447	2	23	మిరయము	మిరియము
466	2	4	(కొంగోడు+పోవు)	(కొంగోడు+పోవు-శ. ర)
474	2	2	కున్నఁజా చి	కున్నఁజూచి
481	2	6	హుజోమాదు.	హుమాజోదు.
,,	,,	28	ప్రబంధ. ౭౨. వం	ప్రబంధ ౭౨.
483	2	29	కొట్టించు.	'కొట్టించే' అనుపదము సోదాహరణముగా 'కొట్టి' పదమునకు తరువాత పఠించుకొనవలయును:
490	1	24	భార. సభా. ౫౬, ౫౭.	భార. సభా. ౨. ౫౬, ౫౭.
493	2	9	ఆము. ౬. ౭౩. (శ. ర. పా)	ఆము. ౬. ౭౩. (లాఁతుక్రింది - శ. ర. పా.)
505	2	3	కొలువు^{4},	కొలువు^{4},

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పుట.	ప్రక్క.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
509	2	19	క.	గీ.
510	1	7	(కొమరు	(కొమరు^{1}
511	2	29	(కొమ్మ	(కొమ్మ^{1}
515	2	16	గీ.	సీ.
516	1	18	కొయ్యజోడు	కొయ్యజోడు.
527	2	32	పట్టణ	పట్టన
530	2	32	కొలారికము. వి.	కొలారికము=కోలారికము. వి.
532	1	7	కొలి(ల్పి)పించే^{1}	కొలిపి(ల్పి)ంచే^{1}
,,	,,	11	కొలి(ల్పి)పించు^{2}	కొలిపి(ల్పి)ంచే^{2}
,,	,,	20	కొలి(ల్పి)ంచే^{3}	కొలిపి(ల్పి)ంచే^{3}.
538	2	26	కొళ్లు^{1}. వి.	కొళ్లు^{1}=క్రొళ్లు. వి.
545	2	26	పరమ.	ద్వి. పరమ.
561		15	౧. పల్లు.	పల్లు.
565	2	9	(చూ. కొలుమసఁగు)	(చూ. కోలుమసఁగు)
,,	,,	15	కోలుమొసలి	కోలుమొసడి
569	1	5	కోలు	కోలు^{2}
,,	,,	7	సన్మను	సన్నను
570	1	18	కోవియనఁగను గ్రోవియనఁగ.	...కోవి యనంగను గ్రో లనంగ,
575	1	13	శార్జ	శార్ఙ్గ
594	1	27	పడఁగఁబాఁపన	పడఁగబాఁపన
596	1	34	క్రిమ్మిఘ్న	క్రిమిఘ్న
619	1	31	క్రోశము (3. అర్థము. చూ)	చూ. క్రోశము. 3. అర్థము.
,,	2	5	దీనికి	క్రౌంచపర్వతమునకు
631	2	4	క్షేమంకరుఁడు. విణ.	క్షేమంకరుఁడు. సం. విణ.
641	2	8	పుం. కఠిన	పుం-కఠిన
642	1	14	౮. నారి, స్త్రీ. ౯. తెలుపు.	౮. తెలుపు.
,,	,,	15	ఖర్చు	ఖర్చె
646	2	26	ఈ. స్త్రీ. సాము.	ఈ. స్త్రీ. ౧. శస్త్రాభ్యాసము; అభ్యాసము.(త్రి.ని). ౨.శస్త్రాభ్యాసముచేయుచోటు. (విల్యమ్సు -రూ. ఖురళిక.)
648	2	1	ఖ్యావ	ఖ్యాతి.
650	2	25	అగచాట్లప్రాఁత	అగచాట్లపోత.
655	1	29	జః గండగొడ్డలితాల్పు.	ఇది లేదనుకొనవలెను
657	1	15	భార. అను. ౦. ౧౮౩.	భార. అను. ౧. ౧౮౩. జః గండరించు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పుట.	ప్రక్క.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
665	2	6	గంపసిడి,	గంపసిడి, గబ్బులుఁగు
680	1	16	౧. గడసియ	గడసియ
683	1	18	చూ. గడుఁగాయ	చూ. గడుగాయ.
,,	,,	19	జ: గడుఁగాయ.	జ: గడుగాయ.
,,	,,	22	గడుఁగాయ	గడుగాయ.
686	2	20	మరాజిక	మహారాజిక.
695	2	30	వేంక. మాన. ౭౬	వేంక. మాన. ౭౬. జ: గన్నెరాకమ్ము.
715	1	1	గర్భాం	గర్భ
735	2	15	గీ.	ఆ.
747	2	33	నిందయందు ఆమ్రేడితశబ్దము	నిందయందు హ్రస్వాది యైన యామ్రేడితశబ్దము
749	2	23	పక్షి	౧. పక్షి
754	2	25	(బ్రౌ. శ. ర.)	(బ్రౌ, శ. ర.) ఆం. భా. ౨. ౧౨౩.
756	2	31	మ్రోఁగెడుఇనుపరేకు	మ్రోఁగెడురేకు.
757	1	12	ప్రాఁతనై	పోతనై
760	1	4	కేకరము.	ఆకేకరము.
762	2	3	గీటడఁచు.	గీటణఁచు, గీటునఁబుచ్చు.
,,	,,	4	స. క్రి.	స. క్రి. (√గీటు^{2})
764	1	27	భార.	భార. కర్ణ.
787	2	5	౪. (కవ్వముయొక్క)	౫. (కవ్వముయొక్క)
793	2	19	దశా. ౭. ౨౦ ౩.	దశా. ౭. ౨. ౩.
799	1	7	మెఱుంకు	మెఱుంగు.
800	1	31	కిరిపంస్తులమాటు.	కిరివంస్తులకుమోటు.
803	1	19	జ: గుఱకలిడు, గుఱకపెట్టు.	జ: గుఱకపెట్టు, గుఱకలిడు.
803	1	20-26	గుఱకలిడు.	ఈపదము 'గుఱక(లు) పెట్టు'కు తరువాత చదువుకొనవలెను
810	1	1	గుఱెం	గుఱి.
817	1	7	జ: గులిమికదుకు.	జ: గులిమికదుకు, గులిమితెడ్డు.
,,	,,	8,9	గులిమితీసికొనెడు కదుకు, గులిమితెడ్డు. (శ. ర)	గులిమి తీసికొనెడి వెండిలోనగువాని పుల్ల. (శ. ర.)
819	2	1	గుమి.	గుస.
823	2	28	దశా. ౮. ౩.	దశా. ౭. ౨. ౩.
828	2	12	ఏఁగుకు	ఏఁగుఁడు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పుట.	ప్రక్క.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
832	2	20	వరలు	వఱలు
833	2	4	=గేలికొను	=గేలిగొను
836	2	13	గొడ్లియైయుండెడు	గొండ్లియైయాడెడు
839	1	27,28	ఒండొంటి, గటగటఁదాఁకింప గర్భంబు నలఁగి	ఒండొంటిఁ,గటకటఁ దాఁకింప గర్భంబు కలఁగి
,,	2	8	కశేరువు.	కశేరుకము
840	2	10	ముచ్చలాడుకొను.	ముచ్చటలాడుకొను
848	1	3	గుడఫలము.	గుడఫలము ?.
850	1	25	(క. గొరగ=	(క. గొరవ=
852	1	13	భీష.	భీష్మ.
866	1	4	విభుండు	విధుండు
868	1	15	యు. ౨. ౬౧౦.	యు. ౨౬౧౦
882	1	2	గ్రద్దనాఁగనుదనర్చు.	గ్రద్దనాఁదనర్చు
885	1	17	ఊరియందు	ఊరియందు
889	1	20	గ్రుచ్చుకొను	గ్రుచ్చేకొను
893	2	10	చెల్వెసఁగు సన్ముని	చెల్వెసఁగున్ముని

SRI JAGADGURU VISHWARADHYA
JNANA SIMHASAN JNANAMANDIR
LIBRARY
Jangamawadi Math, Varanasi
Acc. No. 1405

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౮

శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు

తృతీయ సంపుటము

ఛ - త్ర

పునర్ముద్రణ
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సహాయ
ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి ప్రచురణ

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి
కళాభవన్, సైఫాబాద్, హైదరాబాదు - 500 004

G.v.P01P 128

శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు

తృతీయ సంపుటము

పునర్ముద్రణ
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పక్షాన
ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి ప్రచురణ

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి
కళాభవన్, సైఫాబాద్, హైదరాబాదు—500 004.

Reprint of 1942 edition
Copies - 5000
January 1979

© Government of Andhra Pradesh.

Price Rs. 15-00

Paper used for the printing of this book was made available by the Govt. of India at concessional rate.

Published by
Andhra Pradesh Sahitya Akademi
on behalf of the Government of
Andhra Pradesh,

Printed at
Dakshina Bharata Press
Khairatabad, Hyderabad, 500 004.
Phone No. 34417

తొలిపలుకు

శ్రీ సూర్యరాయాంధ్రనిఘంటువు పునర్ముద్రణ చేయవలెనని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నిశ్చయించి యీ బాధ్యతను ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీకి అప్పగించింది మొత్తము ఎనిమిది సంపుటాలలో నాల్గు సంపుటాల పునర్ముద్రణ కార్యము ఇప్పటివరకు పూర్తియైనది. ఈ నాలుగు సంపుటాలను ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, ఆంధ్రమహాజనులకు ఈనాడు (28-1-1979) అర్పిస్తున్నందుకు మిక్కిలి సంతోషించుచున్నాను. కడమ నాలుగు సంపుటాలు కూడ ఈ సంవత్సరాంతంలోగా అచ్చుకాగలవు.

శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు మొదటి నాలుగు సంపుటాలు స్వర్గీయులైన శ్రీ రావుకుమార వేంకటమహీపతి సూర్యారావు బహద్దరుగారి అండదండలతో, సంపూర్ణ ఆర్థిక సహకారముతో, స్వర్గీయ జయంతి రామయ్యపంతులుగారి పర్యవేక్షణలో సిద్ధమై 1949 సంవత్సరములో కాకినాడ ఆంధ్ర సాహిత్య పరిషత్తు పక్షాన ప్రకటితమైనవి. తర్వాత 5, 6, 7 సంపుటాలు 1957 సంవత్సరములో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాయముతో ముద్రితమైనవి. ఏడవ సంపుటము అనుబంధము మాత్రము ముద్రణ కాకుండగా, 1965 సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, రూ. 5000/-ఆర్థిక సహాయము గావించి దీని ముద్రణకు తోడ్పడినది. ఈ అనుబంధ సంపుటము 1974 సంవత్సరము హైదరాబాదు నగరములో, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వేదికపైన ఆవిష్కృతమైనది. ఆ సందర్భములో అకాడమీ అధ్యక్షులు డా బెజవాడ గోపాలరెడ్డిగారు, శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు అన్ని సంపుటాలు మరొక పర్యాయము నిర్దుష్టంగా ప్రకటించవలసియున్నదని భావించి ఆ పని నిర్వహించవలసినదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమును కోరినారు. అప్పటి ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావుగారు ఈ కోరికను అంగీకరించి అందుకు కావలసిన ఏర్పాట్లు చేయగలనని వాగ్దానము చేసినారు.

ముఖ్యమంత్రిగారి వాగ్దానాన్ని అనుసరించి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఈ విషయాన్ని పరిశీలించవలెనని, ప్రభుత్వ పురావస్తుశాఖ డైరెక్టర్ డా. రమేశన్‌గారి అధ్యక్షతన, డా. బి. రామరాజు, ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగు శాఖాధ్యక్షులు, శ్రీ దేవులపల్లి రామానుజరావు, కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, శ్రీ ఎన్. వెంకటస్వామి, డైరెక్టర్, తెలుగు అకాడమీ, డా. పి. యస్. ఆర్. అప్పారావు, అప్పుడు ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ, గార్లతో గూడిన ఒక సంఘాన్ని నియమించింది. ఈ సంఘము సమావేశమై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పక్షాన శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు అచ్చు కావలెననీ, అచ్చు పర్యవేక్షణ ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీకి అప్పగించవలెననీ, తొలి ముద్రణలోని అచ్చుతప్పులను సవరించవలెననీ, ఇందుకు కావలసిన పూర్తిడబ్బును ప్రభుత్వము యీయవలెననీ సిఫారసు చేయగా, ఈ సిఫారసును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అంగీక

రించినది. తత్ఫలితంగా ఈ సంపుటాల పునర్ముద్రణ కార్యక్రమము ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ చేపట్టినది. ఈ నిఘంటువులలోని అనుబంధాలను గ్రంథభాగములలో చేర్చవలెనని కూడ పై సంఘము నిర్ణయించినది. ఈ నిర్ణయానుసారము ఆయా సంపుటాలలోని అచ్చుతప్పులను సవరించి అనుబంధ భాగాన్ని గ్రంథములో చేర్చే బాధ్యత, మొదటి నాలుగు సంపుటాల మట్టుకు, శ్రీయుతులు ఎన్. సి. యస్. పార్థసారథి, బి. వి. శ్రీనివాసాచార్యులు, చీమకుర్తి శేషగిరిరావు, ఎన్. యస్. సుందరేశ్వరరావు గార్లకు అప్పగించనైనది. మిగిలిన నాలుగు సంపుటాలు అనగా 5, 6,7, 8 సంపుటాలను సవరించే బాధ్యత డా. నిడుదవోలు వేంకటరావుగారు, అకాడమీ కోరికపైన నిర్వహించినారు. వీరందరికి అకాడమీ పక్షాన కృతజ్ఞతలు.

ఈ సంపుటము అచ్చుపని దక్షిణభారత ప్రెస్, హైదరాబాదు వారికి అప్పగించి, ముద్రణ పర్యవేక్షకులుగ శ్రీ చీమకుర్తి శేషగిరిరావు, శ్రీ బి. వి. శ్రీనివాసాచార్యులుగార్లను నియమించనైనది. అయితే కారణాంతరాలవల్ల శ్రీ బి. వి. శ్రీనివాసాచార్యులుగారు మదరాసు వెళ్ళిపోయినందువలన ఈ పని శ్రీ చలమచర్ల వేంకట శేషాచార్యులు గారికి అప్పగించనైనది. వీరందరికి అకాడమీ పక్షాన కృతజ్ఞతలు.

ఈ బాధ్యతను ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీకి అప్పగించి కావలసిన డబ్బును పూర్తిగా మంజూరుచేసి, సగము డబ్బును ఇప్పటివరకు విడుదలచేసి, సాహిత్య అకాడమీ పట్ల విశ్వాసము ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమునకు అకాడమీ పక్షాన ధన్యవాదాలు.

ఈ సంపుటాల ముద్రణకు కావలసిన కాగితమును కేంద్ర ప్రభుత్వము, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ద్వారా సరసమైన ధరకు అకాడమీకి ఇచ్చినది. ఇందుకు వారికి కూడ అనేక ధన్యవాదాలు.

హైదరాబాదు,
28-1-79.

దేవులపల్లి రామానుజరావు
కార్యదర్శి
ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ.

3

శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు

తృతీయ సంపుటము

చ - తృ

పండిత సాహాయ్యమున

సాహిత్య విశారద

కాశీభట్ట సుబ్బయ్యాశాస్త్రి

గారిచే రచింపఁబడి

కాకినాడ
ఆంధ్ర సాహిత్య పరిషత్తు
వారిచేఁ బ్రకటింపఁబడినది.

……

కాకినాడ ముద్రాక్షరశాల.
కాకినాడ.

1942

All Rights Reserved.

విన్నపము

ఏ విజ్ఞానమయుని దివ్యకాంతిచే నజ్ఞానతిమిర మడంగి నిగూఢమగు పదార్థ స్వరూపము భాసమాన మగుచున్నదియో యట్టి భాస్కర భగవానుని కృపామహిమ వలన శ్రీ సూర్యరాయాంధ్రనిఘంటువు యొక్క తృతీయ సంపుటమును బ్రకటింపఁగలిగితిమి.

ఈ సంపుటమున చ ట వర్గాదిపదములును, తకారాదిపదములలో 'తృష్యము' వఱకును జేర్పఁబడియున్నవి. నిఘంటుసంపుటము లన్నియు నించుమించుగా నొక్క పోలికగలవైనచో మనోహరముగా నుండునని భావించి ప్రథమ ద్వితీయ సంపుటములందువలెనే యీ తృతీయ సంపుటమునందును నించుమించుగా వేయి పుటలు సంఘటింపఁబడినవి.

ఈ తృతీయభాగము ప్రకటింపఁబడుటవలన మాకుఁ గలిగిన యానందమును నివేదించుటతోపాటు కీర్తిశేషులగు శ్రీ జయంతి రామయ్యపంతులుగారి యెడఁబాటు వలన మాకుఁ గలిగిన చిత్తవ్యాకులతను గూడఁ దెలుపవలసియున్నది. శ్రీ రామయ్యపంతులుగారు గ్రాంథికాంధ్రభాషాపదములకు వ్యుత్పత్త్యర్థప్రయోగాదులు వివరింప నసువగు నిఘంటువు లేని కొఱంతను నివారింపఁదలచి సాంప్రదాయాంధ్రభాషా పోషణమునకు బద్ధకంకణులైన శ్రీశ్రీశ్రీ పీఠికాపురమహారాజవరేణ్యులకు నిజాభిలాషను నివేదించి వెంటనే యా యాంధ్ర భోజుల యౌదార్యగరిమచే శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటు కార్యాలయమును స్థాపించి యద్దానికిఁ దాము స్వయముగా సంపాదకత్వమును వహించి యాంధ్రాంగ్ల సంస్కృతముల నారితేఱిన విద్వాంసు లగుటచే నిఘంటు నిర్మాణమునకు వలయు నియమముల విశదీకరించుటయే గాక కార్యాలయము నందలి పండితులతోఁ గలసి పదార్థ నిర్ణయాదులఁ జేయుచు నిఘంటుకార్యమును నైపుణ్యముతో సాగించుచు నిజభాషాసేవయే జీవితపరమావధిగా నెంచుచుండెడివారు

ఈ క్రిందఁ బేర్కొనఁబడిన పండితు లీ తృతీయ సంపుటమును బూర్తిసేయుటకుఁ బాటుపడియుండిరి.

1. బ్రహ్మశ్రీ దర్భా సర్వేశ్వరశాస్త్రిగారు.
2. ,, వెంపరాల సూర్యనారాయణశాస్త్రిగారు.
3. ,, ప్రయాగ వేంకటరామశాస్త్రిగారు.
4. ,, పిసుపాటి విశ్వేశ్వరశాస్త్రిగారు.
5. ,, అమలాపురపు సుబ్రహ్మణ్యశాస్త్రిగారు.
6. ,, బులుసు వేంకటేశ్వర్లుగారు.

7. బ్రహ్మశ్రీ చిలుకూరి వీరభద్రశాస్త్రిగారు.
8. ,, దువ్వూరి సూర్యనారాయణశాస్త్రిగారు.
9. ,, మధునాపంతుల సత్యనారాయణశాస్త్రిగారు.
10. ,, చెఱుకుపల్లి అప్పారాయశాస్త్రిగారు.
11. ,, ఇంద్రకంటి సూర్యనారాయణశాస్త్రిగారు.
12. ,, చిలుకూరి విశ్వనాథశాస్త్రిగారు.

బ్రహ్మశ్రీ పిసుపాటి చిదంబరశాస్త్రిగారీ తృతీయ సంపుట ప్రారంభములోఁ గొంత కాలము పనిచేసియున్నారు.

ఈ పండిత సోదరుల సాహాయ్యమున నే నీ తృతీయసంపుటము ననాయాసముగాఁ బ్రకటింపఁగలిగితిని. పరమేశ్వర కృపకు లోటు వాటిల్లకున్నచో నచిరకాలములోనే మిగిలి యున్న నిఘంటుభాగములుగూడఁ బ్రకటింపఁబడగల వని సహృదయులకు విన్నవించు చున్నాఁడను.

ఓం తత్సత్
ఇట్లు
బుధవిధేయుఁడు
కాశీభట్ట సుబ్బయ్యశాస్త్రి

7

మహారాజా రావు వేంకట కుమార మహీపతి
సూర్యారావు బహద్దరు C. B. E. గారు

సంకేతములు.	వివరణము.
అ.	అకారాంతము - ఇట్లే:- ఆ, ఈ, చ్, జ్, మొదలగునవి తత్తదంతములుగా గ్రహించునది.
అ. ఆ; ఈ అ.	పుంలింగవిశేషణమయినపుడు అకారాంతము. స్త్రీలింగవిశేషణ మయినపుడు ఆకారాంతము లేక ఈకారాంతము. నపుంసకలింగ విశేషణమయినపుడు అకారాంతము. స్త్రీలింగములలో విశేషము లున్నపుడు అవి సూచింపఁబడినవి. చివర యచ్చులను బట్టి యవి తత్తదంతములుగా గ్రహించునది. ఉదా;- (1) అంకకుఁడు విశే. (అ. కికా. అ.) ఇట స్త్రీలింగరూపము ఆకారాంతమగు "అంకికా. (2) అంతర్ధాత. విశే. (ఋ. త్రీ ఋ.) ఇట స్త్రీలింగరూపము ఈకారాంతమగు 'అంతర్ధాత్రీ. (3) అంకి. విశే. (న్. నీ. న్.). ఇట స్త్రీలింగరూపము ఈకారాంతమగు 'అంకినీ'. (4) అపటువు విశే. (ఉ. ఉ, ట్వీ. ఉ) ఇట ఉకారాంతమగు 'అపటువు'ను ఈకారాంతమగు 'అపట్వీ' యును స్త్రీలింగరూపములు. (5) అనామము. విశే. (న్, న్, మ్నీ, ఆ. న్). ఇట నకారాంతమగు 'అనామ' యును ఈకారాంతమగు 'అనామ్నీ'యును ఆకారాంతమగు 'అనామా' యును స్త్రీలింగరూపములుగా నెఱుంగునది.
అ. క్రి	అకర్మకక్రియ.
అనౌ.	అనౌపవిభక్తికము.
అప.	అపదము. (ఆగమము మొదలగునవి.)
అలం.	అలంకారశాస్త్రము.
అవ్య	అవ్యయము.
ఆమ్రే.	ఆమ్రేడితము.
ఉదా.	ఉదాహరణము
ఉప.	ఉపపదము. (చూ. అసి - తెలుఁగు.)
ఉభ.	ఉభయము (సంస్కృతమును తెనుఁగును.)
ఏ.	ఏకవచనాంతము.
ఔ.	ఔపవిభక్తికము
క.	కన్నడము.
కరాలపా.	కరాలపాటి రంగయ్యగారి భారతపాఠము.
కు.	కుయిభాష.
క్రి.	క్రియ.
క్రి. విశే.	క్రియావిశేషణము.
క్షేత్రగ.	క్షేత్రగణితము.
గణిత.	గణితశాస్త్రము.
చూ..	చూడుఁడు.
ఛంద.	ఛందశ్శాస్త్రము.
జ.	జన్యము

సంకేతములు.	వివరణము.
జ్యోతి.	జ్యోతిశ్శాస్త్రము.
త.	తమిళము.
తంత్ర.	తంత్రశాస్త్రము.
తర్క.	తర్కశాస్త్రము.
తు.	తులుభాష.
ద్రు.	ద్రుతాంతము.
ద్వి.	ద్వివచనాంతము. (తెనుఁగున బహువచనాంతములో అంతర్భూతము.)
ధర్మ.	ధర్మశాస్త్రము.
న.	నపుంసకలింగము.
నాటక.	నాటకపరిభాష.
నాట్య.	నాట్యశాస్త్రము.
పా.	పాళీభాష.
పీఠి.	పీఠిక.
పుం.	పుంలింగము.
పుం. న.	పుంనపుంసకలింగము
పుం. స్త్రీ.	పుంస్త్రీలింగము.
ప్ర.	ప్రత్యయము.
ప్రా.	ప్రాకృతము.
బ.	బహువచనాంతము.
బీజగ.	బీజగణితము.
భా. ల. వ్యా.	భారతము లక్ష్మీపతి శాస్త్రిగారి ఆంధ్రభారతవ్యాఖ్య.
మంత్ర.	మంత్రశాస్త్రము
మ.	మళయాళము.
మహా.	మహారాష్ట్రము.
మి.	మిశ్రము — సంస్కృతపదము సంస్కృతేతరపదముతోఁ గాని తెలుఁగుకృత్ప్రత్యయముతోఁ గాని తెలుఁగుతద్ధితప్రత్యయముతోఁ గాని కలిసినపదము.
మొ.	మొదలైనవి.
యోగ.	యోగశాస్త్రము.
రూ.	రూపాంతరము.
వా.	వాడుక.
వి.	విశేష్యము.
విణ.	విశేషణము.
వీరేశ. పా.	కందుకూరి వీరేశలింగముగారి పాఠము.
వేదము. పా.	వేదము వేంకటరాయశాస్త్రిగారి పాఠము.
వేదాంత.	వేదాంతశాస్త్రము.

సంకేతములు.	వివరణము.
వైద్య.	వైద్యశాస్త్రము.
వ్యతి.	వ్యతిరేకార్థకపదము.
వ్యవ.	వ్యవహారము.
వ్యాక.	వ్యాకరణశాస్త్రము.
శత్ర.	శత్రంతము (దీనికి తెనుఁగున వ్యస్తప్రయోగము లేదు.)
శ. సం.	శకసంవత్సరములు.
శ్లో.	శ్లోకము.
స.	సర్వనామము.
సం.	సంస్కృతము.
సంగీ.	సంగీతశాస్త్రము.
స. క్రి.	సకర్మకక్రియ.
సా.	సామెత.
స్త్రీ.	స్త్రీలింగము.
హిం.	హిందూస్థానీభాష.
√	(మూలచిహ్నము) ఇది జనకపదములకు ముం దుపయోగింపఁబడును.
=	(సామ్యచిహ్నము) ఇదిరూపమందుఁ గాని యర్థమందుఁగాని సామ్యముగల పదముల నడుమ నుపయోగింపఁబడును.
వృ. వి.	చెట్టు లత మొదలగువానిగుర్తు.
	ఇది విభిన్నార్థమును దెలుపును.
	సమానార్థమును దెలుపును.

(తక్కినవి స్పష్టము.)

సంఖ్య.	గ్రంథసంకేతములు.	గ్రంథనామములు.	గ్రంథములయందలి ఆశ్వాసాదుల సంఖ్య.	గ్రంథకర్తలనామములు.
1	అచలా.	అచలాత్మజాపరిణయము	ఆ. 3.	వేంకటాచార్యకవి.
2	అచ్చ. భా.	అచ్చ తెలుఁగు భారవి.	ఆ. 5.	శ్రీరామకవి.
3	అచ్చ. రా.	అచ్చ తెనుఁగు రామాయణము. బాల. బాలకాండము. అయో. అయోధ్యాకాండము. అర. అరణ్యకాండము కిష్కిం. కిష్కింధాకాండము. సుం. సుందరకాండము. యు. యుద్ధకాండము.	కాం. 6.	కూచిమంచితిమ్మకవి.
	అధ్యా.	అధ్యాత్మరామాయణము. (బాలకాండాదులుఅఱునుఉత్తరకాండమును, కలిసి ఏడు కాండములు.) ఉ. ఉత్తరకాండము.	కాం. 7.	కోటమరాజు నాగయామాత్యుఁడు.
5	అని.	అనిరుద్ధచరిత్రము.	ఆ. 5.	కనుపర్తి అబ్బయామాత్యుఁడు.
6	అప్ప.	అప్పకవీయము. (లక్షణగ్రంథము.)	ఆ. 5.	కాకునూరి అప్పకవి.
7	అ. మ. క.	అష్టమహిషీకల్యాణము (ద్విపద)		తిరువేంగళనాథుఁడు.
8	అహ.	అహల్యాసంక్రందనము.	ఆ. 3.	సముఖము వేంకటకృష్ణప్పనాయకుఁడు.
9	ఆం. చం.	ఆంధ్రచంద్రాలోకము.		అడిదము సూరకవి.
10	ఆం. భా.	ఆంధ్రభాషార్ణవము(నిఘంటువు)	కాం. 3.	ముదురుపాటి వేంకనార్యుఁడు.
11	ఆం. శే.	ఆంధ్రనామశేషము.(నిఘంటువు)		అడిదము సూరకవి.
12	ఆం. సం.	ఆంధ్రనామసంగ్రహము. (నిఘంటువు) దేవ. దేవవర్గు. మాన. మానవవర్గు. స్థా. స్థావరవర్గు. తి. తిర్యగ్వర్గు. నా. నానార్థవర్గు.	వర్గులు. 5.	పైడిపాటి లక్ష్మణకవి.
13	ఆం. పద.	ఆంధ్రపదాకరము.		
14	ఆము.	ఆముక్తమాల్యద.	ఆ. 5.	శ్రీకృష్ణదేవరాయలు.
15	ఇందు.	ఇందుమతీపరిణయము.	ఆ. 6.	కుమారధూర్జటి.
16	ఇందు. రా.	ఇందుమతీపరిణయము.	ఆ. 4.	తెనాలిరామభద్రకవి.

సంఖ్య.	గ్రంథసంకేతములు.	గ్రంథనామములు.	గ్రంథములయందలి ఆశ్వాసాదుల సంఖ్య.	గ్రంథకర్తలనామములు
17	ఉ. రా.	ఉత్తరరామాయణము.	ఆ. 8.	కంకంటి పాపరాజు.
18	ఉ. హరి.	ఉత్తరహరివంశము.	ఆ 5.	నాచన సోమనాథుఁడు.
19	ఉ. హరిశ్చ.	ఉత్తరహరిశ్చంద్రోపాఖ్యానము.	ఆ. 4.	తక్కెళ్లపాటి లింగన.
20	కకు.	కకుత్థ్సవిజయము.	ఆ. 5.	మల్లె అనంతభూపాలుఁడు.
21	కలు. శ.	కలువాయిశతకము.		డబ్బీరు నరసు.
22	కవిక.	కవికర్ణరసాయనము.	ఆ. 6.	సంకుసాల నృసింహకవి.
23	కవిచౌ. శ.	కవిచౌడప్పశతకము.		కవిచౌడప్ప.
24	కవిజ.	కవిజనరంజనము.	ఆ. 3.	అడిదము సూరకవి.
25	కవిజనా.	కవిజనాశ్రయము (లక్షణగ్రంథము.) సంజ్ఞా. సంజ్ఞాధికారము. వృత్తా. వృత్తాధికారము జాతి. జాత్యధికారము. దోషా. దోషాధికారము.	అధికారములు. 4.	వేములవాడ భీమకవి.
26	కవిరా.	కవిరాజమనోరంజనము	ఆ. 5.	కనుపర్తి అబ్బయామాత్యుఁడు
27	కవిస.	కవిసర్పగారుడము. (లక్షణగ్రంథము.	ఆ. 2.	కాచన బసవన్న.
28	కళా.	కళాపూర్ణోదయము.	ఆ. 8.	పింగళి సూరన్న.
29	కార్తి క.	కార్తికమాహాత్మ్యము		కుందుర్తి వేంకటాచలపతి.
30	కావ్య.	కావ్యాలంకారచూడామణి. (లక్షణగ్రంథము.)	ఉల్లాసములు. 9.	విన్నకోట పెద్దన్న.
31	కాశీ.	కాశీఖండము.	ఆ. 7.	శ్రీనాథుఁడు.
32	కాళ.	కాళహస్తిమాహాత్మ్యము.	ఆ. 8.	ధూర్జటి.
33	కాళ. శ.	కాళహస్తీశ్వరశతకము.		ధూర్జటి.
34	కిరా.	కిరాతార్జునీయము.	ఆ. 5.	గోపాలుని సింగయ.
35	కుచేల.	కుచేలోపాఖ్యానము.	ఆ. 3.	గట్టుప్రభువు.
36	కువల	కువలయాశ్వచరిత్రము.	ఆ. 5.	సవరము చిననారాయణకవి.
37	కు. సం.	కుమారసంభవము.	ఆ. 12.	నన్నెచోడుఁడు
38	కృ. క.	కృష్ణకర్ణామృతము.	ఆ. 3.	వెలఁగపూడి వెంగన.
39	కృ. శకుం.	శకుంతలాపరిణయము.	ఆ. 3.	కృష్ణకవి.
40	కృష్ణ.	కృష్ణరాయవిజయము.	ఆ. 4.	కుమార ధూర్జటి.
41	కృష్ణ శ	కృష్ణశతకము.		నృసింహకవి.
42	కృష్ణా.	కృష్ణాభ్యుదయము.	ఆ. 5.	గొంతేటి సూరన్న
43	కేయూర.	కేయూరబాహుచరిత్రము.	ఆ. 4.	మంచన.
44	క్రీడా.	క్రీడాభిరామము.	ఆ. 1.	వల్లభరాయకవి.

సంఖ్య	గ్రంథసంకేతములు	గ్రంథనామములు	గ్రంథములయందలి ఆశ్వాసాదుల సంఖ్య.	గ్రంథకర్తలనామములు
45	గంధ.	గంధవహము.	ఆ 1.	మంచర్ల వాసుదేవకవి.
46	గాధే.	గాధేయోపాఖ్యానము.		చిత్రకవి అనంతామాత్యుఁడు.
47	గోపి. రా.	గోపీనాథరామాయణము		గోపీనాథ వెంకటకవి.
48	ఘటికా.	ఘటికాచలమాహాత్మ్యము.	ఆ. 8.	తెనాలి రామకృష్ణుఁడు.
49	చంద్ర.	చంద్రభానుచరిత్రము.	ఆ. 5	తరిగొప్పుల మల్లన్న.
50	చంద్ర. వి.	చంద్రరేఖావిలాపము.	ఆ. 3.	కూచిమంచి జగ్గకవి.
51	చంద్రా.	చంద్రాంగదచరిత్రము	ఆ. 6.	పైఁడిమఱ్ఱి వేంకటపతి.
52	చంద్రి.	చంద్రికాపరిణయము	ఆ 6.	శ్రీసురభి మాధవరాయ ప్రభువు.
53	చం. రా.	చంపూ రామాయణము.	ఆ. 8.	ఋగ్వేదికవి వేంకటాచలపతి.
54	చమ.	చమత్కారమంజరి.	ఆ. 3.	సింహాద్రి వేంకటాచార్యుఁడు.
55	చిత్రభా.	చిత్రభారతము.	ఆ. 6.	చరికొండ ధర్మన్న.
56	చి. ని.	చిన్నయసూరినిఘంటువు. వ్రాఁతది		పరవస్తు చిన్నయసూరి.
57	చెన్న.	చెన్నబసవపురాణము.	ఆ. 5.	అత్తనూరి పాపకవి.
58	జాహ్నవి.	జాహ్నవీమాహాత్మ్యము.	ఆ. 4.	ఏనుఁగు లక్ష్మణకవి.
59	జై. భా.	జైమినిభారతము. (అశ్వమేధపర్వము)	ఆ. 8.	పిల్లలమఱ్ఱి పినవీరభద్రుఁడు.
60	తపతీ.	తపతీసంవరణోపాఖ్యానము.	ఆ. 5	అద్దంకి గంగాధరకవి.
61	దశకు.	దశకుమారచరిత్రము.	ఆ. 12.	కేతన.
62	ద. శా.	దక్షిణహిందూస్థానశాసనము.	సంపుటములు. 6	
63	దశా.	దశావతారచరిత్రము.	ఆ. 10.	ధరణిదేవుల రామయామాత్యుఁడు.
64	దా. శ.	దాశరథిశతకము.		కంచెర్ల గోపన్న.
65	దిలీప	దిలీపచరిత్రము	ఆ. 4.	కొటికలపూడి వేంకటకృష్ణకవి.
66	ద్వా.	(సింహాసన)ద్వాత్రింశిక.	ఆ. 12.	కొఱవి గోపరాజు.
67	ద్వి కో. భాగ	ద్విపదభాగవతము.	స్కం. 12	కోనేటినాథుఁడు.
68	ద్వి. తి. సా.	ద్విపదసారంగధర చరిత్రము.	ఆ 2	కూచిమంచి తిమ్మకవి.
69	ద్వి. నల.	ద్విపదనలచరిత్రము.	భా. 5.	చక్రపురి రాఘవాచార్యులు
70	ద్వి పరమ.	ద్విపదపరమయోగివిలాసము.	ఆ. 8.	తాళ్లపాక తిరువేంగళనాథుఁడు.
71	ద్వి. భార.	ద్విపదభారతము. (విరాటపర్వము-వ్రాఁతప్రతి.)	ఆ 5	తిమ్మన.
72	ద్వి. శ. సా.	ద్విపదసారంగధరచరిత్రము.	ఆ. 8.	బాణాల శంభుదాసుఁడు.
73	ద్వి. భాగ.	ద్విపదభాగవతము. (దశమస్కంధము)	స్కం. 1.	మడికి సింగన్న.

సంఖ్య.	గ్రంథసంకేతములు.	గ్రంథనామములు.	గ్రంథములయందలి ఆశ్వాసాదుల సంఖ్య.	గ్రంథకర్తలనామములు.
74	ద్వి. హరిశ్చ.	ద్విపదహరిశ్చంద్ర చరిత్రము.	భా. 2	గౌరన
75	ధనా.	ధనాభిరామము (వ్రాతప్రతి)	ఆ. 3.	సూరన.
76	ధర్మ.	ధర్మఖండము.	ఆ. 9.	ఈఁదులపల్లి భవానీశంకరుఁడు
77	ఆం. ధా.	ఆంధ్ర ధాతుమాల		పరవస్తు చిన్నయసూరి.
78	నరస.	నరసభూపాలీయము. (లక్షణగ్రంథము.)	ఆ. 5.	మూర్తికవి.
79	నవ. (నాథ.)	నవనాథచరిత్రము (ద్విపద- (వ్రాఁతప్రతి)	భా. 5	గౌరన.
80	నా. పంచ.	పంచతంత్రము.	ఆ. 5.	నారాయణకవి.
81	నార.	నారసింహపురాణము. (ఉత్తర భాగము)	ఆ. 5.	హరిభట్టు.
82	నిరం.	నిరంకుశోపాఖ్యానము	ఆ. 4.	కందుకూరి రుద్రయ.
83	నిర్వ.	నిర్వచనోత్తర రామాయణము.	ఆ. 10.	తిక్కన సోమయాజి.
84	నీతి.	నీతిసీసపద్యశతకము		తాళ్ళపాక తిమ్మయ.
85	నీలా.	నీలాసుందరీపరిణయము.	ఆ. 8.	కూచిమంచి తిమ్మకవి
86	నృసిం.	నృసింహపురాణము	ఆ. 5.	ఎఱ్ఱాప్రెగ్గడ.
87	నైష.	శృంగారనైషధము.	ఆ. 8.	శ్రీనాథుఁడు.
88	పండితా.	పండితారాధ్యచరిత్రము (ద్విపద దీక్షా దీక్షాప్రకరణము. పురా. పురాతనప్రకరణము. వాద. వాదప్రకరణము. మహిమ. మహిమప్రకరణము. పర్వ. పర్వతప్రకరణము.	ప్రకరణములు. 5.	పాలకురికి సోమనాథుఁడు.
89	పద్మ.	పద్మపురాణము (ఉత్తరఖండము)	ఆ. 10.	మడికి సింగన్న.
90	పరమ.	పరమయోగివిలాసము.	ఆ. 5.	తిమ్మనృపాలుఁడు.
91	పాంచా.	పాంచాలీపరిణయము.	ఆ. 5.	కాకమాని మూర్తికవి.
92	పాండు.	పాండురంగమాహాత్మ్యము.	ఆ. 5.	తెనాలి రామకృష్ణుఁడు.
93	పారి.	పారిజాతాపహరణము.	ఆ. 5.	నంది తిమ్మన.
94	పార్వ.	పార్వతీపరిణయము.	ఆ 6.	కోటి శ్రీరాయరఘునాథ తొండమాన్ మహీపాలుఁడు.
95	పి. శకుం.	శకుంతలాపరిణయము.	అ. 4.	పిల్లలమఱ్ఱి పినవీరభద్రుఁడు.
96	పె. శకుం.	శకుంతలాపరిణయము.	ఆ. 3.	పెద్దాడ నాగరాజు.
97	ప్రబంధ.	ప్రబంధరాజ వేంకటేశ్వరవిజయ విలాసము.	ఆ. 1.	గణపవరపు వేంకటకవి.

సంఖ్య.	గ్రంథసంకేతములు.	గ్రంథనామములు	గ్రంథములయందలి ఆశ్వాసాదుల సంఖ్య	గ్రంథకర్తలనామములు
98	ప్రబోధ.	ప్రబోధచంద్రోదయము.	ఆ. 5.	నందిమల్లయ, ఘంటసింగయ.
99	ప్రభా.	ప్రభావతీప్రద్యుమ్నము.	ఆ. 5.	పింగళిసూరన.
100	ప్రభు. (లిం)	ప్రభులింగలీల. (ద్విపద.)	ఆ. 5. (ఒక్కొక్క ఆశ్వాసమునకుఅయిదైదుగతులుగలవు)	పిడుపర్తి సోమయ.
101	ప్ర. మణి.	ప్రబంధమణిభూషణము.		
102	బస. పు.	బసవపురాణము. (ద్విపద)	ఆ. 7.	పాలకురికి సోమన.
103	బహు.	బహుళాశ్వచరిత్రము.	ఆ. 5.	దామరల వేంగళనాయకుఁడు.
104	బిల్హ.	బిల్హణీయము.	ఆ. 3.	పండిపెద్ది కృష్ణస్వామి.
105	బ్రహ్మో.	బ్రహ్మోత్తరఖండము.	ఆ. 5.	శ్రీధరమల్లె వేంకటరామకవి
106	బ్రౌ.	బ్రౌణ్యనిఘంటువు.		బ్రౌనుదొర.
107	భర్తృ.	భర్తృహరిసుభాషితము నీతి. నీతిశతకము. శృం. శృంగారశతకము. వై. వైరాగ్యశతకము.	శతకములు 3.	ఏనుఁగు లక్ష్మణకవి.
108	భల్లా.	భల్లాణచరిత్రము.	ఆ. 5.	వాలేశ్వరుఁడు.
109	భాగ.	భాగవతము	స్కం. 12.	బమ్మెరపోతరాజు.
110	భాను	భానుమతీపరిణయము.	ఆ. 4.	రెంటూరి రంగరాజు.
111	భార.	భారతము. ఆది. ఆదిపర్వము. ఆ. 8. సభా. సభాపర్వము. ఆ. 2. అర. అరణ్యపర్వము. ఆ. 7. విరా. విరాటపర్వము ఆ. 3. ఉద్యో. ఉద్యోగపర్వము. ఆ. 4 భీష్మ. భీష్మపర్వము. ఆ. 5. ద్రో. ద్రోణపర్వము. ఆ. 5. కర్ణ. కర్ణపర్వము. ఆ. 2. శల్య. శల్యపర్వము. ఆ. 2. సౌ. సౌప్తిక పర్వము. ఆ. 2. స్త్రీ. స్త్రీపర్వము. ఆ. 2. శాం. శాంతిపర్వము. ఆ. 6.	పర్వములు 18	కవిత్రయము. (నన్నయ, తిక్కన, ఎఱ్ఱాప్రెగ్గడ.)

సంఖ్య.	గ్రంథసంకేతములు.	గ్రంథనామములు.	గ్రంథములయందలి ఆశ్వాసాదుల సంఖ్య.	గ్రంథకర్తలనామములు.
		అను. అనుశాసనికపర్వము. ఆ.6. అశ్వ. అశ్వమేధికపర్వము. ఆ.4. ఆశ్ర. ఆశ్రమవాసపర్వము. ఆ.2. మౌ, మౌసలపర్వము. ఆ. 1. మహా. మహాప్రస్థానికపర్వము. ఆ. 1. స్వ. స్వర్గారోహణపర్వము. ఆ.1.		
112	భా. రా.	భాస్కరరామాయణము. (అచ్చు తెనుఁగు రామాయణము కడ నున్నట్లు దీనికి కాండము తెలియుంగునది.)	కాం. 6.	భాస్కరుఁడు లోనగువారు.
113	భా. శ	భాస్కరశతకము.		మారద వెంకయ్య.
114	భీమ.	భీమేశ్వరపురాణము	ఆ. 6.	శ్రీనాథుఁడు.
115	భేష.	భేషజకల్పము.	ఆ. 4.	బహుపాద వేంకటాచార్యుఁడు.
116	భోజ. రా.	భోజరాజీయము	ఆ. 7.	అనంతామాత్యుఁడు.
117	భోజసుతా.	భోజసుతాపరిణయము.	ఆ. 5.	కోటీశ్వరకవి.
118	మనుచ.	మనుచరిత్రము.	ఆ. 6	అల్లపాని పెద్దన.
119	మల్ల.	మల్లభూపాలీయము. (భర్తృహరికడనున్నట్లే దీనికి శతకము తెలియుంగునది.	శతకములు౩	ఎలకూచి బాలసరస్వతి.
120	మల్లుపు.	మల్లుపురాణము. (దేవమల్ల చరిత్రము–వ్రాఁతప్రతి.)	ఆ. 4.	నుదురుపాటివేంకనార్యుఁడు.
121	మల్హణ.	మల్హణచరిత్ర.	ఆ. 3.	ఎడపాటి ఎఱ్ఱన.
122	మార్కం.	మార్కండేయపురాణము.	ఆ. 8.	మారన.
123	ముకుంద.	ముకుందవిలాసము.	ఆ. 3.	కాణాచి పెద్దన.
124	మృ. వి.	మృత్యుంజయవిలాసము.	ఆ. 3.	గోఁగులపాటికూర్మదాసుఁడు.
125	మై	మైరావణచరిత్రము.	ఆ. 3.	మాడయకవి
126	మొ. రా.	మొల్ల రామాయణము (అచ్చు తెనుఁగు రామాయణముకడనున్నట్లు దీనికి కాండము తెలియుంగునది.)	కాం. 6.	మొల్ల.
127	యయా.	యయాతిచరిత్రము.	ఆ. 5.	పొన్నిగంటి తెలగనార్యుఁడు.
128	రంగా.	రంగారాయచరిత్రము.	ఆ. 3.	దిట్టకవి నారాయణకవి.
129	రం. రా.	రంగనాథరామాయణము (ద్విపద) (అచ్చు తెనుఁగు రామాయణము కడమున్నట్లు దీనికి కాండము తెలియుంగునది.)	కాం. 6.	రంగనాథుఁడు.

సంఖ్య	గ్రంథసంకేతములు.	గ్రంథనామములు.	గ్రంథములయందలి ఆశ్వాసాదుల సంఖ్య.	గ్రంథకర్తలనామములు.
130	రం. రా ఉ.	రంగనాథరామాయణము. ఉత్తరకాండము-(ద్విపద.)	కాం. 1.	కాచభూపతి, విట్ఠలరాజు.
131	రఘు.	రఘువంశము.	ఆ. 10.	అవుదూరి కిచ్చయ్య.
132	రఘునా.	రఘునాథాభ్యుదయము.(వ్రాఁత ప్రతి.)		విజయరాఘవకవి.
133	రత్న	రత్నపరీక్ష.		భైరవకవి.
134	రస.	రసమంజరి. (లక్షణగ్రంథము.)	గుచ్ఛములు3	సురతాని కోదండపతి.
135	రసా.	రసాభరణము. (లక్షణగ్రంథము.)	ఆ. 4.	అనంతామాత్యుఁడు.
136	రసిక.	రసికజనమనోభిరామము	ఆ. 7.	కూచిమంచి తిమ్మకవి.
137	రాఘవ.	రాఘవపాండవీయము.	ఆ. 4	పింగళి సూరన్న.
138	రాజగో.	రాజగోపాలవిలాసము.	ఆ 5.	కాళయ.
139	రాజ. చ.	రాజశేఖరచరిత్రము.	ఆ. 3.	మాదయగారి మల్లన్న.
140	రాజ. వి.	రాజశేఖరవిలాసము.	ఆ. 3.	కూచిమంచి తిమ్మకవి.
141	రాధా.	రాధామాధవము.	ఆ. 5.	చింతలపూడి ఎల్లనార్యుఁడు
142	రాధికా	రాధికాసాంత్వనము.	ఆ. 4.	ముద్దుపళని.
143	రామ	రామరాజీయము.	ఆ. 1.	వెంకయ్య.
144	రామలిం.	రామలింగేశ్వరశతకము.		అడిదము సూరన్న.
145	రామా.	రామాభ్యుదయము.	ఆ. 8.	అయ్యలరాజు రామభద్రుఁడు.
146	రామే.	రామేశ్వరమాహాత్మ్యము.	ఆ. 5.	ఏనుఁగు లక్ష్మణకవి.
147	రా. వి.	రాజవాహనవిజయము.	ఆ. 5.	కాకమాని మూర్తికవి.
148	రుక్మ.	రుక్మాంగదచరిత్రము.	ఆ. 5.	ప్రౌఢకవి మల్లన్న.
149	రుక్మి	రుక్మిణీపరిణయము.	ఆ. 5.	కూచిమంచి తిమ్మకవి.
150	లక్షణ	లక్షణసారసంగ్రహము	ఆ. 3.	చిత్రకవి పెద్దన్న.
151	ల. వి.	లక్ష్మీవిలాసము	ఆ. 5	రాయసము వేంకటపతి.
152	వన. వి.	వనమాలివిలాసము.		నారన సూరన.
153	వరాహ.	వరాహపురాణము	ఆ 12.	నందిమల్లయ్య, ఘంటసింగన్న
154	వసు.	వసుచరిత్రము.	ఆ. 6.	రామరాజభూషణుఁడు.
155	వా. రా.	వాసిష్ఠరామాయణము.	ఆ. 5.	మడికి సింగన.
156	వాల్మీ.	వాల్మీకిచరిత్రము	ఆ. 3.	రఘునాథభూపాలుఁడు.
157	విక్ర.	విక్రమార్కచరిత్రము.	ఆ. 8.	జక్కన.
158	విజ. వి	విజయవిలాసము.	ఆ. 3.	చేమకూర వేంకటకవి.
159	విజ్ఞా.	విజ్ఞానేశ్వరీయము.	కాం. 3.	కేతన.
160	వి. న.	విజయనందనవిలాసము.	ఆ. 3.	మంగళగిరి ఆనందకవి.
161	వి. పు	విష్ణుపురాణము.	ఆ. 8.	వెన్నెలకంటిసూరన
162	విష్ణుమా.	విష్ణుమాయానాటకము.		చింతలపూఁడి ఎల్లనార్యుఁడు.
163	విప్ర.	విప్రనారాయణచరిత్రము.	ఆ. 5.	చదలవాడమల్లయ్య

సంఖ్య.	గ్రంథసంకేతములు.	గ్రంథనామములు.	గ్రంథములయందలి ఆశ్వాసాదుల సంఖ్య.	గ్రంథకర్తలనామములు.
164	వీథి.	వీథినాటకము.		శ్రీనాధుఁడు.
165	వీర.	వీరభద్రవిజయము.	ఆ. 4.	బమ్మెర పోతన్న.
166	వేంక.	వేంకటేశాంధ్రము. (నిఘంటువు)	వర్గులు. 6.	గణపవరపు వేంకటకవి.
167	వేం. ప. చ	పంచతంత్రము	ఆ. 5.	వేంకటనాథుఁడు.
168	వేం. మా	వేంకటాచలమాహాత్మ్యము.	ఆ. 6.	తరిగొండ వెంకమ్మ.
169	వేణు.	వేణుగోపాలశతకము.		
170	వేమన.	వేమనశతకము.	భాగ. 3.	వేమనయోగి.
171	వై. జ.	వైజయంతీవిలాసము,	ఆ. 4.	సారంగు తమ్మయ్య.
172	శ. ర.	శబ్దరత్నాకరము. (నిఘంటువు)		బహుజనపల్లి సీతారామాచార్యులు.
173	శశాం.	శశాంకవిజయము	ఆ. 5.	శేషము వేంకటపతి.
174	శా. ప. మ	శాసనపద్యమంజరి.		
175	శివధ.	శివధర్మోత్తరము.	ఆ 8.	మల్లారెడ్డికవి
176	శివర.	శివరహస్యఖండము.	ఆ. 10.	కోడూరి వేంకటాచలపతి.
177	శివరా.	శివరాత్రిమాహాత్మ్యము.	ఆ. 4.	శ్రీనాధుఁడు.
178	శివ. సా.	శివతత్వసారము.		మల్లికార్జునపండితారాధ్యుఁడు.
179	శుక.	శుకసప్తతి.	ఆ 4.	కదిరీపతినాయకుఁడు.
180	శుక. చ.	శుకచరిత్రము	ఆ. 5.	పరశురామపంతుల రామమూర్తికవి.
181	శృంగా.	శృంగారరసమంజరి.		సురతాని కోదండపతి.
182	శేష.	శేషధర్మము	ఆ. 5	తామరపల్లి తిమ్మయ.
183	శ్రీరం.	శ్రీరంగమహత్త్వము.	ఆ. 5.	భైరవకవి.
184	శ్రీరం. మా	శ్రీరంగమాహాత్మ్యము.	ఆ. 10.	కట్టా వరదరాజేంద్రుఁడు.
185	ష. చ.	షట్చక్రవర్తి చరిత్రము.	ఆ 8.	మల్లారెడ్డికవి.
186	షోడ.	షోడశకుమారచరిత్రము.	ఆ. 8.	వెన్నెలకంటి అన్నయ్య.
187	సకల. స.	సకలనీతి సమ్మతము.		మడికి సింగన్న.
188	సత్య. సాం.	సత్యభామాసాంత్వనము,		లింగమఖి, కామేశ్వరకవి.
189	సమీర.	సమీరకుమారవిజయము.	ఆ. 7.	పుష్పగిరి తిమ్మన.
190	సర్వ. సా.	సర్వలక్షణసారసంగ్రహము.		కూచిమంచి తిమ్మకవి.
191	సస్యా.	సస్యానందము.		
192	సాం. ని.	సాంబనిఘంటువు.	వర్గులు. 5.	కస్తూరి రంగకవి.
193	సాంబో.	సాంబోపాఖ్యానము.	ఆ. 5.	రంగప్పరాజు.
194	సానందో.	సానందోపాఖ్యానము.	ఆ. 5.	శివరామకవి.
195	సారంగ.	సారంగధరచరిత్రము.	ఆ. 3.	చేమకూర వేంకటకవి.
196	సిం. నార.	సింహాద్రినారసింహశతకము.		గోఁగులపాటికూర్మనాథుఁడు.

సంఖ్య.	గ్రంథసంకేతములు.	గ్రంథనామములు	గ్రంథములయందలి ఆశ్వాసముల సంఖ్య.	గ్రంథకర్తలనామములు
197	సీతారా.	సీతారామాంజనేయసంవాదము.	ఆ. 3.	పరశురామపంతుల గురులింగమూర్తి
198	సీతావి.	సీతావిజయము.(శతకంఠ రామాయణము)	ఆ. 4.	మర్దనకవి.
199	సీమం.	సీమంతినీకల్యాణము	ఆ. 5.	పెనుమళ్ల సోమమంత్రి.
200	సుద.	సుదక్షిణాపరిణయము.	ఆ. 5.	తెనాలి అన్నయ్య.
201	సుదంతా.	సుదంతాపరిణయము(వ్రాఁతప్రతి)	ఆ. 4.	ఆశుఘటికవి.
202	సురా.	సురాభాండేశ్వరము.	ఆ. 1.	గట్టుప్రభువు.
203	సు. శ.	సుమతిశతకము.		బద్దెనకవి.
204	సేతు	సేతుఖండము.	ఆ. 6.	వక్కలంక వీరభద్రకవి.
205	హంస.	హంసవింశతి	ఆ. 5.	అయ్యలరాజు నారాయణామాత్యుఁడు.
206	హ. న.	హరిశ్చంద్రనలోపాఖ్యానము.	ఆ. 6.	రామరాజభూషణుఁడు.
207	హర.	హరవిలాసము.	ఆ. 7.	శ్రీనాథుఁడు.
208	హర. వి.	హరభక్త విలాసము.		
209	హరి.	హరివంశము.		ఎఱ్ఱాప్రెగ్గడ.
		పూ - పూర్వభాగము.	ఆ. 9.	
		ఉ-ఉత్తరభాగము.	ఆ. 10.	
210	హరిశ్చ.	హరిశ్చంద్రోపాఖ్యానము.	ఆ. 5.	శంకరకవి.
211	హ. వరాహ.	వరాహపురాణము.	ఆ. 5.	హరిభట్టు.

(కడమవి స్పష్టము.)

Blank Page

సంఖ్య.	గ్రంథసంకేతములు	గ్రంథనామములు.	గ్రంథములందలి సర్గాదుల సంఖ్య.	గ్రంథకర్తలనామములు.
1	అమర.	అమరసుధ.		భానుజి దీక్షితులు.
2	ఆ. ని.	ఆప్తునిసంస్కృతాంగ్ల నిఘంటువు.		వామనశివరామాప్తుఁడు.
3	ఉ. చ.	ఉత్తరరామచరితము.	అంకములు7	భవభూతి.
4	కల్ప.	శబ్దకల్పద్రుమము.(నిఘంటువు)		సర్. రాజా రాధాకాంతదేవ బహదరు.
5	కాదం.	కాదంబరీకావ్యము.	భాగములు2	బాణకవియుఁదత్సుతుఁడును.
6	కావ్యాద.	కావ్యాదర్శము.	పరిచ్ఛేదములు 3.	దండికవి.
7	కే. ని.	నానార్థార్ణవసంక్షేపనిఘంటువు.	కాండములు 6.	కేశవమిశ్రుఁడు.
8	గీత.	భగవద్గీత.	అధ్యాయములు 18	వ్యాసమహర్షి
9	గీతగో.	గీతగోవిందము.	సర్గములు12	జయదేవుఁడు.
10	త్రి. ని.	త్రికాండశేషము.(నిఘంటువు)	కాండములు3	పురుషోత్తముఁడు.
11	పరా.	పరాశరస్మృతి	కాండములు2	పరాశరమహర్షి.
12	భట్టి.	భట్టికావ్యము.	సర్గములు22	భట్టి.
13	భామినీ.	భామినీవిలాసము.	ఉల్లాసములు 4.	జగన్నాథపండితరాయలు.
14	మను.	మనుస్మృతి	అధ్యాయములు. 12.	మనువు.
15	మహా.	మహావీరచరిత్రము.	అంకములు 7.	భవభూతి.
16	మాలతీ.	మాలతీమాధవము.	అంకములు 10.	భవభూతి.
17	మాళవి.	మాళవికాగ్నిమిత్త్రము.	అంకములు5	కాళిదాసుఁడు.
18	ముద్రా.	ముద్రారాక్షసము.	అంకములు7	విశాఖదత్తుఁడు.
19	మురా.	అనర్ఘరాఘవము.	అంకములు7.	మురారి.
20	మృచ్ఛ.	మృచ్ఛకటికము.	అంకములు10	శూద్రకుఁడు.
21	మే. ని.	మేదినినిఘంటువు.		మేదినికరుఁడు.
22	మేఘ.	మేఘదూతము.	భాగములు2	కాళిదాసుఁడు.
23	యాజ్ఞ.	యాజ్ఞవల్క్యస్మృతి. ఆచా. ఆచారకాండము. ప్రా. ప్రాయశ్చిత్తకాండము. వ్యవ. వ్యవహారకాండము.	కాండములు3	యాజ్ఞవల్క్యమహర్షి.
24	రత్నా.	రత్నావళి.	అంకములు4	శ్రీహర్షదేవుఁడు.
25	రస.	రసగంగాధరము.		జగన్నాథపండితరాయలు.

సంఖ్య.	గ్రంథసంకేతములు.	గ్రంథనామములు	గ్రంథములయందలి సర్గాదుల సంఖ్య.	గ్రంథకర్తలనామములు
26	రా. ని.	రాజనిఘంటువు.	వర్గములు 21	నరహరిపండితుఁడు.
27	వాచ.	వాచస్పత్యనిఘంటువు.		తారానాథతర్కవాచస్పతి.
28	విక్రమో.	విక్రమోర్వశీయము.	అంకములు 5	కాళిదాసుడు.
29	వి. ని.	విశ్వనిఘంటువు.		మహేశ్వరసూరి.
30	విల్యమ్సు.	విల్యమ్సు సంస్కృతాంగ్లనిఘంటువు.		సర్ మోనియర్ విల్యమ్సు
31	వేణీ.	వేణీసంహారము.	అంకములు 6	భట్టనారాయణుఁడు.
32	వై. ని	వైజయంతీనిఘంటువు.	కాండములు 8.	యాదవప్రకాశుఁడు.
33	శాకుం.	అభిజ్ఞానశాకుంతలము.	అంకములు 7	కాళిదాసుఁడు.
34	శా. ని	శాశ్వతనిఘంటువు.		శాశ్వతుఁడు
35	శిశు.	శిశుపాలవధము.	సర్గములు 20	మాఘకవి
36	సం కిరా	కిరాతార్జునీయము.	సర్గములు 18	భారవి.
37	సం. కు.సం.	కుమారసంభవము.	సర్గములు 17.	కాళిదాసుఁడు
38	సం. చం రా	చంపూ రామాయణము.	కాండములు 6.	భోజరాజు. లక్ష్మణసూరి.
39	సం. దశకు.	దశకుమారచరిత్రము.		దండికవి.
40	సం నైష	నైషధీయచరితము	సర్గములు 22	శ్రీహర్షకవి.
41	సం.పంచ.	పంచతంత్రము	తంత్రములు 5	విష్ణుశర్మ
42	సం.ప్రబోధ.	ప్రబోధచంద్రోదయము	అంకములు 6.	కృష్ణమిశ్రకవి
43	సం. భర్తృ.	భర్తృహరిసుభాషితము.	శతకములు 3	భర్తృహరి.
44	సం. భాగ	భాగవతము.	స్కంధములు 12.	వ్యాసమహర్షి.
45	సం భార	భారతము.	పర్వములు 18.	వ్యాసమహర్షి.
46	సం. రఘు.	రఘువంశము.	సర్గములు 16.	కాళిదాసుఁడు.
47	సం రామా.	రామాయణము.	కాండములు 6	వాల్మీకిమహర్షి.
48	సా. ద.	సాహిత్యదర్పణము.	పరిచ్ఛేదములు 10.	విశ్వనాథకవిరాజు.
49	హలా. ని.	అభిధానరత్నమాలానిఘంటువు.	కాండములు 5	హలాయుధుఁడు.
50	హితో.	హితోపదేశము.	భాగములు 4	నారాయణపండితుఁడు.
51	హేమ ని.	అనేకార్థసంగ్రహము. (నిఘంటువు)	కాండములు 7	హేమచంద్రుఁడు.

(కడమవిస్పష్టము)

శ్రీ

సూర్యరాయాంధ్ర నిఘంటువు

చ, ౘ

చ ఉభ. ఒకానొక యక్షరము. (ఇది దంత్యముగాను తాలవ్యముగాను ఉచ్చరింపఁబడును. తఱచుగా తత్సమములందు తాలవ్యోచ్చారణమును, తత్సమేతరములందు — 'ఇ, ఈ, ఎ, ఏ, ఐ' లతోఁ గూడినప్పుడు — తాలవ్యోచ్చారణమును — 'అ, ఆ, ఉ, ఊ, ఒ, ఓ, ఔ' లతోఁ గూడినప్పుడు — దంత్యోచ్చారణమును గలుగును).

చ సం. వి. అ. పుం. (దీనికి తెలుఁగున వ్యస్తప్రయోపము లేదు). 1. చండేశుఁడు, శివుఁడు. 2. కచ్ఛగము, తాఁబేలు. 3. చంద్రుఁడు. 4. చోరుఁడు (మే. ని.).

ౘంక — ౘంకిలి, ౘక్కిలి. వి. (సం. కక్షః. ప్రా. కచ్ఛో). బాహుమూలము, కక్షము.

చ....తగునే కలఱకుట్లును జంకఁ బొత్తముల్. ఉ. హరి. 2. 137.

ఉ....నేర్చుఁబో, చంకల బిడ్డలూడిపడ సారస లోచన మాటలాడఁగన్. విజ. వి. 3. 34.

సీ. నిలుచుండి చంకఁ జేతులు కట్టుకొనువాఁడె కొలువ రారే మంచుఁ గెలయ సాగె. కువల. 2. 24. (చంకఁ జేతులు కట్టుకొనువాఁడె — అతివినయముతో నుండెడివాఁడే).

సా: చంక దుడ్డు శరణార్థి — చంకలో దుడ్డు పెట్టుకొని శరణు అనువాఁడు. (ఇది మనసున ధూర్తత్వము, మాటలలో వినయము గలుగుటను సూచించును.)

కం. శరచాప ధారణంబున్, బరమ మనశ్శాంతి దాంతి పరిపాకంబున్, బరికింపఁ జంక దుడ్డును, శరణార్థియు ననెడు నట్టి చందము దోఁచెన్. హర. 7. 17.

చంకలు వైచుకొనుట — సంతోషపడుట.

సీ. కానున్న పనికిఁ జంకలు వైచుకొన రాదు గడచిన వెత దుఃఖపడఁగ రాదు. రామలిం. 52.

ఇట్లే: చంకలు కొట్టుకొను (వా.).

చంకలబంటిగా మెసవు — సమృద్ధిగా తిను.

ఉ. సంకృతి పూతిమాషకుల సాగర శారద పూర్ణిమాకరం, గాంకుఁడు మంచి లక్ష్మణు గృహంబున నెచ్చెలికాఁడు దానునుం, జంకలబంటిగా మెసవి చక్కని వేడుకకత్తెఁ జూచి తా, రింకొక మాఱు వత్తమని యేఁగిరి కావ్యభరంపుఁ బెంపునన్. క్రీడా. 171.

జ: చంకతాళి.

ౘంకతాళి వి. (√ ౘంక) చంకను దగిలించుకొను మూట (శ. ర.).

సీ. దావళి మడిపట్టుదోవతి దేవపూజాపేటిఁ గల మూట చంకతాళి. ఇందు. 2. 115.

ౘంకిలి — ౘంక. వి. జా.

గీ. పిక్క యంకిలి చంకిలి ప్రక్క డొక్క, మూఁపు పీపును గాల్గేలు ముక్కుఁ జెక్కు, కన్ను వెన్ను నరుండఁ జీకాకుపఱచె, సుడినుడులు గట్టి యగ్గుండ్ల సోనవాన. రంగా. 3. 90.

కం. వెనుకకు మొనసి కరంబునఁ, బెనఁచి తిరిగి నిఖిలలోక భీకరుఁ డగున, ద్దనుజేంద్రు ననాయాసంబునఁ జంకిట నిఱికి యింద్రపుత్త్రుఁ డచలుఁడై. నిర్వ. 7. 83., పద్మ. 10. 239., ఆం. భా. 2. 137.

చంకురము సం. వి. అ. పుం. 1. రథము, తేరు. 2. వృక్షము (మే. ని.). న. యానము, వాహనము (త్రి. ని.).

చంక్రమణము సం. విణ. (అ. ఆ. అ.) 1. మిక్కిలి తిరుగునది. 2. దాటునది. వి. అ. న. 1. మిక్కిలి తిరుగుట, మాటిమాటికి తిరుగుట. 2. దాఁటుట.

చంక్రమము సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి తిరుగునది. వి. అ. పుం. మిక్కిలి తిరుగుట.

చేంగలించు అ. క్రి. (√చేంగు) చలించు, తొలఁగు.
గీ. కమ్మఁగస్తురి చెక్కులఁ గరఁగి జాఱఁ, జన్నుఁగవమీఁది పయ్యెద చంగలింప, నడుగుఁ దమ్ములు మిక్కిలి తడఁబడంగ, నరిగె లోనింటి కడలుచు నలరుఁబోఁడి. మై. 1. 160.

చేంగు వి. (క. చంగనె) వేగముగా దాఁటుట నడచుట మొదలగు వానియం దగు ననుకరణము.
ఉ. శ్వసనునిఘోటి ఘోటివలెఁ జంగున దాఁటి పయిం జనంగ ... సారంగ. 1. 104.
రగడ. పట్టుపట్టు మని పడఁతుక చంగన, నెట్టు దాఁటెనే యిది పెలుచం గన. రాజ. చ. 2. 149.
ఉ. ... ప్ర, చ్ఛన్నముఖాబ్జయై నడచెఁ జంగున బొందిలిభామ గోమునన్. వీథి. 36.
జ: చంగలించు.

చంగుడు సం. విణ. (అ. ఆ. అ.) 1. నేర్పరి, దక్షుఁడు. 2. సుందరుఁడు. 3. స్వస్థుఁడు. ఆరోగ్యవంతుడు.

చంచ సం. వి. ఆ. స్త్రీ. 1. పేము మొదలగువానితో అల్లిన చాఁప. 2. గడ్డితోఁ జేసిన మగబొమ్మ, వెఱబొమ్మ.

చేంచేడము—చెంచేడము. వి. శ్యేనభేదము, ఒక జాతి డేగ.
గీ. ఓరణంబును జలకట్టె బైరిగిద్దు, చంచడము సాళువము శనిశరము ... ప్రబంధ. 191.

చంచత్ సం. శత్ర. చలించుచున్న, కదలుచున్న.

చంచత్పుటము సం. వి. అ. పుం. (సంగీ.) తాళ విశేషము.
శ్లో. తాలే చంచత్పుటే జ్ఞేయం గురుద్వంద్వం లఘుప్లుతమ్ (వాచ.)

చంచరీకము సం. వి. అ. పుం. భ్రమరము, తుమ్మెద.

చంచల సం. వి. ఆ. స్త్రీ. 1. విద్యుత్తు, మెఱుపు. 2. లక్ష్మి. 3. పిప్పలి (వృ. వి.).

చంచలము సం. విణ. (అ. ఆ. అ.) 1. చలించునది, కదలునది. 2. నిలుకడలేనిది, అస్థిరము. 3. కాముకము, మైథునేచ్ఛగలది. వి. అ. పుం. గాలి.

చంచలించు సం. అ. క్రి. 1. చలించు, కదలు.
కం. లాఘవమున విభుఁ డేయు న, మోఘాస్త్రము వడఁకె మణిముజ్జ్వలపుంఖం, బై ఘోరభల్లుకముపై, మేఘములోఁ జంచలించు మెఱుపును బోలెన్. వరాహ. 4. 82.
ఉ. అట్టిటు చంచలింపకు దృఢాత్మత నుండుము ... కళా. 4. 180.
2. జంకు, కొంకు.
ఆ. చంచలింప కిట్టి సాహసకృత్యంబు, చేసినావు గాన నోసి పోయి, భయదరూప మైన పాషాణమై పుట్టు, పల్లవుఁడు వసించు పట్టనమున. నిరం. 4. 44.

చంచురుఁడు సం. విణ. (అ. ఆ. అ.) నేర్పరి, దక్షుఁడు.

చంచువు సం. వి. ఉ. పుం. 1. మృగము, లేడి. 2. ఆముదపుఁజెట్టు. ఉ, ఊ. స్త్రీ. త్రోటి, పక్షిముక్కు.

చంచుసూచి సం. వి. ఇ. పుం - సూదివంటి. ముక్కుగలది - కారండవపక్షి, కన్నెలేడి.

చేంటిపాప – చేంటిపాపఁడు (చన్ను+పాప-శ.ర.).

చేంటిపాపఁడు వి. (చన్ను + పాపఁడు) స్తనంధయుఁడు, చనుఁబాలు త్రావు నిసువు.
సీ... స్తనపాయి పరఁగును జంటివాఁడు, పసిబిడ్డ చంటిపాపఁడు పాలపాపఁ డనంగ ... ఆం. భా. 2. 118. వేం. పంచ. 4. 444.

చేంటివాఁడు వి. (చన్ను+వాఁడు.) చంటిపాపఁడు. ఆం. భా. 2. 118.

చండ సం. వి. ఆ. స్త్రీ. 1. దుర్గ. 2. కోపన, కోపస్వభావముగల స్త్రీ. 3. నల్లకచోరము, చోరమను గంధద్రవ్యము (వృ. వి.). 4. శంఖపుష్పి (వృ. వి.). 5. కపికచ్ఛువు, దూలగొండి

(వృ. వి.). 6. ఆఖుపర్ణి, ఎలుకజీడి (వృ. వి.). 7. లింగినీలత, లింగపొట్ల (వృ. వి.). 8. శ్వేత దూర్వ (వృ. వి.).

చండము సం. విణ. (అ. ఆ. అ.) 1. తీవ్రమైనది, వాఁడిమిగలది. 2. మిక్కిలి కోపముగలది. 3. మిక్కిలి చుఱుకైనది. 4. గాటయినది, కాఁకముగలది. 5. దుష్టమైనది. 6. తీక్ష్ణము, వేఁడియైనది. వి. అ. పుం. చింతచెట్టు. న. 1. తీవ్రత, వాఁడిమి. 2. కోపము. 3. తీక్ష్ణత్వము, వేఁడిమి.

చండముండ సం. – చాముండ(వాచ).

చండాంశువు సం. వి. ఉ. పుం. 1. సూర్యుఁడు, వేఁడివెలుఁగు. 2. జిల్లేడు (వృ. వి.).

ఇట్లే: చండభానువు మొ.

చండాతకము సం. వి. అ. పుం. న. అర్ధోరుకము, చల్లడము, వేశ్య నాట్యము చేయునపుడు సగము తొడవఱకు తొడుగుకొను లాఁగు (అమర సుధ.).

చండాతము సం. వి. అ. పుం. గన్నేరు (వృ. వి.).

చండాల కందము సం.వి. అ.పుం. ఒక రకము దుంప (వృ. వి.).

చండాలవల్లకి సం. వి. ఈ. స్త్రీ – కండోలవీణ.

చండాలిక సం. వి. ఆ. స్త్రీ. 1. మాలలు వాయించు వీణె, కండోలవీణ. 2. ఒక యోషధి. 3. పార్వతి (వాచ).

చండాలుఁడు సం. విణ. (అ.ఆ.అ.) క్రూరకర్ముఁడు. వి. అ. పుం. మాలవాఁడు, బ్రాహ్మణ స్త్రీయందు శూద్రునికిఁ బుట్టిన సంకీర్ణజాతివాఁడు (కల్ప).

చేండి^{1} వి. (సం. చండీ. క. త. చండి.) పార్వతి.

ఆ. సత్తి సామితల్లి చండి యమ్మిక దుర్గ, యనఁగ నీ నెలంత యలరు నభవ. ఆం. భా. 1. 40.

చేండి^{2} విణ. (త. చండి) 1. మొండి, లోభి; సిగ్గుమాలినవాఁడు.

ఉ. ... అర్థమహాభిలాషి నై, యోడిన పన్నిదం బిడక యుండినఁ జండనకాఁ దలంపరే. నిరం. 3. 39.

చం. ....తనూభవు లాఁబడిపోయి రింకఁ గా, నలఁ జరియింపఁ బోవుటయ నా కుచితం బటుగాక చండినై, నిశిచితి నేని మాటలనె నిచ్చలు భీముఁడు చూఁడుచుండడే. భార. శల్య. 1. 31.

2. మాలుగుఁబోతు, సోమరి.

సీ. మదట తొండొరు తొండు మదల మాలుగుఁ బోతు చండి సోమరి నలితిండికాఁడు, దుండు బలి యనంగఁ దోఁచుఁ బ్రాల్మాలినవాని పేరై ... ఆం. భా. 3. 6.

3. మూర్ఖుఁడు. (చూ. చండితనము)

జ: చండించు, చండితనము, చండిపోతు, చండిపడు.

చండి సం.వి.ఈ.స్త్రీ. 1. దుర్గ, పార్వతి. 2. కోపముగలయాఁడుది, చండ.

చేండించే అ. క్రి. (√చేండి^{2}) 1. మందగించు, అలసమగు.

శా. ... చెక్కిళ్లపై దెల్పు రె, ట్టించెన్ గూర్కులు సందడించె నడ చండించెన్ మృదామోదముల్, గాంచెన్ వాతెఱ యోసరించెఁ ద్రివళుల్ నానాఁటికిన్ బోటికిన్. విజ. వి. 2. 36,

మ. ... కటి, స్థళిపై వేనలి మొగ్గవ్రాల నడుగుల్ చండింప నేత్రాంబుజం, బులు గన్నీట వసంత మాడ నరగెన్ బూఁబోఁడి ఖేదంబునన్. సారంగ. 3. 44.

2. చలపట్టు, మచ్చరించు.

ద్వి. ... తొల్లి, రెండు వరంబు లర్థించిన దౌటఁ, జండించి కాననస్థలికి రాఘవునిఁ, బనిచిన ... రం. రా. బాల. 5. 29. పం.

శా...ఇతనిం జేష్టించినం గీడు వా, టిల్లుం గా దని వేఁడుకొన్న మది చండించుం గదా...చం.రా. 3. 142.

చండించే సం. అ. క్రి. 1. మిక్కిలి కోపించు. (శ. ర.) 2. కలహించు.

కం. ఇలు నించికొనుట మొదలుగఁ, జలమువ మెండొడ్డి మిగులఁ జండించుచుఁ ద, త్కల కంఠి గురుజనంబుల, కులధర్మం బెంచ కేలు కొంచుం దిరుగున్. శుక. 3. 347.

3. ప్రతిఘటించు, స్పర్ధచేయు.

సీ. ఖండించనా వీరకార్తవీర్యావార్య ఘన భుజా కదలికా కాననంబు, చండించనా మహేశ్వర కుమారునితోడఁ గ్రౌంచ భూధర విదారణ నిరూఢి. దశా. 7. 1. 300.

చండిక సం.వి.ఆ.స్త్రీ. 1. దుర్గ, పార్వతి. 2. ఏడేండ్ల కుమారి (వాచ.).

చేండితనము వి. (చండి^{2} + తనము) మూర్ఖపుఁ బట్టు, మొండితనము.

ఉ. చండితనంబు మాని మము సన్నుతిపెట్టుచు బుద్ధిమంతులై, యుండెదరేని యుండుఁడు... పరమ. 2. 64 (చూ. 63.).

చం. ... రిత్తర, జ్ఞనఁ బని దీరునే వెడఁగ చండితనంబున నీవు గన్న నీ, యనుపమకీర్తి కింతట సమాప్తి యొనర్పఁగఁ జూవె వచ్చితిన్. హరి. పూ. 9. 108 ("క్రూరత్వము" అని శ. ర.).

చం. ... చక్కసేసి ప, చ్చడి గలపంగ వెండియును జండితనంబున వచ్చి వచ్చి పో, రెదు మొనలు ... భార. విరా. 5. 186.

చేండిపోతు విణ. (చండి^{2} + పోతు) 1. మూర్ఖపుఁ బట్టుదల గలవాఁడు (శ. ర.). 2. సోమరి.

ద్వి. ... ఈరాజు, సుకవాసి పనిపంద చూపు గుఱ్ఱంబు, మొండరి చల్లచప్పుడు గోడచేర్పు, చండిపోతను నట్టిజాడ నున్నాఁడు...ద్వి. హరిశ్చ. ఉ. 1500 పం.

3. కూళ, కుజనుఁడు.

సీ. ... చండిపోతు గరాసు మొండికట్టె ... గీ ... కూళ గడుసన వర్తిల్లుఁ గుజను పేళ్లు. ఆం. సం. మాన. 11.

చండిమ (ము) సం. వి. న్. పుం. 1. వాఁడిమి. 2. వేఁడిమి.

చండిలము సం. వి. అ. పుం. వాస్తుకశాకము, చక్రవర్తికూర (వృ. వి.).

చండిలుఁడు సం.వి.అ.పుం. 1. మంగలి. 2. శివుఁడు.

చేండివడు అ. క్రి. (చండి^{2} + పడు.) మొండికెత్తు, మొండితనము వహించు.

వ. ... రుధిర పల్వలంబులు దఱిసి మజ్జన క్రీడాపరాయణంబై చండివడి గదలమిం గృతాంతుండు విడిచిపోయిన జిఱకొట్టుచుఁ దిరుగు నున్మత్త లులాయంబువలనను ... కదనరంగం బభిరామం బయ్యె ... పారి. 5. 13.

చండీకుసుమము సం. వి. అ. పుం. ఎఱ్ఱగన్నేరు (వృ. వి.).

చండీశుఁడు సం. వి. అ. పుం. శివుఁడు.

చండుఁడు సం. వి. అ. పుం. 1. యమకింకరుఁడు. 2. ఒకానొక దైత్యుఁడు. 3. శివుఁడు. 4. కుమారస్వామి.

చండువు సం. వి. ఉ. పుం. ఎలుక, మూషికము (వాచ.).

చేంద్ర వి. ఖదిరవృక్షము.

సీ. జమ్మి బలుసు గార చంద్ర...హంస. 4. 9.

సీ. ... చంద్ర, యన ఖదిరం బొప్పు...ఆం. భా. 2. 48.

చంద్రనిప్పు – ఖదిరము కాల్చిన నిప్పు (ఇది మిక్కిలి ఎఱ్ఱగాను వేంద్రముగాను ఉండును).

సీ. చంద్రనిప్పుల కంటె వేంద్రంబులైనట్టి కన్నులఁ గోపాగ్నికణము లురల. హరిశ్చ. 3.91. మనుచ. 4. 17.

జ: చంద్రలాటలు.

చేంద్రలాటలు వి. బ. (√ చేంద్ర.) బాలక్రీడా విశేషము.

సీ. ఆఁకుఁబీఁకెలు చంద్రలాటలు చుంద్రాళ్లు ... హంస. 3. 146.

చందకము సం. వి. అ. పుం. ఒక జాతి చేఁప.

చందకుఁడు సం. వి. అ. పుం. చంద్రుఁడు.

చందన సం. వి. ఆ. స్త్రీ. 1. మామెన (వృ. వి.) 2. నదీభేదము.

చందనగిరి సం. వి. ఇ. పుం. మలయపర్వతము, గంధపుఁగొండ.

చందనగోపి సం. వి. ఈ. స్త్రీ. ఒకజాతి శారిబ, ఒక జాతి మామెన (వృ. వి.).

చందనపుష్పము సం. వి. అ. న. లవంగము, కరాపువు (రా. ని.).

చందనము సం. వి. అ. పుం. మలయజము, మంచి

గందపుఁజెట్టు. పుం. న. మంచిగంధము.

చందనసారము సం. వి. అ. పుం. వజ్రక్షారము (రా. ని.).

చందనీయ సం. వి. ఆ. స్త్రీ. గోరోజనము.

చేందమామ వి. (సం. చంద్రమాః. పా. చందిమా. కం. చందమామ) 1. చంద్రుఁడు.

గీ. ఎందు ద్విజరాజు నా మించు చందమామ, మనల నిద్రాంధకారాబ్ధి మునుఁగఁజేసె. ఉ. రా. 4. 148., ఆం. భా. 1. 77.

ఆ. వెండిగిన్నెలోన వెన్నయు బువ్వయుఁ, బసిడి గిన్నెలోనఁ బాలు నిడుక, చందమామ రావె జాబిల్లి రావె మా, పాపతోడ నాడ మాపు లనుచు.

కం. నెలబాలుఁ జూపి నును గి, న్నెలఁ బాలును నెయ్యి పోసి నెలఁతుక లాచి, న్నెల బాలకుఁ ద్రావించుచు, నెలమిం గ్రీడింపఁజేసి రింపల రారన్. రుక్మి. 1. 81, 82.

2. శ్రేష్ఠవాచకము (ఈ యర్థమున సమాసోత్తర పదముగానే యుండును.).

సీ. ... సింగ మనఁ జందమామ యచనఁగ మిన్న, యనఁగ బెబ్బులి యన మదహస్తి యనఁగఁ, బైకడను నిల్చి శ్రేష్ఠమై పరగుచుండు. ఆం. భా. 3. 15.

గీ. ... ఆరాచ చందమామ, యాగ్రహోదగ్ర విగ్రహుం డగుచు ననియె. శుక. 1. 226.

గీ. ... రాచందమామ ... అచ్చ. రా. కిష్కిం. 2. 3. తేగ చీల్చఁగా లోపలనుండు కాఁడ (బ్రౌ. వా.).

4. కోడి మున్నగు పక్షులు పెట్టు గ్రుడ్లలో నుండు పసుపు పచ్చని జెన (బ్రౌ.).

చందమామ గుటకలు — 'చందమామ రావె జాబిల్లి రావె' అను పాట పాడుచు తల్లి మొ. వారు పాలు, వెన్న మొ. వానిని పిల్లలనోట నుంచునట్లు నటింపఁగా పిల్లలు మ్రింగుచున్నట్లు వేసెడి గుటకలు (ఇది సామెతగా ఏర్పడినది. పదార్థము యొక్క అలభ్యతను సూచించును.).

ఉ. అందని పంటి కేమిటికి నఱ్ఱు నిగిడ్చెదు విష్ణుఁ డున్న యా, కందువ చందమామగుటకల్ విను మీపని గట్టిపెట్టి నా డెందములోని యుమ్మలిక డిందుపడన్ జనుదెమ్ము పోదము ... వి. పు. 2. 51 (చందమామ గుటకల్—చందమామ గుటకలవంటిది.).

చందమామ గ్రుక్కిళ్లు — చందమామ గుటకలు (చూ. గ్రుక్కిలి.).

గీ. ఎలమి సుముహూర్తమునఁ దెర యెత్తునంతఁ, బ్రేమ మది మీఱఁగాఁ జందమామ చెలుల, కెంపు మోవుల సుధకు గ్రుక్కిళ్లు మ్రింగ, క్షితిఁ గలిగెఁ జందమామ గ్రుక్కిళ్లు నాఁడు. శశాం. 5. 137.

చందమామ ఘుటిక :— చందమామ గుటకలు.

గీ. పాత్ర సంశుద్ధి కార్యంబు ప్రస్తరించి, యూరకుండిరి యిది యేమి యొక్కొ వీరు, కానరావిప్డు శాకపాకములు నెదుర, మనకు . నిజమయ్యె నల చందమామ ఘుటిక. భీమ. 2. 135.

శ్లో. తూష్ణీం స్థితాః కిమేతన్ను నాన్నాదిక మవేక్ష్యతే, సత్యాభూదధునాస్మాకం శశాంకఘుటికా కథా. సం. భీమ. 6. 16 పా.

జ: చందమామ పక్కె, చందమామ పులుఁగు, చందమామ యల్లుఁడు.

చేందమామ పక్కె వి. (చందమామ + పక్కె) మత్స్యవిశేషము (బ్రౌ, శ. ర.).

చేందమామ పులుఁగు వి. (చందమామ+పులుఁగు) చకోరము.

కం. వాలికలై వెలిదమ్ముల, పాలికలై చందమామ పులుఁగులకును దా, మేలికలైన నిరీక్షణ, మాలికల నృసింహుఁ జూచె మదవతి వేడ్కన్. నగస. 2. 86.

చేందమామ (య) ల్లుఁడు వి. (చందమామ + అల్లుఁడు) చంద్రుని యల్లుఁడు, మన్మథుఁడు. సారంగ. 3. 182., ఆం. సం. దేవ. 14.

చేందము^{1} వి. (క. చంద) 1. విధము, రీతి, ప్రకారము (ఇది సందర్భమును బట్టి 'రూపము, స్థితి' మున్నగు నర్థముల నిచ్చును.).

సీ. తెలుఁగు చందము పగిది విత మనంగను మీఱుచు నుండుఁ బ్రకారసంజ్ఞ. ఆం. భా. 2. 303.

గీ. షండునకు బిడ్డ నిచ్చిన చంద మొందు, బూదిలో

నేయి వేల్చుటఁ బోలు నోటి, కడవ నీళ్లులు వెట్టిన కరణి యగు న, పాత్ర జనులకుఁ బెట్టుట పౌర వేంద్ర. భార. శాం. 1. 332.

కం...విలయకాల దండధరుని చం, దానం బావని మాగధ, సేనం బీనుంగుపెంట చేసి చెలంగెన్. భార. భీష్మ. 2. 214.

శా. ... పెక్కు చం, దాలం బండు నొకప్పుడుం దఱుఁగ దింటం బాఁడియుం బంటయున్. మనుచ. 1. 55.

సీ. ... ఉష్ట్రి ఖర గో హయంబులయందులో నొక్కటి చంద మొంది.

గీ. యడఁగి యున్నాఁడు వధియించు టనుచితంబు, వాని...భార. శాం. 4. 387.

ఉ....నుతి గన్న యా యదు, కుమార మణాన్వయో త్తముల చందములన్ విన వేడ్క యయ్యెడున్. హరి. పూ. 1. 46.

ఉ....ఆ ఋతుధ్వజుని చందము లందము లయ్యెఁ దెల్పర, య్యా ... కువల. 1. 67.

ఉ....భూమిలో, నేయెడ లేని చందమిది యేమి నిమిత్తమొ యంచు ... కళా. 4. 61.

సీ. చక్రవాకంబుల చందంబు గొని వచ్చి కుప్పలు సేసిన ట్లొప్పు మెఱసి. భార. విరా. 2. 52 (మత్స్యమూర్తి వర్ణన.). చం...దీని ఘనవాలము సోఁకినయంతఁ దున్కలై, చను గిరు లైన నీ తరణి చందము నెన్నఁగ నేల ... దశా. 1. 197. (కామధేనువు వర్ణన) చం. గొరిసెల యందముం గుఱుచకొమ్ముల చందము వెన్నుమందమున్... దశా. 2. 224.

2. మర్యాద, న్యాయము.

గీ. చెల్లునే రోషరస మింత చిలుకఁ జిలుక, సారెఁ గుందింపఁ జందమా చందమామ. రామా. 6. 25.

సీ. కాంత పల్లవ సమాఖ్య వహించు చిగురులు సతుల పొంత మెలంగఁ జందమౌనె. ఇందు. 3.72.

చేందము^{2} వి. (సం. ఛందః) ఛందస్సు.

సీ. పదబంధ శిథిలత వాటిల్లఁగా నీక యే చంద ములయందు నేమరలక. కళా. పీఠి. 8 (కవిపక్ష మున 'ఛందస్సు' అనియు, దోగ్ధృపక్షమున 'స్థితి' అనియు నర్థము.)

చందము సం. వి. అ. పుం. కర్పూరము (వాచ.).

చేందాకెంపు వి. ఒకజాతికెంపు.

శా ... దొలిగట్టుత్కంఠతో నెత్తు మేల్, చందా కెంపు తెఱంగునన్ దనరె భాస్వద్బింబమున్ దూర్పునన్. ఉ. రా. 4. 252.

సీ. మేనఁ జందాకెంపు మించు టొడ్డాణంబు మొలనూలి చిఱుగంటఁ గులుకురవళి. సమీర. 2. 67.

చందిరము సం.వి.అ.పుం. ఏనుఁగు. న. నీరు, జలము. (కే. ని.)

చేందిరిక వి. (సం. చంద్రికా. క. చందిరిక) వెన్నెల (శ. ర.).

చందిరుఁడు సం. వి. అ. పుం. చంద్రుఁడు (కే. ని.).

సీ. సనకాది సంయమీశ్వర లోచన చకోర చంది రుండు సుధాబ్ధి మందిరుండు. వైజ. 1. 49.

చేందు^{1} వి. (సం. చందః క. చందు.). 1. చంద్రుఁడు, నెల.

చం. నెల రెయివెల్గు చెంగలువనెచ్చెలి వెన్నెల గుత్తి చందు జా, బిలి...అనఁ జంద్రుఁ డగున్ మహేశ్వరా. ఆం. భా. 1. 77.

మ. చెలి యబ్జంబు భవన్ముఖాకృతి రహించెన్ గానఁ జం దబ్జుడై, యలరెన్ నీ ముఖ వైఖరిన్... ఉ. రా. 6. 77.

2. నెల, మాసము.

సీ. ... నెల చందనఁగ మాస మమరు...సాం.వి. దేవ. 20.

జ: చందునయ, చందురా.

చేందు^{2} వి. (సం. సౌందర్యమ్. ప్రా. సుందేరం.) అందము, ఒప్పు.

సీ. సతత రక్షోపాయ చణములై భుజముల శంఖ చక్రంబులు చందుమీఱ. శశాం. 1. 46. (చందు మీఱు – శోభిల్లు.)

విశ. 1. అందమైనది. (శ. ర.) 2. హితము, పథ్యము.

ఉ...ఏను హితంబు చెప్ప నిటు లేచి దురాచరణంబు లిమ్మెయిన్, మానవు రోగి చందయిన మందఱు పుందెవు లంటఁ దాకినన్...నిర్వ. 4. 65 (శ.

ర. పా.).
సీ. పొడి మగఱాచందు కొడిగె నంటిన జాతి... ఘటికా. 2. 66.

చందుఁడు సం. వి. అ. పుం. చంద్రుఁడు (కల్ప.).

చందుగు^{1} వి. వృక్షవిశేషము.
మ. సురపొన్నల్ కలిగొట్లు చందుగులు కజ్జూరంబు లబ్బెందలున్...యయా. 5. 48. (శ. ర. పా.)

చందుగు^{2} వి. (హిం. సందూక్) అల్పమంజూష, సొమ్ములు లోనగునవి యుంచుకొనెడు చిన్న పెట్టె.
సీ. ... మంజూష దనరారు మందస మన.
గీ. నదియె చందుగు నాఁ దగు నల్పమైన. ఆం. భా. 2. 297.
సీ. పట్టె మంచంబును బఱపును బాలీసుఁ జందుగు పెట్టెలు మందసములు. నీలా. 3. 86.

చందునయ వి. (చందు^{1} + అయ) చంద్రునితండ్రి. సముద్రుఁడు.
గీ. చందునయ లచ్చితండ్రి నా జలధి పరఁగు. పాం. ని. దేవ. 17.

చందురకావి – చంద్రకావి (చందురము + కావి) (సిందూరవర్ణము).
సీ. విశద ముక్తాదామ రశనఁ జందురకావి వలిపపు వలువపై నలవరించి. మనుచ. 6. 5.
ఉ. చందురకావి పావడ పిసాళి రుచుల్ సెగించుఁ జీరపైఁ, జిందులు ద్రొక్క వేణి కటిసీమపయి న్నటియింప...విజ. వి. 2.130 (రక్తవస్త్రము.).
సీ. సంపంగికావులు చందురకావులు వెలిపట్టు జీబులు...ప్రబంధ. 272.
సీ. ... చందురకావి నాఁ జనును రక్త, వస్త్రము ...ఆం. భా. 2. 154.

చందురజోతి వి. (సం. సిందూరజ్యోతిః - చందురము + జోతి) పగలువత్తి, ఒక విధమగు బాణసంచు (శ. ర.).

చందురపూవు వి. (చందురము + పూవు) కుసుంభపుష్పము (శ. ర.).

చందురమామ వి. (సం. చంద్రమాః) చంద్రుఁడు.
ఉ. చల్లనివాఁడు మా నెలవు చందురమామ కడంగి వేఁడుముల్, చల్లనివాఁడు మా యచటి, చందనశైలసమీరుఁ ... నరస. 2. 121.

చందురము – చెంద్రము వి. (సం. సిందూరమ్. ప్రా. సిందూరం). సిందూరము. (హల్లు పరమగుచో వ్యాప్తియందు వైకల్పికముగా 'ము' వర్ణలోపము. చూ. చందురకావి, చంద్రము.)
జ: చందురకావి, చందురజోతి, చందురపూవు.

చందురా (ఱా) వి. (చందు^{1} + రా) చంద్రకాంతమణి.
సీ. చక్కని చెలిచెక్కు నొక్కునప్పుడు గదా యీ చందురాతిన్నె యిం పొనర్చు. ఉ. రా. 4. 172.
గీ. కప్పుపురేఖ దగు నెమ్మొగంబు చందు, రహి విలోకింప మది చందురా గరంగు. ఉ. రా. 4. 197.
గీ. అందమగు చందురా తిన్నెలందు ... ఉ. రా. 6. 173.
ఇట్లే: చందుచట్టు.
ఉ. ... చందుపట్టులన్, గట్టిన మెట్టు లింతిపద కంజరుచిన్ విడి కెంపుగుంపులన్, గట్టిన మెట్టులై వెలయఁ గామిని కేల్గొని యెక్కి యెక్కెడన్. ఉ. రా. 6. 126.

చందురుఁడు వి. (సం. వి. చంద్రః, చందిరః.) చంద్రుఁడు.
గీ. కంది యెంతయుఁ జెలువేదెఁ జందురుండు. భార. ఉద్యో. 2. 107.
చం. సురుచిర పానపాత్రమున సుందరి యొక్కతె కేల నిండుఁ జం, దురుఁడు ప్రకంపితాంగములతోఁ దిలకించె...నృసిం. 3. 97. (తిలకించు – కనఁబడు)
జ: చందురుకూనలు, చందురువంకలు.

చందురుకూనలు వి. బ. (చందురుఁడు + కూనలు) నఖక్షతములు.
కం. ... కరరుహ క్షతములు మెఱయుచుండు.
గీ. గోరువంకలు చందురుకూన లనఁగ. ఆం. భా. 2. 180.

చందురువంకలు వి. బ. (చందురుఁడు + వంకలు)

నఖక్షతములు ('సందిటి నఖక్షతములు - అని కొందఱు' అని శ. ర.).

చేందువ వి. 1. ఆస్తరణవిశేషము (తివాచీ కంబళి మొ. వానివంటిది.).

రగడ. కాంతితతి వెదచల్లఁ గల్గిన సరంతీలు, దుద్దు కంబళ్ళు చందువలు తివాచీలు. హంస. 5.356.

2. (– చందువా) మేలుకట్టు.

చం. జిలిబిలితేనియల్చిలుకు చెందొవచందువ క్రింద నందమై, చలువలఁ జల్లు సన్న విరజాజుల పాన్పునఁ గమ్మఁదెమ్మెరల్, పొలయఁగ నుండి ... శశాం. 3. 104.

సీ. పట్టుచందువ జాలవల్లిక బాగాల పెట్టె సంబెళ ... రుక్మాం. 4. 35.

చేందువా వి. (సం. చంద్రోదయః) మేలుకట్టు.

చం. ధరణి విశాలతల్ప ముపధానము బాహువు నింగి చందువా, సురంటులు గంధవాహములు ... భర్తృ. 3. 94.

శ్లో. వితానం చాకాశం ... సం. భర్తృ. 3. 94.

కం. అగణిత తారాగణ చణ, గగనాంతముని శలఁ దనరు ఘనలీలఁ బురన్, దగఁ గోటకొనలఁ గట్టిన, వగ జిగి ముత్యముల చందువా చందమునన్. అని. 1. 57, సాం. ని. మాన. 19.

చంద్ర సం. వి. ఆ. స్త్రీ. 1. ఏలకి (వృ. వి.), 2. వితానము, మేలుకట్టు. 3. గుడూచి, తిప్పతీఁగ.

చంద్రకము సం. వి. అ. పుం. 1. నెమిలిపురికన్ను. 2. నఖము, గోరు, 3. నీటియందు చమురు గజమదము మొదలగునవి పడినందువలన నేర్పడిన చంద్రాకార మగు మండలము. 4. మత్స్యవిశేషము. న. సితమరీచము, తెల్లమిరియము (వృ. వి.).

చంద్రకళ సం.వి. ఆ. స్త్రీ. 1. చంద్రుని పదియాఱు భాగములలో నొకభాగము. 2. తిథి భేదముల ననుసరించి స్థానభేదముల నుండు స్త్రీలకళ. 3. ద్రగడ మనెడు వాద్యము (కల్ప.)

చంద్రకాంత సం. వి. ఆ. స్త్రీ. 1. రాత్రి (కల్ప.). 2. (వృ. వి.).

సీ. ... చంద్రకాం తెఱ్ఱని యబ్బెంద యొఱ్ఱుతుమ్మి. హంస. 4. 10.

చంద్రకాంతము సం.వి.అ.పుం. మణిభేదము, చలువ రాయి (చంద్రకరస్పర్శముచే దీనినుండి జలము స్రవించును). న. 1. తెల్లగలువ. 2. శ్రీఖండము. 3. భక్ష్యవిశేషము (ఈయర్థమున నిది చరిత్రాదుల లోనిది).

వ. ...తేనెతొలలు గురుగు తేలకికాయలు వెన్న మెఱుంగులు నిడికుడకలు లడ్వాలు ముత్తెపుఁ జిప్పలు చంద్రకాంతంబులు మణతలు సారెసత్తులు ...ప్రబంధ, 112.

వ. వెన్న మెఱుంగులు నిడికుడకలు సడికుడకలు ముత్తెపుఁ జిప్పలుఁ జంద్రకాంతలు ... ఆదిగాఁ గల భక్ష్యంబులు ... హంస. 1. 105.

చంద్రకాంతి సం. వి. ఇ. న. 1. రజతము, వెండి. (వాచ.). స్త్రీ. వెన్నెల (విల్యమ్సు).

చేంద్రకావి – చేందురకావి. వి. (చంద్రము + కావి) సిందూరవర్ణము.

గీ. అల వసంతధరాకాంతుఁ డరుగుదేర, రాచిలుక చాలు పచ్చతోరణము గాఁగ, సాంద్రగతిఁ గట్టు మేల్కట్టు చంద్రకావి, యంశుకంబులు నాఁ బూచెఁ గింశుకములు. రామా. 1. 169.

చ. మెఱుఁగుఁబోండ్ల గు, బ్బలపయి చంద్రకావి జిగి పయ్యెదకొంగు లెడల్చి యొందు మై, తెలియక తూలుకొంచు వలితెమ్మెర లాహిరి కాఁడు త్రిమ్మరున్. కువల. 1. 88.

2. వస్త్రవిశేషము, సిందూరవర్ణముగల వస్త్రము.

ఉ. గట్టున కేఁగుదెంచి తొలుకారు మెఱుంగులఁ బోలు నంగనల్, గట్టిరి చంద్రకావు లెసఁగన్ దనుపల్లు లిగిర్చెనో యనన్. రాజ. చ. 1. 164.

చంద్రకి సం. వి. న్. పుం. 1. -చంద్రకములు గలది- నెమిలి. 2. పెద్దపులి, వ్యాఘ్రము (కే. ని.).

చంద్రకితము సం. విణ. (అ.ఆ.అ.) చంద్రకములు గలది.

చంద్రఖండము సం. వి. అ. పుం. న. చంద్రఖండము వంటిది - భక్ష్య విశేషము.

శా... దోరల్ వట్టిన చంద్రఖండములు దొంతుల్

గొన్న వెన్నప్పముల్, ధారల్ గట్టిన పుట్టతేనె వఱదల్ దార్కొన్న క్షీరాన్నముల్, మేరల్ పట్టినగట్టి తైరు లివి సుమ్మీ భోక్తృసంత్యక్తముల్. పాంచా. 4. 58.

చంద్రగుప్తుఁడు సం. వి. అ. పుం. మౌర్యవంశ్యుఁడగు నొక ప్రభువు.

చంద్రగోళిక సం.వి ఆ.స్త్రీ. - చంద్రగోళము వలనఁ గలిగినది - వెన్నెల (వాచ.)

చంద్రచంచల సం. వి. ఆ. స్త్రీ. ఒకజాతిచేఁప. (కల్ప)

చంద్రచూడుఁడు సం.వి.అ.పుం. -చంద్రుఁడు తలపూవు గాఁగలవాఁడు - ఈశ్వరుఁడు.
ఇట్లే: చంద్రశేఖరుఁడు మొ.

చంద్రజ్యోతి సం.వి.స్.పుం. పగలువత్తి, మతాబు.
సీ. బిరుసులు చివ్వలు బెడఁగుఁజంద్రజ్యోతులును నభం బెల్ల వెలుంగఁజేయ. రసిక. 6. 191.

చంద్రద్యుతి సం. వి. ఇ. స్త్రీ. చంద్రకాంతి, వెన్నెల పుం. చందనము (వాచ).

చంద్రనామము సం. వి. న్. పుం. చంద్రనామమే నామముగాఁ గలది - కర్పూరము.

చంద్రపుత్రుఁడు సం.వి.అ.పుం. చంద్రుని కొడుకు, బుధుఁడు
ఇట్లే: చంద్రాత్మజుఁడు, మొ.

చంద్రబాల సం. వి. ఆ స్త్రీ. 1. పెద్ద యేలకి (వృ. వి.). 2. వెన్నెల.

చంద్రబిందువు సం. వి. ఉ. పుం. 'ఁ' ఇట్లు అర్ధచంద్రాకారపు గీఁతపైని బిందువుగల అనునాసిక్య చిహ్నము

చంద్రభస్మము సం. వి. న్. న. కర్పూరము.

చంద్రభాగ సం. వి. ఆ. స్త్రీ. దక్షిణ దేశమందలి యొకానొక యేఱు.

చంద్రమణి సం. వి. ఇ. పుం. చంద్రకాంతమణి.

చేంద్రము—చేందురము. వి. (సం. సిందూరమ్. ప్రా. సిందూరం. క. చంద్ర — హల్లు పర మగుచో వృత్తియందు వైకల్పికముగా 'ము' వర్ణలోపము. చూ. చంద్రకావి) సిందూరము.

(సూర్యోదయవర్ణనము) సీ. చక్రవాకములకుఁ జల్లఁగామందు ద్రాగించిన చంద్రంపు గిన్నె వోలె. ఉ. హరి. 3. 86.
సీ. ధ్వాంత గహ్వర శిలాతాడితాలిక చిక్కణాస్ర పంకము చంద్రమై పొసంగ. ఆము. 1. 39.
జ: చంద్రకావి.

చంద్రము సం. వి. అ. పుం. 1. కర్పూరము. 2. నెమిలిపురికన్ను. 3. కంపిల్లము (వృ. వి.). 4. ఒకటి యను సంఖ్య. న. 1. కలువ 2. వెండి. పుం. న. బంగారు.

చంద్రము(మసు)ఁడు సం.వి.స్.పుం. చంద్రుఁడు.

చంద్ర రే(లే)ఖ సం. వి. ఆ. స్త్రీ. చంద్రకళ.

చంద్రరేణువు సం. వి. ఉ. పుం. కావ్యచోరుఁడు; ఇతర కావ్యములనుండి మంచి విషయముల నపహరించువాఁడు (త్రి. ని.).

చంద్రలోహము సం. వి. అ. న. వెండి.
ఇట్లే: చంద్రలౌహము మొ.

చంద్రవంక మి.వి. చంద్రకళవలె వంకరగా నుండెడు ఆభరణ విశేషము (ఇది స్త్రీలు తలమీఁద ధరింతురు. బ్రౌ, వా.).
(బ.) ధాన్యవిశేషము.
సీ. చంద్రవంకలు జీనిసరులు కాంభోజులు ... హంస. 4. 128.
వ...కస్తూరినిగరాలు ముత్తెసరు లేనుఁగుకొమ్ములు గంగాజలములు కేసరులు చంద్రవంకలు వెన్నముద్దలు...ప్రబంధ. 112., సాం. ని. స్థా. 52.

చంద్రవంశము సం. వి. అ. పుం. చంద్రునివలనఁ బుట్టిన సంతతి - భారతదేశమందలి ప్రసిద్ధ రాజవంశములు రెండింటిలో నొకటి.

చంద్రవల్లి సం. వి. ఈ. స్త్రీ. 1. మాధవి, బండి గురివెందతీఁగ. 2. సోమలత.

చంద్రవ్రతము సం. వి. అ. న. చాంద్రాయణము.

చంద్రశాల సం. వి. ఆ. స్త్రీ. 1. శిరోగృహము, పైమేడ. 2. వెన్నెల (త్రి. ని.).

చంద్రశిల సం. వి. ఆ. స్త్రీ. చంద్రకాంత మణి.

చంద్రసంజ్ఞము సం. వి. అ. పుం. కర్పూరము.

చంద్రసంభవ సం. వి. ఆ. స్త్రీ. చిట్టేలకి (వృ. వి.).

చంద్రహాస సం. వి. ఆ. స్త్రీ. గుడూచి, తిప్పతీఁగ.

చంద్రహాసము సం. వి. అ. పుం. 1. కత్తి. 2. రావణుని ఖడ్గము. న. వెండి.

చంద్రాతపము సం. వి. అ. పుం. 1. చంద్రిక, వెన్నెల. 2. మేలుకట్టు, వితానము.

చంద్రార్ధచూడామణి సం. వి. ఇ. పుం. శివుఁడు.

ఇట్లే: చంద్రార్ధమౌళి మొ.

చంద్రార్ధము సం. వి. అ. పుం. చంద్రకళ.

చంద్రాలోకము సం. వి. అ. పుం. వెన్నెల.

శా. ఆనందంబున నర్ధరాత్రములఁ జంద్రాలోకముల్ కాయఁగా...భీమ. 2. 91.

చంద్రాస్పద సం. వి. ఆ. స్త్రీ. కర్కటశృంగి (వృ. వి.).

చంద్రి సం. వి. ఈ. స్త్రీ. వాకుచి, కారుగచ్చ (వృ. వి.).

చంద్రిక సం. వి. ఆ స్త్రీ. 1. వెన్నెల. 2. పెద్దయేలకి (వృ. వి.). 3. చంద్రభాగానది. 4. మల్లెతీఁగ. 5. ఒక జాతిచేఁప. 6. కర్ణస్ఫోటాలత. 7. శ్వేతకంటకారి, తెల్లవాఁకుడు (వృ. వి.). 8. మేథిక, మెంతి (వృ. వి.).

చంద్రికాద్రావము సం. వి. అ. పుం. చంద్రకాంతమణి (వాచ.).

చంద్రిలము సం. వి. అ. న. వాస్తుకము, చక్రవర్తికూర (వృ. వి.).

చంద్రిలుఁడు సం. వి. అ. పుం. 1. శివుఁడు. 2. మంగలి.

చంద్రుఁడు సం. విశే. (అ. ఆ. అ.) సుందరుఁడు, అందమైనవాఁడు. (కే. ని.) అ. పుం. శ్రేష్ఠుఁడు. (ఈ యర్థమున తఱుచుగా సమాసాంతమం దుండును.) వి. అ. పుం. చందమామ.

సా: చంద్రునకు నూలిపోఁగు:- ఇది గొప్పవారికి తక్కువవారు శక్తికొలఁది నిచ్చెడి కానుక విషయమున నుపయోగింపఁబడును.

గీ. కావున సమస్తసామ్రాజ్యకర్తయైన, యిందిరాధీశునకుఁ గాను కీయవలయుఁ, జంద్రునకు నూలిపోఁ గన్న సామెతగను, గాన నేమైన మన శక్తిగల కొలంది. కుచేల. 1. 109.

చంద్రేష్ట సం. వి. ఆ. స్త్రీ- చంద్రుఁడు ఇష్టుఁడుగాఁ గలది- ఉత్పలిని, కలువతీఁగ (వాచ.).

చంద్రోదయ సం. వి. ఆ. స్త్రీ. కంటిరోగములను మాన్పు నొక యంజనము.

చంద్రోదయము సం. వి. అ. పుం. 1. చంద్రుని యుదయము, నెలపొడుపు. 2. వితానము, మేలుకట్టు (వై. ని.). 3. పాదరసముతోఁ జేయు నొక యౌషధము.

చంద్రోపలము సం. వి. అ. పుం. చంద్రకాంతమణి, చలువరాయి.

చంప సం. వి. ఆ. స్త్రీ. చంపకావతి.

చంపకమాల సం. వి. ఆ. స్త్రీ. 1. సంపెంగపూలవలె నుండు స్త్రీల కంఠాభరణ విశేషము. 2. సంపెంగపూలదండ. 3. (ఛంద) ఒకానొక వృత్తము.

చంపకము సం. వి. అ. పుం. 1. సంపెంగ (వృ. వి.). 2. సువర్ణకదళి, ఒకజాతి అరఁటి (వృ. వి.).

చంపకాలువు సం. వి. ఉ. పుం. పనస (వృ. వి.).

చంపకావతి సం. వి. ఈ. స్త్రీ. చంపాపురి. (ఇది అంగదేశములోనిది. కర్ణుని రాజధాని. ఇప్పుడు 'భాగల్పూర్' అని వాడఁబడుచున్నది (వాచ.).

చంపకుందము సం. వి. అ. పుం. ఒక జాతి చేఁప.

చంపకోషము సం. వి. అ. పుం. పనస (వృ. వి.).

చంపము సం. వి. అ. పుం. కాంచనపుఁజెట్టు.

చంపాలువు సం. వి. ఉ. పుం. పనస (వృ. వి.).

చేంపు స. క్రి. (√చేచ్చు) చావఁజేయు.

ఉ. హింసయ నీకు వేడ్క యగునేని కృపాశ్రయమైన యీ సరో, హంసముఁ జంప నేల ... నైష. 1. 105.

గీ. తామరసనేత్ర నీవు రాధాప్రియుండ, వకట రాధేయుఁ జంపించు టర్హ మగునె. నైష. 8. 135.

చం. వికృతపుఁజావు సంప మది వేడుక పుట్టిన ... భార. విరా. 2. 353.

2. పీడించు, బాధపెట్టు.
కం....నృప కృప, చాలున్ గారాకు మేపి చంపకు
ప్రజలన్. ఆము. 3. 32.
కం. అన విని యీ పెడమాటల, నను నేటికిఁ
జంపెదరు వినన్ సైఁపవు నా, కు ... కళా.
4. 72.

వి. చంపుట.
గీ. అప్పు డతికాయుఁ డారౌర యద్రిచరులు,
జమిలి చంపులు చంపి రిచ్చట నటంచుఁ దచ్చమూ
మధ్యమునకు రథంబు దూఱ, నూఁకి ... రామా.
8. 165.

చేంపుడు వి. (√ చేంపు) చంపుట, మారణము.
గీ. పొరిగొనుట పిల్కుమార్పు చంపుడు దును
ముట, యనఁగఁ దగు హింస. ఆం. భా. 2. 224.
(బ్రౌ. వ్రాఁతప్రతి. పా.)

చేంపుడుగట్టు వి. (చంపుడు + కట్ట) వధ్యస్థానము.
(చి. ని - చంపుడుగట్టు. శ. ర.).
(సహగమనము చేయు స్త్రీ) వ. ... చంపుడుగట్ట
యగు శిలాపట్టంబు మెట్టి నిలిచి ... కాశీ. 5.
169.

చంపువు సం. వి. ఉ. స్త్రీ. గద్యపద్య మయ కావ్యము.
(ఉదా: రామాయణ చంపువు, భారత చంపువు
మొ.).

చేకచేక వి. (క. చకచక) వేగముగా పరుగెత్తుట
మున్నగు వానియం దగు ననుకరణము.
చం... మోరతీపుతోఁ, జకచకఁ బాఱుతెంచు...
భల్లా. 2. (శ. ర.).
ఉదా: వాఁడు చకచక వ్రాయుచున్నాఁడు.

చకచక సం. వి. అ. పుం. (ఇది దర్భాదుల లోనిది).
ప్రకాశము, కాంతి, చాకచక్యము.
చం. చికిలి పసిండి వ్రాఁత నునుఁ జెంద్రిక వన్నియ
మేలుకట్టునం, జకచక పర్వ...వసు. 6. 74.
సీ. చికుర బంధాభోగ చకచకల్ వీక్షించి మద
వచ్చమరు లంచు మదిఁ దలంచు. రామా. 2.
123.
కం. విధు చకచకలును బుంద్రే, శు ధనుర్ధరు నంప
సెకలు శుక పిక శారీ, మధులిట్టులు మలయానిల,
మధు లిట్టులు తనదు ధైర్యమహిమఁ గలంపన్.
విజ. వి. 1. 148.

చకచకత్ సం. శత్ర. ప్రకాశించుచున్న.
ఉ. మరంద సం, ఘూత వియద్ధునీ చకచక ద్వికచో
త్పల సారసంగ్రహో, యాత కుమార గంధవహా
హారి సుగంధ విలాసియుక్తమై, చేతము చల్లఁజేయ
వలె ... (పెద్దన చాటువు).

చకాసత్ సం. శత్ర. ప్రకాశించుచున్న.

చకాసనీయము సం. విశ. (అ. ఆ. అ.) ప్రకాశింపఁ
జేయఁదగినది.

చకాసితము సం. విశ. (అ. ఆ. అ.) 1. ప్రకాశించి
నది. 2. ప్రకాశింప జేయఁబడినది.

చకాసితవ్యము సం. — చకాసనీయము.

చకాస్యము సం. — చకాసనీయము.

చకితము సం. విశ. (అ. ఆ. అ.) 1. భీతము, వెఱచి
నది. 2. శంకితము (వాచ.). వి.అ.న. 1. భయము,
దిగులు, వెఱపు. 2. (అలం) నాయికకు ప్రియుని
యెదుట కలిగెడు భయ సంభ్రమము.

చకోరకము సం. — చకోరము.

చకోరము సం. వి. అ. పుం. వెన్నెలపులుఁగు.

చేక్క విశ. (సం. చంగః) 1. ఋజువు, తిన్ననిది.
(కర్మధారయమున బహుళముగా 'ని' గాగమము)
సీ. చక్కచాయఁ జరింప సమకూరకుండుట నిడఁ
బింగళను గాలి యెక్కు డిగ్గు. కాశీ 2. 121.
వ ... అప్పుడర్కుని రథంబు చక్కచాయ నడచె
... కాశీ. 2. 159.

2. సుందరము.

ఉ. అక్కడ నొక్కభూపతి ననంగుని కంటెను రూప
సంపదం, జక్కనివానిఁ జూచి ... నైష. 5. 114
సీ...చక్కని రాయంచ యెక్కిరింత: నైష. 1. 5.
క్రి. విశ. ద్రు. 1. సుందరముగా, అందముగా.
వ...కొప్పు చక్కన్ జెక్కుచు...మనుచ. 2. 61.
2. ఋజువుగా, తిన్నగా, సరిగా.
గీ ... చక్క నాపాలి కేతెంచు నొక్క వీఁడు.
భార. శల్య. 2. 179.
గీ ... అతఁడశ్రు లడర నడలు చూడ్కి నా మోము

చక్కఁగాఁజూడక ... భార. శల్య 2. 8.

కం. తల చక్క ముడిచికొని ... భార. శల్య. 2. 106.

గీ. వీరు వారన నేటికి వినవె నాదు, భక్తకోటిని హరి హర బ్రహ్మలైన, ధిక్కరింపఁగ శక్తులో చక్క నెదుట, నిలువ నైనను శక్తులో తలిరుఁబోఁడి. విప్ర. 4. 49., దశా. 3. 88.

3. పూర్తిగా.

గీ. అప్పు చక్కంగఁ దీర్చిన యనువు మెఱయ. హర. 2. 119.

4. ఇది సందర్భమునుబట్టి 'శీఘ్రముగా, గట్టిగా, దయతో, బాగుగా' మున్నగు నర్థముల నిచ్చును.

గీ. ఒక్క గుబ్బల కొమరాలు చక్క వచ్చి, కనియె నొడ లెల్లఁగన్నులై మనుజవిభుని. నైష. 6. 66.

ఉ. మ్రొక్కిన నెవ్వరే మనఁడు మోమటు పెట్టుక చక్కఁబోయె నీ, దిక్కును జూడఁడాయె నొక దీవనమాటయు నాడఁ డాయె వీఁ డెక్కడి వైష్ణవుండు ... వైజ. 2. 10.

ఉ. చేలము చక్కఁగట్టుకొని ... భాగ. 10. ఉ.140.

చం. అన విని యమ్మురాంతకున కానృపుఁ డిట్లను నీవు చక్కఁజూచిన సులభంబు శోభనము శ్రీధర నీదగు కూర్మి కేను భా, జనమటె నాకు దుష్కరమె శత్రుజయంబు .... భార. కర్ణ. 3. 389.

శా. ఏ నొంటిఁ జరింప సద్భుతముగాఁ జూలేర్పడెన్ హేతువుం, గాన న్నీచరణంబులాన మదిఁజక్కం జూడవే నావుడున్. భాగ. 1. 192.

చక్కసమము — సరిసమము.

ఉ. రక్కసులార మీరలు సుర ల్సమయత్న బల ప్రయాసులై, యిక్కడలి న్మథింప జనియించిన యీ సుధ మీరు వారుఁ బె,న్మక్కువతో భుజింప నయమార్గము గావునఁ బంచి పెట్టెదం, జక్క నమంబుగాఁగ నిది సమ్మతమౌఁ గద మీకు వారికిన్. దశా. 2. 343.

చక్కసగము — సరియైన సగము.

గీ. ధవళ కేతకిధూళి గాత్రమునఁజెరివి, మోకమా మిడి కొకకొంత మ్రొక్కి నిలిచి, యొడలిలోఁ జక్కసగము నాకొసఁగు మనుడు ... ఉ. హరి. 5. 56.

చక్కనిమిన్ను — నెత్తికి సూటిగా నుండుమిన్ను, నడిమిన్ను.

వ... అప్పుడు గయ్యంబు కలరూపంతయుఁ గనుం గొనుటకు మింటిక్రేవ నున్న వెరవు గాదను పరుసున సవిత్రుండు చక్కని మింటికిం జనుదెంచె ... భార. భీష్మ. 3. 346.

జ: చక్కఁజేయు, చక్కఁదనము, చక్కఁబడు, చక్కఁబెట్టు, చక్కటి^{2}, చక్కదము, చక్కన, చక్కనగు, చక్కనయ్యె మొ.

చక్కఁజేయు స. క్రి. (చక్కన్ + చేయు). 1. చక్కఁబఱుచు, కుదురుపఱుచు.

ఆ. తలిరుఁబోఁడి మంచిదానవు గలిగి తిట్లరుగు దెంతురమ్మ యధిపుమనసు, విరస మయ్యె నేని వెర వెద్ది మఱి చక్కఁ, జేయ నీవ చింతచేసి చూడు. ప్ర. భా. 5. 19.

2. బాగుచేయు, సంస్కరించు.

సీ. స్నానంబు గావించి చనుదెంచునంతలో జప వేదిఁ దగురీతిఁ జక్కఁజేయు. ఉ. రా. 1. 199.

3. సమాప్తముచేయు, ముగించు.

శా. గంగానందనుఁ గూల్చి ద్రోణుపని సక్కంజేసి కౌరవ్య పీ, రాంగమ్ముల్ నుఱుమాడి తత్ప్రబల సైన్యం బెల్ల మాయించి ... భార. భీష్మ. 2. 153.

చం. ... పోయివచ్చి నీ, పని మఱి చక్కఁజేసెద నెపంబు సహింపుము వేగ మేటికిన్. భా. రా. సుం. 83.

4. అణఁచు, పోఁగొట్టు; చంపు.

సీ. వానరవిభు నేలి వాలిఁగూలఁగ నేసి జలరాశి గర్వంబుఁ జక్కఁజేసి. భాగ. 6. 306.

సీ. వంశహీను నమిత్త్రివాదిని నవ్విభీషణుఁ జంపి హనుమంతుఁ జక్కఁజేసి. సీతావి. 2. 160.

ఇట్లే : చక్కఁగఁజేయు.

(నిర్మూలము చేయు)

చం. ... పాండుసుతు లాగ్రహవృత్తికిఁ జొచ్చిరేని నీ, చలము బలంబునుం గులముఁ జక్కఁగఁ జేయరె యొక్క ప్రేల్మిడిన్. భార. ఉద్యో. 2.11.

(చంపు)

చం. మల్లి కాళిరుతి చక్కఁగఁ జేయక యుండ నిల్పు నా, యమ మఱునాఁటికిన్ గలుగ నాంతగళ చ్ఛ్రితి గుంఫితాశ్రువుల్. ఆము. 5. 150.

చక్కఁదనము వి. (చక్క + తనము) 1. సౌందర్యము.

ఉ. చల్లఁదనంబె చంద్రునకుఁ జక్కఁదనంబె ప్రసూనధన్వికిన్, సల్లలితోరు సౌరభమె చైత్రునకున్ ... నరస. 3. 10., ఆం. భా. 3. 41.

2. ఋజుభావము, తిన్నఁదనము.

సీ. కమలలోచన కుంతలములు వక్రములని తను వల్లికకుఁ జక్కఁదన మొసంగెఁ, బూఁదీఁగఁ బోఁడి చూపులు చంచలములని మెలపు నెన్నడపున మేళవించె. విక్ర. 4. 17.

చక్కఁబడు అ. క్రి. (చక్కన్ + పడు) 1. కుదురు, పొసఁగు.

క. ఎదిరిం దమ యట్టుల కా, మదిఁ దలఁచిన బొసఁగుఁగాక మాకుం గుడు మిం, డిదె మీరు వ్రక్కఁ గొనుఁడని చదు రడిచిన మనసు పొందు చక్కంబడునే. భార. ఉద్యో. 1.312

2. తిన్ననగు, మంచిదారికి వచ్చు.

గీ. సముచితము లగు మాటలఁ జక్కఁబడక, తక్కనే నుక్కివుండగు ధార్తరాష్ట్రుఁ, గ్రూర శరముల నే నియ్యకోలుపువాఁడ, నవని కౌంతేయులకు నిచ్చునట్లు గాఁగ. భార. ఉద్యో. 1. 27.

3. తనియు, తృప్తిపడు.

కం. వ్యాప్తింబొందక పగవక, ప్రాప్తంబగు లేశమైనఁ బదివే లనుచుం, దృప్తిం జెందని మనుజుఁడు సప్తద్వీపముల నైనఁ జక్కంబడునే. భాగ. 8. 574.

4. నెఱవేఱు, సిద్ధించు.

గీ. జాంబవంతునిఁ జూపి యో స్వామి యితఁడు, వెరవునకు లావునకు ధురంధరుఁడు సువ్వె, కలరు నా కిట్టి చేరువకాండ్రు దేవ, చక్కఁబడకున్నె మీ ప్రయోజనము లెల్ల. రామా. 7. 27

5. తీరు, పరిష్కృతమగు.

వ...సభాసదులైన మునులం జూచి వీరల వాదు మనచేతఁ జక్కంబడ నేరదు సకల ధర్మజ్ఞుండయిన సనత్కుమారు నడుగుదము ... భార. ఆర. 4. 202.

చక్కఁబెట్టు స. క్రి. (చక్కన్ + పెట్టు) 1. సవరించు, సరిచేయు.

ఉ. కీరమనోజ్ఞవాణి యొక కిన్నరి కిన్నెర మీటి మీటి యొ, య్యారపులీల నేఁగి వసుధాధిపుఁ గన్గొనె జిల్గుఁబయ్యెదన్, హారముఁ జక్కఁబెట్టెడు కుచాహిత హస్తము పైఁడిగోళ్ళ హిం, సారతి సేయు దర్పకుని సంపెఁగ ముల్కులు వోలె మించఁగన్. మనుచ. 4. 64.

సీ. చనవరయై వడి జాఱెడు రత్నభూషణము లెప్పటి కప్పు చక్కఁబెట్టు. దశా. 2. 129.

2. పరిపాలించు, ఏలు.

ఆ. వలయు పదవియందు నిలిచి నారాజ్యమంత యును జక్కఁబెట్టి నయము విక్ర, మంబు నడపునంత మానిసినై యుండి, కుచ్ఛితంపు బ్రదుకు కోరఁదగునె. భార. విరా. 1. 282.

ద్వి. అసమ సకల నియోగాధ్యక్షుఁ జేయ, జనపతి రాజ్యంబుఁ జక్కఁబెట్టుచును, ఘనలింగ జంగ మార్చనలు సేయుచును. పండితా. దీక్షా. 72. పా.

3. నిర్వహించు.

గీ. వినుత బలులైన యాదవ వీరవరులు, గలుగ వారలచేఁ గాని కార్యమీవు, సక్కఁబెట్టుట యెట్లు నీ చనెడిత్రోవఁ, బొమ్మ... భాగ. 10. ఉ. 1286.

4. అణఁచు, పోఁగొట్టు; చంపు.

సీ. అంధకారము నెల్ల హతమును గావించి చుక్కల తేజంబు చక్కఁబెట్టి ఆ... తామ్రకిరణుఁ డైన తరణి పొడిచె. వీర. 3. 122.

ఆ. ఇట్లు చాలుపేరి యెలనాఁగఁ బెండ్లియై గాధిపట్టి ననిచి కదలి చనుచుఁ, దెగి యెదుర్చు రాచపగ నేలవేలుపు, బీర మెల్లఁ జక్కఁబెట్టి యంత. యయా. 3. 13.

కం. నీ చెప్పెడి పెద్దలు ద్రో,ణాచార్యులు మొదలు గాఁగ నని కొల్లనివా,రై చేరనివారం గొని, యే చక్కంబెట్టువాఁడనే పాండవులన్. భార. ఉద్యో. 2. 250.

5. బాగుచేయు.

సీ. అది జంత వానిమాయలకు లోఁగునె యొంద అను జక్కఁబెట్టెనో యనెడువారు. కువల. 4. 184. (ఇట వ్యతిరేక లక్షణచే 'పాడుచేయు' అని అర్థము.)

6. మానుచు.

గీ. చన్నుగుబ్బల పోరాటఁ జక్కఁబెట్టఁ, బోయి మధ్యస్థభావంబు పొందలేని, కతన లజ్జించె ననఁగ మొగాలు నల్ల, హాఱు గురివెందపూసల పేరు వైచు. వరాహ. 2. 115.

వ...రామభద్రుం డా యుపద్రవంబు తాన చని చక్కఁబెట్టుకొన వలసె ... జై. భా. 1. 124.

చక్కటి¹ వి. 1. ప్రదేశము, చోటు, స్థానము.

కం. చక్కని చిక్కని మేనులు, నిక్కోదండములు నైన నెఱుఁగరె మన మీ, చక్కటి నిలుతమె శస్త్రము, లొక్కెడ దాఁచుటకు వేషయోజనములకున్. భార. విరా. 1. 156.

ఉ. చిక్కటి కాలభైరవుని చేతి విధాతృకపాల పాత్ర యే, చక్కటియందు జాఱి పడె సప్తనదీతట భూమియందు...భీమ. 3. 139.

గీ. పిఱుఁదు చక్కట్ల డగ్గఱి ప్రేమతోడ, డాసి మూర్కొని దివికిఁ దొండంబు సాఁచు. భాగ. 5. 38.

2. దగ్గఱ, సమీపము.

కం. ఎక్కడి సుతు లెక్కడి సతు, లెక్కడి బంధువులు సఖులు నెక్కడి భృత్యుల్, డొక్కపడి పోవు వేళలఁ, జక్కటికిని నెవరు రారు సహజము వేమా. వేమన. 1. 167.

ఉ...ఉ, త్సాహము దక్కి యాత్మపుర చక్కటి కేఁగఁగ నొక్క కాళికా, గేహము చొచ్చి యద్దనుజ కీటము పాటిలు భీతిపెంపునన్. రాజ. చ. 2. 81.

ద్వి. అప్పుడు భూపాలుఁ డా మాయతపసి, సెప్పిన యా మఱ్ఱిచెట్టు చక్కటికిఁ, జనఁబూని ... ద్వి. హారిశ్చ. పూ. 1850 పం.

3. దిక్కు, వైపు.

కం. ఎంత మహాత్ముఁడ వయ్యా, సంతసమున నీవు దిరుగు చక్కటికి రమా, కాంతుఁడు మొగంబు ద్రిప్పుచు, నెంతయుఁ బ్రేమమునఁ జూచె నిద్ధచరిత్రా. పరమ. 2. 125.

కం. చక్కని యా బాలామణి, నక్కునఁ గీల్కొలిపి దీని నవనీశ్వర పే, రుక్కున విశంకటుం డీ, చక్కటిఁ గొనిపోవఁ జూచి సదయహృదయునై.

రాజ. చ. 2. 99 (చూ. 100).

4. ఎదురు.

గీ. కంచె గాంగేయు నతని చక్కటి శిఖండిఁ బెట్టుము...భార. భీష్మ. 3. 190.

శ్లో. శిఖండినం నరవ్యాఘ్రం భీష్మస్య ప్రముఖే నృప, స్థాపయస్వ...సం. భార. భీష్మ. 98. 51.

విణ. అభిముఖము, ఎదుటిది.

ఉ. పాండునృపాల నందనులు పావని మున్నుగ నేచి యప్డు భీ, ష్ముండు గడంకమై నడచు చోటికిఁ జక్కటిగాఁగఁ ద్రోచి యొం, డొండ కడంగి ... భార. భీష్మ. 1. 234.

చక్కటి² వి. (√ చెక్క.) 1. న్యాయము, ధర్మము.

ఉ. చక్కటి లేని యాలమునఁ జంపె ననన్ వలదు ...వీఁ, డుక్కివుఁ డిట్టి చావునకు యుక్తుఁడగున్ ... భార. శల్య. 2. 321.

సీ. పాడి దొఱంగి యుప్పాపకర్ముఁడు వై చెఁగాక చక్కటితోడి కయ్యమైన, లీల మిమ్మందఱ నేల పాలుగఁ జేయనే...భార. శల్య. 2. 325.

కం. .., వార లమరగణములం, గొని వచ్చిన నేఁ బుత్తునె. జనకజఁ బొమ్మిమ్మవు వలదు చక్కటి చెప్పన్. భా. రా. యు. 86.

2. వీలు, అనుకూల్యము.

కం. కక్కుఱితికాఁడు కార్యము, చక్కటి యెఱుఁగండు...నా. పంచ. 1. 320.

ద్వి. తెరువుల చక్కట్లు తెల నడ్గువారు. పండితా. పర్వ. 350 పా.

3. ఆర్జవము, తిన్నఁదనము.

గీ. ఎంత సఖ్యంబు చేసిన నెంత ప్రియము, చేసి తిరిగిన దుర్జనుచిత్త మేల, చక్కటికి వచ్చు శునకపుచ్ఛంబు కడఁగి, వంక యొత్తినఁ జాయకు వచ్చు నెట్లు. నా. పంచ. 1. 294.

కం. ఎక్కడ నడచును సత్యం, బెక్కడ ధర్మంబు పఱఁగు నెక్కడఁ గలుగుం, జక్కటి నిలుచుం గృష్ణుం, డక్కడ నతఁ డున్నకడన యగు జయ మధిపా. భార. ఉద్యో. 2. 317.

శ్లో. యత స్సత్యం యతో ధర్మో యతో హ్రీ రార్జవం యతః, తతో భవతి గోవిందో యతః కృష్ణ

స్తతో జయః. సం. భార. ఉద్యో. 67. 9.

4. తగవు, జగడము.

గీ. విటుల వేశ్యాజనముల చక్కటులఁ దీర్చు, వారలును గల్గి శంబరవైరిసంత, పేఁట యన నొప్పు నవ్వేశవాటమునను. వై జ. 3. 69.

5. విధానము, ఏర్పాటు.

కం. అక్కజపు వీరులారయఁ, ద్రిక్కన రక్కసులు వారి దిక్కన ధర్మం, బొక్కటియ లేమి దైవము, చక్కటి యే గతియొ కాని సంగ్రామమునన్. భా. రా. యు. 808.

చక్కటికి దిద్దు, చక్కటికిఁ దెచ్చు – సమర్థించుకొను.

గీ. పొంచి యుపనాథుతోడఁ గ్రీడించి మించి, చక్కటికి దిద్దుకొనని దే సరసురాలు. శుక. 1. 55.

గీ. ... ఉపనాథుతోడఁ గ్రీడించి మించి, చక్కటికిఁ దేని దది యేటి సరసురాలు. హంస. 1. 102.

చక్కటి మాటలు – నీతి వాక్యములు.

చం. ... జనని కడంగి యే నతనిఁ జక్కటి మాటలఁ దేర్చువాఁడనై, జనపతి విక్రమంబు ఖరుచావును జేర్కొని ... భా. రా. యు. 157.

చక్కటియని – ధర్మయుద్ధము.

సీ. గాంగేయ గురు కర్ణ కౌరవపతుల జక్కటియనిఁ బరిమార్పఁ గాన మైతి, మని మీరు పగవకుఁడు ... భార. శల్య. 2. 331.

చక్కట్లు దిద్దు – 1. సవరించు, చక్కఁబఱచు.

శా. ... పణాంకునిన్, శంకల్సేయు మొగంబు జక్కవకవన్ జక్కట్లు దిద్దున్ గుచా, హంకారంబు ... విజ. వి. 2. 16. (ఇట ఔపమ్య వాచకము).

2. (చెడ్డదానిని మంచిదని) సమర్థించు.

చం. ... నిక్కముగాఁగను నాతఁ డేమియున్, దెలియఁడు సాదుబిడ్డఁ డని నేరుపు మాటలఁ దేలనాడి గా, దిలిసుతుచేఁతఁ జక్కటులు దిద్దెదవెంతటి నంగనాచివే. సారంగ. 3. 55.

ద్వి....తనయుని యాగడాల్ గ్రమ్మ, తిన్నఁగాఁ జక్కట్లు దిద్దఁ జూచెదవు. ద్వి. తి. సా. 2. 32. పా. 30 పం.

చెక్కడఁగు అ. క్రి. (చక్కు^{2} + అడఁగు.) చచ్చు.

సీ. సమయుట యీల్గుట చావు చక్కడఁగుట క్రుంగుట త్రుంగుట కూలుట తుది, ద్రెళ్లుట... నా మీఱును మరణము ... ఆం. భా. 2. 225.

చెక్కడఁచు – చెక్కడుచు. స. క్రి. (చక్కు^{2} + అడఁచు.)

(ముక్కలుచేయు, ఖండించు.)

వ. ... రథిక సారథి సహితంబుగా నరదంబులు చక్కడంచి ... భార. భీష్మ. 2. 71.

గీ. వాఁడి గోర్గొండిఁ గన్నులు దోఁడిరైన, నడుగు లడిదంబుచేతఁ జక్కడఁచిరైన, నొండు కడ కేఁగుటలు మాని యుండ వలయు, డక్కు మాటలు దక్షవాటంబునందు. భీమ. 6. 99.

(చంపు)

కం. వెక్కస మందుచుఁ గురుపతి, రక్కసుతో ననియె నియ్యెరగ దౌహిత్రుం, డొక్కఁడ మన సైన్యంబుల్, సక్కడఁచుచు నున్నవాఁ డలంబున కంటే. భార. భీష్మ. 3. 99.

సీ. ... రేలు, కన్నగాండ్రగుచు నగళ్లు ప్రవేశించి యుందు నెంతటివార లడ్డమైనఁ.

ఆ. జక్కడఁచుచుఁ బేను గ్రుక్కిన పాటిగా, నిష్టమైన యర్థ మెల్లఁబడసి... ప్ర భా. 1. 108,

చెక్కడుచు – చెక్కడఁచు. స. క్రి. (చక్కు^{2} + అడుచు) 1. ఖండించు, నఱకు.

కం. సాత్యకి మఱియుం, ద్వరితముగ నొక్కపెట్టుగ, శరాసనము లెన్ని యేనిఁ జక్కడిచె వడిన్. భార. ద్రో. 3. 132.

2. చంపు.

ఉ. అక్కట తండ్రిలేని మము నమ్మెయిఁ బెంచిన తాత నిమ్మెయిం, ద్రెక్కొనఁగా దతండు సముదీర్ణ భుజాబల శౌర్యశాలియై, యిక్కడి సేనఁ జక్కడిచె నేనియుఁ జూతున కాక ధర్మమున్, దక్కుట కోర్వఁ జాలుదునె ధర్మజు తమ్ములు క్రూరకర్ములే. భా. భీష్మ. 3. 307.

చెక్కడము వి. (√ చెక్క) 1. చక్కఁదనము. (ప్రా.).

2. విధము.

చం. ఒదవెడు వేడ్కఁ దన్ను మును 'నూఱడఁ బల్కి మొఱంగి చన్న చ, క్కదములు రోష బాష్పకణ గద్గద భాషలచేతఁ జెప్పుచున్ ... కావ్యా. 3. 48.

ఉ.... పెల్లుగఁ జేరు కోరికలుఁ బెక్కులు మక్కువ చక్కదంబులున్, మెల్లన జాఱుపయ్యెదయు మించొలయుం బులకించు మేను రం, జిల్లుఁ జళుక్య విశ్వ నృపశేఖరుఁ గన్గొను పువ్వుఁబోఁడికిన్. కావ్యా. 2. 63.

విశే. యుక్తము, మంచిది.

మ. ... కంచి నయ మొప్పం జొచ్చి యచ్చోటఁ జ, క్కదమౌ భావనఁ జేర నేఁగె నృపుఁ డా కామాక్షి వీక్షింపఁగన్. ద్వా. 9. 32.

ౘక్కన విశే. (√ౘక్క) 1. సుందరము, మనోజ్ఞము.

సీ. జడలు గట్టియు నింత సక్కనైనది వేణి ... కు. సం. 7. 838.

2. స్పష్టము.

మ. ఘనతం దారక సాంఖ్యయోగములచేఁ గష్టింపఁగా నేల నె, మ్మనముం బట్టఁగ నేల యింద్రియములన్ మర్దింపఁగా నేల చ, క్కనగా ముందటఁ గానిపించు ఘటముం గన్నట్లు బ్రహ్మంబుగాఁ, దనుఁ దాఁ గాంచిన యంతలో నిఖిలమున్ దానై వెలుంగున్ దగన్. సీతారా. 3. 55.

3. ఋజువు, వంకరలేనిది.

సీ. స్వస్తికాసనము నిశ్చలముగాఁ బంధించి తనువుఁ గంధరయు మస్తకము సరిన, చక్కనై నిలువ నాసాశిఖరంబునం దర మోడ్పు చూడ్కి యేకాగ్రసరణి, నిలిపి...హరి. ఉ. 5. 174.

4. సన్నద్ధము, సిద్ధము.

కం. చక్కనగు మనిన రక్కసుఁ, డక్కజముగఁ బెరిఁగి... భార. ఆది. 6. 203.

ఉ. ... కాలుప్రోలి కేఁ, గించెదఁ జక్కనై నిలుము కిట్టి రణంబున రాక్షసాధమా! భార. ఆది. 6. 294.

5. యుక్తము, మంచిది.

చం. తన మును పడ్డ బన్నములు దమ్మునిపైఁ గల కూర్మి పేర్మి నీ, జనపతి సైఁపకున్నె యది సక్కన రాజ్యముపాలు లేక తీ, ఱున కొడఁబాటు గల్గిన నెఱుంగమి వెట్టరె చాలరై రిపీ, రనరొక్కొ నాన లేమి యని యాడరె లోకమువారు కేశవా. భార. ఉద్యో. 3. 102., విక్ర. 1. 23.

వి. అందము, చక్కదనము. (బ్రౌ., శ. ర.)

ౘక్కనగు అ. క్రి. (చక్కన + అగు) 1. తగు, యుక్తమగు, అర్హమగు.

సీ. కలికి భుజంగ సంగతిఁ గన్న కేతకిసాధ్వి చెంత వసింపఁ జక్కనౌనె. ఇందు. 3. 72.

2. చక్కఁబడు, నెఱవేఱు.

గీ. ... శృంగారవనికి, నరుగ నన్నియుఁ జక్కనౌనచట ననుచు. వసు. 3. 116.

3. సిద్ధమగు, సన్నద్ధమగు.

మ. శరచాపంబులఁ గేలఁ బూని రథినై సంగ్రామ మర్థించి భూ, వర నీపై నిదె వచ్చినాఁడ మొదలన్ వారాశిపై వాలిపై, ఖరుపై నేసిన కోలలేయు మిటఁ జక్కంగమ్ము నాయమ్ము లిం,కొరుపైఁ బాఱవు దేవదానవ జయోద్యోగాభిమానంబునన్. భార. రా. యు. 1028.

4. తీఱు, సమాప్తమగు.

కం. పగతుపని సక్కనయ్యెన్, వగ మానుము... భా. స్కా. 2. 89.

5. పోవు, నశించు.

ఉ. ... వంచనా, కృత్యజమైన యీ నిబిడ కిల్బిష మేమిటఁ జక్కనయ్యెడున్. జై. భా. 1. 56.

చం. ... పరితాపము గీపముఁ జక్కనయ్యెడున్. కేయూర. 4. 159.

ౘక్కనయ్య విశే. (చక్కని + అయ్య) అందగాఁడు.

గీ. ఉక్కుఁగంబంబు వెడలిన చక్కనయ్య, మున్ను ప్రహ్లాదుఁ గాచిన వన్నెలాఁడు, నన్ను నేలిన శృంగార నాయకుండు, హృదయమున నుండు మంగళాద్రీశ్వరుండు. గంధ. 23.

సీ. ... మొలక తేనగవు నెమ్మొగముఁ జూచి...

గీ. చొక్కి మిక్కిలి రక్కసి రిక్కతేండ్లు, చక్కనయ్యకుఁ జిక్కి రాజసము దక్కి, తామసంబునఁ జొక్కి యొంతయును సాత్త్వి, కమున మోహంబు తల కెక్కి కలఁగి రవుడు. దశా. 2. 304., ఆం. భా. 1, 45.

చేక్కాడు స. క్రి. (చక్కు²+ఆడు.) 1. ఖండించు, నఱకు.

కం. అరుదార నమ్మునీశ్వరు, నురుతర మగు బ్రహ్మదండ మొక్కఁడ యతి భీకరతమ సామర్థ్యంబున, వర దివ్యాస్త్రముల నెల్ల వడిఁ జక్కాడెన్. భా. రా. బాల. 576.

మ. శరజాలంబుల నీ యుదగ్ర గ ముల్ చక్కాడి తున్మాడఁడే. భా. రా. అర. 2. 202.

2. చంపు.

గీ. అఖిల బలములతోడఁ జక్కాడు నిన్ను. భా. రా. అర. 2. 201.

సీ. చక్కాడె నుఱుమాడె ... గీ. లడఁచెఁ జెండె ననఁగఁ బొందగు పధించె, ననుటకు సమాఖ్యలై ... ఆం. భా. 3. 123., అచ్చ. రా. బాల. 71., నీలా. 2. 41.

చేక్కి¹ — చేక్కియ. వి. 1. ప్రదేశము, చోటు.

కం. చనుఁగవ ఘనమో జఘనము, ఘనమో యని నడిమి చక్కిఁ గమిచి విధి కరంబునఁ దూఁచె దీనిఁ గాకి, ట్లనువుపడునె వళులపేర నంగుళిరేఖల్. నైష. 5. 16.

(మేడ)- ఉ. నాయకమైన కెంపుఁగమి నాటిన చోటులు సాంధ్యరాగమున్, జెయఁగ నింద్రనీలముల చెక్కడపుం బనిచక్కి యంధకా, రాయితమై వెలుంగ మగరా లమరించినపట్లు వెన్నెలల్, గాయఁగ ముద్వెలుంగులకుఁ గందువయో యన మించె నందులన్. సారంగ. 2. 72., పాండు. 2. 189.

2. పార్శ్వము, ప్రక్క; వైపు.

ద్వి. చక్కుల నున్న భూజము లెక్కి కొండ, ఱిక్కువ చూపట్ట నీలలు వెట్ట. ద్వి పరమ. 7. 498 పొ. 13 పం.

ఉ ... క్రొన్ననవింటఁ దేఁటిగఱికోల యమర్చి మరుండు వెంట రా, మున్నుగ నెమ్మనంబు తన ముందటి చక్కిని ద్రోవ వెట్టఁగా గన్నియ యూరికేఁగెఁ దమకంబునఁ బుష్పకరండకు. డొగిన్. విక్ర. 8. 19.

3. సమీపము.

గీ. దండ చేరువ చెంగట యండ సరస, ప్రాపు చక్కి కుఱంగట ... అంచ యొద్ద నా నికటాఖ్యయగు మహేశ. ఆం. భా. 3. 21.

సీ. సంపెంగ పొదరింటి చక్కి గోరఁట గాంచి యుసురంచు మగిడి నోరూరునవియు. పారి. 3. 51.

4. మార్గము, త్రోవ.

గీ. ప్రోలి పల్గోటకొమ్మలఁ బులుఁగుఱాలు, గఱిక యని డాసి చెంతఁ జెక్కడపు సింగ, ములను గన్గొని నడుచక్కిఁ బోవ వెఱచి, ప్రొద్దుతేజీలు బలువడిఁ బోవుఁ గడల. నీలా. 1. 32.

5. విధము, పద్ధతి, రీతి.

గీ. అతఁడు పంచత్వ మొందిన యచటు వాసి, యొక్కపురిఁ జేరి యింటింటఁ గుక్కచక్కి, మెలఁగి యెఱుఁగని విధవకామినుల కెల్లఁ, గాముకులఁ జేర్పుఁ బోకార్పుఁ గడుపులైన. సానందో. 5. 86 పొ.

ఉ. ... బుద్బుద ప్రతిమ మైన శరీరము నమ్మి మోక్షపుం, జక్కి గణింపకుంటి ... ఆము. 2.78.

6. ఇది 'చక్కిన్' అనురూపముతో నుండి 'విషయమున, లోపల, ఉండి' అను నర్థముల నిచ్చును.

కం. ప పట్టున విసువక ర, క్షాపరుఁడవు కమ్ము ప్రజల చక్కిన్ ... ఆము. 4. 204.

సీ. పెక్కుపన్నెల కంథచక్కిఁ జిక్కక నిక్కి చను దోయి కెలఁకులఁ జౌకళింప. విక్ర. 7. 14

శా. క్రీడామందిర జాలమార్గముల చక్కిన్ నిక్కి జాబిల్లి ఱా, గోడ న్నీరుగ జాఱఁద్రోచి నెలతళుక్కుల్ చొచ్చి వెన్నాడి మై, నాడం గోమలి యోర్వ లేక వలవంతం బద్మినీ జాతికిం, గీడా నుగ్రశిఖామణిన్ బలికె నక్షీణానులాపంబులన్. వసు. 4. 26.

చేక్కి². వి. వాద్య విశేషము.

ప...డక్కి చక్కి చుయ్యంకి లోనగు నసంఖ్యాత వాదిత్ర త్రితయ పరంపరలు ... ఆము. 4. 35., హంస. 3. 29., కాశీ. 1. 56.

చేక్కియ — చేక్కి¹

(పార్శ్వము)

సీ....ఎఱుకులై యార్చుచు భూతంబు లాత్మసతుల.
గీ. నెఱుకుసతులఁ గావించి యయ్యెఱుకురాజు, ముందఱను జక్కియల నొక్క మొగిన నిలిచి, ర...

భార. అర. 1. 300. (శ. ర. పా.)

కం. ప్రముఖుల్, తను నిరుచక్కియ వీలా, వనచరులై కొలువఁ గపట వైహారికుఁడై. హర. 7. 40.

వ. ... కొక్కెరలు కెరలి యిరుచక్కియల నుక్కడంబు నడువన్ ... హర. 2. 20.

చక్కిలము వి. (సం. శష్కులీ. క. చక్కలి) పిండి మెలిపెట్టి చేసెడు గుండ్రని భక్ష్య విశేషము.

గీ. వీరభద్రుండు చక్రంబు విఱిచి దక్ష, యాగమున నాడు భక్షించె నాగ్రహమునఁ, జెఱకుశర్కరఁ బాకంబు చేసినట్టి చక్కిలముఁబోలెఁ జటచట శబ్దమొప్ప. భీమ. 6. 57.

సీ. కైటభారాతి చక్రము ప్రయోగించిన వెసఁ జక్కిలముఁబోలె విఱిచి బొక్క. కాశీ. 7. 84.

సీ. చక్కిల మనఁగను శష్కులి విలసిల్లు ... ఆం. భా. 2. 256.

చొంగ చక్కిలములు – బిడ్డలకు చొంగవచ్చుట మొదలు పెట్టునప్పుడు ఇరుగుపొరుగు వారికిఁ బంచి పెట్టెడి చక్కిలములు (వా.).

చక్కిలమువలె నగు – మిక్కిలి చిక్కిపోవు.

(వ్యవ.) వాఁడు జ్వరముచేత చక్కిలమువలె నైనాఁడు.

చక్కిలి – చేంకిలి, చేంక. వి. దే. కక్షము, చంక (శ. ర.).

జ. చక్కిలిగింత, చక్కిలిగిలి.

చక్కిలిగింత వి. (చక్కిలి + గిలిగింత). చంక మొదలగుచోట్ల అన్య కరస్పర్శముచేతఁ గలిగెడు చలనము, స్పందనము, అదరు.

ఆ. అనుడు లేవు నాకు నాశంక లెవ్వియు, నెన్ని మార్లు చూడుమన్నఁ జూతుఁ, బడఁతి కలదె జాతి ప్రతిమకుఁ జక్కిలి, గింత నాదు ధృతికి గెంటు లేదు. కళా. 3. 45.

చం. అమరుల బోనపుట్టిక సహస్ర మయూఖుని జోడుకోడె సంతమసము వేరువిత్తు కుముదంబుల చక్కిలిగింత ... పారి. 2.40. (చక్కిలిగింత:- చక్కిలిగింత పెట్టువాడు; వికాసకరుఁడు అని భావము).

చక్కిలిగింతలు వోవు – చక్కిలిగింతలు కలదియగు

చం. తనదు మెఱుంగుఁ జెక్కిళులు దాఁకఁగనీక మొగంబు నాఁపుచుం, జనుబొగడల్ నఖాకలనఁ జక్కిలిగింతలువోవ లోఁగుచున్ ... కళా. 1. 27

చక్కిలిగింతలు గొను – చక్కిలిగింతలు వోవు, చక్కిలిగింతలు కలదియగు.

గీ. కమలముల నేలు పాదపద్మములఁ జూచి, మునికిఁ జక్కిలిగింతలు గొనె మనంబు. పి. శకుం. 2. 140. (చక్కిలిగింతలు గొనెన్:-చలించెను అని భావము).

కం. పొక్కిలిపొంతఁ గరం బిడి, చెక్కిలిచెంత నొక కొంత చిఱునవ్వొలయన్, జక్కిలిగింతలు గొలిపెన్, మిక్కిలి వింతలుగ రతికి మేకొన నంతన్. విజ. వి. 2.33.

చక్కిలిగింత వెట్టు – చక్కిలిగింత కలదానినిగాఁ జేయు, చక్కిలిగింత గొలుపు.

ద్వి. చలువ పూనీట వసంతంబు చల్లి, కెలనఁదామరలఁ జక్కిలిగింత వెట్టి. ద్వి. పరమ. 4. 316 పు. 5 పం.

చక్కిలిగిలి – చేక్కిలిగింత (చక్కిలి + గిలిగిలి) (శ.ర.).

చక్కి^{1} వి. పల్లకీ మొదలగు వానిలో వేయుటకును తీయుటకును వీలగునట్లు పేము పట్టెడ మొదలగు వానితో నేసెడు చట్టము.

ఉదా: చక్కి మంచము.

చక్కి^{2} వి. ఒకానొక పంచదార (వాం-చూ. చక్కి పంచదార).

జ. చక్కి పంచదార.

చక్కి పంచదార వి. గడ్డగట్టిన తెల్లచక్కెర. (శ.ర. 'శుద్ధిచేసిన చక్కెర' బ్రౌ.).

చక్కు^{1} వి. (సం. షట్కమ్) ఆఱు.

సీ. ఇత్తిగ చక్కన నెసఁగును షట్కంబు ... ఆం. భా. 2. 306.

కం. ఇరుచక్కు మేనులూన్బలు, దొంకొలపుంబాల వాఁగు తొగలయనుంగై, పరఁగెడు నప్పదితేరుల, దొఁపట్టికిఁ బొలముమన్కి దొర యిట్లనియెన్. అచ్చ. రా. బాల. 127.

జ: చక్కుపగడ.

చక్కు^{2} వి. (సం. శల్కమ్) ఖండము, ముక్క.

సీ. చక్కుఁగా నఱికిన జాడుచొప్పలు నులవల పిష్టములు బలీవర్ధములకు ... గీ. ... కడుపారఁబెట్టి ... వరాహ. 4. 136.

వ. ... కుంభంబులు సంరంభంబునఁ జక్కులుగా వ్రక్కలించి ... ప్రబంధ. 186.

మ. ... పి, క్కలురమ్ముల్ కరముల్ శిరమ్ములును బ్రక్కల్ డొక్కలుం జక్కుచ,క్కులు గావింప సలింపు లెక్కుడని రకోక్కదండ పాండిత్యమున్ చం. రా. 2. 89. (చక్కుచక్కులు - ముక్కముక్కలు).

జ: చక్కడఁగు, చక్కడఁచు, చక్కడుచు, చక్కాడు, చక్కుచేయు.

చక్కు^{3} వి. ఆడుటయందగు ననుకరణము (దీని ఆమ్రేడితరూపము 'చక్కు చక్కు').

చం. అనయముఁ జక్కుచక్కనఁగ నాడెడు రూపులు నోలి ఝుమ్మఝుమ్మని కలయంగఁ బాఱు వివిధారుణధారలు...కడు భయావహ మయ్యె మహాహవంబునన్. కు. సం. 11. 721.

చక్కుచేయు, చక్కుగావించు స. క్రి. (√ చక్కు^{2}).

1. ముక్కలు చేయు; ఖండించు, నఱకు,

సీ. భల్లపరంపరల్ పఱఁగించి ధనురాది సాధనప్రకరంబు చక్కుచేసి భా. రా. యు. 42.

గీ. ద్రుపదనందను సారథిఁ ద్రుంచి రథము, చక్కుగావించి యార్చె ముసలధరుఁడు. చిత్రభా. 8. 52.

గీ. సురలు గని మ్రొక్క నసురులు సురిఁగి స్రుక్కఁ, జక్రమున నక్రశిరమును జక్కుచేసి. వాల్మీకి. 1. 106

మ...కార్తవీర్యభుజపంక్తిం జక్కు గావించి తం, బునిధిం గ్రొత్తగ నాశ్రమంబునకు నిమ్ముంగొంటి వీ వమ్మనన్. పారి. 3. 34.

2. అడఁచు, పోఁగొట్టు.

ఉ. మూఁగిన దైత్యదానవుల మొక్కల ముక్కనఁ జక్కుచేసి ... ఉ. హరి. 6. 131.

చక్కుపగడ వి. (చక్కు^{1} + పగడ.) సప్తసంఖ్య, ఆఱునొకటి, ఏడు.

సీ...ఋషిసంఖ్య సత చక్కుపగడ యేడన నొప్పు ...ఆం. సం. మాన. 42., సాం. ని. మాన. 29.

చక్కెర వి. (సం. శర్కరా. ప్రా. సక్కరా. క. తు. సక్కరె. త. చక్కరె) పంచదార.

కం. చక్కెరలో నిండువెన్నెల, యుక్కెరలో యమృతధారలో యివి యనఁగాఁ, జొక్కించు నెంచఁ దరమా, యక్కొమరుని తొక్కుఁబలుకు లతిమధురంబుల్. సుద. 2. 155.

సీ. సకియ నుగ్గెమ్మోవి చక్కెరల్ జుఱ్ఱక...నీలా. 2. 36., ఆం. భా. 2. 251.

జ. చక్కెరతిండి, చక్కెరబుగడ, చక్కెరబొమ్మ, చక్కెరముద్దుగుమ్మ, చక్కెరవిలుకాఁడు

చక్కెరతిండి వి. (చక్కెర + తిండి) చిలుక, శుకము.

ఉ. చక్కెరతిండి తత్తడి వెసన్ దుమికించుచు ... ఉ. రా. 4. 171.

చక్కెరబుగడ వి. (√ చక్కెర) భక్ష్యవిశేషము.

వ. ... సుకియ లమృతకలశమ్ములు నేఁగులుఁ జక్కెరబుగడ లుక్కెరలు ... హంస. 1. 105.

చక్కెరబొమ్మ వి. (√ చక్కెర) - చక్కెరబొమ్మ వలె ప్రియమైనది - మనోజ్ఞురాలు; భార్య.

ఉ. చొక్కపుఁ గుందనంపు జిగి సోయగముం గల ముద్దుగుమ్మయో, చక్కెరబొమ్మయో కుసుమసాయకశాత శిలీముఖమ్మ...పి. శకుం. 2. 141.

వ ... ఆమెతకుఁ జేరన యనుంగులుం దాముబంతులు దీర క్రొత్తవెన్నెలఁ గుత్తుకబంటిగా మెక్కితమతమ చక్కెరబొమ్మలం గలసి ముక్కుముక్కునం గదియ నొక్కుచు ... భోజసుతా. 5. 28.

చక్కెరముద్దుగుమ్మ వి. (√ చక్కెర) మనోజ్ఞురాలు.

ఉ ... ముచ్చట దీర్పకున్న వీఁ,డుక్కున నేమి సేయునో భయోదయ మయ్యెడు నంచు నోడి యీ, చక్కెరముద్దుగుమ్మ సరసప్రియభాషల నింపొనర్చెడున్. వేం. పంచ. 3. 288.

చక్కెరవిలుకా(ల్కా)ఁడు. వి. (√ చక్కెర) మన్మథుఁడు. ఆం. భా. 1. 45., మృ. వి. 2. 78.

ఇట్లే : చక్కెరవిల్తుఁడు మొ.

చం. ... చక్కెరవిల్తుఁడు ... చంద్రి. 2. 79.

సీ. ... చక్కెరవింటివాఁడు. ఆం. సం. దేవ. 14.

చక్ర సం. వి. ఆ. స్త్రీ. 1. నాగరముస్త (వృ. వి.) 2. కర్కటశృంగి (వృ. వి.).

చక్రకము సం. విణ. (అ. ఆ. అ.) చక్రాకారము గలది. వి. అ. న. 1. తర్కదోష విశేషము. 2. దద్రురోగము.

చక్రకారకము సం. వి. అ. న. 1- చక్రాకార మగు క్షతమును చేయునది - గోరు. 2. వ్యాఘ్రనఖ మనెడు గంధద్రవ్యము, పులిగోరు (వృ. వి.).

చక్రకుల్య సం. వి. ఆ. స్త్రీ. చిత్రపర్ణి, కోలపొన్న (వృ. వి.).

చక్రగండువు సం. వి. ఉ. పుం., ఉ. ఊ. స్త్రీ. గుండ్రని దిండు, వట్రువ తలగడ.

చక్రగజము సం. వి. అ. పుం. చక్రమర్దవృక్షము, తగిరస. తంటెపుఁజెట్టు.

చక్రగుచ్ఛము సం. వి. అ. పుం. అశోకము (వృ.వి.).

చక్రచరము సం. విణ. (అ. ఈ. అ.) గుమిగూడి తిరుగునది, గుంపుగాఁ దిరుగునది (పక్షిమృగాది.).

చక్రచరుఁడు సం. వి. అ. పుం. ఐంద్రజాలికుఁడు, గారడివాఁడు.

చక్రచారి సం. వి. న్. పుం. - చక్రములచేత నడచునది - రథము, తేరు.

చక్రజీవకుఁడు సం. వి. అ. పుం. చక్రము చేత బ్రదుకువాఁడు - కుమ్మరి.

చక్రడోల సం. వి. ఆ. స్త్రీ. అంకుల రాట్నము.

చక్రతీర్థము సం. వి. అ. న. ప్రభాసక్షేత్రమందలి యొక వైష్ణవతీర్థము.

చక్రతైలము సం. వి. అ. న. చక్రమర్దబీజ తైలము, తగిరస నూనె, తంటెపు నూనె.

చక్రదంతి సం. వి. ఈ. స్త్రీ. నేపాళము, దంతీవృక్షము.

చక్రదంష్ట్రము సం. వి. అ. పుం. చక్రమువంటి కోఱలుగలది - సూకరము, పంది.

చక్రధరము సం. వి. అ. పుం. వలయాకారముగా చుట్టుకొనునది - కుండలి, సర్పము.

చక్రధరుఁడు సం. వి. అ. పుం. 1. విష్ణువు. 2. చక్రవర్తి. 3. ఐంద్రజాలికుఁడు, గారడివాఁడు.

చక్రధార సం. వి. ఆ. స్త్రీ. నేమి, చక్రము యొక్క చుట్టంచు.

చక్రధారణము సం. వి. అ. న. చక్రనాభి, బండికంటి నడిమితూము, బండి కుంచము.

చక్రనాభి సం. వి. ఇ. పుం. చక్రధారణము.

చక్రనాయకము సం. వి. అ. పుం. వ్యాఘ్రనఖ మను గంధద్రవ్యము, పులిగోరు (వృ. వి.).

చక్రనేమి సం. వి. ఇ. స్త్రీ. – చక్రధార.

చక్రపక్షము సం. వి. అ. పుం. చక్రాంగము, హంస.

చక్రపర్ణి సం. వి. ఈ. స్త్రీ. పృశ్నిపర్ణి, కోలపొన్న (వృ. వి.).

చక్రపాణి సం. వి. ఇ. పుం. విష్ణువు, చుట్టుఁగైదువు తాల్పు.

చక్రపాదము సం. వి. అ. పుం. 1. రథము, తేరు, 2. ఏనుఁగు. (వై. ని.).

చక్రపాలుఁడు సం. చక్రరక్షకుఁడు.

చక్రపుష్కరిణి సం. వి. ఈ. స్త్రీ. విష్ణువు చక్రముతో త్రవ్విన పుష్కరిణి - కాశిలో నుండు మణికర్ణిక యనెడు పుష్కరిణి.

చక్రఫలము సం. వి. అ. న. చక్రాకారమగు అగ్రము గల యస్త్రవిశేషము.

చక్రబంధువు సం. వి. ఉ. పుం. సూర్యుడు.

చక్రబాణము సం. వి. అ. పుం. ఒక విధమైన బాణసంచు.

వ. ... చక్రబాణంబులు నాకారచక్రంబులు ... కురుజులు కుండబిరుసులు... మొదలగు బాణవిద్యావైఖరులు. హంస. 3. 28.

చక్రబిరుసు మి. వి. ఒక విధమైన బాణసంచు. హంస. 3. 28.

చక్రభేదిని సం. వి. ఈ. స్త్రీ. – చక్రవాకములకు వియోగము కలిగించునది - రాత్రి (త్రి.ని.).

చక్రభ్రమము సం. వి. అ. పుం. 1. తఱిమెనదొడ్డి, 2. సానబట్టు ఱాయి.

చక్రభ్రమి సం. వి. ఇ. స్త్రీ. – చక్రభ్రమము.

చక్రమండలి సం. వి. న్. పుం. అజగరము, కొండచిలువ.

చక్రమర్దనము సం. వి. అ. పుం. తగిరిస, తంటెపుఁజెట్టు.

చక్రమర్దము సం. – చక్రమర్దనము.

చక్రము సం. వి. అ. న. (ఇది 'పుం.' అని కొందఱు - అని కే. ని.). 1. రథాంగము, బండికల్లు. 2. కుమ్మరసారె. 3. సుదర్శనము, చుట్టుఁగైదువు. 4. దండు, సేన. 5. సమూహము. 6. రాష్ట్రము. 7. ఒకానొక వలయాకార వ్యూహము. 8. నీటిసుడి. 9. గ్రామ సమూహము (త్రి. ని.). 10. (మంత్ర) అర్వణచక్రము. 11. గానుఁగు, నూనెయంత్రము. 12. వలయము, గుండ్రనిరేఖ. 13. (తంత్ర) మూలాధారము మున్నగు ఆఱు పద్మములు. 14. శ్రీచక్రము మొదలగు దేవార్చన యంత్రము. 15. (ఛంద) ఒకానొక కావ్యబంధము, చక్రబంధము. 16. దంభ విశేషము. 17. చక్రాకారమగు దద్రువు, దద్దురు. 18. సంసారము. 19. లోహము. 20. ధనము, 21. అస్త్రవిశేషము. పుం. చక్రవాక పక్షి, జక్కవ (కే. ని.).

చక్రముఖము సం. వి. అ. పుం. పంది.

చక్రముద్ర సం. వి. ఆ. స్త్రీ. చక్రాకార మగు నొక ముద్ర.

చక్రరక్షకుఁడు సం. వి. అ. పుం. 1. యుద్ధమున రథచక్రములను రక్షించుట కేర్పడిన యోధుఁడు. 2. సేనానాయకుఁడు. 3. రాష్ట్రాధిపతి.

చక్రరక్షుఁడు సం. చక్రరక్షకుఁడు.

చక్రరదము సం. వి. అ. పుం. – చక్రమువంటి దంతములు గలది – పంది.

చక్రల సం. వి. ఆ. స్త్రీ. ఉచ్చట, వట్టువముస్తె. (వృ. వి.).

చక్రలక్షణ సం. వి. ఆ. స్త్రీ. మండలాకార కుష్ఠమును కుదుర్చు లక్షణములు గలది - గుడూచి, తిప్పతీఁగె.

చక్రవంతుడు సం. విణ. (త్. వతీ. త్.) చక్రము గలవాఁడు. వి. త్. పుం. 1. తైలికుఁడు, గానుఁగాడువాఁడు, తెలికవాఁడు. 2. చక్రి, విష్ణువు. 3. చక్రవర్తి, సార్వభౌముఁడు.

చక్రవర్తి సం. వి. న్. పుం. 1. సార్వభౌముఁడు. సముద్ర పర్యంత మగు భూమండలమున కధిపతి. రారాజు. 2. వాస్తుక శాకము (వృ. వి.).

చక్రవర్తిని సం. వి. ఈ. స్త్రీ. 1. సార్వభౌమురాలు. 2. జటామాంసి (వృ.వి.). 3. లత్తుక. 4. కోరంద (వృ. వి.).

చక్రవాకము సం. వి. అ. పుం. కోకము, జక్కవపక్షి.

చక్రవాటము సం. వి. అ. పుం. 1. ఎల్ల, మేర. 2. కార్యప్రారంభము. 3. శిఖా తరువు, దీపస్తంభము.

చక్రవాతము. సం. వి. అ. పుం. సుడిగాలి.

చక్రవాళ(ల)ము సం. వి. అ. పుం. – చక్రమువలె భూమిని చుట్టుకొని యున్నది - లోకాలోక పర్వతము, చుట్టుఁగొండ (ఈ పర్వతము భూమండలము చుట్టును గడపటి యెల్లగాఁ జుట్టుకొని యున్నదని పురాణప్రసిద్ధి). న. 1. మండలము. 2. మండలాకారముగా నుండు గుంపు; గుంపు.

చక్రవృద్ధి సం. వి. ఇ. స్త్రీ. వడ్డికైన వడ్డి.
శ్లో. వృద్ధేర్వృద్ధి శ్చక్రవృద్ధిః ... యాజ్ఞ. వ్యవ. 37. (వ్యాఖ్య).

చక్రవ్యూహము సం. వి. అ. పుం. చక్రాకారమగు వ్యూహము.

చక్రశల్య సం. వి. ఆ. స్త్రీ. తెల్లగురువెంద (వృ. వి.).

చక్రశ్రేణి సం. వి. ఈ. స్త్రీ. అజశృంగి, జుట్టుపు (వృ. వి.).

చక్రాంగ సం. వి. ఆ. స్త్రీ. సుదర్శనా లత.

చక్రాంగము సం. వి. అ. పుం. 1. హంస. 2. చక్రవాకము.

చక్రాంగి సం. వి. ఈ. స్త్రీ. 1. హంసి. 2. చక్రవాకి. 3. కటుకరోహిణి (వృ. వి.). 4. హిలమోచిక (వృ. వి.). 5. మంజిష్ఠ, మంజిటి (వృ. వి.). 6. కర్కటశృంగి (వృ. వి.).

చక్రాటము సం. వి. అ. పుం. దీనారము అనెడి యొక నాణెము.

చక్రాటుఁడు సం. వి. అ. పుం. 1. పాములవాఁడు. 2. ధూర్తుఁడు, మోసగాఁడు (కల్ప).

చక్రాధివాసి సం. వి. న్, పుం. నాగరంగము, నారింజ (వృ. వి.), (త్రి. ని.).

చక్రాల త్రిప్పుడు వి. బాలక్రీడా విశేషము.

సీ. ... తాటాకు చక్రాలు చక్రాల త్రిప్పుడు తోచిదు లొప్పుగాయ. హంస. 3. 147.

చక్రాహ్వము సం. వి. అ. పుం. - చక్ర మనెడి పేరు గలది - చక్రవాకము.

ఇట్లే: చక్రాహ్వయము మొ.

చక్రి సం. విశ. (న్. జీ. న్.) 1. చక్రములు గలది. (తేరు మొ.): చక్ర మనెడి అస్త్రము గలవాఁడు. 2. చక్రములు గల రథాదుల నెక్కువాఁడు. 3. సూచకుఁడు, కొండెములు చెప్పువాఁడు. వి. న్. పుం. 1. కుమ్మరిసారె గలవాఁడు - కుమ్మరి. 2. గానుఁగ గలవాఁడు - గాండ్లవాఁడు, తైలికుఁడు. 3. సుదర్శన చక్రము గలవాఁడు - విష్ణువు. 4. గాఁడివాఁడు. 5. చక్రవర్తి. 6. వైశ్య స్త్రీయందు శూద్రునికిఁ బుట్టిన సంకీర్ణజాతివాఁడు. శ్లో. వైశ్యాయాం శూద్రత శ్చౌరాజ్జాత శ్చక్రి స ఉచ్యతే (వాచ.).

7. జక్కవ. 8. సర్పము, పాము. 9. తినిశము, తినాసము (వృ. వి.). 10. వ్యాఘ్రనఖము, పులిగోరు (వృ. వి.).

చక్రిక సం. వి. ఆ. స్త్రీ. జానువు, మోఁకాలు (రా. ని.).

చక్రికుఁడు సం. విశ. (అ. ఆ. అ.) చక్రము దాల్చిన వాఁడు, చక్రధరుఁడు.

చక్రీవంతము సం. వి. త్. పుం. గార్దభము, గాడిద.

చక్షణము సం. వి. అ. న. 1. కథనము, చెప్పుట. 2. మద్యపానాదులందు రుచికై నంజుకొను నొక ద్రవ్యము.

చక్షుర్వహణము సం. వి. అ. న. అజశృంగి, జుట్టుపు (వృ. వి.).

చక్షువు (స్సు) సం. వి. స్. న. నేత్రము, కన్ను.

చక్షుశ్శ్రవము సం. వి. స్. పుం. కన్నులే చెవులుగాఁ గలది - పాము, కనువినికి.

చక్షుష్మంతుఁడు సం. విశ. (త్. ష్మతీ. త్.) ప్రశస్తమగు కన్నులు గలవాఁడు.

చక్షుష్య సం. వి. ఆ. స్త్రీ. కుళుత్థాంజనము.

చక్షుష్యము సం. విశ. (అ. ఆ. అ.) 1. కంటికి హితమైనది. 2. ప్రియదర్శనము, కంటి కింపైనది. 3. కంటినుండి పుట్టినది. వి. అ. పుం. 1. కేతకి, మొగలి (వృ. వి.). 2. పుండరీకమను చెట్టు. 3. శోభాంజనము, మునగ (వృ. వి.). న. 1. సౌవీరాంజనము. 2. ఖర్పరి, పాలతుత్తము.

చక్షూరాగము సం. వి. అ. పుం. 1. కంటియెఱుపు 2. (అలం.) చక్షుఃప్రీతి, నాయికా నాయకులకు పరస్పర దర్శనమువలన కలుగు అనురాగము.

చగుడు – చవుడు (చి. ని., శ. ర.).

చచ్చన – తచ్చన (పరిహాసము).

ద్వి. చనవున నొక కొన్ని చచ్చనమాట, లని సరసము లాడినంత లోపలనె, యది సందుగాఁ గొని యరిగె నీ యొజ్జ. ద్వి. పరమ. 4. 311 పొ.

చచ్చవుకము – చచ్చౌకము. వి. (చవుకము + చవుకము. శ. ర - క. తు. చచ్చౌక. త. సచ్చవుక్కం) సరియైన చౌకము.

చచ్చు అ. క్రి. మృతినొందు. (దీనికి 'చాన్, చాక, చాకుము' మున్నగు విశేష రూపములు కూడ నుండును.).

గీ. ... బకునియట్లు, చత్తురని రక్కసుల నెల్లఁ జాటె వినఁగ. భార. ఆది. 6. 304.

కం. నెట్టివడి చచ్చి క్రమ్మరఁ, బుట్టిన చందమున ... నైష. 2. 4.

కం. నాలుగుదిశలను దావ, జ్వాలావలి గవిసె మ్రంది చా నోప. ... భార. అర. 2.126

(రతి మన్మథునితో నన్నమాటలు) కం. నినుఁజూచిన కన్నుల సుర, వనితలు దనుఁజూడకున్న వాసవుఁ డలుకం, జని చా నిన్ బంచినఁ జాఁ, జనునే ... కు. సం. 4.420.

కం. కేకయసాల్వులు దోడుగ, నా కీచకుఁడాజి నన్ను నపజితుఁజేసెం, జాకుండ మున్న యొకపరి, నా కాతనితోడ భండనము లేదయ్యెన్. భార. విరా. 3. 118. ఉద్యో. 1.323., కు. సం. 11. 615.

(వ్యవ.) వాఁడు చచ్చి బ్రతికినాఁడు—చచ్చినంత పని జరిగి బ్రతికినాఁడు.

వి. చచ్చుట, చెడిపోవుట.

ఉదా : చచ్చును పుచ్చును లేని ఫలములే దాన మీయఁదగును.

సా : ఏనుగు చచ్చినను వేయి, బ్రతికినను వేయి.

చచ్చినవాని కన్నులు చేరెఁడేసి.

చచ్చినవాని పెండ్లికి వచ్చినదే కట్నము.

చచ్చెడువానికి సముద్రము మోఁకాలిబంటి

చావను జావఁడు చాఁపయు నీయఁడు.

ప్రయోగవిశేషములు :-

చచ్చునేల.

చేయి చచ్చుపడినది.

అప్పడము చచ్చిపోయినది. - రుచిలేక మెత్తఁబడినది.

వాఁడు వట్టి చచ్చు పెద్దమ్మ — పనికి మాలినవాఁడు

చచ్చుల్లిపాయ — చెడిపోయిన ఉల్లిపాయ.

చచ్చుబాకి — రానిబాకి.

చదరంగములో మంత్రి చచ్చినది.

చచ్చిచెడి చేయ గల విన్నపములు.

నేను చెప్పినయెడల చచ్చినట్లు చేయవలెను — ఎదురు చెప్పక తప్పక చేయవలెను.

చచ్చినను సమాధానము చెప్పఁడు.

చచ్చు లేకుండా మాటాడుము — కచ్చితముగా మాట్లాడుము.

జ : చంపు, చంపుడు, చంపుడుగట్టు, చచ్చుడు, చాపరువు, చాబిడ్డ, చావఁజూచు, చావు మొ.

చేచ్చుడి వి. చండాల జాతిభేదము (శ. ర.).

ఉదా: చచ్చుడివాఁడు. చచ్చుడిది.

చేచ్చుడు విశ. (√ చచ్చే) చచ్చినది.

ఉదా : చచ్చుడు బాకి మొ. (శ.ర.).

చేచ్చౌకము — చేచ్చేవుకము. (ప్రా.).

చటక సం. వి. ఆ. స్త్రీ. 1. ఆఁడుపిచ్చుక. 2. పిచ్చుక యొక్క ఆఁడుపిల్ల. 3. పిప్పలి వేరు. 4. శ్యామా పక్షి, ఆఁడు నల్ల పిచ్చుక (రా. ని.).

చటకక సం. — చటక.

చటక(క)ము సం. వి. అ. పుం. పిచ్చుక.

చటకాశిరము సం. వి. స్. న. పిప్పలివేరు.

చటకిక సం. చటక.

చటఛట వి. 1. మంటలోఁ గపాలాదులు పగులుట యందలి ధ్వని కనుకరణము.

సీ. ... తజ్జాత దారుణ దహనశిఖలఁ, గాలి చర్మాస్థి కపాలముల్ చటచట ధ్వనులతో నెంతయు వ్రస్సి తొరఁగ. మార్క. 2. 337.

2. మంటలు మండుట మున్నగువాని యందగు ధ్వని కనుకరణము.

ద్వి. చటచటార్భటులతో జ్వాలలు సాగి. ప్రభు. 3. 86 పా. 18 పం.

చటనము. సం. వి. అ. న. 1. పెటిలుట, పెట్లుట; చిటిలుట. 2. తుత్తునియలుగా విఱిగి పడుట.

చటాకు వి. (హిం. ఛటాంక్) సేరులో పదునాఱవ వంతు (శ. ర., వా.).

చేటాలు — చేటీలు, చేటిల్లు. వి. (క. చటల్) కొట్టుట మున్నగు వానియందగు ధ్వని కనుకరణము.

కం. పని లేదు నా నివాసం, బున నుండఁగ నిఁకఁ బోకాలి పొమ్మనిననుఁ జెక్కున నెత్తురుట్టిపడ పి, డని రోషావేశమునఁ జటాలున గొట్టెన్. వరాహ. 2. 134.

సీ. చండికాజానేయ గండ ప్రకాండముల్ వీఁకఁ జటాలున వ్రేయవచ్చు. గీ. కాని ... గురుభుజా శౌర్య నినుఁ జెన్కఁదరమె యరుల, కౌబలేంద్రుని నారసింహ క్షితీంద్ర. నరస. 5. 130. (శ. ర. పా.).

చేటిల్లు — చేటాలు. (క. చటిల్)

(చఱచుట యందగు ననుకరణము)

గీ. బాహులెత్తి చటిల్లనఁ బటితళించి, దేవదేవుఁడు పలుకు ... ఉ. హరి. 6. 65. (శ. ర. పా.).

చటీలు – చటాలు.
(కొట్టుటయం దగు ననుకరణము).
సీ. తవిలి రావణుని డెందముం జటీలునఁ గొట్టి సురల మెప్పించు నీ యరిది తెగువ. చంద్రా. 3. 56.

చటుల సం. వి. ఆ. స్త్రీ. మెఱపు.

చటులము సం. విణ. (అ. ఆ. అ.) 1. చంచలము, చలించునది. 2. మనోహరమైనది, సొబగైనది. అష్టపది. ఇతి చటుల చాటు పటుచారు మురవైరిణో, రాధికామధి వచనజాతం, జయతి ... గీత.గో. 10. 8. (చటులం – మనోహరం, చాటు – ప్రీతియుక్తం, పటు – చతురం, చారు – సుకుమారం. వ్యాఖ్య).

చటులువడు అ. క్రి. (చటులు + పడు) కుంఠితమగు, మొక్కవోవు.
సీ. సర్వభూతంబుల శాసింపఁ జాలెడు జములావు గిరియందుఁ జటులువడునె. కాశీ. 2. 105.
శ్లో. భవేత్కుంఠిత సామర్థ్యస్స కథం గిరిమాత్రకే. సం. కాశీ. (శ. ర.).

చటులోలము సం. – చటూల్లోలము.

చటువు సం. విణ. (ఉ) చపలము, చంచలము. వి. ఉ. స్త్రీ. న. చాటువాక్యము, ప్రియవాక్యము. పుం. 1. పశు పిచండకము, పశువుల కడుపు, (కే. ని.). 2. వ్రతుల యాసన విశేషము (మే. ని.).

చటూల్లోలము సం. విణ. (అ. ఆ. అ.) 1. చంచలము. 2. సుందరము,

చట్ట¹ వి. 1. ధాన్యము పోసెడి చిన్నగోనె (శ. ర., బ్రౌ.) 2. చర్మము, తోలు.
సీ. చెంగి అంకెలు వైచు వెలిగిబ్బమావుతో డావంక నొఱపా మిటారితోడ, రెట్టిద్రావుడు గాము చట్టదుప్పులువతో ... గీ. యతునకు మ్రోల హరుఁడు ప్రత్యక్షమయ్యె. శ్రీరం.మా. 4. 80., ఆం. భా. 2. 131.
సీ. రెంటద్రాగుడు చట్ట రెంటెంబు తాలుపు తల పువ్వు తండ్రిలో నిలుచు జీయ్య. ప్రబంధ. 153.

చట్ట² వి. తొడయొక్క వెలుపలి భాగము
వ. ... ప్రాణంబులు పిడికిటం బట్టుకొని పోవుచు వివిధ కేదారంబులం ద్రెళ్ళి చట్టలు దిగంబడి వెడల లేకుండ ... ఆము. 4. 35.
ద్వి. పొట్టలు చీల్చియుఁ బోనీక పట్టి, చట్టలు వాపియుఁజదియ వ్రేసియును. రం. రా. యు. 477 పొ. 5 పం.
2. భుజము.
(ఐంద్రజాలిక వర్ణన) కం. చట్టలు చఱచుచుఁ బలుమఱుఁ, జిట్టలు మిడుచుచు దివంబు చేతుల విరియం, దట్టుచుఁ గాటుకకన్నులఁ జుట్టినఁ బ్రజనెల్ల నతడు సూచెం గలయన్. దశకు. 4. 48.
సీ. ... భుజసమాఖ్య యగు జబ్బ, చట్ట బుజం బన ... ఆం. భా. 2. 138.
3. (క. చట్టె) చొక్కా (చూ. అఱచట్ట).
4. చేతితో చఱవఁగాఁ బడిన సున్నము మున్నగు వాని రేఖ.
సీ. కరతాడనములఁ జన్నవలపై లత్తుక చట్టలు చఱచిన చాడ్పు దోఁప. హరి. పూ. 9. 144.
(చంద్రకిరణముల వర్ణన) సీ. పొడుపు గుబ్బలి నెలపురటింటి యుడుపునఁ జఱచిన గందంపుఁ జట్టలనఁగ. పారి. 2. 38.
పొగాకు చట్ట – పొగాకు గుదుల పరిమాణవిశేషము (వా.).
జ : చట్టలు చీరు.

చట్ట³ విణ. వ్యర్థము.
ద్వి. అంతరంగమున లింగావధానంబు, పంతరింపని భక్తి చట్టసూ బసవ. ప్రభులిం. 4. 117 పొ. 19 పం. (ప్రయోగాంతరము కనఁబడ లేదు).

చట్ట⁴ – చట్టన. క్రి. విణ. ద్రు. శీఘ్రముగా.
సీ. పలుకుల కెడలేదు బాణాసనము గొని చనుదెమ్ము నాతోడఁ జట్ట ననిన. భార. ఆది. 8.118.

చట్టన – చట్ట⁴. క్రి. విణ. ద్రు. (త. చట్టెనల్ – శైఘ్ర్యము.) శీఘ్రముగా, తొందరగా.
కం. అట్టి మహోత్పాతంబులు, పుట్టినఁగని మునులు లోకములకు శుభముగాఁ, జట్టన శాంతికవిధులఁ, బ్పట్టున నొనరించిర ... భార. అర. 5. 209.
సీ. ... ద్రుపదతనూజను దోడికొనుచు, సహదేవుఁడును నీవు చట్టనఁ గ్రమ్మఱుఁడేనును నకులుండు

నేఁగి రోమ, శాదేశమునఁ జేసి యఖిలతీర్థంబులు నాడి వచ్చెదము ... భార. అర. 3. 234.

చట్టపు మెకము వి. (√ చట్టము¹) పునుఁగుపిల్లి.

సీ. ...చట్టపు మెకము పునుగు, గీ. పిల్లి యొత్తెడు పిల్లి నాఁబెళ్లు వెలయు, గంధిలమునకు ... సాం. ని. తిర్య. 82.

చట్టము¹ వి. 1. పట్టెలతో నమర్చిన మంచము లోనగు వాని భాగము.

(రథ వర్ణనము) సీ. ముత్యాల బవిర కెంపుల చట్టము తదంశుధట్టంబు మాడ్కిఁ గెంబట్టుపఱపు. వసు. 1. 144.

వ. ... చట్టంబుల నెగయు నారాశబాణంబు లదురుసున ... ప్రబంధ. 788 , దశా. 7. 1. 29.

2. పునుఁగుపిల్లి శరీరములో పునుఁగను పరిమళద్రవ్య ముండెడి తిత్తి.

సీ. పునుఁగు చట్టంబులు బుక్కారజంబులు పొంకమౌ మళిగల పొంతఁ దనరి. హంస. 1. 81.

సీ. పునుఁగు చట్టంబులు పునుఁగు కఱ్ఱజవాజి ... శుక. 1. 157.

జ : చట్టపు మెకము.

చట్టము² వి. (సం. శాస్త్రమ్) న్యాయశాస్త్రము, శాసనము.

(వ్యవ.) శాసనసభవారు చట్టములు చేసి ప్రకటింతురు.

చట్టలుచీ(ల్చ)రు స. క్రి. (√ చట్ట²) - చట్టలు చీల్చు - వధించు, చంపు.

ఉ. అంగదుఁ డద్దురాత్ముల నయంబున నీడిచికొంచు నింగికిన్, చంగున దాఁటి నల్వురను జట్టలు చీరి... రామా. 7. 265.

గీ. పులులఁ జట్టలు చీరి దుప్పులను తేర్చ, నేకలమ్ము లఁగ్రుమ్మి నూరాకుచేసి. సారంగ. 1. 90.

శా. చుట్టుంగైదువజోదు ... చెట్టరాకాసులన్, జట్టల్చీరెడి దిట్ట పంటవలతిన్ జాబిల్లితోఁబుట్టుఁ జేఁ, బట్టం గల్గిన భాగ్యశాలి ... రామా. 3. 54.

ఇట్లే : చట్టలు దూయు, చట్టలుద్రుంచు, చట్టలు వాపు — చట్టలు చీరు.

శా. పట్టెన్ గట్టదరన్ మహామకర మబ్రహ్మణ్యమై దా ననుం, జట్టల్దూయక యుండ రమ్ము విడిపించం గట్టుకో కీర్తికిం, బట్టంబున్ సుకృతాత్మురాల భువన ప్రఖ్యాతిగా నంచుఁ గూ, వెట్టన్ వింటు నమశ్శివాయ యని భూభృత్కన్య వైయాకులన్. వరాహ. 6. 22.

ఉ. ... కిన్నరేశ్వరుని ప్రాణము కల్గదు శూలిఁ దోలుదున్, జట్టలుద్రుంతు రావణుని సారస లోచనఁ జూపకుండినన్. మొ. రా. సుం. 36.

చం. ... వాచవులఁ జట్టలువాపి ... ఉ. హరి. 4. 87. ('నాశము చేయు, పోఁగొట్టు' అని భావము).

చట్టి వి. (క. త. మ. తు. చట్టి) నోరు వెడల్పుగా నుండు చిన్న మట్టిపాత్రము, అటిక.

మ...చట్టి చుయ్యను నాదా అని కూర గుంపు... ఆము 1. 82.

ద్వి. ... వెన్న, చట్టులుఁ దొట్టులుఁ జల్దిజాడీలు. అ. మ. క. 1. 45 పొ. 20 పం.

చం. అలయక నాల్గుచట్ల పెరుఁగమ్మినఁ జేతికిరాని రూక నా,వలె నలసంతలోనఁ బడవైచిన వారలఁ గాన నెచ్చటన్. శుక. 2. 579., ఆం. భా. 2. 247.

చట్టు¹ వి. 1. భూమగ్నశిల; రాయి.

సీ. చట్టన క్ష్మామగ్నశిల యొప్పు ... ఆం. భా. 2. 29.

సీ. చట్టుపైనైన రాజనమును జెఱకును గావింపఁగల మహాకర్షకులును. భోజరా. 2. 47.

సీ. ననుగూర్చి వచ్చిన ఘనుని లాలింపక సకియరో నేనేల చట్టునైతి. తపతీ. 3. 51. (చట్టు :- చట్టువంటిది అని భావము).

గీ. చట్టుబొమ్మకు గిలిగింత పెట్టినట్లు,లు ... పార్వ. 3. 57.

2. శైలము, కొండ.

సీ. చట్టుకూఁతు నొకర్తు సర్వజ్ఞుఁ డగు మహేశ్వరునితోఁ దార్చిన వామరచన. చంద్రి. 6. 108. వసు. 1. 36. నిరం. 3. 30.

చట్టుపై పోఁకలగు — చట్రాతిపై పోఁకలగు, చెల్లాచెదరగు.

సీ. చట్టుపై పోఁకలై చనిరి గంధర్వులు గరుడులు

పంచబంగాళ మైరి. పారి. 5. 37.
జ: చట్టుపడు, చట్టుమోపు, చట్రాయి, చట్రోలు.

చట్టు² వి. (సం. ఛాత్రః) శిష్యుడు.
గీ. పటములందు నాగరలిపి ప్రస్ఫుటముగ, వర మషీ తూలికారేఖ వ్రాసినట్టి, యార్హతాగమ గ్రంథ మత్యాదరమునఁ, జట్టు పఠియింప బోధించు సద్గురుండు. కాశీ. 6. 74.
కం. చట్టుదనంబునఁ గడు మా, పట్టునఁ గనికరము కూర్మి బయలుపడంగా, నెట్టుకొని వేల్పుటొజ్జల, పట్టి కచుం డొరమెతోడఁ బసు లొనరింపన్. యయా. 3. 113., కాశీ. 7. 180.

చట్టుప – చెట్టుప. వి. ఱెక్క, పక్షము.
ఉ ... మౌని సముత్థితుఁడయ్యె మేనిపైఁ, బెట్టిన పుట్ట నెట్టవిసి బీఁటలువాఱ శ్రవణ్యకుంతముల్, చట్టుపలెత్తి ముందఱికి సాగఁదలంప ... పాండు. 5. 249.

సీ. గఱి యీఁక చట్టుప యెఱక డాకన నొప్పుఁ బక్షంబు ... ఆం. భా. 2. 99.

చట్టుప(వ)డు అ. క్రి. (చట్టు¹ + పడు) నశించు, అడఁగు.

ఆ. చదువు చట్టుపడియె శాస్త్రంబు మన్నయ్యె, బుద్ధి పురువుమేసెఁ బుణ్యమడఁగె... భాగ. 6. 185.
సీ. జీవసంఘంబు నొచ్చిన కారణంబున సవన కృత్యంబులు చట్టువడియె. వరాహ. 7. 52.

చట్టుమోపు స. క్రి. (చట్టు¹ + మోపు) – దండనముగా రాయి మోవఁజేయు.

గీ. మరల సొమ్మిచ్చుటకు బహుమథనపడిన, యజ్ఞజుని రోసి పూఁటకాఁపైన హరిని జట్టుమోపి కనంగఁ గచ్ఛపముమీఁద, గట్టు నిల్పె సురాసుర గణము లపుడు. దశా. 2. 197.

చట్టువ(ము) వి. (త. చట్టువం) గరిఁటె; తెడ్డు, దారుహస్తకము.
సీ. చట్టువం బొకచేతఁ బట్టి ఖడ్గము సంకఁ దగిలించి ... భార. విరా. 1. 211.

సీ. ప్రక్షాళితం బైన పసిఁడి చట్టువమున నన్నంబు నునిచి నెయ్యభిఘరించి. కాశీ. 7. 141.
సీ. చట్టువ పొన్నట్టు చట్టువం బనఁగను దారుహస్తాభిధ దనరుచుండు. ఆం. భా. 2. 244., వరాహ. 5. 38.

చట్రాయి వి. ఔ. (చట్టు¹ + రాయి) చాఁపరాయి.
సీ. వేసవి గనగన వేఁగు చట్రాతిపై నగ్గి నల్గడ నుండ నర్కుఁజూచి. నిర్వ. 3. 63.
ఉ. ... మేటిచట్రాతికిఁ బాటిగాఁ దగు నెడందయుఃస్థలి వేసి ... భా. రా. యు. 1008.
కం. ... జగజంతలు మగలకన్నఁ జట్రాళ్లు సుమీ. శుక. 3. 184 ('కఠినలు' అని భావము).
చట్రాతిపై పోఁకలగు:- చెల్లాచెదరగు అని భావము.
మ. ... రాజన్య సైన్యము చెల్లాచెదరయ్యు మూఁకలగుచో నవ్వీరుఁ డస్త్రంబులం, జమరం జొచ్చిన నొచ్చి విచ్చి పఱచెన్ జట్రాతిపై పోఁకలై. ఉ. హర. 3. 60.

చట్రోలు వి. ఔ. (చట్టు¹ + ఱోలు) ఱాతిఱోలు దండకము. ... నిన్నుబట్టి చట్రోలితోఁ గట్టినన్ ... పారి. 3. 38.

చఠాలు వి. ప్రేల్చెడి ఆయుధ విశేషము యొక్క ధ్వనికి అనుకరణము.
వ. ... పెట్లుఁ గ్రోవుల వరుసల ఖంగు పెఠీల్ ఢమిరంగు కఠీల్ ఢమీల్ ఢాంగు ఖణీల్ గుభుల్ చఠాల్ ఢాం ఢంకరణ శబ్దంబు లబ్దంబుల గర్జితంబులఁ దర్జించి ... ప్రబంధ. 788.

చడికి – చేలికి. (సం. ఛడికీ – శ. ర, చి. ని.).

చణకము సం. వి. అ. పుం. సెనగ (వ్య. వి.).

చణము సం. విశ. (అ. ఆ. అ.) ప్రసిద్ధము.
ఉదా : విద్యాచణము బ్రాహ్మణకులము. ధనచణము వైశ్యకులము (ఈయర్థమున ఇది ప్రత్యయము). వి. అ. పుం. సెనగ (వ్య. వి.).

చతికిలఁబడు – చేదికిలఁబడు. అ. క్రి. (చతికిలన్ + పడు) పిఱ్ఱలు నేల నానునట్లు పడు, కూలఁబడు.
వ. ... అతని ముందటఁ బరిశ్రాంతుండునుంబోలెఁ జతికిలంబడి కూర్చుండి ... హర. 7. 13.
కం. మెడఁబట్టుకొని తనూలత, జడియం గుదియించి నేలఁ జతికిలఁబడి య్యమ్మడియఁ డపు డెంత పొరలిన, విడువక, మృత్యువన కొనర్చె విందులతాంగీ. శుక. 1, 411.

(వ్యవ.) వాఁడు పేఁడకుప్పవలె చతికిలఁబడినాఁడు.

చతికిలు – చేదికిలు. అ. క్రి. పిఱ్ఱలు నేల నాను. (శ. ర. - చూ. చతికిలఁబడు).
జ : చతికిలఁబడు.

చతుఃపంచాశత్తమము సం. విణ. (అ. ఈ. అ.) ఏఁబదినాల్గవది.

చతుఃపంచాశత్తు సం. విణ. త్. స్త్రీ. ఏఁబదినాలుగు సంఖ్య గలది. వి. త్. స్త్రీ. ఏఁబదినాలుగు సంఖ్య.

చతుఃపంచాశము సం. – చతుఃపంచాశత్తమము.

చతుర్ సం. విణ. (ర్) నాలుగు (ఇది తెనుఁగున వ్యస్తముగా నుండదు. ఉదా : చతుర్ద్వారము – నలుప్రక్కలను నాలుగు ద్వారములు గల యిల్లు. చతుర్భుజుఁడు – విష్ణువు).
చతురుపాయములు :- సామ దాన భేద దండములు.
చతుర్యుగములు:- కృత త్రేతా ద్వాపర కలులు.
చతుర్వర్ణములు:- బ్రాహ్మణ క్షత్త్రియ, వైశ్య శూద్ర వర్ణములు.
చతుర్వేదములు:- ఋగ్యజు స్సామాథర్వములు.
చతుర్విధకవితలు:– మధురము ఆశువు విస్తరము చిత్రము అను నాల్గు విధములగు కవిత్వములు.
సీ. అష్టభాషల మధురాశు విస్తర చిత్ర కవితలు చెప్పు సత్కవులు మెచ్చ. షోడ. 6. 13.
కం. అమితాశువు మధురము చిత్రము విస్తారము చతుర్విధ కవితలను జిత్రముగను వింశత్యవధానములన్ ఘటియించు లక్షణ కవివరుండన్. ప్రబంధ. 42., కళా. పీఠి. 11.

చతుర సం. వి. ఆ. స్త్రీ. దట్టముగాను నున్నగాను ఉండు వెంట్రుకలును మచ్చలును గల నల్లని లేడి. (కే. ని., వై. ని.).

చతురంగము సం. విణ. (అ. ఆ. ఈ. అ.). నాలుగు అంగములు గలది, వి. అ. న. 1. రథములు గజములు తురగములు పదాతులు అను నాలుగు అంగములు గలసేన. 2. చదరంగము.

చతురంగిణి సం. వి. ఈ. స్త్రీ. హస్తితురగ రథ పదాతులను నాలుగు అంగములు గల సేన (వాచ).

చతురంగుల(ళ)ము సం. వి. అ. పుం. – నాలుగు అంగుళముల పరిమితి గల గనుపులు గలది – ఆరగ్వధము, రేల (వృ. ని.).

చతురంతము సం. విణ. (అ. ఆ. అ.) నాలుగంచులు గలది.

చతురంతయానము సం. వి. అ. న. పల్లకి

చతురము సం. వి. అ. పుం. 1. బటువుబిల్ల, గుండ్రని దిండు. 2. వక్రగతి, వంకర నడక. న. 1. అల్ప భ్రుకుటి. 2. గజశాల. (కే. ని., వై. ని.).

చతురమ్లము సం. వి. అ. న. పుల్లప్రబ్బ చింత నిమ్మ నారంజ అను నాలుగు పులుపు పండ్ల సముదాయము (మాదిఫలముగూడఁ జేరనచో పంచామ్లమనఁబడును).

చతురశీతము సం. విణ. (అ. ఈ. అ.). ఎనుబది నాలుగవది.

చతురశీతి సం. విణ. ఇ. స్త్రీ. ఎనుబది నాలుగు సంఖ్య కలది. వి. ఇ. స్త్రీ. ఎనుబది నాలుగుసంఖ్య.

చతురశీతితమము సం. – చతురశీతము.

చతురశ్రము సం. విణ. (అ. ఆ. అ.). 1. నాలుగు మూలలు గలది, చదరమైనది. 2. అన్యూనాతిరిక్తము, నలువైపుల సరిగా నున్నది; అందమైనది. వి. అ. పుం. (క్షేత్రగ.) చౌకము, చదరము, నాలుగు భుజములు గల క్షేత్రము.

చతురాననుఁడు సం. వి. అ. పుం. బ్రహ్మ, నలుమోముల వేల్పు.
ఇట్లే : చతురాస్యుఁడు, చతుర్ముఖుఁడు మొ.

చతురుఁడు సం. విణ. (అ. ఆ. అ.). 1. నేర్పరి, నిపుణుఁడు, కార్యదక్షుఁడు, 2. చుఱుకైనవాఁడు. 3. సుందరుఁడు. 4. ధీమంతుఁడు, బుద్ధిమంతుఁడు.

చతురుత్తరము సం. విణ. (అ. ఆ. ఆ.) నాలుగు ఎక్కువగాఁగలది (ఉదా : చతురుత్తర శతమ్ – నూటనాలుగు).

చతురూషణము సం. వి. అ. న. పిప్పలీమూలము సొంటి పిప్పలి మిరియములు అనెడి నాల్గు వస్తువులు

చతుర్గతి సం. వి. ఇ. పుం. తాఁబేలు.

చతుర్గుణము సం. విణ. (అ. ఆ. అ.) నాలుగు రెట్లు గలది.

చతుర్థకము సం. విణ. (అ. ఆ. అ.) నాల్గవది. వి. అ. పుం. నాలుగేసి దినములకొకతూరి వచ్చు జ్వరము

చతుర్థభాక్కు సం. వి. క్. పుం. ప్రజల ధాన్యాదులయందు నాల్గవపాలు పన్నుగాఁ బుచ్చుకొను రాజు. (ఇది యాపత్కాలమందుఁ బుచ్చుకొనఁదగినది. తక్కిన కాలముల నాఱవపాలే పుచ్చుకొనఁదగును).

చతుర్థము సం. విణ. (అ. ఈ. అ.) నాలుగవది.

చతుర్థి సం. వి. ఈ. స్త్రీ. 1. చవితి. 2. (వ్యాక.) చతుర్థీవిభక్తి.

చతుర్థిక సం. వి. ఆ. స్త్రీ. నాలుగు కర్షముల యెత్తు, పల పరిమాణము.

చతుర్దంతము సం. వి. అ. పుం. ఐరావతము, చవుదంతి, ఇంద్రుని యేనుఁగు.

చతుర్దశ సం. విణ. (న్.) - వృత్తియందు తెనుఁగున పూర్వావయవముగనే యుండును - పదునాల్గు సంఖ్య గలది. వి. న్. పుం. పదునాలుగు సంఖ్య.

చతుర్దశ భువనములు: - భూలోకము భువర్లోకము సువర్లోకము మహర్లోకము జనలోకము తపోలోకము సత్యలోకము - ఈ యేడును ఊర్ధ్వలోకములు. అతలము వితలము సుతలము రసాతలము మహాతలము తలాతలము పాతాళము - ఈ యేడును అధోలోకములు.

చతుర్దశ రత్నములు:- పాలసముద్రమును మథింపఁగా పుట్టిన లక్ష్మి మొదలగు పదునాల్గు రత్నములు.

శ్లో. లక్ష్మీః కౌస్తుభ పారిజాతక సురా ధన్వన్తరి శ్చంద్రమా, గావః కామదుఘా స్సురేశ్వరగజో రంభాది దేవాంగనాః, అశ్వ స్సప్తముఖో విషం హరిధను శ్శంఖోమృతం చాంబుధే, రత్నానీహ చతుర్దశ ప్రతిదినం కుర్యు స్సదా మంగళమ్.

చతుర్దశవిద్యలు :- నాలుగు వేదములు ఆఱు వేదాంగములు ధర్మశాస్త్రము పురాణము మీమాంస తర్కశాస్త్రము అను పదునాలుగు విద్యలు.

శ్లో. అంగాని వేదాశ్చత్వారో మీమాంసా న్యాయ విస్తరః, పురాణం ధర్మశాస్త్రం చ విద్యా హ్యేతా శ్చతుర్దశ.

చతుర్దశము సం. విణ. (అ. ఈ. అ.) పదునాలుగవది.

చతుర్దశి సం. వి. ఈ. స్త్రీ. 1. పక్షమునందు పదునాల్గవ తిథి 2. పదునాలుగు తంతులు గల వీణ.

చతుర్దోలము సం. వి. అ. పుం. న. రాజు లెక్కు వాహనము, నలువురు మోయు పల్లకి.

చతుర్నవతము సం. విణ. (అ. ఈ. అ.) తొంబది నాలుగవది.

చతుర్నవతి సం. విణ. ఇ. స్త్రీ. తొంబదినాలుగు సంఖ్యగలది. వి. ఇ. స్త్రీ. తొంబది నాలుగు సంఖ్య.

చతుర్నవతితమము సం. – చతుర్నవతి.

చతుర్బాహువు సం. విణ. (ఉ.) నాలుగు చేతులు కలవాఁడు. వి. ఉ. పుం. విష్ణువు, ఉడ్డకేలు వేలుపు. న - నాలుగు బాహువులు గలది - చదరము, చౌకము.

చతుర్భద్రము సం. వి. అ. న. బలయుతములైన ధర్మార్థ కామ మోక్షములను పురుషార్థ చతుష్టయము.

చతుర్భుజుఁడు సం. వి. అ. పుం. నాలుగు భుజములు గలవాఁడు - విష్ణువు.

చతుర్ముఖుఁడు సం. వి. అ. పుం. బ్రహ్మ, నలువ.

చతుర్వర్గము సం. వి. అ. పుం. ధర్మార్థ కామ మోక్షములు అను నాలుగు పురుషార్థముల సముదాయము.

చతుర్వర్షిక సం. వి. ఆ. స్త్రీ. 1. నాలుగేండ్ల వయసు గల ఆవు. 2. నాలుగేండ్ల వయసు గల కన్య.

చతుర్వింశతి సం. విణ. ఇ. స్త్రీ. ఇరువది నాలుగు సంఖ్యగలది. వి. ఇ. స్త్రీ. ఇరువది నాలుగు సంఖ్య.

చతుర్వింశతితమము సం. విణ. (అ. ఈ. అ.) ఇరువది నాలుగవది.

చతుర్వింశము సం. – చతుర్వింశతితమము.

చతుర్విద్యుఁడు సం. విణ. (అ. ఆ. అ.) నాలుగు విద్యల నధ్యయనము చేసినవాఁడు.

చతుర్వేదుఁడు సం. విణ. (అ. ఆ. అ.) నాలుగు వేదముల నధ్యయనము చేసినవాఁడు.

చతుర్వ్యూహుఁడు సం. వి. అ. పుం. విష్ణువు (సంకర్షణ

వాసుదేవ ప్రద్యుమ్నానిరుద్ధ రూపములగు నాలుగు విభాగములు గలవాఁడు).

చతుర్హాయనము సం.విణ. (అ.ఆ.అ.) 1. నాలుగేండ్ల వయసు గలది. (ఇది చేతనములయందుపయుక్తమగునపుడు స్త్రీలింగమున ఈకారాంతమై ణత్వమును పొందును. ఉదా:- చతుర్హాయణి – నాలుగేండ్ల వయసు గలది. బాలిక మొ.) 2. నాలుగేండ్లనుండి యున్నది. ఇల్లు మొ. (ఇది అచేతనములందు ప్రయుక్తమగునపుడు స్త్రీలింగమున ణత్వమును పొందక అకారాంతముగానే యుండును. ఉదా: చతుర్హాయన – నాలుగేండ్లనుండి యున్నది. శాల మొ.).

చతుశ్చత్వారింశత్తమము సం. – చతుశ్చత్వారింశము.

చతుశ్చత్వారింశత్తు సం. విణ. త్. స్త్రీ. నలువది నాలుగిటియందుండు సంఖ్య గలది. వి. త్. స్త్రీ. నలువది నాలుగిటి యందుండు సంఖ్య.

చతుశ్చత్వారింశము సం. విణ. (అ. ఈ. అ.) నలువది నాల్గవది.

చతుశ్శాలము సం. వి. అ. న. నాలుగిండ్ల చవంతి, నలుదిక్కుల నభిముఖముగా నడుమ నెడము విడిచి కట్టిన యిల్లు.

చతుష్కము సం. వి. అ. న. 1. నాలుగింటి సముదాయము, 2. కాళ్లమండపము, చవికె. 3. నాలుగు పేటలు గల హారము.

చతుష్కి సం. వి. ఈ. స్త్రీ. 1. నలుచదరముగా నుండు పెద్ద పుష్కరిణి, కోనేఱు. 2. మశకహరి, దోమతెర.

చతుష్కోణము సం. విణ. (అ. ఆ, అ.) చతురశ్రము, నలుచదరము, నాలుగుమూలలు గలది. వి. అ. న. (క్షేత్రగ.) నాలుగు భుజములు గల చదరపు నేల.

చతుష్టయము సం. విణ. (అ. ఈ అ.) నాలుగు అవయవములు గలది (సముదాయము). వి. అ. న. (జ్యోతి.) కేంద్రస్థానము: లగ్నచతుర్థ సప్తమ దశమ స్థానములు.

చతుష్పత్త్రి సం. వి. ఈ. స్త్రీ. పాషాణభేది, కొండపిండి (వృ. వి.).

చతుష్పథము సం. వి. అ. పుం. న. శృంగాటకము, నాలుగు మార్గములు కలియుచోటు, చదుకము.

చతుష్పథుఁడు సం. వి. అ. పుం. - బ్రహ్మచర్యాదులనెడి నాలుగు మార్గములు గలవాఁడు - బ్రాహ్మణుఁడు.

శ్లో. అట్టశూలా జనపదాః శివశూలా శ్చతుష్పథాః కేశశూలాః స్త్రియశ్చాపి భవిష్యంతి యుగక్షయే. సం. భా. అర. 193. 52.

చతుష్పద సం. వి. ఆ. స్త్రీ. - నాలుగు పాదములు గలది - ఋక్కు.

చతుష్పదము సం. విణ. (అ. ఈ. అ.) నాలుగు కాళ్లు గలది వి. అ. పుం. 1. నాలుగు కాళ్ల జంతువు. 2. (జ్యోతి.) ఒక కరణము, చతుష్పాత్తు (మే.ని.).

చతుష్పది సం. వి. ఈ. స్త్రీ. - నాల్గుపాదములు గలది- పద్యము.

చతుష్పర్ణి సం. చతుష్పత్త్రి).

చతుష్పాఠి సం. వి. ఈ. స్త్రీ. నాలుగు వేదములు చెప్పు పాఠశాల.

చతుష్పాత్తు సం. విణ. (ద్. ద్. ష్పదీ. ద్.) నాల్గు పాదములు గలది. వి. ద్. పుం. 1. నాల్గు కాళ్ల జంతువు. 2. (జ్యోతి) ఒక కరణము.

చతుష్షష్టము. సం. విణ. (అ. ఈ. అ.) అఱువది నాల్గవది.

చతుష్షష్టి సం. విణ. ఇ. స్త్రీ. అఱువది నాలుగింటి యందుండు సంఖ్య గలది. వి. ఇ. స్త్రీ. 1. ఋగ్వేదము (ఇందు అఱువది నాలుగధ్యాయములు కలవు – విద్యమ్ను). 2. అఱువది నాలుగింటి యందుండు సంఖ్య.

చతుష్షష్టి కళలు :- 1- గీతము 2. వాద్యము. 3. నృత్యము: 4. నాట్యము. 5. ఆలేఖ్యము. 6. విశేషకచ్ఛేద్యము. 7. తండుల కుసుమ బలి వికారములు. 8. పుష్పాస్తరణము. 9. దశనవసనాంగ రాగములు. 10. మణిభూమికా కర్మము. 11. శయన రచనము. 12. ఉదక వాద్యము. 13. ఉదక ఘాతము. 14. చిత్రాయోగములు. 15. మాల్యగ్రథన వికల్పములు. 16. శేఖరాపీడ యోజనము. 17. నేపథ్య యోగములు. 18. కర్ణ

పత్త్రభంగములు. 19. గ్రంథయుక్తి. 20. భూషణ యోజనము. 21. ఇంద్రజాలము. 22. కౌచిమార యోగములు. 23. హస్త లాఘవము. 24. చిత్ర శాక పూప భక్ష్య వికార క్రియ. 25. పానక రస రాగాసవ యోజనము. 26. సూచీవాప కర్మములు. 27. సూత్ర క్రీడ. 28. ప్రహేళిక. 29. ప్రతిమాల 30. దుర్వాచక యోగములు. 31. పుస్తక వాచనము. 32. నాటకాఖ్యాయికా దర్శనము. 33. కావ్య సమస్యా పూరణము. 34. పట్టికా వేత్రవాణ వికల్పములు 35. తర్కుకర్మములు. 36. తక్షణము. 37. వాస్తువిద్య. 38. రూప్య రత్న పరీక్ష. 39. ధాతువాదము 40. మణిరాగ జ్ఞానము. 41. ఆకర జ్ఞానము. 42. వృక్షాయుర్వేద యోగములు. 43. మేష కుక్కుట లావక యుద్ధవిధి. 44. శుక శారికా ప్రలాపనము. 45. ఉత్సాదనము 46. కేశ మార్జన కౌశలము. 47. అక్షర ముష్టికా కథనము. 48. మ్లేచ్ఛితక వికల్పములు. 49. దేశభాషా జ్ఞానము. 50. పుష్పశకటికా నిమిత్త జ్ఞానము. 51. యంత్ర మాతృక. 52. ధారణ మాతృక. 53. సంపాట్యము. 54. మానస కావ్య క్రియ. 55. క్రియా వికల్పములు. 56. ఛలితక యోగములు. 57. అభిధాన కోశచ్ఛందో జ్ఞానము. 58. వస్త్ర గోపనములు. 59. ద్యూతవిశేషము. 60. ఆకర్ష క్రీడ. 61. బాలక క్రీడనకములు. 62. వైనాయిక విద్యా జ్ఞానము. 63. వైజయిక విద్యా జ్ఞానము. 64. వైతాళిక విద్యా జ్ఞానము (కల్ప.).

చతుష్షష్టితమము సం. – చతుష్షష్టము.

చతుస్త్రింశత్తమము సం. విణ. (అ. ఈ. అ.) ముప్పది నాల్గవది.

చతుస్త్రింశత్తు సం. విణ. త్. స్త్రీ. ముప్పది నాల్గిటి యందుండు సంఖ్యగలది. వి. త్. స్త్రీ. ముప్పది నాలుగింటి యందుండు సంఖ్య.

చతుస్త్రింశము సం. – చతుస్త్రింశత్తమము.

చతుస్సప్తతము సం. విణ. (అ. ఈ. అ.) డెబ్బది నాల్గవది.

చతుస్సప్తతి సం. విణ. ఇ. స్త్రీ. డెబ్బది నాలుగిటి యందుండు సంఖ్య గలది. వి. ఇ. స్త్రీ. డెబ్బది నాలుగింటి యందుండు సంఖ్య.

చతుస్సప్తతితమము సం. – చతుస్సప్తతము.

చతుస్సమము సం. వి. అ. న. (వైద్య) 1. చందనము అగరు కుంకుమపూవు కస్తూరి అను నాలుగు అనులేపన వస్తువులు. 2. జాజికాయ లవంగాలు జీలకఱ్ఱ వెలిగారము అను నాలుగు వస్తువులు (కల్ప.).

చత్వరము సం. వి. అ. న. 1. అగ్నిస్థాపనము కొఱకు సంస్కరింపఁబడిన స్థానము; వ్రతము పూనినవాఁడు పండుకొనఁ దగిన స్థలము. 2. ఇంటి ముందటి ప్రదేశము, ముంగిలి. పుం. చతుష్పథము, నాలుగు దారులు కలియు చోటు (కే. ని.).

చత్వరి సం. వి. ఈ. స్త్రీ. 1. రథ్య. 2. వినినదానిని తెలిసికొను బుద్ధి. (వై. ని.).

చేత్వారము వి. (సం. చత్వారింశత్) నలువది యేండ్లకు వచ్చు దృష్టిమాంద్యము. (బ్రౌ - చెత్వారము - వా).

కం. ... కండ్లకుఁ జత్వార. మొదవెఁ గాయము ముదిసెన్. చంద్ర. వి. 2. 21.

చత్వారింశత్తమము సం. విణ. (అ. ఈ. అ.). నలువది నాల్గవది.

చత్వారింశత్తు సం. విణ. త్. స్త్రీ. నలువదిటి యందుండు సంఖ్య కలది. వి. త్. స్త్రీ. నలువదిటి యందుండు సంఖ్య.

చత్వారింశము సం. చత్వారింశత్తమము.

చేదర వి. (సం. చతురశ్రమ్.) 1. సమ చతురశ్రమై కూర్చుండుట కుపయోగించెడి చిన్న చాఁప (శ. ర., వా.), 2. చిన్నవిస్తరాకు (శ. ర.).

చేదరంగము వి. (సం. చతురంగమ్. క. చదరంగ) చతురంగము, ఒక విధమగు ఆట (కరి తురగ రథ పదాతులు నాల్గు అంగములు).

గీ. మంచిది సగటుపై నిదె మంత్రి కావ, లున్న దీ చదరంగ మిట్లుండ నిమ్ము. కువల. 4. 108.

ఆ. ఎదురు వెట్టి వేడ్కఁ జదరంగ మాడెదు, పగిది నీకుఁ గల్గు పడుపుఁగూటి, సొమ్మొసంగి చేర రమ్మన్నఁ గైకొను, నట్టివాఁడు ముద్దుపట్టి వినుము. చంద్ర. వి. 2. 61., ఆం. భా. 2. 305.

చదరంగపుఁ బలక – అష్టాపదము, నెత్తపుఁబలక.

సీ. అష్టాపదాభిధ లగుఁ జదరంగపుఁ బలక నానెత్తపుఁబలక నాఁగ. ఆం. భా. 2. 305.

ౘదరము విణ. (సం. చతురశ్రమ్. క. చదర) 1. చతురశ్రము, చౌకము (బ్రౌ.). 2. నిమ్నోన్నతము కానిది, చదునైనది.

సీ. పొదరింటి పట్టులఁ జదరంపు నట్టులఁ బంతుగా గోరింటబంతులాడు. ఉ. హరిశ్చ. 3. 15.

సీ. కల్లోలములు లేని కమలాకరముఁ బోలెఁ జదరమై యున్న పాషాణమందు. భాగ. 5. 155.

3. సమానమైనది (శ. ర.).

గీ. సారెమోపును బొరలును జదరమైన, నెఱిఁగి లాగైనఁగైకొని యించుకంత, పొసఁగ కుండిన రుక్మిణి బొంకు బొంక, శౌరిఁ బలుమఱు గెలిచె నా సత్యభామ. ఉ. హరి 3. 128. (శ. ర. పా.).

4. సులువు, సుకరము; సులభము.

(విశ్వామిత్రుఁడు హరిశ్చంద్రునితో నన్న మాటలు)

ద్వి. చదరంబుగా దిద్దుజాడఁ గైకొనక, తుదిఁ బోయి వడిపెట్ట దొసఁగగు ననుచు. ద్వి. హరిశ్చ. పూ. 1600 పం.

మ. కలలో వార్తలు విప్పి చెప్పెదు క్రియన్ గాథాపురాణార్థముల్, తెలుప న్నేర్తురు గాని నేరరు సుమీ తీవ్ర వ్రతాచార శుష్కులు లై యుండెడు ముండధారులు సుముక్తుల్ డాయఁగాఁ జింతకా, యల కజ్జాయము తోయ మింత చదరంబా తత్పరిష్వంగముల్. పాండు 5. 214.

వి. బ. ఇంటి కురుఁజుల మీఁది బిగువు పట్టెలు (శ. ర.).

ౘదలము వి. శిబిరము, దండు విడియు చోటు; సైన్యము, దండు; కాల్బలము.

గీ. సకల జనులకుఁ బయనంబు చాటఁ బంచి, బలముఁ జదలంబుఁ గదలింపఁ బంచిపెట్టి, తాను గమనింప సమకట్టి తద్విధంబుఁ, దల్లి కెఱిఁగింప నిజ నిశాంతమున కరిగి. జై. భా. 2. 106.

సీ. చదలమం చనఁగను స్కంధవారము మీఱు... ఆం. భా. 2. 194.

సీ. వాయుసూనునిఁ గృతవర్మాది యోధులఁ జదలంబు వెంటనే కదలఁ బనిచి. గీ. వారువము నెక్కి మితపరివారుఁ డగుచు ... వాసుదేవుండు హస్తినాపతికి వచ్చి. జై. భా. 3. 81.

లయవిభాతి. మదకరులు ముందరుగ మది నెదుగు వేగములు గదుర హయముల్ నడల యుదుటు గని పిఱుపన్, జదరములు నలుగడలఁ బొదివికొనఁ దేరుగము లుదిరి మలలో యనఁగఁ జెదర కరుదెంచెన్. ఉ. రా. 7. 77.

ౘదలు వి. ఔ. 1. ఆకాశము, మిన్ను.

సీ. ఉద్ధతుల్ మోపెట్ట నోపని చాప మక్రమమున మోపెట్టి చదలఁ దిరుగు, నయ్యంత్ర మేసి ... భా. ఆది. 8. 10.

కం. కాంచి తమకించి కదిసినఁ, జంచలగతిఁ జిలుక లెల్లఁ జదలికి నెగయన్ ... విక్ర. 7. 48., ఆం. భా. 1. 69.

2. స్వర్గము (చూ. చదలుమ్రాను, చదలు తొడుకు), చదలుకానుపు దిండి – పవనాశనము, పాము. అచ్చ. రా. బాల. 150.

చదలు కుఱ్ఱఁడు – నభస్వంతుఁడు, వాయువు. అచ్చ. రా. యు. 496.

ఇశ్లే : చదలుచూలి. అచ్చ. రా. కిష్కిం. 100.

చదలుమ్రాను – స్వర్గద్రుమము, వేల్పుమ్రాను.

సీ. శేషపన్నగము నున్మేషవైఖరి యెల్లఁ జదలు మ్రాని కడిందిచాయ యెల్ల. గీ. నగి తెగడి మీఱి కేరి తృణం బొనర్చ, యడఁచి కారించి వారించి యుడరు నే వి, వేకనిధికీర్తి ... చంద్ర. 1. 41.

సీ. చదలుమ్రాఁకుల నీడఁ జలివెల్గుటా వేదికలఁ బ్రోది ద్రాక్షపందిళుల క్రింద. పె. శకుం. 2., 183 వసు. 2. 4.

జ : చదలు కాఁపు, చదలు కెంపు, చదలు కోడి, చదలు తొడుకు, చదలు వాఁక, చదలేఱు.

ౘదలు కాఁపు వి. (చదలు + కాఁపు) దివౌకసుఁడు, వేల్పు (శ. ర.).

ౘదలు కెంపు వి. (చదలు + కెంపు) సూర్యుఁడు, ద్యుమణి. రా. వి. 3. 49.

ఇశ్లే : చదలు మానికము. నీలా. 3. 45.

సీ. చదలు మానికము ప్రాఁజదువుల పెట్టె ... సూర్యుని పేళ్ళొప్పు ... ఆం. సం. దేవ. 16.

ౘదలు కోడి వి. (చదలు + కోడి) పక్షివిశేషము. హంస. 3, 13,

ౘదలు తొడుకు వి. (చదలు + తొడుకు) - స్వర్గమందుండు ఆవు - కామధేనువు

సీ. జేజేగడ్డి చదలు తొడుకు తెల్లమొదవనగ, సురగవి పేర్లగు ... సాం. ని. దేవ. 19.

ౘదలు వాఁక వి. (చదలు+వాఁక) - ఆకాశమునఁ బ్రవహించు నది - గంగానది.

సీ. జడదారి చెవియూట చదలువాఁక. గీ. ... అనఁ దనరు, నమరతటినికి నామధేయములు సాంబ. సాం. ని. దేవ. 16., అచ్చ రా. కిష్కిం. 62.

ౘదలేఱు వి. ఔ. (చదలు+ఏఱు) స్వర్ణది, మందాకిని.

సీ. శచికీఁతగ అప్పుడుఁ జదలేట సురరాజు జలకేళి సవరించు చెలు వెలిఁగి. మనుచ. 2. 11., నైష. 2. 49.

చదలేటి పట్టి – గంగాసుతుఁడు, భీష్ముఁడు. యయా. 1. 85.

ౘదికిలఁబడు – ౘతిక్కిలఁబడు, ౘదుకుపడు. అ. క్రి. (చదికిలన్ + పడు) 1. పిఱ్ఱలు నేల నానునట్లు కూలఁబడు.

చం. ... పాండవ వీరుఁడు రాజు మేన బెట్టిదమగు బాణ మొక్కటి వడిం గొని తూఁటఁగ నేయఁ దేరపైఁ, జదిక్కిలఁబడ్డ మూర్ఛ నృపసత్తము లేవఁగనీక కప్పినన్. భార. భీష్మ. 2. 110.

ఉ. ... దైన్యసగతా, లాపకలాపయై చదికిలంబడుఁ గెందలిరాకుసెజ్జ మేన్మోపు సమీరధూత సుమనోలత వోలెఁ జలించు సారెకున్. పె. శకుం. 3. 70., భార. అశ్వ. 1. 48.

2. నిర్వ్యాపారముగా నుండు, కదలకుండు.

గీ. పాఁగు కొంచోటఁ జదికిలఁబడఁగ నుండ, నైన ఫల మేమి యటు వినోదార్థ మరిగి, సంచరింతము గాక ... భీమ. 5. 15.

ౘదికిలు – ౘతికిలు అ. క్రి. పిఱ్ఱలు నేల నాను (చూ. చదికిలఁబడు).

జ : చదికిలఁబడు.

ౘదియ వి. (√ ౘదియు) నలఁగుడు (శ. ర.).

ద్వి. ... ముష్టిఁ, జదిమియుఁ గటములు చదియలు గాఁగఁ, బడగ లొత్తియును ... ద్వి. హరిశ్చ. పూ. 1976 పం. (చదియలు గాఁగన్ :- చితికి పోవునట్లు అని భావము).

ౘదియు అ. క్రి. 1. నలఁగు.

సీ. ... పదఘట్టనంబులఁ జదిసి ఊలు, నుఱుము గాఁగ ... భార. ఆది. 6. 160.

కం. మదురువు గొని యెడ లెఱుఁగక, మదాకులమనస్కుఁడైన మానవునకు నిం, పొదవియుఁ బిడికిళ్లంగొని, చదియఁ బొడుచు నేని యదియు సౌఖ్యంబగునే. నృసిం. 4. 68., కు. సం. 4. 436.

2. చచ్చు ; నశించు.

మ. ... బల్విడుగు మాడ్కిం దాఁకుడున్ గుఱ్ఱముల్, చదిసెన్ సారథి ప్రమగ్గెఁ దేరు వాలిసెన్ సైన్యంబు భీతిల్లఁగాన్. భార. ద్రో. 4. 150.

మ. ... ఉదయించెన్ గమలాప్త వంశకరుఁడై యుగ్రప్రతాపోన్నతిన్ జదియించెన్ సకలార్థదైన్యముల రాజత్కల్పభూజాతమై ... కొమ్మావనీశుండిలన్. నా. పంచ. 1. 25.

చదియఁబడు – చదియు, నలఁగు. (స్వార్థమున 'పడు').

కం. మిన్నున నుండి భరంబునఁ, బన్నగపతి తలలు చదియఁబడ ధారుణిమీఁ,ద న్నిలిచి వైనతేయుఁడు, వెన్నుని పదములకు వినయవినతి యొనర్చెన్. పార. 2. 72.

జ : చదియ, చదుపు.

చదిరము సం. వి. అ. పుం. 1. కర్పూరము. 2. ఏనుఁగు. 3. పాము.

ౘదిరిక వి. కటాసనము, చదర.

గీ ... కటాస,నము చదిరిక యనఁగఁ జర్మశమనఁ దనరు. ఆం. భా. 2. 165. (ప్రాఁత ప్రతి పా.).

చదిరుఁడు సం. వి. అ. పుం. చంద్రుఁడు.

ౘదుకము వి. (సం. చతుష్కమ్. ప్రా. త. చదుక్కం) నాలుగు మార్గములు కలియుచోటు, చతుష్పథము.

గీ. ఏను జర యనురాక్షసి నిప్పురమున, చదుకమును బాల్గ కుండుదు సంతతంబు. భార. సభా. 1. 150.

వ ... రెండుప్రయ్యలుం గొనిపోయి రాజగృహద్వారతోరణ సమీపంబు జదుకంబు నొద్ద నొక్కచోట వైచి పోయిన నచ్చదుకంబున నుండెడు

రాక్షసి జరయనునది. వాని బలియకా వగచి పఱతెంచి ... భార. సభా. 1. 146.

చదుకు వి. 1. (త. చదవల్) పంకము.
గీ. ... ఉమ్మలి యవుబు చదుకు నా నొప్పుఁ బంక,ము. ... ఆం. భా. 1. 155. (బ్రౌ. పా.).
2. (త. చదుక్కల్) జాఱుట (చూ. చదుకుపడు, చదుకెక్కు).

చదుకుపడు – చేతికిలఁబడు. అ. క్రి. 1. చతికిలఁ బడు.
ఆ. చదురుపడె ననంగఁ జదికిలఁబడె నను, మాటగాఁ దనర్పు ... ఆం. భా. 3. 98.
2. ఊడిపోవు.
ఆ. మురిసి మురిసి రాలె మునివ్రేళ్లు నడుముక్క, చదుకుపడియోఁ జీము జాలుకొనియోఁ, దనువు మీఁద ముసరె దొనదొన నీఁగలు, వేగిరంబె పెద్దరోగము నను. వరాహ. 9. 78.
చదుకెక్కు – చదుకుపడు.

(రాలు)

ఉ. కెంజిగురాకుడాలు దులకించిన ధాతుపటంబు చాయఁజే,యుం జదుకెక్కు పుప్పొడుల నంటిన తేఁటులు భూతిభృజ్జటా, పుంజముఁ బోలఁగా విపిన భూములలో మధులక్ష్మి పొల్చె నీ, లాంజనవర్ణుఁ గోరి తప మట్లొనరించు మృగాక్షి కైవడిన్. పాండు. 4. 14.

చదును విశే. సమము, మిట్టపల్లములు లేనిది.
ద్వి. కొన్నియు విరులొప్పఁ గొప్పునఁ దుఱిమి, సన్నపు నునుఁబూఁత చదునుగాఁ బూసి. రం. రా. ఉ. 70 పా. 12 పం.
గీ. మిట్టపల్లంబు లెల్లను మెలపుతోడ, నఱసి నాలుగు మూలలుఁ జదునుగాఁగ, నేర్పుతో నాల వాలంబు లేర్పరించి, తమిని నానాఁటికిని వాని తతి యెఱింగి. విప్ర. 2. 21.
వి. సమమగు భూమి, సమ ప్రదేశము (శ. ర.).
ఆ. చదును నా సమోర్వి సాంబమూర్తి. ఆం. భా. 2. 4.

నేలచదును – నేలమట్టము, నేలతో సమము.
సీ. సౌధయూధము నేలచదును చేసెడివారు వనభూజములు పీఁకివైచువారు. అని. 4. 40.

చదుపు స. క్రి. (√ చేదియు) చదియఁజేయు.
1. నలఁగఁగొట్టు.
(ఏనుఁగు) కం. పదముల రథ వాహంబులఁ, జదుపుచుఁ బైకొని యుయుత్సు సారథిఁ జంపన్ ... భార. ద్రో. 1. 328.
గీ. స్కంధ పీఠంబుమీఁద నాఁగలి దగిల్చి, కిట్టి పగతుని నిల బోరగిలి పడంగఁ, గడిమిఁ దిగిచి మోఁకాళులఁ గలయఁ గ్రుమ్మి, చదిపి నెత్తురు మెదడును జెదరఁ జంపె. హరి. ఉ. 1. 134.
2. భగ్నము చేయు, విఱుగఁగొట్టు.
కం. ఒదవిన కినుకన్ గొదగొని, గదగొని హాలధరుఁడు రథము కండ్లును నొగలుం జదిపి, పతాకయు సారథి, విదారణము చేసి మిన్ను వ్రీలఁగ నార్చెన్. ఉ. హరి. 4. 246.
3. చంపు ; నశింపఁజేయు.
సీ. నుగ్గాడెఁ బరిమార్చె నులిమెను దెగటార్చెఁ జదిపెఁ జంపెను సదమద మొనర్చె ... గీ. అడఁచెఁ జెండె ననంగఁబొందగు వధించె, ననుటకు సమాఖ్యలై ... ఆం. భా. 3. 123.
కం. కదనమునందును గ్రోధునిఁ, జదిపినఁ దముదామె మిగుల సదమదమై కూ,లుదురు పరుషతాహింసా, మద పైశున్యాభిమాన మాత్సర్యాగుల్. ప్రబోధ. 4. 27.
సీ. పుండరీకాక్ష నీ పుణ్యతీర్థములకుఁ జని కాని కలుషంబు చదుప రాదు. వరాహ. 7. 68.
4. కొట్టు.
సీ. కొనె మారెఁ జదిపె నాఁగను గొట్టె నని తోఁచు ... ఆం. భా. 3. 132.
ఆ. అనుచు నతని నుడిపి ధనువు మ్రోయించుచు, నంపగములు వఱప నవ్విభుండు, వాని నెల్ల వింట పడిఁ బాఱఁ జదుపుచు, లెక్కసేయకుండె నుక్కుమెఱసి. భా. రా. అర. 1. 228.

చదుము స. క్రి. 1. నలఁగఁగొట్టు.
ద్వి. పొదివి యీ యింతితో భువనంబు లెల్లఁ, జదిమి మ్రింగెద నని సంరంభ మెసఁగ. రం. రా. అర. 156 పా. 19 పం.
కం. అరిగినఁ గనుఁగొని రక్కసుఁ డరుదందుచు

మేనురోసి యుప్పుడె యనికిన్, మఱలి యొక యినుప ద్రుడ్డునఁ, బరగొని యక్కొన్న తె కిబంట్లఁ, జదుముచున్. అచ్చ. రా. యు. 144.

2. గ్రుద్దు.

ద్వి. కాకోదరంబుల ఘన మృగావళులఁ, జదియఁ ద్రొక్కియు నేలఁ జమరియు ముష్టిఁ, జదిమియు ... ద్వి. హరిశ్చ. పూ. 1978 పం.

3. సమ ప్రదేశము.

గీ. ఇందు విహరించు విద్యాధరేంద్రముఖుల, చరణ లాక్షాంకములతోడి చదుము లమరు, హరుని కృపఁ గలసిన యోగివరులు ముక్తి, సతులఁ గ్రీడించు పల్లవశయ్య లనఁగ. వరాహ. 10. 50.

గద. వినుఁడిఁకఁ గైలాసంబునఁ గలిగిన వివిధ విశేషంబులు వివరించెద, నొనరఁగ నగ్గిరి చదుమున నొక సభ యోజనశత విస్తృతిమై వెలుఁగును. వరాహ. 10. 144.

చదుర విశ. (సం. చతురా) చాతుర్యము కలది (స్త్రీ).

గీ. పేరు కలభాషిణివి గద బిరుదు చదుర, వగుదు బళిబళి ... కళా. 1. 77.

చదురాలు – చాతుర్యముగల స్త్రీ.

చం. తనముఖ మంబుజాత మని దండడి మూవు నళివ్రజంబుతోఁ, బెనఁగు విదగ్ధ మ్రోల నొక బేలుసతిం గని యోలఁ బెట్టి పిల్చిన నది దన్నుఁ బట్ట నని చేరనఁ దేఁటుల దాని మూవి కొండనుచును గ్రుక్కి పోయి చదురాలయి నవ్వుంచు లేచె నొక్కడన్. కు. సం. 9. 167.

మ. ... సాంగోపాంగ సంగీతులన్, జదురాండ్రా వెనమండ్రు వచ్చిరట కాసారేశ్వరుం గొల్వఁగన్. ద్వా. 8. 166.

కం. పదునాలుగేండ్ల పాయపుఁ, జదురాలిన్ముద్దరాలిఁ జక్కని యాలిన్, వదలుదురె ... ప్రబంధ. 699., రం. రా. అర. 187 పా. 4 పం.

చదురడుచు అ. క్రి. (చదురు^{2} + అడుచు) పరిహాస మాడు (శ. ర.).

కం. ఎదిరిం దమయట్టుల కా, మదిఁ దలఁచినఁ బొసఁగుఁగాక మాకుం గుడిమిండిదె మీరు వ్రక్కఁ గొనుఁడని, చదురడిచిన మనసుపొందు చక్కం బడునే. భార. ఉద్యో. 1. 312.

చదురు^{1} వి. (సం. సదః) 1. ఆస్థానము, కొలువు, సభ; గద్దె, సింహాసనము.

సీ. స్వర్గాధిపతి వచ్చి చదురునఁ గూర్చుండ నాతఁ డేయూర వాఁ డనెడువారు. పార్వ. 5. 113.

కం. ఇది శిల వ్రాసినయది గని, చదురున విప్రుం డొకఁడు ప్రసంగవశమునం, జదివెను ... విక్ర. 2. 44.

కం. మృగయా విహార లంపటుఁ, డగుచు నపుడె చదురు డిగ్గి యతిరయమున న,జ్జగతీరమణశిరోమణి తగ నంతఃపురికిఁ జనినఁ దత్సమయమునన్. రసిక. 1. 68.

2. వివాహాద్యుత్సవము లందు జరిగించు ఆటకచ్చేరి (శ. ర., వా.).

చదురు^{2} వి. (సం. చతురమ్. క. చదురు) 1. చాతుర్యము, నేర్పు.

కం. మది సుఖము కోరి దుఃఖం, బొదవం గల కార్యములకు నుత్సాహము సేయుదు రొప్పని తృష్ణం బడి, చదు రేమియు లేనియట్టి జను లాతురులై. భార. ఉద్యో. 1. 806.

కం. తెలుగు కవిత్వము చెప్పం, దలఁచిన కవి యర్థమునకుఁ దగియుండెడు మాటలు గొని వళులుం బ్రాసంబులు నిలుపక యొగిని బులిమివుచ్చుట చదురే. నిర్వ. 1. 7.

2. చతురోక్తి.

సీ. చతురోక్తి సంజ్ఞలై చనుఁ జదు రంచన ... ఆం. భా. 1. 118.

మ. చదురుల్ వల్కుచుఁ గూర్మి నిట్లనిరి ... భాగ. 10. పూ. 1072.

కం. ... నెచ్చెలు లచ్చెలువఁ దెచ్చి నృపుతోఁ జదురుల్, పచ్చిగ నాడుచు ... రా. వి. 5. 87.

సీ. క్రొమ్మించు నిమ్మంచు కమ్మపంజుల తళుకులుదిరి చెక్కులతోడఁ జదురులాడ. రా. వి. 3. 124 (ఇట ఔపమ్య ద్యోతకము).

3. విధము, రీతి.

ద్వి. పొదలు రేనారికొప్పున నొప్పు విరుల, చదురున మింట నక్షత్రము లెసఁగె. అ. మ. క. 3. 144 పా. 3 పం.

విణ. నిపుణము; చతురము, సరసము.

కం. గుదతలము నొవ్వఁ దోమినఁ, గదురును రోగంబు లేపగంధాపగమ, ప్రదమగు కొలఁదిన శౌచము, సదురఁగ నాచెప్పినట్లు చలుపఁగ వలయున్. భార. అను. 3. 278.

సీ. చదురైన మాటలు సడిసన్నఁ జెప్పి శృంగారంబు గావించు క్రమము దెలిపి. దశకు. 5. 14.

జ : చదుఁడుచు, చదురుఁదనము, చదురులాఁడు.

చదురుఁడు విణ. (సం. చతురః. ప్రా. చదురో) చతురుఁడు, నేర్పరి.

వ. ... చదురు లెదిరి మదికి నెట్టి పగిదినైన సమ్మదం బొదవించుట పరమ ధర్మంబు ... కళా. 2. 41.

కం. మదిఁ గడఁది కాల మెఱుఁగుట, తుది నెఱిఁగియుఁ బౌరుషమునఁ బ్రోవఁగ ఖరమే, చదురునకు బ్రహ్మ వ్రాసిన, నుదుటి లిపులు దుడువఁగలవె నూల్కొను వెరవుల్. హరి. ఉ. 9. 29.

ద్వి. చదురుండు గాఁడని మది నొల్లవేని, మదిరాక్షి చూడు నామాటల యంద, ము...పండితా. పురా. 113 పా.

చదురుఁదనము వి. (చదురు^{2} + తనము) చతురత్వము.

కం. చదురుందనమున మును దం,మదిఁ గనిన యుపాయ మీ సమయమునఁ దగఁ జే,యుదు నని యేకాంతంబున, ముదిజఱభిం బిలిచి నిపుణముగ నిట్లంటిన్. దశకు. 6. 81.

చదురుమొన వి. పండ్రెండు మొనలలో నొకటి, మల్లబంధ విశేషము.

వ. ... లోమొన వెలిమొన యుసిమొన చదురుమొన పుణ్యంపు మొన పాపంపు మొన చాటడుగు మొన దాటడుగు మొన కదలు మొన యఱమీటు మొన నెఱమీటు మొన సరితాళంబు మొన లాదిగాఁగల పదిరెండు మొనలు ... ప్రబంధ. 78.

చదురులాఁడు వి. (చదురు^{2} + ఆడు) నేర్పరి.

సీ. ... జగములఁ గలిగించు చదురులాఁడు. భోజసుతా. 1. 25.

చదువయ్య వి. (చదువు + అయ్య) పండితుఁడు, విద్వాంసుఁడు.

కం. ఇది యెఱుఁగరు చదువయ్యలు, మది ముక్తికి నాస్పదంబు మహిలో వేమా. వేమన. 3. 197.

చదువరి విణ. (చదువు + అరి) 1. విద్యావంతుఁడు, పండితుఁడు.

గీ. చదువరులు గాని విప్రులు చాల ముగ్ధు,లకట యిది యేమి బుద్ధి మూఁడడుగు, లడుగు, లేను శతలక్ష పదమాత్ర యైన ధన్య, ధరణి యిచ్చెదఁ గొను మొండు తలఁపు దక్క. హరి. ఉ. 10. 244.

గీ. ... పండితాభిధాన మగుఁ దెల్విగాఁడు పెద్ద చదువరి యెఱుక గలుగువాఁడు నాఁగ మేచకశిరోధి. అం. భా. 2. 170.

2. బట్టువాఁడు, వంది.

సీ. బట్టులు చదువరుల్ బట్లు క్రిక్కిఱనంగ వందులకగు ... సాం. ని. మాన. 6.

చదువు (ద్వు) స. క్రి. 1. పఠించు; పలుకు.

గీ. శివాగమములు, చదువుచును బ్రహ్మవర్చసపదవితోడి, దివ్యతేజంబు మొగమునఁ దేజరిల్ల. కు. సం. 7. 834.

ద్వి. బసవపురాణ మొప్పఁగఁ జద్వువారు. పండితా. పర్వ. 250 పా.

ద్వి. అనఘ రామాయణం బర్థితోఁ జదువఁ, జనుదెంచితిమి మమ్ముఁ జదివింప వలయు. రం. రా. బాల. 8 పా. 27 పం., శివతత్త్వ. 65.

సీ. శ్రవణ సుఖంబుగా సామ గానంబులు చదివెడి శుకములు చదువుఁ దవిలి, కదలక వినుచుండు కరులును ... భార. ఆది. 4. 23.

2. శుభ సమయములలో పురోహితుఁడు కట్నములను అవి యిచ్చువారి పేరుతోను పుచ్చుకొనువారి పేరుతోను చెప్పి ప్రకటించు.

వ. ... ఈ వస్తువులు చదివించిన వారు కాళిదాస సేనాపతి గోపాళజియ్య గోవింద సేనాపతి ... డ. శా. 4. 975.

మ. ... ఒప్పె నాకబలి యాలో శాటికా పేటికన్, సరసాప్తిం జదివించి రాప్తు లగు రాజన్యుల్ ... వేం. పంచ. 4. 370., దశా. 5. 77.

వి. 1. విద్య.

చం. గురువులు చెప్పరే చదువుఁ గొంత వివేకము మిమ్ముఁ జేరదే ... ఉ. హరి. 4. 55.

సీ. ... చదువు నా విద్యాభిధానంబు వెలయుచుండు. ఆం. భా. 1. 111.

చదువు సంధ్యలు – జ్ఞానమును, విహిత కర్మాచరణమును.

సీ. పాడము నీ మొదలి యార్పుల నేర్పులనె కదా చదువు సంధ్యలు గల్గి జగము మనుట. పాండు. 2. 55.

(వ్యవ.) ఆ పిల్లవాడు చదువు సంధ్యలు లేక చెడిపోవుచున్నాఁడు.

2. బ్రహ్మ యజ్ఞము, వేదపాఠము; వేదము.

సీ. చదువు నా బ్రహ్మయజ్ఞము దగు ... ఆం. భా. 2. 171.

ఆ. మనసు చల్లఁబడక మాటలెన్నాడిన, ముక్తి గాదు వాదశక్తి గాని, మనసె కారణంబు మఱి బంధమునకు మోక్షమున కనుచుఁ దెలుపుఁ జదువు వినుము. కవిరా. 1. 157.

కం. మచ్చెమయి సోమకుఁడు మును, మ్రుచ్చిలి వేదములు గొనుచు మున్నీరు సొరఁ, జొచ్చి పరిమార్చి మగుడఁగ, నచ్చదువులు దెచ్చినాఁడ వచ్యుత లీలన్. భా. రా. యు. 615., ఉ. రా. 2. 13.

3. పలుకు.

సీ. శ్రవణ సుఖంబుగా సామగానంబులు చదివెడు శుకముల చదువు దగిలి, కదలక వినుచుండు కరులును ... భార. ఆది. 4. 23.

చదువఁబెట్టు – 1. చదివించు.

కం. ... చదువఁ బెట్టఁగ, నున్నమతియుఁ బోయె ననుటహో నిజమయ్యెన్. విజ. వి. 3. 10., బస. పు. 4. 339 పం.

2. పోఁగొట్టు.

సీ. అత్తవారిచ్చిన యపరంజి గంటీలు సంశయింపక వేగఁ జదువఁబెట్టె. నిరం. 2. 116.

ఉ. ఏమని చెప్పవచ్చు నవుడింతుల సొమ్ములు చెల్లిపోవఁద, త్రేమము నెక్కడం జదువఁబెట్టెనొ గట్టిగ నిశ్చయించె నా, భామల జట్టి యిచ్చి తన పట్టిన యట్టి కడింది నేమముం దా, మఱిఁ గొన్నినాళ్లు విహితంబుగ నిల్పుకొనన్ మనంబులోన్. కళా. 6. 96.

జ. చదువయ్య, చదువరి, చదువు తొయ్యలి, చదువుల దేవర, చదువుల పులుఁగు, చదువుల ముదుకఁడు, చదువులయ్య, చదువుల వేల్పు.

చదువు తొయ్యలి వి. (చదువు + తొయ్యలి) సరస్వతి.

సీ. కొండయల్లుని మేనఁ గొమరారు సిరి మించి చదువు తొయ్యలి మేనిచాయఁ నెగడి ... గీ. పాఁప రాయఁడు నెగడె ... చిత్రభా. 5. 10.

ఇట్లే: చదువులమ్మ. కాశ. 2. 71.

చదువుల జవరాలు. ఉ. రా. 2. 201.

చదువుల దేవర వి. (చదువులు + దేవర) బ్రహ్మదేవుఁడు. అచ్చ. రా. బాల. 182.

చదువుల పులుఁగు వి. (చదువులు + పులుగు) కీరము, చిలుక.

గీ. ... చదువుల పులుఁగనంగఁ జిగురు విల్కాని తేజి నాఁ దొగరుముక్కు, పులుఁ గనఁగఁ బచ్చఱెక్కల పులుఁ గనంగఁ జిలుక యన నొప్పుఁ గీరంబు ... ఆం. సం. తిర్య. 14.

చదువుల ముదుకఁడు వి. (చదువులు + ముదుకఁడు) నలువ, బ్రహ్మ.

కం. చదువుల ముదుకఁడు మొదలం, బొదలించిన బలిమివలనఁ బోటరి యగుచున్, బది తలల రక్కసుల ఱేఁ, డొదుఁగక యిమ్ముజ్జగంబు నొక్కట గెలిచెన్. అచ్చ. రా. బాల. 67.

చదువులయ్య వి. (చదువులు + అయ్య) ఉపాధ్యాయుఁడు (బ్రౌ., శ. ర.).

చదువుల వేల్పు వి. (చదువులు + వేల్పు) బ్రహ్మ. ఆం. సం. దేవ. 8., నీలా. 1. 111.

చనవరి విశ. (చనవు + అరి) చనవు గలవాఁడు (ఆప్తుఁడు).

సీ. నమ్మినవాఁ డన నచ్చినవాఁ డనఁ జనవరి యనఁ గను దనరు నాప్తుఁ, డు ... ఆం. భా. 2. 187.

సీ. చనవరి యై వడి జాఱెడు రత్నభూషణము లెప్పటి కప్పు చక్కఁబెట్టు ... గీ. ... దివిజ, వైరి కగదారి యిచ్చకదారి యగుచు. దశా. 2. 129.

చేన(ను)వు – చేనుమానము. వి. (√చేను²) 1. పరిచయము.

వ. ... ఆ రాజుకడం జనవు గలిగి వర్తింతు ... నైష. 2. 55.

చం. ... పిల్చున, చ్చనువునకే ధనాదిగొని సంగతి గానివి క్రొవ్వి చేయఁ జెప్పు ... ఆము. 4. 265.

2. అనురాగము, ప్రేమ.

వ. ... చనవు మెఱసి చెక్కుటద్దంబులు నొక్కి ... మనుచ. 3. 28.

కం. ధన మిచ్చి పుచ్చుకొన్నను, మనమున నోర్వంగ వచ్చు మగఁ డింతులకున్, జన విచ్చి పుచ్చుకొన్నను మనవచ్చునె యింక నేటి మాటలు చెపుమా. పారి. 1. 97.

3. అధికారము, పెత్తనము; ధార్ష్ట్యము.

(ధృతరాష్ట్రుఁడు కృష్ణునితో నన్నమాటలు.)

కం. ... ఇహముం బరముఁ గలుగునట్టి విధము నీ, వనఘా చెప్పితి నాకున్, జనువు ననువు లేదు దీని సమ్మతి నడపన్. భార. ఉద్యో. 3. 328 (ప్రాఁత ప్రతిపా.).

గీ. కన్యకా దానవేళలఁ గలదు చనవు, క్షితి గృహస్థులకంఱె సద్దేహినులకు. హర. 4. 67.

కం. గొల్లఁడు వ్యాఘుఁడు రజకుఁడు, కల్లమ్మెడు వాఁడు లోనుగాఁ గొందఱు దా, రల్లాల ప్పరువం దగు, నిల్లు నడపు చనవు దాని కిచ్చిన కతనన్. విజ్ఞా. వ్యవ. 80.

సీ. సంభోగమునఁ గాని చనవు సూపఁగ రాదు...

గీ. మఱపుతోనైన నొకనాఁడు మానినులకు. రుక్మా. 4. 83.

4. అర్హత, ఉచితత్వము.

కం. చన వెఱిఁగి నడప వలయును, వినయోచిత వృత్తి సంధి విగ్రహ యానా, సన సంశ్రయణ ద్వైధులు, నను షాడ్గుణ్యములు పతి నిజామాత్యులతోన్. కు. సం. 10. 547.

5. కోరిక, ప్రార్థన.

చం. అని మొన దేవదానవుల కైనను మార్కొన రాదు నిన్ను నేఁ, డెనిమిది నాళులయ్యె సమయింపవు నొంపవు సవ్యసాచి న,ప్పని యటు లుండ నిమ్ము నినుఁ బ్రార్థన సేసెద నింతపట్టు నా, చనువునఁ బోవనిచ్చి నృపసత్తమ పోరికిఁ గర్ణుఁ బంపవే. భార. భీష్మ. 3. 171 (ప్రాఁత ప్రతిపా.).

కం. అని నర్మోక్తులఁ దనసతి, చనవుం జెల్లింపఁ గోరె సమరతి కలనన్, మునిపతి కులకాంతలు కో,రన కోరకఁ జిన్నఁబుత్తురే గృహు లనుచున్. దశా. 3. 82., జై. భా. 4. 117, 121.

6. అవకాశము.

ఉ. చూపఱకోర్కి నిండ రవు శూరతకుం జన విచ్చి కొంత సే,పా పగిదిన్ భుజాసమర మచ్చెరువారఁగ నిర్వహించి యా, గోపభటుం డొకింత యెదఁ గోపము గైకొని ... హర. పూ. 9. 124.

చం. మును సుఖదుఃఖ జాలమున మోదము ఖేదము లేక యాశకుం, జన వొక యింత యీక ఘన సంపద లాపద లొందినట్టి చో,ట్లను సమబుద్ధి నొంది ... వాసిష్ఠ. 4. 303.

7. ఘనత, గొప్పతనము.

సీ. ముగురు వేల్పులు మెచ్చు భృగువున కర్మిలి మనుమఁ డన్నది నీకుఁ జనువుగాదె. యయా. 3. 153.

చేనవురాలు వి. (చనవు + ఆలు) చనవుగల స్త్రీ (ఇష్టురాలు).

ద్వి. జననాథునకుఁ దాను జనవురాలైన, కైకకుఁ బుట్టి లోకము లేల కీవు, నా కేల పుట్టితి నా రామచంద్ర. రం. రా. అయో. 99 పొ. 5 పం.

చేను¹ – చేన్ను (చూ.).

(హిమవంతుఁడు) సీ. మును మహీధేనువు చనువత్సమై కుడ్చి వస్తుసంపూర్ణమై పఱలువాఁడు. కు. సం. 7. 965.

ఆ. బాల చనులఁ బూవుబంతులఁ బోల్తురు ... వేమన. 2. 334.

ఉ. ... అవ్వలి చన్ కబళింపఁబోయి య్యా, వంకఁ గుచంబు గానక ... మనుచ. 1. 4.

సీ. ... పాలిండ్లు చాచి గుబ్బ చను చన్ను, చండ్లనఁ గుచములు చను ... ఆం. భా. 2. 137.

జ.: చనుఁగప్పు, చముఁగవ, చనుఁబాల, చనుఁబాలు, చనుకట్టు, చనుగుబ్బ, చనుగొయ్య, చనుదోయి, చనుమఱ, చనుమఱువు, చనుముక్కు, చనుమొన, చనుమోము మొ.

చను² అ. క్రి. 1. పోవు, వెళ్లు; దాడివెడలు.

సీ. ... ఆ సవ్యసాచి, దన మేనమఱఁదలి ధవళాక్షిఁ దోడ్కొని చనియె ... భార. ఆది. 8. 208.

ఉ. ... ఈ కలభాషిణిన్ శిరో, జావళిఁ బట్టి త్రుంచుటకు నాయుధ మెత్తితి నెత్తినట్టి కేల్, దేవి వహించి వైవఁ జనితిం గడు దవ్వగ నివ్వధూటితోన్. కళా. 3. 141.

గీ. నాదు మొలనూలి గంటల నాదు వినక, చంట నీ యుర మానక చంట తగునె. సారంగ. 2. 98.

కం. తన తనయుఁడు రాక్షసుపైఁ, జనియెడు నని ... ప్రభా. 2. 18.

2. లేక పోవు.

కం. ... నిన్నటి నడురే, యివ్వలన నున్న గిన్నియ, యె వ్విధమునఁ జనెనొ తెలియదే మనువాఁడన్. విప్ర. 5. 5.

కం. జ్ఞాతుల పోరితమును గో, వ్రాతము నాక్రమము విప్రవర్గము చనవున్, నాతులఁ గారించుటయును, బ్రీతిం జననిచ్చు నతని పెంపొప్పు నృపా. భార. ఉద్యో. 2. 83. (చననిచ్చు - లేకుండఁ జేయు, పోఁగొట్టు).

3. నశించు, తీఱు.

మ. జని సాహస్ర బహు ప్రయాణముల సంసారంపుఁ ద్రోవన్ సదా, చనుచుండున్ ఘన మోహ ఖేద మలమన్ సంసార పాంథుండు వా, సనలన్ ధూళి ముసుంగు గాఁగ నెపుడేన్ జ్ఞానంపు టుష్ణోదకం,బునఁ దత్క్షాళన సేయువారి కపుడమ్మోహ శ్రమంబుం జనున్. ఆము. 3. 70.

ఉ. స్నాయు వసావసేక మలినమ్మగు నెమ్ము గ్రహించి జాగిలం, బాయత మోద మందుఁ జన దాఁకలి దానికి ... భర్తృ. 1. 23.

4. నిష్ఫలమగు.

కం. ... వ్రతములు చను వేయి యొక్క వ్యభిచారమునన్. శుక. 1. 73.

5. పాడగు, భ్రష్టమగు, చెడిపోవు.

సీ. అరిది సిబ్బెపు గుబ్బ లన్యు చేతికి నిచ్చినప్పుడే చనదె శుద్ధాన్వయంబు, పవడంపు జిగిమోవి పరువంటి మొన కిచ్చినప్పుడే చనదె మహాభిమాన,ము ... శుక. 2. 554.

6. తీరు, నిండు, పర్యాప్తమగు.

కం. అనిసొంపు వినియు నాకుం, దనిని సనదు శల్య పార్థ తనయుల సరమం,బున తెఱఁగు సెప్పుము ... భార. ద్రో. 1. 179.

గీ. కావ్యములు పెక్కు సెప్పియుఁ గాంక్ష చనక, వెండియును గావ్య మొకటిఁ గావింపఁ దలఁచి. భీమ. 1. 17.

7. చచ్చు.

చం ... పండితుల్, వగతురె యున్నవారికి నవశ్య విధేయతఁ జన్నవారికిం, దెగు వగ లెల్లఁ జిత్తము ప్రదీప్త వివేకమయత్వ మొందినన్. భార. భీష్మ. 1. 195.

ఉ. ఇందుఁ బ్రహస్తుఁ డాదిగ ననేకులు రాక్షస లాహవంబునన్, మ్రందిరి పేర్కొనం బరఁగు మర్కటవీరుఁడు సన్నవాఁడు లేఁ,డం దొకరుండు ... భా. రా. యు. 881.

8. తగు, అర్హమగు.

సీ. ... ఆ సవ్యసాచి, దన మేనమఱఁదలి ధవళాక్షిఁ దోడ్కొని చనియె నాతని కది చనదె చెపుఁడ. భార. ఆది. 8. 208.

గీ. విప్రసతికి నూఱు వేఁడఁ జన్ వరములు ... భార. సభా. 2. 263.

ఉ. ... నన్నెడఁబాయ నీకుఁ జ,న్నే యనుఁ దల్లి నేఁపఁ జనునే యను ... భార. ద్రో. 2. 242; సభా. 2· 314.

9. ఇది తఱచు నుజ్యంత క్రియల కనుప్రయుక్తమై 'వచ్చు' మొదలగు నర్థముల నిచ్చును.

(వచ్చు).

కం. చను బొంకఁగఁ బ్రాణాత్యయ,మున సర్వధనాపహారణమున వధగా వ,చ్చిన విప్రార్థమున వధూ, జన సంగమమున వివాహ సమయము లందున్. భార. ఆది. 3. 178.

(వలయు).

కం. కని, మనిచి యెత్తి పెంచిన, తనుజన్ములకంటె నందతనయుం డాఘో,ష నివాసులకు మనోరం, జనుఁ డెట్లయ్యెను బుధేంద్ర చను నెఱిఁగింపవన్. భాగ. 10. పూ. 539.

(శక్యమగు)

చం. ... ఇంక నెవ్వరికిని జన్నె వీని ననవద్య పరాక్రము నాక్రమింపఁగన్. భార. ఆది. 7. 205.

గీ. నిఖల పురుషార్థ హేతువై నెగడుచున్న, మేని కెవ్వారి లాఢ్యులు మీరె కారె, యా ఋణము దీర్ప నూఱేండ్లకైనఁ జనదు. భాగ. 10 పూ. 1389. జై. భా. 1. 62., రం. రా. యు. 279 పా. 4. పం.

10. చెల్లు, సాగు.

కం. అనుడుఁ గృపాచార్యుం డి,జ్జనపతికిం గాఁగ నేను సైరించిన నే,మని పలికితేని నీకుం, జనియెం బొమ్మింక వలదు సంభ్రమ మనియెన్. భార. ద్రో. 5. 109.

11. ఒప్పు (ఈ యర్థమునఁ గొన్నిపట్ల వాక్యాలంకారముగా నుండును).

సీ. ఒనరెఁ నెసఁగె నారెఁ జనె నలరె ననంగ నొప్పె నన్మాటగాఁ జెప్పఁబడును. అం. భా. 3. 83.

కం. చనఁ బేడికి దారక్రియ,యును జెవిటికి మధుర గీతియును జీకున క,త్యనుపమ సురూప దర్శన, మును జేయుటఁ బోలుఁ గృష్ణుఁ బూజించు టిలన్. భార. సభా. 2. 14.

12. ప్రసిద్ధమగు.

మ. ... ని,ర్జర కల్లోలిని కందు భోగవతి నాఁ జన్ సంజ్ఞ గల్గెన్ దగన్. ఆము. 2. 6.

కం. ... యయాతి యనఁగఁ జనియెడు వాఁడన్. భార. ఆది. 3. 214.

13. జరుగు, సాగు; సంఘటిల్లు, ఒనగూడు.

మ. ... ఏ మొప్పారఁ బెక్కబ్దముల్, చను యాగంబు దొడంగఁ జూచెదము విశ్వక్షోణికిన్ రాజ వీ,వనుకూలుండవు గమ్ము మాక్రియకు ధర్మాయత్తచిత్తంబునన్. హరి. పూ. 1. 102.

కం. అది చనియును నేఁటికి నిరు,వది యేఁడులు గడచె ... విక్ర. 5. 215 (చూ. 214.).

14. ప్రవర్తించు.

కం. జనపతి యన్యాయంబునఁ, జనునెడ వెనుచనుదురేని సభ్యులు పాపం, బున మునుఁగుదురు... విజ్ఞా. వ్యవ. 6.

మ. ... పాపంబు గాదంచు దు,ర్జనవృత్తిం జనువారలై మునులు నిస్త్రాణింపు గోవున్ సృజిం,చి నియోగించిరి గౌతమోప్త కలమక్షేత్రంబు భక్షింపఁగాన్. వరాహ. 10. 37.

15. నడచు.

కం. విన నేర్చరి బధిరులు గనుఁ,గొన నేర్చరి యంధకులు లఘుత్వము మీఱన్, జన నేర్చరి వికలాంగకు, లనిమిషతరు కుసుమ సౌరభావేశమునన్. పార. 5. 47.

16. గతించు, కడచు.

సీ. సమయకాలము సన్నఁజని సుయోధనుఁ జంపి ...భార. శాం. 1. 89.

కం. అమిత జ్ఞానము విజ్ఞా,నముఁ గలిగియుఁ బేదయైన నరుఁడు సనిన జ,న్మమున వినికి గలిగియు దా,నము తెరువునఁ బోనివాఁడు నలినదళాక్షీ. భార. అను. 5. 95., హర. 7. 11.

స. క్రి. పొందు.

కం. అనుపమముగ జనమేజయుఁ, డను జనపతి సేయుఁ, సర్పయాగ నిమిత్తం,బునఁ బాములు పంచత్వము, సనియెడు మని యురగములకు శాపం బిచ్చెన్. భార. ఆది. 2. 36.

సీ. మనుజలోకం బెల్లఁ గనకాన్న వస్త్ర భూషణ దానములఁ దృప్తి సనఁగ నశ్వ, మేధ సమితిఁ జేసి ... భార. ద్రో. 2. 203.

ఐ చను – అయిపోవు.

చ. ... దీని ఘనవాలము సోఁకిన యంతఁ దున్కలై, చను గిరులైన ... దశా. 1. 197.

తొలఁగఁ జను – తొలఁగిపోవు.

కం. మనువులు నమరులు నింద్రుఁడు, మునులును నిజ విహితకాలముల తుదిఁ దొలఁగం, జనగాఁ నన్యులు వెసఁ గై,కొని తత్పదముల నిలుతు రకుంఠిత గరిమన్. హరి. పూ. 1. 158.

చనిపోవు – చచ్చు.

కం. విను మండెడి జన మెల్లను, జనిపోయినవారి పుణ్య సత్కథ లెలమిన్, వినవలెఁ గనవలె మనవశా ... వేమన. 3. 141.

పొలిసి చను – చనిపోవు, చచ్చు.

సీ. బలిమితో దుర్గాధిపతులొండురులతోడఁ బోరాడి తమలోనఁ బొలిసి చనిరి. వి. పు. 2. 123.

ప్రదక్షిణములు చను – ప్రదక్షిణములు తిరుగు.

చం. ... అగ్ని సం,జనితము గాఁగ నర్చు లిడి చాలఁ బ్రవృద్ధము చేసి ముందటం, దనరఁగఁదెచ్చి పెట్టినఁ బ్రదక్షిణముల్ సని వచ్చి నమ్మ న,య్యనలము సాక్షి గాఁగ మనమారఁగ సఖ్యముచేసి రిద్దఱున్. భా. రా. కిష్కిం. 46.

మెచ్చఁజను – మెచ్చఁబోవు.

ఉ. ... ఈ వనజాక్షి మెచ్చఁజన దెవ్వరి నెట్టి మహానుభావు తే,జో విభవంబు దెల్పినను చుక్కను ...కువల. 3. 72.

వరింపఁజను – వరింపఁబోవు.

కం. ... ఏ నీ, వనితన కా దధిప యొండు వనిత వరింపన్, జన నిజ మీ పలుకు ... మార్క. 8. 132.

వృథచను – రిత్తవోవు, వ్యర్థమగు.

గీ. బ్రహ్మచర్యంబుఁ దపము వైరాగ్యగుణము, వలయు వైకుంఠమును గోరువారి కెల్ల, వీని లోపలఁ గొన్ని గావింపఁగనిన, వృథచనవు చేర్పుఁ గ్రమమున విష్ణుపదము. కళా. 2. 107.

కం. అని పలికెఁ గాదె యది వృథ, చనునే ... కళా. 3. 265. రాఘవ. 3. 25.

జ: చనవరి, చనవు, చనవురాలు, చనుదెంచు, చనుమానము, చలుపు.

చనుఁగప్పు, చన్గప్పు – చన్నుఁగప్పు. వి. (చను^{1}+ కప్పు) పయ్యెద, పైఁట.

(వరూధిని) సీ. చనుఁగప్పు దొలఁగ వాసనగాలి కెదురేఁగుఁ బరు వొప్పు నలుఁగులఁ బాఱు కరణి. మనుచ. 3. 31.

ఉ. ... అ; క్కాంత యొకింత జాఱు చనుఁగప్పు ఘటింపుచు మోము వంపఁగన్. కళా. 5. 114.

చనుఁగవ, చన్గవ – చన్నుఁగవ. వి. (చను^{1}+కవ) కుచద్వయము, చనుదోయి.

ఉ. బంగరు బొంగరాల పరిపాటి చనుంగవ ... విజ. వి. 1. 150.

చం. ... సిబ్బెపుం, జనుఁగవ రత్నహారములు సారెఁ బెనంగ ... భర్తృ. 2. 9.

లయగ్రాహి. ... మణిహారములు చన్గవలఁ దార సిల ... ఉ. రా. 2. 105.

చనుఁబాల వి. (చను^{1} + పాల) ఓషధి విశేషము (శ. ర.).

చనుఁబాలు వి. (చను^{1}+పాలు) మానుషీ స్తన్యము.

ఉ. పాలడలోనఁ బోసి చనుఁబాలు నెయిం గిల కొట్టి ... సారంగ. 1. 44., దశా. 9. 182.

చనుకట్టు, చన్కట్టు వి. (చను^{1} + కట్టు) 1. స్తన ప్రదేశము.

కం. పట్టిన మాత్రనె దేవకి, పట్టి కరాబ్జము లలాట పట్టిక చెమటల్, వెట్టె గగుర్పొడిచెం జను, కట్టొక యిసుమంత వీడెఁ గట్టుంగొంగున్. విజ. వి. 2. 178.

శా. కంగుల్ దీరిన పైఠిణీ అవిక చన్కట్టంటి రాణింపఁగా ... విజ. వి. 2. 157., కు. సం. 8. 12.

2. కంచుకము, అవిక.

ఉ. ... చనుకట్టులో బిగువు జక్కవ గుబ్బల యుబ్బుఁ దెల్ప ... ఉ. రా. 6. 138.

గీ. ప్రాణపదమైన ధనరాజు పట్టిమీఁది, బాళి త్వర సేయ రంభ లోపలికిఁ బోయి, కాసె చనుకట్టు బంగరుగజ్జె లాది,గా వదలి శీఘ్రమున జలకంబు లాడి. ఉ. రా. 4. 175.

చనుగుబ్బ వి. (చను^{1} + గుబ్బ) గుబ్బవంటి చన్ను.

కం. పడిగఁ జనుగుబ్బ జిగి గ,న్పడు జిలుఁగు న్సాగ చలువ పయ్యంటపయిన్ ... దశా. 3. 75.

చనుగొయ్య వి. (చను^{1} + కొయ్య) పసికట్టు, బండి చట్టమునకు రెండు ప్రక్కలను నాటెడు కొయ్యలలో నొకటి.

సీ. పంకరుహంబులు బండికన్నులు ... జాదులు చనుగొయ్యలు ... కు. సం. 4. 439.

సీ. సంపెంగ మొగ్గలు చనుగొయ్య లొనరించి పల్లవంబులు మీఁదఁ బఱపుఁ జేసి. వీర. 2. 94.

చనుదెంచు, చన్దెంచు అ. క్రి. (చను^{2} + తెంచు^{3}) 1. వచ్చు.

ఉ. ఈహిత కార్యసిద్ధి యిది యెట్టొకొ తా సమకూరు నంచు సం,దేహముఁ బొంది సోమక యుధిష్ఠిరు లున్నఁ దదీయ ధర్మ సం,దేహ నివృత్తి పొంటెఁ జనుదెంచెఁ బరాశర సూనుఁడు ... భార.

ఆది. 7. 244.

సీ. ... బాణాసనము గొని చనుదెమ్ము నాతోడ ... భార. ఆది. 8. 118.

కం. ... రా, నేరరు గావున నిట చను, దేరక నిలువుండ ... భార. ఆది. 5. 68.

కం. అమరతతి గొల్చి చనుదే, నమరేంద్రుఁడు వచ్చెఁ బేర్మి నమరావతికిన్. కు. సం. 4. 388.

సీ. ... ఉభయ పార్శ్వంబుల నిభఘట తేలొకో చనుదేవు ... భార. విరా. 1. 186.

సీ. ... నీ విట్లు సనుదేక తక్కిన శాప మిత్తు. భార. భీష్మ. 1. 157.

కం. అమ్మెయిఁ జని యొకఁడై నన్, గ్రమ్మఱఁ జనుదేఁడ ... హరి. పూ. 1. 73.

ఆ. ఇచ్చటికి నులూపి యేమిటి కిప్పుడు సన్దెంచె... భార. అశ్వ. 4. 85.

కం. ... చనుదేఁమి ... భార. విరా. 1. 152.

(నీవు) శా. ... నన్నుఁ జూడఁ జనుదేవు...పాండు. 3. 33.

ఉ. ... ఆ కరుణాంబుధి నా శిరంబుపై, శ్రీకర పల్లవం బిడినఁ జిత్రముగాఁ జనుదెంచె వెండ్రుకల్. కాశ. 1. 56 (మొలచెను అని భావము).

2. పోవు.

వ. ... ధర్మజ వాసుదేవులచేత ననుజ్ఞాతుండై హస్తిపురంబు నిర్గమించి నిరర్గళ ప్రయాణంబుల సపుత్రపౌత్రుండై చనుదెంచి కతిపయ వాసరంబులకు.

ఉ. పావని కాంచె ... భద్రావతి ... జై. భా. 2. 2. 3. (శ. ర. పా.).

చం. ...పర్వతుండు దాఁ, దివురుట యెట్లు మింటఁ జనుదేరఁగ ... నైష. 3. 4.

చనుదోయి, చన్దోయి - చన్నుదోయి. వి. (చను¹ + దోయి) కుచద్వయము.

సీ. కోమలి చనుదోయి కొదమ జక్కవదోయి ... విక్ర. 1. 119.

మ. ... చన్దోయి లేఁగొనుపై, దయ దప్పన్ ... ఆము. 1. 56.

చనుప(న్ప) వి. 1. మార్గము, త్రోవ.

ఆ. ... మార్గంబు ... దారి తెన్ను సరవి, చనుప ... అనంగఁ, బోలుచుచుండు ... ఆం. భా. 2. 8.

2. సార్థము, సాతు, వణిక్సమూహము.

వ. దమయంతి ... ముందట నొక్క చనుపం గని దానిం జొచ్చునపు డందలి జనంబులు ... భార. అర. 2. 101.

శ్లో. గత్వా ప్రకృష్ట మధ్వానం, దమయంతీ శుచిస్మితా, దదర్శాథ మహాసార్థం ... సం. భార. వన. 61. 111.

సీ. ఇచ్చన్పుతోఁ జని యువ్వనక్లేశంబుఁ దలఁగుదు నని బుద్ధిఁ దలఁచి యున్న. భార. అర. 2. 113.

చనుపకము వి. (సం. చంపకః) సంపెంగ, చంపక వృక్షము; సంపెంగ పూవు.

కం. వలిమొగ్గల విరిపువ్వుల, సలలితమై చూడ నొప్పెఁ జనుపకము ... కు. సం. 449.

వ. ... నిమ్మపండ్ల యచ్చపుఁబచ్చడాలు చాలన్మీఱుచుం గారుగోఁగులపైఁ బర్వఁ జనుపకంబులని కలంగి తొలంగి చేరక తత్తఱంబులం దిరుగు తేఁటిమొత్తంబులను ... యయా. 4. 13.

రగడ. చనుపకములు గొనఁ జనునే మాటికి, నన విల్తుని మన్నన గల మేటికి. యయా. 4. 26. ప్రబంధ. 251.

చనుమ (న్మ) ఱ వి. (చను¹ + మఱక. శ. ర.)

1. చనుమొన చుట్టును గల నల్లనిచోటు.

చం. చనుమఱలందు వక్షమునఁ జక్షుసుపాంతము లందు ఱెప్పలన్, మునిఁగిన బాణజాలముల ముప్పిరి గొన్న భయంబు ఖేదమున్, మనమున నిండఁగా దొడఁగి మార్కొన లేక కుబేరుఁ డేఁగె ... ఉ. హరి. 1. 42.

సీ. సాత్యకి డిభకుపై సాయక దశకంబు నిగిడింపనవి వాని మొగమునందుఁ, జనుమఱమీఁద వక్షంబుపై నాటిన ... ఉ. హరి. 4. 250.

2. ఉరము, వక్షస్థలము.

గీ. చిక్కువడఁ జేసి చనుమఱ యొక్క దొడ్డ, నారసమ్మున బిట్టేయ నరవరుండు, ద్రెళ్లె ... భార. ద్రో. 4. 115.

శ్లో. హృద్య విధ్య ద్బృహత్క్షత్రిం సచ్ఛిన్న హృదయోఽపతత్ ... సం. భార. ద్రో. 125. 22.

ద్వి. మహితాస్త్ర మొకటి చన్మఱ గాఁడ నేయ, బహుళ రక్తధారలు వర్వ నవ్వనిత. రం. రా. బాల.. 27 పొ. 22 పం.

శ్లో. శరేణోరసి వివ్యాధ సా పపాత మమార చ. సం. రామా. బాల. 26. 26.

చేనుమ (న్మ) ఱుపు వి. (చను¹ + మఱుపు) రవిక.

చం. ... అచ్చెలి వేకువ మేలుకాంచి మ,జ్జనవిధిఁ దీర్చి సొమ్ములిడి చన్మఱుపుం దలకొండె జాళువా, పని నునుఁ గాసెయు న్మెఱయఁ బార్వతి సేవకుఁ బోవ శివితోన్. వేం. పంచ. 1. 111. (చి. ని. పా).

చేనుమానము – చేనవు. వి. (√ చేను²) 1. స్నేహము; దయ.

సీ. కైవసం బగు బిసాగ్రముల నున్మూలింప మాటకు లోనైన మధువు లోలుకఁ జనుమాన మందిన జక్కవలను రేప దండఁ బాయని కుముదములఁ జెండ ... గీ. ఎత్తికొని రెంత నిర్దయలీ లతాంగు, లనఁగఁ గంకేళి కాంతుఁ గాలాఁగ కటగి. వేం. పంచ. 4. 130.

కం. ... ననుఁ, జనుమానముతోడఁ బ్రోవు జాగే మిటికిన్. దశా. 1. 157.

2. అధికారము, పెత్తనము.

గీ. ఇంత చనుమానమునకు రానింతె కాని. నిరం. 2. 55.

చేనుముక్కు, చేన్ముక్కు – చేనుమొన. వి. (√ చేను¹) చూచుకము.

చం. మొనసి పసిండి చాయ చనుముక్కులు నల్పు వహించె ... పె. శకుం. 3. 57.

కం. జక్కవల ముక్కుతునలం, జిక్కిన యుత్పల దళంబు చిదురలగెఁ జ,న్ముక్కుల నలు పెక్కెను ...సుద. 2. 93.

సీ. ... చూచుకమ్ములు చనుమొన ల్చనుముక్కు లనఁగ వెలయు. ఆం. భా. 2. 137.

చేనుమొ(న్మొ)న – చేనుముక్కు. వి. (చను¹ + మొన) చూచుకము.

కం. నడ జడనుపడియె నా రే,పడియెన్ జను మొనలు నల్లపడియెన్ ... మనుచ. 3. 119.

మ. కనుగొన్నంతనె కన్యకామణికి లేఁగౌ నింత గాన్పించెఁ జ,న్మొనలన్ నీలిమ యావరించె ... ఉ. రా. 1. 181., ఆం. భా. 2. 137.

చేనుమోము వి. (చను¹ + మోము) చూచుకము (శ. ర.).

చేనువాఁడు విశ. (చను² + వాఁడు) చెల్లుబడి గల వాఁడు.

చం. కడుఁ జనువాఁడునై పురుషకారియు దక్షుఁడునైన మంత్రి ... భార. సభా. 1. 31, విరా. 1. 125.

చేన్నీళ్లు వి. బ. (చల్ల + నీళ్లు) శీతోదకము (శ. ర., వా.).

చేన్ను – చేను¹. వి. ఔ. (సం. స్తనః – ఇది హల్లు పరమగునపుడు వైకల్పికముగా 'చను, చన్' అను రూపముల నొందును. బ. చన్నులు, చండ్లు).

1. స్తనము.

ఉ. చంట విషంబు మెత్తుకొని చంపుదు నర్భకు నచు వచ్చి ... పూతన ... హరి. ఉ. 4. 233.

గీ. ... చన్ను నిక్క ... ఆము. 1. 59.

సీ. చనులు గుబ్బలు చండ్లు చాంచులు పాలిండ్లు చన్ను లనంగఁ గుచంబు లమరు. సాం. ని. మాన. 19.

2. స్తన్యము (ఇది లక్షణచే వచ్చిన యర్థము).

గీ. కడుపు నిండఁగఁ జన్నిచ్చి కొడుకు నిద్రవోవ ... హరి. పూ. 5. 156.

ద్వి. ఆవులు చన్నియ్యవయ్యెఁ గ్రేపులకు. రం. రా. అయో. 115 పొ. 18 పం.

ద్వి. చను గపఁ బుడుకుచుఁ జన్నారగి-ప. పండితా. పురా. 169 పొ., హంస. 4. 150.

3. మొగలి యూఁద.

(వేశ్యామాతృ వర్ణన) వ. ... ముదిరిన మొగలి చెట్టునుంబోలె నేల మోవఁ జన్నులు దిగి...కవిక. 4. 113.

4. తాటి చుండు, తాటి చన్ను (శ. ర.).

5. మేఁక మెడ నుండి చన్నువలె వ్రేలాడు చర్మ విశేషము, అజాగళ స్తనము.

చం. ... సూరక వీంద్రునకేల గల్గెఁగం, చరమును రేగ మేఁక మెడ చన్నుల పోలిక రెండు గ్రామ

ముల్. ఆడిదము సూరన చాటువు. 110 పా.

చన్నవిసి పాలు పిదుకు – పుష్కలముగా పాలిచ్చు.
కం. ... మహి, దున్నక విత్తక ఫలించుఁ దోఁపు మొదవుల్, చన్నవిసి పాలు పిదుకును, వన్నెగ నెల నెలకు మూడు వానలు గురియున్. వి. పు. 2. 146.

చన్నుఁబాలు – చనుఁబాలు.
ఉ. ... పూతన యవారణ నెత్తికొనంగఁ జన్నుఁబా,ల్గ్రొంటయు. ... హర. ఉ. 4. 233.
జ : చంటి పాప, చంటి పాపఁడు, చంటివాఁడు, చన్నుఁగప్పు.

చన్నుఁగప్పు – చనుఁగప్పు. వి. (చన్ను + కప్పు) పయ్యెద, పైఁట.
పంచ చామరము. సరుల్ పెనంగొనంగ జల్గుఁ జన్నుఁగప్పు జాఱఁగా ... యయా. 4. 19.

చపచపగా క్రి. విశ. ప్ర. వ్యర్థముగా.
ద్వి. సుమహిత సంసార సుఖమూలమైన, కాయంబు చపచపగా విడనాడి, ప్రాయంబు నొక తృణప్రాయంబు చేసి, సురఁగి పోఁజూచెదు ... నవ. 1. 68 పా. 2 పం.

ద్వి. వనము మౌనీంద్ర జీవనము తత్పురము, సరసను శోభిల్లు జైత్రరథంబు, గరిమలు చపచపగాఁ జేయు రమణ. ద్వి. పరమ. 2. 50 పా. (ఇట ఔపమ్య వాచకము.).

చపచపన విశ. వ్యర్థము.
చం. ... పలాశిపతుల ముక్కులుం జెవులుఁ జెక్కఁగఁ జక్కఁగ వచ్చియుండఁగాఁ, జపచపనైన తద్వ్యథ విచార విశేషముతోఁ గకుత్స్థుఁడున్. కకు. 5. 162.

ద్వి. వలదు పుత్రుం డను వాత్సల్యమునను, గృపచేసి వెళ్లిపోఁగొట్టిన నైనఁ, జపచపనై యాజ్ఞ సాగదు మీఁద. నవ. 2. 83 పా. 20 పం.

చపల సం. వి. ఆ. స్త్రీ. 1. మెఱపు. 2. లక్ష్మి. 3. పుంశ్చలి, ఱంకుటాలు. 4. పిప్పలి (వృ. వి.). 5. విజయ, గంజాయి (వృ. వి.). 6. (ఛంద.) **ఒకానొక మాత్రా వృత్తము,**

చపలత సం. వి. ఆ. స్త్రీ. (అలం.) వ్యభిచారి భావములలో నొకటి, రాగద్వేషాదులచే కలుగు అనవస్థానము.

చపలము సం. విశ. (అ. ఆ. అ.) 1. తరళము, కదలునది. 2. అస్థిరము, నిలుకడ లేనిది. 3. శీఘ్రము, వడిగలది. 4. దోషములను నిశ్చయింపక వధాది కార్యము చేయునది. 5. క్షణికము, చంచలము. 6. నీచము. 7. దుర్వినీతము (వి. ని.). వి. అ. పుం. 1. చేఁప. 2. పాదరసము. 3. చోరక మను గంధద్రవ్యము (వృ. వి.). 4. ఒక జాతిరాయి, చలువరాయి. 5. కోఁతి.

చపేట సం. వి. ఆ. స్త్రీ. – చపేటము.

చపేటము సం. వి. అ. పుం. చాఁచిన వ్రేళ్లుగల అఱచేయి; అట్టి అఱచేతితో చెంపమీఁద కొట్టిన దెబ్బ.

చపేటిక సం. – చపేట.

చప్పు – చెప్పుడు (క. సప్పు – శ. ర.).
గీ. మోసపోక ముసానమ్మ ముద్దరాలు, దారె సడిసప్పు లేక పాతాళమునకుఁ, దాను గొడుకులు నొక కొంత దడసెనేని, కుతిల పఱుపరె నృపు బంట్లు గుదెలవారు. కాశీ. 5. 289.

చప్ప^{1} వి. (క. చప్పె. త. చప్పై. హిం. ఛాపా) ముద్ర.
గీ. ... చప్ప యనఁగ, ముద్ర తగు ... ఆం. భా. 2. 226.

చప్ప^{2} వి. 1. చక్రముల క్రిందఁ బెట్టి రథమును సరియైన త్రోవకు త్రిప్పుటకై ఆఁదోఁకగాఁ జెక్కిన మ్రానిముక్క. 2. చీల, మేకు (బ్రౌ.).

చప్ప^{3} విశ. ఉప్పు, కారము లేనిది; రసహీనము (కర్మధారయమున వికల్పముగా నిగాగమము).
ఉదా : నీ మాట చప్పగా నున్నది. కూర చప్పగా నున్నది. చప్పకూర, చప్పనికూర.
క్రి. విశ. ప్ర. రసహీనముగా.
సీ. శిఖ హవిర్భాగ మిచ్చిన మెసఁగుచుఁ జప్ప నున్నది యనుచుఁ బైనుమ్మియ వచ్చు ... గీ. ... అలుగ మెఱుఁగక కొల్వుడు నసురవిభుఁడు. దశా. 4. 119.
జ: చప్పన, చప్పిడి^{1}.

చప్పు^{4} చెట్టు (గ్రా.).
ద్వి. చప్పులు చించి భుజంబులు తఱిగి, కొప్పరంబులు ద్రుంచి కొంకులు ద్రుచ్చి. నవ. 1. 38 పా. 7 పం.

చప్పట^1 వి. (సం. చర్పటః. క. చప్పళె) చపేటము, వ్రేళ్లు చాఁచిన అఱచేయి.
సీ. ... చప్పట యనఁగఁ జ, గీ. పేట మొప్పును ... ఆం. భా. 2. 140.
ఉ. చప్పట తాఁకుముల్ మొఱయ సంస్తుతి పూర్వము గాఁగ నాడుచున్ భీమ. 4. 152.
బ. (చప్పటలు, చప్పట్లు.) వ్రేళ్లు చాఁచిన అఱచేతులు ఒండొంటితో కలియునట్లు కొట్టెడి దెబ్బలు.
సీ. తొగల మొగ్గల వైవ దూర మేఁగమిఁ బెట్టు చప్పట్లఁ జన్నులు జడలు గదల. ఆము. 4. 163,
చప్పటలు గొట్టు. ఆము. 3. 22.
చప్పటలు చఱచు. అచ్చ. రా. యు. 90.
చప్పటలు వెట్టు.
గీ. పిఱికి ప్రాణులఁ బొరిగొను బిరుదు మగఁడ, వగుదు నీ వని యందంద మొగము మీఁదఁ, జప్పటలు వెట్టి యాతఁడు జమునిలావు, దేవయును బొల్లుగాఁ గాకుచేసి విడిచె. హరి. పూ. 4. 155.
చప్పటలు వేయు. చెన్న. 5. 192.
సా. ముందు ముచ్చట్లు, వెనుక చప్పట్లు.
జ : చప్పటించు.

చప్పట^2 విణ. అణఁగినది.
గీ. ... చప్పటలై కడు దొడ్డ లగుచుఁ, బొడమె మొగ్గల గము లగ్గిబొబ్బలట్లు. ఆము. 2. 56.
చం. ఒదవెడు జవ్వనంబు వెలి కొత్తఁగఁ బయ్యెద సిగ్గుఁ గూడి బిట్టడుమఁగ లేఁత లౌటదిగ నాఁకకు మీఱను లేక పత్తుపుం, జదుపునఁ బ్రక్కలన్మెఱసి చప్పటలై మఱి లావు గూడఁ బైఁ, బొదలెనంనగఁ బిక్కటిలెఁ బొల్తుక చన్నులు నాఁడు నాఁటికిన్. ఆము. 5. 21., రామా. 7. 268.

చప్పటించు స. క్రి. (√ చప్పట^1) చఱచు, కొట్టు,
ఉత్సాహ. ... అతండు డాకాలి మడమఁ జప్పటించుఁ గాలమృత్యు వక్త్రమున్. కాశీ. 6.278.
(మృత్యువును దిరస్కరించును అని భావము.)

చప్పన వి. (√ చప్పు^{3}) చప్పదనము (శ., ర.వా.).
విణ. 1. చప్పనిది, ఉప్పు కారము మొ. లేనిది.
కం. ఉప్పిడి యనఁ జిప్పిడి యనఁ, జప్పన యన నలవడాఖ్య చను ... ఆం. భా. 1. 105.
(వ్యవ.) ఉప్పు కారము లేని కూర చప్పన.
2. రసహీనము, నిస్సారము (వా.).

చప్పరము—చప్రము. వి. (క. చప్పర. త. చప్పరం-వృత్తియందు వికల్పముగా నంత్యవర్ణ లోపము).
1. కాయమాన విశేషము.
ఆ. రమ్యమైన చప్పరంబుల దర్భసం, స్తరణములను ... భార. అశ్వ. 3. 149.
చం. ... కృష్ణుఁడు పట్టివేళ్ల చప్పరముల నీడనే యరగెఁ బట్టిన కానుక లెల్లఁ జూచుచున్. విజ. వి. 2. 95.
ద్వి. అకుఁ జప్పరముల యందు ... ద్వి. హరిశ్చ. పూ. 590 పం., ఆం. భా. 2. 16.
2. మండపము.
సీ. తొవలచ్చి విభుఁడు వేడ్క పరంపరా మ్రోలఁ బన్నిన కెంపు చప్పర మనంగ, గీ. ...తనరె సంధ్య. చంద్ర. 4. 67.
ఉ. చందురు రాల చప్పరపుఁ జాయల ... రా. వి. 2. 35.
3. నృత్యాది వినోదమునకై యెత్తుగా కట్టినమంచె.
గీ. ఓషధి ప్రస్థపురమున నుబ్బి యుబ్బి, హేమపుం జప్పరంబుల నెక్కియాడు, గణము లిరువంకఁ గొలిచి రాఁ గాలగళుఁడు, వృషభపుంగవు వాహ్యాళి వెడలునపుడు. హర. 5. 6.
సీ. గొప్పలై మిన్నందు చప్పరాలెక్కి లాఁగులు వైచుచోఁ జంద్రకళ లనంగ ... గీ. ... విపుల భరత కళా శాస్త్ర నిపుణ లైన, బిరుదు పాత్రలు గలరు తత్పురమునందు. విజ. వి. 1. 15.
4. దేవతా విగ్రహముల నుంచి ఊరేగించుటకై యేర్పఱచిన కప్పుగల కట్టడము (గ్రా).
6. గుడారము, పటగృహము.
చం. తెరయును మేలుకట్లు తగు దీవియలుం జెలువొంద మేటి చప్పరమునఁ జాల హృద్యమగు పాన్పున నూఱడి నిద్రవోవు నగ్గురు వధకారిఁ గాంచి ... భార. శా. 1. 147.
ఆ. చప్పరంబు వెడలి చనుదెంచి యల్లని, నగవు

నెఱయ నూతు మొగమునందుఁ, జూడ్కి వాలయ రత్న సుందరం బగు నిజ, స్యందనంబు పైకిఁ జనియె నధిప. భాగ. సౌ. 1. 160., భార. మౌ. 33.

చప్పర మంచము – పందిరి మంచము. వసు. 4.78

చప్పరకోళ్ల మంచము – చప్పర మంచము. దశా. 1. 269.

చప్పర కోళ్ల సకినెల మంచము – సకినెలు కల పందిరి మంచము. దశా. 4. 103.

చప్పరించు స. క్రి. (క. చప్పరిసు) 1. నాలుకపై నిడుకొని భక్ష్యాదుల రసము కొంచెము కొంచెముగా పీల్చు; నాకు; నములు.

(వ్యవ.) లేహ్యము చప్పరించి మ్రింగవలెను.

వ. ... సెలవులు సప్పరించుచు వేఁడిమిడుంగుఱులు వొడమ ... దశా. 3. 197.

ఉ. కోఱలు చప్పరించి కనుఁగొల్కుల నిప్పుక లొల్క నల్కమై, బోరున రొప్పి పైఁబడిన పోతరపుం గిటి ... శుక. 1. 179.

సీ. చప్పరించు వెదుళ్లు సట లుబ్బ దంష్ట్రాగ్ని చొంగ పైఁబడి చుంయి చుంయి మనఁగ. మనుచ. 4. 17

(లేడి) సీ. ... లేఁదలిరులు చవి చూచు దర్భలు చప్పరించు. భా. రా. యు. 2555.

2. నిర్లక్ష్యము చేయు.

(ఒడయ నంబి) ద్వి. సంగడికాండ్రను జప్పరించుచును ... విఱ్ఱవీఁగుచును ... సద్భక్తగణ వ్రాతమునకు, మ్రొక్కక ... బస. పు. 4. 724 పం.

ద్వి. అప్పుడు ధూమ్రాక్షుఁ డా కపిసేనఁ, జప్పరింపుచుఁ దాఁకి చతురంత మెఱసి. రం. రా. యు. 369 పా. 29 పం., బస. పు. 2. 460 పం.

3. నిమురు.

ఉ. సన్నలువాఱఁ బల్కుచుఁ గుచంబులు సూపుచు ... పెన్నెఱి వేణులు సప్పరించుచున్, జెన్నొదవించుచున్ జఱభిచెయ్వులు దాల్చిరి జారకామినుల్. కు. సం. 8. 101.

4. ఒప్పించు, సమ్మతింపఁజేయు.

ద్వి. ... భక్తులమహిమ, కథలును నీతులు కారణంబులును, జెప్పి మాటల మిమ్ముఁ జప్పరించుటలు, చొప్పుగునే ప్రతి చూపెద మీకు ... అనుచు ... శివమూర్తి గూర్చున్న సింహాసనంబు, తొలఁగఁ బుచ్చుడుఁ దళతళఁ బ్రజ్వరిలుచు, నల రెనచ్చుటనె స్వయంభు లింగంబు. పండితా. దీక్షా. 52 పా.

చూ: చప్పరింత.

చప్పరింత వి. (√ చప్పరించు) 1. చప్పరించుట, నాకుట.

సీ. ఆన నిడ్డెన నేత నద్ది నిల్పిన దోప్పపై చప్పరింతల పనస తొనలు పాంచా. 4. 59.

2. వరాహము, పంది.

సీ. ... పంది చప్పరింత ... గీ. ఏకలము గుర్గురింతన నెసఁగు దంష్ట్రి. సాం. ని. తిర్య. 75.

చప్పలించు – చప్పరించు (గ్రా.).

(లొట్టలు వేయు)

ఉ, ఆడెడు రూపులున్ గలయ నాడెడి గ్రద్దలుఁ జప్పలించి పో, రాడు పిశాచముల్ ... కు. సం. 11. 758.

(కొఱుకు)

చం. ఫలములు చప్పలించి రసపానముఁ జేయుచుఁ బల్కు చిల్కలున్, గలిగి వనంబు లా పురఁద్రికాలము నొప్పు సమీపభూములన్. మై. 1. 51.

చప్పిడి^{1} వి. (చెప్ప^3) ఉప్పు పులుసు కారము మున్నగునవి లేని పదార్థము.

ఉ. ... మీ, కెప్పుడు మేలుఁగోరు మఱి యొక్కలి దేపికి గ్రామగంగకుం, జప్పిడిఁ దించు మ్రొక్కుకొను జాడ లెఱుంగవె ... శుక. 2. 444.

(చలివర్ణన) సీ. చవుల వేడబములు చాలించి తల సాలఁ దరలక చప్పిళ్లు త్రావువారు, కాయ సంధుల మహోగ్ర గ్రంథు లొదవిన బెట్టిదంబుగ నూలఁ బెట్టువారు. వేం. పంచ. 1. 688.

విశే. 1. ఉప్పు పులుసు కారము మున్నగునవి లేనిది.

ఉదా : చప్పిడి పిండి, చప్పిడి యన్నము.

కం. ఉప్పిడి యనఁ జప్పిడి యనఁ జప్పన యన నలవరాఖ్య చను ... అం. భా. 1. 105.

2. రసహీనము, నిస్సారము.

గీ. వారికంటె నీ కేమిటి వలనఁ దక్కు, వేల చప్పిడి మాటల నిట్లు నన్ను, రేఁచె దే నిచ్చువరము సంప్రీతిఁ గొనుము, పుత్రు జగదేక వీరుని బొలఁతి గనుము. హరి. పూ. 9. 77.

ౘప్పిడి^{2} విణ. లోపలికి అణఁగిపోయినది. (దీనికి వృత్తి యందు 'డి' లోపము వికల్పము.).
ఉదా : చప్పిడి ముక్కు, చప్పి ముక్కు.
సీ. పల్లచింపిలితల ఘాలంబు సుడియును ముడి బొమ్మలును జప్పిముక్కు దొప్ప, చెవులు ... హరిశ్చ. 4. 168.

ౘప్పు స. క్రి. (త. సప్పు.) నమలు, చప్పరించు.
సీ. సకల వేదామృత జలధి గండూషించి డప్పి నంగేతువుల్ చప్పి చప్పి. కాశీ. 4. 137.

ౘప్పుడించు అ. క్రి. (√ ౘప్పుడు) చప్పుడుచేయు, ధ్వనిచేయు.
ఆ. అనుచు ధిక్కరించి హస్తతలంబులఁ, జప్పుడించి నగుచుఁ జలము మీఱ. భాగ. 10 పూ. 1140.
(చూడాకర్ణుఁడు) గీ. అప్పటప్పటి కాకోలఁ జప్పుడించి. నా. పంచ. 2. 75.

ౘప్పుడు వి. ధ్వని.
సీ. లలితంబు లగు మట్టియలచప్పు డింపార నంచకై వడి నడ నల్ల వచ్చి. భార- విరా. 2.64.
కం. జలజలఁ బ్రవహించు సెలల చప్పుళ్లు ... మనుచ. 4. 12.
సీ. గద్దఱి గోరవంక గముల చప్పుడులకు...నీలా. 3. 15., ఆం. భా. 1. 121.
జ : చప్పుడించు.

ౘప్పున క్రి. విణ. ద్రు. శీఘ్రముగా.
(వ్యవ.) నే నెంత పిల్చినను వాఁడు చప్పున రాఁడు.

ౘప్రము – ౘప్పరము.
(పందిరి)
గీ. నవ్య కనకాంబరంబుల దివ్య కుసుమ, మాలికల నిష్ట దేవతా మందిరమున, మేలుకట్లు చప్రంబు నిర్మించి యనఁటి, కంబములు నిల్పి తోరణాల్గట్టి యందు. ఉ. హరిశ్చ. 4. 64.

ౘబుకు – చవుకు (క. చబుకు. హిం. చబుక్)
గీ. చబుకు సాదులు ప్రోలఁ గైజా యొనర్చి, సూటి వడ వాఁగెఁ బట్టఁ బోట్లేటితేజిఁ, గూర్మిఁ జూచుచు విబుధులు గొలువ నున్న, యనలు నీక్షించి యా విభుం డనియె నిట్లు. చిత్ర భా. 4. 63.
సీ. వాన లేదన రాదు వడిఁబట్టి తెప్పించి పర్జన్యుఁ జబుకుల పాలుసేయు. దశా 4. 117.
జ : చబుకుసేయు.

ౘబుకుసేయు స. క్రి. (చబుకు + చేయు) చబుకుతోఁ గొట్టు, తఱటుసేయు.
గీ. సైంధవంబుల ధేయని చబుకుసేయ. జై. భా. 6. 53., కవిరా. 5. 227.

చమత్కరణము సం. వి. అ. న. – చమత్కారము.

చమత్కరించు సం. అ. క్రి. చమత్కారము చేయు.
ఉ. ... కపోలపాళి చుంబించి చమత్కరించి వలపించి కళల్ గరఁగించి మించి సొక్కించి కడున్ సుఖించి కిలికించిత కేళి రమించె వేడుకన్. అని. 3. 79.

చమత్కారము సం. వి. అ. పుం. 1. లోకాతీత మగు వస్తువును చూడఁగా చిత్తమునకు కలుగు నానంద హేతువైన వికాసము, విస్మయము, అబ్బురపాటు. 2. నేర్పు.

చమత్కారి సం. విణ. (న్. ణీ. న్.) 1. చమత్కారము కలిగించునది. 2. అపూర్వమైనది, అబ్బురమైనది.

చమత్కృతి సం. వి. ఇ. స్త్రీ. – చమత్కారము.

చమత్క్రియ సం. వి. ఆ. స్త్రీ. చమత్కారము.

చమర పుచ్ఛము సం. వి. అ. పుం. ఉడుత. న. వింజామరము.

చమరము సం. వి. అ. పుం. సవరపు మెకము న. వింజామరము.

చమరి సం. వి. ఈ. స్త్రీ. 1. ఆఁడు సవరపు మెకము. 2. మంజరి (మే. ని.).

చమరికము సం. వి. అ. పుం. కోవిదారము, ఎఱ్ఱ కాంచనము (వృ. వి.).

ౘమరు స. క్రి. 1. నలఁచు, రాచు.
చం. అలఘు బలుండు భీముఁడును నంతన మేల్కని యవ్విషోరగంబులఁ జరణంబులం జమరి ... భార. ఆది. 5. 177.
(వ్యవ.) వాఁడు వానిని నేలఁ బెట్టి కాలఁ జమరి నాఁడు.
2. కొట్టు; చఱచు.

మ. ... రాజన్య సైన్యము చెల్లాచెదరయ్యె మూఁకలగుచో నవ్వీరుఁ డస్త్రంబులం, జమరం జొచ్చిన నొచ్చి విచ్చి పరచెన్ జట్రాతిపై పోఁకలై. ఉ. హరి. 3. 30.

కం. చే సమరికొంచుఁ బోడువఁగ, డాసిన తద్భుజముతోడ డగ్గఱఁగ జయోద్భాసి యయి పట్టికొనియె మహాసత్త్వుఁడు భీమసేనుఁ డమ్మనుజాదున్. భార. ఆది. 6. 204.

చం. ... మహాద్రిఁ గదల్పఁగఁ బోలునే దవానలుఁ జమరంగ శక్యమె ... భార. ఉద్యో. 3. 403.

3. చంపు.

గీ. కరసహస్రంబు దునుమాడి కార్తవీర్యుఁ, జంపి ముయ్యేడు వరుసల సకల నృపులఁ, జమరి మఖవేళ నేల కశ్యపున కిచ్చి, ముదము నొందిన పరశురాముఁడవు నీవు. భా. రా. యు. 621., భార. అర. 6. 26.

చమసము సం. వి. అ. పుం. న. మోదుగుకఱ్ఱ మొదలగు వానితో చేసిన యొకానొక యజ్ఞపాత్రము.

చమసి సం. వి. ఈ. స్త్రీ. మాషచూర్ణము, మినుప పిండి.

చమీకరము సం. వి. అ. పుం. బంగారము పుట్టెడు గని (వాచ.).

ౘమురు స. క్రి. పూయు, రాచు.

గీ. ముదమునను గడ్డునకుఁ బెట్టి మూతిబిడ్డు, మోమునను మేనఁ జమిరి యమ్మురిత యక్కుఁ, గలయ నిమిరి ... హరి. పూ. 5. 194.

గీ. గుదమునం దేను మాఱులుఁ గోల నొక్క, మాఱు డాపలిచేఁ బది మార్లు రెండు, చేతులను నేడుమాఱులుఁ బ్రీతి మన్న, చమిరి శౌచంబు చేయుట చదురుఁదనము. విజ్ఞా. ఆచా. 39., ఆం. భా. 3. 125.

వి. 1. నూనె మొదలగు స్నేహద్రవ్యము.

ద్వి. ఇమురుక యాఱిపోయిన దీపమునకుఁ, జమురు వోసినయట్టు చచ్చినయట్టి, వానికిఁ బరలోక వైదిక కర్మ, మూఁక జనులు సేయుటయు వ్యర్థంబు. రం. రా. అయో. 141 పొ. 20 పం.

సీ. ... చమురు మెఱుఁగన స్నేహము దనర్చు. ఆం. భా. 2. 259., దశకు. 10. 105.

2. నెయ్యి.

సీ. నెయ్యనే చము రన నెగడు నాజ్యము పేళ్లు ... సాం. ని. మాన. 47.

చముఁగు – చమురు అంటినదగు.

సీ. చమురైన తోల్కుబుసంబు ... ఆము. 6. 6.

చమువు సం. వి. ఊ. స్త్రీ. 1. సేన. 2. రథములు 729, ఏనుగులు 729, గుఱ్ఱములు 2187, పదాతులు 3645 కల సేన. భా. ఆది. 1. 80.

చమూచరుఁడు సం. వి. అ. పుం. సైనికుఁడు, పోటుబంటు.

చమూపతి సం. వి. ఇ. పుం. సేనానాయకుఁడు.

చమూరువు సం. వి. ఉ. పుం. పొట్టితోఁక గల ఒక జాతి లేడి.

ౘమ్మ^{1} – తంబ, తమ్మ. వి. తంబ, శింబి (వృ. వి.) (దీని కాయలు కూర కుపయోగింతురు).

సీ. ... శింబియాఁ జమ్మ తంబ యనంగ ... ఆం. భా. 2. 72.

ౘమ్మ^{2} విశే. సుఖకరము.

(వ్యవ.) శీతకాలమున ఎండ చమ్మగా నుండును.

జ: చమ్మఁదనము.

ౘమ్మఁదనము వి. (√ ౘమ్మ^{2}) సుఖము. (బ్రౌ., వా.).

చయనము సం. వి. అ. న. 1. పువ్వులు మొదలగు వానిని సేకరించి తెచ్చుట. 2. అగ్ని మొదలగు వాని యొక్క సంస్కార విశేషము, యజ్ఞ విశేషము. 3. ప్రోగుసేయుట.

చయము సం. వి. అ. పుం. 1. సమూహము, రాశి. 2. పుట్టకీటు; అగడ్తనుండి త్రవ్వి కోటగోడ చుట్టును పోసిన మట్టిదిబ్బ. 3. చయనము, యజ్ఞ విశేషము. 4. పుష్పాది సమాహరణము, పువ్వులు మొదలగు వానిని సేకరించి తెచ్చుట. 5. పీఠము.

ౘయ్యన క్రి. విశే. ద్రు. శీఘ్రముగా.

వ. ... అతిత్వరితంబ సుదేష్ణమందిరంబున కరుగుచు నంతరంగంబున.

ఉ. చయ్యన నేఁగి యంబుజ విశాల విలోచనఁ

గాంచి ప్రీతిమై, నయ్యెడ నేకతంబ హృదయం బలరం దగఁ బల్కె ... భార. విరా. 2. 245.

ఉ. ... మీఁది బాధ కే, మొప్పితి ముగ్ర మవ్వికృతి హోమము మాన్పఁగదయ్య చయ్యనన్. ఉ. రా. 2. 176., ఆం. భా. 3. 71.

చరకము సం. వి. అ. పుం. 1. పర్పటము, పాపట (వృ. వి.). 2. చరకముని ప్రణీతమగు నొక వైద్య శాస్త్ర గ్రంథము.

చరకుఁడు సం. వి. అ. పుం. 1. చారుఁడు, వేగువాఁడు. 2. భిక్షువు. 3. చరక గ్రంథమును రచించిన యొక ముని.

చేరచేర వి. (క. చరచర. త. సరసరప్పు) బాణ గమనాదుల వేగజన్య ధ్వనికి అనుకరణము; శీఘ్రము.

కం. ... చరచర యన, జలజల యన నిట్లు కొన్ని శబ్దానుకృతుల్, పరఁగుచు నుండును జగతిని ... ఆం. భా. 1. 124.

వ. ... గుంటి క్రోవుల డబ్బు డుబ్బులు తుపాకీల ఫెళ ఫెళలు బాణముల చరచరలు లకోరీల రింగురింగులు ... ప్రబంధ. 778.

(వ్యవ.) చరచర నీవు అన్నము తినుము.

చరటము సం. వి. అ. పుం. ఖంజనము, కాటుకపిట్ట. (వాచ.).

చరణగ్రంథి సం. వి. ఇ. పుం. గుల్ఫము, చీలమండ.

చరణ పర్వము సం. వి. న్. న. చీలమండ.

చరణము సం. వి. అ. పుం. న. 1. పాదము, కాలు. 2. చెట్టువేరు, మూలము. 3. పద్య పాదము. 4. పాతిక, నాల్గవ వంతు. **పుం.** 1. వేదశాఖ (ఋగ్వేదాది - కే. ని.) 2. కిరణము. న. 1. తిరుగుట. 2. అనుష్ఠించుట, ఆచరణము, 3. నడవడిక. 4. తినుట. **పుం. బ.** ఆచార్యాదిశబ్దముల కనుప్రయుక్తమై పూజ్యతను దెలుపును (ఇది పాదశబ్దము వంటిది).

ఉదా : ఆచార్య చరణాః. గురు చరణాః.

చరణాయుధము సం. వి. అ. పుం. పాదమే ఆయుధముగాఁ గలది - అజ్జవాలు, కోడి.

చరణీయము సం. విణ. (అ. ఆ. అ.) 1. అనుష్ఠింపఁదగినది. 2. తిరుగఁ దగినది. 3. తినఁ దగినది.

చరత్ సం. శత్ర. చరించుచున్న.

చరద్రవ్యము సం. వి. అ. న. కదల్పఁదగిన గో భూషణ వస్త్రాదిరూపమగు వస్తువు (వ్యతి. స్థిర ద్రవ్యము).

చరమ కాలము సం. వి. అ. పుం. 1. చివర కాలము. 2. మరణ వేళ, చావు తఱి.

చరమక్రియ సం. వి. ఆ. స్త్రీ. అంత్య కర్మము.

చరమదశ సం. వి. ఆ. స్త్రీ. 1. వార్ధకము, కడపటి వయోఽవస్థ, ముదిమి. 2. మరణావస్థ.

చరమము సం. విణ. (అ. ఆ. అ.) 1. అంత్యము, కడపటిది. 2. వెనుకటిది (శరీరభాగాది) 3. పశ్చిమము, పడమటిది.

చరమాద్రి సం. వి. ఇ. పుం. అస్త పర్వతము, క్రుంకు మెట్టు.

ఇట్లే : చరమగిరి మొ.

చరమావస్థ సం. — చరమదశ.

చరము సం. విణ. (అ. ఈ. అ.) 1. చలము, కదలునది. 2. జంగమము, నడచునది, పోవునది. 3. అనవస్థితము, నిలుకడ లేనిది. 4. సంచరించునది, తిరుగునది (జలచరము మొ.). 5. ఆచరించునది (వ్రతచరుఁడు మొ.). 6. భూతపూర్వము, పూర్వమున అయినది (ఈయర్థమున ప్రత్యయము గాన వ్యస్తముగా నుండదు. ఉదా : దృష్టచరము — పూర్వము చూడఁబడినది. ఉపాధ్యాయచరుఁడు — పూర్వము ఉపాధ్యాయుఁడు అయినవాఁడు). వి. అ. పుం. 1. అక్షద్యూత భేదము. 2. ఖంజనము, కాటుక పిట్ట. 3. (జ్యోతి.) మేష కర్కట తులా మకరములలో నేదే నొకటి. 4. (జ్యోతి.) స్వాతీ పునర్వసు శ్రవణ ధనిష్ఠా శతభిషములలో నేదే నొకటి 5. (జ్యోతి.) బవాది భద్రాంత కరణములలో నేదే నొకటి. 6. మంగళ వారము. 7. కపర్దము, గవ్వ.

చేరలా (ర్లా) ట (ము) — చెరలాట. వి. (√ చేరలాడు - క. చల్లాట) క్రీడ.

చర్లాటమాడు — క్రీడించు, ఆడు.

సీ. వాఁడును మచ్చిక వచ్చి యప్పిల్లతోఁ జర్లాట

మాడుచు సంచరించు. భార. శాం. 3. 245.
శ్లో. తతో బాల్యాచ్చ యత్నేన తేనాక్రీడత పక్షిణా.
సం. భార. శాం. 139. 12.

ౘరలా (ర్లా) డు — చెరలాడు. అ, క్రి. (చరలు + ఆడు) క్రీడించు.
వ. ... చిలుప చిలుప చీకటి సిద్ధ విద్యాధర నితంబినీ జనంబుల చెక్కుటద్దంబులతోడం జరలాడె ... శివరా. 3. 96.

ౘరలు — చెరలు. (చూ. చరలాట మొ.).
జ : చరలాట, చరలాడు.

చరాచరము సం. విణ. (అ. ఆ. అ.) 1. మిగుల తిరుగునది. 2. తిరుగునదియు తిరుగనిదియు నైనది, చర స్థిర రూపమైనది. వి. అ. న. 1. (స్థావర జంగమ రూపమగు) జగత్తు. 2. ఆకాశము.

ౘరాలున (ల్న) క్రి. విణ. ద్రు. శీఘ్రముగా.
సీ. ఉచ్చైశ్శ్రవంబు చుంచొడిసి పట్టి చరాల్న నెగిరె యెక్కుమ్మడి నెక్కువారు. రంగా. 1.62.

ౘరి వి. గంజి. (బ్రా - చూ. చరికుండ).
జ : చరికుండ.

చరి సం. వి. ఇ. పుం. పశువు (కల్ప).

చరి(యి)ంచు సం. స. క్రి. ఆచరించు, చేయు.
మ. ... వ్రతముల్ చరించె నధికేచ్ఛన్ గుంభకర్ణుండు ... భార. అర. 6. 278.
చం. ... రాజ్యకాంక్ష నా, మనమున లేదు సద్వ్రతము మానితవృత్తిఁ జరించువాఁడనై జనవర వచ్చినాఁడ ... భార. అను. 2. 295.
కం. ఈ దుష్కర్మం బంతయు, నేదఁగ నెల్లెడల దీని నెఱిఁగించుచు నే, వేదవిహిత విధినియతి, ద్వాదశ సంవత్సర వ్రతముఁ జరియింతున్. మార్క. 1. 140.
అ. క్రి. 1. ప్రవర్తించు.
సీ. కర్మఠుండయి రాజధర్మ మూని చరించు జనకుని విజ్ఞాన చర్య వినమె. కవిరా. 1. 153.
2. తిరుగు, సంచరించు.
ఉ. ఎవ్వతె వీవు భీతహరిణేక్షణ యొంటిఁ జరించె దోట లే, కివ్వనభూమి ... మనుచ. 2. 39.
సీ. సురకరి యీ యద్రిఁ జరియించు నేనుంగుఁ గొదమలఁ గ్రిఁబడ్డ కొదమ యొక్కొ. మార్క. 2. 97.
3. వ్యభిచరించు
కం. విడువఁదగు సతి చరించిన, విడువంగారాదు ప్రాణవిభుఁ గులసతికిన్. రుక్మా. 4. 112.

ౘరికుండ వి. (√ ౘరి) సాలెవాని గంజికుండ.
సీ. పరి పరి యచ్చులు చరకుండ యూడిత చీదు దబ్బలు దండె నాచె క్రోవి. హంస. 2. 11.

ౘరిజ వి. గీతి భేదము.
ద్వి. చరిజలు చిందులు చౌపదాల్ యోగ, పరిభాష లల్లనఁ బాడుచు మంది, చెంతలఁ జేరకేకాంత పక్షముల నంతంత నడచు నభ్యాసయోగులును. పండితా. పర్వ. 342 పొ,

చరిత సం. — చరితము (ఇది చరిత్రాదులలోనిది). (నడవడి)
కం. ధరణి ప్రజ ధర్మసుతు సుస్థిర నిర్మల ధర్మచరితఁ జేసి ... భార. ఆది. 8. 83.
మధ్యాక్కర. ... తా నేమిపుణ్య, చరితఁ బ్రవర్తిల్లె నయ్య దేవేంద్రసభ హరిశ్చంద్రుఁడు ... భార. సభా. 1. 81., ఆది. 2. 164.

చరితము సం. విణ. (అ. ఆ. అ.) 1. అనుష్ఠింపఁబడినది, ఆచరింపఁబడినది. 2. ప్రాప్తము, పొందఁబడినది. 3. జ్ఞాతము, తెలియఁబడినది. 4. గతము, కడచినది. 5. భక్షింపఁబడినది. 6. సంచరించినది. తిరిగినది. వి. అ. న. 1. గతి, తిరుగుట. 2. స్వభావము, శీలము, 3. నడవడి; నడవడిని ప్రతిపాదించు గ్రంథము, చరిత్రము.
ద్వి. ... ప్రాక్తన భక్త, చరితంబు లితిహాస సంగతి నొలయ, సంధింపు పండితు చరితంబునందు. పండితా. దీక్షా. 4 పొ.

చరితవ్యము సం. — చరణీయము.

చరితార్థము సం. విణ. (అ. ఆ. అ.) ప్రాప్తమైన ప్రయోజనము గలది - 1. కృతార్థము, నెఱవేఱిన ప్రయోజనము కలది, ఫలము నొందినది. 2. అన్వర్థము, సార్థకము.

చరిత్ర సం. వి ఆ. స్త్రీ. చింతచెట్టు. అ. న. — చరి

త్రము (చరిత్రాదులకు 'ము' వర్ణలోపము బహుళము).

(నడవడి)

(భూవలయమును)శా. ఆదిత్యాంశు సమీర దుర్గమ మహోగ్రారణ్య దేశాళితో, సాదిక్షత్త్రి చరిత్ర నేలె నజితుండై ... భార. ఆది. 4. 8.

చరిత్రము సం. వి. అ. న. 1. వృత్తము, నడవడి; నడవడిని ప్రతిపాదించు గ్రంథము.

సీ. మనుచరిత్రం బందుకొను వేళ ... పెద్దన చాటువు.

2. విహిత కృత్యము, ధర్మము. 3. వ్రతకర్మాద్యనుష్ఠానము. 4. స్వభావము.

చేరిది¹ వి. (సం. ఛర్దిః) క్రక్కురోగము.

గీ. ... క్రక్కనఁ జరిది యుం చనఁగఁ దనరు, చుండుఁ బ్రచ్ఛర్ది ... ఆం. భా. 2. 127.

చేరిది² – చెలిది.

ద్వి. తిరిసి మీరిప్పుడు తెచ్చిన చంక, చరిదిలో నింత ప్రసాదింపవలెను. ద్వి. పరమ. 7. 510 పా.

చరిష్ణువు సం. విణ. (ఉ) జంగమము, తిరుగునది, చరస్వభావము గలది.

చరుఁడు సం. వి. అ. పుం. 1. చారుఁడు, వేగువాఁడు. 2. అంగారకుఁడు.

చేరుక వి. పశురోగ విశేషము.

సీ. ... పశువ్యాధి భేదాభిధ యొప్పుచు నుండును నుంగిడి యనఁ, జరుక నా గుబుకు నా ... ఆం. భా. 2. 125.

చరుగుడు వి. ఎడ్లను గట్టి చొప్ప మొదలైనవి తీసికొని పోవునట్టి సాధనవిశేషము (శ. ర.).

చేరుము స. క్రి. చమురు, నిమురు, మెల్లగ రాచు.

వ. ... కడుపు సరిమికొనుచు జీర్ణుండయ్యె వాతాపి యనుచుం బలికి ... భా. రా. అర. 1. 81.

సీ. గంబురా యిట్టి దెక్కడ లేదు చూడుమా యని రవ కనుఱెప్పలందుఁ జరిమి. ప్రబంధ. 21.

చేరువు సం. వి. ఉ. పుం. 1. హోమార్థము వండిన యన్నము, హవ్యము. 2.హవ్యము వండెడు స్థాలి. 3. మేఘము.

చర్చ సం. వి. ఆ. స్త్రీ. 1. అధ్యయనము చేయుట, చదువుట. 2. విచారణ, చింత. 3. చందనాదుల నలఁదుట. 4. దుర్గ. 5. పుంశ్చలి, అంకుటాలు.

చర్చకుఁడు సం. విణ. (అ. ర్చికా. అ.) 1. చదువువాఁడు. 2. చర్చించువాఁడు, విమర్శించువాఁడు. 3. చందనాదులు పూయువాఁడు.

చర్చనము సం. వి. అ. న. 1. అధ్యయనము, చదువుట. 2. విమర్శించుట, విచారణ 3. చందనాదులు పూయుట.

చర్చము సం. వి. అ. పుం. కుబేరుని నవ నిధులలో నొకటి (కే. ని.).

చర్చరి సం. వి. ఈ. స్త్రీ. 1. గీతి భేదము. 2. కరధ్వని, చప్పట. 3. హర్షక్రీడ, ఉత్సాహముతో ఆడుట. 4. ఇచ్ఛకము, ముఖప్రీతికర మగు మాట. 5. తౌర్యత్రికము, నృత్త గీత వాద్యములు. 6. అరాళకేశము, నెఱి కురులు. 7. సాటోపవాక్యము, దంభ వచనము. 8. వృత్త విశేషము (వాచ.).

చర్చరిక సం. వి. ఆ. స్త్రీ. – చర్చరి.

చర్చరీకము సం. వి. అ. పుం. 1. కురులను నెఱులుగాఁ దీర్చుట; తల దువ్వుకొనుట. 2. శాకము (వృ. వి.) (మే. ని.).

చర్చరీకుఁడు సం. వి. అ. పుం. మహాకాలుఁడు (మే. ని., వాచ.).

చర్చించు సం. స. క్రి. 1. విచారించు, విమర్శించు, పరికించు.

సీ. చర్చించి చూచిన సర్వజ్ఞతా పటు ప్రౌఢిమ మరువంబు పరిమళంబు, పరికించి చూచిన నిరుపమ త్యాగలక్ష్మి విలాసము దేవతావరంబు. వరాహ. 1. 39.

(గొల్లలు) శా. నీలం జూచుచు మన్మథాస్త్రముల కున్మేషంబులై డెందముల్, సాలం గౌతుకమొంద గోవృషములం జర్చించి యాభీల కా, లాలంఘ్యోద్ధత చండ దండహతి కత్యాతంకముల్ పైకొనన్, దోలాందోళిత చిత్తులైరి ... హరి. పూ. 6. 144.

2. ఆలోచించు, పన్ను.

కం. ముందర శిఖండి నిడి సంక్రందన నందనుఁడు

సేరి గంగా తనయున్, మ్రందించెఁ గపటమున నాచంద మొకటి కర్ణునందుఁ జర్చించి రోకో. భార. కర్ణ. 1. 39.

చర్చిక సం. — చర్చ.

చర్చిక్యము సం. — చార్చిక్యము (వాచ.).

చర్చితము సం. విశ. (అ. ఆ. అ.) 1. చందనాదులచే పూయఁబడినది (దేహము మొ.). 2. విచారణ సేయఁబడినది, విమర్శింపఁ బడినది. వి. అ. న. 1. చందనాదుల పూఁత. 2. విమర్శనము.

చర్పటము సం. వి. అ. పుం. 1. చపేటము, చాఁచిన వ్రేళ్లు గల అఱచేయి. 2. పర్పటము, పాపట (వృ. వి.).

చర్పటి సం. వి. ఈ. స్త్రీ. 1. భాద్రపద శుక్ల షష్ఠి. 2. పోళి, ఒబ్బట్లు.

చర్భటి సం. వి. ఈ. స్త్రీ. హాస్యక్రీడ.

చర్మకష సం. వి. ఆ. స్త్రీ. సంబరేను (వృ. వి.).

చర్మకారి సం. వి. ఈ. స్త్రీ. 1. సంబరేను (వృ. వి.). 2. చర్మకారజాతి స్త్రీ.

చర్మకారుఁడు సం. విశ. (అ. ఈ. అ.) చెప్పులు కుట్టుట మొదలగు పని చేయువాఁడు. వి. అ. పుం. మాదిగవాఁడు, ఒకానొక సంకీర్ణ జాతివాఁడు. (జాలరికిఁ జండాల స్త్రీ యందు పుట్టినవాఁ డని పరాశరుఁడును, నిషాదునికి వైదేహియందుఁ బుట్టినవాఁడని మనువును, సూతునికి క్షత్త్రియ స్త్రీ యందు పుట్టినవాఁడని శుక్రుఁడును జెప్పిరి).
ఇక్లే: చర్మకారకుఁడు మొ.

చర్మచటకము సం. వి. అ. పుం. అజిన పత్త్రి, గబ్బిలము.

చర్మచటి సం. వి. ఈ. స్త్రీ. అజినపత్త్రి, గబ్బిలము.

చర్మచిత్రకము సం. వి. అ. న. శ్వేతకుష్ఠము, బొల్లి రోగము.

చర్మజము సం. విశ. (అ. ఆ. అ.) చర్మమున పుట్టినది. వి. అ. న. 1. రోమము, మేని వెంట్రుక. 2. నెత్తురు.

చర్మణ్వతి సం. వి. ఈ. స్త్రీ. 1. ఒకానొక నది (దీని కిప్పుడు 'చెంబల్' అని పేరు). 2. కదళి (వృ. వి.).

చర్మతరంగము సం. వి. అ. పుం. వళి, ముదిమివలన మేని చర్మమునందు కలిగిన ముడుత.

చర్మదండము సం. వి. అ. పుం. తోలికఱ్ఱ, కశ, చబుకు (హాలా. ని.).

చర్మదళము సం. వి. అ. న. కుష్ఠభేదము.

చర్మదూషిక సం. వి. ఆ. స్త్రీ. మండలాకారమైన కుష్ఠము.

చర్మద్రుమము సం. వి. అ. పుం. భూర్జవృక్షము, బుజపత్తిరి (వృ. వి.).

చర్మనాశిక సం. వి. ఆ. స్త్రీ — చర్మదండము.

చర్మపత్త్రి సం. వి. ఆ. స్త్రీ. — తోలువంటి ఱెక్కలు గలది - గబ్బిలము.

చర్మపాదుక సం. వి. ఆ. స్త్రీ. పాదరక్ష, చెప్పు.

చర్మప్రభేదిక సం. వి. ఆ. స్త్రీ. ఆరె, చెప్పులు కుట్టు సూది.

చర్మప్రభేదిని సం. వి. ఈ. స్త్రీ. — చర్మప్రభేదిక.

చర్మప్రసేవిక సం. వి. ఆ. స్త్రీ. భస్త్ర, కొలిమితిత్తి.

చర్మము సం. వి. అ. న్. న. పలక, డాలు (వాచ.). న్. న. త్వక్కు, తోలు.

చర్మముండ సం. వి. ఆ. స్త్రీ. దుర్గ.

చర్మయష్టి సం. వి. ఇ. స్త్రీ. కశ, చబుకు.

చర్మరి సం. వి. ఈ. స్త్రీ. పండునందు విషము గల యొకానొక లత (ఇది స్థావర విషములలో చేరినది).

చర్మరువు సం. వి. ఉ. పుం. మాదిగవాఁడు, తోలు పనివాఁడు (త్రి. ని.).

చర్మళము వి. కటాసనము, చదర.
గీ. ... కటాసనము చదరక యనఁగఁ జర్మళ మనఁ దనరు. ఆం. భా. 2. 165 (ప్రాంతప్రతిపా.).

చర్మవాద్యము సం. వి. అ. న. తోలితో మూయఁబడిన ముఖము గల వాద్యము (మద్దెల మొ.).

చర్మవృక్షము సం. వి. అ. పుం. భూర్జవృక్షము, బుజపత్తిరి (వృ. వి.).

చర్మసంభవ సం. వి. ఆ. స్త్రీ. పెద్ద యేలకి (వృ. వి.).

చర్మారుఁడు సం. వి. అ. పుం. మాదిగవాఁడు, తోలు పనివాఁడు.

చర్మావకర్త సం. వి. ఋ. పుం. – చర్మకారుఁడు.

చర్మావకర్తి సం. వి. న్. పుం. – చర్మకారుఁడు.

చర్మి సం. విణ. (న్. ఈ. న్.) 1. చర్మము కల వాఁడు. 2. చర్మికుఁడు, డాలు ధరించినవాఁడు. వి. న్. పుం. 1. భూర్జ వృక్షము, బుజపత్తిరి (వృ. ని.). 2. అరఁటి (వృ. ని.). 3. భృంగిరిటుఁడు (కే. ని.).

చర్మికుఁడు సం. విణ. (అ. ఆ. అ.) – చర్మి.

చర్య సం. వి. ఆ. స్త్రీ. 1. తిరుగుట. 2. గతి, గమనము. 3. నడవడి. 4. పరివ్రాజకాదుల వ్రతకర్మాద్యనుష్ఠానము. 5. ఆచారము. 6. తినుట.

చర్యము సం. విణ. (అ. ఆ. అ.) 1. అనుష్ఠింపఁ దగినది. 2. తిరుగఁ దగినది. 3. తినఁ దగినది. వి. అ. న. 1. తిరుగుట. 2. నడవడి.

చర్వ సం. వి. ఆ. స్త్రీ. చర్వణము, నములుట.

చర్వణ సం. వి. ఆ. స్త్రీ. – 1. చర్వణము. 2. నల్ల ఈఁగ (వై. ని.).

చర్వణము సం. వి. అ. పుం. న. 1. నములుట. 2. కొంచెము కొంచెముగా త్రాగుట. 3. శృంగారాది రసము లనుభవించుట.

చర్వణీయము సం. – చర్వ్యము.

చర్వించు సం. స. క్రి. నములు.

వ. ... మిస మిస మెఱయు సస్యంబు లాస్యంబులం జర్వించి గర్వించి అంకెలు వేయు జింకలును ... చిత్రభా. 3. 135.

చర్విత చర్వణము సం. వి. అ. న. నమలిన దానినే నములుట; చేసినదే చేయుట. 2. రోమంథము, నెమరు వేయుట.

చర్వితపాత్రము సం. వి. అ. న. పతద్గ్రహము, తమ్మ పడిగము.

చర్వితము సం. విణ. (అ. ఆ. అ.) 1. నమలఁబడినది. 2. ఆస్వాదింపఁబడినది, అనుభవింపఁబడినది.

చర్వితవ్యము సం. – చర్వ్యము.

చర్వ్యము సం. విణ. (అ. ఆ. అ.) 1. నమలఁదగినది. 2. ఆస్వాదింపఁదగినది.

చేఱచు స. క్రి. 1. అఱచేతితో కొట్టు; కొట్టు.

కం. చఱచి యొక చేతఁ గూర్మముఁ, బెఱచేత గజంబుఁ బట్టి పెనఁచి ఖగేంద్రుం, డిఱికికొని గగన వీథిం, బఱచె వియచ్చర విమాన పంక్తులు దూలన్. భార. ఆది. 2. 69.

(చంద్ర కిరణములు) సీ. పొదుపు గుబ్బలి నెలపురిటింటి యుడుపునఁ జఱచిన గందంపుఁ బట్టలనఁగ. పారి. 2. 38.

కం. ఇయ్యకొని నగరు గట్టుచు, నయ్యెడ నొక చేగదూల మది ప్రక్కలుగా, వ్రయ్యుటకు నాడకాడకుఁ, జయ్యనఁ గీలములు గాఁడఁ జఱచిన పిదపన్. నా. పంచ. 1. 88.

వ. ... తలలు విసరుటయు నోరు దెఱచుటయుఁ గేలు సఱచుటయుఁ దక్క మిక్కుటం బగు నక్కోలాహలంబున నేపాటియుం బాట వినరాక మూఁకగట్టిన భాగవత జాతంబు లేతేర ... ఆము. 4. 35. (కేలు చఱచుట – చేతులతో తాళము వేయుట).

గీ. ... తన కున్నరూపు, నెఱయఁ జెప్పిన విని కేలు చఱచికొనుచు, నఱమ పాఱుండు ప్రక్కలు విఱుగ నగుచు. కు. సం. 7. 850. (కేలు చఱచు– చప్పట్లు కొట్టు).

చం. ఎదురుగ వచ్చె హేమరథ మెక్కి కృతాంతుఁడు ... ముదిరనినాదముం జఱచి ముందటి చక్కటి దివ్యదుందుభుల్, మృదుల గభీరనాదములు మిన్నులు ముట్టఁ జెలంగుచుండఁగన్. కాశీ. 3. 142 (ఇట ఔపమ్య ద్యోతకము).

2. సాఁగఁగొట్టు.

సీ. ... మాధవుఁ డనెడి కమ్మరి ... మొగడ లన్ములుకుల మొనలు చఱచు. అ. కొలిమి యొక్కొ యనఁగ ... పచి పూచియున్న యీ యశోక మహీరుహంబుఁ గంటె మాళవాధినాథ (వీరేశ. కవుల చరిత్ర. 1. భా. 295 పొ. చిమ్మపూఁడి అమరేశ్వరుని సీసము).

సీ. ఇటు: లుండ వలదా చెలి సోగవగ చూపు మెఱుఁగు వెన్నెల ఱేకుచఱచినటుల. రా. వి. 4. 93. (ఱేకుచఱచు – ఱేకుగా సాఁగఁగొట్టు.).

సీ. కొలఁదిగాఁ జఱపించుకొని ఠమ్ము కడియ మంచొక పెఱపతిచేతి కొసఁగె నొకతె. రా. వి. 3. 15.

3. ఆస్ఫాలనము చేయు.

(అశ్వము యొక్క) వ. ... కందంబుఁ జఱచి మొగంబు దుడిచి ప్రస్తుతులఁ గుస్తరించి ... మనుచ. 4. 115.

కం. గొబ్బున లేచి బుజంబులు, దబ్బునఁ జఱచుకొని బల్లిదపు దిట మెసఁగన్. నీలా. 3. 62.

4. వాయించు.

వ. ... ప్రస్థానభేరి సఱవం బంచిన ... భార. ఉద్యో. 4. 115.

గీ. ... ధళంధళా రవము రత్న, సాను గుహలఁ బ్రతిధ్వను లీన విజయ, పటహ పటలంబు చఱపించి పటురయమున. వరాహ. 3. 26.

5. ఆక్రమించు.

గీ. దొడ్డ వయసున శీతాంశుఁ డొడ్డగిల్లెఁ, దఱపి చంద్రాతపము నేల చఱచి కాయ, వంత దుంపిల్లి వెన్నెల వగచి పగచి, గంధవతిపట్టి యొకభంగిఁ గన్ను మోడ్చె. భీమ. 2. 46.

6. (పందెము) ఒడ్డు, వేయు.

గీ. పన్నిదము సఱుమని తెగఁబాఱి పలికె. భార. అను. 1. 190.

7. తుడుచు.

గీ. చరణములు కేలు గడిగి ముచ్చట్లు చఱచి, పీఠమున నుండి కాళ్లు దాఁ బృథివి మోపి, యర్థి నాపోశనమును బ్రాణాహుతులును, గొని గృహస్థుఁడు మౌనియై కుడువ వలయు. విజ్ఞా. ఆచా. 67.

అ. క్రి. 1. మించు, అతిశయించు.

గీ. అగ్నియును మారుతంబు ననాదియైన, మైత్రి నేఁడ కాఁజూపఁగ మసఁగెనొక్కొ, కాక యిట్టి వేసవి యెండుఁ గలదె యనుచు, జనులు బెగడొంద గాడ్పుతోఁ జఱచె నెండ. హరి. పూ. 6. 34.

కం. ఉఱు ముఱిమి మూల గాడ్పులు, చఱచి విసరఁ జొచ్చె మదనసంహారు దెసఁ గ్రొ, మ్మెఱుఁ గుద్భవించె ... హర. 2. 17.

వ. ... సముల్లోల కల్లోల హల్లీసక ప్రభూత ఝంఝానిలంబులు చఱచి కొట్టినం గూలువారును ... వరాహ. 7. 59.

2. కొన్ని పదముల కనుప్రయుక్తమై 'కలదియగు' అను నర్థ మిచ్చును.

వెఱచఱచు.

కం. వెఱచఱవఁ బట్టికొని వడిఁ, జఱచి జరాసంధు నొడలి సంధుల యెమ్ముల్, విఱిచి వధియించి యార్చెను, వఱలఁగ భీముఁడు భువనవలయం బద్రువన్. భార. సభా. 1. 211. (ప్రాఁతప్రతిపా.).

ఉప్పు చఱచు.

ద్వి. మడుపులు పసుల కాల్మడి నుప్పు చఱచె. అ. మ. క. 1. 44 పా. 22 పం.

బూదిచఱచు.

ఆ. కడఁగి మేన బూదిఁదుడిచిన విధమున, ముణిఁగి నరసియున్న ముదుక శిరముఁ, గోర బూది చఱచు కూష్మాండ ఫల భాతి, వెదకి కాలుఁ డనుభవింపకున్నె. వాసిష్ఠ. 1. 124.

జ : చఱపు, చఱపుఁ బిడుక.

చఱపు వి. (√ చఱచు) 1. అఱచేతి దెబ్బ.

(వ్యవ.) వానిని రెండు చఱపులు చఱచినాఁడు.

2. ఱేకు.

సీ. బంగారు చఱపుల పస మించు తముల, పాకుల మావటాలు కొండలుగ వైచి. కళా. 7. 60. (చి. ని., శ. ర. పా.).

చఱపుఁబిడు (డ) క వి. (చఱపు + పిడుక) గోడ మున్నగు వానిపై చఱచిన పిడుక (శ. ర.).

చఱి – చఱియ. వి. (క. సఱి. త. చరివు) ప్రపాతము, భృగువు.

సీ. ఉర్వీధరంబుల నొప్పెడు జేవుఱుఁ జఱుల కాంతికి నును మెఱుఁగు వెట్టి. గీ. ... పూర్వశిఖరి మీఁదఁ బొడిచె నినుఁడు. భార. ఉద్యో. 2. 114.

ఆ. ...దుర్వార తృష్ణ త,న్నిరసనంబు మేలు నరులు జుంటి, చవియ కాని నెగులుఁ జఱి రయంబున నెక్కి, తారు విఱుగఁ బడుటఁ దలఁప లేరు. భార. శాం. 6. 73.

కం. చఱినుండి తొలఁగ నుఱికెడు, నెఱసింగపుఁ గొదమవోలె ... హరి. పూ. 7. 105., ఆం. భా. 2. 30.

చఱియ – చఱి.

గీ. ... ఉడుపకుక్కలు ... ఉడుముల గ్రహింపఁ బుట్టలకడలఁ బొదల, గిరుల చఱియలఁ బసివట్టి తిరుగుచోట. మనుచ. 4. 51.

సీ. ... చఱి చఱియ పడకు పణకన, నెగడుఁ బ్రపాతంబు ... ఆం. భా. 2. 30.

చల సం. వి. ఆ. స్త్రీ. 1. లక్ష్మి (మే. ని.). 2. మెఱుపు. 3. పుంశ్చలి, ఱంకుటాలు (కే.ని.). 4. సిహ్లక మను గంధ ద్రవ్యము (వాచ.).

చలచంచువు సం. వి. ఉ. పుం. - చలించు ముక్కు గలది - చకోరము, వెన్నెల పులుఁగు.

ౘలౘల వి. 1. ద్రవ పదార్థముల పలుచఁదనమును దెలుపుటయం దగు ననుకరణము.

గీ. అంతఁ జలచల పిద పిద మనుచు ననిచి, కలలి మై విప్పు వాఱుచు గరుడు గట్టి, తల దలిర్పఁగ గర్భమై తరతరంబ, నెలమసలెఁ జీరచిక్కె నన్నె లంత కథిప. కృ. శకుం. ౩. 144.

జ : చంచలన.

2. సల సల. నీరు మొదలగునవి మఱుగుట యం దగు ధ్వని కనుకరణము.

ద్వి. జలరాశి వర్గంబు చల చల మఱిగె. ద్వి. పరమ. 2. 114 పొ.

ౘలౘలన విణ. (√ ౘల ౘల) ద్రవరూపము గలది.

కం. చల చల నై పిదపిద నై, కలలం బై కరుడు గట్టి గళనాళముతోఁ, దల యేర్పడి గర్భం బై, నెల మసలెంజీరచిక్కె నెలఁతకు నధిపా. భాగ. 8. 493.

చలత్ సం. శత్రి. చలించుచున్న.

చలత్పూర్ణిమ సం. వి. ఆ. స్త్రీ. చలించుచున్న పూర్ణిమనాఁటి చంద్రుని వంటిది - చంద్రకమీనము, ఒక జాతి చేఁప.

చలదంగము సం. విణ. (అ. అ, ఈ. అ). చలించుచున్న అవయవములు గలది. అ. వి. పుం. ఒక జాతి చేఁప.

చలదళము సం. వి. అ. పుం. చలించు ఆకులు గలది- అశ్వత్థము, రావి (వృ. వి.).

చలనకము సం. వి. అ. న. చండాతకము, వేశ్యలు నృత్యసమయమున ధరించు చల్లడము.

చలనము సం. విణ. (అ. ఆ. అ.) 1. వణఁకునది; చలించునది. 2. వణఁకించునది; (శాఖ మొ. వానిని) కంపింప జేయునది. వి. అ. పుం. 1. చరణము, కాలు. 2. హరిణము, జింక. న. 1. చలించుట; వణఁకుట. 2. (శాఖ మొ. వానిని) కంపింపఁ జేయుట; వణకించుట. 3. గతి. తిరుగుట.

చలని సం. వి. ఈ. స్త్రీ. 1. వారి, ఏనుఁగును కట్టెడు గొలుసు. 2. వేశ్యలు నృత్య సమయమున తాల్చు చల్లడము, చండాతకము.

ౘలపకారము వి. (చలము + కారము - ఇది 'నుడికారము' వంటిది) 1. పట్టుదల, అభినివేశము (చూ. చలపకారి.). 2. మాత్సర్యము.

వ. ... అప్పుడు దుర్వాసుండు శర్వాణీపతికి దండప్రణామంబు లాచరించి చలపకార మొందక ఛాందోగ్య శ్వేతాశ్వతరాద్యుపనిషదర్థ గర్భితంబులైన బహువిధ స్తోత్ర సందర్భంబుల నమ్మహాదేవుం బ్రస్తుతించె ... కాశీ. 7. 37. (శ. ర. పా.).

ౘలపకారి విణ. (చలపకారము + ఇ) చలము గలవాఁడు, పట్టుదల గలవాఁడు.

గీ. సాంబు నడఁచినదాఁక వ్రతంబుపట్టి, జలజసంభవ తనయుఁడు చలపకారి, ద్వారవతి కేఁగుదెంచె ... కాశీ. 6. 9.

ౘలపట్టు అ. క్రి. (చలము + పట్టు) చలము కలది యగు. 1. పట్టుపట్టు, అభినివేశము గలవాఁడగు.

ద్వి. సీతకై చలపట్టి సేతువు గట్టి, పంతక దశకంఠు పది తలల్ గొట్టి. రం. రా. బాల. 6 పొ. 3 పం.

కం. మన యభిమత ఖేలనములు, మనమున సైరింప కెన్ని మాయ లకట యే,దనుజుఁడొకో మాత్సర్యం, బొనరఁగఁ జలపట్టి పన్ను చున్నాఁడు గడున్. కళా. 3. 246.

2. మాత్సర్యవంతుఁడగు.

సీ. చలపట్టి యశ్వరాశ్వములఁ దొంగిలి పోవు వాసవుండే రౌరవమునఁ గూలె. దశా. 10. 54.

సీ. చలపట్టి వెస నిశాచర వృత్తిని సదాళి తేజంబు లడఁచు నిందితుఁడు వీఁడు. బిల్హ. 3, 65.

ౘలపాది – ౘలమరి. విణ. (√ ౘలము - క. చల వాది) 1. పట్టుదల గలవాఁడు.

కం. చిగురాకడిదపు ధారను, జగములఁ బరవశము సేయు చలపాదికి దొడ్డగు నుక్కడిదంబునఁ దన, పగతుం దెగ వ్రేయు టెంత పని చింతింపన్. భాగ. 10 ఉ. 22.

సీ. చలపాది యనఁగను సంకల్ప సాధియా...ఆం. భా. 3. 26.

2. మాత్సర్య శీలుఁడు; దుష్టుఁడు.

గీ. అనినఁ జలపాది యై పాదపాగ్రగణ్యుఁ, డిట్లనియెఁ దైర్థికుం డౌర యిట్టివేఁ, వీరి కలహంబు కతమున వెఱపు లేక, యుండఁ గల్గెఁ గదా యని యూఁకొనంగ. శుక. 3. 466.

గీ. ఉమ్మెఱుఁగుఁ బోఁడి పుక్కిటి తమ్మలమున, బుగులుకొను వాసనయుఁ గొనిపోయి సంక్తి, ముఖుని యాసలు సఫలత మొనయ నెదురఁ, బెట్టుఁ జలపాది తెమ్మెర పిన్నవాఁడు. ఉ. రా. 4.184.

ఉ. అక్క యిదేమొ కాని తెలియంబడ దాతఁడు వీథివెంట బల్, టక్కులతోడ రాఁబొదిగిటన్ నిలువంబడి తొంగి చూచుచోఁ, దక్కిన చేష్ట లున్నవె గదా మఱి యెక్కడ నుండి వచ్చునో, పక్కున వచ్చునమ్మ చలపాది మిటారపు నవ్వు తొక్కటన్. కువల. 5. 32.

ౘలపాదితనము వి. (చలపాది + తనము).

(పట్టుదల, అభినివేశము)

సీ. మాటికి మాటికి మగనితో మొండొడ్డి చలపాది తనమున నలిగియుండు. శశాం. 4. 32.

చం. పనివడి వారితోడఁ జలపాదితనంబు వహింప నేల పైకొని, చనెనేని త్రొక్కటము గూడును ... రంగా. 2. 229., చంద్రా. 4. 249.

ౘలపొడుచు అ. క్రి. (చలము + పొడుచు) చలము గొను, దుష్టమగు.

కం. చలపొడిచి అంకెలిడుచును, బలుమఱు ముంగాళ్లఁ ద్రవ్వి బలువిడిఁ బసికాఁ, పులఁ గ్రుమ్మి విడుచుఁ బైకొని, పొలమంతయు నవియె యగుచుఁ బొగరు సెలంగన్. నీలా. 2. 56.

ౘలపోరు అ. క్రి. (చలము + పోరు) చలముతో పోరాడు.

మ. ... తమో,రజముల్ సత్త్వ గుణంబుఁ బట్టి చలపోరం జూచు చందంబునన్. ల. వి. 1. 114.

ద్వి. వానితోఁ జలపోర వాని నేఁబట్టి, పూని జూదం బాడ బుద్ధిఁ బుట్టించి. ద్వి. నల. 2.690.

చలమంచము సం. వి. అ. పుం. ఊఁగు మంచము, ఉయ్యాల మంచము.

ౘలమరి విశ. (చలము + అరి) చలము గలది.

(చలపాది, మాత్సర్యశీలుఁడు)

చం. అలికుల వేణి యిట్లు పర్యాంక బిసాంకుర పన్నగాలికిన్, జలమరి చల్లగాలికిని ... లోఁగి ... వసు. 3. 112.

ౘలము వి. (దీనికి వృత్తిలో హల్లు పర మగునపుడు 'ము' వర్ణము ప్రాయికముగ లోపించును ఉదా: చలపోరు, చలముకొను మొ). 1. అభినివేశము. పట్టుదల.

సీ. చలము వచ్చినఁ జొత్తు జలరాశిలోనైన నగము పైబడినను నానుకొందు. ఉ. హరిశ్చ. 2. 71.

గీ. సమ్మతింపుము నామాట చలము మాని. నైష. 4. 75.

2. మాత్సర్యము, ఈసు, ఇతరుల మేలు చూచి సహింపలేకుండుట; దౌష్ట్యము (చూ. చలపొడుచు.).

చం. చలమునఁ జెప్పుమాటలు నిజం బని కానక కన్నపట్టి నిర్మలు వధియించె నెంత దయమాలిన వాఁడని లోకు లాడరే. సారంగ. 3. 66.

జ: చలపకారము, చలపకారి, చలపట్టు, చలపాది, చలపాదితనము, చలపొడుచు, చలపోరు, చలమరి, చలముకొను.

చలము సం. విశ. (అ. ఆ. అ.) కదలునది; అస్థిరము, నిలుకడలేనిది. వి. అ. పుం. 1. కంపనము, చలనము వణకు (మే. ని.). 2. గాలి. 3. పాదరసము. 4. సిహ్లక మను గంధద్రవ్యము, చిల్లమడ్డి (కే.ని.).

ౘలముకొను అ. క్రి. (చలము + కొను) చలము కలిగి యుండు.

(పట్టుపట్టు)

చం. ... చలముకొనంగ నేల శుభసంగమనం బెడసేఁత కృత్యమే. భార. మహా. 54.

గీ. దందశూకంబు కలలోనఁ దరుణిఁ గూర్చుఁ, గాంత కలలోన దందశూకంబు నునుచు, నెట్టి వేడుకకాఁడొ రత్నేశ్వరుండు, జంపతులఁ జేయుదాఁకను జలముకొనియె. కాశీ. 6. 172., భాగ. 3. 642., విప్ర. 3. 64.

చేలవాది వి· చావు సమాచారము చెప్పువాఁడు. (బ్రౌ., శ. ర.).

చలాచలము సం. విణ. (అ. ఆ. అ.) 1. చలము, చలించునది. 2. చలించునదియు చలింపనిదియు నైనది, చర స్థిర రూపమైనది. వి. అ. పుం. కాకి.

చేలాచేలి వి. 1. అతిత్వర, మిక్కిలి వేగము.

చం. అవి గని ఋత్విజుల్ విముఖులై సురలార బలోద్ధతుఁడు దా,నవుఁ డొకఁ డేఁగుదెంచె సవనంబున భాగము లాహరింప న,న్న విని చలాచలిన్ విబుధనాథులు దక్షునితోడఁ జెప్పినన్, బవరము చేసి తద్దనుజుఁ బట్టుఁడు నావుడు వారు నుగ్రతన్. వరాహ. 5. 111.

2. మిక్కిలి కదలిక.

ఉ. అప్పుడు కామరూపి మహిషాసురుఁ డేనుఁగు నెక్కి సన్నడోల్, చప్పుడు దేఁగకుప్పలు చలాచలిఁ బొందఁగ దాడివెట్టి ... వరాహ. 11. 60.

(ఈ పదము వరాహ పురాణములో మాత్రమే కనఁబడు చున్నది).

చేలాడము – చేల్లడము. వి. సగము తొడ వఱకు తొడిగికొనెడు లాఁగు.

సీ. ఁకపు సాంబ్రాణి వార్లాడాచలాడంబు చిఱుత మీసపు నేత చిఱుత దట్టి ... గీ. ... అలరఁ గఱకునా నెఱుకు నాయకుఁ డొకడు, పొడగనఁగ వచ్చెఁ గొలువున్న పుడమితేని. చంద్రా. 2. 38.

చలాతంకము సం. వి. అ. పుం. వాతరోగ విశేషము (వాచ.).

చేలి వి. (క. చలి) 1. శైత్యము, చల్లదనము. ఆం. భా. 1. 80.

2. శీతబాధ.

(వ్యవ.) నాకు చలిలేదు.

సీ. ... ప్రాప్త శిశిరానిలంబులఁ జలి వట్టి వణఁకుచు ... నైష. 7. 123.

3. శీతకాలము.

శా. ప్రావారాజివరాజిఁ గంబళతతిన్ బట్టాంబరాళిన్ దయాం, ప్లావస్నిగ్ధమతిన్ జలిన్ గృపణవిప్రశ్రేణిపైఁ గప్పుఁ బో,యేవాఁ డేనియుఁ బౌండరీకమహి వాఁ డిందుప్రభా కందళ, శ్రీవిభ్రాజి యశంబులం బొదువు ధాత్రీ దిఙ్నభస్సీమలన్. పాండు. 2. 88.

4. భయము.

కం. చలి విడిచి జారశేఖరు, కలయిక చవి మరగి తెరువు కాపెట్టుక ని,చ్చలు లేనిపనుల నెన్నే, నల వఱుచుక యుండు విరహ మగ్గల మైనన్. హంస. 2. 110.

కం. వేడుక పుట్టెడు విన నా,తోడు సుమీ చెప్ప కున్న దోషము లేదే, చేడియఁ బోయితి వనఁ జలి వీడి కృషీవలుఁడు నవ్వి వెలఁదికి ననియెన్. వేం. పంచ. 4. 464., నిరం. 2. 17.

విణ. చల్లనైనది, శీతము.

గీ. చల్లన యువం బిగం బీము చలిమిరి చలి, జలుబు సీతివతాళింపు చలువ యువక, యనఁగ శీతంబు గుణిగుణాఖ్యలఁ దగు హర. ఆం. భా. 1. 80.

చలిపండ్లుపడు – అతి శీతస్పర్శచే దంతములు జివ్వని లాగు; పుల్లని పదార్థములు తినుటచే పండ్లు పులియు.

చం. జలధర ముప్పుతోఁ బులు సొసంగు రసం బని యప్పయోధి నిం,పొలయఁగఁ గ్రోలి పై దధిపయోధియుఁ గ్రోలఁగఁ బ్రాఁచి దాటఁ బె,న్పులుసుఁ గరుడ్లఁ గ్రాఁయ నవె పో వడగండ్లన రాలెఁ గానినాఁ, డిలఁబడు వానిఁ దిన్నయప్పుడే చలిపండ్లు వడఁగ నేటికిన్. ఆము. 4. 116.

చలిమంట – చలికాచుకొనుటకు వేసెడి మంట (వా.).

చలికాలఁ ద్రోచి విడుచు – చల్లని కాలితో త్రోసి వదలు; చూచియుఁ జూడనట్లు పోనిచ్చు.

కం. వల పెక్కడ లేదా యీ, యలికుంతల తలనె వేగెనా యేఁచ కిఁకం. జలికాలఁ ద్రోచి,విడువుము, చెలి మిక్కిలి మనసు పేద శీతలపాదా. విజ. వి. 3. 50.

చలినట్టు పట్టి – వాయు పుత్రుఁడు, (క) హనుమంతుఁడు.

కం. చలినట్టు పట్టి బలు గు,బ్బలి యొక్కటి దెచ్చి వానిపై వ్రేయుడు న,త్తులువ మొనవాలుచే న,బ్బలియుని యెద బొడిచి సొమ్మపాలుగఁ జేసెన్,

అచ్చ. రా. యు. 239.

(చ) భీముఁడు.

జ : చలికప్పడము, చలికాఁపు, చలికారు, చలికూఁకుడు, చలికూడు, చలికొండ, చలికొండ కూఁతురు, చలికొండ కొడుకు, చలిగరువు, చలిగాడ్పు, చలిచీమ, చలిదాయ, చలిది, చలిదీఱు, చలినట్టు, చలినెల, చలిపందిరి, చలిపని, చలిపిడుగు, చలిమందు, చలిమల, చలిమిరి, చలిమిరిమల, చలియిక్క, చలియిసుక, చలివఁద్రి, చలివిందల, చలివెంద్ర, చలివెలుఁగు, చలి వేందల, చలివేంద్ర మొ.

చలించు సం. అ. క్రి. కదలు.

ఉ. ... మహోగ్ర కోపశిఖి చిత్తమున న్నెగయంగ నుత్పత,ద్భాసుర పక్ష మారుతము పర్వతకోటిఁ జలింపఁజేయ ని,శ్వాసమహానిల క్షుభిత సాగరుఁడై వెసఁ గందరుండు గై,లాసనగేంద్ర కందరములన్ దనుజాధము రోసి యొక్కెడన్. మార్క. 1. 35.

ౘలికప్పడము వి. (చలి + కప్పడము) శీతబాధను బోఁగొట్టెడి వస్త్ర విశేషము.

వ. ... చీనీలు సేలువలు కబ్బాయిలు నడికట్లు చాదరులు పాసావళులు తగటి పాగలు చలికప్పడంబులు ... ప్రబంధ. 605.

రగడ. సకళాతులుం దెలుపు చలికప్పడంబులును, హొంబట్టులోడీలు ... హంస. 5. 356.

ౘలికాఁపు వి. (చలి + కాఁపు) కప్ప.

సీ. ... దాఁటరి చలికాఁపు కప్ప యనఁగ భేక మొప్పు ... సాం. ని. తిర్య. 83.

ౘలికారు వి. (చలి + కారు) శిశిరర్తువు.

సీ. ... శిశిరర్తు వౌను జలికా రని యన గ. ఆం. భా. 1. 66.

ఇష్లే : చలితటి మొ.

ౘలికి – చేడికి. వి. మల్లబంధ విశేషము.

సీ. చలికి పట్టినమును సన్నపు విన్నాణములు దొరఁకొన్నను ముట్టికొనఁడు. భార. విరా. 2. 15. (విన్నాణములోని శ. ర. పా. 'జళికి' ముద్రి. 'జలికి' ప్రాఁత ప్రతిపా. 'జవికి పట్టినప్పుడు – జబ్బ పడి పట్టుకొన్నప్పుడు' అని భా. ల. వ్యా. ఇంకను విచార్యము).

ౘలికూఁకుడు వి. (చలి + కూఁకుడు) అడవికుంకుడు మ్రాను (చి. ని.).

ౘలికూడు వి. (చలి + కూఁడు) చలిది, పర్యుషితాన్నము.

గీ. చిల్లకోలలు చలికూళ్ల చిక్కములును. ప. చ. 2. 53.

ద్వి. చలికూటిపై వెన్న సారంగధరుని, మనసు గరంగదు ... ద్వి. శ. సా. 1. 27 పొ. 12 పం.

ౘలికొంత వి. (చలి + కొండ) హిమవత్పర్వతము.

సీ. చలికొండ వెలిగట్టుచాయల గిలుబాడి కొండెంపుఁ దపసిఁ గైకొనక చెలఁగి, గీ. ... పాఁపరాయఁడు నెగడె నీ ప్రాంతమందు. చిత్రభా. 5. 10.

ఇష్లే : చలిగట్టు మొ. ఉ. రా. 5. 173.

ౘలికొండ కూఁతురు వి. (చలికొండ + కూఁతురు) హిమవంతుని కూఁతురు, పార్వతి. వీర. 2. 65.

ౘలికొండ కొడుకు వి. (చలికొండ + కొడుకు) హిమవంతుని పుత్రుఁడు, మైనాకుఁడు. ఇందు. 5. 39.

ౘలిగరువు వి. (చలి + గరువు) లోపల ఇసుకయు గులక రాళ్లును గల నల్లమట్టినేల (బ్రౌ – 'మీఁద ఇసుక గల జాతిపాఱు నేల' అని. శ. ర.).

ౘలిగాడ్పు వి. (చలి + గాడ్పు) శీత వాయువు; మలయ మారుతము.

గీ. అధిక తాప పరీతాత్ముఁడైన నాకు, నెట్లు వచ్చితి చలిగాడ్పు నట్లు నీవు. నైష. 2. 28.

శా. అచ్చంపుం దెలినిండు వెన్నెలలతో నజ్జాతి వచ్చెంగడున్, పొచ్చెంబచ్చని వింటిజోదు చలిగాడ్పేతెంచె ... వసు. 4. 24.

ౘలిచీమ వి. (చలి + చీమ) చెమ్మనేల యందుండు చీమ - ఒక విధమైన నల్లచీమ.

సీ. చలిచీమ నేనియుఁ జాఁ ద్రొక్కఁగాఁ జాలఁ డేరీతి గెల్చెనో వైరివరుల. నరస. 2. 5.

కం. బలవంతమైన సర్పము చలిచీమల చేతఁ జిక్కి

చావదె సుమతీ. సు. శ. 87.

చలితము సం. విణ. (అ. ఆ. అ.) 1. కదలినది. 2. వడఁకినది. 3. కదలింపఁ బడినది. 4. వడఁకింపఁ బడినది. 5. గతము, పోయినది. 6. ప్రాప్తము, పొందఁబడినది. 7. జ్ఞాతము, తెలియఁబడినది. వి. అ. న. 1. కదలుట. 2. వడఁకుట. 3. కదలించుట 4. వడఁకించుట. 5. గతి, పోవుట. 6. ఒక విధమైన నృత్యము.

చలిదాయ వి. (చలి + దాయ) సూర్యుఁడు.

గీ. ... చలిదాయ ప్రొద్దు నాఁ బేళ్లు దనరు, లోక బాంధవునకు ... సాం. ని. దేవ. 9.

చలిది – చల్ది. వి. (చలి + అది - అని శ. ర.). పర్యుషితాన్నము, శీతాన్నము; ప్రాతరాహారము.

సీ. ... చలిది నా శీతాన్న సంజ్ఞ దనరు. ఆం. భా. 2. 257.

చం. ... చిక్కమునన్ సొరకాయబుఱ్ఱలోఁ, జలిదియు నుంచి బంధు జనసంతతి దర్శన భీతి లోఁగుచున్. శుక. 3. 248.

సీ. చిప్పకూఁకటి రేఁక నొప్పు నొఁదల మీఁదఁ జలిది చిక్కము వింత చెలువు గులుక. ఘటికా. 1. 128.

కం. బలుపు టురిఁ జిక్కి పేరాఁ, కలితో రేయెల్ల నున్నకతమున నీకుం, జలిది పలసి పిలిచెద విటు, వలయునె నీపలుకు నమ్మి వత్తునె చేరన్. భార. శాం. 3. 233.

చలిది గట్టించి త్రిప్పు – ఒక చోటనైనను నిలువ వీలు లేకుండునట్లు త్రిప్పు.

సీ. పూవుబంతులు రువ్వ పొఁలతుల తెలినవ్వు కలికి వెన్నెల క్రొవ్వు గనుట యొకటి, గీ. గాని మఱి యేమి వల దని కంకణంబు, గట్టుకొని నిల్చు పతి దృష్టి గ్రమ్మఱించి, చలిది గట్టించి త్రిప్పె నిస్తుల సువస్తు, నవ్య సంతోషకర మగు నాగపురము. కువల. 4. 132.

చలిదిమూట వి. (√ చలిది) 1. చలిదియన్నపు మూట. 2. చిట్టాముదము (శ. ర.).

చలిదీఱు అ. క్రి. (చలి + తీఱు) భయము తీఱు.

గీ. ఇవ్విధంబునఁ జలిదీఱి యుంటి పనులు, నూఱు నటు వెట్టి వల్లభు నోరుఁ గొట్టి, యెల్లసొమ్ములు జారుల కెదురు వెట్ట, సాఁగె నిచ్ఛా విహార నిశ్చలత మీఱ. శుక. 3. 353.

చలినట్టు – చలియుక్క వి. (చలి + నట్టు) వాయువు, గాలి.

కం. కలువల దాయయు నగ్గియు, నెలయును గేస్తుండుఁ జదలు నేలయు నీరున్, జలినట్టును రూపులుగాఁ, బొలుపొందెడు వన్నెకాఁడ బూచుల ఱేఁడా. అచ్చ. రా. బాల. 215., ఆం. సం. దేవ. 22.

చలినెల వి. (చలి + నెల). శిశిరర్తువులోని యొకానొక నెల (మాఘము లేక ఫాల్గునము).

గీ. మడత పసిమిడిగిం జెముల్ మంజడిజిగి, దోమ తెరమంచములు హసంతులు జవాది, యగరు సిరులు చిన్నెలు గాఁగ నతఁడు గడపెఁ, జలి నెలలు తద్వధూ కుచ శరణుఁ డగుచు. కళా. 7. 181.

చలిపందిరి (లి) వి. జౌ. అనా. (చలి + పందిరి) ప్రప, త్రాగుటకు మంచినీళ్లు పోసెడి పందిరి.

కం. చలిపందిరులును సత్త్రం,బులుఁ బెట్టించెను దటాకములు దేవగృహ, మ్ములుఁ గల్పించెను బంధుజ,నులకు సుగతి యగుటకై వినుత భంగి నృపా. భార. శాం. 1. 383.

కం. తమ మాటలతో సరియగు, నమృతరసము నుంచి యుత్తరమరఁగ మణికుం, భములఁ బ్రపాపాళిక లని, శముఁ దత్పుర రాజవీథిఁ జలిపందిళ్లన్. వరాహ. 9. 152., ఆం. భా. 2. 15.

సీ. ... దగతీర్చు చల్లి, గీ. పంది లనఁ జలిపందిలనం దనర్చు, సలిల శాలాభిధలు ... సాం. ని. స్థా. 68.

చలిపని వి. (√ చలి) శైత్యోపచారము.

కం. కంటిరె చెలువలు వాలుం, గంటిని బూవింటి దంట కాఁకలు తన మై,నంటిన నోర్వక పొరలెడి, వింటిరె చలిపనులు సేయు వెరవిఁక వలయున్. యయా. 5. 76, 77.

గీ. ఎన్నరానట్టి చలిపను లెన్నియేనిఁ, జేయ ... నీలా. 3. 33.

చలిపిండి వి. (చలి + పిండి) (వ్య. వి.).

సీ. సహదేవి జుట్టుపు చలిపిండి చిటిముటి పెన్నేరు

విసబోద్ది, పిండిదొండ. హంస. 4. 10.

ౘలిపిడుగు వి. (చలి+పిడుగు) మంట లేని పిడుగు. (కొన్ని దేశములందు కాలవిశేషమున ఆకాశమునం దుండి పడెడు చెడగరపు మంచుగడ్డ. శ. ర.).

ద్వి. చలిపిడుగును బోలె శాపంబు దాఁకి, నిలువలే కెంతయు నిద్రితుండయ్యె. రం. రా. యు. 398 పా. 19 పం.

గీ. మానవతులారఁ చూడుఁ డా మత్త చంచ, రీక మౌర్వీ నినాద గర్జిత కరాళ, భావ సంభవ నీరంధ్ర బాణవృష్టి, గడలుకొనఁ గానఁబడు చలిపిడుగు వీఁడు. వరాహ. 4. 23. (చలి పిడుగు – చలి పిడుగు వంటి వాఁడు).

ౘలిమందు – ౘలిపని (చలి + మందు).

ఉ. వే చని విశ్వనాథు గుణవిశ్రుతుఁ దోకొని వత్తు మంచు ము,న్నీ చెలులెల్ల నన్నపలు కెల్లగఁ జూఁచితి నో మెదేల నాకీ, చలిమందు లేమిటికి నీవల నావలఁ దావలంబులై త్రోచి మొగంబుపైఁ దిరుగు తుమ్మెద లూఁఅడుఁ గాక యింతటన్. కావ్యా. 2. 79.

ౘలిమల వి. (చలి + మల) చలికొండ, హిమవత్పర్వతము. మనుచ. 2. 10.

చలిమల పట్టి – పార్వతి. వేం. పంచ. 1. 113.

ఇట్లే : చలిమలచూలి. రామా. 2. 56.

ౘలిమి (ల్మి) డి¹ వి. ఒక జాతి పుంరాకు మొక్క.

సీ. చలిమిడి వ్రేళ్లును జంబీర రసమునఁ గాపిత్థ ఫలమంత కలయ నూఁచి. చికి. 1. (చి. ని.).

చం. ... తుమ్మి దు,స్సరి బలుగూటి బొద్ది నెలిచల్మిడి పల్లెరు ... హంస. 4. 132.

ౘలిమి(ల్మి)డి² – ౘలివిడ. వి. బెల్లము పిండియును నీటితో కలిపి చేసిన భోజ్యపదార్థము.

గీ. చనును జలివిడి చలిమిడి యన విఘృష్టి, తమ్మ ... ఆం. భా. 2. 254.

ద్వి. మెత్తని దోసెలు మెఱుఁగులు వాఱు, నిడ్డెన కుడుములు ఘృతముఁ జల్మిడులు. ప్రభు. 4. 150 పా. 22 పం.

ౘలిమి(ల్మి)రి వి. (√ ౘలి) చలువ, శైత్యము.

సీ. మలయానిలుం డంత చలిమిరతోఁ గ్రాలి నడపాడునోజ యెన్నండో పడసె. కు. సం. 5. 600.

సీ. పలవంత సంతాప మొలసియుఁ బెల్లాస చలిమిరిఁ దోడ్తోన శమన మొంద. హరి. ఉ. 7. 173.

చం. మలయజ వారిసేకముల మౌక్తిక నూతన హార లీలలన్, వలిపెపు సన్నకావులను వారిరుహాక్షుల వీఁగు చన్నులన్, గలిగిన చల్మిరిం బ్రదికెఁ గాక జనావళి యెట్టి వేసవిన్, గలదె శరణ్య మన్య మనఁగాఁ గడుఁ బేర్చె నిదాఘ దాహముల్. నృసిం. 3. 68., ఆం. భా. 1. 80.

విశ. శీతము, చల్లనిది.

చం. చలిమిరి గాడ్పుచే నెగసి సన్నపు సుళ్లగు చాకసంపు మం,దల వికసిల్లెఁ బుప్పొడులు...యయా. 4. 10.

గీ. చల్లన యువఁ గిగం బీము చలిమిరి చలి,జలుబు సీతివతాళింపు చలువ యువక, యనఁగ శీతంబు గుణిగణాఖ్యలఁ దగు హర. ఆం. భా. 1. 80.

ౘలిమిరి మల వి. (చలిమిరి + మల) హిమవత్పర్వతము, చలికొండ.

సీ. వలిదిబ్బ వడఁకు గుబ్బలి చలిమిరిమల గట్టుల ఱేఁడు ... అన హిమక్ష్మాధరాఖ్యలు చను. ఆం. సం. స్థా. 1.

చలియించు సం. అ. క్రి. చలించు, కదలు.

చం. కరినివహంబు రాచుకొనఁగాఁ జలియింపదు బొడ్డుబంటిగాఁ, బెరఁగిన పుట్టలో వెడలు భీకర భోగికులంబు ప్రాఁకఁగా, గుంగుర గాదు గడ్డమున గూఁడులు వెట్టిన పక్షికోటి పెన్, మొరప మెఱుంగ దెట్లు మునిముఖ్యుని యీ తను వంచుఁ దాపసుల్. వరాహ. 10. 53.

ౘలియిక్క – ౘలినట్టు. వి. (√ ౘలి) వాయువు, గాలి.

సీ. చలియిక్కదిండి యందెల ఱేని జిగి చేగ సింగాణిఁ జెఱిచిన చేఁతకాఁడ. అచ్చ. రా. అయో. 93. (చలియిక్కదిండి – గాలిదిండి, పాము).

ౘలియిసుక వి. (చలి + ఇసుక) హిమవాలుక, కర్పూరము.

సీ. పటికంపుఁ బణకుల పజ్జ గొజ్జగి నీటి యేటి క్రేవలఁ

జలియిసుక వెట్టు, నేడాకుటనఁటుల ... వసు. 2. 21.

చేలివంద్రి – చేలివిందల, చేలివెందర, చేలివెంద్ర, చేలివేందల, చేలివేంద్ర. వి. (చలి + వంద్రి) ప్రప, చలిపందిరి.

వ. ... రాచూరి శ్రీరంగ్గరాజుల గుడిన్ని బావిన్ని కట్టించ్చి చలివంద్రిని తోంటాను పెట్టించి ... ద. శా. 4. 789.

చేలివాపు స. క్రి. (చలి + పాపు) బుజ్జగించు (శ. ర.).

చేలివాలు వి. (చలి + పాలు) ఆనవాలు, ఇగురఁ గాఁచిన పాలు.

కం. చలివాలు నవ్వు లడ్డువ,ములు చన్నులు... నైష. 6. 134. (శ. ర. వేదం. వ్యా.).

శ్లో. పయస్స్మితా ... సం. నైష. 16. 107.

చేలివిడి – చేలిమిడి^{2}.

గీ. చనును జలివిడి చలిమిడి యన విఘృష్టి, తమ్మ ... ఆం. భా. 2. 254.

చేలివిందల – చేలివంద్రి.

ఆ. చలువ చప్పరములు చలివిందలలు నెఱ, నెడలఁ గలుగఁ జేయు మెప్పటికిని, విపణి వీథు లందు వివిధ వస్తువు లమ్మ,కొనుఁ డటంచు వైశ్య జనుల కనుము. ఉ. రా. 8. 15.

చేలివెందర – చేలివంద్రి.

సీ. కమలసాయకు పానకపుఁ జలివెందర యుగురుఁ బోఁడిరో జీవితేశు మోవి. దశా. 9. 319.

చం. వితత తటాకపాళి చలివెందర లచ్చుపు భక్తి సేయఁగన్. రంగరాట్ఛందము. పీఠి. 62.

చేలివెంద్ర – చలివంద్రి.

గీ. అట్టి వేసవివేళ ధనాఢ్యుఁడైన, యచ్చటి నియోగి చలివెంద్ర లాది యందుఁ, వెట్టఁ గట్టడఁ జేసినఁ బేర్ద లగుటఁ, జారుభాస్వతి హారళిఁ జేరి రపుడు. హంస. 2. 158.

చేలివెలుఁగు(ల్గు) వి. (చలి+వెలుఁగు) శీతాంశుఁడు, చంద్రుఁడు.

సీ. అనయమ్ము పెఱయిమ్ములను ద్రిమ్మగుచు నుండు చలివెలుంగు ననుంగుఁ జెలియ లెనయొ. నీలా. 1. 52.

చం. ... జా,బిలి చలివెల్గు చందురుఁడు ... ఆం. భా. 1. 77.

గీ. కోరి ముచ్చేలుపుల యిక్క కొలమునందు, జమిలి చౌవంచ తేర్ల రాచలి వెలుఁగున, కేపుతోఁ బుట్టె నెడరులు వాపి పజలఁ, బ్రోవ నరుదుగ నిరుదుగ రూపులూని. అచ్చ. రా. బాల. 182. (ఇట శ్లేషవాచకము).

చలివెల్గుఱా – చంద్రకాంత మణి.

సీ. చదలు మ్రాఁకుల నీడఁ జలివెల్గుఱావేదికలఁ బ్రోది ద్రాక్ష పందిళుల క్రింద. పె. శకుం. 2. 193.

చేలివేందల – చేలివంద్రి (బ్రౌ.).

చేలివేంద్ర – చేలివంద్రి (బ్రౌ., వా.).

చలుకము సం. వి. అ. పుం. 1. చులుకము, పుడిసిలి. 2. భాండభేదము (మే. ని.).

చేలువ వి. 1. ఱాయి.

గీ. దినకర నిశాకరులు పాలు దీర్చుకొనఁగ, దిన నిశామధ్యమ స్థలంబున ఘటించు, తళుకు జిగి కెంపుఁ బాలిమేర చలువయో యనఁగఁ గనుపట్టె నపుడు సంధ్యా విభూతి. చంద్రా. 5. 46.

చం. ... వెలుంగురా చలువమంటలఁ గాల్ కఱ కుట్ల నంజుడుల్, మెసవి సరింతుము ... చంద్రా. 2. 46. (వెలుఁగురా చలువ–సూర్యకాంత మణి.)

2. చాపఱాయి, (రాతి) పలక.

సీ. ... చాపఱాయి, చలువ యంచనఁగను జనుఁ బక్షహీనశిలాఖ్య ... ఆం. భా. 2. 29.

చం. నలుగడలందుఁ గంబము లనం దగి రైవతకాది పర్వతంబులు పయికప్పు రాచలువపోలిక నింగియు ... కళా. 1. 5., పరమ. 3. 49.

నెలచలువ – చంద్రకాంతమణి.

వ. ... అనఘ హిమ సలిలములు నెలచలువ దోనలఁ దొట్టి జలజలన జాలుకొని వెల్లువలై ...వసు.2. 11.

చేలుపు(ల్పు) – సలుపు. స. క్రి. (√ చేను^{2}) చనఁ జేయు.

(క) కడపు, పుచ్చు.

చం. జలరుహనాభ రమ్యగిరి సానువనంబుల వేఁట

లాడుచుం, జలుపుద మీ నిదాఘ దివసంబులు ... భార. ఆది. 8. 232.

చం. నల దమయంతు లిద్దఱు మనః ప్రభవానల బాధ్యమానలై, సలిపిరి దీర్ఘవాసరనిశల్ ... భార. అర. 2. 24., 1. 258, 266.

(చ) ప్రసరింపఁజేయు.

సీ. అన్నువ కౌఁదీఁగ యందంబు మదినిల్పు జఘన చక్రంబుపైఁ జలుపు దృష్టి. భార. ఆది. 3. 38.

(ట) కావించు, చేయు.

చం. సరస కురంగ మాంసములఁ జల్పుము భోజన కృత్య మిత్తఱిన్. భార. అర. 6. 162.

కం. ఫలకాంక్షి గాక నియతిం, జలిపిన నీ యఖిల కర్మ జాతంబును ని,ర్మల మోక్ష పదముఁ జేర్చుట, గలుగు నవశ్యంబుఁ బుణ్యకరణ ప్రవణా. భార. శాం. 4. 108., ఆము. 1. 85.

(త) ఓడ మొదలగునవి - నడపు.

ఉ. ఎందులదాన వేకతమ యియ్యమునానది నోడ సల్పుచున్, సుందరి నీకు నున్కి యిది సూడఁగఁ దా నుచితంబె ... భార. ఆది. 4. 172.

(ప) అనుసరించు.

సీ. మీ వంశమున నరదేవోత్తముల దైన సద్ధర్మ మార్గంబు సలుపుదయ్య. భార. సభా. 1. 25.

(గ) చొనుపు, గ్రుచ్చు.

గీ. సంధులను నారసంబులు సలుపువారు, నెడమ కుడిచేత నారతు లిచ్చువారు, సాహసము మూర్తి గైకొన్న సరణివారు, ధీరహృదయులు మైలారు వీరభటులు. క్రీడా. 142.

చేలువ(ల్వ) వి. (త. చలవై) 1. శైత్యము, చల్లదనము.

గీ. చలువనెలవైన ముత్యాల చవికెలోన. హర. 4. 78.

చం. వలిమలి యల్లువాఁడు తలవాఁక ధరించిన పూవుగుత్తి వే,ల్పులగమిజీవగఱ్ఱ యుడివోవని చల్వల కెంకి ... పారి. పీఠి. 6.

గీ తోరమగు ప్రేమరసమునఁ దోఁచి తోఁచి, వీనులకు నింపుఁ జలువయు విస్తరిల్ల, నా కరణిఁ దన కాంత యనేక గతుల, నాత్మగుణ గానములు సేయ నచ్యుతుండు. కళా. 2. 33 (ఇట 'సౌఖ్యము' అని భావము).

2. జాడ్యము వలని శైత్యము.

సీ. ... చలువ లెక్కినను భైషజ్య మేల. రామలిం. 60.

3. చలువ చేసిన వస్త్రము.

సీ. తడియొత్తె నొక్క పుత్తడి బొమ్మ నృపతికిఁ జెలువౌ చలువ లిచ్చెఁ జెలువ యొకతె. సారంగ. 2. 192., ఆం. భా. 2. 153.

4. శైత్యోపచారము.

గీ. నిచ్చఁ జలువలు గోరదు నెఱవిరాళి, నిచ్చఁ జలువలు గోరు నమ్మచ్చెకంటి. ముకుంద. 2. 130.

విశే. 1. చల్లనిది.

గీ. చల్లన యివం బిగం బీము చిలిమిరి చలి,జలంబు సీతివతాళింపు చలువ యివక, యనఁగ శీతంబు గుణిగుణాఖ్యలఁ దగు హర. ఆం. భా. 1. 80.

కం. గ్రామ గ్రామంబున నొక, సామంతున కిడిన చలువ చప్పరములు త,ఱచై మేదినిఁ గుంపటిలోఁ, దామరలుం బోలె నట్టి తఱి నొప్పారెన్. ఆము. 2. 69.

2. చలువ చేసినది (వస్త్రాదికము).

సీ. చిన్నారి నొసటి క్రొంజెమట యూడిగములు వలిపెంపుఁ జల్వ పావడలఁ దుడువ. దశా. 7. 27.

గీ. చలువ దుప్పటి వలెవాటు వెలయ ... దశా. 1. 98.

చల్వడాల్దొర – శీతాంశుఁడు, చంద్రుఁడు. అచ్చ. రా. 1. 1.

చలువ తెమ్మెర – చల్లగాలి, మలయ మారుతము.

గీ. చలువ తెమ్మెర యమ్మేటి శ్రమము మాన్చె. ఉ. రా. 4. 167.

జ : చలువగట్టు, చలువ గుఱ్ఱము, చలువచేయు, చలువజోడు, చలువజోతి, చలువడి, చలువదీర్చు, చలువ మందు, చలువ మజ్జిగ, చలువమిన్న, చలువ మిరియము, చలువ ఊయి, చలువల బచ్చు, చలువల ఱేఁడు మొ.

చేలువగట్టు వి. (చలువ+గట్టు) హిమవత్పర్వతము. యయా. 2. 36.

చేలువ గుఱ్ఱము వి. (చలువ + గుఱ్ఱము) గాడిద.

సీ. ... గాడిద గాలిగాఁడు చలువగుజ్జము ఱేవుజక్కి యన ఖరాఖ్యలగు ... సాం. ని. తిర్య. 76.

చలువ చేయు స. క్రి. (చలువ + చేయు) చవుటి నీళ్లలో నుడికించి యుదుకు (శ. ర.).

చలువజోడు వి. (చలువ + జోడు) కన్నులకు చల్లఁదనమును గలిగించు సులోచనముల జోడు. (వ్యవ.) నాది చత్వారపు జోడు కాదు చలువ జోడు.

చలువ(ల)జోతి వి. (చలువ + జోతి) శీతకిరణుఁడు, చంద్రుడు.
మ. జలకం బింటికి రావణుండు మృగయాశ్రాంతిం బ్రవేశించుచోఁ, జలువల్ జోతి తదంతరస్ఫటిక పాంచాలీ కరోద్యన్నిజో, పల కుంభీ శతనీల శీతల జలప్రాచుర్యుఁడై వేల్పురా, యలకున్ లేని తదీయ వింశతి నిరీక్షానుగ్రహం బందెడున్. చం. రా. 2. 27. (చలువంజోతి. అపముద్రి.).

చలువడి వి. (చలువ + వడి - స్వార్థమున 'వడి') శైత్యము (బ్రౌ., శ. ర.).

చలువదీర్చు—చలువ చేయు.
సీ. చలువ దీర్చిన సన్నవలిపె దోవతి మీఁద నపరంజి మొలత్రాడు హవణుపఱచి. నిరం. 2. 74.

చలువపట్టు — చలువచేయు.
సీ. చల్లడము మీఁదఁ జలువ పట్టిన దట్టి దలిమంపు దుప్పటి దాని మీఁద. నిర. 2. 30.

చలువమందు — చలిమందు. వి. శైత్యోపచారము,
గీ. నయ మొకించుక యైనఁ గానంగరాదు, చలువ మందుల శైత్యంబు సంభవిలక, యినుఁడు గుడిచిన నీరయ్యె నింతిమేన, నంతకంతకు సంతాప మగ్గలించె. పి. శకుం. 3. 44.

చలువ మజ్జిగ వి. (చలువ + మజ్జిగ) నిమ్మకాయ రసము మున్నగునవి చేర్చిన మజ్జిగ.
వ. ... చలువ మజ్జిగ లేళనీరు శొంఠికషాయంబు మొదలుగాఁ గల నిఖిల భక్ష్య భోజ్య లేహ్య చోష్య పానీయాదులు ... ప్రబంధ. 112.

చలువమిన్న వి. (చలువ + మిన్న) చలువ ఱేఁడు, చంద్రుఁడు.
సీ. శైత్యవత్కరకుంత చటుల ధారారేఖ శమి నేత నాటించెఁ జలువ మిన్న, తళుకు తళుక్కన వేగ జళిపించి మావిక్రొందళపుఁ గత్తిని మాని నఱకె. సురభి. చంద్రి. 2. 78.

చలువ మిరియము వి (చలువ + మిరియము) తోఁక మిరియము (శ. ర., వా.).

చలువఱా వి. (చలువ + ఱా) చంద్రకాంత మణి.
సీ. జాళువా పడుకింటి చలువఱా జగతిపైఁ గెందమ్మి నెత్తావి చందురాల. దశా. 4. 103.

చలువఱేఁడు — చలువల ఱేఁడు (శ. ర.).

చలువల బచ్చు వి. (చలువలు + బచ్చు) చంద్రుఁడు.
సీ. విన్నులపైఁ బాలువెల్లి ముత్యపుజల్లి చలువల బచ్చు చెంగలువ కచ్చు. వరాహ. 9. 88.

చలువల ఱేఁడు — చలువ ఱేఁడు. (చలువలు + ఱేఁడు.) వి. చంద్రుఁడు. నీలా. 3. 20.

చలువు సం. వి. ఉ. పుం. గండూషము, పుక్కిలింత (వాచ.).

చల్ది—చలిది.
(పర్యుషితాన్నము, శీతగ్రాసము)
ఆ. ... కృష్ణుఁ డమరులు వెఱఁగంద, శైశవంబు మెఱసి చల్ది గుడిచె. భాగ. 10 పూ. 498.
సీ. ఏగు రార్గురు చల్దు లెలమిఁ బన్నిద 'మాడి కూర్కొని కూర్కొని కుడుచు నొక్కఁడు ... భాగ. 10 పూ. 496.

చల్ల వి. దండాహతము, మజ్జిగ.
సీ. ఒక సుధాఘటి నెత్తి నుంచి చల్లో చల్ల యంచును వనవీథి కరగె నొకతె. దశా. 9. 125.
చం. ... అంతయుం, దెలియఁగఁ జెప్పు మింక భవదీయ సమాగమన ప్రసంగముల్, జలజదళాక్షి యేమిటికిఁ జల్లకు వచ్చియు ముంత దాఁపఁగన్. విక్ర. 6. 38., ఆం. భా. 2. 259.
విణ. (కర్మధారయమున వైకల్పికముగా నిగాగమము వచ్చును) శీతము, చల్లనిది.
గీ. పూవు లంగళ్లలోఁ జల్లపూఁట వీటఁ, జేడియల తోడ బేరంబు లాడునపుడు తగులు విరమాట తరితీపు ముగియనీదు, జట్టి యొక మాలికకు నైన

జాణలకును. కకు. 1. 131 (చల్లపూఁట – చల్ల వేళ).

కం. చల్లని మందని పైపైఁ, జల్లని మం దొకటి లేదు సతి డెందమునన్, జల్లఁదన మందదయ్యెను, జల్లనిమందులను దాప సంపద మించెన్. విక్ర. 1. 138.

కడుపులోపలి చల్ల దొలఁక కుండుట – శ్రమపడ కుండుట.

చం. పరమ కుతూహలం బడరఁ బల్కు సుఖస్థితి నీ దిశాంత పా,లురు నితరామరుల్ కడుపులోపలి చల్ల దొలంకకుండ ని,ర్భరు లయి దండి దాడి యను పల్కు లెఱుంగక నీడపట్టులన్, దొరలయి యుండు రెల్ల హరిదోర్బలశక్తిన కాదె మన్మథా. చంద్ర. 2. 80.

చల్లమించుల దొర – చంద్రుఁడు. చంద్రి. 6. 51.

జ: చల్లఁగ, చల్లఁజేయు, చల్లఁదనము, చల్లఁబడు, చల్లకడి, చల్లగడ్డ, చల్లగుబ్బలి, చల్లచప్పుడు, చల్లజంపు, చల్లన, చల్లపందిలి, చల్లపిట్ట, చల్లరాడు, చల్లపడియము, చల్లారు మొ.

ౘల్లఁగ క్రి. విశే. ప్ర. (√ ౘల్ల) 1. చల్లఁగా, వర్ధిల్లునట్లు.

గీ. ... ఏ మెఱుంగమే యాత్రిఁ గడుపు చల్లఁగఁ బలికి, కరుణచేసితి ... ఆము. 6. 114.

గీ. అట్టి ప్రణవంబు హేమ సింహాసనముగ, భాస్కరుం డను మాణిక్య పదక భూష, యఱుత ధరియించి దేవి గాయత్రి యొప్పుఁ, గడుపు చల్లంగ వేదాలఁ గన్నతల్లి. కాశీ. 3. 186., 5. 175.

2. నెమ్మదిగా.

వాఁడు చల్లఁగా జాఱినాఁడు – వాఁడు ఎవరికిని తెలియకుండ వెళ్ళినాఁడు.

ౘల్లఁజేయు స. క్రి. (చల్లన్ + చేయు) చల్లార్చు.

సీ. అతిఘోర తాపత్రయము మాన్చు ఘనునకుఁ జిదుగు మంటలఁ జల్లఁజేయు టెంత. దశా. 4. 231.

గీ. దక్షకన్యా మనోజసంతాపభరము, నెయ్యమునఁ జల్లఁజేయు పన్నీటికొలఁకు, శౌరి డాకంటి వెలిదమ్మితోఁడైన, చలువచాయల గుంపు నిశాకరుఁడు. కవిరా. 2. 3.

ద్వి. అని కను మూయంగ నారంగవిభుఁడు, సను దెంచి వెఱవ కో సారంగనేత్ర, యెల్లి యీ ప్రొద్దున కెల్ల నీ మనసుఁ, జల్లఁజేసెద నని చనిన మేల్కాంచి. ద్వి. పరమ. 4. 289 పొ. 16 పం.

చల్లఁదనము వి. (చల్ల + తనము.) శైత్యము, చలువ.

ఉ. చల్లఁదనంబె చంద్రునకుఁ జక్కఁదనంబె ప్రసూనధన్వికిన్. నరస. 3. 10., విక్ర. 1. 138.

ౘల్లఁబడు అ. క్రి. (చల్లన్ + పడు) శీతమగు, చల్లనగు.

గీ. నెమ్మది సుఖింప వెడలెఁ బండ్రెండు వత్స,రములు కఱవును దీఱె వర్షములు గురిసెఁ, జల్లఁబడె నేల సకల సస్యములు పండెఁ, బుడమి ధాన్యంబు పోఁకకుఁ బుట్టెఁ డమ్మ. వరాహ. 10. 83.

గీ. వెలఁది విరహాగ్ని మిన్నంది వెలుఁగుచుండఁ, బడమటికు డిగ్గి కడుఁ జల్లఁబడియెఁ బ్రొద్దు. చంద్రా. 5. 39.

ౘల్లకడి వి. (√ ౘల్ల) మెంతిమజ్జిగ (బ్రౌ., శ. ర.).

ౘల్లకము వి. (√ ౘల్లు) చల్లుట (బ్రౌ., శ. ర.).

ౘల్లగడ్డ వి. (√ ౘల్ల) శతమూలి, పిల్లపీచర (వృ. వి.).

సీ. (శ్రీ) తులసియు సంబరేను నేలుసిరి కీశ్వరి నేలవే మూటి చల్లగడ్డ. హంస. 4. 10.

ౘల్లగుబ్బలి వి. (చల్ల + గుబ్బలి) హిమవంతుఁడు. శివధ. 3. 85.

ౘల్లౘప్పుడు విశే. (√ ౘల్ల) జడుఁడు (శ. ర.).

ద్వి. ... ఈ రాజు, మొండరి చల్లచప్పుడు గోడ చేర్పు. ద్వి. హరిశ్చ. ఉ. 1499 పం.

ౘల్లజంపు విశే. (√ ౘల్ల) భయంకరుఁడు (శ. ర.).

గీ. ప్రళయ సమయంబునం దుగ్రభంగి జీవ, పశుగణంబుల సమయించు పశుపతియును, బోలెనాభీల దుస్సహాకీల యొసఁగఁ, జల్లజం పయ్యెఁ జంద్రుండు శత్రుతతికి. హరి. ఉ. 10. 89., పి. శకుం. 3. 179.

ౘల్లడము – ౘలాడము, ౘల్లాడము. వి. (సం.

చలనీ. క. చల్లణ. త. చల్లడమ్) సగము తొడ పఱకు నుండు లాఁగు, అర్ధోరుకము ('పుమంతరీయము' అని ఆం. భా.).

సీ. చల్లాడ మనఁగను జల్లడ మనఁగఁ జెన్నలరుఁ బుమంతరీయంబు ... ఆం. భా. 2. 158.

సీ. సరసాజినంబులు సల్లడంబులు గట్టి ... ఆ. ... పిశాచ, నర్తకీచయంబు నర్తించె ... కు. సం. 11. 770.

కం. ప్రల్లద మేటికి గోపక, బల్లిదుఁడను లోక మందుఁ బ్రఖ్యాతుఁడ నా, చల్లడము క్రిందఁ దూఱని, మల్లులు లే రెల్లధరణిమండలమందున్. భాగ. 10 పూ. 1339.

చల్లన విశ. (√ చల్ల) శీతము, చల్లనిది.

గీ. అగ్ని వెచ్చనో చల్లనో యని మనమునఁ, గరము సందియ మందుట గాదె నిన్ను, నధిప**ము**క్తుండవో కావో యని తలంచు,ట ... భార. శాం. 6. 216.

గీ. కనకశైలంబు డిగ్గి యాకాశసింధు, సలిల**ము**లఁ దోఁగి మిగులంగఁ జల్లనైన, చారు హాటకమయ గరుచ్చామర**ము**ల, వీతు నతనికి వైశాఖవేళలందు. నైష. 2. 51.

వి. శైత్యము, చల్లఁదనము.

గీ. చల్లన యివఁ బిగం బీము చలిమిరి చలి, జలుబు సీ తివతాళి పు చలువ యివక, యనఁగ శీతంబు గుణిగుణాఖ్యలఁ దగు హార. ఆం. భా. 1. 80.

చల్లపందిలి (రి) – చలిపందిరి. వి. (చల్ల + పందిలి) చలివేంద్ర.

సీ. ... దగతీర్పు చల్ల, గీ. పంది లనఁ జలిపంది లన దనర్చు, సలిల శాలాభిధలు ... సాం. ని. స్థా. 68.

చల్లపిట్ట వి. (చల్ల + పిట్ట) పక్షివిశేష**ము**.

సీ. గిజిగాఁడు పూరేడు కేర్జంబు పొన్నంగి ... నల్లచ్చికాఁడును జల్లపిట్ట, గీ. యనఁగ నిట్లని పక్షిభేదాఖ్య లలరు. ఆం. భా. 2. 98.

చల్లపిల్లి వి. (వ్యు. వి.).

సీ. ... చల్ల, పిల్లి మాడుపు చాఱ పిల్లడ్గు చిత్ర**మూ**ల**ము** ... హంస. 4. 10.

చల్లరాడు వి. (చల్ల + రాడు) కుటరము, తరికంబము (శ. ర.).

చల్లవడియము వి. (చల్ల + వడియము) వటకవిశేష**ము**.

ద్వి. చల్ల వడియములుఁ జక్కిలంబులును...ధర్మా. 3 భా. (శ. ర.).

చల్లాడము – చల్లడము.

సీ. గండగొడ్డండ్లు గొంగళ్లును జికిలి చల్లాడముల్ మైన చల్లాడ**ము**లును. బిల్హ. 3. 34., ఆం. భా. 2. 158.

చల్లారు, చల్లనారు అ. క్రి. (చల్లన్ + ఆరు.) ఉపశమిల్లు; తగ్గిపోవు; చల్లఁబడు,

శా. ... త,ద్భూరిధ్వాంత కళిందజా పటు పయః పూరంబు జృంభించి చ,ల్లారంజేసెను వ్రేల్మిడిం బ్రబల సంధ్యాజాత వేదశ్శిఖన్. కవిజ. 3. 68.

మ. దనుజాధీశ పురంబుఁ గాల్చి మహీజాతం గాంచి వాలాగ్ని వా,ర్ధిని జల్లార్చి ... దశా. 8. 102.

కం. తన గుణముఁ బూని యున్నాఁ,డని పగతుని నమ్మఁ బోల దనిశము మదిలో, ననల శిఖా తప్తోదక, మనలునిపైఁ జింది చల్లనార్చునో లేదో. వేం. పంచ. 2. 55.

గీ. గుండియలు గ్రుళ్లఁ దన్నిన గ్రుక్కు మిక్కు, రనక యాతని కినుక చల్లారనిచ్చి. శుక. 3. 633.

సీ. పక్వాన్నములు శాకపాకాదికంబులు చల్లనారిన యేనిఁ జవులు దప్పు. కాశీ. 4. 105.

చల్లు స. క్రి. (క. చల్లు) 1. (నీళ్లు మొదలగునవి) చిలుకు, చిలుకరించు.

ఉ. ... ఇంతలో, మాఁడిన నేమి చేసెదవు మంత్రపు నీళ్లులు చల్లవచ్చునే. ఉ. హరి. 2. 19.

సీ. కస్తూరి **ము**ంగిళ్లఁ గలయంపిగాఁ జల్లి నిగ్గుఁ గప్పురమున మ్రుగ్గు వెట్టి. విక్ర. 4. 136.

సీ. కన్నుల మిణుఁగుఱుల్ గ్రమ్మ నాశ్రమభూమి నెల్లఁ గ్రొన్నెత్తురుల్ చల్లి చల్లి. చం. రా. 2. 88.

2. పోయు; నలువైపుల విక్షేపించు; పాఱఁబోయు.

కం. ... నిప్పుకలపయి న్నేయి చల్లు పోలిక మీఱన్. నీలా. 2. 112.

కం. నీ కీవఱ కెన్నఁడు వక్కాకున కీ లేదు నిర్దయామతి నేలా, కోకొమ్మా యని పిడికెఁడు రూక లొడిం జల్లి యాతురుం డై మఱియున్. శుక. 2. 25.

గీ. తిలలు పై నెత్తి చల్లిన దిగువఁ బడని, యంత సందడి పెంద్రోవలందుఁ గలిగె. నైష. 4. 123.

సీ. ఉపభూమి నెవ్వరే నుమిసిన పీటికా చర్వితాదుల నెత్తి చల్లి చల్లి. కవిక. 5. 19.

ద్వి. పనుపడ మొగిలు లోపలి నీళ్లు నమ్మి, దొన నీళ్లు చల్లువేఁదురు లెందు గలరె. ద్వి హరిశ్చ. ఉ. 420 పం.

3. (వాసన గాలి కాంతి మొ.) ప్రసరింపఁజేయు.

(మందానిలము) సీ. తరిదాల్పు పొక్కిటి తమ్మి కమ్మని తావి యల్ల నల్దెసలను జల్లి చల్లి. నృసిం. 1. 54.

ఉ. ... తాలవృంతములఁ దూకొని చల్లని గాలి చల్లెఁ దోడ్తోడనె సత్యభామ విభుఁడుం గను ఱెప్పలు విచ్చెఁ జెచ్చెరన్. ఉ. హరి. 1. 154.

ఉ. వాడలవాడలన్ బసుపు వన్నెలు చల్లు కడాని గోడలున్. ... ఇందు. 3. 9.

ఉ. చల్లనివాఁడు మా నెలవు చందురమామ కడఁగి వేడుముల్, చల్లనివాఁడు మా యచటి చందన శైల సమీరుఁడఁచుఁ దద్భిల్ల వధూమతల్లికలఁ బేర్కొని పల్కు నృసింహమేదినీ, వల్లభ నీ విరోధి నృపవల్లభ దుర్లభ శైలవాసులై. నరస. 2. 121.

4. వెల్లడించు, వ్యక్తపఱుచు.

చం. అరయఁగ నా లతాంగి లిఖితాంగ మచేతన మయ్యు డెందమున్, గరఁగఁగఁ జేయుచున్న యది కన్గొనినంతనె హంసయానమున్, సరస మృదూక్తులున్ గులుకు చల్లెడు చూపులుఁ గల్గి యొప్పు నత్తరుణి సచేతనాంగము నెదం గదియించిన సౌఖ్య మెట్టిదో. కవిరా. 5. 31.

5. ఎక్కువగా నిచ్చు.

కం. ధనము సవరించినఁ బ్రయోజన మేమి యపాత్రములకుఁ జల్లి చెఱచునేని నరేంద్రముఖ్యవ్యయములు, విను రక్షయ సిరికిఁ బాత్ర విషయము లైనన్. భార. శాం. 2. 399.

సీ. జోగిజంగంబు లెచ్చుగఁ బల్కుటకు వాఁడు చెలరేఁగి లంజెమందులకుఁ జల్లి. శుక. 4. 111.

6. అధికముగాఁ జెప్పు.

ఆ. పెల్లుకల్ల లల్లి బొల్లి మాటలఁ జల్లి, మెల్ల మెల్ల నిల్లు గుల్లసేయు, తల్లి గలుగు లంజె నుల్లోలమతిఁ జేరు, పల్లవులకు సౌఖ్య మిల్ల జగతి. చంద్ర. వి. 2. 29.

7. (విత్తనములు) చల్లు, ఆవాసముచేయు.

ఉదా: విత్తనములు చల్లిరి. నువ్వులు చల్లిరి.

అ. క్రి. వ్యాపించు.

గీ. పల్ల మామూల వలిపిరి చల్లునిచట, నురియు నీచాయ నిద్రమై నుందునచట, మహిత రామానుజోదీర్యమాణ భాష్యముఖ బహు గ్రంథ సాక్షీష్యమునకుఁ జనకు. విప్ర. 3. 77.

ఉ. చల్లఁగ మేని వాసనలు చల్లఁగ దిక్తటులందు ... ఇందు. 5. 105.

వి. చల్లుట. (చూ. చల్లులాడు స. క్రి.)

జ: చల్లకము, చల్లు పోరాట, చల్లు పోరు, చల్లులాడు, చల్లువెద.

వి. 2. జలక్రీడా విశేషము.

కం. నిలయ వ్యాపారంబుల, యలపుల మేనులు చెమర్చ యపరాహ్ణమునన్. సెలయేఱులలోఁ జల్లులు చిలుకులు నాడుదురు మునుల చివురుంబోఁడుల్. హర. 5. 36.

చల్లుడు వి. మత్స్యగ్రహణ సాధనము.

గీ. చల్టుడూఁదు, లుంటగాలంబు తెరదీము లుసురు గాలము ... హంస. 4. 184.

చల్లు పోరాట వి. (చల్లుపోరు + ఆట) జలక్రీడ. (పార్వతీ పరమేశ్వరులు తలఁబ్రాలు పోసికొనుట.)

ద్వి. తలఁపించె హరికి శ్రీతరుణికిఁ గలశ, జలధి లోపలి క్రీడ చల్లుపోరాట. మృ. వి. 3. 50.

చల్లుపోరు వి. (చల్లు + పోరు) జలక్రీడ.

ఉ. వేడుక నొక్కరుండు శతవీర కుమారులతోడఁ జల్లుపోరాడి జయించి ... భార. ఆది. 5. 10.

సీ. మెఱుఁగులు దూఁగెడు మృదుకర వల్లిక

ల్లాడఁ జల్లు పోరాడి యాడి. నిర్వ. 8. 49.

మ. ఒకనాఁ డా మనుజేంద్రుఁ డంగనలతో నుద్దాముఁడై వీట నుండక రేవానది కేఁగి యందుఁ దెలినీటం జల్లుపోరాడి దీర్ఘకరాబ్జంబుల నా నదీ జలములం గట్టెన్ ... భాగ. 9. 432.

చల్లులాడు – చల్లు స. క్రి. (చల్లులు + ఆడు) నీళ్లు మొ. చల్లుకొను.

సీ. ...జలధరాంభముఁ గరుల్ చల్లులాడ, మనుచ. 5. 44.

కం. చెలరేఁగి రెండు తోయంబుల పేరంటాండ్రు చిత్తముల నెంతయు వేడ్కలు మీఱఁ జల్లులాడిరి, తలఁకక యభినవ శుభాక్షత వ్రాతములన్. కళా. 7. 70.

అ. క్రి. జలక్రీడ చేయు.

గీ. అంబుజాకరములఁ జల్లులాడఁ జనుదు, రా కుమారులు బాల్యవిహారు లగుచు. భాగ. 10 పూ. 430.

చల్లువెద వి. (చల్లు + వెద) విత్తనములు మడిలో పిడికిలితో నెత్తి చల్లెడు చల్లకము. (వ్యతి. గొర్రివెద.).

ఉ. నైపుణిఁ జందనాద్రి గహన ద్రుమ సౌరభ వీచిఁ దామ్రపర్ణి పరిలబ్ధ మౌక్తికమణి ప్రకరంబులు దోఁచి దక్షిణాశాపవనుండు సల్లువెదఁ జల్ల జనించెన కాక వీనికేలా పొడమంగ నప్పొలపమప్పుడు నా పనిఁ దోఁచెఁ గ్రొన్ననల్. ఆము. 5. 114.

చవల వి. తల్లి చూలాలై యుండుటచే బిడ్డకు కలుగు కార్శ్యము.

చవలపోవు – (బిడ్డ) తల్లి చూలాలై యుండుటచే కృశించు.

ఉదా: బిడ్డ చవలపోయినాఁడు (వి. ని.).

జ: చవలవాఁడు.

చవలము వి. వరహాలో నెనిమిదవ భాగము. (శ. ర., బ్రౌ., వా.).

చవలము సం. వి. అ. పుం. రాజమాషము, అలసందెలు, బొబ్బరలు.

చవలవాఁడు వి. (చవల + వాఁడు) గర్భిణీహస్తసంగతబాలుఁడు.

సీ. గర్భిణీహస్త సంగతుఁడైన బాలుఁడు చవలవాఁ డనఁగను జనును ... అం. భా. 2. 120.

చవి¹ వి. 1. రుచి.

చం. చవులకుఁ బ్రేముడించు ననిశంబును నాలుక ...భార. అర. 6. 123.

సీ. ... శాక పాకాదికంబులు చల్లనారిన యేని చవులు దప్పు. కాశీ. 4. 105.

కం. బలువిడి మన దివ్యాస్త్రంబుల చవి సూపంగ వలయుఁ బోనిమ్ము రథంబు ... భార. విరా. 5. 163. (ఇట 'శక్తి' అని భావము.). అం. భా. 1. 105.

2. ప్రేమ, అనురాగము, వలపు.

సీ. కనుగలవింటఁ జొక్కపు చవు ల్వుట్టించి నారిచే విభ్రమోన్నతులు పెనఁచి. వసు. 3. 53.

గీ. ఇట్టి నీ చందములు వింత లెన్న నేల, సాధు నైశ్చల్య హృత్సారస వివరింపు. హ. న. 2. 90.

3. ఆశ, తీపి.

కం. పోర నకట ప్రాణము చవి, గూరి తగవు మఱతురేనిఁ గులజులు ధీరుల్, శూరు లను మాట యేటిది ... హరి. ఉ. 7. 200.

4. అనుభవము; ఆస్వాదము.

గీ. తొంటిచవి గని యిప్పుడుఁ దోఁచి పాండు, సుతులు రాజ్యంబు సేయంగఁ జూచుకలుచ, నాకు నీఁ దీఱునే యింక నాఁటి చూఱ, లెక్కడివి ద్రోణ భీష్మ లీదిక్కు సుమ్మ. భార. ఉద్యో. 3. 362.

ఉ. ఆదటఁ బూర్వశాస్త్రముల యర్థము లారఁగఁ గ్రోలి తత్త్వ సంవేద సుధారసంబున చవిం జిర సౌఖ్యముఁ బొంద నేరక ... భార. శాం. 1. 141.

5. సౌఖ్యము.

కం. నా కనక ప్రాసాదము, నా కొలువు విలాసినులును నా చుట్టములున్, లేకున్న నేమి కాఁగిట, నీ కామిని యున్నఁ జాలు నెల్ల చవులకున్. ఉ. హరి. 5. 210.

విశే. 1. రుచ్యము, రుచి కలది.

సీ. ఆ యేటి సలిలంబు లమృత పూరము కంటెఁ

జవి యని క్రోలు నిర్జర గణంబు. వరాహ. 10. 119.

చం. పనివడి నారికేళ ఫలపాకమునం జవియైన భట్టహర్షుని కవితానుగుంఫములు సోమరిపోతులు కొందఱయ్య లౌనని కొనియాడ నేరరు ... నైష. 1. 17.

2. ఇంపు, ప్రియము.

కం. మునులార నన్ను విధి యేమని మును పుట్టించె నట్టు లయ్యెడుఁ గాకీ, వినఁ జవిగాని పలుకులకుఁ, బని గలదే యుడుగుఁ డింక బహు భాషణముల్. భార. ఉద్యో. 3. 325.

వ. ... నిద్ర చవి యయ్యె ... కాశీ. 3. 23.

చవి చదువులు – వలపు గొలుపు విద్యలు, శృంగార విద్యలు.

కం. అవిరళముగ విశ్వ మహీధవు గుణములు పొగడుచోటఁ దద్గతమతియై, చెవిఁ బెట్టుచు నొక ముద్దియ, చవి చదువులు గఱపుఁ గీరశాబంబుల కున్. కావ్యా. 1. 106.

చవులు గను – చవి యెఱుఁగు.

గీ. ... దనుజారి తొల్లి చవులు, గన్న బదరీ ఫలంబులు ... ఉ. హరి. 1. 104.

జ: చవి గొను, చవి చూచు.

చవి^{2} వి. (క. చవు) 1. ముత్యముల తూనిక.

గీ. వీని తూనిక చవి యన వెలయుచుండు. ఆం. భా. 2. 276.

సీ. అతి వినోదము గాఁగ ఁతుల మెప్పించు నీ పచ్చల కడియాల పద్మగంధి, చక్కెర మోవిచ్చి చవులఁ దేలించు నీ ముత్యాల కమ్మల ముద్దులాఁడి. విజ. వి. 1. 16.

2. ముత్యము.

సీ. చవులతోఁ జెందొవ పువులతో నసలు పుట్టువులతోఁ జిలుకకూటువులతోడ, గీ. గోరు లడుగులు మొగము పల్కులుఁ జెలఁగి, తొడరు ... అచ్చ. రా. అర. 26.

గీ. రత్న భూషిత యైన యా రాజధాని, యఱుత నురుతర ముక్తాఫలాభిరామ, దామకం బనఁ జాలి నిద్దంపుఁ జవులఁ, బరఁగు శుక్తిమతీనామ భవ్య తటిని. వసు. 2. 104.

చవి^{3} వి. వాజినీ గర్భము, గుఱ్ఱపుఁజూలు.

సీ. వాజినీగర్భంబు వాచవు లున్మత్తంపు తూనిక చవులునాఁ దోఁచుచుండు. ఆం. భా. 3. 63.

చవి సం. వి. ఇ. ఈ. స్త్రీ. – చవ్యము.

చవిక – చవికె.

చం. ... ఒక పైదలి కయిదండఁ బూని వనితల్ సముఖం బొనరింప నిండు చుక్కల దొర లీలఁ బెండ్లి చవికం గదియం జని కూరుచుండినన్. చంద్ర. 5. 160.

చవిక సం. వి. ఆ. స్త్రీ. – చవ్యము.

చవికె – చవిక, చవిర, చవిరె. వి. చతుష్కము, మండపము.

చం. నలుగడలందుఁ గంబము లనం దగి రైవతకాది పర్వతంబులు పయికప్పు తూచలువ పోలికి నిగియు నందుఁ జిత్రభంగులు పచరించు సౌధ మణికూట మరీచులు నొప్పు నొప్పు మిక్కిలి పుర లక్ష్మి కొల్వు చవికెం గొలువున్న గతిన్ శుభ స్థితిన్. కళా. 1. 5.

గీ. చలువ నెలవైన ముత్యాల చవికెలోన. హర. 4. 78., యయా. 4. 86., ఆం. భా. 2. 14.

చవిగొను స. క్రి. (చవి^{1} + కొను.) 1. రుచి చూచు.

సీ. ఏమి దాఁ జవిగొన్న వ్వాద యేసు కెమ్మోవి దోఁపక యది మున్న దోఁపకుండె. కళా. 6. 214.

(చరమ ధాతువును) కం. పసిండి మాటికి మాటికి, వసుధాస్థలి మూరుకొనుచు వదనాంచల మాకసమున కెత్తుచుఁ జవిగొని, యిసుమంతయుఁ జిక్కకుండ నింతయుఁ గ్రోలెన్. వరాహ. 11. 83.

2. అనుభవించు.

సీ. అక్లేశవృత్తి రాజ్యము చవిగొన్నవా రేల యిత్తురు నీకుఁ జాలు సెపుమ. భార. ఉద్యో 3. 35.

మ. ... అగ్నిమున్, జవిగొన్ బిమ్మట భుక్తిముక్తులు నవశ్యప్రీతిగా నెప్పుడున్, జవిగొంద్రంబురుహాసనాచ్యుత మహేశానాది బృందారక, ప్రవరుల్ ... కాశీ. 3. 206.

3. తిను.

గీ. మునుపు మధురాన్నములు చవిగొనియె నేని, నడుమ లవణామ్లతిక్తముల్ నంజె నేని, పిదపఁ గటుకార్ద్ర భోజనం బొదవె నేని, బలము నారోగ్యమును గడుఁ గలిగియుండు. వి. పు. 4. 211.

4. పానముచేయు.

వ. తదనంతరంబ తద్వికృత వేష వేతాళ యుగళంబు నరుల గళంబులు దెగ నడిచినఁ దొరఁగు రుధిరంబు చవిగొని ... ఉ. హరి. 2. 128.

సీ. కొమ్మ లేఁజిగురాకుఁ గెమ్మోవి చవిగొని యమృతంబు నీరస మని తలంతు. విక్ర. 3. 48., సీతారా. 1. 129.

చవిచూచు స. క్రి. (చవి^{1} + చూచు) 1. రుచి చూచు.

ద్వి. తవిలి ఖండింపుచుఁ జవిచూచి, చవి యున్న లెస్సమాంసము దొప్పఁ బెట్టి. బస. పు. 3. 694 పం.

సా: పెండ్లికి చేసిన పప్పు పేరటాండ్రు చవిచూచుటకు సరిపోయినది.

2. పానముచేయు.

సీ. చక్కెర కెమ్మోవి చవిచూడనే కాని మొనపల్లు చులుకన మోప రాదు. దశా. 2. 311.

సీ. అధరంబు చవిచూపు మన్య మేమియు నొల్లనని చెక్కుఁ జేర పంతనము వలుకు. నైష. 7. 176.

శ్లో. ... అధరం ధయామి తే. సం. నైష. 18. 59.

చవిర – చవికె.

గీ. చవికె యనఁ జవిర యనఁగఁ జనుఁ జతుష్కము ... ఆం. భా. 2. 14.

చవిరె – చవికె (గ్రా.).

చవిలె వి. 1. నాలుగు డబ్బులు (గ్రా., శ. ర.).

గీ. కాయ కూర కట్టె కసవు మంచము పీఁట, యినుము నుప్పుగడవ లివియు మొదలు, చవిలెలోని వెల్లలసరకు ముచ్చిలినవాఁ, డాఱు పణము దండు వరుప వలయు. విజ్ఞా. ప్రా. 86.

2. అయిదు అడ్డుగలు.

సీ. అయి దడ్డుగలు గూడ నమరంగఁ జవిలె యా...పావులూరి మల్లన గణితము (చి. ని.).

చవు – చౌ (వృత్తియందు 'చవుకము' నకు మీఁది వర్ణములు లోపింపఁగా మిగిలిన రూపము) స. నాలుగు.

ఉదా: చవువంచ మొ.

విణ. చతురశ్రము.

ఉదా: చవుడోలు మొ.

జ: చవుకట్టులు, చవుకళి, చవుకళించు చవుకళింత, చవుకళింపు, చవుకాఁడిగుదియ, చవుకాలి పీఁట, చవుగంటి, చవుడోలి, చవుడోలు, చవుపుటము, చవుపంచ, చవువీథి, చవుషష్టి, చవుసాల, చవ్వంచ మొ.

చవుక – చౌక. విణ. (క. చవుక. త. చవుక్కై.). (తక్కువ యైనది)

గీ. ... నాఁటిపొందు, చవుక యైనట్టి యిచ్చుటఁ జనదు నిలువ. ఆము. 5. 7.

వి. లఘుత, అనాదరము.

సీ. చులుక చవుక, యులుక యెల్లిద మన నొనరు లఘుతపేళ్లు ... సాం. ని. మాన. 24.

జ: చవుక పడు, చవుక సేయు.

చవుకట్టులు(ట్లు) - చౌకట్టులు. వి. బ. (చవు + కట్టులు-త. చవుక్కడి. క. చవుకళి. మ. చవుక్కళి) ముత్యములు మొదలగునవి నాలుగు చేర్చి కట్టిన పోఁగులు, కర్ణాభరణ విశేషము.

లయగ్రాహి. బంగరపుఁ జెక్కులఁ జెలంగు చవుకట్టుల మెఱుంగు...రా. వి. 2. 39.

సీ. చెవుల కమ్మల పట్లఁ జవుకట్లు మేలి నీలాల పోఁగులజోళ్లు గీలుకొల్పి. వైజ. 2. 47., కువల. 5. 8.

చవుకపడు - చౌకపడు. అ. క్రి. (చవుక +పడు.). తక్కువపడు; న్యూన మగు.

సీ. నగుమోము పసయొప్పు నవ్య ఫుల్లాంభోజ జలజ వైరుల నైనఁ జవుక పఱచు. పరమ. 2. 37.

చవుకము – చౌకము. విణ. (సం. చతుష్కమ్. ప్రా. చఉక్కం. క. చవుక. త. చవుక్కం.). (సమమైన నాలుగు మూలలు గలది, చతురశ్రము).

గీ. చుట్టు పంచాది వెట్టించి కట్టె నందుఁ, జనక

ముగ మూడు చేతులచవికె యొకటి. వైజ. 1. 87.

(నలుచదర మగు మండపము)

ద్వి. అలరుచుఁ దపసియై యరుదెంచి తన్నుఁ, జవుకమం దునిచి నొసల భూతి వెట్టి. బస. పు. 3. 630 పం.

జ : చచ్చవుకము.

చేవుకళి – చౌకళి (చవు+కాళ్లు. శ. ర. – క. చవుకళి).

చేవుకళించు – చౌకళించు. అ. క్రి. (√చేవుకళి.).

(నటించు, ఆడు).

గీ. చెవుల రుద్రాక్ష పోఁగులు చవుకళింప. మనుచ. 1. 59.

సీ. బలు ముత్తియపుఁ జౌకటులడాలు నిద్దంపు బవిరి గడ్డము మీఁదఁ జవుకళింప. నీలా. 2. 50.

(ఇట 'వ్యాపించు' అని భావము).

(లంఘించు, ఎగురు).

గీ. చూచి తా నందు నావాస మాచరింప, దివిరి తత్కోటరమునకుఁ జవుకళించె. పరమ. 2. 196.

చేవుకళింత – చౌకళింత. (√చేవుకళించు).

చేవుకళింపు – చౌకళింపు. (√చేవుకళించు).

చేవుకసేయు – చౌకసేయు. (√చేవుక).

చేవుకాఁడిగుడియ – చౌకాఁడిగుడియ. (√చేవు).

చేవుకారము – చౌకారము. వి. (√ చేవుడు-క. చవుళుకార) చఘడు.

ఉ. వేకమె కోడికూఁత యగు వేళలఁ జల్ది భుజించి బండ్లు గం, గాళము కూడు నీరు చవుకారముఁ దే విడియంపుఁ జొక్కుతో. మైలల మోపు వీపున నమర్చిన ఉవుగుఱ్ఱాని నెక్కి ... శుక. 3. 103.

వ. మఱియును నిమ్మపండ్లరసంబునఁ జవుకారంబు నూటి కడుపునం జమర నీరు దిగు. చికి. 2 (చి. ని.).

చేవుకాలి పీఁట - చౌకాలి పీఁట. వి. (√చేవు) నాలుగు కాళ్లుగల యెత్తుపీఁట (శ. ర.).

చేవుకి – చౌకి. వి. (త. చవుక్కి.). పన్ను పుచ్చుకొను చోటు (శ. ర).

చేవుకు – చౌకు. (త. చవుక్కు.).

(చేరుకోల. కశ).

వ. చవుకులం గొట్టియు ... సానందో. 2. 24 సా.

జ : చవుకుచెట్టు.

చేవుకు చెట్టు – చౌకు చెట్టు (√చేవుకు.).

చేవుగంటి – చౌగంటి (√చేవు).

చేవుట – చౌట.

చేవుటకొమ్మ – చౌటకొమ్మ. వి. శశశృంగము (వ్య. వి.) (చి. ని.).

చేవుట వరి – చౌట వరి. (√చేవుడు).

చేవుటుప్పు – చౌటుప్పు. (√చేవుడు).

చేవుడు – చౌడు. వి. ఔ. (క. చవుళు. న. సవుడు.).

1. ఊషర మృత్తిక. (ఉప్పు మన్ను, చౌడు మొ,).

సీ. చౌడు కారపుమన్ను చవు డన నూషర మృత్సంజ్ఞ దోఁచు ... ఆం. భా. 2. 5.

2. ఊషర క్షేత్రము, చౌటినేల.

గీ. అలవి యెఱుఁగక ధార్తరాష్ట్రులు గడంగి, మమ్ముఁ బఱచిన పాటులు మానసమున, జవుటఁ బెట్టిన విత్తుల చంద మొంది, యంకురింపక చెడిపోయె నంబుజాక్ష. భార. ఉద్యో. 3. 76,

జ : చవుకారము, చవుటవరి, చవుటుప్పు.

చేవుడోలి(లీ) – చౌడోలి. (చవు+డోలి.).

చేవుడోలు చౌడోలు, (చవు+డోలు,).

చేవుతా – చౌతా.

చేవుతి – చౌతి. వి. (సం. చతుర్థీ. ప్రా. చఉత్థి. క. చవుతి) చతుర్థి, నాల్గవతిథి.

సీ. తదియ శాత్రవగణ ధ్వంసంబు చవుతిఁ బరచ్ఛిద్ర దర్శన ప్రాప్తి...హరి. పూ. 2. 134.

గీ. ప్రతిపదాది తిథుల్ నాల్గు పాడ్యమి విదియ, తదియ చవుతి యనఁగఁ జెన్నలరుచుండు. ఆం. భా. 1. 88.

చవుతి చందురుడు - చతుర్థీ చంద్రుడు (ఇతనిని భాద్రపద శుక్ల చతుర్థి యందు చూచిన అపనిందలు కలుగునందురు).

చేవుతు – చౌతు.

చేవుదంతి – చౌదంతి. వి. (సం. చతుర్దంతః. ప్రా. చఉద్దంతి) ఐరావతము.

కం. చవుదంతి వియన్నదిలో, నవగాహ మొనర్చి చల్లు నలవమధులో నా, దివి యల చుక్కలచేఁ దగ, దివియలవారిఁ గొని యపుడు తెగువఁ దలారుల్. సారంగ. 3. 27., ఆము, 4. 154.

ౘవుదరి – చౌదరి. (క. చవుదరి, త. చవుదిరి.).
జ : చవుదరితనము.

ౘవుదరితనము – చౌదరితనము. (√ౘవుదరి.).

ౘవుపదము – చౌపదము.

ౘవుపుటము – చౌపుటము. (√ౘవు.).

ౘవురు – చౌరు. వి. రసము, రుచి.
('మేఁక పాల వంటి యొక విధమైన రుచి' అని బ్రౌ.
'కొండొక యుప్పఁదనము' అని చి. ని.).
కం. ... రస నామం, బొప్పుఁ జవి చవు రనంగ... ఆం. భా. 1. 105,

ౘవులము - చౌలము.

ౘవువంచే – చౌవంచే. (చవు + వంచ).
సీ. కాలరి పోఁజు వెక్కసపు టార్పుల జంట చవు వంచ కడలును జవుడుపడఁగ. అచ్చ. రా. యు. 184.

ౘవువీథి – చౌవీథి. మి. వి. (చవు+వీథి) శృంగాటకము, చతుష్పథము.
చ. కురుఁజులు సారె లచ్చు మణి కుట్టిమ భాగము లిండ్లు మధ్య గో, పురము పణంబుగా నిడిన భూరి సువర్ణము గాఁ జతుర్దిశా, సరసిజ నేత్ర లర్థిఁ జవు సారెల నాడఁగ నుత్కటాక్ష సం, చరణము మీఱఁ బూన్పఁ గడసాల యనం జవువీథి చెల్వగున్, చంద్ర. 1. 64.

ౘవుషష్టి – చౌషష్టి. (చవు+షష్టి)

ౘవుసాల – చౌసాల. వి. (చవు + సాల) చుట్టు కొల్లారు, నడుమ బయలును నాలుగు ప్రక్కలందుఁ గట్టడములును గల యిల్లు. (శ. ర.).

ౘవుసీతి – చౌసీతి. న. (సం. చతుఃశీతిః.) ఎనుబది నాలుగు.
ఉ. ఏకడఁ జూచినన్ రతుల కేఁకట తీరఁగ వ్రాసినట్టి కొ, క్కోక కళారహస్యములు గోప్యములౌ చవుసీతి బంధముల్ ... అచ్చవలాక్షి చూపుచున్. సారంగ. 2. 74.

చవ్య సం. వి. అ. స్త్రీ. 1. నస (వృ. వి.). 2. కార్పాసి ప్రత్తి (వృ. వి.). (రా. ని.).

చవ్యజ సం. వి. అ. స్త్రీ. – చవ్యమువలె పుట్టునది – గజ పిప్పలి (వృ. వి.).

చవ్యఫలము సం. వి. అ. న – చవ్యమువలె ఫలించునది_గజపిప్పలి (వృ. వి.).

చవ్యము సం. వి. అ. న. ఒక మందు దినుసు.

ౘవ్వ – ౘప్ప^3.

(చులకన)

ద్వి ... మటు మాయలాఁడు, హరి మీర లాతని యాఁడురూపంబు, చవ్వ సేయక కన్న జగములలోన, నవ్వగు ... విష్ణు. ఉ. 4 ఆ. (శ. ర.).

(రస హీనము)

(వ్యవ.) ఈ నీరు చవ్వఁగా నున్నది.

ౘవ్వంచే చౌవంచే. వి. (చవు + వంచ) చి. ని, శ. ర.

చషకము సం వి. అ. పుం. కల్లుత్రాగెడు గిన్నె; గిన్నె. న. 1. ఒక విధమగు కల్లు. 2. తేనె.

చషతి సం. వి. ఇ. పుం. 1. భక్షణము, తినుట. 2. వధ, చంపుట.

చషాలము సం. వి. అ. పుం. 1. యూప స్తంభము నందలి దారుమయమైన కడియము. 2. తేనెపట్టు.

చా, ౘా.

చా అవ్య. నిందార్థకము, ఛీ.
ద్వి. చా కాయి లేమని చదువుచున్నారు. బస. పు. 7. 186 పం.
ద్వి. ఆయత ప్రీతి నో యన కున్న నింకఁ,జా యన వయ్య నా సంగయదేవ. బస. పు. 4. 231. 186 పం.

ౘాంగణ వి. మల్లబంధవిశేషము. (శ. ర., చి. ని.).
వ. ... పణంబును గరాతును ఉపారంబును జాంగణయును ... మల్లుపు. 3. 69.
ఉ. ... సీసము కత్తి చాంగణ ... ప్రబంధ. 790.
సీ. ... కన్నాత చాంగణ కందణంబు. ఆం. భా.

2. 202. (బ్రౌ. ప్రాతప్రతుల. పా.).

చాంగము సం. వి. అ. పుం. 1. చాంగేరి, పులిచింత (వృ. వి.). 2. దంత పటుత్వము.

చాంగు^{1} – చాఁగు^{2}, సాంగు^{1}. అవ్య. (క. చాంగు). వేత్రధరులు హెచ్చరిక తెలుపునపుడు ఉపయోగించు పదము.

కం. కులపతియు వేత్రధరు లొత్తిలి సాంగు బళా యనంగఁ దేరు డిగి ... వసు. 1. 150.

ద్వి. చాంగు బళా యను శబ్దముల్ మ్రోయ, వీంగుచుఁ బురజనుల్ విభ్రాంతులుగను. పండితా. మహిమ. 295 పా.

చాంగు – చాఁగు^{3}, సాంగు^{2}. (చూ. చాంగురె).
జ : చాంగురె.

చాంగురె(రే) – చేంగు^{2}. అవ్య. (చాంగు^{2} + రె) ప్రశంసార్థకము.

ద్వి. బాపురె జంగమప్రాణ సంత్రాణ, చాంగురె జంగమ సమ సుఖాయత్త, చాంగురె జంగమ సమ దుఃఖచిత్త. పండితా. దీక్షా. 83 పా.

చాంగేరి సం. వి. ఈ. స్త్రీ. పులిచింత (వృ. వి.).

చాంచల్యము సం. వి. అ. న. చంచలత్వము.

చాండాలి సం. వి. ఈ. స్త్రీ. 1. చండాలజాతి స్త్రీ. 2. లింగినీలత, లింగదొండ (వృ. వి.).

చాండాలిక సం. వి. ఆ. స్త్రీ. 1. కండోల వీణ, మాల వీణ. 2. దుర్గ.

చాండాలుఁడు సం. – చండాలుఁడు.

చాందిని వి. (హిం. చాంద్నీ) మేలుకట్టు, వితానము.

సీ. గ్రుడ్డికంటికి మంచి గొప్ప యద్దం బేల సరవి గుడిసెకు బల్ చాంది నేల. వేణు. 13.

చాంద్రకము సం. వి. అ. న. సొంటి.

చాంద్రమసము సం. విణ. (అ. ఈ. అ.) చంద్రమస్సంబంధమైనది, చంద్రునికి సంబంధించినది. వి. అ. న. మృగశిరము, ఒకానొక నక్షత్రము.

చాంద్రమసాయని సం. వి. ఇ. పుం. చంద్రుని కొడుకు - బుధుఁడు. (వై. ని.).

చాంద్రమసాయనుఁడు సం. వి. అ. పుం. – చాంద్రమసాయని (హలా. ని.).

చాంద్రమానము సం. వి. అ. న. చంద్రుని గతినిబట్టి యేర్పఱచెడు కాలమానము.

చాంద్రము సం. విణ. (అ. ఈ. అ.) చంద్రసంబంధమైనది (దినమాసాది.). వి. అ. పుం. 1. చాంద్రమానము. 2. శుక్లపక్షము. 3. చంద్రకాంత మణి. న. 1. చాంద్రాయణవ్రతము. 2. అల్లము (వృ. వి.). 3. మృగశీర్ష నక్షత్రము.

చాంద్రవ్రతికుఁడు సం. వి. అ. పుం. 1. చాంద్రాయణ వ్రతము ఆచరించువాఁడు. 2. పూర్ణచంద్రునివలె హర్షకరుఁడైన రాజు.

శ్లో. పరిపూర్ణం యథా చంద్రం దృష్ట్వా హృష్యంతి మానవాః, తథా ప్రకృతయో యస్మిన్ స చాంద్రవ్రతికో నృపః. మను. 2. 309.

చాంద్రాయణము సం. వి. అ. న. భుజింపఁ దగిన పదియేను కబళములలో చంద్రుని యొక్క క్షయవృద్ధుల ననుసరించి క్రమమున కృష్ణపక్షమందు ఒక్కొక్క కబళము తగ్గించుచు శుక్లపక్షమందు ఒక్కొక్క కబళము హెచ్చించుచు ఆచరించెడి వ్రతము.

చాంద్రాయణికుఁడు సం. విణ. (అ. ఈ. అ.) చాంద్రాయణవ్రతము సలుపువాఁడు.

చాంద్రి సం. వి. ఈ. స్త్రీ. 1. శ్వేత కంటకారి, తెల్లవాకుడు (వృ. వి.). 2. వెన్నెల.

చాంపిల సం వి. ఆ. స్త్రీ. చంపానది.

చాంపేయకము సం. వి. అ. న. కింజల్కము, ఆకరువు (రా. ని.).

చాంపేయము సం. వి. అ. పుం. 1. సంపెఁగ (వృ. వి.). 2. నాగకేసరము (వృ. వి.) 3. కింజల్కము, అకరువు, 4. ఉమ్మెత్త (వృ. వి.). 5. బంగారు (మే. ని.).

చాఁకిలి – చేంకిలి. వి. ఇ. చంక, బాహుమూలము, కక్షము.

ద్వి. మేఁకపిల్లలఁ దన చాఁకిట నిఱికి. బస. పు. 3. 1122 పం.

ద్వి.. మూఁకలోనన చొచ్చి మునుముట్ట నంబిఁ, జాఁకిట నిడుకొని జడదారి యరుగ, పండితా. మహిమ. 278 పా.

చాఁగ వి. (సం. స్రవా.) మూర్వ. మోరట (వృ. వి.).

సీ. ... మూర్వాఖ్య యలరును జాఁగన ... ఆం. భా. 2. 54.

గీ. వీఁక గల కుఱుచ గనుపుల వెదురువింటఁ, జాఁగపురిఁ దాల్చి నారిగా సంతరించి, గసికకోలలు గొని భిల్లు బిసరుహాకు, లడవిఁ దిరుగుదు రాత్మ నాయకులఁ గూడి. కాళ. 3. 15. (చాఁగపురి – మెలివేసి పేనిన చాఁగనార).

చాఁగఁబడు అ. క్రి. (చాఁగన్ + పడు - స్వార్థమున) దండాకారముగా (నేలకు) వ్రాలు.

గీ. ధీరు నుకులింగ మనియెడు దివ్యపురుషుఁ, గాంచి యల్లంత నుండి చాఁగఁబడి మ్రొక్కి. చెన్న. 5. 216.

ద్వి. పథము చూపుడుఁ జాఁగఁబడి మ్రొక్కి నంబి. బస. పు. 4. 850 పం.

చాఁగఱ వి. నాశము (శ. ర.).

జ: చాఁగఱగొను, చాఁగఱలాడు.

చాఁగఱగొను స. క్రి. (చాఁగఱ + కొను) చావఁ గొట్టు, అధికముగా కొట్టు; ఖండించు, ముక్కలు చేయు.

ఉ. నాఁగలి సాఁచుచుం దిగిచి నాగ రథాశ్వ భటావలిఁ గదన్, జాఁగఱగొన్నఁ జక్కగ ... ఉ. హరి. 6. 68. (శ. ర. పా.).

చం. తిరిసినసూడు దెచ్చి నలుదిక్కుల బోడలు తిండిపెట్టఁగాఁ, బెరఁగిన పొట్టతోడ నొక పీఁట పయిఁ దొరవోలె నెవ్వరిన్, సరకుగొనండు పట్టుకొని చాఁగఱగొన్న బలే యెఱుంగు ... ఉ హరి. 4. 46.

చం. మఱకువఁ గత్తరించి మదమానములం జుఱ వుచ్చి మెచ్చుఁ జాఁగఱగొని క్రోధకామముల గండడఁగించి పరోపకారమున్, జఱిఁ బడఁ ద్రోచి ... ఉ. హరి. 4. 87. (ఇట 'త్రోసివేయు' అని భావము.)

ద్వి. వాని నిన్నును బట్టి వడి నంటఁగట్టి, చంపి చాఁగఱగొని సదమదం బాడి, కొంప నుండక యుండఁగొట్టి తోలుదును. ద్వి. పరమ. 4. 300 పా. 15 పం.

చాఁగఱలాడు స. క్రి. (చాఁగఱలు + ఆడు) వధించు.

సీ. ... చక్కాడె నుఱుమాడెఁ జాఁగఱలాడెను...

గీ. అడఁచెఁ జెండె ననంగఁ బొందగు వధించె, ననుటకు సమాఖ్యలై ... ఆం. భా. 3. 123., సాం. ని. మాన. 32.

చాఁగిలఁబడు అ. క్రి. (చాఁగిలన్ ... పడు - స్వార్థమున) దండాకారముగా (నేలకు) వ్రాలు.

కం. నలువురు బంట్లుం దానును, వలనుగఁ జని వేఁడివెలుఁగు వంగడపుం జాబిలిఁ గాంచి దవ్వులనె సాఁగిలఁబడి యిట్లనియె మోడ్పుఁ గేల్గవ తోడన్. అచ్చ. రా. యు. 47.

చాఁగిలి వి. (√ చాఁగిలు) నమస్కారము.

సీ. జోత చాఁగిలి కొల్పు జోహారు ... సలా మన నమరు దండము పేళ్లు ... సాం. ని. మాన. 25.

చాఁగిలింత వి. (√ చాఁగిలు) నమస్కారము.

రగడ. కడఁక సంగమగ్రామం బందలి సంగమ స్వామికిఁ జాఁగిలింత లని. హంస. 4. 213 (శ. ర. పా.).

చాఁగిలు(ల్లు) – సాఁగిలు. అ. క్రి. (√ చాఁగు^{1}).

1. సాష్టాంగ నమస్కారము చేయు; మ్రొక్కు.

కం. యోగి ప్రవరులు కపిలుఁడు, జైగీషవ్యుఁడు సభకుఁ జనుదెంచుటయున్, జాఁగిలి నరనాయకుఁడభ్యాగత పూజనము చేసి పలికెన్ బ్రీతిన్. వరాహ. 1. 132.

గీ. తెలచె నెరఁగె నెఱఁగెఁ జాఁగిలెను మ్రొక్కె, నన నమస్కారమును జేసె ననుట కొప్పు. ఆం. భా. 3. 128.

2. దండాకారముగా (నేలకు) వ్రాలు.

మ. భువిపైఁ జాఁగిలి తోఁక యూఁచు వదనంబున్ బొట్టయున్ సారెఁ జూపు వెసన్ బట్టెఁడు ముద్దకై శునక మెప్డున్ ... మల్లభూ. నీతి. 23.

కం. రంజిలి యంజలి చేసి ధరం జాఁగిలి మ్రొక్కి నిలిచి రఘువర యపరాధిం జూడుము కృప నను ... రామా. 5. 301.

చాఁగు^{1} – సాఁగు^{1}. (చూ. చాఁపు.) అ. క్రి.

1. సాష్టాంగ నమస్కారము చేయు.

సీ. ... దుర్వాసో మునీంద్రుఁడు వచ్చిన నెదురు కొని ససంభ్రమస్వాంతుఁడై చాఁగి యే నెటువంటి భాగ్యవంతుండనో పైతృకంబు, గీ. పెట్ట సమకట్టు వేళకుఁ బిచ్చుకుంటు, మీఁద భాగీరథియుఁ బోలె మీర లేఁగు, దెంచితిరి ... వరాహ. 7. 97.

2. దండాకారముగా (నేలకు) వ్రాలు.

కం. ధరఁ జాఁగి మ్రొక్కి దశకంధరుఁడు వినయ మొప్ప నిలిచి తలుగని తలపై, వెరపునఁ దనకర పద్మము, లిరువదియును మొగిచి యల్ల నిట్లని పలికెన్. నిర్వ. 3. 68.

సీ. ముంగాళ్లఁ జాఁగి పై ముచ్చుఁ జూపులు పర్వ బొమిక లెత్తుచుఁ బాఱిపోవు శునుల. ఆము. 6. 18.

3. దీర్ఘమగు, పొడవగు; పెరుఁగు.

సీ. చాఁగిన శాఖ లాశా చక్రముల కొలందులు బార వెట్టంగఁ బోలుచుదాని. భార. విరా. 1. 162.

గీ. మర్త్యుఁ డేకాదశేంద్రియ మదవికార, సంభృతములై యనన్యైక సాధ్యము లయి, జన్మ జన్మాంతరంబులఁ జాఁగుచుండు, కల్మషంబులఁ బాయుఁ దక్షిణమునంద. భీమ. 4. 27.

జ : చాఁగఁబడు, చాఁగిలఁబడు, చాఁగిలి, చాఁగిలింత, చాఁగిలు, చాఁచు, చాఁపు.

చాఁగు² – చొంగు¹, సాంగు¹. (క. చాగు) అవ్య. వేత్రధరులు హెచ్చరిక చేయునపుడు ఉపయోగించు పదము.

ఉ.... 'చాఁగు బళి యంచు నకీబులు మ్రోయ నెక్కినన్. మనుచ. 5. 42.

చాఁగు³ – చొంగు², చొంగురె, చోఁగురె, సాంగు². అవ్య. ప్రశంసార్థకము.

గీ. బాపు నలరాజు గర్వంబుఁ బాపు రూపు, చాఁగు రేరాజు కళలమించు చాఁగు రేఖ, మేలు నలరాజు సోయగ మేలుఁ జెలువ, మమ్మ యీరాజు ప్రతి గాన మమ్మ యెచట. విజ. వి. 2. 73.

గీ. బార కరవాఁడి చూపుల యాఘుళంబు, బాపురే భూరి కటితటీ భార మహిమ, చాఁగు మద మంద గమన లక్షణము లనఁగ, నేరుపుల మించు రప్పురి వార సతులు. పాండు. 1. 117.

జ: చాఁగురె.

చాఁగురె(రే) – చోఁగు³ (చాఁగు³ + రె).

ద్వి. చాఁగురె యింద్రియజయ మింకఁ జాలు. విష్ణు. పూ. 3 ఆ. (శ. ర.).

ఉ. ... సింగారము బాపురే బవిరి గడ్డము మేలు నురస్థలోరు విస్తారము చాఁగురే ... శుక. 1. 268.

శా. ... మఝ్ఝూరే శీనము చాఁగురే స్ఫురితమున్ సాబాసు ధా లంచు ... చంద్ర. 1. 127.

చాఁచు – చోఁపు స. క్రి. (√ చోగు¹ క. చాచు) చాఁగఁజేయు.

(దీర్ఘముచేయు)

(కుంభకర్ణుని వర్ణనము) సీ. లేచి నీల్గుచు బార సాఁచె నేనియుఁ జక్రవాళాచలేంద్ర మవ్వలికి వీఁగు. ఉ. రా. 2. 196.

గీ. బార సకలంక మైనట్టి యబ్జమండ, లమును భృంగాబ్జ మండల భ్రమఁ గడంగి, జలధి జలకరి తొండంబు సాఁచి తివియు. దశా. 1. 188.

(ఏయు, ప్రయోగించు)

చం. ... వగవంబని యేమి సంగరం, బునఁ బగవారు పేర్చి పొరిపుచ్చక పువ్వులకోల సాఁతురే. భార. సౌ. 2. 60.

చం. ... అభియాతులు పువ్వుల కోల సాఁతురే. భార. ద్రో. 2. 149.

(ప్రసరింపఁ జేయు)

కం. అంగుష్ఠము నిల మోపి పతంగునిపైఁ జూపు సాఁచి ... మనుచ. 6. 21.

(గడియ-వేయు)

చం. ... తాసదనముఁ జేరి తల్పుగడె చాఁచె నొకానొక కాంత నేర్పునన్. దశా. 4. 46.

(ముందటికి పోనిచ్చు)

గీ. తమ్మిపూఁజూలి పనుక కంచమ్ము సాఁచి, దిట్టతనమున బిచ్చము దేహి యనుచు, వాడ వాడల భిక్షంబుకూడు గాని, యిట్టి దివ్యాన్నములు మెచ్చునే శివుండు. హర. 5. 16.

చేచాఁచు – 1. సిద్ధమగు.

సీ. విడిచి యసన్మార్గవృత్తికిఁ జేచాఁచుఁ జాఁచి

యాచారంబు చౌక సేయు. పి. శకుం. 4. 163.

2. యాచించు, అడుగు.

ఉ. నోఁచిన తల్లిదండ్రికిఁ దనూభవుఁ డొక్కఁడె చాలు మేటి చే, చాఁచని వాఁడు వే యొకఁడు చాఁచిన లేదన కిచ్చువాఁడు నో,రాఁచి నిజంబు గాని పలు కాఁడనివాఁడు రణంబులోన మేన్, దాఁచనివాఁడు ... దా. శ. 96., కవి చౌ. 86.

అందని పంటికి అఱ్ఱు (లు) చాఁచు — అలభ్య పదార్థమునకు అపేక్షపడు.

గీ. అకట యందని పంటికి నఱ్ఱు సాఁచెఁ, జిత్త మిట మీఁద నే నేమి సేయుదాన. విక్ర. 1. 129.

ఉ. ... ప,నందని మ్రాని పండ్లకును నఱ్ఱులు సాఁచెద నేమి చేయుదున్. దశకు. 3. 131.

కాలు (ళ్లు) చాఁచు — సిద్ధమగు.

సీ. ... కైవల్య పదవికై కాలు సాఁచి. హర. 3. 44.

(వ్యవ.) వాఁడు కాటికి కాళ్లు చాఁచి కూర్చున్నాఁడు.

చాఁదు — స. క్రి. (త. చాద్దు) 1. అఱుఁగఁదీయు, రాఁచు.

(వ్యవ) రజత లోహ రసాయనము తేనెతో చాఁది పుచ్చుకొనినచో దగ్గు తగ్గును. బలపము పలక మీఁద చాఁదుము. గంటము ఱాతిమీద చాఁదుము.

చం. తన వెలుఁగొక్క ప్రొద్ద నిజ ధామము లెన్నఁగ వేయు మా వెలుం, గనిశముఁ బర్వు ధామము లనంతము మా కని హర్మ్య సంచయం బున మణు లప్పురంబున నభోమణి ధామము దాల్చి పోవనీ, మని రవిఁ జాఁద నెత్తెనన నంబర మంది వెలుంగు సద్రుచిన్. కు. సం. 7. 944. (ఇట 'అధఃకరించు' అని భావము).

2. (నామము) పెట్టుకొను.

కం. తనవంటి పిల్ల సికయే, తనకుం బలెఁ దులసి పేర్లు తనవలెనే చాఁ,దిన తిరునామము రూ పీతని వంటి దొకింత నలు పతం డఁటయ గన్. వై జ. 4. 93.

సీ. మజ్జనం బాడి నామముఁ జాఁదుకొని యాత్మ వస్త్రంబు నతని దోవతియు నుతికి. వై జ. 2. 120., వి ప్ర. 2. 28.

వి. నల్లని సుగంధ ద్రవ్యవిశేషము (ఇది బొట్టునకును గృహాదుల పూఁతకును ఉపయోగించును).

సీ. పయ్యెదమాఱుగాఁ బాఱుటాకు లమర్చి చాఁదునఁ దిలకంబు సంతరించి. హర. 5. 37.

సీ. పటుపీఠములె చాలుఁ బాలసున్న మొనప్ప శక్రాశ్మములె చాలుఁ జాఁదు పూయ. వసు. 5. 71.

ఉ. సంకుమదంబునుం బునుఁగుఁ జాఁదును గస్తురియుం ఘటంబులం, బంకము చేసి యిండ్లలికి ... కాశ. 3. 5.

వ. ... మంచి గందవొడి చాఁ దుదయభాస్కరంబు లోనుగాఁ గల పరిమళ ద్రవ్య సంభార పరంపరలును ... మనుచ. 5. 101.

కట్టెచాఁదు — కట్టె కాలునపుడు మఱియొక కొన నుండి స్రవించెడి ద్రవము.

చం. తరుణుల కౌఁగిట న్ననుచు తమ్ము వృథా విరులెత్తఁ జేసె మో,పరులుగఁ జైత్రుఁడంచుఁ దదభావ మనోభవ వహ్ని వెచ్చి ని,ర్భర మధుపాళి ధూమము పరాగపు నీఱును దేనె కట్టెచాఁ, దరుదుగఁ దాల్చఁగాఁ గొరవులై యొరగం బడెఁ గొన్ని భూజముల్. ఆము. 5. 126.

చాఁదుచేయు — పలుచనచేయు.

సీ. మూల్గుటెమ్ములతోడ ముసుక గాకుండఁగఁ జాఁదు సేసి నల్ల జారు గాఁచి. హర. 2. 121.

చాఁదు బొట్టు — వి. చాఁదుతోఁ బెట్టికొన్న బొట్టు.

చం. ... ఫాల తలంబునఁ జాఁదుబొట్టు... హంస. 4. 40.

చాఁప వి. (√ చాఁపు) 1. కటము.

సీ. ... కటసంజ్ఞ చాఁపనఁగాఁ జెలంగు. ఆం. భా. 2. 164.

ఉదా: తుంగ చాఁప, ఈఁతాకుల చాఁప.

2. తెరచాఁప, గాలి పోసికొని ఓడను వడిగా నడపుటకై ఓడకంబమున కట్టెడి ముదుక గుడ్డ.

సీ. కలముపైఁ గీలించి గాలి కెత్తిన చాఁపవోలె మిన్నంతయు బూరటిల్లె. భార. ఉద్యో. 4. 116.

సీ. బెడిదంపు గాలిచే బెదరి యెత్తిన చాఁప విడిచి గుండ్లను ఁగ విడుచుటయును. దశకు. 10. 63.

3. చేఁపలను బట్టుట కుపయోగించు నొక విధమైన సాధనము.

గీ. చాఁప యెత్తెల గూఁడయు ... హంస. 4. 184.

వ. ... పచ్చవిలుతు నెచ్చరించు మచ్చెకంట్ల నిడువాలుఁ జూపుల చాఁపలం దగిలినట్టు లిట్టట్టు కదల నేరక చిట్టకంబునం బొరలు నాగరక లోకంబును ... జై. భా. 2. 97.

(బ) చిక్కులు (శ. ర., బ్రౌ.).

సా : చాఁప చినిఁగిన చదరంతైన నుండక పోదు.

చాఁపకట్టు విణ. (చాఁప + కట్టు) చదును; నేల చదును, నేల మట్టము (వి. చాఁప పఱపు వంటి పఱపు. శ. ర.).

గీ. అపుడు నిశ్చేష్టితంబులై హయము లవనిఁ, జాఁపకట్టుగఁ బడియె ... భార. విరా. 4. 173.

ఉ. ముట్టియ నింద్రకీల తట మూల మహీ ప్రభ వంబులైన పె, న్పుట్టలు గ్రొచ్చి వైచుచును భూరుహషండముఁ జాఁపకట్టుగా, మట్టుచు ఘర్ఘర ధ్వనుల మాటికి మాటికి దిక్పుటంబుల, స్ఫుటన చేయుచున్ ... హర. 7. 44.

కం. చెదరిన సేనల నన్నిటిఁ, గుదురుకొనం దోలి చుట్టుకొని వడి నేసెన్, మదకరుల హరుల భటులను, గదనంబున మడిసి జాఁపకట్టుగఁ గూలన్. కాశ. 2. 43.

క్రి. విణ. నేలమట్టముగా, నేల చదునుగా.

సీ. గంధ దంతావళ కర్ణ మారుతహతిఁ గాంతార ములు చాఁపకట్టు పడఁగ. భార. విరా, 3. 156.

ఆ. కెడసె హయము లొడ్డగెడవయ్యె రథములు, చాఁపకట్టు పడియె సామజములు. భార. భీష్మ. 2. 165.

సీ. ఈ పీలిగఱికోల లేపాటి కాఁడిన గజములైనను జాఁపకట్టు గూలు. చంద్ర. 2. 5., భా. రా. యు. 22.

చాఁపగద్ద వి. (చాఁప + గద్ద) కుందేళ్లను బట్టెడు నొక జాతి డేగ (బ్రౌ., శ. ర.).

చాఁపచుట్టు వి. చాఁప యొక్క చుట్టవంటి చుట్టు.

సీ. జగతీతలం బెల్లఁ జాఁపచుట్టుగఁ జుట్టి యొక మూల దాఁచఁగా నుత్సహించు. దశా. 3. 108.

సీ. చాఁపచుట్టుగ ధరాచక్రంబుఁ జుట్టి కొంపోవు హిరణ్యాక్షుఁ బొడ వడంచె. ఉ. రా. 2. 13.

చాఁపట్టు వి. (చాఁప + అట్టు) పలుచని పెద్ద అట్టు.

సీ. పలుచగా వండిన వలిపెంపుఁ జాఁపట్లు పెసర పప్పులతోడఁ బెనఁచి పెనఁచి. నైష. 6. 120.

గీ. పలిచె మాపటి పండువెన్నెల చకోర, పోత వితతికిఁ జాఁపట్టు వోసినట్టు. ఆము. 2. 60.

చాఁపబండి వి. (చాఁప + బండి) చాఁపతో గూఁడు కట్టిన బండి, గూఁటిబండి (బ్రౌ.).

ద్వి. కొల్లారు బండ్లును, కుప్పము బండ్లు, గొల్లె నలందు నెక్కొను చాఁప బండ్లు. ద్వి. భాగ. 2. 32 పా.

చాఁపఱాయి వి. దే. (చాఁప + ఱాయి) చాఁప వలె పలుచగను చదునుగను ఉండు నల్లఱాయి (బ్రౌ.).

సీ. ... చాఁపఱాయి, చలువ యం చనఁగను జనుఁ బతుహీన శిలాఖ్య ... ఆం. భా. 2. 29.

చాఁపు – చాఁచు స. క్రి. (√ చాఁగు^{1}) చాఁగఁ జేయు.

(దీర్ఘము చేయు)

శా. ... హాస్తం బుద్ధతిం జాఁపి వే, పూవుం దూపులజోడు పుచ్చుకొని యెంబుంద్రేఁడు కోదండమున్. నైష. 1. 77.

వి. చాఁచుట.

(ప్రసారము)

గీ. పొదలఁ దూఱిన నీఁటె చాఁపుల వెడల్చి. ఆము. 6. 78.

(దీర్ఘత్వము, పొడుగు)

సీ. మూఁపులు పొడువులై చాఁపుఁ జక్కఁదనంబు గలిగి చేదోయి యగ్గలిక సూప. హరి. పూ. 6. 177.

చం. యతివరులార నీల నిషధాద్రులు తక్కిన వర్ష భూధర, ప్రతతులలోన మిక్కిలియు బ్రస్తుతిగన్నవి లక్ష యోజనా, యతములు వీనిఁగూర్చి కిఱుదైనవి చాఁపున హేమకూట ప,ర్వతమును మంచుఁ గొండయును ద్వాదశవింశతి యోజనంబులన్.

వరాహ. 10. 108., ఆం. భా. 2. 152.
(దీర్ఘాక్షరము, నిడుద యక్కరము)
కం. చెలులు తలకట్టు లాచాఁ, పులు నైత్వౌత్వములు ... అప్ప. 3. 45.
కం. నిడుదలు నెఱ యక్కరములు, పొడువులు చాఁపులును దీర్ఘములు నన నొకకై, వడి ప్రాలు ... అప్ప. 2. 10.
(కలిపి నేసిన బట్టల జత)
ఉదా : రెక్కచాఁపు, పంచెలచాఁపు.
విణ. దీర్ఘము, పొడుగు.
వ. ... చిత్ర వర్ణ కంబళంబుల దంబు విడంబించు చాఁపు లగు వీపుల రూపుల నేపుదనరు చిఱుత పులులును ... ప్రబంధ. 186.
జ : చాఁప, చాఁపకట్టు, చాఁపగద్ద, చాఁపచుట్టు, చాఁపట్టు, చాఁపబండి, చాఁపఱాయి.

చాకచక్యము సం. వి. అ. న. చకచక భావము, ఉజ్జ్వలత; బుద్ధ్యాదుల ప్రకాశము.

చాకచిచ్ఛ సం. వి. ఆ. స్త్రీ. శ్వేతబుహ్నా, అగలు సొంటి, చిఱు బొద్ది (వృ. వి.).

చాకల వి. బట్టలు ఉదికి జీవించు జాతి.
ఉదా : చాకలది. చాకల వాఁడు. (శ. ర., వా.)
జ : చాకల పిట్ట, చాకలి.

చాకలపిట్ట వి. (చాకల + పిట్ట) భరద్వాజము, ఏట్రింత (శ. ర.).

చాకలి వి. (చాకల + ఇ) రజకుఁడు, చాకల వాఁడు (శ. ర., వా.).

చాకి వి. చాకలవాఁడు, చాకలి.
కం. ... కృష్ణుండు శిరము దెగి వడఁ గొట్టెన్, పౌరుల గుండెలు వగులఁగ, వీరోద్రేకిన్ మదా వివేకిన్ జాకిన్. భాగ. 10 పూ. 1260.
గీ. వఱలుఁ జాకి నాఁ జాకలవాని పేరు. ఆం. భా. 2. 283., హరి. పూ. 9. 19,
జ : చాకిత, చాకిబాన. చాకిమూట, చాకిరేవు, చాకివాఁడు.

చాకిత వి. (చాకి + త) రజకి, చాకలది.
సీ. ... చాకిత యనఁగ రజకి చెలంగు. ఆం. భా. 2. 108.
సీ. మితి లేని కూలి చాకితకిచ్చికైకొను గడియ కొక్కటి గాఁగ మడుపుఁ జీర. శుక. 2. 434., భోజరా. 4. 145.

చాకిబాన వి. (చాకి + బాన) 1. చాకలవాని బాన.
2. బాల క్రీడా విశేషము.
సీ. పంతంబుతోఁ జాకిబానతిగ్గకు నంచు బెబ్బులి తిత్తోల్తు ఉబ్బరముగ. చమ. 3. 110.
3. పక్షి విశేషము (బ్రౌ., శ. ర., చి. ని.).

చాకిమూట వి. (చాకి + మూట) 1. చాకలి ఉదుకుటకై తీసికొని పోవు బట్టలమూట.
ఆ. ఎండుఁ బోదువన్న నేకాకిఁ బొడఁగన్నఁ, జాకి మూట గన్నఁ జావు విన్న ... బ్రహ్మకైన వచ్చుఁ బ్రాణహాని (చాటువు).
2. బాల క్రీడా విశేషము.
సీ. ... దోపిళ్లు గాలిపటంబు సరిబేసి పుటచెండు చాకిమూట. హంస. 3. 146.

చాకిరి వి. ('చాకిరు' అని తాలవ్యాదిగా శ. ర., వా-హిం. చాకర) ఊడిగము, పరిచర్య.
సీ. ఉడిగము చాకిరి యూడిగం బనఁగను దాస దాస్యములుగాఁ దనరుచుండు. ఆం. భా. 2. 288. (పాఁత ప్రతి పా.).
విణ. పరిచారకుఁడు.
కం. వాకిటిచాకిరు లమ్ముని, రాక నెఱిఁగింప ధర్మ రాజు సవినయో, ద్రేకుండై యెదురుగఁ జని, యా కమలజ సుతునిఁ గాంచి యతికుతుకమునన్. సానందో. 2. 38 పా. (వాకిటి చాకిరులు – ద్వార పాలకులు).

చాకిరేవు వి. (చాకి + రేవు) నద్యాదుల యందు చాకలవాండ్రు బట్టలు ఉదుకునట్టి ప్రదేశము.
గీ. క్షేత్రపాలున కుదికిన చీరలాఱు, చాకి రేవుల గము లయ్యె సకలదిశలు. ఆము. 2. 46.

చాకివాఁడు వి. (చాకి + వాఁడు) రజకుఁడు, చాకల వాఁడు.
ఆ. చాకివాఁడు కోక చీకాకువడఁజేసి, మయిలఁ బుచ్చి మంచి మడుపుఁ జేయు, బుద్ధి చెప్పువాఁడు గుద్దిన నేమయా ... వేమన. 2. 72.
గీ. చాకివానితోడ జగడాలు పడలేక, సిరి

గలాఁడు పట్టుచీర గట్టె, శివుఁడు తోలు గప్పెఁ జీ యని మది రోసి, భైరవుఁడు చీర పాఱవైచె (చాటువు).

ౘాకిలు (బ్రౌ.-'చాకీ' అని చి. సి., శ. ర.). వి. భోజన పాత్రము, కంచము.

సీ. తెలె హారవాణంబు తళిగ కంచము తట్ట చాకీలనంగఁ గంసంబు దనరు. ఆం. భా. 2. 244.

చాకోరము సం. విణ. (అ. ఈ. అ.) చకోరసంబంధియైనది. వి. అ. న. చకోరపక్షుల గుంపు.

చాక్రికుఁడు సం. విణ. (అ. ఈ. అ.) 1. చక్రముతో తిరుగువాఁడు. 2. గుంపుతో తిరుగువాఁడు. వి. అ. పుం. 1. కుమ్మరి. 2. గాండ్లవాఁడు. తైలికుఁడు. 3. శాకటికుఁడు, బండివాఁడు 4. ఘాంటికుఁడు (గుంపులో చేరి స్తుతిపాఠము చేయువంది - అని కొందఱు). 5. వైశ్య స్త్రీయందు శూద్రుని వలన పుట్టినవాఁడు (వై. ని.),

చాక్షుషము సం. విణ. (అ. ఈ. అ.) 1. చక్షుస్సంబంధమైనది. 2. చక్షువులచే గ్రహింపఁబడునది.

చాక్షుషుఁడు సం. వి. అ. పుం. ఒకానొక మనువు.

ౘాగకాఁడు విణ. (చాగము + కాఁడు.) త్యాగశీలుఁడు, వదాన్యుఁడు (శ. ర.).

వి. కుబేరుఁడు, ధనదుఁడు.

చం. ... చాగకాని బూ,చుల దొరఁ దోలితిన్ మిగుల సొంపున నేలితి ముజ్జగంబులున్. అచ్చ. రా. యు. 496., ఆం. సం. దేవ. 24.

చాగకాని మూల – ఉత్తరపు దిక్కు.

ఆ. అపుడు కోఁతిమిన్న యసదు రూపునఁ జని, ప్రోలి చాగకాని మూలగవను, దూఱి యచటఁ గాంచె మాఱట మిత్తియో, యనఁగఁ బరఁగు లంకిణిని జెలంగి. అచ్చ. రా. సుం. 4.

ౘాగపుఁజెట్టు వి. (చాగము + చెట్టు) ఈవిమ్రాను, దేవతరువు, కల్పవృక్షము.

సీ. మొనసి యీరైదు క్రొమ్ముడులఁ జాగపుఁజెట్ల పూవుటెత్తులు క్రొత్తతావు లీన. అచ్చ. రా. సుం. 11.

ఇట్లే: చాగపు మ్రాను.

వ. ... చాగపు మ్రాన్మచ్చిలించిన దంట రెంటఁ ద్రావుడు మొఱాలించిన దిట్ట ... ప్రబంధ. 216.

ఉ. కమ్మ పసిండి గట్టుపయిఁ గ్రమ్మెడు వేలుపు ఱేటి పార్శ్వ దే,శమ్ముల నిమ్మలై పొదలు చాగపు మ్రాఁకుల మానికంపుఁ బూ,దుమ్ములు రాలఁగా ... వసు. 5. 97.

ౘాగము – తేగము వి. (సం. త్యాగః. ప్రా. చాగో. క. చాగ) ఈవి, దానము.

సీ. శాంతియు దాంతియుఁ జాగంబు భోగంబు ... భార. విరా. 1. 67.

గీ. చక్కఁదనమున వాసిని జాగమునను. నీలా. 1. 42. ఆం. భా. 2. 172.

చాగపు ననదోఁట – నందన వనము.

సీ. చాగపు ననదోఁట సామింట జాలీను బాలెంత యగు బొటవ్రేలివాఁడ. ప్రబంధ. 217.

చాగపు రాయఁడు – కుబేరుఁడు.

మ. జముఁడో వేల్పుల ఱేఁడో నీళ్ల దొరయో చాగంపు రాయండో వి,నొక్కమరుండో ... అచ్చ. రా. సుం. 151.

జ: చాగకాఁడు, చాగపుఁజెట్టు, చాగ రతనము, చాగి.

ౘాగ రతనము వి. (చాగము + రతనము) చింతామణి (శ. ర.).

ౘాగరాడి వి. పిండీతకము, గాడిదగడపర (వృ. ని.).

గీ. పొదలుఁ బిండీతకమ్ము గాడిదగడపర, చాగరాడి వెలికి యటుల చన ... ఆం. భా. 2. 65.

ౘాగి – ౘాగకాఁడు విణ. (చాగము + ఇ) త్యాగశీలుఁడు, వదాన్యుఁడు.

ఉ. చాగులుఁ బుణ్యభాగులును శాశ్వత రాగులు నిష్టసౌఖ్య సం,యోగులు ... భా. రా. కిష్కిం. 590., ద్వా. 1. 72.

ౘాగించు స. క్రి. (√ ౘాగు) సాగునట్లు చేయు.

(పోవనిచ్చు)

కం. యాగములు బుధులు ధరణిఁ, భాగములం జేయుచుండఁ బఱతెంచి హవి,ర్భాగములు దానకైకొను, జాగింపఁడు దైత్యుఁ డమర సంఘంబు నకున్. భాగ. 7. 103.

(జరిగించు)

కం. యాగము విధ్యుక్తముగాఁ, జాగింపుము వేది

యజ్ఞ సంభారంబుల్, వేగ నొడఁ గూర్పు మని భూభాగము గంపింపఁ గదలెఁ బ్రధనోన్ముఖుఁడై. జై. భా. 5. 134.

చాఁగు – సాగు. అ. క్రి. 1. వెడలు, పోవు; బయలు దేఱు.

సీ. అర్ధనారీశ్వరుం డగుట నీశానుండు సామేని యంకిలిఁ జాగకుండె. నైష. 4. 129.

మ. శమిత క్షత్ర కళత్ర నేత్ర జల వర్షావేశ నీ కీర్తిహంసము క్రౌంచ స్ఫుట తావకాంబక సుషిం జాగంగ ... ఆము. 4. 25.

గీ. గ్రీష్మకాలంబు మత్తిలి కేకు లాడె, నింద్రగోపంబు లిలమీఁద నెల్లఁ బొడమెఁ, జాగెఁ బ్రథమాంబువులకునై చాతకంబు, లనఁగఁ గాల విరుద్ధ సమాఖ్య మయ్యె. కావ్యా. 6. 131.

2. తిరుగు, సంచరించు.

చం. వనజజు నాజ్ఞ పెంపున నవారణ ఘోర మృగావళుల్ ధరన్, జననము నొంది క్రొవ్వి పరుష ధ్వను లిచ్చుచు గుంపు కై వడిన్, జని నలు దిక్కులన్ గలయఁ జాగి మనుష్యులఁ దోలి సస్యముల్, మునుములు గట్టి మేసి ... రుక్మాం. 3. 3.

3. ప్రవహించు, పాఱు.

గీ. అట్లు తడవుగఁ గొల్చి సాష్టాంగ మెఱఁగి, గర్భమండపిఁ గడిగిన కలఁక జలము, లోని ఊ తొట్టి నిండి కాలువగఁ జాగి, గుడి వెడలివచ్చునది శూద్రుఁ డిడఁగఁ గ్రోలి. ఆము. 6. 8.

ఉ. చాయన భోగిరాట్కటక సన్నిధి దీపిత దీపమాలికా, చ్ఛాయఁ బురఃప్రదేశమునఁ జాగిన నిర్ఝరవాహినీ మహా, తోయము సావి చీర యెగఁద్రోచి చొరంగఁ దలంచె నెంతలోఁ, తో యని కొంకి కొంకి పతితుం డతఁ డాసవ పాన విక్రియన్. శివరా. 4. 40.

4. జరుగు, ప్రవర్తిల్లు.

సీ. అంతరాయము లేక హాయము వచ్చుట యెట్లు సత్క్రియ యాగంబు చాగు టెట్లు. జై. భా. 1. 105.

గీ. కెలని నోడించు విధముఁ దా గెలుచు విధముఁ, దలఁచు కొనుచును రాజ్య తంత్రంబు చాగు, రీతిఁ గోల్పడి యంచిత ఖ్యాతిఁ బాయు, నెరప నొప్పదు జూదంబు నృపకుమార. పి. శకుం. 4. 164.

5. కూడవచ్చు, వెంటవచ్చు.

చం. తలఁకక యోసి యేమిటి కతల్ దలపెట్టిన దాన విచ్చటం, దెలియము గాని నీవు పెనుఁ ద్రిమ్మరికూఁతల దానవే కదా, బళిబళి యీ వికారములు భ్రాంతి యవిఘ్నతఁ జాగి లంజెవై, యిలపయిఁ బుట్టు మంచు శపియించె మునంబున నల్క పెచ్చఁగన్. కళా. 5 50.

6. ఆరంభించు, మొదలిడు.

మ. వనధుల్ ముంపఁగఁ జాగె ముజ్జగములు ... దశా. 1. 176.

కం. ... నే నిన్నుం, జదివినయంది యొజ్జ చెప్పఁ జాగిన నంతే, మది వేసరి వచ్చితి నని, తదాత్మజుఁడు వల్కె ... పరమ. 5. 159.

చాగనంపు – పంపు, బంధు మిత్త్రాదు లూరికిఁ బోవునపుడు వారిని కొంత దూరము వెంబడించు.

గీ. అంత నిక్కడ మౌనికులాగ్రగణ్యుఁ, డావటూత్తముఁ డటు సాగనంపి చనిన. విప్ర. 4. 87.

బంతి (తులు) సాగు – పంక్తిగా ఏర్పడు.

సీ. తారతమ్యమున వృద్ధ పురస్సరంబుగాఁ బరిపాటి వేర్వేఱ బంతిసాగి. కాశీ. 7. 178.

గీ. గొడుగు పాగలు గిలుకలు గులుకరింప, నిందుబింబాస్య యెదురుగా నేఁగుదెంచి, ఛాత్త్ర సహితంబుగాఁ బరాశర తనూజు, బంతి సాగించె భుక్తిశాలాంతరమున. కాశీ. 7. 184.

కం. ... పరమ ఋషులు నృపులు వరుస బంతులు సాగన్. జై. భా. 8. 201.

జ: చాగించు.

చాఁగుబడిక వి. పూజ.

రగడ. భూతస్థానము పురమున నెలవగు శార్ఙ్గస్వామికిఁ జాగుబడిక లని. హంస. 4. 213. (శ. ర – 'చాగుబడికె' అని ప్రా. ముద్రి.).

చాచలి సం. విణ. (ఇ. ఇ, ఈ. ఇ.) మిక్కిలి చలించునది; మరల మరల చలించునది.

చాఁచి వి. స్తనము.

సీ. ... పాలిండ్లు చాచి గుబ్బ చను చన్ను, చండ్లనఁ

గుచములు చను ... ఆం. భా. 2. 137.
సీ. చన్ చను చన్ననఁ జూచి గుబ్బ యనఁగఁ బాలిండ్లు నాగను బరఁగుచుండుఁ, గుచముల పేరులు ... వేంక. మాన. 39., సాం. ని. మాన. 19.

చాటకైరము సం. వి. అ. పుం. 1. పిచ్చుక మగపిల్ల. 2. నల్లపిచ్చుక మగపిల్ల.

చాటడుగు మొన వి. (√ చాటు²) మల్లబంధ విశేషము, పదిరెండు మొనలలో నొకటి.
వ. ... లోమొన వెలిమొన యుసిమొన చదురు మొన పుణ్యంపు మొన పాపంపు మొన చాటడుగు మొన ... సరితాళంపు మొన యాదిగాఁ గల పది రెండు మొనలు ... ప్రబంధ. 78., హంస. 1. 206.

చాటము సం. విశే. (అ. ఆ. అ.) ఆకుఁబచ్చ నలుపు తెలుపు రంగులు గలది. వి. అ. పుం. ఆకుఁబచ్చ నలుపు తెలుపు వర్ణముల సంకీర్ణవర్ణము. (వై. ని.).

చాటించు స. క్రి. (√ చాటు¹) 1. డప్పు మున్నగునవి వాయించి (విషయమును) ప్రకటించునట్లు చేయు, చాటఁజేయు.
శా. చాటించెన్ మనువంశ వర్ధనుఁడు విశ్వక్షోణి నందంద ఘంటాటంకారము దుందుభి ధ్వనియుఁ గూడన్ ... కాశీ. 5. 273.
(సుగ్రీవుఁడు) ద్వి. ... హనుమంతు నతి నీతి మంతుఁ, గనుఁగొని మనవీటఁ గల కపి కోటిఁ, జాటించి వెడలింపు ... అని పల్కి. రం. రా. కిష్కిం. 223 పొ. 7 పం.
కం. అటులు దన తండ్రి చాటించుట చెలికత్తియల వలనఁ జొప్పడ విని ... నీలా. 2. 71.
2. డప్పు మున్నగునవి వాయించి కేకలు వేయుచు (విషయము) అందఱకు తెలియఁజేయు.
(వ్యవ.) పన్నులు చెల్లింపవలె నని మాదిగవాఁడు చాటించుచున్నాఁడు.

చాటు¹ స. క్రి. 1. డప్పు మున్నగునవి వాయించి కేకలు వేయుచు (విషయము) అందఱకు తెలియఁజేయు.
శా. వీటన్ వీథుల నెల్ల నేనుఁగులపై విస్ఫార ఘంటాధ్వనిం, జాటం బంపుఁడు పేర్మి నుత్తరు జయాశ్చర్యంబు ... భా. విరా. 5. 242.
కం. ... ఇకోక్కడింయులను బట్టఁగఁ గల జాణని కిచ్చెద నీ కన్నియ, నని యెల్లెడలందుఁ జాట ననిచెన్ సంగన్. నీలా. 2. 70., పండితా. వాద. 172 పొ.
2. విశదపఱచు, స్పష్టపఱచు, వెల్లడించు.
గీ. మనుజ, భక్షణంబు చేసితి రేని బకుని యట్ల, చత్తురని రక్కసుల కెల్లఁ జాటి చెప్పె. భార. ఆది. 6. 304. (శ. ర. పా.).
కం. విపరీత ఫణితు లాడిన, శపియింతుఁ జుమీ యెఱుఁగఁ జాటితి నీకున్. భార. శాం. 4. 157.
గీ అనుచుఁ బగ చాటిపోయి నాఁ డర్ధరాత్ర, సమయమున శస్త్ర నిహతి మజ్జనకుఁ జంపె. మనుచ. 6. 50., విక్ర. 2. 55.
జ: చాటించు, చాటువ.

చాటు² – వి. మఱుఁగు, వ్యవధానము; అండ, ప్రాపు.
గీ. కొంగు చాటున వర్ధిల్లు కుచభరమున. హర. 4. 11.
కం. తాటక వచ్చిన దదిగో, నాటగ నాఁడు దని మేల మాడక నీ వీపాటి పడ నేయు మని తన, చాటున భయపడెడి రామచంద్రున కనియెన్. మొ. రా. బాల. 51., ఆం. భా. 1. 76.
సీ. దాతలకును జోటు ధర్మాత్ములకుఁ జాటు దళు కొత్తు వారకాంతలకు మాటు., గీ. ... బిక్కన వోలు పట్టనవరంబు. శివధ. 1. 16.
కం. ... ఒరుల చాటువారు గారే కన్నెల్. నీలా. 2. 80.
విశే. చాటైనది, మఱుఁగుపడినది.
చం. ఘనతర ఘూర్జరీ కుచయుగ క్రియ గూఢము గాక ద్రావిడీ, స్తనగతిఁ దేట గాక యర చాటగు నాంధ్ర వధూటి చొక్కపుం, జనుఁగవఁ బోలి ... వేం. పంచ. 1. 18.
చాటిడు – చాటుగాఁ బెట్టు.
మ. ... కెందళ్కుం గపోలంబునం, దన చేచేల చెఱంగు చాటిడుచు గంధర్వాంగనా వల్లకీ, ఘన

నాదంబు చెలఁగ నేడ్చి నుడుకుం గన్నీరు మున్నీరు గన్. ఇందు. 3. 16.

జ: చాటడుగు మొన, చాటుదనము, చాటుచేయు, చాటుపడు.

చాటుఁడు సం. వి. అ. పుం. మొదట నమ్మించి పిదప ధన మపహరించువాఁడు, మోసగాఁడు.

చాటుఁదనము వి. (చాటు^{2}+తనము) గుప్తత్వము, మఱుఁగు.

చం .... అదుచాటగు నాంధ్రవధూటి చొక్కపుం, జనుఁగవఁ బోలి తేటయును జాటుఁదనంబును లేక యుండఁ జెప్పిన యది పో కవిత్వ మనిపించు నగించటుగాక యుండినన్. వేం. పంచ. 1. 18.

చాటుకము సం. వి. అ. పుం. న. ఇంపైన సంభాషణము.

చాటుకారము సం. వి. అ. పుం. బంగారు పూసలు గ్రుచ్చిన యొంటిపేట ముత్యాలహారము (వై. ని.).

చాటుకారుఁడు సం. విణ. (అ. ఈ. అ.) చాటువచనము లాడువాఁడు, ప్రియవాక్యములు పలుకువాఁడు.

చాటుచేయు స క్రి. (చాటు^{2} + చేయు) మఱుఁగుపఱచు.

సీ. చాటుచేసిన నేమి చక్రవాకులఁ బోలు పాలిండ్ల మెఱుఁగులు బయలుపడియె క్రీడా. 95.

గీ. అగశిలాపాత మోర్వక యంబురాశి, చర్మ ఫలకంబుచే మేను చాటుచేసె, ననఁగఁ జూపట్టె లక్షయోజన విశాల, మైనకమఠంబు దుగ్ధ రత్నాకరమున. దశా. 2. 195.

చాటుపటుఁడు సం. విణ. (ఉ) ముఖస్తుతియందు సమర్థుఁడు వి. ఉ. పుం. భండుఁడు, ఆకతాయ.

చాటులోలుఁడు సం. — చాటూల్లోలుఁడు.

చాటువ వి. (√చాటు^{1}) 1. ప్రఖ్యాతి, ప్రసిద్ధి.

ద్వి. నాటకాలంకార నైపుణిఁ జాలఁ, జాటువ కెక్కిన సత్కవీశ్వరులు. నవ. 1. 6 పా. 9 పం.

ఉ. చాటువ కెక్కినట్టి నెఱజాణతనంబున వాగ్విలాసితన్, మేటివి నీవు నిన్ను నుపమింపఁ ద్రిలోకములందు రాజు లెప్పాటను లేరు ... విక్ర. 8. 104.

2. దృష్టాంతము, ఉదాహరణము.

సీ. చాటువ యనఁగను జను నుదాహరణంబు ... ఆం. భా. 1. 113.

చాటువటువు సం. వి. ఉ. పుం. విదూషకుఁడు, క్రీడాసహచరుఁడు.

చాటువ(ప)డు అ. క్రి. (చాటు^{2} + పడు) దాఁగు, మఱుఁగుపడు.

కం. తురగములు నీరు గొను నవ, సరమును నేతెంచె మనము చాటువడుద మి, గ్గిరిరాజంబున నని యరి, గిరి మువ్వురు నరిగి కుంజ గృహ సంస్థితులై. జై. భా. 2. 9.

గీ. అనుచుఁ బ్రియ దూతికలఁ గూడి యాడికొనఁగఁ, బలుకు లవి చాటుపడి వించుఁ బతులు లోని, తుకతుకలు డించి క్రొత్త వేడుకలు పొదల, బయలుపడి వల్లభల సిగ్గుపఱచి రపుడు కవిక. 4. 147.

చాటువు సం. వి. ఉ. పుం. న. 1. ప్రియమైన మాట. 2. మిథ్యాప్రియ వాక్యము, వట్టి ఇచ్చకము. స్త్రీ. న. రాజాది స్తుతివాక్యము. పుం. 1. పశుపిచండము, పసుల కడుపు. 2. ప్రెద్దు చివర, దర్వ్యగ్రము. 3. దర్వి, ప్రెద్దు (కే. ని.).

చాటూల్లోలుఁడు సం. వి. అ. పుం. చాటుకారుఁడు, ఇచ్చకాలమారి.

చాడి^{1} — చాడీ. వి. (క. చాడి. త. సాడి) కొండెము.

కం. కీడెఱుఁగరు మేలెఱుఁగరు, చాడికి చెవిఁజేస్తు రుఱక జనలోక విభుల్. వేం. పంచ. 1. 532.

చం. ఒండొరు మీఁది చాడిమాటల మఱి మాట మాట జగడంబులు చూపి ... శుక. 2. 337.

జ: చాడికత్తె, చాడికాఁడు.

చాడి^{2} వి. (సం. జటా. త. చాడి) కేశపాశము, కొప్పు.

ద్వి చనుదోయి వ్రేఁగున చాడి వ్రేఁగునను, జినుగు కౌ నొక యింత జివ్వాడు చుండ. అ. మ. క. 49 పా. 3 పం.

చాడికత్తె విణ. (చాడి + కత్తె) కొండెములు

చెప్పునది.

సీ. సాఁకు నీ కోయిల చంపెడు పెనుబోయ సంతరించిన నెమ్మి చాడికత్తె, పవనంబు చూడ నిర్భరమైన మృత్యువు వెనుఁగొన్న తేఁటులే యనల రాశి. కలు. శ. 55.

చాడికాఁడు విణ. (చాడి + కాఁడు) పిశునుఁడు, కొండెములు చెప్పువాఁడు.

సీ. చాడికాఁ డగువాఁడు సట లెల్ల బోధించు నందున కొరులపై నలుగ వలదు. నీతి. 46.

చాడి – చాడి (శ. ర., వా - హిం. చారీ.).

జ: చాడీకోరు, చాడీగొట్టు.

చాడికోరు వి. (హిం. చారిఖోర్. బ్రౌ. మిశ్ర.) చాడీలు చెప్పువాఁడు (వా.).

చాడిగొట్టు – చాడికాఁడు. (చాడీ+గొట్టు - శ.ర.).

చాడ్పు వి. విధము, రీతి.

గీ. వలదఁ గాష్ఠముల్ గూడిన వడువ బంధు, సంగమం బవి వాసిన చాడ్ప తద్వి, యోగము ... భార. శాం. 4. 56.

చం. ... క్రొత్త యామనికిఁ బొచ్చెము లే కెదు రేఁగు చాడ్పునన్. నైష. 7. 17.

చం. జలజ దళోదరోదకము చాడ్పున నల్లల నాడె లోకముల్. పారి. 5. 33. భార., ద్రో. 1. 146. (రూ. చాడుపు - చి. ని., బ్రౌ., శ. ర.).

చాణకీనము సం. విణ. (అ. ఆ. అ.) సెనగలపంటకు తగినది (పొలము).

చాణక్యుఁడు సం. వి. అ. పుం. ఒకానొక రాజనీతి గ్రంథకర్త (ఇతనికి 'విష్ణుగుప్తుఁడు, కౌటిల్యుఁడు' అని నామాంతరములు గలవు).

చాణూరుఁడు సం. వి. అ. పుం. కంసుని యొద్ద నుండిన యొక మల్లుఁడు (వీఁడు కృష్ణునిచే చంపఁ బడెను).

చాతకము సం. వి. అ. పుం. వానకోయిల, స్తోకకము.

చాతకానందనము సం. వి. అ. పుం. చాతకములను సంతోషపెట్టునది - 1. వర్షాకాలము. 2. మేఘము.

చాతాని – సాతాని వి. (క. చాతాణి. త. చాత్తాణి. చూ. చాతు.) వైష్ణవ మతావలంబి యగు నొక జాతి శూద్రుఁడు (ఇతనికి శిఖా యజ్ఞోపవీతములు ఉండవు).

ఉదా: చాతానివాఁడు. చాతానిది (శ. ర.).

చాతు స. క్రి. (త. చాత్తు) 1. (శిఖా యజ్ఞోపవీతములను) ధరించు; ధరించు.

గీ. పెరుఁగు వడియంబులును బచ్చి వరుగు బేడ, లురుతరాచ్యుత పూజోపకరణ పేటి, కలును జాతిన చాతనికులము బలసి, విధి నిషేధము లెఱుఁగి తే మధుర కరిగె. ఆము. 2. 97. (చాతిన కులము – శిఖా యజ్ఞోపవీతములు ధరించిన కులము. 'వైష్ణవ కులము' అని భావము. చాతని కులము – శిఖా యజ్ఞోసవీతములు ధరింపని కులము. 'సాతాని కులము' అని భావము.).

ద్వి. అప్పాదజలముల నభిషిక్తుఁ డగుచు, నొప్పు దివ్యాంబర యుగ్మంబు సాతి. బస. పు. 1. 538 పం.

ద్వి. జాతి కిరీటి బచ్చుల పన్నసరము, చాతిన వింత వాసన తట్టు పునుగు. ద్వి. పరమ. 3. 244 పొ. 20 పం.

2. సమర్పించు.

గీ. రత్నహారంబు సాతు నిర్యత్నసిద్ధ, కౌస్తుభోదగ్రు రభిరామకంధరునకు. పాండు. 2. 21.

సీ. నగవార వికసించు మొగముపై జిగి పేరి లలిత నూతన దుకూలంబు చాతి. రామా. 6. 180.

చాతురకము సం. విణ. (అ. రికా. అ.) – చాతురము.

చాతురము సం. విణ. (అ. ఈ. అ.) 1. నాల్గిటికి సంబంధించినది. 2. చతురము, నేర్పు గలది. 3. నియమించునది. 4. నాలుగింటిచే లాగఁబడునది (బండి మొ.). 5. నేత్రగోచరమగునది.

చాతురాశ్రమ్యము సం. వి. అ. న. బ్రహ్మచర్యము మొదలగు నాలుగాశ్రమములు.

చాతురి సం. వి. ఈ. స్త్రీ. చతురత్వము.

చాతురికుఁడు సం. వి. అ. పుం. సారథి.

చాతురిక సం. వి. ఆ. స్త్రీ. – చాతురికము (వై. ని.).

చాతురికము సం. వి. అ. పుం. న. మంచి గంధపుఁ బాత్రము (వై. ని.).

చాతుర్జాతకము సం. వి. అ. న. లవంగపుఁబట్ట (దాల్చిని) ఏలకులు ఆకుఁబత్రి నాగకేసరము అను నాలుగు ద్రవ్యములు. (నాగకేసరములకు బదులుగా మిరియములు చేర్చిన 'కటు చాతుర్జాతకము' అనఁబడును - రా. ని.).

చాతుర్థకము సం. విణ. (అ. ర్థికా. అ.) – చాతుర్థికము (కల్ప).

చాతుర్థికము సం. విణ. (అ. ఈ. అ.) నాలుగేసి దినముల కొకమాటు వచ్చునది (వంతుజ్వరము మొ. వాచ.).

చాతుర్భద్రకము సం. వి. అ. న. సొంటి అతివస తుంగముస్తె తిప్పతీఁగె అను నాలుగు ద్రవ్యములు (రా. ని.).

చాతుర్భౌతికము సం. విణ. (అ. ఈ. అ.) పృథివ్యప్తేజో వాయువు లను నాలుగు భూతములచే కలిగినది (దేహాది).

చాతుర్మాసకుఁడు సం. వి. అ. పుం. చాతుర్మాస్య యజ్ఞముగాని వ్రతముగాని సలుపువాఁడు.

చాతుర్మాసి సం. వి. ఈ. స్త్రీ. 1. ఇష్టిభేదము. 2. నాలుగేసి నెలలకు వచ్చు పూర్ణిమ (ఫాల్గున పూర్ణిమ, ఆషాఢ పూర్ణిమ, కార్తిక పూర్ణిమ). న్. పుం. చాతుర్మాసకుఁడు.

చాతుర్మాస్యము సం. వి. అ. న. 1. నాలుగు నెలలు చేసెడి యొక యజ్ఞము (ఇది ఫాల్గున పూర్ణిమ గడచిన పాడ్యమినాఁ డారంభమై యాషాఢ పూర్ణిమకు సమాప్తి నొందును). 2. ప్రతి సంవత్సరము ఆషాఢ శుద్ధము మొదలు కార్తిక శుద్ధము వఱకు నాలుగు నెలలు చేసెడి యొక వ్రతము (ఇది వార్షిక చాతుర్మాస్య మనఁబడును. ఇది ఆషాఢ శుద్ధ ద్వాదశి నుండి కాని పున్నమ నుండి కాని యారంభింపఁబడును).

చాతుర్యము సం. వి. అ. న. చాతురి.

చాతుర్వర్ణ్యము సం. వి. అ. న. బ్రాహ్మణాది చతుర్వర్ణములు.

చాతుర్వైద్యుఁడు సం. విణ. 1. (అ. దీ. అ.) – చతుర్వేదుఁడు. 2. (అ. ద్యా. అ) – చతుర్విద్యుఁడు.

చాదర వి. వస్త్రవిశేషము.

రగడ. చాదరలు పైఠిణులు చక్కని కబాయీలు. హంస. 5. 356. (శ. ర. పా.).

వ. ... చీనీలు సేలువలు కబ్బాయులు నడికట్లు చావరలు హోసావళులు తగటి పాగలు చలి కప్పడంబులు సకలాతి గుడారములు ... ప్రబంధ. 605.

చాన వి. ఆడుఁది, ఇంతి.

ఉ. చాన తలంపు రాచలువ చట్లును వేలుపుఁజెట్ల కమ్మ పూఁ,దేనియ కాల్వపట్లును మదీయ నిశాంత మునన్ దనర్చు ... రామా. 5. 182., ఆం. భా. 2. 104.

చానపి వి. కలయంపి.

సీ. కలువడంబు కలాపి కలయంపి చానపి యన గోముఖాఖ్యలై యలరుచుండు. ఆం. భా. 2. 23.

కం. చానపి సోలెం డడ్డెఁడు, తానకముగ గోవు పంచితంబును గూడన్, మానుగఁ గడుపున నిడినను, ధేనువులకు వాతదొమ్మ తెప్పున నడఁగున్. సహదేవశత. 1. 12. (చి. ని.).

చాపము సం. వి. అ. పుం. 1. ధనుస్సు, విల్లు. 2. ధనూరాశి. 3. (క్షేత్ర) వృత్తఖండము, వృత్తభాగము.

చాపరువు వి. (చావు + పరువు) చావు పరుగు, చావునకు తెగించి పరువెత్తెడి పరువు.

కం. పఱచు నొక కడితిఁ బతి ముకుఁ,జెఱమలకై యేయఁ జిప్ప చినుఁగఁగ నది యుఁక్కఱఁ గాఁడి డుస్సి పాఱిన, నఱిముఱిఁ జాపరువు వాఱి యల్లటు వడియెన్. మనుచ. 4. 45.

చాపలము సం. వి. అ. న. 1. కంపము, వడఁకు. 2. అస్థిరత్వము, నిలుకడ లేమి. 3. విమర్శింపక చేయుట. 4. పని లేక కాలు చేయి మొదలగు వాని నాడించుట. 5. పొగరుఁబోతుఁదనము, లోంగమి.

శ్లో. పునః పున స్సూత నిషిద్ధచాపలం. సం. రఘు. 3. 42.

చాపల్యము సం. – చాపలము.

చాపి సం. విణ. (న్. నీ. న్.) విల్లుగలవాఁడు, విలుకాఁడు. వి. న్. పుం. ధనూరాశి (వాచ.).

చాబిడ్డ వి. (చావు + బిడ్డ) చావుబిడ్డ, కడుపులోనే

చచ్చి పుట్టిన బిడ్డ.
ద్వి. మును వెల్ల వేగియుఁ దినికి చాబిడ్డఁ, గనిన చందం బయ్యె జనపాలతిలక. బస. పు. 7. 311 పం.

చామ^{1} వి.(సం. శ్యామా. ప్రా. సామా. క. చామ. త. చామి.) 1. యౌవనము గల స్త్రీ, యువతి; స్త్రీ, ఆఁడుది; భార్య.
రగడ. చామరో సురపొన్నలకు నీచాయఁ జాయలఁ బల్కు నేటికి. పారి. 4. 16.
సీ. ... లేమ గోల యువిద చామ చాన ...
గీ ... స్త్రీ స,మాఖ్య లంచనఁ గాను జెన్నలరు చుండు. ఆం. భా. 2. 104.
ద్వి. సకల బంధులఁ బాసి సకలంబుఁ బాసి, చకితాటవుల కేఁగి చామతోఁ గూడి. ద్వి. నల. 1. 136 పం.

చామ^{2} వి. (సం. శ్యామాకః. ప్రా. సామఓ. త. సామై.) సస్యవిశేషము.
సీ. ... శ్యామాక మొప్పును జామ యనఁగ. ఆం. భా. 2. 235.
(బ.) ధాన్యవిశేషము.
సీ. ... కొఱ్ఱలు చామలు ... హంస. 4. 127.

చామ^{3} వి. ఒక విధమైన పడవ (చి. ని., శ. ర.).

చామన(ము) విశ. (సం. శ్యామలమ్) 1. నల్లనిది, కృష్ణము.
గీ. చామన మెఱుంగు తిరుమేని సామికాన. ప్రబంధ. 149.
గీ. చామనపు మేని మొగులుపై సంజకెంపు, లోఁతు పొక్కిటి తమ్మికి లేఁతయెండ, దోఁయఁ జేయు ప్రశస్త కౌస్తుభ గభస్తి, నలరు హరి ధాతుమయ కజ్జలాద్రివోలె. రామా. 3. 51.
2. ఆకుఁబచ్చనిది.
వి. 1. నలుపు, నీలవర్ణము.
2. పసరుచాయ, ఆకుఁబచ్చ.
సీ. ... చామన పసరుచాయన శ్యామ మెసఁగుచుండు. సాం. ని. స్థా. 60.
జ : చామనచాయ.

చామనచాయ వి. (చామన + చాయ) 1. శ్యామవర్ణము, ఆకుఁబచ్చ.
సీ. ... చామనచాయ నా శ్యామ మొప్పు. ఆం. భా. 1. 109.
సీ. ...శ్యామలవర్ణ మమరుఁ జామనచాయ యనఁగ ... వేంక. స్థా. 83.
2. కృష్ణవర్ణము, నలుపు.
సీ. నీలమేఘము డాలు డీలు సేయఁగఁ జాలు మెఱుఁగుఁ జామనచాయ మేనితోడ. మనుచ. 6. 102.

చామర సం. వి. ఆ. స్త్రీ. 1. వింజామరము.
శ్లో. చామరా చామరం వాలవ్యజనం రోమగుచ్ఛకమ్. ఇతి రభసః (అమరసుధ).
2. దండము.
శ్లో. చామరం చామరాపి చ, దండే చ వాలవ్యజనే (మే. ని.).

చామరగ్రాహి సం. విశ. (న్. ఈ. న్.) – చామరగ్రాహుఁడు.

చామరగ్రాహుఁడు సం. విశ. (అ. ఈ. అ.) వింజామర వీచువాఁడు.

చామరపుష్పము సం. వి. అ. పుం. 1. పోఁక (వృ. వి.). 2. మామిడి (వృ. వి.). 3. మొగలి (వృ. వి.). 4. ఱెల్లు (వృ. వి.).

చామరము సం. వి. అ. న. 1. చమరీమృగ పుచ్ఛము వలన కలిగినది – వింజామరము. 2. దండము (మే. ని.). 3. (ఛంద.) ఒకానొక వృత్తము.

చామరాలు సం. వి. అ. పుం. బ. చామరము వలె తెల్లగా నుండునవి – ధాన్యవిశేషము.
వ. ... పసుపు ముద్దలు మంచి విరులు రంభ చెక్కిళ్లు చిలుకముక్కులు మఘురములు చామరాలు. ... ప్రబంధ. 112.

చామరి సం. వి. ఈ. స్త్రీ. – చామరము. న్. పుం. గుఱ్ఱము (త్రి. ని.).

చామరికుఁడు సం. విశ. (అ ఈ. అ.) – చామరగ్రాహుఁడు.

చామీకరము సం. వి. అ. న. 1. చమీకర మనెడు గనియందు పుట్టినది – కనకము, బంగారు. 2. ధుత్తూరము, ఉమ్మెత్త (వృ. వి.)

చాముండ సం. వి. ఆ. స్త్రీ. దేవీభేదము, సప్తమాతృకలలో నొకతె.

శ్లో. యస్మాచ్చండం చ ముండం చ, గృహీత్వా త్వ ముపాగతా, చాముండేతి తతో లోకే ఖ్యాతా దేవి భవిష్యసి (దేవీ భాగవతము).

చామ్యము సం. వి. అ. న. తినఁ దగినది - ఆహారము, భక్ష్యము.

చాయ వి. (సం. ఛాయా. క. చాయ. త. చాయమ్)

1. కాంతి, వర్ణము, రంగు.

సీ. ... చాయ యనంగ నలరుఁ గాంతి. ఆం. భా. 1. 80.

మధ్యా. సదమల శరదిందు శంఖ నిభమైన చాయయుఁ గలుగు, మొద విది ... భార. ఆది. 7. 98.

కం. మాసె నభోమణి నక్కలు, గూసెం గలయఁగ దెసలకుం బలుసాయల్, సేసెం బలి మొయిళు లడరి, మ్రోసెం దమయంతఁ దూర్యము లపధ్వనులై. భార. విరా. 4. 86.

2. వన్నె, విధము, రీతి.

ఆ. ఎందుఁ జనఁగ రాని యిక్కట్టు ప్రాప్తించెఁ, గృష్ణ రాఁ దొడంగెఁ గృష్ణరాయ, శివలఁ దఱుమఁ జొచ్చె నెంతయు వెఱపింపఁ, బోయి వెఱచుకొన్న చాయ యయ్యె. కృష్ణ. 3. 43.

ఉ. పున్నమ చందురుండు పొడుపున్మలచక్కి వసించి యున్న చా,య న్నవరత్న పీఠిఁ గొలువై బలు వైభవ మొప్ప నున్నెడన్. చం. రా. 2. 57.

గీ. అహహ ముదిగొడ్డు నెక్కి భిక్షాటనంబుఁ, జేయఁ బోవుట యదియు మేల్చాయ చువ్వె. హర. 4. 28.

3. పోలిక.

ఉ. ... ని,క్కమ్ముగఁ దండ్రిచాయ గల కన్యలు ధన్యలుగా వసుంధరన్. వసు. 3. 113.

శా. ఔనే కా మును పెన్నఁడో చెలియ చాయం జూచిన ట్లయ్యెడుం, గాన న్వచ్చె మదాలసావయవ రేఖా వైభవంబు ... కువల. 4. 155.

4. స్థలము, చోటు.

శా. ఆ కప్రంపు టనంటి మూఁక నడిచాయన్ మించు పన్నీటి కే,ళాకూళిన్ దిలకించి ... ఉ. రా. 4. 166.

కం. చన దిచ్చట నుండ నొండు చాయకుఁ జనుఁడీ. వి. పు. 7. 104., వేంక. మాన. 61.

5. దిక్కు, వైపు.

సీ. ఏ చాయఁ జూచిన నిందీవర శ్రేణి వెలయించు వాలుచూపుల విలాస,ము ... దశా. 2. 239.

మ. కృతవీర్యాత్మజు బాహు రోధమునఁ బైకిం బొంగి రేవా సర,స్వతి ప్రాగ్వారిధి చాయకున్ మరలెఁ జంచత్తుంగ భంగార్భటిన్. ఉ. రా. 3. 217.

6. సమీపము, దరి.

సీ. ... పొన్న చాయనె యున్న సన్నజాజుల చెన్ను వన్నెమీఱె. దశా. 3. 8.

వ. ... సుమంత్రుండు మునొక్కని హజారంబు చాయ కాయితం బొనర్చి తెచ్చిన మరుచ్చటుల జవానుషంగం బగు శతాంగంబు ... చం. రా. 4. 63.

7. త్రోవ, మార్గము.

సీ. చక్కచాయఁ జరింప సమకూర కుండుట నిడఁ బింగళను గాలి యెక్కు డిగ్గు. కాశీ. 3. 121. (చక్కచాయ — ఋజుమార్గము).

సీ. చదలేఱు ప్రవహించు చాయ యుత్తరియించి ధ్రువ మండలంబు పెంద్రోవ నడచి. నైష. 7. 37.

8. ఋజుభావము, సూటి.

గీ. ఎంత సఖ్యంబు చేసిన నెంత ప్రియము, చేసి తిరిగిన దుర్జను చిత్త మేల, చక్కటికి వచ్చు శునక బుచ్ఛంబు కడఁగి, వంక యొత్తినఁ జాయకు వచ్చు నెట్లు. నా. పంచ. 1. 294.

చం. సరసిజ బాంధవుండు ముకుచాయ ననూరుఁడు తేరు దోల ... దక్షిణో,త్తరముల నేఁగు ... బిల్హ. 1. 33., శివరా. 4. 40.

9. నీడ, అనాతపము; ప్రతిబింబము.

గీ. అతుల మాణిక్య దీపము లార్ప రామిఁ, దనదు నెమ్మేని చాయ నత్తఱి శయించి, యున్న యుడిగంపుఁ బూఁబోండ్ల యొడలి మీఁదఁ, బాఱ నీయక యొకయోరఁ జేర నరిగి. దశా. 1. 270.

మ. తొలుతన్ దీర్ఘములై పొరిం గృశములై తోఁచుం బ్రభాతంపుఁ జాయలు పోలెన్ ... మల్లభూ. నీతి. 45.

సీ. ... ప్రతిబింబాఖ్య యచ్చునఁగను నీడ యనఁ జాయ యంచన నలరుచుండు. ఆం. భా. 2. 302.

10. సూర్యుని భార్య, ఛాయాదేవి.

గీ. భార్య రవిఁ గోర వచ్చిన చాయలేమ. పారి. పీఠి. 24., పె. శకుం. 2. 224.

11. చూచాయ, జాడ.

కం. నీ యడిగిన ప్రశ్నలు మైత్రేయ శతాబ్దములనైనఁ దీఱవు చెప్పన్, దోయజభవునకునైనను, జాయలుగా వినుము కథల సంక్షేపంబుల్. వి. పు. 3. 19.

12. వేళ, సమయము.

సీ. పొలయల్క నొకవేళఁ బలుకని పార్వతి వెఱపించి కూర్తువు విశ్వనాథు ... కన్నెగేదఁగి ఱేకు కమ్మతావులు వెలయింతు వొక్కొక చాయ నింపు గాఁగ. దశా. 2. 179.

13. ఒకానొక స్త్రీరాగము.

ది. కన్నడయుఁ జాయయును గౌళ కడు నపూర్వమైన భల్లాతకియును నారాయణియును, గ్రమత నిరువదినాల్గు స్త్రీరాగములును. ప్రబంధ. 95.

14. అన్యాపదేశము.

ఉ. ఇన్ని దినంబులున్ సవతు లెందఱిలోఁ గడు గారవంబునం, గన్నియ నన్ను వల్లభుఁడు గన్నులఁ గప్పుకొనంగ నుండి యా, వన్నెయు వాసియుం దఱిఁగి వారు ననుం దలలెత్తి చూడఁగా, సన్నలఁ జాయలం బలుక సైతునె ... పారి. 1. 88.

(బ.) అసిచ్ఛాయలు, కత్తియొక్క కాంతులు.

సీ. చాయలంచన నసిచ్ఛాయలై తగు ... ఆం. భా. 2. 214.

చాయ పసుపు — కాంతిగల పసుపు, ఒక జాతి పసుపు (వా.).

జ: చాయ చెక్కచెట్టు, చాయపట్టి, చాయ పెనిమిటి, చాయవాటులు, చాయవాఱు.

చాయచెక్కచెట్టు వి. (చాయ + చెక్క + చెట్టు) రంగు వేయుటకు ఉపయుక్తమైన చెక్కగల చెట్టు (శ. ర.).

చాయపట్టి వి. (చాయ + పట్టి) ఛాయాపుత్రుఁడు, శని.

చం. వసుమతి వేయిపాదముల వానికిఁ బుట్టిన చాయపట్టికిన్, విసవిస గాదు కా లొకటి ... నైష. 3. 72.

చాయపెనిమిటి వి. (చాయ + పెనిమిటి) ఛాయాదేవి భర్త, సూర్యుఁడు.

గీ. చాయపెనిమిటి జముతండ్రి జగముకన్ను ... అన సూర్యుఁడా విధువతంస. ఆం. భా. 1. 81.

ఇట్లే : చాయమగఁడు.

చం. జగములు గ్రుంకవే నెలయుఁ జాయమగండును దేటదప్పరే. అచ్చ. రా. అర. 48.

చాయవాటులు వి. బ. (చాయ+వాటులు) అన్యాపదేశముగా పలుకు మాటలు.

గీ. చాయవాటులు సన్నలు గాయకములు, మెచ్చులును దచ్చనలు పొరపొచ్చెములును, దగవులును వారకాంతా వితానములకు, జలజలోచనలార నైసర్గికములు. కాశీ. 4. 30.

చాయవాఱు అ. క్రి. (చాయ + పాఱు) 1. పొడసూపు, కనఁబడు.

సీ. అంతరాయము లసంఖ్యములు గన్పట్టెడు సందేహములు పెక్కు చాయవాఱె. శివరా. 3. 71.

2. సరిపడు.

మ. శ్రుతపూర్వం బగు విశ్వమోహన కళాశోభావిశేషంబు సమ్మతి నూహింపఁగఁ జాయవాఱుటయుఁ బ్రేమం బాత్మలోఁ గీలుకో, నితఁడే నైషధుఁ డంచు ... నైష. 3. 42.

శ్లో. ప్రైయరూపక విశేష నివేశైః, స్సంవదద్భిరమరాః శ్రుతపూర్వైః. సం. నైష. 5. 66.

చారకము సం. వి. అ. న. 1. బంధము. 2. ప్రియాలము, మోరటి (వృ. వి.). 3. కారాగృహము, చెఱసాల.

చారకుఁడు సం. విణ. (అ. రికా. అ.) 1. పసులను మేఁతపట్టునకు కొనిపోవువాఁడు, పసులకాపరి. 2. (సేనలు మున్నగు వానిని) నడపువాఁడు,

నాయకుఁడు, నేత. వి. అ. పుం. వేగువాఁడు.

చారచక్షువు సం. వి. స్. పుం. – చారులు చక్షువులుగాఁ గలవాఁడు, దూరముననుండి చారుల మూలమున సమస్త విషయములను కనుఁగొనుచుండువాఁడు – రాజు.

చారటి సం. వి. ఈ. స్త్రీ. 1. పద్మచారిణి, మెట్టతామర (వృ. వి.). 2. భూమ్యామలకి, నేలయుసిరిక (వృ. వి.).

చారటిక సం. వి. ఆ. స్త్రీ. నలి అను గంధద్రవ్యము (వృ. వి.).

చారణుఁడు సం. వి. అ. పుం. – కీర్తిని ప్రసరింపఁజేయువాఁడు - 1. నానా దేశ సంచారియైన బట్టువాఁడు; నానా దేశ సంచారియైన **నట్టువుఁడు**. 2. దేవగాయకుఁడగు ఒకజాతి ఖేచరుఁడు. 3. వేగువాఁడు.

చారపథము సం. వి. అ. పుం. బహు జనులు నడచుటకైన మార్గము. – రాజవీథి.

చారమికుఁడు సం. విణ. (అ. ఈ. అ.) గ్రంథాదులు చివరవఱకు చదువువాఁడు.

చారము సం. వి. అ. పుం. 1. తిరుగుట, నడక (ఉదా: మండలచారము, పాదచారము). 2. ఆచరించుట. 3. చెఱసాల. 4. సంకెల. 5. ప్రియాలము, చాఱపప్పు చెట్టు (మే. ని.).

శ్లో. ప్రియాలస్తు ఖరస్కంధ శ్చారో బహులవల్కలః, రాజాదన స్తాపసేష్ట స్సన్నకద్రు ర్ధనుష్పటః. శాలిగ్రామ నిఘంటువు. 627 పొ.

న. కృత్రిమ విషము.

చారవాయువు సం. వి. ఉ. పుం. - చారముచే (– సూర్యుని ఉత్తరగతిచేత) కలుగు వాయువు - వేసవి గాడ్పు (వాచ.).

చారి సం. వి. ఈ. స్త్రీ. (సంగీ.) గతిభేదయుక్త నృత్యక్రీడ (వాచ.).

చారిక సం. వి. ఆ. స్త్రీ. పరిచారిక, పనికత్తె.

చారితము సం. విణ. (అ. ఆ. అ.) 1. నడపఁబడినది. 2. తినిపింపఁబడినది.

చారిత్ర సం. వి. ఆ. స్త్రీ. చింతచెట్టు.

చారిత్రము సం. వి. అ. న. – చరిత్రము.

చారిత్ర్యము సం. – చరిత్రము (వాచ.).

చారు[1] – చేరు వి. (సం. సారః. క. చాఱు. త. తు. సాఱు) 1. మిరియములు లోనగు సంభారములు చేర్చి కాఁచిన చింతపంటి రసము.

ఉ. ... దై,వారెడు భక్తిఁ బెట్టు శివభక్తుల కర్థిఁ జతుర్విధాన్నముల్, తాలిని యొల్పుఁ బప్పును ఘృతంబును దియ్యని పాయసంబులుం, జారులు బిండివంటలును శర్కరయున్ దధియున్ యథేచ్ఛగన్. హర. 2. 31.

శా. ఔరా కూరల యొప్పిదంబు భళి శాల్యన్నంబు వింతయ్యె మ,ఝ్ఝూరే పల్వగ పిండివంటలదిరా సద్యోఘృత శ్రీ లహో, చారుల్ చారుల పో సెబాసు దధి మెచ్చన్ వచ్చు నన్నన్న ద్రా,క్షా రంభా సహకార సారరుచు లాశ్చర్యంబు నూల్కొల్పెడున్. గాథేయో. 2. 38 పొ., రా. వి. 2. 105.

2. సున్నము కలిసిన కల్లు (శ.ర.).

చారు[2] స. క్రి. (త. సాఱు) - చీఁపురుఁగట్ట యడుగుతో నుఱిచిన కళ్లమును - ఊఁడ్చు. (శ. ర.).

చారుఁడు సం. వి. అ. పుం. వేగువాఁడు.

చారుకేసర సం. వి. ఆ. స్త్రీ. నాగరముస్త (వృ. వి.).

చారునేత్రము సం. విణ. (అ. ఆ. అ.) అందమైన కన్నులు గలది. వి. అ. పుం. హరిణము, జింక.

ఇట్లే: చారు లోచనము, చారు నయనము మొ.

చారుపుటము సం. వి. అ. పుం. (సంగీ.) ఒక విధమైన తాళము.

చారుఫల సం. వి. ఆ. స్త్రీ. ద్రాక్ష (వృ. వి.).

చారువు సం. విణ. (ఉ. ఉ, ర్వీ. ఉ.) మనోహరము, ఒప్పిదమైనది. వి. ఉ. పుం. బృహస్పతి. న. కుంకుమపువ్వు.

చారువ్రతుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. మనోహరమైన నియమము గలవాఁడు. 2. మాసోపవాసి.

చార్చికుఁడు సం. విణ. (అ. ఈ. అ.) విమర్శ విషయక గ్రంథములను చదువువాఁడు.

చార్చిక్యము సం. వి. అ. న. చందనాదులను పూయుట.

చార్మణము సం. విణ. (అ. ఈ. అ.) 1. చర్మముతో చేయఁబడినది. 2. చర్మ సంబంధియైనది. 3. చర్మముచేతఁ గప్పఁబడినది (రథము). న. చర్మముల సమూహము; కేడెముల సమూహము.

చార్మికము సం. విణ. (అ. ఈ. అ.) చర్మముతో చేయఁబడినది. మను. 8. 289.

చార్మిణము సం. వి. అ. న. - చర్మసమూహము - 1. డాళ్లు పట్టుకొను యోధుల సమూహము. 2. చర్మము కలవారి సమూహము.

చార్వాకము సం. వి. అ. న. 1. లోకాయత మను నాస్తికమతము (ఈ మతమును బృహస్పతి కల్పించి చార్వాకున కుపదేశించినాఁడు. చార్వాకుఁ డీ మతమును శిష్యోపశిష్య ద్వారమున లోకములో వ్యాపింపఁ జేసెను. ఇందు ప్రత్యక్షమే ప్రమాణము. పృథివ్యప్తేజో వాయువులే భూతములు. అర్థకామములే పురుషార్థములు. దేహముకంటె వేఱయిన యాత్మ లేదు. పరలోకము లేదు. మరణమే మోక్షము).

ద్వి. అహిత చార్వాక మన్యాయ మార్గంబు. పండితా. వాద. 196 పు.

2. ప్రతివాదము, ప్రతి భాషణము.

ఉ. ఈ కవితాభిమానము వహించితి నేటికి శంఖపీఠిపై, నీ కవు లున్న యట్లు వసియింపక దేవని తోడ నేల చా, ర్వాక మొనర్చితిం గడు భరం బగు కుష్ఠరుజా విషాదమే, నే కరణిన్ భరింతు నిఁక నెన్నఁడు చూచెద వెండిగుబ్బలిన్. కాశీ. 3. 174.

చార్వాకుఁడు సం. వి. అ. పుం. 1. లోకాయత మను నాస్తికమతమును వ్యాపింపఁజేసిన బృహస్పతి శిష్యుఁడు. 2. చార్వాకమతమువాఁడు. 3. దుర్యోధన మిత్త్రుఁడగు నొకానొక రాక్షసుఁడు.

చార్వి సం. వి. ఈ. స్త్రీ. 1. అందకత్తె. 2. వెన్నెల. 2. ఊహాపోహ క్షమమైన బుద్ధి (వై. ని.). 4. కుబేరుని పత్ని. 5. దీప్తి, కాంతి.

చాఱ¹ – చాఱిక వి. (క. చాఱ- త. చారై). 1. రేఖ.

చం. గిరిజ యురోజ దుగ్ధములు క్రేవల జాఱఁగఁ గ్రోలి బొజ్జపై, పఱదలు వాఱుచాఱ లహివల్లభ హారము జోఁడుకోఁదెగా, మెఱయఁగ బాలలీలలను మేలము లాడుచు ముద్దుఁ జూపు నా, కరిముఖుఁ జూచి నవ్వ శితికంఠుఁడు మా కొనగూర్చు సంపదల్. ప్రబంధ. 9.

సీ. ... చిలుకచాగ్ల వన్నియలు ... ధనాభి. 3. 37.

2. వ్యాఘ్రవర్ణము.

సీ. ... చాఱ యంచనఁగను జాఱిక యన, వ్యాఘ్రవర్ణం బొప్పు. ... ఆం. భా. 2. 82.

జ : చాఱ కంద, చాఱ మీను, చాఱల మెకము, చాఱలవన్నె మెకము, చాఱిక.

చాఱ² వి. (సం. చారః) ప్రియాలము (వృ. వి.).

సీ. తాండ్ర చందన మేపె దాసాన మెఱ్ఱదాసానము చిందుగ చాఱ జొన్న. హంస. 4. 11. ('చిందుగలోని' శ. ర. పా.).

జ : చాఱపప్పు, చాఱబియ్యము.

చాఱకంద వి. (√ చాఱ¹) పిండాలువు (వృ. వి.). (శ. ర.).

చాఱపప్పు వి. (చాఱ² + పప్పు) ప్రియాలపుఁ బప్పు.

ఆ. ఒక్క యెఱుకుఱేఁడు నక్కకొమ్మును నిఱ్ఱి, గోఱజంబు జున్నుఁ జాఱపప్పుఁ, బిలిగఱుల యంప కోలలు సెలవిండ్లుఁ, గాను కిచ్చి కరయుగంబు మొగిచి. మనుచ. 4. 14.

చాఱబియ్యము – చాఱపప్పు (√ చాఱ²).

ఉ. మీ రలనాఁడు పంకరుహమిత్త్రుఁడు పశ్చిమవార్ధిలోనికిం, జేరెడువేళ మద్గృహము చేరనఁ బెట్టితి నింత తేనెయుం, జేరెఁడు చాఱబియ్యమును జిత్త మెలర్పఁగ ... భోజరా. 6. 258.

వ. ... అక్కిరాతుండు రెండు దొప్పల చాఱ బియ్యంబును దేనెయుం దెచ్చి యిచ్చిన...భోజరా. 6. 244.

చాఱమీను వి. (చాఱ¹ + మీను) ఒకజాతి చేఁప.

సీ. కొరద దాసరికొయ్య కొఱ్ఱమీనుల సముచ్చంగి జెడిస జెల్ల చాఱమీను. హంస. 4. 187.

చాఱల **మెకము** వి. (చారలు¹ + మెకము) పెద్ద పులి (శ. ర.).

చాఱలవన్నె మెకము వి. (చాఱలు¹ + వన్నె + మెకము). వ్యాఘ్రము, పెదపులి.

(నారాయణాస్త్ర పాశుపతాస్త్రములు.)

సీ. కాంచన చేలంబు గట్టె నొక్కటి గప్పె నొకటి చాఱలవన్నె మెకముతోలు. వరాహ. 5. 118.

చాఱిక – చాఱు¹ వి. (చాఱు¹ + ఇక) చాఱు, రేఖ.

గీ. వచ్చి గుడిఁ జొచ్చి యీశ్వరేశ్వరుని నిర్మ,లాంగ మేటికిఁ జాఱిక లయ్యె నకట. కాశ. 3. 95.

సీ. కాఁపు గుబ్బెతలు పొంగళ్లు వెట్టిన పాలకడవ చాఱికల పొక్కళ్లజాలు. శుక. 2. 76.

2. వ్యాఘ్రవర్ణము.

సీ. చాఱ యంచనఁగను జాఱిక యన, వ్యాఘ్ర వర్ణం బొప్పు ... ఆం. భా. 2. 82.

3. తిలక విశేషము.

సీ. ... తిలక మెసంగు, గీ. బొట్టనఁగఁ జుక్కనఁగఁ జుక్కబొట్టనంగఁ, బొలుచుఁ జాఱిక పత్తిరి బొట్టనంగఁ, దద్విశేషాఖ్య ... ఆం. భా. 2. 160.

చాల అవ్య. ద్రు. (√ చాలు¹) మిక్కిలి (దీనికి వృత్తిని ద్రుతలోపము).

శా. ... దెందముల్, సాలం గౌతుక మొంద ... హరి. పూ. 6. 144.

శా. ... గాధితనూజుచే సగము సేయంబడ్డ మిన్నేఱు ప్రా,సాద స్వచ్ఛ దుకూల కైతవమునం జాలంగ నొప్పున్ బురన్. నైష. 2. 41.

శా. చాలంజాల నొసంగు భూజనులకున్ సర్వాంకషైశ్వర్యముల్ ... కుచేల. 1. 2., భార. ద్రో. 2. 303.

ఉదా: చాల కాలము, చాల దూరము మొ.

చాలకము సం. వి. అ. పుం. అంకుశమునకు లొంగని యేనుఁగు (త్రి. ని.).

చాలకుఁడు సం. విణ. (అ. లికా. అ.) 1. మఱి యొక చోటికిఁ గొంపోవువాఁడు. 2. చలింపఁ జేయువాఁడు.

చాలనము సం. వి. అ. న. 1. (శీలము మున్నగువానిని) చలింపఁ జేయుట. 2. వడఁకించుట. 3. జాడించుట, విదుల్చుట. 4. జల్లెడతో జల్లించుట. 5. జల్లెడ (కల్ప).

చాలని సం. వి. ఈ. స్త్రీ. జల్లెడ.

చాలమి వి. (√ చాలు¹) 1. అశక్తి, అసమర్థత.

కం. క్షమయును ప్రియవాదిత్వము, శమమును నార్జవము దుర్విచారులు గడుఁ జా,లమిగా నూహింతురు ... భా. రా. యు. 215.

కం. క్షమియించువారిఁ గని చాలమి వెట్టుదురైనను దలంప ననూన,క్షమయ కడు మెఱయు తొడవు ... భార. ఉద్యో. 2. 40.

2. అనర్హత.

కం. నీచము లయ్యెడు పనులకు, నా చాలమి యెఱిఁగి మన్ననకుఁ బాత్రముగా, నీ చిత్తంబునఁ గైకొని, యాచారము దప్పకుండ నరయుము నన్నున్. భా. విరా. 1. 318.

చాలము సం. వి. అ. పుం. 1. పటలము, ఇంటి పూరికప్పు. 2. చలనము, కదలిక. 3. చాలనము, కదల్చుట.

చాలించు స. క్రి. (√ చాలు¹) 1. సమర్థుఁ డని తలచి నిలుపు - నియోగించు.

వ. ... ధనంజయునకుఁ బ్రతివీరుంగా మనము కర్ణుం జాలించితిమి ... భార. కర్ణ. 1. 252.

వ. ... మాధవ ధనంజయులు సమరంబునకు సమీరనందనుం జాలించి శిబిరంబున కరిగి ... భార. కర్ణ. 3. 28.

మ. ప్రకట స్యందన కేళికిం దగిన సారథ్యంబు చేయంగ సా,త్యకిఁ జాలించి ... ఉ. హరి. 4. 285.

2. పర్యాప్తము చేయు, సరిపోవునట్లు చేయు.

కం. శాంతనవుఁడు తేజో దు,ర్దాంతుండై నా వెలుంగు ధర కెల్లను జా,లింతు నినుఁ డస్తశైలో, పాంతమునకుఁ జనిన నేమి యనినట్లుండెన్. భార. భీష్మ. 1. 298.

3. ముగించు, సమాప్తము చేయు; త్యజించు, విడుచు, మాను.

కం. ... ఇపుడు సంధ్యాసమయం, బింతట నేఁటికి నని చాలింతముగా కింకఁ బోర లెస్సె యున్నె. భార. భీష్మ. 2. 340.

సీ. జపనిష్ఠ యొనరించి చాలించు నంతలోఁ జక్కఁగా దేవపూజకు నమర్చు. ఉ. రా. 1. 198.

సీ. సత్యంబు పలుకుట జనులు చాలించిరి చెడియె నుత్తముల దాక్షిణ్య గుణము. వరాహ. 7. 31.

గీ. చక్రవిజయం బొనర్చె నీ చన్నుదోయి, కంచుకం బేల యింకఁ జాలించరాదె. వసు. 6. 84., హర. 4. 20.

చాలిక వి. (చాలు^{1} + ఇక) సామర్థ్యము.

కం. నా లావెఱిఁగెదు నంతటి, చాలిక నీ కొదవె నేని జనవర కడు మేలేలా తడయఁగ నిదె నీ, యాలోకన గోచరుండనై యున్నాఁడన్. హరి. ఉ. 1. 116.

సీ. ... మనును జాలిక నా సమర్థతాఖ్య. ఆం. భా. 2. 191.

చాలితము సం. విశ. (అ. ఆ. అ.) 1. వడఁకింపఁ బడినది. 2. జాడింపఁ బడినది. 3. జల్లింపఁబడినది. 4. చలింపఁజేయఁ బడినది (మనస్సు మొ.).

చాలు^{1} అ. క్రి. (క. త. సాలు.) 1. సమర్థ మగు.

కం. ... ఉత్కీలానలకణ మించుక, చాలదె కాల్పంగ నుగ్ర శైలాటవులన్. భార. ఆది. 6. 116.

మ. ... భీమాగ్రజుం డాజిఁ గిట్టినఁ బట్టం గడు నగ్గమైన యెడఁ గ్రేడిం తెప్ప నిల్పినఁ జాలనివాఁ డందురు నిన్ను ... భార. ద్రో. 1. 388.

ఉ. ... తల్లీ వినవమ్మ యీ జగము లెల్ల సృజింప భరింపఁ నొంపఁ జాల్దేవత లెట్లు వర్తిలిన లెస్స పుఁగా కివి చెల్ల వేరకిన్. సారంగ. 2. 120.

2. అంగీకరించు, ఇష్టపడు.

వ. ... ఇది దొలుచుచుండ మీ నిదుర సెడుటకుం జాలక కదల కుండితి ననియె... భార. శాం. 1. 22.

శా. ... నీ, రామారత్నము కాదు కూడ దనినన్ రాఁజాల నీ చోటికిన్. హర. 2. 57.

చం. సదయతఁ జేసి హింసలకుఁ జాలక యింకను మంచిమాటఁ దేల్చెద నని రాయబార మనిచెన్ ... రాఘవ. 4. 83.

3. (తృప్తి) తీరు.

వ. ... దుగ్ధంబులఁ గ్రోలుచుఁ దనివి సాలక లవణ రస సంమిశ్రంబు లగు దధి ఖండంబుల మెసంగుచు ... దశా. 1. 261.

చం. సరసపు నవ్వులన్ దనివి సాలని చుంబన గుంఫనంబులన్. సారంగ. 3. 150.

4. సరిపడు, సమానమగు, దీటగు.

కం. అనిలజునకుఁ జాలఁడె నా, తనయుఁడు ... భార. కర్ణ. 3. 3.

(వ్యవ.) పాటలో వాఁడు నాకుఁ జాల డు.

యుద్ధములో నర్జునునకుఁ గర్ణుఁడు చాలఁడు.

నీవు నాతో పోట్లాటకుఁ జాలుదువా.

5. పర్యాప్త మగు, సరిపోవు.

కం. పేరు వలలుండు గూడుం, జీరయు నిడి సాకతంబు సేసినఁ జాలున్ ... భార. విరా. 1. 219.

కం. కన్నులకు మొగము చాలదు, చన్నులకు నురస్థలంబు చాలదు వెన్నుం, బెన్నెఱి వేణికిఁ జాలదు ...వేం. పంచ. 4. 99., హర. 1. 20.

6. తగు, అర్హమగు.

ఆ. సభల విస్తరిల్లి శల్యాదికములైన, నాల్గు పర్వముల వినంగఁ జాలి, నవమపర్వ మనఁగ నవార్థరమణీయ, మగుచు శల్యపర్వ మతిశయిల్లు. భార. ఆది. 1. 51.

7. సమాప్తమగు, ముగియు.

ఉ. యోగసమాధి చాలి నృపయోగి కులాగ్రణి యంత దివ్యకాం, తాగమన ప్రయోజనము నాత్మ నెఱింగి ... కవిక. 6. 91.

8. అనుకూలమగు.

(వ్యవ.) వాని కిప్పుడు శని చాలఁడు.

ఆయన గ్రహచారము చాలక నాస్తికునితో సహవాసము చేసినాఁడు.

అవ్యా. ద్రు. వారణార్థకము, వలదు (దీని ఆమ్రేడిత రూపము 'చాలుఁజాలు, చాల్చాలు').

కం. పాలు గలవాఁడు మన కొక, జాలి యిడక తానె తారసానకు వచ్చెన్, వేళ యిదె లెమ్ము నృపకృప, చాలు గ్గారాకు మేపి చంపకు ప్రజలన్.

అము. 3. 32.

గీ. కడిఁది పగఱకు నుచితముల్ నడపునపుడు, జాలు ననిపించె నమర రాజ్యత్వ గరిమ. కువల. 1. 46., భార. ఉద్యో. 4. 298.

శా. చాలుం జాలుఁ గవిత్వముల్ నిలుచునే సత్యంబు వర్ణించుచో ... కాళ. శ. 51.

ఉ. ... చా,ల్చాలును వ్రేళ్ల సందులను జాఱెడు వారలు లేరె యెవ్వరున్. సారంగ. 3. 58., దశా. 3. 78.

వి. పర్యాప్తి, సమృద్ధి.

ఉ. ఓలి గృహస్థ ధర్మముల నుండెడు వానికి గ్రాసవాసముల్, చాలఁగఁ గల్గి పుత్రులుఁ గళత్రము సౌఖ్యము నొంద బంధువుల్, మేలన నార్యకోటి మది మెచ్చఁగ నుండుట యున్కిగాక యే,చాలును లేక యీ చెనఁటి జాలిఁ బడం బని యేమి చెప్పుమా. భోజరా. 2. 8.

జ: చాల, చాలమి, చాలించు, చాలిక, చాలుబడి, చాలుమానిసి, చాలువాఁడు, చాలువాఱు.

చాలు^{2} వి. (క. సాలు) 1. చాలుపు, శ్రేణి, వరుస; సమూహము; రాశి, ప్రోగు.

సీ. పదుపు చాల్చాలుపు పోఁజు సొరిది చాలు నాఁగను బంక్తికి నామ మగును. ఆం. భా. 2. 34.

గీ. మృదుల పవనాహతి నొకింత గదలియాడు, పల్లవము మాటునను దోఁచు మొల్లమొగ్గ, చాలుగతిఁ బల్కుబడి మోవి చాటునఁ గనఁ, బడుచు నింతి పల్వరుస కన్భ్రాంతి పలుచఁ. ప్రభా. 2. 76.

ఉ. మైనపు టంటు పల్వగల మచ్చుల చాలొఁగల్లు కట్టెలున్. శుక. 1. 421.

సీ. చిలువ చాల్కలుఁగు లోపల స్రుక్కియన్యోన్య ఫూత్కార పవనాప్తిఁ బొట్టనించె. కువల. 1. 95.

సీ. జడధి నాయకు నేలుబడి గన్న యిల్లాలు నిఖిల పుణ్యపుఁ జాలు నిలుచుప్రోలు ... గీ. ... కావేరి వెలయు. శుక. 1. 375.

2. సీత, నాఁగటి రేఖ.

సీ. ... చాలు నాఁగ సీతాఖ్య ఁనరు. ఆం. భా. 2. 233.

గీ. పరఁగు నాఖ్యయు లాంగల పద్ధతికిని, శ్రేణికిని జాలనంగ ... ఆం. సం. నానా. 24.

చాలు మూలము లేని మాటలు — వరుసయును ఆధారమును లేని వచనములు (నిష్ప్రమాణ వాక్యములు. బ్రౌ.).

జ: చాలుకొను, చాలుపు, చాలుపేరింటి పూఁబోఁడి, చాలువట్టు, చాలెత్తు, చాల్పడు.

చాలు^{3} — సాలు. వి. (హిం. సాల్) 1. సంవత్సరము (బ్రౌ., వా.). 2. సంవత్సరాంతము.

సీ. రాజియు సంవత్సరాంతంబు లాంగల పద్ధతి చాలు నాఁ బరఁగు చుండు ... ఆం. భా. 3. 63.

చాలుకొను అ. క్రి. (చాలు^{2} + కొను) వరుసగట్టు, వరుసగా నేర్పడు.

సీ. బలు వింత చిఱుత మొగ్గలు చాలుకొనియున్న వనమాలిక లటంచు వలపు నించు. ముకుంద. 2. 132.

చాలుపు (ల్పు) వి. (√చాలు^{2}) 1. చాలు, పంక్తి, వరుస, పరంపర.

గీ. ... మొనల్గల పలు చాలుపును దనర్చెఁ, గన్నియల మిన్నకు ... నీలా. 1. 88.

సీ. దట్టంపు మిన్వాఁక తరఁగ చాల్పునఁ దేలు తెలిపుల్గు బురద గోతులకుఁ జనునె. నీలా. 2. 76., ఆం. భా. 2. 34.

2. సమూహము, గుంపు.

కం. వేలుపు చాలుపు రా ... అచ్చ. భా. 3. 55 పా.

సీ. తెలి మొల్ల మొగ్గ చాల్పులు తలఁబ్రాల్గాఁగ విరితీఁగ పొదలు పందిరులు గాఁగ. రసిక. 2. 14., భాగ. 10 పూ. 451.

3. వైశాల్యము, విస్తృతి.

వ. ... రక్కసుల ఱేఁడు వెక్కసంబై చాల్పు గల వేల్పుల నెలవు దఱియం జొచ్చి ... భాగ. 8. 447.

వ. ... అనేక బ్రహ్మాండ సహస్రంబులన్ గల ప్రాణు లెల్ల నొక్క పరి పఱతెంచి నిల్చిన నొక్కయంకణంబునకుం జాల రనం జాలు చాలుపు గలిగి ... ఉ. రా. 8. 313.

చాల్పు తేర్లదొర — పంక్తిరథుఁడు, దశరథుఁడు. అచ్చ. రా. బాల. 46.

చాలుపేరింటి పూఁబోఁడి వి. (√ చాలు^{2}) సీతాదేవి.

గీ. ... సెకబాసఁ దేటినట్టి, చాలుపేరింటి పూఁబోఁడి నోలిఁ గూడి, తాను దమ్ముఁడుఁ దగ నయోధ్యకును వచ్చె. యయా. 3. 37.

ఇట్లే : చాలుపేరిటి ప్రోయాలు. అచ్చ. రా. యు. 79.

చాల్పేరింటి మగువ. చాలుపేరి యెలనాఁగ.

(కడలి) సీ. మఱచెఁ జాల్పేరింటి మగువ నేలిన వేల్పు చిలుకువేడిమి నింకి కలఁగఁ బడుట. యయా. 1. 95., 3. 12.

చాలుబడి – చాలిక వి. (√ చాలు^{1}) సామర్థ్యము (శ. ర.).

చాలు మానిసి వి. (చాలు^{1} + మానిసి) 1. సమర్థుఁడైన పురుషుఁడు; శూరుఁడు.

వ. ... అభిమన్యుండు ద్రౌపదేయులు వారలందఱుం జాలు మానుసుల యిట్లు గూడి భీమాభిరక్షితం బగు నబ్బలంబు సాల సమర్థంబునుం బోలె మెఱసె. ... భార. భీష్మ. 1. 174.

ఆ. నేల ప్రొద్దెఱింగి చాలుమానిసి రణో,ద్యమ మొనర్చి కాక తగినవారి, చెవికిఁ జేఁదు గాఁగ నవమాన వాక్యంబు, లుడుగ కిట్లు వలుకు టొప్పునెట్లు. భార. విరా. 4. 221.

2. ప్రధానోద్యోగి.

గీ. తనయులును దాము రావలె ననుచుఁ జాలు, మానుసులు దశరథ రాజమౌళితోడఁ, దెలిపెడిది యను వక్కణ గలిగినట్టి, యుత్తరంబును వినిపింప నుత్సహించి. దశా. 7. 1. 225.

చాలుమాసి విశ. పరాధీనుఁడు. ఆం. భా. 3. 5.

చాలువట్టు స. క్రి. (చాలు^{2} + పట్టు) చాలెత్తు, దున్ను.

చం. అలఘు జగద్విష ద్విప ఘటాంకుశ శాత నఖాంకురాగ్ర లాం,గలముల మున్ను నీ వసుర ఘస్మర వైరి భుజాంతరాళ జాం,గల మహిఁ జాలువట్టి పయిఁ గ్రమ్మెడు నెత్తురు నీరు వెట్టి యం, దలుకవె కీర్తి పూర్తి కలమాంకుర మింద్ర రమా ఫలార్థివై. పాండు. 2. 59.

చాలువాఁడు విశ. (చాలు^{1} + వాఁడు.) చాలెడు వాఁడు, శక్తుఁడు, సమర్థుఁడు.

చం. ... ఇ,త్తెఱఁ గొక చాలు వాని బలు తీర్పునఁ గాక పొసంగ నేర్చునే. భార. ఉద్యో. 4. 143.

ఇట్లే: చాలెడువాఁడు.

ఉ. చాలెడు వాఁడ వెన్నఁడును జావును జేటును బొందవంచు నీ, ప్రాలకు బోయి లొగ్గు టది భాగ్య ఫలంబుగ నేము నమ్మి ... హరి. పూ. 9. 168.

చాలువాఱు అ. క్రి. (చాలు^{1} + పాఱు) సమృద్ధమగు.

కం. చెలువుఁడు ప్రావృట్కాలుఁడు, పొలసినఁ బులకించు భూమిపులకము లనఁగా, మొలచి తలలెత్తి నిక్కుచు, సలలిత గతిఁ జాలువాఱె సస్యము లధిపా. భాగ. 10 పూ. 755.

చాలెత్తు స. క్రి. (చాలు^{2}+ఎత్తు) దున్ను, చాలువట్టు.

సీ. తన యాన మీఱినఁ గినుక నిజాముపై దండెత్తి తఱిమి యుద్దండవృత్తి, నతఁ డేలుచున్నట్టి యామదానగరంబు చాలెత్తి మఱి యామదాలు వేసి. రామ. 281.

చాల్ప (ల్వ)డు అ. క్రి. (చాలు^{2}+పడు) పంక్తియగు; ప్రోగుపడు.

సీ. ... భీముఁ డక్కజముగ, నరిగెడు రయమునఁ దరులు చాల్పడి మ్రొగ్గ ... భార. ఆది. 6. 160.

చ. చరణహతిన్ లతాతరులు సాల్పడి జర్జరితంబులై మహిం, దొరఁగఁగ ... భార. ఆది. 6. 207.

కం. కడగొంతంబులఁ గొని వడిఁ, బొడిచిరి కుంత ధరు లుగ్ర భూరిబలం బే,ర్పడ హయ గజ భటతతి సా,ల్వడి వడి మ్రొగ్గఁబడి మిట్టిపడ రభసమునన్. కు. సం. 11. 718.

చాళి^{1} వి. విధము.

ద్వి. క్రాలుచుండెడి మత్తగంధ గజంబు, చాళి నిల్చుండ యా సభ నిరీక్షించి. పండితా. మహిమ. 249 పొ.

ద్వి. తాళఫలంబు వాతూలుచేఁ బడిన, చాళి

దొప్పనఁ బడి జలజమిత్త్రుండు. పండితా. పర్వ. 379 పు.

చాళి^{2} – చేడి వి. కొండెము.
రగడ. అతివ నారదములు గోయ నందు నందు వేగఁ బొమ్ము, సతి తదీయ భాషణము పిసాళి సాళిఁ జెప్పఁ జుమ్ము ... వరాహ. 3. 92.

చాళి^{3} – వి. నాట్య విశేషము.
ద్వి. చాళి యొయ్యారంబు సరసంబు దనరఁ. పండితా. పర్వ. 378 పు.

చాళె (ళియ) వి. (క. చాళియ – గతిలాఘవము). 1. గతి లాఘవము. 2. మల్లబంధ విశేషము.
(డింభక సాత్యకులు) వ. ... జ్యోతిషికులుం బోలె ముష్టి వదలక గొండ్లి పరిభవించు నట్టువులునుం బోలెఁ జాళెలు చూపి ... పోరు నవసరంబున... ... ఉ. హరి. 4. 256. (పై రెండర్థములకును ఇదియే యుదాహరణము).

చావఁ జూచు అ. క్రి. (చావన్ + చూచు) చంపు.
గీ. ... నిను ధార్తరాష్ట్రు లొండె, నీవు వారల నొండెను జావఁజూడ, వలయు టప్పు డెఱుంగవే వసుమతీశ. భార. శాం. 1. 120.

చావడి వి. (క. తు. చావడి. త. సావటి) 1. నడవ, వీథి గుమ్మమునకును లోపలి గుమ్మమునకును మధ్య ప్రదేశము.
చం. గరుడుఁడు రాజహంసమును గంధగజంబును మేఁకపోతు గాం,సము నరుండు నక్రకుల చంద్రుఁడు నిట్టియు గుఱ్ఱ మెద్దు నిర్జరుల విమానముల్ మొదటి చావడి ముందర సందడింప శ్రీ, హరి విధి వాసవాదులు నిజావసరాశ వసించి యుండఁగన్. కాశి. 4. 158.
2. చవికె, మండపము.
సీ. తోఁటలు నటికిన దొడ్డచావడ కంబె ననఘమై తగు పంచ టరుఁగు మేలు. రామలిం. 3.
గీ. గడల పౌఁజుల రొద లిరుగడలఁ జెలఁగ, దొరల నందఱు మన్ననల్ దొరల ననిచి, వడి నిగుడఁ దేజిఁ గొల్వు చావడికి డిగ్గి, యరిగె నత్తఱి మహిభర్త యరిగె లెత్త. సారంగ. 2. 190. దశా. 2. 49.
ఉదా: వసులచావడి, రచ్చచావడి, కొత్వాలు చావడి.
3. కొలువుకూటము, ఆస్థానము.
గీ. కాంచి సాఁగిలఁబడి మ్రొక్కి కడను జంకఁ జేతు లిడి నిల్చి రందఱు చెంచుజోదు, లందుఁ జాపడిసంచు గన్నట్టి దిట్ట, మాట నేర్పరి యిట్లను మనుజపతికి. రామా. 2. 6.
కం. అనరాదు గాని తక్కిన, మనుజేంద్రుల చొప్పు గాదు మన చావడిలో, ననయము నెవ్వరిఁ జూచినఁ జనవరు లెట్లనిన వినుము జగతీనాథా. పరమ. 3. 60.

చావు వి. (√ చేచ్చే – క. తు. సావు. త. మ. చావు) మృతి, మరణము. ఆం. భా. 2. 225.
చావుతెలివి – మరణకాలములోఁ గలుగు తెలివి.
చావుదెబ్బ – చావును గలిగించు దెబ్బ.
చావుబిడ్డ – కడుపులోనే చచ్చి పుట్టినబిడ్డ.
తల్లి చావుబిడ్డ – తల్లి చచ్చిపోయిన శిశువు.
చావుతల – మరణ మాసన్నమై యుండు కాలము.
గీ. చావుతలనైన నించుక సత్యవాక్య, ముగ్గడింపర నీ వన్న నూఱకుండె. భోజరా. 5 315.
సా: పది మందితోడి చావు పెండ్లితో సమానము. చావు దప్పి కన్ను లొట్టపోయినట్లు. చావునకు పెట్టినఁ గాని లంఘనములకు రాదు. చావునకు చావు గలదా.

చాషము సం. వి. అ. పుం. పాలపిట్ట.

చి

చింక^1 వి. తుషయుక్తమైన స్వల్ప ధాన్యము.
గీ. ... తుషయుక్తము లగు స్వల్ప, ధాన్యములు చింక యను కనఁ దగు మహేశ. ఆం. భా. 2. 238.
బ. రెల్లలలో నుండు జొన్నలు (శ. ర.).

చింక^2 వి. చిన్నకాలువ, బోదె కాలువ (శ. ర., బ్రౌ.).

చింకలిక్క వి. (సం. ఢ్వాంకః) ఎఱ్ఱని మొగము గల క్రోఁతి (శ. ర.).

చింకిలీకము – చింకలిక్క.
సీ. గమిగూడి నరపగడ్డము వట్టి వ్రేలుచుఁ జింకి

తీకంబులు చేర యుఱుక. యయా. 2. 51.

చింగటము సం. వి. అ. పుం. మత్స్యవిశేషము.

చింగు — చేంగు వి. కచ్ఛవిశేషము, వస్త్రపుఁ గుచ్చె, రింగు; కుచ్చెవంటి మడత.
సీ. ... కచ్ఛ భేదాభిధాన మెసంగుఁ గానె కుచ్చెల కుచ్చె కచ్చె పింజె, చుంగు రింగు నెఱిక చింగు నెఱి యనంగ ... ఆం. భా. 2. 153. (ముద్రి, బ్రౌ, వ్రాఁత ప్రతి. పా.).
చింగులువాఱు — మడత మడతలుగా నుండు.
సీ. చాన యొక్కర్తుక చనుపకంబుల సరుల్ చింగులు వాఱంగ సిక నమర్చె. యయా. 4. 100.

చింగోటి వి. ఆయుధ విశేషము (శ. ర.).

చించ సం. వి. ఆ. స్త్రీ. చింత (వృ. వి.).

చించేలము వి. ఒకానొక ఓషధి.
ఆ. చేఁతరాశి యైనఁ జించలం బైనను, గుమ్మ నందుఁ గ్రుక్కి సమ్మదమునఁ, గట్టఁ బొలిసిపోవఁ గరి నపవిత్రంపు, గడ్డలైన నీరు గాఱుచున్న. చి. కి. (చి. ని.).

చించు — చింపు. స. క్రి. (√ చినుఁగు) 1. చినుఁగఁ జేయు.
(వ్యవ.) చాకలవాఁడు బట్టలు చించినాఁడు.
2. చీల్చు, విదారించు, భేదించు.
గీ. అతనుఁ డఁట జోదు పూమొగ్గ యఁట శరంబు, చించినది యఁట తద్ధైర్య కంచుకంబు. నైష. 1. 80.
ఉ. అక్కట పొట్ట చించిన నొకక్షరమైనను రాదు ... శుక. 2. 457.
దండకము. ... మత్తేభ యూథంబులం జించి చెండాడు ... భోగినీ. 5 పా.
వ. ... రథంబు వఱపించి యొఱపు పఱపున నడ్డగించు పగఱ యొడ్డు గడ్డుటికి చించుకొని ... రాఘవ. 4. 152., ఆం. భా. 3. 126.
సీ. బ్రహ్మాండ కుహర కర్పరము వ్రక్కలు వాపి యావరణంబు లందంద చించి. శివరా. 1. 97.
4. నఱకు, ఖండించు.
కం. కరవాలమ్ముల మదకరి, కరవాలమ్ములను జించి క్రమ్మఱి వనిఁ ద్రి,మ్మర వాలమ్ములఁ గల చా,మర వాలమ్ముల నొగిల్చె నుఱియొకఁ డలుకన్. రా. వి. 3. 61.
5. విరియఁ గొట్టు, పోఁగొట్టు.
(కృష్ణుని) శా. ... నిత్య సం, సేవం దెల్చు జితేంద్రియుండు తమముం జించున్ గనుం దత్త్వమున్. పాండు. 4. 126.
శా. ముంచెన్ నారద కుండికా జలముల న్మోదంబుతో దేహమున్, జించెన్ గాశి వియోగ దుఃఖము మహా క్షేత్రంబు వీక్షించి ... భీమ. 2. 65.
6. సంహరించు, చంపు.
శా. చంచద్బాణ పరంపరా ప్రహతులన్ సైన్యంబుఁ గ్రూరోద్ధతిన్, జించెన్ ... భార. ద్రో. 5. 283.
శా. ... అహీనారాతులం జించి త,త్సారాహర్నిశ గుప్త వాసవసుధన్ సాధించుఁ జిత్రంబుగన్. వసు. 1. 39.

చింత¹ వి. (సం. చించా. త. చింతమ్). తింత్రిణి (వృ. వి.).
సీ. చింత యనంగను జించయౌ ... ఆం. భా. 2. 47.
కం. భ్రాంతివడి కల్పవృక్ష, ప్రాంతంబునఁ గూడుఁ గూర్కుఁ బట్టక సురల, శ్రాంతంబు దీనికై మదిఁ జింతించుటఁ జేసి పరఁగెఁ జింత యనంగన్. ద్వ. 3. 157.
చింతా కంత, చింత యాకంత — అల్పము.
శా. ... తనువు నిక్కం బంచు మోహార్ణవ, భ్రాంతిం జెంది చరించుఁ గాని పరమార్థంబైన నీ యందుఁ దాఁ, జింతాకంతయుఁ జింత నిల్పఁడు గదా శ్రీ కాళహస్తీశ్వరా. కాళ. శ. 3.
శా. ... నుయి దాఁచే వానికిన్ జింత యా,కంతైనం గడ మేనియుం గడమ గాదా యంచు నూహించుచున్. పాండు. 4. 275.
సా: చింత చచ్చినను పులుసు చావదు.
చింతకాయల కాజ్ఞ గాని గుటకల కేమి యాజ్ఞ.
చింతాకు ముడుఁగుతఱి — చీకటి వేళ.
కం. చింతాకు ముడుఁగుతఱిఁ ద,త్కాంతం గొని తెచ్చి మేరు కార్ముక గేహా, పాంతమున నిల్పి

మఱిఁ దా,నంతన్ వరభద్రుఁ బిల్వ నరిగెన్ వేగన్. శుక. 1. 444.
జ : చింతగుల్ల, చింతనాగు, చింతపండు, చింతపూవు, చింతాకు.

చింత² సం. వి. ఆ. స్త్రీ. 1. తలఁపు, స్మృతి. 2. నగవు, దుఃఖము. 3. ఆలోచనము

చింతకుఁడు సం. విణ. (అ. తికా. అ.) చింతించువాఁడు.

చింతగుల్ల వి. (√ చింత) బరిడుతో నుండు చింతపండు (శ. ర., వా.).

చింతన సం. వి. ఆ. స్త్రీ. — చింత.

చింతనము సం. వి. అ. న. — చింత.

చింతనాగు వి. (చింత + నాగు) చింతపువ్వులవంటి పొడలు గల ఒకజాతి పాము (బ్రౌ.).

చింతనీయము సం. విణ. (అ. ఆ. అ.) చింతింపఁదగినది.

చింతపండు వి. ఏ. ఔ. (చింత + పండు) బరిడు తీసిన తింత్రిణీ ఫలముల ముద్ద.
సీ. వడిఁ బెట్టిలోఁ జెఱకడము సాఁబా లూన్పఁ జెలఁగు సంబారంపుఁ జింతపండు. ఆము. 2. 97.
కం. ఈ చింతపంటి సరగా, నోచెల యమృతంబుఁ జెప్ప నొప్పునె ... ద్వా. 3. 156. ఆం. భా. 2. 248.

చింతపూవు (పువ్వు) వి. (చింత + పూవు) 1. బాలక్రీడా విశేషము.
వ. ... గుజగుజ రేకులు చింతపూవులు చిట్లపొట్లలును ... భోజసుతా. 2. 9.
2. ధాన్యవిశేషము.
సీ. జిలకఱ రాజనా ల్చింతపువ్వులు గోరురాజనాల్ బూదప్రోల్ రాజనాలు. హంస. 4. 128. ప్రబంధ. 112.

చింతయత్ సం. శతృ. చింతించుచున్న.

చింతయమానము సం. విణ. (అ. ఆ. అ.) చింతించుచున్నది.

చింతయిత సం. విణ. (ఋ. త్రీ. ఋ.) చింతించువాఁడు.

చింతయితవ్యము సం. చింతనీయము.

చింతాకు వి. (√ చింత. క. చింతాక. త. చింతాక్కు)
1. బాలక్రీడా విశేషము, ఒక విధమైన ఆట.
సీ. చీకటి మొటికాయ చింతాకు చుణుదులు పులియాటలును జిట్ల పొట్లకాయ. హంస. 3. 146. ప్రబంధ. 613.
2. స్త్రీ భూషావిశేషము.
సీ. దండితీరైన చింతాకు తీఁగెయు నాను పల్లేరుఁ బూవులు బన్నసరను. హంస. 4. 138.

చింతామణి సం. వి. ఇ. పుం. – ధ్యానింపఁగా కోర్కల నెల్ల నిచ్చు మణి – దేవమణి.

చింతావేశ్మము సం. వి. న్. న. ఆలోచనాగృహము, రాజకార్యాదుల నాలోచింపఁ గూర్చుండుట కేర్పడిన యిల్లు (విల్యమ్సు).

చింతించు సం. అ. క్రి. వగచు, దుఃఖించు.
గీ. ధీరమతి నీవు నిట్లు చింతింపఁ దగునె, సత్యపాలన మొనరింపు సత్యహీనుఁడైన పురుషుదేహము దా శ్మశానతుల్య మధిప మేటి ధర్మంబు సత్యంబ యండ్రు. మార్క. 1. 194.
స. క్రి. 1. ధ్యానించు, తలఁచు.
గీ. దేవదేవునిఁ జింతించు దినము దినము. భాగ. 7. 169.
శా. చింతింపన్ వలె నీ పదాంబుజములన్ శ్రీకాళహస్తీశ్వరా. కాళ. శ. 116.
2. ఆలోచించు.
మ. ... నాబోఁటికిన్, భవదాలోకన భాషణార్చన పద ప్రక్షాళన స్పర్శనా, ది విధానంబుల, ముక్తి చేపడుట చింతింపంగ నాశ్చర్యమే. భాగ. 1. 522.
శా. ... దుస్సహ తపోవ్యావృత్తి చిత్తంబులో, సంకల్పించె నిశాచరుండు ప్రతి సంస్కారంబు చింతింపవే. భాగ. 7. 76., భా. రా. యు. 890.

చింతిడి సం. వి. ఈ. స్త్రీ. చింత (వ్య. వి.) (కల్ప).

చింతితము సం. విణ. (అ. ఆ. అ.) చింతింపఁబడినది.
వి. అ. న. — చింత.

చింతిలు(ల్లు) సం. అ. క్రి. వగచు, దుఃఖించు.
మ. ... ఇంకేల చింతిల నీ పుత్రులయందు మేటి యనఁగా దీపించు విద్యాగరిష్ఠులలో శ్రేష్ఠుఁడు

బ్రహ్మనిష్ఠుఁడుఁ గనిష్ఠుం డిందుబింబాననా. ఉ. రా. 2. 134.

కం. ... జను లనురాగా,ధికులై మిమ్ముం గొని యా,టకు నాతఁడు మనసు గీడ్పడం జింతిల్లున్. భార. శాం. 1. 17.

చింత్యమానము సం. విణ. (అ. ఆ. అ.) చింతింపఁబడుచున్నది.

చింత్యము సం. విణ (అ. ఆ. అ.) 1. చింతింపఁ దగినది. 2. అగ్రాహ్యము. (ఇది 'మృగ్యము'వంటిది).

చింద వి. (సం. చిల్లః) పిన్నగ్రద్ద, చీపుపిట్ట.

ఆ. చింద మొదలు గాఁగఁ బొంది వేఁటకు మీఱుఁ, పిట్ట లెల్ల గూళ్ల బిట్టు చెలఁగ. యయా. 1. 41., సుద. 3. 194.

చిందము వి. శంఖము.

వ. ... దేవసంఘంబు శంఖం బిచ్చె నది కతంబుగా నచ్చిందంబు దేవదత్తం బనం బరఁగె. భార. విరా. 4. 149.

కం. చిందం బనఁ దగు గళమును, గుందమ్ముల తీరు రదన కోరక పంక్తుల్, మందమ్ములు గమనంబులు, నందమ్ములు పొగడఁ దరమె యతివ పదమ్ముల్, హంస. 4. 72., భార. ఉద్యో. 1. 222.

చిందరేఁగు – చిందఱరేఁగు (చిందఱ¹ + రేఁగు) (రెచ్చు, చెలరేఁగు)

కం. అని చిందరేఁగి యట్ల,చ్చెనఁటి ధరాసురుఁడు చెంతఁ జేపడిన నిధిన్, మునిగాలఁ దన్ని చనుగతి, ఘనజఘనం బాసి యబ్బకాఁడుగఁ జనియెన్. వేం. పంచ. 4. 262.

చ, తనువున నంధకారపు మదం బల మిన్న సుభద్ర దంతికిన్ మొనసినఁ జిందరేఁగి తపనుం డను మావుతుఁ గ్రుంకు మెట్ట లో,య నురల వైచిన న్నొగిలి యచ్చట నెత్తురు గ్రక్కెనో యనం, గనుఁగవ గోరగింపఁ బొడకట్టె సముజ్జ్వల సాంధ్యరాగముల్. పారి. 2. 31.

చిందఱ¹ – చీఁదఱ¹. వి. (క. సీతఱ్) కోపము.

సీ. ... రోస మనఁగఁ జిందఱ యనంగఁ, గీ. గనరనంగను గస రనఁ దవరుఁ గోప,ము ··· ఆం. భా. 1. 135.

ఉ. అంతట నొక్క చెంచు గడు నగ్గలికం జని పంది పోటుమైఁ, జెంతకుఁ బోవఁ జూచుటయుఁ జిందఱఁ గొమ్ముల నెత్తఁ బంది నిం,తింతబు చెక్కలై పడఁ బయిం బడి నొంచెఁబిడేన ... యయా. 2. 9.

జ : చిందరేఁగు, చిందఱకొట్టు, చిందఱగొను¹ చిందఱరేఁగు.

చిందఱ² – చీఁదఱ². వి. (సం. ఛిద్రమ్) 1. తూఁటు, చిల్లి (ఈ యర్థమున నిది చెవులతో సంబంధము కలిగి యుండును. చూ. చిందఱవోవు మొ.). 2. ఖండము, వ్రక్క, చీలిక.

సీ. తన దేహ మిటులు చిందఱ లౌ ననెడు రీతిఁ గులుకు గుబ్బలు వాఁడి గోళ్ల వ్రచ్చి. సారంగ. 2 150.

జ: చిందఱగొను², చిందఱలాడు, చిందఱవందఱ, చిందఱవోవు, చిందఱసేయు.

చిందఱ³. వి. బాల క్రీడావిశేషము.

గీ. బంతి మొకమాట చిందఱ పఱపులాట, లనెడు శైశవదుర్వృత్తి నధిగమించి. ప్రబంధ. 613.

మహా. సిరిసింగన్నాలవత్తుల్ చిడుగుడు పరువుల్ చిందఱాటల్ మొద ల్గా,సరివాంద్రం గూడి యాడు న్జనవరసుతుఁ డా శైశవ క్రీడయందున్. ఇందు. 2 18.

చిందఱకొట్టు అ. క్రి. (చిందఱ¹ + కొట్టు) రెచ్చు, రేఁగు.

ద్వి. గోడలు వడ నూఁకి కొమ్ముల నేలఁ, గ్రోడాడి తోఁ కెత్తుకొని పంచితిలుచుఁ, గడిఁదిఁ జిందఱ కొట్టి కడిమిఁ గ్రేళ్లుఱికి,వడి అంకెలిడుచుఁ గ్రేవల నాకికొనుచు. అ. మ. క. 2. 117 పా. 24 పం.

చిందఱగొను¹. అ. క్రి. (చిందఱ¹ + కొను) ఆవేశమెత్తు, సివమెత్తు; రెచ్చు, రేఁగు.

వ....ఇట్లు వచ్చిన యా వృషభంబు చిందఱగొనిన చందంబునఁ గసిమసంగి కవిసినం గని ... పద్మ. 9. 191.

సీ. అడపంగ వచ్చిన నదటునఁ జిందఱగొని మొట్టి బలియురఁ గొనక కవియు. హరి. పూ. 6. 123,

చిందఱగొను² – చీఁదఱగొను అ. క్రి. (చిందఱ² + కొను) చిల్లులు వోవు, తూంట్లుపడు.

కం. అప్పాలవెల్లి లోపల నప్పటి కప్పటికి మంద రాగము దిరుగం, జప్పుడు నిండె నజాండము, సెప్పెడి దే మఱుని చెవులు సిందఱగొనియెన్. భాగ. 8. 209.

చిందఱరేఁగు – చిందరేఁగు. అ. క్రి. (చిందఱ¹ + రేఁగు) ఆవేశ మెత్తు, సివ మెత్తు; రెచ్చు, రేఁగు.

(కౌశికుఁడు) ద్వి. కటకటఁ బడి యాడు గఱచి హుమ్మనుచుఁ, దటముఁ దాటించి చిందఱరేఁగి నట్టు. ద్వి. హరిశ్చ. పూ. 1156 పం.

వ....నందినియుఁ దన వత్సంబుఁ బట్టుకొని వచ్చిన జనుల కలిగిచి దఱరేఁగి ... భార. ఆది. 7. 106.

చిందఱలాడు స. క్రి. (చిందఱ² + ఆడు) ఛేదించు, ఖండించు.

వ. ... మావుతుల నిర్జీవితులఁ జేసియుఁ గంధరంబులు చిందఱలాడియు నడుములు కడికండ లొనర్చియు ... హ. వరాహ. 2. 29.

చిందఱ వందఱ వి. (చిందఱ² + వందఱ)

1. తూఁటు, చిల్లి (ఈ యర్థమున నిది చెవులతో సంబంధము కలిగి యుండును).

చ. నిలిచిన చోట నిల్వక వనిం జలచిత్తముతో భ్రమింపుచున్, జెలఁగి యెలుంగుచేఁ జెవులు చిందఱ వందఱ నొందఁ గూయుచున్, మలిన శరీరులై మిగుల మత్తత నుండఁగఁ దేఁటులార పెద్దలు మధుపంబు లందురు గదా మిము దుర్గుణ మిట్టిదే కదా. కవిరా. 3. 147.

2. తుత్తునుకలు, ఖండఖండములు.

వ. ... చిందఱవందఱ లగు నందంబులును ... కళా. 8. 123.

3. కలఁత.

కం. కందోయి చల్లగా నిటు, గందోయి నృపాల లెస్సగా నిఁక నొక మాఱందఱ ముందఱ నీ వని, చిందఱవందఱల గుట్టు చిట్టాడంగన్. సారంగ. 3. 15. (శ. ర. పా.).

క్రి. విణ. ముక్కలు ముక్కలుగా.

గీ. పరిపరి యనంగఁ జిందఱవందఱ యన, నలరుచుండును గణశోర్థ మగుచు ... ఆం. భా. 3. 67.

విణ. 1. చెల్లాచెదరైనది; కలగుండువడినది, కలఁత పడినది.

సీ. దురమైన యంతఁ జిందఱవందఱై పోవు నమృత మెవ్వరికి లేదనెడు వారు. దశా. 2. 292.

ఉ. కొందఱ నేపుతోఁ దఱిమి గుట్టల మెట్టల పాలొనర్చుచుం, జిందఱవందఱై పఱవఁ జేయుచు గాటపు లావుఁ జూపెడున్. నీలా. 3. 67.

కం. వెఱవకుఁడు పాఱకుఁడు చిందఱవందఱ గాకుఁడేల ధైర్యము దూలన్, మఱచితిరె కులముఁ గీర్తియుఁ, బిఱికులగతి నింత వలదు బీఁకము చెడఁగన్. ఉ. హరి. 5. 227.

2. తాఱుమాఱైనది, వ్యత్యస్తమైనది.

చం. చినిఁగె దిశల్ నభం బవిసెఁ జిందఱవందఱయై గ్రహస్థితుల్, సనియె వియజ్ఝరం బొలికె ... కకు. 2. 133.

చిందఱవందఱ చేయు – 1. ఖండించు, ముక్కలు ముక్కలు చేయు.

సీ. మదభర భీషణ మాతంగముల ముట్టి చిందఱ వందఱ చేసి చేసి. భార. విరా. 5. 56.

2. చిల్లులు వోవఁజేయు, తూంట్లు పడఁజేయు.

చం. చిలుకలు గోయిలల్ చెవులు చిందఱ వందఱ సేయ ... సారంగ. 2. 154.

3. చెదరఁగొట్టు.

చం. ... చెచ్చెర గజ మొండుమైఁ గవిసి చిందఱ వందఱ సేసె మూఁకలన్. భార. ద్రో. 1. 324.

4. పీడించు, బాధించు.

చం. శిశువులు కూడు కూ డనుచుఁ జిందఱ వందఱ సేయ నాఁడు వా, రశనము లేక క్రొవ్వు చెడి యంటలు గట్టి సరించుచుండ దుర్దశలకు నెల్ల మూల మయి తా రొక యప్పుడు నీరెలుంగుతో, మశకము లట్లు దూలుచు సమర్థుల మోముల వ్రేలుచుండఁగన్. భోజరా. 6. 149.

చిందఱవందఱలాడు – ఖండించు, ముక్కలు ముక్కలు చేయు.

ఉ. ఒక్కట నారిఁబోసి వివిధోగ్ర శరంబులఁ దేరి చక్రముల్, చెక్కలు సేసి పైపొడవు చిందఱ వందఱ లాడి వాజులన్, వ్రక్కలు వాపి సూతుఁ బడవైచి ... భా. రా. యు. 847.

చిందఱ(లు)వోవు, చిందఱ్లువోవు – చిఁదఱలువోవు అ. క్రి. (చిందఱ² + పోవు) తూంట్లుపడు, చిల్లులుపడు.

సీ. చెవులు చిందఱవోవఁ జెలఁగు కవీంద్రుల పోఁటిమే శనివారపు జడి. కళా. 7. 20.

ద్వి. చెవులు సిందఱలువోఁ జెలఁగెఁ జిమ్మటలు. ద్వి. హరిశ్చ. పూ. 1845 పం.

సీ. గుఱ్ఱు గుఱ్ఱని కొళ్లు కొళ్లున దగ్గుచోఁ దవిలిన చెవులు చిందఱ్లు వోవ. విప్ర. 4. 19.

చిందఱ(లు)సేయు స. క్రి. (√ చిందఱ²) విరియఁ జేయు, చెదరఁగొట్టు.

చం. ఒడిసెల ఱాతిచందమున నుఱ్వడి సింగిణికోల వాఱు దై,వడి లగు డాఁకటం బఱచు వైఖరి బిస్సున సాళువంబు దూ,ఱెడు క్రియఁ దూఱఁ బాఱి కిటి బృందముఁ జిందఱసేసెఁ జెంచుల,య్యెడరున బాపురే శుని నరేశుని మెచ్చఁగఁ జేసి తా ననన్. సారంగ. 1. 93.

గీ. తనదు పేరైన యిరులు చిందఱలుసేయు, దనుచు నినుఁ బట్టఁ జూచుఁగా యా తమంబు, రాజ నీ పేరివాఁడ గోత్రపతి వీవు, వల దనక మారుతోఁగూడి కలఁప నేల. సారంగ. 2. 171.

చిందా(దులా)డు అ. క్రి. (చిందు + ఆడు) గంతులువేయు; నాట్యము చేయు.

కం. ... ఆ, చిట్టకలికి చిందులాడు క్షితిపతిఁ దడవన్. కళా. 6. 201.

ఉ. ఆ దుబుడక్కవానికి రయంబున భిక్ష యొసంగ నేఁత పూఁ,బోఁడి ప్రకోష్ఠకస్థలికిఁ బోయి తనుం గొనియాడు వాని కా,మ్రేడిత సూక్తిపైఁ బెదవి మీఁదను లేనగ వంకురించి చిం,దాడగ ముష్టిఁ బెట్టి ... హంస. 2. 28. (ఇట 'వ్యాపించు' అని భావము).

చిందిలిపడు అ. క్రి. (√ చిందిలు) తొట్రుపడు.

వ. ... అరుక్కనిరంథంబు చక్కచాయ నడచెఁ బవనస్కంధంబుల నిర్బంధంబు లుడిగె నిందుండు చిందిలిపడక సాగె ... కాశీ. 2. 159. (చి. ని. పా.).

చిందిలిపాటు వి. (√ చిందిలిపడు) సంభ్రమము, వేగిరపాటు.

ద్వి. తిన్నఁగా నతని చిందిలిపాటు మాన్చి. విష్ణు. ఉ. 5 ఆ. (శ. ర.).

ఉ. ఇందునిభాస్య యోర్తు గదియించెఁ గుమారుని పేరురంబునం, గందక యాణి పాణియును గల్గిన తోరపుఁ దారహారమున్, జిందిలిపాటు లేక యుద సీయ ముఖేందు వినిర్గళత్సుధా, తుందిల బిందు బృందముల తోయముఁ గైకొని యుండెనో యనన్. నైష. 6. 55. (చి. ని. పా.).

చిందిలిమందిలి విశ. (√ చిందిలు) చెదరినది, చెడినది.

ఉ. మీ రిటు పూని యీ క్రమము మేకొని చేసిన దివ్య రాజ్యల,క్ష్మీ రమణీయ వైభవము చిందిలి మందిలి గాక దక్కఁ బెం,పారఁగ నాకు ... నృసిం. 2. 53.

చిందిలు(ల్లు) అ. క్రి. (√ చిందు) చెదరు.

ఉ. ఓ సురలార యో మునివరోత్తములార భవత్పదాబ్జ వి,శ్వాసము నాకు గల్గుట నిజం బగు నేని మదీయ కాంతుపైఁ, జేసిన భక్తి యెన్నఁడును జిందిలదేని వినుండు నేఁడు నా, నాసిక వచ్చుఁ గాక జతనంబుగఁ బూర్వగతిం బ్రకాశమై. నా. పంచ. 1. 192.

చిందు అ. క్రి. (త. చిందు) 1. (జలాదులు) తొలఁకి పడు, ఒలుకు.

వ. ... కేసరంబులు వీసరవోవ మకరందంబు చిందఁ బోరలు విఱుగం బుప్పొడి సడల ... హర. 6. 16.

వ. ... మకరంద బిందు నిష్యందంబులు చిందించు గురివెంద పూఁబందిరులును ... నైష. 1. 95., కాశీ. 2. 134.

2. వ్యాపించు, ప్రసరించు.

కం. ఒడ లుబ్బ నిక్కి ముందటి యడుగులు ధర నూఁది చిందు నలబలమునకున్, జడియ కొక గబ్బిగండె,క్కుడు కడిమిం దివిచెఁ గ్రుంకి కొమ్ముల యుడుమున్. మనుచ. 4. 53.

చం. చెలువలు వీచు పూసురఁటిఁ జిందిన తెమ్మెరలన్ రుమాలు చుం,గులు గదలంగ ... కువల. 2. 6.

3. రాలు; పడు.

మ. ... వడిన్ విరులు చిందన్ ... మనుచ. 2. 67.

చం. ... కన్నుఁ గ్రేవలం, జిటచిట విస్ఫులింగములు సింద ... భాగ. 10 ఉ. 915.

చం. ... కేళి సరసీరుహ మెత్తి ప్రతాప మొప్పఁగా, హిమగిరి రాజనందన మహేశ్వరు మొత్తె మధూళికా పరాగములు శశాంక శేఖరుని కన్నుల మూఁటను జిందునట్లుగన్. హర. 1. 25.

4. పోవు.

గీ. లజ్జ వొలియించుఁ దాలిమి యుజ్జగించు, నింద కొడిగట్టు శీలంబు చిందఁజేయు, బ్రహ్మహత్యకు ములుసూపుఁ బాప వితతి, పానగోష్ఠివిధంబు భూపాలపుత్ర. పి. శకుం. 4. 166.

గీ. చిత్రభోగునిపైఁ బ్రేమ చిందఁజేసి, నిజ విభుని రాక కలరి యన్నీరజాక్షి, తనదు గృహకృత్యములు దీర్చుకొనుచు నుండె, నంతఁ దత్పతి యింటికి నరుగుదేర. హంస. 5. 365.

5. ప్రకటమగు, వ్యక్తమగు.

ద్వి. రమణతో విజితపారదుఁడు నారదుఁడు, చనుదెంచి హితవు పిసాళించి నవ్వి, తన నాలితనము చిందఁగఁ జెవిఁ జేరి ... అ. మ. క. 1. 17 పు. 16 పం.

స. క్రి. 1. రాలుచు; ఒలికించు.

కం. చిందె నట హారములు దెగి, క్రొందెలి ముత్యములు పెన్నెఱుల్ విడి విరులున్, జిందెను మును సింగారము, చెందుచు నున్నాఁ డటంట సిద్ధము గాఁగన్. సారంగ. 3. 38.

సీ. చక్రాప్తరుచుల లోచన పద్మములు తేనియలు చిందె నా ముదశ్రులు జనింప. దశా. 2. 259.

2. వెచ్చించు, వ్యయముచేయు

ఆ. చంపి ధార్మికుండు సతిఁ బొంది మఱి బ్రహ్మ, చారి బొంకి సత్యశాలి యారగించి సదుపవాసి కేడించి శూరుఁడు, చింది ధనియు నగు విచిత్ర సరణి. ఆము. 4. 278.

విణ. పడినది.

మ. సికతాసేతువు నిమ్నగా రయముచేఁ జిందైన ఛందాన సాత్యకి చేతం బడు శత్రుసంఘము ... ఉ. హరి. 4. 126.

వి. 1. బిందువు.

చం. కలప మలందుచో నొలుకు కస్తురి చిందులచేత ఘుమ్మనన్, వలపు నెఱుంగు బంగరు తివాసిపయిన్ ... కువల. 4. 172.

2. నాట్యవిశేషము, మాతంగనాట్యము.

సీ. మాతంగ నాట్య నామం బగుఁ జిందు నా ... ఆం. భా. 1. 131., ప్రబంధ. 110.

(మాతంగ కన్యలు) ద్వి. చిందులు ద్రొక్కుచుఁ జెంగి నవ్వుచును, గ్రందుగాఁ గరతాళగతుల నాడుచును. ద్వి. హరిశ్చ. 1055 పం.

3. కోపము.

సీ. అలుక యనంగఁ జిందనఁగఁ గాంతాళ మనఁగ రోస మనఁగఁ జిందఱ యనంగ ... గీ. కనరనంగను గస రసఁ దనరుఁ గోప,ము ... ఆం. భా. 1. 135.

4. (సంగీ.) వర్ణవిశేషము, ఒకవిధమైన పాట.

సీ. గీతంబు దరువు జక్కిణి చిందు మొదలుగా నొక్కొక్క వర్ణంబు నుగ్గడించి. వి. పు. 7. 277. పండితా. పర్వ. 342 పు.

జ: చిందాడు, చిందిలిపడు, చిందిలిపాటు, చిందిలిమందిలి, చిందిలు, చిందుగొను, చిందుద్రొక్కు, చిందుపరువు, చిందులువాఱు, చిందువందు, చిందువందుచేయు, చిందువందులాడు.

చిందుగ¹ – చిందువ¹ వి. వృక్షవిశేషము.

సీ. తాంద్ర చందన మేపె దాసాన మెట్టి దాసానము చిందుగ చాఱ జొన్న. హంస. 4. 11. (శ. ర. పా.).

చిందుగ² వి. క్రూరమృగవిశేషము.

చిందుగొను – చిందులువాఱు. అ. క్రి. (చిందు + కొను) నర్తించు.

చం. కరములఁ గంకణాళి ఘులుఘుల్లన రాట్నము ద్రిప్పువేళఁ బైఁటర దిగఁజాఱ వెల్కుఱుకు నబ్బురపున్వోలి గబ్బిగుబ్బపై, నరు లిసుమంత చిందుగొనఁ జక్కని చూడ్కులు సూచువారి పే, రురమునఁ గాఁడ నవ్వెలఁది యోర్పునఁ గండెలు సుట్టు నేర్పునన్. హంస. 2. 23.

చిందు(లు)ద్రొక్కు అ. క్రి. నర్తించు; గంతులు వేయు.

ఉ. బంగరుఁ దళ్కుఁ జెక్కులను బంజులఁ గమ్మల డాలు చిందు ద్రొ,క్కంగ ... ఉ. రా. 3. 81.

మ. నునులేనవ్వు ముఖారవిందమునఁ జిందుల్ ద్రొక్క నక్కల్కి యిట్లనియెన్....దశా. 3.55.

సీ. వీఁడె పో నందుని విరిఁ బోఁడి ముందఱ మొనసి చిందులు ద్రొక్కు ముద్దులాఁడు. నీలా. 3. 52.

చిందుపరువు వి. (చిందు + పరువు) బాలక్రీడా విశేషము.

సీ. వెన్నెల కుప్పలు వ్రేలు బొట్టన సిరిసింగన్న వత్తియుఁ జిందుపరువు. హంస. 3. 146. (శ. ర. పా.).

చిందులువాఱు – చిందులుగొను. అ. క్రి. (చిందులు + పాఱు) నాట్యముచేయు.

ఉ. చిందులు వాఱుచున్ జిగురుఁ జేతులఁ దాళము లొత్తి యాడుచున్ ... హరిశ్చ. 2. 124.

చిందువ^1 – చిందుగ^1 (శ. ర.).

చిందువ^2 వి. చందుగుపెట్టె, చిన్నపెట్టె.

సీ. చిటిచాఁప ధూపంబు చిందువ బకదారి పంజరంబులు సొమ్ము బరణి మంచి,నీళ్ల గిండియు ... సురా. 106.

చిందువందు – చిందు అ. క్రి. 1. బొట్లు బొట్లుగా రాలు, చుక్కలు చుక్కలుగా పడు.

ఉ. ... అ,ప్పాటలగంధి వేదన నెపం బిడి యేడ్వఁ గలస్వనంబుతో, మీటిన విచ్చు గుబ్బ చను మిట్టల నశ్రులు చిందువందఁగన్. మనుచ. 2. 70.

ఉ. ... ఒక్క వా,రాంగన కన్నులం దడిపె నశ్రుకణంబులు చిందువందఁగన్. గంధ. 156.

విణ. 1. చెదరినది.

వ. ... మిటమిటం గాయు దట్టంబుఁ బండు వెన్నెల మెండున బెండువడి డెందంబు గందితాలిమి చిందువందై. మనుచ. 3. 28., చంద్రి. 3. 120.

ద్వి. వడి మడమలు చిందువందు గాకుండ, గుసుమ మంజరుల సోఁకున కోర్వలేని, కుసుమ కోమలి ... ద్వి. పరమ. 4. 283 పొ.

2. కలఁగినది, క్షోభము నొందినది.

గీ. దశుఁ డెచ్చోటఁ బొట్టెలితల ధరించెఁ, జిందువందయ్యె నెచ్చోట నిందుఁడు ... భీమ. 3. 37.

చిందువందుచేయు స. క్రి. (చిందువందు + చేయు). 1. ఛిన్నభిన్నములు చేయు, ముక్కలు చేయు.

వ. ... అందంద ముందటం గ్రందుకొను మణిమయ స్యందనంబులం జిందువందు చేసియును ... జై. భా. 3. 101. (శ. ర. పా.).

2. వ్యయముచేయు, వెచ్చించు.

సీ. జనని చేయించిన జాళువా తాయెతుల్ వడ్డి లెక్కకుఁ జిందువందు చేసె. నిరం. 2. 116.

చిందువందులాడు అ. క్రి. (చిందువందులు + ఆడు) నర్తించు.

వ. ... కుందనంపు సందుల కడియంబుల కాంతులు చిందువందులాడ మందాక్షంబు ముఖారవిందంబున సందడింప ... సురా. 41. (ఇట 'వ్యాపించు' అని భావము.

చిందె(దియ) వి. జెట్లు మొదలగువారు పెట్టుకొనెడు నొక విధమైన కుళ్లాయి (బ్రౌ., శ. ర.).

వ. ... తెరలక మరలక నడుతు మను పంతంబులు మున్నుగా సేనలుఁ గానెలుం జిందెలు నందెలుఁ బూఁతలుఁ జేఁతలుం జెలువుగ ... ఉ. హరి. 4. 213.

ద్వి. జంగమ వశుఁడవై చను మెప్పటికిని, బట్టు కుప్పసమును బట్టుతప్పరము, పట్టుచిందియ ... పండితా. మహిమ. 279 పొ. 26 పం.

చింపి విణ. (√ చింపు) చినిఁగినది.

గీ. చింపులైన మైమఱువులుఁ జిద్రుపలైన, సీసకంబులు నలియైన చిందములును. జై. భా. 5. 192.

సీ. చింపి కుళ్లాయైన శిరమునఁ దాలిచి దివ్య కిరీటంబు దీసి దాఁచు. సిం. నార. 21.

గీ. చింపి మఱ్ఱాకుచాటునఁ జివికి తపము, చేసి బడలక వేఁడు వాంఛితములు ... జై. భా. 8. 147., పండితా. పర్వ. 335 పొ.

వి. 1. చినిఁగినఁ గుడ్డ, జీర్ణవస్త్రము.

చం. ... లాఁగులు రావిరేకులుం, గలిగిన గుజ్జురూపములుఁ గంబడి చింపులు నీలిపాఁత లీఁకలుఁ దగఁ బారువంపుఁ బుటికల్ గొని వచ్చి కుమారు సన్నిధిన్. సారంగ. 1. 116.

సీ. చింపి చీరిక యన జీర్ణవస్త్రము మీఱు ... ఆం. భా. 2. 157.

2. చిరుఁగు.

ఉ. చెప్పిన నేమి లేదు గద చింపులఁ దోవతిఁ జూడుము. ... శుక. 2. 444.

చింపి గావించు — ధ్వంసము చేయు, పాడుచేయు.
మ. ధనువుం గేతువుఁ ద్రుంచి సారథిని రథ్య
వ్రాతముం గూల్చి యే,పునఁ బాంచాల తనూజు
వెల్గొడుగు సొంపుం జింపి గావించి ... భార.
ద్రో. 5. 130.

చింపులు చేయు — ధ్వంసము చేయు, పోఁగొట్టు.
శా. ...బంధక్లేశ దోషంబులం, జింపు ల్చేసి వయో
విలాసములు సంక్షేపించి భూతంబులం, జెంప
ల్వేయక నిన్నుఁ గాన నగునా శ్రీ కాళహస్తీ
శ్వరా. కాళ. శ. 87.

చింపిరి విశే. (చి. ని. చింపిఱి. వి. అని శ. ర.) (√ చింపి) పొట్టిగాను వంకరగాను బిరుసుగాను చెదరినదిగాను ఉండునది (జుట్టు).
సీ. పల్ల చింపిరి తల ఫాలంబుసుడియును ముడి
బొమ్మలును జప్పిముక్కు దొప్ప, చెవులు
... హరిశ్చ. 4. 168.

చింపు — చించు. స. క్రి. (√ చినుఁగు) చినుఁగఁ జేయు (శ. ర., చి. ని.).
(వ్యవ.) చాకలవాఁడు బట్ట చింపినాఁడు.

చింపుడు — చింపి విశే. (√ చింపు) చినిఁగినది (వస్త్రాదికము.).
కం. ... కరమునం బుస్తకపుం, దడక ధరియించి
కటిఁజిం,పుడు పల్కము దూల బుద్ధ ముని
శిష్యునితోన్. ప్రబోధ. 3. 20.
వి. గుడ్డముక్క, పేలిక.
సీ. దాఁచికొన్నను బలితంపుఁ జింపుడు గాక పిక్కన
నొక పోఁకవక్క గాక. విప్ర. 5. 19.

చింబు వి. ఆఁడు మేఁక, ఛాగి.
సీ. ... మేఁక చుచ్చును జింబు మీఱు ఛాగి. ఆం.
భా. 2. 265.

చింబోతు — చీంబోతు, చీఁబోతు వి. (చింబు + పోతు) మేఁకపోతు, ఛాగము.
సీ. నిండు కౌఁగిటఁ జేర్చ నెమ్మిమైఁ దోడేలు
గొదమ చింబోతును గుస్తరించు. కాశీ. 2. 43.
గీ. పాల మున్నీటి గారాపుఁబట్టిమగఁడు వేడు
కలు మీఱ ననుఁ బెండ్లి యాడె నేని, గొప్ప
చింబోతు కదుపులఁ గూర్చి నీకు, గావు వెట్టింతుఁ
జుమ్మ యో గంగనమ్మ. నీలా. 1. 113., ఆం. భా.
2. 265.

చింబోతు హుమాయి జోదు — ఛాగవాహనుఁడు, అగ్ని.
ఉ. ఆతఁడె దీవిటీఁడు జగ మంతయుఁ గాల్పఁ
గడంగుచున్న చిం,బోతు హుమాయి జోదు కెన
వోలుచుఁ గన్నుల నిప్పు లొల్కఁగా ... అచ్చ.
రా. యు. 494.

చింబోర వి. ఎద్దుకు కట్టెడు ఆభరణ విశేషము (బ్రౌ.).
ఉ. ... పేరు చిం,బోరయుఁ గంచు కుప్పెలును...
ఒప్ప ... మహోక్షము పొల్చు వానికిన్. హంస.
5. 96.

చికటారి — చిక్కటారి వి. (చికి + కటారి — శ. ర.) చిన్నకటారి.
సీ. వికటారి వీరుల ప్రకటాహమిక మాన్చు చిక
టారి పొదలికల్ చెన్ను మిగుల. శశాం. 2. 16.
గీ. ... మారునిమిటారి చికటారి గౌరి యనెడు,
హొంతకారి వరించె నయ్యంతకారి. చం. రా.
3. 4.
చం. ... వెం,టనె యెదురేఁగి చూపు చికటారులఁ
గాను కొనర్చ వారిఁ దో,డ్కొని పువుసజ్జ నీవు
తమిఁ గూడక వీడఁగ నాడి యక్కటా. ప్రబంధ.
650.

చికమక — తికమక వి. చిక్కు, కష్టము.
కం. పికమా యభినవమణి దీ,పిక మాడ్కి వెలుంగు
నిందు బింబానన యో,పిక మాలి యెందుఁ
గుందెనో, చికమకలం బెట్ట కిపుడు చెపుమా
మాకున్. రసిక. 6. 75.

చికాకు — చీకాకు వి. కలఁత.
గీ. కన్నుఁగవ నీరు నించుఁ జికాకు నొందు. మృ.
వి. 3. 97.
విశే. చికాకు పడినది, కలఁత నొందినది.
గీ. ఆ ఫిరంగుల రవళి నా నృపాలు, శిబిర మెల్లఁ
జికాకయి చెదరఁ దొడఁగె. రంగా. 3. 265.
జ: చికాకుపడు.

చికాకుపడు — చీకాకుపడు.
(కలఁత నొందు)
సీ. వెలిగోము గల సోము చెలు వోము నగుమోము

కంజాత సుషమం జికాకు పఱుప. ధర్మ. 1. 109. (వ్రాఁత ప్రతిపా.).

చికి – చిక్కి విణ. (క. చిక్క) చిన్న (ఆమ్రేడిత రూపము 'చికిచికి').

సీ. శ్రీరామచంద్రునిఁ జికిరాయపట్టంబు గట్టఁగా దశరథక్ష్మావిభుండు. దశా. 8. 3. (చికిరాయ పట్టము – యువరాజ పట్టము).

సీ. పొదఁ గట్టుపడు జపాపుష్పంబు చెరివిన చికిచికి పల్లవెండ్రుకలతోడ. కాశీ. 5. 110.

కం. చికిచికి నంసిన బొమలును, గొకిబికి మెడ యొఱుఁగు మూతి గుంట నొసలు పొఁ,ప కడెమ్ము దోలుటడుగులుఁ, బికిలిన పుట్టంబు గూని వీ పఱచు నుదుల్. ప్రబంధ. 620.

జ: చికటారి.

చికిత్స సం. వి. ఆ. స్త్రీ. రోగ ప్రతిక్రియ, రోగ నివారక కృత్యము.

చికిత్సకుఁడు సం. విణ. (అ. త్సకా. అ.) వైద్యుఁడు, వెజ్జు.

చికిత్సనము సం. వి. అ. న. చికిత్స చేయుట, వైద్యము చేయుట.

చికిత్సించు సం. స. క్రి. ఆరోగ్యవంతునిగా చేయు.

వ. ... తెవులు గొంటులఁ జికిత్సించు వారును ... హరి. పూ. 5. 142.

అ. క్రి. చికిత్సచేయు, వైద్యము చేయు (శ.ర.).

చికిత్సితము సం. విణ. (అ. ఆ. అ.) చికిత్స చేయఁబడినది. వి. అ. న. చికిత్స.

చికినము – చికిని. వి. (సం. చిక్కణమ్) చాయ వక్క, వన్నెగల పోఁకచెక్క (శ. ర.).

చికిని – చికినము (శ. ర.).

చికినుఁడు సం. విణ. (అ. ఆ. అ.) చప్పిడి ముక్కు గలవాఁడు.

చికిబికి విణ. చింపిరి, చెదరినది (కేశాదికము.).

వ. ... కొకిబికి మొకంబునఁ జికిబికి వెండ్రుకలు జుంజుఱుఁ గొప్పునం జెదరి యుప్పరం బెగయ రోఁజుచు ... విప్ర. 4. 24.

చికిలము సం. వి. అ. పుం. పంకము, బురద, రొంపి.

చికిలి వి. 1. (మణిఖడ్గాదులకు చేయు) వాఁడి; మెఱుఁగు (చూ. చికిలిచేయు) 2. శోభ, మనోజ్ఞత.

కం. బెళికియు బెళుకని చూపుల, మొలచియు మొలవని యురోజములఁ దేనియలన్, జిలికియుఁ జిలుకని పలుకులఁ, జెలిమై నూనూఁగు వయసు చికిలిఁ దనర్చెన్. ప్రబంధ. 288.

విణ. 1. ప్రకాశమానము.

గీ. ... చికిలి కంకణములు ... ఇందు. 1. 18.

గీ. కఱకు సానలఁ గెంపుఁ గాఁకలఁ గడాని, చికిలి యగు రీతి మెఱసె బాలకుని మేను. దశా. 4. 177.

చం. చిఱుతొడ లందమూ చికిలి చెక్కుల చొక్కటమూ ... శుక. 1. 395.

2. మెఱుఁగు పెట్టినది.

చం. చికిలి కిరీటి పచ్చల రచించిన చిల్కల కోళ్ల నందమౌ, సకినెల పట్టెమంచము ... హంస. 1. 69.

సీ చికిలి కళ్లెము ... రసిక. 1. 85

వ. ... చికిలి దంతపుఁ బొమ్మ. ... దశా. 1. 14.

3. వాఁడియైనది, పదను గలది.

సీ. చికిలి తూపున మూఁడు చీరికల్గా జిహ్వా సించి ... కకు. 5. 87.

గీ. ... చికిలి గోళ్ల, సొగసు సోఁకులఁ గఱలు నించుచు మెఱుంగు, ముంగురులు గూడ దువ్వుచు ముడికిఁ దార్చి, మజ్జనపువేళఁ దడ వేల మహిప యనుడు. వసు. 5. 76.

4. తేటయైనది, నిర్మలము.

సీ. సిగ్గునఁ దలవంచి చిఱునవ్వు నవ్వుచోఁ గెలఁకులఁ జికిలి వెన్నెలలు గాయ. కువల. 2. 30.

గీ. మొలక నవ్వులు చికిలి వెన్నెలలు గాయఁ గాయ మెంతయు బడలెనుగా యటంచు. దశా. 5. 50.

5. అందమైనది; మనోహరము.

సీ. కలకంఠముల నోరి కడ దివ్వ వలె నంచుఁ జికిలి గుబ్బెతలు గోసిరి చిగుళ్లు. వేం. పంచ. 4. 129.

ద్వి. చికిలి చూపులు నునుజెక్కులు ముద్దు, మొకము కెంపుల మోవి మొలక నవ్వులును. రం. రా. బాల. 60 పా. 15 పం.

కం. సకలకవులు పొగడఁగ మాతృక లన్నియు వరుస నెసఁగ నేఁ దొలుదొలుతన్, జికిలిగఁ గరిన ప్రాస శతకరాజము సేసినట్టి ధన్యుఁడఁ బుడమిన్. ప్రబంధ. 47.

జ: చికిలికాఁడు, చికిలిచేయు, చికిలివాఁడు.

చికిలించు స. క్రి. (√ చికిలు) - కనుఱెప్పలు - మాటి మాటికి మూసి తెఱచు.

(వ్యవ.) వాఁ డెప్పుడును కన్నులు చికిలించుచుండును.

సా. చిక్కి చికిలించుట కంటె వెళ్ళి వెక్కిరించుట మేలు.

చికిలికాఁడు విశే. (చికిలి + కాఁడు) 1. సొగసుకాఁడు, అలంకారి.

సీ. ... చికిలి కాఁ డనఁగ సొగసు, కాఁ డనంగను వన్నె కా డనంగను నీటుకాఁ డనఁగా నలంకారి యొప్పు. ఆం. భా. 3. 10.

గీ. చిఱుతప్రాయంబు గలవాఁడు చికిలికాఁడు, సొగసు చిన్నెలవాఁడు కోరఁ గలవాఁడు, నందముల కెల్ల నొక యుందమైన వాఁడు, చారుతర మూర్తి గోపాల చక్రవర్తి. సుప. తా. 1. 85.

గీ. చికిలి నెఱవన్నెకాండ్రకు సివము లెత్త, నెనసి చరియించు పీట నా హేమరేఖ. హంస. 1. 220.

2. – చికిలివాఁడు (శ. ర.).

చికిలిచే(సే)యు స. క్రి. (చికిలి + చేయు) - మణి ఖడ్గాదులను కడుగుట నూఱుట మున్నగు క్రియలచే - వాఁడిచేయు; మెఱుఁగుపెట్టు.

సీ. చిఱుసానఁ బట్టించి చికిలి సేయించిన గండగొడ్డలి నిశాగహనలతకు ... గీ. అరుణుఁ డుదయించెఁ బ్రాగ్దిశాభ్యంతరమున. కాశీ. 1. 121.

సీ. సింగార మమరంగ, జికిలి చేయించిన వలరాచవాని పూములుకు లనఁగ. యయా. 1. 9.

సీ. ఒంటి ముత్తెములతో నొంట్లు కెంపుల కాంతి చెక్కుల జవ్వాదిఁ జికిలిసేయ, సారంగ. 1. 79., దశా. 2. 262.

చికిలివాఁడు వి. (√ చికిలి) శస్త్రమార్జకుఁడు, కత్తి మున్నగువానికి మెఱుఁగు పెట్టువాఁడు.

గీ. చికిలివాఁ డన శస్త్ర మార్జకుఁడు దోఁచు. ఆం. భా. 2. 282.

చికిలు అ. క్రి. - కనులు మూయుచు తెఱచుచు ఏడ్చు - ఏడ్చు.

సీ. కల్లరితనమునకై తల్లి కోపించి చేయెత్తి కొట్టినఁ జికిలి చికిలి శేష. 3 ఆ. (శ. ర.).

జ: చికిలించు.

చికీర్ష సం. వి. ఆ. స్త్రీ. చేయుటకైన కోరిక.

చికీర్షకుఁడు సం. విశే. (అ. ర్షికా. అ.) చేయఁగోరువాఁడు.

చికీర్షత్ సం. శత్ర. చేయఁ గోరుచున్న.

చికీర్షితము సం. విశే. (అ. ఆ. అ.) చేయఁ గోరఁబడినది.

చికీర్షితవ్యము సం. – చికీర్ష్యము.

చికీర్ష్యమాణము సం. విశే. (అ. ఆ. అ.) చేయఁ గోరఁబడుచున్నది.

చికీర్ష్యము సం. విశే. (అ. ఆ. అ.) చేయఁగోరఁ దగినది.

చికీర్షువు సం. విశే. (ఉ) చేయఁ గోరిక గలవాఁడు.

చికురపక్షము సం. వి. అ. పుం. వెండ్రుకల సమూహము.

చికురపాశము సం. – చికురపక్షము.

చికురము సం. విశే. (అ. ఆ. అ.) చంచలము, కదలునది. వి. అ. పుం. 1. కేశము, వెండ్రుక. 2. కొండ. 3. పక్షివిశేషము. 4. వృక్షవిశేషము. 5. గంధమూషికము, చుంచెలుక. 6. ఈషన్నిమీలిత మగు యువతి నేత్రము. (కే. ని.).

చికురహస్తము సం. – చికురపక్షము.

చిక్క^1 విశే. (దీనికి కర్మధారయమునందు నిగాగమము బహుళముగా వచ్చును). 1. చిక్కనిది, సాంద్రము.

చం. తన గుహలోపల న్నిలిపి తా మును గ్రోలఁగఁ జిక్కినట్టి చిక్కని తరిపాలు దా నపుడు కంఠము మోవఁగఁ ద్రావఁ జేయు ... సారంగ. 3. 195.

2. దృఢము, బలము కలది.

కం. చక్కని చిక్కని మేనులు, నిక్కొందఁ దములు నైన నెఱుఁగరె మన మీ, చక్కటి నిలుతమే శస్త్రము, లొక్కెడ దాచుటకు వేష యోజనము లకున్. భార. విరా. 1. 158.

ఉ. అక్కజమైన శౌర్యమును నద్భుత సంపద నొందు శక్తులుం, జిక్కని మేనులున్ మొనకుఁ జెల్వగు కైదువులుం జెలంగ. భార. విరా. 3. 169.

3. కఠినము, గట్టిది.

సీ. చపలాక్షి చూపుల చాడ్పున కెడ మెచ్చుఁ జిక్కని చనుఁగవఁ జేరఁ గోరు. భార. ఆది. 3. 38.

గీ. అంత నొచ్చెంబు లేని నెయ్యమునఁ గూడి, యున్న పతిఁ బాసి తెగువ లేకున్న దాన, నేను మొదలుగ నింక నొం డెవ్వ రాఁడు, వారు చిక్కని డెందంబువారు జగతి. కు. సం. 5. 572.

క్రి. విణ. ద్రు. 1. దృఢముగా, గట్టిగా.

సీ. కఱకు రక్కసుని నొక్కరునిఁ జిక్కఁగఁ ద్రొక్కి భద్రకాళిక యెందుఁ బ్రస్ఫురించు. పాండు. 5. 29.

ఉ. ముంగిట నాడు పుత్రుఁ డతి మోదమునం దను దోలఁ గాంచి వేడ్కం గరయుగ్మ మెత్తి చిఱు గంతులతో వెడ యేడ్పుతోడ, డాయఁగఁ జెలంగి యెత్తుకొని యక్కునఁ జిక్కఁగఁ జేర్చి ముద్దు మోముం గమియూర ముద్దిడుట ముజ్జగ మేలుట గాక యుండునే. కవిక. 1. 40.

2. మిక్కిలి, అధికముగా.

సీ. శ్రీగంధవాసనల్ చిక్కంగ నిక్కంగ సారంగ ధరుఁ డని చేరఁ బోవు. సారంగ. 3. 238.

చిక్కఁబట్టు — 1. దృఢముగాఁ బట్టుకొను, గట్టిగాఁ బట్టుకొను; గట్టిగా అంటుకొను.

ఆ. ... గత, చేష్టుఁ డయిన యసురుఁ జిక్కఁబట్టి. భార. ఆది. 6. 215.

గీ. మిగుల నొప్పింపఁ గనలి మ్రానెమ్మేకపు బిరుదు, లొక్క మొగి వాండ్రఁ బోనీక చిక్కఁబట్టి, పొడిచి యడిచియుఁ దాఁచియుఁ బుడమి వైచి, మట్టి గ్రుద్దియుఁ గఱచియు మడిపి రపుడు. అచ్చ. రా. యు. 180.

గీ. అనఘ మూఢాత్ము చిత్తంబు నందు విషయ, జాల మత్యంత గాఢ సంసక్తి నొందు, లక్కరసము దండాదుల జిక్కఁబట్టు, చందమున ... భార. శాం. 5. 528.

2. నిరోధించు, అరికట్టు.

గీ. చిత్తవృత్తి యొకించుక చిక్కఁబట్టు, మిపుడు ... భార. విరా. 4. 69.

సీ. మతి సిక్కఁబట్టి సమాధి గౌరవమున వ్రాలియుఁ దనకు నవ్వల వెలుంగు, నినుఁ గానఁ డొకనాఁడు నిన్నెఱుంగునె బ్రహ్మ. ... భాగ. 9. 213., కృ. శకుం. 2. 59.

3. నిలుపుకొను.

గీ. ... ఆతఁడు ధైర్యంబు సిక్కఁబట్టి, తనదు పేరును బెంపునుదలఁచి విలిచి. హరి. ఉ, 10. 80.

సీ. ... నీకుఁ, బరిచర్య సేయుచుఁ బదునాలు గేడులు జీవంబు నొకభంగిఁ జిక్కఁబట్టి, భా. రా. అయో. 225.

సీ. చక్కని మానంబు చిక్కఁబట్టెద నన్నఁ బంచ బాణుఁడు గడుఁ బ్రల్లదీఁడు. విక్ర. 1. 129.

జ: చిక్కఁబడు, చిక్కన, చిక్కపట్టు,

చిక్క^2 సం. వి. ఆ. స్త్రీ. 1. పోఁక (వృ. వి.). 2. పోఁకపండు (వాచ.). 3. వక్క (విల్యమ్సు).

చిక్కంటి — చిక్కంటు, చిక్కంటె. వి. (√ చిక్కు^{2} — క. సిక్కటి. త. చిక్క. మ. చిక్కఱుక్కి) తల చిక్కు తీసికొనెడి దువ్వెన.

సీ. ... చనును గ గ, గీ. తికయుఁ జిక్కంటి యంచనఁ దెలియఁ దగుచు. ఆం. భా. 2. 168.

సి. దంట నీలంపుఁ జిక్కంటులు దంతపు దువ్వెనల్ ... వాల్మీ. 3. 85.

చిక్కంటు — చిక్కంటి.

సీ. తనకు జలంధరాంధకహారి బాహు రింఖత్త్రిశూలంబు చిక్కంటు గాఁగ. చమ. 2. 31. (చి. ని. పా.).

చిక్కంటె — చిక్కంటి. (√ చిక్కు^{2}).

సీ. చిక్కంటె యెరవు దెచ్చెద నంచుఁ జని యిచ్చుఁ గమనాతురున కింపుఁ గౌగిలింపు. శుక. 2. 368.

చిక్కఁబడు అ. క్రి. (చిక్కన్ + పడు) చిక్కనగు, సాంద్రమగు.

(వెన్నెల) వ. ... సేవించు చకోర కదంబంబుల పుక్కిళ్లకు వెక్కసంబై ముక్కులకు నెక్కి చిక్కంబడి ... మనుచ. 3. 28,

(వ్యవ.) తోడు పెట్టినపాలు చిక్కఁబడి పెరుఁగు అగును.

చిక్కటారి (రు) – చికటారి (చిక్కు + కటారి).
గీ. చికిలి చేసిన మరుచేతి చిక్కటారి. కవిజ. 3. 30.
ఉ. ... చెల్వగు గేదఁగి ఱేకుఁ జిక్కటా,రంది యనూన రోషగతి నమ్మునిఁ గ్రుమ్మె మరుండు... చంద్రి. 2. 88.
గీ. భావి మన్మథ సంగర ప్రౌఢ విజయ,కారియై నట్టి యల చిక్కటారి యనఁగ. రాజగో. 49.

చిక్కణ సం. వి. ఆ. స్త్రీ. నైచికి, ఉత్తమగోవు.

చిక్కణము సం. విణ. (అ. ఆ. అ.) 1. మసృణము, నునుపైనది. 2. చిక్కనైనది, తఱచైనది. వి. అ. పుం. పోఁక (వృ. వి.). న. పోఁకకాయ (కల్ప).

చిక్కణి సం. వి. ఈ. స్త్రీ. 1. పోఁక (వృ. వి.). 2. పోఁకకాయ.

చిక్కన వి. (√ చిక్కు) 1. సాంద్రత్వము, చిక్కఁదనము (బ్రౌ.).
2. బలము, దార్ఢ్యము.
మ. అనినన్ స్రగ్విణి వల్కెఁ దన్నుఁ జెలులారా నే లతాడోలఁ జి,క్కన నూఁపం దెగి వ్రాల దీని చనుద్రేఁకం బ్రేకియుం దాల్తునో, యని పట్టన్ దిన మధ్యమార్క రుచిఖిద్యన్మంజరుల్వోని వా,డిన పాలిండ్లను బెండు బొమ్మ గతి నుండె న్సుందిటం జుల్కనై. ఆము. 5. 63.
3. స్థైర్యము.
కం. ... నీ,యుక్కును బీరముఁ జూచెదఁ, జిక్కన నిలు మనుచుఁ గడు విజృంభించి వడిన్. భార. ఆది. 6. 203.
విణ. 1. స్థిరము.
వ. ... మాయెత్తివచ్చునంతకుం జక్కనై నిలుమనుము ... కు. సం. 10. 541.
2. దృఢము.
ఉ. చుక్కల రాణివాసముల సోయగపుం జనుదోయి తెక్కునం, జిక్కనయైన యక్కు యదుసింహుఁడు బాణపరంపరాహతిన్, వ్రక్కలు సేయ ... పారి. 5. 10.
3. (సం. చిక్కణమ్. క. చిక్కణ. త. చిక్కణమ్.) స్నిగ్ధము, నునుపైనది. ఆం. భా. 2. 252.

చిక్కనాబిళ్ల వి. బాలక్రీడా విశేషము.
గీ. చిక్కనాబిళ్ల లోటిల్లు చిందఱాది,యైన శైశవ క్రీడా విహారసరణి. కాళ. 3. 33.
సీ. ... చిక్కనా బిళ్లయు ... గీ. ... ఆడుకొనుచు ... హంస. 3. 146.

చిక్కపట్టు వి. (√ చిక్కు) నిర్ణయము (శ. ర.).

చిక్కము^{1} వి. (సం. శిక్యమ్. క. చిక్క. త. చిక్కమ్).
1. ఉట్టి.
గీ. చిఱుత కూఁకట్లు దూఁగాడఁ జేతిచల్ది, చిక్కములు సెలగోలలు చెలువు మిగుల. హరి. పూ. 5. 252.
మ. జలజాంతస్స్థిత కర్ణికం దిరిగి రా సంఘంబులై యున్న ఱే,కుల చందంబునఁ గృష్ణునిం దిరిగి రాఁ గూర్చుండి వీక్షించుచున్, శిలలుం బల్లవముల్ దృణంబులు లతల్ చిక్కంబులుం బువ్వులా,కులు కంచంబులు గా భుజించి రచటన్ గోపార్భల్ భూవరా. భాగ. 10 పూ. 495.
2. వలవలె త్రాళ్లతో నల్లి పశువుల మూతికిఁ దగిలించెడు బంధన సాధనము.
సీ. ... కోడె, దామెన పగ్గముల్ తలత్రాళ్లు నురత్రాళ్లు చిక్కంబులును జల్దిచిక్కములును ... శుక. 2. 545.
3. తోలుతోఁ గాని దారముతోఁ గాని యల్లిన కన్నులసంచి.
ద్వి. చిక్కము ల్కాసుల చిక్కము ల్చలిది, చిక్కము ల్గిక్కులుఁ జిక్కులుం దాల్చి. అ. మ. క. 1. 49. పా. 20 పం.
4. ఒక విధమైన వల, వాగురా భేదము.
సీ. ... వాగురాభేదంబు చిక్క మంచనఁగను జెలఁగుచుండు. ఆం. భా. 2. 293.

చిక్కము^{2} సం. విణ. (అ. ఆ. అ) చప్పిడి ముక్కు గలది. వి. అ. పుం. చుంచెలుక.

చిక్కసము వి. (సం. చిక్కసమ్. ప్రా. చికసా.) నలుగుపిండి, ఉద్వర్తన చూర్ణము.
సీ.... చిక్కసంబు సున్ని యనఁ జూర్ణంబు దనరు. ఆం. భా. 2. 160.

సీ. వనదేవతా గాత్రమునను జైత్రుఁడు చించి కడఁగి రాలిచిన చిక్కస మనంగ. ఉ. రా. 6. 5.

చిక్కసము^{2} సం. వి. అ. న. యవల పిండి (వాచ).

చిక్కి — చికి (చూ. చిక్కిగోఁగు).

జ: చిక్కటూరి, చిక్కిగోఁగు.

చిక్కించు స. క్రి. (√ చిక్కు^{2}) చిక్కఁజేయు.

(తగులువడఁజేయు)

మ....తద్భామా జనుల్ పాంథులన్, సురతప్రౌఢి విహారవైభవములన్ జొక్కించి చిక్కించుచున్. జై. భా. 5. 107.

(పట్టుకొను)

గీ. ...కుక్క లెక్కి, పిక్క ప్రక్కయు డొక్క పేరక్కు చెక్కు, మక్క చిక్కించుకొన స్రుక్కె నక్కటియును. రా. వి. 3. 66.

ఉదా: నేను పరువెత్తెదను నన్ను చిక్కించుకొనుము చూతము.

చిక్కిగోఁగు వి. (చిక్కి + గోఁగు) చిన్నజాతి గోఁగు (వృ. వి.). హంస. 4. 11.

చిక్కిరము సం. వి. అ. పుం. మూషిక భేదము.

చిక్కు^{1} అ. క్రి. 1. కృశించు, క్షీణించు.

కం. ఎక్కుడు తపమునఁ దనువుల్ సిక్కఁగ ... ఘటికా. 1. 124.

సీ. ధరణిక్షేత్రం బెందు దొఁకదాయెనె చిక్కి నగమైతి విది యేల చంద్రమౌళి. దశా. 2. 75.

2. కడచు, గతించు.

కం. ఎల్ల సుఖంబులఁ జేకొనఁ, జెల్లుట యౌవనమునంద చిక్కిన మఱి పా,టిల్లునె వెన్నెల దినముల, నల్లోనేరేళ్లు గాక యావలఁ గలవే. భా. రా. సుం. 181.

3. వెనుదీయు, సంకోచించు.

ఉ. బాలుఁడు రాచబిడ్డఁడు కృపాళుఁడు సాధుఁడు లోకమాన్య సం,శీలుఁడు వీఁ డవధ్యుఁ డని చిక్కక స్రుక్కక క్రూరచిత్తులై శూలములం దదంగముల సుస్థిరులై ప్రహరించి రుగ్రవా,చాంత నందఱున్ దివిజశత్రుఁడు వల్దనఁడయ్యె భూవరా. భాగ. 7. 191.

4. శేషించు, మిగులు.

ద్వి. పది దినంబులు సిక్కెఁ బలికిన మితికి ... ద్వి. హరిశ్చ. పూ. 2486 పం.

చం. తన గుహలోపల న్నిలిచి తా మునుగ్రోలఁగఁ జిక్కినట్టి చి,క్కని తరిపాలు దా నపుడు కంఠము మోవఁగఁ ద్రావఁజేయ ... సారంగ. 3. 195., పాండు. 4. 171.

5. చచ్చు.

మ. కెడసెన్ దుప్పులు డింకవేసె నెలుఁగుల్ గిట్టెన్ బులుల్ సింగముల్, కడగొట్టెన్ ... కడు తుల్ చిక్కె గజాళి చొక్కె నపు డక్కానన్ దుమాధూళిగన్. సారంగ. 1. 107.

చిక్కు^{2} అ. క్రి. (క. సిక్కు) 1. ఆఁగిపోవు.

శా. గుండ్రా డాఁచినఁ బెండ్లి యేమిటికిఁ జిక్కుం గష్ట ముష్టింపచా. మనుచ. 5. 17.

వ. తిథి చిక్కు ననియుఁ దీర్ఘయాత్రఁ జనియెద మనియు వ్రతోద్యాపన కనియును ... ఆము. 4. 53.

2. నిలిచియుండు, అట్టెయుండు.

గీ. అనిన ముద మంది మునినాథుఁ డతనిఁ గాంచి, తగిన విందులు సేయ నద్దాశరథియుఁ, జిక్కి యా రాత్రి మఱునాఁడు చిత్రకూట, శిఖరి తెరువు భరద్వాజుచేత నెఱిఁగి. భా. రా. అయో. 251.

కం. ఒక్కొక్కనాఁ డాఁకలితో, మిక్కిలి దూరంబు వోయి మృగశాబము ప్రా,ద్దెక్కిన దాఁక వనంబునఁ, జిక్కిన దుఃఖించు రాజు చిత్తము లోనన్. వి. పు. 3. 258.

3. బద్ధుఁడగు, కట్టుపడు.

కం. చిక్కఁడు సిరి కౌఁగిటిలోఁ, జిక్కఁడు సనకాది యోగి చిత్తాబ్జములం, జిక్కఁడు శ్రుతి లతికావళిఁ, జిక్కె నతఁడు లీలఁ దల్లిచేతన్ ఱోలన్. భాగ. 10 పూ. 383.

4. పట్టుపడు, దొరకు.

కం. నావుడు సాత్యకి యిట్లను, దేవా కుఱుఁగటనె వెదకి తెలియఁగ వచ్చున్, జూవే చోరులఁ జారుల, చే వీటికి దవ్వు వోరు చిక్కుడు రంతన్. ఉ. హరి. 5. 289.

శా. నే నేదిక్కునఁ జూతునో యనుచు నెంతేభీతి వారాశిలో, మీనంబై మిడుకంగఁ జొచ్చి వయో

మేలే హారి దీని కిం, కే నేమందును డాఁగఁ బోయినఁ దలారిల్లయ్యె నేఁ డేడకుం, బో నొం జిక్కితి వంటయింటి శశమై బోనంపుఁ బెన్కూటికిన్. దశా. 1. 297., నైష. 3. 93.

5. వశమగు, లొంగు, అధీనమగు.

కం. పెక్కండ్రు గోవులం గొని, యుక్కు మిగిలి నడవ వెనుక నుద్దవడిం దా,నొక్కఁడ నరుఁ డేతెంచినఁ, జిక్కె సమస్తంబు నది ప్రసిద్ధము కాదే. భార. ఉద్యో. 3. 339.

కం. చిక్కఁడు వ్రతములఁ గ్రతువులఁ, జిక్కఁడు దానముల, శౌచ శీల తపములన్, జిక్కఁడు యుక్తిని భక్తిని, జిక్కిన క్రియ నచ్యుతుండు సిద్ధము సుండీ. భాగ. 7. 243.

ఉ. ఒక్క కృషీవలాచల పయోధర నాయకు ప్రక్క నిద్రకుం, జిక్కి విహంగమ ధ్వనులచే వెడ మేల్కని ... శుక. 2. 396.

6. లగ్నమగు, సక్తమగు; తగులుకొను.

ఉ. నిక్కము దాఁపనేల ధరణీసురనందన యింక నీ పయిన్, జిక్కె మనంబు నాకు ... మనుచ. 2. 51.

మ. వలలోఁ జిక్కిన కల్కి జక్కవల శేవన్ జిల్గు పయ్యంటలోన్, గులుకున్నిబ్బెపు గబ్బి నిబ్బరపుఁ జన్నుల్బల్మిటారింపఁగా. దశా. 2. 351.

ద్వి. కరి రొంపిఁ జిక్కినఁ గ్రమ్మఱ నెత్తఁ, గరి యోపుఁ గాక సూరక మెట్టు లోపు. ద్వి. హరిశ్చ. ఉ. 461 పం. (ఇట 'దిగఁబడు' అని భావము).

7. ఇమిడియుండు.

సీ. పెక్కు వన్నెల కంథ చక్కఁ జిక్కక నిక్కచనుదోయి కెలఁకులఁ జౌకళింప. విక్ర. 7. 14.

వి. 1. మెలిక.

సీ. చెదరిన యలకలచిక్కు చక్కఁగఁ దీర్చి జాఱిన గనయంబు సవదరించి. విక్ర. 1. 158.

సీ. చెవుల యొంటులఁ జక్క సవరించి ముక్తా విచిత్రహారంబులచిక్కుఁ దీర్చి. శుక. 1. 32.

గీ. అరయ నిక్షేప ముంచిన యట్టివారె, తెలియ పలెఁ గాక యొకరికిఁ దెలియఁ దగునె, యింత యేమిటి కిపుడు నీ యుండిన చిక్కు, నీవె విడిపింపు మన శుకం బిట్టు లనియె. శుక. 1. 449. ('మెలిక వంటి ప్రశ్నము' అని భావము).

2. బంధము.

సీ. ... ఆ మూట ... గీ. జతనముగ రాగిపెట్టెలో సంగ్రహించి, యఱుతఁ దాళంబు నునిచి చిక్కల వరించి... కాశీ. 5.61.

3. గ్రంథి, ముడి.

కం. ఆలింపుము విన్నప మిదె, వేలుపుగమి ఱేని నిన్ను వేఁడుకొనియెదన్, నాలోని చిక్కు మానిచి నీలోనికిఁ గొంచుఁ బొమ్ము నిఖిలాధీశా. భాగ. 8.730. (ఇట 'అహంకారాదులు' అని భావము).

శ్లో. ఛింధ్యర్థదీపై ర్భగవన్ వచోభి ర్గ్రంథీన్ హృదయ్యాన్ ... సం. భాగ. 8. 24. 53.

4. పట్టు, (హస్తాది) గ్రహణము.

ఉ. చిక్కటి కాలభైరవుని చేతి విధాతృ కపాల పాత్ర యే, చక్కటి యందు జాఱి పడె ... భీమ. 3. 139.

5. ఆపద, ఇడుమ; కష్టము, బాధ.

ఉ...సురాసురాదులం, దొట్టి జయింపఁ జాలు నృప ధూర్జటి కెక్కఁడి చిక్కు గల్గు నీ, వెట్టని చూచెదు ... భా. రా. అర. 2. 721.

సా: చిక్కుల గుఱ్ఱమునకు కక్కుల కళ్ళెము.

6. సంశయము, సందేహము.

ఉ. జీవునకున్ వివేకునకుఁ జెప్పెఁ జుమీ హరిభక్తి మున్ను నీ,చే వివరంబుగా వినినఁ జిత్తము లోపలి చిక్కు దీఱు నం,చీ విధ మెల్ల నీ వెఱిఁగి యింక వివేకున కాత్మకు న్మనో, భావకురాలవై మెలఁగి పాపుము వారల సంశయస్థితుల్. ప్రబోధ. 5. 74.

జ: చిక్కంటి, చిక్కంటు, చిక్కంబె, చిక్కించు, చిక్కుజీరు, చిక్కు జీరువడు, చిక్కుడు¹, చిక్కుతాళము, చిక్కు త్రిక్కులు, చిక్కుపడు, చిక్కుపాటు, చిక్కు పురువు, చిక్కులమారి, చిక్కులు దీర్చు, చిక్కువాపు, చిక్కొల.

చిక్కు(లు)జీరు వి. (చిక్కు² + జీరు) తుత్తుమురు.
వ. ఘీంకారంబుతోడ నగ్గజేంద్రంబు దిగ్గన బెగ్గడిలి తొండంబు సాఁచి పూవుదండ మహీమండలంబునం ద్రోచి యేచి చెలఁగి నలంగునట్లుగాఁ బదంబులం ద్రొక్కి చిక్కుజీరునుం జేసి చెల్లాచెదరుగాఁ బాఱఁ జల్లిన ... వి. పు. 1. 159,

సీ. చిక్కు జీరుగఁ గూల్చు సింహపోతకములఁ దోలి తొప్పఱలాడుఁ గ్రోలుపులుల. పి. శకుం. 2. 12.

విశే. 1. జీరువాఱునది.

సీ. జడ లూడి యహుల కైవడిఁ జిక్కుజీరుగా నవనిపైఁ బడి పొరలాడువారు. పి. శకుం. 3. 105.

ఉ. చిక్కులు జీరుగాఁ గఱచి చిందఱ వందఱ చేసె ... ఉదయనోదయము.

2. **ఆవృతము.**

సీ. తల్లి వేదాంతశాస్త్ర సరస్వతీదేవి మనసు నా కేమిట మట్టుపడక, మాటికి మాటికి మారుతాహత ఘన ప్రచ్ఛన్న చంద్రబింబంబుపోలెఁ, జింతా పరంపరఁ జిక్కుజీరయ్యెడు ... ప్రబోధ. 5. 32.

చిక్కుజీరువ(ప)డు అ. క్రి. (చిక్కుజీరు + పడు).

1. **తుత్తుమురగు.**

వ. అధికాతంకంబుగ ఘీంకార ఘోరంబుగాఁ దెరలు కరులును గరఘటలు సొచ్చినం గొమ్ములం దగిలియుఁ దొండంబులం దొడరియుం ద్రొక్కనం జిక్కియుఁ జిక్కుజీరువడు తురంగమ్ములును ... హరి. ఉ. 3. 130.

2. చిక్కుపడు, మెలిపడు.

చం. స్వకుతుకపూర్తి గాఁగ రతిసల్పి సుషుప్తి వహించి రంత నాయికయును నాయకుండుఁ దమ యిద్దఱ యంగములున్ విమిశ్రభావకలనఁ జిక్కుజీరుపడ వైచిన చంపక నీలకంజ మాలికల తెఱంగునం బరఁగ లేఁజెమటల్ నునుగాలి నాఱఁగన్. ప్రభా. 5. 49.

చిక్కుడు^{1} వి. (√ చిక్కు^{2}) ఒకానొక తీఁగ (దీని భేదములు:- ఎఱ్ఱచిక్కుడు, గోరుచిక్కుడు, అనుప చిక్కుడు, ఏనుఁగు చిక్కుడు, కోడి చిక్కుడు, తొండ చిక్కుడు, ఉలవ చిక్కుడు, సోన చిక్కుడు, రాజుల చిక్కుడు మొ.).

సీ. ... చనుఁ జిక్కు డన క్షుద్రశింబి....ఆం. భా. 2. 72.

చిక్కుతాళము వి. (చిక్కు^{2} + తాళము) పెక్కు మరలు ఉండుటచేత తెలియనివారు తీయలేని **తాళము** (బ్రౌ.).

చిక్కుత్రిక్కులు వి. బ. (చిక్కు^{2}లు + త్రిక్కులు) తికమకలు, మిక్కిలి చిక్కులు.

కం. మగలకు మగఁ డగు మరునిం, దెగఁజూచిన శివునిఁ జిక్కుత్రిక్కుల నిడి యా, మగతనము సగముచేసిన, మగువా మాపాలఁ గలిగి మన్నించి తివే. ద్వా. 5. 261. (వ్రాఁతప్రతి పా.).

చిక్కుప(వ)డు అ. క్రి. (చిక్కు^{2} + పడు)

1. మెలివడు, పెనఁగొను.

సీ. కొదమ తుమ్మెద లట్లు పొదలు నీ నెఱికురుల్ చెలియ యే మలినుండు చిక్కుపఱిచె. ఉ. రా. 4. 227.

గీ. చిక్కువడు ముంగురులు దీర్చి చెక్కుదోయిఁ, దొలఁకు కన్నీరు పైఁటచేఁ దుడిచికొనుచు. దశా. 4. 67.

2. శ్రమపడు, కష్టపడు, బాధనొందు.

సీ. కాలంబు కొలఁది లెక్కలు వెట్ట నేరక చిత్రగుప్తాదులు చిక్కువడిరి. కాశీ. 1. 137.

మ. కవ లుద్దామ పరాక్రమ స్ఫురణమైఁ గౌరవ్య సైన్యంబుఁ జి, క్కువడం జేయఁగ. ... భార. భీష్మ. 3. 319.

కం. అంతకు మునుపే మరు విరి, కుంతంబులఁ జిక్కువడ్డ కోమలి మిగులన్, సంతోషమంది యొక యేకాంత గృహములోని కరఁగి యలరుల సెజ్జన్. కాళ. 1. 41.

3. నిరుద్ధమగు, ఆఁక పడు.

కం. మాహిష్మత్యధినాయకు, బాహాసేతువునఁ జిక్కువడి కరతోయా, వాహిని కడు సుడివడియెన్, సాహసిచేఁ బట్టువడిన సతి చందమునన్. ఉ. రా. 3. 216.

4. పట్టువడు, దొరకు.

కం. ఎక్కడకుఁ బాఱిపోయెదఁ, జిక్కువడక యేను వీని శీఘ్రగతికి. ... కళా. 3. 96.

ఆ. చిక్కువడియె దొరకెఁ జేపడె నగపడెఁ, దవిలెఁ బట్టువడియెఁ దగులువడియె, నబ్బె నన గృహీత మయ్యె ననందగు. ఆం. భా. 3. 115.

సీ. నరియురి లేనిచో శకునాంతకునిచేతఁ జొక్కంపుఁ బతులు చిక్కువడునె. సీతారా. 1. 114.

5. **వశమగు, లొంగు.**

వ. ... చెండాడుచుండం జండకిటి యొకటి చిక్కుపడక యొక్క నడకతో వెలువడి వడిగల బంట్ల మొత్తంబుల కుంతమ్ముల దంతమ్ములం దుత్తుమురుగా నప్పళించి. ... రా.వి. 3. 65.

చిక్కుపాటు వి. (√చిక్కుపడు) చిక్కుపడుట. (సంకటము, ఇక్కట్టు)

వ. లక్ష్మి కొల్లాపురి చేరిన చరిత్రంబును దాం బడిన చిక్కుపాట్లును నుడివి వరాహదేవుండు దనకు నుండుటకు నెడ నొసంగినదియుం జెప్పుచుండు సమయంబున. ... వేం. మా. 5. 101.

చిక్కుపురువు వి. (√చిక్కు^{2}) ఒక విధమగు పురుగు.

గీ. కుమ్మపురువు చిక్కుపురువు గుంతపురువు, సుడిపురువు. ... ప్రబంధ. 130.

చిక్కులమారి విశే. (చిక్కు^{2}లు + మారి) చిక్కులు పెట్టువాడు.

ఉ. చిక్కులమారి యీ బలిజసెట్టి ...తన సుందరి చేతికి గడ్డికోసమై, చెక్కుడు పాలు యీయు ... హంస. 5. 48.

చిక్కులు దీర్చు – చిక్కువాపు (√చిక్కు^{2}).

చం. ... లలాట పట్టికన్, మెఱుంగులు చిందు ముంగురులు మెల్లనె చిక్కులుదీర్చి ... దశా. 2. 316.

చిక్కువాపు స. క్రి. (చిక్కు^{2} + పాపు) చిక్కుతీయు, చక్కంబఱచు.

చం. ... మృదు కేశమంజరులు సన్నపు గోళ్లను జిక్కువాపి. ... నైష. 6.51.

చిక్కొట్టు – చీకొట్టు.

కం. ఇక్కన్యకు మగండే యితం, డక్కట యీ మగని కేటి యాలిది యనుచుం, జిక్కొట్ట వలదు చెలులకుం, బెక్కటికే నూఱు మెచ్చం బెండిలి గలిగెన్. ఉ. హరి. 5. 152. (శ.ర., వీరేశ.పా.).

చికోల. వి. (చిక్కు^{2} + కోల) చిక్కంటి (బ్రౌ., చి. ని., శ. ర.)

చిక్రోడము సం. వి. అ. పుం. ఉడుత. (వై. ని.).

చిక్లిదము సం. విశే. (అ.ఆ.అ) మిక్కిలి చెమ్మగలది, మిక్కిలి తడిగలది.

చిక్లిదుండు సం. వి. అ. పుం. చంద్రుండు.

చిగి(వి)రించే – చిగురుచే అ. క్రి. (√ చిగురు^{1})

1. పల్లవించు, చిగురువెట్టు.

శా. దంభాపేత వితీర్ణి తోయములు రథ్యం దొట్టి హట్టస్థిత, స్తంభంబుల్ చిగిరించుచున్నవి యనన్ ... ఆము. 2. 35.

సీ. చివిరించె నునుంబొన్న నవసూన సంతతి సుర సాలవల్లరుల్ సరస నవ్వ ... చంద్రి. 4. 37.

2. వర్ధిల్లు.

కం. పగ వెలిం గని లో దస్యుల, జిగిరింపంగం జేసి నృపతి చిక్కువడం బనుల్, తెగి చేయక తారే ది,క్కుగ నడతు రశంక నల్లికొని దుస్సచివుల్. ఆము. 4. 228.

ద్వి. చిగిరించు కోర్కె నెచ్చెలుల వీక్షించి. ద్వి. పరమ. 5. 414.

చిగిరింత వి. (√ చిగిరించే) తృణ విశేషము, వాండిగా నుండు ఆకులు గలిగి శీఘ్రముగా పెరుంగు గడ్డి (దీని వెన్ను గుడ్డల కంటుకొనును).

సీ. సగము దుమ్మునం బూడి చిగిరింత వామూయం బెరంగిన నూతి పాంతర బోటియల. ఆము. 6. 13.

చిగు(వు)రాకు, చిగు(వు)రుటాకు వి. (చిగురు^{1} + ఆకు) లేంతయాకు, పల్లవము.

సీ. చిగురాకుం బోగ రాని చెలంగి యెలుంగించు పికనికాయములకు బెదరి. బెదరి. విక్ర. 7. 60.

సీ. జవరాలి యడుగులం జివురాకు లంటించి ... వసు. 3. 182.

వ ... పారిజాతంపుం గ్రొన్నన మిన్నేటి పసిండి నెత్తమ్మి చిగురుటాకునం బొదివి యిచ్చిన...పారి. 1. 52.

చిగు(వు)రాకుందిండి వి. (చిగురాకు + తిండి) పికము, కోయిల.

సీ. చివురాకుం దుండ్ల పల్లవ మంట కెసంగు పల్లవ మంటపమున నిల్వంగ నునిచి. చంద్రా. 4. 191.

ఇట్లే : చిగురు మేపరిపుల్గు, చిగురుల మేపరి. సమీర. 3. 19., చం. రా. 3. 69.

చిగురు^{1}–చివురు, ఇగురు^{1}, ఇవురు^{1} వి. (క. చిగురు)

1. పల్లవము, కిసలయము.

సీ. అంబరారణ్య భాగంబునం దళుకొత్తు గుజ్జు

లేమావి చిగుళ్లనంగ... గీ....సంజకెంజాయ లలరె దిశాముఖముల. రసిక. 4. 94.

గీ. చంద్రగుప్తుండు గావించె సరసగోష్ఠి. వట్టి మ్రాకులఁ జిగుళులు పుట్టునట్టు. విక్ర. 1. 112.

ఆం. భా. 2. 39.

2. గడప అరుఁగు మున్నగువానికి ముగ్గుతో పెట్టు అలంకార విశేషము.

ఉదా : గడపకు చిగురు కొట్టుము.

3. దంతముల చుట్టు నుండు మృదు మాంస ఖండము,

ఉదా : వానికి చిగుళ్లన్నియు ఉబ్బినవి.

4. గోళ్ల క్రింద నుండు ఎఱ్ఱని మృదు మాంసము.

ఉదా : చిగురంటకుండ గోళ్లు తీయించుకొన వలయును.

విణ. చిగురు (– పల్లవము) వంటిది – లేఁతది.

న. అనంతరంబ చిగురు ముదురునుం గాని నిడుపు వెడల్పుం గల కదళీ పలాశంబు...హర. 2. 125.

కం....లేఁ,జిగురరఁటాకులు వెట్టిరి, దిగదిగ నద్దేవి యాజ్ఞ దివ్యపురంధ్రుల్. భీమ. 2. 128.

జ: చిగిరించు, చిగిరింత, చిగురాకు, చిగురాకుఁ దిండి, చిగురుఁగైదువుజోదు, జిగురుఁబోఁడి, చిగురుకొను, చిగురుచు, చిగురువిలుకాఁడు, చిగురొత్తు.

చిగురు² వి. వృక్షవిశేషము (ఇది చేవ లేని బొందు మ్రాను).

ఆ. చిగురుఁజెట్టుమీఁదఁ జింతపూవులు పూసి, నిమ్మపండు పండు నిమిషమునను, దొరు చెడక యుండ దానిని దినవలె ... (వేమన చాటువు).

గీ. అచటఁ బుట్టిన చిగురుఁ గొమ్మైనఁ జేవ. మనుచ. 1. 50.

మ. ... సంకల్ప సిద్ధు ల్గొనం, బలుమేరు న్నిర సింప లేఁజిగురుఁ గొమ్మం జేవ గాకుండునే. వసు. 3. 173.

చిగు(వు)రుఁ గైదువుజోదు వి. (√ చిగురు¹) –చిగురు ఆయుధముగా కల వీరుఁడు-మన్మథుఁడు.

మ. పవిసంగంబునఁ దాప మొందిన శచీ ప్రాణేశు కెంగేలికిన్, జివురుం గైదువుజోదు వైద్య ముపదేశించెన్ రహస్యంబుగా. నైష. 3. 35., అచ్చ. రా. యు. 64.

ఇశ్లే: చివురుఁ జేకత్తి వజీరుఁడు. హంస. 2. 170.

చిగు(వు)రుఁబోఁడి (బోణి), చిగు(వు) రాకుఁ బోఁడి (బోణి), చిగు(వు)రుటాకుఁ బోఁడి (బోణి) వి. (చిగురు¹ + పోఁడి) చిగురువలె మనోజ్ఞురాలగు ఆఁడుది; ఆఁడుది.

మ. చిగురుంబోఁడి యెఱుంగుదే ... కళా. 3. 131.

గీ. ... చిగురుఁబోఁడు,లు ... విక్ర. 1. 78.

గీ. ... చిగురుఁబోణి ... నైష. 3. 195.

ఉ. అచ్చిగురాకుఁబోండ్ల ... దశా. 2. 241.

మ. ... చిగురుటాకుంబోఁడి ... వసు. 2. 52.

చిగురుకొ(ర్కొ)ను అ. క్రి. (చిగురు¹ + కొను)

1. చిగిరించు, చిగుర్చు, పల్లవించు.

సీ. నారాయణుని దివ్య నామావళులు వల్కు మహతి దా మూఁపున రహి వహింపఁ, బవడంపు నునుఁగెంపుఁ బగటు కెంజడగుంపు జిగి యాకసపుఁ జెట్టుఁ జిగురుకొలుప. వాల్మీకి. 1. 41.

2. అంకురించు, పుట్టు, కలుగు.

గీ. సొగసు నగవులు మొగమునఁ జిగురుకొనఁగఁ, దెగడి రొక యింతి నొక కొంద టిగురుఁబోండ్లు. చంద్రా. 3. 98.

కం. అని తద్గురు శిష్యుల నాత్మ నికేతనమునకు సుర సమాజము పొగడన్, ఘన పుష్ప విమానమునం, గొనిపోయె శివుండు చిగురుకొను దయతోడన్. చెన్న. 2. 196.

ఉ. కోటి శశాంక తేజము చిగుర్కొన విష్ణుఁడు పుట్టె రాముఁడై ... దశా. 7. 15.

3. ఉద్రేకించు, అతిశయించు.

మ. పునుగుం దావి నవోదనంబు మిరియంపుం బొళ్లతోఁ జట్టను,య్యాను నాదాఁఅని కూర గుంపు ముకుమందై యేర్చు నావం జిగు,ర్కొను పచ్చళ్లను బాయసాన్నములు నూరుంగాయలున్ జేసుఱు,క్కను నేయుం జిఱుపాలు వెల్లువగ నాహారం బిడున్ సీతునన్. ఆము. 1. 82.

4. - చిగురువలె నుండు - ఎఱ్ఱనగు.

చం. మగఁడపరాధియై కుచము మక్కువ నంటఁ

గటాక్ష మాలికల్, చిగురుకొనంగఁ జూచె నటు చిఱ్ఱునఁ గోపముతోడఁ బ్రోడ ... గంధ. 160.

5. వ్యాపించు, ప్రసరించు.

చం. సరగఁ బురందరాది దివిజప్రకరంబు ప్రసూన వర్షముల్, గురిసెఁ దదీయవాసన చిగుర్కొనె నంత దిగంతరంబులన్. ఇందు. 5. 182.

చిగు(వు)రుచే(ర్చే)-చిగిరించే అ క్రి (√చిగురు^{1})

1. పల్లవించు, చిగురొత్తు.

ఉదా: ఆ చెట్టు చక్కఁగాఁ జిగిర్చినది.

గీ. చెలఁగుఁ బల్లవితము చిగిర్చిన దన భవ. ఆం. భా. 2. 35.

2. (చిగురు, కాయ మొ.) పుట్టు, బయలుదేఱు.

గీ. సంజ కెంజాయ రంజిల్లు సరణి ధరణి, కుంజ యువ మంజు వనపాళిఁ గొమరు మీఱఁ, బంచ శర దోఃప్రతాప ప్రపంచ మనఁగఁ, జిగిరించెం గెంపు జిగి నింపు చిగురుగుంపు. ఇందు. 2. 38.

3. - చిదురువలె నగు - ఎఱ్ఱవాఱు, ఎఱ్ఱనగు.

మ....కన్గొనల్ చిగుర్పంగ వే, శపియించెన్ ఘన వింధ్య శైలవనిఁ బాషాణత్వముం బొందఁగన్. జై. భా. 4. 101.

స. క్రి. అంకురింపఁజేయు, పుట్టించు, వెలయించు.

సీ. తళుకుఁ గారు మెఱుంగు దొలఁకు ముక్కు మెఱుంగు పగడపు మొగ సరిజిగి చిగుర్చె. దశా. 2. 66.

చిగు(వు)రు విలుకా(ల్కా)ఁడు వి. (√ చిగురు^{1}) - చిగురు విల్లుగాఁ గలవాఁడు - మన్మథుఁడు.

గీ. అన్ను తలమిన్న క్రొమ్మెఱుఁగారు చూపు, చిగురు విల్కాని వాల్దూపుఁ జెనక నోపు. పె. శకుం. 1. 163.

గీ. చివురు విలుకాని చెయ్వుల సేదగొన్న, యన్ను మిన్నల సిబ్బెపుఁ జన్నుఁ గవల. అచ్చ. రా. అయో. 40.

ఇట్లే: చిగురు విల్తుఁడు, చిగురాకు విలుకాఁడు మొ.

ద్వి. అవుర ముద్దులగుమ్మ యపరంజి బొమ్మ, చివురు విల్తుని ముల్కి చిల్కల కొల్కి. మృ. వి. 2. 63.

సీ. చిగురాకు విలుకాని చేతి చక్రము రీతిఁ గమ్మలు ధగధగ త్కాంతిఁ గులుక. శశాం. 3. 20.

చిగు(వు)రొ(రులొ)త్తు అ. క్రి. (చిగురు^{1} + ఒత్తు)

1. చిగుర్చు, పల్లవించు.

గీ. చెప్పవే కరుణాలత చిగురు లొత్త. భార. శాం. 5. 542.

2. అంకురించు, మొలకెత్తు, పుట్టు, కలుగు.

కం. మొగమునఁ గయ్యపు వేడుక, చిగురొత్త ... భార. ద్రో. 1. 55.

3. అతిశయించు.

(వసంత ఋతు వర్ణనము) గీ. యువతి యువకోటి కోరికల్ చివురులొత్త, మనుచ. 6. 29.

4. వికాసము నొందు.

(శచీ సత్యభామలు) కం. తగుమాటలఁ జిత్తం బులు, సిగురొత్తఁగఁ గలసి మెలసి చెన్నగు గోష్ఠిన్, పొగియించునెడ ముకుందుని, మగువకు శచి యిట్టు లనియె మంజుల ఫణితిన్. హరి. ఉ. 4. 192.

5. అనురక్తమగు.

చం. అలరిన ప్రేమ వెన్నెల జయల్లఁ జెలంగుదు రట్టి వేసవిన్, మలయపు గాలి రాకలకు మానసముల్ చిగురొత్త దంపతుల్. ఇందు. 3. 102.

చిచ్చ (చ్చు) ఱ వి. (√చిచ్చు) అగ్ని, నిప్పు.

సీ. హెచ్చారు మరు నంపచిచ్చఱసెకఁ గంది యుసురంచు నిట్టూర్పు లుచ్చుదాని. రసిక. 4. 47.

కం. మెచ్చిన మచ్చిగ గలిగిన, నిచ్చిన నీవచ్చుఁ గాక యిచ్చ నొరులకుం, జిచ్చుఁ గడిగొనఁగ వచ్చునె, చిచ్చఱ రూపమ్ముపడిన శివునకుఁ దక్కన్. భాగ. 8. 246.

రగడ. చెలఁగి గాటపుఁ దెలివి చిచ్చఱఁ జెయ్వు కూటువు లెల్ల వేలిచి, యలరి లోపలి దాయలను వెస నాటుపుర మొదలంటఁ గూలిచి. అచ్చ. రా. యు. 6

విశే. అగ్నిమయము. (చి. ని., శ. ర., బ్రౌ.).

చిచ్చ (చ్చే) ఱకంటి వి. (చిచ్చఱ + కన్ను + ఇ) అగ్నినేత్రుఁడు, శివుఁడు.

సీ. కొఱఁత గానీక చిచ్చుఱకంటి చెంగట గుఱుతుగా విలువిద్దె గఱచినాఁడ. అచ్చ. రా. బాల. 201.
చం. ... చిచ్చుఱకంటి నెచ్చెలుల్ ... వానర వీరులు ... రామా. 7. 180.

చిచ్చె(చ్చు)ఱకన్ను(ను) – చిచ్చుకన్ను వి. **ఱ.** (చిచ్చుఱ + కన్ను) అగ్ని నేత్రము, శివుని తృతీయ నేత్రము.
ఉ. చిచ్చుఱకన్ను **మూసికొని** చేతి త్రిశూలము డాఁచి లీలమై, వచ్చిన రుద్రు చందమున వ్రాలుదు వీ వనిలోన ... భార. భీష్మ. 3. 300.
చం. మఱచితి నీవు తొల్లి పురమర్దను చిచ్చుఱకంటి వెచ్చఁ బెం,పఱిన మరున్ ... చంద్ర. 2. 75.
చిచ్చుఱకనుదేవర–శివుఁడు, అగ్ని నేత్రుఁడు. దశా. 2. 17.
చిచ్చుఱకంటి దొర – శివుఁడు, అగ్ని నేత్రుఁడు. నీలా. 1. 60.

చిచ్చె(చ్చు)ఱమ్ము వి. (చిచ్చుఱ + అమ్ము) ఆగ్నేయాస్త్రము.
ఆ ... అనిల సుతుఁడు, రఘుకులేంద్రుఁ డలిగి రాక్షస పురముపైఁ, బఱపు చిచ్చుఱమ్ము పగిది నిగిడె. భా. రా. సుం. 52.
ఇట్లే : చిచ్చుఱ కోల. రాజ. చ. 3. 85.
చిచ్చుఱ తూఁపు. పార. 5. 3.

చిచ్చి – చిచ్చీ² అవ్య. శిశువులు నిద్రపోవుటకు పాడు జోలపాటలో నుపయోగించు మాట (బ్రౌ.).
చిచ్చికొట్టు – జోకొట్టు, బిడ్డలు నిద్రపోవుటకు చిచ్చి అని చేత వీఁపున మెల్లఁగా కొట్టు (వా.).

చిచ్చీ¹ అవ్య (చీ + చీ) ధిగర్థకము.
కం. లచ్చన మెఱుఁగని కవులను, జిచ్చీ యని సుకవి వరులు చేపట్టరుగా. కవిజనా. అవతారిక. 4.

చిచ్చీ² – చిచ్చి (బ్రౌ.).

చిచ్చు వి. (సం. శుచిః. ప్రా. చిచ్చి. క. కిచ్చు)
1. అగ్ని, నిప్పు.
కం. చిచ్చునకుఁ దోడు కరువలి, వచ్చుగతిన్ భీమ దుర్నివార విహారం, బచ్చు పడఁగఁ బ్రాపై వి, వ్వచ్చుఁడు వెస వచ్చు గాఁడివంబును దానున్. భార. ఉద్యో. 2. 191., ఆం. భా. 1. 48.
2. తాపము, ఉడుకు.
సీ. ... దుస్ససేను, తను వింత లింతలు తునియలై చెదరి రూపఱి యున్నఁ గని యుడుకు కాఱుఁగాక, యలుపాలఁ బొనుపడునట్టి చిచ్చె యిది ... భార. ఉద్యో. 3. 117.
ఉ. ...మనంబులోని చి,చ్చాఱఁగఁ జేయు టొప్పు ... త్రిపురాంతకోదాహరణము. అప్ప. 2. 214.
చిచ్చుచీరఁగట్టు :– స్వనాశకరమగు పనిచేయు.
చం. వెలుఁగు మహా ప్రతాప శిఖ వేఁడిమి దిక్కుల నించుచున్న నా,కొలఁది యెఱుంగ కెవ్వఁడొకో ఘోరపుఁ జిచ్చిటు చీరఁ గట్టెడిన్, దలరక యిట్టి దుర్మదు నధర్మపరున్ దురితాత్ముఁ జండదోః, కలిత ధనుర్విముక్తపటు కాండ విఖండిత గాత్రుఁ జేసెదన్. మార్క. 1. 151.

చిచ్చొడిఁగట్టు – చిచ్చుచీరఁగట్టు.
ఉ. నెట్టన యిట్టియల్క మది నిల్పితి రక్కసతాల్మిఁ జిచ్చొడిం, గట్టిన యట్లు పెద్దయును గాలము దీనికి నాఱు లెన్నఁడుం, బుట్టదు ... భార. ఉద్యో. 3. 118.
జ. చిచ్చుఱ, చిచ్చుఱ కంటి, చిచ్చుఱ కన్ను, చిచ్చుఱ**మ్ము**, చిచ్చుకన్ను, చిచ్చుపిడుగు, చిచ్చుబుడ్డి, చిచ్చుఱపిడుగు.

చిచ్చుకన్ను – చిచ్చెఱకన్ను (చిచ్చు + కన్ను).
కం. ... తెగి మరుపైఁ జిచ్చుకన్ను దేవుఁడు విచ్చెన్. వీర. 2. 107.
వ. ... అయ్యెడ మృత్యువు సమస్త జీవుల నొక్క పెట్టం బరిమార్చు రుద్రుండు చిచ్చుకన్ను దెఱచి చూచు. ... సీతారా. 2. 158.

చిచ్చుపిడుగు – చిచ్చుఱపిడుగు వి. (√ చిచ్చు) అగ్గిపిడుగు, నిప్పుపిడుగు.
గీ. ... ముచ్చుదొర కొలుసన్నాసి చిచ్చుపిడుగ. ప్రబంధ. 794. ('అగ్గిపిడుగువలె భయంకరుఁడు' అని భావము).

చిచ్చుబుడ్డి వి. (చిచ్చు + బుడ్డి) ఒక విధమైన బాణసంచు. (శ. ర., బ్రౌ., వా.).

చిచ్చు(చ్చె)ఱపిడుగు – చిచ్చుపిడుగు (చిచ్చుఱ + పిడుగు).

చం. వెఱపకు మన్న పోటు కురువీరులతోడ
నశక్యమేని యుత్తరఁ గది యేల నీ కుడుగు
తేరికి సారథి గమ్ము నాకుఁ జిచ్చుఱపిడు గెట్టు
లట్టడరి శూరుల మొత్తము నుగ్గుసేసెదన్. ...
భార. విరా. 4. 83.

చం. చిఱునగ వొప్ప గాండివము సెచ్చెర సజ్యము
సేసి సేన లుక్కఱ రభసంబుమై నడరెఁ గవ్వడి
ద్రోణియు నీడఁబోక యత్తఱిఁ దఱుమంగ
నస్త్రములు దండడి మార్కొని మండుచుండెఁ
జిచ్చఱ పిడుగుల్ వడిం దొరఁగు చాడ్పున నంబర
వీథి నుగ్రమై. భార. విరా. 5. 143.

సీ. జేజేల దొరపాలి చిచ్చఱపిడుగ వెగ్గలపు
దురంబుల గెలుపుగాఁడ. అచ్చ. రా. యు. 204.

చిచ్ఛక్తి సం. వి. ఇ. స్త్రీ. చైతన్యము.

చిట వి. (క. చిటచిట. త. చిడుచిడుప్పు) 1. జ్వాలలు లేచునప్పుడును చెట్లు మొదలగునవి కాలునప్పుడును కలుగు ధ్వని కనుకరణము (ఆమ్రేడిత రూపము - చిటచిట, చిటచిటచిట).

కం. సట లూడ్వఁబడిన కేసరి, యటువలెఁ గేసరి
భయంకరాస్ఫుటి దిక్కుల్, పెటిలిపడఁ గన్నుఁ
గోనలఁ, జిటచిట శిఖ లెగయ శిఖరిఁ జేకొని
వైవన్. సమీర. 1. 168.

కం. పెటపెటపెటఁ గాసెన్ రవి, పటపటపట
మనుచు గిరులు పగిలెన్ రగిలెన్, జిటచిటచిట
మనుచున్ వని, గిటగిటగిట మనుచు జనము కృశి
యించె సెగన్. రా. వి. 5. 98.

సీ. ప్రళయ కాల కరాళ బహుల శిఖాముఖ సము
ద్భట హవ్యవహం చిటచిటలతోడ. వరాహ. 3. 26.

2. మిడుఁగుఱులు చెదరుట లోనగువాని యందగు ధ్వని కనుకరణము.

చం. ... కోట వాకిటి భటు లంత మాగధునికిం
గల బంట్లిరుగంట నిప్పుకల్, చిటచిట రాల నేనుఁ
గుల చేరువకానికిఁ బంపువెట్టినన్. రా. వి. 5. 17.

కం. ...గొప్ప మిడుఁగుఱుల్, చిటచిటఁ గన్నులఁ
జెదరఁగ ... ఉ. రా. 3. 342.

3. దీపము కాఁగిన నూనె మున్నగు వానియందు నీటి బొట్లు పడఁగాఁ గలుగు ధ్వనికి అనుకరణము.

సీ. నఖముఖోజ్ఝిత పరాఙ్ముఖ ముక్త బాష్పాంబు
పటిమ దీపపుఁ జిటచిటలు దెలుప. ఆము. 5. 60.

జ : చిటచిటమను, చిటచిటలాడు.

చిటచిటమను అ. క్రి. (చిటచిట + అను) చిటచిటలాడు, మండిపడు (శ. ర.).

చిటచిటలాడు – చిటచిటమను అ. క్రి. (చిటచిటలు + ఆడు) మండిపడు, మిక్కిలి కోపగించు.

చం. సట లిట మానరోరి హరి సర్వమయుండనె
యంచుఁ బట్టితోఁ, జిటచిటలాడి యుండుఁ గనఁ
జేయుము నీ వని దైత్యుఁ డాడినన్, బటపట
ఊఁతికంబ మిరువాయలుగాఁ నరసింహమూర్తివై,
కుటిలనఖాగ్ర కుంచికలఁ గ్రువ్వవె వాని యురః
కవాటమున్. పారి. 3. 32,

చిటపెట వి. తాళమును దెలుపుటకు వీణ ప్రక్క తీఁగలు మీటునపుడు కలుగు ధ్వని కనుకరణము.

సీ. గోటనూనంబుగాఁ బాటలోపలఁ గేలఁ జిట
పెటఁ దాళంబుఘటన నడుపు. వైజ. 1. 118.

చిటపోట వి. 1. చినుకులు కాయలు మొదలగునవి పడుటయం దగు ధ్వని కనుకరణము.

కం. అటమున్న మొగులు బలియుచుఁ, జిటపోట
మని పాటపాటఁ జినుకులు వడఁ జొచ్చుట యాది
గాఁగఁ దన పెనిమిటి తడియునో యని సుగాత్రి
మిగుల వగపుతోన్, కళా. 4. 89.

ద్వి. చిమిడి కాయలు నేలఁ జిటపోట రాల. ద్వి. హరిశ్చ. పూ. 2236 పం.

2. ఆకులు తినుటయం దగు ధ్వని కనుకరణము.

కం. నటన పర కేకి పాత్ర, స్ఫుట యవనిక లన
మొగిళ్లు పొదివెన్ భూభృత్తటుల నవి యాకు దిను
చిట, పోటరవములు చెలఁగెఁ దాళముల చప్పుళ్లై.
ఆము. 4. 115. (శ. ర. పా.).

3. ప్రణయకోపము, పొలయలుక.

చం. కుటిల కటాక్ష వీక్షణముఁ గోమల నూత్న
కపోల రాగముం, జటుల సముంచిత భ్రుకుటి
సంవళనంబును జూచు వేడుకన్, జిటపోట రేఁచె
రాజు సరసీరుహనేత్రకు ... నైష. 8. 42.

చిటాలు వి. ధ్వన్యనుకరణము (దీని ఆమ్రేడిత రూపము-చిటాలు చిటాలు).

వ...మిటారంపుఁ గటారంబులఁ జిటాలు చిటాలు నఁ దుటారం బడర హుటాహుటిం బటాపంచలుగఁ దఱుముచు...అచ్చ. రా. యు. 364. (శ ర.పా.).

చిటి – చిట్టి విశే. (క. చిటి) 1. చిన్న.

ఉ. ... విహంగమ ధ్వనులచే వెడ మేల్కని తాఱు మాఱుగా, గ్రక్కునఁ గట్టుకొన్న చిటికమ్మల చీర తగంగ ... శుక. 2. 396.

మ ... శ్రీ, చిట్టి పెద్ద ప్రభుఁ డొప్పె విక్రమపురీ సింహాసనాధ్యాసియై. నైష. 1. 22.

2. సుందరము, మనోజ్ఞము.

కం. ... నీ కిపు డా, బంగరు చిట్టిపాప చెలిమి పాటిల వలదే. అచ్చ. రా. అర. 32.

3. సన్నము. ఉదా: చిటిచాఁప (శ.ర).

జ: చిటికాఁడు, చిటిగార, చిటిగొట్టె, చిటిచాఁప, చిటితాళము, చిటిపాటి, చిటిబూరె, చిటిబొట్టు, చిటిబొద్దు, చిటిముత్తెములు, చిటివ్రేలు.

చిటిక(ట్క) వి. (√ చిటుకు^{2} – సం. ఛోటికా. క. చిటికె. త. చిట్టికై.). 1. చేతి నడిమివ్రేలిని బొటన వ్రేలితో చేర్చి చేసెడి ధ్వని.

ద్వి. చిటిక వేసిన మాత్ర క్షితిపాలవరునిఁ దటుకునఁ దెచ్చి ముందరఁ బెట్టి రపుడు. ప్రభు. 10. 67 పా. 7 పం.

మ ... చిటిక ల్వైచిన మ్రోఁగు పారువములన్ జేకానుకల్ సేయుచున్. వేం. పంచ. 2. 192.

2. చిటిక వేయునంతటి కాలము, త్రుటికాలము, అత్యల్పకాలము.

గీ. చిటికరింత యనంగను జిటిక యనఁగ, వ్రేల్మిడి యనంగఁ ద్రుటిపేరు వెలయుచుండు. ఆం. భా. 3. 30.

(వ్యవ.) నేను వెళ్లి చిటికలో తిరిగి వత్తును.

జ : చిటికన, చిటికరించు, చిటికరింత.

చిటికన – చిటికెన వి. (√ చిటిక) కనిష్ఠిక, చిన్న వ్రేలు.

ద్వి. కనుపట్టునల చిటికనవ్రేలు గొనుచు. ద్వి. పరమ. 7. 547 పా.

ద్వి. కైకొని తుదిఁ జిటికనవ్రేలు కడమ, గాకుండ మీకొప్పు గావింతు ననుచు. ద్వి. పరమ. 7. 545 పా.

చిటికరించు అ. క్రి. (√ చిటిక) చిటిక వేయు. (శ. ర- చూ. చిటికరింత).

చిటికరింత వి. (√ చిటికరించు) 1. త్రుటికాలము.

గీ. చిటికరింత యనంగను జిటిక యనఁగ, వ్రేల్మిడి యనంగఁ ద్రుటిపేరు వెలయుచుండు. ఆం. భా. 3. 30.

2. చిటిక (బ్రౌ., శ. ర.).

చిటికాఁడు వి. (చిటి + కాడు) చిన్న వయసు గల సేవకుఁడు, పిల్లబంటు (బ్రౌ., చి. ని.).

(జాగిలములను) కం. నిగనిగని పైఁడి గొలుసులు, నిగిడింపుచుఁ బట్టినట్టి నిద్దపుఁ జిటికాం,డ్ర గణంబు వెంట రా విభు,శ్వగణికుఁ డీక్షించి మ్రొక్క చక్కం జనియెన్. రా. వి. 3. 55.

విశే. చిన్నవాఁడు (శ. ర.).

చిటికె(ట్కె) – చిటిక (క. చిటికె).

వి. (చేతి నడిమి వ్రేలిని బొటన వ్రేలితో చేర్చి చేసెడు ధ్వని).

చం. ... చిట్కెవేసి ... హంస. 3. 216.

(నెటిక)

సీ. కర కంకణంబులు మొఱయఁ బాదముల వ్రేల్ చిటికెలు దీసి మచ్చికలు చేసి. ఘటికా. 2. 116. (వ్రాఁతప్రతి పా).

వి. (బాలక్రీడా విశేషము).

సీ. ... గిలకలు చిటికెలు కీచుబుఱలు. హంస. 3. 146.

చిటికెన, చిటికెన వ్రేలు – చిటికన.

కం. చీరచెఱంగులు ముడియిడి, కూరిమిఁ జిటికె నలు వట్టికొనఁ గూరిచి తా,రారంజోతిని గదు నిం,పారఁగ మ్రొక్కించి రప్పు డాలి న్మగనిన్. నీలా. 3. 85.

చం. ... భక్తవరుఁ డెచ్చటి కేఁగునో యేమి సేతు నే, నెటు గనుగొందు నింక భ్రమియించి వెసం జననీక గట్టిగాఁ, జిటికెనఁ బట్ట నైతి నని చింతిలు చుండ ... చెన్న. 3. 86.

సీ. తెలియఁ బ్రజాపతి తీర్థంబు చిటికెన వ్రేలి మొదలు ... విజ్ఞా. ఆచా. 51.

సీ. చిటికెన వ్రేలనఁ జిటివ్రే లనంగను మీఱుఁ గనిష్ఠాఖ్య. ... ఆం. భా. 2, 140.

చిటికెనవట్టు – పాణిగ్రహణము చేయు.

చం. ఇటు తగు నయ్యె విప్రుఁడ వహీన గుణాఢ్యుఁడ వీవు నీకు నే, మిటి కిటువంటి దౌష్ట్యము శమించునె మజ్జనకుండు విన్నఁ ద, క్కటి జను లేమి యండ్రు మదిఁ గాంక్షయె కల్గిన నగ్ని సాక్షిగాఁ, జిటికెన వట్టి కాక వృథ సేయుట ధర్మమె కన్యకాత్వమున్. భోజరా. 4. 223.

జ : చిటికెన బొద్దులు.

చిటికెన బొద్దులు వి. బ. (చిటికెన + బొద్దులు) కాలి చిటికెన వ్రేళ్లయం దుంచుకొనెడు భూషావిశేషము (శ. ర.).

చిటిగార వి. (చిటి + గార) చిన్నగార, చిన్నజాతి ఇంగుది (వృ. వి.). హంప. 4. 9.

చిటిగొట్టె వి. (చిటి + గొట్టె) వృక్షవిశేషము, చిన్నజాతి గొట్టెచెట్టు. హంస. 4. 11.

చిటిచాఁప వి. (చిటి + చాఁప) పట్టువలె మెత్తగా నుండు జమ్ముతో అల్లిన చాఁప (బ్రౌ - సన్నని చాఁప. శ. ర.).

సీ. బాలీసు రతనంపుఁ గీలుబొమ్మలు చిటిచాఁపలు వెడఁద వింజామరములు. రసిక. 1. 61.

సీ. చిటిచాఁప ధూపంబు చిందువ బకదారి పంజరంబులు సొమ్ము బరణి మంచి, నీళ్ల గిండియు ... సురా. 106.

చిటితాళము వి. (చిటి + తాళము) వాయించుట కుపయోగించు చిన్న తాళము (మ్రానితో చేసిన తాళవిశేషము. శ. ర – చిన్న కంచుతాళము. చి. ని.).

సీ. చిటితాళములు చంకపుటిక నొక్కొక్క మాటు గతిరయంబునఁ దాఁకి కలసి మొఱయ. అము. 6. 6.

సీ. చిటితాళ మనఁగను జెంగు నా జేగంట యన వాద్యభేదంబు లలరు చుండు. ఆం. భా. 1. 129.

చిటిపొటి(ట్టి) విశ. (చిటి + పొటి) 1. అల్పము, చిన్నది; క్షుద్రము.

చిటి(ట్టి)బొట్టు వి. (చిటి + బొట్టు) 1. చిన్నబొట్టు; ముత్తైదువలు అక్షతలు మున్నగు వానితో ధరించు చిన్నబొట్టు.

సీ. కాశ్మీర తిలక రేఖా మధ్యమున యందుఁ బుణ్యాంపుఁ జిటిబొట్టు పొందు పఱిచి. కాశీ. 3. 212.

సీ. గింబ ప్రవాళ మాల్యంబులు వైచిరి, చిట్టిబొట్టు ధరించి రిట్టు నట్టు. పాండు. 3. 74. (చి. ని. పా.).

2. దృష్టిదోష పరిహారార్థము పెట్టు చిన్న బొట్టు.

చం. ... కేళివనాంతర లక్ష్మి బోటియై, మసిఁ జిటిబొట్టు పెట్టె ... రాజ. చ. 2. 114.

చిటిబొద్దు – చిటికెన బొద్దు వి. (చిటి + బొద్దు) స్త్రీలు కాలి చిటికెన వ్రేలికి పెట్టుకొను భూషావిశేషము.

సీ. ... పీగమద్దె నా మట్టె యనఁగ, బబ్బిలికాయ నాఁ బిల్లాణి యనఁ జిటిబొద్దు నాఁగను గ్రమంబుగఁ బదాంగు, ళీ విభూషలు ... ఆం. భా. 2. 151. ('చిటిబొట్టు' బ్రౌ. వ్రాఁత ప్రతి పా.)

చిటిముటి వి. వృక్షవిశేషము.

సీ. సహదేవి జుట్టుప చలిపిండి చిటిముటి పెన్నేరు విసబొద్ది పిడిదొండ. హంస. 4. 10.

సీ. పాలపండులు నెమ్మిపండులు బరివంక పండులుఁ జిటిముటిపండ్లు ... కాళ. 3. 69.

చిటిముత్తెములు వి. బ. (చిటి + ముత్తెములు) ఒకజాతి సన్నధాన్యము (శ. ర.).

చిటులి(ట్లి)ంచు–చిటులుచే స. క్రి. (√ చిటులు) చిటులఁ జేయు.

1. చెడఁగొట్టు, పోఁగొట్టు.

కం. చటుల తర సురభిబాణో, ద్భట నటన పటు ప్రతాప తాపాగ్ని శిఖన్, జటివరుని తపోరాశిన్, జెటిలింతున్ వాని మనసు బిగిఁ జిటిలింతున్. చంద్రా. 3. 83.

2. చాయఁ జేయు, విక్షేపించు.

చం. మన కనురక్తి హెచ్చు నిదె మందని కంఠము గాఁగిలించి ని, క్కిన ఫణిరాజవల్లి యొఱిగింపఁ గనో యనఁ బాగముల్ ధరం, బునఁ బడుమట్టచేఁ జెఱకు ముత్తియము ల్చిటిలించి తద్రసం, బనిశము వండు నంతిక తలాంతికఁ జూర్ణము చేయు నప్పురిన్. అము. 1. 70.

3. విఱుచు; ముడుతలు పడఁజేయు.

వ. ... ఒండొరులు ఱొప్పుచు ముక్కులు చిట్లించుచు నొకరిచెవు లొకరు గొఱుకుచుఁ బండ్లు గీటించి కన్నులు బిక్కరించి వెక్కిరించుచు ... వేం. మా. 1. 230.

ఉదా: వాఁడు మొగ మెప్పుడును చిట్లించుకొనియే యుండును.

చిటిలి(ట్లి)పడు అ. క్రి. (చిటిలి + పడు) 1. చెదరిపడు, విక్షిప్తమగు.

(గంగావతరణ వర్ణనము) వ. ... పంచశర పంచశాఖా మండలిత పుండ్ర కోదండ దండంబునం దుండి చిటిలి పడు బటువు కట్టాణి ముత్తియంపుఁ బూసకరణి...చం. రా. 3. 25.

2. (క్రోధముచే) ఎగిరిపడు.

కం. కటములఁ బెదవులు నాసా, పుటములు నదరంగ మేను పొరిఁ గంపింపం, జిటిలిపడి మండి యెవ్వం, డిటు నిన్నుం జేసె ననిన నిట్లను నదియున్. భా. రా. అర. 1. 266.

సీ. నావుడు నమ్మేఘనాదున కతఁ డిట్టు లను ...
గీ. తగవు వినఁ జాల కేల మీతండ్రి యట్లు, చిటిలి పడుచున్నవాఁడవు చెడఁ దలంచి. భా. రా. యు. 129.

చిటిబ్రేలు – చిటికెన బ్రేలు వి. ఔ. (చిటి + బ్రేలు) కనిష్ఠిక, చిన్నబ్రేలు.

సీ. చిటిబ్రేలి పూసపై ఘటియిల్లు పెడపట్టు చిమ్ముల సురియ డాల్ముమ్మరముగ. ఆము. 6. 80.

ద్వి. మున్నెందుఁ జిటిబ్రేల ముద్రిక యగుచు, నున్నాఁడె యహిపుఁ డీ పన్నల కెల్ల. పండితా. పురా. 95 పొ.. ఆం. భా. 2. 140.

చిటుకు^{1}(క్కు) వి. 1. అల్పధ్వనికి అనుకరణము.

(ఆమ్రేడిత రూపము – చిటుకు చిటుకు, చిటుకు చిటుక్కు).

కం. చిటు కనక మాఁటు మడఁగిన, పుటభేదన వీథి నరసి పొలఁతుక తలవా, కిటికడ నో విటకంటకి, విటకంటకి తలుపు తీయవే యని పలుకన్. విప్ర. 4. 57.

కం. కొనగోరఁ దీసి కాటుక, కనునీరు చిటుక్కు మనఁగఁ గడ మీటుచు వంచిన తల యెత్తక యుండెడు, నన్నృతోదరి ... సారంగ. 3. 7.

(వ్యవ.) ఆ కులుకులాఁడి చిటుకు చిటుకున నడుచుచున్నది.

కం. ... కన్నుఁ గొనలన్, బొటపొటరాలు నశ్రుకణముల్ కొనగోళ్లను మాటిమాటికిన్, జిటుకు చిటుక్కనన్ జెదరఁ జిమ్ముచు ... రఘునాథ రామాయణము. 2. 129.

చీమ చిటుకను, చీమచిటుకు మను, చీమచిటుక్కను, చీమచిటుక్కు మను–ఏమాత్ర మేని చప్పుడగు; ఏమాత్ర మేని మాట అను.

సీ. చెవి దార్చి విని చీమచిటుకన్న నొక పారి సెలవి వెంపరలాడు జెట్టలెల్ల. మనుచ. 4. 17.

గీ. చికిలి లోపల నే చీమ చిటుకుమన్నఁ, గనకనన కూయు బకదారి కవలకడన. కువల. 5. 39. వేం. పంచ. 4. 247,

(కూర్మవర్ణనము) చం. చిదియపు కొండపైఁ బడినఁ జీమ చిటుక్కనినన్ గరంబులున్, బదములుఁ దోఁకయుం దలయు బల్విగు పూన్కి నడంతు ... హరి. ఉ. 5. 20.

ఉ. చీమచిటుక్కు మన్న వెతఁ జెంటెడి చిత్తము తోడ జారితో, నేమి సుఖంబు గాంచు విటుఁడు... దశా. 7. 103., ఉ. రా. 4. 163.

ఉ. ముందటి భంగి గాదు కడు మూర్ఖతనంబునఁ బెద్దయింటిలో, నిందఱి యోజయుం జెఱుచు నేపనికైనను బొడ్డు వంపలే, దందుకుఁ దోడు చీమచిటుకన్నను వాదుకు వచ్చుచుండు నీ, సుందరిలాగు లేవలనఁ జూచిన లెస్సలు గావు తమ్ముఁడా. భోజరా. 6. 142.

(వ్యవ.) వాఁడు లేనితప్పు ఆరోపించుట చేత ఆమె మనస్సు చిటుక్కు మన్నది (చిటుక్కు మన్నది. – నొచ్చినది). నీటి చుక్కలు పడినందున వేఁడి గాజు చిటుక్కు మన్నది (చిటుక్కు మన్నది–పగిలినది).

జ : చిటుకు పొటుకు, చిటుకు పొటుకు మను.

చిటుకు^{2} చిటికరించే అ. క్రి. (క. చిటుకు) చిటికలు వేయు.

కం. చిటికె ననంగను విలసిలుఁ, జిటికలు వేసె నను మాట చెవ్వందీశా. ఆం. భా. 3. 138.

జ : చిటిక, చిటికరించు, చిటికరింత, చిటికె.

చిటుకు పొటుకు వి. (చిటుకు^{1} + పొటుకు) వాన వెలిసిన పిదప వృక్షాదుల నుండి నీటి బొట్లు పడునప్పుడు కలుగు ధ్వనికి అనుకరణము.

ఉదా : చిటుకు పొటుకున చినుకులు పడుచున్నవి.

చిటుకు పొటుకు మను అ. క్రి. (చిటుకు పొటుకు + అను) పలుకు.

ఉదా: వాఁడు చిటుకు పొటుకు మనక యున్నాఁడు (శ. ర.).

చిటులు(ట్లు)చే – చిటిలించే.

(చెడఁగొట్టు, పోఁగొట్టు)

కం. అటులు ప్రణమిల్లి దివిష, త్కుటిలాలక రాచతపసి కొమరుఁ గని బలా, జటులా వీరకిఁ దాలిమిఁ, జిటిలిచి యే నెప్పుడొక్కొ సిగ వేయింతున్. కకు. 1. 173.

చిట్టు^{1} వి. చిటిక.

శా. ... నా, జింక ల్భక్తిఁగొనంగ నేమిటికి రా చేచిట్ట మ్రోయించి యా, తంతంబున్ ఘటియించి తిట్టి యపరాధం బేను సైరింతునే. హం. 1. 4.

ఉ. కొప్పులు వీడఁగా బిగువు గుబ్బలు పల్మఱు జాఱఁ బయ్యెదల్, గప్పుచు రత్న కంకణ ఝణంఝణ నాదము మించ హస్తముల్, త్రిప్పుచుఁ గౌనుఁ దీఁగెలు చలింపఁగ వే చని తోడివారితోఁ, జెప్పుచు నద్దిరా యనుచుఁ జిట్టలు మీటుచు సందడింపుచున్. రాజ. చ. 3. 46.

జ : చిట్టమిడి, చిట్ట మిడుచు.

చిట్టు^{2} వి. చిట్టి పాద, చిన్న పాద.

చం. పగడపుఁ జిట్టలన్ మనికి పట్టుగఁ గట్టిన పట్టుజీనువుల్ ... వసు. 1. 104., మనుచ. 4. 37.

జ : చిట్టతుమికి.

చిట్టు^{3} వి. పనసలోని వాక్యముల క్రమము జ్ఞప్తికి వచ్చుటకై చేర్పఁబడిన యందలి పదముల వరుస.

ఉదా : పుష్ప మగ్ని ర్వాయు రసౌ ...

చిట్టు^{4} విశే. కల్పితము.

ఉదా : ఇది చిట్టగా నున్నది (శ. ర.).

చిట్టంటు చేఁతలు వి. బ. (చిట్టంటులు + చేఁతలు) నఖ దంతక్షతాది శృంగార చేష్టలు; విలాస చేష్టలు.

సీ. చిట్టంటు చేఁతల సిగ్గుకీ లెడలించి పలికింప నల్లనఁ బలుకుటయును. భోజరా. 4. 109.

ద్వి. ... కైకేయి, వరవు డా మంథర వడి నేఁగుదెంచి, చిట్టంటు చేఁతలఁ జెండు దట్టుటయుఁ, గట్టల్క రాముఁ డా కాష్ఠంబుచేత, నడిచిన నొక్కకా లప్పుడే విఱిగె. రం. రా. బాల. 21 పొ. 11 పం.

చిట్టంటులు(ట్లు) వి. బ. (చిట్టి + అంటులు) నఖదంతక్షతాదులు (వృత్తియందు ఏకవచనాంతము. చూ. చిట్టంటు చేఁతలు).

సీ. చిట్టంటు లంటుచుఁ జేసాఁచి యల్లన నీలవర్ణుని మేను నివురువారు. పద్మ. 9. 213.

సీ. పారవశ్యదములై పరఁగు చిట్టంటులఁ జనవున గనయంబు సడలఁజేసి ... గీ. ... కాము సామ్రాజ్య లక్ష్మికిఁ గర్త్రిఁ జేసె. విక్ర. 4. 223.

కం. వేఁటమెయి వచ్చి నృప మా, బోటికిఁ జిట్టంట్లు నంటి పోయిన పిదపన్, దాఁటు పడున్ గులమునకును, మాటయుఁ గఱ్వనకు వచ్చు మౌనుల చేతన్. పి. శకుం. 3. 88., ఉ. హరి. 5. 188.

చిట్టకపుఁదనము వి. (చిట్టకము + తనము) పరిహాసము.

గీ. కప్పురము గుల్కు కమ్మబాగాలు మడుపు, లతివ చేనిడి తా నవి యందుకొనియెఁ, జిట్టకంపుఁ దనాలకుఁ జేయి చాఁచి, విడెము పెట్టు ననఁగ నవ్వెఁ విభుఁడు. రామా. 4. 167.

చిట్టకము వి. 1. శృంగారచేష్ట.

గీ. ఇంపు మీఱంగ రాజుతో నెనక మెసఁగ, నరమరలు లేని వలపుల ననఁగి పెనఁగి, యలసి చాలించి మఱియు నయ్యలరుఁబోఁడి, చిట్టకంబులు సేయుచుఁ జెలఁగునంత. యయా. 5. 147.

ఉ. ఇంతులు కూడి చిట్టకము లిట్లొనరింపఁగ నించుకేనియున్, వింత తెఱంగు లేక ధరణీధరముం బలె నున్న యా దృఢ, స్వాంతునిఁ జూచి ఱాపతిమ చక్కిలిగింతలు వోలెఁ గంటిరే,

యెంతయు రిత్తవోయె మన యుందఱ చేష్టలు నంచు నవ్వుచున్. పరమ. 3. 199.

2. కేళి; క్రీడ.

కం. నీ కొడుకు నీక యిచ్చితిఁ, గైకొనుము విరించి చిట్టకాలకు లోనై, నాకుఁ బగ యగుట నంగము, లేకున్నాఁ డతఁడు కొఱఁత లే దతని పయిన్. ఉ. హరి. 2. 184.

గీ. చిట్టకపు ముద్దులకుఁ బేఁట పట్టిమాట. చంద్రా. 1. 54.

ఉ. లాలన మించు చిట్టకములం గనుదోయి చెలంగి చూడఁగాఁ, దాలిమి నేమి నోఁచిరొకో తల్లియుఁ దండ్రియుఁ దొంటి పుట్టునన్. దశా. 8. 181.

3. కపటము, బూటకము, మాయ.

సీ. ... చిట్టకము దంభము ... ఆం. శే. 70.

చం. ... మోము గుబ్బలున్, గడకొను కత్తు దీధితు లెగాదిగఁ గన్గొను చిట్టకంపుఁ ద్రా,గుడుఁ గని సన్నల న్నగిరి కొందఱు పాంథుఁ బ్రపాప్రపాలికల్. ఆము. 2. 59.

ఉ. ... లోభపుం, బొం దనృతంబు చిట్టకపుఁ బోకలు దబ్బఱ లౌర కీర్తి మి,న్నందిన వేంకపాఖ్య సచివాగ్రణికిన్ బరికించి చూడఁగన్. పె. శకుం. 1. 50.

4. గేలి, పరిహాసము.

గీ. వివర మొనరింప బొందులు వేఱు గాని, ప్రాణ మొక్కటి మనకుఁ బద్మాక్షులార, పాపరే నాకు నీ యీతిబాధ యనినఁ, జిట్టకాలకు వార లచ్చెలువ తోడ.

ఉ. ఇంతి తపస్వి కన్యకల మే మసమర్థుల మీతిబాధ భూ,కాంతుఁడు మాన్పి ధాత్రి ప్రజఁ గావను బ్రోవను గర్త కాన దుష్యంతున కేము చెప్పెదము సాధు జనార్తి హరుం డతండు దు,ర్దాంతుని ని య్యలిం గెడపి తామరపూఁ జెఱ సాలఁ బెట్టెడున్. పి. శకుం. 2. 77, 78., మనుచ. 3. 28.

జ : చిట్టకపుఁదనము.

చిట్టచివర వి. (చివర + చివర) తుట్టతుద.

ఉదా : వాఁడు చెట్టు చిట్టచివరకు ఎక్కినాఁడు. చిట్టచివరకు వాఁడు నేను చెప్పినట్లే చేసినాఁడు.

చిట్టటుక వి. (చిట్టి + అటుక) చిన్న అటుక (బ్రౌ.).

చిట్టడవి వి. (చిట్టి+అడవి - శ. ర.) చిన్న యడవి, తుప్ప యడవి. పి. శకుం. 2. 8.

చిట్టడుగు వి. (√ చిట్టి) - చిన్న యడుగులు కల వాఁడు - శిశువు.

కం. చిట్టడుగు లేని యిల్లును, జుట్టంబులు లేని చోటు శూన్యము శూన్యం, బెట్టును దుర్జన హృదయము కట్టా మది సర్వశూన్యకము లేమి సుమీ. వేం. పంచ. 2. 126.

శ్లో. శూన్య మపుత్రస్య గృహం, చిరశూన్యం నాస్తి యస్య సన్మిత్రం, మూర్ఖస్య దిశ శ్శూన్యాః, సర్వం శూన్యం దరిద్రస్య. మృచ్ఛ. 1. 8.

చిట్టడుగు కత్తెర వి. (చిట్టి + అడుగు + కత్తెరం) సాములో నడుగులు వేయు క్రమములలో నొకటి. ప్రబంధ. 78.

చిట్టతుమికి వి. (చిట్ట^2 + తుమికి) రావణ వృక్షము, ఒక జాతి తుమికి (వృ. వి., శ. ర., బ్రౌ.).

చిట్టమిడి వి. (√ చిట్ట + మిడుచే) చిటిక వేయుట, అంగుళి స్ఫోటనము.

వ. ... అమ్మునీంద్రుండు హరిణవత్సంబులకుం జేయు వాత్సల్యంబునకు నద్భుతంపడి యంగుళి స్ఫోటనంబు సేసె నచ్చిట్టమిడికి నా లేడిపిల్లలు బిట్టు బెదరి చెదరి చేయాక పఱచిన ... హర. 1. 3.

చిట్ట(లు)మిడుచే అ. క్రి. (చిట్ట^1+మిడుచు) చిటిక వేయు, అంగుళి స్ఫోటనము చేయు.

గీ. హరిణవత్సంబులకు మీరు కరుణతోడఁ, బాయ సాన్నంబు గుడిపింప భక్తిఁ జూచి, సర్వ భూతానుకంపకు సంతసిల్లి, చిట్టమిడిచితి నిది నాకుఁ జెట్ట యయ్యె. హర. 1. 7.

వ. ... ఏ పదార్థంబును సంపాదింపరాని యిట్టి నట్టడవిలోనం జిట్టమిడిచిన మాత్రంబున విచిత్రంబుగా నానా విధ పదార్థంబు లే రత్నంబువలన సంపాదించి రాజోపచారంబుల నతిథి సత్కారంబులు సలిపితిరి. ... వరాహ. 5. 12.

కం. చట్టలు చఱచుచుఁ బలుమఱుఁ, జిట్టలు

మిడుచుచు దివంబు చేతుల విరియం, దట్టుచుఁ గాటుకకన్నులఁ, జుట్టిన ప్రజ నెల్ల నతఁడు సూచెం గలయన్. దశకు. 4. 48., నైష. 5. 9.

సీ. దరవిశ్లథం బైన ధమ్మిల్ల భారంబు చిమ్మ చీకటులకుఁ జిట్టమిడువ. హర. 5. 29. (ఇట ఔపమ్య వాచకము).

చిట్టలు విణ. ఆశ్చర్యము (చిట్ట. వి. అని శ. ర., బ్రౌ., చి. ని.).

ఉ. పుట్టిన యాఱునాళ్లకున పొంపిరివోయి జగంబు లన్నియున్, దట్టుఁడవై జయించితి ముదంబున నీదు మహత్త్వ మెంతయుం, జిట్టలు గాదె... భార. అర. 5. 223.

శా. ... మహీ, పాలాగ్రేసర వాని వర్తనము చెప్పం జిట్ట లా విక్రమ శ్రీలోలున్ భవదీయ సన్నిధిఁ బ్రశంసింపం దగుం జెప్పెదన్. నిర్వ. 7. 99., ఉ. హరి. 6. 5.

చిట్టా వి. (హిం. చిట్టా.) దినపులెక్క (శ. ర.).

చిట్టాడు అ. క్రి. (చిట్టి+ఆడు - శ. ర.) 1. తప్పుటడుగులు వేయు.

సీ. చిట్టాడు నాఁడు నా చిటికెనవ్రే ల్వట్టు చేతులాయివి ముద్దుఁ జిన్నకూన. సారంగ. 3. 246.

2. సంచరించు, తిరుగు.

వ.... మానిసి మ్రట చిట్టాడని యీ చిట్టడవి నెట్లు చన నేర్తు ... పి. శకుం. 2. 8.

శా. ఆవేశం గినుకన్ యుగంధరుఁడు హాహాకారముల్ పర్వఁగా, నా వైరిక్షితి పాలకోత్తముని బ్రహ్మాస్త్రాను సంధాన వి,ద్యా వైదుష్య ధురీణతా ప్రథిత బాహాశక్తిఁ గూల్చెన్ సురల్, ద్యోవీథిన్ వినుతింపఁ దర్పబలము గొందుల్ దూఱి చిట్టాడఁగన్. చంద్రా. 6. 111.

3. చలించు.

కం. కందోయి చల్లఁగా నిటు గందోయి నృపాల లెస్సగా నిఁక నొకమా, అందఱు ముందఱు నీ వని, చిందఱ వందఱల గుట్టు చిట్టాడంగన్. సారంగ. 3. 15. ('బయల్పడు' అని భావము).

సీ. పొన్న క్రొవ్విరివంటి పొక్కిలి గిలిగింత లలరింపఁ జిట్టాడు నట్టివేళ. శుక. 1. 211. ('ఇటు నటు తొలఁగు' అని భావము).

5. సోఁకు; ప్రసరించు; అతిశయించు.

శా. గాంగేయాదులు నీకడన్ నిలిచి వేడ్కం జూడఁగా సర్వ సే,నాంగాంగంబుల మీఁద గాలియును జిట్టాడంగ నీ కేను వీఁ,కం, గౌంతేయులఁ దాఁకి ... భార. ఉద్యో. 2. 268.

సీ. సిగ్గుతేఁదెర వాసి చిట్టాడు చూపులు నవవిలాసమునకు నవక మొసఁగ. షోడ. 8 ఆ. (శ. ర.).

గీ. ఉద్ధతుల ముల్కు సందర్శనోత్సుకత్వ, మాత్మఁ జిట్టాడ నాడాడ నలరు మన్నె, దొరలు వచ్చిరమానుష దోః ప్రసంగ, కలితుఁ డగు రంగరాయఁ డొక్కరుఁడె దక్క. రంగా 1. 153.

స. క్రి. చలింపఁజేయు.

మ ... రణ, క్షితియుం బీనుఁగు పెంటఁ జేసె నితనిం జిట్టాడఁగా శక్యమే. భార. ద్రో. 3. 167. (చి. ని. ప్రాఁత ప్రతుల పా.).

చిట్టాముదము వి. (చిట్టి + ఆముదము) 1. బల, చిన్న గింజలు గల ఆముదపుఁజెట్టు. 2. చిన్న యాముదపు గింజల చమురు.

సీ. తలయంటుఁ జిట్టాముదమున రక్షార్థంబు ముసిడి కోలలు మంచమున నమర్చు, గీ. ... ప్రేమ మీఱంగ బిడ్డలఁ బెంచునపుడు. కాశీ. 4. 11.

సీ. చిట్టాముదమ్మున శిర సంటి ... ఇందు 2. 15.

(బ) చిట్టాముదపు గింజలు.

చిట్టి వి. (త. చిట్టి) 1. గిద్ద, సోలలో నాల్గవ భాగమగు మానవిశేషము (బ్రౌ., శ. ర.).

సీ. తనరారు సోల యం చనఁగ నికుంచాఖ్య యద్ద యంచనఁగఁ దదర్ధ మొప్పుఁ, దత్తురీయాంశంబు దగును జిట్టి యనంగ... ఆం. భా. 2. 270.

ఉ. చెంగటిగోడఁ జేర యొక చిట్టెఁడు నూనె యొసంగ లేవె య,భ్యంగ మొనర్తునం చడిగి ... శుక. 2. 381.

2. కలశము.

ద్వి. గట్టులై గుట్టలై కాముని పసిఁడి, చిట్టులై జెట్టులై చెలఁగు పాలిండ్లు. ద్వి. పరమ. 3. 182 పా. 20 పం.

ద్వి. అన వల్లవీ వల్లవాదులుం బండ్లు, గొనకొని కుండెనల్ గొమ్ము కుండెనలు, చిట్టులు నుట్టులుఁ

జిక్కముల్ వెన్న, చట్టులుఁ దొట్టులుఁ జల్లిజాడీలు అ. మ. క. 1. 45 పొ. 19 పం.

విశే. (క. త. చిట్టు) చిన్నది, పిన్నది.

సీ. చిట్టికుంకుమబొట్టుఁ బెట్టు నెన్నుదుటికిఁ గెంపారు పూఁత చెంద్రంపు బొట్టు. వైజ. 3. 72.

కం. పుట్టకయ తొల్లి యెక్కడ, నిట్టివి నేర్చె తని చూప ఱెల్లను జెక్కుల్, ముట్టుచు లాలింపఁగ నా, చిట్టికలికి చిందులాడు క్షితిపతిఁ దడవన్. కళా. 6. 201.

ఉదా : చిట్టిగారె మొ.

జ : చిట్టంటు చేఁతలు, చిట్టంటులు, చిట్టటుక, చిట్టడవి, చిట్టడుగు, చిట్టడుగు కత్తెర, చిట్టాడు, చిట్టాముదము, చిట్టితాళము, చిట్టిమట్టాకు, చిట్టీదుఁ, చిట్టీడ, చిట్టుడుకు, చిట్టుములు, చిట్టూట, చిట్టూడి, చిట్టెలుక, చిట్టేలకి మొ.

చిట్టితాళము – చిటితాళము.

ద్వి. అట్టిద కాం కంచు నప్పుడు నంబి, చిట్టితాళము వేసి చేయెత్తి మ్రొక్కె. పండితా. మహిమ. 289 పొ.

చిట్టిమట్టాకు వి. (చిట్టి + మట్ట + ఆకు) చిన్న తాటిమొక్క యొక్క ఆకు (వా.).

చిట్టియము – చిట్టెము (శ. ర.).

చిట్టీఁత – చిట్టీఁదు (బ్రౌ.).

చిట్టీఁదు వి. (చిట్టి + ఈఁదు) చిట్టీఁత చెట్టు.

కం. వెలివాడకుఁ గడుఁ జేరువ, సెలయేటికిఁ బొరువు తాళ్లుఁ జిట్టీఁదుఁలు నా, వలఁ దఱుచు భద్రకాళీ, నిలయంబది లెస్స నీకు నెలవు వసింపన్. శివరా. 3. 100.

చిట్టీడ వి. (చిట్టి + ఈడ) చిన్నజాతి ఈడ, క్షుద్ర రక్త నారంగము (వృ. వి., శ. ర.).

చిట్టు వి. తవుడు గలిపిన సన్నని ఊఁక (శ. ర., బ్రౌ.).

చిట్టుడుకు వి. (చిట్టి + ఉడుకు) కొంచెముగా నుడుకుట.

సీ. ఉరము గంధంబు చిట్టుడుకు వట్టినఁ బొంగి యందు దుమారమై యావు లెగసె. పి. శకుం. 3. 176.

విశే. కవోష్ణము, కొంచెము వెచ్చనైనది.

చం. ... కలకంఠి కంచు గీ,సిన గతిఁ జేరెలుంగు నను జిట్టుడుకుం గనునీరు సోనయై, చినుకఁగ నేడ్చి ... సారంగ. 3. 13.

చిట్టుడుకు నీళ్లు – బియ్యము ఉడుకు పట్టఁగానే తీసిన ఎసటి నీళ్లు, పొంగునీళ్లు (వా.).

చిట్టుము (మ్ము)లు వి. బ. (చిట్టి + ఉములు)

1. గర్భిణీ స్త్రీలకు అరుచివలన కలుగు చిన్న యుమ్ములు.

మ. ... ప్రమదార్ణో రాశి ఖేలన్నవో, త్కలికాభంగ పరంపరోపరి సముద్యత్పాండు డిండీర పం,క్తులు నాఁ జిట్టుము లుల్లసిల్లెఁ దఱు చైతోడ్తోఁ గురంగాక్షికిన్. మనుచ. 3. 120.

సీ. అల విధూదయహేతు వగు తూర్పు చూలాలు హువ్వన నుమియు చిట్టుమ్ము లనఁగ. విప్ర. 3. 28., విజ. వి. 3. 227., సుద. 2. 95.

2. గర్భిణులకుఁ గలుగు అరుచి.

గీ. చిట్టుము లనఁగఁ దదరుచి చెలఁగు ... ఆం. భా. 2. 109.

కం. చిట్టుములు పుట్టెఁ దాఁ గను, పట్టికి నిటమీఁద ధర్మపథముల నిటులం, బుట్టెడు నరుచి యటంచున్, గట్టిగ జనమునకుఁ దెల్పు కైవడి దితికిన్. దశా. 3. 106.

చిట్టూట వి. (చిట్టి + ఊట) చెమ్మ.

గీ. గ్రామ నికటంబు గాక దూరంబు గాక, చౌటి పొర గాక చిట్టూట చోటు గాక, వెల్లితల గాక క్రీఁబెద ల్వేసుపురుష, రాతిపోటును లేని బారాది నేల. విప్ర. 2. 18., సత్యభామా సాంత్వనము. 3. 92 పొ.

చిట్టూడి వి. (చిట్టి + ఊడి) ఒక జాతి కూరాకు (వృ. వి., బ్రౌ.).

చిట్టె(ట్టియ) వి. 1. (త. చిట్టై) ఒక విధమైన బట్ట యంచు.

సీ. కమ్మియం చన నంశుకాగ్రావయవ విశేష మొప్పుఁ దద్విశేషమ్ము చిట్టె, యన మీఱు ... ఆం. భా. 2. 153.

2. పట్టె, (తిలక) రేఖ.

వ. ... పెన్నుదురుల వలపులఁ గొలుపు జేగుఱు కావి బొట్టుల చిట్టెలును ... ప్రబంధ. 78.

3. బరువులు మోసికొని పోయెడి కఱ్ఱ, జడ్డి.

ద్వి. చేరి మూఁకలు గట్టి చిట్టెలు గట్టి, యెగదిగ రవముల పేలల్ల యనుచు. ద్వి. పంమ. 7. 516 పా. 8 పం.

4. వెదురు గనుపు (శ. ర.).

చిట్టెము వి. (త. చిట్టమ్) ఇనుము కాఁచుటలో రాయిగాఁ గట్టుకొన్న మసటు.

సీ. చిట్టెమం చనఁగను శింఘాణమై తోఁచు ... ఆం. భా. 2. 260. (ప్రాఁత ప్రతి పా.).

చిట్టెలుక(ల్క) వి. (చిట్టి + ఎలుక) చిన్నజాతి యెలుక, గిరిక.

సీ. చిట్టెల్కగములతోఁ జెలుములు వాటించుఁ బ్రియమున బావురుఁ బిల్లిగములు. హరిశ్చ. 2. 53., ఆం. భా. 2. 86.

చిట్టేలకి వి. (చిట్టి + ఏలకి) చిన్నజాతి ఏలకి, ఉపకుంచిక (వ్య. వి., శ. ర.).

చిట్లపొట్టులు వి. బ. బాలక్రీడా విశేషము.

వ. ... గుజగుజ రేకులు చింతపూవులు చిట్లపొట్టులును గుడుగుడు గుంచంబులు...భోజసుతా. 2. 9.

చిట్లపొట్ల(ట్లా)కాయ వి. బాలక్రీడా విశేషము.

సీ. చీకటి మొటికాయ చింతాకు చుణుదులు పులియాటలును చిట్లపొట్లకాయ. ప్రబంధ. 613.

సీ. చిట్లపొట్లాకాయ సిరసింగణావత్తి గుడుగుడు గుంచాలు కుందెనగుడి. కాళ. 3. 63. (చి. ని., శ. ర. పా.).

చిట్లు (టులు) అ. క్రి. (క. చిట్లిసు) 1. పగులు, బీఁటలువాఱు.

శా. ... పీపుల్ చిట్లిపోఁ గొట్టుచున్ ... శుక. 3. 277.

చం. చిటిలిన గందముం దళుకుఁ జెంపను వ్రేలు రుమాలు ... శుక. 1. 426.

గీ. పెటిలె బ్రహ్మాండ భాండంబు చిటిలె దిక్కులు ... కాలకూటవిషము, చిచ్చు విడువడి యంతంతఁ బెచ్చు పెరుఁగ. భీమ. 4. 61., యయా. 5. 149.

2. చెదరు.

గీ. ఏమఱమి దక్క నొండొకం డేల చోర, జనులఁ జిట్లంగ నడుచుట కనఘచరిత. భార. శాం. 5. 600. (చిట్లంగ నడుచు – చెదరఁగొట్టు).

చం. పటుతర విక్రమస్ఫురణఁ బాశుపతంబులు రెండుఁ బోరఁగాఁ, జిటిలిన విస్ఫులింగములఁ జిల్లులువోయె నభస్థలంబు ... శివరా. 1. 90.

3. మిక్కిలి కోపించు (శ. ర.).

వి. వృత్తాంతము, సమాచారము.

కం. ఇట్లయ్యిరువురుఁ దమలో, జట్లు వడసి కోర్కులక్కజంబుగ సఖు లీ, చిట్లెఱిఁగినఁ గార్యము తుది, నెట్లగునో యనుచు నుండ నింతటి లోనన్. భోజరా. 3. 209.

జ : చిటిలించు, చిటిలిపడు, చిటులుచు, చిట్లుకట్టె, చిట్లుకొఱవి.

చిట్లుకట్టె విశ. (చిట్లు + కట్టె) 1. శరుఁడు.

సీ. చిట్లుకట్టె యనంగఁ జెలఁగును శరుఁడు ... ఆం. భా. 3. 13.

2. మిక్కిలి కోపము గలవాఁడు (శ. ర.).

చిట్లుకొఱవి విశ. (చిట్లు + కొఱవి) - చిటచిటలాడెడు కొఱవి - తాపకారి, బాధకుఁడు.

సీ. పంచశరుం డొక ప్రళయకాల యముండు చిన్నపెంపుడు చిల్క చిట్లు కొఱవి. కలు. శ. 55.

చిడిపి – చిలిపి. విశ. 1. అల్పము, క్షుద్రము.

చం. ... రాజ్యముం, గొన నగునయ్య యిచ్చిడిపి కుఱ్ఱికి నీ కిది యేల యేను దీనన పితృదేవతాతిథి జనంబులఁ దృప్తులఁ జేయుచుండుదున్, జననుత దీనిఁ బ్రోచుటయె చాలుఁ దపస్వుల కేల సంపదల్. భార. ఆది. 7. 101.

సీ. ఉక్కువుఁడైన దామోదరు కఱపులు విని యొక్క చిడిపి గట్టునకుఁ జేసి,రి ... హరి. పూ. 7. 157.

2. పరుషము.

గీ. కొన్ని జీవులు చిడిపిటా ల్గొటికి బ్రదుకుఁ, గొన్ని నునుసోఁగ వెన్నెల క్రోలి పొదలు. నైష. 3. 140. (శ. ర. పా.).

చిడిముడి వి. 1. సంభ్రమము, తొందర.

ద్వి. చిడిముడిఁ దన పైఁట చెఱఁగుతోఁ గాళ్ల, తడి యొత్తి ... ద్వి. శ. సా. 1. 24 పా. 4 పం., ఆం. భా. 1. 140.

2. వ్యాకులత, కలఁత, క్షోభము.

ద్వి. సింహాసనంబుపైఁ జిడి ముడి తోడ, సింహ విక్రమశాలి చింతసేయుచును. ద్వి. శ. సా. 3. 100 పా. 1 పం.

కం. చాలఁ దదీయోక్తి మహీ,పాలకమణి తనదు చెవులఁ బఱపిన నిద్రా,వాలిక బలు నారసమై, చీలిక లొనరింప మిగులఁ జిడిముడితోడన్.

ఉ. బాల్యమునంద యీ శిశువు భాగ్య మిటుండఁగ నేమి చిత్తచాం,చల్యమునన్ ఘటించితినొ శాంభవ పాద సరోజ పూజ సాం,కల్యముఁ జెందకుండ నటు గాని యెడన్ మది కోర్కె కిట్టి వై,కల్యము పుట్టునే యని దగం గడుఁ బొక్కుచు నుండు నత్తఱిన్. చంద్రా. 3. 15, 16.

3. కోపము (చూ. చిడిముడిపడు).

4. ఈర్ష్య, ఓర్వలేని తనము.

వ. ... సకియా కామునకు రతియును గ్రోధునకు హింసయు లోభునకుఁ దృష్ణయుఁ బ్రాణనాయికలు వీరలకు నీ యెడం జిడిముడి లేకుండుట చోద్యంబు ... ప్రబోధ. 2. 69.

మూ ... తాసాం కథం ప్రియతమాన్నిత్యం రమయంతీ ఈర్ష్యాం న సంజనయసి. సం. ప్రబోధ. 88 పా.

జ : చిడిముడి పడు, చిడిముడి పాటు.

చిడిముడిప(వ)డు అ. క్రి. (చిడిముడి + పడు).

1. వేగిరపడు, సంభ్రమించు, త్వరపడు.

కం. అత్తఱి సురఖచరాదుల, చిత్తము లనిఁ జూచు వేడ్కఁ జిడిముడివడఁగా, నొత్తారువున నిరుదెఱఁగుల, యుత్తమ వీరులును దాఁక నుంకింపంగన్. భార. భీష్మ. 1. 151.

గీ. ఎవ్వ రెవ్వ రెఱింగింపవే మహాత్మ, చెవులు చిడిముడి పడియెడుఁ దివిరి వినఁగ. మార్క. 4. 122.

2. కలఁత నొందు, కళవళ పడు, భయ పీడితుఁడగు.

కం. అడిదముఁ బలకయునుం గొని, చిడిముడి వడకపుడు చిత్రసేనుం డుఱికెన్. భార. భీష్మ 3. 59.

వ. ... అయ్యన్నయుం దమ్ముండును వెఱఁగు పడియునుం జిడిముడి పడక ... భార. అర. 7. 144.

గీ. అరులు మన మీఁద నురవడి నరుగుదేర, నేము సిడిముడి పడుచుండ నిట్టు లనుట, యొప్ప దురిసిన పుండుల నుప్పు వెట్టె,దరయ దీనికి నిన్ను నే మందుఁ బార్థ. భార. ద్రో. 5. 358.

శ్లో. భయార్దితానా మస్మాకం వాచా మర్మాణి కృంతసి, వపన్ వ్రణే క్షార మివ క్షతానాం శత్రుకర్శన. సం. భార. ద్రో. 189. 16.

3. కోపపడు.

కం. నడతెంచి వడముడినిఁ గని, చిడిముడి పడి నన్నుఁ బరిహాసించెద వోరీ, యెడ తెఱుఁగక నా దృష్టిం, బడి తెటు వోయె దని వెంటఁ బడి వడి రాఁగన్. సమీర. 7. 127.

గీ. కంటి మా యయ్య రావలెఁగద యిదెవ్వఁ, డిందు నే నెత్తు వెలి పువ్వు చెత్తుకేలఁ, బట్టుకొనె నంచుఁ జిడిముడి పడుచుఁ గాఁపు, పడుచు వగలాఁడి యప్పు డప్పుజ్జఁ గదిసి. శుక. 1. 287.

చిడిముడిపాటు వి. (√ చిడిముడిపడు). 1. తొట్రుపాటు, సంభ్రమము.

చం. చిడిముడిపాటు పాదములఁ జెందఁగ ... ఉ. హరి. 6. 143.

సీ. ... ఒప్పు సంభ్రమ సంజ్ఞ యుత్తలంబు,

గీ. తమకము తహతహ తమి తత్తఱము చిడిముడి తరితీ పుత్తలమ్ము చిడిముడిపాటు, నాఁగ ... ఆం. భా. 1. 140.

2. కలఁత, కంగారు.

సీ.... దేవకి నీళ్లాడె రమ్ము రమ్మని భోజరాజు తోడఁ, జెప్పిన నాతఁడు సిడిముడిపాటుతోఁ దల్పంబుపై లేచి ... భాగ. 10 పూ. 148.

చం. కడువడి వీరధన్వుఁడు ద్రిగర్తులు వొంగఁగ ధృష్టకేతు విల్, నడిమికిఁ ద్రుంచినన్ మొగమునం దళుకొత్తెడు కెంపు సొంపుతోఁ, జిడిముడిపాటు లేక యతి శీఘ్రమునన్ ఘన శక్తి నాతఁ డెక్కుడు ముద మొప్ప నా నృపతిఁ గూలఁగ వైచె సురల్ నుతింపఁగాన్. భార. ద్రో. 3. 250.

3. చిరాకు, కోపము.

చం. కడఁక యొకింతలేని వలకాఁకలఁ గ్రాఁగుదు లోఁగి జాఁగవై, చిడిముడిపాటుతోఁ జెలులఁ

జెంతల జేరఁగనీక ... నీలా. 2. 103.

వ. ... చిడిముడిపాటు చూపుల నంకురించు జంకెనల వారించుచు ... మనుచ. 2. 61.

చిడుగు విశ. అల్పము.

కం. వెడ బడుగుం జడదారుల, చిడుగుం బోఁడుముఁ దిరుగఁ జేయుట యరుదే ... చంద్రా. 3. 35. (శ. ర. పా. 'చెడుగుం బోఁడుముల' ముద్రి.).

చిడుగుడు వి. బాలక్రీడా విశేషము.

(మరుద్వ్యాలజాలము) సీ. కొదమ తుమ్మెద గుంపు రొదలచేఁ దెలితేనె చెమట గ్రమ్మఁగఁ బాటి చిడుగు డాడి. చంద్రా. 1. 41.

సీ. ... చిడుగుడు మెకమాట చిల్లకట్టె, దాఁగిలి మూఁతలు ... హంస. 3. 146., కాశ. 3. 33.

చిడుగుడు పరువులు – చిడుగుడు వి. బ. బాలక్రీడా విశేషము.

మహాస్రగ్ధర. సిరిసిరి గన్నాలవత్తుల్ చిడుగుడు పరువుల్ చిందరాటల్ మొదల్గా, సరివాండ్రం గూడి యాడెన్ జనవరసుతుఁ డా శైశవ క్రీడ యందున్. ఇందు. 2. 18.

చిడుము వి. గజ్జి, ఖర్జువు.

ద్వి. చిడుము *గోఁకుచు జరఁ జిక్కినట్లుండి. ద్వి. హరిశ్చ. ఉ. 1253 పం.

సీ. ... గజ్జి చిడుము నా ఖర్జువు చెలఁగును...ఆం. భా. 2. 129.

చిత సం. వి. ఆ. స్త్రీ. 1. చితి, సొద. 2. ప్రోగు.

చితచిత – చిదచిద (బ్రౌ. వా.).

చితము సం. విశ. (అ. ఆ.అ.) 1. సంచితము, కూడఁబెట్టబడినది, ప్రోగుసేయఁబడినది. 2. సంపాదితము, గడింపఁబడినది. 3. ఛన్నము, కప్పఁబడినది. 4. వ్యాప్తము. 5. ఖచితము, చెక్కఁబడినది.

చితాచూడకము సం. వి. అ. న. చిత, సొద.

చితి సం. వి. ఇ. స్త్రీ. 1. సొద. 2. ప్రోగు, రాశి; సమూహము. 3. ప్రోగుచేయుట. 4. చిత్తు, స్వయం ప్రకాశమగు చైతన్యము, జ్ఞానము.

చితిక సం. వి. ఆ. స్త్రీ. 1. రాశి, ప్రోగు. 2. చితి, సొద. 3. కటిశృంఖల, మొలత్రాడు, మొలనూలు

చితుకు – చిదుకు^{1} అ. క్రి. 1. నలఁగు (శ. ర.).

(వ్యవ.) అల్లము చితుకఁ గొట్టి రసము దీయుదురు. వానిని చితుకఁ గొట్టినారు.

2. (కుఱుపు లోనగునవి) పగులు.

(వ్యవ.) పిండి కట్టిన యెడలఁ గుఱుపు చితుకును.

చిత్త వి. (సం. చిత్రా. ప్రా. చిత్తా) 1. చిత్రానక్షత్రము. 2. చిత్తకార్తె. (ఈ కార్తెలో సూర్యుఁడు చిత్త యందుండును)

చిత్తజల్లు–చిత్తకార్తెలో కురియు దబ్బాటు వాన (ఇది ఇంచుక సేపు దట్టముగా కురిసి వెంటనే వెలియును).

శా. ... కప్పె విల్, మ్రోయం బెల్లగు చిత్తజల్లు గతిగాఁ గ్రొవ్వాఁడి బాణంబులన్. భా. రా.యు. 1052. (చిత్తజల్లుగతిగాన్ :- దట్టముగా. సాంద్రముగా అని భావము).

గీ. ... వెండికట్ల, యినుప గునపంబులో యనఁ దనరి కురిసె, నెంతయును జిత్తజల్లుగ నేదు ముండ్లు. కళా. 6. 8., భాను. 3. 62.

జ : చిత్తడి^{2}, చిత్తటి.

చిత్తగించు అ. క్రి. (సం. చిత్తమ్. క. చిత్తయిసు) మనసుంచు, అవధరించు.

ఆ. తెలిసినంత నేను దెలిపెద సంక్షేప, మునను జిత్తగించి వినుము తెలియ ... భాగ. 5. 2. 16.

ఆ. ఓ కుమార నీకు నొక కథ చెప్పెద ... వినుము చిత్తగించి యనఘ చరిత. వాసిష్ఠ. 3. 89.

స. క్రి. 1. స్మరించు, తలఁచు.

గీ. తలఁపకుము మాత్స్య పురమున దైన్యపడుట, బుద్ధిసేయకు భీష్మాది యుద్ధతంత్ర, మారయంగ యుద్ధంబు గాదందుఁ బుట్టు, కీడు మే లేమియును జిత్తగింప కుండు. భార. అశ్వ. 1. 116.

ఉ. తమ్ముఁడ నీవు వచ్చిన కతమ్మున మా హృదయమ్ములోని తాప మొక్క కొంత డిందుపడి ప్రాణము నిల్చె భవత్సఖుండు సేమమ్మున నున్న వాఁడె యొక మాటయిన న్మముఁ జిత్తగించునో, నెమ్మది దేగ వేఁటకును నెక్కొను చిత్తముతోఁ జరించునో. భోజరా. 3. 245., రుక్మాం. 1. 13., భార. విరా. 1. 181.

2. ఆలోచించు.

ఆ. విన్నకన్న కొన్ని వింత లెంతయు మీకుఁ, దెలుప వలయుఁ గానఁ దేటపడఁగ, విన్నవించినార మిన్ని యాకర్ణించి, కొంచె మనక చిత్తగించ వలయు. కృష్ణ. 2. 139.

గీ. ఆత్మబుద్ధియె కడు సుఖం బన్నిటికిని, జెలఁగి గురుబుద్ధి కొంత విశేష మఱయుఁ, బరుల బుద్ధి వినాశంబు పఱఁగఁ జేయు, స్త్రీల బుద్ధులు ప్రళయముల్ చిత్తగింప. కుచేల. 1. 115.

3. చిత్తమునకుఁ దెచ్చుకొను. (- దయతోఁగాని అవధానముతోఁగాని - విను, చూచు మొ.)

కం. పౌరుల వృత్తాంతంబులు, చారులచేఁ జిత్తగింప సమయం బని దా, వారకుఁడు చెప్ప విని రఘు, వీరుఁడు పిలిపింప వచ్చి వినమితు లైనన్. జై. భా. 6. 23.

కం. ... శ్రీకృ,ష్ణుని యద్భుత కర్మంబులు, విని పింతుం జిత్తగింపు విమల చరిత్రా. భాగ. 10 ఉ. 830.

(వ్యవ.) ఈ యుత్తర మొకసారి చిత్తగింపుఁడు.
,, ఈ నగ చిత్తగించి వెల నిర్ణయింపుఁడు.
,, శ్రీరాములు మొదలు చిత్తగించువఱకు — మొదటి నుండి తుదవఱకు.

చిత్తజుఁడు సం. వి. అ. పుం. — చిత్తమునఁ బుట్టువాఁడు — మనోభవుఁడు, మన్మథుఁడు.

ఇశ్లే : చిత్తభవుఁడు, చిత్తసంజాతుఁడు మొ.

చిత్తడి¹ వి. (చిఱు + తడి?) కొంచెము తడి.

సీ. సిందూర తిలకంబు చెమట చిత్తడి దాఁకి యలికభాగంబునం దసలుకొనఁగ. కాశీ. 1. 90.

ద్వి. కొడుకును నమ్మలిఁ గూడి వెన్ దగిలి, వడి వచ్చుచున్న యా వాయుదేవుఁడు ... గమన వేగంబునఁ గలయంగఁ బొడము, చెమటచిత్తడి పొడసేయుచుఁ బొలయ. రం. రా. ఉ. 93 పొ. 27 పం.

వ. ... అంతర్గత కనీనికలై దూషికా దూషితాస్రనిసృతిం జెక్కులం జిత్తడి గొలుపుచు దూరిత స్నైగ్ధ్యంబులై వెలి కుఱికిన కన్నులును ... కవిక. 5. 110., పంమ. 3. 216., విజ. వి. 3. 219.

చిత్తడి² (చిత్త + తడి) వి. చిత్తకార్తెవాన.

సీ. చిత్తజ రాజ్యాభిషేకాంబువుల మాడ్కి జల్లుగాఁ జెమట చిత్తళ్లు గురియ. అహ. 3. 105.

చిత్తప్రసాదనము సం. వి. అ. న. (యోగ) మైత్రి మొదలగు సాధనములవలన చిత్తమునకుఁ బ్రసన్నత కలిగించుకొనుట (సుఖవంతులయెడ మైత్రియు దుఃఖితులయెడ కరుణయు పుణ్యాత్ములయెడ ముదితయు (— సంతోషమును) పాపాత్ముల యెడ ఉపేక్షయును భావించు వారలకు శుక్లధర్మము (— సత్త్వగుణము) జనించును. సత్త్వగుణము వలన చిత్తము ప్రసన్నత నొందును).

చిత్తము సం. వి. అ. న. 1. అంతఃకరణము, మనస్సు 2. ప్రజ్ఞ (కే. వి.). 3. (వేదాంత) అంతఃకరణ వృత్తి విశేషము.

నీ చిత్తము నా భాగ్యము—నీ దయ నా యదృష్టము.

మ. ... జ,వ్వని నీచేతివి నాదు దేహమును జీవంబున్ వృథా మాట లే,లనె నీ చిత్తము నాదు భాగ్య మిఁక నీళ్ల న్మించినం జాల ము ,చిన నీవే మఱియొం డెఱుంగ నిదియే సిద్ధంబు ముమ్మాటికిన్. దశా. 2. 340.

చిత్తర వి మత్స్య విశేషము. హంస. 4. 187.

చిత్తరము వి. (సం. చిత్రమ్) ఆశ్చర్యము, అద్భుతము (గ్రా.).

విణ. ఆశ్చర్యకరము.

సీ చిత్తరుల్ ఘటియించెఁ జిత్తరం బగు లీల నందంద యొక చాన యుంద మాన. ఇందు. 5. 20.

చం. సరిగ మెఱుంగు బంగరపు జందుర కావి పటంబు లూడ్చి చి,త్తరముగఁ జల్వపావడలు దాల్చి బయల్పడు గుబ్బచక్కవల్, కరముల గప్పి కొంచుఁ గుతుకంబునఁ దోయముఁ జొచ్చి రయ్యెడన్. దశా. 9. 329.

చిత్తరించు స. క్రి. (√ చిత్తరు) చిత్రించు, చిత్తరువు వ్రాయు.

(లింగమూర్తి) ద్వి. మత్తిల్లు పండితమల్లుచతులను, జిత్తరించినమాడ్కి జిలిబిలిపోవ. పండితా. దీక్షా. 60 పొ.

చిత్తరు(వు) వి. (సం. చిత్రమ్. ప్రా. చిత్తం).

1. పటాదులందు వ్రాసిన రూపము, చిత్రిత ప్రతిమ.

ఉ. తత్తఱపాటుతోడఁ గనుఁదమ్ముల డాలు దిగంతరంబులం, జిత్తరు నింప లేఁజెమట చేల కుచంబుల

పొంత జాఱ నా, బిత్తరి మ్రానుపా టొదవ ... చంద్ర. 3. 124.

ఉ. ... అ,చ్చెరువ కంబముం గదిసి చిత్తరువో కరువో యనంగ గం,డారపు బొమ్మవోలె నచటం గద లించుక లేక యుండఁగన్. ఉ. హరి. 1. 60.

గీ. ఎనయఁ జేతన నంది దా నెవ్వఁ డయ్యె, నరయ నెవ్వఁడు మింటఁ జిత్తరువు వ్రాసె, బీజమున నుండి వృక్షంబు బెరసినట్లు, జగము నే యణువందు నిశ్చలత నుండు. వా. రా. 2. 125., కవిక. 3. 69.

2. చిత్రములు వ్రాయుట కుపయోగించు పటము మొ.

కం. కరువున గండరువునఁ జి, త్తరువున నిన చంద్ర రుచులఁ దారల రుచులన్, హరి హర ధాత్రాదులకీ, హరిణము సరిరూపు వడయ నలవియె యెందున్. భా. రా. అర. 2. 33.

సీ. గోపికా రమణులఁ గూడుక క్రీడించు, శ్రీకృష్ణు వ్రాసిన చిత్తరువులు. దశా. 9. 385.

విణ. చిత్రము, ఆశ్చర్యకరము.

గీ. అంతిపుర మేఁగి మజ్జనం బాడి వేఁటఁ, బోవు తఱి డేగపదనుగ భోజనంబు, సేసి యాఖేట విహరణోచితము గాఁగఁ, దత్తఱంబునఁ గై సేసి చిత్తరువుగ. సారంగ. 1. 78.

జ : చిత్తరించు.

చిత్తఱి వి. (చిత్త + తఱి) వర్షాకాలము.

సీ. కారు చిత్తఱి తొలుకారు తొలుకరి నా వర్షర్తు సంజ్ఞలై పరఁగుచుండు. ఆం. భా. 1. 86. (బ్రౌ. పా.).

చిత్త విక్షేపము సం. వి. అ. పుం. 1. చిత్తము చెదరుట. 2- చిత్తమును చెదరఁగొట్టునది-యోగమున కంతరాయములైన వ్యాధి మొదలగు తొమ్మిదింటిలో నేదే నొకటి [వ్యాధి, అసమర్థత, సంశయము, ప్రమాదము (– సమాధి సాధనములను ఏమఱి యుండుట), ఆలస్యము (–సోమరితనము), విషయ తృష్ణ, విపరీత జ్ఞానము, సమాధి భూమిక నొందకుండుట, పొందిన సమాధి యందు చిత్తము స్థిరముగా నుండకుండుట. ఇవి యోగమునకు విఘ్నకారములు].

చిత్త విప్లవము సం. వి. అ. పుం. – చిత్తమునకు నిలుకడలేమిని కలిగించునది. – 1. ఉన్మాదరోగము. 2. చిత్తము యొక్క అనవస్థానము, చిత్తము స్థిరముగా లేకుండుట.

చిత్త విభ్రమము సం. – చిత్త విప్లవము.

చిత్త వృత్తి సం. వి. ఇ. స్త్రీ. 1. చిత్తము యొక్క వ్యాపారము. 2. (వేదాంత) చిత్తము విషయాకారముగ పరిణమించుట.

చిత్త సమున్నతి సం. వి. ఇ. స్త్రీ. చిత్తముయొక్క ఔన్నత్యము, మానము (కల్ప).

ఇశ్లే : చిత్తోన్నతి మొ.

చిత్తాభోగము సం. వి. అ. పుం. చిత్తము ఏకాగ్రముగా నుండుట, చిత్తము ఒకదాని యందే స్థిరముగా నుండుట; చిత్త పరిపూర్ణత.

చిత్తి సం. వి. ఇ. స్త్రీ. 1. జ్ఞానము. 2. (వేదాంత) చైతన్యము.

చిత్తిని వి. (సం. చిత్రిణీ. ప్రా. చిత్తినీ) చిత్రిణి.

ఉ. అన్నువ యైన కౌను గుటిలాలక పంక్తియుఁ జెన్నుమీఱఁగా, వన్నెలు గట్టుఁ బచ్చ మరువంబులునుం దుఱుమంగ నేర్చు మా, ఱున్నెడఁ గన్నులార్చు సురతోద్ధతి నేర్పరి యల్పభుక్తి తాఁ, దిన్నని మాటలాడుఁ గడుఁ ద్రిమ్మరి చిత్తిని చిత్త విక్రియన్. ద్వా. 1. 216.

చిత్తు^{1} వి. 1. తరువాత దిద్ది చక్కఁబఱచుటకై వ్రాసిన మొదటి వ్రాఁత. 2. మొదట గుణించుకొను లెక్క (శ. ర.).

చిత్తు^{2} – చిదుగు వి. సమిధ.

కం. ధుత్తూర ప్రసవము గతి, నత్తుగడన్ హేమనాళ మలరించి కడున్, జిత్తులు దర్భలు నమరిచి, యత్తఱి బెడిదముగ జ్వాల లల్లాడు తఱిన్. శ్రీరం. మా. 8. 28. (ప్రయోగాంతరము కనఁబడ లేదు).

చిత్తు^{3} సం. విణ. (త్) 1. ప్రోగుచేసిన వాఁడు (పుష్పచిత్తు మొ.) 2. చయనము చేసిన వాఁడు (అగ్నిచిత్తు మొ.) వి. త్. స్త్రీ. 1. జ్ఞానము, ఎఱుక. 2. (వేదాంత) చైతన్యము. జ్ఞానరూప మగు ఆత్మ.

చిత్తేశుఁడు సం. వి. అ. పుం. 1. మనోనాయకుఁడు, భర్త.

మ. వ్రతముల్ దేవ గురు ద్విజన్మబుధసేవల్ దాన
ధర్మాదులున్, గతజన్మంబుల నీశ్వరున్ హరి
జగత్కల్యాణుఁ గాంక్షించి చే,సితి నేనిన్ వసుదేవ
నందనుఁడు నా చిత్తేశుఁ డౌఁ గాక ని,క్షితులై
పోదురు గాక సంగరములోఁ జేదీశముఖ్యాధముల్
భాగ. 10 పూ. 1705.

2. భక్తజనము దైవమును దాసజనము ప్రభుజనమును హెచ్చరించు నపు డుపయోగింపఁ బడును (ఇది తెనుగు గ్రంథముల యందే కనఁబడుచున్నది).

సీ. ఒడయ చిత్తేశ నా యుసికిని మజ్జనం బాడి
శివార్చన మాడబేకు. కాళ. 1. 35.

సీ. పంచమ స్వరమునఁ బద్మాక్షి యొక్కతె యవ
ధారు చిత్తేశ యనుచుఁ బలుక. వి. పు. 1. 18.

మ. తపనీయాంకిత వేత్రముల్గొని ప్రజ న్దట్టించి
చిత్తేశ దే,వ పరాకెచ్చరికంచు భూపతులు సేవా
వృత్తిమై మ్రోల ... ఉదయనోదయము.
5. 116.

సీ. చిత్తేశ చూడు మీ చిన్నారి పొన్నారి కేకినీ
లాస్యము లీక్కరవాణి. చంద్ర. 3. 148. (చిత్తేశుముద్రి.).

చిత్య సం. వి. అ. స్త్రీ. చితి, సొద.

చిత్యము సం. విశే. (అ. ఆ. అ.) 1. ప్రోగుచేయఁదగినది (పుష్పాది). 2. సంస్కరింపఁదగినది (అగ్ని). వి. అ. న. మృతక చైత్యము (గోరీ మొ.).

చిత్ర సం. వి. ఆ. స్త్రీ. 1. ఒకానొక నక్షత్రము. 2. మూషికపర్ణి, ఎలుకజీడి (వృ. వి.). 3. సుభద్ర, గుమ్మడి (వృ. వి.). 4. దంతి (వృ. వి.). 4. పిన్నపాఁపర (వృ. వి.). 6. బుడమ (వృ వి.). 7. మంజిష్ఠ (వృ. వి.).

చిత్రకంఠము సం. వి. అ. పుం. పలురంగుల కంఠము గలది — కపోతము; గువ్వ.

చిత్రకంబళము సం. వి. అ. పుం. రత్నకంబళము, పలువన్నెలు గల కంబళి.

చిత్రకము సం. వి. అ. పుం. 1. పులి. 2. చిఱుతపులి. 3. చిత్రమూలము (వృ. వి.). 4. ఆముదపుఁజెట్టు. 5. గుమ్మడి (వృ. వి.). న. తిలకము, బొట్టు.

చిత్రకరుఁడు సం. విశే. (అ. ఈ. అ.) 1. చిత్తరువులు వ్రాయువాఁడు. 2. అద్భుత కార్యములు చేయువాఁడు; వి అ. పుం. రంగాజీవుఁడు, విశ్వకర్మకు శూద్ర స్త్రీయందు పుట్టిన సంకరజాతివాఁడు (కల్ప).

చిత్రకర్మము సం. వి. న్. పుం. తినాసము (వృ.వి.). న. 1. చిత్తరువువ్రాఁత. 2. ఆశ్చర్యకర కృత్యము. 3. ఆలేఖ్యము, చిత్తరువు (విల్యమ్సు).

చిత్రకర్ముఁడు సం. విశే. (న్. న్, ఆ. న్.) 1. చిత్తరువు పనివాఁడు. చిత్తరువులు వ్రాయువాఁడు. 2. అద్భుత కార్యములు చేయువాఁడు.

చిత్రకాయము సం. విశే. (అ. ఆ. అ.) చిత్రమగు శరీరము గలది. వి. అ. పుం. 1. పెద్దపులి. 2. చిఱుతపులి.

చిత్రకారుఁడు సం. — చిత్రకరుఁడు.

చిత్రకుఁడు సం. విశే. (అ. ఆ. అ.) చిత్రకరుఁడు, చిత్తరు పనివాఁడు.

చిత్రకూటము సం. వి. అ. పుం. ప్రయాగ సమీపమున నున్న యొక పర్వతము.

చిత్రకృత్తు సం. విశే. (త్) 1. చిత్తరువు వ్రాయువాఁడు. 2. ఆశ్చర్యకర కృత్యములు చేయువాఁడు. వి. త్. పుం. 1. చిత్రకరుఁడు. 2. తినాసము (వృ. వి.).

చిత్రకోలము సం. వి. అ. పుం. ఒకజాతి బల్లి.

చిత్రక్రియ సం. వి. ఆ. స్త్రీ. 1 చిత్తరువుపని 2. అద్భుత కృత్యము.

చిత్రగంధము సం. వి. అ. న. హరిదళము.

చిత్రగుప్తుడు సం. వి. అ. పుం. యముని యొద్ద జీవుల పాపపుణ్యముల లెక్క వ్రాయువాఁడు.

చిత్ర జల్పము సం. వి. అ. పుం. 1. చిత్రమైన సంభాషణము. 2. హృదయమున కోప ముంచుకొని తీవ్రోత్కంఠతో ఖండితా నాయిక మొదలగువారు అనేక భావములు కలుగునట్లు పలుకు వాక్యము.

చిత్రతండుల సం. వి. ఆ. స్త్రీ. వాయు విడంగము (వృ. వి.).

చిత్రతండులము సం. వి. అ. న. – చిత్రతండుల.

చిత్రత్వక్కు (చము) సం. వి. చ్. పుం. భూర్జ వృక్షము, బుజపత్రిక (వృ. వి.).

చిత్రదండము సం. వి. అ. పుం. కంద (వృ. వి.).

చిత్రదేవి సం. వి. ఈ. స్త్రీ. మహేంద్ర వారుణి, పెద్ద పాఁపర (వృ. వి.).

చిత్రనేత్ర సం. – చిత్రలోచన.

చిత్రపటము సం. వి. అ. పుం. చిత్తరువున్న పటము (వాచ.).

చిత్రపక్షము సం. విశ. (అ. ఆ. అ.) చిత్రమగు ఱెక్కలు గలది. వి. అ. పుం. తిత్తిర, తీతువుపిట్ట. (వాచ.).

చిత్రపత్త్రి సం. వి. ఈ. స్త్రీ. నీరుపిప్పలి (వృ. వి.).

చిత్రపత్త్రిక సం. వి. ఆ. స్త్రీ. 1. చిత్రపర్ణి, కోలపొన్న (వృ. వి.). 2. ద్రోణపుష్పి, తుమ్మి (వృ. వి.).

చిత్రపద సం. వి. ఆ. స్త్రీ. 1. గోధాపది, హంసపది, చెప్పుతట్టు చెట్టు. 2. (ఛంద.) ఒకానొక వృత్తము.

చిత్రపర్ణి సం. వి. ఈ. స్త్రీ. 1. పృశ్నిపర్ణి, కోలపొన్న (వృ. వి.). 2. నీరుపిప్పలి (వృ. వి.). 3. మంజిష్ఠ (వృ. వి.).

చిత్రపాద సం. వి. ఆ. స్త్రీ. శారిక, గోరువంక.

చిత్రపిచ్ఛకము సం. వి. అ. పుం. – చిత్రమగు పురి గలది - నెమిలి (వాచ.).

చిత్రపుష్పి సం. వి. ఈ. స్త్రీ. అగలుపొంటి, ఉలు బొద్ది, పాఠ (వృ. వి.).

చిత్రపృష్ఠము సం. వి. అ. పుం. కలవింకము, ఊఁర పిచ్చుక.

చిత్రఫల సం. వి. ఆ. స్త్రీ. 1. దోస (వృ. వి.). 2. బుడమ (వృ. వి.). 3. లింగదొండ (వృ. వి.). 4. పెద్దపాఁపర (వృ. వి.). 5. వార్తాకి, ములక (వృ. వి.). 6. కంటకారి, వాఁకుడు (వృ. వి.).

చిత్రఫలకము సం. వి. అ. న. 1. చిత్తరువు వ్రాసిన పలక. 2. ఒక జాతిచేఁప.

చిత్రఫలము సం. వి. అ. పుం. ఒక జాతి చేఁప.

చిత్రబర్హము సం. వి. అ. పుం.—చిత్రమగు పురిగలది. -- నెమిలి

చిత్రభాను సం. వి. ఉ. పుం. ఒక సంవత్సరము.

చిత్రభానువు సం. విశ. (ఉ.) చిత్రమగు కాంతి గలవాఁడు. వి. ఉ. పుం. 1. అగ్ని. 2. సూర్యుఁడు. 3. భైరవుడు. 4. చిత్రమూలము (వృ. వి.). 5. జిల్లేడు (వృ. వి.). (ద్వి.) అశ్వినీ కుమారులు.

చిత్రభేషజ సం. వి. ఆ. స్త్రీ. కాకోదుంబరిక, కాకి మేడి (వృ. వి.).

చిత్రము సం. విశ. (అ. ఆ. అ.) 1. ఆశ్చర్యకరమైనది. 2. కర్బురము. 3. నానావిధమైనది. 4. మనోజ్ఞమైనది. వి. అ. పుం. 1. ఆముదపుఁ జెట్టు. 2. అశోకము (వృ. వి.). 3. చిత్రమూలము (వృ. వి.). న. 1. ఆశ్చర్యము. 2. చిత్తరువు, ఆలేఖ్యము. 3. కర్బురవర్ణము. 4. తిలకము, బొట్టు. 5. ఆకాశము. 6. ఒక విధమగు కుష్ఠము. 7. శబ్దచిత్రముగాని అర్థ చిత్రముగాని ఉభయ చిత్రముగాని యగు కావ్యము.

చిత్రమూలము సం. వి. అ. పుం. ఓషధి విశేషము.
సీ. ... పిల్లడ్గు చిత్రమూలము నల్లతీఁగె కోలాకు పొన్న. హంస. 4. 10.

చిత్రమృగము సం. వి. అ. పుం. దుప్పి.

చిత్రమేఖలము సం. వి. అ. పుం. నెమిలి.

చిత్రయోధి సం. విశ. (న్. నీ. న్.) చిత్రముగా యుద్ధము చేయువాఁడు. వి. న్. పుం. 1. అర్జునుఁడు. 2. అర్జునము, మద్ది (వృ. వి., వాచ.).

చిత్రరథుఁడు సం. వి. అ. పుం. 1. సూర్యుఁడు, 2. ఒకానొక గంధర్వరాజు (కశ్యపునికి ముని యను దానియందు పుట్టినవాఁడు). 3. ఇంద్రుఁడు (వై. ని.).

చిత్రల సం. వి. ఆ. స్త్రీ. 1. గోరక్షతుంబి, కుండానుగు (వృ. వి.). 2. ఆఁడుమేఁక (వై. ని.).

చిత్రలత సం. వి. ఆ. స్త్రీ. పలురంగులు గల లత - మంజిష్ఠ, మంజిటి (వృ. వి.).

చిత్రలము సం. విశ. (అ. ఆ. అ.) పలు రంగులు

గలది. వి. అ. పుం. 1. కర్బురవర్ణము. 2. అలాబూవృంతము, సొఱకాయ తొడిమ (వై. ని.).

చిత్రలిఖితము సం. విణ. (అ. ఆ. అ.) 1. చిత్రపటమున వ్రాయఁబడినది. 2. చిత్రముగా వ్రాయఁబడినది.

చిత్రలేఖ సం. వి. ఆ. స్త్రీ. 1. చిత్తరువు, బొమ్మ (విల్యమ్సు). 2. కుంభాండుని కూఁతురు, ఉషయొక్క చెలికత్తె. 3. ఒకానొక యప్సరస. 4. (ఛంద.) ఒకానొక వృత్తము.

చిత్రలేఖకుఁడు సం. విణ. (అ. ఖికా. అ) చిత్తరువు వ్రాయువాఁడు.

చిత్రలేఖ(ఖి)ని సం. వి. ఈ. స్త్రీ. చిత్రకారుని తూలిక, కుంచె.

చిత్రలోచన సం. వి. ఆ. స్త్రీ. శారిక, గోరువంక.

చిత్రవదాలము సం. వి. అ. పుం. పాఠీనము, కొఱమీను (వాచ.).

చిత్రవధ(ము) సం. వి. అ. పుం. విఱుచుట పొడుచుట మున్నగువానిచే మిగుల బాధపెట్టి చంపుట.
వ. ... అట్టి చిత్రవధం జూచి ... భార. ఆది. 6. 216.

చిత్రవాజము సం. వి. అ. పుం. పాలపిట్ట (వై. ని.).

చిత్రవిచిత్రము సం. విణ. (అ. ఆ. అ) 1. మిక్కిలి ఆశ్చర్యకరమైనది. 2. పలురంగులు కలది. 3. నానావిధ రూపములు గలది (విల్యమ్సు).

చిత్రవీర్యము సం. వి. అ. పుం. ఎఱ్ఱాముదపుఁజెట్టు.

చిత్రశిఖండి సం. వి. న్. పుం. సప్తర్షులలో నెవఁడేని యొకఁడు.
శ్లో. మరీచి రంగిరా అత్రిః పులస్త్యః పులహః క్రతుః, వసిష్ఠ శ్చేతి సప్తైతే జ్ఞేయా శ్చిత్రశిఖండినః. భరతః (కల్ప.).

చిత్రశిఖండిజుఁడు సం. వి. అ. పుం. బృహస్పతి.

చిత్రశీర్షకము సం. వి. అ. పుం. ఒకానొక కీటకము.

చిత్రసర్పము సం. వి. అ. పుం. మాలుధానము, ముఱ్ఱుఁబాము.

చిత్రహస్తము సం. వి. అ. పుం. మల్లయుద్ధమందలి యొకరీతి చేతిపట్టు.

చిత్రాంగద సం. వి. ఆ. స్త్రీ. 1. ఒక అప్సరస. 2. అర్జునుని భార్యలలో నొకతె. (ఈమె మణిపుర రాజగు చిత్రవాహనుని కూఁతురు. బభ్రువాహనుని తల్లి).

చిత్రాంగదుఁడు సం. వి. అ. పుం. 1. శంతనునకు సత్యవతియందు పుట్టిన యొక చంద్రవంశపు రాజు. 2. బ్రహ్మపాదమున పుట్టిన చిత్రగుప్తాదులు మువ్వురిలో నొకఁడు (ఇతఁ డధోలోక విచారకుఁడైన క్షత్రియుఁడు). 3. ఒకానొక గంధర్వుఁడు.

చిత్రాంగము సం. విణ. (అ. ఆ., ఈ. అ.) చిత్రమగు శరీరము గలది. వి. అ. పుం. 1. ఎఱ్ఱ చిత్రమూలము (వృ. వి.). 2. ఒకానొక క్రూరజంతువు (వై. ని.). న. 1. హారదళము. 2. హింగుళము, ఇంగిలీకము.

చిత్రాక్షి సం. వి. ఈ. స్త్రీ. శారిక, గోరువంక (త్రి. ని.).

చిత్రాక్షుపము సం. వి. అ. పుం. ద్రోణపుష్పి, తుమ్మి (వృ. వి., వాచ.).

చిత్రాటీరుఁడు సం. వి. అ. పుం. 1. చంద్రుఁడు. 2. ఘంటాకర్ణుఁ డను నొక శివానుచరుని నైవేద్యము కొఱకు చంపఁబడిన మేఁక నెత్తుటి బిందువులచేత చిహ్నిత మగు నొసలు గల యొకానొక శైవుఁడు.
శ్లో. చిత్రాటీరో విధౌ భాల మకితం యేన తత్ర చ, ఘంటాకర్ణోపహారాయ హత ఛాగాస్ర బిందుభిః (మే. ని., హేమ. ని).

చిత్రాన్నము సం. వి. అ. న. నానా వర్ణములు గల అన్నము (పులగము, పులిహోర మొ.) యాజ్ఞ. ఆచా. 304.

చిత్రాయసము సం. వి. అ. న. తీక్ష్ణలోహము, ఉక్కు.

చిత్రాసనము సం. వి. అ. న. జపము చేయునపుడు కూర్చుండుట కుపయోగించు చిత్రవర్ణము గల ఆసన విశేషము

చిత్రించు సం. స. క్రి. 1. చేయు, కావించు
సీ. చారు శృంగారరసము తేట నింతిగా నించు విల్తుండు చిత్రించినట్లు. మార్క. 3. 93.
కం. పుత్రవతి వైతి వని భూ,పుత్రిక నగ్గించి సేరు

ఘనఁ బ్రసవవిధుల్, చిత్రించి మునికి మౌని కళత్రము లెఱిఁగింప వటువులం బనుచుటయున్. జై. భా. 6. 88.

2. చిత్రము వ్రాయు (శ. ర.).

చిత్రిక వి. (క. చిత్రికె.) వడ్రంగు లుపయోగించు నొకానొక సాధనము.

చిత్రికఁబట్టు – చిత్రికతో నునుపుచేయు.

ఉదా: తలుపుబల్ల లింకను చిత్రికఁబట్టలేదు.

జ: చిత్రిక గుల్ల, చిత్రికపల్లు.

చిత్రికగుల్ల – చిత్రిక (చిత్రిక + గుల్ల-బ్రౌ.).

చిత్రికపల్లు – చిత్రిక (చిత్రిక + పల్లు).

సీ. పదను దప్పక లోహ పాషాణములఁ బట్టు చిత్రికపల్లు డాచేతఁ బూని. కకు. 2. 23.

చిత్రికము సం. వి. అ. పుం. చైత్రమాసము (కల్ప).

చిత్రిణి సం. వి. ఈ. స్త్రీ. పద్మిని చిత్రిణి శంఖిని హస్తిని అను నాలుగు స్త్రీ జాతులలో నొక జాతిది, చిత్తిని.

శ్లో. భవతి రతిరసజ్ఞా నాతిఖర్వా న దీర్ఘా, తిలక సుమ సునాసా స్నిగ్ధ నీలోత్పలాక్షీ, ఘన కఠిన కుచాఢ్యా సుందరీ బద్ధశీలా, సకల గుణ విచిత్రా చిత్రిణీ చిత్రవక్త్రా (రతిమంజరి).

చిత్రితము సం. విణ. (అ. ఆ. అ) చిత్రింపఁబడినది.

చిత్రీయమాణము సం. విణ. (అ ఆ. అ.) 1. వింత పడుచున్నది.

వ...అట్టి చిత్రవధం జూచి చిత్రీయమాణచిత్తులై భీమసేను పరాక్రమంబు వొగడుచు నందఱు ... భార. ఆది. 6. 216.

2. వింత కలిగించుచున్నది. భట్టి. 5. 48.

చిత్రోక్తి సం. వి. ఇ. స్త్రీ. ఆకాశవాణి (త్రి. ని.).

చిదంబరము సం. వి. అ. న. 1. – చిదాకాశము.

2. ఒకానొక పుణ్యక్షేత్రము.

చిదక విణ. చప్పి, లోపలకు అణఁగినది.

చిదకముక్కు – చప్పిడిముక్కు.

ద్వి. ... ఒరడు, ప్రక్కలు బీఱనఁ ములును జిదక, ముక్కును ముడిబొమల్ మొగి దోనికడుపు. బస. పు. 3. 1114 పం.

చిదగొద వి. 1. వ్యత్యాసము, తాఱుమాఱు.

కం. మొదల నపాయం బెన్నుట, పిదప నుపాయంబు లెక్క పెట్టుట తగు నీ, చిదగొదలఁ గాదె మున్నొక, ముదికొక్కెర యనుఁగు సుతుల ముంగిస కిచ్చెన్. వేం. పంచ. 1. 738.

2. గృహ కలహము; కలహము (బ్రౌ.).

చిదచిద వి చెమ్మనేలపై నడచునప్పుడు అగు చప్పుడున కనుకరణము (బ్రౌ).

ఉదా : వర్షములు కురియుటచే ఇల్లంతయు చిదచిదలాడుచున్నది.

చిదమిద విణ. సదమదము, నలఁగినది.

సీ. కల్పాంత శిఖి కల్ప కాళియ ఫణములఁ జిదమిదగాఁ బట్టి మద మడంచె. చిత్రభా. 6. 68.

చిదాకాశము సం. వి. అ. పుం. న. ఆకాశము వలె నిర్లేప మగు శుద్ధ బ్రహ్మము.

చిదాత్మ సం. వి. న్. పుం. పరమాత్మ.

చిదాభాసుఁడు సం. వి. అ. పుం. – బుద్ధియందు ప్రతిఫలించిన ఆత్మ యొక్క ప్రతిబింబము – జీవుఁడు.

చిదియు అ. క్రి. (త. చిదై) నలఁగు.

చం. చిదియవు కొండపైఁ బడినఁ జీమచిటుక్కనినం గరంబులున్, బదములుఁ దోఁకయుం దలయు బల్వగుపూన్కి నడంతు ... హరి. ఉ. 5.20.

ఆ. ... అశనులో యనంగ నసురవరుల, శిరముతోన మేను చిదిసిపోవఁగ నుబ్బి, యుఱికి చంపి రట్టు లుఱక కపులు. భా. రా. యు. 1960.

జ : చిదుపు.

చిదుకు^{1} – చితుకు అ. క్రి. (క. చిదుకు) 1. నలఁగు.

సీ. ... శిలఁ దృణధాన్యముల్ సిదుక నడిచి, కొందఱు...ఆహారంబు గొందురు. ... భార. అను. 5. 28.

2. (ద్రవద్రవ్యము) లోపలనుండి పైకి ఉబుకు, చిప్పిలు, ఉద్గతమగు.

చం. పదములు కొంకుపోఁ బిసికిఁ బ్రక్కల స్రుక్కెడలించి దంశవం, శదమనవృత్తి నింపొసఁగి సాన్న నఖంబుల దువ్వి నెత్తురుల్, చిదికెడు గంట్ల భూరజము చిల్కి ... పాండు. 5. 236. (శ. ర. పా.).

చిదుకు^{2} వి. రొంపిలో అడుగు వైచునప్పుడు గలుగు

ధ్వని కనుకరణము (ఆమ్రేడిత రూపము 'చిదుకు చిదుకు').

వ. ... శీకర పరంపరల చొదుగులు మదుగులు గొనినఁ బిదపిద నగుచుఁ జిదుకు చిదుకు మను రొంపులును ... భాగ. 10 పూ. 756.

చిదుగు వి. ఎండిన చిన్నపుల్ల, సమిధ.

చం. చిదుగుల వృద్ధిఁ బొందు శిఖి చెల్వున నద్దశ కంఠుపుత్త్రుఁ డ,భ్యుదయముఁ జెందుచుండెఁ బితృ పోషణ పెంపున ... ఉ. రా. 2. 289.

సీ. ... చిదుగన సమిధాఖ్య యలరు... ఆం. భా. 2. 38., అచ్చ. రా. యు. 438.

సా : పడుచుల కాఁపురము చిదుగుల మంట.

చిదుపు స. క్రి. (√చిదియు) చిదియఁజేయు, నలఁగఁ గొట్టు

చం. విదితము గాక యుండఁగఁ బ్రవేశ మొనర్చు శిలాకుటీర కు,డ్య దృఢ నిపీడనంబునఁ దదంగము లొండొకటిం బొరిం బొరిం, గదియఁగ నొక్కి నొక్కి పెనుగానుఁగ రోఁకట నిక్షుఖండముల్, చిదుపు తెఱంగునం జిదియఁజేయుదు వారలు సంశయించుచున్. పరమ. 1. 86.

చిదుము స. క్రి. 1. (పుష్పాదులు) కోయు; త్రుంచు.

గీ. కడలుకొను వేడుకలతోడఁ బడఁతు లందు, వెడలి వెండియు నొకచోట విరులు చిదిమి. యయా. 4. 25.

ఉ. ఈ పగిది న్స్మరారి హృదయేశ్వరి నూఱడఁ బల్కి నిర్జరేం, ద్రోపవన స్థలంబునఁ బయోరుహ నేత్రయుఁ దానుఁ జేరి పు,ష్పాపచయ ప్రమోద భరితాత్మకుఁడై చిదిమెన్ లతాంతముల్, గోప వధూ కుచ స్తబక లోల నిశాత నఖాంకురంబులన్. పారి. 4. 12.

సీ. ఎవ్వాఁడు డా చేతి క్రొవ్వాఁడి నఖమునఁ జిదిమె భాషాదేవి చిగురుముక్కు. కాశీ. 3. 32., చంద్రా. 4. 233.

2. గిల్లు.

గీ. అదర నీయక యక్కున నదిమి చెక్కు, చిదిమి నెమ్మోము మోమునఁ జేర్చి. ... శుక. 1. 211., మనుచ. 2. 61.

3. గ్రుచ్చు, పొడుచు.

కం. గొం తాన నొకఁడు బెబ్బులిఁ, గొంతానం జిదిమి మెచ్చుకొని తనుఁ దెలుపన్. శుక. 1. 172.

4. నఱకు, ఖండించు.

చం. ... కొందఱం, జదుపుదు నుల్లస త్పృథు సంహననం,బునఁ గొన్ని కంఠముల్, చిదుముదు నేల రక్త పరిషిక్తముగాఁ గరవాల లీలలన్. భార. సా. 1. 53.

కం. కుఱుచ వగ చిక్కటూరిం, బఱికింపక గొంతు చిదుము పనిఁ దలఁచి నరే,శ్వర చంద్రుఁ డా తలోదర,కురు లొయ్యన నొడిసి పట్టుకొని యె లతాంగీ. శుక. 1. 229.

5. వధించు, చంపు.

కం. అద నొదవ మీను మేనం, బొదలుచు మున్నీరు సొచ్చి పూనికతోడన్, జదువుల తెక్కలి కానిం, జిదిమి నలువ కలఁక దీఱిచితి వీవె కదా. అచ్చ. రా. బాల. 151.

సీ. ... చెడుగు రక్కసి మూఁకఁ జిదుము దిట్ట. నీలా. 1. 2., ఆం. భా. 2. 224.

6. వైచు.

కం. మండూక మకర కచ్ఛప, గండూపద ఝలి కుళీర కలహంసక కా,రండవ బకముల వెండిఁ బ,సిండిని గావించి గంగఁ జిదుముదురు వ్రతుల్. కాశీ. 5. 53.

శ్లో. అభ్యర్చ్య గంధకుసుమై ర్గంగాయాం ప్రక్షిపే ద్వ్రతీ. సం. కాశీ.

7. సంగ్రహించు, సేకరించు.

ద్వి. ఇదె నేఁడు సౌందర్య మెల్లను బ్రహ్మ, చిదిమి చక్కని రూపు సేసిన యట్టి, రాచకూఁతును ... ద్వి. హరిశ్చ. ఉ. 1048 వం.

వి. 1. మొత్తము.

వ. ... ఈ పరి యందఱ మొక్క చిదుమై వెంటనే గుంపు లడ్డలు తుటుములు మూఁకలు గా డాక మీఱ ... ప్రబంధ. 788.

2. - చిదుమఁబడునది — చిగురు, పల్లవము.

సీ. చిదుముఁడీ చిదుములు మదకోకిలాబలా ప్రభునకుఁ బల్లవ పాణులార. చంద్రా. 4. 233. (శ. ర. పా. 'చివురులు' ముద్రి.).

చిదిమిపెట్టు — 1. సేకరించి యుంచు.

ఉ. బిడ్డయొ పాపయో చిదిమి పెట్టినకైవడి నున్న నిన్నుఁ దా, నడ్డ యొనర్చు కన్వెలఁ బిశాచము వంటి గరాసుఁ గూడె నీ, యొడ్డెఁడు ... శుక. 1. 439. (చిదిమి పెట్టినకైవడిన్ - యౌవనము జాఱకుండ అని భావము.).

2. పంచిపెట్టు.

కం. మృతులైన వీర లందఱు, నతివీరులు వీరి కెల్ల నడుగిడ నమరా, వతిఁ బట్టు లేదు వర సుర, సతు లందఱుఁ జిదిమి పెట్టఁ జాలరు వరుసన్. కు. సం. 11. 750.

చిదిమి పెట్టిన బంటు - సేకరించి యుంచిన శూరుఁడు; అతి సమర్థుఁడు.

ఉ. గాళకులా పురీభట శిఖామణు లెక్కటి యుక్కుతున్క లా, ఖీలత రాళనుల్చిదిమి పెట్టిన బంటులు వైరి కల్ల బే, తాళుఁడు వచ్చి డగ్గఱిన దబ్బఱగా దొక దెబ్బ దీయఁగాఁ, జాలుదురు ... విజ. వి. 1. 10.

వ. ... ఇవ్విధంబున యాదవవీరులు చిదిమి పెట్టిన బంటుతనంబునఁ జతురంగబల సమేతులై పాండవ బలంబునకు ననతిదూరమున మున్నుగా నుండిరి... చిత్రభా. 8. 11. (చిదిమి పెట్టిన బంటుతనము - మహా శూరత్వము).

కం. ... ఎవ్వనిఁ జూత మన్న దొంగిలు, పనికిఁ జిదిమి పెట్టినట్టి బంటులు సుమ్మీ. పరమ. 5. 12.

చిదుర వి. సూక్ష్మఖండము, సూక్ష్మభాగము.

కం. కళలుం గాష్ఠలు లోనుగఁ, గః చిదురలఁ గూర్చుకొనుచుఁ గాలంబు జనం, బుల వడ్డి కిచ్చు నాతని, వల నలవడఁ బొదివి తనకు వశ్యులఁ జేయున్. భార. శాం. 4. 443.

(నక్షత్రవర్ణనము) సీ. జంభారి దోస్స్తంభ దంభోళి హతిఁ దూలి చెదరిన తారాద్రి చిదుర లనఁగ. భాను. 3. 11.

సీ. చిదురగాఁ జేరిన చిఱునవ్వు జిగియ నా మురువైన ముక్కఱ ముత్తె మమర. చమ. 1. 51.

విశ. అత్యల్పము.

గీ. ఒకటనైనను వారియం దొకరిలోని, చిదుర పాలును బోలండు సిగ్గులేక, పాండవుల గెల్తు నేనని పలుకుచుండు. భార. ఉద్యో. 2. 161.

గీ. అయ్యుధిష్ఠిరు రాజసూయంబు చిదుర, పాలిఁ బోల దీ మఖము వైభవ సమృద్ధి, నని తలంచిరి... భార. అర. 6. 90.

చిదురుప(ర్ప) - చిద్రుప వి. చిన్నముక్క, సూక్ష్మ ఖండము.

కం. గద ద్రిప్పి బిట్టు వైచిన, నది రథ్యంబులను సూతు నరదము సిడముం, జిదురుపలు సేయ నతఁ డం, బుదమై గర్జిల్లె నభము బూరటిలంగాన్. భార. ద్రో. 5. 221.

చం. రదములు గగ్ణముల్ మెడ లురంబులు మూఁపులు వీపు లూరువుల్, చిదురుపలై ధరం దొరఁగఁ జిందఱవందఱ సేయు ... భాగ. 10 ఉ. 383.

చం. గొనకొని రాజు లేయు శరకోటి పరస్పర ఘట్టనంబులం, దునుకలు వ్రక్క లీనెలు చిదుర్పలు తుత్తుమురై పడంగ నె, వ్వనికిని నిల్వరాక నలు వంకలఁ బాఱెడు వారు వారణం, బునుఁ దురగంబుఁ జాటుగొనఁ బోయెడు వారును భీత చిత్తులై. భోజరా. 5. 22.

విశ. 1. అత్యల్పము, మిక్కిలి చిన్నది.

కం. వెల్లుగ మఱియును డెందము, చిల్లులువో నేసె నతఁడు చిదురుప నెమ్ముల్, మెల్లనె ధైర్యరమా సతి, జల్లింపఁగఁ బట్టు పెద్ద జల్లెడ యనఁగన్. చంద్రా. 6. 85.

2. బిందువు, బొట్టు.

ద్వి. ఇదియె సందని యెలుఁగెత్తి తేనియల, చిదురుపల్ చెవులలోఁ జిలుక నిట్లనియె. ద్వి. పరమ. 4. 294.

చిద్రుప - చిదురుప (ఇందలి 'చి' లఘువు) వి. సూక్ష్మఖండము, చిన్న ముక్క.

చం. ... శరీరపుం, జిద్రుపలు సేరుఁ దత్సుతుల చేతులఁగాక కులంబు వాతులన్. ఉ. హరి. 4. 109.

ద్వి. చెదరిన కరములు చిద్రుపలై పడిన, గదలును దునిసిన కరవాలములును. రం. రా. యు. 356 పా. 16 పం.

చిన - చిన్న¹. విశ. (ఇది సమాస పూర్వపదముగానే కనఁబడుచున్నది).

కం. చిన లచ్చమంత్రి తనయుని ... కవి సంశయ విచ్ఛేదము. 1. 3.

ద్వి. చిన తిమ్మ నృపతియై సిరిమించఁ బుట్టి. బాల భాగవతము. పీఠి., రాఘవ. పీఠి. 7.

చిని – చిన్ని¹. విణ. 1. చిన్న. 2. మనోజ్ఞము (శ. ర., ప్రౌ.).

చినుఁగు(గ్గు) – చిరుఁగు. అ. క్రి. 1. (వస్త్రాదులు) ఛిన్నమగు.

సీ. అతి భక్తితోడ జొన్నదుకులు పిడికెఁడు చినిఁగిన కొంగునఁ జెనయ ముడిఁచి. పద్మ. 10. 240.

సీ. అప్పు లిచ్చినచోట నటమటించిర డాఁచికొనిన పత్త్రింబులు చినిఁగిపోయె. శుక. 2. 360.

ఉ. చిక్కని తాల్మి కత్తఁము చిగ్గిన స్రుక్కి సురారి యాత్మలోన్. ఉ. రా. 4. 171.

చం. ... దాని శరంబు గరంబుఁ దాఁకినన్, దునుఁగుఁ జినుంగు ప్రీలుఁ గడుఁ దూలు జగజ్జన జన్మ లక్ష్యముల్. పాండు. 5. 143.

2. పగులు, బ్రద్దలగు.

ద్వి. అనిల సూనుని దాఁకి యవనియు దిశలు, చినుఁగంగఁ గూయుచు సింహనాదముల, నందఱు దివ్య శస్త్రాస్త్రముల్ గురియ. రం. రా. సుం. 264 పా. 12 పం.

కం. పఱచు నొక కడితిఁ బతి ముకుఁ, జెఱమలకై యేయఁ జిప్ప చినుఁగఁగ నది యుక్కఱుఁ గాఁడి డుస్సి పాఱిన, నఱిముఖిఁ జాపరువు వాఱి యల్లటు వడియెన్. మనుచ. 4. 45.

3 తూఁటుపడు, చిల్లిపడు.

కం. కను విచ్చుటయును మోడ్చుట,యును సరిగా నుయ్యి కొండయును నొక్కటియై, తనరి పెను సూదిఁ బొడిచినఁ, జినుఁగక యతి నిబిడ మగుచుఁ జీకటి పర్వెన్. పద్మ. 3. 23.

వి. చిరుఁగు.

ఉదా: చినుఁగుల బట్టలు.

జ: చించు, చింపి, చింపిరి, చింపు, చింపుడు.

4. పేలిక.

ద్వి. జినుగులై చినుఁగులై సింహమధ్యముల, కనుఁగులై పెనగులైనట్టి కౌనులును. ద్వి. పరమ. 3. 183 పా.

చినుకు(న్కు) అ. క్రి. బిందువులుగా పడు; కురియు; కాఱు, స్రవించు.

సీ. ... జీమూత డంబరం బేచే మధ్యందినంబుల రేపాడి చినికెఁ దుషారంబు దిన దినంబు. కాశ. 3. 149.

చం. ... కలకంఠి కంచు గీసిన గతిఁ బెరెలుంగు నను జిట్టుడుకుం గనునీరు సోనయై, చినుకఁగ నేడ్చు ... సారంగ. 3. 13.

మ. ... చెంత నెలంతల్ కిలికించితంబు లిడుచున్ వర్తిల్లఁగా వెన్నెలల్, చినుకంగాఁ బిక భామినుల్ చెలఁగఁగా శృంగార మౌ చైత్ర వేళను ధన్యుల్ విహరింతు రో ... మల్లభూ. శృం. 83. (ఇట 'అధికముగా వ్యాపించు' అని భావము).

గీ. వృష్ణివీరుఁడు డభకుని విల్లు దునిమె, నర్ధచంద్రబాణంబున నతఁడు వేఱ, వింట నిశిత క్షురప్రంబు వెలయఁ దొడిగి, సినివరుని నోర నెత్తురు చినుక నేసె. ఉ. హరి. 4. 250. (శ. ర. పా.).

స. క్రి. బొట్లుగా రాల్చు; కురియఁజేయు; కార్చు.

మ. ... లలాట ఫలకం బందంద ఘర్మాంబువుల్, చినుకన్ ... మనుచ. 5. 18.

చం. కను లవమాత్ర నిష్ఫల వికాస తృణాకృతు లిక్షువంశముల్, గనుపుల ముత్తెముల్ గురియఁగాఁ దృణరాజములై ఫలోన్నతిం, దనరిన పూగము ల్దమ యుదారతకుం దగఁ జెక్కు ముత్తెము, ల్చినికిన రీతిఁ బొల్చుఁ గుహళీ నిపతత్కళికా సహస్రముల్. చంద్ర. 4. 7.

కం. తిన కున్న నేమొకో యని, యనుమానముఁ బొంద నభవుఁ డంతటిలోనన్, గనువమ్మిఁ గ్రమ్మఁ బొటపాటఁ, జినికెన్ గన్నీరు శబరు చిత్తం బలయన్. కాళ. 3. 106.

వి. వర్ష బిందువు; బిందువు; చిన్నవాన.

ఆ. చిప్పలోను బడ్డ చినుకు ముత్యంబాయె, నీళ్లఁ బడ్డ చినుకు నీళ్లఁ గలసె. వేమన. 2. 136.

సీ. ప్రాయంపుఁ బడుచులఁ బసిగొంటివే దూది యనెడు పాటలఁ దేనెచినుకు లీన. శుక. 2. 421.

చం.... ప్రొద్దువోయినం, జినుకున కోర్చి యుందునె వసించుట మేలనుఁ బెక్కుభంగులన్. విప్ర. 3.65.

సీ. తూరఁ జల్లనఁగను ధారాభిధాన మౌఁ దనువైన నదియ సూ చినుకనఁ దగు. ఆం. భా. 1. 75.

జ : చినుకుఁబూస. చిన్కుదారి.

చినుకుఁబూస వి. (చినుకు + పూస – స్వాతిచినుకు ముత్తెపుఁ జిప్పలో పడి ముత్య మగు నని ప్రసిద్ధి). ముత్యము.

సీ. ఆణి చినుకుఁబూస పాణి సుప్పాణి ముత్తెము ముత్తియంబు ముత్య మనఁ దనరు, మౌక్తికాఖ్యలు ... సాం. ని. స్థా. 61.

సీ. అని దిండి జడదారి చినుకుఁబూసల క్రోవ మగఱాలు వెన్నెలల్ తొగలఱేఁడు. అచ్చ. రా. యు. 592.

చిన్కు(నుకు)దారి వి. (చిన్కు + దారి) జలధరము, మేఘము.

గీ. అనిన నాతఁడు వల్కె నో యయ్య చిన్కు, దారి దారి యనుఁగుఁగూనఁ గోరి కూర్మి,దనరఁ గేసరి యను కోన మనికి పట్టు, కలికి యంజన యను నది గన్నవాఁడ. అచ్చ. రా. కిష్కిం. 11.

(చిన్కుదారి దారి యనుఁగుఁగూన-మేఘములకు దారియైన ఆకాశము యొక్క ప్రియపుత్రుఁడు, వాయువు.).

చిన్న¹ – చిన విశ. (క. త. చిన్న)-వయసు మొదలగు వానియందు – అల్పము, చిన్నది.

ద్వి. ఆకడ వైష్ణవు లగువారిలోన, నాకన్న నెన్నఁ జిన్నలు లేరు గాన. ద్వి. పరమ. 8. 627 పా. 12 పం.

సీ. అసదు కొంచెము సైక మలఁతి యన్నువ చిన్న నలికంబు సన్నంబు నాఁదనర్చు, స్వల్పము...ఆం. సం. మాన. 70.

ఉదా: చిన్న కన్నులు, చిన్నవయసు, చిన్నయిల్లు చిన్నదనపుఁ బనులు మొ.

వి. పిల్లవాఁడు; పిల్లది.

కం. కన్నులు గలిగిన ఫల మీ, చిన్నం గనుఁగొంటి ... సుద. 2. 115., ఆం. భా. 2. 118.

రగడ. పడఁతి రాకు నాపాలిటి పొన్నకు, ముడి విడె రోసము మొన్నటి చిన్నకు. కువల. 3. 127.

చిన్నచూపుచూచు - ఉపేక్షా దృష్టితో చూచు.

ఉదా: భగవంతుఁడు నన్ను చిన్నచూపు చూచినాఁడు. నే నేమి చేయుదును.

జ: చిన్నఁబుచ్చు, చిన్నఁబోవు, చిన్నకారు, చిన్నతనము, చిన్నది, చిన్ననాఁడు, చిన్నమాడ, చిన్నరి, చిన్నరి పొన్నరి, చిన్నఱికము, చిన్నవాఁడు, చిన్నారి, చిన్నారి పొన్నారి.

చిన్న² వి. ఒకానొక చెట్టు.

సీ. చెలఁగుచుఁ గిలకిలల్ గులుకు కోవెలలకు నలకువల్ గడపు చిన్నలకు నుఱికి. యయా. 4. 15.

చిన్నఁబుచ్చు స. క్రి. (√ చిన్న¹) 1. తక్కువపఱచు, న్యూనముచేయు.

సీ. చిగురుటాకుల డాలుఁ జిన్నఁబుచ్చఁగఁ జాలు సాంద్రంపుఁ గెంపుహస్తములు చూచి. పి. శకుం. 2. 140.

2. విఫలము చేయు, వ్యర్థపఱుచు; భంగపఱుచు, చెఱచు.

గీ. ... మీయింటి చిలుక కతలు, చెప్పు నందురు నామాట చిన్నఁబుచ్చ, కిపుడె తెప్పించరా ... శుక. 3. 53.

కం. ... కులకాంతలు కోరిన కోరికెఁ జిన్నఁబుత్తురే గృహు లనుచున్ ... దశా. 3. 82.

గీ. సిగ్గు నటియించి మా వేడ్క చిన్నఁబుచ్చి, యేల యిటువలెఁ జరియించె దేమి బుద్ధి. క్రీడా. 95.

చిన్నఁబోవు, చిన్నఁగఁబోవు అ. క్రి. (√ చిన్న¹) 1. ఖిన్నమగు.

గీ. ఇవ్విధంబునఁ బలికిన యింతి పలుకు, గాన నేరక తమ యప్పకడకు మగుడ, నరిగె నెవ్వగ మనమునఁ బిరగొనంగఁ, జిన్నఁబోయిన మొగముతో సింహబలుఁడు. భార. విరా. 2. 59.

కం. అని విన్నవించినప్పుడె, విని చిన్నంబోయె దైత్యవీరుఁడు ... దశా. 5. 32.

ఉ. సంతతి లేని దుఃఖమున...సరసిజేక్షణ చిన్నఁగఁబోయి యుండు ... శివరా. 2. 19.

2. శోభా హీనము.

మ. అనినన్ సంపద లెన్ని గల్గిన నరేంద్రా యింద్ర సంకాశ నం,దనుఁ డొక్కండును లేమి నీ నగరు చిన్నంబోయె ... వరాహా. 2. 92.

సీ తొడవు లూడ్చిననైనఁ దొయ్యలి రూపుతోఁ జిన్నఁబోయిన పట్లు చెన్నుమీఱు. ఉ. హరి. 1. 57.

3. విఫల మగు, చెడు.

గీ. వగవ నేటికి నే మన వచ్చు నిపుడు, చేతనాహానిఁ గార్యంబు చిన్నఁబోయెఁ, జేతనాహాని దైవంబుచేత వచ్చె, దైవగతి దాఁటవచ్చునే దేవతలకు. నైష. 4. 96.

ఉ. నిన్నగదమ్మ గాలవ మునిప్రభు వెంబడి నేఁగి రక్కసు, న్వన్నియ మార్చి రాచిలుక వంటి మదాలసఁ దెచ్చి యుద్వహా, భ్యున్నతిఁ గోరి నేఁటికి ముహూర్త మటంచును నిశ్చయించె నీ, వెన్నిక చిన్నఁబోవఁగ ఋషీశ్వరుఁ డెక్కడ వచ్చె నక్కటా. కువల. 4. 80.

చిన్నకారు వి. (చిన్న^1 + కారు) చిన్నతికము, చిన్నతనము, బాల్యము (బ్రౌ., వా.).

చిన్నతనము వి. (చిన్న^1 + తనము) 1. లేఁత వయసు, బాల్యము. 2. అల్పత్వము, తక్కువపాటు.

ఉ. చన్నుల నిక్కుదప్పెఁ గచసంతతిపై నరసూపెఁ జెక్కులన్, జెన్ను దొలంగె మోవి జిగి చిన్నతనంబు వహించె ... జాహ్నవి. 4. 55.

3. లాఘవము, అగౌరవము.

లయగ్రాహి. చిన్నతన మేర్పడఁగఁ గన్నియలకున్ వలచి నన్ను మఱవం గగునె ... వీర. 2. 21.

చిన్నతనపుఁ జేష్టలు – బాల్యచేష్టలు; కొంటె పనులు (వా.).

చిన్నది విశే. (చిన్న^1+అది) చిన్నదైనది. పాండు. 2. 91.

వి. బాలిక (శ. ర.).

చిన్న(ట)నాఁడు వి. ఔ. (√ చిన్న^1) చిన్నతనము, బాల్యము.

కం. ఎలదోఁట తీఁగె యుయ్యెల, కలకంఠికిఁ జిన్ననాఁటి కతలై తోఁచెన్. శివరా. 2. 46.

గీ. వన్నెగల క్రొన్నన కటారి మన్నెవాఁడు, చిన్ననాఁడు వహించిన చికిలి కలువ, తూపు లనమించె నీ చెల్వచూపు లవుర, పెండ్లి లేనట్టు లున్న దిబ్బిసరుహాక్షి. ఉ. రా. 2. 269.

ఉ. చిన్నట నాఁట నుండియును జెల్వకుఁ గూర్చిన దాన వౌట నేఁ, డెన్నిక కెక్కఁ దద్వ్యథకు నీవును గుందితి. ... వసు. 4. 106.

చిన్నమాడ వి. (చిన్న^1 + మాడ) కొలఁదివెల గల మాడ, ఒకానొక నాణెము. ద. శా. 4. 797.

చిన్నము వి. 1. నాలుగు గురివెంద గింజల యెత్తు; అట్టి యెత్తుగల బంగారు నాణెము (శ. ర - రెండు గురివెంద గింజల యెత్తు బంగారము. అని చి. ని-తులములో ముప్పదవ వంతు ఎత్తు అనియు. వరహాలో ఎనిమిదవ వంతు విలువగల నాణె మనియు బ్రౌ. నాలుగు పాతికలు అని కొందఱు).

కం. నాలుగు కానులు వీసము, నాలుగు వీసములు గూడినం బాతిక యా, నాలుగు చిన్నము పది చిన్నా లొక మాడ యిది కాంచనపు మాన మగున్. పావులూరి గణితము (చి. ని.).

చం. మునిఋణ మే గతిన్ మొదలు ముట్టఁగఁ దీర్చెద రొక్క చిన్నమున్, జనపతి చేత లేదు ... హరిశ్చ. 3. 157.

2. (క. చిన్న) బంగారము.

సీ. చిన్నంబుచే వెండిచే నుక్కు చేతను త్రిపురముల్ మయుఁడు నిర్మించి యొసఁగ. దశా. 10.7.

చిన్నమంత – అల్పము.

గీ. చిన్ననాఁడును బ్రియు నొక చిన్నమంత, మాట యాడిన విని తాప మగ్న వగుదు. కళా. 4. 128.

చిన్నరి – చిన్నారి విశే. (√ చిన్న^1) మనోజ్ఞము, ఇంపైనది.

ఉ. చెన్నగు జాళువా యొళవు చిన్నరి కెంపుల మెట్లు నీలపున్, వన్నియ నొప్పు కాయలు నవంబగు వజ్రపుఁ గర్వె పచ్చులన్, బన్నిన యట్టి మేరువును బాగగు తంత్రులు మించ నొప్పు మేల్, కిన్నర చెంతఁ జేరి యొక కిన్నరకంఠి యొసంగ నయ్యెడన్. చంద్రి. 2. 95.

చిన్నరి పొన్నరి విశే. (చిన్నరి + పొన్నరి) ముద్దులొలుకునది.

సీ. చిన్నరి పొన్నరి చిన్నారి పొన్నారి యనఁగను

ముద్దుగుల్కు నది తోఁచు. ఆం. భా. 3. 26.

చిన్నఱికము వి. (చిన్న^{1} + ఱికము) చిన్నతనము, బాల్యము.

గీ. ... బాల్య మగుఁ జిన్నఱిక మన ... ఆం. భా. 2. 117.

చిన్నవాఁడు విణ. (చిన్న + వాఁడు) చిన్నదైన వాఁడు. వి. బాలుఁడు (శ. ర.).

చిన్నారి — చిన్నరి విణ. (√చిన్న^{1}) 1. అందమైనది; మనోజ్ఞము, ఇంపైనది.

ఉ. వారణ లేక హాస్తిగిరి వల్లభు సేవకు వచ్చి పోవు చిన్నారి మిటారు లీ పురమునం గలరు ... వేం. పంచ. 4. 459.

సీ. చిన్నారిమేన వాసించుఁ బో పొరుగింటి కలికి చుట్టము లొమ్ము కమ్మపూఁత...గీ....అనుచుఁ, బొంగె లావణ్యసీమ వడ్లంగిలేమ. వేం. పంచ. 3. 259.

కం. చెన్నారు చుంబనంబులుఁ, జిన్నారివగ ల్వినోద చేష్టలుఁ జెన్నెల్, గన్నారఁ జూపి యపుడా, పొన్నారి మిటారి ధూర్తు సుతులఁ గలఁచెన్. హంస. 2. 207.

సీ. చెలువంపుఁ జిన్నారి సింహమధ్యము వానిఁ గరికరాభోరు యుగ్మంబు వాని ... ఉ. హరిశ్చ. 2. 55.

2. సూక్ష్మము, అల్పము.

ద్వి చన్నుఁ గొండలఁ బ్రేఁగు సైరింప లేక, చిన్నారి కౌఁదీఁగ జివ్వాడు చుండ. ద్వి. పరమ. 4. 261 పా. 2. పం.

చిన్నారి పొన్నారి — చిన్నరి పొన్నరి విణ. (చిన్నారి + పొన్నారి) 1. మనోజ్ఞమయినది, ముద్దైనది.

సీ. చిన్నారి పొన్నారి చిఱుత కూఁకటి నాఁడు రచియించితి మరుత్తరాట్చరిత్ర. కాశీ. 1. 7.

సీ. చిన్నారి పొన్నారి చిఱుతపాయంబులఁ జెలఁగు నంచల పెండ్లి చేసి చేసి. యయా. 4. 24.

సీ. చిన్నరి పొన్నరి చిన్నారి పొన్నారి యనఁగను ముద్దు గుల్కు నది తోఁచు. ఆం. భా. 3. 26.

2. అల్పము, చిన్నది, సూక్ష్మము.

సీ చిన్నారి పొన్నారి శిశురాంశుఁ దలఁ దాల్చి కొనగోటిజత లేడికొదమఁ బూని. హర. 5. 55.

గీ. ఏ జగజ్జననికి నంచ యెక్కిరింత, యే లతా కోమలాంగికి నీ సరోజ, సంభవాండంబులో నున్న సకల భువన, ములును జిన్నారి పొన్నారి బొమ్మరిండ్లు. చిత్ర భా. 4. 115.

చిన్ని^{1} వి. ఎండఁబెట్టి తేనె మున్నగు వానిలో వైచిన మామిడి ముక్క.

ఉదా : మామిడి చిన్ని.

విణ. (త. చిన్నమ్—ఇది సమాస పూర్వపదముగానే కనఁబడుచున్నది). 1. చిన్నది.

సీ. అలఁతి లేఁ జెమటచే నసలుగొన్న లలాట కుంకుమంబునఁ జిన్నికురులు మునుఁగ. కాశీ. 1. 3.

సీ. ... చిన్ని జాబిల్లిచే సిందూర తిలకంబు చెమ్మగిల్ల. మనుచ. 1. 5.

2. మనోజ్ఞము, ఇంపైనది; ముద్దైనది.

గీ. అనుచుఁ గొనియాడి తిలకించి యా వధూటి, చిన్నిలేనవ్వు చెక్కులఁ జీరువాఱ, సిగ్గు నెగ్గించు మధురోక్తి చెవులఁ జిలికి, యెలమి మజ్జన భోజనాదులను దనిపి. విక్ర. 8. 23.

సీ. చిన్ని వెన్నెలకందు వెన్నుదన్ని సుధాబ్ధిఁ బొడమిన చెలువ తోఁబుట్టు మాకు. మనుచ. 2. 43.

శా. ... చిన్ని కుమార రార యని యత్యుచ్చైశ్రుతిఁ జీరనన్. ... హర. 2. 134.

చిన్ని వేల్పుల రాజు—ఉపేంద్రుఁడు, వామనుఁడు.

సీ. అఱకాల బ్రహ్మాండ మప్పళించిన యట్టి చిన్ని వేల్పుల రాజుఁ గన్నతండ్రి. భీమ. 1. 45.

చిన్నినవ్వు — మందహాసము, చిఱునవ్వు.

చ. ... మోవి కెంపుపైఁ, గదిరెడి చిన్నినవ్వు చెలికత్తెల కందము సేయు మాటలున్. కావ్యా. 1. 29.

సీ. చిప్పకూఁకటి వానిఁ జిన్ని నవ్వులవానిఁ జెరివిన మంచి పించియము వానిఁ. పాండు. 1. 213.

జ : చిన్ని చుక్కలు, చిన్నీరు.

చిన్ని^{2} వి. ఒకానొక చెట్టు.

ఉదా : చిన్నిపువ్వుఁ దేనె.

జ : చిన్ని పూఱేకు.

చిన్ని మేక్కలు వి. బ. (చిన్ని^{1} + చుక్కలు) ధాన్యవిశేషము. ప్రబంధ. 112.

చిన్నిదము వి. 1. చిన్నిపువ్వు 2. బంగారు (శ. ర. బ్రౌ.).

చిన్నిపువ్వు^{1} **(వు), చిన్నిపూ(వు)** వి. కుంకుమ కర్పూరాది చూర్ణము (భూషణ విశేషము - అని శ. ర., బ్రౌ. కాని వచ్చిన ప్రయోగము లన్నిటిని బట్టియు, రఘు. 4. 54. లోని 'అలకేషు చమూరేణుశ్చూర్ణ ప్రతినిధీకృతః' అనుదాని వ్యాఖ్యను బట్టియు, అమరములోని 'చూర్ణకుంతలాః' అను దానికి వ్రాసిన సుధావ్యాఖ్యను బట్టియు పైనిచ్చిన యర్థమే సరియైన దని తోఁచుచున్నది).

సీ. తురగ ఖురోద్ధూత ధూళి యప్సరసల చిన్నిపువ్వులతోడఁ జెలిమి సేయ. భార. భీష్మ 1. 104

సీ. అలికలభములు పైఁ దులకించు తనిరేకు లలకలఁ జిన్నిపువ్వై వెలుఁగ. కు. సం. 9. 325.

వ. ... కేళి విశేషంబులను...నున్ముంగురుల చిన్నిపువ్వుల చేతను ... పర్యంక భాగంబు తేటపఱుప ... నైష. 7. 187.

రగడ. కుటిలాలకముల మీఁదఁ జిన్నిపువుఁ గుస్తరించు నచ్చుఁగ మణికర్ణిక. కాశీ. 6. 126.

సీ. సీమంత పథమునఁ జేర్చుక్క సవరించి కురులపై జిన్నిపూ గుస్తరించి. కాశీ. 7. 147.

చిన్నిపువ్వు^{2}**(వు), చిన్నిపూ(వు)** వి. నమస్కార విశేషము.

రగడ. అష్టభుజస్థలి నష్టభుజునకుఁ జిత్తము రంజిలఁ జిన్నిపువ్వు లని. హంస. 4. 213.

గీ. చిన్నిపూ వంజనాద్రి ప్రసిద్ధనిధికి, శరణు గుహసరసీకేళి సక్తమతికి, మోడ్పుఁగేలు త్రిమూర్తుల మొదలి దొరకు ... ఘటికా. 2. 177.

సీ. ... మ్రొక్కు దండము కేలుమోడ్పెఱఁగుడు, నాఁగఁ జెన్నొందును నతి తద్విశేషము ల్చేవిప్పు వెన్నెల చిన్నిపువ్వు, జోహారును,...గీ. ... అనఁగఁ దనరు. ఆం. భా. 2. 175., ప్రబంధ. 880.

చిన్నిపూఱేకు వి. (చిన్ని^{2}+పూ+ఱేకు) అలంకార విశేషము (ఇది చిన్ని పువ్వు ఱేకువలె నుండును).

వ. ... అంగనలు ముత్యాలజల్లి చెందిరంపుఁ జేరుచుక్క చిన్ని పూఱేకులు ... ఆదిగాఁ గల యలంకారంబుల నలంకరించిరి. నైష. 6. 44.

చిన్నివెన్నెల వి. నమస్కారవిశేషము.

సీ. జోహారు నీకు మంజుల కీర తుక్షార చిన్నివెన్నెల నీకు చిత్తజన్మ. ఇందు 3. 87.

చిన్ని వెన్నెలకందు వి. (√ చిన్ని^{1}) లేఁత చంద్రుడు.

సీ. చిన్ని వెన్నెలకందు వెన్నుదన్ని సుధాబ్ధిఁ బొడమిన చెలువ తోఁబుట్టు మాకు. మను. చ. 2. 43.

చిన్నీరు వి. (చిన్ని^{1} + నీరు) అల్ప జలము.

కం. వెన్నెలలు గాసె జక్కవ, కన్నులఁ జెన్నీరు వెడలఁగా నెలరాలన్, జిన్నీరు వెడలఁ గాతెన్, గన్నియకున్ జలకమాడఁ గలిగె ననఁగన్. రామా. 6. 125.

చిన్నె(న్నియ) వి. (సం. చిహ్నమ్. ప్రా. చిణ్హం. క. చిన్నె) 1. కళంకము, లాంఛనము; గుఱుతు, లక్షణము.

కం. అల నృపమణి కస్తూరీ, తిలకముఁ దాఁ దీర్చె నిరతదీప్తి కళా సంకలిత మయి మించుమో మను, కలువలదొర యందుఁ జిన్నె కరణి వహింపన్. చంద్రి. 6 39.

శా ... ఇక్కలికి బొంకన్ లేదు సుమ్మా మెయిం, జిన్నెల్ నించకుమా బయల్పడిన నాచేఁ గాదు సుమ్మా ... శుక. 4. 24 (చిన్నెలు :- నఖ దంత క్షతాది చిహ్నములు అని భావము).

ఆ. నలువకైనఁ గన్గొనఁగ రాక టక్కరి, వగుచు జోగి తెగలయందె డాఁగి, కోలము గోనము రూపు గలుగక యుండు నీ, కిట్టి రాచచిన్నె లేల యిపుడు. అచ్చ. రా. యు. 257.

సీ ... సొబగైన వెన్నెల సోగ యేమొ, వెన్నెల సోగకీ చిన్నె లున్నవె యిది మరుని రాచిల్క సాంబ్రాణి యేమొ. ఉ. రా. 4. 189.

2. విలాసచేష్ట; చేష్ట.

సీ. తన చిన్నెలకును జక్కని మొగం బటు వెట్టుకొనిన భూపతి వేఁడుకొనెడు వాని. ఉ. హ. 1. 319.

మ. కులుకుం జిన్నియలో లేసొగసుఁ జూడ్కుల్ కల్కి లీలల్ పగల్, పొలయల్కల్ భయముల్ విముగ్ధ వచనంబుల్ వ్రీడయున్ హాస కందళముల్ నాఁ గల సద్భావముల చేతన్ గాదె

చెల్వంపుఁ జెల్వలు లోఁ జేయుదురు ... మల్లభూ. శృం. 2.

చం. చిలుకలకొల్కి నీ వెడఁగు జిన్నియ లెన్నఁగఁ గ్రొత్త లిత్తటిన్. నీలా. 2. 92.

ఉ. కన్నుల ఱెప్ప లాఁగని వికాసపుఁ జూపును మౌనముద్రతో, నున్న మొగంబు నిశ్చలత నొప్పు శరీరముగాఁ బటంబుపై నున్నత లీల వ్రాసిన ప్రియుం గని సొక్కునఁ దాను నట్లయై, చిన్నెలు దక్కి యుండె సఖి చేసిన జంత్రపు బొమ్మ కైవడిన్. అని. 2. 132.

జ: చిన్నెలాఁడి, చిన్నెలాఁడు.

చిన్నెలాఁడి విశే. (చిన్నెలు + ఆఁడి) విలాసవతి, వగలాఁడి (శ. ర.).

చిన్నెలాఁడు విశే. (చిన్నెలు + ఆఁడు) విలాసవంతుఁడు, వగలాఁడు (శ. ర.).

చిన్మాత్రము సం. వి. అ. న. శుద్ధజ్ఞానము, కేవల చైతన్యము.

చిపిటకము సం. వి. అ. పుం. పృథుకము, అటుకులు.

చిపిటము సం. విశే. (అ. ఆ. అ.) చప్పట ముక్కు గలది. వి. అ. పుం. పృథుకము, అటుకులు.

చిపుటము సం. వి. అ. పుం. పృథుకము, అటుకులు.

చిప్ప వి. (సం. శుక్తిః. ప్రా. సిప్పీ. క. చిప్పు. త. చిప్పి.) 1. నత్త మున్నగు కొన్ని జంతువుల పై పెంకు, శంబూకము, కప్పచిప్ప.

ద్వి. చిప్పలు గుల్లలుఁ జిక్కంగఁ దన్ను, నిప్పుడ ధూళిగా నింకించువాఁడ. రం. రా. యు. 307 పా. 29 పం.

వ. కర మకరంబులు ... తలపడి ... మెండు చెడి బెండుపడి నాఁచు గుల్ల సిప్పతండంబులఁ బరస్పర తాడనంబులకు నడ్డంబుగా నొడ్డుచు ... భాగ. 8. 55.

2. ముత్యపుఁ జిప్ప. శుక్తి.

సీ. ఏ వీటి సతుల పాలిండ్లపై గంబూర నవహార ముం చిప్పకవుచు మాన్చు. ఆము. 2. 3.

కం. ఒప్పెసఁగియున్న నున్నని, చిప్పలలో స్వాతి వాన చినుకులు మున్నే, చొప్పునఁ బడు నవ్వారు సను, వొప్పాదవును మౌక్తికంబు లొక్కొక భంగిన్. రత్న. 43., వేమన. 2. 136.

3. చిప్ప యాకారముగా నుండు శరీరములోని యెముక.

ఉదా: మోఁకాలి చిప్ప, తలచిప్ప మొ.

కం. పఱచు నొక కడితిఁ బతి ముకుఁ, జెఱమలకై యేయఁ జిప్ప చినుఁగఁగ నది యుక్కఱఁ గాఁడి పాఱి డుస్సిన, నఱిముఱిఁ జాపరువు వాఱి యల్లటు పడియెన్. మనుచ. 4. 45., భాగ. 8. 55.

4. (తాఁబేటి) వెన్ను పెంకు.

సీ. ఇవి కాటుకొల్పిన వృద్ధ కూర్మము వీపు చిప్పైన నెఱచికై చింపఁ జాలు. మనుచ. 4. 31.

సీ. నెత్తమ్ము లనుచుఁ గ్రొన్నెల లంచు వటఫల శ్రీలంచుఁ దాఁబేటి చిప్ప లనుచు. ప్రభా. 2. 64., అచ్చ. రా. బాల. 46.

5. (బ్రహ్మాండము కొబ్బెరకాయ మున్నగువాని) అర్ధభాగము.

కం. ఉప్పర మెగసి యజాండము, చిప్పలు రాలంగ మేరు శిఖరంబులపైఁ, గుప్పించి దాఁటుకొందునొ ... కాశీ. 1. 112.

దండకము...పద్మోద్భవాండంబుపై చిప్ప సోఁకన్ సురారాతిపై నేచి లంఘించి ... దశా. 4. 232.

(వ్యవ.) కొబ్బెరచిప్ప. వెలఁగకాయ చిప్ప.

6. మద్యము మున్నగునవి త్రాగుట కుపయోగించు పాత్రము; పాత్రము.

కం. ... కనకపుఁ, జిప్పల నిండించి మదము చిప్పిలు చుండన్.

ఉ. అందఱఁ గైకొనం బనిచి యాదటఁ గాంతయుఁ దాను నొక్క కో,రం దనుపార దివ్యమదిరా మధురామృత పానకేళి యం,దంద యొనర్పఁగాఁ దొడఁగె ... నృసిం. 3. 93, 94.

వ. ... రేవెలుంగు రాచిప్పలు ... పారి. 2. 52.

(వ్యవ.) వానికి చిప్పయు కట్టయు చేతికి వచ్చినవి.

7. చేఁపమీఁది పొలసు, శల్కము.

గీ. అడుగు నడుగునఁ బొడము చిహ్నంపు మీల, మేని చిప్పలువోలె నానా నిలింప, కనక కోటీర హీరాగ్ర ఘర్షణమున, మెఱుఁగు వచ్చిన నఖ పఙ్క్తి మించువాని. పాండు. 3. 167.

8. (క. చిప్ప) చిప్పగడ్డి, భూస్తృణము (వృ. వి.).

సీ. ... చిప్పర చిప్ప నా భూస్తృణ మొప్పు ... ఆం. భా. 2. 76. (ప్రాంత ప్రతి., బ్రౌ., పా.).

9. (త. చిప్పమ్) ఖండము, ముక్క, తునుక.

ద్వి. అప్పు డా కపిసేన యంగంబు లెల్లఁ, జిప్పలు చిద్రుపలై చెదరఁగఁ జూచి. రం. రా. యు. 259 పా. 27 పం. (చిప్పలు చిద్రుపలు – తునకలు తునుకలు).

ఉ. ... తత్పదాహతిం, జిప్పలు గుల్లలై పొలిసె శీఘ్రమె పెక్కు శశంబు లచ్చటన్. వేం. పంచ. 3. 80. (చిప్పలు గుల్లలు – ముక్కలు ముక్కలు).

విశ. అల్పము, చిన్నది (శ. ర.).

జ : చిప్పకత్తి, చిప్పకూఁకటి, చిప్పగుద్దలి, చిప్పగొడ్డలి, చిప్పచిప్పగోళ్లు, చిప్పపెడక, చిప్పముత్తెము, చిప్పమూతి, చిప్పయమ్ము.

చిప్పకత్తి వి. (చిప్ప + కత్తి) చెట్లు మొదలగునవి నఱకెడు మోటకత్తి.

ఉ. చెల్లవు చిప్పకత్తుల నశింపవు వ్రేఁకపు బాఁకు తాకులన్, భల్లము లచ్చటన్ హృదయ భల్లములై తగు భిల్లకోటికిన్. చంద్ర. 2. 10.

చిప్పకూఁకటి వి. (చిప్ప + కూఁకటి) కాకపక్షము.

సీ. చిప్పకూఁకటితోడి శిరసునం దిడినట్టి జిగిపట్టు కుళ్లాయ సొగసు మీఱ. చం. రా. 2. 31.

ద్వి. పదియును నైదేండ్ల ప్రాయంబు వాఁడు, కదలెడి చిప్పకూఁకటి గలవాఁడు. రం. రా. బాల. 22 పా. 19. పం; 24 పా. 8. పం.

చిప్పగుద్దలి వి. (చిప్ప + గుద్దలి) ఒక విధమగు గుద్దలి (చి. ని).

చిప్పగొడ్డలి వి. జా. (చిప్ప + గొడ్డలి.) చెట్లు నఱకుట కుపయోగించు గొడ్డలి.

సీ. కుందపోఁగులు చిప్పగొడ్డండ్లు సెలగోల లొప్పారు పలువంక యుంగరములు. నీలా. 3. 49.

చిప్పచిప్పగోళ్లు వి. బ. బాల్యక్రీడావిశేషము (వా.).

చిప్పతిల్లు(లు) – చిప్పిల్లు.

(కాఱు)

సీ. కనుఁగొన్న మాత్రానఁ గరఁగిన గతి దోఁపఁ జెమట చిత్తడి సోన చిప్పతిలఁగ. విక్ర. 1. 122.

చిప్పపెడ(ఱ)క వి. (√ చిప్ప) ఇంటి పార్శ్వముల కప్పు (శ. ర., బ్రౌ.).

చిప్పము^{1} వి. (త. చిప్పమ్) పెద్దమూట (శ. ర., చిన్నమూట. బ్రౌ.).

చిప్పము^{2} సం. వి. అ. పుం. నఖరోగ భేదము.

చిప్పముత్తెము వి. (√ చిప్ప-త. చిప్పముత్తు) కృత్రిమ మౌక్తికము, చేఁత ముత్తెము.

సీ. ... మౌక్తికం బొప్పును ముత్తెము ముత్యము ముత్తియ మన ... గీ. ... చిప్పముత్తెం బటండ్రదే చేయఁబడిన ... ఆం. భా. 2. 276.

చిప్పమూతి వి. (√ చిప్ప) – చిప్పవలె నుండు మూతి – కళావిహీన మగు ముఖము (శ. ర.).

చిప్పయమ్ము వి. (చిప్ప + అమ్ము) బాణవిశేషము.

చం. ... సూర్యవర్మ యు,బ్బలియుని మీఁదఁ గ్రూరశర పంక్తి నిగిడ్చినఁ ద్రుంచెఁ జిప్పయమ్ముల నది...విజయుండు ... భార. అశ్వ. 4. 8.

చిప్పర వి. భూస్తృణము. చిప్ప (వృ. వి.).

కం. చలిగాడ్పుల ముసురుల మెయి,వలిగొని ధాత్రీపురంధ్రి వలిఁ బచ్చని కం,బలిఁ గవిసికొన్న విధమునఁ బొలుపుగఁ జిప్పరలు గవిసె భూతల మెల్లన్. కు. సం. 6. 757. (చిప్పరువు - అపముద్రి.).

గీ చీమచిప్పర చిప్పర ... హంస. 5. 45., ఆం. భా. 2. 76., ప్రబంధ· 200.

చిప్పిల్లు(లు) – చిప్పతిల్లు. అ. క్రి. 1. ఉద్భవించు, కలుగు; ఉబుకు, ఉద్గమించు.

కం ఇప్పగిది నాఁడునాఁటికి, నపాప్పములు సంహరింప హతశేషజనుల్, నొప్పివడి పోయి నలువకుఁ జెప్పిన నతఁ డాగ్రహంబు చిప్పిలు మదితోన్. వరాహ. 6. 72.

ఉ. ... మోమునఁ గంఠమునన్ భుజంబులన్, జిప్పిలి వేఁడినెత్తురులు జేగుఱు టేఱులు కొండనుండి జా,ఱొప్పునఁ గాఱు ... కాశ. 2. 56.

ఉ. డప్పి జనించె వ్రేళుల పుటంబులు పొక్కఁ దొడంగె గోళ్లలోఁ, జిప్పిలఁ జొచ్చె నెత్తురులు... భార. విరా. 1. 148.

కం. చెప్పఁ దగుఁ గవిత రసము, ల్చిప్పిల నప్పప్ప

బళిబళీ యన లేదా, యెప్పుడుఁ జేయక యుండుట, యొప్పుఁజుమీ సుకవి యెంత యుచితజ్ఞుఁ డొకో. రాజ. చ. 1. 8., హంస. 1. 34.

2. కాఱు, స్రవించు.

కం. అప్పుడు పది పది యమ్ములఁ, దప్పక యాడవుల బ్రహ్మదత్త కుమారుల్, నొప్పింప రుధిర ధారలు, చిప్పిల్లని వారు లేరు సేనలలోనన్. ఉ. హరి. 4, 277.

సీ. సెలవుల లాల చిప్పిల నప్పటప్పటి కించు కించుక చప్పరించుకొనుచు. ఉ. రా. 2. 295.

చిప్పె వి. (సం. శిల్పి. క. చిప్పిగ. త. చిప్పి) కుట్టు పని చేయువాఁడు, దర్జీవాఁడు.

గీ. చిప్పె యనఁగను విలసిల్లుఁ జిప్పెవాఁడు. ఆం. భా. 2. 282.

వ. ... బెస్త చిప్పె కమ్మరి వడ్రంగి ... హంస. 3. 29.

చిబుకము సం. వి. అ. న. గడ్డము (వై. ని.).

చిబుకు — చీకు. స. క్రి. చప్పరించు.

సీ. కోమలతర పదాంగుష్ఠంబు చిబుకుచు నెడనెడ నవ్వుచు నేడ్చుచుండు. జై. భా. 8. 143.

చిమ చిమ వి. (క. సిమిసిమి) 1. గాయము మొదలగు వానివలనఁ గలుగు చిఱుమంటయం దగు ననుకరణము.

సీ. వాడు చూపిన లేఁతవాతెఱ పలుచాఁకి జిలుఁగు టెండలఁ జిమచిమ యనంగ. సిరం. 2. 21.

సీ. మొనపంట మొనసి నొక్కిన నొక్కు చేఁ గెంపుటధరంబు చిమచిమ యనిన యట్లు అని. 2. 71.

కం. ... వీనులు. చిమచిమ మన ... కకు. 5. 19.

2. (గాయము మున్నగువాని వలనఁ గలుగు) చిన్న మంట.

కం. వెడలి సతి రతిఁ బెనుఁగిన, బడలిక నిట్టూర్పు తోట్రుపాటును జనుగోరడి మోవికాటు చిమచిమ, జడి చెమట నటింపఁ జూపె సోపానగతుల్. పాంచాలీ. 5. 32.

సీ. కెమ్మోవిపైఁ జిన్ని కెంపుల చిమచిమల్ దరళాక్షి పుక్కిటి తమ్మలంబు ... గీ. ... తనర మధ్యాహ్న వేళ, వెడలెఁ బడుకిల్లు ఘూసుం నిట వరుండు. ప్రబంధ. 665., దశా. 7. 1. 156.. కువల. 4. 188.

చిమచిమలాడు — చిమచిమ కలది యగు.

(వ్యవ.) ఒడలు పేలి చిమచిమలాడు చున్నది.

చిమట¹ వి. శస్త్రాగ్రము, కత్తి మొదలగు వాని నమర్చెడు పిడిగొక్కు కొన.

సీ. పరుఁజులోపలఁ జీలపట్టించు నలుగువా యమరుప యోగ్యమై నట్టితావు, మొసలికా టనఁగను మొసలివా యనఁగను జిమట యనంగను జెలఁగుచుండు. ఆం. భా. 2. 216.

చిమట²—చిమ్మట¹ వి. ఝిల్లిక, ఈలపురుగు, ఇలకోడి (శ. ర., బ్రౌ.).

చిమట³ — చిమ్మట² వి. (క. చిమట. త. చిమిట్టా) తండసము, మంగలవాని సాధన విశేషము.

గీ. చిమట పని మీసముల కప్పుఁ జెంప కురులు, నెదను గస్తూరి పట్టెలు నుదుటి తిలక, మలర వెలుపడె దశరథుఁ డౌర ముసలి, సొగ సనుచు వారకామిను ల్చూచి నగఁగ. దశా. 7. 227.

చిమి సం. వి. ఇ. పుం. చిలుక.

చిమిడిక వి. (√ చిముడు) చిమిడిన యన్నము.

గీ. చిమిడిక యనంగ లగడ నాఁ జెలఁగుచుండు, నధిక పక్వాన్నము...ఆం. భా. 2. 257. (ప్రాఁత ప్రతి వ్రాఁత ప్రతుల పా.).

చిముటాలు వి బ. (క. చిముటి) క్షౌర మప్పుడు తండసముతో వెండ్రుక లూడఁదీయుట (శ. ర.).

చిముటు స. క్రి. (క. చిముటు. త. చిమిట్టు). - సైఁగ చేయుటకై కన్ను-మూసి తెఱచు (శ. ర.).

చిముడు అ. క్రి. (అన్నాదులు) అమితముగా నుడుకు; అమితముగా నుడికి ముద్దయగు; చెడు.

ద్వి. కమఠ పువ్వులు మ్రందఁగా జివ్వ రనుచుఁ, జిమిడి కాయలు నేలఁ జిటపొట రాల. ద్వి. హరిశ్చ. పూ. 2256 పం.

వ. ... చిముడ నుడికిన వెలువరించి ... మనుచ. 4. 60.

(వ్యవ.) అన్నము చిమిడిపోయినది.

(వ్యవ.) వాఁడు వెళ్లునప్పటికే ఆ వ్యవహారము చిమిడి పోయినది.

చిచ్చులేక చిముడు :- అకారణముగా కోపపడు.

ఆ. చిచ్చులేక చిముడు మచ్చరీఁడీసుద్ది, వజ్రనాభుఁ డోర్చువాఁడె యకట. ప్రభా. 1. 134.

చిమిడిపడు — చిముడు.

క. ఉడురాజ నీవు వొడిచిన, జడనిధి యుడుకెక్కి వెక్కసంబుగఁ బొంగున్, బడబాగ్ని మీఱి నావుడుఁ, బడఁతుక నీవేఁడిఁ జిమిడిపడ కెట్లుండున్. ద్వా. 5. 142.

జ : చిమిడిక, చిముడుచు.

చిముడుచే(డ్చ) స. క్రి. (√ చిముడు) చిముడఁ జేయు.

(ఎక్కువగా ఉడికి ముద్ద యగునట్లు చేయు)

చం. నమలెద నేతదాది భువనంబులు మంథ నగాదులైన జూలుమిసెదఁ బంటిసందిఁ బడి యుండగనీక యజాండ మంతయున్, జిమిడిచెదం బ్రతాపశిఖిచేతఁ బ్రపంచము చేసినాతనిన్, నెమకెదఁ బట్టెదం బిదప నేనతఁ డేలెడు పట్ట మేలెదన్. రామా. 8. 36.

చిమ్మఁజీకటి, చిమ్మనచీకటి వి. (√ చిమ్మనము)

1. చిన్నచీకటి, అవతమసము.

సీ. ... చిమ్మఁజీకటి మునిచీకటి ముఱి, గీ. చీకటి మసక ముఱిముఱి చీకటి యన, నవతమస నామధేయమై యలరుచుండు. ఆం. భా. 1. 146,

2. కటికి చీకటి, అంధ తమసము.

చం. పెనువగ చిమ్మఁజీకటుల పెల్లు వివేక దినేశ మండలంబునఁ దొలఁగంగఁ ద్రోచి ... భా. రా. యు. 1552.

శా. ... నాకిమ్మెఁ దల్లియుఁ దండ్రియున్ గురుఁడు నీవే కాన సంసారపుం, జిమ్మంజీకటి కప్పినన్ గడపు నన్ శ్రీ కాళహస్తీశ్వరా. కాళ. శ. 27.

కం. క్రొమ్మెఱుఁగుల దగదగ రుచి, చిమ్మన చీకటుల విరియఁ జేసిన నపుడా, కొమ్మం దెలియఁగఁ గనుఁగొని, క్రమ్ము దయన్ దేవదేవిగా నెఱిఁగి తగన్. విప్ర. 3. 71.

ఉ. ... చిమ్మన చీకటి...ముకుంద. 3. 63., ద్వి. హరిశ్చ. ఉ. 2250 పం.

చిమ్మ(మ్మి, మ్మె)ట^1 — చిమట^2 (గ్రా., చి. ని.).

వి. ఈల పురుగు, ఝిల్లిక, ఇలకోడి.

వ. ... లవణంబు ముచ్చిలి కొన్నవాఁడు చిమ్మట యగు ... మార్క. 2. 118.

గీ. ... చిమ్మిట యనఁగ ఝిల్లి, దనరు ... ఆం. భా. 2. 95. (ప్రాఁతప్రతి పా).

ఆ. చీమ చిటుకు మన్నఁ జిమ్మెట బుజ్జన్న, నెదుర మూషకములు మెదలుకొనిన, నిదుర లేక భూమినిర్జరుం డాలించు, నవ్వు డబల కాలి చప్పుడనుచు. వేం. పంచ. 4. 247.

సీ. సీత్కృతా రవములు చిమ్మెట రొదలుగా ... రసిక. 5. 177.

జ: చిమ్మట తార.

చిమ్మట^2 — చిమట^3 వి. తండసము, సంగలవాని సాధన విశేషము.

సీ. కేశోత్పాటి తండస మనఁగను జిమ్మట యనఁగను జెలఁగుచుండు. ఆం. భా. 2. 301.

చిమ్మటతార వి. (చిమ్మట^1 + తార) సుషిర వాద్య విశేషము, ఊఁదెడు నొకానొక వాద్యము.

సీ. తారలు చిమ్మట తారలు శంఖముల్ కాహళాల్ పసిఁడి ఢక్కలును బిడులు. మొ. రా. యు. 3. 26.

చిమ్మదిరుగు అ. క్రి. గిరగిరఁ దిరుగు.

గీ. చిమ్మ దిరుగుచు నిలుపక శిరము వ్రాల. భాగ. 10 పూ. 225. (శ. ర 'చిమ్మఁదిరుగు' అని ముద్రి.).

చిమ్మనగ్రోవి, చిమ్మనపుఁగ్రోవి వి. (చిమ్మనము + క్రోవి) నీరు వసంతము మున్నగునవి చిమ్మెడి గొట్టము, శృంగము.

సీ. చిమ్మన గ్రోవి నా శృంగమో ... ఆం. భా. 2. 178.

ఉ. ...వేలుపు ఱేఁటి పయింగుమూహాల, శ్రీల మరున్నది విభుఁడు చిమ్మెడు చిమ్మనగ్రోవి నీరనన్. కళా. 4. 194.

చం. కరివర యాన యొత్తు బిసకాండము చిమ్మన గ్రోవి చేసి య,బ్బురముగ నొత్తుమీఁదఁ దన పుక్కిటి నీరము చల్లి నీటిలో, నరగ మునింగె ... రసిక. 4. 70.

గీ. చారుతర నాభి యనెడు గంభీర సరసిఁ, గడఁగి క్రీడించు మరుని శృంగార రసపు, జిమ్మనపుఁ గ్రోవిధార నాఁ జెన్ను మీఱుఁ, బడఁతి నూఁగారు కన్నుల పండు వగుచు. ప్రభా. 2. 81.

బి. బాల్యక్రీడా విశేషము.

సీ. ... బంతులు చిమ్మనగ్రోవులు చిఱ్ఱుబుఱ్ఱులు ... హంస. 3. 146.

చిమ్మనబిల్లలు – చిమ్ముబిల్లలు. (√ చిమ్మనము).
ద్వి. చిమ్మన బిల్లలు చిఱుతన గోల, బొమ్మరమ్ములు సూత్రములు కందుకములు. ద్వి. భాగ. 10 స్కం. (చి. ని.).

చిమ్మనము వి. (√ చిమ్ము?) చిమ్ముట, విక్షేపము (చూ. చిమ్మనపుఁ గ్రోవి).

జ: చిమ్మఁజీకటి, చిమ్మనగ్రోవి, చిమ్మన బిల్లలు.

చిమ్మిరి – చిమ్మిలి (బ్రౌ., వా.).

చిమ్మి(మ్మ)రేఁగు అ. క్రి. (√ చిమ్ము) 1. క్రోధాదులచే – విజృంభించు, రెచ్చు; అడరు, అతిశయించు.

సీ. పసుపు బొట్టిది యేల, నొసట విభూతిరేఖ యమర్చి కొమ్మంచుఁ గంటగించుఁ, గాసె కట్టిది యేల కపురుగా మైజాఱుచీరఁ దాల్పు మటంచుఁ జిమ్మిరేఁగు. 2. 456.

వ. ... ఇత్తెఱంగున సుగ్రీవుండు మూర్ఛిల్లిన నుల్లంబుల ఖేదక్రోధంబులు గ్రమ్మం జిమ్మరేఁగి ... రామా. 8. 93.

చం. ... కాలువ వెంటఁ బూచు మల్లిక లవలంబనంబుగ నలి ప్రకరధ్వని చిమ్మిరేఁగ లోనికి మణి పట్ట భంగ సరణిన్ ధరణీసురుఁ డేఁగి చెంగటన్. మనుచ. 2. 21.

ఉ. ... చెప్పఁ దొడంగెఁ దేనియలు చిల్కఁగ ద్రాక్షలు రాలఁ గప్రపుం, దిప్పలు చిమ్మరేఁగఁ గడుఁ దీయని యిక్షురస ప్రపూరముల్, చిప్పిలి పర్వఁగా ... హంస. 1. 34.

2. (భయాదులచే) చెదరు.

శా. మట్టెల్ మ్రోయఁగ గబ్బి చన్నుఁగవ కంపంబంద వేణీభరం, బట్టిట్టై కటిఁ జిమ్మఁ జీకటులుగా నక్షత్రవ్రజం బోడికల్, గట్టన్ జూపులు చిమ్మరేఁగి దివి రోలంబాళిఁ గల్పింపఁగా, మిట్టాడంగ నరుండు లేని యడవిన్ మీనాక్షి దీనాకృతిన్. మనుచ. 4. 68.

చిమ్మిలి – చిమ్మిరి. వి. నువ్వుపప్పును బెల్లమును కలిపి దంచి చేసెడి ముద్ద.

గీ. ప్రేమ మీఱంగ లతకూన పేరఁటాండ్రు, కొమరు క్రొవ్విరి వెండి పళ్లెములఁ దేఁటి, యలఁతి చిమ్మిలి వాయన మందుకొనఁగఁ, బ్రథమ ఋతువయ్యె వనలక్ష్మి ప్రాభవమున. దశా. 8. 352.

సీ. ఒనర గుడంబు నొక్కొక్కటి రెండేసి పలములింపమరఁ జిమ్మిలిగఁ ద్రొక్కి. చికి. (చి. ని.).

సీ. తిలగోళ మెసఁగుఁ జిమ్మిలి యనంగ. ఆం. భా. 2. 256.

చిమ్ము స. క్రి. (క. చిమ్ము. త. చింబు) 1. విక్షేపించు, చల్లు.

వ. ... అచ్చరలు చిమ్మినఁ గ్రమ్ము కుసుంభాంభఃపూరంబులును ... భీమ. 5. 129.

ద్వి. కొమ్ములఁ గట్టలు గ్రుచ్చి కోరాడి, చిమ్మి తటాకముల్ చెడ నవియించి. ద్వి. హారిశ్చ. పూ. 494 పం.

(వ్యవ.) పిల్లవాఁడు కోపముచే అన్నము నాలుగు మూలలకు చిమ్మినాఁడు.

2. వెడలించు.

వ. ... మధుసూదనుండేయు సాయకంబులు ... నెత్తురులు చిమ్మియు నొసళ్లు గ్రమ్మియు ... ఉ. హరి. 1. 148.

3. తుడుచు, సమ్మార్జనము చేయు.

(వ్యవ.) వాకిలి చిమ్మి నీళ్లు చల్లుము. కసవు చిమ్ముము.

4. పాఱద్రోలు; కొట్టు.

ఉ. కమ్మని యూర్పు గాడుపుల గందముఁ గ్రోలఁగ వచ్చి యోష్ఠబింబమ్ము సమీపదేశమునఁ బాయక యాడెడు తేఁటిఁ గేళి పద్మమ్మున మాటిమాటికి సముంచిత విభ్రమ లోలదృష్టియై, యమ్మదిరాక్షి చిమ్ము దరహాస వికస్వర గండపాళియై. హర. 3. 71.

గీ. ... పాశ్చాత్య భీతులై నిఖిలజనులు, కదిసి మొఱ వెట్ట నీ కెట్లు నిదుర వట్టె, లెమ్ము నా సామి జాగేమి చిమ్ము రిపుల. సిం. నార. 40.

సీ. చెవిలోనఁ బాఱంగఁ జిమ్మె గొజ్జఁగ నీటఁ గాలభైరవు నొక్క కలువకంటి. భీమ. 5. 113.

శా. ... చీరగట్టి యుపరంజిం జిమ్ము నెమ్మేనిపై, మిన్నల్ గ్రమ్మెడు సొమ్ము దాల్చి ... శుక. 4. 106. (ఇట ఔపమ్య వాచకము).

5. విసరు.

శా. డాయం బోయినఁ జిమ్ముఁ గొమ్ములఁ బ్రచండ స్ఫూర్తి లంఘించు ... రామా. 5. 163.

సీ. వడిఁ గుక్క లంటంగ వచ్చిన మెడఁ ద్రిప్పి ఘుర్ఘురించుచు బయల్కొమ్ముఁ జిమ్ము. మనుచ. 4. 42.

6. వైచు.

ఉ. చేరి మనోజ ధీవరునిచేత భవాంబుధిలోన నంగనా, కారముఁ బూని యున్న పెను గాలము చిమ్మఁగ నయ్యో...దానిచే, భీరుజనాధరామిషముఁ బేర్మి భుజించు నరాండజంబులన్, వారక సారెకుం దిగిచి వండు మరుం డనురాగ వహ్నిలోన్. భర్తృ. 2. 52,

7. ఆడించు, జళిపించు.

మ. ... చిఱు సానాం కత్తి చిమ్మున్. కువల. 5. 4.

8. (బాణాదులను) ప్రయోగించు.

మ. ... వెడంద నెఱితూపుల్ సింగిణిం గూర్చి వా,విరి నార్పుల్నిగుడంగ రాకొమరుపై వేచిమ్మి నొప్పింప ... అచ్చ. రా. యు. 344.

లయగ్రాహి. తమ్మి విరముల్కి బెడిదమ్ముగ నమర్చి వడిఁ జిమ్మి ... నీలా. 3. 39.

9. మీటు.

కం. ... రాఘవుఁ డంగుష్ఠమ్మున ... దుందుభి ఘన కా, యమ్ముం బది యోజనమ్ము లరుగం జిమ్మెన్. భా. రా. కిష్కిం. 168.

ఉ. వాలి యుదగ్ర సత్త్వమున వాని శరీరము నెత్తి పట్టి వే,తూలముఁబోలె యోజనము దూరము పాఱఁగఁ గాలఁ జిమ్మినన్. భా. రా. కిష్కిం. 164.

వి. 1. పోటు, ఘాతము.

మ. రదఘాతోద్ధిత రాజతాచల రజోవ్రాతంబు నిండారు కౌ,ముదియై దిక్కులఁ బిక్కటిల్లఁ దన కొమ్ముం జిమ్ములన్ వీడు పెల్లదివిన్ జందురుడై వెలుంగ మదలీలా వప్ర ఖేలారతిన్, ముదముం గాంచు కరీంద్రవక్త్రుఁడు శుభంబుల్మాకుఁ గావించుతన్. భోజసుతా. 1. 7., ఆము. 6. 80.

2. త్రిప్పు.

ఉ. భావజు దీమమో మొగులుఁ బాసి వెలుంగు మెఱుంగో మోహినీ, దేవతయో నభోరమయొ దీని కరగ్రహణంబు లేనిచో, జీవన మేటి కంచు మరుచే చిగురా కడిదమ్ము చిమ్ములం, దా వడఁకెన్ బురూరవుఁడు ... భాగ. 9. 390.

3. మీటుట.

సీ. గోటి చిమ్ములు తెచ్చికోలు నివ్వెఱ లేని వెఱపును నెచ్చెలి వెన్నుచఱపు. శుక. 2. 433.

జ ; చిమ్ముడు, చిమ్ముబిల్లలు, చిమ్ముఊయి, చిమ్ములాట, చిమ్ములాడు.

చిమ్ముడు వి. (√ చిమ్ము) చిమ్ముట, విక్షేపము (శ. ర.).

చిమ్ముబిల్లలు వి. బ. (చిమ్ము + బిల్లలు) బాల్య క్రీడా విశేషము.

సీ. చీకటి మొటికిళ్లు చిమ్ముబిల్లలు ... గీ. ఆదిగా శైశవ క్రీడ లాడి రచట, రామకృష్ణులు గోపదారకులఁ గూడి. వి. పు 7. 202.

చిమ్ముఊయి వి. ఔ. (చిమ్ము + ఊయి) బాల్య క్రీడావిశేషము

సీ. చెఱకుల పందెముల్ చిమ్ముఊయి ... గీ. ... అకట యగచాట్లపోత నై యాడుకొనుచు ... హంస. 3. 146.

చిమ్ములాట వి. (√ చిమ్ములాడు) జలక్రీడా సమయమున ఒకరి మీఁద నొకరు నీళ్లు చల్లుకొనుట (శ. ర.).

చిమ్ములాడు అ. క్రి. (చిమ్ములు + ఆడు) చల్లులాడు, జలక్రీడయందు ఒకరిమీఁద నొకరు నీళ్లు చల్లుకొను.

సీ. చిమ్మన గ్రోవులఁ జిమ్ములాడుచు ... పరమ. 4. 107.

చం. ...ఆ, కులుకు మిటారి గుబ్బెతలు గుబ్బచనుంగవ బంటి లోఁతునన్. నిలిచి యొకళ్లొకళ్ల పయి నీరజ కైరవ హల్లకోత్పలమ్ములు నిగిడించుచున్

గదిసి బుఱ్ఱట కొమ్ములఁ జిమ్ములాడుచున్. ఘటికా. 2. 125.

చియ్య వి. మాంసము.

సీ. ... నంజుడు పొల యెఱచి కవుచు పొలసు. కండ, గీ. చియ్య యంచన మాంసంబు చెలఁగు... ఆం. భా. 2. 131.

చియ్యపట్టు — కండ పట్టు, బలియు (వా.).

చిరంజీవి సం. 1. — చిరజీవి. 2. వి. న్. పుం. పుత్రుఁడు మున్నగు వాత్సల్య పాత్రుల యెడ నుపయుక్తము (ఈ యర్థము తెనుఁగుననే కలదు).

గీ. మన చిరంజీవికి వివాహ మొనరఁ జేయ, వలయుఁ గావునఁ బుర మెల్ల వలయు గతి న,లంకరింపఁగఁ దగిన శిల్పమ్ము నేర్పు, వారలకుఁ జెప్పి త్వరపడవలయు నెందు. ఇందు. 5. 17.

చిరంజీవుఁడు సం. విశే. (అ. ఆ. అ.) చిరకాలము జీవించువాఁడు.

చిరంటి సం. వి. ఈ. స్త్రీ. 1. జవరాలు, యువతి (కే. ని.). 2. సువాసిని, ముత్తైదువ. 3. యౌవనము వచ్చిన పిదపఁ గూడఁ దండ్రి యింట వసించు స్త్రీ (అమరసుధ).

చిరంతనము సం. విశే. (అ. ఈ. అ.) బహుకాలము నుండి యున్నది, ప్రాఁతది.

చిరంభణము సం. వి. అ. పుం. చిల్లము, పిన్న గ్రద్ద.

చిరకారి సం. విశే. (న్. నీ. న్.) దీర్ఘసూత్రుఁడు, తామసించి కార్యము చేయువాఁడు.

చిరకాలము సం. వి. అ. పుం. దీర్ఘకాలము, బహుకాలము.

చిరజీవకము సం. విశే. (అ. ఇకా. అ.) చిరకాలము జీవించునది. వి. అ. పుం. జీవకము, వేఁగిస (వృ. వి.).

చిరజీవి సం. విశే. (న్. నీ. న్.) చిరకాలము జీవించువాఁడు. వి. న్. పుం. 1. కాకి. 2. జీవకము, వేఁగిస (వృ. వి.). 3. శాల్మలి, బూరుగు (వృ. వి.). 4. విష్ణువు. 5. మార్కండేయుఁడు 6. అశ్వత్థామాదులలో నెవఁడే నొకఁడు.

శ్లో. అశ్వత్థామా బలిర్వ్యాసో హనుమాంశ్చ విభీషణః, కృపః పరశురామశ్చ సప్తైతే చిరజీవినః. (వాచ.).

చిరజీవిక సం. వి. ఆ. స్త్రీ. చిరకాలము జీవించుట.

చిరతిక్తము సం. వి. అ. పుం. భూనింబము, నేలవేము (వృ. వి.).

చిరత్నము సం. విశే. (అ. ఆ. అ.) — చిరంతనము.

చిరపాకి సం. వి. న్. పుం. — విలంబముగా జీర్ణమగునది– కపిత్థము, వెలఁగ (వృ. వి.).

చిరపుష్పము. సం. వి. అ. పుం. — దీర్ఘకాలము వఱకు పరిమళించు పూవులు గలది — వకుళము, పొగడ (వృ. వి.).

చిరప్రసూత సం. చిరసూత.

చిరబిల్వము సం. — చిరిబిల్వము (కల్ప.).

చిరమర వి. భేదము.

సీ. ... చెలిమి వేర్పాటను చిరమరలకుఁ, జొరక నిందాస్తుతుల్ సరిగఁ గొనుచు ... భార. శాం. 1. 53.

చిరము సం. విశే. (అ. ఆ. అ.) బహుకాలము వఱకుండునది; బహుకాలమునుండి యుండినది (ఉదా చిరవివాహము, చిరమిత్త్రము మొ). వి. అ. న. దీర్ఘకాలము, బహుకాలము (ఉదా : చిరకారి, చిరజీవి, మొ.). అవ్య. మ్. బహుకాలము (ఉదా : చిరంజీవి మొ.).

చం. చిరముగ బ్రహ్మకున్, దపము సేసి యనంతుఁడనంత ధారుణీ, భర గురు కార్యసక్తుఁ డయి ... భార. ఆది. 2. 128., కు. సం. 4. 432.

చిరమేహి సం. వి. న్. పుం. గాడిద (వై. ని.).

చిరరాత్రము సం. వి. అ. పుం. గణరాత్రము (వై. ని., హలా. ని.).

చిరసూత సం. వి. ఆ. స్త్రీ. బష్కయణి, చిరకాలము క్రిందట ఈనిన యావు.

చిరసూతిక సం. చిరసూత.

చిరాకు వి. కోపము.

పంచచామరము. పరాకు రాకురాకు మంచుఁ బారసీక భూపతుల్, చిరాకు మీఱ దట్టమైన సింగిణీల కోరులన్, జిరాగుఱాల నేసి డాసి చిల్లు

పొల్లు చేయుచున్, నిరాకరించి మించి వచ్చు నేర్పు చూచితే నృపా. కృష్ణ. 3. 30.

చిరాటిక సం. వి. ఆ. స్త్రీ. తెల్లగలిజేరు (వృ. వి.).

చిరాయువు సం.విణ. (స్) చిరంజీవి, దీర్ఘాయుష్యము గలవాఁడు. వి. స్. పుం. వేలుపు.

చిరి సం. వి. ఇ. పుం. 1. చిలుక (తి. ని). 2. అగ్ని (వై. ని.).

చిరిపి వి. తైలమార్జకము, సన్నమూతిగల తైలపాత్రలోని జిడ్డు తుడుచుట కుపయోగించు సాధన విశేషము (బ్రౌ.).

గీ....చిరిపి నాఁ దనరుఁ దైల, మార్జకము...ఆం. భా. 2. 243.

చిరిబిల్వము సం. వి. అ. పుం. కరంజము, కానుగు (వృ. వి.).

చిరిమిడి వి. భక్ష్య విశేషము.

వ. ... ఒబ్బట్లు సారెసత్తులు సేవెలుఁ జిరిమిళ్లు ... ఆదిగాఁ గల భక్ష్యంబులు ... హంస. 1. 105.

చిరుఁగు—చినుఁగు. అ. క్రి. 1. (వస్త్రాదికము) చీలు.

గీ. నరపతుల కీర్తి పటములు చిరుఁగ కుండ, వెరవుతో నుద్ధరించిన వేల్పు శౌరి. ఉ. హరి. 4. 2.

(గజాసురుని వాక్యములు) ఉ. అంధకవైరి నాయెడ దయాగుణసంపద గల్గెనేని నీ,స్కంధము నంద నాయొడలి చర్మము పాయక యుండుఁ గాక దు,ర్గంధము లేక కర్కశము గాక చిరుంగక వెండికొండపైఁ, గంధరఖండ మున్న యొసకంబున నీ వర మే వరించెదన్. కాశీ. 6. 185,. ఉ. హరి. 1. 131

2. తూఁట్లుపడు.

సీ. చిలుక పోటులచేతఁ జిరిఁగిన సహకార ఫలములఁ దొరఁగెడి పచ్చితేనె. పాండు. 1. 118;

3. వీడు, సడలు, వదలు.

చం. కరఁగిన డెందముల్ విడుపు గానని కోర్కులు పారవశ్యముం, బొరసిన నిట్టచూపులు గుముర్కొను ముత్పులకాంకురావళుల్, చిరిఁగిన సిగ్గులుం గలిగి చీకటి వేఁకటి రేలఁ జాల వా,లిరి దలిరాకుఁబోఁడియు నళీక విశిష్టుడు దుష్ట చేష్టలన్. పాండు. 3. 69.

గీ. ముద్దు ముద్దుగఁ గడుఁ బొద్దుపొద్దు వన్నె, పుట్టములు గట్టి చిటిపొటి పూఁతసొమ్ము, వెట్టి మట్టెల రవళి కన్పట్టఁ దిరుగుఁ, జిరుగు సిగ్గునఁ బొరుగు భూసురుని యెదుట. ఘటికా. 2. 34.

వి. ఛిద్రము, రంధ్రము; చీలిక.

(వ్యవ.) బట్ట చిరుఁగు నుండి పెసలు కాఱుచున్నవి. చిరుఁగుల గుడ్డ కట్టుకొనఁ గూడదు.

జ : చిరుఁగుడు.

చిరుఁగుడు వి. (√ చిరుగు-'చిరుగుడు' అని. శ. ర.) చిన్నతామర, చర్మవ్యాధి విశేషము.

సీ. ... అల్పమండలకము, చిరుఁగు డనఁగను దనరును ... ఆం. భా. 2. 128.

చిరుతలు కవియు అ. క్రి. మిఱుమిట్లుగొను.

ద్వి. కుహనావటునిఁ గనుఁగొని సభాసదులు, కనుఁగవల్ చిరుతలు కవియఁగఁ దిరుగ. ద్వి. భాగ. 8. (శ. ర.).

ఇట్లే : చిరుతలు క్రమ్ము, చిరుతలు వాఱు (శ. ర., బ్రౌ.).

చిరునామ వి. (హిం. సర్నామా) జాబులమీఁదను లెక్కల మీఁదను వ్రాయు వ్రాఁత (శ. ర.).

చిరువ(గ)డము వి. ఒకజాతి దుంప, మధురకందము.

కం. అరుదుగ నపు డొక్కొక యెడ, మరకత మణిపాత్ర గగన మండల మయ్యెన్. జిరువడముల పాసెము శశ,ధరుఁ డయ్యెం జుక్క లయ్యె ద్రాక్షఫలంబుల్. నైష. 6. 123.

సీ....చెఱకుఁగోలలు కంద చిరుగడములు. రుక్మా. 3. 6.

సీ. చిరుగడం బనఁగను జెలఁగును మధురకందంబు ... ఆం. భా. 2. 72.

చిరువు సం. వి. ఉ. పుం. బాహుసంధి.

చిర్భటము సం వి. అ. పుం. 1. నక్కదోస (వృ. వి.) (హాలా. ని.).

చిర్భటి సం. వి. ఈ. స్త్రీ. కర్కటి, దోస (వృ. వి.).

చిర్భిట సం. వి. ఆ. స్త్రీ. ఒకజాతి దోస (వృ.వి.).

చిఱ — చిఱ్ఱ వి. (చూ. చిఱ చిఱ).

జ : చిఱ చిఱ, చిఱచిఱలాడు.

చిఱచిఱ వి. (ఇది 'చిఱ'కు ఆమ్రేడితరూపము) కొఱ

కొఱ, కోపము (చూ. చిఱుచిఱులాడు).

చిఱుచిఱులాడు అ. క్రి. (చిఱుచిఱులు + ఆడు) కొఱకొఱలాడు, కోపపడు,

వ....అంత నీలాళి నీలాలక కేళి సౌధ ద్వారంబున చిఱుచిఱు లాడుచుఁ జుఱుచుఱుం జూచుచున్నం గని వెన్నుఁడు వెఱపింపంబోయి వెఱచి నట్లుండె ... మృ. వి. 3. 53 పా.

సీ శిరముఁ గొంతటు వంచి చిఱుచిఱులాడుచుఁ గాలు దువ్వుచుఁ బ్రతిగా నెదుర్చు. కిరా. 2. 6.

చిఱి – చిట్టి వి. ఒకజాతి కూరాకు, తండులీయము. (వృ. వి., శ. ర.).

చిఱిగోరు వి. ఒకజాతి దుంప. హంస. 4. 131.

చిరినెల్లి వి. ఒకజాతి నెల్లి (వృ. వి., దీని కాయలు ఊరుఁగాయ పెట్టుదురు).

సీ. ...చిఱి నెల్లి కాయయుఁ జిల్లకాయ, గీ....అది, దైన యూరుఁగాయలు గల తనితయుంట. హంస. 4. 135.

చిఱు – కిఱు విశే. (త. చిఱు — వృత్తియందు 'చిఱుత' శబ్దము యొక్క అంత్యవర్ణము లోపింపఁగా మిగిలిన రూపము) చిన్నది; అల్పము, క్షుద్రము.

గీ. చిటులు కస్తూరి తిలకంబుఁ జిఱు చెమటయుఁ, గలిగి ... దశా. 2. 145.

ఉ. దేవత లెల్లఁ దక్కఁగల దీవులకున్ దివి కేఁగు నట్టిచోఁ, బోవఁగ లేక కుంటి కుదుపుం జిఱు పేల్పులు దైత్య దానవుల్, సేవకులై ... నిల్చిరి త్యజింపఁగఁ జాలక జన్మదేశముల్. కాశీ. 5. 291.

చిఱుగంట వి. (చిఱు+గంట) క్షుద్ర ఘంటా విశేషము.

గీ. కాన సిగ నొక్క చిఱుగంట గట్టుకొన్న, వాఁడ వగుచును వాకిట వచ్చి నిలిచి, గంట మొఱయింపు ... శుక. 3. 179.

సీ. ... బురుజు చిఱుగంట మువ్వ గజ్జె యన, క్షుద్ర, ఘంటావిశేషంబు గన్పట్టు చుండును ... ఆం. భా. 2. 151.

చిఱుగాలి వి. (√ చిఱు) పిల్ల వాయువు, మందమారుతము.

గీ: వచ్చు చిఱుగాలి సోఁకును మెచ్చి మెచ్చి. భార. అను. 1. 182.

చిఱుగూబ వి. (√ చిఱు) పైఁడికంటి యను నొక జాతి పక్షి (చి. ని., శ. ర.).

చిఱుపే(తే)ఁకు వి. (√ చిఱు – త. చిఱుతేక్కు). భార్గి, బారంగి (వృ. వి.).

సీ. ... చిఱుపేఁకు లొద్దుగు జీడిపాల...గీ. మొదలుగాఁ గల్గు బహువిధ భూరుహములు. హంస. 4. 11.

గీ...బారంగి గంటు బారఁగియుఁ జిఱు, తేఁకనఁగ భార్గి వెలయును ద్రిపురవైరి. ఆం. భా. 2. 54.

చిఱుత విశే. చిన్నది, అల్పము; లేఁతది (దీనికి తఱుచుగా వృత్తియందు అంత్యవర్ణ లోపము. చూ. చిఱు).

గీ. చిఱుత కూఁకట్లు దూఁగాడఁ జేతిచద్ది, చిక్కములు సెలగోలలు చెలువు మిగుల. హరి. పూ. 2. 252., ఆం. భా. 3. 16.

సీ. ... ఉలుచలఁ జిఱుత గుల్లల నములుచు ... గీ. తనరు బక పంక్తులకు ... ఆము. 2. 53.

సీ. నెఱిమించు చిఱుత వన్నియ చేల మిరుమేన నిరుమేన రతిమనోహర విభూతి. వసు. 1. 6.

వి. 1. బాలుఁడు; బాలిక.

కం. ... నా తా,ల్చిన వ్రతమును జెఱుప నంత చిఱుతనె చెప్పుమా. భార. ఆది. 4. 222. (ఇట 'అజ్ఞాని' అని భావము), ఆం. భా. 2. 118.

గీ. చిఱుత వెదిరి నిన్ను నెఱుఁగవు గాన నీ, యర్థిగారణముగ ననియె దబల. కు. సం. 6. 667.

2. (క. చిఱుతె. త. చిఱుత్తై) చిత్రకము, చిఱుతపులి.

సీ. ... చిఱుత మీసపు నేఁత చితౌతదట్టి. చంద్రా. 2. 38., ఆం. భా 2. 82.

3. సాము చేయువారు త్రిప్పెడి చిన్నకోల (శ. ర.).

4. ఎద్దుల మెడనుండి కాఁడి తొలఁగి పోకుండుటకై తగిల్చెడి కఱ్ఱచీల (వా.).

(ఖ.) చిఱితాళములు, పాడునపుడు లయ వేయు

టకై వాయించు కఱ్ఱతాళములు (వా.).

చిఱుతపులి – చిత్రకము, చిన్నజాతి పులి. ఆం. భా. 2. 92., దశా. 2. 200.

జ: చిఱు, చిఱుగంట, చిఱుగాలి, చిఱుగూబ, చిఱుచేఁకు, చిఱుతగండు, చిఱుత తనము, చిఱుతన గోడు, చిఱుతన బిల్లలు, చిఱుత నవ్వు, చిఱుత నాఁడు, చిఱుతపడు, చిఱుత పిప్పలి, చిఱుతవోవు, చిఱుతుక, చిఱుదిండి, చిఱుదొడ, చిఱునవ్వు, చిఱునాలుక, చిఱుపాల, చిఱుపులి. చిఱుబంతి పసుపు, చిఱుబొద్ది, చిఱుమాను, చిఱువరి, చిఱువాడు, చిఱువాలు, చిఱువేరు, చిఱుసాన, చిఱుసెనగలు, చిఱ్ఱుద్ది, చివ్వాంక.

5. పక్షివిశేషము.

సీ. చిందఱ లకుముకి చిఱుత తీతువకోడి కారుకోడేకుల వారిగాఁడు. హంస. 3. 112.

చిఱుతఁడు వి. బాలకుఁడు, చిఱుత.

చం. అనఘుతరాత్మ సుందర సమాహ్వయుఁడా మణిపీఠిపై వసించిన చిఱుతండు నా సుతుఁడు శ్రీకమలాలయనాథు సత్కృపా, జనితుఁడు వీని యుద్వాహపు సంభ్రమ మిత్తఱిఁ జెందె మీ రిగుర్కొను దయఁ దద్వధూవరులకుం దగు దీవన లియ్యఁగాఁ దగున్. *హరిభక్త విలాసము.* 1 ఆ. (*బి. వి.*), చెన్న. 3. 54.

చిఱుతగండు వి. (చిఱుత + గండు) మగ చిఱుత పులి.

వ. ... చిఱుతగండ్ల గమిచేత దైవికంబున డాప్రక్క మీఁదువడ దాఁటువడి...మనుచ. 4. 37.

చిఱుతతనము వి. (చిఱుత + తనము) చిన్నతనము, లేఁతవయసు.

చం. చిఱుతతనంబునం దగవు చిత్తమునం దలపోయ లేక ముందఱ యటు వోవ నిచ్చితి ... భార. ఉద్యో. 3. 361.

చం. ... ప్రాయపుం, జిఱుతతనంబు మీ మొగము చెప్పక చెప్పెడు ... మనుచ. 1. 73.

చిఱుతనగోడు వి. (√ చిఱుత) దీర్ఘ ఖర్వకాష్ఠక్రీడ, బిల్లగోడు.

సీ...చిఱుతన గోడు నాఁ జెలఁగు దీర్ఘ, ఖర్వకాష్ఠ క్రీడ ... ఆం. భా. 2. 307. (ప్రాఁత ప్రతిపా.).

సీ. చిఱుతన గోడాడ విఱుతురు పెళ్లున గజదంత మొక వ్రేలఁ గరము వట్టి. చమ. 3. 109. (శ. ర. పా. 'చిఱుతనగోల' చి. ని. పా.).

చిఱుతనబిల్లలు వి. బ. (చిఱుత + బిల్లలు) బాల్యక్రీడావిశేషము.

గీ. పేర్మిఁ జెలరేఁగి చిఱుతన బిల్లలాడు. రుక్మి. 1. 86.

చిఱుతనవ్వు, చిఱుతనగవు వి. (√ చిఱుత) మందహాసము, చిఱునవ్వు.

ద్వి. చిఱుత నవ్వులు తీయ చెయ్వులు గల్గి, తెఱవలు వలరాజు దీమంబు లనఁగ. రం. రా. ఉ. 110 పు. 11 పం.

వ. ... పవడంపుఁ జిగురు టధరముల తుదల నిగురుచు చిఱుత నగవులు బిగియ నగినం దెగి పడియెడునను వడువున నడుగడుగునకు వడవడ వడంకుచుం బిడికిట నడంగు నడుముల బెడంగును ... భీమ. 1. 117.

చిఱుతనాఁడు వి. (√ చిఱుత). చిన్నవయసు, బాల్యము.

గీ. చిఱుతనాఁడును వాఁడు నా శిశుఁ బోఁడు. భార. ఉద్యో. 2. 187.

ఇట్లే: చిఱుతకాలము, చిఱుతప్రాయము.

కం. సొలయక తూనిఁగలం గొఱ్ఱులఁ బెట్టితి నీవు నీ చిఱుతకాలము తత్ఫల మిప్పు డనుభవించితి... భార. ఆది. 4. 270.

సీ. చిఱుతప్రాయపు గొల్ల తెఱవల పలపించి ... నీలా. 1. 3.

చిఱుతపడు అ. క్రి. (చిఱుత + పడు) కుఱుచయగు.

సీ. అభ్రంకషములైన యా నీ శిరశ్శృంగ శృంగాటకము లిట్లు చిఱుతపఱిచి. కాశీ. 2. 163.

చిఱుతపిప్పలి మి. వి. (చిఱుత + పిప్పలి) సన్నపిప్పలి, చిన్నజాతి పిప్పలి (వృ. వి.).

సీ. చెంగల్వ కోష్టును జిఱుత పిప్పలియును మంచి యోమపుఁ బోట్టు మ్రాని పసుపు. అప్ప. 2. 431.

చిఱుతవోవు అ. క్రి. (చిఱుత + పోవు) చిన్నది

యగు; తక్కువపడు, క్షీణించు.

గీ. చిఱుతవోయిన మూఁకుటి చెలువుఁ దాల్చి, హత్తె నొకచో విశాఖ వింధ్యాద్రి యందు. కాశీ. 1. 138.

సీ. ఘ్రాణేంద్రియ జ్ఞానకళ యాఱుసాఱుగా జిహ్వా వివేకంబు చిఱుతవోవ. కాశీ. 1. 139.

చిఱుతుక విశే. (చిఱుత + ఉక) చిన్నవయసువాఁడు; చిన్నవయసుది.

గీ. ... యువతి, జనహృదయ సంగతాంగజ జ్వలన సామి, ధని యగు వానిఁ జిఱుతుక ఱేనిఁ జూచి. సారంగ. 3. 168. (చిఱుతుక ఱేఁడు – యువరాజు.)

ఆ. చెలఁగి లేవ నేడ్చు చిఱుతుక దానిఁ గ్ర,వ్యాద ఘోరమృగము లశనబుద్ధిఁ, బట్ట కుండఁ జెట్టుపలఁ గప్పి రక్షించు,కొని శకుంత తతులు గూడి యుండె. భార. ఆది. 4. 46.

చిఱుదిండి వి. (√ చిఱు) నలితిండి, మిఠాయి మున్నగు రుచ్యమైన లఘ్వాహార పదార్థము.

సీ. చిఱుదిండి తన వారి మొఱఁగి యాహరించు నతివ సూకరజాతి యందుఁ బుట్టు. కాశీ. 2. 80., శుక. 3. 244.

చిఱుదొడ వి. (√ చిఱు) జంఘ. పిక్క.

గీ. చిఱుదొడ యనంగఁ బిక్క నాఁ జెలఁగు జంఘ. ఆం. భా. 2. 135.

కం. ... మొసలి చూడ్కికి నగోచరమై, పఱతెంచి కుంభ సంభవు, చిఱుదొడ వడిఁ బట్టుకొనియె ... భార. ఆది. 5. 256., కు. సం. 3. 290., వాల్మీకి. 2. 24.

చిఱునవ్వు, చిర్నవ్వు వి. (√ చిఱు) మందహాసము, స్మితము, లేనవ్వు.

మ. నెఱయన్ బున్నమ చందురుం జెనయు నీ నెమ్మోమునం దియ్యమై, చిఱున వ్వొప్పఁగ ... భార. అర. 7. 342. (చి. ని. పా.).

శా. ... ఈ దిక్కు చిన్నవ్వుతో, నీమో మచ్చుగఁ జూపవే తెఱవవే నేత్రాబ్జముల్ ... హరి. పూ. 7. 68.

ఇట్లే : చిఱునగవు. భార. విరా. 5. 143.

చిఱునాలుక వి. (√ చిఱు) 1. ఉపజిహ్వక, కొండనాలుక (బ్రౌ.) 2. గళశుండిక, కొండనాలుక యందు పుట్టు రోగవిశేషము (శ. ర., వా.).

చిఱుపాల వి. (√ చిఱు) క్షీరావి, పిన్నపాల (వృ. వి.).

సీ. చిఱుపాల యనఁగను క్షీరావి చెన్నొందు ... ఆం. భా. 2. 55., ద్వి. శ. సా. 2. 80 పా.

చిఱుపులి వి. (√ చిఱు) చిఱుతపులి.

సీ. ... అల్పశార్దూలాఖ్య యలరు చుండుఁ, జిఱుత చిఱుతపులి చిఱుపులి యం చన ... ఆం. భా. 2. 82.

చిఱుబంతిపసు(స)పు వి. (√ చిఱు) చాయపసుపు, హరిద్రా విశేషము.

కం. అంతటఁ గనుపట్టెను భా, స్వంతుఁడు చరమాద్రి మీఁద వారుణ దిక్సీ, మంతిని జలకేళికిఁ జిఱు, బంతి పసుపు ముద్ద సన్నెపై నిడు భంగిన్. జై. భా. 2. 100.

సీ. గీసి గొజ్జఁగినీరు పోసి నూఱిన క్రొత్త చిఱుబంతి పసుపులోచేవ నలఁది. హర. 2. 107.

గీ. మాళవీదేవి శ్రీభద్రకాళి మీఁదఁ, బరిమళము తోడి చిఱుబంతి పసుపుఁజల్లె. భీమ. 5. 115.

చిఱుబంతి పసు(స)పాడు – చిఱుబంతి పసుపు రాచికొని స్నానము చేయు.

సీ. సిద్ధవాహిని నీటఁ జిఱుబంతి పసుపాడి శ్రీవిశాలాక్షి కై సేయఁ దొడఁగె. భీమ. 2. 28.

సీ సెలయేటి తెలినీటఁ జిఱుబంతి పసపాడి సేస క్రొమ్ముళ్ల బచ్చికలు తుఱిమి. హర. 5. 37.

చిఱుబొద్ది వి. (√ చిఱు) పార (వృ. వి., చి. ని., శ. ర.).

చిఱుమాను వి. (√ చిఱు) అర్జునము, పఱుమద్ది (వృ. వి.,) (బ్రౌ.).

చిఱుము స. క్రి. 1. చిమ్ము.

చం. ...చండ దిశా గజ దంత కాండముల్, విఱుతునె వారిధుల్ పుడిసిలింతునె మందర మగుటంబునన్, జిఱుముదునే జగంబు లఱచేతికిఁ దెత్తునె మత్తకాశినీ. భా. రా. అర. 2. 104.

కం. పిఱుఁదికిఁ బోనిచ్చిన వి, ల్లఱితికినై యల్లఁ

జాఁప నది గనుఁగొని పెల్లుఱికి చను లతలు పులు
వడఁ జిఱుముం గడు నాస పుట్ట శృంగాగ్రములన్. భా. రా. అర. 2. 49.

2. కోరాడు.

సీ. కోరాడెఁ జిఱిమెను గొండాడె నాఁగను
దుమ్మురేఁచె నటంచు దోచుచుండు. ఆం. భా. 3. 132.

అ. క్రి. చెలరేఁగు.

ద్వి. పదపదం డిదె మహాప్రళయంబు వచ్చెఁ,
జిఱిమి వసిష్ఠ కౌశికుల కోపాగ్ని, లుఱక లోకంబు
లాహుతిగొను ననుచు. ద్వి. హరిశ్చ. పూ. 418, 708 పం.

చిఱువరి వి. (√ చిఱు) వ్రీహి విశేషము.

సీ. చిఱువరి పచ్చగన్నెరు తీఁగె మల్లియ బుడమ
రాజనము నాఁ బొలుపుఁ గాంచు, వ్రీహి భేద
మ్ములు ... ఆం. భా. 2. 234. (ప్రా. పా - 'చిఱుతఱి' అపముద్రి.).

చిఱువాడు (√ చిఱు - త. చిఱువాడు) మిగుల్చి కొన్న చిల్లరద్రవ్యము.

గీ. చేరి వ్వేఁ దమ ముని చెఱఁగులందుఁ, గాసు
దుడ్డును బంగారు పూస వెండి, తునుక మొదలింటి
చిఱువాడు గనిన దెల్లఁ, గొనుచు మగనాండ్రు
తమ కల్లగుట్టు మెఱయ. శుక. 3. 117.

చిఱువాలు వి. (చిఱు + పాలు - క. చిరపాల్) క్వథీకృత దుగ్ధము, ఇగురఁ గాఁచిన పాలు, ఆనవాలు.

గీ. ఆనవాలనఁ జిఱువాలు నా నెసంగుఁ, గ్వథీ
కృత దుగ్ధంబు ... ఆం. భా. 2. 158.

ద్వి. తమలోన గోప సంతమస వేణులును, గొమరు
చెక్కిళ్లఁ గుంకుమము చల్లుచును, బాలు నేతులు
చిఱువాలు వెన్నలును, గాలువలై పాఱఁగాఁ
జల్లులాడి ... అ. మ. క. 1. 23 పా. 23 పం.

మ. ... చే చుఱుక్కను నేయుం జిఱువాలు
వెల్లువగ నాహారం బిడున్ సీతునన్. ఆము. 1.82.

చిఱువేరు వి. (√ చిఱు - త. చిఱువేర్) ఎఱ్ఱంగు వేయుట కుపయుక్తమగు నొకానొక వేరు.

సీ. చిఱువేరు చాయతోఁ జెలిమి సేయును గాని
తొలుసంజ మసలక నిలువలేదు. తపతీ. 2. 20.

చిఱుసాన వి. (√ చిఱు) ఆయుధములకు పదనుపెట్టు ఒక విధమైన చిన్నసాన.

సీ. చిఱుసానఁ బట్టించి చికిలి సేయించిన గండ
గొడ్డలి నిశాగహన లతకు. కాశీ. 1. 121.

చం. ... ప్రతికిన్ బొడకట్టె వేల్పుఁ దొ,య్యాలి
చిఱుసానఁ బట్టిన యనంగుని మోహన బాణమో
యనన్. మనుచ. 6. 31.

చిఱుసెనగలు వి. బ. (√ చిఱు) చిన్నజాతి సెనగలు, మసూరము (శ. ర.).

చిఱ్ఱి వి. (త. చీఱల్) చిఱ్ఱు, కోపము (శ. ర.).

విణ. చింపిరయైనది, చెదరనది.

ఆ. గొఱ్ఱె బొచ్చుకంటె నెఱ్ఱనై చిఱ్ఱిలా, కుఱ్ఱ
వెండ్రుకలను గూడి దువ్వి, తొఱ్ఱకొప్పు పెట్టె ...
చంద్ర. వి. 3. 83.

ఆ. ముక్కు చెవులు మఱియు ముఖ్యంబుగాఁ జిఱ్ఱి,
కొప్పు గోసి వెళ్లఁగొట్టువాఁడ. చంద్ర. వి. 3. 140.

చిఱ్ఱితల — చింపిరి తల.

ద్వి. చిఱ్ఱితలైనను జెమట కంపైనఁ, దెఱ్ఱ నోటిది
యైనఁ దిండిపోతైన. ద్వి. భల్లా. 2. 309 పం. (ప్రా.).

జ: చిఱ్ఱిగొట్టు, చిఱ్ఱుచిఱ్ఱు, చిఱ్ఱులు వాడుచు.

చిఱ్ఱిగొట్టు విణ. (చిఱ్ఱి + గొట్టు^{2}) కోపము కలవాఁడు; కోపము కలది.

సీ. పనివంజయో యింటి బానిసబిడ్డయో వెఱ్ఱి
చెయ్యములదో చిఱ్ఱిగొట్టో. చెన్న. 4. 39.

చిఱ్ఱి — చిఱి.

సీ. ... చిఱ్ఱి యనంగఁ దండుఱియ, మగు ...
ఆం. భా. 3. 67.

ఆ. చిఱ్ఱి మేడకాయ చెంచలి వంకాయ, గాని
మంచి కూరగాయఁ దేను. వై. భా. 4. 96., హంస. 4. 133.

చిఱ్ఱిపట్టె వి. బాలక్రీడా విశేషము (శ. ర.).

చిఱ్ఱు వి. (క. త. చీఱు) 1. కోపము (శ. ర., ప్రా.).

2. కోపమం దగు ననుకరణము.

సీ. పొర లూని మేతాలుపులఁ జిఱ్ఱు మని వెఱకొలుపుచు రెండు నాల్కలు దలిర్ప. అచ్చ. రా. బాల. 106.

జ: చిఱ్ఱుబుఱ్ఱు, చిఱ్ఱుబుస్సు, చిఱ్ఱుముఱ్ఱాడు, చిఱ్ఱుముఱ్ఱు.

3. కోపగించుట యందగు ధ్వని కనుకరణము.

ఉ. ... తాఁ, జిఱ్ఱునఁ గోపగించుకొని చెప్పఁడు చేయఁడు లేచిపోయె మీ, వెఱ్ఱయగారు మంచి గురువే దొరకెన్. వై జ. 4. 12.

చిఱ్ఱుద్ది వి. (చిఱు + ఉద్ది) చిన్న యుద్ది, చిన్నజత.

వ. అని యిట్లు పలికి తానును బలభద్రుఁడును బెన్నుద్దు లయి యితర వల్లవు లెల్ల నుద్దించుకొని చిఱ్ఱుద్దులై వచ్చిన సమయంబున ... భాగ. 10 పూ. 730 (శ. ర.).

చిఱ్ఱుబుఱ్ఱులు వి. బ. బాలక్రీడా విశేషము. హంస. 3. 146.

చిఱ్ఱుబుఱ్ఱు వి. (√ చిఱ్ఱు) 1. కోపభయాదులయందగు ధ్వనికి అనుకరణము.

సీ. కట్టిన పులితోలు కడకొంగు సోఁకి యాఁబోతు తత్తడి చిఱ్ఱుబుఱ్ఱనఁగ. హర. 5. 16.

2. శ్లేష్మము గొంతుకకు అడ్డుపడినపుడు అగు ధ్వనికి అనుకరణము.

సీ. శ్లేష్మంబు కుత్తుకఁ జిఱ్ఱుబుఱ్ఱనఁ గఱ్ఱుకఱ్ఱను దగ్గు లగ్గలము గాఁగ. శుక. 3. 30.

చిఱ్ఱుబుస్సు వి. (చిఱ్ఱు + బుస్సు) కోపమందగు ధ్వనికి అనుకరణము.

శా. ఆ మందోదరి చిఱ్ఱుబుస్సను చసూయాక్రాంతయై పోయి ... శుక. 3. 277.

చిఱ్ఱుముఱ్ఱాడు అ. క్రి. (చిఱ్ఱుముఱ్ఱు + ఆడు)

1. పెనఁగులాడు; దొమ్ములాడు.

సీ. చిగురు జొంపములలోఁ జిఱ్ఱుముఱ్ఱాడుచుఁ గెరలు కోయిలల సుస్వరములకును. మార్క. 5. 7.

ఉ. ఆడుచు మీఁదఁ బిండుగొని యాదటఁ గ్రొవ్విరు లెక్కి చిఱ్ఱుముఱ్ఱాడుచు ... అన్ని యాడె సమ బాలికులం బెలమావి మోఁకలన్. కు. సం. 9. 301.

వ. ... మసరు కవిసిన వన లులాయంబుల పోలికం జిఱ్ఱుముఱ్ఱాడుచు ... ఎక్కువ తక్కువలు లేక యొక్కటిఁ బోరు నమ్మేటి మగల యాటోపంబునకు ... భోజరా. 5. 118.

2. సందడించు, అతిశయించు; వ్యాపించు, ప్రసరించు.

గీ. అడరి కోర్కులు చిఱ్ఱుముఱ్ఱాడ వెడఁగు, పడిన యుల్లంబు పట్టునఁ బఱుపఁ దనకు, వశము గాకున్న నెంతయు వంతఁ బొందు. భార. విరా. 2. 292.

మ. ...గుడ జీరకంబులు సముద్యత్ప్రేమ నన్యోన్య మంజుల మస్తంబుల నుంచి రర్థిఁ గనుమించుల్ చిఱ్ఱుముఱ్ఱాడఁగన్. ఆము. 6. 131.

3. చిడిముడిపడు, సంభ్రమించు.

గీ. ... కోర్కు లగ్గలించి చిఱ్ఱుముఱ్ఱాడుచుండ నచ్చెలువ చెలువుఁ, దగిలి తన యిచ్చఁ బాఱు చిత్తంబు పజ్జ, నరిగి యిట్లను నక్కీచకాధముండు. భార. విరా. 2. 85.

4. తొట్రుపడు.

వ. ... అట్లా నృపసత్తమ మత్తకాశిను లొండొరుల చిత్తంబులు చిత్తజాయత్తంబులై కోర్కులు దత్తఱింపం దాల్ములు పీడ సిగ్గునం జిఱ్ఱుముఱ్ఱాడుచున్నయంత ... భాగ. 10 ఉ. 1172. ('చిట్టుముట్టాడు' ముద్రి).

స. క్రి. 1. చీల్చు, ఛేదించు.

ద్వి. చేకొని శవముల జిఱ్ఱుముఱ్ఱాడు, కాక ఘూకానేక కంక గృధ్రములు. రం. రా. యు. 537 పు. 13 పం. (శ. ర. పా. 'చిట్టుముట్టాడు' ముద్రి.).

2. ఖండించు, నిరాకరించు.

ద్వి. జినదర్శనంబులఁ జిఱ్ఱుముఱ్ఱాడు, మన వీరభద్రుని మదకరవచ్చె. బస. పు. 5. 182 పం.

చిఱ్ఱుముఱ్ఱు వి. (√ చిఱ్ఱు) కోపమందగు ధ్వనికి అనుకరణము.

ఉ. ఏ నటు చిఱ్ఱు ముఱ్ఱనుచు నించుక కోపము తాఁక లేమి నా, పై నొక లాగునఁ గిటుకువట్టిన దోసము గాదు తానునుం, దానును నేఁటి దాఁక మమతం దగ నమ్మలిఁ గూడియున్నవా, రా నెన

రైననుం దలఁపఁ డయ్యెను దీని గణించి యేనియున్. విప్ర. 4. 72.

చిఱ్ఱుముఱ్ఱు మను – కోపపడు.

మత్తకోకిల. ఓరి భిక్షుక చెప్పరా నిను నొక్క శాస్త్ర రహస్య మేఁ, జేరి వేఁడెద నన్న బౌద్ధుఁడు చిఱ్ఱుముఱ్ఱు మటంచు నో,రోరి జైన పిశాచ నగ్నుఁడ యోరి దుర్మలభాండ నీ,క్రూర కేటికి శాస్త్రగర్వము లోరి కాఱులు మానరా. ప్రబోధ. 3. 22.

చిలచిల వి. 1. ద్రవపదార్థములు చిమ్ముట మున్నగు వానియం దగు ననుకరణము.

కం. చిలుకలు ముక్కున నొక్కినఁ, జిలచిల బొండముల కండ్లఁ జిమ్ముచు రసముల్, జలయంత్ర స్తంభము లన, విలసిల్లును నారకేళ వృక్షము లచటన్. కార్తిక. 3. 35 పా.

కం. అలజడిపడి చెలులం గని, పలవించుచుఁ గౌఁగిలించు పగిది ముఖములం, జిలచిల రసములు చిప్పిల నలినాక్షుల బాహువుల మృణాళము లుడుకున్. వరాహ. 4. 34.

2. ఎండుటయం దగు ననుకరణము.

కం. విరులుఁ జిగుళ్ళును జొరువుగ, సిరిగందపు టసలోకింత చిలచిల మని వే,గిరమ పఱుపట్లుగొనఁ గడుఁ, బొరలెడి తరలాక్షీతాపము గని కలఁకన్. కళా. 6. 254.

చిలమిలిక సం. వి. ఆ. స్త్రీ. 1. ఒక విధమగు కంఠాభరణము. 2. మిడుఁగుఱుఁబురుగు. 3. మెఱపు.

చిలమీలిక సం. – చిలమిలిక.

చిలవ వి. నీరుకోడి (శ. ర.).

చిలాయి వి. చాఁదు, పిల్లలకు బొట్టు పెట్టుట కుపయోగించు నల్లని పదార్థము (వా.).

చిలికించు స. క్రి. (√ చిలుకు) చిలుకఁజేయు.

(చల్లు)

సీ. ... లక్ష్మి ... కలయంపి చిలికించుఁ గమ్మఁ దేనె, గీ. దక్షవాటికఁ బ్రతిమహోత్సవమునందు. భీమ. 3. 6[illegible]., దశా. 6. 27.

(ప్రసరింపఁజేయు)

సీ. చెక్కుటద్దములపైఁ జిఱునవ్వు చిలికించి చిన్నఁబోయిన మోము సేద దీర్చి. విక్ర. 1. 158.

చిలిచిమము సం. వి. అ. పుం. కిక్కస కసవునం దుండెడి మీను, ఒకానొక చేఁప (రూ. చిలిచీమము, చిలీచిమము, చిలీచిమి, చిలీచీమము, చేలిచీమము, చేలిమము, చిల్లిమము, చిలీచీమి – వాచ.).

చిలిపి – చిడిపి.

(అల్పము, చిన్నది; నికృష్టము, నీచము)

మ. నరుఁ డత్తాపసుఁ జేర కేల్మోగిచి వింతల్ నీ శరీరంబునన్, దిరుగం బుట్టలు వెట్టె సర్పములు వర్తింపన్ దరుల్ జాను కూ,ర్పర దేశంబులఁ బుట్టె గూండ్ల శకున వ్రాతంబు వర్తింప నీ, కరయన్ వాసము లేక యీ చిలిపి మఱ్ఱా కేమి ప్రాపయ్యెడున్. జై. భా. 8. 140. (శ. ర. పా).

సీ. కల్పవృక్షము లిందుఁ గల మహీరుహములు సిద్ధలింగము లిటఁ జిలిపి ఱాలు. రుక్మా. 5. 61. (శ. ర. పా.).

జ: చిలివిసము.

చిలిమిడి వి. అక్షోళము (వృ. వి.).

సీ. ... చెలఁగు నక్షోళము చిలిమిడి యన. ఆం. భా. 2. 63 (ముద్రి. బ్రౌ. పా–'అక్షోళ'పదము సంస్కృత నిఘంటువులలో కనఁబడలేదు).

చిలివిసము వి. (చిలిపి + విసము) 1. పనికిమాలిన పని.

ద్వి. పినుఁగుదాసరి నొక్క పెద్దగాఁ జేసి,కొని వచ్చి పొడువునఁ గూర్చుండఁ బెట్టి, పలు విధంబుల పాలుపడి మాపుదనుకఁ, జిలివిసంబులు గొన్ని సేయుచున్నాఁడు. ద్వి. పరమ. 5. 361 పా. (చి. ని. పా – చిలివిషము. ముద్రి., బ్రౌ. పా.). 2. అసూయ (బ్రౌ., వా.).

చిలుక(ల్క) వి. (సం. శుకః. క. త. గిళి. మల. కిళి.).

1. శుకము, కీరము.

కం. చిలుకలకొలికి కిది నాతోఁ, బలుకంగాఁ గొంత సిగ్గుపడియెడు ముందే, చిలుకా! నీతో నైనను, బలుకంగా రాదె పలుకు బంగారంటవే. విజ. వి. 2. 183.

చం. ... చెలి భుజపీఠి నొత్తగిలి చిల్కను దువ్వుచు ... మనుచ. 5. 67.

ద్వి. రాజతేజము గల రతనాల పెట్టె, నడవ నెట్లోర్చెనో నా ముద్దుఁ జిలుక. ద్వి. హరిశ్చ. ఉ. 927

పం. ('చిలుక — చిలుకవలె మనోహరమైన వాఁడు' అని యర్థము).

2. తలుపు బిగించెడి యొకానొక గడియ (ఇది చిలుక యాకారము గలిగి యుండును - బ్రౌ., వా.).

3. ఇది కొన్ని ఱెక్కల పురుగుల నామములలో తుది పదముగా నుండును. (ఉదా: గడ్డి చిలుక, ఆకుఁజిలుక, వడ్లచిలుక, సీతాకోక చిలుక మొ.).

4. ఇరుసు తుది చీల, ఆణి.

సీ. చీల జంజడ యాణి చిలుక యు చనఁగ సందానిత కీలాఖ్య దనరుచుండు. ఆం. భా. 2. 203. (ప్రాంత ప్రతిపా.).

5. చిలుక తోఁటకూర, హిలమోచిక (వృ. వి.).

సీ. ... చిల్క యంచన నొ హిలమోచిక ... ఆం. భా. 2. 73.

చిలుక పలుకు — ముద్దుపలుకు, ఇంపైన మాట.

చం. పలుచని చెక్కులుం జిలుకపల్కులు మెత్తని మేనుఁ దీఁగలున్ ... కలిగి పురం జెలంగుముదు కాముని దీము లట్ల కామినుల్. విక్ర. 1. 79.

చిల్కల చదువు :- అర్థజ్ఞానము లేని చదువు.

గీ. శీల మఖలంబు నిది పిల్లిశీల మనుచుఁ, జదువు లివి యెల్లఁ జిల్కల చదువు లనుచుఁ, దోడివారలు నవ్వ నాతోడ యేల, బేల వైతివి యీ గుణం బేల నీకు. పాండు. [illegible]

జ: చిలుక కూర, చిలుక కొయ్య, చిలుకగోణము, చిలుక తత్తడి రౌతు, చిలుకతాళి, చిలుకముక్కు, చిలుక యారె. చిలుక రౌతు, చిలుకల కొలికి.

చిలుకకూర వి. (చిలుక + కూర) చిలుక తోఁటకూర, హిలమోచిక (వృ. వి., శ. ర., బ్రౌ.).

చిలుక(ల్క)కొయ్య వి. (చిలుక + కొయ్య వస్త్రా)దు లుంచుటకుఁ గాను గోడయందు కొట్టిన చిలుక వంటి యాకారము గల కొయ్య, నాగదంతకము.

ద్వి. పంటింప కెదురుగాఁ బఱతెంచి మ్రొక్కి, యలర వాఱెనలు మోకులుఁ బుచ్చి యెదిరి, చిలుకకొయ్యఁ దవిల్చి. పండితా. దీక్షా. 41 పొ.

గీ. చిలుక కొయ్యన వడె నాఁగఁ జెలఁగుచుండు, నాగదంతకము ... ఆం. భా. 2. 20.

ద్వి. అవె చూడు వాఱెన లా చిల్కకొయ్య. నివె చూడుమా మోకు లీ చిల్కకొయ్య. పండితా. దీక్షా. 42 పొ.

చిలుకగోణము వి. (చిలుక + గోణము) అతుకుగుడ్డ వేసిన గోఁచి (బ్రౌ., వా.).

చిలుక(ల్క)డ వి. (చిలుకు + కడ) 1. పగ్గము లోనగువాని కొనను వేసెడి కొలికిముడి (శ. ర - ఎద్దుగంతను బిగించుట కుపయోగించు త్రాటి కొనను వేసెడి గుండ్రని ముడి. బ్రౌ.).

2. కోశబంధగుణము, కత్తియొఱకు కట్టుత్రాడు.

సీ. ఒఱ యనఁ గోశాఖ్య యొప్పుఁ జిల్కడ యనఁ దద్బంధ గుణసంజ్ఞ దనరుచుండు. ఆం. భా. 2. 215.

చిలుక(ల్క) తత్తడి రౌ(రవు)తు వి. (చిలుక + తత్తడి + రౌతు) మన్మథుఁడు.

సీ. చిలుక తత్తడి రౌతు చేతి తియ్యని వింట గాఢ కృపీటజ కాండ మెసఁగె. చంద్రి. 2. 68.

ఇట్లే: చిలుక పటాణి రౌతు, చిలుక సాంబ్రాణి సామి; చిల్కతేజి దొర మొ

చం. పలుకులు వేయు నేల నిను బాల కనుంగొని నంత నుండియున్, జిలుక పటాణి రౌతు త్వర సేసె ... ఉ. రా. 4. 200.

గీ. అపుడు వివాహాధిదేవతయై చెలంగు, చిలుక సాంబ్రాణిసామి నచ్చించి రెలమి. భాను. 3. 49.

చం. ... కదున్, పెనఁగిరి చిల్కతేజి దొరం బీరము వాఱఁగ వారి లిద్దఱున్. యయా. 5. 130.

చిలుక(ల్క)తాళి(ళీ) వి. (చిలుక + తాళి) మీఁద నిరుప్రక్కల చిలుక రూపేర్పఱచిన పతకము (శ. ర - చిలుకలుగా చేసిన పతకపు బిళ్ల. బ్రౌ.).

సీ. జాళువా జిగిబిరా సరిపెణల మెఱుంగు చిలుకతాళికి నొక సిరి [illegible], గీ. రాజకందర్పుఁ డంతఃపురంబు వెడలె. శుక. 1. 100.

ద్వి. అబ్బురంబై యుండవో చిల్కతాళి, గుబ్బ చన్నులమీఁద గునిసియాడంగ. ద్వి. శ. సా.

1. 13 పా. 17 పం.

సీ. పులుఁగురా పచ్చ బల్చిలుక తాళీ యొక్క సుదతి పేరురమునఁ బదిలపఱచె. రసిక. 1. 75. (చి. ని పా.).

చిలుకత్తు — చిలుకొత్తు వి. (చిలుకు + అత్తు) కవచ విశేషము.

సీ. జోడనఁ గవచంబు శోభిలుఁ జిలుకత్తు జీరా యనఁగఁ దద్విశేషము లగు. ఆం. భా. 2. 204.

చిలుకముక్కు వి. (చిలుక + ముక్కు) శుకనాసము (వృ. వి.) (దీని పువ్వులు చిలుక ముక్కువలె నుండును).

సీ. ... చిలుక, ముక్కు నా శుకనాస పొలుపుఁ గాంచును ... ఆం. భా. 2. 66.

(బ.) ధాన్య విశేషము.

సీ. ... చిలుకముక్కు, లేదు కజ్జలు వంకె లిసుక రాజనములు ...హంస. 4. 128., ప్రబంధ. 112.

చిలుకయూరె వి. (చిలుక + ఆరె) ఒక విధమైన మాదిగ సూది (శ. ర.).

చిలుకరించు — చిలికించు స. క్రి. (√ చిలుకు) చల్లు. ఉదా: వాఁడు నామీఁద నీళ్లు చిలుకరించినాఁడు (శ. ర., బ్రౌ.).

చిలుకరింపు వి. (√ చిలుకరించు) చిలుకరించుట (శ. ర.).

చిలుకరౌతు వి. (√ చిలుక) మన్మథుఁడు. సాం. ని. దేవ. 8.

చిలుక(ల్క)ల కొలికి(ల్కి) వి. (చిలుకలు + కొలికి) చిలుకల కొలుకులవంటి కొలుకులు గల యాఁడుది; ఆఁడుది.

గీ. పలుకు పలుకున నమృతంబు చిలుకుచుండఁ, బలుక వేటికిఁ జిలుకల కొలికికాన. నైష. 8. 50.

సీ. కలకలఁ బల్కు చిల్కలకొల్కిఁ దమ జాతి గాఁబోలు నని చిల్క కదుపు పొదువ. ఉ. రా. 6. 27.

సీ. చిగురుఁబోఁడి మిటారి చిలుకలకొల్కి వాల్గంటి మెఱుఁగుఁబోఁడి కలువకంటి, యన నిట్లు స్త్రీ విశేషాఖ్యలు చెన్నొందు ... ఆం. భా. 2. 105., నీలా. 3. 18., దశా. 5. 46.

గీ...చెలువ యెలనాగ చిలుకలకొలికి కలికి...అతివ నా స్త్రీ సమాఖ్యలు మహేశ. ఆం. సం. మాన. 9.

చిలుకు(ల్కు) అ. క్రి. (క. చిముకు) 1. చిందు, చెదరిపడు; రాలు, పడు.

కం. తేనియకుండఁ గొనుచు సో,పానము లేమఱుట లేక ప్రాఁకిన క్రియ నా,త్మానందరసం బొక కణ, మైనఁ జిలుకనీక తుదికి నాతం డెక్కున్. భార. శాం. 6. 121.

గీ. దంభుఁ డిస్సిస్సి పై గాలి తగిలి నీదు, చెమట బిందులు మామీఁదఁ జిలుకకుండ, నోయి విప్రుండ యెడ గల్గ నుండు మనిన. ప్రబోధ. 2. 14.

సీ. కడియంపుఁ బాములు కకపాలలో నున్న భూతిమైఁ జిలికిన బుస్సు రనఁగ. హర. 5. 16.

2. ప్రవేశించు.

మ. ... అ,మ్మురళీగానము వీనులం జిలికినన్ మోదించి గోపాల సుం,దరు లేతెంతు రరణ్య భూములకుఁ దద్దాస్యంబుఁ గామించి ... భాగ. 10 ఉ. 1333.

సీ. యాదవ కుల విషయంబైన యొప్పని పలుకు నా వీనులఁ జిలుకునట్టె. భాం. మో. 97.

3 (ద్రవము) ఊరు.

గీ. తొడల గోరు లొత్తి తొయ్యలిఁ గలసిన, షష్ఠి యందు మదనజలము చిలుకు కళాశాస్త్రము. 1. 45

ఉ. చెప్పఁ దొడంగెఁ దేనియలు చిల్కఁగ ద్రాక్షలు రాలఁ గ్రప్పుం, దిప్పలు చిమ్మ రేఁగఁ గడుఁ దీయని యిక్షురస ప్రపూరముల్, చిప్పిలి పర్వఁగా ... హంస. 1. 34.

4. కురియు, వర్షించు.

చం. కొలకుల పజ్జ సజ్జకపు గొజ్జఁగి పూఁబొదరిండ్ల జోరునం, జిలుకు హిమాంబు పూరములు ... వసు. 2. 12.

ఉ. ... పల్కుఁ జిల్కు పూఁ,దేనియ సోన వెల్లు వలఁ దెప్పలఁ దేలెడు మేలి పల్కులన్. పాండు. 4. 112.

5. ప్రసరించు, వ్యాపించు.

గీ. కళుకు మెయి ఛాయ లుభయ భాగముల

యందుఁ, జిలికి జగజంపు జల్లుల చెలువు నింప. దశా. 2. 66.

6. ప్రకటితమగు.

సీ. సప్త వ్యసనములఁ జనదు సక్తుండుగా నేమఱి పలదు దన్నెపుడు రిపుల,వలన మంత్రము వెలిఁ జిలుక నిచ్చుట చెట్ట ... మార్క. 3. 128.

7. మీఱు, చెలరేఁగు.

సీ. చేఁదు మ్రింగెద వంచుఁ జిలికి నవ్వె ఘృతాచి ... మనుచ. 3. 109.

స. క్రి. 1. చల్లుకొను; చల్లు.

కం. తల నీ గంగా తీర్థము, చిలికినవా డీశ్వరుండు చేరెఁడు లోఁగోఁ, గలిగినఁ దరఁగలఁ దేలం, గలిగినఁ దన్మహిమ లెన్నఁగాఁ దర మగునే. విజ. వి. 1. 54.

చం. ఇలకు సుధా సమత్వము రహింప శరజ్జలజాక్షి కుండమం,డలి సలిలంబుఁ గల్మష మడంగ మొగుల్ విరియొండఁ గాఁచుచోఁ, జిలుకు నిశా రజఃపటలి చెన్ను వహించెఁ దరంగపంక్తిపై, దళ దరవింద కైరవ కదంబకడార పరాగ పూగముల్. ఆము. 4. 147.

2. కురియు.

సీ. ఘూత్కార మొనరించు తొండంబు ముక్కున శీకరాసారంబుఁ జిలుకు ఘంటి. కాశీ. 2. 53.

ద్వి అలివేణి ముఖచంద్రుఁ డమృతంపు రసముఁ, జిలుకు చందంబునఁ జిట్టుము లెసఁగె. ద్వి పరమ. 3. 148 పొ.

3. వెలువఱుచు, ప్రకటించు.

ఆ. ... ఇంటఁ జక్కెరల్ దిని మని, వెగటు చిలుక నీకుఁ దగునె చిలుక. రసిక. 4. 172.

గీ. ఇంటనె మెలంగువారల కీ సుఖంబు, లెటులఁ జేకూరు నని పల్కి హితముఁ జిల్కి, పోయి రమ్మని మోము మోమున ఘటించి, చుంబన మొనర్చి పనిచె నయ్యబ్జాక్షి. హంస. 1. 108. సారంగ. 3. 117.

4 ప్రసరింపఁజేయు, వ్యాపింపఁజేయు.

కం. కులుకుచు జిలిబిలి పలుకులు, పలుకుచు రస మొలుకు చూపు వదనాబ్జముపైఁ, జిలుకుచుఁ బలు మొన నొక్కుల, నులుకుచు రతివేళఁ జొక్కుచుందువు తరుణీ. కవిరా. 5. 273.

దండకము. ... పెన్నాటకంబైన క్రాల్గన్నులం గల్గు పెందళ్కుల న్నల్గడం జిల్కు నెమ్మోము జాబిల్లి శోభిల్ల ... పాండు. 4. 77.

5. మథించు, త్రచ్చు.

గీ. పాలు చిలుకంగ వెన్న యే లీలఁ బొడమె. దశా. 2. 242.

చం. ... మజ్జిగఁ జిల్క ... హంస. 1. 195.

ఉ. ... దధిఁ జిల్క ... దశా. 2. 353.

సీ. కలశ పయోరాశిఁ జిలుకు కవ్వపుఁ గాము కుందిక ... పి. శకుం. 1. 39.

వి. (త. చిలుక్కు) 1. బాణము; బాణవిశేషము.

సీ. ... చిలుకు శరము. ఆం. శే. 56.

గీ. ... సింగిణి నొక దొడ్డ చిలుకుఁ గూర్చి. అచ్చ. రా. కిష్కిం. 45.

చం. చిలుకులు చిల్లకోలలు విచిత్ర గదా ధనురాది సాధనం,బులు దనరంగ వెంబడిని బొంగి చెలంగుచు నేఁగి రొండొరుల్. ఇందు. 2. 58.

గీ. ... అనిరుద్ధునందుఁ గ్రొవ్వాఁడి చిలుకు, ములికియై నాఁటెఁ గలకంఠి బెళుకుచూపు. అని. 2. 130.

2. అలుఁగు, బాణాగ్రము, ఫలము.

గీ. చిలుకనఁగ ముల్కి యనఁగను ఫలము దనరు. ఆం. భా. 2. 213.

3. (క. చిలుక, చిలక) గొండ్లెము (శ. ర.).

(వ్యవ.) తలుపునకు చిలుకు వేసినారు.

4. కొలికి, ముడి.

సీ. శిథిలత్వ మొందిన చెంగావి జడముడి చిలుకూడి నెలపువ్వు చెంపనంట...గీ. అతి రహః కేళి నుండియు నరుగుదెంచె ... కాలభైరవుండు. పాండు. 5. 136.

5. (క. సిలుకు. త. చిలుకు) మిగులు, శేషము (గ్రా.).

(వ్యవ.) వాని ఋణ మంతయుఁ దీఱ లేదు. ఇంకను చిలుకున్నది. ఆ యింటివెల రెండువేల పై చిలుకు.

6. జలక్రీడా విశేషము (దీనిలో అన్యోన్యమును నీళ్లు చిలుకరించుకొందురు).

కం. ...సెలయేఱులలోఁ జల్లులు, చిలుకులు నాడుదురు మునుల చివురుంబోణుల్. హర. 5. 36., నిర్వ. 8. 49.

చిలుకు ముద్రించు:- తాళము వేయు.

గీ. చిల్క చిలువాన మొక యింటఁ జేర్చి తలుపు, చిలుకు ముద్రించి బిగముచేయి రొండిఁ, జెక్కుకొను ... శుక. 3. 348.

జ: చిలికించు, చిలుకడ. చిలుకత్తు, చిలుకరించు, చిలుకరింపు, చిలుకుటమ్ము, చిలుకుడు, చిలుకుడు గుంజ, చిలుకుతాడు, చిలుకొత్తు.

చిలుకు(ల్కు)టమ్ము వి. (చిలుకు + అమ్ము) అలుఁగుతోఁ గూడిన బాణము ('రెండలుఁగుల బాణము' అని బ్రౌ.).

చం. ... కుందపు మొగ్గ చిల్కుటమ్ములు మరుఁడేయ ... చంద్రి. 4. 125.

వ. ... చిలుకతేజి వజీరుని చిలుకుటమ్ములు ... దశా. 5. 115.

ఇట్లే: చిలుకు తూపు, చిల్కులకోల.

సీ. వలపుల తటితీపు నెలతేని కళప్రాపు వలతేని యాఱవ చిలుకుతూపు. ఘటికా. 2. 86.

ఉ. సింగిణివిండ్లు తూణములు చిల్కుల కోలలు పట్టియంబులున్, సంగతిఁ బార్శ్వ భాగములఁ జక్కఁగఁ బూనిచి సాది సిల్పినన్. ప్రబంధ. 182.

చిలుకుడు వి. (√ చిలుకు) చిలుకుట (శ. ర.).

చిలుకుడు గుంజె వి. (చిలుకుడు + గుంజ) పెరుఁగు మున్నగునవి మథించుట కుపయోగించు గుంజ (బ్రౌ.).

చిలుకు తాడు వి. (√ చిలుకు) రెండు పగ్గముల మొనలు ముడివేయకుండ ఒకటితో నొకటి యతికించిన త్రాడు, చోరసాధన విశేషము (బ్రౌ.).

చిలుకొత్తు – చిలుకత్తు (చిలుకు + ఒత్తు).

ఉ. ... తలిర్చిలుకొత్తుఁ దాల్చి తా, గద్దటి చిల్కనెక్కి పిక కాకలి కాహళి మ్రోయ డాయుచున్. ప్రబంధ. 514.

చిలుప వి. 1. కొంచెముగ చేరి నిలిచిన నీరు.

మ. అనినన్ జిత్తము జల్లనన్ సొరుఁగు న య్యంభోజ పత్త్రాక్షి లోచన గోళంబులఁ జెమ్మలై చిలుపలై జాలై తరంగంబులై, చనుదోయిన్ గొనబౌ కురంగ మద చర్చల్ జాఱిపో నొక్కయొడ్డున బాష్పాంబు ఝరంబు లుప్పతిలెఁ బోటుం బాటుఁగా నెంతయున్. మనుచ. 3. 136.

2. ముక్క, ఖండము.

కం. మిలమిలని గోళ్లఁ జిలుపలు, గులగులలుగఁ గొట్టు నచటి కోల్పులులు గవిన్. చంద్ర. 2. 9.

విణ. అల్పము, కొలఁదిది (దీనికి వ్యుత్పత్తియందు వికల్పముగా 'ని' గాగమము).

సీ. అలఁతి పయ్యెదలోని హారముల్ చిలుపవెన్నెలలోని తారకావళులు కాఁగ. దశా. 3. 28.

చం. చిలుపని కమ్మ తేనియలు చిప్పిలి హస్తము లస్తకంబునన్, నిలువక జీరువాఱునెడ ... నైష. 1. 192., ద్వి. పరమ. 4. 278 పా.

చిలుప చిలుప, చిలుప చిలుపని – అత్యల్పము, మిక్కిలి కొలఁదిది.

గీ. ప్రళయ కాలంబు తుదఁ గాళరాత్రి చనిన, నపర మగు సర్గమునకు బీజాంకురంబు, శీతమును నుష్ణమును గాఁగఁ జిలుపచిలుప, గంధవాహంబు వీఁచు నిర్గంధ మగుచు. శివరా. 1. 50.

కం. ... చిలుపచిలుప చెమ్మట లొడలఁ గడలుకొన ... ఉ. రా. 7. 125.

గీ. చిలుప చిలుపని నేతుల జిడ్డు దేఱు, నేమి చెప్పుదుఁ గ్రొవ్విన యేకలములు. మనుచ. 4. 17.

చిలుము^{1}(ల్ము) – కిలుము. వి. (త. చిలుంపు) 1. లోహాదుల మలము, రాగిచెంబు మున్నగు వానిలోఁ గల్గు ముఱికి.

సీ. శృంగార రసమునఁ జిలుము వోఁగడిగిన లలిత సువర్ణ శలాక యనఁగ. హ. వరాహ. 9. 26 పా.

చం. ... అంబలి గల పంటియుం జిలుము వాయఁగఁ దోమిన కంచముల్ ... శుక. 2. 451.

2. విషము.

సీ. ... విసము నాఁగఁ జిలు మనఁ జను విషంబు ... ఆం. భా. 1. 148.

విణ. చిలుము కలది.

ఉ. అంచిత హార వల్లి వలయాభరణంబుల తక్కఁ ద్రోయుఁ జిల్మంచుఁ బసిండి ... ఆము. 1, 61,

చిలుమూరు – చిలుము పట్టు.

వ. ... చిలుమూరు నిత్తడి కడియంబులుం గంచు టుంగరమ్ములు నమర ... హరి. పూ. 5. 142.

ఉదా: ఇత్తడి గిన్నెలో నుంచుటవలన పులుసు చిలుమూరినది.

జ: చిలుమువాలు, చిలువ, చిలువతాల్పు, చిలువతిండి, చిలువపట్టు, చిలువమేఁత, చిలువమేపరి, చిలువమేపరిపచ్చ, చిలువరాయఁడు, చిలువసొమ్ము.

చిలుము²(ల్ము) – చిల్లము వి. (హిం. చిలమ్) గంజాయి గొట్టము.

చం. గుడిగుడి ద్రాగ బంగిజడఁ గూర్చిన చిల్మ గుడాకు ముద్దపైఁ, బడి రవిలించి క్రోవి పొగ వచ్చెడు రీతిని మించఁ గీలము, ల్పొడువును గాక యాఱియును బోవక నేర్పున వీతిహోత్రుఁ డ, చ్చెడుగులఁ గొల్చు గొత్తిపయిఁ జెక్కి నరీతి సభాంగణంబునన్. పార్వ. 2. 98.

చిలుమువాలు వి. (చిలుము¹ + వాలు) త్రుప్పు పట్టిన కత్తి.

సీ. చిలుమువా లనఁగను జిలుము పట్టిన కత్తి యులిపి కట్టెయును జెన్నలరుచుండు. ఆం. భా. 3. 52.

విణ. ఉలిపికట్టె, తులువ. ఆం. భా. 3. 52.

చిలువ(ల్వ) వి. 1. (చిలుము¹ + వా – నోటి యందు విషము గలది). విషధరము, పాము.

చం. చిలువలగుంపు వెల్వడిన చెల్వున రాక్షస సైనికుల్ రసా,తలమున నుండియున్ వెడలి తన్ భజియింప ... ఉ. రా. 2. 212.

చం. ... చి,ల్వలక్రియఁ గానరాని గతులన్ మయిమైఁ బెనుచున్ ... మనుచ. 3. 62., ఆం. భా. 1. 148.

2. అడవి పొట్టిబాతు (బ్రౌ.).

చిలువగట్టు – శేషశైలము.

కం. తోఁచిన వగ రచియించెదఁ, దోఁచనిచోఁ జిలువగట్టుదొర తోడై వా, యాఁచకయె యాన తియ్యఁగఁ, దోఁచ దసాధ్యంబు కవన ధోరణి పట్లన్. ప్రబంధ. 25. (చిలువగట్టుదొర – వేంకటేశ్వరస్వామి).

చిలువ జగము – నాగలోకము, పాతాళము. అచ్చ. రా. యు. 429.

చిలువమలఱేఁడు, చిలువమలవాఁడు – శేషాచలపతి, వేంకటేశ్వరస్వామి. ప్రబంధ. 186, 161.

చిలువతాల్పు(లుపు) వి. (చిలువ + తాల్పు) శివుఁడు. అచ్చ. రా. సుం. 41.

చిలువతిండి వి. (√ చిలువ) 1. గరుత్మంతుఁడు.

గీ. చిలువతిండి హుమాయిపై మెలఁగువాఁడు. ఉ. రా. 5. 192.

2. నెమిలి.

సీ. చిలువతిండులకుఁ జెచ్చెర నాటతమి మీఱ ... అచ్చ. రా. కిష్కిం. 67.

చిలువపట్టు వి. (చిలువ + పట్టు) వల్మీకము, పుట్ట. అచ్చ. రా. బాల. 28.

ఇశ్లే: చిలువచెంకి:- యయా. 4. 39.

చిలువమేఁత వి. (చిలువ + మేఁత) - పాముల కాహారము - వాయువు, గాలి. ఆం. భా. 1. 59.

చిలువమేపరి వి. గరుడుఁడు. సమీర. 6. 141.

చిలువమేపరి పచ్చ వి. (√ చిలువ) గరుడపచ్చ, మణి విశేషము. ప్రబంధ. 566.

చిలువరాయఁడు వి. (చిలువ + రాయఁడు) - సర్పరాజు - శేషుఁడు. రామ. 241.

ఇశ్లే: చిలువఱేఁడు:- ఇందు. 1. 74.

,, చిలువమన్నీఁడు:- ఉ. రా. 8. 204.

,, చిల్వగమికాఁడు:- అచ్చ. రా. యు. 15.

చిలువ(ల్వ)సొమ్ము వి. (చిలువ + సొమ్ము) సర్పభూషణుఁడు, శివుఁడు.

సీ. తెమ్మెర చెలిచిల్కు నెమ్మది నారేయి ద్రిమ్మరి బొబ్బ మెకమ్ముపైఁ ది, గీ. రమ్ముగా నేయు వాఁడు గన్బొమ్మ లదర, ముమ్మరపు టల్కతోఁ జిల్వ సొమ్ము ములికిఁ, గ్రమ్మఱ నిగుడ్ప నత్తూపు తెమ్మె నాక.సమ్మునం దంటి పెనఁగె జగమ్ము బెగడ. అచ్చ. రా. యు. 261. (చిల్వసొమ్ము ములికి – రౌద్రాస్త్రము. చూ. భా. రా. యుద్ధ. 1049.).

చిలువానము వి. (త. చిలువాణమ్ – చిల్లరద్రవ్యము. తు. చిలువాన. క. చిలివాన.) ఇంటి కర్చునకై వేఱుగానుంచు చిల్లర సరకు.

సీ. వంటకొట్టము చిలువాన ముంచిన మిద్దె పట్టె మంచముతోడి పడుక యిల్లు. శుక. 3. 481.

గీ. చిక్కు చిలువాన మొకయింటఁ జేర్చి తలుపు, చిలుకు ముద్రించి ... శుక. 3. 348.

చిలువాయనము విశ. క్షుద్రము.

సీ. చిలువాయనపు వేల్పుకొలముఁ గొల్వక వాసుదేవు నారాధించు తెలివి యొకటి, గీ. దుర్లభం బెట్టు లట్లతి దుర్లభంబు, మగువ తత్క్షేత్ర వాసంబు మానవులకు. పాండు. 2. 85.

చిలువాలు – చిఱువాలు.

గీ. పండువెన్నెల చిలువాల పాయసంబు, లారగించెఁ జకోర రాజాన్వయంబు. చంద్ర. 4. 77.

ద్వి. ఫలవిశేషంబులు పాయసాన్నములు, చిలువాలు వెన్నలు చీని చక్కెరలు. రం. రా. బాల. 53 పు. 21 పం. (శ. ర. పా.).

చిల్మగులియ వి. సర్పవిశేషము.

సీ. కూఁకవేటులు చిల్మగులియలు ... ద్వా. 8. 98. ('చిల్వ గుదియల త్రాఁచులు' వ్రాఁతప్రతి., బ్రౌ. పా.).

చిల్ల^{1} వి. (సం. శల్యమ్) బాణాగ్రమున చెవివలె వంకరగా నుండు ముఱికి.

కం. విను చిల్ల యిడిన యాయుధ,మును విషలిప్త మగు శస్త్రమును నెట్టి యమి,త్రునిపై నైనఁ బ్రయోగిం,చిన నరపతి నంకమున వసించు నృపాలా. భార. శాం. 2. 421.

చిల్ల^{2} వి. 1. పాయ, చీలిక (చూ. చిల్లజడ).
ఉదా: చిల్లలకొండా, మూఁడు చిల్లల త్రాడు, చిల్ల చన్నుల యావు.
2. ఖండము, ముక్క (చూ. చిల్లపెంకు).
విశ. శూన్యము, వట్టిది.

చిల్ల చెవులు – వట్టిచెవులు, ఆభరణము లేని చెవులు (బ్రౌ.).
జ: చిల్లకట్టె, చిల్లకోల, చిల్లజగడము, చిల్లజడ, చిల్లపెంకు, చిల్లపెంచు, చిల్లరమ్మ.

చిల్ల^{3} వి. 1. కతకము, ఇందుగ (వృ. వి., దీని గింజ యొక్క గంధము నీటిలోఁ గలుపుటవలన బురద విఱిగి నీరు తేఱును).

సీ. ... ఇందుగ యనఁ జిల్ల, యనఁ గతకం బగు ... ఆం. భా. 2. 63.
(అగస్త్య వర్ణనము) సీ. వానకాలంబుచే వండువట్టిన జలం బెల్లఁ దేర్పఁగఁ జాలు చిల్ల గింజ. వరాహ. 8. 89.
2. సిధ్రకము, వృక్ష విశేషము.
సీ. సిధ్రక నామంబు చెలఁగుఁ జిల్లనఁగను ... ఆం. భా. 2. 66.
3. (సం. సిహ్లః.) సిహ్లము, ధూపద్రవ్య విశేషము. (చూ. చిల్లమడ్డి).
జ : చిల్లమడ్డి.

చిల్ల^{4} సం. వి. ఆ. స్త్రీ. ఆఁడు చీఁపరపిట్ట, ఆఁడుపిన్న గ్రద్ద.

చిల్లంగి వి. 1. మూలికాదులచేత చేసెడి ఉచ్చాటనాది క్రియ, కార్మణము (చూ. చిల్లంగిపోతు - 'చిల్లింగి' అని. శ. ర.).
2. కలహము; కొంటెతనము (చూ. చిల్లంగి గొండి, చిల్లంగి చేఁతలు).
జ: చిల్లంగిగొండి, చిల్లంగి చేతఁలు, చిల్లంగిపోతు.

చిల్లంగి గొండి, చిల్లగొండి విశ. (చిల్లంగి+గొండి) కలహశీలుఁడు, జగడాలమారి (బ్రౌ., శ. ర.).

చిల్లంగి చేఁతలు వి. బ. (చిల్లంగి+చేఁతలు) కొంటె పనులు.

సీ. కమ్మని యమ్ములు గల్గు ముద్దులపట్టి చిల్లంగి చేఁతలు చేయుచుండ. ద్వా. 4. 22.

చిల్లంగిపోతు విశ. (చిల్లంగి + పోతు) దయ్యాల పోతు, దయ్యాలఁ బెట్టువాఁడు; దయ్యాలఁబెట్టు నది (వా.).

చిల్లక సం. వి. ఆ. స్త్రీ. ఝిల్లిక, ఈలపురుగు (కల్ప.).

చిల్లకట్టె వి. (చిల్ల^{2}+కట్టె) బాలక్రీడా విశేషము.
సీ. ... చిడుగుడు మెకమూట చిల్లకట్టె. హంస. 3. 146.

చిల్లకోల వి. (చిల్ల^{2} + కోల) 1. చిల్లలు గల బాణము, కర్ణిశరము.

గీ. ...పాఱవాతి, యమ్ములును జిల్లకోలలు నడిదములును, వలఁతి యీఁటెలు - ధరియించి వచ్చి రలరి, రక్షకులు తాత తరముల ప్రాఁతవారు.

పి. శకుం. 1. 113.

చం. చిలుకులు చిల్లకోలలు విచిత్రగదా ధనురాది సాధనం,బులు దనరంగ వెంబడిని బొంగి చెలంగుచు నేఁగి రొండొరుల్. ఇందు. 2. 58.

2. భిందిపాలము, విడిచి వాటు గుదియ, ఆయుధ విశేషము.

గీ. ... భిందిపాలమ్ము పోలుచుఁ జిల్లకోలన ... ఆం. భా. 2. 216.

3. కొరడా (బ్రౌ.).

చిల్లజగడము వి. (√ చిల్ల^{2}) పనికి మాలిన జగడము. (చి. ని.).

చిల్లజెడ వి. (చిల్ల^{2}+జడ) పాయల జడ.

గీ. బడలి పథికావలోకము ల్పవ్వళింపఁ, జేరుఁబో వాఁగణికా కటీర తటులఁ, జిల్లజడ నల్లచిలువ లుత్ఫుల్ల కుసుమ, రసవిషము గ్రక్క నిలుపోప రాదు గాని. కకు. 1. 120.

చిల్లపెంకు వి. (చిల్ల^{2} + పెంకు) పగిలిన కుండ మొదలగువాని చిన్న ముక్క.

కం. నా కనఁగాఁ గనకము భా,మా కనుఁగొనఁ జిల్లపెంకు మాత్రము ... శుక. 1. 431.

చిల్లపెంచు — చిల్లపెంకు.

ద్వి. సంచితం బగు వస్తు సమితియుఁ జిల్ల, పెంచా దిగా మట్టగించి తెప్పించి. బస. పు. 3. 499 పం.

చిల్లభక్ష్య సం. వి. ఆ. స్త్రీ. హట్టవిలాసిని, నఖమను సుగంధద్రవ్యము (వృ. వి.).

చిల్లమడ్డి వి. (√ చిల్ల^{3}) అందుగు బంకతో చేసిన ధూపద్రవ్యము (శ. ర.).

చిల్లము^{1} — చిలుము^{2}. వి. గంజాయి గొట్టము.

దండకము ... బెల్లంబుతోఁ గొట్టి చిల్లంబులోఁ బెట్టి ... పొగాకు దండకము (చి. ని.).

చిల్లము^{2} సం. విణ. (అ. ఆ. అ.) అక్షిరోగముచేతఁ గాని స్వభావముచేతఁ గాని తడిసిన కన్నులు గలది.

వి. అ. న. అక్షిరోగముచేతఁగాని స్వభావముచేతఁ గాని తడిసిన కన్ను (మహాభాష్యము, అమర వ్యాఖ్యాత రాయముకుటుఁడు). పుం. చీపరపిట్ట, పిన్నగ్రద్ద.

చిల్లర వి. (క. చిల్లఱ. త. చిల్లఱై. తు. చిల్లరె.) 1. చింతపండు మిరెపకాయ మున్నగు అల్ప సంభారము, సామాన్యపు సరకు.

సీ. మదహస్తి గని గిత్త బెదరి చిల్లరగొనెఁ బడ వైచి కదలు నప్పంటి గోడు. రా. వి. 2. 69.

కం. ఎల్లుండి సమారాధన, చిల్లర వెచ్చములు గొనఁగ శీఘ్రమె యిదె యీ, పల్లియ సంతకుఁ జని యే, నెల్లిటి కరుదెంతు ... శుక. 2. 183.

2. కొంచెపాటి నాణెముల మొత్తము.

ఉదా: ఒక రూపాయకు చిల్లర తెమ్ము.

3. చిలుకు, అల్పవిశేషము.

ఉదా: వ్యయము కాఁగా నా దగ్గఱ పదిరూపాయలపై చిల్లర యింకను మిగిలి యున్నది.

4. దుష్ట కృత్యము.

చం. అచలితవృత్తి నిట్లు విడియం దళవాయి పలాశిపీడు మె,చ్చుచు నల కోట కేఁగు జల సూత్రముఁ జోటు లెఱింగి యడ్డక,ట్టుచు రసవర్గ మచ్చుటఁ గడు న్వడిఁ జేరఁగనీక శూరతా, రచనలఁ జిల్లర ల్చలుపు రక్కసి పాలియగాండ్రఁ గొట్టుచున్. కువల. 3. 7.

విణ. సామాన్యము; క్షుద్రము, తుచ్ఛము.

చం. చెలియలి పెండ్లి చేసితిరి చిల్లరపబ్బము లెన్ని యైన శో,భిలె నను నెన్నఁ డైనఁ బిలిపించితిరే ... శుక. 2. 520.

ద్వి. చటచటార్భటులతో జ్వాలలు సాఁగి, యల్లమ ప్రభుపాద మంటంగ వెఱచి, చిల్లర జనములఁ జెడఁ గాల్పఁ దొడఁగె. ప్రభులిం. 3. 86 పా. 18 పం.

ఉ. ... చిల్లర వేల్పుల వాఁడి తూపులన్, భీరులఁ జేసి ... ఉ. రా. 4. 335.

మ. పరమేష్ఠి ప్రముఖోన్నతుల్ తృణకణప్రాయంబు లింద్రాది రా,జ్యంతుల్ తుచ్ఛము లంచు నెంచఁ గల బ్రహ్మానంద ముజ్జృంభమై, పరమంబై పరిపూర్ణమై యలరఁగా భావించియున్ యోగి చి,ల్లరభోగంబులఁ గోరునే ... మల్ల. వై. 40.

జ: చిల్లరకాఁడు, చిల్లరవాఁడు, చిల్లర సేయు.

చిల్లరకాఁడు — చిల్లరవాఁడు విణ. (√ చిల్లర) అప్రధానుఁడు, సామాన్యుఁడు (శ. ర.).

చిల్లరమ్ము వి. (చిల్ల^{1} + అమ్ము^{1}) భిందిపాలము.

వ. ... భల్లమ్ముల భల్లమ్ములఁ జుల్లరమ్ములఁ జిల్లరమ్ములఁ జామదమ్ములఁ దోమదమ్ముల వేదండంబులఁ గోదండంబులఁ గొండగోఱియల నుండసురియలఁ గొండ చఱియల దండ నుద్దండతం బెండుపడం బెండాడు చుండ ... రా. వి. 3. 65.

చిల్లరవాఁడు — చిల్లరకాఁడు (చిల్లర + వాఁడు).

సీ. ఉపసర్గ నాఖ్యయై యొప్పును సందడికాండ్రు నాఁ జిల్లరవాండ్రు నాఁగ. ఆం. భా. 3. 16.

ఉ. ఎల్లర నేమముల్ నడపునే మట కాన మెకాల రోయు నీ, చిల్లరవానితోఁ జెలిమి సేయుట లేనుఁగు నక్కవాసియా. అచ్చ. భా. 4. 70 పా.

చిల్లరసేయు స. క్రి. (చిల్లర + చేయు) కలఁచు, కలవరపెట్టు.

చం. అని తలపోయు వాని పోలు పద్దిరపాటునఁ జూచి విస్మయం, బనుపమలీలఁ దొట్టిన భయంబును జిల్లరసేయ వాని నె,ల్లను గడఁ ద్రోచి యీ పురుషలాభము దైవము గూర్చెనంచు మిం,చిన తమి ... శుక. 3. 535.

చిల్లాడము — చిల్లాణము (శ. ర.).

చిల్లాణము వి. (క. చిల్లాణ) వక్రశస్త్రము, బాఁకు.

గీ. ... బాఁకు, వంకి చిల్లాణ మనఁగను వక్రశస్త్రమలరుచుండును ... ఆం. భా. 2. 217.

కం. భిల్లుఁ డొకఁడు పొడిచిన తన, బల్లెము వెంబడినె యుఱికి పైఁబడు పులిఁ దాఁ, జుల్లరపుఁగోర బెడిదపుఁ, జిల్లాణము కొలఁది గ్రుచ్చి చీరెన్ గేరెన్. చంద్రా. 2. 89.

చిల్లాఘుఁడు సం. వి. అ. పుం. - పిన్న గ్రద్దవలె అకస్మాత్తుగా అపహరించువాఁడు - బందిపోటుదొంగ; పచ్చెపు దొంగ (త్రి. ని.).

చిల్లి^{1} వి. (సం. ఛిద్రమ్. ప్రా. ఛిల్లం. క. జిల్లి. త. మ. చిల్లి) తూఁటు, రంధ్రము.

కం. నల్లి గల శయ్య నిద్రయుఁ, జిల్లిగల ఘటంబునందుఁ జేర్చిన నీరున్, దల్లి గల వేశ్యఁ దగిలిన పల్లవు సుఖములును బోధిపల్లవ సఖముల్. వైజ, 3. 123., ఆం. భా. 1. 145.

సా: చిల్లిపేరే తూఁటు.

జ: చిల్లులు వుచ్చు, చిల్లులు వోవు.

చిల్లి^{2} సం. వి. ఇ. పుం. భ్రూమధ్యము, కనుబొమల నడిమి భాగము. ఈ. స్త్రీ. 1. పత్త్రిశాక భేదము, వాస్తుక (వృ. వి., రా. ని.). 2. లోధ్రము (కల్ప.) 3. ఈలపురుగు.

చిల్లు వి. నీరు చమురు తేనె మున్నగునవి పైకి చిమ్ముట లోనగువానియం దగు ధ్వని కనుకరణము (ఆమ్రేడితమందు 'చిల్లు చిల్లు').

వ. ... కలువడంబులం దవిలిన మిళిందంబుల చందంబు నందపఱచు చంద్రశాలా ఖేలనాలోల నాళీక లోచనా లోచనంబుల మరీచి వీచికల పెల్లు చిల్లునం జిమ్మనగ్రోవులఁ జిమ్ము గంధసార కస్తూరికా నీరధారా ప్రసారంబుల తెఱం గెఱింగింప... కళా. 2. 9.

ఉ. చిల్లున వెళ్లుఁబో చమురు చిమ్మనగ్రోవిని జిమ్ము కైవడిన్. సారంగ. 1. 71.

సీ. సిగ వేగ జాఱుచోఁ జికిలి సంపఁగి పూల జల్లు తేనియ పెల్లు చిల్లు మనఁగ. ఇందు. 2. 123.

వ. ... చిల్లుచిల్లున ... కళా. 8. 110.

జ : చిల్లు పొల్లు.

చిల్లు పొల్లు వి. (√ చిల్లు) చిందఱ వందఱ.

పంచ. పరాకు రాకు రాకు మంచుఁ బారసీక భూపతుల్, దిరాకు మీఱ దట్టమైన సింగిణీ లకోరులన్, జిరాగుఱాల నేసి డాసి చిల్లుపొల్లు సేయుచున్, నిరాకరించి మించి వచ్చు నేర్పు చూచితే నృపా. కృష్ణ. 3. 30.

చిల్లులు వు(వు)చ్చు స. క్రి. (√ చిల్లులువోవు) చిల్లులు పడఁజేయు, తూఁటులు పడఁజేయు.

ఉ. సోరణగండ్ల రాఁ గొదమ చుక్కలు పట్టసతుల్ కవాటముల్, చేరుప మౌక్తికంబు లని చిల్లులు పుత్తురు తమ్మటంచుఁ బొ,ల్పారు వితాన హారములయం దొక హారత వ్రేలి ప్రొద్దువోఁ,గా రతి డస్సి గాడ్పులకుఁగాఁ దెఱవ న్గను విచ్చి మేడలన్. ఆము. 2. 13.

చిల్లులు వోవు అ. క్రి. (చిల్లులు + పోవు) చిల్లులు పడు, తూఁటులు పడు.

ఉ. చీటికి మాటికిన్ దెసలు చిల్లులు వోవఁగఁ జేసె హేషలన్. కాశీ. 4. 270.

ఉ. ... లో, పెచ్చిన నెంజిలి న్మగువ యెమ్ములు చిల్లులు వోవ నాడినన్. సారంగ. 3. 67.

చం. చిటిలిన విస్ఫులింగములఁ జిల్లులువోయె నభస్థలంబు ... శివరా. 1. 90.

చం. చిలుకలు పల్కునో చెవులు చిల్లులువోవఁగ నంచు నెన్నఁడున్, వెలలఁడు నందనోపవన వీథులకై ... నైష. 4. 24.

చిల్లోటి వి. ఒక విధమైన డాలు, ఖేటక విశేషము.

సీ. ... ఖేటక మెసఁగును గేడె మనఁగఁ, దద్భేద నామమై తనరును జిల్లోటి కేవడ మంచనఁ గేరుచుండు. ఆం. భా. 2. 216.

చివఁగి — సివఁగి (శ. ర.).

చివక వి. సన్నముగా నిడుపుగా నుండు చిన్నకొమ్మ, ఉపశాఖ, చివ్వ.

సీ. రెమ్మ రెబ్బ రివట రివ్వ సెలగ చివ్వ చివక ... అన నుపశాఖ చెలఁగు ... ఆం. భా. 2. 37.

చివ చివ వి. శీఘ్ర గమనాదులం దగు ననుకరణము.

చం. చివ చివ డాసి విల్లు రఘుశేఖరుఁ డంతఁ గదల్చి ... రామా. 4. 90.

సీ. చివ చివ నెగఁ బ్రాఁకఁ జిఱుత మ్రాఁకులు గావు పొగరు టేనుఁగు గున్న తెగలు గాని. అచ్చ. రా. యు. 288.

లయవిభాతి ... వడిఁ జివచివన్ రెం,డుగు లెదు రెక్క ... కళా. 8. 95.

(డేగ) సీ. ... చివచివ మెఱుఁగుతీగె వలె సాఁగి ... ప్రబంధ. 236.

చివర వి. 1. అగ్రము, కొన; తుద, అంతము.

(వ్యవ.) ఆ పిల్లవాఁడు చెట్టు చివర కెక్కినాఁడు.

,, నే నెన్ని చెప్పినను చివరకు నామాట వాఁడు విననే లేదు.

2. ఉపశాఖ.

సీ....జబర చివర సురగ ... అన నుపశాఖ చెలఁగు ... ఆం. భా. 2. 37.

జ : చిట్ట చివర.

చివాలున క్రి. విశే. ద్రు. తటాలున. అతి శీఘ్రముగ.

ఉ. తోయధి గోష్పదంబు క్రియఁ దోఁపఁ జివాలున దాఁటి ... అప్ప. 1. 14.

చివి సం. వి. ఇ. పుం. చిబుకము, గడ్డము (వాచ.).

చివికివెలమ వి. కాక జంఘ. వెలమసంది (వృ. వి.)

సీ. వెలమసంది చివికివెల మనఁగాఁ గాకజంఘాభిధానంబు చనును ... ఆం. భా. 2. 66.

చివిల్లిక సం. వి. ఆ. స్త్రీ. రక్తదళ. క్షుద్రక్షుప విశేషము (కల్ప.).

చివుక^1 వి. రూపాయలో నాల్గవ భాగము, పావులా. (శ. ర- 'చివక' బ్రౌ.).

చివుక^2 — చీవుక (సం. జతుకా - చూ. చివుక పిట్ట.)

జ : చివుక పిట్ట, చివుక పిల్లి.

చివుకపిట్ట వి. (√చివుక^2) ఒకజాతి గబ్బిలము, జతుక. (శ. ర.)

చివుక పిల్లి వి. (√చివుక^2) గబ్బిలముంబోలె, ఱెక్కలు గలిగి పిల్లిని పోలియుండు జంతు విశేషము (దీని ఱెక్కల మొదళ్ల ముంగాళ్లు రెండును ఱెక్కల తుదల వెనుకటి కాళ్లు రెండు నుండును. గాత్రంబుతోఁ గాళ్లకు సంబంధము లేదు. ఱెక్కలు ముడిచికొని నాలుగు కాళ్లతో వృక్షము నెక్కును. ఎగురునప్పుడు కాళ్లు ఱెక్కలం దుండును- చి. ని.).

చివుకము సం. వి. అ. న. చిబుకము, గడ్డము. పుం. ముచుకుంద వృక్షము (కల్ప.).

చివుకు^{1} — చివుక్కు వి. 1. ఎగయుట లోనగువానియం దగు ననుకరణము.

ద్వి. ... చివుకున మింటి, కెగయు నిప్పుల కుప్పలు ... విష్ణు. పూ. 2 ఆ. (శ. ర.).

2. మనస్సు నొచ్చుటయం దగు ననుకరణము.

కం. కని మనసు చివుకు రన వ,చ్చినపని గాదయ్యె నింకఁ జెలితో మన మేం,మనువారం మనుచుఁ గ్రమ్మఱి, చని మాహిష్మతికి...వరాహ. 11. 71.

కం. అన విని మనస్సు చివుకురు, మనఁ గొడుకులఁ బిలిచి యట్లు యడిగిన వారున్, జనని పలికినటు పల్కిన, విని యచ్చెరు వంది చాల వెడ వెడ నగుచున్. వాల్మీకి. 2. 110.

చివుకు^{2} అ. క్రి. 1. (తడియుట ప్రాఁతగిల్లుట మున్నగు వానిచే) సారహీన మగు, జీర్ణ మగు.

గీ. తపము సేయంగఁ దొల్లిటి తనువు లెల్ల, శీత వర్షాతపంబులఁ జివికి యెండి. వాసిష్ఠ. 2. 161., పాండు. 2. 66.

చం. చివికిన విల్లు త్రుంచుటయుఁ జేడియ నొంచుట

యున్. ... అచ్చ. రా. యు. 119.

కం. చివికిన యజినము దండముఁ, జివికిన జన్నిదముఁ, దీసి శీఘ్రమ క్రొత్తల్, సవరించి పెట్టుకొని యా, చివికిన యవి జలముపాలు చేయఁగ వలయున్. విజ్ఞా. ఆచా. 1. 29.

2. క్షోభించు, కలఁగు.

ఆ. సింహాకల్పు వంశశేఖర జన్ముఁ ద్రుం, చితి మనంబు వగలఁ జివుక కున్నె. భార. శాం. 1. 197.

సీ. పుత్త్రదారాదులు మిత్త్రులుఁ దను వెట్టిఁ జేసి నవ్వఁగ మదిఁ జివికి. వాసిష్ఠ 1. 124.

3. కృశించు, చిక్కు, క్షీణించు.

కం. భవదాజ్ఞా నిగళంబునఁ, దవిలి పరాక్రమము విడిచి ధరణీశ్వర నీ, యవరజు లిడుమలఁ బడి కడుఁ జివికిరి చెఱఁ బడిన సింహా శిశువుల భంగిన్. భార. ఆర. 1. 211.

గీ. చూచెదవు గాదె యావృద్ధు నీచ నృపతి, చేత నేభంగిఁ గాఱియఁ జివికినాఁడొ. హరి. పూ. 8. 150.

4. నొచ్చు, నొప్పిఁ జెందు.

సీ. పేరులు చక్కఁగాఁ బెట్టెడు మిషమునఁ జిన్నిగుబ్బలు గోరఁ జివుకఁ జేసి. చిత్రభా. 5. 147.

5. చచ్చు.

కం. భరపడి యుపవాసంబులఁ, జిరతపములఁ బొరలిపొరలి చివికితి నేనిన్, నరపతిక్రియ నఖిల సుఖో, త్తర మగు జన్మంబుఁ బొందెదను ప్రియ మెసఁగన్. హరి. పూ. 2. 196.

విశే. చీకైనది, నిస్సారమైనది, జీర్ణమైనది.

ఆ. శివుని చివుకువిల్లు శీఘ్రంబె యానాఁడు, విఱిచినాఁడ ననుచు విఱ్ఱవీఁగ, వలదు నేఁడు నాకు వశమైన యీ చాప, మెక్కుపెట్టి తివియు మింతె చాలు. మొ. రా. బాల. 93.

సా: చివుకు పోవఁ జేవ దొంకినట్లు — ప్రాఁతది పోఁగా క్రొత్తది దొరకినట్లు, చెడ్డ వస్తువునకు మాఱుగా మంచి వస్తువు లభించినట్లు.

గీ. అతనికి సుకేశి యనియెడు నాలి వెనుక, నబ్బె గుణవతి యనఁగ నిల్లా లొకర్తు, చిత్తసంభవు చేకత్తి చివుకు వోవఁ, జేవ దొరకిన మాడ్కి నచ్చెరువు గాఁగ. శుక. 2. 409.

చివుకు చెదారము — మిక్కిలి చినికినది.

చం. ... చివుకు చెదారపున్ ధనువుఁ జీల్చుట కింత మదింప నేటికిన్. చం. రా. 3. 146.

చివుక్కు — చివుకు^{1} వి. 1. ఎక్కుట దాఁటుట ఎగురుట లోనగు వానియందగు ననుకరణము.

సీ. కరమూఁది పైఁ జివుక్కున నెక్కి కరికుంభ మగలించు పరమ సాహసుఁడ నేను. ఉ. రా. 7. 404.

మ. ...తన తుక్ఖారంబు తేజీఁ జివు,క్కున దాఁటించి గుదించి చిత్తరువుబాగుల్ మీఱ నాడించె ... కళా 5. 111.

ఉ. ఆటవికుం డొకానొకఁ డహంక్రియఁ దూఱిన యేకలంబుపై, సూటి చివుక్కున న్నెగసి స్రుక్కఁగఁ బెందొడలన్ బిగించి ... చంద్రా. 2. 99.

సీ. వెనుకొని రా నుద్దవిడిఁ జివుక్కునఁ దన్ను దర్పిత భటకోటి తలలు డుల్ల. రాజ. చ. 2. 75.

2, (మనస్సు) నొచ్చుట యందగు ననుకరణము.

కం. కళలంటి కరఁచి తన చె,య్యులఁ జొక్కెడు తపసి మది చివుక్కురు మనఁగా ... కళా. 3. 47.

కం. అన విని మనసు చివుక్కురు, మనఁగఁ బ్రభావతి విషణ్ణమగు వదనముతోఁ, గనుపట్టుడు నింతనె ముగి, సెనె కార్యం బేల యింత చింతిల ననుచున్. ప్రభా. 3. 92.

(వ్యవ.) వాఁ డాడిన మాటలు విన్నతోడనే నా మనస్సు చివుక్కు మన్నది.

చివురు(వ్రు) — చిగురు^{1}

(పల్లవము)

కం. ద్వారంబు సొచ్చి కీలిత, గారుడమహి ప్రక్ష వేదికం జివురులఁ గెం,పారు నొక పిప్పలముఁగని, యా రావి న్వాదసాక్షికై వలగొనుచున్. ఆము. 4. 57.

అ. ... చివురుసవురు జవురు నువిదమోవి ... విజ. వి. 1. 84.

సీ. ... చివుళ్లు ... వరాహ. 8. 95.

ఉ. ఇగ్గతిఁ గూడి క్రీడ ఘటియింతము రమ్మని మర్కటాకృతిన్, డగ్గఱి చివ్రుబంగరు కటారి

వజీరుని కేళిఁ దేలఁగన్. సమీర. 1. 134.

చివ్వ^{1} వి. యుద్ధము, కలహము.

ఉ. ... నిన్ను నిట్టట్టన వచ్చునే సురల కైనను నొల్లవుగాక చివ్వకున్. భార. ఉద్యో. 1. 297., ఆం. భా. 2. 222.

చివ్వకుఁజేసాఁచు — కయ్యమునకుఁ గాలుద్రవ్వు, యుద్ధమునకు సిద్ధమగు.

కం. ఎవ్వడు తన కధికునితోఁ, జివ్వకుఁజేసాఁచు వాని సిరు లధ్రువముల్. కాశీ. 2. 99. 1. 109.

ఇట్లే : చివ్వకుఁగాలుద్రవ్వు.

ఉ. ... పున్నమ చందమామపైఁ, జివ్వకుఁగాలుద్రవ్వ నునుఁజెల్వపు మోములు గల్గి మవ్వపుం, బువ్వుల యెత్తు లమ్ముదురు పొందుగ నప్పురిఁ బుష్పలావికల్. హరిశ్చ. 1. 102. (ఇట ఔపమ్య వాచకము).

చివ్వపట్టు — యుద్ధరంగము, పోలి కలను.

గీ. చివ్వపట్టెల్లనల్లయుఁ ద్రొవ్వ మెదడుఁ, బొలసు ప్రేవులు నెముకలుఁ బుఱియ గములు, నిండు కొల్పిన ఱవఱవల్ నిగుడ నగ్గ, రాసు రాకాసు లతనిఁ జేరంగ డాసి. అచ్చ. రా. సుం. 108.

చివ్వలయోగిరపుఁదపసి — కలహాశన ముని, నారదుఁడు. పారి. 5. 84.

జ : చివ్వలాఁడి.

చివ్వ^{2} వి. 1. సన్నముగా పొడుగుగా నుండు రివ్వ, చువ్వ, ఉపశాఖ, చివక.

సీ. రెమ్మ రెబ్బ రివట రివ్వ సెలగ చివ్వ ... అన నుపశాఖ చెలఁగు ... ఆం. భా. 2. 37.

మ చిగురుంజివ్వలు జిహ్వలై తనర విస్తీర్ణంపుఁ గొమ్మల్ ఫణాళిగ ... ఉద్దీపించి తా శేషుఁడౌట గడుం దెల్పెడు తింత్రిణీతరువు ... పరమ. 2. 195.

2. ఈఁటె.

సీ. ... బల్లెము గడ యీఁటె చివ్వ,యనఁగఁ గుంతాఖ్యలౌ ... సాం. ని. మాన. 43.

(బ) ఒక విధమైన బాణ సంచు.

సీ. బిఱుసులుఁ జివ్వలు బెడఁగు చంద్రజ్యోతులును నభం బెల్ల వెలుంగఁ జేయ. రసిక. 6. 191.

గాలపుఁజివ్వ — చేఁపలను బట్టుట కుపయోగించు సన్నని పొడుగైన వెదురుచువ్వ.

గీ. యువమనో మీనములఁ బట్టఁ దివురు మరుని, చేతి నీలపుఁ గాలపుఁ జివ్వ యనఁగ, జంట వాయని కటి చీమచా లనంగఁ, దీరు మీఱు నయారె యీ నారి యారు. ఘటికా. 2. 80.

సీ. రమణఁ గాలపుబోయ రాజీవహృతికిఁ జాఁచిన వెండి గాలపుఁజివ్వ యనఁగ. చంద్రా. 5. 54.

గాలపుఁజివ్వ వెదురు — ఒకానొక మృగయా సాధనము.

గీ. జిగురుఁగండెలు గాలపుఁ జివ్వ వెదురు., లాది యగు సాధనంబులు ... శుక. 1. 165.

జ : చివ్వల తడిక.

చివ్వంక వి. (√ చిఱు) కొంచెపాటి వంకర.

కం. నెవ్వలి చన్నుల ప్రేఁగునఁ, జివ్వంకలు వంగఁగాను ... మామిడి, క్రొవ్విరులం దొక్క కుసుమకోమల కోసెన్. కు. సం. 9. 312.

చివ్వఁగి — సివ్వఁగి. వి. (త. చివింగి) తరక్షువు, సివంగి.

సీ. చివ్వంగి నాఁగను జెలఁగుఁ దరక్షువు ... ఆం. భా. 2. 82.

స్రగ్ధర. తుండించెన్. మన్నుఁబిల్లన్. దుని మెఁగఱు తులన్. ద్రుంచెఁ జివ్వంగిమూఁకన్. యయా. 2. 32., ఆము. 4. 193.

చివ్వల తడిక వి. (చివ్వ^{2}లు + తడిక) - చివ్వలతో నేర్పఱచిన తడిక - ఒకానొక వేఁట సాధనము.

చం. ... మిడివిండ్లు బండగులుఁ గొమ్ములుఁ బాదులు వల్లెత్రాళ్లుఁ జివ్వలతడికల్ ధరించి యిరువంకలఁ జేరరి కొంద రుద్ధతిన్. చంద్ర. 2. 21.

చివ్వలాఁడి విణ. (చివ్వ^{1}లు + ఆఁడి) కలహశీలురాలు.

గీ. తగవు చెప్పంగ నిన్నుఁ బ్రార్థన యొనర్చె. యెవ్వ రిచటికిఁ దెచ్చిరో చివ్వలాఁడి. హరిశ్చ. 4. 177.

చివ్వు స. క్రి. (క. చివ్వు. త. మ. చీవు) 1. చెక్కు.

ఉ. తోరపుఁ బోటకత్తుల వెదుళ్లు సమగ్రముగాఁగఁ గొట్టి నేర్పారఁగఁ జివ్వ యన్నియుఁ

బ్రియంబున మోపులు గట్టు చుండి ... పరమ. 1. 127.

(కోడిపుంజు వర్ణనము) ఉ. పట్టెపు జుట్టు నిక్కుమెడ బాగుగఁ జివ్విన యారెపొంకమున్...కువల 4. 207., ద్వి. పరమ. 2. 66 పొ.

2. గీఁకు, గీచు.

ఉ. క్రొవ్విన యేకలంబులను గొన్నిటిఁ గూల్చి కమర్చి పెంచులం, జివ్వుచు నెట్టమ న్నలఁది జివ్వన నీ రివురంగ నేర్చ నో,ళ్లువ్విళు లూరఁ బ్రేల్చి ... కాళ.3. 50.

సీ. క్రొవ్విన పందులఁ గొన్నిటిఁ గమలిచి కత్తిఱాలను జివ్వి కాచు గడిగి. ప్రబంధ. 210.

3. ఖండించు. త్రుంచు.

ఉ. చివ్వెదఁ గ్రొవ్వెదం గల యశేష విరోధుల యా శిరోధులన్ ... పాంచా. 2. 58.

సీ. శేషుదర్పము చివ్వి. శీతాంశు రుచి నవ్వి పాల మున్నీటిపైఁ గాలు ద్రవ్వి. కళా. 1. 76.

(ఇట ఔపమ్య ద్యోతకము)

4. రువ్వు.

రగడ. పువ్వులగోల గొని పొలఁతుక చివ్వకు, మెవ్వ రేఁగిరే యిప్పుడు చివ్వకు. రాజ. చ. 2. 149.

చివ్వన క్రి. విశే. ద్రు. శీఘ్రముగా (ఆమ్రేడితమున 'చివ్వచివ్వనన్, చివ్వనఁ జివ్వనన్').

కం. ... చివ్వనఁ జేరుదము ... భార. మౌ. 181.

(ప్రాఁత ప్రతి, శ. ర. పాఠములు.)

మ. కడిమిన్ జిల్క పిసాళి జక్కి నెదురెక్కన్ జివ్వనన్ దోలి ... నీలా. 3. 13.

కం. ... చివ్వన నాలంక ముంచఁ జేరె ననగన్. రామా. 7. 276., రా. వి. 5. 29., కలు. శ. 52.

చం. ... చివ్వ చివ్వనన్, రథసగతుల్ చెలంగ... భాను. 2. 80.

ఉ. ... చివ్వనఁ జివ్వన దాఁటు ... రామా. 6, 143.

చిహ్న(ము) సం. వి. అ. న. 1. లాంఛనము, గుఱుతు, ఆనవాలు.

మ. ... రుద్రచిహ్నలివె వీనింబుచ్చి రా నేర్చిరే. కు. సం. 2. 158., పాండు. 3. 12.

2. ముద్ర. 3. టెక్కెము, పతాక.

చిహ్నధారిణి సం. వి. ఈ. స్త్రీ. శ్యామాలత.

చిహ్నితము సం. విశే. (అ. ఆ. అ.) గుఱు తిడఁబడినది; వాఁత ముద్ర మున్నగునవి వేయఁబడినది.

చీ

చీ అవ్య. (క. త. మ తు. చీ.) ధిగర్థకము (ఆమ్రేడితమున 'చీచీ').

కం. న్యాయంబు విడిచి సౌబలు, మాయాద్యూతమునఁ బాపమతి వైభరతా,మ్నాయు లగు పాండవేయుల, శ్రీ యిమ్మెయిఁ గొనిన నిన్నుఁ జీ యనరె యొరుల్. భార. సభా. 2. 185.

(వ్యవ.) వానికి చీ యన్నను సిగ్గు లేదు. చీచీ నీ మొగము చూడ రాదు. అవలకు పొమ్ము.

జ : చీకొట్టు, చీవాట్లమారి, చీవాట్లు.

చీంబోతు – చింబోతు.

గీ. ... చీంబోతుఁ దానచటఁ గట్టి. నా. పంచ. 3. 156.

చీఁకిలి వి. (త. చీకు) చీఁపురుఁగట్ట, సమ్మార్జని (బ్రౌ., శ. ర.).

చీఁద – చింద వి. (సం. చిల్లః) చిందపక్షి, చీపరపిట్ట.
సీ. ఏకుదోఁక చెమరుఁగాకి కోయిల చీఁద గోరువంక నెమిలి కార్కోడి యనెడి, గీ. పక్కులు ... పార్వ. 6. 77., ప్రబంధ. 234.

చీఁదఱ^{1} – చిందఱ^{1} వి. 1. బాధ.

మ. ఎలదేఁటు ల్దమ వాలుఁ గన్గవలపై నిందీవర భ్రాంతిచే, మెలఁగం జేరలఁ గప్పుకో నలవిగామిం జీదఱం జెంది యి,చ్చలఁ గాంక్షించిరి నిర్నిమేష జలజాస్య ల్మానుషత్వంబు న,య్యలిభీతి న్మకుళీకృతాక్షి యగు సత్యాకాంత నీక్షించుచున్. పార. 4. 14.

2. (క. సీతఱ్) కోపము (చూ. చీఁదఱగొను^{1}).

3. రోఁత (బ్రౌ.).

జ : చీఁదఱగొను^{1}, చీఁదఱలు రేఁగు.

చీఁదఱ^{2} – చిందఱ^{2} (చూ. చీఁదఱలువోవు).

జ : చీఁదఱగొను^{2}, చీఁదఱలు వోవు.

చీఁదఱ గొను¹ – చిందఱగొను¹ (√ చీఁదఱ¹).

(రేఁగు, రెచ్చు)

సీ. చీఁదఱగొని పాఱుచోఁ దరుశ్రేణులు దుర్వాత
హతిఁ బోలెఁ దుమురుగాఁగ. భోజరా. 6. 315.

చీఁదఱ గొను² – చిందఱగొను² (√ చీఁదఱ²).

గీ. ... చెవులు చీఁదఱగొనంగ, బిట్టు మొఱపెడు
వస త్రాగినట్టు ... నీలా. 3. 29.

చీఁదఱ రేఁగు –చిందరేఁగు, చిందఱరేఁగు (చీఁదఱ¹ + రేఁగు).

(రెచ్చు)

సీ. చీఁదఱరేఁగి గర్జించి గోపతి మేను వెంచి ...
కు. సం. 11. 573.

(ఆవేశ మెత్తు)

ఉ. చీఁదఱ రేఁగినట్లు రిపు సేనల నెల్లను ముట్టి
రోఁకటన్, మోఁదుచు ... హరి. ఉ. 1. 101.

చీఁదఱలు వోవు – చిందఱలు వోవు (√ చీఁదఱ²).

కం. ... శునకము శ్రుతి, పుటములు చీఁదఱలు
వోవ మునుకొని మొఱుఁగున్. భోజరా. 6. 347.
(శ. ర. పా.).

చీఁదు స. క్రి. (ధ్వని కలుగునట్లు నాసికామలాదులను) విడుచు.

(వ్యవ.) చీమిడి చీఁదుకొని రమ్ము.

సీ. కడుఁ గపాలము దాఁకి కలఁగంగఁ జక్కఁగాఁ
జేసాఁచి జిట్టునఁ జీఁది చీఁది. కాశ. 2. 147.

జ : చీఁదుడు.

చీఁదుడు వి (√ చీఁదు) నాసికా మలమును పరిహరించుట.

సీ. చీఁదు డం చనఁగను జెలఁగు నాసామల పరి
హృతియును ... ఆం. భా. 2. 126.

చీఁపర వి. ఒకజాతి తీఁగ.

కం. చీఁపర పాఁపర తీఁగలఁ, జేఁపల బుట్టల్లినట్లు
చెప్పెడి నీ యీ, కాఁపు కవిత్వంపుఁ గూఁతలు,
బాఁపన కవివరుని చెవికిఁ బ్రమదం బిడునే (రామ
లి గని చాటువు).

చీఁపురు వి. (క. చీపరి) తుడుచుటకై పూచికపుల్లలు లోనగువానితో కట్టిన కట్ట, సమ్మార్జని.

ఉ. ఎట్టు నుతింతు నల్పమతి నిల్వలమగ్గన యేను
గాశికా, పట్టిన శంభు మూర్తులఁ గృపాగుణ యోర్తు
లతాంగి చే పెడు,గ్గట్టున ముంగిటం గసవుఁ
గాండ్రయుఁ బుచ్చుచుఁ జేతి చీఁపురుం, గట్టయు
దానుఁజొచ్చెఁ గళకంధరుని నో కృతి నాదదేవునిన్.
కాశీ. 6. 262.

(చీఁపురుఁగట్ట – చీపురు, సమ్మార్జని)

చీఁబోతు – చింబోతు.

గీ. సరభసంబునఁ జీఁబోతుఁ జంపి తినిరి. నా.
పం. చ. 3. 157.

చీకటి వి. 1. అంధకారము, తమస్సు (ఈ,రూపమును శ. ర. సబిందుకము గాను చి. ని. నిర్బిందుకము గాను గ్రహించినవి. కాశ. 4. 97. రామా. 7. 66. సబిందుక మనుటకు నిర్ధారకములుగా నున్నవి. కాని ఈ క్రింది భారతాది ప్రయోగములను బట్టి నిర్బిందుక మనుటయే యుక్తము).

కం. నాకొఱఁత దీర్చ వచ్చితి, నీకొఱతయ
యింక సూతునిం దెగఁ జూడన్, లోకము వంచిం
పను దగు, చీకటి రేయొదవె నేమి సేసెదో
చెపుమా. భార. విరా. 2. 271.

కం. లోకాలోకములోఁ గల, చీకటి యెల్ల నొక
పొడవు సేకొనియెనో నా, నాకాశ మడరి వచ్చె
మ,హాకాళి మహా భయంకరాకారము తోన్. కు.
సం. 2. 198.

కం. చీకటి గవిసిన విబుధా, నీకం బోడి చన నైన
నేరద హృదయ, వ్యాకులత మునింగి భయో,
ద్రేకముపడి తెగువ దలరి త్రిప్పికొనంగన్. నిర్వ.
6. 107.

ఉ. చీఁకటి కానచిచ్చు భవుచేల కుసుంభము
తూర్పుఁ గొండకున్, గూఁకటి రత్న మబ్జిమ
కూరిమి పంట చకోర రాజి పే,రాఁకటి మంట
శోణ కిరణావళి గంట రథాంగ కేళికిం, దేఁకువ
పెంట మింటఁ జనుదెంచె దినేంద్రుఁడు కాల
ఘంటయై. కాశ. 4. 97.

ఉ. ఆఁకొని నాఁడ ... కాఁకకు ... చీఁకటి ...
తోఁకల మూఁకలు ... రామా. 7. 66.

2. దుఃఖము.

ఉ. అకమలాప్త సూతుఁ డుదయాద్రికిఁ జేరుచుఁ
దూర్పు దిక్కునన్, జేకొని కెంపు గుంపుగొనఁ

జేయుచుఁ దారల పెంపు డింపఁగాఁ, జీకటి రాజశేఖరుని చీకటి తోడన కూడి పాయఁగా, నాకడ యతఁడు లాతనికి నప్పుర మార్గముఁ జెప్పి పంపినన్. ద్వా. 6. 80. (ప్రయోగాంతరము కనఁబడలేదు.)

జ : చీకటి గాము, చీకటి గొంగ. చీకటి చెట్టు, చీకటితప్పు, చీకటి మొటికాయ, చీకటి మొటికిళ్లు, చీకటి మ్రాను, చీకటి యీఁగ, చీకటి విరిచుక్క, చీకటి వేరువిత్తు, చీకటుల మిత్త్రి, చీకట్లు గొను.

చీకట్లు దూరు – చీకటి తప్పుచేయు.

మ. చెడుగుల్ కొందఱు గూడి చేయఁగఁ బనుల్ చీకట్లు దూఱంగఁ జాల్పడితిన్ ... కాళ. శ. 101.

చీకటి గాము వి. (చీకటి + గాము) తమోగ్రహము, రాహువు (శ. ర.).

చీకటి గొంగ వి. (చీకటి + గొంగ) సూర్యుఁడు.

సీ. ఆ కశ్యపునికి దక్షాత్మజ యదితికిఁ గొమరుఁడై చీకటి గొంగ వాడమె. భాగ. 9. 8., ఆం. సం. దేవ. 16.

ఇట్లే : చీకటి గుండెదిగులు.

గీ. పగటి జోతి చీకటి గుండెదిగులు. ప్రొద్దు, వెన్ను వలచూపనఁగ రవి వేంకటేశ. వేంక. 10.

చీకటి చెట్టు వి. (చీకటి + చెట్టు) తమాలము. (వృ.వి., శ. ర.).

చీకటి తప్పు వి. (చీకటి + తప్పు) జారత్వము, అంకు.

సీ. చీకటితప్పు చేసిన సరోరుహనేత్ర గూఁబయై వసియించుఁ గోటరమున. కాశీ. 2. 80.

ఉ. చీకటి తప్పునం బరుల చేడియలన్ రమియింప దూతికా, లోకము మాట తేపులకు లోఁబడి భీత్యభిమాన లజ్జలం, బోకడఁ బెట్టి ... నైష. 7. 42., రామలిం. 4.

చీకటి మొటి(ట్టి)కాయ వి. (చీకటి + మొటికాయ) ముఖముమీఁద గుడ్డ వేసి కనుపడకుండఁ జేసి మొట్టికాయలు వేసి మొట్టిన వారెవరో చెప్పుకొను మను నొకానొక యాట, బాల్యక్రీడా విశేషము

సీ. చీకటి మొటికాయ చింతాకు చుఱుదులు పులి యాటలును జిట్ల పొట్లకాయ. హంస. 3. 146.

సీ. కేలిలాలస మరుద్బాలికా పాలికల్ కడఁగి చీకటి మొట్టికాయ లాడ. కువల. 1. 78.

చీకటి మొటికిళ్లు వి. బ. – చీకటి మొట్టికాయ (చీకటి + మొటికిళ్లు).

సీ. చీకటి మొటికిళ్లు చిమ్మ బిల్లలు నెట్లు బొట్టన గోలలు బొమ్మరాలు, గీ. ... ఆదిగా శైశవక్రీడ లాడి రచట, రామకృష్ణులు గోపదారకులఁ గూడి. వి. పు. 7. 202.

చీకటి మ్రాను వి. ఔ. (చీకటి + మ్రాను) చీకటి చెట్టు, తమాలము (వృ. వి.).

సీ. మూఁకలై పొడవైన చీకటి మ్రాఁకుల చాళ్లు గార్కొన్న మొగిళ్లుగాఁగ. యయా. 4. 4.

సీ. ... చెవిని జీకటి మ్రాని చివురు దుఱిమి. నీలా. 1. 81.

చీకటి యీఁగ వి. (చీకటి + ఈఁగ) చిన్నదోమ (బ్రౌ., శ. ర.).

చీకటి విరిచుక్క వి. (చీకటి + విరి + చుక్క) శుక్రుఁడు, వేగుఁజుక్క.

ద్వి. కడుదూర మరిగి చీకటి విరిచుక్క, వొడుచు వేకుఁ గృష్ణపురిఁ జేర వచ్చి ద్వి. పరమ. 7. 530 పా. 7 పం.

చీకటి వేరువిత్తు వి. (చీకటి + వేరువిత్తు) - చీకటిని నాశము చేయువాఁడు - చంద్రుఁడు.

గీ. ... చలివెలుఁగు, వేలుపుల బువ్వ చీకటివేరు విత్తు, నెల యనఁగఁ జంద్రు పేళ్ళొప్పు నీలకంఠ. ఆం. సం. దేవ. 15.

చీకటుల మిత్త్రి వి. (√ చీకటి) చంద్రుఁడు.

గీ. కందు గల దుండగీఁడు చీకటుల మిత్త్రి ... అన నమరుచుండుఁ, గుముద మిత్త్రుని నామధేయములు సాంబ. సాం. ని. దేవ. 10.

చీకట్లు(టి) గొను అ. క్రి. (√ చీకటి) అంధకారమయ మగు, చీకటితో నిండు.

గీ పూని హోరన బెడిదంపు వాన గురియఁ, గరము భూనభోంతరము చీకట్లు గొనియె. కళా. 4. 88.

గీ. నింగి నొరయు రాకాసి మన్నీని మేని, నీడఁ జీకటిగొనె నవనీతలంబు, చంద్రికలు గాంచె నట్ట

హాసముల వెడలు, నిశితదంష్ట్రలచేత వనీ తలంబు. మనుచ. 4. 97.

ఉ. ... జారరానల, క్ష్వేళభరంబు నేత్రములఁ జీకటి గొల్పఁగ నాట లేల యీ, యాలతు లేటికిన్ ... వరాహ. 12. 65.

చీకర వి. బాణము.

కం. ఈ కరణి విధుని కరములు, శ్రీకాంతాసుతుని చివురుఁ జీకరల గతిన్, దాఁకఁగఁ జేతుల నొడ్డుచు, నా కొమిరె మిటారి కలికి యలుక దొలంకన్. కృ. శకుం. 2. 197. (ప్రయోగాంతరము మృగ్యము).

చీకాకు వి. (చీకు^{2} + అకు - ఇది ఉభయ యతుల లోనిది) 1. చివికిన యాకు (శ. ర.).

2. క్షోభము, కలఁత; బాధ (చూ. చీకాకు పడు).

విశ. 1. బాధ నొందినది.

కం. ఈ కరణిం బది మొగముల, రాకాసి యొనర్చి నట్టి రాయిడి చేతం, జీకా కగుచును వేలుపులా కటి దేవరకు నొడువ నరుగుచు నెదుటన్. యయా. 2. 107.

సీ. అనవుడు మనసు వేదాంతశారదఁ జూచి దేవి నీ వెంత బోధించితేని, శోకాగ్నిచేతఁ జీకాకైన కతమున నెదను ప్రాణము ధరియింపఁజాల... ప్రబోధ. 5. 21.

2. చెదరినది.

కం. ఏకాంత నైనఁ బురుషుం, డేకాంతమునందుఁ జేరె నేనియు నతనిన్, లోకాపవాద మంటదె, చీకాకుగ ధైర్య మెడలఁ జేయఁడె మరుఁడున్. సారంగ. 2. 26.

శా. ... ప్రహస్తాద్యాసురామాత్యుల, ప్రాకారిప్రియసూతి వాలి జనిత ప్రత్యగ్ర ఝంఝానిలో, ద్రేకం బోర్వక తూలికల్ చెదరు రీతిన్ మేఘము ల్విచ్చి చీకాకై పోయెడు జోక నొచ్చి చని రాకంపింప సర్వాంగముల్. ఉ. రా. 3. 284.

3. క్షుబ్ధము, కలఁగినది.

ఉ. శాకునిక ప్రపంచ మిది సాహసికాదరణీయమౌనె చీకాకయి యూరకే యెగదిగం దల పోయుచు నున్నవారికిన్, గాక సదా మనోజయము గల్గిన ధీరులకున్ భయంబు లేదు ... రామా. 7. 69., చంద్రా. 5. 64.

చీకాకు చేయు – చీకాకు పఱుచు, చెదరఁ గొట్టు; క్షోభపెట్టు, కలఁచు.

సీ. పై మిన్ను ప్రాలినఁ బదరని ధైర్యంబుఁ గటకటా కలఁచి చీకాకు చేసె. చంద్రా. 4. 96.

సీ. పదియు నిర్వదియు ముప్పదియు నల్వది చొచ్చి కడుపులు చెదరఁ జీకాకు సేయు. శుక. 1. 170

చీకాకు పడు అ. క్రి. (చీకాకు + పడు) 1. కలఁతపడు, క్షోభపడు; బాధ నొందు.

ద్వి. నాకంబు చెదరెఁ బినాకి కంపించెఁ, జీకాకు పడియె నా శేషలోకంబు. రం. రా. ఉ. 21 పా. 2. పం.

సీ. ధర్మంబు తొలఁగిన ధాత్రీతలం బెల్ల చీకాకు పడి రూపు చెడి యడంగు. నా. పంచ. 1. 138.

సీ. విపుల శైవల లతా విసరంబుఁ బెకలించెఁ గోక దంపతులఁ జీకాకు పఱిచె. పె. శకుం. 2. 45.

వ. ... పుటపాక నికాశం బగు కాఁకఁ జీకాకుపడి ... ఆము. 5. 55.

2. చెదరు.

కం. కేకయు లేవుర బలములు, నాకులతం బొంద మార్గణాసారమునం, జీకాకు పఱిచె భీష్ముఁడు ... భార. భీష్మ. 1. 295.

గీ. అహితసేనల నెల్లఁ జీకాకు పఱిచి, పట్టి యశ్వంబు మూఁపునఁ బెట్టికొనుచు, గగన గమనంబు గైకొని కదలె వశిని. జై. భా. 2. 28.

సీ. ఖరదూషణానీక వరపత్త్రి నివహంబు నాశుగ పంక్తిఁ జీకాకు పఱిచి. ఉ. హరి. 6. 118.

3. ఖండిత మగు, ముక్కలగు.

గీ. అలసవళితంబులైన కటాక్షవీక్షణాంచలంబుల యువధైర్యకంచుకములు, చించి చీకాకు పఱిచి విసంచు చేసె, రామనర్తన కేళీ విరామవేళ. వైజ. 1. 131. (చించి చీకాకు పఱుచు – చించి చెండాడు).

4. పాడగు.

వ. ... పౌండ్రక భూపాలుండు యదువీరు నగరంబు కలుఁగోట ... కొంకి క్రుమ్మెడు దగరు మొదలుగాఁ గల సాధనంబులచేఁ జీకాకుపఱిచియు ... ఉ. హరి. 3. 36.

చీకిరేను వి. ఒకానొక చెట్టు (దీని యాకు ఎండఁబెట్టి పొడిచేసి దానితో తల రుద్దుకొందురు).

ఆ. చిల్లచింత మొగలి చీకిరే నూడుగు ... వేగి వేము మొదలుగాఁగల మ్రాఁకుల ... వేం. పంచ. 4. 522., హంస. 4. 11.

చీకిలించు – చికిలించు. స. క్రి. (కన్నులు) మాటిమాటికి మూసి తెఱచు.

ద్వి. ప్రాఁకు పండ్లూడి వెల్వడఁగ నేత్రములు, చీకిలింపుచుఁ దొంటచేతులు దాల్చి. అ. మ. క. 5. 234 పు. 20 పం.

అ. క్రి. మిఱుమిట్లు గొను.

సీ. చీకిలించుక యుండుఁ జిగురు టెప్పలలోనఁ గుసుమ సాయకవైరి నొసలికన్ను. కాశీ. 3. 195. (చికిలించుకొని - చి. ని. పా.).

చీకివెలఁగ వి. వృక్షభేదము (బ్రౌ.)

సీ. ... చెలివి చీకి, వెలఁగ విషమదారి వెట్టికుందెన ... హంస. 4. 10.

చీకిలి మాకిలి విణ. వంకరటింకర, కొక్కిరిబిక్కిరి.

కం. నెలపూఁ దాలుపు మన పూ,జలు మెచ్చునె యని మదిన్ విచారింపకు చీ,కిలిమాకిలిగా నల్లిన, చెలఁది తెఁల్ సూచి సంతసించుట లేదే. సారంగ. 1. 15.

చీకు^{1} విణ. అంధము, గ్రుడ్డి.

ఉ. కన్నులు చీకులై సుత నికాయము బాల విహారలీలలుం, జెన్నగు ప్రాయ మొంది విలసిల్లు తెఱంగును జూడఁ గానక ... భార. శల్య. 1. 16.

సీ. ... చీకుల మెచ్చోటఁ జేరువారఁ, ము...భా. రా. అయో. 205.

మత్త. మీకు నెగ్గొనరించియున్న యమిత్త్రులన్ హతబుద్ధులన్, చీకురాజు తనూజులన్ గురు సింహనీకుఁ బ్రియంబుగా ... వధియించి...భార. ఆది. 3. 352., 1. 301., ఆం. భా. 2. 120.

వి. 1. అంధకారము, చీకటి.

సీ. క్రొక్కారు మెఱుఁగు తళుక్కని మెఱయఁగాఁ బాసియుఁ జీకు నూపఱఁ జెనఁగ. ద్వా. 3. 97.

ఉ. ... నభ మంతయుఁ జేకొని చీకు పర్వ న, క్తందివ చిహ్నముల్ మఱవఁగా నటు బోరన వాన వట్టి దైనందిన కల్పమో యిది యనన్ జలపూరము నిండె ధారుణిన్. ద్వా. 3. 98.

2. ఆంధ్యము.

కం. ఆకాశవాణి సెప్పిన, యా కథయును నూఱడించి యనుటయుఁ దెలుపన్, శోకము హర్షము వెఱఁగును, జీకొనరింపంగ విభుఁడు చిత్తంబగలన్. సారంగ. 3. 202. (చీకు – ఇతికర్తవ్యతా మౌఢ్యము – అని భావము.)

జ : చీకు కొక్కెరం, చీకురించు, చీకు వాలు.

చీకు^{2} – చివుకు^{2} విణ. చివికిపోయినది, జీర్ణము. పనికి మాలినది.

సీ. మాటికి నొక పేదమానిసి నెన్నుచుఁ జీకున కెంతయుఁ జేవ యిడుచు. అచ్చ, రా. యు. 36.

ఆ. పార్వతీ విభుండు పాఱవైచిన చీకు, విల్లు విఱిచి విఱ్ఱవీఁగఁ దగునె. అధ్యా. బాల. 24 పు.

సీ. చీకు దాసర్లకు జీతముల్ సహజముల్ కవిసింహముల కన్నఁ గానిమన్ను. వేణు. 74.

జ : చీకాకు, చీకాకుపడు.

చీకు^{3} స. క్రి. 1. చప్పరించు.

సీ. ఎఱచి గీఱిన జీఱ తేర్పడఁ దుదముట్టఁ జీకిన నులి పచ్చి కీకసములు. ఆము. 6. 17., వసు. 1. 56.

2. చుంబించు.

చం. ... కుచంబు లంటుచుం, బెదవులు చీకుచుం గరము పేర్చి కచగ్రహణంబు చేయుచున్, సుదతుల యందు రాగములు సూపుచుఁ బావకుఁ డొప్పె నెంతయున్, మదన సుఖోచిత క్రియలు మక్కువఁ జల్పెడు కామికైవడిన్. భా. రా. సుం. 487.

3. కొఱుకు, కఱచు.

సీ. ఈఁతకాయల తిండిరోఁత ప్రామిడినోరఁ జీకఁ జేసెం దీని చిగురుమోవి. సురా. 59.

సీ. వివృతాగ్ర రదనులై వ్రేళ్లు చీకెడివారి మోము చేర్చి శిరంబు మూరుకొనదు, గీ. ఔర తిరుమల రాయ బాహాసిపుత్రి. వసు. 1. 56.

చీకు కొక్కెర వి. (చీకు^{1} + కొక్కెరం) గ్రుడ్డి కొక్కెరాయి, ఒక జాతి కొంగ (శ. ర.).

చీకురాయి – చీకురువాయి. వి. 1. ఒకజాతి గబ్బిలము, జతూక.

గీ. ప్రబలును జతూక చీకురువాయి యనఁగఁ, జీకురాయి యనఁగను జీవుక యన, గబ్బిడాయి యనంగను గబ్బిల మనఁ, దైలపాయిక చెన్నొందు దక్షశిక్ష. ఆం. భా. 2. 94.

2. గబ్బిలము, తైలపాయిక.

సీ. ... గబ్బిలము గబ్బిడా గబ్బిలాయి చీకు,రా యనఁగను దైలపాయి కాఖ్యలు చెల్లు ... సాం.ని. తృ. 81.

ఆ. తరణి గ్రుంకె ఘోరతమము నల్దిక్కులఁ, గ్రమ్మెఁ జీకురాల రవము లెసఁగె, జారచోర నికర సంచారములు మీఱె. విరహిజనుల నోంప వెడలె మరుఁడు. చెన్న. 2. 287., వేంక. 101.

3. ఇలకోడి (గ్రా.).

చీకురించు అ. క్రి. (√ చీకు¹) అంధ మగు.

(సూర్యోదయ వర్ణనము) సీ. పంకేరుహంబులు బాగుగా వికసించె ఘూకముల్ కన్నులు చీకురించె. సురా. 116. (శ. ర. పా- ఘూకముల్ కన్నులు - ఘూకముల కన్నులు)

చీకురువాయి చీకురాయి (క. చీకురువాయి).

(జతూక, ఒక జాతి గబ్బిలము).

గీ. ప్రబలును జతూక చీకురువాయి యనఁగ ... ఆం. భా. 2. 94.

(గబ్బిలము, తైలపాయిక)

సీ. ...చీకురువాయి నాఁ జీకురాయి, యనఁ దైలపాయికాఖ్య లలరు ... వేంక. 101.

ద్వి. కుఱుకులు గట్టి చీకురువాయు లడరె. ద్వి. హరిశ్చ. పూ. 1842 పం.

(ఇలకోడి, చిమ్మట)

సీ. అతివ చీకురువాయి యాలాపముల పేరఁ దమ మెల్ల భద్రవాద్యములఁ జేసె. గంధ. 141.

చీకువా వి. వస్త్రవిశేషము. బస. పు. 56. 12 పం.

చీకువాలు వి. (చీకు¹ + వాలు) చీకటి, అంధకారము.

కం. భూపాలక పరమేశ్వరు, కోపానలకీల లంటి కొని కమలిన లంకాపతి కీర్తియొకో యని, రూపింపఁగఁ జీకువాలు రోదసి నిండెన్. భా. రా. యు. 35.

కం. నేలయు నింగియు నిండఁగ, వాలుచు దళమైన చీకువా లేచినఁ ద,త్కాలంబున జగ మొప్పెను, నీల సలిలమునను గడవ నించిన మాడ్కిన్. ద్వా. 4. 101., భీమ. 2. 37.

చీకొట్టు స. క్రి. (చీ + కొట్టు) చీచీ యను, గర్హించు.

కం. కోకలు డబ్బులు సొమ్ములు, జోకలు గల యట్టి నరులఁ జూచిన సభకున్, గైకొని యిటు రమ్మందురు, చీకొట్టుదు రందఱును గుచేలుం డైనన్. కుచేల. 2. 32.

సీ. అతని మాటల తేట లల సుధా ధారల దట్టించి మిగులఁ జీకొట్టునమ్మ. చమ. 2. 89. (ఇట ఔపమ్య వాచకము).

చీటకము వి. రీతి, విధము.

గీ. హస్తములు రెంట నందంద యదిమి యదిమి, తాటిపండు రాగించెడు చీటకమున, నత్యయంబున బ్రహ్మాండ మాస్వదించు, భైరవుం డిచ్చుఁ గాత శోభనము మనకు. కాశీ. 5. 81.

చీటము – చిట్టకము. వి. 1. శృంగారచేష్ట.

వ....ఆచార్యుని భార్య యగు తారాదేవి మీఁదఁ దారకారాజు పఱపు చీటంబు వాటంబు సేయు లలిత కటాక్ష వీక్షావిక్షేపమ్ములను ... హర. 5. 39.

2. క్రీడ.

కం. ... కారెలుఱు కోఱవింటన్, జీటంబున వేడ్కయెల్లఁ జెఱచితి గదరా. హర. 7. 52.

చీటి¹ వి. (క. చీటి. త. చీట్టు. హిం. చిఠ్ఠీ) 1. ఖండపత్త్రిక, అల్ప లిఖితపత్త్రము, రుక్క.

గీ. మును కళావంతుఁ డానతిచ్చిన సుభాషి, తము లిఖించిన చీటి దోర్దండచండ, ముండలాగ్రంపు టొఱలోన మాటియుండెఁ, గాన నది నేల వ్రాలుటఁ గని యతండు. శుక. 1. 121.

సీ. ... కిల్లాకు చీటి, యన ఖండ పత్త్రిక యలరును ... ఆం. భా. 2. 188.

2. జాబు, లేఖ.

గీ. ... నామాట నీ వెద నమ్మ వనుచుఁ, గమ్మ లిఖియించి పంచె నిక్కమ్ముగాఁగఁ.. నమ్ము మిదె వచ్చు నతఁడు నీ యిమ్మునకును.

వ. అనిన నచ్చాన చెచ్చెర నచ్చీటి విచ్చి పుచ్చుకొని

నెచ్చెలి కిచ్చిన నది యిట్లని చదువం దొడంగె. రసిక. 5. 95, 96.

సీ. చెక్కు చెమ్మట చేల చెఱఁగునఁ దుడుచుట చెలిమికి నది తుదిచీటి యేమొ. ఉ. రా. 6. 302.

3. ఆజ్ఞాపత్త్రము.

సీ. తన చీటి యష్టదిక్తటు లేలు వేల్పుల జిలువు పాగలఁ దురాచెలువు చూప. దశా. 1. 119.

సీ. హారిఁ బొందు మని మరుం డంపు చీట్లనఁగ గేదఁగి రేకులఁ జాలఁ దల ధరించి. చమ. 3. 89., శుక. 4. 12.

చీటి^{2} వి. అద్దకపు గుడ్డ (బ్రౌ.).

చీటి బట్ట – కలంకారి బట్ట (చి. ని.).

చీటికి మాటికి అవ్య. ద్రు. 1. ముహురర్థకము, మాటిమాటికి.

ఉ. చీటికి మాటికిన్ దెసలు చిల్లులు వోవఁగఁ జేసె హేషలన్. కాశీ. 4. 270.

కం. నేటుకొని పండ్లు గొఱుకుచుఁ, జీటికి మాటికిని గసరు చిలుకం జిలుకా, బోటుల నలయించెదు నీ, గోటాపన యెన్నఁ డింక గూఁటం బడునో. నీలా. 3. 26., ఆం. భా. 3. 70.

2. తగిన కారణము లేకుండ, నిష్కారణముగా.

ద్వి. చీటికి మాటికిఁ జెడుదురే బుధులు. రం. రా. అర. 155 పొ. 22 పం.

చీడ వి. (క. చీడె) సస్యాదులకు కలుగు వ్యాధి.

గీ. ఆవి యనఁ జీడ యనఁగను నలరు సస్యరోగము ... ఆం. భా. 2. 124.

కం. ఇన కిరణంబులు లఘుతర, ఘన ముక్తాయనము లగుచుఁ గ్రమ్మెన్ దిశలన్, వనజములు చీడ విడి వికసన లక్ష్మీగృహము లయ్యె శారద వేళన్. జాహ్నవి. 2. 144., హరి. పూ. 7. 160.

2. పీడ, బాధ (బ్రౌ.).

(వ్యవ.) దానితో వాని చీడ యంతయు వదలినది.

జ: చీడపురుగు.

చీడ సం. వి. ఆ. స్త్రీ. దేవదారు భేదము ((వృ. వి.).

చీడ పురుగు(వు) వి. (చీడ+పురుగు) వత్సకీటము, సస్యాదులకు చీడ గలిగించు పురుగు

ఆ. వేరుపురుగు చేరి వృక్షంబు చెఱుచును, జీడపురుగు చేరి చేను చెఱుచుఁ, గుత్సితుండు చేరి గుణవంతుఁ జెఱుచురా. వేమన. 1. 17.

గీ. ... తగు వత్సకీటసంజ్ఞ, చీడపురు వన ... ఆం. భా. 2. 87.

చీడు వి. ఏడు పుంజముల నూలు (శ. ర - పడుగు. చి. ని.).

జ: చీడుదబ్బ.

చీడు దబ్బ వి. (చీడు + దబ్బ) నూలిచీడు తగిలించుటకు వెదురు బద్దలతో గుమ్మటము వలె కట్టఁబడిన సాలెవాని సాధనము.

సీ. పరపర యచ్చులు చరకుండ యూడిత చీడుదబ్బలు దండె నాడె క్రోవి. హంస. 2. 11.

చీత్కారము సం. వి. అ. పుం. గాడిద ఏనుఁగు మొదలగువాని ధ్వని.

చీత్కృతము సం. వి. అ. న. – చీత్కారము.

చీన సం. వి. ఆ. స్త్రీ. యోగపట్టము (వై. ని.).

చీన కర్పూరము సం. వి. అ. పుం. ఒక రకము కర్పూరము.

చీనజము సం. వి. అ. న. – చీనదేశమునఁ బుట్టినది-ఉక్కు.

చీన పిష్టము సం. వి. అ. న. 1. సిందూరము. 2. సీసము.

చీనము సం వి. అ. పుం. 1. చీనదేశము. 2. చీనదేశము నందలి వస్త్రవిశేషము. 3. ముప్పది యంగుళముల పొడవు గలిగి గుప్వవన్నె గలిగిన జింక (ఎఱ్ఱరంగు గలిగి తెల్లని క్రోడము గల జింక అని కొందఱు). 4. పీత ముద్గము, పచ్చ పెసర (వృ. వి., కే. ని.). 5. నూలు, సూత్రము. న. 1. సీసము. 2. ఇనుము (కే. ని.).

చీన వంగము సం. వి. అ. న. సీసము.

చీనా వి. (సం. చీనః. క. చీనా) చీనాదేశము.

వ. ... చీనా నూలిత్రాళ్లు ... ప్రబంధ. 605.

జ: చీనా పంచదార.

చీనాంబరము సం. వి. అ. న. – చీనదేశము నందలి వస్త్రము – పట్టుబట్ట.

ఇట్లే: చీనాంశుకము మొ.

చీనాకము సం. వి. అ. పుం. కర్పూర విశేషము.

చీనా పంచేదార వి. (చీనా+పంచదార) ఇసుకవలె నుండు తెల్లని ప్రశస్తమయిన పంచదార (వా.).

చీని విశే. (క. చీని)- చీనదేశ సంబంధమైనది - ప్రశస్తమైనది.

చీని చక్కెర — ప్రశస్తమైన చక్కెర, చీనా పంచదార.

ద్వి. ఫల విశేషంబులు పాయసాన్నములు, చిలువాలు వెన్నలుఁ జీని చక్కెరలు. రం. రా. బాల. 53 పు. 21 పం.

గీ. కులుకునడ చీని చక్కెర లొలుకు పలుకు. దశా. 2. 238.

సీ. అల్లుఁడు చిల్క కిడ్డటు లిందుఁడు చకోరులకుఁ జీని చక్కెరల్ దార్చె ననఁగ. రా. వి. 3. 11.

చీని పావడ — ప్రశస్తమైన పావడ.

చం. తొడవులు పుచ్చి నిర్జర వధూటులు వేలుపు మ్రాని చీని పావడలు ధరించి ... పారి. 4. 28.

చీనీ వి. చీనదేశ సంబంధమైనది - ఒక విధమైన వస్త్రము.

వ. ... పచ్చపట్టులు చీనీలు సేలువలు కబ్బాయులు నడికట్లు చాదరలు హోసావళులు తగటిపాగలు ... ప్రబంధ. 615.

రగడ. జాతి నీలాదులును సాలువులు చీనీలు. హంస. 5. 356.

చీఁప చెవి వి. (చీము + చెవి) చెవినుండి చీము కాఱు రోగవిశేషము (భక్ష్య వస్తు వాంఛలు తీరని గర్భిణికి కలిగిన శిశువునకు ఈ వ్యాధి వచ్చునని ప్రసిద్ధి).

కం. విశదముగ నడిగి యా రాజశిఖామణి కెఱుఁగఁ జెప్పి సఖు లింపగు సర్వ శుభంబులు గూరిచి తచ్ఛిశువునకున్ మీఁద జీఁపచెవి గాకుండన్. ద్వా. 3. 32.

చీపర వి. ఒక జాతి పక్షి, ఆతాయి (శ. ర.).

చీపి వి. 1. ఒక విధమగు నేత్రరోగము.

సీ. కప్ప చిప్పలఁ బొల్సుకండ లుండెడి రీతిఁ జీపి కన్నులఁ బుసు లేపుమీఱ. చంద్ర. వి. 1. 69.

2. ఒక విధమగు పశురోగము (బ్రౌ.).

చీపు వి. (త. చీప్పు) అత్తము నందలి యొక భాగము.

సీ. తత్ఫల గుచ్ఛంబు దనరు నత్త మనంగఁ జనును జీపనఁ దదంశాఖ్యగాను. అం. భా. 2. 58.

చీమ వి. పిపీలిక (దీని భేదములు: ఎఱ్ఱచీమ, కండచీమ, కొండచీమ, చలిచీమ, పుల్లచీమ, ఱెక్కల చీమ మొ.).

గీ. మొనసి చీమలగమి గ్రుడ్డు మోవఁ దొడఁగె. విక్ర. 4. 27.

గీ. చీమ కైనను గైవల్యసీమ నొసఁగు. భీమ. 3. 67., సు. శ. 45., అం. భా. 2. 88.

(వ్యవ.) చీమలు జెఱ్ఱులు ప్రాఁకి నట్లున్నది — బాధగా నున్నది.

చీమంత — ఇంచుకంత, అల్పము, కొంచెము.

సీ. చీమంతయైనను సామంతకోటికి మితము దప్పక యుండ క్షితు లొసంగి. ఆము. 4. 261.

చీమకన్ను — చిన్నకన్ను.

ద్వి. చీమకన్నులు మొండి చెవి బుఱ్ఱ ముక్కు. ద్వి. పరమ. 4. 299 పు.

సా: పైఁ బాఱెడి పక్షి క్రిందఁ బాఱెడి చీమ—పట్టుకొనుటకు శక్యము కానివాఁడు.

సా: చీమలు దూఱని చిట్టడవి కాకులు దూఱని కాఱడవి — చొరరాని యడవి, మిక్కిలి దట్టమైన యడవి.

జ: చీమచింత, చీమ చిప్పర.

చీమచింత వి. (√ చీమ) ఒక విధమైన ముండ్లచెట్టు (దీని కాయలు తినుట కుపయోగించును).

చీమచిప్పర వి. (చీమ + చిప్పర) తృణవిశేషము హంస. 5. 45.

చీమిడి వి. సింఘాణము, నాసామలము.

సీ. ... పుసులకుఁ జీమిడికిని బుట్టయైన మొగంబు సుధాంశుఁ డనుచు ... ఆ. ... కవులు వొగడఁ బేరుగలిగెఁ గాక, తత్త్వ మెఱిఁగి యిట్లు తలపోసి చూచిన, నింతి రోఁత కెల్ల నిల్లు గాదె. ద్వా. 1. 100.

చీము వి. పూయము, చెడి తెల్లనైన నెత్తురు, పుంటి నుండి వచ్చు చెడ్డ ద్రవపదార్థము.

సీ. ... చీ మనంగను దనరుఁ బూయము ... అం. భా. 2. 132.

సీ. నెత్తురు చీము నిండిన కూపముల వ్రాలి పురుగులంగముఁ దొల్వఁ బొగులువారి. ఉ. రా. 3. 323.

చీముపట్టు, చీముపోయు – చీము గలది యగు, పూయమయ మగు.

(వ్యవ.) పప్పు తిన్న యెడల కురుపు చీము పట్టును, చీము పోయును.

చీములు గట్టు – (చెవులు) చీము పట్టినట్లు బాధపడు.

చం. పుడమి జనంబు లెల్ల నినుఁ బ్రువ్వఁగఁ దిట్టఁగ వించు నున్కి నొ,చ్చెడు మది యెప్పుడున్ జెవులు చీములు గట్టెడుఁ గౌరవేశ్వరా. భార. ఉద్యో. 2. 10.

చీముంత వి. చెంబు (శ. ర.).

చీర వి. (సం. చీరమ్. క. సీరె. త. చీరై.) వస్త్రము, గుడ్డ (ఇది వాఁడుకయందు స్త్రీ వస్త్ర పర్యాయముగా నున్నది).

కం. పేరు వలలుండు కూడుం, జీరయు నిడి సాకతంబు సేసినఁ జాలున్. భార. విరా. 1. 219., 5. 222.

ఆ. చీరలేని మగని ... భాగ. 9. 411.

చం.... తనువల్లి యుబ్బి కం,చెల తెగిపడ్డఁ గేతనము చీర చెఱంగున మూసెఁ జన్నులన్. మనుచ. 5. 64.

చం. ... కుంకుమైన చీ,రల జిగి కెంపుగా బయటి రథ్యల నొప్పుదు రిందుకాంత వే,దులపయి...గట్టి వాల్సతుల్. ఆము. 2. 23.. నైష. 3. 89., ఆం. భా. 2. 151.

తలచీర – (తలకు చుట్టుకొను బట్ట) తలపాగా.

కం. భేరీ రావంబులు విని, వైరులు కరవాల భైరవ భ్రాంతి నప,స్మారులగతిఁ బొగులుచుఁ దల, చీర లెఱుఁగరు భయోపచితి యెట్టిదియో. కావ్యా. 1. 94., కాశీ. 1. 139.

చీరావి – దెబ్బ తగిలిన కంటికి ఆవిర పెట్టుటకై గుడ్డ నోటిలోఁ బెట్టుకొని ఊఁది కలిగించు వేఁడి, గుడ్డ యావిరి.

ద్వి. చీరావి గొని కంటఁ జేర్చి హత్తించి. బస. పు. 3. 84 పా. 775 పం.

తెరచీర – వేఁటాడు నప్పుడు దాఁగియుండుటకు తెరఁగా నుపయోగించు బట్ట మొ. (బ్రౌ.).

జ : చీరచాఁప, చీరచింపు, చీరచిక్కు, చీరపిట్ట, చీరపేను, చీరపోతు.

చీరకము సం. వి. అ. పుం. వికారపు వ్రాఁత (వాచ.).

చీరచాఁప వి. (చీర + చాఁప) ఒడలకుఁ గట్టు తెరచాఁప (బ్రౌ.).

చీరచింపు వి. (√ చీర) మత్స్యవిశేషము, ఒకజాతి చేఁప.

ఆ. ... చీరచింపు జెల్ల నారజెల్ల, కుంట ముక్కు మొదలుకొని కల వన్నియు, బంటువారి కెల్లఁ బంచి యిచ్చె. ద్వా. 1. 240.

చీరచిక్కు అ. క్రి. (చీర + చిక్కు) - చీర చాలకుండు, కోక తక్కువయగు - గర్భమగు, కడుపు వచ్చు.

ఉ. ... చ,న్ముక్కులు నల్పుగూడె నడుముం జెలువారుచు నుండె నారు సొం,పెక్కఁ గనుంగవ న్మెఱుఁగు లేర్పడె నప్డు మనంబుఁ గోరికల్, పెక్కువిధంబులై పొదలెఁ బ్రీతిగ నాతికిఁ జీర చిక్కనన్. ద్వా. 3. 28.

ఉ. పాయని మందనుండి యెడపం దడపం జనుదెంచు బోయనిం, బోయినఁ జీరచిక్కదఁట పుణ్యము లేదని మానసంబునం, ద్రోయ కహోపఁస్థలముఁ ద్రొక్కియుఁ జూచినయేని నాలుగే, న్గాయలు కాయ వచ్చెలువ గర్భమునం దెటువంటి పాపమో. వేం. పంచ. 1. 588.

మ. నెఱరెణ్ణెల్లకుఁ జీరచిక్కెఁ ద్రిజగన్నిర్మాత యిల్లాలికిన్ ... కాశీ. 2. 78.

చీరణ(ర్ణ)ము వి. (క. చీరణ) చిన్న ఉలి, సేనము.

సీ. కొడిది పూసల నంటు కొలిపిన మొలత్రాడు తల దుడ్డు చీరణంబుల పొదియును, నొడిసెల పాల కావడి ... వేం. పంచ. 1. 598.

చం. కమటము కట్లసంచి యొఁగల్లును గత్తెర సుత్తె చీర్ణముల్, ధమనియు...పటుకాఱు మూసబలునాణె పరీక్షల మచ్చు లాదిగా, నమరఁగ భద్రకారక సమాహ్వయుఁ ఢొండొకఁ ఢుంఢు

నప్పురిన్. హంస. 2. 181., నవ. 1. 27 పొ. 17 పం.

చీరపిట్ట (చీర+పిట్ట) – చీరపేను (బ్రౌ., శ. ర.).

చీరపేను – చీరపోతు, చీరపిట్ట. వి. (చీర + పేను) బట్ట నంటుకొనియుండు తెల్లని పేను, ధేనుకము. (శ. ర.).

వ. ... పేను నల్లి చీరపేను లోనైన జంతువులం జంపక ... భార. అను. 5. 54.

కం. మంద విసర్పిణి యన నా,నందముతోఁ జీర పేను నరపతిశయ్యం, బొందుకొని పెద్దకాలం, బెందును బోకచట నుండు నిష్ట మెలర్పన్. నా. పంచ. 1. 302.

చీరపోతు (చీర + పోతు) – చీరపేను (బ్రౌ., శ. ర.).

చీరము సం. వి. అ. న. 1. వస్త్రఖండము, చిపిరి గుడ్డ. 2. వల్కలము, నారచీర; వృక్షత్వక్కు, చెట్టుపట్ట. 3. రేఖ. 4. చూడ, జుట్టు. 5. సీసము. 6. వికృతపు వ్రాఁత, జిలుగువ్రాత. 7. నాలుగు పేటల హారము, నలువది పూసలు గ్రుచ్చిన సరము.

చీర రోగము వి. ఒకానొక రోగము (బ్రౌ.).

చీరి – చీరిక. (√ చీరు^{1}) లేశము, అణువు.

ఉ. వేయును నేల పార్థులును విష్ణులు నేఁబదివేలు వచ్చినన్, జేయుదు మేము గయ్య మొక చీరియు సంపదఁ బంచియిత్తుమే. భార. ఉద్యో. 4. 201.

చీరికిఁగొను – లేశమైనను లక్ష్యముచేయు (దీనికి వ్యతిరేకమందే కాక వ్యవహితముగాఁ గూడ ప్రయోగములు కలవు).

సీ. ఎత్తువడ్డ మహాకుభృత్తుల నతులితధృతిఁ జీరికిఁ గొనని ధీరభటులు. వసు. 2. 152.

మ. ధనమున్ రాజ్యము దుర్గముల్ భటులచేతన్ గాదె సంరక్షుఁ జెం,దు నృపాలుఁడు భటేతరుం డయిన శత్రుల్ చీరికిన్ గొందురే. ఉ. రా. 7. 69.

సీ. అకృత లక్ష్యాభిధ యలరును జీరికిఁ గొననిది సడ్డసేయనిది యనఁగ. ఆం. భా. 3. 26.

చం.... కొనండు ద్రుపదాత్మజుఁ డగ్గురుఁ బోరఁ జీరికిన్. భార. ద్రో. 3. 298.

చీరికిఁగైకొను – చీరికిఁగొను.

ఉ. చీరికిఁ గైగొనం డసుర సింహుఁడు దుర్వహ గర్వబుద్ధి నె,వ్వారిని ... నృసిం. 3. 126.

ఉ. దారుణ దైత్యనాయక వితాన విజృంభణ మాత్మలోపలం, జీరికినైనఁ గైకొనక సీరధ రానుజుఁడు ... హరి. ఉ. 4. 132.

చీరికిఁ జేకొను – చీరికిఁ గొను.

ఉ. ... అగ్గలికంబునన్ మనల నందఱఁ జీరికిఁ జేకొనఁడు ... నిర్వ. 3. 103.

ఒక(క్క) చీరికిఁగొను – చీరికిఁగొను.

శా. రాధేయుం, డొక చీరికిం గొనఁడు వీర వ్రాతముం బోరులన్. భార. విరా. 5. 11.

చం. ... ఒక్క చీరికిం, గొనక ... విప్ర. 2. 70.

చీరికి బోవు – లేశమైనను లెక్క కెక్కు (దీనికి వ్యతిరేకమందే ప్రయోగము).

కం. వీరి పెనుప్రాపు వడసినఁ, గౌరవకుల నాథ యేన కా దరయంగాఁ, జీరికిఁ బోవని వారును, వైరుల సమయంగఁ జేయ వలఁతుల కారే. భార. సౌ. 1. 232.

చీరికి లెక్కసేయు – చీరికిఁగొను.

ద్వి. ఆరామకృత్యంబు లాచరింపుచును, జీరికిం దము లెక్క సేయనివాని. ద్వి. పరమ. 4. 281 పొ.

చీరి సం. వి. ఇ. స్త్రీ. 1. నేత్రాంశుకము, కంటిగంత. 2. ఈలపురుగు. 3. వెనుక దోఁపుకొనెడు వస్త్రపుఁ గొంగు, గోఁచి.

చీరిక^1 – చీర. వి. (√ చీరు^{1}) 1. చీలిక, ఖండము, పాయ

సీ. చికిలి తూపున మూఁడు చీరికల్గా జిహ్వా సించి ... కకు. 5. 87.

2. చిపిగుడ్డ, జీర్ణవస్త్రము.

సీ. చిపి చీరక యన జీర్ణవస్త్రము మీఱు ... ఆం. భా. 2. 157.

చీరిక^2 సం. వి. ఆ. స్త్రీ. ఈలపురుగు.

చీరు^{1} స. క్రి. (క. చీరు.) 1. చీల్చు.

ఉ. ఘోర గదా విదారణ విఘూర్ణిత శాత్రవ కుంభి కుంభము, ల్చీరుచు మౌక్తిక ప్రతతిచే రణభూమి

వలంకరించి ... భార. అర. 6. 187. (శ. ర, ప్రాఁతప్రతి పాఠములు).

సీ. ... ఇబ్బాలుని ముంజేయి బాలగృధ్ర, మోపదు కబళించియును జంచుపుటమునఁ జీరంగఁ జూచితే శారి ... భార. స్త్రీ. 2. 64.

గీ. నగర పరిఖాపయః పూరణంబు సేయ, సీఁముఖమునఁ గాళిందిఁ జీరి తెచ్చె. ఉ. హరి. 1. 8.

2. గీఱు.

సీ. చపలాక్షి చూపుల చాడ్పున కెడ మెచ్చుఁ జిక్కని చనుఁగవఁ జీరఁ గోరు. భార. ఆది. 3. 38.

ఉ. పెక్కులు తూపు లుప్పతిలి పెద్దలు పిల్చినఁ బిన్నపాపల, ట్లక్కున నుండఁ దూఱుచుఁ, దదంస తటంబుల కెక్కఁ బాఱుచుం, బెక్కులు చీరుచున్. నడుమఁ జివ్వకుఁ జీరుచు నుండె నచ్చుగన్. కకు. 2. 137.

3. ఖండించు, ఛేదించు.

ఉ. సారథిఁ గూల్చి యశ్వములఁ జంపి రథంబుఁ బగిల్చి కేతువుం, జీరి శరాసనంబుఁ బోడి చేసిన ... భార, అశ్వ. 4. 104.

చం. పుఱముల కేఁగు భూవరులఁ బోరికి రమ్మని చీరు వచ్చినన్. బరశువుచేతఁ జీరు...దశా. 6· 136.

గీ. చీరె నన నుత్తరించె నాఁ జించె ననఁగ, ఛేదనము చేసె ననుటకుఁ జెలఁగుచుండు. ఆం. భా. 3. 126.

జ : చీరి, చీరిక, చీరుడు¹.

చీరు² — చీఱు.

(పిలుచు)

సీ. తమ్రమోల నుండు నందలము గానక దాఁటి పేరెలుంగున బెస్తఁ జీరువారు. ఆము. 4. 7.

గీ. ఎచటి కేఁగితి ప్రాణేశ్వరీ యటంచుఁ జీరు వగఁ బారు నా రఘువీరుఁ డిట్లు. రామా. 5. 241.

గీ. చీరె ననఁ బిల్చె నను పల్కు చెల్లుచుండు. ఆం. భా. 3. 132., దశా. 6. 156.

జ : చీరుడు².

చీరుక సం. — చీరిక.

చీరుడు¹ వి. (√ చీరు¹) చీల్చుట, విదారణము (శ. ర.).

చీరుడు² వి. (√ చీరు²) పిలుపు, ఆహ్వానము.

గీ. ... పిలుపు చీరు డనఁగ నాహ్వాన మమరు ... ఆం. భా. 1. 112.

చీర్ణపర్ణము సం. వి. అ. పుం. 1. ఖర్జూరము (వృ. వి.). 2. వేఁపచెట్టు.

చీర్ణము సం. విణ. (అ. ఆ. అ.) 1. కృతము, చేయఁబడినది. 2. శీలితము, అభ్యసింపఁబడినది. 3. సంపాదితము, గడింపబడినది. 4. చీల్పఁబడినది.

చీఱు– చీరు స. క్రి. (క. చీఱు.) 1. పిలుచు, ఆహ్వానించు.

ఉ. ఆఱు మొగంబు లాతఁడు మదాత్మజుఁ డాతని ముద్దుసేయుచో, నాఱు ముఖంబులున్ పలయు నంబిక యేనును నీవుఁ గూడఁగా, నాఱు ముఖంబు లయ్యెడి రయంబున రమ్మని నీవు నవ్వుచుం, జీఱుట యోగివర్యులకుఁ జింత్యమగున్ ముఖపంచ కోజ్జ్వలా. భోజరా 5. 201· (చి. ని. పా.).

2. పదరు, ప్రేలు.

ఉ. పాఱులు గ్రొవ్వి యిట్లనుచు పాపపుమాటల కుబ్బి నీవు నీ, కాఱులు ప్రేలె దోరి కడుఁ గష్టుఁడ విష్ణుఁ డనంగ నెవ్వఁ డే, యీఱము లందు నుండు నతఁ డెట్టిఁడు నీ కొఱగాని వాక్యము, ల్చీఱక శంభుఁ గొల్వుము నశింపక నా కెడ గాక పుత్త్రికా. పద్మ. 7. 57.

అ. క్రి. పలవించు, ఏడ్చు.

కం. పాఱుఁడ ముదిసిన వాఁడన్, గాఱడవిన్ దెరువు దప్పి గాదిలిసుతునిన్, జూఱకు నొప్పించితి నని, చీఱితి నెలుఁ గెత్తి వారి చేరువఁ గలయన్.

కం. పలుమఱు నీచందమునన్, బలవింపఁగ ... దశకు. 2. 72, 73.

చీల — సీల. వి. ఆణి, ఇరుసు తుదిసీల; మేకు, కీలము.

సీ. చీల జంజడ యాణి చిలుక యంచనఁగ సందానిత కీలాఖ్య దనరు చుండు. ఆం. భా. 2. 203. (ప్రాఁతప్రతి పా.)., వేమన. 1. 91.

(వ్యవ.) గోడకు చీలలు కొట్టినారు.

జ : చీలమండ.

చీలమండ వి. (చీల + మండ - క. చీలమండె.) కాలిమడమల కిరుప్రక్కల నుండు కీలు, గుల్ఫము.

సీ...చీలమం డనఁగ వెలయును గుల్ఫాహ్వయంబు

... ఆం. భా. 2. 135.

చీలమన్ను వి. ఔ. (త. చీలై మణ్ - చీలై - గుడ్డ. మణ్ - మన్ను) 1. ఔషధములు పుటము వేసెడి పాత్రల **మూతికి** గుడ్డ చుట్టి దానిపైఁ బూయు మన్ను (వా.). 2. లోహములు కరఁగించు మూసకు పూయు మన్ను (బ్రౌ.).

చీలి^{1} వి. పిల్లిని పిలుచునప్పుడు ఉపయోగించు మాట (బ్రౌ., వా.). 2. చీలిగాఁడు, పిల్లి.

గీ. చీలి పిల్లి మార్జాలము ... వేంక. తిర్య. 92.

చీలి^{2} అప. తాచ్ఛీల్యమున వచ్చు తద్ధిత ప్రత్యయము.

సీ. జగడాల చీలివై సవతితోఁ బోరాడి వీఁగి వచ్చి యిచట డాఁగి తొక్కొ (సూరన చాటువు).

జ : చీలిగాఁడు.

చీలిక వి. (√ చీలు) చీరిక, బ్రద్ద.

కం. చాలఁ దదీయోక్తి మహీ,పాలకమణి తనదు చెవులఁ బఱపిన నిద్రా, వాలిక బలునారసమై, చీలిక లొనరింప మిగులఁ జిడిముడితోడన్. చంద్రా. 3. 15.

వ. ... ఉప్పరంబున కెగసి యన్యోన్య గదాప్రహారంబుల మేఘమాలికలఁ జీలికలు సేయ ... ఉ. రా. 3. 246.

చీలిక సం. వి. ఆ. స్త్రీ. ఈల పురుగు (వాచ.).

చీలిగాఁడు వి. (చీలి + కాఁడు - స్వార్థమున) చీలి, పిల్లి, మార్జాలము.

ఉ. అత్తయు నల్గినన్ సకియ లందఱుఁ దిట్టినఁ దోడికోడ లొ,క్కొత్తున నవ్వినన్ మఱల నీ సదనంబున నిద్రవోనుగా, తత్తర పాటుతో నెలుక దాఁకిఁ గాచిన చీలిగాని గో,రొత్తుల సారెకుం బడుట కోపడఁగా మఱి యెన్ని చెప్పినన్. గంధ. 64.

చీలు అ. క్రి. 1. పగులు, బ్రద్దలగు.

దండకము ... దిగంతేభముల్ కూలెఁ బ్రాలేయ శైలాది కుత్కీలముల్ చీలె ... దశా. 4. 232.

2. చెడు, పోవు, నశించు.

ఉ. ... లోఁ,జివఁ గొనంగ లేక ధృతి చీలఁగ మానము దూలఁ దూలుచున్ ... భా. రా. అయో. 40.

జ : చీలిక, చీల్చు.

చీల్చు(లుచే) స. క్రి. (√ చీలు) 1. ఖండించు, ఛేదించు.

సీ. అలుకక దుర్భాష లాడెడు దూత జిహ్వాయె చీల్పవలయుఁ బో యనెడివారు. దశా. 1. 240.

వ. ... కాండ మండలాగ్రంబుల ... కొమ్ములఁ జీల్చుచు ... ఉ. రా. 2. 61.

2. చీరు, చీలికలుచేయు.

చం. ... ఖైరవాశ్వపం,క్తులు పదియైదు లొక్క మొఁగిఁ దూఱినఁ గోఱలఁ జీల్చివైచుచున్. ఉ. రా. 7. 415.

చీల్లకము సం. వి. అ. పుం. ఈల పురుగు (వాచ.).

చీళితపెట్టు స. క్రి. తొలఁగించు, తీసివేయు (బ్రౌ., మిశ్ర.).

ఉ. వాలు గడాలువాని దళవాయి వసంతుఁడు చైత్రయాత్రకై. సాలములందు జీర్ణదళ సంఘము చీళితపెట్టి క్రొత్తగా, మేలిదళంబుల న్నిలిపి మీఱి యయుక్తజనామితక్షమా, పాళి గ్రహించి నూత్నమగు పైకములన్ సవరించె నెల్లెడన్. శశాం. 2. 112.

చీవరము సం. వి. అ. న. భిక్షుకులు ధరించు వస్త్రము.

చీవరి సం. వి. అ. న. భిక్షుకుఁడు, సన్న్యాసి.

చీవాట్లమారి విశ. (చీవాట్లు + మారి) చీవాట్లు పడువాఁడు; చీవాట్లు పడునది.

గీ. ధర్మ విముఁడైన రాజు సంస్థానమునను, జేరు నొక్కొక్క చీవాట్లమారి శుంఠ. హంస. 5. 113.

చీవాట్లు వి. బ. (చీ + వాటులు) చీకొట్టుటలు, గర్హణ వాక్యములు.

చీవాట్లు తిను - చీవాట్లుపడు.

(వ్యవ.) పాఠములు రానందున పిల్లవాఁడు అయ్యవారచేత చీవాట్లు తినినాఁడు.

చీవాట్లుపడు - చీవాట్లు తిను.

(వ్యవ.) వాఁడు పాడు పని చేసి నలుగురిచేతను చీవాట్లు పడినాఁడు.

చీవాట్లుపెట్టు - గర్హించు.

(వ్యవ.) అబద్ధ మాడినందులకుఁ దండ్రి కొడుకును చీవాట్లు పెట్టినాఁడు.

చీవుక – చివుక². వి. ఒకజాతి గబ్బిలము.

గీ. ప్రబలును జతూక చీకురువాయి యనఁగఁ, జీకురాయి యనంగను జీవుక యన. ఆం. భా. 2. 94.

చు, ౘు

చు¹ ప్ర. ద్రు. శత్రర్థక ప్రత్యయము. (దీని ముందటి ‘చు’ వర్ణమునకు కొన్ని యెడల ‘ప’ కారము కానఁబడుచున్నది. ఇది ప్రధానక్రియను బట్టి మూఁడు కాలములను దెలుపును). వర్తమానకాలమున ఉన్నానుబంధము పరంబగునపుడు ధాతువునకు చేరును.

వర్తమానకాలము :-

ఉ. ... సింహకిశోరవృత్తి గర్జింపుచు నున్నవాఁడు ... జై. భా. 2. 46.

ఉ. ... ధర్మదార వర్తించుచు నున్నవాఁడు ... క్రీడా. 55.

గీ. తిపుచున్నది భవదీయ దృగ్విలాసము ... శివరా. 3. 67.

భూతకాలము :-

కం. ... పీపున, ధరియించుచు వచ్చెఁ బక్షితతులు నుతింపన్. భార. కర్ణ. 2. 80.

చం. కపటపు నిద్రవోవు తఱిఁ గౌఁగిట నానుచు మోవి మోవిఁ జేరుపుచును గొన్ని రాత్రులు వరుం దనియించె లతాంగి ... కళా. 7. 162.

భవిష్యత్కాలము :-

కం. ఈ దుష్కర్మం బంతయు, నేదఁగ నెల్లెడల దీని నెఱిఁగించుచు నే, వేదవిహిత విధి నియతిన్, ద్వాదశ సంవత్సర వ్రతముఁ జరియింతున్. మార్క. 1. 140.

చు² ప్ర. కొన్ని ధాతువులపై వచ్చు ప్రేరణమున వచ్చు ఆగమము.

ఉదా : అడఁచు, నిగుడుచు, వెలువఱుచు మొ.

చు³ – చూ. అవ్య. (‘చుము, చుఁడు’ అనువాని లుప్తశేషరూపము - ఇది క్వాచిత్కము) ప్రసిద్ధి నిశ్చయము మున్నగువానిని తెలుపును.

కం. మా యమ్మా న సు... కళా. 6. 161.

చుంగు – చింగు (క. చుంగు. త. చుంకు) 1. కచ్చభేదము, కుచ్చె.

చం. సౌరిదిఁ బసిండి దువ్వలువ చుంగులు క్రేవల జాఱ నంగక, స్థిరమకుటాంగదాది పరిచిహ్నిత రత్న రుచుల్ వెలుఁగ ... వి. నం. 3. 172.

చం. చెలువలు వీచు పూసురఁటిఁ జిందిన తెమ్మెరలన్ రుమాలు చుంగులు గదలంగ ... కువల. 2. 6.

సీ. ... కచ్ఛభేదాభిధాన మెసంగుఁ గాసె కుచ్చెల కుచ్చె కచ్చె పింజె, చుంగు రింగు నెఱిక చింగు నెఱి యనంగ ... ఆం. భా. 2. 153.

2. కుచ్చు.

సీ. పాటలానిలము లార్పఁగఁ దపారపుఁ జుంగు లలరుఁ దావికి మూఁగు నళులఁ జోఁప. ఆము. 2. 75.

(ఈశ్వర వర్ణనము.) సీ. చుక్కల దొర యొకించుక నిక్క సిరసునఁ బదినూఱు చుంగుల పాగఁ జుట్టి. వాల్మీకి. 2. 61.

చుంగులువాఱు – చింగులువాఱు.

కం. గంధముఁ బూసిన కైవడి, నందమ్మగు ఱొమ్ము తెఱపి యఱచట్టపయిన్, గుందనపుటంచు దుప్పటి, సుందరి యొక్కర్తు గట్టెఁ జుంగులు వాఱన్. చంద్రా. 6. 15.

చుంగుడు వి. చిల్లర (చి. ని.).

(వ్యవ.) పది రూపాయలచుంగుడు.

చుంచు¹ వి. (క. చుంచు) 1. చిన్నజుట్టు; జుట్టు, సిగ.

సీ. మాపును రేపును మాతల్లి మోహంబు సొంపార ముద్దాడుఁ జుంచు దువ్వి. భాగ. 1. 116.

కం. చుంచెదుగుఁ బాలుద్రావు ముదంచితముగ ననుడుఁ బాలుద్రావి జననితోఁ, జుంచెదుగ దనుచు లీలా, చుంచుండై యతఁడు చుంచుఁ జూపు నరేంద్రా. భాగ. 10 పూ. 419.

వ. ... పొలవలచు చుంచు తలలును బసుల కొమ్ముల తాఁకుల నడవిక్రంపలయేట్ల మన్నియ ప్రముచ్చుల పోట్ల బెరసిన గంట్లం గఱకెక్కిన యవయవంబులును ... హరి. పూ. 5. 142.

సీ. ... జుంజురు సిక జుట్టు చుంచనంగ, శిఖ యొప్పు ... ఆం. భా. 2. 146.

2. (సింగము గుఱ్ఱము మున్నగువాని) జూలు, సట.

మ. పులితోల్కాసెల నంట దోఁపిన పిడెంబుల్ నూలిపూఁ దావళం,బులు బల్సింగపుఁ జుంచు దండ కడియంబుల్ చెంపలం జెక్కు పీఁ,కలు కెంజేగుఱు బొట్లు ... సారంగ. 1. 63.

సీ. ఉచ్చైశ్శ్రవంబు చుంచొడిసి పట్టి చరాల్న నెగిరి యెక్కుమ్మడి నెక్కువారు. రంగా. 1. 62.

3. నెమిలి జుట్టు, కేకిశిఖ.

సీ. పురి యనఁ బింఛంబు మెఱయు జుట్టు సిక చుంచు సిగ కూఁకటన నుల్లసిలును శిఖ. ఆం. భా. 2. 96.

చుంచుకుఱ్ఱ — పసిబాలుఁడు.

ఉ. ఇల్లొక పట్టునం గడచి యేఁగఁగ నేరని చుంచుకుఱ్ఱలన్, మొల్లపుఁ గాఱుకోనలకు మున్నెఱకం గొనిపోవఁ జూతురే ... అచ్చ. రా. బాల. 104.

ఇల్లే : చుంచురా కొమరుఁడు.

ఉ. అక్కట కోసల క్షితివరాత్మజ కానక కన్న ముద్దులేఁ, జక్కని చుంచురా కొమరుఁ జందురు లెక్కడ ... రామా. 4.9.

జ : చుంచుమిద్దె, చుంచుఱాయి.

చుంచు²—చుండు² వి. (సం. చుచుందరీ. క. చుంచు.) గంధ మూషికము, కంపెలుక.

గీ. ... గంధమూషికాఖ్య,చుంచనంగను జుండన నెంచఁ దగును. ఆం. భా. 2. 86.

చుంచుతనము — గంధమూషికత్వము.

గీ. ... గంధవస్తువులు గొన్నట్టి వాఁడు, వినుము మఱుపుట్టువునఁ జుంచుతనము నొందు. భార. అను. 4. 265.

చుంచెలుక — చుంచు, కంపెలుక.

వ ... చందనాది సుగంధ ద్రవ్యంబులు గొని చుంచెలుక యగు ... మార్క. 2. 118.

చుంచుమిద్దె వి. (చుంచు + మిద్దె) కట్టడమునకు ముందు భాగమందుండెడి మిద్దె (బ్రౌ.)

చుంచురి సం. వి. ఈ. స్త్రీ. చింతగింజలతో నాడెడి జూదము (త్రి. ని.).

చుంచుఱాయి వి. (చుంచు + ఱాయి) ఇంటికప్పునకుపయోగించెడి పలకఱాయి (బ్రౌ).

చుంచువు సం. విశే. (ఉ.) ప్రసిద్ధము, చణము.

ఉదా : విద్యాచుంచువు — విద్యచే ప్రసిద్ధుఁడు (ఇది ప్రత్యయము).

చుంట సం. వి. ఆ. స్త్రీ. కూపము, నూయి (త్రి.ని.).

చుంటి సం. వి. ఈ. స్త్రీ. 1, కూపము (త్రి. ని.). 2. నిపానము, ఉపకూప జలాశయము (వాచ.).

చుండు¹ వి. ఉప్పుచఱచినట్లు తలమీదఁ గలిగెడి వ్యాధి విశేషము (శ. ర., వా.).

చుండు² — చుంచు². ఆం. భా. 2. 86.

జ : చుండెలుక.

చుండు³ అ. క్రి. ఆకులు లోనగునవి సెగచే వాడు, శుష్కించు (బ్రౌ, శ. ర.).

చుండెలుక వి. (√ చుండు²-క. చుండిలి) కంపెలుక, గంధమూషి (చిని. బ్రౌ, శ. ర.).

చుండ్రాళ్లు వి. బ. బాలక్రీడా విశేషము.

సీ. ఆకుఁ బీకెలు చంద్రదలాటలు చుండ్రాళ్ళు గిలకలు చిటికెలు కీఁచు బుఱులుఁ హంస. 3. 146.

చుంది సం. వి. ఈ. స్త్రీ. కుట్టని, కుంటెనకత్తె (వై. ని.).

చుంబ సం. వి. ఆ. స్త్రీ. ముద్దు.

శ్లో. చుంబావిరామే వదనం ప్రమార్ష్టి (వాచ.).

చుంబకము సం. వి. అ. పుం. 1. అయస్కాంతమణి, సూదంటుఱాయి. 2. త్రాసు యొక్క ఊర్ధ్వభాగమున నుండు నవయవ విశేషము.

శ్లో. చుంబక శ్చుంబనపరే ధూర్తాయస్కాంతయో రపి, బహు గ్రంథైకదేశజ్ఞే ధట స్యోర్ధ్వావలంబనే. (మే. ని.).

చుంబకుఁడు సం. విశే. (అ. విశా. అ) 1. చుంబనము చేయువాఁడు, ముద్దు పెట్టుకొనువాఁడు. 2. ధూర్తుఁడు. 3. పెక్కు గ్రంథములందు కొంత కొంతయే తెలిసినవాఁడు, అన్నిటిలోను కొంచెము కొంచెము మాత్రమే తెలిసినవాఁడు.

చుంబత్ సం. శత్ర. చుంబించుచున్న.

చుంబనము సం. వి. అ. న. ముద్దు.

చుంబనస్థానములు :-
శ్లో. ముఖే స్తనే లలాటే చ, కంఠే చ నేత్రయో
రపి, గండే చ కర్ణయో శ్చైవ, కక్షోరుభగ
మూర్ధసు, చుంబనస్థాన మిత్యుక్తం, విజ్ఞేయం
కాముకై రిహ (కామశాస్త్రము - కల్ప).

చుంబనీయము సం. విణ. (అ. ఆ. అ.) చుంబింపఁ దగినది.

చుంబము సం. వి. అ. పుం. ముద్దు (వాచ.).

చుంబించు సం. స. క్రి. 1. చుంబనము చేయు.

మ. ఇనుఁ డాఖండల దిక్కునం బొడముచో నీరెండ గాయంగ వి,చ్చు నవాంభోరుహముల్ మదాళికరణిన్ జుంబించె నంద న్మరం,ద నదీ తుందిలకుంజ పుంజముల లోనం గుంకు మోద్వర్తనం,బున దీపించిన గోపికా జనముఖంబుల్ శార్ఙ్గి శ్రీకృష్ణుఁ డై. వరాహ. 8. 48.

ఉ. ... కపోలపాళిఁ జుం,బించి. ... అని. 3. 79.

2. స్పృశించు, తాఁకు.

ఆ. గళరవంబు లమర గమకంబుతోఁ బేర్చు, రాగమున మనంబు రంజిలంగఁ, బ్రియుఁడు వాలె నధరబింబంబు చుంబించు, వాసెగ్రోలు వట్టె వనితయోర్తు. ద్వా. 8. 170.

చుంబిత సం. విణ. (పు. స్త్రీ. పు.) చుంబనముచేయువాఁడు.

చుంబితము సం. విణ. (అ. ఆ. అ.) 1. ముద్దుపెట్టుకొనఁబడినది. 2. స్పృశింపబడినది, తాఁకఁబడినది,

చుంబితవ్యము సం. — చుంబనీయము.

చుంబ్యమానము సం. విణ. (అ. ఆ. అ.) చుంబింపఁబడుచున్నది.

చుంబ్యము సం. — చుంబనీయము.

చుంయి వి. నిప్పుగాని కాలిన పాత్రాదులు గాని నీరు పీల్చునప్పుడు కలుగు ధ్వని కనుకరణము (దీని ఆమ్రేడితరూపము 'చుంయి చుంయి').

(దావాగ్ని.) ద్వి. అల వార్ధిజలము చుం యన నింకఁ గ్రోలి, బలిసి లోకము లెల్ల భస్మీకరింప, నడరెనో బడబాగ్ని యనఁ జుట్టుముట్టి. ద్వి. హరిశ్చ. పూ. 2245 పం.

మ.... చట్టి చుం, యను నాదాలని కూరగుంపు... ఆము. 1. 82.

మ. ఇనరశ్ముల్ తృష వార్ధిఁ జేరి జల మొక్కం తాన నాత్మోష్మఁ జుం,యని వెంటన్ బొగము చుకో నెగసి ... ఆము. 4. 87.

సీ. చప్పరించు వెదుళ్లు సట లుబ్బి దంష్ట్రాగ్ని చొరఁగ పైఁబడి చుంయిచుంయి మనఁగ. మనుచ. 4. 17.

చుఁడు ('చూడుఁడు' అనుదానిలుప్త శేషము. దీనికి ఒకప్పుడు ఎదాదులును అనుప్రయుక్తము లగును) ప్రసిద్ధి విధి నిశ్చయము మున్నగువానిని దెలుపును.

ఉ. ఏ జనకాత్మజ న్దశరథేశ్వరు కోడల రాముభార్యఁ జుం, డో జనులార ... భా. రా. యు. 41.

సీ. హరివాసరము నిరాహారులై జాగరం బలవుమై నిసిఁ జేయవలయుఁ జుండో. రుక్మాం. 1. 116.

శా. చాటించె న్మను వంశ వర్ధనుఁడు విశ్వక్షోణి నంగంద ఘుం, టాటంకారము దుందుభి ధ్వనియుఁ గూడన్ వేగమై దేవతా కోటుల్ మేదిని నున్నఁ దప్పగుఁజుఁడో కోపంబు పాపం బుపా,త్తాటోపంబు మెయిం గుటుంబ సహితంబై చేరుఁడో నాకమున్. కాశీ. 5. 270.

శా. చూడం బోదము చుండు ఱేపు మన మంచం బల్కి ... బహు. 1. 122.

(ధృష్టద్యుమ్నుఁడు) కం. మన కిది సమయము సుండీ, యని ద్రోణునిఁ జూపి తఱుమ. ... భార. ద్రో. 1. 378.

కం. కొండిక బాలిక యెఱుఁగదు, సుండీ యెంత యును మగుద సుండీ యనుచున్, ఖండేందు బింబ మౌళికిఁ, గొండల రాజప్పగించెఁ గూఁతున్ గౌరన్. వీర. 1. 205.

కం. ఆయన వినఁ బ్రేలెదరు సుఁ,డీ యిట్లు గయాళులార డిగ విడుతురు ల,జ్జాయుతులు సర్వమును దము, నేయెడ హాస్యాస్పదం బొకింత వారసినన్. కళా. 4. 61.

చుక్క^{1} వి. (సం. శుక్రః) 1. శుక్రుఁడు, నవగ్రహములలో నొకటి.

ఉ. చుక్క యొకింత నిక్కి బలసూదను దిక్కున రాయుచుండుటన్, జక్కఁగ వేగ దిప్పుడు ... క్రీడా. 51.

(వ్యవ.) వాఁడు చుక్క పొడుపు వేళకు వచ్చెను.
2. నక్షత్రము.

ఉ. చుక్కలు తోడుతోడఁ దలచూపఁ దొడంగె మనోభవుఁడు వి, ల్లెక్కిడి చక్రవాకముల యిక్కలు రోయఁగఁ జొచ్చె ... భార. విరా. 2. 319.

గీ. రమ్యధావళ్య చైత్ర పారావతంబు, రాఁ దొడఁగెఁ జుక్క దెగిపడ్డ క్రమము దోఁప. సారంగ. 1. 127.

3. నక్షత్రమువలె నుండెడి బొట్టు; అట్టి గుఱుతు.
సీ.... తిలక మెసంగు, గీ. బొట్టనఁగఁ జుక్కనఁగఁ జుక్కబొట్టనంగ ... ఆం. భా. 2. 160.
సీ. కమ్మకస్తురి తిలకము దిద్దు నొక వేళ నొక్క వేళ జవాది చుక్క యుంచు. సుదంతా. 1. 71.
(వ్యవ.) ఎఱ్ఱమన్ను రాచి అరుగునకు సున్నముతో చుక్కలు పెట్టినారు.

'ధా'కు కడుపులో చుక్క పెట్టిన 'థా' యగును.
గీ బిందు నక్షత్ర తిలకము ల్వెలయు చుండుఁ, జుక్క యనఁగ ... ఆం. భా. 3. 61.
4. బడికి రెండవ వాఁడుగా వచ్చినవానికి బెత్తముతో చేతియం దుంచు గుఱుతు (బడికి మొట్ట మొదట వచ్చిన బాలునకు '(శ్రీ)'యును తరువాతి వానికి 'చుక్క'యును మూఁడవవానికి 'దెబ్బ' యును ఇడుట ప్రాచీన సంప్రదాయము); రెండవ రకపు వస్తువు.
గీ చుక్కలను జుక్కలను నఖస్ఫురణ వానిఁ గాంచి పులకిత గాత్రియై కలువకంటి. కృ. శకుం. 2. 45.

చం. జలరుహగంధి వీనుల పసల్ నవసంఖ్య నదేమి లెక్కనున్, జెలియ నఖాంకురాళి నెలచేడియ సైకముఁ దాను జుక్కనున్ ... కలికి ముఖారవింద మల కల్వలరాయనిఁ దోసిరా జనున్. విజ. వి. 1. 57.

5. నీరు లోనగు వాని బిందువు.
ఉదా : చల్లచుక్క, నీటిచుక్క, నేతిచుక్క మొ.
జ : చుక్కకార, చుక్కచేరు, చుక్క తొలువేల్పు గొంగ, చుక్క నుదుటిపిట్ట, చుక్కపిల్ల, చుక్కపిల్లి, చుక్కబొట్టు, చుక్క యెదురు, చుక్కఱేఁడు, చుక్కల తెరువు, చుక్కవాలు.

చుక్క² వి. (సం. చుక్రః.) పుల్లప్రబ్బ, ఆమ్లవేతసము (వృ. వి.).
సీ ...ఆమ్లవేతస సంజ్ఞ యలరుఁ జుక్క, పుల్లప్రబ్బ యనంగ ... ఆం. భా. 2. 68.
జ : చుక్కకాఁడ, చుక్కకూర.

చుక్కకాఁడ వి. (√ చుక్క²) మాగాణి పొలములలో మొలచెడి యొక జాతి మొక్క (బ్రౌ., శ. ర.).

చుక్కకార వి. (√ చుక్క¹) మత్స్య విశేషము (బ్రౌ., శ. ర.).

చుక్కకూర వి. (√ చుక్క²) ఒకజాతి కూరమొక్క. (శ. ర., వా.).

చుక్కచేరు వి. (చుక్క¹+చేరు.) 1. చుక్కలచాలు. 2. చేర్చుక్క, నుదుట వ్రేలాడునట్లు తలపై నుంచుకొను స్త్రీభూషా విశేషము.
సీ. మగువకొప్పు నభంబుఁ దెగడ నిర్దోషంపుఁ జుక్కచేరు ఘటించె సుదతి యోర్తు. వసు. 5. 116. (రెండర్థములకు నిదే యుదాహరణము).

చుక్క తొలు వేల్పు గొంగ వి. (√ చుక్క¹) తారకజిత్తు, కుమారస్వామి. వేంక. దేవ. 7.

చుక్క నుదుటి పిట్ట వి. (√ చుక్క¹) గరుత్మంతుఁడు. వేంక. దేవ. 18.

చుక్క పిల్ల వి. (చుక్క¹+పిల్ల) మత్స్య విశేషము. (బ్రౌ., శ. ర.).

చుక్క పిల్లి వి. (చుక్క¹ + పిల్లి) చుక్కలు గల పిల్లి (బ్రౌ.).

చుక్క బొట్టు వి. (చుక్క¹ + బొట్టు.) చుక్కవలె నుండెడి బొట్టు; బొట్టు.
సీ. ఘనసార పంక మొక్కలతాంగి దెచ్చిన ముట్టి వ్రేలనె చుక్కబొట్టు పెట్టి. మనుచ. 3. 66.
గీ. మృగమదాదులఁ జుక్కబొట్టగిసె యాకు, బొట్టు పూర్ణచంద్ర తిలకంబు నెలవంక, విధము నామము గుమ్మడి విత్తు నామ, మొకటి గాదని యొకటి యా యువిద దాల్చె. ప్రభా. 4. 137.
సీ. ...తిలక మెసంగు, గీ. బొట్టనఁగఁ జుక్కనఁగఁ జుక్కబొట్టనంగఁ, బొలుచుఁ జాఱిక పత్తిరి బొట్టనంగఁ, దద్విశేషాఖ్య ... ఆం. భా. 2. 160.

చుక్కయెదురు, చుక్కెదురు – ఎదురుచుక్క. విశ. (చుక్క^{1} + ఎదురు) హానికరము, ప్రతికూలము.

గీ. ఇరుగు పొరుగుల వారికి నెల్లఁ జుక్క, యెదురు నా యిల్లు వేయును నేల యుంక. హరిశ్చ. 4. 179.

గీ. సుదతి పాపములకును జుక్కెదురు కాశి. కాశీ. 7. 215.

వి. ప్రాతికూల్యము.

సీ. దైత్యాపరోధన దయితాధరములతో సొబగు పీడెములకుఁ జుక్కయెదురు. ఉ. హరి. 3. 147.

చుక్క(ల)ఱేఁడు వి. (√ చుక్క^{1}) తారాధిపతి. చంద్రుడు.

గీ. సున్నపుం గుండ యన నిక్కెఁ జుక్కఱేఁడు. రా. వి. 3. 10.

సీ. తివుటఁ జుక్కలఱేని దినగోరు మెసఁగిరి ... నైష. 7. 82.

ఇట్లే : చుక్కల గమికాఁడు.

ద్వి. ... పూర్ణ చంద్రికల, దిక్కుల కెల్లను దెలివి దీపించి, చుక్కలగమికాఁడు చూపట్టె మింట. రం. రా. సుం. 242 పొ. 14. పం.

చుక్కలదొర :_ పె. శకుం. 2. 187.

చుక్కలరాజు :_ నైష. 1. 5.

చుక్కలరాయఁడు :_ అచ్చ. రా. బాల. 185.

చుక్కల తెరువు వి. (√ చుక్క^{1}) తారా పథము, ఆకాశము.

కం. చలివెలుఁగుఁ గలియుచో రే, వెలఁదుక నెఱి గొప్పువలన వెస జాఱిన చెం, గలువ విరి నాఁగఁ దగి చు,క్కల తెరువున వేగుఁజుక్క గనుఁగొన నయ్యెన్. అచ్చ. రా. అయో. 57.

ఇట్లే : చుక్కలత్రోవ. వేంక. దేవ. 20.

చుక్కలి వి. ఒకానొకచెట్టు (శ. ర.).

చుక్కవాలు విశ. (చుక్క^{1} + వాలు.) ఎదురుచుక్క, ప్రతికూలము.

చం.... పుంశ్చలీ, సమితికిఁ జుక్కవాలు నవ సారస లక్ష్మి దొలంగు బావ కో,కములకు గుండెతల్లడము కైరవ మిత్త్రుఁడు తోఁచెఁ దూర్పునన్. పారి. 2. 40., రా. వి. 3. 70.

చుక్కాని – చుక్కాను (చి.ని., బ్రౌ., మిశ్ర. వా.).

చుక్కాను – చుక్కాని వి. (హిం. సుక్కాన్) పడవను నడపుట కుపయోగించు నొక సాధనము, కర్ణము, అరిత్రము.

సీ. నీటిలోఁ జివుకక నిలిచి క్రమ్మఱు పూన్కిఁ గఠిన కర్పరపుఁ జుక్కాను బిగువు. ... గీ. ... కల్గు, నిన్నుఁ దరిచేసి భవవార్ధి నిస్తరించి, దరిఁదఱియకున్నఁ గలదె మోదము మురారి. పాండు. 2. 66.

చుక్కారము సం. వి. అ. పుం. సింహానాదము (త్రి. ని.).

చుక్ర సం. వి. ఆ. స్త్రీ. 1. పులిచింత (వృ. వి.). 2. చింత (వృ. వి.).

చుక్రఫలము సం. వి. అ. న. అమ్ల వేతసము, పుల్లప్రబ్బ (వృ. వి.). న. 1. పులికడుగు. 2. రసామ్లము, చింతపండు.

చుక్రామ్ల సం. వి. ఆ. స్త్రీ. అమ్లలోణిక, పులిచింత (వృ. వి.).

చుక్రామ్లము సం. వి. అ. న. చింతపండు.

చుక్రిక సం. వి. ఆ. స్త్రీ. పులిచింత (వృ. వి.).

చుక్రిమ(ము) సం. వి. న్. పుం. అమ్లత్వము, పుల్లఁదనము (గణరత్న మహోదధి).

చుచువు సం. వి. ఉ. పుం. సునిషణ్ణము, నీరు చెంచలి (వృ. వి., త్రి. ని.).

చుచ్చా వి. తోలు చర్మము.

సీ. పచ్చిఱ్ఱితోల్ బఱ్ఱె చుచ్చాల మెట్లందికొనఁ దానె యూరెల్ల గుత్తవట్టి. ఆము. 6. 69.

(బ్రౌ. చుచ్చాలు. చి. ని. చుచ్చు – ఆఁడుమేక. శ. ర.).

చుచ్చు^{1} వి. సంతాపమందుఁ గలిగెడు ధ్వని కనుకరణము (శ. ర.).

(వ్యవ.) చుచ్చుపాపము వాని కెంత యాపద కలిగినది.

జ : చుచ్చుకొట్టు.

చుచ్చు^{2} వి. ఛాగి, ఆఁడుమేఁక.

సీ. ... మేఁక చుచ్చును జింబు మీఱు ఛాగి. ఆం. భా. 2. 265.

చుచ్చుకొట్టు అ. క్రి. (√ చుచ్చు^{1}) సంతాపముచే 'చుచ్చు' అను (శ. ర.).

చుచ్చుఱుకు విణ. (చుఱుకు + చుఱుకు) మిక్కిలి తీక్ష్ణమైనది.
వ. ... చుచ్చుఱుకు పలుకు ... రంమా. 5. 199. (శ. ర. పా.).

చుట్ట వి. (√ చుట్టు - క. చుట్టి. త. మ. చురుట్టు. మహా. హిం. చుట్టా) 1. వలయము.
సీ. బంధువు ల్వలయము ల్పరఁగుఁ జుట్ట లనంగ ... ఆం. భా. 3. 54.
సీ. దర్వీకరాధిపు తలల చుట్టలు విడి పడగ లొం డొంటితోఁ దొడరి మ్రొగ్గ. హరి. ఉ. 9. 220.
సీ. జగతీతలం బెల్లఁ జాపచుట్టగఁ జుట్టి యొక మూల దాఁపగా నుత్సహించు. దశా. 3. 108.
2. పొగచుట్ట.
ఉదా : చుట్ట కాల్చుట, పొడుము పీల్చుట మున్నగు నవి దురభ్యాసములు.
3. చుట్టము.

(మిత్త్రుఁడు)

గీ. ... ఆబాలగోపాల మైన, సుద్ది పగవారి పగవారు చుట్ట లగుట. కాశీ. 5. 292.
సీ. చుట్టము పక్కము చుట్ట నెచ్చెలి ... నాఁగను మిత్త్రుని నామము లగు. ఆం. భా. 2. 186. కావ్యా. 6. 135.

(బంధువు)

కం. చెలులుం జుట్టలు దేశం,బుల రాజులు వినఁగ నీదు పుణ్య చరిత్రం,బులు నీవు ధర్మమార్గము, దలఁచుటయుం దెలియఁ బలికెదం గురుసభలోన్. భార. ఉద్యో. 3. 39.
సీ. బంధువు ల్వలయము ల్పరఁగుఁ జుట్టలనంగ ... ఆం. భా. 3. 54.
చుట్టలువెట్టు – గిరగిరఁ దిరుగు, గుండ్రముగాఁ దిరుగు.
సీ. సుడిగాడ్పు తేరి నల్చుట్టుఁ జుట్టలువెట్టెఁ గడిఁది మంటలు వెళ్లఁ గ్రక్కె నక్క. ఉ. రా. 6. 235.

చుట్టకుదురు వి. (చుట్ట + కుదురు) కుండ మున్నగు నవి కుదురుగా నిలుచుటకై వెంటి లోనగు వానితో చుట్టి వాని క్రింద నుంచెడు చుట్ట.
సీ. కపట కచ్ఛపమైన కైటభాంతకు వీపు కొమరు మీఱిన చుట్టకుదురు గాఁగ. భీమ. 4. 59., మృ. వి. 3. 5.

చుట్టపువాఁడు – చుట్టము. వి. (చుట్టము+వాఁడు) బంధువు (దీనికి మహత్యర్థక రూపము 'చుట్టపుది').
కం. సతి పాతివ్రత్యంబును, సుతుని గుణాఢ్యతయుఁ దెలిసి చుట్టపువారల్, మతి సమ్మతించు నట్లుగఁ, జతురుండై మెలఁగె నతఁడు సరసీజాక్షీ. శుక. 1. 142.

చుట్టము – చుట్ట - 3 అర్థము. వి. (√ చుట్టు) 1. బంధువు, సంబంధి.
ఉ. సూరెల నున్న మంత్రులను జుట్టములం గడుఁ గూర్చు మిత్త్రులన్ ... భార. ఆది. 2. 198.
శా. ... సిరి నాకే లందునే గ్రాసవా,సో దైన్యంబులు వచ్చు నా యరయు నీ చుట్టాలకున్ ... భార. ఉద్యో. 3. 12., ఆం. భా. 2. 112.
2. నెచ్చెలి, మిత్త్రుఁడు.
కం. ఆర్యులకు విహీనతయు న,నార్యుల కున్నతియుఁ జేసి యవినీతుఁడవై, కార్యము దప్పితి నీకు న,నార్యులు చుట్టములె యార్యు లరులె విధాతా భార. అర. 1. 227.
సీ. చుట్టము పక్కము చుట్ట నెచ్చెలి ... నాఁగను మిత్త్రుని నామము లగు ... ఆం. భా. 2. 186.
3. ననుపుకాఁడు, విటుఁడు; ప్రియుఁడు.
గీ. పికిలి పిట్టల కొట్లాటఁ బెట్టి చూచు, దిట్టతనమునఁ జెఱకు పందెంబు లాడు, డీకొనఁగఁ జేసి యనికిఁ బొట్టేళ్ల విడుచు, రంభ చుట్టంబు వైభవప్రాభవమున. కువల. 5. 9.
సీ. అలవాఁడు నీ చుట్ట మరుదెంచె ననిన నేమాయెతే వచ్చుఁగా కంచు బిగియు. కువల. 4. 194.
వ. ... ఎద పదనునం బొదలు పెట్టలకున్ జుట్టంబులై ... మనుచ. 4. 37.
చుట్టపుఁజూపు – తఱచుగాఁ గాక ఎప్పుడో ఒక సారి వచ్చి చూచెడి చూపు (వా.).
చుట్టపుఁదనము – చుట్టఱికము, బంధుత్వము.
కం. ఇట్టవునె మాద్రి తోడం,బుట్టై ననక యితని ధర్మపుత్రునకుఁ గడుం, బెట్టిదుఁడై చంపవలసెఁ,

జుట్టపుఁదన మేల రాజసుతులకుఁ గలుగున్. భార. స్త్రీ. 2. 103.

చుట్టపు మేరువు – (మేరువు సర్వమున కాశ్రయ మైనట్లు పెక్కుర కాశ్రయమైన చుట్టము) గొప్ప చుట్టము.

ఉ. చుట్టు నిజ ప్రభా పరిధి సోఁకున నర్వది వేల శైలముల్, గట్టి పసిండిగాఁ దనరు కాంచన భూధ్రముఁ బోల్పఁ బాత్రమై, చుట్టము లెల్ల నాత్మ సమ శోభిత సంపద నొంద నొప్పెఁ దాఁ, జుట్టపు మేరు వన్వినుతి సొంపున వేమ నరేంద్రుఁ డున్నతిన్. హరి. పూ. 1. 20.

ఉ. చుట్టపుమేరు వుగ్రరణ శోభితుఁ డీ ద్రుపదుండు నిన్ను ని,ట్టట్టన వచ్చునే సురలకైనను నొల్లవు గాక చివ్వకున్. భార. ఉద్యో. 1. 297.

చుట్టాల సురభి – చుట్టాలకు కామధేనువు వంటి వాఁడు; చుట్టాలకు కామధేనువు వంటిది.

సీ. ... వీఁడు, సుఖభోగి చుట్టాల సురభి రాచ, బిడ్డయై యుండి గబ్బిదనం బెఱుంగఁడు ... ఉ. హరి. 5. 278.

ద్వి. చుట్టాల సురభికి సుందరీమణికి, ఘనుఁడు వల్లభమంత్రి గంగాంబ కోరి, కనిన పోచాంబకు గారాబుసుతుఁడ. ద్వి. హరిశ్చ. పూ. 3 పా. 40 పం.

సా: తల చుట్టము తోఁక పగ :- ఒకఁడు ఇష్టుఁడును తత్సంబంధి అనిష్టుడును అయినప్పుడు ఇది ఉపయోగింపఁబడును (తేలును బట్టి యీ సామెత వచ్చియుండును).

చూడఁ జుట్టమును మ్రొక్క దైవమును లేని వాఁడు – నిరాధారుఁడు, దిక్కులేనివాఁడు.

చెఱువునకు చేరువగాను చుట్టాలకు దూరముగాను ఉండవలెను. చుట్ట మని చూడ వచ్చిన దయ్యమై పట్టుకొన్నాఁడు.

చుట్టఱికము వి. (చుట్ట + ఱికము) 1. బంధుత్వము.

గీ. పాండవులు ధార్తరాష్ట్రులు పుండరీక, నేత్ర చుట్టఱికంబున నీకు నొక్క, రూప ... భార. ఉద్యో. 3. 126.

గీ. చుట్టఱికమున నిచ్చి పుచ్చుకొను బంధు, జాల మెంతయు గౌరవసరణిఁ జూప. దశా. 3. 49.

2. స్నేహము, మైత్రి.

కం. అంతిపురము చుట్టఱికం, బెంతయుఁ గీడు ... భార. విరా. 1. 131.

శ్లో. నైషాం దారేషు కుర్వీత మైత్రీం ప్రాజ్ఞః కదాచన. సం. భార. విరా. 5. 44.

సీ. ... చెలిమి చుట్టఱికంబు చెల్మి నెమ్మి ... గీ. ... అనఁ బరఁగు చుండును మిత్రభావంబు ... ఆం. భా. 2. 185.

3. అంటు, ననుపు, జారత్వ సంబంధము.

సీ. కులములో వన్నె తక్కువ యయ్యెనే గాధి పట్టికి మేనక చుట్టఱికము. మనుచ. 2. 78.

చుట్టలుగు వి. (చుట్టు + అలుగు) చక్రాయుధము.

ఉ. ... చుట్టలుగు జిందము నందినవాని ... రా. మా. 3. 44.

సీ. సుడికత్తి చుట్టల్గు గుడుసుకైదువ ... రాజిల్లుఁ జక్రమునకు. వేంక. దేవ. 18.

చుట్టిల్లు వి. (చుట్టు + ఇల్లు) చుట్టును గుండ్రముగా గోడ పెట్టి నడుమ నిట్రాడు పాఁతి దూలములు లేకుండఁ గట్టిన యిల్లు (శ. ర).

ఇల్లే : చుట్టు గుడిసె.

చుట్టి వచ్చు స. క్రి. (√ చుట్టు) 1. పరివేష్టించు, చుట్టుకొను.

మ. ... కొం,ద అమాత్యుల్ దనుఁ జుట్టిరా నమరె నాస్థానంబునం గృష్ణుఁడు ... ఉ. హరి. 2. 84.

చం. అడుగునఁ బండి ప్రీలి యసలై మధువుట్టఁగఁ ద్రావఁ దేంట్లు మ,ల్లడిగొని చుట్టిరాఁ బనసలన్ బొలుచున్ గలుగుండ్లతోడ నీ,డ్వడు పెనుఁబండ్లు ... ఆము. 1. 68.

2. ప్రదక్షిణించు (శ. ర.).

చుట్టు అ. క్రి. 1. గిరగిరఁ దిరుగు.

గీ. ఇలకు డిగ చుట్టిచుట్టి దుమ్మెత్తి యొగసి, పోయి తము ముంచు సుడి గాలి పుష్కరములఁ, గడలి నీ రభ్ర కలభముల్ గ్రాసె ధరణి ... ఆము. 4. 81.

2. మూఁగు, కవియు.

ఉ. ... మొగంబు తావికిం, జుట్టిన తేంట్లకున్ ... కవిక. 6. 87.

ఉ. పట్టఁ దలంచెనేని పద పద్మ యుగంబు వశంబు గాక లోఁ, బుట్టిన బాష్పగద్గదికఁ బోకు మనం

బలు కెత్త లేక పైఁ, జుట్టిన నెయ్యపుం బదను చూపులచే సతి వెంట నంటి త,న్నట్టక పట్టఁగా నొక సుపర్వుఁడు వచ్చె రణాభిలాషియై. పారి. 4. 72.

స. క్రి. 1. (తములపాకులు, చాఁప, బట్ట, పూలు, తీఁగలు మొ.) చుట్టు.

సీ. కప్రంపుఁబలుకు బాగాల నప్పించి నేర్పున నాకు చుట్టి యీఁ జనవు లేదు. వరాహ. 7. 48.

సీ. జగతీతలం బెల్లఁ జాఁపచుట్టగఁ జుట్టి యొక మూల దాఁచఁగా నుత్సహించు. దశా. 3. 108.

సీ. నును బట్టతలలపైఁ గనకంపుఁ జెఱఁగుల పట్టు చీరలు మూయఁ జుట్టినారు. నైష. 7. 63.

సీ. చుట్టఁ గొప్పున ముని గట్టు పువ్వులె కాని కైదండ గొన మౌని కర మె కాని. చంద్రా. 3. 49.

కం. అపుడు హిమాచల కన్యక, యుపగూహన మాచరించు నొఱపునఁ జుట్టెం, ద్రిపురాంతకు కంఠంబునఁ, దపనీయ చ్ఛాయ నొప్పు తన దోర్వల్లిన్. భీమ. 4. 67.

(వ్యవ.) కమసాలవాఁడు ముక్కునకు కాఁడ చుట్టినాఁడు.

2. ముట్టడించు.

గీ. అరుగుదెంచి మాహిష్మతీ పురము సుట్టి, వేగ పోరికి నర్జును వెడలు మనుఁడు, రావణుఁడు వచ్చె నలఁతులఁ బోఁడు ... నిర్వ. 7. 19.

కం. అటు నిలువక సేనతోడ నప్పురిఁ జుట్టెన్. కువల. 2. 6.

3. పరివేష్టించు,

గీ. నిండు నెలఁ జుట్టెఁ బరివేష మండలములు ... హర. 2. 15.

చం. ... శ్రీపరివేషము సుట్టె భానునిన్. ఆము. 4. 97., ఆం. భా. 3. 117.

4. ఆవరించు.

ఉ. ఇట్టివి గల్గునే జనుల కెవ్వరికిన్ నరనాథు నెల్ల నే, పట్టుననైన నేల ననుఁ బాపము చుట్టెనొ కాక దీని నే, నెట్టని నిర్ణయింతు నిది యెంతయు భూపతి చెట్టగా మదిం, బుట్టెడు నొక్కశంక ... నిర్వ. 10. 56.

5. ప్రదక్షిణించు, వలగొను.

కం. మఱచితిఁగా మును వలగొన, కెఱఁగితి నని మరల వచ్చి యొంనాగ మునిం, జెఱకు విలుకాఁడు వాఱిన, మెఱుఁగుం బోఁగనఁగఁ జుట్టె మెయి జిగి నిగుడన్. కకు. 1. 177.

గీ. వారిధారేంద్ర కీలపర్వతము లెల్ల, మెట్టి తత్పుణ్య భూములు చుట్టి చూచి. వాల్మీకి. 1.90.

(జంగమురాలు) చం. వెడలి పురంబునం గలుగు వీథుల వీథుల సౌధయూధముల్, బడిబడిఁ జుట్టి ... శుక. 2. 34. (చుట్టి :- చుట్టును దిరిగి అని భావము.)

6. (సున్న మొ.) వ్రాయు.

ఉదా : సున్న చుట్టు. క్రారపడి చుట్టు.

వి. 1. చుట్టుట.

సీ. ఛిద్రోత్థహాత వల త్కద్రూజ మనఁ జుట్టుతో విప్పుతో దరిఁ దొండ మాద. ఆము. 4. 153.

2. ఆవృత్తి, తడవ, మాఱు.

(వ్యవ.) వాని కొఱకు నాల్గుచుట్లు తిరిగినాను.

3. చుట్ట, వలయము.

ఉ. భోగపుఁ జుట్లు కోటలుగ భూరికిరీట సముజ్జ్వల త్ఫణా, పూగము సౌధబృందముగ ... ప్రభా. 1. 60.

4. ఆఁడుదాని కాలి జుట్టనవ్రేలికి పెట్టుకొను వలయాకార మగు భూషణము.

శా. మ్రబ్బుం జాయల కీలుగట్లు చెవి యోరం జాలుకొన్ బ్రోఁగులు ... పాదపుఁజుట్లు ... రా. వి. 2. 60.

5. ప్రక్క, వైపు.

సీ. సుడిగాడ్పు తేర నల్చుట్టుఁ జుట్టలు వెట్టెఁ గడిఁది మంటలు వెల్లఁ గ్రక్కె నక్క. ఉ. రా. 6. 235.

విశ. 1. - ఋజువు కానిది - దూరము.

కం. ఎంచఁగ నా గమనమునకు, నించుక చుట్టైన నయ్యె నిది యోగ్యము సా,ధించుట కెవ్వారని బో,రంచని ఋణ మొక్కటియుఁ దరింపఁగ వశమే. కళా. 2. 4.

2. చుట్టును ఉన్నది - సమీపము (చూ. చుట్టుఁబట్టు).

అవ్యా. ప్ర. నలువైపులను

కం. గోరథమును ఋషభము వై,హారము ఋషి

గిరియుఁ జైత్యకాద్రియు ననఁగా. సూరెలగిరులేనును నివి, శూరభటులు వోలెఁ గాచి చుట్టును నుండున్. భార. సభా. 1. 174.

మ. ... కౌరవేశ్వరుఁడున్ దమ్ములు కృష్ణుఁడుం జని ముని వ్రాతంబుతోఁ గూడ నప్పరమోదాత్తుని చుట్టు నున్నయెడ ... భార. శాం. 2. 138.

ఉ. ముమ్మరమైన బల్వేతల మున్గుచు నుండెడు దాని చుట్టునుం, గ్రమ్మి ... నీలా. 2. 110.

చుట్టఁబెట్టు – 1. కలియఁజేయు, కలుపు.

(వ్యవ.) వాఁడు అందఱను చుట్టఁబెట్టి కొట్టినాఁడు.

(వ్యవ.) పప్పు పులుసు మొదలగునవి యన్నియును చుట్టఁబెట్టి తినినాఁడు.

2. తిరుగు.

(వ్యవ.) దుకాణమునకు పోయి రమ్మనఁగా వాఁడు ఊరంతయుఁ జుట్టఁబెట్టి వచ్చినాఁడు.

చుట్టవేయు – చుట్టుకొను (గ్రా., వా.).

(వ్యవ.) వానిని నలుగురును చుట్టవేసినారు.

జ : చుట్ట, చుట్టకుదురు, చుట్టపువాఁడు, చుట్టము, చుట్టఱికము, చుట్టిల్లు, చుట్టివచ్చు, చుట్టుఁగైదువు, చుట్టుఁగైదువుజోదు, చుట్టుఁజవికె, చుట్టుఁజవిరె, చుట్టుఁబట్టు, చుట్టుఁబర్వు, చుట్టుఁబుల్గు, చుట్టుకొను, చుట్టుకొల్లారు, చుట్టుకోలు, చుట్టుగట్టు, చుట్టుగుల్ల, చుట్టుదుగుల్ల, చుట్టుదల, చుట్టుముట్టు, చుట్టువడు, చుట్టువాఱు, చుట్టువాలు, చుట్టువాల్దాల్పు, చుట్టువేడెము, చుట్లఁబెట్టు.

చుట్టుఁగైదువు – చుట్టువాలు. ఉ. రా. 3. 61.

చుట్టుఁగైదువుజోదు వి. (చుట్టుఁగైదువు + జోదు) విష్ణువు.

శా. చుట్టుంగైదువు జోదు ప్రామినుకు టంచుల్ మెట్టు పెన్ప్రోడ పాం,బుట్టం బూనిన వన్నెవేల్పు ... రామా. 3. 54.

ఇట్లే : చుట్టల్గు దొర :- చంద్రా. 3. 101.

చుట్టుఁజవికె వి. (చుట్టు+చవికె) నిట్రాడు లేకుండ కట్టిన చుట్టిల్లు. హంస. 5. 205.

చుట్టుఁజవిరె – చుట్టుఁజవికె (√ చుట్టు).

గీ. ... తోలు కుళ్లాయి తొడుపును దొడ్డికంప, చుట్టుఁజవిరెయుఁ గొమరొప్ప సొలయు నతఁడు. హంస. 2. 75.

చుట్టుఁబట్టు వి. (చుట్టు + పట్టు) చుట్టునున్న ప్రదేశము, సమీపప్రదేశము.

వ. ... తన్మందిరంబు ముందఱ నున్న మృగేంద్రంబునకుం గ్రింద మీఁదఁ జుట్టుఁబట్టున నెట్టి బెట్టిదంపు సింగంబులుం జన వెఱచు ... కళా. 3. 82.

వ. ... అయోధ్యలోఁ గల సకల జనంబులు చుట్టుఁబట్లు పల్లెపట్టులఁ గల ప్రజలు జానపదులు మొదలుగా నొక్కండునున్ జిక్కక యొక్క మొత్తంబై నడతెంచిరి ... ఉ. రా. 8. 268.

చుట్టుఁబర్వు(రువు) – చుట్టువేడెము వి. (చుట్టు + పరువు) అశ్వమండల గతి.

(అశ్వ వర్ణనము) సీ. చుట్టుఁబర్వులకు నించుకయు నీ డొందదే కినుహారుల్ పిచ్చుకుంటున కగపడె. ఉ. రా. 1. 68.

చుట్టుఁ బుల్గు వి. (చుట్టు + పుల్గు) చక్రవాకము.

చం. కలువల సూఁడు తమ్మి చెలికాఁడు నిశావిభు జంట చుట్టుఁ బుల్గులగమి నోముపంట ... కవిజ. 3. 120.

చుట్టుకొను అ. క్రి. (చుట్టు + కొను - స్వార్థమున) వలయిత మగు, గిఱగిఱఁ దిరుగు.

(గాడ్పులు) చం. నిడుద మధూళికల్ నడుమనే కొని తీఁగెలు సాఁగఁ జుట్టుకొం,చడరి ... ఆము. 5. 123.

స. క్రి. 1. (పుష్పమాలాదులను) వలయాకారముగా ధరించుకొను.

ఉ. ఊఱక చుట్టుకొన్నఁ గమలోత్పల పంక్తులు వాడునంచు నో,యే ఔనగూర్చ చుట్టితివ యెంతటి జాణవు మేలుమేలు ... ఉ. రా. 1. 4.

2. చుట్టుముట్టు, ముట్టడించు.

ఉ. ఈ మటుమాయలాఁడి గదయింత యొనర్చెనటంచు దానవస్తోమము సుట్టుకొన్న మధుసూదనుఁ డప్పుడు నీల నీరద, శ్యామ తనూ విలాసము భుజాయుగళోజ్జ్వల శంఖచక్రముల్, హేమపటంబు గన్పడ వహించి తిరోహితుఁ డయ్యెనయ్యెడన్. దశా. 2. 375.

3. ఆవరించు, క్రమ్ము.

వ. ... అని యివ్విధంబున నెంత సెప్పిన విధాతృ మఘమూర్తులం జుట్టుకొన్న యజ్ఞాన తిమిరంబు దొలఁగ దయ్యె ... కాశీ. 5. 100., జాహ్నవీ. 4. 96.

4. పరివేష్టించు; చుట్టు నలముకొను.

గీ. అతఁడు నాఁగట నెత్తినయంత నుండి, యేటి దిక్కున కంతయు నెగసియుండు, హస్తినాపురి యది యేల యమున నాఁటఁ,గోలె మధురాపురము చుట్టికొంచుఁ బాఱు. ఉ. హరి. 1. 10.

సీ. ... సురపొన్న కూటాలఁ జుట్టుకొనిన, గీ. బండి గురివెందతీఁగె చప్పరము లెనసి. వసు. 2. 21.

చుట్టుకొల్లారు(రము) వి. (√ చుట్టు) చతుశ్శాలము, నడుమ బయలును నాలుగు ప్రక్కలఁ గట్టడమును గల యిల్లు.

సీ. కొల్లా రనఁగఁ జుట్టు కొల్లారు నలుసాల యనఁ జతుశ్శాల యా ... ఆం. భా. 2. 14.

(సముద్రము) సీ. మీనై మెలంగు సామికిఁ జుట్టు కొల్లారు రతనంపు సరకు తోఁపు బిడారు. కవిరా. 4. 63.

ద్వి. చుట్టు కొల్లారముల్ సోరణగండ్లు,తొట్టికట్టులు సర్వతోభద్రకములు. రం. రా. సుం. (చి. ని.).

చుట్టుకోలు వి. (√ చుట్టుకొను) చుట్టుకొనుట.

మ. చిగురుంగెంజడ లొప్పఁ బుష్పరజముల్ చెల్వారు నున్బూదిపూఁ,తగ లేఁదేఁటుల చుట్టుకోలు జపసూత్రశ్రీలుగాఁ గోకిల, ప్రగుణాత్తాధ్యయనంబుతోడ సకలారామంబులున్ శాంభవం, బగు దీక్షావిధి నొందె నా వెలసెఁ జైత్రారూఢ విశ్వంబునన్. హరి. ఉ. 7. 49.

చుట్టుగట్టు వి. (చుట్టు + గట్టు) మేఁగట్టు, చక్రవాళ పర్వతము. ఉ. హరిశ్చ. 1. 31.

ఇట్లే : చుట్టుఁగొండ నన మేర గట్టనఁ జక్రవాళాచల సంజ్ఞలై యలరు ... ఆం. భా. 2. 28.

చుట్టుగుల్ల — చుట్టుడు గుల్ల (√ చుట్టు - బ్రౌ.).

చుట్టుడు గుల్ల — చుట్టుగుల్ల. వి. (చుట్టుడు + గుల్ల). శంఖజాతిలోఁ జేరిన గుండ్రని గుల్ల, నీచమైన యొకానొక జలజంతువు.

సీ. ... నత్త, గుల్ల చుట్టుడుగుల్ల ...గీ. ఆది కొఱగాని జంతువు లన్ని విడిచి. హంస 4. 186.

చుట్టుదల వి. (√ చుట్టు) చుట్టుట, పరివేష్టనము. (శ. ర., బ్రౌ.).

చుట్టుముట్టు స. క్రి. (చుట్టు + ముట్టు) ముట్టడించు.

చం. ... హరిపుంగవు లెల్లను లంక నుగ్ర వి,క్రమమునఁ జుట్టుముట్టిరి ... చం. రా. 8. 64.

ఆ. సోఁకుమూఁక నెల్లఁ జుట్టుముట్టి. అచ్చ. రా. యు. 187.

చుట్టువడు అ. క్రి. (చుట్టు + పడు) చుట్టచుట్టలుగా బడు.

సీ. ఇలఁ జుట్టువడు తొండముల మించు పూర్వాంగ మెత్తరంబై పిఱుం దత్తమిల్ల. మనుచ. 5. 98.

చుట్టువాఱు స. క్రి. (చుట్టు + పాఱు - స్వార్థమున)

1. చుట్టుకొను, పరివేష్టించు; ముట్టడించు.

చం. కొలకొలఁ గూయుఁ బైనొఱగుఁ గుత్తుకఁ గుత్తుకఁ జుట్టువాఱుఁ జి,ల్వలక్రియఁ గానరాని గతులన్ మయిమైఁ బెనుచున్ ... కోకదంపతుల్. మనుచ. 3. 62. (శ. ర. పా.).

శా. ... అ,య్యేణీ నేత్రలఁ జుట్టువాఱుకొని కంఠే కాంచుచున్నారు గ్రా,మీణుల్ నిశ్చల లోచనాబ్జులయి లక్ష్మీగర్భ ముక్తామణీ. చంద్ర. 2. 112.

సీ. తెగలు నిండారంగఁ దిగిచి ప్రత్యాలీఢపాదులై తముఁ జుట్టువాఱుకొనుచు, రాము లనేకు లారణవీథిఁ దోఁచిన దితిజవీరులు వారిఁ దేఱిచూడ, నళికి ... రామా. 8. 190.

గీ, ఇన్నినాళ్లకు నాచేతి యేటు దప్పె, నౌర యీ జడదారుల కంపతప్పు, గలదు గాఁబోలు ననుచును గఱకు చుఱుకుఁ, జూపు లదరంగ నటువారిఁ జుట్టువాఱె. వాల్మీకి. 2. 95.

2. ఇది తుమున్నంతరూపమున 'చుట్టును, అంతటను' అను నర్థ మిచ్చును.

కం. తలచుట్టువాఱఁ గన్నులుఁ, గలిగినఁ బద్యంబు దప్పుగా దన వశమే, వల దిచ్చట నీ మాయా, విలసనములు పనికిరావు విడువు మటన్నన్. కాళ. 3. 171.

ౘుట్టువాలు – ౘుట్టుఁగైదువు వి. (చుట్టు + వాలు) సుదర్శనము, చక్రాయుధము.

గీ. చుట్టువాలును నెవ్వ పోఁగొట్టువాలు, బిట్టు గ్రాలు పసిండి క్రొంబట్టుసేలు, మెట్టజాలు మొగిల్ పస మెట్టఁజాలు, నట్టి డాలును గల జగజెట్టిఁ దలఁతు. అచ్చ. రా. బాల. 3.

ఇట్లే : చుట్టడిదము. ఉ. హరిశ్చ. 1. 9.
,, చుట్టలుఁగు(ల్గు). రామా. 3. 44., వేంక. దేవ. 18.
,, చుట్టుఁగత్తి. సుద. 5. 60.

ౘుట్టువాల్దాలుపు వి. (చుట్టువాలు + తాలుపు) చక్రధరుఁడు, విష్ణువు.

దండకము ... అరిది బిరుదా నీవు రాయంచతేజీ వజీరుండవై చుట్టు వాల్దాల్పవై మెట్టువిల్ వేల్పవై ... అచ్చ. రా. యు. 161.

ఇట్లే : చుట్టువాలు జోదు, చుట్టువాలు దారి (శ. ర.).
,, చుట్టువాల్దొర. ల. వి. 3. 61.

ౘుట్టువేడెము వి. (చుట్టు + వేడెము) గుఱ్ఱము యొక్క మండలభ్రమణరూప మగు గతివిశేషము.

సీ. చుట్టువేడెముఁ బెట్టుఁ జోళ మాళవ గౌళ పాంచాలములు పటాపంచగాఁగ. దశా. 10. 113.

మ. ... చుట్టువేడెముఁ లొనర్పన్ ... దశా. 10. 114.

ౘుట్లబెట్టు స. క్రి. (చుట్లన్ + పెట్టు) 1. ప్రదక్షిణించు, వలగొను.

గీ. వీటివాకిటి చోటినే విడువ కెపుడుఁ, జుట్లఁ బెట్టుచు నుందురు సోమరవులు. ఆము. 2. 10.

2. త్రిప్పులఁబెట్టు, చిక్కులుపెట్టు.

సీ. పాలచేరులు వట్టి తూలింప బలిమి నీడ్చుకొని డొంకలఁ దూఱి చుట్లఁబెట్టు. మనుచ. 4. 42.

ౘుణుదులు వి. బ. (త. చుణంకై – ఒక విధమగు పిశాచనృత్యము) బాలక్రీడా విశేషము. హంస. 3. 146., ప్రబంధ. 613.

ౘునాయించు స. క్రి. (బట్టలు) మడతపెట్టు (శ. ర., బ్రౌ.).

ౘుప్పనాక – ౘుప్పనాతి. వి. (సం. శూర్పణఖా. ప్రా. సుప్పనహా) రావణుని చెల్లెలు, శూర్పణఖ.

ఉ. అత్తటిఁ బంక్తికంఠు చెలియల్ కఠినాత్మిక చుప్పనాక దా, నెత్తిన వేడ్క ... భా. రా. అర. 1. 133., నీలా. 1. 43.

ౘుప్పనాతి – ౘుప్పనాక.

చం. ... వా రరిగిరి చుప్పనాతి ముద మందుచు ముందఱఁ ద్రోవ వెట్టఁగన్. భా. రా. అర. 1. 161.

ఆ. నాతి వచ్చెఁ జుప్పనాతి వలెను. విక్ర. 7. 158.

ౘుప్పరము వి. మదము, పొగరు.

సీ. ఒక ఫిరంగిగుండు నికటస్థలీ వల ద్బహాలు సామజములఁ గుప్పలుగఁ గూల్చె, నొక జజాయీ ప్రవేటు ప్రకటధాటీ నటద్వర ఘోటకముల చుప్పర మడంచె. రంగా. 3 185.

చుబుకము సం. వి. అ. న. గడ్డము (వై. ని.).

ౘుబ్బన ౘూఱ వి. (చూఱ + చూఱ - అని శ. ర - 'జుబ్బనఁజూఱ, జుబ్బునఁజూఱ, సుబ్బనసూఱ' అని బ్రౌ. 'జుబ్బనఁజూఱ' అని చి. ని. కాని యివి యన్నియును అవ్యుత్పన్నములుగా నుండుటచే 'సుబ్బన చూఱ' అని గ్రహించి 'సుబ్బన్ + అ + చూఱ – బయలుపడునట్లు చేసెడి చూఱ, పెద్ద కొల్ల' అని వ్యుత్పత్తియుక్త మగు అర్థము చెప్పుట యుక్తమని తోఁచెడిని).

చం. ... రాము పెన్మలుకుల పాలివార లయి మోక్షము చుబ్బన చూఱ గాఁగ ... భా. రా. యు. 1453.

గీ. జరయుఁ జెవులును వగయును బొరయ వనఘ, సుఖము లెప్పుడుఁ జుబ్బన చూఱలు ... మార్క. 4. 128. ('పుష్కలములు' అని భావము). ద్వా. 3. 126.

ౘుబ్బన ౘూఱ లాడు స. క్రి. (చుబ్బన చూఱలు + ఆడు) పెద్దకొల్లగొను.

సీ. ఇప్పురాణం బెప్పు డింపార జిహ్వకు నమృతంబుగాఁ గ్రోలునట్టివారు ... దుఃఖ నిర్ముక్తులై సార సంసార సుఖములు చుబ్బన చూఱలాడి. హరి. ఉ. 9. 83. (జుబ్బనఁ జూఱలాడి, అని ముద్రి., సుబ్బనఁ జూఱలాడి. అని క్రొత్తప్రతి).

ఉ. ... వేల్పు వెలఁగుబ్బెతలం గవగూడి పైఁబయిఁ, జుబ్బన చూఱలాడుటకుఁ జొత్తురు తన్మధురాధరామృతంబు ... రామా. 1. 45. ('పుష్కలముగా అనుభవించు' అని భావము). నిర్వ. 8. 74.

చుబ్రము సం. వి. అ. న. వదనము (కల్ప.).

చుము – చుమ్ము. ('చూడుము' అను దాని యొక్క లుప్తశేషము - దీనికి ఒకప్పుడు ఎదాదులును అను ప్రయుక్తము లగును). నిశ్చయము ప్రసిద్ధి మున్నగు వానిని దెలుపును.

ఉ. ... నే, నంధుఁడఁ గాను సిద్ధుఁడఁ జుమమ్మ... భోజరా. 2. 190.

గీ. వామదేవుని రప్పింప వలెఁ జుమయ్య. కాశీ. 6. 32.

కం. కడు సన్నపుఁ గార్యము నెక్కుడు రోసము తోడఁ బెనఁగి కుమతులు మౌర్ఖ్యం, బుడుగక పెద్దయు సేగిం, బడుదురు చుమి లాట నృపతి పౌరులు వోలెన్. కేయూర. 2. 118.

చం. ... ఒండుచో, నిరవయి యుండకుండుటఁ జుమీ యతివర్ణము లాశ్రయించె ... నై. 1. 50.

చుమ్మ వి. వేదన, తీవ్రమైన బాధ; శోకము (చూ: చుమ్మలు చుట్టు).

సీ. ... చుమ్మ కుతి జాలి చూకురు కస్తి నా శోక మొప్పు. ఆం. భా. 1. 125. (వ్రాఁత, ప్రాఁత ప్రతుల పా.).

జ: చుమ్మ చుట్లు, చుమ్మలుచుట్టు, చుమ్మలువాఱు.

చుమ్మచుట్లు వి. బ. (చుమ్మ + చుట్లు) కడుపులోఁ గలుగు వేదన.

గీ. ... కడుపులోఁ గలుగు జాలి, యలరు చుండును జుమ్మచుట్లనఁగ ... ఆం. భా. 3. 37.

చుమ్మలుచుట్టు – చుమ్మలువాఱు. అ. క్రి. (చుమ్మలు + చుట్టు) మిక్కిలి బాధ నొందు (ఇది 'కడుపు' శబ్దముతో కలసియే అన్ని ప్రయోగము లందును గన్పట్టు చున్నది).

కం. అట్టులఁ దొంగలి ఱెప్పలఁ, దొట్టెడు బాష్పములతోడఁ దొట్రిలు ముద్దుఁ, బట్టిఁ గని కడుపు చుమ్మలు, చుట్టఁగ నదె మట్టుపఱిచి శుభమొనరంగన్. విజ. వి. 3. 135.

ఉ. అక్కట దూరదేశమున కంపకుమా యని కన్నతండ్రి దా, స్రుక్కెఁ దలంచినన్ గడుపు చుమ్మలు చుట్టెడి నేమి సేయుదున్. పాంచా. 5. 50.

చుమ్మలువాఱు – చుమ్మలు చుట్టు (చుమ్మలు + పాఱు).

గీ. కడుపు చుమ్మలువాఱఁ దాఁ గన్నకన్నె, చిలుక నెడఁబాసి యేరీతి నిలుచువాఁడ. శుక. 1. 373. (శ. ర. పా.).

చుమ్ము – చుము (చూ.).

చం. ... తప్పు సు,మ్మర యని ధర్మజుండు దివి ముట్టు నెలుంగున బిట్టు దల్పఁగన్. భార. ద్రో. 5. 324.

కం. సూత సుతుని మెడ నెత్తురు, భూతలమున నివురు నేఁడు భూనాయక నీ,వాతనికి నలిగినప్పుడ, చూ తెగియెం బూని యేన చుమ్ము పలికెదన్. భార. కర్ణ. 3. 102.

సీ. ముగుద రమ్మని డాయ మగఁడు చీరిన యప్డు కదియక మార్మలంగెదవు సుమ్ము. నీలా. 3. 94. (ఇట నిషేధమును దెలుపును).

చం....ఇష్టదై, వతముల యాన సుమ్ము...కళా. 6. 62.

సీ, ఎదిరివా ఖండించు టెడి దెప్పరము సుమ్మి ... హర. 2. 51.

కం. ఆ రాయని నెడఁబాయక, గారామున మెలఁగు చున్న కన్నియ నెఱయొ, య్యాదం బెన్నిక సేయఁగ, నే రాకన్నియల యందు నెఱుఁగము సుమ్మీ. అచ్చ. రా. ఆర. 18. 24.

కం. ఇన్నోము నోమి సుమ్మీ, తన్ను జగము పొగడ మగుడ ధారుణి యేలెన్. వరాహ. 8. 69.

చుయ్యంకి వి. వాద్యవిశేషము.

వ. ... పంబ జిమిడిక తప్పెట గిడిబిడి తుడుము చక్కి చుయ్యంకియును ... హంస. 3. 29.

గీ. తనరుఁ జుయ్యంకి కైముడి యనంగఁ దాళ,ము ... ఆం. భా. 1. 128., ఆము. 4. 35.

చుయ్యి – చుంయి (చి. ని., బ్రౌ.).

చుర సం. వి. ఆ. స్త్రీ. మ్రుచ్చిమి, దొంగతనము.

చురకత్తి – చూరకత్తి వి. సురియ, చిన్నకత్తి.

సీ. చిఱుతొండనంబి క్రొమ్మెఱుఁగారు చురకత్తి వాఁడిగా నూఱుచు వంకఁ దీర్చి. హర. 2. 115.

చుర చుర, చుఱ చుఱ వి. 1. మండుటయం దగు ధ్వని కనుకరణము.

ద్వి. చెనఁటివై నిన్నింత చేసిన గాధి,తనయుని మత్కోప దావాగ్ని శిఖలఁ, జురచుర నెరియించి స్రుక్కించి నిన్ను, మరగించి నీపంపు మానిసిఁ జేసి. ద్వి. హరిశ్చ. పూ. 1883 పం.

చం. ఎఱకల ధూళి పన్నగుల యీక్షణముల్ గబళించి చుట్టునుం, జుఱుచుఱఁ బేర్చు మంట లవి సొంపుగ నార్చి యుదగ్ర యోధులం, బఱిపఱి చేసి వేలుపుల పాలి సుధాధన మీవు దెచ్చి వే,చెఱ యుడిగించి తల్లికిఁ బ్రసిద్ధిగఁ జూపవె నీదు కృత్యముల్. హరి. ఉ. 8. 47.

చం. కొఱవిని జూఁడినన్ రవులుకొన్న విధంబున నెండ వేడిమిన్, జుఱుచుఱు మండు నప్పుడమి సోఁకక పైపయి జాఱు నీటిజాల్, తెఱఁగున ... చంద్రా. 2. 23.

2. తీక్ష్ణముగా చూచుటయం దగు ననుకరణము.

కం. ఎఱమంట లుమియు చూడ్కులఁ, జుఱుచుఱఁ జూచుటయు నపుడ చోద్యంబుగ నం,దఱు దగ్ధదేహులై ... హరి. పూ. 2. 66.

3. చీరుటయం దగు ధ్వని కనుకరణము.

కం.... అతని శాత నఖములం, జుఱుచుఱఁ జీరియు ముక్కునఁ, గఱచియు నొప్పించె ... భా. రా. యు. 1704.

4. అగ్ని.

చం. కఱకులు దుష్టవర్తనులు కామమదాదు లశోచ్యు లాట నే, నెఱిఁగినఁ దోడఁబుట్టు లని యీ మమకార దురంత దుఃఖపుం, జుఱుచుఱ యంతరాత్మఁ జుఱుచూఁడులు చూఁడెడి, మర్మసంధులన్, బెఱికెడి దేహ శోషకర నిర్భర కీలలఁ బ్రజ్వలింపుచున్. ప్రబోధ. 4. 54.

శ్లో. నికృంతతీవ మర్మాణి దేహం శోషయతీవ మే,దహతీ వాంత రాత్మానం క్రూర శోకాగ్ని రుత్థితః. సం. ప్రబోధ. 5. 3.

జ : చురచురవోవు, చుఱవుచ్చు.

చుర చుర వోవు చుఱ చుఱ వోవు అ. క్రి. (√ చుర చుర) మండు, దగ్ధమగు.

కం. తురగంబులతోఁ గూడఁగ, నరదము సకలంబు నుజ్జ్వలానల శిఖలం. జురచుర వోయినఁ గని య,న్నరుఁ డచ్చెరు వంది కృష్ణునకు నభిముఖుఁడై. భార. శల్య. 2. 335. (శ. ర. పా.- చుర చురఁబోవు. ముద్రి.)

శ్లో. తం తథా భస్మభూతం తు దృష్ట్వా పాండుసుతాః ప్రభో, అభవ న్విస్మితాః ... సం. భార. శల్య. 63. 25.

చురి¹ – చురకత్తి (శ. ర.).

చురి² సం. వి. ఇ. ఈ. స్త్రీ. నూతి దాపటి నీటిపట్టు.

చురిమ్రాను వి. ధవము, వెలమ (వృ. వి.).

గీ. ... చురిమ్రాను వెలమ, నాఁగ ధవ మొప్పుచుండును ... ఆం. భా. 2. 45. (వ్రాఁత, ప్రాఁత ప్రతుల పా.).

చుఱ(ర)వుచ్చు స. క్రి. (√ చుఱ చుఱవోవు.) దహించు, కాల్చు, నాశము చేయు (చుఱువుచ్చు స. క్రి- చుఱుకు+పుచ్చు- అని. శ. ర., చి. ని.)

కం. ఎఱమంట లెగయ నాతని, నెఱచూ పటు నిలువు నంద నీఱుగఁ దగువుం, జుఱవుచ్చు పిడుగు క్రియఁ గను, గిఱిసిన యంతటనె చేసెఁ గిల్బిషుఁ బగతున్. హరి. ఉ. 2. 139.

సీ అలనాఁడు మనలంక నవలీలఁ జుఱవుచ్చి వడిఁ జన్నవాఁ డలవాఁడు వాఁడె. భా. రా. యు. 858.

ఉ. మఱకువఁ గత్తిరించి మదమానములం జుఱవుచ్చి మెచ్చుఁ జాఁ,గఱగొని క్రోధకామముల గండడఁగించి పరోపకారమున్, జఱిఁ బడఁ ద్రోచి వాచవులఁ జట్టలువాపి తొలంగి చిత్తముం, జఱపడి యున్న నీకు నొక చక్కటి నెక్కటి వేఁడఁ గల్గెనే. ఉ. హరి. 4. 87.

చుఱుకరి విశే. (చుఱుకు + అరి) 1. చొరవ గలవాఁడు (శ. ర.). 2. శూరుఁడు.

సీ. చుఱుకరి యనఁగఁ దెంపరి యన శూరాభిధానంబుగాఁగను దనరుచుండు. ఆం. భా. 2. 185.

చుఱుకు విశే. 1. తీక్ష్ణము, తీవ్రము; క్రూరము.

గీ. కఱకనంగను రుట మనఁ జుఱుకనంగఁ, దీండ్ర

మనఁ దీండ్ర యనఁగను దీక్షనామ,ధేయములు గాను జగతిని దేజరిల్లు. ఆం. భా. 1. 84.

చం. ... పొలంతి మిన్న వాల్, చుఱుకుఁ బిసాళి క్రొం దళుకుఁ జూపుల కోపు మదిం దల చెదన్. రసిక. 5. 125.

చం. ... చెలి పూఁ బోదలం బోదలం దలంకె నీ, చుఱుకు దనంబు మాని దయ చూపవనా పవనా వనావనిన్. ల. వి. 4. 76.

2. వేఁడిమి గలది, ఉష్ణమైనది.

వ. ... అచ్చుఱుకు మినుకు ఱేని కొడుకు కడకుఁ జని ... రామా. 6. 42. (చుఱుకు మినుకు ఱేఁడు – వేఁడి వెలుఁగు, సూర్యుఁడు).

2. వాఁడియైనది, పదను గలది.

వ. ... ఒఱల వఱలు కఱకు చుఱుకు టడిదంబులు వెఱికి ... అచ్చ. రా. యు. 134.

4. వేగవంతము, శీఘ్రము.

గీ. ఉద్దవిడి యుం వడి హుటాహుటి చుఱుకన, జఱజఱన దడద డనఁగఁ జెఱ చెఱ యన ... తుఱు తన శీఘ్రమహా గిరీశ. ఆం. భా. 1. 65.

5. సూక్ష్మబుద్ధి కలది (బ్రా.).

వి. 1. ముల్లు మొదలగునవి గ్రుచ్చుకొనుట యందును ఎండ నిప్పు మున్నగునవి సోఁకుట యందును తీక్ష్ణముగా చూచుట యందును అగు ననుకరణము.

(ఆమ్రేడితమున 'చుఱుచుఱుకు, చుఱుకు చుఱుకు) రగడ. అఱిమి ననుఁ జిగురునకు నగునె కంటక మాడఁ, జుఱుకు మనె వేఱొక్కచోటఁ గంటక మాడ. మనుచ. 3. 84.

సీ. చక్కెర కెమ్మోవి చవిచూడనే కాని మొనపల్లు చుఱుకన మోపరాదు. దశా. 2. 311.

గీ. తమకుఁ జానైన తరణి కాంతములు పొదల, యాకుసందులఁ బొడయెండ లంటి ప్రక్క, చుఱు చుఱుకు మన్న మెకములు గెరలి బెదర, గోరజ దాఁటుగఁ బరుగెత్తి తిరిగి చూచె. కువల. 1. 95.

గీ. చుఱుకు చుఱుకున దశకంఠుఁ జూచి యోర, యోరి పౌలస్త్య నాతోడనా రణంబు, సేయ వచ్చితి మంచి దేమాయె నెదుటఁ, జక్కఁగా నిల్వరా యంచు జనవిభుండు. ఉ. రా. 4. 62.

2. క్షతము, గాయము.

సీ. తెఱవ నీ కొనగోళ్ల చుఱుకు లంటఁగఁ జేయుఁ దరళాక్షి నెఱివేణిత్రాటు మోఁదు. చెన్న. 5. 130.

గీ. ఘటుఁ డొంకఁడు విఁటుఁ జుఱు కంటఁ బంది నేయ, మిట్టిపడి మించు మెఱసిన ట్లెట్టె తూఱి. శుక. 1. 171.

3. వేఁడిమి, ఔష్ణ్యము.

ఉ. అప్పుడు క్రీడి వహ్నికిఁ బ్రియంబునఁ జేతులు మోడ్చి దేవ యీ, దొవ్వన సేనకుం జుఱుకుఁ జూపుదురే ... జై. భా. 4. 25. (చూ. 27.).

వ. ... లేటి పిండునకు జలభ్రాంతి సంతరించు నెండమావుల చుఱుకున నెండువడి క్రాఁగు జనయిత్రి యగు ధరిత్రి దేహంబు దాహంబుఁ దీర్ప నిక్కి ... చంద్రా. 2. 84.

4. వాఁడి, పదను, నైశిత్యము.

కం. చుఱుకు గల యొక్క కోలను, గుఱిగాఁ దిగ ప్రోల్లు నేలఁ గూలిచి ... నీలా. 1. 19.

5. పరాక్రమము, శౌర్యము.

కం. నీ కార్ముక విద్య కలిమి, నే కీడును నతనిఁ, బొందయనీక రణమునం, జీకాకుపఱుపు మని య,కాకుత్స్థుఁడు పనుపఁ జుఱుకు గల సేనల తోన్. జై. భా. 6. 140.

6. వేగము, వడి.

వ. ... చుఱుకు గల తురంగంబులం బఱపిన ... రుక్మి. 2. 116.

7. చెట్లమీఁద నుండు చీమ.

గీ. చుఱుకు లనఁ జెట్ల చీమలు నుసులుఁ దోఁచు, ఆం. భా. 3. 49.

8. ఉరి. ఆం. భా. 3. 49.

9. వాఁత (చుఱుక - అని వాడుక),

చుఱుకుఁగన్ను – వేఁడికన్ను.

ద్వి. ఇందుకళాధరుం డితఁ డగు నేని, నందివాహనము పినాకంబు నేవి ... చుఱుకుఁ గన్నును వాఁడి శూలంబు నెవ్వి ... ద్వి. హరిశ్చ. ఉ. 320 పం.

జ : చుచ్చుఱుకు, చుఱుకరి, చుఱుచూఁడు.

చుఱుక్కు వి. 1. బాణము పల్లు మొదలగునవి గ్రుచ్చుకొనుట యందును వేఁడి పదార్థము సోఁకుట

యందును అగు ననుకరణము (ఆమ్రేడితమున 'చుఱుకు చుఱుక్కు').

కం. ఈరీతి హంస పలికిన, నారీమణి చెవుల నవియు నారాచములై, తూఱి చుఱుక్కున నాఁటినఁ, గ్రూరకటాక్షములఁ గ్రేటుకొని తనుఁ జూడన్. హంస. 1. 131.

సీ. కరములఁ జెక్కిలి గవ యొత్తిపట్టి పంటను మోవిఁ గొని చుఱుక్కనఁగ నొక్కి. అని. 3. 69.

కం. చనుదేరఁ జిల్క తత్కర,మున వ్రాలి మెఱుంగుఁబోఁడి ముక్కు కొనఁ జుఱు,క్కున గీఱి కడమ కథయున్. విని పోయిన లెస్సగాదె విమలేందుముఖీ. శుక. 2. 265.

మ. ... చే సుఱు,క్కను నేయున్ ... ఆము. 1. 82.

చం. చుఱుకు చుఱుక్కనన్ దనువు సోఁకెడు వెన్నెల కాలుకొల్పుచున్, జఱవఁగఁ జొచ్చె ... చంద్ర. 4. 110.

2. కోపముచే అదల్చుటయం దగు ననుకరణము.

చం. సవసవగా నెఱిఁగి తనుజాతుఁడు నేనును నుండఁ గొల్వులో, దివిజ విభుఁడు లేనగవుఁ దెచ్చికొనున్ శచి యల్కఁ జూడఁ గై,తవమునఁ బిల్వఁ బంపి ననుఁ దప్పక చూచుచు సొమ్ము లెల్ల ము,క్కువ నొసఁగుం జుఱుక్కని కోడలి జంకెనచే నదల్చుచున్. కువల. 4. 178.

3. వ్యథ చెందుటయం దగు ననుకరణము.

ద్వి. నడవ నెట్లోర్చెనో నా ముద్దుఁజిలుక, కడుపు చుఱుక్కనుఁ గన్నవారికిని. ద్వి. హరిశ్చ. ఉ. 930 పం.

సీ. చేరి మాటాడక చెలి గిఱుక్కున నేఁగ మతి చుఱుక్కని చాల వెతలఁ జెంద. శశాం. 3. 96.

చుఱుచూఁడు వి. (చుఱుకు + చూఁడు) చుఱుకైన వాఁత, తీక్ష్ణమైన కాలుపు.

చం. ... మమకార దురంత దుఃఖపుం, జుఱుచుఱు యంతరాత్మఁ జుఱుచూఁడులు చూఁడెడి మత్త సంధులన్, బెఱికెడి దేహ శోషకర నిష్ఠుర కీలలఁ బ్రజ్వలింపుచున్. ప్రబోధ. 4. 54.

(చుఱుచూఁడులు చూఁడు — చుఱుకు మని వాఁత పడునట్లు కాల్చు).

గీ. తనదు కాఁకకుఁ గాఁగి కాతరత నొంది, విరుల బోరియల డాఁగిన విరహి జనుల, చొప్పుఁ బడి పట్టుకొని చుఱుచూండ్లుచూఁడఁ, గుసుమబాణుఁడు తెచ్చిన కొఱవి పీఁడె. పి. శకుం. 3. 180., ప్రబోధ. 3. 7.

చుఱ్ఱు వి. 1. కాలుట మొ. వానియం దగు ననుకరణము.

ఆ. అన్న నిన్ను వంటి యన్నకుఁ దోఁబుట్టి, యాఁడుబిడ్డ పోఁడి మంద లేక, సుతులఁ గన్న కడుపు చుఱ్ఱునఁ గాలఁగా, నలమటింప వలసె నకట నాకు. వి. పు. 7. 80.

గీ. పూని తెకతెక మనియెడు పువ్వుఁదేనె, యొడలిపైఁ గాఱి చుఱ్ఱున ... యయా. 5. 118.

గీ. ఆవ పచ్చళ్లు చవిచూచి రాదరమునఁ, జుఱ్ఱు మని మూర్ధములు దాఁకి యొఱ్ఱఁదనము, పొగలు వెడలింప నాసికా పుటములందు. నైష. 6. 130.

చుఱ్ఱుడుచు — బాధ కలిగించు.

సీ. అడుగులఁ బుప్పొడు లంటి చుఱ్ఱుడుచుచో నుస్సురు మని వెచ్చ నూర్చి యూర్చి. కవిక. 3. 92.

చుఱ్ఱుమను, చుఱ్ఱను — వెత చెందు.

కం. ఇమ్మగువ యెనిమిదవ గ,ర్భమున నుదయించునట్టి బాలుఁడు నీ ప్రా,ణమ్ములు రాజ్యముఁ గొనియెడుఁ, జుమ్మీ యని పలికె మనసు చుఱ్ఱుమనగన్. వి. పు. 7. 7.

ఉ. ... త్రోచిన శోక వేదనలతోడఁ గుమారక నీ ముఖాబ్జముం, జూచిన యప్పు డెల్ల మది చుఱ్ఱనుఁ దీఱని లజ్జ పెంపునన్. జై. భా. 1. 89.

చులుంప సం. వి. ఆ. స్త్రీ. ఛాగి, ఆఁడు మేఁక (త్రి. ని.).

చులుంపము సం. వి. అ. పుం. బుజ్జనము, బిడ్డలను లాలించుట.

చులుక(ల్క) విణ. 1. తక్కువది, హీనము (వృత్తియందు దీనికి నిగాగమము వైకల్పికము).

సీ. కనక కుంభంబుల గరువంబు చులుకగాఁ గల్పించు వలి చన్నుఁగవల వ్రేఁగు. హరి. ఉ. 7, 47.

కం. ఇవ్వైహాయస లక్ష్యం, బివ్విలు మోపెట్టి నెట్ట నేసిన వీరుం, డివ్వనితకు వరుఁ డగు నని, నెవ్వగ మీరాజు చులుక నియమము సేసెన్. భార. ఆది. 7. 230.

కం. వినుఁ డీడగు సంబంధపు, టెనయికఁ గని మోచి తెచ్చి యిచ్చె ననరె చుల్కని నరులు ... ఆము. 6. 119.

2. సుకరము, తేలికది.

ఉదా : చులుకని పని, చులుక పని.

క్రి. విశే. ద్రు. (క. చులుక.) 1. సులభముగా; వేగముగా.

గీ. బాలుఁ డొక్కండు కొండొక కోల సేతఁ, బట్టుకొని యేను రక్కసుఁ గిట్టి చంపి, చులుకఁగా వత్తు మీ రేడ్వ వలవ దనుచుఁ, గలయ నూరార్చె ... భార. ఆది. 6. 260. (చులుకఁగా – అనాయాసముగా అని భావము).

ఆ. పడిన యామిషంబు పతు లపేక్షించు, నట్లు పురుషహీన యయిన యువతిఁ, జూచి యెల్ల వారుఁ జులుక నపేక్షింతు, రిదియుఁ బాప మనక హీనమతులు. భార. ఆది. 6. 254. (జంకు లేకుండ అని తాత్పర్యము).

శా. కర్ణుండున్ విజయుండు నొండొరులఁ జుల్కం దాఁకి చాపంబు లాకర్ణాంతంబులుగా వడిం దిగిచి ... భార. ఆది. 7. 197.

చం. తడయక కౌరవానుజుఁడు దాని పిఱుందన పాఱి యుంక నెక్కడ కరుగంగఁబోలుఁ జులుకం జనుదె మ్మిట సౌబలుండు నిన్నొడిచె దురోదరంబునఁ గురూత్తము నర్థమ వైతి ... భార. సభా. 2. 214., భా. రా. యు. 474.

2. అనాదరముగా, అగౌరవముగా.

ఆ. అనిన నులికి కలికి యహహా లోఁగన రింత, చిలుక నలుకఁ జులుకఁ బలుకఁ దగునె, నేలఱేఁడ తప్ప నేల యాడిన మాట, నిలుపు కొనుము మదిని నిక్క మూని. అచ్చ. రా. అయో. 29.

చులుక(ల్క)ఁజూచు – అనాదరముగాఁ జూచు.

ఆ. శుక్రకాంతిఁ జుల్కఁ జూచి చంద్రప్రభఁ, గేరి యర్కదీప్తిఁ గ్రేణిసేసి, కొమరు మిగలెఁ గందుకురి యమృతాఖ్య కీర్తి ప్రతాపరుచులు దిశలయందు. చెన్న. పీఠి. 96.

సీ. ఉత్కంఠ రమ సంకునొఱపు గీటడఁగించి వెలిఁదమ్మితుటుములఁ జులుకఁ జూచి. పె. శకుం. 1. 43.

జ : చులుకఁజేయు, చులుకఁదనము, చులుకన, చులుకపడు, చులుకపాటు.

చులుక(ల్క)ఁజేయు స. క్రి. (చులుకన్ + చేయు)

1. తేలికచేయు, బరువు లేనిదిగాఁ జేయు.

వ. ... కరవాలంబు శుండాల కుంభస్థలంబులు పగుల వ్రేసిన మెదడంటి మొదుక నైనంగేతు దండంబులు నఱికి చులుకం జేయుచు రథిక సారథి సహితంబుగా నరదంబులు చక్కడంచి మొక్కలు వోయిన నస్థిసారంబు లగు నశ్వ శరీరంబులు గోసి పాఱవైచి వాఁడిసేయుచు ... భార. భీష్మ. 2. 71.

2, న్యూనత నొందించు, లాఘవ పఱుచు.

చం. కనుఁగొని ఫల్గునుండు మురఘస్మర యిట్లగు నయ్యె సొంపు నొందిన కరుణా విశేషమునఁ దేరికి సారథి వైతి గాక యే, పనులును బూనిచేయు టిది పాడియె తేజము నీవు దప్పఁ జూచినఁ జెడదే ననుం జులుకఁ జేసితి మాటలు వేయు నేటికిన్. భార. ద్రో. 1. 356.

మ. లలనా నీ మధురాధరామృతము గ్రోలం గాంక్షఁ గావింప కీకలశీ తుచ్ఛతరామృతంబునకు నేఁ గాంక్షించినా నంచు నన్, జులుకం జేయకు.... దశా. 2. 327.

చులుకఁదనము వి. (చులుక + తనము) తేలిక, లాఘవము; అగౌరవము, అవమానము.

కం. కాలగతి నెంతవారికి, వాలాయము చులుకఁదనము వచ్చుట యరుదా, వ్రేల గిరెత్తిన కృష్ణుఁడు, తేలఁడె మఱ్ఱాకు మీఁద ... వేమన. 3. 279.

వ. ... ధైర్యంబుల తోడన కంకటంబులు వ్రస్సినం జులుకఁదనంబు నొంది ... పారి. 5. 13.

కం. కాచికొని కొడుకు నడిగె నఁటే చనపున నాలు మగఁ డఁటే వర మిచ్చెం, జూచెద మను సవతులచే, నీ చులుకఁదనంబు చేరనీకుము కృష్ణా. ఉ. హరి. 2. 78.

గీ. ఎట్టకేలకు విహితుల యిండ్ల కేఁగి, పెరిమెఁ దా నూరకుండుట పెద్దతనము, గలదె యడుగుట కంటె బల్చులుకఁదనము, యాచనాంతం హి గౌరవమ్మన వధూటి. కుచేల. 1. 107.

చులుక(ల్క)న వి. (√చులుక) 1. తేలిక.

గీ. ఒక ముహూర్తంబు సైరింపు ముదిత నీకుఁ, జులుక నగునట్లు సేసెదఁ దలఁకు మాను, మనుచుఁ గ్రమ్మనఁ జనుదెంచి యభవుఁ గాంచి, మ్రొక్కి భక్తిభావంబున మ్రోల నిలిచి. హరి. ఉ. 8. 151.

2. వేగము, వడి.

వ. ... పురంబు వెలువడి యకృతాస్త్రులము గావున నతని కెదుర్ప నలవి గాక చులుకనఁ గాల్నడ నింత దూరము వచ్చితిమి మా కెయ్యది కర్తవ్యంబు ... హరి. ఉ. 1. 39.

కం. ... నాసా కర్ణ, స్తన ఖండన మొనరించెను, సునిశిత కరవాలధారఁ జులుకన నలుకన్. భా. రా. అర. 2. 381.

విణ. 1. తేలికయైనది, బరువు లేనిది.

మ. ... బెండు బొమ్మగతి నుండె నందిటం జుల్కనై. ఆము. 5. 63.

2. గౌరవ హీనము, లాఘవ పాత్రము.

కం. అనిలోఁ దెరలుట దొలఁగుట, యను నివి సనుఁగాక నొచ్చియైనను గల నెల్లను వెడలఁ జనునె యే నట్లును గాకిట వచ్చుటం జులుకనైతిఁ గడున్. భార. కర్ణ. 3. 52.

ఉ. లీలఁ బరిగ్రహించు నొకొ లేక గ్రహింపక పోవు నొక్కొ నేఁ, దాళఁగఁ జాల నింతి తనుఁ దాన తొడంగినఁ జుల్కనౌఁ గదా. బిల్హ. 2. 128., మనుచ. 2. 66.

3. పలుచన, విరళము.

చం. కనుఁగొనఁ జుల్కనైనయది కౌరవసైన్యము కంటె ... భార. కర్ణ. 1. 66.

చులుకపడు అ. క్రి. (చులుక + పడు) న్యూనమగు. (చూ. చులుకపాటు).

చులుకపాటు వి. (√ చులుకపడు) న్యూనత, లాఘవము.

చం. కుసుమ శరాసనుం డధిక కోమల లక్ష్యము లేయునాఁగ మున్నెసఁగిన చుల్కపాటు మది నేమియు నోర్వఁగ లేక యిమ్మెయిన్, మసఁగె ననంగఁ గృష్ణుని కుమారుఁడు గర్కశ చాపముక్త దుష్ప్రసహ శరావలిన్ రిపుల ప్రాణ సమీరముఁ బీల్చె నుద్ధతిన్. హరి. ఉ. 8. 98.

చులు(ళు)కము సం. వి. అ. పుం. 1. ప్రసృతి, పుడిసిలి. 2. దట్టపు బురద (త్రి. ని.). 3. ముంత. 4. మినుపగింజ మునుఁగు నంతటి నీరు. 5. ఒకజాతి పులి (కే. ని).

చులుకి సం. వి. న్. పుం. శిశుమారాకృతి మత్స్యము (కల్ప).

చుల్ల – చుల్లి. వేంక. మాన. 40.

చుల్లకి సం. వి. ఈ. స్త్రీ. 1. – చులుకి. 2. భాండభేదము (మే. ని).

చుల్లజుండు వి. మొటిమ వంటి చిన్న నెత్తురుగడ్డ. (శ. ర., బ్రౌ.).

చుల్లము సం. విణ. (అ. ఆ. అ.) అక్షిరోగాదులచే తడిసిన కన్నులు గలది. వి. అ. న. అక్షిరోగాదులచే తడిసిన కన్ను, చిల్లము (మహాభాష్యము).

చుల్లరము వి. 1. కోడెవయసు గల పంది.

కం. నరపతి కని యరు దందఁగ, ధరఁ బ్రేవులు కుప్పవడఁగఁ దనుఁ గొట్టిన చుల్లరము కుతిక కఱచుక తా, సరిచావుగఁ జచ్చె నొక్క జాగిల మచటన్. చంద్రా. 2. 94.

సీ. ... సుడిసి కంపలఁ బెట్టెఁ జుల్లరంబు. కకు. 4. 77.

2. హింస, బాధ (చూ. చుల్లర వెట్టు).

విణ. కఠినము.

వ. ... మోమోటము లేక చుల్లరపు వాకుల దెప్పి చెప్పి ... ప్రబంధ. 788.

జ : చుల్లర వెట్టు.

చుల్లర వెట్టు స. క్రి. (చుల్లరము + పెట్టు) హింసించు, బాధపెట్టు.

ద్వి. చుల్లర వెట్టు గంసుఁడు కోపగాఁడు. అ. మ. క. 1. 26 పా. 4 పం.

చుల్లి – చుల్ల. వి. మగగుఱి, శిశ్నము.

సీ. ... పిల్లలఁ గలిగించు వేరు చుల్లి, బుల్ల బెల్ల

మనంగఁ బొసఁగు శేఫము ... సాం. ని. మాన. 19.

చుల్లి సం. వి. ఇ. ఈ. స్త్రీ. 1. పొయ్యి. 2. చితి, సొద. 3. తూర్పునను పడమటను ఉత్తరమునను మొగములు గలిగియున్న మూఁడిండ్ల బవంతి (ఆ. ని.).

చుళుకించు సం. స. క్రి. చుళుకముతో పట్టి మ్రింగు, పుడిసిటఁ బట్టి మ్రింగు.

గీ. స్మర శిలీముఖ కుసుమ కేసర పరాగ, ధూళి పాళిక చుళుకించెఁ దూర్పు దిక్కు. నైష. 4. 25. (ఇట 'ఆవరించు' అని భావము).

చువక – చువ్వ (శ. ర.).

చువ్వ – చువక వి. సన్నగా నిడుపుగా నుండుకివ్వ, ఉపశాఖ.

సీ. గంధంబు బంధమై కమ్మని పువ్వులు చువ్వలై నవ్వులు దవ్వు లగుచు. చిత్రభా. 1. 7. (ప్రాఁత ప్రతి పా.).

చువ్వ(వ్వు)న క్రి. విశే. ప్ర. చివ్వున, శీఘ్రముగా.

ద్వి. అలవోక డాకేల నల ధను వంటి, వలకేల మౌర్వి చువ్వన నెక్కు వెట్టి. అ. మ. క. 5. 277 పా. 22 పం.

ద్వి. ... మునిఁగి, చువ్వన వెలోక్కచోఁ బొడ సూప. నవ. 1. 19 పా. 16 పం.

(పావురము) ద్వి. ... తోఁక, చుక్క చందంబునఁ జువ్వన నిగిడి, గతి దప్పి వచ్చి ... నవ. 1. 53 పా. 8 పం.

చువ్వొ – చుము (చుమ్మ + ఎ) ప్రసిద్ధి నిశ్చయము మున్నగువానిని దెలుపును.

కం. దండార్హులైన వారల, దండింపక యున్నఁ జువ్వొ ధాత్రీ విభు నా, ఖండల సన్నిభునైనఁ బ్రచండపుఁ గిల్బిషము వొందు జగతీనాథా. భార. శాం. 1. 96.

సీ. ఓ సుమంతుఁడ దక్షిణోద్యాన వాటికా నిలయుఁడు మనపాలి ఫలము సువ్వొ, జైమినీ దేవతా సార్వభౌముఁడు విరూపాక్షుండు ప్రత్యక్షమయ్యెఁ జువ్వొ. భీమ. 3. 215.

గీ. అహాహ ముదిగొడ్డు నెక్కి భిక్షాటనంబుఁ, జేయఁబోవుట యదియు మేల్చాయ చువ్వొ. హర. 4. 28.

చువ్వే – చువ్వొ (శ. ర.).

చుస్తము సం. వి. అ. పుం. న. 1. వేఁపుడు మాంసము. 2. పనసపండు మొదలగు వానిలోని పనికిరాని భాగము (కల్ప).

చూ, చూ

చూ – చు³, చుఁడు, చుము, చుమ్మ. అవ్య. ('చూడుము, చూడుఁడు' అను వాని లుప్తశేష రూపము) ప్రసిద్ధి నిశ్చయము మున్నగు వానిని దెలుపును.

కం. శ్రోతకుఁ దనకుం బ్రియమగు, నే తెరువున నట్టి మెయి సమీరితమైనం, జూ తగు వాక్యం బది నృప, సూతీ పెఱపలుకు బాలిశుల చొప్పయగున్. భార. శాం. 6. 190.

కం. ... ఎట్లయినను మత్సాయకముల నినుఁ గూల్చెదఁ, జూ యెవ్వతె నైతి నేమి సూచెదు నన్నున్. భార. భీష్మ. 3. 325.

కం. సూతసుతుని మెడ నెత్తురు, భూతలమున నివురు నేఁడు భూనాయక నీ, వాతనికి నలిగినప్పుడ, చూ తగియెం బూని యేన చుమ్మ పలికెదన్. భార. కర్ణ. 3. 102.

గీ. నీవు కను ప్రభావతి యను నన్ను మున్ను, తరుణి నే వింటి రాగవల్లరియె బోటి, పేరు నీ విపు డన వింటి మీ రిరువురు, నీ యొకర మఱచెదరు సూ పోయి వత్తు. ప్రభా. 3. 64. (ఇట నిషేధమును దెలుపును).

చూఁడి విశే. (చూఁడు² + ఇ) గర్భము కలది. (ప్రా. – వి. పశుగర్భము అని శ. ర., చి. ని.). ఉదా : చూఁడి యావు, చూఁడి గేదె.

చూఁడు¹ స. క్రి. 1. కాల్చు, దహించు.

కం. ... తనయుఁడు పుట్టెన్, మృతుఁడై క్రూరుం డగు గురు, సుతుఁ డయ్యిషికాస్త్రవహ్నిఁ జూఁడిన కతనన్. భార. అశ్వ. 3. 169. (ప్రాఁత ప్రతి పా.).

కం. వీఁడు మనలంక తోఁకం, జూఁడిన మర్క

టము. వీనిఁ జూచిన గుండెల్, నేఁడును గలఁగుచు నున్నవి, వీఁ డేటికి వచ్చె వేరు విత్తయి యిటకున్, జై. భా. 5. 138.

చం. ... ఇఁకఁ గా,నలఁ జరియింపఁ బోవుటయు నాకుచితం బటుగాక చండినై, నిలిచితినేని మాట లనె నిచ్చలు భీముఁడు చూఁడుచుండఁడే. భార. శల్య. 1. 31.

2. (దీపము మొ.) అంటించు, వెలిఁగించు.

సీ. ధ్వజవాత హతి నాఱ వైద్యుతాగ్నులఁ జూఁడి పగలు దీవెలవారు పంజు లెత్త. మనుచ. 5. 44.

పిడుగువడిన వానిని గొఱవిని జూఁడుట:- పూర్వమే బాధ నొందిన వానిని మఱింత బాధ పెట్టుట.

వ. ... అప్పుడు శ్రుతాయువు చేతి తోమరంబున నొచ్చిన వివ్వచ్చుం బిడుగు వడినవానిం గొఱవిఁ జూఁడిన తెఱంగున నయుతాయువు నాలోసన శూలంబు వైచి సోలం జేసిన ... భార. ద్రో. 3. 96.

పిడుగడిచి నతనిఁ గొఱవిని జూఁడుట – పిడుగు వడిన వానిని గొఱవిని జూఁడుట.

కం. విడనాడఁ జూచి మును పిడు,గడిచి నతనిఁ గొఱవిఁ జూఁడిన ట్లగుటయు న,క్కడ నుండ కేఁగె మదిలో, మిడుకుచు భాగీరథీ సమీపంబునకున్. జై. భా. 4. 70.

జ: చూఁడుఁ గోడుపు.

చూఁడు² వి. పశుగర్భము (బ్రౌ.).

సీ. కినుకతో రెచ్చి దొడ్డిని గల్గు చూఁడ్వాఁడి మొదవుల లేఁగలఁ బొదివి చాలఁ, గొమ్ములఁ గ్రుమ్మి ... సీలా. 3. 55.

జ : చూఁడి.

చూఁడుఁ గోడుపు వి. (చూఁడు¹ + కోడుపు) పసులకు వాఁత వేసెడి యినుపకోల.

సీ. ...కవ్వము ల్గొడగలి కత్తి సూఁడుఁ, గీ. గోడుపు నాదోళ్లు మొదలుగాఁ జెడక యుండ, వలయు ముల్లెల్లఁ దెమ్ము కంటలవు లెడ్ల, నాయితము సేయు ... హరి. పూ. 6. 21.

ఉ. దారుణ కంఠపాశ మగు దానవకోటికిఁ బంక్తి కంఠ కం,ఠీరవ పీఠికిన్ బ్రతిఘటించిన పీఠ మగున్ గురుత్వ సం,హారక మైన చూఁడుఁ గోడుపౌ నిది లంకకు బాపురే యసా,ధారణ మేమనం గలము తావక వాలము వాయునందనా. రామా. 7. 8. (ఇట 'చూఁడుఁ గోడుపు వంటిది' అని భావము).

చూకురు వి. (సం. శోకః) దుఃఖము.

సీ. ... చుమ్మ కుతి జాలి చూకురు కస్తి నా శోక మొప్పు. ఆం. భా. 1. 135.

ఆ. చూచి యాస లేమిఁ జూకురుఁ బొందుచుఁ, జచ్చు టొప్పు ననుచు వెచ్చ నూర్చు, వజ్ర ముకుటుఁ బొగుల వల దని తత్సఖుఁ, డాస గలుగఁ దెలిపి దానిఁ బిలిచి. ద్వా. 12. 37.

జ : చూకురు పడు.

చూకురు పడు అ. క్రి. (చూకురు + పడు) శోకించు, దుఃఖించు.

కం. ఆ కపట రోదనము విని, మూఁకలు గొని యింటి పొరుగు ముదితలు వడితో, నాకడ కేఁగిన నది కడు, శోకింపఁగ దానిఁ జూచి చూకురు పడుచున్. బ్రహ్మో. (పుల్లయ విరచితము). 2 ఆ. (శ. ర.).

చూచాయ వి. (చూపు + చాయ) 1. జాడ. 2. తేలిక (శ. ర.).

చూచు స. క్రి. (దీనికి 'చూడు, చూడమి, చూడక, చూతుము' మొదలగు విశేష రూపములు సిద్ధించును) 1. వీక్షించు, కనుఁగొను, దర్శించు.

కం. ... ఏ నెన్నఁడుఁ దొల్లి చూచి యెఱుఁగను నిన్నున్. భార. ఆది. 4. 99. (చూచి యెఱుఁగను - చూడలేదు).

ఉ. ... ఒక యప్పుడు జన్మము లేక యుంట కై,యారయ శ్రీనగంబు శిఖరాగ్రము చూచినఁ జాలు నెమ్మదిన్. విక్ర. 1. 200., ఆం. భా. 3. 122.

2. వేచు, ప్రతీక్షించు.

గీ. ఇంక రెన్నాళ్ళు చూచి నీవంకఁ దెగువ, గలుగకుండినఁ బ్రజ లూళ్లు దలఁచి పోవ, మౌని వగుటయ యొండె విహీనసంధి, నతనిఁ గనుటొండెఁ గాకొండు మతము గలదె. ఆము. 3. 39.

3. ఆలోచించు, విచారించు.

చం. అరిపయిఁ బోయి వాని పుర మగ్గలికం జెఱు

పంగఁ దద్ధరం, బరఁగు ప్రజం జలంబు మెయి బాధలఁ బెట్టు టధర్మ మట్టి ని,ష్ఠురత యొనర్చుటప్పటికిఁ జూడఁగ మానఁగ రాద యేని భూ,సురగృహ దేవ గేహముల చూఱ నవశ్యము మాన్చుటొప్పగున్. భార. శాం. 2. 424.

చం. మనమున నీవు నిర్దయత మానవు చూడఁగ నే ముహూర్త వే,ళను జనియించితో యకట లచ్చికి నమ్మధు కైటభారికిన్. నైష. 2. 135.

కం. చూచి యితం డగుఁబో మన, చూచిన పని కనుచు వాని చూపుల సత్త్వం, బే చందమొ యని తెలియం, జూచుటకయి ... భోజరా. 2. 187., భార. ద్రో. 2. 105.

4. ఎంచు, తలఁచు.

చం. వడిఁ ద్రిదశాళి నోర్చు డోక వావిరి కీరము గాఁగ రజ్జు దె,ప్పుడు నది నీవు చేసిన తపో విభవంబున నబ్జగర్భుచేఁ, బడసిన విద్యగాక నిజ బాహుబలం బని చూతె పుట్టిన,ప్పుడ భుజశక్తి మాగుహుఁడు వోలె సురాధిపుఁ బోర నేర్చితే. కు. సం. 10. 516.

మ. ... నీ, కనుమానింపక వాసుదేవుఁ డన నొయ్యారంబునం జెల్ల దె,వ్వనిగాఁ జూచితి నన్ను ... ఉ. హరి. 3. 96., విక్ర. 1. 189.

5. ఎఱుఁగు, తెలిసికొను.

ఆ. ఎటు సూచి చూచి యిది పాప మనక య,య్యసురవాతఁ ద్రోతు నదయవృత్తి. భార. ఆది. 6. 249.

ఉ. ఆ సరసీ తటాంతిక శిలాక్షర పంక్తిఁ బఠించి చూచి యా, వ్రాసిన వ్రాఁత యుజ్జయిని రాజ్యము చేరుటఁ జాటి చెప్ప సం,త్రాసముఁ బొందనేల... విక్ర. 2. 55., నైష. 2. 85.

6. పాటించు, లెక్కసేయు, లక్ష్యపెట్టు.

కం. విపరీతపుఁ గఱవున నే, యుపద్రవము నొందకుండ నోమిన మునికిం, గపటింతురె స పితా య,స్తు పోషక యటన్నమాట చూడఁగ వలదా. వరాహ. 10. 36.

సీ. నహుషుని విరహంపుఁ దహతహ ల్వాచెనె సాంద్ర సద్గుణచర్య యింద్రుభార్య. హంస. 1. 127., ఆము. 4. 248.

7. జాగ్రత్తతో చూచు, కాపాడు.

శా. ... తోఁట దొడ్డి గను లాపుల్ చూడఁ బంపం దగున్. ఆము. 4. 245.

(వ్యవ.) మేము తీర్థమునకుఁ బోయి వచ్చెదము. మా పిల్లలను జూచుచుండుము.

8. ఆదరించు, మన్నించు.

కం. హరి యిట్లు సతుల నందఱ, సరిగాఁ జూచియును ... పార. 1. 41.

(వ్యవ.) నా భర్త నన్ను చూచినట్లు తనవారినైనను చూడఁడు. అతఁడు భార్యను దిన్నఁగా చూడఁడు.

9. గుఱిచేయు, లక్ష్యముగాఁ గొను.

గీ. చేరి యటు వ్రేసి దనుజుండు సింహనాద, చటుల వదనుఁడై దొడ్డ పాషాణ మొకటి, శతగుణము ద్రిప్పి శౌరివక్షంబు చూచి, వైచె నది పట్టుకొని వాని వైచె విభుఁడు. ఉ. హరి. 4. 234.

10. పఠించు, చదువు.

సీ. నవరసోజ్జ్వల కావ్య నాటకాలంకార సమితి నామూలచూడముగఁ జూచె. విక్ర. 1. 190.

శా. ఏ వేదంబుఁ బఠించె లూత భుజగం బే శాస్త్రము ల్వాచె ... కాళ. శ. 13.

11. పరిశీలించు, పరీక్షించు.

చం. ... నా, సుతుల నయంబు మైఁ దఱిమి చూచితి వారలఁ బంపుసేయ నేఁ, జతురుఁడఁగాను ... భార. భీష్మ. 1. 13.

ఉ. ఓ మగరాజ నీవు చన నొంటిగ నే నిట నుండ నేర్తునే, నా మది చూడఁ గోరి యిటు నన్నలయించెదు ... హంస. 1. 107.

కం. వే చని యిచటికిఁ గొని ర,మ్మా చూతము గాని నీ గమన వేగంబున్. భార. విరా. 2. 89.

(వ్యవ.) వైద్యుఁడు చేయి చూచి జ్వరము లేదన్నాఁడు (చేయిచూచి — నాడి పరీక్షించి).

12. వెదకు, అన్వేషించు.

శా. చూడం బోయెదు తీవ కాళ్లఁ దవిలెన్ శూరోత్తమా ... సుద. 2. 64.

సీ. నిపుణత రంగమండపములో నారసి యెలమి నుగ్రాణంపు టిండ్లు చూచి. విప్ర. 5. 6.

13. ముట్టు, అంటు, తాఁకు.

చం. చెలువపు ముద్దుపల్కులును జేరలఁ గొల్వఁగఁ
జాలు కన్నులున్, మొలక మెఱుంగుఁ జన్నులును
నున్నువు దండలు దాల్పఁ గందు మే, నలికముఁ
జూచు క్రొన్నెఱులు నందపు మోమును గల్గి నన్ను
గాం, డ్రెలమి వహింప బాల్యమున నెంతయుఁ
బొల్చితి నూత్నసంపదన్. జాహ్నవి. 4. 34.

(వ్యవ) ఈ నూతిలోని నీరు పాతాళమును చూచుచున్నది.

14. అనుభవించు.

ఉ. ఇంతుల నేఁచు పాతక మదింతట నంతటఁ బోదు
పాంథ లో, కాంతక నిన్ను ఘోరతమమై ఘనమై
యజహాత్కళంకమై, వంతలఁ బెట్టి యాఱు పది
వ్రక్కలు సేయక పూర్వపక్షపుం, గంతుల కేమి
చూచెదవుగా తుది నీ బహుళార్తి ఖేదముల్. వసు.
4. 28.

కం. రోషము గెలిచిన జనుఁడు వి, శేషస్థితి దివిజ
పదముఁ జేరుం బితృశు, శ్రూషాభిరతులు చూడరు,
దోషాకర గమ్య నరక దుఃఖము లెపుడున్.
జాహ్నవి. 3. 77.

15. ఇది ‘చేయు’ ధాతువవలె ఇతర క్రియలతో కూడి ఆ క్రియల యొక్క ప్రేరణార్థమును తెలుపును.

సీ. ... బోయ వట్టిన రిపుఁ బొరిగొనఁగ, వలదని
చెప్పె నవ్వనిత వాఁ డహిఁ దెగఁజూచి జనంబులఁ
గాచు టుఱదె. భార. అను. 1. 13.

కం. నీచమతి నన్ను నెవ్వఁడు, సూచిన నారాత్రి
లోనఁ జూతురు దెగఁ దా, రా చపలు హరిహరా
దులు, గాచిన బల విక్రమము లఖర్వములైనన్.
భార. విరా. 1. 324. (తెగఁజూచు–తెగఁజేయు, చంపు).

కం. సునిశిత బాణముల సమయఁ జూచెద దీనిన్.
భార. శల్య. 1. 346. (సమయఁ జూచు – సమయఁజేయు, చంపు).

16. చేయు, కావించు.

వ. ... నిమ్నోన్నత భాగంబులవలన సమంబు
గాకున్న నా యాకారంబు చక్క నగునట్లుగాఁ
జూడు మనిన నట్ల కాక యని వైన్యుండు ...
హరి. పూ. 1. 130.

(వ్యవ.) నేను వచ్చునందాఁక నా పని చూచుచుండుము.

అ. క్రి. 1. యత్నించు, పూను, ఉద్యమించు.

సీ. అంతంత నగపడినట్ల చేరఁగ నిచ్చుఁ బైకొనఁ
జూచినఁ బరువు వెట్టు. విక్ర. 2. 135.

చం. పది యగు వేయి నిండుటయుఁ బంక్తి
ముఖుండు మనంబునన్ ముదం, బొదవఁగ నిర్వి
కారమున నున్న శిరంబును గోయఁ జూచినన్ ...
నిర్వ. 3. 67., కవిక. 3. 78.

2. ఉత్సహించు, అభిలాష పడు.

సీ. సుతుమౌళి మూర్కొనఁ జూచు ఘ్రాణంబున
కెవ్వియుఁ బసిగొన నేవ మయ్యె. కవిక. 1. 36.

చూడఁజాలక – చూచి సహింప లేక.

గీ. అధిపుఁ గోపించి హుంకార మాచరించు, పడఁతి
మూఁగవు సవతి సౌభాగ్యలక్ష్మిఁ, జూడఁజాలక
మదిలో నసూయ సేయు, భామ దుర్భగ యగు
నన్య భవమునందు. కాశీ. 2. 80.

చూడఁ జూడన్ – 1. చూచుచుండఁగనే.

మాలిని. సురపతిసభఁ జూడంజూడ నంగారవృష్టుల్,
గురిసెఁ గులిశధారల్ గుంఠితం బయ్యె దిక్కుం,
జర మదము లడంగెన్ సర్వ దిక్పాల కాంతః, కర
ణములు భయోద్వేగంబునన్ సంచలించెన్. భార.
ఆది. 2. 81.

వ. ... అని పలికి దుర్వాసుండు చూడం జూడ
నంతర్ధానంబు సేసిన ... హర. 6. 25., కాశీ. 6.
158.

2. చక్కఁగా పరిశీలింపఁగా.

ఆ. ఉప్పుఁ గప్పురంబు నొక్క పోలికి నుండుఁ,
జూడఁ జూడ రుచుల జాడ వేఱు. వేమన. 1. 18.

చూజాడగాన్ – జాడజాడగా, కొంచెము కొంచెముగా.

గీ. అంతఁ జూజాడగా రాగకాంతి విడిచి, యల్ల
నల్లన నుడురాజు తెల్లనయ్యె. పి. శకుం. 3. 155.

వాడుకలోని విశేష ప్రయోగములు.

(వ్యవ.) ఆ పువ్వులు వాసన చూచుచున్నాఁడు.
(వాసనచూచు – ఆఘ్రాణించు).
,, ఈ పండు రుచిచూచి ఎట్లున్నదో
చెప్పుము. (రుచిచూచు – ఆస్వాదించు).

(వ్యవ.) మఱలఁ గొట్టి చూడు నీపని యేమగునో. (కొట్టిచూడు – కొట్టుము).

(వ్యవ.) ఈతడవ ఆపనిచేసి చూడు నిన్నేమి చేయుదునో (చేసిచూడు – చేయుము).

జ : చు³, చుఁడు, చుము, చున్వె, చున్వే, చూ, చూచాయ, చూడఁగలవాఁడు, చూడికి, చూపట్టఁగలది, చూపట్టు, చూపడు, చూపరి, చూపఱు, చూపించు, చూపు, చూపుడు, చూపుడుఁబూఁట, చూపుడు వ్రేలు, చూపెట్టు, చూపోపమి, చూపోవు, చూరె, చూవె మొ.

చూచుకము సం. వి. అ. న. స్తనాగ్రము, చనుమొన.

చూడ సం. వి. ఆ. స్త్రీ. 1. నెమిలిజుట్టు. 2. సిగజుట్టు. 3. చౌలకర్మము. 4. కేయూరము, బాహుపురి. 5. నూయి. 6. వలభి. 7. అగ్రము (వాచ.). 8. తల (కే. ని.).

చూడఁగలవాఁడు విణ. (చూడన్ + కల + వాఁడు) - దర్శనీయుఁడు - సౌందర్యవంతుఁడు.

గీ. చూడఁగలవాఁడు మేలైన సొబగువాఁడు. విజ. వి. 2. 164.

వి. మన్మథుఁడు.

గీ. చూడఁగలవాని చెలికాని జోడుకోడె, శోభన స్వాంత నామధేయాభినవము, క్రొవ్వి యయ్యెడఁ గ్రొవ్విరి నివ్వటిల్లె. రా. వి. 3. 75.

చూడకము సం. వి. అ. పుం. 1. నూయి (త్రి. ని.). 2. అతసి, అగిసె (వృ. వి., వై. ని.).

చూడాకరణము సం. వి. అ. న. చౌలము.

చూడాకర్మము సం. వి. న్. న. – చూడాకరణము.

చూడామణి సం. వి. ఇ. పుం. ఇ. ఈ. స్త్రీ. 1. అలంకారార్థము తలయందుంచుకొనెడు రత్నము, తలమానికము. 2. గురిగింజ (వీర్యమ్ము). 3. గ్రహణ విశేషము (ఆదివారమున వచ్చు సూర్యగ్రహణము, సోమవారము వచ్చు చంద్రగ్రహణము).

విణ. శ్రేష్ఠవాచకము (ఉదా:- గోపాల చూడామణి, భూపాల చూడామణి మొ.).

చూడామ్లము సం. వి. అ. న. వృక్షామ్లము, చింతపండు.

చూడాల సం. వి. ఆ. స్త్రీ. 1. ఉచ్చట, వట్రువ ముస్తె (వృ. వి.). 2. గుంద్ర, నాగముస్తె (వృ. వి., కల్ప.).

చూడాలము సం. విణ. (అ. ఆ. అ.) జుట్టుగలది. వి. అ. న. తల.

చూడికి(డ్కి) వి. (√ చూచు) దృష్టి, చూపు.

ద్వి. త్రాడును బామును రజతంబు శుక్తి, చూడికిఁ గొఱడును జోరుండు దెలియకున్న నెవ్వరికైన భిన్న భావములఁ, సన్నుతిఁ దెలిపిన సహజరూపములు. పండితా. దీక్షా. 52 పు.

మ. ... గౌరీ ముఖాంభోజమునందు నిల్పె సరస ప్రేమంబునం జూడ్కులన్. హర. 3. 80.

సీ. ఎఱగంటి చూడ్కిఁ దాయెతుల బాహులు వంచి నారాజు లల్లార్చు నారజములు. మనుచ. 6. 44., ఆం. భా. 2. 144.

2. కన్ను, నేత్రము.

సీ. అలిగి బలారి సౌరాస్త్రంబు నిగిడింప నది శౌరి వలచూడ్కి యందు డిందె. పారి. 5. 30.

సీ. నీ సుందరాకృతి నియతిఁ జూడఁగఁ గాని చూడ వన్యంబులఁ జూడ్కి కవలు. భాగ. 10 పూ. 989.

3. విధము, రీతి.

సీ. అల్ల పౌలోమి జయంతుఁ గాంచిన మాడ్కి గౌరి కుమారునిఁ గన్న చూడ్కి. ఇందు. 1. 118.

చూడ్కి పండువు, చూడ్కుల పండువు — కనుపండువు, నేత్ర పర్వము.

ఆ. ... తేఁటి కదుపు లామనిఁ దలసూపెఁ, జూపు దనుక నెల్లచోటఁ దోఁట, యందుఁ దామ యగుచు నమ్మరు నెఁగోలు, పాఁజు లనఁగఁ జూడ్కిపండు వగుచు. పారి. 3. 52.

ఉ. ... చూడ్కుల పండువు సేయు వేంకట,స్వామి కృతార్థుఁ జేయు నా సక్షితినాథుని కృష్ణరాయనిన్. పారి. 1. 1.

చూడికుఁడు సం. విణ. (అ. ఆ. అ.) చూడాలుఁడు, జుట్టు గలవాఁడు.

చూఁడు విణ. కాల్చుటకు సాధనమైనది. (చూ. చూఁడు గోడుపు) వి. వాత, కాల్పు (చూ. చుఱు చూఁడు).

చూతకము సం వి. అ. పుం. 1. మామిడి (వృ. వి.).

2. కూపము, నూయి (మే. ని., వై. ని.).

చూతము సం. వి. అ. పుం. ఆమ్రము, మామిడి (వ్య. వి.).

చూపట్టఁగలది విశే. (చూపు + పట్టన్ + కలది) చూడఁదగినది, రూపసి.

శా. చూపట్టంగల దాన నొంటి మెయి నిచ్చోఁ బోవ రాదంచు నే,నీ పుణ్యాత్మునిఁ దోడమగ్చుకొని యిల్లేతేరఁగా ... శుక. 3. 151.

చూపట్టు అ. క్రి. (చూపు + పట్టు) కనఁబడు; ప్రత్యక్ష మగు; గోచర మగు, తోఁచు.

సీ. చూపట్టె నొకచాయ వాపికా జలజాత జాల వాచాల హంస వ్రజంబు. పారి. 3. 46.

కం. ఏ పట్టున నీవు నను, జేపట్టుట గానఁబడదు చెనఁటులకు హరీ, మాపట్టు గెలుచునట్లుగఁ జూపట్టుము శేషతల్ప శుభగాంకృతితోన్. పరమ. 2. 137.

కం. రూపింపఁ జిత్తసంభృత, చాపల్యముచేతఁ బుష్ప చాపాదులచే, నేపఱక యుండు తాలిమి, చూపట్టును ధైర్య మనఁగ సుస్థిరబుద్ధిన్. కావ్యా. 2. 38.

చూపడు అ. క్రి. (చూపు + పడు) చూపట్టు, కనఁబడు.

చం. తెలియక యజ్జలంధరుఁడు దీపిత కోప విఘూర్ణితాంగుఁడై, కలనికి దైత్య కోటులను గ్రక్కున రమ్మని బైలుదేఱుచో, సొలయక ముందుగా నిలిచి చూపడె శుక్రుఁడు ... కార్తిక. 3. 47.

మ. ... దిఙ్మండలం,బు విలోకించిన బర్హి నాట్య రుచిరంబుల్ శైలముల్ సూపడున్, దివిఁ గన్గొన్న మొయిళ్లు గాన నగు ... మల్లభూ. శృం. 92.

సీ. మొన విచ్చి విరిసిపోవని మొల్ల మొగ్గలఁ బంకంబు వంకఁ జూపడని సంకుఁ, దన తావి పీడి వాడని పూవు బంతుల. ... సమీర. 1. 179.

చూపరి విశే. (చూపు + అరి) చూడఁదగినవాఁడు, అందగాఁడు.

కం. ఆ పాప మేమి సెప్పుదుఁ, గాఁపుది మద మెత్తి కన్ను గానక పురిలోఁ, జూపరుల నెవరనైనను, నేపున సంభోగకేళి నెనయం జూచున్. హంస. 4. 147.

చూపఱు(లు) విశే. బ. (√ చూపు - దీనికి 'చూపఱన్. చూపఱులన్, చూపఱకు, చూపఱులకు' మొదలగు రూపములు సిద్ధించును) చూచువారు, ద్రష్టలు.

కం. కొఱవియుఁ గొఱవియుఁ దాఁకిన, తెఱఁగున నర్జునుఁడు సురనదీ సూనుఁడుఁ జూ,పఱు వొగడఁ దాఁకుటయు ని,ద్దఱదిక్కుల సైన్యములును దలపడియె వడిన్. భార. భీష్మ. 1. 288.

కం. ... పాండవ ప్రవరు ధను,ర్ధరుఁ జూచి చూపఱెల్లం, బరమాద్భుత చిత్తులగుచుఁ బలికిరి తమలోన్. భార. ఆది. 6. 17.

కం. పెక్కండ్ర నొక్క పోటను, నుక్కఱ భంజింతుఁ జంపు టుడుగుదు రాజుం, దక్కటి చూపఱు లెంతయు, వెక్కస పడఁ జిత్రగతుల విహరింతుఁ దగన్. భార. విరా. 1. 82.

కం. మెఱయ వెలి మూపులును గడు, మెఱుఁ గారెడు నరదములును మింటను మంటల్, వఱ పెడు వాలమ్ములుఁ జూ,పఱ నత్తొలుతాఁకు వెఱఁగు పడఁ జేసె నృపా. భార. కర్ణ. 3. 278.

గీ. చూపఱకుఁ గొలఁదికి మీఱు సొంపు నింపు. నీలా. 2. 20.

గీ. ... నీదు మనుమలు సూపఱ నెమ్మనముల కద్భుతంబును శోకంబు నావహిల్ల, లావు వెఱపును మెఱయఁ జలంబు నెఱయ. భార. ద్రో. 2. 121.

గీ. ప్రియునిచే వేగిరము నొకింతయును మించ, నీక సాటికి మాటికి నిందువదన, పొలుపు మీఱంగఁ దలఁబ్రాలు పోయుకడఁక, చూపఱుల చూడ్కకొక వింత సొబగొనర్చె. కళా. 7. 76., రామా. 3. 128.

చూపించు స. క్రి. (చూపు + ఇంచు - స్వార్థమున) చూపు, కనఁబఱుచు (బ్రౌ., వా.).

(వ్యవ.) వాఁడు మచ్చునకై కొన్ని కాగితములు చూపించినాఁడు.

చూపు స. క్రి. (√ చూచు) 1. కనఁబఱుచు, అగపఱుచు; వ్యక్తము చేయు, ప్రకటించు.

కం. ఆపదఁ గడవం బెట్టఁగ, నోపి శుభంబైన

దాని నోడఁగూర్పను మా, కీ పుట్టువునకుఁ బాండుక్ష్మాపాలుఁడు నిన్నుఁ జూపి చనియె మహాత్మా. భార. ఉద్యో. 3. 6. ('అండగా' అని అధ్యాహారము).

మహాస్రగ్ధర ... అరాతుల్ నమ్రులై పార్శ్వములఁ గొలువఁ దీవ్ర ప్రతాపంబు సూపెన్. మనుచ. 1. 23.

కం. భూరిభుజుం డర్జునుఁ డతి, శూరుఁడు దన యస్త్రవిద్యఁ జూపఁగ ... భార. ఆది. 6. 22.

సీ. గొల్లయిల్లాండ్రతోఁ గోడిగించుటఁ జేసి పరకామినీ సహోదరతఁ జూప. పారి. పీఠి. 17.

2. పర్వఱుచు.

ఉ. నన్నయ భట్ట తిక్క కవినాథులు చూపిన త్రోవ పావనం, బెన్న ... హరి. పూ. 1. 40.

3. కలిగించు.

సీ. ఘన మైన రారాపు చనుదోయి రాయిడి నిఱుపేద నడిమికి వెఱపు చూప. కాశీ. 1. 90.

4. పెట్టు; ఇచ్చు.

చం. ... ఇందులోపలన్, సవన హయంబు వచ్చుట కనంబడ దింటన కట్టి గడ్డియుం, గవణము నీరు చూపఁ బతి కట్టడ చేయఁగఁ బోలుఁ బావనీ. జై. భా. 2. 16.

గీ. తేజరిల్లెడు ఱెక్కల తేజివాఁడు, చూపులను భక్తులకు సిరు ల్చూపువాఁడు. బహు. 1. 14.

గీ. అవధరింపుము నిత్య సత్యస్వరూప, సదసదీశ్వర యభయ హస్తంబు చూపు. కాశీ. 2. 5.

అ. క్రి. పొడచూపు, కనఁబడు.

కం. తుల నిడి తూఁపఁగ సత్యము, వలనన ములు సూపు ... భార. ఆది. 4. 94. ('వంగును' అని భావము).

ఉ. చన్నుల నిక్కు దప్పఁ గచసంతతిపై నర చూపెఁ జెక్కులం, జెన్ను దొలంగె ... జాహ్నవీ. 4. 55.

ద్వి. ఆపోవ నొక్కింత యైనను గుణము, చూపదు పార్వతీశు శరీరమందు. బస. పు. 3. 587 పం.

వి. 1. చూచుట; దర్శనము.

మ. ... వి,శ్వజనీనుం డగునిన్నుఁ జూపు సదనుష్ఠానంబు గాదే ... నిర్వ. 7. 135.

కం. భూపాల భవజ్జనకుని, చూపందఱ మానసముల శోకము నదుమున్. భార. ఆశ్ర. 2. 18.

2. దృష్టి, వీక్షణము.

గీ. లేము లుడిపెడు లేఁజూపు లేమతోడ. ఆము. 1. 12.

చం. ... పాల్కడలి ముద్దులపట్టి నృసింహ కృష్ణరా,యలఁ గరుణారసంబు సినుపారెడి చూపులఁ జూచుఁ గావుతన్. పారి. పీఠి. 6., ఆం. భా. 2. 144.

3. కనఁబడుట, అగపడుట.

శా. ... దీవ్యత్తప శ్శీలుఁ డీ,గోపాలుం డనఁ గీర్తి తుండ నగు నా గో మిమ్మెయిన్ వమ్ముగాఁ, జూపాత్మన్ గణుతింప దైవము గడున్ జూపోప దయ్యెం జుమీ. హరి. పూ. 7. 33.

4. కన్ను, నేత్రము.

సీ. చతురాస్య నామసంగతి విరాజితుఁ డయ్యె శ్రుతి మార్గములఁ జెందు చూపు లొనర. ఇందు. 2. 20.

అంకురములు చూపు — మొలక లెత్తు.

మ. బెరసె న్మేన నిగిడ్చినట్లు వళు లుబ్బెన్ దుర్బలాంగంబు లం,కురము లూన్చె రదంబు లంఘ్రుల వడంకు ల్దిఱె వాలారులై, కరజంబు ల్చిగిరించెఁ గేశ వితతు ల్గప్పారె వృద్ధాళికిన్, మరలం బ్రాయము వచ్చెఁ దత్తరు చల న్మందానిలా సంగతిన్. పారి. 5. 46.

చూపు గుఱ్ఱము — చూపునకు గుఱ్ఱమువలె నుండి పని కుపయోగింపని వాఁడు.

ద్వి. సుకవాసి పనిపంద చూపుగుఱ్ఱంబు. ద్వి. హరిశ్చ. ఉ. 1496 పం.

చూపుడు విశే. (√ చూపు) 1. చూపునది (చూ. చూపుడు వ్రేలు మొ.). 2. చూచుటకుఁ జక్కఁగా నుండునది, మనోహరము.

ద్వి. లోపలి యంతస్తులో నడిమిద్దె, చూపుడుఁ గంబాలచుట్టు కొల్లారు. ద్వి. శ. సా. 1. 21 పా. 1 పం.

చూపుడుఁగొంగు — బట్టలమ్మువాఁడు మడఁచి పైకిఁ బెట్టి చూపెడు మంచికొంగు (వా.).

చూపుడుఁగోక – ఈవలనుండి ఆవలికిఁ గనఁబడు కోక, మిక్కిలి పలుచని నేఁత గల కోక (బ్రౌ.).

చూపుడు గుజ్జము – చూపు గుజ్జము (శ. ర.).

చూపుడుఁబూఁట విణ. (చూపుడు + పూఁట) ప్రతిభువు.

కం. చూపుడుఁబూఁట యతఁడు ఋణిఁ, జూప వలయుఁ జూపఁ డేని సొమ్మరువఁ దగున్, జూపక ముందఱఁ జచ్చినఁ, జూపం బని లేదు వాని సుత సంతతికిన్. విజ్ఞా. వ్యవ. 86. (చూపుడుఁ బూఁట యతఁడు :- పూఁటకాఁపు, ప్రతిభువు).

చూపుడువ్రేలు వి. ఔ. (చూపుడు + వ్రేలు) బొటన వ్రేలి తరువాతి వ్రేలు, తర్జని (శ. ర., వా.).

చూపెట్టు స. క్రి. (చూపు + పెట్టు) 1. జాగ్రత్తతో చూచు, తదేక దృష్టితో చూచు (దీనికి తఱచుగా ప్రయోగములు 'కొను' తోనే కనఁబడుచున్నవి).

వ. ... వెంటవెంట వచ్చు నిజచ్ఛాయలం గని తమ్ము నంతనంతఁ జూపెట్టుక వచ్చు నొంటని తమ్మికంటు లని ... చంద్రా. 5. 63.

గీ. ఱెక్క లార్చుచు లకుముకిపక్కి రీతిఁ, దెలుపుచు ధరణి నేమైనఁ దెలుపుఁ గనినఁ, బెట్టయని గమకించి చూపెట్టుకొనుచు, నుండెఁ బారువము ... సారంగ. 1. 122.

2. ఉపేక్షతో చూచు, తటస్థుఁడుగా నుండిచూచు.

ఉ. ...అశక్తునిచంద మొంది చూపెట్టుక యుండ నేల విడిపింపఁగదయ్య యమర్త్య వల్లభున్. ఉ. రా. 5. 11.

3. చూపించు.

(వ్యవ.) వాఁడు నా తప్పు చూపెట్టినాఁడు.

చూపోపమి వి. (√ చూపోపు) చూచి సహింప లేక పోవుట, ఓర్వలేమి, అసహనము.

వ. ... సుత్రాముం డతని కామనీయకంబునకుం జూపోపమియును నిక్కంబుగా వహించి ... నైష. 3. 41.

చూపోపు అ. క్రి. (చూపు + ఓపు) - చూచి సహించు- ఓర్చు, సహించు (దీనికి వ్యతిరేకమునందే ప్రయోగములు కనఁబడుచున్నవి).

కం. ... భూపాలుఁడు ధనము గల్గు పురుషుల సిరిఁ దాఁ, జూపోపక కొనఁ దగదు ... భార. శాం. 2. 396.

శా. దీపింపం గల యట్టి పుత్రుఁ గనుటన్ దీవ్యత్తపశ్శీలుఁ డీ, గోపాలుం డనఁ గీర్తితుండ నగు నా గోమిమ్మెయిన్ వమ్ముగాఁ, జూపాత్మన్ గణుతింప దైవము గడుం జూపోప దయ్యెం జుమీ. హరి. పూ. 7. 33.

కం. ఆ పొలమేపరి సూడిపు,డీ పుడమికి రాయఁ డగుచు నెసఁగిన యెడల, న్నీపట్టియు దొరగాఁడే, చూపోపక కీడు దలఁపఁ జొప్పడునె మదిన్. అచ్చ. రా. అయో. 56.

చూరకత్తి – చేరకత్తి. (క. చూరికత్తి. త. చూరిక్కత్తి) వి. ఒక విధమైన చిన్నకత్తి (శ. ర.).

ద్వి. చూరకత్తుల మొత్తి సురియలఁ గూల్చి. ద్వి. భార. 1. 16 పా.

చూరణ వి. మల్లవిద్యా విశేషము, ఒక విధమైన నఱుకు (ఇది 'లో చూరణ, వెలి చూరణ' అని ద్వివిధము).

వ. ... లోవెలి చూరణ గజ్జదుముకు నఱుకు లను నఱుకులును ... మల్లుపు. 3. 69.

వ. ... లోవెలి చూరణ గజ్జదుముకు నఱుకు మొదలయిన యిరు వగల నఱుకులు ... ప్రబంధ. 78.

చూరి – చేరి వి. (సం. ఛురికా. ప్రా. ఛురో)
1. ఒక విధమగు చిన్నకత్తి.

సీ. ... సురె సురియ చూరి యనంగ ఛురిక దనరు. ఆం. భా. 2. 217.

ద్వి. ... మృత్యువు కోఱ,వడువున మిక్కిలి వాఁడైన చూరి, వడిఁ గేలఁ గొని ... నవ. 4. 183 పా. 26 పం.

2. కృపాణికాగ్రము, కత్తిమొన.

గీ. మీఱును గృపాణికాగ్రంబు చూరి యనఁగ. ఆం. భా. 2. 214.

జ : చూరి యావు.

చూరి సం. వి. ఈ. స్త్రీ. కూపము, నూయి (విల్యమ్సు).

చూరి యావు వి. (చూరి + ఆవు) ఒక విధమైన వన్నె గల యావు (బ్రౌ.).

చూరీ – చూరి (శ. ర.).

ఁగడ. కకలుదేరు ఫిరంగి కత్తులును జూరీలు. హంస. 5. 356.

చూరు¹ వి. జా. ఇంటికప్పు మున్నగు వానియొక్క అంచు.

ద్వి. వారి సెంబళికోల వడిఁ జూరఁ జెక్కి. పండితా. దీక్షా. 41 పు.

సీ. ... చూరుల మాంసపుఁ దోరణములు. వైజ. 4. 80.

చూరువట్టుక వ్రేలాడు :-

గీ. వట్టియాసల నిటు మెడ వట్టి త్రోయఁ, జూరువట్టుక వ్రేలాడినారు మిట్టి, ముచ్చటకె నీవు పశ్చిమ ముఖుఁడ వౌట ... సిం. నాం. 41.

చూరువట్టి వ్రేలాడు :-

గీ. ప్రసవశరుఁ డెంత చెడుగు గాల్పట్టి తన్నఁ, జూరువట్టి వ్రేలాడంగఁ జొచ్చె నపుడు. కవిజ. 3. 104

చూరువట్టి వ్రేలు :-

గీ. విశ్వదేవ గణంబుతో వేఱువేఱ, వచ్చి పితృదేవతలు మహీశ్వరుఁ గొలిచిరి, చులుకఁ గాల్వట్టి యీడ్చినఁ జూరువట్టి, వ్రేలుదురు గాక తనవారి విడుతు రెట్లు. కాశీ. 5. 293.

జ : చూరుకమ్మి, చూరుకుట్టు, చూరుకుట్టు బద్ద, చూరుపట్టె, చూరు మొగ్గ, చూరెలుక.

చూరు² వి. (సం. చూర్ణమ్ ప్రా. చూరు. క. చూరు) వక్కలు మున్నగువాని యొక్క పొడి ('చూరి' అని బ్రౌ.).

గీ. బ్రాహ్మి బోడతరంబు పిప్పలియు వసయు, శుంఠియు సమంబులుగఁ దూఁచి చూరు చేసి, ప్రతి దినము రేపకడ సగపాలు తేనె, గలిపి యూకత్తు దినిన సూక్తులు ఘటించు. అప్ప. 2. 429.

చూరు³ అ. క్రి. (పొగ) చూరు, (పొగ) పట్టు. (శ. ర., బ్రౌ.).

చూరుకఱ్ఱ — పొగ చూరి నల్లపడిన కఱ్ఱ (బ్రౌ.).

చూరుకమ్మి — చూరుపట్టె. వి. (√ చూరు¹) పెండెలు జాటి రాకుండఁగా ముంజూరు నెత్తుగా నమర్చిన పట్టె (శ. ర., బ్రౌ.).

చూరుకుట్టు వి. (చూరు¹ + కుట్టు) ఇంటిమీఁది ఆకులు మున్నగునవి గాలికిఁ జెదరకుండ గట్టిగా నుండుటకై నార మున్నగు వానితో కుట్టెడు కుట్టు (శ. ర., బ్రౌ.).

చూరుకుట్టు బద్ద, చూరుకుట్టు దబ్బ వి. (√ చూరు కుట్టు) చూరుకుట్టునకై నార గ్రుచ్చి దబ్బనమువలె నుపయోగించు వెదురుబద్ద లోనగునది (శ. ర.).

చూరుపట్టె — చూరు కమ్మి వి. (చూరు¹ + పట్టె).

సీ. చెలి కొప్పుపయి నుప్పతిలు కప్పునకుఁ దోడు చూరుపట్టెల మొయిల్ చుట్టుకొనఁగ. కటివేల్పు శతకము. 29. (చి. ని).

చూరుమొగ్గ వి. (చూరు¹ + మొగ్గ) చూరుకమ్మి యందు మొగ్గవలె నేర్పఱచిన అలంకార విశేషము.

చం. సగసపుఁ గంబముల్ గరుడ పచ్చల బోదలు తమ్మి కెంపు రా, సొగసగు చూరుమొగ్గలును జొక్కపు నీలపుఁ గప్పు జాళువా, జగతియు ... విలసిల్లు సభా భవనాంతరంబునన్. చం. రా. 1. 23.

సీ. తోరంపు ముత్యాల చూరుమొగ్గలచేత ... జై. భా. 5. 157.

చూరె(రే) — చేఁడు (చూడరె, చూడరే అనువాని యొక్క లుప్తశేష రూపములు) ప్రసిద్ధి నిశ్చయము మున్నగువానిని దెలుపును.

సీ. భూరి తపంబునఁ జూరె ప్రజాపతుల్ బహువిధ సృష్టి నిర్వహణ నిపుణులైరి. ... భార. ఆశ్వ. 2. 203,

ఉ. ఆ రభసంబు నష్ట కఠినాదులచేఁ దల లేని బొందు లం, జూరె కడంక లూరె నని చూపఱు మెచ్చుల మూరఁబోయిరి. ... కకు. 5. 50.

కం. భూతంబుల దర్శింపమి, భూతాన్వేషణము భూతము యెడ సంభా,షా తరలత నొందమి సూ,రే తెరువు విమోక్ష సుఖ గరిష్ఠత వడయున్. భార. శాం. 6. 314.

కం. ... నాదు తనయ కాంతారములో, మారుత సఖు పాల్పడి యెడుఁ, జూరే యను పలుకు చెవులు సోఁకం దెలుచన్. దశకు. 3. 48.

చూరెలుక వి. (చూరు¹ + ఎలుక) చూరుల నుండు

ఒక జాతి చిన్న యెలుక (శ. ర., బ్రౌ.).

చూర్ణకము సం. విణ. (అ. ర్ణికా. అ.) చూర్ణము చేయునది. వి. అ. పుం. సక్తువు. న. కఠినాక్షరములు లేక చిన్న చిన్న సమాసములు గలిగి వైదర్భీరీతితో నొప్పు వచన కావ్యము.

చూర్ణకారుఁడు సం. విణ. (అ. ఈ. అ.) 1. పొడి సేయువాఁడు. 2. సున్నము కాల్చువాఁడు. 3. ఒకానొక సంకీర్ణ జాతి వాఁడు (వాచ.).

చూర్ణ కుంతలము సం. వి. అ. పుం. — సిందూరాది చూర్ణమును ధరించు కురులు — అలకలు, నెఱి కురులు.

చూర్ణఖండము సం. వి. అ. పుం. న. కర్కరము, కంకరఱాయి.

చూర్ణనము సం. వి. అ. న. పొడిసేయుట.

చూర్ణనీయము సం. విణ. (అ. ఆ. అ) చూర్ణము చేయఁదగినది.

చూర్ణ పారదము సం. వి. అ. పుం. హింగుళము, ఇంగిలీకము (రా. ని.).

చూర్ణము సం. విణ. (అ. ఆ. అ.) దగ్ధము, కాల్పఁబడినది (కే. ని.). వి. అ. పుం. న. 1. క్షోదము, పిండి, పొడి. 2. ధూళి. 3. గందవొడి; స్త్రీలు అలకలయందు పెట్టుకొను కుంకుమాదికము; కర్పూరాది చూర్ణము; బుక్కా మొ. 4. సున్నము. 5. పేషణము, పొడిసేయుట.

చూర్ణయత్ సం శత్ర. చూర్ణము చేయుచున్న.

చూర్ణయమానము సం. విణ. (అ. ఆ. అ.) చూర్ణము చేయుచున్నది.

చూర్ణయిత సం. విణ. (ఋ. త్రీ. ఋ.) చూర్ణము చేయునది, పొడి చేయునది.

చూర్ణయితవ్యము సం. — చూర్ణనీయము.

చూర్ణి సం. వి. ఇ. ఈ. స్త్రీ. 1. మహాభాష్యము (వాచ.). 2. గవ్వ (వై. ని- నూఱుగవ్వలు. కౌముది. ఉణాది. 4. 52.). 3. గద్యభేదము (కే. ని.).

చూర్ణిక సం. వి. ఆ. స్త్రీ. 1. పిండి (వాచ.). 2. గద్యభేదము.

చూర్ణ్యమానము సం. విణ. (అ. ఆ. అ) చూర్ణము చేయఁబడుచున్నది,

చూర్ణ్యము సం. — చూర్ణనీయము.

చూర్తి సం. వి. ఇ. స్త్రీ. తిరుగుట; గతి; పోవుట.

చూఱ వి. (సం. చురా. త. సూఱై) కొల్ల, దోఁపుడు; కొల్లగొను వస్తువు.

చం. ... భూ,సుర గృహ దేవ గేహముల చూఱ నవశ్యము మాన్పు టొప్పగున్. భాగ. శాం. 2. 424.

కం. పాఱుఁడ ముదిసినవాఁడన్, గాఱడవిన్ దెరువు దప్పి గాదిలి సుతునిన్, జూఱకు నొప్పించితి నని, చీఱితి నెలుఁగెత్తి వార చేరువఁ గలయన్. దశకు. 2. 72.

సీ. ... అడరును జూఱ యుం చనఁగఁ గొల్ల. ఆం. భా. 3. 30.

శా. ... పౌండ్రక విభుం డాత్మీయులం జూచి చే, వీచె ద్రోయుఁడు కోటమేడలు పడ న్వైరియుండు డాయుండు లెం,డే చూఱెవ్వఁడు గొన్న నిత్తునని లావెక్కించె సంరంభియై. ఉ. హరి. 3. 32.

జ : చుబ్బన చూఱ, చుబ్బన చూఱలాడు, చూఱకాఁడు, చూఱకొను, చూఱకోలు, చూఱదెచ్చు, చూఱపట్టు. చూఱపుచ్చు, చూఱపెట్టు, చూఱపోవు, చూఱయిచ్చు, చూఱలుసేయు, చూఱవిడుచు, చూఱాడు మొ.

చూఱకాఁడు విణ. (చూఱ + కాఁడు) కొల్లగొట్టువాఁడు.

సీ. జూదంబునకుఁ జొచ్చి చూఱకాండ్రను గూడి. ... దశకు. 6. 95.

చూఱ(లు)కొను స. క్రి. (√ చూఱ)కొల్లగొట్టు.

కం. ... ఏను నివ్వెఱపడితిన్, జివ్వన ముసరి కిరాతులు. క్రొవ్వెసకం బెసఁగఁ జూఱకొని రజ్జనులన్. భార. మౌ. 213.

కం. గోవింద నామకీర్తన, గావించి భయంబు దక్కి ఖట్వాంగ ధరిత్రీ విభుఁడు సూఱకొనియెను, గైవల్యము తొల్లి రెండు గడియల లోనన్. భాగ. 2. 11.

ఉ. కోరిన మంచితేనియలు గ్రోలఁగ నిల్చి సుగంధ

సంపదన్, జూఱలుకొన్న నోరిచి రజోగుణయుక్తి దళంబు లొందఁగాఁ, జేఁక సేయు పద్మినుల శ్రీ దొలఁగన్ గుముదిన్యుపాంతముల్, సేరె మదాళులాశ్రయ విశేష మెఱుంగుదురే [illegible]లిమసుల్. ఉ. రా. 4. 157.

ఇశ్లే: చూఱ గైకొను.

ఉ. ... రాక్షసులు పుణ్యజనాఖ్యలు పూర్వవైరముల్, భావములందుఁ గ్రందుకొని బల్విడి నాతని దేశ మెల్ల నిచ్ఛావిధిఁ జూఱ గైకొని కుశస్థలి యంతయుఁ బాడు చేసినన్. వి పు. 6. 60.

చూఱకోలు వి. (√ చూఱకొను) 1. చూఱకొనుట, కొల్లగొట్టుట; దోఁపుడు, చూఱ.

చం. ... రిపులఁ ద్రుంచి యశం బిల నించి పుత్రుఁ డెక్కటి దివి చూఱకోల్ ప్రియమ కాకిది యప్రియమే తలంపఁగన్. భార. ద్రో. 2. 257.

సీ. ... నెలఁత పిఁడు. చూడ్కులు మనములుఁ కోలుగఁ గొని కామున కతఁ డొరగట్టు గాఁడె. దశకు. 7. 60.

చూఱదెచ్చు స. క్రి. (చూఱ + తెచ్చు) కొల్ల గొట్టి తెచ్చు.

ఉ. ... అతనిం జెఱుపం దఱి యయ్యె ముట్టి సప్తాంగముఁ జూఱదెచ్చెద నహంకృతి యెల్ల నడంచి వచ్చెదన్. భార. విరా. 3. 199., ద్వి. భార. 1. 12. పా.

చూఱ(లు)ప (వ)ట్టు స. క్రి. (√ చూఱ) చూఱకొను.

చం. ... చెన్నలర మనోభవుండు విశిఖాహతి మానము చూఱపట్టె భూస్థలి విరులంద్రుడు వాని శర జాలము వజ్ర కఠోర మారయన్. పె. శకుం. 2. 156.

శా. వేమాఱు న్మలయానిలుం డడరి యా వీటం బ్రసూనాన్వితా, రామంబుల్ వెస ముట్టి యందలి యలి వ్రాతంబుఁ బోఁజోపి తా, నామోదంబులు చూఱవట్టి బలియుండై యొప్పి ... విక్ర. 1. 96.

చం. సురల జయించి దేవపురి చూఱలు పట్టి సమస్త లోకముల్. పొరిఁబొరి నేర్చు నయ్యసుర పుంగవ కోటుల ... చిత్రభా. 6. 66.

చూఱ(లు)పు(వు)చ్చు స. క్రి. (√ చూఱ) చూఱ పోవఁజేయు.

1. కొల్లగొట్టు.

కం. నడచి విదర్భప్రాంతము, పొడియుఁగఁ గాల్చియును జూఱపుచ్చియు ... దశకు. 11. 120.

2. ఆక్రమించు.

వ.... క్రొంబొగల వెంబడి విస్ఫులింగంబు లాస్ఫోటించి దిక్కులం జూఱపుచ్చం జిచ్చు పెచ్చు పెఱిగి ...నల్లని నాలుకలు విషం బుమియుచు ... భీమ. 4. 60.

3. అపహరించు.

ఉ. నాదగునట్టి ధైర్యము మనంబును విన్కలి చూఱపుచ్చినన్ పద్మ. 1. 162.

4. పోఁజేయు, చెడఁగొట్టు.

గీ. కటకటా చూఱవిడిచి యీ కరణి, ధరణిసుర కులాచార ధర్మంబు చూఱపుచ్చు, సుతుని దుశ్చేష్ట లూరక చూచుచున్నఁ, బరువునకు లోటుతో నగుఁ బాటు రాదొ. నిరం. 2. 51.

చం. ... అత్తమామల నెరియించి సోదరుల మానము సూఱలు పుచ్చి· ... భాగ. 10 పూ. 977.

చూఱపె(వె)ట్టు స. క్రి. (చూఱ + పెట్టు) కొల్లగొను

ఉ. నీ కొక టయ్యె నేని యవనీసుర మన్మథ నిర్వి శంకతన్, నాకముఁ జూఱ పెట్టెద ధనంజయ తీవ్ర శిఖా ముఖంబునన్. శివరా. 3. 79.

చూఱపో (వో)వు అ. క్రి. (√ చూఱ) కొల్లపోవు, అపహృత మగు; ధ్వస్తమగు; నశించు.

గీ ... నరున కెప్పాట విద్యాధనంబు ధనము, చోర బాధాదికములచేఁ జూఱవోవు, ధనము ధన మౌనె యెన్ని చందములఁ దలఁప. కాశీ. 4. 112.

సీ. ఱాణలు మీ విలాసముఁ జూడ వచ్చిరి చూడరే శివభక్తి చూఱవోను. కాళ. 4. 35.

సీ. హాలారసముఁ గ్రోల నభిలషించిన నాఁడ సూనృతోక్తుల సుద్ది చూఱవోయె. శివరా. 3. 62.

ద్వి· సుర గుణరత్న చూఱవోయితివె, నరలోక

మెల్ల శూన్యం బయ్యె నేఁడు. పండితా. దీక్షా. 82 పొ.

చూఱయిచ్చు, చూఱలిచ్చు. స. క్రి. (√ చూఱ) యథేచ్ఛముగా ననుభవించుటకై యిచ్చు.

సీ. భూవల్లభుని మేని పొందు నింపెసలార సొగయ మై తీఁగెకుఁ జూఱయిచ్చు. దశకు. 4. 64.

సీ. నానా మధుప నవ్య గానామృతము మెచ్చి సూనాసవము లెల్లఁ జూఱలిచ్చె. వసు. 1. 133.

ఇట్లే : చూఱలొసఁగు.

ఉ. ... మా కొలము రాఘకు వచ్చిన చూఱు నాకు రానిమ్మని నిశ్చయించి యెదురింటి గుణార్ణవ నామధేయునిం, గ్రమ్మిన బాళి నంటి యెల ప్రాయము చూఱలొసంగె వానికిన్. శుక. 2. 555.

చూఱలు సేయు స. క్రి. (చూఱలు + చేయు) చూఱ యిచ్చు.

ఉ. ఎమ్మెలు సెప్ప నేల జగమెన్నఁగఁ బన్నగరాజశాయికిన్, సొమ్ముగ వాక్యసంపదలు సూఱలు సేసిన వాని భక్తిలో, నమ్మినవాని భాగవత నైష్ఠికుఁడై తగు వానిఁ బేర్మితో, బమ్మెర పోతరాజుఁ గవి పట్టపు రాజుఁ దలంచి మ్రొక్కెదన్. భాగ. 6. 12.

చూఱ(లు)విడుచు స. క్రి. (√ చూఱ) చూఱగొన నిచ్చు, యథేష్టముగా ననుభవించుటకై వదలిపెట్టు.

కం. వేఱుగఁ గనినం బ్రకృతికిఁ, జూఱవిడిచినట్లు తనదు సుజ్ఞానము నక్కాఱు విడిచి తనకంటెను, మీఱ నొకటి లేమి గాన్పు మెయికొన వలయున్. భార. అను. 4. 202.

కం. తొలునాఁడు బోడులై నిశ్చల భక్తిం జోగులకును జంగాలకు మీయిలు చూఱవిడిచి యిటు రావలయు న్వైష్ణవుల కొసఁగ వల దేమైనన్. శుక. 3. 71., వి. పు. 7. 200.

చూఱాడు, చూఱలాడు స. క్రి. (√ చూఱ) కొల్లగొట్టు, అపహరించు

(కంసుఁడు) మ. ... తా వార్ధీశు గేహంబునందు వెలుంగొందు సమస్త వస్తుమణి సందోహంబు చూఱాడి. ... హరి. పూ. 9. 150.

గీ. అమర గురు మానధనముఁ జూఱాడు బోయ, యఖిల ధాత్రీ జనప్రేమ యతను మేనమామ యా తూర్పుదెసఁ జందమామ వొడమె. సురా. 102., ఉ. హరి. 1. 110.

మ. అమరావాసము లెల్లఁ జొచ్చి దనుజుం డభ్యర్చిత ద్రవ్యజాతము లెల్లం బోరిఁ జూఱలాడిన కథల్ ద్రవ్వంగఁ బెక్కేమి చెప్ప...హరి. ఉ. 4. 109.

సీ. వీఁడటే యయించి వ్రేతలమానంబు సూఱలాడిన లోకసుందరుండు. భాగ. 10 పూ. 1249.

చూల సం. వి. ఆ. స్త్రీ. 1. చంద్రశాల. 2. చూడ, జుట్టు.

చూలము సం. వి. అ. పుం. కేశము (కల్ప).

చూలాలు వి. ఔ. (చూలు + ఆలు) గర్భిణి, కడుపుతో నున్న స్త్రీ.

శా. ఆలోకించి దరస్మితం బెనయ రామాధీశుఁ డుప్పొంగి యచ్చూలాలిన్ దొడమీఁద నుంచుకొని మించుం జెక్కు లేఁ జెమ్మటల్, బాళిం బల్మఱు గోట మీటుచు ... ఉ. రా. 6. 180.

సీ. పర వధూటుల మైల పరిధానములు గట్టు చూలాండ్రఁ గొందఱు సోఁకుఁడనియు. వరాహ. 11. 131.

సీ. చూలా లనంగఁ దోఁచును గర్భిణీ సంజ్ఞ...ఆం. భా. 2. 109.

పైఁడి చూలాలు – వసుమతి, భూమి.

గీ. అమరెఁ బుప్పొడి దిప్పలై యంత నంత, మెట్ట దామరపాకుల మీఁద జాజి, పైఁడి చూలాలి వేవిళ్లు వాయఁ దోఁట, కలి మిచెలి వెట్టు కల వంటకంబు లనఁగ. యయా. 4. 9.

చూలి వి. (√ చూలు) చూలు, సంతానము.

ఉ. తమ్మికిఁ జూలి లోకముల తాత తపస్వుల యొజ్జ యోగి వర్గముల కాధ్యుఁ డాగమ పరంపరకుం బ్రభవంబు ... హరి. పూ. 1. 3.

గీ. అట్టి వాసంత వేళ రామావనీశ, మౌళి మున్నీటి మొలనూలి మగువ చూలి, బాళితోఁ గూడి వన పాళి కేళి సలుప, నుల్లము జనింప రహి మించి

యొక్క నాఁడు. ఉ. రా. 6. 19.

చూలి సం. వి. ఇ. స్త్రీ. 1. చాపాగ్రము, వింటికొన. 2. పిష్టకము, అప్పము (వై. ని.).

చూలిక సం. వి. అ. స్త్రీ. 1. కోడిపుంజు మొదలగు వానిజుట్టు. 2. గజకర్ణ మూలము, ఏనుఁగు చెవి మొదలు. 3. ఒకానొక నాటకాంగము, తెరలోపల నుండి పాత్రములు సూచ్యార్థమును సూచించుట.

శ్లో. అంత ర్యవనికా సంస్థైః సూచ నార్థస్య చూలికా. ప్రతాపరుద్రీయము. నాటక. 20.

చూలికము సం. వి. అ. న. నేఁతియందు వేఁచిన గోధుమపిండి వంటకము. పుం. 1. కోడి. 2. తిలలు, నువ్వులు (వై. ని.).

చూలు వి. ఔ. (క. చూలు త. చూల్) 1. గర్భము, వేఁకటి.

కం. ఏ దివసం బాదిగ న,ట్లాదేవకి తాల్చె గర్భ మదియ మొదలుగా, మోదమున నంద పత్ని య,శోదా దేవియును లీలఁ జూలు ధరించెన్. హరి. పూ. 5. 113.

వ. ... ఏ నగు నని కైకొనిన యాఁబోతు పంచితంబు మూర్కొనినను బైగాలి వీచినను గొడ్డున కైనం జూలు నిలుచు ... భార. విరా. 1. 286., రామలింగ. 30., ఆం. భా. 2. 109.

2. సంతానము.

శా. ... భార్గవు లందు శుక్రుఁడు సుధీ సేవ్యుండు నే వానికిం, జూలన్ నా వలు వెట్టు గట్టితివి రక్షో జాతవై చేటికా. భాగ. 9. 517.

మాలిని. నలుమొగముల చూలున్ నల్లనా మేని డాలున్. యయా. 3. 161.

చూలగు – చూలు కలది యగు, గర్భవతి యగు.

కం. చూలై యుండఁగ నొకరుం, డాలింగా నేలుకొనిన నా గర్భమునం, దా లలన గన్న పుత్రుఁడు, పోలంగ సహోఢ నామ పుత్రుం డయ్యెన్. విజ్ఞా. ఆచా. 129.

జ : చూలాలు, చూలి, చూలుకొను, చూలువడు.

చూలుకొను అ. క్రి. (చూలు + కొను) గర్భము తాల్చు, కడుపుతో నుండు.

గీ. విశ్వసించిన నీరు ద్రావినను నిద్ర,పోయినను జూలుకొన్నను బొర్లుచున్నఁ, దెవులు వడ్డను గుంపైన దిట్ట చెడినఁ, జంపఁ డనుకంప నెట్టి హింస్రంబు నైన. కాశీ. 4. 60.

చూలువడు – చూలుకొను. అ. క్రి. (చూలు+పడు) గర్భము దాల్చు, కడుపుతో నుండు (శ. ర.).

చూవె(వే) ('చూడవె, చూడవే' అను వాని యొక్క లుప్తశేష రూపములు) 1. నిశ్చయమును దెలుపును.

కం. నీ కతమున నా దాస్యము, ప్రాకటముగఁ బాయు ననిన పలు కెడలోనం, జేకొని యూఱడి నిర్గత, శోకస్థితి నున్న దానఁ జూవె ఖగేంద్రా. భార. ఆది. 2. 50.

గీ. లలన లజ్జా సరిద్దుర్గ లంఘనమున, రాజు హృదయంబుఁ జొచ్చిన క్రమముఁ జూడఁ, దరుణి మారంభ పరికల్పితంబు లైన, వలుఁద కుచకుంభముల ప్రభావమునఁ జూవె. నైష. 1. 83.

కం. నావుడు సాత్యకి యిట్లను, దేవా కుఱఁగటనె వెదకి తెలియఁగ వచ్చుం, జూవే చోరులఁ జారుల,చే వీటికి దవ్వు వోరు చిక్కుదు రింతన్. ఉ. హరి. 5. 289.

2. ప్రసిద్ధిని దెలుపును.

సీ. జలజాక్షి యిది పారిజాత ప్రసూనంబు నరులకు ధరియింప నరిది సూవె. పారి. 1. 58.

సీ. ... హృదయ, సంతోషమునకు సంజనకంబు భార్యయ చూవె భర్తకు నొండ్లు గావు ప్రియము,లు ... భార. ఆది. 4. 84.

3. వాక్యాలంకారము.

చం. సురల వరప్రసాదమునఁ జూవె సుపుత్రులఁ బాండురాజు భా,సురముగఁ గాంచె ... భార. ఆది. 5. 150.

ఉ. ... అశేష రా,జావళిలోన నత్యధికులైన సపత్నుల పేర్మిఁ జూచి యేఁ, జూవె సహింప నోపక కృశుండ వివర్ణుఁడ నైతి నెంతయున్. భార. సభా. 2. 114.

చూష సం. వి. ఆ. స్త్రీ. 1. దూష్య, ఏనుఁగు నడికట్టు పట్ట, తోలిమోకు (వై. ని.). 2. నడికట్టు, మొలదట్టి. 3. త్రాగుట; పీల్చుట.

చూషకము సం. విణ. (అ. షికా. అ.) పీల్చునది; త్రాగునది.

చూషణము సం. వి. అ. న. త్రాగుట; పీల్చుట.

చూషణీయము సం. — చూషితవ్యము.

చూషత్ సం. శత్ర. త్రాగుచున్న; పీల్చుచున్న.

చూషితవ్యము సం. విణ. (అ. ఆ. అ.) త్రాగఁదగినది; పీల్వఁదగినది.

చూష్యమాణము సం. విణ. (అ. ఆ. అ.) త్రాగఁబడుచున్నది; పీల్వఁబడుచున్నది.

చూష్యము సం. విణ. (అ. ఆ. అ.) త్రాగఁదగినది; పీల్వఁదగినది.

గ. యద్దంతై రవఖండ్యావఖండ్య భక్ష్యతే తద్భక్ష్యం. యత్తు కేవలం జిహ్వయా విలోడ్య నిగీర్యతే పాయసాది తద్భోజ్యం. యజ్జిహ్వాయాం నిక్షిప్య రసాస్వాదేన నిగీర్యతే ద్రవీభూతం గుడాది తల్లేహ్యం. యత్తు దంష్ట్రాభి ర్నిష్పీడ్య రసం నిగీర్య అవశిష్టం త్యజ్యతే ఇక్షుఖండాది తచ్చూష్యం (వాచ.).

దంతములచే కొఱికి భక్షింపఁబడునది భక్ష్యము (గారె మొ.). నాలుకచే చప్పరించి తినఁబడునది భోజ్యము (పాయసాదికము). నాలుకమీఁద నుంచుకొని రసాస్వాదము చేయుచు మ్రింగఁబడునది లేహ్యము (ద్రవీభూత మగు గుడాదికము). దంతములచే నమలి రసము పీల్చి పిప్పి విడువఁబడునది చూష్యము (ఇక్షుఖండాదికము).

చె

చె (ఇది వృత్తియందు పరుషములు పరమగు నపుడు 'చెన్ను' శబ్దమునకు మీఁది వర్ణములు లోపింపఁగా మిగిలిన రూపము. దీనికి నుగాగమము వచ్చును) శోణార్థకము.

ఉదా : చెంగలువ, చెంగావి, చెందల మొ.

చెంక వి. కపోలము, చెంప.

సీ. చెక్కు చెక్కిలి చెంక చెంప గౌద యనంగ గండస్థలాఖ్యయై యుండు ... ఆం. భా. 2. 143., పార్వ. 4. 107.

చెంగఁగొట్టు స. క్రి. (చెంగన్ + కొట్టు) ఓడఁగొట్టు, ఓడించు.

సీ. సింగంపు గుంపులఁ జెంగఁ గొట్టినవాఁడు ... భానుమద్విజయము. 2. 209. (శ. ర., బ్రౌ.).

చెంగనలు వి. బ. (√ చెంగు) చెంగనాలు, నతి విశేషము.

రగడ. అవని వటస్థలమందలి విష్ణు శ్రీమూర్తికి నిదె చెంగనలో యని. హంస. 4. 213.

చెంగనాలు వి. బ. (√ చెంగు) 1. నతి విశేషము.

వ. ... క్షీరాబ్ధిస్థలి యందలి శేషశయనునకుఁ జెంగనాలు శ్వేతద్వీప మందలి తారకస్వామికిఁ గనుల మ్రొక్కు ... ప్రబంధ. 880.

సీ. ... కేలుమోడ్పు లఱఁగుడు, నాఁగఁ జెన్నొందును నతి తద్విశేషము ల్చేవిప్పు వెన్నెల చిన్నిపువ్వు, జోహారును జొహారు జోడాలు చెంగనాల్ గిడిగిళ్లు గొబ్బిళ్లు డెంకణాలు, గీ. అనఁగఁ దనరు ... ఆం. భా. 2. 175., 3. 44.

2. బాలక్రీడా విశేషము.

గీ. బాలకేళీ నతుల్ చెంగనా లనఁదగు ... ఆం. భా. 3. 44.

3 ఆవులు మున్నగునవి వేయు గంతులు.

వ. ... మంద పట్టులం గడంగి తొంగలించిన మేసి చెంగలించి చెంగక చెంగటఁ జెంగనాలం బొసంగు నాల కదుపుల దయచేతం గనుగొని ... బహు. ౨. 3.

చెంగలి^{1} వి. ఔ. 1. సమీప ప్రదేశము.

కం. ఎవ్వరిదానవు నీ పే, రెవ్వతె యేమిటికి వచ్చి తిచ్చెంగటికిన్ ... రసిక. 3. 77.

శా. గీర్వాణాధిపు చెంగట న్నిలిచె ... దుర్వాసుండు ... హర. 6, 14.

2. పార్శ్వభాగము.

కం. ముంగటను సప్తసింధువు, చెంగటఁ గ్రతుసరసి నడుమ శ్రీ భీమమహాలింగము దక్షారామము, సంగతి నెన్నంగఁ బుణ్యము జగతిం గలదే. భీమ. 3. 126.

శ్లో. పురో భాగే సప్తసింధుః పార్శ్వే యజ్ఞసరో మహత్. సం. భీమ.

విణ. సమీపము, కుఱంగలి.

వ. ... చెంగటి విమానంబు లెక్కికొని ... ఉ. రా. 3. 78., ఆం. భా. 3. 21,

చెంగలి² వి. రక్తతృణము, చెంగలి గడ్డి (వృ. వి.).

సీ... రక్త,తృణము చెంగలి యన గణుతి కెక్కును ... ఆం. భా. 2. 76.

వ....మంద పట్టులం గడంగి తొంగలించిన చెంగలి మేసి చెంగలించి చెంగక చెంగటఁ జెంగనాలం బొసంగు నాల కదుపుల దయచేతం గనుంగొని ... బహు. 2. 3.

చెంగలించు అ. క్రి. 1. ఆవిర్భవించు, కలుగు.

గీ. సిగ్గుతోఁ గూడి పులకలు చెంగలించె, నవ్వుతోఁ గూడి చెమట యాననము నిండె, సంతసము తోడ గద్గద స్వరము నిగిడెఁ, గామినీమణి యాతనిఁ గాంచినపుడు. చిత్రభా. 5. 130.

గీ. చంద్ర పుష్కరిణీ స్నాన జనిత ఫలము, రంగ నాథుని దర్శింపఁ జెంగలించు, మహిమ లక్ష్మికుఁ డచ్చుట మరగియున్న, తెఱఁగు వివరింపవే నాకుఁ దెలియఁ దాత. శేష. 4. 216.

2. నవ్వు, హసించు.

ఉ. విందులు విందు లంచుఁ దను వేడుక నెత్తుకొనంగఁ బిల్వ నిం,పొందఁగ నేఁగి పైఁబడుచు నుబ్బునఁ గేరుచుఁ జెంగలించుచున్, సందిలి పట్టి యాడు మన నాట్యము లాడుచు ముద్దులన్ మహా, నంద మొనర్చె బాలిక దినంబును జుట్టపుఁ బూవుఁ బోఁడ్లకున్. కళా. 6. 200.

ఉ. అక్కజమైన భక్తి దనరారం నతం డనయంబుఁ గృష్ణునిం, దక్కక యాత్మఁ జూచి ప్రమదంబునఁ బొంగుచుఁ జెంగలించుచున్. ... కళా. 2. 109.

3. ప్రకాశించు. ఒప్పు

వ. ... కొఱ్ఱు తలంచును గసగసవిసయును జెంగలించు జాంగలి క్షేత్రంబున నేత్రంబులకు నింపు సొంపు సంపాదింప ... భీమ. 3. 57.

వ. ... అర విరిసి నెరసి చెంగలించు చెంగల్వ విరుల కచ్చుల మెచ్చుల క్రొత్త నెత్తావి ముత్తంబుల నెత్తుకొని ... రాజ. చ. 3. 142.

4. వికసించు.

చం. వదనము చెంగలింప నిడువాలిక కన్నులు వాడు దేర స,మ్ముదమును నుబ్బునుం బెరయ ముత్పులకల్ తనువల్లి నిండఁ దన్, గదిమిన పంచ సాయక వికారము లించుక కట్టిపెట్టి య,మ్మదవతిఁ జేరి యా నృపకుమారుఁడు కౌఁగిటఁ జేర్చి యిట్లనున్. వి. పు. 6. 93.

వ. ... లాంగలి చెంగలించె ఉల్లుల్ల సిల్లె ... కాశీ. 3. 23.

5. అతిశయించు.

చం. కనుఁగొని యద్భుతంబును వికాసము భక్తియుఁ జెంగలింప. ... వి. పు. 7. 367.

చం. మునుకొని మూఁడు మూలలను మువ్వురు గ్రుక్కలు మ్రింగఁ జెంగలిం,చిన తమిచేత హెచ్చి ... ఇద్దఱు నేక కాంక్షతో, ననవిలుకాని పోరునఁ జెనంగెడు వేళ. ... హంస. 3. 103.

6. విజృంభించు.

గీ. మఱియుఁ దక్కిన యోధుల మద మడంచి, పగటి సూర్యుని గతిఁ బ్రతాపమున మించి, సింహనాదంబు గావించెఁ జెంగలించి. జై. భా. 7. 158., బహు. 2. 3.

8. ఉత్సాహపడు, వేడుకపడు.

గీ. ... బంగారు కొలువుసాల, ముంగలను నిల్చి మదిలోనఁ జెంగలించి, చేరి కానుక చేసినఁ జిత్తగించి, యుడుగరల నంది వృషపర్వ విడిది కనిపి. యయా. 4. 76.

జ : చెంగలింపు.

చెంగలింపు వి. (√ చెంగలించు – ఇది 'ఆరగింపు' వంటిది) చెంగలించుట (శ. ర.).

చెంగలువ(ల్వ) వి. (చెన్ను + కలువ. చూ. చె — కం. చెంగఱగిల్ · త. చెంగళునీర్) 1. ఎఱ్ఱకలువ, హల్లకము.

మ. ఇనుఁ డస్తంగతుఁడైనఁ బాంథ జనులన్ హింసింప మారుండు గూర్చిన కెందామర మొగ్గ గు పులో జగా చెంగల్వ పూములుక్కులో,యన ... సంధ్యారాగముల్ రాజిలెన్. ఉ. రా. 4. 153., ఆం. భా. 1. 164., ఇందు. 4. 71.

2. రక్తోత్పలము, ఎఱ్ఱ తామర.

సీ. చెంగల్వ పగవాఁడు చెంగల్వ చెలికాఁడు కటిక చీకటి దిండి కరమువాఁడు ... గీ....పగటి ఱేఁడు ... చెలఁగి వినువీథిఁ జనుదెంచెఁ జిత్రలీల. ఇందు.

4. 71. (చెంగల్వ పగవాఁడు – కువలయ శత్రువు, సూర్యుఁడు. చెంగల్వ చెలికాఁడు – పద్మమిత్రుఁడు, సూర్యుఁడు).

చెంగల్వ కోష్టు వి. (త. చెంగోటు) ఒకానొక మందు చెట్టు, పారిభావ్యము (వృ. వి.).
సీ. చెంగల్వకోష్టును జిఱుత పిప్పలియును ... అప్ప. 2. 431.

చెంగల్వదొర వి. (చెంగల్వ + దొర) చంద్రుఁడు.
సీ. పాఁపమేపరి పచ్చ పలకలఁ జెంగల్వ దొరఱాలఁ దీర్చిన దూలములును. యయా. 1. 25. (చెంగల్వ దొరఱాయి - చంద్రకాంత మణి).

చెంగల్వ (లువ)నేస్తి వి. (చెంగల్వ+నేస్తి) ఉత్పల మిత్త్రుఁడు, చంద్రుఁడు.
గీ. కొదమరాయంచ యంచల మెదలె ననఁగఁ, గులుకు నడ యందమయ్యెఁ జెంగలువనేస్తి, సిస్తు గనె మోము నెమ్మేను మస్తు మీఱెఁ, గంబుకంఠికి మొదలిప్రాయంబు నందు. ప్రబంధ. 290., ఆం. భా. 1. 77.

చెంగావి వి. (చెన్ను+కావి. చూ. చె—త. చెంగావి.)
1. మనోజ్ఞమైన యెఱుపు.
సీ. మెఱుఁగుఁ గుచ్చెలమీఁద జరితాబుపని మీఱు చెంగావిరంగారు చీరఁ గట్టి, గీ. వెడలె నలభామ నిజకేళి వేశ్మసీమ. హంస. 1. 120.
సీ. కాశ్మీరపంక సంకలితాంగ దీధితుల్ కప్పు దుప్పటికిఁ జెంగావు సీన. శుక. 1. 160,
2. కుసుంభవర్ణము గల వస్త్రము.
సీ. చెంగావి గట్టె నెచ్చెలి యొత్తు మానంపు రవి గ్రుంక నగు సాంధ్యరాగ మనఁగ. రాజ. చ. 3. 110.
సీ. ... చెంద్రికవన్నె నాఁ జెంగావి యనఁగఁ గౌసుంభమై యలరుచుండు. ఆం. భా. 2. 154
వ. ... అట్టి చందంబునఁ జందనగంధులును జందన కావులును బట్టెడకావులును జెంగావులును గదంబ కావులును గరకంచులును ... అను పేళ్లుగల పుట్టంబులు గట్టుకొని. ... ద్వా. 3. 206.

చెంగు అ. క్రి. 1. పాయు, తొలఁగు.
గీ. చక్రములు పొంగె దస్యు సంచయ మడంగెఁ, దమము చెంగె ద్విజ ప్రతానము చెలంగె, సరసులం దెల్లఁ గమలాతిశయ మెసంగె, జగము విందగు నినుఁడు తేజమునఁ బ్రబల. రసిక. 5. 119.
ద్వి. చిక్కిన యట్లుండి చెంగి దూరాన, నిక్క రూపముఁ జూపు నెఱిఁ జేర వచ్చు ... ప్రభు. 3. 84 పొ. 12 పం.
గీ. మఱియు నేమాట యడిగిన మమత లేక, చెంగి చెంగి చరించు నా చేష్ట లెల్ల, మౌనివరు పక్షపాతంబుగా నెఱింగి. చంద్ర. 1. 135.
2. చలించు.
ఉ. చెంగిన తాల్మికల్మి రఘుసింహము డెందము నందుఁ గుంది పేరంగదఁ బర్ణశాల కలయం గను ముంగిటఁ జెంగటం గనున్, నింగిఁ గనున్ మహిం గనుఁ వనిం గనుఁ బల్మఱునుం గనున్ దశా, శాంగణ భూము లేమి యనుజా యను డాఁగితివే సఖి యనున్. రామా. 5. 224.
స. క్రి. విడుచు.
కం. అంగజుని గెలిచె నొక్కఁడ, గాంగేయుఁడు తమకు నలవి గాదని మహిభృత్పుంగవు లీ వ్రత మోపక, చెంగిరి నీ కలవియైనఁ జేయుము నియతిన్. జై. భా. 1. 79.
వి. 1. చెఱఁగు, బట్టయంచు.
సీ. మొలఁ బిగెజె పట్టి చెంగులు మాఁటి కట్టిన వలిప నీర్కావి దోవతి సెలంగ. నీలా. 1. 60.
2. వాద్య విశేషము.
సీ. చిటితాళ మనఁగను జెంగు నా జేగంట యన వాద్యభేదంబు లలరుచుండు. ఆం. భా. 1. 129.
కం. చెంగులు ముఖవీణియలు నుపాంగము తప్పెటలు గజ్జె లందుక చేరెన్. ప్రబంధ. 93., దశా. 2 260., మల్లుపు. 4. 64.
3. ఎగయుట దాఁటుట మున్నగు వానియం దగు ననుకరణము. (దీని యామ్రేడిత రూపము 'చెంగు చెంగు').
వ. ... మేటి పెనంకువం జెంగున నెగసి ... నీలా. 3. 74.
సీ. శరభంబు లాహార మరసి పోషింపంగఁ జెంగు చెంగున దాఁటు సింగములును. శశాం. 1. 19.
జ : చెంగఁగొట్టు, చెంగనలు, చెంగనాలు.

చెంచేడము – చేంచేడము. (బి. ని., శ. ర.) వి. ఒక జాతి డేగ (ఇది కొన్ని చోట్ల 'నింద్యుఁడు, నింద్యురాలు' అను నర్థములు తెలుపును).

సీ. ఈ చెంచడపు డేగ యెటువంటి కల్లేటి వేటునఁ జాటున విడక పట్టు. చంద్రా. 2. 77. (చి. ని. పా.).

సీ. సాళ్వము జాలె వేసడము డేగ లగుడు బైరి కణసరంబు నోరణంబు, జలకట్టె గిద్దు చెంచడ మన శ్యేన భేదములు ... ఆం. భా. 2. 90.

చం. ... అ,య్యనఘుని కేలుఁ గెంజిగురు టాకునఁ బొల్చు పసిండి గిన్నె గ్ర,క్కున ముది చెంచడంబు గయికొన్నదియై ... విప్ర. 4. 64.

గీ. తలఁచు బ్రహ్మస్వ దేవస్వములకు నెగ్గు, కుప్పఁ జిచ్చిడి పేలాలు కొఱుకఁ దివురు, గ్రహణకాలంబు నందు మున్గఁడు జలముల, సెబ్ర చెంచడ మా బ్రాహ్మణ బ్రువుండు. పాండు. 4. 196.

చెంచేలి వి. ఒక జాతి కూరాకుచెట్టు.

సీ. ... చెంచలి యనఁగను విషఘ్న మలరును ... ఆం. భా. 2. 68.

చెంచిత – చెంచెత (√ చెంచే).

కం, మంచి ఫలంబులు హరిచే, నించి కరాలంబనముల నెగడుచు నిదె క్రీ,డించెద రంగన చూడుము, చెంచితలం బింఛపత్త్రిచేలాంచితలన్. భాగ. 10 పూ. 793.

చెంచే వి. కిరాత భేదము.

గీ. బోయ నాఁగఁ గిరాతుఁడాఁ గోయ చెంచు, పరికి యేనాది యేఁకరి పట్ర యెఱుకు, వేఁకరి యెసకరి యనఁ దద్భేదములుగఁ, బొల్చును ... ఆం. భా. 2. 289.

గీ. చెంచు నింటికిఁ బోయి చెంచెతకుఁ బ్రియము, చెప్పి నమ్మించి తలమీఁదఁ జెయ్యి వెట్టి, వెఱకుమని తన్ముఖంబున నెఱుకు జేనిఁ, గాంచి యాతని తోడ సఖ్యంబు సేసి. కాశీ. 5. 71.

గీ. కామ సమ్మోహిత క్రౌంచ ఘాతమునకు, వగచి నీ చాటుకవి చెంచువానిఁ గినిసె. నైష. 8. 130., హర. 7. 64.

జ : చెంచిత, చెంచుమల చూఱకారుఁడు, చెంచెత.

చెంచేమల చూఱకారుఁడు మి. వి. (√ చెంచే) - చెంచుదుర్గమును కొల్లగొట్టినవాఁడు - బిరుద విశేషము.

కం. చెంచుమల చూఱకారున, కంచిత కరుణా తరంగితాపాంగునకున్. నైష. 1. 42. (చెంచిమల - వేదం. పా.).

వ. ... చెంచుమల చూఱకారుండును ... ఐన బసవ భూపాలు రాఘవుండు. వి. పు. 1. 15. (చంచుమల - ముద్రి.).

చెంచే మలహరి వి. (√ చెంచే?) ముప్పదిరెండు నపుంసక రాగములలో నొకటి.

సీ. ... సామంత మలహరులును జెంచుమలహరి...

గీ. ... అని నపుంస,కములు ముప్పదిరెండు రాగములు ... ప్రబంధ. 96.

గీ. చెంచుమలహరి దేశాక్షి శ్రీ వరాళి. హంస. 5. 124.

చెంచెత – చెంచిత. వి. (√ చెంచే) ఎఱుకెత, ఒక జాతి కిరాత స్త్రీ.

గీ. చెంచునింటికిఁ బోయి చెంచెతకుఁ బ్రియము, చెప్పి నమ్మించి తలమీఁదఁ జెయ్యి వెట్టి, వెఱకుమని తన్ముఖంబున నెఱుకుజేనిఁ, గాంచి యాతని తోడ సఖ్యంబు చేసి. కాశీ. 5. 71.

గీ. శంకరుండు గిరాతవేషంబుఁ దాల్చి, యగజ చెంచెతయై తోడ నరుగుదేర. హర. 7. 41., ఆం భా. 2. 108.

చెండాడు స. క్రి. (చెండు^{1} + ఆడు - స్వార్థమున. త. సెండాడు) 1. చెండు, చంపు.

మ. శిశుతాకేళిఁ దొడంగి గర్వితులఁ గేశిం గంసుఁ జాణూరునిన్, శిశుపాలున్ నరకాదులం బరువడిం జెండాడి ... ఉ. హరి. 2. 86.

2. ఖండించు; చీల్చు.

కం. కరి తురగ రథ పదాతులు, బెరసి కదిసి చుట్టుముట్టి భీషణహేతి, స్ఫురణ మెఱయఁ జేరిన న,చ్చెరువుగ విజయుండు సించి చెండాడె వడిన్. భార. ద్రో. 1. 256.

స్రగ్ధర. ఖద్దిన్ జెండాడు మ్రాఁకుల్ కవుఁగిటి కొలఁదుల్ కత్తి నొక్కొక్క గాతన్. మనుచ. 4. 8.

గీ. విని ఖగేంద్రుఁడు కోపించి వీని తలలు, సీరి

చెండాడి భోగంబు సించివైచి. భాగ. 10 పూ. 702.

మ. ... శ్రీ,హరి రక్షోభుజ **మధ్య మండలము** చెండాడెన్ నృసింహాకృతిన్. వరాహ. 8. 29.

చెండు¹ స. క్రి. 1. ఖండించు.

సీ. పలుమరు నెఱయ నిప్పగిది శత్రుశిరంబు చెండుదు నను మాడ్కిఁ జెండు గొనును. రా. వి. 2. 23.

కం. నన్నెవ్వనిఁగా జూచితి, కన్నియ నీ చేయు నంత కార్యం బిట నే,మున్నది చూడుము చెండెద, ఛిన్నాభిన్నములు గాఁగ సేనల నెల్లన్. విజ. వి. 3. 145., భార. ద్రో. 2. 102.

2. చంపు.

సీ. కొఱమాలి విసమిడ్డ కఱకు రక్కసిఁ జెండి పఱపు మీఱెడు బండి విఱుగఁ ద్రొక్కి. నీలా. 1. 3.

గీ. అడఁచెఁ జెండె ననంగఁ బొందగు వధించె, ననుటకు సమాఖ్యలై ... ఆం. భా. 3. 123.

3. పోఁగొట్టు.

గీ. ఉదయగిరి దుర్గమునఁ దమోభ్యుదయ బలముఁ, గూల్పఁగా నొడ్డిన పిరంగి గుండనంగ, గుండుఁ బుల్గుల మదికుందు చెండుమందు, దోఁచె నెత్తమ్మి విరివిందు తూర్పునందు. రా. వి. 3. 29.

జ : చెండాడు.

చెండు² వి. (త. సెణ్డు. క. చెండు) 1. కందుక**ము**, (పూలు మొదలగువాని) బంతి.

గీ. కందుకము చెండు బంతి నాఁగను దనర్చు. ఆం. భా. 2. 164.

కం. దండిని బ్రహ్మాండంబులు, చెండుల క్రియఁ బట్టి యెగురఁ జిమ్మెడు హరికిన్, గొండఁ బెకలించి యెత్తుట, కొండొక పని గాక యొక్క కొండా తలఁపన్. భాగ. 10 పూ. 914.

దండకము. ... జాళువాగిండ్లఁ బూఁజెండ్ల దానిమ్మ పండ్ల న్విడంబించు పాలిండ్లపై ... దశా. 4. 232.

గీ. ... కస్తురిలప్ప సొంపారు పికిలి, చెండు నాఁగఁ దనర్చి యచ్చెరువు మీఱఁ, దద్దయుఁ జెలంగుచుండు నమ్ముద్దుగుమ్మ. నీలా. 2. 27.

2. బాలక్రీడా విశేష**ము**.

సీ. చిడుగు డువ్వలపోటి చెండు గట్టినబోది యల్లి యుప్పనఁబట్టె లప్పళాలు. కాళ. 3. 33.

జ : చెండు గోరింపులు, చెండు దానిమ్మ, చెండు బెండాడు.

చెండు గోరింపులు — గోరింపు బంతులు. వి. బ. (చెండు² + గోరింపులు) బాల్యక్రీడా విశేషము.

సీ. పింపిళ్లు చెండు గోరింపులు నోమనగుంటలు వెన్నెలకుప్పలు ... దశా. 8. 81.

చెండు దానిమ్మ వి. (చెండు²+దానిమ్మ) కాయలు లేక పూవులు మాత్రము చెండువలెఁ బూచెడి యొక జాతి దానిమ్మ (వృ. వి., శ. ర.).

చెండు బెండాడు స. క్రి. (చెండు² + బెండు + ఆడు) ఖండించు.

గీ. గండభేరుండమును గండెతుండెములుగ, నండఁ జనుచుండఁ జెండు బెండాడె నొకఁడు. రా. వి. 3. 64.

ద్వి. దేవనంబునను నెంతే వనంబునను, బావన మునిచర్యఁ బరఁగు సంయములఁ, గరుణమైఁ గాపాడి ఖర దూషణాది, శిరములు శరములఁ జెండు బెండాడి. రం. రా. బాల. 6 పా. 1 పం.

సీ. ... గుదియలఁ దూపుల గొడ్డళులను, గీ. జెండు బెండాడి కండలు గుండియలును, గ్రొవ్వు నెత్తురు మెదడు ప్రేగులు నరమ్ము, లెమ్ములును నేలఁ బొరలంగఁ గొమ్మ మెకపుఁ, బిండు నొంచిరి జేజేలు బెగడి పఱవ. అచ్చ. రా. యు. 289.

ఇట్లే : చెండు బెండొనరించు. అచ్చ. రా. సుం. 108.

చెంత వి. 1. సమీపము, ఒద్ద.

ఉ. ... శల్యు న,త్యంత రయంబునం బటు శరావళి నొంచిన నీదు సైనికుల్, సెంతలఁ జేరరై రిబలు సింగముఁ గన్న గజంబులట్లయై. భార. భీష్మ. 2. 235.

గీ. ... రాముఁ డనుజ, సహితముగ వంశగురు చెంత సకల విద్య, లభ్యసించి ప్రవీణుఁడై యధివసించె. దశా. 7. 1. 23., ఆం. భా. 3. 21.

2. ప్రక్క, వైపు.

సీ. ఏ చెంతఁ జూచిన నిందు బింబాస్యల గములు నటించు రంగస్థలములు. కుచేల. 2. 8.

మ. ... రక్షోనాథ శుద్ధాంత కాంతల వీక్షించు భీతిఁ దక్కి నలుచెంతల్ చూచుచున్ ముందటన్. దశా. 4. 48.

చెందమ్మి వి. (చెన్ను + తమ్మి - చూ. చె.) ఎఱ్ఱ తామరపూవు, కోకనదము.

సీ. కొమ్మ చేదోయి చెందమ్ముల హత్తించి లేమ బాహులు మృణాళికలఁ బెనఁచి. వసు. 3. 182., ఆం. భా. 1. 164.

ఇట్లే : చెందామర. ఉ. రా. 1. 138.

చెందల వి. (చెన్ను + తల. చూ. చె.) సుందరమగు తల.

సీ. చందురులో నున్న కందుఁ దా మణఁగించు తేవఁ జెందలల కొండియలు చెలఁగ. విప్ర. 1. 68.

చెందిరము – చెంద్రము వి. (సం. సిందూరమ్) 1. గంగ సిందూరము. (వృత్తియందు **'ము'** వర్ణలోపము వైకల్పికము).

ఉ. నేతుల నూనెలం బసుపునీటను గుంకుమ చెందిరంబులన్, నూతన గంధసారములను న్బొనరించిరి కేళి తంత్రముల్. భీమ. 5. 114.

గీ. పలుఁ దెఱంగుల సొబగైన వలువ లూడ్చి· చెందిరపుఁ గావి పావడల్ పొందుపఱిచి, చిగురు గఱులను దగు మరుచిలుక లనఁగ, నెలఁత లెల్లను గొలని లోపలికిఁ జనఁగ. యయా. 3. 59.

కం. పగడము మంకెన విరియును, జిగురాకును దొండపండు చెందిరమును ... నీలా. 2. 22.

చం. తమలము కెంపున న్మెఱుఁగు దాఁకిన చెందిర కావి కోఱలున్. హర. 1. 15., ఆం. భా. 2. 161., పారి. 2. 7.

2. రస సిందూరము.

సీ. ... సిందూరనామంబు చెందిర మన. ఆం. భా. 2. 280.

చెందిరిక – చెంద్రిక వి. 1. కుసుంభవర్ణము.

చం. పడఁతి యొకర్తు చెందిరిక పావడఁ బైతడి యొత్తివైవ ... వసు. 5. 81.

చం. చెలువ యొకర్తు చెందిరిక చేల మెయిం దడి యొత్తివైచి ... చంద్రి. 6. 36.

2. (త. చెందిరిక్కమ్) కమ్మ మొదలగు వానిపై వలయము, దుద్దు.

చం. గరువున కొత్తఁ జెంగలువ కచ్చు ఘటించిన మౌళిఁ జుట్టెఁ జెందిరిక తెఱంగునన్ బసిఁడి తీఁగెలు నించిన జిల్గుపాగ ... మనుచ. 5. 58. (శ. ర. పా.).

చెందు అ. క్రి. 1. కలుగు.

కం. నిన్నింతవానిఁ జేసిన, యన్నలినజు తండ్రి విష్ణుఁ డట్టి విభునిచే, మన్ననలు గన్నవారల, కెన్నఁడు దుఃఖములు చెంద వెఱుఁగుము తండ్రీ. వి. పు. 2. 303.

చం. తడఁబడు మాట గద్గదిక తార్కొను నిల్చిన చోట నిల్వ రాదడుగుఁ దొట్రుపాటు గదియుం బడుఁ గంపము చెందు నిద్ర రాదెడపని కోర్కె హెచ్చు మది నేమొ వితావిత జాలిజాలి యౌ, నడిగినఁ జెప్పఁగూడ దకటా మరులెత్తిన యాఁట దానికిన్. కువల. 3. 100., భీమ. 6. 15.

2. సిద్ధించు.

ఉ. ఓ సరసీరుహాసన కులోద్భవులార సుతాభిలాషనేఁ, జేసితి యాగముల్ విపిన సీమల ఘోరతపంబు చేసితిన్, జేసితిఁ గన్యకా కనక సింధుర ధేను రథాశ్వ దానముల్, చేసిన నా మనోరథము చెందదు కారణ మేమి చెప్పుఁడా. వరాహ. 2. 91.

3. వసించు.

సీ. ... అద్దేవు నంశువులందుఁ బ్రీతి, నమరులు వాలఖిల్యాది మునీంద్రులు సిద్ధులు శాఖలఁ జెంది యుండు, విహగ కులంబుల విధమున వసియింతురు ... భార. శాం. 6. 598.

4. చేరు.

ఉ. చందుర కావి పావడల జాజు పిఱుందులఁ జిందు ద్రొక్కఁగాఁ, గందు పిసాళి సాళియలు గట్టి కదంబపుఁ బూఁత తావికిం, జెందిన తేఁటిదాఁటు లనఁ జెన్నగు కీలుజడల్ నటింప ... వాల్మీ. 3. 11[illegible].

సీ. ... మత్స్యకులము, ఆ. తనదు చుట్టు మెలఁగఁ దనువునఁ జెందఁగ, మూరుకొనఁగఁ గృపయు ముదముఁ గదుర. భార. అను. 2. 258.

5. అంటుకొను.

చం. చలువల ఱేని యప్పొడుపుఁ జాయఁ దొఱం

గిన కందుదోఁచె రే, చెలువ కనుంగవం గమియఁ జెందిన కాటుక కప్పు కైవడిన్. పారి. 2. 45.

స. క్రి. 1. పొందు.

కం. ... విద్వద్వందిత నా పుణ్యంబునఁ, జెందితి నిన్నిష్టఫలముఁ జెందినపాటన్. భార. ఆది. 4. 231.

ఉ. చెందుచు నుండుఁ బుణ్యములు సేసి సురత్వము మధ్యకర్మఁడై, యొందు నరత్వమున్. ... భార. శాం. 5. 607.

మ. జయ మే కయ్యమునందు నెంతటి రిపుక్ష్మానాథులం జెందనీఁడ యసమున్నత నెన్నఁడున్ వెలితి గాఁడు ... హరి. పూ. 1. 32.

2. (రతియందు) కలయు, కూడు.

ఉ. ... ఇత్తలోదరిం, జెందఁగఁ గాన్పు గాదె ఫలసిద్ధి పురాతన పుణ్యవృద్ధికిన్. భార. విరా. 2. 26.

గీ. నేను జితేంద్రియుడను గాన సతులఁ, జెందఁగా రాదు నాకుఁ బూర్ణేందు వదన, యైన నీయిష్ట మీడేగనట్టి నేర్పు, తెలియఁ జెప్పెద వినుమని తెలిప నపుడు. హంస. 5. 304.

3. చేరు.

కం. మందర పురిఁ గాంతా జన, కందర్పుఁడు గలఁడు రాజు ఖగవృత్తి సమాఖ్యాం దసరి బుద్ధిమంతులఁ, జెందఁడు సాధురుడు గాఁడు శిశుకాలమునన్. కేయూర. 3. 290.

సీ. ... కరికర శీతలచ్ఛాయఁ దచ్ఛికరాంబు, కణముల చల్లని గాడ్పాసపడి వానిఁ జెంది సుఖంబున్న సింహములును. భార. ఆది. 4. 23.

చెందుప్పు – ఇందుప్పు వి. (చెందు – సం. సింధుః? + ఉప్పు) సైంధవ లవణము.

సీ. ఇందు బింబముఁ జూచి చెందుప్పు గలు సావియలు లెత్తి నాకంగ నాసపడిన. కాశీ. 3. 12.

చెందొగ(వ) వి. (√ చెన్ను – చూ. చె) ఎఱ్ఱకలువ. పారి. 2. 52, నీలా. 3. 9.

చెందొవ చెలి వి. (చెందొవ + చెలి) చంద్రుఁడు. నరస. 5. 73.

చెందొవ రా వి. (చెందొవ + రా) కలువల ఱేఁడు, చంద్రుఁడు. ప్రబంధ. 72.

చెందొవ విందు వి. (చెందొవ + విందు) చంద్రుఁడు. రామే. 5. 55.

చెంద్రము – చెందిరము వి. (దీనికి వృత్తియందు 'ము' వర్ణలోపము వైకల్పికము) గంగ సిందూరము.

సీ. ... వాతెఱ చెంద్రంపు వాన గురియ. ఆము. 5. 67.

చం. కలయఁగఁ జెంద్రకావి రవికం బలెఁ గుంకుమఁ బూసి చూడుమో, పొలఁతుక నాదు నేర్పనిన ... విజ. వి. 2. 92.

చం. ... చెంద్ర గుజ్జురస మంటిన వామ పదాంబుజంబుపై, నిగళము నా సురాసుర వినిర్జితమౌ బిరుదందె ఘల్లనన్. భీమ. 5. 110.

చెంద్రిక^1 వి. (సం. సిందూరమ్) 1. కుసుంభ వర్ణము.

చం. జిలుఁగులఁ బెట్టుచున్ దొడలఁ జెంద్రిక పావడ యంట మైతడిన్, బెళపెళ లేని చీరఁ గటి బింకపుఁ జన్నులఁ జేర్చికొంచు వే జలకము లాడియాడి యొక చాన కరస్థిత కేశయై నృపున్, వెలువడి చూచె లోఁబడితి నీకని బాసకు నిల్చెనో యనన్. మనుచ. 5. 68.

2. కుసుంభ వృక్షము, ఒకజాతి పుష్పవృక్షము.

సీ. చెంద్రిక పూవన్నె జిలుఁగు రుమాలుపై జాతి మిన్నల తురా చౌకళింప. దశా. 1. 71., పారి. 2. 12.

3. కుసుంభ పుష్పము.

ఉ. ... అందుపయిఁ జెంద్రిక వన్నియ సాలు చుట్టి ... విజ. వి. 3. 131.

జ : చెంద్రిక వన్నె.

చెంద్రిక^2 వి. 1. స్త్రీల నాసా భూషా విశేషము (వా.).

2. తాటియాకు జాబు మొదలగు వానిమీఁది వలయము.

ఉ. ఇంద్రజు రాక ధర్మజున కేర్పడఁగా శుభలేఖ వ్రాసి వే, చెంద్రిక వెట్టి యందుపయిఁ జెంద్రిక వన్నియ సాలు చుట్టి నిస్తంద్రతఁ దానె ముద్రయిడి చారులచేఁ బనిచెన్ ... విజ. వి. 3. 131.

చెంద్రిక వన్నె(న్నియ) వి. (√ చెంద్రిక) కుసుంభ వస్త్రము.

సీ. ... చెంద్రిక వన్నె నాఁ జెంగావి యనఁగఁ గౌసుంభమై యలరుచుండు. ఆం. భా. 2. 154,

చం. చికిలి పసిండి వ్రాఁత నునుఁ జెంద్రిక వన్నియ మేలుకట్టునన్. వసు. 6. 74.

చెంప వి. 1. కపోలము, చెంక.

సీ. చెక్కు చెక్కిలి చెంక చెంప గౌద యనంగ గండ స్థలాఖ్య మై యుండు ... ఆం. భా. 2. 143.

గీ. చుట్టు పువ్వుల సిగలు కస్తూరి బొట్లు, సందె తాయెతులును జెంప గందములును, గలిగి నవయ స్కులగు కోడెకాండ్రఁ గుండి, విటులు విహరింతు రవ్వీటి వేశ్యవాటి. వై జ. 2. 45.

2. పార్శ్వము, ప్రక్క.

సీ. మకరధ్వజుని కొంప యొక చెంపఁ గనుపింపఁ జీర గట్టిన దయా చిగురుఁబోఁడి. క్రీడా. పీఠి. 65 పొ.

సీ. ఆది శాక్వరము విహారంబు సలుపు నీ కొండ చెంపల గోవుకోడె వోలె. వరాహ. 6. 87., భోజరా. 4. 187.

జ : చెంప కల్లి, చెంప కాయ, చెంప కొప్పు, చెంప గిల్లు, చెంప పెట్టు, చెంపలు వేయు, చెంప సరులు.

చెంప కల్లి వి. (√ చెంప) స్త్రీభూషా విశేషము.

సీ. తోరమౌ ముత్యాలఁ దుఁకించు చెంపుల చెంప కల్లి రుచుల్ చిందు ద్రొక్క. కటివేల్పు శతకము. 15.

చెంప కాయ వి. (√ చెంప) చెంప దెబ్బ (శ. ర. బ్రౌ.).

చెంప కొప్పు వి. (చెంప + కొప్పు) చెంపకు ఒరగునట్లు పెట్టిన కొప్పు.

సీ. కప్పుపల్వరుస లుంగరములు తూలెడు కొంగులు బలు చెంప కొప్పులు ... శుక. 2. 332.

సీ. మూఁపుపైఁ గురులు క్రొమ్ముడి సేయు నొకవేళ నొకవేళఁ జెంప కొప్పారగ దిద్దు. వై జ. 2. 134., భాను. 3. 13, 17.

చెంపగిల్లు అ. క్రి. (√ చెంప) ప్రక్కకు తిరుగు. (బ్రౌ.).

చెంప పెట్టు వి. (చెంప + పెట్టు) చపేటము, చెంప కాయ.

సీ. క్రొవ్వాఁడి కొనగోటి కుమ్మెలు బిగియించు చెంపపెట్టు కపోల సీమ వెలుఁగ. చంద్రా. 3. 27., హంస. 4. 39.

చెంపలు వేయు స. క్రి. (చెంపలు + వేయు) చెంప కాయలు కొట్టు, చెంపమీఁద కొట్టు.

కం. పెంపు విచారింపక విని, పింపఁగరా దనక వచ్చి ప్రేలెడు వీరిం, జెంపలు వేయరె యనుచు ని, లింపాంత నిజాప్తులం బిలిచి యిట్లనియెన్. కువల. 2. 100.

చెంప సరులు వి. బ. (చెంప + సరులు) స్త్రీభూషా విశేషము (శ. ర).

చెంబట్టు వి. (చెన్ను + పట్టు- చూ. చె.) ఎఱ్ఱపట్టు. విక్ర. 6. 67.

చెంబడి వి. పల్లెవాఁడు.

సీ. బెడఁగు చెంబడి బిడ్డ కడుపునఁ బొడమిన జడదారి వడి నుడి నడరువాఁడ. ప్రబంధ. 217.

చెంబు వి. (సం. శుల్బమ్. క. త. మ. తు. చెమ్బు) రాగి మొదలగు వానితో చేసిన చిన్న మూతి గల స్వల్ప పాత్రము.

సీ. తామ్రాది కల శాభిధానముల్ చెలువొందుఁ దంబిగ యనఁగను జెంబనంగ. ఆం. భా. 2. 245.

వ. ... పడమటి పన్నీరు చెంబులు. ... దశా. 1. 14.

కం. గంబూర మృగమదంబుఁ గ, దంబించిన మంచి చల్లఁదనపుం బానీ, యంబుల జాంబూనదపుం, జెం బుంచిరి సాంబు తండ్రి చెంతం జెలువల్. బహు. 4. 22.

జ : చెంబు తల.

చెంబు తల వి. (√ చెంబు) – చెంబువలె నున్ననైన తల – బట్టతల.

(బ్రహ్మరాక్షసుని వర్ణనము) గీ. చెంబు తల వాని నవటు కచంబు వాని. ఆము. 6. 19.

చెకడము – చెక్కడము.

చం ...చెకడపుఁ గోళ్ల నొప్పు జిగి చిప్పిలు చప్పరమొప్పు శయ్యయం, దోకట ననంత భోగ గతి నొందఁగ నందు ముకుందుఁ డున్నెడన్. ముకుంద. 1. 314.

చెకడా వి. (సం. శకటః) సరకులు తెచ్చెడు రెండెద్దుల బండి (శ. ర.).

చెకపిక లాడు స. క్రి. చెక్కలు ముక్కలు చేయు.

గీ. కను గలిగి మున్నె తప్పించుకొనియెఁ గాక, కొట్టి కోలాహలము చేసి కూలఁ గ్రుమ్మి, చెండి చెకపిక లాడమా యుండెనేని. సారంగ. 1. 74.

చెకము వి. వస్త్రము మొదటి బద్దె (బ్రౌ., శ. ర.).

చెకా చెకలు వి. బ. చెక్క చెక్కలు.

చం. కదన మపారమై పరఁగెఁ గత్తులు గత్తులు నీఱు లీటియల్, గదియ నెకాయెకిం బడి చెకా చెకలై తునియంగ ... రంగా. 3. 198.

చెకుముకి వి. నిప్పు కలుగుటకై యొకజాతి ఱాతితో తాఁకించెడి యుక్కు తునుక.

సీ. అగ్ని సాధన విశేషాభిధ చెకుముకి యనఁ దనరును ... ఆం. భా. 2. 172.

(నిదాఘ వర్ణనము.) సీ. వెలుఁగు రాచలుప కుప్పల పాలి చెకుముకి సముదగ్ర కానన సామిధేని. చంద్రా. 2. 16.

మ. జలజాప్తోగ్ర మయూఖపుం జెకుముకి న్సప్తాశ్వ కాంతోపల,మ్ముల సోఁకించి తదుద్గతాగ్ని లవమున్ బోధించి ... శుక. 3. 449.

చెక్క వి. (√ చెక్కు^{2}) 1. పేడు; చిన్న ముక్క, ఖండము.

గీ. చేరి యీ చేవ్రమాని పిల్లారి నఱకి, చెక్క లొనరించి యంగడిఁ జేర్చి యమ్మి. శుక. 3. 257.

ఉ. అక్కనకాద్రి బిట్టదర నంటి యదల్చి యెదిర్చి యవ్విభుం, డెక్కిన తేరు సెక్కలుగ నేసి హయంబులఁ ద్రుంచి ... ఉ. రా. 4. 68.

సీ. ముక్కున వలపటఁ జెక్క వాసిన యట్లు దోఁచినఁ బూర్ణచంద్రుండు మలినుఁడై కాన వచ్చిన నాయువు సంవత్సరంబునఁ గడచను ... భార. శాం. 6. 126.

2. ఫలకము, చెక్క.

ఉదా: మామిడి చెక్కలు మొ.

3. వృక్ష త్వక్కు, చెట్టు పట్ట.

సీ. ... తోలు చెక్క, గీ. తొంట చెక్కు తడప యంట త్వగాఖ్యయౌ. ఆం. భా. 2. 37.

గీ. గాలములు వైచువారవి కావటంచుఁ, బెను వలల వేయువారవి పనికిరావటంచు వడి గాఱ చెక్కకై యఱచువారు, నైన యసురుల కనియె మత్స్యంపు మూర్తి. దశా. 1. 279.

చెక్క కొఱుజు వి. (√చెక్క) చెక్క పిడుఁజు, పశువుల మేని రక్తము పీల్చెడి యొక జాతి పిడుఁజు (శ. ర.).

చెక్క చెట్టు వి. (√ చెక్క) ఎఱ్ఱచాయ వేయుట కుపయోగించెడు చెక్క గల యొకజాతి చెట్టు (శ.ర.).

చెక్కడము వి. (√ చెక్కు^{1}) 1. (రత్నములను) పొదుగుట.

సీ. కటకంబు చేరి కీకటభర్త పని చెక్కడపుఁ జొక్కటపు మకుటంబుఁ దాల్చె. పాంచా. 1. 68.

మ. ఉడురాణ్మండల పాండురాంగ ముఖరత్నోదార రత్నంబులౌ, పడగల్ మించఁగ మించు నాగ జగతీ పాలుండు ప్రాఁగెంపుఁ జెక్కడపుం దంతపుఁ బావలై తనర శృంగారంబుగా మెట్టి ... దశా. 3. 143.

ఉ. బంగరు మేలి కంబములఁ బాటిలు వాటపు మధ్య రంగమున్, జెంగట జీవరత్నముల చెక్కడపుం బని మించు సెజ్జయిల్ ... విజ. వి. 3. 189.

2. రాయి మొదలగునవి చెక్కి చేసిన పని.

గీ. ... చెంతఁ జెక్కడపు సింగములను గన్గొని... నీలా. 1. 32.

చెక్క తాపి వి. (√చెక్క) బెలుదారి గోడ మొదలగు వానిమీఁద పూసిన గారను బూచి మట్టపఱచెడు వీపున పిడి యమర్చిన గుండ్ర నిడుపు జేనెఁడు చిన్న పలక (శ. ర.).

చెక్కపిడుఁజు వి. (√ చెక్క) పశువుల మేని రక్తము పీల్చెడి యొకజాతి పిడుఁజు, జంతు విశేషము (శ. ర.).

చెక్కలు చేయు స. క్రి. (చెక్కలు + చేయు) ఖండించు.

శా. ... నేజాలు నా, రాజుల్ గైకొని కోటలోఁ గొలుచు నారాజుల్ తదంగంబులు, గ్రాజం జెక్కలు సేయుచో మరలె గంధానేకపం బాంఘటిన్. రా. వి. 5. 21.

చెక్కలు వాపు స. క్రి. (చెక్కలు + పాపు) తునుకలు చేయు, పగులఁగొట్టు.

ఉ. ఒక్క శతాంగ మాతఁడు సముద్ధతిఁ గైకొని

మోహరించినన్, జెక్కులు వాఱెఁ బార్థుఁ డది చీరికి గైకొన కొండు తేరు వాఁ, డెక్కినఁ గ్రమ్మఱం దునిమె ... జై. భా. 5. 72.

చెక్కులు వాఱు అ. క్రి. (చెక్కులు + పాఱు) ముక్క లగు.

సీ. తనరు దిగ్దంతి దంతములు సెక్కులువాఱ నుగ్ర దంష్ట్రలు ద్రిప్పు నుక్కు మిగిలి. భాగ. 6. 320.

చెక్కిలి వి. ఔ. గండ స్థలము.

సీ. మగఱాల చికిలి కమ్మలు డాయఁ దెలుపెక్కఁ జెక్కి లే మని యోర్తు చెలియ నడిగె. ఉ. రా. 1. 174.

ఉ. చెన్నటి పాణిపల్లవము సెక్కిటఁ జేరిచి కుందు సుందరిన్. భా. రా. అర. 2. 188., అం. భా. 2. 143.

చెక్కు^{1} స. క్రి. (క. సెక్కు) 1. దోఁపు, తూర్చు; పెట్టు.

కం. మొలదట్టి చెఱఁగుఁ జెక్కుచు, బలు దిట్ట కిరాతుఁ డొకఁడు ... మనుచ. 4. 57.

ద్వి. ... అనఁటులో యన నొప్పు నూరు,లర గాను పడఁ జేల యమరంగఁ జెక్కి. అ. మ. క. 1. 24 పా. 14 పం., అం. భా. 3. 132.

గీ. ఒక్క సంపఁగి బంతిలోఁ జెక్కి వింత, యంద మిది లెస్స చూడుకొమ్మని కుబేర, పుత్రునకు నిచ్చి రమ్మన్న బోటి పైఁటఁ, బొదివికొని ముద్దు నడలతోఁ బోవునపుడు. కువల. 5. 23.

2. సవరించు, దిద్దు.

మ. ... బ్రహ్మణీశు నర్మోక్తికిన్, నగుచుం బయ్యెదఁ జక్కఁ జెక్కికొను వీణాపాణిఁ బ్రార్థించెదన్. ఒహ. 1. 6.

3. (రత్నములను) పొదుగు, ఖచించు.

మ. అసురాధీశుఁడు రోహణాచల సముద్యద్రత్నముల్ చెక్కి ర,మ్య సువర్ణాద్రిని మౌళిఁ జేయ... దశా. 3. 172.

జ : చెక్కడము.

చెక్కు^{2} స. క్రి. 1. ఖండించు; నశింపఁజేయు.

ఉ. ... దారుణ వజ్రముఁ దాల్చి సంతతో,త్తాన తదీయ పక్ష సముదాయము మ్రోడుగఁ జెక్కె నుక్కునన్. హరి. ఉ. 9. 188.

శా. ... చిక్కె నిదిగో నీయంగ మచ్చుంబు నా,చే నీ లోనవె రాజు రావలెఁ గదా చెక్కింతు నీ కీలు కీల్, గానీ యిందుల కేమి తాళు మని కేలన్ ఱొమ్ము తాటించుచున్. సారంగ. 2. 137., భా. రా. కిష్కిం. 67.

చం. ... ప్రా,నుడువుల వన్నె కెక్కి మహి నూల్కొను విఘ్నము లెల్లఁ జెక్కి య,య్యుడు పతిమౌళి పాదముల కున్నత భక్తిని మ్రొక్కు భక్తులన్, విడువక ప్రోచు విఘ్నపతి ... అహ. 1. 8.

2. దోఁకుడుపాఱ మున్నగు వానితో దోఁకు.

(వ్యవ.) వాఁడు దూడకొఱకు పచ్చిగడ్డి చెక్కుచున్నాఁడు.

3. (విగ్రహాదులను) చెక్కు.

సీ. జేజేల యొకిమీలఁ జెక్కిన గండపెండారంబు పదమునన్ గండు మీఱ. దశా. 3. 186.

వి. 1. గండ స్థలము, చెక్కిలి.

చం. ... లే జవరాలు చెక్కు గీఁ,టిన వస వల్చు బాలకుఁడు డెందమునం గలఁగంగ నేర్చునే. నైష. 1. 17.

చం. తరమృదు గీతికా పరిణత ధ్వని వైఖరిఁ బల్కు మంచు మిం,చిన రహిఁ జేతి వీణియకుఁ జెక్కులు గీఁటుచు నేర్పుచున్నదో, యన నఖరాంకురంబుల నయమ్మునఁ దంత్రులు మీటి గాన మిం,పొనరఁగఁ జేయు వాణి ... పారి. 1. 5., హర. 2. 76., అం. భా. 2. 143.

2. ఫలకము, చెక్క.

గీ. ఘనతరశ్రీలు వీనులఁ దనరు శ్రీలు, చెక్కులు కడాని జాళువా చెక్కు లరయ. సానందో. 1. 8 పా.

3. చెట్టు పట్ట, చెక్క.

సీ. ... తోలు చెక్క, గీ. తొంట చెక్కు తడప యంట త్వగాఖ్యయౌ. అం. భా. 2. 37.

4. ఒక విధమైన సంచి.

చం. ... కుతూ, గణములు చెక్కు గుంపు లడి గంబులు పంజులు త్రాడుకట్లు. హంస. 5. 97.

జ : చెక్క, చెక్క కొఱుజు, చెక్క చెట్టు, చెక్క

డము, చెక్క తాపి, చెక్కలు చేయు, చెక్కలు వాపు, చెక్క వాఱు, చెక్కు చెమరుచు, చెక్కుడు పాఱ, చెక్కులు సేయు, చెక్కు లొత్తు.

చెక్కుచె(సె)మరుచు(ర్చు), చెక్కు చెమరించు అ. క్రి. (√ చెక్కు) 1. అలయు, బడలు.

ద్వి. చిలుక నక్కునఁ బెట్టఁ జెక్కు సెమర్చు, నెల నాఁగ నందను నెల్లెత్తి తెచ్చె. ద్వి. హరిశ్చ. పూ. 1696 పం.

2. ఇది వ్యతిరేకమందుండి ‘చెక్కైనను చెమర్పక-ఏమాత్రమును అలయక’ అను నర్థ మిచ్చును.

ఉ. ... అద్దెసఁ గల్గుయోధు లాక్రాంత విరోధి దర్పుఁడు పురందర నందను బల్మికల్మి నిశ్చింతత నుల్లసిల్లెదరు చెక్కు చెమర్పక కౌరవేశ్వరా. భార. శల్య. 1. 50.

సీ. ఈ క్రొవ్విరులు గ్రోలు నెల తుమ్మెదలు చెక్కు చెమరింప కున్నవా చిగురుఁబోఁడి. విజ. వి. 3. 62.

చెక్కుడు పాఱ వి. (√ చెక్కు) గడ్డి చెక్కుట కుపయోగించు నొకానొక సాధనము.

ఉ. ... కస వారసి తెమ్మని కూఁతు చేతికిం, జెక్కుడు పాఱ యీయ ... శుక. 3. 400.

చెక్కులుసేయు స. క్రి. (చెక్కులు + చేయు) నశింపఁజేయు.

శా. ఘోరాపార మహోఘ పంచకముఁ జెక్కుల్ సేయఁగా ... ఆము. 4. 31.

చెక్కు లొత్తు అ. క్రి. (చెక్కులు + ఒత్తు) కలుగు, ఉదయించు.

వ. ... తద్గీతం బాలించి సిగ్గులు సాలించి మక్కువలు సెక్కు లొత్త గోపిక లోపికలు లేక ... భాగ. 10 పూ. 770.

సీ. పిదపిదనై లజ్జ మదిఁ బదనిచ్చినఁ జెలిమేనఁ బులకలు చెక్కులొత్త. భాగ. 10 ఉ. 331.

చెక్కె(క్కియ)ము వి. ఎముకల యందుండు నెయ్యి (చి. ని., శ. ర.).

ఉ. ... డేగ వడిం జని గిట్టి పట్టి మేసించినఁ గాలి మూలగయుఁ జెక్కెముఁ జక్కెర నద్ది యిచ్చి యే, తెంచె నొకండు దా లవిటి దీటుచు లావులు గూడ దువ్వుచున్. చంద్రా. 2. 105.

చెచ్చెర – చెరచెర క్రి. విణ. ద్రు. 1. శీఘ్రముగా.

చం. ... చెచ్చెరఁ గొని రమ్ము నీదయిన శిల్పకళాకుశలత్వ మేర్పడన్. భార. సభా. 1. 5.

శా. ... సంపన్న స్నేహముతోడ నీకు నెఱిఁగింపన్ వచ్చితిఁ జెచ్చెరన్. హం. 2. 74., ఉ. రా. 2. 40.

2. సులభముగా.

సీ. చెచ్చెర ననఁగను జెలఁగును సులభంబు ... ఆం. భా. 3. 30.

చెట చెట వి. (చెట+చెట) పాయుట యందగు ననుకరణము.

ద్వి. పటపటఁ బగులఁగఁ జెటచెటఁ బాయఁ, బటుతరం బగు జైన ప్రతిమ మధ్యమున. పండితా. వాద. 201 పు.

చెట్టు¹ వి. కీడు, చేటు; ఆపత్తు; అశుభము.

సీ. ... పరమ ధర్మశీల పాంచాలికిఁ జెట్ట సేసిరి ... భార. ఆశ్ర. 1. 25.

కం. మయలం జెప్పిన సౌఖ్యము, రయలం జెప్పినను జెట్ట రయమున వచ్చున్. కవిజనా. సంజ్ఞా. 39.

ఉ. ... అతి వ్యసనత్వము గల్గు వారలుం, జేరువ నున్కి భూపతికిఁ జెట్ట యొనర్చు నరేశ్వరోత్తమా. భార. శాం. 3. 469.

సీ. చేటు చెడిది చెట్ట సేగి సిలు గనంగ నాపదభిఖ్యలై యలరుచుండు. ఆం. భా. 2. 211.

గీ. చేటు చేట్పాటు గీడ్పాటు చెట్ట కీడు, సేగి చెడిది సిలుగు నాఁగఁ జెలఁగు నశుభము ... ఆం. భా. 1. 99.

విణ. ద్రోహి; దుష్టుఁడు.

(సంజయుఁడు ధృతరాష్ట్రునితో చెప్పిన మాటలు)

చం. ... మీఁదు పరకింపక యమ్మెయి నీవు పాండునందనులకుఁ జెట్టవై హృదయ తాపము వచ్చినఁ బల్కె దొండులన్. భార. ద్రో. 4. 209.

ఉ. ఎట్టుగ నేఁగుదెంచితిరొ యిందు కళాధర భృత్యులార యీ, చెట్ట దురాత్మునిన్ హరుని చెంతకునుం గొనిపోవు వారలై ... శివరా. 4. 56.

గీ. ... అట్టి ఘను కడుపునఁ, బుట్టి యే నిట్టు

రట్టోడిఁ గట్టుకొన్నఁ, జెట్ట యని తిట్టరే తోడి చేడె లెల్ల. ఉ. రా. 1. 183.

సీ. ...చెట్ట నాఁ జెనఁటియుఁ జేయి వెలయు. ఆం. భా. 3. 44.

జ : చెట్ట తనము·

చెట్ట² వి. చేయి, హస్తము.

గీ. గౌరి శ్రీ విశ్వనాథుండు కనకరత్న, పాదుకలు మెట్టి చెట్టలు పట్టుకొనుచు, నేఁగుదెంచిరి ... భీమ. 2. 147.

శ్లో. గృహీతాన్యోన్య హస్తాబ్జౌ పార్వతీ పరమేశ్వరౌ. సం. భీమ.

గీ. ... కేలు చే చెయి కై కయి యనఁ, జెట్ట యనఁగఁ గరంబౌను ... ఆం. భా. 2. 138.

జ : చెట్ట గొను, చెట్ట పట్టాలు, చెట్ట పట్టు, చెట్టా పట్టాలు.

చెట్ట గొను స. క్రి. (చెట్ట² + కొను) చేపట్టు, కైకొను.

కం. తనకుఁ గల యర్థ మంతయు, ననురాగము తోడ నిచ్చి యర్థులచే ని, ర్ధనవృత్తిఁ జెట్టగొని యెనో, యనఁగ నుదారుండు లేమి కనుగల మయ్యెన్. దశకు. 5. 81.

చెట్ట తనము వి. (√ చెట్ట¹) దుష్టత్వము.

సీ. చుట్టాల నీ దగు చెట్టతనంబునఁ బాసి పశ్చాత్తాప పరుఁడ వగుచు. భార. అను. 4. 382., ఉ. రా. 3. 258.

చెట్ట పట్టాలు-చెట్టా పట్టాలు వి. బ. (√చెట్ట²) ఒక విధముగా అన్యోన్యము చేతులు పట్టుకొనుట.

గీ. జవ్వనం బంతఁ దనదు శైశవముతోడఁ, జెట్ట పట్టాలకును గొంత చెయ్యి చాఁప. పరమ. 4. 59.

చెట్ట ప (వ)ట్టు స. క్రి. (చెట్ట² + పట్టు) 1. పాణిగ్రహణము సేసికొను, పెండ్లాడు.

గీ. పుట్టునకు మున్న లేమకు బొట్టు గట్టి, చెట్ట పట్టుట కొకరుండు పుట్టెఁ జూవె. కృ. శకుం. 2. 74., ద్వి. పరమ. 5. 408 పా.

చం. శమనునిఁ జెట్ట పట్టెదవొ సాగర వల్లభుఁ బెండ్లియాడెదో ... నైష. 4. 48.

2. ఆదరించు.

సీ. గట్టుపట్టినిఁ జెట్ట పట్టి చట్టుప లేలి నట్టి జెట్టిని గ్రోలు దిట్టతపము. అచలా. 3. 41. (గట్టుపట్టి – మైనాకుఁడు).

వి. పాణిగ్రహణము, పెండ్లి (శ. ర).

చెట్టా పట్టాలు – చెట్ట పట్టాలు (√ చెట్ట²).

కం. అట్టియెడ నైందవోపల, పట్టికలం గట్టినట్టి పలు మెట్టికలన్, మెట్టి డిగి కొలను జొచ్చిరి, చెట్టా పట్టాలు వట్టి శీతాంశు ముఖుల్. బహు. 2. 54.

చెట్టు వి. (క. చెట్టు). 1. వృక్షము.

చం. శిల లఖిలంబు లింగములు చెట్లు సమస్తము కల్ప భూజముల్ ... విక్ర. 1. 199.

ద్వి. ... నానాఁటఁ, జెందిన జిగితోడఁ జెట్టున డిగిన, పిందియ కరణిఁ గాన్పించెద విపుడు. ద్వి. పరమ. 2. 106 పా.

2. గుల్మము (శ. ర.). 3. ఓషధి (వృ. వి.).

సీ. ద్రుమాఁకు ద్రుమాననఁగ ననోకహ సంజ్ఞ యౌఁ జెట్టన నోషధి చెప్పఁబడును. ఆం. భా. 2. 35.

కం. నేరక తొడరితిఁ గాల్క్రొన, భూరుహములు లతలు చెట్లుఁ బొద లేమియు లే,వు... భార. కర్ణ. 2. 70. (చి. ని. పా).

చెట్టు కొకఁ డగు-చెల్లాచెద రగు.

గీ. దారి తెలియక ఘోర కాంతార భూమిఁ, జెట్టు కొకఁ డై రి ... శుక. 1. 182.

చెట్టున డి(ది)గి నట్టులు(ట్లు) :– ఆకస్మికముగా, హఠాత్తుగా.

కం. అట్టి మహా రథసపుఁ దటిఁ, జెట్టున డిగినట్టు లగ్రసీమ మొలచి న, ట్టుట్టి పడినట్టు మౌనుల, కట్టెదుటన్ వ్యాసమౌని గనుఁగొన నయ్యెన్. చంద్ర. 3. 20., 2. 52.

చెట్టుసేమలు – చెట్టు, తుప్ప మొదలగునవి.

కం. పూనిక గడచన విష్వ,క్సేన ప్రార్థనము సేసి చెకొని యచ్చోఁ, గానఁబడు చెట్టుసేమలు, గానం బడ నలికి కంపగట్టిన పిదపన్. విప్ర. 2. 19., ద్వి. పరమ. 4. 264 పా.

చెట్టెక్కి చేతులు విడిచినట్లు :– గొప్ప స్థితికి వచ్చి యచ్చట నుండి భ్రష్టుఁ డయినట్లు.

గీ. ఇవ్విధంబున నావిద్య లెల్ల మోటు,వడినఁ జెట్టెక్కి చేతులు విడిచినట్లు, శోకచింతా నిమగ్నుండ నై ... వరాహ. 1. 96.

చెట్టొక్క పిట్ట యగు – తలకొక దారి యగు.

సీ. చెట్టొక్క పిట్టయై చెదరిరి దిక్కుల బలువెతఁ బడరాని పాట్లు వడిరి. సిం. నార. 57.

చెట్లఁ గలియు – అడవిలో కలియు, నశించు.

సీ. మదన నాయెద నాఁట మఱి తూపు లేయుదు చెదరి నీ యస్త్రముల్ చెట్లఁ గలియ. కలు. ౪. 14.

సా : చెట్టు పేరు చెప్పికొని పండ్లమ్మినట్లు.

జ : చెట్టుద్రిమ్మరి, చెట్టు గట్టు, చెట్టు నట్టు, చెట్టు పడు, చెట్టుబిడారు.

చెట్టుఁ ద్రిమ్మరి వి. (చెట్టు+త్రిమ్మరి) తరు చరము, వానరము.

కం. ఇమ్ముగఁ బది తేరుల దొర, కొమ్మలకే నల్దెఱఁగులఁ గూర్మిఁ బొడమెదం, గ్రమ్ముకొని మీరు చెట్టుం, ద్రిమ్మరులై పుట్టుఁ డరిది తేజు లెలర్పన్. అచ్చ. రా. బాల. 72.

చెట్టు క(గ)ట్టు అ. క్రి. (చెట్టు+కట్టు) మొదలు కట్టి చెట్టుగా నేర్పడు ; పెరుఁగు, వర్ధిల్లు.

ద్వి ... భూరుహంబులు పుష్పలతలు. ... చెట్టు గట్టి, యలరుచు నొకటి సహస్రమై పెరిఁగి. ద్వి. పరమ. 4. 266 పా.

గీ. భక్తి సంయుక్తి యను పోఁతపాల నొయ్యఁ, జెట్టు కట్టుచు మునిశాఖి నిట్ట చూప. పాండు. 3. 139.

చెట్టు నట్టు వి. (√ చెట్టు) వృక్ష చరము, వానరము.

గీ. అనిన విని తొలివేల్పు రాయనికిఁ జెట్టు, నట్టు మొనగాఁడు వెండియు నిట్టు లనియె. అచ్చ. రా. సుం. 156.

చెట్టుప – చేట్టుప. వి. (త. చెట్టై.) పక్షము, ఱెక్క.

ఆ. పట్టకుండఁ జెట్టుపలఁ గప్పి రక్షించు, కొని శకుంత తతులు గూడి యుండె. భార. ఆది. 4. 46.

కం. దిట్టతన మెలయ నప్పుడు, చెట్టుప లల్లార్చి యెగసి చెచ్చెర దివి న,ప్పిట్ట నెఱిఁ బఱచి గొనబుల, పట్టగు తన మొదలి నెలవు పట్టునఁ జేరెన్. రసిక. 5. 66., నైష. 8. 153.

చెట్టు ప(వ)డు అ. క్రి. (చెట్టు + పడు) స్తంభించు, మ్రాన్పడు.

వ.... అట్టి రట్టు వినినప్పుడె చెట్టువడి పుట్టిన కోపంబు పట్టఁజాలక పట్టభద్రుం డిట్టి బెట్టిదంపుఁ బని సేసె ... ఉ. రా. 6. 343.

చెట్టు బిడారు వి. (చెట్టు + బిడారు) వనౌకము, వానరము.

సీ. ... ప్రాజేజేల రేని ప్రేముడి పట్టి రేఁచి బల్క, డంక నచ్చెట్టు బిడారు బొబ్బ మెకంబుపై నగ్గలంబుగ బాఱ వాతి, యమ్ములు వనుప. ... అచ్చ. రా. సుం. 119. (శ. ర. పా.).

చెడఁగొట్టు స. క్రి. (చెడన్ + కొట్టు) చెఱుచు, పాడుచేయు.

వ. ... ధ్వజంబులఁ జెడఁగొట్టుచు. ... ఉ. రా. 2. 61.

చెడనాడు స. క్రి. (చెడన్ + ఆడు) నిందించు.

ఉ. ఆ వనజాక్షి నిట్లు చెడనాడిన నక్కట నోరు ప్రువ్వదే. నిర్వ. 8. 117., భార. శాం. 1. 117.

చెడిది వి. (√ చెడు) 1. అశుభము.

గీ. చేటు చేట్పాటు గీడ్పాటు చెట్ట కీడు, సేగి చెడిది సిలుగు నాఁగఁ జెలఁగు నశుభ,ము ... ఆం. భా. 1. 99.

2. ఆపత్తు.

సీ. చేటు చెడిది చెట్ట సేగి సిలు గనఁగ నాప దభిఖ్యలై యలరుచుండు. ఆం. భా. 2. 211.

చెడిప(పె) వి. (త. చెడియణ్ – చెడిన + అప్ప) అంకుటాలు, స్వైరిణి.

కం. దినమున సురతం బెయ్యెడఁ, జనదు చెడిపఁ గన్యఁ గవయఁ జనదు. ... భార. అను. 4. 115.

గీ. అంకులాఁడి నాఁ జెడిపె నా అంకుటాలు. నాఁ గులట యగా. ... ఆం, భా. 2. 106.

సీ. చెడిపె చానల నేఁచ వెడలుచు మరుఁ డిమ్మ కొలిపిన హొంబట్టు గొల్లె ననఁగ. అచ్చ. రా. అయో. 13.

చెడు అ. క్రి. (క. కెడు. మ. కెటు.) 1. నశించు; పోవు.

కం. క్రతువును గర్తయు ద్రవ్య, ప్రతతియుఁ జెడఁ దమకు స్వర్గఫలము గలుగునే, వితత దవానల దగ్ధ, క్షితిరుహముల వలన ఫలము చేరున కాదే. ప్రబోధ. 2. 35.

శ్లో. స్వర్గః కర్తృ క్రియా ద్రవ్య వినాశే యది యజ్వనాం, తతో దావాగ్ని దగ్ధానాం ఫలం స్యా ద్భూరి భూరుహామ్. సం. ప్రబోధ. 2. 190.

(దుర్యోధనుఁడు) కం. ... అ, ర్జునువలని భయము సెడి ఱొమ్మునఁ జేయిడి నిద్రవోయె ముదితాత్ముండై. భార. ఆది. 6. 62.

గీ. ప్రభుత సెడి పల్లవుఁడు పేదవడిన నేచ, నృపతి వెలి యంతిపురముగా నెన్న మెలఁగ, బాసఁ గృతిఁ జెప్ప వలఁతు లప్పద్మముఖులు. ఆము. 1. 60.

గీ. మంటి మిద్దెల వారికి మరు పనులకు, నెలఁత వాసిన వారికి నిదుర చెడియె ఆము. 4. 123.

2. కొల్లపోవు.

సీ. చెడిన సొమ్మెవ్వనిచే నుండు వాని నయ్యాడుగు చొప్పునఁ బోలికైన వాని...గీ. ఆరెకులు ముచ్చులని పట్టి యరయ వలయు. విజ్ఞా. ప్రా. 90.

కం. చెడిన ధనము తన ధనముగఁ, బడయుటయును గుడుచుటయును బలు నేరంబు.... విజ్ఞా. ప్రా. 25.

ఉ....ఆ రమణి చెడ్డ ధనం బది చేరినట్లుగా, నప్పుడు సంతసిల్లి ... భోజరా. 5. 274.

3. మృతుఁ డగు, చచ్చు.

ఆ. ఇట్లు లగుటఁ జేసి యెవ్వరి దెసకు శోకంబుఁ బొందఁ గారణంబు లేదు, జీవుఁ డెల్ల భంగిఁ జెడియెడు వాఁడుగాఁ, దలఁచితేని వగవ వలదు మున్న. భార. భీష్మ. 1. 197.

ఆ. కడుపు వగుల ముద్దు కొడుకు జన్మించినఁ, దీఱఁడయ్యెఁ దండ్రి దేవ విప్రకరుణ యట్ల కాదె కడిఁది దైవము లావు, గలుగువాఁడు బ్రతుకుఁ గాక చెడునె. భాగ. 9. 168.

4. తగ్గు.

చం. అడుగున నుండియుం బదిలమై చవ లంచెడు కోట నొప్పు ప్రోల్చెడని కడంక దంచనపుఁ జేతుల గఁగను కాసెఁ దూఱఁగా, నడుమన యున్కిఁ జేసి యల నాక పురిన్ సరికై పెనఁగి లా, వెడలఁగఁ బట్టి వేయుటకు నెత్తె ననన్ జను మల్లుపోరనన్. ఆము. 2. 9.

5. దురవస్థ నొందు.

గీ. సంచితార్థంబు నిష్ప్రయోజనము గాఁగ, వల నెఱుంగక వెచ్చించు నతఁడు చెడఁడె. విక్ర. 2. 169.

చం. ... పాలలోఁ బడిన బల్లులకై వడి నెల్ల వెంటలన్, జెడితిమి వేయు నేల సరసీరుహ సంభవ దుష్ట దైత్యుచేన్. హర. 3. 15.

శా. ... అన్యోన్య దుర్మాన క్రోధమునం బ్రజల్చెడిరి క్షామం బయ్యె నానాఁటికిన్. వి. పు. 2. 106.

6. దూర మగు.

ఉ. నీ చనుదోయి సంకుమద నిర్భర వాసన మేన నూనన, య్యో చిర సౌఖ్యముల్, గనుట యొండెఁ దపం బొనరించి పాపముల్, రాచుట యొండెఁ గాకిహపరంబుల కూఁక దూరమై వయ, శ్శ్రీ చన రెంటికిన్ జెడిన రేవఁడ నౌదునె నీరజేక్షణా. మనుచ. 3. 105.

చం. ముడిఁగి ముసుంగుతో వెనుక ముందును జూడక వచ్చి లోనికిం, దొడుకొని పోయి వ్రేల్మిడిన ద్రొబ్బినఁ బెంపునకుం బసిండికిం, జెడి తముఁ దార తిట్టుకొని చీ యని కేలు విదిర్చి రోయుచున్, గుడిసెలు దూఱి వెల్వడిరి క్రొత్తగు సిగ్గరి మిండ లయ్యెడన్. కవిక. 4. 96.

గీ. కుంభకుని మందఁ బుట్టిన గోవృషంబు, లేడు నీ భూమి సస్యంబు లెల్లఁ జెఱిచెఁ, గావ నలవిగాదెరికి దేవ యెఱుకుఁ, జెడితి మరయఁగ వలయు మా చేటు నీవు. హరి. పూ. 6. 125.

7. మలిన మగు.

ఉ. ... దుర్యశము...వాజు లూర్పుం జెడు మాణిబంధ ముకురంబుల కాళిమ పేరఁ గార్కొనున్. ఆము 2. 28.

8. భయ పడు; క్షోభ పడు, కలఁగు.

కం. మండి పదాతులఁ గొందఱఁ, జెండాడిన నున్న వారు చెడి పాఱిరి బాణుం డున్న యెడకు నొడళుల, నిండను నెత్తురులు గ్రమ్మ నిట్టూర్పుల తోన్. ఉ. హరి. 5. 225. (చూ. 227).

కం. చెడి విఱిగిన సైన్యంబుం, బొడగని బాణుండు లోన భుగభుగ మండెన్. ఉ. హరి. 5. 239. (చూ. 241).

9. వ్యర్థ మగు.

మ. అని సంధా పరతంత్రుఁడై నిలుప నయ్యస్త్రంబు శత్రుఘ్నుఁ డేసిన నాతం డెడఁ

ద్రుంచినన్ జెడక తచ్ఛేషంబు సీతా తనూజుని కోదండము రెండుగా నఱికి వక్షోభాగముం దూఱఁ జెందిన మూర్ఛన్ ధర వ్రాలె నిశ్చలుని రీతిన్ రక్తసిక్తాంగుఁడై. జై. భా. 6. 125. (చూ. 5. 43.).

10. చిముడు.

శా. ... నాఁ చెడు. ... అము. 4. 223.

11. పాడగు, భ్రష్ట మగు.

ఉ. ... లక్ష్మి ... వావి సెడఁ జెందునె సోదరుఁడైన రుద్రునిన్. ఆము. 1. 38.

12. ఇది తుమున్నంతముగా నుండి 'మిక్కిలి' అను నర్థము నిచ్చును.

ఆ. ... దొరలు నొవ్వ నేడ్తెఱఁ దనచేతి, కొలఁది సూపి క్రీడి సెలఁగి దేవదత్త మొత్తుటయును దత్సైన్యములు సెడ, విఱిగి పాఱి భీష్ము మఱువు సొచ్చె. భార. విరా. 5. 66.

చం. ... కృతధ్వజనందను సైనికావళీ, హాళహాళికిం జెడన్ విఱిగె నార్తి మితధ్వజనందనుం డనిన్. ఆము. 3. 16.

కం. ఒడయని పని యీడేఱిచి, యడియాలము చూపనోప మఁట మన మేలా, యడవుల ఫలమూలాదులు, చెడఁ దిననా విఱుగఁ ద్రొక్కి చెట్లు చెఱుపనా. రామా. 6. 76.

13. ఇది కొన్ని నామవాచకముల కనుప్రయుక్తమై 'చెడినది యగు' అను నర్థ మిచ్చును.

సీ. భేషజం బెద్దాని భేదింపఁ జాలదు లంఘనంబున నెద్ది లావు చెడదు. కాశీ. 1. 111.

విశే. చెడ్డ, దుష్టమైన.

కం. చెడు తెరువా కౌరవ్యుల, కడ నిలుచుం గాక మనకుఁ గ్రౌర్యం బేలా. భార. ఉద్యో. 3. 91.

సీ. చనవుమై నుండక పినతల్లి యని పోవఁ జెడుగుణం బామెకుఁ బొడమ నేల. సారంగ. 2. 145.

చెడిపోవు - చెడు (చెడి + పోవు - స్వార్థమున).

చం. పుర మిది చూడ నింత చెడిపోయె నయో మఱి యాఁడుతోడఁ బుట్టరె నను వంటి సాధ్విని బడాపగలం గనుఁగొంద్రు జారులు ... శుక. 2. 369.

జ : చెడఁగొట్టు, చెడనాడు, చెడిది, చెడిప, చెడుగట్టి, చెడ్డ, చెఱపనచేట, చెఱుచు, చెఱుపరి, చెఱుపు, చేటు, చేటు కాలము, చేటుపడు, చేటుపాటు, చేట్ల కొఱవి, చేడ్పడు, చేడ్పాటు.

చెడుగఁడు వి. (చెడుగు) క్రూరుఁడు.

మ. అడవిం గోల్పడు ప్రాణి యెయ్యదియు లేకాటోప మేపార నచ్చెడుగం డుగ్రతఁ దద్ద్విజంబు దెసకున్ శీఘ్రంబ యేతెంచె... హరి. పూ. 8. 103. (చూ. 8. 99).

వ. ... అచ్చటి వనిత లొక్క పెట్ట హాహాకారంబు లొనర్ప నభ్యంతరంబు సొచ్చి యచ్చెడుగం డప్పాప నెప్పటి రాతితోడ నడుచుటకై పూని యెత్తిన ... హరి. పూ. 5. 126.

చెడుగరము విశే. (√ చెడుగు) 1. దుష్టము.

గీ. అప్పు నెపమున నూఱాఱు లడిగి పుచ్చుకొని నయంబునఁ దీర్పక కోక పోఁక సరకు సప్పట సరి చెప్పి యఱుగ ఱాచు, చెడుగరపు డొక్క యోరోరి సెట్టి కుక్క. వేం. పంచ. 1. 763.

2. క్రూరుఁడు.

కం. రమ్మనుమా తనకే భా, రమ్మనుమా మరుఁడు చెడుగర మ్మనుమా ... భద్రా. 2. 38 పొ.

చెడుగట్టి వి. (√ చెడు) మాంసము కాల్చుటకు గ్రుచ్చు శూలము.

కం. పొడిచిన కైదువునకుఁ జము, రిడఁగా వల దగ్గి కాఁక యించుక యిడినన్, జెడుగట్టిల గ్రుచ్చిన నంజుడు మంటలఁ దగిలి నెయ్యి జొటజొట వడియున్. మనుచ. 4. 19.

చెడుగాడు స. క్రి. (చెడుగు + ఆడు) నిందించు.

మ. సముఖానం జెడుగాడుఁ గాని యొరులన్ జాలింపఁ డుచ్ఛృంఖలత్వమునన్ వర్తిలుఁ దొంటి పాట్లు మదిలోఁ దర్కింపఁడు ... మల్ల. నీతి. 49.

చెడుగు విశే. (క. కెడుకు) 1. దుష్టము.

మ. ... పింగ శ్మశ్రు కేశంబులున్, జెడుగుం గంపును గల్గి హేయ మగు నీచీభావముం దాల్చి... మార్క. 1. 224.

చం. ... దాయపుం, జెడు గితఁ డేమి సేయ నగుఁ జెన్నఁటి చుట్టపుసంజ్ఞ యుండఁగన్. హరి. పూ. 8. 66.

కం. అని చెనకుచు నదితను డాసిన ముని కోపించి
యోసి చెడుగ వెఱపు మాలి ననుఁ గదియంగ
వచ్చెదు, మునుకొని యీ మందె మేలమున కోర్వఁ
జుమీ. భోజరా. 4. 157.

2. క్రూరము.

చం. ... కడుం జెడు గీ పొడపాఁప పుర్వు... భాం. అను. 1. 6.

3. ధూర్తుఁడు.

సీ. చెడుగు గావరి నీచు చెరికి కేడ ములుచ బేరజ
మన ధూర్తుపేరు వెలయు. ఆం. భా. 3. 7.

మ. చెడుగుల్ కొందఱు గూడి చేయఁగఁబనుల్ ...
కాళ. శ. 101.

వి. 1. అశుభ కార్యము.

ఉదా : వీఁడు మంచి చెడుగులకు నొదవువాఁడు.

2. చెడ్డమాట (చూ. చెడుగాడు).

చెడుగుఁదనము – దుష్టత్వము.

చం. ...అగ్రజు బుద్ధిమాటఁ జేకొనుము శుభంబు
మాన్చు చెడుగుం దన మేలని దూత దెల్పినన్.
ఉ. రా. 2. 318.

జ : చెడుగఁడు, చెడుగరము, చెడుగాడు.

చెడ్డ వి. (√ చెడు) కీడు.

ఉదా : మంచి చెడ్డలు.

విశ. దుష్టము.

ఉదా : చెడ్డ పని.

కం. ... వలపు చెడ్డది సుమ్మీ. శుక. 2. 475.

చెడ్డి వి. మోఁకాలి వఱకుఁ దొడిగికొను గుడిగి (శ. ర.).

చెడ్డు స. క్రి. తొడ చఱచు (శ. ర.).

చెణుకు వి. చమత్కారము.

కం. అన విని శుక మిట్లనియెను, వనితా యేమందు
దాని వగలో త్రుళ్లో, చెణుకో తెలివో గెలివో,
విను వెన్నకుఁ బండ్లు వచ్చు విత మాయెఁ గదే.
రాధికా. 3. 16.

చెత్త వి. (త. సత్తై) 1. అవకరము, చీఁపురుతో తుడిచిన పెంట.

గీ. ... చెత్తనఁ జెదార, మనిన నవకర మొప్పును
..., ఆం. భా. 2, 22,

2. నిస్సార పదార్థము (ఎండిన ఆకులు మొ.).

గీ. సాగర మ్మను పలుకు మించంగఁ గరము, వీచి
బైటికిఁ జెత్తలఁ ద్రోచివైచి, వాహినీనాథుఁ
డొకఁ డొకఁ డాహపమునఁ, గలయఁ బడుటయుఁ
గనుపట్టె ఖచర తతికి. రా. వి. 5. 8. (సేనా నాయక పక్షమున - చెత్తలు: - గడ్డిపోఁచ వంటి వారు, బలహీనులు అని భావము).

చెత్తగొడుగు – ఆకులు గడ్డి మున్నగు వానితో చేసిన గొడుగు.

గీ. జాలు బొజ్జయు నునుదబ్బ సంబెళయును, జెత్త
గొడుగును జక్కఁ దాల్చి కుతుకమున. హర. 7. 12.

చెద – చెదలు (చి. ని., బ్రౌ - దీని భేదములు 'లేడి చెద, గొఱ్ఱె చెద' బ్రౌ.).

ఆ. పుట్టలోను జెదలు పుట్టవా గిట్టవా. వేమన. 1. 76.

ఉ. ... చెద వట్టిన భార్గవు డొక్కఁ గాంచిరి ... వాసిష్ఠ. 3. 29.

చెదరఁబడు అ. క్రి. (చెదరన్ + పడు - స్వార్థమున) ఇటు నటుఁ బడు.

ఉ. రాలిన భూషణాలిఁ జెదరంబడియున్న శతాంగ
కోటి నాభీలత నొందె నారణము ... భా. రా. యు. 1182.

చెదరఁబాఱు – చెదరు అ. క్రి. (చెదరన్ + పాఱు - స్వార్థమున).

(చలించు)

మ. చెదరంబాఱు దశ ప్రభంజనములన్ శిక్షన్
సుషుమ్నంబున, న్గవెయం బట్టి ... సర్వేశ్వర శతకము. 48.

(ఇటు నటుఁ బడు)

వ. ... నిశా విశాలలోచన చెదరఁబాఱిన నెఱి కురులం దవిలి కొఱలు క్రొవ్విరుల సంచున ... చంద్రా. 5. 63.

చెదరించు స. క్రి. (√ చెదరు) చెదరఁజేయు.

(ఇటు నటుఁ బోవఁజేయు)

కం. తదనీకంబు గజంబులు, వొదివిన బలుగాలి
మేఘములఁ దీవ్రగతిం, జెదరించు పగిది నరుఁ

డు,న్మదుఁడై నలుదెసలఁ దోలె మనుజాధీశా. భార. కర్ణ. 2. 316.

(చిందఁజేయు)

మ. ... ఘోర పరస్పర ప్రహతు లత్యుగ్రంబుగా నెత్తురుల్, సెదరింపం బదశబ్ద హుంకృతులు దిక్సీమంబులన్ దాఁటఁగన్. భార. ద్రో. 1. 185.

చెదరు – చెదురు అ. క్రి. (క. చెదఱు. త. చిదఱు)

1. ఇటు నటుఁ బోవు; ఇటు నటుఁ బడు.

సీ. ఆ వెనుకను సరూపాంశ్వాలి చెదరక చక్రాకృతిని బర్వు సరణి తోఁచె. ప్రభా. 2. 33.

సీ. చెదరిన యలకల చిక్కు చక్కఁగఁ దీర్చి జాఱిన గనయంబు సవదరించి. విక్ర. 1. 158.

సీ. చెమటచేఁ దిలకంబు చెదరెనో యని వింత సోలపుతో నద్దంబు చూచి చూచి. కువల. 4. 98.

గీ. తుహినధారా గృహాంగి బిందువులు చెదర. ఆము. 5. 86.

2. చెడి పోవు.

ఆ. మునులు తపముఁ జేయుచును బహిరింద్రియంబుల మనంబుతోడఁ గలిపి నిలిపి, యచల నిష్ఠఁ దాల్తు రది గాన వారి మ,నంబుఁ గలఁపఁ దద్వ్రతంబు చెదరు. చిత్రభా. 2. 55.

సీ. ఆ యలంకార రమ్యత చెదరకమున్న యధిపుఁడు తనుఁ జూడ నాత్మఁ గోరు. కళా. 7. 100.

3. తప్పి పోవు.

కం. అది గని యూర్వశి నవ్వుచు, నదిరా మది ఊయివంటి దని యెదు పలుకుం, జెదరె నుపమాన మొక్కటి, వెదకవలయు వీని మదికి విశ్వములోనన్. వాల్మీకి. 3. 135.

4. తప్పించుకొని పోవు; పాఱి పోవు.

కం. విను వారత్రయ విజ్ఞా,పన కోర్వుము వధ్యకోటి పట్టునఁ జెదరం, దన కప్పుడె కీడగు నను, జనముం బట్టుటకు మునుపె శస్త్రమ చాలున్. ఆము. 4. 243.

సీ. చెట్టొక్క పిట్టయై చెదరిరి దిక్కుల బలువెతఁ బడరాని పాట్లు వడిరి. సిం. నార. 57.

గీ. నకులుఁడును దదనుజుఁడు సాత్యకియు నాసు,భద్ర కొడుకును నెదిరిన బలము లెల్ల. బెదరఁ జెదర బడల్పడఁ బెల్లు సావఁ,జేయఁ గని కౌరవులు సంధిసేయువారు. భార. ఉద్యో. 2. 139.

5. చలించు.

కం. చెదరని నిజభక్తిని ద,త్పద పద్మము లాత్మ నిలిపి ... భాగ. 10 ఉ. 833.

కం. ... శివా నాథునిపైఁ, జెదరని తలఁపును జలనము, గదురని చూడ్కులును బంక్తి కంఠునికె తగున్. ఉ. రా. 3. 207.

6. (కన్నులు) మిఱుమిట్లు కొను,

ఉదా : మెఱపు మెఱసినప్పుడు కన్నులు చెదరును.

7. కలఁగు, కలఁత నొందు.

మ. ఇది యే లోకమొ యే పురంబొ మఱి మీ రెవ్వారొ యీ బాల యె,ట్టిదియో యేమియుఁ గాన కెంతయును నా డెందంబు విభ్రాంతతన్, జెదరన్ మ్రాన్పడి యున్నవాఁడ ... కళా. 5. 75.

ద్వి. అదరకు భూదేవి యాత్మలో నీవు, చెవర చలింపకు శేషాహి నీవు. రం. రా. బాల. 65 పా. 28 పం.

8. వ్యాపించు, క్రమ్ము.

వ. ... కంకణంబు రత్నంపుఁ దళుకులు సెదరనుంకించి వైచు చేమంతి పూబంతుల ... మనుచ. 3. 28.

మ. అది చూత్కారముఁ జేసి కే ల్విద్రుచుకొంచంభోజ షండంబు ను,న్మదభంగిం బలుమ్రోఁతతో వెడలి పల్మాఱున్ మహా ఘీంకృతుల్, సెదరన్ వెండియుఁ దొండము న్విద్రుచుచున్ శీఘ్రంబ పెన్మ్రాఁకులుం, బోదలుం గూల్చుచుఁ బాఱి జైననిలయంబుల్ సొచ్చె నుగ్రాకృతిన్. కేయూర. 2. 102.

వి. 1. చెదరుట (శ. ర.). 2. కలఁత.

కం. అని చెప్పుచు నెట కేనియుఁ, జన నుద్యోగించు రాజసత్తముఁ గని య,వ్వనిత మదిఁ జెదరు గదురన,తని కిట్లను మోమునందు దైన్యము దోఁపన్. భోజరా. 7. 186. (శ. ర. పా. 'బెదరు' ముద్రి.).

చెదరఁగ(గా)నాడు – తూలనాడు.

కం. మొదలనె యొరుదలకానిం, జెదరంగా నాడకాత్మఁ జింతింపు పదిం, బదిగ మృష యేని మఱి విడు, ముదస్తుఁగాఁ గాకయుండ నొక్క మతమునన్. ఆము. 4. 220.

జ : చెదరఁబడు, చెదరఁబాఱు, చెదరించు, చెల్లచెదరు, చెల్లాచెదరు.

చెదలు వి. (సం. శిథిలీ. త. చిదళ్.) పుట్టపెట్టు చీమ.

వ. ... పొట్టకై పుట్టకూటికిన్ జీమలకున్ జెదలునకు నెలుంగులు గులగులన్ బుట్టలు నిశిత నిజ నఖర కులిశ కోటులన్ గోరాడ. ... మనుచ. 4. 37.

సీ. చెద లటం చన్నను శిథిలి యౌ ... ఆం. భా. 2. 88.

చెదారము వి. అవకరము, చెత్త.

గీ. ... చెత్తనఁ జెదార, మనిన నవకర మొప్పును ... ఆం. భా. 2. 22.

గీ. చెడ్డయింటి చెదారమై శివుని కరుణ, నివ్వటిలు నిర్వేదనేండ్ల నిన్నుఁ దలఁచి, పదియు నార్వత్సరంబుల భార్యఁ దలఁచి, గోరతనములు మానరా కొడుకుఁగుఱ్ఱ. కాశీ. 4. 91.

చెదురు — చెదరు. అ. క్రి. తప్పించుకొని పోవు.

కం. అదురుదురే పగ దాయకు, జెదురుదురే ధైర్యమెడలి జీవితవాంఛన్, ముదురుదురే మూలల నర, కెదురుదురే కాక శూరు లెచ్చో నైనన్. చంద్రా. 6. 96.

చెనఁగి— చెన్నఁగి. వి. పొట్టి కొబ్బెర చెట్టు (శ. ర.). (బ) ఒక విధమగు వరి ధాన్యము.

గీ. తెల్ల నల్ల చెనంగులుఁ దీవసగులు హంస. 4. 128. (శ. ర. పా. 'చెన్నంగులు' ముద్రి.).

చెనఁటి — చెన్నఁటి. విశ. 1. శూన్యము, ఉత్తది, వట్టిది.

క. బోయల సంహృతికిఁ బ్రకృతి, సాయక సంపాతనములు సాలనె యని యే,నేయఁ దొడఁగ దొనలు సెనఁటు, లై యుండె నొకండుఁ జేయునది లేదయ్యెన్. భార. మౌ. 212.

గీ. మేను మృదుశయ్య సగము నా మేని మీఁద, సగముగాఁ జేర్చుకొని ముద్దు మిగుల నిద్ర, సేయునట్టి నీ విప్పుడు చెనఁటి నేలఁ దనువు వొందుట కోర్చితే తండ్రి చెపుమ. భార. ద్రో. 2. 334.

2. వ్యర్థము.

ఉ. ... వి,ప్రావళి మాటలుం జెనఁటి యయ్యెనె కార్యము తప్పెనో కదే. భోజరా. 6. 84.

కం. అనఘాత్మ జటాయువు నా,యనుజుఁడు సంపాతి నేనుదగ్రగతిన్ నా, ఘనతర పక్ష ద్వంద్వము చెనఁటిగఁ గాలిన విధంబు చెప్పెద మీకున్. భా. రా. కిష్కిం. 737.

ఆ. అనుచు వగచు పలుకు లాలించి భీష్మాది, యోధ వరులతో సుయోధనుండు, చెనఁటి మాటలేమి వినియెద రనిన వా,రదియు నదియు వినని యట్ల పోలె. భార. భీష్మ. 3. 228.

3. అదృష్ట హీనుఁడు.

ఆ. అఖిల రాజ్య మేలు హరి సఖుఁ డయ్యు నా, చెనఁటి భూసురుఁడు గుచేలుఁ డయ్యె. కుచేల. 2. 110.

మ. అకటా యీయెడ నీకు వండి యిడఁ బుణ్యస్త్రీలు లేరైరె యే,టికి నా యింటికిఁ దెచ్చి తన్నియుఁ జెనంటిన్ దోషి నేనంచు నిం,చుక శంకింపక. ... శుక. 3. 192.

4. క్రూరము.

ద్వి. చెనఁటియై నిన్నింత చేసిన గాధి, తనయుని మత్కోప దావాగ్ని శిఖలఁ జురచుర నెరియించి ... ద్వి. హరిశ్చ. పూ. 1883 పం.

ద్వి. అని భయంకరముగా నమ్మహా మునులు, చెనఁటి ప్రతిజ్ఞలు సేసిన ... ద్వి. హరిశ్చ. పూ. 404 పం,

5. దుష్టము, కుత్సితము.

గీ. కన్యఁ, గులజ నైనను రోగిణిఁ గొనటిఁ జెనఁటిఁ, బరిణయం బగు టొప్పదు. ... మార్క. 3. 239.

ఆ. మంచివారి నెల్ల మనిచి చెనంటుల, నడఁచి మేటి పున్నియంబుఁ గాంచి, నేల యెల్లఁ బేర్మి నేలితిఁ బెక్కేఁడు, లింక రాచ నెమ్మి యిచ్చ యుడిగె. అచ్చ. రా. అయో. 6.

మ. అవి చేనంటి చెనంటిఁ జూచి యతఁ డిట్లన్... సారంగ. 2. 85., భోజరా. 5. 311., ఆం. భా. 3. 7.

6. తుచ్ఛము, నీచము.

చం. ... హేయమైన యి,చ్చెనఁటి శరీరమున్ విడిచి చెన్నగు మూర్తి వరింతు నాకమున్, భా. రా. అర. 2. 395.

చం. పురుష వరేణ్య యీ చెనఁటి బొందుల కేమి సుఖంబు సెప్పుమా. వాసిష్ఠ. 1. 108.

గీ. చెల్లఁబో యింక నెటువంటి చెనఁటి గొల్లఁ, జెట్టపట్టఁగ దయ్యంబు సేయునొక్కొ. నీలా. 2. 76.

క్రి. విణ. వ్యర్థముగా.

వ. ... ఆశ్వికులు నేల కొఱగినం జెనఁటి దిరిగియు ననేక ఘోటకంబులు రూపఱిన ... భార. భీష్మ. 3. 239.

చెనకి యాడు స. క్రి. (చెనకి + ఆడు—స్వార్థమున) కొట్టు.

కం. గొబ్బున గొబ్బునఁ జేతికిఁ, నబ్బిన కైదువులఁ జెనకి యాడిన చెనకుల్, జబ్బువడుఁ గాని యేమిట, మబ్బొరయద ముని మన స్సమాధి జ్యోత్స్నన్. కకు. 1. 181.

చెనకు(న్కు) స. క్రి. 1. తాఁకు, స్పృశించు, ముట్టుకొను.

గీ. కృష్ణ హర గరుడధ్వజ కృత్తివసన. ... అనుచుఁ బరియింతు రెవ్వరా ఘనులు మీకు, వందనీయులు చెనకంగ వలదు వారి. కాశీ. 3. 157.

సీ. గుజ్జుమామిడి జావ గోరొత్తనీవుగా యని చేతఁ జెనకె గయ్యాళి యొకతె. రామా. 2. 100.

చం. ... అతాంత లతాంత కోటిలో, వన పవనానుషంగమున వాసన వోవని వానిఁ దేనియ, ల్దొనఁకని వానిఁ బుప్పొడులు దూలనివాని మదాళిమాలిక, ల్చెనకనివాని భావభవు సేవకు నేర్పున నేర్పరించుచున్. వసు. 3. 150., ఆం. భా. 3. 132.

2. (యుద్ధాదులందు) మార్కొను, ఎదుర్కొను.

కం. బాలధ్వంసకు నా దు,శ్శీలుం గాచుటకు నన్నుఁ జెనకిన నస్త్ర,జ్వాలలఁ గొంవయోధులఁ, దూలించుచు వానిఁ గవియుదున్ జటుల గతిన్. భార. ద్రో. 2. 278.

గీ. ... గురుభుజాశౌర్య నినుఁ జెన్కుఁ దరమె యరుల,కు ... నరస. 5. 130.

గీ. నర్మ విలసిత సృష్టిచే నలినభవుఁ జె, నకిన యేనుండ ... హా. న. 1. 26.

మధురగతి రగడ. వేలుపుఁ జేడెల వెలఁగొను వేశ్యలు, శ్రీలఁ గుబేరునిఁ జెనకెడు వైశ్యులు. కుచేల. 1. 23. (ఇట ఔపమ్యమును దెలుపును)., ఆము. 6. 68., భాగ. 10. ఉ. 566.

3. (పరస్త్రీని) రమించు.

సీ. కాశిరాజ తనూజ కమనీయమూర్తి వపుష్టమ విధియుతంబుగ హాయంబుఁ, గదిసి నిద్రింపంగఁ ద్రిదశేశ్వరుఁడు కాంతఁ గామించి ఘోటకాంగంబు సొచ్చి, గీ. చెలువఁ జెనకుటకై చరించిన నెఱింగి. హరి. ఉ. 8. 69.

4. రేఁపు, రేఁగఁజేయు (గ్రా.).

సీ. తామర విరి యంచుఁ దావిఁ గ్రోలితిఁ గాని మోమంచు నెఱుఁగనే ముద్దులాఁడి, గీ. యంచు నర్మోక్తిఁ జెనకుచు మించుఁబోండ్లఁ, గూడి జలకేళిఁ గావించు కోడెకాని. దశా. 6. 74.

మ. ... కంజాక్షియున్ నాథ యే,మనిన గోపము వచ్చుచున్నది సుఁడీ యత్యంతమున్ నన్నిఁకం, జెనకన్ రాకుఁడు చాలు నవ్వులని వైచెం గాంతు మీఁదన్ నిజ, స్తన గుచ్ఛ ప్రతిమల్ల హల్లక దళోద్యత్కందుకం బంతటన్. కళా. 5. 60.

5. ద్వేషించు.

కం. అకట భవద్గురు సేనా,దిక మిపు డేమియుఁ బురస్థితిం బరఁగమి ని,న్నొక యించుకయును గుఱి సే,యక యిమ్మెయిఁ జెనకి తలఁకఁ డతఁడు సెడు మదిన్. రాఘవ. 4. 42. ('ద్రోహముచేయు' అని భావము).

6. కాటు వేయు.

చం. అదియును గాక తక్షకుఁ డహంకృతి నేటికి లోహితాస్యుని, న్రదములఁ జెన్కె ... ఉ. హరిశ్చ. 2. 19.

వి. 1. (పరస్త్రీని) కూడుట, రమించుట.

గీ. దినదినంబును గసికాటు చెనకు వలన, దప్పి దీఱని తమకంబు దెప్పరంబుఁ, బాప సమకట్టి జారుఁ డప్పాఱుఁ డసతి, నెత్తుకొనిపోవ నిందందు నెడరు వేచె. పాండు. 3. 72.

2. దెబ్బ, ఘాతము.

వ. ... క్రించుఁ దనంబునఁ గొంచెపాటి చెనకులఁ దెబ్బికోలు వేదనలం బడి తన్నుకొనువారును ... కువల. 2. 148.

కం. గొబ్బున గొబ్బునఁ జేతికి, నబ్బిన కైదువులఁ

జెనకి యాడిన చెనకుల్, జబ్బువడుఁ గాని యేమిట, మబ్బొరయదు ముని మన స్సమాధి జ్యోత్స్నన్. కకు. 1. 181.

3. (నఖాదుల) క్షతము.

కం. ఇవి పులిగోరుల చెనకులు, నువుగింజకుఁ జో టిడదు తనువు గనుము నృపా. రా. వి. 3. 48.

కం. వెక్కసమై యొక తుమ్మెద, పుక్కిటి మధు వింత యుమియఁ బూమొగ్గల సొం, పెక్కం గేసర భూరుహ, మక్కాంతల గోటి చెనకు నాసించు క్రియన్. సుద. 3. 68.

సీ. కౌఁగిళ్ల సడలింపుగాని మై పెనఁకువల్ కళ రేఁచుటకుఁ గాని పలు చెనకులు. ప్రబంధ. 672.

జ : చెనకి యాడు.

చెనయు^{1} స. క్రి. 1. తాఁకు, ముట్టు.

సీ. చెనకె నంటెను సోఁకెఁ జెనసె ముట్టె ననంగఁ దాఁకె నటం చని తనరుచుండు. ఆం. భా. 3. 132.

2. ఎదిరించు, ప్రతిఘటించు, మార్కొను.

చం. ... వాఁడు మహాబలాఢ్యుఁ డెవ్వనికి రణం బునన్ జెనయ వచ్చునె యాతని నంచు వెండియున్. నిర్వ. 10. 3.

కం. మొనసి మృగేంద్రు మృగేంద్రుఁడు, చెనయం జను పగిది నరుఁడు శీఘ్రగతిన్ శాం, తనవు పయిఁ గవియ ... భార. భీష్మ. 3. 373.

చం. ... వాని నా, హవమున శూలికైన జెనయన్ భరము ... నిర్వ. 2. 13., హరి. ఉ. 7. 12.

చెనయు^{2} – ఎనయు.

స. క్రి. (పోలు)

సీ. పరువంబు దప్పిన విరుల రాలుచుఁ దరు చయము చుక్కలులేని చదలఁ జెనయ. భార. ఉద్యో. 2. 112.

మ. అని పర్జన్య కఠోర గర్జ కెనగా నాడంబరా టోపముం, జెనయం బల్కు గభీర నిస్వనములన్ ... హర. 4. 59.

సీ. చీకటి నూతులఁ జెనయు నేత్రంబులుఁ బెను దిబ్బఁ బోలెడి పెద్ద పిఱుఁదు. భాగ. 10 పూ. 230., చం. రా. 4. 106.

(పొందు)

సీ. మధురంగఁ బండిన మాలూర ఫలములు చెంచు కన్యల కుచశ్రీలఁ జెనయ. కాశీ. 1. 91.

అ. క్రి. (ఒప్పు)

సీ. అతి భక్తితోడ జొన్నటుకులు పిడికెఁడు చినిఁగి కొంగునఁ జెనయ ముడిచి. పద్మ. 10. 240.

ద్వి. క్షితి విష్ణువాదుల గీటడఁగించి, చెనసి భక్తి క్రియాస్థితికర్త యనఁగఁ, జనియెను లెంక మంచన పండితయ్య. పండితా. దీక్షా. 2 పా.

చెనుపరి విణ. గ్రామ్యము, అసభ్యము.

(చండాలత్వము నొందిన త్రిశంకుని వర్ణనము).

సీ. చెదరిన కేశముల్ చెనుపరి మాటలు వికృత స్వరంబును వెలయఁ గలిగి. భా. రా. బాల. 593.

చెన్నఁగి – చెనఁగి. వి. పొట్టి కొబ్బరిచెట్టు.

ద్వి. చిఱుపాల బూరుగు చిల్ల చెన్నంగి. ద్వి. శ. సా. 2. 80 పా. 1 పం.

(బ). ఒక జాతివడ్లు ('వెలవడాలు' అని బ్రౌ.).

గీ. గన్నెరులు నేన్గు కొమ్ములు చెన్నఁగులును. వేంక. మాన. 76. (శ. ర. పా.).

సీ. నాగకేసరులు చెన్నంగులు కుసువులు భోజన ప్రియములు రాజనములు. సాం. ని. మాన. 52.

చెన్నఁటి – చెనఁటి.

విణ. (వట్టిది, ఉత్తది)

సీ. ఒడఁబడ్డయట్లైన నడరి పైకొనఁ జూచి చెన్నఁటి యగుట నిశ్చేష్టఁ బొరయు. భార. విరా. 2. 301.

(నీచము, తుచ్ఛము)

ఉ. ... ఓ, వెన్నుఁడ యిట్లు సేసెదవు విశ్రుత సత్త్వుఁడ వీవు నీకు నీ, చెన్నఁటి పాఁప పుర్వొకటి సేయఁగ నోపునె యేపు సూపవే. హరి. పూ. 7. 37.

(దుష్టము)

కం. చెన్నగు రతనపుఁ దొడవులు, మున్నుగ మన్నుం బడంతి ముద్దులపట్టిన్, మిన్నక యుడు గం యిడుమీ, చెన్నఁటితన ముడిగి రాచ సింగంబు నకున్. అచ్చ. రా. సుం. 145.

గీ. చెనఁటి చెన్నఁటి కూళ కుచ్చితుఁడు మొండి, కట్టె నాఁగను గుజనాఖ్యగాఁ జెలంగు. ఆం. భా. 3. 7.

ద్వి. నిన్నుఁ జేపట్టి యనీతిమైఁ గులము, చెన్నఁటి పోనాడి చెడ నెట్లు వచ్చు. బస. పు. 1. 461 పం.
జ : చెన్నఁటి పోవు.

చెన్నఁటి పోవు అ. క్రి. (చెన్నఁటి + పోవు) వ్యర్థమగు.
ఉ. మీరును నే విచారములు మిన్నక చేయక పెంపు మీఱ నా,చేరువ రండు గెల్చుటను శ్రీయును గీర్తియు ముక్తియున్ మ్మఁతిం, జేరు రణ ప్రయత్న విధి చెన్నఁటిపోవునె యజ్ఞదాన సం,భార ఫలంబులున్ సదృశ భంగులె వీరలు పొందు పేర్మికిన్. హరి. ఉ. 10. 123.

చెన్నచెర్ల వి. లాంగలి (వృ. వి., శ. ర).

చెన్న చెఱకు వి. విశల్య, అగ్ని శిఖ, తరిగొఱ్ఱ (వృ. వి.).
సీ. తనరు విశల్యయై తరిగొఱ్ఱ చెన్న చెఱకు పొత్తి నాఁగ ... ఆం. భా. 2. 68.

చెన్ను వి. 1. అందము, సౌందర్యము.
(తారకుఁడు) మ. తన తేజం బహిమాంశువై ... తన చెన్నశ్వినులై వెలుంగ.... తాన పాలించెడున్. కు. సం. 4. 368.

ఆ. సోయగంబు సొబగు జోక మురువు కొమరు, చెలువు తీరు సౌరు పొలుపు చెన్ను, చక్కఁదన మనంగ సౌందర్య మొప్పును. ఆం. భా. 3. 41.
మ. ... ఒ,క్క లతాతన్వి చెలంగి పొంగు మది కాంక్షల్ దీర మే నెల్లఁ గ,న్నులు గావించి కుమారు జవ్వనము చెన్నున్ జూచు చందంబునన్. మనుచ. 5. 70.

2. విలాసము.

గీ. చిన్నఁబోయి నీ కొడుకులు సేయఁ గలుగు, దొరలు విడిదల కరిగిరి పరఁగ భీమ, సేన కొడుకు నగ్గించుచుఁ జెలఁగి వారు, చెన్ను సొంపారఁ జని రాత్మ శిబిరములకు. భార. భీష్మ. 2. 256.
సీ. హొరఁగు చెన్నె పొఱ పొయ్యారము బులుపు హొయ లనఁగ విలాస మొప్పుచుండు. ఆం. భా. 1. 139.

3. శోభ, కాంతి.

సీ. సిరి చెల్వు చెలువము చెన్ను సొం పొప్పు సోయగము చాయ యనంగ నలరుఁ గాంతి. ఆం. భా. 1. 80.
సీ. రాణించు జాతివజ్రాల మేడల డాలు పండు వెన్నెల చెన్ను పరిఢవింప. దశా. 1. 262.

4. విధము, రీతి.

కం. అన్నులతిన్నని నవ్వులఁ, బ్రన్నిన ముఖ చంద్ర రుచులు పర్వఁగఁ దమపై, వెన్నెల బయనము నడచిన, చెన్నున సుఖలీల నమర సేనలు నడచెన్. కు. సం. 11. 596.
కం. వెన్నెలఁ గన్న కుముద్వతి, చెన్నున మేఘంబుఁ గన్న శిఖిగతి. ... వా. రా. 2. 143., భాగ. 10 పూ. 765., సమీర. 3. 277.

విణ. 1. మనోహరము, అందమైనది.

సీ. చెలువంపు మేనును జెన్ను మొగంబునై యెప్పుడు పొడసూపె దింకఁ గుఱ్ఱ. భార. ద్రో. 2. 338.

2. వృత్తి యందు తఱచుగా 'ఎఱ్ఱనిది' అను నర్థము నిచ్చును (చూ. చె).

చెన్నలరు – ఒప్పు.
కం.... విన్నప్పటి నుండి తలఁపు వేఱొక పనిపైఁ, జెన్నలర దెన్ని తెఱఁగుల. ... సీలా. 2. 38.
(ప్రసరించు అని భావము.)

చెన్నారు – ఒప్పు.
కం. వారణ యానలు గరముల, నీ రడిచి నరవము మురజ నిస్వనముగఁ జె,న్నారఁగఁ బద్మను లాడెను, వారిజ హస్తముల మధుప వలయము లులియన్. 4. 31.

చెన్ను దఱుఁగు – కాంతిహీన మగు.
సీ. ధరణీ పరాగంబు వొరసి ధూసరితమై చేడియ నీ మేను చెన్నుదఱిఁగె. భార. విరా. 2. 156.

చెన్ను మిగులు – ఒప్పు.
సీ. వికటారి వీరుల ప్రకటాహమిక మాన్పు చికటారి పొదలికల్ చెన్ను మిగుల. శశాం. 2. 16., హరి. పూ. 5. 178.

చెన్ను మీఱు – ఒప్పు.
గీ. చేత ముమ్మొన కైదువు చెన్నుమీఱ. హరి. ఉ. 6. 34.

చెన్ను మెఱయు – శోభిల్లు.

సీ. యాదవత్వమున సింహాసనస్థుఁడు గామి సింహాసనసుఁడై చెన్ను మెఱయు. పారి. పీఠి. 17.

చెన్నెసలారు — ఒప్పు.

ఉ. క్రన్నన సేన యన్నియును గైకొని యేలెద నీ సహాయులై, చెన్నెసలాఁడు వీరు గత చేష్టత నల్దెసఁ దూలి పాఱఁగన్. హరి. ఉ. 2. 128.

జ : చెంగలున, చెంగల్వదొర, చెంగల్వనేస్తి, చెంగావి, చెందమ్మి, చెందల, చెందొగ, చెందొవచెలి, చెందొవరా, చెందొవ విందు, చెంబట్టు, చెన్నుఁడు మొ.

చెన్నుఁడు విణ. (√ చెన్ను) అందగాఁడు (శ. ర).

చెప్పు^{1} స. క్రి. (త. చెప్పు) 1. వచించు ; వినుచు. (ప్రార్థనాద్యర్థములందు ద్విత్వము వికల్పముగా లోపించును).

కం. ... ఇట్టి దివ్య తేజం,బున వాఁ డధమాన్వయమునఁ బుట్టునె చెపుమా. భార. ఆది. 6. 58.

కం.... నీ వీ, తనువుపయిన్ రోయ నేల తద్దయుఁ గృశమై, యునికియుఁ గాదు గదా చెపు, ము ... మనుచ. 6. 91.

కం. ఎన్నిక కెక్కిన దేశము, లన్నియుఁ జూచితిరి కరతలామలకముగా, నిన్నిటిలోపలఁ జోద్యము కన్నది విన్నదియు నొకటి గలిగినఁ జెపుఁడా. విక్ర. 6. 15.

గీ.... అబ్జాల పరిణయార్థ, వరణమున కర్హ గాదని కురుకులాగ్ర, గణ్యచెపుదురు పరిణయ కల్ప విదులు. భార. అను. 2. 227.

సీ. ముక్తి మండప మధ్యమునఁ బురాణము చెప్పుఁ బంచాక్షరంబు జపంబు సేయు. కాశీ. 7. 127.

వ. ... నీవు ద్వైతవనంబునకుం బోయి పాండవుల కర్జును కుశల వార్తయుఁ బాశుపతాస్త్ర లాభంబును స్వర్గగమనంబునుం జెప్పు మని పల్కి యింద్రుండు నిజస్థానంబున కరిగె. ... హర. 7. 107.

2. నిర్వచించు.

శా. దేవా నిన్ను నుతింపలే నధమబుద్ధిన్ వేద శాస్త్రంబులున్, రా వేపాటియు వచ్చినన్ శ్రుతులు శాస్త్రంబు ల్మిముం జెప్పఁగా, లేవు. ... కాళ. 2. 103.

3. ఉపదేశించు, బోధించు ; పాఠము చెప్పు.

ఉ. గీష్పతి యేమి చెప్పె నిట క్రింద బలారికిఁ గామవిక్రియా, దుష్పథ వృత్తికిన్ మనసు దూర్పమికై బహు నీతిశాస్త్రముల్. నైష. 4. 28.

ఆ. ... బ్రహ్మచారులకును, బరమ నియతవృత్తి పరత వేదముఁ జెప్పుచున్న యట్టి యొక్క యొజ్జఁ గంటి. కళా. 4. 41.

4. వర్ణించు, స్తుతించు, పొగడు.

చం. విరటుఁడు నిన్ను నెప్డుఁ బది వేవుర ముందటఁ జెప్పు బాహు వి,స్ఫురితుఁడు శౌర్యశాలికుల భూతి విశేష విధాయకుండు భూ, భరణ విశారదుండు జన భవ్యతపః ఫల సంభవుండు గా,తర పరిరక్షకుం డనుచు దానికి నీడుగఁ జేయు మిత్తఱిన్. భార. విరా. 4. 7.

గీ. నన్ను నేఁ జెప్పికొందునే యెన్నఁడైన, నాత్మసంస్తుతి పౌరుషం బగునె చెపుమ. భార. ఉద్యో. 2. 264.

5. పఠించు, ఉచ్చరించు.

మ. సమయజ్ఞుం డగు గర్గ సంయమి మహాసంకల్పముం జెప్ప. ... పారి. 5. 82.

కం. అనుమంత్రంబులు సెప్పుచు, నొనరించును ధేనుదాన ముర్వీసుర వ,ర్యున కెవ్వఁ డాతఁ డధిగత, వినుతులు గను జగమునందు విశ్రుతలీలన్. కాశీ. 2. 22.

6. (గ్రంథాదికము) రచించు.

కం. తజ్జ్ఞులకుఁ దెలియునట్లుగఁ, బ్రాజ్ఞులు మది మెచ్చఁ దెలుఁగు పద్యములను ద,త్త్వజ్ఞుఁడు మ్రానయ కేతన, విజ్ఞానేశ్వరము జగతి వెలయఁగఁ జెప్పెన్. విజ్ఞా. వ్యవ. 152.

ఉ. ... నీ విఁకం, బద్దెము చెప్పకుండినను బ్రాఁతియె చెప్పెడు నట్టి సత్కవుల్. పరమ. 2. 62.

గీ. నన్నుఁ బిలిపించి యర్ధాసనమున నునిచి, యాదరోక్తుల నిట్లని యానతిచ్చెఁ, బెక్కుఁ దెఱఁగులఁ గృతులు చెప్పించుకొంటి, నైన నా కొక్క పద్యకావ్యంబు వలయు. విప్ర. 1. 18.

7. ఆజ్ఞాపించు, నియోగించు; నిమంత్రించు.

గీ. బాలుఁ డీతండు మీమీఁద భక్తి గలఁడె,

చేయునా వీఁడు సులభుఁడై చెప్పినట్లు. కాశీ. 4. 15.

కం. తిథి యని చేసిన సధవా, విధవా నందనుల ఖలుల వృషలీ పతులన్, బధిరుల నవైష్ణవుల న,న్య ధనాపహారులను గాని యర్థులఁ జెప్పన్. జై. భా. 4. 94.

8. దూఱు, నిందించు.

ఉ. ... ఆజి న,వ్యాసవి యాత్మజుండు పగవారలచే హతుఁడైన దుర్దశం,జేసి యలంతఁ జేడ్పడఁగఁ జేసె విధాతృని నేమి సెప్పుదున్. భార. ద్రో. 2. 144.

9. తెలుపు, ఎఱిఁగించు.

వ. ... కేరళ భూరమణుండు కళాపూర్ణు కడకు రాయబారిం బనిచి ... మన మిద్దఱము నుద్దించుకొని కటారుల నెక్కటి కయ్యంబు గావింపుచు శౌర్యంబుల కొలంది నెఱపుద మని చెప్పించిన నాతం డట్లు కానిమ్మని యియ్యకొనియె. కళా. 8. 98.

(భీముఁడు) గీ. ద్రౌపదికిఁ జెప్పి మఱియును దాన వార, యడుగులకు వ్రాలి యద్దేవు ననుమతమున, నరిగె నను మోదమున యౌవనాశ్వ పురికి. జై. భా. 1. 138.

వి. మాట.

గీ. సార సంసార మెల్ల నిస్సార మేల, చేయ నెత్తెదు వలదు నా చెప్పు సేయు. కు. సం. 7. 871.

చెప్పక చెప్పు – ఎవరును చెప్పకుండఁగఁ బ్రకటము చేయు.

మత్తకోకిల. ... దండి బంటవు గావె నీ,చొప్పు చెప్పక చెప్పుచున్నది శూరవిద్యల నేరుపున్. ... కకు. 4. 60.

చెప్పిచూచు – చెప్పు.

సీ. చెలులతో నింతయుఁ జెప్పి చూచెద నన్న సిగ్గు నా చనవులు చెల్లనీదు. విక్ర. 1. 129.

చెప్పిపంపు, చెప్పిపుచ్చు – వార్త పంపు.

గీ. నాట్య మీక్షింప నే నొకనాఁడు రంభ, నంపుమని చెప్పిపంప హాస్యంబు చేసి. దశా. 2. 109.

సీ. విధివశంబునఁ జేసి వృష్ణి భోజాంధక నాశంబు వాటిల్లె నరున కేను, జెప్పి పుచ్చినవాఁడ నిప్పుడ యక్కౌరవాగ్రణి యుప్పురి కరుగుదెంచు. భార. మౌ. 117.

బుద్ధిచెప్పు – బోధచేయు; శిక్షచేయు.

వ. ... ఏము పోయి యా ముద్దియకు బుద్ధిచెప్పి యెత్తుకొని వచ్చెదము ... ప్రభా. 5. 18.

వ. ... తారకాసురుండు ... గంధర్వుల బంధించి గుహ్యకుల సంహరించి ... సిద్ధులకు బుద్ధిచెప్పి సాధ్యుల సాధించి ... హర. 3. 9.

జ : చెప్పుడు మాట.

చెప్పు² వి. (క. కిర్పు. త. చెరుప్పు. మ. చిరిప్పు) పాదరక్ష.

సీ. పాదరక్షాభిధ పరఁగును జెప్పన ... ఆం. భా. 2. 298.

ఆ. కాలఁ జెప్పు లిడక కదల రాదు. వి. పు. 4. 245.

గీ. ... చెప్పు టట్టలు శోధించి సిగలు విప్పి. ఆము. 6. 78., భార. అను. 3. 177.

సా : చెప్పు లున్నవానితోను అప్పు లున్నవానితోను వెళ్లఁగూడదు. కుక్కకాటుకు చెప్పుదెబ్బ. వాఁడు చెప్పులలో కాళ్లు పెట్టుకొని యున్నాఁడు.

చెప్పుడు మాట వి. (√ చెప్పు¹) 1. ఒకరు చెప్పిన మాట (శ. ర., బ్రౌ.).

2. ఒకరు చెప్పెడి ద్రోహపు మాట.

(వ్యవ.) వాఁడు చెప్పుడు మాటలు విని చెడిపోయినాఁడు.

చెప్పుతట్టు వి. (క. చెప్పు టట్టు) గోధాపది (వ్య.వి.).

సీ. చెప్పుతట్టనఁగను జెలఁగు గోధాపది ... ఆం. భా. 2. 61.

చెమట – చెమ్మట. వి. (√ చెమరు¹) స్వేదము.

గీ. సతత బహువిధ రత పరిశ్రాంతి నొంది, యున్న వనపాల దంపతు లొడల నున్న, చెమట లల్లనఁ బాయంగఁ జేయుచుండు, నప్పురంబునఁ బ్రమద వనానిలుండు. విక్ర. 1. 95.

సీ. సమర వికాసంబు చెమట నొప్పఱకుండ హేతి దీధితులు లేయెండ నొడుచు. భార. భీష్మ. 1. 119. (భా. ల. వ్యా. పా.).

సీ. ఛెమరు నాఁ జెమట నా స్వేదంబు విలసిల్లు..,

ఆం. భా. 1. 140.
(వ్యవ.) చెమట యోడ్చి సంపాదించినది – శ్రమ పడి సంపాదించినది.

చెమట కాయ వి. (చెమట + కాయ) ఎండ వేఁడిమిచేఁ జెమట పట్టుటవలన దేహమందుఁ గలిగెడు చిన్న గుల్ల.
(వ్యవ.) వేసవిలో వేఁడిమిచేత దేహము నిండ చెమటకాయలు బయలుదేరును.

చెమట కోఁక – చెమట పాత.
ఆ. అచటఁ జెమటకోఁక యమరించి కుడిచేతఁ, గడిది డేగఁబట్టి యెడమచేత, నెఱక లొయ్యఁ జక్కఁ జెరివి ... ద్వా. 1. 235.

చెమట గొట్టు విణ. (చెమట + గొట్టు) చెమట పట్టిన వాఁడు (శ. ర.).

చెమట పట్టు అ. క్రి. (√ చెమట) చెమట పోయు.
(వ్యవ.) పని చేయుటచే వాని దేహము చెమట పట్టినది.

చెమటపాఁత వి. వేఁటకాఁడు డేగ వ్రాలుటకు మని కట్టునకు కట్టుకొను గుడ్డ మొ. (బ్రౌ.).

చెమట పోయు అ. క్రి. (√ చెమట) చెమట కలది యగు.
(వ్యవ.) ముఖము చెమట పోసినది.

చెమటియావు వి. చిత్రవర్ణము గల గోవు ఆం. భా. 2. 262.

చెమరించు – చెమ్మరించు (√ చెమరు¹).
(చెమట గలది యగు)
మ. చెమరించుం దుహిన చ్ఛటాచ్ఛలమునన్ శీతాంశు బింబంబు ... వీని దుర్గమ దోర్దండ యశః ప్రకాండ విభవారంభంబు జృంభించినన్. నైష. 5. 154.
ఉ. కంపనలీలమై నసదుఁ గానసియాడఁ గుచ ద్వయంబు నర్తింప లలాటరేఖ చెమరింపఁగ ... సంపెగనూనె యంటె నొక చంద్ర నిభానన కంస వైరికిన్. పారి. 2. 9.

చెమరు¹ – చెమ్మరు. అ. క్రి. కరఁగు.
సీ. చెమటఁ గస్తురిబొట్టు చెమరి ఫాలములపై నలకంబులకు వింత చెలువు దెలుప. ప్రబంధ. 19.
వి. చెమట, స్వేదము.
సీ. చెమరు నాఁ జెమట నా స్వేదంబు విలసిల్లు ... ఆం. భా. 1. 140.
చం. జిలుఁగుఁ బయంట దూల నునుఁ జెక్కుల లేఁజెమ రంకురింప ... కవిజ. 3. 26.
సీ. గోఖురోద్ధత రేణు కుంఠితం బగు మోము చెమరు బొట్టులఁ జాలఁ జెన్ను మిగుల. హరి. పూ. 5. 178.
గీ. క్రమ్ము చెమరున నొక కొంత గరఁగి నెరసి, బుగులుకొని జాఱు కస్తురిబొట్టు దనర. యయా. 5. 26.
ద్వి. మందానిలాలోల మంజు కేతువులు ...రతి పరిశ్రాంతి నున్నట్టి, యమర దంపతుల మై నందంద వాడము, చెమరు లార్పుచు నుండుఁ జిత్ర వైఖరుల. ద్వి. పరమ. 3. 144 పొ.
జ: చెమట, చెమట కాయ, చెమట గొట్టు, చెమట పట్టు, చెమట పోయు, చెమరించు, చెమరుఁబోతు¹, చెమరుచు.

చెమరు² వి. చెమరుఁ గాకి, ఒక జాతి కాకి.
సీ. చెవులపో తెదురయ్యెఁ జెమరు డాదెసఁ జూపెఁ బలుమాఱు నిదె వీచెఁ బైఁడికంటి. ఉ. రా. 6. 285, పి. శకుం. 1. 132.
జ : చెమరుఁ గాకి, చెమరుఁబోతు².

చెమరుఁ గాకి – చెమరు² (√ చెమరు²).
కం. చెమరుం గాకిం గని వైచె మరుద్వేగంబు డేగఁ జేఁగొని ... రా. వి. 3. 63.
కం. మొలదట్టి చెఱఁగుఁ జెక్కుచు, బలుదిట్ట కిరాతుఁ డొకఁడు పటుపగు ముష్టిన్, సెలకట్టెఁ బట్టి వేఱొక, సెలకట్టెన్ గొట్టి వైచెఁ జెమరుం గాకిన్. మనుచ. 4. 57., ఆం. భా. 2. 93.

చెమరుఁ బోతు¹ విణ. (√ చెమరు¹) మిక్కిలి చెమట గలవాఁడు (శ. ర.).

చెమరుఁ బోతు² వి. (√ చెమరు²) చెమరుఁ గాకి.
గీ. చెంత వలఱెక్క చూపెను జెమరుఁబోతు, ముని పతికి నంత కంతకు ముదము వొదల. తపతీ. 5. 15.

చెమరుచు(ర్చు) – చెమరించు. అ. క్రి. (√ చెమరు¹)

స్విన్నమగు; చెమ్మగిల్లు.

ఉ. దిగ్గన వచ్చె శంకరుఁడు దెప్పరమైన వడిం జెమర్చుచున్. హర. 1. 21.

ఉ. ... అనియెన్ గలభాషిణి మే చెమర్పఁగా ... కళా. 3. 80.

సీ. గండస్థలీ చంద్రకాంతముల్ విధు దర్శనంబున స్రవియించె నాఁ జెమర్ప. దశా. 2. 259.

ఉదా : క్రొత్త కుండలో నీరు పోసినఁ జెమర్చును.

చెమికలు వి. బ. నేయునపుడు తెగిన నూలు అదికెడు నూలి తునుకలు (వృత్తియందు ఏకవచనాంతము. శ. ర.).

గీ. గంప డొల్ల కళాసంబు కదురు చెమిక, నూలు రాట్నంబు జాలంబు గ్రాలుగోడ, వఱల నా శుభభద్రు నివాసభూమి, యప్పురంబున సంతతం బొప్పుచుండు. హంస. 2. 11. (శ. ర. పా. 'చెమికె' ముద్రి.).

చెమికె వి. వస్త్రము నేసిన నూలికంటె భిన్నజాతి నూలితో నేసిన బట్టయంచు (బ్రౌ.).

ద్వి. గొడుగులు గుదియలు గోక జల్లెడలు, వద్దు మొగంబులు వలిపెంపుఁ జెమికె, బద్దెలఁ గూర్చిన పచ్చడంబులును. పండితా. పర్వ. 344 పు. (చెముక. ముద్రి.).

చెముడు వి. సింహుండము (వృ. వి., శ. ర., చి. ని., వా.).

సీ. చెము డన జెము డనఁ జెలఁగు సింహుండము ... ఆం. భా. 2. 56. ('జెము డన జము డనఁ జెలఁగు సింహుండము' అని బ్రౌ. ప్రాఁత, వ్రాఁత ప్రతుల పా.).

చెమ్మ వి. తడి, ఆర్ద్రత; ఊట.

ఉ. ... చం, చజ్జరతాహి కంచుకము చాయ మడుంగుల నొత్తెఁ జెమ్మనీ, రుజ్జగిలన్ వహించె మెయి నూఁదినఁ బాఱు దుకూల చేలముల్. మనుచ. 5. 57.

ద్వి. క్రమ్మిన జడలలోఁ గాఁపున్న గంగ, చెమ్మ నా నుదుటను జెమ టుబ్బుచుండ. రం. రా. బాల. 77 పు. 26 పం.

మ. అనినం జిత్తము జల్లనన్ సొరుఁగు నయ్యంభోజపత్త్రాక్షి లో, చన గోళంబులఁ జెమ్మలై చిలుపలై జాలై తరంగంబులై, చనుదోయిం గొన బౌ కురంగ మద చర్చల్ జాఱిపో నొక్క యొ,డ్డున బాష్పాంబు ఝరంబు లుప్పతిలెఁ బోటుం బాటుగా నెంతయున్. మనుచ. 3. 136. (బ్రౌ. పా - 'చిమ్మలై' శ. ర., చి. ని., ముద్రి. పా.).

విణ. తడియైనది, ఆర్ద్రము.

ఉ. ... రోయు జి,డ్డంచు జవాది ధూపితమ యందుట తక్క విదుర్చుఁ బూవుఁ జె,మ్మంచు జిలుంగె తక్కనగు యౌవత మొత్తు నటంచు నన్యమున్. ఆము. 1. 61.

జ : చెమ్మగించు, చెమ్మగిల్లు, చెమ్మయుఱుకు.

చెమ్మగించు స. క్రి. (√ చెమ్మ) చెమ్మగిల్లఁ జేయు, తడిచేయు.

కం. అని బాష్పవారి ధార, ల్గనుదోయిం జెమ్మగింపఁగా నలుదిక్కుల్, గనుగొనుచు వితాకుఁడనై, చన నేరక యుంటి నన్నిశాసమయమునన్. వేం పంచ. 3. 103., 1. 117.

చెమ్మగిల్లు(లు) అ. క్రి. (√ చెమ్మ) తడి గలది యగు, ఆర్ద్రమగు; చెమటపోయు, స్విన్నమగు.

సీ. చేర్చుక్కగా నిడ్డ చిన్ని జాబిల్లి చే సిందూర తిలకంబు చెమ్మగిల్ల. మనుచ. 1. 50.

చం. ... చెమ్మగిలు చెక్కుల తేటలు ముద్దుమాటలున్ ...కల సీత చెయ్వున్, దగిలి విభుండు లోమఱచెఁ దత్సరసిన్ విహరింప వచ్చుటల్. ఉ. రా. 6. 92.

చెమ్మట – చెమట (√ చెమ్మరు).

కం. కట తటము లదరఁ గన్నులఁ, జిటచిట నిప్పులు చెదరఁ జిలుపచిలుప చె,మ్మట లొడలఁ గడలుకొన న,క్కుటిలునకు సుమిత్రి పిన్నకొడు కిట్లనియెన్. ఉ. రా. 7. 125., 6. 65.

ఉ. ... చెక్కులన్, జెమ్మట చెందఁ గంకణ మణిక్వణనం బిరవొంద వేలుపుం, గొమ్మ యొకర్తు శంకరునకుం దలయంటె ననేక భంగులన్. మృ. వి. 3. 44., కృ. శకుం. 3. 35.

చెమ్మయుఱుకు అ. క్రి. (చెమ్మ + ఉఱుకు) చెమ్మగిల్లు.

కం. బహుళ జల ప్లవమాన, ద్రుహిణాండము చెమ్మ యుఱికె రూక్షార్క విభా,రహితతఁ గాటుక పట్టెను ... మనుచ. 3. 18.

చెమ్మరించు – చెమరించు (√ చెమ్మరు). (చెమట కలది యగు; తడి కలది యగు, చెమ్మగిల్లు)

మ. తను వాద్యంతము చెమ్మరింప భయ గాద్గద్యంబు గాన్పింప ... ఉ. రా. 3. 288.

గీ. అదురుగడ గాఁగ నవ్విధం బందుఁ దెలిసి, బెగడి యేడ్చుచుఁ జేతులు పిసికికొనుచుఁ, జెమ్మరించుచు నో యమ్మచెల్ల యేమి, సేయుదు మె యంచు రత్నాంగి చెలులు మిగుల. సారంగ. 3. 40.

గీ. ...జాళువా ప,సిండి తపియించె నెలరాలు చెమ్మరించె. సమీర. 2. 88. (ఇట 'కరఁగినవి' అని భావము).

చెమ్మరు – చెమరు¹ (చూ. చెమ్మరించు).

జ : చెమ్మట, చెమ్మరించు.

చెయి – చెయ్యి, చే, చేయి, చై. వి. (√ చేయు? సం. శయః. క. కెయి) 1. హస్తము.

కం. చెయువుల సాకిరి కుజ్జఁడు, సెయిదోయి మొగిడ్చి రాచ సింగముతోడన్, దయివారు వేడ్క నిట్టు ల,నియె మల ద్రిమ్మరి కొలంపు నెల లల రారన్. అచ్చ. రా. యు. 273.

గీ. ... చెయిలోనఁ జెయి వేసి వనిత నగిన. దశా. 7. 1. 148., కళా. 1. 8.

2. తొండము.

సీ. గొప్పడుగు మెక మేన్గు చెయిగల మెకమ్మ ... వేంక. 91.

కం. తేరులుఁ జెయిగల మెకములు, వారువములు కాలరులును వావిరి గొలువన్. ... తరలి పోరికిఁ జనియెన్. అచ్చ. రా. యు. 362. (శ. ర. పా. – చెయిగల మెకము – ఏనుఁగు).

3. రెండు మూరల కొలఁది (శ. ర.).

4. సామర్థ్యము.

గీ. లటుల వాఁడదె పొచ్చని యాడుచుండ, మఱియొకఁడు వచ్చి వానిపైఁ గఱకరించి, యిదియె దొడ్డని పల్కెనే యీ గరాసు, నా చెయిని జూడు మటువెన్కఁ దోఁచు నీకు. పాల్వ. 6. 70.

చెయి చాఁచు–(ప్రతిగ్రహమునకై) చేయిచాఁచు.

చం. ...అ,బ్జసరుహమిత్త్ర వంశ్యుఁ డొక బిత్తరికై చెయిచాఁచెఁ గామినీ, వ్యసన పరాయణుం డెఱుఁ గునా నిజగౌరవ వైభవోన్నతిన్. సుద. 5. 156.

చెయిమించు– అధికుఁడగు.

గీ. తనకుఁ జెయిమించి నట్టిఁడు ధరణి లేని, ఘనుఁడు ... ననల విల్కాఁడు యుద్ధ సన్నద్ధుఁ డయ్యె. చిత్రభా. 2. 107.

చెయి మీఱు – చేతితో కొట్టు.

ఉ. తాలిమి తోడ నేఁ బిలిచి దండకు రమ్మని యాన వెట్టినన్, దేలఁగఁ జూచి దగ్గఱవు దీనన సందియ మయ్యె నాకు ...మేలముతోడఁ బిల్చి చెయిమీఱెద నంచునో వేంకటేశ్వరా. తాళ్లపాకవారి శృంగార పద్య శతకము. 103.

చెయిద(ద్య)ము – చెయిది. వి. (√ చేయు) పని, కృత్యము.

కం. ముని యేమి సేయు రుక్మిణి, గొనఁ గారణ మేమి ధూర్త గోపాలుఁడు చే,సిన చెయిద మేమి చెప్పుదు, మన మెరియదె ప్రాణమైన మగఁ డిట్లయినన్. పారి. 1. 86.

శా. ఈ రంగంబున వారు మీకు నెదురై యే మేని చెయ్దంబుమైఁ, జేరం జూతురు. ... హరి. పూ. 9. 55.

ఉ. ... శుక్రుఁ డుగ్రుఁడై, చిడిముడి పాటుతో నెదుటి శిష్యులఁ గన్గొని వింటిరే భయం, పడక మదీయపుత్త్రిఁ గని బల్మి రమించిన క్రించు చెయ్దముల్. ఉ. రా. 7. 336.

చెయిబిరుసు వి. ఒక విధమైన బాణసంచు.

వ. ... చెయి బిరుసులు చక్ర బిరుసులు పంచవన్నె బిరుసులు. ... హంస. 3. 28.

చెయి ది(ద్యి) – చెయిదము. వి. (√ చేయు. త. చెయిది) కృత్యము, పని.

ఆ. కర్ణు నగవు లోకగర్హితుం డగు దుస్స, సేను చెయిది కంటె శిఖియపోలె, నడరె నా మనంబు నతి దారుణ క్రియ, నేర్చుచున్నయది మహీధరుండ. భార.

ఆర. 1. 139.
తోటకము. సతతంబును శిష్యులు సద్వినయా
న్వితులై ప్రణమిల్లెడు వీరి పద, ద్వితయంబు గడుం
జెడఁ దిన్నవి సూ,చితె నక్కలు దైవము చెద్దిఁ
గటా. భార. స్త్రీ. 2. 121.

చెయువు (య్వు) – చైవు. వి. (√ చేయు – బ. చెయువులు, చెయువులు) కార్యము, పని; విలాస చేష్ట ; చేష్ట.
మ. చెయువు ల్సేయు తఱిన్ విధాతకరణిన్
జెన్నొందు· ... భాగ. 10 పూ. 195.
సీ. పలుకులఁ జెయ్వులఁ బాండవులకుఁ బ్రీతి గల
యట్ల యుండుదుఁ గాని. ... భార. ఆది. 8. 21.
కం. కళలంటి కరఁచి తన చె,య్వులఁ జొక్కెడు
తపసి మది చివుక్కురు మనఁగా. కళా. 3. 47.
గీ. మెఱయు చెయ్వుల రాగంబు మెయికొనంగ,
నెడఁద సొగయించు మాటల నెలమి మిగుల, నిన్ను
ననురక్తిఁ గొలుచు నన్నెలఁత లుండ, నీరసాకార
సైరంధ్రిఁ గోరఁ దగునె. భార. విరా. 2. 64.
కం. కడుఁ బెక్కువేలు దూపుల, వడిఁ గృష్ణార్జు
నుల సరథ వాహంబుగ నె,క్కుడు మదమునఁ
బొదివినఁ జె,య్వొడలి వెఱఁగుపడిరి వార లిద్దఱు
నధిపా. భార. కర్ణ. 2. 290.

చెయువుల సాకిరి–చైవుల సాకిరి. వి. (చెయువులు + సాకిరి) కర్మ సాక్షి, సూర్యుఁడు.
కం. చెయువుల సాకిరి కుట్టుఁడు, సెయిదోయి
మొగిడ్చి రాచసింగముతోడన్, దయివారు వేడ్క
నిట్టు ల,నియె ... అచ్చ. రా. యు. 273.

చెయ్యి – చెయి (√ చేయు ? క. కెయ్యి).

(హస్తము, చేయి.)

కం. చెయి యనఁ జైనాఁగఁ జెయ్యి చే నా హస్తా
హ్వాయము లగు ... అం. సం. మాన. 21.
ద్వి. తమ్ముఁడు చెయ్యూఁత తన తాల్మి కొసఁగఁ
గ్రమ్మిన వగ వానకాలంబు గడపి. రం. రా. కిష్కిం. 220 పా. (చెయ్యూఁత – హస్తావలంబము).

(తొండము)

కం. చెయ్యి గల మెకపు బారులఁ, బయ్యరవడి
గల్గు జక్కి పదుపుల నిడి తా, నెయ్యంబున వియ్యం
బుల, కయ్యొడఁ గడ లేని సొమ్ము లప్పన సేసెన్.
అచ్చ. రా. బాల. 195. (చెయ్యి గల మెకము – ఏనుఁగు).

చెర చెర – చెచ్చెర. క్రి. విశే. శీఘ్రముగా.
ఉదా : చెర చెర రమ్ము.
గీ. జఱజ అన దడద డనఁగఁ జెరచెర యన ...
శీఘ్రమా గిరీశ. ఆం. భా. 1. 65.

చెరప వి. చెక్కిలి, చెంప (బ్రౌ., చి. ని., శ. ర.).

చెర(ఱ)మ వి. ముక్కు పుటము, నాసా పుటము.
గీ. ... మఱియు నాసి, కా బిలంబుల మార్పులు
గడలుకొనఁగఁ, జెరమ లొక్కలావున నొత్తి చెవుల
లోనఁ, గూర్చి రుడికెడు తైలంపుఁ గుంభశతము,
భా. రా. యు. 861.
గీ. దుఃఖ మనియెడు చెఱువునఁ దొరుఁగు నలుఁగు,
లనఁగఁ గన్నీరు ధారలై యతిశయిల్లుఁ, బెరుఁగు
నడలునఁ దన ముకుఁ జెరమ లదర. భా. రా.
యు. 2332.
ద్వి. ముఖ మెట్టనై బొమముడిపాటు గదుర, శిఖ
వీడ బున ముక్కుఁ జెరమలు నిక్క. ద్వి. హరిశ్చ.
ఉ. 942 పం.
కం. పఱచు నొక కడితిఁ బతి ముకుఁ, జెఱమలకై
యేయఁ జిప్ప చినుఁగఁగ నది యు,క్కఱఁ గాఁడి
డుస్సి పాఱిన, నఱిముఱిఁ జూపరువు వాఱి యల్లటు
వడియెన్. మనుచ. 4. 45.

చెరలా(ర్లా)ట(ము)–చేరలాట, చెల్లాట. వి. (√చెరలాడు) చెరలాడుట.

(అధిక క్రీడ)

ద్వి. చిలుకలు పిల్లులు చెరలాటలాడుఁ, జిలువలును
నెమిళ్లుఁ జేరిక నుండు. ప్రభు. 4. 131 పా.
7 పం.
సీ. త్రుళ్లాట గొండ్లి నాఁ దోఁచును గ్రీడాఖ్య
యది మించఁ దగుఁ జెరలాట మనఁగ. ఆం. భా.
1. 140.
రగడ. అలముకొని పెంటిఁ జెరలాటములు గూట
ములుఁ, జలిపె నహి పక్షి మృగ ఝాటములుఁ గీట
ములు. రాఘవ. 2. 6.
సీ. లేళ్ల చెర్లాట రంజిల్లెడు హరులును హరులు
గోళ్లను గోఁక నలరు కరులు. కళా. 3. 10,

ఉ. ... దానవున్ ... ఎత్తి త్రిప్పి చెర్లాటము చూపి వీఁడు మొదలా మన కంచు బలుండు సంగరాఘాటము దాఁటవైచిన డిగంబడెఁ గ్రోశ యుగంబు చక్కటిన్. ఉ. హరి. 4. 269.

కం. దుర్లలితా తను విలసన, నిర్లజ్జస్వాంత కాంత నేరుపు మెఱయన్, జెర్లాట మాడు మోహము, లేర్లయి వర్తిల్ల నమ్మహీసురుతోడన్. పాండు. 3. 63.

చెరలా(ర్లా)డు – చేరలాడు, చెల్లాడు. అ. క్రి. (చెరలు + ఆడు) అధికముగా క్రీడించు; సంచరించు, తిరుగు.

ద్వి. పురములోపలనుండి పులుఁగులఁ బట్టి, చెరలాడుచును బోయి చిత్రాంగిఁ జూచి. ద్వి. శ. సా. 1. 46 పొ. 15 పం., యయా. 2. 35.

సీ. చెక్కుటద్దములపైఁ జెరలాడుఁ జెరలాడి శ్రవణావతంస మంజరులు ముట్టు. భీమ. 4. 140.

చం. అటు నిటుఁ జెంత వారు చెరలాడఁగఁ గందువ మాటలాడఁగా ... ఉ. రా. 1. 172.

2. వ్యాపించు.

వ. ... తరళతర చికుర నికరంబు లలిక ఫలకంబునఁ జెరలాడఁ దుఱిమిన విరులతో ... ఉ. రా. 6. 276.

(లాజహోమ ధూమము) సీ. చెక్కుటద్దములపైఁ జెరలాడు నప్పుడు కస్తూరికా పత్త్రముల బోలె. నైష. 6. 103.

చెరలు అ. క్రి. ఉత్సహించు.

ద్వి. చెరలుచు గోహత్య చేసిన యూర, మాలల యూ త్రాటి మాలల పచ్చి, మాలల మాటలు వోలునే వినఁగ. బస. పు. 7. 40 పం.

వి. ఉత్సాహము.

చెరలు కొట్టు – ఉత్సాహము చూపు.

వ. ... వసంత సారథి తిన్ననై యున్న క్రొన్నన మునికోలఁ గదల్చినం గెరలి చెరలు కొట్టుచు మిన్నులపైఁ బాఱు చిలుక వారువంబుల ... శ్రీరం. 2. 295.

చెరలు వొడుచు – చెరలు కొట్టు.

వ. ... పసులు వెసం దిరిగి మున్ను వివ్వచ్చుఁడు వచ్చిన జాడ గైకొని దక్షిణ దిశకుఁ జెరలు వొడుచుచుం దెరలంబాఱిన. భార. విరా. 4. 265. (ప్రాఁత ప్రతుల పా – 'చిఱ్ఱలు వొడుచు' చి. ని., శ. ర., ప్రాఁత ప్రతి పా. 'కెరలు వొడుచు', ముద్రి.).

జ : చెరలాట, చెరలాడు.

చెరవ(ము) వి. (సం. చరుః) వెడల్పు **మూతి** గల తామ్రాది పాత్రము.

గీ. ఇలఁ జెరవ **మూయ మూఁకుడు** గలదు గాక, నోరు **మూయంగ మూఁకు** డెందులను గలదె. సారంగ. 2. 249.

సీ. తామ్రాది భాండముల్ దనరు బిందె యనంగ విస్తృత తత్సంజ్ఞ వెలయుచుండుఁ, జెరవ యనంగను జెరవ మనంగను ... ఆం. భా. 2. 245.

చెరి వి. పుస్తము, వస్త్రము మట్టి కఱ్ఱ రత్నములు మొదలగు వానితో చేసెడి శిల్పము.

సీ పుస్తము చెరి యనఁ బోలుపొందు ... ఆం. భా. 2. 296.

చెరికి విణ. ధూర్తుఁడు.

సీ. చెడుగు గావరి నీచు చెరికి కేడ ములుచ బేరజమన ధూర్తు పేరు వెలయు. ఆం. భా. 3. 7.

చెరుగు స. క్రి. (బియ్యము లోనగు వానిని) చేటతో బాగుచేయు.

సీ. చేటఁ గైకొని యాళ్లు చెరుగెద నని పోవు దండు వొమ్మన్న సంతాపమందు. శుక. 2. 208.

గీ. మాగధాధమ బహుధాన్య మర్దనమున, కేను రోఁకలి గైకొంటి నిది నిజంబె, యింక మీలోన గట్టి పాల్లేరుపఱిచి, చెరుగఁ జక్రంబు చాలదే శ్రీహరికిని. దశా. 8. 60.

చెరువు¹ స. క్రి. (త. సెరుక్కు. క. సెర్కు)

1. గ్రుచ్చు; నాటు; పొడుచు.

చం. కరమున నున్న శూలమునఁ గ్రమ్మ మెఱుంగులు శత్రు సైన్య భీకరములుగా గజాశ్వ భట కాయములం గుదిగ్రుచ్చినట్లుగాఁ, జెరువుచు వచ్చు వానిఁ గురు సింహుఁడు సూచి ... భార. భీష్మ. 3. 108.

కం. కృతవర్మ యొడల సాత్యకి, శిత సాయకములు పదాఱు సెరివినఁ గోపోద్ధతి మెఱయఁగఁ బలు

తూపుల, నతఁ డాతని నుచ్చిపోవునట్లుగ నేసెన్. భార. ద్రో. 4. 15.

వ. ... అఱిముఱి విసరిన నోరవోయిన సురియం జెరివి యవలీలం గాలు బలంబులపైఁ బడి చక్కం జేయుచు ... భార. భీష్మ. 2. 71.

2. (పువ్వులు మొదలగునవి) సంఘటించు, తుఱుము.

సీ. పసిఁడి కెంజాయ నింపెసలారు జడముడిఁ జెరివిన మందార సురభి కుసుమ, మాలికపైఁ గ్రాలు లోలాళి పటలంబు పింఛాతపత్త్రంబు పేర్మిఁ దనకు, నొసఁగ ... హరి. ఉ. 3. 16.

సీ. రిక్కలో యివి కావు రే చామ తుఱుముపైఁ జెరివిన మల్లె క్రొవ్విరులు గాని. నైష 8. 161., ఉ. హరి. 5. 136., ఆం. శే. 34., ఆం. భా. 3. 132.

3. సవరించు.

ఆ. అచటఁ జెమటకోక యమరించి కుడిచేతఁ, గడిఁది డేగఁ బట్టి యెడమచేత, నెఱక లొయ్యఁ జక్కఁ జెరివి మో మీటించి, కాఁజు కక్కెరలను గదియవైచె. ద్వా. 1. 235.

వి. దోఁపుడు, సందులలో చొనిపెడు ఆకులు మొదలగు పదార్థము.

వ. ... మలయానిలంబు మలయు పలుచని రావులకు వలయు చెరువులు సెరివి ... ఉ. హరి. 5. 136.

చెరువు²(ర్వు) – చెరువు. వి. (సం. సరః) తటాకము, కొలను (శ. ర.).

రగడ. ఎన్నికగ వాసించె నిరువులును బొరువులును, జిన్ని చెందొవలచేఁ జెరువులును దొరువులును. రాఘవ. 2. 6.

జ : చెరువు కోడి.

చెరువు కోడి వి. (చెరువు² + కోడి) నీటి కోడి.

సీ. బరతము కోకిల పసిరిక తంగేడు గోరవంక జక్కవ చెరువుకోడి. హంస. 3. 12.

చెఱ వి. (సం. చారః. క. సెఱె. త. చిఱై) 1. కారాగృహము, చెఱసాల.

కం. నఱకుట యర్థముఁ గొనుటయుఁ, జెఱ నునుచుట కట్టి యడిచి చేట్పాటొందం, బఱచుట మొదలుగఁ గల పలు, దెఱఁగులఁ దగవు మెయి నడచు ధీర విచారా. భార. శాం. 2. 376.

గీ. పట్టి యాతనిఁ జెఱఁ బెట్టి పాండవులకు, దిగులు పుట్టింతము ... భార. ఉద్యో. 3. 390.

2. చెఱలో పడినది, బంది.

గీ. ... చెఱ యనఁగఁ బ్రగ్రహంబు దనరు. ఆం. భా. 2. 225.

3. నిర్బంధము; దాస్యము; బాధ, వెత.

ఉ. నీ చెఱఁ బాసి పోయి రజనీచర చక్రి భజింప... ఆము. 6. 45.

చం. ... ఉదగ్ర యోధులన్, బఱిపఱిచేసి వేలుపుల పాలి సుధాధన మీవు దెచ్చి వే,చెఱ యుడిగించి తల్లికిఁ బ్రసిద్ధిగఁ జూపవె పుత్ర కృత్యముల్. హరి. ఉ. 8. 47.

సీ. చెఱకుఁబా లొదవు వాతెఱ యానిచోఁ గంతు చెఱకుఁ బాలౌదునే చిగురుఁబోణి. విజ. వి. 2. 194.

జ:చెఱ గొను, చెఱ దెచ్చు, చెఱ పట్టు, చెఱ పోవు, చెఱలు గొను, చెఱలు దెచ్చు, చెఱలు పట్టు, చెఱ వడు, చెఱసాల.

చెఱఁగు వి. (క. సెఱంగు) 1. (వస్త్రము యొక్క) అంచలము, కొంగు.

గీ అవని గంపింప లలిత పీతాంబరంబు, చెఱఁగు దూలఁ జక్రాంశులు దుఱఁగలింప. భార. భీష్మ. 2. 155.

చం. అవికయుఁ బట్టుపుట్టము చెఱంగు మఱుంగయి యున్కిఁ జేసి ... నైష. 6. 131.

గీ. అంశుకాంతంబు చెఱఁగు కొం గనఁగ వెలయు. ఆం. భా. 2. 152.

2. అంచు, అంతము, కొన.

వ. ... మంగళాభరణంబులం గీలింపబడిన యింద్రనీలంబుల మెఱుంగుల చెఱంగులు పౌరాంగనాపాంగ దృక్తరంగంబుల నాలింగనంబు సేయు ... నైష. 6. 80.

చం. పుడమి చెఱంగు లెత్తి యిట బోరగిలం బడఁ ద్రిప్పివైతు మో. రామా. 7. 54.

3. వస్త్రము; వస్త్రభేదము.

సీ. ... చెఱఁగు ముట్ట దనుచుఁ జెందు మఱపు·

... గీ. ... ముసలి ... మల్లావనీపాలు కీర్తికన్య. చంద్రి. 1. 65. (చెఱఁగు - వస్త్రము. వ్యాఖ్య).

సీ. ... చెఱఁగులు సామంత విధులును గావులు దసిలీలు ఖండసరులు. ... గీ. ... మొదలుగాఁగల్గు చీరలు. ... ధనా. 3. 38.

4. దిక్కు, వైపు ; భాగము.

కం. నాలుగు చెఱఁగుల నేలయుఁ, బాలింపుం డనుచు నగ్రభవులను బంచెన్. భాగ. 9. 585.

గీ. నేల నాలుగు చెఱఁగుల నృపుల కొలువు,లందు నేను వర్తించితి నవనినాథ. భార. విరా. 2. 7.

వ. ... డెబ్బది రెండు నియోగంబుల వారలు నలు చెఱఁగుల గొలిచి రాన్. ప్రబంధ. 78.

ఆ. బలభరంబుచేత భారత వర్షంపు, టుర్వి చెఱఁగు మోచి యున్న దిక్కు, పడగ లొఱఁగి శేషఫణి కగ్రభాగంబు, మలఁక చుట్ట కంటసిలఁగఁ బడియె. రామా. 7. 32. (చి. ని. పా.).

జ : చెఱఁగు మాయు.

చెఱఁగు మాయు అ. క్రి. (చెఱఁగు + మాయు) - వస్త్రము మాసిన దగు—ముట్టగు,ఋతుమతి యగు.

గీ. చెఱఁగు మాసిన మూన్నాళ్లు సిగ్గుతోడఁ, బతి విలోకన మార్గంబు పరిహరించి. కాశీ. 2. 72.

గీ. జిగురుకొన్న రజస్ఫూర్తిఁ జెఱఁగు మాసి, జలద కుంభోదకంబున జల కమాడి, మలయ జాచ్ఛ పయోధర మండల లగు, దిగ్వనువులందు శుచిఁ బ్రవర్తించె నినుఁడు కాశీ. 3. 21., సాం. ని. మాన 28.

చెఱకడము వి. (చెఱకు + అడము.) బెల్లము, గుడము.

సీ. వడిఁ బెట్టిలోఁ జెఱకడము సాఁబా లూన్పఁ జెలఁగు సంబారంపుఁ జింతపండు. ఆము. 2. 97. (శ. ర. పా. 'జీరగుడము' అని ముద్రి, వ్రాఁత ప్రతి పాఠములు).

చెఱకు వి. (క. చెరుకు) 1. ఇక్షువు (వృ వి.).

గీ. ... ఇంచు చెఱ కనఁ దనరును నిక్షుసంజ్ఞ. ఆం. భా. 2. 74.

కం. చెఱ కొకటి గలుగఁగా మరు, చెఱకున్ లోనైతి మనుచుఁ జెఱకుల గమి నే,తఱిఁ గలు గానుఁగు లాడుదు, రెఱిఁగి ప్రబల్ సుగుణుల న్నరేంద్రుని వీటన్. రామా. 1. 127.

2. కట్టె (ఈ యర్థమున నిది 'వంట' శబ్దపూర్వక ముగానే కనఁబడుచున్నది – చూ. వంట చెఱకు).

జ : చెఱకడము, చెఱకుఁ గోల, చెఱకుఁ దీఁగె, చెఱకు పందెము, చెఱకు పాలు, చెఱకు విలుకాఁడు.

చెఱకుఁగోల వి. (చెఱకు + కోల) ఇక్షు దండము, చెఱకు గడ.

వ. ... చెఱకుంగోలలు గొని. ... హర. 1. 19.

ఆ. మఱియు నట్టి దుష్టమానవుఁ గింకరుల్, విఱిచి చెఱకుఁగోల విఱిచినట్లు, బాధపెట్టుచుండఁ బడి మూర్ఛఁ జెందుచు, మొఱలు వెట్టుచుండు భూప వర్య. భాగ. 5. 2. 144.

ఇట్లే : చెఱకుఁగఱ్ఱ మొ.

చెఱకుఁ దీఁగె – చెఱకుఁగోల (చెఱకు + తీఁగె)

కం. చేగానుఁ గాడు చెఱకుం, దీఁగె రసంబునఁ బురారిఁ దేల్పక కుడువన్. హర. 1. 18.

చెఱుకు(ల)పందెము వి. (√ చెఱకు) పందెము వేసి కొని చెఱకుఁ గఱ్ఱలను విఱుచు ఆట, బాలక్రీడా విశేషము·

గీ. పికిలి పిట్టలఁ గొట్లాటఁ బెట్టి చూచు, దిట్టతన మునఁ జెఱకు పందెంబు లాడు. కువల. 5. 9.

సీ, వామన గుంటలు వడిఁ గుప్పిగంతులు చెఱకుల పందెముల్ చిమ్మఱాయి. హంస, 3. 146.

చెఱకు పాలు వి. (చెఱకు + పాలు) ఇక్షు రసము.

సీ. విరివియై చెఱకుపాల్ వెల్లువ వాఱెడి క్రమ మున నాలాప గతులు వెలయ· ఉ. రా. 7. 164.

చెఱకు విలుకా(ల్కా)ఁడు వి. (చెఱకు) ఇక్షు ధన్వుఁడు, మన్మథుఁడు.

గీ. చెఱకు విలుకాఁ డురంబను మెఱుఁగుసాన, పైని మొనయిడు కాంచనాంబకము రేఖ, యనఁగఁ జూపట్టె జలధి కన్యా లలామ, పద్మనాభుని ఘన. భుజాభ్యంతరమున. దశా. 2. 282.

సీ. ఎబ్బెటికము లేక యేలుచు నున్నాఁడు చెఱకు విల్కానికిఁ జిక్కినాఁడు. ఉ. రా. 6. 200.

ఇట్లే : చెఱకు విల్తుఁడు.

సీ. అంగన నీ భర్త యఖిలేశతకుఁ దగుఁ జెలి నీకు వశి యగుఁ జెఱకు విల్తుఁ,డు...ఉ. రా. 3. 107.

చెఱ గొను స. క్రి. (చెఱ+కొను) చెఱ పట్టుకొను.

గీ. నన్నుఁ జెఱగొని గంధర్వనాయకుండు, నెగసె దివమునకు ... భార. అర. 6. 9.

చం. ... ఊచి చూచినన్, విఱుగునె మేరు భూధరము వెంగలివై రఘురామ భామినిం, జెఱగొని పోవఁ జూచెదవు చెచ్చెర నిప్పుడ యోరి నీచ ... భా. రా. అర. 2. 121, 107.

సీ. ... సురకన్యల వినుత రూప, యౌవన గర్వితలగు వారి నెనిమిది వేలను జెఱగొని. ... హరి. ఉ. 4. 43.

ద్వి. చెఱగొని లంకకు శ్రీరాముదేవి, నుఱకగైకొని పోవుచున్నవాఁడసురి. రం. రా. కిష్కిం. 2332 పా. 18 పం.

చెఱచెఱ లాఁడు అ. క్రి. (చెఱచెఱలు+ఆడు) కోపముచే మండు.

ఉదా : వాని ముఖము చెఱచెఱ లాఁడుచున్నది (శ. ర.).

చెఱ దెచ్చు స. క్రి. (చెఱ + తెచ్చు) బందిగాఁ దెచ్చు.

ఉ. ... ధరాతనూజుఁడు, స్థిత శక్తిఁ దొల్లి చెఱదెచ్చిన వారిఁ బదాఱువేల ధాత్రీజన మాన్యలన్ ... భాగ. 10 ఉ. 209.

చెఱ ప(వ)ట్టు – చెఱగొను (చెఱ + పట్టు)

ఉ. పాపపు రక్కసుండు చెఱపట్టె నటంచుఁ దలంతు మెప్పుడున్, బాపుఁడె వాని ధర్మమునఁ బద్మదళాక్షుని గంటి సుమ్మ. ... భాగ. 10 ఉ. 209.

సీ. శతమన్యుఁ జెఱపట్టఁ జాలిరే పగవార లని తపోలోకంబు మునులు బొగడ. ఉ. రా. 5. 6.

సీ. అమరుల యూలువుటాండ్రను జెఱ పట్టితి ... భార. అర. 7. 61.

చెఱపన చేట విశే. (√ చెఱుపు) 1. నాశకుఁడు.

కం. అలిమించి చొచ్చినిల్లటు, చెఱిచితి విఁకఁ బుట్టినిల్లు చెఱిచెద ననియే, పఱతెంచితి రెండిండ్లకుఁ జెఱపన చేట వయి తేమి చేసెడి దనుచున్. జై. భా. 4. 69.

వ. ... శాస్త్రంపుఁ బల్ల అప్పులు శరీరసుఖంబులకుం జెఱపన చేటలు గాని నిజంబులు గావు.... ప్రబోధ. 3. 2., హంస. 5. 113.

2. జాల్ముఁడు, ఆలోచింపక చేయువాఁడు.

సీ. వఱలు జాల్ముఁడు చెఱపన చేట యనఁగను ... ఆం. భా. 3. 6.

చెఱ పో(వో)వు అ. క్రి. (చెఱ+పోవు) నిర్బంధము చేత పట్టువడు.

వ. ... సైంధవుచేతం బాంచాలి చెఱపోయె నని పలుకుచుఁ బెల్లేడ్చిన నింద్రసేనుం డిట్లనియె ... భార. అర. 6. 196.

చం. చెడుగులు రావణాసురునిచేఁ జెఱవోయిన కాంతఁ దెచ్చి యే,లెడు నని తన్నుఁ బల్కిన ... ఉ. రా. 6. 318.

చెఱలు గొను స. క్రి. (చెఱలు+కొను) చెఱలు పట్టు.

సీ. ఆకతాయలు మూఁకలై దేశ మంతయుఁ జెఱచి పుణ్యస్త్రీలఁ జెఱలు గొనిరి. వి. పు. 2. 123.

చెఱలు దెచ్చు స. క్రి. (చెఱలు + తెచ్చు) ఖైదీలుగా తెచ్చు.

వ. ... సమస్త వస్తువులం జూఱగొని యశేష పురుషులం బరిభవించి సముచిత రూప విభవాభిరామలగు రామలం జెఱలుదెచ్చి యొప్పింప ... హరి. ఉ. 4. 45.

చెఱలు పట్టు స. క్రి. (చెఱలు+పట్టు) చెఱలు దెచ్చు.

సీ. తొలివేల్పు దొరను నన్ గొలువ రారే లంచుఁ దెఱగంటి తెఱవలఁ జెఱలు పట్టు. సమీర. 1. 150.

చెఱపడు అ. క్రి. (చెఱ + పడు) చెఱపోవు, బందియగు.

గీ. అసురపతిచేతఁ జెఱపడి యార్తితోడ, నేక వేణీధరలు నియతేంద్రియలును, నై నిజాభిజాత్యముఁ గాంచి యాత్మ దర్శనంబ కోరుచుండఁగఁ బద్మనాభుఁ డచట. హరి. ఉ. 4. 179.

కం. ఖలుచేఁ జెఱవడి భీతిం, గలఁగెడు సీతఁ గని ... భా. రా. అర. 2. 163. (శ. ర. పా.).

చెఱసాల వి. (చెఱ + సాల) కారాగృహము, చెఱ.

కం. చెఱసాలలందుఁ జెలిఁ బల్మఱు నారసి కనఁగ

లేక మదిఁ దలఁ కెలయన్. అచ్చ. రా. సుం. 18. ఆం. భా. 2. 226.

చెఱి – చెఱు (శ. ర., చి. ని.).

వ. ... అంతం జేదిపతి యగు ధృష్టకేతు డును జరాసంధ నందనుం డగు సహదేవుండును జెఱి యొక యక్షోహిణితోడం జనుదెంచిరి ... భార. ఉద్యో. 1. 219. (చి. ని. పా.).

ద్వి. తఱిమి యొక్కుమ్మడిఁ దారుని గ్రథనుఁ, జెఱి మూఁట సాయకాశీతి న గదుని. రం. రా. యు. 484 పొ. 10 పం.

చెఱు – చెఱి. అవ్య. 1. ఒక్కొక్కనికి; ఒక్కొక్క దానికి.

ఉ. ... మఱి యందఱకుం జెఱు వేయి సేసి విస్తార యశుండు ధేనువుల ధర్మవిధిన్ మణి ముద్రికాద్యలంకార దుకూల పుష్పఫల గంధ యుతంబుగ నిచ్చి లీలతోన్. భార. సభా. 1. 14., ఆది. 7. 50.

ఉ. ... చెఱు సగంబుగ నొక్క యొడ ల్ధరించు సత్ప్రేమపు దంపతుల్ ... ప్రభా. 1. 1.

చెఱుత – చెఱి (శ. ర. – 'పరస్పరము' బ్రౌ.).

చెఱుచు(ర్చు), **చెఱచు** స. క్రి. (√ చెడు) చెడ జేయు.

(నశింపఁజేయు)

ఆ. అట్టి యెఱుక జనుల కాక్షణ మాత్రన, చెఱుచు మద్యసేవ సేయ నగునె. భార. ఆది. 3. 150.

(వ్యర్థము చేయు)

వ. ... అయిన మీ వచనంబులు చెఱపం జాల నా నేర్చిన విధంబున సుధారసంబు వడ్డించెద ... హర. 6. 115.

(చంపు)

సీ. తొల్లి యిచ్చటన యా దూరదృష్టియును దూరశ్రవణము నిద్దురాత్మకుడు, సాధించి నాఁడె తత్సాధన కెందఱెందఱ కుత్తుకలు గోసి చెఱిచె నొక్కొ. కళా. 3. 102.

(– పరస్త్రీని - రమించు)

కం. అతని పొరుగింటి యంగన, యతిశయ సౌందర్య దాని యధిపతి శస్త్రాన్వితుఁ డుగ్రుం డనైనను, ధృతి దానిం జెఱపఁ గోర్కి తీఁగలు సాఁగన్. కేయూర. 2. 21.

మ. ... కోడల నట చున్ జాలఁ బ్రార్థించినన్, వినఁ డద్దుష్టుఁడు బల్మిఁ బట్టి చెఱిచెన్ వేమాట లిం కేటికిన్. ఉ. రా. 4. 229.

(పోఁగొట్టు)

వ. పలుకఁబడిన మారేడు పండ్ల గారాముఁ జెఱచు గబ్బి గుబ్బలును ... హర. 3. 23. (ఇట ఔపమ్య వాచకము).

(నష్టము చేయు)

ఆ. ఫల శలాటు లురుల నళులకై తమ కూడు, చెఱుప మాపు లంటి చెలువపిండు, మగుడ ననలు నింప మొగముఁ గన్నులు నెఱ్ఱ, వాఱె మిగుల శాక పైకములకు. ఆము. 5. 127.

(ధ్వంసము చేయు)

ద్వి. యజ్ఞేశుఁ డేని క్రియాదక్ష దక్షు, యజ్ఞ మేటికిఁ జెర్చె ... పండితా. వాద. 205 పొ.

(భంగపఱుచు)

సీ. ... శరద్వంతుం డను మహాత్ముఁడు...తపము,
ఆ. సేయుచున్న దివిజ నాయకుఁ డతిభీతి, నెఱిఁగి వాని తపము జెఱుపఁ బనిచె, జలజ నయనఁ దరుణి జలపది యనియెడు, దాని ... భార. ఆది. 5. 185.

చెఱుపరి విణ. (√ చెఱుపు – త. సెఱుప్పవర్) పాడు చేయువాఁడు.

గీ. తొలుత జగ మొంటిఁ జని మంటఁ గలుపు నీకుఁ, గొంప చెఱుపరి పొరుగును గూడె నిపుడు ... సమీర. చంద్రా. 5. 108. (కొంప చెఱుపరి :- అగ్ని అని భావము).

చెఱు(ఱ)పు స. క్రి. (√ చెడు) చెఱచు.

(తుడుచు)

ఉదా : పిల్లవాఁడు పలకమీఁది యక్షరములు చెఱిపెను.

వి. కీడు; పని చెఱుపు, విఘ్నము.

ఉదా : భగవంతుని నమ్మిన వానికి చెఱుపు రాదు.

గీ. రక్కసుల ఱేఁడ నీ కిటుల్ స్రుక్క నేల, దురము లోపల మార్తురఁ దొడరి గెలుచు, జాడ

లెన్నని గల వెద జంకు మాలి, చెఱుపు దొరలని ప్రేలిమి సేయు మొకటి. అచ్చ. రా. యు. 435.

చెఱువు — చెరువు^{2}. వి. (క. కెఱె) తటాకము' కొలను.

చం. చెఱు వొకరుండు కట్టిన విశేషపు లాభము లేక యున్నచో, నెఱయఁగ వేఱొకండు తన నేర్పునఁ గట్టఁ దలంచె నేనియుం, జెఱు వొగిఁ గట్టి నాతనికిఁ జెప్పి యొడంబడఁ గట్టు టొప్పు... విజ్ఞా. వ్యవ. 150.

కం. చెఱువునడు మవిసినను బెను,వెఱ మెకములు సెదరినను వివేకనిధీ యు,క్కఱి బహుళ సైన్య మఱిముఱిఁ, బఱచిన నాఁగంగ రాదు బలియుర కైనన్. భార. శాం. 3. 16.

గీ. చెఱు వనంగఁ దటాకంబు గొఱలుచుండు. ఆం. భా. 1. 162.

చెలంతు వి. ఉత్సాహము.

ఉ. హాలిఁ గపోల పాలికల నందము గుల్కు జవాదిపై మహీ,పాలుని వీక్షణ భ్రమర పంక్తులు గంతులిడున్ జెలంతులన్. కృ. శకుం. 2. 20.

(వ్యవ.) ఆ పిల్లవానికి అది చెలంతు గాని కోపము గాదు.

చెలఁగించు స. క్రి. (√ చెలఁగు) చెలఁగఁజేయు.

(విజృంభింపఁజేయు)

వ. ... ఇవ్విధంబున నయ్యిరువురుం బ్రళయ కాలానలార్చుల విధంబునం జెరి సింహనాదంబులు చెలంగించి పాయని మచ్చరంబులం గలయుచును ... మై. 2. 87.

(కలుగఁజేయు)

సీ. చెలఁగి గళధ్వను ల్చెలఁగించి చెలఁగించి నిద్దంపుఁ బొక్కిలి నివిరి నివిరి. అని. 2. 91.

(సంతోషింపఁజేయు)

గీ. తెలుపకయ తెల్పి కడు నేర్పు తేటపడఁగ, నలరు బొంకులఁ జెలఁగించి యఖిల కమన,పాళిఁ దమ దండకై యాసపడఁగఁ జేసి, విరులు విల్తుడు కుసుమ లావికలు వీట. చంద్రి. 1. 105., ద్వి. పరమ. 7. 580 పా.

చెలఁగు(ల్గు) అ. క్రి. 1. ఉత్సహించు.

ఆ. చెలఁగి చెలఁగి మలఁగి మలఁగి యల్లల్లన, క్రాలి క్రాలి బిట్టు తూలి తూలి, సమదవృత్తిఁ గేలి సలిపెఁ జకోర చ,యంబు చదలు దమ మయంబు గాఁగ. నిర్వ. 6. 48.

గీ. చెలఁగి యుల్లేము చేసిన సేఁత లెల్ల, ముని తపో భంగ మొనరంచు ననువు దక్కి, యప్రయోజన చతురంబులై తనర్చె. విక్ర. 2. 250., ,భీమ. 5. 196.

2. విజృంభించు.

కం. జననాథులపైఁ బెల్లే,సిన వారలు నొక్క పెట్ట చెలఁగి ముకుందా,ర్జునులఁ బటు బాణవర్షం,బున ముంచిన నార్చె నీదు పుత్రబలంబుల్. భార. భీష్మ. 3. 13.

చం. తికమక గాఁగఁ జేసి నలుదిక్కుల నార్భటి సేయు సారమే, యకములఁ జెల్గి గొట్టి నుఱు మాడుచు నొక్క వరాహ మేఁగె. ... సారంగ. 1. 94.

3. వికసించు.

సీ. ఆ రాజదర్శనం బబ్బక యుండిన నయనోత్పలంబు లేక్రియఁ జెలంగు. రసిక. 5. 14.

4. వ్యాపించు.

కం. జైమిని ముని తా నేర్చిన, సామమునకు బహు సహస్ర శాఖలు గలుగం,గా మున్నొనర్చ శిష్యు ల,చే మూఁడు జగంబులందుఁ జెలఁగఁగఁ జేసెన్. వి. పు. 3. 95.

5. శబ్దించు, మ్రోయు; ప్రతిధ్వనించు.

ఉ. ... మృదం, గానక దుందుభుల్ సెలఁగ ... భార. ఆది. 8. 217.

వ. ... పంచ మహా వాద్యంబులు చెలంగె ... కాశీ. 7. 220.

(తారకాసురుఁడు) స్రగ్ధర ... దేవత ల్వొంగి. యార్వన్, గుతలం బల్లాడఁగా దిక్కులు సెలఁగ వడిం గూలె. ... కు. సం. 12. 969.

6. బొబ్బరించు, ఆర్చు, సింహనాదము చేయు.

చం. కనుఁగొని యర్ధచంద్ర విశిఖం బడరించినఁ గర్ణసూతి ము,త్తునియలు సేయుచుం జెలఁగ ... జై. భా. 7. 32.

శా. ... రాజేంద్రుఁడున్, మగ్నుండౌట నదృశ్యుఁడై

చనియె నానా దైత్య సంఘాత ము,ద్విగ్నం బయ్యె సుధాశను ల్సెలఁగి రుద్వేల ప్రమోదంబునన్. దశా. 2. 396.

7. సంతోషించు.

చం. కలిమియు లేమియున్ సతము గావవి చెందినచోఁ జెలంగుచున్, గలఁగుచు నున్కి ధీరుల ప్రకారమె. ... భార. అర. 7. 193.

కం. చెలఁగరు కలఁగరు సాధులు, మిళితము లయి పరులవలన మేలుం గీడున్, నెలకొనిన నైన ... భాగ. 1. 487.

8. ప్రకాశించు.

సీ. జలదంబుపైఁ గ్రొత్త తళుకిచ్చు సాంధ్యరాగము లేవఁ బీతాంబరము చెలంగ. విప్ర. 4. 55.

చం.... చందమామ కడు నింగిఁ జెలంగి మెలంగె నెంతయున్. రామా. 2. 95.

9. ఒప్పు.

సీ. వెలసెఁ దనరెఁ దగెఁ జెలఁగెఁ జెలంగెను బెడఁగెను ...అనంగ నొప్పె న న్మాటగాఁ జెప్పఁబడును. ఆం. భా. 3. 83.

సీ. పసిఁడిగ్రాఁత చెలంగు మిసిమి దోఁపఁ జెలంగు నరుణాంశు కోత్తరీయంబుతోడ. మనుచ. 3. 71.

10. ఉండు.

ఉ. ... పాఱ కిట్లున్నగతిం జెలంగు మని యుద్ధవిశారదుఁడై మురారి తాఁ, జెన్నొదవన్ సుదర్శనముఁ జేత ధరించెఁ బ్రయోగకాంక్షతోన్. ఉ. హరి. 6. 213.

ఆ. మనువు మనువు మాని మనువు వచ్చినదాఁక, నంబురాసు లేకమై చెలంగు. వి. పు. 1. 69.

11, కలుగు.

సీ. లంక సొచ్చితి మంచు పలుకాంచములు సెల్లఁ గలవరించుచు నిట్టు తెలియువాఁడు. భా. రా. యు. 276.

జ ; చెలఁగించు, చెలరేఁగు.

చెలఁది – చెలగము. వి. (త. సిలంది. క. చిలన్ని). సాలెపురుగు, లూత.

సీ. ... జాలకాఁడు చెలఁది సన్నపిల్లి, పాదొట్టనఁగ లూత పరఁగు. ... ఆం. భా. 2. 87.

శా. గౌరీశుండు చెలందిఁ బాము గజమున్ గైవల్య సామ్రాజ్యల,క్ష్మి రూపం బగు తన్నుఁ గూర్చుకొనఁగా శ్రీకాళహస్తీశ్వరుం,డై రాజిల్లె. ... కాళ. 2. 99.

ద్వి. శివదేవుపై నొక్క చెలఁది ప్రాఁకుడును, శివ శివ ప్రేలునో శివునకు ననుచు. బస. పు. 3. 289 పం.

చెలఁదిపుర్వు – సాలెపురుగు.

సీ. నులిగొన్న చెలఁది పుర్వుల నూలిపళ్లు నా నమరెడు ముడుత కన్బొమల వలన. కళా. 3. 83.

చెలఁది నేఁతమూట – సాలెపురుగు నేతతోఁ గట్టిన మూట (ఇది అస్థిర పదార్థములకు ఉపమానము).

ఆ. ఊఁతనీరు చెలఁది నేఁతమూటాయిటి, దూది యొండపసుపు దొఱ్ఱి యక్క,రంబు మేను దీని రహిఁ బుణ్య మమ్ముట, కప్పురంబు వెట్టి యుప్పుగొనుట. ఆము. 6. 62.

జ : చెలఁది తెర.

చెలఁది తెర వి. (చెలఁది + తెర) సాలెపురుగు నేసిన నేఁత, సాలె పట్టు.

కం. నెలపూఁదాలుపు మన పూ,జలు మెచ్చునె యని మదిన్ విచారింపకు చీ,కిలి మాకిలిగా నల్లిన, చెలఁది తెరల్ చూచి సంతసించుట లేదే. సారంగ. 1. 15.

చెలక – చెలిక (ప్రా., వా.).

చెలగము – చెలఁది వి. (సం. శలాటః) సాలె పురుగు (శ. ర.).

చెలమ వి. నీరు ఊరుటకు త్రవ్విన గోయి, కూపకము.

సీ. కుండికాసలిలంబు గుల్యా ప్రపూరంబు సెలయేటి పాథస్సు చెలమనీరు. కాశీ. 3. 224.

ద్వి. వెలయాలుఁ జెలమయు వీథియు వనముఁ, జలపందిరియు సర్వ జనులకు సమము. రం. రా. ఉ. 71 పొ. 17 పం.

సీ. ... చెలమ నా నుపకూప మలరుచుండు. ఆం. భా. 1. 162.

చెలయు – సెలయు (శ. ర.).

చెలరేఁగు అ. క్రి. (చెలఁగి + రేఁగు – 'చెలఁగి+రేఁగు' అని శ. ర.) మిక్కిలి రేఁగు.

(ఉత్సహించు)

కం. అనుచుఁ జెలరేఁగి మంత్రులు, గొనియాడుచు నుండిరి. ... సారంగ. 1. 32.

గీ. బాలికలతోడఁ జెలరేఁగి బంతులాడు. భాగ, 10. పూ. 1688.

(విజృంభించు)

కం. చెలరేఁగి యిట్టు లెల్లెడఁ గలయం ద్రిమ్మరుచుఁ జాల గాసి యొనర్పం, దలఁకి ప్రజలెల్ల నపుడ,గ్గలమగు కడంగండ్లఁ జిక్కి గములై పఱఁగన్. నీలా. 2. 45.

చం.... దనుజ వీరుల మంత్రులు రాజమంత్రులన్, గినుక నెదిర్చి శస్త్ర చయ కీలిత గాత్రులఁ జేసి ... ముదం,బునఁ జెలరేఁగి యార్వ ... ఉ. రా, 3. 233., ఆం. భా. 3. 97.

(సంభ్రమించు, వేగిరపడు)

చం. అనల శిఖాలిఁ గాంచి యభయం బభయం బని దేవతల్ నభం,బునఁ జెలరేఁగి చీరుటకు మున్న మనోభవు నీఱుచేసి పో,యిన...కు. సం. 5. 532.

(మించు, అతిశయించు)

వ. ... సముజ్జృంభమాణ సత్ప్రభావాప్తిం జెలరేఁగు నిశానైచికిం బట్టి చకోర వత్సంబులు గుడువ ... చంద్రి. 4. 107.

చెలవు(గు) – సెలవు^{1}. స. క్రి. ఖండించు, నఱకు.

చం. ... ఈఁటెలఁ గ్రుమ్మి కత్తులం, జెలవియు... అచ్చ. రా. యు. 186.

సీ. చెలఁగి ముయ్యేడు మాఱులు గండగొడ్డంటఁ దులువ రాపోఁతులఁ జెలవినాఁడ. అచ్చ. రా. బాల. 201.

ద్వి. గట్టిగా నెనైన్నఁ గల్లలు చెప్పి, కట్టి నట్టడవి లోఁ గాళ్లుఁ జేతులును, జెలవింప కున్న నిసీ మాఱుపేరఁ, బిలువర నన్ను నప్పిమ్మట నింక. ద్వి. తి. సా. 1. 17 పా. 30 పం.

(వ్యవ.) వాఁడు కంచెను చెలగి వేసినాఁడు.

చెలి వి. (త. సెల్లి) 1. స్త్రీ, అతివ,

గీ. కుసుమకోమలి యెదఁ జేర్చుకొనినఁ గ్రోవి, యువతి పుక్కిటి మధువు పై నుమియఁ బొగడ, తమి నలరి పూచెఁ బో యచేతనము లయ్యుఁ, బురుషులన నెంత చెలులకు మరులు కొలుప. కవిరా. 4. 79., ఆం. భా. 2. 104., ఆం. సం. మాన. 9.

2. మిత్త్రుఁడు; మిత్త్రురాలు.

కం. ఈ నలువురు దక్కఁగ మన, సేనల నొక్కరుని నైనఁ జేవ్వడని ఘటుం, గానం జెలి కెడ రైనం, బూని తలఁగు నతఁడ చూవె పురుషుం డెందున్. భార. విరా. 3. 231.

చం. చెలి పులికూడు మానుపని శ్రీదునిఁ గాదని మిత్త్రి నక్షయో,జ్జ్వల వసుఁ జేయ మిత్త్రి వసు సంపద కైన ఘనావరోధమున్, వెలివడఁ జేయ నేర్తురు మణీ విపణీ తపనీయ రాశి పే, శల రుచిఁ గోటికోటి విలసద్ధ్వజకోటిఁ బురీ కిరాటకుల్. వసు. 1. 99.

సీ. చెలులతో నింతయుఁ జెప్పి చూచెద నన్న సిగ్గు నా చనవులు చెల్లనీదు. విక్ర. 1. 129.

సీ. చెలి యనఁ జెలికాఁడు చెలికత్తెయును దోఁచు ... ఆం. భా. 3. 44.

జ : చెలికత్తె, చెలికాఁడు, చెలికారము, చెలితనము, చెలిమరి, చెలిమి, చెలిమికత్తె, చెలిమికాఁడు, చెలిమిచెలువ, చెలిమివాఁడు.

చెలిక(ల్క) వి. బీడు; చేను, క్షేత్రము.

వ. ... సారంగంబుల ఖురళికారంగంబు లనన్ గనుపట్టు చెలిక పట్టులును ... మనుచ. 4. 37.

ఉ. అంటలు గట్టి చెల్కలకు నాంద్రుడును బిడ్డలుఁ గూరఁ గోయఁ బో ... ఆము. 3. 33.

సీ. చేననఁ జెలిక నా క్షేత్రంబు విలసిల్లు ... ఆం. భా. 2. 230.

చెలికత్తె(త్తియ) విశే. (చెలి + కత్తె - స్వార్థమున) మిత్త్రురాలు, సఖురాలు.

సీ. ... చెలికత్తె జిలువారు పలుకుఁ జిలుక. నైష. 1. 5.

సీ. చెలికత్తె నెలుఁగెత్తి చీరు తొయ్యాలిఁ దమకులమని కోయిలల్ గుంపుగూడ. ఉ. రా. 6. 27.

కం. అత్తఱి మురిపపు నడఁ జెలి,కత్తియ గమి గొలువ ... మనుచ. 6. 30.

(ఈ క్రింది ప్రయోగ మొకటి మాత్రము 'చెల్కత్తె'

అని సంశ్లిష్టముగాఁ గనఁబడు చున్నది).

గీ. కట్టిక మిటారి మొకరి చెల్కత్తె గములు ... కువల. 4. 139.

చెలిక వెలుఁగు వి. (చెలిక + వెలుఁగు) కాక జంఘ (వృ. వి., శ. ర.).

చెలికాఁడు వి. (చెలి + కాఁడు - స్వార్థమున) మిత్త్రుఁడు.

చం. అనవుడు నిట్లనున్ విదురుఁ డక్కట ధర్మ సుతుండు బాంధవుం,డును జెలికాఁడునుం దగు భటుండును బ్రెగ్గడయున్ గురుండుఁ గాఁ,డె నృప వరేణ్య నీకు ... భార. ఉద్యో. 2. 24.

సీ. తన దాడి కరి డాఁగు నను రీతిఁ జెలికాండ్ర కదన డాఁగన బ్రముచ్చు లాడ నేర్పు. రా. వి. 2. 23., ఆం. భా. 2. 186.

చెలికారము వి. (చెలి + కారము) చెలిమి, స్నేహము.

కం. నెలకొను చుట్టఱికంబును, జెలికారము మునుపు దనకుఁ జేసిన మేలున్, దలఁపక యెగ్గులు వలికెడు,ములుచల కడ నుండిరేని మోసము వచ్చున్. యయా. 3. 89.

ఉ. పైకొని దుర్జనుండు కడు బాంధవ మందు దురాత్ముతోడనే, కైకొని సజ్జనుండు చెలికార మొనర్చు మహాత్ము తోడనే ... సీమం. 2. 31.

చెలితనము వి. (చెలి + తనము) మైత్త్రి.

తరువోజ. ఎలతమ్మి కేళికై యిచ్చి లేఁదేఁటి యెఱకపు టులివున నింపులు పలికి, చెలితనంబున గంగ చెల్వ పార్వతికిఁ జేసె సత్కృతు లెల్ల శ్రీ సొంపు మెఱయ. హరి. ఉ. 7. 75.

చెలిది(ల్ది) వి. 1. చర్మరోగ విశేషము.

గీ. ... చెలిది యనఁగఁ, ద్వగ్గత వ్యాధి భేదమై వఱలుచుండు. ఆం. భా. 2. 128.

2. మేహరోగము (శ. ర.).

చెలిమరి విణ. (చెలిమి + అరి) చెలికాఁడు; చెలికత్తె (శ. ర.).

సీ. చెలికాఁడు సంగాతి చెలిమరి గాదిలి ... అనఁ జను స్నేహితునకు. సాం. ని. మాన. 5.

చెలిమి(ల్మి) వి. (చెలి + ఇమి) 1. మైత్త్రి, స్నేహము; అనురాగము.

కం. చెలిమియు సంభాషణమును, బలిమి వివాహంబుఁ బ్రోపుఁ బాఁడియు దమయం,తల వారితోన తగు నధి,కుల హీనులతోడ నైనఁ గొఱగా దధిపా. భార. ఉద్యో. 2. 46.

చం. ... వినతా తనూజుతో, ఘనముగఁ జెల్మి సేయు మిది కార్యము నీకు భుజంగమేశ్వరా. భార. ఆది. 2. 126.

గీ. నెమిలి పింఛంబుతోడ నీ రమణివేణి, చెలిమి సేయుటఁ బగఁ గొంటఁ దెలియ నరిది. నైష. 3. 159., ఆం. భా. 2. 186.

సీ. నెయ్యము నెయ్యమి నెమ్మి నేస్తము నెనరెలమి మే ల్కూరిమి చెలిమి యరితి, గీ. ... అనఁ బ్రేమ దోఁచును ... ఆం. భా. 1. 136.

చం. వలపున నీవు ముద్దుగొన వచ్చిన నీ దగు మోము సూచి పో, యలసితి వందగాఁడ వని యంబుజ గేహిని గేలిసేయఁ దాఁ, జెలిమిని నీల ముద్దొసఁగఁ జేరిన యట్టి క్షమావధూటితోఁ, గలిసితి వెందు నోర్పు గల కాంత శుభాన్విత యాగిటీశ్వరా. దశా. 3. 209.

2. సంబంధము.

చం. చెలువుఁడ నీయెడం జెవులు చీఁదఱఁ జెందఁగఁ బెక్కులాగులం, బలుకఁగ నేల యాతలిరుఁబాయపు టన్నులమిన్న చెల్మి నీ, కలవడె నేని మేలి పది యాఱవ వన్నె వసిండితోడ వే,ల్పుల దొర మానికంపు రవఁ బొందుగఁ గూర్చిన చందమౌఁ జుమీ. నీలా. 2. 50.

చెలిమి కత్తె(త్తియ) విణ. (చెలిమి + కత్తె) చెలిమి కలది.

(సఖురాలు)

కం. కలసెదఁ బలి నతఁ డిచ్చుట, మెలఁగుట మా తండ్రి విన్న మేలగునే ప్రే,వులలోన సురియఁ ద్రిప్పిన. కలపనఁ బిండైనఁ జెలిమికత్తెలు నగరే. ఉ. హరి. 5. 163.

సీ. పార్వతీ భారతీ ప్రముఖాదిశక్తులు ప్రియమిచ్చు చెలిమికత్తియలు గాఁగ. వాల్మీకి. 1. 2.

చెలిమి కాఁడు విణ. (చెలిమి + కాఁడు) చెలిమి కలవాఁడు.

(మిత్త్రుఁడు)

కం....అ, ప్రతిమ గుణరత్న ఖనితో, గతకల్మషు

తోడఁ జెలిమికాఁడై యుండెన్. వేం. పంచ. 2. 67.

ద్వి. తల వంచికొని ధరాతలముఁ జూచుచును, జెలిమికాండ్రను గూడి సింహవిక్రముఁడు, పడుకటింటికిఁ బోయి పాన్పుపైఁ జేరె. ద్వి. శ. సా. 1. 33 పొ. 9. పం., కాశీ. 1. 121.

చెలిమి చెలువ వి. (చెలిమి + చెలువ) చెలిమికత్తె.

గీ. అలరు నలరులు తలిరులు ఫలము లెలమిఁ, జెలిమి చెలువలతోఁ గూడఁ జిదిమికొనుచు, నగుచు మెల్లన నే నుండు నవ్య ఫల సమన్వితంబైన యెలమావి కపుడు చేరె. కృష్ణ. 4. 49.

ఇశ్లే : చెలిమి బోఁటి. రసిక. 1. 2.

చెలిమి వెలఁదుక. రసిక. 4. 30.

చెలిమిడి వి. అస్తండులీయ భేదము, ఒక విధమైన నీరు చిట్టి (వృ. వి.).

సీ. ... నీరుచిట్టి నా నస్తండులీయంబు చెలిమిడి యనఁ దద్విశేష మొప్పు. ఆం. భా. 2. 67.

కం. మలిమిడికిఁ గుంకె నేనియుఁ, జెలిమిడి మూలంబుతోడఁ జెట్టును నీరుం, గలి వెచ్చ చేసి యొత్తినఁ, బోలుపుగ నక్కుంటు దిరిగి పొందగుఁ బశువుల్. గోచికిత్స. 31. (చి. ని.).

ఆ. చెలిమిడాకు నూటి కలిమీఁది పప్పర, ముదధి లవణ సహిత మొడలఁ బూసి, మూఁడు తిథులఁ గడుగ మునుకొని లేఁగలు, తీఁటపుండ్లు మాని తెలివి నలరు. గోచికిత్స. 131. (చి. ని. – కలిమీఁది తెప్పలు. ముద్రి.).

చెలిమి వాఁడు – చెలిమి కాఁడు. విణ. (చెలిమి + వాఁడు) వలపుకాఁడు, ప్రియుఁడు.

సీ. బలిమి వాసవు చెట్టు నులిమి వాకిటఁ బెట్టు కలిమి వాలుగకంటి చెలిమివాని. చంద్రా. 1. 84.

చెలియ వి. 1. ఆఁడుది, ఇంతి. సాం. ని. మాన. 20. 2. సఖి, మిత్త్రురాలు.

కం... మెలఁతకుఁ బతికిన్, వలపు సమం బగుట జన్మ వాసన చెలియా. మనుచ. 6. 66.

చెలియలి కట్ట – చెల్లెలి కట్ట. వి. (చెలియలు + కట్ట) వేల, సముద్రపు గట్టు.

కం. చెలియలి కట్ట సముద్రము, నిలిపిన క్రియ నేన పార్థు నిలిపెద ననుచున్. భార. ద్రో. 3. 38.

చం. ... ధర్మజ వారిరాశికిం, జెలియలికట్ట వాసె మనచే నగు కష్టము చంద మెట్టిదో. భార. ఉద్యో. 4. 22.

చెలియలు – చెల్లియ, చెల్లియలు, చెల్లె, చెల్లెలు. వి. ఔ. అనుజ.

సీ. ... హిడింబుం డను బలితంపు రక్కసు చెలియలు ... భార. ఆది. 6. 211.

సీ. అక్కసెలియండ్ర సంతానమైన యట్టి, మనకు మనలోన నింత దుర్మత్సరంబు, వలదు ... ప్రభా. 1. 76.

జ : చెలియలి కట్ట.

చెలివి వి. వృక్ష విశేషము. హంస. 4. 10.

చెలుకు స. క్రి. 1. ఉత్పాటనము చేయు, పెఱుకు.

సీ. శ్రీకంఠు మూర్తి వీక్షింపని వారల కన్నులు చెలుకుఁడు గత్తి మొనల. సానందో. 2. 33 పొ.

2. కొమ్ములు మున్నగువానితో పొడిచి చిమ్మి వేయు.

సీ. పొదముండ్లు చెలికి తపోధనుల్ చనుత్రోవ ఘంటాపథము సేయుఁ గానరంబు. కకు. 1. 152

చెలుపు స. క్రి. రాచు, పూయు, అలఁదు.

సీ. వెలిమిడి నలికంబు చెలుపఁగఁ బోవుచ తెలుపార మైనిండ నలఁది కొనుచు. కు. సం. 8. 66.

చెలువ(ల్వ) వి. (చెలువు + అ) 1. అందము గల స్త్రీ; ఆఁడుది.

గీ. రాజబింబంబునందు సారము హరించి, చేయఁ బోలు విధాత యా చెలువమోము. నైష. 2. 13.

ఉ. వారివిహార వేళఁ జెలువా చెలువారెడు నీ చనుంగవన్. నైష. 5. 108.

సీ. ... ఇంతి చెలువ చెలి వెలఁదుక మెలఁతుక వెలఁది మెలఁత, గీ. ... స్త్రీ సమాఖ్య లంచనఁ గాను జెన్నలరుచుండు. ఆం. భా. 2. 104.

చం. అలికుల వేణి యెవ్వతె వహల్యవో కావలెఁ గాక యున్న నీ, చెలువము గల్గునే కడమ చెల్వల కన్న ... దశా, 7. 1. 74.

2. భార్య.

ఆ. చనుచు నుండి తనదు సంగీత చాతురీ, గరిమ

పసకు మున్ను సరసిజాక్షు, చెలువ లాత్మ మెచ్చి...
కళా. 2. 40.

చం. ... భూమినందనుఁడు సహాస విస్మయ విధా
విధుతాననుఁడై కడంగి యేసె నఖిల లోక రక్షకుని
చెల్వపయిం బటు దీప్త బాణముల్. హరి. ఉ.
4. 154.

చెలువ(ల్వ)ము – చెలువు. వి. (త. సెల్వం)

1. అందము, సొగసు ; కాంతి, శోభ.

ద్వి· అన్నియు నేల యీ యలివేణి చెలువ,
మెన్నిన జగతి నహి ప్రతి యనఁగ. ద్వి. పరమ.
5. 443 పా.

ఉ. ఏలొకో మా గృహంబునకు నిప్పుడు రారు
మునీంద్ర భద్ర శుండాల సమానులైన నరనాథ
తనూజులు మోముఁదమ్ములన్, వాలిక పోటు
గంట్లు చెలువంబు గవింపఁగ ... నైష. 3. 10.

ఉ. అక్కజమైన చెల్వమున నాత్మకు వ్రేఁగయి
పొల్చు పొత్తిపై, సెక్కొను చూడ్కిఁ గ్రమ్మఱుప
నేరక యూరక నిల్చె ... భార. విరా. 2. 23.

శా. శీలంబుం గులమున్ శమంబు దమముం
జెల్వంబు లే బ్రాయమున్ ... మనుచ. 1. 55.

సీ. సిరి చెల్వు చెలువము చెన్ను సొంపొప్పు సోయ
గము చాయ యనఁగ నలరుఁ గాంతి. ఆం. భా.
1. 80.

2. విధము, రీతి.

కం. ... వి, వ్వచ్చు కొడుకు కోపించినఁ, జిచ్చు
మిడుతపిండు నేర్చు చెలువము దోఁచెన్. భార.
ద్రో. 2. 77.

గీ. శిబి తెఱంగున మాంధాత చెలువమున యయా
తి రీతి. ... శుక. 1. 10.

3. కుశలము, క్షేమము.

మ. చెలువంబే వినువీటి నీటరులకున్ జేజేలకున్
లెస్సయే ... చం. రా. 2. 20.

శ్లో : అపి కుశల మమర్త్యా స్స్వాగతం సాంప్రతం
వః. సం. చం. రా. 2. 20.

విశే. సుందరము, అందము గలది ; మనోహరము.

సీ. చెలువంబు లగు నెఱ్ఱసెరల విశాల నిర్మల నేత్ర
ములు నవ శ్మశ్రురాజి. హరి. ఉ.3. 191.

సీ. జేజేల రాఱాల చెలువంపు గృహపాళి కటికి
చీకటి గుంపు గరిమ నింప. దశా. 1. 262.

మ. ... జిగి జాళ్వా చెల్వపున్ ముద్దుఁ జెక్కిలి
ముద్దాడుచు. ... దశా. 3. 77.

చం. చెలువపుఁ దెల్ల దమ్మి విరి సింగపు గద్దియ...
నీలా. 1. 6.

చం. చిలువ సుధా రసాధరల చెల్వపుఁ బుక్కిటి
తావి.... ఆము. 5. 107.

చెలువా(ల్వా)రు అ. క్రి. (చెలువు + ఆరు) ఒప్పు.

సీ. శేష పుచ్ఛచ్ఛాయఁ జెలువారు విషములు
తన్మగ్న సురదంతి దంతములుగ. నైష. 1. 86.

శా. శ్రీకాంతా కుచ హేమ కుంభములపైఁ
జెల్వారు కాశ్మీర మస్తోకంబై తన పేరురంబునఁ
గడున్ శోభిల్లి ... వి. పు. 1. 1.

శా. ... చెల్వారుచు రాముఁడు ప్రోచుఁ గాత చిర
తిమ్మాధీశు తిమ్మాధిపున్. కవుల షష్ఠము (కవి
సంశయ విచ్ఛేదము. 43 పా.).

చెలువు(ల్వు) – చెలువము (క. చెల్వు).

వి. (అందము, సొగసు; కాంతి, శోభ).

ఆ. చెలువు తీరు సౌరు పొలుపు చెన్ను, చక్కఁ
దన మనంగ సౌందర్య మొప్పును. ఆం. భా.
3. 41.

గీ. అనుచుఁ గొందలపడు కోర్కు లగ్గలించి, చిట్టు
ముట్టాడు చుండ నచ్చెలువ చెలువుఁ, దగిలి తన
యుచ్చుఁ జాయు చిత్తంబు పజ్జ, నరిగి యుల్లను నక్కీచ
కాధముండు. భార. విరా. 3. 66.

సీ. సిరి చెల్వు చెలువము చెన్ను సొంపొప్పు సోయ
గము చాయ యనఁగ నలరుఁ గాంతి. ఆం. భా.
1. 80.

మ. కడక న్నెఱ్ఱని చెల్వుఁ దాల్ప నతఁ డుగ్ర
స్ఫూర్తి విల్ ద్రుంచి ... భార. ద్రో. 5. 114.

(కుశలము, మేలు)

కం. ఇలఁ బతుల చిత్తవృత్తులు, గలయికలం దెలిసి
మెలఁగు కాంతల కెలమిం, జెలు వొనరు జయము
చేకుఱు, నలఘు శ్రీ సౌఖ్య మబ్బు నంబుజగంధీ,
హంస. 1. 155.

(విధము)

కం. కలయఁగఁ గరముల జరణంబుల నురమున
శోణితంబు బోరనఁ దొరఁగం, దలి రెసఁగిన నద

మామిడి, చెలువునఁ బఱతెంచె భీమసేనుఁ డచటికిన్. భార. భీష్మ. 3. 223.

చం. చిలువల గుంపు వెల్వడిన చెల్వున రాక్షస సైనికుల్ రసా, తలమున నుండియున్ వెడలి తన్ భజియింప ... ఉ. రా. 2. 212.

విశ. (యుక్తము, అర్హము).

చం. చెలువుగ దాన ధర్మములు చేసిన వారలు ... కాంతురు పుణ్యలోకముల్. జాహ్నవీ. 3. 101.

2. ప్రియము, ఇంపు.

కం. శ్వేతులు నింద్రియ వర్జిత, చేతస్కులు నైన నరులఁ జెలువుగ మౌనో, పేతులఁ గంటి నచట ... భార. శాం. 6. 466.

గీ. పూర్వ జన్మ కృతంబైన పుణ్యరాశి, పాకదశఁ బొందు నెప్పు డప్పాటఁ గాని, సకల సంసార దురిత నిస్తారమైన శివకథా గోష్ఠి చెవులకుఁ జెలువు గాదు. భీమ. 3. 72.

చెలువు మిగులు — శోభించు, ఒప్పు.

సీ. భాగీరథీ పయః పరిపూర్ణ మణి కమండలువు హస్తంబునఁ జెలువు మిగుల. పారి. 1. 44.

చెలువందు — ఒప్పు.

కం. ఆ రామామణి నృప వ,ర్యారామ వసంత లక్ష్మి యనఁ జెలువందెన్. ఇందు. 5. 106.

ఇట్లే: చెలువొందు. దశా. 1. 52.

చెలువగు — ఒప్పు.

కం. రథములు దఱచై చెలువగు, పృథు సైన్యము తోడ బంధు బృందముఁ దానున్ ... భార. భీష్మ. 1. 91.

జ: చెలువ, చెలువారు, చెలువుఁడు.

చెలువు(ల్వ)ఁడు వి. (√ చెలువు) 1. ప్రియుఁడు; భర్త, మగఁడు.

ఉ. వెన్నుని చెంత నప్పుడమి వేలుపుమానిక మేమి తెల్పునో, చెన్నుగ నన్నియుం దెలిసి చెల్వుడు దా నెటుగాఁ దలంచునో. నీలా. 1. 106.

చం. కలకల నవ్వ వచ్చునొ వికాసపు ముచ్చటఁ దెల్ప వచ్చునో, బలువగ పారువా పలుకు పల్కఁగ వచ్చునొ కుల్క వచ్చునో, చెలువుని చెంగటం బరుని చెంగటఁ బోలెఁ గురంగలోచనా. శుక. 1. 440.

గీ. ... ధవుఁ డౌను మగఁడు, పెనిమిటి చెలువుఁ డన ... ఆం. భా. 2. 115., దశా. 3. 17.

2. ఉపపతి, జారుఁడు, విటుఁడు.

ఉ. అర్ధమరేయి దాఁకఁ బోల మూరసి మార శిలీముఖాహతిన్, నిద్దురఁ గాచి యున్న మగనిన్ జగనీలి పిసాళి జంత య,మ్ముద్దియ సేవ సేయ దొక ముచ్చట యాడదు మూఁగవోలె నే, సుద్దియు లేక కన్మొగిచి చూచు మనోగతిఁ దోఁచు చెల్వునిన్. పాండు. 3. 71.

కం. వ్యాఘ్రాదిక భయ దాటవి, శీఘ్రగతిన్ మెలఁగు నసతి చెలువుఁడు దానున్. పాండు. 3. 85.

3. సుందర పురుషుఁడు (శ. ర.).

చం. చెలువుఁడ నీయెడం జెవులు చీఁదఱఁ జెందఁగఁ జెక్కు లాగులం, బలుకఁగ నేల యాతలిరు బాయపు టన్నుల మిన్న చెల్మి నీ, కలవడె నేని మేలి పది యాఱవ వన్నె పసిండితోడ వే,ల్పుల దొర మానికంపు రవఁ బొందుగఁ గూర్చిన చందమౌఁ జుమీ. నీలా. 2. 30.

చెల్ల అవ్య. సంతాపాదులను దెలుపును (చూ. ఓ చెల్ల).

(సంతాపము)

గీ. చెల్ల పనులకుఁ బోవలెఁ జేల విడువు, మతడు రావేళ యయ్యో నటంచుఁ బెనఁగ. దశా. 7. 1. 144.

(ఆశ్చర్యము)

రగడ. వెల్లియై తొరఁగె గురివెందల మరందములు, చెల్ల విరులనె కనిరి చెలులు తమ రందములు. ఉ. రా. 6. 61.

జ: చెల్లఁబెట్టు, చెల్లబో, చెల్లరా, చెల్లరే.

చెల్లఁబెట్టు స. క్రి. (చెల్లన్ + పెట్టు) నశింపజేయు.

ఆ. విషనిభంబులైన విషయాభిలాషంబు, లెల్లఁ జెల్లఁబెట్టి యేను బ్రహ్మ,చర్య ధుర్యవృత్తి సవరించుచున్నాఁడ, నుగ్ర తపము మోక్ష మొందు కోర్కి. పాండు. 5. 208.

చెల్లబో అవ్య. (చెల్లన్ + పో) ప్రశంసా సంతాపాదులను దెలుపును.

(ప్రశంస)

కం. ... ఉత్తమాంగ మ్ముర్వి నిటుల వే,డొల్లఁగ నేయఁడె వలసినఁ, జెల్లంబో యితని కరుణ చెలువిట్లున్నె. భార. అశ్వ. 4. 120.

(సంతాపము)

కం. ఎల్ల కుమారికలును దమ, వల్లభుల ననంత రూపవంతులఁ గన్నుల్, చల్లఁగఁ జూతురు దీనికిఁ, జెల్లంబో యిట్టి మగఁడు సేకుఱె ననఁగన్. భోజరా. 5. 326.

కం. ఓయి నిషాద కులేశ్వర, యేయకు మేయకుము జీవహింసకు నేలా, రోయవు చెల్లంబో నీ,కే యపకారంబు చేసె నీ లేళ్లనినన్. వరాహ. 2. 17.

గీ. చెల్లబో యింక నెటువంట చెనఁటి గొల్లఁ, జెట్ట పట్టఁగఁ దయ్యంబు చేయునొక్కొ. నీలా. 2. 75.

(ఆక్షేపము)

ఆ. రాజసూయ కర్త బ్రహ్మదత్తుం డట్టె, రభస మెసఁగ హంస డిభకు లట్టె, చేయఁ బంచువారు చెల్లఁబో లవణంబు, మోచువాఁడ కాక మురవిరోధి. ఉ. హరి. 4. 154.

చెల్లచెదరు – చెల్లాచెదరు. విణ. (చెదరు + చెదరు) మిక్కిలి చెదరినది.

గీ. అరయ దెస లేక నీ ధనం బడవిలోనఁ, జెల్ల చెదరయ్యె ... హరి. పూ. 7. 39.

సీ. ఏనుఁగు లడరిన నెసఁగు బొందులు రూపు సెడి నల్గడలఁ జెల్ల చెదరు గాఁగ. భా. రా. యు. 748.

చెల్లరా – చెల్ల. అవ్య. (√ చెల్ల) సంతాపార్థకము.

కం. ఆ మునిఁ గని యవ్విభుఁడును. బ్రేమంబునఁ బూజచేసెఁ బెక్కుఁ దెఱఁగులన్, సౌమిత్రియు దుఃఖించుచు, రామున కెడ యైతిఁ జెల్లరా యని యాత్మన్. పద్మ. 9. 47.

చెల్లరె(రే) – చెల్ల (√ చెల్ల).

(సంతాపము)

చం. నరుఁడు విహీన సాధనుఁడు నా కెదురై లలిఁ ద్రుళ్లియాడఁ జెల్లరె యిటు సూడఁగాఁ దగునె ... హరి. ఉ. 7. 215.

మ. ... దుష్టజనంబు సద్గుణ విభూతిన్ సొంపఱన్ జేయుఁ జెల్లరె సాతంకము సత్వమున్ ... మల్లభూ. వై. 32.

ఉ. తాపసవృత్తి నుంచు నల దైవము నేమన నేర్తుఁ జెల్లరే. వీర. 2. 261., వసు. 4. 27.

(ఆశ్చర్యము)

ఉ. ముందుఁ బసిండి తమ్మి బలు మొగ్గల మొగ్గర మావరించు మేల్, చిందెడు వేల్పు గుబ్బలి వజీరునిఁ జీరు నధఃకరింపఁగాఁ గ్రొందలిరాకు బాకు దొరకున్ దొరకించు భవంబు చెల్లరే, చందనగంధి చన్నుఁగవ చంద్రుఁడో యింద్రుఁడో యాయుపేంద్రుఁడో. కృ. శకుం. 2. 12.

చెల్లాకుఁ జెదరు క్రి. విశ. చెల్లా చెదరుగా.

కం. చెల్లాకుఁ జెదరు చేతు శీఘ్రమె వారిన్. రంగా. 2. 247.

చెల్లా చెదరు – చెల్ల చెదరు విణ. (√ చెదరు) మిక్కిలి చెదరినది.

కం. అనిలాస్త్రంబు ప్రయోగించిన నది చొక్కాకులట్ల చెల్లాచెదరై, చనఁజేసెఁ బెలుచ శాత్రవ, జనులన్ ... హరి. ఉ. 6. 135.

సీ. లావు చాలించి చెల్లాచెదరైరి సారణులు గుహ్యకులు తురంగముఖులు. వరాహ. 3. 59.

కం. మెల్లన మెల్లన చీకటి, పిల్లలు చనుదెంచెఁ దొలుత బెదరి దిశలకున్, జెల్లాచెదరై పోయిన, భల్లూక చయంబు వచ్చు పగిది ఘటింపన్. రాజ. చ. 2. 61.

చెల్లాట(ము) – చెర్లాట వి. (√ చెల్లాడు) క్రీడ.

సీ. సతత పుష్పిత లతా యుతమైన రైవతకాద్రి యెవ్వాని చెల్లాట గట్టు. సుద. 1. 89. (చెల్లాట గట్టు – క్రీడాద్రి).

కం. కల్లరి తేజికి మాటికి, ముల్లువలెను నుత్తమాశ్వమునకుఁ బనేమి, చెల్లుబడి శాస్త్రములతోఁ, జెల్లాటము సిద్ధరామ శివయోగులకున్. ప్రభు. 3. 151.

గీ. అనుచుఁ బెను మాఱు పోతేఁ జెల్లాట మెసఁగ, నసమ కుసుమాపచయ కౌతుకాప్తి నడరి. వేం. పంచ. 4. 1[illegible]7.

మ ... భూ,మిథను లొక్కల కరాళ కీలి సదృశుత్మెన్మెనఁ బొందించు చెట్ల ధరాధీశులు మత్త దంతిసము లేలా నీకుఁ జెల్లాట మాడ ధరాభృ

త్కుచ యుత్తెఱం గెఱిఁగి వేడ్కం గోర్కు లీడేర్చుకో. హంస. 1. 134.

చెల్లాడు – చెరలాడు అ. క్రి. ఆటలాడు.

శా. ముల్లోకంబులుఁ దల్లడిల్లు నిపు డీ ముంగోపి కేనుంగుతోఁ, జెల్లాడం జను బాలు లీల నితనిం జేష్టించినం గీడు వా,టిల్లున్ ... చం. రా. 3. 142.

ఉ. వాడల వాడలన్ మెఱయు వార వధూటుల వక్త్ర పద్మ సం,క్రీడ దనూన వాసనకుఁ గేలి సరోవర ఫుల్ల హల్లక, క్రోడ సుగంధి గంధములకుం గల హంబులు చక్కఁ బెట్టి చె,ల్లాడఁగఁ జేయు సజ్జను క్రియన్ మలయాచల వాత పోతముల్. రాజ. చ. 1. 47.

జ : చెల్లాట.

చెల్లించు స. క్రి. (√ చెల్లు) చెల్లఁ జేయు.

1. నెగ్గించు; నెరవేర్చు.

గీ. స్వామి చందంబు సేవకజనుల కనిన, మాట నిజముగ వేన క్షమాతలేశుఁ, డఖిల ధర్మ పరాఙ్ముఖుఁ డయిన నతని, మతము చెల్లించె నెందును మనుజకోటి. హరి. పూ. 1. 100.

సీ. తలవంచుకొని భవద్భర్త నీ కోరిక చెల్లించెఁ గదలి విచ్చేయ వలయు. జై. భా. 6. 46.

గీ. తల్లి వ్రతము చెల్లింపఁగఁ దలఁపు వట్టి, యేమి యడిగిన నిచ్చెద నే నటంటి ... మార్క. 8. 153.

2. (ఋణాదికము) తీర్చు, (ఈయవలసిన ధనాదికము) ఇచ్చు.

ఉ. ఇంతయు నేల మీకు నెదు రెక్కటి నొక్కటికిం బదాఱు చె,ల్లింతు ... ఉ. హరి. 3. 117.

గీ. ఎట్లు చెల్లింతుఁ దంకంబు లేదు సూర్లు (శ్రీనాథుని చాటువు).

గీ. కోరి మ్రొక్కులు చెల్లించుకొఱకుఁ గాఁగ, నాతఁ డేఁ డేఁటఁ దిరుపతి కరిగి వచ్చు. శుక. 2. 548.

మ. చరమాశా నికషోపలాంచలమునన్ సంధ్యాప్రకాశోదయం, బొరిఁ గావించి వితంచి చేఁగొనిన సూర్యుం డన్పదాఱ్వన్నె బం,గరుపుం బూదియకై వియద్విపణి వేడ్కం గాల మన్పచ్చు చె,చ్చెరఁ జెల్లించిన గవ్వ చౌక మన మించెం దారకాచక్రముల్. నైష. 8. 159.

3. కడతేర్చు, చంపు.

కం. ... పొల్లగ గొల్లలను బాఱఁ బొడుచునె గాదిం, కెల్ల తెఱంగుల మిమ్ముం, జెల్లించెద వేల్పుగములు చెలఁగుచు నుండన్. నీలా. 3. 73.

4. నడపు, జరిగించు.

కం. అల్లుండ్రఁ గూఁతు లందఱఁ, బొల్లమతిం బిలిచి తెచ్చి పూజన లిడుచున్, గల్లతనంబున దక్షుఁడు, చెల్లింపఁ దొణంగెఁ గ్రతువు శివ రహితముగన్. వీర. 1. 97.

సీ. ప్రమథుల నొక్క సరస్సమీపంబున లింగార్చనంబు చెల్లింప ననిచి. హర. 5. 40.

చెల్లియ – చెల్లె (చి. ని.).

చెల్లియలు – చెలియలు (చి. ని., శ. ర.).

చెల్లు అ. క్రి. (త. చెల్) 1. తగు, అర్హమగు, యుక్తమగు.

మ. ... ఇమ్మంచుఁ గొం,డకు రాఁ జెల్లునె బుద్ధి జాడ్య జనితోన్మాదుల్ గదా శ్రోత్రియుల్. మనుచ. 2. 16.

ఉ. ... బ్రాహ్మణ,స్త్రీ గమియింప రాజులకుఁ జెల్లదు కోమటి రాకుమారి సం,యోగము చేయ రాదు ... వరాహ. 9. 127.

2. సరిపోవు, సమాన మగు.

సీ. కబరీ భరమునకుఁ గందంబు సెల్లు నుత్పల మాలికలు నేత్రములకుఁ జెల్లు. హంస. 1. 62.

3. సమర్థుఁ డగు.

గీ. చెల్లియుండియు సైరణ సేయు నతఁడుఁ, బేద వడియును నర్థికిఁ బ్రియముతోడఁ, దనకుఁ గల భంగి నిచ్చు నతండుఁ బుణ్య,పురుషు లని చెప్పి రార్యులు గురువరేణ్య. భార. ఉద్యో. 2. 42.

4. కొనసాగు, నెఱవేఱు, సిద్ధించు.

గీ. పెద్దకాలంబు యత్న సంపీడ నొంది, చెల్లఁ జేసిన పని యొక్క పొల్ల పగతు,చే నసిద్ధతఁ బొందుట హీన నొకటఁ, గార్శ్య పాండురత్వంబులు గలుగు ననఘ. భార. అను. 4. 386.

5. (పలుకు, పంతము, ఆజ్ఞ మొ.) సాగు, నెగ్గు.

చం. ... ఆడిన యంతయుఁ జేయఁజాలు బం,టున

కెటు లన్న నే మగుఁ గడుం బెలుచన్ మును ద్రోసి గాదె వృష్టి నిగుడఁ జేయు నంబుదము సెల్లదు నీపలు కింతవట్టు సైఁపన తగు నింక నేమనినఁ బాలుఁడ నాలుక గోయుదుం జుమీ. భార. ద్రో. 5. 103.

ఉ. నావుడు సత్యభామ నిజనాథున కిట్లను నేల తామసం, బీ విబుధాధినాయక మహీరుహముం బెకలించి లోక సంభావితమైన నీ పలుకుఁ బంతము సెల్ల మదీయ గేహ కేళీ వనవాటి వేడుక దలిర్పఁగ నిల్పుము జీవితేశ్వరా. పారి. 4. 11.

ఆ. ... ఆజ్ఞ చెల్లు. ఆము. 4. 206.

మ. ... నే, నినుఁ గామించితి నాదరింపు కలకంఠీ కంఠి కామించినన్, జనవుల్ చెల్లఁగనీక త్రోచుటలు దోసం బండ్రు సుమ్మీ బుధుల్. వరాహ. 6. 125.

గీ. అఖిల దిక్పాల కాధిపత్యంబు మనకుఁ, జెల్లుచుండఁగ. ... దశా. 1. 235.

6. మృతి నొందు, చచ్చు.

కం. వినుము ధృతరాష్ట్ర నందను, లనిల తనయు చేతఁ బొలిసి రందఱు నింకొక్కనుజుండు నితండును నిల్చినవా రయ్యిరువు రిపుడు చెల్లెద రెట్లున్. భార. శల్య. 1. 370.

సీ. శార్దూల ముఖుఁ డీర్ఘ స్తనిత హస్తుఁడు సెల్లె దీర్ఘ జిహ్వుఁడు గడతేఱి పోయె. అచ్చ. రా. సుం. 124.

7. నశించు.

కం. మొదలు తుదలేక మిక్కిలిఁ, బొదలు సుకృత దుష్క్రియాళి భోగంబులఁ జెల్ల దని యగని బోధార్థము, సదయత నిలిపితివి వేదశాస్త్రము లందున్. పద్మ. 1. 43.

గీ. పాడి దప్పిరి నృపతులు బలిసెఁ గొండె, మడఁగెఁ దాలిమి మాత్సర్య మతిశయిల్లెఁ, జెల్లె దయ పాతకంబులు వెల్లివాఱెఁ, గ్రమ్మె దుర్వ్యసనంబులు దిమ్ము రేఁగె. వరాహ. 7. 31.

8. (ఋణాదికము) తీఱు,

ద్వి. అనఘాత్మ నీ ఋణం బంతయు జెల్లె. ద్వి. హారిశ్చ. పూ. 1933 పం.

9, కడచు, గతించు.

వ. ... ప్రొద్దు గ్రుంకినప్పుడ రణం బుపసంహరించుచు రేపకడఁ దొడంగుచుం బెనంగ నిరువది రెండు దివసంబులు చెల్లిన. భార. ఉద్యో. 4. 330

చం. అనయము వేశ్య యీ తరుణి యాతఁడు క్షత్రియుఁ డేను విప్రుఁడన్, విను వణిజుండు వాఁడతఁడు వెల్మయు నల్వురుఁ దొల్లి దీని దిక్కునఁ జరియించుచుండుదుము కొండొక కాలము చెల్లనింతి మా మనములఁ గల్గు ప్రేమ పరిమాణ మెఱుంగఁ దలంచి యిట్లనున్. భోజరా. 7. 66. శివరా. 2. 75.

10. ముగియు, సమాప్త మగు.

కం. కడు నుగ్రం బగు వ్రత మిది, దొడఁగితి దివస త్రయంబుతో నిది సెల్లెన్ ... భార. అర. 7. 204.

ఆ. ... ఇచ్చుగోవు, లెన్నఁ గొలఁది గాదు సన్నుతి పాత్ర మా, శిబికి నుర్వి నునికి సెల్లె నెట్లు. భార. శాం. 1. 232.

కం. తలఁచిన పని సమకూర్తును, జెలిమి వెలయ నీ మఖంబు చెల్లిన పిదపన్. చంద్ర. వి. 3. 65.

వ.... పుడమి యెల్లం బెల్లం దిరిగి యలబ్ధ మనోరథుండై ... శుక. 2. 160.

11. శక్య మగు.

ఉ. ... వాఁడు తన యుగ్రతఁ జూపెద నన్న మీ మహీవల్లభువారి కేల యమవహ్నుల కైనను రూపుతోడఁ బోఁ, జెల్లదు ... భార. కర్ణ, 1. 210.

కం. ఈ సకల యూథనాథులు, సేసిన లావునకు సంతసించితి మీరుం, బాసి చనుఁడు మము నిటుగాఁ, జేసిన దైవంబుఁ గడవఁ జెల్లునె నాకున్. భా. రా. యు. 601.

గీ. డొల్లు నీరంబు నాఁకట్టఁ జెల్లుఁ గాక, డొల్లు గుణ మది మాన్పంగఁ జెల్లు నెట్లు. కవిక. 4. 119.

12. జరుగు.

కం. ... కురు పాండవులం, దెవ్వరు మును గడఁగిరి రణ, మెవ్విధి నూలుకొని చెల్లె నెఱిఁగింపు తగన్. భార. భీష్మ. 1. 232.

శా. ఏ లోకంబున సంచరించితిరి మీ రే యే విశేష

స్థలం, బాలోకించితి రే ప్రసంగమున మీ కచ్చోట నిన్నాళ్లుఁ దాఁ, గాలక్షేపము చెల్లె సంశ్రవణముం గావింపు. ... కవిరా. 1. 165.

శా. శ్రావస్తీ నగరంబు లందు మహితంబై చెల్లు నప్పార్వతీ, దేవీవల్లభు నుత్సవంబు ... దశకు. 9. 19.

13. ఒప్పు.

కం. విశ్వవ్యాప్త యశో ని,త్యైశ్వర్య సమృద్ధి విష్ణుయశుఁ డను నామం, బీశ్వర కల్కి సమాహ్వాయ, నిశ్వసదర్థ మయి చెల్లు నీ జనకునకున్. నైష. 8. 142.

గీ. వేదములు సాంఖ్యమును యోగవిధియుఁ బాశు, పతముఁ బాంచరాత్రంబు నా బహువిధములఁ, జెల్లు బోధ సాధనముల కెల్ల నిష్ఠ, యొక్కటియొ యివి భిన్న నిష్ఠోదితములో. భార.శాం. 6. 512.

కం. వాసవ వందిత భవ కమ,లాసన దివ్య ప్రభాసభావలి కెపుడున్. నీసమధిక చారిత్ర క,థా సురుచిర గాన మవితథం బయి చెల్లున్. భాగ. 10 ఉ. 258.

14. వ్యయ మగు, అయిపోవు.

చం. వసువు చకోర యాచకుల వాంఛలు దీఱఁగ నిచ్చి చెల్లినన్, విసువుచు దాఁగె నస్త పృథివీధర సీమ ననంగ ... విధుండు గ్రుంకినన్. వరాహ. 4. 167.

తరల. అరిగి తత్కపటంపు ధేనువు నల్ల నల్లన మళ్లలోఁ, దిరుగుచున్ వడిగాలి కొట్టినఁ ద్రెళ్లుచున్ మఱి లేచుచున్, దరళయై వరి యెల్లఁ జెల్లఁగఁ దక్షిణంబున మేయఁగాఁ, బరమ శాంతుఁడు గౌతముండును బాఱుతెంచి మనంబునన్. వరాహ. 10. 88.

ఆ. చేతికాసు లెల్లఁ జెల్లఁగ వచ్చిన భల్లా. 3. (శ. ర.).

15. వశ మగు, అధీన మగు.

గీ. వెడలి పొమ్మేల మాటలు వేయు రాజ్య, మేకముఖము గాకున్న మా కెట్లు చెల్లు, వినుము రాజ సూదికి రెండు మొనలు గలవె. మార్క. 1. 165.

16. (సొమ్ము ముడుపులు మొదలగు నవి చేర వలసిన వానికి) చేరు, చెందు.

ఉదా : మ్రొక్కు. చెల్లినది. పన్ను చెల్లఁగట్టినారు.

17. మాఱు; అంగీకృత మగు.

ఉదా : ఈ రూపాయ చెల్లదు. వాఁడు నాకు చెల్లని రూపాయ అంటఁగట్టినాఁడు. కాలదోషము పట్టినందువలన ఈ పత్త్రము చెల్లదు.

విణ. చేరినది.

ఉదా : చెల్లు రూపాయలు ముప్పది (శ. ర.).

చెల్లు చీటి —సొమ్ము చెల్లించిన వానికి పుచ్చుకొన్న వాఁడు సొమ్ము ముట్టిన దని వ్రాసి యిచ్చు పత్త్రము (రసీదు).

ద్వి. క్షితినాథుచే సొమ్ము చెల్లినందులకు, నితనికి నిప్పింపుఁ డిటఁ జెల్లుచీటి. ద్వి. పరమ. 6. 480 పొ.

ద్వి. చెల్లు చీటియు నిచ్చి చేచేత మేలు, కుళ్లాయి కబ్బాయి గొమ్మచు నొసఁగి. ద్వి. పరమ. 6. 482 పొ.

చెల్లవిడుచు —యథేచ్ఛముగా ప్రవర్తింప నిచ్చు.

గీ. ఆతఁ డిల్లాలిపై మోహ మతిశయిల్లఁ, జెల్లుగాఁ జెల్లవిడిచి వర్తిల్లు కతన, నరయఁ బాటించుకొని గణనాథుఁ డనెడి, బంటువానికి మానముఁ బ్రాణమిచ్చు. శుక. 2. 203., 3. 348.

జ : చెల్లించు, చెల్లుబడి.

చెల్లుబడి వి. (√ చెల్లు) 1. సాగుబడి, సాగుపాటు; అధికారము.

మ. ... ఇ,ప్పుడె దండించుట దొడ్డుగా దయినచోఁ బోల్వోవు నీ యంచ త,త్తడి రాహుత్తుని మాట చెల్లుబడి చింతల్ దక్కుఁ డిం కయ్యెడుం, గొడుకుం గోరి యజించు పంక్తిరథు కోర్కుల్ మీ మనోవాంఛలున్. చం. రా. 2. 35.

చం. చెలువుఁడు కైవసం బనుచుఁ జెల్లుబడిం బచరించి పల్కె నా, కలికి తమిత్తి కోర్వమి ప్రకాశిత మయ్యెను మీ వచస్థితిన్. కళా. 1. 70.

గీ. పరుఁ డొకఁడు పెండ్లియైన యబ్బాలఁ దాను, బలిమి బాల్యమునను జెల్లుబడినిఁ బుచ్చుకొనినఁ దద్విధ మెఱిఁగి తజ్జనకుఁ డలిగి, తిట్టి వెడలి పొమ్మనుడుఁ బార్థివ సుతుండు. హరి. పూ. 2. 36.

గీ. వీటఁ దమ కెవ్వ రెదు రని వెఱపు లేక, చెల్లుబడిఁ బ్రల్లదంబులు సేయఁ దొడఁగి, రథపు లెంకలు ... హర. 5. 8.

2. దక్షత, సమర్థత.

కం. చెల్లుబడి గలిగి యెవ్వఁడు, దల్లికిఁ దండ్రికిని దేహ ధనముల వృత్తుల్, చెల్లింపఁ డట్టి కష్టుఁడు, ప్రల్లదుఁ డామీఁద నాత్మపలలాశి యగున్. భాగ. 10 పూ. 1390.

విశే. 1. సాగినది, నెగ్గినది.

మ. హిమ శైలాత్మజ తావకీన కృపచే నే నింత పర్యంత మీ,క్షమపై నాడిన మాట చెల్లుబడిగా సత్య ప్రతిజ్ఞాభిధా,నము సార్థం బగునట్లు గ్రుమ్మరితి ... చంద్రా. 3. 143.

ద్వి. పలుకు పంతము చెల్లుబడి గాఁగ నతనిఁ, జల పట్టి బొంకింపఁ జాలక యున్న. ద్వి. హరిశ్చ. పూ. 388 పం.

2. చెందినది, సంబంధించినది.

సీ. పొడుపుఁ గొండకుఁ జెల్లుబడి కోన లవి యెల్లఁ గొమరు మీఱంగ నా కొమరుఁ డేలు. ప్రబంధ. 161.

చెల్లె వి. 1. చెలియలు.

శా. ఏమే చెల్లె బిటీన రాఁగదవె యేలే జాగు ... ఉ. హరిశ్చ. 3. 37.

సీ. ... చెల్లె చెలియ లనఁ జెలఁగు ననుజ. ఆం. భా. 2. 113.

2. వాత్సల్యమును దెలుపును.

సీ. చెల్లె బొమ్మల పెండ్లి చేసె దీ వేటికిఁ జేయ వైతివె యన్న సిగ్గుపడుట. దశా. 8. 82.

చెల్లెలి కట్ట– చెలియలి కట్ట (చెల్లెలు + కట్ట).

కం. వెల్లి విరిసి జలరాసులు, సెల్లెలి కట్టలను దాఁటి సీమల ముంచెన్. భాగ. 8. 709., విక్ర. 6. 80.

చెల్లెలు – చెలియలు వి. ఔ. అనుజ.

ఉ. సంకుమదంబుఁ గస్తురియుఁ జాఁదుఁ బటీరము ... కొంకక తోడఁబుట్టువులు గూరిమి చెల్లెలి కిచ్చిరిద్దఱున్. నైష. 7. 11.

కం. బలియు రగు దొరలు తమ గా,దిలి చెల్లెండ్రకు ధనంబుఁ దెత్తురు నా కి,ట్టుల మఱఁదిం బొరిగొని నీ,వలె వైధవ్యంబుఁ దెచ్చువారలు గలరే. ఉ. రా. 4. 103.

జ : చెల్లెలి కట్ట.

చెవా(వ్వా)కు – చెవియాకు (చెవి + ఆకు).

ఉ. ... చెవాకు గాజులుం, గొంచెపు వీడ్యమున్ విరులు కొప్పున నొప్ప నొనర్ప నెప్పుడుం, జంచల నేత్ర యుండఁదగు సంతత భర్తృ ఫలాభివృద్ధికిన్. పి. శకుం. 4. 78.

గీ. విచ్చుటాకు చెవ్వాకు నా వెలయుఁ గర్ణ,పత్త్రి నామంబు ... ఆం. భా. 2. 147.

చెవి వి. (సం. శ్రవః. క. కివి. త.మ. చెవి తు. కెబి)

1. కర్ణము, వీను.

గీ. ... చెవి వీ ననంగ శ్రవణ, మొప్పు ... ఆం. భా. 2. 144.

సీ. అచ్యుతు చరితంబు లాలకింపని చెవి చెవి గాదు రాట్నపుఁ జెవియ గాని. ఘటికా. 1. 144., జై. భా. 1. 86.

2. నూలు వడుకు రాట్నము యొక్క అవయవ విశేషము.

కం. వడిదాగము చెవులుం ద్రొ,క్కుడు పలకయు దిండు కదురు గుంజలునుం ద్రొ,క్కుడు బొమ్మయునుం ద్రిప్పుడు, పుడుకయునుం గలుగు రాట్నములు గైకొనుచున్. శుక. 2. 419.

3. తాళ పుఁజెవి (శ. ర.).

చెవి కొఱుకు – రహస్యముగా చెవిలో చెప్పు.

గీ. గుట్టిడక సెట్టితోఁ జెవి కొఱికి కొఱికి, సరవిగాఁ దన కేళిక సానివారి, మర్మ కర్మంబు లెల్లను మట్టుమీఱి, చీర కాసించి నుడిగెఁ బో నోరఁ జెడుగు. బహు. 5. 98.

చెవి యారన్, చెవు లారన్ – చెవి తనియునట్లు.

గీ. అమ్మహావస్తువును సుదానాకృతియు య,నంగఁ జెవియార విందుము ... భార. అశ్వ. 2. 49.

గీ. నీవు వేదశాస్త్రార్థముల్ భావితాత్మ,లగు మునీంద్రులచేఁ జెవులార వింటి. భార. ఆశ్ర. 2. 130.

చెవిఁ జెందు – వినఁబడు.

ఉ. ... ఒక పేదరాలి యిల్, చెచ్చెరఁ జేరి యుండఁ జెవిఁ జెందె వధూ మృదుగీత నాదముల్. భోజరా. 5. 222.

చెవిఁబడు- వినఁబడు.

కం. అను కలకలంబు చెవిఁబడ ... కువల. 4. 168.

ఇశ్లే: చెవిఁబొందు.

కం. దుందుభి నిస్వనములు నా, నందన మృదు మధుర గీత నాదములుఁ జెవిం, బొంది ... భార. అను. 1. 360.

చెవిఁబెట్టు-విను.

ఉ. కట్టఁడు యోగ్యశాటిఁ బొడకట్టఁడు రాచ నగళ్లకుం జెవిం, బెట్టఁడు కీర్తి ... బహు. 5. 6.

ఉ. ... చెవిఁ బెట్టెఁ గదా కత ... కకు. 4. 155.

చెవి నిల్లు గట్టు – (ఎపుడును) దగ్గఱనే యుండు.

గీ. రామచంద్రుఁడె యాది నారాయణుండు, గపులె దేవత లని నీకుఁ గనఁబడంగ, నెల్ల వేళలనేఁ జెవి నిల్లు గట్టి, విన్నపము సేయ నా మాట వినక పోతి. మొ. రా. యు. 3. 12.

సీ. ఒరుదలగా వచ్చి యొగి మఱుంగు పడంగఁ. జెవి నిల్లు గట్టుక చెప్పిరేని. విప్ర. 5. 40 రాఘవ. 4. 54.

చెవి పెట్టు – చెవి యొగ్గు, శ్రద్ధ వహించు.

సీ. అలిగితి సెవిపెట్టి యాలించి ... కు. సం. 1. 61.

చెవియుఁ జెక్కు నెఱుఁగకుండ – ఎవరును ఎఱుఁగ కుండ.

సీ. చెప్పెద మొక బుద్ధి చెవియుఁ జెక్కు నెఱుఁగ కుండఁ జైత్మృతమైన యొడమి గలది, పంచి యిచ్చెదము నీ పాలేఁబడిన మీఁదఁ బిలిచి యెవ్వరికైనఁ బెట్టుకొనుము. భోజరా. 6. 144.

చెవి వ్రేలవేయు – అంగీకరించు.

గీ. మోసపోవని వాఁడయ్యు ముదుకఁడయ్యు, విధివశంబునఁ జెవి వ్రేలవేసి సెట్టి, యర్ధరాత్రంబునం దేఁగి యడఁగి యుండె, గూబ చందాన నల వృక్ష కోటరమున. వేం. పంచ. 1. 754.

చెవుల పండువు(లు) – శ్రవణానందము.

ఉ. సన్నుత దివ్యతేజులు ప్రసన్నమతుల్ ధరణీసురేంద్రు ల,త్యున్నతలీల నంతట శుభోదయకృన్నిగమాంత వాక్య సంపన్నత మిక్కిలిం జెవుల పండువుగాఁ గ్రమ యుక్త రీతిఁ బ్రా, కెన్నయొనర్చి రింపలరఁ గేవల వైభవ లీల రంజిలన్. ఇందు. 6. 65.

సీ. ప్రతిభతో నారణ్య పర్వశేషముఁ జెప్పెఁ గవులకు జెవుల పండువులు గాఁగ. విప్ర. 1. 13.

చెవులు గఱచు – కొండెములు చెప్పు.

కం. పలుగూఁత లఱచువానిన్, గలుద్రావెడు వానిఁ జెవులు గఱచెడు వానిన్, బొలఁతులఁ దెచ్చెడు వానిన్, దొలఁగింపక సంతరింపుదురు రాజన్యుల్. వేం. పంచ. 1. 445.

చెవులు వట్టా(ట్టియా)డించు-వేళాకోళము చేయు.

సీ. చిన్ని ప్రాయపు లేడిఁ జెవులు పట్టాడించు **గతి** నున్న దీ రామ కన్నదోయి. విజ. వి. 2. 126. (ఇట ఔపమ్య వాచకము) బిల్హ.. 2. 120.

పెడచెవులఁ బెట్టు – వినకుండు, అలక్ష్యము చేయు.

గీ. చెలువ యుప్పులుకులు పెడచెవులఁ బెట్టి, ధీర గావున విగత వికార యగుచు. భార. విరా 2. 120.

కం. నను సుప్రసాద దృష్టిం, గనుగొను మే నిపుడు గొన్ని కాఱు లఱచితన్, మనుజేంద్ర వానిఁ బెడ చెవులను బెట్టుము వేఱుగాఁ దలంపక దయతోన్. భార. కర్ణ. 3. 93.

జ. చెవాకు, చెవికొఱక, చెవి చొరు పాము, చెవిటి, చెవిటి మూఁగ, చెవి దోరఁబెట్టు, చెవి యాకు, చెవుడు, చెవుడు పడు, చెవుడు పాటు, చెవుల పిల్లి చెవుల పువు, చెవుల పోతు.

చెవి కొఱక వ్రి. (√ చెవి) కొన చెవి. (శ. ర).

చెవి చొరు పాము వి. (√ చెవి) కర్ణ జలూక. (శ. ర.).

చెవిటి విణ. (చెవి + అవిటి – శ. ర.) చెవిటివాఁడు, బధిరుఁడు.

గీ. చెవిటి యనఁగను బధిరుండు చెలఁగు ... ఆం. భా. 2. 120.

సీ. పాట లన్నియు నాటపాటలై చెవిటి కూఁదిన సంకు విధమునఁ దేర సనఁగ. నృసిం. 2. 90.

చెవిటి మూఁగ విణ. (√ చెవిటి) చెవుడును మూఁగతనమును. గలవాఁడు, ఏడ మూకుఁడు. (శ. ర.).

చెవి దోరఁబెట్టు అ. క్రి. (చెవి + దోరన్ + పెట్టు) చెవి యొగ్గి విను; విను.

సీ. ... వినియెను జెవి దోరఁబెట్టె నాల, కించె

నాలించె నాఁ గేరును వినె నంచు ... ఆం. భా. 3. 119. (వ్రాఁత ప్ర. పా.).

చెవి యాకు – చెవాకు. వి. (చెవి + ఆకు) 1. లక్కాకు (శ. ర.). 2. కర్ణ భూషణము.

మ. పసుపుం గుంకుమ కజ్జలంబు నును గూర్పాసంబు తాంబూలమున్, గుసుమంబుల్ కబరీభరంబు చెవియాకుల్ మంగళాలంకృతుల్ ... కాశీ. 2. 72.

శ్లో. కూర్పాసకం చ తాంబూల మంగుళ్యాభరణం శుభమ్, కేశ సంస్కార కబరీ కర కర్ణ విభూషణమ్. సం. కాశీ. 2.

చెవుడు. వి. (√ చెవి – క. కివుడు. త. చెవిటు.) బధిరత్వము.

సీ. బాధిర్య సంజ్ఞయై పరఁగును చెవుడన... ఆం. భా. 2. 124.

సీ. కమనీయ శతకోటి ఘంటికా ఘణఘణా రవముచే దిక్కరుల్ సెవుడు వొరయ...గీ. అమరవిభుతేరు మాతలి యపుడు నడిపె. ఉ. రా. 4. 321.

చెవుడుప(డ్వ)డు, చెవుడువడు. అ. క్రి. (చెవుడు + పడు) బధిర మగు, చెవుడు గల దగు,

గీ. శంఖ రవమున శింజినీ స్వనమునను బ్ర,చండ ఘంటా స్వనంబున సకల దిశలు, చెవుడు పడఁజేసె. ... మార్క. 6. 197.

ఉ. పుష్ప ధనుర్లతా మధుప పుంజ గుణ క్వణనం బొనర్చి వా,స్తోష్పతి కర్ణముల్ మనసిజుండు చెవుడ్వడఁ జేసె నక్కటా ... నైష. 4. 28.

చం. ... భోజులును నంధక వీరులు నొక్కఁడై దెసల్, సెవుడు పడంగ నార్చి...భార. మౌ. 50.

సీ. కటు దంత సంఘర్ష కిటకిట స్వనముతో శింజినీ నినదంబు చెవుడు పఱప. దశా. 6. 115.

చెవుడు పా(డ్పా)టు వి. (√ చెవుడు) చెవుడు పడుట, చెవిటి తనము (శ. ర.).

చెవుల పిల్లి వి. (చెవులు + పిల్లి) చెవుల పోతు, శశము (శ. ర., వా.).

చెవుల పువు(వ్వు), చెవుల పూవు. వి. (√ చెవి) కర్ణ భూషా విశేషము.

గీ. చేర చుక్కయు ముంగరం చెవుల పువులు, బవిరలును గొప్పు వలయును బడఁతి యోర్తు, దిద్దె... యయా. 4. 90.

సీ. చెవుల పువ్వు బొగడ. ... అపఁగఁ గర్ణ,భూషా విశేషము ల్పొల్చు ... ఆం. భా. 2. 148.

గీ. చెవుల పూవులు బవిరలు చేరుచుక్క, కొప్పు వలయును సవరించి రొప్పు మీఱ, భూషణములకుఁ దా నొక భూషణ మయి, పడఁతి యపుడొప్పెఁ గన్నుల పండు వగుచు. కళా. 7. 66.

చెవుల పోతు వి. (చెవులు + పోతు) శశము, కుందేలు.

సీ. చెవులపో తెదుర య్యెఁ జెమరు డాదెసఁ జూపెఁ బలుమాఱు నిదె పీచెఁ బైఁడికంటి. ఉ. రా. 6. 235.

గీ...చెవుల, పోతు కుందే లనంగను ఖ్యాతి గాంచు, శశ సమాఖ్యలు. ... ఆం. భా. 2. 85.

చెవ్వ వి. శిశుఖర్జువు, పిల్లలకు పట్టెడు గజ్జి.

సీ. శిశు ఖర్జు వలరును జెవ్వ యంచనఁగను. ... ఆం. భా. 2. 129.

చే

చే – చేయి. వి. (√ చేయు) 1. హస్తము.

కం. చే సఱచి నవ్వుచుం బరి, హాసోక్తులు మెఱయుచుండ నా యుగ్మలులు. హరి. ఉ. 7. 66.

కం...న,న్నవిమిషులు గెలుతురే చే,ధను వుండఁగ. ... భార. భీష్మ. 3. 301.

గీ. ఏను నొక చేత బాలుని నెత్తిపట్టి, యొక్క చే నీఁడ చున్నంత నొయ్యఁ జేరె, దైవ వశమున నొక మ్రాను. ... దశకు. 2. 110.

ద్వి. కడుపారఁ జనుఁబాలు గుడిపి పసింశి, కుడుకతో వెండియుఁ గొన్ని సేనిచ్చి. బస. పు. 6. 120.

పం. (చేనిచ్చి – చేతికిచ్చి) ఆం. భా. 2. 138.

. తొండము.

వ... అతని రాజ్యంబునఁ గసవుఁ గఱచి చేయెత్తి మొఱఁ బెట్టుట కరుల యందు.... అము. 4. 187.

3. వశము, అధీనత.

కం. పూనంగ రాదే నాకె,ద్దానిం బూనినను నీవు తలకొని తీర్పం,గా నునికి గలుగ నేనీ,చే నుండఁగ నిట్టు లేల చెప్పెవు చెప్పుమా. భార. ద్రో. 2. 315.

ప్ర. ద్రు. తృతీయావిభక్తి ప్రత్యయము. (ఇది

హస్తార్థకమైన 'చే' శబ్దమునకు తృతీయార్థమునందు కలిగిన ద్వితీయా విభక్త్యంతమైనను క్రమముగా ప్రత్యయ మైనది.).

కం. ... కోల్పడితి గోధనము ప్రముచ్చలచేన్. భార. ఆది. 8. 117, 98, 307.

ఉ. ఎవ్వనిచే జనించు జగ మెవ్వని లోపల నుండు లీనమై. ... భాగ. 8. 73.

చేకో(గో)ల — చేతికఱ్ఱ.

సీ. చీకులు వట్టిన చేకోల యది పోయెఁ జీకుల మెచ్చోటఁ జేరువార,ము ... భా. రా. అయో. 205. (చేకోల - ప్రాపు, ఆధారము అని భావము).

సీ. వెన్నంటు డొక్కయు సన్నపుఁ జేగోల పోడి దగ్గు కాకి చూపులును మఱియు. చెన్న. 2. 29.

చేదప్పు — చేయి దాఁటిపోవు, గతించు.

కం. చే దప్పిన కార్యములకు, వేదనఁ బొందుదురె జాలి విడువు మిఁక మనః, ఖేదము విధిఁ దప్పింపం, గాఁ దరమే నీకుఁ నాకుఁ గామిని చెపుమా. ఉ. రా. 4. 105.

చే మఱచు — హస్తకౌశల శూన్యుఁ డగు.

కం. సమరంబున నెదిరించిన, సమదాహిత వీర వరులఁ జక్కడఁచుట నైజము మీకు నిట్టి యెడలన్, బ్రమయక చేమఱవ కునికి పటుశౌర్యమునన్. కళా. 4. 184.

సీ. కడమాటు పగ వానిఁ గని చేమఱచె నంచు భార్గవు మెచ్చరు బాహుజనులు. విజ. వి. 1. 4., విక్ర. 4. 98.

చే మీఁదుగా — చేతితో.

గీ. అఖిల కల్యాణ గుణశీల యా సుశీల, పెట్టెఁ జేమీఁదుగా నెల్ల చుట్టములకు, భర్తతోఁ గూడ ముత్తాటి పండు దినియె, నెత్తె ము న్మన్మ గుఱ్ఱల నెందఱేని. పాండు. 4. 267.

చేయిచ్చు — చేతికి దొరకు (ఇది వ్యతిరేకార్థము నందే కనఁబడుచున్నది).

వ. ఒక్కనాఁడు ధర్ముండు తన్నభిలషించి పైఁబడం దలంచిన నవ్విధూతపాప చేయీక తలంగిన ... కాశీ. 6. 113.

సీ. చేయీక కుప్పించి చివ్వన దాఁటుచు. ... హరిశ్చ. 2. 49., నైష. 2. 46.

సీ. చేయీఁత—తెప్ప మున్నగునవి లేకుండ చేతులతో నీఁదెడు నీఁత.

గీ. పచి మున్నీరు సేయీఁత నీఁద. భార. విరా. 4. 213.

ద్వి. చెనఁటి యీ భవవార్ధి చేయీఁత నీఁదు. ద్వి. పరమ. 2. 86. పా.

చేయూఁత — కరావలంబము ; అవలంబము, ఆధారము.

గీ. గగన వీథి విమాన మెక్కకయ చనిరి, యోగ విద్యాబలంబు చేయూఁత గాఁగ. నైష. 3. 5.

ద్వి. సకలధర్మములకు సాధ్వి చేయూఁత. రం. రా. ఉ. 172 పా. 20 పం.

చేయెత్తు—మనుష్యుఁడు నిలిచి చేయి పైకెత్తినప్పుడుండెడి యెత్తు గలది, నిలువెత్తుది.

సీ. ... చేయెత్తు టెంకాయ చెట్ల నీడ. ఇందు. 3. 48. హరికి ఎదురుగా చేయెత్తుట :— ఇది ప్రమాణము చేయు పద్ధతులలో నొకటి.

సీ. ఇంతి నీకానుతో నీ డెందు లే దని యెదురుగా హరికిఁ జేయెత్త వచ్చు. సారంగ. 2. 204.

చేయేతము — చేతితో నుపయోగించు ఏతాము.

కం. అబ్బావికిఁ జేయేతం, బుబ్బుచుఁ దంబళి యొనర్చి యుత్సాహంబున్, గుబ్బతిలఁ గొన్ని చెట్లకు, నిబ్బరమున జలము లెత్తి నిస్త్రాణుండై. హంస. 1. 186.

చేఁత వి. (√ చేయు) 1. చేయుట.

ఉ. ... సత్యభామ. ... పెల్లెత్తిన వేడ్క నవ్వర మహీరుహముం దన సొమ్ము సేఁతకై, మెత్తన వేఁడెఁ జిత్తవిభు ... హరి. ఉ. 4. 204.

ఆ. సతి విముక్తయైనఁ బతికిఁ బునర్దార, సంగ్రహంబు సేఁత శాస్త్ర మతము. భార. అది. 6. 255.

గీ. ... మహాత్ములు దక్కు నున్మార్గచరుల, దండితులఁ జేఁత వినమె. ... భార. శాం. 1. 108.

2. రచించుట.

శా. ... సర్వజనతా కర్ణామృత స్యంది గా, సర్వజ్ఞుల్ భువి మీరు భారతము ప్రజ్ఞం జేఁత యింతొప్పునే. హరి. ఉ. 9. 20.

3. కృత్యము, కర్మము, పని,

కం. ఆ చేఁత పిదప దానం, బాచరణీయంబు శక్తి
కనుగుణముగ. ... భార. అను. 3. 338.

ఉ. ... సురాంగన లెల్ల నిట్టి నీ,చేఁతకు మెత్తు
రమ్మ దయసేయక తిన్నని మేను వెన్నెలన్, వేఁతు
రటమ్మ. ... మనుచ. 3. 33.

ద్వి. మనసున వాక్కున మఱి చేఁతలందు. ద్వి.
హరిశ్చ. పూ. 364 పం.

చేఁతకత్తె విశే. (చేఁత + కత్తె) పని చేయునది, పరిచారిక.

ఆ. అతను చేఁతకత్తె లమరంగఁ గాంతలు. వేమన
3. 253.

చేఁతకా(గా)ఁడు విశే. (చేఁత + కాఁడు) క్రియాదక్షుఁడు; మొనగాఁడు, దక్షుఁడు.

చ. సరసుఁడు మంచివాఁడు గుణశాలి వివేకి పరోప
కారి యం,దఱకును నైనవాఁడు నెఱదాత మహా
త్ముఁడు సేఁతకాఁడు. ... మల్లుపు. 1. 25.

సీ. చలియిక్క దిండి యందెల ఱేని జిగి చేఁగ
సింగాణిఁ జెఱిచిన చేఁతకాఁడ. అచ్చ. రా.
అయో. 93.

చేఁతగట్టు వి. (చేఁత + గట్టు) కృతకాద్రి.

సీ. పైఁడి మెట్టుక లెక్కి పైకేఁగి చేఁతగట్లందు
దాఁగుడు మూఁత లాడి యాఁడి. యయా. 3.53.

చేఁతరాసి – చేఁతలాసి. వి. ఝురసి, ఒక కూరాకు చెట్టు (చి. ని., శ. ర.).

చేఁతఱికము వి. (√ చేఁదు ?) కీడు (శ. ర.).

కం. ప్రాఁత యగు మంత్రి తనకుం, జేఁతఱికముఁ
జేసె ననుచు శిక్షించి యొరున్, లాఁతిం బెట్టిన
నీఁతలు, ప్రమోఁతలు నై రాజు విడుచుఁ బొందక
మూఁకల్. నా. పంచ. 1. 290.

చేఁతలాసి – చేఁతరాసి (శ. ర.).

చేఁతి దొండ వి. (చేఁదు + దొండ) చేఁదుగల దొండ, తిక్త తుండికేరి (వృ. వి., శ. ర.).

చేఁతి దోస వి. (చేఁదు + దోస) చేఁదు గల దోస, తిక్తోర్వారుకము (వృ. వి.).

సీ. ... తిక్తోర్వారుకాభిధ చేఁతిదోస యనంగఁ
జెలఁగు చుండు. ఆం. భా. 2. 71.

చేఁతి పుచ్చ వి. (చేఁదు + పుచ్చ) చేఁదుగల పుచ్చ, తిక్తకాళింగి (శ. ర.).

చేఁతి పొట్ల, చేఁదు పొట్ల వి. (చేఁదు + పొట్ల) చేఁదు గల పొట్ల, తిక్త పటోలము (వృ. వి.).

సీ. చేఁతి పొట్ల యన భాసిలును దిక్త పటోలము
... ఆం. భా. 2. 60.

సీ. ... గొలిమిడి చేఁదు పొట్ల యుమ్మెత్త ...
హంస. 4. 10.

చేఁతి బీఱ వి. (చేఁదు + బీఱ) ఆవడ, ధామార్గవము (వృ. వి.).

సీ. ... ధామార్గవం బొప్పు నడవి బీఱ యనంగ
నావడ యనఁ జేఁతి బీఱ యనంగ. ... ఆం. భా.
2. 60.

చేఁతి సొఱ వి. (చేఁదు + సొఱ) తిక్తాలాబువు, కటుతుంబి (వృ. వి.).

గీ. చేఁతిసొఱనఁ దిక్తాలాబు ఖ్యాతి గాంచు. ఆం.
భా. 2. 71.

చేఁత్రాడు వి. (చేఁదు + త్రాడు) నీళ్లు చేఁదుత్రాడు (శ. ర.).

చేఁద వి. (√ చేఁదు) నీళ్లు చేఁదెడు పాత్ర.

వ. ... కొంకి గల నిడుపు వెదురునం జేఁద పుచ్చి
నీరు దిగిచి యబ్బాలుని డప్పి దీర్చి. ... దశకు.
11. 78., ఆం. భా. 2. 293.. ద్వి. పరమ. 8.607
పా.

చేఁదు స. క్రి. 1. ఆకర్షించు, లాగు.

గీ. కడిఁది విలు చేఁది గుఱి కీల కలచి నిలుపు,
మరుని కువలయ శరము కంపములఁ బోలుఁ,
దార కడకంటికై సారెఁ జేరి చేరి, వేగ మగుడ
సలజ్జ దృష్టిభ్రమములు. ఆము. 5. 13.

సీ. చెప్పని పని నీళ్లు చేఁదెద నని పోవు సంతకుఁ
బొమ్మన్నఁ జింత సేయు. శుక. 2. 208.
(ఇట 'తోఁడు' అని భావము).

కం. తనవారుఁ దాను నా కాం, చన సుగత ప్రతిమ
నపుడు సముచిత గతి నొ,య్యనఁ జేఁదుకొని మదిం
బెనఁ,గొను తమిఁ దన మఱఁదిఁ జేఁదుకొను
సమయమునన్. పరమ. 5. 21.

సీ. ఒరుఁ డొసఁగిన యీఁగి పురుడు సూపుచు లోభిచే
నర్థ మొయ్యనఁ జేఁదికొనుచు. దశకు. 5. 17.

(ఇట 'పుచ్చుకొను' అని భావము).

ద్వి. చేఁదుకో చేఁదుకో సిరిగిరి నాథ, చేఁదుకో మల్లయ్య చేఁదుకొమ్మనుచు ... కనుకనిఁ బాటలు గట్టి పాడుచును. పండితా. పర్వ. 351 పు. (ఇట 'ఉద్ధరించు' అని భావము).

2. ప్రయోగించు, ఏయు.

సీ. సింగాణిఁ గోలలు చేఁదినఁ దఱుచుగా నవి యెల్ల విఫలంబు లగుచుఁ బడియె. దశా. 4. 177.

3. పడవేయు.

వ. ... మడమ తాఁకులం బఱచియుఁ బెడచేతులం జఱచియుఁ బచ్చుదబ్బలన్ మోఁదియుఁ బాడు బావులం జేఁదియు నిట్లధికావస్థలం బెట్టుచు ... సానందో. 2. 24 పు.

వి. ఔ. అనౌ. 1. తిక్త రసము, షడ్రసములలో నొకటి.

గీ. అమరుఁ దిక్తము చేఁదన ... ఆం. భా. 1. 104.

2. విషము.

సీ. చేఁదు భోజనము చేసిన మొక్కలీఁడు దక్షాధ్వర ధ్వంస దీక్షాధికారి. వరాహ. 6. 89., హ. న. 4. 67.

చం. ... అయ్యరాళగతిఁ గన్గొని కాంచితి వీహితార్థ మిట్లలిముఖి నోరఁ జేఁదు గురియం దగునే యన నాతఁ డిట్లనున్. హ. న. 4. 67.

చేఁదు గురియు — విషము గ్రక్కు :- పనికిమాలిన మాటలాడు అని భావము.

విణ. 1. తిక్తము.

గీ. పైత్య దోషోదయంబునఁ బరుసనైన, జిహ్వకకుఁ బంచదారయుఁ జేఁదు గాదె. నైష. 2. 82.

శ్లో. పిత్తేన దూనే రసనే సితాపి, తిక్తాయతే హంస కులావతంస. సం. నైష. 3. 94.

సీ. విషమ నేత్రుఁడు చేఁతి విష మారగించుచోఁ బ్రతిపాకముగఁ జేసి త్రావె నేని. నైష. 2. 123.

2. ఇంపు కానిది; అనిష్టము.

కం. వీనులకుం బలుకులు చేఁ, దైనను జెప్పుదు హితంబు లగు కార్యంబుల్. భార. కర్ణ. 1. 310.

శా. ... పుత్ర దత్తాగ్నిలోఁ, జెల్లుం డిందఱు నన్నుఁ గార్ణ్ణి చెవికిం జేఁదై కఠోర క్రుధా, వెల్లద్భ్రూకుటి మండలుం డగుచుఁ జే విల్లంది పెల్లీసునన్. జై. భా. 7. 91.

(అఱలను) మ. ... గంధఫలిఁ బువ్వు ల్వట్టి పోఁదోలె నొచ్చెల చేఁదై ... ఆము. 5. 132.

చేఁదు మ్రింగు :- చేఁదువలె ననిష్ట మగు కార్యము చేయు.

సీ. చేఁదు మ్రింగెద వంచుఁ జిలికి నవ్వె ఘృతాచి మాయలాఁ డని తిట్టె మంజుఘోష. మనుచ. 3. 109.

జ : చేఁతి దొండ, చేఁతి దోస, చేఁతి పుచ్చ, చేఁతి పొట్ల, చేఁతి బీఱ, చేఁతి సొఱ, చేఁత్రాడు, చేఁద, చేఁదుకట్టు.

చేఁదుకట్టు వి. (√ చేఁదు) పిత్తకోశము (వా.).

చేఁప వి. మత్స్యము.

సీ. ... మీను మచ్చెము చేఁప యనఁగ మత్స్యము తనర్చు. ఆం. భా. 1. 159., ఆము. 4. 19.

చేకట్టు వి. (చే + కట్టు) 1. హస్తభూషా విశేషము.

వ. అ వ్విరించిజనకునకు నరణంబుగా ... అంగదంబులు చేసరులు చేకట్టులు ... ఒసంగిన ... ప్రబంధ. 605.

సీ. బంగరు కడియముల్ పచ్చల చేకట్లు రత్నాల వంకీ ల్కుంకుముల వెలయ వేం. మా. 1. 130.

గీ. కడెము కడియము బొద్దొత్తు గాజు సూడి,గంబు చేకట్టు గోటు ముంగాముఱు వన, హస్త భూషా విశేషంబు లలరుచుండు. ఆం. భా. 2. 149.

2. చేతి కట్టులు, చేతి సంకెలలు.

సీ. కొమ్మ వాతెఱతో గుణమ్ము గైకొన వచ్చి కఠిన విద్రుమము చేకట్లఁ బడియె. వసు. 2. 45. (ఇది మొదటి యర్థమునకుఁ గూడ నుదాహరణము).

చేకట్టు దండ — ఇతరుల హస్తములను స్తంభింపఁ జేయు దండ.

సీ. వాకట్టు బదనిక చేకట్టు దండలు కరకాండ మధ్యభాగములఁ దొడిగి. పి. శకుం. 1. 113., హరిశ్చ. 2. 8.

చేకత్తి వి. (చే + కత్తి) 1. కరవాలిక, చిన్న కత్తి.

మ. సెలకట్టెల్ తడవిండ్లు నమ్ముల పొదుల్ చేకత్తులుం బట్టెయుం,బులు ... పూని లీలన్ విశ్వం,

ఖల వృత్తిం దెరవేఁటకాండ్రు కొలువంగా వచ్చె రాజున్నతిన్. రామా. 2. 22., దశా. 1. 272.

2. మల్లులు పోట్లాడుట కుపయోగించు కత్తి.

సీ. మాసటి పోట్లాట మట్టుకుఁ దగు కత్తి చేకత్తి యనఁగను జెలఁగు చుండు. ఆం. భా. 2. 206.

చేకత్తికాఁడు వి. (చేకత్తి + కాఁడు) - చేకత్తి కల వాఁడు - మల్లుఁడు.

గీ. తీండ్ర వయ సెచ్చఁ జేకత్తికాండ్రఁ గూడి, గరిడి మాస్టీల జెట్లతోఁ గత్తిసాము, పెనఁగులాట లొనర్చుచు బేరజంపు, టూరజమ్మ్మనఁ గడు గడి దేఱఁ దలఁచి. ప్రబంధ. 616.

చేకము వి. దశ, (బట్టయొక్క) బద్దె.

సీ. బద్దెయంచనఁగను వత్తి యనఁగను జేక మంచ నఁగను జెలఁగు దశలు. ఆం. భా. 2. 153.

చేక(గ)లవాఁడు విశ. (చే+కలవాఁడు) 1. బాహు బలశాలి, పరాక్రమవంతుఁడు.

ఉ. లోకము లన్నియుం గెలిచి లోకములన్ విహ రింపఁ గంటి నే, నీ కరుణా కటాక్షమున నీరజ గర్భ రమావిభుం గడున్, జేకలవాఁ డటం ద్రతని చిత్తము రా సమరంబు చేసి యే, పోకలఁ బోక యుందు సరిపోల్పఁగ రాని పరాక్రమంబునన్. శేష. 4. 92.

2. ఈవి గల వాఁడు, దాత (శ. ర.).

చేకానుక(న్క) వి. (చే + కానుక) కైకానుక, ఉపాయనము.

ఉ. ... నాకుఁ జే,కానుక చేసె నీ నృపతి కామిని ... శుక. 3. 534.

మ. ... ఎ,చ్చోట లే దిట్టి కడాని చోఱ యిది కొంచుంబోయి చేకాన్కగా, ఘటియింపం దగు దైత్యనేత కని ... దశా. 1. 278.

చేకితానుఁడు సం. విశ. (అ. ఆ. అ.) అత్యంత జ్ఞాన యుక్తుఁడు. వి. అ. పుం. 1. శివుఁడు. 2. పాండవుల పక్షమున పోరాడిన యొక యాదవుఁడు.

చేకురు – చేకుఱు. అ. క్రి. (√ చేయు) లభించు.

చం. తరుణులు చిల్క బొమ్మలును దంతపు బొమ్మలు మేలిగాజు బ,న్నరులను మ్రాని చొప్పి కలు నల్గడ నోలిన పేర్చి శీలఁ జే,కురఁ బొమరిండ్లఁ జేయ నగు కూళ్లను వండుచు ... కు. సం. 3. 279.

(ప్రయోగాంతరము కనఁబడ లేదు)

చేకుఱు – చేకూరు (√ చేయు).

(లభించు; కలుగు)

కం. వెఱవకు కలలోఁ జేసిన, కొఱగామికి వగచు చోట గుణరత్నము చే,కుఱె నీకు నలిగి తన్నినఁ, బఱుపుపయిం బడినయట్లు పద్మదళాక్షీ. ఉ. హరి. 5. 153.

కం. మా కెమ్మెయి సామ్రాజ్యము, చేకుఱు ... భార. భీష్మ. 3. 297.

కం. సంతోషమె కద యెయ్యెడఁ, జింత యొక ప్పుడు నొకింత చేకుఱదు కదా. కళా. 6. 160.

కం. ... చే,కుఱుఁ బూర్వాకారము నీ,కుఱవుగ శాపమున కవధియును నప్పు డగున్. భా. రా. అర. 2. 400.

(సిద్ధించు, నెఱవేఱు)

కం. ఈ యిరువురుఁ బంచిన పని, సేయుదురటె ధర్మజునకుఁ జేకుఱని తలం, పేయది. ... భార. ఉద్యో. 2. 122.

ఉ. పావనమయ్యె నా కులము పండెఁ దపంబు గృహంబు లక్ష్మికిన్, సేవిత మయ్యె నిష్టములు సేకుఱె. ... భాగ. 10 పూ. 1265.

(చిక్కు, పట్టువడు)

సీ. కడకాళ్ల నందంద యొడిసి చేకుఱఁ బట్టి. ... దశకు. 5. 123.

చేకూడు – చేకూరు. అ. క్రి. (చే + కూడు)

(లభించు, ప్రాప్తించు)

శా. ఆశాపాశము దాఁ గడు న్నిడుపు లే దంతంబు రాజేంద్ర వా, రాశి ప్రావృత మేదినీ వలయ సామ్రాజ్యంబు సేకూడియుం గాసిం బొందిరిగాక వైన్యగయ భూకాంతాదులు·...భాగ. 8. 575. (ఇట శ, స లకు ప్రాసము).

సీ. చేకుఱెఁ జేకూరెఁ జేకూడె నంచన నేకార్థములు గాఁగ నెసఁగు చుండు. ఆం. భా. 3. 99.

గీ. తోడు తోడనె మేలు చేకూడుఁ గాదె. నీలా. 1. 62.

(సిద్ధించు, వెఱవేఱు)

గీ. నిన్నుఁ గనుగొనఁగాఁ గల్గెఁ గన్నులారఁ, గోర్కు లెల్లను మాకుఁ జేకూడె నేఁడు. యయా. 5. 32.

చేకూరు – చేకురు, చేకుఱు, చేకూడు. అ. క్రి. (చే + కూరు) – హస్తగత మగు – 1. లభించు; కలుగు.

గీ....శృంగారవతుల, రతులఁ బెనయించి హాళిమై నతుల గతులఁ, గేరు నేరుపు నీకె చేకూరె నార, మహిత సుకుమార మార రమా కుమార. రసిక. 4. 87.

ఉ. మీ రొక యేఁడు జో డెడసి మీఁదటఁ గుండిన పట్టనేందిరా, గారములోన నొండొకనిఁ గన్గొని వాంఛిత వైభవంబు చే,కూరిన నింపు సొంపెసఁగ గోపవధూ పతితోడఁ గూడి మీ, ద్వారవతీ పురంబునకు వత్తురు గాని తలంక నేటికిన్. చంద్ర. 3. 38.

శా. ... అది యాత్మాలోక మాత్రంబునన్, జేకూర్చున్ సకలాశ్రితాళి కఖిల క్షేమాయురారోగ్యముల్. కళా. 5. 195.

ఉ. వారిద ఖండముల్ తుదల వ్రాలె నన నొమ్మన లందుఁ గప్పు చే, కూరఁగ నొప్పు రెండు చనుఁగొండల నుండి జనించి పొల్చు శృం,గార రస ప్రవాహ మనఁగాఁ గనుపట్టి మెఱుంగుబోఁడి నూఁగారు దలిర్చు. ... రామా. 3. 82., 6. 16.

2. శక్య మగు.

ద్వి. శేషుని భేదింపఁ జేకూర కున్న, భీషణగతి వీచెఁ బేర్చి వాయువులు. రం. రా. యు. 303 పు.

2. పం.

3. అనుకూల మగు, వశపడు.

వ. విశేషించియు న ప్పర్వతీయ బలంబులోనం గూడుకొన్న రాజునకుఁ బ్రజాబాధ దఱుఁగ దెల్లెని బెదరు వాపి వారలం జేకూర్చుకొనవలయు. ఆము. 4. 222.

కం. నా కనఁగాఁ గనకము భా,మా కనుఁగొనఁ జిల్లపెంకు మాత్రము దానిం, జేకూర్చిన నా తను విదె, నీకుం గైవస మొనర్తు నీ తోడు సుమీ. శుక. 1. 430.

4. నెఱవేఱు, సిద్ధించు.

కం. ఒనరించి ధన్య మయ్యెన్, జననము పుణ్యుండ నైతి నవఫల మొదవెన్, నిను సేవించితిఁ గావున, ననఘా నీ వాంఛ తెల్పు మది చేకూర్తున్. దశా. 5. 92.

చేకూలి వి. (చే + కూలి) ఎప్పటి కప్పుడు ఇచ్చెడు కూలి.

ద్వి. ప్రాకటంబుగ నొక్క బాఁపని యింటఁ, జేకూలి గొని కొల్చి జీవించు చుండి. పండితా. దీక్షా. 49 పు.

చేకొణద వి. క్షీర మోరట (వృ. వి., శ. ర.).

చేకొణుజు – చేకొణుదు వి. పచ్చవర్ణము గల చెదలు, శిథిలి (శ. ర.).

చేకొణుదు – చేకొణుజు.

సీ. గంధర్వ నగర రేఖలు మేఘపదమునఁ జేకొణుదులు వేశ్మసీమలందు. కాశీ. 6. 58.

చేకొను – కైకొను. స. క్రి. (చే + కొను) 1. పరిగ్రహించు, స్వీకరించు.

చం. ... చే,కొని భరియింపు మీతని శకుంతల సత్యము వల్కె సాధ్వి. ... భార. ఆది. 4. 104.

ఉ. ... బ్రాహ్మణ ముఖ్యుఁ బురోహితుఁడు గాఁ, జేకొను వార మట్టి బుధసేవితుఁ గానఁగ మాకు నెం దగున్. భార. ఆది. 7. 155.

సీ. దీవనల్ వినయ విధేయతతోడఁ జేకొనుచు ... రాఘవ. 2. 16.

2, పట్టుకొను.

కం. కట్టియఁ జేకొని డేగం,బట్టి యుబుసుపోకఁ బొలము మట్టినఁ జాలున్, దొట్టిన క్రొవ్వులు గలయవి,చె ట్టడిచినఁ జెలెఁ డేమి చెప్పం బులుఁగుల్. మనుచ. 4. 24.

సీ. అడపంబు గిండి పావడ కుంచె కాళంజి సామ్రాణి ధూపంబు చామరములు, చేకొని యుడిగంబు చేయ. ... దశా. 2. 260.

3. పుచ్చుకొను, గ్రహించు.

చం. కనుఁగవఁ బిన్ననవ్వు దొలఁకన్ మునినాథుని కన్నుసన్న ని,చ్చినఁ డగ భోజనందనయుఁ జేకొని మౌనికి మ్రొక్కి ... పారి. 1. 55.

చం. గజపుర వల్లభుండు గని గ్రక్కున డాయఁగఁ

బిల్చి మెచ్చి భా,వజ సుభగుండు సేకొనియె వారలు దెచ్చిన వాని నన్నిటిన్. భార. ఆది. 2. 195.

4. పాణిగ్రహణము చేసికొను, పెండ్లాడు.

శా. కన్యం జేకొన నిన్ని లోకముల నీకన్నన్ ఘనుం డైన రా,జన్యుం డెవ్వఁడు. ... భాగ. 10 ఉ. 135.

గీ. శచిని జేకొన్న పాకశాసనుని భంగి. జాహ్నవి. 1. 140.

5. తీసికొను, తోడ్కొను.

కం. నా యనుజునకు వివాహము, సేయఁగఁ గన్యాత్రయంబుఁ జేకొని బలిమిం, బోయెద నడ్డం బగు వా,రాయత భుజశక్తి నడ్డ మగుఁ డాజి మొనన్. భార. ఆది. 4. 198.

6. జయించు ; వశపఱచుకొను, స్వాధీనము చేసికొను.

చం. ... విన్న సి,ద్ధనకు నన్గుందమ్ముండు ప్రతాపమునం జని కమ్మనాండు సే,కొని ... ఏలెన్. ... శా. ప. మ. 58. 23.

కం...ఇష్టం, బేయది దానిన తెత్తు న,జేయుఁడనై యమరవరులఁ జేకొనియైనన్. భార. ఆది. 2. 52.

చం. ... నీవు పట్టనము వీథుల వీథుల వెట్టివాఁడవై, చెడుగులఁ గూడి ధౌర్త్యములు సేయ మహీరమణుం డెఱింగెనే, విడుచును సోమయాజి మనువృత్తులు చేకొను నెల్ల వెంటలం, జెడుదుము గాదె నీ కతనఁ జీరయుఁ గూడును లేక పుత్రకా. కాశీ. 4. 93., 1. 33.

7. దగ్గఱ చేర్చుకొను ; ఆదరించు, మన్నించు.

కం. తన కపకారము మదిఁ జే,సిన జనుఁ డల్పుఁడని నమ్మి చేకొని యుండన్, జనదు ... భార. ఆది. 6. 115.

ఉ.... అ,చ్చేదివిభుండు వారలన చేకొనువాఁడగు వీర లెల్ల నా,త్మోదయ వృద్ధిపొందెను దదున్నతి గోరుదురు. ... భార. ఆది. 8. 13.

కం. నాకుఁ బతి వైన నిన్నుం, జేకొని మా యన్న యెగ్గు సేయక కాచున్. భార. ఆది. 6. 193.

చం. జనములు మాట చేకొనరు సన్నిధిఁ జెందు భార్య పుత్రుడున్, గొనకొని శత్రునట్ల తిరుగుం గడుఁ గష్టము వృద్ధదేహికిన్. భర్తృ. 3. 73.

శ్లో. వాక్యం నాద్రియతే చ బాంధవజనో భార్యా న శుశ్రూషతే,హా కష్టం పురుషస్య జీర్ణవయసః పుత్రోప్యమిత్రాయతే. సం. భర్తృ. 3. 73.

8. రక్షించు, ప్రోచు.

ఉ...వాసవి శర ప్రతతిం దొరఁగించి ద్రోణు ను,ల్లాసము మాన్చి కౌరవ బలంబులు నెత్తురు వెల్లిఁ దేలఁగాఁ, జేసినఁ గర్ణ కర్ణ మముఁ జేకొనవే యనుచున్ భయంబునన్. భార. ద్రో. 1. 382.

కం. జననాథుఁడు మన్నించుటఁ, జనవు మెఱసి యైన నధిక సఖ్యంబున నై,నను నేఁ దడసితి దాసుఁడ, నను జేకొను మనపరాధి నరనాథసుతా. భా. రా. కిష్కిం. 500., భార. భీష్మ. 3. 241.

9. పొందు, చెందు.

ఉ. ... జయము సేకొని ధర్మజుఁడు. ... భార. ఉద్యో. 1. 210.

సీ. హరిచందనాస్పదం బగు చనుఁగవమీఁదఁ బట్టుఁ జేకొనుఁ గాక భసిత ధూళి. హర. 4. 28.

10. ఆర్జించు, సంపాదించు.

వ. నాకుం బ్రియంబు సేయను నీకుం బేరు సేకొనను నిదియ సమయంబు. భా. రా. యు. 907.

కం. కాన నిరుపద్రవం బగు,చో నను విడియించితేని సులభముగాఁ జే,కో నగు నాచంద్రార్కం, బైన సుకృతము. ... దశా. 1. 139.

11. తాల్చు, ధరించు.

కం. కురు పాండవ సైన్యంబుల, దొర లడియాలముల నొప్పుతో మెఱయ సము,ద్ధుర వీరధ్వజములఁ బొలి,చిరి శౌర్యస్ఫూర్తి మూర్తి చేకొన్న క్రియన్. భార. భీష్మ. 1. 246.

12. అనుభవించు.

శా. చేకొమ్మా విషమాస్త్రకేళి కలహ క్రీడోద్భవానందముల్. వరాహ. 11. 56.

చం.... సు,స్థిరమతి రాజ్యభోగములు చేకొనఁగాఁ దఱి లేమి. ... విక్ర. 1. 71., భా. రా. సుం. 181.

13. తెలిసికొను ; గుర్తించు.

కం. నాకుం బ్రియ మిటు చెప్పితి, చేకొని హిత మగుట సంతసించితిఁ దరుణీ. భా. రా. కిష్కిం. 210.

మ. చతురామ్నాయములుం దదంగములు తూచా తప్పకుండం గ్రహించితి వేదార్థ రహస్యము దెలిసితిం జేకొంటి న్యాయ క్రమోన్నతి... విక్ర. 1. 110.

ద్వి. అలుగక నా మాట లాలింపరయ్య, చెలఁగి నా యక్కఱఁ జేకొనరయ్య. ద్వి. హరిశ్చ. ఉ. 404 పం.

14. భావించు, ఎంచు.

ఉ. ఆ సరసీరుహాక్షి నిలయంబునఁ బంకజనాభుఁ డుండుటం, జేసి యొసంగెఁబో తగవు సేకొని యొక్క లతాంతము. ... పారి. 1. 92.

15. నమ్ము, విశ్వసించు.

కం. నీ కతమున నా దాస్యము, ప్రాకటముగఁ బాయు ననిన పలు కెదలోనం, జేకొని యూఱడి నిర్గత, శోకస్థితి నున్న దానఁ జూవె ఖగేంద్రా. భార. ఆది. 2. 50.

16. లక్ష్య పెట్టు.

కం. గోకులమును గోపాలకుఁ, డాకులమునఁ దోలునట్టు లమరుల నెల్లం, జేకొనక తోలి సంపె మహాకోపుఁడు వీరభద్రుఁ డతిబలుఁడు శివా. శివ. సా. 308.

అ. క్రి. పూను, కడఁగు.

కం. మునిముచ్చులార మీ చేసిన పని యటు కట్టిపెట్టి చేకొని యేలా, ననుఁ దఱిమితి రిఁక నేమియు, ననకుఁడు నాతోడి దొంగ లైతిరి మీరున్. ప్రభా. 5. 80.

చేగ—చేవ వి. (క. చేగు. త. చేకమ్) 1. చేవ, వృక్ష సారము.

సీ. ... చేగనఁ జేవ యనఁగ సారము పేరు. ... ఆం. భా. 2. 37.

కం. చేగ గల చెఱకువింటను, బాగుగ నీలోత్పలంబు బాణంబుగ సంయోగంబు సేసి... భాగ. 10 పూ. 767.

2. బలము.

కం. నుడువులన బయలు పందిలి, యిడి హస్తము బలుసు ముంటి కెనయై దినముల్, గడపుచుఁ బొమ్మను నయ్యా, గడపు నృపుం బాయుఁ జేగ గల సైన్యంబుల్. వేం. పంచ. 1. 519.

కం. ఈ గోనములఁ గడు మీఱుచుఁ, జాగపు మెఱవడిని వేల్పు జన్నియను నెలన్, వేగన్నుల దొర ప్రమాఁకుల, చేగన్ గైకొనని యూగి చెలువపు శిబికన్. యయా. 1. 69. (ఇట 'చేగ :— దానమందలి సారము' అని భావము).

3. శ్రేష్ఠత్వము.

సీ. మిన్నేటి పాటియుఁ బెన్న యున్నతియు విపాశ వాసియుఁ జంద్రభాగ చేగ, యును శరావతి భూతియును. ... పాండు. 1. 148.

వ. చెందుప్పు చేగయు. ... కాశీ. 7. 185.

విణ. సారము గలది.

సీ. చలియుక్క దిండి యందెల ఱేని జిగి చేగ సింగాణిఁ జెఱిచిన చేఁతకాఁడ. అచ్చ. రా. అయో. 93.

గీ. సెలసు విల్లును మొదలైన చేగవిండ్లు, చులుకగాఁ దీసి శబరేంద్రసూనుఁ డేయు. కాళ. 3. 35.,

చేగడియ వి. (చే + గడియ) చేతితోఁ దీసికొనఁ దగిన గడియ.

గీ. వచ్చి యరర నిరోధంబువలను చూచి, కాంతు చేష్ట యెఱింగి చేగడియ దివియఁ, గూడ దెత్తఁగ రాదింకఁ గోరివచ్చు, చెనఁటి చుట్టాల చేత బజీత నగుదు. శుక. 2. 127.

చే గల మెకము వి. (చే+కల+ మెకము) ఏనుఁగు, హస్తి.

సీ. చే గల మెకములఁ జెండు బెండొనరించి కాలరి పౌఁజుల నేలఁ జమరి. అచ్చ. రా. సుం. 108.

చేగానుఁగు వి. (చే + గానుఁగు) చేతితోఁ ద్రిప్పెడి గానుఁగు.

కం. చేగానుఁగాడు చెఱకుం, దీఁగె రసంబునఁ బురారిఁ దేల్పక కుడువన్. హర. 1. 18.

చేగిండి వి. (చే + గిండి) చిన్న గిండి, కూజా.

సీ. చిత్రరేఖ పసిండి చేగిండి భరియింపఁ గ్రతుశుల్క మణిపాదుకలు వహింప. దశా. 4. 97.

చేగు విణ. (త. చేకు — కాఠిన్యము) దుష్టుఁడు, కఠినుఁడు, క్రూరుఁడు.

ద్వి ఆ సమయమునఁ దృణావర్తుఁ డనెడి, యాసుర సురగాలియై భోజుఁ డనుపఁ, జనుదెంచి చనుఁబాలు చవిఁ గ్రోలు బాలుఁ, గొనిపోవఁ గాన కా కొమరుని తల్లి, యడల నయ్యెడ మింట నడరు నచ్చేగుఁ, బుడ

మిపైఁ గెడపి. ... అ. మ. క. 1. 29 పా. 11 పం. (ప్రయోగాంతరము లేదు.)

చేగొడ్డలి వి. ఔ. (చే + గొడ్డలి) పరశువు.

కం. ... రాముం, డిరువదియొక మరి నృపతుల, శిరములఁ జక్కడిచెఁ దనదు చేగొడ్డంటన్. భాగ, 9. 427.

చేగోడి వి. (చే + కోడి). భక్ష్య విశేషము, కోడివడ (శ. ర.).

చేచా(సా)ఁచు అ. క్రి. (చే + చాఁచు) 1. అపేక్షపడు, ఆశపడు.

శా. ... ఎవ్వారికిం, జేరన్ రాని మహా నిధానమునకుం జేసాఁచితిం దొయ్యలీ. ఉ. హరి. 5. 155.

2. సిద్ధ మగు.

కం. ఎవ్వనితో నెచ్చోటం, జివ్వకుఁ జేసాఁప వలదు చే సాఁచినచో, నివ్వల నవ్వల నెవ్వరు, నవ్వక యుండంగఁ బగ సనం దీర్పఁ దగున్. కాశీ. 1. 109. (చి. ని. పా.).

చేచా(సా)ఁపు వి. (√ చేచాఁచు) నమస్కారము.

వ. ... నీలాచల మందలి పురుషోత్తమునకుఁ జేసాఁపు సింహాచలమందలి మహాసింహునకుఁ జిన్ని పువ్వు ... ప్రబంధ. 880.

చేచేపు అ. క్రి. (చేపు + చేపు) మిక్కిలి చేపు.

ద్వి. ... పాలిండ్లు చేచేప, మదిఁ బుత్రుపైఁ బ్రేమ మల్లడిగొనఁగ. ద్వి. పరమ. 3. 157 పా.

చేట వి. శూర్పము, చెరిగెడు సాధనము.

ఉ. ... నిండు బండికిం, జేట భరంబె ... నైష. 7. 76.

సీ. తత్కర్ణ విస్తీర్ణ తాళ వృంతోద్ధూత ధూళి చేటలఁ జల్లు దుమ్ము గాఁగ. మనుచ. 1.42., ఆం. భా. 2. 240.

జ. చేట కొల్లారు, చేటగోళ్ల బోఁటి, చేట చేఱు, చేట రిక్క మొ.

చేటకుఁడు సం. – చేటుఁడు.

చేట కొల్లారు వి. (చేట+కొల్లారు) మూఁడు ప్రక్కలను చేరిక కట్టడము గల యిల్లు, త్రిశాల.

సీ. ... త్రిశాలాఖ్య యగును జేట,కొల్లా రనఁగ ... ఆం. భా. 2. 14.

చేటగోళ్ల బోఁటి వి. (చేట + గోళ్లు + బోఁటి) శూర్పణఖ.

ఆ. సంతసించి యతని చెంత కట్టులు వోవఁ, జేటగోళ్లబోఁటి బూటకంబు, దెలిసి యవ్వలంతి దిట మొప్పఁగా దాని, ముక్కు సెవులు నొకటఁ జెక్కివైచె. అచ్చ. రా. అర. 11.

చేటచేఱు వి. (చేట + చేఱు) ఆఁడువారి ఒక విధమైన కోకకట్టు (శ. ర.).

చేట పెయ్య వి. 1. దూడ చచ్చిన ఆవు చేపుటకై చచ్చిన దూడ చర్మమును కుట్టి దానిలో గడ్డి పెట్టి చేసిన దూడ, కృత్రిమ వత్సము.

(వ్యవ.) చేటపెయ్యను జూపి పాలు తీసికొనుచున్నారు.

2. ఒకానొక తిట్టు.

గీ. ... చేట, పెయ్య కల్మచ్చు చెడుగు సాపెనల మారి.

కం. అనుచుఁ బొరుగిరుగు వారుం, దనవారుం గానివారుఁ దక్కిన వారుం, దనుఁ దిట్టఁగ ... హంస. 5. 113, 114.

సా : చెఱుపుటకు చేటపెయ్య చాలును.

చేట రిక్క వి. (చేట + రిక్క) విశాఖా నక్షత్రము (శ. ర.).

చేటి సం. వి. ఇ., ఈ. స్త్రీ. దాసి, పనికత్తె.

చేటిక సం. వి. అ. స్త్రీ. – చేటి.

చేటు వి. (√ చెడు) 1. చెడుట, నాశము.

ఆ. తనియఁ బండకుండ మును గోసికొనఁ జవి, చేఱె కాదు విత్తు చేటుఁ గలుగు. భార. ఉద్యో. 2. 56.

ఆ. ఇనుము ఱాత నీర ననలంబు విప్రుల,వలన రాజు లుద్భవంబుఁ బొందు, టిది నిజంబు తత్సమిద్ధ తేజము లెందుఁ, జెల్లుఁ బుట్టినెడలఁ జేటు నొందు. భార. శాం. 2. 171.

శ్లో. అద్భ్యోగ్ని ర్బ్రహ్మతః క్షత్త్ర మశ్మనో లోహముత్థితం, తేషాం సర్వత్రగం తేజస్స్వాసు యోనిషు శామ్యతి. సం. భార. శాం. 55. 24.

2. మృతి, చావు.

ఆ. నలువ బుద్ధిఁ జూచి నాకారి చే టింక, నిక్కమయ్యె నంచు నిశ్చయించె. భా. రా. అర. 2. 148.

రగడ. ఏటవాలైన యది యీ యరఁటి శాలెంత, చేటునకె యగు చూలుచేఁ గలుగు మే లెంత. మనుచ. 3. 84.

3. అశుభము; కీడు, ఆపద; బాధ.

గీ. చేటు చేడ్పాటు గీడ్పాటు చెట్ట కీడు, సేగి చెడిది సిలుగు నాఁగఁ జెలఁగు నశుభ, ము ... ఆం. భా. 1. 99.

సీ. చేటు చెడిది చెట్ట సేగి సిలు గనఁగ నాప దభిఖ్యలై యలరు చుండు. ఆం. భా. 2. 211.

ఆ. రాజు నొద్దఁ బలువుఁకు సంకటము గాఁగఁ, దిరుగు పనుల కెంత తేజమైన, వాని బుద్ధి గలుగు వారొల్ల రది మీఁదఁ, జేటు దెచ్చు టెట్లు సిద్ధ మగుట. భార. విరా. 1. 126.

ఆ. వినుము సూతతనయ మనబోఁటు లాతనిఁ, జెఱుతు మనుట నోరి చేటు గాదె. భా. కర్ణ. 2. 24.

ఆ. పేదకోప మెందుఁ బెదవుల చేటు గా,కుడికి యేమి సేయ నోపు నన్ను. కళా. 6. 30.

చేటుఁడు సం. వి. అ. పుం. 1. దాసుఁడు, పనివాఁడు. 2. నాయికా నాయకులను గూర్చుటయందు సమర్థుడగు సచివుఁడు (విట చేట విదూషకాదులు శృంగార నాయకునకు సహాయులు. అందు పీఠ మర్దుఁడు మున్నగువారు ఉత్తములు. విటుఁడును విదూషకుఁడును మధ్యములు. శకారుఁడును చేటుఁడును మున్నగువారు అధములు).

చేటు కాలము వి. (చేటు + కాలము) వినాశ కాలము.

సీ. ... నీ యట్టి జోదునకు శల్యుండును గురు నందనుండుఁ గృపుఁడు, దుశ్శాసనుఁడు నేను దోడ్పడ నతనికిఁ జేయార్వ వచ్చునె చేటుకాల.

ఆ. మైనఁ బ్రబలిన వట్టె నంతియ తన తోడి, వార సోదరులును వీరు సనిన, నేల యెల్ల మనమ యేలుదము ... భార. ద్రో. 4. 291.

కం. ... ఏము బదరికా వన భూమిం, జేరితిమి నరకుఁ డిమ్మెయిఁ, గారించెం దనకుఁ జేటుకాలంబునకున్. ఉ. హరి. 1. 114.

శ్లే: చేటు తఱి.

గీ. ఇన కులీనుఁడు ... అగ్ర,శిఖర మెక్కి వెలిఁగె లంక చేటుతఱికిఁ, గానఁబడు నా గ్రహప్రతిభానుఁ డనఁగ. భా. రా. యు. 461.

చేటు పడు – చేడ్పడు (చూ. చేటుపాటు).

చేటుపాటు – చేడ్పాటు. వి. (√ చేటుపడు).

(భంగము)

సీ. ... ఇనుప. గీ. గుండియకుఁ జేటుపా టింకఁ బుండరీక, నయన యెన్నఁడు లేమి నిర్ణయము గాదె. భార. స్త్రీ. 2. 47.

గీ. ... చిరజీవి జాత,బాష్పుఁడై చెప్పెఁ దన చేటుపాటు మతికి. వేం. పంచ. 3. 168.

చేట్లకొఱవి విశే. (శ. ర., బ్రౌ., చి. ని.– చేట్లు + కొఱవి). ఆం. భా. 3. 13. (చెట్లకొఱవి. ముద్రి).

చేడి గేరియ వి. దుష్టుఁడు.

గీ. కొంటె కసుమాళమును దూబ కొంపచెఱుపు చేడిగేరియ చెఱపనచేట రోసు. హంస. 5. 118. ('చేరి గేరియ' క్రొత్త ప్రతి పా.).

చేడియ(డె) వి. (సం. చేటికా) 1. స్త్రీ, ఆఁడుది.

గీ. ... ఇట్టి చేడియలు గలరె. భార. విరా. 2. 27.

సీ. ఈరేడు భువనంబు లేలు సంపదచేడె మొలక చందురుఁ దాల్చు ముద్దరాలు. భీమ. 1. 4.

గీ. చెట్ట యని తిట్టరే తోడి చేడె లెల్ల. ఉ. రా. 1. 183., ఆం. భా. 2. 104.

2. భార్య.

సీ. ... అప్పెను వఱపునందుఁ, గూడు లే కాతని చేడియ మువ్వురు కొడుకులలోపల నడిమివాని, మెడఁ ద్రాడు వోసి ... హరి. పూ. 2. 40.

చేడ్ప(డ్వ)డు – చెడు. అ. క్రి. (చేటు + పడు).

(చచ్చు)

చం. ... కాల్పఁ దొడంగె హుతాశనుండు సే,డ్పడఁగ వనంబులోని మృగ పక్షి భుజంగమ భూత సంఘముల్. భార. ఆది. 8. 259.

ఉ. ... ఎవ్వఁ డంపె నినుఁ జేడ్పడఁ జేయఁ దలంచి ... అచ్చ. రా. యు. 101.

(భంగము నొందు, భగ్న మగు; పోవు.)

శా. బాలుం డెక్కడ బండి యెక్కడ నభోభాగంబుపైఁ జేడ్పడం, గాలం దన్నుట యెక్కడ. ... భాగ. 10 పూ. 257.

ఉ. ... కాముచేఁ, జిక్కిన నెమ్మనంబుఁ గడుఁ జేడ్పడు మానము. ... భార. విరా. 2. 23.

(కలఁత నొందు, వ్యాకుల పడు ; ఖిన్నమగు)

కం. కడు భయమున మాతలి చేడ్పడి రథచోదనమునం దపాటవుఁడైనన్, వడి నేన రథము గడపుచుఁ, దడయక యేసితిఁ గడంగి దానవుల పయిన్. భార. అర. 4. 63.

వ. ... తాను బడిన యలజడి తలంపునఁ బుట్టు నివ్వెరపాటునన్ జేడ్పడు చిత్తంబుతో ... ఉ. రా. 8. 81.

ఉ. ... యోధావళి ... చేవయు లావుఁ జూపుటయుఁ జేడ్పడి రా ప్రతివీరు లందఱున్. భార. శల్య. 1. 230.

కం. మా నయనంబులు దత్తేజోనిహతము లగుడుఁ దెలియఁజూడ నశక్యం, బైనం జేడ్పడి యుండం, గా నొక భూతంబు వలికె గగన తలమునన్. భార. శాం. 6. 368. (చూ. 369).

(బాధపడు, కష్టపడు)

ఉ. ఈవును నేన పోలెను మునీశ్వర భాగ్యము లేమి జేసి కాశీ విరహాగ్ని తాపమునఁ జేడ్పడినాఁడవు ... భీమ. 3. 5.

మ. ... దైన్య దశలన్ జేడ్పడ్డ వేళన్ సుపర్వ నదీ తోయ పవిత్ర కుంజయుత మా ప్రాలేయ శైలంబు మెల్లనఁ జేరందగు ... మల్లభూ. వై 78.

చేడ్పాటు – చేటుపాటు. వి. (√ చేడ్పడు – త. కేడు పాడు) 1. అశుభము ; ఆపద.

గీ. చేటు చేడ్పాటు గీడ్పాటు చెట్ట కీడు, సేగి చెడిది సిలుగు నాఁగఁ జెలఁగు నశుభము. ... ఆం. భా. 1. 99.

కం. బెడఁద దెస చేటు చేడ్పాట్, గొడవ. ... అనఁ జను విపత్తు గౌరీరమణా. ఆం. సం. మాన. 59.

సీ. బలితంపుఁ జేడ్పాటు తొలకరి యుదను క్రొక్కార్ని రుదాలుపు గముల యూఁద. అచ్చ. రా. బాల. 63.

2. బాధ, కష్టము ; ఖేదము.

శా. సింగం బాఁకటితో గుహాంతరమునం జేడ్పాటుమై నుండి. ... వచ్చు నోజన్ ... అస్మత్సేనపై వీఁడె వచ్చెం గుంతీసుత మధ్యముండు ... భార. విరా. 4. 95.

మ. ... నీకును జగన్మాన్యైక చారిత్ర యీ చిగురుంబోఁడికి నాకునుం గటకటా చేడ్పాటు వాటిల్లె ... భీమ. 3. 6.

మ. ... కైక తన సౌభాగ్యంబు శోభిల్లఁగా, సిరి పెంపార విభుండు దాను మనఁగాఁ జేడ్పాటుతో నేను బాహిరమై యుండెద నొంటి నీ వకట నన్నేకాకినిం జేసితే. భా. రా. అయో. 78.

చేత – చే. ప్ర. ద్రు. (√ చేయి) 1. తృతీయావిభక్తి ప్రత్యయము. (ఇది కర్తృ కరణాద్యర్థముల యందు ఉపయోగింపఁబడును. దీని ‘అ’ కారమునకు వృత్తి యందు ‘ఇ’ కారము వచ్చును. ఉదా: నీచేతి ప్రోపు).

(కర్త్రర్థము)

వ. అంత ద్రోణుచేత ననుజ్ఞాతుండై కర్ణుండు ... భార. ఆది. 6. 34.

కం. విను మదియుఁ గాక ప్రాణుల, కనయము నెఱుఁగంగ రాని యనఘుఁడఁ దేజో, ధనుఁడఁ బరేశుఁడ నీచేతను గానంబడితి నిదె పితామహ కంజే. భాగ. 3. 321.

ఉ.... కాలుచేతి బల్, త్రొక్కుల నమ్మను ప్రభృతులుం దుద రూపఱకుండ నేర్చిరే. ఆము. 2. 78.

(కరణార్థము)

కం. తన విద్యా తపములచేత నుపార్జిత మైన పేర్మిఁ దగ నఖిలంబున్, వినియోగించి విభుని పంచినకంటె నుదాత్త చిత్ర శిల్పముఁ దొడఁగెన్. హరి. ఉ. 4. 210.

2. గ్రహ్యాది యోగజం బగు పంచమికి వచ్చునది.

గీ. కడిఁది బిరుదు కయ్యమునక కాలు ద్రవ్వ, నాతఁడిది మున్ను నారదుచేత వింటి. హరి. ఉ. 2. 122.

శా. అప్పుల్ వారిధిచేతఁ బుచ్చికొని ... ఆము. 4, 158,

చేతఁబట్టు స. క్రి. (చేతన్ + పట్టు) అవలంబించు, ఊఁతగాఁ గొను.

ఆ. ... నరనాథ ... విడువు శోక మతనిఁ, జేతఁబట్టి నీవు మాతంగ తురగాదికముల బంధుజనులఁ గాచికొనుము. భార. మౌ. 117.

చేతకము సం. విణ. (అ. తికా. అ) 1. తలఁపించునది. 2. తలఁచునది.

చేతకి సం. వి. ఈ. స్త్రీ. 1. కరక (వృ. వి.). 2. కరకకాయ. 3. జాజి (వృ. వి.). (వాచ.).

చేతన సం. వి. ఆ. స్త్రీ. 1. జ్ఞానము, తెలివి. 2. బుద్ధి 3. చైతన్యము. 4. స్వరూప జ్ఞాన వ్యంజకమగు చిత్తవృత్తి. 5. మనస్సు.

ఉ. ... పవమాన నందనుం, డాతటి నేమి యైన విహితాద్భుత కర్మము లాచరించెనో, చేతన కింపు గుల్కఁగ వచింపు మనంగ వసిష్ఠుఁ డిట్లనున్. సమీర. 4. 56.

చేతనఁబ్రాలు — చేతన్నఁబ్రాలు. వి. తలఁబ్రాలు.

ఉ. ... తరంగమాలికా, నీతములైన ముత్తెములు నిచ్చలుఁ బైపయి నాడు ముక్తికం, జాతదశాయతాతి ఘనసంభ్రమ మొప్ప ముముతు మౌళిపైఁ, జేతనఁబ్రాలు వోయుగతి శీతసమీర సమీరితంబులై. వాల్మీ. 1. 70.

చేతనకి సం. వి. ఈ. స్త్రీ. 1. హారీతకి, కరక (వృ. వి.). 2. కరకకాయ.

చేతన పడు మి. అ. క్రి. చైతన్యము నొందు.

సీ. సృష్టిచే నెవ్వఁడు చేతన పడకుండు. భాగ, 8. 10.

శ్లో. విశ్వం చేతయతే న యమ్. సం. భాగ. 8. 1. 8.

చేతనము సం. విణ. (అ. ఆ. అ.) ప్రాణము గలది. వి. అ. పుం. జంతువు.

చేతనించు సం అ. క్రి. ప్రాణము నొందు, చైతన్యమొందు.

ఆ. అతని కన్నునీర నాప్లుతం బైన యా, శవము చేతనించి చలన మొంది, భార. అను. 2. 450.

చేతనీయ సం. వి. ఆ. స్త్రీ. బుద్ధి యనెడి యోషధి.

చేతనీయము సం. విణ. (అ. ఆ. అ.) తెలియఁదగినది.

చేతనుఁడు సం. వి. అ. పుం. 1. మనుష్యుఁడు. 2. జీవుఁడు. 3. పరమేశ్వరుఁడు.

చేతన్నఁబ్రాలు - చేతనబ్రాలు.

మ. ... ఆరామరమా వసంతులఁ గడంకం బెండ్లి సేయించుచో, వెలయం బట్టిన యుల్లబంబు పగిదిన్ వేమాఱుఁ దద్భూమిపైఁ, జెలు వొందించుచు రాలుఁ బుష్పవితతుల్ చేతన్నఁబ్రాలో యనన్. (విన్నకోట పెద్దన్న ప్రద్యుమ్న చరిత్రము).

చేతప్పు వి. (చే + తప్పు) వ్రాఁతతప్పు.

గీ. వ్రాయసంబులు వ్రాయ వ్రాయఁ, గొంకు కొసరును జేతప్పుఁ గొనక యుండు, లలిత ముక్తాఫలాకార విలసనమున, మతి మరున్మంత్రి వేదాద్రి మంత్రివరుఁడు. పాండు. 1. 71.

చేతము సం. — చేతస్సు.

(మనస్సు)

ఆ. కాముఁ డనెడు వేఁటకాఁ డేయుచును రాఁగ, నువిదచేత మనెడు నోదమునను, వసుమతీశ చిత్త వన్య కరీంద్రంబు, పడియెఁ గాని మగిడి వెడల దయ్యె. పి. శకుం. 2. 90.

ఉ. చేతము చల్లఁ జేయవలె ... (పెద్దన మాలిక).

చే తముకు వి. (చే+ తముకు) చిన్న తముకు, చిన్న తుడుము (శ. ర.).

సీ. తఁలి రమ్మనినఁ జేతము కొక్కటియె కాని పేర్కొన వెఱతురు పెద డమామి. చంద్రా. 1. 50.

చేతయితవ్యము సం. — చేతనీయము.

చేతరించు అ. క్రి. (క. చేతరిసు) చైతన్యము కలదియగు.

వ. ... మరు భస్మాకారంబు గని త్రినయనానలాహతుం డగుట నిశ్చయించి శోకపరవశయై పడి చేతరించుచు ... కు. సం. 5. 545.

సీ. భాషామృతముఁ గర్ణపథముఁ జొనుపవే చెలువ నీ జీవంబు చేతరింప. కు. సం. 5. 614.

ద్వి ... చరాచర భూతజాలంబు, చేతరించుటఁ జేసి శివుని ప్రసాద, చైతన్యవర్తులు జంతువు లగుట. పండితా. దీక్షా. 26 పు.

చేతవు(గు)లు అ. క్రి. (చే + తవులు) 1. లభించు, దొరకు.

కం. చేతుల కసి వోఁ గయ్యము, సేతవిలెదు నట్టి విధము చింతించి ననుఁ బ్రీతుంగాఁ గరుణింపుము ... ఉ. హరి. 5. 22.

2. నష్టము వచ్చు.

ఉదా: ఆ వ్యవహారములో వానికిఁ గొంత చేతగిలినది.

చేతస్సు సం. వి. స్. న. 1. చిత్తము, మనస్సు, మది. 2. చిత్తవృత్తి. 3. చైతన్యము. 4. ప్రజ్ఞ, తెలివి.

చేతాఁకు వి. (చే + తాఁకు) సాహసము.

కం. నాతోఁ దలపోయక రో,షాతురతన్ బ్రతిన వట్టి తవనీనాథ, వ్రాతంబు వినఁగ నిట్టులు, చేతాఁకున దెప్పరంబు సేసితి కంటే. భార. ద్రో. 2. 302.

శ్లో. సైంధవం చాస్మి హంతేతి తత్సాహస మిదం కృతమ్, అసంమంత్ర్య మయా సార్థ, మతిభారోయ ముద్యతః. సం. భార. ద్రో. 75. 2.

చేతాళ్లు వి. బ. మల్లుని యాయుధములు.

గీ. ... చేతాళ్లనంగ, మల్లి యుద్ధాయుధాఖ్యలై యుల్లసిల్లు. ఆం. భా. 2. 207.

చేతించు సం. అ. క్రి. చైతన్యము నొందు.

ద్వి. ఆత్మయు నొడలు వేఱై యుండియును ద,దాత్మ చేతను వ్యాప్తమైన దేహంబు, చేతించు నట్లు దోఁచియు శరీరంబు, చేతింప దాత్మయే చేతించుఁగాని. పండితా. వాద. 195.

చేతిబిడ్డ వి. (చేయి + బిడ్డ) పసిబిడ్డ (శ. ర.).

చేతి లోనిది, చేతిలోని వాఁడు విణ. హస్తగతము; అధీనుఁడు.

గీ. ... సజ్జనుని చేతిలోని యది బ్రహ్మలోకంబు దీని మీర, లేర్పడఁగ నెన్నఁడును విని యెఱుఁగ రెట్లు. భార. శాం. 6. 298.

ఆ. ఇట్లు సేయ వేని యింద్ర మీ రెల్ల నా, చేతిలోని వార చెప్పనేల, యిపుడ పట్టి నిగ్రహించెద ... ప్రభా. 1. 88.

చేతివ్రాలు వి. బ. (చేయి + వ్రాలు) హస్తరేఖలు (శ. ర.).

చేతోంశువు సం. వి. ఉ. పుం. జీవుఁడు.

చేతోభవుఁడు సం. వి. అ. పుం. మన్మథుఁడు.

చేత్రాడు వి. మల్లుని యాభరణ విశేషము.

వ. ... తమలోఁ దారొకరి కొకరు పదరికొని పట్టు నూలి యల్లిక చేత్రాళ్ల గమకంబులును ... ప్రబంధ. 78.

గీ. కావి తిరుకాంసె దట్టులు గావు బొట్లు, మొల్ల సరు లొప్పు చరిత్రాటి పిల్లజుట్లు, పెద్ద చేత్రాళ్లు గల జోడు బిరుదు జెట్లు. ప్రబంధ. 82.

చేదండ – కైదండ. వి. (చే + దండ) హస్తావలంబము.

ద్వి. చేయెత్తి లెమ్మని చేదండ యిచ్చి, యో యన నడిపించె నొక పరిపాటి. ద్వి. శ, సా. 3. 115 పా. 3 పం.

చేదరిసె(ర్సె)నము – చేకానుక. వి. (చే + దరిసెనము).

గీ. నెమ్మి నీరీతిఁ జేదర్సెనమ్ము లొసఁగి, ప్రియుల సన్నిధి మర్మగర్భితము గాఁగఁ, బ్రౌఢ గోపాంగనలు దమ ప్రాఁత వలపు, వెల్లివిరి చేసి రిందిరావల్లభునకు, జై. భా. 3. 76.

చేది సం. వి. ఇ. పుం. ఒకానొక దేశము.

చేదిరాజు సం. వి. అ. పుం. శిశుపాలుఁడు (కృష్ణుని మేనత్త కొడుకు. కృష్ణునిచేత చంపఁబడినవాఁడు).

చేదివియ వి. (చే + దివియ) దివ్వటీ, కరదీపము.

వ. ... క్రందుగా మండు చేదివియలు చెందొవలునున్ గా ... మనుచ. 5. 71.

చేదివ్వె – చేదివియ (చే + దివ్వె).

సీ. చేదివ్వె ప్రతిమ చౌసీతి బంధముల మేల్కట్టు గొజ్జఁగి నీటి గాజుకుప్పె. వైజ. 3. 74.

చేదుడ్డు వి. (చే + దుడ్డు) చేతికఱ్ఱ.

మ. ... వశ్యంపు మం,దులునున్ జోఁపుడు గోలలున్ గుఱుచ చేదుడ్లున్ సమగ్రంబులై, చెలువారన్ భటకోటి వచ్చె మృగయా శృంగారమేపారఁగన్. హరిశ్చ. 2. 8.

చేదోడు విణ. (చే + తోడు) సహాయము; కార్యసహాయము.

శా. ... శుంభచ్చమూ, సంపద్వైభవ మొల్ల కేఁగెఁ దన యజ్ఞానంబు చేదోడుగన్. దశకు. 4. 84.

కం. దైతేయారికి మాఱట, చేతుల క్రియ నొప్పి రెండుఁ జేదోడై విఖ్యాతులు తమ్ములు వేమ, క్ష్మాతలపతి కన్నవిభుఁడు మల్లప్రభుఁడున్. హరి. పూ. 1. 24.

కం. ఆ దేవదేవి తనకున్, జేదోడుగఁ దోఁటపనులు చేయుచు నుండెన్, బైదలికి భుక్తిమాధుక, రౌదన శేషంబు గరుణ నొసఁగుచు నతఁడున్. పరమ. 3. 213.

శా. బంగారందియ ముక్కునం గమిచి పైపై నంచ యల్గింపఁగా, సింగారం బగు ముద్దుఁ జిల్క తనకుం జేదోడు వాదోడుగాన్. విజ. వి. 2. 157.

చేదోడు పడు అ. క్రి. (చేదోడు + పడు) సహాయమగు, తోడ్పడు.

కం. పెక్కు భవంబులఁ గూర్చిన, నిక్కపుఁ బుణ్యమున కపుడు నిర్భర పాకం, బెక్కిన భక్తిని హరిపైఁ, జిక్కిన చిత్తంబు దనకుఁ జేదోడు పడన్. హరి. ఉ. 5. 201.

చేను వి. దే. (బ. చేలు) 1. క్షేత్రము, పొలము.

సీ. చేననఁ జెలిక నా క్షేత్రంబు విలసిల్లు ... అం. భా. 2. 230.

సీ. చేనఁ బండిన విత్తు చేనికె ఫలకాంక్షఁ బేర్మిఁ గ్రమ్మఱ వెద వెట్టినట్లు. కు. సం. 1. 49.

ఉ. హాలికు లెన్నఁడుం దెగని యారుల చేలును జౌకుమళ్ళు ... ఆము. 4. 124.

2. సస్యము.

సీ. ఏఁటేఁట విరినీట నిరుగారునుం బండుఁ బ్రాసంగు వరిచేలఁ బసిఁడిచాయ. భీమ. 2. 54.

గీ. ... వెలుగు చేన్మేసినఁ, గాచువార లెందుఁ గలరె జగతి. ఉ. హరి. 5. 42.

3. అడవి.

సీ. అలకంబమయ్య దానైన దేమో కాని సింగ మొక్కటియైనఁ జేల లేదు. యయా. 1. 106. (శ. ర. పా.).

చేపట్టు స. క్రి. (చే + పట్టు) 1. చేతితో పట్టికొను.

సీ. తడవిండ్లు సేపట్టి తడయక యెలుకులై యార్చుచు ... భార. అర. 1. 300.

గీ. పసిఁడి బుఱ్ఱట కొమ్ము చేపట్టి వచ్చె, భవునిఁ గొలువంగఁ బాతాళ భైరవుండు. భీమ. 5. 110.

2. (ఆశ్రితులు మొదలగు వారిని) ఆదరించు, చేరఁదీయు; అనుగ్రహించు.

శా. నా తమ్ముండు ఘనుండు మల్ల రథినీనాథుండు నిన్నాతత, శ్రీతోడన్ సముపేతుఁ జేసి యెలమిం జేపట్టి మాకిచ్చుటం, జేతోమోద మెలర్ప రామకథ మున్ జెప్పించి యత్యుత్తమ, ఖ్యాతిం బొందితి. ... హరి. పూ. 1. 37.

కం. ఆపద యగుచో నెందును, రూపించిన నంద కలిగి రూపుగ భక్తుం, జేపట్టుదు నీసరి గా, నోపునె యేదైవములు నహోబలనిలయా. నృసిం. 5. 144.

కం. ఏపట్టున నీవు ననుఁ, జేపట్టుట గానఁబడదు చెనఁటులకు హరీ, మాపట్టు గెలుచునట్లుగఁ, జూపట్టుము శేషతల్ప శుభగాకృతితోన్, పరమ 2. 137.

3. స్వీకరించు, గ్రహించు.

మ... నీవు లేనియెడ నీ పట్టంబు నీ మంత్రు లిచ్చిరి నా కింతయు నీదు రాజ్య మిది వే చేపట్టు నేఁ బోయెదన్. భా. రా. కిష్కిం. 130.

గీ. భక్తి నే యాశ్రమంబు చేపట్టి నప్పు, డైహికాముష్మిక సుఖంబు లంద వచ్చు. కాశీ. 3. 208.

శా...కొండవీటి పుర రాజ్యోర్వీశ్వరుల్ మంత్రిగాఁ జేపట్టన్ బసవ ప్రధానుఁ డిల మించెన్ భాగ్య సంపన్నుఁడై. కవిరా. 1. 28.

4. ఆశ్రయించు.

కం. పుట్టితి వజు తనువునఁ జే, పట్టితివి పురాణపురుషు భవనము. ... తుద, ముట్టితివి మహా ప్రబోధమున మునినాథా. భాగ. 1. 91.

5. వివాహమగు, పెండ్లియాడు.

మ. అతిలోకుండు స్వరోచి నీకుఁ బతి యా నా రాజుఁ జేపట్టి య, ప్రతిమ శ్రీ విభవంబుఁ గాంచెదవు నా పల్కొండు గానేర్చునే. మనుచ. 6. 56.

6. (రతియందు) కూడు, కలయు.

సీ. నీ పతి నిట మున్ను నిన్నుఁ జేపట్టక యుండు కాలంబున నోర్వ లేక, విసివి యే మాడిన. ...

కళా. 4. 128.

మ. అతిదాక్షిణ్యుఁ డతండు పూర్వకవి కావ్యప్రౌఢ వాచారసో, న్నతులం దేలిన దేలుఁ గాక యెపుడున్ నావంటి కించిజ్జ్ఞుచేఁ, గృతి విశ్వాస మెఱింగి చేకొనియెడున్ శృంగార వద్వల్లవీ, రతులం జొక్కియుఁ గుబ్జమేను వగ మీఱన్ దీర్చి చేపట్టఁడే. అని. 1. 16.

7. సంపాదించు.

సీ. ఆశ్రిత సంరక్షణా భ్యుత్థితంబైన పరమ పుణ్యంబు చేపట్టు మిపుడు. నైష. 2. 77.

ఉ. పెట్టితి బంధుకోటికి నభీప్సిత వస్తు చయంబు గీర్తి చేపట్టితి. ... కాశీ. 3. 215.

8. ధరించు, తాల్చు.

గీ. భాగ్యదేవత రూపు చేపట్టినట్లు, లలితగతి నున్న సద్గుణాలంకరిష్ణు, విష్ణుఁ బొడఁగంటి భవములు వీడుకొంటి. ఉ. హరి. 2. 146.

సీ. పర్జన్యమూర్తిఁ జేపట్టి యే వర్షింతు సలిల ధారలు సస్యములు ఫలింప. కాశీ. 5. 312.

6. వహించు, పూను.

కం. ఈ పనికి మీరు ధైర్యముఁ, జేపట్టుట యిరవు గాదె చిత్తమున ... రుక్మా. 5. 127.

సీ. అథవ యంతర్యామివై ప్రేరకత్వము చేపట్టి జనుల శాసింతు వీవు. శివరా. 1. 103., పరమ. 1. 120.

10. నిర్ణయించు, స్థిరపఱచు.

సీ. శోభనాంశము మీరు శోధించి చెప్పుఁడా యని పల్క వారును నట్టి లగ్న, గీ. మరసి చేపట్టి యాసన్నమయ్యె దేవ, శుభముహూర్తంబు. ... నైష. 6. 36.

అ. క్రి. చేపట్లు పట్టు.

గీ. జెట్టితండంబుతోడఁ జేపట్టి హొంత, కారి విఱిచిన యట్టు నగ్గలిక విఱుతు. భార. విరా. 1. 81.

వి. 1. (ముగ్గు మొదలగువానితో) చేతితో పెట్టు పట్టు

కం. చూపట్టఁగ గోమయమునఁ, జేపట్టొనరించి జడలఁ జెక్కిన లింగం, బా పోకలాఁడి గైకొని, వేఁపికడ న్నిలిపి భక్తి వివశయ పోలెన్. శుక. 2. 38.

శా. రారయ్యా యని శుద్ధిమచ్చరణు గోత్రాదేవతాపుత్రు వి, స్మేరాగ్ని ప్రభుఁ గూరుచుండ నిడి మ్రోల్ చేపట్టు గావించి నీ, రాగం బండిన ప్రాంత రాజనపు దివ్యాన్నంబు నొక్కింత వా, ర్ధారాధౌతముఁ గుండ యూడ్చి యొసఁగెన్ రంభాఫలాశంబునన్. పాండు. 4. 168

2. అవలంబము.

కం. ఆ పర్వత శిఖరస్థలి, ప్రాపున నొక యెఱుకు పల్లె పటుతర లోకై, కాపాదిత సౌఖ్య శ్రీ, చేపట్టయి వెలయు బుధవశీకర మగుచున్. భల్లా. 3. (శ. ర.).

3. పాణిగ్రహణము, పెండ్లి.

గీ. ... వి, వాహనామంబు పెండ్లి చేపట్టు కాలు, ద్రొక్కు పెండిలి యనఁగఁ బెంపెక్కు. ... ఆం. భా. 2. 177.

గీ. తాలిమికిఁ గాలఁ దన్నినతపసి సాక్షి, భాగ్యమున కాదిలక్ష్మి చేపట్టు సాక్షి, త్రిభువనగురుం డగుటకు విరించి సాక్షి, నిన్ను వర్ణింప నలవియె నీరజాక్ష, ద్వా. 4. 23. (ప్రాఁతప్రతి పా.).

(బ) చేతిపట్లు ; కలహము.

సీ. ఎలతుమ్మెదులదిమ్మ తలఁ గ్రమ్మకయమున్న చిగురు చేపట్లకు డిగకమున్న. గీ. అబ్జముఖులార యేఁ బోయి యచలకన్య. యుత్తలము దెల్పి వసురాజు చిత్తమరసి, వత్తు ... వసు. 4. 25.

సీ. పొంచి చేపట్లకు వచ్చు నాతని విలోకించి ప్రార్థనము గావించ వలయు. ప్రబోధ. 4. 27.

మ... సిగ పీడన్ వెనుచక్కి పింజె వదలన్ చేపట్లకున్ వచ్చినన్, నగి యావిప్రుఁడు వెజ్జి యన్యధనమైనన్ నేను గైకొందునే. ఉ. రా, 6. 361,

చేపట్టుఁగొమ్మ — హస్తావలంబము ; ఆశ్రయము.

గీ. వినయమున కిమ్ము దాక్షిణ్యమునకు సెలవు, సత్యమున కాస్పదము సదాచారమునకుఁ బ్రాపు నైపుణ్యమునకుఁ జేపట్టుఁగొమ్మ, యలవియె నుతింపఁ గంకంటి యప్పఘునుని. ఉ. రా. 1. 37.

చేపట్టుఁగుంచము విణ. (చేపట్టు+కుంచము) 1. చేతిలోని కుంచమువంటివాఁడు — ఎవరేది కోరిన అది యిచ్చువాఁడు.

సీ. చేపట్టుఁగుంచ మక్షీణ రంగ దభంగ శృంగార

శాస్త్ర ప్రసంగలోలుఁ, డమ్మహారాజ దేవేంద్రుఁడు. ... శుక. 1. 48.

2. స్వాధీనుఁడు.

గీ. ... చేపట్టుఁ గుంచ మగుచు, వాఁడు వర్తింప చెఱనీటువగలు పూన, నెంచి యించుక యైన నాసించ దొరుని, రతుల కాసించ దా చేడె ప్రాణ విభుని. శుక. 2. 204.

కం. నీపట్టు గలుగువాఁడై, చేపట్టుంగుంచమైన చెలువుని నొకనిం, జేపట్టి రతులఁ దేలక. ... శుక. 1. 77.

చేపడవ వి. (చే + పడవ) చేతితో నడపుపడవ, దోనె.

గీ. ఈఁదుకొయ్యలు తెప్పలు నీఁదు కాయ, లరడ లరికోళ్లు పడవలు తరులు పుట్లు, చేపడవ లోడ లాదిగాఁ జెలఁగునట్టి, యంబుతరణంబులకు నెల్ల నధిపుఁ డతఁడు. హంస. 4. 182.

చేపడు అ. క్రి. (చే + పడు) 1. లభించు.

ఉ. పాపపు బ్రహ్మ గోపికల పల్లెలలోన సృజింపరాదె ము,న్నీ పురిలోపలన్ మనల నేల సృజించెనసైన నిచ్చలుం, జేపడుఁ గాదె యీ సుభగుఁ జెందెడి భాగ్యము సంతతంబు ... భాగ. 10 పూ. 1353.

కం. ... తుది నెట్టులు, శ్రీవిభవము పాండవులకుఁ జేపడున కదే. భార. భీష్మ. 2. 199.

సీ. తులసిచే హరిపాదములు పూజ గావింప బ్రహ్మలోకంబు చేపడఁగఁ గలదు. శేష. 2. 94.

2. పట్టువడు, దొరకు.

ఉ. ఈ పనిమీఁది భారమున నీ విట వచ్చితి గాన పాండవుల్, సేపడి రేని చంప ... భార. ఉద్యో. 4. 68.

ఉ. ... ఓ, పాపఁడ బాలసూర్యనిభ బాలశిరోమణి నేఁడు గాలికిం, జేపడి పోయితే యనుచుఁ జీరుచు ... భాగ. 10 పూ. 167.

కం. మదవతికిఁ గోక చేపడి, నది మొదలుగ గుట్టుపాటి యడలుఁ గుమారుం,డు ... సారంగ. 2. 148., ఆం. భా. 3. 105.

3. అగు, కలుగు.

కం. చాయయు నందము నించుక, యీయను వని నీవు చెప్ప నెఱిఁగెద వేనిన్, వేయేల పుట్టుఁ జేరును, శ్రీయును బ్రాయంబుఁ దెలియఁ జేపడును దుదిన్. హరి. ఉ. 7. 106. (తెలియఁ జేపడును – తెలియ నగును) కావ్యా. 1. 120.

4. వశ మగు, అధీన మగు.

సీ. ఏపాటి బలియైనఁ జేపడుఁ బ్రాణి హింసాది పూజనముల కాసపడఁడు. ఆము. 4. 200.

చేపావడ వి. (చే + పావడ) చేతి రుమాలు.

వ. ... వడ దాఁక కుండ నెడనెడం బన్నీరు చిలికిన చేపావడల మొగంబులు దుడిచికొనుచు ... రఘునాథ రామాయణము. 2. 133.

చేపు (చేఁపు. శ. ర., చి. ని.) స. క్రి. (క. చేపు)

1. (పాలను) స్రావోన్ముఖముగఁ జేయు.

కం. ... అతని యున్న యెడ గోధనముల్, మెఱుఁ గెక్కి పాఁడి నేమిం,గొఱత వడక యుండఁ జేపి కురియుచు నుండున్. భార. విరా. 3. 103.

సీ. పసితిండి మెకపు లేబాలెంత లాఁకొన్న జింక కూనలకు బా ల్సేపి యొసఁగ. అచ్చ. రా. బాల. 122.

2. (పాలను) స్రవింపఁజేయు.

కం. క్రేపుఁ దలఁచి పసి మేయుచు, జేపిన పాల్గలయ నెండచేఁ బాంథజనుల్, దూపింపమి కఱుఁ డంపిన, యా పాగా యనఁగ నదుల నంచలు మెఱసెన్. ఆము. 4. 168.

అ. క్రి. 1. పాలు స్రవించుట కున్ముఖ మగు.

కం. ... అవ్వనితకు బాలెంత తెఱం,గునఁ జన్నులు సేపె నపుడు గూరిమి పేర్మిన్. భార. అర. 7. 352.

చం. ... సూతుఁడు దెచ్చి తాను మున్, కొడుకులఁ గాన కున్కిఁ బ్రియకుం దగ నిచ్చినఁ జేపెఁ జన్నుల, ప్పడఁతియు నప్పు డాదిగ శుభస్థితిఁ బెంచెఁ బ్రయత్నశీలయై. భార. ఉద్యో. 4. 33., పార్వ. 2. 39.

2. (పాలు) స్రావోన్ముఖమగు.

కం. కొనిపోయి ధర్మగేహిని, కనురక్తి నొసంగఁ బొంగి యాయమయును జే,పు నిజ స్తన్యంబులచేఁ, బెనిచెన్ ... ఆము. 5. 6.

వి. (పాలు) స్రావోన్ముఖ మగుట.

గీ. శూలి నాంచారి పాలిండ్ల చూచుకములు, పాల చేపున గిలిగింత వాఱుటయును. హార. 2. 95.

సీ. ధారుణీగవికి రత్న మహౌషధంబులు చేపు పుట్టించిన క్రేపుఁగుఱ్ఱ. వరాహ. 10. 48.

సీ. ఎత్తి చన్నిచ్చుచో నిరుదెసఁ బాలిండ్లు చేతులఁ బుడుకుచుఁ జేపు గలుగ. భాగ. 10 పూ. 289.

చేపుణికిళ్లు వి. బ. (చే + పుణికిళ్లు) చేతితో తడవుకొనుటలు.

కం. రా పొమ్మని పిలువని యా, భూపాలునిఁ గొల్వ భుక్తి ముక్తులు గలవే, దీపంబు లేని యింటను, జేపుణికిళ్లాడినట్లు సిద్ధము సుమతీ. సు. శ. 92,

చేపెట్టు వి. (చే + పెట్టు) చేతి దెబ్బ; దెబ్బ.

కం. మౌని నయినాఁడ రాముని,చే నొక చేపెట్టు మేసి ... చం. రా. 5. 60. (చేపెట్టు మేసి—దెబ్బ తిని).

చేపెట్టె వి. (చే + పెట్టె) మంజూష, చిన్న పెట్టె (శ. ర.).

చేబ వి. మల్లబంధ విశేషము, ముప్పదిరెండు విన్నాణములలో నొకటి.

వ. ... సమసీసంబు సురాటంబు చేబయుఁ గందనంబును ... ప్రబంధ. 78.

సీ. కన్నాత చాంగణ కందణంబు తిణింగి గొంతు మాఱును జేబ కుమ్మరింపు, గీ. ... నాఁగఁ జెన్నలరు చుండు, ముప్పదియు రెండు విన్నాణములకుఁ బెళ్లు. అం. భా. 2. 209., హంస. 1. 206.

చేబంతులు వి. బ. (చే + బంతులు) కందుక క్రీడా విశేషము.

సీ. పుష్ప వాటికలలోఁ బోదలందు విహరించుఁ బంతంబు మెఱసి చేబంతు లాడు. బ్రహ్మో. 3. 30.

చేబదులు వి. (చే + బదులు) చేతియప్పు. పద్దు మొదలగునవి వ్రాయకుండ వడ్డీ లేకుండ నల్పకాలములో తీర్చుటకు పుచ్చుకొన్న అప్పు (వా.).

చేబాడిత – (చే + బాడిత).

సీ. చికిలి నిగ్గులు చిమ్మ చిన్నారి క్రొవ్వాఁడి చేబాడిత భుజాగ్రసీమఁ జేర్చ. కకు. 2. 23.

చేబాడిస వి. (చే + బాడిస) చిన్నబాడిస (శ. ర.).

చేబిరుసులు వి. బ. (చే + బిరుసులు) ఒక విధమైన బాణసంచు.

కం. పంజులును బగలువత్తుల, పుంజము లాకాశబాణములు చేబిరుసుల్, వింజామర కోపుల చాలుం జెలువు వహించె లోక లోచనములకున్. రా. వి. 5. 61.

చేబుఱ్ఱ వి. (చే+బుఱ్ఱ) ఊఁదునట్టి సాధన విశేషము.

గీ. అంతఁ బరకాలుఁ డెలచూచు నాత్మభృత్యు, లీల వెట్టియుఁ జేబుఱ్ఱ లిడియు మిగులఁ, దన్ను నెచ్చరింపఁగ నార్చి తాఁకె వారిఁ, గడు నడవిఁ జేర్చునొక వాఁకకనుమలోన. పరమ. 4. 205.

ద్వి. ఇక్కువ చూపట్ట నీలలు వెట్టఁ, దవిలి కొందఱు వచ్చు దళముల దళము, చెవి సోఁకఁ గడ నుండి చేబుఱ్ఱ లిడఁగ. ద్వి. పరమ. 7. 498 పా.

చేబోడి విణ. (చే + బోడి) - చేతిలో నేమియు లేనివాఁడు - నిర్ధనుఁడు.

గీ. అడిగినంతయు రో యిచ్చినట్టి క్రొత్త, కోడెఁ జేకొని తను వెళ్లఁ గొట్టుటయును, బాఁతిఁ దన వల్పు లంజియఁ బాయలేక, వ్రీడ యించుక లేని చేబోడి బోఁజుఁగు. కవిక. 4. 99.

చేమ వి. శాకభేదము.

గీ. రాజనల తోడ శృంగబేరముల తోడఁ, జిరుగడపుఁ బెండలము తోడఁ జేమతోడ, నొప్పు నాలుగు పొలములం దుపవనములు, భువనసారము పీఠికాపుర వరమున. భీమ. 2. 56.

సీ. తడి యింకునిలఁ జేముమడివోని తమ్మి గుంపులను జీలుగుల నెండలు గడపుచు. ఆము. 2. 58.

చెట్టు చేమలు – చెట్టు మున్నగునవి (బ్రౌ.).

సీ. చెట్టు చేమలు గారుచిచ్చునఁ గమరిన నున్నని గిరులె యేనుఁగులు గాఁగ. వరాహ. 10. 29.

జ చే: మపూ రాజనములు.

చేమంతి వి. (సం. సేమంతీ) 1. పుష్ప వృక్ష విశేము; పుష్పవిశేషము.

ఉదా : చేమంతి అంటు.

గీ. వఱలుఁ జేమంతి యనఁగ సేవంతి. ... అం. భా. 2. 52.

సీ. సెజ్జపైఁ బఱచిన చేమంతి ఱేకులు కలయ నిండీవర దళము లయ్యె. విక్ర. 1. 139.

సీ. ... మరుని పూఁదూఁపు చేమంతి బంతి. నీలా. 2. 27.

('చౌమంతి' అని యొక చోట మాత్రము కలదు).

కం. ... చామంతులు చెంగలువలు జాజులును దగన్. రాధామాధవము. 4. 154.

జ : చేమంతి పువ్వు,

చేమంతిపువ్వు వి. (చేమంతి + పువ్వు) 1. పుష్పవిశేషము ; స్త్రీల శిరోభూషా విశేషము. (శ. ర., వా.).

చేమపూ రాజనములు వి. బ. (√ చేమ) ధాన్యవిశేషము (శ. ర.).

చేమిరి వి. (చే + మిరి) ఆతంచనము, తోడు.

సీ. ఆతంచ నాఖ్యయై యలరుఁ జేమిరి యన. ... ఆం. భా. 2. 259.

సీ. కలదండిపసిఁ బిడి కాఁచి చేమిరిఁ బెట్టి యొఱఁగకుండఁగఁ బట్టి యుట్టి నొట్టి. వేం. పంచ. 4. 455.

సీ. బానలోపలఁ బచ్చిపా లుండ మించి చేమిరి యిడ్డపా ల్పొయిమీఁదఁ బెట్టు. శుక. 2. 561.

చేమొగుచు అ. క్రి. (చే + మొగుచు) చేతులు మొగుడఁ జేయు, చేతులు జోడించు ; నమస్కరించు.

కం. కాంచి యనుష్ఠానము ముగి,యించి యరుగునట్టివేళ నెదుట నిలిచి యా,చంచలలోచన లతనికిఁ గించిద్దూరమునఁ జేమొగిచి మ్రొక్కుటయున్. వైజ. 2. 7.

చేమొగుపు వి. (√ చేమొగుచు) (నమస్కారము, ప్రణతి).

వ... శ్రీవైకుంఠమందలి వాసుదేవునకు మ్రొక్కులామోదస్థల మందలి సంకర్షణునకుఁ జేమొగుపు ప్రమోదస్థల మందలి ప్రద్యుమ్నున కేటికోళ్లు ... ప్రబంధ. 880.

చేమోడుచు(డ్చు) అ. క్రి. (చే + మోడుచు) నమస్కరించు.

గీ. ... కేల్ మొగిచెఁ గొలిచె, నెఱఁగెఁ జేమోడ్చె నన నమస్కృతి యొనర్చె, ననుట కివి యాఖ్య లగు. ... ఆం. సం. మాన. 31.

చేమోడుపు(డ్పు) వి. (√ చేమోడుచు) నతి, నమస్కారము.

మ. కని జోహా రిడఁ గోటనల్గవనులం గాఁపున్నవా రేఁగుదెం,చినవారిం దవధారు దేవ యనుచుం జేమోడ్పుతోఁ గంచుకుల్, వినిపింపన్. ...ఉ. రా. 4. 274.

సీ. ... చిన్ని పూచేమోడ్పు జేజె ... అన నమరు దండము పేళ్లు. ... సాం. ని. మాన. 25.

చేయఁబెట్టు స. క్రి. (చేయన్ + పెట్టు) చేయించు.

గీ. భోజనము సేయఁబెట్టిన భూవరేణ్య, పైతృకం బొప్పు సర్వసంపన్న మగుచు, నతిథి యపుడు తిరస్కృతుం డయ్యెనేని, పైతృక క్రియ వృథ యని పలికె శ్రుతులు. వి. పు. 4. 266.

చేయప్పు – చేబదులు. (చే + అప్పు).

సీ. చేయప్పు అడిగి తెచ్చెద నంచుఁ జని కాంచుఁ గోడెమిండని తప్పుకోలు మ్రొక్కు. శుక. 2. 368.

చేయము సం. విణ. (అ. ఆ. అ.) 1. కూర్పఁదగినది; ప్రోగు చేయఁ దగినది. 2. కోయఁ దగినది (పుష్పాది).

చేయమ్ము వి. (చే + అమ్ము) చేతితో విసరెడి బాణము.

సీ. చాపానపేక్షమౌ శర మొప్పు చుండుఁ జేయమ్మంచనంగ జోడమ్మనంగ ఆం. భా. 2. 213.

సీ. తళుకుఁ గ్రొవ్వాఁడి బెబ్బులి కోఱచేయమ్ము గుత్తంపు టెలుఁగుతో లుక్కుప్పసంబు. చంద్రా. 2. 38., ద్వి. పరమ. 6. 485 పా.

చేయలఁతి – చేవలఁతి. విణ. (చే + అలఁతి) అధీనము, వశము ; సాధ్యము.

సీ. నే నిన్నుఁ గీర్తింతు నిట్టి కీర్తనమున వరద ముకుంద నిర్వాణరూప, నాచిత్త మే కీడునకుఁ జేయలంతి గా కెప్రొద్దు నీయందు నెఱయుఁగాత. హరి. ఉ. 5. 203. ('చేవలంతి' అని శ. ర. పా.).

కం. తపములు దానంబులుఁ జే,సి పడయు లోకంబు లెల్లఁ జేయలఁతులు భూ,మిపులకు సంగర విద్యా,నిపుణతఁ దలఁకుడిగి పోరం నేర్చినఁ జాలున్. భార. ద్రో. 2. 299.

కం. అడిబీర ముడిగి రాక్షస, చెడక మరలి పొమ్ము నీకుఁ జేయలఁతియె యీ, యెడ యింక నీవు నిలిచినఁ, బడ నడుతురు గన్న నిన్నుఁ బ్రమథగణంబుల్. నిర్వ. 4. 84.

వి. 1. చేతిబలము.

కం. చేయలఁతిం గని సమరము, సేయుము నను బోఁటితోడఁ జెనయకు నరనా,రాయణులు వారె యచటికిఁ, బోయెదవేఁ బోయి బ్రతుకు పొంక ముడుగుమీ. భార. ద్రో. 4. 243.

2. సమీపము.

మ. పఱచున్ దవ్వుగఁ జేయలంతి నిలుచున్. భార. అర. 6. 327.

(మాయలేడి వర్ణనము) చం. ... చే,యలఁతికిఁ జేరినం జిదిమినట్టులు దూరము దాఁటి. ... భా. రా. అర. 2. 46.

చేయి — చే. వి. ఔ. (√ చేయు) 1. హస్తము.

గీ. ... దమయంతి చేతి దర్పణము దక్క. నైష. 1. 68.

కం. అడుగక యుండినఁ దగు వర, మిడునే నిష్కారణంబ యీశ్వరుఁ డైనం, బుడమిం జేయవు చేతులు, కుడువదు నోరనెడుమాటకును దప్పగునే. కుచేల. 1. 94.

2. కిరణము.

మ. తొగసూ డల్గిన తమ్మిముద్దియకుఁ జేతుల్ సాఁచి నిద్దంపు మే,ల్జిగి కన్పట్టు మడుంగు దువ్వలువలిచ్చెన్ గూర్మి నా నంచచాల్, దిగియెన్ ... అచ్చ. రా. అయో. 43.

సీ. వేయిచేతుల ఱేఁడు వెలుఁగుల యొకిమీఁడు. ఆం. సం. దేవ. 16.

3. తొండము.

ఉ. భీముఁ డుదగ్రతం గదియఁ బెల్లగు నా కరిచేతిశీకర, స్తోమమునం దురంగములు దోఁగి. ... భార. ద్రో. 1. 326.

4. హస్తము, ఇరువది నాలు గంగుళముల పరిమాణము.

గీ. పరమ పదనాథుఁ దిరిగి రా నిరువదేను, చేతుల ప్రమాణమునఁ గల్గు భూతలంబు, ముక్తికరమైన శ్రీ క్షేత్రమూర్తి యందు, నర్ధభాగంబు సుమ్ము చంద్రార్ధనిటల. పాండు. 2. 116.

ద్వి. మూరెంట నొక్కొక్క మునిపల్లె గలదు, భూరి శ్రుతిస్మృతి స్ఫురితంబు లవియుఁ, జేతెంట నొక్కొక్క సెలయేఱు గలదు, ఖ్యాతదివ్యాంగనా కలితంబు లవియు. పండితా. పర్వ. 384 పా.

5. పంచసంఖ్య, అయిదు.

(వ్యవ.) నాలుగు చేతుల పిడుకలు.

6. వశము, అధీనత.

గీ. దూతి యున్నాను నేను నీ చేతిలోన, నింక నెటువంటి క్రియలచే నితఁడు దెలియు, నట్టివెల్లను జేయు మోయమ్మ నాకు, మించు నుపకారమును జేతు మేలు సేయు. గంధ. 203.

చం. వడి నరికట్టుకొన్న జనవల్లభుఁ డంబుదపంక్తి చేతిలోఁ. బడిన హిమాంశు మండలము భంగిఁ దిరోహితుఁ డయ్యె ... వరాహ. 9. 13.

7. పక్షము.

(వ్యవ.) ఈ వ్యవహారమునందు వాఁడు ఎదురు చేయిగా నున్నాఁడు (శ. ర.).

8. సామర్థ్యము.

కం. కడుఁ బెద్దకాలమున కి,ప్పుడు గలిగె సురాళితోడఁ బోరు కడువెసన్, బొడిచెద నొడిచెద నహితుల, నుడుగక నాచేయి చూచుచుండుఁడు మీరల్. హరి. ఉ. 10. 118.

అఱచేతిది — అఱచేతిలో నున్నది, సులభము.

కం. మాధవసేవారతుఁ డగు, గాధి మునీశ్వరుని పుణ్యకథ విన నాధి, వ్యాధులు పొందక చిత్తస,మాధానము గలిగి మోక్ష మఱచేతి దగున్. వాసిష్ఠ. 4. 127.

నీ చేతిది — నీ చేతిలోనిది, నీ యధీనము.

సీ. ఆతనిఁ గూర్చి నా ప్రాణంబు రక్షింపు మింతయు నీ చేతి దేమి చెప్ప. నైష. 2. 77.

చేయిచూపు — దానము చేయు.

ఉ. వారక వడ్డికిచ్చి కుడువన్ వెర వారిన దానశీలు నె,వ్వారికిఁ జేయి చూపక ధ్రువంబుగ లోభగుణంబు పట్టని,స్సారత నుండు వేదవిదు సామ్యముఁ జేర్చి రమర్త్యులందు న,వ్వారిజసూతి దాని యగువాఁ డధికుం డనియెన్ హవిర్విధిన్. భార. శాం. 5. 249.

చేయి మీఁదుగా నడచు – తన చేయి మీఁదుగా నుండునట్లు ప్రవర్తించు, ఒకని యాచింప నక్కఱ లేకుండ గౌరవముతో నుండు.

చం. గడుసరి యచ్చకూళ పలుగాకుల వీడుము చేయి మీఁదుగా, నడచిన పూర్ణకాముఁడవు నా యనుజన్ముఁడ విట్లు సేయుదే. పాండు. 3. 44.

చేయించు స. క్రి. (√ చేయు) చేయఁజేయు.
(ఒనరింపఁజేయు)

కం. నిరతముగఁ దీర్ఘ సేవా,పరులకు శాంతాత్ములకుఁ దపస్వులకును దు,ష్కర మెద్దియు లేదని చె,చ్చెర ధర్మజుఁ దీర్ఘసేవ సేయింపు మొగిన్. భార. అర. 2. 295.

కం. ఆ సమయమునఁ గుమారిం, గై సేసి తదీయ జననిఁ గాన్పించి చకో,రీ సుదతి సుప్రయాణ, శ్రీసూచన చేసి ప్రణతి సేయించుటయున్. విక్ర. 4. 192.

(అనుష్ఠింపఁ జేయు, ఆచరింపఁ జేయు).

ద్వి. ... మీరైన నన్నుఁ, జేకొని యజ్ఞంబు సేయింప వలయు. రం. రా. బాల. 56 పు. 12 పం.

చేయిదోడు – చేదోడు (చేయి + తోడు) (కశ్యపబ్రహ్మ). సీ. ఆదికల్పంబునాఁ డఖిల ప్రపంచంబు సృజియించు బ్రహ్మకుఁ జేయిదోడు. భీమ. 1 45.

చేయు స. క్రి. (క. కెయ్. త. సెయ్.) 1. కావించు, ఒనర్చు.

చం... వాయుసారథి జవంబునఁ దా నిట వచ్చె నేమి సే,యుదు సుతులార యీ బలము నొయ్యనఁ బోయి చొరుండు ... భార. ఆది. 8. 304.

ఉ. ... చేయుము దూతకృత్యమున్. నైష. 3. 63.

2. సృజించు, పుట్టించు; నిర్మించు.

గీ. అంత మేల్కని కూర్చుండె నాదిపురుషుఁ, డాదిమబ్రహ్మ జగము సేయంగఁ దలఁచి. శివరా. 1. 54.

శా. ... నవస్వర్గక్రియాకేళిచే, నాదిన్ గాధితనూజుచే సగము సేయఁబడ్డ మిన్నెలు ప్రా,సాద స్వచ్ఛదుకూల కైతవమునం జాలఁగ నొప్పున్ బురిన్. నైష. 2. 41.

వ. ... మణిపర్వతంబునం బురంబు సేసి ... ఉ. హరి. 1. 84., భా. రా. సుం. 99.

3. అనుష్ఠించు. ఆచరించు.

ఉ. చేయుము రాజసూయ మెడ సేయక దానన చేసి దోషముల్, వాయు నిలేశ భూప్రజకు ... భార. సభా. 1. 97.

కం. విదితముగ నిన్నుఁ జేయిం,చెదఁ గ్రతువు ధరాధినాథ చేయుము నీ క,భ్యుదయం బగు ... భార. అర. 3. 189.

4. నెఱవేర్చు.

కం. పితృసంకల్పము సేయఁగ, సుతుల కవశ్యము వలయు ... భార. సభా. 1. 93.

శా. ... నీ, వాలేఖర్షభునాజ్ఞ సేయఁదగదే యజ్ఞాళి మైకోలుమై ... నైష. 3. 125.

మ. నిను మన్నింపఁడొ నీ మనోరథముల న్నెయ్యంబుతోఁ జేయఁడో ... పారి. 2. 25.

5. కలిగించు.

వ. ... విశ్వేదేవతల కనాశ్వాసంబు సేసి ... హర. 3. 9.

ఉ. ... పరాశరుఁడు గర్భము చేసిన ... భాగ. 9. 669.

గీ. జడలు మోతుద్రు పల్లవశంక సేయ. పారి. 1. 44.

ఆ. చెఱకుఁగోల లాడి చేసె రసము. హర. 1. 22.
(ఇట 'తీయు' అని భావము).

6. పరిణమింపఁ జేయు, మార్చు.

సీ. ఉల్లతెల్లని తురగోత్తము వాలంబు నల్ల సేసితి రేని ... భార. ఆది. 2. 34.

చం. ... ఊర నీవు నే,నును గడియింపఁ జొచ్చినఁ దనూభవ గోడలు పైఁడి సేయమే. శుక. 3. 76.

7. పచనము చేయు, వండు.

సీ. ... అడబాలతనమున నర్థిఁ గొలిచి, యుండ వసిష్ఠున కుర్వీశుఁ డొక్కనాఁ డన్నంబు సేయఁగ నతనిఁ బనుప ... భాగ. 9. 237.

ఉ. నీరసమాంస మేటికి వణిగ్వర పుత్రుని యుత్తమాంగమున్, గూరలు సేయవైతి వివిగో నిజపుత్రనిసర్గ మోహముల్. హర. 2. 126.

8. ఏర్పఱచు.

గీ. కామ పరమేష్ఠి నీ మనఃక్రౌర్య మెఱిఁగి,
పుష్పములు నీకు నాయుధమ్ములుగఁ జేసె. నైష.
2. 136.

ఉ. ... నింగియున్ భువియు వేడుకఁ దాళము చేసి
బిట్టు వా,యింతునె ... భా. రా. యు. 1341.

చం. ... సౌధమందుఁ జే,ర్చిన నెన రొప్పఁగా
విడిది చేసుక యంత వసించి వేడుకన్. శుక. 1. 336.

9. విభజించు, విభాగము చేయు.

ఉ. ఆది ననంతసంఖ్యఁ దనరారుచు నేరి
కగమ్యమైన యా, వేదము నెల్ల విప్రులుఁ బ్రవీణ
తతోఁ బఠియించునట్లుగా, శ్రీదనరార నాలువుగఁ
జేసిన పుణ్యుఁ బరాశరాత్మజు, న్మోదముతో
నుతింతు ... విక్ర. 1. 10.

10. (చింతాదులు) వహించు.

ఉ. ఓయి మహీసురప్రవర యుల్లమునం దిఁకఁ
జింత యేమియుం, జేయకు ... సీమం. 1. 40.

కం. ఇక్కరణి నించు కంతయు, నెక్కువతక్కు
వలు లేక యిరువురు సరిగా, నుక్కునఁ బోరాడి
శ్రమం, బెక్కుడుగాఁ జేసి నిలిచి రెడగా నంతన్.
కళా. 3. 268.

శా. ... ఒక్క వే,దండస్వామి మదంబు సేసెఁ
గరిణీ ధామంబు లల్లాడఁగాన్. కు. సం. 1. 86.

వ. ... ధనమాత్రం బపేక్షించి సకల పురుషులయం
దనురాగంబు చేయునది సామాన్యవనిత ...
గంధ. 75.

11. (పేరు) పెట్టు.

కం. ఘను నగ్రతనయు రాముం, డనుచుం గైక
సుతు భరతుఁ డనుచు సుమిత్రా, తనయులఁ గ్రమ
మున లక్ష్మణుఁ, డనుచును శత్రుఘ్నుఁ డనుచు
నాఖ్యలు సేసెన్. భా. రా. బాల. 160.

వ. ... అతనికి. ... ఉగ్రుండును మహాదేవుండు
నను నామధేయంబులు సేసి. ... వి. పు. 1. 122.

12. పెండ్లి చేయు.

కం. చాలుం జెప్పకు నీ కా,యా లేటికి మేదినీ
సురాధిప యేనొం, డాలిం జేసెదఁ జేకొను,
మాలు సుఖార్థంబో వేదనార్థమొ చెపుమా.
మార్క. 5. 144.

(వ్యవ.) ఆ పిల్లను వాని కిచ్చి చేసినారు.

13. పరిపాలించు, ఏలు.

కం. చేయునది రాజ్యమఁట యఘు, మేయవధిగ
నీఁగువారి మేమనఁ జన దా,మ్నాయ మశక్యాను,
ష్ఠేయముఁ జెప్పదు స్వశక్తిఁ జేయఁగఁ జెప్పున్.
ఆము. 4. 284.

14. ఇది తుమున్నంతమున కనుప్రయుక్తమై
ప్రేరణార్థము నిచ్చును.

మ... వియద్గంగా ప్రవాహంబులో, పటి హైమాం
బుజ నాళము ల్పెఱికి యాడ్వంజేయు దేవాళిచే,
నిటు దైతేయుఁడు కేళిదీర్ఘికలలో నిచ్ఛావినోదం
బుగన్. హర. 3. 7.

చం. ... తా,వలవఁగఁ జేసె భూసతిని వశ్యవిధి
జ్ఞుఁడు గాన నేర్పునన్. పారి. పీఠి. 22.

ఉ... ఒరుం డొరుల న్వినిపించినమాట డెందముం,
జెంద ముదంబు దక్కి చెడఁజేయఁ డొరున్. ...
ఆము. 2. 40.

15. ఏలు.

శా. ఆదేశంబున నేక దేశమును జేయం జాల దేదే
శమున్. రఘునాథ రామాయణము. 2. 5.
(దీనికి తుమున్నర్థమున 'చెయ్యన్' అను రూపాం
తరముగూడ కొన్ని యెడల కనఁబడుచున్నది.).

కం. నెయ్యంపు గొడుకుల నిటు లెడ, సెయ్యంగా
మిగులఁ బలముఁ జేకొనియెను నేఁ, డయ్యయొ
యాకట్టిఁడి బ,ద్దియ్యంబున కేమి యెగ్గు దలఁచి
తినో చుమీ. అచ్చ. రా. అయో. 95.

శా. అయ్యా యెక్కడ నుండి యిక్కడకు లీలా
ర్థంబు విచ్చేసి నా,రియ్యజ్ఞానన మీఁద నింతదయ
మీ కెట్లయ్యె నేఁ డెద్ది నేఁ, జెయ్యంగాఁ గల యూ
డిగం బని ప్రశంసింపన్ ఫణిగ్రామణీ, శయ్యా
స్తుండు ప్రసన్నమూర్తి యయి రాజన్యున్ విలో
కించుచున్. కాశీ. 1. 58.

అర్పణ(ము) సే(చే)యు – (అర్పణము + చేయు)
ఇచ్చు.

ఉ. కాంత యనంతరంబ మణికంధరుఁ గన్గొని
నీవిఁకన్ విని,శ్చింతత దేవి కర్పణము సేయుము
కొంకక. ... కళా. 4. 185.

సీ. ... పర్యుషితమును నర్పణ సేయఁజాల. ... పాండు. 4. 166., శ. శాం. 3. 84.

చం. ... సహస్రాక్షుఁడు భీమలింగమున కర్పణ చేసిన యచ్చరల్. ... భీమ. 5. 30.

ఆదరణ సేయు — (ఆదరణము + చేయు), ఆదరించు.

గీ. దొరల మంత్రులఁ గవుల నాదరణసేయు, కరము కంకణకాంతి నల్గడల నిండ, నిండుకొలువుండెఁ గన్నుల పండువుగను, శివి నచ్యుత రఘునాథ భూవిభుండు, విజ. వి. పీఠి, 36.

కుత్స సేయు — అసహ్యించుకొను.

సీ. జీవితేశ్వరుఁడు డించిన యోగిరమ్ములు గుత్స సేయక భుక్తిగొనుట తగవు. కాశీ. 2. 75,

కృప సేయు — ఇచ్చు.

చం. గణనాయకుండు కృప సేయుత సిద్ధనమంత్రి కోరికల్. విక్ర. 1. 2.

చేయఁగల్గు — సమర్థుఁడగు.

గీ. చిన్నఁబోయి నీకొడుకులు సేయఁగలుగు, దొరలు విడిదల కరిగిరి. భీష్మ. 2. 256, 41.

ఆ. చేయఁగల్గు సైన్యనాయకులెల్లను, బహురథ ద్విపాశ్వపత్తితతులు, మొదలు సేసి వృష్ణిముఖ్యమార్కొని దుర్గ,తూర్యభట నినాద దుస్సహముగ. హరి. ఉ. 8. 91., పూ. 7. 71.

చేయువెల — అర్హమగు వెల.

కం. ఇమ్మిలను నన్నును మీ,రిమ్మికొనుఁడు సేయు వెలలకు. ... భార. అను. 2. 265.

చేసికొను - పెండ్లి చేసికొను, వివాహమాడు.

కం. జనకుఁడు మొదలుగ నెవ్వరుఁ, దను వరునకు నిచ్చువారు దగలే కున్నం, దనకును దగియెడు వరునిం, దనయంతన చేసికొనుట తగుఁ గన్నియకున్. విజ్ఞా. ఆచా. 104.

తెనుఁగు చేయు — ఆంధ్రీకరించు.

గీ. కాశికాఖండ మను మహాగ్రంథ మేను, దెనుఁగు చేసెద. ... కాశీ. పీఠి. 7.

దానము చేయు - విధిపూర్వకముగా నిచ్చు.

చం. అమర సువర్ణ శృంగఖురమై కపిలం బగు గోశతంబు ను,త్తమ బహు వేదవిప్రులకు దానము చేసిన తత్ఫలంబు త,థ్యము సమకూరు భారతకథాశ్రవణాభిరతిన్ ... భార. ఆది. 1. 15.

నిరాకరణచేయు - (నిరాకరణము + చేయు) నిరాకరించు, తిరస్కరించు.

కం. మన్ననఁ దొలంగి నిను నీ,యన్న నిరాకరణ చేసి యాడెనొ నీ కా, యన్నపయి భక్తి దొలఁగెనొ. ... ఉ. రా. 6. 260.

బుద్ధిసేయు — తలఁచు, స్మరించు.

సీ. ... జటాసుర సైంధవాదుల దురితకృతులు, గీ. తలఁపకుము మాత్స్యపురమున దైన్యపడుట, బుద్ధి సేయకు. ... భార. అశ్వ. 1. 116.

లక్షసేయు — లక్షవెల కర్హమగు.

ఉ. ... వీని యొ,య్యారమె లక్షసేయు నహహా యనుచుం దల యూఁచు సారెకున్. సారంగ. 2. 43., విజ. వి. పీఠి. 23.

వీడియము చేయు — తాంబూలము వేసికొను.

ఉ. భామిని కన్నులుం దొగరు పట్టఁగఁ జూచి మనోహరుండు దా, నేమియుఁ బల్కఁడయ్యె మఱి నేమియుఁ జెప్పక యుండె వీడియం,బేమియుఁ జేయ కుండె ... గంధ. 191.

సమర్పణచేయు — (సమర్పణము + చేయు) ఇచ్చు.

గీ. ... నన్ను వలరాజుఁ దలఁచి మన్నన దలిర్పఁ, దగ సమర్పణ చేయుఁడు దంపతులకు. హర. 3. 94.

(ఇట్లే ఇతరములు గ్రహించునది).

వాడుకలోని విశేషప్రయోగములు :—

ఆవు పొదుఁగు చేసినది. చెట్టుమ్రాను చేసినది. ఆయనకు జబ్బు చేసినది. వాఁడు వీరి పాలము చేయుచున్నాఁడు. పిల్ల ఒడలు చేసినది. వాఁడు దీని మీఁద చేయి చేసికొన్నాఁడు. మావాఁడు బంధువుల నందఱను ప్రయాణముచేసి పంపినాఁడు.

జ : చెయిదము, చెయిది, చెయువు, చెయువుల సాకిరి, చే, చేఁత, చేతఁకత్తె, చేఁతకాఁడు, చేఁతగట్టు, చేకట్టు, చేకత్తి, చేకత్తికాఁడు, చేకలవాఁడు, చేకానుక, చేకురు, చేకుఱు, చేకూడు, చేకూరు, చేకూలి, చేకొను, చేగడియ, చేగలమెకము, చేగానుఁగు, చేగిండి, చేగొడ్డలి, చేగోడి, చేచాఁచు, చేచాఁపు, చేత, చేతఁబట్టు, చేతప్పు, చేతముకు, చేత

వులు, చేతాఁకు, చేదండ, చేదరిసెనము, చేదివియ, చేదివ్వె, చేదుడ్డు, చేదోడు, చేదోడుపడు, చేపట్టు. చేపట్టుఁగుంచము. చేపడవ, చేపడు, చేపావడ, చేపుణికిళ్లు, చేపెట్టు, చేపెట్టె, చేబంతులు, చేబదులు చేబాడిత, చేబాడిస. చేబిరుసులు, చేబుఱ్ఱ, చేబోడి, చేమిరి, చేమొగుచు, చేమొగుపు, చేమోడుచు, చేమోడుపు, చేయఁబెట్టు, చేయప్పు, చేయమ్ము, చేయలఁతి, చేయి, చేయించు, చేయిదోడు, చేలాగు, చేవదలు, చేవలఁతి, చేవాఁడి, చేవాఁడికాఁడు, చేవాటు, చేనిచ్చు, చేవిప్పు, చేవెలుఁగు, చేవ్రాలు. చేసడలు, చేసరులు, చేసి, చేసికొను, చేసే, చేసేత, మొ.

చేర వి. (త. సేరై. క. సేరె) ప్రసృతి.

ఉ...కన్ను లంటిమా, చేరలఁ, గొల్వఁగా వలయుఁ జేతుల యందముఁ జెప్ప గిప్ప రా,దు ... విజ. వి. 1. 66.

సీ. తెలివియా చేరలంతేసి కన్నులదాని మొలక నవ్వుల ముద్దుమోముదాని, ఉ. రా. 2· 128.

గీ. ... చేర నా వెలయుఁ బ్రసృతి, పొలుపగు నికుబ్జ హస్తంబు పుడిసిలి యన. ఆం. భా. 2. 140.

ఉ. ... ఒక చేరెఁడు గంజియు లేక యాఁకటం, జచ్చియుఁ జావము ... ద్వా. 1. 85.

చేరఁదీయు స. క్రి. (చేరన్ + తీయు) దగ్గఱకు తీయు ; ఆదరించు.

ఉ. ప్రేయసిఁ జేరఁదీసి రతిభేదములం గరఁగించి ... వరాహ. 4. 61 పొ.

(వ్యవ.) ఆ పిల్లవానిని చేరఁదీసి చదువు చెప్పించుచున్నాఁడు.

చేరఁబడు అ. క్రి. (చేరన్ + పడు) ఏకీభవించు, కలియు.

కం. ఓరోరి నీవు సేసిన, గోంపుఁబాపములు నీవుఁ గొడుకులు నాలుం, జేరఁబడి పంచుకొందురొ, వారికిఁ బని లేక నీక వచ్చునొ చెపుమా. వాల్మీ. 2. 100.

చేరవేయు స. క్రి. (చేరన్ + వేయు) 1. అంటునట్లు పెట్టు.

(వ్యవ.) నిచ్చెన గోడకు చేరవేయుము, తలుపు చేరవేసి యున్నది.

2. చేర్చు.

(వ్యవ.) ఆవస్తువు లన్నియు ఇంటిలోనికి చేరవేసినాఁడు.

చేరిక వి. (√ చేరు) 1. కలసి యుండుట.

సీ. ఒడిమీఁద నిడుకొని యురముపైఁ చేర్చుట చేరిక కది కడసారి యేమొ. ఉ. రా. 6. 302.

2. సమీపము.

చం.... వి,స్మితు లయి దేవదానవులు చేరికఁ జేరికనంగ ... దశా. 2. 370.

కం, చేరి పొడ గాంచి యాయమ,చేరిక నతిగూఢతను భజించి వసించెన్. రాఘవ. 3. 141.

3. మైత్రి, స్నేహము; వలపు.

గీ. చేరిక లొనర్చి తేనియ ల్చిలుకఁ బలికి, మోహమూరించి తరితీపు మోపుకొల్పి, యితని మీఁదను బతికిని హితము వొడమ, మున్నె యొనరించి వానితో మురియఁ దొడఁగె. హంస. 2. 169.

గీ. కళికి చూపుల మాటల కందువలను, జేరిక లొనర్చి మేకొనఁ జేసి వాని, నెనసి యప్పుడె దేవర యిల్లు పడుక, యిల్లు గావించె నంత పూర్ణేందువదన. శుక. 2. 431.

ఉ. చేరిక సేయుపద్మినుల శ్రీ దొలఁగన్ గుముదిన్యుపాంతముల్, సేరె మదాళు లాశ్రయ విశేషమెఱుంగుదురే మలీమసుల్... ఉ. రా. 4. 157.

చేరికయగు అ. క్రి. (చేరిక + అగు) దరిఁజేరు, సమీపించు.

సీ. సృష్టి క్రమము దెల్పఁ జేరికై నడచు బ్రహ్మల దిక్కు గని మాటలాడ మఱచి. ఉ. రా. 2. 178.

కం. అనయముఁ జేరిక యగుతఱి, ననివార్య వ్రీడ భయభరాకులగతియై, తన వెనుక నొదుఁగ నొదుఁగఁగ, వనితామణిఁ దేర్చి తేర్చి వల్లభుఁ జేర్చెన్. ప్రభా. 5. 31.

చేరు అ. క్రి. (త. సేరు) 1. సమీపించు.

శా. ... అప్రీతుల్ పల్కిన పాతకంబునకుఁ జేరంగాల మివ్వేళ. ... జై. భా. 7. 43.

సీ. చేరఁగ రాదె బాసికము కేలొసఁకిన యంతనే చెడునె యేణాయతాక్షి. ఆము. 2. 21.

కం. ఆ రణభోజను మతకము, లా రుక్మిణి నటన

లా మురాంతకు చెయ్వుల్, చేరి కనుంగొనుచో నె, వ్వారికిఁ గోపంబు రాదు వారిజనేత్రా. పారి. 1. 81.

2. లభించు, ప్రాప్తించు, దొరకు.

కం. ఎడనెడఁ బఱపై యొప్పెడి, యడవు లనేకములు వానియం దర్థము సే,రెడు వెరవులు పెక్కులు చొ,ప్పడియుండు నయంబుతోడి బలిమి గలిగినన్. భార. భీష్మ. 1. 39.

శా. ... ఎవ్వారికిం, జేరన్ రాని మహానిధానము నకుం చేసాఁచితిన్ దొయ్యలీ. ఉ. హరి. 5. 155.

3. కలుగు.

(క) సంభవించు, తటస్థించు.

కం. ... సవతులచే, నీచులుకఁదనంబు చేరనీకుము కృష్ణా. ఉ. హరి. 2. 78.

ఉ. ఆరసపానులై గరిమ నచ్చటఁ ద్రిమ్మరుచున్న వారికిం, చేరవు రోగముల్ చెమట చెందదు మేనులఁ బూతిగంధమున్, ఘోరజరాది దోషములుఁ గూడవు. ... వి. పు. 3. 30.

(చ) ఉండు.

కం. కూరిమి లేదని పలుకుట, నేరమ యెవ్వారికైన నెయ్య మొకదెసన్, చేరక తక్కడు కపటపుఁ గూరిమి తఱ చడఁగియుండుఁ గూరిమి యొక చోన్. కేయూర. 2. 72.

(ట) పుట్టు.

సీ. ఉద్యోగములకు నై యూహ సేరఁగనీదు మగల కింతులకును బగలు సేయు, గీ. ... ప్రజలకును లేమికంటెఁ బాపంబు గలదె. కుచేల. 1. 50

4. సిద్ధించు, నెఱవేఱు.

ఉ. ... నీదు భాగ్యసం, పన్నతఁ జేరెఁ గార్యమిటు ... ఆము. 3. 57.

కం. అవ్వల నొకనికి మీఁదుగ, జవ్వన మిటు గట్టియున్న జలజేక్షణతో, నెవ్వగఁ బలుకులు పలికిన, నెవ్వగయే కాని చేరనేరవు కోర్కుల్. కువల. 3. 39.

5. ప్రవేశించు; పడు.

(వ్యవ.) వాఁడు నిన్ననే ఆ యుద్యోగమున చేరినాఁడు. మావాఁడు నిన్న పాఠశాలలో చేరినాఁడు.

చం. ... న,ల్లని వగు పెన్నెఱుల్ సతి లలాటతటంబునఁ జేరె వ్రేఁగుచున్. గంధ. 153.

6. ఒఱగు. (శ. ర.). 7. వశమగు అధీనమగు.

శా. ఆకేశిధ్వజుఁ డంత నా నృపుని రాజ్యం బెల్లఁ చేరన్ ... ఆము. 3. 18.

8. అందు.

(వ్యవ.) నీవు వ్రాసిన యుత్తరము నాకు చేరినది.

9. పోవు.

ఉ. స్వైర విహారధీర లగు సారసలోచన లున్న చోటికిన్, బోరన లాఁతివారు చొరఁ బూనినచో రసభంగ మంచు నేఁ, జేరక పూవుఁ దీవియల చెంతనె నిల్చి లతాంగి రూపు క,న్నారఁగఁ జూచి వచ్చితి నవాంబురుహాంబక నీకుఁ దెల్పఁగన్. వసు. 2. 55.

(వ్యవ.) ఈ పాటికి వాఁడు అచ్చటికి చేరును.

స. క్రి. 1. పొందు.

చం. దినకర మండలం బపర దిగ్గిరి కూటముఁ జేరె ... పారి. 2. 29.

కం. రోషము విడిచిన జనుఁడు వి,శేషస్థితి దివిజపదముఁ జేరుం బితృ శు,శ్రూషాభిరతులు చూడరు, దోషాకర గమ్య నరక దుఃఖము లెపుడున్. జాహ్నవి. 3. 77.

2. (రతియందు) కలియు, కూడు.

ఉ. సిరి నొక్కప్పుడు కన్మొఱంగి హరితన్ జేరం బ్రహర్షించు ను,ర్వరకున్ ... ఆము. 1. 7.

గీ. మదనవిత్తులు కొబ్బెర మందపాల, నూఱి త్రాగిన మద ముబ్బు జేరువేళ. హంస. 1. 131.

3. సమీపించు, తఱియు.

ఉ. భావముఁ జూడఁ గోరి యొక పార్శ్వమునన్ దమయంతిఁ జేరి ధా,త్రీవరుఁ డుండె ... నైష. 3. 118.

వ. ... అంబికేయుండు పుండరీకాక్షుం జేరి ... భార. ఉద్యో. 4. 2.. రాఘవ. 3. 89.

4. ఆశ్రయించు, ఆశ్రయముగాఁ గొను.

కం. ...చేరితి నిను నాదుకోర్కెఁ జింతింపు తగన్. విక్ర. 1. 111.

సీ. శిబిచక్రవర్తి రక్షింపఁడే మును దన్నుఁ జేరిన పక్షి దాక్షిణ్యగరిమ. దశా. 1. 133.

5. అంటు, తగులు.

వ. అమ్మదనరేఖా నందనుండును దన సమీపంబున సమాసీనయైన యనంగసేనం గనుంగొని.

కం. కూరిమి మీఱఁగఁ జేరం, జేరిచి సర్వజ్ఞు కరుణఁ జేరె నటంచున్, ధారుణిసుపర్వుఁ డొసఁగెన, పారతపోలబ్ధమైన ఫల మిది మనకున్. విక్ర. 3. 13, 14.

సీ. అందెఁ గదిసెఁ జేరె నన నంటె నని తోఁచు ... ఆం. భా. 3. 119.

వి. 1. మిరియములు లోనగువాని పొడి చేర్చి కాఁచిన చింతపంటిరసము, చారు.

ద్వి. మించు జీరక కొత్తిమిరియముల, మెఱయుచు మించు చేమించు చేరలును ... అ. మ. క. 5. 248 పొ. 17 పం.

చం. వలపులు గ్రమ్మఁగాఁ బొగచి పండిన కారపుఁ గాయగూర ల,ప్పళములు దియ్యవే రొలుపుఁ బప్పు ... అర్కపుత్ర ము,ఖ్యలు రఘురాము బంతిఁ బ్రియ మొప్ప భుజించి సుఖించి రెంతయున్. ఉ. రా. 5. 288.

2. త్రాడు, గొలుసు.

గీ. ఉట్టిచేరులు గోయంగ నుత్సహించి. విక్ర. 2. 46., పీర. 3. 204.

గీ. అమరు లమృతాంబునిధిలోని యమృతరసము, వెండి చేరులఁ బటికంపుఁ గుండకట్టి, చేదుకొనియె దరో నాఁగ శీతరోచి, మెఱుఁగు మెయితోన యల్లన మిన్ను వ్రాఁకె. పారి. 2. 39.

చ. గొలుసుల తొట్ల నెక్కుతఱి గొబ్బునఁ జేరులు వట్టి వ్రేలినం, గలుగు గిరీశలోక మటుగాకయ వెఱ్ఱులమైతి మక్కటా. చెన్న. 4. 403.

3. హారము యొక్క పేట,సరము, క్రోవ.

కం. తిలకంబును మసిబొట్టును, జిలిబిలి బదనికల పూసచేరులు ... బలుమందులు దనర నొక్క పాఱుఁడు వచ్చెన్. వా. రా. 2. 219.

ద్విం. జిగి మించు ముత్యాల చేరుల చూరు, నిగనిగల్ గనిపించు నీలకంబములు. ద్వి. శ. సా. 1. 21 పొ. 4 పం.

ఉ. ... పాపట ముత్తియంపుఁ జే,రుం దులకించు కస్తురియు రూఢిగ బాహులలీల నొప్పఁగన్. కళా. 7. 121., ఆం. భా. 2. 149.

4. చాలు, వరుస.

సీ. మగువ కొప్పు నభంబుఁ దెగడ నిర్దోషంపుఁ జుక్కచేరు ఘటించె సుదతి యొర్తు. వసు. 5. 116.

5. (బ) త్రాళ్లవంటి నరములు.

(వ్యవ.) ఎక్కువ బరు వెత్తినచో చేరులు దిగును.

6. కంటిలోని జీర.

సీ. కోరచూపుల యెఱ్ఱచేరు గ్రుడ్డులవాఁడు బైసిమాలిన మ్రాని పణతవాఁడు. వరాహ. 2. 45.

7. పశువుల మగగుఱి (వా.).

జ : చేరఁదీయు, చేరఁబడు, చేరవేయు, చేరిక, చేరికయగు, చేరుకోల, చేరుగడ, చేరుగొండి, చేరుచు, చేరుచుక్క, చేరుబడి, చేరుబొట్టు, చేరువ, చేరువకాఁడు, చేరువఱుచు, చేర్పు, చేర్లకోల.

చేరుకో(ర్కో)ల - చేర్లకోల, చేఱుకోల, చేఱులకోల. వి. (చేరు+కోల) బండి గుఱ్ఱములు లోనగువానిని కొట్టెడు కొరడా.

సీ. . . . వాని యఖిల బలముఁ, జేతి సమ్మెటలను జేరుకోలల వ్రేసి యంకుశంబుల నూఁటి యతిరయమున, వాహనంబులఁ దోలువారును . . . భార. భీష్మ. 3. 234.

వ....అంకుశంబు లూని యేనుఁగులం దరిమియుఁ జేరుకోలల నడిచి రథ్యంబులం బఱపియు నత్యంతభయార్తులై నలుదెసలం జనిరి . . . హరి. ఉ. 1. 136.

గీ. చిన్ని చిగురాకుఁ జేర్కోలఁ జేతఁబట్టి, పేరుటామని రాచిల్క తేరు నడుప. నైప. 7. 41.

గీ. పసిఁడి గిలుకల చేర్కోలఁ బరిఢవించి, కఠిన హుంకార మొనరించి కనకరథము, వారువంబులఁ బఱపె . . . కాశీ. 3. 12.

చేరుగడ వి. (చేరు + గడ) 1. దిక్కు, శరణము.

సీ. వర్గత్రయము నపవర్గంబు సాధింప నమర పితృప్రీతు లాచరింప, నైహిక సుఖము లుపార్జింప వలసినవారికి విప్రులు చేరుగడలు. భార. అను. 5. 370.

కం. వారలక యేల మాధవ, కౌరవులకు మఱియు నీజగంబుల కెల్లం, జేరుగడ నీవ . . . భార. ఉద్యో. 3. 208.

గీ. పద్మజున కేమి మీకేమి పరుల కేమి, యంగనా పరిభోగ లోలాత్మకులకు, నైష్ఠిక బ్రహ్మచారియై నష్ఠిఁ బొంది, చేరుగడ లేక కలి చెడంజెడియెఁ గాక. నైష. 7. 102., భాగ. 1. 257.

2. స్థానము.

కం. ... వట్టి యపకీర్తులకుం, జేరుగడ దోసములకు హా,జారము వెతల కిర వాఁడుజన్మము దేవా. విప్ర. 3. 12.

చం. ... మెచ్చుల చేరుగడల్ విరక్తతా, కలనల కెత్తుకోళ్లు తమకంబులకుం గయిదండ లామనిన్, మలయుచు వచ్చె గంధగిరి మంథర బంధుర గంధవాహముల్. కవిక. 4. 12.

3. ఆశ్రయము, ఆధారము.

కం. ధరణి నెఱి దప్ప నొఱఁగిన, కరహయ నరచయము లొఱలఁగాఁ గరణము భూ,వర యొలసె శిబిరమునఁ దన, కరయఁగఁ జేరుగడ లేమి నది పృథయయ్యెన్. భార. సౌ. 1. 198.

విణ. సమీపమైనది (శ.ర.).

చేరుగొండి వి. (√ చేరు) చేరి వచ్చిన పెండ్లాము.
(శ. ర — 'తగులాటకత్తె' చి. ని.)

విణ. 1. చేరి వచ్చినది (శ. ర). 2. దుష్టము.

ఉదా : ఇది చేరుగొండి యావు (శ. ర).

చేరుచే(ర్చు) స. క్రి. (√ చేరు) 1. దగ్గఱఁబెట్టు ; దగ్గఱగా వేయు.

సీ. ... ఉపకరణంబుల నొయ్యఁ జేర్చు. హర. 3. 36.

ఉ. ... సోరణగండ్ల రాఁ గొదమ చుక్కలు పట్టసతుల్ కవాటముల్, చేరుప. ... ఆము. 2. 13.

2. లభింపఁ జేయు.

సీ. కల్యాణ సామగ్రి ఘటియించె నిధిరాజు జితదర్పకత్వంబుఁ జేర్చె శివుఁడు. వసు. 6. 43.

కం. ఏల యిఁకఁ దడయ నీ బలు, వాలునియమమునకుఁ ద్రిదివవారాంగన యా, శీలపు శాపమునకు నను, కూలంబుగ నడచి చేర్చుకొను రాజ్యంబున్. కళా. 4. 175.

3. ఉంచు : నిలుపు.

ఉ. ... మంచక మెక్కి చేర్చె న,మ్మానవనాథు కంఠమున మంగళ నవ్య మధూకదామమున్. నైష. 6. 3.

శా. ... ఏఁ.దద్దోరంతరపీఠిఁ జేరుతుఁ గుచద్వంద్వంబు నీసత్కృపన్. నైష. 2. 74.

ఉ. డెందము మీఁదఁ జెందొవకు డెప్పర మేమియు లేదు చన్నులం, జిందదు ఘర్మవారి చెవిఁ జేర్చిన లేఁజిగురించుకంతయుం, గందదు ... ఉ. హరి. 5. 133.

మ. తరుణీ చిత్తము భూసురోత్తముని మీఁదన్ జేర్చి లజ్జా తిర,స్కారిణీ గుప్తముగా నొనర్చి. ... విక్ర. 1. 131.

గీ. అచటఁ బ్రేవులు దర్భలు నాసనంబు, చేసి తన మానసంబునఁ జేర్చెఁ గృష్ణు. ఉ. హరి. 2. 141.

4. ప్రసరింపఁజేయు.

సీ. కర్ణికారముఁ బోడగన్న మాటాడదు సిందువారము మీఁదఁ జేర్ప దూర్పు. విక్ర. 1. 133.

5. అందఁజేయు.

చం. ...ధర్మనం,దనునకు నెవ్వ రీ హయవతంసముఁ జేర్చెడు వారు పిమ్మటన్. జై. భా. 5. 118.

6. పొందించు, పొందఁజేయు.

గీ. నరుఁడు సుఖదుఃఖముల వెంటఁ బొరయనీక, మలఁచి యాత్మునిఁ జేర్చిన మానసంబు, లీన మగు నంద జలములలోన నిడిన, లవణకణము చందమ్మున నవనినాథ. భార. శాం. 4. 357.

వ. ... పునర్భవంబుఁ బొందించి మఱి ముక్తిఁ జేర్చును. ... ఆము. 3. 89.

7. తెచ్చు.

గీ. సింధుర మహాశ్వ ముఖ్యముల్ చేర్చు దొల, దీవి వణిజుల కూళ్లు సద్గృహములు పురిఁ, గొలువుఁ దేజంబు వెల మేలు గలుగఁ బ్రాఁత, వారిఁగాఁ జేయు మరి నవి చేరకుండ. ఆము. 4. 258.

8. రావించు, వచ్చునట్లు చేయు.

వ. ... అని పెక్కు భంగుల నక్కుమారుని భయంబు దీర్చి తన సమీపంబునకుఁ జేర్చి యుచితోపచారంబు లొనర్చి ... విక్ర. 2. 84.

9. పేర్చు.

గీ. ... దొంతులు సేరి నాయి,దోర్ప నేర్చుఁగాకది

యేమి సేర్ప నేర్పు. కు. సం. 1. 29.

చేరుచే(ర్చు)క్క – చేరుబొట్టు. వి. (చేరు + చుక్క) పాపటయందు పెట్టుకొనెడు రత్నభూషా విశేషము.

సీ. ... తనరును వాలపాశ్యా విశేషములు సూసక తురాయి, ముత్యాల కుచ్చు కొప్పువల పాపట బొట్టు జిలిబిలి జల్లియుఁ జేరుచుక్క, యనఁగ ... ఆం. భా. 2. 147.

గీ. బాలశశి లీలఁ గనుబాల ఫాలసీమఁ, జేరుచుక్క ఘటించెఁ జిన్నారి యొకతె. సీమం. 3. 91.

సీ. వైమానికాంగనా సీమంతములఁ బొల్చు సోగ వజ్రపుఁ జేరుచుక్క లనఁగ. దశా. 1. 202.

గీ. చొనిపె సీమంత వీథిఁ జేర్చుక్క యొర్తు. ఆము. 6. 128.

చేరుడుబియ్యము – చేరుడులు. వి. (చేరుడులు + బియ్యము — వృత్తియందు ఏకవచనము).

సీ. చిదుగు లేఁజిగురాకు చేరుడు బియ్యాల కవణంపు టేనుంగు గములు గదల. ఉ. హరిశ్చ. 3. 13., ప్రబంధ. 112.

చేరుడులు, చేరుళ్లు వి. బ. దంగుళ్లు, అక్షుణ్ణతండులములు, (తెలుపు రాకుండ) కొంచెముగా దంచిన బియ్యము.

సీ. అక్షుణ్ణతండులాహ్వయము చేరుళ్లు నా దంగుళ్లు నాఁగను దనరుచుండు. ఆం. భా. 2. 254.

జ ; చేరుడు బియ్యము.

చేరుబడి – చేర్పు. (√ చేరు – శ. ర.).

చేరుబొట్టు వి. (√ చేరు) రత్నభూషా విశేషము, చేరుచుక్క.

గీ. పసిఁడి వత్తులు నేవళాల్ బన్నసరులు, చేరుబొట్లును. ... పిల్లాండ్లు మొదలుగాను, బుడమి విలసిల్లు నవరత్నభూషణములు. ధనా. 3. 36.

చేరువ(ర్వ) విశే. (√ చేరు) సమీపస్థము, దగ్గఱది, సన్నిహితము.

కం. చేరువ తీర్థము కంటెను, దూరపుఁ దీర్థంబు మేలు తోయజవదనా. భార. అను. 5. 186.

కం. కోరిన వారల కెల్లను, జేరువ కైవల్యపదము. ... భాగ. 6. 159.

మ. ... నిర్ణయించితి మదిన్ దథ్యంబుగా వ్రజనాఘనకుం గాలము చేరు వౌట. ... ప్రభా. 1 . 127.

సీ. చిచ్చార్పఁగాఁ బోవు చేర్వ చుట్టములు నాఁ జులుకు దాఁకినఁ బోక మఱియుఁ గదిసి. నిరం. 4. 69.

వి. 1. సమీప ప్రదేశము, నికటము.

సీ. ద్వారకా నగరంబు చేరువ ఘోటక మరుగంగఁ బ్రీతులై యదు కుమారులు ... భార. అశ్వ. 4. 114.

కం. నిశ లెల్ల నతఁడు తన పర్ణశాలలోపల సుఖంబున నిద్రింపన్, శశిముఖి తదాగమాశా, వశత న్వేగించుఁ జేరువ నొక గుడిసెలోన్. పరమ. 3. 219.

చం. ... చేరువ కరుదెంచు నట్టి రవి రూపున రత్నమయాతపత్రి మొప్పు వెనుప ... రామా. 7. 240.

శా. ... కాంత న్నిపు గొంపోయి యా, వాల్మీకుల్వసియించు నాశ్రమము చేర్వన్ డించి రమ్మా యనెన్. ఉ. రా. 6. 222.

ఉ. చేర్వకు మీరు రాఁ గని వసింపక యిచ్చటి కొండ లెల్ల నీ, యుర్విఁ నడంగె నన్నఁ దగు... ఉ. రా. 7. 262., ఆం. భా. 3. 21.

2. సమీప కాలము.

ఆ. ... నీకుఁ జేరుఁ జేరువనె మనోరథంబు ... వరాహ. 11. 72.

వ. నీకుం జేరువన మేలు గాఁగలయది ... హర. 3. 95.

చేరువ చేరువన్ – దాదాపుగా.

ఉ. వారలు పూనినట్ల వనవాసము సల్పిరి వీరు వేచి తమ్మారయఁగా బయల్పడని యట్లుగ నుండెడు వత్సరంబునుం, జేరువ చేరువన్ గడచె. ... భార. విరా. 3. 106.

3. మనుష్యసంఘము ; సమూహము.

సీ. నర సంఘ నికటము ల్వరఁగుఁ జేరువ యన, ... ఆం. భా. 3. 53.

సీ. అభిసారికా సమూహము కాలిసంకెల మ్రుచ్చు చేరువఁకు విచ్చు మొగ్గ. కవిజ. 3. 81.

గీ. అంతికంబునకును సమూహంబునకును, నామమై యొప్పుఁ జేరువ నాఁగ నభవ. ఆం. సం.

నానా. 19., సాం. ని. మాన. 37.

4. కలయిక.

కం. ఊరక యుండక పలువుర,తో రవ మెసఁగంగఁ బలుకఁ దొడరుపక మదిం, జేరువ గల నాగరకులుఁ, దారుఁ గలసి పలుకవలయు ధరణీశు కడన్. భార. విరా. 1. 127. (మదిం జేరువ గల నాగరకులు – మనస్సులు గలసిన నాగరకులు).

5. సేన (శ. ర).

6. సేనాధిపతి.

ద్వి. ... ముప్పది రెండు కోట్ల చేరువలు, నెమ్మినం దొక్కొక్కనికి వేయివేయి. రఁ. రా. యు. 334 పా. 27 పం.

చేరువవాఁడు – సమీపమం దున్నవాఁడు.

మ. చెలువ ల్దవ్వుల నున్న వల్లభులపైఁ జిత్తంబులం గూర్తు రు,త్కలికం జేరువవారికంటె ... భాగ. 10పూ.1472.

ఉ. దూరమునం బదార్థములు దోఁపక యుండఁగ మున్ను పర్వినన్, జేరువవానిఁ గన్మఱుపు సేయుచు లోచనవృత్తి మాన్పుచున్, జారులు చోరులుం గరము సంతస మందఁగఁ జీకువాలు పెం,పారె జగంబు బెగ్గలము నచ్చెరుపాటును బొంద సాంద్రమై... దశకు. 6. 60.

చేరువకాఁడు వి. (చేరువ + కాఁడు) 1. సేనానాయకుఁడు, మొనగాఁడు.

గీ. జాంబవంతునిఁ జూపి యో స్వామి యితఁడు, నెఱవునకు లావునకు ధురంధరుఁడు సువ్వె, కలరు నా కిట్టి చేరువకాండ్రు దేవ, చక్కఁబడకున్నె మీ ప్రయోజనము లెల్ల. రామా. 7. 27.

చం. ... బంట్లిరుగంట నిప్పుకల్, చిటచిట రాల నేనుఁగుల చేరువకానికిఁ బంపు వెట్టినన్. రా. వి. 5. 17. (ఏనుఁగుల చేరువకాఁడు – గజసేనాపతి.)

2. అధిపతి, నాయకుఁడు.

కం. సాం[illegible]భవునకు సుతుఁడవు, నీరజ నాభాంఘ్రిభక్త నివహంబునకున్, జేరువకాఁడవు నీకున్, ధారుణి నెదు రెవ్వరు ... శేష. 5. 93.

గీ. ... చెంచు చేరువకాఁ డొకడు, వచ్చి నృపతికిఁ గానుక లిచ్చి నిలిచి. చంద్రా. 2. 39.

3. కావలికాఁడు (ఇది వాడుకలోని యర్థమని శ.ర.).

చేరువఱుచు – చేరు. (√చేర్చు.)

కం. గౌరముఖుఁడు మందస్మిత, గౌరముఖుం డగుచు మానికము గామితముల్, చేరువఱుప నా నృపతికిఁ, జేరువనిడి వాసుదేవుఁ జింతించుటయున్. వరాహ.4. 121.

చేర్పు(రుపు). వి.(√చేరు) సమీప స్థలము.

ఉ. తావల మెద్ది యా కపట దైత్యుఁడు చేర్పున కేఁగుదెంచె...కళా. 6. 11.

కం. ఘన రోషుఁ డగుచు నతఁ డా, వనితయుఁ దో నరుగు దేర వడిఁ జని యా చే,ర్పునను శతతాళ దఘ్నం, బనుపేరన్ వెలయుచున్న హ్రదమున నుఱికెన్. కళా. 4. 51.

చేర్లకోల – చేరుకోల. (చేరులు + కోల)

సీ. పవమానములు నేమిరవము వేదములు తేజీలు త్రివృత్తులు చేర్లకోల. వరాహ. 5. 108.

గీ. అడుసుదుక్కకై యామడి కరుగుదెంచె, హాలికుఁ డొకండు దన్నగరాశ్రయుండు, చేత నుగ్గంపుఁ గుండతోఁ జేర్లకోల, తోడ నాఁగంటి కోటేరు తోలుకొనుచు. పరమ, 5. 28.

చేఱు – చేరు. (చూ. చేఱుకోల)

జ : చేఱుకుట్టు, చేఱుకోల, చేఱుబొందు, చేఱులకోల.

చేఱుకుట్టు వి. (చేఱు + కుట్టు) రోగవిశేషము, అండవృద్ధి (చి. ని.),

ఆ. పచ్చిపునుఁగుఁ బసపుఁ బస మించు సాంబ్రాణి, గుగ్గు లెజ్జమన్ను ... కీలించి కాఁచినఁ, జేఱుకుట్టు లడఁగు వేఱు వేఱ. చికి. 2. (చి. ని.).

ఆ. త్రికటుకంబు నుల్లి తెఱఁ గొప్ప నీశ్వరి, వేరు గొన్న మేలు వేఁడినీళ్లఁ, జవుడుఁ గ్రొత్తసున్న మవి రళగతి నిట్లు, గొనిన మేలు చేఱుకుట్టునకును. చికి. 2. (చి. ని.)

కం. చేరెఁ డజా క్షీరంబును, చేరెఁడు కుప్పెంట రసము చెన్నుగఁ ద్రాగన్, క్షీరాన్నము భుజియింపన,పారం బగు చేఱుకుట్టు బలిమిఁ దొలంగున్. చికి. 2. (చి. ని.).

చేఱుకోల - చేరుకోల. (√చేఱు)

గీ. మరలె దుర్మర్షణుఁడు దోన తెరలె సేన, యపుడు సమ్మెటకోలల నంకుశములఁ, జేఱుకోలల వ్రేటుల నీఱతాఱ, యదలుపుల వాహనంబులు సెదరి పఱచె. భార. ద్రో. 3. 49.

చేఱుబొందు వి. (√ చేఱు) కొట్టెడు తోలుపట్టెడ (శ. ర.).

చేఱుల కోల – చేఱుకోల (√ చేఱు – శర.).

చేల వి. (సం. చేలమ్) వస్త్రము.

చం. ... ఒక బోఁటియు బంగరుచేల వైచె ... యయా. 4. 88.

సీ. మొనసిన తమిఁ బోఁకముడి దివ్వఁ బెనఁగఁగాఁ జినిఁగిన నునుఁజల్వ చేలతోడ. యయా. 2. 99,

మ. ... హేమపుఁజేలల్ దిగఁజాఱ ... నిరం. 2. 69.

ఉ. ... పైఁ, జేల చెఱంగు దూలఁగ విశృంఖల వృత్తిఁ జరించుచుండె నీలాలక ... భీమ 2. 143.

చేలని సం. వి. ఈ. స్త్రీ. జూదము నందలి సారె.

చేలము సం. విణ. (అ. ఈ. అ.) అధమము (అమరము) (కే. ని. ఈయర్థము సమాసాంత మందే ఉండునని కౌముది. ఉదా: భార్యాచేలి–చెడ్డభార్య. పురుష చేలుఁడు –అధమ పురుషుఁడు.) వి. అ. న. వస్త్రము.

చేలాగు– కైలాగు. వి. చేయూఁత, కైదండ.

సీ. చేర చేలా గిచ్చు చినయూఁడిగపుఁ గూర్మి డెందంపుఁ బ్రోడ చేడియలతోడ. ఇందు. 3. 27.

చేలానము సం. వి. అ. పుం. ఫల లతా విశేషము.

చేలాలవు సం. వి. అ. పుం. తీఁగపనస (వృ. వి.).

చేలిక సం. వి. ఆ. స్త్రీ. 1. వస్త్రము. 2. అవిక.

చేవ – చేగ. విణ. చేవ గలది.

గీ. అచటఁ బుట్టిన చిగురుఁ గొమ్మైనఁ జేవ. మనుచ. 1. 50.

ద్వి, చేవవిండ్లును నెఱ్ఱసెరల కన్నులును, జేవుఱు బొట్లును జిల్లకోలలును. ద్వి. హరిశ్చ. పూ. 563. పం.

మ ... సంకల్పసిద్ధు ల్గానం, బలుమేరు న్నిరసింప లేఁజిగురుఁ గొమ్మం జేవ గాకుండునే. వసు. 3. 173.

వి. 1. వృక్షసారము, మ్రానిలో నుండు గట్టి భాగము.

సీ. సకలాగమజ్ఞాన సార మహీజాత జాతంబులోఁ జేవ శంభుసేవ. రాజ. చ. 1. 67.

ఆ. ... ఆ సరోజ, లోచనయును మ్రానిలోఁ జేవ చొచ్చిన, గతిఁ బ్రవేశ మంది ప్రతిదినంబు. వైజ. 2. 117.

సీ. ... చేగనఁ జేవ యనఁగ సారము.... ఆం.భా. 2. 37.

2. శక్తి, సామర్థ్యము, బలము.

కం. ఎఱుఁగవె యజాత శత్రుని, నెఱియును ధర్మంబు సత్యనిష్ఠయు మిము నెత్తెఱఁగున ననువర్తించెనొ, యెఱుఁగవె తగు చేవ గలుగు టెఱుఁగవె యధిపా. భార. ఉద్యో. 3. 278.

కం. బెబ్బులులనైన మార్కొను, నబ్బురపుం జేవ గల్గి ... నీలా. 2. 44.

(వాలి) ఉ ... కనుంగవఁ గెంపు జనింపఁ జేవమై, నిక్కఁగఁ గ్రుంగెఁ బాదములు నేలఁ జలింపదు లింగ మేమియున్. కాశ. 4. 74.

3. స్థైర్యము.

వ. ... పార్థున కుపనిషదర్థజాతం బవగతంబు చేసి మనసుకసటు వాపి వివేకంబునకుం జేవ గలిగించి కృష్ణుఁడు ... భార. భీష్మ. 1. 223.

ఉ. నీవు మహానుభావుడవు నీ హృదయంబు మదీయ భక్తితోఁ జేవ వహించియుండుట ప్రసిద్ధము... వి. పు. 2. 519.

4. ధైర్యము.

గీ. సింహనాదంబుఁ జేసినఁ జేవ దక్కి, పుష్పదంతాది హరిబలంబులు దలంక. దశా. 4. 101.

ఉ. సామజవాజి ముఖ్యబల సంతతి వీఁగిన వృష్ణివీరులే, మే మనఁ జేవ లేక దమ యిండులలోనఁ జొరంగ. ... ఉ. హరి. 3. 35.

ఉ. ... రక్షోవర నీ భుజాబలము సొంపఱి మేదినిఁ గూలి సాంద్రమే, యావళి కాశ్రయం బగుడు వచ్చుటికిప్పుడ యేఁగుదేని నీ చేవయు లావు నేర్పడును జెప్పఁగ నేటికి మీఁది కార్యముల్. భాగ,3. 626., నైష. 4. 112.

5. పొగరు, గర్వము.

ఉ. ఇక్కడఁ బౌండ్రభూపతి విహీనవివేకతఁ జేవ యెక్కఁగా, నెక్కడి వాసుదేవుఁ డిల నేనొకరుండన వాసుదేవుఁడన్, దక్కినవాఁడు నందక సుదర్శన శార్ఙ్గగదాది హేతులన్, బ్రుక్కక పట్టినం బెసలఁ జుట్టిన నిర్మలకీర్తి పట్టునే. ఉ. హరి. 3. 4.

6. సారము, నిగ్గు.

సీ. గిసి గొజ్జఁగినీరు పోసి నూఱిన క్రొత్త చిఱుబంతి పసుపులో చేవ నలఁది. హర. 2. 107.

చేవదలు స. క్రి. (చే+వదలు) వదలు, విడిచిపెట్టు.

ఉ. కోవున నార్చి... రా, జీవ భుజాది రాక్షసులఁ జేవదలెన్ జలజంతుభూమికల్, భూవర భూవరుండు మునిపుంగవు మోమును విల్లుఁ జూడగన్. కకు. 2. 91.

చేవలఁతి - చేయలఁతి. వి. 1. చేతిశక్తి, భుజశక్తి.

గీ. వాఁడిపండ్లు బిగించి చేవలఁతి నెగిరి, యెత్త మోపెత్తరా దయ్యె ..హర. 1. 20.

2. సమీపము.

సీ...వలఱెక్కసూపెఁ జేవలఁతిఁ జెమరు. పి. శకుం. 1. 132.

విణ. అధీనము, వశమైనది.

కం. కావున నరులకుఁ దత్త్వే, త్తావాస మొనర్ప నైహికాముష్మికముల్, చేవలఁతు లగుచుఁ దల కొను, నావుడు నా మృడు గుఱించి నాఁడుఁ డనియెన్. పాండు. 3. 118.

చేవాఁడి వి. చేతి దురుసుతనము.

కం. లోవాఁడియు వావాఁడియుఁ, జేవాఁడియుఁ గలిగి మిగుల సీమారామ, గ్రావాగ్రహార జనపద, దేవస్థానాటవులను ద్రిమ్మరుకతనన్. ప్రబంధ. 767.

చేవాఁడికాఁడు వి. (చేవాఁడి+కాఁడు) - చేచుఱుకు గలవాఁడు - దొంగ చోరుఁడు.

సీ. గజముచ్చు చేవాఁడికాఁడు జాజరికాఁడు మచ్చరి మునిముచ్చు మాయదారి, గీ. తవళి మోసరియనఁ జెల్లుఁ దస్కరునకు. సాం. ని. మాన. 12.

చేవాటు విణ. (చే + వాటు.) సమీపము, నాతి దూరము.

ద్వి. చెలువార నిచటికిఁ జేవాటునేలఁ,గల దొక నిర్మల కమలాకరంబు. ద్వి. హరిశ్చ. పూ. 1830 పం.

చేవిచ్చు అ. క్రి. (చే + విచ్చు.) నమస్కరించు (శ. ర.).

చేవిప్పు వి. (√ చేవిచ్చు) నమస్కృతి, దండము, నతి.

గీ ... నిరుపమాన, వందనంబును జేవిప్పు ప్రణతు లిడుదు ... కార్తిక. 2. 20 పూ.

వ. ... హరిద్వారమందలి జగత్పతికిఁ జేవిప్పు ప్రయాగ యందలి మాధవునకు సాంగుబళా ... ప్రబంధ. 830.

చేవెలుఁగు వి. (చే+వెలుఁగు) 1. ఎదుటి వస్తువు బాగుగా కనఁబడుటకై చేతితో కంటికి కావించెడు అడ్డు, హస్తావరణము.

కం. దీవించి యతని వదనముఁ, జేవెలుఁ గిడి చూచి...హర. 2. 49.

చం. ... చే, వెలుఁగునఁ జూచుచూపుఁ గల వృద్ధ మహీసురుఁడు ... విక్ర. 2. 155.

2. కరదీపము, కాగడా, దివ్వటి (శ. ర.).

చేవ్రాలు వి. బ. (చే+వ్రాలు) 1. సంతకము (శ. ర, వా.) 2. చేతిలోని రేఖలు.

ద్వి. ... అతని, చెవిడాసి కూఁతురి చేవ్రాల ఫలము, వివరించి చూచితి ... నవ. 3. 145 పూ.

చేష్ట సం. వి. ఆ. స్త్రీ. 1. కాయిక వ్యాపారము, పని. 2. నడవడి.

చేష్టకము సం. వి. అ. పుం. ఒకానొక రతిబంధము.

శ్లో. పాదమేకం హృది న్యస్య ఇతరేణైవ చేష్టయేత్, కాంతక్రోడే స్థితా నారీ బంధోయం చేష్టకో మతః. స్మరదీపిక (వాచ.).

చేష్టకుఁడు సం. విణ. (అ. ష్టికా. అ) చేష్టించువాఁడు, పని చేయువాఁడు.

చేష్టనము సం. వి. అ. న. చేష్టించుట, పనిచేయుట.

చేష్టించు సం. అ. క్రి. చేష్టలు చేయు, పని చేయు.

కం. తనకుం దోడ్పడి యని నొ, చ్చిన వానిం గాంచి కడఁగి చేష్టింపక యు, న్న నరేంద్రుఁ బొందు పాపం, బునకుఁ గొలఁది కలదె భరతపుంగవ తలఁపన్. భార. శాం. 2. 422.

స. క్రి. చేష్టావంతునిగాఁ జేయు, కదల్చు.

శా. ముల్లోకంబులుఁ దల్లడిల్లు నిపు డీముంగోపి కేనుంగుతోఁ, జెల్లాడం జనుబాలుబీల నితనిం జేష్టించినం గీడు వా,టిల్లుం గా దని వేఁడుకొన్న మదిఁ ఖండించుంగదా వీనికిం, దల్లిఁ జంపిన దుండగినికి దయాదాక్షిణ్యము ల్గల్గునే. చం. రా. 3. 142.

చేష్టితము సం. విణ. (అ. ఆ. అ.) చేష్టగలది. వి. అ. న. 1. గతి, పోక. 2. చేష్ట, పని 3. నడవడి.

చేసడలు న. క్రి. (చే+సడలు) వదలు.

సీ. వరపద్మమకరము ల్కరగతంబులు నీకు సతి నీవి యింత చేసడల రాదె. వసు. 6. 84.

చేసరులు వి. బ. (చే+సరులు) హస్తాభరణవిశేషము.

వ....అంగదంబులు చేసరులు చేకట్టులు...ప్రబంధ. 605.

రగడ. చాకట్లు నొంట్లు చేసరులునున్ మొలకట్లు, రాకట్టు చుట్టుంగరములు బల్చేకట్లు. హంస. 5. 356.

చేసి అవ్య. (√ చేయు) 1. తృతీయా విభక్త్యర్థకము (ఇది 'చేత' విభక్త్యర్థక ప్రత్యయములకును, 'వలన' వర్ణకమునకును తఱచుగ ననుప్రయుక్తమగును.).

చం. అరుదుగ దివ్యరత్న నివహంబులఁ జేసి వెలుంగుచున్న మం,దర శిఖరంబు నెత్తికొని ... భార. ఆది. 8. 282.

ఉ. చేయుము రాజసూయ మెడ సేయక దానన చేసి దోషముల్, వాయు నిలేశ భూప్రజకు ... భార. సభా. 1. 97.

సీ. వెలివెట్టిరే బాడబులు పరాశరుఁ బట్టి దాశకన్యాకేళి తప్పుఁ జేసి. మనుచ. 2. 73.

ఉ. ... ఆజి న,వ్యాపవియాత్మజుండు పగవాండ్లచే హతుఁడైన దుర్దశం, జేసి యలంతఁ జేప్పడఁగఁ జేసె విధాతృని నేమి సెప్పుదున్. భార. ద్రో. 2. 144.

ఆ. ... తండ్రి, పనుపుఁ జేసి ముదిమి గొని జవ్వనం బిచ్చెఁ, బూరుఁ డను సుతుండు భూరియశుఁడు. భార. ఆది. 3. 95.

ఉ. ఆ సరసీరుహాక్షి నిలయంబునఁ బంకజనాభుఁ డుండుటం, జేసి...పారి. 1. 92.

గీ. ఇందఱకు నిన్నిభంగుల నిడుమ గుడువ,వలసె ధర్మతనూభవువలనఁ జేసి. భార. విరా. 2. 225.

2 – పసి. 1. అర్థము.

గీ. అనఘ తన్నవాంగమ్ములయందు మూఁడు, సేసి తారలు నడుమ వసించు నెపుడు. మార్క. 4. 184.

కం. ఉరుశస్త్రవృష్టి నాపైఁ, గురిసినఁ దత్క్షణమె యొక్కొకనిపయి నేనున్, వరుసఁ బదిసేసి బాణము, లరుదుగ నేసితి మహాభయంకరభంగిన్. భార. అర. 4. 61.

వ. ... పాడెడు 4 కు నొకొకడ్లకు నాలువుసేసి పుట్లుగా ఖ 16...నా. శా. 4. 563. అమరావతి. శా. 4. Ep. Ind. 6. 160.

చేసే – చేసేత (చేన్ + చేన్).
(స్వయముగా)

మ. చెలువల్గొందఱు హేమకుంభములతోఁ జేసే నొసంగన్ వినిర్మల దోర్మూలరుచుల్ వెలింబొరయ ... పారి. 2. 11.

చేసేత – చేసే. అవ్య. ద్రు. (చేతన్ + చేతన్)

1. ఒక రొకరి చేతిమీఁదుగా.

శా. చేసేతన్ బృథివీశు లందుకొనఁ గాశీ సింధు తోయంబులన్, జేసెన్ మజ్జనమున్ ... నిర్వ. 1. 26.

గీ. ప్రీతిఁ జేర్వారఁ బిలిచి చేసేత సోమ, మమ్మహాయోగి యందియూ నెమ్మిఁ బాన, మాచరించి ... భార. అశ్వ. 1. 103.

2. స్వహస్తములతో, స్వయముగా.

(విష్ణువు) శా. వాచామాధురి దేవదానవుల నాశ్వాసించుచున్ వచ్చి ద,ట్టీ చామీకర చేలమున్ బిగియఁ గట్టెన్ మీఁదికిం ద్రోచె బా,హావ చన్మ్రాకి కంకణంబులు గృహీతాహీంద్ర పుచ్ఛాననుం,డై చేసేత మథింపఁగాఁ దొడఁగె దుగ్ధాంభోనిధిన్ భూవరా. వరాహ. 7. 60., ద్వి. పరమ. 6. 461 పా.

3. వెంటనే.

కం. చేసె నఘము తత్ఫలముం, జేసేతం గుడిచెఁ గాని శిశువునెడను నా, చేసిన క్రౌర్యము లేదేఁ, జేసితి మా యొండుకీడు చెందదు నన్నున్. భార. శాం. 3. 251.

శ్లో. ఇచ్ఛయేహ కృతం పాపం సద్యస్తం చోపసర్పతి. సం. భార. శాం. 139. 21.

ద్వి. వనజాక్ష మీ పాద వనజంబు పేరు, కొనినఁ బాపము లెల్లఁ గుండుఁ జేసేత. ద్వి. పరమ. 4. 306 పా.

ద్వి. చేసేత మా తెలిసిన విన్నపంబు, చేసితి మింక మీ చిత్తంబు కొలఁది. ద్వి. పరమ. 3. 199 పా.

చై

చై – చెయి.

కం. కయి యనఁ గై నాఁ గే లనఁ, జెయి యనఁ జైనాఁగఁ జెయ్యి చే నా హస్తా,హ్వయము లగు ... ఆం. సం. మాన. 21.

చైతన్యము సం. వి. అ. న. 1. ప్రాణము, జీవము. 2. జ్ఞానము, తెలివి. (వేదాంతిమతమున చిత్స్వరూపమగు పరమాత్మ. న్యాయాదిమతముల ఆత్మధర్మమగు చేతన). 3. ప్రకృతి.

చైతసికము సం. విణ. (అ. ఈ. అ.) చేతస్సునందైనది, మానసికము.

చైత్యకము సం. వి. అ. పుం. గిరివ్రజ పురమును చుట్టియున్న పంచగిరులలో నొకటి.

చైత్యగృహము సం. వి. అ. న. చైత్యమునకు దాపుగా చతుష్పథమున నున్న గృహము (వాచ.).

చైత్యము సం. వి. అ. పుం. 1. అశ్వత్థము, రావి (వృ. వి.). 2. ఉద్దేశవృక్షము, గుఱుతు మ్రాను, ఎల్లమ్రాను. 3. గ్రామాదులయందు ప్రసిద్ధమగు మహావృక్షము, రచ్చమ్రాను. 4. గ్రామాదులకు నెల్లగా కట్టిన ఱాతికట్టడము. న. 1. ఆయతనము, యజ్ఞశాల. 2 దేవాలయము, గుడి. 3. బౌద్ధాలయము, బౌద్ధస్తూపము.

చైత్యముఖము సం. వి. అ. పుం. కమండలువు. (త్రి. ని.).

చైత్రము సం. వి. అ. పుం. 1. చిత్రానక్షత్రయుక్తపూర్ణిమ కలది - ఒకానొక నెల. 2. వర్షపర్వతవిశేషము.

శ్లో. హిమవాన్ హేమకూటశ్చ నిషధో మేరు రేవ చ, చైత్రః కర్ణీ చ శృంగీ చ సప్తైతే వర్షపర్వతాః (కల్ప.).

న. 1. మృతి. 2. దేవకులము. 3. యజ్ఞస్థానము (కల్ప.).

చైత్రరథము సం. వి. అ. న. కుబేరుని తోఁట.

చైత్రరథ్యము సం. – చైత్రరథము.

శ్లో. మానసే చైత్రరథ్యే చ స రేమే రామయా రతః. సం. భాగ. 3. (వాచ.).

చైత్రసఖుఁడు సం. వి. అ. పుం. ఆమనిచెలి, మన్మథుఁడు.

చైత్రావళి సం. వి. ఈ. స్త్రీ. చిత్రానక్షత్రయుక్తపూర్ణిమ (త్రి. ని. వాచ.).

చైత్రి సం. వి. ఈ. స్త్రీ. చిత్రానక్షత్రయుక్తపూర్ణిమ, చైత్రపూర్ణిమ.

చైత్రికము సం. వి. అ. పుం. చైత్రమాసము.

చైద్యుఁడు సం. వి. అ. పుం. చేదిదేశపురాజు, శిశుపాలుఁడు.

చైలము సం. విణ. (అ. ఈ. అ.) వస్త్రసంబంధమైనది. వి. అ. న. వస్త్రము, చేల.

చైలధావుఁడు సం. వి. అ. పుం. - బట్టలు ఉదుకువాఁడు - చాకలి.

శ్లో. చైలధావ సురాజీవ సహోపపతి వేశ్మనాం... ఏషా మన్నం న భోక్తవ్యం ... యాజ్ఞ. 1. 164.

చైవు - చెయువు.

ఉ. ... పే, రక్కునఁ జేర్చి గుబ్బ చను లంటఁ గవుంగిట నెత్తునప్పుడా, చక్కెరబొమ్మ మార్మలయు చైవులకు న్విభుఁ డుల్లసిల్లుచున్. శుక. 1. 213., కాళిందీ. 2. 6.

జ: చైవుల సాకిరి.

చైవుల సాకిరి – చెయువుల సాకిరి. (√ చైవు).

సీ. వేయిచేతుల ఱేఁడు వెలుఁగుల యెకిమీఁడు చైవులసాకిరి చాయమగఁడు. ఆం. సం. దేవ. 16.

చౌ

చౌంగ వి. 1. చొల్లు, లాల, నోటినుండి ఊరు ద్రవము.

సీ. చప్పరించు వెదుళ్లు సట లుబ్బ దంష్ట్రాగ్ని

చొంగ పైఁ బడి చుంయి చుఁయి మనఁగ. మనుచ. 4. 17., ప్రభు. 5. 144 పొ.

2. పొగత్రాగు గొట్టము (శ. ర.).

చౌక – చొక్కము.

విశ. (ఒప్పిదమైనది, మంజులము).

సీ. ... రాణ చొక్కాటము నాణెము చొక,
గీ. ... గొనబు తియ్యంబు జాను తిన్ననిది బాగు,
చొక్కటంబన వెలయు మంజుల సమాఖ్య. ఆం. భా. 3. 14.

చౌకము – చొక్కము.

విశ. (మంజులము, ఒప్పిద మైనది).

సీ. ప్రేఁకని యలుక కల్పించి మంచముకోడు
గౌఁగిలించు చొకమ్ముగాని వింత. కువల. 5. 35.

చౌకా¹ – చొక్కము.

విశ. (స్వచ్ఛమైనది; ఒప్పిదమైనది, మంజులము.)

మ. నిరతంబుం బలుకున్మిటారికిఁ జొకానిద్దంపు
టద్దంబులై ... చిరకీర్తు ల్గను సత్కవీంద్రుల
గుణశ్రీ సాంద్రులం గొల్చెదన్. చం. రా. 1. 13.

ఉ. ... మారుచే, గాలపుఁ జివ్వఁ బోల్చెలి చొకా
మెయి యెమ్మెయి డాయ నబ్బునో. ప్రబంధ. 673.

చౌకా² – చొక్కా, వి. కంచుక భేదము.

సీ. ... కంచుకభేద మలరారుఁ జోలా చొకాయి
చొక్కాయి చొక్కా చొకా చొ,గా నాఁగ ... ఆం. భా. 2. 156.

చౌకా (క్కా) టము – చొక్కము

విశ. (స్వచ్ఛమైనది; ఒప్పిదమైనది.).

మ. ... కెంపుఁ దామరల చొక్కాటంపు టందంబు
రి,క్కల డాల్ పెంపును మించ ... చంద్రి. 3. 29.

మ. సొగసై మిక్కుటమై గణింపఁ దఁ మై చొక్కా
టమై బాపురే, చిగురుంబోఁడి మెఱుంగుఁ జన్నుఁ
గవ రాజిల్లెన్ పయస్స్పదన్. చంద్రా. 2. 131.

సీ. రోహణాచల శృంగ మోహనాకృతిఁ జొకాటం
బగు మణి కిరీటంబువాని. చం. రా. 2. 5.

సీ. చికిలి చొకాటంపుఁ బికిలికుచ్చు లమర్చి యపరంజి
పక్కెర యలవరించి. సారంగ. 1. 81., ఆం. భా. 3. 14.

(నిర్దోషము).

చం. పలుకువెలందికిన్ మనికి పట్టగు చాలువు
మోముఁదామరల్, గలిగియుఁ బ్రాఁతపల్కులు
చొకాటముగా నుడువంగ నేరకే, తలతెగ వ్రేటులం
బడియెఁ దా నొక నేరుపుకాఁడె యంచు న,న్న
లువను మాటిమాటికిని నవ్వుదు రచ్చటి నేలవేలు
పుల్. అచ్చ. రా. బాల. 39.

వి. (అందము, సొంపు)

చం. కలికితనంపు న వ్వొక చొకాటము మేని
మెఱుంగు తీఁగకున్. శుక. 1. 351.

చౌకాయ – చొక్కాయ.

సీ. ... కంచుక భేద మలరారుఁ జోలా చొకాయ
చొక్కాయ చొక్కా చొకా చొ,గా నాఁగ ...
ఆం. భా. 2. 156. (ప్రాఁత ప్రతిపా).

చౌకా(క్కా)రము – చొక్కము.

విశ. (స్వచ్ఛము; సుందరము,).

ఉ. ... పిఱుంద గబ్బిపొడచాఱలవన్నె మెకంబు
తోలు డా,కాలను గండపెండెపుఁ జొకారపు
డాలును గల్గు సామికిన్. చెన్న. 3. 38.

కం. ఎన్నఁడు చూతు నయో నిన్, గన్నులపండువుగ
నిఁకఁ జొకారపు నవలా, మిన్నా పూఁబోన్నా కడు,
నెన్నికఁ గనుమరుని యాము ఏనుఁగుగున్నా.
రసిక. 6. 4-.

ఉ. ... చొ,క్కారపు వల్వపావడలు గట్టి...షోడ. 8. 87.

సీ. నీ చొకారపు మేను చూచి పదాఱింటి వన్నియఁ
గూర్చితి భర్మపటికి. బహు. 3. 72.

వి. (శోభ, కాంతి.)

సీ. చాన నాడెంపు నున్మేని చొకారంబు హేమాతి
శయలీల నెగ్గు లెన్ను. రసిక. 2. 77.

చౌక్క – చొక్కము.

విశ. (స్వచ్ఛమైనది; ఒప్పిదమైనది, చక్కనిది.)

సీ. ఉదిరి బంగరు వ్రాఁత హాదని పూపని చొక్క
సగతుల హారంబట్టు మొగలిపల్ల,ము ... చంద్రా 2. 69.

చౌక్కటము – చొక్కము.

విశ. (ఒప్పిదమైనది, చక్కనిది; మంజులము).

గీ. పలుకుఁ జెలిచొక్కటపుఁబాట పట్టిమాట. చంద్రా. 1. 54.

సీ. కరతాళగతులఁ జొక్కటముగా నాడుచు నా వేళ మూర్ఛల నలఁత గనుచు. పాండు. 5. 20.

(చొక్కటముగా – చక్కఁగా).

గీ. చొక్కటం బన వెలయు మంజుల సమాఖ్యఁ. ఆం. భా. 3. 14.

(అప్రతిహతము. నిర్విఘ్నము).

ఉ. ఘుక్కని మాటిమాటికిని గోటఁడు వక్కెడు వామదిక్కునం, జొక్కటమై ఫలించు మనశోభన కార్యము లెల్లఁ డిట్టిభా. క్రీడా. 51.

వి. (అందము, సొంపు).

చం. చిఱుదొడలంద మా చికిలి చెక్కుల చొక్కటమా మెఱుంగువా, తెఱసొబగు...శుక. 1. 394.

ఉ. ... ఆ తెలిగన్నుల బెళుకు సోయగం, బా నగు మోము చొక్కటము నా బిగిగుబ్బల యుబ్బు నిబ్బరంబు ... ప్రబంధ. 495.

చొక్కణ వి. శీతల, సోమిదము (వ్య. వి.)(శ. ర.).

చొక్కతరము విశే. (సం. చోక్షతరమ్.) 1. స్వచ్ఛము.

గీ. చొక్కతరమైన వేగురుఁజుక్క వొడిచెఁ, జొప్పుతోఁ దూరుపున వేగుఁజుక్క తోఁచె. చంద్ర. 4. 138.

2. నిర్దోషము.

గీ. పొదలు నెత్తావిసంపంగెపూలు దుఱిమి, చొక్కతర మైన గోవకస్తూరి యలఁది. చంద్రా. 4. 282.

చొక్కము – చోక, చోకము, చోకా, చోకాటము, చోకారము. చోక్క, చోక్కటము, చోక్కా, చోక్కాటము. విశే. (సం. చోక్షమ్. క. తు. చొక్క. త. సొక్కం.) 1. నిర్దోషము.

గీ. చొక్కపుఁబసిండి నక్కులఁ జెక్కుఁ జెక్కు, లక్కలికి కొప్పు నీలాంబుముక్కు ... రామా. 4. 69.

2. స్వచ్ఛము.

వ.... తమ చక్కనినగవు చొక్కపు జీని చక్కెరని చొక్కి మెక్క నుంకించుచు ... దశా. 1. 14.

3. సుందరము; మనోజ్ఞము.

కం. ... మొగము తేట జడతీ రౌరా, చొక్కమగు దీనిఁ జూచినఁ, జొక్క మనం గూడ దెట్టి సుజ్ఞానులకున్. విజ. వి. 2. 103.

మ. వలిముత్యంబులు భూషణంబులును భాస్వత్కేతకీపత్త్రికా, విలసద్వేణులుఁ జొక్కమై మెఱయఁగా వేల్పుంజకోరేక్షణల్, లలి భీమేశ్వరు రాజశేఖరుని గొల్వన్ వచ్చిరి. ... భీమ. 5. 108.

ఉ. ... కంకణనూపు రాకృతిం, జుట్టిరి పాణిపాదమునఁ జొక్కముగా బిసకాండకాండముల్. విక్ర. 4. 160.

గీ. పౌరుషౌన్నత్యనిమ్న తాభావిభూతిఁ, జొక్కమై ప్రజసంపదఁబొక్కి మెఱయ, హరుఁడు చొక్కేశ్వరుండు మీనాక్షి సతియుఁ, గాఁపురం బుండు నమ్మధురాపురంబు. కాశ. 4. 3. ఆం. భా. 3. 14.

4. అనుకూలము, యుక్తము.

కం. దిక్కులకుఁ గొంద ఱరుగుం, డక్కడ జలమరసి యుచటి కరుదేరంగాఁ, జొక్క మగుచోటి కరుగుదము. ... నా. పంచ. 3. 80.

రగడ, సూనగంధి వెదకు తావిఁ జొక్కఁజొక్కమైనదిక్కు, మానవతి గయాశిపొత్తు మాను మాను పంబె దక్కు. వరాహ. 3. 92.

వి. మిక్కిలి కాంతి గలకెంపు.

సీ. అతికాంతి యౌకెంపు నలరుఁ జొక్క మనంగ ... ఆం. భా. 2. 277.

చోక్కా^{1} – చొక్కము (వృత్తియందు చోక్కాటమునకు మీఁదివర్ణము లోపింపఁగా మిగిలిన రూపము). విశే. (మిక్కిలి స్వచ్ఛమైనది.)

ఉదా: చోక్కాపొత్తెము. మొ. (శ. ర.).

చోక్కా^{2} – చోకా. వి. చొక్కాయ, కంచుకభేదము.

సీ. ... కంచుక భేద మలరారుఁ జోలా చొకాయ చొక్కాయ చోక్కా చోకా. చో, గా నాఁగ ... ఆం. భా. 2. 165. (ప్రాఁత ప్రతి పా.)

చోక్కాకు, చొక్కుటాకు వి. (చొక్కు + ఆకు) జొన్న మున్నగు వాని ఎండిన ఆకు.

ద్వి. చొక్కాకు గాలికి స్రుక్కుచు నిక్కి, నిక్కి చూచుచు నలుదిక్కు లరయుచు ... బస. పు. 4. 768. పం. భార. ద్రో. 5. 131.

కం. అనిలాస్త్రంబు ప్రయోగించిన నది చొక్కాకులట్ల చెల్లాచెదరై, చనఁ జేసె ... హరి. ఉ.

6. 135. ఉ. హరి. 3. 41.

ద్వి. చులుకైన దేహముల్ చౌక్కాకులట్ల యొక్కంతయును మోచియును మోవకునికి. పండితా. పర్వ. 341. పా.

సీ. సొరుగాకు కారాకు చౌక్కుటాకు వగడు నాఁగను వెలయు జూర్ణాదిశుష్క, పత్త్రాభిధానంబు. ... ఆం. భా. 2. 238.

చౌక్కాటము – చౌక్కము.

విణ. (మనోజ్ఞము)

మ. ... క్రొం,దళుకుంగందపు రేక బల్సిరిపెణన్ బాగైన చౌక్కాటపుం, బలుకుం దత్తడి నెక్కి దర్పకుడు దర్పం బేర్పడన్ నూఁకినన్. చంద్రా. 3. 64.

చౌక్కాయ – చౌకాయ, చౌక్కా, చౌకా, చౌగా.

వి. (త. సొక్కాయ్.) చౌక్కా, అంగరేకు

సీ. ... కంచుక భేద మలరారుఁ జోలా చౌకాయ చౌక్కాయ చౌక్కా చౌకా చౌ,గా నాఁగ ... ఆం. భా. 2. 156. (పాఁత ప్రతి. పా.).

చౌక్కించు స. క్రి. (√ చౌక్కు) చౌక్కఁజేయు, (ఆనందాదులచే) పారవశ్యము నొందించు.

శా.... కౌఁగిట శయ్యకుం దిగిచి సొక్కించుం గళావైఖరిన్, గించిన్మధ్యఁ గరంచి యూసరణి భోగించె న్విభుం డయ్యెడన్. కృ. శకుం. 3. 47,

సీ. కెమ్మోవిరుచులఁ జొక్కించి తింతియ ముద్దుగుమ్మ గుబ్బల ఔమ్ముఁ గుమ్మవైతి. వేం. పంచ. 3. 252.

ద్వి. చక్కని వేంకటశైలనాయకుఁడు, చౌక్కించు చూపుల సుందరేశ్వరుఁడు. ద్వి. పరమ. 5. 427. పా.

చౌక్కిడు స. క్రి. (చౌక్కు + ఇడు) వంచించు, మోసపుచ్చు.

చం. తగిన నరేంద్ర సూనుఁడని తన్నుఁ బ్రియంబునఁ బిల్చి తెచ్చి మ,చ్చిగ సుత నిచ్చి మత్ప్రతిముఁ జేసిన సింహళ రాజసూనుఁ డా,తగవు మదిం దలంపక ముదంబున మత్తుంగంబు నెక్కి మ్రు,చ్చుగతి వధూటిఁ గొంచుఁ బ్రజఁ జొక్కిడి పోయిన వాఁడు చూచితే. విక్ర. 6. 76.

చౌక్కిపడు అ. క్రి. (√ చౌక్కు) ఆశ్చర్యపడు.

గీ. చూచువా రెల్ల నమ్మక్క చుక్కరీతిఁ జొక్కమైయున్న దీకన్నె చక్కఁదనము, నిక్క మెక్కడ లేదని చౌక్కిపడఁగ. దశా. 8. 79.

చౌక్కిలి వి. (√ చౌక్కు) చౌట్ట (చూ. చౌక్కిళ్ళువోవు).

చౌక్కిలు(ల్లు) అ. క్రి. (√ చౌక్కు) వ్యామోహపడు.

ఉ. చక్కెరలప్పకున్ మిగుల జవ్వని కెంజిగురాకు మోవికిం, జొక్కపు జుంటి తేనియకుఁ జొక్కిలుచుం గనలేరు గాక ... దా. శ. 28.

చౌక్కిళ్లువోవు అ. క్రి. (చౌక్కిళ్లు + పోవు) చౌట్టలుపడు, నొక్కులుపడు.

సీ. కదిసి మై గందఁగఁ గౌఁగిట బిగియింపఁ జొక్కిళ్లు వోయిన సొమ్ముతోడ. యయా. 2. 99.

చౌక్కు అ. క్రి. (క. సొక్కు. త. చౌక్కు)
1. (హర్ష మదాదులచే) పరవశమగు. వివశత నొందు.

శా. ... ఆనంద మ్మృ,ద్వీమత్తుం డయి చౌక్కుఁ జిత్తమునఁ బృథ్వీనాయకుం డెంతయున్. నైష. 2. 105.

చం. ... త,చ్ఛతదళ పత్త్రినేత్రునకుఁ జాఁగిలి మ్రొక్కి రణద్విపంచి యై, స్తుతికలిత ప్రబంధములఁ జొక్కఁగఁ బాడి ... ఆము. 6. 44.

ఉ. ... మంచుఁ గొండరా, చూలిని గూడి వేడుకలఁ జొక్కెడు లేనెలతాల్పుఁ గొల్చెదన్. నీలా. 1. 1.

సీ ఆలాపగతిఁ జొక్కి యరమోడ్పుఁ గనుదోయి రతి పారవశ్య విభ్రమముఁ దెలుప. మనుచ. 2. 27.

సీ. ఒక మంజువాణి పాయక మొగంబున వ్రేల సొంపొం,ది సుగ సేవఁ జొక్కువాఁడు. సారంగ. 3. 92.

సీ. విడెము చౌక్కున నొక్కవేళఁ జొక్కినఁదన చేల చెఱంగునఁ జెమట దుడుచు. దశా. 2. 129.

2. మోహము నొందు, వలపుగొను.

కం. ఆచెలువరూప సంపదఁ, జూచిన మిముబోఁటు లెల్లఁ జొక్కుట చిత్రం, బా చిన్మయు లగుతపసులు, చూచినఁ బరవశతఁ బొంది చౌక్కుదు రనినన్. వరాహ. 11. 41.

సీ. చూచిన మగ లైనఁ జొక్కెడునట్టి సౌందర్య సంపద సొంపు దాల్చె ననియు. నిర్వ. 1. 4.

3. లొంగు. అధీనమగు.

గీ. ఇట్లతఁడు శైలజకుఁ జొక్కు చెటిఁగి యొక్కొ ... వసు. 6. 98.

గీ. చిత్తభవునకుఁ జిక్కి దుష్క్రియకుఁ జొక్కి, యింత చేసితి వేమందు నిందువదన. దశా. 3. 94., వరాహ. 11. 41.

4. చచ్చు, మరణించు.

మ. మడిసెం గారెనుపోతు లేదు లిలిగెన్ బ్రమగ్గెన్ వృక వ్రాతముల్, గడుతుచ్చిక్కె గజాళి చొక్కెనపు డక్కానన్ దుమాధూళిగన్. సారంగ. 1. 107.

విశే. (సం. శుష్కమ్) ఎండినది. (చూ. చొక్కాకు).

వి. (హర్ష మదాదులచే కలుగు) పారవశ్యము.

కం. అని వనజముఖులు చొక్కనఁ, దను వెఱుఁగక పలుకుచుండఁ దాఁజని వినయంబున మ్రొక్కి ... రుక్మా. 3. 246.

చం. అలికులవేణి యొక్కతె రతాంతమునన్ దన యంగవల్లికన్, బులకలు చొక్కు లేఁజెమరు పుట్టఁగ నేఁగి నరేంద్రుఁ జూడ ... మనుచ. 5. 66.

2. మోహము, వలపు.

ఉ. అక్కట నీదెసం బతికి నాఁటికూరిమి యయ్యో మాయపుం, జొక్కులు నీవు నిక్కముగఁ జూచి మనంబున మోసపోయితి ... భార. అర. 6. 297.

3. (మద్యపానాదులచే కలుగు) మైకము, మత్తు.

చం. మదవతి యంత నాత్మవిభు మన్మథకేళిని దేల్చి కూటిచో, క్కొదవఁగ నిద్రఁ జెందుపతి నొయ్యన నారసి లేచి ... శుక. 3. 525.

సీ. విడెయ చొక్కన నొక్క వేళఁ జొక్కినఁ దన చేల చెఱఁగునఁ జెమట దుడుచు, దశా. 2. 129.

4. మూర్ఛ, సొమ్మ.

సీ. ఇక్కరుసైన్యంబు చొక్కు దక్కక మున్న గ్రక్కునఁ జనుము ... భార. విరా. 5. 210.

ఆ. ఎల్లవారు నెఱుక లెడలి చొక్కెక్కి నిద్రాతిశయము గూరినట్టులైరి. భార. విరా. 5. 208.

5. చొక్కుపొడి, మత్తుమందు.

చం. ... సొరణగండ్ల కన్నముల్, చులుకఁగఁ దూటి పుష్పొడుల చొక్కులు చల్లుదుఁ జందనాచలానిలుఁ డను తస్కరుండు తరుణీమణి ధైర్య ధనంబు దొంగిలెన్. భాను. 3. 25.

గీ. గొల్లపల్లియలో నున్న గొల్లవారు, చొక్కు చల్లిన కైవడి నొక్కరైన, మేలుకొనక నిద్రింప ... వి. పు. 7. 76.

కం. బలపముఁ గన్నపుఁగత్తియుఁ, దలముళ్ళను జొక్కు నీలిదట్టి యినుము ... కత్తెఁయును మొదలగు వానిన్. పరమ. 4. 184.

జ : చొక్కాకు, చొక్కించు, చొక్కుడు, చొక్కపడు, చొక్కిలి. చొక్కిలు, చొక్కిళ్లువోవు, చొక్కునీరు, చొక్కుపెట్టు, చొక్కుపొడి, చొక్కుమడఁగు.

6. మత్స్యగ్రహణ సాధనము.

గీ. ... ఉసురుగాల, మొసుకు గొరక పుఱుకు సొక్కులెసగుచుండు. హంస. 4. 184.

చొక్కు-నీరు వి. ఔ. (చొక్కు + నీరు) – మైకము గల్గించు రసము–కల్లు, మద్యము.

కం. అడవికి వేలిమిపసరము, బశిఁ జన రక్కసు లెఱింగి పట్టుకొని కచున్, వడి బూది చేసి తనకున్, దొడిఁబడఁగాఁ జొక్కునీటితో నిచ్చి రొగిన్. యయా. 3. 122. (శ, ర., చి. ని. పా.).

సీ. ఎలమితో మును ద్రావి యెమ్మెకాఁడిఁ ద్రావు చొక్కునీ రొకవింత చూపెఁ జవుల. అచ్చ. భా. 3. 48.

చొక్కు-పెట్టు స. క్రి. (చొక్కు + పెట్టు) చొక్కుపొడి మున్నగు వానిచే వివశుని జేయు, చొక్కించు.

వ. ... అమ్మాయలాఁడి యక్కుమారునిఁ జొక్కుపెట్టి తెచ్చుతలంపునం జని ... వి. పు. 8. 164.

ద్వి. గురుభక్తదేవుని గ్రుమ్మరించితివో, సురియ చౌడయగారిఁ జొక్కుపెట్టితివో. పండితా. మహిమ. 306 పొ.

చొక్కు-పొడి వి. (చొక్కు + పొడి) మీఁద చల్లినచో వివశత్వము గలిగించు భస్మవిశేషము, మత్తుమందు.

గీ. కుఱుచ కన్నపుఁగత్తి చొక్కుపొడిబరిణి. దశా. 1. 260.

చొక్కుమందు – చొక్కుపొడి. (√ చొక్కు).
ఆ. చొక్కుమందు లనఁగ సోయగంబులగను, లనఁగ సుఖము నిక్క లనఁగఁ జాలి, యనుపమాన మూర్తులై యుల్లసిల్లుదు,రంబుజాయతాక్షు లప్పురమున. నృసిం. 1. 47.
సీ. సిరుల దొంగిలఁగ రాజీవాలిపై భూతి శశి చొక్కుమందుగాఁ జల్లె ననఁగ. రా. వి. 3. 11.

చొక్కుమడఁగు అ. క్రి. (చొక్కు + మడఁగు). చొక్కు చేమడఁగు.
1. (నిద్రాదులచే) మైమఱచు, వివశమగు.
వ. ... అంతంత సాగి ప్రజలు చొక్కుమడంగి యుండఁ దా నయ్యవసరంబున... కాశీ. 4. 120.
2. అడఁగు.
సీ. నేత్రంబు లున్మేష నిస్పృహత్వము నొంద శ్రుతి పుటంబుల శక్తి చొక్కుమడఁగ. కాశీ. 1. 139.

చొగా – చొక్కాయ.
సీ. ... కంచుకభేద మలరారుఁ జోలా చొకాయ చొక్కాయ చొక్కా చొకా చొ,గా నాఁగ ... ఆం. భా. 2. 156. (ప్రాఁత ప్రతి పా.).

చొచ్చిలు(ల్లు) – చొచ్చు. అ. క్రి. ('ఇల్లు' స్వార్థమున) ప్రవేశించు.
కం. మ్రుచ్చులు తెక్కలికాండ్రుం, జొచ్చిలి యొప్పింతు రెపుడు జూదపుసభలం. దచ్చో వారల నెఱుఁగఁగ, వచ్చున్ లాభంబె కాదె వసుధేశునకున్. విజ్ఞా. ప్రా. 40.

చొచ్చివచ్చు అ. క్రి. (√చొచ్చు) మీఁదికి త్రోసికొని వచ్చు, పైఁబడు.
సీ. జ్యోత్స్నక్షణ యటంచుఁ జొచ్చిరాకు చకోర నిటలేనభూష యీ చటులభాష. ఇందు. 4. 58.

చొచ్చు అ. క్రి. (వ్యతిరేకార్థములందు చొరఁడు, చొరమి, చొరక, చొరన్, చొరుము, చొరుఁడు మొ. రూపము లగును) 1. కడఁగు, యత్నించు, ఉద్యమించు.
క. పరుసఁదనము మెయి నరి గొనఁ, జొరఁదగ దది పొదుఁగు కోయు చొప్పగు విను ... భార. శాం. 2. 299.
శా. ... యామికు లసంఖ్యాకుల్ గడున్ బీగముల్, వాకిళ్లుం బదిలంబు లిట్టి నగ రెవ్వారల్ చొరంజొత్తు రి,ల్లేకాంతావసథంబునం దిరుగువారే కాక చర్చింపఁగన్. విప్ర. 5. 19.
గీ. ... నామాట విని కార్యగతికిఁ జొరుము. హరి. పూ. 1. 125.
2. మొదలుపెట్టు, ప్రారంభించు.
గీ. అర్కు నుదయాస్తమయములయందుఁ గృష్ణ కాంతి ఘోరకబంధంబు గప్పఁజొచ్చె. భార. భీష్మ. 1. 11.
కం. ఉఱు ముఱిమి మూలగాడ్పులు, చఱచి విసరఁ జొచ్చె ... హర. 2. 17.
ఉ. ... అచ్చట నచ్చటం జెదరినట్టి బలంబులు దన్నుఁగూడి రాఁ,జొచ్చిన వారితో బిలముఁ జొచ్చినలాగును గన్నలాభమున్, జెచ్చెరఁ జెప్పుచున్ ... విక్ర. 2. 154.
3. ఆయత్తపడు, సిద్ధమగు.
చం. తుడిచినఁ బోక మన్మథుని దుర్జనతా మహిమం బొరింబొరిం, బడఁతి మెఱుంగు చెక్కిళులఁ బర్వెడు ఘర్మము గాంచి యంత నా,బడలిక చూడ లేకిడుమ పాట్లకుఁ జొచ్చి నలంగి తంచు నె,క్కుడు తమ కంబుతోడఁ దల గ్రుచ్చి కవుంగిటఁ గూర్చె నత్తఱిన్. కళా. 4. 99.
ఉ. ... ఈతఁడు దొంగకూటి కే,లాగునఁ జొచ్చెఁ దాఁ దలపొలంబుల నిల్చునె సాదు రేఁగినన్. విప్ర. 5. 41.
4. పోవు.
గీ. ... ఎవ్వ రడ్డపడిన, మెఱపు మెఱచినచాడ్పునఁ దఱియఁ జొరుము. భార. విరా. 5. 16.
కం. ... మీ, రరుగుం డేయుం డడ్డము, చొరుఁడు వెరవు లావు నెఱయ శూరత మెఱయన్. భార. ద్రో. 2. 21.
5. సంభవించు, కలుగు.
కం. పితృకార్యయజ్ఞముఖముల, శ్రుతిచోదిత హింసఁ గీడు సొర నేరదు ... భార. అను. 4. 291.
6. వచ్చు.
ఉ. ... ఉష్ణమయూఖసుత ప్రసూతికిం, ప్రొద్దులు సొచ్చి యున్నయవి పూర్వదిశా సరసీరుహాక్షికిన్.

నైష. 8. 17.

గీ. అంతఁ ద్రేతాయుగము సొచ్చె ... కవిరా. 5. 292.

గీ. సతికిఁ బ్రొద్దుల నెల చొచ్చె జడత హెచ్చె. కళా. 5. 125.

7. ఒడఁబడు, అంగీకరించు.

కం. గురు భీష్మాదులమనములు, దురమునకుం జొరకయుండ ... భార. ఉద్యో. 1. 58.

గీ. అజుఁడును వారివలని, కరుణ మనువు నిరూపించె నరు లసత్య, చరితు లని పాలనమునకుఁ జొరఁడ యతఁడు. భార. శాం. 2. 257.

స. క్రి. 1. పొందు, ప్రాపించు.

కం. విత్తము సంసృతి పటలము, వ్రత్తము కామాది వైరివర్గంబుల నేఁ, డిత్తము చిత్తము హరికిని, జొత్తము నిర్వాణపదము శుభ మగు మనకున్. భాగ. 7. 249.

2. శరణుచొచ్చు, ఆశ్రయించు.

మ. వినుఁడీ నాదు ప్రతిజ్ఞ నీవు నిఖిలోర్వీనాథులున్ సింధురా,జు నవశ్యంబును నెల్లి సంపుదు భయస్థుండై నినుం జొచ్చినన్, వనజాక్షున్ శరణంబు వేఁడి నను... భార. ద్రో. 2. 277.

చం. సుర లని నోడి దిక్పతులఁ జొచ్చిరి దిక్పతులున్ సురాలియున్, సురపతిఁ జొచ్చి రింద్రుఁడును జుట్టిన దిక్పతులున్ సురౌఘమున్, సరసిజనాభుఁ జొచ్చిరటఁ జక్రియు నా సురరాజు దిక్పతుల్, సురలుఁ గుమారకున్ శరణు సొచ్చిరి తారకుఁ డంటఁ దాఁకినన్ కు. సం. 12. 907.

కం.... ముకుం,దుని నాశ్రయింపవయ్య యు,తనిఁ జొచ్చిన బ్రదుకు దీవుఁ దమ్ములు సుతులున్. భార. ఉద్యో. 2. 321.

స. క్రి. అ. క్రి. ప్రవేశించు, చొరఁబాఱు.

కం. పరిహాసము భాషణమును, నిరీక్షణము లోను గాఁగ నింద్యంబులు సుం,దరుల యెడ దీని కేమని, చొరఁ దగ దక్లైన మనసు సొత్తురు సుదతుల్. భార. శాం. 4. 300.

చం. ... బె,ట్టిదముగఁ జొచ్చె నాహవపటిష్ఠుఁడు భీముఁడు వారిసైన్యమున్. భార. భీష్మ. 2. 367.

కం. హరిణాజినోత్తరీయుఁడు, నిరాయుధుఁడు నగుచు నతని నెలవగు నడవిన్, జొర...ఆము. 3. 26.

కం. విచ్చి చనకుండఁ బసులం, దెచ్చుట మును మున్న వలయు తెఱఁగా పనికిన్, జొచ్చి యది చక్కఁ బెట్టఁగ, నచ్చోటన దాయ మనకు నగ పడెడు బలే. భార. విరా. 4. 248.

గీ. బాలుఁడవు నీవు కుంభజ ప్రముఖ సైన్య,పతులు ప్రౌఢులు పెక్కులు బవరములకుఁ, జొచ్చి యెఱుఁగని నీచేతఁ జచ్చువారు, గారు ... భార. ద్రో. 2. 14.

భయము సొచ్చు – భయపడు.

చం. ... భయము సొచ్చి జనార్దను తమ్ముతోడి యో,ధులు పిఱుసన్న ... భార. భీష్మ. 2. 825.

ఇట్లే: దిగులు చొచ్చు జళుకుసొచ్చు మొ.

సీ. యదుపుంగవున కింత యుసకార మొనరించి దేవతావిభుఁడైన దిగులు చొరఁడె. ఉ. హరి. 5. 282.

సీ. జళుకు సొచ్చిన యట్టి జక్కవకవ భంగి గరువంపు బిగిచన్నుఁగవ వణంక. విక్ర. 7. 102.

చొచ్చినయిల్లు, చొచ్చినిల్లు – ఆఁడువారి యత్త వారియిల్లు ; ప్రవేశస్థానము, ఆశ్రయము.

గీ. ఘనతఁ జొచ్చినయిండ్లను దనయ లుండి, కాన్పునకుఁ బుట్టినిల్చేరు క్రమము గన మె. ఆము. 4. 78.

చం. సుగుణవు పుట్టినింటికిని జొచ్చినయింటికిఁ దేజ మెక్కఁగాఁ, దగుచరితంబునన్ నడచుధన్యవు ... భార. ఉద్యో. 3. 203.

గీ. ... అకుటిలాత్మ,కుండు పరశురాము కోదండ విద్యాది, సుగుణములకు నెల్లఁ జొచ్చినిల్లు, భార. శాం. 1. 336.

జ : చొచ్చిలు, చొచ్చివచ్చు, చొత్తెంచు, చొనుపు, చొప్పించు, చొరఁబడు, చొరఁబాఱు, చొరపోఁత, చొరవ, చొరవకత్తియ, చొరవకాఁడు, చొరుదల.

చొచ్చొ వి. పశువులు మున్నగు వానిని తోలుటయం దగు ననుకరణము.

(వ్యవ.) ఎడ్లను చొచ్చొ యని తోలుచున్నాఁడు.

కం. ... వచ్చినది లాగుకొని మఱి, చొచ్చొ యని పింతు నిదియ సూ మత మనుచున్. వైజ. 3. 99.

(చొచ్చొ యనిపింతును - వెళ్లఁ గొట్టింతును అని భావము).

చొట చొట - చొడ చొడ. వి. చెమట మున్నగునవి కాఱుటయం దగు ననుకరణము.

కం. ... మేనం, జొట చొటఁ జెమటలు గాఱఁగ ... వరాహ. 2. 185.

కం. ... పొదరిల్లు గడున్, జొట చొట సురియఁగ ... విప్ర. 3. 55.

కం. ... చొట చొటఁ గన్నీర దొరుఁగ ... భోజరా. 5. 36.

చం. చొట చొటఁ దేనియల్ వడియు చొక్కపు మోవిది ముద్దులాఁడి బల్, కుటిలపుఁ గుంతలంబు లది గుత్తపు గుబ్బల మోహనాంగి ... సురా. 60.

చం. చొటచొట గా సుధారసము జొబ్బిలుచున్న శశాంకురీతి ... బిల్హ. 3. 51.

చొట్ట - సొట్ట (బ్రౌ., చి. ని., శ. ర.).

చొడ చొడ - చొట చొట.

చం. అడిదము వ్రేటునన్ బఱియలైన శరీరము నందు నెత్తురుల్ చొడ చొడఁ గ్రమ్మ ... హరి. ఉ. 4. 28.

చొత్తెంచు - చొచ్చు. అ. క్రి. స. క్రి. (చొచ్చు + తెంచు. స్వార్థమున).

(ప్రవేశించు)

దండకము ... అయ్యుగ్రసేనాత్మజాస్థానిఁ జొత్తెర ... పారి. 5. 38.

కం. అగ్గుహలోపలి కెంతయు, దిగ్గనఁ జొత్తెంచి... రసిక. 6. 134.

వ. ... అద్దామోదరధనంజయులు ... నిజశిబిరంబు సొత్తెంచిరి. ... భార. ద్రో. 2. 227.

గీ.... శిఖండియు వీటి కేఁగు, దెంచి నిజమందిరంబు సొత్తెంచి తల్లి, దండ్రులకు మ్రొక్కి ... భార. ఉద్యో. 4. 369.

చొదుగు వి. చెమ్మ, తడి.

గ్రంథం ... హస్తీంద్ర హస్తాంచితవమథుల జేజేల వెంద్రోవ లెల్లం, జొదు గొందన్ ... ఉ. రా. 4. 255.

వ. ... శీకర పరంపరలఁ జొదుగులు మదుగులు గొనినఁ బిదపిద నగుచుఁ జిదుకు చిదుకు మను రొంపులును ... భాగ. 10 పూ. 756.

చొదుము వి. ఎండిన అరఁటి పట్ట. (శ. ర., బ్రౌ.).

చొనుపు(న్పు) స. క్రి. (√ చొచ్చు) 1. ప్రవేశపెట్టు.

సీ. వదలక కురుపతి వారణావతమున లక్కయిల్గావించి యక్కజముగ, నందఱఁ జొన్పి యం దనలంబు దరికొల్పఁ బనిచిన. ... భార. ఆది. 3. 14.

సీ. ఆహారములు గొను నవియును నగునవి గానివి యను వివేకంబు బుద్ధిఁ, జొనుపఁడు... భార. అశ్వ. 1. 166.

ఉ. నీ చెవి క్రిందఁ జేరి రజనీచర నాయక తుచ్ఛ వాక్యముల్, నీచులు గన్కనిం బలుక నీ కవి పథ్యములయ్యె నేగతిం· జూచిన నాహితోక్తులకుఁ జొన్పవు నీమది ... భా. రా. యు. 144.

2. నాటించు, గ్రుచ్చు.

కం. తనువున శితశరములు వడిఁ, జొనిపి యతం డతని గళితశోణితుఁ జేసెన్. భార. కర్ణ. 1. 162.

సీ. వీనులఁ గ్రొవ్వాడి వేఁడి సూదులు సొన్పు లాగున మ్రోయు తేంట్లకును దోడు. యయా. 5. 81.

3. ఇఱికించు ; తూర్చు.

సీ తలుపు గిఱ్ఱనకుండఁ దఱిమి కొంచెం బైన యొర వాకిట దేహ మొయ్యఁ జొనిపి. కాశీ. 4. 121.

సీ. ... శార్దూల చర్మంబు చంకఁ జొనిపి. పారి, 5. 86.

కం. ... ఉరిలోఁ, జొనిపె శిరం బబల ప్రబల శోకము తోడన్. దశకు. 2. 43.

కం. ... అనలంబును గసవు మోపు హస్తంబులఁ గై, కొనివచ్చి తొఱ్ఱలోపలఁ, జొనిపె భుజంగంబు మిడుకుచు న్మడియంగన్. ద్వా. 1. 265.

4. ప్రయోగించు (బ్రౌ.).

కం. ... దర్భలు, గొని మారణ మంత్రములను ఘోరతరముగాఁ, జొనిపిన దివ్యాస్త్రములయి, మునుకొని యానృపతి దేహమున నాటుటయున్. వి. పు. 2. 120.

5. ఉపయోగించు, వాడు.

ఉ. జాత్యము గామి నొప్పయిన సంస్కృత మెయ్యెడఁ జొన్ప ... నిర్వ. 1. 14.

6. పెట్టు ; సహించు, తాల్చు.

గీ. చొనిపె సీమంతవీథిఁ జేర్చుక్క యొత్తు. ఆము. 6. 128.

మ. జననం బాదిగ నీ వొనర్చుపను లాశ్చర్యంబులుర్వీతలం,బున నెవ్వారికిఁ జూడఁ జేయను దలంపుల్ సొన్పఁగా రామి ... హరి. పూ. 7. 142.

చం. ... అనుమతి సొన్పకుండుట...భార. అశ్వ. 1. 132.

7. కలిగించు.

ఆ. బాల కేళిమీఁదిభరము గ్రమంబున, విడువఁ గళలయందు వేడ్క సొనిపి, నయముతోడ నర్తనంబుల శిక్షింపు ... భార. విరా. 1. 251.

ఉ. ... అచ్చుటన్, దా మొనరించు దానములుఁ దానములున్ గయఁ జేయు సత్క్రియా,స్తోమములై పితృప్రియముఁజొన్ప సుఖింపుదురు. ... పాండు. 2. 146., దశకు. 7. 49.

8. పురికొల్పు.

వ. ... పార్థునిన్ ... వాక్యంబులు వినుటకుం జొనిపి ... భార. భీష్మ. 1. 196.

సీ. హార్యక్షదుస్సహ శౌర్యగుణాకల్ప ఘన పదాతులఁ బయిఁ జొనిపి చొనిపి. భా. రా. యు. 1947.

సీ. కన్నె లేడుల మీఁద గాటంపుఁ బీరంపు గణసరంబులఁ జొన్పి గం డడంచి. రసిక. 1. 115.

9. ప్రసరింపఁజేయు.

చం. ... హా,సము నునువాతెఱం జొనుపు శారద పొల్చుఁ గృతీంద్రు సూక్తులన్. చం. రా. 1. 6.

10. చేర్చు.

సీ. ... చేలాంచలము పెఱచేతఁ దడవి, తెచ్చి పాలిండ్ల మీఁదికిఁ జొనుపుచు ... ప్రభా. 5. 53.

చొన్నాటిమేఁక వి. నేపాళ దేశపు మేఁక (చి. ని.).

చొప్ప వి. జొన్న లోనగువాని దంటు ; కోసినజొన్న లోనగువాని దంటు.

చం. పండువెదుళ్ల వలీల మోరత్రో, పులఁ బడఁ జొప్ప వంచుకొను పోలిక వంచి ... మనుచ. 4. 18.

గీ. ... చొప్ప, యనఁగఁ దనరును యావనాళాది సదళ, దండనామంబు మేరుకోదండహస్త. ఆం. భా. 2. 76.

గీ. ఇఱుకుమ్రాను పెరంటిలో నెక్కు బావి, మునగలును జొప్ప పెనువామి జనుము ... శుక. 2. 408.

గీ. ఛిన్నయవముఖ నాళంబు చెలఁగుఁ జొప్ప, యనఁగ ... ఆం. భా. 2. 237.

చొప్పదంటు ప్రశ్న – దూడ తనకంటె పొడుగైన చొప్పదంటు తిన్నప్పుడు ఎక్కువయైన కట్టె దాని వెనుక భాగమునుండి పైకి రాలే దేమి అని ప్రశ్న వేయునట్లు అడిగిన ప్రశ్నము, తెలివితక్కువ ప్రశ్నము (వా.).

జ : చొప్పకాఁడి, చొప్పబెండ్ల మంచము.

చొప్పకాఁడి వి. (చొప్ప + కాఁడి) రెండెడ్లను కట్టి త్రోలెడు దిండు వంటి చొప్పమోపు. (శ. ర.).

చొప్పడు అ. క్రి. (చొప్పు + పడు) 1. కలుగు.

కం. ... అడవు లనేకములు వానియం దర్థము నే,రెడు వెరవులు పెక్కులు సొ,ప్పడి యుండు ... భార. భీష్మ. 1. 39.

కం. విను మొకని నేల భవదను, జుని పుత్రుల నెల్లఁ జంపఁ జొప్పడినను నీ,తనయులు మగుడఁగ వత్తురె ... భార. స్త్రీ. 1. 139.

సీ. పైఁబరామరిక చొప్పడమిఁ బక్వము దప్పి పండఁబాఱిన పొల మెండఁబాఱె. మనుచ. 3. 129.

2. (నిద్ర మొ.) వచ్చు.

కం. అప్పటి నుండియు నెవ్వగ, గప్పికొనినఁ జిత్తవృత్తి గలఁగెడు మేనున్, నిప్పులఁ బొరలిన యట్లయి, చొప్పడ దించుకయు నిద్ర శుద్ధవిచారా. భార. ఉద్యో. 2. 19.

కం. ... అవశ్యంబును ని,ప్పు డితనిఁ దెగఁ జూడక చొ,ప్పడునే యీవిప్రశిశువు ప్రాణంబు ... నిర్వ. 10. 78.

3. ప్రాప్తమగు, లభించు; దొరకు.

కం. ఎప్పుడు శ్రీగిరి కరుగుదు, మెప్పుడు శంకరునిఁ జూతు మెప్పుడు శుభముల్, చొప్పడు నిఁకఁ

దమకు. ... శేష. 5. 92.

కం. అప్పిచ్చువాఁడు వైద్యుఁడు, నెప్పుడు నెడ తెగక పాఱు నేఱును ద్విజుఁడున్, జొప్పడిన యూర నుండుము, చొప్పడ కున్నట్టి యూరుసొర కుము సుమతీ. సు. శ. 7.

మ. కదియం జొప్పడ కంతకంత కట యాకాంతార మధ్యంబునం, దది యెందుం గమియించినన్ బిదప డయ్యెం బాఱుచున్ బట్టలేకిది మాయా మృగ మచ్చుగా ననుచు ... భా. రా. అర. 2. 56.

4. శక్యమగు, సాధ్యమగు.

చం. ... సూతసుతుఁ డాతని కిట్లను మద్బలంబు నమ్మిన నను నిత్తెఱంగునకు మేకొనకుండఁగ మాన్ప వజ్రహస్తునకు వశంబుగా దనినఁ జొప్పడునే నినుబోఁటికి ... భార. కర్ణ. 2. 39.

కం. వినుము హరితోడు గలయర్జును గెలువ నదీ సుతునకుఁ జొప్పడునే ... భార. ఉద్యో. 4. 211.

5. తగు. యుక్తమగు, అర్హమగు.

కం. ఆధన్యుఁడుగాఁ డన్యుఁ డసాధారణుఁ డతఁడు దైవసన్నిధి నతనిన్, శోధన చేసినఁ గాకయ, శోధన యొం డొకటి దలఁపఁ జొప్పడ దింకన్. సారఁగ. 3. 4.

మ. తలఁపం జొప్పడి యొప్పె నప్పుడు తదుద్యజ్జైత్ర యాత్రాసముత్కలికా రింఖదసంఖ్య సంఖ్య జయవత్కంఖాణ రింఖా విశృం. ఖలసంఘాత ధరా పరాగ పటలాక్రాంతంబు మిన్నెఱు ... రాఘవ. 1. 9.

6. వ్యక్తమగు, స్పష్టమగు.

వ.... చెలికత్తియల వలనఁ జొప్పడ విని మిక్కుట మగు వంతలఁ గుందుచు ... నీలా. 2. 71.

7. సాగు, జరగు.

సీ. చూఱ యెప్పుడు నిట్లు చొప్పడునట్లుగా ... దశకు. 2. 71.

8. చక్కఁబడు, తిన్ననగు.

(వేశ్యమాత వర్ణనము) సీ. పేరుకోఁ దగినట్టి యూర లేని యుటంకు పరుల బుద్ధులకుఁ జొప్పడని మంకు. శుక. 3. 18.

9. సహాయపడు, తోడ్పడు.

సీ. అంగనాజితుఁ డైనయట్టి పాలసునకు బంధు సంఘంబు చొప్పడనియట్లు. జై. భా. 2. 18.

ఉ. ఆరయ నొక్కభంగిగ రహస్యపుఁజోటను రాజ సన్నిధిన్, సూరిసభాంతరంబులను జొప్పడి తప్పక గద్యపద్యముల్, దోరలు పేర్చినట్లు మదిఁ దోఁపఁగఁ జేయుట సంతతంబు నాభారమ కాదె వీని కను భారతి మాకుఁ బ్రసన్న యయ్యెడున్. మార్క. పీఠి. 5.

10. పడు, వ్రాలు.

(శుక్రుఁడు) కం. ... కడు వేగమ్మునఁ ద్రిపుర హరుని హస్తమ్మునఁ జొప్పడియెఁ గని యతఁడు వెస మ్రింగెన్. భార. శాం. 5. 471.

11. ఒప్పు, తనరు.

ఉ. ... అమ్మహాస్త్రమం, దొప్పె నవారుణాంబుజ కృతోజ్జ్వలమాలిక యై చిరస్థితిం, జొప్పడి నూతనాభ్రతల శోభితమైన మెఱుంగు చాడ్పునన్. భార. ద్రో. 1. 355.

మ. ...కినుకం జాబిల్లి ముక్కంటి దాఁ, బొడువుం గెంపను వేఁడికంట నిరులన్ పూవిల్తుమే నేర్చి చొప్పడ దద్భూతి యలందె నా నపుడు బింబం బొప్పెఁ బాండుద్యుతిన్. పారి. 2. 54.

సీ. ఘన ఘనాఘన నిభాంగముల మించని వారు పసిఁడి దుప్పటులఁ జొప్పడనివారు. వాల్మీకి. 1. 93.

చొప్పబెండ్ల మంచెములు వి. బ. (√ చొప్ప) బాల క్రీడా విశేషము.

సీ. బండ్లికల్లును జొప్పబెండ్ల మంచంబులు గంగెద్దులాటలు ... హంస. 3. 146.

చొప్పరి విశే. (చొప్పు + అరి) 1. మార్గజ్ఞుఁడు, త్రోవ లెఱిఁగినవాఁడు.

సీ. ... మార్గజ్ఞ సంజ్ఞయాఁ జొప్పరి జాడకాఁడు, నా ... ఆం. భా. 2. 189.

వ. ... అప్పటప్పటికిం జొప్పరులవలన నుప్పతిల్లిన చప్పుళ్లకు దెప్పరంబై తుప్పలం దూఱి దుప్పులును ... ఉ. హరి. 4. 29.

2. గుర్తు లెఱిఁగినవాఁడు, పదజ్ఞుఁడు.

సీ. పదవిజ్ఞుఁ డెసఁగుఁ జొప్పరి జాడకాఁడన ... ఆం. భా. 2. 286.

చొప్పరించు – చొప్పఱుచు. స. క్రి. (√ చొప్పడు)

చొప్పడఁజేయు. (శ. ర.).

చొప్పరికించు స. క్రి. (చొప్పు + పరికించు.) పరికించు, దర్శించు.

ఉ. ఎప్పుడు గంగకుం జనుదు నెప్పుడు మౌనుల పాదపద్మముల్, చొప్పరికింతు... శేష. 3. 133.

చొప్పఱుచు – చొప్పరించు. స. క్రి. (√చొప్పడు) చొప్పడఁజేయు.

(ఆరోపించు)

కం. అప్పుడు నీదెస దోసము, చొప్పఱుపం దలఁచు నట్టిచో మీఁ దెట్లో, యొప్పరికింపుము ... అచ్చ. భా. 1. 7. పా.

చొప్పించు - చొనుపు. (శ. ర, బ్రౌ.).

చొప్పిక వి. (√ చొప్పు?) బొమ్మ.

చం. ... తరుణులు చిల్క బొమ్మలును దంతపు బొమ్మలు మేలిగాజు బ,న్నరులును మ్రానిచొప్పికలు నల్గడ నోలిన పేర్చి ... కు. సం. 2, 79.

చొప్పిల్లు అ. క్రి. (√చొప్పు) చొప్పడు, తగు (శ. ర).

చొప్పు వి. 1. మార్గము ; పద్ధతి, రీతి, భంగి; పోలిక.

ఆ....మార్గంబు, తెరువు త్రోవ దారి తెన్ను సరవి. చనుప నడవ చొప్పు జాడ డొంక యనంగఁ, బొలుచుచుండు ... ఆం. భా. 2. 8.

వ. ... ముక్కంటి వాల్గంటి మింటి చొప్పునం జనియె. మనుచ. 6. 58.

ఉ. అమ్మొన సొచ్చుచొప్పు తెలియన్ వినె నంతియ కాని యిమ్మలం, గ్రమ్మఱుభంగి వాఁడు వినఁ గానఁడు ... భార. ద్రో 2. 235.

ఉ. ఏచిన యా పురత్రయము నేకశరంబున రూపు మాపఁగాఁ, జూచినఁ బోవుఁగాని పెఱ చొప్పునఁ బోవదు ... భార. కర్ణ. 1. 266.

చం. ధర్మనీతి వ,ర్తనముల రెండుదిక్కుల హితంబును బెంపును గల్గునట్టి చొ,ప్పున విదురాది సజ్జనుల బుద్ధికి రా ... ఆదుమి. భార. ఉద్యో. 3. 23.

చం. సురలకుఁ గల్పభూరుహము చొప్పునఁ గోరిన కోర్కు లిన్నియుం, గురియుదు వీవు ... హరి. ఉ. 2. 156., కళా. 4. 20.

2. జాడ ; గుఱుతు, చిహ్నము,

గీ. ఒరులు వచ్చిన చొప్పు తే దరిగి నట్టి, చొప్పు లేదు పెనంగిన చొప్పు లేదు. భార. అర. 7. 408.

గీ. కాల్బలంబులు నానాఁటఁ గలయఁ బొలిసెఁ, జొచ్చి యొకఁడును బ్రతికినచొప్పు లేదు. భా. రా. యు. 1824.

మ. ... మేనం జొప్పు గాకుండ మె,త్తన కామాంకము లావహించి రతితంత్ర వ్యాప్తి మోదించితిన్. దశకు. 7. 113.

3. అనుసారము.

ఉ. ... నీ,మాటలు గట్టిపెట్టి చనుమా మును వచ్చిన త్రోవ చొప్పునన్. రసిక. 3. 45.

4. కారణము.

ఆ. వృష్టి లేని చొప్పు విప్రుల నడిగిన ... భాగ. 9. 662.

5. కృత్యము, పని.

కం. కలుదోసంబున రాకా,సులు చేసినయట్టి కాని చొప్పును మదిలోఁ, దెలిసికొని యలుక వొడమినఁ, గలఁగుచు నిట్లంటి నిజ్జగంబుల నిల్వన్. యయా. 3. 135.

6. అనుమానము.

ద్వి. ... ఎవ్వఁడో యొక కన్నగాఁడు, సాహసంబునఁ బోయి చంపి యీ తొడవు,లనువొందఁ గొని పోవ నంత నారెకులు, తనుఁ గూడముట్టినఁ దరలాతి మీఁదఁ, జొప్పు పుట్టంగ నాసొమ్ములు వైచి, తప్పించుకొని పోయెఁ దనప్రాణ భీతి. ద్వి. హరిశ్చ. ఉ. 2417. పం.

7. న్యాయము, ధర్మము, పాడి.

ఉ. కీడున కోడ కించుకయుఁ గేకయభూపతియింటఁ బుట్టి చొ,ప్పాడక పాపజాతి వయి తక్కట ... భా. రా. అయో. 20.

ద్వి. ... అంబుజనాభుఁడు ... పలికె, వరదుండనై నాఁడ వానికి మొదల, సురలార యటుగానఁ జొప్పు గా దలుగ. రం. రా. ఉ. 164 పా. 12 పం.

8. ఒప్పు. అందము.

చం. ... మా, కొడుకులు పుణ్యశీల యగు కోడలు నిమ్మెయి వచ్చి రందుఁ జొ,ప్పడర మహీశు భార్యలు ప్రియంబున నేఁగిరి హృష్టచిత్తలై. భా.

రా. యు. 2606.

9. అవకాశము, తెఱపి.

గీ. పురము వెల్వడి కాళికా పుణ్య భవన, సీమ సంకేతమట కీవు చేర మనుచుఁ, జెప్పి వాచాలి పతి లేని చొప్పుఁ జూచి, పుత్రు నిద్దురవుచ్చి తాఁ బోయె నటకు. హంస. 3. 38.

10. వంతు,

(వ్యవ.) ఒక్కొక్కనికి పదిపండ్ల చొప్పున పండ్లన్నియు నిచ్చినారు.

11. వేషము.

సీ. చొప్పు మార్చితిఁ బెక్కుచోట్ల శాత్రవభీతి నావారుఁ గనలేరు నన్ను నరసి. కళా. 8. 166.

మ. ఇనుఁడస్త్రాద్రికిఁ బోవఁ గొల్లగొని నేఁ డేతేరఁ దద్దీప్తి నం,జన సంబంధజబాంధవంబున రతిశ్రాంతాంగనా నేత్ర కో,ణనికాయంబుల డాఁచి తద్ధవళిమన్ దాఁ బూనెనో చొప్పు మా,ర్పననన్ వెల్వెలఁబాఱె దీపకళికా వ్రాతంబు శాతోదరీ. మనుచ. 3. 56.

జ: చొప్పడు, చొప్పరి, చొప్పరించు, చొప్పరికించు, చొప్పఱుచు, చొప్పిల్లు.

చొబలము వి. గుఱ్ఱపు గర్భమం దుండు నట్టి పిండము. (బ్రౌ., చి. ని., శ. ర.).

చొరఁబడు అ. క్రి. (చొరన్ + పడు.) ప్రవేశించు, చొచ్చు; కలఁబడు.

మ... భయభ్రాంతాత్ములై యందునుం,దడయన్ బెగ్గిలి బృంద మెల్లఁగొని పాతాళంబు క్రిందన్ జొరం, బడిరి ... నిర్వ. 3. 34.

కం. అనుచు సరోవరమున న,వ్వనితలు నొండొరుల మీఱి వడిఁ జొరఁబడిరి ... ఉ. హరిశ్చ. 3. [illegible].

సీ. చొరఁబడ్డ ముంగిస యుఱిఁబడ్డ గరిమిడి మునుపుగా గొల్లున ముగిసిపోవ. కకు. 4. 98.

చొఱఁబాఱు స. క్రి. అ. క్రి. (చొరన్ + పాఱు) చొచ్చు.

గీ. తూకొనెను జొచ్చెఁ జొఱఁబాఱెఁ దూఱె దూసె, ననఁ దటాకించె ననుమాట కర్థ మగును. ఆం. భా. 3. 122.

కం. లేట మొగమువడి యతులు, కోట సొరంబాఱి రసుకోటి యొగువఁగన్. నిర్వ. 4. 48.

సీ. ప్రామినుకుల దొంగఁ బాతాళ కుహరంబుఁ జొరఁ బాఱి చీరినచోఱ వీవ. పారి. 1. 49.

కం. అరచందురు డెందములోఁ, జొరఁబాఱి వణంకు తోఁకచుక్కయ పోలెన్, నరకుం డేసిన బాణము, హరినిటల తటంబు నాటి యల్లలనాడెన్. ఉ. హరి. 1. 153.

ఉ. ... అంతటఁ దత్ప్రతిబోధలబ్ధిచే, భావములోఁ గలంక చొరఁబాఱెఁ దదీయులకార్తి హెచ్చఁగన్. రాఘవ. 4. 185.

అ. క్రి. కలహమునకు డీకొను.

కం. ... కరి కరియున్ భటుఁడు భటుఁడు గాఢచ్ఛలనన్, జొరఁబాఱి పోరుతఱి... రా. వి. 5. 9.

చొరపోఁత విశ. (చొరవ + పోఁత) ఎడము లేనిది. నిరంతరము.

ఉదా: వానికి అమ్మవారు చొరపోఁతగా పోసినది. (శ. ర.).

చొరవ వి. (√ చొచ్చు) 1. ప్రవేశము.

వ. అందు సంజచీకటి చూపునకుఁ జొరవ యీకున్నను ... భార. ద్రో. 5. 86.

వ. ... కలియుగంబు చొరవ యాసన్నం బయ్యె ... భార. శల్య 2. 305.

ఉ. ఇంచుక గాలికిం జొరవ యీక దిగంతనభోంతరంబులన్, ముంచిన దైత్య బాణముల మొత్తము ... భా. రా. యు. 1[illegible]61.

సీ. పాండునందనునకా బహుకాలవనవాస మిథపు రాధిపునకా యేటి చొరవ. వేం. పంచ. 3. 355.

2. సాహసము.

ఆ. తెఱవ నేను నోరు దెఱవకుండఁగఁ గాక, చొరవ గొనుచు నిల్లు చొర వశంబె. వైజ. 3. 97.

3. రుచి.

సీ. పసల్లి చనుఁబాలు నెఱుఁగని ప్రోఢ యశోద చన్నుల పాల చొరవ నెఱిగె. భాగ. 10 పూ. 194.

సీ. కు భిని యాలేమ కుఱిగు నర్పింపఁ జొచ్చుభఁగిని మంటి చొరవ దనరె. భాగ. 10 పూ. 73.

వ ... ముట్టంబడిన రోగంబునుం బోలెఁ జొరవ యీక జరానివాసం బగుచు లంజెతల్లి పెక్కేండ్లు

బ్రతుకుటకు విటుల పాపంబ కారణంబు ... కవిక, 4. 113.

4. బుద్ధికుశలత. (శ. ర.).

చొరవకత్తియ(త్తె) విశే. (చొరవ + కత్తియ.) చొరవ కలది (శ. ర.).

చొరవకాఁడు విశే. (చొరవ + కాఁడు) 1. ప్రవేశించువాఁడు.

సీ. తెలియంగ మీ కూటములు వేలకొలఁదులు చూడ మీరలు గండి చొరవ కాండ్రు. చంద్రా. 4. 61.

2. సాహసికుఁడు.

గీ. ... ఓట, మైన దయ నీరె యేమైన నని విలజ్జ, జూటుఁదనమున సభ లెక్క చొరవకాండ్రు. ఆము. 4. 61.

చొరుదల వి. (√ చొచ్చు) ప్రారంభము, మొదలు.

వ. ... ఆపురుషోత్తముం డప్పెనురేయి చొరుదల యందు. ... భాగ. 8. 716.

చొరువు (గు) వి. చొక్కాకు, ఎండినయాకు.

కం. అనిలాస్త్రంబు ప్రయోగించిన సంశప్తకులు దెసలఁ జెదరి చొరువు చాడ్పునఁ దూలఁగ బహువిధశర, వినిహతి బడలువడఁ జేసె వెన్నుఁడు మెచ్చన్. భార. ద్రో. 1. 264.

కం... సురగాలిం బడిన చొప్ప చొరుగును బోలెన్. జై. భా. 5. 83.

విశే. ఎండినది, శుష్కించినది.

కం. విరులుఁ జిగుళ్లును జొరువుగ, సిరిగందపు టసలొకింత చిలచిల మని వేగిరిమ వఱువట్లుగొనఁ గడుఁ, బొరలెడి తరళాక్షి తాపముం గని కలఁకన్. కళా. 6. 254.

చొరువాకు, చొరువుటాకు — చొరువు.

మ. ... వెచ్చని ఝంఝూపవమాన ముప్పతిలి రక్షఃకోటి నొక్కుమ్మడిన్. గొనిపోయెన్ విను వీథిఁ జొప్ప సొరువాకుం బోలె నెందేనియున్. కాశీ. 6. 228.

సీ. ... గరుడి. ఆ. పక్షమారుతమునఁ బఱిపఱి యైన యా, సేనతోడఁ గూడి దానవేంద్రుఁ, డాకులముగఁ జొరువుటాకుల చాడ్పునఁ ద్రిప్పి కొనుచు నెగసి తెరలి పఱవ. నిర్వ. 3. 32.

చొఱ^1 (ఱ్ఱ) - చోఱ^1 వి. (క. చొఱ. త. సుఱ.) రాజీవము, క్రూరమత్స్య విశేషము.

సీ. చొఱ చోఱ యనఁగను బరఁగు రాజీవంబు ... ఆం. భా. 1. 156.

చం. ... అబ్ధిఁ బెజ్జొఱ దఱియంగఁ జొచ్చుగతి చొప్పడ వానరసేనఁ జొచ్చి ... భా. రా. యు, 987.

శా. సారంగాక్షుల చూపుఁ జొఱ్ఱగములన్ జన్గొండలన్ మోహదు, ర్వారావర్తముల న్మునింగి దరిఁ జేరన్ రాక. ... పారి. 2. 99.

చొఱ^2 – చోఱ^2 వి. బాలుఁడు, పిల్లవాఁడు.

ద్వి. చొఱ నీకుఁ జొరరాదు చొరఁగ నుప్వృత్తి, కొఱ గాదు. ... రం. రా. సుం. (శ. ర.).

చొఱ చొఱ వి. నెత్తురు కాఱుట, నిప్పులు రాలుట మున్నగు వానియందగు ననుకరణము.

కం. నెఱకులు దాఁకిన యమ్ములఁ, జొఱచొఱ నెత్తురులు వడియ శోభిల్లిరి...హరి. ఉ. 10. 175.

చం. ... కన్నులం, జొఱ చొఱ దుర్విషానలము జొబ్బిలు చుండఁగ ... భాగ. 10 పూ. 662.

చొఱిగాఁడు వి. బోయ, వ్యాధుఁడు.

వ. ... పిఱుంద ఱొప్పు చొఱిగాఱకుఁ గాక వేఱ చఱచి పఱచునెడఁ దెఱపి నుఱికినతొఱు ద్రొక్కనం గుక్కలచేఁ బఱిపఱి యైన యుఱుములును ... ఉ. హరి. 4. 29.

చొలయు – సొలయు.

(జంకు, వెనుదీయు).

కం. నీ వగచిన యీ యర్థము, చూవె మనంబునఁ దలఁతుఁ జొలయక యేనున్. భార. ఆది. 5. 131.

చం. ఖలుఁడు బృహద్రథాత్మజుఁడు గర్వితుఁడై మహిలోని రాజులం, బెలుకుఱఁ బట్టి తెచ్చి చెఱఁ బెట్టి గిరివ్రజ మన్పురంబులోఁ, జొలయక నిత్య మొక్కొకని సూనరివోలె వధించి ... భార. సభా. 1. 118.

చొల్లు – జొల్లు. వి. చొంగ, లాల.

సీ. చొల్లు గాఱెడునోరు తెల్లని గడ్డంబు తెగని శ్లేష్మంబుచేఁ దగులుమాట. చెన్న 2. 29.

ద్వి. చెల్లునే యనవుడుఁ జిఱునవ్వు నవ్వి, చొల్లు

వాగుడుమాట లెల్ల నేమిటికి. బస. పు 6. 716.
పం. (చొల్లు వాగుడు మాటలు-నిష్ప్రయోజనము లగు మాటలు).

చొల్లుమాటలు – వ్యర్థవచనములు, పనికిమాలిన మాటలు. (వా).

చౌళ్లె(ళ్లియ)ము వి. జడతో చుట్టిన చుట్ట.

శా. వేణిం జౌళ్లెము వెట్టి సంఘటిత నీవీబంధయై ... భాగ. 10. ఉ. 170.

కం. దనుజేంద్రుఁ డా తలోదరిఁ, గనుఁగొని చౌళ్లెంబు నిమురు ... ఉ. హరి. 1. 58.

చం. జడలు మలంచి చౌళ్లెముగ సన్నపుఁ బాగ లడంగఁ జుట్టి ... మనుచ. 4. 30.

మ. తలచుట్టున్ జడచౌళ్లియంబులును నీల్దట్టీలుఁ జేకట్టుదం,డలు ... సమగ్రంబులై, చెలువారన్ భటకోటి వచ్చె మృగయాశృంగార మేపారఁగన్. హరిశ్చ. 2. 8.

చొ, చో

చో ద్రు. (అచ్చోటన్, ఇచ్చోటన్, కానిచోటన్, మొదలగు సమాస పదములందు ఉత్తరపదమైన ‘చోటు’ శబ్దమునకు సప్తమ్యేక వచనాంతమగు చోటన్’ యొక్క లుప్తశేషరూపము). 1. స్థలమున, ప్రదేశము నందు; వైపున; వైపునకు.

చం. ... ఆనృపపుంగవుఁడేలుచు నుండ నొండుచో, నిరవయి యుండకుండుటఁ జుమీ యతివర్షము లాశ్రయించెఁ ద,త్పురనరనాథయూథ వనితా జనతా నయనోత్పలంబులన్. నైష. 1. 50

సీ. ఒకచోఁ దగుల్పడె నుపరాగ్య కొఱటికిఁ దరమైన రోహిణీ తాటకంబు. కాశీ. 1. 138.

కం. ఒక చక్కిఁ జక్రసమకుచ, లోకదండన్ దండనాథు లోకచో శకచో,శ కళింగ వంగ ఘూర్జర, కుకురన్నృపుల్ గొలువ ... శుక. 1. 154.

సీ. ... [illegible]కపుఁడెక్కి పడియచోఁ గణ్ణ మొగ్గి ... అము. 4. 181.

2. విషయమున, ఎడల.

గీ. అదియుఁ బ్రియుఁ గుంప్ప నడులచో నమృత మయ్యె. అము. 4. 102.

3. సమయమందు.

సీ. దేవిఁ గాఁ బ్రీతితో దీని నీఁ గాంచితి నని యున్నచో విధాతృనకు నిట్లు, పాడియె విఘ్న మాపాదింప ... భార. ఆది. 7. 23.

సీ. ఎదురైనచోఁ దన మదకరీంద్రము డిగ్గి కేలూఁత యొసఁగి యెక్కించుకొనియె. (అల్లసాని పెద్దన్న చాటువు). దశా. 8. 82.

4. ఏనిన్, అప్పటికిని.

శా. మాణిక్యోజ్జ్వల కంకణస్ఫురిత మా మందోదరీ కన్యకా,పాణిన్ బట్టిన సాత్త్వికోదయము చూపట్టెన్ దశగ్రీవుమై, క్షోణీనాయక యెంత తామస గుణస్థుండైనచో సద్గుణ, శ్రేణి నిర్మించిన వారిపొం దొలసినన్ జేకూరుఁ దద్భావమున్. ఉ. రా. 2. 282.

సీ. వసియింపఁ బ్రభుఁ డురం బొసఁగినచో వనజాతంబు డాయు శ్రీసతి హసించి, ప్రియుని సామేన నుండియును దత్తేజంబు సైరింపఁ జాలని శాంభవి నగి. ఉ. రా. 1. 34.

5. పక్షమున, చేదర్థకము.

కం. ఎవ్వనితోఽ నెచ్చోటం, జివ్వకుఁ జే సాఁప వలదు చేసాఁచినచో, నివ్వల నవ్వల నెవ్వరు, నవ్వక యుండంగఁ బగ సనన్ దీర్పఁదగున్. కాశీ. 1. 103. (చి. ని. పా.).

6. హేత్వర్థకము.

ఆ. ... నన్ను, నెన్నఁ డైన నొరుల కిచ్చుచో నసురకు, భోజనముగ నిచ్చి పుచ్చుఁ డిపుడ. భార. ఆది. 6. 257. (ఇచ్చుచోన్-ఈయఁబోవు హేతువున, ఈయక తప్పదు గావున అని భావము).

చోఁకు - సోఁకు. అ. క్రి. స. క్రి. తాఁకు, తగులు.

సీ. వెలఁది కటాక్షముల్ విభునిపైఁ గ్రమమున నెగసి మోమునఁ జోఁకి మగిడి వచ్చు. భార. విరా. 5. 385.

కం. అనవుడు మును గన్నుల కొద,విన యవ్వలవంత పిదప వీనులకుం జోఁ,కె ననఁగఁ దన్మధురోక్తులు, విని తనుఁ దా నెఱుఁగ లేని విస్మృతి పేర్మిన్. భోజరా. 3. 68.

ఉ. ఆడెదు నమ్మిఁ గన్గొనకు మమ్మ ... తెమ్మెరలఁ జోఁకకు మమ్మ ... కు. సం. 5. 610.

స. క్రి. (గ్రహపీడాకోపాదులు) ఆవేశించు, ఆవహించు.

శా. ... చేతోజాతుఁడు తన్నుఁ జోఁకుటఁ బ్రశంసింపన్. ... కావ్యా. 2. 25.

ఉ. ... ఆఁకలి నీరువట్టు శ్రమ మంగవిపాటన మార్తి జూర్తి నిన్, జోఁకక యుండ విద్య లొగి సొంపుగ నీ కుపదేశ మిచ్చెదన్. భా. రా. బాల. 2. 12.

వి. 1. స్పర్శము, తాఁకుడు.

సీ. ఇంపారుచోఁకున నిగురొత్తు చిత్తంబు లెలసి యొండొరులపైఁ బొలయు చూడ్కులు ... భార. విరా. 2. 238.

సీ. అశనినిర్ఘోషంబు నాకర్ణనము లేక వికృతి నెట్టులు వొందు వృథ మాక, సముశక్తి సూవె శ్రోత్రము నిదాఘుంబుచోఁకున వాడుఁ జోఁకెఱుంగుట సమీర, శక్తి ... భార. శాం. 4. 88.

2. దెబ్బ.

చం. ... మీసునిశిత బాణజాలముల చోఁకున కోర్వక వచ్చి తాం దశాననుఁ డభయంబు వేఁడి కొనినన్. ... భా. రా. యు. 191.

చోక్షము సం. విణ. (అ. ఆ. అ.) 1. పరిశుద్ధము. 2. దక్షము, సమర్థము. 3. మనోజ్ఞము, ఇంపైనది. 4. తీక్ష్ణము. పుం. గీత భేదము. (కే. ని.)

చోచకము సం. వి., అ. పుం. వల్కలము, చెట్టుపట్ట (కల్ప).

చోచము సం. వి. అ. న. 1. చెట్టుపట్ట, వల్కలము. 2. చర్మము, తోలు. 3. టెంకాయ. 4. లవంగపు పట్ట, దాల్చిని చెక్క.

చోటు వి. ఔ. 1. స్థానము, తావు, ప్రదేశము.

ఆ. జున్ను డెప్పరంపుఁ జోటైనచటి నున్నఁ, జూచి విఱుగఁబడుటఁ జూడక ... భార. స్త్రీ. 1. 19.

శా. .. అతఁడాహ్లాదంబుతోఁ మేరువున్, డాయన్ దక్షిణ దిక్కునందు నొకచోటన్ యోగదండంబునన్, వ్రాయన్ ...పట్టనం బరుదుగాఁ బ్రాదుర్భవించెన్ వెసన్. విక్ర. 2. 17., వి. పు. 4. 242.

2. ఉనికిపట్టు, నివాసస్థానము.

సీ. శమదమోన్నతుల కీ చతురుఁ డాధారంబు దాక్షిణ్యమునకు నీతండు చోటు. ఉ. రా. 5. 140.

3. ఆశ్రయము, ప్రాపు.

కం. గారవమున సకల కళా, పారీణుఁడ నైతిఁ బసిఁడి పళ్లెర మైనన్, జేరుపఁగఁ జోటు వలె నని, చేరితి నిను ... విక్ర. 1. 111.

4. అవకాశము, సందు.

చం. ... వివాదకథకుఁ జోటు సూపని పితామహసర్గ నిసర్గవైభవంబు ... కకు. 2. 82.

ఉదా: వాఁడు ఏమి వ్రాసినను పూర్వపక్షమునకు చోటుండదు.

5. విషయము.

కం. అడిగితి లెస్సగఁ బ్రశ్నముఁ, గడుసంకట మెట్టి యెఱుక గలవారలు నెప్పుడు సంశయించు చోటిది, తడయక యుత్తరము సెప్పెదం దేట పడన్. భార. శాం. 5. 614.

6. తఱి, సమయము.

గీ. గిరిజ నొడఁగూర్చి వరదుచే వరము వడయ, నోపుఁ బొమ్మని నమ్మియే నున్న చోట, నెట్టి విడుమర వచ్చె నీ కెట్టిచావు, సంభవించెనె మనసిజ చక్రవర్తి. కు. సం. 5. 552.

గీ. ఈశ్వరుఁడు క్రీడి కస్త్రంబు లిచ్చుచోట, మత్సముండవు గమ్మని వత్సలత్వ. గౌరవంబునఁ బల్కె ... భార. శల్య. 2. 343.

ఆ. ఎడరుచోట నృపతి కీ నాల్గు వృత్తులు, దగుఁ బ్రతిగ్రహంబు దగదు తలఁప, నాపదవసరముల నధముఁ డెక్కువ జాతి, వృత్తి నున్న దోష విధముగాదు. భాగ. 7. 410. (ఎడరుచోటన్ – ఆపత్సమయమునందు).

చోడి వి. సస్యవిశేము. (వృ. వి.).

బ. (చోళ్లు, చోళ్లులు) ధాన్యవిశేషము.

సీ. అశనార్థియై చేర నతని కించుక చోడిసున్ని వెట్టిన నది చొరక కొంత. చెన్న. 2.73. (చోడిసున్ని – చోడిపిండి).

కం. ... రాజమాషములు ననుములు చోళ్లులు తమిఁదలు నూఁదరలును ... వి. పు. 4. 273.

చోడుమ వి. చోద, కష్టము.

గీ. చోద పల్లట మల్లట చోడుమ బడప యిడు మగ చాటు బామనఁ బరఁగుఁ గష్టము...ఆం. భా. 1. 150.

చోడుముట్టు – సోడుముట్టు.
(వ్యాపించు).

చం. ... పచ్చక,ప్పురమున హెచ్చుకుంకుమపుఁ బూఁత సుగంధము చోడుముట్టఁ గ్రొ,వ్విరిసరులన్ సిరుల్దొలఁకు వేణి చలింపఁగ వచ్చి యచ్చటన్. వాల్మీకి. 3. 150., ద్వి. పరమ. 4. 341 పా.

చోద వి. కష్టము.

కం. తనువు భరం బని వీడ్కొని, తనలోఁ దలపోయు మూఢతము చందమునన్, జెనఁటిపతి చోద కోర్వక, చని రాజ్యము మంత్రికై వసముఁ గావించున్. వేం. పంచ. 1. 382.

శా. భిక్షాహారము లారగింపుచుఁ బ్రతృప్తిం బొందియే చోద లే,కక్షీణం బగు మేదినీ జనిత శయ్యాసౌఖ్యు లౌచున్ దిశల్, సుక్షామంబులుగా ధరింపుచు ... మల్ల. వై. 55., ఆం. భా. 1. 150.

2. దుష్కృత్యము.

ఉ. ... దేవపూజ క,గ్రోదక మాచరించుటయొ యుగ్మలి మా కిటువంటి సుద్దులీ, చోదలదానఁ గాను ననుఁ జుల్కనగా నెదలోఁ దలంపకే. అహల్యా. 3. 24. (చోదలదానన్ – దుష్కృత్యములు చేయుదానను.).

చోదకుఁడు సం. విణ. (అ. దికా. అ.), 1. త్రోలువాఁడు. 2. ప్రేరేచువాఁడు. 3. ప్రవర్తకుఁడు. నడపు వాఁడు.

చోదన సం. వి. ఆ. స్త్రీ. 1. త్రోలుట. 2. ప్రవర్తింపఁ జేయుట, నడపుట. 3. పురికొలుపుట. 4. ప్రవర్తనావాక్యము, విధివాక్యము.

చోదనము సం. విణ. (అ. ఆ. అ.) 1. త్రోలునది. 2. పురికొల్పునది, ప్రేరేచునది. (అ. ఈ. అ.) చోదన సాధనమైనది. వి. అ. న. 1. త్రోలుట. 2. నడపుట. 3. పురికొలుపుట. 4. ప్రవర్తనావాక్యము, విధివాక్యము. మను. 2. 35.

చోదము సం. విణ (అ. ఆ. అ.) 1. ప్రేరేచునది, పురికొల్పునది. 2. త్రోలునది. 3. నడుపునది వి. అ. పుం. చబుకు, మునికోల. న. లవంగపు పట్ట.

చోదితము సం. విణ. (అ. ఆ. అ.) 1. నడపఁబడినది. 2. త్రోలఁబడినది. 3. పురికొల్పఁబడినది. 4. విధింపఁబడినది.

చోద్యపడు మి. అ. క్రి. (చోద్యము+పడు) ఆశ్చర్యపడు.

ఆ. ... భూతగణము లన్నియు నుండుటఁ, జూచి కన్ను మోడ్చి చోద్యపడియె. భాగ. 10 పూ. 280.

చోద్యము సం. విణ. (అ. ఆ అ.) 1. త్రోలఁదగినది. 2. నడవఁ దగినది. 3. పురికొల్పఁ దగినది. 4. ప్రస్తావింపఁ దగినది. 5. ఆశ్చర్యకరమైనది. 6. ఆక్షేపింపఁ దగినది. వి. అ. న. 1. ప్రశ్నము. 2. పూర్వపక్షము. 3. ఆశ్చర్యము.

చోపనము సం. వి. అ. న. మంద గమనము.

చోపిడు స. క్రి. (చోపు + ఇడు) పాఱఁద్రోలు.

కం. ఇటు చూడు నాప్రతాపము, విటులం జోపిడుట నాదువిద్య. ... వైజ. 3. 98.

2. – చోపువెట్టు.

గీ. చోపిడినఁ జాలుఁ గారగ్గి సోఁకి కమలి, మిగులు కొయ్యలె వసులయి మించఁగలవు. చంద్ర. 2. 13.

చోపు స. క్రి. (సం. క్షుభ్) 1. (పక్షులు మున్నగువానిని) త్రోలు, పాఱఁద్రోలు.

సీ. ... ఒకకాక మేతెంచి సుడియంగఁ బలుమాఱుఁ జోపి చోపి, కడు డయ్యుటయు ... భా. రా. అయో. 164.

గీ. వననాంబుజ సౌరభ మాను నలులఁ, జోప నేరక సఖులలోఁ జొచ్చి నీట, మునిఁగి యవి వారిమోముల ముసురుకొనిన, నవ్వుచును లేచి యొక్కతె నవ్వుచుండె. విక్ర. 5. 51.

వ. ... ధారాకీలాలంబులు గ్రోలఁ బయింబడు పిపీలికా మక్షికాదికంబులఁ జోపఁ జేతులు లేవు. ... సారంగ. 3. 188., భార. స్త్రీ. 2. 83.

2. (పైకి వచ్చుటకై వేఁటకాండ్రు దాఁగియున్న మృగములను పక్షులను) కలఁచు.

సీ. చూపి వేసిన డేగ చోపి లేసిన పుల్లు మీఁదుగా మీఁదనే మిడిసి పడఁగ. కకు. 4. 98.

గీ. అపుడు గొందఱు మృగయు లయ్యడవిఁ దూఱి, ఘోరముగ నెల్లకడల గగ్గోలు గాఁగఁ, గూఁతలిడి

చోపుటయు మృగకులము గలఁగి, బయలు వెడలినఁ గాంచి యప్పార్థివుండు. రసిక. 1. 108.

3. తఱుము.

మ. వరుణుం దోలితి నర్థపుం జదిపితిన్ వైవస్వతున్ గెల్చితిన్, హరిఁ బోఁ జోపితి నేన యీశ్వరుఁడ ... హరి. ఉ. 4. 40.

ద్వి. సమ్మదంబుగఁ జోపి జయ మొందుఁ గాక. ద్వి. భాగ. 10 స్కం. (శ. ర.).

4. (గ్రహాదులను) ఉచ్చాటనము సేయు.

ఉ. ... వేల్పులఁ గొల్చియు బ్రహ్మరాక్షసుం, బోవఁగఁ జోప నేరక తపోధనవల్లభ నిన్నుఁ జేరితిన్. దశకు. 11. 51.

5. చొనుపు.

చం. కలువలు నిద్ర లేపి రతికాంతుని మాంద్యము వాపి పుష్కరస్థలిఁ దిమిరంబుఁ జోపి ... కలువల ఱేనిమండలము కాంతిలుచున్నది. తూర్పుఁ గొండపై. బిల్హ. 2. 52.

సీ. సొగసుగాఁ బూదండఁ జోపినకీల్గొప్పు జాఱఁగా నొక చేత సరదుకొనుచు. వీథి. 25.

6. పనుచు, అంపు.

మ. హరిణీ వచ్చెదె కానకున్ ... మామిడి నీవు గ్రమ్మఱెదె నన్ బోఁ జోపి యంచు న్నవా, జిర చూతంబులఁ గౌఁగిలించుకొను ... కు. సం. 6. 682.

వి. (త. చొప్పు) 1. (పైకి వచ్చుటకై వేఁట కాండ్రు దాఁగియున్న మృగాదులను) కలఁచుట. (చూ. చోపువెట్టు.).

2. విసరు.

చం. ఉడిగపుటింతి కట్టెదుట నుంచిన పావలు రాజసంబునం, దొడిగి మెఱుంగుటుంగరపుఁ దోరపు పింఛపు మించు మంచు పైఁ, బడఁదులకించు కల్వ విరిబంతుల మించు మదాళి మాలికల్, బడి నిరు వంక వైచు తెలిపావడ చోపుల వీఁగి పోవఁగాన్. కువల. 2. 5.

జ : చోపిడు, చోపుడు, చోపుడుఁగోల, చోపుడు వెట్టు, చోపువెట్టు.

చోపుడు వి. (√ చోపు) - వేఁటలో మృగాదులకు కావించు - కలఁత. (చూ. చోపుడుఁగోల మొ.)

చోపుడుఁగోల వి. (చోపుడు + కోల) చోపుడు వెట్టుట కుపయోగించుకఱ్ఱ.

మ. ... చోపుడుఁ గోలలున్ గుఱుచ చేదుడ్లున్ సమగ్రంబులై, చెలువారన్ భటకోటి వచ్చె మృగయాశృంగార మేపారఁగన్. హరిశ్చ. 2. 8.

సీ. డాకేలఁ బచ్చఱాడం బైనచోపుడుఁ గోల నెల్ల విహంగకులముఁ జోపి. ప్రబంధ. 234. మనుచ. 4. 55.

చోపుడువెట్టు – చోపువెట్టు. (√ చోపు).

గీ. కలయఁ జోపుడు వెట్టింపఁ గరియుఁ గిరియుఁ, గాసరముఁ గేసరియు దుప్పికడితి యెలుఁగుఁ, బులియు మొదలగు మెకములు గలఁక దొలుకఁ, జెదరి నలుదిక్కులకుఁ బాఱె నదరి బెదరి. ఉ. రా. 7. 408.

గీ. పొలము చోపుడువెట్ట నన్నెలవరులకు, సెల వొనంగిన నృపమౌళి చిత్త మెఱిఁగి, చెంచు లాఖేట క్రియాచుంచు లగుచు, నట్టు లొనరింప నప్పుడత్యద్భుతముగ. శుక. 1. 168.

చోపుదారుఁడు వి. (హిం. చోబ్‌దార్) వెండి బెత్తము పట్టికొని రాజుల ముందఱ బరాబరి చేయుచు నడచువాఁడు, వేత్రధరుఁడు. (బ్రౌ., శ. ర.).

చోపువెట్టు స. క్రి. (చోపు + పెట్టు) చోపు, (పైకి వచ్చుటకై వేఁటకాండ్రు దాఁగియున్న మృగాదులను) కలఁచు.

గీ. బోను లమరించి తెర లెత్తి ప్రోఁగువాఱి, చుట్టియునుకుల మెకములఁ జోపువెట్ట. రా. వి. 3. 58.

వ. ... రొద విన్న ముట్టం జోపు వెట్టించిన. మనుచ. 4. 37.

చోరకము సం. వి. అ. పుం. ఒకానొక గంధద్రవ్యము (వృ. వి.).

చోరపుష్పి సం. వి. ఈ. స్త్రీ. శంఖిని, కట్లతీఁగ.

చోరము సం. వి. అ. పుం. ఒకానొక గంధద్రవ్యము (వృ. వి.).

చోరస్నాయువు సం. వి. ఉ. పుం. కాకిదొండ (వృ. వి.).

చోరిక సం. వి. ఆ. స్త్రీ. చౌర్యము, దొంగతనము.

చోరితము సం. విణ. (అ. ఆ. అ.) దొంగిలింపఁబడినది. వి. అ. న. దొంగతనము.

చోరుఁడు సం. వి. అ. పుం. 1. తస్కరుఁడు. 2. ఒకానొక కవి.

చోఱ¹ – చౌఱ¹.

సీ చౌఱ చోఱ యనఁగను బరఁగు రాజీవంబు ... ఆం. భా. 1. 159.

ఆ. వాని నెల్లఁ ద్రుంచి వల ద్రచ్చికొని లీల, నిగుడు చోఱవోలె నెగడువడక, తఱిమి రక్తనదులు వఱపె ... భార. కర్ణ. 3. 158.

సీ. చోఱవై వారాశిఁ దూఱి చోరునిఁ జీరి మీఱు చారు విహార మేలుకొనుము. ఉ. రా. 5. 242.

చం. ... చోఱమీనవై, కలయఁగఁ గ్రాలునీ వెడఁద కన్నులు ప్రోచు మమున్ మురాంతకా. మనుచ. 6. 107.

ఙ: చోఱ బుడుత.

చోఱ² – చౌఱ².

సీ. ... చెలఁగుఁ జోఱ యనంగ శిశురూపములు. ఆం. భా. 3. 44.

ఙ: చోఱవాఁడు.

చోఱబుడుత వి. (చోఱ¹ + బుడుత) 1. చోఱమీను పిల్ల. 2. చేపలవంటి కన్నులు గలయాఁడుది.

సీ. ఇంతులలో నెల్ల నెదురెక్కుడన మించు జునుఁగు టీఁతలకు నీ చోఱ బుడుత, చంద్రా. 4. 246.

సీ. అనిమిషాక్షి మునుంగు డాటలాడెద వేమె పడఁతుక నేఁ జోఱబుడుతఁగానె. చంద్రా. 4. 347.

(పై రెండర్థములకు నివి యుదాహరణములు).

చోఱవాఁడు – చౌఱ².

సీ. అడపంబు చోఱవాఁ డెడఁబాయ కెడ నెడ మడిచిన తెలనాకుమడుపు లొసఁగ, జీరాడుదుప్పటి చెఱఁగు చేఁబూని వెంబడి గిండిగొని వచ్చు బుడుతఁ డొడుఁగ. ఉ. రా. 6. 190.

చోలకము సం. వి. అ. పుం. 1. కవచము. 2. వల్కలము, చెట్టునార. 3. కంచుకము, అవిక.

చోలకి సం. వి. న్. పుం. 1. నారింజ (వృ. వి). 2. కిష్కుపర్వము, మనికట్టు. 3. శరీరము, వెదురు మొలక (వృ. వి.). (వాచ.).

చోలనము సం. వి. అ. న. – చోలకి. (వాచ.).

చోల(డ)ము సం. వి. అ. పుం. 1. ఒకానొక దేశము. 2. కంచుకము, అవిక. 3. చొక్కా. 4. పాదాగ్రమువఱకు వ్రేలాడుబట్ట.

చోలా వి. (సం. చోళః) చొక్కా.

సీ. ... కంచుక భేద మలరారుఁ జోలా చొకాయ చొక్కాయ చొక్కా చొకా చొంగా నాఁగ ... ఆం. భా. 2. 156. (ప్రాంతప్రతి పా.).

చోలోండుకము సం. వి. అ. పుం. శిరోవేష్టనము, పాగా (త్రి. ని.).

చోళవాళి వి. (త. చోళమ్ – జొన్నలు. వాళి – నిర్ణయము.). జొన్న లిచ్చునిర్ణయము.

ద్వి. ... ఇప్పర దైవంబు లిండ్లిండ్లకడకు, నేల రావసవచ్చు నే పతి వీవు,, చోళవాళిక కాక వేళవాళి కినె. బస. పు. 6. 693 పం., పండితా. మహిమ. 297 పా.

చోవి వి. బూరెలు మున్నగు పిండివంటలు చేయునపుడు పూరణము మొదలగువానిని పొదుగుటకై యుపయోగించు పలుచని పిండి.

ఉదా : మినుపచోవి మొ.

చోషము సం. వి. అ. పుం. 1. పీల్చుట. 2. ప్రక్కను నిప్పున్నట్లు దేహమునఁ గలుగు తాపము, అధిక తాపము.

చోస్కము సం. వి. అ. పుం. 1. మంచి గుఱ్ఱము. (వాచ.). 2. సిందువారము, వావిలి (వృ. వి.).

చౌ, చౌ

చౌ – చెవు. (వృత్తియందు 'చౌక' మునకు మీఁది వర్ణములు లోపింపఁగా మిగిలిన రూపము). స. నాలుగు.

ఉదా : చౌవంచ మొ.

విణ. చతురశ్రము.

ఉదా : చౌడోలి మొ.

ఙ : చౌకట్లులు, చౌకళి, చౌకళించు, చౌకళింత, చౌకళింపు, చౌకాఁడిగుదియ, చౌకాలిపీఁట, చౌగంటి, చౌడోలి, చౌడోలు, చౌపద, చౌపదము, చౌపుటము, చౌలము, చౌవంచ, చౌవీథి, చౌషష్టి, చౌసాల.

చౌక – చేవుక. వి. లాఘవము, చులుకఁదనము, తిరస్కారము.

సీ. చక్కఁదనంబుపైఁ జౌక తోఁచినఁ గాని సురభామ మీసీమ చొరఁగ వెఱచు. కువల. 2. 15.

సీ. అలు చన నెల్లిద మనఁ జౌక యనఁ దిరస్కారంబు రాజిలు ... ఆం. భా. 1. 134.

విణ. 1. స్వల్పము; నీచము.

గీ. ... ఇట్టి చౌక పనికి, మీరు వేంచేయ వలయునే ...కువల. 2. 45.

ద్వి. వలవద చౌకమాటలు నీకు ననుచు, నలఘుఁడు దచ్చౌక మని దాయ మాడు. పండితా. పురా. 125 పా.

2. (త. చౌక్కమ్. క. చౌక.). అగ్గువ, వెలతక్కువయైనది.

ఉదా : పీఠికాపురములో కూరలు చౌకగా నుండును.

జ : చౌకపడు, చౌకళి, చౌకసేయు.

చౌకట్టులు, చౌకటులు, చౌకట్లు – చేవుకట్టులు.

వి. బ. (చౌ + కట్టులు) ముత్యములు మున్నగునవి నాలుగు చేర్చి కట్టిన పోఁగులు, కర్ణాభరణ విశేషము.

వ. ... కంఠమాలికలు కంటసరు లుత్తరిగెలు చౌకట్టు లొంటులు మురువులు తురాలు కిరీటంబులనంబరఁగు నాభరణంబులును ... ప్రబంధ. 605.

సీ. సొంపారు నాణిముత్తెంపుఁ జౌకటు లొక్క కలకంఠకంఠి వీనుల నమర్చె. రసిక. 1. 75.

సీ. బలుముత్తియపుఁ జౌకటులడాలు నిద్దంపు బవిరి గడ్డము మీఁదఁ జవుకళింప. నీలా. 2. 50.

సీ. ... ప్రోఁగనఁ గర్ణవేష్టనసంజ్ఞ యై వెలయుఁ దద్వి, శేషాభిధాన మై చెలఁగు గంటీ లొంట్లు పోఁగులు చౌకట్లు నాఁగ ... ఆం. భా. 2. 148.

సీ. తెలినవ్వు డాలు ముత్తియపుఁ జౌకట్లఁ బెంచఁగ నర్మసచివుతో సరసమాడు. కళా. 5. 113.

2. దోఁణపుఁ బట్టెమీఁద కపిలె బిల్లకు ఆధారముగా నిరుప్రక్కల నమర్చిన గుజ్జులు (శ. ర.).

ద్వి. పగడంపుఁ జౌకట్లు పసిఁడి తల్పులును. ద్వి. శ. సా. 21 పా. 6 పం.

3. చట్టము (శ. ర.).

చౌకట్టుపోఁగులు - చౌకటులు. (చౌకట్టులు + పోఁగులు).

సీ. సవ తెచ్చటను లేని చౌకట్టుపోఁగులు తిగిచెఁ గొల్కు లెడల్చి మగువ యొర్తు. యయా. 4. 94.

చౌకపడు అ. క్రి. (చౌక + పడు) చులక నగు, తేలిక యగు.

సీ. పలుద్రోవ వీక్షించి భావంబులోపల సందియంబుల నొంది చౌకపడక. మత్స్యపురాణము. 1. 151.

చౌకము – చేవుకము. స. (త. చౌకము) నాలుగు.

సీ.... తిగవంచ చౌకమ్ము తీవంచ యడ్డ, యనఁగఁ జతుష్కాఖ్య యగును ... ఆం. భా. 2. 306.

వి. 1. నాల్గింటి సమూహము, పుంజీ.

ఉ. ఇట్టొనగూర్చి వైశ్యునకు నిచ్చి చనన్ మఱి పుచ్చి చౌకముల్, వెట్టుచు వడ్డిలెక్క లటు వెట్టుచు ... ఆము. 6. 70.

ద్వి. మిన్నక తరువుండి మితి వోకమున్నె, పన్నుగాఁ దెమ్మన్న పసిఁడి చౌకముల, నెన్నుము నీవన్న నెచట నేఁ దెత్తు. ద్వి. హరిశ్చ. ఉ. 160 పం.

ద్వి. వెక్కసం బందంగ వేయుమాడలును, జక్కఁగ నెన్నితిఁ జౌకముల్ ద్రోచి. బస. పు. 5. 98 పం.

2. నలుచదరపు గడి.

సీ. చలి వోని గడితంపుఁ జెఱుతచౌకంబుల తొగరుఁ బుట్టము కచ్చుఁదోడివి కట్టి. క్రీడా. 134.

3. అశ్వగతి విశేషము.

చం. జవమున భంజళిన్ మురళిఁ జౌకమునన్ నడ నైదు ధారలన్. ... రూఢి కెక్కి యా,హవజయ శీలముల్ గలుగు నశ్వము లెన్నఁగఁ బెక్కులప్పురిన్. భా. రా. బాల. 30.

సీ. కడువడిఁ జేసన్నఁ గంఠ మాస్ఫాలింపఁ జౌకముల్ రవ లెచ్చ సంచరించు. కృష్ణ. 1. 53.

4. చదరముగా నుండు తుండుగుడ్డ (శ. ర.).

విణ. నలుచదరమైనది, చతురశ్రము.

గీ. చౌక మై మించుదంతంపుఁ జవికలోన. దశా. 6. 47.

చౌకళి – చేవుకళి. వి. (చౌ + కాళ్లు. క. చౌకళి - ముత్యాలు మున్నగునవి నాలుగు అమర్చిన చెవి

పోఁగు) ముత్యాలు మున్నగునవి నాలుగు అమర్చిన పోఁగుల జత.

సీ. జాతెడి సిగ కేలఁ జక్కనొక్కుచును జెక్కులను గట్టాణి చౌకళి నటింప. దశ. 7. 201.

సీ. నిజగుణావళిలీల నిర్మల శ్రీ మించు తళుకు ముత్యాల చౌకళి ధరించి. ఉ. రా. 5. 247., శుక. 1. 135.

చౌకళించే – చేవుకళించే. అ. క్రి. (√ చౌ)

1. ఎగురు; దుముకు; నటించు, ఆడు; చలించు.

చం. విడివడి ఱువ్వునన్ గగనవీథికి గుఱ్ఱము చౌకళించినన్, వడఁకుచు ... ననుఁ గౌఁగిలింప న,ప్పడఁతి ... కువల. 4. 163.

వ. మహాహవ సన్నాహ సముత్సాహంబున వాహినీ సమూహంబు లంభోధి గర్భంబు నిర్భరగతి వెడలు నప్పుడు వెండిచిప్పల జోళ్ళతోడి పదాతులు తిమింగిలంబులభంగి నింగికిఁ జౌకళించిరి. వరాహ. 11. 122.

కం. ఆ నగరు వెడలి యొక కే,ళీనగ కూటాగ్ర మెక్కి లీలాగతి సం,ధానముగఁ జౌకళించెన్, వానరవీరుం డశోకవని లోపలికిన్. రామా. 6. 122.

సీ. పెక్కు వన్నెల కంథ చక్కఁ జిక్కక నిక్కు చను దోయి కెలఁకులఁ జౌకళింప. విక్ర. 7. 14.

సీ. ఆణిముత్తియముల హార గుచ్ఛంబులు చన్నుగుబ్బల మీఁదఁ జౌకళింప, గీ. ఇందువదనలు వడ్డింప ... వరాహ. 4. 133.

దండకము. దాడిమ్మ పండ్ల న్విడంబించు పాలిండ్లపై రత్నహారావళుల్ చౌకళింపన్, ... దశా. 4. 232.

మ. సొరిదిన్ సన్నరుమాలు హొన్నరిగెకుచ్చుల్ చెన్నునన్ జౌకళిం,చ రువారంబుగ వాద్యనాదములు దిక్చక్రంబున న్నిండఁగన్. ఇందు 2. 55.

2. ఒప్పు, శోభిల్లు (ఈ యర్థమున కొన్ని పట్ల వాక్యాలంకారముగాను ఉండును).

మత్తకోకిల. అత్తమిల్లు మహేశ విక్రమ మార్య సమ్మతి నొప్పఁగా, సత్తులా రస జాభ రేఫలు చౌకళింపుచు నొందఁగా, మత్తకోకిల వృత్తపద్ధతి మక్కువన్ బొనరింపఁగా ... అప్ప. 4. 227 పా.

3. వ్యాపించు.

సీ. కుందనంపుఁ బసిండి కుళ్లాయి జగలపైఁ జౌకట్లు నిగనిగల్ చౌకళింప. విజ. వి. పీఠి. 36.

స. క్రి. దాఁటు.

సీ. క్షణములోపల నద్రిఁ జౌకళించు జవంబునను మించు హయములు నాల్గువేలు. ఉ. రా. 7. 66.

సీ. మిట్ట గ్రుడ్డుల మీఁదఁ దొట్టిన కెంజాయ చరమ సంధ్యారక్తిఁ జౌకళింప. చిత్రభా. 3. 128. (ఇట ఔపమ్యద్యోతకము).

చౌకళింత – చేవుకళింత. వి. (√ చౌకళించే.)

1. చౌకళించుట. 2. అశ్వగతి విశేషము, వల్గితము (శ. ర.).

చౌకళింపు వి. (√ చౌకళించే) అశ్వగతి విశేషము, వల్గితము.

సీ, చౌకళిం పనఁగను దూఁకు డనంగను వల్గితమ్మగును. ... ఆం. భా. 2. 198,

చౌకసే(చే)యు స. క్రి. (చౌక + చేయు) తక్కువ చేయు, చులకన చేయు.

సీ. విడిచి యసన్మార్గ వృత్తికిఁ జేచాఁచుఁ జాఁచి యాచారంబు చౌకసేయు. పి. శకుం. 4. 163.

సీ. తన నిత్య మధురత్వమునకుఁ దక్కిన వారిఁ జౌకసేయుచుఁ గవీశ్వరులు పొగడ. చిత్రభా. 3. 2.

ఇట్లే : చౌక యొనర్చు.

ఉ. ... వారల మాయచేత నన్, జౌక యొనర్చు నాథుఁ డది చాలక తిట్టును గొట్టు నెప్పుడున్. శుక. 2. 117,

చౌకాఁడి గుదియ – చేవుకాఁడి గుదియ. వి. (√ చౌ) నాలుగు ప్రక్కలు తీరిన యినుప దండము (శ. ర.).

వ. చౌకాఁడి గుదియల మోఁదిన ... కవిక. 2. 197. (శ. ర. పా.).

చౌకారము – చేవుకారము. వి. (చౌడు+కారము) సబ్బు, వస్త్రధావన పదార్థము.

గీ. ... వస్త్రధావన పదార్థ, సంజ్ఞ చౌకార మనఁగను సబ్బు నాఁగ. ఆం. భా. 2. 301.

చౌకాలిపీఁట – చేవుకాలిపీఁట. వి. (√ చౌ – శ. ర.)

చౌకి^{1} చేవుకి^{1}. వి. సుంకరి మెట్టు, పన్ను పుచ్చుకొను

చోటు (శ. ర.).

చౌకి^{2} చేవుకి^{2}. వి. దండ, మాల.

సీ. విన్నులపైఁ జాలువెల్లి ముత్యపుజల్లి చలువల బచ్చు చెంగలువ కచ్చు, పుటీయల చౌకీలు పొలుపైన తడపాలు పన్నగవిసరము బన్నసరము ...

గీ. ... మెఱయ ... ఎదుటఁ గనుపట్టె నర్ధనారీశ్వరుండు. వరాహ. 9. 88.

చౌకు చేవుకు, చేబుకు. వి. చేఱుకోల, తఱటు, కశ.

సీ. పొలయల్కఁ జుఱుకుఁ జూపులఁ జూచి యుర్వశి బిబ్బోకవతి చౌకువేట్లు వసియె. కువల. 1. 39.

జ : చౌకు చెట్టు.

చౌకు చెట్టు - చేవుకు చెట్టు. వి. (√ చౌకు) వృక్షవిశేషము (శ. ర.).

చౌక్షము సం. విశ. (అ. ఈ. అ.) మనోజ్ఞము (కల్ప).

చౌగంటి – చేవుగంటి. వి. (చౌ + కన్ను + ఇ)– నాలుగు కన్నులు గలవాఁడు – 1. అగ్ని దేవుఁడు, ద్విశీర్షుఁడు. 2. శరభమృగము (శ. ర.).

చౌగియ వి. (హిం. చౌగాని) హుక్కా గొట్టము.

సీ. కేరళేంద్ర కుమారి గిండి కేల ధరించెఁ గేకయ తనుజ చౌగియ వహించె. తపతీ. 1. 13.

చౌట వి. పెంపుడు చిలుకలు లోనగునవి ఉండు పంజరము.

సీ. ... గూఁడు, చౌట పంజర మనఁ జను ... ఆం. భా. 2. 168.

చౌటకొమ్మ – చేవుటకొమ్మ.

చౌటవరి – చేవుట వరి. వి. (√ చౌడు) ఒక జాతి వరి పైరు. బ. ఒక జాతివడ్లు.

వ. ... నివ్వరులు నీరుకావులు రెడ్డివంకెలు చౌటవరలు తీఁగెమల్లెలు సుఖభోగులు ... ప్రబంధ. 112.

చౌటుప్పు – చేవుటుప్పు. వి. (చౌడు + ఉప్పు) రోమకము, లవణ భేదము, బిడలవణము.

గీ. ... బిడలవణము, తగును నట్టుప్పు చౌటుప్పనఁగ ... ఆం. భా. 2. 249. (ప్రాఁత ప్రతి పా.).

చౌడము సం. విశ. (అ. ఈ. అ.) 1. చూడా సంబంధమైనది. 2. చోడదేశ సంబంధమైనది. వి. అ. న. చౌలము, చూడాకర్మము.

చౌడు – చేవుడు. వి. బొ. 1. చౌటిమన్ను, ఊషరమృత్తిక.

గీ. గ్రామనికటంబు గాక దూరంబుగాక, చౌటిపొర గాక చిట్టూటచోటు గాక. విప్ర. 2. 18., ఆం. భా. 2. 5.

2. చౌటినేల.

గీ. మేలిగుణములు గనియు సమిత్ర జనము, శ్రాద్ధపాత్రంబుఁ జేయంగఁ జనదమిత్రు, దత్తమైనది. భస్మహుతంబుఁ జౌట, నిడిన విత్తును బోలెనై చెడు నృపాల. భార. అను. 3. 181.

సీ. ... తత్పృథివి పేరు,లు ప్పనఁ జౌడన నూసరయన నొప్పు. ... ఆం. భా. 2. 5.

జ : చౌకారము, చౌటవరి, చౌటుప్పు.

చౌడోలి(లీ) - చేవుడోలి. వి. (చౌ + డోలి–హిం. చౌడోలై–లాలకీ) ఏనుఁగు వీపు మీఁద కూర్చుండుటకు అమర్చిన తొట్టి, అంబారి.

కం. చిత్తజుఁడు జగముపై దం,డెత్తుచు నని నిడ్డ మదపుటేనుఁగనంగా, హత్తుకొనె దిశలఁ దిమిరము, ముత్తెపుఁ జౌడోలి యనఁగ మొనసెం దారల్. రసిక. 4. 98.

సీ. పసిఁడి పక్కెరల బాబాలు మానికపుఁ జౌడోలీల యేనుంగులోలిఁ జెలఁగ. అచ్చరా. యు. 205.

చౌడోలు – చేవుడోలు. వి. (శ. ర., చి. ని – చౌ + డోలు.) చౌడోలి, అంబారి.

సీ. ఉదయాద్రి కరిమీఁది హురుముంజి చౌడోలు వెడవింటి పాదుషా వెల్ల గొడుగు, గీ. ... నిండు చందురుఁడు. మృ. వి. 2. 83.

సీ. గజముపై చౌడోలు గాడిద కెత్తిన పోయునా పడవేసి కూయుఁ గాక. వేణు. 24.

గీ. ఒప్పుఁ జౌడోలనంగ దంత్యుపరిడోల. ఆం. భా. 2. 195.

చౌతా – చేవుతా. వి. డోలి. (శ. ర – చిన్న పల్లకి. చి. ని).

చౌతి – చేవుతి (శ. ర., బ్రౌ.).

చౌతు - చేవుతు. వి. ఒక విధమైన కుళ్లాయ.

గీ. ప్రబలు వస్త్రమకుటము కుళ్లా కుళాయ, యనఁగఁ దద్భేదము తపార మనఁగఁ డెక్కి, యనఁగఁ జౌ తనఁ దోపి నా నలరు నభవ. ఆం. భా. 2. 155.

సీ. బూది బ్రుంగిన మొగంబున గౌదకట్టు మైనపు మైల ప్రాఁజౌతు నా వెలుంగ. ఆము. 6. 80. (శ. ర. పా.).

చౌదంతి – చేవుదంతి (క. చౌదంత.).

గీ. ... బృంహితరవంబు, గలిగి చౌదంతి పొడమె నా జలధియందు. దశా. 2. 229.

చౌదరి – చేవుదరి. వి. 1. (క. చౌదరి.) పరగణాకైనను గ్రామమునకైనను పెత్తనకాఁడుగా నుండెడు కాఁపు. (శ. ర.).

కం. ప్రోదిగ రాట్నములం దగ, సాదరముగ నిరుగు పొరుగు చానలు గదియన్, జౌదరి కోడలు దానును, మోదంబునఁ జెలులఁ గూడి ... ఉ. హరిశ్చ. 4. 23.

2. అధికారి.

సీ. దొరయొద్ద నెంత చౌదరి యైనఁ దనమన్వి తాఁ జెప్పఁ గార్యసాధనము లేదు. వేణు. 38.

జ. చౌదరితనము.

చౌదరితనము – చేవుదరితనము. వి. (చౌదరి + తనము) అధికారము, గొప్పతనము.

(బవిసీఁడు) గీ. వచ్చి జమళిగ వాయించి వరుసతోడఁ, దాతతండ్రుల చౌదరితనము లెల్ల, నెన్నికై వార మొనరించి యింపు నెఱప. శుక. 2. 414.

చౌపద వి. (√చౌ - సం. చతుష్పదీ. క. చౌపది) - ఛంద - పద్యవిశేషము. కవిజనా. జాతి. 32., అప్ప. 4. 288.

చౌపదము వి. (√చౌ - క. చౌపద - గిలకలపద్యము) గీతివిశేషము.

సీ. ఫలకగ్రహణము చౌపదముల గరిమంబుఁ బరఁగె బాలకులకు గురువులిండ్ల. పాండు. 4. 44.

సీ. దంతిదంత మ్మలాతముగఁ ద్రిప్పుచు నాడుఁ జౌపదంబులకుఁ బిశాచ మొకటి. హై. భా. 5. 196.

చౌపుటము – చేవుపుటము. వి. (చౌ + పుటము) నాల్గు కాళ్లు పైకెత్తి దాఁటెడి దాఁటు; దాఁటు.

(ఉచ్చైశ్శ్రవము వర్ణన) సీ. నెఱజాతి పాలమున్నీటి మీఁగడనిగ్గు దేలువార్వము చౌపుటాలు ద్రొక్క. ఉ. హరిశ్చ. 3. 131.

సీ. లేళ్ళభంగిని జౌకళించి చౌపుటము లొక్కుమ్మడిఁ బదునైదు నుఱికి యుఱికి. అని. 4. 32.

చౌరము సం. వి. అ. పుం. చోరపుష్పి (వృ. వి.).

చౌరి సం. వి. ఈ. స్త్రీ. 1. చౌర్యము. 2. గాయత్రీరూపమగు మహాశక్తి (కల్ప).

చౌరిక సం – చోరిక.

చౌరు - చేవురు. వి. 1. లొట్ట. 2. తీపితో కలిసిన ఉప్పు (శ. ర.).

చౌరుగొ(కొ)ట్టు – లొట్టలు వేయు, లొట్టలు వేయుచు నములు.

ద్వి. భజియించి తద్యాగభాగశేషములు, భుజియించి మిగుల సొంపులఁ దేలి తేలి, యొండొంటి యాకుతో నొనగూడుచుండ, గొంటువక్కలు చౌరుగొట్టుచు నమలి. అ. మ. క. 2. 82 పా. 19 పం.

గీ. విరులు సిగఁ దాల్చి కర్పూరవీటిఁ జౌరు, కొట్టుచు ద్విజుండు వెన్నెల బిట్టు గాయ, గీ...పరున్న వేళ. ఆము. 2. 73, 74.

చౌరుఁడు సం. వి. అ. పుం. 1. చోరుఁడు. 2. ఒకానొక రాక్షసుఁడు. 3. ఒకానొక కవి (కల్ప).

చౌర్యము సం. వి. అ. న. దొంగతనము.

చౌలము – చేవులము. వి. నాలుగు బేడలు, అర్ధరూప్యము.

సీ. ... బేడ యంచనఁగను వెలయుచుండు ... తచ్చతుష్టయసంజ్ఞ దగుఁ జౌలమంచన ... ఆం. భా. 2. 273.

చౌలము సం. వి. అ. న. చూడాకర్మము (ఇది ఉపనయనమునకు పూర్వము చేయఁదగిన కేశ సంస్కారము).

చౌవంచే(చి) – చేవువంచే, చవ్వంచే. స. (చౌ + వంచ.) అయిదు.

సీ. వలపటనుండి చౌవంచమోముల దువేదారి

నెయ్యమునఁ గైదండ యొసఁగె. ఉ. రా. 8. 295.

మ. ... దచ్చౌక చౌవంచ యి,త్తిగ బారాదుగ యంచుఁ జిల్కరొద లుద్దీపింపఁ దా దవ్వులన్. కళా. 3. 131., ఆం. భా. 2. 306.

ద్వి. వనిత మెచ్చవు వంచి వైచిన ననుచు, ననఘుఁ డచ్చౌవంచి యనుదాయ మాడు. పండితా. పురా. 125 పా.

సీ. అసురుల చౌవంచి యుసురుల మెసవంగ దూఁకొను నైదుకైదువులు పొదల. దశా 5. 43.

చౌవీథి – చేవుపీథి (చౌ + వీథి).

చౌషష్టి – చేవుషష్టి. మి. స. (చౌ + షష్టి) అఱువదినాలుగు, చతుష్షష్టి.

గీ. ఖగము లగములు చౌషష్టికళలు గళలు, రవులు భైరవు లామ్నాయరతులు వ్రతులు, శక్తు లితిహాస సూక్తులు శార్ఙ్గపాణి, మ్రోల నిలిచిరి తమ నిజ మూర్తితోడ. రుక్మాం. 5. 165. (శ. ర. పా.), ప్రబంధ. 768., కవిరా. 5. 244.

చౌసాల – చేవుసాల (చౌ + సాల - శ. ర.).

చౌసీతి – చేవుసీతి.

ద్వి. చిత్తజుకేళిఁ జౌసీతిబంధములఁ, జిత్తరువులఁ జూపి చిఱునవ్వు నవ్వి. ద్వి. శ. సా. 1. 25 పా. 14 పం.

సీ. చే దివ్వె ప్రతిమ చౌసీతిబంధముల మేల్కట్టు గొజ్జఁగి నీటి గాజు కుప్పె. వైజ. 3. 74., దశా. 8. 401.

చ్య

చ్యవనము సం. వి. అ. న. 1. జాఱుట. 2. కాఱుట. 3. గతి, పోక.

చ్యవమానము సం. విణ. (అ. ఆ. అ.) 1. జాఱుచున్నది. 2. స్రవించుచున్నది. 3. పోవుచున్నది.

చ్యావనము సం. విణ. (అ. ఆ. అ.) చ్యవనము కలిగించునది. వి. అ. న. 1. చ్యవనము కలిగించుట. 2. తఱిమివైచుట.

చ్యు

చ్యుతము సం. విణ. (అ. ఆ. అ.) 1. జాఱినది. 2. కాఱినది, 3. పోయినది.

చ్యుతాధికారుఁడు సం. విణ. (అ. ఆ. అ.) భ్రష్టాధికారుఁడు, అధికారము పోయినవాఁడు.

చ్యుతి సం. వి. ఇ. స్త్రీ. 1. జాఱుట. 2. కాఱుట. 3. గతి, పోక. 4. గుదద్వారము. 5. భగము.

చ్యో

చ్యోతకము సం. విణ. (అ. తికా. అ.) 1. కాఱునది. 2. జాఱునది. 3. పోవునది.

చ్యోతత్ సం. శత్ర. 1. కాఱుచున్న. 2. జాఱుచున్న. 3. పోవుచున్న.

చ్యోతము సం. వి. అ. న. 1. జాఱుట. 2. కాఱుట.

చ్యోతితము సం. విణ. (అ. ఆ. అ.) 1. కాఱినది. 2. జాఱినది. 3. పోయినది. 4. స్రవింపఁజేయఁబడినది. 5 జాఱునట్లు చేయఁబడినది. 6. పోవునట్లు చేయఁబడినది.

చ్యోత్యమానము సం. విణ. (అ. ఆ. అ.) 1. స్రవింపఁజేయఁబడుచున్నది. 2. జాఱునట్లు చేయఁబడుచున్నది. 3. పోవునట్లు చేయఁబడుచున్నది.

ఛ

ఛ సం. ఒకానొక యక్షరము. వి. ఆ. స్త్రీ. ఛాదనము, కప్పు. విణ. (అ. ఆ. అ.) 1. నిర్మలము. 2. తరలము, చంచలము (దీనికి తెనుఁగున వ్యస్తప్రయోగము లేదు).

ఛందము సం. వి. అ. పుం. 1. అభిలాషము, ఇచ్ఛ. యాజ్ఞ. 2. 195., 2. అభిప్రాయము. 3. వశిత్వము, అధీనత. 4. విషము.

ఛందస్సు(ము) సం. వి. స్. న. 1. పద్య లక్షణము చెప్పెడు శాస్త్రము. 2 ఛందశ్శాస్త్ర ప్రోక్తము లగు గాయత్రి మున్నగు వానిలో నేదే నొకటి.

(ఛందస్సులు ఇరువది యాఱు – ఉక్త, అత్యుక్త, మధ్య, ప్రతిష్ఠ, సుప్రతిష్ఠ, గాయత్రి, ఉష్ణిక్కు, అనుష్టుప్పు, బృహాతి, పంక్తి, త్రిష్టుప్పు, జగతి, అతిజగతి, శక్వరి, అతిశక్వరి, అష్టి, అత్యష్టి, ధృతి, ఆతిధృతి, కృతి, ప్రకృతి, ఆకృతి, వికృతి, సంకృతి, అతికృతి, ఉత్కృతి). 3. వేదము. 4. అభిలాషము, కోరిక. 5. కపటము. 6. పద్యము, శ్లోకము. 7. యథేచ్ఛమైన నడవడి (వాచ.).

ఛందితుఁడు సం. విణ. (అ. ఆ. అ.) తృప్తి నొందింపఁబడినవాఁడు, సంతోష పెట్టఁబడిన వాఁడు (విల్యమ్సు).

ఛందోగుఁడు సం. వి. అ. పుం. సామవేదము తెలిసిన వాఁడు.

ఛగణము సం. వి. అ. పుం. న. కరీషము, ఏఱు పిడుక (కల్ప).

ఛగము సం. వి. అ. పుం. ఛాగము, మేఁకపోతు (మే. ని.).

ఛగల సం. వి. ఆ. స్త్రీ. బోద్ది (వృ. వి.). (మే. ని.).

ఛగలము సం. వి. అ. పుం. 1. ఛాగము, మేఁకపోతు. 2. వృద్ధదారకము, బోద్ది (వృ. వి.). 3. ఒకానొక దేశము. న. నల్లగుడ్డ (కే. ని. హేమ. ని.).

ఛగలాంత్రి సం. వి. ఈ. స్త్రీ. బోద్ది (వృ. వి.).

ఛగలి సం. వి. ఈ. స్త్రీ. 1. ఆఁడుమేఁక. 2. బోద్ది. (వృ. వి.). (మే. ని.).

ఛచ్ఛిక సం. వి. ఆ. స్త్రీ. పలుచని మజ్జిగ (విల్యమ్సు).

ఛట సం. వి. ఆ. స్త్రీ. 1. సమూహము, గుంపు. (శిశు. 1. 47.). 2. దీప్తి, కాంతి (వాచ. కల్ప).

ఛటచ్ఛటా వి. గ్రుద్దుట మున్నగు వాని యందగు ధ్వనికి అనుకరణము.

కం. భీమాసుర వీరుల ముష్టాముష్టి రణచ్ఛట
చ్ఛటా శబ్దంబు ... అతిభయానక మయ్యెన్.
భార. అర. 3. 395.

ఛటాఫలము సం. వి. అ. పుం. గువాకము, పోఁక. (వృ. వి.). (త్రి. ని.).

ఛటాభ సం. వి. ఆ. స్త్రీ. – దీప్తిచేత ప్రకాశించునది– మెఱపు (కల్ప).

ఛడికి సం. వి. ఈ. స్త్రీ. చడికి, మల్ల బంధ విశేషము.
శ్లో. అనేనైవ ప్రకారేణ బాహుసన్ధి ప్రపీడనం,
ఛడికీ నామ విజ్ఞానం శాస్త్రవిద్భిః ప్రకీర్తితమ్.
బసవ రాజీయము. (చి. ని. 'చడికి' క్రింద).

ఛత్ర సం. వి. ఆ. స్త్రీ. 1. ఎండ్ర, గ్రుడ్డి కామంచి. (వృ. వి.). 2. కుస్తుంబరి, కొత్తిమిరి (వృ. వి.). 3. పుట్టగొడుగు (వృ.వి.). 4. మంజిష్ఠ, మంజిటి (వృ. వి.).

ఛత్రకము సం. వి. అ. పుం. 1. గ్రుడ్డి కామంచి (వృ. వి.). 2. మత్స్యరంగ మను పక్షి. 3. ఛత్రాకారముగ కట్టిన శివాలయము. న. గొడుగు.

ఛత్రగుచ్ఛము సం. వి. అ. పుం. గుండ తృణము (రా. ని.).

ఛత్రగ్రాహి సం. విణ. (న్. ఈ. న్)–ఛత్రధరుఁడు.

ఛత్రగ్రాహుఁడు సం. విణ. (అ. ఈ. అ.) – ఛత్రధరుఁడు.

ఛత్రధరుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. గొడుగు పట్టుకొనువాఁడు (దాసుఁడు మొ.). 2. ఛత్రి, గొడుగు వేసికొనువాఁడు.

ఛత్రధారి సం. విణ. (న్. ఈ. న్.). – ఛత్రధరుఁడు.

ఛత్రధారుఁడు సం. విణ. (అ. ఈ. అ.)-ఛత్రధరుఁడు.

ఛత్రపతి సం. వి. ఇ. పుం. చక్రవర్తి.

ఛత్రపత్త్రము సం. వి. అ. పుం. 1. స్థల పద్మము, మెట్ట తామర (వృ. వి.). 2. భూర్జ పత్త్రము, బుజపత్తిరి (వృ. వి.).

ఛత్రభంగము సం. వి. అ. పుం. 1. రాజనాశము. 2. వైధవ్యము. 3. స్వాతంత్ర్యము (హేమ. ని).

ఛత్రము సం. వి. అ. పుం. తుషభేదము (వృ.వి.). న. 1. ఆతపత్రము, గొడుగు. 2. ఆచ్ఛాదనము, గురువు యొక్క దోషాదులు కప్పిపుచ్చుట. 3. ఛత్రాకారమగు తేనె పెర (విల్యమ్సు).

ఛత్రాకము సం. వి. అ. పుం. న. పుట్టగొడుగు (వృ. వి.). పుం. ఒక జాతి తుమ్మ, జాలబర్బురక వృక్షము.

ఛత్రాకి సం. వి. ఈ. స్త్రీ. 1. పుట్ట గొడుగు. 2. సర్పాక్షి (వృ. వి.).

ఛత్రాతిచ్ఛత్త్రము సం. వి. అ. పుం. ఛత్రాకారముగ

నీటఁ బుట్టు నొక సుగంధి తృణ విశేషము.

ఛత్రాధాన్యము సం. వి. అ. న. కుస్తుంబరి, కొత్తిమిరి (వృ. వి.).

ఛత్రి సం. విణ. (న్. ఈ. న్) గొడుగు కలవాఁడు. వి. న్. పుం. మంగలి (కల్ప).

ఛత్రిక సం. వి. ఆ. స్త్రీ. పుట్ట గొడుగు (వృ. వి.).

ఛత్రికుఁడు సం. విణ. (అ. ఆ. అ.) గొడుగు కలవాఁడు.

ఛత్వరము సం. వి. అ. పుం. 1. ఇల్లు. 2. కుంజము, పొదరిల్లు (ఉణాది. 3. 1.).

ఛదనము సం వి. అ. న. 1. పత్త్రము, ఆకు, 2. పక్షము, ఱెక్క. 3. పిధానము, కప్పు. 4. తమాల పత్త్రము, చీకటిమ్రాను (కల్ప).

ఛదపత్రము సం. వి. అ. పుం. భూర్జ పత్రము. (వృ. వి.).

ఛదము సం. వి. అ. పుం. 1. ఆకు. 2. ఱెక్క. 3. గ్రంథి పర్ణము, గండివనము (వృ. వి.). 4.తమాలము, చీకటి మ్రాను.

ఛదిస్సు సం. వి. స్. స్త్రీ. (సూ. ఛదిః స్త్రియామేవ. లింగాను శాసనము. నపుంసకాధికారము. 134 — న. అని కే. ని.). 1. పటలము, ఇంటికప్పు. 2. గృహము, ఇల్లు (కే. ని.).

ఛద్మము సం. వి. న్. న. దీనిచేత స్వరూపము. కప్పఁబడుచున్నది–1. స్వరూపాచ్ఛాదనము. 2. ఛలము, నెపము. 3. కపటము, మోసము (వాచ.). 4. శఠత్వము. 5. గృహము (కే. ని.).

ఛద్మి సం. విణ. (న్. నీ. న్). ఛద్మము గలవాఁడు, మాఱువేషము వేసికొనినవాఁడు. (బ్రాహ్మణచ్ఛద్మి -బ్రాహ్మణ వేషము వేసికొనిన అబ్రాహ్మణుఁడు).

ఛద్మిక సం. వి. ఆ. స్త్రీ. గుడూచి, తిప్పతీఁగ.

ఛన్నము సం. విణ. (అ. ఆ. అ.) 1. కప్పబడినది. 2. దాఁపఁబడినది. 3 రహస్యమైనది; నిర్జనము, ఏకాంతము.

ఛమండుఁడు సం. విణ. (అ. ఆ. అ.) తల్లిదండ్రులు లేనివాఁడు, బంధువులు లేనివాఁడు (కల్ప).

ఛర్దనము సం. విణ. (అ. ఈ. అ.) వమనసాధనమైనది. వి. అ. పుం. 1. నింబము, వేము (వృ. వి.). 2. మదనము, ఉమ్మెత్త (వృ. వి.). న. వమనము.

ఛర్దము సం. వి. అ. పుం· వమనము (వాచ.).

ఛర్దాపనిక సం. వి. ఆ. స్త్రీ. కర్కటి. దోస (వృ. వి.).

ఛర్ది సం. వి. ఇ. స్త్రీ. ఛర్దము, వమనము. (కౌముది. ఉణాది. 2. 265.).

ఛర్దిక సం. వి ఆ. స్త్రీ. 1. వమనము. 2. విష్ణుక్రాంత (వృ. వి.).

ఛర్దికారిపువు సం. వి. ఉ. పుం. — వమనమునకు శత్రువు, డోఁకులు కట్టించునది — చిట్టేలకి (వృ. వి.).

ఛర్దిఘ్నము సం. విణ. (అ. ఈ. అ.) ఛర్దిని పోఁగొట్టునది (మనుష్య భిన్నము). వి. అ. పుం. ఒక జాతి వేము (వృ. వి.).

ఛర్దిస్సు సం. వి. స్. న.–ఛర్ది. (ఉణాది. 2. 265.)

ఛలకుఁడు సం. విణ. (అ. లికా. అ.) మోసపుచ్చువాఁడు (విల్యమ్సు.).

ఛలన సం. వి. ఆ. స్త్రీ – ఛలనము.

ఛలనము సం. వి. అ. న. 1. ప్రతారణము, మోసపుచ్చుట. 2. వ్యాజము, మిష.

ఛలము సం. వి. అ. న. 1. స్వరూపాచ్ఛాదనము, కలరూపు మఱుఁగుపుచ్చుట. 2. నెపము, వ్యాజము, మిష. 3. కూటయుద్ధాదులచేత నియతమర్యాదను తప్పుట. 4. శాఠ్యము. 5. స్ఖలితము. 6. కపటము, మోసము. 7. (న్యాయ) వాది యొక యర్థమున ప్రయోగించిన శబ్దమునకు ప్రతివాది మఱి యొక యర్థము కల్పించుకొని చేయు దూషణము. ఇది జల్పదోషములలో నొకటి.).

ఛలి సం. విణ. (న్. నీ. న్.) మోసగాఁడు.

ఛలితము సం. విణ. (అ. ఆ. అ.) మోసము చేయఁబడినది. వి. అ. న. మోసము, వంచన.

ఛల్లి సం. వి. ఇ. పుం. న. ఇ, ఈ, స్త్రీ. 1. వల్కలము, చెట్టుపట్ట. 2. తీఁగ, లత (వృ. వి.). 3. సంతతి, సంతు (వై. ని., మే. ని.).

ఛవి సం. వి. ఇ. స్త్రీ. 1. శోభ, కాంతి. 2. కిరణము.

ఛా

ఛాందసము సం. విణ. (అ. ఈ. అ.) 1. వైదికము, వేదసంబంధమైనది; వేదమందున్నది. 2. ఛందశ్శాస్త్రసంబంధమైనది. వి. అ. న. 1. వేదజడత్వము; లోకజ్ఞానము లేమి.

వ. ... అనుకంపాతిశయంబునఁ దచ్ఛాందసంబునకు మందస్మితంబు సేసి మంథరధరుం డిట్లనియె. ఆము. 5. 157.

2. వేదజడులు చెప్పెడిమాట మొ.

శా. ఔ లెండా యిటువంటి ఛాందసము లెన్నైనం గలా విందుకు,న్వేశ ల్గావని చెట్టఁబట్టి తివిచెన్ లే నవ్వుతో వల్లభున్. దశా. 3. 66.

ఛాందసీయుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. ఛందశ్శాస్త్రము చదివినవాఁడు. 2. వేదము చదివినవాఁడు (ఆ. ని., విల్యమ్సు.).

ఛాందసుఁడు సం. వి. అ. పుం. 1. శ్రోత్రియుఁడు, వేదము చదివినవాఁడు. 2. వేదజడుఁడు; లోకజ్ఞానము లేనివాఁడు.

ఉ. సారథి ఛాందసుండు బడి సాగదు చక్రయుగంబు ... పాండు. 1. 115.

ఆ. చదువుకొనుచుఁ దిరుగు ఛాందసుల్ మీరలు, రాజకార్యములకు రాఁగఁ దగునె. చంద్ర. వి. 3. 47.

ఛాందోగ్యము సం. వి. అ. న. సామవేదోపనిషత్తు.

ఛాగణము సం. వి. అ. పుం. పఱుపిడుక నిప్పు (త్రి. ని., వై. ని.).

ఛాగము సం. వి. అ. పుం. 1. అజము, మేఁక. న. 1. మేఁకపాలు. 2. పురోడాశము (వాచ.).

ఛాగముఖుఁడు సం. వి. అ. పుం. కార్తికేయుఁడు, కొమరుసామి (షణ్ముఖుని ఆఱు మొగములలోను ఆఱవది మేఁకమొగ మని పురాణ ప్రసిద్ధి.).

ఛాగరథుఁడు సం. వి అ. పుం. అగ్ని.

(ఇట్లే : ఛాగవాహనుఁడు మొ.).

ఛాగలము సం. విణ. (అ. ఆ. అ.) ఛాగసంబంధమైనది. వి. అ. పుం. ఛాగము, మేఁక.

ఛాగి సం. వి. ఈ. స్త్రీ. ఆఁడుమేఁక.

ఛాణకుఁడు సం. వి. అ. పుం. ఒకానొక సంకీర్ణజాతివాఁడు (వై. వి.).

ఛాతము సం విణ. (అ. ఆ. అ.) 1. ఛిన్నము, నఱకఁబడినది. 2. దుర్బలమైనది, సన్నగిల్లినది.

ఛాత్త్రిగండుఁడు సం. వి. అ. పుం. మందుఁ డగు శిష్యుఁడు.

ఛాత్త్రిదర్శనము సం. వి. అ. న. - ఛాత్త్రిమువలె కాన్పించునది - హైయంగవీనము, తొలినాఁటి యావుపాలనుండి మఱునాఁడు వెన్న తీసి వెంటనే కాఁచిన నేయి.

ఛాత్త్రిము సం. వి. అ. న. ఒక రకము తేనె (కల్ప).

ఛాత్త్రుఁడు సం. వి. అ. పుం. - గురువుయొక్క వైగుణ్యమును కప్పిపుచ్చువాఁడు - శిష్యుఁడు.

ఛాదనము సం. విణ. (అ. ఆ. అ.) 1. కప్పునది. 2. మఱుఁగుపుచ్చునది. (అ. ఈ. అ.) కప్పుటకు సాధనమైనది. వి. అ. పుం. నీలామ్లానము, నల్లగోరంట (వృ. వి.). న. 1. ఛదనము, కప్పుట; కప్పు, మూఁత. 2. పత్త్రము, ఆకు. 3. వస్త్రము.

ఛాదము సం. వి. అ. న. పటలము, ఇంటికప్పు (వాచ.).

ఛాదితము సం. విణ. (అ. ఆ. అ.) ఛన్నము, కప్పఁబడినది.

ఛాదిషేయము సం. వి. అ. న - ఇంటికప్పున కుపయోగించునది - గడ్డి (వై. వి.).

ఛాద్మికుఁడు సం. విణ. (అ. ఈ. అ.) కాపటికుఁడు, కపటముతో వ్యవహరించువాఁడు, మోసకాఁడు.

ఛాయ సం. వి. ఆ. స్త్రీ. 1. నీడ (ఇది తత్పురుష సమాసాంతమునందు పూర్వపదార్థమునకు బాహుళ్యము కలుగునపుడు నిత్యముగాను, ఏకత్వ ద్విత్వములు కలుగునపుడు వికల్పముగాను నపుంసకమగును. ఉదా: ఇక్షుచ్ఛాయము. కుడ్యచ్ఛాయము, కుడ్యచ్ఛాయ.). 2. ప్రతిబింబము. 3. సూర్యుని భార్య. (ఈమె సూర్యునిభార్యయగు సంజ్ఞాదేవికి ప్రతికృతియైనది. సంజ్ఞాదేవి పుట్టినింటికి పోవునపుడు తనకుఁ బ్రతిగా

'ఛాయ'ను సూర్యునికడఁ బెట్టి పోవ నామె సూర్యునివలన 'సావర్ణి, శని' అను కొడుకులను 'తపతి' యను కూఁతును గాంచెను.). 4. కాంతి, శోభ. 5. గేహము, ఇల్లు. (కే. ని.) 6. పంక్తి, వరుస. 7. కాత్యాయని, పార్వతి. 8. చీకటి. 9. వర్ణము, రంగు. 10. పోలిక, రీతి. మ. నటదీశాన శిరస్తటత్రుటిత రత్నచ్ఛాయఁ గల్లోలినీ,విటమధ్యంబున వ్రాలె నభ్రమణి...వసు. 4. 10.

ఛాయాంకుఁడు సం. వి. అ. పుం. చంద్రుఁడు.

ఛాయాకరుఁడు సం. విణ. (అ. ఈ. అ.) - నీడను గలుగఁజేయువాఁడు - గొడుగు పట్టువాఁడు. (వై. ని.).

ఛాయాతరువు సం. వి. ఉ. పుం. - ఛాయాప్రధాన వృక్షము - సురపొన్న, నమేరువు (వృ. వి.).

ఛాయాపథము సం. వి. అ. పుం. నక్షత్రవీథి, జ్యోతిశ్చక్రమునడుమ దక్షిణోత్తరముగా వ్యాపించియుండు ఆకాశస్థానభేదము (త్రి. ని.) రఘు. 13. 2.

ఛాయాపుత్రుఁడు సం. వి. అ. పుం. ఛాయాదేవిపట్టి, శని.

ఛాయాపురుషుఁడు సం. వి. అ. పుం. తన నీడను బోలి పురుషాకారము కలిగి ఆకాశమున కనఁబడు నొక పదార్థము (వాచ.).

ఛాయామిత్త్రము సం. వి. అ. న. - ఛాయకు చెలి వంటిది - గొడుగు (వాచ.).

ఛాయామృగధరుఁడు సం. వి. అ. పుం. చంద్రుఁడు (త్రి. ని.).

ఛాలిక్యము సం. వి. అ. పుం. గానభేదము (దేవలోకమందలి యీ గానమును కృష్ణుఁడు మనుష్యలోకమందు ప్రచారము చేయించెనని హరివంశ మందు కలదు.).

ఛి

ఛి సం. వి. ఇ. స్త్రీ. పుం. నిందార్థకము (విల్యమ్సు; వాచ.).

ఛిక్కా సం. వి. ఆ. స్త్రీ. - 'ఛిక్' అని ధ్వనిచేయునది-క్షుతము, తుమ్ము.

ఛిక్కని సం. వి. ఈ. స్త్రీ. ముక్కుదగ్గఱ నుంచిన యెడల తుమ్ములు కలిగించు నొకానొక యోషధి, ముక్కుతుమ్ముడాకు చెట్టు.

ఛిక్కిక సం. వి. ఆ. స్త్రీ. - ఛిక్కని.

ఛితము సం - ఛాతము.

ఛిత్తి సం. వి. ఇ. స్త్రీ. 1. ఛేదము, నఱకుట. 2. కరంజము, కానుగు (వృ. వి.).

ఛిత్తు సం. విణ. (ద్) ఛేదించునది.

ఛిత్వరము సం. వి. అ. పుం. శరము, బాణము (కే. ని.).

ఛిత్వరుఁడు సం. విణ. (అ. ఈ. అ.) 1. ఛేదించువాఁడు. 2. ప్రతికూలుఁడు. 3. ధూర్తుఁడు.

ఛిద సం. వి. ఆ. స్త్రీ. ఛేదము, నఱకుట.

ఛిదకము సం. వి. అ. న. వజ్రాయుధము. 2. వజ్రమణి (కల్ప).

ఛిది సం. వి. ఇ. స్త్రీ. పరశువు. (కల్ప.).

ఛిదిరము సం. వి. అ. పుం. 1. కుఠారము, గొడ్డలి. 2. అగ్ని. 3. రజ్జువు, త్రాడు. 4. కరవాలము, కత్తి (మే. ని.). 5. మూషికము, ఎలుక (కే.ని.).

ఛిదురము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఛేదించునది. 2. తనంతటనే తెగునది (సం. రఘు. 16. 62). 3. ప్రతికూలమైనది. 4. ధూర్తము, మోసము చేయునది (మే. ని.).

ఛిద్యమానము సం. విణ. (అ. ఆ. అ.) ఛేదింపఁబడుచున్నది.

ఛిద్రదర్శి సం. విణ. (న్. నీ. న్.) రంధ్రాన్వేషి, తప్పులు కనిపట్టువాఁడు.

ఛిద్రము సం. వి. అ. న. 1. రంధ్రము, బెజ్జము. 2. అవకాశము, తెఱపి. 3. గర్తము, పల్లము. 4. అపరాధము (కే. ని.). 5. దూషణము. 6. (జ్యోతి) లగ్నమునకు ఎనిమిదవస్థానము, రంధ్రస్థానము. 7. తొమ్మిది యను సంఖ్య.(కల్ప.).

ఛిద్రవైదేహి సం. వి. ఈ. స్త్రీ. గజపిప్పలి (వృ. వి.). (రా. ని.).

ఛిద్రాంతరము సం. వి. ఆ. పుం. - నడుమ రంధ్రములు కలది - నలము, కిక్కసగడ్డి (వృ. వి.).

ఛిద్రితము సం. విణ. (అ. ఆ. అ.) విద్ధము, బెజ్జము వేయఁబడినది.

ఛినత్ సం. శత్ర. ఛేదించుచున్న.

ఛిన్న సం. వి. ఆ. స్త్రీ. 1. పుంశ్చలి, ఱంకుటాలు. 2. తిప్పతీఁగ (హేమ. ని.).

ఛిన్నము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఛేదింపఁబడినది. 2. నఱకఁబడినది. 3. వేఱుచేయఁబడినది (వాచ.). వి. అ. న. వ్రణవిశేషము.

ఛిన్నరుహ సం. వి. ఆ. స్త్రీ. 1. తిప్పతీఁగ. 2. స్వర్ణకేతకి, పచ్చమొగలి (వృ. వి.). 3. సల్లకి, అందుగు (వృ. వి.).

ఛిన్నరుహము సం. వి. అ. పుం. తిలకము, బొట్టుగు (వృ. వి.).

ఛిన్నవేశిక సం. వి. అ. స్త్రీ. పాఠ, విసబొద్ది (వృ. వి).

ఛిన్నశ్వాసము సం. వి. అ. పుం. ఒక విధమైన శ్వాసరోగము.

శ్లో: క్షుద్రక స్తమక శ్ఛిహ్నో మహానూర్ధ్వశ్చ పంచధా, భిద్యతే స మహావ్యాధి శ్శ్వాస ఏకో విశేషతః. సుశ్రుతము. (వాచ.).

ఛిన్నాభిన్నములు సం. వి. అ. న. బ. ముక్కముక్కలు.

కం. ... చెండెద, ఛిన్నాభిన్నములు గాఁగ సేనల నెల్లన్. విజ. వి. 3. 145.

ఛిన్నోద్భవ సం. వి. ఆ. స్త్రీ గుడూచి, తిప్పతీఁగ.

ఛిలిహిండము సం. వి. అ. పుం. పాతాలగరుడము (వృ. వి.).

ఛు

ఛుచ్ఛుందరము సం. వి. అ. పుం. - ఛుఛు అను శబ్దమును పలుకునది - చుంచెలుక. మను. 12. 65., యాజ్ఞ. 3. 213.

ఛుచ్ఛుందరి సం. వి. ఈ. స్త్రీ. గంధమూషి, చుచు. (హాలా. ని.).

ఛుచ్ఛువు సం. వి. ఉ. స్త్రీ. ఛుచ్ఛుందరి, గంధమూషి (వాచ.).

ఛుద్రము సం. వి. అ. న. 1. ప్రతిక్రియ. 2. రశ్మి, కిరణము.

ఛుపము వి. అ. పుం. 1. స్పర్శనము, తాఁకు. 2. తుపము, కుఱుచకొమ్మలు గల చిన్న చెట్టు, తుప్ప (వృ. వి.). 3. యుద్ధము. 4. గాలి (వి. ని.).

ఛుర సం. వి. ఆ. స్త్రీ. సున్నము.

ఛురణము సం. వి. అ. న. 1. పూయుట; పూఁత. 2. సున్నపుపూఁత, గచ్చువేయుట.

ఛురి సం. వి. ఈ. స్త్రీ. ఛురిక, చూరకత్తి.

ఛురిక సం. వి. ఆ. స్త్రీ. అసిపత్త్రి, చూరకత్తి.

ఛురితము సం. విణ. (అ. ఆ. అ) 1. ఖచితము, తాపఁబడినది. 2. ఛేదింపబడినది. 3. ఆచ్ఛాదితము, కప్పఁబడినది.

ఛుల్లి సం — చుల్లి.

ఛూ

ఛూరి సం. వి. ఈ. స్త్రీ. ఛురిక, చూరకత్తి.

ఛూరిక సం. వి. ఆ. స్త్రీ. 1. ఛురిక, చూరకత్తి. 2. గొడ్డుటావు. మను. 8. 225.

ఛే

ఛేక సం. వి. ఆ. స్త్రీ. మత్తతగల స్త్రీ (వాచ.).

ఛేకము సం. విణ. (అ. ఆ. అ.) 1. పెంపుడు, ఇంటఁ బెంచినది. (మృగము, పక్షి మొ). 2. విదగ్ధము, నేర్పుగలది. 3. నగరమునఁ బుట్టినది. వి. అ. పుం. ఛేకానుప్రాసము.

ఛేకానుప్రాసము సం. వి. అ. పుం. ఒకానొక శబ్దాలంకారము (ఇందు రెండేసి వ్యంజనాక్షరములు జతజతగాఁ ప్రయోగింపఁబడును).

పంచచామరము. స్ఫురత్కృపాబల ప్రతాపభూతి ధైర్యభూధరా, గ్చరంగదాన బుద్ధివై ఖరన్ హరిన్ హరన్ సుధా, హరున్ హరున్ గిరిన్ గిరన్ మహానలున్ నలున్ రమా, గురున్ గురున్ జయింతు వౌఁదగున్ నృసింహ భూవరా. నరస. 4. 75.).

ఛేకాపహ్నుతి సం. వి. ఇ. స్త్రీ. అపహ్నుత్యలంకార భేదము (ఒకరు మఱొకరితో రహస్యము చెప్పుచున్నప్పుడు ఇతరులు విని శంకింపఁగా నేర్పుచేత యాథార్థ్యమును గప్పిపుచ్చి మఱొకరీతిని సమర్థించుట:-

శ్లో. ఛేకాపహ్నుతి రన్యస్య శంకాత స్తథ్యనిహ్నవే,
ప్రజల్ప న్మత్పదే లగ్నః కాంతః కిం నహి నూపురః.
చంద్రాలోకము. 30.).

ఛేకోక్తి సం. వి. ఇ. స్త్రీ. అర్థాలంకార భేదము.

ఛేత్త సం. విణ. (ఋ. త్రీ. ఋ.) ఛేదించువాఁడు.

ఛేత్తవ్యము సం. విణ. (అ. ఆ. అ.) ఛేదింపఁ దగినది.

ఛేదకము సం. విణ. (అ. దికా. అ.) ఛేదించునది. వి. అ. పుం. (గణిత.) భాజకము, హారము.

ఛేదనము సం. విణ. (అ. ఆ. అ.) 1. త్రుంచునది; ఖండించునది. 2. భాగించునది. 3. పోఁగొట్టునది; నాశము సేయునది. (అ. ఈ. అ.) ఛేదన సాధనమైనది. వి. అ. న. 1. ఛేదించుట, నఱకుట. 2. భాగించుట. 3. తునియలు చేయుట. 4. పోఁగొట్టుట; నశింపఁజేయుట.

ఛేదము సం. వి. అ. పుం. 1. ఛేదనము, నఱకుట; త్రుంచుట. 2. ఖండము, తునుక. 3. భాజకము (లీలావతి). 4. ఎడతెగుట, తెంపు. 5. నాశము.

ఛేది సం. వి. ఇ. పుం. 1. వడ్రంగి, వర్ధకి. 2. వజ్రము.

ఛేదించు సం. స. క్రి. 1. నఱకు.

వ. ... కొమ్ములఁ జీల్చుచు ఛత్త్రంబుల ఛేదించుచు గాత్రంబుల ఛేదించుచు మెడలన్ ద్రెంచుచు ...ఉ. రా. 2. 61.

2. త్రుంచు (శ. ర.).

ఛేదిల్లు సం. అ. క్రి. 1. ఖండితమగు, తెగు.

మ. శిరముల్ పాదములున్ భుజాయుగళముల్
ఛేదిల్లి యంగంబుల ద్ధారగం బ్రాణసమీరముల్
వరలు నీ యుద్ధంబులం జక్రమా. భాగ. 9. 130.

ఛేద్యము సం. ఛేత్తవ్యము.

ఛేమండుఁడు సం. – ఛమండుఁడు (విల్యమ్సు).

ఛేలకము సం. వి. అ. పుం. మేఁకపోతు. (వాచ.).

ఛేలువు సం. వి. ఉ. పుం. సోమరాజి, కారుగచ్చ. (వ్య. వి.).

ఛై

ఛైదికము సం. విణ. (అ. ఈ. అ.). నిత్యము ఛేదింపఁ దగినది (వేతసము మొ.).

ఛో

ఛోది సం. వి. న్. పుం. కైవర్తుఁడు, జాలరి (త్రి. ని.).

ఛోటిక సం. వి. ఆ. స్త్రీ. చిటిక.

ఛోరణము సం. వి. అ. న. పరిత్యాగము, విడుచుట. (త్రి. ని.).

ఛోలంగము సం. వి. అ. పుం. మాతులుంగము, మాదిఫలము (వ్య. వి).

ఛోహార సం. వి. అ. స్త్రీ. ద్వీపాంతరమునుండి తెచ్చిన ఖర్జూరిక (వ్య. వి.).

శ్లో. ఖర్జూరీ గోస్తనాకారా పరద్వీపా దిహాగతా,
జాయతే పశ్చిమే దేశే సా ఛోహారేతి కీర్త్యతే
(వాచ.).

జ,జ

జ ఉభ. ఒకానొక యక్షరము (ఇది దంత్యముగాను తాలవ్యముగాను ఉచ్చరింపఁబడును. తఱచుగా తత్సమము లందు తాలవ్యోచ్చారణమును, తత్సమేతరములందు — 'ఇ, ఈ, ఎ, ఏ, ఐ,' లతోఁ గూడినప్పుడు – తాలవ్యోచ్చారణమును, 'అ, ఆ, ఉ, ఊ. ఒ, ఓ, ఔ,' లతోఁ గూడినప్పుడు — దంత్యోచ్చారణమును గలుగును.).

జ సం. వి. అ. పుం. 1. మృత్యుంజయుఁడు, శివుఁడు. 2. పుట్టుక. 3. విష్ణువు. 4. తండ్రి (మే. ని.). 5. జయము (విల్యమ్సు — దీనికి తెనుఁగున వ్యస్త ప్రయోగము లేదు). విణ. (అ. ఆ, అ. – సమాసాంతము లందే) పుట్టినది. ఉదా: రవిజుఁడు— సూర్యునకు పుట్టినవాఁడు. భూమిజ – భూమికి పుట్టినది. సరసిజము — సరస్సునందు పుట్టినది.

జంకు– జేనుకు. అ. క్రి. (సం. శంక్) 1. భయపడు, బెదరు.

కం. అను నప్పలుకుల కయ్యం,గన కోపము గదిరి నీచు గావున జంకిం,చినఁ గాని మెత్తఁబడి పోఁ,డని మనమునఁ దలఁచి యిట్టు లనియెం బెలుచన్. భార. విరా. 2. 54.

ద్వి. జంకించి చేవాలు జళిపించి వ్రేయ, నుంకించి ... ద్వి. హరిశ్చ. ఉ. 2335 పం., హర. 4, 20.

2. సంకోచించు, సందేహించు, వెనుదీయు.

ఉదా: అబద్ధ మాడుటకు వాఁడు జంకఁడు.

3. చలించు, జవ్వాడు.

ఉదా: నిచ్చెన జంకుచున్నది.

4. క్రుంగు, దిగఁబడు.

ఉదా: నూతిగోడ జంకినది.

వి. 1. భయము.

ఉ. కల్లరిగిబ్బ లేదు పొడగట్టి పజం గడు గాసిఁ బెట్టుచుం, గొల్లగ నెల్లపైరులను గొంకును జంకును లేక మేయఁగా ... నీలా. 2. 54., ఆం. భా. 1. 133.

2. సంకోచము (శ.ర.).

జ: జంకె, జంకెన.

జంకె జేంకెన. వి. (√ జేఁకు. క. జంకె). 1. బెదరింపు, తర్జనము.

గీ. ఇట్లు జంకింపఁబడి మఱి యేమి సేసె, నాతనూజుండు మున్ను నెన్నఁడును జంకెఁ,బడిన వాఁడు గాఁడక్కట పుడమి నాల్గు, సెఱఁగులును వెఱఁదనపంపు సేయఁ బ్రదికె. భార. శల్య. 2. 81. (చి. ని. పా).

కం. హుంకారము నదల్పులు, జంకెలు. ధిక్కరణములును సంస్తుతులును వీ,రాంకోక్తులు ... భార. భీష్మ. 2. 133.

జంకె యొనర్చు – బెదరించు.

ఉ. చప్పుడు చేయకుండు మని జంకె యొనర్చిన... భాగ. 10 పూ. 302.

ఇట్లే: జంకెసేయు.

చం. అలగులు గోయుచోట మధుపావళి మ్రోఁతకు ముగ్ధ లుల్కినం, గలకల నవ్వుచుం దొలుతఁ గైకొని మవ్వపుఁదీగె లాగి పు,వ్వు లొరులు గోయ నింకఁ దలఁపుం డని యొప్పుగ జంకెసేయుచున్, లలిఁ దమలోన మత్సరములన్ దుదికొమ్మల గుత్తులందుచున్. నిర్వ. 3. 34.

(ఇట ప్రోత్సహించుచు అని భావము).

జంకెన – జేంకె. వి. (√ జేంకు. క. జంకణె). 1. భర్త్సనము, బెదరింపు.

చం. బొమముడిపాటు జంకెనయుఁ బూని పురంధ్రులు సాపరాధు లౌ,రమణులు వేఁడుకొన్న నను రాగముఁ దాల్పుదు రట్లు గాదు...నరస. 2. 36.

గీ. ... పతిజంకెనఁ గరంగ దయ్యె నకట, మంథరాక్రాంత మగుకైక మానసంబు ... చం. రా. 4. 30.

శ్లో. ఏవం భర్త్రా భర్త్సితా ప్యార్ద్ర చిత్తా, నాభూ దేషా మంథరాక్రాంతవృత్తిః. సం. చం. రా. అయో. 23.

2. కోపదృష్టి.

చం. సవసవగా నెఱింగి తనుజాతుఁడు నేనును నుండఁ గొల్వులో దివిజవిభుండు లేనగవుఁ దెచ్చికొనున్ శచి యల్కఁ జూడఁ గై,తవమువఁ బిల్వనంపి నను దప్పక చూచుచు సొమ్ములెల్ల మ,క్కువ నొసఁగుం జురుక్కు రని కోడలి జంకెనచే నదల్చుచున్. కువల. 4. 178.

చం. ఒక రమణీ శిరోమణి కుచోపరిసీమ వెలుంగు కెంపుఱా, చిలికి మెఱుంగుఁదాళి రఘుశేఖరు రూపము గానుపింప ను,త్సుకమతి సారె గుబ్బచను దోయినిఁ జేర్చుచు నుండి యొద్ది బా,లిక నునుఁ జెక్కులన్ బ్రతిఫలించిన రాముని. జూచె జంకెనన్. ఉ. రా. 6. 146.

3. భీతి, బెదరు.

సీ. తల్లడింపు తలఁకు తల్లడము తలరు జళుకు జంకెన జంకు జడుపు జాలి ... బెగ్గ,లుట యంజిక యుదిల యటన నధృతి యగు. ఆం. భా. 1. 133.

విశ. 1. కోపయుక్తమైనది.

చం... జం,కెన నెఱి చూపు చూచి పలికెం జలితాధర పల్లవాగ్రయై. పారి. 1. 124.

చం. పెనఁగి లతాంగి వేణి విడిపించుక జంకెనవాఁడి చూపుతో ... దశా. 7. 131.

మ. ... శచి యొయ్యారంపు లేనవ్వు జం,కెన వాల్చూపులు చిన్నికిన్కఁ దెలుపన్ గెందమ్మిపూ

మొగ్గచేఁ, దను వైవన్. ... దశా. 4. 21.
2. చంచలము.
ఉ. జంకెన చూపులున్ మిగుల సన్నని కౌనును... సురా. 30.

జెంగ వి. (సం. జంఘా. ప్రా. జంఘా.). 1. పిక్క, తొడ (శ. ర., బ్రౌ.).
సీ. లలిత చందన లేప కలిత సుందరవళీ సోపానముల జంగ చాఁపి యెక్కు. కవిరా. 1. 67.
2. (కం. జంగె) అంజ, పాదము.
ఉ. ... తురగాస్యలు సంచరించుచో, నంగుళి పార్శ్వ భాగముల కాత్రి యొనర్చినఁ గాని యయ్యెడన్, జంగలు చాఁచి మందగమనంబున కొందఁగ నీ రపాయముల్. పి. శకుం. 2. 107.
సీ. జగములు మూఁటిపై జంగ చాఁచిన ఊఁగ నుడుగులచెలి మామయడుగు చెమరు. యయా. 2. 44.
3. దాఁటు.
సీ. రామునం దచలాంబరము గట్టఁగా నేర్చి జలధి లంఘను నందు జంగ యెఱిఁగి. నరస. 5. 213.
గీ. ... ఉదయాద్రి కస్తాద్రి కొక్క జంగ, దాఁటఁ జాలియుఁ గిఱుదుగాఁ దాఁటి యో డె,దానవుఁడు ... దశా. 8. 14.
4. విలుకాఁడు బాణము వేయునప్పుడు ఉండెడి స్థితి విశేషము.
చం. ఇంకొకసారి పోయి హరిణేక్షణ నిమ్మని వేఁడు కొందునో, పంకజగర్భుఁ డాతఁడు కృపారహితాత్మత నీయకుండెనా, కొంకుదొఱంగి జంగ యిడి క్రూరుఁడు మారుఁడు వేగ బాలచూ,తాంకుర సాయకానల శిఖావళికిన్ శలభంబుఁ జేయఁడే. అహ. 2. 78.
5. అశ్వప్లుత గతి విశేషము.
గీ. ... ప్లుతగతి భేదంబు జంగ గంతు, దాఁటు పల్లటీ దుముకు నాఁ దనరు నభవ. ఆం. భా. 2. 198.
6. పంగ.
వ. ... జంగ సాఁచిన పదంబులు నొప్పి దీఱ నప్పటప్పటికి పీడ్వడ నిడు సమయంబునం గానక త్రొక్కిన నలుంగువారును ... వరాహ. 7. 59.
జెంగ(లు) గొను – దాఁటు, లంఘించు.
లయగ్రాహి...గగ, నాంగణమహీతల భుజంగనిలయంబుల్, జంగగొను నేర్పరి ... పారి. 2. 93.
లయగ్రాహి ... బంగరపు చెక్కులఁ జెలంగుచపు కట్టుల మెఱుంగు బలుచుక్కలపయిం గినిసి జంగల్, చంగునఁ గొనన్. ... రా. వి. 2.39.
జ : జంగనడ, జంగనడక.

జెంగనడ వి. (జంగ + నడ) అశ్వగతి విశేషము.
వ. ఇట్లిచ్చి యనిపి పోడియము జంగనడయు వాలిక నడయునుం గలుగు వారువంబు నదలించి వాగెవదలి రా గనగనం గదలించి తోలిన. ... ద్వా. 8. 71.
ఉ. ఉక్కళమైన మంచి మను వొప్పెడు నాహయ రత్న మెక్కవన్, గక్కస మేమి లేక రవగాలును జోడన యడ్డవేడెమున్, లుక్కు దువాళి జంగ నడలుం గనిపించుచుఁ బోయి పోయి రా,జక్కడ వన్నె సోఁక నటు హోయసినన్ గదలెన్ ఒరీలువన్. సారంగ. 1. 82.
ఇశ్లే: జెంగనడపు.
సీ. జంగనడపు నాఁగ జంఘాలగతి యొప్పు. ... ఆం. భా. 2. 198.

జెంగనడక వి. (జంగ + నడక) కాలు చాఁచిపెట్టి నడచు నడక (శ .ర).

జెంగపురువు వి. (ఆముదపు చెట్టులను దిను) ఒకజాతి చీడ పురుగు.
కం. వసుధేశ శరార్దితులై. పసచెడి రాక్షసులు మ్రోడువడి యుండిరి సొం,పు సెడంగ జంగపురువులు, ముసిరిన యేరండ వృక్షముల చందముగన్. గోపీనాథ రామాయణము. యు. 289 పా.

జంగమ కుటి సం. వి. ఈ. స్త్రీ. – తిరుగుచున్న గుడిసె వంటిది – ఛత్రము, గొడుగు (త్రి. ని.).

జంగమము సం. విశ. (అ. ఆ. అ.). చరిష్ణువు, తిరుగునది (వ్యతి, స్థావరము).
వి. జంగము జాతివాఁడు.
ద్వి. వినుతింప బసవన్న వెలసె లోకముల, వెండియు మఱి యొక్క మిండజంగమము, దండియై బసవన్న తరుణి గంగాంబ, గట్టినహొంబట్టు పుట్టంబు వేఁడ. పండితా. దీక్షా. 218 పా.

జంగమయ్య వి. 1. (జంగము + అయ్య) పూజ్యుఁడైన జంగము జాతివాఁడు.

సీ. వచ్చిన నానంద వారిధిలోఁ దేలి జంగమయ్య పదాంబుజముల కెఱఁగి. కాళ. 1. 54.

2. శివుడు.

గీ. జముపగతుఁడు బూచులదొర జంగమయ్య. ఆం. భా. 1. 37. (ఇట్లే: జంగము దేవర).

జంగము వి. (సం. జంగమః – తిరుగువాఁడు. కం. జంగమ.) 1. లింగము ధరించి శివునిమాత్రమే యారాధించు నొకానొక జాతి, జంగమువాఁడు; శివభక్తుఁడు.

సీ. శివదాసనామంబు చెలఁగు జంగ మనంగ ... ఆం. భా. 2. 285.

ఉ. అంగడి వీథిఁ బల్లవుల కాసగ మామిడి పండు లమ్ముచున్, జంగము వారి చిన్నది పిసాళితనంబునఁ జూచెఁబో నిశా, తాంగజ బాణకైరవసితాంబుజ మత్తచకోర బాలసా, రంగ తటిన్నికాయముల రంతులు సేసెడు వాఁడి చూపులన్. వీథి. 32.

సీ. జంగాలపాలు దేవాంగుల విత్తంబు కాఁపు విత్తము. పంబకాని పాలు. రామలిం. 23.

ద్వి. పేరెన్నఁబడిన శ్రీబెళిదేవవేమ, నారాధ్యులాదిగా నలరు జంగములు. పండితా. దీక్షా. 56 పం.

2. దేవుఁడు.

ఉ. తొంగలి పువ్వుఁ దేనియల దూఁకొని మత్తిలి తుమ్మెదల్ పయిం, బొంగుచు వ్రాల నొప్పెసఁగఁ బూచిన పొన్నఁ గడంగి కాంచి మున్, మ్రింగిన యావిసంబు వెస మీఁదికిఁ బిచ్చిలు వేఁడి కంటి యా, జంగ మటంచు మ్రొక్కె నొకచాన నెలంతలు చూచి నవ్వఁగన్. యయా. 4. 15. (వేఁడి కంటి జంగము - అగ్ని నేత్రుఁడగు దేవుఁడు, శివుఁడు).

జంగకోలము - జంగముల గుంపు.

సీ. ఎదిరివా ఖండించు టిది దెప్పరము సుమ్మి జలగ జంపులు జోగి జంగ కోలములు... హంస. 2. 51.

కొండవీటి జంగము – కైలాసమం దుండెడు దేవుఁడు, శివుఁడు.

సీ. వలిమలల్లుఁడు మిన్నువాఁక తాలుపు కొండవీటిజంగము గుజ్జువేల్పుతండ్రి. ఆం. సం. దేవ. 6.

జ : జంగమయ్య, జంగమురాలు, జంగెత.

జంగముడు సం. వి. అ. పుం. జంగమువాఁడు.

ద్వి. జంగమారాధనల్ జక్కొల్పి నిత్య, లింగార్చనములు సల్లిలఁ గావించి. పండితా. పర్వ. 359 పా.

జంగమురాలు – జెంగెత వి. ఔ. (జంగము + ఆలు) జంగము జాతి స్త్రీ.

కం. ఈలీలఁ గ్రొత్త జంగము, రాలై తనవెంట శిష్యుఁడై యొక్కఁడు రా. ... శుక. 2. 33.

సీ. ఆలు కోమటిజాతి దక్క జంగమురాలు బావ గారిది లింగబలిజెకులము. వేణు. 99.

ఉ. జంగమురాలిఁ బట్టి యొక జంగము వంగఁగఁ బెట్టి ... శ్రీనాథుని చాటువు.

జంగలము సం. విశే. (అ. ఆ. అ.). 1. విజనము. (మే. ని., త్రి. ని.). నిర్జలము, మరువు. (కే. ని.) వి. అ. పుం న. మాంసము. (మే. ని., కే. ని., హేమ. ని.) పుం. అడవి, వనము (వాచ.),

జంగాలపచ్చే వి. (క. జంగాల్ పచ్చ) ఆకుపచ్చరంగుగల ఓషధి విశేషము (వృ. వి.).

గీ. కటుకరోహిణి పటిక జంగాలపచ్చ, కర్పూరియుఁ గారవియు రేణుక యతివసయుఁ, దాళకము మాంసనఖము నేపాళములును. హంస. 2. 237.

జంగాలము సం. వి. అ. పుం. - గతిని వారించునది – గనిమ, పొలముకట్ట.

జంగాళము^{1} విశే. (క. జంగళ – వదులు.) బిగుతు కానిది, వదులు. ("నిడువాటు" అని. శ. ర.).

సీ. జంగాళముగ వ్యాఘ్ర చర్మాంబరముఁగట్టి శూలంబు వలచేతఁ గీలుకొలిపి. కాశీ. 6. 209.

సీ. జంగాళముగఁ బింజె సవరించి కట్టిన మడుఁగొంటి పొరను లోఁదొడలు బెరయ. క్రీడా. 1. 101.

జంగాళము^{2} వి. కృత్రిమపు పచ్చ (బ్రౌ.).

ద్వి. చుక్కబొట్టులు చిక్కచిక్క వెండ్రుకలు, చక్కని పాపటల్ జంగాళములును. పండితా. పర్వ. 341 పా.

జ : జంగాళి.

జంగాళి విశే. (√ జేంగాళము) వదులైనది.

ద్వి ... మదసాహసములఁ, బొంగారుభుజములఁ బూజించి చెవిని, జంగాళి ముత్తెంపు జల్లి గేలించి. అ. మ. క. 3 ఆ. 134 పా. 3505 పం.

జంగితుఁడు సం. విశే. (అ. ఆ. అ.) వర్ణము లేని వాఁడు, కులము లేనివాఁడు (వై. ని.).

జంగిలి వి. 1. అల్పసైన్యాధిపతి; సైన్యాధిపతి.

సీ. ... అల్పసైన్యాధిపతి యొప్పు జంగిలి గమి.

గీ. కాఁ డనంగను ... ఆం. భా. 2. 184.

సీ. సురఁటి వీచులఁ బుట్టు దొర మెక్కురా నేస్తి జంగిలి యెఱుకు మానంగడీఁడు. ప్రబంధ. 160.

2. (క. జంగళి. త. సంగిలి) గోసమూహము.

వ. ... ముంగిలియై జంగిలి వెలుచు గోపాలు పోలికిం బ్రతిబలంబులు గదలించియు ... ఉ. హరి. 6. 66.

దండకము ... పెనుం జిల్వయై బల్విడిం జంగిలి న్మ్రింగు దైతేయువాత న్వడిం జొచ్చి ... పారి. 3. 38.

3. (పసుల యొక్క) మంద.

గీ. పసుపుఁదోఁటలు జంగిలి కసపుబీళ్లు, చెఱకుఁ దోఁటలు పండినచేలు దీర్చె. నీలా. 2. 57.

ద్వి. పసులజంగిలి గాయఁ బాలేరు దున్నఁ, గొఱ మాలి ప్రముచ్చులఁ గూడి దూరమునఁ, జెఱవట్టి తెచ్చిన చెలువ నా లనుచు, మొఱఁగి యీరీతి నమ్ముట మాకుఁ దోఁచె. ద్వి. హరిశ్చ. ఉ. 560 పం.

4. (మృగముల యొక్క) సమూహము.

వ. ... మురువులై సింగంపుజంగిలి కిరవులై విరువు లగు నరవలం గరువలిమేపుడు దొర పడగలపై సిగుడు సొంపు లగు కెంపులరంగులు తొంగలించి మీఁదికిం బచరించె నన మించు తలిరు ప్రమాఁకులును ... యయా. 2. 40.

మ. కలనన్ బాబనుమియ్యాసి గము కడంకన్ మార్తు శేనుఁగు జంగిలిఁ జేకైదువ నొంచి... యయా. 1. 16.

జంగు[1] వి. (క. జంగు – జంగముభిక్షుకులు కాలికి ధరించు గజ్జె.) ఒక విధమైన గజ్జె.

సీ. గండపెండరములు గంటలు జంగులు గిలుకు పావాలు చెల్వారఁ దొడిగి. రాజ. వి. 2. 114. ('జంగె' శ. ర., చి. ని. పా.).

ఉ. మేళము ఘుమ్మనన్ శ్రుతిసమేతమునన్ జత గూర్చి మద్దెలన్, దాళము లావజంబులును దండెలు జంగులు నొక్క మ్రోఁతగా, నాళతి చేసి దృష్టిపరిహారితకై మును తుంబురుండు తా, గౌళ వరాళి నాటలను గాయనరూఢికి నాటి చూపినన్. శ్రీరం. మా. 4. 153.

జంగు[2] విశే. అరణ్యమందైనది. (చూ. జంగుఁబిల్లి).

జ : జంగుబిల్లి.

జంగుఁబిల్లి వి. జాంగల బిడాలము, అడవిపిల్లి.

సీ. ఎలికపూఁపల వీపు లెక్కించుకొని సారె నలరించు జంగుఁబిల్లుల తుటుములు, యయా. 2. 49, (చి. ని. పా.).

సీ. ... జాంగల బిడాలము జంగుఁబిల్లి నా నమరు ఆం. భా. 2. 84.

జంగెత – జేంగమురాలు. వి. (జంగము + త) జంగముజాతి యాఁడుది.

ద్వి. ఉలిపి జంగెత రాక నిలునిలు మనుడు. బస. పు. 7. 410 పం.

ద్వి. వరదానమున కేఁగఁ బుర విప్రు లెల్ల, భంగింపుచును గూడఁ బఱతెంచి యులిపి, జంగెత నీ వేల చనుదెంచి తిట్లు. పండితా. దీక్షా. 51 పా.

జంఘ సం. వి. ఆ. స్త్రీ. ప్రసృత. కాలిపిక్క.

జంఘాకరికుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. పరుగెత్తువాఁడు (విల్యమ్సు). 2 దూరముగ సమాచారము తీసికొనిపోయి చెప్పి జీవించువాఁడు (అమరసుధ).

జంఘాకరుఁడు సం. విశే. (అ. ఈ. అ.) – జంఘాకరికుఁడు.

జంఘాత్రాణము సం. వి. అ. న. పిక్కకు తొడుగుకొను కవచము (త్రి. ని.).

జంఘాప్రహతుఁడు సం. విశే. (అ. ఆ. అ.) ప్రహత జంఘుఁడు - పిక్కబలము లేనివాఁడు, మెల్లఁగ నడచువాఁడు (వాచ.).

జంఘాలము సం. వి. అ. పుం. - వేగముగా పోవునది -

జింక మొదలగునది.

శ్లో. హరిణైణ కురంగర్ష్య పృషతన్యంకుశంబరాః,
రాజీవశ్చ తథా ముండీ జంఘాలాః పరికీర్తితాః.
(వాచ.).

జంఘాలుఁడు సం. విణ. (అ. ఆ. అ.) పిక్కబలము కలవాఁడు, మిక్కిలి వడిగ నడచువాఁడు.

జంఘిలుఁడు సం. – జంఘాలుఁడు. (వాచ. విల్యమ్సు).

జంజడ వి. ఇరుసు తుదిచీల.

సీ. చీల జంజడ యాణి చిలుక యం చనఁగ సంధానిత కీలాఖ్య దనరుచుండు. ఆం. భా. 2. 203. (ప్రాఁతప్రతి పా.).

జంజపూకుఁడు సం. విణ. (అ. ఆ. అ.) అత్యంతజపశీలుఁడు, మిక్కిలి జపము సేయువాఁడు.

జంజభ్యమానుఁడు సం. విణ. (అ. ఆ. అ.) జృంభమాణుఁడు, ఒడలు విఱుచుకొని యావులించువాఁడు (వాచ.).

జంజము సం. విణ. (అ. ఆ. అ.) యుద్ధము చేయునది.

వి. అ. పుం. యుద్ధము చేయుట.

జంజా వి. గుంపు, సమూహము (శ. ర.).

జంజాటము విణ. (క. జంజడ) దుఃఖకరము.

ఉ. ... శాంభవయోగి వరేణ్యుఁ డేల జంజాటపు సంసృతిం బొరలి చచ్చుచుఁ బుట్టుచు నుండుఁ బార్వతీ. భీమ. 6. 26.

వి. 1. తగులము, రాగము; క్లేశము.

కం. ఓటమితో నెల్లప్పుడు, పాటవమునఁ బనులు సేసి బాలురతో నేయాటలకుఁ బోక యొక జంజాటంబును లేక భక్తి సలుపుదు ననఘా. భాగ. 1. 104.

మహాస్రగ్ధర. ఘనుఁడై తిమ్మక్షితీశాగ్రణి శరకమఠగ్రావ సంఘాతవాతాశనరాడాశాంతదంతిస్థవిర కిరుల జంజాటముల్ మాన్పి యిమ్మేదిని ... మనుచ. 1. 23.

2. ఆర్భాటము, ఆడంబరము.

సీ. అలనాఁడు సుడిగాలి నలయించి పొలియంగఁ జదుపు జంజాటముల్ సాగవయ్యె. చమ. 2. 78.

ద్వి. కల్లజంజాటంబు కౌశిక యిచటఁ, జెల్లదు నుమ్ము వసిష్ఠుఁ డుండంగ. ద్వి. హరిశ్చ. పూ. 267 పం.

శా. చాటుప్రౌఢిఁ బిసాళ మాడెదవు కాసల్నాటి బాపండవో, శాటీహాటకనిష్కముల్ వెలిగ జంజాటంబు చాలించు ... క్రీడా. 92. (జంఝాటము - ముద్రి.).

జంజాడి(ళి) - జేముదాడి. వి. నిడుపైన పిడిగల కటారి, జముదాడి. (శ. ర., బ్రౌ. - 'తెలుగువారు పట్టు నాయుధవిశేషము' అని చి. ని.).

జంట వి. (క. జంటి) 1. స్త్రీపురుషుల జత, జమట, కవ.

సీ. ... దోయి జోడు, జంట జమళి కవ దంట యమడ యన ద్వంద్వమై పరఁగు ... ఆం. భా. 2. 100.

కం. నెల వెడలియు నెఱి సడలియుఁ, జల ముడిగియు నిదుర చెడియు జంట లెడసియున్, గలహము లడఁగియుఁ బఱచెన్, బులి కిరి కరి మన్నుదున్న మొదలగు మెకముల్. మనుచ. 4. 39.

ఉ. అంటిన మండుచుండుట మహానలకీలలు సేరఁబోయినన్, గంటు వహించి యూరుపు సెగల్ నిగిడించుటఁ గాలభోగినుల్, జంట వహింపనాయువు వెసన్ గొనుటన్ గనిపించు మృత్యువుల్, గంటికి లెస్స యున్నఁ బరకాంతలు మేలని కోఁగవచ్చునే. ఉ. రా. 4. 122. (జంట వహింపన్ – కవగూడిన యెడల.).

2. జోడు, యుగళము.

ఆ. జంటపన్నిదంబు సఱచితి మిట్లుగా. భార. ఆది. 2. 34.

3. తోడు, అండ, సాహాయ్యము.

కం. ఒంటిమెయిఁ దాఁక నాముక్కంటికి మగునె కృష్ణ గాండీవుల నిట్లంట యుడిగి తగుకుల, జంట గొని రణమ్ము సలుపు శత్రులు దకన్. భార. కర్ణ. 2. 85.

ద్రు. అవ్య. 1. సమీపమునకు.

కం. ఒంటి చరింపకు పొలమున, నింటికిఁ గడుప్రొద్దు గలుగ నేతెంచుచు రా, వెంటఁ బడి పొడుచు గోవుల, జంటఁ జనకు క్రయ్యఁబడకు సందడి యగుచోన్. భోజరా. 6. 82.

2. వెంట, వెంబడి.

శా. ఘంటాకర్ణుఁడ నేను నాయనుజుఁ డీకాలాంతకుం డేము ముక్కంటిం గొల్తుము కిన్నరేశు పనికై కైలాస శైలంబునన్, జంట న్వచ్చిన సారమేయములు నీసైన్యంబులున్ మావె యే, వెంటం బోయితి మేమి కాఅడవిలోఁ వేఁటాడరే యెవ్వరున్. ఉ. హరి. 2. 140.

విశే. 1. జతయైనది, జోడైనది.

దండకము ... చెంగావి నుంజీరముం గొంగునన్ వింతగాఁ గ్రొత్తగా జంట ముత్తెంబులం గూర్చు చెల్వొప్ప నఖంబుల్ విలోకించువారల్ ... దశా. 4. 282.

వ. ... పంజరమ్మున రంజిలు క్రొంజిలుకల జిలిబిలి పలుకులఁ బోలుపగు లాంగడపు జంట బవంతి సింగారపు టపరంజి యిట్టికల మెట్టుకల నెట్టుకొను వాకిళుల ... ఇందు. 1. 17.

2. ద్విగుణితము. రెట్టి యగునది.

ఆ. ద్విగుణమున కభిఖ్యలగు నిబ్బ డిమ్మడి, జంట దంట దుగయ జమిలి రెట్టి, యినుమడి యన ... ఆం. సం. మాన. 42.

జంటాఱు – పండ్రెండు.

ఆ. చానలార యిపుడు జంటాఱు మేనులు, దాల్చి మిగుల సెగలఁ దలర నెండ, గాయ సాగె నేమి గాములఱేఁడు ... నీలా. 3. 35.

జంటైదు – పది.

సీ. జంటైదు తలల రాక్షసునిఁ గూల్చిన వాఁడు వాని తమ్మునిఁ బ్రోచు వలనువాఁడు. కృష్ణ. 1. 14.

జంటనలు హజ్జల మెకము – అష్టాపదము, శరభ మృగము.

వ. ... పర్వు లిడు జంటనలుహజ్జల మెకంబుల గానక ... దశా. 5. 115.

జ : జంట దంట చౌకముల పాళ్ల తెలిముద్ద, జంట పిట్ట, జంట ముక్కాలి, జంట మోముల వేలుపు, జంటించు మొ.

జంటదంట చౌకముల పాళ్ల తెలిముద్ద వి. (జంట – రెండు + దంట–రెండు + చౌకములు – నాలుగు - అనఁగా పదునాఱు కళలు గల + తెలిముద్ద – తెల్లని బింబము). చంద్రుఁడు. ఆం. సం. దేవ. 15.

జంట బాణము ఒక విధమైన బాణసంచు.

వ. ... చక్ర బాణంబులు, నాకాశ చక్రంబులు జంట బాణంబులు శతముఖ బాణంబులు మొదలయిన బాణవిద్యల వైఖరులు ... హంస. 3. 28.

జంటపిట్ట వి. (జంట + పిట్ట) చక్రవాకము.

గీ. జంటపిట్ట బటువు గువ్వ జక్కవ యనఁ, గోక నామంబు లగు ... సాం. ని. తిర్య. 78.

జంటముక్కాలి వి. (జంట + మూఁడు + కాలు + ఇ) షట్పదము, తుమ్మెద.

ఉ. కాలికిఁ గేలు సావి యుడిగంబున మ్రొక్కము రాచమిన్నయి, ల్లాలికి నాడె మైన జవరాలికి దోసపు వీరుతాల్పుపెన్, గాలికి జోగికూటువనిగాఁరపు డెందపుఁదమ్మి జంట ముక్కాలికి మేర మీఱెడు జగంబుల మేలికి నేలచూలికిన్. అచ్చ. రా. యు. 469.

జంటమోముల వేలుపు (ల్పు) వి. (√ జంట) ద్విముఖదేవత, అగ్నిదేవుఁడు.

గీ. జముని కంటెను జేజేల సామి కంటె, జంట మోముల వేలుపు కంటె నీళ్ల, ఱేని కంటెను లిబ్బుల ఱేని కంటె, మేటియే రాగవుఁడు నిన్ను మీఱి పోర. అచ్చ. రా. యు. 12.

ఇట్లే: జంట మోముల దంట, జంట మొగంబుల సామి.

వ. ... వేలుపు సామియో వెలుఁగుల దొరయో జంట మోముల దంటయో యిట్లుంటగాక మానిసులీ తేజు పూనుదురే యనం దగియె. అచ్చ. భా. 4. 61 పా.

సీ. జంట మొగంబుల సామి ముద్దులకుఱ్ఱ తల్లి గేస్తుఁడు సిగదాల్పుపువ్వు. రామ. 351.

జంటి – జంటీ. వి. (త. సండి) జరీపట్టె.

గీ. చాయ సూర్యపుటంపుఁ గుళ్లాయి పొసఁగ, జంటి యరచట్టపై నెఱిచలువ యొసఁగ. చంద్రా. 2. 36.

సీ. జంటముత్తెపుఁ గుట్టు జంటిరైకల నంటి బిగిగుబ్బ చన్నులు పిక్కటిల్ల. ఉ. రా. 6. 131.

జంటించు స. క్రి. (√ జంట) జోడించు, కూర్చు.

ఉదా : జంటించి మాటాడు (గ్రా.).

సీ. జీరాల జంటించి సికతాళి నెమ్మేన వైచుక నోవి
కల్ జూచువారు ... మల్లుపు. 2. 4. (తొడుగు—
అని తాత్పర్యము.)

జంటీ — జంటి. వి. సరిగపట్టె (శ. ర.).

సీ. అవిక కుట్టడపుఁ దోరపు నిగ్గు జంటీలఁ దనుల
తాద్యృతికిఁ గైదండ యొసఁగ. శుక. 1. 200.

జంత^1 వి. (కం. జంతె) 1. గయ్యాళి.

సీ. గట్టివా జంత ఊఁగ గయాళి యనఁగను
ధూర్త యోషాభిధ తోఁచుచుఁడు. ఆం. భా.
2. 117., సాం. ని. మాన. 5.

2. లంజె.

కం. కొంతయు వెఱవక వేలుపు, జంతలతో సీధు
పరవశ స్వాంతుఁడవై, యింతలు సేసితి ... సుద.
3. 114.

మ. విని యా జంత మహోభయంబునను నుర్వీ
నాథుతోఁ జెప్పి నె,ట్టన దిక్కెవ్వరో యింక నెట్టు
లని యేడ్వం గాంచి లాలించి యో,వనితా దిక్కుఁక
నేనె నీకుఁ దగ జీవం బిచ్చెదన్ నమ్ము ... ఉ.
హరిశ్చ. 4. 51, 54.

3. స్త్రీ.

కం. తన యాత్మకు వ్రేఁగాయెనె, తనయా యిపు
డెంత సేసె దైవమయో నిన్, దన యానిక నెటులఁ
దరిం, తనయాప్తిని నే నభాగ్యనగు జంత నయా.
సారంగ. 3. 101.

చం. కల కల నవ్వి పైఁట తొలఁగన్ దమిఁ
జేకొనఁ జేరునంతలోఁ, బలపల బీజపంక్తి గనుపట్టె
నొకించుక వ్రీలి దాడిమీ, ఫల మదె పక్వమై తొడిమఁ
బాసి యిలం బడె జంత గంటె నీ, పలుజిగిగుబ్బ
లుం గని త్రపన్ వడి నీ కటు మ్రొక్కె వైఖరిన్.
ఉ. హరిశ్చ. 3. 25.

విణ. 1. దుష్టురాలు; సాహసికురాలు.

కం. దక్కినదిం బలె మాయపు, మక్కువ శూర్ప
ణఖ మించు మచ్చికలకు రా, నక్కఱకు జంత
రక్కసి, ముక్కఱకున్ నోఁచకుండ ముక్కఱఁ
జేసెన్. రామా 5. 138.

మ. ... హో పాపాత్మకుం డెంత దు,ష్కృత కర్మం
బున కొగ్గె సిగ్గు కులముం జింతింపకే పుంశ్చలీ,
స్థితిచే నీ బలుజంత యెంత పనిఁ జేసె న్నమ్మరా
దెవ్వరిన్. శశాం. 4. 135.

చం. కట కట యింత పాతకము గన్నది గా
దనువార లిప్పు డా, కుటిలుని నాజ్ఞ సేయఁ దగుఁ
గొంచకయం చనువార లాపె దా, నెటువలె సమ్మ
తించె మది నీపని కం చనువార లింతు లిం,తటిబలు
జంతలా యనుచు నానను వ్రీలెడువార లై రటన్.
శశాం. 4. 150.

జంత మాటలు — మాయమాటలు.

ద్వి. జంత మాటలఁ జేయి చాఁచి వంచించి, బంతి
లేదంచును బాసలు చేసె. ద్వి. శ. సా. 3. 107
పా. 191 పం.

జంత^2 వి. కలుపు పోవునట్లు దున్ను పనిముట్టు.
(చూ. జంతపట్టు).
జ : జంతపట్టు.

జంతపట్టు అ. క్రి. (జంత^2 + పట్టు) కలుపు తెగి చక్కఁగా పండుటకై పైరు నడుమ దున్ను (శ. ర, బ్రౌ).

జంతిక వి. 1. భక్ష్య విశేషము, సారెసత్తు.

గీ. సారెసత్తు లనంగను జంతిక లన, యంత్రికలు
మీఱుచుండు శేషాహిభూష. ఆం. భా. 2. 255.

జంతికచుట్లు వి. బ. జంతికవలె చుట్టిన చుట్టు - భక్ష్య విశేషము. (జిలేబీ. బ్రౌ).

గీ. గారె లటిసెలు బొబ్బట్లు గరజెకాయ, లట్లు
బూరెలు జంతికచుట్లు మణుఁగుఁ, బూలు వెన్నప్ప
ములు జిటిబూరె లిడ్డె,నలు మనోహరములు వంట
చలిమిడియును. చెన్న. 4. 358.

2. జంతికల కఱ్ఱ, జంతికలు చేయు యంత్ర విశేషము.

మ. పొలఁతీ చూచితె తేఁటిఱెక్క రవగాడ్పుం
బోదలేఁ దాఁకుజో, కలచే జాఱు మెఱుంగుఁ
బుప్పొడుల రేకల్ మీఱె గుత్తంబులై, యలరుం
బెజ్జపు మ్రాని జంతికలఁ జెన్నారన్ వనీదేవతా,
కలకంఠీమణు లొత్తు నాత్తైలగతిన్ గన్విందుఁ
గావింపుచున్. చంద్రా. 4. 209.

జ : జంతికపుండు.

జంతికపుండు వి. (√జంతిక) అనేక రంధ్రములు గల వ్రణము, సెలకుఱుపు.

సీ... జంతికపుండు నాఁ జను[illegible]ననేక, రంధ్ర ప్రణాళిద ... ఆం. భా. 2. 130.

జంతుక సం. వి. ఆ. స్త్రీ. 1. లక్క. 2. నాడీహింగువు, ఒకవిధమగు ఇంగువ (రా. ని.). 3. కోరింద (వృ. వి.). (రా. ని.).

జంతుఘ్నము సం. వి. అ. పుం. – క్రిములను జంపునది - బీజపూరము, మాదిఫలము. న. 1. విడంగము, వాయువిళంగము (వృ. వి.). 2. ఇంగువ.

జంతుఘ్ని సం. వి. ఈ. స్త్రీ. వాయు విళంగము (వృ. వి.).

జంతునాశనము సం. వి. అ. న. ఇంగువ (రా. ని.).

జంతుపాదపము సం. వి. అ. పుం. కోశామ్రము, తుమ్మెద మామిడి (వృ. వి.).

జంతు ఫలము సం. వి. అ. పుం. ఉదుంబరము, మేడి (వృ. వి.).

జంతుమారి సం. వి. ఈ. స్త్రీ. - క్రిములను చంపునది- నింబూకము, మాదిఫలము (వృ. వి.). (కల్ప).

జంతుల సం. వి. ఆ. స్త్రీ. కాశతృణము, ఱెల్లు (వృ. వి.).

జంతువు సం. వి. ఉ. పుం. – జనన శీలము - ప్రాణి, చేతనము (మనుష్య మృగ పక్ష్యాది.).

(బ) జంతువులు, జంతువులు.

మ. .. మర్త్యులు నేలం జరియించుచోఁ బదములం ద్రొక్కంబడుం బెక్కు జంతులు హింసావిధి గాదనంగ వశమే దోషజ్ఞ యూహింపుమా. భార. అర. 5. 57., పండితా. దీక్షా. 36 పా.

జంతుహంత్రి సం. వి. ఈ. స్త్రీ. – కృములను చంపునది – వాయు విళంగము (వృ. వి.).

జంత్రగాఁడు విణ. (జంత్రము + కాఁడు)

1. యంత్రము నడపు వాఁడు.

వ. వినుము దేహధారి స్వతంత్రుండు గాఁడు జంత్రగాని చేతి జంత్రపు బొమ్మకైవడి నీశ్వర తంత్ర పరాధీనుండై సుఖ దుఃఖంబు లందు నర్తనంబులు సలుపు ... భాగ. 10 పూ. 1759., వేమన 2. 232.

2. వీణ, సారంగి మున్నగు గానసాధనములను వాయించువాఁడు.

సీ. ప్రోడయై నూఱు తంత్రుల వీణ వాయించు సరిలేని జగజెట్టి జంత్రగాఁడు ... గీ. ...నారదుండు ... వరాహ. 9. 26.

జంత్ర బొమ్మ వి. (జంత్రము + బొమ్మ.) జంత్రపు బొమ్మ, కీలుబొమ్మ.

ద్వి. ఈ పోటు వాటుల నిపు డిట్లు మమ్మఁ, బోరించితివి జంత్రబొమ్మ నాయక్క. ద్వి. హరిశ్చ. ఉ. 1199 పం.

(ఇట 'మాయలాఁడి' అని భావము.)

జంత్రము వి. (సం. యంత్రమ్. ప్రా. జంతో.)

1. యంత్రము, సుకరముగా పనిచేసికొనుట కుపయోగపడు సాధన విశేషము.

ఆ. అద్భుతంబుఁ జెంది యతఁడు చేజంత్రానఁ, జెఱకుఁ గోలలాడి చేసె రసము. హర. 1. 22.

(చేజంత్రము - చేతితో త్రిప్పెడి యంత్రము.)

2. మర.

వ. ... మచ్చెకంటులు కీ లెఱింగి జంత్రంబులు గదలించినన్. ... ఉ. రా. 6. 158.

ఉ. సౌరభ మొందు కాంచనపు జంత్రపుఁ బుత్రిక వాగ్విలాసము, ల్వారక నేర్చు రత్నపు సలాక. హంస. 1. 64., వసు. 6. 78.

3. కీలుబొమ్మ, మరబొమ్మ.

వ. ... చొంపగని తటిసి గండ గొడ్డండ్ల ఖండించినం గీలెడలిన జంత్రంబుల క్రియ నడుములు దెగియపర భాగంబు లున్నయట్ల యుండ నూర్ధ్వభాగంబులు జాటిన వంకలును ... కవిక. 2. 197.

4. వీణ, సారంగి మొ. గాన సాధనము.

సీ. రహి పుట్ట జంత్ర గాత్రముల ఱాల్ గరఁగించు విమల గాంధర్వంబు విద్యమాకు. మనుచ. 2. 43.

5. అద్భుత కర్మము.

కం. మంత్ర బలమొ మాయయొ యీ, తంత్రము సహజంబొ నీకుఁ దనయా విన నీ, జంత్రమునకు విస్మయ పర, తంత్రం బైనది మనంబు తథ్యము చెపుమా. నృసిం. 4. 123.

జ: జంత్రగాఁడు, జంత్ర బొమ్మ.

జందెపు వాటు వి. (జందెము + వాటు) 1. జందెము వలె వైచుట.

ఉ. గందపుఁ బూఁతఁ బోలు అవికం దగు గుబ్బల

మీటు హారపుం, జందెపువాటు మాటు బురుసాపని పయ్యెద నీటుఁ జాటు సేయం దగు మేల్మిసుం గమర. ... శుక. 2. 96.

2. జందెము వైచుట.

చం. ... అచ్చ గెంపురా సరిపెణ మేన నీటు గన జందెపువాటుగ వైచెనో యనన్. వాల్మీ. 2. 8. (జందెపువాటుగా :– జందెము వైచుకొన్నట్లు).

జందె(దియ)ము, జంద్యము – జన్నిదము. వి. (త. సంజం-ఇది "ముత్తెము, ముత్తియము, ముత్యము" వంటిది.) 1. యజ్ఞోపవీతము, బ్రహ్మసూత్రము.

సీ. కలదు లేదను వాదముల కోర్చి మీనుమీసము వంటి యొంటి జందెము మెఱవఁగ. పాండు. 3. 10.

కం. జందెముల బ్రాహ్మణత్వము, చందంబున బోయతనము శస్త్రాహతిఁ బొల్పొందఁగ రాచఱికము నీయం దొక్కటఁ దోఁచుచున్నయది తల పోయన్. దశకు. 3. 7.

ద్వి. జందియంబులును బుస్తకమును గోపి, చందనంబును జూచి చనదు సూ నమ్మ. ద్వి. హరిశ్చ. ఉ. 935. పం. (చి. ని. పా).

సీ. ... తాలి నాఁ బసిఁడి జంద్యములు మెఱయ. కాళిందీ కన్యా పరిణయము. 1. 38.

సీ. ... క్రమదాడి మాధవుఁడు జంద్యాల పెద్ద. రుక్మా. 5. 189.

సీ, ... నడుతల మెఱవ జంద్యంబులు ద్రెవ్వ ... నవ. 3. 150 పా.

2. బుజము మీఁదనుండి ఱొమ్మున కడ్డముగా నఱికిన నఱుకు.

ద్వి. జంద్యంబు పెట్టుగా జాఱిన తునుక. పల్నాటి వీర చరిత్ర (బ్రౌ).

పాఁప జందెముల మేటి–నాగ యజ్ఞోపవీతములు గల మేటి, విఘ్నేశ్వరుఁడు.

ఉ. మ్రొక్కు లొనర్తుఁ గేలుఁగవ మోడిచి చొక్కపుఁ గొక్కుజక్కిపై, నెక్కెడు బల్వజీరునకు ... ఉండ్రముల్, మెక్కెడు పాఁపజందెముల మేటికి బత్తిని మాటిమాటికిన్. నీలా. 1. 7.

జ : జందెపు వాటు.

జంపతులు సం. వి. ఇ. పుం. దంపతులు, ఆలుమగలు.

కం. ... నిగళిత, చరణము నొక హంస గనిరి జంపతులు కలన్. దశకు. 4. 66.

జంపము వి. అంకవన్నె తగిలించెడు దారము లోనగు నది.

సీ. ... ముత్తియంపు జంపములు చొక్కంపుఁ గెంపు, టంకవన్నెలు ... రసిక. 1. 85.

జంపాడు అ. క్రి. (జంపు + ఆడు)– జవ్వాడు (కదలు. అని. శ. ర. – 'ఊఁగు' అని బ్రౌ.).

ద్వి. చింపికుప్పసములు చెవిదోరములును, సంపుటంబులతోడ జంపాడు నొడలు. ద్వి. పరమ. 6. 458 పా. 4 పం.

జంపాల – ఉయ్యాల.

జంపాలలూఁగు– ఉయ్యాలలూఁగు; ఊఁగు.

సీ. మొలక కెంజడలలో మూఁడు త్రోవల యేఱు బాలేందు రేఖ జంపాలలూఁగ. చిత్రభా. 5. 104.

సీ. చన్నులు తలగడ సంచులవలె వెళ్ళి పయ్యెద మీఁద జంపాలలూఁగ. శుక. 3. 30.

కం. ... జోలల్వాడిరి. ... ఉయ్యాలో జంపాలో యనుచు నాలోలాక్షుల్. సారంగ. 1. 48.

జంపాలు వి. జోలపాట. (శ. ర.).

జంపు వి. (క. జంపు) 1. ఆలస్యము, విలంబము, జాగు.

కం. మీవా రెఱుఁగుట యెన్నఁడు, గావించుట యెన్నఁ డింకఁ గల్యాణంబున్, నీ వేల జంపు నడపెదు, రావే మారాడ కిందు రాకేందుముఖీ. విజ. వి. 2. 189.. ఆం. భా. 3. 63.

మ. అనుచుం బ్రాణవయస్య తెల్పి తన కా యబ్జాక్షి క్రేగంటి కెంపును జంపుం దలవంపులో నుచు కరింపున్ మాటపైఁ గంటగింపును ... చంద్రా. 5. 152.

2. శాసనము, ఆజ్ఞ.

మ. ... వరంబుల్ పెక్కు లిక్కంజసంభవుచేఁ గాంచి నిజాజ్ఞలోన మెలఁగన్ మమ్మున్నియోగించి యీ, భువన క్రోడములోన దండుగయు జంపుం జెల్ల వర్తిల్లెడున్. చం. రా. 2. 24.

శ్లో. అంభోజసంభవ మముం బహుభి స్తపోభి రారాధయ న్వర మవాప పరై ర్దురాపమ్, తస్మా

దశేషభువనం నిజశాసనస్య లక్షీకరోతి రజనీచర చక్రవర్తీ. సం. చం. రా. బాల. 21.

3. (ముత్యములు మొ. వాని) జల్లి, జాలరు.

గీ. కెంపు విడికెంపు జంపున సొంపు నింపు, జాతి మగఱాతి తొట్ల హర్షమునఁ బెట్టి,రమణ దాదులు పెనుప నా రాచపట్టి. చంద్రా. 2. 3.

సీ. జగజంపనంగను జల్లి నా జంపన ఝల్లరీ నామమై యుల్లసిల్లు. ఆం. భా. 2. 193.

4. సముదాయము, సమూహము.

గీ. ... జంపు నాఁ బొల్చి యుండు, సముదయాలస్య ఝల్లరీ సంజ్ఞలగుచు. ఆం. భా. 3. 63.

సీ. ... జలగజంపులు జోగి జంగకోలము,లు ... హర. 2. 51.

౫. కొనచెవిని ధరించెడు భూషా విశేషము (శ. ర.).

విణ. 1. ఆలస్యము చేయునది. విలంబకారి.

ఉ. ఈ కలహంసయాన నను నెక్కడి కెక్కడ నుండి తెచ్చె నా,హా కడుదూర మిప్పు డని యక్కునఁ జేర్పక జంపు మాటలన్, వ్యాకులపెట్టు చేల విరహాంబుధి ముంపక పోదు నన్ జల,జే కద నీకు మంచి దిఁక నీఁతకు మిక్కిలి లోఁతు గల్గునే. విజ. వి. 1. 102.

2. స్నిగ్ధము, నున్ననిది.

సీ. ... జంపులై జాలు నీ కురులకు సామ్యమో బిరుసైన చామరములు. కలు. శ. 27.

జంపారు – సన్నమగు.

కం. కెంపారెడు నధరంబును, జంపారెడు నడుము సతికి శంపారుచులన్, సొంపారు మోముఁ గన్నులుఁ, బెంపారుచు నొప్పు గొప్ప పిఱుఁదును గుచముల్. భాగ. 8. 267.

బ: జంపాడు.

జెంపె వి. (సం. ఝుంపా) - సంగీ – తాళ భేదము.

సీ. చాముండి యొనరించు జంపెతాళమునకు భృంగీశ్వరుం డాడెఁ బేరణంబు. కాశీ. 4. 296.

చం. అరుదుగ వాద్యవిద్య బిరుదందిన వాయిదకారులు. ... నియతావధానులై, సరి వినిపించి రుక్తగతి జంపె ధ్రువాద్యట ముఖ్య తాళముల్. వైజ. 1. 123., ధనా. 2. 42.

జంబాలము సం. వి. అ. పుం. న. 1. అడుసు. 2. పాఁచి ఒక విధమగు నాఁచు. (వృ. వి.). (కే. ని.). 3. కేతకి, మొగలి. (వృ. వి.).

జంబాలిని సం. వి. ఈ. స్త్రీ. – అడుసు గలది – నది, ఏఱు.

జంబిరము సం. – జంబీరము (వాచ; కల్ప; విల్యమ్సు).

జంబీరము సం. వి. అ. పుం. 1. నిమ్మ (వృ. వి.). 2. మరువకము, మరువము (వృ. వి.). 3. అర్జకము, తెల్లగగ్గెర (వృ. వి.).

జెంబు-జెమ్ము. వి. (క. త. జంబు) 1. తృణవిశేషము.

గీ. జంబు నూదర తుంగ పెన్జంబు పెద్ద, తుంగ ... హంస. 5. 44.

2. (సం. జంబూః.) జంబువు. నేరేడు (వృ. వి.) (చూ. జంబేఱు.). 3. శమీవృక్షము, జమ్మి. (వృ. వి.).

గీ. జమ్మి జంబన శమి యగు ... సాం. ని. స్థా. 57.

జ : జంబుగూండ, జంబేఱు.

జంబు (బూ)కము సం. వి. అ. పుం. 1. ఫేరవము, నక్క. 2. జంబువు, నేరేడు (వృ. వి.). 3. శ్యోనాకము, దుండిగము (వృ. వి.).

జెంబుకాణము–జెముకాణము. (కంబళము, తివాసి).

గీ. జముకాణము తివాసి జంబుకాణ మనఁగఁ గంబళాఖ్యలగు. ... సాం. ని. స్థా. 67.

జెంబుఖానము - జెముకాణము.

ఉ. రాలిన పండుటాకులు ధరం గనుపట్టెను దట్టమై మధు, శ్రీలలనాధినాథునకుఁ జిత్రముగా వనదేవతల్ హరి, ద్రాలసమానవర్ణముల రంజిలు పట్టపటంబు జంబుఖా,నా లటు నిల్పిరో యన దినంబును సర్వ వనాంతరంబులన్. ఇందు. 2. 36.

జంబుకుఁడు సం. వి. అ. పుం. 1. వరుణ దేవుఁడు (కే. ని.). 2. నీచ మనుష్యుఁడు (విల్యమ్సు).

జెంబుగూడ - జెమ్ముగూడ వి. (జంబు + గూడ) జమ్ముతో నల్లినగూడ.

(వర్షాకాల వర్ణనము.) గీ. ... ముదురు జంబు గూడలఁ బయి ధరించి ... అధ్వగులు త్రోవనడచి

రవుడు. చంద్ర. 5. 39.

జంబువు సం. వి. **ఈ**. స్త్రీ. 1. నేరేడుచెట్టు. 2. నేరేడు దీవి. 3. జంబూనది, జమ్మేఱు. 4. నేరేడు పండు. **ఉ**. న. నేరేడు పండు.

జంబూ ఖండము సం. – జంబూ ద్వీపము.

జంబూద్వీపము సం. వి. అ. పుం. న. భూమియందలి సప్త ద్వీపములలో నొకటి.

జంబూనది సం. వి. ఈ, స్త్రీ. జంబూద్వీప మందలి యొక నది, జమ్మేఱు.

జంబూల మాలిక సం. వి. ఆ. స్త్రీ. 1. వివాహము, పెండ్లి (వై. ని.). 2. వధూవర పక్షముల వారి పరస్పర పరిహాస వచనము (వాచ).

జంబూలము సం. వి. అ. పుం, 1. జంబూ వృక్షము. 2. కేతకి, మొగలి (వృ. వి.). (మే. ని.). న. వధూవర పక్షముల వారి పరస్పర పరిహాస వచనము.

జంబూవనము సం. వి. అ. పుం. శ్వేతజప, తెల్లదాసనము (వృ. వి.). (వాచ).

జంబేఱు వి. **ఔ**. (జంబు + ఏఱు) జంబూనది, నేరేటేఱు.

వ. ... ఉద్దండ తనుచ్ఛాయా కలాపంబు జంబేటి జంబాల కదంబకంబు డంబు విడంబింప ...మనుచ 5. 71.

వ. ... పల్లవపాణి బాణచంద్ర విద్యేశ్వరు లభద్ర విద్రావణులు కర్ణమోటీ వికటాదేవి జంబేటి కాలువ గౌరి వీరేశ్వరుండు వారణాసీ పంచముద్ర మహాపీఠ పట్టాభిషిక్తుండు. ... కాశీ. 7. 201.

జంభ సం. వి. ఆ. స్త్రీ. ఆవులింత (కే. ని.).

జంభకము సం. విశే. (అ. భికా. అ.) 1. భక్షకము, తినునది. 2. ఆవులించునది. వి. అ. పుం. నిమ్మ (వృ. వి.).

జంభభేది సం. వి. న్. పుం. జంభాసురుని భేదించిన వాఁడు - ఇంద్రుఁడు (ఇట్లే: జంభారాతి మొ.).

జంభము సం. వి. అ. పుం. 1. నిమ్మ (వృ. వి.). 2. దంష్ట్రా పార్శ్వస్థ దంతము, కోఱకు ప్రక్కనుండు పల్లు; దంతము, పల్లు. 3. భక్షణము, తిండి. 4. అంశము, పాలు. 5. తూణము, అమ్ములపొది. 6. హనువు, చెక్కిలి మీఁదిభాగము. 7. భక్ష్యము. 8. దంభము; దంభోక్తి.

జంభములు గొట్టుకొనుట – బడాయి చెప్పుకొనుట.

కం. ఓంభూలు చేసికొంచును, జంభంబులు గొట్టుకొంచు జడమతి నశుభా,రంభము లరయుచుఁ దిరిగెడి, దంభపు విప్రునకు నీకుఁ దగ దది చనుమా. చంద్ర. వి. 3. 43.

జంభర(ల)ము సం. వి. అ. పుం. జంబీరము, నిమ్మ (వృ. వి.).

జంభారి సం. వి. ఇ. పుం. 1. ఇంద్రుఁడు. 2. వజ్రాయుధము (త్రి. ని.). 3. అగ్ని (వాచ., కల్ప., విల్యమ్సు).

జంభి సం. విశే. (న్. నీ. న్.) ఆవులించువాడు. వి. న్. పుం. నిమ్మ (వృ. వి.), (వాచ.).

జంభీరము సం. వి. అ. పుం. 1. నిమ్మ (వృ. వి.). 2. మరువకము, మరువము (వృ. వి).

జంభుడు సం. వి. అ. పుం. 1. ఒకానొక దైత్యుఁడు. (వీఁడు మహిషాసురుని తండ్రి, ఇంద్రునిచేత హతుఁడయ్యెను). 2. రావణుని అనుచరులలో నొకఁడు.

జకుటము సం. వి. అ. పుం. 1. మలయపర్వతము. కుక్క. న. 1. వార్తాకపుష్పము, వంగపువ్వు. (మే. ని.). 2. జత, కవ (ఆ. ని.).

జక్కర వి. నది, ఏఱు; ప్రవాహము.

సీ. ఆముచేనుఁగుమోముసామి ముద్దులపట్టి జక్కర విరిబోఁడి సవతిమిన్న. రసిక. 1. 2.

సీ. కటివేల్పు చూడ్కి జక్కర లుబ్బిపాఱక బలుగ్రచ్చుఁ బైరులు పండగలవె. నీలా. 1. 103.

సీ. ప్రోదిక ప్రపనంటి బోదెచాలుపు మ్రోలఁ బొరలు పూఁదేనె జక్కరల పజ్జ. రసిక. 3. 3.

వేలుపు జక్కర - సురనది, గంగ.

కం. జక్కులదొర చెలికానికిఁ, గొకుఱపలుమా జోదు నయ్యెకుం జొక్కపు లేఁ,జుక్కలచేనిని వేలుపు, జక్కర నొదలను దాల్చు జగవేల్పునకున్. అచ్చ. రా. బాల. పీఠి. 21,

జక్కరలఱేఁడు — సరిత్పతి, సముద్రుఁడు.

గీ. మునిఁగిపోవుట గని డెందమున నొకింత, నంది యం బూనుచో రాచచందమామ, కడకుఁ గ్రమ్మఱ వచ్చి జక్కరలఱేఁడు, వెఁవు దైవాఱ నిట్లని విన్నవించె అచ్చ. రా. యు. 82.

ఇట్లే: జక్కరరాయఁడు.

ౙక్కలించు స. క్రి. (అప్ర. శ. ర.) గేలిసేయు.

జ: జక్కలింపు.

ౙక్కలింపు వి. (√ౙక్కలించు) గేలిసేయుట, పరిహసించుట (బ్రౌ.).

ౙక్కవ — ౙక్కువ వి. (సం. చక్రవాకః. ప్రా. చక్కవాఅ.) కోకము, చక్రవాకపక్షి.

కం. కవ వాసిన కతమున జక్కవ లంతను విరహదాహకలితమనములం, బవలింటి కూర్మి తలఁచుచుఁ, బొవులుచుఁ గాసారకూల భూముల నుండెన్. భా. రా. యు. 2640.

కం. కొండల మెండును మారెటి, పండుల పోయగము జక్కవలకూడిక పూఁ, బెండుల పసయును బంగరు, కుండల మెఱుఁగు న్వేలందిగుబ్బం కడఁగున్. నీలా. 2. 24.

సీ. ... జక్కవ యనఁ గోక మలరును ... ఆం. భా. 2. 94.

జ: జక్కవ కవవిప్పు, జక్కవచంటి, జక్కవచెలి, జక్కవలగొంగ, జక్కవలఱేఁడు.

ౙక్కవకవవిప్పు వి. (√ జక్కవ) చంద్రుఁడు. ఆం. సం. దేవ. 15.

ౙక్కవచంటి విశే. (√జక్కవ) చక్రవాకములవంటి స్తనములు గలది (స్త్రీ). వి. స్త్రీ.

గీ. కంతుపట్టపుదంతి చేమంతిబంతి, కలికి జక్కవ చంటి యీ కలువకంటి. ఘటికా. 2. 86.

సీ. చాయ జక్కవచంటి సాహేబు పాపని తురికి మానిక మగు దుంత యొకటి. ప్రబంధ. 162.

ౙక్కవ చెలి వి. (జక్కవ+చెలి) సూర్యుఁడు.

ఆ. పెక్కుదివియ లున్న జక్కవచెలి యున్న, రిక్కరాయఁ డున్నఁ జుక్క లున్నఁ, జిన్నిలేడి చూడ్కి చేడియ నెడఁబాయు, నప్పు డంధకార మయ్యె జగము. భర్తృ. 2. 14.

జక్కవలగొంగ వి. (జక్కవలు+గొంగ) చంద్రుఁడు.

సీ. ... కలువలవిందు జక్కవలగొంగ. నైష. 8. 201.

ఇట్లే : జక్కవలసూడు.

గీ. బారి సమరిన నిలువక పాఱి వార, లివము మేపరి కొలపు జక్కవలసూడు, మఱువు సేరి ... అచ్చ. రా. యు. 311.

ౙక్కవల ఱేఁడు వి. (ౙక్కవలు+ఱేఁడు) సూర్యుఁడు.

సీ. మువ్వేలుపుల యిక్క మ్రొక్కులదేవర గాముల ఱేఁడు జక్కవలఱేఁడు. ఆం. సం. దేవ. 16.

ౙక్కి¹ వి. గుఱ్ఱము, వాహము.

కం. ఎక్కుడు మెకములఁ దేరులు, జక్కిపదువు లందలములఁ జాలుపు లగుచున్, గ్రిక్కిఱిసి లెక్కలకుఁ గడు, మిక్కుటమై యెల్లకడల మెఱసెం బ్రోలన్. అచ్చ. రా. బాల. 163., ఆం. భా. 2. 196.

ఉ. ... చొక్కపుఁ గొక్కి జక్కిపై, నెక్కుడు బల్వజీరునకు ... నీలా. 1. 7.

ఉ. ... చక్కెరవింటిజోదు నెకసక్కెములాడఁగఁ జాలు పక్కిరా, జక్కి వజీరు చెల్వు చెవిఁ జక్కఁగ నాటిన నాఁటనుండి ... నీలా. 2. 97.

జ : జక్కిదాయ, జక్కిమోర.

ౙక్కి² వి. తిరుగలి.

గీ. కడపమీఁదను మఱి సన్నెకంటిమీఁద, జక్కిమీఁదను గూర్చుండ జాడ గాదు. కాశీ. 2. 74.

శ్లో. న యంత్రకే న దేహళ్యాం సతీ చోపవిశే త్క్వచిత్. సం. కాశీ. (శ. ర.).

ౙక్కించు అ. క్రి. కట్టుపడు.

ఉదా: అప్పుడు చేయ నన్నాఁడు, ఇప్పుడు జక్కించుచు చేసి పోయినాఁడు (బ్రౌ. శ. ర.).

జక్కిణి¹ — ౙక్కిణి. వి. 1. నాట్యభేదము.

గీ. జక్కిణి నటించినను మెచ్చి శంభుఁ డిచ్చె, మానిత విమాన మొక్కటి వానరేంద్ర. సమీర. 3. 217.

సీ. నాట్యభేదంబుల నామము ల్దనరు జక్కిణి గుజరాతి పేరణి లనంగ. ఆం. భా. 1. 130.

చం. అణునిభమధ్య లాక్రియలు నా పరిభాషలు నొప్పఁ జిందు జక్కిణి కొరవంజి వేషములఁ గేళిక

సల్పిరి దేవతానటీమణులకు బొమ్మవెట్టు క్రియ... రామా. 2. 131. (చి. ని. పా.).

2. (సంగీ.) వర్ణవిశేషము, ఒక విధమైన పాట.

సీ. గీతంబు దరువు జక్కిణి చిందు మొదలుగా నొక్కొక్క వర్ణంబు నుగ్గడించి ..., గీ. వేణు నాదంబు మొరయించె రాణ మెఱయ, మదన గోపాలమూర్తి యమ్మాధవుండు. వి. పు. 7. 277.

జ : జక్కిణిగొను.

జక్కిణి² వి. (సం. యక్షిణీ. ప్రా. జక్ఖిణి) జాతివిశేషము (శ. ర.).

జక్కిణిగొను అ. క్రి. (జక్కిణి¹ + కొను) నాట్యము చేయు, నృత్యముచేయు.

ఉ. చొక్కపుఁ బంజు కమ్మలరుచుల్ మెఱుఁగెక్కిన చెక్కు జాళువా,నక్కుల చక్కి జక్కిణిగొనం బిగి గుబ్బలు పిక్కటిల్లఁగాఁ, జుక్కల రాచడాలు తెలిచూపులు త్రొక్కని చోట్లు త్రొక్కనా, చక్కెరబొమ్మ యమ్మహిపచంద్రుని చక్కటి కేఁగి గ్రక్కునన్. కువల. 2. 92.

జక్కిణీ — జక్కిణి¹. వి. నాట్య భేదము.

గీ. పెక్కు వగ జక్కిణీ కొప్పు ద్రొక్కి నొక్క. చక్కని మిటారి నరపతుల్ చొక్కి చూడ. దశా. 7. 1. 287.

సీ. నెఱపు చున్నది జక్కిణీలయల్ హొయలుగా శశిరేఖ నాటకశాలలోన. కవిరా. 3. 88.

జక్కిదాయ వి. (జక్కి¹ + దాయ) వాహరిపువు, మహిషము.

ఆ. అంతఁ బోడుపుఁదిప్ప నెంతయుఁ గడఁకతో, జక్కిదాయ పడగ సామియబ్బ, పొడముటయును. ... అచ్చ. రా. యు. 165.

(జక్కిదాయ పడగసామి — యముఁడు.).

జక్కిని (సం. యక్షిణీ. ప్రా. జక్ఖిణి. చూ. జక్కినీఁడు) 1. కుబేరుని భార్య (శ. ర.). 2. లోకాంతరమున దేవతాత్వము పొందిన ముత్తైదువ, మృత సువాసిని.

సీ. మృత చిరంటికి నాఖ్య లెసఁగుఁ బేరంటాలు నాఁగను జక్కిని నా ధరిత్రి. ఆం. సం. మాన. 4.

జ : జక్కినీఁడు.

జక్కినీఁడు వి. (జక్కిని + ఈఁడు) కుబేరుఁడు (శ. ర.).

జక్కిమోర వి. (జక్కి¹ + మోర). దేవయోని విశేషము, అశ్వముఖుఁడు.

ఉ. వీనులకంటి తొయ్యలియొ వేల్పు వెలందియొ జక్కిమోరలేఁ, జానయొ పక్కిరాచెలియొ జక్కుల వంగడపుం బడంతియో. ... అచ్చ. రా. బాల. 144.

జక్కుదంటు వి. (జక్కులు + దంట - ఇట లడాగమలోపము) యక్షులలో దిట్ట, కుబేరుఁడు.

కం. ఎప్పుడు తగవుం గలిమిం, దప్పని యిక్కొండ జక్కుదంటకు నరుదై, చొప్పడు రొక్కము నెక్కొన, నొప్పెడు జగములకు రెంటి కొక జగమిదియా. అచ్చ. భా. 2. 26 పొ.

జక్కుల బోనంబులు వి. బ. (జక్కులవాండ్ర భోజనములు) మిథ్యా భోజనములు, హుళిక్కి తిండ్లు (శూద్రులు వివాహోద్యుత్సవములందు వట్టి ఐరేని కుండలు తలమీఁదఁ బెట్టికొని 'బోనాలు బోనాలు' అని పల్కుదురు).

కం. బోనంబు ప్రజకు జక్కుల, బోనంబులై యయ్యెఁ బ్రొయ్యి పొగయమి వృష్టిన్. ఆము. 4. 126.

జక్కుల ఱేఁడు వి. (జక్కులు + ఱేఁడు). యక్షేశుఁడు, కుబేరుఁడు.

చం. తొలికడ రాయఁ డగ్గియును దుంతసిడంబు మగండు సోఁకుమూఁ, కల యొడయండు నీళ్ల దొర గాడుపు జక్కులఱేఁడుఁ జిల్వ సొ,మ్ముల యొకిమీఁడు నాల్గు బుజముల్ గల వేలుపుఁ దమ్మిచూలియున్, గొలువఁగ వెండికొండపయిఁ గూర్మిఁ జెలంగు కడింది దయ్యమా. అచ్చ. రా. అర. 126., ఆం. భా. 1. 51.

ఇట్లే : — జక్కుల దొర. అచ్చ. రా. బాల. 21.

„ జక్కుల గమికాఁడు. యయా. 3. 93.

జక్కులీఁడు వి. (జక్కులు + ఈఁడు) జక్కుల జాతి వాఁడు.

చం. సమద మయూరికా గణము శంబరవైరి సివంబు లాడఁగా, సమయపు జక్కులీఁడు హారి

చాపపు గోణముఁ దాల్చి మబ్బు జొంపము లను బెట్టిదంపు టురుము లొమ్మరయించుచు మ్రోల నిల్చెఁ ప్రాథమిక పయః కణార్ద్రి వసుధాతల విస్ఫుర దూష్మ ధూపముల్. చంద్ర. 5. 31.

జక్కులు వి. బ. (సం. యక్షః. ప్రా. జక్ఖో)
1. యక్షులు.
మ. అలివేణీ పదిలోపలం బదునొకండై యుండెనో లేదో జక్కుల రేరాయల పట్టి యంతటనె నీకున్ వాఁడు నిక్కంబుగాఁ, జెలువుండే కద...ఉ. రా. 4. 215.

గీ. కులుకుఁ బాయంపు ముద్దుల గుమ్మ గలుగు,
సొగసుకానికిఁ దెఱగంటి చిగురుఁబోండ్లుఁ,
బులుఁగు రాచేడియలును జక్కుల వెలందు, కలును
వీనులకంటి చెల్వలు నిఁకేల. నీలా. 2. 37.

వ. ... తేఁటి జక్కులవారి యాలాపంబులకు ... కువల. 3. 131.

2. కామేశ్వరిని గొలుచు మాంత్రికులగు నొకజాతి వారు (బ్రౌ. కామేశ్వరిని గొలిచెడి యొక జాతి వారు. శ. ర.).
జ : జక్కుదంట, జక్కుల బోనంబులు. జక్కుల ఱేఁడు, జక్కులీఁడు.

జక్కువ — జెక్కువ. వి. కోకము, చక్రవాక పక్షి.
సీ. వలిజక్కువల పెక్కువలు దక్కువగ నిక్కుచను దోయి కొక వింతచాయ దోఁచె. పారి. 1. 56.
కం. ఎక్కువలగు మక్కువలను, జక్కువలను బోలి యట్లు సరసత నెలనాళ్లిక్కువలఁ గలసి యుండఁగ, నక్కువలయగంధి గర్భమయ్యెడఁ దాల్చెన్. అని. 3. 99. (శ. ర. పా)., విక్ర. 3. 39.
జ : జక్కువల యంటు.

జక్కువల యంటు వి. (జక్కువలు + అంటు) చక్రవాక పక్షులను జేర్చునది, సూర్యుఁడు.
గీ. జక్కువలయంటు మ్రొక్కులఁ జొక్కు సామి. సాం. ని. దేవ. 9.

జక్కొను అ. క్రి. లభించు. దొరకు (చి. ని.).
ద్వి. మహనీయ కీర్తి సన్మార్గానువర్తి, పల మెఁడు మహిసాక్షి ప్రతిదివసంబు, మలహరునకుఁ ద్రిసంధ్యల సమర్పింప, నొక్కనాఁ డెట్టును జక్కొనకున్న, గ్రక్కునఁ దనమేని కండలు కోసి. పండితా. పురా. 135 పా.
జ : జక్కొల్పు.

జక్కొల్పు(లుపు) స. క్రి. (√జక్కొను) 1. కావించు, చేయు.
ద్వి. జంగమారాధనల్ జక్కొల్పి నిత్యలింగార్చనములు సల్లీలఁ గావింప. పండితా. పర్వ. 359 పా.
2. ఉపయోగ పఱుచు, వినియోగించు.
ద్వి.... ధరణి, పాలుఁడు మును పెక్కుపాయంబులందు, జక్కొల్పఁ జాలక సంచలింపంగ. బస. పు. 4. 887 పం.
3. సవరించు, చక్కఁబఱుచు.
(కుక్కుట వర్ణనము) ద్వి. ముక్కున నీఁకెలు జక్కొల్పి కడుపు, వెక్కించి మెడ సాఁచి నిక్కి మిన్నూచి. పండితా. పురా. 88 పా.

జక్షణము సం. వి. అ. న. భక్షణము, తినుట; నశింపఁజేయుట (విల్యమ్సు).

జక్షించు సం. స. క్రి. భక్షించు.
గీ. అపుడు పరమేష్ఠి జక్షింతు మని పలికిన, జంతువుల యక్షు లగుచుఁ బ్రశస్తిఁ జెందుఁ, డనియె ... ఉ. రా. 1. 246.

జగ^{1} — జెగా^{1} జోగా. విణ. (సం. జగత్. క. జగ.)
పెద్దది, గొప్పది; ప్రశస్తమైనది.
జగమగఁడు - గొప్ప శూరుఁడు.
గీ. జగము లన్నియు గెలిచిన జగమగండు, రావణుం డొప్పు నెనలేని ఠీవితోడ. అచ్చ. రా. యు. 68.
జగదొంగ — గొప్పదొంగ.
కం. ఈ జటలీ కృష్ణాజిన, మీజపమాలికయుఁ గాంతి యెట్లు గలిగెనో, యీ జగదొంగకు నోహో, శ్రీజానిస్మరణ మహిమ చెప్పన్ వశమే. వాల్మీ. 3. 147. (గజదొంగ — యనునది. వాడుకను బట్టి బ్రౌ. గ్రహించెను.)
జగపావురము — ప్రశస్తమైన పావురము.
ద్వి. జగ మెల్లఁజూడ నా జగపావురాయి, యెగసి మా పినతల్లి యింటిపై వ్రాలె. ద్వి. శ. సా. 2. 95 పా. 5 పం.
జగపీఁట — పెద్దపీఁట. బహు. 5. 179.

జగడంబు – ప్రశస్తమైన కాంతి. వసు. 3. 46.

జగబంటు – గొప్ప భటుఁడు. అచ్చ. రా. యు. 122.

జ : జగజెట్టి. జగజోలి.

జగ² – జేగా². వి. (క. జగ) కాంతి.

సీ. కుందనపుఁ బసిండి కుళ్లాయి జగలపైఁ జౌకట్ల నిగనిగల్ చౌకళింప. విజ. వి. పీఠి. 36.

జగచ్చక్షువు సం. వి. స్. పుం. సూర్యుఁడు. జగము కన్ను.

జగజంపు వి. (క. జగజమ్ము)–ముత్యములు మున్నగువాని – జాలరు, జల్లి.

సీ. జగజం పనంగను జల్లి నా జంపన ఝల్లరీ నామమై యుల్లసిల్లు. ఆం. భా. 2. 193.

వ... తారకంబులు జగజంపుగా శతపత్త్ర శత్రుండాతపత్త్రత యంగీకరింప ... ఆము. 6. 130., కాశీ. 4. 195.

విశ. అధికము, పెద్దది.

సీ. వలిపంపుఁ గుసుమపూవన్నె చేల మెఱుంగు జగజంపు సంజ కెంజాయ గాఁగ. దశా. 3. 28.

గీ. కళుకు మెయిచాయ లుభయ భాగముల యందుఁ, జిలికి జగజంపు జల్లుల చెలువు నింప. దశా. 2. 66.

జగజెట్టి వి. (జగ¹ + జెట్టి) 1. గొప్పమల్లుఁడు.

సీ. వ్రేల్మిడిఁ జాణూరు విఱిచి లోకముల మెచ్చించిన యా జగజెట్టి యితఁడె, భార. ఉద్యో. 3. 175., ద్వి. పరమ. 3. 204 పా.

2. ఒంటిగాఁడు, అడవిపంది.

సీ. వలఁ దట్టి చనుగట్టి వగచుట్ట నరికట్టి జగజెట్టిఁ బడఁగొట్టి చనియె నొకఁడు. రా. వి. 3. 64.

విశ. శ్రేష్ఠుఁడు.

కం. ఇట్టి మహిమములు గల జగ. జెట్టికి నర్థార్థిలోక చింతామణికి ... భీమ. 1. 81.

వ. ... పారణకుం బోవ సమకట్టి మణికుట్టిమస్థలంబున నడుగు వెట్టు సమయంబున నెట్టఁబడి యుదరశూలంబు పుట్టి జగజెట్టి వైద్యుల చేత భేద్యంబు గాక మిగుల నుద్రేకించిన ... వరాహ. 2. 65., హర. పీఠి. 17.

జగజోలి విశ. (జగ¹ + జోలి) మిక్కిలి మోసగాఁడు (చి. ని.).

ద్వి. చాలుఁ జాలును వట్టి జగజోలిమాట, చాలింపుమా యిట్టి జాడ లేమిటికి, రం. రా. అయో. 94 పా. 29 పం.

ద్వి. ... జగజోలి మాటలు మాని. ద్వి. పరమ. 4. 306 పా. (జగజోగ మాటలు. ముద్రి.)

వి. 1. తగులాటము.

కం. మగవారి నమ్మవచ్చునె, యగపడి తమకార్యమైన యందాఁక విరాళి గదింతు, రంత నెక్కడి, జగజోలి యటంచు నెరసి చనఁ జూతురుగా. శుక. 3. 127.

2. అల్లరి.

ద్వి. ఫలము వారలో కాక పనిమాలినట్టి, చలము వారలో వట్టి జగజోలి యేల. ద్వి. పరమ. 7. 545 పా.

జగజ్జ్యోతి – జగతీ జ్యోతి.

వ. ...జగజ్జ్యోతి దీపజాలంబుల మధ్య ధూప కుండికాంగారంబుల ... ఆము. 4 35.

జగడగొండి విశ. (జగడము + గొండి) కలహశీలురాలు; కలహశీలుఁడు (శ. ర.).

జగడమాడు అ. క్రి. (జగడము + ఆడు. క. జగళాడు) కలహించు (శ. ర. బ్రౌ.).

జగడము వి. (క. జగళ) 1. యుద్ధము, పోరు.

చం. పొలుపుగఁ గొండకట్టెలకుఁ బోయెడివాని విధంబు దోఁప గొడ్డలి యిది యేమి దీన జగడం బొనరింపఁగ వచ్చితే బళా,బళ ...దశా. 6. 119., ఆం. భా. 2. 222.

2. తగవు, వాదు.

కం. నటనాహంకృతిఁ దమలోఁ, జిటిపొటి జగడంబు లూర్వశీరంభలకుం, బొటమిన మే తేర్పఱుపఁగ, నిట నిను రప్పించె నిర్జరేశ్వరుఁ డధిపా. విక్ర. 2. 87., శుక. 2. 337.

మ. జగడం బత్యధికంబుగాఁ దొడఁగుటన్ శాంతంబు గావింప రాక గుముల్ గుండి ఢణంబు చేసిరి వడంకన్ మూఁడు లోకంబులున్. వరాహ. 7. 31.

నెయ్యపు జగడము – ప్రణయకలహము, పొల యలుక.

మ. జగతీనాథవతంస మానత శిరస్సమ్మేళనన్ నెయ్యపున్, జగడంబుల్ ప్రియ మొప్ప మాన్పెడు తఱిన్. ... మనుచ. 5. 93.

జగడాల మునిఱేఁడు – నారద మహాముని.

సీ. జగడాల మునిఱేని జిగిఁ గేరి వినువాఁక చాయల నిటునటుఁ బాయఁ ద్రోచి. రామ. 371.

జగడంపుఁగూటి తపసి – కలహాశన ముని, నారదుఁడు. అచ్చ. రా యు. 154.

జ : జగడగొండి, జగడమాడు, జగడాలమారి, జగడించు.

జగడాలమారి విణ. (జగడాలు + మారి) జగడగొండి (శ. ర.).

జగడించు అ. క్రి. (√జగడము.) జగడమాడు, కలహించు.

చం. దిన మొక కూర గాని మఱి తేకుఁడు శాకములంచుఁ బల్కు వం,డిన పలుగూరఁ గాంచి జగడింపఁగఁ జొచ్చు ... బహు. 5. 7.

కం. తెగ దిప్పుడు మూన్నెలలకుఁ, దగవడుగఁగ రండు తీర్చెదను బొండు వృథా, జగడింపకుఁడు ...జై. భా. 8. 209.

వ. ... పగడంబులతో జగడింపఁ జాలు కిసలయ తుల్యంబు లగు కరాంగుళంబుల ... సురా. 41. (ఇట ఔపమ్యవాచకము).

ద్వి. జగడించు నిగమంపు సారమేయము లు,డిగిన సూత్రంపుఁ బట్టెడలఁ జేఁబూని. ద్వి. పరమ. 3. 244 పా.

జగతి వి. (క. జగతి) వేదిక, అరుఁగు.

కం. దొంసిన క్రొక్కారున భా,సుర శాద్వలతలము లోలిఁ జూడఁగ నొప్పెన్, మరకత మణిగణములు భా,స్వరముగఁ దాపించి యున్న జగతియుఁ బోలెన్. భా. రా. కిష్కిం. 384.

కం. ... క్రొ,న్నన చప్పరంబు లోపలఁ, దనరెడు కప్పురపు జగతిఁ దమి నున్న యెడన్. యయా. 4. 66., సమీర. 3. 242., ఆం. సం. స్థా. 62.

జగతి సం. వి. ఈ. స్త్రీ. 1. లోకము. 2. జనము. 3. భూమి. 4. ద్వాదశాక్షరపాదక మగు నొక ఛందస్సు (మే. ని.) 5. నేరేళ్లపొలము (కల్ప.).

జగతివారు – లోకములోని వారు, సామాన్య జనులు.

కం. వారిజలోచనుఁ బాడుచు, వారిజలోచనలు వారివారికి వేడ్కన్, వారివిహారము సలిపిరి, వారి విహారములు జగతివారికిఁ గలవే. భాగ. 10 పూ. 813.

జగత్కర్త సం. వి. ఋ. పుం. 1. ఈశ్వరుఁడు. 2. బ్రహ్మ.

జగత్తు సం. విణ. (త్. తీ. త్.) జంగమము, తిరుగునది. వి. త్. పుం. గాలి. న. లోకము. స్త్రీ. 1. భూమి. 2. సురభి, కామధేనువు (కే. ని.).

జగత్ప్రాణుఁడు సం. వి. అ. పుం. వాయువు, గాలి.

జగత్సాక్షి సం. వి. న్. పుం. 1. పరమేశ్వరుఁడు. 2. సూర్యుఁడు.

జగత్సేతువు సం. వి. ఉ. పుం. జగత్తునకు నియమములు ఏర్పఱచినవాఁడు – పరమేశ్వరుఁడు.

జగత్క్షయము సం. వి. అ. పుం. బ్రహ్మదేవుని రాత్రి. (వై. ని. ఇదియే ప్రలయము.).

జగదాధారము సం. వి. అ. పుం. 1. వాయువు, గాలి. 2. కాలము. 3. జగత్తున కాధారము.

జగద్బలుఁడు సం. వి. అ. పుం. వాయువు, గాలి (త్రి. ని.).

జగనొబ్బగండఁడు విణ. (క. ఒబ్బ – ఏకము–కిట్టెల్.) (జగము + ఒబ్బ + గండ) జగదేకవీరుఁడు (ఇది బిరుదనామము.).

గీ. బెండపూడన్న జగనొబ్బగండ బిరుద, సచివ దేవేంద్రుఁ గృతి కధీశ్వరునిఁ జేసి. భీమ. 1. 28.

వ. ... తేజోవిలాసైక నిత్యుండు పల్లవాదిత్యుం డనియు నుదాత్త పౌరుషోద్దండుండు జగనొబ్బగండం డనియు ... హరి. పూ. 1. 11.

జగన్నాథప్రియములు సం. వి. అ. పుం. బ. ధాన్యవిశేషము.

వ. ... కళింగలు వంగవరులు జగన్నాథ ప్రియములు రామలక్ష్మణులు కలియుగ మహిమలు కాసరులు...అను నూటనాలుగు వగల పైరులు... ప్రబంధ. 112.

జగన్నాథము సం. వి. అ. న. ఓఢ్రదేశమందు ప్రసిద్ధమగు విష్ణుక్షేత్రము.

జగన్నాథుఁడు సం. వి. అ. పుం. 1. పరమేశ్వరుఁడు. 2. విష్ణువు. 3. దత్తాత్రేయుఁడు. 4. జగన్నాథక్షేత్రమందు వెలసిన విష్ణువు. 5. జగన్నాథకవి, పండితరాయకవి.

జగన్నివాసుఁడు సం. వి. అ. పుం. జగత్తులకు నివాసమైనవాఁడు- 1. పరమేశ్వరుఁడు. 2. విష్ణువు.

జగన్నువు సం. వి. ఉ. పుం. 1. జగత్తుచే నమస్కరింపఁబడునది - అగ్ని. 2. జంతువు (కల్ప.).

జగన్మోహిని సం. వి. ఈ. స్త్రీ. 1. మహామాయ. 2. మాయాభిమాని దేవతయగు దుర్గ. 3. విష్ణువు నవతారములలో నొకటి.

జెగము వి. (సం. జగత్.) ప్రపంచము, లోకము.

సీ. జగమడ్డఁ దగు దొడ్డ సత్తియై బెదరించు గట్టుల యెకిమీనిపట్టి జతయె. నీలా. 1. 52.

కం. జగములు వొగడఁగ నెగడిన, జగబంటు ... అచ్చ. రా. యు. 122., ఆం. భా. 2. 7.

జ : జగముకన్ను, జగముచుట్టము, జగముతల్లి.

జగము సం — జగత్తు.

జెగముకన్ను వి. (జగము+కన్ను) జగచ్చక్షువు, సూర్యుఁడు. నీలా. 3. 45.

గీ. ... జగము కన్ను, కొమరుఁడా కుంభకర్ణుని కొడుకుఁ దొడరి. అచ్చ. రా. యు. 300., ఆం. భా. 1. 81.

జెగముచుట్టము వి. (√జెగము) లోకబాంధవుఁడు, సూర్యుఁడు.

ఉ. మాటికి మాటికిన్ జలము మానక జక్కవ పెంట్లఁ దమ్మిలే,జోటుల నేఁపఁ దా జగముచుట్టము డాయఁగ వచ్చె నింక నీ,యాటలు డించి వే జరుగు మంచును వెన్నెలఱేని కేప్పడన్, జాలె ... అచ్చ. రా. అయో. 38.

ఇట్లే : జగమువిందు.

గీ. ... ఱేఁడ వి స్వన్నుమనుమఁ డెలమిఁ గాని వచ్చు మందుల వెలుఁగు గాని, యది జగమువిందు వెలుఁగు గాదు ... అచ్చ. రా. యు. 431.

జెగముతల్లి వి. (జగము+తల్లి) 1. లక్ష్మి, లోకజనని (శ. ర.), 2. పార్వతి.

గీ. సామిసామేనిఁ జేకొన్న చాన జగము,తల్లి యన గౌరి పేళ్లొప్పు. ... ఆం. సం. దేవ. 9.

జగరము సం. వి. అ. పుం. — యుద్ధమునందు జాగ్రత్తగాఁ గాపాడునది - కవచము (కల్ప.).

జగలము సం. వి. అ. పుం. 1. మదనము, మంగ (వృ.వి.). 2. పిష్టమద్యము, పిండితోఁ జేసిన కల్లు. 3. మద్యపిష్టము, మద్యము చేయుటకు నానాద్రవ్యములతోఁ జేసిన ముద్ద. 4. కవచము. న. గోమయము, పేఁడ (వాచ.).

జగలుఁడు సం. విణ. (అ. ఆ. అ.) ధూర్తుఁడు, మోసగాఁడు.

జెగా¹ — జెగ¹. విణ. పెద్దది, గొప్పది; ప్రశస్తమైనది.

మ. ... సాత్రాజితీ, లలనాభర్త జగా హజారమున జాళ్వాసింహాపీఠంబుపైఁ, గొలువుండెన్ ... చంద్ర. 1. 113.

చం. గిలికొను గుజ్జుమామిడుల క్రేవ జగా కురువిందతీఁగ చ,ప్పరములనీడఁ జంద్రమణి బద్ధ వితర్ది వసించి యున్నెడన్. ఉ. రా. 6. 120.

కం. జేజేరాఱాబాజు జ,గాజిగి నొగిఁ దెగడి నెగడఁగా జాలెడు మేల్,తే జూనెడు కుత్తుక గల, జేజేకున్ మొగిలుదారి సిగజేజేకున్. అచ్చ. రా. బాల. 28.

మ. త్రిజగంబుల్ గెలువంగఁ గోరి మరుఁ డెంతే నిశ్చలాకారుఁడై, నిజశాతాసి ముఖంబున న్నిలిచి వహ్నిజ్వాలమధ్యంబునన్, నిజమారన్ దప మాచరించుగతిఁ గంటే గెంటకీ తేఁటి ని,ల్చె జగా క్రొవ్విరి క్రొమ్మొనం గిసలయశ్రీ చుట్టిరా నెచ్చెలీ. చంద్రా. 4. 206.

జ : జగాజెట్టి.

జెగా² — జెగ².

కం. పగడంబుల తెగడంబుల, జగడంబుల గెలువఁజాలు సఖి మోవి జగా,నిగరాల న్మగఱాలన్, నగరాల న్వేలకు నమ్మ నాతిందమ్ముల్. శశాం. 3. 40.

జెగాజెట్టి — జెగజెట్టి (√జెగా¹).

(గొప్ప మల్లుఁడు)

గీ. దట్టి కుళ్లాయి తగ జగాజెట్టిదట్ట, మట్టిటు
తొలంగఁ జటులాట్టహాస మెసఁగ, శంభుతాండవ
సంరంభ జృంభణమున, సాదన యొనర్చు రఘు
మహీజానిసుతుఁడు. ఇందు. 2. 21.

జగిలె – జగ్గిలె, జవిలె. వి. (క. జగులి) అరుఁగు, వేదిక.

సీ. బావులతీవి కప్రపు ధూపముల తావి జగిలెల రంగు
రచ్చల హొరంగు. రసిక. 1. 36.

సీ. వాఁకనీరులు తియ్యవలిపానకము లయ్యె బిగువు
నేలలు పైఁడి జగిలెలయ్యె. అచ్చ. రా. అర. 102.

సీ. ... జగతి జగిలె తిన్నె యరుఁ గన వేదిక
కమరు. ... సాం. ని. స్థా. 62.

జగిలెఁడు – జగిలెకాఁడు. వి. (త. సగలన్) తోడి యల్లుఁడు.

గీ. షడ్ఢకుఁడు తోడియల్లుఁడు జగిలెఁ డనఁగ. ఆం. శే. 47.

జ : జగిలెకాఁడు.

జగిలెకాఁడు వి. (జగిలెఁడు + కాఁడు–స్వార్థమున) తోడియల్లుడు.

గీ. కన్ను దలమానికము బండికల్లు జగిలె,కాఁడు
నై యొప్పి మిక్కిలి కంటివేల్పు, నలరఁజేయు
వలంతి యగ్గలపుఁ జల్లఁ,దనము నెఱపుచు నంత
కంతకు వెలింగె. అచ్చ. రా. అయో. 19., (శ. ర.. చి. ని. పా.).

జగే అవ్యా. నిరసించుటయందు ప్రయోగింపబఁడును.

చం. ... నీ,కినుకలు సాగ విచ్చుట జగే యన
నాతఁడు భీతచిత్తుఁడై. శుక. 3. 196.

జగ్గిలె – జగిలె.

కం. అంతట నొకనాఁ డింతులు, సంతసమునఁ
గొల్వఁ బైఁడి జగ్గిలెపైఁ జే,మంతుల మాడువులో
విరి, కొంతపు వేల్పనఁగ రాజు కొలువున్న యెడన్.
యయా. 5. 45.

జగ్గు వి. 1. గమన వేగాదులయం దగు ననుకరణము; వేగము, శీఘ్రత (దీని యామ్రేడితరూపము జగ్గు జగ్గు).

చం. ... అందెలు మ్రోయ దీర్ఘలో,చన రుచితోడ
నీరమణి జగ్గనవేఁడుచు ముద్దుబెట్టుకోఁ, జమటయు...శుక. 3. 71.

వ. ... కంబమురాయా నీకుఁగల పణ్యారములు సాగింతు మనుచు జగ్గుజగ్గున పరువులెత్తి...ప్రబంధ. 788. (జగ్గుజగ్గున – అతివేగముతో).

2. మెఱయుట యందగు ననుకరణము; అధిక ప్రకాశము.

వ. ... పసిండిచూరు మొగ్గల నిగ్గుల జగ్గు మను పుష్యరాగవలభీ ప్రతానంబులతో ... ఉ. రా. 1. 138.

వ. ... కోఱల యోరలం జిక్కిన పెక్కుదొర ముత్తెంబుల నుమియ దాన పుడమికి జగ్గుమను నిగ్గులు దేరు వన్నెమ్రుగ్గుల సింగారంబుల ... ప్రబంధ. 186.

ఉ. ... ఒయార మొలయం గలయం జిఱునవ్వు
వెన్నెలల్, జగ్గెనయంగఁ గోరిక లెసంగ ననంగుని
తొత్తలీలమై, నిగ్గు చెలంగ వచ్చె రమణీమణి
నాథుఁడు వేడ్కఁ జూడఁగన్. ఇందు. 6. 124.

సీ. వెలయుఁ బ్రకాశంబు వెలుఁగు జోతి యనంగ
నది మించనైన జగ్గనఁగ నొప్పు. ఆం. భా. 1. 62.

3. ఒయ్యారము.

సీ. కమ్మ నెమ్మేనిగ్గు కడఁగెడు బలుసిగ్గు తడఁ
బాటు నడజగ్గు ... దశా. 8. 33.

మ. ... చిఱు సానాకత్తి చిమ్మున్. ... మోవిపైఁ
గెంపుని,గ్గును మీసంబులు దిద్ది నాడికొను జగ్గుల్
మీఱ నావీథులన్. కువల. 5. 4.

విశ. 1. తళ తళ మనునది.

గీ. తులుకుఁ బ్రాయంపు నెఱనీటు కోడెకాండ్ర,
గమికిఁ దన జగ్గుజిగి సంచకార మొసఁగి, వలపు
రెట్టింప మెలఁగు నవ్వనజగంధి. హంస. 1. 216.

2. సుందరము, ఒప్పిద మైనది.

ఉ. సాదన మేలు చెంపపయి జగ్గగ వ్రేలు రుమాలు
మీసము,ల్మిఁదను జీరుకేలు జిగి మించఁగఁ గప్పిన
సాలు. .... హంస. 1. 207.

సీ. సొగసు మిటారంబు సొంపు నొయ్యారంబు
నీటు జగ్గుతనంబు నెరతనంబు. హంస. 5. 86.

జగ్ధము సం. విశ. (అ. ఆ. అ.) భక్షితము, తినఁబడినది. వి. అ. న. భోజనము, కడుపు.

జగ్ధి సం. వి. ఇ. స్త్రీ. భోజనము, కుడుపు.

జగ్మి సం. విణ. ఇ. పోవునది. వి. ఇ. పుం. వాయువు.

జగ్మివాంసుఁడు సం. విణ. (స్. గ్మృషి. స్.) 1. వెళ్లిన వాఁడు. 2. పొందినవాఁడు.

జఘనకూపకము సం. వి. అ. పుం. కుకుందరము, పిఱుఁదిమీఁది గుంత.

జఘనచపల సం. వి. ఆ. స్త్రీ. ఱంకుటాలు. 2. ఒకానొక మాత్రా వృత్తము.

జఘనము సం. వి. అ. న. 1. శ్రోణి, మొల (మే. ని.). 2. స్త్రీశ్రోణి పురోభాగము (అమరము). 3. శ్రోణి పశ్చాద్భాగము, పిఱుఁదు.

శ్లో. అభ్యున్నతా పురస్తా దవగాఢా జఘనగౌరవాత్పశ్చాత్. ... పదపంక్తిః. శాకుం. 3. 6.

మ. ... నీ, గురు భాస్వజ్జఘనంబు క్రొమ్ముడియు మాకుం జాలదే ... చాటువు.

4. పశ్చాద్భాగము (కే. ని.).

జఘనేఫల సం. వి. ఆ. స్త్రీ. కాకోదుంబరిక, కుక్కమేడి (వృ. వి.).

జఘన్యజుఁడు సం. విణ. (అ. ఆ. అ.) వెనుకఁ బుట్టినవాఁడు. వి. అ. పుం. 1. కనిష్ఠుఁడు, తమ్ముఁడు. 2. శూద్రుఁడు.

జఘన్యము సం. విణ. (అ. ఆ. అ.) 1. చరమము, వెనుకటిది, కడపటిది. 2. అధమము, నీచము. 3. గర్హితము, నిందితము. వి. అ. న. 1. మగగుఱి (మే. ని.). 2. రక్త చందనము (వృ. వి).

జఘన్యుఁడు సం. వి. అ. పుం. శూద్రుఁడు (ఆ. ని.).

జఘ్ని సం. వి. ఇ. పుం. పోటుముట్టు, చంపుటకు సాధనమైన యాయుధము.

జఘ్నువు సం. విణ. (ఉ) ఘాతుకుఁడుఁ, చంపువాఁడు

జజాయి(యీ) వి. (హిం. జజాయిల్.) ఒక విధమైన పిరంగి.

గీ. ... సుర,క్రోవి, పిరంగి బాణము గుంటక్రోవి, జబురు జంగి తుపాకి జజాయి నాఁగ, వెలయు నగ్ని ప్రసారణాఖ్యలు మహేశ. ఆం. భా. 2. 218.

సీ. బాడబానల శిఖా పటలీ నిరాఘాట కీల లీనెడు జజాయీల గుంపు. రంగా. 3. 32.

జజ్జర–జోజేర వి. 1. వంచన, కపటము, మోసము. (చూ. జజ్జరకత్తియ, జజ్జరకాఁడు.)

2. (బ) దంభోక్తులు.

ద్వి. వలదు వసిష్ఠ యీ వట్టి జజ్జరల, కలుగునే కౌశికుఁ డల్పునిరీతి. ద్వి. హరిశ్చ. పూ. 285 పం. (శ. ర. పా).

జ : జజ్జరకత్తె, జజ్జరకాఁడు.

జజ్జరకత్తె(త్తియ) – జోజేరకత్తె. విణ. (√ జేజ్జేర.) వంచకురాలు (శ. ర.).

జజ్జరకాఁడు – జోజేరకాఁడు. విణ. (√ జేజ్జేర.) వంచకుఁడు, మోసగాఁడు.

ద్వి. జజ్జరకాఁడ నీ చనుత్రోవఁ జనుము. ద్వి. హరిశ్చ. ఉ. 670 పం.

జజ్జు విణ. (సం. జర్జరః. ప్రా. జజ్జర. క. జజ్జు) శిథిలము.

సీ. జల్లిమాటలు నపశబ్దములును జజ్జుటల్లికల్ ప్రావలు నతుకుఁ బలుకు,లును ... ప్రబంధ. పీఠి. 16.

వి. పచ్చలోని దోషము (బ్రౌ.).

వట్టి జజ్జులు – చింపిపాఁతలు (బ్రౌ.).

జ : జజ్జుకొను.

జజ్జుకొను అ. క్రి. (జజ్జు + కొను) దుర్బలమగు, బలహీనత నొందు (శ. ర.).

జట సం. వి. ఆ. స్త్రీ. 1. జడ, అల్లుకొన్న జుట్టు. 2. మూలము, వేరు, 3. ఊడ. 4. శాఖ, కొమ్మ. 5. వేదపాఠ భేదము. 6. కపికచ్ఛువు, దూలగొండి (వృ. వి.). 7. జటామాంసి (వృ. వి.). 8. రుద్రజడ (వృ. వి). 9. శతావరి, పిల్లపీఁచర (వృ. వి.).

జటాచీరుఁడు సం. వి. అ. పుం. శివుఁడు (త్రి. ని.).

జటాజూటము సం. వి. అ. పుం. జడల గుంపు.

జటాటంకుఁడు సం. – జటాచీరుఁడు

జటాధరుఁడు సం. విణ. (అ. ఆ. అ.) జడలు ధరించువాఁడు. వి. అ. పుం. 1. శివుఁడు. 2. యోగి, జడదారి.

జటాయు(వు) సం. వి. ఉ. స్. పుం. 1. అనూరునికి శ్యేని యందుఁ బుట్టిన యొక గద్దలరాజు.

(ఇతఁడు దశరథుని మిత్రుఁడు. సీతను గొంపోవుచున్న రావణు నడ్డగించి పోరి వానిచే హతుఁడయ్యెను.) 2. గుగ్గిలము (వృ. వి.)

3. ఒక జాతి పక్షి.

సీ. చిలుక చకోరంబు జిబ్బడాయి జటాయు కొండపిచ్చుక. హంస. 3. 12.

జటాల సం. వి. ఆ. స్త్రీ. జటామాంసి (వృ. వి.).

జటాలము సం. విణ. (అ. ఆ. అ.) జటలు కలది. వి. అ. న. 1. మఱ్ఱి (వృ. వి.). 2. కచ్చూరము, గంట్లకచోరము (వృ.వి.). 3. ముష్కకము, మొక్కము (వృ. వి.). 4. గుగ్గిలము (వృ. వి.).

జటావతి సం. వి. ఈ. స్త్రీ. 1. జటామాంసి (వృ.వి.). 2. జటలు గల స్త్రీ.

జటావల్లి సం. వి. ఈ. స్త్రీ. రుద్ర జడ (వృ. వి.).

జటాసురుఁడు సం. వి. అ. పుం. ఒకానొక యసుర (వీఁడు పాండవులు వనమం దున్నపుడు భీముఁడు వేరొక వనమునకుఁ బోయి యుండఁగా బ్రాహ్మణ వేషమున యుధిష్ఠిర నకులులను ద్రౌపదిని అపహరించుకొని పోవుచుండఁగా దైవికముగా భీముఁ డెదురు పడి వీనిని చంపెను).

జటి సం. విణ. (న్. నీ. న్.) జడలు గలవాఁడు. వి. ఇ. పుం. 1. వటము, మఱ్ఱి (వృ.వి.). 2. ప్లక్షము, జువ్వి (వృ. వి). 3. సమూహము. ఈ. స్త్రీ. 1. జటామాంసి (వృ. వి.). 2. పర్కటి, జువ్వి (వృ. వి.). 3. జట (వాచ.).

జటిల సం. వి. ఆ. స్త్రీ. 1. జటామాంసి (వృ. వి.). 2. పిప్పలి (వృ. వి). 3. వస (వృ. వి). 4. ఉచ్చట, వట్రువముస్తె (వృ. వి.). 5. దమనకము (వృ. వి.).

జటిలము సం. విణ. (అ. ఆ. అ.) 1. జడలు గలది. 2. (జడవలె) పెనఁగొన్నది (ఉదా:- విపజ్జాల జటిలము లగు కామములు). 3. దట్టమైనది, క్రిక్కిఱిసినది. వి.అ.పుం. 1. సింహము. 2. కొన్నిమచ్చలు గల మేఁకపోతు (విల్యమ్సు). 3. బ్రహ్మచారి. 4. ముని, జడదారి. న. హ్రీబేరము, కురువేరు (వృ. వి.) (మే. ని.)

జటులము సం. వి. అ. పుం. పిపువు, పుట్టుమచ్చ.

జట్ట వి. (సం. శలాటుః, త. పెట్టై.) కాయముక్క.

మ. ... వంకాయ వేఁపుడు గమ్మందన మందు కందయును పుంబోళ్లున్ రుటంబైన చిక్కుడు జట్టల్ మొదలైన శాకములు నోల్కుం బప్పు వడ్డింపగన్. రా. వి. 2. 100.

జట్టి¹ వి. 1. వెల, మూల్యము, విలువ.

సీ. పెట్టెఁ బెట్టిన యట్టి జట్టి మీఱిన పట్టుఁబుట్టముల్ మట్టుగాఁ గట్ట వేమి. నీలా. 2. 88.

గీ. మిన్నకుండుము కాకున్న మెలఁతఁ గొనఁగఁ, జాలితివ యేని హేమనిష్కములు కోటి, జట్టిగా నిచ్చి మన్మనస్తాప మెల్లఁ, బాపికొని పొమ్ము విప్ర యీ పద్మముఖిని. హరిశ్చ. 4. 115.

సీ. విలువ నా జట్టి నా వెల యన వెలయుచు నుండును విక్రయంబు. ఆం. భా. 2. 267.

2. అమ్మకము, అమ్ముడు.

కం. ఇట్లయ్యిరువురుఁ దమలో, జట్లు వడసి కోర్కలక్కజంబుగ సఖులీ, చిల్లెఱిఁగినఁ గార్యము తుది నెట్లగునో యనుచు నుండ నింతటిలోనన్. భోజరా. 3. 209. (శ. ర. పా - జట్లువడసి – **అమ్ముడు పోయి**, అన్యోన్యవశులయి).

3. బేరము.

ద్వి. వేడుక జట్టి గావించి నాపూన్కి, వీడనాడకు మాకు విత్తమింతనిన, లోఁగి యీఁతకుఁ గాని లోఁతని జట్టి, వీఁగక ... ద్వి. హరిశ్చ. ఉ. 1485, 1487 పం.

గీ. పూవులంగళ్ళలోఁ జల్లపూఁట వీటఁ, జేడియలతోడ బేరంబు లాడునపుడు, తగులు విరిమాట తరితీపు ముగియ నీదు, జట్టి యొక మాలికకు నైన జాణలకును. కకు. 1. 131.

4. విక్రేయ పదార్థము, అమ్మకపు సరకు.

ద్వి. ఆపద వచ్చిన యప్పుడె మున్ను, దాఁపిన ధన మిచ్చి తగఁ బత్నిఁ, గావఁ, జనుఁ బత్నినైనను జట్టిగా నమ్మి, తనకు వచ్చిన బారిఁ దప్పింపవలయు ద్వి. హరిశ్చ. ఉ. 240 పం.

5. అంతసంకు యొక్క క్రయ విక్రయముల స్థిరపఱచుకొనుటకు చేసికొను ఒడంబడిక, క్రయ. నిర్ణయము (బ్రౌ.).

విణ. సదృశము, సమానము.

ఉత్సాహము. అట్టివేళ విశ్వకర్మ యరుగుదెంచి దీనికిన్, జట్టి పుట్టదంచుఁ బాంచజన్య జన్య శంఖమున్. బట్టి గాఁగ నిచ్చి యల నభస్సరత్సురద్విషున్, జుట్టవ్రేల భూవరునకుఁ జూపి యేకతంబుగాన్. కకు. 2. 109.

జ : జట్టికత్తియ, జట్టికాఁడు, జట్టిగొను, జట్టిదక్కు, జట్టియాడు, జట్టియిచ్చు, జట్టియిడు.

జట్టి² ఒక జాతి పావురము (శ. ర.).

జట్టి³ ధనాదినిమిత్తకమైన జగడము (వా.).

జట్టింగ వి. ఒక జాతి దొంగ, చోరభేదము (బ్రౌ. శ. ర.).

జట్టికత్తియ(త్తె) విణ. (√ జట్టి¹) 1. మాఱు బేరకత్తె. 2. సరకులు కొనుసది (శ. ర.).

జట్టికాఁడు విణ. (జట్టి¹. బ. జట్టికాఱు, జట్టికాండ్రు.) 1. కొనువాఁడు, క్రేత.

ఆ. జట్టికాండ్రఁ దమదు సరససుందర విలా,సముల చేతఁ దార జట్టికొనుచు. కవిక. 1. 21. (శ. ర.)

గీ. అనుచు రసమర్మ సరసోక్తులాడు నట్టి, జట్టికాండ్ర యథోచిత సరస వచన, రచనఁ దేల్చుచు వివిధ విభ్రమము వఱల, విరులు విలుతురు పువ్వులావికలు వీట. వసు. 1. 109., అం. భా. 3. 11.

2. వర్తకుఁడు

సీ. ... విద్య వార్త,సేవ కారుత యర్థసిద్ధికి మూలముల్ విద్యవానికి ననవద్యతయును, ఆ. కర్షకునకు నేల కాల మెఱుంగుట, జట్టికాని కేది సంభవించె, నందు విలువ మొదల నగు లాభమును నెడ, వ్యయము గల్గుటయు శివప్రదములు. భార. అను. 5. 75.

వ. ... వల్లియలు వైచి కోడెలం బట్టి పెనఁచి కారూళ్ళ జట్టికొఱకు వశంబు సేయు బరవసం బెసంగఁ గ్రమ్మువారును ... హరి. పూ. 5. 142.

3. ఓడ నడుపువాఁడు, మాలిమికాఁడు.

ద్వి. వీఁడెవో నిజతత్త్వవేత్తల జట్టి,కాఁడయి భవవార్థిఁ గడతేర్చువాఁడు. పండితా. దీక్షా. 157 పా.

4. సభికుఁడు, జూద మాడించువాఁడు,

గీ. జట్టికాఁడన ద్యూతి యై చను మహేశ. అం. భా. 2. 304.

జట్టిగొ(కొ)ను అ. క్రి. (√ జట్టి¹) 1. విలుచు, క్రయించు, కొను.

సీ. మంకి నాఁ బరఁగు బ్రాహ్మణుఁడు ధనేచ్ఛమై వర్తించు శిక్షింపవలయు నట్టి, గుజ్జుదోయిని జట్టికొని ప్రీతి లంకించి యుండ లంకియతోడ గండుమీఱి,పాఱె నక్కొడియల్ ... భార. శాం. 4. 40.

2. వశపఱుచుకొను, స్వాధీనము చేసికొను.

కం. తెఱవా సందిట సందెఁడు, నెఱివెండ్రుకలాయతములు నీలము లివి యే, తెఱఁగున ముడిచిన నీకున్, గొఱఁత గలదె యవియ జట్టికొను నీ విభునిన్. ప్రభా. 4. 133.

కం. పట్టాన దేవివై నీ, పట్టి జగం బెల్ల మెచ్చఁ బతిమానస మి,ట్టట్టు చననీక యన్నిట, జట్టిగొనన్ నేర్చు నీవు సంతస మందన్, రాజ చ. 3. 211.

చం. ... కొద లేని నూతన, స్వనములు పంచమశ్రుతుల జట్టికొనం జెరలించెఁ గోవెలల్. శ్రీరం. మా. 2. 251,

జట్టిదక్కు అ. క్రి. (జట్టి¹ + దక్కు) అమ్ముడువోవు.

ద్వి. ఏ సత్యమునకుఁగా నిప్పుడు నీకు, దాసుఁడనై జట్టి దక్కుచున్నాఁడ. ద్వి. హరిశ్చ. ఉ. 1532 పం.

జట్టియాఁడు స. క్రి. (√ జట్టి¹) బేరమాడు, బేరము చేయు.

సీ. ... అన్నికోలలు జట్టియాడక కొసరక ... హర. 1. 20.

జట్టియిచ్చు – జట్టియిడు. స. క్రి. (జట్టి¹+ ఇచ్చు) విక్రయించు, అమ్ము.

చం. వినుచు యయాజ్యయాజనము విప్రు లొనర్తురు యజ్ఞమున్ దపం,బు ననఘ జట్టియిత్తురు విమూఢతఁ బాయుదు రగ్నిహోత్రముల్. హరి. ఉ. 9. 46.

జట్టియిడు - జట్టియిచ్చు. స. క్రి. (జట్టి¹+ఇడు) వెల కిచ్చు, విక్రయించు.

కం. ... వైశ్యుఁ డాపదయైనన్, రాజవర మధువు మాంసముఁ, దా జట్టియిడంగఁ బొందు దౌర్గత్యంబున్. భార. శాం. 5. 494.

జట్టు వి. సమూహము, గుంపు (చి. ని.).

సీ. ఇల్లు గట్టించి యందెల్ల జూదపు జట్టు కర మర్థిఁ గూరిచి కడఁకఁ బెట్టి. విజ్ఞా. ప్రా. 40.
(జూదపు జట్టు – జూదరుల జట్టు.)
ఇట్లే: దొంగలజట్టు, కుఱ్ఱజట్టు, పెంకెజట్టు మొ.
వి. 2. ఉద్ది, సమానులగు వారి సముదాయము.
(వ్యవ.) బాలురు రెండు జట్లుగా నేర్పడి యాడుకొనుచున్నారు.

జఠరనుత్తు సం. వి. ద్. పుం. ఆరగ్వధము, ఱేల. (వృ. వి.).

జఠరము సం. విణ. (అ. ఆ. అ.). 1. కఠినము, గట్టిది, బిరుసైనది. 2. బద్ధము, కట్టఁబడినది. 3.ముదిసినది. వి. అ. పుం. న. కుక్షి, కడుపు.

జఠరాగ్ని సం. వి. ఇ. పుం. కుక్షియందలి యన్నాదులను పచనము చేయు నగ్ని.

జడ వి. (సం. జటా. ప్రా. జడా. క. జడె. త. సడై.).
1. అంటుకొని పోయిన ఋష్యాదుల జుట్టు.
గీ. జడలు మోక్షద్రుపల్లవ శంక సేయ, గగనమున నుండి వచ్చె నాకస్మికముగ, నారివేరంపుఁ దపసి దైత్యారికడకు. పారి. 1. 44.
సీ. జడలలోఁ దెలినీటి చదలేటి జాల్మాటి...నీలా. 1. 13.
సీ. ... జడయనఁ జెలఁగును జట పేరు ... ఆం. భా. 2. 146.
2. వేణి, వేనలి.
కం. అని పొగడుచు నొయ్యారపు,టనువున జడ లల్లి జిలుఁగు లగు పయ్యెదలం. జనుకట్లు గట్టి గట్టిగ, ననిమిష కాంతలు లతాంత హారణోత్సుకలై. మనుచ. 3. 83.
సీ. సెగ కుల్కి మఱుఁగుఁ జొచ్చిన జహ్ను రవి జల సరణి మల్లెలతోడి జడలు మెఱయ. అము. 2. 58., పారి. పీఠి. 4.
3. (సం. సటా.) సింహము మొదలగువాని మెడ మీఁదిజూలు, కేసరము.
సీ. పలికిన విని జడల్గల కోఁతిమిన్న మేపుట్టు విచ్చటి కిప్డు ప్రొద్దుకొమరుఁ, డేటికి వచ్చు నం చెద నెంచి ... అచ్చ. రా. యు. 425. (జడల్గలకోఁతి మిన్న మేపుట్టువు – కేసరిపుత్రుఁడు, అంజనేయుఁడు).
ఇ: జడకుచ్చు, జడకొఱ్ఱ, జడగట్టు, జడగాఁజ, జడగొను, జడదారి, జడదాలుపు, జడప్రత్తి, జడబిల్ల, జడబ్రతుకు, జడముడి, జడముడి జంగము, జడమెకము, జడలసికదేవర.

జడ సం. వి. ఆ. స్త్రీ. 1. శూకశింబి, దూలగొండి (వృ. వి.) 2. భూమ్యామలకి, నేలయుసిరిక (వృ. వి,). (వాచ.).

జడక వి. (సం. శాటకః) చినిఁగినబట్ట (బొంత. శ. ర.).
చం. వెడలఁగ నీక గొంది నిడి వేయువిధంబుల భంగ పెట్టుచుం, జడకలు గట్ట నిచ్చి నిజసంపదకుం జొర నీక నిచ్చలుం, గడ నిడి కూడువెట్టుచును గాసి యొనర్చుచు నేలతెంకిమై, నిడుగడ సేయఁగా వలయు నీలువు మాలిన అంకుటాంద్రకున్. విజ్ఞా. ఆచా. 111.
మ.... పింగశ్మశ్రు కేశంబులున్, జెడుగుంగంపును గల్గి హేయమగు నీచీ భావముం దాల్చి తా, జడకల్ గట్టి నికృష్ట యష్టికరుఁడై చండాలవేషంబుతోన్. మార్క. 1. 224.

జడకుచ్చు వి. (√ జడ) స్త్రీలు జడయందుఁ జేర్చి అల్లుకొనెడి భూషణ విశేషము.
సీ. రతనాలకుప్పె సొరపు జడకుచ్చులు శశిపూల చందురుల్ సరిగెలు చెవు,లను... చెన్న. 2. 207., హార. 2. 93.

జడకొఱ్ఱ వి. (√ జడ) ధాన్య విశేషము.
సీ. జడకొఱ్ఱ కొఱ్ఱలు చామలు వెలిచామ కుట్టారి కారికె కొండబరిగె. హంస. 4. 127.

జడ(లు)గట్టు – జడగొను. అ. క్రి. (√ జడ) జడగా నేర్పడు, అంటుకొనిపోవు.
సీ. నిడుద పెన్నెఱి గుంపు జడగట్ట సగరు మున్మను మందు తపము గైకొనిన చోటు. మనుచ. 2. 9.
సీ. జడలు గట్టియు నింత సక్కనైనది వేణి దీర్చిన నెరు లెంత ద్రేణి యగునో. కు. సం. 7. 838., సమీర. 2. 88.

జడగాఁజ వి. (త. సడైక్కంజా. జడ + గాఁజర^{2}) గంజాయి చెట్టు (శ. ర.).
సీ. ... జడగాఁజ గంజా బంగి యనఁగఁ గశం

జాహ్వాయంబు లలరు. సాం. ని. మాన. 34. (జడ గాంజ. ముద్రి.).

జడగొను – జడగట్టు. అ. క్రి. (జడ + కొను)
1. జడగా నేర్పడు, అంటలు కట్టు.

గీ. పఁచమాటలు జడగొన్న పిఁచుఁగురులు. గలుగు నెఱుకులు దగఁ బొడగనఁగ వచ్చి. యయా. 1. 102.

2. పెనఁగొను, మెలిపడు; కలసికొను.

సీ. ప్రౌఢి కప్రపు టంటిబోదియ జాల్రొమ్మల జడ గొన్న నునుగున్న సంపఁగులును. అచ్చ. రా. బాల. 117.

కం. మవ్వపుటలరులు గోసెను, క్రొవ్వాఁడి నఖాంకురములఁ గొమరు తలిర్పన్, బువ్వారుబోఁడి యొక్కతె, నవ్వులు బువ్వులును జడగొనన్ సురపొన్నన్. పి. శకు. 2. 137.

జడదారి. వి. (సం. జటాధారీ – √ జడ) 1– జడలు ధరించిన వాఁడు – ఋషి; వానప్రస్థుఁడు.

గీ. ...జడదారి నాఁగఁ దపసి, నాఁగ ఋషిసంజ్ఞ ... ఆం. భా. 2. 176.

గీ. ... ఉచిత వేష, మెనసి నరపాల నిరపాయ హిత విహార, హరి గడిదేటి యొక జడదారి యయ్యె. వసు. 2. 78.

ఆ. కడలటేఁడులార జడదారులార మెకంబులార గ్రుడ్డుకాన్పులార ... నన్ను గావరయ్య. అచ్చ. రా. అర. 65.

సీ. ... వనసంవాసి నామ మెసఁగు, నడవి నెలవరి నా జడదారి యనఁగను ... ఆం. భా. 2. 176., ఆం. సం. మాన. 2.

జడదారి పెద్ద – ఋషిశ్రేష్ఠుఁడు.

ఉ. ... శూరతయే జడదారి పెద్దలన్, బట్టి వధించుటల్ వెడఁగుభావము మానఁగదయ్య తమ్ముఁడా. ఉ. రా. 2. 309.

2. ఈశానుఁడు.

సీ. .... జడదారి గిబ్బసిపాయి తిగకంటిదొర తుది దిక్కు టెంకి, యనఁగ నీశానాఖ్యలను వొందు .... సాం. ని. దేవ. 14.

జడదాలుపు(ల్పు) వి. (√ జడ) - జడలు ధరించిన వాఁడు – ఋషి.

మధురగతి రగడ. వేఱుపడరు తొలివేల్పులు వేల్పులు దూటిరి మధురగతుల జడదాల్పులు. కకు. 1. 222.
జడదాలుపు వేలుపు–ధూర్జటి, శివుఁడు.

చం. వడి గొరవంక బారు లిరువంకల రాఁజెలరేఁగి చిల్కత, త్తడి దుమికించుకొంచు జడదాలుపు వేలుపు కంటి మంటలోఁ, బడి వెడవిల్తుఁ డంగ మెడఁ బాసిన మోసపు టెంకి యాటచే ... చం. రా. 2. 72.

జడధి సం. విణ. (ఈ. ఈ. ఇ.). మందబుద్ధి గలవాఁడు. వి. ఇ. పుం. జలధి, సముద్రము.

జడనిధి సం. వి. ఇ. పుం. జలనిధి, సముద్రము.

కం. ... జడనిధిపతి వచ్చి నిలిచె సమరతలమునన్. ఉ. హరి. 6. 253.

జడను వి. (సం. జడతా.) 1. అలసత, మాంద్యము.

మ. నడు మొయ్యొయ్యనఁ దొర మయ్యెఁ దనరె న్నాభీతలం బంగముల్, జడ నొందెన్ బలిసెం గుచద్వయము వెల్లం బాఱె మైదీఁగ .... కమనీయ దౌహృద పరిక్షోభంబునన్ బొల్తికిన్. .... హరి. ఉ. 3. 180.

చం. ... రవియాజ్ఞ మాటికిన్, ముడి యిడఁ బిచ్చుకుంటు రథము న్నిలుపన్ బయనంబు సాగమిన్, జడను వహించె నాఁగ దివసంబులు దీర్ఘములయ్యె నత్తఱిన్. ఆము. 2. 49., విక్ర. 1. 166.

2. సంశయము, సందేహము.

కం. ఏనోహర మొక్క యుపాఖ్యానము గల దేత దర్థ మదియును వినినన్, మౌనివర నీమనంబున, నూనిన జడ నుడుగు ననుచు నుగ్రుఁడు పలుకున్. పాండు. 5. 167.

3. కొఱఁత, లోపము.

చం. జడ నొకయింత లేని నెఱ చక్కఁదనంబుల నెల్లఁ గూర్పఁగా ... మనుచ. 3. 47.

విణ. మందము, అలసము.

కం. నవలావణ్యాకర మగు, నవలా వెన్నడుము బలిసె నడ జడనయ్యెన్. చంద్ర. 1. 96.

గీ. చలువ చోటులఁ గ్రుమ్మరు జడను గాడ్పు, మొగులు విరియెండ దళుకొత్తు మొగము చెమట, లార్చి పొలము గొల్లలకు మెచ్చై తలిర్చె. హరి. పూ. 7. 116. (చి. ని. పా.).

జ : జడనుపడు.

జడనుపడు అ. క్రి. (జడను + పడు.) మాంద్యము నొందు.

కం. నడ జడనుపడియె నా రే,ర్పడియెన్ జను మొనలు నల్లవడియెన్. ... మనుచ. 3. 119.

సీ. విసివి క్రమ్మఱను దద్బసరుహాసీనుఁడై సృష్టి నిర్మాణేచ్ఛ చిత్తమందుఁ, గీ. జాల నూహించి తత్పర జ్ఞాన మహిమ, సరణి మనమునఁ దోఁపక జడనుపడుచు. భాగ. 2. 225.

జడప్రత్తి వి. (√ జెడ. క. జడెహత్తి. త సడైప్పరుత్తి.) జటగా నేర్పడు గింజలు గల యొక జాతి ప్రత్తి, కార్పాస భేదము (శ. ర., వా.).

జడబిల్ల వి. (√జెడ - క. జడెబల్లె. త. సడైవిల్లె.) స్త్రీ శిరోభూషణ విశేషము.

సీ. బటువు ముత్యముల పాపటబొట్టు రాకిడి జడబిల్లలును గుచ్చు లడరి వెలుఁగ. వేం. మా. 1. 130.

జడబ్రతుకు వి. (జడ + బ్రతుకు.) జటాయువు.

గీ. అట్టు లెడలేనికడిమిఁ గయ్యం బొనర్చు, జడ బ్రతుకు గూఁడుపుట్టువు సామి మీఁదఁ, గినిసి కైదువ కేల నంకించి రక్క,సుండు గాళ్ళను రెక్కలు చెండివైచె. అచ్చ. రా. ఆర. 75.

జడభరతుఁడు సం. వి. అ. పుం. ఒకానొక యోగి (ఇతఁడు పూర్వజన్మమున భరతుఁడను రాజై యుండి వానప్రస్థాశ్రమమున నొక లేడిపిల్లయందు స్నేహము గలిగి మరణకాలమున దానిని స్మరించుటవలన మృగమై పుట్టి కర్మక్షయమైన పిదప మరల ఆంగిరస ప్రవరునికిఁ బుత్రుఁడై పుట్టి స్నేహదోషమున మరలఁ దిర్యగ్జన్మము కలుగు నను భయముచే జ్ఞానము గలిగియు జడుఁడై యుండెను).

జడము సం. విణ. (అ. ఆ. అ.)1, శీతలము, చల్లనిది; మంచు మొదలగువానిచే చల్లఁబడినది. 2. నిశ్చేష్టము, మ్రానుపడినది, స్మృతి తప్పినది. 3. మందబుద్ధియైనది, మూఢము. 4. మూఁగది. 5. అచేతనము. వి. అ. పుం. 1. శైత్యము, జలుబు, చల్లన. 2. మూర్ఖత్వము, తెలివి లేమి. 3. మాంద్యము. న. 1. బలము. 2. సీసము.

జడముడి వి. (జడ + ముడి) 1, గుండ్రముగా ముడిచిన ఈశ్వరుని జడలముడి, కపర్దము.

చం. జడముడి జాహ్నవీ తటనిశాకరపోతముఁ జూచి యెవ్వ రీ,కొడిమెలు గట్టి పెండ్లికొడుకున్ గడియారము మోవఁజేసి రం, చడుగ ... జై. భా. 1. 2.

సీ. ... నారాయణుం డతిఘోరనిష్ఠఁ, జలుపు నా తపమున సంతుష్టుఁడై బాలశశిరేఖ నొప్పారు జడముడియును...శోభిల్లఁగాఁ బొడసూపె శంభుఁడు ...భార. ద్రో. 5. 409.

2. జడల యొక్కముడి.

ద్వి. చెన్నార జడముళ్ళ చిఱుతకోలలును, వన్నెల కోలలు వల నొప్పఁ బట్టి . ద్వి. భాగ. 10 స్కం, (చి. ని.).

జడముడిజంగము వి. (జడముడి + జంగము) కపర్ది, శివుఁడు. (శ.ర.).

జడ(ల)మెకము వి. (√జెడ.) కేసరి, సింహము.

సీ... జడమెకంబదలింపు నడుమునొంపు. చెన్న. 4. 267.

రాచజడలమెకము – రాజసింహము.

గీ. నేల యేలెను దద్దయు నేర్పు మీఱ, వెలుఁగురావంగడపుఁ బాలవెల్లి నిండు. చలివెలుంగైన యా రాచజడలమెకము. అచ్చ. రా. బాల. 47.

జడలసికదేవర వి. (జడలు + సిక + దేవర)ధూర్జటి, శివుఁడు.

కం. సిరిమగఁడు జడలసికదే,వరయున్ రాయంచవారువపుజోదును జె,చ్చెర నడ్డగింపఁ బూనిన,దురమున రాగవుఁడు నిన్నుఁ దునిమెడుఁజుమ్మీ. అచ్చ. రా. సుం. 54.

జడి వి. (క. జడి.) 1. విడువక కురియు వాన, ముసురు; వాన.

సీ. వాన యనఁగను వర్షాఖ్య యగు నది విడువక పట్టిన జడి యనఁదగు. ఆం. భా. 1. 75.

కం. జడి దాఁకి వడఁకుపసులకు, గొడుగుగ దివసంబు లేడు గోవర్ధనమున్, వడిఁ బెఱికి యట్లు దాల్చిన. కడిఁదిబలం బరయ హరికిఁ గలరే సదృశుల్. హరి. ఉ. 4.237,

సీ. ఎందుండు గురివెంద పందిళ్ళ పూఁదేనె జడి

యిందుశిలలందు జాలువాఱు. మనుచ .4. 78.

చం. బలుసెగ నించువి ల్లడుగుఁబట్టినదే యిపు డాకుబూది కెం,పులఁద్రిరుచిత్వ మూఁది మరు ముష్టిబిగిె దివిఁగ్రాయు మౌక్తికం,బుల జడి జుమ్మనం దొరఁగుఁబో యిది యింద్రుని దేని పుట్ట రాఁ, గెలసమొ నాఁగఁ బోల్విలు జిగిం గరకా స్రుతి నొప్పు మేఘముల్. ఆము. 4. 96.

2. (వాన) ధార.

సీ. నిచ్చలంబైన తేనియ వానజడి సొంపు లాలిత దానధారాళి గాఁగ. రాఘవ. 2. 5.

3. అంతు, కోలాహలము, కలకలధ్వని.

గీ. తడయకప్పుడు పతివెంటఁ దవిలి నడువ, నమరు బృంహిత హేషిత ఘుమఘుమిత భు,జా సమాస్ఫాలితంబుల జడికి నడికి, కులకుధర మండలము గలగుండువడియె. వసు. 2. 152.

4. బాధ. (చూ. జడిపెట్టు. స. క్రి.).

విశే. నిరంతరము, దట్టము, అవిచ్ఛిన్నము.

మ. ఎడవెల్వైనను లేక పెక్కుదినముల్ హేరాలమై వర్షముల్, జడిగాఁబట్టి తటాలనంగ వెలిచెన్ ... హార. 2. 25.

మ. కడఁక న్రేచలి గట్టుపట్టిఁదను వేడ్కం గూర్పనేతెంచి పై, జడిగాఁ జుక్కలతూపు లేయ ... పారి. 2. 44.

శనివారపు జడి – వెలియక కురియు వాన (శనివారమునాఁడు ప్రారంభించిన వర్షము త్వరగా వెలియదని ప్రతీతి).

సీ. చెవులు చిందఱవోవఁ జెలఁగు కవీంద్రుల బోరంటిమా శనివారపు జడి. కళా. 7. 19.

జ: జడిగాడ్పు, జడిగొను, జడిగొలుపు, జడిపట్టు, జడిపెట్టు. జడివాన.

జడిగాడ్పు వి. (జడి + గాడ్పు) ప్రచండవాయువు గట్టిగా విసరుగాలి (వ్రా.).

జడిగొను అ. క్రి. (జడి + కొను.) 1. అతిశయించు, మెండుకొను, ముమ్మరించు.

చం. ... మీ,యెడ ననిశంబుఁ బెన్పగయు నీసును రోషము నెమ్మనంబులో, జడిగొని యుండు ... నృసిం. 2. 135.

సీ. నగవు చెక్కుల నుండఁ దగు వజ్రతాటంక చామీకరద్యుతుల్ జడిగొనంగ. గంధ. 147.

2. ఎడతెగకుండు, అవిచ్ఛిన్నమగు,

చం. ... మింటిలో, నడఁగి విచిత్ర వేగమున నాశుగజాలము లంతకంతకున్, జడిగొనఁ జేయుచుం బ్లవగ సైన్యము దైన్యము నొంద ... భా. రా. యు. 1075.

చం. జడిగొని సమ్మదాశ్రు కణజాలము లొల్కఁగ రోమహర్షముల్, బడిబడి మేనఁ బాదుకొన భక్తి నివేశ తరంగితాత్ముఁడై ... పారి. 3. 5., దశా. 2. 200

3. ఎడములేక యుండు, దట్టమగు.

ద్వి. శాఖామృగేంద్రుండు జడిగొన్న దాని, శాఖలలో డాఁగి చతురుఁడై యుండె. రం. రా. సుం. 247 పు. 21 పం.

4. సంఘీభవించు, గుంపుగూడు.

ద్వి. జడిగొని సరులెల్ల బుడివుళ్లు వోవ. బస. పు. 7. 910 పం.

జడిగొలుపు(ల్పు) స. క్రి. (√ జడిగొను) జడిగొనఁ జేయు (జడి జడిగా కురియించు, అవిచ్ఛిన్నముగా కురియించు).

చం. పొడిచియుఁ గోప మాఱక నభోగతదివ్యులు పుష్ప వర్షముల్, జడిగొలుపన్ భుజాకలిత శాత కృపాణ కఠోరధారచే మెడ దునుమంగ...వరాహ. 11. 113.

మ. ...ఆ,తని మీఁదం జడిగొల్పె నూఱు శుక పత్త్రద్యోత శాతాస్త్రముల్. జై. భా. 5. 190.

జడిప(వ)ట్టు అ. క్రి. (జడి + పట్టు) 1. ముసురుపట్టు.

సీ. ముయ్యేడు వాసరంబు లకాలవర్షంబు జడివట్టి కురియఁ బర్జన్యుఁ బనిచి. హార. 1. 10.

సీ. కరికరస్థూల రక్త నవాంబుధారలు బలిసి జోరున జడివట్టి కురియ. కకు. 2. 108.

వ.... కుసుమ వర్షంబులు విడువక జడివట్టి కురియ ... వీర. 3. 105.

2. పట్టుదల పట్టు.

(ద్యూతలక్షణము) కం. తడఁబడక తప్పు లాడక, జడివట్టక పరుసు గాక పథ్యులు మెచ్చన్, గడు స్రుక్కక యెగ పెక్కక, నడుకక మాటాడవలయు

నాగరకుండై. సకల నీతి సమ్మతము. 369.

వి. జడిపట్టుట.

గీ. అఖిల తృణ లతా తరునిచయంబుఁ జీడ,వట్టె నిట్టలంబుగ జడిపట్టు పొంటె హరి. పూ. 7. 160. (జడిపట్టు పొంటెన్ – అతి వర్ష సూచకముగా)

జడిపించు స. క్రి.. (√ జెడుపు) భయపెట్టు.

ద్వి. జాతినీలపురంగు జడిపించు కురులు. ద్వి. హరిశ్చ. ఉ. 339 పం. (ఇట ఔపమ్యద్యోతకము).

జడిపె(వె)ట్టు స. క్రి. (√ జడి) బాధపెట్టు; కాలక్షేపము చేయు.

ద్వి. కరమర్థి నినుఁ దానె గావలె ననుచుఁ,బరితాప మొందంగఁ బరిహరించినను, ధర నాఁడుకోల నీకుఁ దగులదా యనుచు, విడువక జడిపెట్ట విసిగి యల్లమయు, నోడఁబడ్డలాగున నొకమాట వలికె. ప్రభు. 2. 32 పా. 1 పం.

మ. అడుగ న్నిన్ను వరంబు వేగమ యహల్యాజార విచ్చేయు నా,కుదు రాజార్ధవిభూషణుండు వర మీ నుస్నాఁడు యుష్మాదృశు, ల్బడుగుల్ వాంఛిత మీ సమర్థులె వృథాలాప ప్రబంధంబులన్, జడివెట్టన్ బని లేదు మిన్నక తపశ్చర్యా విరోధంబుగాన్. కాశీ. 4. 50.

జడిమ(ము) సం. వి. న్. పుం. జడత్వము.

జడియు అ. క్రి. 1. భయపడు, భీతిల్లు.

ద్వి. జడిసి యూరక యుండె సాధ్వి కౌసల్య. కొడుకు తెంపునకు మిక్కుటమైన వగల. రం. రా. అయో. 101 పా. 17 పం.

ద్వి. అందఱు భూసురు లత్తలవరులు, సందడింపుడు నాతి జడియ కిట్లనియె. పండితా. దీక్షా. 126 పా.

ఆ. అంజె నళికె వెఱచె నదరె దద్దఱె దద్ద,ఱిల్లె జడిసె ననఁగఁ జెల్లు భయముఁ, జెందె ననుట కాఖ్య .... ఆం. భా. 3. 92.

2. చలించు, కదలు; కంపించు, వడఁకు.

సీ. పవన వేగ విశీర్ణ పాదపాగ్రంబుల జడియ కుండఁగఁ బట్టు సామజములు. ఉ. హరి. 2. 109.

ద్వి. ముదితల యెడ నున్న మునివర్యుఁడైన, జడియక యెట్లుండుఁ జర్చింప వహ్ని,కడ నున్న యీ వెన్న కరఁగ కేలుండు. ద్వి. పరమ. 2. 63 పా. (ఇట మనశ్చాంచల్యము నొందక అని భావము).

వ. ... శిబిక జడిసి విషమంబుగా నరుగుచున్నం గనుంగొని రాజు వాహకులం బెక్కుమాఱులు గోపించి విషమ గమనంబు మాని నడువుం డనిన ... వి. పు. 3. 283, 284. (ఇట కుదుపు అని భావము).

సీ. ... చనుఁగవ వ్రేఁగున జడియు కౌను. కాళ. 1. 47.

3. చెదరిపడు, రాలు.

వ. ... మౌక్తికంబులు జడియం బయోధరంబు లంటుచున్ ... వసు. 2. 140.

4. తొలఁగు, తొలఁగిపోవు.

కం. ...కుక్క పదుపు వెనుకకున్, జడిసెఁ గబళింప నొల్లక, ... భార. శాం. 3. 508.

5. దట్టమగు.

సీ. జవ్వాదివాసనల్ జడియంగ సుడియంగ సారంగధరుఁడని చేరఁబోవు. సారంగ. 3. 238.

గీ. మధువుఁ గాంతల పుక్కిటి మధువుఁ బేళ్ళ, యీర్ష్యఁ బసనూపఁ బొగడపై నెలయ దాన, విరిసెఁ దొల్లిటి దళములు విరులు జడిసె. ఆము. 5. 130.

6. స్రుక్కు.

చం. పడమటి గాలివెట్ట నొకసారియుఁ గ్రోలమి నీరసంబులై, జడిసిన చిల్వగుంపు నొకసారియు మ్రింగమి సొమ్మసిల్లి మ్రా,న్పడిన గుఱాని నొల్లని దణాయనికిన్ ... శుక. 3. 448. (శ. ర. పా.).

7. మ్రోయు, ధ్వనిచేయు.

చం. సొలసి తటిల్లతాంగి జగిచూపు వెలుంగులచేఁ గలధ్వనుల్, గల కలకంఠులన్ గదిమి గాటపు నెమ్మి నటింప హంసకంబులు జడియన్... అరిగెఁ జారుఘనప్రతిసీర చెంతకున్. వసు. 3. 67.

స. క్రి. 1. తొలఁగించు.

గీ. ... నందనులుఁ దాముఁ, గనఁగ నేతేరఁ బ్రతిహారజనులు వేత్ర,కలితులై పౌరులను నెడ గలుగ జడియ. భాగ. 10 ఉ. 675.

చం. ... చెక్కులఁ గూరిన చూర్ణ కుంతలా,వళి సరళంబుగా జడిసి వాడిన సెజ్జల మీఁది ప్రావిరుల్, తొలఁగఁ బ్రభాత వాయువులు తోఁచుఁ బురిన్

బరిచారికాకృతిన్. పాండు. 1. 119., కాశీ. 4. 265., ప్రబోధ. 2. 29.

2. తుమున్నంత మైన 'తొలఁగు' ధాతువునకు అనుప్రయుక్తమై ప్రేరణార్థము నిచ్చును.

గీ. వాయుసూనుండు ధృత కరవాల హస్త, విహృతి చాతురిఁ బ్రతివీరు విశిఖ వృష్టిఁ, దొలఁగ జడియుచు సాహసం బలర నతని, యరదమునకు లంఘించి శౌర్యంబు మెఱయ. రాఘవ. 4. 162.

కం. కౌరవపతి యనుజన్ముల, దూరమునన్ విశిఖ నిహతిఁ దొలఁగ జడియుచున్. భార. విరా. 5. 397. (శ. ర.).

వ.... ఇయ్యితిహాసంబు తాత్పర్యంబు మనంబునం బట్టుకొలిపి యీ పుట్టిన కలంకం దొలంగ జడిసి శమంబున సుఖివి గమ్ము .... భార. అను. 1. 42.

3. నివారించు, అడ్డగించు.

కం. వెరవున ధృష్టద్యుమ్నుని, శరనికరం బెల్లఁ బలక జడియుచుఁ గిరణ, స్ఫురణాతి భీషణంబై, కరవాలము మెఱయఁ జిత్రగతులం గవిసెన్. భార. భీష్మ. 2. 193.

మ. పలకన్ బాణపరంపరల్ జడియుచుం బ్రద్యుమ్న సూనుండు మొక్కలుఁడై యేనుఁగుఁ జంప .... ఉ. హరి. 5. 251., పారి. 5. 8.

4. త్రిప్పు, భ్రమింపఁ జేయు.

స్రగ్ధర. గాండీవజ్యారవం బుత్కటమయి పెలుచం గ్రమ్మినం భీము బాహా, దండం బేపారి శుంభద్గద జడియుచు రౌద్రంబుగాఁ దోఁచినన్ .... చా, కుండం బోకుండఁ గౌరవ్యులకు వశమె బిట్టులిక్కి మూర్ఛిల్ల కుండన్. భార. ఉద్యో. 1. 323.

5. (క. జడిసు – కొట్టించు) కొట్టు.

వ. .... పరిఘంబుల మొత్తుచు ముసలంబుల మోఁదుచు ముద్గరంబులం జడియుచు ముష్టివలయంబుల ఘట్టించుచు. .... భాగ. 8. 334.

జ : జడిపించు, జడుపు.

జడివాన వి. (జడి+వాన) అవిచ్ఛిన్న వర్షము, దట్టమైన వాన.

గీ. కారుమబ్బులు జడివాన గడఁగి కురియు, పగిది సంపఱ కోఁతులపైన గురిసె. అచ్చ. రా. యు. 823.

గీ. తుదల మెదలెడి తుమ్మెన రొదలఁ బొదలు, తేటపూఁదేనె జడివాన దీటుకొనఁగ .... ఇందు. 3. 77.

ద్వి. క్రొవ్విరి జడివాన కుంభినిఁ గురిసె. రం. రా. బాల. 51 పే. 16 పం., అచ్చ. రా. సుం. 129.

జడుపు వి. (√ జడియు) భయము, భీతి.

సీ. తల్లడింపు తలఁకు తల్లడము తలరు జళుకు జంకెన జంకు జడుపు .... ఉదిల యటన నధృతి యగు .... ఆం. భా. 1. 133.

సీ. శ్రీవైష్ణవులు నిరీక్షించిరా తిరుమణిఁ దుడిపింతు రన్నట్టి జడుపు మాని. వైజ. 3. 65.

కం. పితరదొర కేటత్రాటన్, జతనంబునఁ దివియ మిగుల జడుపున నెదలో, వెతకుడుచు తపసిబిడ్డని, బ్రతికించి యసంబు గన్న బల్లిదున కొగిన్. నీలా. 1. 22.

జడులము సం. - జటులము (వాచ.).

జడ్డ[1] వి. కీడు, కష్టము, బాధ.

ఉ..... అవసానపు వేళల దండధారుచే, జడ్డలెకాని మేలు కొనసాగ దయో తలపోసి చూచినన్, బిడ్డలు లేనివానికి .... వి. పు. 5. 102.

జడ్డ[2] వి. (క. జడ్డ.) హల్లుతో కూడిన హల్లు.

కం. గురువులు నిడుదలు జడ్డ,క్కరముల బొట్టుల పిఱుందకడ నూఁదిన యక్కరములు. కవిజ. సంజ్ఞా. 13.

ఆ. ఒక్క పదములోనఁ బెక్కు విశ్రమములు, జరుగుచోట మొదట జడ్డలున్న, నడుగు వెడలు దనుక నందొక్కటియ కాని, యుండదొకట నదియు నొకట నిదియు. అప్ప. 3. 111.

సీ. జడ్డ యం చనఁగను సంయుక్త మొప్పును... ఆం. భా. 2. 188., అప్ప. 2. 338.

జడ్డన క్రి. విశ. ద్రు. తటాలున, శీఘ్రముగా.

కం. బిడ్డఁడు మ్రొక్కినఁ దల్లులు, జడ్డన నంకమున నునిచి చన్నులతుదిఁ బా, లొడ్డగిలఁ బ్రేమభరమున జడ్డువడం దడిపి రశ్రుజలముల ననఘా. భాగ. 1. 260.

కం. జడ్డనఁ గావలివారల, యొడ్డు గడచి పురిటి సాలయొయ్యన వెడలెన్. భాగ. 10 పూ. 140.

జడ్డి వి. నడుమ బరువును కట్టి ఇద్దఱు మనుష్యులు మోసికొని పోవుట కుపయోగించు పొడుగైన కఱ్ఱ (బ్రౌ.).

జ: జడ్డిపెట్టె, జడ్డియీఁటె.

జడ్డిగము వి. 1. విత్తనములు చల్లుటకై మూఁడు రంధ్రములు పొడిచి వెదగొర్తి మీఁద నమర్చెడు పిడుత, బీజావాపమున కుపయోగించు యంత్ర విశేషము.

గీ...యంత్రిక నామధేయంబు జడ్డి,గ మన విలసిల్లు చుండును గాలకంఠ. ఆం. భా 2. 232.

చం...చందురుఁ డొప్పె నెంతయున్, మనసిజుఁ డెల్ల ప్రాణుల మనంబులు చేలుగ రాగబీజముల్, పెను జతనంబుతోడ వెదపెట్టెడు రౌప్యపు జడ్డిగంబనన్. ... ప్రభా. 4. 124.

గీ...విశాఖజొన్నవి,త్తుధాత్రీ తలంబున వెదలుచల్ల, దగులు ప్రగ్గంపుపూన్కి జడ్డిగ మనఁగఁ, గిరణ బాహుళ్యమున సుధాకరుఁడు పొదలె. రా. వి. 3. 20.

2. తల, శిరస్సు. (మదము – శ. ర.).

కం. అడ్డము వోయిన మంత్రుల. జడ్డిగములు ద్రుంచె ... ఉ. రా. 3. 237.

సా: జడ్డిగములోనే మిడుతపోటు.

జడ్డిపెట్టె వి. (జడ్డి + పెట్టె) జడ్డికి కట్టిన పెద్ద పెట్టె (బ్రౌ.).

జడ్డియీఁటె వి. (జడ్డి + ఈఁటె) నడుమన పిడి గల యీఁటె (బ్రౌ.).

జడ్డు– జేద్దు. వి. (సం. జాడ్యమ్. క. జడ్డు) 1. జడను, అలసత, మాంద్యము,

ద్వి. దుడ్డున వీపు కంతులు గట్ట మోఁది, జడ్డు వాపినఁగొల్వు చాలు నా కనుచు. ద్వి. హరిశ్చ. ఉ. 1504 పం.

గీ. జాణతనమునఁ జేతుల జడ్డు విడిచి, నలువ యీకొమ్మ నొగిఁ జేసినాడు నేఁడు. భాగ. 8. 266.

2. కష్టము, బాధ.

కం. దుడ్డెలు రాకటు మసలిరి, జడ్డున నున్నారటంచు జనుదెంచి గురుం,డు ... కుచేల. 2. 91.

గీ. చూఁడి పాఁడి విధంబులు చూపలేని, గొడ్డుటావైన వలవని జడ్డు గాదె. నా. పంచ. 1. 51., హంస. 1. 214.

3. తగులము, అనుబంధము.

ఉ. ఏ పరమేశు పాదయుగ మెప్పుడు కోరి భజించి నేర్పరుల్, లోపలిబుద్ధితో నుభయలోకము లందుల జడ్డుఁబాసి యే, తాపము లేక బ్రహ్మగతిఁదారు గతశ్రములై చరింతురే, నా పరమేశు మ్రొక్కెద నఘాఘనివృత్తిదు భద్రకీర్తిదున్. భాగ. 2. 61.

ద్వి. ఒడ్డెయుప్పరివాని యోజ నీరాను, లొడ్డుక కీర్తుల నొందెద ననుచు, జడ్డునఁ దవిలి విచారంబు మాని, గొడ్డేఱు చెడిపోయెఁ గూలి రామయ్య. ప్రభులిం. 3. 83 పా. 4 పం.

4. పారవశ్యము. (చూ. జడ్డువడు).

విణ. జడము, తెలివి లేనిది.

శా. బాలుండెక్కడ బండి యెక్కడ నభోభాగంబుపైఁ జేడ్వడం, గాలం దన్నుట యెక్కడేల పడుచుల్ గల్లాడి రీజడ్డుఁబ, ల్కెలోకంబున నైనఁ జెప్పఁబడునో .... భాగ. 10 పూ. 257.

జ. జడ్డుఁదనము, జడ్డుపడు,

జడ్డుఁదనము వి. (జడ్డు + తనము) మాంద్యము, జడత్వము.

ఆ. సుతుల హితుల విడిచి చుట్టాల విడిచి యి,ల్లాలి విడిచి బహుబలాలి విడిచి, రాజు హృదయ మిడియె రాజీవనయనుపై, ధనము విడిచి జడ్డుఁదనము విడిచి. భాగ. 2. 53.

జడ్డుప(వ)డు–జేద్దువడు. అ. క్రి. (జడ్డు + పడు)

1. జడత నొందు. అలసత నొందు.

ద్వి. సుడివడ కెగురక సొలయక జడ్డు, వడక వెన్బడక తప్పక జారవోక. పండితా. దీక్షా. 61 పా.

ద్వి. జడ్డువడిన వ్రేళ్ళు సడలినఁ గంటి, గుడ్డవిసిన.... పండితా. మహిమ. 254 పా.

2. పారవశ్యము నొందు.

కం. బిడ్డఁడు మ్రొక్కినఁ దల్లులు, జడ్డన నంకముల నునిచి చన్నులతుదిఁబా, లొడ్డగిలఁ బ్రేమభరమున, జడ్డువడం దడిపి రక్షిజలముల ననఘా. భాగ. 1. 260.

శ్లో. తాః పుత్ర మంక మారోప్య స్నేహస్నుత పయోధరాః, హర్ష విహ్వలితాత్మాన స్సిషిచు ర్నేత్రజైర్జలైః. సం. భాగ. 1. 11. 30.

జత. వి. (క. జతె. త. సడై.) 1. జంట, యుగ్మము.

సీ. .... కొనగోటి జత లేడికొదమఁ బూని. హర. 5. 55.

2. సామ్యము, తుల.

కం. జతలేని పూఁపు గల్గుట, కతివలపైఁ బెల్లు రేఁగి యలజడి మీఱ, న్వెత పెట్టుదువే యిఁక నీ, బ్రతుకు బయల్గాను నాలిపయ్యర కుట్టా. నీలా. 3. 24.

2. జట్టు, పక్షము.

సీ. ఆ జతతోడ నేకాంత మాడితివి మా గుంపులో నీవుండఁ గూడ దనుచు. కువల. 3. 132.

4. చెలిమి, మైత్రి.

(వ్యవ.) వానికిని నాకును జత.

విణ. సమానము, సాటి.

సీ .... గట్టుల యెకిమీని పట్టి జతయె. నీలా. 1. 52.

ఆ. ఈడు దినుసు సాటి యెన దొర సరి జోడు, సవతు మాద్రి యుద్ది జత తరంబు, పురుడు నాఁగ సదృశమున కివి యాఖ్య లౌ. ఆం. సం. స్థా. 34,

జ: జతగట్టు, జతగూడు, జతపడు, జతపఱుచు, జతవచ్చు, జతిగెలు.

జత(లు) గట్టు. అ. క్రి. (√ జత) 1. జోడుగట్టు, (పక్ష్యాదులు) కవగూడు.

(వ్యవ.) ఆ పిట్టలు జతగట్టినవి.

2. గుంపుగూడు, సంఘీభవించు.

కం. హరి చరితంబులు రసని, ర్భరములు గా జతలు గట్టి పాడుదు రాతం, డరుదుగఁ బాడఁగ నాడుదు, రురుతర కరతాళ సంభృతోన్మద గతులన్. హరి. పూ. 8. 21.

జత గావించు. స. క్రి. (జతను+కావించు) చక్కఁ జేయు, సరిచేయు.

మ ... యథాస్థితన్ మెలపునయ్యల్ సుమ్ము లోక స్థితుల్, జతగావించు మహామహుల్ సురభి మల్లా ... మల్లభూ. నీతి. 18.

జతగూడు. అ. క్రి. (√ జత) 1. జతగా కూడు, జట్టుగా ఏర్పడు.

గీ. తానవరుసలు పెంచు గంధర్వగాయ, కులను జత గూడు నట్టువకులమువారి. దశా. 1. 264.

2. కలియు, రమించు.

ద్వి. జలపక్షు లిచ్చట జతగూడినట్లు, జలజాక్షి నెన్నఁడు జతగూడువాఁడ. రం. రా. కిష్కిం. 198 పా. 15 పం.

3. కలుగు, లభించు.

ఉ. కొమ్ములు తోఁక లేక జతగూడెను నీకు వృషాఖ్య యింద్ర ... దశా. 2. 413.

4. స్నేహము చేయు, చెలిమి చేయు.

(వ్యవ.) దుర్మార్గులతో జతగూడి వాఁడు పాడై పోయినాఁడు.

స. క్రి. కలియు, రమించు.

ద్వి. జలజాక్షి నెన్నఁడు జతగూడువాఁడ. రం. రా. కిష్కిం. 198 పా. 15 పం.

జతన – జతనము.

వి. 1. యత్నము.

మ. జతనన్ దత్పురి జంభభిన్నగరమున్ సాధింపఁగాఁ గోరి యీ, ప్సితముల్ చేకుఱ నెత్తు బల్మకర బిబ్బిలో యన న్మించు నంచిత శక్రోవల సౌధజాలములపై ... చంద్రా. 1. 16.

2. (ఎచ్చరించునపుడు ఉపయోగించు పదము.)

చం. అతులిత భక్తిఁ బూర్వదిశ యందు ననుగ్రహ యన్వధూటి దాఁ, గుతుకము మీఱఁగాఁ బసిఁడి కుంచియ వైచుచుఁ గొల్వు సేయు సం,తతమును హస్తకంకణ ఝుణత్కరణక్వణనంబు లవ్విభున్, జతన పరాకు స్వామి యను శబ్దములాగున నెచ్చరింపఁగన్. కళా. 8. 230. (జతను-శ. ర., చి. ని. పా.).

జ: జతనపడు.

జతనపడు – జతనుపడు. అ. క్రి. (√ జతన) యత్నించు (శ. ర.).

జతనము – జతన, జతనా, జతను. వి. (సం. యతనమ్.) 1. యత్నము.

కం. జతనంబున నర్థము సం,చితముగఁ గావించి క్రతు విశేషంబుల దే,వతలం దృప్తులఁ జేయమి, యతికిల్బిషకారి యందు రాగమవేదుల్. భార. శాం. 1. 78.

2, ఉత్సాహము; ఉత్సాహశక్తి.

సీ. హాళి జతన మన నడరు నుత్సాహంబు ... ఆం. భా. 1. 138.

సీ. మను వాఁడి జతనము మంతనం బనునట్టి యవి మూఁడు శక్తు లయాఖ్య లగుచు. ఆం. భా. 2. 190.

3. జాగ్రత్త.

సీ. ... ఇది జపోచితము సుమ్మీ జతనం బని వల చేతఁ బద్మాక్షవలయ మిచ్చి. పారి. 5. 66.

సీ. పెట్టినారము పట్టి బుట్టిలోఁ దులసిని జతనంబు భానువాసరము ఱేపు. విప్ర. 3. 77., హరిశ్చ. 5. 6.

విశే. 1. సిద్ధము, సన్నద్ధము.

గీ. తలిరు విలుకాని పట్టపు దంతు లనఁగ, జతన మైరంత దొమ్మరిసాను లంత. చెన్న. 2. 207.

2. నిరపాయము, పదిలము.

కం. దినకర తనయుఁడు రయమునఁ, జని గిరి గుహఁ జొచ్చి యందు జతనంబుగ డాఁ,చినభూషణ ములు ప్రమదం,బునఁ గొనివచ్చి రఘువిభుని ముందటఁ బెట్టెన్. భా. రా. కిష్కిం. 54.

ఉ ... ప్రసూతికాల మై,నం గదలంగ లేము జత నంబగు చోటికిఁ బోయి నిల్తమే. నా. పంచ. 1. 422.

3. శ్రేష్ఠము, మేలు.

చం. అతివల జాతి చేష్టిత కళాస్పదమర్మ విభేద వేదియై, జతనపు జవ్వనంబు డిగ జాఱకమున్నె యథేష్ట భోగముల్, ప్రతిదివసంబుఁ బొందకయొ ... అహ. 3. 77. (ప్రాఁత ప్రతి. పా.).

వ. వేల్పు దొరవిల్లు నీ వెండి కొండతుదల బలు వన్నెర తనంబుల జతనంబగుతేట లదికి యొక టిగాఁ జేయుచుండు ... అచ్చ. భా. 2. 30.

జతనము చేయు – పదిలపఱుచు, పదిలము చేయు. (రావణుని పాతాళ హోమ సందర్భమున)

కం. నలి నగర వరణ దుర్గం,బులు జతనము సేసి... భా. రా. యు. 1830.

జతనా – జతనము.

వి. (హెచ్చరించునపుడు ఉపయోగించు పదము).

చం. గడెలు పదాఱు చెల్లె ననఁగా విని కట్టికవారు ప్రమోఁత గ,న్పడ నవధారు దేవ జతనా యన గద్దియ డిగ్గి యందఱి, న్విడిదల కంపి ... కువల. 2. 47.

జతను – జతనము.

జ: జతగావించు, జతనుపడు, జతనుపఱుచు.

జతనుపడు అ. క్రి. (√ జతను) నిరపాయముగా నుండు, పదిలముగా నుండు.

కం. పదునాలుగు జగములు దన, యుదరంబున జతను పడఁగ నునుచు మహాకో,విదుఁ డొక మానవ భామిని, యుదరంబున నెట్లడంగి యుండె మహాత్మా. హరి. పూ. 4. 5.

జతనుపఱుచు స. క్రి. (√ జతనుపడు) 1. పదిల పఱుచు, భద్రపఱుచు.

గీ. బలము లన్నియు విడియంగఁ బనిచి జతను, పఱిచి విశ్రమించినఁ బదపడి నృపాలుఁ, డఖిల భూపాల వరులఁ బ్రియంబుతోడఁ, బిలిచి యుత్సాహ విభవ గాంభీర్య మెసఁగ. హరి. ఉ. 1. 81.

2. సిద్ధము చేయు, సిద్ధపఱుచు.

సీ. కుంకుమంబు రసంబు గోవజవ్వాజియు రత నాల గిన్నెల జతనుపఱిచి. శశాం. 3. 5. (శ. ర. పా.).

జతపడు అ. క్రి. (√ జత) 1. కూడు, కలియు.

సీ. మనసు గల్గిన బుద్ధియును దశేంద్రియములుఁ బ్రాణాదులును జతపడి వసించు. సీతారా. 3. 64.

2. చేకూరు, లభించు.

కం. కృత సంకల్పుఁడ వైనను, జతపడనేర వవి మోక్షసామ్రాజ్యంబుల్. అధ్యా. ఉ. 246 పొ.

3. సరిపడు, అనుకూలమగు (శ. ర.).

జతపఱు (ఱ) చు స. క్రి. (√ జతపడు) జతపడఁ జేయు (శ. ర.).

జతవచ్చు. అ. క్రి. (√ జత) సమానమగు, ఈడగు.

సీ. జతవచ్చు ననవచ్చు జంభారికాంతకు భువనైక విఖ్యాత భోగకలన,ను ... జాహ్నవి. పీఠి. 1. 72.

జతవిలము సం. విశే. (అ. ఆ. అ.) లక్కతోఁ జేయఁ బడినది (కల్కము, మొ.). వి. అ. పుం. అగ్గిని ప్రజ్వలింపఁ జేయు నొకానొక ద్రవ్యము.

జతి వి. (సం. యతిః. ప్రా. జఈ. క. త. జతి) 1. (సంగీ.) గీతభేదము.

ద్వి. జతి గీతములమీఁదఁ జప్పట లిడుచు, నతిశయ శివభక్తి నాడెడువారు. బస. పు. 1, [illegible] పం.,

పండితా. పర్వ. 356 పా.

2. నాట్య యోగ్య శబ్ద సంతతి.

సీ. ... నాట్యయోగ్య, శబ్దసంతతి పేరఁ జను జతు
లంచన ... ఆం. భా. 1. 130.

సీ. జతియెత్తికోలుచే బతగన్న పొదలిక తీరు
మానము చోటి తేటసొలపు. బహు. 5. 74.

3. గానయోగ్య శబ్దసంతతి.

కం. మొరడులు చిగిరింపఁగ జూల్, తెరలఁగఁ
జిత్తరువు బొమ్మ తెగఁ దల లూఁపన్, తెఱవల
తలమానిక మే,త్తెఱఁ బాడుచు వీణెపై జతిం బలి
కించెన్. చెన్న. 2. 237.

జతిగెలు వి. ఇ. (జత + తీఁగెలు) కాఁడికిఁ గట్టుటకై ఎద్దుల మెడకు తగిలించెడు పట్టెడలు, కాఁడి పలుపులు (శ. ర., బ్రౌ.).

జతుక సం. వి. ఆ. స్త్రీ. 1. చివుకపిట్ట, ఒక జాతి గబ్బిలము. 2. జని అను గంధ ద్రవ్యము, కోరింద. (వృ. వి.).

జతుకము సం. వి. అ. న. 1. రామఠము, ఇంగువ. 2. లక్క (మే. ని.).

జతుకారి సం. వి. ఈ. స్త్రీ. కోరింద (వృ. వి.).

జతుకృత్తు సం. వి. త్. స్త్రీ. కోరింద (వృ. వి.).

జతుకృష్ణ సం. వి. ఆ. స్త్రీ. కోరింద (వృ. వి.).

జతుని సం. వి. ఈ. స్త్రీ. చివుకపిట్ట, ఒక జాతి గబ్బిలము.

జతుపుత్రకము సం. వి. అ. పుం. – లక్క పూసిన పాచిక – పాశకగుటి, పాచికకాయ.

జతుమణి సం. వి. అ. పుం. ఒడలిపయిని గుండ్రని మచ్చలవలె బయలుదేఱు నొకానొక రోగము.

శ్లో. సమముత్పన్న మరుజం మండలం కఫరక్తజమ్,
సహజం లక్ష్మ చైకేషాం లక్ష్యో జతుమణిశ్చ సః.
—మాధవకరుఁడు. (వాచ. కల్ప.).

జతుముఖము సం. వి. అ. పుం. వ్రీహివిశేషము, ఒక జాతి వడ్లు.

జతురసము. సం. వి. అ. పుం. అలక్తకము, లత్తుక.

జతువు సం. వి. ఉ. న. అలక్తము. యావము, లత్తుక.
ఉ. ఈ. స్త్రీ. జతుక, ఒక జాతి గబ్బిలము.

జతూక సం. వి. అ. స్త్రీ. 1. చివుక పిట్ట, ఒక జాతి గబ్బిలము. 2. కోరింద, జనియను గంధద్రవ్యము (వృ. వి.).

జత్తిగె – జడ్డిగము. వి. విత్తనములు చల్లుటకై మూఁడు రంధ్రములు పొడిచి వెదగొఱ్ఱి మీఁద నమర్చెడి పిడుత, బీజావాపమున కుపయోగించు యంత్ర విశేషము (శ. ర.).

జత్తు విశ. (క. జత్తు - సామ్యము) సమానము.

ద్వి. జత్తులు గురిజపూసలు మెడఁ గట్టి, మత్తగ
జంబుల మదము మైనలఁది. నవ. 1. 46 పా.
1 పం. (వ్రాఁత ప్రతి. పా.).

వి. గమి, సమూహము, జట్టు.

కం. చిత్తజుఁడు వింటఁ దూపుం, జత్తాయతపఱచి
చిత్తజల్లుగ నేసెన్. విప్ర. 3. 86.

జత్రువు సం. వి. ఉ. న మూఁపును ఱొమ్మును కలుపు నెముకలు గల ప్రదేశము.

జత్వాశ్మకము సం. వి. అ. న. సిలాజిత్తు.

జద్దు – జడ్డు. వి. 1. పారవశ్యము. (చూ. జద్దువడు). 2. కఠిన హృదయత్వము, నిర్దయత (శ. ర., బ్రౌ.)

జ : జద్దువడు.

జద్దువ(ప)డు – జడ్డువ(ప)డు. అ క్రి. (జద్దు + పడు – ఆనందాదులచే) పరవశత నొందు.

సీ. జోకయై యప్సరస్సుదతీ కదంబంబు నింగి
మీఁదఁ బ్రమోదనృత్త మాడ. ... గీ. జద్దువడి
యుండె నొక కొంత ప్రొద్దు వేడ్క, నవయవం
బులు గరుదాల్ప నచ్యుతుండు, ప్రళయ జలనిధి
క్రింద లోఁబడినయట్టి, యుర్వి దంష్ట్రాంకురంబున
నుద్ధరించి. శివరా. 1. 64.

జనంగమి సం. వి. ఈ. స్త్రీ. చండాల స్త్రీ.

జనంగముఁడు సం. వి. అ. పుం. - జనుల నుండి తొలఁగి పోవువాఁడు. – చండాలుఁడు.

జనకతనయ సం. వి. ఆ. స్త్రీ. జానకి. శ్రీరాముని భార్య
(ఇట్లే: జనకసుత మొ.)

జనకుఁడు సం. విశ. (అ. నికా. అ) పుట్టించువాఁడు.
(ఉదా: దుఃఖ జనకుఁడు, సుఖ జనకుఁడు మొ.)

వి. అ. పుం. 1. తండ్రి. 2. విదేహదేశపు రాజు, (ఇతఁడు సీతాదేవి తండ్రి. ఆధ్యాత్మిక జ్ఞానవంతుఁడు).

జనచక్షువు(స్సు) సం. వి. స్. న. లోక చక్షువు, సూర్యుఁడు, జగము కన్ను.

జనత సం. వి. ఆ. స్త్రీ. 1. జన సమూహము. 2. జనత్వము.

జనత్ర సం. వి. ఆ. స్త్రీ. - జనులను ఆతపాదుల నుండి రక్షించునది – ఛత్త్రము, గొడుగు (వాచ).

జననము సం. విణ. (అ. ఈ. అ.) పుట్టించునది. వి. అ. న. 1. ఉద్భవము. పుట్టుట. 2. వంశము. 3. ఉత్పాదనము, పుట్టించుట.

జనని సం. వి. ఈ. స్త్రీ 1. మాత, తల్లి. 2. దయ. 3. చర్మచటిక, చివుక పిట్ట, ఒక జాతి గబ్బిలము. 4. యూథిక, అడవి మొల్ల (వృ. వి.). 5. కటుకరోహిణి (వృ. వి.). 6. మంజిష్ఠ, మంజిటి (వృ. వి.). 7. లత్తుక. 8. జటామాంసి (వృ. వి.). ఇ. ఈ. స్త్రీ. జని యను గంధద్రవ్యము. కోరింద (వృ. వి.).

జనపదము సం. వి. అ. పుం. - జను లుండుతావు – 1. దేశము (కే. ని.). 2. గ్రామము, పల్లె (నానార్థరత్నమాల).

జనపది సం. వి. న్. పుం. జనపదము యొక్క స్వామి, రాజు (కౌముది).

జనపదుఁడు సం. వి. అ. పుం. మనుష్యుఁడు.

జనప్రవాదము సం. వి. అ. పుం. కింవదంతి, నానుడి.

జనప్రియము సం. విణ. (అ. ఆ. అ.) జనుల కిష్టమైనది. వి. అ. పుం. 1. శోభాంజనము, మునగ (వృ. వి.). 2. ధాన్యాకము, కొత్తిమిరి (వృ. వి.).

జనము – జేనుము. వి. (సం. శణమ్. ప్రా. సణ. క. త. సణంబు) వి. నార తీయుట కుపయోగించు ఒక విధమైన పైరు. (వృత్తియందు 'ప' వర్ణము ఆదేశముగా వచ్చును).

ఉదా : జనపనార మొ.

ద్వి. జనము గలంగె రాజనము మలంగె. విష్ణు. పూ. 3. (శ. ర.).

జనపమోకు – జనపనారతో పేనిన పగ్గము.

సీ. మనక తిత్తులు తుంగ కనవు చాఁపలు వసి గొయ్యలు జనప మోకులును వలలు. చెన్న. 2. 204.

జనము సం. వి. అ. పుం. 1. మనుష్య సముదాయము. ఉదా : అబలాజనము, దాస జనము మొ. (ఇది ఏకవచనముననే బహువ్యక్తిబోధకమైనను బహువచనమునఁ గూడ పెక్కు ప్రయోగములు కలవు).

కం. జనములు దను నవమానించిన నిందించినను మాఱు సేయక సైరించిన శాంతాత్ముఁడు వారలు, మును చేసిన యట్టి సుకృతముల నాఁచికొనున్. భార. శాం. 5. 547.

గీ. వేదసారంబు సత్యంబు వినుఁడు సత్య, సారమూర్తి దమము దమసార మనఘులార మోక్షమీ పరిపాటి గారవమున, నాదరించు జనంబుల కందు ముక్తి. భార. శాం. 5. 549.

2. జన్మము. 3. మహర్లోకమునకు మీఁదిలోకము. న. 1. దమనకము, దవనము (వృ. వి.). 2. ప్రాణిద్యూతము (కే. ని. హేమ. ని.).

జనమేజయుఁడు సం. వి. అ. పుం – జనమును వృద్ధి పొందించువాఁడు – ఒకానొక చంద్రవంశపు రాజు (అర్జునుని మనుమఁడగు పరీక్షిత్తు కొడుకు).

జనయిత సం. విణ. (ఋ. త్రీ. ఋ.) పుట్టించువాఁడు, వి. ఋ. పుం. జనకుఁడు, తండ్రి.

జనయిత్రి సం. వి. ఈ. స్త్రీ. జనని, తల్లి.

జనరవము సం. వి. అ. పుం. 1. లోకాపవాదము, దూఱు. 2. కింవదంతి, నానుడి. 3. జనుల కలకలము.

జనవల్లభము సం. విణ. (అ. ఆ. అ.) జనుల కిష్టమైనది. వి. అ. పుం. శ్వేతరోహితము, తెల్లములుమోదుగు (వృ. వి.).

జనశ్రుతము సం. విణ. (అ. ఆ. అ.) లోకవిఖ్యాతమైనది; జనులచే వినఁబడినది.

జనశ్రుతి సం. వి. ఇ. స్త్రీ. నానుడి, జనులు చెప్పుకొనెడి వృత్తాంతము.

జనస్థానము సం. వి. అ. న. దండకారణ్యమందలి స్థాన విశేషము.

జనస్సు సం. వి. స్. స్త్రీ. జనలోకము, మహర్లోకము

నకు పైనుండు లోకము.

శ్లో. జనస్తపస్తత్య నివాసినస్తే. సం. భాగ. 3. 13. 27.

జనాంతము సం. వి. అ. పుం. 1. జన సమీపము. సా. ద. 6. 139. ('జనసమీపము'. వ్యాఖ్య.) 2. జన సముదాయము (విల్యమ్సు). 3. నిర్జన ప్రదేశము. 4. దేశము, జనపదము.

జనాంతికము సం. వి. అ. న. 1. జన సమీపము. 2. (నాటకము లందు) ఇతరులకు తెలియకుండ చాఁచినచేతి నడ్డు పెట్టికొని ఒండొరులు మాటలాడుకొనుట.

శ్లో. త్రిపతాక కరేణాన్యా నపవార్యాంతరా కథాః, అన్యోన్యామంత్రణం యత్స్యాజ్జనాంతే తజ్జనాంతికమ్. సా. ద. 6. 139.

క్రి. విశే. అప్రకాశముగా.

జనాంతుఁడు సం. వి. అ. పుం. యముఁడు (విల్యమ్సు).

జనాతిగము సం. విశే. (అ. ఆ. అ.) మనుష్యాతీతము సామాన్య జనుల శక్తికి మీఱినది.

జనార్దనుఁడు సం. విశే. (అ. ఆ. అ.) జనులను పీడించు వాఁడు. వి. అ. పుం - పురుషార్థలాభముకై జనుల చేత యాచింపఁబడువాఁడు; జనమును (- జన్మమును) నశింపఁ జేయువాఁడు — విష్ణువు.

జనాశ్రయము సం. వి. అ. పుం. — జనుల కాశ్రయము — మండపము.

జని సం. వి. ఇ, ఈ. స్త్రీ. 1. ఆఁడుది. 2. పెండ్లాము. 3. తల్లి. 4. కోడలు. 5. లక్క కలిగెడి యొకానొక తీఁగ, కోరింద (వృ. వి.). 6. జతుక, చివుకపిట్ట. 7. ఉత్పత్తి, పుట్టుక (కే. ని., మే. ని.).

జని(యి)ంచు సం. అ. క్రి. పుట్టు, కలుగు.

కం. ఆ రాజీవజముఖ బాహూరుపదంబుల జనించి రొగి । బ్రాహ్మణ ధాత్రీరమణ వైశ్యశూద్రులు, భూరిగుణోన్నతు లగణ్య పుణ్య చరిత్రుల్. మార్క. పీఠి. 27.

కం. ... ఆ ధవళాబ్జాక్షి పుత్రి యై జనియించెన్. మార్క. 1. 42., హరి. పూ. 1. 56., 4. 9.

జనితము సం. విశే. (అ. ఆ. అ.) ఉత్పాదితము, పుట్టింపఁబడినది.

జనిమము. సం. వి. న్. పుం. జన్మము, పుట్టుక (ఉణాది. 4. 147.).

జనుఁడు సం. విశే. (అ. ఆ. అ.) పామరుఁడు. (కే. ని.). వి. అ. పుం. 1. మనుష్యుఁడు.

కం. జనులకు నొడఁబా టగువిధ,మున నడచుచు లోకనింద్యముల నుడుగుచు మీఁ,దని యొకని కలిమి కులుకక, మనుజులతోఁ బొంది పొసఁగ మను టొప్పు నృపా. భార. ఉద్యో. 2. 31.

2. (బ) మనుష్య సముదాయము.

సీ. అంగనాజనులయుత్తుంగ సంగత కుచ కుంకుమ చందన పంకములయు. భార. ఆది. 3. 156.

జెనుకు — జెంకు.

అ. క్రి. (వెఱచు, భయపడు.)

సీ. ఎనుపోతు వానకు జనుకునా యింతైన వెల పెచ్చు గల తేజి వెఱచుఁగాక. వేణు. 24.

జనువు సం. వి. ఉ. స్త్రీ. న్. న. 1. జననము, పుట్టుక. 2. జంతువు.

జనుషాంధుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) జాత్యంధుఁడు, పుట్టుగ్రుడ్డి.

జనేష్ట సం. వి. ఆ. స్త్రీ. 1. జతుక, ఒక జాతి గబ్బిలము. 2. వృద్ధి అను ఓషధి (వృ. వి.). 3. పసుపు (వృ. వి.). 4. జాతి, జాజి (వృ. వి.).

జనేష్టము సం. విశే. (అ. ఆ. అ.) జనులకు ఇష్టమైనది. వి. అ. పుం. ముద్గరము అను ఒకానొక చెట్టు. (రా. ని.).

జనోదాహరణము సం. వి. అ. న. — జనులచే చెప్పుకొనఁబడునది. — యశస్సు (కల్ప.).

జెన్న వి. భూజంబువు, నేల నేరేడు (వృ. వి.). (శ. ర.).

జెన్నఁడు వి. (క. జన్న) అశ్వ విశేషము. (చి. ని — 'ఈ పేరు గల గుఱ్ఱము' శ. ర.).

జెన్నపుగాఁపరి వి. (√ జెన్నము) యజ్ఞరక్షకుఁడు, శ్రీరాముఁడు,

గీ. కడలి యెకిమీంద్ర గెలిచిన గరువ మూని,

యిపుడు జన్నంపుఁగాపరి నెదురఁ దివిరె. అచ్చ. రా. యు. 32.

గీ. తల్లులకు మ్రొక్కి వార లెంతయు నొసంగు, దీవనలు గాంచి యెనలేని ఠీని మెఱయ, నంత జన్నంపుఁగాపరి సంతసమునఁ, బుడమికానుపు చెలిఁగూడిఁ పొదలుచుండె. అచ్చ. రా. బాల. 212.

జన్నపుఁగూటిదొర వి. (√ జన్నము.) జన్నపుఁదిండి, వేల్పు, దేవత.

గీ. వీటఁ గల్గిన నాఁడెంపు బోఁటు లెల్ల, గూటువలు గూడి జన్నంపుఁ గూటి దొరల, మాటకయి మేను పూనిన మేటివేల్పుఁ, దేటగాఁ జూచుకోరిక్క నచ్చోటఁ జేరి. నీలా. 3. 51.

జన్నంపుఁదిండి దొరలు — దేవతలు.

కం. జన్నంపుఁదిండిదొరలన్· మున్నరకం బాఱఁ దోలి. ... అచ్చ. రా. యు. 69.

జన్నపుఁ జుక్క వి. (జన్నము + చుక్క) మఘా నక్షత్రము (శ. ర.).

జన్నపుఁదిండి వి. (జన్నము + తిండి) — యజ్ఞభోక్త — వేల్పు, దేవత.

సీ. కడఁగి జన్నపుఁదిండ్లు దొడరఁ ద్రిమ్మరు ప్రోడ కుఱ్ఱలగమితోడఁ గూడియాడు. నీలా. 1. 77.

గీ. అపుడె జన్నపుఁదిండిరాయండు సెలఁగి, పెక్కుఁ దెఱఁగుల రాచిల్కఁజిక్కఁజోదు, పనులకై వేఁడుకొన నియ్యకొని యతండు, నేను నెనలేని నెమ్మది నెనయు నెడల. అచ్చ. రా. బాల. 146. (జన్నపుఁదిండిరాయఁడు — ఇంద్రుఁడు).

జన్నపుఁబంది వి. (జన్నము + పంది) — యజ్ఞరూపమైన పంది - ఆదివరాహము.

దండకము ... బంగారపుంగంటి రేద్రిమ్మరిం జన్నపుంబందివై చెంది వైశంబ వాల్గొమ్మునం గ్రుమ్మవా ... అచ్చ. రా. యు. 161., నీలా. 2. 41.

జన్నపుఁబగవాఁడు — జన్నపు వేఁటకాఁడు (జన్నము + పగవాఁడు).

సీ. జక్కులదొర నేసి జన్నంపుఁబగవాఁడు ... సాం. ని. దేవ. 3.

జన్నపుగొంగ వి. (జన్నము + గొంగ) క్రతుధ్వంసి, శివుఁడు (శ. ర.).

జన్నపుటొజ్జ. వి. (జన్నము + ఒజ్జ) ఋత్విజుఁడు (శ. ర.).

జన్నపుబాఁపఁడు వి. (జన్నము + బాఁపఁడు) సోమయాజి.

ఉ. పుట్టకుఁ బట్టియై పడుచుబోఁటికిఁ బుట్టుచు సత్తి హత్తి చేఁబట్టఁగ రెండుగా నుడులు బల్కఁగ జన్నపుబాఁపఁడై తగన్, జుట్టడిదంబు జేజెమెయి సొమ్ములుగాఁ జదువుల్ ఘటింపుచున్, బిట్టు ప్రసిద్ధుతో సుకవిబృందముల న్మది నెంచి మ్రొక్కెదన్. ఉ. హారిశ్చ. 1. 9.

(ఇట జన్నపుబాఁపఁడు అనఁగా తిక్కన సోమయాజి అని తాత్పర్యము.)

జన్నపువిందు వి. (జన్నము + విందు) — జన్నపుఁదిండి - అమరుఁడు, వేల్పు.

ఉ. జన్నపువిందు సుందరులఁ జారణ వారణరాజయానలన్, గన్నది కాదె దీని మెయికైపులు వైపులు చూడ మెచ్చుటన్ ... శశాం. 3. 51.

జన్నపువేఁటకాఁడు. వి. (√ జన్నము) శివుఁడు.

గీ. విసపుమేఁతరి జన్నంపు వేఁటకాఁడు ... ఆం. సం. దేవ. 6.

జన్నము వి. (సం. యజ్ఞః. ప్రా. జణ్ణో. క. జన్నపు.) క్రతువు, యజ్ఞము.

కం. ... ఏలుము, జనవల్లభ పుడమి వడపు జన్నము లెలమిన్. భార. శాం. 1. 73.

గీ ... మహామునుల్ మృదునిఁ బ్రజాభిరక్షణమునకై నిల్ప శ్రుతులు జన్నములు దొంటి, చందమునఁ జెల్లె ... భార. శాం. 5. 496.

సీ ... జన్న మనంగ యజ్ఞము చెలంగు. ఆం. భా. 2. 171., అము. 4. 186.

జ: జన్నపుఁగాపరి, జన్నపుఁగూటి దొర, జన్నపుఁజుక్క, జన్నపుఁదిండి, జన్నపుఁబంది, జన్నపుఁబగవాఁడు, జన్నపుగొంగ, జన్నపుటొజ్జ, జన్నపుబాఁపఁడు, జన్నపువిందు, జన్నపువేఁటకాఁడు, జన్నసాల.

జన్నసాల వి. (సం. యజ్ఞశాలా — జన్నము +

సాల) యజ్ఞశాల.

కం....ఘాలా, భీలవిలోచనదహన, జ్వాలల మును దతు జన్నసాలను గాల్చెన్. శివ. సా. 302.

ద్వి. మెడనున్న పెయ్యఁదా మెడఁబెట్టికొనుచు, నెక్కుడు సంతోష మెసఁగఁ దోడ్కొనుచుఁ, జక్కనఁ దా జన్నసాల సొరంగ. పండితా. దీక్షా. 46 పా.

జన్ని వి. (సం. సన్నిపాతః) సన్నిపాతరోగము.

సీ. జన్నిరోగికి బత్తెజున్ను వేసినయట్లు పిల్లి నెత్తిని వెన్న పెట్టినట్లు. వేణు. 37.

సీ ... సన్నిపాతంబగు జన్ని యనఁగ. ఆం. భా. 2. 125.

జ: జన్నిగొను

జన్నిగట్టు. వి. (జన్నిదము + కట్టు) – యజ్ఞోపవీతధారి – 1. బ్రాహ్మణుఁడు. ('జన్నియ + కట్టు– యజ్ఞార్థములైన నియమముల నడపువాఁడు – బ్రాహ్మణుఁడు.' శ. ర.).

సీ. నేలవేల్పులు ... జన్నిగట్టులు ... నాఁగ బ్రాహ్మణులకు నామములగు ... సాం. ని. మాన. 2.

గీ. జన్నిగట్లకు బట్లకు నెన్నరాని, పైఁడికట్నంబు లొసఁగి ... నీలా. 3. 88.

గీ. జన్నిగట్టు ముత్తైదువల్ జతలజతల, నిలిచి యాడాడఁ బుత్తడి తళుకుఁ బళ్లెరంబులతో మంగళారతుల్ ప్రమద మెసఁగఁ, బట్టి యిచ్చిరి యమ్మహాభాగులకును. చెన్న. 1. 192., అచ్చ. రా. బాల. 42.

2. బ్రహ్మదేవుఁడు.

సీ ... చదువుల వేలుపు జన్నిగట్టు. ఆం. సం. దేవ. 9.

జన్నిగొను. అ. క్రి. (జన్ని + కొను) సన్నిపాతరోగపీడితుఁడగు.

ద్వి. చంక లడఁచికొంచు శంకరుఁ బొగడుచును నుర్కుచును గెర్లి చూచుచు జన్ని,గొనుచు గంతులు వేయుచును ... పండితా. పర్వ. 371 పా. (జన్నిగొను: – సంధి యెత్తినవానివలె ఒడలు మఱచి కేకలు వేయు అని భావము).

జన్నిదము – జందియ(దె)ము. వి. (సం. యజ్ఞోపవీతమ్. ప్రా. జణ్ణోవీదమ్. కం. జన్నివార) 1. యజ్ఞసూత్రము.

ఆ. అనఘ పితృపితామహ ప్రపితామహ,పూజనములు శిష్ట పూర్వకముగఁ, జేయవలయు నియతి దాయ దొడ్గిన జన్ని,దంబుతోడ భక్తిధామ మగుచు. భార. అను. 3. 199.

కం. జన్నిదము శిఖయు వెలిగా, నెన్ని సుకర్మములు చేసె నేనియు విప్రుం, డున్నతి కెక్కఁడు గావున, జన్నిదముల తెఱఁగు వినుఁడు సవిశేషముగన్. విజ్ఞా. ఆచా. 24.

సీ. జన్నిదంబులు కాలి సంకెలలై పడ్డఁ దెగఁ దన్ని మిన్నక తిరుగువారు. ఉ. హరి. 1. 102.

మ. పదియార్వన్నె పసిండి వల్కలములున్ భాసిల్లు ముత్యాల జ,న్నిదముల్ రత్నమయాక్షతంబులు. ... హరి. 4. 40., ఆం. భా. 2. 176.

జ : జన్నిగట్టు.

జన్నియ(న్నె) వి. (సం. యజ్ఞియమ్. ప్రా. జణ్ణో.)

1. దేవతా కార్యనియమము: నియమము.

గీ. ... దేవతా కార్య నియమ, సంజ్ఞగాఁ బల్కఁబడు జన్నె జన్నియ యన. ఆం. భా. 2. 174.

ద్వి. దేవియుఁ దాను నతి ప్రియగోష్ఠి, నున్నెడ నందొకఁ డొక్కయాఁ బోతు, జన్నియఁ జెడఁ జూచి దున్నంగ నెఱిఁగి. పండితా. మహిమ. 289 పా.

కం. క్రొన్ననఁబోఁడిరో దిట మగు, జన్నియ గైకొని మెఱుంగు జవ్వన మెల్లన్, మిన్నక కోనం గాచిన, వెన్నెలగాఁ జేయఁ దగునె వేటిఁడి వగుచున్. అచ్చ. రా. సుం. 38.

2. (దేవతాదుల నుద్దేశించి యథేచ్ఛముగా విడిచిన) ఆవు లేక ఎద్దు.

గీ. అతివ తొల్లింటి పుట్టువు నందు నొక్క,మౌని వేలిమి జన్నెవై యున్న నాఁడు, నా మధుర వేణు నాదంబున మది గరఁగి, తొరఁగఁ జేసితి సుస్నిగ్ధ దుగ్ధరసము. పాండు. 4. 192. (వేలిమి జన్నె – హోమధేనువు.)

గీ. గంధ లోభానుబంధి పుష్పంధయముల,ఝుంకృతులచే ఘణిల్లిన టింకెలిడుచు, విషమ శరు పేర జన్నియవిడిచి రనఁగఁ గ్రొవ్వి చరియించు నవ్వీటఁ

గోడెగాడ్పు. కవిక. 1. 25.

3. దేవతాదుల నుద్దేశించి యెత్తి యుంచిన వస్తువు, మీఁదు (శ. ర.).

జ(న్నె)న్నియ(ప)పట్టు— మీఁదుకట్టు.

ఉ. కన్నియఁగాని వేఱొకతెఁ గాను మనోహర రూప నీకు నే, జన్నియవట్టి యుంటి నెలజవ్వన మంతయు నేఁటిదాఁక ... విజ. వి. 1. 97.

జ: జన్నియవిడుచు.

జన్నియ(న్నె) విడుచు స. క్రి. (జన్నియ + విడుచు) 1. ఆఁబోతునుగా విడుచు.

కం. జన్నములు సేయు నెడఁ బక్వాన్నంబులు గుడుచుచుండు మధిపతి నిన్నున్, జన్నియ విడిచె రణముతఱి, మిన్నక కినుక పడక చనుమీ గృహమునకున్. భార. విరా. 4. 218.

2. యథేచ్ఛముగా ననుభవింప నిచ్చు.

కం. తిన్నని ప్రాయము వానికి, జన్నె విడిచి యన్నెలంత చక్కని వరునే, మన్నా రా వన్నా పో, వన్నా యనుఁగాని యోయి యన దెంతైనన్. శుక. 2. 206.

జన్మకారకుఁడు సం. విణ. (అ. రికా. అ.) జన్మము కలిగించు వాఁడు. వి. అ. పుం. తండ్రి.

జన్మకీలుఁడు సం. వి. అ. పుం. విష్ణువు (త్రి. ని.)

జన్మకుండలి సం. వి. ఈ, స్త్రీ. జాతక చక్రము.

జన్మతిథి సం. వి. ఇ. పుం. ఇ. ఈ. స్త్రీ. పుట్టినప్పటి తిథి.

జన్మదినము సం. వి. అ. న. జన్మించినప్పటి దినము, పుట్టిన రోజు.

ఇట్లే: జన్మదివసము మొ.

జన్మదుఁడు సం. వి. అ. పుం. — జన్మ మిచ్చువాఁడు. తండ్రి.

జన్మనక్షత్రము సం. వి. అ. న. జన్మించిన సమయమందున్న నక్షత్రము.

ఇట్లే: జన్మభము మొ.

జన్మపత్త్రిము సం. వి. అ, న. పుట్టిన సమయమందలి సూర్యాదిగ్రహస్థితులను దెలుపు పత్త్రిక.

జన్మభాక్కు సం. వి. జ్. పుం. — జన్మమును పొందినది — ప్రాణి.

జన్మభూమి సం. వి. ఇ. ఈ. స్త్రీ. 1. జన్మస్థానము, పుట్టిన చోటు. 2. ఆఁడుగుఱి.

ఇట్లే: జన్మావని మొ.

జన్మభృత్తు సం వి. త్. పుం. — జన్మము దాల్చినది — ప్రాణి.

జన్మము సం. వి. న్. న. 1. ఉత్పత్తి, పుట్టుక; కలుగుట. 2. తోయము, నీరు (కే. ని.).

జన్మరాశి సం. వి. ఇ. పుం. పుట్టునపుడు చంద్రుఁడున్న రాశి.

జన్మలగ్నము సం. వి. అ. న. పుట్టిన లగ్నము.

జన్మవర్త్మము సం. వి. న్. పుం. జన్మభూమి, యోని, ఆఁడుగుఱి (త్రి. ని.).

జన్మశయ్య సం. వి. ఆ. స్త్రీ. పురుటి మంచము.

జన్మశోధనము సం. వి. అ. న. 1. జన్మమును శోధించుట. 2. జన్మమువలనఁ గలిగిన దేవ ఋషి పితృ ఋణములను తీర్చుట.

జన్మాంతరము సం. వి. అ. న. మఱియొక జన్మము. (పూర్వ జన్మము, ఉత్తర జన్మము).

జన్మాంతరీయము సం. విణ. (అ. ఆ. అ.) మఱియొక జన్మము నందైనది.

జన్మాష్టమి సం. వి. ఈ. స్త్రీ. శ్రీకృష్ణాష్టమి, శ్రావణ మాస కృష్ణ పక్షాష్టమి.

జన్మి సం. వి. న్. పుం. — జన్మము కలది — ప్రాణి.

జన్మించు సం. అ. క్రి. జన్మము నొందు, పుట్టు.

గీ. అట్లు జన్మించి లావణ్య మగ్గలించి, యంగములు తొంగలింప బాల్యమున మెఱసి. మార్క. పీఠి. 33., హరి. పూ. 1. 68.

జన్య సం. వి. ఆ. స్త్రీ. 1. తల్లి చెలికత్తె. 2. సంతోషము (హేమ. ని.).

జన్యము సం. విణ. (అ. ఆ. అ.) 1. పుట్టుటకుఁ దగినది. 2. జాయమానము, పుట్టుచున్నది. 3. ఉత్పాద్యము, పుట్టింపఁ దగినది. 4. జనకము, పుట్టించునది. 5. జనులకు హితమైనది. 6. పెండ్లి కూఁతు యొక్క జ్ఞాతి, భృత్యుఁడు అయినది (జనము). 7. పెండ్లి కొడుకునకు మిత్త్రమైనది (జనము). 8. నిందితము, దూఱఁబడినది. వి. ఆ. న. 1. జన

నము, పుట్టుట. 2. హట్టము, అంగడి. 3. యుద్ధము. పుం. న. 1. జనవాదము, కింవదంతి. 2. అపవాదము, దూఱు (కే. ని.).

జన్యుఁడు సం. వి. అ. పుం. తండ్రి (మే. ని.).

జన్యువు సం. వి. ఉ. పుం. 1. జననము, పుట్టుక. 2. ధాత, బ్రహ్మ. 3. అగ్ని. 4. పిత, తండ్రి. పుం. స్త్రీ. 1. ప్రాణి. జంతువు. 2. అపత్యము, సంతానము (కే. ని.).

జప సం. వి. ఆ. స్త్రీ. – దాసనము (వ్య. ని.).

జపనము సం. వి. అ. న. జపము, జపించుట.

జపమాల సం. వి. ఆ. స్త్రీ. జపసరము, జపసాధనమగు తావళము.

జపము సం. విణ. (అ. ఆ, అ.) జపించునది. వి. అ. పుం. 1. మంత్రాదుల యావృత్తి, మంత్రాదుల యక్షరములను వాని యర్థము ననుసంధించుచు మానసికముగాఁ గాని కొంచెము పెదవి గదల్చుచు మిక్కిలి మెల్లని యెలుఁగుతోఁ గాని పెద్ద యెలుఁగుతోఁ గాని జపమాల మొ. లెక్కించుచు ఉచ్చరించుట. 2. పాఠము, వేదాధ్యయనము.

జపి(యి)ంచు సం. స. క్రి. జపము చేయు.

కం. ... కల్మషము లెల్లఁ బాపఁగ నా మె,చ్చిన యట్టి పరమ సాధన, మనుస్మృతి జపించునది. నియతి మెయి దానిన్. భార. శాం. 4. 212.

కం. తొలి తొలి యిమ్మంత్రము ని,శ్చల మానసుఁడై జపించి జపియింపంగా, వలయు ననుస్మృతి ... భార. శాం. 4. 212.

ఉ. ... నీ,వైరులు మౌనులై విపిన వాటిని నీవ గురుండవంచు నీ, పేరిటి యక్షరంబులె జపింతురు శ్రీ నరసింహ భూవరా. నర. స. 3. 26.

వ. ... అమ్మహీసురుఁడు సారస్వతసూక్తంబులు జపియించె. మార్క. 5. 211., భార. శాం. 4. 214.

జప్యము సం. విణ. (అ. ఆ. అ.) జపింపఁ దగినది. (మంత్రము). వి. అ. పుం. న. జపము.

శ్లో. జప్యేనైవ తు సంసిద్ధ్యే ద్బ్రాహ్మణో నాత్ర సంశయః. మను. 2. 87.

జబర^{1} వి. రెమ్మ, ఉపశాఖ.

సీ. ... చివ్వ చివక మల్లె జబర ... అన నుపశాఖ చెలఁగు ... ఆం. భా. 2. 37.

జబర^{2} వి (సం. ఖపురః) పోఁక పట్ట (బ్రౌ. - 'పోఁక మీఁది నార' అని శ. ర.).

జబురుకొను స. క్రి. మ్రింగు (బ్రౌ.).

జబురుజంగి(గీ) వి. (హిం. జఫర్ జంగ్) ఒక విధమైన పిరంగి. అగ్ని ప్రసారణము.

గీ. జబుపు జంగులు పెనఁచి బిట్టుబుక సేయ. రంగా. 3. 89.

ద్వి. ఖోవని నాల్గు దిక్కులుఁ జుట్టి పెటులు, క్రోవులు జబురుజంగులు పిరంగులును. అ. మ. క. 3. 171 పొ. 15 పం.

గీ. ... సుర, క్రోవి పీరంగి బాణము గుంటిక్రోవి, జబురుజంగి తుపాకి జజా యనంగ, వెలయు నగ్ని ప్రసారణాఖ్యలు మహేశ. ఆం. భా. 2. 218.

శా. ... రేకలా జబురుజంగీ రామసింగీ పిరం,గీలు ... రంగా. 3. 119, 66.

జబ్బ వి. భుజము; తుంటి, కటిపార్శ్వ భాగము (బ్రౌ.).

రగడ. హెచ్చు మీఱిన మంచి జబ్బల యెఱచి, బోనపుబంటుఁ దేఱిచి. అచ్చ. రా. యు. 64., ఆం. భా. 2. 138.

సీ. కొంగవాల్నఱుకు లంగుళులఁ బట్టుచు జబ్బలంటఁ గుట్టిడ వెజ్జు నగయువారు. ఆము. 6. 85.

(పొట్టేళ్ల వర్ణనము) సీ. విప్పు జబ్బల కాళ్లు వ్రేల్మట్టు తోఁకలు గురువర్తులాండముల్ కొద్ది చెవులు. ప్రబంధ. 133.

జబ్బు వి. 1. జడిమ, మాంద్యము.

కం. నిబ్బరపుఁ గలికి చూపులు, జబ్బించుక లేని యొడలు సన్నపునడుమున్, మబ్బుకురు లుబ్బు కుచములు, బిబ్బీలకుఁ గాక కలవె పృథివీ స్థలిపై. వీథి. 33.

2. దౌర్బల్యము, అసమర్థత.

మ. ... అ,క్కుల కాంతార కుతారకుం దనయుఁ డన్ కూర్మిన్ గృపం జూచి భూ,స్థలిలో వెల్వడఁ గొట్టనట్టయిన నాజ్ఞల్ జబ్బు దాఁకున్ బయిన్. సారంగ. 2. 240.

3. వ్యాధి, రోగము.

(వ్యవ.) వాఁడు జబ్బు చేత నెల దినముల నుండి యిల్లు కదల లేకున్నాఁడు.

4. శైథిల్యము. సడలు.

సీ. కౌఁగిలించిన జబ్బుగాఁ గౌఁగిలించుట యురక చెక్కున మోము లుంచుకొనుట. దశా. 7.70.

సీ. మనసు కక్కుఱితి మెల్లన లేచి చేతులఁ గాంతుని జబ్బుగాఁ గౌఁగిలించు. మనుచ. 3. 123.

విశే. 1. అలసము, మందము.

ఉదా: జబ్బునడక.

2. అస్వస్థము. వ్యాధితము, రోగగ్రస్తము.

(వ్యవ.) వాఁడు జబ్బుగా నున్నాఁడు. వానిది వట్టి జబ్బుశరీరము.

3. క్షుద్రము, నీచము; చెడ్డది.

ఉదా : జబ్బుకవి, జబ్బుకావ్యము, జబ్బుసరకు, జబ్బుసంవత్సరము. జబ్బుదినములు.

జ : జబ్బుచేయు, జబ్బుపడు, జబ్బువదులు.

జబ్బుచే(సే)యు స. క్రి. (జబ్బు + చేయు) అణఁచు.

ద్వి. భూత సంఘముల యుబ్బులు. జబ్బుసేసి. ద్వి. హరిశ్చ. పూ. 2181 పం.

అ. క్రి. వ్యాధి సంభవించు, రోగము వచ్చు.

ఉదా : వానికి జబ్బు చేసినది.

జబ్బుపడు అ. క్రి. (జబ్బు + పడు) 1. మందమగు. (శ. ర.) 2. నిష్ఫలమగు, వ్యర్థమగు.

కం. గొబ్బున గొబ్బునఁ జేతికి, నబ్బిన కైదువులఁ జెనకి యాడిన చెనకుల్, జబ్బువడుఁ గాని యేమిట, మబ్బొరయద మునిమనస్సమాధిజ్యోత్స్నన్. కకు. 1. 181.

3. నిరుత్సాహమగు, డీలుపడు.

గీ. ... అగ్గిబ్బ కడుపు, నిబ్బరంబుగఁ బట్టంగ నబ్బకున్న, జబ్బువడి యందఱును గడు నబ్బురముగ, బొబ్బ లిడుకొంచుఁ బాఱిరి ప్రోలిదరికి. నీలా. 2. 66.

4. భగ్నమగు, చెడు.

ద్వి. కడు జబ్బుపడుఁ జుమ్ము కార్యంబు లెల్ల, నిడుమ లంతంతకు నెడపక పొడవు. ద్వి. తి. సా. 2. 26 పా. 4. పం.

5. వ్యాధి పీడితుఁ డగు.

ఉదా: వాఁడు జబ్బుపడి రెండు నెల లయినను తేఱుకొన లేదు.

జబ్బువదులు అ. క్రి. (జబ్బు+వదులు.) విశ్లథమగు.

సీ. నరహరి భవనంబునకుఁ బ్రదక్షిణముగాఁ జన కున్నఁ బుణ్యముల్ జబ్బువదులు. శ్రీరం. మా. 4. 134. (ఇట 'నశించు' అని భావము.)

స. క్రి. బిగువు సడలించు.

(వ్యవ.) ఆత్రాడు కొంచెము జబ్బువదులుము. చేతులు జబ్బు వదలినాఁడు.

జమట – జంట.

వి. (కవ, జత. శ. ర., బ్రౌ.)

జ: జమట పాఁత.

జమటపాఁత వి. (జమట + పాఁత) డేగను చేత నుంచుకొను నప్పుడు దానిగోళ్లు గ్రుచ్చుకొనకుండ వేసికొనెడు మడత గుడ్డ. (శ. ర, బ్రౌ.)

జమదగ్ని సం. వి. ఇ. పుం. భృగువంశ్యుఁడగు నొక ఋషి (ఇతఁడు ఋచీకునకు సత్యవతియందుఁ బుట్టిన వాఁడు. పరశురాముని తండ్రి.)

జమనము సం. – జేమనము (వాచ.).

జమలి, జమళి, జమిడి, జమిలి విశే. (సం. యమళమ్. ప్రా. జమళం. క. జవళి.) జంట యైనది; ఇమ్మడి యైనది (జమలి పదమందలి 'ఇ' కారమునకు ఒక్కచో లోపము కన్పట్టుచున్నది).

శా. లీలన్మధ్యమ నాడి నా జమలి గాలిం ద్రొవ్వ లావెక్కి యుత్కీలంబై యెగఁబ్రాఁకి చిద్గగన వీథిం జెంది...పి. శకుం. 2. 114. (జమలి గాలి – ప్రాణాపాన వాయువులు).

సీ. ... నిజోదరంబున దామయుత నిబద్ధ, మగు నులూఖలము రయం బెసఁగంగ నాకర్షించి చని మందగవని కెలని, జమిలి మద్దులతోడ సంరంభమునఁ దగిలించి ... హరి. పూ. 5. 243.

చం. ...పసిండిగిండియుం, బగడపుఁ గోళ్ల మంచము జమల్పుఅపున్ .... యయా. 5. 12.

సీ. జమిలి మొలత్రాట నినుప కచ్చడ మమర్చి. విక్ర. 2. 97.

ద్వి. జమళి క్రొమ్మొగులుఁ జంచల పెట్టు క్రొవ్వు. ద్వి. పరమ. 3. 221 పా.

సీ. ... జమి డిమ్మ డిబ్బడి జంట రెండు, దుగ రెట్టి దువ యన ద్విగుణాఖ్య ... సాం. ని. మాన. 29.

వి. 1. స్త్రీ పురుషుల జంట, కవ.

సీ. ... దోయి జోడు,జంట జమళి కవ దంట యమడ యన ద్వంద్వ మై పరఁగు ... ఆం. భా. 2. 100.

2. రెట్టిదూరము.

కం. యోజన కోటిద్వయ మిత,మై జనలోకంబు మీఁద నగుఁ దద్ద్విగుణం, బా జగతి తపోలోకం, బా జమిలిన్ సత్యలోక మభినుతిఁ గాంచున్. శ్రీ. రం. మా. 1. 109. (ఆ జమిలిన్ – దానికి రెట్టి దూరమున)

జమిలి చంపులు చంపు – జంట చావులుగా చంపు.

గీ. అప్పు డతికాయుఁ డారౌర యద్రిచరులు, జమిలి చంపులు చంపి రిచ్చట నటంచు. రామా. 8. 165.

జమిలినాల్కల తొడవుల సామి – నాగభూషణుఁడు, శివుఁడు.

గీ. మగువ నీ కిట్టివగలచేఁ బొగలఁ దగునె, జమిలి నాల్కల తొడవుల సామి యిపుడు, కనికరము దప్పెఁ గాఁబోలుఁ గాక కోఁతు, లెఱచిదిండుల గెలుచుట యెందుఁ గలదె. అచ్చ. రా. యు. 460.

జమిలి మాటలు - నత్తి మాటలు (బ్రౌ.).

జ : జమలించు, జమలిమండెఁగ, జమలిముక్కాలి.

జమ(మి)లించు స. క్రి. (√ జమలి) రెట్టించు, ద్విగుణీకరించు. (శ. ర. అ. క్రి. రెట్టి యగు, ద్విగుణమగు; అతిశయించు, బ్రౌ.).

జమలిక, జమళిక, జమళిగ, జమిడిక, జమిలిక వి. (సం. యమళికా.) చర్మవాద్య విశేషము (శ.ర., బ్రౌ.).

సీ. జమళిగ యంచన యమళిక విలసిల్లు. ... ఆం. భా. 1. 128.

గీ. వచ్చి జమళిగ వాయించి. ... శుక. 2. 414.

వ. ... ఒంటికంటి యురుమ పంబ జమిడిక తప్పెట గిడిబిడి తుడుము చక్కి చుయ్యంకియును ... హంస. 8. 29.

జమలిమండెఁగ వి. (√ జమిలి) పారపూరి, భక్ష్య విశేషము.

సీ. గుజ్జుగాఁ గాఁచిన గోక్షీరపూరంబు జమలి మండెఁగలపైఁ జల్లిచల్లి. నైష. 6. 120.

జమ(మి)లిముక్కాలి వి. (జమలి + మూఁడు + కాలు) షట్పదము, తుమ్మెద.

సీ. గద్దఱి జమలి ముక్కాలి బారులు మ్రోయ ... రసిక. 3. 94. (శ. ర. పా.).

గీ. అలరు పొక్కిట పొన్నపూవలన వెడలి, కులుకుఁ జన్గుబ్బతమ్మి మొగ్గలకు సాగు, జమిలి ముక్కాలి కొదమ పెంజా లనంగ, నలరుఁబోడికి మెఱుఁగారు నారు దనరు. నీలా. 2. 25.

గీ. అగుచు జిగి చెక్కుగవ జాఱు నాము నీరుఁ, గ్రోలుటకుఁ జేరు జమిలి ముక్కాలిబారు, గొనబు పాటల కెదఁ గేరుకొనుచు సారు, నెరపు నెఱవేల్పు నామది నిలుచుఁ గాత. అచ్చ. రా. బాల. 7.

జమా(మ) వి. (హిం. జమా.) ఆదాయము, రాఁబడి (శ. ర.).

జ: జమాఖర్చులు.

జమాఖరుచే(ర్చే)లు వి. బ. (√జమా. హిం. జమా ఖర్చ్ - బ్రౌ. మిశ్ర.) అయవ్యయములు.

చం. ... శో,భనతరచంద్ర దీధితులపంక్తి జమాఖరుచు ల్గణించి యిం,తనుకొని కాలమన్ గణకుఁ డప్పుడు తీర్చి లిఖించినట్టి యా,దిన వహి లెక్క వ్రాలనఁగఁ దెల్విగఁ జుక్కలు పర్వె నత్తఱిన్. హంస. 1. 142.

జమాబంది వి. (హిం. జమాబంది.) పన్ను ఏర్పాటు చేయుట (శ. ర.).

జమాబందీ - జమాబంది.

మ. ఆ రాజశిఖావతంసము ... సరకారుతోఁ గల జమాబందీవిచారంపుఁజొ,ప్పును దన్నిష్కృతియున్ ... ఆద్యంతమున్ దెల్పినన్. రంగా. 2. 9, 27.

జమీందారి వి. (హిం. జమీన్దారి) జమీందారు క్రింద నుండు భూమి (శ. ర.).

జమీందారు వి. (హిం. జమీందార్) రాజునకు పన్ను కట్టు నొక యధికారి.

ఉ. కారుణికత్వ మేర్పడ శ్రీకాకుళపుం సరకారులో జమీం,దారుల రామరాజు వసుధావలయేశ్వర ముఖ్యులన్ ముదం బాడఁగఁ బిల్వఁ బంపుము ...

రంగా. 1. 151.

జమీను వి. (హిం. జమీన్) భూమి. (శ. ర.).

జముఁడు వి. (సం. యమః. ప్రా. జమో. క. జవ.)

కం ... పదము మహిం, దునిసి పడుఁగాక యని పెలుచన శపియించుటయు వెఱచి జముఁ డాతురుఁడై. హరి. పూ. 1. 178.

గీ. జముఁడు గుదెతాల్పు పోతుగుఱ్ఱము గలాఁడు, దక్కినపు ఱేఁడన యమాఖ్య దనరు ... ఆం. భా. 1. 50., నైష. 3. 74.

జముని తెంకికిఁ బనుచు, జముపీటి కతిథులఁ జేయు - చంపు.

కం. అమ్మల వమ్మయి చనుట ది,రమ్ముగఁ బొడగాంచి కోఁతిరాయఁడు గడిమిం, గ్రమ్మఱ నొక గట్టా రే,ద్రిమ్మరిపై నేసి జమునితెంకికిఁ బనిచెన్. అచ్చ. రా. యు. 485,

కం. శుకసారణ ధూమ్రాక్షా,దిక సేనాధీశు లొక్కదెస దశకంఠుం, డొకదెస యతుల జముపీ,టికి నతిథులఁజేసి రోహటింపక యధిపా. ఉ. రా. 3. 16.

జముఁగూడు, జమునిఁ జేరు. జమునిల్లు సొచ్చు, జముని ప్రోలి కేఁగు - చచ్చు.

సీ. సూతు నంతట శితాశుగ పరంపరచేత జముఁ గూడ ననిచి ... ఉ. హరి. 1. 46.

కం. నేజము గొని యిప్పోటున, నే జమునిం జేర్తు నమచు నిశిచరవీరుల్, జేజే లిడ సాహసమున, జేజేలగజంబు కుంభసీమం గ్రుమ్మెన్. శశాం. 5. 25.

సీ. జమునిల్లు సొచ్చిన జంతువునైనను గాచు నెమ్మెయి నను రాచమాట. భార. విరా. 2. 204.

ఆ. అటులు జంబుమాలి దిట మంతయును దూలి, సరగఁ బోరఁ గూలి జమునిప్రోలి, కేఁగినట్టి జోలి యెఱచిమేపరు లోలిఁ, దెలుప నవుడు గఱచి దీవి ఱేఁడు. అచ్చ. రా. సుం. 116.

ఉ: జముదెస, జమునయ్య, జముసెక్కిరింత, జముపగతుఁడు.

జముకాణ(ళ)ము - జంబుకాణము, జంబుఖానము, జమ్మఖాణము. వి. (హిం. జమ్‌ఖానా) కూర్చుండుటకై ముతుకనూలితో నేసి క్రింద పఱచెడి ఆస్తరణ విశేషము.

సీ. ప్రథమాద్రి సభయందుఁ బఱచిన కెంబట్టు జముకాణ మనఁగ రాగము జనించె. మనుచ. 5. 40.

గీ. నీలనీలాంబరము జముకాళముగను, జలరుహాక్షున కెల్ల రాజసము లొసఁగఁ, జాలి సురనుతి గను భోగి సార్వభౌము, శేషు శ్రీభాష్యరచనా విశేషుఁ గొలుతు. ప్రబంధ. 3., చంద్ర. 4. 41.

జముదళము - జముదాడి.

(పొడుగుపిడి గల కటారి, బాఁకు).

గీ. బొమిడికంబులు వెట్టి జోళ్ళమరఁ దాల్చి, చల్లడంబులు దొడిగి కాసలు బిగించి, జముదళంబులు చెక్కి బల్లెములు పూని, వెడలి రప్పుడు పెక్కండ్రు వేటకాండ్రు కవిరా. 2. 81.

జముదాడి - జంజోడి, జముదళము, జముదాళి, జమ్ముదాడి. వి. (సం. యమధాటీ. ప్రా. జమహాడి. త. సముదాడు. హిం. జంధర్.) 1. యముని ధాటి.

సీ. యమనిష్ఠధాటియు నాయుధభేదంబు జముదాడి యం చన నమరియుండు. ఆం. భా. 3. 60.

సీ. జముదాడి యని తోఁప జముదాడి పోటులం గూలఁ ద్రోతుముగదా ఘోరలీల. కృష్ణ. 3. 18., రామా. 2. 24.

2. నిడుపైన పిడి గల కటారి, బాఁకు.

సీ. జముదాడి యనఁగను యమధాటి చను ...ఆం. భా. 2. 217.

సీ. జముదాడి గెల్చు నాజముదాడి యల్పమే సింగపుమిత్తి నాచేతికత్తి. రామా. 2. 24.

చం. కదిసి వెడంద బల్లెములఁ గైదువులన్ జముదాళ్ళ ... మోఁదిరి కోఁతిబంటులన్. అచ్చ. రా. యు. 127., కృష్ణ. 3. 18.

జముదాళి - జముదాడి,

(నిడుపైన పిడి గల కటారి, బాఁకు.).

సీ. తలగుడ్డ నొడు పింత దప్పించి చేయిచ్చి కుడికేల జముదాళికొలఁదిఁ బొడిచి. రా. వి. 3. 67.

కం. కమలాస్త్రుఁడు గెంజిగురుం, జముదాళిని గమ్మఁదేనెఁ జమరెడి భంగిన్. దశా. 7. 240.

జముదెస వి. (√ జముఁడు) దక్షిణదిక్కు.

చం. జముదెస వెండికొండ ఘనసాల మగస్త్యధరాత్మజాలలా, మము పరిఖాబ్ధి రాజ్యగరిమం బపవర్గసుఖంబు రాజర,త్నము పరమేశ్వరుండు వటునాథుఁడు కావలికాఁడు తన్మహ,త్త్వముఁ గొని యాడఁగా హరిపితామహ శేషులకైన శక్యమే. కాశ. 1. 63.

జమున వి. (సం. యమునా. ప్రా. జఉణా) యమునానది.
గీ. కొమరు దళుకొత్త ననయంబు జమునపొంత, మెలఁగు ... నీలా. 1. 81.
జమునతోఁబుట్టు – జమునసైదోడు (శ. ర.).
జ: జమునసైదోడు, జమునగొంగ.

జమునగొంగ వి. (జమున+గొంగ) బలరాముఁడు.
సీ ... జమునగొంగ, యన బలభద్రు పేళ్ళగు ... సాం. ని. దేవ. 15.

జమునయ్య వి. (√ జేముఁడు.) సూర్యుఁడు.
సీ. కోనలు వెలిఁగింపఁ గాన కీ జమునయ్య చాయ చీకటి నుగ్గుచాయ నొనరు. అచ్చ. భా. 2. 50.
ఇట్లే: జముతండ్రి.
గీ. చాయపెనిమిటి జముతండ్రి జగముకన్ను, తమ్మిచుట్టము మినురతనమ్ము ప్రొద్దు ... అన సూర్యుఁడౌ ... ఆం. భా. 1. 81.

జమునసైదోడు వి. (జమున+సైదోడు) యమునాభ్రాత, యముఁడు.
గీ. జమునసైదోడు పెతరులసామి జముఁడు ... దక్కినంపు, సామి యన నంతకుండొప్పు ... ఆం. సం. దేవ. 19.
జమునతోడు – జమునసైదోడు.
సీ ... దక్కిన మేలుమేటి జమున, గీ. తోడు గుదెతాల్పు పెతరుల ఱేఁ డనంగఁ, గాలుని సమాహ్వయములగు ... సాం. ని. దేవ. 12.

జమునెక్కిరింత వి. (√ జేముఁడు.) దున్న, మహిషము.
గీ. దుంత యెనుపోతు జమునెక్కిరింత దున్న, యనఁగ మహిషంబునకు సమాహ్వయము లమరు. ఆం. సం. తిర్య. 10.

జముపగతుఁడు వి. (√ జేముఁడు) యమశత్రువు, శివుఁడు.
గీ. జముపగతుఁడు బూచులదొర జంగమయ్య, మినుసిగ గలాఁడు ముక్కంటి యనఁగ నిట్లు, యౌగికంబులు భవదాఖ్య లలరియుండు. ఆం. భా. 1. 37.

జమ్మి(మి) వి. (సం. శమీ. ప్రా. సమీ. త. సంబై.) శమీవృక్షము.
కం. నమ్ముము కైదువు మోపగు,జమ్మి వెసం బ్రాఁకి విడిచి చాపము నా కం,ది మ్మనుడుఁ జేయునది లే,కమ్ముగ్ధుం డమ్మహీజ మలసత నెక్కెన్. భార. విరా. 4. 112.
సీ. ... జమ్మి యం చనఁగను శమి దనర్చు. ఆం. భా. 2. 48.
ద్వి. అనిన భూమింజయుఁ డానంద మొప్ప, జనితానురాగుఁడై జమి డిగ్గ నుఱికి. ద్వి. భార. 2. 42 పొ.

జమ్ము – జేంబు.
1. లావుతుంగ, తృణవిశేషము.
2. జంబువు, నేరేడు (వృ. వి.).
జ: జమ్ముగూడ, జమ్మేఱు.

జమ్ముఖాణము – జేముకాణము,
కం. వినతుం డై తచ్ఛాసన,మునఁ జేరువ జమ్ముఖాణమునఁ గూర్చుండడన్. ప్రబోధ. 4. 13.

జమ్ముగూడ వి. (జమ్ము+గూడ) వానకు తడియకుండ తలమీఁద వేసికొనుటకై జమ్ముతో అల్లిన గూడ.
సీ. మాఱుమానిసిఁ గన్నఁ దూఱు వేఁపులజోళ్ళు కొలికి చెప్పులు జమ్ముగూడ లలఁతి, పిల్లఁగ్రోవులు ... శుక. 2. 545.
మ. వసతు ల్వెల్వడి వానకై గుడిసె మోవన్ రాకతా నానియే, పసగా నిల్చిన జమ్ముగూడ...ఆము. 4. 133.

జమ్ముదాడి – జేముదాడి. (నిడుపైన పిడిగల కటారి, బాఁకు).
కం. వీఁ డెవ్వఁ డని జయంతుం, డాఁడకు నరుదెంచి పొడువ నాయత మయ్యెన్, గేడెము డాచే వలచే, మూఁడాకుల జమ్ముదాడిఁ బూనుక కడఁకన్.

మల్లుపు. 2. 71.

జమ్మేఱు వి. (జమ్ము+ఏఱు^{2}) జంబూనది (దీని యందు బంగారము పుట్టునని ప్రతీతి).

గీ. మేటి జమ్మేటి యసటఁ గ్రొమ్మించుమించుఁ, బోదివి మదన ప్రతాపాగ్నిఁ బుటమువెట్టి, తమ్మిగద్దియ దాకట గ్రెమ్మి యట్టి, కొమ్మఁ గావింపఁ బోలు నెత్తమ్మిచూలి. వసు. 2. 32.

జయ సం. వి. ఆ. స్త్రీ. 1. పార్వతి. 2. పార్వతి యొక్క చెలికత్తె. 3. రెండు పక్షములందును మూఁడవ యెనిమిదవ పదుమూఁడవ తిథులలో నొకటి. 4. తక్కిలి, జయంతి (వృ. వి.). 5. హరీతకి, కరక (వృ. వి.). 6. అగ్నిమంథము, నెల్లి (వృ. వి.). 7. గంజాయి (వృ.వి.). 8. బూరుగు, శాల్మలి (వృ. వి.). 9. ఒక విధమగు పతాక. అ. పుం. ప్రభవాది సంవత్సరములలో నొకటి.

జయంతము సం. వి. అ. పుం. (సంగీ.) ఒక జాతి తాళము.

జయంతి. సం. వి. ఈ. స్త్రీ. 1. దుర్గా శక్తిభేదము. 2. ఇంద్రుని కూఁతురు. 3. పతాక, టెక్కెము. 4. తక్కిలి (వృ. వి.). 5. పసుపు (వృ. వి.). 6. రోహిణీనక్షత్ర యుక్త శ్రావణ కృష్ణాష్టమి, శ్రీకృష్ణ జన్మదినము. 7. అవతార పురుషుల జన్మదినము (శ్రీరామ జయంతి, శంకర జయంతి, మొ.). 8. (జ్యోతి.) యాత్రాయోగ విశేషము.

శ్లో. యత్ర స్వోచ్చగత శ్చంద్రో లగ్నా దేకాదశే స్థితః, జయంతీ నామ యోగోఽయం శత్రు పక్ష వినాశకృత్. (వాచ.).

జయంతుఁడు సం. వి. అ. పుం. 1. ఇంద్రునికొడుకు. 2. ఏకాదశ రుద్రులలో నొకడు; శివుఁడు (త్రి. ని.). 3. చంద్రుఁడు. 4. అజ్ఞాతవాస సమయమున భీమునకు ధర్మరాజు పెట్టిన రహస్య నామము.

శ్లో. జయో జయంతో విజయో జయత్సేనో జయద్బలః, ఇతి గుహ్యాని నామాని తేషాం చక్రే యుధిష్ఠిరః. సం. భార. విరా. 7. 66. (వాచ.).

జయకోలాహలము సం. వి. అ. పుం. 1. జయధ్వని. 2. ఒక విధమగు పాచికలాట.

జయఘంట సం. వి. ఆ. స్త్రీ. ఘంటావిశేషము, జేగంట.

జయఢక్క సం. వి. ఆ. స్త్రీ. జయసూచక మగు వాద్యము.

జయత్సేనుఁడు సం. వి. అ. పుం. అజ్ఞాతవాస సమయమున ధర్మరాజు నకులునకు పెట్టిన రహస్య నామము.

జయదత్తుఁడు సం. వి. అ. పుం. ఇంద్రుని కొడుకగు జయంతుఁడు.

జయద్బలుఁడు సం. వి. అ. పుం. అజ్ఞాతవాస సమయమున ధర్మరాజు సహదేవునకు పెట్టిన రహస్య నామము.

జయద్రథుఁడు సం. వి. అ. పుం. 1. బృహన్మనసునికి యశోదేవియందుఁ బుట్టిన యొక పౌరవరాజు. 2. సింధుదేశ రాజగు వృద్ధక్షత్రుని కొడుకు, సైంధవుఁడు (ఇతఁడు ధృతరాష్ట్రుని కూఁతురగు దుస్సలకు భర్త).

జయనము సం. వి. అ. న. 1. గుఱ్ఱము మొదలగు వాని కవచము. 2. జయము, గెలుచుట.

జయనీయుఁడు సం. విశే. (అ. ఆ. అ.) జయింపఁదగినవాఁడు, జేతవ్యుఁడు.

జయపత్త్రము సం. వి. అ. న. వివాద విషయమును తీర్పును వ్రాసి చేవ్రాలు చేసి ముద్రవేసి రాజు జయించినవానికి ఇచ్చు పత్త్రము. 2. అశ్వమేధాశ్వము భూప్రదక్షిణము సేయునపుడు దానినొసటఁ గట్టు ముఖపట్టము.

జయపుత్రకము సం. వి. అ. పుం. ఒకవిధమగు పాచిక.

జయపె(వె)ట్టు మి. అ. క్రి. జయజయ అని దీవించు.

కం. ... కాళియభోగ రంగనటునకు, జయపెట్టిరి సకల లోకచారులుఁ బ్రీతిన్. హరి. పూ. 7. 53.

గీ. ... అసురనాథ, నీకు జయపెట్టుచున్నారు నిఖిలజనులు. దశా. 5. 30.

ఉ. అపుర మేలు మేలు బళి యంచుఁ బ్రజల్ జయపెట్టుచుండ నాజ్ఞా పరిపాలన వ్రతుఁడు శాంతి దయాభరణుండు ... ధర్మ తనూజుఁడు...విజ. వి. 1. 19.

జయమంగళము సం. వి. అ. పుం. 1. రాజు లెక్కెడు

ఏనుఁగు. 2. జ్వరమును పోఁగొట్టు ఒకానొక మందు. వి. అ. న. 1. జయపెట్టుట, జయజయ అని దీవించుట. 2. (సంగీ.) తాళవిశేషము.

జయము సం. వి. అ. పుం. పరులకంటె నుత్కర్షము గలిగి యుండుట. 2. వశీకరణము, లోఁబఱచుకొనుట (ఉదా: ఇంద్రియ జయము). 3. ప్రతిపక్షిని ఓడించుట, యుద్ధాదులందలి గెలుపు. 4. అగ్నిమంథము, నెల్లి (వృ.వి.). 5. భారతాది. (దీనిచేత సంసారమును జయింతురు).

శ్లో. అష్టాదశ పురాణాని రామస్య చరితం తథా, విష్ణుధర్మాది శాస్త్రాణి శివధర్మాశ్చ భారత, కార్ష్ణాఖ్యం పంచమో వేదో యన్మహాభారతం స్మృతమ్, సౌరాశ్చ ధర్మా రాజేంద్ర మానవోక్తా మహీపతే, జయేతి నామ ఏతేషాం ప్రవదంతి మనీషిణః. భవిష్య పురాణము. బ్రహ్మచారి కాండము. (వాచ.).

జయవారము సం. వి. అ. పుం. మంగళవారము.

జయవాహిని సం. వి. ఈ. స్త్రీ. 1. శచీదేవి. 2. ఇంద్రాణి, వావిలి (వృ. వి.).

జయశంఖము సం. వి. అ. పుం. జయ సూచకముగా ఊఁదు శంఖము, గెలుపు చిందము.

జయశబ్దము సం. వి. అ. పుం. జయ జయ అను ధ్వని; జయమును సూచించు ధ్వని.

జయశృంగము సం. వి. అ. న. గెలుపును సూచించుటకై ఊఁదునట్టి కొమ్ము.

జయస్తంభము సం. వి. అ. పుం. జయసూచక మగు స్తంభము.

జయావహ సం. వి. ఆ. స్త్రీ. పిన్న నేపాళము, భద్రదంతి (వృ. వి.).

జయాశ్రయ సం. వి. ఆ. స్త్రీ. జరడీతృణము, ఒకజాతి గడ్డి (వృ. వి.).

జయాహ్వ సం — జయావహ.

జయి సం. విణ. (న్. నీ. న్.) జయశీలుఁడు.

జయించు సం. స. క్రి. గెలుచు; వశముచేసికొను; పోలు.

చం. కురుబలమున్ జయించి ... భార. విరా. 5. 239.

ఉ. లోకము లన్నియున్ గడియలోన జయించిన వాఁడ వింద్రియా, నీకముఁ జిత్తమున్ గెలువ నేరవు ... భాగ. 7. 267.

కం. కామంబును క్రోధంబును, నేమఱక జయింప వలయు ... భార. అర. 5. 109.

ఉ. ఇంద్రసుతున్ జయించి నరసేంద్రుఁ డొకమ్మన మత్స్య యంత్రమున్, సాంద్ర నిరూఢి నేసె... నరస. 2. 115. (ఇట ఉపమావాచకము.)

జయుఁడు సం. వి. అ. పుం. 1. ఇంద్రుఁడు (కే. ని.). 2. సూర్యుఁడు. 3. జయంతుఁడు, ఇంద్రపుత్రుఁడు. 4. అజ్ఞాతవాస సమయమున ధర్మరాజు తనకు ఏర్పఱచుకొనిన రహస్యనామము 5. విష్ణు ద్వారపాలకుఁడు. 6. అర్జునుఁడు. 7. విశ్వామిత్రుని కొడుకులలో నొకఁడు. 8. సోమవంశ్యుఁడగు సృంజయరాజు కొడుకు. 9. ఐలునికి ఊర్వశియందు పుట్టినవాఁడు. 10. బ్రహ్మసావర్ణిమను పుత్రులలో నొకఁడు. 11. జనక వంశ్యుఁడగు నొకరాజు. 12. సంకృతిరాజు కొడుకు. 13. ఇక్ష్వాకు వంశ్యుఁడగు విజనుని పుత్రుఁడు. 14. ద్రుపదరాజు కొడుకులలో నొకఁడు. 15. ధృతరాష్ట్రుని పుత్రులలో నొకఁడు. 16. కుమారస్వామి అనుచరుఁడగు నొక నాగుఁడు.

జయోదాహరణము సం. వి. అ. న. కీర్తి, అసము. (వై. వి.).

జయ్యము సం. విణ. (అ. ఆ. అ.) గెలువశక్యమైనది.

జర వి. (సం. త్సరుః) పరుఁజు, కత్తిపిడి (శ. ర.). (బ్రౌ.).

జర సం. వి. ఆ. స్త్రీ. 1. ముసలితనము, ముదిమి. 2. జరాధిష్ఠాత్రి యగు కాలకన్య యను దేవత. 3. ఒకానొక రాక్షసి. (ఇది జరాసంధుఁడు రెండు వ్రయ్యలుగా పుట్టినపుడు వాని నొక్కటిగా సంధించినది). 4. క్షీరిణి (వృ. వి.). 5. జీర్తి, జీర్ణమగుట.

జరండము సం.విణ. (అ.ఆ.అ.) శిథిలము; ముదిసినది.

జరంతము సం. విణ. (అ. ఆ. అ.) వృద్ధము, ముదిసినది. వి. అ. పుం. మహిషము, ఎనుపోతు.

జర(రి)గించు స. క్రి. (√ జరగు) జరగఁజేయు. (నడపు, ప్రవర్తిల్లఁజేయు).
చం. వలసిన వన్యవర్తన మవార్యగతిన్ జరిగింపుమన్ ... రాఘవ. 3. 40.

జర(రు)గు అ. క్రి. (క. జరగు, జరుగు. త. సఱుక్కు—వచ్చిన ప్రయోగములందు అన్మధ్యోన్మధ్య రూపములు రెండును కనఁబడుటవలనను, 'పొగడలకు జరుగుచుఁ బోఁకపాళికలకుఁ దిరుగుచు' కళా. 6. 224. కం. సరములుగా గ్రుచ్చు మెచ్చు జరగున్ బరఁగున్, ఉ. హరి. 6. 128. ప్రయోగములందలి అనుప్రాస నియమము వలనను రెండు రూపములు గ్రహింపఁబడినవి).

1. డేఁకు.
ఉదా: మీరు కొంచెము జరిగి అతనికి చోటిండు. మీరు కూర్చుండుటకై అతఁడు కొంచె మావలకు జరగెను.

2. కదలు, చలించు.
సీ. ... బలువిడి వాఁడు పై నడరిన జరగక యవనిఁ గ్రుంగి, నిలుచు ... భాస. విరా. 2. 15.

3. జాఱు, వీడు, ఊడు.
కం. మన పెద్ద తోఁటలోనికిఁ, జని యయ్యెడ మెలఁగఁ గీలు జరిగిన నచ్చో,టన పడియె నొక్కయందియ ... దశకు. 10. 159.

4. పోవు; తొలగిఁపోవు; తిరుగు, సంచరించు.
సీ. జడలు కంపలు వట్టి జరగ నీకున్నచో విడిపింప శిష్యుల వెదకువారు. ఉ. హరి. 1. 102.
సీ. నిద్రితద్రుచ్ఛాయ నిలువక జరగ వెంబడిగ నధ్వగ పంక్తి పొడలువెట్ట. ఆము. 2. 46.
వ ... పొగడలకు జరుగుచుఁ బోఁకపాళికలకుఁ దిరుగుచు ... కళా. 6. 224.

కం. వనజాతు లంద ఱొక్కొక,పని నెపమున జరుగ సరసఁ బగడపుఁ గంబం,బును జాటుగాఁ గొనుచు ని,ల్చిన తరుణిం జూచి విభుఁడు చిఱునవ్వాలయన్. కువల. 5. 107.

గీ. నఱికి యెల తామరలతూండ్లు నమలలేవు, చాలఁ దీయని తెలినీరు గ్రోలలేదు, జాతిపతులతోఁ గూడ జరగలేదు, పోదుమా యన్నఁ గచ్ఛపంబును దలంచి. నా. పంచ. 1. 433.

కం. కరులను హరులను దేరుల, నరులఁ దెరలఁ బోర శౌరి నలఁచుం గలఁచుం, గరములు నురములు శిరములు, సరములుగా గ్రుచ్చు మెచ్చు జరగుం బరఁగున్. ఉ. హరి. 6. 128.

5. పరుగెత్తు, పాఱిపోవు.
కం. దాఁకొని వడి గంధర్వుల,పై కిన్ లంఘించి వ్రేసెఁ బటుహస్తనట,ద్భీకర కరవాలమున భ,యాకులతఁ దగళ్ళ విడిచి యవ్వల జరుగన్. కవిరా. 5. 254.
గీ. పఱచె వెళ్ళను బరువెత్తె జరిగె నుఱికెఁ, గదలె ననఁ బాఱె నను మాటగాఁ జెలంగు. ఆం. భా. 3. 86.

6. ప్రవహించు, పాఱు.
వ ... వేల్పుగాణీల పాణీరిత మాణిక్యవీణామధుర రాణామృతంబులఁ గరఁగి జరుగు కురువింద కందళంబుల జలంబులఁ బదనైన గైరికతలంబుల ... వసు. 2. 11.
గీ. నట్టనడు వేసవులను గాల్నడలు గాక, జరగు నేఱులు నిర్జలస్థలములయ్యె. శ్రీరం. 3. 617.

7. (కాలాదులు) అతిక్రమించు, గతించు, కడచు.
వ ... కల్పంబు లతిక్రమించి మన్వంతరంబులు జరిగి యుగంబులు సరికడచి వత్సరంబులు చని కాలచక్రంబు లతిక్రమించుచుండ ... భీమ. 1. 31.
ఉదా: జరిగినదానికి విచారించుట నిష్ప్రయోజనము.

8. వర్తించు, మెలఁగు.
ద్వి. సన్మార్గవర్తివై జరుగు నీమీఁద, నున్మాదమున రేఁగి యో నృపచంద్ర, వక్రించెఁ గుళికసంభవ రాహు విపుడు. ద్వి. హరిశ్చ. ఉ. 857 పం.
సీ. శతభిషగ్వరు రీతి జరుగు మాత్రమె కాని నిజ పాండు శోభ మానినది లేదు. ఇందు. 4. 40.

9. (జీవనము మొ.) సాగు, నడచు.
కం. ... ఇ,చ్చట నినుఁ జదివింప కున్న జరగదె మాకున్. మనుచ. 5. 9.
ఉదా: ఆ యూరిలో జరగక కుటుంబముతో నతఁడీ యూరికి వచ్చినాఁడు.

10. చాగు, ప్రవర్తిల్లు, నడచు.
గీ. అంత నత్యుగ్రమగు పోరు గొంత జరుగ.

రాఘవ. 4. 206.

గీ. సార పరమ పతివ్రతాచార వైభవాధి రాజ్యంబు జరుగుచున్నదియొ తరుణి. కాశీ. 2. 71.

ఉదా : వైశాఖమాసము జరుగుచున్నది.

11. ఉండు.

ఆ. అన్నమైన దక్రమైనఁ దోయంబైన, శాకమైనఁ దనకు జరగుకొలఁది, నతిథి జనుల కడ్డ మాడక యిడ రేని, లేమ వారు గలిగి లేనివారు. భాగ. 8. 464.

మ. హరివాక్యంబు దలంచి సాత్యకి పురంబాత్మీయ రక్షాస్థితిం, జరగన్ వైరులు దొట్టికొన్న పిదపన్ జక్రాయుధుం డెన్నునే, వరవీరావలిలోనఁ దమ్ముఁడనునే వాక్రుచ్చి నన్నంచు సంగర సన్నాహము మీఱ నుద్ధత శతాంగ స్ఫార నానాస్త్రుఁడై. ఉ. హరి. 3. 37.

గీ. శ్రద్ధ గురుభక్తి విశ్వాస సౌష్ఠవంబు, జరగనే కల్గు వేదాంత సంగ్రహంబు. భీమ. 5. 197.

సీ. అర్ధ స్వరూపమై యమలాత్ముఁడున్నఁ దా శబ్ద స్వరూపమై జరుగుచుండు. కు. సం. 7. 884.

12. ప్రాప్తమగు, లభించు.

సీ. కరికుంభములకు బంగారుతార్పుల యొప్పు శకటాంగముల విప్పు జరగె నేని, గీ. ... ఇంతి పాలిండ్ల దోయితో నీడువచ్చు ... పి. శకుం. 2. 174.

గీ. ఒరుఁడు సార్వభౌముం డన నొప్పుచుండ, నీవు హీనుఁడవై యున్కి కేను జాల, దాని నీవ పెండిలి గమ్ము ధరణీనాథ, సార్వభౌమత్వ మది నీకు జరుగవలయు. కేయూర. 4. 167.

13. వ్యాపించు, ప్రసరించు.

వ. ... కెంజడముడి బిగియించి నెట్టియంబు చుట్టిన జగజెట్టి పాపఱేని యాదల మాణిక్యంబుల తుఱంగలి మెఱుంగులు వెనువెంట మింటిదాఁకను జరిగి ధగద్ధగ నిగనిగ వెలుఁగుటం జేసి ... భీమ. 5. 8.

14. పరఁగు, ప్రసిద్ధమగు.

కం ... సజ్జననుత దమయంతి యనఁగ జరగిన దానన్. భార. అర. 2. 98.

సీ. వినవయ్య రాజరా జను రాజు తనయుండ సారంగ ధరుఁడన జరగువాఁడ. సారంగ. 3. 186.

15. అగు, ఒనగూడు; సంభవించు.

ఉదా : అతనికి తగినశాస్తి జరిగినది. అన్నా ఎంత పని జరిగినది.

జ : జరగించు, జరపు, జరుకు, జరుగుఁబాటు, జరుగుడాట, జరుగుడు, జరుగుడుబండ, జరుగుబడి, జరుపుడు.

జరఠము సం. విణ. (అ. ఆ. అ.) 1. ముదిసినది, ముసలిది. 2. కర్కశము, కఱకైనది. (మాట, మొ.) 3. గట్టిది. 4. శిథిలము. జీర్ణము. 5. పాండువు, తెల్లనిది. 6. పరిణతము, పరిపక్వమైనది, పండినది. వి. అ. పుం. వార్ధకము, ముదిమి.

జరడీతృణము సం. వి. అ. న. ఒకజాతిగడ్డి.(వృ.వి.).

జరణ సం. వి. ఆ. స్త్రీ. 1. నల్ల జీలకఱ్ఱ (వృ. వి.). 2. జర, ముదిమి.

జరణద్రుమము సం. వి. అ. పుం. నల్లమద్ది (వృ.వి.).

జరణము సం. విణ. (అ. ఆ. అ.) 1. జీర్ణము చేయునది. 2. శిథిలముగా చేయునది. వి. అ. పుం. 1. జీలకఱ్ఱ. (వృ.వి.). 2. నల్ల జీలకఱ్ఱ (వృ. వి.). 3. సౌవర్చలవణము. 4. కాసమర్దము, కసింద (వృ. వి.). న. 1. ఇంగువ. 2. చెంగల్వకోష్టు (వృ. వి.). 3. జర, ముదిమి.

జరణీయము సం. విణ. (అ. ఆ. అ.) జీర్ణింపఁ జేయఁ దగినది.

జరత్ సం. విణ. (త్. తీ. త్.) 1. శిథిలమైనది, జీర్ణించినది. 2. ముదిసినది. 3. ప్రాచీనము, పురాతనము. (కల్ప. అతృన్నంత మైనను దీనికి శత్రంతమునకు వలె తెనుఁగున వ్యస్త ప్రయోగము కన్పడ లేదు).

జరత(తా) – జరతారు.

ఉదా : జరతపావడ (క్షేత్రయ – అని శ. ర.)

శా ... జరతాచుట్టంచుడాల్మించు మేల్మిన్నాసన్నపు దుప్పటంబు తగ హాళిం గప్పె ... హంస. 1. 75.

జరతారు – జరత, జలతారు. వి. (హిం. జర్తార్.

కం. జరతార.) వెండి మొదలగువానితో మొలాము చేసిన నూలిపోఁగు, సరిగ.

సీ. మెఱుఁగుఁగుచ్చెలమీఁద జరతారుపని మీఱు చెంగావిరంగారు చీరఁ గట్టి ... గీ. వెడలె నల భామ నిజకేళివేశ్మసీమ. హంస. 1. 120.

జరతి సం. విణ. (న్. నీ. న్.) వృద్ధుఁడు, జర గలవాఁడు. వి. ఈ. స్త్రీ. వృద్ధురాలు, ముసలిది.

జరత్కారు(ఁడు)వు సం. వి. ఉ. పుం. ఒక ముని, ఆస్తీకునితండ్రి.

కం. ... లోకో, త్తరుఁడు జరత్కారుఁడునాఁ, బరఁగిన ముని ... భార. ఆది. 2. 138.

జరత్కారువు సం. వి. ఉ. స్త్రీ. మనసాదేవి, ఆస్తీకుని తల్లి, వాసుకితోఁబుట్టువు.

శా ... భూసురోత్తమ జరత్కారూ జగన్మాన్య యి,క్కన్యాభిక్షఁ బరిగ్రహింపుము జరత్కారు న్మదీయానుజన్. భార. ఆది. 2. 153.

వ ... నిజసహోదరి యైన జరత్కారుం దోడ్కొని ... భార. ఆది. 2. 152.

జరద్గవము సం. వి. అ. పుం. ముసలియెద్దు (కల్ప.).

జర(రు)పు స. క్రి. (జరగు) - కాలాదులు - కడపు, పుచ్చు.

కం. శతధన్వుఁడు నా చేతికి, నతులితమణి దాఁప నిచ్చి యరుగుట గల దే, నతిదుర్భగమగు వస్తువు, సతతక్లేశమున మోచి జరపితి దినముల్ హరి. పూ. 3. 248.

ద్వి. చనునె మాటలఁ బ్రొద్దు జరుపుచు నిల్వ. ద్వి. హరిశ్చ. పూ. 1947 పం.

2. (తావళము) త్రిప్పు.

సీ. జపమంచు నొకపాటి నెప మిడి పలుకుచు జప మాల పూసల జరపి జరపి. భా. రా. యు. 1631.

3. సాగించు, నడపు.

గీ. సారెఁ దనుయాత్రఁ దంతుల జరపుచుండు. ఆము. 5. 19.

సీ. సకల జీవులయందు సమబుద్ధు లగువారు సత్య సంధత్వంబు జరపువారు. వరాహ. 10. 113.

4. ఆచరించు, చేయు.

కం. ఈశ్వరకథితము లనియు న, నశ్వర వేదానువర్తనము లనియు వృథా, విశ్వాస విమోహితులై, శశ్వత్కర్మములు మిగుల జరపరు సుమ్మీ. వరాహ. 10. 20.

ద్వి. గంభీరనాభియుఁ గడుఁ గాంక్షఁ బెనఁచి, సంభోగ మిమ్ముల జరపి పొమ్మనియె. రం. రా. ఉ. 71 పా. 27 పం.

గీ. జపము సన్నంపు టెలుఁగున జరపు నతనిఁ, జేరి వేఱొక వికచరాజీవనేత్ర, మొగము మొగమునఁ జేరిచి నగవు లొలుక, వ్రాయఁగా రాని పలుకులు పలికె నపుడు. చిత్రభా. 3. 30.

5. ప్రసరింపఁజేయు, వ్యాపింపఁజేయు.

సీ. మదనానల ప్రభా సదనామ్ర కోమలచ్ఛద నార్చిపైఁ జూపు జరపఁ జూచు. వసు. 3. 118.

6. చెప్పు.

గీ. దూషణాదులచేత నాదుగ్లలితము, లంతకంతకు దీపింప నాత్మవార్త, జరిపె దనుజాతి వికృతిచేష్టలు దివిజుల, ప్రీతి నుడిగించె నను చింతఁ బెట్టె మదిని. రాఘవ. 3. 77. (రామాయణార్థమున)

కం. ... ఆ పుణ్యతటిని నుచితక్రియ లిం,పున నాచరించి యవ్వలఁ, జనియెన్ దన్మహిమకథలు జరుపుచు నంతన్. పరమ. 2. 99.

జరబాజు(జీ) వి. 1. జరి, సరిగ. 2. కలధౌత వస్త్రము, జరిబట్ట.

సీ. జరబాజు నేరాజు బురుసా తగటి యనఁ గల ధౌతవస్త్రము ల్చెలఁగుచుండు. ఆం. భా. 2. 155.

రగడ ... డాలు గల్గు జరబాజీలు, వింతవింతలు గాఁగ వెలసిన బవంతీలు. హంస. 5. 355.

విణ. వెండిజరితో నేసినది (శ. ర., బ్రౌ.).

సీ. పసిఁడి పక్కెర జరబాజు మెత్తా ముత్తియంపు జొంపములు చొక్కంపుఁ గెంపు, టంక వన్నెలు ...రసిక. 1, 85.

సీ. సురఁటీలు మేలైవెండి కురిచీలు నెత్తంపుఁబలక నిద్దాజరబాజుజీబు, చందువా ... రసిక. 1. 61.

ద్వి. పట్టుగాఁ గటిమీఁదఁ బైచెంగు లునిచి, కట్టిన జరబాజు కాసె భాసిల్ల. ద్వి. తి. సా. 1. 8 పా. 24 పం.

జరబు వి. పేలపిండి (శ. ర., బ్రౌ.).

జరాభీరువు సం. విణ. (ఉ.) జరవలన భయపడువాఁడు. వి. ఉ. పుం. – ముదిమివలన భయపడువాఁడు, ముదిమియందు క్షీణించువాఁడు – కామదేవుఁడు, మన్మథుఁడు (వాచ.).

జరాయణి సం. వి. ఇ. పుం. జర యొక్క అపత్యము - జరాసంధుఁడు. (వాచ.).

జరాయుజము సం. విణ. (అ. ఆ. అ.) మావివలనఁ బుట్టినది (మనుష్యపశ్వాది.).

జరాయువు సం. వి. ఉ. పుం. 1. గర్భము నావరించి యుండు చర్మము, మావి. 2 గర్భాశయము. 3. అగ్నిజారము (వ్య. వి.). 4. జటాయువు (మే. ని.).

జరాలు వి. ఒఱనుండి కత్తి దూయుటయం దగు ధ్వని కనుకరణము.

వ. ... జరాలు మనం గటారులు దుస్సికొని ... కువల 4. 209.

జరాసంధుఁడు సం. వి. అ. పుం. మగధదేశపు రాజు (బృహద్రథుని కొడుకు. ఇతఁడు జరయను రాక్షసిచే సంధింపఁబడెను. భీమునిచేఁ జంపఁబడెను.).

జరి(రీ) వి. 1. వెండి మున్నగువానితో మొలాము చేసిన నూలిపోఁగు, సరిగ.

ద్వి. జరిబుటా చీఁయు జాజిపూఅవిక, నెరిఁ గొప్పు లోపల నెత్తావి మెఱయ. ద్వి. శ. సా. 1. 14 పొ. 2 పం.

సీ. నిండు జరిచెట్లు నీటుపయిఁటచెఱం గేటవాలుగ మొల నిడి కుదురుగ. కలివేల్పు శతకము. 16.

ఉదా: జరికోక, జరిబట్ట మొ.

2. వెండి బంగారముల మొలాము.

సీ. వెన్నెల జరియొడ్డ వెండితీఁగలఁ బోలు యజ్ఞోపవీతంబు లలుత నమర. విక్ర. 7. 143.

సీ. జరిగొన్న వెలిపట్టు జన్నిదంబులలుంగ యంటులు వాయంగ నలుత వైచి. క్రీడా. 42. శివరా. 2. 90.

జరి సం. విణ. (న్. ఈ. న్.) – జర కలవాఁడు – వృద్ధుఁడు.

జరిత సం. విణ. (ఋ. త్రీ. ఋ.) 1. జీర్ణించునది. 2. ముదియునది.

జరితము సం. విణ. (అ. ఆ. అ.) 1. క్షీణించినది, జీర్ణించినది, ముదిసినది.

జరి(లు)న క్రి. విణ. ద్రు. శీఘ్రముగా.

చం. కలకల నవ్వుచున్ నృపశిఖామణి హొన్నుగనీబులోని యుట్టలపు మెఱుంగు చాయల బెడంగుఁ గటారి జరీన దూసి మంత్రులుగన శూద్రుమస్తము కఱుక్కునఁ ద్రుంచె...ఉ. రా. 7. 211.

వ. ... మొలపిడెమ్ములు జరీనఁ దిగిచి యత్తఱిమిడుకఁ దఱిమి క్రుమ్మిన ... ప్రబంధ. 788.

కం. కనుఁగవ మెఱుఁగులు గ్రక్క, న్వనజానన తెప్పలెత్తి వరుఁజూచె జరీ,లున మరుఁడొఱ వెడలి తళుక్కనఁగా జళిపించు చంద్రహాస మనంగన్. కవిరా. 5. 141.

ఉ. ... ఆ హయరత్నము...హో యనినన్ గదలెన్ జరీలునన్. సారంగ. 1. 82.

జరుఁడు సం. విణ. (అ. ఆ. అ.) జరావంతుఁడు, ముసలివాఁడు.

కం. ...శుక్రుఁడు, జనవరునకు శాపమిచ్చె జరుఁడై యుండన్. వి. పు. 6. 173.

జరుకు(ర్కు) విణ. (√ జేరుగు) జాఱునది. (వేల, మొ.).

(వ్యవ.) వాన కురియుటచేత దారి మిక్కిలి జరుకుగా నున్నది.

కం. అక్కాలను జేరి దిగునెడఁ, జక్కఁగ సోపానమునను జాఱి యహో యొ, యక్క యిది యెంత జర్కని, యొక్క సకియ తనదుచేయి యూఁతగ నిల్పెన్. ప్రబంధ. 260. (చెంతయూఁతగ అని అపముద్రి.).

జరుగుఁబాటు – జెరుగుబడి. వి. (జరుగు + పాటు). జీవనము; సుఖజీవనము.

(వ్యవ.) ఆతనికి జరుగుఁబాటు తక్కువగా నున్నది.

సా: జరుగుఁబాటు తక్కువ, అదరిపాటు ఎక్కువ.

జరుగుడాట వి. (జరుగుడు + ఆట.) రాతిపలకల మీఁది నుండి క్రిందికి జాఱుచు నాడుకొను నొకానొక యాట (శ. ర.).

జరుగుడు వి. (√ జేరుగు) 1. జాఱుడు, గళనము.

సీ. జాఱుడు జరుగుడు జాఱుపు జా అన గళనంబు

దనరును ... ఆం. భా. 1. 143.

2. బాలక్రీడా విశేషము.

సీ. తిరగుడు బిళ్లల త్రిప్పుళ్లు జరుగుళ్లు చిటి తాళము. ... హంస. 3. 146.

జరుగుడు బండ వి. (జరుగుడు + బండ.) క్రిందికి జాఱి యాడుకొను నొక విధమైన యాట కుపయోగించు పెద్దరాతి పలక.

చం. జరుగుడు బండల న్నిలిచి జఱ్ఱున జాఱెడు వేల్పుబోగపుం, దరుణులఁ జూచి యజ్వలు ... పార్వ. 1. 52.

జరుగుబడి — జరుగుఁబాటు (శ. ర. √ జరుగు).

జరుపుడు వి. (√ జరుపు) కాలయాపనము.

ద్వి. పూఁట పూఁటకు జరుపుడు వుచ్చి చనక ... మితి వోక మున్నె నీమీఁది ధనంబు, మతమునఁ జెల్లింపు మా కిప్పు డనుచు, బోధించి ప్రక్కలు వాడుచు నవ్వడుగు. ద్వి. హరిశ్చ. ఉ. 1515

పం. (జరుపుడు పుచ్చు — కాలయాపనము చేయు).

జర్జరము సం. విణ. (అ. ఆ. అ.) 1. ముదిసినది. 2. శిథిలమైనది, జీర్ణించినది. 3. ఖండితము, తునియలైనది. వి. అ. న. 1. పాఁచి, నాఁచు (వృ. వి.). 2. ఇంద్ర ధ్వజము. 3. ఝర్ఝరము, ఒకానొక రత్నదోషము.

గీ. చాలపొరలున్న జర్జర సంజ్ఞయగును, కర్కశంబది ప్రాణ సంకట మొనర్చు. రత్న. 14.

జర్జరితము సం. విణ. (అ. ఆ. అ.) 1. శిథిలము చేయఁబడినది. జీర్ణము చేయఁబడినది. 2. శకలీకృతము, తునియలు చేయఁబడినది.

జర్జరీకము సం. విణ. (అ. ఆ. అ.) 1. శిథిలమైనది. 2. బహుచ్ఛిద్ర యుక్తము, పెక్కుతూఁటులు కలది.

జర్ణము సం. వి. అ. పుం. వృక్షము (కే. ని.).

జర్ణుడు సం. విణ. (అ. ఆ. అ.) వృద్ధుఁడు. వి అ. పుం. చంద్రుఁడు (కే. ని.).

జర్తిలము సం. వి. అ. పుం. అడవి నువ్వులు.

జర్హిలము సం. — జర్తిలము (కల్ప.).

జర్తువు సం. వి. ఉ. పుం. 1. యోని. 2. ఏనుఁగు. (కల్ప.).

జఱజఱ వి. (త. సరసర.) ఈడ్చుట జాఱుట మున్నగువాని యందగు ధ్వని కనుకరణము.

కం. చరచర యన బిరబిర యన, జఱజఱ యన నిట్లు కొన్ని శబ్దానుకృతుల్, పరఁగుచు నుండును జగతిని. ... ఆం. భా. 2. 124.

కం. నెఱసంజఁ గ్రుంకు గుబ్బలి, చఱి జఱజఱ నినుఁడు. డిగ్గ జాఱుచుఁ జను నా, తఱి నఱిముఱి నెనసిన జే,గుఱు ధూళి యనఁగఁ గెంపు గుఱుకొని పర్వెన్. ద్వా. 4. 67.

చం. తెఱవను జూపకున్నఁ దొలిదేవర ప్రేవులు ప్రోవులై పడన్, బెఱికెద నొదల ల్దలఁగ బెట్టెద జుట్టులు వట్టి నేలపై, జిఱజిఱఁ ద్రిప్పికొట్టి మెయిఁ జిప్పిలి నెత్తురు లుబ్బి పాఱఁగా, జఱజఱ నీడ్చి వైచెద నెసంగ దొసంగుల నెల్ల ముంచెదన్. అచ్చ. రా. కిష్కిం. 83.

క్రి. విణ. శీఘ్రముగా.

గీ. ఉద్దవిడి యురవడి హుటాహుటి చుఱు కన, జఱజ ఱన దడద డనఁగఁ జెరచెర యన ... శీఘ్రమౌ గిరీశ. ఆం. భా. 1. 65.

జఱభి వి. అసతి, అంకుటాలు; వేశ్య (జెఱభి అనియు నొక చోట కన్పట్టు చున్నది).

సీ. జిత్తుల పట్టంబు జెఱభి మాటలపోతు ... షోడ. 2. 150.

ఉ. అంగజ రాగమత్తుఁడగు నన్నకుని మ్మొయి నైనఁ బ్రీతి సే,యంగల వార మీ జఱభి యాతనితోడన తీఱుఁ గాక యం,చుం గొనిపోయి దైన్యమున సూతుని పీనుఁగు మీఁదఁ బాండుపు,త్రాంగనఁ బెట్టి కట్టిరి దయా పరివర్జిత చిత్తవృత్తులై. భార. విరా. 3. 16.

శ్లో. హన్యతాం శీఘ్ర మసతీ యత్కృతే కీచకో హతః. సం. భార. విరా. 27. 7.

కం. గొఱకై బ్రాహ్మణకన్యక, దొఱసిన శూద్రుండు ప్రీతితో నొక్కటియై, నెఱవక పుట్టించిన యా,జఱభికిఁ బుట్టిన యతండు చండాలుఁడగున్. విజ్ఞా. ఆచా. 139.

ఆ. అనిన దానిబడిన యరుగుదెంచిన బంధు, జనులలోన నొక్క జఱభి మ్రొక్కి. దశకు. 5. 10.

విణ. (క. కఱబి.) 1. పాపి, దుష్టురాలు.

కం. ఆ జఱభి రండరక్కసి, నైజశరీరంబు నేల నలియఁబడినన్. భాగ. 10 పూ. 229.

2. సాహసికురాలు, తెగువ గలది.

ఆ. ఇడ్డబొట్టువోలె నింటిలో నుండక, యాఁడదాన వింత యడలి జాస, నడవిలోనఁ దపము వడఁ బోదు నను నింత, జఱభితనము లెందుఁ గఱచి తీవు. కు. సం. 6. 673.

3. గయ్యాళి.

ద్వి. తలసాలఁ గట్టిన తన వ్రేలుదుడ్డు, వడిఁ గేలఁ గైకొని వచ్చు నజ్జఱభిఁ, గడఁగి వీక్షించి యక్కాల కౌశికుఁడు. ద్వి. హరిశ్చ. ఉ. 1103 పం.

4. నిర్భాగ్యురాలు, పనికిమాలినది.

కం. కొఱమాలిన దుర్లక్షణ, కొఱగా దిది నీకు నాలెగుత్తంబుగ ని,జ్జఱభి వధించెద నీతో,నఱ లేని మనోజకేళి నలరెద నెలమిన్. భా. రా. అర. 1. 140.

జఱభుఁడు విశే. (క. కఱుబు) పాపి, దుష్టుఁడు.

చం. ఎఱిఁగితి మద్దిరయ్య తడ వేటికి గుఱ్ఱపుదొంగ వీఁడె యీ, జఱభునిఁ బట్టి చంపుఁ డతిసాధు మునీంద్రుఁడు వోలె నేత్రముల్, తెఱవక జాకి నోరు మెదలింపక బైసుక పట్టె నంచు నయ్యఱు వదివేవురున్ నిజకరాయుధముల్ జళిపించి డాయుచోన్. భాగ. 9. 207.

శ్లో. హన్యతాం హన్యతాం పాపః ... సం. భాగ. 9. 8. 11.

ద్వి కొఱగాని జఱభుల కొయ్యనగాండ్ర. బస. పు. 5. 91.

జఱ్ఱు వి. జాఱుట, కత్తి దూయుట మున్నగు వాని యందగు ధ్వని కనుకరణము.

చం. జరుగుడుబండల న్నిలిచి జఱ్ఱున జాఱెడు వేల్పుబోఁగపుం, దరుణులఁ జూచి యజ్వలు .... పార్వ. 1. 52.

సీ. కఱియ రేవడిఁ బదాగ్రములు జఱ్ఱున జాఱఁ బ్రాంత భూజము లూఁతపట్టువారు. చంద్ర. 5. 39.

వ. ... అనినం దివియు మనుచు నయిద్దఱుం గప్పిన దుప్పట్లు తొలంగ వైచి జఱ్ఱునం గటారంబులు దుస్సిన డగ్గఱం గల తలవరు లెడసొచ్చి పట్టి తొలంగం దిగిచి ... ద్వా. 7. 30.

జలంగముఁడు సం. వి. అ. పుం. — తాఁకుట వలన జలమునకు స్నానార్థము పంపువాఁడు - చండాలుఁడు, మాలవాఁడు (వాచ.).

జలకంటకము సం. వి. అ. పుం. 1. శృంగాటకము, పరికెగడ్డ (వృ. వి.). 2. కుంభీరము, మొసలి.

జలకట్టియ(ట్టె) - సెలకట్టె. వి. శ్యేనభేదము, ఒక జాతి డేగ.

గీ. పసుపు ముద్దయుఁ బాలయుఁ బచ్చఱెక్క, పసిఁడి కంటియుఁ బరజయుఁ బసులపోలి, గాఁడు నను వానిపై జలకట్టియలను, బంచి త్రుంచిరి కొందఱు బంటు లపుడు. రసిక. 1. 115.

కం. బలువైన వేసడంబులు, జలకట్టెలు నోరణములు సాళ్వంబులు గ్రిద్దులు మొదలుగఁ గల విడివేఁటల పులుఁగులు పదనుతో మిటారింపంగన్. యయా. 1. 112.

సీ. జలకట్టె గిద్దు చెంచడ మన శ్యేన భేదములు... ఆం. భా. 2. 90., ద్వి. హరిశ్చ. పూ. 626 పం.

జలకపి సం. వి. ఇ. పుం. శింశుమార మనెడి జలజంతువు.

జలక(ల్క)ము వి. (సం. జలమ్. క. జలక. త. జలకం.)

1. జలము, నీరు (ఈయర్థమున వృత్తియందు కొన్ని చోట్ల అంత్య వర్ణద్వయ లోపము అగపడుచున్నది. చూ. జలగడుగు, జలపోఁత మొ.).

చం. జలకము లందు లేవనుచు సందియ మొప్పఁగ నూఁకున్నఁ బైఁ,దలిని గికాకికన్ నగుచుఁ దామర కంటి యొకర్తు తేట వెన్నెల పటికంపు బిందియల నించిన గొజ్జఁగి పూవునీటిచేఁ, దల గడిగెన్ యయాతికి నెదం గడు సంతస ముల్లసిల్లఁగన్. యయా. 4. 97.

2. స్నానము.

కం. తళిరాకుఁబోఁడి యొక్కతి, జలకమునకు వేళ యనుచు శారికి వీణా, కలకలములఁ గలకల నగు, పలుకుల మెల పొలయ విన్నపము గావించెన్. పారి. 2. 5.

ద్వి. కనక కుంభమ్ములఁ గాఁగిన నీళ్లు, నను

వొందఁగా జల్కమర్థితో నాడి. రం. రా. ఉ. 146 పొ. 13 పం.

సీ. జగడంపుటో రెంపు జడవారికడ కేఁగి చదలేటి తెలినీట జలక మాడి. నీలా. 1. 45.

శా. దావానేకపముల్గరాపహృత పాథః పూరముల్దెచ్చి యిచ్ఛా వృత్తిం జలకంబు లార్ప ... కాళ. 1. 72., పాండు. 2. 19.

జ: జలకమువాఁడు, జలగడుగు, జలగడుగువాఁడు, జలగరి, జలతారు, జలదారి, జలపోఁత, జలపోసనము, జలారి. జలేరి.

జలకమువాఁడు వి. (జలకము+వాఁడు.) స్నానము చేయించువాఁడు.

ద్వి....మజ్జనమున కాయత్తమనుచు, జలకమువార లెచ్చరిక గావింప. ద్వి. పరమ. 3. 203 పొ.

జలకరంకము సం. వి. అ. పుం. 1. నారికేళము, టెంకాయ (వ్యు. వి.). 2. మేఘము. 3. తామర. 4. శంఖము.

జలకల్కము సం. వి. అ. పుం. జంబాలము, బురద.

జలకాకము సం. వి. అ. పుం. మద్గువు, నీరుకాకి.

జలకాముకము సం. వి. అ. పుం. క్షీరిణి, కుటుంబిని (వ్యు. వి.).

జలకిరాటము సం. వి. అ. పుం. గ్రాహము, మొసలి,

జలకుంతలము సం. వి. అ. పుం. — జలమునకు కుంతలము వంటిది — శైవాలము, పాఁచి (వ్యు. వి.).

జలకుక్కుటము సం. వి. అ. పుం. నీరుకోడి.

జలకుక్కుభము సం. వి. అ. పుం. కోయష్టికము, చీకుఁ గొక్కర.

జలకూపి సం. వి. ఈ. స్త్రీ. 1. కూపగర్తము, చెలమ, బుగ్గ. 2. పుష్కరిణి, కోనేఱు. (మే. ని).

జలకూర్మము సం. వి. అ. పుం. శిశుమారము (త్రి. ని.).

జలకేశము సం. వి. అ. పుం. శైవాలము నాఁచు. (వ్యు. వి.).

జలకేళి సం. వి. ఇ., ఈ. స్త్రీ. జలక్రీడ.

జలక్రియ సం. వి. ఆ. స్త్రీ. పితృతర్పణము.

జలక్రీడ సం. వి. ఆ. స్త్రీ. నద్యాదులందుఁ బరస్పరము చల్లులాట.

జలగ(ల్గ) — జెలగ. వి. (సం. జలూకా.) జలూక, ఎఱ్ఱవలె నుండి నెత్తురు పీల్చెడి యొకానొక జలజంతువు.

కం. పులి కూనలఁ దిను చందము, గలిగిన నంతటన నిలుచుఁగాక ధనంబుల్, గలుగునె మీఁదం గావున, జలగ దిగిచినట్లు గొనఁగఁ జను నిల సొమ్ముల్. భార. శాం. 3. 393.

సీ. ... జలగజంపులు జోఁగి జంగ కొలములు ... హర. 2. 51.

ద్వి. కప్పలు మీలు జల్గలు నీటిలోన. పండితా. దీక్షా. 56 పొ.

సీ. వెలయు జలూకశ్య జలగ యంచన. ... ఆం. భా. 1. 161. (వ్రాఁత ప్రతిపా. జెలగ ముద్రి.).

జలగడుగు స. క్రి. (జలకము+కడుగు.) 1. (వెండి బంగారు రవలు మున్నగునవి వెదకి తీసికొనుటకై యిసుకలోనగు వానిని) నీళ్ళలో పోసి గాలించు (బ్రౌ. శ. ర.). 2. ఉన్నలోపము లన్నియు వెలిపుచ్చి నిందించు.

(వ్యావ.) నలుగుఁలోను పెట్టి వానిని జలగడిగి వేసినాఁడు.

జలగడుగువాఁడు — జెలగరి. వి. (జలగడుగు + వాఁడు) సువర్ణ రేణువులు మొదలగునవి గొనుటకై యిసుక మున్నగు పదార్థములను నీళ్లతో కడిగి శోధించు నొక జాతివాఁడు.

గీ. జలగడుగువాఁడు వెలయును జాలరి యన. ఆం. భా. 2. 285.

జలగరి- జెలగడుగువాఁడు. (క. జలగాఱ. జలగడుగు + అరి).

ఆ. చాకి బోయవాఁడు జలగరి గొడగరి, కుక్కసూనగాఁడు కోడి పంది, బొడ్డు క్రింది యంగముల విప్రు సోఁకిన, నచటు గడుగవలయు నండ్రు బుధులు. విజ్ఞా. ఆచా. 58.

జలగుల్మము సం. వి. అ. పుం. నీటిసుడి. 2. తాఁబేలు. 3. జలచత్వరము, నలుచదరపు కొలను.

జలచత్వరము సం. వి. అ. న. నలుచదరపు కొలను.

జల(లే)చరము సం. విణ. (అ. ఈ. అ.). జలమునందు సంచరించునది (జల జంతువు). వి. అ. పుం. చేఁప.

జలచారి సం. విణ. (న్. జీ. న్.) జలచరము. వి. న్. పుం. చేఁప.

జలజంతుక సం. వి. ఆ. స్త్రీ. జలూక, జలగ.

జలజంతువు సం. వి. ఉ. పుం. జలమందు పుట్టుప్రాణి.

జలజన్మము సం. విణ. (న్. ఆ, న్. న్.) జలమందు పుట్టుక కలది, నీటఁ బుట్టునది. వి. న్. న. తామర (వ్య. వి.).

జల(లే)జము సం. విణ. (అ. ఆ. అ.) జలమునఁ బుట్టునది. వి. అ. పుం. 1. జలజంతువు. 2. చేఁప. 3. సముద్రపు టుప్పు. 4. నాఁచు (వ్య. వి.). 5. వేతసము, ప్రబ్బ (వ్య. వి.). 6. హిజ్జలము, ఎఱ్ఱగన్నేరు (వ్య. వి.). 7. (జ్యోతి.) కర్కటాది జలరాశి.

శ్లో. జలజౌ కర్కట మీనౌ మకరాంత్యార్థం చ శివ మతే కుంభః (వాచ.).

న. 1. గుల్లచిప్ప. 2. శంఖము. 3. తామర, పద్మము (వ్య. వి.).

జలజ(ల్జ)ల వి. (దీనికి జలజలజల అనియు రూపాంతరము.) రాలుట తొరుఁగుట లోనగు వానియందగు ధ్వని కనుకరణము.

చం. మిలమిల లాడుచున్ దవిలి మింట వెలింగెడు రిక్కలన్నియున్, జలజల రాలఁ దన్నదునో ... అచ్చ. రా. సుం. 22.

కవిరాజవిరాజితము. ముడిచిన పువ్వులు జల్జల రాలఁగ మూఁపున వ్రేలెడు క్రొమ్ముడియున్. కవిరా. 5. 245.

కం. కొలఁకుల జలరిక్తాక్షత,ముల నర్ఘ్యాంజలుల రవికి మును లీ నలినీ,లలనయు నిచ్చినగతి జల, జల మధుకేసరము లంబుజంబులఁ దొరఁగెన్. వరాహ. 4. 170.

2. ప్రవహించుట కాఱుట మున్నగువానియం దగు ధ్వని కనుకరణము.

కం. తెల తెల వేగిన నగ్గిరి, జలజలఁ బ్రవహించు సెలల చప్పుళ్లు ... మనుచ. 4. 12.

కం. కలకంఠకంఠి మదిలో, పలిదుఃఖం బాఁప లేక బాష్ప జలంబుల్, జలజలజలఁ బ్రవహింపఁగ, వలవల నత్తదెస నమ్రవక్త్రాంబుజయై. నిరం. 2. 61.

ద్వి. కన్నుల జలజలఁ గాఱెడు నీరు. ద్వి. నల. 4. 147 పం., రంగా. 3. 187.

3. ఱెక్కలు విదుల్చుట యందగు ధ్వనికి అనుకరణము.

ద్వి. తొలికోడి కను విచ్చి నిలిచి మై వెంచి, జలజల ఱెక్కలు సడలించి నీల్గి. పండితా. పురా. 88 పొ.

4. కురియుట మున్నగు వానియం దగు ధ్వని కనుకరణము.

ద్వి. జలజలఁ గ్రీడిపై శరవృష్టి గురియ. ద్వి. భార. 4. 70.

ద్వి. ... మీసలు దిద్దికొనుచు నేత్రముల, జలజల నిప్పులజడి యుప్పతిలఁగ. అ. మ. క. 2. 119 పొ. 16 పం.

చం. జలజల మంచు నీ రొలుకఁ జల్లని గాడ్పులు వీవఁ దారకల్, మలమల మ్రగ్గ... ద్వా. 5. 73.

5. చల్లుటయం దగు ధ్వని కనుకరణము.

ద్వి. జలజల రక్తంబు సల్లెనో యనఁగ. ద్వి. నల. 1. 1174 పం.

జలజాసనుఁడు సం – పద్మము పీఠముగా కలవాఁడు–బ్రహ్మ.

జలజిహ్వము సం. వి. అ. పుం. జలము (=జడము, చవిచూచుటయందు అసమర్థము) ఐన జిహ్వ గలది–నక్రము, మొసలి.

జలజీవి సం. విణ. (న్. నీ. న్.) 1. జలముచే జీవించునది. 2. జలమందు జీవించునది. వి. న్. పుం. జాలరి.

జలజుఁడు సం. వి. అ. పుం. చంద్రుఁడు.

జలడింబము సం. వి. అ. పుం. శంబూకము, గుల్లచిప్ప.

జలతరంగము సం. వి. అ. పుం. 1. కరడు, అల. 2. వరుసగాఁ గిన్నెలుంచి వానిలో షడ్జాదిస్వరములు పలుకుటకు తగునట్లు నీరు పోసి పుడుకలతో వాయించు వాద్యము (ఆ. ని.).

జలతాపి సం. వి. న్. పుం. మత్స్యభేదము (వాచ.).

జలతాపికము సం. వి. అ. పుం. 1. మత్స్యవిశేషము. 2. కాకమాచి, కాఁచి (వ్య. వి.).

ౙలతా(ల్తా)రు(రి) – ౙరతారు. (జలకము + తారు. శ. ర.).

సీ. కోఁతికి జల్తారు కుళ్ళాయి యేటికి విరజాజి పూదండ విధవ కేల. రామలిం. 33.

శా. శ్రీ రంజిల్లు కడానిపైఁడిజలతారీమాహురి కెంపుటం, బారీయేనుఁగు నెక్కి ... రంగా. 1. 161.

జలతాలము సం. వి. అ. పుం. జలతాపి.

జలతిక్తిక సం. వి. ఆ. స్త్రీ. సల్లకి, అందుగు (వృ.వి.). (కల్ప., వాచ.).

జలత్ర సం. వి. ఆ. స్త్రీ. – జలమునుండి కాపాడునది– 1. ఛత్త్రము, గొడుగు. 2. గొడుగునకు బదులుగా ఉపయోగించు జమ్ముగూడ మొ.

జలత్రాసము సం. వి. అ. పుం. 1. జలము వలనఁ గలుగు భయము. 2. వెఱ్ఱికుక్క మొదలగువానిచేఁ గఱవఁబడిన వానికి జలమును జూడఁగానే భయము కలిగించు రోగము.

జలద సం. వి. ఆ. స్త్రీ. మెఱపు, విద్యుత్తు (వై. ని.).

జలదక్షయము సం. వి. అ. పుం. 1. మేఘముల క్షయము. 2. జలదముల యొక్క క్షయముకలది– శరత్కాలము.

ఇట్లే : జలదాపగమము, జలదాత్యయము మొ.

జలదము సం. వి. అ. పుం. – నీటిని ఇచ్చునది – 1. మబ్బు. 2. కర్పూరము. 3. ముస్తె (వృ. వి.).

ౙలదరము వి. భయము; కంపము

ద్వి. జలదరం బరిమానసంబులఁ బొడమ, జలజంబుఁ బూరించెఁ జక్రాయుధుండు. ద్వి. భాగ. 8, (శ. ర.).

జ : జలదరించు, జలదరింపు.

ౙలదరించు అ. క్రి. (√ ౙలదరము) 1. అసియాడు, చలించు.

సీ. పసిఁడికుండలఁ బోలు పాలిండ్ల భరమున సన్నపుఁ గౌఁదీఁగె జలదరింప. కాశీ. 1. 3.

ఉ. అంచితలీల రంభ మునియగ్రమున న్విహరించె ... మిటారించు కుచంబులున్ జలదరించువ లగ్నముఁ బొల్పుమీఱఁగన్. కళా. 3. 17.

2. భయపడు; (భయముచే) వణఁకు.

(మునులు) గీ. మొఱలుపెట్టుచు శరనిధి మఱలి మఱలి, కాంచుచో నిదె యోడని కదియఁ జనుచుఁ, దెలియ నీక్షించి యది గాదు జలము గ్రోలు, జలద మిది యని మదిఁ జాల జలదరింప. దశా. 1. 150.

గీ. అతులితోత్సాహమున వేఁట లాడి యాడి, కడఁగి యచ్చోటనే వీడు విడిసెఁ గానఁ, గర్ణయుగమునఁ దత్కన్యకా ప్రలాప,కలకలధ్వను లాలించి జలదరించి. శుక. 1. 387.

ద్వి. పన్నగ రాక్షససతు లితఁ డన్న, జలదరింపుదు రుర్వి జనులన నెంత. ద్వి. హరిశ్చ. పూ. 1279 పం.

గీ. కాంతిసంపదఁ గోల్పోయి కలియుగంబు, సాధ్వసాతిరేకంబున జలదరించె. నైష. 7. 95, అచ్చ. రా. యు. 35.

ౙలదరింపు వి. (√ ౙలదరించు) (భయము.)

సీ. పుయిలోట జలదరింపు దిగులు వెఱ పఱ్క వెఱ యుత్తలము బీతు బెదరు బెగ్గ,లుట యంజిక యుదిల యటన నధృతి యగు ... అం. భా. 1. 133.

జలదర్దురము సం. వి. అ. పుం. వాద్యవిశేషము.

జలదాగమము సం. వి. అ. పుం. – జలదముల రాక గలది - వర్షాకాలము.

ౙలదారి వి. (జలకము + దారి) నీరు పోయెడు తూము.

సీ. తూపరాణ పుటమ్ము తూమొప్పరము జలదారి యంచనఁగను దనరును జల. గీ. నిర్గమము ... అం. భా. 1. 154.

గీ. కండ్లు దెఱువంగనీయని గాలిదుమ్ము, లుప్పరం బంది గనుపట్టు నుప్పురాసు,లుడుకు లెత్తెడి యడుసులఁగడు నసహ్య,మైన జలదారి మడుఁగు లందంద గలవు. సానందో. 2. 11.

జలదాశనము సం. వి. అ. పుం. - మబ్బులచే తినఁబడునది - సాలము, మద్ది (వృ. వి.). (దీని యాకులు మేఘములు తినును అని ప్రసిద్ధి).

జలదుర్గము సం. వి. అ. న. చుట్టును జలము గల దుర్గము.

జలద్రోణి సం. వి. ఈ. స్త్రీ. ఓడనుండి నీరు తోఁడి పాఱఁబోసెడు పాత్ర; నీటితొట్టి.

జలధరమాల సం. వి. ఆ. స్త్రీ. ద్వాదశాక్షర పాదకమగు ఛందస్సు.

శ్లో. అబ్ధ్యష్టాభి ర్జలధరమాలా మ్భౌస్మౌ. వృత్తరత్నాకరము. 3. 18.

జలధరము సం. వి. అ. పుం. - నీటిని ధరించునది - 1. మేఘము, నీటితాలుపు. 2. ముస్తె, ముస్తకము (వృ. వి.). 3. సముద్రము. 4. తినిశము, తినాసము (వృ. వి.).

జలధి సం. వి. ఇ. పుం. — నీటి కాధారమైనది — 1. సముద్రము, కడలి. 2. శతలక్ష కోటిసంఖ్య. కోటికోట్లు.

శ్లో. ఏకదశ శతసహస్రాయుతలక్ష ప్రయుత కోటయః క్రమశః, అర్బుదమబ్జం ఖర్వ నిఖర్వ మహాపద్మ శంకవ స్తస్మాత్, జలధిశ్చాంత్యం మధ్యం పరార్ధమితి దశగుణోత్తరా స్సంజ్ఞాః (లీలావతి.).

3. నాలుగు అను సంఖ్య.

జలధిగ సం. వి. ఆ. స్త్రీ. - జలధిని పొందునది - నది.

జలధిజ సం. వి. ఆ. స్త్రీ. లక్ష్మి.

ఇట్లే: జలధితనయ, జలధికన్య మొ.

జలధిజుఁడు సం. వి. అ. పుం. చంద్రుఁడు.

ఇట్లే: జలధి తనయుఁడు, జలధిసుతుఁడు మొ.

జలధిరశన సం. వి. ఆ. స్త్రీ. — సముద్రము మొలనూలుగా కలది- భూమి.

ఇట్లే: జలధిమేఖల మొ.

జలనకులము సం. వి. అ. పుం. ఉద్రము, నీరుపిల్లి.

జలనిధి సం. వి. ఇ. పుం. 1. కడలి, సముద్రము. 2. నాలుగు అను సంఖ్య,

జలనిర్గమము సం. వి. అ. పుం. 1. భ్రమము, నీళ్లు వెలికిఁ బోవుట కేర్పఱచిన తూము మొ. 2. భూమిని భేదించుకొని పై కుబుకు నీటిబుగ్గ. 3. జలము పైకి వెడలుట.

జలనీలి సం. వి. ఈ. స్త్రీ. శైవాలము, నాఁచు (వృ. వి.).

జలపంజరము సం. వి. అ న. వస్త్ర విశేషము.

వ. ... నాగబంధంబులును బూజాబంధంబులును జలపంజరంబులును గామవరంబులును ... ద్వా. 3, 180,

జలపక్షి సం. వి. న్. పుం. నీటి యందు తిరుగు పిట్ట.

జలపతి సం. వి. ఇ. పుం. 1. వరుణుఁడు. 2. సముద్రుఁడు. 3. పూర్వాషాఢా నక్షత్రము.

జెలపరించు - జెలదరించు అ. క్రి. కంపించు (శ. ర., బ్రౌ.).

జలపిత్తము సం. వి. అ. న. — జలమునకు పిత్తము వంటిది, పిత్తమువలె జలమును శోషింప జేయునది — అప్పిత్తము, అగ్ని.

జలపుష్పము సం. వి. అ. న. నీటఁ బుట్టు పువ్వు (తామర మొ.).

జలపూరము సం. వి. అ. పుం. జల ప్రవాహము.

జలపృష్ఠజ సం. వి. ఆ. స్త్రీ. నాఁచు (వృ. వి.). (వాచ.).

జెలపోఁత — జెలపోసనము. వి. (జలకము + పోఁత)- వెండి బంగారముల నీటితో చేసిన — మొలాము.

సీ. జాళువా బంగారు జలపోఁత కుచ్చుపై నొడిదారముల కాంతి జడికొనంగ. నిరం. 4. 89.

చం. వడి నిడెఁ జాటు మోమునకు వాత సముద్ధతమైన కెంపుఁబు, ప్పొడి తెర లెండ లంచు జలపోఁత సురంటి యొకర్తు ... చమ. 1. 74., పరమ. 3. 30., ప్రభా. 5. 57.

జెలపోసనము — జెలపోఁత. వి. (జలకము + పోసనము) 1. (వెండి బంగారముల నీటితో వేసిన) పైపూఁత, మొలాము.

గీ. పసిఁడి జలపోసనముతోడ నెనక మెఱఁగు, బిసరుహాసను పుఱియ కప్పెగ ధరించి. హర. 5. 55.

సీ. నిలువుటద్దము పైడి జలపోసనము వీణె ... రుక్మా. 4. 35.

2. జలతారు.

సీ. ఒక్కనాఁడు భవాని యుబుసుపోకకుఁ బైఁడి జలపోసనపుఁ గసీసంపుఁ బట్టు, బంతిఁ గుట్టిమభూమిఁ బాణి పల్లవమున నాస్ఫాలనము సేయు చాడుచుండ. కాశీ. 6. 161.

సీ. వలచేత బంగారు జలపోసనముతోడఁ బ్రన్నని పట్టుతోరము ధరించి. క్రీడా. 42.

ద్వి. ... వివిధ మాణిక్య. కలితంబులైన కంకణ

ములు పైఁడి, జలపోసనంబులఁ జాల నొప్పారు, పల్లనంబులు... నవ. 3. 143 పా. (చి. ని. పా.)

జలప్రదానము సం. వి. అ. న. మృతుల నుద్దేశించి చేయు జలదానము, జల తర్పణము.

జలప్రళయము సం. వి. అ. పుం. జలోపద్రవము, జలముచేత నగు ప్రళయము.

జలప్రాయము సం. విణ. (అ. ఆ. అ.) జలాధిక్యము కలది. వి. అ. న. అనూపము, జవుకు నేల.

జలప్రియము సం. వి. అ. పుం. 1. చాతకము, వాన కోయిల. 2. చేఁప.

జలప్లవము సం. వి. అ. పుం. 1. ఉద్రము, నీరుపిల్లి. 2. నీటిమీఁద తేలుట. 3. నీటిమీఁది తెప్ప.

జలఫలము సం. వి. అ. న. శృంగాటకము, పరికెగడ్డ (వృ. వి.).

జలబంధము సం. వి. అ. పుం. నీటికట్ట, ఆనకట్ట, సేతువు.

జలబంధువు సం. వి. ఉ. పుం.-నీరు బంధువుగా గలది. చేఁప.

జలబాలిక సం. వి. ఆ. స్త్రీ. మెఱపు, విద్యుత్తు. (వాచ. కల్ప.)

జలబిందుజ సం. వి. ఆ. స్త్రీ. యావనాళశర్కర, జొన్నచక్కెర (విల్యమ్సు).

జలబింబము సం. వి. అ. పుం. న. 1. నీటి బుడగ. 2. నీటి యందలి ప్రతిరూపము.

జలబిడాలము సం. వి. అ. పుం. నీరుపిల్లి.

జలబిల్వము సం. వి. అ. పుం. 1. కర్కటము, ఎండ్రి. 2. తాఁబేలు. 3. జలచత్వరము, నలుచదరపు కొలను (మే. ని.).

జలభృత్తు సం. విణ. (త్), జలమును ధరించునది (ఘటాది) వి. త్. పుం. 1. మేఘము. 2. కర్పూరము.

జలబ్రాహ్మి సం. వి. ఈ. స్త్రీ. హిలమోచిక, చిలుక కూర (వృ. వి.). (వాచ.).

జలమండుకము సం. — జలదర్దురము.

జలమద్గువు సం. వి. ఉ. పుం. మత్స్యరంగ మను పక్షి.

జలమాడు మి. అ. క్రి. (జలము+ఆడు) స్నానము చేయు, జలకమాడు.

ఉ ... ఈడ జలమాడక లింగశరీర ముక్తి లే,దీ విర జానదీ మహిమ మెన్న సమర్థులమే సనందనా. దశా. 3. 118.

జలమాతృక సం. వి. ఆ. స్త్రీ. జలమం దుండెడి మాతృక (జలమాతృకలు ఏడ్వురు).

శ్లో. మత్స్యీ కూర్మీ వరాహీ చ దర్దురీ మకరీ తథా,
జలూకా జంతుకా చైవ సప్తైతా జలమాతృకాః
(వాచ.).

జలమార్గము సం. వి. అ. పుం. జలనిర్గమ మార్గము, ప్రణాళి.

ఇట్లే: జలపథము మొ.

జలమార్జారము సం. వి. అ. పుం. నీరుపిల్లి.

జలము సం. విణ. - జడము, వి. అ. న. 1. ఉదకము, నీరు. 2. హ్రీబేరము. కురువేరు (వృ. వి.). 3. గోకలలము, గోగర్భపిండము. 4. (జ్యోతి.) లగ్నమునకు చతుర్థస్థానము. 5. పూర్వాషాఢా నక్షత్రము. 6. శుక్రము (ఈ యర్థ మాంధ్ర గ్రంథము లందే కానవచ్చుచున్నది.) చూ. నీరు 5వ అర్థము.

గీ. అంగజవ్యాధిఁ గడుపుబ్బినట్టి విటుల, యాత్మ జలపూరముల తెట్టు వల్లపట్టు. వైజ. 2. 75.

జలములోఁ గలుపు - నీటఁగలుపు, గంగలోఁ గలుపు.

ద్వి. కుల మెల్లఁ గొనిపోయి జలములోఁ గలిపె. పండితా. దీక్షా. 43 పా. (భ్రష్టముచేయు అని భావము.).

జలముక్కు సం. - జలముచము.

జలముచము సం.వి.చ్.పుం. 1. జలమును విడుచునది - మేఘము, మబ్బు. 2. కర్పూరము.

జలమూర్తిక సం. వి. ఆ. స్త్రీ. - జలము యొక్క ఘనీభూత రూపము - కరక, వడగల్లు.

జలమోదము సం. వి. అ. న. - జలము చల్లుటచేత సంతోషపెట్టునది - ఉశీరము, వట్టివేరు (వృ. వి.).

జలయంత్ర గృహము సం.వి.అ.న. 1. నలుప్రక్కల జలము గలిగిన గృహము. 2. జలయంత్రము లమర్పఁబడియున్న గృహము.

ఇట్లే: జలయంత్ర మందిరము మొ.

జలయంత్రము సం. వి. అ. న. 1. ధారాయంత్రము, నీరు పైకి చిమ్మెడు గొట్టము మొ. 2. నూతిగిరక. 3. ఘటీయంత్రము, నీటి గడియారము.

జలయాత్ర సం. వి. ఆ. స్త్రీ. 1. శుభకర్మముల యందుపయోగింప జలమును దెచ్చుకొనుటకు నద్యాదులకు పోవుట. 2. నీటిమీఁది ప్రయాణము.

జలయానము సం. వి. అ. న. 1. నీటిమీఁదఁ బోవు నౌక మొదలగు సాధనము. 2. నీటిమీఁది ప్రయాణము.

జలరంకము సం. వి. అ. పుం.– నీటియందు కృపణుని వంటిది - బకము, కొంగ.

జలరంకువు సం. వి. ఉ. పుం. - నీటియందు ఇఱ్ఱి వంటిది- దాత్యూహము: కూకురుగుండె (హాలా. ని.).

జలరంజము సం. వి. అ. పుం. బకము, కొంగ.

జలరండము సం. వి. అ. పుం. 1. జలావర్తము, నీటి సుడి. 2. జలరేణువు, నీటిబొట్టు. 3. పాము (వాచ. కల్ప.).

జలరసము సం. వి. అ. పుం. సముద్రపు టుప్పు.

జలరాక్షసి సం. వి. ఈ. స్త్రీ. సింహిక (ఇది లవణ సముద్ర మందుండిన యొక ఛాయాగ్రాహిణి యగు రాక్షసి, హనుమంతునిచేఁ జంపఁబడెను).

జలరాశి సం. వి. ఇ. పుం. 1. జలసమూహము. 2. నీటి ప్రోవు, సముద్రము. 3. (జ్యోతి) జలప్రధానరాశి, కర్కటాది.

జలరుండము సం – జలరండము (మే. ని.).

జలరూపము సం. వి. అ. పుం. మకరము, మొసలి.

జలలత సం. వి. ఆ. స్త్రీ. తరంగము.

జలవల్కలము సం. వి. అ. పుం. కుంభిక, పాఁచి (వృ. వి.).

జలవల్లి సం. వి. ఈ. స్త్రీ. – జలఫలము.

జలవాయసము సం. వి. అ. పుం. మద్గువు, నీరుకాకి.

జలవాసము సం. – జలమోదము.

జలవాహము సం. విణ. (అ. ఈ. అ.) నీరు మోచునది. వి. అ. పుం. 1. మేఘము. 2. కర్పూరము. (వాచ.).

జలవిషువత్తు సం. వి. త్. న. – జలవిషువము.

జలవిషువము సం. వి. అ. న. (జ్యోతి.) 1. తులారాశి, 2. తులాసంక్రమణము.

జలవృశ్చికము సం. వి. అ. పుం. రొయ్య, మత్స్యభేదము.

జలవ్యాళము సం. వి. అ. పుం. - జలమందలి పాము- అలగర్దము, నీరుపాము.

జలశయనుఁడు సం. వి. అ. పుం. విష్ణువు (హాలా.ని.).

జలశుక్తి సం. వి. ఇ. స్త్రీ. శంబూకము. గుల్లచిప్ప.

జలశూకము సం. వి. అ. న. నాఁచు (వృ. వి.).

జలసముద్రము సం. వి. అ. పుం. సప్తసముద్రములలో కడపటి దగు శుద్ధోదక సముద్రము.

జలసర్పిణి సం. వి. ఈ. స్త్రీ. జలూక, జలగ.

జలసూకరము సం. వి. అ. పుం. కుంభీరము, మొసలి.

జలసూచి సం. వి. ఇ. పుం. జలమందు సూదివంటిది_ 1. కంకత్రోటిమత్స్యము. 2. శృంగాటకము, పరికెగడ్డ (వృ.వి.). 3. శింశుమారము (మే.ని.). 4. కాకి. (వాచ.). స్త్రీ. జలగ (మే.ని.).

జలసూత్రము సం. వి. అ. న. ఒకపాత్రలో నుండి మఱియొక పాత్రలోనికి నీరు పడుటకై రెండు కొనలను గొట్టములు కట్టి ఆ పాత్రలలో ఉంచిన దారము పైకి చిమ్ముచుండెడి కృత్రిమమైన నీటియూట (బ్రౌ.).

ఉ తీరిచినట్లు గాఁగ నిరుదిక్కుల నొక్కట జాలువాఱు సిం,గారపుబుగ్గచెంతఁ గడఁకన్ జలసూత్రము వన్నినట్లుగా, సారసగంధి యోర్తు బోమసందునఁ గస్తురిబొట్టు వెట్టి యొం,తేఁ హిఁ జేర్చె వజ్రములఁ దీరిన పాపటబొట్టు వేడుకన్. చంద్రా. 6. 28.

జలస్తంభము సం. వి అ. పుం. 1. జలమును స్తంభింప జేయు మంత్రాది. 2. జలమును స్తంభింపఁజేయుట.

జలస్థ సం. వి ఆ. స్త్రీ. – జలముదగ్గఱ నుండునది - గండ దూర్వ (వృ. వి).

జలహము సం. వి. అ. న. చిన్న జలయంత్రగృహము (త్రి ని.).

జలహస్తి సం. వి. న్. పుం. నీటియేనుఁగు.

జలహాసము సం. వి. అ. పుం. నురుఁగు.

జలాంచలము సం. వి అ. న. 1. పాఁచి, నాఁచు. (వృ. వి.). 2. నీరు స్వతస్సిద్ధముగా పాఱు దారి.

జలాంజలి సం. వి. ఇ. పుం. 1. నీటి దోసిలి. 2. పితృదేవతలకు తర్పణముగా విడుచు దోసెఁడు నీరు.

జలాంటుకము సం. వి. అ. పుం. నక్రము, మొసలి.

జలాండకము సం. వి. అ. న. పోతాధానము, చేఁప పిల్లల గుంపు (వాచ.).

జలాంతకము సం. వి. అ. పుం. శుద్ధోదక సముద్రము, తియ్యనీటి సముద్రము (దీని కవ్వల ద్వీపాంతరములు లేనందున నిదియే భూమికి సీమగా గ్రహింపబడినది – వాచ.).

జలాంబిక సం. వి ఆ. స్త్రీ. కూపము, నూయి (వాచ.).

జలాకాశము సం. వి. అ. పుం. 1 జలమందు ప్రతిబింబించెడు ఆకాశము. 2 జలావచ్ఛిన్నమైన ఆకాశము.

జలాక్షరము సం. వి. అ. న. – నీటిమీద వ్రాయు నక్షరము వంటిది – అచిర స్థాయి, కొలఁది కాలమే ఉండునది.

కం. చెలిమి శిలాక్షర మెప్పుడు, నలుక జలాక్షరము సుజనులగు వారలకుం, జెలిమి జలాక్షర మెప్పుడు, నలుక శిలాక్షరము కుజను లగు వారలకున్. కేయూర. 3. 29.

జలాక్షి సం. వి. ఈ. స్త్రీ. నీరుపిప్పలి(వృ.వి.) (వాచ.).

జలాఖువు సం. వి. ఉ. పుం జలనకులము, నీరుపిల్లి (త్రి. ని.).

జలాటనము సం వి. ఆ. పుం. కంకపక్షి, రావులుఁగు (మే. ని.).

జలాటని సం. వి. ఈ. స్త్రీ. జలూక, జలగ (మే. ని.).

జలాత్మిక సం. వి. ఆ. స్త్రీ జలగ.

జలాత్యయము సం. వి. అ. పుం. శరత్కాలము.

జలాధారము సం. వి. అ. పుం. నీటిపట్టు (తటాకాది).

జలాయుక సం. వి. అ. స్త్రీ. జలము ఆయువుగా కలది – జలగ.

జలారి – జీలదారి. (√జీలకము.)

ఉ. ఇంగల మంచు వచ్చి యడియే నని కొత్తమసాని మ్రొక్కఁగాఁ, గొంగు బిరాల్నఁబట్టి తిరుకొంగటు దీసి జలారిచెంతనే, వంగఁగఁ బెట్టి ... శ్రీనాథుని చాటువు. క్రీడా. పీఠి. 53 పా.

జలార్ద్ర సం. వి. ఆ. స్త్రీ. నీటిచేత తడిపిన *విసనకఱ్ఱ. శిశు. 1. 65.

జలాలుక సం. వి ఆ. స్త్రీ. జలగ.

జలాలుకము సం. వి. అ. పుం. శాలూకము, తామర దుంప.

జలావర్తము సం. వి. అ. పుం. నీటిసుడి.

జలాశయము సం. విశ.(అ. ఆ. అ.) 1. జలమే స్థానముగా కలది. 2. జడాశయము, మందబుద్ధి గలది. వి. అ. పుం. 1. నీటిపట్టు (తటాకాది) 2. చేఁప. 3. సముద్రము. 4. శృంగాటకము. పరికెగడ్డ(వృ. వి.). న. ఉశీరము. వట్టివేరు (వృ. వి).

జలాశ్రయము సం వి అ. పుం. 1. నీటిపట్టు (తటాకాది). 2. బలాక, కొక్కెర.

జలాష్ఠీల సం. వి. ఆ. స్త్రీ. పుష్కరిణి.

జలాసుక సం. వి. ఆ. . స్త్రీ. జలమే ప్రాణముగా కలది-జలగ.

జలిక సం. వి. ఆ. స్త్రీ - జలము జన్మస్థానముగా కలది-జలగ.

జలుబు విశ. శీతము.

ఉదా: వానిది వట్టి జలుబు తత్త్వము.

వి. 1. శైత్యము.

గీ. చల్లన యివం బిగం బీము చలిమిరి చలి. జలుబు సీతివ తాళింపు చలువ యివక, యనఁగ శీతంబు గుణిగుణాఖ్యలఁ దగు హాం. ఆం. భా. 1. 80.

2. పడిసెము (బ్రౌ.).

జలుబు చేయు – పడిసెము పట్టు.

(వ్యవ.) పిల్లవానికి జలుబుచేసినది.

జలూక. సం. వి. ఆ. స్త్రీ. – జలము స్థానముగా కలది జలగ.

జలేంధనము సం. వి. ఆ. పుం. – జలములే ఇంధనములు (– కట్టెలు) గా కలది 1. బడబాగ్ని. 2. విద్యుదాది తేజస్సు.

జలే(ల)జాతము సం. – జలజము.

జలేరి వి. (జలకము+పరి) పానవట్టము, లింగపీఠము (శ. ర., బ్రౌ.).

జలే(ల)రుహము సం - జలజము.

జలేవాహుఁడు సం. వి. అ. పుం. బావి మొదలగు నీటి పట్టులందు పడిన వస్తువులను మునిఁగి పైకి తీయువాఁడు.

శ్లో. జలేవాహో నథాహూయ జహూ స్తత్ర న్యయోజయత్, తే కృత్వా పరమం యత్నమాపు రాభరణం న తత్. పాద్మపురాణము (వాచ.).

జలే(ల)శయము సం. విణ. (అ. ఆ. అ.) నీట నుండునది. వి. అ. పుం. 1. చేఁప (త్రి. ని.). 2. పద్మము.

జలే(ల)శయుఁడు సం. - జలశయనుఁడు.

జలోక సం. - జలౌక (అమరసుధ.)

జలోచ్ఛ్వాసము సం. వి. అ. పుం. 1. పరీవాహము, అలుఁగు, ఎక్కువగా నున్న నీరుపోవుట కేర్పఱచిన తూము మొదలగు మార్గము. 2. ఎక్కువగా నున్న జలము నలుగడలఁ బొర్లి ప్రవహించుట.

జలోదరము సం. వి. అ. న. ఉదరమున నీరు చేరుట వలనఁ గలుగు నొకానొక రోగము.

జలోద్భవ సం. వి. ఆ. స్త్రీ. లఘుబ్రాహ్మి (వృ.వి.).

జలోద్భవము సం. విణ. (అ. ఆ. అ.) నీటఁబుట్టునది. వి. అ. న. 1. గుండాలాకుపము (వృ. వి.). 2. హిమాలయ మందలి యొకానొక దేశము.

జలోరగ సం. వి. ఆ. స్త్రీ.-జలమందు నిడివిని బట్టియు విషమును బట్టియు ఉరగమువలె నుండునది - జలగ (వాచ.).

జలౌక సం. వి. ఆ స్త్రీ. - జలము ఓకస్సు (=స్థానము) గా కలది-జలగ.

జలౌకసము సం. వి. అ. పుం. 1. జలగ. 2. జలజంతువు.

జలౌకస్సు సం. వి. స్. స్త్రీ. జలౌక, జలగ.

జల్పకుఁడు సం. విణ. (అ. ల్పికా. అ.)-జల్పాకుఁడు.

జల్పనము సం. విణ. (అ. ఆ. అ.) 1. చెప్పునది, మాటాడునది. 2. ప్రేలునది, వదరునది. వి. అ. న. 1. చెప్పుట. 2. నింద్యముగు పెక్కు మాటలాడుట, ప్రేలుట, వదరుట.

జల్పము సం. వి. అ. పుం. 1. మాట, పలుకు. 2. సంభాషణము, మాటాడుట. 3. ప్రేలుట, ప్రలాపము, వదరుట. 4. (న్యాయ.) పరమతమును నిరాకరించి తన మతమును స్థాపించుకొనుట.

జల్పాకుఁడు సం. విణ. (అ. ఈ. అ.) 1. నింద్యముగు పెక్కుమాట లాడువాఁడు, ప్రేలరి, వదరుఁబోతు. 2. కథకుఁడు, చెప్పువాఁడు (వాచ.).

జల్పితము సం. విణ. (అ. ఆ. అ.) 1. కథితము, చెప్పఁబడినది. 2. ప్రలపితము, ప్రేలఁబడినది. వి. అ. న. 1. కథనము, చెప్పుట. 2. ప్రేలుట, వదరుట.

జల్ల వి. 1. మోఁతబండిమీఁది గూడ, బండిబుట్ట. 2. పెద్దగంప, గుండుజల్ల. (శ. ర., బ్రౌ.).

జల్లి^{1} వి. (క. జల్లి.) 1. కుచ్చు; తోఁకకుచ్చు.

చం. తిలకము సంహితోర్ధ్వముఖ తీక్ష్ణ శరాగ్రము గాఁగ నాసికాం, చల విలసత్త్రికోష్ఠ సుమ సాయక ముష్టిగృహీత మధ్య శార్ఙ్గలత యనన్ బొమల్దనరఁగా నిసుగొమ్ముల వ్రేలు వెల్ల జల్లులగతి నవ్వు డాలు పొదలున్ మదిరాక్షి మెఱుంగుఁజెక్కులన్. ప్రభా. 2. 69,

సీ. అమరు నేజాజల్లు లగు నని బేసితాపసుల కూర్చము లూడ్వఁ బఱచువారు. నంస. 5. 90.

సీ. జల్లులతోడి పెన్బల్లెంబు లెగవైచి పట్టుచుఁ జేరెము ల్వాఱువారు. కళా. 8. 41.

వ ... జల్లి మెకంబుల వెల్ల జల్లులతో నల్లి బిల్లియై ... ఉ. రా. 4. 163.

వ. ... తెల్లజల్లుల నుల్లసిల్లు బల్లిదంపు జల్లి మెకంబులు ... ప్రబంధ. 156.

2. సవరము.

ఉగడ. నిలువు నిలివెఁడు సోగవగ పెన్నెఱుల కివి సమకట్టు జల్లులు. శుక. 1. 133.

3. చామరము.

సీ. పడగలు ముత్యాల గొడుగులు జల్లులు నాలవట్టములు సొంపార మెఱయ. అచ్చ. రా. యు. 205.

మ. ... మేలి జవ్వాదిపిల్లులు రాచిల్కలు మానికంబులును జల్లుల్ మంచి ముత్యాల పేరులు మై

బోగపు రేఁకెముల్ పసిఁడితేరుల్ పల్లకుల్ లోనుగా, నులుపాచేసె యయాతికిన్ ... యయా. 4. 74., ప్రబంధ. 136.

4. సవరపు మెకము, చమరమృగము.

కం. జల్లులు పునుఁగుజవాదుల, పిల్లులు సింగముల పులుల పిల్లలు మాకుం, గొల్లలు...కకు. 4. 65.

కం. జల్లులు పునుఁగు జవాదుల, పిల్లులు కుందేటి లేటి పిల్లలు మొదలౌ, నెల్లసువస్తువులను కో, ఖిల్లం గానుక లొసంగి ఖిల్లజనంబుల్. సారంగ. 1. 64.

5. (త. సల్లి.) జాలరు.

మ. ... తారాడు నత్తెల్లజల్లులుఁ గెంగుచ్చులు నయ్యో ధారలును దల్లోలేంద్ర గోపంబులున్. ఆము. 4. 92.

సీ. సతుల నీలాలకద్యుతి దొంగలించె నాఁ గప్పురి జల్లితొంగళ్ళు గ్రాల. కు. సం. 8. 36.

సీ. జగజంపనంగను జల్లి నా జంపన ఝుల్లరీ నామమై యుల్లసిల్లు. ఆం. భా. 2. 193.

6. వాలపాశ్యావిశేషము, కొప్పుపై నుంచుకొను ఆభరణవిశేషము.

గీ. గగనలక్ష్మలతాతన్వి కబరిమీఁద, సంతరించిన ముత్యాలజల్లి వోలె. కాశీ. 4. 186.

సీ. .... వాలపాశ్యావిశేషములు సూసక తురాయి, ముత్యాలకుచ్చు కొప్పువల పాపటబొట్టు జిలిబిలి జల్లియుఁ జేడచుక్క, యనఁగ ... ఆం. భా. 2. 147.

7. కర్ణాభరణ విశేషము.

(జెట్టి వర్ణనము.) ద్వి ... మదసాహసములఁ, బొంగారు భుజములఁ బూజించి చెవిని, జంగాళి ముత్తెంపుజల్లి గీలించి, నున్నని యెఱమట్టి నూఁగైన పసుపు, వన్నియపుట్టంబు వలెవాటు వైచి. అ. మ. క. 3, 145 పొ. 14 పం., శివధ. 1. 12.

8. అసత్యవచనము, బొంకు.

ఆ. జల్లి బుడుడ బొంకు పొల్లు దబ్బఱ కల్ల, డబ్బు తక్కు టక్కు టవళి తవళి, తసుకు నసుకు దుద్దు తటవట టవటవ, నట హుళక్కి నా నసత్య మభవ. ఆం. భా. 1. 119.

ఆ. అఱయఁ దఱచు జల్లు లాడెడు వారిండ్ల, వెడల కేల లక్ష్మి విశ్రమించు. వేమన 1. 72.

9. వ్యర్థపదము.

ద్వి చిటిచిటి యెఱుకలఁ జెప్పంగ లేని, కుకవుల కెల్ల మక్కువతల్లి జల్లి, చుట్టు ప్రోవులఁ గొలుచులు గూడఁబెట్టు, దిట్టకూఁకలకుఁ బూదియలు గాదియలు. అ. మ. క. 1 8 పొ. 22 పం.

(కుకవి నింద) సీ. శౌర్యవంతుల వలె జల్లులు సవరించి .... శివధ. 1. 12.

వ.....వచనరచనా చాతుర్యంబున నల్పాక్షరంబుల నధికార్థంబు గుదియించి పద్యపూరణంబునకు నాదికారణంబు లైన సంస్కృతాంధ్ర భాషలం గల జల్లులు విసర్జించి ... వరాహా. 1. 8., పండితా. దీక్షా. 6. పొ.

విణ. 1. అసత్యము, కల్ల.

సీ. జల్లి మాటలు గాక చెల్లునే సరిసేయ సవరంబు లీకేశ జాలమునకు. వరాహ. 9. 101.

సీ. జల్లిమాటలు గాక సరిసేయ వచ్చునే సవరంబు లీ శిరోజాతములకు. హంస. 1. 210., ప్రబంధ. 741.

2. వ్యర్థము.

గీ. జల్లి పదములు నాలుగు సంతరించి, గురువు లిడుచోట లఘువులు కొన్ని గూర్చి, విరతి గూడక మీఁదులు వెదకికొనుచు, నచ్చు పొల్లులపై నుంచు నతఁడు కవియె. అప్ప. 1. 151.

సీ. జల్లిమాటలు నపశబ్దములును జజ్జుటల్లికల్ ప్రాస లందదుకుఁ బలుకులును ... ప్రబంధ. 16.

జల్లి బల్లెము – కుచ్చులు కట్టిన బల్లెము.

కం. శరములు గావున మీఁదన్, నురువులు నెలకొల్పె ననఁగ నుతిఁ గని హరిదం, తరములఁ బూచిన కనుములు. పఱఁగెన్ వలరాజు జల్లిబల్లెము లనఁగన్. చంద్రా. 5. 7.

జ : జల్లికాఁడు, జల్లితోఁక, జల్లిపెండెము, జల్లిముత్తెము, జల్లి మెకము, జల్లివేరు.

జల్లి^{2} వి. (త. సల్లి) 1. చిల్లి, రంధ్రము.

ఉదా : జల్లి గంప, జల్లి మూఁకుడు.

2. జల్లెడ. చాలని.

సీ. జల్లి జల్లెడ యనఁ జాలని విలసిల్లు...ఆం భా, 2. 240.

జ : జల్లించు, జల్లిగంప, జల్లినీడ, జల్లిమూఁకుడు.

జల్లించు స. క్రి. (√ జల్లి^{2}.) 1. (ధాన్యాదులు) జల్లెడలోఁ బోసి త్రిప్పు.

ఉదా : ఇవి జల్లించి బాగు చేసిన ధాన్యములే.

2. సంహరించు.

శా. కల్లెంబుల్ సవరింప కళ్వముల నెక్కంబూను రాహుత్తులున్, బల్లెంబుల్ గొని యుద్ధభోజనము లబ్బున్ లేమ యోధాగ్రణుల్, కల్లల్ వల్కుచు నొంటిఁ బంచల నగళ్ళన్ వెళ్లు భూవల్లభుల్, జల్లింపం దల పోయు కూటమి దోఁల్ జవ్వాడి రవ్వాడఁగన్. రా. వి, 5. 4.

3. శోధించు, పరీక్షించు.

ఆ. కడుపు వ్రచ్చి యొడలు గలయంగ జల్లించి. పాపి పాపి చూచి పసిఁడి గాన, కచట శవము వైచి యరుగుచు ... భార. ద్రో. 2. 193.

అ. క్రి. 1. కాఱు, స్రవించు.

సీ. క్షతముల రుధిరంబు జల్లింప నిర్ఝరయుత శైలముల భంగి నుండు వారు. భాగ. 10 పూ. 1566.

కం. క్రేళ్లుఱికి మసలె లేఁగలు, మల్లడిగొని అంకెలిడియె మదవృషభంబుల్, పెల్లుగ మొదవుల పొదుఁగుల, జల్లించెన్ బాలు బాలు సంభవ వేళన్. భాగ. 10 పూ. 178.

సీ మారుతాహతి రాలు నారికేళ ఫలాళి నిడిసి జల్లించు పుండ్రేక్షుసము పాండు. 1. 119.

2, పీడు, విగివడు.

వ. ... గొబ్బెదాఁటులై జిరుకుబండ మీఁది పోఁకలై జల్లించి యొకఁడు పోయిన త్రోవ నొకఁడు పోక ... ప్రబంధ. 788.

జల్లిక క్రి. విశే. ప్ర. పెల్లుగా, అధికముగ ?

ఉ. ఖండితలైన తామరసగంధుల నిర్భర మాన దుర్గముల్, చండ పరాక్రమంబున హాళాహాళి సేయఁ దలంచి వారి పాలిండులమీఁద జల్లికను నేయఁ ద్రిలోక భయంకరుండనం, గుండు రథాంగ చిత్తమను కొల్మి శిలీముఖ పంక్తిఁ గాఁచుచున్. వరాహా. 4. 158. ('జల్లికవి' అప ముద్రితము.)

ఉ. ... జల్లిక బెబ్బులుల్ దిరుగ సాధ్వస మందును మందధేనువుల్. పి. శకు. 1. 104. (పైరెండు ప్రయోగములందును 'జల్లుగన్' అనియు పఠింప వచ్చును).

జల్లికాఁడు విశే. (√ జల్లి^{1}.) అసత్యవంతుఁడు. కల్లరి.

సీ. పొలుచు నసత్యుండు బొంకరి యన రజ్జులాఁడ నంగను జల్లికాఁడనంగ. అం. భా. 3. 12.

జల్లిగంప వి. (జల్లి^{2} + గంప) సందులు గల గంప (వా.).

జల్లితోఁక వి. (జల్లి^{1} + తోఁక.) కుచ్చుతోఁక.

ద్వి గగన గంగోత్తుంగ కల్లోల లోల, మగు గంగడోలు జెన్నగు జల్లితోఁక. ద్వి. పరమ. 1. 76 పా. 4 పం.

జల్లినీడ వి. (జల్లి^{2}+నీడ) నడుమ నడుమ వెలుతురు పొడలు గల నీడ (బ్రౌ.).

జల్లిపెండెము వి. (√ జల్లి^{1}) పాదభూషా విశేషము.

సీ. ఝుళ ఝుళం ఝుళనాద హాళహాళితం బైన బిరుదు వజ్రపు జల్లిపెండె మమర. వాల్మీకి. 3. 13.

ద్వి జల్లిపెండెము వింత చాయలఁ గురియఁ, దల్లిరో నీకింకఁ దగునమ్మ మురియ. ద్వి. భాగ. 10 స్కం. (శ. ర.).

జల్లిముత్తెము వి. (√ జల్లి^{1}.) సన్న ముత్యము, పొడి ముత్యము (బ్రౌ.).

జల్లిమూఁకుడు వి. (√ జల్లి^{2}.) సగము వఱకు చిల్లులు గల మూఁకుడు (ఇది అన్నము మున్నగునవి వార్చుట కుపయోగించును).

జల్లిమెకము వి. (జల్లి^{1} + మెకము) చమరము; చమరి.

సీ. వీచోపు గుమి వీచు విధమున నును వెల్లజల్లుల మెకములు పరులఁ దిరుగ. ఉ. రా. 4. 32.

వ. ... జల్లిమెకంబుల వెల్లజల్లులతో నల్లిబిల్లియై ...ఉ. రా. 4. 163., చంద్రా. 2. 84.

సీ. ... సవరపు మెక మన జల్లిమెక మనఁ జమరి వెలయు. .... అం. భా. 2. 85.

జల్లివేరు వి. (జల్లి^{1}+ వేరు.) కొస కుచ్చువలె నుండు వేరు (శ. ర., బ్రౌ.).

జల్లు^{1} వి. 1. ఒకమాఱు వడిగా కురిసి వెలియు వాన; వాన.

సీ. ఎలగోలు జల్లు మున్నెఱపెఱ నేటవాల్పడి గాలి నట్టిండ్లఁ దడపి చనఁగ ... ఉయ్యాల చేరుల యోజఁ బైపై వెండి జల్లుపైఁ జల్లు పెల్లల్లుకొనఁగ, ఆము. 4. 91.

సీ. వెడవిలుకాఁడు బల్విడి నించుపూ వంపజల్లు పెల్లున మేను తల్లడిల్ల. నీలా. 2. 83.

2. (వర్ష) ధార.

సీ. తూంర జల్లనఁగను ధారాభిధాన మా ... ఆం. భా. 1. 76.

వ ... కురియు వానజల్లు పెల్లున రిమ్మలుగొని సొమ్మలు వోయి గోకులం బాకులం బయి ... భాగ. 2. 186.

3. వాన కురియు నపుడు చెదరిపడునీళ్ళు (శ. ర., బ్రౌ.).

గీ. ఝల్లు ఝల్లునఁ బెనుజల్లు చల్లుచుండ, భోరు భోరున వర్షంబు ధార లురిసె. శుక. 1. 187.

జ : జల్లుకొను.

జల్లు^{2} వి. 1. భయాదులచే మనస్సు శరీరము మున్నగునవి కంపించుట యందగు ననుకరణము (ఆమ్రేడితమున 'జల్లు జల్లు, జల్జల్లు').

చం. అనుటయు మాట లేక హృదయాబ్జము జల్లన మోము వెల్లనై ... మనుచ. 266.

సీ. సవలయధ్వని గాఁగ సారె వేయు నదల్పు యతినైన గుండె జల్లనఁ గలంప. ఆము. 1. 59.

సీ. హరుని పట్టపు దేవి నాత్మలో నునిచిన జటిఁ జూచి యొడ లెల్ల జల్లురనఁగ. చంద్రా. 3. 85.

సీ. బిరుదందెల ఝళం ఝళ రవమ్ములఁ ద్రిదండి సమితి గుండెలు జల్లు జల్లు మనఁగ. ప్రబంధ. 19.

2. ద్రవించుట యందగు ననుకరణము.

సీ. నెలచట్టునకె కాదు నెఱి జల్లు మనుట పాంథమితోదరీ మానసముల కెల్ల. హ. న. 4. 21.

3. రక్తము మొ. పైకి వచ్చుట కనుకరణము.

వ. ... తత్కంఠ నాళంబున జల్లున రక్తంబు వెడలు నప్పుడు. దశా. 6. 85.

4. విరియుట మున్నగు వానియందగు ధ్వని కనుకరణము.

(వెన్నెలలను) ఉ. ... పుక్కిటఁ బట్టి చీకటుల్, జల్లునఁ బాఱఁగా నుమియుఁ జాఁగిన కోరికలన్ జకోరికల్. కవిక. 4. 140.

ద్వి. పెల్లుగా నొండొరుఁ బిలుచుచుఁ గలఁగి. జల్లున గమి విచ్చి సందులు దూఱి. ద్వి. హరిశ్చ. ఉ. 948 పం.

5. రాలుటయందగు ధ్వని కనుకరణము.

సీ. సీమంత మౌక్తిక శ్రేణి జల్లన రాల దట్టించి ముందలల్ వట్టి యీడ్చి. ఉ. రా. 4. 98.

కం. వనజాక్షి చేర్చు తలబ్రాల్, జనపతి మూర్ధమున నుండి జల్లున రాలెన్. రా. వి. 5. 76.

మ. కినుకం బోరిరి కూఁతన్ క్షతములం గీలాలముల్ గాఱఁ బచ్చని క్రొవ్వుల్ పొలంటి కండ తెగయన్ జల్జల్లునన్ రాల నస్థి నికాయంబులు... చంద్రా. 6. 107.

వ. ... జల్లుజల్లున మిడుఁగురులు రాలుచు ... ప్రబంధ. 788.

జల్లుకొను అ. క్రి. (√జల్లు^{1}) మూఁగు, గుంపుగాఁ గూడు.

గీ. జల్లుకొని వచ్చెఁ బైపైని సారమేయ, యూథములు వేదమయమూర్తు లుద్ధతముగ. హర. 7. 38.

జల్లెడ — జల్లి^{2} వి. (క. జల్లడి. త. సల్లడై.) జల్లించెడు సాధనము, చాలని.

సీ. జల్లి జల్లెడ యనఁ జాలని విలసిల్లు...ఆం. భా. 2. 240.

గీ. ఉడుము గఱిమిడి కొక్కుదందడియు వెల్ల, యెలుక కల్లెల్క తఱుచును నేమి చెప్ప, నడవి నెల్లెడఁ జూచిన నవనినాథ, జల్లెడయుఁబోలె లాఁగల నుల్లసిల్లు. మనుచ. 4. 25.

ఉ. జల్లెడపాటువడు — దట్టముగాఁబట్టు, పెరుఁగు.

ఉ. జల్లెడపాటువడ్డ యవసంబుల మేసి సమీపపీమలన్, జల్లనినీరు ద్రావి...గోవృషభముల్ మది కింపులు సేయ నుండియున్, జల్లిక బెబ్బులుల్ దిరుగ సాధ్వసమందును మందధేనువుల్. పి. శకుం. 1. 104.

జల్లెడ — జల్లి^{1}. వి. 1. చామరము.

కం. జల్లెడెలును బక్కెరలును, బల్లంబులు జోళ్ళు నాతపత్రాదులు న,వ్వెల్లిఁ బడి కలసి మిఱ్ఱును, బల్లిము నొక్కటిగఁ బొరలి పాఱఁగఁ దొడఁగెన్. జై. భా. 5. 29.

2. కుచ్చు.

సీ. జలజకేసరరాజి జల్లెడెమూఁకగా దాఁటు వతారి రథ్యములతోడ. ఉ హరి. 2. 194.

3. ఆయుధవిశేషము.

గీ అరదములు గాల్బలంబుల కడ్డమైనఁ, గ్రింద మీఁదను దెవులై క్రిక్కిఱియఁగఁ, డెక్కెములుఁ గొంతములు జల్లెడెలు మలంగఁ, బ్రమథ దైతేయ సైన్యంబు బయలు మెఱసె. ఉ. హరి. 6. 60.

ద్వి. ఓహో నరేంద్ర నీ కుచితమే యిట్టి, సాహస కృత్య మీ సతులపైఁ గొనుప, విరిసి మైఁదూఁగు నీవెలఁదుల జడలు. బెరయు విరోధుల పీలి జల్లెడెలె, నెఱి మించు వీరుల నెలవంక బోమలు, మెఱయు నరాతుల మేలి సింగిణులె. ద్వి. హరిశ్చ. పూ. 1088 పం., ద్వి. పరమ. 6. 465 పా.

జళికించు స. క్రి. (√జెళుకు) అదలించు.

ఉ. మఱ్ఱుతవోలె మాపడుచు మార్మసలన్ జళికింపఁ బూని నీ,వెఱ్ఱితనాలు మాన వని వేడ్క నిటాడఁగ నింట నుండి తాఁ,జిఱ్ఱునఁ గోపగించుకొని చెప్పఁడు చేయఁడు లేచిపోయె మీ,వెఱ్ఱయగారు... వై జ. 4. 12.

జళిపించు స. క్రి. (√జెళుపు.) 1. జాడించు; ఆడించు, త్రిప్పు.

గీ. సటలు జళిపించి గర్జించి సంభ్రమించి. భాగ. 7. 291.

సీ. పిడుగుచప్పుడులతో బెడిదంపుటడిదముల్ జళిపించుచును భటావళులు గొలువ. ఉ. రా. 3. 42.

సీ. వజ్రంబు దేవతావల్లభుం డురువడి జళిపించె ననఁగఁ జంచలలు మెఱసె. చిత్రభా. 2. 22., కళా. 6. 14., రా. వి. 1. 8.

2. చిమ్ము, విక్షేపించు.

చం. మెలఁతుక లప్పురిన్ నిడుదమేడలఁ గ్రీడలు సల్పుచుండి మిం,చులు జళిపించు కన్గవల సోరణగండ్లను జూడ... పి. శకుం. 1. 73.

3. ఏయు.

సీ. వేదవిప్రునిఁ గన్నవిధవపై జళిపించు దర్భపల్లవహేతి దర్పకుండు. క్రీడా. 212.

కం. సులభమునఁ దీర్చుపనికై, బలువగు యత్నంబు సేయఁ బతి చూచినయే, ములు ముంటఁ దివియ కడిదము, జళిపించిన యట్టి బేలచందము వచ్చున్. కవిక. 2. 46. (ఇట 'ఉపయోగించు' అని భావము.)

జళుకు(ఝు-) వి. 1. జడుపు, భయము.

చం. జలశకునాకులచ్ఛకుల జాలవిలోల విలోకనంబులన్,జళు కెఱఁగింపుచున్ గమలషండచలత్కలహంసికా గరు,చ్చలవసనాంచలంబునఁ గుచాయిత కోరకపాళిఁ గప్పుచు,న్బలియుఁడవైన నీ యెదుట నమ్రద సాధ్వి తెఱంగు పూనెడిఁ. ఉ. రా. 3. 195.

కం. అని పలుక జళుకు మదిఁ బెనఁ,గొనఁగా మేనెల్ల ముచ్చికొనుచున్. ... శుక. 2. 261.

మ. ... నికటంబునన్ జిలుక పల్కన్ గల్కిపల్కంచు జ,ళ్కొందవన్ బోవఁ గడంగుసీత నగె రామోర్వీశ్వరుం డయ్యెడన్. ఉ. రా. 6. 48.

ఉ. తేజము ప్రాయమున్ సొబగుతీరు మనంబుఁ గలంపఁ జిల్కరా, తేజివజీరుఁ డుప్పరము ద్రిప్పు మెఱుంగులు గుప్పుజాజినే,జా జళుకున్ ఘటింప... రాజకుమారి గాన నవురా చలియింపక ధీరతాత్మయై. ఉ. హరిశ్చ. 3. 48., ఆం. భా. 1. 133.

2. మెఱుఁగు, తళుకు.

సీ. జళుకులువాఱ లెస్సగ దంచి వెదురుబియ్యమును బువ్వులవలె నలఁతిలోవి, వార్చి డించిన క్రొత్త వంటకంబు... పాండు. 3. 87. (జళుకులు వాఱు- మెఱుఁగెక్కు).

ద్వి. చాపల్యయుతములై జళుకులువాఱు, చూపులే ప్రాపులు సుదతుల కెల్ల. ప్రభులిం. 2. 7. 47 పా.

విశే. భీతము, బెదరు కలది.

సీ. జళుకుఁజూపులయందె చాంచల్యమన నేల మోహంబులందును మొనసి యుండు. దశా. 2. 333.

సీ. జనకకన్యపిసాళి జళుకుఁగందోయితో సరియైన మెట్టతామరలు కొన్ని. ఉ. రా. 6.29.

సీ. తల యెత్తదయ్యోఁ గేవల జడస్థితి రంభ జళుకుఁ

జూపులఁ జూడ సాగె హారిణి. వసు. 5. 14.

జ : జళికించు, జళిపించు, జళుపు.

జెళుపు – జెడుపు. వి. (√జెళుకు.) భయము, బెదరు.

ద్వి. విలసిల్లు నెఱజాణవిటుల గుండియల, జళుపెక్క...తమ్మివిభుఁడు పూర్వధర మెక్కె. నవ. 2. 86 పా. 13 పం.

జవ వి. నగలు బల్లలు మున్నగువానికి చుట్టు నేర్పఱచెడి అంచు.

ఉదా : జవ కట్టిన యుంగరము. జవ కట్టిన బల్ల. పీఁటకు జవకట్టినారు.

2. యంత్రభేదము.

సీ. ... జవ యన యంత్ర భేద. గీ. మేత మనఁగ ఘటీయంత్ర మెసఁగుచుండు. ఆం. భా. 2. 293.

3. తనంతట తాను తిరుగు యంత్రమునకు లోపల నుండు ప్రధానావయవము (బ్రౌ.).

4. రత్నములు పొదుగుటకై బంగారముతో చేసిన గూఁడు (బ్రౌ. .

జ : జవకట్టు, జవదాఁటు.

జవ సం. వి. ఆ. స్త్రీ. 1. జప, దాసనము (వృ. వి.).

2. దాసనపుఁబువ్వు.

శ్లో. జవాయాం తు జపా స్మృతా. అమరసుధ.

జవకట్టు స. క్రి. (జవ+కట్టు) జతపఱచు, కూర్చు.

ద్వి. వివిధంబు లగు నేకవింశతి శ్రుతుల, జవకట్టినట్టి యా సప్తస్వరముల. అ. మ. క. 2. 90 పా. 9 పం.

జవజవ వి. 1. (దుర్బలమగు వస్తువులు) కంపించుట యందగు ననుకరణము.

సీ. ... పేదకాఁదీఁగ జవజవఁ గంపమొంద. కాశీ. 5. 119.

2. ఇంకుటయం దగు ననుకరణము.

సీ. పంకమై జవజవ నింకు శాదంబుల మకరాళి మలమల మాఁడిపోయె. శ్రీరం. 3. 617.

జవజవమను=కంపించు.

కం. నవనవమను నెమ్మేనులు, రివరివమను మధ్యములు ద్విరేఫశ్రేణుల్, జవజవమను వేణికి మది, రవఁవవను మరుఁడు వారి రంగులు కనినన్. చమ. 3. 108.

జవజవలాడు=కంపించు.

గీ. నడుము జవజవలాడఁ గీల్జడ చలింప, వచ్చె ముక్కంటి సేవకు మచ్చెకంటి. వీథి. 45.

జవటు వి. తాటికమ్మ యొక్క మొదటి భాగము (శ. ర., బ్రౌ.). ఇది విశాల మగు రెండు చీలికలుగా నేర్పడి చెట్టు నంటుకొని యుండును.

జవదాఁటు స. క్రి. (జవ + దాఁటు = మేరమీఱు) మీఱు, అతిక్రమించు, ఉల్లంఘించు.

చం. ... నిగమంబుల పేరిట నాల్గురూపురం, దనరెడు భార్యమాట జవదాఁటక సృష్టి యొనర్చు వారిజా,సనుడు నృసింహకృష్ణవిభుఁ జాలఁ జిరాయువుఁ జేయుఁ గావుతన్. కళా. 1. 4.

కం. ... వెలఁదీ యూలా,గున సంశయింప నీకుం, జనునే నీమాట నేను జవదాఁటుదునే. దశా. 3. 33., ఉ. రా. 3. 363., పారి. 1. 94.

అ. క్రి. మీఱు.

ద్వి. వ్యవహార మాడెడు వరధర్మమితికి, జవదాఁట రచటి వైశ్యకులంబువారు. ప్రభులిం. 3. 4. 96 పా.

జవనము సం. విశే. (అ. ఆ. అ.). జవయుక్తము, వడిగలది. వి. అ. పుం. వడిగల గుఱ్ఱము. న. వడి, వేగము.

జవని సం. వి. ఈ. స్త్రీ. 1. యవనిక, తెర.

శ్లో. వ్రీడా ప్రసరః ప్రథమం,తదను చ రసభాసపుష్టచేష్టేయం, జవనీ వినిర్గమాదను, నటీవ దయితా మనో హరతి. ఆర్యాసప్తశతి. 538.

2. ఒకానొక యోషధి (వృ. వి.).

జవనిక వి (సం. యవనికా. ప్రా. జవనియా. క. జవనిక.) తెర, తిరస్కరిణి.

వ. ... విబుధమాయాంధకారంబు దూరం బగుటయుం గట్టెదుర నా జగజెట్టి జవనిక వాయం దట్టినం బొడసూపు బహురూపు తెఱంగున ... నైష. 4. 2.

గీ. ... తిరస్కరిణి తెర నా జవనిక యన ... ఆం. భా. 2. 159.

జవనిక సం. వి. ఆ. స్త్రీ. 1. యవనిక, తెర.

శ్లో. నరస్సంసారాంతే విశతి యమధానీ జవనికాః. సం. భర్తృ. 3. 112.

2. ఓడ తెరచాఁప.

జవనిమ(ము) సం. వి. న్. పుం. జవము.

జవము సం. విణ. (అ. ఆ. అ.) వేగవంతము, వడిగలది. వి. అ. పుం. వేగము, వడి, త్వర (వై. ని.).

జవర విణ. 1. మృదువు (శ. ర.). 2. ఋజువు, సరళము.

ద్వి. దివిజలోకమున కీ దేహంబుతోడ, జవరగాఁ జన నొక్కసవనంబు మీర, లనురక్తిఁ గావింపుఁ డనఘ నాచేత. రం. రా. బాల. 56 పా. 4. పం. (చి. ని., శ. ర. పా.).

జ: జవరఁదనము, జవరన.

జవరఁదనము వి. (√జవర.) 1. మార్దవము.

సీ. జాతివార్తాపాకరీతిశయ్యల మీఱి నయమును జవరఁదనమ్ముఁ గలిగి. ప్రబంధ. 23.

2. సరళత, ఆర్జవము.

కం. కుందనపుఁగమ్మిఁ దగిచిన, యందంబున జవరఁదనము నలరుం దేనెల్, చిందినగతి మాధుర్యము, పొందుపడన్ వీణె ముట్టి పొలఁతుక పాడెన్. కళా. 2. 32.

జవరన వి. (√జవర) 1. మార్దవము, 2. ఆర్జవము, సరళత (శ. ర.,) (బ్రౌ.).

జవరము విణ. తఱచైనది, సాంద్రము.

వ. ... జవరంపుఁ జీకటి కవియు ... నృసిం. 2. 50. (శ. ర. పా.).

జవరాలు వి. (జవ్వని + ఆలు) యువతి, ఉవిద.

సీ. జవరాలిఁ బొడగన్న సన్న్యాసిపై నేయుఁ దులసి లేఁ జిగురాకుఁ దూపు మరుఁడు. క్రీడా. 212.

ఉ. ... ఏ,కాంతమునందు నున్న జవరాండ్ర నెపం బిడి పల్కరించులా,గు ... మనుచ. 2. 41.

జవలు వి. బ. (సం. యవః.) యవధాన్యము (శ. ర., బ్రౌ.).

జవళి విణ. (సం. యమళమ్. ప్రా. జమలం. క. జవళి.). జమలి, జంట.

సీ. జవళిపచ్చల బన్నసరములు ధరియించి కాచిన దేవతాత్మజ మనఁగ. సుద. 3. 164.

వి. 1. (క. త. జవళి.). అమ్మఁదగిన క్రొత్త వస్త్రము. (శ. ర.). 2. అంగడి.

గీ. నవనిధానంబు లేదేవి జవళిసరకు,లమ్మహాదేవి శ్రీదేవి యాదిలక్ష్మి, సరస శుభదృష్టి రామానుజయ్య సుతుని, నాదరించు విరూరివేదాద్రినాథు. పాండు. 1. 2. (చి. ని.).

జవళివాఁడు – బట్టలమ్మువాఁడు (బ్రౌ.).

జవళియంగడి – బట్టలదుకాణము (బ్రౌ.).

జవాజి – జవ్వాది.

ఉ. గొజ్జఁగనీటి వెల్లువలు గోవజవాజులనిగ్గుఁ జూప .... మనుచ. 5. 57.

సీ. అంగణంబు జవాజి నలికి శృంగారించి గంబురాముగ్గులు ఘుమ్మురనఁగ. ఉ. హరిశ్చ. 1. 39. ఆం. భా. 2. 162.

జవాది – జవ్వాది.

ఉ. ... ఏణమద మంగముఁ జేర్చుట తక్క రోయు జి,డ్డంచు జవాది ... ఆము 1. 61.

గీ. కప్పురంబు జవాదియుఁ గలిపి యిడ్డ, కలపమలఁదఁగ ... నీలా. 1. 105.

గీ. చూచె నొక దివ్యరత్న నిస్తులగృహంబు, నందు హేమావతీకన్య నలరుధన్య, వలరు సొంపుల చెంకి జవాదివంకి, జాతిరతిలీల నా రాజదూతి హేల. హంస. 1. 81., ఆం. భా. 2. 162.

జ: జవాదిపిల్లి.

జవాది సం. వి. ఈ. స. సంకుమదము, జవ్వాజి.

శ్లో. జవాది నీలం సుస్నిగ్ధ మీషత్పీతం సుగంధదమ్. రా. ని. చందనాదివర్గువు. 72.

కం. అగురు సితాభ్ర జవాదీ, మృగమదచందన హిమాంబుమిళితం బై ....రసిక. 1. 78. (ఇట ఈకారాంత స్త్రీలింగముగా ప్రయోగము కలదు).

జవాదిపిల్లి – జవ్వాజిపిల్లి, జవ్వాదిపిల్లి. (జవాది + పిల్లి) వి. సంకువు, మార్జాలవిశేషము.

మ. ... సివ్వంగిపి,ల్లల మొత్తంబు జవాదిపిల్లులు మొదల్గాఁ గానలోవాని గుం,పులఁ గైకానుకచేసి యాదలల మోడ్పుం జేతులం గూర్చుచున్. యయా. 1. 104.

కం. జల్లులు జవాది పునుఁగుల, పిల్లులు పెరతేనె వెదురుబియ్యము క్రీడా,భల్లుకకురంగములు సెల,విల్లుం గైకాన్క భిల్లవిభుఁ డిడి మ్రొక్కెన్. రా. వి. 3. 34., అచ్చ. రా. అయో. 77.

జవాధికము సం. విణ. (అ. ఆ. అ.) అధికవేగము గలది. వి. అ. పుం. మిక్కిలి వడిగల గుఱ్ఱము.

జవాబు వి. (హిం. జవాబ్) ప్రత్యుత్తరము.

ఉ. వాని కచేరి భీకరత వాని జవాబులు వాని చెయ్దముల్. రంగా. 2. 84.

గీ. వైద్యమాత్రంబునన కాదు వఱలునట్టి, నిరుపమాకార సౌష్ఠవస్ఫురణచేత, నాశ్వినేయులతో నైన నతఁడు వాదు, కెదిరి కొంచపకయె జవాబీయఁగలఁడు. హంస. 1. 283.

జవాహిరి - జోవాహిరి (హిం. జవాహిర్. శ. ర.).

జవి సం. విణ. (న్. నీ. న్.) వేగము గలది. వి. న్. పుం. 1. గుఱ్ఱము (రా. ని.) 2. లొట్టియ (కల్ప).

జవిలె — జేగిలె. వి. తిన్నె, అరుఁగు (శ. ర.).

జవిష్ఠము సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి వేగము గలది.

జవీయము సం. విణ. (స్. యసీ. స్.) మిక్కిలి జవము గలది.

జవుకు — జౌకు. అ. క్రి. 1. మెత్తఁబడు, మెత్తగిల్లు (శ. ర.). 2. క్రుంగు.

ఉదా: గోడ జవికినది (గ్రా.).

3. ధైర్యహీనమగు, భయపడు.

(వ్యవ.) ఆ దెబ్బతో వాఁడు జవికిపోయినాఁడు.

4. సారహీనమగు, చివుకు.

చం. శివు దృఢముష్టిచే నొగిలి శ్రీహరికోపరసాబ్ధిమగ్నతం, జవికిన ప్రాఁతవిల్లొకటి సద్మమునం దిడికొన్న మీ విదేహావిభుఁడు ... చం. రా. 3. 146.

విణ. (క. జవుగు) పంకిలము, బురదగా నుండునది; అదృఢము.

ఉదా: జవుకునేల, మొ.

వి. పంకము, బురద (చూ. జౌకు.).

జవురు - జౌరు. స. క్రి. 1. కొట్టు.

కం. .... జవిరెన్ దంభోళికర్కశం బగు తోఁకన్, దివిజులు బెగడఁగ నంజన, జవమునఁ బఱతెంచి పలికె శక్రాదులతోన్. సమీర. 4. 14.

వ. ... పాదంబుల జవురుచుఁ బిడికిళ్ళ రువ్వుచు నరచేతులం బాఁదుచు ... వీర. 4. 107.

2. తొలఁగించు, పాయఁజేయు.

సీ. నిను వ్రతఁ బొరల బంధన మొనర్చిన యుగ్రుసటలు సమస్తముల్ జవిరికొనుటో, సల్లీలఁ దమిని రాజిల్లఁ గూర్చని సదా పరపక్ష దుఃఖాబ్ధిఁ బాపికొనుటో. గీ. మీకుఁ దగువారిపైఁ గోపమే ఘనంబు, గాక యబలలపై పట్టి కాఁక పుట్టి, రాజవై యీవు విరహాగ్ని రాఁజవైచు, నోజవై తెగణింపఁ బయోజవైరి. రా. వి. 4. 49. (ఉగ్రుసటలు — 1. శివునిజడలు. 2. క్రూరుఁ డగు శత్రువుయొక్క మోసములు.).

సీ. కదలని విరివిమో పది యోచి భారంబు జవిరె నెవ్వాఁడు విశ్వంభరునకు. రా. వి. 1. 9.

3. అధఃకరించు, తిరస్కరించు, మీఱు.

సీ. చివురు గుంపుల పెంపు జవురు కెంపుల సొంపు నిద్దంపుఁ గ్రేఁగంట నిగుడ నేలె. చంద్రా. 4. 158.

ఆ. నువ్వుఁ బువ్వు నవ్వు జవ్వనినాసిక, చివురుసవురు జవురు నువిదమోవి, మబ్బునుబ్బు గెబ్బు బిబ్బోకవతివేణి, మెఱపునొఱపుఁ బఱపుఁ దెఱవమేను. విజ. వి. 1. 84.

4. చెదరిన పదార్థములను ప్రోవుచేయు (శ. ర., గ్రా.).

జవుళి - జౌళి.

జవ్వనము వి. (సం. యౌవనమ్. ప్రా. జవ్వనం. క. జవ్వన.) పదునాఱేండ్లకు మీఁది ప్రాయము, యౌవనము.

చం. హరి నరకాసురుం గెలిచి యద్దనుజేంద్రుని యింట నున్న య,చ్చరలకొలంబువారి నెలజవ్వనముం బొలివోనివారి...పరిణయమయ్యె...పారి. 1. 37.

గీ. పాయ మన జవ్వన మన యౌవనము శర్వ. ఆం. భా. 2. 117.

కం. ... జవ్వన మెదిరించె జిగి యొసఁగ నామేనన్. మనుచ. 6. 42., కాశీ. 1. 7.

జ: జవరాలు, జవ్వని.

జవ్వని వి. (జవ్వనము + ఇ) జవరాలు, యువతి.

మ. వినుమా యీ యనుమాన మేల బెళుకుల్ వే

యేల నీయాన జ,వ్వని నీ చేతిది నాదు దేహమును జీవంబున్ ... దశా. 2. 340.

ఉ. క్రొవ్విరి లేని లేఁగొగడకొమ్మ యొకానొక కొమ్మ కేలిచేఁ, జివ్వున వంచి యందు రుచి చిందఁగ నవ్వుచు సూనశాఖయో, జవ్వని యన్న డాయఁ జని చాయకు బొంకితి వీవు నీకిటన్, బువ్వక పూచె నంట తగుఁ బొమ్మని యొక్కతె వల్కె నల్కతోన్. రామా. 1. 191.

ఉ. ... నీ, చందము నందమున్ గనిన జవ్వని యెవ్వని వెఱ్ఱిఁ జేయదే. మనుచ. 3. 63., ఆం. భా. 2. 106.

ఎలజవ్వని – లేజవ్వనము గల స్త్రీ.

ఉ. చక్కనిదాన నంచు నెలజవ్వని నంచు జగంబులోనఁ జే,టెక్కనదాన నంచు ... గణింపదు కాంతల సత్య ... పారి. 1. 66, రాజ. చ. 3. 5.

జవ్వాజి – జవ్వాది. ఆం. భా. 2. 162.

జ: జవ్వాజిపిల్లి, జవ్వాజివంకెలు.

జవ్వాజిపిల్లి – జవ్వాదిపిల్లి (జవ్వాజి+పిల్లి).

జవ్వాజి(ది)వంకెలు వి. బ. (జవ్వాజి+వంకెలు.) జవ్వాజివలె పరిమళించుధాన్యవిశేషము.

సీ. వజ్రపుఁ దళుకులు వాసనరాజనా ల్జవ్వాజి వంకెలు గవ్వసరులు. హంస. 4. 12.

జవ్వాఁడు అ. క్రి. (జవ్వ + ఆడు) 1. కంపించు, వడఁకు, చలించు.

కం. పువ్వారుఁబోఁడి మదిలో, నివ్వెఱపడి చూచుచుండ నృపుఁ డుపవడ మై,జవ్వాడు లతికయో యన, నవ్వేలఁది వడంకఁ జూచి యతఁ డిట్లని యెన్. శుక. 1. 224.

ఉ. ... నవలాగమి యప్పురిమేడ లెక్క జ,వ్వాడెడు కౌనుదీఁగ లొలయంగఁ బురందరుమీఁది గీతముల్, వాడెడు కిన్నర ప్రమదలన్ వినుచున్ ... కకు. 1. 122.

స్రగ్ధర. ప్రోద్దామప్రౌఢివాతాద్భుతగతి బలిమన్ భూమి జవ్వాడఁగా ...మనుచ. 4. 8., ఆం. భా 3. 83.

కం. .... అ, వ్వువ్వంబోఁడికి బాల్యము, జవ్వాడి తొలంగునంత నమరిత పొడమెన్. శుక. 1. 303.

2. తొలఁగు, చెదరు.

మ. అనుచున్ డెందము గందళింప ధృతి జవ్వాడంగ మోహంబు పై,కొన ... కృ. శకుం. 2. 57.

3. ఊఁగాడు.

సీ. అవ్వలఁబయ్యెద లంది జవ్వాడుదురు ... భాగ. 10 పూ. 283.

కం. ... నృపవరుఁ డంతన్, నివ్వటిలు సందియంబున, జవ్వాడుమనంబుతో హజారము చేరెన్. శుక. 3. 234.

జవ్వాది – జవాజి, జవాది, జవ్వాజి, జవ్వాదు, వి. (సం. జవాది. త. సవాదు. క. జవాదు.) సంకుమదము, ఒక జాతి పిల్లివలనఁ గలిగెడి పరిమళద్రవ్యవిశేషము.

సీ. చను జవాది జవాజి జవ్వాది జవ్వాజి యనఁగ సంకుమదాఖ్య ... ఆం. భా. 2. 162.

సీ. గోడలు పూయంగఁ గ్రుమ్మ గందంబున మేదించినట్టి జవ్వాది యడుసు. యయా. 1. 119.

సీ. వదనాంబుజమున జవ్వాదిచారికఁ దీర్చి గొప్పగా నెఱజాఱుకొప్పుఁ బెట్టి. శశాం. 3. 19.

జ: జవ్వాదిపిల్లి, జవ్వాదివంకి.

జవ్వాదిపిల్లి – జవ్వాజిపిల్లి, జవాదిపిల్లి. వి. (జవ్వాది + పిల్లి) సంకువు, మార్జాలవిశేషము.

సీ. ... మనును జవ్వాదిపిల్లి యన సంకువు ... ఆం. భా. 2. 84.

జవ్వాది(జి)వంకి వి. (√జవ్వాది.) జవాదితిత్తి.

సీ. నవనవాకృతి నొప్పు నవలాలగమి తెలికి వాసనా గరిమ జవ్వాదివంకి. రాజ. చ. 3. 7.

వ. ... జాలవల్లికలు పింగాణిగిన్నియలు పన్నీరు చెంబులు గందపుప్రాఁకులు జవ్వాదివంకులు కస్తూరిబరిణెలు పునుఁగుఁజట్టంబులు... ప్రబంధ. 605.

జవ్వాదు - జవ్వాది (శ. ర., చి. ని.).

జవ్వ వి. 1. వికాసము (ప్రౌ.).

సీ. వన్నెపుఁ జిలునవ్వుజవ్వ నివ్వటిలంగ ... దశా. 7. 1. 309.

2. కంపించుటయం దగు ననుకరణము, జవజవ, (దీని ఆమ్రేడితరూపము 'జవుజవ్వ' శ. ర.).

కవిరాజవిరాజితము. గడుసుచనుంగవ జవ్వడు వం

గడుఁ గంపము నొందెడు హారములున్. కవిరా. 5. 245. జవ్వడుచు - జవ్వుమని చలించు. 3. క్రుంగుట మున్నగువానియం దగు ననుకరణము. ఉదా: వాఁడు గుఱ్ఱము నెక్కుట తోడనే జవ్వున దాని నడుము వంగినది.

4, దుర్మదజలము (శ. ర.).

ఱ. జవ్వాడు

జహకము సం. విణ. (అ. హాకా. ల) త్యజించునది. విడుచునది. వి. అ. పుం. 1. కాలము. (త్రి. ని.) 2. పాముకుబుసము. 3. బాలుఁడు (వాచ.).

జహత్స్వార్థ సం. వి. ఆ. స్త్రీ. పదము ప్రకరణ వశమున స్వార్థమును విడిచి అర్థాంతరమును బోధించునట్టి లక్షణ.

('గంగాయాం ఘోషః=గంగాతీరమందలి గొల్లపల్లె' అనుచోట గంగాపదము స్వార్థమును విడిచి గంగాతీరమను నర్థమును దెలుపుచున్నది.)

జహదజహల్లక్షణ సం. వి. ఆ. స్త్రీ. పదము వాచ్యార్థమున కొంతభాగమును వీడి కొంతభాగమును గ్రహించునట్టి లక్షణ.

('సోయం దేవదత్తః = ఈ దేవదత్తుఁడు వాఁడే' అనుచోట దేశకాలములను విడిచి కేవల దేవదత్తరూపార్థమే గ్రహింపఁబడినది.)

జహల్లక్షణ సం—జహత్స్వార్థ.

జహానకము సం. వి. అ. పుం. ప్రళయము (కల్ప.).

జహువు సం. వి. ఉ. పుం. అపత్యము, బిడ్డ, పిల్ల.

వ. ... ఇతికృతానుషంగాసనశయ నాటన స్నానాదిషు సహ మృగజహునా స్నేహానుబద్ధ హృదయ ఆసీత్. సం. భాగ. 5. 8. 8.

జహ్నుకన్య సం. వి. ఆ. స్త్రీ. గంగ (భగీరథుఁడు తీసికొని వచ్చుచున్న గంగ జహ్నుమహర్షి యజ్ఞవాటమును ముంచివేయఁగా కోపించి జహ్నుమహర్షి దానిని త్రాగివేసెను. అపుడు దేవ గంధర్వాదులు గంగను విడువుమనియు మీ కూఁతురుగా భావింతు మనియు ప్రార్థింప నతఁడు కర్ణమార్గమున మరల దానిని విడిచెను).

ఇల్లే: జహ్నుతనయ.

జహ్నువు సం. వి. ఉ. పుం. భరతవంశ్యుఁడగు నాజమీఢుని పుత్రుఁడగు నొక రాజర్షి (గంగ వీనికి కూఁతురు.) 2. విష్ణువు

జా, ఝా.

జా – జే. అవ్య. 'జయ' అను దాని యర్థమును దెలుపును. జా పరమేశ్వరా=లోకాతీతమైన కృత్యము లొనర్చునప్పుడు పలుకుమాట.

ఉ. ... తాపసుల్, జా పరమేశ్వరా యనిన జంతువు లన్నియుఁ బోయె మాయమై. వరాహ. 1. 148,

ఉ. జా పరమేశ్వరా యనుచుఁ జక్రము మ్రింగిన నోహటించితిన్. భీమ, 2. 58.

జాంగలము సం. విణ. (అ.ఈ.అ.) 1. వనప్రాయము, అడవి మిక్కుటముగాఁ గలది. 2. జంగల సంబంధమైనది, అరణ్య ప్రదేశమునకు సంబంధించినది. 3. అరణ్యమందైనది. వి. అ. పుం. 1. ఒక విధమగు దేశము. 'అల్పోదకతృణో యస్తు ప్రవాతః ప్రచురాతపః, సజ్ఞేయో జాంగలో దేశో బహుధాన్యాది సంయుతః'—కుల్లూకభట్టు— 'ఆకాశశుభ్ర ఉచ్చశ్చ స్వల్పపానీయపాదపః, శమీకరీర బిల్వార్క పీలు కర్కంధుసంకులః, హరిణైణర్ష్య పృషత గోకర్ణ ఖరసంకులః, సుస్వాదుఫలవాన్ దేశో వాతలో జాంగలః స్మృతః'—భావప్రకాశ— 'బహూదకనగో ఒనూపః కఫమారుత రోగవాన్, జాంగలో ఒల్పాంగశాఖీ చ పిత్తాసృఙ్మారుతోత్తరః'(వాచ.). 2. కవుఁజు, కపింజలము. 3. వన్యపశుమాంసము; మాంసము. న. చేఁతిబీఱ (వృ. వి.) (శ.ర.).

జాంగలి సం. వి. ఇ. పుం. విషవైద్యుఁడు, గారడీఁడు.

ఇ, ఈ. స్త్రీ. విషముఁబోఁగొట్టు విద్య,

ఈ. స్త్రీ. దూలగొండి (వృ. వి.).

జాంగలికుఁడు సం. వి. అ. పుం. విషవైద్యుఁడు, గారుడమంత్రజ్ఞుఁడు,

జాంగులము సం. వి. అ. న. 1. విషము. 2. బీఱకాయ,

జాంగులి సం. వి. ఇ. పుం. విషవైద్యుఁడు—ఇ. ఈ. స్త్రీ. విషమును బోఁగొట్టువిద్య.

జాంగులికుఁడు సం. వి. అ. పుం. విషవైద్యుఁడు, గారుడమంత్రజ్ఞుఁడు.

జాంఘికము సం. వి. అ. పుం. లొట్టియ.

జాంఘికుఁడు సం — జంఘాకరికుఁడు.

జాంపత్యము సం. వి. అ. న. దాంపత్యము.

మ. ... కైవల్యార్థదానామృతా, శనరత్నంబు తుషార శైల తనయా జాంపత్య సంపన్న పా,వన గార్హస్థ్యము కాశివాసి పుర దైవం బిచ్చె సాయుజ్యమున్. కాశీ. 3. 222.

జాంబవంతుఁడు సం. వి. త్. పుం. ఒక భల్లూకరాజు (ఇతఁడు బ్రహ్మదేవుని యావులింత నుండి పుట్టినవాఁడు, రామరావణ యుద్ధమున రామునికి సహాయుఁడైనవాఁడు. కృష్ణునికి జాంబవతి యను పుత్రిక నిచ్చినవాఁడు.)

జాంబవతి సం. వి. ఈ. స్త్రీ. 1. జాంబవంతుని కూఁతురు. కృష్ణుని భార్యలలో నొకతె. 2. నాగదమని (వ్య. వి.).

జాంబవము సం. వి. అ. న. 1. జంబూఫలము. నేరేడు పండు, 2. జాంబూనదము, బంగారు (శ. ర.).

జాంబవి సం. వి. ఈ. స్త్రీ నాగదమని (వ్య. వి.).

జాంబవౌష్ఠము సం. వి. అ. న. (వైద్య.) వ్రణాదులను గాల్చుటకైన యొక యుపకరణము (ఇది మాంసగతములగు వ్రణములను దహించుట కుపయుక్తము.).

ఇశ్లే: జంబ్వోష్ఠము.

జాంబీరము సం. వి. అ. న. జంబీరఫలము, నిమ్మ పండు.

జాంబూనదము సం. వి. అ. న. జంబూనదియందుఁ బుట్టినది - 1. బంగారు. 2. కనకాహ్వయము, ఉమ్మెత్త (వ్య. వి.).

జాగ వి. (హిం. జాగా.) చోటు, ప్రదేశము.

సీ. పేరు సూరన యింటిపే రడిదమువారు మాజాగ భూపాలరాజు రేగ. అడిదము సూరన చాటువు.

జాగతము సం. విశ. (అ. ఈ. అ,) 1, జగతీచ్ఛందస్సున నుండు మంత్రాది. 2. జగత్తునందుఁ బుట్టినది. 3. జగత్సంబంధమైనది.

జాగర సం. వి. ఆ. స్త్రీ. జాగరణము, మేలుకొనుట.

జాగరకము సం. విశ. (అ. రికా. అ.) మేలుకొని యుండునది.

జాగరణము సం. వి. అ. న. 1. జాగారము, మేలుకొని యుండుట. 2. జాగ్రత్త, ప్రమాదము లేకుండుట.

జాగరము వి. జూదమాడుట కుపయోగించు పాచికల మీఁది ముద్రావిశేషము.

సీ. మేటిజూదర యన వాటమై తివుటమై నాడుచుండుదు నే నహర్నిశంబు, దృష్టి యేమఱక సందియు జాగరంబును దిగయును గరయు నాఁ దేటపడిన, యచ్చులోన నేయచ్చైనఁ గైకొని మాటలాడినయట్లు వేటు గలుగ. ద్వా. 10. 87 (చి. ని, బ్రౌ. పా.).

జాగరము సం. విశ. (అ. ఆ. అ.) 1. మేలుకొని యుండునది. 2. జాగ్రత్త గలది. వి. అ. పుం. 1. జాగారము, మేలుకొనియుండుట. 2. జాగ్రత్త, ప్రమాదము లేకుండుట, 3. కవచము.

జాగరి సం. విశ. (న్. ణీ. న్.) 1. జాగరణశీలుఁడు, మేలుకొని యుండువాఁడు. 2. జాగ్రత్త కలవాఁడు. ప్రమాదము లేకుండువాఁడు.

జాగరిత సం. విశ. (ఋ. త్రీ. ఋ.) 1. మేలుకొని యుండువాఁడు. 2. జాగ్రత్త కలవాఁడు.

జాగరితము సం. విశ. (అ. ఆ. అ.) మేలుకొని యుండునది. వి. అ. న. 1. జాగరణము, జాగారము. 2. ఇంద్రియములు విషయములను గ్రహించుట.

జాగరూకుఁడు సం. విశ. (అ. ఆ. అ.) 1. మేలుకొనువాఁడు. 2. జాగ్రత్త కలవాఁడు, ప్రమాదము లేనివాఁడు.

జాగర్తి సం. వి. ఇ. స్త్రీ. జాగారము, మేలుకొని యుండుట.

జాగర్య సం. వి. ఆ. స్త్రీ — జాగర్తి.

జాగా — జేగా[1] విశ. గొప్పది.

మ. ... మేలుపరు లంటం బ్రాఁకు లేఁ దేఁటి చేఁ, గ్రాలి బారీలు జగా చోకాయలకు జాగామావటీ లొప్పఁగా, వలరాదంతుల కైవడిన్ వనము త్రోవం ద్రిమ్మరున్ దెమ్మెల్, చంద్రా. 4. 83.

మ. ... హుర్మంజి పూ,సల సింగంబు మెఱుంగుఁ

ఠెక్కఁడవుఁగీల్ జాగా చౌకా గద్దియన్. చంద్రా. 2. 37., ప్రబంధ. 126.

జాగారము వి. (సం. జాగరః. ప్రా. జాగరో.) మేలుకొని యుండుట (శ. ర.).

ఉదా: వాఁడు దివారాత్రములును జాగారము చేయుచున్నాఁడు.

జాగిలము వి. కుక్క; వేఁటకుక్క.

ఉ. స్నాయు వసావసేక మలినమ్మగు నెమ్ము గ్రహించి జాగిలం, బాయతమోద మందు ... భర్తృ. 1. 23.

సీ. జాగిలం బనఁగను జను విశ్వకద్రువు ... ఆం. భా. 2. 290.

గీ. ఎందుఁ జొచ్చినఁ జొరనీయ కీడ్చి తెచ్చి, సలుగులను గూల్చె నొకకొన్ని జాగిలములు. శుక. 1. 170.

మ. ... మృగేంద్రడింభములకుం దుల్యంబులైనట్టి జాగిలపుం గుక్కల హేమశృంఖలముల న్గీలించి కోటానఁగోటుల వేగం గొని వచ్చిరి ... హరిశ్చ. 2. 4.

జాగీరు వి. (హిం. జాగీర్.) ప్రభువు సన్మానముగా నిచ్చిన భూమికాని దేశముకాని.

కం. హయములు మఱియుం గుంజర, చయములు మృదులాంబరములు జాగీరు లుదార యశుండు ముసాబూసియు, నయమున నిడి యేఁగె హైదరాబాదునకున్. రంగా. 3. 276.

జాగు వి. తడవు, జాలము, ఆలస్యము.

చం. అయో మన మంజువాణియుం, జని తడవయ్యె నేమిటికి జాగొనరించెనొకో ... వసు. 4. 54.

గీ. గడియలోఁ దెల్లవాఱె భాస్కరుఁడు గ్రుంకె, జాగు లేలంచు సందెపై సందెవార్చు. శుక. 2. 453.

ఉ. జాగులు లేక యిచ్చు నెఱచాగులు ... ద్వా. 1. 72.

జాగిడు – ఆలస్యము చేయు.

గీ. ... మసలె జాగిడెఁ దడసె నా మనుచునుండు, జాగుచేసె ననుటకును ... ఆం. భా. 3. 87.

జాగుపెట్టు – జాగిడు.

గీ. పెక్కుమాటల నిటు జాగు పెట్ట నేల. కాశీ. 2. 88.

జాగుడము సం. వి. అ. పుం. ఒకానొక దేశము (ఇది కుంకుమ పువ్వునకు ప్రసిద్ధినొందినది).

న. కుంకుమపువ్వు (శిశు. 20. 3).

జాగెనకత్తెర వి. పండ్రెండు పరువడులలో నొకటి.

వ. ... అడుగుకత్తెర సప్రబంధకత్తెర జాగెనకత్తెర పొదలికకత్తెర చిట్టడుగుకత్తెర పావుపావు జోగిపావు మొదలుగాఁ గల పదిరెండు పరువడులును ... ప్రబంధ. 78

జాగ్రత్ సం. త్రి. 1. మేలుకొని యుండునది. 2. అప్రమత్తము, పరాకులేనిది. 3. ప్రకాశమానము, ప్రకాశించుచున్నది (ఇది జాగ్రత్స్వప్నసుషుప్త్యవస్థలు మున్నగుచోట శబ్దాది విషయములు తెలియుచుండు నొక యవస్థ అను నర్థమున సమాస పూర్వపదముగాఁ గనఁబడుచున్నది. శ. ర. మున అవస్థాశబ్దము క్రింద జాగ్రత్తు అని వ్యస్తముగాఁ గలదు గాని ప్రయోగము మృగ్యము).

జాగ్రియ సం. జాగర్య (వాచ.).

జాఘని సం. వి. ఈ. స్త్రీ. 1 పుచ్ఛము, తోక. 2. ఊరువు, తొడ.

జాజర – జజ్జర (చూ. జాజరకాఁడు).

చం. సమయపు గారడీఁడు వినుజాడను జీకటి పేరి కామినిన్, దమి దహియించి చక్రజనతా భయదోద్ధతి జాజువాఱ నశ్రమగతిఁ గొన్న ముత్తియపు జాజర బుట్టి యనంగఁ జంద్రుఁ డందము గనెఁ దద్వికీర్ణభసితం బన నిండె విపాండు చంద్రికల్. ల. వి. 4. 49.

జ: జాజరకత్తె, జాజరకాఁడు.

జాజరకత్తె (త్తియ) – జజ్జరకత్తె. (√జోజెర.) (శ. ర.).

జాజరకాఁడు – జజ్జరకాఁడు. వి. (√జోజెర) దొంగ, వంచకుఁడు.

సీ. గజముచ్చు చేవాఁడికాఁడు జాజరకాఁడు మచ్చరి మునిముచ్చు మాయదారి ... గీ. తవణి మోసరి యనఁ జెల్లుఁ దస్కరునకు. సాం. ని. మావ. 12.

గీ. నడుమ జాజు కాఁడు మన్మథుఁడు వచ్చి, రాత్రి మల్లడిగాఁ జేయురాయి డొకటి, యెంత నొప్పిం చెనో కదా యింతి ననుచు. పి. శకుం 3. 215.

సీ. దొంగ తెక్కలికాఁడు దోఁపరి ముచ్చు జాజరకాఁ డనంగఁ దస్కరుఁడు వెలయు. ఆం. భా. 2. 291.

జాజాలపాలిక వి. (జాజాలు+పాలిక) అంకురార్పణశరావము.

సీ. మదచకోర వివాహమహిమకు వెలిని నూల్వే లయు జాజాలపాలిక యవంగ. రా. వి. 3. 20.

సీ. పొదివి మేనులఁ దోఁచు పులకాంకురంబుల తుకము జాజాలపాలికలు చేసి. అని. 3. 76.

సీ. పాలిక జాజాలపాలిక నాఁగను నంకురార్పణశరావాఖ్య దనరు. ఆం. భా. 2. 179.

జాజాలపాలె — జోజోలపాలిక (జాజాలు+పాలె)

సీ. జాజాలపాలెల సర్వౌషధులు నించి ప్రోక్షించె నొక్క పద్మాక్షి జలము. శివరా. 2. 56.

జాజాలు వి. బ. శుభకర్మములందు అంకురోత్పత్తికై పాలికలయందు పోసిన నవధాన్యములు.

సీ. వనజభిద్రజనీ వివాహోత్సవారంభమునఁ దోఁచు జాజాల మొలక లనఁగ. పె. శకుం; 2. 153.

గీ. శర్వరీచంద్ర పరిణయసముచితాంకు,రార్పణ క్రియఁ గలయ వియద్విభాగ,పాలికల దోఁచు క్రొత్త జాజాల మొలక, లనఁగఁ దారక లొండొండ యంకురించె. కవిక. 4. 83.

జ: జాజాలపాలిక. జాజాలపాలె.

జాజి — జోది. వి. జాతిలత; జాతిపుష్పము,

సీ. ... జాజి యనఁగను జాతి వెలయు. ఆం. భా. 2. 52.

చం. ... చెం,గలువలు జాజులుం గలయఁ గమ్మని పువ్వుల సేసకొప్పు దా,పలి కొరుగంగఁ బెట్టె ... నైష. 6. 51,

సీ. శరముతో మరుజాజిశరముతో ముత్యాల సరముతో దేవతాసముతోడ. దశా. 1. 44.

కం. జాజుల పొట్లము విప్పిన,యోజఁ గవిత్వంబు వెలయ కుండిన సభలన్, బూజింతురె ... రుక్మాం. పీఠి. 26.

జ: జాజికాయ, జాజికుసుమలు, జాజిపువ్వు, జాజి రాజనములు, జాపత్తిరి, జాపత్రి.

జాజి సం. విణ. (స్. సీ. న్.) యోద్ధ, యుద్ధము సేయువాఁడు.

శ్లో. జజౌజో జాజిజిజ్జాజీ ... శిశు. 19. 3.

జాజికాయ వి. (జాజి+కాయ) జాతిఫలము.

సీ. ... జాజికా యన మీఱు జాతిఫలము. ఆం. భా. 2. 161.

సీ. జాజికాయయుఁ గురాసాని యోమము వస... ప్రబంధ. 640.

జాజికుసుమలు వి. బ. (జాజి+కుసుమలు) ధాన్య విశేషము.

వ. ... ఊఁదుఘుటికలు గాజుకడియములు జాజి కుసుమలు దూసలు ... ప్రబంధ. 112.

జాజిపువ్వు - జోదిపువ్వు (జాజి+పువ్వు).

ద్వి. గాజుటోవరుల బంగరుపడకిండ్ల, జాజిపూఁ బాన్పులఁ జంపక క్రముక, నారికేళ రసాల సా రంగరంగ, నారామముల ... రం. రా. బాల. 83 పొ. 12 పం.

జాజిరాజనములు వి. బ. (జాజి+రాజనములు) ధాన్య విశేషము.

సీ. సంపంగిపూవడ్లు జాజిరాజనములు గంబూ రాజనా ల్కన్నెసరులు. హంస. 4. 128.

జాజు వి. 1. రక్తవర్ణము, ఎఱుపురంగు.

ఉ. అల్లవె కోయిలల్ చిగురుటాకను నంజుడు నం వల్గడన్, ద్రుళ్లెడునాముతోఁ దెరువరుల్ దవ యల్కుడు విన్న గుండియల్, జల్లని త్రె గన్నులను జాజు తగన్ వలరాచబూతపుం, బిల్ల వోలె నచ్చ కటిమేనులచాయలు బీతు కొల్పఁగన్ యయా. 5. 59, 149.

ఉ. చందురు కావిపావడల జాజు పిఱుందులఁ జింద ద్రొక్కఁగా. వాల్మీ. 3. 112., ఆం. భా. 1 108.

2. గైరికాది ధాతువు.

గీ. ... జాజు జాడు నాఁగను దనర్చు, ధా నామంబు ... ఆం. భా. 2. 32.

విణ. ఎఱ్ఱనిది.

సీ. పాడిమగఱాచందుకొడిగెనంటిన జాతి రేకోలి ఱాగోడజాజుటాకు. ఘటికా. 2. 66.

జ : జాజువాలు, జాజుసేయు.

జాజుర – జోదుర.

చం. ... మనోవికాసములకున్ దగు జాజురపాట లుబ్బువే, లెనయఁగఁ, బాడి సోలుచు గహిఁ దమ లోననె తారు మెచ్చుచున్. ప్రబంధ. 248.

రగడ. జాజులు తేఁటులజాడల వీఁగెన్, జాజుర పాటల జాగులు రేఁగెన్. బహు. 2. 13.

జాజువాలు అ. క్రి. (జాజు + పాలు) ఎఱ్ఱనగు.

సీ. .... అంగదట్టపుఁగావిరంగువలన, శశికాంత మణిపీఠి జాజువాలఁగ గాయ లుత్తుంగకుచపాళి నత్తమిల్ల. మనుచ. 2. 27.

జాజుసేయు స. క్రి. (జాజు + చేయు) ఎఱుపు రంగు వేయు.

గీ. సంజ వెదచల్లు చెంగావి సాలువలను, మత్తగజ గామినులు తడియొత్తునపుడు, చాలఁ జూపట్టె నా పూర్ణచంద్రవదన, జాజుచేసిన జాళువా సకిన రీతి. భాను. 4. 47.

జాజ్వల్యమానము సం. విణ. (అ. ఆ. అ.) మిగుల ప్రకాశించుచున్నది; మిగుల మండుచున్నది.

జాటి వి. పశువులను గొట్టెడి చేఱుకోల.

చం. .... సవనాశ్వము ధే యని కక్కసంబులన్, సద సద గాఁగ వ్రేసియును జాటులఁ బెట్టియు నేమి చేసియున్. గదలుప లేక యవ్విధము కవ్వడి కేర్పడ విన్నవించినన్. జై. భా. 4. 17.

సీ, వెనుదీయకు మటంచు వెడవిల్తుఁ డాడించు జాటి పోలికఁ గీలుజడ చలింప. అహ. 3. 105.

జాఠరము సం. విణ. (అ. ఈ. అ.) 1. జఠరసంబంధమైనది. 2. జఠరమందున్నది. (అగ్ని మొ.) వి. అ. పుం. 1. జఠరాగ్ని. 2. మౌక్తిక మణి దోషము.

సీ. వికటపీఠంబులు విలసిల్లు బుడుపులు సాగుడై విలసిల్లు జాఠరంబు. రత్న. 48.

జాఠరుఁడు సం. వి. అ. పుం. పుత్త్రుఁడు.

శ్లో. భవిష్యత స్తవా భద్రావభద్రే జాఠరాధమౌ. సం. భాగ. 3. 14. 38.

జాఠర్యము సం. విణ. (అ. ఆ. అ) జఠరమునఁ బుట్టినది (రోగాది.).

జాడ వి. 1. వలె; రీతి, విధము; ప్రకారము, చొప్పు.

శా. కైజా చేసిన బొండుమల్లెవిరి బల్లిండా జగా జోదుతే, జీజాడం దల వాంచి బోఁటి చెలఁగుం జేఁ గట్టిగాఁ బుట్టి .... కువల. 4. 99.

గీ. ... కనక, కారు చాడ్పునఁ బంగువైఖరిఁ గుజాతి, జాడ నిందఱ ముదలింపఁ జాలు చెట్లు. వేం. పంచ. 1. 14.

శా. ... దాయ గాక యిది మాకుం దల్లియే యెన్నఁడున్, పిండ్రం జూచినజాడ నన్ను యమునన్ పీడింపదు ... వరాహ. 5. 93.

సీ. మద్ది కింద్రద్రునామము చెల్లు వడువునఁ గవి సంజ్ఞ జలపతి గనినజాడ. చం. రా. 2. 29.

మత్తకోకిల ... కాలచక్రముఁ గోరి చూడని వానికే, జాడఁగల్గును గర్మసంగతిఁ జారుమోక్ష పదం బిలన్. భాగ. 6. 236.

కం. ఈ జాడ లేమిచేఁ గడుఁ, దేజము చెడి వంట చెఱకుఁ దెచ్చుచు ... శుక. 3. 246.

సీ. నెరపు జటాయుర్వినేతపదంబులజాడను జని చని ... రాఘవ. 3. 99.

కం. అని సర్వలోకవిభుఁ డగు, వనజోదరుఁ డానతిచ్చు వాక్యంబుల జాడను భూమిసురుఁ డమ్ముని, జనులకు సద్భక్తిఁ బూజ సలిపెన్ వరుసన్. భాగ. 10 ఉ. 1201.

2. దారి, మార్గము, త్రోవ.

గీ. అలవరించి చతుర్విధాహారములను, దుష్టి చేసి దుకూలముల్ దుంచి తుంచి, కట్ట నిచ్చిన యతులను గమలనాభు, వీడుకొని మున్ను వచ్చినజాడఁ జనిరి. ఉ. హరి. 4. 115.

ద్వి. పారువంబులు డేగపదువు నమ్మీఁదఁ, దేరి నాలవజాడఁ ద్రిమ్మరుచుండు. దానిపై త్రోవ గృధ్రము లేఁగ నేర్చు. రం. రా. కిష్కిం.(శ.ర.).

ఆ .... మార్గంబు, తెరువు త్రోవ దారి తెన్ను సరవి, చనుప నడవ చొప్పు జాడ డొంక యనంగఁ, బొలుచుచుండు. ... ఆం. భా. 2. 8.

3. గతి, ఉపాయము.

కం. ఈరాదు రాజ్య మెల్లను, బోరాదు రణంబు

సేయఁ బోయితి మేనిన్, రారాదు దనుజుచేతను, జారా దిటమీఁద నేమిజాడ మహాత్మా. భాగ. 8. 454.

4. అడుగుల గుఱుతు; గుఱుతు.

కం. ఇచ్చోట మందగొన్నవి, యిచ్చోఁ బాసినవి జాడ యిదె యిదె యనుచున్. భాగ. 10 పూ. 504.

వ. ... కావళ్ళ పడగలజాడఁ గొని .... ఆము. 4. 53.

5. వార్త, వృత్తాంతము.

ఉదా : వానిజాడ తెలియలేదు.

6. దిక్కు, వైపు.

ఉ. ఈ నిశితాస్త్రపాతమున నిక్కటిఁ జంపుదు నంచు వాక్ప్రతి,జ్ఞా నియమంబునన్ వెనుకజాడగ గూడఁగ వచ్చుచుండఁగన్. హరి. 7. 51.

7. ప్రవర్తనము, నడవడి.

శా. క్రీడం గూడి మెలంగు సత్పరిచర శ్రేణిం బ్రభల్ గుంచవో, తోడంబుట్టువు నింటిపైఁ దెగవో నిన్ దోషాకరుం డంట కీ,జాడల్ సాధులు నేతిబీఱ పసవో చంద్రాది నామార్థముల్. కవిరా. 3. 131.

శా. నీ జాడల్ గని యోర్చుకోఁ దగునఁటే నీలాహివేణీ మహా, రాజస్త్రీజన మీవగ ల్వినిన నౌరా యంచు నిన్మెత్తురే. శుక. 1. 228.

చం. ... చొ,క్కట మగు నేపువాని కొక గద్దఱి జాడల చేడెఁ గూరుచున్. నీలా. 1. 110.

8. చోటు, ప్రదేశము.

కం. ఓ కదళీ స్తంభోరువ, యే కుల మే జాడదాన వెవ్వరి సుతవు ... భాగ. 3. 731.

9. కష్టము, పాటు.

కం. ఈ జగ మంతయు నేలెదు, రాజవు నీ కేల దైన్యరస మీ విరహా, వ్యాజమున నిను నలంపుచు, నీ జాడలఁ బెట్టె దైవ మే మన వచ్చున్. వి. పు. 6. 97.

10. సైఁగ (శ. ర.).

విశ. యుక్తము, యోగ్యము, మంచిది.

గీ. కడపమీఁదను మఱి సన్నెకంటిమీఁద, జక్కిమీఁదను గూర్చుండ జాడ గాదు. కాశీ. 2, 75.

ఆ. ... మహితనయా త్యాగ,మునఁ జలింపక మన మనికి నిలువ, యత్న మాచరింపు మన్యులబుద్ధిచే, సరకుగొనక యునికి జాడ గాదు. రాఘవ. 4. 53.

గీ. ... నీకు, జాడయే చేడియల నేఁచఁ జంద మామ. నీలా. 3. 22.

జ : జాడకాఁడు, జాడలువడు.

జాడకాఁడు విశ. (√జోడ) 1. త్రోవ గుఱు తెఱిఁగినవాఁడు.

సీ. ... మార్గజ్ఞసంజ్ఞ యాఁ జొప్పరి జాడకాఁడు, నా ... ఆం. భా. 2. 189.

2. గుఱుతు లెఱిఁగినవాఁడు.

సీ. పదవిజ్ఞుఁ డెనఁగుఁ జొప్పరి జాడకాఁ డన ... ఆం. భా. 2. 286.

జాడ(లు)ప(వ)డు అ. క్రి. (జాడలు+పడు) విరళమగు, తఱచు లేని దగు.

సీ. కలితదివ్యాంగనా కరతల చామీకర శ్రేణి జాడ పడఁగ. భాగ. 6. 260.

సీ. తరు లోలిఁ దప్పక నఱుకంగఁ జిక్క జొంపము లేది జాడలువడియెఁ బొదలు. హరి. పూ. 6. 5.

(వ్యవ.) గుడ్డ జాడలుపడినది.

జాడా విశ. (హిం. ఝారా.) పూర్తియైనది, మునిగినది.

జ : జాడాచేయు.

జాడాచేయు స. క్రి. (√ జోడా.) పూర్తిచేయు, ముగించు.

(వ్యవ.) ఇప్పటికి చిట్టా జాడా చేసినారు.

జాడి – జోడీ (శ. ర.).

జాడించు – జోడించు. స. క్రి. (క. జాడిసు. త. మ. చాడు.) 1. విదుల్చు, దులుపు; ఆడించు.

ద్వి. ... క్రొమ్ముడి విడిచి, జాడించి సీమంతసరణు లేర్పడఁగఁ, గూడ దువ్వుచు జాఱుకొప్పు గీలించి. ద్వి. పరమ. 4. 294 పొ.

సీ. వలలకుఁ జిక్కి వెల్వడి లేచి ఱెక్కలు జాడించి చను నంచచాన లనఁగ. రామా. 7. 155.

గీ. పొరలికఁ బయోధిఁ జెందిన బురద యొండి యొడలు జాడింపఁ గడ రాలిపడిన యొడ్డు, పెల్ల లజ్జానసాండముల్ పెంపుఁ గాంచుఁ, దావక

మహత్త్వమునను మాయావరాహ. చంద్రా. 1. 75. (యెండు. చి. ని. పా.) ఆం. భా. 3. 132.

సీ. రిక్క రిక్కనఁ దోఁక ద్రిప్పి జాడించుచు ఖుర పుటంబులఁ దల గోఁకుకొనుచు. హరిశ్చ. 2. 49.

సీ. జవముమై నెఱకలు జాడించువడిఁ బుట్టు ధూళి మేఘంబులఁ దూలఁ దోల. భా. రా. అర. 2. 118.

2. గుడ్డలు నీళ్ళలో వేసి అటు నిటు పొర్లించి యెత్తు (శ. ర.).

3. కొట్టు.

కం. తరలక ధేయని నునుకే,సరపుం దరటున ఫళీన జాడించినఁ దా, నరుగక చండితనంపుం, గరకరి శుకసైంధవంబు గళవళపడుచున్. చంద్రా. 3. 65.

సీ. బలభేదిఁ బట్టి దుర్బలునిగాఁ జాడించి పావకుఁ బెనుమంటపాలు సేసి. మై. 3. 52.

4. పోఁగొట్టుకొను.

ద్వి. చావుపుట్టువులను జాడింప లేరు, చావుపుట్టువులను సమయింప కున్న, శ్రీగురుకృప యేల శివుఁ గొల్వ నేల. ప్రభు. 3. 73 పొ. 17 పం.

సీ. ముంచిన దట్టంపు మంచు జాడించిన తలిరుఁ బాయంపు నెత్తమ్మి యనఁగ. రా. వి. 4. 119.

5. చీవాట్లు పెట్టు.

ఉదా: వానిని నలుగురిలో పెట్టి జాడించినారు.

జాడించి పలుకు – జాడించు, చీవాట్లు పెట్టు.

ద్వి. సామాన్యయోగుల జాడించి పలుక, నీమాట లిక్కడ నిలువవు నొసలి, కన్ను దెఱచి తేని కాలు లోకంబు. ప్రభు. 3. 86 పొ. 8 పం.

జ : జాడంపు.

జాడింపు వి. (√ జాడించు) జాడించుట.

(వ్యవ.) వానిని నాలుగు జాడింపులు జాడించినారు.

సా. గుడ్డకు జాడింపు కూరకు తాలింపు కోడలికి సాధింపు లేకున్న ఇంపు లేదు.

జాడీ – జాడి వి. ఊరుఁగాయలు మున్నగునవి నిలువ యుంచుటకై యుపయోగించు నొక విధమగు మట్టి పాత్రము.

ద్వి. చిట్టులు నుట్టులుఁ జిక్కముల్ వెన్న, చట్టులుఁ దొట్టులుఁ జల్దిజాడీలు. అ. మ. క. 1. 45 పొ. 20 పం.

జాడు వి. క్షీణసస్యము, పండక యేపుగా పెరిఁగిన జొన్న వరి మున్నగు సస్యము.

సీ. ... జాడనంగను క్షీణసస్యంబు దగును ... ఆం. భా. 2. 237.

ఉ. మేడన పేర్మి నొందెఁ బుడమిన్ నయసంపద దేవమంత్రితో, నీ డన యాచకావళి కభీష్టపు టీగులఁ గల్పశాఖికిన్, జో డన ధీజనస్తుత వచోవిభవంబున శేషచక్రి వా,డో డన సాటిగా నతనితోఁ బెఱమంత్రులు జాడుబేడనన్. పి. శకుం. 1. 45. (జాడుబేడ: క్షీణసస్యపుఁ గుప్పవంటివారు, నిరర్థకులని భావము).

జాడ్యము సం. వి. అ. న. 1. జడత, జడ్డు, మాంద్యము. 2. మూర్ఖత్వము.

జాడ్యారి సం. వి. ఇ. పుం. – జాడ్యమునకు శత్రువు – జంబీరము, నిమ్మ (వృ. వి.) (రా. ని.).

జాణ విణ. (సం. చణః. క. జాణ.) నేర్పరి, సమర్థుఁడు; సమర్థురాలు.

గీ. జాణ జగజెట్టి దేవయచామిసెట్టి. హర. పీఠి. 25.

సీ. వటగ యం చనఁగ నేర్పరి యన తప రన దంట నా జాణ నాఁ దగు సమర్థుఁడు ... ఆం. భా. 3. 8.

గీ. చదువఁ బాడంగ నింతంత చతుర గాదు, వీణ వాయింప నింతంత జాణ గాదు. నిరం. 2. 34., హరిశ్చ. 2. 104.

2. విటుఁడు.

గీ. ... విరుల్ నాన్పుకరణిఁ జల్లు, సరసపు జలంబె జాణల మరులుకొల్పు. ఆము. [illegible]. 21.

ఉ. సానులకూటముల్ గలుగు జాణలు నీటులు వెట్టకుందురే. దశా. 2. 155.

3. రసికుఁడు, రసజ్ఞుఁడు.

గీ. ... మంచి పనసపండుల మెసంగు, జాణలకు మావిపండులు చవియ కావె. నీలా. 2. [illegible]1. (ఇట జాణ: రుచిలోని తారతమ్యము లెఱిఁగినవాఁడు అని భావము).

నెఱజాణ = మిగుల నేర్పుగలవాఁడు; అతి సమర్థుఁడు.

గీ. మేలు నెఱజాణ యెటులైన మెచ్చ వచ్చు, ననుచుఁ జెయిలోనఁ జెయి వేసి వనిత నగిన. దశా. 7. 148.

కం. నెఱజాణవు నిను మెచ్చితి, వర మిచ్చితి వేఁడు మనిన వనిత దినము నీ. పరిరంభము కావలె నన ... దశా. 8. 405.

సీ. తలఁగని కడగండ్లఁ దగిలి చట్టయి యున్న చాన నేదిన నెఱజాణరాయ. అచ్చ. రా. అయో. 93.

జ : జాణఁడు, జాణతనము, జాణెత.

జాణఁడు విణ. (√ జాణ) 1. చతురుఁడు; సమర్థుఁడు.

మ. .... జాణండు నీభర్త ... నైష. 8. 71.

కం. అని కనలి మాల్యవంతునిఁ, జను జాణఁడ వౌదు నీతిశాస్త్రమునకు నీ,కును నెంతదూర మనుచున్, దనుజేంద్రుఁడు వీడుకొలిపె దర్పోద్ధతుఁడై. రామా. 7. 286.

కం. ... ఇక్కోడియలను బట్టఁగఁ గల జా,ణని కిచ్చెద నీ కన్నియ, నని యెల్లెడలందుఁ జాట ననిచెన్ సరగన్. నీలా. 2. 70.

2. రసికుఁడు.

చం. ... మనోభవునిపట్టము గట్టికొనంగఁ జాలుజా,ణని మగనిం గవుంగిట ననారతముం గొని యాడు నెచ్చెలీ. ఉ. హరి. 5. 75.

జాణతనము వి. (√జాణ) 1. నేర్పు, చాతుర్యము.

కం. రేయును బగలును నయమునఁ, బాయక యడియాసఁ జూపి భ్రమయించుచుఁ దా, నేయెడల నప్పు దీర్పక, ద్రోయుటయే జాణతనము తుదిఁ బరికింపన్. హరిశ్చ. 4. 118.

గీ. నలువు రేవురు సంగడీ లెలమితోడఁ, బోఁకలాకులు నోడిలోనఁ బోసికొనుచు, జాణతనమున నట్టహాసములు నొలయఁ, బెచ్చు రేఁగుచుఁ గొలువఁగా వచ్చె నొకఁడు. ద్వా. 10. 83.

గీ. సకల లోకోపకార సంచారులైన, సాధుజనుల వంచించుట జాణతనమె. విక్ర. 3. 111.

2. ప్రౌఢత్వము.

గీ. అని విటుల జాణతనమున నపహసించి. ఉ. రా. 1. 72.

(బ.) చతురోక్తులు.

గీ. దీనిఁ దగిలించుకొనవలెఁ దివ్యవిలుతు, దురము పనిలోన నేఁడు ముద్దుగ నటంచుఁ, దలఁచు నంతటిలో జాణతనము లాడి, లోఁబఱచి వానిఁ దోడ్తెచ్చె లోలనయన. హంస. 4. 48.

జాణెత విణ. (జాణ + ఎ^5 + త.) ప్రౌఢురాలు.

కం. ఇరుసెవి యెఱుఁగక యుండం, దరుణీ సుఖమనుభవింపఁ దలఁచిన బదివే,వురకన్ను లెదుటఁ బడితిని, సరివా రెల్లిదము చేయ జాణెత నయితిన్. ఉ. హరి. 5. 197. (ఇట వ్యతిరేకలక్షణచే 'పనికి మాలినది' అని భావము.).

జాత సం. వి. ఆ. స్త్రీ. కూఁతురు (నాట్యోక్తియందు కూఁతును ప్రేమతో పిలుచునపుడు ఉపయోగించు మాట.).

జాతకచక్రము సం. వి. అ. న. (జ్యోతి.) జాతుని యొక్క శుభాశుభములను సూచించు చక్రము.

జాతకము సం. విణ. (అ. ఆ. అ.) జాతము, పుట్టినది. వి. అ. న. 1. (జ్యోతి.) హోరాతంత్రము, జాతకశాస్త్రము. 2. గ్రహయుత రాశి చక్రము. 3. వర్గము, సజాతీయ సమూహము.

జాతకర్మము సం. వి. న్.న. బిడ్డ పుట్టినప్పుడు బిడ్డకు తండ్రి చేయవలసిన సంస్కారవిశేషము.

జాతప్రేతము సం. విణ. (అ. ఆ. అ.) పుట్టుటతోడనే చచ్చినది.

జాతమాత్రము సం. విణ. (అ. ఆ. అ.) సద్యోజాతము, అప్పుడే పుట్టినది.

జాతము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఉత్పన్నము, పుట్టినది; సంభవించినది, కలిగినది. 2. వ్యక్తము, తెల్లమైనది వి. అ. పుం. జంతువు. న. 1. జన్మము. పుట్టుక. 2. జాతి. 3. సమూహము.

జాతర – జాత్ర. వి. (సం. యాత్రా.) దైవతయాత్ర. (దేవత తీర్థము పర్వతము సముద్రము మొదలగు వానిని గూర్చి చేసెడి) ప్రయాణము.

గీ. తగును దైవతయాత్ర జాతర యన భవ. ఆం. భా. 2. 219.

ఉ. జాతర సేయఁగావలయు సర్వజనంబులు నంబురాశికిన్, బ్రాతిగ భక్తితోడ నని బంధులకెల్లను జెప్పి వీట వి,ఖ్యాతిగ నప్డు సాటుటకు నర్పునిఁ

బంచిన ... భార. మౌ. 24.

ఉ. జాతర పెండ్లి యుత్సవము జన్నముఁ జేయఁ దొడంగి యున్నచో, బ్రాతిగ రాజమంత్రులు తపస్వులు వశ్యు లవశ్య కార్యముల్, ప్రీతి నొనర్చుచో .... విజ్ఞా. వ్యవ. 10.

2. (శక్తి మొదలగువానికిఁ జేసెడి) ఉత్సవ విశేషము.

గీ. పరఁగుఁ బబ్బము పండుగ పండు వనఁగ, నుత్సవము తద్విశేషంబు లొప్పుఁ దేవ, తంతు సాకము నంపు జాతర కొలుపన. ఆం. భా. 1. 143.

ఉ. అట్టులు ద్రెంచి దానవుల నాహవభూమి విభుండు గూల్చినన్, గొట్టెలఁ దెచ్చి జాతరకుఁ గోసినపోలిక నుండె ... పి. శకుం. 3. 129.

గీ. భీమమండలికా పుణ్యభూమియందుఁ, దేజరిల్లెడు పంద్రెండు తీర్థములకు, జాతరలు సేయు నప్సరస్సతులతోడ, నాకమునుండి యేతెంచి నముచి వైరి. భీమ. 3. 35.

కం. నేతివసంతము లాడుచు, జాతర సేసెదము భక్తిచాతురితోడన్. భాగ. 10 పూ. 809.

గీ. చిగురువిలుకాని జాతర సేయఁ బూని, కొలము సాముల నందఱఁ గూడబెట్టి. పారి. 2. 48.

కం. అతలిఁ దన్నగరిపతి, జాతర సాటించెఁ బశువిసర మనితరసా, ధ్యాతత వాతామయ నిర్ఘాతాహతిఁ దూల గాలిగంగల కెల్లన్. పాండు 3. 73.

3. అల్లరి.

(వ్యవ.) పిల్లవాఁడు ఇంటిలో జాతర చేయుచున్నాఁడు.

జ : జాతరగాఁడు.

జాతరగాఁడు విణ. (√ జాతర.) జాతర చేయువాఁడు. శక్త్యుత్సవాదులు చేయువాఁడు.

సీ. సారాయినీళ్ళకు జాతరగాండ్లకు బంగుభాయీలకు బందెలకును. గీ. లోభితనమున నేడ్చెడిద్రాబవాని, గడన పిండ్లకె కాక సత్కవుల కగునె. వేణు. శ. 88.

జాతరూపము సం. విణ. (అ. ఆ. అ.) దిగంబరము, పుట్టినరూపము గలది. వి. అ. న. 1. బంగారు. 2. ఉమ్మెత్త (వృ. వి.). 3. నగ్నత్వము, దెస మొల.

జాతవాసగృహము సం. వి. అ. న. సూతికాగృహము, పురుటిల్లు.

జాతవేదు(దసు)ఁడు సం. వి. స్. పుం. అగ్ని.

జాతవేశ్మము సం. వి. న్. పుం. సూతికాగృహము. పురుటిల్లు.

జాతాపత్య సం. వి. ఆ. స్త్రీ. బాలెంతరాలు.

జాతాశౌచము సం. వి. అ. న.-జనన నిమిత్తాశౌచము -పురుడు.

ఇట్లే : జననాశౌచము మొ.

జాతి సం. వి. ఇ. స్త్రీ. 1. జన్మము, పుట్టుక. 2. వంశము, కులము. 3. (బ్రాహ్మణాది)వర్ణము, తెగ, వర్గము, 4. రీతి, విధము.

చం. సరములరీతిఁ గ్రొన్నెలలజాతి బిసంబులభాతిఁ బద్మకేసరములభంగిఁ దారకలసంగతి ... జై. భా. 8. 199.

5. సామాన్యము, అనేక పదార్థములం దనుగతమగు ధర్మము. (గోత్వము, అశ్వత్వము మొ.)

6. అర్థాలంకార భేదము, స్వభావోక్తి.

ఉ. ఆ రసపుష్టిమైఁ బ్రతిపదంబున జాతియు వార్తయున్ జమత్కారము నర్థగౌరవము గల్గు ననేక కృతుల్ ప్రసన్న గంభీరగతిన్ రచించి .... విజ. వి. పీఠి. 31.

7. సప్తస్వరములు. 8. (ఛంద.) పద్యభేదము. 9. ప్రొయ్యి. 10. ఉసిరిక (వృ. వి.). 11. కంపిల్లము అను గంధద్రవ్యము ఇ, ఈ. స్త్రీ. 1. జాజికాయ. 2. జాజి, మాలతి (వృ. వి.). విణ. (ఇ.) 1. జాతిశ్రేష్ఠమైనది, మంచిజాతిది

సీ. రాణించు జాతి వజ్రాల మేడలడాలు పండువెన్నెల చెన్ను పరిభవింప. దశా. 1. 262.

ద్వి. జాతిగొజ్జఁగినీట జలకంబు లాడి. ద్వి. పరమ. 4. 273 పా.

ఉ. ... సానలఁదీరిన జాతి రత్నముల్. వసు. 1. 19.

కం. ... జాతి ముంగిసలు ... చంద్రా. 2. 71.

2. సొగసైనది, ఒప్పైనది.

గీ. కలికికాటుక గిర్పొట్టు పలుఁగు పేరు, జాతిగాఁ దాల్చి నెఱమిండజంగ మగుచు. హం. 5. 4.

ద్వి. జాతిముత్తియపు లాజలు వేలుపించి, జాతిగా హోమంబు సవరించి ... ద్వి. పరమ. 5. 380 పా.

పురుషజాతులు నాలుగు :- భద్రుఁడు, దత్తుఁడు, కూచిమారుఁడు, పాంచాలుఁడు.

స్త్రీ జాతులు నాలుగు:- పద్మిని, హస్తిని, శంఖిని, చిత్రిణి.

జాతికము సం. వి. అ. పుం. జాజికాయ.

జాతికోశము సం. వి. అ. పుం. జాపత్తిరి.

జాతికోశి సం. వి. ఈ. స్త్రీ. జాపత్తిరి.

జాతినాగు మి. వి. ఒకానొక జాతిపాము.

సీ. ప్రల్లదంబునఁ ద్రుళ్ళు నల్లనాగులు నాగ పెంజెరలును బొట్టపెంజెరలును, శంఖపాలకులును జాతినాగులు నుర్లుపెంజెరలును నట్టిపెంజెరలును. ద్వా. 8. 100.

జాతిపత్త్రి సం. వి. ఈ. స్త్రీ. జాపత్తిరి.

జాతిఫలము సం. వి. అ. న. జాజికాయ.

జాతిబ్రాహ్మణుఁడు సం. వి. అ. పుం — జాతిచేతనే బ్రాహ్మణుఁడు - తపస్స్వాధ్యాయ రహితుఁ డగు బ్రాహ్మణుఁడు.

జాతిభ్రంశకరము సం. విశే. (అ. ఈ. అ.) జాతి భ్రష్టునిగాఁ జేయునది (పాపభేదము).

శ్లో. బ్రాహ్మణస్య రుజః కృత్యా ఘ్రాతిరఘ్రేయమద్యయోః, జైహ్మ్యం చ మైథునం పుంసి జాతిభ్రంశకరం స్మృతమ్. మను 11. 67. (బ్రాహ్మణుని పీడించుట, వెల్లుల్లి మొదలగు వానియందును మద్యమునందును ప్రీతి, మిత్త్రుని యెడ కుటిలత్వము, పురుషునితోడ రతి - ఇవి జాతిభ్రంశకరములు)

జాతిభ్రంశము సం. వి. అ. పుం. వర్ణభ్రష్టుఁ డగుట.

జాతిభ్రష్టుఁడు సం. విశే. (అ. ఆ. అ.) వెలిపెట్టఁబడినవాఁడు, జాతిధర్మములనుండి తొలఁగినవాఁడు.

జాతిమంతుఁడు సం. విశే. (త్. మతీ. త్.) గొప్పకులమువాఁడు.

జాతిసంకరము సం. వి. అ. పుం. జాతులు కలిసి పోవుట, వర్ణసంకరము.

జాతిసంకరుఁడు సం. విశే. (అ. ఆ. అ.) భిన్నజాతులగు తలిదండ్రులకు పుట్టినవాఁడు, సంకీర్ణవర్ణుఁడు (అంబష్ఠుఁడు మొ.).

జాతిసారము సం. వి. అ. న. జాజికాయ.

జాతిస్మరుఁడు సం. విశే. (అ. ఆ. అ.) పూర్వజన్మమునందలి స్థితిని గూర్చిన స్మరణము గలవాఁడు, పూర్వజన్మవృత్తాంత మెఱిఁగినవాఁడు.

జాతీకోశము సం. వి. అ. పుం. జాజికాయ.

జాతీకోశి సం. — జాతికోశి.

జాతీపత్త్రి సం. — జాతిపత్త్రి.

జాతీఫలము సం. — జాతిఫలము.

జాతీయము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఒకజాతికి సంబంధించినది. 2. ఒకజాతియందుఁ బుట్టినది. 3. ప్రకారార్థము తెలిపెడి యొక తద్ధితప్రత్యయము (ఉదా : పటుజాతీయము—పటుప్రకారము).

జాతుఁడు సం. విశే. (అ. ఆ. అ.) పుట్టినవాఁడు. వి. అ. పుం. కొడుకు, బిడ్డ (నాట్యోక్తియందు కొడుకును ప్రేమతో పిలుచునపు డుపయోగించు మాట-- నాయనా, బిడ్డా-ఇత్యాదులవంటిది).

జాతుకము సం. వి. అ. న. హింగువు, ఇంగువ.

జాతుషము సం. విశే. (అ. ఈ. అ.) జతువువలనఁ గలిగినది, లక్కతోఁ జేయఁబడినది.

చం. ... జాతుషనికేతము .... భార. ఆది. 6. 164.

జాతేష్టి సం. వి. ఇ. స్త్రీ. పుత్రజన్మానంతరము శ్రుతివిహిత మైన వైశ్వానర మనఁబడు నొక యిష్టి.

జాతోక్షము సం. వి. అ. పుం. బండికి కట్టుటకు తగిన వయసు వచ్చిన యువ వృషభము.

జాత్యంధుఁడు సం. విశే. (అ. ఆ. అ.) జనుషాంధుఁడు, పుట్టుగ్రుడ్డి.

జాత్యము సం. విశే. (అ. ఆ. అ.) 1. సజాతీయము, సమానకులమందు పుట్టినది. 2. కులీనము, మంచి కులమున పుట్టినది. 3. కాంతము, ఇంపైనది; సుందరము, చక్కనిది. 4. శ్రేష్ఠము, మేలైనది. 5. స్వరితస్వర విశేషము (ఉదాత్త స్వరితపూర్వ స్వరితాదన్య ఏకపదే స్థితః స్వరితో జాత్యః. శబ్ద

రత్నము).

జాత్ర – జాతర.

(ప్రయాణము.)

ద్వి. హరివాక్యములకు మా ఱాడంగ వెఱచి, యరుసించి గోవర్ధనాద్రికి జాత్ర, చాటించి యందఱు సదనంబులందుఁ, జాటించి వస్తుసంపద ప్రేమ మిగుల. ద్వి. సిం. భాగ. 2. 31 పా.

జాదర వి. గందవొడి (చూర్ణ వసంతము-చి.ని.).

జాదరాడు – గందవొడి చల్లుచు క్రీడించు.

ద్వి. పొలయు తుమ్మెదలఁ బుప్పొడి జాదరాడి, చలువ పూనీట వసంతంబు చల్లి. ద్వి. పరమ. 4. 316 పా.

జాది – జాజి. వి. (సం. జాతిః. ప్రాక. జాది.) జాజి, జాతి లత; జాతిపుష్పము.

వ. ... ప్రోదిగొను జాదులతోఁ దులఁదూఁగి ... ఉ. రా. 6. 24.

ఉ. జాదులు సూదు లంచుఁ దెలిచల్వలు చిల్వ లటంచుఁ గప్రపున్, వేదులు నేదు లంచు ... అహా. 2. 85.

చం. వలిపము గట్టి హారములు వైచి పటీరము మై వలంది జాదులు వెఱిగొప్పువం దుఱిమి త్రోవనె పోయితి మేని ... పారి. 2. 51.

జాదులు మంగలమున వేఁచుట:- సుకుమార పదార్థమును కఠినకార్యమునకు నియోగించునపుడు దీనిని ఉపయోగింతురు.

చం. సరవి యెఱుంగలే కకట జాదులు వేఁచెను మంగలంబునన్. పి. శకుం. 2. 62.

జాదులు ప్రసాదమును, ప్రసాదము జాదులును :- దేవతాప్రసాదముగా లభించినవస్తువు అలంకరించుకొనఁ దగు జాజిపువ్వు లగుట (ఐహిక పారలౌకిక సౌఖ్యములను రెంటి నిచ్చు విషయమునకు ఉపమాన మగు దేశీయము.),

ఉ. సంతస మంది జాదులు ప్రసాదము నయ్యె నటంచుఁ బొంగి నాగాంతకుఁ డంబుజోదర బలాసురవైరి మదీయపక్షముం, బంతముగొన్న వాఁ డశనిపాతమున న్విను నాఁటనుండియు, న్వంత మనంబులోఁ జనదు నాపగ నీఁగెద నేఁడు నీకృపన్. పారి. 2. 74.

ఉ. ఆదట సప్తసంతతులయందును నొక్కొక కాలి మందు విచ్ఛేదముగల్గు నాటికిఁ జెప్ప విపర్యయమేయుగంబునన్. లేదు కవిత్వసంతతికి నిక్కము తత్కవితావిలాసమున్, జాదులు నిష్టదైవము ప్రసాదము నా హరికీర్తనంబునన్. జై. భా. 1. 16.

ఉ. కొందఱు రూపసంపదనె కొందఱు సాధుచరిత్రశక్తినే, యెందుఁ బ్రసిద్ధలై పతుల కిం పొనరింతు రనూనమైన చక్కందనమున్ సువర్తనము గల్గినఁ జెన్నిటి కేమి చెప్ప నా, చందనగంధి జాదులు ప్రసాదము గాదె చకోరలోచనా కళా. 7. 93.

వ. ... ఆవల దేవరచిత్తంబుకొలఁది యనిన గోరక్షణంబున దుష్టమృగ శిక్షణంబువలన సుకృతంబుగా మృగయా సౌఖ్యంబు సిద్ధించె దేవరప్రసాదంబు జాదులుంబలె నయ్యె ... పి. శకుం. 1. 107.

ద్వి. నీకుఁ బ్రియం బౌట నీ గురునాథు, నా కింక నుతియింప నబ్బుట నాకుఁ, దలఁప దేవరప్రసాదమును జాదులును, కలిగిన విధ మయ్యె ఘనత గాంచితిని. ప్రభులిం. 1. 4 పా. 1 పం.

జాదిలి వి. బుడుబుడుక్కలవాఁడు (శ. ర.).

జాదు^{1} – జాజు. వి. (క. జాదు – ఎఱుపు) గైరికాది ధాతువు.

గీ. ... జాజు జాదు నాఁగను దనర్చు, ధాతు నామంబు ... ఆం. భా. 2. 32.

జాదు^{2} వి. (సం. జాతిః.) పుట్టుట, కలుగుట (చూ. జాదుకొను.).

జ : జాదుకొను.

జాదుకొను అ. క్రి. (జాదు^{2} + కొను) 1. ఉద్భవించు, కలుగు.

సీ. జడిగొన్న చెయ్వుల జడనుతోడను గూడ జడను నెన్నడలను జాదుకొనఁగ. విక్ర. 1. 166.

సీ. ఎలమితోఁ గోరిక లీరిక లెత్తిన పరణి మేఁబులకలు జాదుకొనఁగ. విక్ర. 1. 122.

కం. కాదంబినీ సముద్గత, నాదంబున నీపలతిక ననిచిన భంగిన్, జాదుకొనఁ బులకకలికా, శ్రీ దనువల్లికకుఁ జాలఁ జెన్నొదవింపన్. విక్ర. 1

157., భార. అను. 4. 380.

2. సాంద్ర మగు, దట్టమగు.

గీ. అర్థి యను పేరు చెవి సోఁకినంతమాత్ర, జాదుకోఁ బులకించె నజ్జనవిభుండు. నైష. 3. 48.

ౙాదుర – ౙోౙేర. వి. ఒకవిధమగు గీతమునం దుపయుక్తమగు పదము. (దీనిని 'జాదుర జాదుర' యను పల్లవితో పాడెదరు).

ఉ. జాదుర జాదు రంచు మృదుచర్చరిగీతులు వారుణీరసా,స్వాద మదాతిరేకములఁ జంద్రిక గాయఁగ దక్షవాటికా, వేదుల మీఁదటన్ గనకవీణలు మీటుచుఁ బాడి రచ్చరల్, మోద మెలర్పఁగా భువనమోహన విగ్రహు భీమనాథునిన్. భీమ. 5. 102. (సర్వలక్షణ సార సంగ్రహపాఠము-'జాదుర జాదురంబు,' అని ముద్రి. శ. ర. పాఠములు).

ౙాన – వి. ఫలవృక్ష విశేషము.

సీ ... జానపండులు గంగరేగుపండ్లు ... కాశ. 3. 69.

జానకము సం. విణ. (అ. ఈ. అ.) జనక సంబంధమైనది.

ౙానకి వి. కర్ణాటకపు తుపాకుల చెవియం దుంచెడి నిప్పు ముట్టించు త్రాడు (శ. ర.).

జ : జానకి త్రాడు.

జానకి సం. వి. ఈ. స్త్రీ. సీత, రామునిభార్య.

ౙానకిత్రాడు వి. (జానకి + త్రాడు) 1 = ౙానకి.

సీ. జానకిత్రాళ్ళఁ గృశానుకీలలఁ జేర్చి కేల నూఁదిన తుపాకీలబారు. రంగా. 1. 158.

సీ. చెకుముకి యగ్గి జానకి త్రాటి మిడుఁగుఱుల్ గొఱలెడునది యొలగోలుమూఁక. కువల. 2. 127.

2. బాణసంచు కాల్చుట కుపయోగించు నిప్పు త్రాడు (వా.).

జానత్ సం. శత్ర. తెలిసికొనుచున్న.

జానపదము సం. విణ. (అ. ఆ. అ.) 1. జనపదమందలిది. 2. జనపద సంబంధమైనది (వృత్తికి – జీవికకు-విశేషణ మగునపుడు స్త్రీలింగమున ఈకారాంత మగును). వి. అ. పుం. 1. జనపదము, దేశము, గ్రామము. 2. జనపదమునుండి లబ్ధమగు కప్పము మొ.

జానపదికము సం. విణ. (అ. ఈ. అ.) జనపదసంబంధమైసది.

జానపదుఁడు సం. వి. అ పుం. 1. జనుఁడు, మనుష్యుఁడు. (వాచ. కల్ప.) 2. గ్రామవాసి, పల్లెయందుండువాఁడు.

ౙానము – జీను², జీనము. వి. గుఱ్ఱపుపల్లము క్రింద వేసెడియాస్తరణము (బ్రౌ.).

శా. వన్నెల్గుల్కు కడానిజాన ముదుటున్ వజ్రాల మేల్పల్లమున్, దన్నాసిగని పచ్చరాలు గల నిద్దా ముద్దు మోముట్టు కెం,పున్నా డెంపుఁ దురాయి జీవపవడంపున్యాగెయున్ బన్నుచున్, మిన్నా తేజిని దెచ్చినన్ విభుఁడు నెమ్మిం గాంచి యెక్కన్ వెసన్. ఉ. హరిశ్చ. 4. 20.

గీ. క్రొత్త ముత్తెంపుఁ దెఱలఁ దళ్కొత్తు జాన, మురుమరకతాళి మెఱుఁగొందు తరకసములుఁ, బసిఁడి తఱటును గలిగి సొం పెసక మెసఁగు, నుత్తమాశ్వంబుఁ గొనితెచ్చె నొక్కసాది. ఉ. రా. 7. 397.

ద్వి. బంగారుపల్లంబు పట్టుజానంబు, రంగు మీఱిన యపరంజి యందియలు. రం. రా. యు. (చి. ని.).

చం. గుముగొని తెచ్చి కోలుకుసిగుంపులఁ జెట్టుల నీడఁ బొట్టిమం,చముల పయి న్నయించి పటసార కుటీరము లెత్తి మేలిజా,నమున రమించు పల్లవుల నంటున నేరము లెన్నుచు న్నృప, ప్రమదల ప్రోల నీటు నెఱపం బనిఁబూనిరి గుత్తలంజియల్. కువల. 2. 111., ఆం. భా. 2. 199.

జానము సం. విణ. (అ. ఈ. అ.) జనసంబంధమైనది.

జానానుఁడు సం. విణ. (అ. ఆ. అ.) తెలిసికొనుచున్నవాఁడు

జాని సం. (చూ. జాయ).

ౙాను వి. 1. సొగసు, సౌందర్యము, అందము.

గీ. జాను మీఱిన చానయు మేనమామ, కూఁతురును ... నీలా. 2. 13.

ఉ....జక్కుల వంగడపుం బడంతియో, కాని జగంబునం దరయఁగాఁ బెఱకొమ్మల కిమ్మిటార పుం,జానొకయింతయుం గలుగఁ జాలునె యంచుఁ దలంచు

చుండఁగన్. అచ్చ. రా. బాల. 144.

2. ఒప్పు, శోభ.

కం. జానటి పశుపతి నుఱక వి,ధానమహారంభుఁ డైన దక్షుం డను న,జ్ఞానికి మునుకొని వచ్చు న,మానం బన నమరి సతివిమానము వచ్చెన్. కు. సం. 2. 150. (వ్రాఁతప్రతి పా.).

ద్వి. ... బసవన దండనాయకుని, జానొంద మత్కృతి స్వామిఁ గావించి. పండితా. దీక్షా. 1 పా.

3. విధము.

ద్వి. మాటలఁ బిచ్చిల్లు మధురంబు దలఁచు, సరసంబు లాడెడి జాను దలంచు. పండితా. పురా. 123 పా.

విశే. 1. మంజులము, మనోహరము; సుందరము, అందమైనది.

సీ. రవణము చొక్కము రకము చొకాటము రాణ చొక్కటము నాణెము చొక. గీ. గొవబు తియ్యంబు జాను తిన్ననిది బాగు, చొక్కటం బన వెలయు మంజులసమాఖ్య. ఆం. భా. 3. 14.

గీ. పల్కుననఁబోఁడి జా నగు పల్కు లిడుచుఁ, గనికరం బెచ్చ మము నిచ్చఁ గాచుఁ గాత. అచ్చ. రా. బాల. 6.

ఉ. ... మణికల్పిత మందిరాధిరా,జమ్ముల వింత శిల్పముల జా నగు నీ నగరీలలామమున్. భా. రా. యు. 468., చంద్ర. వి. 2. 86.

2. స్పష్టము.

చం. ... ఈశగము జానుగ నన్ను నెఱింగె ... భార. అను. 1. 155.

3. అధికము.

ఉ. మానవులార రోగములు మానును లేములు లేవు సంపదల్, జా నగు దుఃఖము ల్దొలఁగు జాలు నఘంబులు మందబుద్ధులై, దీనత నొంద నేటికి నతిస్థిరభక్తిని గొల్వుఁడీ పరా,ధీనులు గాక మీరు వసుదేవ కుమారకు ముక్తికోసమై. అప్ప. 4. 314.

జానుగన్ (గాన్)=తగునట్లు, ఒప్పునట్లు.

కం. ఏ నిన్నుఁ బిలువఁ బంచిన, మానుగ నీ బ్రదుకు కొఱకు మఱి వచ్చి తిటం,గాని తగు మైత్రి) నెఱయన్, జానుగ నీయంత రావు చనునే చెపుమా. భా. రా. కిష్కిం. 582.

ఉ. జానుగ నీ ముఖాబ్జమున శారద యున్నది నాయనుజ్ఞ ... భా. రా. బాల. 16.

జానుఁదెనుఁగు = తేటతెనుఁగు, స్పష్టముగాఁ దెలిసెడి తెనుఁగు.

చం. సరళము గాఁగ భావములు జానుఁ దెనుంగున నింపుపెంపుతోఁ, బిరిగొన వర్ణనల్ ఫణితి పేర్కొన నర్థము లొత్తగిల్ల .... కు. సం. 1. 35.

ద్వి. జానుఁ దెనుఁగు విశేషము ప్రసన్నతకు, నట్టులుగాక కావ్యప్రౌఢి పేర్మి, నెట్టన రచియింప నేర్చినఁ జాలు. పండితా. దీక్షా. 6 పా.

ద్వి. ఉరుతర గద్యపద్యోక్తుల కంటె, సరసమై పరఁగిన జానుఁదెనుంగు, చర్చింపఁగా సర్వసామాన్య మగుట. బస. పు. 1. 81 పం.

జానుగు వి. కర్ణము, చెవి.

కం. వీను లనఁ జెవు లనంగా, జానుగు లన నాహ్వయములు శ్రవణంబులకున్. ఆం. నం. మాన. 18.

సీ. ... వీనులు చెవులును జానుగులును, నా నొప్పు శ్రోత్రముల్ ... సాం. ని. మాన. 15.

జానుదఘ్నము సం. విశే. (అ. ఈ. అ.) మోఁకాలి బంటి, మోఁకాలిలోఁతు గలది.

జానుప్రహృతికము సం. వి. అ. న. – మోఁకాలి దెబ్బచేత నిర్వర్తింపఁబడునది–మోఁకాలిదెబ్బలతో కావించు మల్లయుద్ధ భేదము.

జానుఫలకము సం. వి. అ. న. మోఁకాలిచిప్ప.

జానుమండలము సం – జానుఫలకము.

జానువడు అ. క్రి. (జాను+పడు.) స్పష్టపడు, తెల్లమగు.

ఉ. ... వ,న్నీనలినాప్తుఁ డీ యనిలుఁ డీ మృగలాంఛనుఁ డీ సురోత్తముల్, జానువడంగ నీక్షణము చంపరె కోపపరీతచిత్తులై. భార. అర. 2. 214. (శ. ర. పా. 'జానుసెడంగ' ముద్రితము).

జానువాఱు – జానువడు (జాను+పాఱు).

ఆ. కాలచక్ర మెఱుఁగఁగా లేక యెప్పుడు, సంధ్య జపము సేయు జానువాఱ, సంధ్య జపము లేని జాడ లెట్లుండును ...., వేమన. 2. 408,

జానువు సం. వి. ఉ. పుం. న. మోఁకాలు.

జాపకము సం - జాయకము (విల్యమ్సు- జాపకము అని వై. ని.).

జాపకుఁడు సం. విణ. (అ. పికా. అ) జపము చేయువాఁడు.

జాపత్తిరి — జాపత్రి. వి. (జాజి+పత్తిరి) జాతిపత్త్రము (శ. ర.).

జాపత్రి — జాపత్తిరి (జాజి+పత్రి) జాతిపత్త్రము.
సీ. జాపత్రి యనఁగను జాతిపత్త్ర మొప్పు...ఆం. భా. 2.161

జాపము సం. విణ. (అ.ఆ.అ) జపించునది. (అ.ఈ.అ.) జపసంబంధమైనది. వి. అ. పుం. 1. జపము.

జాపిరము - జాప్యము. వి జాగు- ఆలస్యము.
కం. జాపిరము లేక యిప్పుడు క్రేపులతో గొల్లసుతులఁ గృష్ణుని దొరలన్, గిపెట్టఁగ మ్రింగెద నని, పాపపు రక్కసుఁడు నేలఁ బడియుండె నృపా. భాగ. 10 పూ. 468.

జాప్యము - జాపిరము. వి. (క.జాప్య — సోమరి) జాగు, ఆలస్యము (శ. ర., వా.).

జాఫరా వి. (హిం. జాఫరాన్) కుంకుమపూవు.
ద్వి. దంపతులకు సురతరుణులామోద, సంపదఁ బెట్టిరి జాఫరానలుఁగు. మృ.వి. 3. 58.
సీ. బాణాసన సబాణతూణీరమును దాల్చి యందంపు జాఫరాగంద మలఁది. సిం.నార.శ.89.

జాబాలము సం. వి. అ. పుం. సామవేదోపనిషత్తులలో నొకటి.

జాబాలి సం. వి. ఇ. పుం. 1. ఒక ఉపస్మృతికర్త యగు ఋషి. 2. దశరథ పురోహితులలో నొకఁడు.

జాబాలుఁడు — సం. వి. అ. పుం. 1. సత్యకాముఁ డగు నొక ఋషి. 2. మేఁకల కాపరి.

జాబిలి — జాబిల్లి (చంద్రుఁడు).
చం. .... చందు జా,బిలి చలివెల్గు చందురుఁడు వెన్నెలల నాయఁడు చందమామ ... ఆం. భా. 1. 77. చంద్రికా. 4. 109.
(ఇది తఱచు సమాసాంతమునఁ బ్రయుక్తమై శ్రేష్ఠవాచక మగును).
గీ. వెలయ నిరుదచ్చి రాచ జాబిలులలోన, మిక్కుటం బగు తేజున మెఱసినాఁడ. అచ్చ. రా. బాల. 201.
నిండుజాబిలి—పూర్ణచంద్రుడు.
గీ. తనర నే పెద్ద పుట్టువులను కడింది, తెవులునకు వెజ్జుజేఁ డట్టి దెందులూరి, కొలపుఁ బాలేటి నిండుజాబిలి యనంగ, దనరు లింగనగురుని డెందమునఁ దలఁతు. అచ్చ. రా. బాల. 11.
పూపజాబిలి — బాలచంద్రుఁడు.
కం. సిరిపెనిమిటియుం బలుకుల, విరిఁబోఁడి మగండుఁ గడలవేలుపుదొరలున్, దిరముగ డాకొని కొలువఁగ, సరిమీఱిన వేల్ప పూపజాబిలితాల్పా. అచ్చ. రా. అయో. 1.
జ. జాబిలిగుబ్బలి, జాబిలితాల్పు, జాబిలిదిండి, జాబిలిమేపరి, జాబిలిరా. జాబిలిరిక్క.

జాబిలిగుబ్బలి వి. (√జాబిలి) చంద్రగిరి.
సీ. ... రొక్కపుటోడయని, కడఁ జని ద్రోణమన్నట్టును జాబిలిగుబ్బలియును హత్తి ... అచ్చ. రా. యు. 403. (చూ. భా. రా. యు 1597. రం. రా. యు. 494 పా. 9 పం.)

జాబిలితాల్పు (లుపు) వి. (√ జాబిలి) శివుఁడు.
సీ. ఇసుమునఁ గావించి యొఱఁగి జాబిలితాల్పుఁ దగఁ గొల్చు నజ్జడదారితుటుము. యయా. 2.43.

జాబిలిదిండి వి. (√జాబిలి) రాహువు.
కం. చెలి తీవయుయ్యె లూఁగఁగ, నలరుఁ జడయున్ మొగంబు నలుక మెయిన్ జా, బిలిదిండి దగుల నెలయున్, దులదుల వెనుకకును గదిమి త్రోపాడురహిన్. యయా. 4.22.

జాబిలిమేపరి వి. (√జాబిలి) రాహువు.
తరల. పలుఁదెఱంగులఁ బోవు చందురుఁ బట్టనన్నిటి కన్నిదై, యలిగి వే వెనువెంట నేఁగెడు నట్టి జాబిలి మేపరుల్, బలె జడల్గడు నీటఁ దేలుచుఁ బైపయిం జనుదేరఁగా, నిలువుటీఁతల వచ్చు కొమ్మల నెమ్మొగమ్ములు పొల్పగున్. యయా. 3.69.

జాబిలిరా — జాబిల్లిరా వి. (√ జాబిలి) చంద్రకాంతశిల,

ఉ. మేలి కడానిడాల్ హొయలుమీఱెడు జాబిలి రాలమేడలో, వేలుపుఱేఁడు నల్వయును వెన్నుఁడు గొల్వఁగ మంచుఁగొండరా, చూలిని గూడి వేడుకలఁ జొక్కెడు తేనెలతాల్పుఁ గొల్చె దన్. నీలా. 1. 1.

ఇట్లే: జాబిలిరాయి మొ.

ౙాబిలిరిక్క వి. (√ ౙాబిలి) మృగశీర్ష నక్షత్రము. (శ. ర.).

ౙాబిల్లి – ౙాబిలి వి. (జాను + బిల్లిక – జాను = ఆహ్లాదకరము - బిల్లిక = బింబము - శ. ర.)

1. చంద్రుఁడు.

శా. ఆ జాబిల్లి వెలుంగువెల్లికల డాయన్ లేక రాకా నిశా, రాజశ్రీసఖమైన మోమునఁ బటాగ్రం బొత్తి యెగ్గెత్తి యా, రాజీవానన యేడ్చె ...వసు. 4.52.

కం. ఈ బాలమోమునకు నా, జాబిల్లికి నెంతదవ్వు సరివచ్చునొకో. విజ. వి. 2. 48., పారి. 2. 44.

2. ఇది సమాసమం దుత్తరపదముగా నుండి శ్రేష్ఠ వాచక మగును.

కం. జనవర సురేంద్రుకడకుం, జనఁ జూచినఁ జూచి చిలుక జాబిల్లి యనున్. శుక. 2. 4.

3. బాల్య క్రీడా విశేషము.

సీ. దూఁచియు జాబిల్లి బూచి కన్నులకచ్చి గుడుగుడుగుంచాలు కుందెనగిటి. హంస. 3. 146., హంస 5. 155.

పూపజాబిల్లి – బాలచంద్రుఁడు, అర్ధచంద్రుఁడు.

మాలిని. పొగడిక గనువేల్పా పూపజాబిల్లితాల్పా. అచ్చ. రా. కిష్కిం. 109.

మోముజాబిల్లి – ముఖచంద్రుఁడు.

దండకము ... మోముజాబిల్లి గాన న్విచిత్రంబు ... దశా. 4. 62.

జ: జాబిల్లితాల్పు, జాబిల్లిరా.

ౙాబిల్లితాల్పు (లుపు) వి. (ౙాబిల్లి) చంద్రశేఖరుఁడు, శివుఁడు.

గీ. ఎల్ల జేజేలఁ గూడి జాబిల్లితాల్పు, కొలువుగూర్చుండు నవ్వెండికొండ ... అచ్చ. రా. యు. 497.

ౙాబిల్లిరా వి. (√ ౙాబిల్లి) చంద్రకాంతమణి.

వ. ... అబ్బోఁటి జాబిల్లి రాగోడలం బ్రతిఫలించు నిజ వదనబింబంబు లనేక శశిబింబంబులుగాఁ దలంచి ... మృ. వి. 2. 84.

ౙాబు వి. (క. జాబు) 1. కమ్మ, పత్త్రిక.

ఆం. భా. 3. 49.

2. తావికట్టిన చందనపు చెక్కపొడి.

గీ. తావికట్టిన యట్టి చందనపుఁజెక్క, పొడియుఁ గమ్మయు జా బనఁ బొల్చియుండు. ఆం. భా. 3. 49.

ౙాబుర (రా) వి. (హిం. జాఫరాన్ = కుంకుమపువ్వురంగు.) బట్టలకు రంగువేయుట కుపయోగించు గింజలు గల యొక చెట్టు (శ.ర. – 'గందవాడి.' అని. బ్రౌ.).

ౙామ వి. (హిం. జామ్) ఒక జాతి ఫలవృక్షము (శ. ర.).

జామ సం. వి. ఆ. స్త్రీ. కూఁతురు (వాచ., కల్ప.).

జామదగ్న్యుఁడు సం. వి. అ. పుం. జమదగ్నిఋషి కొడుకు. పరశురాముఁడు.

జామాత సం.వి.ఋ.పుం. 1. పుత్త్రికాపతి, అల్లుఁడు. 2. పతి, పెనిమిటి (విల్యమ్సు.). 3. స్వామి, ఒడయఁడు. 4. సూర్యావర్తము, ప్రొద్దుతిరుగుడు (వృ. వి.).

ౙామారు వి. (హిం. జామెవార్. అని మిశ్ర బ్రౌ.) సెల్లా, అంచుకమ్ములు లేని తెల్లవస్త్రము (శ.ర.). పంచెలచాపు అనువర్థమున (వా.).

జామి సం. విణ. (ఇ) సోమరి (శ.ర.) వి.ఇ.ఈ.స్త్రీ. 1. భగిని, తోడఁబుట్టినది, ఆఁడుఁబడుచు. 2. కులకాంత. 3. కూఁతురు. 4. కోడలు. 5. సన్నిహితసపిండస్త్రీ. (విల్యమ్సు.) 6. తృణము (వృ. వి.). (కే.ని.) ఇ.న. 1. జలము. 2. నీవృద్భేదము, ఒకానొక దేశము.

జామిత్త్రము సం.వి.అ.న. - జాయామిత్త్రము - (జ్యోతి.) కళత్ర స్థానము; లగ్నమునకు సప్తమ స్థానము.

ౙాము వి. (సం. యామః. ప్రా. జామఓ-బ. జాములు, జాలు.) యామము, ఏడున్నర గడియల కాలము,

యామపరిమితి గల కాలము. (కుక్కుటద్యూత వ్యవహారమం దాఱు గడియల కాలము అని. చి.ని.) ఆం. భా. 1. 95.

ద్వి. జామున కొక్కొక్క జాతిపూఁతయును, జామున కొక్కొక్క చందంబుతోడవు. పండితా. దీక్షా. 80 పా.

ఉ. ... రేయొకండు నాల్జాములు దీనితోఁ గుసుమసాయక తంత్రము సల్పఁ బోలు ... క్రీడా. 88.

ఆ. తనిసి **మూడుజాలతటి** ప్రొద్దొకించుక, చల్లవడిన నల్లనల్ల వెడలి. హరి. పూ. 6. 99.

ఉ. ... వలవంత నశ్రువుల్, జాలుగ నాల్గుజాలు నిఁకఁ జాలు భవం బనునంత కాఁకకున్, బాలయు ... మనుచ. 3. 93.

జామెక్కు-జాముప్రొద్దెక్కు, ఏడున్నర గడియల ప్రొద్దెక్కు.

సీ. మిసిమి దువ్వలువ బన్నసరంబు మొగలిఱేకులు దాల్చి జామెక్కి కొలు వొసంగి. ఆము. 4. 135.

కం. ....అపుడ కదలి జామెక్కినయంతకుఁ జనియె .... విక్ర. 5. 217.

పడమటి జాము-అపరాహ్ణము.

వ. ... అట్టి యెడ నొక్కనాఁ డయ్యైందఱును రేపు దొడంగి పడమటిజామునకు వెదకి తెచ్చిన పూరి కొలుచు ... భార. అశ్వ. 4. 221.

జామేయుఁడు సం. వి. అ. పుం. భాగినేయుఁడు, మేనల్లుఁడు.

జాయ సం.వి.ఆ.స్త్రీ. 1-పతి ఈమెయందు పుత్త్రరూపముగా మరలఁ బుట్టును-పెండ్లాము (దీనికి బహువ్రీహి సమాసమున నిజాదేశము వచ్చి 'జాని' యను రూప మగును. ఉదా:- జానకీజాని – జానకి జాయగాఁ గలవాఁడు. యువజాని–యువతి జాయగాఁ గలవాఁడు).

ఇష్లే: వామార్ధజాని మొ.

2. (జ్యోతి.) లగ్నమునకు ఏడవస్థానము.

జాయకము సం.వి.అ.న. కాలేయకము, గంధద్రవ్యవిశేషము.

జాయమానము సం.విశే. (అ. ఆ. అ.) కలుగుచున్నది, పుట్టుచున్నది.

జాయాజీవుఁడు సం. వి. అ. పుం 1. నట్టువుఁడు, నటుఁడు. 2. భార్య సంపాదించిన ధనమువలన జీవించువాఁడు.

జాయానుజీవి సం. వి. న్. పుం. 1. నట్టువుఁడు, నటుఁడు 2. భార్యవలన జీవించువాఁడు. 3. బకము, కొంగ.

జాయాపతులు సం. వి. ఇ. పుం. ద్వి. దంపతులు, ఆలుమగలు.

జాయి సం.వి.న్.పుం. (సంగీ.) ఒకానొక ధ్రువకము.

శ్లో : జాయీతినామ్నా ధ్రువకో ద్వావింశత్యక్షరాన్వితః, సన్నిపాతేన తాలేన శృంగారేఽభీష్టదో రసే. సంగీత దామోదరము.

జాయువు సం. వి. ఉ. పుం. ఔషధము, మందు.

జారకము సం. విశే. (అ.రికా. అ.) (వైద్య.) 1. జీర్ణము చేయునది. 2. క్షీణింపఁజేయునది.

జారజుఁడు సం. విశే. (అ. ఆ. అ.) అంకుమగనికి బుట్టినవాఁడు.

ఇష్లే: జారజాతుఁడు మొ.

జోరడు వి. అశ్వభేదము.

కం. ఒనరించిన నీలని నడ,గని బొల్లని గత్తలాని గైరని సారం,గని జారని జన్నని నిమ,నని మొదలుగఁ దెచ్చి నిలిపె వాహకుఁ డెదురన్. ద్వా. 3. 141.

జారణము సం. విశే. (అ. ఈ. అ) 1. జీర్ణము కలిగించునది 2. క్షయమును కలిగించునది. వి. అ. న. 1. జీర్ణము కలిగించుట. 2. ధాతుమారణము, లోహాదులను భస్మముచేయుట.

జారణి సం.వి ఈ. స్త్రీ. జీరకము, జీరకఱ్ఱ (వృ. వి.).

జారతినేయుఁడు సం.విశే (అ. ఈ. అ) 1. ముసలిదానికిఁ బుట్టిన కొడుకు. 2. ముసలివానికిఁ బుట్టిన కొడుకు.

జారభర సం. వి. ఆ. స్త్రీ. అంకుటాలు.

జారి సం. వి. ఈ. స్త్రీ. 1. ఒకానొక యోషధీ విశేషము (వృ. వి.). 2. దుర్గ. 3. వివాహానర్హురాలగు కన్య. (వై. ని.).

జారిణి సం. వి. ఈ.స్త్రీ. స్వైరిణి, అంకుటాలు.

జారితము సం. విశే. (అ. ఆ. అ.) 1. జీర్ణింపఁజేయఁ

బడినది. 2. మారితము, భస్మము చేయఁబడినది. (ధాత్వాది.).

జారితవ్యము సం. - జరణీయము.

జారి వి. 1. రాగి వెండి మొదలగువానితోఁ జేయఁబడినదియు సన్నని మెడకొమ్ము గలదియు నగు జలపాత్రము.

సీ. ఎలమితో సోమయాజుల పెద్దజారీలు గుడి గుడీలుగఁ జేసికొనెడివారు. సిం. నార. శ. 20.

సీ. తాల్పంగ నీఁడు కుందనపుజారి చివ్వఁ జెనక వచ్చిన ఱేనిచేతఁగాని. యయా. 1.27.

2. కమండలువు.

కం. తన యిరువుఁ బేరు నరిగెడు, పనియును నెఱిఁగించి డప్పి వాయఁగ నీ ర్వేఁడిన నక్కల్లరి జోగియుఁ, దన జారిలోని నీళ్లు త్రావు మటన్నన్. అచ్చ. రా. యు. 412.

జారుఁడు సం. వి. అ. పుం - జీర్ణింపజేయువాఁడు - ఉపపతి, అంకుమగఁడు.

జార్యము సం. - జరణీయము.

జాఱవిడుచు స. క్రి. (జాఱన్ + విడుచు.) విడుచు.

గీ. నిన్న నే నన్ను మొఱఁగి నా చిన్నదాని, నక్కటా యోడరేవున నమ్మికొందు, వేమిటికో జాఱవిడిచితి వింతెకాని, యంత దబ్బఱకాఁడ వీ వౌదో కావో. శుక. 3. 37.

గీ. సహజ విఖ్యాత హేతువు జాఱవిడిచి, కారణాంతర కల్పన కథన మొందెఁ, గామవిహిత స్వభావసంగతియ యొండె, నమఁ బల్కవిభావన యనఁగఁ బరఁగు. కావ్యా. 5. 37.

సీ. అనిమొనఁ బావకు నైన నాహుతిచేయఁ దివిరెడు మదిలోని ధీఁగుణము. ఆ. జాఱవిడిచి మీకుఁ బాఱఁగ నగునయ్య. ఉ. హరి. 6. 188.

జాఱించు - జాఱుచు (√ జాఱు.).
(తొలఁగించు.)

సీ. గబ్బిగుబ్బలు బైలుగాఁగఁ బైఁటఁ జెఱఁగు జాఱించి సవరించు సారె సారె. ఘటికా. 2. 34.

జాఱు అ. క్రి. (క. జాఱు.) 1. చ్యుతమగు, గళితమగు.

గీ. ... జాఱె వీడె, ననఁగఁ జ్యుతమయ్యె ననుటగా నలరు నభవ. అం. భా. 5. 87.

గీ. శ్రవణ కహ్లారయుగళంబు జాఱకుండ. హర. 6. 45.

ఉ. ... పయ్యెద జాఱె ... విజ. వి. 1. 107.

2. దిగజాఱు; దిగు.

సీ. విరళమై పక్షతిద్వితయంబు లెడ జాఱఁ జంచు లోకించు కాకుంచితముగ. నైష. 1. 92.

ఉ. అంతట భానుమంతుఁ డపరాబ్ధికి నొయ్యన జాఱె దిక్కులన్, సంతమసంబు మీఱె... జై. భా. 4. 55.

మ. కని చిల్కం దనపెంటిగాఁ దలఁచి యా కైలాటపుంబుల్గు గ్రక్కున మిన్నందిన మేడమీఁదికిఁ దళుక్కం గాంతితో జాఱి .... సారంగ. 1. 129.

3. (బట్టముడి, జుట్టుముడి మొ.) విడిపోవు.

సీ. చెదరిన యలకలచిక్కు చక్కఁగఁ, దీర్చి జాఱిన గనయంబు సవదరించి. విక్ర. 1. 158.

సీ. వడిఁ బోవుచోఁ బోఁకముడి జాఱ నిలక శీఘ్రముగ గవాక్షంబుఁ గదిసె నొకతె. ఇందు. 6. 4.

ఉ. శయ్యకుఁ దార్పఁగాఁ దుఱుము జాఱె ... విజ. వి. 1. 107.

4. (నీరు మొ.) స్రవించు, కాఱు, ఓడు; కాఱిపడు.

చం. తటిదభిఘాత వేగమున ధారలు జోరన జాఱుచుండఁగా. హర. 2. 21.

ఉ. ... నీరజనాభుఁడు నిండుఁగౌఁగిటం, దేర్చి బుజ్జగించి నునుఁజెక్కులఁ జాలుకొనంగ జాఱు క,న్నీరు కరంబులం దుడిచి...పారి. 1. 134.

మ. ... జా,ల్గల గొజ్జంగుల నీరు సజ్జికపుఁ గేళాకూళికిన్ డిగ్గి త,జ్జల సూత్రంబులు ప్రాఁకి తుంపురులుగా జాఱున్ ...వసు. 1. 139.

5. (కాలము) కడచు, గతించు.

ఉ. రాతిరి యెల్ల జాఱినను రాగముతోడఁ గుముద్వతీరతిన్. ప్రీతి భజించి ... నృసిం. 3. 108.

గీ. ఎలమి మేలైన వర్షంబు లెల్ల జాఱ, స్వాంతమునఁ దూలి గద్గదస్వనము గదురఁ, దుద శరత్తులఁ బొదివి వృద్ధుల విధమున, నరిగె నెందేని మేఘంబు లాకసమున. చిత్రభా. 2. 25.

6. వెడలు, వెళ్ళు; పాఱిపోవు.

మ. ... మదానేకపచ్ఛటలోదంబులఁ బడ్డయట్టు తమముల్ జాఱెన్ బిలశ్రేణికిన్. వసు. 4. 19.

చం. ... ఇయ్యనిమిషకాంత నెంతయుఁ బ్రియంబలరారఁగ నేలుకొమ్ము కొమ్మని తగ నప్పగించి వెసనందఱు జాఱిరి మన్కిపట్లకున్. రసిక. 5.165.

గీ. అడుగ వచ్చినవార లయ్యబలరూప, శీలకుల గుణ విఖ్యాతి చాల మెచ్చి. జార యను పేరు విన్నంత జాఱుటయును, బీఁటమీఁదటి పెండిండ్లు పెక్కు లెడసె. శుక. 2. 153, 1. 314.

సీ. మన జాలవల్లిక మఱచి వచ్చితిఁ గొంచుఁ జనుదెంతు నది యంచు జాఱె నొకతె. కళా. 7. 148.

వ. .... వెన్ను చూపి జాఱక...విక్ర. 4. 98.

7. తొలఁగు.

గీ. వట్టి గాంభీర్య మొక్కఁడు బెట్టుకొనియె, నాభి నానాఁటి కీగతి నాఁటిపొందు, చవుక యైనట్టి యిచ్చటఁ జనదు నిలువ, ననుచు జాఱిన కరణి బాల్యంబు జాఱె. ఆము. 5. 7.

కం. వేఱూరికిఁ జని యుట కైదాఱు దినంబులకు వత్తు నద్దివసము లార్న్యాఱు సుమీ నీ సంగతి, జాఱుట నా కనిన యోష సంతోషమునన్. వేం. పంచ. 3. 258.

8. సళించు.

గీ. జడిసి విరహిణి వగఁగూరె జారచోర, దర్పములు జాఱెఁ వికరతాప మాఱె. మనుచ. 3. 23.

సీ. ఆరాజు విమల విఖ్యాతిచంద్రిక నిచ్చ రహి కెక్క జాఱె జార ప్రసంగము...వసు. 6. 77.

9. తప్పు, చెడు.

కం. వరుస నుదాత్త ప్రముఖ, స్వరములు కనుబొమ్మ సంజ్ఞ జాఱక యుండం, బొరిఁబొరిఁ గఱపుచు వటువుల, నురుధృతిఁ జదివించుచున్న యొజ్జయు నంతన్. పరమ. 2. 110.

సీ. శబ్దసంస్కార మెచ్చటను జాఱఁగ నీక పదమైత్రి యర్థసంపదలఁ బొదల. ప్రభా. 2. 3.

10. వదలు

ఉ. ... పైఁబడిన పోతరపుంగిటి నొక్క కేలున, న్నోరట బిగ్గఁ బట్టి దృఢముష్టిహతి న్వడి నొంపఁ జూచి కేల్జాఱుటఁ బాఱె నమ్మొకము జాగిలముల్ వెస వెంట నంటఁగన్. శుక. 1. 179.

వి. — జాఱుడు. 1. గళనము.

సీ. జాఱుడు జరుగుడు జాఱుపు జాఱన గళనంబు దనరును... ఆం. భా. 1. 143.

2. తొలఁగుట, వంగుట.

గీ. పోరె నొకకొంత వడి యోర జాఱు లేక, తుముల విక్రాంతి త్రాసునఁ దూఁచినట్లు. సుద. 5. 87.
(రెండర్థములకు నిదే యుదాహరణము)

విశ. 1. బిగుతు కానిది, వదలయినది.

ద్వి. సారంగచర్మంబు జాఱుగాఁ గప్పి. ద్వి. హారిశ్చ. పూ. 66 పం.

2. చిక్కన కానిది, పలుచనిది.

వ్యవ. — పప్పు జాఱుజాఱుగా వండినారు.

3. క్రిందికి వ్రాలునది, వ్రేలాడునది.

గీ. జాఱుబొజ్జ...హార. 7. 12.

గరిఁటెజాఱు — గరిఁటె పదను, కొంచెము పలుచనిది.

(వ్యవ.) పులుసు గరిఁటె జాఱుగా నున్నచో బాగుగా నుండును.

జాఱిపోవు — 1. మృతినొందు, చచ్చు.

(వ్యవ.) ఈ నడుమ వారి పిల్లవాఁడు జాఱిపోయినాఁడు.

2. తప్పించుకొనిపోవు.

(వ్యవ.) వాఁడు నలుగురితో వచ్చుచు చల్లఁగా జాఱిపోయినాఁడు.

3. చ్యుతమగు, పడిపోవు.

చేతినుండి కలము జాఱిపోయినది మొ.

దిగజాఱు — 1. క్రిందికి జాఱు.

కం. ... కొలుకుల దిగజాఱి జాలుకొను బాష్పంబుల్. పారి. 1. 111.

గీ. ధవళకిరణుండు చరమ దిక్తటము వెంట, నల్లనల్లన దిగజాఱె వెల్ల నగుచు. కవిక. 4. 183.

2. తొలఁగు.

సీ. పయ్యెద దిగ జార్చి పాలిండ్లు పచరించు దిస్సువాఱఁగ నవ్వుఁ దీఁగెనవ్వు. క్రీడా. 68.

(వ్యవ.) వానికి జ్వరము దిగజాఱినది.

సా : కాలు జాఱినఁ గూడఁ దీసికొనవచ్చును కాని నోరు జాఱినఁ దీసికొన శక్యము గాదు.

జ : జాఱవిడుచు, జాఱించు, జాఱుఁ గొప్పు, జాఱుఁ బైఁట, జాఱుచు, జాఱుడు, జాఱుపు,

జాఱుముడి, జాఱువాటు, జాఱువాఱు, జాఱువోవు.

జాఱుఁగొ(గ్గొ)ప్పు వి. (జాఱు+కొప్పు) చక్కఁగా దువ్వి వదలుగా ముడిచిన కొప్పు.

కం. నందనము వెడలి పయనపు, టందముగ జవాది పూఁత లలఁది తొడవులుం, గుందనపుటంచు వగ జిలుఁ, గుం దెలిసాలువలు జాఱుఁగొప్పులు నొప్పన్. వాల్మీ. 3. 79.. బహు. 4. 49.

జాఱుఁబైఁట వి. (జాఱు+పైఁట.) జాఱెడు పైఁట.

కం. కోడు మెత్తుకొఱకు గుడికిన్, నడచు న్వేల పడుచు నాభినామమునుం గ్రొ, మ్ముడిసొరున్ మడి చేఱు,న్వడి జాఱుంబైఁట వింతవగఁ గనుపింపన్. శుక. 3. 17.

జాఱుచు (ర్చు) – జాఱించు స. క్రి. (√ జాఱు)

1. జాఱఁజేయు, చ్యుతముచేయు, స్వస్థానము నుండి కదల్చు.

సీ. బలిచూడ గబ్బిగుబ్బలమీఁది పయ్యెద జాఱిచి గ్రక్కునఁ జక్కఁజేర్చు. దశా. 2. 303.

మ. అలకల్ దీటిచి ముద్దుపెట్టుకొని సయ్యాటంబునన్ జంటిపై, జిలుఁగుంబయ్యెదకొంగు జార్చి తమి నాశ్లేషించుచున్ బైకొనన్. దశా. 3. 80.

మ. .... పిఱుందునన్ మృదుపటంబుల్ జార్చు నూఁపున్ దొడల్, చలిగాడ్పుల్ విటులట్లయై ... మల్ల. శృం. 99.

2. పోఁజేయు, తొలగించు.

ఉ. అంగనకొను యౌవనసహాయమునం గయిసేసి నట్లు నేఁ, డంగజు ప్రాపుగల్గి యఖిలాంగము లేన యలంకరింపఁగా, నంగములందు నేల యివి యంచుఁ గృశత్వ మహంకరించి తా, నంగద కంకణాదు లగు నాభరణంబులు జార్చె నింతికిన్. కవిక. 3. 86.

3. విడఁజేయు, వదల్చు.

చం. తమకము నాఁగి ముచ్చటకుఁ దార్చి నెపంబున సోఁకి హస్తసం, గమమున కియ్యకొల్పి పులకంబులు మై నొదవించి వంచన, క్రమముల నొయ్యఁ బయ్యెదయుఁ గంపమునం దొలఁగింపఁ బూన్కికిన్, సమకొని సిగ్గు నీవియును జార్చి యెదం బతిఁ గూర్చు చెన్నఁడో. కవిక. 3.54.

4. త్రోసివేయు, పాఱవేయు.

సీ. తడఁబడు పనులఁ గొండలవెంటఁ దిరుగుట జలముల శిశువుల జార్చుతప్పు. ఇందు. 1. 77.

జాఱుడు – జాఱు. వి. (√ జాఱు).

సీ. జాఱుడు జరుగుడు జాఱుపు జా అన గళనంబు దనరును ... ఆం. భా. 1.143.

జాఱుడుఁగొప్పు – జాఱుఁగొప్పు, చక్కఁగా దువ్వి వదులుగా ముడిచిన కొప్పు.

ద్వి. చలియించు మది చొప్పు జాఱుడుఁ గొప్పు. ద్వి. సారంగ. 3 భా. (శ.ర.).

జాఱుపు (ర్పు). వి. (√జాఱు.) 1. జాఱుట. గళనము.

సీ. జాఱుడు జరుగుడు జాఱుపు జా అన గళనంబు దనరును ... ఆం.భా. 1. 143. (జాఱుపు. బ్రౌ. పా-చూ. ఊడుపు).

సీ. పైఁటజార్పులును సోబానపాటలు కొప్పు సవరించు నీటు చేసన్నవగలు. శుక. 3. 352.

2. కొండచఱి (శ.ర.).

జాఱుముడి వి. (√జాఱు.) వదులు ముడి (వ్యతి. పీఁటముడి).

(వ్యవ.) అది జాఱుముడి గాని పీఁటముడి గాదు.

జాఱువా (పా) టు వి. (జాఱు + పాటు)

1. జాఱుడు, గళనము.

సీ. గవుసెనల్ సడలించి కవపీణె లూని తంత్రులు దీటిమఱి బిరడలు బిగించి, యనురాగమున రాగమునకును సారిక గా శ్రుతు లొనగూర్చి కరివె నివిరి, జాఱువాటుగ నొక్కసారి మీటి యొకింత జాఱిన సారెలు చక్క నొత్తి. సమీర. 6.200.

2. నెమ్మది.

వ. ... అచ్చెంతనె చేరి జాఱువాటుగా నోర మోములఁ దెలియ వేఁడి యే మేమి యొక్క డెక్క డనిన .... ప్రబంధ. 78. (జాఱువాటుగా – మెల్లఁగా).

3. స్ఖాలిత్యము, ప్రమాద పతిత దోషము.

ఉ. శయ్యకుఁ దార్పఁగాఁ దుఱుము జాఱె నదంతటఁ జక్కదిద్దఁ బోఁ, బయ్యెద జాఱె నయ్యదరిపాటునఁ గ్రక్కున నీవి జాఱె జాఱె రా, జయ్యెడ నవ్విలాసిని యొయారముఁ జూచి కవుంగిలించె నా, నెయ్యెడ మేలె చూతురు గ్రహింపరు జాణలు

జాలుపాటులన్. విజ.వి. 1. 107.

జాలువాలు – జాలు అ. క్రి. (జాలు+పాలు – స్వార్థమున.) 1. చ్యుత మగు.

గీ. ధవళకిరణుండు చరమదిక్తటమువెంట, నల్లనల్లన దిగజాఱె వెల్లనగుచు, సురత పరవశ ఖేచరీ విరళ చికుర, భారమున జాలువాలు పూబంతి వోలె. కవిక. 4. 183.

2. వెడలు, వెళ్లు.

గీ. వైద్యుఁ బిలిచెద నని జాలువాఱె వోర్తు. కృ. శకుం. 3. 33.

3. తొలఁగు.

సీ. నాతోడి నీడలై ననుఁ బిన్నఁ బెద్దగా సవరించు మీచూపు జాలువాఱె. ఉ.హరి. 5.92.

జాలువోవు అ. క్రి. (√ జాలు) తొలఁగు.

ద్వి. సుడివడ కెగరక సొలయక జడ్డు,వడన వెన్వడక తప్పక జాలువోక. పండితా. దీక్షా. 61 పు.

జాల¹ వి. (సం. జాలమ్) 1. చేఁపలను బట్టెడి వల (శ.ర.).

2. కిటికీ. (చూ. జాలకట్టు).

విణ. జాలసదృశము.

సీ. వల యన జాలంబు పరఁగు జాల యనంగఁ దనరుచునుండుఁ దత్సదృశసంజ్ఞ. ఆం. భా. 1.159.

జ: జాలకట్టు, జాలకాఁడు, జాలరి, జాలవల్లిక.

జాల² వి. పద్మకము, ఏనుఁగు మొగముందలి బొట్ల సమూహము.

గీ. ... జాల,పొగరు పొడ యనఁ బద్మము ల్దగును ... ఆం. భా. 2. 194.

జాల³ వి. ఈఁకె (చూ. జాలవాఁడు.).

జ: జాలవాఁడు.

జాల⁴ వి. ఒకానొక చెట్టు.

వ. ... రేఁగుల గోఁగుల రేలల జాలల నొద్దుల మద్దుల విరుగుల నిరుగుల నెమ్ముల జమ్ముల ... పి. శకుం. 2.14.

జాలంధరము సం. వి. అ. పుం. ఒక దేశము (ఇది హిందూదేశమునఁ బశ్చిమోత్తర భాగమున విపాశా శతద్రు (బియాస్ సట్లెజి) నదుల నడుమ నున్నది.) 2, ఆసన విశేషము (చూ. ఓడ్యాణము).

గీ. కంఠ మాకుంచనము చేసి కడు దృఢముగ, హృదయమునఁ జుబుకమును నిల్ప నిదియ కాదె, భవ్యజాలంధరాభిఖ్య బంధము....సీతారా. 1. 125.

జాలకము సం. వి. అ. న. 1. జాలము, వల. 2. సమూహము. 3. మొగ్గ; లేఁతమొగ్గ (మొగ్గల సమూహము అని కొందఱు.) 4. పక్షిగూఁడు. 5. కపటము, దంభము. 6. తలయందు ధరించెడి యాభరణ విశేషము. 7. అరఁటిచెట్టు; అరటిపండు. పుం.న. కిటికీ, గవాక్షము.

జాలకర్మము సం. వి. అ. న. వలవైచి చేఁపలను బట్టుట, జాలరిపని.

జాలకట్టు వి. (√ జాల¹) 1. రాతియందు బెజ్జము లేర్పఱచి యుంచిన కిటికీ (శ.ర.). వెలుతురు ప్రసరించుటకు రాతిలో చేసినబెజ్జము. (బ్రౌ.).

ద్వి. సౌరిదిఁ జేసిన పాలసున్నంపు మిద్దె,జాలువా బంగారు జాలకట్టులును (నిజలింగ చిక్కయ చరిత్రము. శ. ర.).

2. నిలువుగా నాటిన కట్టులుగల కిటికీ (వా.).

జాలకాఁడు¹ విణ. (జాల¹ + కాఁడు) చేపలను బట్టువాఁడు. (శ.ర.) వి. లూత, సాలెపురుగు.

సీ. ... జాలకాఁడు చెలఁది సన్నపిల్లి, పాదొట్టనఁగ లూత పరఁగు ... ఆం. భా. 2. 87.

జాలకాఁడు² విణ. (జాలము + కాఁడు) ఆలస్యము చేయువాఁడు (శ. ర.).

జాలకారకము సం. వి. అ. పుం. సాలెపురుగు.

ఇట్లే: జాలకారము మొ.

జాలకారకుఁడు సం. విణ. (అ. రికా. అ.) 1. వలలు అల్లువాఁడు, 2. మాయచేయువాఁడు, మోసగాఁడు.

జాలకీటము సం. వి. అ. పుం. కుఱుపులు వేయునొకానొక క్షుద్ర రోగము,

జాలగోణిక సం. వి. ఆ. స్త్రీ. దధిమంథన భాండము, పెరుఁగు చిలుకు కుండ.

జాలపాదకము సం. వి. అ. పుం. హంసము (వై.ని).

జాలపాదము సం. వి. అ. పుం. 1. హంసము. 2. రాజహంసము. 3. కుక్కుటము, కోడి. 4, నీటికోడి.

విశే. (అ. అ. అ.) వలవంటి పాదములు గలది. (పక్షి- శే. ని.).

జాలప్రాయ సం. వి. ఆ. స్త్రీ. కవచ విశేషము.

ౙాలము వి. జాగు, ఆలస్యము.

గీ. కలికి రాయంచ బోదల కలికి యులికి, యులికి
వలమాన పవమాన గళితమాన, దళితమానసలీల
నేఁ దాళఁ జాల, జాలమిది యేల లోల విశాల
నయన శశాం. 4. 84.

రగడ. వలుదయూఁడలజడల వఱలె జటీజాల
ములు, వలదు వెలఁగలకుఁ గా వనిత యీ జాల
ములు. ఉ. రా. 6.61.

జ: జాలకాఁడు².

జాలము సం. వి. అ. న 1. వల 2. ఉక్కుతీఁగలో నల్లిన కవచము. 3. గవాక్షము, కిటికీ. 4. సమూహము. 5. మొగ్గ. 6. కపటము, దంభము 7. ఇంద్రజాలము, మాయ. పుం. కదంబవృక్షము, కడపచెట్టు.

ౙాలరి వి. (√జోల¹) జాలికుఁడు, కైవర్తుఁడు, పల్లెవాఁడు.

కం. ... అంత వేడుక, కాఱులు జాలరులు సొచ్చి
క్రందుకొనఁగన్. భార. శాం. 3. 192.

ఉ....గందపుఁగొండగాడ్పు చే, నల్లికబిల్లికన్ దనరు
నామిడి మామిడి క్రింద భూమిభృత్తల్లజుఁ డల్ల
జాలరి విధంబునఁ జొంచి హరించె డెందమున్. కృ.
శకుం. 2.220.

కం. జాలిఁ బడి పాఱు జలచర, జాలంబులఁ బోవ
నీక చని రోషాగ్ని, జ్వాలలు నిగుడఁగ నూరక,
జాలంబులు వైచి పట్టు జాలరు లంతన్. భాగ. 10.
ఉ. 5., ఆం. భా. 1. 158.

2. జలగడుగువాఁడు.

గీ. జలగడుగువాఁడు. వెలయును జాలరి యన.
ఆం. భా. 2. 285.

జాలరిది = పల్లెది.

తరలము. తనువు మీనొప్పలవల్చు జాలరిదానను ...
భాం. ఆది. 3. 40.

జోలరు వి. (సం. ఝుల్లరీ. హిం. ఝూలర్) గొడుగు మొదలగువానిచుట్టు వ్రేలెడు జల్లి లోనగు నది.

ద్వి. పై నొప్పు చందువాపటము నల్గడలఁ, జానలు
సవరించు జాలరుల్ మెఱయ. ద్వి. సారంగ. 3 భా.
(శ.ర.).

ౙాలవల్లిక వి. (జాల¹ + వల్లిక) చిత్రపుపని చేసిన తాంబూలపాత్రము.

కం. అప్పుడు తాంబూలంబులు, గప్పురమును జాల
వల్లికలఁ బడఁతులచే, నిప్పించె బంధుకోటికి,
నప్పద్మదళాయతాక్షుఁ డంతట సతియున్. పారి.
2. 21.

సీ. జాలవల్లికలు ముత్యాల జాలీలు పెన్వింజా
మరలు వట్టివేళ్ల సురఁటి. రసిక. 5. 148.

మ. ఒక మాణిక్యపు బొమ్మ యెట్టి వగకీలో
జాళువా జాలవ,ల్లిక బాగాల్ కపురఁపుటాకు మడు
పుల్ వే తెచ్చి రా జున్నచా,యకు నందీయ ....
విజ. వి. 1. 106.

సీ. తాంబూలపాత్రంబు తబుకం చనంగను గం
పెయం చనఁగను గుంపె యనఁగ, జాలవల్లిక
యనఁగను ... ఆం. భా. 2. 166.

ౙాలవాడు విశే. (√ జోల³) ఈఁటెవాఁడు. (వ్రా.).

ద్వి. జాలవారిని దివ్వటీలను బల్లె, గోలలవారిని
గుడిపూజరులను. నొడిసెలకాండ్రను నోజులవారి
... బస. పు. 3. 510 పం. (ప్రాఁత ప్రతి. చి.ని.
పా.).

ది. సువిధాని కక్కయ్య భువి జాలవాఁడు. బస.పు
2. 494 పం. (ప్రాఁత ప్రతి, చి. ని. పా.).

ౙాలారి వి. హింస్ర (వృ. వి.) (శ. ర.).

ౙాలి వి. 1. దుఃఖము, శోకము.

కం. ఈ లోకము దుఃఖబహుళ,మా లోకము భూరి
సుఖనిరంతర మం దే,జాలియును లేక యొండో
రు,లో లెస్సగఁ బొంది యుండుదురు జను లన
ఘా. భా. శాం. 4 111.

మ. అని నమ్రాననుఁ డైన దైత్యపతి పల్కాలించి
నీకేల జా,లిని జెందఁగ విశా జయాపజయము
ల్లేవా ... దశా. 5. 7., ఆం. భా. 1. 135.

2. కష్టము, శ్రమ, బాధ.

ఆ. సంజయుండు దపము జాలికిఁ జాలివ, రిల్లుచున్న

వాఁడె ధీరచిత్తుఁడు ... భార. ఆశ్ర. 2. 55.

కం. ప్రాలేదుమానికలకుం, దైలము మానెఁడు పురమ్ము ధారణ గలుగన్, బ్రాలసరి తైలమడిగిన, జాలియ యగుఁ గాని నీకు జము రే లబ్బున్. కే. యూర. 2. 10.

కం. పాలు గలవాడు మన కౌక, జాలి యిడక తానె తారసానకు వచ్చెన్, వేళ యిదె లెమ్ము నృప ... అము. 3. 37.

కం. ఆ జాలి యేల నిర్మల,బీజ హావి స్తంత్ర మేను ప్రీతి నొనర్పం,గా ... భార. అశ్వ. 4. 267.

3. వేదన, తాపము.

కం. ఈలా మంచముఁ బట్టుక, చాలా జాలిం దపించె శతముఖుఁడు ... దశా. 7. 59.

మ. మరుజాలిం గుటి దప్పి శూర్పణఖ పల్మా టిట్లు నిర్లజ్జయై. చం.రా. 5. 39.

4. వాంఛ, కోరిక.

మత్తకోకిల. జాలి దక్కి మతాంతరాళ విశాల వేదుల యందు గో, నాలగొంది దపంబు సల్పు జనంబు తాల్మిలు దూలుఁ ద,ద్వాలికాకులసిస్తుల స్తనపాళికా మృగనాభి వా,తూలికాహతిఁ బక్వ శాల్మలితూలికా శకలాకృతిన్. పాండు. 5. 296.

5. భయము, భీతి.

సీ. జాలి నొందుచు నెత్తఁ జాలక వచ్చుచో ఘన కమండలువు లక్కడనె చిక్క. దశా. 1. 178., ఆం. భా. 1. 138.

జ: జాలిఁబడు, జాలిఁబెట్టు, జాలిఁబొందు, జాలి గుడుచు, జాలిగొను, జాలిమాలి.

జాలి సం. వి. ఈ. స్త్రీ. పటోలిక, పొట్ల (వృ. వి.).
న్. పుం. 1. కైవర్తుఁడు, జాలరివాఁడు (వై. ని.)
2. మాయకాఁడు.

జాలిఁబడు అ. క్రి. (జాలిన్ + పడు) 1. దుఃఖపడు, విచారపడు.

కం. మేల్లర్థింపను గీడును, జాలింబడి తొలఁగఁ ద్రోవ సరి తూష్ణీంభా, వాలంబి మనస్కుఁడనై, యాలంబుగఁ జేసి నడతు నయ్యిరుదెఱఁగున్. భార. శాం. 4. 53.

శా. వీరుం డై జనియించినప్పుడ రణోర్విన్ వైరులన్ దోర్బలో,దారత్వంబున గెల్వఁగా వలయు లేదా యొమ్ము గాయంబులన్, వీరస్వర్గముఁ గాంచఁగా వలయు నింతే కాక వేఱొండు లే, దారారెండును గాంచె నీతనయుఁ డేలా యింత జాలింబడన్, దశా. 4. 9., రాఘవ. 4. 160., భాగ. 10. ఉ. 73.

2. కష్టపడు, శ్రమపడు.

కం. ఆలోన యామికావళి. యాలోచన యెఱిఁగి మగని హాలికాశికచం, జాలిఁబడకుండఁ గావఁగ, శీలవతి కాంత కొంతచింత యొనర్చెన్. శుక. 2. 491.

కం. ... అధర్మకర్మంబున ని,ల్లేలా యీ సొగతులను, జాలిఁబఱచె దిట్టి వెందుఁ జనునే యనినన్. పరమ. 5. 63.

3. తాపమొందు.

కం. ఆ లీలావతి తంత్రీ,పాలుఁడు దినదినము మంద పాలై తిరుగన్, జాలిఁబడి మనసుఁ బట్టం, జాలక పర పురుష భోగసంగతిఁ గోరెన్. శుక. 2. 853.

4. వాంఛించు.

కం. కాలము సేరిన మనుజుఁడు, బాలిశచిత్తంబుతో నపథ్యములఁ గొనం, జాలిఁబడుఁ గాని తనకున్, మేలగు పథ్యములు గొనఁగ మెయికొనఁ డాత్మన్. భా. రా. అర. 2. 171.

కం. జాలిబఁడి విటుల వెదకఁగ, నేలంజెనె యిట్లు నిన్ను నిటు తగిలిన ని,ల్లాలితన మెల్లఁ బోయెనె, యేలా తరితీపుచేసి యిట్లుడికింపన్. భోజరా. 4. 156.

5. భయపడు.

గీ. నీ కటాక్షోర్మివాక్సుధానీకమునకు, జాలిఁబడి గాదె యివి యీ కుజాలిఁ బడియె. వసు. 3. 127.

కం. ఆ లోలాంగన తన దు,శ్శీలం బిది యెఱిఁగి పతికిఁ జెప్పఁగఁ బూనం, బోలు నని తలఁచి మిక్కిలి, జాలింబడి శాంతఁ బిలిచి సప్రియరీతిన్. శుక. 4. 102.

జాలిఁబెట్టు అ. క్రి. (జాలిన్ + పెట్టు) కష్టపెట్టు, శ్రమపెట్టు.

శా. పాపాత్ముండు మదాంధుఁ డా తులువ నీ పం పెట్లునుం జేయఁగా, నోపం దడ్డము సెప్ప రెవ్వరున్ను ఘనో|దేకమున్ గర్వము, గోపంబుం దన్నుఁ

ద్రిప్ప నాప్తజనులం గుందించుటం బోయిన, శ్లేపోనిత్తురు గాన నిన్నతఁడు జాలిం బెట్టెడుం జూడు మీ. భార. ఉద్యో. 3. 45.

ఉత్సాహము. శూలపాణి మమ్ముఁ గరుణఁ జూడు త్రిపుర దానవుల్, జాలిఁ బెట్టుచున్నవా రసహ్య విక్రమోద్ధతిన్. భీమ. 4. 112.

జాలిఁబొందు అ. క్రి. (జాలిన్ + పొందు) భయపడు.

శా. గోలాంగూలకులంబు లాకులపడెన్ ఘోషించె శార్దూలముల్, జాలింబొందె లులాయముల్ సుడిగొనెన్ సారంగముల్ ... తాలాంకావరజుండు మందరమహాధాత్రీధరం బెత్తినన్. హర. 6. 46.

జాలిక సం. వి. ఆ. స్త్రీ. 1. మేలుముసుఁగు, స్త్రీలు ముసుఁగు వైచుకొను వలవంటి నేఁతగల వస్త్రము. 2. ఇనుము. 3. జలగ. 4. విధవ. 5. సాలెపురుగు. 6. యోధుల యినుపకవచము. 7. జాలకము, పశులు మత్స్యములు లోనగువానిఁ బట్టుఊఁత మొదలగునది. 8. అగఁటి (వృ. వి.).

జాలికము సం. వి. అ. పుం. సాలెపురుగు.

జాలికుఁడు సం. విణ. (అ. ఈ. అ.) మోసగాఁడు, కపటము గలవాఁడు. వి. అ. పుం. 1. ఐంద్రజాలికుఁడు, జాలవిద్య నెఱిఁగినవాఁడు. 2. గ్రామజాలి, గ్రామ సమూహమున కధిపతి. 3. జాలరి. 4. బోయవాఁడు, పిట్టలు మొదలగువానిని బట్టువాఁడు.

జాలిగుడుచు – జాలిగొను. అ. క్రి. (జాలి + కుడుచు) దుఃఖపడు.

కం. ఊళలు వెట్టంగా డా,కాలన్ వడిఁదన్నుట యుభుగాలున నోరం, బాలు వెడల నా సరమయు. జాలిగుడిచి మంచుఁగొండ చక్కికిఁ బోవన్. వరాహ. 5. 63.

జాలిగొను – జాలిగుడుచు. అ. క్రి. (జాలి + కొను.) 1. దుఃఖపడు.

గీ. నాథ యీయింతిఁ జూచిన నామనంబు, జాలిగొనియెడు మీ పదాబ్జంబు లాన, వినఁదగుదు నేని తెల్పుము విశ్వమునను, మీ రెఱుంగని కార్య మేమియును లేదు. కవిరా. 3. 162.

గీ. వ్రాలి తెప్పిఱి నరపాలమౌళి బా న,సత్యభయశీలి గావున జాలిగొలుపు, నాలి నీలితనాన కౌనవఁగఁ జాలి, సోలి సుతుమాలిమికి నా గయాళిఁ జూచి. చం. రా. 4. 22.

2. భయపడు.

లయగ్రాహి. వ్రేలిరి మరుత్తు లెద జాలిగొని రాశ్వినులు కా లుడిగి రుద్రు లవలీలఁ బడి రార్తిన్. భాగ. 6. 385.

గీ. ఎవ్వఁడో యొక్కఁ డున్నవాఁ డిందు వాఁడు, నరుఁడు గాఁ డింధనాదికాహరణమునకు, వేళయును గాదు పొలగాలి వీచెఁ దెరువు, నెడ పనుచు జాలిగొని సంశయించువేళ. ఆము. 6. 18.

జాలిని సం. వి. ఈ. స్త్రీ. 1. చిత్రశాల, చిత్తరుబొమ్మలు మొ. వానిచే నలంకృతమైన గది. 2. కోశాతకి, బీఱ (వృ.వి.). 3. ప్రమేహరోగులకుఁ గలుగు పది విధముల పుండ్లలో నొకటి.

శ్లో. జాలినీ తీవ్రదాహా తు మాంసజాల సమావృతా (సుశ్రుతము.).

జాలిమాలి వి. (జాలి + మాలి) 1. వెఱపు, భయము.

కం. వాలవలద్వహ్నిశిఖా, మాలిక వీక్షించి జాలిమాలిన్ సీతా, నాళీకవదన పెదవులు, నాలుకతుదఁ దడుపుకొనఁగ నగి నగచరుఁడున్. రామా. 7. 3.

2. తాపము, వేదన.

ఉ. ... ము,వ్వంపుల కైదువుం దిగిచి వంపుచుఁ దావుల యంపసోన వర్షింపుచు జాలిమాలి గొనఁజేసె మరుం డమరీకదంబమున్. కవిరా. 3. 45.

జాలియ^{1} – జాలె^{1}. వి. జాలెడేగ, శ్యేనభేదము.

గీ. సాళువము గిడ్డు లగుడు వేసడము కురుజు, బాఁజు సెలకట్టె జాలియ బైరి యణుజు, నోరణంబును నాదిగాఁ బేరుపడిన, వేఁటడేగల గిఱికొన విడిచి కడిమి. హరిశ్చ. 2. 22.

జాలియ^{2} జాలియము, జాలెము, జాలె^{2}. వి. (సం. జాలకమ్. ప్రా. జాలఅం. క. జాళిగె. త. చాళిగై. మ. చాళిగ.) 1. జాలెసంచి.

ద్వి. పట్టుపుట్టంబులు బసిఁడి జాలియలు. ద్వి. పరమ. 7. 499.

2. బొంగరపు త్రాడు (శ. ర., చి. ని.).

3. యజ్ఞము చేయునపుడు సోమిదమ్మ తలపై

ను చుకొను వల.

సీ. ముఖలక్ష్మిభీతిఁ దమోవీథిఁ జొచ్చె నా జాలియ విరివేణి వ్రేలుచుండ. కు. సం. 2. 221.

గీ. దేవి శతరూప జాలియఁదీర్చె మౌళి, నీవు దీక్షిష్యమాణుండ విద్ధమహిమ, నధ్వరారంభ మింతొప్పునయ్యె దక్ష. కాశీ. 7. 57.

జాలియము – జాలియ². వి. వలవంటి నాణెముల సంచి ('జాలెసంచి' శ. ర.).

జాలీ వి. (సం. ఝల్లరి) గొడుగు మొదలగు వాని కొసను వ్రేలాడు కుచ్చు.

సీ. హొయలు గుజ్జరినేఁత హొంబట్టుబట్టెడ పఱపైన జాలీల పట్టు పఱపు. సారంగ. 3. 148.

సీ. చందువా ముత్యాలజాలీలు చికిలి క్రొమ్మించు టద్దము లెనమించు తగటు. రసిక. 1. 61.

(ఈ క్రింది ప్రయోగమున 'జాలి' అనియు కనఁబడుచున్నది.)

చం. ... అం,చగరులపాన్పు ముత్తియపు జాలి కురాళము...దోమతెర మంచముపై హరి నిండు వేడుకన్. ల. వి. 5. 107.

జాలు - జాలువు. వి. 1. ఏఱు, నది.

గీ. చుట్టువాలును నెవ్వ పోఁగొట్టునాలు, బిట్టు గ్రాలు పసిండి క్రొంబట్టు సేలు, మెట్ట జాలు మొగిల్ పస మెట్టఁజాలు, నట్టి డాలును గల జగజెట్టిఁ దలఁతు. అచ్చ. రా. బాల. 3.

ఉ. ... సా,బాలున నాలు కెంజడలపట్టినఁ దొన్కనలాడుచుండు పెన్, జాలు పిఱుఁద గబ్బి పొడచాఱలవన్నె మెకంబుతోలు డా,కాలను గండపెండెపు చొకాంపు డాలును గల్గు సామికిన్. చెన్న. 3. 38.

2. అల్ప ప్రవాహము; ప్రవాహము.

చం. జలనిధు లేడు నీకొలనిజాలవుఁ గా వది యేటి మాట యీ,జల మగు నేని మున్ జవియుఁ జాయయు వానికి నేల వేఱు గా,వలసె నెఱుఁగరే నెలవు వన్నువ నీ దని వాడు సేయు పే,రులివనఁ బెల్లునం జెలఁగుచుండు మదాళి విహంగ సంగముల్. కు. సం. 10. 192.

మ. అనినన్ జిత్తము జల్లనన్ సొరుగు నయ్యంభోజపత్రాక్షి లో,చనగోళంబులఁ జెమ్మలై చిలుపలై జాలై తరంగంబులై .... బాష్పాంబుఝరంబులుప్పతిలె ... మనుచ. 3 126.

సీ. జడలలోఁ దెలినీటి చదలేటిజాల్మాఁటి జానొంద వెలిబూది మేన నలఁది. నీలా. 1. 13., ఆం. భా. 1. 157.

జ: జాలుకొను, జాలువాఱు, జాలెత్తు.

జాలుకొ(గొ)ను, జాల్గొను అ. క్రి. (జాలు + కొను.)

1. ప్రవహించు; కాఱు, స్రవించు.

సీ. పరమ చిదాకాశ భాగేందు మండల స్రవదమృత రసంబు జాలుకొలిపి, నిరవధికానంద భరితమైన తలంపు ఫాలలోచనుమీఁదఁ గీలుకొలిపి. వరాహ. 10. 54.

చం. సతతము వాని తేనియలు జాలుకొనున్ బహు నిమ్నగాకృతిన్, వరాహ. 10. 150.

వ. ... మృణ్మయం బైన ఘటంబున జలంబులు జాలుకొను తెఱంగున దినదినంబునకు నాయువు క్షయం బై ... భాగ. 11. 109.

ఆ. ముఱిసి ముఱిసి రాలె మునివ్రేళ్లు నడుముక్క, చదుకఁబడియెఁ జీము జాలుకొనియెఁ, దనువుమీఁద ముసరె దొనదొన నీఁగలు, వేగిరించె పెద్ద రోగమునను. వరాహ. 9. 79.

సీ. వలపు చెంగల్వ బావులక్రేవ జాల్గొన్న చలువ గొజ్జఁగి నీటి జక్కరులును. అచ్చ. రా. బాల. 117.

2. వర్ధిల్లు.

కం. జాలుకొను పెంపుతోఁ దగ, నీలాగున దగవు నడిపి యింపు దలిర్పన్, లోలో నలరుచుఁ దన యు,ల్లాలిం గని శుక్రుఁ డనియె నర్మిలితోడన్. యయా. 4. 125.

3. ప్రసరించు, వ్యాపించు.

లయగ్రాహి. జాలుకొని మించు నెఱడాలు గల జాతి హరినీలముల నేలుకొనఁ జాలెడు భవత్క,ల్లోలములు భక్తజనలోలములు పావన కీలములు మోక్షపద మూలములు ... రాజ. చ. 3. 40.

ఉ. ఆతనియాలు డీలుపడవట్టి మనోజునివాలు వాలు కం,జాతము చాలు పూలుగల సంపఁగి కొమ్మలగీలు గ్రాలు ము,క్తాతతిడాలు మేలుకొను కల్వల తావల మేలు జాళువా, జోతుల జాలు

జాలుకొను చూపులఁ జూపఱ నేలు ప్రోలునన్. శుక. 2. 62.

సీ. మృగనాభి కర్పూరమిళిత చందనచర్చ నీల దేహంబున జాలుగొలిపి. చిత్రభా. 5. 12. (అలఁదు. అని భావము).

జాలువా (ల్వా) – జోళువా వి. బంగారు, సువర్ణము.

సీ. కఱకు దుండగపు రక్కసులఁ ద్రెంపఁగఁ జాలు జాలువా పిడివాలు వాలువాని ... గీ. విభుని నిను నబ్ధికన్యకావిభునిఁ గొలుతు. చంద్రా. 1. 87.

చం. పలుమఱు జాలువాసరిగె పయ్యెదకొంగు విదుర్ప ... దశా. 317.

మ. ...విదేహావల్లభుని జాల్వా పెద్దమోసాలఁ జం, గన దంతీంద్రుల డిగ్గి ... దశా 7. 258.

జాలువా(ల్వా)ఱు – జోలుకొను అ. క్రి (జాలు + పాఱు) 1. ప్రవహించు; కాఱు, స్రవించు.

సీ. కరుణారసమ్ము వొంగి తొరఁగెడు చాడ్పున శశి రేఖ నమృతంబు జాలువాఱ. భార. విరా. 1. 12.

సీ. ఎందుండు గురివెంద పందిళ్ల పూఁ దేనెజడి యిందుశిలలందు జాలువాఱు. మనుచ, 4. 78.

గీ. అనఁగ సప్తార్ణవములు మి న్నందికొనఁగఁ, జంద్రకాంతోపలంబులు జాలువాఱ, నసమశర సార్వభౌము ముత్యాల గొడుగు, విధుఁడు విశ్వంబు వెన్నెలవెల్లిఁ దేల్చె. భీమ. 2 42.

2. ప్రసరించు, వ్యాపించు.

సీ. మిళిత రాగాభోగ మృదుగల్లపాళిపై సమ్మదోద్రేకంబు జాలువాఱ. కావ్యా. 3. 39.

జాలువు – జోలు.

(ప్రవాహము)

(అగస్త్యుడు శ్రీరాముని) వ. ... తూర్ణంబుగఁ గరంబుల నెత్తి భక్తితోఁ గౌఁగిలించి యమ్మహామహు సందర్శనాహ్లాదంబున జాలువు లగు బాష్పజలంబులం దడియుచుఁ బ్రహృష్ట మానసుండై ... అధ్యా. అర. 74 పా. (శ. ర. పా. జాలువ అపముద్రి.).

జాలె¹ – జోలియ¹ వి. ఒక జాతి డేగ, శ్యేన భేదము.

గీ. మృగయు లంతటఁ దెచ్చిరి లగుడు గిడ్డు, జాలె జలకట్టె కణుజు వేసడము బైరి, కురజు వారిణ యను డేగకోలము సాళు, వములఁ బిలుపుకు వేఁటకు వచ్చువాని. పి. శకుం. 1. 110.

సీ. తను నేలుదొర చిత్తమున మెచ్చఁ దీతువుఁ జని పట్టె బిట్టెక్క జాలెడేగ. మనుచ. 4. 55.

ద్వి. జాలెడేగల మంచి జావడంబులను సాళువంబుల మంచి జలకట్టియలను. ద్వి. హరిశ్చ. పూ. 626.

సీ. సాళ్వము జాలె వేసడము డేగ లగుడు బైరి కణరసంబు నోరణంబు, జలకట్టె గిద్దు చెంచడ మన శ్యేన భేదములు ... ఆం. భా. 2. 90.

జాలె² – జాలియ² వి. 1. వలవంటి నాణెములుంచు సంచి.

గీ. ... టంక, సాలవాటులు నించి యాస్థానిఁ గట్టఁ, గాలసర్పముగతి వ్రేలుజాలెఁ జూచి. ఆము. 2. 85.

కం. జాలెలఁ బట్టింపుము పది, వేలు నయిదువేలు రెండువేలు నరయ సొ, న్నాలరి కుంతలునకు ... పనుపన్. జై. భా. 8. 54.

కం. ధనముల జాలెలు రతనపుఁ, బని తగు నొక వరుససొమ్ముఁ బనిచిన గణరా, ధున కీవచ్చుఁ గదా యని, యని కోమటి కొమిరెవాని నప్పనఁ గొనుచున్. శుక. 2. 216.

2 బొంగరపు త్రాడు.

చం. కనకనగంబు బొమ్మరము గా భుజగేంద్రుఁడు జాలె గా నమర్చిన గిరిపుత్రి గాంచి ... విక్ర. 1. 2.

సీ. రహిఁ గూఁత లిడ బొంగరపు జాలెకై త్రొక్కి పెఱుకుదురు మృగేంద్ర భీమనటులు. చమ. 3. 109.

సీ. కీల్బొమ్మరము జాలె గిఱ్ఱునఁ ద్రిమ్మరు తెఱఁగున వేడెపుతిరుపు గట్టి. ప్రబంధ. 109.

జ: జాలెత్రాడు.

జాలెత్తు – జోలుకొను. అ. క్రి. (జాలు + ఎత్తు) జాలువాఱు. ప్రవహించు.

గీ అంతిపురమున కరుగుచో నింతి తిరిగి, యోరగాఁ జూచినపుడు శృంగార రస మ,పారముగ నుబ్బ జాలెత్తె నొర దాని, చలమనోహర లోచనాంచలము చెలమ. విజ. వి. 3. 11.

జోలెత్రాడు వి. (√జోలె²) జెట్టి యొక్క యుపకరణ విశేషము.

గీ. సుదతి యొడ్డాణమే దట్టిచుట్టు గాఁగ, రాల యుంగరములు జాలెత్రాడు గాఁగ, మంచి యరగండవొడి మేనిమట్టి గాఁగఁ, జిత్తజు భుజాభుజికి జగజెట్టిఁ బోలె. పాంచా. 5. 8. (శ. ర. పా.).

ఝాలెము – ఝాలియ². వి. వలవంటి నాణెములసంచి.

గీ. తాను నిల్లాలుఁగొమ్మయుఁ దనయయుగము మొలల దీనారముల జాలెములు వహించి, సాతుఁ గూడి చనంగఁ దస్కరులు దాఁకి, నలుగురం బట్టి ధన మెల్ల నొలిచికొండ్రు. కాశీ. 7. 250.

గీ. గుడిగుడీ ధూమపాన విఘూర్ణమాన, చకితదృగపాంగు హైదరుజంగుఁ గాంచి, నజరుగుజరాను పఱచె సొన్నాకడాని, జాలె మాతఁడు కూర్చి నిషాతు చేసి. రంగా. 2. 85.

జాల్మకుఁడు సం. విణ. (అ. ల్మికా. అ.) – జాల్ముఁడు.

జాల్ముఁడు సం. విణ. (అ. ఆ. అ) 1. పామరుఁడు. 2. క్రూరుఁడు. 3. ఏ పనినేని చక్కఁగా నాలోచింపక చేయుఁవాడు, అనమీక్ష్యకారి.

ఝాళించు – ఝాడించు. స. క్రి. జళిపించు, ఆడించు; విదుల్చు, దులుపు.

సీ. హనుమదాకృతులు వ్రాసిన కంచుటరిగలు జాళించు రవళిచే డాలు మించ. వైజ. 4. ‾8.

సీ. వాలుఁగన్నుల డాలు వలరాజు కెంగేలివాలు జాళించిన లీల నడర. ఘటికా. 2. 97.

వ. ... ఒడలు జాళించి తూలించినఁ జాలించక ముంచుకొని ముందరం బిరిందివంకను వలపలం దాపలం బోనీక పొదివిన నుఱికి పిడికిటం బొడిచియు ... రామా. 8. 45.

ఝాళియ(ళె) - ఝాళెము.

(మండలభ్రమణము, గుండ్రముగా తిరుగుట)

ద్వి. పొరిఁబోరి నంకుశంబున నియమించి, కరి జాళె సేయింపఁ గడఁగెడువాఁడు. రం. రా. యు. 385 పొ. 28 పం.

ఝాళియము - ఝాళెము.

ఝాళీలు వి. ఖ. వస్త్రభేదము.

సీ. జాళీలు చెఱఁగులు సామంతవిధులును గావులు దసిలీలు ఖండసరులు. ధనా. . 38.

ఝాళువా, ఝాళ్వా – ఝాలువా. వి. బంగారము; అపరంజి, శుద్ధమగు బంగారము.

సీ. జాళువాసొమ్ములు సరిగెదువ్వలువలు హైమమాణిక్య సింహాసనములు. ఉ. రా. 5. 267.

మ. వలకేల్ గ్రుచ్చి కవుంగిలించి జిగిజాళ్వాచెల్వపున్ ముద్దుచెక్కిలి ముద్దాడుచు మిక్కుటంపుఁదమిసొక్కెం గాంత కన్మోడ్పునన్ ... దశా. 3. 77.

సీ. గిలుకు మెట్టెలడాలు చలువ కుచ్చెలపై జాళువా బంగారు సరిగఁ గూర్పు. దశా. 2. 352.

మ. అతఁడానందముఁ జెంది నన్నుఁ గని యన్నా జాళువా పైఁడికిన్, గృతవర్ణాంచిత రత్న మబ్బినటు లయ్యెన్ నీవు వాక్ప్రౌఢిమన్, గృతి సేయంగఁ దొడంగు రామకథకున్ గృష్ణుండు రాజౌట .... ఉ. రా. 1. 25.

సీ. ... అతిశుద్ధ చామీకరాఖ్యలు చనుఁగడాని, మేలిమి యపరంజి జాళువా కుందనం బుదిరి నా .... ఆం. భా. 2. 279.

జ : జాళువాకంటి తొలివేల్పు, జాళువాకంటి రేద్రిమ్మరి, జాళువాగుబ్బలి, జాళువాపఱపయ్య, జాళువాబొమ్మ, జాళువా వింటివాఁడు, జాళ్వా కొండ, జాళ్వా పీఁట.

ఝాళువాకంటి తొలివేల్పు వి. (√ ఝాళువా) హిరణ్యాక్షుఁడు.

గీ. జాళువాకంటి తొలివేల్పు నేలయెల్లఁ, గొంచు విసదారికెంకి కేతెంచుచున్నఁ, బూని తొల్పం దిగున్నవై వానిఁ జీఱి, కోఱకొన మన్ను దాల్పవే కోరి నీవు. అచ్చ. రా. బాల. 153.

ఝాళువాకంటి రేద్రిమ్మరి – ఝాళువాకంటి తొలివేల్పు. వి. (√ ఝాళువా) హిరణ్యాక్షుఁడు.

దండకము ... నేల యెల్లం దగం గొంచుఁ బెంజిల్వరా కెంకిం బాఱు నా జాళువాకంటి రేద్రిమ్మరిన్ జన్నపుంబందివై క్రుమ్మవా ... నీలా. 2. 41.

ఝాళువాగుబ్బలి వి. (√ ఝాళువా) మేరువు, బంగారు కొండ.

సీ. నెత్తంపు రతనాల నిగ్గులగ్గలికల జాళువా గుబ్బలిఁ బోలుదాని. ఘటికా. 2. 228.

జాళువాపఱపయ్య వి. (జాళువా + పఱపు + అయ్య.) హిరణ్యకశిపుఁడు.

సీ. జాళువాపఱపయ్యఁ జంపి యాపట్టికి మేలిచ్చు సామేని మెకము నొకటి. ప్రబంధ. 163.

జాళువాబొమ్మ వి. (√ జాళువా) బంగారపు బొమ్మ

గీ. ఎమ్మెగల దిది జాళువాఁబొమ్మ యేమొ. ఉ. రా. 4. 189.

గీ. కమ్మవిల్కాని చేతి పూఁగొమ్మ ముద్దు, గుమ్మ నిద్దంపు జాళువాబొమ్మ .... నీలా. 2. 32.

జాళువా వింటివాఁడు వి. (జాళువా + విల్లు + వాఁడు) మేరుధన్వుఁడు, శివుఁడు.

మాలిని. జగముల యెకిమీఁడా జాళువా వింటి వాఁడా. అచ్చ. రా. కిష్కిం. 109.

జాళెము వి. 1. అశ్వగతి విశేషము, రేచితము.

సీ. ... పేరెము వేడెము జాళెము బవిరి నా రేచితంబు విలసిల్లు. ఆం. భా. 2. 198. (ప్రాఁత ప్రతి. పా.).

2. మండల భ్రమణము, గుండ్రముగాఁ దిరుగుట.

వ. ... అపసవ్యగతిన్ జాళెంబున హయంబుఁ బో నిచ్చుచు ... మనుచ. 4. 115.

జాళెములు ద్రిప్పు – గిరగిరఁ ద్రిప్పు.

సీ.... గద యమర్చి, తెగువ జాళెంబులు ద్రిప్పుచుఁ బఱతెంచి గాండీవి తేరి యుగ్యములఁ జంపి. జై. భా. 5. 74.

మహాస్రగ్ధర. జ్వలన జ్వాలాభ జిహ్వాంచలుఁ డగుచు గదన్ జాళెముల్ ద్రిప్పుకొంచున్ మనుచ. 4.95.

జాళ్వాకొండ – జాళువా గుబ్బలి (√ జాళువా).

మ. హారికిం బట్టపుముద్దు పట్టి వగు మీకా యిట్టి యుద్యోగ మి,ల్వరుసన్ నెమ్మది నుంచఁగా వలదె జాళ్వాకొండపై పల్లెకున్, దొర యంతే కద వజ్రి వాఁడొక ప్రభుండుం బోలె మిమ్మంపెఁ బో. చంద్రా. 3. 55.

జాళ్వాపీఁట వి. (√ జాళ్వా) సువర్ణపీఠము, బంగారు పీఁట.

మ. కిరిధారేయుని కోఱ హింఖచిత క్రీడాద్రి ముస్నీరు చ,ల్వ ఁహిం బాయని చీర మేరుగిరి జాళ్వాపీఁట మిన్నేలు బి,త్తఁపున్ హారము గాఁజెలంగు ధర ... చం. రా. 3. 50.

జావంకము వి. జయాంకము.

కం. వేవిన యంతన నలువురు, జావంకంబులును బోలె సైన్యము హా హా, రావములతోడ జూడగ, దీవన వడయంగఁ దూర్పు తెల తెలవాఱెన్. ఉ. హరి. 3. 84.

జావ వి. (సం. స్రావః. ప్రా. సావో.) గంజి; నూకలు లోనగువానితో పలుచగా కాఁచిన యాహార పదార్థము.

సీ. నిస్రావసంజ్ఞ యై నెగడు జావ యనంగ ... ఆం. భా. 2. 250.

సీ. బహుఘాతుకుఁడు పెట్టు పాయసాన్నముకంటె సద్వర్తనుఁడు పోయు జావ మేలు. రామలింగ. 3.

జావడము^{1} వి. పిఱికితనము, అధైర్యము. (తాలిమి లేమి చి. ని.).

ఉ. కేవలయోధవే పరుల కిల్బిషముల్ దలపోయ కిమ్మెయిన్, జావడ మైనఁ జూచి యిది చందము గాదని యంటిఁ గాక. భార. ఉద్యో. 3. 61.

జావడము^{2} – జోవళము. వి. గుఱ్ఱపుతట్టు, అశ్వవిశేషము.

వ. ... పిలుకువాటు గోడిగల జావడంబులకుం బుట్టి... బెదరు కొదమ తట్టువగుంపు... ఆము. 4.85.

కం. లావు గలయట్టి గుఱ్ఱపు, జావడములమీఁద మాత్రసంచులు దూలన్. ఆము. 2.96.

జ: జావడి.

జావడము^{3} వి. శ్యేనభేదము.

ద్వి. జాలెడేగల మంచి జావడంబులను, సాళువంబుల మంచి జలకట్టియలను. ద్వి. హరిశ్చ. పూ. 625.

జావడి వి. (జావడము^{2} + ఇ^{3}) చాకలవాఁడు.

ద్వి. పరునింటనుండి యెప్పటియును నింటి, కరుగుదెంచిన యింతి నలుగక యేల, నే వెఱ్ఱిరాముఁడనే యని యొక్క, జావడి యను మాట చారులు చెప్ప. ద్వి. భాగ. 9 స్కం. (శ. ర.).

జావన్యము సం. వి. అ. న. వేగము, వడి.

జావళము – జోవడము^{2} వి. గుఱ్ఱపుతట్టు, అశ్వవిశేషము (శ. ర.).

జావళి – జావళీ వి. గీత విశేషము. (శ. ర.).

జావళీ – జావళి.

(వ్యవ.) జావళీలు పాడుచున్నారు.

జావాహిరి – **జవాహిరి** వి. (హిం. జవాహిర్) రత్నపు సొమ్ము (శ. ర.).

జాషకము సం. – జాయకము (కల్ప.).

జాహకము సం. వి. అ. పుం. 1. మార్జాలము, పిల్లి. 2. ఖట్వ, మంచము. 3. కారుండిక, జలగ. 4. నల్లతొండ, కన్నములో నుండు నొక జంతువు. (రా. ని.).

శ్లో. జాహకాహి శశ క్రోడ గోధానాం కీర్తనం శుభమ్ బృహత్సంహిత. 85 అధ్యా.

జాహ్నవి సం. వి. ఈ. స్త్రీ. మిన్నేఱు, గంగ.

జి

జి – జీ.

మ ... ఆ రాయలవారితోఁ బలికె నయ్యప్పాజి ... కృష్ణ 2. 90.

జింక వి. (క. జింకె) 1. ఒక జాతి లేడి, న్యంకువు.

గీ. ... మృగ మొప్పు గిట్టి యన గ మృగియు, వెలఁగుచుండును లేడి నా జింక యనఁగ, న్యంకు నామంబు దగు .. ఆం. భా. 2. 84.

2. మృగము, లేడి.

సీ. సింహ ముబారిఁ జొచ్చిన గజంబులభంగిఁ బులి కగ్గమైన జింకల విధమున. భార. కర్ణ. 2. 23.

ను. ... తాటకేయ పటుభుకూ్రటాకృతిం జింకతో, లున నాచ్ఛన్నుఁడవై ... ఆము. 3. 29.

శా. ... నా, జింకల్ భుక్తి గొనంగ నేమిటికిరా చేచిట్ట ప్రమోయించి యా,తంకంబున్ ఘటియించితి ... హర. 1. 4. ('నా చింకల్' అని పరుపాదిగా వేటూరివారి పాఠము చి ని. లో పరపాదిగా పదము గలదు. కాని దానికి ఉదాహరణము మాత్ర మీయఁబడలేదు).

ఱ: జింక తలచుక్క, జింక తాలుపరి, జింక తాలుపు జింక పొక్కిలి, జింకమావు దేవర, జింకరవుతు, జింకవార్వపు జోదు, జింక వార్వపు వజీరుఁడు.

జింకతలచుక్క వి. (√ జింక) మృగశీర్ష నక్షత్రము. (శ. ర.).

జింకతాలుపరి వి. (√ జింక) మృగధరుఁడు - 1. చంద్రుఁడు. 2. శివుఁడు.

సీ. జింక తాలుపరియు జింక తాలుపరియు మఱఁదియు ననుఁగు నై యొఱవుఁ జూప. అచ్చ. రా. బాల. 3. (రెండర్థములకు నిదియే యుదాహరణము.).

జింకతాలుపు (ల్పు) వి. (జింక + తాలుపు) - మృగధరుఁడు - 1. చంద్రుడు.

ఆ. ... నీకు, వంక గల్గదొంటు జింకతాల్పు. నీలా. 3. 21.

2. శివుఁడు.

రగడ. చిలువరాయఁడు ప్రొద్దుచూలియు జింక తాల్పును వేల్పుపెద్దయు. అచ్చ. రా. యు. 64.

జింకపొక్కిలి వి. (√ జింక) మృగనాభి, కస్తూరి.

గీ. ఓలిఁ దగుచోట్ల వారిఁ గూర్చుండఁబెట్టి, తమ్ములమ్ములు మంచిగంధములు జింక, పొక్కిలియుఁ గప్పురము గందవొడి మొదలగు, మంచి సరకులచే నామతించి యంత. అచ్చ. రా. బాల. 167.

జింకమావుదేవర వి. (జింక + మావు + దేవర) - మృగము అశ్వముగాఁ గలవాఁడు-పృషదశ్వుఁడు, వాయువు.

కం. పిల్లారిజియ్యతేజునఁ, దెల్లంబుగ జింకమావు దేవర కతనన్, బెల్లడరారఁగఁ బుట్టిన, బల్లిదుఁడవు నీకు గడ్డుపనులుం గలవే, అచ్చ. రా. కిష్కిం. 93.

జింకరవుతు వి. (జింక + రవుతు) మృగవాహనుఁడు, వాయువు. (శ. ర.).

జింవార్వపు జోదు వి. (జింక + వార్వము + జోదు) వాయువు.

ఆ. వైచుటయును జింకవార్వపుజోదు బిడ్డండు వెడియును గడంగి వాని, తేరు గడుపువాఁడు దేరును గుఱ్ఱముల్, చదియ నొక్క పెద్దచట్టు వయిచె. అచ్చ. రా. యు. 174.

జింకవార్వపు వజీరుఁడు వి. (జింక + వార్వము + వజీరుడు) పృషదశ్వుఁడు, వాయువు.

గీ. అపుడు రాచూలి జింకవార్వపు వజీరు, గారవపుఁ

బట్టి నొయ్యనఁ జేరఁ బిలిచి, వ్రేలియుంగరమొసఁగి కూరిమి దలిర్ప, నవ్వులంతిని జూచి యిట్లనుచుఁ బలికె. అచ్చ. రా. కిష్కిం. 79.

జింగి సం. వి. ఈ. స్త్రీ. మంజిష్ఠ, మంజిటి (వృ. వి.).

జింజిరి వి. (హిం. జింజీర్) గొలుసు (చి. ని, శ. ర.).

జిక్కుతురక వి. పక్షి విశేషము.

సీ. గున్నంగి కనకాక్షి గుడిసె బయ్యక పుల్ల జీలువు బెగ్గురు జిక్కుతురక. హంస. 3. 12.

జిగుట వి. (క. జిగటు, జిగచె) బందన, బంక.

ఉదా. జిగటవిరేచనములు, మునఁగజిగట, మొ.

విశే. స్నిగ్ధము, నున్ననిది.

గీ. చిక్కన మిసిమి మిహి జిడ్డు జిగురు జిగట, నునుపు నున్నన నిద్దము నున్నని దన, స్నిగ్ధనామంబు చెలఁగును జిత్స్వరూప. ఆం. భా. 2. 252.

జిగమిష సం. వి. అ. స్త్రీ. పోవ నిచ్ఛ.

జిగమిషువు సం. విశే. (ఉ) పోవ నిచ్ఛ గలవాఁడు.

జిగి వి. 1. కాంతి, ప్రకాశము, శోభ; సుషమ, అధిక కాంతి.

సీ. అపఘాంబుజంబుల యంతర్దళంబుల తళతళ యను జిగి దళముకొల్పి. భార. ఉద్యో. 2. 114.

సీ. ... తగు సుషమాభిధ జిగి యనంగ. ఆం. భా. 1. 80.

కం. మగవానిని మగవాడును, మగువను మగువయును వలచు మఱి యేమన నన్న గంపు రాజకుమారుల, జిగిబిగి సోయగము చెలుల సింగారమ్మున్. విజ. వి. 1. 12.

2. కాంతి యను కావ్యగుణము.

చం. తెలుఁగునఁ జెప్ప నేర్చిన సుధీజను లెల్ల సెబాసు ధూర్జటీ, భళి యనఁ దళుక్కు గుల్కువగఁ బాటిలు తేట మెఱుంగు మాటలన్, మెఱుకువ గాంచు బెళుక్కుజిగి మించు ప్రబంధతతుల్ ఘటింతువౌ. ఇందు. 1. 34.

జ: జిగిదేఱు.

జిగిదేఱు అ. క్రి. (జిగి + తేఱు) కాంతి కలుగు.

సీ. జిగిదేఱు నెసకంపుఁ జిగురు చెక్కున నీడ గానరానవతంసకం బొనర్చ. హరి. ఉ. 4. 250.

జిగిని వి. (హిం జిగ్ని) స్త్రీ కంఠాభరణ విశేషము.

జిగిలి విశే. చిక్కనైనది. (శ. ర.).

జిగీష సం. వి. అ. స్త్రీ. 1. గెలువ నిచ్ఛ. 2. ప్రయత్నము. 3. ప్రకర్షము, అతిశయము. (మే. ని.).

జిగీషువు సం. విశే. (ఉ) గెలువ నిచ్ఛ గలవాఁడు.

జిగురు వి. 1. బంక. నిర్యాసము.

ఉదా: తుమ్మజిగురు, మొ.

2. పక్షులు బట్టుకొనుటకై గడచివరను గాని దారమునఁ గాని రాచిన బందన.

చం. జిగురునఁబడ్డ రాచిలుక చెల్వున సంపెఁగపువ్వుఁ దావికిన్, దగిలినమిండతుమ్మెద విధంబున ... కాశ. 4, 29.

సీ. జిగురంటినటుల వెన్ దగిలి పోనీక యీ సింగాణి మనుఁబోతుఁ జెండి వైచు. సారంగ. 1. 92.

విశే. స్నిగ్ధము, నునుపు.

గీ. ... జిగురు జిగట, నునుపు నున్నన నిద్దము నున్నని దన, స్నిగ్ధనామంబు ... ఆం. భా. 2. 252.

జిగురుటంబలి – జిగురుగా నుండునట్లు చింతగింజలు మొ. వానితో అంబలివలె చిక్కఁగా కాఁచిన పదార్థము.

సీ. జిగురుటంబలి వేఁడి దిగుపాఱ జాఱఁగాఁ గుండలకొలఁదిగాఁ గ్రుమ్మరించి. రంగా. 3. 98.

జ: జిగురుఁ గండె, జిగురుకొను, జిగురుగడ, జిగుర్కొట.

జిగురుఁగండె, జిగుర్గండె వి. (జిగురు + కండె) పక్షులను బట్టుకొనుట కుపయోగించు వేఁట సాధనములలో నొకటి.

కం. వల లురులు జిగురుఁగండెలుఁ, జలిదియుఁ జిక్కంబు ధనువు శరములు గొనుచున్. భాగ. 7. 57.

ఆ. ఉరులు జిగురుఁగండె తెరలును బోనులు, వాఱు వాఱెనలును వసులు గసులు .... ఆదిగాఁగఁ దెచ్చి రాటవికులు. పి. శకుం. 1. 116.

సీ. చదువు పద్యమునఁ దా సంఘటించిన శంక కవికోటులకు జిగుర్గండె గాఁగ. బహు. 1. 59, (జిగురుఁగండెవలె తగులుకొని విప్పుకొనుటకు శక్యము కానిది అని భావము).

జిగురుకొను అ. క్రి. (జిగురు + కొను) బందన గొను; అంటుకొను.

గీ. జిగురుకొన్నరజస్ఫూర్తిఁ జెఱఁగుమాసి, జలద కుంభోదకంబున జలకమాడి, మలయజాచ్ఛ పయోధర మండల లగు, దిగ్వధువులందు శుచిఁ బ్రవర్తించె నినుఁడు. కాశీ. 3. 21.

జిగురుగడ వి. (జిగురు + గడ) పక్షులను బొడుచుట కుపయోగించు వేఁట సాధనములలో నొకటి, చివర జిగురు రాచిన గడ.

సీ. పొంచి వెన్నుం డెక్కు పులుఁగురాయని నైన నిడుపు జిగురుఁగడఁ బొడువగలము. వరాహ. 4. 75.

గీ. అంటుకొనె నధ్వరాశ్వ మగ్గుంటితోడ, జిగురుగడ దాఁకి విహగంబు దగిలినట్లు. జై. భా. 4.78.

జిగుర్మీ(రుమీ)టు వి. (జిగురు + మీట) వేఁట సాధనములలో నొకటి. జిగురు రాచిన మీట.

మ. ... ఎద్దుల్ పోఁగులున్ బోటుకో,లలు జాలంబులు గంటలున్ దివెలు గాలంబుల్ జిగుర్మీటలున్. ప్రబంధ; 190.

జిఘత్స సం. వి. ఆ. స్త్రీ. 1. తినుట కిచ్ఛ. 2. క్షుత్తు, ఆఁకలి.

జిఘత్సువు సం. విణ. (ఉ.) తిన నిచ్ఛ గలవాఁడు. 2. క్షుధితుఁడు, ఆఁకలిగొన్నవాఁడు.

జిఘాంస సం. వి. ఆ. స్త్రీ. చంప నిచ్ఛ.

జిఘాంసకుఁడు సం. విణ. (అ. సికా. అ.) చంప నిచ్ఛగలవాఁడు.

జిఘాంసువు సం. విణ. (ఉ.) చంప నిచ్ఛగలవాఁడు.
వి. ఉ. పుం. శత్రువు.

జిఘృక్ష సం. వి. ఆ. స్త్రీ. గ్రహింప నిచ్ఛ.

జిఘృక్షువు సం. విణ. (ఉ.) గ్రహింప నిచ్ఛ గలవాఁడు.

జిఘ్రుఁడు సం. విణ. (అ.అ.అ.) 1. మూర్కొను వాఁడు, 2. సవపట్టువాఁడు, జాడ కనుఁగొను వాఁడు.

శ్లో. స్వామీ నిశ్శ్వసితే ప్యసూయతి మనోజిఘ్రు స్సపత్నీజన, శ్శ్వశ్రూరింగితదైవతం ... సా. ద. 3. 109.

జిజ్ఞాస సం. వి. ఆ. స్త్రీ. 1. తెలియ నిచ్ఛ. 2. పరిశీలనము, తెలియుటకైన విచారణ.

జిజ్ఞాసితము సం. విణ (అ. ఆ. అ.) తెలియ నిచ్ఛింపఁబడినది.

జిజ్ఞాసువు సం. విణ. (ఉ.) తెలియ నిచ్ఛ గలవాఁడు.

జిట్ట^1 వి. 1. వెదురు యొక్క యెన్ను.

సీ. సిద్ధులు వెదురుబల్జిట్టలఁ గొలుచుకై చీకాకు పడఁజేయు నేకలములు. పార్వ. 2. 70. (చిట్టెల. ముద్రి.)

చం. ... తదగ్రధాన్యముల్, సెలవుల ఫేన ముట్టిపడ జిట్టలతోడనె చప్పరించు న,ప్పొలమువరాహపోతములు ... మనుచ. 4. 18.

2. (పట్టు) కోశము, కాయ.

గీ. పికిలిపిట్టలు డేగలు బెట్టుడుతలు, పట్టుజిట్టలు .... శుక. 1. 157. (పట్టుజిట్ట—పట్టుకాయ).

జిట్ట^2 వి. 1. పక్షివిశేషము (దీని భేదములు: ఎఱ్ఱకాలి జిట్ట, పంది జిట్ట, బొఱ్ఱజిట్ట, లిక్కు జిట్ట, లొట్ట కన్ను జిట్ట, వెదురుకంప జిట్ట, పెద్దకంప జిట్ట. చిన్నకంప జిట్ట, ఉయ్యాల జిట్ట, చీకు జిట్ట, పెద్ద యూలి జిట్ట, మునఁగ జిట్ట, గుఱ్ఱపుమారి జిట్ట, వడంబాల జిట్ట. బ్రౌ.).

సీ. జీలువు జీనువ జిట్ట చింద వెలిచె గుండఁగి కొన కొనఁగోడి పికిలి. సుద. 3.194. (గుడ్డంగి. ముద్రి.).

గీ. పికిలి పాల కూఁకటికువ్వో జెళవ జిట్ట, కక్కెర వెలిచె గొంగడి కన్నెలేడి. ప్రబంధ. 234.

జిట్ట^3 వి. 1. చాఱ, రేఖ.

సీ భిత్తి భాగమునఁ గ్రొన్నెత్తురు జిట్టలు చూరుల మాంసంపుఁదోరణములు. వైజ. 4. 80.

2. బట్ట నేయునపుడు నేఁతగాఁడు గుఱుతునకై అంచునవేయు పలురంగుల నూలినేఁత.

జిట్ట^4 వి. జేన (శ. ర.).

జిట్టుంగి వి. కాటుక పిట్ట (బ్రౌ.).

జిట్టువ వి. పక్షి విశేషము.

సీ. జిట్టువ మునుగపూజిట్టువ గిజిగాఁడు వల్లడ పొడిపిట్ట వంగపండు. ఆ. ... ఆదియైన పక్షు లతఁడు దీర్చు. హంస. 3. 12.

జిడికిరింత వి. మోసపు మాట.
ద్వి. గడుసరి మనసులు గరఁగించివుచ్చి, జిడికిరింతలు గట్టి చెవి యానకున్న. ద్వి. హరిశ్చ.ఉ. 620 పం. (శ.ర.పా. 'చిడిగిరింత.' బ్రౌ. పా.).

జిడుగు – గిడుగు.
గీ. వర్షవారణనామమై వఱలు గిడుగు, జిడుగనఁగ .... ఆం. భా. 2.193. (ప్రాఁత ప్రతిపా.).
కం. జిడుగు గిడు గనెడు పేరుల, నడరును భువి వర్ష వారకాఖ్యలు శర్వా, ఆంధ్రపదాకరము. పరికర వర్గము. 61.

జిడ్కడలి – జిడ్డుకడలి వి. (జిడ్డు + కడలి).
ఉ. ... అత్యున్నతిఁ గన్న జిడ్కడలి నుత్థితమై వెలిదీవి చెన్నగున్. పాండు. 3.151. (శ.ర.పా. 'పెన్గడలి' ముద్రి.).

జిడ్డి వి. మోటుగుడ్డ.
ఉ. ... పెండ్లికూఁతు రత్యాయత వైభవస్ఫురణ నంతిపురంబున కేఁగుదెంచెఁ బై, డాయఁగ జిడ్డి వైచిన కడాని మెఱుంగు పసిండిపాలకిన్. నైష. 7.115. (చి.ని., బ్రౌ., వేదం పా.).
విణ. మోటయినది (శ. ర.).

జిడ్డు వి. (క. జిడ్డు) 1. నేయి లోనగువానియందలి మెఱుఁగు.
గీ. ముదమునను గడ్పునకుఁ బెట్టి మూఁతిజిడ్డు, మోమునను మేనఁ జమిరి ... హరి. పూ. 5.194.
గీ. జిడ్డు నాలుక జలము రాజీవదళము, నడుసుఁ గుమ్మరిపురువు దేహంబు గ్రచ్చకాయ బూడిద పాఁయని కరణి విటులఁ, గలసియుఁ గలియకుండంగవలయు లలన. కాశీ. 4.28.
గీ. చిలుప చిలుపని నేతులజిడ్డు దేఱు, నేమి చెప్పుదుఁ గ్రొవ్విన యేకలములు. మనుచ. 4.17., రా. వి. 1. 37.
2. జిగురు, బందన.
చం. అనఘు డతండు నిత్యము నహర్ముఖకృత్యము లాచరించి పావనమతి జిడ్డులేక కయివ్రాలక వాడక తావివోక పచ్చని పసిమొగ్గ గాక కడసారిని మేలిమి నేర్పఱించి గ్రక్కునఁ బరువంపుఁగ్రొవ్విరులఁ గోయుచు వంశపుటీతలంబునన్. విప్ర. 2. 29.
3. వృక్ష విశేషము.
సీ. జమ్మి బలును గార చంద్ర పరికి ... లొద్దుగ జిడ్డు ... హంస. 4.9.
విణ. జిడ్డు కలది.
ఉ. ... పణమద మంగముఁ జేర్పుట తక్క రోయు జిడ్డంచు జవాది .... ఆము 1. 61.
2. స్నిగ్ధము, నున్ననిది.
గీ. ... జిడ్డు జిగురు జిగట. నునుపు నున్నన నిద్దము నున్నని దన, స్నిగ్ధనామంబు చెలఁగును జితస్వరూప. ఆం. భా. 2.256.
జ: జిడ్కడలి, జిడ్డుకడలి. జిడ్డుకొను, జిడ్డునీర్వామి, జిడ్డువెంపలి.

జిడ్డుక(గ)డలి – జిడ్కడలి వి. (జిడ్డు+కడలి) క్షీర సాగరము.
కం. జిడ్డుగడలిదొరయల్లుం, డొడ్డుకొనం దొడఁగెఁ గేలియొడ్డున్నవలా.నిడ్డ తెలినిగ్గుటిడ్డెన, వడ్డనకు న్దొడ్డలడ్డువాల్ వంచుటకున్. బహు. 4.31. (చి.ని.పా.).
సీ. ఈసి కడంకతో ఔల్లుదీవియు జిడ్డుకడలియుఁ గడచి రొక్కపుటొడయని, కడఁ జని ... అచ్చ. రా. యు. 403.

జిడ్డుకొను అ. క్రి. (జిడ్డు + కొను) జిడ్డుకలదియగు
కం. కాయద్యుతి జిడ్డుకొనఁగ, నాయీఁగల మొత్త మాశ్రితాఖిలదిశమై, యాయెడఁ దైలతటాక, న్యాయం బొనరించె జలధరాధ్వంబునకున్. పాండు. 4.253.

జిడ్డునీర్వామి వి. (జిడ్డు + నీరు + వామి) పాల కడలి, క్షీరసముద్రము.
దండకము ... జిడ్డునీర్వామి వే త్రచ్చుచో మేటి తామేటిమే యెత్తి మవ్వంపుఁగవ్వంపు గట్టూని వేల్పుంగమిం గావవా ... అచ్చ. రా. యు. 161.
సీ. చదువులదేవర మొదలగు వేల్పులు జిడ్డునీర్వామికిఁ జేరి యందు. అచ్చ. రా. బాల. 182.

జిడ్డువెంపలి వి. (జిడ్డు + వెంపలి) వృక్షవిశేషము.
సీ. జిల్లేడు వెంపలి జిడ్డువెంపలి పైఁడితంగేడు తంగేడు తగిడి యుసై. హంస. 4. 10.

జిత విణ. (సం. స్థితం. క. జిత = స్థిరము) అభ్యస్తము:

అనుకూలము. (చూ. జితపడు.).
జ: జితపడు, జితపాటు, జితించు.

జితకాశి సం. విణ. (న్. నీ. న్.) జయమున విలసిల్లువాఁడు.
కం. ... ప్రజలకు విహితా, హితులగుచుండి
రనేకులు, జితకాశులు ధరణిపతులు శిశుపాలాదుల్.
భార. ఆది. 3. 55.

జితనేమి సం. వి. ఇ. పుం. అశ్వత్థదండము, రావికఱ్ఱ.

జితపడు అ. క్రి. (జిత + పడు) అలవాటుపడు; అనుకూలపడు. జతపడు.
(వ్యవ.) ఆ నీళ్లు వానికి జితపడ్డవి.

జితపాటు వి. (√ జితపడు) అభ్యాసము, అలవాటు.
ఉదా: వానికి చదువుట జితపాటులో నున్నదే.

జితము సం. విణ. (అ. ఆ. అ.) 1. జయింపబడినది. 2. అడఁపఁబడినది. లోపఱచుకొనఁబడినది. వి. అ. న. జయము, గెలుపు.

జితవంతుఁడు సం. విణ. (త్. వతీ. త్.) జయించినవాఁడు.

జితాత్ముఁడు సం. విణ. (న్. ఆ, న్. న్.) జితేంద్రియుఁడు.

జితి సం. వి. ఇ. స్త్రీ. జయము, గెలుపు.

జితించు – జితపడు. (√ జిత.).
(వ్యవ.) ఈ నీళ్లు నాకు జితించినవి.
తిన్న అన్నము జితింపదు (బ్రౌ.).

జితుమము సం. వి. అ. పుం. మిథునరాశి.
బృహజ్జాతకము. 1. 8.

జితేంద్రియుఁడు సం. విణ. (అ. ఆ. అ.) ఇంద్రియములను వశపఱచుకొన్నవాఁడు.

జిత్తమము సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి జయించునది.

జిత్తు వి. (సం. యుక్తిః.) యుక్తి, ఉపాయము; మోసము, మాయ.
ఉ. అత్తల మామలన్ మగల నన్నలఁ దమ్ములఁ
దల్లిదండ్రులన్, జిత్తుల దుద్దుపెట్టుచును జేటికి
మాటికి నన్నె చేఁగా, వత్తురు. ... దశా. 9.855.
సీ. .... ఎత్తు జిత్తనఁగ నింపెసఁగు యుక్తి. ఆం. భా. 1. 113.
గీ. జిత్తులకుఁ జెంకి యగు నింద్రజిత్తుచేత. సారంగ. 3. 84.
వ. ... ఎదురువారలు బలిమి వఱుకులు వైచి
పంతములఁ గొలారిక లంపెడి జిత్తులును ...
ప్రబంధ. 78.
జ: జిత్తులకత్తె, జిత్తులమారి, జిత్తులవాఁడు.

జిత్తు సం. విణ. (త్) – (సమాసాంతములందే దీనికిఁ బ్రయోగము).
ఉదా:– ఇంద్రజిత్తు మొ.

జిత్తులకత్తె విణ. (జిత్తులు + కత్తె) మాయలాఁడి.
ఉ. జిత్తులకత్తె నిచ్చకము జేయుచుఁ బైపయి నాస
చేయ నేని, త్రటి న తయున్ మఱచి ... రాధా
మాధవ సంవాదము. 1. 36 పొ.

జిత్తులమారి విణ. (జిత్తులు + మారి) జిత్తులుచేయు స్వభావము గలవాఁడు.

జిత్తులవాఁడు విణ. (జిత్తులు + వాడు) వంచకుఁడు.
సీ. అఱరు జూటనఁగ జిత్తులవాఁ డనంగ వంచ
కుఁడు ... ఆం. భా. 3. 3.

జిత్యము సం. విణ. (అ. ఆ. అ.) బలముచేత దున్నఁదగినది (హలా. ని).

జిత్వరి సం. వి. ఈ. స్త్రీ. – పాపముల జయించునది– కాశీపురి (త్రి. స.).

జిత్వరుఁడు సం. విణ. (అ. ఈ. అ.) జయశీలుఁడు.

జిత్వుఁడు సం. విణ. (న్. త్వరీ. న్) 1. జయశీలుఁడు (కౌముది). 2. ఇంద్రుడు. 3. యోద్ధ. (కే. ని.).

జిద్దు వి. కలహము. (చి. ని., శ. ర.).
జిద్దుగొను = మార్కొను, ఎదుర్కొను.
గీ. సిథహసందాటుగారితో జిద్దుగొన్న, కవ్వడికి
నైనఁ గాందిశీకత గడంగు, మన్నెవారనఁగా నెంత
మా ఖిచంగి, మండలంబుల ఘటికా ప్రచండ గతికి
రంగా. 2. 40. (జిద్దుగొను. ముద్రి.).

జినసద్మము సం. వి. అ. న. జినగృహము, చైత్యము.

జినుఁగు – జిలుఁగు విణ. 1. సన్ననిది, మృదువైనది.
ద్వి. కనకంపుఁ జెఱఁగులఁ గనువట్టు పట్టు,
జినుఁగు దువ్వలువకుచ్చెల వట్టి కట్టి. ద్వి. పరమ.

5. 428 పొ.

చం. మెలివడు తీఁగచుట్ల జిగి మించిన పాగ జినుంగు పచ్చడం, బలవడు చల్వదోవతి... వెలయ గుప్తగుణుండను వైద్యుఁ డొప్పుగన్. హంస. 1. 232.

2. సున్నితమైనది.

సీ. పచ్చఱాజినుఁగుఁ గ్రొంబనులసోరణగండ్ల బుడిబుడిఁ బొవలి దుంబూచులాడు. చంద్రా. 1.42.

3. స్థూలము కానిది, సూక్ష్మము.

ద్వి. చనుదోయివ్రేఁగున చాడి వ్రేఁగునను, జినుఁగుఁ గౌనొకయింత జివ్వాడుచుండ అ. మ. క. 149 పొ, 4 పం.

ద్వి. జినుఁగులై చినుఁగులై సింహ మధ్యముల, కనుఁగులై పెనఁగులైనట్టి కౌనులును, కలిగి ... అలవి మీఱిన యట్టి యంగనామణులు. ద్వి. పరమ. 3. 163 పొ.

జినుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. జయశీలుఁడు. 2. అతివృద్ధుఁడు. వి. అ. పుం. 1. బుద్ధుఁడు. 2. ఆర్హతమత స్థాపకుఁడగు నొక బౌద్ధుఁడు. 3. విష్ణువు (హలా. ని.).

జిన్న వి. వృక్ష విశేషము.

సీ. అన్నులతలమిన్నఁ గన్నారఁ జూపరే పొన్నలారఁ వెడంద జిన్నలారఁ. రసిక. 6.84.

జిబిలిక వి. ఒక దినుసు బీఱ, నిశాంకుశ (వృ. వి.) (శ. ర.).

జిబ్బటి వి. గబ్బిలము.

సీ. ఎడ లేక తఱచు వ్రేలెడు జిబ్బటిలచే గబ్బులు వెదచల్లు గర్భగృహము. చంద్ర. 3. 48.

జిబ్బడాయి వి. గబ్బిలము.

సీ. నలుక చకోరంబు జిబ్బడాయి జటాయు కొండ పిచ్చుక వానకోకిలయును. హంస. 3. 12. (శ ర. పా- 'జిబ్బటాయ' ముద్రి. పా. 'జిబ్బుడాయి' బ్రౌ.).

జిబ్బు వి. (క. జిబ్బు.) అంటుకొనుట, అంటి పట్టుకొని యుండుట.

ఉ. అల్లన విచ్చు చెంగలువలందు రజం బగు కప్పురంబు పైఁజల్లఁగఁ జల్లనై వలచు సౌరభముల్ వెదచల్లు భావముల్, పల్లవహస్త చన్నుఁగవ పయ్యెద జిబ్బునఁ దోఁచు భాతిగాఁ, బిల్లలమఱ్ఱి వీరన యభిజ్ఞుఁడు చెప్పఁగ నేర్చుఁ గబ్బముల్. జై. భా. 1. 25. ('జీబుగ' ముద్రి.).

జిమిడిక వి. వాద్య విశేషము

వ. ... ఉరుమ యొంటికంటియురుమ పంబ జిమిడిక తప్పెట ... హంస. 3. 29.

జిమ్మ విణ. 1. మిక్కిలి, అధికము (శ. ర.). 2. అధీనము (చి ని.).

జిమ్ము అ. క్రి. (ద్రవ వస్తువు) జిఱ్ఱున వెలి కుఱుకు.

ఉ. క్రమ్మెడు శోణితంబు కరగట్టఁగ గంటులవెంట బెట్టుగా, జిమ్మఁగ ... జై. భా. 6. 196. (శ. ర. పా. 'జిమ్మన' ముద్రి. పా.).

జియ్య – జియ్యరు, జీయ. వి. 1. దేవుఁడు; వైష్ణవ సన్న్యాసి.

సీ. వలపు మోపరిజియ్య వలమూల దయ్యంబు గుండుల తలకట్టుపండుదండి. అచ్చ. రా. బాల. 8.

ద్వి. అత్తఱి గురులకు సాష్టాంగ మెఱఁగి, జియ్య సాక్షాత్తిరుచిట్టంబలేశ, యయ్య త్వదీయ మాహాత్మ్యంబు తలఁప. పండితా. మహిమ. 283 పొ.

2. రాజు, ప్రభువు.

గీ. జియ్య యిఁక నైనఁ బ్రోవవే చిత్తగించి. యయా. 2. 115.

మ. అపుడా పక్షిమగండు రక్కసుల జియ్యం దాఁకి యబ్బంగి నుగ్రపుఁ గయ్యం బొనరించి మూర్ఛిల ... రామా. 5. 204.

కం. విను జియ్య పొలము పట్టున, ... కారు మెకములా,మున ... బీ తొనర్పఁ జాగెం బెలుచన్. రసిక. 1. 65.

3. విష్ణుదేవాలయాధికారి.

కం తలవరి యెనుటం బెట్టిన,నలవేశ్యఁ దదీయ మాత నగ్గిన్నియ జి,య్యలకడకుం గొని చనఁగా, లలనామణితల్లి వారలకు నిట్లనియెన్. వైజ. 4. 83.

శా. ఈమాడ్కిన్ గుడిజియ్యతోడ సభవా రేకోక్తిగా నాడఁగా. వైజ 4. 114.

ఉ. బిత్తరి పైఁడి యిచ్చువిటుఁ బిల్చు నటంచురు కొంద ఱేకో, గుత్తని కొంద ఱాడుదురు కోవెల జియ్యల కియ్యొయ్యారికిన్, హత్తుగ డంచుఁ గొంద ఱవు డందురు ... బహు. 5. 81.

4. తండ్రి, కన్నవాఁడు.

కం. పిళ్లారిజియ్య తేజునఁ, దెల్లంబుగ జింకమావు దేవరకతనన్, బెల్లడరారఁగఁ బుట్టిన, బల్లిదుఁడవు ... అచ్చ. రా. కిష్కిం. 93.

5. వాత్సల్యమును గౌరవమును సూచించును.

గీ. రార నాకుఱ్ఱ నా జియ్య రార యనుచుఁ, జీరెఁ గారాబుఁగొడుకు రాజీవనయన. హర. 2.133.

మ. ఇట నాకంబున మామజియ్య మనచే నీవార్త విన్నప్పుడు ... భా. రా. యు. 394. (మామ జియ్య = పూజ్యులగు మామగారు).

జియ్యరు వి. (త. జీయర్.) విష్ణుదేవాలయాధికారి; వైష్ణవ సన్న్యాసి.

వ. ...ఆదేవుని కోవెలకు సర్వంబునకుం గర్తయగు జియ్యరువకు విన్నవించిన ... పరమ. 3. 283.

ఉ. ఇంగల మంచు వచ్చి యడియే నని కొత్త మసాని...నిన్ను మఱి తిట్టెనుగా శఠకోపజియ్యరూ. శ్రీనాథుని చాటువు. క్రీడా. పీఠి. 53 పా.

జిరా – జీరా వి కవచము, ఏనుఁగులకు గుఱ్ఱములకు పైని వేసెడి వస్త్రకవచము.

చం. ... తత్పరిభటుల్, గడల మదావళోరసము కాయము గాయముఁ జేసి మైజిరా, పొడి పొడి సేయుడున్ దిరిగిపోవక మావఁతుఁ డాగ్రహోగ్రుఁ డై. రా. వి. 5, 19.

పంచచామరము ... జిరాగుఱాల నేసి ... కృష్ణ. 3. 30. (శ. ర. పా.).

వ. ఇట్లుచ్చి యనిపి పోడియము జంగనడయు వాలిక నడయునుం గలుగు వారువంబు నదలించి వాగె వదలి జిరా గనగనం గదలించి తోలిన. ద్వా. 8.71. (వ్రాఁత ప్రతిపా.).

సీ. అజగర ప్రతిమంబు లగుకంచుషుతురునాళములు బన్నిన జిరాసమదగజములు ... రంగా. 1. 156.

2. బాణము (శ. ర.).

కం. రారాపు తేల సేసెదు, రారా ననుఁ జలువ కలువ రారా మేడన్, రారా యని తలిరాకుజి, రారా యని కేళి నేలరా రాకొమరా. సారంగ. 2. 128.

మ. ... ఆ, మెఱుఁగుం బంగరుఁదీవ యానన జిరామేల్దోదువాలారుమున్, గఱుకుంగైదువ యాకటింది నవలాకన్యాకు నీకే తగున్. అచ్చ.రా. బాల. 139.

తలిరు జిరా వజీరు బలుదాడికి నోడి...నీలా. 3.114.

జిరాయతి వి. (క. జిరాయతు – వ్యవసాయమున కుపయోగించు భూమి. హిం. జిరాయత్ – సాగుబడి) దుక్కి. కృషి. (శ. ర.). 2. ప్రభువులకు పన్నుకట్ట వలసిన భూమి.

ఉదా: జిరాయతి భూమి.

జిఱ–జిఱ్ఱ వి. తిరుగుటయం దగు ధ్వని కనుకరణము. దీనికి అమ్రేడిత రూపము 'జిఱ జిఱ').

సీ. వడి జిఱఁ దిరిగి మ్రొగ్గెడు మదావళములఁ దోనరూ పఱివ యాధోరణులును. జై.భా.5.192.

సీ. రథమాక్రమించి ఘోరంబుగా వీచిన జిఱజిఱం దిరిగి పెల్లొఱఁగఁబడఁగ. భా. రా. అర. 2.125.

చం. తెఱవను జూపకున్న ... జుట్టులు వట్టి నేలపై, జిఱజిఱఁ ద్రిప్పికొట్టి ... జఱజఱ నీడ్చి వైచెద నెసంగ దొసంగులు నెల్ల ముంచెదన్. అచ్చ. రా. కిష్కిం. 8. 3.

చం. ... ఎత్తి లీలతో, జిఱజిఱఁ ద్రిప్పివైచెఁ బరిశోషితదర్పముఁ గ్రూరసర్పమున్. భాగ. 10 పూ. 662.

మహాస్రగ్ధర ... భూషా,ర్చి నుదీర్ణాలాతచక్రాకృతిగ జిఱజిఱన్ ద్రిప్పివైచెన్ గదన్ ... మనుచ. 4. 99.

జ: జిఱకొట్టు.

జిఱకొట్టు అ. క్రి. (జిఱ + కొట్టు) జిఱజిఱ యను ధ్వనిచేయు.

ద్వి. కదియఁబోవుటయు నక్కపటమృగంబు .... చెంలాడు జిఱకొట్టుఁ జెలఁగి పేరెంబు, దిరుగు ... ద్వి. హరిశ్చ. పూ. 699.

వ. ... మేదుర మేదఃపంకసంకులంబు లగు రుధిర పల్వలంబులు దఱిసి మజ్జన క్రీడాపరాయణంబై చండివడిఁ గదలమిం గృతాంతుండు విడిచిపోయిన జిఱకొట్టుచుఁ దిరుగు నున్మత్త లులాయంబు వలనను ... పారి. 5.13.

జిఱ్ఱ – జిఱ వి. తిరుగుటయం దగు ధ్వని కనుకరణము (శ. ర.).

(దీనికి ఆమ్రేడిత రూసము 'జిఱ్ఱ జిఱ్ఱ).

కం. సూతతనయ నారాచ,న్యూతములై వారణంబు

లోఱలును సోగయున్, భూతలమునఁ బోరలుఁ దెరలు,వే తూలును జిఱ్ఱఁ దిరుగు విచ్చున్ ఱచ్చున్. భార. కర్ణ.1. 88.

మ. ఘనసత్త్వాఢ్యుఁడు మేను జిఱ్ఱఁ దిరుగంగా మూర్ఛచే వ్రాలినన్. భా. రా. యు. 1195.

కం. రమణీనితంబచక్ర, భ్రమణంబున జిఱ్ఱఁ దిరిగి పడఁబాటియె భూరమణుని చూపు పరిష్వంగ మొనర్చెఁ దదూరుకదళికాస్తంభములన్. నైష. 3. 151.

జ: జిఱ్ఱజిఱ్ఱన, జిఱ్ఱత్రాడు, జిఱ్ఱవోవు.

జిఱ్ఱజిఱ్ఱన క్రి. విశ. ద్రు. (√ జిఱ్ఱ) జిఱ్ఱ యనుధ్వని కలుగునట్లుగా.

వ. ... లేఁగదూడలకు మెంపుచు గుంపులై యఱ్ఱు లెత్తి యంబే యని యఱచుచు జిఱ్ఱజిఱ్ఱన నఱ్ఱాడు ధేనువులఁ బేరు పేరం బిలుచువారును ... వి. పు. 7. 147.

జిఱ్ఱత్రాడు వి. (√ జిఱ్ఱ) పిరి యెక్కించిన త్రాడు. (శ. ర.).

ద్వి. జళుకు పుట్టించి నీ సకల రాజ్యంబు, గోడుగుడువఁ బుచ్చుకొని యొక జిఱ్ఱ. త్రాడుగా మరువని దావలఁ బెనఁచి. ద్వి. హరిశ్చ. పూ. 1875 పం.

జిఱ్ఱవోవు అ. క్రి. (√ జిఱ్ఱ) జిఱ్ఱ అను ధ్వనిచే తిరుగుడువడు.

సీ. దంతి సంతాన దుర్దాంత ఘీంకృతులచేఁ జెవులు ఝుమ్మనుచును జిఱ్ఱవోవ. పి. శకుం. 3. 115. (చైతన్యము తప్పు అని భా.).

జిఱ్ఱు వి. 1. తిరుగుట యందలి ధ్వని కనుకరణము. (ఆమ్రేడితమున 'జిఱ్ఱు జిఱ్ఱు').

వ. ... విశిఖంబులు ముఖంబులన్ బెట్టు నాఁటిన జిఱ్ఱునఁ దిరుగు కుండాలంబులును. భార. భీష్మ 1. 267.

సీ. నెగుడు మందరగిరినిలు పెంత కడుభోగి దిర్చిన జిఱ్ఱున దిరిగె నట్టె. కు. సం. 3. 248.

కం. పొడిచినఁ జి ఱ్ఱునఁ దిరిగెడు, వడితోడన యా ప్లవంగ వరుఁడు పొడిచి వీ.ద్వడఁ దిరిగె వాల మహిపతి, వడుపునఁ గవ్వంపుగిరి జవం బొప్పారన్. భా. రా. యు. 477.

2. చీఁదుటయం దగుధ్వని కనుకరణము.

చం. పెనిమిటిఁ దిట్టుచున్ ... విందు వీడు వచ్చినఁ దర యంటఁ గట్టుకొని జిఱ్ఱునఁ జీఁదుచు బిట్టు మూల్గుచున్. భోజరా. 4. 28 .

సీ. కడుఁ గపాలము దాఁకి కరఁగంగ జక్కఁగాఁ జేసాఁచి జిఱ్ఱునఁ జీఁది చీఁది. కాశ. 2. 147.

3. గోరు మొదలగువానితో పెఱుకుట కనుకరణము.

చం. చిటికెనవ్రేలి గోటఁ గొని జిఱ్ఱునఁ దీసెను లోచనంబు ... భీమ. 6. 65. (శ.ర.పా. 'చిఱ్ఱున ముద్రి.).

4. ఎగయుట మొ. వానియందగు ననుకరణము.

సీ. తగిలింప జిఱ్ఱున నెగయు నాకాశబాణంబు లంబరవిమానంబు దాఁట. దశా. 7. 253.

వ. ... సమీప శిలాశకలంబు లదవదం బదంబుల నందికొని యనుపమానగతి జిఱ్ఱు జిఱ్ఱున వైచుచు రాచూలిం గదిసిన ... చంద్ర. 3. 64.

జిఱ్ఱునఁ జీఁదు — అనారోగ్యము కలవాఁ డగు.

ఉదా : వాఁడు జిఱ్ఱునఁ జీఁదకుండ నాయూర నున్నాఁడు.

జిల వి. దురద, కండూతి.

సీ. ... తీంట్రుమ్ముకసి తీఁట తీవరమ్ము, గీ. దూల జిలనవ నస గాఁడు దురద యనఁగఁ, బరఁగుఁ గండూతి ... ఆం. భా. 2.129.

జిలకఱ రాజనాలు వి. బ. (జిలకఱ + రాజనాలు) జిలకఱవలె నుండు ధాన్య విశేషము.

సీ. జిలకఱరాజనా ఱింతపువ్వులు గోరురాజనా ల్యాదప్రోల్ రాజనాలు. హం. స. 4. 128.

జిలకఱ్ఱ (ఱ) – జీలకఱ.

సీ. గంటు బారంగియుఁ గంకుష్ఠమును మెంతి మంజిష్ఠ జిలకఱ్ఱ మ్రానిపసుపు. హంస. 2. 229.

జ: జిలకఱరాజనాలు.

జిలజిల వి. 1. నాలుక మొదలగులవి చెమ్మగిలుట యందగు ననుకరణము.

కం. వలఱేనిఁ దెగడునానృపు, చెలువము నలువారఁ జూచి చెలి యొక్కతె క్రొం,జిలిబిలి వలపులఁగులికెన్, జిలజిల మరునిల్లు పెల్లు చెమ్మగిలంగన్. రసిక. 1. 90.

2. వ్యాపించుటయందగు ననుకరణము.

కం. నెల వాడిచెం జెంగలువలు, నలి విడిచెం జక్రవాక నయనోదకముల్, జలజల వడిసె న్వెన్నెల,

జిలజిల దిక్కులకు నొడిసెఁ జీకటు లెడసెన్. రంగా. 3. 187.

జిలమ(ల్మ) వి. ఒక దినుసు పైరు.
బ. ఒక దినుసు వడ్లు.
జ: జిలమ బుడుతలు.

జిలమ(ల్మ)బుడుతలు వి. బ. ధాన్యవిశేషము
వ. ... కాంబోజులు మదనసరులు జిలమబుడుతలు వెలువడాలు మల్లెశ్రీగంధులు ... షష్టికములు గుమ్మనసరులు నను నూటనాలుగు వగల పైరుల చేరుడు బియ్యంపువట్టి పసాదంబులు ... ప్రబంధ. 112.

సీ. రామబాణాలు రెక్కాములు వెన్నముద్దలు జిల్మబుడుతలు దాళువాలు. హంస. 4. 128. బుడుమలు-ముద్రి.).

జిలితొగల రాజనములు వి. బ. ధాన్యవిశేషము.
గీ. జిలితొగల రాజనమ్ములు నలవరులును, దెల్ల నల్లచెన్నంగులు దీవసరులు, నాది యగు పేర్లు గలుగు వడ్లతనియింట,నుండు...హంస. 4. 128.

జిలిబి వి. కర్ణమలము, గుబిలి.
సీ. జిలిబికిఁ బుసులకుఁ జీమిడికిని బుట్టయైన మొగంబు సుధాంశు డనుచు. ద్వా. 1. 100.

జిలిబిలి విశ. 1. అవ్యక్త మధురమైనది.
సీ. తరుణాంగుళీధూత తంత్రీ స్వనంబుతో జిలిబిలి పాట ముద్దులు నటింప. మనుచ. 2. 2.27.
సీ. జిలిబిలి పలుకులు పలుక నేర్చిననాఁడె సత్యభామా హరిశ్చంద్రుఁడయ్యె. పాండు. 1. 41.
వేం. మా. 4; 216.

2. మనోహరమైనది, ఇంపైనది.

సీ. జిలిబిలి వలినాలిమొలక తెమ్మెరలు గమ్మని మేనితావుల ననుసరింప. విజ. వి. 3. 225.
చం. జిలిబిలి చెక్కు ముద్దుగొను చేడియవాతెఱ తేనె లానుచున్. దశా. 8. 43.
3. శృంగార సంబంధమైనది.
వ. ... గోపిక లోపికలు లేక తమతమ పొత్తు కత్తెఁలుం దారును దత్తఱంబున. బదుగురు నేగురుఁ దుటుములు గట్టి జిలిబిలి ముచ్చటలకుం జొచ్చి ... భాగ. 10 పూ. 770.

4. అల్పము, కొంచెము, సూక్ష్మము; చిన్నది.
కం. జిలిబిలి యెలుఁగులు ఘంటా, నిలయములోఁ జెలఁగుటయు మునిప్రభుడచ్చో, నిలిచి చెవి యొడ్డి విని శిష్యులు దానుం బట్టి గంట యొయ్యన నెత్తెన్. మార్క. 1. 48.
ద్వి జిలిబిలి సిగ్గును జిఱునవ్వుఁ దొలుకఁ, బలి జానకి తనపతిని వీక్షించి. రం. రా. అర. 145 పా. 15 పం.
సీ. జిలిబిలి మంచు .... వరాహ. 2. 64.
వ. ... జిలిబిలి రక్షపూస ... దశకు. 11. 58.
కం. ... జిలిబిలి బదనికల పూసచేరులు ... వాసిష్ఠ 2. 219.
క్రి. విశ. 1. మెల్లఁగా, మందముగా.
కం. కెలఁకులు చూచుచుఁ బ్రజఁగని, యులికివగతిఁ దొట్రుపడుచు నొక్కొకయెడలన్, నిలుచుచు వెడ వెడ గునియుచు, జిలిబిలి మంత్రంబు చెప్పు సెలవులు గదలన్. పద్మ. 7. 168.
2. సొగసుగా.
గీ. నిలిచె జిలిబిలి జడదారి చెలులఁ జేరి, మచ్చు కప్పెడుదారి నమ్మాయదారి. కువల. 2. 29.
వి. వాలపాశ్యా విశేషము, కొప్పుపై నుంచుకొను ఆభరణ విశేషము.
సీ ... తనరును వాలపాశ్యా విశేషములు సూసక తురాయి, ముత్యాలకుచ్చు కొప్పువల పాపటబొట్టు జిలిబిలి జల్లియుఁ జేరుచుక, యనఁగ ... ఆం. భా. 2. 147.
జ: జిలిబిలి చీర, జిలిబిలి వోవు.

జిలిబిలి చీర వి. (జిలిబిలి + చీర) చిన్న చిన్న మళ్లు గల సన్నని పట్టుచీర (శ. ర.).

జిలిబిలి వోవు అ. క్రి. (జిలిబిలి + పోవు) 1. ప్రకాశించు. ఒప్పు.
ద్వి. మత్తిల్లు పండిత మల్లు చతులను, జిత్తరించిన మాడ్కి జిలిబిలివోవ. పండితా. దీక్షా. 60 పా.
ద్వి. జిలిబిలివోవంగ శివతత్త్వ గోష్ఠి,నలరుచుఁ బండితయ్యయు భక్తవరులు. పండితా. మహిమ. 296.
2. తహతహపడు, తమకపడు.
వ. ... చిత్తంబులు జిలిబిలివోవ నత్తఱి పోరు

సూచుచుండ నమ్మత్తకాశిని మనుష్యు నెట్లు వరియించె ... నైష. 7. 103. (చిలివిలిపోవు. అని చి. ని. ముద్రి. పా.).

3. సందడించు. అధికమగు.

చం. జిలిబిలిపోవు కోరికెలు చిత్తములం దలెత్తి దేహముల్, పులకల నీనఁగా ... ప్రమదంబునఁ బట్టినచోటు లెల్లనుం, గళలకు నిక్కలై మెఱయఁగా రతి సల్పిరి వేడ్క దంపతుల్. విక్ర. 4. 224. (చిలివిలిపోవు. శ. ర, ముద్రి. పా.).

ద్వి. శివభక్తి భువిలోన జిలిబిలిపోవ. బస. పు. 7. 515 పం. ('చిలివిలిపోవు' ముద్రి.).

జిలుఁగు–జిల్గు, జిలువు, జినుఁగు. వి. (సం. ఝాలికా.).

1. సన్నని వస్త్రము, సూక్ష్మవస్త్రము, మృదువైన వస్త్రము.

ఉ. ...జిలుంగు తక్క నగు యావత మొత్తునటంచు నన్యమున్. ఆము. 1. 61.

సీ. బలుకాంతిఁ బరమేశు వలువలు గప్పెడి ఘనులకి జిలుఁగులు గట్టు కెంత. ఉ. రా. 5. 276.

ద్వి. జిలుఁగులఁ దడియొత్తి ... రం. రా. బాల. 74 పు. 29 పం.

2. చెలువు.

సీ. చెలఁగు మద్దెల మ్రోఁత జిలుఁగు రాణింపంగఁ బదపద్మముల లయప్రాప్తి చూపి. కవిరా. 1.192.

విశే. 1. సూక్ష్మము, సన్ననిది, మృదువైనది.

కం. అని పొగడుచు నొయ్యారపు, టనువున జడ లల్లి జిలుఁగు లగు పయ్యెదలం, జనుకట్లు గట్టి గట్టిగ, ననిమిషకాంతలు లతాంతహరణోత్సుకలై. మనుచ. 3. 83.

సీ. తడియొత్తె జిలుఁగుపావడచే నొక మిటారి కట్టె నంశుక మొక్క కంబుకంఠి. చం. రా. 3.115.

2. అల్పము, కొంచెము; చిన్నది; ముద్దైనది.

గీ. తారకాధీశు కిరణ కదంబకంబు, చిలికెఁ బలుచని వలిపంపు జిలుఁగు మంచు. పారి. 2. 47.

సీ. పూప వెన్నెలతేనిఁ బోలు నెన్నొసలిపై జిలుఁగుఁ గస్తురిబొట్టు చెలువు మీఱ. నీలా. 2 50.

మ. జిలుగుంబల్కులు విన్నఁ జిన్నిగొనబుం జెయ్వుల్ కనుంగొన్న నాదల మూర్కొన్నను ముద్దుగొన్న ... సారంగ 1. 10.

3. వాఁడి యైనది.

వ. ...అవ్వచనంబులు కర్ణపుటంబులకు జిలుఁగుటంపములుకుల పొలుపు దెలుపఁ గలికి యులికిపడి ... శుక. 1. 74.

4. సాంద్రము, దట్టము.

చం. జిలుఁగగు వల్కలాంచలము చెన్నయి చన్నుల మీఁద జాఱఁగా. హర. 4. 34.

ద్వి. జిలుఁగు వెన్నెలతోడి చీకటిపోలెఁ, జలువ దుప్పటి మేన జత నొప్పువాని. రం. రా. సుం. 244 పు. 12 పం.

జ: జిలుఁగు వన్నెలు.

జిలుఁగు వన్నెలు వి. బ. (జిలుఁగు + వన్నెలు) వస్త్రవిశేషము.

గీ. జిలుఁగువన్నెలు మంజిళ్లు చిలుకచాలు, మొదలు గాఁగను జదివించి రదను వేచి, యనుఁగు లగు నేలతేండ్లు యయాతి కపుడు. యయా. 4. 129.

జిలుగు^{1} వి. స్వర్ణపుష్పి. (వృ. వి.).

సీ. కామ జిలుగు మెట్టదామర వెఱ్ఱిసెనగ జంబిరము కాచి నల్లకాచి. హంస. 4. 10.

జిలుగు^{2} అ. క్రి. గొలుసుమోడి వ్రాయు (శ. ర.).

వి. 1. గొలుసుమోడి వ్రాఁత (శ. ర.).

2. చిక్కు.

చం. జిలుగులఁ బెట్టఁగా వెదకు చీకటిసోఁకుడుఁ బిల్లలో యనన్. యయా. 2. 73. (శ. ర. పా– సిలుగులఁ బెట్టగా. ముద్రి. పా.).

జిలువు – జిలుఁగు.

(చెలువు)

సీ. సింహాసనము చారుసిత పుండరికంబు చెలికత్తె జిలువారు పలుకుఁజిలుక. నైష. 1. 5. (చెలికత్తె పొలుపారు పలుకుఁ జిలుక. అని చి. ని. పా.).

జిలేబి వి. (హిం. జిలేబీ) భక్ష్యవిశేషము (శ. ర., చి. ని.).

జిల్కఱ – జీలకఱ.

ద్వి. గుడములో జిల్కఱఁ గూర్చి యిద్దఱకు, వడి శిరస్సులమీఁద వల నొప్ప నుంచి. రం. రా. బాల. 76 పు. 8 పం.

జిల్గు – జిలుఁగు. విశే. 1. సూక్ష్మము, సన్ననిది,

మోటుకానిది; అల్పము, చిన్నది.

ఉ. అప్పుడు జిల్గుదువ్వలు వొయారముగా నవరించి ... విప్ర. 3. 79.

సీ. సేసకొప్పునఁ జుట్టు శిఖిపింఛరింఛోళి మక్కళించిన జిల్గుమడుఁగుపాగ. కాశీ. 3. 119.

మ. ... ఇం,తవు జిల్గుంబని యంత సేసి ... ఆము 5. 74.

ఉ. .... జిల్గునవ్వులన్, వారక మాటు సేసెదవు... ఉ. రా. 6. 50. (జిల్గునవ్వు=మందహాసము.).

2. శిల్పములో సున్నితము.

చం. ... ము, త్రిగ రతనంబు జిల్గుఁబని తిన్ని యలున్ ... నీలా. 1. 30.

సీ. చేతుల రతనంపు జిలుఁగు టుంగరములు ... నీలా. 1. 75.

జిల్ల వి. (త. సిల్లు^{1}) 1. పిల్ల లాడుకొనుట కుపయోగించు గుండ్రని ఱాతిముక్క. 2. బిల్లగోడాట యందలి బిల్ల (శ. ర.).

జ : జిల్లజీర్కులు.

జిల్లజీర్కులు వి. బ. (√జిల్ల) బాల్యక్రీడావిశేషము

సీ. చల్లని తలఁపు ఱాఁజట్ల మీఁదట జిల్లజీర్కు లాడెడు వేల్పు చేడియలును. యయా. 2. 35. (చి. ని. పా.).

జిల్లి వి. మాంసముపై నుండు సన్నని చర్మము. (శ. ర.).

ద్వి. సమపొట్ట సన్నపు టెముకలుఁ బ్రక్క, టెముకలు వ్యాకరణము వారి పాలు, తోలఁకు జిల్లియుఁ ద్రివేదుల వారి పాలు. బస. పు. 7. 38, 39 పం. (జల్లి-క్రొత్తప్రతి.).

జిల్లు వి. 1. కాఱుట యందలి ధ్వని కనుకరణము.

కం. తెల్లని మేనును నమృతము, జిల్లున జల్లించు పొదుఁగు శితశృంగములున్, బెల్లుగ నర్థుల కోర్కులు, వెల్లిగొలుపు మొదవు పాలవెల్లిం బుట్టెన్. భాగ. 8. 252.

2. చల్లుటయం దగు ధ్వని కనుకరణము.

ఉ. ... జిల్లునఁ జల్లవలెన్ మనోహార, ద్యోతక గోస్తనీ ఫల మధు ద్రవ గోఘృతపాయస ప్రసా, రాతిరసప్రసార రుచిర ప్రసరంబుగ సారె పారెకున్ (పెద్దన చాటువు.).

3. శైత్యాధిక్యమును దెలుపుటయం దగు ధ్వని కనుకరణము.

(వ్యవ.) నీళ్ళలో చేయియుంచిన జిల్లు మనుచున్నది.

జిల్లెడు — జిల్లేడు (శ. ర.).

జిల్లేడు — జిల్లెడు వి. అర్కవృక్షము.

గీ. అర్క మలరును జిల్లేడటన్న నభవ. ఆం. భా. 2. 63.

మ ... అద్రి నిర్గళనమద్వ్రణంబు జిల్లేడు రె,మ్మలపైఁ జాఱ దటంచు ... దశా. 4. 42.

జ : జిల్లేడుకాయ.

జిల్లేడుకాయ వి (జిల్లేడు+కాయ) 1. జిల్లేడు యొక్క కాయ (శ. ర.). 2. జిల్లేడుకాయ యాకారము గలిగి లోన పూరణము గల పిండివంట.

వ. ... అప్పంబులు నిప్పట్లు జిల్లేడుకాయలు దోసియలు సేవియలు ... కాశీ. 7. 185.

జివురు — జిగురు (శ. ర.).

జివ్రి సం. వి. ఇ. పుం 1. కాలము. 2. పక్షి (కౌముది.).

జివ్వాడు — జివ్వాడు. అ. క్రి. చలించు, కదలు.

ద్వి. చిన్నారి కొఁదీఁగ జివ్వాడుచుండ. ద్వి. పరమ. 4. 291 పా.

ద్వి. చనుదోయి వ్రేఁగునఁ జాడి వ్రేఁగునను, జినుఁగుఁగొ నొకయింత జివ్వాడుచుండ. అ. మ. క. 1. 49 పా. 4 పం.

ద్వి. వానరరాజు నిర్వంకలఁ గొలువ, వేనలు ధాత్రియు జివ్వాడ నడవ. రం. రా. యు. (చి. ని.).

జివ్వు వి. 1. ఎండుట లోనగు వానియం దగు ననుకరణము.

గీ. జలకమాడిన నవయవములకు మించి, హృదయ మధ్యఁబు జివ్వని యొండెనేని, నీరుఁ గ్రోలిన దాహంబు నిలువ దేని, వాఁడు వేంచేయు నీరైదు వాసరముల. జై. భా. 8. 101.

2. వేఁడి సోఁకుటచే ఆకు మున్నగునవి ముణుఁగుట మున్నగువాని యందలి యనుకరణము,

ద్వి. కమరి పువ్వులు మ్రందఁగా జివ్వు రనుచుఁ, జిమిడి కాయలు నేలఁ జిటపాట రాల. ద్వి హారిశ్చ. పూ. 2236 పం.

సీ. చిగురుఁదామరపాకు జివ్వంచుఁ జనుదోయి మొనల క్రొవ్వేఁడిని మునుఁగఁ బాఱె. నైష. 2. 119.

3. నీరు ఇగురుటయం దగు ననుకరణము.

ఉ. క్రొవ్విన యేకలంబులను గొన్నిటిఁ గూల్చి కమర్చి పెంచులం, జివ్వుచు నెఱ్ఱమ న్నలఁది జివ్వున నీ రివురంగ నేర్చి నో,ళ్లువ్విళులూరఁ బ్రేల్చి ... కాళ. 3. 50.

జిష్ణువు సం. విణ. (ఉ.) జయశీలుఁడు. వి. ఉ. పుం. 1. ఇంద్రుఁడు. 2. సూర్యుఁడు (హేమ. ని.). 3 విష్ణువు. 4. అర్జునుఁడు. 5. అగ్ని (కే. ని.).

జిహానుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. పోవుచున్న వాఁడు. 2. ఉజ్జిహానుఁడు, విడుచువాఁడు.

జిహాస సం. వి. ఆ. స్త్రీ 1. విడువ నిచ్ఛ. 2. పోనిచ్ఛ.

జిహాసువు సం. విణ. (ఉ) 1. విడువ నిచ్ఛ గల వాఁడు. 2. పోవ నిచ్ఛ గలవాఁడు.

జిహీర్ష సం. వి. ఆ. స్త్రీ. హరింప నిచ్ఛ.

జిహీర్షువు సం. విణ. (ఉ) హరింప నిచ్ఛ గలవాఁడు.

జిహ్మగము సం. విణ. (అ. ఆ. అ.) 1. మెల్లఁగా పోవునది. 2. వంకరగా పోవునది. వి. అ. పుం. భుజగము, పాము.

జిహ్మగి సం. వి. ఈ. స్త్రీ. ఆఁడుపాము.

జిహ్మము సం. విణ. (అ. ఆ. అ.) 1. కుటిలము, వంకరైనది; కపటము కలది. 2. మందము, సోమరియైనది. వి. అ. న. 1. కుటిలత్వము. 2. కపటము. 3. తగరము, నందివర్ధనము (వృ.వి.) (మే. ని.). పాపము (కే. ని.). పుం. సర్పము, పాము (కే. ని.).

జిహ్మమేహనము సం. వి. అ. పుం. మందముగా మూత్రమును విసర్జించునది-కప్ప (వాచ.).

జిహ్మశల్యము సం. వి. అ. పుం. ఖదిరము, చంద్ర (వృ. వి.).

జిహ్వ సం. వి. ఆ. స్త్రీ. 1. నాలుక. 2. (అగ్ని నాలుక) జ్వాల. 3. వాక్కు (వై.ని., కే.ని.).

జిహ్వాము సం. వి. అ. న. జిహ్మవృక్షము వేరు, నంది వర్ధన మూలము.

జిహ్వానిర్లేఖనము సం. వి. అ. న. ముఱికి మొదలగు వానిని పోఁగొట్టుటకు నాలుక గీసికొను పుల్ల మొ.

జిహ్వాపము సం. విణ. (అ. ఆ. అ.) జిహ్వచేత పానము చేయునది. వి. అ. పుం. 1. కుక్క. 2. పిల్లి (మే.ని.). 3. పులి. 4. చిఱుతపులి (వి. ని.). 5. ఎలుఁగుబంటి (కల్ప.).

జిహ్వామలము సం. వి. అ. న. కులుకము, నాలుక యందలి ముఱికి.

జిహ్వామూలీయము సం. వి. అ. పుం. – జిహ్వామూలమున పుట్టినది. - 1. (ᳵ) కకారమునకుఁగాని ఖకారమునకుఁగాని ముందుండు అర్ధవిసర్గ సదృశమగు వర్ణము. 2. కవర్గము.

జిహ్వారదము సం. వి. అ. పుం. (రదము = పల్లు - వలె జిహ్వ యుండునది) పక్షి.

జిహ్వాశల్యము సం. వి. అ. పుం. జిహ్మశల్యము, ఖదిరము, చంద్ర (వృ. వి).

జిహ్వోల్లేఖని సం. వి. ఈ. స్త్రీ. – జిహ్వానిర్లేఖనము

జీ

జీ – జి. (హిం.జీ) వి. అయ్య. (పూజ్యుల నామముల తుదను గనఁబడుచున్నది).

శా. .... రా,జాజీ ... రంగా. 2. 63..

జీండ్రము విణ. (త. సీంద్రమ్ – తుచ్ఛ సంభాషణము) 1. తుచ్ఛము, నీచము.

కం. ఉండ్రా యధమ నీ, తండ్రిం గని తాళు కొంటిఁ దగఁ గాకున్నన్, వేండ్రంబగు కత్తిని నీ, జీండ్రపు నాలుకదళంబు ఛేదింతుఁ జుమీ. అహ. 1. 97.

2. దుర్వస్థ. (శ. ర.).

జీండ్రు వి. ఝిల్లి క్రిమి పక్షి మున్నగువాని ధ్వని కనుకరణము.

సీ. ప్రశిథిల ప్రాసాద భాగ గేహోన్యోన్య నీడ భ్రమత్పక్షి నిస్వనములు, గీ. జీండ్రుమని మ్రోయ ... చంద్ర. 3. 43.

గీ ... దిగ్గజకర్ణములను; జెవుడుకొన ఝిల్లికా
ధ్వని జీంద్రు మనఁగఁ, జీమ దూఱని యొక వన
సీమ గాంచి. వాల్మీ. 2. 82.

జ: జీంద్రుక.

జీంద్రుక వి. (√ జీంద్రు) ఝిల్లిక.

ద్వి. తోరమై చీమకుఁ దూఱఁగ రాక, కారు
క్రమ్ముచు జీంద్రుకల మొరపముల, జీబుకొల్పుచు
.... ద్వి. పరమ. 7. 429 పా.

జీగురు — జిగురు (చూ. జీగురుగండె)

జ: జీగురుగండె.

జీగురుగండె (√ జిగురు) — జిగురుగండె.

కం. మఱితెరలుఁ జిక్కములు వం,కరబోనులుఁ
ద్రాళ్ళు నురులు కాలురులును జీ,గురుగండెలు
తలముళ్ళున్. గరిచిలుకులు విండ్లు లోనుగాఁ
గొంచు వెసన్. యయా. 1. 114.

జీడి వి. 1. భల్లాతకి, నల్లజీడి (వృ. వి.).

గీ. అగ్గి రవులించి యావాలు గుగ్గిలంబు, జీడి వుడు
కలు కానుగు చిదుగులు ... అచ్చ. రా. యు.
488.

సీ. ఇవ్వి మామిడి జీడి నురుగుడు మొలుగుపాపట
చంద్ర పసిరిక పాలరేల. వేం. పంచ. 4.522.

గీ. అడరు భల్లాతకియు జీడి యన మహేశ. ఆం.
భా. . 46.

2. మామిడిటెంకలో నున్న పప్పు (వా.).

3. ముంతమామిడి, మామిడి మొదలగువాని తొడిమ
మొదట నుండు పాలు.

సీ. కలఁక మామిడిపండ్లఁ గల జీడి మధుకరపోతంబు
నాలుక పొక్కె నేని. పి. శకుం. 3. 190.

సీ. మాధుర్య మెడలునే మామిడిపంటికిఁ దొడిమ
పట్టున జీడి తొడరుమాత్ర. రామలిం. 70.

జ: జీడిపప్పు, జీడిమామిడి.

జీడిపప్పు వి. (√ జీడి) జీడిమామిడిపప్పు.

జీడిపాల వి. వృక్షవిశేషము.

సీ కడప కొడిసెపాల కొడి సెఱ్ఱులొద్దుగు చిరిబేఁకు
లొద్దుగు జీడిపాల. హంస. 4. 11.

జీడిమామిడి వి. (√ జీడి) ముంతమామిడి, అగ్ర
బీజము.

సీ. రావి మామిడి కొండరావి మేడియు బ్రహ్మమే
డియు జీడిమామిడియుఁ జింత. హంస. 4. 11.

జీడె(డియ) వి. భక్ష్యవిశేషము (శ. ర.).

చం. ... అ,ప్పడములు జీడె లాఁ బెరుఁగుఁ జాసె
ముఁ గజ్జము నీ కొసంగెదన్. చెన్న. 3. 78.

2. ముంతమామిడి (చి. ని.).

జీతగా(కా)ఁడు విశ. (జీతము+కాఁడు) కూలి
వాఁడు, సేవకుఁడు, కొలువువాఁడు.

సీ. వైతనికుండు సంబళకాఁ డనగఁ జీతకాఁ డనం
గను గూలివాఁ డనఁ దగు. ఆం. భా. 2. 288.

ఉ. ... పూఁ,దోఁటకు జీతగాండ్రు మన తొల్లిటి
వారలు లేరె...కళా. 4. 192.

గీ. ... సేవకాఖ్య లగు జీత,గాఁడు కొల్వుడుగాఁ
డనఁగాను...ఆం. భా. 2. 184.

జీతనాతములు వి. బ. (జీతము+నాతము) జీతము
బత్తెము.

ఉ. ... కొల్పిన వేదసాదులన్, ఇప్పన జీతనాతము
లొసంగుట భూషణమయ్యె పుత్రకా. రా. వి
2. 34.

జీతము వి. (సం. జీవితమ్. క. జీత.) వేతనము,
సేవకులకు జీవనార్థ మిచ్చెడు సొమ్ము, భూమి,
మొ.

కం. తమతమ కనియెడు తఱి జీ,తము గావక
నవయు భటుల దౌర్గత్య విషా,దము లేలినవాని
కవ,శ్యము నెగ్గొనరించు...భార. సభా. 1. 37.

ఉ. భంగముతోడ నున్న ననుఁ బంపు విరాటుని
మీఁద భూమికిం, జెంగట నుండు నాదయిన జీతపు
టూళ్ళులు సంతతంబు వా,నిం గడు గానిసేయు
...భార. విరా. 2. 119.. విజ్ఞా. వ్యవ. 72.

వ. ... వెట్టికుమ్మరి ఒక్కనికి జీత(ము) వడ్లఖ 8
బోయునికి జీతమునకు నెలఖ 3 ను...ద. శా. 4.
1243.

సీ. బాడిగ కూలి సంబళము జీత మనంగ వేతన
సంజ్ఞయై ఖ్యాతిఁ జెందు. ఆం. భా. 2. 303.

జ: జీతగాఁడు, జీతనాతములు.

జీనము వి. గుఱ్ఱపు పల్లమునకు క్రింద వేసెడు మెత్త.

సీ. ... పల్యాణ మొప్పును బల్ల మనఁగ, జానంబు

మెత్తన జీనంబు దనరును...ఆం. భా. 2. 199.

జీనము సం. విశ. (అ. ఆ. అ.) జీర్ణము, క్షీణము, శిథిలము. వి. అ. పుం. తోలుసంచి, చర్మపుటము.
శ్లో. జీనకార్ముకబస్తావీన్, పృథగ్దద్యాద్విశుద్ధయే, చతుర్ణామపి వర్ణానాం నారీర్హత్వాఽనవస్థితాః. మను. 11. 138.

జీని – చీని (ప్రయోగములందు జీని, చీని శబ్దములు భిన్నము లనుట కాధారము కానరాదు. దీనికి 'జీన్' అనియు రూపాంతరము అగును.).
విశ. శిల్పమునందు సున్నితమైనది.
చం. మిముకుఁ గడాని జీనిపని మేలిమి మంచముపై వసించి యుం,డినయెడ నొయ్యనన్ సఖులు నేర్పునఁ దోడ్కొని వచ్చి...విజ. వి. 2. 26.
శా. పన్నీట న్నయనంబు లొత్తెఁ దనువుం బాటీర పంకంబుతోఁ, జెన్నారం బద నిచ్చె గీఱి సిగ వేసెన్ డాయతు ల్సెట్టె జీ,న్సొన్నా పట్టె రుమాలు గట్టె జరతా చుట్టించు డాల్మించు మే,ల్మినా సన్నపు దుప్పటంబు దగ హాళిం గప్పె సొంపారఁగన్. హంస. 1. 75.
సీ. హెచ్చైన విలువ మేల్పచ్చడాల్ పచ్చడాల్ పచ్చడాల్ గల జీనిపని గుడార్లు. కృష్ణ. 3. 75.
గీ. జాళువా మేడ గన్గొని సంతసమున, డాయఁ జని యందు మేలి కడాని జీని, పనుల నలరొందు నొక పూలపాన్పునందు. అచ్చ. రా. సుం. 10.
జీనిసురఁటి–శిల్పము చేసిన సురఁటి.
సీ. రతిచేతి జీనిసురఁటి యా నిది యనంగఁ గళుకు బంగరు వ్రాఁత కాసె మెఱయ. వాల్మీ. 3. 80.
జ : జీనిగిరివాఁడు, జీనిసరిపెణ.

జీనిగిరివాఁడు వి. (√ జీని) ముచ్చివాఁడు (శ. ర.– ముచ్చెవాఁడు, చర్మకారుఁడు. అని చి.ని., మిశ్ర. బ్రౌ.).

జీనిసరిపెణ వి. (జీని + సరిపెణ) శిల్పము చేసిన గొలుసు.
సీ. నునువెడంద యురంబునను జీనిసరిపెణల్ మిన్న జన్నిదముతో మేలగొనఁగ. దశా. 7. 127.

జీనిసరులు వి. బ. ధాన్యవిశేషము.
వ. ...జీనిసరులు రాయసరులు...ప్రబంధ. 112., హంస. 4. 128.

జీనీ – జీని.
కం. వానికి మనోహర యనం,గా నొక యంగన యొసంగుఁ గంతుని తేజీ, కూన యన వాని గేదఁగి, జీనీ జముదాడి యనఁగ...శుక. 2. 549.

జీను^{1} వి. (హిం. జీన్) లంగరు.
గీ. బిట్టు కసరెత్తి మున్నీటి నట్టనడిమి, కరుగఁగా జీను వైచిన తరణి యనఁగ. రా. వి. 3. 18.
కం. ... ఉక్కు జీను దిగవైచినఁ వే,నెప్పుకొని కదలకుండెడు, కప్పలి విధమునను దేరు గదలక నిలిచెన్. శుక. 2. 11., కువల. 4. 92.
జ : జీనుఁగ్రోవి, జీనువ, జీనువముక్కులు, జీనువాయి.

జీను^{2} వి. జోనము; గుఱ్ఱముమీఁద వేసెడు పల్లము.
సీ. కుక్కపోతుకు జరీకుచ్చుల జీ నేల పూఁటకూళ్ళమ్మకుఁ బుణ్య మేల. వేణు. శ. 18.

జీనుఁగ్రోవి వి. (జీను^{1} + క్రోవి) పాములవాఁడూఁదెడు బుఱ్ఱ (శ. ర., బ్రౌ.).

జీనువ – జీనువాయి వి. (√ జీను^{1}) పక్షివిశేషము.
పి లావుక పసిరిక లకుముకి గిజిగాఁడు పూరేడు జీనువ కారుకోడి. ప్రబంధ. 284.
ఉ. జీనువముక్కుతోడఁ బ్రతిసేయఁగ వచ్చిన గోరఁదీరుగా, నీనియ లొచ్చి చుట్టి తన కిచ్చిన నాగరఖండము...వేం. పంచ. 4. 404.
పి. పగడంపు, జిట్ట గొబడి డాబ జీనువ వడ్రంగి గున్నంగి...ఆం. భా. 2. 93.

జీనువముక్కులు వి. బ. (జీనువ + ముక్కులు) ధాన్యవిశేషము.
పి. తమ్మిపూరాజనా లమ్ముడుకొణిగెలు జీనువముక్కులు చిలుకముక్కు,లు...హంస. 4. 128.

జీనువాయి – జీనువ. వి. (జీను^{1} + వాయి.) పక్షివిశేషము.
ఆ. అలక లురులు గాఁగ...చెలియదీమమునను వలరాజు వేఁటాడఁ, జిక్కె నా మనంబు జీనువాయి. శశాం. 2. 98.

జీబిలిక – జబిలిక (శ. ర.).

జీబు వి. 1. వస్త్రభేదము.
వ. ... శ్రీతోఁపులును శ్రీరామతోఁపులును... జీబులును సుగి పట్టంబులును సన్న వలిపెంబులు... ద్వా. 3. 188.
రగడ. వలిపంబులు దుప్పట్లును మాదా,వళులును జీబులు జిలిబిలిజాతులు...కవిక. 3. 195.
(క) స్త్రీల కట్టుబట్ట.
ఉ. ... కటిం, జందురకావి జీ బమర...ఆము. 5. 90.
(చ) పురుషునివస్త్రము.
సీ. పొన్నంచు పైఠాణి సన్న జీబు లొసంగెఁ గాంచన పటి కటీరాంచితునకు. ఘటికా. 2. 11.
చం. పడఁతి యొకర్తు చెందిరిక పావడఁ శైతడి యొత్తివైవ సు,గ్గడితపు జీబు నేత్ర మొక కామిని గట్ట నొసంగ...వసు. 5. 81.
2. గుంపు, సమూహము.
సీ. చివురు జొంపపు మావి జీబు మాయము సేసి పసిఁడి యుప్పరిగఁ దాఁ బ్రబలు ఉమి. విజ. వి. 1. 75.
కం. కొన ద్రుంచివైచు బాణపుఁ, బెనుఁజువ్వలు పాటి నేలపెట్టుగఁ బడి జీ,బున నిగిడి కాలుసేతులు, దునియలు గావించి ముందు దురుసున నడిచెన్. కువల. 2. 131.
3. కొబ్బరిచెట్టు మొదలగువాని మొవ్వులను జుట్టి యుండు పీఁచు (బ్రౌ.).
విశే. 1. సాంద్రము, దట్టమైనది.
గీ. చెలఁగు విరళంబు సాంద్రంబు జీబు నాఁగ. ఆం. భా. 3. 64.
2. గహనము, చొరరానిది.
సీ. ... గహనంబు జీబు నాఁగను జెలంగు. ఆం. భా. 3. 26.
జ : జీబుకొను.

జీబుకొను అ. క్రి. (జీబు + కొను) తఱుచగు.
రగడ. కురియు తేనెల జీబుకొన్న దంతట వనము. మనుచ. 3. 84.
ద్వి. కుఱుచమంటల జీబుకొని యున్న కసవు, చుఱచుఱఁ గమరంగ సురసుర పుట్టి. ద్వి. హరిశ్చ. పూ. 2232 పం.
ద్వి. తోరమై చీమకుఁ దూఱంగ రాక, కారు క్రమ్ముచు జీంద్రుకల మొరపముల, జీబుకొల్పుచు ...ద్వి. పరమ. 7. 489 పం.

జీబులుక వి. నాగబల (వృ. వి.).
గీ. ... జీబులు కవ నాగబల చెలంగు. ఆం. భా. 2. 66. (వ్రాఁత ప్రాఁత ప్రతిపాఠములు-'జీబిలిక' ముద్రి. పా., జిబులుక. బ్రౌ. పా.. జీబిలిక. చి. ని. పా.).

జీమూతకూటము సం. వి. అ. పుం. - మేఘములు శిఖరమందుఁ గలది-పర్వతము.

జీమూతము సం. వి. అ. పుం. 1. జీవనము యొక్క (- ఉదకము యొక్క) మూతము (- మూట)- మబ్బు. 2. కొండ. 3. తుంగముస్తె (వృ. వి.). 4. దేవతాడము, డావరడంగి (వృ. వి.). 5. ఘోషకలత, చేఁతిబీఱ (వృ. వి.). 6. (ఛంద) రెండు నగణములును పదునొకండు రగణములును గల దండకము.
దండకము. నకారంబులున్ రెంటిపై రుద్ర సంఖ్యాక రేఫంబు లన్నిల్వ జీమూత మయ్యెన్. అప్ప. 4. 262.

జీమూతమూలము సం. వి. అ. పుం. శటి, గంట్ల కచోరము (వృ. వి.).

జీమూతవాహనుఁడు సం. వి. అ. పుం.- జీమూతము (- మబ్బు) వాహనముగా గలవాఁడు - 1. ఇంద్రుఁడు. 2. శాలివాహన పుత్త్రుఁడగు నొక రాజు. 3. నాగానంద నాటకమున నొకపాత్రమగు జీమూతకేతుఁ డను విద్యాధరుని పుత్రుఁడు.

జీమూతవాహి సం. వి. న్. పుం. - మేఘమును గూర్చి మీఁదికి పోవునది-ధూమము, పొగ.

జీమూతుఁడు సం. వి. అ. పుం. 1. ఇంద్రుఁడు. 2. భృతికరుఁడు, జీవనదాత, పోషకుఁడు.

జీయు – జియ్య, జియ్యరు. (క. జీయ.) దేవుఁడు.
ద్వి. అన్యాయమున నీకు నహితంబు సేయ, ధన్యత్వ మీగి చోద్యము గాదె జీయ. బస. పు. 6. 278 పం. (ప్రాఁత ప్రతి పాఠము).

జీర వి. (సం. చీరమ్) రేఖ, గీఱ.
సీ. కంపతాకుల జీరుగంటులై వీపుల జీర లంటఁగఁ

బొదల్ దూఱువారు. పి. శకుం. 3. 104.

కం. ఇవి పందికొమ్ముగాయము, లివి సింగపుకోర
జీరలివి యేనుఁగు పోట్లివి పులిగోరుల చెనకులు,
నువుగింజకుఁ జోటిడదు తనువుఁ గనుము నృపా.
రా. వి. 3. 48.

కం. బంగారు తీవయుంబలె, నంగునఁ దగు పొలఁతి
మేన నారు దనర్చున్, బొంగారు మెఱుఁగులోపలి,
సింగారపు మిసిమి గ్రమ్మ జీరయ పోలెన్.
యయా. 4. 45.

సీ. రవసందిదండ జీరల దోరవాలిన మెడనిండఁ
గస్తూరి మెదిచి మెత్తి. చంద్ర. 3. 73.

జీరకము సం. వి. అ. పుం జీలకఱ్ఱ (వృ. వి.).

జీరగుండు వి. పందిటికిఁ గట్టు పాదరసపు బుడ్డి?
(బ్రౌ. మి.).

వ. ... మకర తోరణంబులును దెలిముత్తియంబుల
తోరణంబులును గలువడంబులు బలికూటంబులు
మేలుకట్లునుం జీరగుండ్లును మృగనాభిలేపనంబును
...ద్వా. 2. 4.

జీరణము సం — జీరకము.

జీరము సం. వి. అ. పుం. 1. కత్తి. 2. జీలకఱ్ఱ (వృ. వి.). 3. అణువు, నలుసు.

జీరా — జిరా (త. సీరా. హిం. జీరా.).

(కవచ విశేషము)

సీ. జోడనఁ గవచంబు శోభిలుఁ జిలుకత్తు జీరా
యనఁగఁ దద్విశేషము లగు. ఆం. భా. 2. 204.

జీరాడు అ. క్రి. (జీరు+ఆడు) 1-వస్త్రము కొంగు లోనగునది-నేల మొదలగు వానిపైఁ బడి పొరలు.

సీ. జీరాడు దుప్పటి చెఱఁగు చేఁబూని వెంబడి
గిండిగొని వచ్చు బుడుతఁ డొదుఁగ. ఉ. రా. 6.
190.

మ. జిలుగుంబయ్యెద కొంగు జాఱి వెనుకన్
జీరాడ ముత్యాల పేరులు వక్షోజతటిం బుటం
బెగయఁగాఁ ద్రోపాడఁ జన్నుల్ ... సారంగ.
3. 44.

సీ. అవనిభాగమున జీరాడు కుచ్చెలకొంగు లీలఁ
గెంగేలఁ గీలించు చెలువము...దశా. 2. 360.

2. వ్రేలు, వ్రేలాడు.

మ. గుహామాత్ర స్ఫటికాశ్మ సూత్రము సితేతు
చ్ఛేద గుచ్ఛచ్ఛటా, స్పృహఁ గైకొన్న శుకంబొ
యెమఱుతటిన్ జీరాడు పూవాఁగెతో, బహిరుడ్డీ
వత నొడ్డి నిల్చు రతిరాట్పట్టాశ్వమో నాఁగ న,
మ్మహిళా విభ్రమ కీర మొప్పు....పాండు. 4. 236.

స. క్రి. వ్రేలుచు దిగలాగు.

వ. ... ప్రోడలగు నెచ్చెలులు జీరాడు సిగ్గుల నీడి
గిలఁబడ...పారి. 2. 53.

జీరు వి. జీర, రేఖ.

మ. ... ఎల్లజీరుల కన్ గ్రేవల నబ్జపత్రముల
బారుల్ దీర్చు భద్రాకృతిన్. చం. రా. 2. 4.

అ. క్రి. జీరాడు.

గీ. మహిత కుచభార కంపిత మధ్యలగుచు, వర్థి
మొలనూళ్లు మెఱయఁ బయ్యెదలు జీరఁ, గరసరో
జాత కంకణ క్వణనములును, జరణ నూపురఘోష
ముల్ సందడింప. భాగ. 10 ఉ. 803.

గీ. కళవసం బూడ జలకమండలువు వీడ, జడలు
మహి జీరఁ జే జపసరము జాఱ. కువల. 2. 35.

సీ. నేల జీరక యుండఁ గేలఁ గుచ్చెలఁ బూనుకొని
యూడిగపు సతుల్గునిసి నడువ. శుక. 1. 321.

స. క్రి. గీఱు (శ. ర.).

జీరులాడు — జీరాడు.

వ. .... వేల్పుఁ గలువకంటులు క్రొమ్ముడులు
వీడఁ గీలుగంటు లంసంబులపై జీరులాడ. ఉ. రా.
3. 78.

జ: జీరాడు, జీరువాఱు, జీర్వాఱు.

జీరుకాడు అ. క్రి. (జీరుకు+ఆడు) వ్రేలాడు.

చం. మునివరు లేఁగ వెంట మృగముల్ నదిలిం
బని యంతనంత మేపున కటు నిల్పుచు న్నియమ
పూర్ణత వారు నిజాశ్రమాళికిం, జనినఁ దదార్ద్రి
బంధుర విశాలటటల్ ధర జీరుకాడ వెన్కొని
చెవి బక్కరించి యుఱుకుం బొడకట్టిన వెల్ల దాఁటు
చున్. కువల. 2. 64.

జీరుకు(ర్కు) వి. స్ఖలనము, తొట్రుపాటు; జాఱుట.

సీ. జీరుకు నాఁగను జీరుకుపాటు నాఁ దొట్రుపా
టనఁగను దొట్రు నాఁగ, దొట్రిలుట యనంగఁ
దొట్రగిల్లుట యన స్ఖలనసమాఖ్యలై వెలయు
చుండు. ఆం. భా. 1. 143.

రగడ. లలి విరునకుఁ బోరెడుతఱిఁ గుచలోలతలం జిక్కుచు లతలం జిక్కుచు, వలిగొను పూఁదేనియ జీరుకున జవమ్ములు దక్కుచు వమ్ములు దక్కుచు. చమ. 1. 67.

విణ. జరుగునది, జాఱునది.

కం. మీఱక కరములఁ గరములు, గారవముల మూఁది బారుగా మెట్లు కడున్, జీరుకు జతనం బను చున్, నీరముకడ డిగ్గి నీవు నీ వని చొరఁగన్. సూర్యతనయా పరిణయము. 3. (శ. ర.).

శా. ... అమ్మలా,రా మెల్లం దిగరమ్మ మెట్లు కడు జీర్కు...ఉ. హరిశ్చ. 3. 37.

జ : జీరుకాడు, జీరుకుపాటు, జీరుకుబండ, జీరుకు రాయి, జీరుకువాఱు.

జీరుకుపాటు వి. – జీరుకు (జీరుకు+పాటు).

సీ. జీరుకు నాఁగను జీరుకుపాటు నాఁ దొట్రు పా టనఁగను దొట్రునాఁగఁ, దొట్రిలుట యనంగఁ దొట్రగిల్లుట యన స్ఖలనసమాఖ్యమై వెలయు చుండు. ఆం. భా. 1. 143.

జీరుకు(ర్కు)బండ వి. (జీరుకు+బండ) 1. జాఱుడు బండ.

వ. ... కళావికలై పటాపంచలై యథాయథలై జలకట్టెల తండంబులై గొఱ్ఱెదాఁటులై జీరుకు బండమీఁది పోఁకలై జల్లించి యొకఁడు పోయిన త్రోవ నొకఁడు బోక...ప్రబంధ. 788.

2. జలవిహారమున జాఱుచు వినోదించుట కుపయోగించు బండ.

మ. అపు డంభోజహితుండు కృష్ణుఁ డనఁగా నాకాశపుం జీర్కు బండపయిన్ వేడుక నెక్కి జాఱుకొనుచుండన్ సాంధ్యరాగంపు హేమపుఁ జేలల్ దిగజాఱ వక్త్రములకుం బైఁ జాటుగా నంధకారపు నీలాంబరముల్ ధరించిరి సమగ్ర వ్రీడ దిగ్గోపికల్. నిరం. 2. 69. (చి. ని. పా.).

కం. దరిమెట్టి జీర్కుబండలఁ, జరణంబులఁ జక్కఁ జాచి జాఱిరి చామల్, సరియే మా పదములకని, యరుణాబ్జము శిరము ద్రొక్క నరిగిన కరణిన్. బహు. 2. 58. (చి. ని. పా. 'జిరుకుఁజట్టుల.' ముద్రి. పా.).

చం. అలకలు నాసికామణియు నన్నువకౌనుఁ గుచద్వయంబుఁ గుండలములుఁ జంచలింప జఘనంబున హస్తము లూఁది జీర్కుబండల దిగజాఱి రొండొరుకడం దరళాతులు....పారి. 4. 33. (శ. ర. పా.).

బ. బాల క్రీడావిశేషము.

సీ. తర్కపాతంజల కర్కశ ప్రస్తరమండలంబున జీర్కుబండలాడి. కాళిందీకన్యా పరిణయము. 1. 32. ('జిర్కుబండ, అపముద్రి.).

సీ. తొగరా చలువమేడ మగరా కొణిగలోఁ బలకల జీరుకుబండ లాడి. చంద్రా. 1. 42.

జీరుకు(ర్కు)రాయి - జీరుకుబండ. (√ జీరుకు) హంస. 3. 146.

జీరుకువాఱు అ. క్రి. (√ జీరుకు) జాఱు, జీరువాఱు.

ఉ. .... సింగార మెసంగ నంగతిగఁ గమ్మని క్రొవ్విరి తేనెసోనలన్, జీరుకువాఱు కేళివనసీమ విహారము సేయుచున్నచోన్. సమీర. 2. 44.

సీ. పొడవెన్నెలల నంచపడఁతి జీరుకువాఱు వఱ వొందు నెలఱాల బావియైన. రామా. 6. 128.

జీరు(లు)వాఱు అ. క్రి. (జీరు+పాఱు) 1. వ్రేలాడు.

సీ. ముడువంగ నేర్తురు మూలదాపటికి రాఁ జికుర బంధము లీగి జీరువాఱ. కాశీ. 3. 109.

2. జాఱు.

చం. చిలుపని కమ్మతేనియలు చిప్పిలి హస్తము లస్తకంబునన్, నిలువక జీరువాఱు నెడ...నైష. 1. 92.

మ. జిలుగుంబయ్యెద జీరువాఱ యొడలన్... నైష. 6. 67.

సీ. వ్రేయు పూదండల వెడలు తేనియసోన జీరువాఱఁగ నిందుఁ జేరరాదు. సీమం. 3. 67.

సీ. చెక్కుటద్దములపైఁ జిందు జీరులువాఱ విభ్రతుఁడై కన్నీరు నించువాని. కృ. శకుం. 8. 8. (జీరలువాఱు-ముద్రి. పా.).

3. (– జీర్వాఱు) ప్రసరించు, వ్యాపించు.

గీ. చిన్న లేనవ్వు చెక్కుల జీరువాఱ. విక్ర. 8. 28.

సీ. తరళ హాటక రత్న తాటకదీప్తులు చెక్కుటద్దములపై జీరువాఱ. హర. 5. 29., కాశీ. 1. 45.

జీర్ణ సం. వి. అ. స్త్రీ. జీలకఱ్ఱ (వృ. వి.).

జీర్ణకము సం. విణ. (అ. ఆ. అ.) జీర్ణించినది, శిథిలమైనది.

జీర్ణదారువు సం. వి. ఉ. పుం. వృద్ధదారకము, బొద్ది (వృ. వి.).

జీర్ణపత్త్రము సం. వి. అ. న. 1. ఎండిన యాకు. 2. పట్టికాలోధ్రము, ఎఱ్ఱలొద్దుగు (వృ. వి.).

జీర్ణపర్ణము సం. వి. అ. పుం. కదంబము, కడిమి (వృ. వి.). న. వాడిపోయిన ఆకు.

జీర్ణఫుంజి సం. వి. ఈ. స్త్రీ. వృద్ధదారకము, బొద్ది (వృ. వి.).

జీర్ణబుధ్నము సం. వి. అ. పుం. రేవటితుంగ (వృ. వి.).

జీర్ణము సం. విణ. (అ. ఆ. అ.) 1. పురాతనము, ప్రాఁతది. 2. ముదిసినది. 3. శిథిలమైనది, క్షీణించినది. 4. చినిఁగినది (వస్త్రాది). 5. జఠరాగ్నిచే పక్వమైనది, అఱిగినది. వి. అ. పుం. జీలకఱ్ఱ (వృ. వి.). న. శైలజము, సుగంధద్రవ్యవిశేషము, రాపూవు.

జీర్ణవజ్రము సం. వి. అ. న. వైక్రాంతమణి.

జీర్ణి సం. వి. ఇ. స్త్రీ. — జీర్ణత - 1. అఱుగుట. 2. ముదిమి; శిథిలత.

జీర్ణించు సం. అ. క్రి. 1. అఱుగు.

కం. వాతాపివలన నెఱిఁగితో, శీతకిరణ కడుపు చొచ్చి జీర్ణింపని యీరీతి...మనుచ. 3. 39.

2. శిథిలమగు, క్షీణించు.

కం. జీర్ణించు వెండ్రుకలు కడు, జీర్ణించును లోచనములు చెవులును ముక్కున్, జీర్ణించుఁ గాని యాశలు, జీర్ణింపవు ముదిమి నరుని జెందిన వేళన్. వి. పు. 6. 179.

3. ముదియు, వార్ధకము నొందు.

మ. కనుఁగా కెంతయు వృద్ధభావ మనుచున్ గావ్యుండు శాపించి పోయిన జీర్ణించియు మామపై నలుగఁ డయ్యెన్ రాజు సామాన్యుఁడే. ఉ. రా. 6. 401.

న. క్రి. అఱుగఁజేయు.

సీ. శీతరోచిని మ్రింగి జీర్ణించుకోలేని చెనఁటి రాహువు నాజ్ఞ సేయఁదగదె. భాను. 3. 61.

జీర్ణోద్ధారము సం. వి. అ. పుం. శిథిలమైన దేవాలయాదులను మరల బాగుచేయుట; పూర్వప్రతిష్ఠాపితము లగు లింగాదులకు భగ్నత మొదలగునవి కలుగఁగా వానిని స్వస్థానమునుండి లేవఁదీసి యా స్థానమున క్రొత్తవి స్థాపించుట.

జీర్యత్ సం. శత్ర. జీర్ణించుచున్న.

జీర్యమాణము సం. విణ. (అ. ఆ. అ.) జీర్ణింపఁజేయఁబడుచున్నది.

జీర్వాఱు — జీరువాఱు (జీరు+పాఱు).

(ప్రసరించు, వ్యాపించు)

సీ చిఱుతనూఁకుల నింగి జీర్వాఱు గేహవప్రముల నిచ్చెన లేక ప్రాఁకిప్రాఁకి. కకు. 1. 120.

జీర్వి సం. వి. ఇ. పుం. 1. పరశువు, గండ్రగొడ్డలి. 2. పశువు. 3. బండి. 4. దేహము (కల్ప.). 5. గుల్మము. 6. మద్గువు, నీరుకాకి. 7. చటకము, పిచ్చుక (కే. ని.).

జీఱిక వి. కల్లు తీసెడి యొక చెట్టు.

ఉ. జీఱిక కల్లు ద్రావి...వన్యకాంతలు రమింతురు తద్విపినాంతరంబులన్. కు. సం. 6. 702. (వన్నెకాంతలు. ముద్రి.).

జీలకఱ - జీలకఱ్ఱ. వి. (సం. జీరకః) జీరకము.

గీ. అంత నిందుమతి కొసఁగె హర్షమునను, జీలకఱ గుడమును రాజశేఖరుండు. ఇందు 6. 47.

జ : జీలకఱప్రాలు.

జీలకఱప్రాలు వి. (జీలకఱ + ప్రాలు) ధాన్యవిశేషము.

వ. ... కస్తూరిపట్టెలు చెన్నంగులు శ్రీరంగాలు చింతపూలు గోరాజనాలు సన్నమణ్ణెంగులు జీలకఱప్రాలు పోతుగంటరాజనాలు...ప్రబంధ. 112.

జీలకఱ్ఱ — జీలకఱ (శ. ర., నా.).

జీలుః జీః వి. పారావత విశేషము.

కం. మేలైన లకోరి లొడ్డీలుం బదతీలు పల్లటీల్పక్కువలున్, జీలుం బకదార్లును గూకీలు ననెడు పేరులం దగిన పార్వములన్. సారంగ. 1. 117.

జీలుగు (వు)^1 వి. దీర్ఘయష్టి, బొందుబెండు (ఉదా. జీలుగుబెండు).

గీ. జీలు గనఁగను దీర్ఘయష్టిక దనర్చు. ఆం. భా. 2. 64.

సీ. తడి యింకునిలఁ జేమమడివోని తమ్మిగుంపులను జీలుగుల నెండలు గడవుచు. ఆము. 2. 5[illegible].

కం. ప్రేలకు జీలుగు వెరిఁగిన, మాలెకుఁ గంబంబు గాదు మాటలు మిగులన్, నాలుగు గఱచిన యంతనె, చాలునొ మగతనముఁ జూప సాత్యకి యొదురన్. ఉ. హరి. 3. 60. (పిరేశ. పా.).

సీ. జీలువు పెరిఁగిన మాలెకంబము గాదు గొడ్డుఁ బెంచినఁ బాఁడిగోవు గాదు. నీతి 70.

జీలుగు² (పు) వి. పక్షి విశేషము,

సీ. జీలువు తీనువ జిట్ట చింద వెలిచె గున్నంగి కొన కొనఁగోడి పికిలి. సుద. 3. 194.

జీవ సం. వి. ఆ. స్త్రీ. 1. వీణె మొదలగువాని తంతి చక్కఁగా మ్రోఁగుటకు తంతి క్రింద నుంచెడు కంబళి పిఁచు లోనగునది (శ. ర.). 2. పాలకూర, జీవంతిక (వృ. వి.). 3. వింటినారి 4. భూమి. 5. శింజితము, భూషణధ్వని. 6. వస (వృ. వి.). 7. జీవనోపాయము, బ్రతుకుఁ దెరువు. 8. జీవనము, బ్రతుకు.

జీవంజీవము సం. వి. అ. పుం. 1. చకోరము, వెన్నెల పులుగు; వన్నెపులుగు. (భోజ్యవస్తువులయందు విషపరీక్షకై యీ పక్షి లావశ్యకములు (కల్ప.). 2. వృక్షవిశేషము (హేమ. ని.).

జీవంతము సం. వి. అ. పుం. 1. ప్రాణము. 2 ఔషధము, మందు.

జీవంతి సం. వి. ఈ. స్త్రీ. 1. పాలకూర (వృ. వి.). 2. జమ్మి (వృ. వి.). 3. శటి,గంట్లకచోరము (వృ. వి). 4. తిప్పతీఁగ (వృ. వి.). 5. బదనిక (వృ. వి.). 6. స్వర్ణహారితకి, పచ్చని కరక (వృ. వి.).

జీవంతుఁడు సం. విణ. (అ. ఆ. అ.) జీవించియున్నవాఁడు.

జీవకము సం. వి. అ. పుం. 1. పీతసాలము, వేఁగిస (వృ. వి.). 2. గంధద్రవ్యవిశేషము, కూర్చశీర్షము.

జీవకుఁడు సం. విణ. (అ. వికా. అ.) 1. జీవించువాఁడు. 2. సేవకుఁడు. 3. వడ్డిచేత బ్రతుకువాఁడు. వి. అ. పుం. 1. అహితుండికుడు, పాములవాఁడు. 2. శ్రేష్ఠుడు. 3. క్షపణకుఁడు, బౌద్ధసన్న్యాసి.

జీవగఱ్ఱ మి. వి. (జీవ + కఱ్ఱ) 1. శ్రుతిని హెచ్చుతగ్గులు చేయుటకు వీణతీఁగలను చుట్టి తుదిపట్టున గ్రుచ్చియుంచిన చెవివంటి బిరడా.

సీ. విపులతరంబగు వీణె దా నది యెంత కారణంబగు జీవగఱ్ఱ యెంత. చతుర్వేదసారము. 151.

సీ. శ్రుతికి నుత్కర్షంబుఁ జూపంగనలయుచోఁ జెవి ద్రాడు బిగియించు జీవగఱ్ఱ. క్రీడా. 1.136.

2. జీవనౌషధము, జీవాతువు.

శా. దేవబ్రాహ్మణ భక్తిప్రోవు ప్రియవక్తృత్వంబు కాణాచి వి,ద్యావైదుష్యముదిక్కు ధర్మమునకుం దార్కాణ మర్యాదకున్,తావౌచిత్యము జీవగఱ్ఱ హితశిష్టవ్రాత సంతోషణ, శ్రీవజ్రాంగి యజాతశత్రుఁడు మహీభృన్మాత్రుఁడే చూడఁగన్. విజ. వి. 1. 20.

సీ. బలవదంతర్విరోధులకును వేర్విత్తు శ్రేయోవధూటికి జీవగఱ్ఱ. విప్ర. 1. 84.

సీ. జలజ సాయకునకు సంకేత భవనంబు శృంగారచేష్టకు జీవగఱ్ఱ. చంద్రా. 2. 10.

ఉ ... లం,కావిభు జీవగఱ్ఱ ... అనన్ దనర్చిన త్రికూటము సుమ్మిది లక్ష్మణాగ్రజా. రామా. 7. 140.

జీవచ్ఛవము సం. వి. అ. పుం. మనుపీనుఁగు, బ్రతికి యుండు శవము (జీవించి యున్నను శవమువలె ప్రయోజనము లేనివానిని దెలుప నుపయుక్తము)

గీ. కృష్ణరాయలతో దివి కేఁగలేక, బ్రతికి యున్నాఁడ జీవచ్ఛవంబ నగుచు (పెద్దనచాటువు).

జీవజీవము సం. వి. అ. పుం. చకోరము, వెన్నెల పులుఁగు (వాచ.).

జీవత్పతి సం. వి. ఇ. స్త్రీ. బ్రతికియున్న మగఁడు గల స్త్రీ. పుం. బ్రతికియున్న మగఁడు.

జీవత్పత్ని సం. వి. ఈ. స్త్రీ. బ్రతికియున్న మగఁడు గల స్త్రీ.

జీవత్పితృకుఁడు సం. విణ. (అ. ఆ. అ) బ్రతికి యున్న తండ్రి గలవాఁడు.

జీవథము సం. విణ. (అ. ఆ. అ.) 1. జీవనము కలది;

చిరాయువు కలది. 2. ధార్మికమైనది. వి. అ. పుం. 1. జీవనము, ప్రాణము. 2. తాఁబేలు. 3. నెమిలి 4. మబ్బు.

జీవద సం. వి. ఆ. స్త్రీ. జీవంతిక. పాలకూర (వృ.వి.).

జీవదంతము సం. వి. అ. పుం. ఏనుగు జీవించి యుండఁగా కోసిన దంతము (దీనికి కాంతి అధికము).

గీ. పునుఁగుఁబిల్లులు జల్లులు పొగడపండ్లు, జీవదంతముల్ కుంతముల్ సెలసువిండ్లు .... ఆ నృపాలు.
సముఖమునఁ బెట్టి చెంచులు సాఁగి మ్రొక్కి. చంద్రా. 2. 41.

జీవదాత్రి సం. వి. ఈ. స్త్రీ. 1. బుద్ధి అను ఓషధి (వృ. వి.). 2. జీవంతి, పాలకూర (వృ. వి.).

జీవదుఁడు సం. విశ. (అ. ఆ. అ) జీవము నిచ్చువాఁడు. వి. అ. పుం. 1. జీవము నిచ్చువాఁడు- వైద్యుఁడు. 2. జీవము ఖండించువాఁడు- పగవాఁడు.

జీవదృష్ట సం. వి. ఆ. స్త్రీ. జీవంతి, పాలకూర (వృ. వి.).

జీవధనము సం. వి. అ. న. గవాది రూపధనము.

సీ. భూమియుఁ బస మాల గోమహిషాది జీవధనంబు వోలియ భూవరులు మేరఁదప్పి ... భార. శాం. 3. 260., నె. శా. 3 1121.

జీవధాని సం. వి. ఈ. స్త్రీ. (ప్రాణులు ఉండుటకు ఆధారమైనది)- భూమి.

జీవన సం. వి. ఆ. స్త్రీ. 1. మేద అను ఓషధి (వృ.వి.). 2. పాలకూర (వృ. వి.).

జీవనము సం. విశ. (అ. ఈ. అ.) జీవనమునకు సాధనమైనది (అన్నాది). వి. అ. పుం. 1. గాలి. 2. మజ్జ. ఎముకలలోని క్రొవ్వు. న. 1. మనుగడ, ప్రాణధారణము. 2. జీవిక, బ్రతుకుతెరువు 3. నీళ్లు. 4. హైయంగవీనము, ముందునాఁటి పాలు చిలికి తీసిన వెన్న కాఁచిన నెయ్యి. 5. ప్రాణము, ఉసురు.

జీవన యోని సం. వి. ఇ. స్త్రీ. (న్యాయ.) దేహమందు ప్రాణసంచారమునకు కారణమై అతీంద్రియ మగు యత్న విశేషము.

జీవనాఘాతము సం. విశ. (అ. ఆ. అ.) జీవనము పోఁగొట్టునది. వి. అ. న. 1. విషము. 2 జీవనము పోఁగొట్టుట (కల్ప.).

జీవనావాసుఁడు సం. వి. అ. పుం. వరుణుఁడు.

జీవని సం. వి. ఈ. స్త్రీ. 1. మహామేద (వృ. వి.). 2. జీవంతి, పాలకూర (వృ. వి.).

జీవనిక సం వి. ఆ. స్త్రీ. హారీతకి, కరక (వృ. వి.)

జీవనీయ సం. వి. ఆ. స్త్రీ. జీవంతి· పాలకూర (వృ. వి.).

జీవనీయము సం. విశ. (అ. ఆ. అ.) ఉపజీవ్యము, జీవించుట కాధారమైనది. వి. అ. న. నీరు·

జీవనుఁడు సం. వి. అ. పుం. పరమేశ్వరుఁడు. 2. పుత్త్రుఁడు.

జీవనేత్రి సం. వి. ఈ స్త్రీ. సైంహాలి. సింహళదేశపు పిప్పలి (వృ. వి.).

జీవనౌషధము సం. వి. అ. న. జీవాతువు, బ్రతికించు మందు.

జీవన్ముక్తి సం. వి. ఆ. స్త్రీ. జీవించి యుండఁగానే కర్మబంధాది విముక్తి నొంది బ్రహ్మనిష్ఠ గలిగి యుండుట (వ్యతి. విదేహముక్తి).

జీవన్ముక్తుడు సం. విశ. (అ. ఆ. అ.) జీవన్ముక్తి పొందినవాఁడు, జీవించియుండఁగానే జ్ఞానమువలన సమస్తబంధములను ఖండించి బ్రహ్మనిష్ఠుఁడై ముక్తిపొందినవాఁడు.

జీవన్మృతుఁడు సం. విశ. (అ. ఆ. అ.) జీవించి యుండియు చచ్చినవాఁడు, బ్రతికి యుండియు ప్రయోజనము లేనివాఁడు.

సీ. అధమాధముం డనిష్టాన్వితుండుఁ బ్రవాసి జీవన్మృతులు వీరు క్షితితలమున. రామలిం. 82.

జీవపతి సం. — జీవత్పతి.

జీవపత్ని సం. — జీవత్పత్ని.

జీవపత్త్రము సం. వి. అ. న. కసుగందని క్రొత్త యాకు, వాడిపోవని యాకు.

జీవపుత్త్రము సం. వి. అ. పుం. పుత్త్రజీవము, పుత్త్రజీవి (వృ. వి.).

జీవపుత్త్రుఁడు సం. విశ. (అ. ఆ. అ.) బ్రతికియున్న

పుత్త్రులు గలవాఁడు.

జీవపుష్ప సం. వి. ఆ. స్త్రీ. బృహజ్జీవంతీ వృక్షము, పెద్ద మనుబాల, పెద్దపాలకూర (వృ. వి.).

జీవప్రియ సం. వి. ఆ. స్త్రీ. హరీతకి, కరక (వృ.వి.).

జీవమందిరము సం. వి. అ. న. జీవునకు భోగగృహము —దేహము.

ఇశ్లే: జీవగృహము మొ.

జీవమాతృక సం. వి. ఆ. స్త్రీ. సప్తమాతృకలలో నొకరు.

శ్లో. కుమారీ ధనదా నందా విమలా మంగలా బలా, పద్మా చేతి చ విఖ్యాతా స్సప్తైతా జీవ మాతృకాః (విధాన పారిజాతము.).

జీవము సం. విణ. (అ. ఆ. అ.) బ్రతికియున్నది, ప్రాణము కలది. వి. అ. పుం. 1. ప్రాణము, ఉసురు. 2. బ్రతుకు, మనుగడ. 3. ప్రాణి, జంతువు, 4. జీవిక, బ్రతుకు తెరువు; వృత్తి. 5. లింగదేహము. 6. జీవంతి, పాలకూర (వృ. వి.). 7. వేఁగిస (వృ. వి.).

జీవములోవు – ప్రాణములు పోవు, చచ్చు.

ఉ. ఆ యవనీ సురాసురచయం బురసత్త్వల... గణాధిపులఁ గాంచుచు మీఁదికి మీఁద జీవము, లోవయిరి కొందఱు....కు. సం. 2. 201.

జీవరక్తము సం. వి. అ. న. ఋతురక్తము.

జీవరత్నము సం. వి. అ. న. శ్రేష్ఠరత్నము.

గీ. జీవరత్నంపు మెరువు చికిలికెంపు, బిరడలు గరుడ పచ్చల కరివె జీని, వ్రాఁత హొంబట్టు గవుసెన రాణఁ దనరు, నీకై యొక యింతి నిల్పెను వెలఁది యెదుట. వాల్మీ. 3. 132.

ద్వి పరివేష మధ్య విభాసితుం డైన, తరణియో యనఁ దొట్లఁ దనరార నునుప, జీవరత్నము చలించిన మాడ్కిఁ దుంటి, క్రేవ లెత్తుచు నిరుగేలు సాఁచుచును. అ. మ. క. i. 25 పౌ. 10 పం., ద్వి. పరమ. 1. 36.

జీవలోకము సం. వి. అ. పుం. 1. మర్త్యలోకము. (వై. ని.). 2. ప్రాణి సమూహము.

శ్లో. ఆలోకమార్కాదివ జీవలోకః. సం. రఘు. 5. 35. (చూ. మల్లి. వ్యా.).

3. సంసారము (వాచ.).

జీవవల్లి సం. వి. ఈ. స్త్రీ. క్షీరకాకోలి, పాలకారు కొల్లి (వృ. వి).

జీవవృత్తి సం. వి. ఇ. స్త్రీ. పాశుపాల్యము, గోవులు గుఱ్ఱములు మొదలగువానిని కాచి బ్రతుకుట.

జీవశాకము సం. వి. అ. పుం. మాలవదేశ ప్రసిద్ధమగు నొకానొక శాకము.

జీవశుక్ల సం వి. ఆ. స్త్రీ. క్షీరకాకోలి, పాలకారు కొల్లి (వృ. వి.).

జీవశ్రేష్ఠ సం. వి. ఆ. స్త్రీ. ఋద్ధి అను ఓషధి.

జీవసాధనము సం. వి. అ. న. 1. ధాన్యము, 2. జీవనాధారము.

జీవసువు సం. వి. ఊ. స్త్రీ. జీవత్పుత్త్రిక, బ్రతికియున్న బిడ్డలు గల ఆఁడుది.

జీవస్థానము సం. వి. అ. న. మర్మస్థానము, నెఱను, ఆయువుపట్టు (హలా. ని.).

జీవాంతకము సం. వి. అ. పుం. 1. కొయ్యతోఁటకూర (వృ. వి.). 2. చిట్టికూర (వృ. వి.) (శ. ర.).

జీవాంతకుఁడు సం. వి. అ. పుం. – ప్రాణులను చంపువాఁడు–శాకునికుఁడు, పిట్టవేఁటకాడు.

జీవాతువు సం. వి. ఉ. పుం. న. – జీవింపఁజేయునది– 1. అన్నము, వంటకము. 2. జీవనౌషధము; మృతసంజీవనౌషధము; ఔషధము; 3. జీవనము, బ్రతుకు.

శ్లో. రే హస్త దక్షిణ మృతస్య శిశోర్ద్విజస్య జీవాతవే విసృజ శూద్రమునౌ కృపాణమ్. ఉ. చ. 2.10.

4. సలిలము, ఉదకము (కే. ని.).

జీవాత్మ సం. వి. న్. పుం. ప్రాణి, దేహి, జీవుఁడు.

జీవాధారము సం. వి. అ. పుం. 1. జీవుని కాధారము. 2. హృదయము. 3. దేహము. 4. జీవనాధారము, జీవనోపాయము.

జీవాల సం. వి. ఆ. స్త్రీ. సైంహలి, సింహళదేశపు పిప్పలి (వృ. వి.).

జీవాళము వి. (క. త. జీవాళ) సారము, నిగ్గు.

ద్వి. నీలంపు రంగులో నికరంపు కప్పు, బాలేందు లోపలఁ బసపట్టు నొసలు, వలరాజువిండ్ల జీవాళ

ముల్ బొమలు, కలువలలోని చొక్కములు నేత్రములు. అ. మ. క. 5. 231 పా. 6 పం.

జీవాళి వి. (సం.జీవ. క. జీవాళ.) వీణ మొదలగు వాని తంతి చక్కఁగా మ్రోఁగుటకు తంతి క్రింద నుండెడు పీఁచు.

ద్వి. తుదగోటికొనలఁ దంత్రులు గూడ మీఁటి, ముదమున జీవాళి మొరయఁ బట్టించి. ద్వి. హరిశ్చ. పూ. 952 పం.

సీ. శ్రుతి గూడఁ దంత్రులు సుడిగొళ్ళ మీఁటుచు జీవాళిఁ పట్టించి చెలఁగు రత్న, కంకణధ్వనులతోఁ గరపల్లవాంగుళు లల్లార్చుచును నేర్పులెల్ల మెఱసి. హరిశ్చ. 2. 106.

జీవి సం విణ. (న్. సి. న్.) 1. జీవించువాఁడు, బ్రతుకువాఁడు. 2. జీవము కలవాఁడు. వి.న్.పుం. ప్రాణి (చూ. భార. స్త్రీ. 1. 10.). జీమూతవాహను జీవివాపి. నైష. 7. 81.

జీవించు సం. అ. క్రి. బ్రతుకు.

ఉ. మంచిగ బ్రీతిఁ బాయక సమస్త జనంబులు దన్నుఁ గొల్వ జీ,వించిన ధన్యుఁడు ... కు. సం. 10. 562.

కం. అనపత్యుఁడ నై జీవిం,చిన మృతిఁ బొందినను నిర్విశేషంబు ... భార. ఆది. 5. 74.

జీవిక సం. వి. ఆ. స్త్రీ. బ్రతుకుతెరువు, జీవనోపాయము; వృత్తి.

జీవితకాలము సం. వి. అ. పుం. ఆయువు, బ్రతికియుండు కాలము.

జీవితజ్ఞ సం. వి. ఆ. స్త్రీ. - బ్రతికియున్నట్లు తెలుపునది-నాడి.

జీవితము సం. విణ. (అ. ఆ. అ.) 1. జీవయుక్తము, జీవించి యుండునది. 2. జీవము వచ్చినది, మఱల బ్రతికినది. వి. అ. న. 1. మనుగడ, బ్రతుకు, జీవనము. 2. ప్రాణము. 3. జీవితకాలము 4. జీవిక, బ్రతుకుతెరువు. 5. జీతము, వేతనము.

వ. ఋతుపర్ణునొద్ద నూఱు గద్యాణంబుల జీవితంబు వాఁడు. భార. అర. 2.158.

ఉ. జీవితమిచ్చి యాదరము సేసి జలౌదన సంవిభాగ సం,భావనకల్మి నే ధరణిపాలుఁడు భృత్యులఁ బ్రోచు ... వేం. పంచ. 1.384.

జీవితేశము సం. వి. అ. పుం. 1. జీవాతువు, జీవగఱ్ఱ (కల్ప.). 2. ద్రవిణాగమము, ధనముయొక్క రాఁబడి (వై. ని.).

జీవితేశుఁడు సం. విణ. (అ. ఆ. అ.) ప్రాణములకు నాథుఁడు. వి. అ. పుం. 1. యముఁడు. 2. సూర్యుఁడు. 3. చంద్రుఁడు. 4. ప్రాణేశ్వరుఁడు, ప్రియుఁడు, చెలువుఁడు.

జీవిలి – జిబిలి.

మ. తలలోఁ బేలును గండ్లలోనఁ బుసి దంత శ్రేణిలోఁ దావి పీ,నులలో జీవిలి నాసలోఁ బడిసెమున్ నోటం గఫంబూరుటల్. శుక. చ. 3.44.

జీవుఁడు సం. వి. అ. పుం. 1. క్షేత్రజ్ఞుఁడు, జీవాత్మ. (ఆర్హతమతమున) అనేకాంతవాదుల జీవాస్తికాయుఁడు (జీవుఁడు:- అనాదిసిద్ధుఁడు, ముక్తుఁడు, బద్ధుఁడు అని మూఁడు తెఱఁగులు. వీరిలో అనాది సిద్ధుఁడు- జీవాస్తికాయుఁడు. మోహాదిబంధములు వీడినవాఁడు–ముక్తుఁడు. మోహాదులచేత ఆవృతుఁడైనవాఁడు – బద్ధుఁడు. (వేదాంత.) ఉపాధిప్రవిష్టుఁడు (అనఁగా వాఙ్మనః ప్రాణేంద్రియగ్రామమును జొచ్చినవాఁడు) అగు బ్రహ్మము; ఘటావచ్ఛిన్నమగు ఆకాశమువలె శరీరత్రయావచ్ఛిన్నమగు చైతన్యము;అద్దమునందలి ముఖప్రతిబింబమువలె బుద్ధియందలి చైతన్యప్రతిబింబము; సాభాసాహంకారమగు చిత్ప్రతిబింబము. 2. కర్ణుఁడు. 3. బృహస్పతి. 4. విష్ణువు.

జీవేంధనము సం. వి. అ. న. మండుచున్న వంటకట్టియ (విల్యమ్సు).

జీవోపాధి సం. వి. ఇ. పుం. 1. జాగ్రత్స్వప్న సుషుప్త్యవస్థలలో నొకటి. 2. మాయ.

జీవ్య సం. వి. ఆ. స్త్రీ. 1. హరీతకి, కరక (వృ. వి.). 2. జీవంతి, పాలకూర (వృ. వి). 3. గోక్షు దుగ్ధయను అమృత సంజీవని (వృ. వి.).

జీవ్యము (సం. విణ. అ. ఆ. అ.) జీవనమునకు హితమైనది; జీవనానుకూలమైనది. వి. అ. న. జీవితము.

ఝు, ఝూ

ఝుం వి. ఝుమ్మ యొక్క రూపాంతరము (చూ. ఝుమ్మ).

ఝుంగము సం. వి. అ పుం. వృద్ధ దారకము, బొద్ది (వృ. వి.).

ఝుంగితుఁడు సం. విణ. (అ. ఆ. అ) త్యజింపఁబడినవాఁడు. విడువఁబడినవాఁడు. వి. అ. పుం. చండాలుఁడు, మాలవాఁడు (విల్యమ్సు).

ఝుంజము – జేంజేఱుకట్ట వి. 1. దీపావళిపండుగ నాటి రాత్రి బాలురు కాల్చి త్రిప్పెడు ఱెల్లు విడవలి లోనగువాని నిడుపాటి సన్నకట్ట (శ. ర.). 2. కాష్ఠదీపిక.

సీ. వనకరు ల్దవవహ్ని యను ఝుంజములు సోఁకఁ గరము లెత్తుచు గొంచె పరువువాఱె. కువల. 1.95.

సీ ఝుంజము దుందురు సురుడు దివ్వెనకోల యనఁ గాష్ఠదీపికాహ్వయము చెలఁగు. ఆం. భా. 2.165. (వ్రాఁత, ప్రాఁత ప్రతుల పాఠము).

ఝుంజాము – జేంజము. (చి. ని, శ. ర.).

ఝుంఝుం వి. (చూ. ఝుమ్మ) తుమ్మెదలు మ్రోయుటయందగు ధ్వని కనుకరణము.

ఉ. కమ్మని తేనియల్ దఱుము కాలువలై ప్రవహింప మీఁద ఝుం, ఝుమ్మని మ్రోయు తుమ్మెదల జొంపము .... వరాహ. 9. 148.

ఝుంఝుఱించు అ. క్రి. (√ జేంజేఱు) ఝుంఝుఱుగా నగు, చెదరు.

వ. అప్పు డనిర్వార గర్వధామంబు లగు నత్త్రామ చూడ సార్వభౌమంబు లతిరూక్షవీక్షాపరంపరలఁ జఱచుఱం జూచి పవరంజుకొని ఝుంఝుఱించిన మెడలు నిగుడించుకొని ... కువల 4. 209.

ద్వి. ముంజు గబ్బులతుట్ట ముదుక వెండ్రుకలు, ఝుంజఱింపఁగ విదుర్చుచు ఝుఝ్ఝు మనుచు. అ. మ. క. 2. 80 పా. 2089 పం. (క్రొత్తప్రతి).

ఝుంఝుఱు విణ. (క. ఝుంజురు) చింపిరిగా నున్నది, చెదరినది (దీనికి కొన్ని పట్ల ఉవర్ణ లోపము).

సీ. కఱకులై పీడిన కుఱుచ ఝుంఝుఱు వెండ్రుకలును గండెనచాయ కాయములును. కాశీ. 8.188.

(హంస వర్ణనము) సీ. తొడరు ఝుంఝుఱు మేని దుర్వికారంబునఁ బులుఁగుఁజుట్టాల బిట్టులియఁ జేయు. నైష. 2. 6. (ఝుంఝుఱుమేను = చెదరిన యీఁకలతోడి శరీరము).

చం. బలసిన హాల్లకచ్ఛటలపైఁ దమ ఝుంఝుఱు ముఁడ్లు రాయఁగాఁ, గలమము లుండుఁ బండి యొఱగంబడి ... ఆము. 1. 67.

సీ. ఝుంఝువెండ్రుక లెత్తిచుట్టిన లేఁదీఁగ నన్నగాధీశ్వరు పగిది మెఱయ. విక్ర. 2. 123.

వి. (= ఝుంజము, దుందుఱు) 1. ఝుంఝుఱుకట్ట (శ. ర.). 2. జుట్టు.

సీ. ... ఝుంఝుఱు సిక జుట్టుచుం చనంగ, శిఖ యొప్పు ... ఆం. భా. 2. 146.

ఝుంఝుఱుఁగొప్పు – చింపిరి కొప్పు.

ద్వి. చోఱమీసలును ఝుంఝుఱుఁగొప్పు బిరుసు, వాఱెడు మేనులు బరడుఁబిక్కలును. ద్వి. హరిశ్చ. పూ. 562 పం.

ఝుంఝుఱుఁదల – చింపిరితల.

మ. ... పఱతెంచు విష్టరకు ధానుష్కుం గుణారోపితాస్త్రిని రక్తాక్షుని ఝుంఝుఱుందల కిరాతున్ ముందఱం జూచి ... వరాహ. 2. 16.

ఝుంఝుఱుమీసము – చింపిరిగానుండు మీసము.

సీ. కత్తెరగడ్డంబు కఱకుఝుంఝుఱు మీసములు రోమశంబైన పలకఱొమ్ము శుక. 2. 412

సీ పొలుచు ఝుంఝుఱు మీసముల నీలకాంతులు మొగముల నఱుక్రమ్మి ముంచుకొనఁగ. చిత్రభా. 3. 128.

జ: ఝుంఝుఱించు, ఝుంఝుఱుకట్ట, ఝుంఝుఱు పిశాచము.

ఝుంఝుఱుకట్ట – జేంజేము, వి. (ఝుంఝుఱు + కట్ట) వెలుతురుపుల్లలు లోనగువానితో నేర్పఱచిన దివ్వటీ (శ. ర.).

ఝుంఝుఱు పిశాచము మి. వి. (ఝుంఝుఱు + పిశాచము) కొఱవి దయ్యము.

వ.....తలపుఱ్ఱెల గుంజుం జుట్టుఁ గొఱుకు ఝుంఝుఱు పిశాచంబులును ... చంద్రా. 6. 93.

ఝుంటితేనె (నియ) వి. (జున్ను + తేనె) మధువిశేషము, క్షౌద్రవిశేషము.

సీ. అలఁతిదంతపుఁ గామల పీలి సురఁటులు శోధించి వడిచిన జుంటితేనె. పి. శకుం. 1. 98.

వ. ... ముసురుతేనె పూఁదేనె జుంటితేనె పుట్టతేనె పెంతేనె కట్టుతేనె కురుజుతేనె. ... ప్రబంధ. 112.

కం. లలిఁ బంచదార లోపలఁ, దిలకింపఁగ నించి జుంటి తేనియలు కడున్, జిలుకఁగఁ బెరిఁగిన పగడపుఁ, దలిరనఁగా నతివ పెదవి దగుఁ గొనియాడన్. యయా. 4. 39.

జుంటీగ వి. (జున్ను^{1} + ఈఁగ) తేనెటీఁగ.

కం. అజగరమును జుంటీఁగయు, నిజగురువులుగా దలంచి నిశ్చింతుఁడనై, విజనస్థలిఁ గర్వంబుల, గజిబిజి లేకున్నవాఁడ గౌరవవృత్తిన్. భాగ. 7. 487.

సీ. మక్షిక యీఁగ నా మను మధుమక్షిక తేనీఁగ జుంటీఁగ నా నెసంగు. ఆం. భా 2. 95.

జుగుప్స సం. వి. ఆ. స్త్రీ. 1. నింద. దూఱు. 2. రోఁత (ఇది బీభత్సరసమునకు స్థాయిభావము. శాంతరసమునకు వ్యభిచారిభావము).

జుగుప్సనము సం. విణ. (అ. ఆ. అ.) నిందించు స్వభావము గలది. వి. అ. న. 1. దూఱుట, నిందించుట. 2. రోయుట, అసహ్యపడుట.

జుటకము సం. వి. అ. న. జట, జడ.

జుటిక సం. వి. ఆ. స్త్రీ. శిఖ, జుట్టు, చూడ.

జుట్ట – జొత్త. వి. చాఁపఁబడిన బొటనవ్రేలి చూపుడు వ్రేలినడిమి కొలత, ప్రాదేశము.

సీ. బొడిత యంచనఁగను బొడితిలి యంచన జుట్ట యంచనఁగను జుత్త యనఁగఁ, బ్రాదేశనామమై పరఁగు ... ఆం. భా. 2. 140. (ప్రాఁత, వ్రాఁత ప్రతుల పాఠము).

సీ. ఇవి గాలి కనిన మూఁకవరాహ దనుజేంద్రునైన జుట్టెంటిలో నాఁగఁ జాలు. మనుచ. 4. 31.

ద్వి. నల్లెంట నొక్కొక్క నలత గలదు, చెల్లుసాధక జనసేవ్యంబు లవియు, జుట్టెంట నొక్కొక్క చోద్యంబు గలదు, నిట్టన్నవారికి నెఱుఁగంగ రాదు. పండితా. పర్వ. 384 పా.

జ : జుట్టవ్రేలు.

జుట్ట(న)వ్రేలు – జొత్తనవ్రేలు. .వి (√ జొట్ట. త. చుట్టువిరల్. క. సుటుమ్బె=తర్జని. సుట్టి= వ్రేలితోఁ జూపుట) తర్జని, జుత్తనవ్రేలు.

గీ. ... జుట్టనవ్రేలు జుట్ట, వ్రేలు జుత్తనవ్రేలనఁ బోలు తర్జని...ఆం. భా. 2. 139.

సీ. జుట్టవ్రేళ్ళను రెండుఁ బట్టించి నడిపింపఁ దలఁకుచు రా లేమి బలిమిఁ దిగుచు. సారంగ. 3. 259.

సీ. ... తొట్టినభీతిఁ జెవుల జుట్టనవ్రేళ్లు. చెఱివి కొనియె. దశా. 2. 55.

ఉత్సాహ. జుట్టవ్రేల భూవరునకుఁ జూపి యేకతంబుగాన్...కకు. 2. 109.

సీ. తెలియఁ బ్రజాపతితీర్థంబు చిటికెనవ్రేలి మొదలు జుట్టవ్రేలి మొదలు, పితృతీర్థ మనఁజెల్లు... విజ్ఞా. ఆచా. 51, ప్రాయ 96.

జుట్టనవ్రేలఁ జూపు – భయపెట్టుటకై చూపుడు వ్రేలితో చూపు, భయపెట్టు (ఇది ఇతర పద వ్యవహితముగాను నున్నది.).

వ. ... మేటిమగలం బేర్కొని వీరును నా తమ్ములును గలుగ నరునకు నిన్ను జుట్టనవ్రేలనుం జూప వచ్చునే...భార. ద్రో. 2. 304.

ఉ. ... వారలన్, జుట్టనవ్రేల నెవ్వరికిఁ జూపఁగ వచ్చునె పార్థివోత్తమా. భాగ. 3. 81.

కం. నీ పంచు కార్య మొరులు, జూపక యేఁ జేయ నిన్ను జుట్టనవ్రేలం, జూపఁగ వచ్చునె సకలధ, రాపతులకు నీకుఁ జేయరానిది గలదే. భాగ. 10 ఉ. 704.

ద్వి. వల దభిమానంబు వొలిపుచ్చుకొనకు, మిల నోరు తేల నీ వెత్తిపోయినను, జుట్టవ్రేలను ఇక్కఁ జూపఁగఁ గలవె. బస. పు. 4. 84 పం.

జుట్టిలి – జొత్తిలి (శ. ర.).

జుట్టు వి. (సం. చూడా. క. జుట్టు. త. చూట్టు.) 1. శిఖ, సిగ.

సీ. ... జుంజుఱు సిక జుట్టు చుంచనంగ, శిఖ యొప్పు...ఆం. భా. 2. 146.

2. నెమిలి కోడి మొ. వాని సిగ.

సీ. .... జుట్టు సిక చుంచు సిగ కూఁకటన నుల్లసిల్లును శిఖ. ఆం. భా. 2. 96.

కం. ఆరెల్లు వలమ్ములుఁ దొడలును, దోరము బలు

మెడయు జుట్టుఁ దుండము గుఱుచల్, శిరంబును నురమును విస్తారి యగు న్నారి కేశజాతికి నెందున్. దశకు. 9. 31.

జ: జుట్టుఁబులుఁగు, జుట్టునట్టువ, జుట్టునట్టువపిట్ట, జుట్టుపిట్ట.

3. కేశములు.

చం. ... వెన్నునం, దొలఁకెడు నెత్తిజుట్టు తెలి దుప్పటి వీనుల మానికంపు నా,గుల పడగల్ రహిన్ దగ నొకొండగు నొంటరిబోయఁ డుద్ధతిన్. కువల. 4. 202.

జుట్టుఁబులుఁగు(ల్గు) – జొట్టుపిట్ట. వి. (√ జొట్టు) నెమిలి, శిఖావళము.

ఉ. మా యనుగుంజెలిన్ వెతకుమా యను వొప్పుఁ దుటారిచిల్కలే,మా యను గండుఁ దేఁటికొదమా యను నిద్దపుఁముద్దుఁ జందమా,మా యనుఁ జుట్టుఁ బుల్గుతుటుమా యను...అచ్చ. రా. అర. 98.

జుట్టుగు(వు) – జొట్టుపు.

సీ. శుక్లార్కమూలంబు జుట్టుగువేరును నెలమి పిడె ముతోన నియ్యవలయు (చికి. చి. ని.).

సీ. సొంటియుఁ బిప్పళ్ళు జుట్టుగు కుప్పెంట గలగ రాకును...(చికి. చి. ని.).

జుట్టునట్టువ వి. (√ జొట్టు) నెమిలి, మయూరము.

జుట్టునట్టువ తేజిజోదు – మయూర వాహనుఁడు, కుమారస్వామి.

సీ. జుట్టునట్టువ తేజిజోదుఁ గాంచిన దంట సగరు లేఁగిననాఁటి ముగితిత్రోవ. యయా. 2. 44.

జుట్టునట్టువపిట్ట వి. (జుట్టు+నట్టువ+పిట్ట) నెమిలి.

వ. ... ఇంచుమొగులుందెగల గని బెట్టుగాఁ బాడు జుట్టునట్టువపిట్టలు కఱిచిలువ తెఱవ లను తలంపు పెంపున జడలకొడియ...యయా 4. 13.

జుట్టుపిట్ట వి. (√ జొట్టు) నెమిలి, శిఖావళము.

జుట్టుపిట్టలావు నెట్టెంపు దాలుపు – మయూర బర్హ ధారి, కృష్ణుఁడు

వ. ... ముఖచాళిఁ బూని వారలపై ధాణుధార లుం జూప నప్పట్టున జుట్టుపిట్టలావు నెట్టెంపు దాలుపు బలగంబు స్వస్తికంబున నొడ్డుకొని... ప్రబంధ. 788.

జుట్టుపు – జొట్టుగు, దుట్టుపు, దుట్టుగు. వి. అజశృంగి (వృ. వి.).

సీ. సహదేవి జుట్టుపు చలిపిండి చిటిముటి పెన్నెరు విసబొద్ది పిండిదొండ. హంస. 4. 10., ఆం. భా. 2. 61.

జుడు(ఱు)ఁగు – జొనుఁగు. అ. క్రి. (క. జుణుగు. త. సుణఙ్గు.) 1. అపసరిల్లు, తప్పుకొను.

సీ. తొడికి క్రమ్మఱఁ గాలు విడిచి పక్కజుడుంగు జుడిఁగి యాయముఁ బట్టి స్రుక్కఁ జేయు. గీ. చేసి యిటు లేకలమ్ముల బైసిఁ గొనిరె, జనవిభుఁడు సూడ నొక కొన్ని జాగిలములు. చంద్రా. 2. 91.

ఆ. ఓరి తవళికాఁడ యోడక మిగుల నా, కెగ్గు చేసి తింక నెందుఁ దూఱఁ,గలవు నలువ వచ్చి కావఁ బూనిన నిన్ను, జుడిఁగి పోవ నీక మడఁపువాఁడ. అచ్చ. రా. యు. 220.

గీ. వదనజలజంబులకు మూఁగు వరమరాళ, శుక పిక శిలీముఖాళికి జుణిఁగి జుణిఁగి, సఖులు పుష్పాపచయకేళి సలుపునపుడు. చంద్రా. 4. 199.

ద్వి. జుణిఁగి యే లోకంబుఁ జొచ్చిన నైనఁ, దృణముగాఁ బట్టి వధింతు నిన్ననిన. రం. రా. అర. 182 పా. 6 పం.

2. డాఁగు (చూ. జునుఁగు.).

3. వంచించి; వంచించిపోవు.

కం. నాకంబొఁ దాను ఘనుఁడే, యా కొలఁదియు బయలు సేయునంతకు నేయే, పోకలఁ బోయినఁ బోని, మ్మీకగణిన్ జుణిఁగి పోవనిత్తునె వీనిన్. కళా. 2. 80.

సీ. కాసుపీసంబులు వాసిగా లంకించి జుడిఁగి నెల్లాళ్లలో జోగిఁ జేసి. చంద్ర. వి. 1. 52.

సీ. కలమంపు చెండువుల్ గవయంపుఁ బండువుల్ చూచి వచ్చెద నంచు జుణిఁగె నొర్తు. కృ. శకుం. 3. 33.

వి. 1. వంచనము.

సీ. ... వంచన మెసంగు. గీ. జుడుఁగు క్రుక్కు కికురుటక్కు జుణుఁగు మొఱఁగు, డనఁగ...ఆం. భా. 2. 292.

2. అపహరణము, దొంగతనము.

కం. అందులకు దనివి చాలక, యందఱు నొక

చోటఁ గూడి యదిరా మన కీ, సందడి జుణుఁగులఁ దీరునె, తుందుడుకుల సామి సొమ్ము దోఁచక యున్నన్. ప్రబంధ. 772.

జ: జుణిఁగింతవెట్టు.

జుణిఁగింతవెట్టు అ. క్రి. (√ జుణుఁగు.) వెనుకకు లాగు.

ఉ. అందియ గల్లు గల్లన మదంఘ్రిని గేలను బట్టి ఱాతిపై, నిందుకళావతంసుఁ డిడ నే నగుచుం జుణిఁగింతవెట్ట ...పార్వ. 4. 118.

జుత్త - జుట్ట.

కం. వ్రేలెఁడు నల్లెఁడు జుత్తెఁడు, నేల లెడల్గాఁగ నిలిచి నిర్జరమనుజ, వ్యాళవరులు...కళు. 5. 81., ఆం. భా. 2. 140.

జ: జుత్తనవ్రేలు, జుత్తిలి.

జుత్తనవ్రేలు – జుట్టనవ్రేలు. వి. (√ జుత్త) తర్జని, చూపుడువ్రేలు.

గీ. ... జుట్టనవ్రేలు జుట్ట,వ్రేలు జుత్తనవ్రే లనఁ బోలుఁ దర్జ,ని...ఆం. భా. 2. 189.

జుత్తిలి – జుట్టిలి. వి. (√ జుత్త) ప్రాదేశము, చాఁపఁబడిన బొటనవ్రేలి చూపుడువ్రేలి నడిమి కొలత (శ. ర.).

జునుఁగు - జెడుఁగు. అ. క్రి.

(అపసరిల్లు, తప్పుకొను)

సీ. మాట లొప్పుగఁ జెప్పు మఱి యదే మనువేళ కవ్వల జునుఁగు మాయావి యగుచు. వేం. మా. 3. 55.

(దాఁగు)

చం. అన విని రాఘవుండు నిశాస్త్రము లంబర వీధి కేయఁ దొ,ట్టిన కుహనాపయోదముల జొక్కునఁ దాఁకి పడం దొడంగె నం,దున నెఱఁ గంది ఱేఁ డతని తూపులు ద్రుంచుచు నుండె వాఁడునుం, జునిఁగిజునింగి తూపడరు చో టెఱుఁగం బడనీక మాయలన్. రామా. 8. 14.

(అడలు, భయపడు)

వ. ... దొర పోతుల నీక్షించి రోసి యాభీలంబుగా వాలంబుఁ గావించి కాలు కాలుం బెనఁచికొని యనిం బడి పెనఁగు బలగంపు ప్రాంతపరివారంబునుం గని జునిఁగి యనీకంబులకు స్రుక్కి తృణానీకంబులు మెక్కి వల్మీకంబు లెక్కి చెయ్యెత్తి మ్రొక్కి ... రాజ. చ. 5. 32.

జ: జునుఁగుటీఁత, జునుఁపు.

జునుఁగుటీఁత వి. (జునుఁగు + ఈఁత) మునిగి యీఁదుట; దాఁగుడీఁత.

సీ. ఇంతులలో నెల్ల నెదురెక్కు డన మించు జునుఁగు టీఁతలకు నీ చోంబుడుత.

చంద్రా. 4. 246.

జునుఁపు న. క్రి. (√ జొనుఁగు) అపసరిల్లఁజేయు, త్రోలు, చోఁపు.

చం. .... మూఁగిన యీఁగలఁ జేతిరెమ్మఁ బో, జునుఁపుచు దీనిఁ గొందు వెల సొమ్మని యమ్ముచు నున్నవాఁ డనన్. చెన్న. 4. 338. (జునుపు. ముద్రి).

జున్ను^{1} వి. జా. (క. జేను) 1. ఆవు గేదె మొదలగునవి యీనిన రెండుమూఁడు దినములలో పితికిన పాలు బెల్లము పంచదార మున్నగునవి చేర్చి యావిరి మీఁద కాఁచఁగ నగు గడ్డ, జున్నుగడ్డ.

సీ. పెక్కులాగులఁ గదంబించు జున్నులతోడఁ జేరి దాఁకొన్న క్రొంబెసఁగుతోడ. పి. శకుం. 1. 185.

గీ. ఉన్న మీఁగడ పెరుఁగు పాల్వెన్నజున్ను, లన్నియును గొల్లనాము నవ్వన్నెలాఁడు. నీలా. 1.76.

గీ. తేనియలు జున్ను మీఁగడ లానవాలు, పానకములు రసావళ్లు పచ్చడులు న,వాజ్య మొలుపుఁ బప్పులు కూర లనుపమాన్న, మపుడు ప్రజ నెల్ల దనియించె నహరహంబు, కళా. 7. 81.

2. జున్నుఁబాలు, ఈనిన అయిదాఱు దినములలోని పాలు (శ. ర.).

3. తేనెపట్టు; ఈఁగలతో నిండిన తేనెపట్టు

సీ. ఉన్నతతరు వెక్కి జున్ను సేకుఱఁ గొని తేనియ యాననివాని భంగి. భార. శాం. 1. 64.

ఆ. జున్ను డెప్పరంపుఁ జొలైనచటి నున్నఁ, జూచి విఱుఁగబడుటఁ జూడ కాత్మఁ, దీపుఁ గోరి యుఱుకు తిండికాఁడునుబోలె, నయిత వగచు టింక ననుచి తంబు. భార. స్త్రీ. 1. 19.

ద్వి. జున్ను రేఁచినరీతి సురలెల్ల బెదరి, కన్నవారేఁ గిరి కన్న త్రోవలకు. ద్వి. హరిశ్చ. పూ. 414 పం.

చం....వనంబున జున్ను రేఁచి తి,య్యని మధుపాన

మొల్లకరయంబున నొండులపాలు సేయునే. భోజరా. 4. 242.

4. తేనె.

కం. తేనియ యన జున్నన నభి,ధానంబులు మధువునకును దనరుం బేళ్లై. ఆం. శే. 48.

చం. పలికిన పల్కులెల్లఁ బరిపాకము దప్పఁగ ఖండశర్కరల్, ఫలములు జున్ను లుక్కెరలు పక్వము లింక ... రా. వి. 1. 27.

జుంటిమోవి – తేనెవంటి మోవి.

గీ సొగసుకాఁడెదఁ గదియించి జుంటిమోవి. గంటి యొనరించి .... నీలా. 3. 94.

జున్నుబిళ్ల – జున్నుగడ్డ.

సీ. బలితంపు జున్నుబిళ్లల చందమునఁ గ్రొవ్వు మెదడును నోరూర మ్రింగికొనుచు. అచ్చ. రా. యు. 245.

తంగే(గె)టి జున్ను – ఇది సులభముగా లభించు పదార్థమునకు ఉపమానము. (కొంగుబంగారము వంటిది–చూ. తంగేడు).

గీ. వీటి పామరవిటుల తంగేటిజున్ను, కాము బరికోల మేదఁకరణవేశ్య. క్రీడా. 68.

సీ. కెలఁకుల నున్న తంగెటిజున్ను గృహమేధి ... మనుచ. 1. 66. మార్క. 2. 179.

పుట్టజున్ను – పుట్ట తేనె.

సీ. పుట్టజున్నుంగళ్లఁ బెట్టించువాడుక కోమట్లు మా కెల్లుగొడ్లు సుమ్ము. సారంగ. 1.73.

పులిజున్ను – ఈనిన పులిపాలతో వండిన జున్ను. ఇది దుస్సాధ మగు పదార్థమునకు ఉపమానముగా ముపయుక్తము.

మ. పులిజున్నేనియు నమ్మఁ జూపుదురు...దత్పురిం, గలిమిం బేరెలమిం దలిర్చిన వణిగ్వర్యుల్ యశోధుర్యులై. సుద. 1. 82.

మోవిజున్ను – మోవి యనెడు తేనె.

ఉ. బాలిక మోము చందురునిపై మధురం బగు మోవిజుంటిపై ... మహీపాలుని వీక్షణ భ్రమర పంక్తులు గంతు లిడున్ జెలంతులన్. కృ. శకుం. 2.20.

జ: జుంటితేనె, జుంటీఁగ, జున్నుఁబ్రాలు.

జున్ను² వి. ఒకానొక చేఁదుకట్టు. (వా).

జున్నుఁబ్రాలు వి. బ. (జున్ను¹ + ప్రాలు) ధాన్యవిశేషము.

సీ. మన్మథబాణాలు మరువంపు మొలకలు సన్నమణింగెలు జున్నుఁబ్రాలు. హంస. 4. 128.

వ. ... జాజి కుసుమలు దూసలు భీమగుదెలు పడాకుల మొలకలు గుజ్జరులు బిరుసులు జున్నుఁబ్రాలు చిన్ని చుక్కలు ... ప్రబంధ. 112.

జుబురు వి. గుబురు, గుంపు. (చూ. జుబురుకొను)

జ: జుబురుకొను.

జుబురుకొను అ. క్రి. (జుబురు + కొను) గుబురుకొను, గుంపగు, గుంపుగట్టు.

గీ, అస్థిచర్మావశేషావయవములందు, జుబురుకొన్న తనూరుహస్తోమములను, గొలసుకంపున బీభత్సవాడమఁ జేయఁ, గట్టెదుర వచ్చి నిలిచె రాక్షసుఁ డొకండు. కాశీ. 6. 41 (చి. ని. వ్రాఁతప్రతి పా. జుజుబుకొను. ముద్రి. శ. ర. పా.).

జుబ్బ వి. బాహుపురి. (అప్ర. అని శ. ర).

జుబ్బు వి. పుప్పొడి మున్నగునవి రాలు ధ్వని కనుకరణము.

ఉ. గబ్బుమదంబునందము పొకాలి పికాలికుకాలి అంతు లా,గుబ్బులు రేఁగఁ బుప్పొడులు గొబ్బున జుబ్బున రాలుచుండఁగా, మబ్బున గుజ్జుఁగెంజిగురు మామిడిఁ జూచి చలించె గబ్బితే, గుబ్బెత కంతుచే బిరుసుఁగ్రోవి రవుల్కొనె వంచు నయ్యెడన్. కకు. 3. 94.

జుమాయించు స. క్రి. ఈడ్చిపట్టు.

ఉ. ఇంచుక కేల వాగె గుదియించిన సంద్రము దాఁటుచున్ జుమా,యించిన నేల గ్రక్కదల నిట్టుగా వడిఁ ద్రొక్కుచున్ దువా,ళించిన గట్టు గుట్టనక లెక్కకు మిక్కిలి దవ్వవాఱుచున్, మించినవారువంబు లట మీఱుచుఁ ద్రిమ్మరు వెన్ని యేనియున్. యయా. 1. 82.

మ. ఎడలెర దత్తఱ చిల్కతేజిని జుమాయించంగఁ బల్మాఱు బ,ల్విడి వంచన్ రస మొల్కు లేఁజెఱకుమేల్విల్లెక్కుడించంగ న, న్వెడవిల్కానికి దూరదేశగమిథోవిశ్లిష్ట మోహావళ,జ్జడిమాకంపిత ధైర్య దంపతిహార చైత్రాదియాత్రారతిన్. కువల, 3.97,

ఝుమికీలు వి. (క. జుమికి. త. సిమిక్కి) 1. పుష్పవిశేషము (శ. ర.). 2. కర్ణభూషావిశేషము.

ఉ. కెంపుల రావిరేక జుమికీల్ పులిగోరును జందమామ సొ,న్నంపు సరాలు గాజులు గునా మొలనూల్ రవగజ్జె లందియల్. భానుమద్విజయము. 1. 69 (బ్రౌ.). (శ. ర.).

ఝుమోఝు వి. శర్కరాభేదము.

సీ. శర్కరాభేదసంజ్ఞలు నవాతు జుమోజు పులకండ మనఁగను బొలుపు గాంచు. ఆం. భా. 2. 251. ('పులోజు' ప్రాఁతప్రతి పా. - 'బమోబ' వ్రాఁతప్రతి పా.).

ఝుమ్మ వి. పక్షివిశేషము (శ. ర. - 'బంగారుపిచ్చుక' బ్రౌ.).

ఝుమ్మఁడు — ఝుమ్మికాఁడు.

ఝుమ్మికాఁడు వి. విటుఁడు.

సీ. జూదరులకు నిచ్చి జుమ్మికాండ్రకు నిచ్చి జారవిలాసినీసమితి కిచ్చి. గీ. ఎల్లధనమును ధనగుప్తుఁ డెఱుక మాలి, పచ్చపయికంబు లేకుండ వెచ్చపఱచె. విక్ర. 7. 124. (జుమ్మకాఁడు. - శ. ర.).

ఝుమ్ము వి. 1. తుమ్మెదలు మొదలగునవి మ్రోయుటయం దగు ననుకరణము (దీని యామ్రేడితరూపము 'జుంజుమ్ము, జుమ్ముజుమ్ము').

ద్వి. చెలరేఁగి కోయిలల్ చెలఁగె జుమ్మనుచు, మ్రోసెఁ దుమ్మెదలు ... ద్వి. హరిశ్చ. పూ. 428 పం.

కం. జుమ్మని మ్రోయుచుఁ దుమ్మెద, దిమ్ములు వడి మూఁగ మునిఁగి తేలుదు రతివల్. యయా. 3. 67.

గీ. ... బంభరాఖ్యలు పరఁగు జుమ్ము, నాఁగఁ దజ్ఝాంకృతికిఁ బేరు నౌ గిరీశ. ఆంధ్రపదాకరము. చవర్గము. 34.

2. ఈఁగలు మొదలగునవి మూఁగుటయందలి ధ్వని కనుకరణము.

చం. ... ఈఁగ లనిశంబును జుమ్మని మూఁగుచుండ ... మార్క. 2. 155.

వ. జుమ్ముజుమ్మని నేరేడు తండంబుపైఁ గ్రమ్ము తుమ్మెదచాలు కాలజాంబవనికాయంబు లని కోయని డాయుచు ... రా. వి. 114.

ఉ. కమ్మని తేనియల్ తఱచు కాలువలై ప్రవహింప మీఁద జుం,జుమ్మని మ్రోయు తుమ్మెదల జొంపము ... వరాహ. 9. 149. (జుంఝుమ్మని ముద్రితము).

3. తావి వ్యాపించుటకును మనస్సు ఉద్రికించుటకును శరీరము జలదరించుటకును అనుకరణము.

సీ. తరళాక్షి నీ మేనితావి జుమ్మన నాదు మనసు జుమ్మన రేఁగి మరులు జెందు. లావణ్యశతకము. (శ. ర.).

ఉ. అంతట మేళవించిన యొయారపు తంబుర చేతికిచ్చి యే,వింతపదంబుఁ బాడఁ బదివేల విధంబుల మెచ్చికొంచు మే,మింతటఁ బోయి రావలవదే యని దుప్పటి దెచ్చి కప్పుచోఁ, గొంత కరంబు గిరుఁ గొనగోర ననున్ నునుమేను జుమ్మనన్. కువల. 5. 12.

జుంజుమ్మను, జుంజుమ్మురను — తుమ్మెదలు ధ్వని చేయు.

ఉ. ... రేఁచి రేని జుం,జుమ్మను కొప్పులు...కళా. 3. 81.

(జుంజుమ్మను కొప్పులు-పూలపై వ్రాలిన తుమ్మెదలు రేఁగి జుంజుమ్మని రొద సేయునట్టి కొప్పులు. అని భా.).

సీ. గగనకల్లోలినీ కనక పద్మములపైఁ దుమ్మెద లెగసి జుంజుమ్మురనఁగ. హర. 7. 139.

ఝుఱుకు వి. నెత్తురు లోనగునవి లోపలనుండి పైకి వేగముగ వచ్చుటయం దగు ధ్వనికి అనుకరణము. (ఆమ్రేడితమందు 'జుఱుజుఱుకు').

కం. జుఱుజుఱు కని నెత్తురు వెలి, కుఱుకుచు ... ఆము. 3. 22.

ఝుట్టి వి. (√జెట్టు) ఒకసారి త్రాఁగుటకు పీల్చుటకు తగిన పరిమాణము

సీ. చిన్నటనాఁడు కార్చిచ్చుఁ జే జుట్టిగాఁ బీల్చిన బింకముల్ బెళుక వయ్యె. చమ. 2. 3.

ఒక జుట్టిఁగొను — ఒక జుట్టిగా పీల్చు.

ద్వి. ఉఱక పువ్వులవిల్తు నొక జుట్టిఁగొన్న, చుఱుకు చూపులకన్ను చోద్యమై మెఱయ. ద్వి. హరిశ్చ. ఉ. 2106 పం.

జుఱ్ఱు స. క్రి (మజ్జిగ మొదలగునవి) త్రాఁగు, పీల్చు.

సీ. ... త్రావె ననఁగ నాస్వాదించె ననుటకై వఱలుచుండుఁ, బీల్చె జుఱ్ఱె ననంగ వెలయుఁ దద్భేదమై ... ఆం. భా. 8. 122,

సీ. పంచవన్నియతోడఁ బ్రసవనారాచుని నెఱ్ఱి చిచ్చుఱకంట జుఱ్ఱినాడు. భీమ. 1. 110.

(చిచ్చుఱకంట జుఱ్ఱు – దహించు).

కం. తొఱ్ఱులఁ గాచిన నందుని, కుఱ్ఱని చరితామృతంబు గొనకొని చెవులన్, జుఱ్ఱంగఁ దనివి గల్గునె .... భాగ. 10 పూ. 633., శుక. 2. 411.

వి. 1. (ఎక్కువ పలుచనిది ఎక్కువ గట్టిది కాని పదార్థమును చేతితో తీసికొని) త్రాఁగుట, పీల్చుట (శ ర.).

2. (పలుచనిది గట్టిని కాని పదార్థము ఒకసారి తీసికొని) త్రాఁగునపుడు పీల్చునపుడు గలిగెడు ధ్వని కనుకరణము.

ద్వి. జుఱ్ఱునఁ బడిదంబు జుఱ్ఱుచు గఱ్ఱు, గఱ్ఱునఁ ద్రేన్చుచుఁ గాయ లేమేని, గటుకునఁ గఱచుచుఁ గరకర లెసఁగఁ, బటువుగా నమలుచు ... పండితా. దీక్షా 42 పు.

ఉ. ... జుఱ్ఱునన్, గ్రుక్కెఁడు గ్రుక్కెఁడీమధువుఁ గ్రోలుచు మోవులు నంజుకొంచు వా, రెక్కుడు గాఁగఁ దన్పిరి నిజేంద్రియ పంచక దైవతంబులన్. కళా. 6. 127.

జుఱ్ఱు పదను – జుఱ్ఱుటకుఁ దగిన పదను.

సీ. చంద్రకాంతపునీట జాఱైన వెన్నెల ముదురు వెన్నెల జుఱ్ఱుపదను జేసి. పారి. 2 48. (చి. ని. పా. - జుఱ్ఱుఁబదను అని ముద్రి.).

జు: జుఱ్ఱ.

జులమ(ల్మ)తి వి. దేశవిశేషము ?

సీ. సూరెలఁ బఱతెంచు జులమతీతేజీలు ధవళాశ్వములమస్తు ప్రదస్తరింప. రంగా. 1. 154.

గీ. కమ్మవిలుకాని జుల్మతీకత్తలాని. కళివేల్పుశతకము. 63.

జులిమి – జులుము వి. దుండగము.

సీ.....దుడుకు లూటి జులిమి దుండ, గీ. గమ్మనఁగ నుద్ధతాఖ్యలౌ .... సాం. ని. మాన. 43.

గీ. కెలని కెడ మీక తగు వగల్ గలిమి చెలిమి, చూచి వారించుఁ జెఱవారి జులిమి ... సుద. 4. 66.

సీ. కలిమి వాల్గంటితోఁ జెలిమిచేయని మేలు జులిమి వావిరిఁ జూపు బలిమివాఁడ. ప్రబంధ. 217.

జులుము – జులిమి వి. (హిం. జుల్మ్) దుండగము. (శ.ర. బలాత్కారము. చి. ని.).

ద్వి. సతి నమ్మెదను హరిశ్చంద్రుఁ డాస్వాఁడ, జులుము లేటికి నొండు సుద్దులు మాని, తొలగుము ...ద్వి. హరిశ్చ. ఉ. 601 పం. (దౌర్జన్యపు మాట అని వ్యాఖ్య).

జువ్వ వి. పశులోనగువానికి పెట్టెడి యుఱి, ఉచ్చు. (శ. ర., బ్రౌ.).

జువ్వరించు అ. క్రి. విజృంభించు.

ఉ. ... క్రొవ్వెదల్ విడన్, జివ్వెదఁ గ్రొవ్వెదం గల యశేషవిరోధుల యీశిరోధులన్, జివ్వకు జువ్వరించు ననుఁ జెంతలఁ గన్గొనుఁ డందఱుం దగన్. పాంచా. 2. 58. (శ. ర– చువ్వరించు, వ్రాఁతప్రతి పా.).

జువ్వి వి. (క. జువ్వి) ప్లక్షము (వృ. వి.).

వ. ... రావుల మోవుల జువ్వుల మొవ్వుల రేఁగుల గోఁగుల రేలల జాలల నొద్దుల మద్దుల విరుగుల నిఱుగుల ... పి. శకుం. 2. 14.

గీ. ... ప్లక్షసంజ్ఞ,నివ్వటిలు జువ్వి యన ... ఆం. భా. 2. 44.

జు: జువ్విదీవి

జువ్విదీవి వి. (జువ్వి+దీవి) ప్లక్షద్వీపము (శ. ర.).

జువ్వు వి. 1. రాలు మొదలగువాని విసరుటయందగు ధ్వని కనుకరణము.

ఉ. అవ్వనజాయతేక్షణుని యానతిఁ జేసి మహౌషధీ లతల్, జువ్వున నమ్మహాంబునిధిలోపల వైచి సురాసురావళుల్. వి. పు. 1. 176.

2. నీరు మొదలగునవి ఇంకుటయందగు ధ్వని కనుకరణము.

ఉ. ఇవ్విధిఁ బూని సైనిక సమృద్ధి నహీంద్రఫణాగణంబు జౌ, జువ్వునఁ గ్రుంగ ఘోటకరజశ్ఛటచే నొక పాటి వాహినుల్, జువ్వున నింక నాయుధరుచుల్ రవిదీప్తుల మార్కొనం గడున్, నివ్వెఱగంది యభ్రమున నిర్జరపంక్తులు చూడ నుగ్రతన్. పంమ.

4. 157. (శ. ర. పా. చువ్వన. ముద్రి.).

3. నలఁగఁ గొట్టుటయం దగు ధ్వని కనుకరణము.

కం. ఎవ్వరికిని గనఁబడకయె, యవ్వీరుల నరయు చుండి నవు డొక కపి తాఁ, గ్రొవ్వున నార్చుచు నొక గిరి, జువ్వునఁ గబళించి నలఁచెఁ జూర్ణము గాఁగన్. సీతావి. 2.145.

4. ఎగయుటయం దగు ధ్వని కనుకరణము.

ద్వి. ... జువ్వున నెగసి ... ప్రభులిం. 3. 75 పా. 14 పం.

సీ. జువ్వున నెగసి విష్ణుపదాంతరమున రెక్కలు వచ్చెనో యనఁ గదలఁ జాలు. కకు. 2. 32.

జుష్కకము సం. వి. అ. పుం. యూషము, పప్పుకట్టు.

జుష్టము సం. విణ. (అ. ఆ. అ.) 1. సేవింపఁబడినది. 2. సంతోషించినది. వి. అ. న. ఉచ్ఛిష్టము.

జుష్యము సం. విణ (అ. ఆ. అ.) కొలువఁ దగినది, సేవింపఁ దగినది. వి. అ. న. సేవనము, కొలువు.

జుహురాణము సం. వి. అ. పుం. 1. గుజ్జము.

సీ. పరిపరి పిలుకర్బురపుఁ డుణనుఁ డగ్రగశాపటిక జుహురాణవప్త. గీ. పత్త్రపహోరేట్సమాహ్వయ ప్రభుఁడు ... రసిక. 1. 19.

2. అనడుహము, ఎద్దు (కే.ని.).

జుహురాణుఁడు సం. విణ. (అ. ఆ. అ.) కుటిలుఁడు. వి. అ పుం 1. చంద్రుఁడు. 2. అధ్వర్యుఁడు 3. అగ్ని (కే.ని.).

జుహువానము సం. వి. అ. పుం. 1. అగ్ని. 2. వృక్షము.

జుహువు సం. వి. ఉ. స్త్రీ. యజ్ఞపాత్ర విశేషము. (ఇది మోదుగుకఱ్ఱతో చేయఁబడునది. ఆజ్యమును అగ్నిహోత్రమందు పోయుట కుపయుక్తమై అర్ధచంద్రాకారముగ నుండు త్రెడ్డు.).

జుహ్వాస్యుఁడు సం. వి. అ. పుం. హోమాగ్ని.

జూ, జూ

జూఁక వి. తత్తఱపాటు.

వ. ... అదల్పులు విదల్పులు వీఁకులు తాఁకులు జూఁకలు కూఁకలు మూఁకలు వీఁకలు ... భీమ 4. 60.

జ: జూఁకించు.

జూఁకించు అ. క్రి. (√ జూఁక) తత్తఱపడు.

వ. ... విప్రవాటంబులఁ బ్రబలిగేహంబును జరి భ్రమించి విసివి విసిమాలి వేసరి యలసి యాఁకట బొంది సొలసి జూఁకించి తూలి దూఁపటిలి యుల్లంబునఁ గ్రోధం బుద్భవించిన ... భీమ. 2. 101.

జూకము సం. వి. అ. పుం. (జ్యోతి.) తులారాశి.

జూజకత్తె – జూదకత్తె (శ. ర. √ జూజము).

జూజకాఁడు – జూదకాఁడు. (శ. ర. √ జూజము)

జూజము – జూదము.

(ద్యూతము)

గీ. దొమ్మరులవీడొ పల్లి కూటమ్మొ మయిల, సంతొ బెస్తలసాలొ జూజంపుగట్టొ, రచ్చకొట్టంబొ తన మందిరంబు నీకు గజిబిజి యిదేమి నీ నేస్తకాండ్రు నీవు, బహు. 5. 208. (చి. ని. పా.).

(మోసము)

ఉదా: సోమవదన రేపు మా పంచుఁ గడకు జూజమే చేసితివి. (క్షేత్రయ శ. ర.).

జ: జూజకత్తె, జూజకాఁడు, జూజరి.

జూజరి–జూదరి వి. (చి. ని., ప్రౌ., జూజము + అరి).

జూజి వి. (సం. దూతి) దూతిక (ప్రౌ., శ. ర.).

జూటు విణ. (క. జూటు – శక్తి) జాణ, నేర్పరి. సమర్థుఁడు.

గీ. చదువఁబాడంగ నింతంత చతుర గాదు, వీణ వాయింప నింతంత జాణ గాదు, జూద మాడంగ నింతంత జూటు గాదు, ప్రతిభఁ బల్కంగ నింతంత ప్రౌఢ గాదు. నిరం, 2. 34.

జ: జూటకాఁడు.

జూటకము సం – జూటము.

జూటకాఁడు విణ. (జూట + కాఁడు - స్వార్థమున) నేర్పరి.

సీ. పందెమాడిన భంగిఁ బందుల నొప్పించ జూటకాండ్రగునట్టి వేఁటకాండ్రు. దా. 8. 22. (ప్రాఁతప్రతి పా. పూఁటకాండ్రనఁ దగు' ముద్రి. పా.).

జూటము సం.వి.అ.పుం. 1. జటాబంధము, జడముడి. 2. శివుని జడముడి.

జూటాడు స. క్రి. (త. సూదాడు. జూటు + ఆడు)

మోసముచేయు.

కం. వేటాడ దొరలసన్నిధి, మాటాడ మదించు చెంచు మన్నీలఁ గరం, బూటాడఁజేయు నన్నిట, జూటాడనె యుండు నతఁడు చూచెదరెకదా. రా. వి. 3. 52.

జూటు విశ. (హిం. ఝూట్) జిత్తులమారి, వంచకము.

సీ. అలరు జూ టనఁగ జిత్తులవాఁ డనంగ వంచకుఁడు ... ఆం. భా. 3. 3.

సీ. సుంకరి జూదరి జూటు ననాచారి మునిముచ్చుఁ జలపాది ముడియవిడుపుఁ. గీ. జేరవలవదు మఱి పొందు సేయఁ దగదు. నీతి. 9., ప్రబంధ. 642.

జ: జూటాడు, జూటుఁదనము, జూటుకత్తియ.

జూటుఁదనము వి. (జూటు + తనము) మోసము.

గీ. వాదుల మటంచుఁ జెప్పించి వత్తు రోట, మైన దయ నీరె యేమైన నని విలజ్జ, జూటుఁదనమున సభ లెక్కఁ జొరవకాండ్రు. ఆము. 4. 61, విప్ర. 4. 61.

జూటుకత్తియ విశ. (జూటు + కత్తియ - స్వార్థమున) వంచకురాలు.

ద్వి. చూపోపఁ జాల కిజ్జూటుకత్తియయె, పాపనిపై వట్టిపాపంబు గట్టె. ద్వి. తి. సా. 2. 31 పా. 19 పం.

జూతి సం. వి. ఇ. స్త్రీ. వేగము, జవనము.

జూదకత్తె జోజకత్తె విశ. (జూదము + కత్తె) 1. జూద మాడునది (శ. ర.). 2. మోసకత్తె.

గీ. కల్లవగజూదకత్తెలఁ గంటిఁ గాని, యింత మాయల జగజంత నెందుఁ గాన. శుక. 2. 523.

జూదకాఁడు – జోజకాఁడు విశ. (జూదము + కాఁడు) ద్యూతకారుఁడు.

సీ. ద్యూతకారాభిధ దోఁచుచుండును జూదకాఁడు జూదరి పందెకాఁ డనఁగ. ఆం. భా. 2. 304.

జూదము – జోజము వి. (సం. ద్యూతమ్) 1. ద్యూతము.

కం. జూదపుసిరి యాసపడం, గా దని విదురుండు సెప్పఁగా ... భార. ఉద్యో. 1. 316,

కం. కాదంబరిఁ ద్రావింతును, జూదం బాడింతు... నైష. 7. 120., ఆం. భా. 2. 304.

2. మోసము (చూ. జూదకత్తె).

3. జూదపు గడి ?.

గీ. సన్న జూదపు నేఁతమంచంబుమీఁద, దుడ్డుగంబడిఁ బఱిచి నిద్దుంకుఁ దూంలు, మగనిఁ గూర్కకు మనుచు నమ్మాయలాఁడి. వేం. పంచ. 4. 456.

జ: జూదకత్తె, జూదకాఁడు, జూదరి, జూదరికత్తియ.

జూదరి – జోజరి. విశ. (జూదము + అరి) 1 జూద మాడువాఁడు.

మ. అరయం దప్పౌకయింత నావలన లే దాధర్మపుత్రుండు జూ, దరివెంటఁగ దమకించి సౌబలుని చేతన్ భూమి గోల్పోయి... భార. ఉద్యో. 3. 353.

కం. రాజులు మంత్రులు ననియెదు, నా జూదరు లాత్మ నేమి యని దలఁచిరొ... భార. భీష్మ. 1. 63., ఆం. భా. 2. 304.

2. మోసకాఁడు, వంచకుఁడు; మోసకత్తె.

కం. కుటిలుఁ డపకారి జూదరి, లోటలోటకాఁ డాగడీఁడు లోభి ఖలుఁడు దుర్విటుఁడు బలురోకి తక్కరి, మొటిగిడి బాఁపనగరాసు ముట్టకు మబలా. ప్రబంధ. 644.

సీ. బొజుఁగులాఁడి లడారి బిల్లి సల్లాకి జూదరి యెబ్బెరాసి గాతలకోటారు. చెన్న. 2. 24.

జూదరికత్తియ(త్తె) విశ. (జూదరి + కత్తియ) జూద మాడు ఆఁడుది.

ఉ. ... విరాళి గాక యేఱం పెలగొట్టు గాక బజారాయడికత్తియ గాక యెప్పుడున్, సొం పొకయింత లేనియెడ జూదరికత్తియ గాక యెంత యున్. ధనా. 2. 63.

జూదు వి. కల్ల (బ్రౌ.).

గీ. చూడఁ జూపట్టు సిరు లెల్ల జూదు లగుచు, గోలఁదివెట్టినఁ దొంటి బాగులకు రావు. నీతి. 71. (జూబులగుచు. అపముద్రి.) సాం. ని. మాన. 49.

జూర్ణము సం. వి. అ. పుం. జొన్న (వృ. వి.).

జూర్ణాహ్వయము సం. వి. అ. పుం. జొన్న (వృ. వి.).

జూర్తి సం. వి. ఇ. స్త్రీ. జ్వరము, వేఁకి.

జూలు^{1} వి. (క. జూలు. త. సువల్.) 1. సింహము మొదలగువాని మెడమీఁది వెండ్రుకలు.

2. వస్త్రము చివర నేయకుండ విడిచెడు తంతుసముదాయము.

ఉ. గాటపుజూలు మేల్వలువ గప్పెను బాలిక దాననేమగుం, దేటగఁ గాంచెఁ గాంచిమణిదీపములన్ రమణుండు సర్వమున్. మృ. వి. 3. 84.

జూలు² వి. (క. జూలా – గుఱ్ఱములకు కప్పు వస్త్రకవచము) 1. ఏనుఁగుమీఁద పఱచెడి కంబళి, కుథము.

సీ. ... కుథము జూల్ లే పనఁ గొఱలుచుండు. ఆం. భా. 2. 195.

సీ. పరితః ప్రకీర్ణమై పఱచిన ట్లున్న శైవాలజాలము నీలిజూలు గాఁగ. రామా. 7. 38.

మ. తలిరుంజొంపపు డాలు పూరజపు నిద్రాజూలు బల్ తేఁటిగం,టల చాలున్ విరితేనె మేలు తరులంటం బ్రాఁకులేఁదేఁటి చే,ర్కులబారీలుజగాచోకాయలరుజాగామావటీ లొప్పఁగా, వలరాదంతుల కైవడిన్ వనముత్రోవం ద్రిమ్మరుం దెమ్మెరల్. చంద్రా. 4. 83.

2. కుక్కకు కప్పెడు వస్త్రకవచము.

గీ. పసిఁడిగొలుసులు జరతారుపట్టెడలును, మేలి హొంబట్టుజూలును మెడల గొప్ప, వెండిమువ్వలు పొదలంగ గండుమీఱి, సాగె వేఁగఁ దుటారంపు జాగిలములు. రసిక. 1. 106.

జూవరము వి. సంతాపము (శ. ర.).

జూషము సం. వి. అ. పుం. న. ముద్గాదిక్వాథము, పప్పుకట్టు.

జృ

జృంభ సం. వి. ఆ. స్త్రీ – జృంభము.

జృంభకము సం. వి. అ. పుం. అస్త్రభేదము (ఈ యస్త్రమును శ్రీరామునకు విశ్వామిత్రుఁడిచ్చెను).

జృంభకుఁడు సం. విణ. అ. భికా. అ.) 1. ఆవులించువాఁడు. 2. ఒడలు విఱుచుకొనువాఁడు. వి.అ.పుం. 1. రుద్రగణభేదము. 2. కృశాశ్వముని పుత్రుఁడు.

జృంభణ సం. వి. ఆ స్త్రీ. విజృంభణము, అతిశయము.

సీ. సురుచిరంబుగ దేశశుద్ధమార్గంబుల జృంభణ నటియించు రంభరీతి, భరతశాస్త్రంబు లపారంబుగా వచ్చు నింపు పుట్టంగ వాయించు వీణె. (పద్య) ప్రభు. 1. 85.

జృంభణము సం. విణ (అ ఆ. అ.) ఆవులింపఁజేయునది. వి. అ న. 1. ఆవులింత. 2. ఒడలు విఱుచుకొనుట. 3. విజృంభణము, అతిశయము. 4. వికాసము, విరియుట. 5. జృంభకాస్త్రము.

జృంభమాణము సం విణ. (అ. ఆ. అ.) జృంభించుచున్నది.

జృంభము సం. వి. అ. పుం. న. 1. ఆవులింత. 2. ఒడలు విఱుచుకొనుట. 3 వికాసము, విరియుట. 4. విజృంభణము, అతిశయము.

జృంభించు సం. అ. క్రి. 1 విజృంభించు. చెలరేఁగు.

కం. మెచ్చితిమి నీ రణంబున, కిచ్చెదము వరంబు దప్ప కిమ్మహి నుదకం, బెచ్చట లే దచ్చట మముఁ, జెచ్చెర వధియింపు మనిన జృంభించి వెసన్. మార్క. 6. 56.

2. ఆవులించు. 3. ఒడలు విఱుచుకొను. 4. వికసించు.

జృంభిణి సం. వి. ఈ. స్త్రీ ఏలాపర్ణి, కారేలి (వృ. వి.).

జృంభిత సం. విణ. (ఋ. స్త్రీ ఋ.) జృంభించువాఁడు.

జృంభితము సం. విణ. (అ. ఆ. అ.) జృంభించునది. వి. అ. న. – జృంభణము.

జె

జెండా వి. (హిం. ఝండా) టెక్కెము, ధ్వజము.

సీ. మధుభూప సైనిక మండలి లాలుజెండా లనఁ దలిరాకుడాలు నిగిడె. కవిజ. 2. 8. (లాలు జెండాలు – ఎఱ్ఱని జెండాలు.).

జెట్టి వి. (క. జెట్టి) 1. మల్లుఁడు, సాము చేసినవాఁడు.

గీ. జెట్టితండంబుతోడఁ జేపట్టి హొంత,కారి విఱిచినయట్టు నగ్గలిక విఱుతు, లాఁగు వేగంబు మెఱసి బలంబు నెఱపి, మల్లుతనమున మెప్పింతు మనుజవిభుని. భార. విరా. 1. 81.

సీ. మనును జెట్టి యనంగ మల్లాభిధానంబు... ఆం. భా. 2. 207.

చం. ... చేబయున్, గరవళమున్ నృసింహమును గైకొని జెట్లను గాంచి వెంబడిన్. ప్రబంధ. 81.

2. శూరుఁడు, యోధుఁడు.

ఆ. అట్టి జెట్టి యనిలుపట్టిచే విరథుఁడై.పోయి పోయినట్లు పోయెఁ గాని, మరలి కయ్యము నకుఁ జొరఁడు... భార. ద్రో. 4. 174.

ఆ. ... పెక్కండ్ర నేమేమి, సేసె వినమె యట్టి జెట్టి నిన్ని.దినము లిట్లు దొడరి పెనఁగియు నీచేత, నేఁడు వినఁగవలసె వేఁడిపలుకు. భార. భీష్మ. 8. 177.

విశ. శ్రేష్ఠుఁడు.

గీ. ... యోగీశ్వరులు గానట్టి జెట్టి, వల్లవీజన నవ కల్పవల్లి యయ్యె, ననుచుఁ బొగడిరి కృష్ణు నయ్యబ్జముఖులు. భాగ. 10 ఉ. 692.

జెట్లావ జెట్లు — జగజెట్లు.

వ. .... భీమసేనుండు గవ లభిమన్యుండు ... ఘటోత్కచుండు జెట్లావజెట్లున్నవారు ... భార. ఉద్యో. 4. 425 (జగజెట్లు పాఠాంతరము)

జెట్టిగ విశ. (సం. జ్యైష్ఠికః. ప్రా. జెట్టిఅ. క. జెట్టిగ) శ్రేష్ఠుఁడు.

ఉ. ... బల్విడిన్ బొడిచి గిటడఁగించియుఁ బేర్చి యార్చుచున్. జెట్టిగ వీరులై దురము సేసిరి కైపునదీఁడికారనిన్. కు. సం. 11. 717.

జెట్టిమల్లుఁడు మి. వి. (జెట్టి + మల్లుఁడు) ఉత్తమ మల్లుఁడు.

చం. ... దర్పముఁ బేర్చి పెనంగు జెట్టిమ,ల్లులఁ విఱుతున్ ... భార. విరా. 1. 228.

గీ. అధిప ధర్మజుపాల నున్నప్పు డతని, వేడుకకుఁ దగఁ బెనఁగుదు వింత లైన, జెట్టిమల్లులతో నిప్పు డట్టువోలె, నీదువేడ్కకుఁ బెనఁగెద నేర్చినట్లు. భార. విరా. 2. 13.

శ్లో. మల్లాశ్చ త్రివిధా జ్ఞేయా ఉత్తమాధమ మధ్యమాః, ఉత్తమో జ్యైష్ఠికో నామాన్తర జ్యేష్ఠస్తు మధ్యమః, కనిష్ఠో గోబిలో జ్ఞేయః కాయ ప్రాణగుణాన్తరాత్, జ్యైష్ఠికః కథ్యతే మల్లో విద్యా కాయబలాధికః. శివతత్త్వ రత్నాకరము (చి. ని.).

జెన వి. గ్రుడ్డులోనుండు నీరువంటి పదార్థము, అండ ద్రవము; గ్రుడ్లసమూహము.

సీ. .... జెన యన నండద్రవం బొప్పు ... ఆం. భా. 2. 99. (సౌన. ప్రాఁత ప్రతి. పా.).

గీ. వృష్టితఱి నిడ్డజెనఁ ద్రావఁ గ్రిందనుండి, తేట నది నీటఁ దనవెంటఁ దేలుమీల, తళుకుతో నాఁచు లత దోఁచె .... ఆము. 4. 177.

జెముడు వి. (సం. సింహుండః. చూ. చెముడు) సింహుండము, చెముడు (వ్య. వి.).

సీ. చెముడన జెముడనఁ జెలఁగు సింహుండము ... ఆం. భా. 2. 56.

జెఱి — జెఱ్ఱి (చి. ని., శ. ర.).

జ: జెఱిపోతు.

జెఱిపోతు — జెఱ్ఱిపోతు (చి. ని., శ. ర.).

జెఱ్ఱి వి. పెక్కుకాళ్లు గల యొక పురుగు; సర్పవిశేషము, జెఱ్ఱిపోతు.

సీ. ఎఱ్ఱ రోఁకటిబండ జెఱ్ఱి మన్నిండి మున్నగు సరిస్పృపములం దంతకంటె. ఆము. 3.80

శా. జెఱ్ఱిం జీమలు బట్టినట్లు ... రంగా. 3. 60.

గీ. చెలఁగు సర్పభేదంబులు జెఱ్ఱి పెంజర పసిరిక పామనంగ ... ఆం. భా. 1. 147.

జ: జెఱ్ఱిపోతు.

జెఱ్ఱిపోతు — జెఱిపోతు వి. (జెఱ్ఱి + పోతు) సర్ప విశేషము.

గీ. ... తక్కిన జెఱ్ఱిపోతులును దుంప,నాగులును ... ఇరుమొగముల, పాములును బెక్కు తద్వన భూమి నుండు ద్వా. 8. 97.

జెల వి. (సం. జలమ్) భూమిలోపలనుండి పైకుఱికి పడు సంతత జలధార, బుగ్గ. (చి. ని., బ్రౌ., శ. ర., వా.).

జెలగ — జీలగ.

కం. కలలోఁ బాములుఁ దేళ్లును, జెలగలు గఱచుటయుఁ జావు చేటొదవు ... ద్వా. 9. 74. (చి. ని. పా. జావుఁ జెప్పెడు. ముద్రి).

జెల్ల వి. మత్స్యభేదము.

ఉ. ... పెన్, జెల్లయుఁ బక్కెపాపరయు నీచును ముచ్చఁగి బొమ్మిడాయముల్, దొల్లికకతేలు మీనిసుకదొందును ... ప్రబంధ. 195.

సీ. ... జెల్ల యాం చనఁగను జిమము వెలయు.

ఆం. భా. 1. 160.

ఆ. పరిక మొట్టె రెయ్య పరిగ యింగిలికము, చీర చింపుజెల్ల నాఁ జెల్ల, కుంటముక్కు మొదలుకొని కల వన్నియు, బంటువారి కెల్లఁ బంచి యిచ్చె. ద్వా. 1. 221 (వ్రాఁతప్రతి పా.).

జెల్లెము వి. ఒకవిధమైన యాట.

సీ. చిక్కనాబిల్లయు జెల్లెము గోడుగును బిల్లబిద్యము లక్కబిక్కదండ. హంస. 3.146.

జెళుకు అ. క్రి. పొరలు ?

కం. ఉలుకు వెన్నెల వేఁడిమి, కళుకున్ శుకపికమిళిందహంసార్భటికిన్, బెళుకు న్మలయానిలునకు, జెళుకుం బూపాన్పునందుఁ జిరవిరహార్తిన్. హంస. 1. 71. (ప్రయోగాంతరము కానఁబడలేదు).

జెష్ట గ్రా. వి. (సం. జ్యేష్ఠా. క. జేష్ఠె) పెద్దమ్మ, దరిద్రదేవత.

కం. శిష్టాచారులు లేమినిఁ, గష్టాత్ములఁ జేసి వెనుకఁ గార్పణ్యముచే, భ్రష్టులఁ జేయుము నీ విఁక, జెష్టా పో పొమ్ము సీమ సీమలమీదన్. దశా. 10. 92.

ఆ. శీలవంతుఁ జేరు సిరి శీలవంతుని, గాంచి జనత ప్రీతి గారవించు, శీలహీనుఁ జేరు జెష్టరోగంబులు, బలయు జనము దినము పరిభవించు. ధర్మ. 2.196.

జే

జే వి. (సం. జయ. క. జే.) జయము.

సీ. జైనులం బొడగన్న సంతోషమునఁ దేలు జే యని మొక్కు లోకాయతులకు. నైష. 7. 25.

కం. క్షితిదేవమౌళి యతివి, స్మితుఁడై చేదోయి మోడ్చి జే యనుచు నమస్కృతు లలరఁ జేసి శిష్యసహితుఁడై తన యాశ్రమమున కేతెంచె నృపా. శేష. 2. ఆ. (శ. ర.).

జ: జేగంట, జేపెట్టు.

జేంద్ర — దేంద్ర వి. బట్టలు నేసికొని జీవించెడి యొక జాతి.

సీ. తంతువాయాభిధ దనరు మగ్గరి యన నేతకాఁ డనఁగను నేతరి యనఁ, దోఁచుఁ దద్భేదము తొగటవాఁ డనఁగను సాలీఁ డనంగను సాలె యనఁగ, సాలెవాఁ డనఁ బట్టుసాలెవాఁ డనఁగను దేంద్ర యం చవఁగను జేంద్ర యనఁగ, కైకలవాఁ డనంగను... ఆం. భా. 2. 283 (బ్రౌ. పా.).

వ. ... కమ్మరి వడ్రంగి కాసె కంచర అగసాలె వడసాలె సాలెన సాతని కటిక బట్టుజెట్టి జేంద్ర తొగటగాండ్ల వారును ... హంస. పీ. 29. (ఈ దిగువశాసనమందు 'జాంద్ర' అని కలదు.

వ. ... దేవరవార్లకు మేము ప్రియశిష్యులము గన్క లక్ష్మీదేవి పుట్టింటివారు మేము అనిన్ని జాంద్రవారు తాము అనిన్ని జాంద్రవారు మేమున్ను వివాదపడి మీ సన్నిధానమునకు ... వస్తిమి ... తిరుచానూరు తాళపాక తిరువెంగళనాథుని శాసనము 1541.

ఉదా: జేంద్రవాఁడు, జేంద్రది.

జేంతాకము సం. వి. అ. న. (వైద్య.) చెమ్మట పట్టుటకై వేఁడిగా నుంచిన గృహము.

జేగంట వి. (జే + గంట) జయాదులు ప్రకటింప వాయించు గంట.

ద్వి. కరిరాజుమీఁద జేగంట యెత్తించి, పురిలోనఁ జాట బంపుఁడు వారిజయము. ద్వి.భార. 4. 86 పొ.

ఉ. ... వేల్పులు సాట నెత్తు జేగంట తెఱంగునం బొలిచెఁ గైరవబంధుఁడు బంధురద్యుతిన్. భా. రా. యు. 274.

సీ. చిటితాళ మనఁగను జెంగు నా జేగంట యన వాద్య భేదంబు లలరుచుండు. ఆం. భా. 1. 129., మృ. వి. 3.50.

జేగు(వు) ఱి (రి)ంచు అ. క్రి. (√జేగుఱు) ఎఱ్ఱపడు, ఎఱ్ఱనగు.

గీ. ... లోచనాంతములు జేగురింపఁ గోపంబు చెమట వర్షింప హస్తమున వియద్గంగసలిలంబు పుడిసిలించి. వరాహ. 10. 65.

సీ. కట్టెఱ్ఱసెరల దీర్ఘ విలోచనంబులకడల నగ్ని స్ఫులింగంబు లురల, జృంభించి మిగులంగ జేవురించిన మేనఁ బ్రస్వేదజలముఁ గంపంబుఁ బొడమ. నైష. 7. 46.

సీ. జేవురించిన లేఁత చెక్కుటద్దంబులు ... హార. 3. 92.

జేగు(వు)ఱు(రు) వి. (త. సేవుఱు) 1. ఎఱుపు రంగు, రక్తిమ.

కం. ఆ గిరులలోన మేరువు, ప్రాగుత్తర దక్షిణాపర దిశలఁ దెలుపున్, జేగుఱు హాళఁదియు నలుపును, సైగుఱుతుగఁ దెలుపు బ్రాహ్మణాదికజాతుల్. వరాహ. 10, 106.

ఉ. ... కనుగ్రేవల జేవుఱు పుక్కిలింపఁగా. మనుచ. 5. 60.

చం. ... భీ,కరముసలంబునన్ ద్వివిదుకంఠము వ్రేసినఁ బొల్చె వాఁడు జే,గురు గలకొండచందమున ... భాగ. 10 ఉ. 551., ద్వి. హరిశ్చ. పూ. 583 పం.

2. ఎఱ్ఱరాయి, కావిఱాయి.

గీ. ... గైరికంబు, జేగు అంచన విలసిల్లు ... ఆం. భా. 2. 32.

గీ. గగనహరినీలశైల శృంగమునను౦డి, డొల్లి పడెఁ బొద్దు జేగురఁగల్లువోలె. నైష. 8. 152.

విశే. ఎఱ్ఱనిది, కావిరంగు గలది.

కం. నెఱసంజఁ గ్రుంకుగుబ్బలి,చఱి జఱజఱ నినుఁడు డిగ్గజాఱుచుఁ జనునా,తఱి నఱిముఱి నెగసిన జే,గురుధూళి యనంగఁ గెంపు గుఱుకొని పర్వెన్. ద్వా 4.97.

ద్వి. గోనబుకురుల్ కొప్పుగూడక కప్పు,కొనన నెన్నుదుట జేగుఱుబొట్టు వెలయ. విష్ణు మా. 3 ఆ. (శ. ర.).

ఉ. ... రక్తపూరముల్, జేవురుచాయగా ... నా. పంచ. 3. 158., మనుచ. 2. 19.

జ: జేగుఱించు, జేగుఱుఁబురువు. జేవురుఁబురువు, జేవుఱుగండ్లు.

జేగుఱుఁబురువు (గు) – జేవురుఁబురువు వి. (√జేగుఱు)ఇంద్రగోపము. ఆర్ద్రపురుగు (శ. ర.).

జేజ – జేజే వి. 1. నమస్కారము.

సీ. ... చిన్నిపూ చేమోడ్పు జేజ వెన్నెల చెంగ నాలు ... అమరు దండము పేళ్లు. సాం. ని. మాన. 25.

2. దేవుఁడు. వేల్పు.

ఉ. పుట్టకుఁ బట్టయై పడుచుబోఁటికిఁ బుట్టుచు సత్తిహత్తి చేఁ, బట్టఁగ రెండుగా నుదులు బల్కఁగ జన్నపుబాఁపఁడై తగన్, జుట్టడిదంబు జేజమెయి సొమ్ములుగాఁ జదువుల్ ఘటింపుచున్. బిట్టు ప్రసిద్ధులౌ సుకవిబృందములన్ మది నెంచి మ్రొక్కెదన్. ఉ. హరిశ్చ. 1. 9. (చుట్టడిదంబు జేజ – విష్ణుమూర్తి).

దండకము... జేజలుం బ్రాఁతజేజేలుఁ దేజారఁగాఁ జేరి ... అచ్చ. రా. యు. 161. (శ. ర. పా.).

జ: జేజల మానికము.

జేజల మానికము వి. (జేజలు + మానికము) చింతామణి, దేవతారత్నము.

కం. తలఁపురతనం బనన్ జే,జలమానిక మనఁగ వెలయుఁ జింతామణి ... ఆం. భా. 1. 58.

ఇశ్లే: జేజల రతనము. చంద్రి. 6.85.

జేజే – జేజ వి. (జేకు ఆమ్రేడిత రూపము)

1. జయము జయము.

(స్తుతిని దెలుపును) శా. జేజే యంచు భజింతు నిష్టఫలసంసిద్ధుల్ మదిం గోరి ... నైష. 1. 4.

2 నమస్కారము.

ఉ ... రక్షణో,దార జోహారు నీకు మహిమాంబునిధీ నతి నీకు నీకు జే,జే రజనీచరాన్వయవిజిత్వర సత్వరబాహువిక్రమా, వరాహ. 1. 59.

కం. దక్షాధ్వర క్రియోచిత, దీక్షాక్షేత్రమున కభవు దేవికి జేజే. వ. అని నమస్కరించి ... భీమ. 3. 132, 133.

3. దేవత, వేల్పు. దేవుఁడు.

మ. ననుఁ బ్రేమంబునఁ జూచి వేదవతి యన్నామంబు గావించి పెం,చిన లేజవ్వన ముప్పతిల్లుటయు జేజేలున్ మునుల్ రాజులున్. ఉ. రా. 3. 109.

శా. ఆశాస్యంబులు నీవలెన్ నతుల కీయన్ జాలు జేజే గలాఁ,డే ... ఉ. రా. 1. 281.

కం. ... జేజేలగజంబు ... శశాం. 5. 25.

4. జయజయధ్వని.

కం. నేజము గొని యిప్పోటున, నే జమునిం జేర్తు ననుచు నిశిచరవీరుల్, జేజే లిడ సాహసమున, జేజేల గజంబు కుంభసీమం గ్రుమ్మెన్. శశాం. 5. 25. (చూ. జేజేవెట్టు).

జ: జేజేకట్టు, జేజేగిడ్డి, జేజేగొంగ, జేజేనగరి, జేజేనిరాభారి, జేజేనెలవు, జేజేపెద్ద, జేజేబువ్వ,

జేజేరాయఁడు. జేజేలవీడు, జేజేవెట్టు.

జేజే(ల)గట్టు వి. (జేజే + గట్టు) దేవతలుండు కొండ, మేరుపర్వతము.

శా. ... రా జాత్మలోఁ, జింతించెన్ జగ మెల్లఁ దాల్పఁగల జేజేగట్టువజ్రీని నై, శాంత స్తంభధురం ధరత్వ మెనయించన్ బూను చందంబునన్. చం. రా. 4.3.

సీ. ... వేలుపుగొండ జేజేలగట్టు, పుత్తడి గుబ్బలి పునుకకంచమువాని విల్లునా మేరువుపేళ్లు వెలయు. ఆం. సం. స్థా. 1.

జేజేగిడ్డి వి. (జేజే + గిడ్డి) కామధేనువు.

సీ. .... జేజేగిడ్డి చదలుతొడుకు తెల్లమొద వనంగఁ సురగవిపేళ్లగు .... సాం. ని. దేవ. 19.

జేజేగొంగ వి. (జేజే + గొంగ) దేవతావిరోధి, రాక్షసుఁడు.

కం. గజ్జువడుగ వయి మును దన, యొజ్జ పలుకు వినక చాగ మొనఁగెడుచో మూఁ,డజ్జల ముజ్జగములు గొని, యజ్జేజేగొంగఁ గ్రింది కనిచితివి గదా. అచ్చ. రా. బాల. 155.

జేజేనగరి వి. (జేజే + నగరి) సురనగరము, స్వర్గము

సీ. చెఱువో యెనా యేమి జేజేనగరిసూళ్ళ గేర లోప లిదే మిటారియైన. చం. రా. 4. 83.

జేజేనిరాబారి వి. (జేజే + నిరాబారి) దేవముని, నారదుఁడు.

దండకము .... కజ్జంబు లెన్నేనియుం జక్కనై సాగుఁ బొమ్మంచు నెయ్యంబుతోఁ దెల్పి జేజేనిరాబారి యెందేసియుంబోవ ... అచ్చ. రా. యు. 161.

జేజేనెలవు వి. (జేజే + నెలవు) సురాలయము, స్వర్గము.

కం. అలవోకయుఁబలె జేజే, నెలవుపయిన్ దాఁడి వెట్టునిఁగఁ దనబంట్లన్, బిలిపించి సొంపుపెంపునఁ, జెలఁగుచుఁ బయనంపుఁ దముకుఁ జేయించుట యున్. యయా. 2. 65.

ఇట్లే; జేజేపట్టు.

జేజేపెద్ద వి. (జేజే + పెద్ద) బ్రహ్మదేవుఁడు.

మ. ... శేషాహి మూ,ర్ఛిల భూచక్రము దిర్దిరన్ దిరుగ జేజేపెద్ద భీతిల్లఁ జు,క్కలు రాలన్ .... ఉ. రా. 3. 65.

జేజేబువ్వ వి. (జేజే + బువ్వ) దేవతాహారము, చంద్రుఁడు.

సీ. ఏదేవునాభిపూ విగురు జేజేబువ్వ క్రొవ్వెదఁ గల యయ్యె కవ్వగారు. రా. వి. 1. 24.

జేజే(ల)రాయఁడు వి. (జేజే + రాయఁడు) సురపతి, దేవేంద్రుఁడు.

పణవవృత్తము. జేజేరాయఁడు సిరిగేస్తు డున్. దేజుల్ మీఱఁగ దిట మౌ బత్తిన్, వేజోహారులు నెటి గావింపన్, బూజం జెందుచుఁ బొనరార్మెటి. అచ్చ. రా. యు. 600.

జేజేలవీడు వి. (జేజేలు + వీడు) స్వర్గము.

గీ. మించి ప్రస్థానభేరి వేయించి దండు, వెడలి నసురులు జేజేలవీటిమీఁద. ఉ. రా. 2. 28.

జేజేవెట్టు అ. క్రి. (జేజే + పెట్టు) జయజయధ్వనిచేయు.

శా. రాజీవాక్షి కుమారుఁ గాంచె సుమనోరాజన్యమాన్యున్ జనుల్, జేజేవెట్టఁ బ్రసూనవర్ష మమరశ్రేణుల్ ప్రవర్షింపఁగన్. మనుచ. 4. 5.

జేడ వి. బోదె, కాలువ.

ద్వి. నినుపుగాఁ గావేరినీరు గారెమునఁ, దనివార నెత్తి యంతట జేడ వెట్టి. ద్వి. పంమ. 4.265. (నినుపారఁ గావేరినీరు గారెమునఁ, దనివార నెత్తి యొంతయుఁ జేడ గట్టి. చి. ని. పా 'జాడ' పాఠాంతరము).

జేడియ — జేడె వి. బురదనేల (శ. ర.).

జేడె — జేడియ వి. పిచ్ఛిలధరిత్రి, బురదనేల.

సీ. జేడె నా నమరుఁ బిచ్ఛిలధరిత్రి. ఆం. భా. 2. 5.

(జేడు - బ్రా. జేడి - ప్రాంతప్రతి పా.)

జేత సం. విణ. (బు. త్రి. బు) జయించువాఁడు.

జేతవ్యుఁడు సం. విణ. (అ. ఆ. అ.) జయింపఁదగిన వాఁడు.

జేన వి. పండ్రెండంగుళముల కొలఁది, వితస్తి.

సీ. ... జేన యనంగ వఱలు వితస్తి ... ఆం. భా. 2. 140.

వ. ... అప్పటికి సాధనంబు లగు జేనకొలంది తూపుల నతని నొప్పించిన... భార. ద్రో. 4. 102.

కం. కిగ్గాడికాండ్రె యెపుడుం, దగ్గని సంపదలఁ

బోదలఁ దా మది యకటా, బగ్గున మండెడు నీకును సిగ్గించుక లేదు డొక్క జేనెఁడు గాదే. శుక. 3. 280.

సీ. బారెఁడు మూరెఁడు పట్టెఁడు జేనెఁడు జుత్తెఁడు పుడిసెఁడు బెత్తెఁ డనెడి, యివి మొదల్గాఁ గల వెల్లను వ్యామాది పరిమితార్థములు గాఁ బరఁగు చుండు. ఆం. భా. 3. 27.

జేపెట్టు స. క్రి. (√ జే) జయ యని పలుకు; స్తుతించు.

గీ. భూమిఁ జిరకాల మేలుము స్వామి యనుచుఁ, బ్రజలు జేపెట్టఁ గలిమియు బలిమి గలిగి, యొప్పి యుండియు సీత లేకున్న కతన నన్నియుఁ గొఱంతలై తోఁచె నవనిపతికి. ఉ. రా. 8.144.

జేబ వి. మల్లబంధ విశేషము.

సీ. ... గొంతుమాఱును జేబ కుమ్మరింపు .... గీ. ... చెన్నలరుచుండు, ముప్పదియు రెండు విన్నాణములకుఁ బేళ్లు. ఆం. భా. 2. 209.

జేబు వి. 1. ఆఁడుదానికట్టుకోక (జీబు యొక్క రూపాంతరము. కొన్ని గ్రంథములయందు పాఠ మిట్లు కనఁబడుచున్నది- అని శ. ర.) 2. (హిం. జేబు) అంగరకాసంచి. (చి. ని., శ. ర.).

సీ. సుల్తానుబహాదరి చూపించి నలఖాబు ఇచ్చ వచ్చిన లచ్చ లిచ్చు జేబు. చాటు పద్యమణిమంజరి. 103 పొ.

జేమనము సం. వి. అ. న. భోజనము, కుడుపు.

జేయుఁడు సం. — జేతవ్యుఁడు.

జేరుగళ్లు — జేవుఱుగండ్లు. (జేరుగండి. మి. బ్రౌ.).

చం. చొరఁబడి వచ్చువారి గుఱిఁ జూచుచుఁ గొంకక జేరుగళ్లలో, నురువడి వంచి పట్టి యెడ యూఁదక పై నెలగోలు రగ్గడీల. యురువడి వెంబడి న్నిలిచి యోర్చుచు నేయఁగ మూఁగి పెల్లుగాఁ, బరువడి నొక్కపెట్టునఁ దుపాకులు ధామ్ము ధమీ ధమీలు నన్. రంగా. 3. 64.

జేరుబందు వి. (క. జేర్పందు, జేరుబందు) టంగువారు, చబుకు (శ. ర., మి. బ్రౌ.).

జేవురు(ఱు)ఁబురువు — జేగుఱుఁబురువు. వి. ఇంద్రగోపము, ఆర్ద్రపురుగు.

సీ. ఎఱచిమేపరి నెత్తురుశేఱు లిట్ల, పఱచు నని తెల్పువడువున పఱద లెసఁగె, వాని నంజుడు ముఱియ లివ్వరుసఁ బుడమిఁ బొరలు నంచన జేవురుఁ లడరె. అచ్చ. రా. కిష్కిం. 65.

జేవుఱుగండ్లు వి. బ. (జేవుఱు + గండ్లు) కోటలో నుండి తుపాకులు కాల్చెడు కుడ్యరంధ్రములు (శ. ర.).

జై

జైత్రము సం. విశే. (అ. ఈ. అ.) జయశీలము, జయించునది. వి. అ. పుం. పాదరసము, న. ఔషధము

జైత్రరథము సం. వి. అ. పుం. జయమునిచ్చు రథము (హలా. ని.).

జైత్రి సం. వి. ఈ. స్త్రీ. జయంతి, పాలకూర (వృ. వి.) (వాచ).

జైనము సం. వి. అ. న. ఒకానొక మతము.

జైనవాఁడు వి. (జైనము + వాఁడు) జైనమతస్థుఁడు. జైనవాని చేతిపేను:- జైనుఁడు జీవహింస కంగీకరింపఁడు. కాన వాని చేతిలోఁ బడిన పేను చంపఁబడదు. (చావకయు, బ్రదుకకయు నున్న స్థితిని తెలుపుటకీ సామెత ఉపయుక్తము).

ఉత్సాహము. మేను పొందు గాదు లేదు మేయ సౌఖ్య మక్కటా, జైనవానిచేతి పేను చంద మయితి నంచు న,మ్రాననంబుతోడ నున్న నాత్మలేని నెయ్యమున్, గానరాఁ డెనంటి జంబుకంబు దాని కిట్లనెన్. వేం. పంచ. 4. 166.

జైనుఁడు సం. వి. అ. పుం. 1. ఆర్హంతుఁడు, జైనమతమువాఁడు. 2. బౌద్ధుఁడు.

జైమిని సం. వి. ఇ. పుం. వ్యాసునివలన సామవేదము నధ్యయనము చేసినవాఁడును పూర్వమీమాంసా శాస్త్రకారకుఁడు నగు నొకానొక ముని.

జైమినీయము సం. విశే. (అ. ఆ. అ.) జైమిని సంబంధమైనది. వి. అ. న. జైమినిప్రోక్తమగు పూర్వమీమాంసా శాస్త్రము.

జైవము సం విశే. (అ. ఈ. అ.) 1. జీవాత్మ సంబంధమైనది. వి. అ. పుం. 2. బృహస్పతి సంబంధమైనది. 1. ధనూరాశి. 2. మీనరాశి. 3. పుష్యనక్షత్రము.

జైవాతృకము సం. వి. అ. పుం. 1. కర్పూరము. 2. ఔషధము. 3. పరిఖ, కందకము. 4. పరిఘము, ఇనుపకట్ల గుదియ. 5. శుకము, చిలుక. 6. ధనము (కే. ని.).

జైవాతృకుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. దీర్ఘాయువు గలవాఁడు. 2. కృషీవలుఁడు, వ్యవసాయము చేయువాఁడు. 3. కృశుఁడు, సన్ననివాఁడు (మే.ని.) వి. అ. పుం. 1. చంద్రుఁడు. 2. పుత్రుఁడు. 3. వైద్యుఁడు. (కే. ని., వై. ని.).

జైవేయుఁడు సం. వి. అ. పుం. జీవుని కొడుకు - బృహస్పతి కొడుకు, కచుఁడు.

జైహ్మ్యము సం. వి. అ. న. జిహ్మత్వము- 1. కుటిలత్వము, మోసము. 2. వంకర.

జైహ్వము సం. విణ. (అ. ఈ. అ.) జిహ్వా సంబంధమైనది.

జైహ్వ్యము సం. వి. అ. న. జిహ్వాసుఖము. సం. భాగ. 7.6.21.

జో

జోంపము వి. (క. జొంప.) 1. ఆకులు తీగెలు మొదలగువాని గుంపు. గుబురు; సమూహము, పొద.

సీ. ... ఒనరు లతాప్రతానినియు జొంప, మనఁగ ... ఆం. భా. 2. 36.

సీ. లోనిజొంపము పవలును బెనుఁజీకటి నొదవించి పొదలఁగ నొప్పుదాని. భార. విరా. 1. 162.

చం. ... చూ, తముకడ నిల్చు నిల్చి యది తాపముఁ బెంచిన లేఁతతీవజొంపముఁ జొఱబాఱు ... భార. విరా. 2. 303.

గీ. ప్రమదమున నాఁచుఁదీఁగె జొంపములఁ దూఱి. నైష. 2. 5.

ఉ. జుంజుఱు పల్ల వెండ్రుకల జొంపములుం గల మస్తకంబులున్. పి. శకుం. 1. 97.

సీ. లలిత విద్రుమ లతాలావణ్య మగు జటాజూటంబుఁ జిగురాకుజొంపమైన. ఉ.హరి. 2.175.

2. గుత్తి, గుచ్ఛము.

సీ. పసిఁడిపక్కెర జ బాజు మెత్తా ముత్తియంపు జొంపములు చొక్కంపుఁగెంపు, టంకవన్నెలు గిల్కుటందియల్ ... గీ ... కలిగి, రాణఁ దన రారు మేటిసామ్రాణి నెక్కి, హాళి దైవాఁ నపుడు వాహ్యాళి వెడలె. రసిక. 1. 85.

3. సాంద్రత.

కం. పెనుఁబుడువుఁ బఱపుజొంపమ్మును గలయది ... భార. విరా. 1. 165.

4. నిరంతర ధార.

కం. ముంపుగొని విరులవానల, జొంపంబులు గురియ ... భాగ. 8. 510.

విణ. సాంద్రము, దట్టము.

చం. ...వీ, చినికరచాలనన్ దరులఁ జేరిన జొంపపు నాఁచుదీఁగలం, దనరునభోనదిం గనియె దానవలోకవిరోధి యత్తఱిన్. పారి. 4.26

శా. ప్రాతర్వేళల మంచుచిన్కుగుమి జొంపంబైన లేఁబచ్చికల్, శ్వేతశ్రీఁ దులకించు టెంతయు రహించెన్ ... ఉ. రా. 5.236.

జోంపిలు(ల్లు) స. క్రి. ముద్దచేయు? పొడిచేయు?

కం. వెంపలియుం ద్రికటుకమును, నింపొంద కషాయ ముంచి యిచ్చిన మానున్, బెంపగు నజీర్ణజూర్తులు, జొంపిలు పొడపత్రమైన సుఖము నొసంగున్. చి ౩. 2. (చి. ని. సొంపిలు?)

జోంపు వి. కొండయందలి యూటనీరు (బ్రౌ., శ.ర.).

జోగ్గు – జోగు (బ్రౌ., శ. ర.).

జోటజోట – చోటచోట.

కం. చెడుగట్టల గ్రుచ్చిన నంజుడు మంటలఁ దగిలి నెయ్యి జొటజొట వడియున్. మనుచ. 4. 19.

ద్వి. జొటజొటఁ జెమటలు సోనలై కురియ. ద్వి. నల. 2. 635.

చం. ... క్రొత్తనెత్తురుల్, జొటజొటఁ గాఱ ... ఉ. రా. 3. 55.

జోత్తిలు(ల్లు) అ. క్రి. (√ జోత్తు) 1. (రక్తము కోపము మున్నగువానిచే) ఎఱ్ఱపడు, ఎఱ్ఱనగు.

సీ. నెత్తుట జొత్తిల్లి నెఱసిన యలుకనుగ్రంబైన వదనంబు కాంతిపరఁగ. భార. ద్రో. 2. 114.

ఉ. జొత్తిలు నేత్రకోణములఁ జూచుచు నోరి దురాత్మ కత్తి నీ,కుత్తుకఁ గోసి బుద్బుదవిఘూర్ణిత ఫేనిలమైన నెత్తుటన్, బుత్తియొనర్తు దుగ్గకు ... ప్రబోధ. 3. 39.

సీ. లత్తుకరసమున జొత్తిల్లఁ బదతలముల నరచేతుల మోవిఁ బూసి. కు. సం. 4. 471.

చం. ... పెంజెమటనీళ్లను మేనుల జాఱ నెండచేఁ, గటములు రక్తకాంతి నధికంబుగ జొత్తిల దప్పి నోష్ఠసం, పుటములు వాడఁగా వగరు పుట్టఁగ వచ్చిరి వెచ్చనూర్పుచున్. ద్వా. 11. 10.

2. రంజిల్లు, రాగిల్లు. (ఎఱుపు మున్నగు రంగులచే) తత్తద్వర్ణము కలదియగు.

సీ. బిసతంతుపటము లింపెసలారఁ జందనద్రవమున జొత్తిల్లఁ దడుపువారు. దశకు. 3. 124.

గీ. చిత్త మాశ్చర్యరసమున జొత్తిలఁగఁ, జేయు నీ ప్రశ్నము ... పాండు. 1.156.

3. ఆర్ద్రమగు.

గీ. తనయు లందఱుఁ బొలియుట వినిన యడలు, మానసంబు దహింప నమ్మనుజవిభుఁడు, నొగులుచును వచ్చెనను తలపోఁతఁ జేసి, యుల్లమక్కటికమున జొత్తిల్లుచుండ. భార. స్త్రీ. 1. 117.

సీ. క్రొత్తనెత్తుట నేల జొత్తిల్లమి గజాదిచర్వైత గాదుగా జలదవేణి. చం. రా. 5. 82.

మూ. హింస్రైస్సత్త్వైర్నఖలు నిహతా రక్తసిక్తా నపృథ్వీ. సం. చం. రా. అర. [illegible]., భార. శాం. [illegible].

4. ఉద్గమించు, పైకుబుకు.

వ. ... వీపులు మూఁపురంబులు నడఁచియు నెత్తురులు జొత్తిల్లం జేసియు ... నీలా. 3. 74.

జొత్తు వి. 1. ఎఱుపు, రక్తిమ.

ఆ. కొమ్మకన్నుఁగవకుఁ గోరగింపఁగఁ బూచి, తఱుచు జొత్తు గ్రక్కుదాసనంబు, గవియు నీ తమాల గహనాంధకార వి,తానమునకు నుదయభానుఁ డయ్యె. మనుచ. 3. 98.

సీ. జొత్తు దళ్కొత్తు జుంజుఱుముంగురులు కోర శిఖలపైఁ దలముళ్లు చేరఁ జుట్టి. ప్రబంధ. 127.

2. కర్ణభూషావిశేషము, చెవియాకు (చి. ని.).

సీ. పవడంపుజొత్తులఁ జెవులు రూపడఁగంగఁ బాపటఁ దలకట్టుభంగి గప్పి. భాం. విరా. 1.228.

3. కృత్రిమరక్తము; రక్తము, రుధిరము.

సీ. ... కృత్రిమరక్తంబు గేరు జొత్తు, నాన్ ... ఆం. భా. 2. 133.

సీ. చూడ సంస్కృతి జొత్తువైఖరి నుండు గుప్త గామిని యది కొఱదె మనకు. దశా. 10.88

జ: జొత్తిలు, జొత్తుకొను, జొత్తుపాప, జొత్తువెట్టు

జొత్తుకొను అ. క్రి. (జొత్తు + కొను) దట్టమగు, సాంద్రమగు.

చం. ... ముష్టిఁ బొడువన్ వెసఁ దాఁకి శిరంబు వ్రయ్యలై, ఘనరుధిరంబు జొత్తుకొని కాఱ వికారము గాఁగ జొలుచున్. పద్మ. 9. 187.

జొత్తుపాప వి. (జొత్తు + పాప) మేననెత్తురు తేఱుచున్న లేఁతబిడ్డ, నెత్తురుగ్రుడ్డు.

వ. ... తత్తటంబున నెత్తుటం దడిసి జొత్తు పాపల విధంబున నొత్తొత్తుల నలసి యమ్ములతిత్తులైన రాహుత్తులును ... జై. భా. 2. 5.

ఉ, లావగునట్టి దుర్దశయలంత సహింపఁగ లేక యశ్రుధా,రావళి గాఱ హా జనని హా జనకా యని బిట్టుగాఁగ వా,పోవుచు జొత్తుపాప యనఁ బొల్పగు దేహము రక్తసిక్తమై భూవరసూతి కీవెడలు బొమ్మవిధంబున వ్రాలె భూస్థలిన్, సారంగ. 8. 115.

ద్వి. వడిసిన కన్నీరు వడియునెత్తురులఁ, దడిసిన అవికలుఁ దాముఁ జూపఱకు. జొత్తుపాపలఁ బోలి శోకంబు నిగుడ, నత్తఱి నేడ్చుచు నరిగి ... ద్వి. హరిశ్చ. పూ. 1139 పం.

జొత్తువెట్టు స. క్రి. (జొత్తు + పెట్టు) ఖండించు, నఱకు.

ఉ. అంబుధిఁ గట్టి లంకఁ గడు నాగ్రహ మొప్పగఁ జుట్టుముట్టి ది,వ్యాంబకవహ్ని చేత నసురావళి నెల్లను మండఁ బెట్టి ఘోరంబుగఁ గుంభకర్ణుని శిరంబు దురంబున జొత్తువెట్టి వై,రంబున గిట్టి సర్వసురరాజి నుతింపఁగ మి[illegible]డఁగన్. మై. 1. 86.

జొన్న వి. 1. వృక్షవిశేషము (శ. ర.). 2. (సం. జూర్ణః. క. తు. జోళ, త. జోళమ్) సస్యవిశేషము, యావనాలము.

సీ. ... పొలుచు జూర్ణంబు జొన్న నా ... ఆం. భా. 2. 234.

(బ) ధాన్యవిశేషము.

చం. ... ము,న్కొని వడి వాఱుచుండఁగను గోవుల సూరలు దోలి మార్చు పేర్చునఁ బరి కెల్లి గాల్గలన

జొన్నలు గొన్న ఋణంబు నీఁగుదున్. కు. సం. 11. 612.

కం. ... ఎంత తఱిఁగిన మిరియాలుం జొన్నలసరి పోవే ... ఉ. హరి. 1. 75.

సీ. జొన్నలు రాగులు మున్నగు శబ్దముల్ బహుతను దమ తమ ఫలములగను. ఆం. భా. 2.41.

జొబ్బటిలు – జొబ్బిలు.

(అధికముగా ప్రవహించు).

మ. నిబిడక్రోధరసంబు జొబ్బటిల ధన్విలానుకుప్పి ముఖుల్ .... రంగా. 3. 105.

జొబ్బిలు(ల్లు) అ. క్రి. 1. రాలు: స్రవించు, కాఱు; ఉబుకు, ఉద్గమించు.

గీ. గోవ జవ్వాదిఁ గస్తూరిఁ గొఱఁత పఱచు, వెన్న పడిదెంబు జొబ్బిల విదిర్చి విదిర్చి. నైష. 6. 120.

వ. ... గబ్బిగుబ్బలం జొబ్బిల్లు కుంకుమ రసంబునఁ బంకిలంబులగు హారముక్తాతాటంకంబుల .. మనుచ. 2. 61.

చం. కుటిలత రాహు వేర్చి తనకోఱలఁ బాదుగ నొక్క మిక్కిలిన్, జొటచొటగా సుధారసము జొబ్బిలుచున్న శశాఁకురీతి ... బిల్హ. 3. 5 .

కం. మబ్బులఁ గ్రమ్మెడు క్రొమ్ముడి, జొబ్బిల్లెడు తేనెమోవి సొబగా మొగమున్,...నిగ్గుచెలంగున్. హంస. 4. 194.

వ. ... వీరభట నికాయంబుల కాయంబుల గబ్బిజబ్బలురులం బెటికి జొబ్బిలు నెత్తురుదొబ్బలు గొటికి పొలకు ముసురు కంక గృధ్రాది ఖగంబుల ... చంద్రా. 6.93

చం. .... కన్నులం, జొఱచొఱ దుర్విషానలము జొబ్బిలుచుండఁగ నెత్తి లీలతో, జిఱ జిఱఁ ద్రిప్పి వైచెఁ బరిశేషితదర్పముఁ గ్రూరసర్పమున్. భాగ. 10 పూ. 662., శుక. 1. 344.

2. తడియు.

సీ. జటలయల్లిక యూడ్చి సంపఁగి నూనియఁ దిన్న కూఁకట్ల జొబ్బిలఁగ నంటి. హర. 2. 109.

సీ. పన్నీట జొబ్బిల్లు పచ్చ కప్రపుఁదీనెమీఁదఁ బుప్పొడిరవ పాదుకొల్పి. యయా. 5. 98.

3. నిండారు, అధికమగు.

గీ. మలయజము మేన జొబ్బిల్ల నలఁది యంత, శ్రమము వాయంగఁ దాళవృంతమున విసరి. భాగ. 10 ఉ. 983.

చం. ఉదిత మనోనురాగ దహనోష్ణభరంబున నాలతాంగికిన్, హృదయమునందు జొబ్బిల వహించిన చందనకర్దమంబు బుద్బుదముల నీనె ... నైష. 2.114., విజ. వి. 2. 41.

4. అనుకగు.

సీ. పునుఁగు జవ్వాది కప్పురము గుబాళించు కలపంబు మేన జొబ్బిల నలంది సారంగ. 3. 138.

గీ. అలరు ననుకయ్యె ననుట జొబ్బిలె ననంగ. ఆం. భా. 2. 94.

జొఱ జొఱ – చొఱ చొఱ (చి. ని).

(మిడుఁగుఱులు రాలుటయందలి ధ్వని కనుకరణము)

కం. ఉఱిమెడు కాదంబినిలోఁ, గఱకుఁబిడుగు గములు వెడలు గతిఁ గైదువులన్, మెఱుఁగులతో నుదయించిరి, జొఱ జొఱ మిడుఁగుఱులు రాలు చూపులశక్తుల్. వరాహ. 11. 123,

జొట్టీఁగ – జొటీఁగ వి. (జొట్టు) పశుమక్షిక (చి. ని., బ్రౌ., శ. ర.).

జొట్టు – జొటు. (చూ. జొట్టీఁగ).

జ: జొట్టీఁగ.

జొల్ల వి. చిన్నయేఱు. (బ్రౌ., శ. ర.).

జొల్లు - చొల్లు వి. (క. జొల్లు) చొంగ, లాల.

సీ. గదురుకంపు గడి చు ముదురు క్రొంజెమటలఁ జొనుపు పుక్కిటిలోని జొల్లు విడెము. చంద్రా. 2. 40,

గీ. కలవరించుచు నోడ తెఱుఁగక సెలవుల జొల్లు గాఱంగ బ్రాహ్మణి సుప్తిఁ బొందె. హరిశ్చ. 5.55.

జొహారు-జోహారు వి. నతి విశేషము; నమస్కారము.

సీ. .... నతి తద్విశేషము త్పేవిప్పు వెన్నెల చిన్ని పువ్వు, జొహారును జొహారు. ... ఆం. భా. 2. 175.

గీ. ధనపతిభ్రాతృకులదేవతకు జొహారు, నతమృడాదిక సుమనస్సునకు నమస్సు. ఆము. 6.99.

గీ. నతికిఁ బేళ్లొప్పు జోత దండము జొహారు. ఆం. సం. మావ. 31., అచ్చ రా. సుం. 173.

జొహారువు – జొహారు (శ. ర.).

జో, ఝో

జో అవ్య. (క. హిం. సో. - నిద్రింపుము). పిల్లలను నిద్ర పోఁగొట్టునప్పుడు అనెడు పదము.

ఉదా: జో అచ్యుతానంద జోజో ముకుంద (జోలపాట).

జ: జోకొట్టు, జోజో, జోపాప, జోల.

జోంగకము సం. వి. అ. పుం. అగురు వృక్షము న. అగురు చందనము.

జోంగటము సం. వి. అ. పుం. వేవిళ్లు, గర్భిణికిఁ గలుగు కోరిక.

జోంగము సం. వి. అ. న. కాలీయక మను గంధ ద్రవ్యము (వృ. వి.).

జోంతాల సం. వి. ఆ. స్త్రీ. జొన్న (వృ. వి).

జోక వి. (క. జోకె.) 1. సౌందర్యము, అందము, ఒప్పు.

ఆ. సోయగంబు సొబగు జోక మురువు ... చక్కఁదన మనంగ సౌందర్య మొప్పును. ఆం. భా. 3. 41.

సీ. తులకించు తడిచీర తొడలపైఁ గడు హత్తి జోకగా లోజిగి చౌకళింప. జాహ్నవి. 4.21.

కం. కోకలు డబ్బులు సొమ్ములు, జోకలు గల యట్టి నరులఁ జూచిన సభకున్, గైకొని యిటు రమ్మందురు ... కుచేల. 2.82., రా. వి. 2. 42.

2. కాంతి.

శా. జోకల్ పిడ్గొని చుక్క లేఁగెను జుమీ శుభ్రాంశుబింబ ప్రభో,త్కరంబుల్ దఱిఁగెన్ జుమీ కడకు వచ్చెం జుమ్మీ యీ రేయి ... చమ. 3.39.

3. విధము. రీతి.

సీ. విరివియై మేఘముల్ పెరిఁగివచ్చినజోక ఘన పతాకల శతాంగములు హత్తి. విజ. వి. 3.152.

గీ. ... అంతలోఁ బాదరసము, జోక గల తేజి నిండు సంజోకఁ జేసి, యెదుట నటు దెచ్చి నిల్పె సాహిణి యొకండు. శుక. 1. 161.

గీ. తెల్లు పూచిన యేఘన మల్లెవిరుల,వీఁక వెలి దమ్మితేఁకులజోక నిండఁ, బండువెన్నెల లెల్లయ ఖండరుచులఁ, గంజజాతాండఖండంబుఁ గలయఁ బర్వె. ఘటికా. 2. 145.

4. జత, కవ; సాహాయ్యము, తోడు.

ఉ. తేనియ లూరు కెంపు సుదతీమణివాతెర చంపక ద్రవం. బానెడి తేఁటిగుంపు విమలాంగికచంబు సదా వికాసము, ల్పూను సరోజము ల్చిగురుఁబోఁడికనుంగవ జోక యెప్పుడున్, మానని చక్రవాకములు మానిని చన్నులు చూడుమా సఖి. అని. 5.69.

సీ. అల కోకములజోక నళికింప దగురేక గబ్బిసిబ్బెపుటుబ్బుగుబ్బలలర. చంద్రా. 2. 114.

మ. ఇదె నీవెంట సపుత్రబాంధవముగా నెందేని యున్ భక్తిసం,పద మీఱన్ జనుదెంచువారమని జంభద్వేషికిన్ దెల్పి స,మ్మద మొప్పన్ బయనంబుజోకకు నిలింపస్వాము లీశానము,ఖ్యదిశానాయకు లేఁగి వేగ పయనంబై వచ్చుచో నత్తఱిన్. చంద్రా. 9. 132.

5. మొత్తము, సమూహము, గుంపు.

చం. దనుజుల గర్వరేఖయును దానవవీరుల యంప జోకయున్, మనుజవిశేష భోజనులమచ్చరికంబు ... భాగ. 6. 276.

ఉ. శూరకులంబు సర్వ మొక జోకయి వచ్చి యెదిర్చె నేని నే, నీరమణీశిరోమణి గ్రహింపక పోను ... విజ. వి. 3. 154.

ద్వి. మాకందమకరందమధువులు గ్రోలి, జోక లైతుమ్మెదల్ శ్రుతిఁ గూడి మొఱయ. రం. రా. ఉ. 116 పు. 27 పం.

6. విజృంభణము; ఉత్సాహము.

సీ. గములుగాఁ దెమలు కీరములార మీజోక హరి మధ్య చేరి మాటాడుదాఁక. శశాం. 4. 96.

శా.....జోకం జిత్రసేనాదిగం,ధర్వ ల్వ్రజికిఁ దోడు సూపిరి పురద్వార ప్రదేశంబునన్. పారి. 4. 87.

7. నాట్య విశేషము.

ద్వి. కోలాటమును బాత్ర గొండ్లి పేరణియుఁ, గేళిక జోకయు లీల నటింప. బస. పు. 1.22 పు. 529 పం. (క్రొత్తప్రతి పా.).

ద్వి. అంతంతఁ గోలాట లంతంత జోక లంతంతఁ గేళిక లభినయింపంగ. పండితా. మహిమ. 295 పు. (క్రొత్తప్రతి పా.).

8. స్వరూపము, ఆకృతి.

గీ. ఆ నృపాలుని యసమసాయకతఁ జూచి, వాని

సుమహిత కార్ముకత్వంబుఁ జూచి, మనుజు లవ్విభు జోకకుమారుఁ బోల్తు, రతని సౌందర్యమును శౌర్య మట్టి దగుట. కవిరా. 1. 89.

విణ. 1. సదృశము, ఈడు.

సీ. అతిథి సంతర్పణ వ్రతవిధానంబుల నన్నపూర్ణకు జోక యక్కమాంబ. వైజ. 1. 25.

కం. కులనారీమణులు న్వెల, యెలనాఁగలు నీకు జోకయే తలఁప నహో, కలనైన నీ మనోభవ, కలనా వైఖరులు మఱవఁగలనా లలనా. రసిక. 6. 49.

ద్వి. జోకపాలెత్తు కస్తూరి గంధంబు, కప్పుర మాదిగాఁ గానుక లెల్లఁ, దెప్పించి కొమ్మన్న దేవి కిట్లనియె. ద్వి. శ. సా. 1. 24 పు. 7 పం. (జోక పాలు = సమభాగము. అని వ్యాఖ్య).

2. జతయైనది, సహాయము; కూడియుండునది.

సీ. రాయంచయంచుఁ జీరకు జోక యగుఁగాక పచ్చి యేనికతోలు పచ్చడంబు. హర. 4. 28.

(వసంతవర్ణనము.) ద్వి. రతిరాజు జోక విరక్తుల ధాక, పువ్వుఁబోణులయుబ్బు పుష్పాస్త్రుగబ్బు. నవ. 1. 8 పు. 25 పం.

సీ. తరుణ విద్రుమలతాతరులతో జోకైన పాక భిన్నిలశలాక యనఁగ. బహు. 2. 18.

3. వ్యాపించినది, నిండినది.

కం. ఆకాశంబున వాయువు, ప్రాఁకున దావాగ్ని యటుల మానసమందున్, పరాకారుఁడు జగమున, జోకై తను దానె వెల్గుఁజుమ్మర వేమా. వేమన. 3. 146.

4. జాగరూకము, మెలఁకువ గలది.

కం. మాకంటె వాఁడు మునుపుగ, నేకార్యము సేయఁగలఁడో యెఱుఁగము మీరల్, జోకగఁ దత్పురి మెలఁగుచు, నా కేదొకపనికి వేగు నడపఁగ వలయున్. ప్రభా. 1. 114.

5. యుక్తము.

కం. ఆ కుర్కురమును వేఁటకు, జోకై ... భల్లా. 2 ఆ. (శ. ర.).

6. అధీనము.

కం. జోకై యుండుఁ బదార్థము, చేకుఱునందాఁక ధనికుఁ జేరి మహాత్మా (శ. ర.).

జోకసేయు—పోల్చు.

గీ. అందు మున్నిటి జోకసేయంగఁ జాలు, చెఱువు త్రవ్వించె...యయా. 1. 30.

జ: జోకపడు, జోకపఱచు, జోకలుగట్టు.

జోకప(వ)డు అ. క్రి. (√ జోక) జతపడు (శ. ర.).

జోకపఱచు స. క్రి. (√ జోకపడు) జోకపడఁజేయు. 1. జతపఱచు, సమానము చేయు.

వ. ... మిక్కిలిం గడలు కొలుపుచున్న యరనిరి చిగురు మొగలియాకులతోడ వీరభటుల జోకలు జోకపఱచుచు...కళా. 6. 224.

2. కలిగించు.

గీ. ఆ మహాభాగుఁ డచ్యుతుఁ డాదరమున, మీకు ననఘాఖ్య విఖ్యాతి జోకపఱచె. భాగ. 6. 197.

3. కావించు.

ఆ. ఈ విమానమునన యా విగ్రహముతోన, జోక పఱతు రాకపోక లనిన, ధాత కదలె రంగధామంబు ఖగరాజు, వంస మెక్కి రాఁగ నంచనెక్కె. కకు. 1. 215.

జోకలు గట్టు అ. క్రి. (√ జోక) మొత్తములగు, గుంపులగు.

ఉ. క్షోణిరుహాగ్రభాగముల జోకలు గట్టి వనీ శిఖావళ, శ్రేణులు తాండవంబు లొనరింపఁగ... శివరా. 4. 5.

జోకు స. క్రి. తిట్టు. వి. తిట్టు (శ. ర.).

(వ్యవ.) వాఁడు జోకులు మాకులు తిట్టినాఁడు.

జోకొట్టు. స. క్రి. (జో + కొట్టు) 1. (బిడ్డలు నిద్రపోవుటకుగాను) జోజో అని వీపున చేత మెల్లగా తట్టు.

కం. లోకములు నిదురవోవఁగ, జోకొట్టుచు నిదురవోని సుభగుఁడు రమణుల్, జోకొట్టి పాడ నిదురం, గైకొను క్రియ నూరకుండెఁ గను దెఱపక యున్. భాగ. 10 పూ. 198.

ద్వి. సుదతులు జోకొట్టి జోలలు పాడ. ద్వి. హరిశ్చ. ఉ. 2015 పం.

2. జయించు.

వ. ... గరుడులం దోలి ఖచరుల జోకొట్టి...కాశీ. 7. 95.

కం. జోల ల్పాడిరి యమృతవు, జాలుం జోకొట్టఁ జాలు సరసపుఁ జూపుల్, డోలాయమానముగ ను,య్యాలో జంపాలో యనుచు నాలోలాక్షుల్. సారంగ. 1. 48. (ఇట ఔపమ్యవాచకము).

3. (మంచిమాటచే) వంచించు; మాయచేయు.

సీ. అడియాస జోకొట్టునడకంపు టల్లుండ్రఁ దఱిమి పోనాడు నత్తల యదల్పు. కవిక. 4. 77. (నడయాస...నవకంపు. అపముద్రి.).

కం. లోకములు నిదురవోవఁగ, జోకొట్టుచు నిదురవోని సుభగుఁడు... భాగ. 10 పూ. 193.

(వ్యవ.) వాఁడా వ్యవహారములోనికి రాకుండఁగ నన్ను జోకొట్టినాఁడు.

విశ. నిద్ర పుచ్చువాఁడు, నిదురింపఁజేయువాఁడు.

సీ. కుముదినీవల్లికా సమితికి జోకొట్టు తలఁగు జక్కవల సంధానకర్త. చమ. 3. 40. (ముకుళింపఁజేయువాఁడు అని భావము.).

భేరి జోకొట్టు—నిశ్శబ్దముగా నిద్రింప భేరిని చేతితో చఱచు (భేరి చఱచినకొలఁది ధ్వనించునే కాని ఊరకుండదు.).

ఉ. వట్టిమఱుంగుఁ బెట్టి నుడువం బని లేదది యెల్ల భేరి జో,కొట్టుట కాక నిగ్గెలువఁ గూడునె మాటల నీవు గంటి న,న్నట్టి శుభాంగుఁ డీ రమణి యాసం కాస్పద మిప్పు డాతని, న్గట్టిగ నన్వయాది కథ నంబునఁ దెల్పి యనుగ్రహింపవే. ప్రభా. 3. 72. (మోసపుచ్చ యత్నించి మోసపోవుట అని తాత్పర్యము.).

జోగడ – జోవడ. వి. (క. జోగళ) జోలపాట.

చం. తిరుమణి వెట్టు నౌదలలఁ దెల్లని చీరలు గప్పుఁ జిన్ని యా,భరణము లెల్లఁ బెట్టుఁ దగు భంగుల డగ్గఱి చన్ను లిచ్చు వే,భరముగ నూఁపి జోగడలఁ బాడు ముదంబున నందగోపసుం,దరి యిది నిత్యకృత్యముగఁ దాఁ బెనిచెన్ దగ రామకృష్ణులన్. పద్మ. 9. 113. (‘జూగడ’ చి. ని పా., ‘జోలల’ ముద్రిపా.).

(వ్యవ.) నీవు జోగడలు పాడుము (కడప మండల మందలి వాడుక.).

జోగపట్టియ వి. (జోగము+పట్టియ) యోగపట్టము.

గీ. జోగపట్టియ కకపాల జోలెసంచి, కలికి కాటుక గిర్బొట్టు పలుఁగుపేరు, జాతిగాఁ దాల్చి నెరమిండ జంగ మనుచు. హర. 5. 40.

జోగము వి (సం. యోగః) 1. యోగము, చిత్తైకాగ్ర్యము.

సీ. చదలు కానుపు దిండి చలువపాన్పునఁ బండి జోగంపు నిదురలఁ జొక్కు ఱేఁడ. అచ్చ. రా. బాల. 160. (జోగంపునిదుర–యోగనిద్ర.).

2. స్త్రీపురుషసంయోగము (చూ. జోగరగండ.).

జ: జోగపట్టియ, జోగరగండఁడు.

జోగరగండ(ఁడు) వి. (జోగము + గండఁడు) యోగములకు శూరుఁడు, స్త్రీపురుషులను గలుపుట యందు దిట్ట; యోగభేదకుఁడు, చిత్తైకాగ్ర్యమును చెఱచువాఁడు.

గీ. వవకములు తేరు తొలిజవ్వనంబు మాటు, కమలనాళంబు జోగరగండ బిరుదు, వెలయ నెవ్వాఁడు విలసిల్లు విశ్వవినుత, శౌర్యుఁ డగునట్టి మదనుని సన్నుతింతు. గంధ. 6.

జోగి^{1} వి. (సం. యోగీ. ప్రా. జోగీ) 1. యోగి.

కం. ఓ గురునాయక యీ సౌ,మ్మగతి నినుఁ జేరెం జెప్ప నేతె మ్మనినన్, జోగులము మేము మాకట, రాఁగూడదు గాన రాజు రమ్మనుఁ డిటకున్. ద్వా. 12. 52.

కం. ఇప్పుడు శకవిభుఁ జెనకుట, యొప్పదునూ మున్న బొంతయును లాతమునుం, గప్పెరయును బాదుకలును,జొప్పడినవి బ్రతుకు టొప్పు జోగియుఁ బోలెన్. విక్ర. 4. 62.

రాచజోగి–రాజయోగి, రాజర్షి.

ఆ. రాచజోగిరిక్కరాయఁడ నీవు మా,నగరు సేరు టెల్ల మిగుల మేలు. అచ్చ. రా. బాల. 90.

జ: జోగిపట్టియ, జోగురాలు, జోగులయిలువేల్పు.

జోగి^{2} వి. (జోగు^{1} + ఇ^3) భిక్షుకుఁడు (శ. ర.).

జోగిణి వి. (సం. యోగినీ. క. జోగతి.) ఒకానొక స్త్రీదేవత (శ. ర.).

సీ. జోగిణిఁ గొనసరి బైసుకవెట్టి పలకపై సారెలు వోయించి సరము చూచి. ఉ. హరి. 3. 120. (శ.ర., చి.ని., వీరేశ. పా. ‘జేగిణి గొనసరి వైసిక’ అని అపముద్రి.).

2. సోదెకత్తె.

వ. ... జ్వరశాంతి యగుట మున్నొక జోగినిచే వింటి...షోడ. 8 ఆ. (శ. ర.).

3. సన్న్యాసిని.

ఉ. సీతలఁ బెల్లుబుంగ నగు నీరజనేత్రలు మాయ జోగినుల్, పాతక లుగ్రకోపలు కృపారహితల్ కపటస్వరూపిణుల్. రుక్మా. 5. 13.

(చి. ని. పా. జోగినుల్. ముద్రి.).

ద్వి. జోగినులును దారు జోగివేషముల, జోగులు గొలువంగ జోగు లేతేర. పండితా. పర్వ. 344 పా. (జోగినులును. ముద్రి.).

జ: జోగిణీపంతు.

జోగిణీపంతు వి. (√ జోగిణి) నాట్యవిశేషము.

సీ. చూపుచున్నది జోగిణీపంతు రంతుగా రంభ నాట్య గృహాంతరంబునందు. కవిరా. 3.88

జోగినపావు వి. ఒక విధమైనసాము, పండ్రెండు పరువడులలో నొకటి.

వ. ... ఎడమడుగు పరువడి కుడియడుగు పరువడి కదలు పరువడి దాఁటడుగు పరువడి కోపుపరువడి యొంటియడుగు కత్తెర సర్పబంధకత్తెర జాగెన కత్తెర పొదలికకత్తెర చిట్టడుగుకత్తెర పావుపావు జోగినపావు మొదలుగాఁగల పదిరెండు పరువడులును ... ప్రబంధ. 78.

జోగిపట్టియ – జోగపట్టియ (√ జోగి1)

గీ. పులికళాసము కకపాల బూదిపూఁత, జడలుఁ బొత్తంబు రుదురక్కసరులు కావి, పుట్టములు లాతమును జోగిపట్టియయును. దనర నయ్యంతిఁ జేరి దివన లిడుటయు అచ్చ. రా. అర. 53.

జోగు1 వి. భిక్షము, బిచ్చము; భిక్షాభేదము.

గీ. భిక్ష తిరిపెము బికిరము బిచ్చ మాయ, వామన జోగు నాఁగను వఱలు నభవ. ఆం. భా. 2. 175.

గీ. సొంపుమీరంగ నెక్కలో జోగటంచు, ముంగటికి వచ్చి నిలిచె మాతంగి యొకతె. గీ. దానికై యిల్లు గల రెడ్డిసాని జోగు, పెట్టుటకుఁ బోయి... శుక. 2. 424. 425.

సీ. చూడనీఁ డొకవేళ జోగునకై వచ్చి మేలు దెల్పెడు జోగురాలినైన. కువల. 4. 183.

సీ. ఓడ భిక్షాభేద మొప్పును జోగు నా ... ఆం. భా. 3. 50.

జ: జోగి2, జోగురాలు.

జోగు2 వి. పడవ.

సీ. ఓడ భిక్షాభేద మొప్పును జోగు నా ... ఆం. భా 3. 50.

మ. నునుగప్రంపుటనంటి విప్పుఁ బొరయన్ జోగెక్కి మాధ్వీమహా,వనధిం బుప్పొడి దీవికిన్ మధుకరవ్యాపారు లేతేరఁ ద,ద్ఘన కర్పూర పటంబు లందుకొని వేడ్కన్ గోరకవ్యూహ మో, హనముక్తావళిఁ దార్చె నీతఋఁగుగా దృగ్జాతి వీక్షించితే. వసు. 3. 142. (చి. ని., శ. ర. పా., 'జోకు' ముద్రి. పా.).

సీ. ఒకచోఁ బునర్వసు పూఁగె వృషముకొమ్మ సుడి వడ్డ ముత్యాల జోగువోలె. కాశీ. 1. 130. (చి. ని. పా.).

జోగు3 – తూఁగు. అ. క్రి. (బ్రౌ. వా.). వి. జోగుట (వా.).

జోగురాలు వి. (జోగు1+ఆలు) యోగిని.

ఆ. క్షపణకుండు చూచి సౌగత యూజోగు, రాలిఁ గూడి తంటరాకుమన్న. ప్రబోధ. 3. 49.

కం. మనకథ యవితథముగ విను,మని యంత న్మాయ జోగురా లిట్లనియెన్. శు. 2. 44.

జోగుల యిలువేల్పు వి. (జోగులు1 + ఇలు + వేల్పు) – జోగులగు భైరవమతస్థులకు కులదేవత – భైరవుఁడు.

చం. .... కాచు దంతిముఖవాహన మక్షతరాజిఁ గాచు జో,గుల యిలువేల్పువాజి నుదిఁ గోరక బోనము ... కాళ. 4. 154.

జోజో అవ్య. (జో అను దాని యామ్రేడితరూపము) పిల్లలను నిద్రపోఁగొట్టునపుడు అనెడు పదము.

కం. జోజో కమలదళేక్షణ. జోజో మృగరాజ మధ్య జోజో కృష్ణా, జోజో పల్లవకరపద, జోజో పూర్ణేందువదన జోజో యనుచున్. భాగ. 10 పూ. 190.

ద్వి. ... ఉవిదలవ్వేళ, జోజో కుమార జోజో చిన్నియన్న, జోజో ననుం గన్న చొక్కపుఁ దండ్రి, యనుచుఁ బాటలు పాడిరి...మృ. వి.3.61.

జోటి – జోటిక. వి. (సం. యోషిత్. ప్రా. జోషిత్.).

1. స్త్రీ, ఆడుది.

ఉ.... అజ్జోటిచరిత్ర మంగనల చొప్పుగ సంశయ మంది యాడు పెన్మాటల కేల ... నిర్వ. 9. 91.

ఉ. మాటలు వేయు నేమిటికి మంగళ లక్షణ లక్ష్మి యైన యా, జోటికి భర్త కాఁగలఁడు సోమకిరీటుఁడు ... హర. 3. 26.

2. భార్య.

కం. .... సుందుని, జోటి యది తదీయ సుతుఁడు శూరుం డెపుడున్. భా. రా. బాల. 235.

గీ. సోమమకుటుని గారాబుజోటి యైన, దక్ష వాటికఁ బ్రతిమహోత్సవమునందు. భీమ. 2. 62. (శ్లో: పురేస్మిన్ ప్రియశుద్ధాంతే శంభోః ప్రతి మహోత్సవం. సం. భీమ.).

జ: జోటిక, జోటికత్తియ.

జోటి నం. వి. ఈ. స్త్రీ. జమిలిదుప్పటి; దుప్పటి (శ. ర.).

జోటి(తి)ంగుఁడు నం. వి. అ. పుం. శివుఁడు (వై. ని.).

జోటిక – జోటి. (జోటి + క – స్వార్థమున) స్త్రీ; భార్య.

గీ. మడఁతి జోటిక ముద్దుగుమ్మ యన స్త్రీ సమాఖ్య .... ఆం. భా. 2. 104.

సీ. ఊడిగంబులకెల్ల నొదవి నల్గడలఁ బాయక యుండు తపసి జోటికల మఱచి సుద. 1. 129.

జోటిక(త్తె)త్తియ వి. (జోటి + కత్తియ - స్వార్థమున) చెలికత్తె (చి. ని., శ. ర.).

జోటిపని వి. (జోడు + పని) మిథునకృత్యము, సురతము.

కం. నీ టొందవఁగ నయ్యోఢయని, చోటికిఁ బఱతెంచి వలపు సొంపెసలారన్, జోటిపనుల్ గోరిన నజ్జోటిం గని పొలసుదిండిసూ డిట్లనియెన్. అచ్చ. రా. అర. 9.

జోడఁగి – జోణఁగి, జోనఁగి. వి. సన్నముగానుండి మిక్కిలి వేగముగా పరుగెత్తెడి వేఁటకుక్క.

కం. దాడిమెయి దీనివెంబడిఁ, గూటన్ బెఱజాగిలములకుం దరమే యీ, జోడంగివేఁపిముందర, లేడియు గిడియుఁ జనంగ లే దడుగైనన్. కవిరా. 2. 91.

జోడగించు స. క్రి. (√జోడన?) జోడనకలిగించు.

గీ. ఎనయఁ గడు జోడగించి త్రోలిన హయంబు. సారంగ. 1. 83. (శ. ర. పా. 'చెవిఁ బొడిగించి' ముద్రి. పా.).

జోడన వి. ధారితకము, అశ్వగతిభేదము.

సీ. జోడనల కొకింత జోడు గానేరక వేల్పురాయని తేజి వెల్లనయ్యె. ఉ. రా. 1. 68.

చం. జనవరమౌళి కొంతవడి సాహిణి నివ్వెఱఁగంది చూడ జోడన ఠవగాలు చూపుచు హుటాహుటి నేఁగి పరాకు వీరు వీరని తముఁ దెల్ప నందఱు రయంబున వెంబడ వాగె సళ్ళ యొయ్యనఁ గనుమూసి కన్దెఱచు నంతటిలో ముని సీమఁ జేరఁగన్. కువల. 2. 58., ఆం. భా. 2. 198.

2. ద్వయము.

సీ. మును నవల్ దమిఁ బట్టి ముంగాళ్ళ ముక్కుజోడనలఁ బీలిచి పసరొక్కనిన విడిచి. ఆము. 5. 117. (ముక్కుజోడనలన్ – నాసికారంధ్రద్వయముచేత).

జోడము నం. వి. అ. పుం. బంధనము (వాచ. ఆ. ని. 'గడ్డము, చిబుకము'. విల్యమ్సు).

జోడమ్ము వి. (జోడు + అమ్ము. శ. ర.) చేయమ్ము, చేతితో ప్రయోగించెడిబాణము, చాపానపేక్షకము.

సీ. దివెదారికొమ్ము దోల్తిత్తియు జోడమ్ము మెడమీఁది మొగలాకు గొడుగు దనర. ఆము. 6. 6.

సీ. చాపానపేక్షయాశర మొప్పుచుండుఁ జేయమ్మం చనంగ జోడమ్మనంగ. ఆం. భా. 2. 213.

జోడాలు వి. బ. నతిభేదము.

సీ. ... నతి తద్విశేషము ల్ప్రేవిప్పు వెన్నెల చిన్నిపువ్వు, జోవాయును జోహారు జోడాలు చెంగనాల్గిడి గిళ్ళు గొబ్బిళ్ళు డెంగణాలు .... తనరు. ఆం. భా. 2. 175.

జోడించు స. క్రి. (√జోడు) జతచేయు.

(క) – ఒకదానితో నొకటి – చేర్చు.

ఆ. కదియఁ బాఱుతెంచి గర్దభదైత్యుండు, వీఁక తోడఁ దిరిగి వెనుకకాళ్ళు, చండరభస మెసఁగ రెండును జోడించి, యుగ్రభంగి బలుని యురము దాఁచె. హరి. పూ. 7. 86.

శా. ... ద,తుం డెవ్వాఁడిల రామభారతకథల్ జోడింప భాషాకృతిన్. రాఘవ. పీఠి. 1. 10.

(చ) కూర్చు, చేయు, రచించు.

కం. ఒకమాటఁ బలుకలేరఁట, చకిత మనస్కులుమ గాక చక్కఁగ సఫలన్, సకలార్థసాధనములగు, సుకృతులు కుకవులకుఁ దరమె జోడింపంగన్. కుచేల. 1. 8.

సీ. పగటుపావలు మెట్టిబట్లు కైవారముల్ జోడింప హరిగెలనీడ కేఁగు. కువల. 5. 3.

(ట) కల్పనచేయు, కల్పించు.

ద్వి. మంత్రికుమార నీ మాటలు చాలుఁ, దంత్ర వాదివి గానఁ దప్పు జోడించి, కలవి లేనివి కొన్ని కపటముల్ పన్ని, కలఁతఁ బుట్టింప నిక్కముగఁ బల్కితివి. ద్వి. శ. సా. 1. 20 పు. 7 పం.

(త) వెంటనంటు.

సీ. జోడించిన సివంగి కేడించుకొను నిట్టి వెనుకగాఁ గుట్టూర్పు విడిచి త్రెళ్ళ కకు. 4. 96.

జోడింపు వి. (√ జోడి. చే) ముప్పదిరెండు విన్నాణములలో నొకటి, మల్లబంధవిశేషము.

సీ. కాసె నిల్కడ గళకత్తెర జోడింపు...గీ... మెడ పట్టు నాఁగఁ జెన్నలరుచుండు, ముప్పదియు రెండు విన్నాణములకుఁ జెళ్ళు. ఆం. భా. 2. 209.

వ. ...కత్తి కొక్కిస డొక్కర ముత్తరడొక్కరము కుమ్మరింపు జోడింపు సందుసీసంబును గొంతు మాఱును సమసీసమ్మును జేబయుఁ గందనంబును గల్లంబును...ప్రబంధ. 78.

జోడిళ్ళు — జోదిళ్ళు. వి. బ. నమస్కారము.

గీ. చెంకనాలు గొబ్బిళ్ళు జోడిళ్ళన గిడి,గిళ్ళు జోహారు...ఆంధ్ర పదాకరము. గుణవర్గ. 24.

వ. సూర్యమండల మందలి పద్మాక్షునకు జోడిళ్ళు ...చెంగనాలు. ప్రబంధ. 880. (వ్రాఁత ప్రతి పా. జోడీలు అని అపముద్రి.).

జోడు వి. దే. (క. జోడు. త. చోడు.).

1. జత, యుగము.

గీ. వార లిరువురు బాల్యభావమునఁ జేసి, శయన పానాన్న భోజనసమయములను, శాస్త్రపఠనాది విద్యాప్రసంగములను, జోడువాయక యుందురు వేడుకలర. బహ్వో. 6. 172 పు.

సీ. కప్పుకుత్తుకవాఁడు గాలిమేఁతరియుండెజోటివాఁ డరమెయిజోటివాఁడు. అచ్చ. రా. బాల. 13.

2. మిథునము, ద్వంద్వము.

ఆ. ... మిథునమున కాఖ్యలగు జోడు, దోయి కవయనంగ ధూతకలుష. ఆం. సం. మాన. 42. (చూ. కవ).

3. సహచరము, మిత్త్రము.

సీ. పావన బ్రహ్మకపాలమాలికల జోడౌదు వాక్కొకనాఁడు హారమగుచు. దశా. 2. 178.

సీ. తారి కన్గొని యది తనజోడు గాకున్న మెడ యెత్తి కలయంగ మింట నరయు. గీ. సంజఁ బ్రియుఁ బాసి వగ నొక్క చక్రవాకి. మనుచ. 3. 16.

ఉ. యామవతీ విలాసినికి నైదువత్రాడు సమస్త నిర్జర, స్తోమముకూడు లక్ష్మిసయిదోడు నభోమణి జోడు పాంథకాం,తా మృగహింసకు న్వేడలు దర్పకలుబ్ధకు దివ్వెగూఁడు నె,త్తామం సూడు రాగ రసధాముఁడు సోముఁడు దోఁచెఁ దూర్పునన్. వరాహ. 4. 13.

4. కవచము; అశ్వకవచము.

గీ. ... అమ్మారుతపుత్రుజోడుఁ, దనువుఁ జించి వినిధాస్త్రతతులు వఱపి. భార. భీష్మ. 3. 221.

మ. గద దట్టించి నిశుంభమస్తకము నక్కాలుండు వ్రేయన్ మెయిన్, సదరంబైన నొకింత కన్దిరిగి యున్ శాతాసిచే వాఁడు జో,డు దెగన్ వ్రేసిన మేను వ్రస్సి...ఉ. హరి. 1. 35.

ఉ. భానుకులీను దేవిఁ జెఱపట్టు దశాననుఁ డెంచ బ్రహ్మత,త్త్రాణ సమీరు సొంపు యాత్ర కమర్చిన పైఁడిజోడు నె,మ్మేని రుటుపులేటి తలమిన్న పఠాణి యనంగ...చం. రా. 5. 62.

ద్వి. మొగులు వాసినమించు మొలకలో జోడు, దిగిచిన సూనాస్త్రతేజులో యనఁగ. అ. మ. క. 1. 75 పు. 17 పం. (ముద్రి. పా. కోలు. వ్రాఁత ప్రతి.).

5. విధము.

వ. ... పిచ్చుకలు కాట్లాడి పట్లు పట్టెడిజోడున నొండొరువుల తనువులు జర్జరితంబులై చిరిఁగి.... ప్రబంధ. 728.

విశే. సమానము.

కం. చూడఁ గపి గాని చరమ, క్రీడాపరతంత్ర గగన కేళునితోడన్, జోడై యున్నాఁ డితఁ డే, జాడం జిక్కవడు నని విచారించి వెసన్. రామా. 6. 228.

ఆ. ఈడు దినుసు సాటియైన దొర సరిజోడు, సవతు మాద్రి యుద్ది జత తరంబు, పురుడు నాఁగ సదృశమున కివి యాఖ్యలౌ...ఆం. సం. స్థా. 34., దశా. 1. 49.

జ : జోటిపని, జోడమ్మ, జోడించు, జోడింపు, జోడుకోడె, జోడుగూడు, జోడుగూర్చు, జోడుదఱియు, జోడురాలు, జోడువేల్పురిక్క.

జోడుకోడె(డియ) వి. (√ జోడు.) సహచరము, మిత్త్రము.

మ. జలజాతాప్తుని జోడుకోడె యగుటన్ జంద్రుండు దాఁ బుట్టు ని,చ్చలపుం గెంపున బ్రహ్మభూయము...చంద్రా. 5. 57.

చం. వలపుల వింటివాని దళవాయి వసంతుని జోడుకోడె... రామా. 1. 51.

గీ. సురధరిత్రీ ధరమునకు జోడుకోడె, వనధిసఖమైన మైనాకమునకుఁ దండ్రి. వరాహ. 10. 48. (ఇట ఔపమ్య వాచకము.).

గీ. ... జాళువాగట్టుతోడి, జోడుకోడియ లవ్వీటి మేడగములు. రామా. 1. 122. (ఇట ఔపమ్య వాచకము).

జోడుగూడు అ. క్రి. (జోడు + కూడు) కవగూడు, కలయు, మిళితమగు.

ఉ. ... జక్కవలొక్కటి జోడుగూడ వే, వే యురి యాడఁ దోడరహి వీడె వినిర్మలసాంద్ర చంద్రికల్. చంద్రా. 5. 113.

గీ. అనుచు నరనాథపుత్రిక మనములోన, మదనవికృతు లంతంతకు నుదిలకొనఁగ, వేడుకలు మెచ్చులును జోడుగూడి పొదల, ధరణినాయకు చెలువంబుఁ దగిలి పొగడె. కేయూర. 3. 7.

జోడుగూర్చు స. క్రి. (√ జోడు) సరిచేయు, పోల్చు.

సీ. తాళముల్ జూడఁ గీర్తనపాత్రము లటంచుఁ గొట్లమారుల జోడుగూర్పఁ దగునె...గబ్బిచన్గుబ్బగవకు. చంద్రా. 4. 127.

జోడుదఱియు స. క్రి. (√ జోడు) జోడుగూడు, కలియు.

గీ. తనరు మాతంగ కుంభసుస్తనుల జోడు, దఱియఁ జాల దురాగతత్వమునఁ జేసి. హ. న. 2. 61.

జోడురాలు వి. ఖ. (జోడు + రాలు) క్రీడావిశేషము, ఒకవిధమైన యాట.

సీ. దాయాలు సొగటాలు దాట్రాయ చదరంగమును జోడురాలును మూఁతపొడుపు. హంస. 3. 146.

జోడువేల్పురిక్క వి. (√ జోడు.) విశాఖా నక్షత్రము (శ. ర.).

జోణఁగి – జోడఁగి (త. సోణంగి).

సీ. ... శునకము వేఁపి కుక్కనఁగఁ దనరుఁ, దద్భేదనామము తగు జోణఁగి యనంగ వన శునకంబు రేచనఁగ నొప్పు. ఆం. భా. 2. 280.

జోణాలము సం. విశే. (అ. ఆ. అ.) నీలలోహితము, నలుపు ఎఱుపు కలసినరంగు కలది. వి. అ. పుం. నలుపు ఎఱుపు కలసిన రంగు (వై. ని.).

జోత – జోతము. వి. నతి. నమస్కారము.

కం. గాలినిసుఁ గెలమితో రా,చూలిం బొడగాంచి మిగుల జోత లొసఁగి తా,ల్వేలుపు ప్రేలిమి సెఱిచిన, జోలి యెఱింగించి మదిని జొక్కం జేసెన్. అచ్చ. రా. యు. 453.

ఉ. ... గట్టురా, చూలియనుంగు సామికిని జోతలు జోత లటంచుఁ బల్కుచున్. సారంగ. 1. 44.

జోత(తా)ము – జోత (చి. ని., శ. ర.).

జోతి వి. (సం. జ్యోతిః. త. సోతి.) 1. ప్రకాశము, వెలుఁగు.

సీ. వెలయుఁ బ్రకాశంబు వెలుఁగు జోతి యనంగ ...ఆం. భా. 1. 82.

సీ. రాతిరి యొకిమీఁదు జోతి యుండెడువాఁడు... శశాం. 1. 33.

(విశ్వామిత్త్రుఁడు) కం. రాతిరి యచ్చట నుండి విభాతం బగుటయు నొసంగెఁ బ్రామినుకుల ప్రోఁగై తమ్ముల కనువై తగు, జోతికి నర్ఘ్యంబు దర్భ సుమగర్భముగన్. చం. రా. 3. 48.

2. వన్నె, రంగు.

ఆ. వన్నె డాలు రంగు వన్నియ జిగి జోతి, చాయ యనఁగఁ బరఁగు జగతిఁ గాంతి. ఆం. సం. స్థా. 17.

3. దీపము.

సీ. విడికెంపు గుంపుఁ జెక్కడపుఁ జొక్కపు కోట కొమ్మలు జోతులయెమ్మెఁ దాల్ప. కువల. 1. 70.

చం. అని చెలు లెల్ల దూఁటి ధవళాంబుజభాజన రాజి నావటిం,చిన కుసుమాన్నరాశి పయిఁ జక్కని చెందొవజోతి నిల్పి య,వ్వనితకుఁ జుట్టురాఁ బడసి వైచి...వసు. 3. 125., సాం. ని. దే. 21.

సీ. నేతులజోతుల నెటిదీపమాలికల్ తారకాగ్రహముల దారి మీఱ. అహ. 1. 30.

4. పిండితోఁగాని మట్టితోఁగాని చేసిన దీపపాత్రము.

ఉదా : మట్టిజోతులు, చలిమిడిజోతులు (వా.).

జోదిళ్ళు — జోడిళ్లు. వి. బ. నమస్కారము.

గీ. అల్లో నేరేళ్ళు జోదిళ్ళు...ఆం. భా. 2. 175. (వ్రాఁత ప్రతిపా. 'జోబిళ్ళు' ముద్రి.).

రగడ. ఘనత నహోబలగరుడాద్రి హిరణ్యాసుర వధునకు నతి జోదిళ్ళని. హంస. 4. 213. (జోబిళ్ళు అని. శ. ర. ముద్రి. ఇట నతి=నమ్రత అని శ. ర.).

జోదు వి. (సం. యోధః) యోధుఁడు, యుద్ధము చేయు బంటు.

సీ. జోదుల తనువులు ఛేదించి మోఁదలు గళ్యాల తోడఁ జెక్కలుగఁ జేసి. భార. కర్ణ. 1. 140.

గీ. జోదు లొక్కట వాలంపసోన గురియ. భార. విరా. 3. 167.

గీ. ... భటుఁడు, పరఁగు జోదన లెంకన బంటనంగ. ఆం. భా. 2. 184.

జోదు(ల)పిండు—యోధబృందము.

ఆ. .... కౌరవ, సేన జోదుపిండు...భార. భీష్మ. 1. 275.

మొసలి టెక్కెము జోదు — మకరధ్వజుఁడు, మన్మథుఁడు.

సీ. కలువల చెలికాఁడు గాదిలిసైదోడు మొసలి టెక్కెము జోదు ముద్దుఁగొడుకు. జాహ్నవి. 1.6.

రాయంచజక్కిజోదు—హంసవాహనుఁడు, బ్రహ్మ.

గీ. లెక్క లిడరాని రాయంచజక్కిజోదు, గ్రుడ్డుఁ బవఁటులు నిండారు గొప్పబొజ్జఁ, బూను పెనుదంట వ్రేపల్లెలోనఁ గల్లు, జున్ను పెరుఁగులు మ్రుచ్చిలి జుఱ్ఱుచుండు. నీల. 1. 77.

జోనంగి — జోడఁగి (శ. ర.).

జోనడ — జోడన. (బ్రౌ. ఇందు వర్ణవ్యత్యయము అని శ. ర.).

జోనలము సం. వి. అ. పుం. జొన్న (వృ. వి.).

జోన్నాళ సం. వి. ఆ. స్త్రీ. యావనాళము, జొన్న (వృ. వి.) (వై. ని.).

జోపాప వి. (జో+పాప) జోకొట్టనర్హమగు శిశువు.

(సత్యభామపై నరకాసురుఁడు వేయు బాణములు)

సీ. కేలికి హరి వైవఁ గేలఁ దాలిచిన సంపఁగిబంతి కొనల జోపాప లగుచు. ఉ. హరి. 1. 151.

జోము వి. (క. జోము.) సుఖము. (సొమ్మ, తిమ్మిరి అని బ్రౌ.).

ఆ. తాము నిలుచుచోట దైవము లేదని, పామర జనము తిరుపతులు దిరిగి, జోము వేఁడి చేతి సొమ్మెల్లఁ బోఁజేసి చెడి గృహంబు తాను జేరు వేమ. వేమన. 3. 270.

జోరావరి వి. (త. సోరావరి. క. జోరావరి. హిం. జోరావర్) బలాత్కారము (శ. ర., బ్రౌ.).

జోరు వి. వాన మున్నగునవి కురియుటయందగు ధ్వని కనుకరణము (దీని యామ్రేడితరూపము - జోరుజోరు.).

ఉ. బోరున దుందుభుల్ మొరసెఁ బుష్పమయం బగు వర్ష మంతటన్, జోరున వెల్లిగాఁ గురిసె... చమ. 3. 78.

చం. కొలఁకులపజ్జ సజ్జకపు గొజ్జఁగి పూఁబొదరిండ్ల జోరునన్, జిలుకు హిమాంబుపూరములు... వసు. 2. 12.

సీ. కొలిమిగూళులవంటి ఘోరంపుఁగన్నుల జోరున

నిప్పులు కాయుచుండ. సుద. 5. 58.

గీ. చిటచిట యటంచు కరక లుత్కటలు రాల, నిగనిగద్యుతి మేఘము ల్మింగి నెరయ, ఫళఫళ పయఃపృషత్పరంపరలు గవియ, జోరుజోరున దారుణాసార మడరె. హంస. 5. 59. (ఛిట ఛిట, ఝోరుఝోరు. ముద్రితము.).

జోఱీఁగ, జోఱుటీఁగ – జోఱ్ఱీఁగ. వి. (జోఱు+ఈఁగ) పశుమక్షిక, ఒకానొక ఈఁగ.

సీ. ... జోఱీఁగ నాఁగను మీఱును పశుమక్షిక... ఆం. భా. 2. 95.

సీ. మకరందపానంబు మధుకరాళికిఁగాక జోఱీఁగ చవి గని జుఱ్ఱఁ గలదె. వేణు. 51.

ఉ. ... బలురోమము లంటిన జోఱుటీఁగలున్, గూడిన బంధముం గలిగి కూర్కుచునుండొక బక్కగుఱ్ఱమున్. హంస. 5. 30.

జోఱు వి. ఈఁగలు తుమ్మెదలు మొదలగునవి ఎగురునపుడు కలిగెడు ధ్వని కనుకరణము.

జ: జోఱీఁగ.

జోల వి. బిడ్డలను నిద్దురపుచ్చునపుడు పాడెడు పాట. (జో అనుదాని బహువచనము 'జోలు.' వారు వారలు అయినట్లు 'జోలు' జోలలు అయినది. జోలు కలపాట జోలపాట అయి క్రమముగా 'జోల' అనునదియే 'జోలపాట'కు పర్యాయపదమైనది.

గీ. పాట యనఁగను గానాఖ్య పరఁగుచుండు, నాలతి యనంగ నాలప్తి యలరుచుండుఁ, దద్విశేషాభిధానముల్ దనరు నేల,జోల సువ్వాల యనఁగను సోమభూప. ఆం. భా. 1. 123.

సీ. వేదాంతవేద్యుఁ డీ విశ్వంభరాధీశు శుద్ధాంతకాంతలజోలఁ జొక్కె. రామా. 3. 138.

సీ. తనియఁ జన్నిచ్చుఁ బాన్పున నుంచు నిదురింప జోకొట్టి పలుమాఱు జోలఁబాడు. ఇందు 2. 15.

శా. ... జోలల్వాడి రింతుల్...రామా. 3. 136.

జోలి వి. (క. జోలి. త. సోలి.) 1. విషయము, సంగతి, సంబంధము; వృత్తాంతము.

శా. ఆయెన్ బోయెను నాఁటిజోలి యిఁక నేలా యూవలన్ వింటివే, యోయయ్యా ... ఉ. రా. 2. 276.

ఆ. నేల యేలుకొనెడు జోలియ దేటికి, నేలచూలి మీఁద నేలయాస, మేల్గొనంబు లూని మెలఁగు ముద్దుల రాచ.కూన యింక నీవు లేనియెడల. అచ్చ. రా. యు. 397.

కం. ఔ లెండ యేటిమాటలు, మేలే యిది బ్రదికి నట్టి మీఁదటఁ గద యా,జోలి యెటులైన నైదువ,రాలై మనపడుచు గాఁగ నమరినఁ జాలున్. శుక. 2. 150.

గీ. కూలిగొను నొజ్జకాఁబోలుఁ గొదమచిలుక, తపసి బుడుతలగమికి వేదంబు నుడువ, సుసరముగ బారికాంతు లేజోలి లేక,జపతపంబులు సాగింప జనవరేణ్య. కువల. 2. 63.

కం. గాలినిసుఁ గెలిమితో రా,చూలిం బోటగాంచి మిగుల జోత లొసఁగి తో,ల్వేలుపు వేలిమి సెటిచిన, జోలి యెఱింగించి మదిని జొక్కంజేసెన్. అచ్చ. రా. యు. 458.

2. కార్యము, పని.

గీ. ... జోలి యనఁ గార్య మొనరు ... సాం. ని. మాన. 28.

3. గాథ.

మ. విను మింకన్ బెనుజోలి రిత్తచదువుల్ వేయేల నీ విశ్వభూ,జనసంఘంబునకున్ మదాలస లసత్సం ముగ్ధకాంతాసు యా,వన మైనన్ గుమియా వనం బయిన సేవాయోగ్యముల్ రెండె ... మల్ల. శృం. 34.

సీ. ... గాథ యా జోలి నా ... ఆం. భా. 1. 112.

జోలియ – జోలె.

(ఉయ్యాల)

కం. హరు వీర్యము దాల్పఁగఁ గడు,భరమై వడి నడుమ డిగ్గఁబడి కడపళ్లం,బరము దెస నిల్చి పొల్చెను, సురవాహిని బాలుఁ డున్న జోలియ వోలెన్. కు. సం. 10. 378. (జోలముద్రితము. జోలెల వ్రాఁతప్రతి. పా.).

జోలె–జోలియ. వి. (క. జోళిగె. త. సోళి) 1. భిక్షార్థము చౌకపుగుడ్డ నాలుగంచులు చేర్చి ముడివేసిన సంచి.

గీ. జోగపట్టియ కకపాల జోలెసంచి, కలికి కాటుక గిర్బొట్టు పలుఁగుపేరు, జాతిగాఁ దాల్చి నెఱమిండ జంగ మగుచు. హార. 5. 40.

సీ. కరమూలముల వ్రేలుకప్పెరల్ జోలెలు భద్ర రుద్రాక్షలై పథ్యకములు. కాళ. 4. 54.

2. ఉయ్యాల.

సీ. ఉయ్యాల యుయ్యెల యూయెల తొట్ల జోలె యనంగ డోలికాహ్వాయము లెసఁగు సాం. ని. స్థా. 64. జోల. బ్రౌ. ముద్రి. పాఠములు.

జః జోలెకాఁడు.

జోలెకాఁడు విణ. (√జోలె) భిక్షుకుఁడు, బిచ్చగాఁడు.

గీ. ఏల ననుఁ జూడ పీవనం బేల యిట్టి. జోలెకాఁడైన తిరిపెపు జోగి యేల, యఖిలలోకంబులకుఁ బతినైన నన్నుఁ, గదిసి వర్తింపఁ జెల్లదే కమల నయన. సీతావి. 4. 137.

జోవద — జోగడ (జోవ. అని చి. ని., శ. ర.).

ఉ. వేవిన నిద్ర మేలుకని వేఱొక జానకు నేర్పు తోడఁ బై,మీవడఁ బుచ్చి కవ్వ మిడి మిట్టచనుం గవ రాయిడింప మేఁ,దీవ నటింప నెన్నడుము దీలు వడం గటి గుల్కఁ గాచముల్, జోవడఁ బాడఁ జల్లఁ దరుచున్ వడి ధర్షిణి రజ్జుపాణియై. వేం. పంచ. 1. 590. (గాజులు జోలపాట పాడినట్లు సుఖకరముగా ధ్వనించునని భావము).

జోషణ సం. వి. ఆ. స్త్రీ. 1. ప్రీతి, సంతోషము. 2. సేవించుట.

జోషణము సం. వి. అ. న. — జోషణ.

జోషము సం. వి. అ. పుం. 1. ప్రీతి, సంతోషము. 2. సేవనము, కొలువు. 3. సుఖము.

జోసి — జోస్యుఁడు (సం. జ్యౌతిషికః) వి. జ్యౌతిషికుఁడు, జోస్య మెఱిఁగినవాఁడు (శ. ర.).

జోస్యము వి. (సం. జ్యౌతిషమ్) జ్యోతిశ్శాస్త్రము (శ. ర.).

జోస్యుఁడు వి. (సం. జ్యౌతిషికః) జ్యౌతిషికుఁడు.

గీ. వలయుఁ బ్రాఙ్ముఖోదఙ్ముఖత్వముల నొకటి, తారకంబులుఁ దిథులును వారములును, జోస్యు లెఱిఁగించినవి మేలు సువ్రతైక,లోల మంగళి పనికిని దైలమునకు. భార. అను. 4. 121.

సీ. ... ఉష్ణాంశు భౌమార్కసుతులు పీడింపరు వితతపుణ్యుఁ,డైన కుమారున కనిన నాజోస్యులఁ గనుఁగొని హర్షించి మనుజవిభుఁడు. మార్క. 8. 1.

వ. ... చోడరాజేంద్ర చోడయరాజుల జోస్యు నల్లయభట్లు ... 1065. దా. శా. 1078.

జోహారు(వు) — జోహారు.

(నమస్కారము)

వ. ... కాలభైరవునకు జోహారును ... దండపాణికి దండప్రణామంబును ... చేసి .... భీమ. 2. 50.

సీ. జోహారు మదగజద్రోహాగ్రహావహగ్రాహచ్ఛిదా హావోత్సాహ నీకు. ఉ. రా. 1. 322.

గీ. అతఁడు సురలకు జోహారు వనుచు మ్రొక్కె.. నైష. 7. 55.

ద్వి. మాయ యామాటకు మాఱుత్తరంబు, వా యెత్తగా లేక వాటు దప్పినను, జోహారు వన్నట్లు స్రుక్కియు స్రుక్క, కూహించుకొని మఱి యొక మాట వలికె. ప్రభులిం. 2. 51 పా. 2 వం.

జౌ

జౌకు — జవుకు.

(బురద, పంకము).

సీ. చలిమావిరసముల జౌకు లెత్తినచోటఁ గలువ పుప్పొడి నించి బలసి బలసి. చంద్ర. 3. 110.

జౌజవ్వ వి. జవ్వన కామ్రేడిత రూపము.

(పాఱుటయం దగు ధ్వని కనుకరణము)

మ. శరసంధానముతోనె కొన్ని యడుగుల్ జౌజవ్వనన్ జాఱి .... మనుచ. 4. 111.

2. క్రుంగుటయం దగు ననుకరణము.

ఉ. ఇవ్విధిఁ బూని సైనికసమృద్ధి నహీంద్రఫణాగణంబు జౌ,జవ్వనఁ గ్రుంగ ... పరమ. 4. 157.

జౌరు - జవురు.

(కొట్టు)

సీ. వాల్గంటి కీల్గంటు వైచి వచ్చిన చెల్వు జడ యల్లుకొను నాఁటి సౌరు జౌరు. విజ. వి. 3. 13.

జౌళి — జవుళి. వి. ఒకానొక రాగము.

గీ. ... నాట, బౌళి దేశాక్షి తోడి వరాళి శ్రీవ, రాళి
మెంజజ్జ కేదారగౌళ పాడి. ప్రబంధ. 96.

జ్ఞ

జ్ఞకుఁడు సం. విణ. (అ. జ్ఞకా, జ్ఞికా. అ.) – జ్ఞుఁడు.

జ్ఞపితము సం. విణ. (అ. ఆ. అ) 1. జ్ఞాతము, తెలియఁబడినది. 2. తెలుపఁబడినది. 3. సంజ్ఞప్తము, చంపఁబడినది.

జ్ఞప్తము సం – జ్ఞపితము.

జ్ఞప్తి సం. వి. ఇ. స్త్రీ. 1. బుద్ధి, తెలివి. 2. సంజ్ఞప్తి, చంపుట

జ్ఞా

జ్ఞాత సం. విణ. (ఋ. త్రీ. ఋ.) తెలియువాఁడు, ఎఱుకగలవాఁడు, వేత్త.

జ్ఞాతము సం. విణ. (అ. ఆ. అ.) విదితము, తెలియఁబడినది. వి. అ. న. జ్ఞానము, తెలివి.

జ్ఞాతవ్యము సం. విణ. (అ. ఆ. అ.) గ్రహింపఁదగినది, తెలియఁదగినది.

జ్ఞాతి సం. వి. ఇ. పుం. కులస్థితిని ఎఱిఁగినవాఁడు– 1. దాయాదుఁడు. 2. తండ్రి (మే. ని., వి. ని).

జ్ఞాతేయము .సం. వి. అ. న. 1. జ్ఞాతిత్వము, జ్ఞాతిధర్మము. 2. జ్ఞాతి చేయుపని.

జ్ఞానకృతము సం. విణ. (అ. ఆ. అ.) బుద్ధిపూర్వకముగాఁ జేయఁబడినది, తెలిసి చేసినది.

జ్ఞానచక్షువు సం. వి. స్. పుం–జ్ఞానసాధనమగు శాస్త్రాదికము కన్నుగాఁ గలవాఁడు– శాస్త్రజ్ఞానముచే సర్వవిషయములను గ్రహించునట్టి విద్వాంసుఁడు; జ్ఞానమే కన్నుగాఁ గలవాఁడు, జ్ఞానముచే సర్వవిషయములను గ్రహించువాఁడు. న. శాస్త్రరూపమైన కన్ను: జ్ఞానరూపమైన కన్ను (వ్యతి. చర్మచక్షువు.).

జ్ఞానమయుఁడు సం. విణ. (అ. ఈ. అ.) జ్ఞానస్వరూపుఁడు.

జ్ఞానము సం. వి. అ. పుం. జీవుఁడు. న. 1. (వేదాంత) పదార్థములను గ్రహించెడు మానసిక వృత్తి, బోధము, ఎఱుక. 2. యోగ్యమైనయెఱుక. 3. బుద్ధివృత్తినిరోధకమైన యోగము. 4. దేవతాధ్యానము. 5. పరమాత్మ విషయమైన వివేచనము. 6. తత్త్వజ్ఞానము. 7. పరమాత్మ. 8 అహంబ్రహ్మ (నేను బ్రహ్మము) అనెడి యుపాసన. 9. శబ్దయుక్తులచేఁ గలిగెడి ఆత్మనిశ్చయము. 0. జ్ఞానసాధనము. 11. పరమాత్మజ్ఞానసాధనమగు శాస్త్రాదులవలనఁ గలిగిన యాత్మసాక్షాత్కారము. 12. వేదవేదాంగార్థ విషయమైన యెఱుక. 13. ఆత్మస్వరూప ప్రకాశనము. 14. నిశ్చయము. 15. శాస్త్రాదికము. 16. (న్యాయ) బుద్ధి. 17. మోక్షఫలకమైన బుద్ధి. 18. గ్రహణము, తెలిసికొనుట.

జ్ఞానముద్ర సం. వి. ఆ. స్త్రీ. కుడిచేతి బొటనవ్రేలికొనను చూపుడువ్రేలికొనను ఒక్కటిగాఁ జేర్చి ఱొమ్ముపై నుంచి యెడమచేతిని ఎడమ మోఁకాలిచిప్పపయి నిడునట్టి యొకముద్ర.

శ్లో. తర్జన్యంగుష్ఠకా సక్తావగ్రతో విన్యసేద్ధృది,
వామహస్తాంబుజం వామజానుమూర్ధని విన్యసేత్,
జ్ఞానముద్రా భవేదేషా రామచంద్రస్య ప్రేయసీ.
తంత్రసారః (వాచ.).

జ్ఞానయోగము సం. వి. అ. పుం. బ్రహ్మప్రాప్తిసాధనమైన నిష్ఠ; (విశిష్టాద్వైత) భక్తియోగమునకు సాధనమై కర్మయోగసాధ్యమైన ప్రత్యగాత్మస్వరూపచింతన విశేషము.

జ్ఞాని సం. విణ. (న్. నీ. న్.) 1. బోధయుక్తుఁడు, తెలివి గలవాఁడు. 2. తత్త్వజ్ఞానము కలవాఁడు, బ్రహ్మసాక్షాత్కారము గలవాఁడు. వి. న్. పుం. 1. జోస్యుఁడు. 2. కోడి (శ. ర.).

జ్ఞానేంద్రియము సం. వి. అ. న. విషయజ్ఞానసాధనమైన యింద్రియము (శ్రోత్రాది.).

జ్ఞాపకము సం. విణ. (అ. పికా. అ.) బోధకము, తెలియఁజేయునది, తలఁపునకుఁ దెచ్చునది, స్మృతికిఁ దెచ్చునది.

జ్ఞాపనము సం. వి. అ. న. బోధనము, తెలుపుట, తెలియఁజేయుట.

జ్ఞాపితము సం. విణ. (అ. ఆ. అ.) తెలుపఁబడినది.

జ్ఞీ

జ్ఞీప్స సం. వి. ఆ. స్త్రీ. తెలిసికొను నిచ్ఛ.

జ్ఞుం

జ్ఞుఁడు సం. విణ. (అ. ఆ. అ.) (దీనికి తెనుఁగున వ్యస్తముగా ప్రయోగము ఉన్నది. సింహాసన ద్వాత్రింశిక. చతురంగతజ్ఞుని కథ. చతురంగతజ్ఞుఁడు–తురంగతజ్ఞుఁడు–రంగతజ్ఞుఁడు-గతజ్ఞుఁడు-తజ్ఞుఁడు - జ్ఞుఁడు. ప్ర. భా.). తెలిసినవాఁడు. (ఉదా: అజ్ఞుఁడు, తత్ జ్ఞుఁడు, సర్వజ్ఞుఁడు, మొ.) వి. అ. పుం. 1 పండితుఁడు. 2. బ్రహ్మ. (హేమ. ని) 3. బుధుఁడు.

జ్ఞే

జ్ఞేయము సం. – జ్ఞాతవ్యము.

జ్యా

జ్యా సం. వి. ఆ. స్త్రీ 1. వింటినారి. 2. నేల. 3. తల్లి. (హేమ.ని.,వి.ని) 4. (క్షేత్ర) గోళ క్షేత్రములో ధనురాకార క్షేత్రస్థ మయి మౌర్వీరూప మగు సరళ రేఖ.

జ్యాఘాతవారణము సం. వి. అ. న. గోధ, అల్లె త్రాటిదెబ్బ తగులకుండుటకై తొడుగుకొను హస్తకవచము.

జ్యాని సం. వి. ఇ. స్త్రీ. 1. జీర్ణత్వము, ముదిమి. 2. హాని, క్షయము, నాశము. 3. ఏఱు (మే. ని).

జ్యాయు(యాంసు)ఁడు సం. విణ. (స్. యసీ. స్.). 1. మిక్కిలివృద్ధుఁడు. 2. ప్రశస్తుఁడు, మిక్కిలి శ్రేష్ఠుఁడు. 3. వయసునందు పెద్దవాఁడు. 4. వ్యవహార యోగ్య మగు వయసు వచ్చినవాఁడు.

జ్యే

జ్యేష్ఠ సం. వి. ఆ. స్త్రీ. 1. ఇరువదియేడు నక్షత్రములలో నొకటి. 2. అక్క, పెద్దసోదరి. 3. నాయకుని యధిక ప్రేమ కాస్పద మగు నాయిక. (వ్యతి. కనిష్ఠ). 4. పెద్దమ్మ, లక్ష్మీదేవియక్క. 5. బల్లి. 6. నడిమివ్రేలు. 7. గంగ. 8. ఒకానొక శివశక్తి (వై. ని.).

జ్యేష్ఠతాతుఁడు సం. వి. అ. పుం. పెత్తండ్రి.

జ్యేష్ఠబల సం. వి. ఆ. స్త్రీ. సహదేవి, పెద్ద ముత్తవ పులగము (వృ. వి.).

జ్యేష్ఠము సం. వి. అ. పుం. 1. ఒకానొక నెల. 2. హంస. న. 1. త్రపువు, తగరము. 2. హ్రీబేరము, కురువేరు (వృ. వి.) (కే. ని.).

జ్యేష్ఠశ్వశ్రువు సం. వి. ఊ. స్త్రీ. భార్యయొక్క అక్క. కులి (వై. ని.).

జ్యేష్ఠాంబువు సం. వి. ఉ. న. శ్రేష్ఠగుణము గలది–బియ్యము కడిగిననీళ్ళు, కడుగు.

జ్యేష్ఠాంశము సం. వి. అ. పుం. 1. దాయమందు జ్యేష్ఠుని భాగము. 2. దాయమందు జ్యేష్ఠునికి తక్కిన పుత్రులకంటె నెక్కువగా నీయఁబడు భాగము.

జ్యేష్ఠుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. మిక్కిలి వృద్ధుఁడు. 2. మిక్కిలి శ్రేష్ఠుఁడు. 3. వయసున అందఱకంటె పెద్దవాఁడు. వి. అ. పుం. 1. పెద్ద సోదరుఁడు. 2. పరమాత్మ.

జ్యై

జ్యైష్ఠము సం. వి. అ. పుం. – జ్యేష్ఠానక్షత్రముతోఁ గూడిన పూర్ణిమ గలది–జ్యేష్ఠమాసము.

జ్యైష్ఠి సం. వి. ఈ. స్త్రీ. జ్యేష్ఠమాసమందలి పున్నమ.

జ్యైష్ఠినేయుఁడు సం. విణ. (అ. ఈ. అ.) జ్యేష్ఠభార్య యందుఁ బుట్టినవాఁడు.

శ్లో: కృతే కానిష్ఠినేయస్య జ్యైష్ఠినేయం వివాసితం,కో నగ్నముషిత ప్రఖ్యం బహు మన్యేత రాఘవం. భట్టి. 5. 84.

జ్యైష్ఠ్యము సం. వి. అ. న. (జ్యేష్ఠత్వము) 1. శ్రేష్ఠత్వము 2. వృద్ధత్వము.

జ్యో

జ్యోతి సం. వి. స్. న. 1 సూర్యుఁడు. 2. అగ్ని. 3. మేథిక, మెంతి (వృ. వి.). 4. ప్రకాశము, వెలుతురు. (వ్యతి — తమస్సు). 5. నక్షత్రము. 6. ఆకాశమందలి సూర్యుఁడు మొ. తేజఃపదార్థము. 7. మెఱపు. 8. సర్వప్రకాశకమును స్వయంప్రకాశమును అగు చైతన్యము. 9. కంటి నల్లగ్రుడ్డు నడుమ నుండు దర్శనశక్తి. 10. దేవలోకము. 11. జ్యోతిశ్శాస్త్రము. 12. కొడుకు. 13. ధనము. 14. జ్యోతిష్టోమాఖ్య యజ్ఞము (వై. ని. జ్యోతిష్టోమార్థమున 'పుం. న' అని కే ని.).

శ్లో. జ్యోతిరాత్మని సూర్యేగ్నౌ హవిర్హోమార్చిదీప్తిషు, గ్రహనక్షత్రతారాసు నక్షత్రేపి విశేషతః, విలోచనే ధనే పుత్రే సామభేదేషు కేషుచిత్, జ్యోతిష్టోమాఖ్యయజ్ఞే చ క్లీబం దీప్తౌ తు వా స్త్రియాం, నిత్యం పుమాంసమగ్నౌ చా మరదత్తోన్వశాదిదం, పున్నపుంసకలింగస్తు జ్యోతిష్టోమే మతో మమ (కే. ని.).

జ్యోతిరింగణము సం. — జ్యోతిరింగము.

జ్యోతిరింగము సం వి. అ. పుం. — జ్యోతివలె మెఱయుచుఁ బోవునది — మిడుఁగుఱుఁబుర్వు.

జ్యోతిర్బీజము సం. వి. అ. న. ఖద్యోతము, మిడుఁగుఱుఁబురుగు (విశ్వము).

జ్యోతిర్మయము సం. విశ. (అ. ఈ. అ.) 1. జ్యోతిరాత్మకమైనది, జ్యోతియే స్వరూపముగాఁగలది. 2. జ్యోతిష్ప్రచురము, మిక్కిలి కాంతిగలది.

జ్యోతిర్లత సం. వి. ఆ. స్త్రీ. జ్యోతిష్మతి, మానేరు తీఁగ, ఎక్కుడు (వృ. వి.).

జ్యోతిర్లోకము సం. వి. అ. పుం. 1. ధ్రువునిలోకము. 2 పరమాత్మ

జ్యోతిర్విదుఁడు సం. వి. ద్. పుం. జోస్యుఁడు, జ్యోతిశ్శాస్త్ర మెఱిఁగినవాఁడు.

జ్యోతిర్విద్య సం. వి. ఆ. స్త్రీ. జ్యోతిశ్శాస్త్రము.

జ్యోతిశ్చక్రము సం. వి. అ. న. 1. నక్షత్రమండలము. 2. చంద్రసూర్యాది గ్రహమండలము. 3. రాశిచక్రము.

జోతిశ్శాస్త్రము సం. వి. అ. న. సూర్యాది సంచారము దెలుపుశాస్త్రము.

జ్యోతిషము సం. వి. అ. న. జ్యోతిశ్శాస్త్రము, జోస్యము, వేదాంగములలో నొకటి.

జ్యోతిషి సం. విశ. (న్. ణీ. న్.) జ్యోతిశ్శాస్త్రము తెలిసినవాఁడు, జోస్యుఁడు. వి. ఈ. స్త్రీ. తార, నక్షత్రము (వాచ.).

జ్యోతిష్కణము సం. వి. అ. పుం. విస్ఫులింగము, మిడుఁగుఱు.

జ్యోతిష్కము సం. వి. అ. పుం. 1. గ్రహనక్షత్రతారాదికము. 2. చిత్రకము, చిత్రమూలము (వృ. వి.). 3. మేథికాబీజము, మెంతిగింజ. 4. గణకారక, నెల్లి (వృ. వి.).

జ్యోతిష్టోమము సం. వి. అ. పుం. యజ్ఞవిశేషము.

జ్యోతిష్మంతము సం. విశ. (త్. ష్మతీ. త్.) 1. నక్షత్రాదులు కలది. 2. ప్రకాశము కలది.

జ్యోతిష్మంతుఁడు సం. వి. త్. పుం. సూర్యుఁడు.

జ్యోతిష్మతి సం. వి. ఈ. స్త్రీ. 1. జ్యోతిర్లత, మానేరుతీఁగ, ఎక్కుడు (వృ. వి.). 2. రాత్రి. 3. (యోగ) సత్త్వప్రధానమగు నొక చిత్తవృత్తి. 4. అర్చిష్మతి, అగ్నిదేవునిపురము. 5. ఒకానొక నది.

జ్యోతీరథము సం. వి. అ. పుం. — సూర్యాదులకు రథమువలె ఆధారమైనది — ధ్రువనక్షత్రము.

జ్యోత్స్న సం. వి. ఆ. స్త్రీ. (జ్యోతి కలది) 1. వెన్నెల. 2. వెన్నెలరేయి (కే. ని.). 3. ప్రకాశము, వెలుతురు. 4. రేణుక అను గంధద్రవ్యము (వృ. వి.).

జ్యోత్స్నాప్రియము సం. వి. అ. పుం. చకోరము, వెన్నెలపులుఁగు.

జ్యోత్స్నావృక్షము సం. వి. అ. పుం. దీపస్తంభము, దివ్వెకంబము.

జ్యోత్స్ని సం. వి. ఈ. స్త్రీ. 1. వెన్నెలరేయి. 2. పొట్ల (వృ. వి.). 3. రేణుక అను గంధద్రవ్యము (వృ. వి.).

జ్యౌ

జ్యౌతిషికుఁడు సం. విణ. (అ. ఈ. అ.) 1. జ్యోతిశ్శాస్త్ర మెఱిఁగినవాఁడు. 2. జ్యోతిశ్శాస్త్రము చదువువాఁడు.

జ్యౌత్స్నము సం. విణ. (అ. ఈ. అ.) 1. జ్యోత్స్న సంబంధ మైనది. వి. అ. పుం. శుక్లపక్షము.

జ్యౌత్స్ని సం. వి. ఈ. స్త్రీ. వెన్నెలరేయి.

జ్వ

జ్వరము సం. వి. అ. పుం. జూర్తి, వేఁకి.

జ్వరహంత్రి సం. వి. ఈ. స్త్రీ. — జ్వరము పోఁగొట్టునది - మంజిష్ఠ, మంజిటి (వృ. వి.).

జ్వరాంగి సం. వి. ఈ. స్త్రీ. — జ్వరమును పోఁగొట్టు పత్త్రాదులు కలది — భద్రదంతిక, పిన్ననేపాళము (వృ. వి.).

జ్వరాంతకము సం. వి. అ. పుం. 1. ఆరగ్వధము, ఱేల (వృ. వి.). 2. నేలవేము (వృ. వి.). 3. తురకవేఁపచెట్టు.

జ్వరాపహ సం. వి. ఆ. స్త్రీ. 1. మారేడు ఆకు. 2. బిల్వశుంఠి.

జ్వరి సం. విణ. (న్. నీ. న్.) జ్వరము కలవాఁడు.

జ్వరితుఁడు సం. విణ. (అ. ఆ. అ.) జ్వరము కలవాఁడు, వేఁకికలవాఁడు.

జ్వలనము సం. విణ. (అ. ఆ. అ.) 1. మండునది. 2. ప్రకాశించునది, వెలుఁగునది. 3. మండించునది. 4. ప్రకాశింపఁజేయునది. వి. అ. పుం. 1. అగ్ని. 2. చిత్రమూలము (వృ. వి.). 3. మూఁడు అను సంఖ్య. న. జ్వాల, మంట.

జ్వలనాశ్మము సం. వి. న్. పుం. 1. సూర్యకాంతమణి. 2. అగ్నిప్రస్తరము, చెకుముకిఱాయి.

జ్వలము సం. విణ. (అ. ఆ. అ.) 1. మండునది. 2. దీపించునది, ప్రకాశించునది. వి. అ. పుం. అగ్నిశిఖ.

జ్వలితము సం. విణ. (అ. ఆ. అ.) 1. మండినది. 2. దీప్తము, ప్రకాశించినది.

జ్వలిని సం. వి. ఈ. స్త్రీ. మూర్వ, చాఁగ, మోరట (వృ. వి.).

జ్వలి(యి)ంచు సం. అ. క్రి. 1. ప్రకాశించు.
మ. ... కిన్నరసతుల్ జ్యోతిర్లతాదీపముల్, జ్వలియింపం దిలకించి ... దశా. 2. 153.
2. మండు (శ. ర.).

జ్వా

జ్వాల సం. వి. ఆ. స్త్రీ. 1. మంట, అగ్నిశిఖ. 2. దగ్ధాన్నము, మాఁడినయన్నము (వాచ., కల్ప.).

జ్వాలము సం. విణ. (అ. ఆ. అ.) 1. మండునది. 2. ప్రకాశించునది. వి. అ. పుం. మంట, అగ్నిశిఖ.

జ్వాలాజిహ్వము సం. వి. అ. పుం. 1. అగ్ని. 2. చిత్రమూలము (వృ. వి.).

జ్వాలాజిహ్వుఁడు సం. వి. అ. పుం. 1. పార్వతి యొక్క దూత. 2. అగ్ని (ఇట్లే జ్వాలాధ్వజుఁడు.).

జ్వాలాముఖి సం. వి. ఈ. స్త్రీ. 1. దేవీభేదము. 2. విద్యాభేదము (వాచ.).

జ్వాలి సం. విణ. (న్. నీ. న్.) 1. జ్వాలకలది, మంటకలది. 2. దీప్తియుక్తము, ప్రకాశము కలది. వి. న్. పుం. 1. శివుఁడు. 2. అగ్ని.

ఝ

ఝ సం. ఒకానొక యక్షరము.

ఝంకరించు సం. అ. క్రి. ఝంకారము చేయు.
మ. సరసీజాళిగతాళిసంఘము నిజేచ్ఛన్ వారి
నెమ్మోముఁ దా,మరలం జేరి సుగంధలోభ మెదఁ
గ్రమ్మన్ ఝంకరించెన్ మనోహారినాదంబున ...
చమ. 4. 80.
జ: ఝంకరింపు.

ఝంకరింపు మి. వి.— ఝంకారము (√ఝంకరించు).

ఉ. కెంపు మొగంపుఁబచ్చ తురికీ నుఱికింపుచు ఝంకరింపుచే,నిం పొదవించు...కవిరా. 3. 45.

ఝంకారము సం వి. అ. పుం. తుమ్మెదలు మొదలగువాని రొద.

ఝంకారితము సం. విణ. (అ. ఆ. అ.) ఝంకారము కలది.

ఝంకృతి సం. వి. ఇ. స్త్రీ. — ఝంకారము.

ఝంఝ సం. వి. ఆ. స్త్రీ. 1. వానితోఁ గూడి ఝుమ్మని వీచుగాలి, బోరుగాలి. 2. కురియుచున్న వానయొక్కగాని వీచుచున్న గాలియొక్కగాని ధ్వని.

ఝంఝావాతము సం. వి. అ. పుం. వానతోఁగూడిన పెద్దగాలి, తుపాను (ఇల్లే: ఝంఝానిలము, ఝంఝామారుతము).

ఝంప సం. వి. ఆ. స్త్రీ. 1. దాఁటు, గంతు, దూఁకు. 2. జంపెతాళము. (విల్యమ్సు). 3. మల్లవిద్యావిశేషము.

వ. ... ఏకసరము పైసరము ఝంప పిక్కు కరలాఘవము మొదలగు వితంబులును ... మల్లుపు. 3. 69.

4. అశ్వగతిభేదము.

గీ. తనకుఁ బ్రతిదేవుఁ డెందు లేఁడనుచు నెమకు, పగిదిఁ దగునడ్డవేడెము ల్పఱపి మఱియు, భంజళి మురళి ఝళపి ఝంపయు సుధాల, మన గతులెసఁగ జూపుచు హాళి మీఱ. ప్రబంధ. 165.

ఝంపము సం. వి. అ. పుం. దూఁకు,గంతు, దాఁటు.

ఝంపాకము సం. వి. అ. పుం.-దూఁకునది-వానరము, క్రోఁతి (వాచ).

ఝంపారువు సం. వి. ఉ. పుం. — ఝంపాకము విల్యమ్సు.).

ఝంపాశి సం. వి. న్. పుం. మత్స్యరంగపక్షి, మీన వల్లంకిపిట్ట.

ఝంపి సం. వి. న్. పుం. — ఝంపాకము.

ఝంపు వి. మల్లబంధవిశేషము.

వ. ... నయనపుఁబారువ లివ రాకడ యేకసర పైసర ఝంపు పిక్కు కరలాఘవంబు మొదలగు వితమ్ము లెఱింగి ... ప్రబంధ. 78.

వ. ... లివ రాకడ యేకసరము పైసరము ఝంపు పిక్కు కరలాఘవంబు మొదలగు వితమ్ములును ... మల్లుపు. 3. 69.

వ. ఏకసర పైసర భృంగి పటలము ఝంపు పెక్కు కరలాఘవంబు లాదియౌ షోడశోపవీతంబుల రీతులు నేర్చి ... హంస. 1. 206.

ఝకటము సం. వి. అ. పుం. జగడము (సర్వశబ్దసంబోధినియందు మాత్రమే కలదు).

ఝగఝగాయమానము సం. విణ. (అ. ఆ. అ.) దేదీప్యమానము, మిక్కిలి మెఱయునది.

ఝగితి సం. అవ్య. — ఝటితి.

ఝట సం. వి. ఆ. స్త్రీ. 1. వేగము, త్వర 2. నేలయుసిరిక (వృ. వి.).

ఝటి సం. వి. ఇ. పుం. క్షుద్రతృణభేదము. (వాచ).

ఝటితి సం. అవ్య. శీఘ్రముగా. (సంస్కృతావ్యయమగుదీనికి తెలుఁగున స్వతంత్రప్రయోగము లేదు. అయినను ఈ క్రింది ప్రయోగమున మాత్రము వ్యస్తముగాను విశేష్యముగాను గనఁబడుచున్నది).

చం. చిటికెనవ్రేలి యుంగరము చేడియకొడ్డెన మాయె భూవరా, కటకట దోసపం డినుపకట్లకుఁ దాళువఁటే తలోదరీ, కటకచరత్కరేణుకరకంపితసాలము శీతశైలమున్, ఝటితిని గాంతు నే నని నిజాంగనతోడను దెల్పు వేగమే. కవిజనోజ్జీవని. 89.

మ. ఝటితిస్ఫూర్జతపలాశపత్త్రపుటీకాశాటీప్రదేశంబులున్, ఘటముల్ దామఁపాకులున్ గుహాళులున్ గండోలముల్ పూనిబా,సట వేదంబు పఠించుచున్ గదిసె వైశంపాయనాదుల్ సము,త్కట భంగిం గొలువంగ నేఁగె ముని భిక్షాకృత్యయాత్రార్థమై కాశీ. 7. 133.

ఝణఝణ సం. వి. అ. పుం. (మువర్ణకమునకు నిత్యలోపము) కంకణాదులధ్వని కనుకరణము.

సీ. ఝణఝణహస్తకంకణములు మ్రోయంగ గణగణ మొలనూలిగంట లులియ. ప్రబంధ. 18.

గీ. క్రమకరపంకరుహారత్న కటక ఝణఝణధ్వనిస్ఫూర్తితాళమానములు గొలుప. మనుచ. 2. 27.

ఝణఝణత్కారము సం. వి. అ. పుం. కంకణాదుల ధ్వనికి అనుకరణము.

వ. ... కంకణఝణఝణత్కారంబు తోరంబుగా .... భీమ. 2. 109.

ఝణఝణాయితము సం. విణ. (అ. ఆ. అ.) ఝణఝణ ధ్వని చేసినది.

ఝణత్కారము సం. వి. అ. పుం. కంకణాదిధ్వని.

శ్లో. ఉద్వేల్లద్భుజవల్లి కంకణఝణత్కారః క్షణం వార్యతాం. భోజచరిత్రము.

ఝర సం. వి. ఆ. స్త్రీ. 1. సెలయేఱు. 2. ఒక జాతి తోఁటకూర (వృ. వి.).

ఝరము సం. వి. అ. పుం. సెలయేఱు.

ఝరి సం. వి. ఈ. స్త్రీ. 1. సెలయేఱు 2. తేళ్లపుట్ట (సర్వశబ్దసంబోధిని).

ఝర్ఝర సం. వి. ఆ. స్త్రీ. వేశ్య. భోగముది (త్రి.ని.).

ఝర్ఝరకము సం. వి. అ. పుం. కలియుగము.

ఝర్ఝరము సం. వి. అ. పుం. 1. డమరువు, డక్క. 2. పటహము, తప్పెట. 3. కలియుగము. 4. నద భేదము. 5. వేత్రదండము, బెత్తము 6. వంట కుపయోగించు నొకానొక లోహపాత్రము. 7. మణి దోషవిశేషము, జర్జరము (శ. ర.).

ఝర్ఝరి సం. విణ. (న్. ణీ. న్.) ఝర్ఝరము కలవాఁడు. వి. న్. పుం. శివుఁడు ఈ. స్త్రీ. ఝర్ఝరము, డమరువు, డక్క.

ఝర్ఝరికుఁడు సం. విణ. (అ. రికా. అ.) ఝర్ఝరము వాయించువాఁడు.

ఝర్ఝరీకము సం. వి. అ. పుం. 1. దేహము. 2. దేశము. 3. చిత్రపటము.

ఝల సం. వి. ఆ. స్త్రీ. 1. కూఁతురు, దుహిత. 2. సూర్యప్రకాశము.

ఝలంఝల సం. వి. ఆ. స్త్రీ. ఏనుఁగుచెవులు కొట్టుకొనుట.

ఝలరి సం. — ఝల్లరి.

ఝలి సం. వి. ఇ. స్త్రీ. పోఁక (వృ. వి.) ఈ. స్త్రీ. జలగ, జలూక (వి. సి.).

ఝల్లకంఠము సం. వి. అ. పుం. ఝల్లవాద్యధ్వనివంటి ధ్వనికలది-పావురము.

ఝల్లకము సం. వి. అ. న. కంచుతో నిర్మింపఁబడిన కరతాళము.

ఝల్లకి సం. వి. ఈ. స్త్రీ. – ఝల్లకము (వాచ)

ఝల్లము సం. వి. అ. పుం. ఒక విధమగు మద్దెల.

ఝల్లరి సం. వి. ఈ. స్త్రీ. 1. ఝర్ఝరము, 2. హుడుక్కవాద్యము, ఉడుక (పెద్ద డోలువంటి వాద్య విశేషము. అని కొందఱు) 3. కేశము, వెండ్రుక; కేశసముదాయము; కట్టబడని కేశసముదాయము; వెండ్రుకల మఱికి పోఁగొట్టు పరిమళ ద్రవ్యముల ముద్ద (విల్యమ్సు). 4. క్లేదము, తడి. 5. శుద్ధి 6 గొడుగు మున్నగువానికి చుట్టును కట్టెడు జాలరు. 7. ఆఁడుఁదుమ్మెద (ఈ యర్థ మీ క్రింది పద్యముననే కనఁబడుచున్నది.).

సీ. వల్లరీవలమాన ఝల్లరీఝుంకార వల్లకీకలనాద వేల్లితంబు. భా. రా. యు. 526.

ఝల్లి సం. వి. ఈ. స్త్రీ ఒక విధ మగు మద్దెల (విల్యమ్సు.).

ఝల్లిక సం. వి. ఆ. స్త్రీ. 1. ఉద్వర్తన మలము, నలుగుపిండితో నలఁచిన యొడలి మురికి. 2. కాంతి. 3. రంగు గాని సువాసనద్రవ్యములు గాని పట్టించుటకు ఉపయోగించు పేలిక.

ఝల్లు – జల్లు. వి. భయాదులచే ప్రాణము గుండె మనస్సు చెదరుట కనుకరణము (దీని యామ్రేడిత రూపము 'ఝల్లుఝల్లు'.).

కం. హరుఁ గని ప్రాణము ఝల్లని, విరిసిన మెయి మఱచి పచ్చవిల్తుఁడు ... కదలక నిల్చెన్. కు. సం. 5. 482.

కం. ప్రాణము ఝల్లన నుష కల్యాణనిధిం బ్రియునిఁ జూడ నతఁడు గుఱి యగున్, బాణకర నికరఖరతర బాణంబులకున్ గటాక్ష బాణంబుల కున్. ఉ. హరి. 5. 246.

సీ. ... గుండెలు ఝల్లు రన ... యయా. 5. 81.

2. రక్తము మొ. పైకి ఉబుకుట కనుకరణము.

3. వానమిడుఁగుఱులు మొ. పడుట కనుకరణము.

గీ. ఝల్లుఝల్లునఁ బెనుఝల్లు చల్లుచుండ, భోరుభోరున వర్షంబు ధార లురిసె. శుక. 1. 187.

ఝల్లుఁడు సం. వి. అ. పుం. వ్రాత్యక్షత్రియునికి సవర్ణస్త్రీయందు పుట్టినవాఁడు (మనువు వీనికి శస్త్రవృత్తి చెప్పెను.).

ఝల్లోలము సం. వి. అ. పుం. తర్కులాసకము, నూలు వడుకునప్పుడు కదురుక్రింద నుంచుకొనెడు చిప్ప.

ఝళంఝళ వి. 1. కటకధ్వని కనుకరణము, అందెలు. మొ. వాని చప్పుడున కనుకరణము.

సీ. బిరుదందెల ఝళం ఝళఁవమ్ములఁ ద్రిదండి సమితి గుండెలు ఝల్లు ఝల్లు మనఁగ. ప్రబంధ. 19.

2. సెలయేఱు ప్రవహించునపు డగు ధ్వని కనుకరణము.

(వర్ష వర్ణనము). చం. ... ఉచ్చలజ్జలఝళంఝళ నిర్ఘర ఝర్ఝరీభవ, న్నగవిగళచ్ఛిలాగణ ఘణం ఘణఘోషణ భీషణంబుగన్. కళా. 4. 87.

ఝళంఝళత్ సం, శత్ర. ఝళంఝళధ్వనిని చేయుచున్న (అందె మొ.).

ఉ. చూచి ఝళఝళత్కటక సూచితవేగ పదారవిందయై ... మనుచ. 2. 29.

ఝళజ్ఝళము సం వి. అ. పుం. నీటిబొట్టులు క్రిందఁ బడునపుడు గలుగు ధ్వని (గద్గద ధ్వని అని కొందఱు).

శ్లో ఇతి దినశతప్రాప్యం దేశం ప్రియస్య యియాసతో,హారతి గమనం బాలా వాక్యై స్సబాష్ప ఝళజ్ఝళైః అమరుకము. 13.

ఝళఝళ వి. వర్షధారాపాత ధ్వని కనుకరణము.

కం. దళమయ్యె వర్ష మంబుధిఁ, దలక్రిందుగఁ బట్టినట్లు ధారాశ్రేణీ, ఝళఝళలు న్మెఱపుల బల్ధళధళలున్ స్తనిత ఫెళఫెళ ల్వెలసిల్లన్. శుక. 3. 241.

గీ. రమ్యమేఖల ఘుళఘుళల్ రత్నహేమ, కలిత నూపుర ఝళఝళల్ చలువవలువ, ఫెళఫెళల్ గిల్కుమట్టెల గిలగిలల్ రహించ రాయంచకడ నిల్చెఁ జంచలాక్షి. హంస. 3. 54.

ఝళిపి సం. వి. ఈ. స్త్రీ. అశ్వగతిభేదము.

గీ. తనకుఁ బ్రతిదేవుఁ డెందు లేఁ డనుచు నెమకు పగిదిఁ దగునడ్డవేడెము ల్చూపి మఱియు, భంజళి మురళి ఝళిపి ఝంపయు సుధాల. మనుగతు లెసఁగఁ జూపుచు వాళి మీఱు. ప్రబంధ. 185.

ఝళుక్కు వి. చింత మొదలగు వానియం దగు ననుకరణము.

ఉ. ఇమ్మదిరాక్షి మ్రొక్కెడియె నింటికిఁ బోవలె నంచు నట్లు కా, నిమ్మని యానతీవలయు నీశ్వర యం చని బోఁటు లాడఁ జి,త్తమ్ము ఝళుక్కుమంచన వితాపసి చేయుదు రంచు మెల్లనే, సమ్మతి యైన యట్టు లనఁ జానలు పార్వతితోడ నేఁగఁగన్. పార్వ. 4. 147.

ఝష సం వి. ఆ. స్త్రీ. నాగబల, తీఱ (వృ. వి.).

ఝషకేతువు(ఁడు) సం. వి. ఉ. పుం. - ఝషము పడగగా కలవాఁడు - మన్మథుఁడు.

ఇశ్లే:- ఝషకేతనుఁడు, ఝషధ్వజుఁడు, మొ.

ఝషభష విణ. అర్థము లేక కఠినమైనది (పదము, వర్ణము మొ.).

చం. ఝషభష లైన కొన్ని యపశబ్దములం గృతి సెప్పి ... ఘటికా. 1. 8.

ఝషము సం. వి. అ. పుం. 1. చేఁప. 2. మకరము, మత్స్యరాట్టు (వై. వి., కే. ని.). 3. మీనరాశి. 4. తాపము, వేఁడిమి. న. వనము, అడవి.

ఝషాంకుఁడు సం. వి. అ. పుం. - చేఁపగుఱుతుగా కలవాఁడు - మన్మథుఁడు.

ఝషాశనము సం. వి. అ. పుం. శిశుమారము, ఒక జల జంతువు.

ఝషోదరి సం. వి. ఈ. స్త్రీ. ఝషము యొక్క ఉదరము జన్మస్థానముగా కలది - మత్స్యగంధి, సత్యవతి (వ్యాసునితల్లి.).

ఝా

ఝాంకృతము సం. వి. అ. న. 1. కాలియందె. 2. సెలయేఱు మొదలగు వాని ధ్వని. పుం. హార భేదము.

ఝాట సం. వి ఆ. స్త్రీ 1. నేలయుసిరిక (వృ. వి). 2. యూధిక, అడవిమొల్ల (వృ. వి.).

ఝాటము సం. వి. అ. పుం. 1. సమూహము. 2. నికుంజము, పొదరిల్లు. 3. కాంతారము, కాఱడవి 4. వ్రణాదులను కడుగుట.

ఝాటలము సం. వి. అ. పుం. ఘంటాపాటలి, మొక్కపుఁ జెట్టు.

ఝాటలి సం. వి. ఈ. స్త్రీ. 1. మొక్కపుఁ జెట్టు. 2. పొదరిల్లు.

ఝాటి సం. వి. ఈ. స్త్రీ. – ఝాట.

ఝాటు వి. మల్లవిద్యాసంబంధ మగు పదునాల్గు విసరులలో నొకటి.

వ. ఝాటు కథాకు ... మొదలగు విసరులును ... మల్లపు. 3. 69.

వ. ... అవ్వీరుండు ... ఝాటు నివి మొదలైన పదునాలుగు విసరుల మర్మంబులుం జూచి .... హంస. 1. 206.

వ. ... మొక్కలంబున డాసి కరాచూరులన ఝాటులు వ్రేసిన ఖిల్లవల్లభు లత్తెఱంగునకుఁ జిత్తంబు హత్తనీక .... ప్రబంధ. 788. 78.

ఝాటుధాణు వి. మల్లవిద్యాసంబంధ మగు పదునాలుగు విసరులలో నొకటి.

వ. ... ఝాటుధాణు కపాలు దారుగపాలు ధాణుధారు కథాకు ధాణుదారు ఝాటు మొదలగు పదునాలుగు విసరులు ... ప్రబంధ. 78.

వ. ... అవ్వీరుండు ... ఝాటుధాణు ఝాటు నివి మొదలయిన పదునాలుగు విసరులుం జూచి... హంస. 1. 206.

ఝాబు(వు)కము సం. వి. అ. పుం. సన్నపు ఆకుల పక్కె (వృ. వి.).

ఝామకము సం. వి. అ. న. చక్కఁగా కాలినయిటిక.

ఝామరము సం. వి. అ. పుం. తర్కుశాణము, కదురు సాన, సూదులు మొదలగువానిని పదనుపెట్టుట కుపయోగించు చిన్నసాన.

ఝార్ఝరుఁడు సం. విణ. (అ. ఈ. అ.) ఝర్ఝరము వాయించువాఁడు.

ఝాలి సం. వి. ఇ. పుం. ఒక రకము మామిడికాయ యూరుఁగాయ.

శ్లో. ఆమ్రమామఫలం పిష్టం రాజికాలవణాన్వితమ్. భృష్టం హింగుయుతం పూతం ఘోలితం ఝాలిరుచ్యతే, భావప్రకాశిక (వాచ.).

ఝి

ఝింకృతి సం. వి. ఈ. స్త్రీ. ఝిమ్మను ధ్వని, తాళములు వాయించునపుడు కలుగు ధ్వని.

గీ. ఘాతకణములు గరతాళములు ఘటింపఁ, జిత్రగతినొర్తు చకచక ఝింకృతులకు ... తాండవంబాడు నటభైరవుండుఁబోలె. జై. భా. 5.196.

ఝింగాకము సం. వి. అ. న. ఒక జాతి ఫలము.

ఝింగిని సం. వి. ఈ. స్త్రీ. 1. ఒకానొక చెట్టు. 2. ఉల్క, కొఱకచ్చు.

ఝింఝి సం. వి. ఈ. స్త్రీ. ఝిల్లి, ఈలపురుగు.

ఝింఝిమము సం. వి. అ. పుం. దావాగ్ని, కార్చిచ్చు.

ఝింటి సం. వి. ఈ. స్త్రీ. 1. నల్లగోరంట (వృ. వి.). 2. ములుగోరంట (వృ. వి.). 3. పచ్చపువ్వుల ములుగోరంట (వృ. వి.) (అమరము).

ఝిల్లి సం. వి. ఇ. పుం. వాద్యభేదము. స్త్రీ. 1. ఈలపురుగు. 2. వాద్యవిశేషము. ఈ. స్త్రీ. 1. ఈలపురుగు 2. ఈలపురుగుకూఁత. 3. వత్తి, దశ. 4. ఎండజిగి 5. కరతాళభేదము 6. రంగుగాని వాసనద్రవ్యముగాని పూయు గుడ్డ (శ. ర.). 7. మాఁడిన యన్నము (కే. ని.).

ఝిల్లిక సం. వి. ఆ. స్త్రీ. 1. ఈలపురుగు 2. ఎండజిగి 3. నలుఁగిడఁగా ఒడలినుండి వచ్చు మురికి.

ఝిల్లీకంఠము సం. వి. అ పుం. గృహకపోతము. (త్రి. ని.).

ఝిల్లీకము సం. వి. అ. పుం. ఈలపురుగు

ఝీ

ఝీరిక సం – ఝీరుక.

ఝీరుక సం. వి. ఆ. స్త్రీ. ఝిల్లి, ఈలపురుగు.

ఝు

ఝుమ్మ వి. ఈగలు మొదలగునవి మూగుటయం దగు ధ్వని కనుకరణము.

చం. ... ఝుమ్మని మూఁగునీఁగలున్. ఉ. హరి. 2. 126.

ఝూ

ఝూణి సం. వి. ఇ. స్త్రీ. 1. ఒక జాతి పోఁక (వృ.వి.) 2. దుష్టదైవశ్రుతి, అపశకునము (విల్యమ్సు).

ఝో

ఝోంటకుఁడు సం. విణ. (అ. ఆ. అ.) పాడునపుడు ముఖము వికృతముగా త్రిప్పువాడు. (విల్యమ్సు).

ఝోడము సం. వి. అ. పుం. ఒక జాతి పోఁక (నృ.వి.).

ఝౌ

ఝౌలికము సం. వి. అ. పుం. చిన్నసంచి. (విల్యమ్సు).

ఞ

ఞ సం. వి. అ. పుం. బలీవర్దము, ఎద్దు. 2. గలగల మను ధ్వని. 3. శుక్రుఁడు (మే.ని.). విణ. (అ.ఆ అ.) 1. గాయనుఁడు (కల్ప.). 2. వామమతి, మతి భ్రష్టుఁడు విల్యమ్సు—దీనికి తెలుఁగున వ్యస్తప్రయోగము ఉన్నది. (శ్రీరామ గీతామృతము – అక్షరమాలాస్తుతి.).

ట

ట ఉభ. ఒక యక్షరము.

ట ప్ర. ధాతువులకు భావార్థమున వచ్చు ప్రత్యయము.

కం. వేంకటపతి యిష్టమైన వేల్పగుటఁ దదీ,
యాంకితము చేయుము...ఆము. 1. 16.

గీ. వేగుటయుఁ గల్యకరణీయవిధులు దీర్చి. ఆము. 1. 17.

2. కొన్ని ధాతువులకు భావాద్యర్థములందు వచ్చు ప్రత్యయము (ఈ ప్రత్యయము పరమగునపుడు తుది యక్షరము లోపించును).

(క) భావార్థమునకు.

ఉ. ... వంటల మేరవాఁడవై ,యిమ్ముల నుండు సూపజనమెల్లను నీదగుపంపు సేయఁగన్. భార. విరా. 1. 226.

(చ) కర్మార్థమునకు.

సీ. వినవమ్మ తృణముష్టిఁ గొని వాఁడు వీచుడునం దగ్ని యుదయించి యతనివంట, లమరునంతకు నింధనము లపేక్షింపక యుడుగక మండుచు నుండు ...భార. అర. 2. 196.

ట సం. వి. అ. పుం. 1. పాదము. 2. నిస్వనము, ధ్వని (దీనికి తెనుఁగున వ్యస్తప్రయోగము కనఁబడదు).

టంక సం. వి. ఆ. స్త్రీ. 1. పిక్క. 2. వెలిగారము (మే. ని.).

టంకకము సం. వి. అ. పుం. ఒక వెండినాణెము.

టంకకశాల సం. వి. ఆ. స్త్రీ. వెండినాణెములు ముద్రించుసాల (వాచ.).

టంకణ(న)ము సం. వి. అ. న. 1. వెలిగారము. 2. ధాతువుల యోజనము, రెండు లోహములు అతుకుట. పుం. 1. అశ్వభేదము. 2, దేశభేదము.

టంకము వి. (సం. టంకః.) 1. నాణెము (చూ. టంకసాల.) 2. నిష్కము (పదియాఱు డబ్బుల బంగారు నాణెము. శ. ర.).

ఉ. చీరెలు నూఱుటంకములు చేసెడి వైనను బెట్టె నుండఁగాఁ, జేరి చినిఁగిపోఁ గొఱుకు చిమ్మట కేమిఫలంబు భాస్కరా. భా. శ. 18.

సీ. ... చనుఁ డంక మనఁగ నిష్కాహ్వయంబు. ఆం. భా. 2. 274.

వ. ... వెయిన్ని యినూఱుటంకాలకు...ద. శా. 4. 984.

సీ. కమ్మని పసిఁడి టంకంబులఁ గరఁగినలాలి తనూత్న శలాకవోలె. విక్ర. 6. 44.

3. బంగారము ఇత్తడి మున్నగు లోహముల నదుకుట కుపయోగించు లోహవిశేషము.

కం. శృంగారము ముఖ్యం బగు, నంగియు నంగములు దలఁప నష్టరసములున్, సాంగ మగునేనిఁ డంకము, బంగారముతోడి యొఱ ప్రబంధము వొందున్. పి. శకుం. 1. 25.

జ: టంకముపుల్ల, టంకవాటు, టంకసాల, టంక

సాలవాటు.

టంకము సం. వి. అ. పుం. 1. కత్తి. 2. కోశము, కత్తియొఱ. 3. కాసెయులి. 4. కోపము. 5. (వైద్య) నాలుగుమాషముల యెత్తు. 6. నీలకపిత్థము, నల్లవెలఁగ (వృ. వి.). 7. ఖనిత్రము, గడ్డపాఱ. 8. గర్వము. 9. వెలిగారము. 10. పరశువు, గండ్రగొడ్డలి. 11. రాజామ్రము, రాచమామిడి (వృ. వి.). 12. నాణెము.

సీ. దీనారటంకాలఁ దీర్ధ మాడించితి దక్షిణాధీశు ముత్యాలశాల (శ్రీనాథునిచాటువు.).

టంకముపుల్ల వి. (√ టంకము) కంచరిసాధనము ('పొడిపుల్ల' అని గుంటూరు తిరుపతి బళ్ళారి మండలముల వాడుక.).

టంకరించు స. క్రి. (నారి) 'టమ్'అని మ్రోయించు.

వ. ... ధనుర్గుణంబులు టంకరించుచు .... భాగ. 8. 334.

టంకవాటు వి. (టంకము+వాటు) ఒకానొక బంగారునాణెము.

ద్వి. పీఁటలు తలఁగడల్ బిరుదులు టంక,వాటుల కొప్పెరల్ వాద్యఘోషములు. రం. రా. కిష్కిం. (శ. ర.).

టంకసాల వి. (టంకము+సాల—సం. టంకకశాలా. క. తు. టంకసాలె.) 1. నాణెములు ముద్రించుచోటు.

గీ. ... టంకసాల వ్రేయు, చావడి హమాదినుసు మేలుసరకుఁ గలిగి, హంస. 2. 231.

2. శిల్పశాల.

సీ. ... శిల్పశాలాఖ్య దనరును డంకసా లన... ఆం. భా. 2. 15. (ప్రాఁత, వ్రాఁతప్రతులపా.).

టంకసాలవాటు — టంకవాటు. వి. (టంకము+సాల+వాటు.) ఒకానొక బంగారు నాణెము.

గీ. ... బీఱపువ్వులుఁ బోనిటంక,సాల వాటులు నించి...ఉము. 2. 85.

టంకానకము సం. వి. అ. పుం. బ్రహ్మదారువు, గంగరావి (వృ. వి.).

టంకారము సం. వి. అ. పుం. 1. వింటినారిధ్వని. 2. ఆశ్చర్యహేతువగు ధ్వని. 3. ఆశ్చర్యము. 4. ప్రసిద్ధి (మే. ని.).

టంకారి సం. విశే. (న్. ణీ. న్.) టంకారము చేయునది. వి. ఈ. స్త్రీ. ఒకానొకచెట్టు.

టంకిక సం. వి. ఆ. స్త్రీ. చిన్నగొడ్డలి.

టంకు విశే. 1. మాయలాఁడు; మాయలాఁడి.

గీ. టంకనంగను మాయావి పొంక మగును. ఆం. భా. 2. 286.

గీ. టంకురక్కసిఁ బరిమార్చి లంక సొచ్చి. ధర్మ. 9. 154.

2. నాగరకత గలవాఁడు (శ. ర.).

టంకృతి సం. వి. ఇ. స్త్రీ. టంకారము, వింటినారి ధ్వని.

టంగనా — టాంగనా, టాకనా. వి. (హిం. టాంగన్ =కొండగోడిగ) మట్టసపు గుఱ్ఱము (శ. ర.).

టంగు — తంగు.

జ: టంగువారు.

టంగువారు — తంగువారు. వి. (టంగు+వారు) టంగు, గుఱ్ఱము మీఁది జీను జాఱక బిగియుటకై కట్టెడువారు.

సీ. ... హౌరంగారు జరతారు టంగువారు. రసిక. 1. 65. (చి. ని. ముద్రి. టంగువాఱు. శ. ర.).

టకట(టొ)ంకు వి. మాయ, మోసము.

గీ. టక్కుటకటొంకు టాటోటు ఠవళి వగలుఁ, గట్టిపెట్టెంకఁ గలది కలట్టె దెలుపు. సారంగ. 3. 205.

విశే. మాయావి, మాయలాఁడు.

సీ. ... మతకరి యన, టకటంకనంగను...గీ... మాయావి పొంకమగును. ఆం. భా. 2. 286.

ఉ. ... సిరంగములోన నున్నవాఁ,డుం గనునా యుటంకుటకటొంకు పురంబుల కాఁపురంబులన్. పాంచా. 1. 21. (టకటొంకు=అశాశ్వతము అని భావము.).

టకటక వి. 1. చలనము (బ్రౌ.).

చం. .... అమృతాంశుఁడు రాహువు తన్ను మ్రింగినఁ, డకటక మాని యుండఁడె దృఢస్థితి నెప్పటియట్ల భాస్కరా. భా. శ. 93.

2. వడచుట మున్నగువాని యందగు ధ్వని కనుకరణము.

(వ్యవ.) గుజ్జము టకటక పరువెత్తుచున్నది, చిఱుతలు టకటక మ్రోఁగుచున్నవి.

ఠకుఠ వి. నవ్వుటయందగు ధ్వని కనుకరణము.

గీ. కలితకలకంఠ కలహంసకలరవములు, పలుకు కివకివకవకవ ప్రకటటకుట, కకుటకహాకహాహ సనము ల్గళరవములుఁ, జెలఁగ నిద్దఱు రతికేళి సలుపునపుడు. హంస. 1. 242.

ఠక్కదేశీయము సం. వి. అ. పుం. వాస్తూకశాకము.

ఠక్కము సం. వి. అ. పుం. ఒకానొక దేశము.

ఠక్కరి – తక్కరి. విణ. (టక్కు² + అరి³) వంచకుఁడు, మాయావి, మోసగాఁడు.

సీ. .... టక్కరియనఁ. గీ. డంకనంగను మాయావి పొంకమగును ఆం. భా. 2. 266.

ఉ. టక్కరు లుక్కివు ల్బలుతుటాయలు క్రూరులు... సమీర. 4. 22.

జ: టక్కరికాఁడు.

ఠక్కరికాఁడు – తక్కరికాఁడు విణ. (టక్కరి + కాఁడు–స్వార్థమున.) మోసగాఁడు.

గీ. ఓరి టక్కరికాఁడ యియ్యోజ లేని, కఱద లేటికి...అచ్చ. రా. సుం. 187.

ఠక్కియ (క్కె)ము – టెక్కియము, టెక్కు². వి. ధ్వజము, టెక్కెము.

ఉ. ... కాముతేరిపై, టక్కెపు గండుమీలనను డాల్కొనుకన్నులు....ఒడ్లకుఁ గల్గునె ... క్రీడా. 283. (వేటూరివారి పాఠము. "టెక్కెపు గండుమీల నను డీల్కొను కన్నులు" మానవల్లివారి పాఠము.).

ఠక్కు – తక్కు. వి. (సం. ఠక్కః. క. టక్కు) 1. మోసము, వంచన; మాయ.

ఉ. అక్కట పొట్ట చించిన నొకక్షర మైనను రాదు టెక్కులుం, డక్కులెగాని యమ్మనిన ధమ్మన నేరఁడు... శుక. 2. 437.

కం. ఉక్కెది నేలఱేఁడులఁ, డక్కునఁ గనుఁ బ్రామి నన్నిటకుఁ దెచ్చినబ, త్రెక్కలికాఁడవు ... అచ్చ. రా. సుం. 47., సారంగ. 3. 205.

2. అసత్యము.

ఆ. ... టక్కు ఠవళి తవళి...హుళిక్కి నా నసత్య మభవ. ఆం. భా. 1. 119.

జ: టక్కుఁబెట్టు, టక్కులాఁడు.

ఠక్కుఁబెట్టు అ. క్రి. (టక్కు + పెట్టు.) మర్మమూను, మాయ కలదగు.

ఉ. ... దూతి పిలువం దలవాకిటఁ బాసి పల్లవా, లింగనకాంక్షఁ దన్మహిళ లేఁగనుమబ్బునఁ డక్కుఁ బెట్టి తు.చ్ఛాంగన రథ్య నేఁగ నెదురై పతి గన్నులు గోరగింపఁగన్. వేం. పంచ. 1. 246.

ఠక్కులాఁడు – తక్కులాఁడు. విణ. (టక్కు లు + ఆఁడు.) టక్కులు చేయువాఁడు.

సీ. టకటొంకు టాటోటు టక్కులాఁడు పిసాళి... ఆం. సం. మాన. 11.

ఠగరము సం. విణ. (అ. ఆ. అ.) కేకరాక్షము, మెల్లకంటిది. వి. అ. పుం. 1. వెలిగారము. 2. విలాసవిషయము.

ఠట్టని సం. వి. ఈ. స్త్రీ. జ్యేష్ఠ, బల్లి.

ఠట్టరము సం. వి అ. పుం. భేరిధ్వని (కే. ని.).

ఠట్టరి సం. వి. ఈ. స్త్రీ. 1. పటహము, తప్పెట. 2. లంపావాద్యము. 3. మృషావాదము, కల్లలాడుట (మే. ని.).

ఠపాకాయ వి. బాణసంచు విశేషము (శ. ర.).

ఠలనము సం. వి. అ. న. హృద్రోగము.

ఠా

ఠాంకము సం. విణ. (అ. ఈ. అ.) టంక సంబంధమైనది. వి. అ. న. నల్లవెలఁగపండు రసముతో చేసిన మద్యము

ఠాంకారము సం=టంకారము.

ఠాంగనా – టంగనా (శ. ర—హల్లు పర మగునపుడు తుది ఆకారమునకు లోపము కానఁబడుచున్నది).

జ: ఠాంగన్గుజ్జము.

ఠాంగన్గుజ్జము వి. (√ ఠాంగనా.) మట్టసపుగుజ్జము.

శా. ... సిరాజీఫారసీదేశపుం, డాంగన్గుజ్జము నెక్కి వచ్చెను......రంగా. 3. 49. (టాంగ ణ్గుజ్జము' ముద్రి.).

టాకనా – టంగనా (శ. ర.).

టాకు వి. (క. టాకు.) 1. విటంకము, వసార.
సీ. ... టా కనఁగను దనరు విటంకంబు...ఆం. భా. 2. 21. (వ్రాఁత, ప్రాఁత ప్రతులపాఠము. 'టంకు' ముద్రి.).
గీ...ఏకాంతసౌధంబు టాకులోన. పాంచా. 2. 9
సీ. గంధర్వభామినీ గాంధర్వసంగతి ఘుమ్మను పసిఁడిటాకులు వ్రాసంగ. గీ. నిర్మలప్రభమీఱు సుధర్మయందు, నిండుకొలువున నుండె నాఖండలుండు. వాల్మీ. 6. 10.
మ. నెలఱాసంతన నిగ్గులుప్పతిలుతిన్నె ల్మూలఱా పెద్దటా, కులనిద్దంపుజగాహజారమున...కొలువుండె రాకొమరుఁ డాప్తు ల్గొల్వఁగా నత్తఱిన్. చంద్రా. 2. 67., ప్రబంధ. 126.
2. తాకు. ఉంగరము మున్నగునవి జారిపోకుండ బంగారు లోనగువానితో చేసి వేసికొను సన్నని సాదా ఉంగరము (శ. ర.).

టాటాలుగు(ల్గు)ణి(ణియి)ంచు అ. క్రి. (హిం. తార=డాబు, హొయలు, నీటు.) డంబములాడు.
మ. ... బళా మంచివాఁ,డవె పో వేఱొకచోటుఁ గానవె కదా టాటాల్గుణింపంగ...ప్రబంధ. 748.
సీ. కోటికిఁ బడగెత్తి టాటాలుగుణియింప నేనేర్తు మఱియును నేనె నేర్తు. విప్ర. 4. 28. (ఈ క్రింది ప్రయోగమున వ్యస్తముగాఁ గన్పట్టుచున్నది.).
శా. ... కర్ణాట స్త్రీలు కటారికత్తియలచే రాపాడగాఁ బట్టఁగా, టాటా లీడ గుణింపరాదు పెఱచోటం బోలెఁ బైపాటునన్. క్రీడా. 92.

టాటోటు – తాటోటు. విణ. మాయావి, దాంభికుఁడు.
ఆ. ఒక్కకోఁతి నేరి యుక్కున నీదుప్రో, లెల్లఁ గాల్చి మేటియెఱచిదిండి, బంట్లఁదునిమివైచు పట్ల నీటాటోటుఁ, దనపుఁబెద్ద లెందుఁ జనిరి చెపుమ. అచ్చ. రా. యు. 24., ఆం. సం. మాన. 11.
వి. కపటము, మోసము.
గీ. టక్కు టకటొంకు టాటోటు తవశి వగలుఁ, గట్టిపెట్టింకఁ గలది కలట్టె తెలుపు. సారంగ. 3. 205.
జ: టాటోటుకాఁడు.

టాటోటుకాఁడు – తాటోటుకాఁడు. విణ. (టాటోటు +కాఁడు-ప్వార్థమున) మాయావి, మోసగాఁడు (శ. ర.).

టారము సం. వి. అ. పుం. గుఱ్ఱము (మే. ని.).

టారుఁడు సం. వి. అ. పుం. మిండఁడు, విటుఁడు (మే. ని.).

టావు– తావు, తావు. వి. (క. టావు.) చోటు.
ద్వి. ముట్టినత్రవ్విన మెట్టినటావు...బస. పు. 5. 395 పం. ('తావు' క్రొత్తప్రతి.).

టి

టి ఇది ఔపవిభక్తికము అగు శబ్దములకు కొన్నిటికి అంతాగమంబుగాను కొన్నిటికి అంతాదేశముగాను కొన్నిటికి అంతాగమాదేశములు గాను గూడ వచ్చును. (ఈ 'టి' వర్ణమునకు ముందు హ్రస్వమున్న యెడల నిండుసున్న వికల్పముగా వచ్చును. ఉదా. పగలిటికి, పగలింటికి, మొ. ఆహ్రస్వము పదాదియందలిది యగునెడల నిండుసున్న నిత్యముగా వచ్చును. ఉదా. ఇంటిని, వింటికి, మొ.).
(క.) అంతాగమమునకు.
ఉదా. అన్నిటిని, ఐదిటికి, మొ.
(చ.) అంతాదేశమునకు.
ఉదా. నోటిని, నాగటియందు, మొ.
(ట.) ఆగమాదేశములకు.
ఉదా. మూఁడిటిని, మూటిని, మొదలిటికి, మొదటికి మొ.

టింగు వి. వీణాదులధ్వనికి అనుకరణము (దీని ఆమ్రేడితరూపము 'టింగుటింగు'.).
సీ. నారద శ్రుతిఁ గూర్పనేరవు నీవు తెమ్మని వీణె టింగుటింగునను మీటు. దశా. 4. 119.

టింగురు వి. వీణాదులధ్వని కనుకరణము (దీని ఆమ్రేడితరూపము 'టింగుటింగురు')
వ. .... జంటనేస్తగాండ్ర చేతి తిపిరికిన్నెరలటింగు టింగురులును...ప్రబంధ. 78.

టిండిశము సం. వి. అ. పుం. ఒకజాతిదోస (వృ. వి.).

టికము వి. (సం. త్రికమ్.) వెన్నెముక క్రిందిచోటు, ముడ్డిపూస (శ. ర.).

టిట్టిభము సం. వి. అ. పుం.–టిటి యని కూయునది–

లకుముకిపిట్ట.

సీ. ... టిట్టిభము లకుముకి యనఁ బరఁగు...ఆం. భా. 3. 97.

(దీనికి తెనుఁగున 'తీతువు' అను నర్థమున కొన్ని పట్ల ప్రయోగము కనఁబడుచున్నది).

ఉ. టిట్టిభదంపతుల్ ...వసించి యున్నచో ...

వ. అనినం బ్రియాంగనాలాపంబులు హాస్యంబు సేయుచు నాతీతు విట్లనియె. నా. పంచ. 1. 419., 423.

టిప్పణము సం. వి. అ. పుం. టిప్పణి.

టిప్పణి సం. వి. ఈ. స్త్రీ. టీక.

టిఱ్ఱి వి. 1. మోసెడు జంతువు (శ. ర.). 2. ఎడమ వైపునకు మరలుటకై వలపలియెద్దును తోలునప్పు డుపయోగించు మాట.

టీ

టీక వి. మల్లయుద్ధమునందలి పదునాల్గుశస్త్రముల విసరులలో నొకటి.

వ. ... దధ యుద్దడ అంత్రటీక టీక మొదలగు పదు నాలుగు విసరులును...ప్రబంధ. 78.

టీక సం. వి. ఆ. స్త్రీ. వ్యాఖ్య.

టీకము వి. ఒరగల్లు.

మ. ప్రతిసూర్యుం డను కమ్మటంబు మఘవద్బాణాస మన్గాఱు రో,హిత మన్పేరిటి యూఁదుఁ గ్రోవి చపలోపేతాంతరాంభోదసం, తతి యన్మచ్చు లసంచి కావి రను నిద్దాటీకము న్గన్పడన్, జత సొన్నారి బెడంగున న్దనరె వర్షావేళ విన్నంగడిన్. చంద్రా. 4. 17.

టీకా వి. 1. ఒకదినుసుపతకము. 2. స్ఫోటకము పొడిపించుట (శ. ర.).

టీకు వి. నడచుటయందలి నిక్కు (శ. ర.). విలాసము.

సీ. ... తెక్కు తెక్కరి మెమ్మె టెక్కు టీకు, హొరఁగు చెన్నె పొఱ పొయ్యారము బులుపు హొయ లనఁగ విలాస మొప్పుచుండు. ఆం. భా. 1. 139. (వ్రాఁతప్రతి. పా.).

టీపు వి. మంచి నడవడికకు పూఁటఁగా గట్టినధనము (శ. ర.).

టీవి - ఠీవి. వి. విలాసము.

కం. ఈ టీవికి నీనేర్మికి, మేటితనంబునకుఁ జాల మేలిగొనంబే, నాటుకొనియున్న నీతఁడు, సేటెన్నఁడు లేనిసిరులఁ జెన్నారుఁ గదా. అచ్చ. రా. సుం. 13.

టు

టు ప్ర. కొన్ని ధాతువులకు వచ్చు కృత్ప్రత్యయము. (ఇది పరమగునపుడు ధాతువునందలి మొదటి యచ్చునకు దీర్ఘమును మొదటియక్షరముగాక మిగిలిన యక్షరములకు లోపమును కలుగును).

ఉదా. పడు-పాటు. అడుచు-ఆటు. పొడుచు-పోటు.

టుంటుక సం. వి. ఆ. స్త్రీ. పాఠ, చిఱుబొద్ది (వృ. వి.).

టుంటుకము సం. విశ. (అ. ఆ. అ.) 1. అల్పము. 2. క్రూరము. వి. అ. పుం. 1 —టుంటు అని అవ్యక్తముగా కూయునది—పక్షిభేదము (కల్ప.). 2. శోణకము, దుండిగము (వృ. వి.). 3. నల్లచండ్ర (వృ. వి.).

టునాక సం. వి. ఆ. స్త్రీ. తాలమూలి, నేలతాడు (వృ. వి.).

టూ

టూకి వి. సంగ్రహము (శ. ర., చి. ని.).

జ : టూకించు.

టూకించు స. క్రి. (√ టూకి.) సంగ్రహించు (శ. ర. చి. ని.).

టె

టెంక వి. మామిడికాయలోను తాటికాయలోను నుండెడివిత్తు.

ఉదా: మామిడిటెంక, తాటిటెంక.

జ : టెంకాయ, టెంకాయచెట్టు, టెంకాయపాలు.

టెంకణ(న)ము వి. నమస్కృతి.

గీ. నతియు జోహారు మ్రొక్కు దండంబు టెంకణంబు చేమోడ్పు... కార్తిక. 2. 20 పా.

వ. ... గోవర్ధనమందలి గోపవేషునకుఁ డెంకనాలు భక్తలోచన మందలి భవఘ్న స్వామికిఁ గాడిలు... ప్రబంధ. 880.

గీ. టెంకణాలు గొబ్బిళ్లు...నమస్కృతిభేదముల్... ఆంధ్రపదాకరము. గుణ. 24.

టెంకాయ – తెంకాయ వి. (టెంక+కాయ. శ. ర-త. తెంకంకాయ్.) నారికేళము.

ఆ. ... కుక్కకుఁ డెంకాయ, దక్కదనిన పలుకు నిక్క మయ్యె. దశకు. 6. 86.

గీ. పసపుఁబూసిన టెంకాయ పాణిఁ బూని, వామనుఁడు వచ్చె...దశా. 5. 81.

టెంకాయచెట్టు వి. (టెంకాయ+చెట్టు) నారికేళము (వృ. వి.). ఆం. భా. ష. 78.

టెంకాయపాలు వి. (టెంకాయ+పాలు.) నారికేళోదకము.

సీ. మీఁగడ పెరుఁగు మామిడిపండ్ల రఁటిపండ్లు కండచక్కెరలు టెంకాయపాలు. సానందో. 1. 18 పా.

2. కొబ్బరకాయలోని గుజ్జు నలఁగఁగొట్టి తీసిన రసము, కొబ్బరపాలు (వా.).

టెంకి – తెంకి వి. 1. స్థానము, ఉనికిపట్టు.

సీ. ... టెంకి నిట్ట యనఁగ. గీ. స్థానమగు...ఆం. భా. 2. 13.

(జరయనుదేవత) ఆ. అరుగుదెంచి యచటఁ దిరిగెడు నొక వేఁట,కానిఁ గాంచి వాఁడు కమలనాభు, నొడలుచూచి టెంకి నున్నయేణంబను,నట్లు నేసి మాయ యావహించె. భార. మౌ. 82.

సీ. పరమ వైరాగ్యభాసురులు సేరెడుటెంకి యసమానశుద్ధసత్త్వైకమయము. పరమ. 1. 21.

2. గృహము.

కం. దూలాలు టెంకి నుండిన, వాలాయము చేటు వచ్చు....వేమన. 3. 247.

కం. ... అ, య్యువిదకును విభూతి యీ ప్రయోజనమునకై, యవుఁగాక టెంకి కేఁగమ...హర. 2. 64.

3. జలాశయము.

ద్వి... టెంకులింకి పోఁజేసి. ద్వి. హరిశ్చ. పూ. 1657 పం.

వ. ... వాకట్టు విడిచినప్పుడు దప్పికై పాటిసెలయేటి టెంకులన్ బాణమ్ములు ఱొమ్ము కెలంకులం గాఁడన్...మనుచ. 4. 37.

4. తాటియాకులకు బెజ్జము వేసెడి సాధనము (శ. ర.).

జ : టెంకిపట్టు, టెంకివెట్టుకొను.

టెంకిపట్టు – తెంకిపట్టు వి. (టెంకి+పట్టు.) ఉనికిపట్టు, స్థానము.

సీ. సుకృతిగమ్యము విరించికులాంగనా పాణిపంకజాతవరంబు టెంకిపట్టు. ముకుంద. 2. 20.

ద్వి. పట్టభద్రునిగతి భాసిల్లుకడలి, పట్టిఱేనికిఁ డెంకి పట్టైనదాని. అ. మ. క. 1. 11 పా. 252 పం.

టెంకియ(తె) వి. మాదిగవాఁడు బెజ్జము వేసెడు సూది (శ. ర.).

టెంకివెట్టుకొను అ. క్రి. (టెంకి+పెట్టు+కొను. స్వార్థమున.) నివసించు, ఉండు.

వ. ... వేంకటాచలంబువంకం డెంకివెట్టుకొని... కాశ. 3. 46.

టెక్కి వి. ఒక విధమగు కుళ్లాయ.

చం. ... గొదఁగట్టు కసెచేరుల టెక్కియు దోఁపు నొల్చిపోన్. ఆము. 6. 81.

సీ. .... టెక్కియును నిత్తళి శంఖచక్ర కుండలము లమర. ఆము. 6. 6.

గీ....కుల్లా కుళాయ, యనఁగఁ దద్భేదము తపార మనఁగఁ డెక్కి, యనఁగ...ఆం. భా. 2. 155.

టెక్కు¹ వి. 1. యౌవన సౌందర్యాదులవలనఁ గలిగిన గర్వము.

ఉ. ... టెక్కులుం, డక్కులె గాని యమ్మనివ ధమ్మననేరఁడు...శుక. 2. 437.

ఉ. ... శాత్రవుల్, మొక్కల మేఁది మ్రక్కి యని మ్రొక్కుడు మ్రొక్కక నిక్కుచున్న మీ, టెక్కులు చక్కఁబెట్టు విఘటించి చళుక్య నరేంద్రుఁడు.... కావ్యా. 6. 16.

2. విలాసము; అందము, చక్కఁదనము.

ద్వి. టెక్కొనగూడ వడ్డించి సంప్రీతి. బస. పు. 5. 589 పం.

సీ. ... తెక్కర మెమ్మె టెక్కు టీకు...బులుపు హొయ లనఁగ విలాస మొప్పుచుండు. ఆం. భా. 1. 139.

ఉ. కమ్మనిజాళువా నొరయఁ గల్గిన చెక్కుల టెక్కువాఁడు...విజ. వి. 1. 70.

చం. చలిమల మున్ను మేరుతనుజాత యనందగు మేనిటెక్కు చన్నులవలినిక్కునుం గల మనోరమఁ జేకొని కాంచె... చం. రా. 3. 3.

3. విధము.

వ. ... మావి కఱచునక్క టెక్కునఁ బిడుగు మొత్తినజనుని చందంబున...చంద్ర. వి. 2. 56.

వ. .... తములపాకుఁ దీఁగెయల్లికలమీఁద మించి వెల్లితలచుట్టుఁగట్టడలు నెట్టుకొలువుతోలుంబట్టల పొదుగుళ్ళపైఁ గ్రొమ్మడుఁగు నెటిబిరుసుచుంగుల నిక్కు టెక్కును...కళా. 6. 224.

జ. టెక్కులకత్తె, టెక్కులాఁడి, టెక్కులాఁడు.

టెక్కు² – టెక్కెము.

సీ. వలరాజు టెక్కుల గెలుచు నేత్రములు నా వలరాజు టెక్కులు గలమొగంబు. చంద్రా. 5. 125. (చి. ని. పా. టెక్కెల. ముద్రి.).

టెక్కు³ మల్లవిద్యా సంబంధమగు షోడశోపవీతములలో నొకటి.

వ. ... ఏకసర, పైసర శృంగిపటలము ఝంపు టెక్కు కరలాఘవంబులు...హంస. 1. 206., ప్రబంధ. 78.

టెక్కులకత్తె వి. (√ టెక్కు¹) టెక్కులు గల స్త్రీ. విలాసవతి.

ఉ. ... మేల్, టెక్కులకత్తె నంచు దివి శివి మతింపఁగ నుండునాకయో, మక్కువ వీని కౌఁగిఁటను మత్తిలి యుండినఁ గాక చెల్లునే. ఉ. హరిశ్చ. 4. 117.

టెక్కులాఁడి – టెక్కులకత్తె (టెక్కు¹లు + ఆఁడి.).

గీ. మాయవుండెక్కులాఁడియై డాయు నపుడు, కువల. 2. 79.

టెక్కులాఁడు విశే. (టెక్కు¹లు + ఆఁడు) టెక్కులు గలవాఁడు (శ. ర.)

టెక్కువ – టెక్కు¹.

(విలాసము.)

గీ. అఖిల కళలందుఁ దోడు నీడగుచు మెలఁగు, నధిపునకుఁ బాలమున్నీటి యాఁడుబిడ్డ, యరిది మక్కువ టెక్కువ నవిరతంబు, నురముడింపక యతఁడు దన్నుపచరింప. కళా. 8. 234.

వ. .... జక్కవలకుం దోడు మక్కువటెక్కువలం దగిలి పిగిలిన మనంబున ... వియుక్తశాతోదరీ సముదయంబును...బహు. 3. 60.

టెక్కెపుగాము వి. (టెక్కెము + గాము) కేతు గ్రహము (శ. ర.).

టెక్కె(క్కియ)ము – టెక్కియము, టెక్కు², టెక్యము వి. (క. టెక్కె. త. ఇడక్కియమ్.) జెండా, ధ్వజము.

ఉ. ఎత్తిరి టెక్కియంబులును నెల్లులు నంబరవీథి దీటుకో, నొత్తిరి శంఖకాహళములు ... కాశీ. 6. 145.

ఉ. ... గండుమీన్, టెక్కియపుంగుడారమున నిల్చెఁ బథిశ్రమముల్ దొలంగఁగన్. వాల్మీ. 3. 97.

సీ. డాలు టెక్కెంబు సిడమ్ము పడగ యనఁ గేతు నామంబులు గేరుచుండు. ఆం. భా. 2. 221.

జ. టెక్కెపుగాము.

టెక్యము – టెక్కియము వి. ధ్వజము, జెండా.

సీ. .... ధ్వజంబుపేళ్లు, టెక్యముటెక్కెము టెక్కియము సిడంబు పడగ డాలనఁ జెల్లు ... సాం. ని. స్థా. 62.

టే

టేంకణము సం. వి. అ. పుం. ఒకానొక దేశము.

టేఁకి వి. మత్స్యవిశేషము (శ. ర.).

టేఁకు వి. తేఁకు. క్రకచపత్రము (వృ. వి.).

గీ. టేఁకుకంబాలు పగడంపు మేకులు...సత్యభామాసాంత్వనము. 3. 3.

సీ. ... తడ గూబతడ టేఁకు...హంస. 4. 11.

చం. ... పొంగలి వెట్టి భుజించు నాతఁడిం, పొదవఁగఁ దేఁకునాకుల వనోర్విని మందలఁగాచు వేళలన్. శుక. 2. 546.

జ. టేఁకుదీవి.

టేఁకుదీవి వి. (టేఁకు-దీవి) శాకద్వీపము (శ.ర.).

టేరుఁడు సం. విణ. (అ. ఆ. అ.) మెల్లకంటివాఁడు.

టేవు వి. మండుటయం దగుధ్వని కనుకరణము
ఉ. టేవునమండి యన్నమిలిటెక్కెము కూలిన యప్డు సంగరం, బేవలనైనఁ గల్గునని యెన్... ఉ. హరి. 5. 29.

టొ

టొంకు వి (త. టొంకు.). వంకర.
కం. చిలుకల కోయిలపలుకుల, వెలయంగాఁ డొంకు గలదు ..కన్నియ, పలుకులతో సాటి యేమి పలుకుదుము శివా. వీర. 3. 67.

టొంప వి. గుదికఱ్ఱ.
ఉదా: దూడకు టొంప కట్టి వదలినారు.

టొప్పి-టోపి, తోపి. తొప్పి. వి. (తు. టొప్పి)
ఆ. హరిగదావిహార మల్లంతఁ దోఁచిన, వరము మిమ్ముఁ గావ వలఁతి యగునె, వెఱ్ఱివార పిడుగు వ్రేసినఁ దలటొప్పి, యాఁగునే వివేకమైన వలదె. ఉ. హరి. 4. 166.

టో

టోకు వి. ఘర్షణము, ఆస్ఫాలనము, మల్లురు భుజముతో భుజము తాఁకించుకొనుట (ఇదిపడు, ఇచ్చు అనువానితో అనుప్రయుక్తమై ప్రయోగములందు కనఁబడు చున్నది.).
సీ. ఘర్షణ నికటముల్ కనుపట్టుఁ డోకునా... ఆం. భా. 3. 45.
మ. ... తేగాడ్పుసా, దనజోదు ల్దగసాము సేయుటకుఁ గాంతా కంటె టో కియ్యఁగన్. చంద్రా. 4. 211. (టోకియ్యఁగన్—తాఁకఁగా.).
మ. ... బంగారుగా, జులు టో కియ్యఁగ నూర్పులెచ్చ...తల యంటె న్గనుదోయి సొక్క నొక కాంతామౌళి మంగాంబకున్. ప్రబంధ. 570.
సీ. కోవెలతముకుపై కొడుపులగతిఁ బొట్టఁడోకిచ్చు వ్రేల్చండ్లు బోఁకినోరు. ప్రబంధ. 622.
సీ. బలుగోత మయిరశింపఁగ నురంబులఁ డోకు పడితాళములు సేయు తొడలకండె, ప్రబంధ. 82. (టోకుపడి—తాఁకుడు నంది).
విణ. చిల్లరకానిది, మొత్తమైనది (బ్రౌ.) 2. సమీపమైనది. ఆం భా. 3. 45.

టోటము సం. విణ. (అ. ఈ. అ.). 1 అల్పము. 2. హీనము (వాచ.).

టోపి-టొప్పి, తొప్పి. వి. కుళ్లాయి, పట్టు లోనగు వానితో నేర్పఱచిన కిరీటము (శ. ర.).
చం. జిలుఁగుమృణాళ తంతుకృత చేలముతోఁ జిగురాకుటోపితో. రా. వి. 4.77.
గీ. ప్రబలు వస్త్రముకుటము కుల్లా కుళాయి, యనఁగఁ దద్భేదము తపార మనఁగఁ డెక్కి, యనఁగఁ జౌ తనఁ డోపి నా నలరు నభవ. ఆం. భా. 2. 155.

ఠ

ఠ ఒకానొక యక్షుము.

ఠ సం.వి. అ. పుం. 1. మండలము. 2. చంద్రబింబము. 3. శూన్యము. 4. శివుఁడు (విల్యమ్సు. దీనికి తెనుఁగున వ్యస్తప్రయోగము లేదు).

ఠంగుఠింగు వి. ఆయుధము మున్నగు కఠిన పదార్థములు ఒకదానితో నొకటి తాఁకునపుడు కలుగు ధ్వని కనుకరణము.
ఉత్సా. ... వాద్యఘోష భీషణంబుగా, నిబ్బరం పుటార్భటిన్ జనించె నంత నెల్లచో, డబ్బుడుబ్బు ఖంగు ఖంగు ఠంగుఠింగు మద్ధ్వనుల్. కళా. 8. 109.

ఠంఠం వి. నారియొక్క ధ్వని కనుకరణము.
కం. ... మరుఁడు కుసుమాస్త్రంబుల్, లుంఠించి గుణనినాదము, ఠంఠమ్మన బాల నేసె ఠవఠవ గదురన్. భాగ. 9. 615.

ఠక్కురము సం. వి. అ. పుం. దేవతా ప్రతిమ (వాచ.).

ఠక్కురుఁడు సం. వి. అ. పుం. 1. ఉపాధివిశేషము (సంజ్ఞావాచకములతుదిని చేర్చు నొకానొక గౌరవ నామము:- గోవింద ఠక్కురుఁడు మొ.)

2. దేవత, వేలుపు.

ఠమ్ఠు వి. పటహధ్వని కనుకరణము.

చం. ... తోలుజాము పూజకై, బలుపటహమ్ఠు ఠమ్ఠనుచు భర్గుని గేహమునందు మ్రోసినన్. శివరా. 4. 42.

ఠవఠవ వి. 1. శ్రమము, అలయిక.

కం. ... భువి నంతదవ్వు నేమును, ఠవఠవలేకరుగుదుము హుటాహుటి నడలన్. మనుచ. 1.76.

2. బాధ.

కం. ... మరుఁడు కుసుమాస్త్రంబుల్, లుంఠించి గుణనినాదము, ఠంఠమ్మన బాల నేసె ఠవఠవ గదుఁన్. భాగ. 9. 615.

3. దుఃఖము.

కం. ఠవఠవ పడనేటికి మది, శివగోచరనీకు నన్నుఁ జెం చొకఁడు శ్రుతి, వ్యవహారేతర మతమునఁ, దవిలి మహాభక్తిఁ గొలువ దయ పుట్టుటయున్. కాళ. 3.103. (ఠవఠవపడు–దుఃఖపడు అని భావము).

4. చింత, విచారము.

చం. ... జూద మాడి తె,త్తువో చని తెత్తువో యదియు దోసమొ పుణ్యమొ నాకు నేటి కా, ఠవఠవ నీవు దెచ్చినవి డాఁపక వండఁగఁబాడి నిచ్చలున్. వాల్మీ. 2. 109.

5. అసత్యము.

ఆ. ... ఠవఠవ, సట హుళిక్కి నా నసత్య మభవ. ఆం. భా. 1. 119.

ఠవణి వి. 1. ఒక స్వరస్థాయి.

ద్వి. భజవణి ఠవణియు భరణి ... ఆదిగా సొగయుతాయములు. బస. పు. 3. 338 పం.

2. నాట్యవిశేషము.

ద్వి. ఢిల్లాయి తూఖణి రేవణి ఝుంకి డాలంబు ఠవణి సౌష్ఠవము విభ్రమము. పండితా. పర్వ. 378 పా. 5. పం.

ఠవణించు. స. క్రి. (√ఠవణిల్లు) 1. రచించు, కూర్చు.

కం. ఠవణింతు నొక్క శ్రీ భాగవత చరిత్రంబుఁ బరమ కళ్యాణ సముద్భవ భవనంబు...పాండు. 1. 18.

ద్వి. ... శ్రీపతిఁ బొగడు, స్తవములై శ్రుతిగర్భితంబులై యేను, ఠవణించు నీ ద్రావిడ ప్రబంధములు. ద్వి. పరమ. 3. 175 పా.

2. కలిగించు; కావించు, చేయు.

ఉ. నాకనదీ ప్రదీప్తపులినంబుల నిచ్చలు నిల్చి సన్మునుల్, సైకతలింగపూజనము సల్పుతటిన్ ఠవణించుఁ దత్పతా, కాకలకింకిణీరవము ఘంటలు మ్రోఁగుట...పాండు. 1. 108.

సీ. ఠవణించు శింజినీటంకార రవములు భటసింహనాదంబుఁ బరిఢవింప. భాగ. 6. 369.

ఉ. .... విశ్వనాథుఁ గరుణోదధిఁ గమ్మని పూవుగుత్తులం, బత్తిరిఁ బూజసేసి నుతిపాఠములన్ ఠవణించు వారికిన్, దొత్తులువోలె దక్కుదురు దొప్పలు దొరలు ముక్తిభామినుల్. కాశీ. 2. 49.

3. ప్రవర్తిల్లఁ జేయు.

సీ. ... పరాశర సుతుండు, చతురవర్ణాశ్రమాచార ధర్మంబులు ఠవణింప లోకవిడంబనంబు,లగు గ్రామ్యకథలు పెక్కర్థిఁ గల్పించుచు ... భాగ. 3. 189.

4. ఎదుర్కొను, మార్కొను.

సీ. రుచిరనిజాధరారుణ్య విశేషంబు ఠవణించు క్రముకఖండములతోడ. గీ....కాంతలు చనుచుండ రగ్రభూమి. సుద. 5. 148.

ఉ. నేరెడుపండుచాయ ఠవణించెడు మేనఁ బదాఱువన్నె బంగా రొఱఁబట్టుపట్టు...శ్రీరం. 1. 167. (ఇట ఔపమ్యవాచకము).

ఠవణిల్లు అ. క్రి. 1. ఉండు; ప్రవర్తిల్లు.

సీ. ఎవ్వఁడు ఠవణిల్లు నెల్లజీవులయందుఁ బూసలలో నున్నబొందువోలె. కాశీ. 5. 96.

సీ. ఠవణిల్లు నెచటఁ గాష్ఠజ్యోతివిద్యోతితారణ్యనివహమై యహరహంబు. వాల్మీ 2. 57.

సీ ఒకదీవి ఠవణిల్లు నొకఋతుప్రారంభ మొకదీవి నిగురొత్తునొండు ఋతువు. కాశీ. 1. 129.

2. ఉచిత మగు, తగు.

కం. సుమహితతత్త్వజ్ఞానార్థము విద్వజ్జనగణంబు దవిలి నమస్కారము లోలిఁ జేయు పదపీఠముగల నినుఁ బొగడ వశమె ఠవణిల్లంగన్.

భాగ. 3.855.

3. ఒప్పు.

సీ. ఠవణిల్లెఁ గొఱలె నడరెను బరిఢవిల్లె ...అలరె నవంగ నొప్పునన్మాటగాఁ జెప్పఁబడును. ఆం. భా. 3. 83.

సీ. ... ధాత్రీసుం త్రాణదక్షుఁ డగుచు. గీ. నవని ఠవణిల్లె ... చిఱుమామిళ్ల పెద్దశౌరి. కృ. శకుం. పీఠి. 13 ('ఠవణించె' అపముద్రి.).

జ. ఠవణించు.

ఠవర విశే. 1. నేర్పరి, జాణ; సమర్థుఁడు.

కం. కొమ్మపయి పక్షపాతము, నెమ్మెయి నెఱుపుదు విదేల యేఁచెద వకటా, కమ్మఁగ నవాతు చక్కెర, క్రమ్మఁగ మాటాడుఠవర కలకంఠ వరా. విజ. వి. 3. 56.

వ. అనిన వేల్పుఁ దపసికి వేయికన్నుల ఠవర యిట్లనియె. భాగ. 7. 228.

సీ. ... ఠవ ఠన దంట నా జాణ నాఁ దగు సమర్థుఁడు ... ఆం. భా. 3. 3.

గీ. ఇలపయిఁ గలపలుగాకులెల్లఁ గూడి, ప్రోదిసేయంగఁ బెరిఁగిన పులుఁగుఠవర, లీ పికంబులు చాలతే విప్పనులకు. తపతీ, 2. 78. (ఇట వ్యతిరేకలక్షణచే పనికిమాలినదని అర్థము).

జ. ఠవరతనము.

ఠవరతనము. వి. (√ఠవర.). నైపుణ్యము, నేర్పు.

గీ, ఠవరతనమున నెచ్చోట సవతు లేక, యెల్లజగములఁదానయైయుల్లసిల్లె. పె. శకుం. 1. 43.

ఠవళి–ఠవళీ. వి. 1. అసత్యము, కల్ల.

ఆ. ... కల్ల ... ఠవళి తవళి .... హుళిక్కి నా నసత్య మభవ. ఆం. భా. 1. 119.

2. మోసము, కపటము

కం. బంతిమొగంబుల ఠక్కునుఁ, డెంతయు వైశంబ ఠవళి యేసుపడంగన్. అచ్చ. రా. అర. 52.

గీ. టక్కు ... ఠవళి వగలు, గట్టిపెట్టింక కలది కలట్టె తెలుపు. సారంగ. 3. 265.

విశే. కల్లయైనది, అసత్యమైనది.

మ. ... భా, షణమాకల్ల విచారమాఠవళి వంశాచారమానాస్తి ... హంస. 5. 111.

జ. ఠవళికాఁడు.

ఠవళికాఁడు విశే. (ఠవళి+కాఁడు.) మోసకాఁడు; ధూర్తుఁడు.

సీ. టకటం కనంగను ఠవళికాఁ డనఁగ...గీ. టంకనంగను మాయావి పొంకమగును. ఆం. భా. 2. 286.

ఆ. ఓరి ఠవళికాఁడ యోడక మిగుల నా, కెగ్గు సేసి తింకనెందుఁ దూఱఁ, గలవు ... అచ్చ. రా. యు. 250.

సీ. ... టక్కరి చిలుమువాల్ఠవళికాఁడు. గీ ...ధూర్తుండు వేంకటేశ. వేంక. మాన. 28.

ఠవళీ–ఠవళి.

విశే. (మోసము చేయునది).

మ ... టాటా ల్గుణింపంగ నీ, ఠవళీవిద్యలుచూప నోర్చునది వీటన్ లేదు మాటోంట్లతో. నవు గాము ల్గననట్టితుల్లకము నా కాపోశన ప్రాయమే. ప్రబంధ. 748.

ఠవిణ–డవిణ వి. డంకా.

సీ. గ్రహరాజు రథముముంగల జయాంకంబుగా డాకొల్పు వజ్రంపుఠవిణ యనఁగ. భాను. 3. 83. (శ.ర.పా.).

ఠా

ఠాణ–ఠాణము (తు. ఠాణ.) పోరునపుడు మల్లులు నిలుచుట కేర్పఱచినచోటు.

వ. ... ఇట్లిద్దఱు నుద్దవిడి నున్నతవిషమంబులగు ఠాణ లిడి కరి కరియును హరి హరియును గిరి గిరియునుం దాఁకువీఁకం దలపడి .... భాగ. 10 పూ. 1345.

ఠాణము – ఠాణ, ఠాణా. వి. (సం. స్థానమ్. ప్రా. ఠాణమ్. త. తానమ్. తు. ఠాణ. హిం. ఠాణా.). స్థానము, నివాస స్థానము.

చం....ప్రోడతనంబుల ఠాణముల్ పురిం. బొదలెడి భూసురోత్తముల భూరి పవిత్ర శరీర వల్లరుల్. పాండు. 1. 108.

చం. సమరము సేయువా రెవరు సద్దును జప్పుడు

లేక యూరకే,యమరపురంబు కట్టుకొని యందులఠాణము వైచిపోయె ... పార్వ. 2. 82.

2. కావలి స్థానము.

కం. గడిదుర్గంబుల కోటల. నిడుఠాణపుదొరలకెల్ల నెప్పుడుఁ జెల్లే, పుడమియె మన్నెవజీర్లకు, నడచు ముఖాసాలు ... ఉ. హరిశ్చ. 1. 96.

ఠాణా-ఠాణము. వి. కావలిస్థలము,అధికారులుండు చోటు.

మ. ... సైన్యముమీఁదఁ దాఁగసిలుచున్ ఠాణాలు ఠాయించుచున్. రంగా. 3. 278.

ఠాయము-ఠాయి. వి. (సంగీ.) స్వరస్థాయి.

గీ. సారెమొరయించి తగునలంకార సరణిఁ,గొన్నిగీత ప్రబంధము ల్గులుకుఁదేనె, లొలుకఁబలికించి ఠాయంబు లొదవఁ దాన, మానములు రాగముల రక్తిగానుపింప. సమీర. 6. 200.

చం. ...ప్రమద యొకర్తు మాధవుఁడు పాడ విపంచి ధరించి కేల సంభ్రమమునఁ దంత్రిమీటుచుఁ దిరంబుగ ఠాయము సేసి యొక్కరాగము దగనాలపించి ... భాగ. 10 పూ. 1091.

(ఠాయము సేయు – స్థాయినికలిగించు.).

ఠాయి – ఠాయము. వి. (సం. స్థాయి. క. ఠాయి).

శా. ఠాయిం బద్మభవాపదానముల పాటల్తేటలుప్పొంగ ... గానముం జేయుభా, షాయోషామణి తత్కృతీశ్వరునకున్ సంధించు వాగ్వైఖరుల్. విప్ర. 1. 6.

చం ...ఠాయి యద్దిర స్ఫురితంబు లమ్మ యని తేనియలొల్కెడిజిల్గుఁ బాటలోఁ, దరుణి విపంచి మీటె — ఉ. రా. 6. 185.

గీ. ఠాయిగా నేను గానంబు చేయువేళ. సమీర. 8. 242. (ఠాయిగా – స్వరస్థాయి కలుగునట్లుగా).

జ. ఠాయించు.

ఠాయించు స. క్రి. (√ఠాయి) స్థిరపఱుచు, నెలకొలుపు.

మ ... ఠాణాలు ఠాయించుచున్. రంగా. 3. 278.

ఠారము. .సం. వి. అ. పుం. క్షోదహిమము, నురుఁగుమంచు (విల్యమ్సు.).

ఠాలిని సం. వి. ఈ. స్త్రీ. మొలనూలు, వడికట్టు. (ఆ.ని.).

ఠావు – **తావు** (క. తు. ఠావు) వి. 1. స్థానము, చోటు.

సీ. హరిద్రదరుచిసమానాకృతు లగుఠావులు ... మెఱయ. భార. విరా. 4. 50.

ఉ .... వాఁడు నే,ఠావున నున్నవాఁడొ ప్రకటంబుగ మా కెఱిఁగింపుఁ డంచు .... భా. రా. యు. 1841.

ద్వి. కమ్మఁదావులఠావు కళలకు నెలవు. ద్వి. నల. 1.579. పం.

2. నివాసస్థానము, ఉండుచోటు.

ఉ. .... ప్రయాగము హేమకూటమున్, ఠా వగు రంగధామము ననంగల ఠావులు మూఁడునంటి .... భోజరా. 1. 148.

శా. లా వొక్కింతయు లేదు ధైర్యము విలోలంబయ్యెఁ బ్రాణంబులున్, ఠావు ల్దప్పెను మూర్ఛ వచ్చె ... భాగ. 8. 90.

సీ. ఠా వన ఠా వనఁ దానకం బనఁగను ... గీ. స్థాన మగు ... ఆం. భా. 2. 18.

విశ. మేలు, శ్రేష్ఠము.

సీ. మక్కళించినఠావు మంజిష్ఠ పెందెర లుంగరంబులఁ బట్టి యెత్తువారు. నైష. 6 108.

ఉ ... ప్రియంబు ప్రయాగము హేమకూటమున్ ఠా వగుఁరంగధామము ననంగల ఠావులు మూఁడును ... భోజరా. 1. 148.

జ. ఠావుకొను.

ఠావుకొను అ. క్రి. (ఠావు-కొను) నెలకొను, నిలుచు: ఉండు.

కం. పావనిముందఱ మశకము, రావణుఁడన నెంత పట్టి రాఁచఁగ లేఁడే, దేవునికీర్తి జగత్త్రయి, ఠావుకొనఁగ నూరకుండుటయ కాక యనిన. సమీర. 4. 34.

వ. ... కప్పురంపుటనంటి గుప్పు మనఁగప్పుతావులకుఁ దావలం బగుతావుల ఠావుకొను గుజ్జులేమావులపజ్జల ... ఉ. రా. 6. 24.

ఠి

ఠింగణ — ఠింగణా.

గీ. .... కుఱుచ ఠింగణ గిడ్డ గిఱిక గుజ్జు, పొట్టియన వామనాఖ్య లౌ ... సాం. ని. మాన. 5. (టింగణ. ముద్రి.).

ఠింగణా — ఠింగణ. వి. 1. పొట్టివాడు.

సీ. ... ఠింగణా యనఁగను వామనాఖ్య దనరు. ఆం. భా. 2. 123 (టింగణా. ముద్రి.) ప్రబంధ. 137.

2. పిన్నవాఁడు, చిన్నవాఁడు.

గీ. సంగతియొ యోయి యిసుమంతఠింగణావు, తత్త్వనిర్ణయవాదంబు తరమె నీకు, అము. 4. 60.

ఠీ

ఠీవి — టీవి. వి. 1. వైభవము.

సీ. ఆకాశిసేతుమధ్యస్థపుణ్యస్థలుల్ సేవించె నే మంత్రి ఠీవి మెఱయ. దశా. 1. 51.

సీ. ఠీవియుఁ దేఱుఁ బాడియు మగంటిమిఁ దాల్మివడి గల్మి యుడివోనికడిఁది మేలు. అచ్చ. రా. యు. 581.

2. మహత్త్వము. గొప్పతనము.

గీ. మురువు ఠీవియు నామోదమును జవంబు,వడువునొప్పంగ గంగమ్మ నడువవమ్మ భీమ. 4. 175.

మ. ... గాధేయుఁ,డాలోకపా,వని ఠీవి న్నొడువం దొడంగెఁ దదనుధ్యానాయమా నాకృటిన్, చం. రా. 3. 2.

ఉ. ... వలిగబ్బిగుబ్బచన్,ఠీవిఁగానటించుకనటించుకవున్ గనిపింపఁ బల్కె రా,జీవదళాక్షి ... విజ. వి. 1. 89.

3. సొగసు, ఒయ్యారము.

సీ. మొదటి లత్తుకఠీవి చెదరిన కెమ్మోవి జాఱిన చెంగావిచీరనీవి. దశా. 8. 33.

4. పద్ధతి, రీతి, విధము.

కం. ...యిట్టినిగాఢపుసొంపుమదముఠీవులుచను నే. కళా. 3.264.

కం. నావుడు ధర్మజుఁ డక్కురు, భూవరునకు దొడ్డ కరుణ పొడమం బలికెన్, దేవవ్రతునకుఁ జెప్పిన, ఠీవిన్ వరువూన్కిరాజు డెప్పరముఁ దగన్. చిత్రభా. 6. 16.

కం. కడవెఁడు పెరుఁగుఁజిలికి బట్టెఁడునవనీతంబుఁ గాంచుఠీవిని నే నెక్కుడు వేదశాస్త్రములలోఁ, బడసితి నొకసారము ... దశా. 4. 155. (ఇట ఔపమ్యవాచకము.).

ఠే

ఠే. వి. మ్రోయుటయం దగుననుకరణము.

కం. మును గడియారంబునఁ గట్టినపెనుజేగంటరవము ఠేయను నెడఁగ్రక్కున భోజుండడుగెత్తినఁ,గనినిలునిలు మనుచు బొమ్మ కలకలఁ బలికెన్. ద్వా. 2.5.

ఠేవ వి. 1. ఒప్పిదము, సొబగు, శోభ.

మ. తనదుర్వారతరప్రతాపశిఖిచేతం బుట్టు వీ రాహితా, వనిరాట్పట్టణ భస్మపాళిగొనిఠేవన్ వన్నెగావించు నొర నిజశ్రీకర కీర్తిదర్పణము శ్రీరంగ క్షమా నాథనం, దనరత్నంబగు వేంకటాద్రి జయపద్మాదర్శనార్థంబనన్. రామా 1.74. (ఠేవన్ — చక్కఁగా).

కం. వనితామణి యాకృతిఠే, వ నితాంతముఁగన్న విన్నవాఁలవలనన్,ననవింటి విజయరమయా, నన వింటిమి .... సీమం. 3. 50.

వ. ... సొంటిసొబగు నావఠేవయు ... అల్లంబు మొల్లంబును ... కాశీ. 7. 185.

2. రీతి, విధము.

సీ. పరిఢవింతు ప్రబంధ పరమేశ్వరునిఠేవ సూక్తి వైచిత్రి నొక్కొక్కమాటు. కాశీ. 1. 18.

లయగ్రాహి ... మన్నగరి యొప్పు బలభిన్నగరి ఠేవన్. మనుచ. 5. 30.

3. చోటు, స్థానము.

చం. ఘనతర దివ్యబాణముల కందువశౌర్యము ఠేవ యైనయర్జునుఁడు భవద్విరోధిన్నృపసుం గరుణించెను ... చిత్రభా. 6. 142.

సీ. వేదవేదాంతాది విద్యలయందెల్ల గురిసేయఁ

దగుఠేవ గురునిసేవ. ఇందు. 1.172.

4. అశ్వశిక్షాభేదము.

సీ. వలనంబు పుట్టించి వంకంబు వలయించి డిల్లాయి ప్రకటించి ఠేవ చూపి. పి. శకుం. 1. 112.

ఠేవణి వి. అభినయ విశేషము.

ద్వి. డిల్లాయి తూకణి ఠేవణి జంకె ... పండితా. పర్వ. 378 పు.

ఠేవము వి. (సం. తేమః.). తడి, ఆర్ద్రత్వము.
లయగ్రాహి ... ప్రేవులును గండలును బ్రోవులయి పెన్మెదడుపై విరిసి రక్తస్రావమునఁ బెల్లయిన ఠేవమునఁ జూడఁగడు నేవమగుపట్ల మృతభావగతులయ్యెన్. భార. స్త్రీ. 2. 5. (ఠేవమున అని కరాలప్రతి. పా.).

గీ. చందనార్ద్రకుట్టిమములఁ జరణతలము, లొందుటకు నేవగించు నయ్యువిదలిపుడు, నెత్తురుల ఠేవ మెక్కిన నేలఁబొరలు,చున్నవారేమి సెప్పుదు నుడుకు పేర్మి. భార. స్త్రీ. 2. 50. (నెత్తురుల నేవ మెక్కిన అని కరాలప్రతి, ఠేవ మెక్కిన అని ప్రాఁతముద్రిత ప్రతి).

శ్లో. ప్రాసాదతలచారిణ్య శ్చరణై ర్భూషణాన్వితైః కాయేనాద్య స్పృశంతీమాం రుధిరార్ద్రాం వసుంధరాం. సం. భార. స్త్రీ. 18. 3.

ఠ

ఠోలా వి. తెగ, సమూహము (శ. ర.).

డ

డ ఉభ. ఒకానొకయక్షరము.

డ సం. వి. అ. పుం. 1. ధ్వని. 2. భయము. 3. ఈశ్వరుఁడు. 4. బడబాగ్ని. ఆ. స్త్రీ. డాకిని. (విల్యమ్సు. దీనికి తెనుఁగున వ్యస్తప్రయోగము లేదు.).

డం వి. డమ్మను వ్యక్తధ్వని కనుకరణము. (చూ. డమ్మను.).

డంక¹ విశే. (త. ఇడంగర్. విన్స్లో). దుష్టుఁడు.
ఆ. కొంకు లేనివెతలఁ గుందెడిముగుదల, డంకతనము మీఱ జంకులేక, బింకమునఁ గలంచె దింక నెన్నఁడు నీకు, వంక గల్గ దోటు జింకతాల్ప. నీలా, 3. 21.

డంక² — డక్క (చి.ని.).

డంకా — డక్క (శ. ర.).

డంగ (గా)రి సం. వి. ఈ. స్త్రీ. దీర్ఘకర్కటి, నిడివిదోస. (వృ. వి.). (విల్యమ్సు).

డంగు — దంగు. అ. క్రి. (బియ్యము మున్నగునవి) పొట్టుపోవునట్లు శుభ్రముగా నలఁగు. విశే. శుభ్రముగా నలఁగినది, దంపబడినది.

డంగుఁ బ్రాలు — తెల్లగా దంచినబియ్యము.
వ. ... బల్లి అవిసానినై వేద్యమునకు ది 1 ట్టికి నిత్య పడికొట్టరువు న దికుంచ్చమునం (దె)ల్లడంగ్గుంబ్రాలకు 8 ను. ... ద. శా. 4. 1114.
జ. డంచు, డంపకము.

డంగురము వి. చర్మవాద్యవిశేషము.
సీ. ... డంగుర మన రుంజ నా వీరాణ మనఁగను వీరణంబు. ఆం. భా. 1. 128.

డంచు — దంచు (√ డంగు) స. క్రి. (ధాన్యాదులు రోఁకటితో) నలఁగఁగొట్టు; చితుకఁగొట్టు.
వ. ... వడ్లుం బ్రాలును డంచ్చి యెంగ్గి డ్లెత్తి నీడ్లు దెచ్చు నాణ్డువా ణ్డ్రిద్దఱకుం బ్రాకు 3 జీవిత మాడ 1 చి 3 ... ద.శా. 4. 1015.
సీ. పిండిపిఁ చంబుకాఁ బృథివీధరంబులు డంచునే కాలదండమున నభవ. కాశీ. 7. 79.
ద్వి. పెంచి గుప్పించి నొప్పించి, డంచి యడంచి వాటముగ గాటముగ. అ. మ. క. 2. 67 పు. 14 పం.

డంపకము — దంపకము వి. (√డంచు) దంచుట; నలఁగఁగొట్టుట.
సీ. ... డంపకములకు వంటకములకును. గీ. భోజనములకుఁ దఱియైనప్రొద్దు గడపి. భార. శాం. 5. 393.

డంబకము — డంబు¹.

(మోసము).

ద్వి. ఒక చక్కఁ గంసనియుక్తదానవుఁడు, బకమురూపమున డంబకము సూపుచును. అ. మ. క. 1. 51 పు. 5 పం.

ద్వి. టక్కులు శేవలు డంబకంబులును; బొక్కలు నేర్పులు సూటిమాటలును. పండితా. పురా. 122 పు.

డంబము — డంబు¹ వి. 1. స్థితికి మించిన వేషము; స్థితికి మించిన భాషణము.

ఉదా : డంబాలరాయఁడు మొ.

2. ప్రతిష్ఠ (శ. ర.).

డంబరము సం. విశే. (అ. ఆ. అ.) సదృశము, సమానము.

శ్లో. అథ కోఽయ మింద్రమణిమేచకచ్ఛవిః, ధ్వనినైవ దత్తపులకం కరోతి మాం, నవనీల నీరధరధీరగర్జిత, క్షణబద్ధకుట్మల కదంబడంబరమ్, సం. ఉ. రా. 6. 17.

వి. అ. పుం. 1. సమూహము.

శ్లో. జృంభాజర్జర డింబడంబరఘన శ్రీమత్కదంబ ద్రుమాః. మాలతీ. 9. 16.

2. ఆడంబరము, డంబము, స్థితికిమించిన వేషాది.

3. విజృంభణము.

సీ. వాగ్డంబరమునఁ గైవారంబు చేసితి తగుదు వాచస్పతిత్వమున కీవు. కాశీ. 4. 255.

4. సాదృశ్యము, పోలిక.

శ్లో. ప్రథమ ప్రియావచనసం శ్రవస్ఫుర,త్పులకేన సంప్రతి మయావలంబ్యతే, ఘనరాజినూతన పయస్సముక్షణ, క్షణ బద్ధ కుట్మల కదంబ డంబరః. మాలతీ. 3. 7.

డంబు¹ — డంబకము, డంబము, డబ్బు¹. వి. (సం. దమ్భః, డంబరః. ప్రా. డంభో. క. డంబవు. త. ఇడంబం.) 1. కపటము, మోసము.

ద్వి. తనడంబు తప్పక ధనికులయిండ్ల, కనుపునఁ జని వారి కనురాగ మొదవ. ద్వి. హరిశ్చ. ఉ. 611 పం.

మ ... మో, మునకుం దైన్యముగొంత దెచ్చుకొని డంబుల్ సూపి యవ్విప్రు నో,య్యన డాయంజని యిట్లు వల్కెను రహస్యాలాప రూపంబునన్. విప్ర. 4. 76. (డంబుల్ సూపు — మోసముల నభినయించు. అని భావము.) ఆం. భా. 3. 44.

2. గర్వము.

మ. ప్రతివీర ప్రకరంబు డంబుమెయిఁ గప్పం బొప్పనం బీక యే,కత మాడం గలరే...ఉ. హరి. 4. 39.

సీ. జగడంబు గనునంబుముగ యంబుజగడంబు మేలంబులాడు నెమ్మేనితోడ. చంద్రికా. 1. 13.

3. ప్రతిష్ఠ, గౌరవము.

ద్వి. నరుఁడు డంబునకు జన్నము సేసెనేని, నరనాథ వైశసనమున దుఃఖించు. ద్వి. భాగ. 6 స్కం. (శ. ర.)

డంబు² — డబ్బు² వి. 1. శోభ, కాంతి.

ఆ. ... మేపూఁత, డంబుతోడ వచ్చెఁ దుంబురుండు. కళా. 2. 77.

సీ. డంబారు నెమ్మిపించెంబు లెచ్చుటఁ గన్న వనబోఁడి నీదువేవలిదొ తలఁచి. నీలా. 3. 106.

సీ. ... డఁబునాఁగను గాంతి డంబమునగు. ఆం. భా. 3. 44.

2. విధము, రీతి.

గీ. అఖిలజనములు దాతలై యలరఁగలరు, సత్యలోకంబు డంబున జగము దనరు. ధర్మ. 1. 285.

సీ. తనదివ్యమకుటంబు దనడంబున ననంతమణి సంతతిద్యోతమహిమఁ గాంచ. ఉ రా. 1. 184.

విశే. 1. అధికము, పెల్లు.

ఉ. ... తెమ్మెరల్, డాయఁగ వేఁడివెన్నెలలు డంబుగఁ గాయఁగఁ దావితూపులం, గాయజుఁ డేయఁగా ... భా. రా. అర. 2. 431.

గీ, అట నభంబున డంబయ్యె నంబుదంబు. శృ. శకుం. 1. 36.

2. అందమైనది, శోభావంతము, సుందరము.

సీ. కమనీయ ముఖచంద్రుఁ గబళించు చిల్వనా డంలైన బవిరిగడ్డము చెలంగ. శుక. 2. 358.

డంభము సం — దంభము. (సంస్కృతమున దంభధాతువే గాని డంభధాతువులేదు. నిఘంటువులలోఁగూడ ఈపదము కానరాదు. ఈ క్రిందిప్రయోగములలో కొందఱాంధ్రకవులు మాత్రము వాడియున్నారు).

శా. డంభాచారము లుజ్జగించి రిపు గాఢక్రీడ నిర్జించి లో, శుంభద్విద్యలఁ జేర్చి .... కావ్యా.

2. 132.

ఉ. డంభమయాన్యదర్శనవిడంభనుఁ డష్టమదాపహారి యా, శుంభదుదారకీర్తి ... వృషాధిప శతకము. 84.

సీ. డంభ మిచ్చుటను గూడదు కృష్ణ నీ వేఁగి దంభంబు మిత్రవిందకడఁ జేయు. అప్ప 2. 147.

డక్క – డంక², డంకా, డక్కి. వి. (సం. ఢక్కా. హిం. డంకా.) వాద్యవిశేషము, ఢక్క.

సీ. డక్క డక్కి యనంగ ఢక్క విరాజిల్లు .... ఆం. భా. 1. 127.

వ. ... కరంబులఁ దంబుఱలు వీణెలు డక్కలు బిల్లనఁగ్రోవులు ... తాళంబులు మొదలగు జంత్రంబులు గొని ... ఉ. రా. 5. 248; విజ. వి. 1. 86.

డక్కఁగొను స. క్రి. (డక్కన్ + కొను) లోఁబఱచుకొను, వశము చేసికొను

ఉ. ... ఏలనిబంటుగా మరున్, డక్కఁగొనంగ రాదె యకటా నను వీఁడు పరిగ్రహించినన్. మనుచ. 2. 35.

ఉ. ... ఇక్కటి యొక్కటి చాలదే మరుం, డక్కఁగొనన్ రతిం గెలిచి డక్కఁగొన న్నవమోహనాంగికిన్. విజ. వి. 1. 86.

డక్కారి సం. వి. ఈ. స్త్రీ. కండోలవీణ. మాలవీణె (విల్యమ్సు.).

డక్కి (క్కి) – డక్క వి 1 చర్మవాద్యవిశేషము, డక్క.

వ. ... ఆనగరంబు దెసనుండి దిమ్ము రేఁగినయట్లు తూఁగొమ్ములునుఁ బువ్వనఁగ్రోవులునుం దప్పెటలునుడక్కులును ... దిక్కులు చెవుడుపఱుచుచు మ్రోయన్ ... ద్వా. 11. 26.

వ. ... భేరి గౌరు గుమ్మెట తమ్మటంబు డుబు డక్క డక్కి ... లోనగు నసంఖ్యాతవాదిత్రత్రితయపరంపరలు ... ఆము. 4. 85.

కం. సంగీతపు మేళపుజత, సంగతితాళములు నాగసరములు డక్కిల్. ప్రబంధ. 93, 605., ఆం. భా. 1. 127.

2. డమరువు, డమరుగము (శ.ర., బ్రౌ.).

డక్కించుకొను స. క్రి. (√డక్కు) నిలుపుకొను, నశింపకుండ రక్షించుకొను.

కం. ... ఈ, రక్కసివంగడ మంతయు, డక్కించుకొనంగఁ జూడుట క్కుడిగి యుఁకన్. అచ్చ. రా. సుం. 146.

డక్కు – దక్కు. అ. క్రి. 1. వశమగు, అధీనమగు; చేఁజిక్కు.

ఉ. డక్కెను రాజ్య మంచు నకటా యిటు దమ్మునిభాగ మీక నీ, వెక్కటి మ్రింగఁజూచెదు... భార. ఉద్యో. 2. 52.

గీ. డక్కె నతనికి ముక్తితాటంకవతియు. కాశీ. 1. 116.

ఉ. .... నీకు నే, డక్కితి నంచుఁ బ్రేమ నిగుడం బువుఁబాన్పునఁ జేర్చి యచ్చటన్. శుక. 3. 536.

2. లభించు, ప్రాప్తించు.

కం. చుక్కలరాయఁడు మరుఁడుం, జక్కులయొ మీనికొడుకు జతవోలని యీ, చక్కనిపాపఁడు నీకున్, డక్కెంబో యల్లుఁడై దిటంబొనరారన్. అచ్చ. రా. బాల. 185.

3. పోక నిలుచు, స్థిరముగా నుండు.

ఉ. డక్కఁగ వ్రాసితి న్మను పటమ్మునయందు సుశర్మపాపముల్, లెక్క యెఱుంగరాదు ... పాండు. 5, 80.

ఉ. అక్కట మందభాగ్యునకు నట్టితనూభవరత్న మెవ్విధిన్, డక్కు విధాత నిర్దయుఁ డొడంబడునే కడుమేలివస్తువుల్, పెక్కుదినంబు లునికి ... భార. ద్రో. 2. 240.

వి. భీతి, భయము.

ద్వి. చిక్కితి వనియెడు చింతయు లేక, నుక్కడఁగింతురన్ డక్కును లేక, పండితా. దీక్షా. 42 పు.

జ. డక్కఁగొను, డక్కించుకొను, డక్కొను.

డక్కొను – దక్కొను (√డక్కు. శ. ర., చి. ని.)

డగర – దగర వి. పిశాచము, దయ్యము.

గీ. మగువ గాదుర యిది పెనుడగర గాని. కళా. 3. 186. (శ.ర.పా—దగర. ముద్రి.).

విశే. గండు, మగది.

గీ. చొక్కముగఁ బాటఁ బాడు నొక్కొక్కచోట, డగర కోయిల లెల్లఁ జుట్టఱిక మఱయ. ఉ. రా. 7. 444.

సీ. రమణీయమైనట్టి రాచిల్కకత్తళా విలసిల్లు డగరం కావికము వడగ. గంధ. 6.

డగరము – దగరము వి. కీడు.

గీ. కెలనివారికి నెంతటికీడు వచ్చె, నేని దోలఁగించువారి దన కెగ్గుచేయు, వెడఁగుఁ జెఱుపండె యొదిరికి మడఁచువాఁడు, దనకు డగరంబు చెఱచు టెంతటిభరంబు. ఉ. హరి 5 184, (శ. ర., చి. ని. పా.).

డగ్గర – డగర (శ. ర.).

డగ్గఱ – దగ్గఱ (√డగ్గఱు. త. ఇడక్కర్. విన్స్లో). (సమీప స్థలము.)

ఉ. డగ్గఱ మేదినీపరివృఢ ప్రవరుండు సువర్ణపాత్రలన్, బఁగ్గన దివ్యసౌరభవిభూతి యెలర్పఁగ సాత్కరించె ... నైష. 8. 103.

ఉ. ... అన్యు లెవ్వరి, డగ్గఱ లేరుగా మనదటంబు గనుంగొన ... శుక. 2. 278.

చం.... అతినిష్ఠుర ఘోరవిశాలదండతా, డనములు చేయుచున్ జమునిదగ్గఱకుం గొనిపోయి చూప... భల్లా. 3 ఆ. (శ. ర.).

డగ్గఱించే – దగ్గఱించే. స. క్రి. (√డగ్గఱు) సమీపింపఁజేయు, తారసిల్లఁజేయు.

చం. ... కుంజరఘోటకంబులన్, మొనయఁగ డగ్గఱించియును ముష్టియు దృష్టియు మీఱఁ బోరుచున్. మై. 3. 41.

అ. క్రి. స. క్రి. (డగ్గఱు + ఇంచు, స్వార్థమున) సమీపించు, తారసిల్లు,

ఉ. ... మృత్యువుఁ జెందవానికిన్, గాలము డగ్గఱించె నది గానియెడన్ మదినిట్లు లెంచునే. ఉ. రా. 3. 319.

డగ్గఱిలు (ల్లు) – డగ్గఱించే, డగ్గఱు. స. క్రి. అ. క్రి. (√డగ్గఱు) సమీపించు, తారసిల్లు.

కం. ... బోఁటిన్ శ్రద్ధన్.

కం. డగ్గఱిలి మైత్రిభామిని, డగ్గుత్తిక యిడుచు వక్కటా ప్రాణసఖీ, బెగ్గిలి నన్ను నెఱుంగవు ... ప్రబోధ. 3. 74, 75.

డగ్గఱు. – దగ్గఱు స. క్రి. అ. క్రి. సమీపించు, తారసిల్లు.

మ. ... వీడు డగ్గఱఁ బోఁ బోవఁగఁ జూడ్కి యారఘువరాగారంబుపై వేడుకం, బఱచెన్ ... నిర్వ. 10. 45.

కం. వెఱవఱచి వెగడుపడి ని, వ్వెఱఁ గందుచుఁ గురుబలంబువీరు లతని డగ్గఱ కంతనంతఁ జూడఁగ నుఱక నదీసుతుఁడు దాఁకె నుద్భటభంగిన్. భార. భీష్మ. 2. 223.

కం. చే సమరికొంచుఁ బొడువఁగ, డాసినతద్భుజముతోడ డగ్గఱఁగ జయో,ద్భాసి యయి పట్టి కొనియె ... భార. ఆది. 6. 204.

కం. ... ప్రియనాథునితో, డగ్గఱఁగఁ జేయునపుడీ, సిగ్గేటికిఁ బోడ మెనమ్మ చిత్తరుబొమ్మా. రసిక. 5. 162. ఆం, భా. 3. 124.

కర్ణములు డగ్గఱనిచ్చు – చెవులఁ జేరనిచ్చు, విను.

ఉ. ... నావచనంబు లొకింత కర్ణము, ల్డగ్గఱనిచ్చి యోధులు బలంబులుఁ దోడుగఁ బోరు టొప్పగున్. భార. కర్ణ. 2. 36.

జ. డగ్గఱ, డగ్గఱించు, డగ్గఱిల్లు.

డగ్గు – దగ్గు అ. క్రి. కాసముచేయు. వి. కాసము (శ. ర.).

జ. డగ్గుపడు, డగ్గుత్తిక.

డగ్గుత్తిక – దగ్గుత్తిక. వి. (డగ్గు + కుత్తిక.) గద్గద కంఠము, గద్గదస్వరము, గాద్గద్యము.

సీ. .... డగ్గుత్తిక యొనఁగ గద్గదకంఠ మలరుచుండు. ఆం. భా. 1. 122.

వ. ... తమిఁ గోలుపునగ్గలపువలపునం గలయలపునం బోఁడముడగ్గుత్తికఁ దడబడ నుడుపునుడువులవడువున ... వసు. 2. 140.

మ. అని డగ్గుత్తికతో మహాభయముతో నాకంపితాంగంబుతో. భాగ. 10 పూ. 1768.

కం. ... తనయ న్వా, ల్గంటిం బంపుటకుఁదల్లి కడు వెలవెలనై, యుంటకు డగ్గుత్తికతోఁ, గంటం దడివెట్టి రింటఁ గలకలకంఠుల్. పాంచా. 5. 5[illegible].

డగ్గుత్తికయిడు – గద్గదస్వరము కలది యగు.

కం. డగ్గఱిలి మైత్రి భామిని, డగ్గుత్తిక యిడుచు నక్కటా ప్రాణసఖీ, బెగ్గిలి నన్ను నెఱుంగవు ... ప్రబోధ. 3. 75.

డగ్గుత్తికవ (ప) డు – 1. డగ్గుత్తికయిడు.

వ. ... అతం డతని మొగంబు సూచి యాచార్యు తెగుట చెప్పం బోయి డగ్గుత్తికవడి యూరకుండె ... భార. ద్రో. 5. 327.

2. గొంతున కెగఁదట్టు.

వ. ... మాటిమాటికి మానిసికాటు మఱగి తెరువులు గాచికాచి డగ్గుత్తికపడన్ దినుపెద్ద పొలవలనన్ ... మనుచ. 4. 37.

డగ్గుత్తికవెట్టు – డగ్గుత్తికయిడు.

వ. ... అనుచు ననుజులదెసకుఁ దూర వగచి డగ్గుత్తికనెట్టి ... భార. విరా. 1. 182.

ఉ. చిత్తము గూడఁ దెచ్చుకొని చెప్పకపో దని నిర్ణయించి డ, గ్గుత్తికవెట్టి లక్ష్మణుఁడు కోమలిఁ జూచుచు ... నిర్వ 9. 12.

డగ్గుపడు అ. క్రి. (డగ్గు+పడు) - ఎలుఁగు - రాలుపడు, గాద్గద్యమునొందు.

చం. ... కెంజిగురుగుంపులు లంపులు మేసి క్రొవ్వి పి,కున నొగ రెక్క డగ్గుపడుకుత్తుకలన్ ... గెరలించెఁ గోవెలల్. శ్రీరం. 2. 251.

డప్పి – దప్పి. వి. (√డయ్యు) 1. శ్రమము, ఆయాసము, అలయిక.

వ. నీవు కడుదూరంబు వచ్చి డస్సితి వింక మరలుట లెస్స ... గీ. నాకు డప్పి యెక్కుడిది మనంబు భర్తృ, చరణపంకజాసక్తమై కరము భక్తి, నలరుచున్నది ... భార. అర. 7. 239, 240.

ఆ. ఇంతదాఁకఁ గయ్య మినసుతాదులతోడఁ, జేసి యలసినట్లు చేష్ట దక్కి, యున్నవాఁడ వగుట నిన్నింక నే నేయ, డప్పి దీర్చుకొని కడంగు మనిన. భా. రా. యు. 251., హరి. పూ. 2. 44.

2. కృశత్వము, క్షీణత్వము.

కం. ఏవాని బంధుమిత్రులు, జీవధనంబులును డప్పిఁ జెందును గృశునిం, గా వాని నెన్నఁగాఁ దగుఁ, గేవలతను కార్శ్యయుతుఁడు గృశుఁడె నరేంద్రా. భార, శాం. 1. 52.

శ్లో. యః కృతార్థః కృశగవః కృశభృత్యః కృశాతిథిః, స వై రాజన్కృశో నామ నశరీరకృశః కృశః. సం. భార. శాం. 8. 24.

3. దగ, నీరువట్టు, పానేచ్ఛ.

ఉ. డప్పి జనించె వ్రేళులఘటంబులు పొక్కఁ దొడంగె .... భార. విరా. 1. 148.

సీ. ... దగ డప్పి నీర్వట్టు దప్పి దూప. గీ. యనఁ జనుఁ బిపాస ... ఆం. భా. 2. 160.

గీ. డప్పి దీఱంగ మధురకాండంబుఁ గ్రోలి, కడుపు నిండంగఁ దూఁడుఁదీగలు భుజించి. శివరా. 3. 27., హర. 7. 127.

డప్పిగొను – దప్పిగొను. అ. క్రి. (డప్పి+కొను) పిపాసితుఁ డగు.

గీ. ప్రవహవాయుకురంగ మంబరమునందు, డప్పిగొని యానుధాంశుమండలమునొచ్చి. నైష. 8 177.

డప్పు వి. (క. డబ్బు. త. తప్పు. మహా. డఫ.) (మాదిగలువాయించు) చర్మవాద్య విశేషము. (వా. తప్పెట, తమ్మటము. అని. చి. ని., శ. ర.)

డబడబ వి. ఉద్ధతి, గర్వము.

సీ. పొలనాఁడు రాముఁడై బూతంపుఁజిల్కలఁ గొట్టవడబడబల్ గట్టువడియె చమ. 2. 73. (శ. ర. "పోనాఁడు" చి. ని. ముద్రి.).

డబిత్థము సం. వి. అ. పుం. కఱ్ఱతో చేయఁబడిన మృగము.

శ్లో. డిత్థః కాష్ఠమయో హస్తీ డబిత్థస్తన్మయో మృగః. సుపద్మ వ్యాకరణాంతర్గత విభక్తి పాదము (కల్ప.).

డబ్బఱ – దబ్బఱ (బొంకు, అసత్య వచనము.).

గీ. డబ్బఱలు వల్కు వారి కడ్డంబు గలదె. కాశీ. 4. 91. (డబ్బఱలు వల్కువారికి – సత్యాసత్యము లెఱుఁగక మాటాడు వారికి - అని భావము.).

డబ్బా వి. 1. తుపాకిమందులోనగునవి యుంచుకొనెడు తోలుపెట్టె (శ. ర.). 2. నూనె మున్నగునవి పోయుటకు లోహపురేకుతో చేసిన పాత్ర విశేషము.

డబ్బాటు – దబ్బాటు. వి. ఆకస్మికత, హఠాత్సంభవము.

సీ. డబ్బాటుమై నొక్కెడలు చూపి యవి మాయ నడఁగ వే ఱడఁ జూపువ్యాపృతులును. ఆము. 6.18.

విశే. హఠాత్తుగా సంభవించినది, ఆకస్మికము, యాదృచ్ఛికము. ఆం. భా. 3. 52.

డబ్బాటువాన – హఠాత్తుగా వచ్చినవాన.

డబ్బాటుసాకిరి - ఆకస్మికముగా వచ్చి యెల్ల కార్యములను దెలిసికొన్నసాక్షి (యదృచ్ఛాభిజ్ఞుఁడు. అని. శ. ర.).

డబ్బాసాక్షి – డబ్బాటుసాకిరి.

సీ. ఎందేనిఁ బోవచ్చి యెల్ల కార్యములు నేఁ బడ విన్నవాఁడు డబ్బాటుసాక్షి. విజ్ఞా. (వ్యవ.) 100.

క్రి. విశే. ఆకస్మికముగా, హఠాత్తుగా.

కం. ఒకనాఁ డజుండు నీనీ, డకు డబ్బా టరుగు దెంచుటయు ... భార. శాం. 3. 392.

గీ. తప్పి పోనన్ను డబ్బాటు దాఁ బొడఁగని. ఆము. 6. 10.

కం. ఒక్కొకమరి డబ్బా టీ, చక్కటిఁ గాననగు ననియె .. భార. ఆశ్ర. 2.58.

డబ్బి¹ వి. (హిం. డిబ్బీ. క.త.డబ్బి.) బరణి.

ఉదా: పొడముడబ్బి.

సీ. .... భరణి మీఱును దార్వు బరణి డబ్బి. ఆం. భా. 2. 1 6.

డబ్బి² - డబ్బు⁴. వి. ఒకానొక శకునపక్షి.

ఆ. ఎలుఁగుచేసెఁ బెద్దపులుఁగు పా మటఁ దోఁచె, డబ్బి బొబ్బ లిడియె నుబ్బు లడర. ద్వా. 1. 251. (చి.ని. వ్రాఁతప్రతి.పా.).

డబ్బు¹ – డంబు¹, దబ్బు² వి. (క. డబ్బు)

1. కపటము, మోసము.

సీ. ... కపటాఖ్య విలసిల్లు గబ్బి గొరు, గబుసు కైపు కిటుకు కొడు డబ్బు కవుదు డం బనఁగ... ఆం. భా. 1. 138.

2. బొంకు, అసత్యవచనము.

ఆ. ఉల్లి బురుడ బొంకు పొల్లు దబ్బర కల్ల, డబ్బు తక్కు టక్కు...అసత్యమభవ. ఆం. భా. 1. 119.

3. (=డాబు¹) డంబపుమాట.

కం. పలికిన విని మిక్కిలి డబ్బులు నిలుపుము చాలు లోకమున నేగుళ్ళం, గలవే శిఖంపు సూత్రం,బులు నీచే వింటి మిపు డపూర్వపుసుద్దుల్. పరమ 5. 17.

స. క్రి. (బొంకు) ఆడు.

ఉ. ... ఉబ్బలకుఁ దాళినయేండ్లవి పెక్కు లుండఁగా, మొన్న సమర్తవెట్టెనని ముద్దియ డబ్బిన నుబ్బె నయ్యెడన్. బహు. 5. 106.

వ్యవ. వాఁ డొకడబ్బు డబ్బెను (శ. ర., బ్రౌ.).

డబ్బు² – డంబు².

విశే (కాంతిమంతము, ప్రకాశవంతము).

ద్వి. డబ్బైనయొడల నొడ్డాణంబు మీఱి, గబ్బు బెబ్బులితోలికాసె బిగించి. ద్వి శ సా. 2. 51 పా. 13 పం.

డబ్బు³ వి (క. త డబ్బు) 1. కాని, మూఁడు పైసలు విలువ గల నాణెము (కొన్ని స్థలములందు నాల్గుపైసలు విలువగల నాణెము).

సీ. ... చనుఁ డంక మనఁగ నిష్కాహ్వయంబు.

గీ. తద్విశేషాభిధలు గాను దగును డబ్బు, లనఁగ దుగ్గాను లనఁగ దుడ్లనఁగ జగతి. ఆం.భా. 2.274.

2. ధనము.

కం. ... నాడ, బ్బేవారిఁ బ్రోవ భిక్షా, జీవిక వర్ణికని విధి సృజించెను గాదే. ఆము. 4. 67.

డబ్బు⁴ – డబ్బి² వి. ఒకానొకశకునపక్షి

వ. ... కౌశికంబు డబ్బు గబ్బులుఁగు గౌళి కనుం బెంటి పైఁడికంటి లోనగు తిర్యక్కులు భావి ప్రయోజనసూచకంబు లై యున్నయవి.... ఆము. 6. 66. (శ. ర. వ్రాఁతప్రతి పా.).

సీ. వెలిచె లావుకపిట్ట చిలుక జీనువ కొఁజు పెడిసె కేర్జము డబ్బు బెళవ నెమిలి. హంస. 3. 12.

డబ్బుడుబ్బు వి. తుపాకులధ్వని కనుకరణము.

వ. ... పిరంగుల ధింధిమ్ములు జబరుజంగుల ఖంగురింగులు గుంటిక్రోవుల డబ్బుడుబ్బులు... ప్రబంధ. 788.

ఉత్సా....అడరె వాద్యఘోషభీషణంబు గా, ... డబ్బుడుబ్బు ఖంగు ఖంగు రంగురింగు మన్నానుల్. కళా. 8. 103.

డబ్బుర – దబ్బర వి. 1. చషకము, పానపాత్రము.

గీ. గిన్నెయన డబ్బురనఁ గోర యన్నఁ జషక,ము

తగు...ఆం. భా. 2. 244.

2. పెద్దనోరుగల లోహపాత్ర విశేషము (శ. ర.).

డమరము సం. వి. అ. పుం. న. 1. హోవడి, కొల్ల మొదలగు దేశోపద్రవము. 2. శత్రువును ఆర్పులు మొదలగువానిచే బెదరించుట. 3 భయముచే పాఱిపోవుట (వాచ. కల్ప.). పుం. దుశ్శకునము, ఉత్పాతము.

డమరుకము సం. వి. అ. పుం.—డమరువు.

డమరుగము—డమారము వి. (సం. డమరుకః. ప్రా. డమరుఓ. క. డమరుగ. త డమరుకం.) డమరువు, చర్మవాద్యవిశేషము.

సీ. .... డమరుగం బనఁగను డమరు వెసఁగు. ఆం. భా. 1. 127.

డమరువు సం. వి. ఉ. పుం. — డమ్మని మ్రోఁగునది—డమరుగము, బుడుబుడుక్కలవాఁడు వాయించు వాద్యము.

డమామి — డమాయి. వి. మహారాజ చిహ్నమగు పెద్ద చర్మవాద్యవిశేషము.

చం. ... దూపములు నద్దెస ఘుమ్మనం దనర్చు నప్పురము ప్రవేశమై నృపతిముందర వచ్చి డమామి మ్రోయఁగన్. సుదంతా. 4. 31.

సీ. తరలి రమ్మనినఁ జేతము కొక్కటియె కాని పేర్కొన వెఱతురు పెదడమామి. చంద్రా. 1. 50.

డమాయి — డమామి (శ. ర., చి. ని.).

డమా(మ్మా)రము — డమరుగము. (క. డమార. త. డమారం.) చర్మవాద్యవిశేషము (శ. ర., చి. ని.).

డముఁడు సం. వి. అ. పుం. లేటునికి (=ఒకానొక సంకీర్ణ జాతివానికి) చండాలియందుఁ బుట్టిన సంకీర్ణ జాతివాఁడు.

డమ్మను అ. క్రి. (డం+అను) 1. అపోచ్చారణము చేయు.

ఉ. అక్కట పొట్ట చించిన నొకక్షరమైనను రాదు లెక్కులుం, డక్కులెగాని యమ్మనిన డమ్మన నేఁడు....శుక. 2. 427. (అమ్మనిన డమ్మన నేఁడు — అక్షరముల యొక్క అపోచ్చారణ మైనను చేయలేదు).

2. చచ్చు (శ. ర., బ్రౌ.).

డయనము సం. వి. అ. న. 1. బాలకాదుల క్రీడాశకటము (శ. ర.). 2. పక్షిగమనము, పక్షి యెగురుట. 3. మూఁపున మోయు పల్లకి మొ. వాహనము.

డయ్యించు స. క్రి. (√ డయ్యు) డయ్యఁజేయు. (కృశింపఁజేయు, చిక్కఁజేయు)

గీ. దుష్కరంబైన తప మిట్లు దొడరి చేసి, మేను డయ్యించుకొనఁగ నేమిటికి నచ్చె. హర. 4. 23.

డయ్యు — దయ్యు. అ. క్రి. 1. బడలు, అలయు.

ఉ. కయ్యము సేయ నే నని యకల్మషబుద్ధిఁ బ్రతిజ్ఞ సేసి నీ, వియ్యెడఁ దప్పితేని జగ మేమను నించుక సేపు పోరులన్, డయ్యుటదప్పె నాపయిఁ గడంగినభీష్మునిపాటు సూతు రా. వయ్య... భార. భీష్మ 3. 269.

గీ. భారమున డస్సి యవ్వణిక్పతి సెమర్చె, నేను నవుడు సెమర్చితి నేమి సెప్ప. హర. 2. 11.

2. బలహీన మగు, డీలుపడు.

గీ. డప్పిఁ గుందితి డస్సి దట్టంబు నైతి. కాశీ. 6. 44.

సీ ఎలుకలు ద్రవ్వినయింటి చందంబున దిగజాఱి నీ మేను మిగుల డస్సె. వాసిష్ఠ 1. 76.

మ. మలినుం డై కడు డస్సి క్రుస్సి...కు. సం. 10. 456.

3 కృశించు, చిక్కు.

ఆ. ఏమి గొఱఁత యయ్యె నిట్లు డయ్యను దను, చ్ఛాయ దఱిఁగి యుండ... భార. సభా. 2. 102. (చూ. 101.).

గీ మృగవిలోచన కంతంత మేను డస్సె. నైష. 2. 115.

4. క్షీణించు, తగ్గు; నశించు.

ఆ. క్రుంగె డస్సె డిందెఁ గుదిసెఁ దూలె నణంగె, ననఁగ నడఁగె నమట యలరు నభవ. ఆం. భా. 3. 58.

కం. వెయ్యేం డ్లయ్యెను నీతోఁ, గ్రయ్యంబడి యున్నవాఁడఁ గామసుఖములం, గ్రుయ్యదొక యించుకైనన్, డయ్యదు కొన లిడియెఁ దృష్ణ నవ

పద్మముఖీ. భాగ. 9. 577.

5. చెడు, పాడగు.

సీ. ఏఱు ద్రవయ్య లోనచ్చి యూరు డయ్యఁగఁ జేసి మలయులాహిరి కాని మహిమ యెంత. ఉ. రా. 1. 66.

డయ్యంబాఱు–డయ్యు.

శా. అఖిలం బగుదక్షి వెంట నట డయ్యం బాఱి ఖన్నాంగుఁడై. విక్ర. 5. 139.

జ. డప్పి, డప్పిగొను, డయ్యించు.

డల్లకము సం. వి. అ. న. వెదురుగంప.

డవిణ – తవిణ. వి. డిండిమము, జయాదులను సూచించు చర్మవాద్యవిశేషము.

(జెట్టివర్ణనము) సీ. భుజములు విరులచేఁ బూజించు బోడిక ల్మురువైన ముందరి బిరుదుడవిణ. శుక. 3. 158.

గీ. కేఱి తొడ దట్టికొని బిట్టు కేక వైచి, మీసములుదీటి యెదిరికి రోస మొదవ, డవిణ వాయింపఁ జేయుచు డాసి పుంజు, నట్టె చూచుచు నున్నట్టియతని గాంచి. కువల. 4. 210.

గీ, డవిణ మలహార్లు జేగంటరవళితోడ, టటట టంట మ్మటంచుఁ జెంగటను మ్రోవ. మల్లుపు. 1. 13.

సీ. తనమామ డవిణయిచ్చిన యట్టిపట్టపుజెట్టిఁ గొట్టిన జగజెట్టి యితఁడు. బహు. 4. 132, ఆం. భా. 1. 127.

డవులు - డౌలు. వి. 1. మదింపు, అంచన (శ.ర.). 2. రాజునకు రాజ్యమునుండి వచ్చు ఆదాయము (బ్రౌ.) 3. దంభము (బ్రౌ.).

డహుపు సం వి. ఉ. పుం. లకుచము, గజనిమ్మ (వృ. వి).

డా

డా (డాపల యొక్క లుప్తశేషరూపము. ఇది సమాసపూర్వావయవము గానే కన్పట్టుచున్నది.)

విశ. ఎడమ, సవ్యము.

డాకడ – ఎడమప్రక్క. ఉత్తరపుదిక్కు.

సీ. ... ఉదక్కు డాకడ యవ విలసిల్లు ... ఆం. భా. 1. 71.

డాకన్ను -- ఎడమకన్ను.

సీ. ముక్కంటితలపువ్వు మున్నిటిలేఁబట్టి కైటభారాతిడాకన్నుఁదమ్మి. నైష. 8. 201.

డాకాలు – ఎడమకాలు.

సీ. డాకాలి గండపెండారంబు దాపున బొమ్మలై వైరిభూభుజులు వ్రేల. కాశీ. 1. 45.

డాకెలను ఎడమవైపు.

సీ. డాకెలంకున సిరాజీకరాచురకత్తి .... మను చ. 4. 28.

డాకేలు - డాచేయి

శా. డాకేలన్ నిజకన్యకామణుల కంఠశ్రేణి గీలించి ... రాజ. చ. 3. 167.

డాచేయి - ఎడమచేయి.

సీ. మిన్నేటి జలముసుమ్మి తొలంకెడునవి డాచేత మణికమండలు వొసంగి. పారి. 5. 86.

డాతొడ - ఎడమతొడ.

ఉ. డాతొడ నున్నమిన్నుల మిటారపు ముద్దుల గుమ్మకమ్మనౌ, వాతెఱ దొండపండువలె వాచవి గావలె ... (పెద్దనచాటువు.).

డామూఁపు - ఎడమమూఁపు.

సీ. అభినవకువలయ శ్యామకోమల మైనడామూఁపు మకరకుండలముఁ దాల్ప. ఆము. 5. 67.

డాంగరి - సం. వి. ఈ. స్త్రీ. నిడుదోస (వృ. వి.). (విల్యమ్సు).

డాఁకొను - దాఁకొను. అ. క్రి. (డాఁగు+కొను - స్వార్థమ న.). దాఁగుకొను, మఱుఁగుపడియుండు.

గీ. నలువు మెఱయఁగఁ బెద్దలనాఁట నుండి, మున్ను దమయింట డాఁకొనియున్నవిన్ను, మూలదేవరవి ల్లెత్తఁ జాలుమేటి, కిత్తుఁ దన కన్నె నంచు నొట్టిడుక యతఁడు. అచ్చ. రా. బాల. 129. (విన్నుమూల దేవర - వ్యోమకేశుఁడు, శివుఁడు).

డాఁగనమ్రుచ్చిళ్లు - డాఁగుడు మూఁతలు. వి. బ. (√డాఁగు) బాల్యక్రీడా విశేషము.

కం. అచ్చిన్ని చెలువ డాఁగన, మ్రుచ్చిళ్లను నాల్గుగంబముల యాటలు మేల్, మచ్చులను గచ్చకాయలు, నచ్చనగం డ్లాడు సరివయస్యలతోడన్. పాంచా. 1. 57.

డాఁగనమ్రుచ్చేలు - డాఁగుడు మూఁతలు. వి. బ. (√డాఁగు) బాల్య క్రీడావిశేషము.

సీ. తనదాడి కరి డాఁగు ననురీతిఁ జెలికాండ్ర కడన డాఁగనమ్రుచ్చు లాడ నేర్చు. రా. వి. 2. 23.

డాఁగికొను - డాఁకొను, దాఁకొను, దాఁగుకొను. అ. క్రి. (డాఁగు + కొను - స్వార్థమున) దాఁగు, మఱుఁగుపడు, తిరోహిత మగు.

కం. ... గర్భగృహమునఁ దన్మూర్తి వెనుక డాఁగికొని యా, శుక మిట్లనిపలికెఁ దద్వచోగతి గాఁగన్. శు.క. 3. 96.

డాఁగిలిమూఁతలు - డాఁగుడుమూఁతలు. వి. బ. (√డాఁగు) బాల్య క్రీడా విశేషము.

సీ. అచ్చనగండ్లు డోయాలును డాఁగిలిమూఁతలు నాలుగుమూలలాట. దశా. 8.81.

డాగిలిమ్రుచ్చులు - డాఁగుడుమూఁతలు. వి. బ. (డాఁగు) బాల్య క్రీడావిశేషము.

సీ. డాఁగిలిమ్రుచ్చులాటలు గ్రచ్చకాయలు వెన్నెల కుప్పలు తన్నుబిళ్ల. కాశీ. 3. 33.

వ. ... ఏమఁగు పీనుఁగుల డొక్కలలో డుక్కి డాఁగిలిమ్రుచ్చు లాడుదయ్యంపుఁ దొయ్యలుల సయ్యాటంపుఁగయ్యంబును ... కాశీ. 2. 62.

వ. ... చెప్పరాని నేడుక ముప్పిరిగొన విచ్చలవిడి డాఁగిలిమ్రుచ్చు లాడునెడ నెడయని వడి యడర ... చంద్రి. 2. 18.

డాఁగు - దాఁగు. అ. క్రి. మఱుఁగుపడు, తిరోహిత మగు.

కం. ఓడితి మె మేము రణమునఁ, గ్రీడికిఁ గ్రేడించి రాక గెలుపే యతఁ డేఁ,డీ డాఁగ పోయె నొక్కో మా, తోడిబవం మిట్లు రాను దొలఁగినఁ దెగునే. భార. ద్రో. 374.

సీ. వెడఁదమోము మెకంబు నడవుల డాఁగించి .... నీలా. 1. 42.

కం. లోఁగుఁ దమైనపొదరుల, నాఁగినశకునంబ తలఁచు నడుగడుగునకున్, డాఁగఁ గెల నరయు .... మదనుఁ డెంతయుభీతిన్. కు. సం. 5. 492.

శా. డాఁగెం బల్వలపంకసీమ బకజాలత్రస్తపాఠీనముల్. పారి. 4. 20., ఆం. భా. 3. 98.

వీపు గానరా డాఁగుట - వీపు కనఁబడునట్లు దాఁగుట; రహస్యము బయలుపడినను గుప్తముగా నున్న దని భ్రాంతి నొందుట.

ఉ. తాఁగడు వేగిరించెఁగద తద్గతి నీవు నెఱుఁగ సిగ్గునన్, లోఁగుచు నింతనుండి యిఁక లోను గ నొల్లక పట్టఁ బట్టఁగా, నేఁగుచుఁ గోరునీబలిమి నీప్సితసిద్ధిగ వీపు గానరా, డాఁగుట దీని పేరు నిబిడం బిది బాలిక కెల్ల నాత్మలోన్. ప్రభా. 5. 17.

జ. డాఁకొను, డాఁగనమ్రుచ్చిళ్లు, డాఁగనమ్రుచ్చులు, డాఁగికొను. డాఁగిలిమూఁతలు, డాఁగిలిమ్రుచ్చులు, డాఁగుడు మూఁతలు, డాఁగురించు, డాఁగురింత, డాఁగురుమూఁతలు, డాఁచు, డాఁపరిఁడు.

డాఁగుడుమూఁతలు - డాఁగనమ్రుచ్చిళ్లు, డాఁగనమ్రుచ్చులు, డాఁగిలిమూఁతలు, డాఁగిలిమ్రుచ్చులు డాఁగురుమూఁతలు, దాఁగనమ్రుచ్చిళ్లు, దాఁగనమ్రుచ్చులు, దాఁగిలి మూఁతలు, దాఁగిలిమ్రుచ్చులు, దాఁగుడుమూఁతలు. వి. బ. (√డాఁగు.) పిల్లలాడుకొను నొకయాట, కనుమూసిగంత.

గీ. మేఁత దలఁపక డాఁగుడు మూఁతలాడు, నీటి పులుఁగులతుటుములు ... యయా. 3. 55.

డాఁగురించే - దాఁగురించే. స. క్రి. (√డాఁగు)

1. దాఁచు, మఱుఁగుపఱుచు.

ఉ. ఏ మటు పోక శౌరి మది నేర్పడ మున్ గని డాఁగురించెనో, యేమిటి కెందుఁ బోయిరో నరేంద్ర యెఱుంగము....భార. సౌ. 1. 230.

2. వంచించు, మోసపుచ్చు.

గీ. కొడుకు తండ్రి నాజ్ఞాపించుఁ గోడ లత్త, నాదరింపక పనిగొను నతివ మొఱఁగి, మగఁడుఁ బతి డాఁగురించి భామయుఁ దిరుగుదు, రుఱక గురుని శిష్యుఁడు నిష్ఠురోక్తి నడుచు. హరి. ఉ. 9. 48.

(మ్రుచ్చులు) కం. చొప్పెఱుఁగకుండ నేఁగుచు,

ఱెప్పలుమూతలైన డాఁగురింపుచుఁ బురిలో. ద్వా. 10. 119.

అ. క్రి. దాఁగు, తిరోహితమగు.

ఆ. డాఁగుఱించె మఱఁగె డాఁగె ననంగను, దాఁగి యుండె ననుట గాఁగఁ దోఁచు. ఆం. భా. 3. 98.

డాఁగురింత – దాఁగురింత. వి. (√ డాఁగురించే) 1. మఱుఁగుపఱుచుట, దాఁచుట. 2. దాఁగుట, మఱుఁగుపడుట. 3. వంచన, మోసము. (బ.) డాఁగుడుమూఁత లను క్రీడావిశేషము.

చం. ... డాఁగురింతలు హరితోడ నాడుదురు తద్వనవీథులయందు గోపికల్. హరి. పూ. 8. 55.

సీ. దర్పకుడాఁగురింతలకుఁ జీకటిమేడ మగువ నీవేనఁజిగిబెడఁగు. కకు. 3. 78.

డాఁగురుమూఁతలు – డాఁగుడుమూఁతలు. వి. బ. (√ డాఁగు) బాల్యక్రీడావిశేషము.

చం. పరమ పతివ్రతామణివి భర్తకుఁ జిక్కులు వెట్టి యిమ్మెయిన్, ధరణిని వేడ్క బాలకులు డాఁగురుమూఁతల నాడు రీతిగాఁ, దిరుగుచు నుండు చందము పతివ్రత కొప్పునె... వేం. మా. 6. 96.

సీ. జిలుఁగుఁ బయ్యెద లోనఁ దులకించుకోడె చన్బొగడలు డాఁగురుమూఁత లాడ. నీలా. 1. 85.

(ఇట డాఁగుడుమూఁతలాటయందువలె నున్నచోటు తెలిసియు తెలియకుండునట్లు డాఁగియుండు, అని భావము.).

డాఁచే – దాఁచే స. క్రి. (√ డాఁగు) డాఁగఁ జేయు.

(క) మఱుఁగుపఱుచు, కప్పిపుచ్చు

చం. ... వృకోదరుం డొకండ తఱికిఁ జొచ్చి దోర్బలము డాఁపక పోరెడు.... భార. భీష్మ. 2. 7.

చం. ... ఆతనిసొమ్ము పుచ్చికొంటయును మదర్థముం గొనుట డాఁపక చెప్పితి నిక్క మింత యున్. భార. అను. 5. 6.

మ. పరమైన హాస్యమౌ నయిన డాఁపన్ జెప్పెదన్ ... నుచ. 1. 75

(చ) పదిలపఱుచు, జాగ్రత్తపెట్టు.

ఉ. డాఁచినసొమ్ము చేరె నిచటన్ మదిఁ గోరని సత్యభామకున్. ఉ. హరి. 1. 168.

చం. తొలుకరి వానకాలమునఁ దోఁచు మెఱుంగు పసిండిసీటుతేటలఁ బలుమాఱుఁ బుల్కడిగి డాఁచిన మన్మథమోహనాస్త్రమో....అనఁగ నాకమలానన యొప్పు నెంతయున్. విక్ర. 8. 12.

గీ. డాఁచియుంచిన వంశదండంబు దెచ్చి. దశకు. 7. 101.

డాఁపరీఁడు – దాఁపరీఁడు విశే. (√ డాఁచే) వంచకుఁడు, మోసగాఁడు.

(చంద్రుఁడు) గీ. చక్రవాకము లెడఁబాయ జారసతులు, డాయ నబ్జవిలాసంబుడాఁపరీఁడు, ప్రాచి కొనరించెఁ గుసుమ పూబంతిచెలువు. పి. శకుం. 3. 154. (అబ్జవిలాసంబు డాఁపరీఁడు=అబ్జవిలాసములను బోఁగొట్టువాఁడు).

డాక¹ వి. (త. టాక్కు. క. డాకు-ఢాక అన్యదేశ్యమనియు చతుర్థవర్ణయుక్తమనియు, ఆ. శవర శివి శేవ తావును ఢాకయు, మొదలుగా ద్వితీయములు చతుర్థవర్ణములును గల్గు వాక్యంబు లన్యదేశ్యములు గాని వైకృతములు గావు. అప్ప. 2. 137లో కలదు. కాని నిర్ధారక ప్రయోగములు లేవు).

1. శౌర్యము, పరాక్రమము.

సీ. ఒకసింగ మల్లసత్తికిఁ గ్రిదు సొచ్చుట మాడాక కటు నిల్వ నోడి కాదె. సారంగ. 1. 78.

సీ. పశుశౌర్యంబులు పరఁగు డాక యనంగ... ఆం. భా. 3. 45.

2. విజృంభణము; ఆధిక్యము.

శా. ... తోడై తీర్చు రమాకుమారుపను లెందున్ విందులంబోలి యొంతేడాకన్ బళిరే పురంబు కల కంఠీజాతి యుక్రాంతమున్. వేం. పంచ. 1. 60.

కం. బల్లిదుఁడు కృష్ణభూపతి, పెల్లుగ జళిపించు వాలు పెనుడాకకు భీతిల్లిన పగవాఁ డడవిని, భిల్ల విలాసినుల చూపుబెళుకుల కలుకున్. కళా. పీఠి. 91.

సీ. కడిమి మీఱఁగఁ జంక నిడినబొట్టియకోలడాక మ్రోసెడుడుబుడుక్కకేల. గీ. వఱల .... వచ్చె నచటికి డుబుడక్కవాఁ డొకండు. హంస. 2. 27.

3. ఒప్పు.

ద్వి. ఆకైక నేల పోనాడెదు తండ్రి, పోకకు నీవేలఁ బోగిలె దీవేళ, డాకతో నదినిగాష్ఠంబు కాష్ఠంబు. జోకమైఁ బాసిన చొప్పు దీపింపఁ, బుత్రమిత్త్ర కళత్రములు వాయుడాయు. రం. రా. అయో. 139 పా. 30 పం.

4. పేఁక, విధము.

సీ. ఆఁకొన్నహరిడాక చేకొన్నవాఁ డంచుఁ గాక వైఖరి దండకరుఁడు పూనె. ఉ. రా. 3. 141.

డాక² వి. పక్షము, పక్షియాఁక.

సీ. గఱియాఁక చట్టుపయొఱక డాకవ నొప్పుఁ బక్షంబు...ఆం. భా. 2. 99.

డాకరేమి – దాకరేమి. వి. (సం. దక్షారామః.) దాక్షారామము, ఒకానొక పుణ్యక్షేత్రము.

చం. ... పంచమితో విషుసంక్రవేల న,న్ధకరిపుం డైన యీశునకు దక్షవిరోధికి డాకరేమి దీ,పక మొనరించె శౌర్యవర భార్గవు ఙ్డిద్ధవిలాసుం డై ధరన్. శా. ప. మం. 32. 3.

వ. ... చక్రవర్తి శ్రీకులోత్తుంగ చోడదేవర అనుంగు గుద్దవాదినాట్టి పెద్ద డాకరేమి పెద్ద మున్నూటి సమర మొదలి బేతినాయకు కూంతుఱు జయమ యిందులయమి నీశ్వరమహాదేవర సన్నిధానమునం బెట్టించిన...దా. శా. 4. 1015.

వ. ... డాకరేమి శ్రీ భీమేశ్వర మహాదేవరకు వ్యతి యుపాత నిమిత్తమునం బెట్టిన యఖణ్డ వర్తి లోహదణ్డాదివియ....దా. శా. 4. 1017.

డాకలి – డాకల్లు², దాకలి (డాయి + కలు². శ. ర.).

సీ. తనరును లోహసంతాడనాధారంబు డాకల్లు పట్టెడ డాకలి యన. ఆం. భా. 2. 299. (డాగలి, వావిళ్ళప్రతి పా.).

డాకల్లు¹ – దాకల్లు¹ వి. (డాపు + కల్లు²) బండి చక్రము యొక్క చుట్టుకమ్మి, నేమి (శ. ర– బండి చక్రము యొక్క ఆకు. బ్రౌ.).

డాకల్లు² – డాకలి, దాకలి. వి. (డాయి + కల్లు²)

సీ. తనరును లోహసంతాడనాధారంబు డాకల్లు పట్టెడ డాకలి యన. ఆం. భా. 2. 299.

డాకిని సం. వి. ఈ. స్త్రీ. దర్శనమాత్రముచే ఉపద్రవము గలిగించు పిశాచస్త్రీ.

డాకిరి వి. మల్లక్రియావిశేషము.

సీ. దండకై దప్పినఁ దప్పుగ్రే ఝృఱికినఁ దలంచుచు గొన్న నౌబలముఁ గొన్న, డాకిరి సొచ్చిన డాగినీ మూఁగిన నరప నొడ్డిన ... ద్వా. 7, 60 (వ్రాఁత ప్రతిపా.).

డాకురు స. క్రి. (కాళ్లు) తేలగిలనేయు. (శ. ర. బ్రౌ.).

డాకొను¹ - దాకొను. స. క్రి. అ. క్రి. (డాపు + కొను) సమీపించు, డాయు.

గీ. గొల్లలెల్లను బెల్లుగ వల్లియలును, బల్లిదపు లంకె పలుపులు మొల్లముగను, బూని యమ్మేటి పొగరుటాఁబోతు తుటుము, బలిమి మెఱయంగ డాకొని పట్టుఁ యును. నీలా. 2. 64.

గీ. ఒక్కసతి వెలికిలి యీఁద నొప్పెఁ గురులు, పీఁగుఁజన్నులు వలరాచవేఁటకాఁడు కోకములఁ బట్ట నొడ్డువాగురులు వాని, డాకొనఁగఁ బెట్టుదీముపిట్టలు ననఁగ. వరాహ. 3. 103.

స. క్రి. పట్టుకొను, గ్రహించు.

కం. రాకొమరులార గుబ్బలి, రాకన్నియ మగని యబ్బురంపువిల్లిది ముం, దాకఱి మెడదొర దీని, డాకొని బలుటక్కరుల నడంచెం గడిమిన్ అచ్చ. రా. బాల. 170.

అ. క్రి. 1. సిద్ధపడు (బ్రౌ.) 2. ఉండు.

కం. కనిరాజహంసలు భజిం,ప నున్నమత్పుండరీక మండలములు డా, కొనఁ జక్రవర్తులవిధం, బున ... పొదలు తదబ్ధిన్. వరాహ. 7. 55. (ఇట సముద్రపక్షమున—డాకొనన్ - ఉండగా, అని అర్థము.).

డాకొను² అ. క్రి. (డాగు + కొను) చిహ్నితమగు, లాంఛితమగు.

కం. కను మవలంబిత కరణం,బునఁ గూడిరి సతియు వల్లభుఁడు నిదె యొకగో, డను లాక్షారస మొకగో,డను జందనకర్దమంబు డాకొనెఁబడఁతీ. రసిక. 6. 25.

డాకొలుపు (లుప్పు) – దాకొల్పు. స. క్రి. డాపు+

+ కొలుపు) డాకొనఁజేయు. సమీపింపఁజేయు, దగ్గఱకు రప్పించు.).

మం. ... మెకములన్ డాకొల్పువశ్యంపుమం, దులునున్ జోఁపుడుఁగోలలున్ గుఱుచచేదుడ్లున్ సమగ్రంబులై, చెలువారన్ భటకోటి వచ్చె ... హరిశ్చ. 2. 8.

(ఉంచు, పెట్టు)

సీ. గ్రహరాజరథముముంగల జయాంకంబుగా డాకొల్పు వజ్రంపురవిణ యనఁగ. భాను. 3. 84.

డాగినీ వి. మల్లక్రియావిశేషము.

సీ. డాకిరి సొచ్చిన డాగినీ మూఁగిన నరపనొడ్డిన బయ లాసపడిన. ద్వా. 7. 60 (వ్రాఁతప్రతి పా.).

డాగు వి. (క. త. డాగు) 1. చిహ్నము, లాంఛనము. గుఱుతు.

గీ. నిలువుటద్దపు నిద్దంపుఁ దళుకుగులుకు, కలికి చెక్కుల ముద్దులు గులుకరింప, మకరికా పత్త్రికలు వ్రాసె మగువ యొకతె, మరుని డాగులు వైచిన మాడ్కిఁ దనర. చంద్రా. 6. 27.

చం. ... కోడెవయాళివజీరుఁడెప్పుడున్, మెలఁగెడు వ్యాఘ్రచర్మ మనుమీనెఱడాలు ధరించి శూరతా, కలన భవత్కులంబునకుఁ గల్గదు జోడు మృగాన్వయంబునన్. శుక. 2. 284.

2. కఱ, మఱక; కళంకము

వ్యవ. గుడ్డమీఁద సిరా పడి డాగు అయినది.

(మన్మథవర్ణనము) సీ. వేయి డాగులతోడి విబుధలోకేశునిమూర్తికి నెవ్వఁడు మూలమయ్యె. భాగ. 10 ఉ. 10.

వ్యవ. వారి కుటుంబమునకు డాగు వచ్చినది.

3. వాఁత, చూఁడు.

చం. విరహిజనంబులన్ మరుఁడు వీపుల డాగుల వేయఁ బూని నిష్కరుణ నిబప్రతాపశిఖఁ గ్రాఁచఁగఁ గ్రాఁగుసలాకలో యనన్ చంద్రా. 4. 205.

జ డాకొను^{2}.

డాచేయు స. క్రి. (డాపు + చేయు). ఆధారము చేసికొను, ఆనికగాఁ జేసికొను.

మ. ... లచ్చిని, ట్టల పుంజన్గవఁ బోలు మున్నొరగు మున్ డాచేసి యుల్లాసియై. పాండు. 3. 160.

డాపల – దాపల. వి. ఔ. ఎడమభాగము, వామపార్శ్వము (చూ. డా.).

ద్వి. పాఁపకంకటి నూఁదిపట్టి చూపట్టు, డాపలికేలు బిటారంబు నెఱప. ద్వి. పరమ. 1. 17 పొ. 16 పం.

కం. పటుశరముల మీఁదికి డా, పటికిన్ వలపటికి నపర భాగమునకు ముం, దటికిఁ బదల నడపె సము, త్కటరయమున శిరముఁ గందుకక్రీడగతిన్. భార. ద్రో. 4. 322.

మ. వలకేల్ డాపలికిన్ గుచస్తబక సేవాలోలతన్ బోవ డా, పలికేల్ సిగ్గున మాన్ప ... కళా. పీఠి. 3., ఆం. భా. 3. 25.

జ. డాపలించు మొ.

డాపలించు – దాపలించు. స. క్రి. (√డాపల). ఎడమప్రక్కగా నుంచు.

కం. అరయుదము గాని యిమ్మో, హరమునకును డాపలించి యరదముఁ బోని, మ్మరవడి నతనికి నుఱికెద, నరుదుగ నెబ్బంగి నెవ్వ రడ్డంబైనన్. భార. విరా. 4. 246.

డాపు – దాపు. వి. (√డాయు) 1. సామీప్యము, దగ్గఱ.

చం. తొలుదొలుత న్విలోలగతిఁ దొంగలి ఱెప్ప లనాని కర్ణకుం, డలరుచి ధాళధళ్యములడాపునఁ బొంచి ... వసు. 3. 49.

ఉ. ఆపురిఁ జంద్రికానిశల హాటకహర్మ్యమృగేం, ద్రమధ్యల, భ్రాపగనీట మజ్జనములాడి యలం, కృతిమచ్ఛరీరలై, డాపున నున్కిఁ జేకొనఁ గడం, గుదు రిందుని .... వేం. పంచ. 1. 55.

2. ప్రాపు, ఆశ్రయము, ఆలంబము.

సీ. డాకేలు సెక్కున డాపిడి తనలోనఁ దలపోసి తలపోసి యలయువాని. దశకు. 5. 40.

(డాపిడు – అవలంబించు).

విశే. సమీపము, దగ్గఱనున్నది (శ. ర.).

డాపురము – దాపురము. వి. (√డాయు) ప్రాప్తి. (చి. ని., శ. ర.) విశే. ప్రాప్తము, ప్రాప్తించినది (శ. ర.).

డాబ[1] వి. పక్షివిశేషము (ఇది పూరేడువలె నుండును గాని దానికంటె చిన్నదిగా నుండును. బ్రౌ.).

సీ. మూలసందుల నుండి మూల్గుడాబల క్రందు గుంపుకేఁజపుఁ గయ్యంపురొదలు. చంద్రా. 2. 31.

సీ. ... డాబ తీతువు వెన్నడాయి ... పార్వ. 6. 77.

సీ. ... గొబడి డాబ జీనువ వ్రడంగి .... గీ. అనఁగ నిట్లని పక్షిభేదాఖ్య లలరు. ఆం. భా. 2. 98., ప్రబంధ. 234.

డాబ[2] – డాబా[1] (హిం. డాబ.).

(యోధులు జందెమువలె వేసికొనెడు తోలుపట్టె)

గీ. ... సాచిభుజావలంబి, కృత్తి పడుదల డాబన గేరు నభవ. ఆం. భా. 2. 204.

డాబా[1] – డాబ[2]. వి. 1. యోధులు జందెమువలె వేసికొను తోలుపట్టె, పడుదల.

డాబాకత్తి – డాబయందు ధరించుకత్తి.

గీ. పడఁతిజఘనంబు పెద్దడాబాలుపూని, కాయజుఁడు పొక్కిలను సొరంగమునఁ దూఱి, తెగువఁ గుచదుర్గయుగము సాధించుకొఱకుఁ, దార్చుని శ్రేణి యన వళిత్రయము సెలఁగు. బిల్హ. 2. 108.

సీ. తనుకాంతి గనుపింపఁ దనరునంగీజోడు వలిపెంపుసాలువ వల్లెవాటు, పడుదలలోన డాబాకత్తి వదలుపాపోసులు గోరంటఁ బొలుచుగోళ్లు గీ... అరుగుదెంచె, దారుణాకారుఁ డైనయుద్దాఢుఁ డొకఁడు. శుక. 2. 426.

2. శత్రువుల ఫిరంగిగుండు మున్నగునవి తగులకుండ మాటుగా పట్టుకొనుకేడెమువంటి పెద్ద సాధనము

గీ. పార్థివేంద్రుని భటులు డాబాలు నడుప, నఱికి రయ్యద్రిపై విపినంబు లెల్ల. కువల. 3. 10.

కం. దనుజుల తుపాకిగుండు, ల్గనఁబడుడాబాలపలకలం దాఁకి బిరి,లునఁ దిరుగుఁ దము నియోగిం,చినవారల నొంచ మగుడుచెలువం బమరన్. కువల. 3. 11.

మ. ... డాబాలును నొడ్డుగుంటలును నండల్గాఁగ డాయం బనెన్. రంగా. 3. 79.

డాబా[2] వి. ఉన్నతమైన కట్టడము, కప్పులేని మేడ, బోడిమిద్దె.

(వ్యవ.) వారు మొన్ననే డాబా కట్టుకొన్నారు.

డాబు[1] – డబ్బు[1]. వి. అతిశయపుమాటలు (శ. ర.).

డాబు[2]. వి. దినుసుల పట్టిక (బ్రౌ.).

డామరము సం. విశ. (అ. ఆ. అ.) 1. భయంకరమైనది. 2. జయించునది. వి. అ. పుం.

1. సంక్షోభము. 2. ఉపద్రవము, డమరము.

చం. తదీయదేశముల్, దలరక యొప్పె రోగభయతస్కర డామరవర్జితంబులై. భార. ఆది. 8. 8.

3. ఉత్సవాదుల యందలి ధ్వని. 4. చమత్కారము. 5. ఒకసంకీర్ణజాతిభేదము. 6. శివోక్త తంత్రవిశేషము.

డాయి – దాయి. వి. దాకలి, నిఘాతిక (శ. ర.).

జ. డాకలి, డాకల్లు[2].

డాయించు – దాయించు. స. క్రి. (√డాయు) డాయఁజేయు,

(పొందించు.)

మ. అని సూచించిన మంచి దంచు విని యయ్యబ్జాక్షినిం గూర్ప నా,తనికిం బాసయొసంగి వీడ్కొలిపి తత్కార్యార్థ మూహించి మో,హను గేహంబు నకుం బ్రయోజనశతవ్యాపారముల్ దెల్పికొం,చు నిరూఢం బగురాకపోక లొనరించు న్మాయ డాయించుచున్. శుక. 1. 432.

(సోకించు, కదియఁజేయు)

ద్వి. తద్దయుఁ బ్రేమ మస్తకము మూర్కొనుచు, ముద్దాడి మోముపై మోము డాయించి, నాపుత్ర రత్నంబ నావెండికొండ. ద్వి. పరమ. 3. 161 పొ.

డాయు – దాయు స. క్రి., అ. క్రి. సమీపించు, దగ్గఱు,

కం. ... మోపెట్టఁగఁ, గొలఁదియె యని డాయ రైరి కొందఱు దానిన్. భార. ఆది. 7. 176.

చం. అనవతరంబు రాక్షసకులాంతకుఁ బ్రస్తుతి సేయుచుండు దం,డనమునఁ గాని శిక్షలకు డాయఁడు పట్టఁడు కొట్టుఁ డుద్ధతిన్. భాగ. 7. 153.

శా. ... సం, సారాంభోనిధియానపాత్ర మగు శ్రీశైలంబుమీఁదం దపం, బారంభింపఁ దలంచి నందనుల డాయం బిల్చి తా నిట్లనున్. విక్ర. 1. 194.

ఉ. ఒయ్యన డాయఁగాఁ జనియె నుగ్రవిలోచను పార్శ్వభూమికిన్. హర. 3. 66.

సీ. అయవారములకై డాయువారలతోడ జోలి ద్రవ్వుచుఁ బెక్కుసుద్దు లాడు. 2. 172., భార. ఆది. 6. 204., ఆం. భా. 3.124., ఆము. 4. 11.

స. క్రి. 1. పొందు.

మ. కలలో వార్తలు విప్పి చెప్పెడుక్రియన్ గాథాపురాణార్థముల్, దెలుప న్నేర్తురు గాని నేరరుసుమీ తీవ్రవ్రతాచారశ, ష్కులులై యుండెడు ముండధారులు సుముక్తుల్ డాయఁగా...పాండు. 5. 214.

2. సోఁకు, తగులు.

ఉ. రామయుఁ దమ్ముఁడుం గొలువ రాజశిఖామణి చిత్రకూటచూ, డామణియైనవార్త చెవి డాసిన నొచ్చితి నింక ... భా. రా. అయో. 169.

శా. ... చల్లనై, డాయం దెమ్మెర వేడ్కతో రమణుతోడన్ గూడి ... దశా. 3. 19.

3. (యుద్ధాదులందు) కవియు, తాఁకు.

చం. ... పోఁటరి యతఁ డింద్రజిత్తనికి డాయరు వీని సురాసురాదులున్. భా. రా. యు. 7:5.

సీ. చలమున నను డాసి జలరాశిఁ జొరరాదు నిగిడి గోత్రముదండ నిలువరాదు. భాగ. 10 పూ. 1340., దశా. 2. 162.

ఆ. క్రి. చొచ్చు, ప్రవేశించు.

కం. ఇందు మతిమంతు లెన్నుదు, రిందుమతి విలాస గరిమ లిది గనుఁగొనుచో, నంద మతి లీలవెలసె న,మందగ తిన్మరునిమాయ మదిలో డాసెన్. ఇందు. 2. 187.

డాయఁబుట్టు – తోడఁబుట్టు, కూడజనించు.

కం. తల్లివలె డాయఁ బుట్టిన, చెల్లెలివలె నిన్నుఁ జూచి చిత్తము కదురం, జల్లెన్ సీమధురోక్తులు, తల్లీ విన వేడు కయ్యెఁ దద్దయు నాకున్. జాహ్నవి. 4. 25.

డాయవచ్చు – డాయు, సమీపించు.

ఉ. ... చెన్నుమీఱెఘూ, మీసురసూతికిన్ మొలకమీసము ప్రాయము డాయవచ్చినన్. విప్ర. 1. 80.

జ. డాకల్లు¹, డాకొను¹. డాకొలుపు, డాచేయు, డాపు, డాపురము, డాయించు.

డాలంబు వి. నాట్య విశేషము. పండితా. పర్వ. 378 పు. 5 పం.

డాలించు¹. అ. క్రి. (√డాలు¹) డాలు ధరించు, కేడెము పట్టుకొను (శ. ర.).

స. క్రి. 1. పట్టించు

ద్వి. జవ్వాది మెఱుఁగు హస్తముల డాలించి, యువ్వాయిగానూర్పు లోసరించుచును. ద్వి. పరమ. 3. 204 పు. (చి. ని. పా).

కూర్చు, గుంఫించు.

ద్వి. ... క్రొత్తకట్టాణిముత్యములు, డాలించు సరణి .... ద్వి. పరమ. 3. 170 పు.

డాలించు². అ. క్రి. (√డాలు²). శోభించు. ప్రకాశించు.

ద్వి. బాలేందుచాయలఁ బదిరెండువగల, డాలించు నూర్ధ్వపుండ్రంబులవాని. ద్వి. పరమ. 4. 280 పు.

ద్వి. ఊటాడుపయ్యెద యోర డాలింప. ద్వి. పరమ. 2. 56 పు.

డాలిమము సం వి. అ. పుం. – దాలిమము.

డాలు¹ వి. (సం. ఢాలమ్. క. డాలు. హిం. ఢాల్).

1. కేడెము, ఒడ్డనము.

గీ. నడుమ సీ లున్నతోలుడా ల్బెడఁగుసూప, సభయముగ వెంట నరుదెంచు సభరువాఁడు, నమరుము స్తిమితేజితో నరుగుదెంచె, దారుణాకారుఁడై నయుద్దారుఁ డొకఁడు. శుక. 2. 426.

గీ. ... కాంతిధ్వజాంకఖేట, ము లగు డాలన .... ఆంధ్రపదాకరము. నానా. 9.

2. కేతనము, టెక్కెము, జెండా.

కం. డాలా మెఱుఁగులు గ్రొంబగ, డాలా నెత్తావిమోవిడంబులు కోదం, డాలా కనుబొమల తనుని, డాలా వాల్చూపు లన మిటారి రహించెన్. హంస. 2. 238.

కం. హరిదశ్వయాత్ర కమరే, శ్వరదిగ్గజకుంభ

పంక్తి సమయభటాగ్రేసరుఁ డెత్తు కెంపుడాలన, నరుణపుడా లడరెఁ బ్రాచి నప్పటివేళన్. రా. వి. 1. 79.

సీ. డాలు టెక్కెంబు సిడమ్ము పడగ యనఁ గేతు నామంబులు గేతుచుండు. ఆం. భా. 2. 221., శుక. 2. 96.

3. చిహ్నము, గుఱుతు.

ఆంధ్రపదాకరము. నానా. 9.

జ. డాలించు^{1}, డాలుకాఁడు.

డాలు^{2} వి. కాంతి, శోభ.

సీ. నీలమేఘముడాలు డీలుసేయఁగఁ జాలు ... ఆము. 1. 12.

సీ. మెఱుపు డాల్మెఱుఁ గనఁ బరఁగును బ్రభ ... ఆం. భా. 1. 82.

చం. ... సుమసాయక ముష్టిగృహీతశా, ర్ఙ్గలత యనన్ బొమల్ దనరఁగా నిరుఁగొమ్ముల వ్రేలు వెల్లజల్లులగతి నవ్వుడాలు పొదలున్ మదిరాక్షి మెఱుంగుఁ జెక్కులన్. ప్రభా. 2. 69.

జ. డాలించు^{2}.

డాలు^{3} వి. వీణాధ్వని విశేషము.

గీ. డాలునకు డాలు చెల్లుగాఁ జాలు కంపి, తమునఁ గంపిత మయ్యె విధాతృ శిరసు. పాంచా. 1. 5.

శా. ఆలాపంబులుఁ జెక్కు నేమముల తాయంబుల్ ప్రయోగంబులున్ దాళంబుల్ మొరయంగ రాగముల నానాతానమానంబులన్, డాలున్ రక్తియు రేఖయున్ సరళియున్ రాణింపఁ దద్వైష్ణవి, లీలాచిహ్నిత గీతముల్ మహతిఁ బల్కించెన్ విచిత్రంబుగన్. వరాహ. 11. 35.

సీ. డాలు పల్కిన మెచ్చులిల రూపమునకు నుడి వోనితమిఁ దల యూఁచి యూఁచి. చంద్ర. 3. 128. (చి. ని. పా.).

డాలుకాఁడు విణ. (డాలు^{1} + కాఁడు) డాలుధరించినవాఁడు, కేడెము పట్టుకొనినవాఁడు (శ. ర., బ్రౌ.).

డాలువాఱు – డాలు^{1}. వి. కేడెము, ఒడ్డనము. (శ. ర., బ్రౌ.).

డావరడంగి – దావరడంగి. వి. ఏరవకడ, దేవతాకము (వృ. వి.) (శ. ర.).

డాహూకము సం. వి. అ. పుం. దాత్యూహము, కూకురుగుండె, పక్షివిశేషము.

డి

డింక వి. మరణము (చూ. డింకవేయు.).

జ. డింకవేయు, డింకాకొట్టు.

డింకవేయు అ. క్రి. (√డింక) చచ్చు.

మ. కెడసెన్ దుప్పులు డింకవేసె నెలుఁగుల్ గిట్టెన్ బులుల్ సింగముల్, కడగొట్టెన్ ... సారంగ. 1. 107.

సీ. క్రుంకె నేఁగెను బోయె డింకవేసెను మ్రగ్గె ననఁ జచ్చె ననుమాట కాఖ్యలయ్యె. ఆం. భా. 3. 87.

డింకాకొట్టు – డింకవేయు (√ డింక. శ. ర.).

డింకి వి. (క.తు. డింకి. త. టింకి. పిల్లమెఱము, సాములోని భేదము.

సీ కలియక తాఱుమాఱుల డింకి దొరలించి మిసిమినున్దొడల కొక్కెన ఘటించి. బశిర. కలివేల్పు శతకము. 57. (చి. ని.).

సీ. ... మల్లాభిదానంబు తద్విద్య సామనఁ దనరుచుండుఁ, గన్నాతలు పుటము లగ్స్తాలు మండీలు దాశాలు డింకులు దండెములును, లాగు లనంగను రాజిల్లుఁ దద్భేదనామధేయంబులు .... ఆం. భా. 2. 207. (వ్రాతప్రతుల పా. 'డింకీలు' ముద్రి. శ.ర.పా.).

డింకు అ. క్రి. 1. చచ్చు (శ. ర., బ్రౌ.). 2. అణఁగు (బ్రౌ.).

డింగరము సం. వి. అ. పుం. 1. ప్రేరించుట, 2. చిమ్ముట. 3. వనము, అడవి. 4. తిరస్కారము, అవమానించుట.

డింగరీఁడు మి. వి. (సం. డింగరః, క. డింగర. 'ఈ' (స్వార్థమున) సేవకుఁడు, దాసుఁడు; భక్తుఁడు.

ద్వి. మీబంట మీదూత మీడింగరీఁడ. బస.

పు. 4. 1021. పం.

వ. ... కటకటా కైటభారి కనుంగు లగుడింగరీలు దయాళువులు కావలదే .... ఆము. 6. 66.

డింగరుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. ధూర్తుఁడు, మోసకాఁడు. 2. సేవకుఁడు. 3. నీచుఁడు, అధముఁడు.

డింగిళ్లు — గిడిగిళ్లు (చి. ని., శ. ర., బ్రౌ.).

డించు — దించు. స. క్రి. (√డిగ్గు) 1. విడుచు, త్యజించు.

చం. ఉడుకువ లేనికయ్యమున కోర్వఁగ వచ్చునె నాకు డప్పివు, ట్టెడు నొకమాటు నాగ్రహము డింపవు ... భార. విరా. 5. 186.

చం. అకట విరోధిసన్నిధిఁ బ్రియానుజు నిట్టులు డించి యే నయో,ధ్యకు నెటు లేఁగువాఁడ ... భా. రా. యు. 596.

మ. ... మాయిండ్లలో, సకలవ్యాప్తుల డించి నీపద సరోజాతంబు లర్చింపఁ జో,క్కక యేతెంచితిమి .... భాగ. 10 పూ. 936.

సీ. జీవితేశ్వరుఁడు డించినయోగిరంబులు గుత్స నేయక భుక్తిగొనుట తగవు. కాశీ. 2. 75.

2. తగ్గించు.

వ. ... ఏము చాంద్రాయణంబులఁ జంద్ర వృద్ధి బడిఁ గడి యెక్కించినఁ దా డించు ... ఆము. 5. 157.

3. దింపు, క్రిందికిఁ జేర్చు.

ఉ. కాంచనపర్వతోన్నతముగాఁ బెనుబ్రోవిడి మద్యభాండముల్, డించి మహారవంబుగఁ బఠించిరి తద్విజయాంకగీతముల్. భా. రా. యు. 858.

ఉ. డించఁగఁ బ్రొద్దు లే కెదఘటించిన రత్నవిపంచితో సువ,ర్ణాంచితమూర్తి యోర్తు ... వసు. 6. 12.

ఉ. ఆ కమలాయతాక్షి నమరావనిజాతము డించి సంభ్రమ, స్నాకపురీమహారథుల నవ్వుచుఁ గన్గొని ... యదువతంసుఁడు .... పారి. 5. 4., ఆము. 1. 75.

4. పోఁగొట్టు.

వ. అని పరవశంబుగాఁ బలికి యక్కలికి నూఱడించి మేర డించినకోపాటోపంబున వచ్చోటు వాసి ... సారంగ. 2. 237.

డిండిమము సం. వి. అ. పుం. 1. రాయడిగిడిగిడి, వాద్యవిశేషము. 2. కృష్ణపాకఫలము. కలివె (వృ. వి.).

డిండిశము సం — టిండిశము.

డిండీరము సం. వి. అ. పుం. ఫేనము, నురుఁగు; సముద్రపునురుఁగు.

డిండీరమోదకము సం. వి. అ. న. 1. వెల్లుల్లి (వృ. వి.).

2. గంజాయి (వృ. వి.).

డిందించు స. క్రి. (√డిందు) డిందఁజేయు, (నశింపఁజేయు.)

శా. .... కేశబంధంబు లో, కక్షోభంబుగఁ బట్టి మౌళిమణులు ... రాల రణసన్నాహంబు డిందించి రం,గక్షోణిం బడ ద్రొబ్బెఁ గృష్ణుఁడు వెసం గంసున్ నృపో,త్తంసునిన్. భాగ. 10 పూ. 1374.

(ముంచు)

(వేనునిమాటలు) మ ... ధర్మమున కధ్యక్షుండ నే నొల్లకుం,డిన సర్వోర్వియుఁ ద్రొక్కి,తో యములలో డిందింతు మిన్నైన వ్ర,త్తు...హరి. పూ. 1. 104.

డిందు అ. క్రి. 1. క్షీణించు, తగ్గిపోవు.

గీ. క్రుంగె దస్సె డిందెఁ గుదిసెఁ దూలె నణంగె, నసఁగ నడఁగె ననుట యలరు నభవ. ఆం. భా. 3. 88.

మ. మతిఁ గుంతీసుతపక్షపాతి యగుచున్ మాయాస్వరూపంబుతో, జితదైత్యుండు శతక్రతుండు నను భిక్షింపంగ నేతెంచున,ట్టి తెఱంగైనఁ దదీయకీర్తియ చుమీ డిందుం ద్రిలోకీ సము,న్నతమై యొప్పు మదీయకీర్తి యిదిసూ నా పుణ్య మెబ్భంగులన్. భార. ఆర. 7. 291.

సీ. సురుచిరకరుణ విస్ఫురణంబు డింది యొంతయు మాఁగువడిన మార్తాండుపగిది. మార్క. 1. 168.

గీ. ... పెదవు,లెండుఁ గుత్తుక తడియాఱు నెలుఁగు డిందు. మార్క. 2. 34.

2. అడఁగు, లీనమగు; మ్రొగ్గు.

సీ. .... ప్రాణాదిపంచవాయువులును విను దాని వలన వర్తనముఁబొందు. గీ. నంద డిందు ... భార. అశ్వ. 2. 10.

కం. పెను పగు వర్షాకాలం, బున దిననాయకునివలనఁ బొడమినసలిలం, బనయము గ్రమ్మఱ గ్రీష్మం, బున సూర్యునియందు డిందుపోలిక మఱియున్. భాగ. 4. 956.

చం. కవివచనంబు లీతని యగాధ యశఃకలశాంబురాశిలో, లవములవోలె డిందు... నైష. 5. 110.

చం. ... తనయంగమునం గల మాంసమెల్లఁ బెట్టినను గపోతభాగము కడిందిగడిందుచు నుండె వత్తులన్. భార. అర. 3. 235.

3. అణఁగారు, క్రుంగు.

సీ. అతిరథసాంఘ్రి విన్యాసనిర్భరభరంబున నేల పాతాళమునకు డింద. మార్క. 6. 83.

4. మునుఁగు.

శా. రా రా నబ్ధిఁ గలంబు డిందుటయు... దశకు. 2. 69.

ఉ. సుందరి రాజనందనుని జూచిన చూపుల పజ్జఁ బోయి నా, డెందము పూవుఁదూపులఁ దొ డింబడి మన్మథరాగవార్ధిలో, డిందె... దశకు. 3. 1[illegible]1.

సీ. ఇందు డిందిననల్వ రింతుల వెడలించి గుఱిలేని కోర్కిఁ గైకొందు ననియు. ఆ. ఇట్లు తెగువ చేసెనీ విప్రుఁడని కొని, యాడునట్లు గాఁగ నతఁడు మునిఁగె ... ప్రయాగ గుండమందు. భోజరా. 2. 35.

5. ఆఱిపోవు, నశించు, చచ్చు

కం. ఘనపుణ్యుఁడైన ప్రహ్లా, దుని శుభచరితంబు భక్తితోడ ముదితులై, వినునట్టి పుణ్యమతులకు, మునుకొని దుఃఖములు డిందు మోక్షము చెందున్. వాసిష్ఠ. 4. 96.

మ. ... పై మండెడు తత్ప్రతాపమయ దీపజ్వాల డిందన్... ఆము. 4. 24.

సీ. ఎద డిది మద మొంది గవ నంది రొదఁ జెంది పొదసంది పెదపంది మెదపు నొక్కఁ, డు... చంద్రా. 2. 88.

గీ. రావణుఁడు డిందె భువనముల్ రక్తిఁ జెందె. ఉ. రా. 1. 149.

6. సంభ్రమించు, తొట్రుపడు.

ఉ. కాంచి విరించివందనుఁడు కన్నులు బిమ్మిటి నొంద డింది యొక్కించుక కొంకు దేఱి కనియెం దదుదగ్ర మహోగ్ర దీప్తిలోఁ, బంచముఖున్... పాండు. 2. 190.

వి. అడఁకువ (శ. ర.).

డిందఁబడు = డిందు, మునుఁగు.

మ... క నన్ రానిదుఃఖాబ్ధినం, గన డిందంబడి వంది... కు. సం. 11. 627.

డిందిపోవు = రాకుండఁబోవు.

గీ. ఇయ్యకొని తెన్నపని సెప్పె నిమ్మునీంద్రుఁ, డాదిఁ జన్నవారల క్రమ మరయవలదె, యనుచు నన్నిదిక్కులకు నత్యాదరమునఁ, బోయి యాపోకలన డిందిపోయి రనఘ. హరి. పూ. 1. 75.

డిందఁజేయు = నశింపఁజేయు.

గీ. సందియంబుల సందడి డిందఁజేసి, కందు లేని మనీషి సనందనాది, వందనీయుండనైన నా యందుఁ గలయు. సీతారా. 2. 150.

జ: డిందించు, డిందుపడు, డిందుపఱుచు, డిందుపాటు.

డిందుపడు అ. క్రి. (డిందు + పడు—స్వార్థమున)

1. ఉపశమిల్లు, పోవు.

కం. ఇందాఁక నీదుపలుకుల, డెందముతాపంబు గొంతడిందుపడియె... భార. ఉద్యో. 2. 54.

వ. ... పురందరుం డను సందేహంబు డిందుపడునట్లుగా. నైష. 8. 80.

2. కుదురుపడు, స్వస్థమగు.

ఆ. తొడిగినట్టి తూపు దొనలోన వైచిన, దనుక డిందుపడదు మనసు నాకు. రామా. 7. 12[illegible].

ఆ. జ్ఞాతికులము నూర్చి నూతఁబోయక నాదు, డెందమించుకైన డిందుపడదు. ప్రబోధ. 2. 68.

3. దిమ్ముపడు, మత్తుగొను.

గీ. ... దిమ్ముపడె ననంగ డిందు, పడియె ననుట.... అం. భా. 3. 1[illegible]6.

డిందుపఱుచు స. క్రి. (√ డిందుపడు) డిందుపడఁజేయు.

(ఉపశమింపఁజేయు, పోఁగొట్టు).

కం. అన విని తగుమాటల నా, తని కొందలపాటు

పాండుతనయుండు గ్రమం,బున డిందుపడిచి... భార. విరా. 4. 178., మనుచ 3. 97.

డిందుపాటు వి. (√ డిందుపడు) ఉపశాంతి, ఉపశమనము; కుదురుపాటు, స్వాస్థ్యము.

వ. ... అక్కుమారుని యపస్మారంబునకు దేవ భూదేవతా సమారాధనంబుల...నానావిధ భూత బలి విధానంబుల మహాదానంబుల నాచరించి యేమిటను డిందుపాటు లేకుండిన నందభూపాలుండు తనడెందంబునం గొందలం బందుచు ...విక్ర. 8. 106.

కం. వేంచేయుఁ డనినఁ దెలివి జ,నించెన్ మోమునకు మనసు నిర్మల మయ్యెన్, జాంచల్య ముడిఁగె నొయ్యనఁ, బంచప్రాణములు డిందుపాటును బొందెన్. వై జ. 8. 61.

డింపు – దింపు.

ద్వి. పెద్దల బాలుర బెరయు నా సతులఁ, దద్దయు డింపునఁ దరలించుకొనుచు. ద్వి. భాగ. 11. స్కం. (ఇక్కడ. 'డింపునన్' అనఁగా దీనత్వముతో. అని యర్థము. శ. ర.).

డింబము సం. వి. అ. పుం. 1. డమరము, కొల్ల మొదలగు దేశోపద్రవము. 2. భయము. 3. భయమువలనియార్పు. 4 కలలము, ప్రథమావస్థ యందున్న గర్భపిండము. 5. పుప్పుసము, ఱొమ్మునం దెడమ ప్రక్క నుండెడు మాంసగోళము. 6. ప్లీహము, కడుపున నెడమప్రక్కనున్న ఆశయము. 7. అండము, గ్రుడ్డు. 8. కలిక, మొగ్గ.

శ్లో: జృంభాజర్జరడింబడంబరఘన శ్రీమత్కదంబద్రుమాః. మాలతీ. 9. 16.

డింబి సం. వి. ఈ. స్త్రీ. 1. కాముకి. 2. నీటిబుడగ. 3. శ్యోనాకము, దుండిగము (వృ. వి.).

డింభ సం. వి. ఆ. స్త్రీ. స్త్రీశిశువు, ఆఁడుపిల్ల.

డింభకుఁడు సం. వి. అ. పుం. శిశువు (డింభకుఁడు = బాలకుఁడు, డింభిక = బాలిక, డింభకము = మృగాది శిశువు).

డింభము సం. వి. అ పుం. శిశువు, మృగాది శిశువు.

డింభుడు సం. విణ. (అ. ఆ. అ.) 1. వెలికిల తిరిగి పరుండు బిడ్డ, పాలుత్రాగు శిశువు. 2. మూర్ఖుఁడు.

డిగఁద్రావు – డిగ్గఁద్రావు, దిగఁద్రావు. స. క్రి. (√ డిగు.) 1. అణఁచు.

గీ. మేలు డిగఁద్రావి కీడుద్గమింపఁజేయు, పాపకర్ముండు రాజైన బ్రతుకుగలదె. వేం. పంచ. 1. 4·6., దశకు. 5. 91.

2. విడుచు, త్యజించు.

మ. జ్వరుఁడున్ శంకరుఁడుం గుమారుఁడు మహాసైన్యంబు సన్నాహ సు,స్థిరలీలం డిగఁద్రావి.... ఉ. హరి. 6. 183.

డిగఁబడు అ. క్రి (డిగన్ + పడు) 1. వ్రేలాడు.

కం. మెడ బిగియఁ బట్టుకొని డిగఁ, బడియెడి బాలకునిచేతఁ బర్వతనిభుచే, విడివడఁజాలక... భాగ. 10 పూ. 274.

2. (నేలపై) కూలు.

ఉ. ... బలుండు సంగరా,ఘాటము దాఁట వైచిన దిగంబడెఁ గ్రోశయుగంబు చక్కటిన్. ఉ. హరి. 4. 269.

డిగించు – డిగ్గించు, డించు (√ డిగు) (దింపు, క్రిందికిఁ జేర్చు)

ఉ. .... సుమంత్రుఁ జూచి నీ,వియ్యెడ నున్న తేరనుమ నింతి డిగించినఁ బోతపాత్రపై, కొయ్యనఁ బోవఁ దాను జని యుత్తరణక్రియ నిర్వహించినన్. నిర్వ. 9. 8. (చి. ని. పా. 'ఇంతినిడించి' ముద్రి. పా.).

చం. మునిపతి ఋష్యశృంగుఁడు ప్రమోద మెలర్పఁగ శత్రుదారుణం, బనుసురవారణంబు దనకై నిజమంత్రబలంబుపేర్మి మే,దినికి డిగింపఁగాఁ గొని ...వెలింగె...హరి. పూ. 3. 80.

డిగియ – డిగ్గియ, దిగియ, దిగ్గియ. వి. (√ డిగు) నడచి పోవుటకు మెట్లేర్పఱచిన బావి, వడబావి.

కం. ... బుగ్గ వాఁగు దొన తల,పరి గుండము కాల్వ డిగియ బావి దొరువులన్. హంస. 4. 210. (శ. ర. పా. 'డిగ్గి' ముద్రి. పా.).

డిగు – డిగ్గు^{1} స. క్రి. (చూ. ఎక్కు.) అవరోహణము చేయు, అవతరించు.

చం. డిగకుఁడు వాహనంబులు గడిందిమగంటిమి గోలుపోవ మీ,రు గడఁక దక్కి పెట్టకుఁడు

రూపఱ నాయుధముల్... భార. ద్రో. 3. 381.

('వాహనంబునుండి డిగకుఁడు' ఇట్టివి యపాదానమున ప్రథమ కాన నిది అ. క్రి. యని బాల వ్యాకరణ శ. ర. లు వ్యాఖ్యానము చేసెను.)

అ. క్రి. 1. అవరోహణము చేయు, అవతరించు.

చం. వినుకలిఁ గూర్మిఁ జిక్కి పృథివీభువనంబునకుం డిగంగ నే,యనువును లేక రంభయను నచ్చరలేమ నలున్ వరింపఁ బూ,నిన తన కోర్కి నొక్కమెయి నిండఁగఁ జేయుటకై భజించెఁ దా,గొనకొని వేల్పులందు నలకూబరుఁ దచ్ఛృతనామవాసనన్. నైష. 2. 54.

2. క్రుంగు, క్రిందికి అణఁగు, దిగఁబడు.

గీ. జలధియుల్లోలకల్లోలములను దగిలి, యట్టె యెగయుచు డిగుచును బొట్టిపిట్ట, పగిది మెలఁగెడు నావ...దశా. 1. 195.

స్రగ్ధర. సంభూతజ్ఞప్తి వాతాశనశయనము విశ్వంభరుం డూఁది లేవం, గంభీరప్రక్రియామగ్నత డిగుజగతిం గ్రందుగాఁ దోఁచువర్షా, దంభోళిస్థూల రంధ్రోద్గతసితపృథు పాతాళ జాతాంబుధారా, స్తంభంబులొప్పె నెన్నుల్ధవళరుచి శరస్తంబపంక్తిం జనించెన్. ఆము. 4. 143.

3. జాఱు.

సీ. కటముల డిగి చిబుకమున రేఁజేరిన మదమంజన గ్రంథిమాడ్కి మెఱయ. ఆము. 4. 153.

కం. దైతేయకామినీ సంఘాతము మగమొలక లైన కడుపులు డిగ సంకేతించినట్లు చక్రము, పాతాళంబునకు నరుగుఁ బ్రతిపన్న్యాసిన్. ఉ. హరి. 3. 157.

4. విడియు, బసచేయు.

కం. చాలఁ గుఱంగట మడుఁగుల, గాలాపు న్వేఁట లాడఁగా దొరకినబ, ల్మీలు చవిఁ దేల్చె నప్పు డా, పాళెంబున డిగినబక్క బంట్రౌతులకున్. కువల. 2. 108.

5. తగ్గిపోవు, పోవు.

సీ. ఆఘనుదాన ధారాపూర్ణవర్ష ముర్వరఁ బర్వ డిగియె నవగ్రహార్తి. వసు. 6. 99.

6. సిద్ధమగు, సన్నద్ధమగు. (చూ. డిగ్గు.).

7. దిగుమతి యగు, ఇతరస్థలమునుండి వచ్చు (చూ. డిగ్గు).

జ. డిగఁద్రావు, డిగఁబడు, డిగించు, డిగియ, డిగుడు, డిగువ.

డిగుడిగుడిక్కు — డీడిడిక్కు (డిగు+డిగు+డిక్కు) డిగుడిగుడిక్కు అనుచు గొఱ్ఱెపోతులవలె తలలు దాఁకించుచు బాలు రాడుకొను నాట.

ద్వి. డీకొని డిగుడిగుడిక్కనునాట,లు ... పండిత. పురా. 156 పు. (డీకొని దిగుదిగు దిక్కొనునాట, ముద్రి.).

డిగుడు — దిగుడు (√డిగు) శ. ర.

డిగువ — దిగువ. వి. (√డిగు) క్రిందిభాగము.

ద్వి. ఎందు లోకోన్నతుఁ డితఁడె దుఃఖముల, డింది యక్కుమతికి డిగువ నున్నాఁడు. రం. రా. యు. 522 పు. 29 పం. (విశే. క్రిందిది శ. ర.).

డిగువడు అ. క్రి. (డిగువ+పడు) ఉపశమిల్లు, పోవు.

గీ. అని యనేక విధంబుల నతనియాగ్ర, హంబు డిగువడఁ జెప్పి రామావనీశు,నతులదివ్యాస్త్ర మహిమయు నల్లఁ దెలిపి, వైర ముడిపిన ... భా. రా. అర. 1. 257.

డిగ్గఁద్రావు - దిగఁద్రావు. స. క్రి. (√డిగ్గు.)

1. అణఁచు.

శా. పగ్గంపున్ బలుచిల్వరాపడగనున్ బ్రాఁగెంపు టాచాయలన్, డిగ్గంద్రావి నవారుణాబ్జగృహవాటీభాగ్రమాసంచల, ద్భృగ్గాఢస్తన కుంకుమద్యుతులతో రెట్టించి భాసిల్లెఁ ద,త్ప్రాగ్గిర్యాతతధాతురాగరుచులన్ బాలార్కశోణాంశువుల్. ఉ. రా. 4. 253. (ఇట ఔపమ్య వాచకము).

2. విడుచు, త్యజించు.

ఆ. మర్మభేదులైన మార్గణంబుల కోహ, టించి సిగ్గుఁ జలము డిగ్గఁద్రావి, యెల్ల జనులుఁ జూడఁ బొల్లఁదనంబున, కోర్చి యక్కుమారుఁడోడిపాఱె. భార. కర్ణ. 1. 133.

చం. ... నిజాంగరోగవే, దన మది డిగ్గఁద్రావి... భోజరా. 1. 111., భార. శాం. 6. 357.

డిగ్గజాఱు — దిగజాఱు. అ. క్రి. (√డిగ్గు) క్రిందికి జాఱు.

గీ. ఆదికూర్మంబునకు భీతి యగ్గలింప, సప్తపాతాళములు డిగ్గజాఱి యడఁగ, నూర్ధ్వభువనంబు లుత్కంప మొంద నుర్వి. రెండు చెఱఁగులఁబట్టి యొండొండ నూఁచె. హరి. ఉ. 9. 220.

డిగ్గదాఁటు స. క్రి. (డిగ్గన్+దాఁటు) దిగువకు దుముకు, క్రిందికి దాఁటు.

కం. పొదివికొని శకునిబల ము,న్మదగతి సాత్యకి రథంబు నఱికిన నాతం, డది డిగ్గదాఁటి ధై ర్యా,స్పదమతి నభిమన్యు తేరిపైకిం జనియెన్. భార. భీష్మ. 2. 107 (శ. ర. పా. 'దిగ్గదాఁటు' ముద్రితపా.).

డిగ్గన – డిగ్గున, దిగ్గన. క్రి. విశే. ద్రు. తటాలున.

ద్వి. ... కర్పూర,పూరితంబైన తాంబూలంబు లొసఁగి, గారవించుటయు డిగ్గనఁ బ్రమోదంబు, దలకొని ... నవ. 1. 8 పా. 2 పం.

ద్వి. గద్దియమీఁద డిగ్గన డిగ్గనుటికి. రం. రా. యు. 297 పా. [illegible] పం.

ఉ. అగ్గణికాశిఖామణి విటాగ్రణికౌఁగిలి వీడనాడి వే, డిగ్గన లేచి మేఖల కటీరతటి న్నటియింప ... బహు. 5. 26.

డిగ్గించే – డించే, డిగించే (√డిగ్గు).

వ. ... అమ్మానవనందనుం డయ్యంగన నరదంబు డిగ్గించె .... భార. సౌ. 2. 26. (చి. ని. పా. ('డించె' ముద్రి. పా.).

డిగ్గియ – డిగియ, దిగియ, దిగ్గియ. వి. (√డిగ్గు, సం. దీర్ఘికా. పా. దిగ్ఘిఆ) లోనికి దిగి నీళ్లు తెచ్చుకొనుటకు మెట్లేర్పఱచినబావి, వడబావి.

సీ. అలరువెత్తమ్ములకలిమిఁ జెల్వగుడిగ్గియలతీర భూముల నల్లఁ బొంది. భార. శాం. 3. 332.

మ. ... చెంగల్వడి,గ్గియనీ రచ్యుతమజ్జనార్థము కటిం గిలించి....ఆము. 1. 56.

సీ. ... డిగ్గియ యన నగు వాపి...ఆం. భా. 1. 163.

డిగ్గు^{1} – డిగు, దిగు, దిగ్గు^{1} స. క్రి. (చూ. డిగు.) అవతరణముసేయు, అవరోహించు.

చం. తురగము డిగ్గి తల్లడముతో శతధన్వుఁడు పాదచారియై. భాగ. 10 ఉ. 90.

ఉ. కూలము డిగ్గి స్నానమునకున్ సురవాహిని సొచ్చి నిల్వఁగా. వరాహ. 1. 3.

2. పైనుండి క్రిందికి ప్రసరించు.

మ. ... ఈ మట్టి డి,గ్గిన యా యూడలఁ బ్రాఁకి కాదె మన కొగ్గెం బోయఁ డీ జాలమున్. కేయూర 3. 48.

సీ. చక్కచాయఁ జరింప సమకూరకుండుట నిడఁ బింగళను గాలి యెక్కు డిగ్గు. కాశీ. 2. 211.

అ. క్రి. 1. అవతరణముసేయు, అవరోహించు.

సీ. పేరోలగంబునఁ బెద్దగద్దియనుండి దృష్టించి డిగ్గని ధీరతయును. నైష. 7. 160.

వ. .... కలహంసంబును...నభస్థలంబునం గోడివడి డిగ్గునప్పుడు...నైష. 2. 35.

2. క్రిందికివచ్చు.

సీ. పయిపాటుగా డిగ్గుపవనాంకురంబులు బడలిక యార్పులబాగు దెలుప. కళా. 3. 62.

3. రాలు, పడు.

చం. ఒకచినుకున్ ససస్య యగునుర్వికి డిగ్గఁగ నీవు మూఁగిచా,తకములు...ఆము. 4. 90.

4. దిగఁబడు, క్రుంగు.

ఉ. అక్కమలాక్షుఁ డొక్కతె నిజాంసమునం దిడి కుంజపుంజపుం, జక్కికిఁ గొంచుఁ బోవఁ బెఱచాన లినాత్మజవెంట వ్రేఁగున, న్మిక్కిలి డిగ్గుపాదసరణిం జని రోయుదు రట్టె...ఆము. 5. 69.

5. సిద్ధమగు, సన్నద్ధమగు.

ఉ. .... రామునిబంట నేను సు,గ్రీవుఁడరా దురాత్మ రణకేళికి డిగ్గుదుగాక నావుడున్. భా. రా. యు. 473.

6. ఉపశమించు, పోవు.

సీ. కరిముఖుం డెప్పుడుకడుపుబ్బు డిగ్గనికతన లంబోదరాఖ్యాకుఁడయ్యె. వరాహ. 12. 61.

చం. ... తారకల్, మలమలమ్రగ్గఁ జీకటి క్రమంబుగ డిగ్గ విహంగసంఘముల్, కలకలఁబల్కఁ

దూర్పున వికాసము గెంపునఁ గూడియాడ...ద్వా. 5. 73.

7. తగ్గు మందమగు.

సీ. క్రతులెల్ల డిగ్గినచోఁ గూర్చి యిమ్మన్న దేవ పూజావిధి దీర్చెద నను చంద్ర. 1. 135.

గీ. వాహకుం డెక్కి విడిచినవారువపుఁ, గొదమయును బోలి రతికేళి మదము డిగ్గి యలసభావంబుతోడఁ గర్ణాటవేశ్య, వచ్చుచున్నది యదె విప్రవర్య కంటె క్రీడా. 87.

8. (సరకులు) అన్యస్థలమునుండి వచ్చు, దిగుమతియగు.

సీ. మలయజం బేపిటఁ దొలుచెక్క డులిచి మేడలకడ్డ మిగులు ధూమములకు డిగ్గు. ఆము. 2. [illegible].

వి. తక్కువతనము, క్షీణత్వము.

ఆ. ఒక్కరూపకాని యెక్కుడు డిగ్గును, గానరాదు ముఖవికాసమునకు. నిర్వ. 1. 44.

డిగ్గ(గ)నాడు — దిగనాడు, విడుచు (శ. ర.).

డిగ్గ(గ)నుఱుకు—దిగువకు దుముకు, క్రిందికి దూఁకు

సీ. ... ధరణి గ్రక్కదలఁ దేరు. గీ. డిగ్గనుఱికి... హరి. ఉ. 1. 224.

గీ. అని శపించినఁ దుంబురుఁ డతిభయమున, డిగ్గనంగ విమానంబు డిగ్గనుఱికి. హర. 1.5.

డిగ్గ (గ)ఁబడు — జాఱు, 2. తక్కువపడు.

ఉ. ... కచంబుతోన వలు లల్లన డిగ్గఁబడం దొడంగె ... కు. సం. [illegible]. 267. (రెండర్థములకు నిదే యుదాహరణము.).

డిగ్గ (గ) విడుచు — వదలిపెట్టు, విడుచు.

కం. శరములు శరాసనము న,య్యరదముపై డిగ్గ విడిచి యతిరభసమునన్, ధరణికి లంఘించి వెసం, బురిదెసకును లజ్జ వీటిఁబోవం బాఱెన్. భార. విరా. 4. 72.

శా. తమ్మున్ నమ్మినవారి డిగ్గవిడువన్ ధర్మంబుగా దండ్రు ... భాగ. 10 పూ. 1434.

కం. దిగులుపడుబిడ్డ నచ్చో, డిగవిడిచి చనంగలంగు డెందముతోనే, పగిదిఁ జనువాఁడ దైవమ, పగవారికి నైననాఁడుఁబడుచుల నీకే. వరాహ. 2. 127.

కం. ఆయన వినఁ బ్రేలెదరుసుఁ, డీ యిట్లు గయాళులార డిగవిడుతురు ల,జ్జాయుతులు సర్వమును దము, నేయెడ హాసాస్పదం బొకింత హారసినన్. కళా. 4. 6[illegible].

జ. డించు, డిగ్గఁద్రావు, డిగ్గదాఁటు, డిగ్గజాఱు, డిగ్గించు, డిగ్గియ, డిగ్గుడు, డిగ్గుసడు.

డిగ్గు² – దిగ్గు². వి. ఉఱుకుట దిగుట లేచుటమున్నగువానియం దగుధ్వని కనుకరణము.

గీ. అని శపించినఁ దుంబురుఁ డతిభయమునఁ, డిగ్గనంగ విమానంబు డిగ్గనుఱికి. హర. 1. 5.

డిగ్గుడు – డిగుడు, దిగుడు, దిగ్గుడు. విశే. (√డిగ్గు) 1. లోతము, పల్లము. 2. తక్కువ (శ. ర.). వి. దిగుట.

ద్వి. కొమరు దళిర్ప నెక్కుళ్ల డిగ్గుళ్లఁ, దమ తమ పతులహస్తము లూఁదికొనుచు. పండితా. పర్వ. 343 పు.

డిగ్గున – డిగ్గన. క్రి. విశే. తటాలున, శీఘ్రముగా.

సీ. కొలువున నుండి డిగ్గున డిగ్గునంతలో ... దశా. 2. 12[illegible].

డిగ్గుప (వ)డు. అ. క్రి. (డిగ్గు+పడు) తక్కువపడు, న్యూనమగు.

ఉ ... నీయసంబుచే, గాలిమెసంగు ఱేని యొడికంబును జుక్కలసోయగంబు ము,త్యాల బెడంగు డిగ్గుపడునట్లుగఁ జేసినచాగపుంబలీ. యయా. 4. 163.

డిడిక నం. వి. అ. స్త్రీ. యౌవనమందు వెండ్రుకలు నరయురోగవిశేషము.

డిత్థము నం. వి. అ. పుం. కఱ్ఱతోఁచేసిన యేనుఁగు.

డిత్థుఁడు వి. విశేషలక్షణములుగల పురుషుఁడు.

శ్లో. శ్యామరూపో యువా విద్వాన్ సుందరః ప్రియదర్శనః, సర్వశాస్త్రార్థవేత్తా చ డిత్థ ఇత్యభిధీయతే (కలాపటీకా వ్యాఖ్యాసారము. కల్ప.).

డిబ్బుడిబ్బు వి. కబంధములు నేలపైఁ బడునప్పుడగుధ్వని కనుకరణము.

చం. అనయము...డిబ్బుడి. బ్బనఁ బడునట్లులుం

గడుభయావహ మయ్యె మహాహవంబునన్. కు. సం. 11. 721.

డిమము సం. వి. అ. పుం దృశ్యకావ్యభేదము.
శ్లో. మాయేంద్రజాల సంగ్రామక్రోధోద్భ్రాంతా దిచేష్టితైః, ఉపరాగైశ్చ భూయిష్ఠో డిమః ఖ్యాతేతివృత్తకః. సా. ద. 6. 241.

డిమ్మరి — దిమ్మరి. విణ. దుష్టుఁడు, చెడుగు (శ.ర.).
జ. డిమ్మరితనము.

డిమ్మరితనము వి. (√డిమ్మరి) దుష్టత్వము, చెడ్డతనము.
కం. వనితల పురుషులయెడఁ బుట్టినయది వెల్లివిరి సేఁత డిమ్మరితన మెట్టనికృష్టుఁడైనను నిప్పనికిఁ జొరఁడు దగునె యిది నృపాలసుతునకున్. భార. శాం. 6. 208.

డిల్ల — డిల్లము.
(అధైర్యము, పిఱికితనము.)
ద్వి. ఉడుపంక్తి దివినుండి యొరిగినరీతిఁ, బడగల మణులెల్లఁ బట్టూడిరాల, డిల్ల సొంపఱి తల్లడిల్ల భోగంబు, గుల్లలతిత్తియై ... అ. మ. క. 2.67 పొ. 12 పం.

డిల్లఁదనము వి. (√డిల్లము.) తెల్లఁబోవుట, వైవర్ణ్యము.
ఉ. డెందము విన్న నయ్యె నొకడిల్లఁదనం బొడఁగూడె మోముపై, ముందటిలాగు గాం దొడలు ముచ్చటమాటల కాన చేసె దీ, చందము చెప్పుము ... కావ్యా. 2. 59.

డిల్లచెడు అ. క్రి. (√డిల్లము) ధృతిచెడు.
సీ. ... కాలాహి...హ్రదముఁ గన్గొని లోని కరుగ నెద్దిక్కునఁ దెరవుగానక తీరభూమిని నిల్చి, కుంభిని ఫణమూఁదికొని డిల్లచెడనట్లు పరవశుగతి రుగ్ణ పగిది నుండ. వేం. పంచ. 3. 346., ఇందు. 4.37.

డిల్లపడు అ. క్రి. (డిల్లము+పడు) 1. అధైర్యపడు, భయపడు.
గీ. గొల్ల లేమఱినప్పుడు గోఱియకొదమ, నెత్తికొనిపోవు తోడేళ్ళ కిట్టిసేఁత, లెందు వింటిమె యని జనులెల్లఁ దల్లడిల్ల వ్రేపల్లె తద్దయు డిల్లపడియె. హరి. పూ. 6.9.

2. వ్యాకులమగు, కలఁత నొందు.
ఆ. డిల్లపడె ననంగఁ జెల్లును ధృతి వీడె ననుట... ఆం. భా. 3. 100.
వ. ... వలవంతల సెగలఁ గ్రాఁగివేఁగి సైఁపరాకున్న డిల్లపడి మెల్లన సొమ్మసిల్లిన...నీలా. 3.30.

డిల్లపాటు వి. (√డిల్లపడు) అధైర్యము.
గీ. బాణహతి నించుకయ డిల్లపాటు గలిగి, తోన తిర మైనధైర్యంబుతోడఁ బొలిచి. భా. రా. యు. 1048.
2. వైవర్ణ్యము, తెల్లఁబోవుట.
చం. అరవిరిబాగుతమ్మరస మంటినకన్నులు డిల్లపాటు క్రొం, జిఱుచెమటల్ ... వేం. పంచ. 4. 351.

డిల్లపోవు — డిల్లపడు అ. క్రి. (√డిల్లము) అధైర్యముపడు.
ద్వి. అని పల్కి గుండె జల్లని డిల్లపోయి, తనుఁ దానెఱుంగక తల్లడించుచును. ద్వి. శ. సా. 1.47 పొ. 3 పం.

డిల్లము — డిల్ల విణ. 1. భయదుఃఖాదులచే వ్యాకులమైనది. విహ్వలమైనది.
వ. ... అత్తఱిం దత్తాపంబు సయిరింపక యత్తలోదరి యుల్లంబు డిల్లంబు గాఁ దొడంగిన గీడ్పడం దలంచి ... ఉ. హరి. 5. 124.
సీ. సీత నీ విటకుఁ దెచ్చినయది మొదలుగా ... తురగముల్గన్నీరు దొరఁగ డిల్లంబులై యుండును... భా. రా. యు. 84.
2. నిస్సత్వము, బలములేనిది.
గీ. భీమనందను చావునఁ బ్రేముడించి, ధర్మతనయుండు బాష్పాంబుధార లడర, మేను డిల్లంబుగాఁ దేరిమీఁద వివశుఁడగుచు ... భార. ద్రో. 5. 254.
కం. డిల్లంబులైన మేనుల, నుల్లంబులఁ దేల్చికొని రణోత్సవరతి రా, గిల్లిరి తన్మూర్ఛయుఁ బో, గిల్లిరి యుపచారవిధుల గిరంథవిరథుల్. కళ. 5. 106.
వి. 1. వ్యాకులత, విహ్వలత.
ఉ. పాండువిభుండు సన్మునులపజ్జఁ జనం జననమ్మునీంద్రులిం, దుండి యపుత్రవంతులకు నొందఁ గరా

దివి దివ్యభూము లీ, వుండుము నావుడున్ మగిడి యుల్లము డిల్లము చెంద నవ్విభుం, డొండొక ధర్మ మార్గమున నొప్పగ సంతతి నిర్వహింపఁడే. భోజరా. 2. 196.

2. బలములేమి, సత్త్వహీనత.

ఉ. తల్లులు సీరినన్ వినక దాదులదిక్కును జూడ కంగముల్, డిల్లము నొంద ధైర్యములు డింద... పద్మ. 3. 143.

జ. డిల్లఁదనము. డిల్లచెడు, డిల్లపడు, డిల్లపాటు, డిల్లపోవు.

డిల్లాయి వి. నాట్యవిశేషము.

ద్వి. డిల్లాయి తూకణి శేవణి ఝుండి, డాలంబు శవణి రంభ యాదిగ నప్సరస్సమూహంబు, కుంభిని సతులలోఁ గూడి యాడంగ. పండితా. పర్వ. 378 పా.

2. అశ్వశిక్షాభేదము.

సీ. వలనంబు పుట్టించి వంకంబు వలయించి డిల్లాయి ప్రకటించి శేవ చూపి. పి. శకుం. 1. 112.

డీ

డీ – ఢీ, దీ. అవ్య. (క. డీ,) పందెకాండ్రు పొట్టేళ్లను పోట్లాడుటకై ప్రేరించుమాట; బాలురు పొట్టేళ్లవలె తలయు తలయు తాఁకించును ఆడు ఆటయందు అనుమాట; యుద్ధప్రేరణ (చూ. డీకొను, డీకొల్పు).

జ. డీకు, డీకొను, డీకొలుపు, డీకోలు.

డీకు – డీకు. వి. (√డీ. క. డీకు.) ప్రేరణ, పురికొల్పుట (శ. ర.).

డీకొను – దీకొను అ. క్రి. స. క్రి. (డీ+కొను)

1. పొట్టేళ్ళు పోరిలో నొండొంటితో తాఁకు, ఒండొంటిని తాఁకు.

గీ. డీకొనంగఁజేసి యనికిఁ బొట్టేళ్ల విడుచు. కువల. 5. 9.

కం. వినుము యుధిష్ఠిరుసైరణ, మనవారలు వెఱపుగా సమర్థింతురు డీ, కొనఁగాఁ దగ రని వాసినఁ, గని యోటము వెట్టినట్లు కౌరవనాథా. భార. ఉద్యో. 2. 13.

2. గొఱ్ఱెపోతుల యాటయందు డీడీ యనుచు శాలు రొకరినొకరు ఎదురుకొను.

ద్వి. డీకొని డిగుడిగుడి క్కనునాట. పండితా. పురా. 153 పా. (దీకొని దిగుదిగు దిక్కనునాట అనిముద్రి.).

3. ఎదిరించు, మార్కొను.

సీ. దీకొనె ననఁగను డీకొనె ననఁగ నెదుర్కొనె నంచును దోఁచుచుండు. ఆం. భా, 3.136.

ఉ. భేదిల ద్రొబ్బ నయ్యసుర బిమ్మిటి నొంది చెమర్చి మ్రొగ్గి దు, ర్మదముతోడ డీకొనెఁ బ్రమత్తవిమర్దను నాజనార్దనున్, భాగ. 10 పూ. 1143.

సీ. డీకొందు నెంత నీటికి నడ్డగట్టినఁ బాఱఁ బట్టుదు నెంత బలిమిఁ గన్న, బహు. 2. 61.

అ. క్రి. సంసిద్ధుండగు, పూనుకొను.

శా. ... దిగ్విజయ మీ డీకొన్న చందాన ... విల్ పూనిచె, త్వాలీలం దగురామమూర్తి రఘునాథా ధీశ్వరం బ్రోవుతన్. విజ. వి. 1. 1.

డీకొలుపు (ల్పు) స. క్రి. (√డీకొను)-డీకొనఁజేయు–1. పురికొలుపు, ప్రేరేపించు.

కం. ఏకాంతంబున నుండిన, లోకములోఁ దలఁప నెట్టిలోకుల నైనన్, డీకొలుపు బుద్ధి సతిపై ... బిల్హ. 3. 78.

కం. ఈ కంటిఁ జారుభాస్వతి, యాకాంక్షలు దీఱ నాఁ డహర్నిశ మతనిన్, డీకొల్పి రతులఁ జివురుం, జేకత్తిపజీరు సడ్డసేయక యుండెన్. హంస. 2.170.

2 ఎదుర్కొనునట్టుచేయు, కవియఁజేయు.

మ. దనుజాధీశుఁడు పంప నంతటను దిగ్దంతావళేంద్రంబులన్, గొని డీకొల్పిన ... దశా. 4. 184.

(చిత్రాంగి) కం. ... ఆ,యనమది డీకొలుపలేక వ్యాకులమతియై. సారంగ. 2. 86. (శ. ర. పా. మేకొలుపలేక ముద్రి పా.).

డీకోలు వి. (√డీకొను) డీకొనుట (శ. ర.).

డీడిక్కు – డిగుడిగుడిక్కు. వి. పొట్టేళ్లయాట యందు బాలురొండొరుల తలలుతాఁకించునపుడు అనుమాట.

జ. డీడిక్కులాడు.

డీడిక్కులాడు అ. క్రి. (√డీడిక్కులు) 1. (పొట్టేళ్ల పందెమందువలె) బాలురు 'డీడిక్కు' అనుచు ఒండొరులు తలలుకొట్టుకొను (వా.). 2. ఒకటితో నొకటి కొట్టుకొను.

కం. ఇరువాగు దొరలదళముల, మొరసె నగారాలు మేరుముఖ పర్వతముల్, దురమున కొండొరుఁ దారసి, యురువడి డీడిక్కులాడు నొఱపునఁ దఱుచై. రంగా. 3. 67. (ఢీఢిక్కులాడు అను ముద్రి. పా.).

డీనడీనకము సం. వి. అ. న. పక్షి చుట్టుతిరుగుచు క్రిందికి వ్రాలుట.

డీనము సం. విణ. (అ. ఆ. అ) ఆకసమున నెగిరినది. వి. అ. న-పక్షి ఆకసమున కెగురుట– (పక్షిగతి విశేషవాచి శబ్దములకు తఱుచుగా డీనము, అని ఉత్తరపద ముండును. అవడీనము, ఉడ్డీనము, ప్రడీనము, అభిడీనము, విడీనము, పరిడీనము, పరాడీనము మొ.). సం. భార. కర్ణ. 35.26, 27, 28.

డీనావడీనకము సం. వి. అ. న. పక్షిగతిభేదము, ఒకవిధ మగుగతియందు మఱొకవిధమగు గతి కలియుట.

డీలగు అ. క్రి. (√డీలు) తగ్గు.

ఆ. మ్రొగ్గె డొంకెఁ గుందెఁ దగ్గె డీలయ్యెను,... అనఁగ నడఁగె ననుట యలరు నభవ. ఆం. భా. 3. 88.

డీలించు స. క్రి. (√డీలు) నిస్సారముగాఁ జేయు; తేలిక పఱుచు, చులుకనగాఁ జేయు.

గీ. నగము డీలించి బాహులు దిగిచికొనఁగ, నిచ్చి యానతి యిచ్చె దైత్యేశ్వరునకు. నిర్వ. 4. 95.

డీలు – దీలు అ. క్రి. డిల్లపడు, నిస్సారమగు (శ. ర.).

విణ. దుర్బలము, సత్వహీనము, డిల్లము.

మ. అరుణాంశుండు హిమర్తు వన్రజని డీలై క్రుంకి... ఆము. 4. 105 ('దీలై' శ.ర.పా.).

జ. డీలగు, డీలించు, డీలుకొను, డీలుపడు, డీలు పఱుచు, డీలుపాటు, డీలుసేయు.

డీలుకొను అ. క్రి. (డీలు+కొను,). చెదరు, విక్షిప్తమగు.

వ. ... డీలుకొనం బడువడగండ్లగములు...హర. 2. 20.

డీలుప (ల్ప)డు, డీల్వ (లువ)డు అ. క్రి. (డీలు+పడు–స్వార్థమున.).

1. డిల్లపడు, బలహీనమగు, నిస్సత్త్వమగు

వ. ... మాతులస్వాము లైనయతని రథరథ్యంబులు శ్రమంబునం డీలుపడియున్నం జూచి.... నైష. 2. 50.

మ. తపనాది గ్రహముల్ కదధ్వగతిఁ జెందన్ వేలుపుంబెద్ద మిట్టిపడన్ భోగివరుండు డీలు పడ ... పాశుపతాస్త్రం బరివోసి యంతక భటుల్ స్రుక్కన్ బ్రయోగించినన్. ఉ. రా. 3. 338.

లయగ్రాహి...నిడువాలుమగమీలగమి డీలుపడఁ దోలెడు పిసాళికనుగ్రేవల్. వరాహ. 3.96.

2. మొక్కపోవు, కుంఠితమగు; విఱుగు.

ఉ. ఆతనియాలు డీలుపడనట్టి మనోజునివాలు వాలుకం, జాతముచాలు...శుక. 2. 62.

సీ. తనధర్మ మొరులు పూనిన డీలుపడనీక సమదృష్టి మోదమ్ము సలుపునేని. కృ. శకుం. పీఠి. 29.

3. బాధపడు, పీడిత మగు.

ద్వి. ప్రకృతివాసన డీలుపడుచు నజ్ఞాన,నికర వారిధుల మునింగి తేలుచును. ద్వి. పరమ. 1. 22 పా.

4. చచ్చు, మృతినొందు.

సీ. .... మడియుట తెగుట డీల్పడుట నిల్గుట .... నా మీఱును మరణము...ఆం.భా. 2. 225.

డీలుప (వ) ఱ (ఱు) చు, డీల్వఱ (ఱు) చు. స. క్రి. (√డీలుపడు) తక్కువపఱచు, కొఱఁత పడఁజేయు.

గీ. భానుకోటి ప్రభలు డీలుపఱచుఁ దఱచు, జేగురులు గలశిఖరముల్....ఘటికా. 2. 185. (ఇట ఔపమ్యవాచకము).

సీ. శూరోత్తముఁడు వాయుసుతుఁ డంత నిల కతిగాఢప్రమోద సంఘటన దొరక, లంక పెంపెల్ల

డీల్వఱిచె— రాఘవ. 4. 32.

డీలుపాటు వి. (√డీలుపడు) డీలుపడుట (శ.ర.).

డీలుసేయు – డీలుపఱచు (డీలు + చేయు).

సీ. నీలమేఘముడాలు డీలుసేయఁగఁ జాలు మెఱుఁగుఁజామనచాయమేనితోడ. ఆము. 1.12. (ఇట ఔపమ్యవాచకము).

డు

డు[1] ప్ర. (ఇది బిందు పూర్వకముగా నుండును)

1. ప్రథమావిభక్తి ప్రత్యయము.
ఉదా; రాముఁడు, రాముండు, జన్నుఁడు, జన్నుండు. మొ.

2. ప్రథమపురుష ప్రత్యయము.
ఉదా: చదువుచున్నాఁడు, చదువఁగలఁడు, చదువఁడు. మొ.

3. ప్రార్థనాద్యర్థక మధ్యమపురుష ప్రత్యయము.
ఉదా: చదువుఁడు.
శా. రం డో బాలకులార... భాగ. 10 పూ. 498.

డు[2] ప్ర. కృత్ప్రత్యయములలో నొకటి.

(క) కర్త్రర్థమున వచ్చునది.
కం. .... కుఱుమాపుడుఁబుట్టం, బలవడఁ గట్టి... భార. విరా. 1. 291.

(చ) కర్మార్థమున వచ్చునది.
చం. తనచెలు లిండ్లయం దదవ ద్రావుడు ద్రావుచు నింటి కెన్నఁడున్, జనక...పాండు. 3. 19.
ఉదా: పెంపుడుచిల్క, పెంపుడుకొడుకు మొ.

(ట) కరణార్థమున వచ్చునది.
ఉదా: చోపుడుకోల మొ.

(త) అధికరణార్థమున వచ్చునది
ఉ. ఎక్కుడివారొకో గరుడుఁ డెక్కుడుగాఁ గల వారు....ఉ. హరి. 6. 37.
ఉదా: దిగుడుబావి.

(ప) భావార్థమున వచ్చునది.
కం. షడరత్నిధనుర్ధరుఁ డె,య్యెడ నజితుఁడు గాన వాని హీనుంగాఁ జే,యుడు నాకుఁ జతుర్వర్గము, వడయుట... భార ఆది. 7. 15. (చేయుడు = చేయుట).

ద్వి. కొమరు దలిర్ప నెక్కుళ్ళ డిగ్గుళ్ళఁ, దమ తమ పతులహస్తము లూఁదికొనుచు .... నెరవి పుణ్యాంగనానికర మేతేర. పండితా. పర్వ. 343 పొ.

కం. తఱి యగునంతకు రిపుఁ దన, యఱకడఁ బెట్టుకొని యుండునది తఱియగుడుం, జెఱుచునది... భార. ఆది. 6. 114.

కం. తన కిమ్మగునంతకు దు,ర్జనుఁ డిష్టుఁడపోలె నుండి సర్పముపోలెం, దన కిమ్మగుడును గఱచును ... భార. ఆది. 6. 112. (ఇట 'ఉన్' అనంత ర్యార్థము కావున 'అగుడున్ = అయిన పిమ్మట' అని భావము).

డుంకు అ. క్రి. (క. డొంకు) 1. తగ్గు.
ఆ. స్రగ్గె ముడిఁగె డుంకె సమసె స్రుక్కె... అనఁగ వడఁగె ననుట యలరు నభవ. ఆం. భా. 8. 88.
2. లోపడు, లొంగు, వశమగు.
ద్వి. శంకింప కెదురుగాఁ జనుదెంచురిపుల, డుంకఁ బట్టుచుఁ బండ్లు డుల్లంగఁ గొట్టి. అ. మ. క. 1. 59 పొ. 26 పం.

డుంఠి నం. వి. ఇ. పుం. కాశిలో వాయవ్యదిక్కున నుండు విఘ్నేశ్వరుఁడు.
శా. కంఠేకాల పదారవిందములపైఁ గైవ్రాలి లోలార్కునిన్, డుంఠిని న్వినుతించి భైరవుని మోడ్పుంగేలుతో డాసి... చంద్ర. 3. 72.
సీ. విడువంగ వచ్చునే విఘ్నాంధకారార్కు డుంఠి విఘ్నేశు మండూకజఠరు. కాశీ. 2. 112., కాశీ. 1. 2.

డుండుకము నం. విశే. (అ. ఆ. అ.) 1. అల్పము. 2. క్రూరము. వి. అ. పుం. దుండిగము (వ్య. వి.).

డుండుభము నం. వి. అ. పుం. రెండుతలల పాము (ఇది నిర్విషమైనది).

డుండురము నం. వి. అ. పుం. మేడమీఁది పడుకగది (వై. ని.).

డుండులము నం. వి. అ. పుం. క్షుద్రపేచకము, చిన్న గ్రుడ్లగూబ.

డుండువు నం. వి. ఉ. పుం. – డుండుభము.

డుండుకము సం. వి. అ. పుం. దాత్యూహము, కూకురుగుండె, పక్షివిశేషము.

డుక్కు అ. క్రి. 1. దాఁగు, అణఁగియుండు.

సీ. ధిక్కరింపకుఁ డంచు స్రుక్కిపుట్టల డుక్కి ముక్కువారికి భీతి మ్రొక్కువారు. చంద్రా. 6. 94.

ఉ. అక్కట దిక్కులేమి రజతాచల మొక్కఁడు పెల్లగించె వే, ఱొక్కఁడు వంచె మేరువు...అంచు నప్పురిన్, డుక్కినగట్ల యోజ నెగడున్ నవరత్న వినూత్న సౌధముల్. చంద్రా. 1. 15.

వ. ... ఏనుఁగు పీనుఁగుల డొక్కలలో డుక్కి డాఁగిలి మ్రుచ్చు లాడుదయ్యంపుఁ దొయ్యలుల నయ్యాటంపుఁ గయ్యంబును... కాళ. 2. 62.

2. వడలు, వాడు.

చం. కొలనికెలంకునన్ జెలులు కోమలి నిల్పిన మేనికాఁకచే, సలసలఁ గాఁగె నీళ్ళు...డుక్కెడి సంబులు ప్రీలెఁ బత్త్రిముల్. ప్రబంధ. 539.

డుబుడక్క – బుడుబుడుక్క. వి. (సం. హుడుక్కా. ప్రా. డుక్కా) సన్నమగు నడిమిభాగము గలిగి విరివి యగు రెండుతుదలందు తోలుతోఁ గప్పఁబడిన చిన్నవాద్యము (దీనిని సాయిలవాండ్రుపయోగింతురు.).

సీ. డుబుడక్క యనఁగ బుడుబుడుక్క యనఁగ హుడుక నాఁ దనర్చు హుడుక్క పేరు. ఆం. భా. 1. 128.

వ. ... భేరి గౌరు గుమ్మెట తమ్మటంబు డుబుడక్క డక్కి లోనగు నసంఖ్యాతవాదిత్ర త్రితయ పరంపరలు...ఆము. 4. 35.

సీ. కడిఁది మీఱఁగఁ జంక నిడివబొట్టియకోలడాక మ్రోసెడు డుబుడక్క కేల. గీ. వరల....వచ్చె నచటికి డుబుడక్కవాఁ డొకండు హంస 2. 27.

డుబుడక్కవాఁడు వి. (డుబుడక్క+వాఁడు) సాయిల, సాయిలవాఁడు (రాఁబోవు మేలుగీళ్ళను దెల్పుచు బిచ్చ మెత్తుకొనువాఁడు).

ఉ. .... నెమ్మిఁబల్, కేక సరోజభేకముల కీడును మేలును దెల్పుకూఁకఁ గా, జోక ఘనాఘనంబు రహిఁ జొచ్చె మహిన్ డుబుడక్కవాఁడనన్. చంద్రా. 4. 6.

గీ. వచ్చె నచటికి డుబుడక్కవాఁ డొకండు. హంస. 2. 27.

డుయ్యు – డూయు, దుయ్యు, దూయు. అ. క్రి. 1. (బాణాదులు) నాఁటివెడలు.

ఉ. ప్రస్సినమూఁపులుం దలలు వక్షములున్ బరులున్ మహాస్త్రముల్, డుస్సిన కర్ణముల్ నడుములున్....భా. రా. యు 669.

కం. ... అది యుక్కఱఁ గాఁడి డుస్సి పాఱిన.... మనుచ. 4. 45.

మ. ఘనసూచీముఖ సూచకాగ్ర ధవళాంగ స్తబ్ధ లోమాళి డుస్సిన బ్రహ్మాండము తూంట్ల బాన వలె భాసిల్లన్...దశా. 3. 183.

2. తెగు, ఛిన్నమగు.

సీ. సలలితంబుగ జన్నసాలలు భస్మమై తోరణంబులు డుస్సి ధూళిఁగలసె. వీర. 4. 146.

స. క్రి. 1. (ఒఱనుండి కత్తి) లాగు, పైకితియు.

వ. ... అడిదంబులు డుస్సి వ్రేసినఁ బూసిన చందంబున నేలం గూలినయేనుఁగు పీనుంగులును... ఉ. హరి. 3. 27.

2. సడలించు, జార్చు

ఉ. అత్తఱి వేఁపికాండ్రు యమునాంబుతరంగ పరంపరాకృతిన్, ముత్తరమైన సూకర సముత్కరమున్ గని...దీని మిత్తికిన్, బుత్తమటంచుఁ బట్టెడలు బోరన డుయ్య భయంకరాకృతిన్. మనుచ. 4. 40.

ద్వి. ... వేఁటకాఱు, సడిగెలు డుయ్యుడు సారమేయములు, నడర నంకమపోలె విడిపించికొనుచు. బస. పు. 5. 692 పం.

3. గ్రుచ్చు, నాఁటు.

ద్వి. .... గోఱపంబులను డుస్సి...రం. రా. ఉ. 52 పా. 8 పం.

డుస్సివైచు=డుయ్యు.

కం. రెండొకటిగఁ గంటిఁ గదా. దఁడించుట నీతియాఁగదా యని కడు నుద్దండతర చండమతియై, ఖండా యొఱ డుస్సివైచి కర మెత్తుటయున్. శుక. 1. 120.

ముక్కు డుస్సినపసరము=ముక్కు కుట్టినయెద్దు, నస్యోతము.

కం. వసుధేశ **ముక్కు డుస్సిన**, పసరము క్రియఁ గెరలి తిట్టెఁ బక్కున ఋషి...మనుచ. 6. 47.

కం. కసరెత్తి ముక్కు డుస్సిన, పసరమువలె రేఁగి ....వేం. పంచ. 1. 600.

డుఱ్ఱుచ్చి వి. 1. యుద్ధమునకు పిలుచుటయం దుపయోగించుమాట (బ్రౌ., శ. ర.). 2. ఆఁబోతులను రెచ్చగొట్టుటకు ఉపయోగించుమాట.

డులడుల వి. డుల్లుట రాలుట పడుట మున్నగు వాని యందగుధ్వని కనుకరణము.

ద్వి. ప్రళయకాలమునాఁటి బ్రహ్మాండతలము, **డులడులఁ** జుక్కల **డుల్చు**కైవడిని. రం. రా. యు. 413 పు. 26 పం.

డులి నం. వి. ఇ, ఈ. స్త్రీ. ఆఁడుతాఁబేలు, కమఠి (దీనిని 'ధులి' అని తెలుగు కవులు వాడియున్నారు).

డులిపి(ల్పి)ంచు స. క్రి. (√ డులుచు.) **డులుచు**నట్లుచేయు, పడఁగొట్టఁజేయు, రాల్పఁజేయు.

సీ. ప్రియకాంత యనక **డుల్పింపఁడా** రేణుకాతరుణియాఁదల జమదగ్నిమౌని. చం. రా. 2. 76. (ఖండింపఁజేయు అనిభావము.).

డులుచు(ల్చు) స. క్రి. (√ డుల్లు) 1. రాల్చు, పడఁజేయు.

వ. ... మిట్టకోలల రారాజు మకుటంబు మణులు **డులిచి**...భార. విరా. 5. 221.

సీ. లత్తుకరసమున జొత్తిల్లి ...గీ. సలలితం బగు పుప్పొడి **డులిచి** పిఁగుఁ, జన్నుఁగవ మీఁదఁ బోయుచుఁ జెన్ను మిగుల. కు. సం. 4. 471.

గీ. రాఘవుఁడవై దశాస్యువక్త్రములు **డులిచి**, నిలిచినాఁడవు నీమాయఁ దెలియ వశమె. వరాహ. 1. 5 .

2. ఊడఁదీయు, ఊడ్చు.

సీ. సాలీఁడు గాఁబోలు సమదవేదండంబు తెలినారచీరలు డులిచి తెచ్చు. కువల. 2. 63.

సీ. మలయజం బెపిటఁ దొలుచెక్క **డులిచి** మేడల కిడ్డమిగులు భూములకు డిగ్గు. ఆము. 2. 3.

సీ. తెరవాటుకాఁడు చింతించునే కట్టినబట్ట **డుల్చిన** మానభంగ మనుచు. రామలిం. 30.

3. పోవఁజేయు, పోఁగొట్టు.

గీ. సత్కవుల త్రుప్పు **డుల్చు**వసంతవేళ...నృసింహ, సార్వభౌముని బిరుదైన సాళువంబు. జై. భా. 1. 45.

4. ఎడచేయు, పాపు.

వ. ఖాండిక్యుం డుభయ కర్మంబులు **డులిచి** యవ్వనంబ తపోవనంబుగా....ఆము. 3. 89.

పండ్లు డుల్చు=పండ్లు పడఁజేయు, పండ్లు రాల్చు.

సీ. ... పండ్లు **డుల్చి**రి కల్పపాదపంబు,ను...నైష. 7. 81.

డుల్లు అ. క్రి. 1. రాలు, రాలిపోవు, పడు.

చం. ... మొత్తములై పెనుగ్రద్ద లాడె బెట్టుగ వినిచెన్ శివారుతము **డుల్లెఁ** గడున్ వడినుల్కలెల్లెడన్. భార. ద్రో. 1. 132.

మ. శరధివ్రాతము పంకమై నిలిచె నక్షత్రాళి **డుల్లెన్**...చిత్రభా. 7. 15.

సీ. పటుచపేటంబునఁ బండ్లు **డుల్లఁగ** మొత్తి పూషార్కవదనంబు బోసిపుచ్చె. కాశీ. 7. 84.

2. ఊడు, ఊడిపడు (చూ. డుల్చు. 2 వ అర్థము).

3. పోవు, నశించు.

గీ. అప్పటప్పటికిని జిహ్వాత్రుప్పు **డుల్ల**. మనుచ. 2. 11.

గీ త్రుప్పు **డుల్లిన** నొప్పారుతోయజాస్త్రి, చికిలి నిద్దంపుఁ గైదువుచెలువు తోఁప. హంస. 5. 215.

గీ. చల్లఁగాఁ జేతికా సెల్ల **డుల్లి**లొల్లె, కాఁడవై యిఁకనైన నీ కాఁపురంబు, బ్రదుకుపని విచారింపక...నిరం. 2. 128.

4. ఎడయగు, పాయు.

కం. వైరమున నులిచి త్రెంపక, కారాకులు **డుల్లి**నట్లు కర్మము లెల్లం, దార పెడఁబాయవలయుట ...భార. భీష్మ. 1. 204.

జ; డులిపించు, డులుచు.

డూ

డూయు – డుయ్యు, దూయు (శ. ర.).

డె

డెందము – దెందము. వి. 1. హృదయము, మనస్సు.

చం. ... లేజవరాలు చెక్కుఁగీఁటిన వసవల్చు బాలకుఁడు డెందమునం గలఁగంగ నేర్చునే. నైష. 1. 17.

ఉ. ఈసునఁబుట్టి డెందమున హెచ్చినశోక దవానలంబుచే, గాసిలి యేడ్చెఁ బ్రాణవిభు కట్టెదుటన్ లలితాంగి...పారి. 1. 133.

2. ఱొమ్ము, వక్షస్థలము.

గీ. మన్మథానలతాపంబు మాన్ప వేఁడి, డెందమునఁ జేర్చఁబూనిన కెందలిరులు. నైష. 2. 118.

సీ. ఒయ్యనఁ బెడకేల నూర్పులు పరికించి పలుమాఱు డెందంబు పట్టిచూచి. జై. భా. 2. 89.

3. అభిప్రాయము.

సీ. మఱుఁగువెట్టక డెంద మెఱిఁగించు కైవడి గొబ్బునఁ బయ్యెదకొంగు సడల. విక్ర. 1. 122.

డెందపుఁదమ్మి=హృదయపద్మము.

ఉ. .... పే,రెన్నికఁ గన్నబల్లిదుల నిమ్మగుడెందపుఁ దమ్మిలోపలం, బన్నుగ నిల్పి...నీలా. 1. 9.

కటికిడెందము=కఠినహృదయము.

చం. .... వం,డిరి సిరియాళునిం గటికిడెందమునం దరళాక్షు లిద్దఱున్. హర. 2. 120.

డెందానఁ జెయివెట్టుకొని నిద్రించుట – చింతలేక సుఖముగా నుండుట.

కం. కాన యవశ్యముఁ బెనఁకువ, గాని యుపాయమునఁ బగఱఁ గడతేర్చుధృతిం, బూని నడచు నెవ్వఁడు డెం,దానం జెయి వెట్టుకొని యతఁడు నిద్రించున్. భార. ఉద్యో. 3. 19.

ఇట్లే; డెందానఁ జేయిడి నిద్రవోవు.

గీ. ... తాఁ బ్రజయు నొవ్వ,కయ పగఱగాత్రములనె చీకాకుపఱచు, నృపతి డెందానఁ జేయిడి నిద్రవోవు. ఆము. 4. 261.

జ: డెందముచూలి.

డెందముచూలి వి. (డెందము+చూలి) మన్మథుఁడు.

సీ. ... కమ్మవిల్కాఁడు డెందమ్ముచూలి. గీ... వెడవిలుతుఁడు, నాఁగ మరునాఖ్య లగు...ఆం. భా. 1. 45.

డెక్క వి. ఖురము, గిట్ట.

గీ. .. గొరిజ డెక్క, గిట్ట యన ఖురనామంబు గెరుచుండు. ఆం. భా. 2. 197.

సీ. కఠినకుద్దాలవక్త్రము లయ్యె నిజన్నెమును డెక్క లక్కందమూలములకు. పాండు. 5. 243.

సీ. తత్తడిడెక్క గుద్దలివ్రక్కలింతల నెగసిన దుమ్ము మిన్నెల్లఁ గప్ప. అచ్చ. రా. యు. 184.

జ; డెక్కొను^{1}.

డెక్కు వి. అడ్డగింత, నిరోధము.

వ్యావ. పోఁకచెక్క మంచిది కాక డెక్కు పట్టినది, మంచినీళ్లు త్రాగుచుండఁగా డెక్కు పట్టినది.

స. క్రి. 1. అడ్డగించు, నివారించు (శ.ర.).

2. చెక్కు; గొఱుగు.

(వ్యావ.) నీ వాగఱీక డెక్కుము, మంగలి తల నున్నగా డెక్కినాఁడు.

జ. డెక్కొను^{2}.

డెక్కొను^{1} అ. క్రి. (డెక్క+కొను.). నెలకొను; ఉండు.

చం. తనకు మృణాలముల్ ముదిరి తామరకాములు గర్కశంబులై, యనయములైనభంగి మృదులాంగములం బులకాళి పేర్చి మా,రుని దొనయమ్ము లొక్క మొఁగి రోమమురోమము దప్పకుండ నా,టినక్రియ నుండు నింతి మెయి డెక్కొని చిత్తవికార చేష్టలన్. కు. సం. 5. 647.

సీ. కుదురుపడెను నెలకొనెను డెక్కొనె ననఁ నేకార్థములు గాఁగ నెసఁగు చుండు. ఆం. భా. 3. 99.

సీ. కడ లొత్తుకరమూలఘనకాంతి చూపఱడెందంబుతో నిక్క డెక్కొనంగ. నృసిం. 2. 81.

డెక్కొను^{2} అ. క్రి. (డెక్కు+కొను) అడ్డము గాఁబడు, డెక్కుపడు.

సీ. చివురెల్లఁ గసి నొత్తి తొవరాకు గుత్తుక డెక్కొని కోయిల వెక్కుచుండు. కు. సం. 5. 641.

డెప్ప వి. కొండమీఁది సమమైనచోటు, నెత్తము (బ్రౌ.,శ.ర.).

డెప్పరము – దెప్పరము విశే. (సం. దుర్భరః)

1. ఆపత్కరము, విపత్తు కలిగించునది.

చం. .... జనుల్ నుతింపఁ జే, సెద విని మామ ప్రీతి విలసిల్లఁగఁ దండ్రియు సంతసిల్ల బె,ట్టిదుఁడగు కౌరవేంద్రునకు డెప్పర మయ్యెడు భంగిఁ బేర్చెదన్. భార. ద్రో. 2. 11.

ఆ. జున్ను డెప్పరంపుఁజో లైవచటినున్నఁ, జూచి విఱుగఁబడుటఁజూడకాత్మఁ, దీపుగోరి యుఱుకు తిండికాఁడునుబోలె. భార. స్త్రీ. 1. 19.

ఉ. ఒప్పెడుమేను బెంపుగలయుల్లము నాగర కంపుఁ జందముం, జెప్పక చూప కీతని విశేషముఁ దెల్పెడు గొల్పు లెంతయున్, డెప్పరమేమి సేయుదు... భార. విరా. 1.92.

2. అశక్యము, దుష్కరము, చేయుటకు సాధ్యము కానిది.

చం. ... నిన్నుఁ గొంగు వ,ట్టినసరితంబు వాయుటయె డెప్పర మైనది యంత చాలదే. భోజ. రా. 4. 223.

కం. ... అయ్యోరోద డెప్పర మగు నీ, పని యైన నే నృపాంగన, నిముఁగూర్చెదఁ జూడు నాదునేర్పని పనిచెన్. శుక. 2.27.

3. దుస్సహము.

ఆ. డెప్పరంబుగాఁగ డెబ్బది శరములు, నినిచె... భా.రా.యు. 1267.

4. అధికము.

ఉ ... తక్కి రూపమ్ముల్, డెప్పర మైన లోహశకటీప్రశటీకరణంబుఁ గామినుల్. ఆము. 5. 104.

5. ఆశ్చర్యకరము.

చం. అకట యజాతశత్రుఁ డనునప్పలు కిప్పుడు నిక్క మయ్యె వా,నికిఁ గురునాథ యిట్టు లతనిం దెగఁజూచుట కోర కాజిఁ బ,ట్టికొనుట గోరి తివ్విధము డెప్పర మెంతయు నిత్తెఱంగుగో, ర్కికిఁ గత మేమి పాండవుల గెల్చి ధరన్ సగ మీఁ దలంచితే. భార. ద్రో. 1. 109.

చం. ఒకరుఁడ తాను భీతి వెగడొందెడు రెండవ నన్ను నెట్ట కే,లకుఁ దగఁ దేర్చునప్పుడు బలంబులతోఁ గురురాజు సూడ దా,నికి మది శంక లేమి మహనీయ పరాక్రముఁడైన యాకిరీ, టికిఁ జను గాక యివ్విధము డెప్పర మన్యుల కోర్వ వచ్చునే. భార. విరా. 5. 336.

క్రి. విశ. అధికముగా.

కం. .... ప్రజభూ, పాసిశతకోటిశతకో, టీసవితృప్రభలు దిశల డెప్పర మలమన్. ఆము. 6. 122.

(సందర్భానుసారముగా దుర్లభము, దుశ్శకము. మొ. అర్థములనిచ్చును.). వి. ఆపద, కష్టము.

కం. ఇందుండఁగ మనకిమ్మా, డ్కిం దనుకఁగ రాని కడిఁది డెప్పర మొందెన్. హరి. పూ. 6. 11.

కం. అప్పుడు తపసులు తమలో, డెప్పరమా తీఱె నేమిటికి నిఁక నిచటం, గప్పులువడి నిలువఁగ రం, డెప్పటిరావులకె పోద మిందఱ మనుచున్. వరాహ. 10. 34.

వ. ... తదనంతరంబ యంతరంగంబు సంతాపంబు చేతఁ జేతనారహితం బగుచు వచ్చిన...

ఉ. డెందముపీఁదఁ జెందొవకు డెప్పర మేమియు లేదు చన్నులం, జిందదు ఘర్మవారి...ఉ. హరి. 5. 132. 133. (ఇట 'వడలుట' అని భావము), చిత్రభా. 6. 6.

జ. డెప్పరించు, డెప్పఱికము.

డెప్పరించే అ. క్రి. (డెప్పరము) అశక్యమగు (శ.ర.).

డెప్పఱికము వి. (డెప్పరము+ఱికము) ఆపత్కరత్వము, ఆపత్తు.

చం. ... ప్రాణగొడ్డ మా, డెదు మది నోటకండ సెడి డెప్పఱికంబులు సేసె దిట్టక్రొ, వ్విదములు దక్కు ...కు.సం. 4. 421.

డెప్పు – దెప్పు (శ.ర.).

డెబ్బండ్రు స, డెబ్బదియొక్క మహన్మహత్త్వార్థక రూపము (శ. ర.).

డెబ్బది న. ఔ. (ఏడు+పది) ఏడుపదులు.

సీ ... ఒండువిల్లు, గొని డెబ్బదింట నాతని నొంచి మూఁడు మార్గణములు సూతునంగమునఁ బఱపి, భార. కర్ణ. 1. 127.

ఆ. డెప్పరంబు గాఁగ డెబ్బది శరములు,నినిచి... భా. రా. యు. 1267.

చం. ... వయస్సు డె, బ్బదిటికి లోను నేఁబదికి బాహ్యము నై ...ఆము. 4. 211,

సీ. తేరివాజుల నాల్గునారాచములఁ ద్రుంచి త్రిదశేంద్రజుని డెబ్బదిటఁ గలంచి. జై. భా. 7. 158., ఉ. హరి. 1. 38.

డే

డేఁకు - దేఁకు అ. క్రి. పిఱ్ఱలతో జరుగు.

వ్యావ. పిల్లవాఁడు డేఁకుచున్నాడు.

డేగ వి. (క. డేగె.) శ్యేనము, సాధారణపక్షులను కుందేలు మున్నగు అల్ప మృగములను వేఁటాడు పక్షి; శ్యేనభేదము, స్త్రీజాతిశ్యేనము.

సీ. సురగాలి దవదగ్ధతరుపర్ణతతి రేఁపఁ బావురాలని డేగపదుపు దుముకె. ఆము. 2. 46.

సీ. వార్ణెము బైరి జావడము సాళ్వము డేగ...
ఆ. ఆదియైన పక్షు లతఁడు దీర్చు. హంస. 3. 13.

సీ. సాళ్వము జాలె వేసడము డేగ లగుడు..., జలకట్టె గిద్ద చెంచడ మన శ్యేనభేదము లివి గాకయుఁ దళుకుబెళుకు, కంచుమిం చనఁగను గల వందు నన్నిట స్త్రీజాతి డేగ నాఁ బెలఁగుచుండు. ఆం. భా. 2. 90.

జ. డేగాట.

డేగాట వి. (డేగ+ఆట) పెండ్లిలో అయిదవ నాఁడు వధూవరుల నెత్తుకొని డేగలవలె ఆడెడు ఆట, దండాడింపు, పెండ్లిలో నైదవనాఁడు చేయునుత్సవము (బ్రౌ., శ. ర.).

డేర – డేరా.

గీ. .... డేరా యనంగ గొల్లెన యనఁగ గుడారనఁగ గూడారన డేర యనఁగ, వెలయుఁ బటకుటీరాఖ్యలు వేంకటేశ. వేం. మాన. 72.

డేరా – డేర. వి. (క. డేరా. డేరె. హిం. ఢేరా) గుడారము.

గీ. కలిగి యభినవ శృంగార గౌరవమునఁ, జాలనలరారు డేరా హజారమునను...మంచము మీఁద నెమ్మేను చేర్చి. రసిక. 3 141.

డొ

డొంక వి. (√ డొంకు) 1. పొద.

సీ. పాలచేరులువట్టి తూలింప బలిమి నీడ్చుకొని డొంకలఁ దూఱి చుట్లఁబెట్టు. మనుచ. 4. 42.

సీ. కాకి ముంగఱ నోరఁ గఱచి డొంకలపాలు గావించుఁ గాకేమి కాంచు దాన. రామలిం. 17., హంస. 1. 189.

2. నడచుటచే పల్లముగా నేర్పడినమార్గము; మార్గము.

చం. కొఱఁకులు దేఱఁ బద్మినులకుం గనువేఁదుఱు దీఱె మేఘముల్, వలఁకులఁ జేరె డొంకలను వంకలఁ బంకము లారె...కృ శకుం. 1. 44.

ఉ. ... దిద్దు నెవ్వఁ డిల నేఱుల వంకలు వారి డొంకలున్. ఆము. 6. 111.

సీ పెనువంకలను డొంకలను బంక మనుశంకఁ జను జింకమను వింకఁ జదుపు నొకఁడు. చంద్రా. 2. 58.

ఆ. ... మార్గంబు, తెరువుత్రోవ దారి తెన్ను సరవి, చనుప నడవ చొప్పు జాడ డొంకయనంగ. ఆం. భా. 2. 8.

డొంకవల వి. (డొంక+వల) జాలవిశేషము.

కం. మెడవల సన్నపువల త్రో,పుడువల డొంకవల మింటముక్కిడివల...ఆదు లెసఁగెడి వలలున్. హంస. 4. 185.

డొంకు అ. క్రి. (క. డొంకు. త. ఒడుంగు. డొంకు. విన్స్లో.) 1. అడఁగు, క్షీణించు.

ఉ. ... దరస్మిత విలాసపుఁ జంద్రిక డొంకి వాడుటన్, దేటఁ దొఱంగి విన్ననగు నీ మొగమో యన మాసి చంద్రుఁడో, పాటలగంధి వ్రాలె నదె భానురుచిన్ దనకందు మీఱఁగన్. మనుచ. 3. 58.

చం. .... తొల్లిటిపొంకము డొంకి దేహమున్, వడఁకు...అర్థికిన్ మరణచిహ్నము లన్నియుఁ దోఁచు నారయన్. నా. పంచ. 2. 114

చం. ... ఇట్లనుచిత వృత్తికిం దగిలి యగ్రజ చీకటి తప్పు సైఁపఁ గూడునె కులశీలమానములు డొంకి చనన్ ధరణీతలంబునన్. చెన్న 1. 168 (డొంకిచనన్ – క్షీణించిపోఁగా అని భావము).

2. (ఒకదానికంటె నొకటి) తగ్గు, కుఱియు.

చం. ... మరుజెట్ల తెఱంగున డొంకి డొంకి పొర్లనగతిఁ బొర్లుకాడి...హంస. 5. 108.

3. ఇంకు, ఎండు.

కం. ఎలసి పయి వారిదంతిఘటల మదములరాపు
వెట్టుటయుఁ గాంవసే, నలయేనుంగుల మద
ధారలు డొంకెం బోలయు మధుకరములు
బ్బడఁగన్. భార. భీష్మ. 1. 141. (కరాల. పా. రాపులువెట్టుటయు, ముద్రి. పా.).

కం. ... జలధర సమయ, స్ఫురణములు గలయ
నడఁగెను, ధరణీపంకంబు లింకెఁ దటినులు
డొంకెన్. భా. రా. కిష్కిం. 409.

గీ అంచితోద్యానవాటికలందు నవ వి,భాతవిదళిత
కుసుమవిభాతి యమరె, నప్పు డరయంగఁ జంద్ర
కరాబ్ధివెల్లి, డొంకి చనఁ దోఁచు నురువు తెట్టువ
లనఁగ. నృసిం. 3. 110.

4. (=డొంగు) దాఁగు.

సీ. ఇనకరాంకురముల కెడ యీనిమ్రానిక్రీనీడ
జాడల డొంకి నిలిచెఁ గొన్ని. వేం. పంచ. 4.239.

5. సంకోచించు, వెనుదీయు, కొంకు.

చం. మునిముని చీకటి న్నడువ ముంగిటి వాఁకిట
నైన నొంటిపాటున నడయాడు జవ్వనుల డొంకక
పయ్యెదయైనఁ జెట్టయై,నను జడయైనఁ బట్టు
నెఱనవ్వునఁ గృష్ణుఁడు...దశా. 8. 227.

వి. – టొంకు. (క. డొంక, డొంకు) వక్రత, వంకర.

ద్వి గూనుడొంకులు దీఱఁ గ్రొమ్ముడి జాఱ,
మేని సొమ్ములు వీడ మెలఁతలు చూడ. రం.రా.
అయో. 130 పా. 14 పం.

ఉ, చెప్పిన పద్యమెల్లఁ జెవిఁ జేర్చి వినున్ విన
డొంకు గల్గినన్, దప్పులు గిప్పు లెన్నఁడొకనాఁడు
...రా. వి. 1.26. (ఇట దోషము అని భావము).

విశే. 1. వక్రము, వంకరైనది.

సీ. వికలంపుఁ దెడ్డ పోలిక డొంకుచేతులు పందిలి
గుంజలపగిది కాళ్ళు. ప్రబంధ. 623.

సీ. డొంకునామము కుడివంక వంకరసిగ కత్తి
యారెయుఁ దోలుఁ గరమునందు. ఉ. హరిశ్చ.
4. 157.

2. (=తొక్కు) తిన్నగా రానిది, అవ్యక్త మధురము (మాట).

ద్వి. మల్లడిగొనుడొంకుమాటలు నేర్చి, యెల్ల
వారికిఁ జాల నింపు లొనర్చి. రం. రా. బాల.
20 పా. 29 పం.

జ; డొంక, డొంకవల, డొంకెన.

డొంకెన వి. (√ డొంకు) ఆయుధవిశేషము (వంకరయలుఁగు గల యీఁటె. శ.ర.). వంకరయలుఁగు గల ఛేదనసాధనము.

గీ. ... బాఁకు, వంకి చిల్లాణ మనఁగను వక్ర శస్త్ర,
మలరుచుండును డొంకెన యనఁగఁ వెలయు
నాయుధవిశేషనామమై యబ్జమౌళి. ఆం. భా.
2. 217.

సీ. శిలఁ గట్టియతోడఁ గూలంగ వైచియు
డొంకెనపోటులఁ బొంక మడఁచి. భార. శల్య.
1. 340.

సీ. డొంకెనవాట్ల నాటోపంబు సడలంగ సమ
యించియును శక్తిసంహాతులను. భోజసుతా.
3. 79., శశా. 8. 57.

(వ్యావ.) డొంకెనతో కాయలు కోయుము.

డొంగ – దొంగ వి. (√డొంగు) చోరుఁడు, తస్కరుఁడు,

గీ. డొంగవలె వచ్చి యిచ్చట డొంగినావ,
దేమయా బావగారు...వైజ. 4. 36.

డొంగియాడు – దోఁగియాడు. అ. క్రి. (√డొంగు) (బాలురు) నేలపై చేతులాని మోకాళ్లతో నడచు.

సీ. ఎలనవ్వు పాలబుగ్గలపై దువాళింప నత్తత్త
యని డొంగియాడుచుండ. సారంగ. 1. 49.

ద్వి. అంత నొయ్యన డొంగి యాడంగ నేర్చి.
ద్వి. పరమ. 5. 377 పా.

డొంగు అ. క్రి. 1. దాఁగు, తిరోహితమగు.

గీ. డొంగవలె వచ్చి యిచ్చట డొంగినావ,దేమ
యా బావగారు... వైజ. 4. 36.

2. ప్రాఁకు.

ద్వి. ఎలమిఁ గూర్చుండియు నేఁగ రాకున్న,నిల
డొంగిడొంగి యొక్కింత సనంగఁ, బోరిఁబోరి
డొంగియుఁ బోవరాకున్న. పండితా. పర్వ.
398 పా.

వి. 1. చెట్టుతొఱ్ఱ. (బ్రౌ.,శ.ర.చూ. డొంగులువాఱు.) 2. రంధ్రము (చి.ని.).

జ. డొంగ, డొంగియాడు, డొంగులువాఱు.

డొంగులువాఱు – రేవులువాఱు. అ.క్రి. (√డొంగు) తొట్టిలేర్పడు.

ద్వి. పలుచని నిడువాలు పదనుతూపునను, గొలిచి నరిఱి డొంగులువాఱ గొఱిగి ... కేరినవ్వుచును, బలభద్రుఁ డప్పుడు పగరనిర్జించి. అ. మ. క. 4. 208 పు. 16 పం.

డొకారము వి. 1. కడుపు (చి. ని.) 2. లోను, అంతరాళము (శ.ర.చూ. డొకారముసొచ్చు).

జ. డొకారము సొచ్చు.

డొకారము (ఁజొ) సొచ్చు. అ.క్రి. (డొకారము + చొచ్చు.). 1. లోనుజొచ్చు. లోపల ప్రవేశించు

చం. సరసిజబాంధవుం డపుడు చక్రధరత్వముఁ బూని వేగమే, శరనిధిచెంతఁ జేరఁ జని చాగిలి మ్రొక్కి గృహస్థుగా ననున్, గరుణను బ్రోవు మంచని డొకారముఁజొచ్చెనొ నాఁగ మెల్లఁ ద, త్పరిసరభూముల న్వెలిఁగి తజ్జఠరమ్మునఁ గ్రుంకె గొబ్బునన్. పార్వ. 5. 207.

2. శరణుచొచ్చు.

సీ. నలువ నీ మొనతూపునకు డొకారముసొచ్చి వాలల్మి నొకమాట వాసిఁ గనియె. చంద్రా. 4. 270.

చం. పరబలభీకరం బగునపారసముద్ధతి గాంచి వజ్రియై, పురవరణంబు మూఁడుజగము ల్గయికొన్న మహాభయమ్మునన్, గంకరి మాని యొక్కట డొకారముఁజొచ్చు మహాద్రులోయనన్, నిరుపమ లీల సౌధము లనేకము లుల్లసిలు న్పురంబునన్. చంద్రా. 1. 18.

డొక్క వి. (క డొక్కె.) 1. ఒడలియెముకలగూడు, కంకాళము.

కం. భూనాయక దుందుభియను, వానికళేబరము నెత్తివాలి యొకండా, నే నొకఁడ నగుదుఁ దక్కన, వానికి నాడొక్క నెత్తవచ్చునె జగతిన్. భా. రా. కిష్కిం. 84.

సీ. కండలుఁ దోలు డొక్కలు గూడఁ బొదివిన యాకృతి పసిఁడిసళాక యనుచు. ద్వా. 1. 100. (చి.ని.పా.).

చం. పసరపు టెంపప్రోవులును బందులడొక్కలుఁ గుక్కగుట్టలున్. భార. శాం. 3.284.

2. ఉదరము; ఉదరపార్శ్వము.

గీ. శరధిజలమెల్ల రిత్తగా గురియ నుప్పు, డొక్కఁ జేరిన నత్తెల్పె చిక్కి మీఁదఁ, గాననగుచున్న దచ్ఛతచే ననంగఁ, బఱచు శరదభ్రములమేనిపాండిమ మమరె. అము. 4.170.

ఆ. పొట్ట డొక్క కడుపు బొజ్జ బొఱ్ఱ యనంగ, నొప్పుచుండు నాఖ్య లుదరమునకు. ఆం. సం. మాన. 24.

సీ. ఎగసి చెంగున దాఁటి పొగరునఁ గొందఱు డొక్కలు నలియంగఁ ద్రొక్కిత్రొక్కి. నీలా. 2. 66.

(వ్యావ.) డొక్కలో పోటు వచ్చినది.

3. శరీరము, బొంది.

కం. చిక్కని చక్కని చన్నుల, మక్కువయిల్లాలి విడిచిమాయలు గలయీ, వెక్కసపుమద్యపానపు, డొక్కపసం దగిలి దుర్విటుఁడనై చెడితిన్. భాగ. 6. 136.

కం. ఎక్కడిసుతు లెక్కడిసతు, లెక్కడిబంధువులు సఖులు నెక్కడిభృత్యుల్. డొక్కపడిపోవువేళలఁ, జక్కటికిని నెవరు రారు సహజము వేమా. వేమన. 1. 167.

చం. ... ఈముఱికిడొక్క మనంబున నమ్మఁ జాడియే. నృసిం. 4. 70.

4. కళేబరము, శవము

గీ. ... బొం దనఁగ డొక్క, యనఁ గళేబర మలరుఁ బళ్యల్లలాట. ఆం. భా. 2. 134.

5. టెంకాయ బొండపుచెక్క.

ఉ. కొబ్బరిడొక్క (శ.ర.).

విణ. వృద్ధు, ముసలివాఁడు.

సీ. ముదివాఁడు ముదుసలి ముసలి పెద్ద ముదుక డొక్క డొక్కు ముదురు పక్కు పన్న, యఁగడం బనఁగను నలరు వృద్ధాభిధ ... ఆం. భా. 2.118.

జ. డొక్కబుఱ్ఱ

డొక్కబుఱ్ఱ వి. (డొక్క + బుఱ్ఱ) తేగ పాఱి వీడిన తాటివిత్తు (శ.ర.).

డొక్కరము వి. (సం. దోఃకరమ్. క. డొక్కర. హిం. ఠోకర) మల్లబంధవిశేషము, ముప్పది రెండు విన్నాణములలో నొకటి.

వ. ... డొక్కర ముత్తరడొక్కరము కుమ్మరింపు నను ముప్పదిరెండు విన్నాణంబులును ... ప్రబంధ. 78.

గీ. కళవరానకుఁ జొచ్చి డొక్కరము హత్తి. ఉ. హరి. 3. 68. (శ. ర. పా. కడవరాన కుఁజొడుక్కరము హత్తి. ముద్రి.పా.).

కం. ముక్కంటి కంఠమూలము, డొక్కరముననిటి కెఁఖార్థుఁడు ప్రబంధుండై. హర. 7. 84.

వ. ... డొక్కరం ముత్తరం డొక్కరము ... నృసింహంబును నాదియగు ముప్పదిరెండు విన్నాణంబుల నాణెంబు పరీక్షించి ... హంస. 1. 206. డొక్కెర ... డొక్కెరము. ముద్రి.). ఆం. భా. 2. 209.

డొక్కు అ. క్రి. ముదియు (శ. ర)).

విశే. ముదిసినది.

సీ. ముదివాఁడు ముదుసలి...డొక్కు ముదురు... అరగడం బనఁగను నలరు వృద్ధాభిధ ... ఆం. భా. 2. 119. (ప్రాంతప్రతి పా.).

డొగరు వి. 1. అపరాధము. 2. నింద (శ.ర.).

డొప్ప – దొప్ప వి దొన్నె.

గీ. కోరమీసలు మిడిగ్రుడ్లు కుఱుచపొడవు,డొప్ప చెవులును .. నైష. 7. 9[illegible].

డొమిణి వి. (హిం., డోమని – దొమ్మరిసాని) దొమ్మరివంటి ఒక జాతివాఁడు.

వ. ... దొమ్మరి డొమిణి బొమ్మలాటవారును ... హంస. 3. 29.

డొలుక - దొలుక.

కం. నారదముని చూడ్కికి సుఖ,పాంణగా నింగి వేల్పుపడఁతులయుండ్లం, గోరిక నాథులపడువు,గారవిమండలము డొలుకగా నని చెల్లెన్. కవిక. 2. 190.

డొలుచే – దొలుచు

జ, డొలు[illegible] (చూ. డొలుక)

డొల్చు స. క్రి. (డొల్లు.) డొల్లఁజేయు. (దొర్లించు)

సీ. ఆది మనోమయం బగునొక్క చక్రంబుఁ గల్పించె బ్రహ్మ జగద్ధితముగఁ, గల్పించి యాబండి కలు డొల్చె సత్యలోకంబుననుండి యాకమలగర్భుఁడు ... కాశీ. 1. 77.

డొల్ల వి. 1. చేటవలె మూఁడు ప్రక్కలయందు అడ్డుపలకలు గలబల్ల లోనగునది. (బుట్ట అని కొందఱు.).

మ. ... మోహరింప నవశ్యంబును వత్తుఁ బుష్కరసరఃపార్శ్వంబునం దెల్లి గొల్లన లెత్తితు విరోధు లంబునిధివెల్లిం డొల్లఁ జల్లింపఁగన్. ఉ. హరి. 4. 206.

2. మల్లసాధన విశేషము.

సీ. కంబము కొణత లాగను డొల్ల తాటిదండములు త్రోయంగ రెట్టలగమకము. ప్రబంధ. [illegible]2.

డొల్లు – దొల్లు అ. క్రి. 1. తెగిపడు; ఊడిపడు.

కం. డొల్లెడుతలయును దునిసెడు, విల్లును ధరకొఱగుమేను విఱిగెడుసిడమున్. భార. భీష్మ. 1. 270.

చం. .... పుష్పగుచ్ఛముల్, దులుచుచుఁ గాయలెల్లవడి డొల్లఁగ వ్రేయుచు ... భా. రా. సుం. 540., రం. రా. యు. [illegible] పా. 10 పం.

2. దొరలు; (నీరు) పొరలు, ప్రవహించు.

సీ. అది డొల్లి గిరివిష్టపాంతరంబులు దాఁటి క్రమముతో భూమిచక్రమున వ్రాలె కాశీ. 1. 77.

సీ. ఎలనీటి బొండలంబులువోలె మెదడెల్ల జుఱ్ఱి వైచిన డొల్లుపుఱ్ఱగములు. ఆము. 6. 17.

గీ. డొల్లునీరంబు నాఁకట్టఁ జెల్లుఁగాక, డొల్లుగుణ మది మాన్పంగఁ జెల్లు నెట్లు. కవిక. 4. 119.

3. వ్రేలు, వ్రేలాడు.

చం. అలవడు చల్వదోవతి యొయారపుగందపుఁ బూఁత డొల్లుపోఁగులు మణిముద్రికల్వాలపుఁ గుల్కెడుపిఁయ్యము ... హంస. 1. 23[illegible]., ద్వి. పరమ. 6. 478 పా.

4. ఊడు, విడిపోవు; వదులగు.

చం. నివిడినబొజ్జపై మిగుల నిద్దపుదోవతిదట్టి డొల్లి రాఁ, దివిచి .... ఆము. 6.81.

ద్వి. పిల్లెఁడ్లు మట్టియ త్రెక్కువన్నియల, డొల్లు కుప్పసములు నల్లగాజులును. పండితా. పర్వ. 343 పా. (డొల్లుకుప్పసము – వదులుఅవిక అనిభావము).

సీ. ప్రాఁతనీరుఁగావిపంచెలు ... కనుపింపఁగా డొల్లు కచ్చగట్టి. అడిదమునూరకవిచాటువు.

5. చచ్చు.

చం. తిరుగుచుఁ బుట్టలం బొదలఁ ద్రిమ్మరుపాముల రోసి రోసి నిష్ఠురతం దీక్ష్ణ దండమున డొల్లఁగ వ్రేయఁగ .... భార. ఆది. 2.152.

చం. అనవుడు మేను వెంచుచు మహాబలనందనుఁ డప్పు డన్న కిట్లను నిదె సాలవృక్షము రణంబున దీన నరాతిసేన డొల్ల నడిచి యీసుశర్మనిజలంబుఁ జలంబును మాన్పి యవ్విరాటుని విడిపించెదన్ ... భార. విరా. 3. 264., చంద్ర. 2. 10,

విశ. వ్రేలాడునది.

వ. ... మూర కొక్కండును జేన కొక్కండును గాఁ గుట్టినడొల్లుటుల్లారు లుల్లసిల్లఁ బల్లించిన పల్లంబులపై .... ఆము. 4. 35.

జ. డొల్చు.

డో

డోంబి సం. వి. ఈ. స్త్రీ. ఒకవిధమగు రూపకభేదము (విల్యమ్సు.).

డోంబుఁడు సం. వి. అ. పుం. పుల్కసియందు చండాలుని వలన పుట్టిన యొక సంకీర్ణజాతివాఁడు (వై. ని.).

డోఁకి వి. పట్టుకొనుట కుపయోగించునట్లు వెదురుకఱ్ఱ వేసిన చిన్న చిప్ప.

సీ. చెలమలో నీరు డోఁకులఁ జెల్లఁ దోఁడుఁగా కబ్ధితోయముఁ దోఁడ నలవి యగునె. రామలిం. 92.

డోఁకు¹ అ. క్రి (హిం. డోక్) ఓకిలించు, క్రక్కు. వి. ఓకిలింత, వమనము (శ.ర.).

డోఁకు² – దోఁకు స. క్రి. గడ్డి లోనగుదాని నెదురుగా చెక్కు (వా).

డోఁగా (గియా)డు – దోఁగియాడు, దోఁగాడు. అ. క్రి. (డోఁగు² + ఆడు)-బిడ్డ-నేలను చేతులూఁది మోఁకాళ్ళతో నడచు, ప్రాఁకు (శ.ర.).

డోఁగు¹ – దోఁగు¹ అ. క్రి. మేనితోలు ఒలియు. (శ.ర.).

డోఁగు² – దోఁగు² అ. క్రి. దోఁగియాడు (శ.ర.). జ. డోఁగాడు.

డోకడా వి. నూఱవపాలు (బ్రౌ., శ. ర. ఖ. డోకడాలు. వడ్డికట్టుటకు మూలధనసంఖ్యను కాలమానముచే గుణింప వచ్చిన మొత్తము (వా.).

డోరడి సం. వి. ఈ. స్త్రీ. బృహతి, వాఁకుడు (వృ. వి.).

డోరము సం. వి. అ. న. తోరము, చేతికి కట్టుకొనెడు వ్రతసూత్రము (కల్ప.).

డోరములు వి. బ. కత్తిమీఁదిచారలు (శ.ర.).

డోల సం. వి. ఆ. స్త్రీ. 1. డోలి, ఉయ్యాలవంటి యానము. 2. తొట్ల, ఉయ్యాలతొట్టి. 3. నీలిచెట్టు.

డోలనము సం. వి. అ న. ఊఁచుట, ఊఁపు. (ఇది వాచస్పత్యాదులందు దాదిగా నున్నది.).

డోలాయంత్రము సం. వి. [illegible] న. (వైద్య.) తాళకము మొదలగు ద్రవ్యములు మాడకుండఁగ ఉడికి శుద్ధియగుటకు ఏర్పఱచిన యంత్రము (కుండయందు ద్రవద్రవ్యమునుంచి కుండమీఁద అడ్డముగా కఱ్ఱవేసి తాళకాది ద్రవ్యమును మూటగట్టి నీటియందుమునిఁగి కుండ అడుగునకు తగులకుండఁగ ఉండునట్టులు పైకఱ్ఱకు వ్రేలాడఁదీయుదురు. దీనిని డోలాయంత్రమ దురు).

డోలి వి. (సం. డోలికా) ఉయ్యాలవంటి అందలము, డోల (శ.ర.).

డోలిక సం. వి. ఆ. స్త్రీ. – డోల (ఇది వాచస్పత్యాదులందు దకారాది).

డోలు వి. (సం. ఢోలః). చర్మవాద్య విశేషము.

వ. ... పౌరజానపదంబులు గలసి మెలసి నడచునెడ మృదంగం బుపాంగం బావజంబు ... ముఖవీణె వాసెగ్రోలు డోలు ... లోనగు నసం

ఖ్యాతవాదిత్రత్రితయపరంపరలు మొరయ ... ఆము. 4. 35.

సీ. భేరులు డోళ్లు తప్పెటలు కాళెలు పిల్లఁగ్రోవులు తుడుములు తీవి మెఱయ. అచ్చ. రా. యు. 205.

డౌ

డౌలు - డవులు.

ఢ

ఢ సం. ఒకానొక యక్షరము.

ఢ సం. వి. అ. పుం. 1. ఒక పెద్ద దగువాద్య విశేషము, ఢక్క. 2. కుక్కతోఁక. 3. కుక్క (మే.ని.) 4. పాము. 5. ప్రతిధ్వని (అ. ని.). విశ. (అ. ఆ. అ.) నిర్గుణుఁడు (విల్యమ్సు. దీనికి తెనుఁగున వ్యస్తప్రయోగము లేదు.).

ఢకాఢకి వి. తాఁకుటయం దగుధ్వని కనుకరణము.

వ. ... మొకంబులు వంచి రెండిమ్ముల ఢకాఢకిఁ దాఁకి సెలఁగ భంగంబు లైనయుత్తుంగశృంగంబుల మీసరంబు లగుకాసరంబులును ... ప్రబంధ. 186.

ఢకీలు వి. మొట్టుటయం దగుధ్వనికిని, ఎద్దులు మున్నగునవి పోట్లాడునపుడు కొమ్ములరాపిడి వలనఁ గలుగు ధ్వనికిని అనుకరణము (దీని యామ్రేడితరూపము 'ఢకీలుఢకీలు').

ఉ. కిట్టి వెడంద పేరెద ఢకీలున మొట్టితి నోరు గొట్టితిన్. చంద్రా. 3. 64

ఉ. గిబ్బ లెదిర్చి కొమ్ముల ఢకీలు ఢకీలునఁ గుమ్ములాడు ... ప్రబంధ. 92.

ఢక్క సం. వి. ఆ. స్త్రీ. 1. యశఃపటహము, డంకా. 2. డమరువు, డక్కి,

శ్లో. నృత్తావసానే నటరాజరాజో ననాద ఢక్కాం నవపంచవారమ్. నందికేశ్వరకారిక.

ఢక్కను వి. మహమ్మదీయులలో నొకజాతి.

గీ. పాదుషావారి మీరు ఒరిదు సైదు, ఢక్కను మొగల్గరీబుఫతాను లాది,పాఁజులఁ బలాయన మొనర్చుపటిమ గల్గు,తురకదొరలము ... రంగా. 2. 39.

ఢమామిక సం. వి. ఆ. స్త్రీ. డమాయి, చర్మవాద్య విశేషము.

ఢమామీ వి. పిరంగివంటి ఆయుధ విశేషము.

వ. ... పెట్లుఁగ్రోవుల పెటపెటలు జబురుజంగుల పిరంగుల ఢిమఢిమలు ఢమామీలఢమఢమలు ... కృష్ణ. 3. 29.

ఢమీ — ఢమీలు రంగా. 3. 64.

ఢమీలు ఢమీ. వి. తుపాకి మున్నగునవి ప్రేలునపుడు అగు ధ్వని కనుకరణము.

వ. ... పెట్లుఁ గ్రోవుల వరుసల ఖంగు పెఠీల్ ఢిమిరింగు కఠీల్ ఢమీల్ ఢాంగు ఖణీల్ గుభుల్ చఠాల్ ఢాం ఢంకరణ శబ్దంబు లబ్దంబుల గర్జితంబులఁ దర్జించి...ప్రబంధ. 788.

చం. పరువడి నొక్కపెట్టునఁ దుపాకులు ఢామ్ము ఢమీ ఢమీలునన్....రంగా. 3. 64.

ఢా

ఢాం వి. ప్రేలెడి యాయుధ విశేషము యొక్క ధ్వని కనుకరణము.

వ. ... పెట్లుఁ గ్రోవుల వరుసల ఖంగు ... ఢాం ఢంకరణ శబ్దంబులు...ప్రబంధ. 788.

ఢాంగు వి. ప్రేల్చెడి యొకవిధమైన యాయుధము యొక్క ధ్వని కనుకరణము.

వ. ... పెట్లుఁ గ్రోవుల వరుసలఖంగు పెఠీల్.... ఢాంగు ఖణీల్....ఢాం ఢంకరణ శబ్దంబులు... ప్రబంధ. 788.

ఢాక వి. 1. విజృంభణము, చెలరేఁగుట; ఉత్సాహము (చూ. డాక).

కం. బల్లిదుఁడు కృష్ణభూపతి, పెల్లుగ ఝుళిపించువాలు పెనుఢాకకు భీ,తిల్లిన పగవాఁ డడవిని, భిల్లవిలాసినుల చూపు బెళుకుల కలుకున్. కళా. పీఠి. 91.

సీ. ఓలలాటలతమి నొండొరుఁ దఱుము చెల్వల
ఢాక ఝులుకక మెలఁగి మెలఁగి. ప్రభా. 2. 106.
ఉ. తెచ్చిన నెక్కి యవ్విభుఁడు తీవ్రత లంకకు
సమ్ముఖంబుగా, హెచ్చిన ఢాక ఢే యనిన నేమని
చెప్ప హాయంబు చూపఱుల్, ఱిచ్చవడన్ వడిం
బఱచె...పరమ. 3. 115.

2. శక్తి, పరాక్రమము.

కం. ఆకులపాటు వియోగుల, కే కాదు ప్రపంచ
ధర్మ మెఱుఁగని వృథా,నీకంబునకుం గలిగెను,
ఢాక వసంతునిదె మిక్కుటంబుగ ధాత్రిన్. శశాం.
2. 111.

ఢాణుదారు వి. పదునాల్గు విసరులలో నొకటి.

వ. .... కఢాకు ఢాణుదారు ఝూటు మొదలగు పదునాలుగు విసరులు...ప్రబంధ. 78.

వ. ... దఢదారు ... ఢాణుదారు ... మొదలగు విసరులును....మల్లుపు. 3. 68.

ఢామర సం. వి. అ. స్త్రీ. హంసి, ఆడుహంస (కల్ప.).

ఢామ్మ వి. తుపాకులు ప్రేలుటయం దగు ధ్వని కనుకరణము.

చం. పరువడి నొక్కపెట్టునఁ దుపాకులు ఢామ్మ ఢమీ ఢమీలునన్. రంగా. 3. 64.

ఢాలము సం. వి. అ. న. ఫలకము, డాలు.

ఢాలి సం. వి. ఇ. పుం. డాలు గల యోధుఁడు.

ఢి

ఢిమఢిమ వి. ఫిరంగియొక్క ధ్వని కనుకరణము.

వ. ... పెట్లుఁ గ్రోవుల పెటపెటలు జబురుజంగుల పిరంగుల ఢిమఢిమలు...కృష్ణ. 3. 29.

ఢిమిరింగు వి. పెట్లుఁగ్రోవుల ధ్వని కనుకరణము.

వ. .... పెట్లుఁగ్రోవుల వరుసల ఖంగు పెఠీల్ ఢిమిరింగు కఠీల్ ...ఢాంఢంకరణ శబ్దంబులు... ప్రబంధ. 788.

ఢీ

ఢీ — డీ. సం. వి. ఈ. పుం. పందెగాండ్రు గొఱ్ఱె పోతులను పోట్లాడుటకై ప్రేరించుమాట.

శ్లో. ఢీఢీఢీతివదద్బలోద్భటభట శ్రేణికరాస్ఫాలన,
క్రీడామ్రేడిత రోషలోహితదృశా... మేషా ప్రతోళీ
జుషా. పంచబాణవిజయము.

ఢు

ఢుంఢి సం. వి. ఇ. పుం.-భక్తులచేత వెదకఁబడువాఁడు —కాశీయందుండు గణేశుఁడు.

శ్లో. అన్వేషణే ఢుఢిరయం ప్రథితోఽస్తి ధాతు,
స్సర్వార్థఢుంఢితతయా భవ ఢుంఢినామా, కాశీ
ప్రవేశమపి కో లభతేఽత్ర దేహీ, తోషం వినా
తవ వినాయక ఢుంఢిరాజ. స్కం. కాశీ. 57 అధ్యా.
(కల్ప. డుంఠి అని కొందఱు తెనుఁగుకవులు ప్రయోగించిరి. చూ. డుంఠి.).

ఢో

ఢోలము సం. వి. అ. పుం. డోలు, వాద్యవిశేషము (కల్ప.).

ఢౌ

ఢౌకనము సం. వి. అ. న. 1. ఉపఢౌకనము. 2. గమనము, పోవుట. 3. పొందించుట.

ణ

ణ ఉభ. ఒకానొక యక్షరము.

ణ సం. వి. అ. పుం. 1. బిందుదేవుఁడు. 2. భూషణము, అలంకారము. 3. పానీయ నిలయము, చలిపందిలి. విజ. గుణవర్జితుఁడు (మే. ని. దీనికి తెలుఁగున వ్యస్త ప్రయోగము లేదు.).

త

త ఉభ. ఒకానొక యక్షరము.

త¹ ప్ర. కొన్ని శబ్దముల మీఁద మతుబర్థమున స్త్రీత్వమునందు వచ్చు తద్ధితప్రత్యయము.
ఉదా: బోయత, పాఱుత, ముట్టుత, మాలెత మొ.

త² ప్ర. ద్రు. ధాతువుకంటె ఆశీరాద్యర్థమునందు వచ్చు ప్రత్యయము.
శా. ... సీతాభామాపతి ప్రోవుతం దిరుమలేంద్ర శ్రీమహారాయనిన్. వసు. 1. 1.
శా. ... వీరభద్రేశ్వర, క్ష్మాకాంతుం జగనొబ్బ గండని మహైశ్వర్యాన్వితుం జేయుతన్. కాశీ. 1. 1., ఆము. 1. 6.

త³ ప్ర. సాధారణముగా 'యు' వర్ణాంతధాతువులకు వచ్చు కృత్ప్రత్యయము (ఇది బిందుపూర్వకముగా వచ్చును.).
ఉదా: చేఁత, నవఁత, కలఁత మొ.

త సం. వి. అ. పుం. 1. తోఁక. 2. వక్షస్థలము. 3. గర్భకోశము. 4. యోధుఁడు. 5. దొంగ. 6. చెడ్డ మనుష్యుఁడు. 7. ఆభరణము. న. 1. ధర్మము. 2. భావము. ఆ. స్త్రీ. లక్ష్మీదేవి (విల్యమ్సు. దీనికి తెనుఁగున వ్యస్తప్రయోగము లేదు).

తంకనము సం వి. అ. న. కష్టజీవనము.

తంకము సం. వి. అ. పుం. 1. కష్టజీవనము. 2. వియోగదుఃఖము. 3. భయము. 4. పరిధాన వస్త్రము, కట్టుబట్ట. 5. టంకము, కాసెయులి.

తంకర వి. పొల్లు, తప్ప, గింజలేనిధాన్యము.
సీ. తుచ్ఛధాన్యాభిధ దోఁచుఁ దాలు తఱక పొల్ల కట్టు తబక పొల్లు పొల్ల. గీ. తప్పతంకర దూరు నా ...ఆం. భా. 2. 233.

తంగు – టంగు. వి. గుఱ్ఱముమీఁదిగంత జాఱకుండ బిగఁగట్టెడువారు, అశ్వమధ్యబంధము (దీనిని తోలి పట్టెడతో చేయుదురు).
గీ. తం గనఁగ నశ్వమధ్యబంధంబు మీఱు. ఆం. భా. 2. 199.
జ: తంగువారు.

తంగువారు – టంగువారు. వి. (తంగు+వారు) గుఱ్ఱముమీఁదిగంత జాఱకుండ బిగఁగట్టెడువారు, అశ్వమధ్యబంధము ('తంగువాఱు' అని శ. ర.).

తంగె(గే)డు వి. ఔ. అనొ. 1. గుల్మవిశేషము (వృ. వి.) (ఇది పూచినప్పుడు కన్నులకెంతయు నింపుగా నుండును. కాన పూచిన తంగేడును మనోజ్ఞమైన స్త్రీకి నుపమానముగా వాడుదురు).
సీ. వెలివాడఁ బనిక్రొత్తమలకడాల్గొని నూనె యిడి తంగెడాకు గట్టెడు తహతహ. ఆము. 9. 71.
కం. పొంగారువేడ్కఁ బూచిన, తంగెడుక్రియఁ జూడ నలరి తమిరేఁచినయా, బంగారుబొమ్మ గడితపు, సింగారం బెన్నుకొందుఁ జిత్తమునందున్. రసిక. 5. 181.
సీ. జిల్లేడు వెంపలి జిడ్డు వెంపలి పైఁడితంగేడు తంగేడు తగిడి యుస్తై. హంస. 4. 10.
కం. సంగరకేళి నతండీ,భంగిని విహరింప గౌడపతి సేనయుఁ దా,నుం గలఁగి పాఱె రేఁగులుఁ, దంగేళ్లుగఁ ద్రొక్కికొనుచుఁ దద్దయు భీతిన్. కళా 8. 72.
సీ. నెత్తిఁ దంగేడాకు మెత్తి రేచకి నిమ్మపంటి పుల్సున నూఱి పట్టువెట్టి. కాశీ. 3. 110. (చూ. జున్ను)
జ. తంగేడు గొరవంక.

తంగేడుగొరవంక. వి. (√తంగేడు) తంగేడు పూవు వలె పచ్చనిరంగు గలగొరవంక.
సీ. బరతము కోకిల పసిరికె తంగేడు గొరవంక జక్కవ చెరువుకోడి. హంస. 3. 12.

తంట (టా) వి. (క. తంటె. త. తండై.) 1. మోసము; అధర్మము.
ఉ. ఒంటిగ బూదిఁ బూసి జట లుట్టిపడం బులితోలుఁబూని ము,క్కంటియు నీవలెం దపముఁ గైకొని సేయఁడె చేతి కబ్బినన్, గంటికి వచ్చు నొక్క కలకంఠికి మేను సగం బొసంగఁడే తంటల కేమి ముచ్చుజడదారుల దారులు కొం తెఱుంగు

దున్. చంద్రా. 3. 107.

ద్వి. బాలుఁడ నని తంటపని సేయఁ బోక, పాలింపరయ్య పెంపగు మంత్రులార. ద్వి. శ. సా. 1. 48 పా. 17 పం.

2. చాడీ, కొండెము. 3. కలహము (శ. ర.).

4. కష్టము; చిక్కు.

ఉదా: ఎన్నో తంటాలుపడి యిల్లు కట్టినాఁడు.

కం. వింటివా లేదో యిపు డొక, తంటా గొని తెచ్చుకొంటి...చంద్ర. వి. 2.90.(కాళ్ళకూరివారి పాఠము.).

గీ. పెం పెడల నిట్టియెడ నీవు సొంపు సడలి. తుంటవిలుదంట గొంటరి తంటలకును, దిన్నఁదన మెఱి విన్ననై ఖిన్న వగుచు, వేడ్క దొఱగంగ నేటికే వెలఁదిమిన్న. ఇందు. 3. 8.

5. అప్పు, ఋణము (శ.ర.).

జ. తంటలమారి.

తంట (టా)లమారి విశే. (తంటలు+మారి).

1. వంచకుఁడు; వంచకురాలు.

ఉ. ... ఆ, తంటలమారి మర్మముగ దానికి నానృపుప్రేమఁ దెల్పఁగన్. ఉ. హరిశ్చ. 4. 45.

2. బాధకుఁడు; బాధకురాలు (వా.).

3. అవినీతుఁడు, పొగరుబోతు.

సీ. అలరు తంటలమారియన నవినీతుండు.... ఆం. భా. 3. 9.

తంటియ (టె)ము వి. ప్రపున్నాడము, తగిరిస (వృ. వి.) (చి. ని., బ్రౌ. శ. ర.).

కం. వింటివా లేదో యిపు డొక, తంటా గొని తెచ్చుకొంటిఁ దలఁగనివలపుం, గొంటిని గని నది మొదలుగఁ, దంటెపు మోకా యిదేమి తబ్బిబ్బోకా. చంద్ర. వి. 2. 90.

తండ సం. వి. ఆ. స్త్రీ. ఆహతి, దెబ్బ, కొట్టుట

తండకము సం. వి. అ. పుం. న. 1. ఫేనము, నురుఁగు. 2. ఖంజనము, కాటుకపిట్ట. 3. ఇంటి కుపయోగించు కలప, గృహదారువు. 4. వృక్ష స్కంధము, చెట్టుబోదె. 5. సమాసభూయిష్ఠమగు వాక్యము, 6. భూషణము, అలంకారము (వాచ). 7. వృత్తవిశేషము (శ.ర.).

తండకుఁడు. సం. విశే. (అ.డి కా.అ.) 1. మతకరి, మాయావి, మిక్కిలి మాయలు పన్నువాఁడు.

2. కొట్టువాఁడు, పీడించువాఁడు.

తండము వి. (సం. షండః. క. తండ.) గుంపు, రాశి, ప్రోగు. (శ్రీనాథుఁడు సంస్కృత సంస్కృతేతర పదములకు సమాసము చేయుట కలదు. చూ. కైవారము, త్రవ్వితండము)

సీ. ... తటి వడ్డకంకాళ తండములును. కాశీ. 3. 138.

కం. పాండవబలములు దలపడి, ఖండన మొనరింప నగ్రభాగంబున ను, ద్దండతఁ బోరెడుమనుమల, తండముగని మెచ్చి యప్పితామహుఁడు వెసన్. భార. భీష్మ. 3. 385.

కం. ఇంతీ మదనుని పట్టపు, దంతీ యొసపరి మిటారి తండములోమే,ల్బంతీ ... సారంగ. 2. 211., ప్రబోధ. 5. 103., ఆము. 2. [illegible]0.

తండతండములు – తండోపతండములు (ఇది తండమునకు ఆమ్రేడిత రూపము.).

ద్వి. పండితారాధ్యులఁ బ్రస్తుతించినను, తండతండములు పాతకములు వొలియు. పండితా.దీక్షా. 1 పా.

మ. ... వికర్తనభాక్కృత్యవధాది మార్గములు నక్తం వార్ధికైవాలము, ల్పునరుక్తార్క సుతాచ్ఛటల్దగెఁ దముంబు ల్తండతండంబులై. విప్ర. 3. 28.

వ. ... పంకరుహకుముదకువలయకహ్లారషండంబులం దండతండంబు లగుతావులం గదంబించు బావులును...పి. శకుం. 1. 86.

తండ (ట)సము వి. ముంగలి వెండ్రుక లూడఁబెఱుకు పనిముట్టు, చిమ్మెట.

సీ. .... కేశోత్పాటిత తండస మనఁగను జిమ్మట యనఁగను జెలఁగుచుండు. ఆం. భా. 3. 301.

వ. ... అమ్మొసలి... అక్కుమారునుక్కుఁ దండసంబులువోలెఁ దనరెండుకోఱలం బిట్టూఁది కఱవక మెయి మెయిం గబళించి కనుగందకుండ జలాధి దేవతా సమీపంబునకుం దెచ్చుటయు... కాశీ. 4. 68.

ద్వి. అక్కట శివ శివ యఱకాలఁ గొయ్య, నాటి యుండఁగ నెట్లు నడచెదవు...పాద, మంట

నేఁ దంటసంబందివుచ్చెదను...తంట, సమ్మున నిడి కొయ్యచక్కనఁ బెలుక. పండితా. పురా. 183, 184 పు.

సా: ఎలుఁగుబంటికి తంటసపుఁబని – ఎన్నఁటికిని ముగియనిపని, దుర్ఘటమైనపని.

తండసము సం. వి. అ. పుం. అంగారధాని; కమ్మరకొలిమి (శ.ర.).

తండా వి. 1. (లంబాడీలు మున్నగువారి) సమూహము. 2. సంకు నింపిన గోనెల సమూహము (శ. ర.).

తండారు అ. క్రి. (క. తండు=చల్లన-తండు+ఆరు.) చల్లారు, ఉపశమిల్లు.

ద్వి. రాముని...తపసియై పొమ్మనుకంటె, మఱి యొండు పాపంబు మదిలోనఁ గలదె,తఁమఁ జేసియు నేల తండార వైతి. రం. రా. అయో. 112 పు. 29 పం.

తండిగము. వి. ఒకవిధమైన గోనెసంచి.

చం. తణగము లానుకంట్లములు తండిగము ల్సల కల్ దడెల్కుతూ, గణములు....ఆత నింటిలో, గణన కశక్యమై వెలయుఁ గంజసమాన విశాలలో చనా. హంస. 5. 97.

తండిరి-తండ్రి వి. జనకుఁడు.

ఆ. అనిన వార లిట్టు లనిరి తండిరిచావు, వినియు వెనుకచేసి చనఁగ నగునె. భోజరా. 6. 370.

(శ.ర.పా. 'తండ్రిది' ముద్రిపా.)

తండు – దండు స. క్రి. ('అ. క్రి.' శ.ర., బ్రౌ.).

1. (ఇయ్యవలసిన ధనమును) పోయి యడుగు (శ. ర.). 2. (ధనమును) వసూలుచేయు (బ్రౌ.).

తండుగోల వి. (త. తండుక్కోల్.) 1. చేఁపలను బొడిచెడి చిల్లకోల.

సీ. చుంగు లల్లాడుగోఁచులు తండుగోలల నెట్టు కొల్పిన మీలపుట్టికలును. వేం. పంచ. 1. 603.

2. త్రెడ్డు, కేనిపాతము (బ్రౌ.).

తండురిణము. సం. వి. అ. పుం. 1. పురుగు, కీటము. 2. కడుగునీరు (హేమ. ని.).

తండురిణుఁడు సం. విశే. (అ. ఆ. అ.) పామరుఁడు, మూర్ఖుఁడు (హేమ. ని.).

తండుల. సం.వి.ఆ.స్త్రీ. 1. మహాసమంగ (వృ.వి.). 2. విడంగము (వృ. వి.) 3. తండులీయశాకము, చిఱ్ఱికూర (వృ. వి.). 4. యవతిక్త, కడిలము (వృ. వి.). 5. శశాండులి, ఒకజాతిదోస (వృ. వి.).

తండులము. సం. వి. అ. పుం. 1. పొట్టు పోవునట్లు దంచి చెరిగిన ధాన్యము, బియ్యము. 2. వజ్రమణి యొక్క మానభేదము.

శ్లో. సితసర్షపాష్టకం తండులోభవేత్, బృహత్సంహిత. 3. వాయువిడంగము (వృ. వి.).

తండులాంబువు. సం. వి. ఉ. న. కడుగునీరు.

తండులీయము. సం. వి. అ. పుం. 1. చిఱ్ఱికూర (వృ. వి.). 2. వాయువిడంగము (వృ. వి.). 3. ధాన్యము.

తండులోత్థము. సం. వి. అ. న. కడుగునీరు.

తండులౌఘము. సం. వి. అ. పుం. 1. చుట్టు కంచెకు వేయు ముండ్లవెదురు (వృ. వి.). 2. వెదురు గుంపు.

తండువు. సం. వి. ఉ. పుం. శివద్వారపాలురం దొక్కఁడగు నందికేశ్వరుఁడు. (భరతునకు నృత్తవిద్య కఱపినగురువు, తండుప్రోక్తమగుటచే నృత్తమునకు తాండవ మనుపేరు గలిగెను. వాచ. కల్ప.).

తండె (డే)లు. వి. ఓడపెత్తనగాఁడు (బ్రౌ., శ.ర.).

తండోపతండములు. విశే. బ. (క. తండోపతండ.). అసంఖ్యాకములు, అపరిమితములు.

ఆ. తప్పు లెన్నువారు తండోపతండము,లు... వేమన. 2. 18.

వ. ... హఠాత్పలాయనంబుగా నెక్కడమన్నవా రక్కడనుండి కలవస్తువులు డించి లక్షోపలక్షలు కోటానఁగోట్లు తండోవతండంబులు పుంఖానుపుంఖంబులు శాఖోపశాఖలు నేల యీనినటుల.... కొండలు పిలపిలం బాటి....ప్రబంధ. 788.

సీ. చనిరి సింహంబులజాడఁ దండోపతండంబులు వీరభటప్రవరులు. వరాహ. 3. 28.

తండ్రి – తండిరి వి. (సం. తాతః. క. తండె. త.

తంద్తై.) కన్నవాఁడు, జనకుఁడు.

కం. వసుధం బుత్రాదికదు, ర్వ్యసనము సైతమును దండ్రి వారించుటకున్,వసపడ దఁట...ఆము. 4. 192.

శా. తల్లిందండ్రియు నన్నుఁ గానని మనస్తాపంబునం బొక్కఁగా. మనుచ. 3. 94.

2. భక్తియందును వాత్సల్యమందును ఉపయుక్తము.

ఆ. పతియు శరణదుండు బంధుండు గావునఁ, దండ్రి మమ్ముఁ బ్రోవఁ దగుదు వీవు. భా. రా. అర. 1. 5.

గీ. ఎన్ని నేర్చితి ననుఁ గన్న చిన్నితండ్రి, యనుచు ముద్దాడుచును దల్లి యక్కుఁ జేర్చె దశా. 5. 66.

జ. తండ్రితండ్రి.

తండ్రితండ్రి వి. (√తండ్రి) పితామహుఁడు (శ.ర.).

తంతి వి. (సం. తంత్రీ. ప్రా. తంతీ. క. తంతి.). వీణ లోనగువానికి వేసెడు ఉక్కుతీఁగ, లోహపుఁ దీఁగ.

సీ. .... తంతి యనంగను దంత్రి వెలయు. అం. భా. 1. 126.

జ. తంతికుఱుపు, తంతివాద్యము.

తంతి సం. వి. ఇ. స్త్రీ. 1. త్రాడు.

శ్లో. సాఽసజ్జత సిచస్తంత్ర్యాం మహిషీ కాలయంత్రితా. సం. భాగ. 7. 2. 52.

2. గోవు (ఈయర్థమున ఈకారాంతమును.).

3. శ్రేణి. వరుస. 4. విరివి

తంతికుఱుపు వి. (√తంతి) నారికుఱుపు (బ్రౌ.).

తంతిపాలుఁడు సం. వి. అ. పుం. 1. గోపాలకుఁడు. 2. తంత్రీపాలుఁడు (అజ్ఞాతవాసమున సహదేవుని పేరు).

తంతివాద్యము మి. వి. (√తంతి) తంతులుగల వాద్యవిశేషము (వీణ మొ.).

తంతు వి. (సం. తంత్రమ్. ప్రా. తంతమ్. క. తంతు) 1. ఉత్సవ విశేషము.

గీ. పరఁగుఁ బబ్బము పండుగ పండు వనఁగ, నుత్సవము తద్విశేషంబు లొప్పుఁ దేవ, తంతు సాకము నంపు జాతర కొలు వన. అం. భా. 1. 143.

2. ఉభయార్థసాధకమైన యుపాయము (శ. ర.).

3. ప్రయోగము.

వ్యవ. వానిమీఁదతంతుచేసినారు (గుం. వా.).

తంతుకము సం. వి అ. పుం ఆవ (వృ. వి.).

తంతుకాష్ఠము .సం. వి. అ. న. 1. తురి, సాలెవాని నాడె. 2. నూలువడికెడు కదురు.

తంతుకి. సం. వి. ఈ. స్త్రీ. నాడి.

తంతుకీటము సం. వి. అ. పుం. (తంతువు కలిగించు కీటము) పట్టుపురుగు,

తంతునము సం. వి. అ. పుం. గ్రాహము, మొసలి.

తంతునాగము సం. వి. అ. పుం. బృహద్గ్రాహము, సర్పాకారమైన జలజంతు విశేషము, నెగడు.

తంతునాభము సం. వి. అ. పుం. (తంతువు నాభి యందుఁ గలది) లూత, సాలెపురుగు.

తంతునిర్యాసము సం. వి. అ. పుం. తాళవృక్షము, తాటిచెట్టు.

తంతుపర్వము సం. వి. న్. న. శ్రావణపూర్ణిమ.

తంతుభము సం. వి. అ. పుం. 1. సిద్ధార్థము, తెల్లావ (వృ. వి.). 2. వత్సము, దూడ.

తంతుర (ల)ము సం. వి. అ. న. తంతువులు కలది-మృణాళము, తామరతూఁడు.

తంతువాద్యము సం. వి. అ. న. తీఁగలు గల వీణ మొదలగు వాద్యము.

తంతువానము సం. వి. అ. పుం. నేఁత.

తంతువాయదండము సం. వి. అ. పుం. వేమము, నేఁతపలక.

తంతువాయము సం. వి. అ. పుం. 1. నేఁత. 2. సాలెపురుగు,

తంతువాయుఁడు సం. వి. అ. పుం. సాలెవాఁడు, నేఁతకాఁడు.

తంతువిగ్రహ సం. వి. ఆ. స్త్రీ-తంతురూపమైన శరీరము కలది-అరఁటి (వృ.వి).

తంతువు సం. వి. ఉ. పుం. 1. సూత్రము, దారము,

నూలిపోఁగు; తామరతూఁడులోనగువాని యందలి దారము. 2. వీణాదితంత్రి. 3. తంతునాగము, నెగడు. 4. యజ్ఞసంస్థ (ఉదా: సప్తతంతువు) పుం. న. 1. ఛురిక, కత్తి. 2. ఖడ్గాది ముష్టి, కత్తి మున్నగువానిపిడి. న. సామభేదము, ఒకానొక సామము(కే. ని.).

తంతుశాల సం. వి. ఆ. స్త్రీ. నేఁత నేసెడి యిల్లు.

తంతుసంతతము సం. విణ. (అ. ఆ. అ.) తంతువులచే నిర్మింపబడినది (వస్త్రాది.).

తంతుసంతతి సం. వి. ఇ. స్త్రీ. నేఁత.

తంతుసంతానము సం. వి. అ. పుం. నేఁత.

తంతుసారము సం. వి. అ. పుం. పోఁక (వృ. వి.).

తంతె (తియ) వి. మెట్టు, సోపానము.

సీ. ... తాప మెట్టిక తంతె తాపరంబు, మెటిక మెట్టనఁగను మెఱయు సోపానంబు ... ఆం. భా. 2. 22.

చం. అనిమిష కోటి దైత్యవధ మాత్మను మర్వక యుండఁ దెల్పఁగా, వెనుకొని కోటతంతియల వెంబడిగా దిగి వచ్చి నందనం, దనుఁగను నన్నచోఁ బిదప దానిసమున్నతిఁ జెప్ప నేటికిన్. ముకుంద. 1. 21 పా. 3 పం.

తంత్రకము సం. వి. అ. పుం. 1. (మగ్గము నుండి క్రొత్తగా తీసినది) క్రొత్తబట్ట. 2. తంత్రము.

తంత్రకాష్ఠము — తంతుకాష్ఠము (త్రి.ని.).

తంత్రణము సం. వి. అ. న. కార్యములను క్రమముగా నడపుట.

తంత్రధారకుఁడు సం. వి. అ. పుం. కర్మస్వరూపములను దెలుపు పుస్తకమును జదువువాఁడు.

తంత్రపాలుఁడు సం. వి. అ. పుం. సేనాధిపతి.

వ. ... శ్రీమహాన్మహామండలేశ్వర కాకతి గణపతి దేవ మహారాజుల తంత్రపాలు ప్రోలరౌతుకొడుకులు...ఇచ్చినవ్రిత్తి. 1140 (గు. జి. కొప్పరము శా.).

తంత్రము సం. విణ. (అ. ఆ. అ.). వశమైనది, లోఁకువ అయినది, అధీనము.(స్వతంత్రము, పరతంత్రము మొదలకు సమాసాంతములందే ప్రయుక్తము.) వి. అ. న. 1. కుటుంబ భరణవ్యాపారము. 2. సిద్ధాంతము. 3. ముఖ్యౌషధము. 4. ప్రధానాంశము. 5. పరివారము.

ద్వి. తంత్రసమేతులై ధరణీశుకడకు, మంత్రివర్గం బేఁగిమఱి యిట్టు లనిరి. బస.పు. 3. 6 పం.

6. సేన. 7. హేతువు. 8. సకృదుచ్చరిత శబ్దము వలన అనేకార్థ బోధము కావలయును అనువక్త యొక్క ఇచ్ఛ; పెక్కింటి కుపకరించు నట్టి ఒకపని. 9. రాష్ట్రము (హేమ. ని.). 10. స్వరాష్ట్రచింత. 11. శపథము. 12. ధనము. 13. గృహము. 14. మగ్గము; నూలిపడుగు (అనికొందఱు). 15. తంతువు, నూలిపోఁగు. 16. శివాదిప్రోక్తమగు శాస్త్రవిశేషము. (ఇందు దేవతావశీకరణాది సాధనమగు మంత్ర చక్రాదులును అమానుషశక్తి సాధనములును ప్రతిపాదితములు.) 17 శాస్త్రము. 18. రాజ్యాదుల పరిపాలన వ్యవస్థ ("లోక తంత్రాధికారః"—శాకుంతల. 5.). 19. నీత్యవయవము. (ఉదా: పంచతంత్రము–ఇందు మిత్రభేదము మొదలగు నీత్యవయవము లైదు గలవు.) 20. సమూహము, రాశి. 21. పూర్వ మీమాంసా శాస్త్రము.

శ్లో: అంతస్తంత్రమరంస్త పన్నగగవీగుంభేషు చాజాగరీత్ (సంజీవినీ వ్యాఖ్యయందు మల్లినాథోక్తి).

తంత్రవాయుఁడు సం. వి. అ. పుం. నేఁతపని చేయు నొకానొక సంకీర్ణ జాతివాఁడు.

శ్లో: తామ్రకుట్టాచ్ఛంఖకార్యాం మణికారశ్చ జాయతే, మణికారాత్తామ్రకుట్ట్యాం మణిబంధోఽత్ర జాయతే, మణిబంధాన్మణీకార్యాం తంత్రవాయశ్చ జజ్ఞిరే (పరాశర. వాచ.).

తంత్రి సం. విణ. (న్.ఈ.న్.) 1. తంతువులు గలది. (బట్ట. మొ.) 2. తంతులు (=ఉక్కుతీఁగలు) కలది (వీణ మొ.) 3. (తంత్రము కలవాఁడు) యామిళాది తంత్రము ననుసరించు వాఁడు. వి. న్. పుం. 1. గాయకుఁడు, సంగీతశాస్త్రజ్ఞుఁడు. 2. యోధ, పోటుబంటు.

శ్లో: తస్మిన్ కాలే మహీపాల నిగ్రహానుగ్రహక్షమమ్, తతతంత్రిపదాతీనాం కృతసంహత్య ఘూత్కులమ్. రాజతరంగిణి. 5. 248.

ఇ. ఈ. స్త్రీ. 1. వీణాగుణము, తంతి. 2. గుడూచి, తిప్పతీఁగ. 3. దేహసిర, నాడి. 4. రజ్జువు, త్రాడు. 5. అల్లెత్రాడు, నారి.

తంత్రీపాలుఁడు సం. వి. అ. పుం. సహదేవుఁడు.

తందనతానలు – తందానతానలు. వి. బ. (√ తందనములు) "తందానతాన" అను మాటలు తఱచుగా నుపయోగించుచు పాడు నొక విధమైన పాట.

శా. ఏలల్ తందనతాన లేమయిన లేలే యంచు బాధించునే, నూలం బెట్టఁగఁ జాల మూఢనృపుఁ డోహో నామహాసాహితీ, శూలంబుల్ సెవులాడ సొమ్మసిలు... వేం. పంచ. 2. 133

తంద(దా)నపదములు వి. బ. (√ తందనములు) పామరగానములు, నీచము లగు పాటలు (వా.).

తందనా(నము)లు వి. బ. (సం. తానః) మాటిమాటికి తాన శబ్ద పూర్వకముగాఁ జేసెడు రాగాలాపము (ప్రాయికముగా నిదిలాఘవసూచకము. 'తందనము' అని ఏకవచనముగా శ. ర. గ్రహించెను).

గీ. నారదుఁడు మెచ్చుచును దందనాలు పాడె. దశా. 6. 157.

అ. కొడుకు తందనాల గొడవల నూరూర, దినముఁ దిరుగుచుండుఁ దనకులంబు, నడుమ నప్రయోజనం బయ్యె నని బ్రహ్మ, నగుదు రచటి బ్రాహ్మణ ప్రవరులు. భోజసుతా. 1. 66.

చం. జగడపుఁ గూటిసత్తరువు సారెకుఁ గోరుచు వీరి వారినిన్, దగిలెడు తందనాల జడదారి పొరిం బొరిఁగుంచె వీచుచున్, మిగులఁగ వీణెమీటుచును నేఁడు పడంతుల యొద్దనుం గడున్, నెగడెడువిందు గల్గె నని నెమ్మది మెచ్చుచు వచ్చెఁ జెచ్చెరన్. కళా. 3. 187.

జ: తందనతానలు, తందనపదములు, తందానతానలు.

తందర వి. (సం. తంద్రా. ప్రా. దంధో. క. తన్ద్రి.) 1. తూఁగు, కునికిపాటు.

గీ ... తూఁగు తందర యనంగ, మనును నిద్రా విశేషంబు మాతృభూత. ఆం. భా. 1. 141.

సీ. నిన్న విశ్వామిత్రునికిఁ దందర ఘటించి యొడ లెఱుంగక పడియుండఁ జేసె. కువల. 2. 80.

2. అలసట (బ్రౌ.).

ఉ. మందసమందు నల్గడల మచ్చులఁ దల్పుల మూల బందులన్, గొందుల సందుల న్వెడఁద గూనల గూండ్లుల గుమ్మిగాదెలం, దందరమీఱఁగా వెదకి ధామములోపల నెందు లేమికిన్, డెందము లోనఁ జెందినకడింది విచారముతోడ నత్తఱిన్. హంభక్తవిలాసము. 1 ఆ. (చి. ని. తందర మీఱఁగా=బహు ప్రయాసముతో).

తందానతానలు – తందనతానలు (వా.).

తంద్ర సం. వి. ఆ. స్త్రీ. 1. అలపు, సొలపు, బడలిక. 2. తూఁగు, కునికిపాటు, తందర. 3. మాంద్యము, సోమరితనము.

తంద్రము సం. విణ. (అ. ఆ. అ.) బడలినది, అలసినది. 2. సోమరి యైనది, ప్రాలుమాలినది.

తంద్రాళువు సం. విణ. (ఉ). 1. బడలునది, అలయునది. 2. తూఁగునది, కునికిపడునది. 3. సోమరి.

తంద్రి సం. వి. ఇ. ఈ. స్త్రీ. తంద్ర.

తంద్రితుఁడు సం. విణ (అ. ఆ. అ.) అలసుఁడు, సోమరి, ప్రాలు మాలినవాఁడు.

తంప సం. వి. ఆ. స్త్రీ. ఆవు (వై. ని.).

తంపట వి. తేగలు మొదలగువానిని కుండలోపెట్టి బోరగిలఁజేసి దానిపై మంటపెట్టి ఉడికించుట (వా.).

తంపము – తంపర^{1} విణ. సాంద్రము, దట్టము; సమూహము (చూ. తామరతంపము.).

తంపర^{1} విణ. సాంద్రము, దట్టము; సమూహము.

గీ. ... అలరు సాంద్రంబు నెగ్గడ మనఁగ దట్ట, మనఁగఁ దంపర యన...ఆం. భా. 3. 16.

గీ. అచటి హారులజవస్ఫూర్తి నందలేక, దురుసు టంపఱతంపర దొనలఁబడియె. సుదంతా. 1. 53. (చూ. తామరతంపర).

తంపర^{2} వి. తీపి నీరూరెడి పల్లపు ప్రదేశము (ఛత్త్రిపుర ప్రదేశమందు వాడుక).

తంపి – త్రంపి వి. 1. దాలి; దాలిగుంట (శ. ర.).

సీ. నేతులు గొనిపోయి నెఱయఁ దంపులఁ బోసి పెనుమంట లొండొండ తనరఁ జేయు. హరి. పూ. 5, 206. (చి. ని. పా.).

సీ. ... పిటక యంత్రాభిధ వెలయు దాలి.
గీ. యనఁగఁ దంపి యవంగ... ఆం. భా. 2. 341.

2. కలహము (శ. ర.).

వ్యవ. వాడు పెళ్ళికి వెళ్ళి పెద్ద తంపి తెచ్చినాఁడు.

తంబ చేమ్మ^1, తమ్మ. వి. శింబి, ఒకవిధమైన తీఁగ (వృ. వి.).

సీ. ... శింబి యాఁ జమ్మ తంబ యవంగ... ఆం. భా. 2. 72.

తంబ సం — తంప (వై. ని.).

తంబళ వి. శివార్చనచేసి బ్రదికెడు ఒకజాతి.

ఉదా: తంబళవాఁడు, తంబళది.

సీ. నంబి కవిత్వంబు తంబళజోస్యంబు... వేణు. 72.

గీ. అనుచుఁ దంబళ వీరభద్రార్యమణికి, నంబి నరసింహుఁ డతులితానంద హృదయ, కములుఁ డై చెప్పి... చంద్ర. వి. 3. 161.

జః తంబళి.

తంబళి — తమ్మళి వి (తంబళ + ఇ^3) శివార్చకుఁడు; అర్చకుఁడు.

సీ. ఎచటి కేఁగెద వని యెవ్వరు నడుగక తంబళి బాపఁడు తారసిలక. ప్రబంధ. 760.

కం. అని నంబి నారసింహులం, డను వొప్పఁగ నిట్లు చెప్ప నా తంబళి వీరన యావలికథ లెన్నగ, వినయంబునఁ జెప్పు మనుచు వెస వేఁడుటయున్. చంద్ర. వి. 1. 94.

గీ. ... తమ్మళి యనఁ, దంబళి యనంగ నంబినాఁ దనరుచుండు, దేవలుని పేరు.... ఆం. భా. 2. 284.

తంబి — తంబు, తమ్ముఁడు. వి. (త. తంబి.) తమ్ముఁడు, అనుజుఁడు.

చం. అన వినునంతలోనఁ బ్రమదాంబుధిఁ దేలి కుమారుఁ డంబప, ద్వనజయుగంబుమీఁదఁ దన ఫాలము సోఁకఁగ వ్రాల నవ్వుచున్, నెనరున గ్రుచ్చి యెత్తి ధరణీధరసంభవ నీదు బావకున్, వినుతి యొనర్పు తంబి యన నీలగళున్ గని జాగి మ్రొక్కెనన్. చెన్న. 3. 158.

తంబికి సం. వి. ఈ. స్త్రీ ముక్కుమాట (వై. ని.).

తంబిగి (చి. ని. తంబుగ. శ. ర.) వి. మెడనిడుపుగా నుండెడు చెంబు; చెంబు.

కం. అంబుజముఖి బంగారపుఁ, దంబుగ పన్నీట నడుగుఁ దమ్ములు గడిగెం, బంబిన నిగ్గుల వెన్నెల, డంబు విడంబించు పావడం దడియొత్తెన్. విప్ర. 4. 93.

ద్వి. కుంకుమ నలుగిడి గొజ్జంగినీరు, పొంకంపుఁ బసిఁడితంబుగులచే ముంచి, సరగున మంగళస్నాన మాడించి. ద్వి. పరమ. 5. 248 పొ. (చి. ని. పా.).

సీ. తామ్రాదికలశాభిధానము ల్చెలువొందుఁ దంబుగ యనఁగను జెం బనంగ. ఆం. భా. 2. 245. పాంచా. 4. 13.

ద్వి. ... పయిఁడి, కొప్పెరలనుదంబుగుల యొళనీరు, కప్పురబాగముల్ గంధసారములు. రం. రా. సుం. (చి. ని.).

(కొన్నిపట్ల తంబిగ, తంబిక అని కలదు. నిర్ధారకము కనఁబడలేదు.).

తంబు వి. (త. తంబు.) తంబి, తమ్ముఁడు; వాత్సల్య సంబోధనమందు వాడఁబడును (శ. ర., చి. ని.).

తంబుర(రా) వి. (సం. తుమ్బురమ్. క. తంబూర. త. తంబురు—"తంతి + బుఱ్ఱ" అని వ్యుత్పత్తి చెప్పి శకటరేఫముతో శ. ర., చి. ని. గ్రహించినవి. నిర్ధారకము లేదు.) గాయకులు శ్రుతికై వాయించు తంత్రీవాద్యము.

సీ. ... తంబురా యనఁగను దంబుర దగు. ఆం. భా. 1. 127. (ప్రాఁత ప్రతిపా.)

కం. వెనుకం బురుహూతుదెసం, దన తంబురవలన గెలిచె నానాగతులన్, మనతుంబురు నీ వెన్నఁడు, విన వంబురుహాక్షి నేఁడు వినుమని పలుకన్. కువల. 4. 107.

సీ. అలతాళ్ళపాక చిన్నన్న రోమములైనఁ దంబురాదండెకుఁ దంతు లౌనె. వేణు. 73., ఉ. రా. 6. 136.

తకతక — తత్తకతక (బ్రౌ., శ. ర.).

తకతోం, తత్తళంగతోం వి. ఒకానొక మృదంగ శబ్దానుకరణము.

కం. చెలి తకతోం తకతోం త, త్తళంగతోం ధత్త తోంధ దధిగిణతో మం, చలవోకదీఱఁ బేరిణి, వెల యించుచుఁ జూచువారు విస్మయమందన్. దశా.

7. 1. 291.

తకపిక వి. సంచలించుట యందగు ధ్వని కనుకరణము (బ్రా. చూ. తకపికలాడు.).

జ: తకపికలాడు.

తకపికలాడు అ. క్రి. (తకపికలు+ఆడు) ఇట్టట్టు చలించు; సంచలించు, కలఁగు.

చం. మకరపు డాలువాని విషమంపు రణంబున లోలనేత్ర తా,రకలు మెఱుంగు లీన నవరత్నపుఁ జాపటబొట్టు మోమునన్, దకపికలాడ నాచెలువు ధన్యత నొందఁగఁ జిత్రభంగులన్, ముకుళిత తానము ల్పలుకు ముద్దులగుమ్మను జూచు చెన్నఁడో. శశాం. 4. 61.

ద్వి. ఒక పేద తపసిఁగా నూహించి నన్నుఁ, దకపికలాడింపఁ దలఁచితివేని. ద్వి. హరిశ్చ. పూ. 1411 పం.

తకిట వి. తాళమునం దగు ధ్వని కనుకరణము.

గీ. తకిట తక్కిట యం చని తాళరీతి, రంభ మొదలైనవారు తలంటఁగలరు. పార్వ. 5. 123.

తకిల సం. వి. అ. స్త్రీ. ఔషధము (కల్ప.).

తకిలుఁడు సం. విణ. (అ. ఆ. అ) ధూర్తుఁడు, మోసకాఁడు.

తక్క–త్రిక్క^{2} అవ్య. ద్రు. (√ తక్కు^{1}) వినార్థకము, 'తప్పన్' అను నర్థమిచ్చును.

గీ. ... త్రిక్కయనఁ దక్కయన వినార్థ,ముగను రాజిల్లు శ్రీ మాతృభూతలింగ ఆం. భా. 3. 69.

కం. ... సుయజమానత్వా, పాదకుఁ దైనను బ్రాహ్మణ, తాదశ దక్కనె ప్రశాంతిఁ దక్కఁ గుమారా. భార. శాం. 5. 188.

మ. ... ఉదధిఁ దక్కం బుట్టునే ముత్తెముల్. ఆము. 2. 11., భాగ. 10 పూ. 5.

తక్కటి^{1} విణ. (√ తక్కు^{1}) మిగిలినది; అన్యము, ఇతరము.

వ. ... చేయి దునిసినం దక్కటిచేతం గైదువుఁ గొని కవియువారును... భార. భీష్మ. 1. 267.

గీ. అడరుఁ దక్కటి యెడ కడ కడమ తక్కు, వేఱు పెఱ యన నితరాఖ్య... ఆం. భా. 3. 24.

కం. జక్కవకవపెక్కువ యగు, మక్కువతోఁ రేయుఁబగలు మనుజాధీశుం, డక్కాంతఁ దక్క నోర్వక, దక్కటికార్యంబు లెల్లఁ దక్కి చరించున్. విక్ర. 3. 39.

తక్కటి^{2} వి. త్రిముఖదీపిక, మూఁడువత్తులు వెలిఁగించుట కుపయోగించు దీపపు ప్రమిద (శ. ర.).

సీ. ... త్రిముఖదీపికపేరు తేజరిల్లు. గీ. తక్కటి యనంగ... ఆం. భా. 2. 165.

తక్కరి – టక్కరి. విణ. (తక్కు^{2}+అరి^{3}) వంచకము; కల్లది, అవాస్తవికము, మాయది.

ఉ. ఎక్కడివాఁడ వోయి యొకయింత యెఱుంగవు బుద్ధికౌశలం, బెక్కడ కేఁగె నాలుక పయిన్నువుగింజయు నాననట్టి బ,త్తక్కరి నారదుం డతఁడు దైవతమార్గమునందు నేఁగఁగా, నక్కట నన్నుఁ జేర్కొనితి వాతఁడు విన్న ననర్థ మొందదే. నిరం. 4. 18.

ఉ. ... కృపఁ జూడవయ్య నీ, తక్కరిమాయలం దిడక దాశరథీ.... దా. శ. 91.

కం. కిక్కురు మన కమృతంబుం, గ్రుక్కలు పెట్టుదురు సురలు కోణపముఖ్యుల్, తక్కరి సుధారసంబులు, గ్రుక్కలువెట్టుదురు వారిఁ గూడియె తారున్. హర. 9. 122.

తక్కరీఁడు విణ. (తక్కరి+ఈఁడు– స్వార్థమున.) తక్కరి, మోసకాఁడు.

సీ. తక్కరిఁ డనుపల్కు దక్క నందఱ కోర్కె లిచ్చువాఁ డను మేలి మెచ్చు వచ్చె. అచ్చ. భా. 1.17.

తక్కల వి. (త. టక్కర్) కళవళము (చూ. తక్కలపడు.).

జ : తక్కలపడు.

తక్కలపడు అ. క్రి. (తక్కల+పడు) కళవళపడు, కలఁతనొందు.

వ. ... పిదప నయ్యుద్ధఱం గదలించి యిప్పుడు రతి సల్పినవాఁ డెవ్వండు చెప్పుఁడా యనిన వాండ్రు నొండొరులమొగంబుఁ జూచి తారు గాకుంట తెలిసికొని తక్కలపడి యిది యేమి చోద్యం బని విచారింపంగ నేను బగలు వచ్చినమాలకరితోఁ గ్రీడించితి... ద్వా. 11. 55. (బ్రా. వ్రాఁత ప్రతులపాఠము.).

తక్కలి – తక్కిలి (చి. ని.).

సీ. నల్లెరు వావిలి మల్లె యాఁగాఁకర పాపట తక్కలి పైఁడితంగె, డుల్లి....చి. శి. (చి.ని.పా.).

తక్కించు¹ స. క్రి. (√ తక్కు¹) తప్పించు, తొలఁగించు; మరల్చు.

వ. ... అయ్యతులు మన మిచ్చిన రాజ్యంబునకు నుపద్రవంబు పుట్టుచున్నయది యొక్క యుపాయంబునఁ దక్కింప వలయునని వచ్చి యా రాజులలోఁ బరస్పర మనోవైరంబులు పుట్టించిన... ద్వా. 6. 90. (ప్రాఁత ప్రతిపా.).

గీ. చక్కఁగా నిక్కి దృక్కులు ముక్కు చిక్కఁ, జిక్కఁ దక్కించి తక్కినదిక్కు గనక, మిక్కిలి దశేంద్రియంబుల స్రుక్కఁజేసి, ఫలితముగ యోగ మభ్యసింపంగ వలయు. సీతారా. 1. 99.

తక్కించు² స. క్రి. (√ తక్కు²) మోసపుచ్చు.

కం. క్రించా మూఢుని నిను ద,క్కించుట యన నెంత సింధుకీలాలమునన్, వంచింపఁ బడదె మున్నొక, వంచక మభిజాతకమఠవల్లభుచేతన్, వేం. పంచ. 4. 518.

తక్కిట – తకిట. వి. తాళమునం దగుధ్వని కనుకరణము.

గీ. తకిట తక్కిట యం చని తాళరీతి, రంభ మొదలైనవారు తలంటఁగలరు. పార్వ. 5. 128.

తక్కిడి విణ. (√ తక్కు²—సం. తస్కరః. ప్రా. తక్కరో. త. తక్కన్.) వంచకుఁడు, మోసకాఁడు; కల్ల (చి. ని.).

గీ. తవిలి యిలువిద్య తక్కిడితనము నాది, కపటమే నిచ్చువారికిఁ గాని దొరక, దహహ ననుఁ గన్నఁ బ్రామినయట్టిగడుస, యుండుదువు గాని యింక నోరోరియనుచు. విప్ర. 4. 28.

కం. నక్కలు బొక్కలు వెదకును, నక్కఱతో నూరఁబంది యగడిత వెదకున్, కుక్కలు చెప్పులు వెదకును, దక్కిడి నాలంజకొడుకు తప్పే వెదకున్. అడిదము సూరకవిచాటువు.

కం. ననుఁ జిత్తంబున మఱవకుఁ.డని తక్కిడి వగలలోచనాంబువు లురులన్, వనితామణి కౌఁగిటఁ జే,ర్చిన గుండె ధిగుల్లు రనఁగ శ్రీగురుఁ డనియెన్. చెన్న. 2. 302.

వి. మోసము (శ. ర.).

తక్కిడికాఁడు విణ. (తక్కిడి+కాఁడు–స్వార్థమున.) వంచకుఁడు, మోసకాఁడు; దొంగ.

కం. ఉక్కేది నేలఱేఁడులఁ, డక్కునఁ గనుఁబ్రామి న న్నిటకుఁ దెచ్చినబల్, తక్కిడికాఁడవు నీకి, చిక్కనిమగతనముఁ దెల్ప సిబ్బితి కాదే. అచ్చ. రా. సుం. 47. (శ. ర. పా. 'తెక్కలికాఁడవు' ముద్రి.).

తక్కిలి – తక్కలి, తక్కె², తక్కెడ², తక్కేడ, తక్కెడు, తక్కేడు, తక్కెల, తక్కేల. వి. (సం. తర్కారి. త. తక్కాళి.) తక్కెడుచెట్టు, బుడ్డబుడుసర (వ్య. వి.) (చి ని. ఒకజాతి నెల్లిచెట్టు అని వైద్యనిఘంటువు.).

సీ. రేఁగుతక్కిలిములువేగి భూచక్రము మొక్కన కొక్కన మొల్లమ్రాను. హంస. 4. 11.

సీ. .... తర్కారి యొప్పును దక్కిలి యనఁ. గీ. దక్కెడవఁ దక్కెల యనంగఁ దక్కిడి యన, నెల్లి యన నగ్నిమంథము నెగడు....ఆం. భా. 2. 50.

తక్కు¹ – త్రిక్కు. స. క్రి. 1. విడుచు; మాను.

ఉ. ... రాత్రి చరరాజ్యవిభూతి విభీషణుండు పెం, పెక్క నయోధ్య మాభరతుఁ డేలఁగ నే నియమించి దేహముం, దక్కెడువాఁడ... భా. రా. యు. 490.

ఉ. పాండవేయు లు,ద్దామ బలాఢ్యులాహవము దక్కుదురే యది గాక వారు నీ,చే మునుపడ్డపాట్లు దమ చిత్తములన్ మరవంగ నేర్తురే. భార. ద్రో. 1. 304.

ఉ. ... ధర్మముం, దక్కుట కోర్వఁజాలుదునె ధర్మజుతమ్ములు క్రూరకర్ములే. భార. భీష్మ. 3. 307.

కం. ఎఱిఁగెడువారికినైనను, గఱపక తక్క రుచిత ప్రకారము శుభముం,గోఱలు హితులట్లగుట నం,దఱకును జెప్పంగవలయుఁ దగియెడుబుద్ధుల్. భార. విరా. 1. 116.

అ. క్రి 1. మిగులు, శేషించు (ఈ యర్థమున భూతార్థక క్రియాజన్య విశేషణమగు 'తక్కిన'

అను పదమునకు ‘అన్యము, ఇతరము’ అనునర్థము వచ్చును.).

గీ. ... మఱి పితరులఋణము దేహ, నాశమైనను దీఱదు నాకు నదియ,తక్కి యున్నది నే నెట్లు దానిఁ బాతు. భార. ఆది. 5. 71.

ఉ. ఇక్కడఁ బౌండ్రభూపతి విహీనవివేకతఁ జేవ యెక్కఁగా, నెక్కడ వాసుదేవుఁ డిలనే నొకరుం డన వాసుదేవుఁడన్, దక్కినవాఁడు నందకసుదర్శన శార్ఙ్గగదాది హేతులన్, స్రుక్కక పట్టినన్ దెసలఁ జుట్టిన నిర్మలకీర్తిపట్టునే. ఉ. హరి. 3. 4.

ఉ. తక్కినవార లాతనికి దవ్వులచోటుల వారు వాయుఁజుం, డొక్కఁడ యింక సింహబలు నుద్ధతి మాన్చిన మాన్చువాఁడు...భార. విరా. 3. 115.

గీ. ఒండొకఁ డనంగ మఱియు వేఱొకఁడు లాతి, వాఁడు వెఱవాఁడు తక్కినవాఁ డనంగ, నన్యునకు నాఖ్యలు...ఆం. శే. 71.

2. తొలఁగు, అపసరిల్లు.

చం. అనిమిషసిద్ధయక్షభుజగాదులు వేఁడిన బువ్వుఁ బోఁడి నె,వ్వనికిని నెట్లు గైకొనఁగ వచ్చు మదగ్ర విభూతి యల్పమే, యని తమకించి పేర్చెఁ బ్రభుఁ డంగనయుం బురుషోత్తమార్తయై యెనయుతలంపు జాడ కొకయింతయుఁ దక్కక యుండె వేడుకన్. హరి. ఉ. 3. 8.

ఉ. అంచితహారవల్లి వలయాభరణంబుల తక్కఁ ద్రోయుఁజి,ల్కుంచుఁ బసిండి...ఆము. 1. 61.

3. ఉడుగు; పోవు.

ఉ. .... నేల కెం,పెక్కుచు వచ్చె దీవియల యేడ్తెఱ సోయగ మందె సందడుల్, దక్కెఁ బురంబువీథుల ముదం బొలసెన్ విట చిత్తవృత్తులన్. భార. విరా. 2. 319.

ఉ. దండితనంబు నీయెడన తక్కెనె నా దెసమైత్రి పెన్పుము...భార. విరా. 4. 37.

కం. .... తమ మెల్లం,దుది వోయి లేక తక్కెను ....భార. అను. 1. 358.

కం. ఒక్కతె భయశోకంబుల, వెక్కుచు మెయిఁ గల విలాసవిభ్రమలక్ష్మల్, దక్కుటయును నొక యొఱపై, నెక్కొన ధరణీశు నెదుర నిలిచి వినీతిన్. మనుచ. 4. 69.

4. న్యూన మగు, తక్కువ యగు.

ద్వి. తక్కనిభక్తితోఁ దల్లిదండ్రులకు, మ్రొక్కి పోవుచు నిట్లు ముదముతో నుండె. రం. రా. ఉ. 8 పా. 4 పం.

వి. 1. శేషము, మిగులు (శ. ర.).

2. విడుపు, విసర్జనము.

సీ. ఉజ్జన మనఁగను నుజ్జగిం పనఁగను...విడుట మానుట యన వీడుకో లనఁగను నొదలుట దక్కన వదలుట యన, నఱుట యనంగను దొఱగు టనంగను విసర్జనాహ్వయములు...ఆం. భా. 2. 173. (ప్రాఁత ప్రతిపా.).

విశ. 1. ఇతరము, అన్యము.

ఆ. తనయు లార్వు రనకు మనియె నద్దేవి ద,క్కనుజు లెల్లవారి కథయ మొసఁగు, మనిన .... భార. శాం. 1. 9.

కం. ... అ, సతి కిట్లను భృగుఁడు భవ,త్పతిఁ గనుటయకాక వాంఛ దక్కను గలదే. భార. శాం. 6. 567.

గీ. ననుఁ గృతార్థుని జేయఁ బావనుని జేయఁ, దలఁచి యేతెంచితిరి గాని తక్కు గలదె. హర. 4. 58. (తక్కు—అన్యప్రయోజనము)

తక్కు(ను)ఁ గలుగు—ఇతరమగు.

చం. ... శౌరిపెండ్లికి ముహూర్తము మేలుగఁ బెట్టి చుట్టపుం, బదువును దక్కనుం గలుగుపార్థివ కోటిని బిల్వఁ బంచి యొ,ప్పిదము లొనర్చ... హరి. ఉ. 3. 158.

మ. ....సదస్యులును దక్కంగల్గు విప్రవ్రజం,బును సైరింపక ... పంమ. 2. 128., భార. శాం. 1. 346.

తక్కక—‘పూనిక వదలక’ మున్నగు నర్థముల నిచ్చును (తక్కు ధాతువు యొక్క వ్యతిరేక క్త్వార్థకము).

ఉ. అక్కజమైన భక్తి దనరార నతం డనయంబు గృష్ణునిం, దక్కక యాత్మఁ జూచి ప్రమదంబునఁ బొంగుచు...కళా. 2. 108.

సీ. అట్లు పలాయితుం డైచని యాజరాసంధుఁ డే మని చెప్పఁ జలము మిగులఁ, దక్కక మఱియు నుద్దండత నెప్పటియట్లు మథుర పయి వరుగు

దెంచె. హరి. ఉ. 2. 68.

కం. గోవధము చేయుతురకల, దైవంబవు నీవు మొదలఁ దక్కక పాంథ, స్త్రీవధము చేయరో యుదె, నీ వర్తనమేమి చెప్ప నీఁజవైరి. మనుచ. 3. 4. (ఇట 'వెనుదీయక' అని యర్థము.).

ద్వి. మ్రొక్కిన దట్టించి మునినాథుఁ డతనిఁ, దక్కక దలవట్టి తన్నెఁ దన్నుటయు. ద్వి. హరిశ్చ. పూ. 1188 పం. (ఇట 'వెనుదీయక' అని యర్థము.).

కం. చిక్కని చక్కని నున్నని. స్రుక్కనితో లూడ్వఁబడని ఛుల్లి సెగలచే, నొక్కఁబడని దండంబులు, తక్కక యుపనయనవేళఁ దాల్పఁగ వలయున్. విజ్ఞా. ఆచా. 22. (ఇట 'అవశ్యము' అని యర్థము.).

ఉ. అనిశము నీదుయౌవన శుభాకృతిఁ గౌఁగిటఁ జేర్పువేడుకన్, దనియమిఁ జేసి వేఁడితిని దక్కక నీకును గర్భమెన్నఁడున్, జనితము గాకయుండ నల శారదఁ బూజ యొనర్చువేళ వా,రనికృప నట్టు లిచ్చితి వరం బని యాయక పల్కె నత్తఱిన్. కళా. 4. 160. (ఇట 'సంకోచింపక' అని యర్థము.).

ఉ. నిక్కమ యట్ల లేమి గడు నివ్వెఱ నివ్వరమేల వేఁడితిం, దక్కక యేను శంకరు నతం డిది యేటికి నిచ్చె...విక్ర. 3. 10. (ఇట 'విచారములేక' అని భావము.).

జ : తక్క, తక్కటి^{1}, తక్కించు^{1}, తక్కుడు, తక్కువ, తక్కువపడు, తక్కువపఱచు, తక్కువపాటు, తక్కొండు, తక్కొరుఁడు.

తక్కు^{2} టక్కు. స. క్రి (త. ఇడక్కు.) 1. వంచించు, మోసపుచ్చు.

ఉ. అక్కట రాధ నీకుఁ దగవా మగవారల నత్తమామలన్, దక్కి...నడికి రే లరుదెంచిన గోపికావళిన్, బొక్కఁగఁ జేసి తద్రుచిర భోగము గుత్తగ నీవ కైకొనన్. ఆము. 5. 63.

కం. ననుపువిటుని దక్కుచు నా,తని చెలికానికిఁ బ్రియంబుఁ దగఁ జెప్పిన న,వ్వనితపయిన్ విఱుగదు మన,మనుమానము లేదు ధనము ననువుగఁ జేరన్. కాళ. 4. 31.

2. (టక్కు) చేయు.

ఉ. ... తనకుఁ దేటమిటారపు నిండుఁ బ్రాయపుం, గొమ్మలు లేరొ నా ముదుకగోకయుఁ గోమటి యొడ్డిపీఁకయున్, సమ్మత మయ్యెనే యని యసత్యపుఁదక్కులు తక్కి వెండియున్. శుక. 2. 217.

వి. (–తక్కు) 1. విలాసము; విలాసచేష్ట, కులుకు.

ద్వి. మ్రొక్కినఁ గనుఁగొని మోహించుసుతునిఁ, దక్కులమాట లాతని నాడ లేదు. ద్వి. శ. సా. 3. 104 పా. 15 పం.

ఉ. ... మాధవుఁ డూరక లంజతక్కులం, బూనెనె కాక యాయుధము పోటు నెఱుంగునె చూతమంతయున్. దశా. 2. 383.

2. వంచన, మాయ, జిత్తు.

ద్వి. మ్రొక్కులు చిక్కులు మొఱఁగులు నక్క, తక్కులు నీవట్టితానకంబులును ద్వి. హరిశ్చ. పూ. 1186 పం.

చం. ... అచ్చరమచ్చెకంటి కె,క్కడ నొకరుండె భర్త యనఁగా వినియుంటిమె తక్కు లేటికిన్. ఉ. రా. 4. 214.

ఉ. తక్కులయాలివాలములు దాయుదురే తరుణీజనంబులన్. విక్ర. 3 29.

3. అసత్యము. ఆం. భా. 1. 119.

జ : తక్కరి, తక్కరీఁడు, తక్కించు^{2}, తక్కిడి, తక్కిడికాఁడు తక్కులఁబెట్టు, తక్కులాఁడి, తక్కులాఁడు.

తక్కుడు వి. (√ తక్కు^{1}) 1. తక్కుట, విడుచుట.

ఉ ... వినయంబు దక్కుడ, స్థైర్యముఁ దేకయున్నె...నిర్వ. 4. 68. (శ. ర. పా. 'తక్కుట' ముద్రి. పా.) 2. శేషించుట, మిగులుట (బ్రౌ.).

తక్కులఁబెట్టు స. క్రి. (తక్కు^{2}లన్ + పెట్టు). మోసపుచ్చు.

ఉ. ఓరి దురాత్మ నీకు మొగమాట యొకింతయు లేదు నీవు నీ,వారును గూడి నాయెడ నవజ్ఞ యొనర్చితి రిట్టినీయెడన్, దారుణవృత్తి నున్న ననుఁ దక్కులఁబెట్టఁగఁ జూచెదేని నీ, పేరును బెంపుఁ దూలఁగ శపింతుఁ సుమీ యిఁక నొండు పల్కినన్. వి. పు. 1. 144.

తక్కులాఁడి – టక్కులాఁడి. విశ. (తక్కు^{2}లు+ఆఁడి.) 1. వంచకురాలు. 2. విలాసవతి (శ. ర.).

తక్కులాఁడు – టక్కులాఁడు విశ. (తక్కు^{2}లు+ఆఁడు.) 1. వంచకుఁడు. 2. విలాసవంతుఁడు (శ. ర.).

తక్కువ విశ. (√ తక్కు^{1}) న్యూనము, హీనము.

కం. .... అనఘా యిల్లెంతయుం బ్రియంబున సంభావన సేసితి మా కిదియే, ధనము వడయు దానికంటెఁ దక్కువె చెపుమా. భార. విరా. 3. 283.

శా. నీ వైశిష్ట్యము తిట్టులన్ మెఱయునే నీకంటె నేఁ దక్కువే...మనుచ. 6. 49.

వి. 1. న్యూనత, అల్పత్వము, లాఘవము.

చం. అనితల నీవు పాండుతనయావళి కెప్పుడు మేలుచేయు నా, తనయులకుం బరాక్రమము తక్కువయుం బ్రకటింప విందు ... భార. భీష్మ. 2. 258.

ఆ. ఇరువురందు నప్పు డెక్కువ తక్కువ, యింత లేక కూర్మి యెఱుకపడియె. విక్ర. 4. 183.

గీ. ధర్మతనయాదులైన నీ తమ్ములకును, ధార్తరాష్ట్రులకును నీవ తగువిభుండ, వేలు మీలోక మెల్ల నీ కేల రాధ, కొడు కితండను తక్కువ కొడుకుఁగుఱ్ఱ. భార. ఉద్యో. 4. 59.

కం. ఉక్కును నస్త్రబలము మీ, కెక్కడయది సాల రైతి రందఱు ననిన, యొక్కరుఁ గావఁగ మీరి, తక్కువ కోర్చితిరి మిమ్ముఁ దక్కన నేలా. భార. ద్రో. 2. 266.

తక్కువపడు అ. క్రి. (తక్కువ+పడు) న్యూనత నొందు, హీనమగు; లాఘవ మందు.

ద్వి. తక్కిన పూజావిధానంబు లెల్ల, తక్కువ పడకుండ [illegible] నాచరించి. పండితా. పురా. 124.

[illegible] చందురు నెంచు తక్కువపడఁ దిలకించు ముద్దుమోముల బెడంగు. హరి. ఉ. 7. 47. (తక్కువపడన్ – న్యూనమగునట్లు - లేకుండునట్లు అని భావము).

తక్కువపఱుచు స. క్రి. (√ తక్కువపడు.). కొఱఁతపఱుచు, న్యూనత నొందించు; చులుకఁ జేయు.

వ. ... జక్కవకవలఁ దక్కువపఱచుచుఁ గిక్కిఱిసిన మెఱుంగు నిబ్బరంపు గుబ్బచన్నులును... భీమ. 1. 117.

తక్కువపాటు వి. (√ తక్కువపడు) న్యూనత, కొఱఁత; లాఘవము.

చం. కల యనరాదు రామలకుఁ గాములకూటము లెన్ని చందముల్, గల వవి యన్నియున్ వెలసెఁ గన్నెఱికం బిటు వీటిఁబోయెఁ, బెద్దలకును బెద్ద యైతనరుతండ్రికిఁ దక్కువపాటుఁ దెచ్చినన్. హరి. ఉ. 7. 91.

ఉ. ... అట్టులైననీ, తక్కువపాటులేక ప్రమదంబున దేవపదంబు నొందుదున్. భార. అర. 6. 17.

తక్కె^{1} వి. రెండువీసెలయెత్తు. ఎత్తు (శ.ర., బ్రౌ.).

తక్కె^{2} – తక్కిలి.

తక్కెడ^{1} వి. (సం. త్ర్యంటకమ్=ఒకవిధమైన ఉట్టి. క. తక్కడి. త. తక్కడై.) పేఁపకుడుకలు గల త్రాసు.

ఆ. అక్కపోత మున్న తక్కెడకుడుక వ్రేఁగైన ....శేషధ. 2. ఆ. (చూ. శ. ర. కుడుక).

తక్కెడ^{2} – తక్కిలి (శ. ర.).

సీ. .... తర్కారి యొప్పును దక్కిలి యన. గీ. తక్కెడన...ఆం. భా. 2. 50.

తక్కెడు – తక్కిలి (చి. ని.).

తక్కెఱ – విశ. అల్పము (శ. ర.).

తక్కెల – తక్కిలి (శ. ర.).

తక్కేడ – తక్కెడ.^{2} (శ. ర.).

తక్కేడు – తక్కిలి (చి. ని.).

తక్కేల - తక్కిలి (శ. ర.).

తక్కొండు – విశ. (తక్కు^{1}+ఒండు) అన్యము, ఇతరము.

మ. ఘనమేఘం బది వాజిగా దతఁడు నిక్కం బింద్రుఁడు...ధరన్ దక్కొంట నీసొంపు లే, దని భావింతురు... కావ్యా. 5.78.

తక్కొరుఁడు – విశ. (తక్కు^{1}+ఒరుఁడు) అన్యుఁడు, ఇతరుఁడు.

కం. ఈమహనీయ మహిమకును, ధామము విష్ణుం

డు గాక తక్కొరుఁడగునే. భార. ఉద్యో. 3. 296.

చం. తనహృదయాధినాయకునిఁ దక్కఁగఁ దక్కొరు సన్నుతింపఁగా, వినుట సతీవ్రతంబునకు విగ్రహము...నైష. 3. 144., భార. విరా. 2. 335.

తక్కొను-అ. క్రి. (తల+కొను) తలకొను. (పూనుకొను, కడఁగు).

చం. అవవుడు మ్రొక్కి యింద్రుఁడు మహాత్మ మతంగజ హేతువాదవ, ర్తను వనుఁ బంపు నీపనుపు దక్కొని చేసెద నన్న...భార. అను. 4. 75.

ఉ. ... మీ, రక్కట చన్నె యిట్లు వసుధాధిపులార పదప్రచారతం, దక్కొని యున్న మమ్మిచటఁ దార్కొన లేక తొలంగి తూలఁగన్. హరి. ఉ. 1. 111.

కం. పెక్కండ్రు గూడి సమయం, బొక్కటి గల్పించి నడుపుచుండుదు రేనిన్, నిక్కముగా నాసమయము, దక్కొని చెల్లించుట యను ధర్మము పతికిన్. విజ్ఞా. ప్రా. 38.

తక్కోల (క)ము సం. వి. అ. న. తక్కోలపుఁ జెట్టు.

తక్రకూర్చిక సం. వి. ఆ. స్త్రీ. వేఁడిపాలలో మజ్జిగ కలిపినందువలనఁ గలుగువిఱుగుడు.

తక్రపిండము సం. వి. అ. పుం. పాలలో పెరుఁగు గాని మజ్జిగ గాని పోసి చేమిరిపెట్టి పిదప అందలి నీ రంతయు పోవునట్లు మంచివస్త్రముతో వడఁబోయఁగా ముగిలినముద్ద, నీరు తీసివేసిన గట్టి పెరుఁగు.

శ్లో. దధ్నా తక్రేణ వా జుష్టం దుగ్ధం బద్ధం సువాససా, ద్రవభాగేన హీనం యత్తక్ర పిండస్స ఉచ్యతే (వాచ.).

తక్రము సం. వి. అ. న. పాతికపాలు నీళ్లు చేర్చిన మజ్జిగ. ఘోలము, మథతము, తక్రము, ఉదశ్విత్తు, చచ్చిక అని దధివికారములు ఐదువిధములు).

శ్లో. ఘోలంతు మథితం తక్రముదశ్విచ్చచ్చికా పిచ,ససరం నిర్జలం ఘోలం మథితం త్వసరోదకమ్, తక్రం పాదజలం ప్రోక్త ముదశ్విత్త్వర్ధవారికమ్, చచ్చికా సారహీనా స్యాత్ స్వచ్ఛా ప్రచురవారికా, ఘోలం తు శర్కరాయుక్తం గుణైర్జ్ఞేయం రసాలవత్. భావప్రకాశిక).

తక్రసారము సం. వి. అ. పుం. వెన్న (విల్యమ్సు.).

తక్రాటము సం. వి. అ. పుం. - తక్రము చేయుటకొఱకు తరికుండలో తిరుగునది-మంథానము, కవ్వము.

తక్షకుఁడు సం. విశే. (అ. టీకా. అ.) చెక్కువాఁడు. వి. అ. పుం. 1 వడ్లవాఁడు. 2 (నాటక) సూత్రధారుఁడు. 3. కశ్యపునికి కద్రువయందు పుట్టిన ఒకసర్పరాజు. 4 విశ్వకర్మ.

తక్షణము సం. వి. అ. న. (కఱ్ఱ మొ.) చెక్కుట.

తక్షణి సం. వి. ఈ. స్త్రీ. వాశి, బాడిత, కఱ్ఱచెక్కెడు సాధనము.

తక్షశిల సం. వి. ఆ. స్త్రీ. భరతునిపుత్రుఁ డగు తక్షరాజు రాజధాని.

తక్షుఁడు సం. వి. అ. పుం. రాముని తమ్ముఁడైన భరతుని కొడుకు. న్. పుం. 1. (వృత్తిచేతఁగాని జాతి చేతఁగాని) తక్షకుఁడు; వడ్లవాఁడు. 2. విశ్వకర్మ.

తక్సీరు వి. (హిం. తక్సీర్) అపరాధము, నేరము.

గీ. మాయెడల నిట్టి తక్సీరు మాపు చేసి, కాలు దయచేసినను రావుగారి నిపుడు, తావకీనావలోకనోత్సవము నెఱపఁ, బిలువ నంపింతు నవపుడు నలుక వొడిమి. రంగా. 2. 153.

తగటి (టీ) వి. (త. తగటి) సరిగ, తగటు, జరీ.

సీ. ధళధళద్యుతి నిండి తగటి మెఱుంగుదుప్పటి కాసెచుంగులు బాగు మీఱ. శశాం. 5. 4.

గీ. తగటి చెఱఁగుల చెంగావి సొగసుఁ జూప. దశా. 1. 71.

మ. సిరిమై గోవజవాజిపూఁతకలిమిన్ జెంతన్ గుబాళింప గు,జ్జరినిద్దాతగటీకురాళములలో సంపంగిపూఁ జాన్పునన్. చంద్రా. 4. 70., పాంచా. 1. 70.

2. కలధౌతవస్త్రము, జరిబట్ట.

సీ. జరిబాజు నేరాజు బురుసా తగటి యనఁ

గలధౌతవస్త్రముల్ వెలఁగు చుండు. ఆం. భా. 2. 155.

మ. తల నిద్దాతగటీలు పేఁణులపై దట్లున్ రుమీ చూరకత్తులు జోళ్లుం బద నించినట్టి కర హేతుల్ తళుక్క గుల్కంగ రక్తలుఠన్నేత్ర కరాళవక్త్ర ములనగ్రశ్రోణిఁ గంఖాణికా, వలికం దోలి సలాము జేసె యవనవ్రాతంబు భూభర్తకున్. రా. వి. 2. 52.

(ఇట 'జరిబట్టతోఁ జుట్టుకొనినపాగా,' అని భావము).

తగటు — తగడు^{1}. వి. 1 తగటి, జలతారు,

సీ. బాగైనతగటంచుపాగలోఁ జెక్కినకమ్మ పువ్వులబంతియై మెఱుగులుక. చెన్న. 1. 136.

గీ. తగటుచీరలు రతనంపుఁ దళుకుఁ దొడవు,లంద లంబులు చందువాల్ గుందనంపు, జెల్లిగములును దూఁగుటుయ్యాలలు మంద, సలును నయ్యల్లు వారి కొసంగి మఱియు. అచ్చ. రా. బాల. 194.

2. (త. తగడు.) బంగారు మున్నగువాని ఱేకు.

సీ. తగ టనఁ దగ డనఁ దవరు లోహదళమ్ము... ఆం. భా. 2. 275.

గీ. తావికపురంపు బాగాలు తగటుఁబండు, టాకులును మేలివలిముత్తియంపుఁ గ్రొత్త, సున్నమును గూర్చి యొకప్రోడయన్న మిన్న, యన్నరాధీశునకు విడెం బందియిచ్చె. రసిక. 1. 78.

3. మలాము, బంగారు మున్నగువానిపూఁత.

సీ. తగటు చేసిన క్రొత్తజిగిగన్న బాగాలబరణిఁదెమ్మని యొక్క పడఁతి నంపె. సీమం. 3.181.

తగడు^{1} — తగటు వి. (క. త. తగడు) 1. బంగారు మున్నగువాని ఱేకు.

సీ. అడరి పచ్చనిపాంసు వమరుదిశాభిత్తితలములఁ గనకంపుఁదగడు పగిది. భార. భీష్మ. 1. 242.

సీ. తగ టనఁ దగ డనఁ దనగు లోహదళమ్ము... ఆం. భా. 2. 275.

చం. ... మొగళ్లపిం, డునఁ జెలఁగెం బసిండి తగడుం దెగడుం బుపురేకు మొత్తముల్. ఆము. 4. 95., పాండు. 3. 202.

2. పొర (చూ. తగడెత్తు.).

జ తగడెత్తు.

తగడు^{2} - తగరు వి. మగగొఱ్ఱె, పొట్టేలు.

వ. ... భీమనకొడుక్క వల్లెనవసమున నొక దీపమునకుం బెట్టినగొఱియలు డెబ్బైపను ఎనిక బోయునిమారె వసమువ నొక దీపమునకుం బెట్టిన గొఱియలు డెబ్బైపను రెండుగద్వులయందుం బెట్టినతగడ్లు రెండు...1079. అమరావతీశాసనము.

తగడెత్తు అ. క్రి. (తగడు^{1}+ఎత్తు) పొరలెత్తు, పొరలుగా లేచు.

సీ. పగిలి బీఁటలువాఱి తగడెత్తెఁ గుబుసంబు తోరంపువెల్లుల్లి తునకలట్లు...గీ. కాలకంఠుండు త్రిపురసంక్షయ మొనర్ప, నెక్కువెట్టిన యపుడు భోగీశ్వరునకు. భీమ. 4. 180.

తగణము సం. వి. అ. పుం. మూఁ డచ్చులు కలదై మొదట రెండుగురువులును గడపట నొక లఘువును గల గణవిశేషము. ఉదా: శ్రీకాంత.

తగరపాది సం. వి. ఇ. స్త్రీ. నంద్యావర్తమను గంధద్రవ్యభేదము.

తగరపాదికము సం. వి. అ. న. — తగరపాది.

తగరము - తవరము. వి. (సం. తమరమ్. క. తగరవు. త. తహరం.) మెత్తని లోహవిశేషము, వంగము.

చం. తగరము వాఁడి చేసి వెడతాపసి నాకడ బీరగాఁడుగాఁ, బొగడెదు...కు. సం. 7. 864.

తగరము సం. వి. అ. పుం. 1. నందివర్ధనము (వృ.వి.). 2. మదనవృక్షము. 3. పొట్టేలు (శ.ర.). న. తగరమూలమున పుట్టునొక గంధద్రవ్యము.

తగరికుఁడు సం. విశే. (అ. రికా. అ.) తగరమను గంధద్రవ్యము నమ్మువాఁడు.

తగరు వి. (సం. తగరః. త. తహరమ్.) మగగొఱ్ఱె, పొట్టేలు (బ. తగరులు, తగర్లు, తగళులు, తగళ్లు.).

కం. ఎనిమిది యడుగుల కొలఁదిని, వెనువెనుకకుఁ బోయి నిగిడి వేగంబునఁ గిట్టిన తగళుల కైవడిఁ దాఁ, కునగంబులభంగిఁ దోఁచుఁ గురుకులముఖ్యా. భార. శల్య. 1. 178.

కం. గాండీవధన్వునాహవ, పాండిత్యముఁ దలఁప

నతని ఖండనమున మార్కొందు నని యొకఁడు గడఁగుట, కొండం గని తగరు దాఁకఁ గోరుట గాదే. భార. ఉద్యో. 1. 237.

కం. మును పాసి వెనుకవెనుకకుఁ, జని తాఁకు తగళ్ళనడుమఁ జచ్చిన నక్కన్, గనుఁగొని వగచుచు భిక్షుకుఁ, డెనయఁగ నాషాఢభూతి నెలమిన్ బిలువన్. నా. పంచ. 1. 172.

జ : తగరురౌతు, తగరులవిడుపులు.

తగరురౌ(రవు)తు వి. (తగరు + రౌతు) మేష వాహనుఁడు, అగ్ని (శ. ర.).

తగరులవిడుపులు వి. బ. (√ తగరు) బాలక్రీడా విశేషము.

మహాస్రగ్ధర. సరిబేసుల్ తూర్ణతుంకాల్ తగరుల విడుపుల్ ... ఆడె న్జనవరసుతుఁ డాశైశవ క్రీడ యందున్. ఇందు. 2. 18.

తగవరి వి. (తగవు + అరి^{3} — త. తహావరి) తీర్పరి, న్యాయాధిపతి.

సీ. ... తగవరి తీర్పరి యన ధర్మజ్ఞుఁ డలరు. ఆం. భా. 2. 183.

కం. తగవరి యగుతా నొంచినఁ, దగుదండము రాజు వాని దండింపఁ దగున్, మొగమోడి విడిచె నేనియు, నగుబాటగుఁ బాప మొందు నరనాథునకున్. విజ్ఞా. ప్రా. 122.

ద్వి. పోఁ పొచ్చె మనక యీప్రొద్దు మీ తండ్రి, తగవర్లఁ గూర్చి చిత్రాంగి మీసందు, తగవు జెప్పు మటన్న ధర్మజ్ఞులపుడు. ద్వి. శ. సా. 2. 55 పే. 2 పం.

విశే. న్యాయశీలుఁడు.

కం. నళినదళలోచనుఁడు దముఁ, దెలిపిన సద్ధర్మ పద్ధతినిఁ దగవరులై, యిలఁ బరిపాలించుచు.... భాగ. 10 ఉ. 762.

కం. తగవరులు జగతి మగువలఁ, దెగటార్పరు గాన నీదు దృప్తారాతుల్, మగఁటిమి డిగవలసి సుమీ, తగ భీరువు లగుట యోబధరణిపునరసా. నరస. 5. 78.

తగవు వి. (√ తగు. త. తహావు). 1. తగుట, యుక్తత (శ ర.).

కం. .... ఎయ్యెడనైనను బుద్ధిసొనిపి, తడవి కని కొనంగవలయుఁ దగవుఁ దగమియున్. భార. శాం. 2. 187.

సీ. ... నియో, జనులను బేదల సాధుల నిత్యంబుఁ దాన పరీక్షించి తగ వెఱింగి, యన్నంబు దయఁ బెట్టి... భార. సభా. 2. 116.

2. న్యాయము, పాడి.

సీ. తగ వనఁ బాడి నాఁ దగు న్యాయనామంబు... ఆం. భా. 2. 191.

ఉ. సూతసుతుండు వీఁడనక సూనుల తమ్ములకంటె నాకు సంప్రీతి యొనర్చి తేజమును బెంపును నాఁటికినాఁటి కగ్గలంబై తనరార నన్నుఁ దన యంతటి మానిసిఁ జేసియుండ నే, నేతగ పూఁది యాకురుకులేశ్వరుఁ బాయుదు... భార. ఉద్యో. 4. 89.

గీ. పాఁడిపంటయు వైభవప్రాభవములు, తగవు ధర్మంబు గలిగి యుత్తమవణిజులు. హర. 1. 13., భార. ఉద్యో. 1. 251.

3. జగడము, కలహము (బ్రౌ.).

కం. కోపము పాపమునకుఁబొత్తీ పెనుఁదగవునకుఁ దగఁగ నేతిట్లాటల్, ప్రాపించునో పడంతుల, కోపురుషశ్రేష్ఠ యవియు నొక్క బ్రతుకులే. కళా. 3. 229., భీమ. 5. 95.

(వ్యావ.) అన్నకును దమ్మునకును దగవులు బెట్టినారు.

4. తీర్పు, నిర్ణయము (చూ. తగవరి.).

ద్వి వసుధేశ యీ వట్టి వాగ్వాద మేల, మసలక మీలోని మలఁకలు వాయఁ, దగవు గావింతుఁ బెద్దలు మెచ్చి పొగడ. ద్వి. హరిశ్చ. ఉ. 773 పం.

కం. తెగ దిప్పుడు మూన్నెల్లకుఁ, దగ వడుగఁగ రండు దీర్చెదను బొండు వృథా, జగడింపకుఁ డన వారలు, నగరికె నిక్షేప మొప్పనము చేసి చనన్. జై. భా. 8. 209.

5. ఉపకారము, మేలు.

చం. తగిన నరేంద్రసూనుఁడని తన్నుఁ బ్రియంబునఁ బిల్చి తెచ్చి మచ్చిగ సుత నిచ్చి మత్ప్రతిముఁ జేసిన సింహళరాజసూనుఁడా, తగవు మదిం దలంపక ముదంబున మత్తురగంబు నెక్కి మ్రుచ్చగతి

వధూటిఁ గొంచుఁ బ్రజఁ జొక్కిడి పోయినవాఁడు చూచితే. విక్ర. 6. 76.

6. వివాహాది శుభ సమయములందు నిచ్చెడు కానుక, బహుమానము.

గీ. తగవు లిచ్చిరి పుట్టింటితల్లి ప్రజలు, వీళ్ళ సంగిరి చుట్టాలు వేనవేలు, కట్న మిచ్చె నృపాలుఁడు కన్న దనియఁ, బర మహీపాలు రిచ్చిరి పావడములు. శివరా. 2. 62.

కం. జాలుకొను పెంపుతోఁ దగ, నీలాగునఁ దగవు నడపి యింపు దలిర్పన్, లోలో నలరుచుఁ దన యుల్లాలిం గని శుక్రుఁ డనియె నర్మిలితోడన్. యయా. 4. 124.

7. విధము, రీతి.

సీ. చిగురులు రెంటి కే తగవునఁ బోడమెనో యందంపుఁ దొట్రుపా టిందువదన. కళు. 4. 30.

విశే. యుక్తము, తగినది; న్యాయ్యము.

ఆ. నాకుఁ జూడ మత్స్యనంపతి సద్ధర్మ, వర్తి సుజనహితుఁ డవార్యబాహుబలుఁడు గాన నతని పాల నందఱుఁ దగ, వైనపనుల నిలుచు టభిమతంబు. భార. విరా. 1. 64.

గీ. నాకుఁ గర్తవ్యమగు పని నీకుఁ జేయఁ, దగవు గావున నెల్ల విధములఁ బూని, పాండవార్థంబు ధృతరాష్ట్రుపాలి కరిగి, నేర్పు వాటించి కార్యంబు దీర్పవలయు. భార. ఉద్యో. 1. 55.

ఆ. చేటుకాల మైనఁ జెట్టమాటలు నెఱి, గాని తెరువు వట్టుకజ్జములును, దగవు లట్ల తోఁచు దగియెడునవి యవి, నీతు లని మనంబు నిశ్చయించు. భార. ఉద్యో. 2. 64.

కం. ఏ నెంత పాపకర్ముఁడ, నో నా ముందఱన యింతయును నొనరింపం, గా నాకుఁ జూడ వలసె, న్మానిని యింకేది తగవు నడుపుము దానిన్. మార్క. 3. 17.

తగవుగోరి విశే. (తగవు + కోరి) సంధి చేయువాఁడు.

వ. ... తగవుగోరియుం బోలెఁ గూడఁబెట్టుచు.... కవిక. 4. 113. (శ. ర.).

తగవులాఁడు విశే. (తగవులు + ఆఁడు) తగవుల వాఁడు, న్యాయస్థుఁడు, న్యాయశీలుఁడు.

సీ. తన కూఁతు సవతిమందాకినీనదికి నాధార మై నిలిచిన తగవులాఁడు. వరాహ. 10. 48.

తగిడి వి. వృక్షవిశేషము.

సీ. జిల్లేడు వెంపలి జిడ్డువెంపలి పైడితంగేడు తంగేడు తగిడి యుస్తై. హంస. 4. 10.

తగిరిస (ర్స) వి. తంటెము, ప్రపున్నాడము (వృ. వి.).

మ. గురుగుం జెంచలిఁ దుమ్మిలేఁదగిరిసాకుం దింత్రిణీపల్లవో, త్కరముం గూడఁబోరంటి నూని యలతోఁ గట్టావికుట్టారు గోగిరము ల్మెక్కి... ఆము. 4. 134.

చం. గురు గెఱబొద్ది చెంచలియుఁ గుచ్చలి చిట్టి తగిర్స తుమ్మి... హంస. 4. 132.

సీ. ... నెగడు దద్రుఘ్నంబు తగిరిస యనఁగను... ఆం. భా. 2. 69. (ప్రాఁత ప్రతిపా.).

తగిలించే - తవిలించే, తగులుచే. స. క్రి. (√ తగలు.) 1. సక్తముచేయు.

కం. మనసు గరఁగించి పులకలు, తనువునఁ బొదలించి రతులఁ దగిలించి తగన్. విక్ర. 8. 38.

గీ. దీనిఁ దగిలించుకొనవలెఁ దియ్యవిలుతు, దురము పనిలోకి నేఁడు ముద్దుగ నటంచు, దలఁచు నంతటిలో జాణతనము లాఁడి, లోపఱచి వానిఁ దోడ్తెచ్చె లోలనయన. హంస. 4. 48.

2. చిక్కించు, లగ్నము చేయు, బంధించు.

సీ. చట్టువం బొకచేతఁ బట్టి ఖడ్గము సంకఁ దగిలించి సురియతోఁ బిగియ దిండు, గట్టిన నునుఁ జేలక ప్పెంతయును చెన్ను సేయంగ... భార. విరా. 1. 211.

3. సంబంధము కలిగించుకొను.

కం. తగిలించుకొన్న పిమ్మట, నిగిలించుటె కాని కార్య మేమున్నది యీ, మగువఁ జననిమ్ము పోవుద, ము... శుక. 2. 291.

4. (రతియందు) కూర్చు; కూర్చు, చేర్చు.

సీ. ఇందిరావిభు గొల్లయిల్లాండ్రఁ దగిలించి రజనీశు గురుపతిరతి కొనర్చి. విక్ర. 5. 11.

ఉ. ఇచ్చు సదుత్తరంబులకు నెల్ల జనంబులు సంతసిల్లరా, లచ్చి నహీన సద్గుణకలాపములం దగిలించె దక్షుఁడై. నిర్వ. 8. 13.

సీ. కలిగొట్టువే రావుకాల్మడిచే నూటి విడెములోఁ

దగిలింప వెలఁది చిక్కె. హంస. 5. 130.

5. వలపించు, మోహింపఁజేయు.

గీ. దీనిఁ దగిలించి తగులక తాన ధైర్యవంతుఁడై యున్న సొబగుఁ డెవ్వండో జగతి. కు. సం. 7. 846.

కం. మగలం బలువురఁ దన్నుం, దగిలింపఁగ నొఱపు గఱపి తా నొక్కనిపైఁ, దగులము సేసిన నొకమెయి, మగిడింపుచుఁ గూఁతుఁబడపు మరపఁ గవలయున్. దశకు. 5. 16.

6. (నిప్పు) అంటించు, ముట్టించు.

గీ. చని యధిశ్రయణిని వహ్ని సంగ్రహించి, యుంటినడికొప్పు తగిలించి యెఱుఁగనట్లు, ముంగిటిఁ బోయి... శుక. 3. 264.

తగు – తపు, తా. (త. క. మ. తగు) అ. క్రి. 1. యుక్తమగు, అర్హమగు.

మ. ... వీరు లప్పాండు పుత్రులు నీ పుత్రులు కారె వారిఁ దగునే దూరస్థులం జేయగన్. భార. ఆది 8. 45.

సీ. దర్శించి యతని కేఁ దగుదునో తగనో యంచించుకించుక సంశయింతు రాత్మ. నైష. 1. 63.

2. న్యాయ్యమగు, ధర్మ్యమగు.

కం. తగు నిది తగదని యెదలో, వగవక సాధులకుఁ బేదవారల కెగ్గుల్, మొగిఁ జేయు దుర్వినీతుల, కగు ననిమిత్తాగమంబు లయిన భయంబుల్. భార. ఆది. 1. 85.

కం. దండధర యిట్టిదారుణ, దండమునకు నేమి దుష్కృతముఁ జేసితి నుగ్రుండ వయి తగని దండము, దండింపఁగ బ్రాహ్మణుండఁ దగునే నన్నున్. భార. ఆది. 4. 268.

చం. తగునె యదుప్రవీర యిటు ధార్త్యము నీ వొనరించి యీమరు, న్నగము హరించి వంచనఁ జనన్...పారి. 4. 56.

3. శక్తుఁడగు, సమర్థమగు.

కం. ఇచ్చట నొక కయ్యంబునఁ, జచ్చె మదీయాగ్రజన్మసారథి తగువాఁ, డెచ్చోట లేమి నాతం, డచ్చుపఱుపఁ దయ్యె నీ క్రియకు నొండొకనిన్. భార. విరా. 4. 28.

కం. మంకులు మాయోపాయలు, బొంకులపుట్టలతి పాపపుంజగజంతల్, జంకెనలు సేయు యువతులు, శంకరుఁడుం దగఁడు వారిచర్యలు దెలియన్. హంస. 1. 37.

మ. అనినన్ భూవరుఁ డొండుచో టగునె మీనావాస మింకన్ తగున్ ... సముద్రంబే... దశా. 1. 150.

4. అనుగుణమగు, అనుకూలమగు.

ఉ. కోరినకోర్కికిం దగఁగఁ గుంతి సుతత్రితయంబుఁ గాంచె...భార. ఆది. 5. 129.

గీ. వీరు లని పాండుసుతులకు వెఱతు నేను, వెఱచుటకుఁ దగఁగ నిపుడు విభుఁడ నీవు పాండవజ్యేష్ఠునకుఁ బ్రీతిఁ బరమయావ, రాజ్యమిచ్చితి కురువృద్ధరాజులొద్ద. భార. ఆది. 6. 120.

5. సమానమగు, ప్రతియగు.

గీ. క్రౌంచవ్యూహమునకుఁ దగంగ నొక్క, బంధురవ్యూహ మొనరింపఁ బంపు మనిన. భార. భీష్మ. 1. 129.

కం. జగడముతోఁ బెండ్లియుఁ దనఁ, దగుచోటులఁ జేయవలయుఁ దా నందఱతోఁ, బగగొని వర్తించినఁ గీడగుఁ గాని శుభంబు పొంద దనిరి మహాత్ముల్. వి. పు. 4. 242.

6. వలయు (విధ్యర్థకము).

మ. అలమాకందము కుండ్ల దింపఁ దగు నియ్యంట్లొక్కచో వేయఁగా, వలె సంపఁగిఁ ద్రవ్వటం బిడవలె న్వాసంతికల్ నేఁడుగూఁడులు గట్టందగు. విప్ర. 2. 69.

మహాస్రగ్ధర. చరదృష్టి న్వైరిపక్షేక్షణము సచివముఖ్య స్వపక్షేక్షణంబుం, ధరణీనాథుం డొనర్పం దగుఁ దగుఁ దునుమం దస్కరాళిన్ నిజోర్విన్. ఆము. 4. 238.

7. స్వల్పమగు, కొంచెమగు.

ఉ. గోపవధూ సనాథపదకోకనదద్వయ భక్తియుక్తయో, తాపసవర్య యీ చలికతంబున నిద్దుర రాదు విష్ణుగా, ధాపదలీలలం గడపెదం దగు ప్రొద్దని విన్నవించి యా, లాపము చేసి కోకిలకలధ్వని యెంతయు వింత సేయఁగన్. విప్ర. 3. 81. (తగుప్రొద్దు=కొంతకాలము.)

8. ఉండు.

కం. నామములు దీర్చి తులసీ, దామంబులు వైచి బేలతనమునఁ దగునీ, సాములెకారా మగువల, భాములఁ బడువారు వేషభాషలు గుఱుతే. విప్ర. 2. 73.

9. ఒప్పు, శోభిల్లు (ఈ యర్థమున నిది తఱచు పాదపూరణార్థ ముపయోగింపఁబడును.).

సీ. వెలసెఁ దనరెఁ దగెఁ జెలఁగెఁ జెలంగెను... ఒనరె నెసఁగె నారెఁ జనె నలరె నవుగ నొప్పె నన్మాటగాఁ జెప్పఁబడును ఆం. భా. 3. 83.

శా. భామారత్నము రూపసంపదఁ దగన్ భావించు...పృథ్వీనాయకుం డెంతయున్. నైష. 2. 105.

సీ. పాథోధిజలయుక్తిఁ బ్రాఁచి వట్టినదిశాకరులు నాఁ దగు మరకతపుఁగరులు, ఆము. 1. 53.

చం. దిన పరిణామ లక్ష్మికిఁ బ్రతీచితగం గయి సేయు వేడుకన్. పారి. 2. 43., నీలా. 1. 20

జ : తగవరి, తగవు, తగవుగోరి, తగవులాఁడు, తగుకత్తి.

తగుకత్తి వి. (√ తగు) సాధన కుపయుక్త మగు ఆయుధవిశేషము (శర).

తగులఁగట్టు స. క్రి. (తగులన్ + కట్టు) తగిలించు, కూర్చు.

మ. ... యిద్దఱన్, దగులంగట్టిన బ్రహ్మ నేర్పరి గదా దర్పాహతారాతియై, మగఁ డౌఁగావుతఁ జక్రి యీ రమణికిన్ మా పుణ్యమూలంబునన్. భాగ. 10 పూ. 1758.

తగులఁబడు – తవులఁబడు. అ. క్రి. (తగులన్ + పడు–స్వార్థమున.) 1. చిక్కు, లగ్నమగు.

మ. జగతీనాయక యింతయేమిటికి నీ సౌందర్య జాలంబునన్, దగులం బడ్డది దేవకాంత యయినన్ ధైర్యంబు పొందేదలో, మగుడన్ వచ్చుటకేమి సందియము... కేయూర. 4. 44.

2. కాలు, దగ్ధమగు.

ఉదా: ఆ యిల్లు తగులఁబడ్డది.

తగులఁబెట్టు స. క్రి. (√ తగులఁబడు) 1. తగులఁ జేయు. 2. కాల్చు, దహించు; పాడుచేయు (వ్యవ.) వాఁడు నాలుగిండ్లు తగులఁబెట్టినాఁడు, వాఁడు పని తగులఁబెట్టినాఁడు.

తగులమి – తవులమి. వి. (√ తగులు.) అంటమి, అసక్తత, నిస్సంగత.

కం. అనహంకారము నప్రార్థనమును విషయములఁ బెద్దతగులమియును మే, లనఘా... భార. శాం. 5. 453.

తగులము – తవులము. వి. (√ తగులు.) 1. ప్రేమము, వలపు, మోహము.

ఉ. ఆలము సేసి నా తగుల మాఱడిఁ బుచ్చఁగనేల బేల న,న్నేలి యనంతభోగముల నిచ్చ మెయిన్ విహరింపు... భార. విరా. 2. 253.

కం. పరికింపరు తమజాడలు, తరుణుల తగులములు నమ్మఁదగ వంద్రు మదిన్, శరదంబుద చల చిత్తులు, పురుషులె పో వారి నమ్మఁబోలునె చెలియా. పారి. 1. 87.

కం. తగులమునఁ దగిలి నీ వీ, పగిది న్నిగి తఱిఁగి... నీలా. 2. 90.

2. అనుబంధము, సంబంధము, జంజాటము.

చం. ... ఆత్మఁ దా, ధనపశుపుత్రమిత్రవనితాతతి పెందగులంబు మాని న,న్ననఘుని విశ్వతోముఖు ననన్యగతిన్ భజియించె నేని... భాగ. 3. 885.

గీ. కరికరంబులు త్వగ్దోషకల్మషంబు, నపనయింపంగ నతియూరులై పొడమియుఁ, బుష్కరంబుల తగులంబుఁ బూనె చరణ, దంభమునఁ బూంవు వాసనఁ దలఁగు లెట్లు. పాండు 3. 183. (పుష్కరము–కరికరాగ్రము).

3. అడ్డు, నిరోధము.

చం. ఎడపక మున్ను మింటిపయి నేతగులంబును లేక మూకతన్, వెడలెడుచోఁ గఠోరఘనబృందము లడ్డము వడ్డవాని మే,యిడియ జవోష్మఁ బాఱెడు రవీందుల దట్టపుబండి కండ్ల చ,ప్పుడుగతి మ్రోసె రేవగలు భూరి భయంకర గర్జలత్తఱిన్. ఆము. 4. 65.

తగులాట(ము) వి. (తగులు + ఆట.) తొడుసు, సంబంధము.

చం. ... పతి వీవు భార్య నే, నెలమి నొనర్చె మన్మథుఁడె యిద్దఱకున్ దగులాట మియ్యెడన్. ఉ. రా. 7. 470.

ఆ. తనకు లేనివాఁడు దైవము దూఱును, దనకుఁ గలిగె నేని దైవ మేల, తనతు దైవమునకుఁ దగులాటయే శాంతి, విశ్వదాభిరామ వినుర వేమ. వేమన. 3. 84.

తగులాటకత్తె విణ. (తగులాట+కత్తె) తగులాటము గలది, సంగిని.

గీ. చనును దగులాటకత్తె నా సంగినీ సమాహ్వయము...ఆం. భా. 2. 110.

తగులు తవులు, తాలు. (క. తగిలు, తగులు.) అ. క్రి.

1. సక్తమగు, ఆసక్తినొందు.

చం. నగియును బొంకునందు వచనంబు నధర్మువు నందుఁ జిత్తముం, దగులదు....భార. ఆది. 7. 250.

సీ. ... గీత వాద్యవినోదకేళిఁదగులు కాశీ. 4. 81.

సీ. సంగీత సాహిత్య సరసవిద్యా వినోదంబులఁ దగిలినఁ దగులుఁ గాని. ప్రబోధ. 1. 18.

2. లగ్నమగు, బద్ధమగు, చిక్కు.

కం. అని పలికినఁ బాంచాలియుఁ, దనయురులం గీచకుండు దగులుట భావం,బున నిశ్చయించి యిట్లను. ననురాగాయత్తచిత్త యైనదివోలెన్. భార. విరా. 2. 264.

కం. ... శోకము, గూరన్ దగ్గదిక నెలుఁగు గుత్తుకఁ దగులన్. భార. భీష్మ. 2. 364.

ఉ. ధీవరులార గాలముతుదిం బదిలంబుగ నెఱ్ఱ గ్రుచ్చి మీ, రివగ వైచినం దగులనేటికి నా కిది.... దశా. 1. 280.

గీ. రాజు తేజస్వియై గ్రహరాజుమీఁద, నల్గి దాడిగ వెంటాడ నిలువ కతఁడు, బెగడువడి పాఱుచోఁ జెఱఁ దలిగినట్టి, ఛాయ యిది యన నీల లాంఛనము మెఱసె. మనుచ. 3. 26.

3. చేపడు, దొరకు.

ద్వి. పాలించి తనమంత్రి పతిమోముఁ జూచి, దిగివచ్చి నీ వొకదిక్కునసుఁడీ, తగిలిన పులుఁగుల దయతోడఁ బట్టు. ద్వి. నల. 1. 348.

కం. ఆ రీతిఁ దగులకుండిన, సారెకు గోవి ప్రహింస సల్పుఁడు తద్ర,జూరతిఁ జేరినశారిని, వారించెద నంచుఁ బంప వారు యథేచ్ఛన్. దశా. 4. 5.

4. కలుగు, సంభవించు.

గీ. బాల్యమందును వజ్ఞానభంగినైన, యదియ దీని సహించి శాపానుభవము, దగులకుండఁగఁ జేయవే జగదధీశ. హరి. పూ. 1. 181.

కం. ఆరాజు తనకుమారులు, ధారుణిఁ బాలించు నేర్పు దగిలెడు చదువున్, నేక యునికి మనో వ్యథఁ, గూరి నిజాత్మం దలంచెఁ గొలు వున్న యెడన్. నా. పంచ. 1. [illegible]0.

(వ్యవ.) అక్కడ నా కొకపని తగిలి రాలేక పోయితిని.

5. ప్రియపడు, ఇష్టపడు (ఈ యర్థమున నిది ప్రాయికముగా క్త్వార్థకరూపముతో నుండి పాదపూరణార్థ ముపయోగింపఁబడుచున్నది).

చం. ... ఘోరనిష్ఠతోఁ, దగిలి తపంబు సేసియును దక్షిణ లిమ్ముగ నిచ్చి...భార. ఆది. 2. 149.

గీ. వీనిరజ్జులు దులువలు విండ్రు తగిలి. భార. ఉద్యో. 2. 161.

మ. ... కన్నియ యత్తఱిం దగిలి సర్వోర్వీశులుం జూడ నా, తనిఁ బ్రీతిన్ వరియించె...హరి. ఉ. 3. 217.

వెంటఁదగులు — వెంబడించి పోవు; పోవు.

వ. ... మృగంబు వెంటం దగిలి మహాధనుర్ధరుండై....భార. ఆది. 2. 165.

వెనుకఁదగులు — వెంటఁదగులు.

కం. నెమ్మిగలవారి నొల్లరు, త మ్మొల్లని వారి వెనుకఁ దగులుదురు...భార. ఉద్యో. 2. 34.

తోనతగులు - వెంటఁదగులు.

గీ. తూఱి యెచ్చోటు సొచ్చినఁ దోనతగులు, వైన్యుఁ గనుఁగొని తనుఁగాచువారు లేమి. హరి. పూ. 1. 121.

(వ్యవహారమునం దిది మఱియుఁ గొన్ని విశేషార్థములందు వాడఁబడుచున్నది.).

వానికి జ్వరము తగిలినది — అంటినది, తాఁకినది.

వానికి రోగములు తగిలినవి.

గోదావరికి క్రొత్తనీరు తగిలినది — వచ్చినది.

పెండ్లికి నూఱు రూపాయలు చాలినవి కావు మఱి యిరువది రూపాయలు తగిలినవి — అనుకొన్నదాని కంటె అధికముగా వ్యయమయినవి.

నీ వావ్యాపారములో తగులవద్దు – కలుగఁ జేసికో వద్దు (బ్రౌ.).
అతనికి మంచిబేరము తగిలినది – తటస్థించినది, కలిగినది.
వరిచేనికిపొట్ట తగిలినది – పుట్టినది.
ఈ వ్యవహారమున కొంత తగిలినది - నష్టము వచ్చినది.
కాలువలో నీళ్లు లేక పడవలు తగులుచున్నవి – మెఱక పట్టుచున్నవి.
వానికి నాల్గు చీవాట్లు తగిలినవి – కలిగినవి, ప్రాప్తించినవి.
ఈ దారిని వెళ్లినయెడల రెండుచెఱువులు తగులును - కనఁబడును.
ఈ భూమియందు నాల్గుగజములలోఁతున నీరు తగులును.
ఇది నా మనస్సునకు తగులలేదు – స్ఫురింపలేదు.
కంటికి దెబ్బ తగిలినది.
తగులునది తప్పునది యెఱుఁగడు – దుడుకువాఁడు.
నాకు దారిలో వాఁడు అడ్డము తగిలినాఁడు – అడ్డముగా వచ్చినాఁడు.
ఆయిల్లు కట్టుటకు ఖర్చు ఏమి తగిలెను – ఎంత పట్టెను.
సా. కొంగు తగిలినఁ గొంతయాస తీరును.
పగయుండి తిట్టిన భక్తి యున్నవారికిఁదగులును
నీ తిట్లు నాకుఁ దగులవు.
గుమ్మము తగిలి తల బొప్పి కట్టినది.
వీనిని అన్నమాట వానికిఁ దగిలి నొచ్చుకొన్నాఁడు.
స. క్రి. 1. పొందు.
ఆ. ఒక్కసతికిఁ బతులు పెక్కండ్రు రగుటిది, సతులకొక్క గాన నతివ కృష్ణ, సుందరాంగి వారియందేల యపరక్త,యగు మనోముదంబుఁ దగులుఁ గాక. భార. ఆది. 8. 25.
చం. కరిపురనాథ యం చెలుఁగు గద్గదికం దగులంగ నేడ్చుచున్. భార. శల్య. 1 6.
2. చేరు, ఆశ్రయించు.
కం. నీ విచ్చో మెటియతవై,కావరమున వలసినట్లు గయ్యాళింపం, గా వెఱచి పెద్ద మొఱగా,నే వీరిని వారిఁ దగిలి యేల వచింతున్. కళా. 3. 222. (క్రొత్తప్రతిపా.).
3. వెంబడించు, వెనుకొను.
సీ. కాన యుధిష్ఠిరుఁ గాయంబు నొంపక తెచ్చి జూదం బాడు తెఱఁ గొనర్చి. గీ. మగుడ నడవికి నడిచినఁ దగిలి యతని,తోడఁ దమ్ములుఁ బోన్...భార. ద్రో. 1. 111.
సీ. పరువంపువిరిగొందు లరసి చాలై త్రోవఁబెట్టి యోరము లీగుపిండుఁ దగిలి. ఆము. 5. 117.
3. కలియు, కూడు.
వ. ... ఇత్తెఱంగున సాహసాంక మహీనాథుండు చిత్తానందంబుగ విదర్భరాజనందనం దగిలి కందర్ప లీలావిలాసంబులం జతురుదధివలయ వలయిత మహామహీ పరిపాలన ఖేలనంబులం బ్రవర్తిల్లుచు...విక్ర. 4. 228.
5. డీకొల్పు, పురికొల్పు.
చం. జగడపుఁగూటిసత్తరువు సారెకుఁ గోరుచు వీరి వారినిన్, దగిలెడు తందనాలజడదారి పొరింబొరిఁ గుంచె వీచుచున్, మిగులఁగ వీణె మీటుచును నేఁడు పడంతులయొద్దనుం గడున్, నెగడెడువిందు గల్గె ననినెమ్మది మెచ్చుచు వచ్చెఁ జెచ్చెరన్. కళా. 2. 387.
అ. క్రి. స. క్రి. 1. తాఁకు, అంటు.
సీ. నాకుఁదజ్జన్మంబునన్ శాప మొక్కటి తగుల రెండవ మేను దాల్ప వలసె. కళా. 5. 10.
సీ. ... కోన బిట్టేర్చెఁ గొట్టానఁ దగిలె. మనుచ. 1. 37.
గీ. వట్టిమ్రాఁకుల నొకదవజ్వాల దగిలి, వివిధ ముఖముల నీఱు గావించునట్లు. వరాహ. 4. 56.
కం. చెడుగఱ్ఱల గ్రుచ్చిననం,జడు మంటలఁ దగిలి నెయ్యి జొటజొట వడియున్. మనుచ. 4. 19.
2. మోహాపడు. వలచు, మోహించు.
అ. తగులు నెవ్వఁ డొక్కతరుణికి నొకనికి, మెలఁత వలచు నదియ మే లనంగ,వచ్చు... మనుచ. 6. 74.
చం. ... భిక్షుకుం, దగిలి తపంబు సేసె దబా... కు. సం. 7. 852.

కం. అనుటయుఁ జతురిక నీ వెఱుఁ, గనివాఁడవ
వోలె నడుగఁగాఁ దగ దం దె,వ్వనిఁ గాని యేల
తగులుదు, ధనముకొఱ కొనర్తుఁగాక దట్టపుఁ
బ్రియముల్. కేయూర. 2. 56.

కం. ఈనెలఁత లీమహీశు న,హీనగతిన్ దగిలిరేని
నితఁ డొకలేమన్, దా నెలమిఁ గూడు నెడ
నే,మానిని ప్రాణేశుమీఁది మమత మెలంగున్.
మనుచ. 6. 72.

వి. 1. అభిలాష, ఆసక్తి, తమి.

ఆ. ఎంత యోటుపడిన నంతియ జూదంబు,
నందుఁ దగులు జలము నతిశయిల్లు, నేమి
సేయుదాన ... భార. అర. 2. 62.

చం. మదమును రాగమున్ భయము మానము
లోనగుకిల్బిషంబులన్, హృదయముఁ జొన్పి
భూజనుల నేలుట మే లని పల్కెదార్తికా,స్పద
మని రార్యు లామిషముపైఁ దగు లిమ్మహి యెల్ల
నేలినం, దుది నరకం బొకండ నృపతుల్
సుఖులే యుపశాంతి యొప్పదే. భార. శాం.
1. 128.

సీ. అధిక పానాశక్తి యాదవులును వేఁటతగు
లునఁ బాండుఁడు దశరథుండు. గీ. ఆపదలఁ
దొల్లిఁ బొందిరి... కేయూర. 4. 203.

2. వలపు, మోహము.

గీ. సౌంభపురవల్లభుండైన సాళ్వుమీఁదఁ, దలఁపు
గలదు నా కతఁడును దగులు గలిగి,యుండు నాదెస
నీవు ధర్మోత్తరుండ, వతనిపాలికిఁ దగ నన్ను ననుప
వయ్య. భార. ఉద్యో. 4. 275.

ఆ. చరణములును నడుముఁ జన్నులుఁ గన్నులు,
జవ్వనంబు చెన్ను నివ్వటిల్లు, చునికిఁ దెలుప
సృంజయునిపుత్రి మెలఁగువి, ధంబు నార
దునకుఁ దగు లొనర్చె. భార. శాం. 1. 248.

సీ. తల్లిదండ్రులమాట చెల్ల నిచ్చెద నన్నఁ దగు
లుజ్జగింప నాతరము గాదు. విక్ర. 1. 129

3. సంబంధము, అనుబంధము, తొడుసు.

గీ. తగులు వాసి షడ్వింశకత్వమునఁ గలయఁ,
దనకు మును లేని కేవలత్వమును...ఒందు...
భార. శాం. 6. 62.

చం. మగువరో వీఁడె లక్ష్మణుఁడు మన్మథ
మన్మథుఁ డీశుభాంగుఁ డే,తగులును లేక యీయడవి
దండొనరింపఁగ వచ్చినాఁడు నీ,జిగిబిగిఁ జూచె
నేని తమిఁ జిత్తము హత్తక పోదు...చం. రా.
5. 34.

ఉ. వచ్చిన కార్య మేమి జనవల్లభుఁ డంపఁగ
నన్నుఁ బిల్వఁగా, వచ్చితిరో తగుల్ నలుగు
వారలకై మనవుల్ ఘటింపఁగా, వచ్చితిరో...
సారంగ. 2. 266., వాల్మీ. 2. 130.

4. సంఘటనము, కలయిక, కూర్పు.

గీ. మొగులు చిఱుదాయ యీతోఁట మొగలు
దాఁట,దిగులుపడి చింత గుండియల్ వగులు కాంతఁ
బొగులు నారాజుతోఁ గూర్చి నెగులు దీర్చి, తగులు
సేయమిఁ బయఁడు వెన్ దగులు మరుఁడు.
రా. వి. 4. 29.

గీ. కొమ్మరో కుందనపుఁ గీలుబొమ్మకరణి, నొఱపు
గలదాన వీవు వానరమువంటి, మగనితోఁ గూడి
రతికేళిఁ బొగులఁ దగునె, తగదుగా ధాత
యీరీతిఁ దగులు సేయ. శుక. 1. 43.

కం. నీవంటి రూపవతికిని, నీవంటి ప్రియుండు
గలుగ నిర్మింప కహో, యీవిధిని దగులు చేసిన,
యావిధి నిటు దూఱ నింక నగుఫల మేమీ.
హంస. 1. 92.

5. చిక్కు, బంధము.

వ. ... తదీయవిటపంబున సకుండలం బగునయ్యాజి
నంబుఁ దగిల్చి...

సీ. గాలి నవ్విటప మాలోల మగుడుఁ దగు లెడలి
యయ్యజినంబు పుడమిఁ బడిన. భార. అశ్వ.
3. 104, 105.

6. స్త్రీపురుషుల సంగమము, రతి.

ఆ. మదనబాణభిన్న హృదయయై యాతని,తలఁపుఁ
దెలిసి తగులు దలఁపు చేసి. వి. పు. 6. 18.

కం. ఆనీలవేణి యాదవ,భూనాయకుఁ డారగింపఁ
బోయెడువేళన్,దా నయి పళ్లెర మిడియెడు,
దానఁ గదా యనక తపసితగులున నుండెన్.
కాశ. 1. 44.

7. తుష్టి, సంతోషము.

గీ. తనదు చూడ్కికి నెంతయుఁ దగులొనర్చి,
మున్ను చూచినయట్లగుమూర్తి యొప్ప,

నరుఁడు కేవల సవినయపరత వెలుఁగఁ, బొలుచు నారాయణునిఁ గాంచె భూపవర్య. భార. స్వ. 54.

8. నిరోధము, అడ్డు.

సీ. మామ యెఱింగిన మనువెల్లఁ జెడిపోవుఁ దలవరి యెఱిఁగినఁ దగులుసేయు. భాగ. 10. పూ. 678.

కం. చననిమ్ము రథం బని ననుఁ, బనుచుటయును గొంకుదేఱి పఱపితిఁ దేరెం,దును దాఁకుఁ దగులు లేకయ, యనుపమహారు లద్భుతంబులై లీలఁ జనన్. హరి. ఉ. 5. 84.

9. దండుగ, నష్టము

(వ్యవ.) ఆవ్యవహారములో తగులు మిగులు లేకుండ బైటఁ బడుటయే కష్టమైనది,

10. శ్రద్ధ? ఆలోచన?

చ. ... నేఁ,దగు లిడి నిశ్చయించి యుచితస్థితిఁ జేయుదు ... దశకు. 7. 88.

11. బంధము, అడ్డు.

ఆ. మకరితోడఁ బోరు మాతంగవిభుని నొ,క్కరుని డించి పోవఁ గాళ్ళు రాక, కోరి చూచుచుండెఁ గుంజరీయూథంబు, మగలు దగులు గారె మగువలకును. భాగ. 8. 69.

విశే. 1. సక్తుఁడు, సక్తము: ప్రియుఁడు, ప్రియురాలు.

చం. ... రంభ దా, సరగునఁ బల్కె మౌనికుల చంద్రమ ... దివిన్ విటవర్యులపొందుఁ గోరకే,నరయుచు నీకుబేరతనయాగ్రణికిన్ దగులైతిఁ గ్రొత్తగన్. ఉ. హరిశ్చ. 4. 143.

కం. నను నీతఁడు వేడుకపడి, కొనివచ్చెను వీని తోడిగోష్ఠికిఁ దగులై, యునికి తగ దితని కోకమే, లొనరించి యథేచ్ఛఁ జనుట యుక్తము నాకున్. భోజరా. 2. 112.

తరల. పగలు మీఱఁగ బాంధకోటుల బాధవెట్టుచు నుండునీ, తొగతగుల్ వెడవింటి బోయకుఁ దోడువచ్చినవాఁడ పో. విజ. వి. 3. 64. (తొగతగులు — కువలయప్రియుఁడు).

2. ఆశ్రితుఁడు; సంబంధి.

చం. ... ఇంతమా, త్రకు నిటు జాములం బఱతురా గుడికిం దగులైననంబులన్. విప్ర. 5. 27.

జ. తగిలించు, తగులఁబడు, తగులఁబెట్టు, తగులమి, తగులము, తగులాట, తగులాటకత్తె, తగులుకొను, తగులుకొలుపు, తగులుకోలు, తగులుగొండి, తగులుచు. తగులుడు, తగులుదల, తగులుపడు, తగులుపఱుచు, తగులుపాటు, తగులుబడి.

తగులుకొ(ల్గొ)ను — తవులుకొను. అ. క్రి. (√తగులు) లగ్నమగు, బద్ధమగు.

చం. ... ప్రాణనా,థునిఁ గనకాంబరాంచలముతోఁ గుసుమాయుధ వాగురానిబం,ధనమునుబోని క్రొవ్విరులదండఁ దగుల్కొనఁ జుట్టె ... పారి. 5. 79.

స. క్రి. అ. క్రి. 1 అంటుకొను, కాల్చు.

శా. సేవింపఁగఁ జెలంది నేమముఁ బరీక్షింపన్ లలాటాక్షుఁ డా, త్మావాసంబున నున్నదీపశిఖ కీలాభీలతీవ్రప్రభా, వ్యావిద్ధాంబరమై తగుల్కొని తదీయాగారముల్ ధూనుమై, పోవం జేసిన లేచి కీటకము హృద్భూత వ్యథా క్రోధమై. కాశ. 2. 98.

2. అంటు, సోఁకు.

గీ. ఉగ్రతర సప్తజిహ్వాల నూర్ధ్వలోక, దాహమొనరింతు ననురీతిఁ తత్తపోవ, లము భువర్లోకమును మించి యమునగరిఁ, దగులుకొన్న సుపర్వులు తల్లడిల్లి. దశా. 4. 74.

న. క్రి. వలచు, మోహించు.

కం. మగఁ డేల రాఁడొ యొండొక, మగువం దగులుకొని నన్ను మఱచె నొకో మనం,బగలెడు నని దిగులొందుచుఁ, దెగువన్ బ్రాణంబు విడిచె దీనాననయై. శుక. 1. 328.

తగులుకొలుపు (ల్పు) — తవులుకొలుపు. స. క్రి. (√తగులుకొను) తగులుకొనఁజేయు (చూ. తవులుకొలుపు.).

తగులుకోలు వి. (√తగులుకొను) తగులుకొనుట (శ.ర.).

తగులుకొండి విశే. (తగులు)-విటీవిటులను-తగులుకొనువాఁడు, తగులుకొనునది (శ.ర.).

తగులుచే(ల్చు) – తగిలించే, తవిలించే, తపులుచే. స. క్రి. (తగులు) 1. చిక్కుకొనఁ జేయు, లగ్నము చేయు, కూర్చు.

కం. విను మాఁటదివోలెం దన, తనువున కడ్డంబు గాఁగఁ దగిలిచి కొన్నాఁ, డనఘ యిటులైన నెట్లగు, నని యెఱుఁగడు దీనివిధము లన్నియుఁ దెలియన్. భార. ద్రో. 3. 201. (ధరించు అని **తాత్పర్యము.**).

కం. ఫలభారము దుర్భర మని, వెలఁది యచట నొక్క వృక్షవిటపంబున నిమ్ముల గరిడియఁ దగిలిచి.... భాగ. ఆర. 7. 266.

చం. ... మనోభవుండు తియతియ్యని సింగిణివింటి కొప్పునన్, దగిలిచె దక్షవాటివనితా చికురంబులఁ బోలుశింజినిన్. భీమ, 5. 95.

సీ. అఱుతఁ దగిల్చిన యాణిముత్తెపుఁ బేర్లు హారి నీలహారంబులై తనర్చె. విక్ర. 1. 139.

2. (నిప్పు) అంటించు, ముట్టించు.

ఉ. ఆసలత్రంపి వెట్టి హృదయం బనుకాఁగున యోగవాసనా, భ్యాసపునీరు గాఁచుటకు నాగమపావకముం దగిల్చి...ఉ. హరి. 4. 86. (శ. ర. పా.).

తగులుడు వి. (√తగులు) తగులుట.

కం. పానము జూదము వేఁటయు, మానినియును భూపతులకు మధురవినోద, స్థానము లగు నైనను దగ, వైనవిధము దక్కఁ దగులు డాపద దెచ్చున్. భార. శాం. 3. 272. (తగులము అని ముద్రి. పా.).

తగులుదల వి. (√తగులు) **తగులుడు** (శ. ర.).

తగులుప (వ,ల్ప)డు అ. క్రి (తగులు+పడు.).

1. సక్త మగు, ఆసక్తి నొందు.

సీ. సుందరీ ముఖములఁ జూడఁ గోరుచుఁ జూడ్కి తావకాకృతులపైఁ దగులుపడదు. భాగ. 7. 363.

కం. సౌందర్యవిలాసాదుల, యందునె తగులుపడి యుత్తర మ యనిమగవా. డం దలచుగఁ గల దయిన న, నిందితచరితములె సుమ్ము నీపతి కింపుల్ కళా. 7. 94.

2. లగ్నమగు, చిక్కుకొను, బద్ధమగు.

గీ. మేఘసంఘాతములలోన మిహిరమండలంబు సనుభఁగిఁ బృథుల శైలముల నడుమఁ, దగులుపడ కేఁగువిష్ణురథంబు సూచి, మ్రొక్కి వినుతించె ననిమిషమునిగణములు. హరి. ఉ. 5. 80.

సీ. మత్తశిఖండినీమాలికలోపలఁ జాఁపకన్నియ దగుల్పడినయట్లు. రామా. 6. 150.

సీ. ఈహా నామోహిని బాహుపాశంబులఁ దడయక యెన్నండు దగులువడుదు. వరాహ. 11. 16.

3. దొరకు, లభించు; వశమగు.

సీ. తామర చెలిపట్టితావుఁ గొల్లాడఁగాఁ దగులుపడ్డట్టియేనుఁగులగములు. యయా. 4. 77. (తామర చెలిపట్టి – యముఁడు).

ఆ. చిక్కుపడియె దొరకెఁ జేపడె నగపడెఁ, దవిలెఁ బట్టువడియెఁ దగులువడియె, నబ్బె నన గృహీత మయ్యె ననం దగు. ఆం. భా. 3. 115.

కం. అనఘా నేఁ డెవ్విధమున, మొన దీర్పఁగ వలయు నందు మురవైరికిఁ గుండినపతి దగులుపడకయుండ నుపాయము దలఁచి చెప్పుఁడా వెరవడరన్. చిత్రభా. 8. 5.

కం. ననగొట్టు బాపనయ్యా, పినవెట్టికిఁ దగులువడి తపింపఁగ నేలా, బసవెద్దు కదలకుండెడు, వసతికి రమ్మచటి కేను వచ్చెదఁ బొమ్మి. శుక. 2. 479.

4. నిరుద్ధ మగు, ఆఁగు.

చం. మునుకొని పోవ కెంతయును ముట్టక నిల్వక భావమున్ రసంబును వెలయం దగుల్పడక పొందుగ వాక్యవిభాగ మొప్పఁగా, నెనిమిది తానకంబులను నేర్పడి వర్ణము లుల్లసిల్ల నే, ర్పన యఁగ వాచకుండు కడు నింపగురీతిఁ బఠింపఁగాఁ దగున్. హరి. ఉ. 10. 282.

ఉ. కొందఱు మంతనంబులను గొందఱు జంకెన వాఁడిచూపులం, గొందఱఁ జేతిసన్నలఁ దగుల్పడఁ జేయుచు...పారి. 1. 108.

5. తాఁకు.

కం. తగులువశి యపుడు వడిసెడి, గగనమణి రథంబు దొరగలుపడి నిలిచెన్. కాశీ. 1. 133.

6. అంటు, నాటు.

వ. ... విరసజన హృదయంబులం దగులువడని బ్రహ్మవిద్యయుం బోలె...పాండు. 3.157.

తగులుపఱుచు స. క్రి. (√తగులుపడు) తగులుపడఁ జేయు.

(సక్తము చేయు, విడువకుండఁ జేయు.)

గీ. మనసు గరఁగించి భ్రమయించి మస్తరించి, మిగులఁ జొక్కించి యెంతయుఁ దగులు పఱిచి, పాసి యెడఁబాసి తమబంటు చేసికొనరె, వామలోచన లెంతటివారి నైన. ప్రబోధ. 1. 75.

(నియమించు, ఏర్పఱుచు.)

సీ. బలియుండ నీవు నీపాఁజులఁ దరలక నగరు గావు మటంచుఁ దగులుపఱిచి. అచ్చ. రా. యు. 438.

(కూర్చు. లగ్నముచేయు.)

సీ. సర్వభూతదయా ప్రసన్నభావంబుతోఁ దరలని నియమంబుఁ దగులుపఱిచి. ఉ.రా. 2. 163.

తగులుపాటు వి. (√తగులుపడు) 1. తగులుబడి, వ్యయము (బ్రౌ.). 2. తగులువడుట (శ.ర.).

తగులుబడి వి. (√తగులు) వ్యయము, వెచ్చము (శ.ర., బ్రౌ.).

తగ్గింపు వి. (√తగ్గు) తగ్గించుట (బ్రౌ.).

తగ్గు అ. క్రి. (క. తగ్గు). 1. తక్కువయగు.

కం. పెరుఁగుట విఱుగుటకొఱకే, ధర తగ్గుట హెచ్చుకొఱకె తథ్యము సుమతీ. సు. శ. 103.

గీ. ఓనరితెఁ దగ్గె తఱిగె నా నొప్పుఁ దక్క, వాయె వనుమాట...ఆం.భా. 3. 96.

2. క్రుంగు, క్రుంగఁబడు.

వ. ... నలకూబరుని కోడియు సమందరయంబునం గ్రిందికి దగ్గి నెత్తురు బొత్తిల్లఁ గుత్తుక కఱచి... కువల. 4. 207.

3. వెనుదీయు.

వ. ... కందియుఁ గుందియు మ్రొగ్గియుఁ దగ్గియు నలసియు సొలసియుఁ బికాపికలై ...భండనంబు విడిచి కృతాంతుసన్నిధికిం బోయిరి... శివరా. 4. 83.

4. ఒఱగు, వ్రాలు (తెగిపడు అని శ.ర.).

కం. ... తగ్గెడు కారణము లేక తడఁబడి పడగల్. భార. విరా. 4. 87.

శ్లో. హయాశ్చాశ్రూణి ముంచంతి ధ్వజాః కంపత్య కంపితాః. సం. భార. విరా. 41. 6.

ఉ. మ్రొగ్గెడు వాహనంబులును మోములు వాడఁగ వాహనంబులన్, డిగ్గి తలంగు సైనికులు నేలకుఁ గష్టపుఁజొప్పు సొప్పడం. దగ్గు నిడంబులుం గులముఁ దన్నుఁ దలంచి యెదిర్చి యుంటిమై, మ్రగ్గెడివారు నై కురుధరావరు సైన్యము రూపు మాయఁగన్. భార. కర్ణ. 2. 355. (కరాల ప్రతిపా. త్రగ్గు అని ముద్రి. భా. ల. వ్యా. పా.).

5. కృశించు, క్షీణించు.

ఉ. కగ్గిన చెక్కులుం జెమట గాఱెడు మోములు వాడి వత్తలై, తగ్గిన మేనులున్...విన్నని మోములు గానిపింపఁగన్. విప్ర. 2. 53.

6. నశించు, పోవు.

వ. .... సితచ్ఛత్త్ర చామరాందోళికాది విభవంబులు నీరుబుగ్గలుం బోలెఁ దగ్గు ననియు....విప్ర. 1. 85.

వి. 1. తక్కువ, న్యూనత (ఉదా: హెచ్చు తగ్గులు). 2. (నీతి.) త్రివర్గమునందు (-క్షయస్థాన వృద్ధులందు) ఒకటి యగు క్షయము.

సీ. తగుఁ ద్రివర్గాభిధ తగ్గు నిల్కడ పెరుఁగుడు నను నివి మూఁడు...ఆం.భా. 2. 170.

3. ఒదుఁగుట, అవయవ సంకోచము.

ఉ. ప్రాయపుజగ్గు క్రొమ్మెఱుఁగు బంగరు సొమ్ముల మేనినిగ్గు కట్టాయిత మైనసిగ్గు వినయంపు టొయారపు తగ్గు...సుదంతా. 1. 83.

విశే. తక్కువది, న్యూనము.

గీ. తక్కువ కొఱంత పొచ్చెము తగ్గు కుందు, కొదువ లొచ్చు కొదుక యనఁ బొదలు న్యూనము...ఆం.భా. 3. 24.

చం. ... అసమాస్త్రకేళిలోఁ, బలుమొన లాని మార్మగలపగ్గెలు తగ్గులు సేసి ప్రోలునన్, గలసి చరింతు రవ్విలువకత్తెలు మారునికత్తులో యనన్. ప్రబంధ. 17.

జ. తగ్గింపు, తగ్గుదల, తగ్గుపడు, తగ్గుమొగ్గు.

తగ్గుదల వి. (√తగ్గు) తక్కువ (శ.ర.).

తగ్గుపడు అ. క్రి. (తగ్గు+పడు. స్వార్థమున.)

1. క్షీణించు, తక్కువయగు,

గీ. చూడ నవి యెల్ల యుగచర్యసుద్దు లయ్యెఁ, బోయెఁ గాలంబు పూర్వవిస్ఫురణ దప్పె, దార్ఢ్య మాలోచనము తెల్వి తగ్గుపడియె, నౌర విధి నేటికిట్లాయె ననుచు నడరి. హంస. 1. 190.

2. కృశమగు, సన్నమగు.

గీ. అమిత సౌవర్ణవిస్ఫూర్తి నలరియును సుధాకరావన నెమ్మేను తగ్గువడియె. చంద్రా. 2. 123.

తగ్గుమొగ్గు వి. (తగ్గు+మొగ్గు) తక్కువ యెక్కువ, న్యూనాధికములు, హెచ్చుతగ్గులు.

వ. ... అక్కజపుఁ బేరుక్కున మిక్కిలి పేర్చు నిచ్చలపుటగ్గలికలఁ దగ్గుమొగ్గు లేక డగ్గఱి యాగ్రహంబు నెఱప ... కళా. 3. 266. (మ్రొగ్గు అని శ. ర. పా.).

సీ. కమ్మ నెమ్మేనిగ్గు కడఁగెడు బలుసిగ్గు తడఁబాటు నడజగ్గు తగ్గుమొగ్గు. దశా. 8. 33.

తచ్చె – తచ్చన.

వి. (టక్కు, కపటము, జిత్తు.)

ది. అచ్చుగా మాగురుం డవనీశ నీకు, నిచ్చిన మితి నేఁడు నెల్లియుఁ జిక్కెఁ, బచ్చపైకము గూడఁ బడినది లేదు, తచ్చలు పచరించి తటమటించెదవు. ద్వి. హరిశ్చ. ఉ. 154 పం.

తచ్చెన – తచ్చె వి. (సం. తర్జన) 1. కపటము, టక్కు, మోసము; కపటవచనము.

ద్వి. ఇచ్చటఁ బెనుఁద్రోవ కెదురేఁగి మిగులఁ, దచ్చనఁ దమయింటఁ దద్దినంబనుచు. రం. రా. అర. 151 పు. 16 పం.

ఉ. చెన్నుగ నీయెదం గలఁశచిహ్న మదే మని యేమి హైనఁ దా, నెన్నిక మీఱఁగా నడుగ నిచ్చెద నంచు నవోఢ నంతటన్, మన్ననఁ జేరి మ్రుచ్చువగ మచ్చికఁ దచ్చనమీఱఁ జేతులం, గన్నులఁ గప్పి ముచ్చటకుఁగా ననె వల్లభుఁ డింగితజ్ఞుఁడై, శృంగార రసమంజరి. 2.5.2.

2. పరిహాసము, పరిహాసవచనము.

గీ. క్రేణి యనఁ దచ్చన యనంగఁ గేరడ మన, గేలి యన...పొలుచుఁ బరిహాసములు మాతృభూతలింగ. ఆం. భా. 1. 139.

గీ. చాయవాటులు సన్నలు గాయకములు, మెచ్చులును దచ్చనలుఁ బొరపొచ్చెములును, దగవులును వారకాంతా వితానములకు, జలజలోచనలా నైసర్గికములు. కాశ. 4. 30.

చం. మఱఁది యటంచు బావ యని మామ యటంచును నల్లుఁ డంచు నం, దఱకును నన్నివావు లిడి తచ్చనలన్ మటుమాయసుద్దులన్. దశా. 2. 366.

విశ. కాపటికము, కృత్రిమము; అసత్యము.

వ. .... తచ్చన వినయంబులు దెచ్చికొని....వసు. 4. 23.

వ. .... విచ్చలవిడి తచ్చన కచ్చెలు దీసియు పెచ్చుమల్లాడియు....ప్రబంధ. 78.

ఉ. మెచ్చితి నీదుభక్తికి సమిద్ధవిశుద్ధ కళాభివృద్ధికిం, దచ్చన గాదు నాపలుకు తప్పదు చొప్పడుఁ గాయసిద్ధి యే. నిచ్చెద...శుక. 3. 70.

జ. తచ్చనగొండి, తచ్చనవాటు, తచ్చనసేయు, తచ్చనాడు.

తచ్చెనగొండి విశ. (తచ్చన+గొండి) కపటశీలుఁడు.

సీ. తచ్చనగొండి పోతరకత్తె కల్లరి....చెన్న. 2. 24.

తచ్చెనవాటు వి. (తచ్చన+వాటు) వేళాకోళపు వేటు.

చం. ఇరువురు నీలనీరజనిభేక్షణ లించినవేడ్కతోఁ బర, స్పర మెదిరించి కాంచనపు బంతులఁ దచ్చనవాటు లాడఁగా. నైష. 3. 95.

తచ్చెనసేయు స. క్రి. (తచ్చన + చేయు) వేళాకోళములాడు, పరిహాసించు.

ఉ వచ్చి పయోజపత్త్రముల వ్రాలెడు తుమ్మెద దొమ్మిమూఁకలన్, దచ్చనసేయుచున్...పాండు. 1. 199.

తచ్చెనా(నలా)డు అ. క్రి. (తచ్చన+ఆడు) సంచలించు, మిక్కిలి కదలు.

ద్వి. కుచ్చులు మెఱయంగఁ గొనకొన్న సరులు. తచ్చనలాడ బిత్తర ముట్టిపడఁగ...కుటిల కుంతల

వల్కె గోవిందుతోడ. అ. మ. క. 4. 287 పా. 28 పం.

స. క్రి. వంచించు, మోసపుచ్చు.

ఆ. పచ్చవిల్తుచేతఁ గ్రచ్చర జనులెల్లఁ, దచ్చనాడఁ బడిరి ధరణిలోనఁ, గులజుఁ డెవ్వఁ డిందుఁ గులహీనుఁ డెవ్వఁడు. వేమన. 2. 111.

స. క్రి., అ. క్రి. పరిహసించు, మేలమాడు.

కం. అనుచుం బ్రసవాపచయం, బునఁ గోకిలశుక నినాదముల నొండొరులన్, వనిఁ దచ్చనలాడుచుఁ జ, య్యన బడలిక లొదవ వార్విహార భ్రాంతిన్. ఉ. హరిశ్చ. 3. 32.

వ. ... నెయ్యంపుఁ గర్పూరగంధుల నేర్పులకు నగుచుఁ దచ్చనలాడు బృందారక కుమారుల... దశా. 5. 115.

ద్వి. వరవజ్ర కుండలోజ్జ్వల గల్లరుచులు, దరహాస లక్ష్మితోఁ దచ్చనలాడ. విష్ణు మా. పూ. 3 ఆ. (శ. ర.).

తచ్చాడు అ. క్రి. (√తచ్చె?) అట్టిట్టుతిరుగు, సంచరించు (బ్రౌ.).

(వ్యవ.) వాఁడు తోఁటలో తచ్చాడుచున్నాఁడు.

తజబీ (వీ) జు వి. (తజ్వీజు – ఆలోచన, యుక్తి- బ్రౌ. మి. తజవీజ్ – తీర్పు, పరిష్కారము అని హిం. ని.) 1. తలఁపు, ఊహ.

ఆ. దానిఁ బట్టఁ బూనుతజబీజు గనుఁగొని, సానినిట్లు సేయఁ జనదు నాకుఁ, గూర్మి మీఱ మీరు కుస్తరించిటు తోడి, తెచ్చి కూర్పవలయు నిచ్చలముగ. చంద్ర. వి. 3. 32.

2. ఆజ్ఞ, ముదల.

సీ. తజబీజులో మెల్ల రుజువు చేసితిగదా నానా వగైరాల నాఁడునాఁట. రంగా. 2. 39.

తటకా వి. 1. ఆశ్చర్యము; నివ్వెఱపాటు, నిశ్చేష్టత. 2. కలఁత, కంగారు (చూ. తటకాపడు.).

జ. తటకాపడు, తటకాపాటు.

తటకాపడు అ. క్రి. (√తటకా) 1. ఆశ్చర్యపడు; నివ్వెఱపడు, నిశ్చేష్టత నొందు.

సీ. ఆశ్చర్యమును జెందె ననుమాట కర్థమై తటకాపడె ననంగఁ దనరుచుండు. ఆం. భా. 3. 101.

కం. కుటిలాలక యొయ్యారము, తటకాపడి చూచెఁ జూపుతమి దీరంగన్. దశా. 7. 48.

ఉ. ... కను తెప్ప వేయక, కాంత మహాభిలాషఁ దటకాపడి చూచెఁ గుమారశేఖరున్. సారంగ. 2. 37.

2. కలఁతపడు, కంగారుపడు.

మానినీవృత్తము. గబ్బిసఖుల్ తటకాపడి మానిని గన్గొని పల్కిరి కర్జముగాన్. ప్రబంధ. 536.

తటకాపాటు వి. (√తటకాపడు) నిర్భరాశ్చర్యము; నివ్వెరపాటు, నిశ్చేష్టత.

సీ. ... ఆశ్చర్య సంజ్ఞయై యలరునోద్య, మచ్చెరువు...తటకాపాటు నా...ఆం. భా. 1. 132.

తటతట వి. (త. తడతడ) 1. కొట్టుకొనుట మున్నగువానియం దగువనుకరణము.

(క)-భయక్రోధాదులచే-గుండె, కటములు మున్నగునవి అదరుటయం దగుననుకరణము.

సీ. హృదయంబు తటతట నదరంగఁ బెలుకుఱు దీనదృష్టుల మోముఁ దేఱి చూచు. భార. విరా. 4. 80.

కం. నో రెండ నిలిచె నొకకాం, తా రమునం బిటికి గుండె తటతట నదరన్. శుక. 2. 312.

ద్వి. తటతటమని ఱొమ్ము తడఁబడుచుండ. ద్వి. నల. 2. 636.

కం. తటతట కటతటు లదరఁగ...దశా. 6. 82.

సీ. పటునటద్భ్రుకుటియై తటతటను గటము లదరంగ నీమర్నయంబు ఫలము, లనుభవించు వివేకుఁ డంచు...ప్రబోధ. 4. 60.

(చ) వడగండ్లు మున్నగునవి పడుటయం దగుననుకరణము.

సీ. చిటచిటారవముతోఁ దటతట వడగండ్లు యువరాజముఖ్యుల నొదుఁగఁ జేయ. హంస. 4. 221.

(ట)-బాధచేతను భయముచేతను-కాళ్ళు చెక్కలు మున్నగునవి కొట్టుకొనుటయం దగు ననుకరణము.

కం. బడబడ సేనల మ్రింగితి, కుడువుమి యాఫల మటంచుఁ గ్రోధముతోడన్, బిడికిటఁ బొడుచుడు ముని ధరఁ, బడి తటతట దన్నుకొనుచుఁ బ్రాణము విడిచెన్. పద్మ. 7. 242.

కం. ... చెక్కలు తటతటఁ, గొట్టుకొనుచు వెగ

య...ప్రభా. 3. 126.

(త) గాలి వడిగా విసరుటయం దగుననుకరణము.

కం. తటతట పెనుగాలి విసరి...శేష. 1 ఆ. (శ.ర.).

2. తాపము, బాధ.

సీ. వేఁడి యై బిసబిస విసరుగాడ్పులఁ బ్రాణితతు లెల్లఁ దటతటఁ దాఁకఁ దొణఁగె. శ్రీరం. 3. 617. (తటతటఁ దాఁకు – తాపము నొందు, బాధపడు.).

జ. తటతటపడు.

తటతటపడు అ. క్రి. (√తటతట) తాపమునొందు; బాధపడు.

కం. కటపెట తొటతొట రాలెడు, పొటపొట చినుకుల ధరిత్రిపొడ నట్టువడన్, సొటసొట నాఁకట సోలుచుఁ, దటతటపడు చాతకముల దైన్యము వాసెన్. వైజ. 2. 146.

తటపెట వి. తుడు మనువాద్యవిశేషము యొక్క ధ్వనికి అనుకరణము.

సీ. తటపెట దిమికిధ్వను లోలిఁ బుట్టింపఁ జాలు గుమ్మెట చంక ప్రేలుచుండ. క్రీడా. 225.

తటమట – తటవట వి. (క. తటవట. త. తడు మాఱ్ఱం.) 1. మోసము.

కం. ... తప్పక కనుచుంటి వారి తటమట లంతన్. రాధికా. 2. 134. (శ.ర.పా. తటవట. ముద్రి.)

2. అసత్యము (చూ. తటవట.).

విణ. కలఁత నొందినది.

కం. ఇటు సేయ కున్న నిటమీఁ,దట మనయసు రాన్వయంబుఁ దక్కినజగమున్, గుటిలుఁడగు వీనిమాటలఁ, దటమటగమనంబు లూని తప్పఁగ నడచున్. నృసిం. 4. 192.

జ. తటమటించు.

తటమటించు స. క్రి. (√తటమట) 1. మోసపుచ్చు, వంచించు.

ద్వి. పచ్చపైకము గూడఁబడినది లేదు, తచ్చులు పచరించి తటమటించెదవు. ద్వి. హరిశ్చ. ఉ. 164 పం.

2. కలఁచు.

సీ. తమ్మిఱేకులసిరిఁ దటమటింపఁగఁ జాలు మెఱుఁగుఁగన్నులు తలఁ దిరిగి రాఁగ. భాగ. 4. 746. (ఇట ఔపమ్యద్యోతకము.).

వ. ... పెన్నెఱుల మెఱుంగుఁ దుమ్మెదవన్నెఁ దట మటించి....మనుచ. 5. 101. (ఇట ఔపమ్యద్యోతకము).

తటము సం. వి. అ. పుం. న. 1. కొండచఱియ.

2. ఏటియొడ్డు, నదీతీరము. 3. ప్రదేశము (స్తనతటము, కపోలతటము మొ.) న. వరిమడి (శ.ర.).

తటవట – తటమట వి. 1. మోసము, వంచన.

కం. తటవట లేటికిఁ జేసెదు, కటకట పరమాత్మ....కృష్ణ శ. 71. (తటవిట అని ముద్రిపా.)

2. అసత్యము, కల్ల.

ఆ. తనుకు నసుకు దుద్దు తటవట తవతవ, సట వౌళిక్కి నా నసత్య మభవ. ఆం. భా. 1. 19.

విణ. 1. వంచకము, మోసము చేయునది; నిజము కానిది.

ద్వి. తటవట మాటలఁ దప్ప నాడెదవు, వెఱవక నోటిలో వ్రేలు పెట్టినను, గఱవనేరఁడు గదే కాంత నీసుతుఁడు. ద్వి. శ. సా. 2. 64 పొ. 4 పం.

2. కలఁత నొందినది (చూ. తటమట. విణ.).

జ: తటవటచేయు.

తటవటచేయు స. క్రి. (తటవట+చేయు) వంచించు, మోసపుచ్చు.

చం. కటకట యాఁడుదానివలెఁ గంజదళాక్షుఁడు సేరిమమ్ములం, దటవటచేసి...దశా. 2. 382.

తటస్థలక్షణము సం. వి. అ. న. లక్షణవిశేషము. లక్షణము–స్వరూపలక్షణము, తటస్థలక్షణము, అని ద్వివిధము. లక్ష్య మున్నంతకాల మొకప్పుడును దానిని వీడక యుండునది స్వరూపలక్షణము–లక్ష్య మున్నంతకాలము నియతముగా నుండక ఆలక్ష్యమును తక్కిన వానినుండి వేఱుపఱిచి తెలుపునట్టి లక్షణము తటస్థలక్షణము. పృథివికి పృథివీత్వము స్వరూప లక్షణము. గంధవత్త్వము తటస్థలక్షణము. లక్ష్యమగు పృథివి యుత్పత్తి ప్రళయకాలములం

దున్నను అప్పుడు లక్షణమగు గంధవత్త్వ ముండదు. అయినను గంధవత్త్వమే పృథివిని తక్కినవానినుండి వేఱుపఱచునట్టి లక్షణము. బ్రహ్మమునకు సత్య జ్ఞానానంద తత్త్వములు స్వరూప లక్షణములు- జగత్కర్తృత్వాదికము తటస్థలక్షణము).

తటస్థించు సం. అ. క్రి. కలుగు, సంభవించు.
వ. ... అది కారణంబుగాఁ బ్రద్యుమ్నున కిద్దుర వస్థ తటస్థించె...హర. 3. 85.

తటస్థుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. తీరస్థుఁడు, ఒడ్డున నున్నవాఁడు. 2. సమీపమం దున్నవాఁడు. 3. ఉదాసీనుఁడు, ఏపక్షమునను జేరక యుండు వాఁడు; శత్రుఁడును మిత్రుఁడును గాని వాఁడు. 4. న్యాయస్థుఁడు. 5. ఒనఁగూడిన వాఁడు, లభించిన వాఁడు.

తటాకము సం. వి. అ. పుం. న. చెఱువు.

తటాకించు అ. క్రి. చొచ్చు, ప్రవేశించు.
గీ. తూకొనెను జొచ్చెఁ జొరబాఱె, దూఱెఁ దూసె, వనఁ దటాకించెననుమాట కర్థమగును. ఆం. భా. 3. 122. (తటారించె, ప్రాతప్రతిపా.)

తటాఘాతము సం. వి. అ. పుం. వప్రక్రీడ, (ఏనుఁగులు ఎద్దులు మొదలగునవి పర్వతతటములను గాని భూభాగములను గాని కొమ్ము మొదలగువానితో గ్రుచ్చి) కోరాడుట.

తటాన – తటాలున. క్రి. విణ. ద్రు. (క. తట్టనే) శీఘ్రముగా; ఆకస్మికముగా.
సీ. కటుకోకిలార్భకారభటికిఁ గాక తటానఁ జెవు లలోఁ దర్జను ల్పేర్చుకొనుచు. కళా. 3. 106.
ఉ. ఇంతి యదల్పఁగా బెదర కిట్టటుఁ గ్రుమ్మరు చిల్కమీఁదఁ బూ, బంతి తటాన వైవ గుటివాసి యయారె దయాంసార్ద్రెదు,ష్యంతమహీపునిం దవిలె...కృ. శకుం. 2. 97.
పంచచామరము. హుటాహుటిన్ హలాయుధుం డహో మహోగ్రుఁడై తనం, తటందటాన నిప్పు డీవిధం బెఱింగి వచ్చెనో. విజ. వి. 3. 142.
ఉత్సాహ... అనిలజుఁడు తటాన నే, తెంచి తల తలంగు రోరి దిట్ట కూళ యంచు...రామా. 8. 123.
ఉ. ... యముండు తటానఁ జూచి యో, రోరిదె మాలపోత యళు కొందక యేడకు వచ్చెదు... హరిశ్చ. 4. 165.
(దీని యామ్రేడితరూపము. తటాతటాన)
పంచచామరము. ఛటచ్ఛటాతరంగపంక్తి సారె పేటి దీటఁగా, నెటో యెటో కటా మునుంగు నేది దిక్కటంచుఁ దాఁ,దటాతటాన గుండెసారె తల్లడింపు చుండఁగా....ఉ. హరిశ్చ. 2. 127.
(తటాతటానన్ – అతిశీఘ్రముగా)

తటాయించు అ. క్రి. (క. తటాయిసు) 1. దూసికొని పోవు, తూఱి వెలికిపోవు.
కం. కాంచిన నవసానాగడ, కెంచపుమాస్టీఁడు బెట్టు గెరలుచుఁ జెలిఁ బై, కొంచు నెదఁ దటాయించన్,గొంచించక మొగలి ఱేకుగుమ్మితిఁ జిమ్మెన్. ఉ. హరిశ్చ. 4. 114.
వ. ... కైరవశిలీముఖంబులు గావించి వంచనం బొంచిపొంచి నిడిగించిన నవి యరుంతుదంబు లగుచు వంగంబునం దాఁకి వెన్నునం దటాయించినం గనిపించు మొనల చెలువునం జూపట్టు ...కుసుమ శయ్యావివర్తననిషక్త కళికా నికాయంబు...భోజసుతా. 3. 116.
2. సమమైన మట్టమున నుండు.
(వ్యవ.) చెఱువునీరు ఇప్పుడు గట్లకు తటాయించి యున్నది (నీరు నిండి పొర్లిపోవుటకు సిద్ధముగ నున్నది అని తాత్పర్యము).
స. క్రి. అడ్డగించు, నివారించు.
గీ. అడ్డగించెఁ దటాయించె నానె నాఁగె,నిలిపె వరికట్టె ననఁగను వెలయుచుండు వారణముఁ జేసె ననుటకు. ఆం. భా. 3. 120. సాం., ని. మాన. 27.

తటారించు స. క్రి. (వ్రేళ్లతో) స్పృశించు, తాఁకు; చేతఁ బట్టుకొను.
బలరామచరిత్ర. 4. 117. (బ్రౌ.).
తటాలు వి. 1. గుండె యదరుటయం దగునను కరణము.
కం. ఆలో మేల్కాంచి గుండియ తటా లనఁగన్. జై. భా. 6. 13.
2. హఠాత్సంభవమునం దగుననుకరణము.
మ. ఎడవెలైనను లేక పెక్కుదినముల్ హేరా

లమై వర్షముల్, జడిగాఁ బట్టి తటా లనంగ వెలిచెన్...హర. 2. 25.

తటాలున (ల్న)—తటాన. క్రి. విశే. ద్రు. 1. శీఘ్రముగా, వెంటనే; ఆకస్మికముగా.

చం. అపుడు నృపాలుఁ డమ్మధుకరాలకజాలక సోయిగంబుగా, టపుఁదమి మీఱఁ గన్గొని తటాలున ముంజెయి వట్టి పూలపా, నుపునకుఁ దార్చుచో...రసిక. 5. 166.

చం. ముని యటు రాఁ దటాలున సమున్నత పిఠము డిగ్గి నిల్చునం, గన నిఱు పేదకౌను కుచ గౌరవ మోర్వక కంప మొందఁగా. వసు. 2. 84.

కం. అని రూపకళలఁ జూపఱు, గొనియాడఁగఁ జేరఁటాండ్రు గొందఱు తెర వం,చివఁ జూచె నతివ నర్జునుఁ, డనురాగాంబుధి తటాల్న నట దెరయెత్తెన్. విజ. వి. 2. 19. (తటాన అని. వేదం. పాఠము.).

ఉ. ఈ పరిపాటిఁ దార్చ నగు నింటికి వీనిఁ దటాల్న మత్ప్రతి,జ్ఞాపరిపూర్తి యయ్యె నిఁక జాడ్యము సేయఁ బనేమి యిచ్చటన్. వైజ. 8. 53.

తటి సం. వి. ఈ. స్త్రీ. 1. ఒడ్డు. 2. ప్రదేశము.

తటిత్తు సం. వి. త్. స్త్రీ మెఱపు.

తటిని సం. వి. ఈ. స్త్రీ. తటముగలది-నది, ఏఱు.

తటుకు విశే. — తటుకుతటుకు మను ధ్వని గలది-బిగి సడలినది, శ్లథము.

ఆ. మొలక చనులనాఁడు మూఁడు కోటులఁ జేయుఁ, గులుకుఁ జనులనాఁడు కోటి సేయుఁ, దటుకుఁజనులనాఁడు దమ్మిడి సేయదో, విశ్వ... వేమన. 2. 244.

తటుకున — తటుక్కున. క్రి. విశే. ద్రు. 1. అతి శీఘ్రముగా; అనాలోచితముగా.

ద్వి. అటుమున్న మేల్కొని యా చక్రవర్తి, తటుకున నిత్యకృత్యము లెల్లఁ దీర్చి. ద్వి. హరిశ్చ. పూ. 556 పం.

కం. ఇటుల బలాత్కారంబునఁ, దటుకునఁ బైపడిన దేవతాపతికి...దశా. 7. 127.

చం. తటుకున నియ్యకొంటి మతి దప్పి మరుద్గురునంతవానితో. కాశీ. 2. 111.

2. హఠాత్తుగా, ఆకస్మికముగా.

కం. ఇటువలె నట కరుదెంచిన, ఘటసూతిన్ హృదభియాతి ఖండనహేతిన్, దటుకునఁ గని విభుఁ డంజలి, పుటము నిటలతటముఁ జేర్చి పూజ ఘటించెన్. సమీర. 1. 63.

చం. తటుకున రాజుమో మెదుటఁ దారసమైన .. మనుచ. 5. 81.

తటుక్కున — తటుకున. క్రి. విశే. ద్రు. తటాలున, శీఘ్రముగా, వెంటనే.

చం. చిటికెనవ్రేలి గోరఁ గొని చిఱ్ఱునఁ దీసెను లోచనంబుఁ బ్ర,స్ఫుటకమలంబు వేగ హరి పూన్చెఁ దటుక్కున దక్షవాటికా, కటకవిలాసినీ విట శిఖామణికిన్ హరిణాంకమౌళికిన్. భీమ. 6. 65.

చం ....విల్లటు తటుక్కున ధారుణి వైచి సారమే, యముల మరల్పఁ బంచె మృగయాక్రియ మాని విభుండు ఖిన్నుఁడై. రామా. 2. 40.

తట్ట వి. (క. తట్టె. త. తట్టమ్.) 1. వెదురుబద్దలు పేము తీఁగెలు మున్నగువానితో నల్లినపాత్ర విశేషము, గంప.

(వ్యవ.) బియ్యపుఁదట్ట నెత్తిని బెట్టుకొని వాఁడిటు వచ్చెను.

సా: వడ్లతోఁ గూడఁ దట్ట ఎండవలసివచ్చె.

2. పేము మున్నగువానితో నల్లినసిబ్బి, పల్లిక.

ఉదా: తక్కెడతట్ట (=తక్కెడకుడుక).

3. (లోహవికారమైన) పళ్ళెము, తబుకు; భోజనపాత్రము.

కం. అని యనిమిషపతి తను దయఁ,గని తనచేఁ బసిఁడితట్టఁ గప్పురబాగా,లును దొడవు లొసఁగి యా సతిఁ, బనిచిన...చంద్ర. 2. 90.

మ. హరివాణంబులు గిన్నియల్ పడిగముల్ హస్తావళుల్ పీఠముల్, గంటెల్ గిండ్లును దట్టలొడ్డికలు గంగాళాలు పింగాండ్లు ఘర్ఘరికల్ బిందెలు కొప్పెరల్ ...వరాహ. 4. 112.

సీ. తెలెహరివాణంబు తలిగ కంచము తట్ట చాకి లనంగఁ గంసంబు దనరు. ఆం. భా. 2. 244.

[కంసము పానపాత్రార్థకమైనను నిట భోజనపాత్ర

మను నర్థమున నుపయుక్తము.).
జః తట్టకొమ్ము, తట్టగిల్లు, తట్టపాగ.

తట్టకొమ్ము వి. (√ తట్ట) ఒకవిధమగు వేఁట సాధనము.
సీ. ఒఱపైన గొడ్డండ్లు మెఱుఁగు బల్లెంబులు తట్ట గొమ్ములు పులిచెట్టుమందు. గీ. నాదిగా వేఁటలకు యోగ్యమై తనర్చు, సాధనంబులు సవరించి... రుక్మా. 3. 70.

తట్టగిల్లు అ. క్రి. (√ తట్ట) తట్టయగు (శ. ర.).

తట్టపాగ వి. (తట్ట+పాగ) తట్టవలె నెత్తుగా విశాలముగా నుండు తలపాగ.
చం. ... కత్తులు తట్టపాగ లీ,గరిమను వేషముల్ దనరఁగాఁ గననయ్యెను వీటిపెద్దలన్. చెన్న. 2. 206.

తట్టము^{1} వి. (క. తట్టు) శ్రమము. బాధ.
లయగ్రాహి. ముట్టి గజయూథములఁ బట్టి రద నాగ్రములఁ గుట్టి తెగఁ జీరి పలుతట్టములు వెట్టున్. కు. సం. 12. 653.

తట్టము^{2} వి. 1. ఉప్పు కూరి ఎండఁబెట్టి నిలువచేసిన పెద్దచేఁప.
సీ. మేఁకపోతులు పండుమీను తట్టంబులు ఖర్జూరములు తేనె కలువు చమురు. రుక్మా. 3. 6. (వ్రాఁతప్రతిపా).
2. ఎండిపోయిన శరీరము; ఎండిపోయిన చర్మము.
గీ. డప్పిఁ గుందితి డస్సి తట్టంబు నైతి. కాశీ. 6. 44. (దట్టంబు-ముద్రి.).
సీ. ... నిబ్బరపు బిగిని, బొట్టపట్టెడ గాఁగఁ గట్టిన పెనుఁ బాఁపతట్టంబుతోడ...గీ. వఱలు నేనిక దిండివార్వమ్ము...కళా. 6. 62.

తట్టన వి. ధైర్యము (శ. ర.).
చం. జవమున నానిశాచరి భుజంబులు సాఁచుచుఁ గిన్క రామభూ,ధవుపయి నేఁగుదేరఁగడుఁ దట్టన హుంకృతితోడ సంయమి, ప్రవరుఁడు భూరి వాక్యముల భర్జనసేయుచు .... భా. రా. బాల. 253.
వ. ... ఇత్తెఱంగున నత్తరుణి గరకౌశలంబునం దట్టనయుం బుచ్చి...ఉ. హరి. 3. 123. (చి. ని., శ. ర., వీరేశ. పా. 'తట్టన' వావిళ్ళ. పా.).

తట్టాడు అ. క్రి. (తట్టు^{1}+ఆడు.) 1. ఊఁగు.
మ. ... రుచులందట్టాడు వజ్రంపు టు,య్యెలపైఁ బొత్తులనుంచి యోకుధరకన్యాధీశదివ్యాంశ పే,శల మూర్తీ నిదురింపవే యను నుతుం జంద్రాస్య జోకొట్టుచున్. సుద. 2. 122.
2. అట్టిట్టు తిరుగు, సంచరించు.
ద్వి. ఇట్టిసందడి గలదే యెందు ననుచుఁ, దట్టాడ కిటు వేగ తరుణి రమ్మనుచు. బస. పు. 2. 57 పం. (ఆలస్యము చేయక అని తాత్పర్యము).
కం. తరతరమ పూసనుండియుఁ, బరుఁజులఁ దట్టాడి మధ్యపద్ధతి ధారా, పరివృతి నుపదేశ క్రమ, పరిచితిఁ బఱియింప ఖడ్గబంధం బయ్యెన్. కావ్యా. 6. 70. (తట్టాడి=క్రిందికి మీఁదికి త్రిప్పి అని భావము).
3. (తప్పటడుగులు వేయుచు) నడచు, మట్టాడు.
మ. చరణాంభోరుహరాగదీధితు లిలన్ సంధిల్లఁ దట్టాడు న,గ్గిరి రాజాత్మజ ..కు. సం. 3. 276.
సీ. రెండు మూఁడడుగు లొండొండఁ దట్టాడు నప్పుడు త్రివిక్రమలీల బుద్ధిఁ జూచు. వృసిం. 3. 147.
4. వీచు, ప్రసరించు.
ఉ. ... దివ్యగంధములతో సుఖశీతలమారుతంబు ద,ట్టాడె...ఉ. హరి. 1. 123.
కం. నీవు లోకించుక వీడన్, మోవులు వసివాడ నూరువులు తట్టాడన్, బూవిలుతుఁ డెక్కు విడిచిన, మావులు నా వచ్చుచెలుల మానస మలరన్. ఘటికా. 2. 118.
5. కంపించు, చలించు.
ద్వి. నిట్టూర్పు నిగుడించి నిలువంగ లేక, తట్టాడుచును జెలి తనువుపై నొఱగె. ప్రభులిం. 2. 52 పా. 14 పం.

తట్టి^{1} వి. కంచము.
ఆ. తళియ పళ్లెరంబు తెలె హరివాణంబు, తట్టి కంచ మనఁగఁ దనరుఁ బాత్ర. ఆం. సం. మాన. 60.
సీ. ... పళ్లెము కంచము పళ్లెరంబు తెలె హరివా

ణంబు తలియ తట్టి యనంగ భాజనం బగు... సాం. ని. మాన. 25.

తట్టి^{2} వి. (క. తట్టి. త. తట్టు.). వేఁటతెర, అడ్డు వల.

సీ. తట్టికి వచ్చి యి ట్టట్టు వో నేరనితెళ్లవిధంబున లీల యెడలి. నిర్వ. 5. 100.

వ. ... గుట్టు చెడి య ట్టిట్టు మెదలం గూడక తట్టిం బడినపులుఁగులగతి గొట్టుమిట్టాడి పట్టము దొరలు దెరలం జూచుసమయంబున....కృష్ణ. 8. 37.

తట్టు^{1} స. క్రి. (క. త. తట్టు) 1. చేతితో మెల్లగాఁ గొట్టు, చఱచు; తాడించు, గట్టిగాఁ గొట్టు.

ద్వి. పిలుచునంతను జేతఁ బెంటిని దట్టి, విలసించి ఱెక్కలు విసరి ముమ్మాఱు. ద్వి. శ. సా. 1. 12 పొ. 20 పం.

ఉ. .... కేల నా, భూవిభుమేను దట్టి మునిపుంగవుఁ డిట్లనియెం బ్రియంబువన్. కువల. 2. 17., చెన్న. 2. 107.

మ. హారిశౌర్యుం డగు రామరాజవిభుకృష్ణాధీశు సత్కీర్తి యా, సురనాథేభము చెంపఁ గొట్టి జలజస్తోమంబులం గట్టి భా, సురముక్తామణి కాంతిఁ దట్టి...గరఁచున్న షేర్వరత్నైశులన్. రామ. 298 (ఇట ఔపమ్యద్యోతకము.).

2. వాయించు.

స్రగ్ధర ... బే,తాళక్రవ్యాద భూతోత్కరములు జతలై తాళముల్ దట్టియాడన్. భాగ. 10 ఉ. 8-3.

సీ. వాసి పే లంట తమాసగా ఊమ్మనఁదప్పెట యేసుక తట్టలేరు. వేణు. 22.

3. త్రోయు.

గీ. ఇటుల నయ్యంబ మనసులో నీశుఁ బెట్టి, యాఁకలిని గట్టి దప్పుల నవలఁ దట్టి...యుగ్ర తపమును జేయుచు నుండె నంత. పార్వ. 4. 42.

4. ఇది పెక్కు క్రియల తుమున్నంత రూపముల కనుప్రయుక్తమై 'కొట్టు, త్రోయు' ధాతువుల వలె పూర్వమందుండు ధాతువుల ప్రేరణార్థము నిచ్చును. (పోవఁదట్టు, పాయఁదట్టు మొ.)

ఉ. ... నీతగవుఁ బెద్దతనంబును నేలపాలుగా, శీలము వోవఁదట్టి యిటు సేసినవారలు మున్ను గల్గిరే. భాగ. 3. 480.

గీ. పెక్కుమాటల నిటు జాగు పెట్ట నేల, సాధ్వి, ఘర్షింప నొకఁ డెట్టు చాలఁగలఁడు, గంధవాహంబు వెఱచు నక్కలువకంటి, పసపు పయ్యెద పాలిండ్లఁ బాయఁ దట్టి. కాశీ. 2. 88.

ఉ. ... మీ చరణకంజములందుఁ దలంపు వెట్టి పోఁ, దట్టితిఁ బాపపుంజములు దాశరథీ కరుణా పయోనిధీ. దా. శ. 102.

చం. గ్రహములు నిర్జరీసురత కాలవిసూత్రిత హార రత్నసం,గ్రహములు మేఘవీథి యనుకౌతుక మందిర చత్వరంబునన్. బహుళకరమార్జనా విధి ప్రభాత ముఖంబునఁ బాయఁదట్టె... నైష. 8. 10. (ఇట 'తుడిచివేయు' అని భావము).

5. విడుచు; తప్పించుకొను.

గీ. నాలచీరలు గట్టి యన్నంబు దట్టి, గాలి మెసవుచు నాతిపై బాళి లేక, జపము వ్రేళ్లను నెన్నుచు జాతి విడిచి, బాపలను గూడి యుండుట బాఁతి యగునె. వాల్మీ. 2. 129.

సీ. వలఁ దట్టి చనుగట్టివగ చుట్ట నరిగట్టి జగజెట్టిఁ బడఁగొట్టి చనియె నొకఁడు. రా వి. 8. 64.

6. తక్కించుకొను, నిలుపుకొను.

సీ. ఈ మునీంద్రున కర్థ మీ రెండుజాముల కెక్కడ సవరింతు...ఎట్టు తట్టుదుఁ బ్రాణ మేదెసఁ బోదు...మార్క. 1. 193.

7. సమీపించు.

చం. ... సభన్, దనరుసుధాశనేంద్రులను దట్టితి ముప్పదిమూఁడు కోటులన్. అచలా. 1. 72.

అ. క్రి. 1. కలుగు, సంభవించు.

ఆ. దైవయోగమునను దట్టిన మేలుకీ,ళ్లనుభవింప కెట్టు లరుగవచ్చు. కుచేల. 3. 19.

ఉ. ... ఒకప్పుడున్ వెగటు తట్టని నిండుమనంబు వాఁడు....భద్రా. 1. 8 పొ., వసు. 2. 140.

2. తోఁచు, స్ఫురించు.

కం. అట్టి యుపాయము నీకుం,దట్టిన నృపుపొందు

మాటఁ దలఁపుము...హంస. 2. 187.

3, కరఁగు.

చం. ఘనగతశంపఁ గంచ మిడి కాటుకఁ దీర్చి పునుం గినోష్మఁ ద,ట్టినది యలఁది...ఆము. 2. 16.

4. గట్టిగా తాఁకు.

(వ్యవ.) అధిక వర్షములచే చెఱువులో నీరు గట్లు తెగఁదట్టినది. శ్లేష్మము గుండెల తెగఁదట్టినది.

వి. (– త్రట్టు. 1. కొట్టినప్పుడు దద్దురువలె ఒడలిమీఁద నేర్పడు చిహ్నము.

కం. అడిచెద నని యూఁకించుట, యడుచుట మెయి తట్టుగట్ట నడుచుట నెత్తు, ర్వెడలఁగ నడుచుట విఱుగఁగ, నడుచుట యొండొంటి కంటె నధికపుఁదప్పుల్. విజ్ఞా. ప్రా. 51.

(వ్యవ.) వానిని తట్టు దేలునట్లు పంతులు కొట్టినాఁడు.

2. పొంగు, వేఁపపు వ్వ నెడు చర్మరోగ విశేషము. (బ్రౌ., చి. ని.).

3. నిర్బంధము.

ఉదా: (చదరంగము) రాజు తట్టులోనున్నాఁడు.

తట్టుపెట్టు-నిర్బంధముననుంచు, చెఱఁబెట్టు.

సీ. ఏతదర్థముకదా ఋషిదేవతాకోటిఁ దట్టు పెట్టినవాఁడఁ బట్టి తెచ్చి. కాశీ. 6. 221.

(చి. ని. పా. బందిపెట్టినవాఁడ' ముద్రి.పా.)

జ: తట్టాడు, తట్టుచేయు, తట్టుపునుఁగు, తట్టుముట్టు, తట్టువడు.

తట్టు² వి. (సం. తటః) 1. తీరము, ఏటియొడ్డు,

సీ. తట్టన దరి యనఁ దనరును దీరాఖ్య....ఆం. భా. 1. 155.

2. పార్శ్వము, వైపు, ప్రక్క.

వ. ... ద్విజవర్గంబు రసాలసాలపనసహిత ప్రచారంబునం బిసాళించుదత్తుత ఫలంబు లొసంగుచు నొక్కతట్టు నెట్టుకొనఁగ నగరువెడలి చనుసమయంబున...అచలా. 1. 87.

కం. ఈతీరున నలతంబళి, భూతేశునిపూజ సేయఁ బుష్పంబులసం, ఘాతము గొని తేలే మని, యాతట్టున నొక్కతోఁట నమరఁగఁ జేసెన్. హంస. 1. 183.

తట్టువిఱుగఁబండు – ప్రక్కకొఱఁగునట్లు పండు, అధికముగాపండు.

గీ. తొప్పలిలఁబండె నాఁగను దోఁచుఁ దట్టు, విఱుగఁబండె ననుటకును...ఆం. భా. 3. 101.

జ; తట్టుముట్టాడు, తట్టువాఱు, తట్టూర్చిపోవు, తట్టొఱ.

తట్టు³ తట్టువ వి. (త. తట్టు. హిం. తట్టు. మి. బ్రౌ.) నీచజాతి అశ్వము.

సీ. గుడ్డి గుఱ్ఱపుఁదట్టు గుగ్గిళ్లు తినఁబెద్ద వెలయు నాఁబోతు కండలను బెద్ద. వేణు. 20.

సీ. పఱుగఁటితలైన భద్రేభమైనను ద్యాగశీలు నకు లక్ష్యంబు గాదు. రామలిం. 67.

దయ్యపుఁదట్టు–1. లోపల నీరు, కొబ్బెరయు. లేని కొబ్బెరకాయ. 2. చూపులకు బాగుగానుండి అంతస్సారములేనిది (వా.).

తట్టు⁴ వి. శబ్దదోషములలో నొకటి.

చం. జవరఁదనంబు గల్గి మఱి బల్లిని బొల్లును దట్టు ప్రోవనుం, దవులక...భల్లా. 1 ఆ. (శ. ర.).

తట్టుచేయు వి. (తట్టు¹ + చేయి) కోటకొమ్మమీఁది యవయవ విశేషము.

ద్వి. చెలువారఁగాఁ దట్టుచేతులు గలిగి, పగలును రేయును బాయక గూడి. రం. రా. యు. (చి. ని.).

ద్వి. తట్టు చేతులును గ్రొత్తడములతోఁడ, నిట్టుక కోటయు నిరవొందు రాతి, కోటయు...రం. రా. యు. 281 పొ. 3. పం. (చి.ని పా.).

తట్టుపునుఁగు (స్గ) వి. (తట్టు¹ + పునుఁగు - త. తట్టుప్పునుహు.) కరఁగి బెత్తికలు కట్టినప్రశస్తమైన పునుఁగు. పూతిపునుఁగు.

గీ. ... పూతిపునుఁగు, తట్టుపునుం గనఁ దనరు... ఆం. భా. 2. 161.

ద్వి. తట్టుపునుంగును దగుచందనంబు, దట్టంబుగాఁ బూసెఁ దరశాక్షి కొకతె. రం. రా. బాల. 64 పొ. 14 పం.

సీ. అలరు కస్తురి తేనె లలికి వాకిళ్ళచెంతల వైచి పోయిన తట్టుపునుఁగు. యయా. 1. 47.,

వను. 1. 113., దశా. 7. 2. 39.

తట్టుముట్టు వి. (√తట్టు^{1}. త. తట్టుముట్టు-విన్సో.).పని ముట్టు, గృహోపకరణము (బ్రౌ.).

తట్టుముట్టాడు అ. క్రి. (తట్టు^{2} + ముట్టు + ఆడు.)- నిండుకొను, పెల్లగు, అతిశయించు.

గీ. ... ఓ జీవితేశ, తట్టుముట్టాడు నిట్టి పేదఱిక మిట్లు, నొంప దీని కుపాయ మూహింప వైతి. భాగ. 10 ఉ. 966.

ద్వి. పలికినయాకాశపద్ధతిం జెప్ప, విని విస్మయం బున వెఱఁగు చిత్తమున...తట్టుముట్టాడంగఁ దన మంత్రివరుల...వవ. 2. 121 పొ. 7 పం.

తట్టువ (ము) వి. (సం. దండః. త. తట్టువాణి)- తట్టు^{3} 1. నీచజాతిగుఱ్ఱము.

గీ. తట్టు వన నీచతురగంబు దనరుచుండు. ఆం. భా. 2. 196.

చం. అనవరతంబు నెచ్చెలి దిగంబరియై బికిరంబు లెత్తఁ దా, ధవదుఁడ నంచు నెక్క నొకతట్టువ యైనను లేక మానిసిన్, బనిఁ గొనె....ఘటికా. 2. 207.

2. గుఱ్ఱము, అశ్వము.

లయగ్రాహి...జముపట్టునకుఁబోవన్, బెట్టి కడు నేనుఁగుల లొట్టియలఁ దట్టువలఁ దెట్టువలఁ గొట్టుటయుఁ గట్టలుకతోడన్. అచ్చ. రా. యు 169.

3. వాహనము.

ఉ. అందలి కత్తలానిగమి నందఁగ గాడుపుతట్టు వాలు వే,పందెము వైచి పర్వు లిడుపట్టున నోడియ కాదె లేళ్లు బ,ల్గొందల మంది పూరిఁ దినుకొంచును రిత్తయ జంకి చూచుచున్, బందతనంబు మీఱఁ గడుఁబాఱఁ దొడంగెను నాఁట నుండియున్. అచ్చ. రా. బాల. 37.

తట్టువడు అ. క్రి. (తట్టు^{1}+పడు) 1. తగులు, చిక్కుకొను, సక్తమగు.

వ. ... మఱియుఁ బెక్కు తెఱంగులఁ జిట్టకంబు లందట్టువడి పలుకులుం దలఁపులుం జెయ్వులుం జూపులుం దనయందుఁ దగులువడిన...పద్మ. 9. 214.

వ. ... నెట్టన నా గట్టుదొరపట్టి యొట్టకేలకు మట్టుమీఱి గుట్టునం బట్టరాని తమకంబునం దట్టువడి...వసు. 2. 140.

2. డీలుపడు, నిస్సత్త్వమగు.

వ. .... ముందఱియోజనంబు లెన్నుచుఁ బెక్కు దాఁటిన దినంబులు లెక్క పెట్టుచుఁ దట్టువడి యల్లనల్లనఁ జనియెను. కుచేల. 1. 120.

వ. ... బిట్టెసంగు నాఁకటం దట్టువడి....మనుచ. 4. 37.

తట్టువాఱు అ. క్రి. (తట్టు^{2} + పాఱు)-వెనుదీయు, వెనుకకు మరలు.

గీ. కడిఁది బ్రమోత మేషకంఠీరవంబులు, తాఁకి తాఁకి దస్సి తట్టువాఱె. క్రీడా. 230.

వ. ... వారలు ... అవ్వీరునిం జుట్టుముట్టిన నాజెట్టిబిరుదునుం దట్టువాఱక యట్టహాసంబు చేసి... జై. భా. 2. 31.

తట్టూర్చిపోవు అ. క్రి. (తట్టు^{2} + ఊర్చు + పోవు.) నిండుకొను, పెల్లగు, అతిశయించు.

మం. తళుకొత్తెం దరహాస మాననమునం దట్టూర్చిపో మేన ము,త్పులకల్ గ్రక్కునఁ బర్వె... కు. సం. 9. 247.

తట్టొఱ (ర)గు. అ. క్రి. (తట్టు + ఒఱగు) ఒక వైపున కొఱగు, ప్రక్కకు వంగు.

వ. .... పెఱిగి తట్టొఱగి పండి మెండుకొని దుర్వాహకణిశభారంబు లగు శాలికేదారంబులును... విప్ర. 2. 14.

కం. ఎన్నులతుద హిమకణము, ల్చెన్నుగఁ దట్టొరగి రాజిలెన్ రాజనముల్, సన్నిహిత లవనచింతా,సన్నతఁ గన్నీరు నించు చందము దోఁపన్. చం. రా. 5. 29.

తట్రు వి. (సం. త్వష్టా. త. తట్టాన్.). బంగారుపని చేసి బ్రతికెడుజాతి

ఉదా: తట్రువాఁడు, తట్రుది (శ.ర.).

తడ^1 వి. (క. తడె. త. తడై.) 1. నిరోధము, అడ్డు, ఆటంకము; విచ్ఛిత్తి.

కం. తడవాయెఁ గడఁగి వేల్పుల, తడ వాయం జేతు నని యతండు పిడికిటం, బొడిచిన... సమీర. 1. 175.

చం. అడవికిఁ దండ్రి పంపువడి యాలును దమ్ముఁడుఁ దానుఁ జెంచుకై, వడిఁ జనినాఁడు రాముఁడు భవద్గురుఁ డంతటఁ గాలధర్మముం, దడ యిడ లేమిఁ గైకొనియె...చం.రా. 4. 89.

ద్వి. తడ లేనిమృష్టాన్న దానసత్రములు, నడపుచున్నాఁడవు నానాఁట పెచ్చు. రఘు. 5 పా. 19 పం.

2. నిర్మోకము, కూసము.

కం. తడ విడిచిన పాములవలెఁ, బుడమిని నెల్లెడల నిండి...దశా. 4. 6.

3. దూరము.

చం. ఘనఖరతామిళద్విషమకాండ సమున్నత హేతిజాతతా, పనికర మంతయుం దడకుఁ బాయఁగ నీసదధీశుపాద సే, వనగతియే తదీయ ఘనవర్తనఁ గాంచక యున్నచోఁ గరం, బెన యదె నాదుశ్యామతన మెంతయు నుర్వి నిరర్థకత్వమున్. చంద్రి. 3.88.

4. ఎడ. పట్టు.

చం. ... అల్గిపోవ నా, తడ నొకనేర మైనఁ గలదా యను....యయా. 5. 113. (శ.ర.పా. ‘నాయెడ నొక నేర మైనఁ గలదే యను’ ముద్రి. పా.).

5. తొట్రుపాటు (చూ. తడఁబడు.).

జ: తడగాలు, తడఁబాటు, తడవాటు.

తడ² వి. ధన్వము (వృ. వి.) (శ. ర.).

గీ. తడ యనఁగ ధన్వ మగు...ఆం. భా. 2. 56.

సీ. నేరేడు మఱి యల్ల నేరెడు పాదిరి తడ గూబ తడ చేఁకు కడప బట్ట, కడప...హంస. 4. 11.

(ధనుర్వృక్షము–దీనియాకులు విస్తళ్ళకును కఱ్ఱ విండ్లు చేయుటకును నుపయోగించును–తడాకులు, తడవిండ్లు (బ్రౌ.).

జ: తడవిల్లు.

తడఁబడు అ. క్రి. (√తడ¹. త. తడపడత్తల్).

1. (భయాదులచే) తొట్రుపడు, తబ్బిబ్బునొందు.

గీ. అతని యాకారమును జూచి యదరి బెదరి, చెదరి పదములు దడఁబడ నుదరిపాటు, గదుర...ఉ. రా. 3. 347.

కం. చెంగట నుద్గాతలఁ గూడం గించిన్మాత్రమును దడంబడక సముత్తుంగ స్వరములఁ బికములు, సాంగముగాఁ జేయు దేవతాహ్వానంబుల్. వరాహ. 4. 98.

సీ. తఱి వేచి చనఁబోయి తడఁబడి మార్గతి వడిచూపులాదట బయలు పఱుప. భార. విరా. 5. 402.

కం. ... సమిత్తుల్, గొడవంటఁ గోయునురవడిఁ, దడఁబడి తనవామహస్తతర్జని తెగినన్. వరాహ. 12. 24.

గీ. ముసలిబ్రాహ్మణుఁడై వేదముల చదువుచు, నలసి నిలుచుచుఁ దా నడుగడుగునకును, దడఁబడి పడుచుఁ బార్వతి దాయ వచ్చి, యీరెలుంగున దీవించి యిట్టులనియె. వరాహ. 6. 17.

2. తాఱుమాఱగు, వ్యత్యస్తమగు.

చం. తడఁబడె దివ్యబాణముల తంత్రము మంత్రముఁ దప్పెడున్ గడున్, వడఁకెడుఁ జాపదండము మనంబును నాకు వశంబు గాదు....భార. భీష్మ. 3. 351.

కం. కొడుకుల నిచ్చెద నని సతి, విడిపించుట నీతి వీఁడు విడిచిన మీఁదం, గొడుకులు పుట్టినఁ గార్యము, దడఁబడదే నాఁటి కొక్కదైవము లేదే. భాగ. 10 పూ. 39.

ఆ. నలుపు గిలుపు దంపతుల కొకప్పుడు దడం, బడును గాని యెట్టియెడల నట్లు, జగతి నాఁడుఁదనము మగతనమును దడం బఱచుకొనుట యెందు నెఱుఁగఁబడదు. కళా. 5. 92.

3. కళవళపడు, క్షోభమొందు.

కం. తడఁబడఁ బడియెను రవమును, బడి శాలెడు రవము...భార. ఆది. 2. 214. (విషమముగా అని భా. ల. వ్యా.).

కం. అడిగిన నృపసుత గాం నని, నొడివెడినో యిది మనంబు నొవ్వనని విభుం, డుడురాజవదననడుగక, తడుమన నొకకొంతప్రొద్దు తడఁబడఁ జొచ్చెన్. భాగ. 9. 611.

4. చలించు, కంపించు.

సీ. ... మ్రాఁకుల మొదళుల వీఁశఁబట్టి. ఆ. వడిఁ గదల్పఁ బండ్లు దడఁబడి వారల, తోన ధరణి మీఁదఁ దొరఁగుచుండ. భార. ఆది. 5. 166.

చం. అధికవిభీతి నీదుహృదయం బటుమీఁదట భీమభామదం, డధరనిరోధశంకకుఁ దడంబడు

నేని...హ. వ. 2. 85.

మ. శయపూజాంబుజముల్ ఘటిం దడఁబడన్ జన్దోయి లేఁగౌనుపై, ఁయదప్పన్ .... ఆము. 1. 56.

ద్వి. తటతట మని ఱొమ్ము తడఁబడుచుండ. ద్వి. నల. 2. 636.

5. పొరపడు, ప్రమాదపడు.

కం. తుద నేమి చెప్ప నాదం,డఁ దొలఁగినదాని నినుఁ దడంబడకుండన్,మదిలోన నేర్పఱించుట, సుదుర్లభ మటన్న వతనిసుదతి గలఁగుచున్. కళా. 3. 176.

6. కలసిపోవు, అభిన్నమగు.

కం. పురిహర్మ్యవిహారిణు లగు,తరుణులవదనము లతోడఁ దడఁబడు నని పం,కరుహాభవుఁ డెఱుక యిడె గా,కరయం గం దేల యిందు నందు ఘటించున్. కేయూ. 1. 58.

కం. సురకరువలి చనుదెంచిన, దరిఁ బెట్టినకోక లెల్లఁ దడఁబడి పోఁగా,నరిగి యవి దెచ్చి చెలు ల,బ్బుర మగుతమచీర లెల్లఁ బూనిన నందున్. యయా. 8. 71.

సీ. భ్రమరనాదములును బ్రకట గంధర్వ మృదంగ నాదములును దడఁబడంగ. హరి. ఉ. 7. 54.

చం. అళులు గచంబులున్ లతలు నగములుం బువుగుత్తులుం గుచం,బులును జిగుళ్లుఁ బాణులును బుష్పవిలాసము మందహాసముం, గలసి తడంబడన్ విబుధకామిను లావనలక్ష్మి నిందుశో,భలు మిగులం బ్రవర్తిలిరి పాలును నీరును బోలె నేకమై. కళా. 3. 9.

7. నిండియుండు, పూర్ణమగు.

చం. కొడుకులు కూఁతులుం గలిగి కూడును బాడి యుఁ ద్రవ్వితండమై, విడిముడి లాఁతు గాఁ గలిగి వెండియుఁ బైఁడియు నిండ్లలోపలన్, దడఁబడఁ దారు బంధువులుఁ దామరతంపరలై సుఖించువా, రు...క్రీడా. 256.

గీ. ధామముల వెండియును బైఁడి దడఁబడఁగ. భీమ. 1. 40.

మ. ... బాంధవాచార్యమా, న్యులగేహంబులనుం దడంబడుచు నుఁడు న్వెండియుం బైఁడియున్. విప్ర. 1. 41.

8. కొంకు, జంకు; సందేహించు.

(ఈ యర్థమున వ్యతిరేకక్త్వార్థకముతోనే ప్రయోగములు గానఁబడుచున్నవి.).

చం. ... స్వస్థుఁడై, యడరి నిశాచరాగ్రణి మహా గిరిపోలిక సుస్థిరాకృతిన్, దడఁబడ కేఁగుదెంచి హరిఁ దార్కొని మార్కొని విక్రమంబునన్. ఉ. రా. 2. 101.

చం. ... దొంగవే, డబమునఁ దెచ్చికొంటి మె తడంబడ కిట్టు లనంగ న్యాయమే. రంగా. 2. 215.

తడఁబ (ఱ) ఱుచు స. క్రి. (√తడఁబడు) తడఁబడఁజేయు.

(కలఁతనొందించు, క్షోభపెట్టు)

చం. .... పటువేదనఁ గందిన యంతరంగమున్, బడుగయియున్న మేను నయి భామిని వత్సవిహీన ధేనువుం, దడపఱుపంగ వచ్చుఁ దనదైన్యము శూన్యతయుం గనుంగొనన్. హరి. పూ. 8. 155 (ఇట ఔపమ్యవాచకము).

కం. సంగీతకళలఁ జెలఁగుకు, రంగాక్షి బెడంగులం గరంగుట తప్పో, భంగించి యితరకాంతఁదో, ఱంగుట తప్పో తడంబఱచి పురుషులకున్. కళా. 7. 224., 8. 105.

కం. ఒడలికి నలజడియైనన్,గడఁగి సమాశ్రయము నేన కావించెద ని,ప్పుడు వైరు లధికులైనన్, దడఁబఱచెద నాదు బుద్ధిశాలిమి పేర్మిన్. నా. పంచ. 3. 154., మై. 3. 68.

(తాఱుమాఱుచేయు, మార్చు).

కం. మడివా లొడయనివస్త్రము, తడఁబఱచిన నమ్మికొనినఁదా రో యిడినన్,బడిదియవెట్టినఁ గట్టిన, నడయఁ బణత్రయము దండు వరువఁగ వలయున్. విజ్ఞా. ప్రా. 61.

ఆ. నలుపు గిలుపు దంపతుల కొకప్పుడు దడం,బడును గాని యెట్టియెడల నట్లు, జగతి నాఁడుఁ దనము మగతనమును దడం, బఱుచుకొనుట యొందు నెఱుఁగఁబడదు. కళా. 5. 92.

తడఁబాటు వి. (√ తడఁబడు). 1. (భయాదులవలనఁ గలుగు) తొట్రుపాటు, తబ్బిబ్బు.

సీ. తడఁబాటుఁబూన దుత్తమ రసజ్ఞస్థానవాటిఁ బాటిలు నాట్యపాటవమున. వసు. 1. 60.

సీ, తడఁబాటు గలదు వేదముల నాతని కంచుఁ బరమేష్ఠి మెచ్చరు ధరణిసురులు. విజ. వి. 1. 4.

సీ. కమ్మనెమ్మేనిగ్గు కడఁగెడుబలుసిగ్గు తడఁబాటు నడజగ్గు తగ్గుమొగ్గు. దశా. 8. 33.

2. వ్యత్యాసము, తాఱుమాఱు.

సీ. ... రాజిలుఁ దడఁ, బాటు వీడ్పాటు నా వ్యత్యయ మగు... ఆం. భా. 2. 174. (ప్రాఁత ప్రతిపా.).

ఉ. ... శంకరుఁడొకని నెవ్వనినేఁ గొనితేరఁబంపినన్, బట్టఁగ వచ్చినారొ తడఁబాటున పీనిమతిభ్రమంబునన్. శివరా. 4. 56.

3. బాధ; పొరపాటు, ప్రమాదము.

గీ. వసుధలోపల నిరువురు వాసుదేవు, లున్నఁ దడఁబాటు గాదె....హరి. ఉ. 6. 93.

చం. బరవస మొప్ప గాలితడఁబాటు మెయిన్ గవిఁ దూఱి యొక్కకు,ర్కురము తమంబులో వెరఁజి కోఱల చేఁ గబళించి పొట్టపెం, జెర నుడుమంచుఁ దెచ్చి కని చేవ దొఱంగక త్రుంచివైచె... మనుచ. 4. 62.

(గాలితడఁబాటు – జాగిలములు పసిపట్టుట యందలి పొరపాటు).

4. చలనము.

సీ. మొలకచన్నులతోడి ముచ్చట కఱ్ఱాడు చెలువునఁ దడఁబాటు చెవులు వ్రేల. విప్ర. 1. 68. (తడఁబాటు చెవులు – చలనముగల చెవులు).

తడక – తడిక వి. 1. ఆకులు వెదురు బ్రద్దలు మున్నగు వానితో చాఁపవలె అల్లి దడి తలుపు మున్నగు వానివలె ఉపయోగించుకొను సాధనము.

సీ. బంధుల కిడఁ డంచుఁ బరుల దూషించును దవయిల్లు చొచ్చినఁ దడకవెట్టు. వేణు. 93.

(వ్యావ.) మఱుఁగుకొఱకు ఇంటిచుట్టును తడకలు కట్టినారు.

కొబ్బెరతడకమీఁద కూర్చుండినారు.

వారియింటికి మేదరతడకలే తలుపులు.

వెదురుతడకలు,వట్టివేళ్ళతడకలు.

2. తడకవలె శిథిలముగాను నిస్సారముగా నుండు వస్తువు (వాక్యరచన మొ.).

కం. పొడవును బోడియునై యిల,నడతాడిం బోలి కరమునం బుస్తకపుం,దడక ధరియించి కటిఁ జిం,పుడువల్కము దూల బుద్ధముని శిష్యునితోన్. ప్రబోధ. 3.20.

సీ. కుడికరంబున నఱుగుడు వేణుదండంబు గూని వీఁపునఁ జింపి గొడుగుఁదడక. జై. భా. 7. 197.

(వ్యావ.) అతని ఆంధ్రీకరణము తప్పులతడక.

తడకలు కట్టుట – హేళనము సేయుట.

(వ్యావ.) వానిని తడకలు కట్టి పంపినారు.

తడకట్టు స. క్రి. (తడ^1+కట్టు. క. తడెకట్టు. త. తడైక్కట్టు) అడ్డగించు, నిరోధించు.

కం. పొడమెం గవ్వపుగుబ్బలి,నడు నెత్తముమీఁదఁ గుందనపుఁగొండఁ జెలం,గెడువేల్పువీటి చెలువము, తడకట్టఁగఁ జాలునొప్పిదంబుల తోడన్. వరాహ. 11. 31. (ఇట ఔపమ్యద్యోతకము)

విశ. అడ్డగించునది, నిరోధకము.

చం. చలువలరచ్చపట్టు జలజంబులతుట్టు విరాళికల్కిప్రో,గులకనుకుట్టు జక్కవలగొట్టు చకోరుల మేలియట్టు రే,పొలఁతుక తాళిబొట్టు తమపుందడకట్టు సరోజసాధముల్, గల చెలితోడఁబుట్టు తొలుగట్టుపయిం గనుపట్టె నంతటన్. రా. వి. 7. 8.

సీ. పిడుగుకైదువు పెట్టు తడకట్టు గాఁ బయోధి మహౌషధిసంబు చమరె ననఁగ. వసు. 5. 36.

వి. అడ్డగింత (శ. ర.).

తడకద్రోపరి – తడికద్రోపరి వి. (తడక+త్రోపు+అరి^{3}) తలుపు త్రోసివేసి ఇంటిలోపల దూఱెడి దొంగ, కవాటనోదకుఁడు.

సీ. తడకద్రోపరి ముడివిడుపులు మఱి దొంగపని చుక్కవాతైనఁ బస్తుహారల. వేం. పంచ. 4.240. (తాళపత్త్ర)ప్రతి. పా.

తడగము – తణగ (గా)ము వి. ఎద్దుమీఁదనుంచి నీళ్లు తెచ్చెడి తోలుసంచి. పక్కాలి.

ద్వి. ఒడలిచీర నెఱుఁగ కుదరంబు పెద్ద,తడగం బుగతిఁ దోఁపఁ దనప్రక్కలందుఁ, బడుగును

బేకయుఁ బలెఁ బడి మునిఁగి,పడుచులుఁగూర్కంగ....ద్వి. హరిశ్చ. ఉ. 1956 పం.

తడ(కా)గాలు వి. (తడ^{1}+కాలు) 1. తొట్రుపడుకాలు, భయాదులచే కంపించుకాలు.

సీ. ఉడుగనివిభ్రాంతిఁ దడకాళ్లుపడ నిల్చుభామలు డాగఁ జీకటులు సేసె. వసు. 1. 46.

(తడగాళ్లుపడన్ – కాళ్లువడఁకుచుండఁగా అని భావము).

2. మల్లబంధ విశేషము, ముప్పదిరెండు విన్నాణములలో నొకటి.

గీ. లాఁగు సమసీసము తడకాల్. సందు సీస, మంజ మెడపట్టు నాఁగఁ జెన్నలరుచుండు, ముప్పదియు రెండు విన్నాణములకుఁ బేళ్లు. ఆం. భా. 2. 209.

తడప వి. (త. తడల్) వృక్షత్వక్కు, చెట్టుపట్టు; తాటికమ్మ మున్నగువానినుండి తీయునార.

సీ. ... తొడు పట్ట తోలుక తోలు చెక్క. ఆ. తొంట చెక్కు తడప యంట త్వగాఖ్య యౌ. ఆం. భా. 2. 37.

(వ్యవ.) దడి కట్టుటకు తడపలు లేవు.

తడపెట్టు – తడఁబఱుచు. స. క్రి. (తడ^{1}+పెట్టు- క. తడెయిడు. త. తడైప్పడుత్తు.). తాఱుమాఱు చేయు, వ్యత్యస్తముచేయు.

చం. తలఁపులు సిక్కుసీరువడఁ దాల్మలు పెల్లగిలంగఁ జూడ్కు లా,కులపడి చూపుపండువులు గోరఁగఁ గోర్కులక్రందు చేష్టితం, బులఁ దడపెట్ట... హరి. ఉ. 3.8. (శ. ర. పా. 'తడఁబెట్ట' ముద్రి.పా.).

తడము – తడవు. స. క్రి. 1. అరయు, రక్షించు.

గీ. ఎప్పు డెయ్యెడ నేమిట నెట్టులయ్యె, వలసె నమ్మెయి నారయు మలసి డస్సి, నొచ్చి యైనను నేమఱ కిచ్చఁ దలఁచి, తడమి నాచేత దీవన వడయు మమ్మ. భార. విరా. 2. 214.

2. నిమురు, చేతులతో అట్టిట్టు స్పృశించు.

వ. .... అని విధి నుల్లాపించుచు వక్కసుమకోమలి నల్లనల్లన తడిమికొని వచ్చి....కు. సం. 5. 623.

తడయు అ. క్రి. (క. తడె. త. తడైదల్) 1. జాగుసేయు, ఆలస్యముచేయు; ఆలస్యముగానుండు, మసలు,

సీ. కడు నిద్రఁ గానక తొడరుచు వడిగొని నడవంగ నేరక తడయుచున్న, నెఱిఁగి చెచ్చెరఁ దల్లి నఱకడ నిడి... భార. ఆది. 6. 160.

ఆ. అడవిలోన నేము దడసినదినము ల,న్నియు గణించిన యంబునిధి పురంబు, రేపకడయ ముంచు... భార. మౌ. 197.

కం. కుడిక న్నదరఁ దొడంగెను దడయం డొక కీడు లేక ధరణీశుం డె,య్యెడ రైన నిన్నుఁ బిలిచెనొ... భా. రా. అర. 2. 63.

2. ఆలస్యమగు, ఎడ యగు, కాలవిలంబ మగు.

కం. సకలైశ్వర్య సమృద్ధులు, నొకతల సంతాన లాభ మొకతల యది యే, టికిఁ దడసె నిందురేఖా, మకుటునికృప యేల లేదు మన కిప్పాటన్. కాశీ. 3. 216.

(దీనివ్యతిరేకక్త్వార్థక మగు 'తడయక' అనునది పెక్కుపట్ల 'చెచ్చెరన్, శీఘ్రముగా, తోడ్తోన్' అను నర్థములయం దుపయోగింపఁబడుచున్నది).

సీ. సంధ్యలం దొనరించు సద్విధుల్ గడచిన ధర్మలోపం బగుఁ దడయ కేల, బోధింపవైతి... భార. ఆది. 2. 158.

మధ్యాక్కర. తడయక పుట్టిననాఁడ తల్లిచేఁ దండ్రిచే విడువఁ బడితి.... భార. ఆది. 4. 102.

మధ్యాక్కర. కడు నిమ్మగా దున్ని బీజములు సల్లి కర్షకుం డున్నఁ, దడయక వర్షంబు గురిసి కావించుఁ దత్ఫలసిద్ధి. భార. అర. 1. 235.

జ: తడవు^{2},

తడవ వి. (త. తడవై) ఆవృత్తి, తేప.

(వ్యవ.) ఇం కొకతడవ పాఠము చదువుము. వానికొఱకు నాల్గుతడవలు వానియింటికి వెళ్ళితిని.

ఒకతడవ – ఒకమారు, ఏకవారము.

కం. ఒకమరి యొకపరి యొకమా, టొకసారొక తేపయనఁగా నొకపా ఱనఁగా, నొకవిడుత యొక్కతూకన, నొకతడవ యనంగ మఱియు నొకతూరి యనన్. గీ. ఏకవారం బనుట కొప్పు

నిన్ని పేళ్ళు. ఆం. సం. మాన. 62, 63.

తడవాటు వి. (తడ^{1}+పాటు. త. తడై) అడ్డము, నిరోధము.

ద్వి. దంటమాటలు గొన్ని తడవాటు వన్ని, గెంటక నో రార్చి గెల్వఁ జూచెదవు. ద్వి. హరిశ్చం. పూ. 290 పం. (తడవాటువన్ని - అడ్డముగా పన్ని).

తడవాడు – తడవియాడు. అ. క్రి. (√తడవు^{1})

1. (శిశువులు) చేతులతోను మోఁకాళ్లతోను ప్రాఁకు, దోఁగాడు.

కం. తడవాడిరి బలకృష్ణులు, దడ వాడిరి వారిఁ జూచి తగ రంభాదుల్, దడవాడి రరులు భయమునఁ, దడ వాడిరి మంతనములఁ దపసులు వేడ్కన్. భాగ. 10 పూ. 290.

2. తడఁబడు, కలవరపడు, కలఁగు.

కం. తడవాడి రరులు భయమున... భాగ. 10 పూ. 290.

స. క్రి., అ. క్రి. వెదకులాడు, వెదకు.

గీ. చూపు చాలమి వివిధరూపోపకరణ, వితతిఁ దడవాడు జనకునానతి శిరమునఁ, దాల్చినిద్దంపు బుద్ధిఁ దద్దారకుండు, చక్రహస్తార్చనమున కుపక్రమించు. పాండు. 2. 19.

ఇట్లే తడవులాడు.

(వ్యవ.) డబ్బుకోసము వాఁడెంతో తడవులాడుచున్నాఁడు.

తడవియాడు – తడవాడు.

అ. క్రి. (దోఁగాడు)

సీ. తల లెత్తి మెల్లన తడవియాడెడువేళఁ బన్నగాధీశులపగిదిఁ దాల్తు. రు...భాగ. 10. పూ. 281.

గీ. తడవియాడె వసుంధరాస్థలమునందు, విశ్వపతి తత్త్వ మనుమణి వెదకురీతి. కాశ. 3. 30.

గీ. మన్మథాకారుఁ డొక రెండుమానికంబు, లిరువు రేణాయతాక్షుల కిచ్చి మఱల, నొకతె మణి వేగఁ గైకొనె నొకతె మణికిఁ, దడవియాడుచుఁ బృథుపయోధరములంటె. గంధ. 60.

తడవిల్లు వి. (తడ^{2}+విల్లు) తడ బ్రద్దలతో చేసిన విల్లు.

సీ. తడవి ల్లోకప్పుడు విడువని చేతుల మోము చూపెడునట్టి ముట్టు గనెనె. వాల్మీ. 2. 121. (మోము చూపెడునట్టి ముట్టు – జపము చేసికొనుటకు పనిముట్టగు గోముఖము.).

సీ. తడవిండ్లు సేపట్టి తడయక యెఱుకు లై యార్చుచు... భార. అర. 1. 300.

మ. తడవిండ్లున్ గఱి మేనులున్, బికిలిపూదండల్ మిటారించుపెన్, విడెముల్ జేగురునామముల్ బదనికల్ పెంపొందు లేఁదీఁగలున్, గడియంబుల్ పులితోలుచల్లడములున్ గాసెల్ పిసాళింపఁగాఁ, దుడుముల్ గూడుక వచ్చి చెంచులు నరేంద్రున్ గాంచి హర్షంబునన్. ఉ. రా. 7. 387.

తడవు^{1} స. క్రి. (క. త. తడవు.).1. నిమురు, చేతితో దువ్వు.

గీ. అయ్యుపేంద్రుండు నొచ్చిన హయచయంబుఁ, దడవి తేర్చి యుదగ్రతఁ దఱుముటయును. భార. భీష్మ. 2. 141.

సీ. అరథికోత్తముఁ డచ్యుతుఁ జూచి రథ్యమ్ములు మేనుల నలుఁగు లుండ. గీ. నురవడింపవు వీరల సరకుగొవక, వీని నిప్పుడ యమ్ములు విడిచితడవు, మనుడు...భార. ద్రో. 3. 151.

సీ. నివిరెను దడవె నా నిమిరె నంచని యొప్పు... ఆం. భా. 3. 133.

చం. ... మట్టికాసెలన్, బిడియము లంట దోఁపి పృథుభీషణ బాహుల సాళువంబులన్, దడవి కెరల్చుచున్ జనిరి నాథుని మ్రోల నృపాల నందనుల్. మనుచ. 4. 30. ('తడుము' శ. ర. పా.).

2. వెదకు, అన్వేషించు; వెదకిపట్టు, కనిపట్టు.

కం. ఇందాఁక విశ్రమించితి, మిందు నినుం దడవి కంటి మిప్పు డిచట నీ, కుం దెఱ డప్పి కురుపతి, నందన రమ్మింక రణమునకు నాయితమై భార. శల్య. 2. 66.

కం. వినయమున దేవిఁ జేరం, జని యభివాదనము సేసి జానకి రఘునం, దనుదూత నేను మారుత, తనయుఁడ వానరుఁడ నిన్నుఁ దడవ నిచటికిన్.

వ. అరుదెంచితి....భార. అర. 7. 29, 30.

సీ. ... నెమకెఁ, బరికించెను దడవె నరసె ననంగ

నన్వేషించె ననుటకు వెలయుచుండు. ఆం. భా. 3. 122.

సీ. గురుదేవమాన్యుండు కులగోత్రరహితుండు దలిదండ్రు లెవ్వరో తడవఁ గానము... భాగ.10 ఉ. 790.

గీ. జలములోన మత్స్యంబులు మెలఁగుజాడ, తెఱుఁగరాని చందము బుధు లిచ్చ నడచు, తెరువు లన్యుల కెఱుఁగుట యరిది వానిఁ, దాను దాంతుడై శాంతుఁడై తడవ వలదె. హరి. పూ, 8. 91., భార. ఉద్యో. 3. 367.

3. సంగ్రహించు, సంపాదించు.

సీ. ధర్మమార్గంబునఁ దడవినధన మెల్ల ధరణీసురుల కర్థి దాన మిచ్చి. దశకు. 6. 14.

ఆ. కర్ణసింధురాజ కౌరవేంద్రాదుల, తలల పాగ లెల్లఁ దడవి తెచ్చి, యేమహాత్ముబలిమి నిచ్చితి విరటుని, పుత్రి యడుగ బొమ్మపొత్తికలకు. భాగ. 1. 365,

4. తాఁకు, అంటు, ముట్టు.

సీ. హరితిరుమాళిగ గరుడధ్వజాంచలం బొకకొంత గన్న పుణ్యుండు వీఁడు గీ. వీరిఁ దడవుట యెట్లని క్రూరవృత్తి, యముని దూతల నీబంట్లు సమయ మోఁది. వరాహ. 10. 16.

కం. తలఁ దడవి బాసచేసిన, జలజాక్షుల నమ్మరాదు...సారంగ. 2. 8.

గీ. ....వివిధ, దుర్గుణంబుల ప్రోవులు ద్రోహమతులు, వారకాంతలఁ దడవిన వచ్చుఁ గీడు. పాండు. 3. 43.

5. ఎంచు, గణించు, తలఁచు.

ఉ. ...కాల్గడ దలయంపిగా నిదురగైకొన నేనది యంతరంబుగాఁ, గడఁగి మదంత హేతువగు గర్భము నొంచితి దీనిఁ దప్పుగాఁ, దడవక సైఁపఁగా వలయుఁ దల్లి నినుం గొనియాడ లోకముల్. హరి. పూ. 1. 87.

శా. ... హేమా హేమీలు ఘటాఘటీ లతిరథుల్ మాంధాత లీసాము తేలా, హీనాధిక భావముల్ తడవరా దంచున్ వితాకుండనై. వరాహ 10. 8.

6. ఆలోచించు, విచారించు, చింతించు.

కం. ... ఎయ్యెడ నైనను బుద్ధి నొనిపి, తడవి కనికొనఁగవలయుఁ దగవుఁ దగమియున్. భార. శాం. 2. 157.

కం. బలియును భిక్షముఁ బెట్టక, యిలువేల్పులఁ బూజసేయ కిచ్చమెయి గృహస్థులు గుడుతు రతిథిసత్కృతి, తలఁపరు పితృమేధవిధులు దడవరు బుద్ధిన్. హరి. ఉ. 9. 47.

7. ఉచ్చరించు, నుడువు. పేర్కొను.

సీ. ఏ నీ లసన్నామ మేప్రొద్దు భక్తితోఁ దడవివ బంధసంతతులు వాయు. భాగ. 10 పూ. 1702.

చం. వెడలుదృగంబుపూరములు వెల్లిగొనం బలవించె దైవమున్, దడవుచుఁ బంచమధ్వను లతానము లీనుపికాంగనాగతిన్. కాళ. 1. 50.

గీ. ఇట్టివి గదయ్య చెప్పఁబోయిన నుపమలు, వీనిఁ దటవ సిగ్గొదవు నవ్వెలఁది నెంచి. ప్రభా. 2. 64,

8. ప్రసంగించు, ప్రస్తావించు, తలపెట్టు; అడుగు, ప్రశ్నించు.

కం. దానఁ గడు క్రౌర్యములతో, నానెలఁతలు జగడమాడి యపు డుభయకుల, న్యూనాధిక భావము లభిమానంబునఁ దడవికొనిరి మచ్చర మెక్కన్. పరమ. 5. 367.

వ. ... ద్వారకానగరంబునం గలభాషిణిగానంబు వినుచున్న సిద్ధుండు తత్ప్రశంసాప్రసంగంబున మణికంధరుని మాటఁ దడవుటయుఁ దలంచుకొని యాచంచలాక్షి సిద్ధుని నభివీక్షించి... కళా. 3. 38.

ద్వి. తడవినమాటకుఁ దగినయుత్తరము, నుడువక ప్రాజ్ఞుండు నో రెత్తుకొనునె. ద్వి. హరిశ్చ. పూ. 323 పం.

9. ఉగ్గడించు, వెల్లడించు.

గీ. నేను మీదావ నగుట మీగానకథలు, వడిన నవ్వేళఁ గొదవలు దడవరేమొ. కళా. 2. 43.

కం. నను నావృత్తాంతంబును, దనమనమునఁ గనియు నేమి దడవక ననుఁ బొమ్మని యూసంపద లెల్లను, నొనరఁగ నొడఁగూర్చి నన్ను

నొడయనిఁ జేసెన్. భాగ. 10 ఉ. 1030.

10. ప్రశంసించు, స్తుతించు.

సీ. వాసంతికా మంజరీ సమంజసకవిత్వ నివాసుఁ గోవిఁ గాళిదాసుఁ గొలిచి, గంభీరపదహృద్య గద్య ప్రబంధ విభ్రమరమాపారీణు బాణుఁ దడవి. వరాహ. 1. 18.

ద్వి. శ్రీవేంకటాధీశుఁ జిరకృపావేశు, దేవాదిదేవు సందీప్త ప్రభావుఁ, దలఁచి భూనీళలఁ దడవి... ద్వి. పరమ. 1. 11 పం.

11. దూఱు, నిందించు.

కం. కర్మములు మేలు నిచ్చును, గర్మంబులు గీడు నిచ్చుఁ గర్తలు దనకుం, గర్మములు బ్రహ్మకైనను, గర్మగుఁడై పరులఁ దడవఁగా నేమిటికిన్. భాగ. 10 పూ. 32.

వ. ... ఇప్పుఁ మసాధ్వికి మాయమ్మకు నిట్టిదూఱు తెచ్చిన యపచారంబు సంభవించుచున్నయది గావున నామీఁదఁ గారుణ్యంబు గలుగుట యీపుణ్యవతి నేమియుం దడవక మన్నించుటయ యని వేఁడుకొని...పరమ. 4. 195.

సీ. కవితోడ నలిగినఁ గానిపద్యముఁ జెప్పుఁ గడు బ్రముచ్చుఁ దడవినఁ గన్నపెట్టు. నీతి. 21.

12. చేయు; చేయఁబూను.

సీ. నగరికి నాదాయ మగువేళ యిది యని తగవు మాలిన పనుల్ తడవి రేని. విప్ర. 5. 40.

కం. మునినాథ నీవు మునుముట్టనె చెప్పినఁ జాలు మఱి కడంగుఁడు నాపైఁ, గినియ విని యతఁడు దర్పిత, దనుజకృతం బని రణంబు దడవున్ బిదపన్. ఉ. హరి. 5. 185.

13. పెనుచు, పోషించు.

గీ. తల్లిగొను నన్నపానముల్ తన్నుఁ దడవ. మార్క. 2. 57. (శ.ర.పా. "తనువుఁ బెనుప" ముద్రి. పా.).

అ. క్రి. 1. (శిశువు), చేతులు మోకాళ్లు నేలపైనాని ప్రాఁకు, దోఁగాడు.

సీ. ముద్దులు దొలఁకాడ మోఁకాలఁ గేలను దడవుచు....హరి. పూ. 5. 190.

2. కడఁగు, యత్నించు.

గీ. .... నారాయణాస్త్రంబుఁ గార్ముకమునఁ, బూనఁ దడవ... భాగ. 4. 347.

ద్వి. పడఁతి నీ పలు గెంపుపస గన్నవాఁడు, తడవునే యాత్మఁ జింతామణిఁ దలఁప. ద్వి. పరమ. 2. 52 పా.

3. వర్తించు, మెలఁగు.

కం. ఉడివోని సిరుల నిటువలెఁ, దడవెదు నయ్యాల్మగళ్లఁ దనియింతురు...నీలా. 1. 53.

జ: తడవాడు, తడవియాడు, తడవుకొను, తడవుడు.

తడవు^{2} వి. (√తడయు. క. తడవు. త. తడై.)–

1. ఆలస్యము, జాగు.

కం. వైరోచనకరవితరణ, ధారాసలిలంబు నిశ్చితంబుగఁ దనచే,యూరం దొరఁగం దడవ య, వారణ మెయివామనుం డవామనుఁడయ్యెన్. హరి. ఉ. 10. 252. (తొరఁగం దడవ – తొరఁగుటయే తడవుగ, అనఁగా 'వెంటనే' అని భావము.)

కం. ద్వారవతి కేఁగి మన మీ,దారుణవిధి సెప్పఁ దడవ దడయక కడిమిన్, దా రక్షకుఁడై కడఁగును, దారపరాక్రముఁడు చక్రి దయ దళుకొత్తన్. హరి. ఉ. 4. 58. (చెప్పఁ దడవ – చెప్పుచేతడవుగ, అనఁగా చెప్పినవెంటనే అని భావము).

ద్వి. పుట్టెడుఁ బుత్రుండు పుట్టఁగఁ దడవ, పెట్టుమీ బసవఁ డన్నేరు పెంపార. బస. పు. 3. 371 పం. (పుట్టఁగఁదడవ – పుట్టుచేతడవు, అనఁగా 'పుట్టిన వెంటనే' అని భావము).

తడవుసేయు – తడయు, ఆలసించు.

గీ. తడవుసేయక రక్షింపు తమ్మిచూలి. హర. 3. 14.

కం. ఈ వాయుపుత్రుఁ డాజిన్, ద్రావుదు నే దుస్ససేనురక్తం బనియెన్, ద్రావఁగ శక్యం బేనిన్, ద్రావు మనం గాదె యింక తడవేమిటికిన్. భార. ఉద్యో. 4. 195.

కం. ఈయరద మెక్కి విజయం, చేయుము జగతీశ తడవుసేయక యనినన్. విక్ర. 2. 79.

2. చిరకాలము, దీర్ఘకాలము.

సీ. ... పతి రాక తడవుండ నుత్కంఠఁ దాల్చునింతి, విరహోత్క...నరస. 2. 40.

గీ. పచ్చఱామానికంబుల పళ్ళెరములఁ, బచ్చగందనికూర లేఁప్రడమిఁ జూచి, పెట్ట రని పెండ్లి పెద్దలు పెడమువెట్టఁ, బెట్టుటకు నఁగనలకును బట్టెఁ దడవు. నైష. 6. 122.

(ప్రథమేతర విభక్తి ప్రత్యయము లగు ‘కు, పట్టి’ మొదలగునవి పరమగునపుడు బహువచనముననే దీనికిఁ బ్రయోగములు కన్పట్టుచున్నవి).

గీ. తడవులకుఁ గల్గె మనుజయూథ ప్రచండ,పలలపారణతద్రక్తపానకేళి, లాలనామోద మీ సుమాశంబుమీఁద, వరుస నందఱు గంతులు వైవుఁ డింక. కువల. 2. 102.

సీ. తడవులనుండియుఁ దపము సేయఁగఁ బూని మణికంధరుఁడు పాట మాని యునికి. కళా. 2. 53.

చం. తడవులఁ బట్టి యేము సతతంబును బోదుము వాని వీటికిన్. ప్రభా. 1. 118.

3. (కాలమునందు) తెఱపి, అవకాశము.

వ. ... ఏ మేమి యెక్క డెక్కడ నని యడుగు వారికిఁ దెలివిపడ నుడువం దడవు లేక పారిజాతంబు పారిజాతం బని పలుకుచు రణసంభ్రమంబునం బరిభ్రమించు వారును...పారి. 4. 66.

4. కాలము, తఱి, సేపు.

చం. గడెతడ వాతఁ డొక్కపనిగాఁ జని యిటకి రాక యుండినన్, దడఁబడు...శశాం. 2. 73.

సీ. కులమహీధ్రముల నుగ్గులు గాఁగఁ బిడికిళ్ళఁ బొడుతుమే యొక్కింతతడవులోన. రాజ. చ. 2. 57., ఆము. 6. 9.

విశ. అధికమైనది (దినవత్సరాది); చిరము.

సీ. చిలుకను దడ వేండ్లు జీవింపనీయక మఱి మఱి కాకుల మనిచినట్లు. రసిక. 3. 40,

ఆ. తడవుదినములకును ధరణీసురశ్రేష్ఠ, మాకు మీకు సంగమంబు గలిగె. కుచేల. 2. 78.

సీ కాకి పిట్టకుఁ జాలఁ గడ లేని బ్రదు కిడి చిలుకకుఁ దడవేల చేయఁ డయ్యె. నీలా. 1. 111.
(తడవు – తడ వగుబ్రదుకు, చిరాయువు).
జ: తడవుల నిడుపఁడు, తడవుసూపు.

తడవుకొను – తడవాడు అ. క్రి. (√తడవు^{1}) వెదకికొను.

సీ. .... తరవాయి దప్పక తడవికొనక. సకలనీతి సమ్మతము 35 పొ. 307 పం.

తడవుడు వి. (√తడవు^{1}) వెదకుట, అన్వేషణము.

సీ. వెదకుడు తడవుడు వెనకుడు రోయుడు నెమకు డనంగ నన్వేషణ మగు. ఆం. భా. 2 173.

తడవులనిడుపఁడు వి. (తడవు^{2}లు + నిడుపు + అఁడు. శ.ర.–చిరకాలము నుండి యుండు దీర్ఘశరీరము గల సర్పము–) అనంతుఁడు, శేషుఁడు.

కం. పడియెడు తలలుం జేతులు, నడరించులకోరిగములు నన్నన్న నెఱిన్, నుడువులపడఁతుకకై నన్ దడవుల నిడుపనికి నైనఁ దరమే యెన్నన్. అచ్చ రా. యు. 560.

సీ. తగు పిదఁపుఁ బెద్ద తడవుల నిడుపఁడు పాఁప ఱేఁ డన శేషఫణికి సంజ్ఞ. ఆం. భా. 1. 147.

తడవుసూపు అ. క్రి. (తడవు^{2} + చూపు) తడవుచేయు, ఆలస్యముచేయు.

గీ మగువ సంకేతగృహములో మగఁడు లేక, తడవుసూపినఁ గెమ్మోవిఁ దడుపుకొనుచు, నొనరు తాంబూలదళ మెల్ల నుమిసివైచెఁ, బలుకు సగ మయ్యె వాల్చూపు నిలుపదయ్యె. గంధ. 115.

తడాకము సం. – తటాకము.

తడాగము సం. వి. అ. పుం. న. 1–జలముచేతఁ గొట్టఁబడునది – తటాకము, చెఱువు. 2. యంత్రకూటకము, మృగములను బట్టుబోను.

తడాఘాతము సం – తటాఘాతము.

తడి వి. (√తడియు క. తడి.) 1. తేమ, ఆర్ద్రత.

సీ. ... తడి యొత్తె భక్తమందారునకును. హర. 2 37.

చం. చిరసముపార్జితాగ్ని తడిఁ జెంది నశించు నటంచునో...ఆము. 2. 33.

2. నీరు.

కం. తడి గంట నెపుడుఁ దఱుఁగక, కడి దఱుఁగఁగ వడియుఁ దఱిఁగి గాసిన్ బుడమిన్, బడినఁ గనరాక మంచపుఁ, దొడుగఱ లైరట్ల రుజలతో

నే మందున్. మనుచ. 3. 131.

సీ. విషము పైనిలుపుట వెరవు గా దనుచునో తడి యొత్తులను మేనితళ్లు తుడిచి. చంద్రా. 4. 262.

చం. తడి తల డిగ్గి ముంప జడతం దుద ఱెప్పలఁ గన్ను విప్పి పుల్పొడుచుచు నీరు ముంగఱలపోలిక ముక్కునఁ గూడ...ఆము 4. 118.

3. తడిబట్ట, ఆర్ద్రవస్త్రము.

సీ. తడి గట్టినట్లు చందనకర్దమంబు వాడినతనూలతమీఁద నెనయ నలఁది. కవిరా. 3. 188.

4. విపత్తు, ఆపద (త. తడి - చంపుట.).

సీ. నశియించిపోయె వంటరుల సిరస్తాలు గజతురంగములు తాకట్టు వడియె, గీ. ధార్మిక స్థానమున కిట్టితళ్లు పుట్టె. రామలిం. 69.

విశే. తేమగలది, ఆర్ద్రము.

గీ. దరులతడివండు పొదువుమూఁపురము లంటు, ఱెల్లుగంటల నాఁబోతు లుల్లసిల్లె. ఆము. 4. 156.

తడిగుడ్డతో గొంతు కోయుట - పైకి మంచిమాటలాడుచు రహస్యముగ హానిచేయుట (వా.).

తడి సం. విశే. (ఇ) కొట్టునది వి ఇ. పుం. ఆఘాతము, కొట్టు, దెబ్బ.

తడిక - తడక, తడుకు వి. (క తడికె. త. తట్టి).

1. ఆకులు వెదురు బద్దలు మున్నగువానితో చాఁపవలె అల్లి, దడి తలుపు మున్నగువానివలె ఉపయోగించుకొను సాధనము.

ఆ. ఆఁడుదాని బొంకు గోడ పెట్టినయట్టు, పురుషవరుని బొంకు పూరితడిక. స్త్రీల నేప్పులు భువి చీకురాయి తపము, విశ్వ... వేమన. 2. 329.

సీ. పిడుకకుంపటు లాకుఁదడికలు ప్రోగుత్రాళ్వాడి గొడ్డండ్లు మవ్వంపుటుటులు. శుక. 1. 165.

2. కవాటము, తలుపు (చూ. తడికద్రోపరి).

3. నిస్సారమగు వాక్యరచన.

కం. ... జల్లిమాటల, యతుకడపుందడిక సభల కర్హంబగునే. ప్రబంధ. 21.

(వ్యావ). వానిగ్రంథము తప్పులతడిక.

జ: తడికద్రోపరి.

తడికద్రోపరి - తడకద్రోపరి వి. (తడిక + ద్రోపు + అరి^{3}) తలుపు ద్రోసివేసి లోపలఁ దూఱెడిదొంగ, కవాట నోదకుఁడు.

గీ. తడికద్రోపరి యవఁగను దనర నొఁగ, వాట నోదకుఁ డనుచుఁ జెవ్వందిలింగ. ఆం. భా. 2.291. (ప్రాంత ప్రతిపా.).

తడిగ - తలిగ, తలియ, తళిగ, తళియ. వి. (సం. స్థాలికా. ప్రా. థాలిఆ. త. తళిపై, హిం. థాలీ.) భోజన పాత్రము.

చం. పొడఁగనవచ్చు వారికిని భోగము వారికి నాట వారికిన్, దడిగలు మోచువారికిని దండలు గట్టెడువారికిన్ ... ధనాంబరభూష లొసంగెఁ బొంగుచున్. శ్రీరం. మా. 6. 77.

తడితీయు - తడియాఱు. అ. క్రి. (తడి + తీయు.) ఆఱు, ఎండు.

గీ. పెదవి పేఱెత్తు నాలుక పిడుచగట్టు, గొంతు తడితీయు...దశా. 2.186.

తడిత్తు సం. వి. త్. స్త్రీ. - చీకటిని గొట్టివేయునది; కాంతిచే దృష్టి చెదరఁగొట్టునది - విద్యుత్తు, మెఱపు.

తడిత్వంతము సం. వి. త్. పుం. - మెఱపుగలది - మేఘము, మబ్బు. (చూ. ఉణాది. 1. 98.)

తడిపొడి విశే. (తడి + పొడి) కొంచెము తడిగాను కొంచెము పొడిగాను ఉండునది (శ. ర.).

(వ్యావ.) జ్వరము తగ్గువఱకు అన్నములో మజ్జిగ తడిపొడిగా పోసికొని తినవలెను.

తడిబము - తడిమము, తలివము. వి. శయ్య.

గీ. ... శయ్యాఖ్య చెల్లు సెజ్జ, పఱుపు తడిమము తడిబము పాన్పు...ఆం భా. 2. 164.

తడిమము - తలివము వి. శయ్య. ఆం.భా. 2. 164.

తడియాఱు - తడితీయు అ. క్రి. (తడి + ఆఱు) ఆఱు, ఎండు.

గీ. కట్టు విణ్మూత్రములు పొంగుఁ గడుపు పెదవు, లెండుఁ గుత్తుక తడియాఱు నెలుఁగు డిందు. మార్క. 2. 34.

కం. తేఱెం గొలఁకులు వే తడి,యాఱె మహీతలము...కు. సం. 6. 771.

చేతడియాఱకుండు—(భోజనముచేసి కడుగుకొనిన చేయి తడియాఱకుండు) పని జరిగి ఎంతోసేపు కాకుండు, స్వల్పకాలము మాత్రమే అయియుండు.

గీ. ఆజ్ఞ వెట్టించి చేతడియాఱ దిపుడు, దీనికెబ్భంగి మోహనంబైన వేణి, గలిగె...కాళ. 1. 54.

తడియు అ. క్రి. ఆర్ద్రమగు, క్లిన్నమగు.

చం తడిసిన యేకవస్త్ర పరిధానముతోడ విముక్తకేశియై, తొడరుచు దుఃఖభావమున ద్రోవదివోలె ....భార. సభా. 2. 307.

గీ. ఉఱికి యెఱకలు దడియ వేఱొక్కతమ్మి, కరుగు...మనుచ. 3. 16.

జ : తడి, తడితీయు, తడిపొడి, తడియాఱు, తడియొత్తు, తడిసుడి, తడుపు, తడుపుదాల్పు.

తడియొత్తు అ. క్రి. (తడి + ఒత్తు) గుడ్డతో తడి పోవునట్లు తుడుచు.

సీ ... స్నాన మాచరించి. గీ. వేగ వెడవెడఁ దడియొత్తి విధియుతముగ. ఆము. 5. 89.

సీ. గండూష మొనరించి కర్ణాటపతి చేతిపావడం దడియొత్తి...దశా. 1. 98.

వి. తడి తుడుచుకొను వస్త్రము.

సీ. ధౌతాంశుకంబులు తడియొత్తులును దేర... ఆము. 5. 89.

సీ. తల్లి దలంటంగఁ దగుమజ్జనము లార్చి యొప్పారఁ దడియొత్తు లోలిఁ దాల్చి. వీర. 3. 161.

తడిసుడు వి. (√ తడి. త. సుడు–ఎండింపఁజేయు.) తడివోవ నొత్తెడు పలుచని బట్ట.

ద్వి. సంగున మంగళస్నాన మాడించి, తరుణికి జిలుఁగారు తడిసుడు లిచ్చి. ద్వి. పరమ. 5. 428 పొ.

తడుకు వి. (త. తడుక్కు) 1. తోఁట లోనగు వాని చుట్టు నేర్పఱచెడి వెలుగు, కంచె (చూ. తడుకు వొడుచు, తడుకుఁబెండెము).

2. (—తడక, తడిక) ఆకులు వెదురుబద్దలు మున్నగువానితో చాఁపవలె అల్లినదడి, తలుపు మున్నగువానివలె నుపయోగించు సాధనము.

గీ. ... తృణముఖ్యకృతభిత్తికాఖ్య చెల్లు, దడి తడిక తడుకనఁగను దడుకిడు. ఆం. భా. 2. 12.

3. పశులను వేఁటాడువాఁడు మఱుఁగుగా నుంచుకొను సాధనము.

కం. కట్టలుకఁ దడుకుచాటునఁ, బిట్టల నురిగోలఁ దిగిచి బిఱుసున ఱెక్కల్, వట్టి విఱిచి చిక్కములోఁ, బెట్టుచు విహరించె లోకభీకరలీలన్. భాగ. 7. 59.

జ : తడుకుఁబెండెము, తడుకువొడుచు.

తడుకుఁబెండెము వి. (తడుకు + పెండెము.). ఆవరణమునకై ముండ్లకంపతో అల్లినతడక.

గీ. .... తెట్టుకొలకు, ముండ్లనల్లినతడకయై పొలిచియుండుఁ, దడుకుఁబెండె మనంగఁ జంద్రార్ధచూడ. ఆం. భా. 3. 34.

ఆ. వలస బెదర నృపతి కలఁగక ప్రజ వగ,లార్పఁ బనిచి కనుములందు నిలువ, వేలువేల యేర్చి విలుమందిఁ బనిచి తాఁ, దడుకుఁబెండె మలుక పొడను వెడలి. ఆము. 3. 27.

తడుకున – తటుకున. క్రి. విశే. ద్రు. శీఘ్రముగా; హఠాత్తుగా.

చం. ముడిఁగి ముసుంగుతో వెనుక ముందును జూడక వచ్చి లోనికిం, దడుకునఁ బోయి...కవిక. 4. 96. (శ. ర. పా. ‘దొడుకొని’....“ద్రొబ్బిన” అని రెండు ముద్రితప్రతుల పా.).

తడుకువొ(పొ)డుచు అ. క్రి. (తడుకు + పొడుచు) వెలుగునాటు, కంచెవేయు.

వ. ... మట్టలెత్తుకొని యొత్తుగల పొదరుటడవులు చొరంబాఱు పిడికడితికదుపు నుఁవడికి విఱిగిపడిన విటపివిటపంబులం దడుకువొడిచిన గతి నొండునెడలును....మనుచ. 4. 37.

కం. బలియుఁ డతఁ డిట్లు సొచ్చియు, బలవీథుల కడ్డములుగఁ బలువుంగడపెం, గెలుపుల పాళ్ళకుఁ బరులా, పొల మటు చొరకుండఁ దడుకువొడిచిన భంగిన్. కకు. 5. 155,

కం. తడుకుపొడిపించి యాకుల, గుడిసెల వసియించె మంత్రి గురుభటయుతుఁడై. ఆము. 3. 17.

తడుపు స. క్రి. (√తడియు) తడియఁ జేయు, ఆర్ద్రమొనర్చు.

గీ. అంగరాజ్యాభిషేకార్ద్రమైన శిరముఁ, దడిపె వెండియు హర్షాశ్రుతతులఁ జేసి. భార. ఆది. 6.52.

సీ. ఎలగోలుజల్లు మున్ పెళపెళ నేటవాల్పడి గాలి నట్టిండ్ల దడిపి చనఁగ. ఆము. 4. 91.

(వ్యావ.) అప్పడములకై పిండి తడిపి పెట్టినారు.

విశే. తడిసినది. ఆర్ద్రము (వస్త్రాది. శ. ర.)

గీ. పడఁతు లయ్యెడఁ దడుపుపావడలు విడిచి. భాను. 2. 90.

వి. 1. (స్నానమునకై కట్టుతడుపుబట్ట) చిన్న వస్త్రము; వస్త్రము.

సీ. అతఁడు సరస్వతి నవగాహనము సేయుచుండి యాచేరువ నోర్తు తడుపు, గట్టక నీళ్ళాడఁగాఁ జూడఁ దనదుశుక్లము నిర్గమించిన....భార. శల్య. 2. 160.

గీ. తడుపు గట్టక నీళ్ళాడఁ దగవు గాదు. కాశీ. 2. 75.

(మూ : న నగ్నా స్నాతి చ క్వచిత్. శ. ర.).

2. వటువు ఆచమనాదిక్రియలందు తడియొత్తుకొన ధరించు చిన్నబట్ట, తడి యంగవస్త్రము.

గీ. పసుపుఁగోపీనమునుఁ బచ్చపట్టు తడుపు, నమరఁ జిన్నారి చిఱుతప్రాయమున మున్ను. జగతి బలి వేఁడినట్టి వేషము ధరించి. వైజ. 3. 156.

సీ. తళుకుజన్నిదము మేధావిబొట్టును జిన్నిపట్టె వర్ధనమును జిట్టితడుపు. కళా. 4. 44.

3. (క. తడుపు) పిల్లల మొలకుఁ జుట్టెడు చిన్న గుడ్డ.

గీ. దయ నొకవధూటి మొల వన్నెతడుపుఁ జుట్టు, గోఁకె నొకయింతి కూఁకట్లు గూడఁ గట్టు. జై. భా. 8. 36.

గీ. చిఱుతకూఁకట్లు దూలాడఁ జేతిచల్ది, చిక్కములు సెలగోలలు చెలువు మిగులఁ, గిల్లుఁ జెప్పులు దొడిమన్నగజ్జె తడుపు, లెలమితోఁ గట్టి చేరువ పొలములందు. హరి. పూ. 5. 25'.

సీ. ... బాలాచ్ఛాదనాభిధ తడు పంచు నాఁగ... ఆం. భా. 2. 157. (ప్రాఁతప్రతి పా. తడుపంచె—ఆర్ద్రవస్త్రము అని క్రొత్తప్రతి పా.).

పెదవులు తడుపు—విచారముచే పెదవులు చప్పరించు, ఖిన్నుఁడగు.

కం. పెదవులు తడుపుచుఁ బదములు, గుదిగొనఁగా నొక్కచోటఁ గూర్చుండి యయో, హృదయేశ యెచట కీడ్చెదో,కద నాకుం దప్పి వళముగా దని పలుకన్. శుక. 3. 578.

క్రొత్తకుండతడుపుట—శుభకార్యమునకై క్రొత్తకుండ తడుపుట, శుభకార్యమునకు సంకల్పించుట.

(వ్యావ.) వాఁడు ఎవరియింటనైనను క్రొత్తకుండ తడపుట తడవుగా భోజనమునకు సిద్ధమగును.

తడుపుఁబొత్తులు - బోయీలు దండె యొత్తుడు తగులకుండ బుజములపై పెట్టుకొను గుడ్డచుట్టలు.

సీ. దాశాధినాథుఁ డందలము ముందఱ నిల్పి తడుపుఁ బొత్తులతోడ దండ మొసఁగ. కువల. 4. 213.

('దాకాధినాథుఁడు' అనియు 'తమిసపొత్తులు' అనియు అపముద్రితము. చూ. ప్రబంధ. 605. ఎగుభుజంబులపైఁ దడిబట్ట పొత్తులు దనరు బెస్తలు...).

తడుపుదాలుపు (ల్పు) వి. (తడుపు) బ్రహ్మచారి, వడుగు.

సీ. ... వటుఁ డొప్పు వడుగు బొమ్మచారి తడుపు దాల్పు నా...ఆం.భా. 2. 176.

తడుమన వి. (సం. జడిమన్. త. తడిమన్.) సందేహము.

కం. అడిగిన నృపసుత గా నని, నొడివెడినో యిది మనంబు నొవ్వ నని విభుం. డుడురాజ వదన నడుగక, తడుమన నొకకొంతప్రొద్దు తడఁబడఁ జొచ్చెన్. భాగ. 9. [illegible]11.

విశే. మందమైనది, అలసమైనది.

సీ. అసితోత్పలములపై ...గీ. సంభృతావలిదోలు మొల్ల పండ్లరసము, ద్రావె నన ముద్దుఁబలుకులు దడుమ నయ్యె. కు. సం. 9. [illegible].

జ: తడుమని.

తడుమని విశే. (√తడుమన) మందము, అలసము.

సీ. అన్నువ యగుమధ్య మల్లల నాడంగఁ దడుమని యానంబు తడఁబడంగ. పీ. 2. 169.

తడుము - తడవు స. క్రి. నిమురు.

(వ్యావ.) వాఁడు తలతడిమి చూచుకొన్నాఁడు.

(-తలమీఁది బరువంతయు పోయెనుగదా? యని తడిమికొను - కార్యభారమంతయు తగ్గి యూరట నొందు).

గుమ్మడికాయల దొంగ అన్న బుజములు తడిమి చూచుకొన్నాఁడు.

తణగ(గా)ము - తడగము.

చం. తణగము లానుకంట్లములు తండిగముల్ సలకల్ దడె ల్కుతూ, గణములు...ఆతనింటిలో, గణన కశక్యమై వెలయుఁ గంజసమాన విశాలలోచనా. హంస. 5. 67.

సీ. హేరాది యొడ్డాదిభారాదులను వచ్చుగోనెలు తణగాలు గోతములును. హంస. 4. 84.

జ: తణగామెద్దు.

తణగామెద్దు వి. (తణగాము+ఎద్దు) తణగముతో నీళ్ళు మోసి తెచ్చు ఎద్దు (బ్రౌ.).

తతకారము - తత్తకారము వి. (సంగీ.) తాళము వేయునపుడు చేయుశబ్దోచ్చారణము.

సీ. అత్తమామలు చూడ నలివేణి యొక్కతె తతకారములుచేసి తాళమొత్తె. వి. పు. 7. 280.

తతపత్త్రి సం. వి. ఈ. స్త్రీ. - విరివియైన ఆకులు గలది - కదళి, అరఁటి (వృ. వి.).

ఇట్లే: తతచ్ఛద ము.

తతము సం. విణ. (అ. ఆ. అ.) 1. విస్తారితము, విరివి సేయఁబడినది; చాఁగినది, విరివియైనది, 2. వ్యాప్తము, వ్యాపించినది వి. అ. పుం. గాలి. న. 1. వీణ లోనగు వాద్యము. 2. విస్తారము, విరివి. 3. సంతానము (వాచ.).

తతి వి. (క. త. తతి.) సమయము, తఱి, యుక్త సమయము.

చం. ... ఈ,తతి చని పిమ్మటన్ ముదిమి దారిసమైన మఱేటిసుద్దులే, గతజల సేతు బంధములుగావె ధనార్జనపుం బ్రసంగముల్. విప్ర. 4. 22.

సీ. తతితోడఁ గర్ణవేధంబు గల్పించిరి శ్రవణర్క్షమున నాత్మసంభవునకు కాశీ. 4. 13.

సీ. తటితోడ విత్తినఁ దలుచుగాఁ బండుఁ జే నెపుడైన విత్తిన నీచపోవు. నీతి. 83.

కం. తతిఁ గూడు లేక యాఁకటఁ, గుతిలపడు నతండు గువ్వ కుత్తుకతోడన్. పాండు. 3. 20., ఆం. భా. 1. 36.

జ: తతిగొను.

తతి సం. వి. ఇ. స్త్రీ. 1. శ్రేణి, వరుస. 2. సమూహము, గుంపు.

తతిగొను అ. క్రి. (తతి+కొను) సమయము కనిపట్టు.

(భూమి దున్నుకొని బ్రతుకు బ్రతిజటుఁ డనుముని భార్య.) ద్వి. అతిసంభ్రమంబున నచ్చోటి కరిగి, తతిగొని పనిసేయుతద్భర్తఁ జూచి...కాకుత్స్థపతిచేతఁ గామితార్థంబు, వేవేగఁ జని నీవు వేఁడుకొమ్మనిన. రం. రా. అయో. 107 పా. 22 పం.

ద్వి. తతిగొని పతి వాని దండింపకున్న. రం. రా. అయో. 1062 పం. (బ్రౌ.).

కం. తనయుఁ డని నొడువఁ దలచును, దనయుఁడు గా కున్న మిగులఁ దతిగొని సవతుల్, దను నగియెద రని తలఁచు న,తనుసంశయ మలమికొనఁగఁ దనుమధ్య మదిన్. భాగ. 10 ఉ. 37.

తతిమ్మా విణ. (హిం. తతిమ్మా.) మిగిలినది, శేషించినది (చి.ని., శ.ర., మిశ్ర బ్రౌ.).

తత్కాలము సం. వి. అ. పుం 1. వర్తమానకాలము (అమరసుధ). 2. ఆకాలము, అప్పుడు.

తత్తకతక - తకతక. వి. తాళమునందగుధ్వని కనుకరణము.

చం. ... తత్త,క తకతాళమానముల దారిగఁ గూడెడు నన్నుఁ జూచుచున్. శశాం. 4. 65.

తత్తకారము - తతకారము వి. (సంగీ.) తాళము వేయునపుడు చేయు శబ్దోచ్చారణము

శ్లో. తోధీ తోధీ తధీన త్తకిట తకిటధి క్త్రాహిధిక్ తత్తకారైః విశ్వగుణాన్వ్యము.

తత్తడి - తత్తళా వి. 1. గుఱ్ఱము, అశ్వము

చం. గుడమును బియ్యముం బెసలు గుగ్గిళమున్. హరిభక్తుఁ డెత్తఁ [illegible], త్తడియు ఖరంబు మోచికొనఁ బ్రియ్యంబకు పూఁటకుఁ దెచ్చి ... సిద్ధశేష. 5. ఆ. (చి.ని.)

చం. సగర కుమారు లందఱును...ఎల్లచోటులం, దగిన విధంబులన్. జాహ్నవి. 3. 59.

సీ. తనరు నశ్వంబు తత్తడి మావు జక్కి బాబా నావురము వారువంబు గుఱ్ఱ,మన...ఆం. భా. 2. 186. (వ్రాఁతప్రతి. పా.).

2. వాహనము.

గీ. కినిసి వలఱేఁడు దండెత్తఁ గేతు వగుట, మీన మిలఁ దోఁచు టుచితంబ మేష మేమి, పని యవఁగ నేల విరహాఖ్యఁ బాంథయువతి, దాహమున కగ్గిరాఁగఁ దత్తడియు రాదె. ఆము. 5. 98

చం. ఉడిగపువారు...వెం,బడిఁ బలుమాఱు నెచ్చరిక వల్కుచుఁ గుల్కుచు రా హుమాయిత, త్తడి దుమికించుచుం జను నతండు వయాళి హయాళి గొల్వఁగన్. చంద్ర. 1. 110.

కం. ... జేజేగములకుఁ, దఱుఁగని మే లిడినగిబ్బ తత్తడిదొరకున్. నీలా. 1. 19.

జ: తత్తడిమోరపైదలి.

తత్తడిమోరపైదలి వి. (తత్తడి+మోర+పైదలి) అశ్వముఖి, కిన్నరి.

సీ. జక్కుల పొలఁతు లిచ్చల దివ్వటీ ల్పట్టఁ దత్తడి మోరపైదలులు వొగడ. అచ్చ. రా. సుం. 35.

తత్తబడ వి. సైన్యము; పరిజనము.

ఉ. ఎత్తెలఁ గొందు దిక్పతుల నిందఱ ముందఱెఱుంగనట్ల యీ,తత్తబడల్ పిఱింది దెసఁదాఁకిన దీనికి సంభ్రమంబు మై,నిత్తల కేఁగు దే వలవ దేడ్తెఱఁ బొమ్మని చెప్పి పుచ్చినన్. నిర్వ. 6. 146.

కం. చిత్తం బూరక కలఁచెదు, నెత్తము నాతోడ నాడ నేరుపు గలదేఁ, బొత్తుగలసి నీవును నీ, తత్తబడలు రండు గెలిచెదం బరువడితోన్. ఉ. హరి. 3. 114. (శ. ర., చి. ని., పీరేశపాఠములు.).

తత్తఱ(ము) వి. (క. తత్తర. త. తత్తరం.) సంభ్రమము, తొందర; కలఁత, కళవళము.

ద్వి. దరిఁ జేరుకఁడు తత్తఱ మళ్ళరాదు. రం. రా. అయో. (శ. ర.).

చం. ... అతఁడు తెల్లమిగా నను నొల్లకుండుచే, నెఱిఁగి సహింపలే కెచటికేనియు నేఁగు తలంపుతోడఁ ద,త్తఱమున నేఁగుదెంచి ప్రమదంబున నిన్గనుఁగొంటి నియ్యెడన్. రుక్మి. 5. 9.

సీ. .... ఒప్పు సంభ్రమసజ్ఞ యుత్తలంబు. గీ. తమకము తహతహ తమి తత్తఱము చిడిముడి తరితీపుత్తలమ్ము చిడిముడిపాటు, నాఁగ...ఆం. భా. 1. 140., మనుచ. 2. 38.

కం. ఇత్తెఱఁ గంతయు నిపుడా, పుత్తడిదువ్వలు వతాలుపున కెవ్వారల్,బత్తి నెఱిఁగించి యెదలోఁ, దత్తఱ మంతయును దీర్పఁ దగియెడువారల్. నీలా. 2. 73.

చం. వెడవెడఁ గన్నుమూయుఁ గనువిచ్చు నగుం దలయూఁచుఁ బాన్పుపైఁ, బడు నుసుగంచు లేచుఁ దడఁబాటును దత్తఱముం జలంబు లోఁ, నడరఁగఁ గోపవేగమున నగ్గలమైన మనోజబాధలం, బడి మదహస్తిహస్తగతపద్మినియుం బలె సొంపుపెం పఱన్. పారి. 1. 101.

విణ. ససంభ్రమము, తొందరతో గూడినది.

కం. పెదవులు దడుపుచుఁ బదములు, గుదిగొనఁ దత్తఱపుమాట గుత్తుక దగులన్. ఉ. హరి. 3. 136.

జ: తత్తఱపడు, తత్తఱపాటు, తత్తఱపెట్టు, తత్తఱబిత్తర, తత్తఱించు, తత్తఱింత, తత్తఱిల్లు.

తత్తఱపడు అ. క్రి. (తత్తఱ+పడు) తొందరపడు; కలఁతపడు, కళవళపడు.

కం. ఇత్తెఱఁగున సయ్యింతులు, చిత్తజబాణముల చేత సిగ్గంతయుఁ బో,నొత్తి మునిఁ బెండ్లియాడఁగఁ, దత్తఱపడు టెఱిఁగి వర్షధరుఁ డాలోనన్. వి. పు. 5. 152.

చం. ఒఱపరిఁ గన్నుఁ గూడఁ జను నూరక సన్నలు వాఱ నాడుఁ ద,త్తఱపడు బోఁటిఁ బిల్చెడు విధంబున నొత్తిలి పల్కు నవ్వుఁ బ,ల్మఱుఁ బొరుగిండ్ల కేఁగు...జార ధారుణిన్. జై. భా. 3. 28.

చం. మఱియును దైత్యుఁ డా నృపకుమారుని నుగ్రశిలీముఖంబులన్, నెఱఁకులు దూఱనేసి...త,త్తఱపడఁ జేసె దేవసముదాయము నెల్ల నుగ్రదవృత్తియై, భా. రా. యు. 2058.

తత్తఱపాటు వి. (తత్తఱపడు) తొందరపాటు, సంభ్రమము; తడఁబాటు, తొట్రుపాటు; కలఁతపడుట క్షోభము.

ఉ. తత్తఱపాటు లేక నదిఁ దానమొనర్చి పినాకపాణి దే,వోత్తము విశ్వనాథుఁ గరుణోదధిఁ గమ్మని పూవుగుత్తులన్, బత్తిరిఁ బూజసేసి...కాశీ. 2. 49.

సీ. తాఁకిన వాఁడు తత్తఱపాటుతో మేలుకని మ్రుచ్చుమ్రుచ్చంచుఁ గళవళించె. కాశీ. 4. 124.

సీ. ద్విజరాజు వెఱఁగంద వివిధకలాపాలి పచరించుఁ దత్తఱపాటు లేక. చంద్రి. 1. 55.

కం. అత్తాపసోత్తముని మదిఁ, దత్తరపా టొదవఁ జేయఁ దక్కొరులకుఁ గా,దు...ఉ. హరి. 2. 198.

ఉ. ఆపరమర్షి పుంగవుఁ డనాహతకంతు లతాంత కుంతసం, తాపభరంబునం బొడము తత్తఱపాటునఁ దాల్మి దూలి ని,ట్లోపక వెచ్చనూర్చుచు...పె శకుం. 2. 94.

తత్తఱపెట్టు స. క్రి. (తత్తఱ) తత్తఱకలిగించు. (తొందర కలిగించు, తొందర పెట్టు)

కం. మనసిజుఁ డిద్దఱకును గుం,టెనకానితనంబు చేసెడిం గనుఁగొన నాఁ,జనవులు మాటల యనువులు, దనువునఁ బులకలును గలుగఁ దత్తఱపెట్టెన్. విక్ర. 8. 54.

తత్తఱబిత్తర విణ. (తత్తఱ+బిత్తరము. క. తత్తఱబిత్తర.) సంభ్రమ చాంచల్యములు కలది; క్షుబ్ధము, కలఁతనొందినది.

ద్వి. పాయక నిష్ఠఁ దపంబు లేప్రొద్దుఁ, జేయు తపసులకుఁ జిత్తముల్ చెదరెఁ, దలలు వడఁ కుముదితాపసోత్తముల, తలఁపు లెంతయును దత్తఱబిత్తరయ్యె. ప్రభు. 1 ఆ. 6 గతి. 20 పా. 16 పం.

తత్తఱించు - తత్తఱిల్లు. అ. క్రి. (తత్తఱము. త. తత్తళి) 1. సంభ్రమించు, తొందరపడు; క్షోభపడు, క్షుబ్ధమగు

(సీత) చ...సోయగం, బొలుకఁగ వచ్చె నత్తఱి రఘూత్తము చిత్తము తత్తఱింపఁగన్. ఉ. రా. 6. 161.

గీ. అనిన విని సోమయాజి కోపాగ్రహమునఁ దత్తఱించుచు వడి సోమిదమ్మఁ బలికె. కాశీ. 4. 106.

గీ. ఆర్చి యెడవంక సాత్యకి యడ్డగింప, వాసుదేవుండు వలవంక వచ్చి యురము, వ్రేయ నవ్వీరుఁ డచ్చోట వ్రేసెఁ దత్త,ఱించి పౌండ్రుండు ధర మోఁకఱిల్లఁబడియె. ఉ.హరి. 3.65.

2. చలించు, చాంచల్యమునొందు.

సీ. మెలఁత నెమ్మేను గ్రొమ్మెఱుఁగు సంచున మించ దనుజేంద్ర చిత్తముల్ దత్తఱించె. దశా. 2. 301.

3. ఊఁగులాడు.

సీ. కట్టాణిపూసల కంఠమాలికలతో బిత్తరివిరిదండ తత్తఱింప. రా. వి. 5. 79.

గీ. పఱచు హయముల సారథి పట్టలేమిఁ, దత్తఱించుచు నున్నది తరణిరథము. దశా. 1. 187.

4. భయపడు, భీతిల్లు.

ఉ. ఇంద్రసుతుం జయించి నరసేంద్రుఁ డొకమ్మున మత్స్యయంత్రమున్, సాంద్రనిరూఢి నేసెనని సంతతము న్విని తత్తఱించి మ,త్స్యేంద్రుఁడు యోగముద్ర ధరియించి చరింపఁ దొడంగె....నరస. 2. 115.

గీ. ఉదకమునఁ దత్తఱించుచు నున్న నన్నుఁ, జూచి భయమేమి యనుట గాచోద్యమయ్యె. దశా. 1. 136.

గీ. ... ధైర్యంబు దక్కి పోరఁ, దత్తఱింతురె యకట మీతరమువారు. మనుచ. 4. 108.

తత్తఱింత వి. (√తత్తఱించు) సంభ్రమము, తొందర.

గీ. మమతలును దత్తఱింతలు మక్కువలును, జొక్కులును గౌతుకములును సోలములును, బ్రియములును గాముకతలుఁ దబ్బిబ్బులగను, సతియుఁ బతియు రతిక్రీడ సలుపునపుడు పి. శకుం. 3. 219.

చం. ... తడఁబడు కామతంత్రములఁ దప్పు లెఱుంగని తత్తఱింతలన్, గడపల లేని కూడములఁ గప్పెడు చొక్కులఁ గాన రెన్నఁడున్, బడఁతియు మేదినీశుఁడుఁ బ్రభాతము రాకలు రాత్రిపోకలున్. కేయూర. 1. 69.

గీ. తత్తఱింతలు వదలని తమకములను, పగలు రేయని యేమి యేర్పఱుపరాక, మరుని సేఁతల నితరంబు మఱచె నబల. ధనా. 2. 62.

తత్తఱిల్లు (లు)–తత్తఱించు అ. క్రి. (√తత్తఱము.)

1. సంభ్రమించు, తొందరపడు; క్షోభపడు, కలఁతపడు.

(బ్రహ్మ.) ఉ... కాంతఁ జూపునకుఁ దార్చెను దన్మధురాధరామృతా, క్రాంతిఁ సోద్ధతిన్ దన మొగంబులు నాలుగు నొక్కమాఱె యత్యంతముఁ దత్తఱిల్లఁగఁ దదాననముం దనకై మరల్చుచున్. కళా. 5. 14.

సీ. కడుఁ దీఁగెసాఁగుచు బడుగునెన్నడుము మిక్కిలిఁ గృశంబుగఁ దత్తఱిలుచు నిక్క.

గీ. ...ఇందువదన, పొలుపు మీఱంగఁ దలఁబ్రాలు వోయుకడఁక, చూపఱులచూడ్కి కొక వింతసొబగొనర్చె. కళా. 7. 76.

చం. బలిమిఁ దపోధనాగ్రణియుఁ బైకొను కోర్కులఁ దత్తఱిల్లుచున్, జెలువను గాఁగిలించుకొని...తార్చె...పూఁబొదరింటిలోనికిన్. కళా. 3. 34.

వ. ... వచ్చువిలుకాఁడు మునుపటి పచ్చిగాయంబులపై విచ్చలవిడిఁ దెచ్చుపెరిఁగి క్రొత్తవిరిముల్కి మొత్తమ్ములు హత్తించిన బిత్తరి తత్తఱిల్లి యా తపోద్వేల్లి యగు నుత్పలవల్లిపగిది మూర్ఛిల్లి... మృ. వి. 2. 80.

2. భయపడు.

వ. ... చెలిమికత్తెలు తత్తఱిలి బిత్తరి నిత్తోఁట నుంచుట మంచిది గాదని చంద్రిక సోఁకునకుఁ దలఁగి జిలుఁగువలువ ముసుంగిడిన... మృ. వి. 2. 84.

తత్తళా — తత్తడి.

(వాహనము.)

ఉ. పైదలిగుబ్బ చన్నుఁగవపై సిరిగంద మలంది పూర్ణచం,ద్రోదయవేళ వెల్వడుచు నుండ మరుండును జిల్కుదత్తళా,మీఁదఁ జివుక్కునం బడి తమిన్మగ తుమ్మెద నారిసింగిణిన్, బాదుకొనంగఁ జేసి యొకపారియ మీటెను బువ్వుఁ దూపులన్. గంధ. 145.

తత్తెర వి. సారాయి పోసెడి తిత్తి.

సీ. ... కైపు సారాయి సారా నాఁగ రహిఁ దనర్చుఁ. గీ. దద్విశేషంబు తద్భస్త్రి దనరుచుండుఁ, దత్తెర యనంగ...ఆం. భా. 2. 303.

ద్వి. పూజెకుండల నించి బూఁచినమధువు, రాజులకైనను రాతితత్తెరలు. రం. రా. సుం. (చి. ని.).

తత్పరము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఆసక్తము, ఒకటనే తగులుగలది. 2. ఒకదానికి దేశమును బట్టియో కాలమును బట్టియో అవ్వలిది. 3. అదే ఉత్తమమైనదిగాఁ గలది.

తత్పరాయణము సం. విణ. (అ. ఆ. అ) తదాసక్తము, ఒకదానియందే ఆసక్తి గలది.

తత్పురుషము సం. వి. అ. పుం. (వ్యాక.) తఱచుగా ఉత్తరపదార్థప్రధాన మగు సమాసభేదము.

ఉదా : రాజపురుషుఁడు, నెలతాల్పు మొ.

తత్పలము సం. వి. అ. పుం 1. కువలయము, నల్లకలువ. 2. కుష్ఠౌషధి, చెంగల్వకోష్టు (వృ. వి.). 3. చోర మను ఓషధి.

తత్రత్యము సం. విణ. (అ. ఆ. అ.) అక్కడ ఉన్నది, అక్కడిది.

తత్త్వజ్ఞుఁడు సం. విణ. (అ. ఆ. అ.) తత్త్వము తెలిసినవాఁడు, కలరూపు నెఱిఁగినవాఁడు.

ఇట్లే : తత్త్వవిదుఁడు మొ.

తత్త్వము సం. వి. అ. న. దానిభావము, దానితనము. 1. యాథార్థ్యము, సత్యము; యథావస్థితాకారము, కలరూపు. 2. బ్రహ్మము. 3. నృత్యాది విలంబితమానము. 4. చేతస్సు. 5. వస్తువు. 6. స్వభావము. 7. సత్త్వాదిగుణము (సత్త్వము, రజస్సు, తమస్సు.).

8. సృష్టికి ప్రప్రథమావయవభూత మగు ప్రకృతి మొదలగు పదార్థము (ఈ పదార్థములు మతభేదములచే అనేకవిధములు.

మతస్థులు.	తత్త్వములు.
1. బౌద్ధులు.	1. శూన్యము.
2. చార్వాకులు.	4. పృథివి, అప్పు, తేజస్సు, వాయువు.
3. ఆర్హతులు.	2. జీవము, అజీవము.

4 ఆర్హతులలో కొందఱు.	5. అస్తికాయము – ఇది అయిదు విధములు :— జీవము, ఆకాశము, ధర్మము, అధర్మము పుద్గలము.
5. ఆర్హతులలో మఱి కొందఱు.	7. జీవము, అజీవము, అస్రవము, బంధము, సంవరము, నిర్జరము, మోక్షము.
6. ద్వైతులు.	2. స్వతంత్రము, అస్వతంత్రము.
7. విశిష్టాద్వైతులు.	3. చిత్తు, అచిత్తు, ఈశ్వరుఁడు.
8. పాశుపతులు, నకులీశులు, శైవులు.	3. పశువు, పతి, పాశము.
9. సాంఖ్యులు.	25. అవ్యక్తము, బుద్ధి, అహంకారము, పంచతన్మాత్రలు, పంచభూతములు, ఏకాదశేంద్రియములు, ఆత్మ.
10. యోగులు.	26. సాంఖ్యుల అవ్యక్తాదులు 25 ను ఈశ్వరుఁడును.
11. అద్వైతులు.	1. బ్రహ్మము.

తత్త్వార్థము సం. వి. అ. పుం. యాథార్థ్యము, కలరూపు; సత్యము, నిజము.

తథా సం. అవ్య. ఆ రీతిగా, అట్లు (తెలుఁగున సమాస పూర్వపదముగానే ప్రయుక్తము – తథాకృతము, తథాభూతము, తథావిధము మొ.).

తథాగతుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. అట్లు వెళ్ళినవాఁడు. 2. (తథా + ఆగతుఁడు) అట్లు వచ్చినవాఁడు. 3. అట్టిస్థితిలో నున్నవాఁడు.

శ్లో. తథాగతాయాం పరిహాసపూర్వం, సఖ్యాం సఖీ వేత్రభృ దాబభాషే. సం. రఘు. 6. 82.

వి. అ. పుం. – పునరావృత్తి లేకుండునట్లు పోయినవాఁడు–బుద్ధదేవుఁడు, బుద్ధముని.

తథాగుణము సం. విశే. (అ. ఆ అ.) అట్టి గుణములు గలది.

తథాత్వము సం. వి. అ. న. అట్టిదగుట; అట్టిస్థితి.

తథాభావము సం. వి. అ. పుం. అట్టి స్థితి.

తథాభూతము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఆ రీతినైనది, అట్లైనది. 2. అట్లున్నది.

తథారూపము సం. విశే. (అ. ఆ. అ.) అట్టి రూపము గలది.

తథారూపి సం. విశే. (న్. ఈ. న్.) అట్టిరూపము గలది.

తథావిధము సం. విశే. (అ. ఆ. అ.) అట్టివిధమైనది.

గీ. వారిలోన మదాజ్ఞానువర్తి గాక,యును దథావిధుఁడై యెవ్వఁ డుండు వాని, వాని దుర్భాషలను మఱవక యె వచ్చి, నా కెఱిఁగింపుఁ డని పంచినను రయమున. గాధేయోపాఖ్యానము. 4. 75 పా.

తథ్యము సం. విశే. (అ. ఆ. అ.) సత్యమైనది, యథార్థమైనది. వి. అ. న. సత్యము, యాథార్థ్యము, కలరూపు.

తద్ సం. న. (ద్.) ఆ. (ఇది తెనుఁగున సమాస పూర్వపదముగానే యుండును (తత్కాలము = ఆకాలము, తన్మిత్రము = వాని మిత్రము మొ.).

తదనన్యత్వము సం. వి. అ. న. దానికంటె వేఱు కాకుండుట, రెంటికిని తాదాత్మ్యము, ఆ రెంటికిని భేదములేమి.

తదర్థము సం. విశే. (అ. ఆ. అ.) 1. అది ప్రయోజనముగాఁ గలది. 2. తదుద్దేశ్యకము, దానిని గుఱించినది, దాని కొఱకైనది.

(ఇది 'తచ్ఛబ్దార్థమును విడిచి కొఱకైనది, నిమిత్తమైనది' అను నర్థమున అచ్ఛికపూర్వపదముతో సమసించిన ప్రాచీనకవి ప్రయోగములు గనుపట్టుచున్నవి.).

సీ. నీతదర్థంబులై నిఖలవేదంబులు వర్తిల్లు లోక పావనము లగుచు. భార. సభా. 1. 128.

మత్తకోకిల. నీతదర్థము కాఁగ దేవవినిర్మితం బిది యన్యులు, ర్వీతలేశ్వర దీనిఁ జేయరు.... భార. ఆది. 2. 207.

కం. శివ నీతదర్థ మొండెను, శివభక్తార్థంబ యొండె శివవిద్యాచార్య విషయ మొండెను...శివ. సా. 278 పా.

3. అది అర్థముగాఁ గలది.

తదర్థీయము సం - తదర్థము.
శ్లో. కర్మ చైవ తదర్థీయం స దిత్యే వాభిధీయతే. గీత. 17. 27.

తదా సం. అవ్య. అప్పుడు, ఆ కాలమున (తెనుఁగున సమాస పూర్వపదము గానే ప్రయుక్తము. ఉదా : తదాకృతము, తదాగతుఁడు. వెు.).

తదాత్ముఁడు సం. వి. న్. పుం. అదియే స్వరూపముగాఁ గలవాఁడు; దానికంటె భిన్నుఁడు కాని వాఁడు.

తదాత్వము సం. వి. అ. న. తత్కాలము, ఆకాలము, అప్పుఁడు.

తదానీంతనము సం. విశే. (అ. ఈ. అ.) ఆ కాలముది, అప్పటిది.

తదియ వి. (సం. తృతీయా. ప్రా. తదియా. తు. తదిగె.) శుక్లకృష్ణపక్షములందు మూఁడవ తిథి.
చం. తదియను బల్లపుల్సతులఁ దత్తఱ మందక కౌఁగిలించి ... కళా శాస్త్రము. 1. 4.
గీ. ప్రతిపదాది తిథుల్ నాల్గు పాడ్యమి విదియ తదియ చవుతి యనఁగఁ జెన్నలరు చుండు. ఆం. భా. 1. 88.
గీ. విదియనాఁ డేరుపడకున్నఁ దదియనాఁడు, కానఁబడియెడుపని కింత గనల నేల. యయా. 5. 6.
సా: విదియనాఁడు వెదకినను కనఁబడని చంద్రుఁడు తదియనాఁడు తానే కనఁబడును.

తదీయము సం. విశే. (అ. ఆ. అ.) తత్సంబంధమైనది (వాని సంబంధమైనది; వారి సంబంధమైనది; దాని సంబంధమైనది; ఆమె సంబంధమైనది).

తద్గతము సం. విశే. (అ. ఆ. అ.) 1. దానిని పొందినది. 2. తత్పరము, దాని యందు ఆసక్తి గలది.

తద్గుణము సం. విశే. (అ. ఆ. అ.) దాని గుణముల వంటి గుణములు కలది. వి. అ. పుం. ఒక అర్థాలంకారము.
కం. తనగుణము విడిచి యన్యము, ఘనగుణముఁ గొనుట తద్గుణాఖ్యము ... నరస. 5. 120.

తద్గుణసంవిజ్ఞానము సం. వి. అ. పుం. (వ్యాక.). బహువ్రీహి సమాసములో నొక భేదము. —ఇందు సమాసఘటకము లగు పదముల యర్థము సమాస వాచ్యమయిన యర్థముతోఁ గూడి క్రియతో నన్వయించును. "లంబకర్ణునిఁ (—వ్రేలాడు చెవులు గలవానినిఁ) దీనికొనిరమ్ము" అనుచోట తద్గుణ సంవిజ్ఞాన బహువ్రీహి (వ్యతి. అతద్గుణ సంవిజ్ఞాన బహువ్రీహి.)

తద్ద అవ్య. అత్యంతము, మిక్కిలి. (ఇది కొన్ని పట్ల 'ఉను, ను' అను వానితోఁ గూడి కాన్పించు చున్నది).
ఆం. ఎట్టి సాధ్వులకును బుట్టిన యిండ్లను, బెద్ద కాల మునికి తద్ద తగదు. భార. ఆది. 4. 65., 3. 70.
సీ. అద్దంబుఁ గని తద్ద నిద్దంపుఁగస్తురి ముద్దునెన్నొసలిపై దిద్ద వేమి. నీలా. 2. 88.
సీ. పనసపంటికి మంచి పస యొడఁగూర్పక ముసిఁడి పండ్లకుఁ దద్ద యొసఁగినట్లు. రసిక. 3. 40.
వ. ... పుణ్యనదీ తీరంబునఁ దద్దయు రమ్యంబయి గంగా తీరంబున నరనారాయణ స్థానంబునుం బోలె జగత్పావనం బగు చున్న కణ్వమహాముని యాశ్రమంబు గని ... భార. ఆది. 4. 22.
కం.. పైల శిష్యుఁడు, దంకుం డను మునివరుండు దద్దయు భక్తిన్. భార. ఆది. 1. 91.
సీ. తద్దయు నాఁటగను దనరు భృశార్థమై ... ఆం. భా. 3. 67.
సీ. గుదియఁ జేకొని తద్దఁ గుంటి పాఱు జముండు ... అచ్చ. రా. బాల. 88.

తద్దినము సం. వి. అ. న. 1. ఆదినము. 2. ఆబ్దిక దినము, ప్రాతి సాంవత్సరిక మృతాహము.
కం. దినములలోపల నుత్తమ, దినమే తద్దినము నాఁటి తిండికి సమమే, దినములను వెదకిచూచినఁ, గన మప్పా కుందవరపుఁ గవి చౌడప్పా. కవిచౌ. 4. 67.
3. ఆబ్దికము, ప్రాతిసాంవత్సరిక మృతాహోఖ్యాన్న శ్రాద్ధము (ఈ యర్థమున ఆంధ్ర గ్రంథము లందే వ్యస్తముగానే కనఁబడుచున్నది).
సీ. ... వేశ్యతనయుఁ డబ్బకుఁ బెట్టు తద్దినంబు.
గీ. ఉభయ భ్రష్టత్వములు సుమీ యుర్వి లోన.

వేణు. 72.

ద్వి. తచ్ఛనఁ దమయింటఁ దద్దినం బనుచు, మునులను నియమించి ముద మొప్పఁ దెచ్చి. రం. రా. అర. 141 పొ. 16 పం.

తద్దె(ద్దియ) వి. పండుగ దినమగు తదియ (భాద్రపద బహుళమున వచ్చు తదియ ఉండ్రాల తద్దెయని, ఆశ్వయుజ బహుళమునవచ్చు తదియ అట్లతద్దెయని ప్రసిద్ధి).

తద్ధర్మము సం. **విశ.** (న్, న్, ఆ. న్.). అదియే ధర్మముగాఁ గలది; స్వాభావిక ధర్మమును దెలుపునది. (క్రియాపదము. ఇది త్రికాలముల యందు నుపయుక్తము).

ఉదా: పుష్పము పరిమళించును. మొ.

వి. అ. పుం. 1. ఆ ధర్మము. 2. దాని ధర్మము.

తద్ధితము సం. **విశ.** (అ. ఆ. అ.). దానికి హితమైనది; వానికి హితమైనది; వారికి హితమైనది; **వి. అ. పుం.** (వ్యాక.). సుబంతములకు భావార్థ మత్వర్థాదు లందు వచ్చు ప్రత్యయము.

తన^1 స. ఏ. (బహువచనమున దీనికి 'తమ' యను నాదేశము వచ్చును. ప్రథమా విభక్తి ప్రత్యయములు పరం బగునపుడు 'తా' యను నా దేశము తఱచుగా వచ్చును. ఉదా: తాను, తాము, తారు, తమరు, తన్నున్, తమ్మున్, తనచేతన్, తమచేతన్ మొ.). 1. ఆత్మార్థకము (ఇది సందర్భానుసారముగా తచ్ఛబ్దయుష్మదస్మచ్ఛబ్దముల యర్థము నిచ్చుచు కొన్నిపట్ల రూపమున నేకవచనముగా నుండియు బహువచనార్థమును దెలుపును. మఱియును ప్రకరణమును బట్టి మహదమహన్మహాత్యర్థకములలో నేదైనను అగును).

(క) తచ్ఛబ్దార్థకము.

ఉ. ఏ నటు చిఱ్ఱుముఱ్ఱఁనుచు నించుక కోపము తాళలేమి నా,పైనొకలాగునం గిటుకు వట్టిన దోసము గాదు దానునుం,దానును నేఁటి దాఁక మమతం దగ నర్మిలిఁ గూడియున్న వా,రానెనరై ననుం దలఁపఁడయ్యెను దీని గణించియేనియున్. విప్ర. 4. 72.

సీ. తమరు దెచ్చిన ప్రాణితతుల ముందట నుంచి యొడనెడఁ గింకరుల్ హెచ్చరింప. ఉ. రా. 3. 316.

కం. వైరమున నులిచి త్రెంపక, కారాకులు డుల్లినట్లు కర్మము లెల్లం,దార పెడఁబాయ వలయుట, సారకృపం దెలియఁ జెప్పె శౌరి యతనికిన్. భార. భీష్మ. 1. 204. (తార—తమంతట తామే. అని తాత్పర్యము).

కం. అమరు లమృతపానంబున, నమరినవారయ్యునే నిశాటునిపంచ,త్వములకు నెదుళ్ళుసూతురు, తము నమ్మక యట్టియఘుఁడు దర్పోద్ధతుఁడై. భాగ. 10 పూ. 464.

ఉ. ... కీర్తి యొనర్చుఁ బుత్రపౌ,త్రోదయ మావహించు భరతోత్తమ తన్ వినినం బఠించినన్. భార. శాం. 5. 570.

సీ. పని యేమి పంచినఁ బదపడి చేసెద ననక తన్ బంచిన యాక్షణంబ, చేయుచు... భార. ఆది. 3. 110.

(చ) యుష్మదర్థకము (ఈ యర్థమున పూజ్యతను దెలుపుటకు ఏకత్వమున బహువచన రూప ముండును.).

శా. ... కేవల, స్త్రీయే పార్వతి నన్యథామతిగఁ దాఁ జింతింప నీ ప్రాప్తియే. కు. సం. 7. 883.

గీ. తమరు పెద్దల రైతిరి త్తటినిఁ గృష్ణ,రాయలను పేరి మత్పుత్ర రత్నమునకుఁ, దనరఁ బట్టంబు గట్టెద ఘనత మీఱ,ననుచు నప్పాజితోన మంతనముఁ జేసి. కృష్ణ. 2. 38.

(ట) అస్మదర్థకము.

గీ. ... సరస్వతియు నాదు, తనువుఁ జొచ్చెఁ బదంపడి దాహ మొంది, తన్ను నెఱుఁగక వెగడొందు నన్ను నినుఁడు భా. శాం. 6. 134. (తన్ను=నన్ను).

ద్వి. పావని జనకభూపాలుని పుత్రి, దేవదేవుని రామదేవునిఁ బాసి, రావణుఁ గోరునే రాగిల్లి మధువు, ద్రావునే యుల్లెల తనబుద్ధి భ్రమసె. రం. రా. సుం. 244 పొ. 30 పం.(తనబుద్ధి=నాబుద్ధి.).

కం. నను హరిహరనాథునిఁగా, మనమునఁ దలపోయు నృపకుమారక విద్వ,జ్జనసేవ్యము నీ కావ్యముఁ, దనకిమ్మభిమత వరప్రదాతకు భక్తిన్. వేం. పంచ. 1. 23. (తనకు – నాకు.).

చం. తన దెసఁ జూచి నాఁడవ కదా... వేం.

పంచ. 4. 561. (తనదెస—నాదెస.).

(త) ప్రథమాంతము లగు 'తాను, తాము, తారు' రూపములు కొన్నిచోట్ల పాదపూరణములుగా నుపయుక్తములు.

కం. హిమశైలకందరా భా,గముకడ నిష్పురుష నగము గల దచ్చో నీ,ద్రుమశాఖ విడువు మది దా, నమానుష మగమ్య మీశ్వరాదులకైనన్. భార. ఆది. 2. 77.

కం. అని పలికిన గర్వోక్తులు, విని వనపాలకులు చాల విస్మితు లగుచున్, జని చెప్పి రంతయును దా, రనిమిషపతికిం బులోమజాన్వితునకున్. పారి. 4. 59.

(ఇది కొన్నిచోట్ల బహుత్వమునందుఁ గూడ ఏకవచనరూపముతో నుండును).

కం. విను బీజంబున బీజం,బును దేహమునందు దేహము నింద్రియముల్, దన తన వలనం దానును, మనంబునకు మనసు పుట్టు మహిత విచారా. భార. శాం. 6. 30. (తానును=తామును–ఇంద్రియములును).

కం. తా నెత్తికొంటి రక్కల,నేనియు దలమాసు వోని నెత్తురుకుడమున్, సేనానిఁ జేసి రజ్జున, దానవపతిమీఁద నడవఁ దగునే నీకున్. కు. సం. 10. 530. (తాను=మీరు – క్రమమును బట్టి 'నీకున్' అనుచోట 'మీకు' అని యుండనగు.).

కం. అట్టి కరికాలనృపతికిం, బుట్టెను మహిమాన చోడు భువి నతనికిం దాం,బుట్టిరి కరికాలుండు సిరి, కట్టనుంగులుం దొండమానఘన దశవర్మలు. శా. ప. మ. 53. 7. (సిరి కట్టనుంగులు అని యుండఁదగును).

తనంతతాను – స్వయముగా, కోరఁబడకుండ.

చం. వనిత తనంతఁ దా వలచి వచ్చినఁ జుల్కన గాదె యేరికిన్. మనుచ. 2. 66.

తనుంగానిది (తన్నుఁ గూర్చియు కలుగఁ జేసికొననిది) — తనకు సంబంధము లేనిది, ఉదాసీన భావముతో నున్నది.

కం. అలాగునఁ గొని పోయి నృ,పాల ప్రియ పాన్పు క్రిందఁ బాదుక లిడి యా,లూలామాలపు నాలిగ, యాళి తనుం గానిదాని యటువలె నుండెన్. సారంగ. 3. 136.

తన్నుఁ దా నెఱుఁగకుండు—ఒడలెఱుఁగక యుండు, స్మృతి దప్పియుండు.

సీ. మోహినిపై మోహమునఁ బెక్కు దివసముల్ దన్నుఁ దా నెఱుఁగక యున్నవాని. విప్ర. 4. 44.

తమతమంతవారు—స్వతంత్రులు.

గీ. తండ్రి సచ్చినపిమ్మటఁ దమతమంత వారలయి గర్గుఁ డను మునివరునిఁ జేరి, శిష్యవృత్తిమై బరిచర్య సేయుచును. హరి. పూ. 2. 182.

తానతాను—తనకుఁదానే.

గీ అంత నిట తానతా నగు నబ్జభవుఁడు, దంభ క్రోడావతారుఁడై ధాత్రి యెత్తి, సాగఁ బ్రారబ్ధ మార్గానుసారమునను, మొదలుకొని యెల్ల విష్టపములు సృజింప. శివరా. 1. 70. (తాన తానగు—తనకుఁ దానేపుట్టు).

సా. తా నొకటి తలఁప దైవ మొకటి తలఁచును (పురుషుని అస్వాతంత్ర్యమును దెలుపును.).

కం. నానావిభవము లందగ, నే నినుఁ జూతు నని యున్న నిట్లాయె నయో, తా నొకటిఁ దలఁప దైవము, తా నొక్కటి దలఁచు ననుట తథ్యం బయ్యెన్. సారంగ. [illegible]. 81.

తనకుఁదాన, తమకుఁ దార — స్వయముగానే, పరాపేక్ష లేకుండఁగనే, అసహాయులుగా నుండియే.

వ. ... హృదయసంతాపంబు తనకుఁదాన యుపశమించుకొని... భార. ఆది. 4. 77.

గీ. అప్పురివరంబునందె విద్యార్థి యగుచు, నఖిల విద్యలు దనకుఁదా నభ్యసించె. శుక. 2. 158.

మ. తమకుం దార యజేయు లెవ్వరికి దోర్దర్పంబునన్... భార. ఆది. 8. 44.

తనవారితనము—ఆత్మీయత, సన్నిహిత బాంధవ్యము, దగ్గఱ చుట్టఱికము.

సీ. తాతగా రనువారిఁ దనవారితన మొప్ప గురును మోవకయుండ సరసమాడు. కాశీ. 6. 60.

సీ. తవపోరఁ దెగి యందు మనువారు దనవారితన మూరఁ జిఱునవ్వు దనికి మ్రొక్క. కళు. 3. 38.

తనయంతన్, తనంతన్, తమయంతన్, తమంతన్ —1. వేఱుగా, పృథక్కుగా.

చం. చిరముగ బ్రహ్మకుం దపముసేసి యనంతుఁ డనంతధారుణీభరగురుకార్యసక్తుఁ డయి పన్నగముఖ్యులపొత్తు వాసి చెచ్చెరఁ దనయంత నుండి మదిఁ జేర్చి తలంపఁడ యొక్కనాఁడు దుర్భరతరదంతశూకకులభావిభయ ప్రవిఘాత కృత్యముల్. భార. ఆది. 2. 128.

2. అసహాయముగా, పరాపేక్ష లేకుండ.

ఆ. అమరసేనలును దమంతన వర్తింప, నేర కునికి నాకు మారుమొగముగా నొనర్ప వలసెఁ గాదె... భార. ఉద్యో. 4. 144.

3. స్వయముగా, పరప్రయత్నము లేకుండఁగా.

గీ. బెద రుడిపి వ్రీడజాడ్యంబు వదలఁజేసి, కాంత నొగి మెత్తమెత్తనఁ గౌఁగిలించె, నీవి తనయంతటనె జాఱె నెయ్యమెఱిఁగి, పాణిఁ జెక్కిలి నొక్కిచుంబనము చేసె. ప్రభా. 5. 44.

4. తనకుఁదానే, ఎవ్వరును అడుగకుండఁగనె.

కం. తనయంతన యటు వలుకుచుఁ, జనువిధమున నతనిదిక్కు చక్కనిచూడ్కిం, గనుఁగొనక ద్రుపదనృప నందన యిట్లను నిజకృతార్థతం దెలుపుటకున్. భార. విరా 3. 38.

(ఎవ్వరు అడుగకుండనే. అని. భా. ల. వ్యా.).

5. యథేచ్ఛముగా.

గీ. కురుకుమారులు దమయంతఁ గుడిచి క్రొవ్వి, మీఁ దెఱుంగరు.... భార. ఉద్యో. 4. 12.

(ఒకరియడ్డము లేకుండ అని. భా. ల. వ్యా.).

6. స్వయముగా, కోరఁబడకుండ.

కం. మగవాఁడు భాగ్యవంతుఁడు, మగువకు నొప్పగునె యిట్లు మానపుబిగి గట్టిగఁ దాల్పఁ దనంతన యూడిగ మిటునటు సేయ నతని డెందము గరఁగున్. కళా. 4. 69.

తనుఁదాన, తమ్ముఁదామ (తనున్ + తాను + అ^3—, తమ్మున్ + తాము + అ^3. – తన్నుద్దేశించి తానె, తమ్ముద్దేశించి తామె).

—స్వయముగా, అన్యకృతము గాకుండ.

సీ. ... ప్రౌఢిమ తనుఁదాన గాఢ మయ్యె. నార. 2. 159.

సీ. పొర లెత్తి ఘనసారతరువులఁ దనుఁదాన తొరఁగిన పచ్చకప్పురపుసిరము. మనుచ. 2. 55.

ఉ. ... పాపకర్ములై, యందఱుఁ దమ్ముఁదామె హతులై చెడిపోయిరి నాఁడునాఁటికిన్. వి. పు. 6. 167.

ఇట్లే : తనుఁదానె.

ద్వి. .... వేగవతి యనునేఱు, చుట్టును విలసిల్లుచుం దనుఁదానె, పెట్టనికోటయై పెంపొందుచుండ. ద్వి. పరమ. 1. 31 పా. 3 పం., 2. 86 పా. 10 పం.

తనతన – తమతమ.

(వారివారి; మీ మీ.).

కం. విను బీజంబున బీజంబును దేహము నందు దేహమును నింద్రియముల్, దనతనవలనం దానును, మనంబునకు మనసు పుట్టు మహిత విచారా. భార. శాం. 6. 30.

కం. తనతనశంఖంబును దక్కను గల దొరలెల్ల ననికి గొనకొని పూరించిన... భార. భీష్మ. 1. 175. (శంఖంబులు-కరాలప్రతి.).

(తనతన=వారివారి.).

కం. మొన లొఱపుగఁ దీర్చికొనుఁడు, తనతన వాహనము లాయుధము లెల్లజనంబును ననువు సేసికొనుఁడో, పినయంతయుఁ గాచికొనుఁడు బెదరక పసులన్. భార. విరా. 4. 89. (తనతన= మీమీ).

తనతనయంత—ప్రత్యేకముగా, ఇతర సంబంధము లేకుండ.

కం వనితకుఁ బురుషునకుం దన, తనయంతన రూపాకం డొదవఁజేయఁగ విన్ననువు గలుగ దొండొరువుల, నెనయుటఁ గాని... భార. శా. 6. 22.

కం. .... చెవియుఁ గన్నుఁ దనతనయంతన్, విననుం గానను నేర్చునె, మనఃప్రభావమునఁ గాక మనుజాధీశా. భార. శాం. 6. 84.

తనతనయైనట్లయై=సాటిలేనివై, విశిష్టలక్షణములు గలవియై.

కం. మునిజనుల నమల సిద్ధుల, జననంబులు బుద్ధివృత్తిఁ బుట్టింపఁగ నెవ్వారికిన్ వశంబు గావవి, తనతనయైనట్లయై యుదాత్తతఁ బొందున్. భార. అను. 2. 29.

తమతమ - వారివారి మొ.

కం. తమతమ కనియెడుతఱి జీ,తము గానక నవయుభటుల దౌర్గత్యవిషా,దములు... భార. సభా. 1. 37. (తమతమ కనియెడు తఱి—వారువారు పుచ్చుకొనెడు సమయమందు).

కం. హరిహరి నీ రూపము త,త్పర మార్గం బెఱిఁగి చెప్పఁ బ్రాజ్ఞులు లే రె,వ్వరికినిఁ దమతమ తోఁచిన, తెరువులఁ దెలుపుదురు బుధులు ధీమంతులకున్. హరి. ఉ. 5. 104. (తమతమతోఁచిన తెరువులన్ — వారివారికిఁ దోఁచిన మార్గములను.).

తానై — 1. అప్రయత్నముగా, తనంతటతాను.

కం. ఫలములయెడ బ్రహ్మార్పణ,కలనపరుం డగుచుఁ గార్యకర్మము నడపన్, వలయుం దత్త్వజ్ఞానము, దలకొనినం గర్మశమము తానై కలుగున్. భార. భీష్మ. 1. 202.

ఉ. తా నయి చేరఁ బిల్చి సురతప్రియుఁడై యొక నాఁటికైన స,మ్మానము సేయఁగా నెఱుఁగ మానిని యేమని తెల్పికొందునే. దశా. 3. 25.

2. స్వయముగా.

కం. చేయింపవలయుపనిఁ దాఁ, జేయుట కర్జంబు గాదు శీఘ్రమ తానై. చేయంగవలయుకార్యము, సేయం బనుపుటయుఁ గాదు సిద్ధము పతికిన్. కవిక. 2. 47.

తన² ప్ర. భావార్థమున వచ్చు తద్ధితప్రత్యయము, ఇది పూర్వపదార్థము యొక్క ధర్మమును దెలుపును (ఇయ్యాది పరంబగునపుడు ఉదంతములగు స్త్రీ సమములకును, అదంతములైన గుణ వాచకములకును, పుంపులకును నుగాగమము కలుగును. ఉదా : సొగసుందనము, నల్లందనము, సరసపుందనము. కొన్నిచోట్ల క్రియాజన్య విశేషణముల మీఁద విభక్తినిమిత్తకమగు తచ్ఛబ్దము లేకుండఁగనే ఇయ్యాది కనఁబడుచున్నది. ఉదా : ఆఁకొన్నతనము, ఓర్వలేనితనము మొ.).

సీ. తాతగా రనువారిఁ దనవారితన మొప్పు గురుసు మోవకయుండ నరసమాడు కాశీ. 6. 60. (తనవారితనము—ఆత్మీయత్వము.).

కం. నెట్టనసభలో నేవుం,కట్టెదుర నరాతితనముగా కెంతయు వా,రెట్టితులువలో ద్రౌపది, నట్టులు పఱిచెడిదె.... భార. ఉద్యో. 1. 344. (అరాతితనము—శత్రుత్వము.).

గీ. ... గంధవస్తువులు గొన్నట్టివాఁడు, వినుము మఱుపుట్టువునఁ జుంచుతనము నొందు. భార. అను. 4. 267. (చుంచుతనము = గంధమూషికాత్వము.).

సీ. దుర్యోధనాదు లాందోళ మొందఁగ విశ్వరూపంబుఁ జూపెడుప్రౌఢతనము. దశా. 1. 94. (ప్రౌఢతనము—ప్రౌఢి.).

చం. ... నా, ముదిమియు నీ కుమారుతనమున్ వరుసన్ విజయుం డెఱుంగెడున్. భార. ఉద్యో. 4. 246. (కుమారుతనము—పడుచుఁదనము, కౌమారము).

ఉ. సుందరకుఁడు నేనును నసూయతనంబున వారి త్రిప్పులం, గ్రందొనరించి యొఁడొరులఁ గష్టపుఁ దిట్టులు తిట్టుచున్నచో, నందఱుఁ గూడి యొక్క సమయంబు క్రమంబున నిశ్చయించి ... దశకు. 5. 45. (అసూయతనము-అసూయ-ఇట స్వార్థమున 'తనము' కనఁబడుచున్నది).

తనకలి వి. చిక్కు, కష్టము.

ద్వి. చనవరియుఁ దలారి సారె దుర్గములఁ, దనకలి నుంచు నాతఁడు ననం బరఁగు, వారల తెఱఁగు సర్వంబు నానాఁట. నేరుపాటుగ వింటె యేకతంబునను. రం. రా. అయో. (గొల్ల. 2. అర్థము క్రింద. శ. ర.).

విశే. 1. చిక్కుపడినది.

చం. పెనిమిటి దండుదాడి చని పెంపునఁ గ్రమ్మఱు దాఁక వీడియం,బును సిరిగందమున్ విరులు ముట్టక యుండఁ దగున్ పొలంతి తే, బువఁ గడు నొప్పుమట్టసపు సొమ్ములతోఁ గుఱు మాపు చీరతోఁ, దనకలి కొప్పుతో మిగులఁ దార్కొను ముత్తెపు సేసబొట్టుతోన్. యయా. 4. 135.

2 చిక్కులఁ బెట్టువాఁడు.

కం, జూదరివి సుమాళివి నెఱ, వాదివి తనకలివి గెలువ వచ్చునటే దా, మోదర నిను మా కనుటయు నాదెనఁ గనుఁగొనక పిలువు మనె జాంబవతిన్. ఉ. హరి. 3. 118.

(శ. ర. పా. 'తసుకరివి' చి. ని., వీరేశ., వావిళ్ళ ప్రతుల పాఠములు).

తనయ సం. వి. ఆ. స్త్రీ. 1. పుత్రిక, కూఁతురు. 2. చిత్రపర్ణి, కోలపొన్న (వృ. వి.). 3. ఘృతకుమారి (వృ. వి.).

తనయుఁడు సం. వి. అ. పుం. కొడుకు.

తనరారు – తనరు. అ. క్రి. (తనరు + ఆరు^{1}).

1. విజృంభించు.

సీ. అలుక హెచ్చ గురుభీష్మహిమకరసంతతులు మొదల్గాఁ గడు దుర్దమ గతిఁ, దనరారు వారి సత్త్వము లెల్లఁ బొలియ. ... రాఘవ. 4. 68.

2. ఒప్పు, ప్రకాశించు.

సీ. నెగసినకొవ లేచి నింగి యంతంతకు నవులఁ ద్రోవఁగఁ దనరారుదాని, భార. విరా. 1. 162.

ఉ. ఆది ననంత సంఖ్యఁ దనరారుచు నేరి కగమ్యమైనయా, వేదము నెల్లవిప్రులు ప్రవీణతతోఁ బఠియించునట్లుగా. విక్ర. 1. 10, పారి. 5. 61.

3. ప్రసిద్ధుఁడగు.

సీ. ... భీష్మకుఁ డనంగఁ, దనరారు నృపతికిఁ దనయుఁడు రుక్మి ... హరి. ఉ. 3. 5.

తనరించు – తనరుచు. స. క్రి. (√ తనరు.). తనరఁ జేయు.

(కలిగించు).

మ. అనిలోనన్ గరవాల భైరవుఁడు వీరారాతులం గూల్చి నర్జునుఁ డీతం డనఁగా సురాంగనలకున్ శూరాహిత శ్రేణికిన్, దనరించుం దగులంబు లచ్చుపడ నుద్యద్రాజకందర్పుఁడై. కావ్యా. 6. 102.

(చేయు, కావించు).

చం. ... రావణుఁ డంత దక్షుఁడుం, బ్రసభము నీశపూజ గరిమం దనరింప ... అచలా. 1. 73.

(వర్ధిల్లఁ జేయు)

ద్వి. ... నన్ను, హత్తి నాజవ్వన మను నిధానంబు, రిత్తపుచ్చక తనరించి కైకొనుమనె. ద్వి. పరమ. 5. 410 పా.

(సంతోషపెట్టు, అలరించు.).

ద్వి. తనివి నొందించి యంతట సేదదేర్చి, తనరించి యంత నంతర్ధాన మైన ద్వి. పరమ. 2. 65 పా.

తనరు అ. క్రి. 1. అతిశయించు; పొంగు; ఎత్తగు.

చం. ... చం, దన రుచిరాన్న పాన వనితాతనయాది సమస్తసంపద, ల్దనరిన యట్టిధర్మము ఫలంబులు గావున నిన్ను వేఁడెదన్, ఘనతర ధర్మ తత్పరత ... మార్క. 3. 82.

కం. అనిన విని నాయకాదర, ఘనగర్వము నిరసనంబుఁ గడుఁ జిత్తములోఁ, దనరఁగ నప్పలుకించుక,యును గైకొన కవ్వధూటి యుద్ధతిఁ బలికెన్. కళా. 3. 217.

కం. ... హలాయుధుండు సనుదెంచిన నె,మ్మనము దెలివొందె మూఁపులు, దనరె మొగం బలరె నీదు తనయున కధిపా. భార. శల్య. 2. 228.

చం. కనుఁగొని కోపవేగమునఁ గన్నుల నిప్పులు రాల నంగము,ల్దనరఁగ సాంద్రఘర్మ సలిలంబులు గ్రమ్మ ... భార. విరా. 2. 133.

మ. నడు మొయ్యొయ్యనఁ దోఁచ మయ్యెఁ దనరెన్నా భీతలం బంగముల్, జడనొందెన్ బలిసెం గుచద్వయము వెల్లంబాఱె మైదీఁగ ... హరి. ఉ. 3. 178.

2. ఆరితేఱు, గడితేఱు.

కం....ఘనుఁ డితఁడు వీరికంటెఁ గార్ముక విద్యం, దనరినవాఁ డయి దీనికి, మొనసెంగా కన్యుఁ డిట్లు మొనయం గలఁడే. భార. ఆది. 7. 180.

3. పెరుఁగు, వర్ధిల్లు.

కం. దునకయు వెదపెట్టకయున్, దనరె నఖిలసస్యములును ధారుణి గోవుల్. పెనుపొందెఁ గామదోహిను, లనఁ, దరువులు మధుర మధు ఫలాఢ్యము లయ్యెన్. హరి. పూ. 1. 113.

గీ. పాము తనర గా మనియెడు పలుకు నిజము, గామెలంగిన రాహువు గఱచి నిన్ను, నేమి సేయక పోయె ... సారంగ. 2. 173.

4. ఒప్పు, శోభిల్లు, ప్రకాశించు.

కం. వనజాసను ననుమతమున, వనరుహనాభుండు వాసవప్రముఖసుప, ర్వనికాయాంశంబులతోఁ, దనరఁగఁ బుట్టించె నుర్విఁ దనయంశమునన్, భార. ఆది. 3. 54.

చం. ...ధృతరాష్ట్రుఁడు సేసె శతాశ్వమేధముల్. దనరఁగ భూసురేశులకు దక్షిణ లిచ్చి యథోచితంబుగన్. భార. ఆది. 5. 42.

ఉ. ఆ మహిజాతముం గనిన యంతటిలో ధనధాన్య

రాశితో ... మణిభూషణాలితోఁ, దామరతంపరై తనరెఁ దత్పురిఁ గింపచగేహవాటికల్. పారి. 5. 45.

5. వసించు, ఉండు, వర్తిల్లు.

సీ. కన్నుపీనులసెజ్జ నున్న వన్నియవాఁడు తపసిడెందపుటిండ్లఁ దనరువాఁడు. గీ. పాలమున్నీటి లోనఁ జూపట్టె నపుడు. రామా. 3. 45.

చం. ... విధాతచెంగటన్, దనరి జపాప్రసూనసవిధస్ఫటికాకృతి రక్తిఁ గుల్కఁగా, గ్వనజదళాక్షిమా కొసఁగుఁగాత వచోరచనా చమత్కృతుల్. ఉ. రా. 1. 6, విక్ర. 1. 78.

జ : తనరారు, తనరించు, తనరుచు, తనరుపు.

తనరుచే(ర్చే) - తనరు. అ. క్రి. (తనరు + చు- స్వార్థమున.) 1. పొంగు, అతిశయించు, అధికమగు.

మ. బొమలల్కన్ ముడివడ్డ రౌద్రరస ముప్పొంగన్ దనర్చన్ భుజాగ్రము లిం దెవ్వఁడు నాకు మారనుచు శౌర్యస్ఫూర్తి శోభిల్ల ... భార. ఉద్యో. 2. 188.

కం. ... కోయిలమూఁక లనంగఁ గడల నిరులు దనర్చెన్. నీలా. 3. 5.

2. ఉండు, వర్తించు.

సీ. స్వచ్ఛవృత్తిని దనర్చంగ ముక్తము లగు భాతి నొక్కట ద్విజపంక్తు లురుల. దశా. 2. 139.

3. ఒప్పు.

సీ. వేదశాస్త్ర పురాణవిజ్ఞానసరణిమై నధిగతపరమార్థుఁడై తనర్చె. విక్ర. 1. 33.

చం. ... కడుభావగర్భిత లబ్బినట్లు పెంపొలయఁ దనర్చి జీవకళ యుట్టిపడన్ శివ వ్రాసినట్టి యా, చెలువున కాభిముఖ్యము భజింపఁ దలంకెను దాను బోఁటియున్. ప్రభా. 1. 138., విప్ర. 1. 19.

స. క్రి. – తనరిచే (ఇట ‘చు’ ప్రేరణమున). (కలిగించు, కావించు).

చం. అన విని గుబ్బునం బోఁడమునల్కకు నెచ్చెలులై కనుంగవం, గనలెడుదంటకెంపును మొగంబునఁ బొడ్మెడు ఘర్మజాలకం, బును నిటలంబునం దనరు భ్రూకుటియున్ భయముం దనర్చ ని,ట్లను నతఁ డొజ్జఁ గన్గొని నిరంతరవిస్ఫురితాధరోష్ఠుఁడై. నృసిం. పు. 4 8. (భయమున్ — (ఒజ్జకు) భయమును, తనర్చన్ = కలిగింపఁగా అని భావము).

తనరుపు(ర్పు) వి. (√ తనరుచే) 1. అతిశయము.

భుజంగ ప్రయాతము. వినీతుండవై ధర్మవేదిత్వబుద్ధిం, దన ర్పొందు నీ విట్లు దైన్యాతిరేకం,బునం బొంది... భార. స్త్రీ. 1. 88.

2. ఎత్తు, ఔన్నత్యము.

వ. ... అదియును నూఱుయోజనంబుల వెడల్పును నూటయేఁబది యోజనంబుల నిడుపును నేను యోజనంబుల తనర్పునుం గలిగి... భార. సభా. 1. 62.

శ్లో : విస్తీర్ణా యోజనశతం శత మత్యర్ధ మాయతా, వైహాయసీ కామగమా పంచయోజన ముచ్ఛ్రితా. సం. భార. సభా. 7. 2.

చం. అరుదుగ సర్వశైలముల యంత తనర్పును నార్జవంబు సుస్థిరతయు... భార. ఆది 2. 10.

3. వెడల్పు, విస్తృతి, వైశాల్యము.

కం. అప్పురిసౌధములం గల, యొప్పును బొడవును దనర్పు నూహించుచు వా,తప్పఁడె కలరూపెల్లను, జెప్పెడిచో రెండువేల జిహ్వలవాఁడున్. విక్ర. 1. 68.

ఆ. విస్తృతాఖ్య లొప్పు విప్పు తనర్పు నా, వెడఁద విరివి పఱపు వెడలు పనఁగ. ఆం. సం. స్థా. 33.

4. స్థౌల్యము, పృథులత్వము.

చం. నడుమన దింతి చన్నులతనర్పున ముందఱు గానరాదు మా, కడుగిడుచోటఁ గా ద్దెమలినంతన కౌనుకు బింద మయ్యెడున్. కు. సం. 8. 16.

తనాబి(బీ) వి. స్తంభములమీఁదఁ గాని గోడలమీఁదఁ గాని వేసెడు పెద్దదూలము (శ. ర., బ్రౌ. వా.).

తని^{1} విశ. (సం. తనుః) 1. అల్పము, కొంచెము; చిన్నది.

సీ. అలికలభములు పైఁ దులకించుతనిరేకు లలకలఁ జిన్నిపువ్వై వెలుంగ. కు. సం. 9. 325.

సీ. ప్రాల్మాలి మిగుల నార్పమిఁ గమ్మక్రొమ్ముడి దని మొగ్గ విరవాదిదండ విరియ. ఆము. 2. 61.

జ : తనివెచ్చ.

తని² విశే. (క. తని) 1. పరిపక్వము, బాగుగా పండినది.

సీ. తనిపండ్లరస మాని తమలోనఁ జెలఁగుచుఁ బలికెడు రాచిల్కపదువురంగు. భార. అను. 1. 181.

గీ. ఈఱముల రాలు తనిపండు లేటి యేటి. చంద్ర. 8. 110.

సీ తనిపండ్లరస మెల్లఁ ద్రావి రసాధికమై చిల్కలెల్లఁ గట్టఱమికొనఁగ. కు. సం. 5. 641.

2. (త. తణి) సమృద్ధము, నిండు.

సీ. ... తరుల నెప్పుడు పండ్లు తనిగ నుండు. కృ. శకుం. 1. 13.

3. అచ్చము, మిశ్రముగానిది, శుద్ధము.

ఉ. ఆరికకూడు పుచ్చవరు గావులవెన్నయు దోసగింజ సంబారపుటాంబురంబు తనిమజ్జిగ... వేం. పంచ. 1. 697. (తనిమజ్జిగ = నీళ్ళు కలియని మజ్జిగ, మథితము.).

తనిక సం. వి. ఆ. స్త్రీ. రజ్జువు, త్రాఁడు.

శ్లో. త్రుట్యద్వితానతనికావ్యతిషంగభాజః. శిశు. 5. 61.

తనిమ(ము) సం. వి. న్. పుం. 1. కార్శ్యము, బక్కతనము; విరళత్వము, పలుచఁదనము. 2. అల్పత్వము.

తనియించు — తనుపు. స. క్రి. (√ తనియు, తనియఁజేయు. తృప్తిపఱుచు.

కం. ఉడివోనిసిరుల నిటువలెఁ, దడవెడునయ్యాళ్ల గళ్ళఁ దనియింతురు సొంపడర సిరిదాముఁ దనునొక, కొడుకును మఱి నీల యనెడు కూఁతు రొకర్తున్. నీలా. 1. 58.

గీ. ఇంచువిలుతుకేళిని దనియించి తనిసి. బళిర కఱివేల్పు శతకము. 68. (చి. ని.).

తనియు అ. క్రి. (త. తణి.) తృప్తిపడు, ఆపోవు.

కం. ధనమున విద్యను సంతతిఁ, దనిసిన వారెందుఁ గలరె ధవళేక్షణ... భార. ఆది. 5. 119.

గీ. అనుచు నిటు లొజ్జ చెప్పినయట్ల యతనిఁ, దోడుకొనివచ్చి వేల్పు లందఱును దనియ, బారులుగఁ బాఱులను గూర్చి వారువపు, జన్నమొనరించి యారాచమిన్న మఱియు. అచ్చ. రా. బాల. 63., భార. ఆది. 5. 197.

జ: తనియించు, తనివారు, తనివి, తనివిసను, తనివు, తనివుపడు. తనివోవు, తనిసను, తను, తనుకాఁడు, తనుగాలి, తనుపారు, తనుపాఱు, తనుపు, తనువడు, తనువొందు.

తనివారు—తనివోవు. అ. క్రి. (తనివు+ఆరు¹) తృప్తినొందు, ఆపోవు.

గీ. వానిఁ దనివారఁ జూడని వనజగంధి, చూచి తల యూఁచి మెచ్చనినురుచిరాంగి శుక. 1. 269.

ఉ. ... నృపాలు రొండొరుల్, ఱెప్పలు వ్రాల్పకెంతయు గుఱిన్ దనివారక చూడ నంతన, య్యొప్పులకుప్ప మెప్పగు శుభోదయ వైభవలీల రంజిలన్. ఇందు. 6. 98.

సీ. తనరారు సిరిసారు తనివారఁ గలవారు కనుగూర్క మదిఁ గోరి కన్నుమూయ. హం. స. 1. 187. (తనివారన్-నిండుగా, హెచ్చుగా, అని తాత్పర్యము.).

తనివి(న్వి)—తనివు. వి. (√తనియు) తృప్తి, ఆపోక.

గీ ... తనుపు, తనివి యాపోవు టనఁ దృప్తి దగు మహోక. ఆం. భా. 2. 260.

ఉ .... లక్ష్మ సరసోక్తులన్ దనివిఁ జెంది ముకుందుఁడు లేచెఁ జెచ్చెరన్. ఉ. రా. 2. 40.

గీ. తోడుతోడనె యిటులు చేకూడ వలదె, తన్వి దీఱగ నిఁక నీ తన్విఁ గూడి, సరస సంభోగ సల్లాపసరణిఁ దేలు, నాఁడుగా ఫలియించుట నా తపంబు. విజ. వి. 2. 111.

వ. ... దుగ్ధంబులం గ్రోలుచుం దనివి సాలక లవణరస సంమిశ్రంబు లగు దధిఖండంబుల మెసంగుచు....దశా. 1. 261. (తనివిసాలక= తృప్తి కలుగకపోవుటచేత).

తనివివోవు — తనివోవు.

సీ. దవ్వుదవ్వులఁ గన్న తనివివోవఁగఁ జూచి పరమాద్భుతం బాత్మఁ బాదుకొలిపి. నైష. 5. 9.

తనివి(న్వి)సను — తనివోవు. తనిసను. అ. క్రి. (తనివి+చను) తృప్తినొందు ఆపోవు.

కం. కనుఁగొని సూతుం డరదముఁ, గొనిపోయెం దొలఁగ నపుడు కుంతీతనయుం, డనిఁ దనివి సనక గుంపులు, గొనియు న్నెడ లరసెఁ గలయఁ గురు

సైన్యమునన్. భార. విరా. 5. 177.

సీ. సంగరంబునఁ దన్విసని శాంతిఁ బొందిన
చిత్తంబుతోఁ దమసేన దిక్కు, గనుఁగొని ...
భార. ద్రో. 5. 322.

కం. జనమేజయ నృపవల్లభుఁ, డనుదినమును హరి
కథా సుధాస్వాదమునన్, దనివిసనక వైశంపా,
యనముని కిట్లనియె...పారి. 1. 35.

తనివు(న్వు) – తనివి. విశే. (√ తనియు) నిండు, పూర్ణము.

ఉ. ... దక్షవాటికా, ధామవిలాస దీర్ఘికలఁ దన్వు
గఁ బూచిన హల్లకంబులన్. భీమ. 5. 44.

వి. ఆపోశ, తృప్తి.

ఆ. కర్ణమద్రపతులకాంతల విధవలఁ, జేయువాఁడ
నీవు చెన్నుమిగిలి, నగుచు నేఁడు ద్రుపదనందన
వీనుల, ధర్మసుతుని చెవులఁ దనివు నినుపు. భార.
కర్ణ. 3. 264.

తనివు(వి)పడు – తనివివోవు. అ. క్రి. (తనివు+పడు) తృప్తిపడు.

గీ. ప్రతిదినంబును జంగమార్చనము లేక, తనివుపడ
నొల్ల విజితకందర్ప యనుడు. కాళ. 1. 35.

తనివెచ్చ – నులివెచ్చ వి. (√ తని^{1}) కవోష్ణము, గోరువెచ్చ.

ఆ. .... కదుష్ణనామ, మలరు గోరువెచ్చ నులివెచ్చ
తనివెచ్చ, యన...ఆం. భా. 1. 83.

సీ. కాఁడిన విషకంటకములు మెల్పునఁ బుచ్చి
తనివెచ్చఁ బాదపద్మములు గాఁచి. జై. భా.
6. 85. (శ. ర. పా. తనువెచ్చు ముద్రి.).

సీ. తనివెచ్చ గలనీటఁ దాన మార్చి యనుంగు
నిసుఁగు జోలలఁ బాడి నిద్రవుచ్చి. వేం. పంచ. 4.
455. (చి. ని. పా.).

తనివోవు అ. క్రి. (తనివి+పోవు తృప్తిపడు.

ఉ. ... ఇట్టిమాట లి,ట్లీవు వినంగ నాడియును
నేఁ దనివోవక విన్నవించెదన్. భార. ఉద్యో.
1. 328.

సీ. బహుబంధరతికేళిపటిమచేఁ దనివోని పుంభావ
సంభోగముల బెడంగు, హరిశ్చ. 4. 118.

తనిష్ఠము సం. విశే. (అ. ఆ. అ.) – తనుతమము –
1. కృశతమము, అన్నిటికంటె కృశమైనది.
2. అల్పతమము, అన్నిటికంటె అల్పమైనది.
3. విరళతమము, అన్నిటికంటె విరళమైనది.

తనిసను – తనివిసను.

ద్వి. కుదియనికడఁకతోఁ గొరి యాకాశ, నది
నాడఁ బోయిన నాగసంతతులు, దనిసని మగిడి
పాతాళంబు దూఱఁ, జనుదెంచుగతి వర్షజలధార
లొప్పె. రం. రా. కిష్కిం. 219 పు. 30 పం.
(ప్రాఁతప్రతి. చి. ని. పా.).

కం. తనిసనితె దైవమా యని, యను ... భా.
రా. యు. 395. (శ. ర. పా, "తనివిసనితె
దైవమ యని, యను..." ముద్రి. పా.).

తనీయము సం. విశే. (స్. యసి. స్.)– తనుతరము–
1. కృశతరము, ఒకదానికంటె కృశమైనది.
2. అల్పతరము, ఒకదానికంటె అల్పమైనది.
3. విరళతరము, ఒకదానికంటె విరళమైనది.

తను విశే. వృత్తియందు 'తనుపు' శబ్దమునకు అంత్యవర్ణము లోపింపఁగా మిగిలినరూపము.

ఉదా : తనుకాఁడు, తనుగాలి మొ.

తనుకము సం – తనువు.

తనుకాఁడు విశే. (తనుపు+కాఁడు) తృప్తికరుఁడు, తుష్టికరుఁడు.

(సూర్యుఁడు) సీ. జగములఁ గలయనుష్ఠాతల తను
కాఁడు పితృకోటిఁ గాంచి పెంపినయొయారి.
రా. వి. 3. 3.

తనుకు(న్కు) – తాఁకు అ. క్రి., స. క్రి. అంటు, తగులు.

కం. పాఱెడునీ రెడ ద్రెవ్వఁగఁ, దాఱ బెడిద మైన
యెండ దనుకఁగ నివురం, బాఱె మడు వంత
వేడుక, కాఱులు జాలరులు సొచ్చి క్రందుకొనం
గన్. భార, శాం. 4. 192.

చం. ... గొడుగుఁ జెప్పులు మానసవృత్తిఁ దెచ్చి
య,మ్మునికడఁ బెట్టి యత్తరణి మున్నివి లేవని
పల్కి దీనమైఁ, దనుకదు వీనఁ బాదములఁ దాఁకదు
నా దగువేఁడి యేమియున్. భార. అను. 3. 268.,
మా. 202.

అ. క్రి. 1. కలుగు, సంభవించు.

కం. ... ధరణి కవగ్రహాభయంబు దనుకక యుండన్. భార. సభా. 1. 42.

కం. ధనముగ లవాఁడు మృత్యు వ,దనమున నున్నట్లు భయము దనచిత్తమునం, దనుకఁగనుల్లల నుడుకును, విను శిఖచోరాదిముఖ్య విషయాపదకున్. భార. శాం. 4. 34., స్వ. 1. 3.

చం. కని పగతుండు గండడఁగి కాతరభావము నెమ్మనంబునం, దనికిన సర్వయత్నములు దక్క నృపాల సముత్కరంబుతోన్. హరి. ఉ. 2. 64., భార. భీష్మ. 2. 157.

2. తపించు, పరితాపము నొందు.

వ. ... అట్లు దినదిన ప్రవర్ధమానం బగు నను రాగంబు చిగురుంగొమ్మనుం జేగయై కొనసాగుచు నికిం దనికి రాధ మాధవుం దనకు నధినాథుంగాఁ గోరి.. పాండు. 4. 2.

చం. ....నాథుఁడు పల్లియ కేఁగు వెంజెలిం, దనికి భుజింప కున్కి...పాండు. 4. 173.

3. వ్యాపించు, ప్రసరించు; అతిశయించు.

మ. అనిగర్వోక్తులు వేడ్కఁ బల్కి వెస నయ్యబ్జాక్షు దృగ్ధితుల్, దనుకంగాఁ జని కాంచె నంత హిమవంతంబున్....మార్క. 1. 22., శశాం. 3. 58.

ద్వి. అని రావణుం డాడ నఖలరాక్షసులు, దనికిన సిగ్గునఁ దల లెత్తలేక. రం. రా యు. (చి. ని.).

చం. తనుకుచు నున్న నీ హృదయతాప నిమిత్తమునన్ సురేంద్రనం.దను పటుబాణ పాతహతిఁ దద్ధృతరాష్ట్రబలంబు మృత్యుసా,దనమున కేఁగుఁ జుమ్మ...భార. ఆర. 1. 141.

4. ప్రకాశించు, వెలుఁగు.

చం. కని యరుణప్రవాళచయ కాంతికలాపమణి ప్రదీపికల్, దనుక....పె. శకుం. 2. 196.

5. మండు, జ్వలించు.

వ. ... ఇంగలంబు.

కం. కొని వచ్చి పుల్లప్రోవునఁ, దనుకంగాఁ జేసి నెమ్మి దళుకొత్తఁగ ని,ట్లను బోయతోడ మేనీ, యనలంబునఁ గాఁచికొనుటకై లెమ్మనఘా. భార. శాం. 3. 317, 318.

6. భయపడు.

ద్వి. అనుటయు నెట్లతం డంబుధిఁ ద్రచ్చెఁ, దనుకక మందరధర మెట్లు మోచె. ద్వి. భాగ. 8 స్కం. (శ. ర.).

వి. 1. వజ్రకాంతి.

గీ. తను కనఁగ వజ్రకాంతియై తనరు నభవ. ఆం. భా. 3. 42. (వావిళ్ల పా, 'దనువు' ప్రాఁతప్రతి, బ్రౌ. పా.).

2. భయము.

గీ. కులనగము లైన ప్రయ్యలై కూలునట్లు,గా నొనర్చెడి కైదువాకరణిఁ గష్ట, భావ మొంది క్రమ్మఱ వచ్చి పాకశాస, నునికము సేర నెంతయుఁ దనుకు సొచ్చి. హరి. పూ. 4 148.

కం. అనిలజు సారథియును గురు,తనయుని రథ చోదకుం డతని నాతనిఁ గ,న్గొని యుల్లంబుల బలితపుఁ, దనుకు సొరఁగ ననికిఁ దొలఁగఁ దటిమిరి రథముల్. భార. కర్ణ 1. 110. (చి. ని. పా, 'తునుకు...తోలిం' ముద్రి.).

తనుకూపము సం. వి. అ. పుం. 1. (చర్మమున కూపమువలె నుండునది) రోమకూపము. 2. చిన్న నూయి.

తనుక్షీరము సం. విణ. (అ. ఆ. అ.) అల్పమగు క్షీరము గలది. వి. అ. పుం. ఆమ్రాతకము, అంబాళము (వృ. వి.).

తనుగాలి వి. (తనుపు + గాలి) చల్లనిగాలి.

సీ. కందర్పుసేన ముంగలి యైన నునుఁగమ్మదను గాలి నూర్పుగాడ్పున జయించి. దశకు. 7. 111.

కం. ... ధనదు సూతుఁడ,తని నొక పద్మాకరంబు తటమునమం బె,ట్టిన నచటఁ బోలయు.నల్లని, తను గాలిం దేటి లజ్జితస్వాంతుండై. నిర్వ. 4. 78.

ఇట్లే : తనుకరువలి మొ.

(వెన్నెలలు) వ...తనుకరువలిం గదలు విరులం దొరుఁగు పుప్పొడితిప్పలం బోలి తెట్టువ గొంచు... పారి. 2. 52.

తనుచ్ఛదము సం. వి. అ. పుం.– దేహమును కప్పునది–కవచము, మైమఱువు.

తనుచ్ఛాయము సం. విణ. (అ. ఆ. అ.) అల్పమైన ఛాయ గలది. వి. అ. పుం. బర్బురకము, తెల్లతుమ్మ (వృ. వి.).

తనుజ సం. వి. ఆ. స్త్రీ.– దేహమునుండి పుట్టినది–

కూఁతురు.

తనుజుఁడు సం. వి. అ. పుం. – దేహమునుండి పుట్టినవాఁడు-కొడుకు.

తనుత సం. వి. ఆ. స్త్రీ. 1. కృశత, సన్నన. 2. అల్పత్వము. 3. విరళత్వము.

తనుత్రము సం. వి. అ. న. – దేహమును గాపాడునది–కవచము, మైమఱువు.

తనుత్రాణము సం. వి. అ. న. –దేహమును గాపాడు సాధనము–కవచము, బొందలము.

తనుత్వక్కు సం. విణ. (చ్.) పలుచని తొక్క గలది. వి. చ్. స్త్రీ. క్షుద్రాగ్నిమంథము, చిఱునెల్లి (వృ. వి.).

తనుత్వము సం. వి. అ. న. - తనుత.

తనుధర్మము సం. వి. అ. పుం. దేహధర్మమైన మలమూత్ర విసర్జనము.

ద్వి. చక్కని తనయులఁ జంకన పెట్టి, కొనిపోయి నది దరిఁ గూర్చుండ డించి, తనుధర్మమునకు నత్తరుణు లేఁగుడును. పండితా. మహిమ. 257 పా.

తనుపత్త్రము సం. వి అ. పుం. – సన్నని ఆకులు గలది–ఇంగుది, గార (వృ. వి.).

తనుపారు అ. క్రి. (తనుపు+ఆరు^{1}) 1. తనియు, తృప్తిపడు.

ఉ. కోరిక లంద లోచనచకోరికలన్ దనుపారఁ జేసెదన్. పి. శకుం. 3. 38.

2. చల్లనగు, శీతలమగు.

సీ. తనుపారు పువ్వులఁ దలిరుల నెడగొల్పి పాటించి తెచ్చిన పాన్పుమీఁద. ఆ. శైలతనయ నునిచి... కు. సం. 5. 627.

కం. కని యాపద్మాకరమునఁ, దనుపారెడు నీరు ద్రావి తమసేనలుఁ దా,రును విశ్రమించిరి....ఉ. హరి. 4. 31.

3. తృప్తికరమగు

ఉ. చేరువ తోఁటవాఁడొకఁడు శీఘ్రగతిఁ జనుదెంచి వాని యా,కారముఁ జూచి యాత్మ ననుకంప జనింపఁగ రక్తమంతయున్, బోనఁ బాఱ నెత్తికొనిపోయి లతావృతశాఖ నీడఁ ద, న్పారెడు పర్ణతల్పమున నల్లనఁ బెట్టి క్రమ క్రమంబునన్. భోజరా. 5. 188.

తనుపాఱు అ. క్రి. (తనుపు+పాఱు. చూ. తను.) తనియు, తృప్తిపడు.

చం. ప్రమదము లుల్లసిల్లఁ దనుపాఱఁగ నిద్రలు వోయి పల్మఱుం, గమియనెమర్చి మే పఱుగఁగాఁ బొరిఁ బెండలువెట్టి లేచి వత్సములఁ దలంచి పంచితిలి చన్నులు చేఁపొదవంగ...హరి. పూ. 8. 165 (తాళపత్త్ర ప్రతుల పా. శ. ర. లో 'తనుపు+ఆరు' అని ఛేదించి 'తనుపారు' అని లఘు రేఫము గ్రహించెను. ఈ పద్యమున అఖండ యతి వచ్చును.).

తనుపు(న్పు) స. క్రి. (√ తనియు- క. తణిపు.).

1 సంతుష్టి నొందించు; తృప్తిపఱుచు.

సీ. పాయసాపూపాది బహువిధాన్నంబుల జగతీమరుత్సహస్రంబుఁ దనిపి. కాశీ. 3. 226.

చం. ... అచ్చపు గందపుఁ బూఁతగుబ్బ జా,ఱిన నునుఁ బైఁటకొంగు సవరించుచు నవ్వినగౌరిఁ గాఁగిటం, దనిపెడు చంద్రశేఖరుఁ డుదారకృపన్ మముఁ బ్రోచుఁ గావుతన్. ఉ. రా. 1. 3.

ఉ. ఆయతకీర్తితో వివిధయాగములన్ సురధారుణీసురా,మ్నాయము నాహితాహుతి సమంచితదక్షిణలిచ్చి తన్పుచుం, జేయుచు నుండె రాజ్యము... భార. ఆది. 1. 89.

2. రక్షించు, కాపాడు.

సీ. ఆయంబు సరకు సేయకుము శోధనమూలధనుఁడ ధనం బచ్చిదంబు ముఖ్య,మైన యట్టిది తన్పు నదియ జేని కజు యజించువానికి లక్ష్మి చేరు.. కళా. 6. 166.

కం. మొన యంగనకా కటకట, మొనయం గనకాద్రిధరుఁడె ముదిత నుపవనా, తనుపవనాహతి కొసఁగక, తనుపవనా మదన నీ యుదంచిత కరుణన్. వసు. 3. 176.

వి. 1. తనివి, తృప్తి, తుష్టి.

గీ ... తనుపు, తనివి యాపోవు టనఁ దృప్తి దగు మహేశ. ఆం. భా. 2. 260.

గీ. అమరధేనువుల్ సురపురి కరిగి తమకుఁ, దారయర్మిలితోఁ జేసి తనుపు మిగుల, నభిమతార్థముల్

గురిసె...కు. సం. 12. 975.

చం. విడువని కౌఁగిలింత పురివిచ్చుని మచ్చిక తన్పు లేని సం,దడి...కువల. 5. 31.

2. పితృయజ్ఞము, పితృతర్పణము.

సీ. .... తనుపు నాఁగను బితృయజ్ఞాఖ్య యొనరు.... ఆం. భా. 2. 171.

3. చల్లఁదనము, శైత్యము,

గీ. పతి వియోగాగ్ని మనములో సంతతంబు, దగిలి కొని కాల దానికిఁ దనుపు సేయఁ, దలఁచియో... హిమగిరికి నీశ్వరుఁడు వచ్చె. కు. సం. 8. 330. (తనుపు సేయన్ = చల్లదనము కలిగింపఁగా అని భా.).

ఉ. ...సలిలంబు దప్పిపోఁ, ద్రాగినవారి కింపగునె తన్పును దియ్యఁదనంబు వాసనా, యోగముఁ గల్గె నేని విహగోత్తమ నిర్మలవారి పూరముల్. నైష. 2. 81.

శ్లో. అపాగం హి తృప్త్యాయన వారిధారా,స్వాదు స్సుగంధిః స్వదతే తుషారా. సం. నైష. 3. 93.

4. తడి, చెమ్మ.

కం. జనకునయిన సోదరునై,నను సుతునైన నొక పరిఁ గనం దరుణులకున్, దను పెక్కును లజ్జావద, మని హరితో ద్రుపదపుత్త్రి యనెఁగద తొలుతన్. సారంగ. 2. 246.

శ్లో. సుందరం పురుషం దృష్ట్వా భ్రాతరం పితరం సుతం, యోని ర్ద్రవతి నారీణాం తత్త్వం మే బ్రూహి కేశవ.

విణ. 1. తృప్తికరము; మనోజ్ఞము.

కం గ్రామ గ్రామంబున నొక, సామంతున కిడిన చలువ చప్పరములత,నైప మేదినిఁ గుంపటిలోఁ, దామరలుంబోలె నట్టితటి నొప్పారెన్. ఆము. 2. 69.

శా. కన్పించున్ విషమత్వ మేర్పడి కటాక్షంబుల్ విషజ్వాలలై, తన్పౌ చక్కఁదనంబు పెన్ బడగలై తన్వంగి సర్పాకృతిన్. మల్లభూ. శృం. 52.

2. చల్లనిది, శీతలము.

సీ. అరుదారుమేలుకట్లాయితంబై చూడ నొప్పారి తను పగు చప్పరములు. భార. ఉద్యో. 1. 93.

గీ. చూడఁ బొలుపారి తను పగునీడ నిలిచి. దశకు. 5. 39.

తనుబీజము సం. వి. అ. పుం. (చిన్నగింజలు కలది.) రాజబదరము, పెద్దరేఁగు (వృ. వి.).

తనుభవ సం — తనుజ.

తనుభవుఁడు సం — తనుజుఁడు.

తనుభస్త్ర సం. వి. అ. స్త్రీ. — దేహమునకు కొలిమి తిత్తివంటిది—నాసిక, ముక్కు.

తనుభృత్తు సం. వి త్. పుం.-దేహమును భరించునది.-దేహధారి, ప్రాణి.

తనుమధ్య సం. వి. అ. స్త్రీ.— కృశమైన నడుము కలది—సన్నని నడుము గల యాఁడుది; ఆఁడుది.

తనురసము సం. వి. అ. పుం.- శరీరమునకు రసము వంటిది-ఘర్మము, చెమట.

తనురుహము సం. విణ. (అ. ఆ. అ.) శరీంమున పుట్టినది. వి. అ. న. 1. లోమము, వెంట్రుక. 2. పక్షిఱెక్క.

తనులము సం. విణ. (అ. ఆ. అ.) విస్తృతము, విరివియైనది.

తను(ప)వడు అ. క్రి. (తనుపు+పడు) తనుపు నొందు.

(చల్లబడు, శీతలమగు.).

కం. కనుఁగొని యించుక సేపునఁ, దనువడు నని పలికెఁ బిదపఁ దనువడుటయునున్, బనుపడి యొ వప్పు డద్దే,వుని వదనాబ్జమున నా చెవుల కింపారన్. భార. శాం. 6. 135.

శ్లో. ముహూర్తం సహ్యతాం దాహ స్తత శ్శీతీ భవిష్యతి, శీతీభూతం చ మాం దృష్ట్వా భగవానాహ భాస్కరః. సం భార. శాం. 328. 9, 10.

కం. అని గోవిందుఁడు పలికిన, యనుపమ సభరిత మంజులాలాపములం, దనువడు మనములతో న,మ్మును లందఱు సంప్రముదిత మూర్తులు వెలయన్. హరి. ఉ. 4. 73. (చి. ని. పా.).

తనువారము సం. వి. అ. న. — దేహమును కప్పునది— కవచము.

తనువు సం. విణ. (ఉ. ఉ. స్వీ. ఉ.) 1. కృశము, బక్కది, సన్నది. 2. విరళము, పలుచనిది.

3. అల్పము, చిన్నది. వి. ఉ. స్త్రీ. త్వక్కు, తోలు. ఉ. ఈ. స్త్రీ; న్. న. 1. దేహము. 2. (జ్యోతి.) దేహస్థానము, జన్మలగ్నము.

తనువొందు అ. క్రి. (తనువు+పొందు) చల్లఁబడు.

కం. తనువొంది యొయ్యనొయ్యనఁ, గను
దమ్ములు విచ్చి చూచి క్రమ్మెడు కన్నీరనయము
ఱెప్పలఁ గ్రుక్కుచు, ననియెం జెలితోడ దైన్య
మవలంబముగన్. చంద్ర. 4. 95. (చి. ని. పా.).

తనుసరము నం. వి అ. పుం.– దేహమునుండి వచ్చునది–స్వేదము, చెమట.

తనుహ్రదము నం. వి. అ. పుం. – దేహమునకు మడుఁగువంటిది–పాయువు, గుదము (శ్రీ. ని.).

తనూకరించు నం. న. క్రి. సూక్ష్మమైనదిగాఁ జేయు, చిన్నదిగాఁ జేయు.

కం. తనువుం దనూకరించుచు, హనుమంతుఁడు
సురసయుదరమందుఁ బ్రవేశం, బొనరించి వెడలి
వర్తిలె, దనుజారి త్రివిక్రమావతారము దారిన్.
చం. రా. 7. 13.

తనూకృతము నం. వి॥ (అ. ఆ. అ.) 1. అల్పీకృతము, చిన్నదిగాఁ జేయఁబడినది. 2. సన్నముగాఁ జేయఁబడినది. 3. చెక్కఁబడినది.

తనూజ నం. – తనుజ.

తనూజుఁడు నం. – తనుజుఁడు.

తనూతలము నం. వి. అ. పుం. బారెఁడు ప్రమాణము (విల్యమ్సు.).

తనూద్భవ నం. – తనుజ.

తనూద్భవుఁడు నం. – తనూజుఁడు.

తనూనపము నం. వి. అ. న. – కృశించినవానికి పుష్టి చేయునది–ఘృతము, నెయ్యి.

తనూనపాత్తు నం. వి. ద్, త్. పుం. (తనూనస+అద్=ఘృతమును భక్షించునది అని కొందఱు, తనూ+నపాత్=శరీరమును పడిపోకుండ నిలువునది అని కొందఱు.) 1. అగ్ని. 2. చిత్రమూలము (వృ. వి.).

తనూభవ నం. – తనూజ.

తనూభవుఁడు నం. – తనుభవుఁడు.

తనూరుహము నం. – తనురుహము.

తన్ను న. క్రి. 1. తాఁచు, (కాలితో) తాడించు, పాదతాడనము చేయు.

సీ. ... మెఱుఁగుఁ గోఱలు దుల్ల మృత్యుదేవత
నోరు దట్టించి యఱకాలఁ దన్నినాఁడు. భీమ. 1. 110.

సీ. పీఁడె పో బండితొల్వేలుపు నుంకించి పిండిగాఁ
దన్నినదండిజోదు. నీలా. 3. 52.

గీ. .... తన్నెఁ దాఁచె, నడుగుతాటించెఁ గాళ్ళచే
నడిచె ననఁగఁ, నమరుఁ బదతాడనాభిధానములు...
సాం. ని. మాన. 38.

సీ తన్వంగి వలిపంబుఁ దాల్చివచ్చిన తీవి వన్నె
గట్టిన నాఁటి చెన్నుఁ దన్ను. విజ. వి. 3. 17.
హంస. 3. 69. (ఇట ఔపమ్యవాచకము).

2. కొట్టు.

(వ్యావ.) వానిని బెత్తముతో నాలుగు తన్నినాఁడు. ఒంటరిగా నుండుట చూచి వానిని మెత్తగా దన్నినారు.

3. త్రోయు.

సీ. కర్ణడోలామౌక్తికచ్ఛాయ లెగఁ బ్రాఁకు నురు
హారరుచులఁ బ్రస్తరికిఁ దన్న. ఆము. 2. 75.

4. తాఁకు, అంటు, స్పృశించు (ఒరయు. శ.ర.).

సీ. మెడ దన్నువునుకలనిడుపేరు లొండొంటిఁ
బోరిఁబోరిఁ దాఁకి బొణ్బొణుగు రనఁగ. హర. 5. 16.

చం. మెలఁతలు మిన్నుదన్ను తెలిమేడలఁ గ్రీడలు
సల్పుచుండి...రామా. 1. 135 (మిన్నుఁదన్ను = అత్యున్నతమగు అని తాత్పర్యము) విక్ర. 4. 78.

5. క్రమ్ము, ఆక్రమించు.

మ. ... మిన్ దన్ని వే, ఘననీలాంగుఁడు గాంచెఁ
బాదసలిలౌఘంబుల్ మరుత్స్పృష్టమున్...ఆము.
4. 105.

ఉ దానఁ గకుత్స్థుఁ డెల్లజిగి దన్నిన కన్నరచూపు
చూడ వద్రావపుపై ...ఆనకనాద సౌధశిఖరాదు
లపై శంకోటి ముంచినన్. కళ. 5. 128.

వి. 1. తాఁపు, పాదతాడనము.

సీ. ... ఒంటితన్నునఁ గొనస రుడిపి యుడిపి. దశకు.
9. 33.

సీ. తొలుదొల్త గమలమిత్త్రునివంక రూపొట దక్షాధ్వరధ్వంసి తన్నుఁ గనుట. మనుచ. 3. 37.

2. కొట్టు, దెబ్బ.

(వ్యావ.) వానిచేత తన్నులు తిని వచ్చినాఁడు.

3. పోటుఁగంబము (బోటు అని వాడుక.).

(వ్యావ.) దడి పడిపోకుండ తన్ను పెట్టినారు. తన్ని పట్టు - కాలితో నదిమిపట్టు.

(వ్యావ.) తన్నిపట్టి రెండు చేతులతోను లాగినఁ గాని ఆ మేకు ఊడి రాదు.

తన్ని పెట్టుకొను — బిగియజాఁచు.

(వ్యావ.) వాఁడు కాళ్ళు తన్నిపెట్టుకొని పరుండి యెంత లేపినను లేవఁడు.

తన్నివేయు — ఫలమిచ్చునది కాకుండు.

(వ్యావ.) వాని పరీక్ష తన్నివేసినది.

జ : తన్నుఁగోల, తన్నుకొను, తన్నుబల్ల, తన్నుబిల్ల, తన్నులాడు, తన్నువడు.

తన్నుఁగోల వి. (తన్ను + కోల) పటవాలుగా పోటు పెట్టినకోల, ఊఁతగఱ్ఱ (శ. ర., బ్రౌ.).

తన్నుకొను అ. క్రి. (√ తన్ను) 1. బాధ చేత కాళ్ళుచేతులు) కొట్టుకొను, మిక్కిలి బాధపడు.

కం. ... అతఁడు గూలి తన్నికొనుచుం జచ్చెన్. భా. రా. యు. 991.

కం. అమరత్వమునకుఁ బోవుచుఁ, దమభవబంధంబు లూడఁ దన్నుకొను గతిన్, సమరోర్వి నిమిష మాత్రంబు మదారాతుల కబంధములు దన్నుకొనున్. వరాహ. 5. 22.

సీ. పల్యాణముల క్రిందఁబడిన రాహుత్తులు గూలి విజ్జునఁ దన్నుకొనెడువారలు. జై. భా. 5. 92.

గీ. విజ్జువిజ్జునఁ దన్నుకో విడువక... కోలెమ్ముక యును విఱుగ, విఱిచె వడిఁ గైజు నొక పెద్ద వేసడంబు. మనుచ. 4. 58. (తన్నంగ అని బ్రౌ. పా.).

సీ. మూత్రపురీష సంప్లుత గాత్రుఁడై యుంట తన్నుఁ దా నెఱుఁగక తన్నుకొనుట. వా. రా. 1. 111.

2. ఆలోచించు.

(వ్యావ.) ఎంత తన్నుకొనినను లెక్క చేయలేక పోయెను.

స. క్రి. 1. గట్టిగా అంటిపట్టుకొను.

(వ్యావ.) ఆలాగు తన్నుకొనియున్న కఱ్ఱను ఒక్కఁడు లాగలేఁడు.

2. (అపహరించుటకై పక్షులు) ఆకస్మికముగా పైఁబడి కాళ్ళతో పట్టుకొను. ఏమఱుపాటున అపహరించు.

(వ్యావ.) కోడిపిల్లను గ్రద్ద తన్నుకొనిపోయినది.

(వ్యావ.) సొమ్ముకై యిద్దఱును కలహించుచుండ మూఁడవవాఁడు వచ్చి అది తన్నుకొని పోయినాఁడు.

తన్నుబల్ల వి. (తన్ను + బల్ల) 1. ద్వారము యొక్క అరిగాళ్ళమీఁద వేసెడి బల్ల. (శ. ర.). 2. చరణ ఫలకము, కాలానుకొని ఎక్కుటకును దిగుటకును ఉపయోగించు బల్ల.

తన్ను(ను)బిల్ల(ళ్ల) వి. (తన్ను + బిల్ల)- కాలితో బిల్లతన్ని యాడు నొక యాడ - బాలక్రీడా విశేషము.

సీ. దాఁగిలిమ్రుచ్చులాటలు గచ్చకాయలు వెన్నెల కుప్పలు తన్నుబిల్లలు... కాశీ. 3. 33.

గీ. తన్నుబిళ్ళాడె ... అగ్రజుఁడు దాను, నంద సూనుండు బృందావనంబునందు. పాండు. 3. 178.

సీ. దాఁగిలిమూఁతలు తనుబిల్ల యాలఁకి కుప్పట గురిగింజ కొండకోఁతి. హంస. 3. 146.

తన్నులాఁడు అ. క్రి. (√ తన్ను) ఒకటి నొకటి తన్నుకొఁను, పరస్పరము తన్నుకొను.

సీ. .... కోడిపుంజులఁ దన్నులాడ నిడుచు. ప్రబంధ. 616.

తన్నువడు అ. క్రి. (తన్ను + పడు) తన్నులు దిను, తాఁపులువడు.

గీ. తరుణిఃజ్ఞాభరంబుచేఁ దన్నువడియుఁ, దోయ జానన వెఱపుచేఁ ద్రోపువడియు, నుల్లమున భేద మందక యుండనట్లె, బాలుఁడా యేమి తలపోయ పంచశరుఁడు. నైష. 7. 170. (పరాభవింపఁబడి అని తాత్పర్యము.).

తన్మయము సం. విణ. (అ. ఈ. అ.) 1. తద్వికారమైనది, తదాత్మకము, తత్స్వరూపమైనది. 2. దానియందు లయమైన యంతఃకరణ వృత్తి గలది; దానితో ఐక్యమొందినది.

తన్మాత్రము సం. విణ. (అ. ఆ. అ.) ఆపరిమితి కలది. వి. అ. న. 1. అదియే. 2. శబ్దాది. (పంచతన్మాత్రలు: శబ్దము, స్పర్శము, రూపము, రసము, గంధము.).

తన్వి సం. వి. ఈ. స్త్రీ. 1. పలుచనిదేహముగల యాఁడుది; ఆఁడుది. 2. సాలపర్ణి, ముయ్యాకు పొన్న (వృ. వి.) 3. కృష్ణుని భార్యలలో నొకతె.

తపత్ సం. (శత్ర) 1. తపించుచున్న. 2 తపింపఁ జేయుచున్న.

తపతప వి. 1. పక్షులు ఱెక్కలు కొట్టికొను నపుడు కలుగుధ్వని కనుకరణము-

గీ. కోడి తపతప ఱెక్కలు కొట్టుకొనుచు. కళా. 8. 24.

2. మద్యపానాదులచే మత్తుగొని చేయునృత్యము నందలి పాదధ్వని కనుకరణము.

కం. తపతప నాడుచుఁ బాడెడు, క్షపణకునిం జూచి బుద్ధనంయమి... ప్రబోధ 3. 60.
(తపతపలాడుచు అపముద్రి.).

తపతి సం. వి. ఈ. స్త్రీ. 1. ఒకానొకనది. 2. సూర్యుని కూఁతురు (సంవరుణుని భార్య.).

తపతీజనని సం. వి. ఈ. స్త్రీ. ఛాయాదేవి.

శ్లో. ఛాయాస్యా త్తపతీ మందజననీ (త్రి. ని.).

తపనచ్ఛదము సం. వి. అ. పుం. దమనము (వృ. వి.) (వాచ.).

తపనమణి సం. వి. అ. పుం సూర్యకాంతమణి.

తపనము సం. విణ. (అ. ఆ. అ.). 1. కాల్చునది; కాఁచునది, వేఁడి సేయునది. 2 తాపము కలిగించునది, బాధించునది. 3. ప్రకాశించునది. వి అ పుం. 1. గ్రీష్మకాలము, వేసఁగి. 2. భల్లాతకము, నల్లజీడి (వృ. వి.) 3. అర్కము, జిల్లేడు (వృ. వి.) 4. క్షుద్రాగ్ని మంథము, చిఱునెల్లి (వృ. వి.) 5. ఒకానొక నరకము. 6. సూర్యకాంతమణి. 7. పశువు (కే. ని.) న. 1. తాపము, వేఁడిమి, ఉడుకు. (ఈ యర్థమున నిది తెనుఁగు ప్రయోగములందు స్త్రీ సమముగాఁ గానఁబడియెడి. భార. ఆది. 8. 19 అని. శ. ర. నిర్ధారకము లేదు. 'తగఁగ' అని పాఠాన్తరము.) 2. బాధ. 3. ఒకానొక శృంగారచేష్ట.

శ్లో. తపనం ప్రియవిచ్ఛేదే స్మరావేగోత్థచేష్టితం. సా. ద. 3. 106.

తపనాంశువు సం. వి. ఉ. పుం. వేఁడి వెలుఁగువాఁడు, సూర్యుఁడు. ఇట్లే తపనకరుఁడు, తపన దీధితి. మొ.).

తపనాత్మజ సం. వి. ఆ. స్త్రీ. యమునానది. (ఇట్లే తపన తనయ).

తపనాత్మజుఁడు సం. వి. అ. పుం. - సూర్యపుత్త్రుఁడు - 1. యముఁడు. 2. కర్ణుఁడు. 3. సుగ్రీవుఁడు (ఇట్లే: తపన తనయుఁడు మొ).

తపని సం. వి. ఈ. స్త్రీ. 1. దీనిచేత పాపము కాల్పఁబడును. - 1. గోదావరినది. 2. తపతీనది 3. వేఁడిమి

తపనీయకము సం. వి. అ. న. 1. బంగారము. 2. ఉమ్మెత్త (వృ. వి.).

తపనీయము సం. విణ. (అ. ఆ. అ.). 1. వేఁడిసేయఁదగినది; కాల్పఁదగినది. 2. బాధింపఁ దగినది. 3. తపింపఁదగినది, ఆచరింపఁదగినది. (తపస్సు) వి. అ. న. 1. బంగారము. 2. ఉమ్మెత్త (వృ. వి.).

తపనుఁడు సం. వి. అ. పుం. 1. సూర్యుఁడు. 2. చంద్రుఁడు (కే. ని.) 3. అగ్ని (కే. ని) 4. అగస్త్యుఁడు (వై. ని.).

తపనేష్టము సం. విణ. (అ. ఆ. అ.). సూర్యునకు ఇష్టమైనది, వి. అ. పుం. తామ్రము, రాగి. (రాజ ని.).

తపనోపలము సం. వి. అ. పుం. సూర్యకాంత మణి.

తపము సం. వి. అ. పుం. గ్రీష్మఋతువు.

తపశ్చర్య సం. వి. ఆ. స్త్రీ. తపశ్చరణము, తపస్సు సలుపుట.

తపసి - తబిసి వి. (సం. తపస్వీ. త. తపసి, తవసి). 1. తాపసుఁడు, ఋషి.

చం. - కలపనగంప యీతపసి కాలును నోరును బాదు గాన కెవ్వలనఁ బరిభ్రమించుచు నుపా

యపుఁ బ్రేలరిమాట లాడి... హరి. పూ. 5.92.

కం. ... అయ్యాగనతోఁ, దపసి మనోజక్రీడా, విపులైశ్వర్యంబు లనుభవించుచు నుండెన్. మను చ. 6. 66. ద్వి పరమ. 2. 129. పా.

2. బైరాగి, సాధువు.

వ. సప్తగోదావరీక (ర) సింగ్గలభడారల పెట్టిన మటమునం గుద్వంగల నానాదేశియాగతులైన తపసులు బ్రాహ్మణులు - నుంగా ముప్పుణ్డ్రి కు. ద. వా. 124F.

3. తాపసతరువు, గారచెట్టు (శ. ర.).

4. అగస్త్యవృక్షము, అగిసెచెట్టు.

చం. ... చిగురాకుఁ జేతులన్, దపసిని గాఁగిలించె వనితా యిదె రంభ దలంప రంభ దా, నపరిమితాను రాగ సుమనోలసద్రై చిగురాకుఁ జేతులన్. దపసిని గాఁగిలించు టుచితంబె కదా యన నవ్వె రంభ యున్. మనుచ. 77. (చూ. వ్యాఖ్యలు.).

5. అడవిమునగ, వనశిగ్రువు.

సీ. .... వటులుఁ దాపసవనశిగ్రువుల్ తప నవ... ఆంధ్రపదాకరము నానా. 59.

జ. తపసికన్నాప.

తపసిక(న్నుఁబా)న్నాప వి. (తపసి+కన్ను+పాప.). అత్రిమహాముని నేత్రమువలనఁ బుట్టిన బిడ్డ, చంద్రుఁడు.

సీ. డం బెచ్చుతపసి కన్నుంబాప పే క్కునందలి కుందేటికందు నొకటి. ప్రబంధ. 16.

సీ తపసికన్నాప ముత్తెపుఁ దలాటము గాఁగఁ బండు వెన్నెల దృష్టిదండ గాఁగ ప్రబంధ. 61. ఆ. సం. దేవ. 15.

తపసుఁడు నం. విణ. (అ. ఆ. అ.) మహాంతము, గొప్పది (కే. ని.) వి. అ. పుం. చంద్రుఁడు.

తపస్తక్షుఁడు నం వి. అ. పుం - ఇతరుల తపశ్చర్యను చెఱుపువాఁడు - ఇంద్రుడు.

తపస్య నం. వి. ఆ. స్త్రీ. తపశ్చర్య. తపస్సు చేయుట.

తపస్యము నం. వి. అ. పుం - తపస్సున కనుకూలమైనది - పాల్గున మాసము. న. 1. తపశ్చర్య. తపస్సు చేయుట. 2. మొల్లపువ్వు.

తపస్యుఁడు నం. వి. అ. పుం. అర్జునుఁడు, ఫల్గునుఁడు.

తపస్వి నం. విణ. (న్. సి. న్.). తపస్సుచేయువాఁడు. 2. కనికరింపఁ దగినవాఁడు, అనుకంప్యుఁడు, దీనుఁడు. వి. న్. పుం. 1. ముని. 2. నారదుఁడు. 3. ఒకజాతిచేఁప. 4. ఘృతకరంజకము, ఒకజాతి కానుగు (వృ. వి.). 5. శిశిరఋతువు. 6 చంద్రుఁడు (కే. ని.).

తపస్విని నం. వి. ఈ. స్త్రీ. 1. తాపసురాలు. 2. దీనురాలు. 3. జటామాంసి (వృ వి.). 4. కటుకరోహిణి (వృ. వి).

తపస్విపత్త్రము నం. వి. అ. పుం. దవనము (వృ. వి.).

తపస్సు (సు.ము). నం. వి. స్. న. 1. శరీరక్లేశమునుఁ గలిగించు ఉపవాసము, కృచ్ఛ్రచాంద్రాయణ ప్రాజాపత్యాదివ్రతము. 2. చిత్తప్రసాదమును గలిగించు వ్రతనియమోపాసనాదికము. 3. తితిక్ష, క్షుత్పిపాసాశీతోష్ణాది ద్వంద్వములను సహించుట. 4. మనస్సును ఇంద్రియములను ఏకాగ్రముగా నుంచుట. 5. వర్ణాశ్రమ విహిత ధర్మము. 6. (జ్యోతి) లగ్నమునకు నవమస్థానము. 7. జనోలోకమునకు మీఁది దగు తపోలోకము. వేఁడిమి. పుం. 1. మాఘ మాసము 2. అగ్ని. 3. గ్రీష్మము. 4 శిశిరఋతువు

తపాత్యయము నం. వి. అ. న. 1 - గ్రీష్మాంతము కలది - వర్షాకాలము. 2. గ్రీష్మావసానము, వేనగికాలము తుద. (ఇళ్లే: తపాంతము.).

తపారము - తప్పరము. వి. ఒకవిధమగు కుళ్ళాయి. (తపారు. శ. ర.).

గీ ప్రబలు వస్త్రముకుటము కుల్లా కుళాయి, యనఁగఁ దద్భేదము తపార మనఁగఁ డెక్కె, యఁనగఁ జౌ తనఁ డోపి నా నలరు నభవ. ఆం. భా. 2. 155.

సీ. పాటలానిలము లార్పఁగఁ దపారపుఁజుంగు లలరుఁ దావికి మూఁగు నళులఁ దోప. అము.2.75.

చం. ... మాఁపునన్, బడిశము జుంజుఋందలఁ దపారము తేగురుబొట్టు మేఖలం, గొడవలి గల్గి

వచ్చె నొక క్రూరకిరాతుఁ డమందరత్వరన్. వేం. పంచ. 2. 8.

తపించు సం. అ. క్రి. 1. ఎండకాయు, తాపము కలిగించు.

సీ. దహనుండు వేఁడిమిదళము చూపఁగ లేఁడు పద్మబంధుఁడు తపింపంగ వెఱచు. భా. రా. యు. 1579.

2. తాపమునొందు, బాధపడు,

మ. అతిలోకం బగుతాల్మితోఁ దపము లిట్లా రాక్షసుల్ సల్పఁగా...ముల్లోకములున్ దపింపఁగని భాషాధీశుఁ డుద్భ్రాంతుఁడై. ఉ. రా. 1. 276.

3. తపస్సుచేయు (శ. ర.).

స. క్రి. తపింపఁజేయు, దహించు. కాల్చు.

ఉ. ఆవిషవహ్నికీలలు సురావళి నంటి తపించు వద్దు...దశా. 2. 207.

తపియించు సం. అ. క్రి. 1. తాపమునొందు; బాధపడు.

శా. .... మునుఁన్ దూలించి సాధ్యాదులన్, రోషాగ్నిన్ దపియింపఁ జేసి సురవైరుల్ మెచ్చ వర్తించినన్. ఉ. రా. 1. 284.

సీ. తపియింపఁ బోయి తాఁ దపియించె శుచి.... దశా. 4. 225.

2. తపస్సుచేయు (శ. ర.).

స. క్రి. తపింపఁ జేయు, తాపము నొందించు.

సీ. తపియింపఁ బోయి తాఁ దపియించె శుచి శోష సేయఁగఁ బూని శోషించె గాడ్పు. దశా. 4. 225.

తపిష్ఠుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. మిక్కిలి తపింపఁ జేయువాఁడు. మిక్కిలి తపస్సు చేయువాఁడు.

తపీయము సం. విశే. (స్. యసీ. స్.) 1. మిక్కిలి తాపము కలిగించునది. 2. మిక్కిలి తపస్సు చేయునది.

తపుఁడు సం. వి. అ. పుం. సూర్యుఁడు.

తపుస్సు సం. వి. స్. పుం. 1. సూర్యుఁడు. 2. అగ్ని. 3. శత్రువు. (ఉణాది. 2. 117.).

తపెల - తపేల, తప్పేల. వి. (క. తపలె, తపేలి. త. తపిలై.). పచన పాత్రము, వంటగిన్నె.

సీ. పడెఁడు బియ్యము వండఁ జాలైనతపెల యుంచినచిన్ని యసిమి దోస్సిమ వెలయ ... గీ. చనియె గడితేఱ యా బ్రహ్మచారి మీఱి, హంస. 1. 157.

కం. ... కమ్మనియాజ్యంబు హాటకపుఁ దపెలలఁ బొం,కమ్ముగ వంచిరి పత్త్రపు, టమ్ముల గిన్నెల నటజ్జటాక వధూటుల్. రా. వి. 2. 108. (తవెల అని. శ. ర. పా.).

తపేల - తపెల. (చి. ని.).

తపోధనుఁడు సం. విశే. (అ. ఆ. అ.) తపస్సే ధనముగాఁ గలవాఁడు. వి. అ. పుం. తపస్వి. ముని.

తపోనిధి సం. వి. ఇ. పుం. తపోధనుఁడు, తపస్వి.

తపోమయుఁడు సం. విశే. (అ. ఈ. అ) తపఃప్రచురుఁడు, మిక్కిలి తపస్సుగలవాఁడు; తపస్స్వరూపుఁడు.

తపోలోకము సం. వి. అ. పుం. ఊర్ధ్వలోకములలో జనలోకమునకు మీఁదిలోకము.

తపోవటము సం. వి. అ. పుం. (తపస్ + అవటము) బ్రహ్మావర్తదేశము (త్రి. ని.).

తప్త సం. విశే. (ఋ స్త్రీ. ఋ.) 1. తపింపఁ జేయువాఁడు 2. తపించువాఁడు, ప్రకాశించువాఁడు.

తప్తకుంభము సం. వి అ, పుం. 1. కాల్చిన కుండ. నరక విశేషము.

(తప్తకుంభనరక వర్ణనము) క. ఉడుగక యనలము మండఁగ, నుడుకుచు నూనియలు నిండియున్న కడవలన్, వడి దుష్కర్ములఁ గింకరు, లిడుదురు దలక్రిందుగాఁగ నెత్తి యఱవఁగన్. మార్క. 2. 70.

తప్తకృచ్ఛ్రము సం. వి. అ న మూఁడేసి దినములు వరుసగా వేఁడినీరు వేఁడిపాలు కాఁచిన నేయి ఆవిరిరూప మగువాయువు ద్రాగుచు పండ్రెండు దినములు జరుపఁ దగిన యొకవ్రతము.

తప్తపాషాణకుండము సం. వి. అ. పుం. నరక

భేదము (ఇది కాలుచున్న రాలతోనిండి కుండమువలె నుండును.).

తప్తమాషము సం. వి. అ. పుం. 1. వేఁగిన మినుపగింజ. 2. ఒకానొక దివ్యప్రమాణము, ఒకానొక బాస. (పదియాఱంగుళముల నిడివియు నాలుగంగుళములలోఁతును గల గుండ్రని రాగిపాత్రమునఁ గాని ఇనుపపాత్రమునఁ గాని మట్టికుండలోఁ గాని 20 పలముల నేయి నూనెయుఁ బోసి అవి మఱుఁగఁ గాఁచి యందు మాష మెత్తు బంగారు గాని రాఁగి గాని వైచి బొటనవ్రేలిని గూర్చి యామూఁటితో దానిని తీసెడి యొకదివ్యప్రమాణము.).

తప్తము సం. విశ. (అ. ఆ. అ.) 1. దగ్ధము, కాల్పఁబడినది. 2. కాఁపఁబడివది. 3. పుటము వేయఁబడినది (బంగారము మొ.). 4. కరఁగింపఁబడినది. 5. తపింపఁ జేయఁబడినది, బాధపెట్టఁబడినది. (మనస్సు మొ.) 6. చేయఁబడినది (తపస్సు.).

తప్తముద్ర సం. వి. ఆ. స్త్రీ. భగవదాయుధ మగు చక్రము మొదలగు వానిని తామ్రాదులతోఁ జేయించి అగ్నితప్తము గావించి వానిచే దేహమునందు వైష్ణవాదులు ముద్రించుకొను ముద్ర.

తప్తసురాకుండము సం. వి. అ. పుం. క్రాఁగుచున్న కల్లుతో నిండియుండు కుండమువంటి నరకము.

తప్ప[1] విశ. బీజము లేనిది; నిస్సారము(కాయ మొ.) ఉదా: తప్పకాయ.

వి. బీజము లేనిధాన్యము, తుచ్ఛధాన్యము.

సీ. తుచ్ఛధాన్యాభిధ తోఁచుఁ దాలు తఱక పొల్ల కట్టు తబక పొల్లు పొల్ల. గీ. తప్ప తంకర తూరునా....ఆం. భా. 2. 289.

తప్ప[2] అవ్య. ద్రు. వినార్థకము, తక్క, కాక. (తప్పు ధాతువుయొక్క తుమున్నాద్యర్థక రూపము.).

చం. ... నినుఁ దప్ప నొండు దిక్కెట నిటఁ గోర నంత్యదశయందును నామది యిట్లు చేయు మీ... జనార్దనా. హరి. ఉ. 5. 205.

సీ. సుఖసుప్తుఁ డగునిజేశుఁ ప్రబోధ మొనరింపఁగా దనుష్ఠాన భంగమునఁ దప్ప కాశీ. 2. 75.

కం. అప్పుడు శిఖండి మరణము, దప్పఁగ సడి కొండు ప్రతివిధానము సేయన్, జొప్పడమిఁ దలఁచి యొరులకుఁ, జెప్పక వెస నరిగె....భార. ఉద్యో. 4. 553.

తప్పఁజూచు స. క్రి. (తప్పన్ + చూచు) ఉపేక్షాభావముతోఁ జూచు, అనాదరముచేయు.

కం. భూరిగుణు నిట్టికులని,స్తారకు దాంతు నుదార ధర్మప్రియని,ష్కారణము తప్పఁ జూడఁగ, సారమతీ చనునె నాఁటి సత్యము గలుగన్. భార. ఆది. 4. 92.

సీ. అచిరాంశురుచు లేమి యని వానిదెసఁ దప్పఁజూచు భావవఁ గ్రేళ్లుసూచు నతివ. కు. సం. 7. 6.

కం. కడుకొనక తప్పఁ జూచినఁ, జెడు లోకములు...కు. సం. 8. 243.

తప్పఁదార్చు స. క్రి. (తప్పన్ + తార్చు) మఱుఁగుపఱుచు, కప్పిపుచ్చు.

సీ. ఆజ్ఞవెట్టఁగఁ గర్తలైనబంధులకు నెయ్యంబున నడుగని యప్పులిచ్చుఁ. గీ. దనవిధం బంత మెల్లనే తప్పఁదార్చు, వలసి యీలీల మెలఁగు నవ్వనజగంధి. శుక. 2. 557.

కం. ఆలోలాంగన తనదు,శ్శీలం బిది యెఱిఁగి పతికిఁ జెప్పఁగఁ బూనం, బోలు నని తలఁచి మిక్కిలి, జాలింబడి కాంతఁ బిలిచి సప్రియరీతిన్.

గీ. అనునయించిన నబ్బాల యైన నేమి, నన్నుఁ బోషించెదేని యంతయును తప్పఁ, దార్తునని పల్కె...శుక. 4. 103. 104.

తప్పఁదాగు అ. క్రి. (తప్పన్ + త్రాగు) స్మృతి తప్పునట్లు మద్యాదులు త్రాగు.

(వ్యావ.) కొందఱు తప్పఁద్రాగి వీథులలో దొరలుదురు.

తప్పఁద్రొక్కు - తప్పనడచు. స. క్రి. (తప్పన్ + త్రొక్కు) విడుచు, వర్జించు.

చం. ఇనసమ తేజులై ధరణి నెన్నఁడు ధర్మపథంబు దప్పఁద్రొ,క్కనిభరతాది రాజుల జగన్నుతవంశమునందుఁ బుట్టియు, త్యనఘచరిత్ర యిట్లు దగు

నయ్యె యధర్మువుసేయ... భార. అది. 5. 54.

తప్పఁద్రోచు స. క్రి. (తప్పన్ + త్రోచు) తొలఁగఁద్రోయు, పోఁగొట్టు.

ఆ. ఎందు వేఁట రారె యితరు లేమనసుతో, దార సంగ సుఖముఁ దప్పఁద్రోచి, తకట పాండురాజ యశ మెన్నవై తతి, క్రూర దశరథేశ కులము రోయ. రాఘవ. 3. 31.

ఇక్లే: తప్పఁద్రోయు, తప్పద్రొబ్బు.

ఆ. నిన్నువంటి పుణ్యనిరతుఁడు పాషండ, భాషణ మునసె నపాతకమున, నిట్టి యధమజాతిఁ బుట్టఁగఁ బాలయ్యెఁ, దప్పఁద్రోయరాదు దైవఘటన. వి. పు. 4. 3:7.

శా. చెప్పం జిత్రముగాఁ జలంబుగొని వచ్చెన్నాలి పెన్వాన యే, నెప్పాటం దరియింతు దీని మఱి యింకెవ్వారు దిక్కేఁగతిం, దప్పంద్రొబ్బఁగ వచ్చునీ వకట నిన్న న్నాకలం గన్నరం, గప్పా యెక్కడ నున్నవాఁడవు పరాకా నన్నుపేక్షింతువా. విప్ర. 8. 61,

తప్పఁబలుకు అ. క్రి. (√తప్పు) అసత్యమాడు, బొంకు.

ఆ. ఏల యెఱుక లేని యితరులయట్ల నీ, వెఱుఁగ ననుచుఁ బలికె దెఱిఁగియెఱిఁగి, యేన కాని దీని నెఱుఁగ రిం దొరు లని, తప్పఁబలుక నగునె ధార్మికులకు. భార. అది. 4. 78.

స. క్రి. తప్పుగాచెప్పు, అక్రమముగా చెప్పు.

సీ. ధర్మతత్త్వజ్ఞుఁ డీధర్మతనూజుండు ధర్మమార్గం బేల తప్పఁబలుకు. భార. ఆది. 7. 254.

తప్పక అవ్య. (తప్పుధాతువు యొక్క వ్యతిరేక క్త్వార్థక రూపము) 1. తదేక దృష్టితో, చలింపక.

ఉ. ఱెప్పలు వాల్ప కప్పుడమిఱేని మనోహర మూర్తి నిచ్చలుం, దప్పక చూచి చూచి విబుధ ప్రమదల్ ... నైష. 1. 65.

ఉ. అబ్బులఖిన్నిభుఁడు మణిహారముఁ దప్పక చూచి ... వసు 4. 96. వి. పు. 2. 263,

2. మానక, విడువక.

ఉ. .... ఈ, యెప్పెడి చందమామ యిది యొప్పునె కప్పని పైటకొంగులం, దప్పక రాచి చూచి .... దశా. 1. 84.

ఉ. ఎప్పుడు భక్తభావమున నింపలరన్ ద్విజరాజ పాదముల్, దప్పక సేన సేయు సుకృతంబునఁ గాంచెఁ జకోరయుగ్మ మీ, యొప్పన నొప్పు గన్నులివి ... ప్రభా. 2. 73.

3. సావధానముగా, శ్రద్ధతో.

కం. తప్పక యాలింపుము నీ, విప్పట్టునఁ గినుక లేక యెలమి తలిర్పన్. నీలా. 2. 53.

4. అవశ్యము, రూఢిగా.

(వ్యావ.) వానికి శిక్ష తప్పక పడును.

,, వెళ్లిన కార్యము తప్పక సిద్ధించును.

తప్పకుండ అవ్య. క్రి. (తప్పక + ఉండన్) 1. తప్పిపోకుండ, ఉన్నదున్నట్లుగా.

సీ. ... పురుషులఁ జదు రెలర్ప, నాకారములు జాయ లంబరాభరణాదు లొప్పులు నిలుకడ లొకఁడు దప్ప. గి కుండ సప్తరాత్రంబున నొనర వ్రాసి, తెచ్చి నెచ్చెలిముందట విచ్చి చూపి. హరి. ఉ. 7. 114.

2. మానకుండ; అవశ్యము.

గీ. ఉత్సవంబుత్సవము దప్పకుండ సురలు, వత్తు రౌత్సుక్యమున దక్షవాటమునకు. భీమ. 3. 90.

(వ్యావ.) ఆకార్యము తప్పకుండ ఫలించును.

3. సరిగా, యథార్థముగా.

గీ. తప్పకుండ మీ యిద్దఱ తారతమ్య, మెంతవారును దెలియంగ నెంతవారు. కాశీ. 1. 104.

తప్ప (ప్పట)డుగు వి. (తప్పు + అడుగు) తొట్రుపడు నడుగు. తడఁబడుపాదము; తడఁబడు నడక.

సీ. నిలుచుండఁ బెట్టి యంగుళియూఁత నూపఁగాఁ బ్రీతిఁ దప్పడుగులు వెట్టిపెట్టి. హరి. పూ. 5. 190.

మ. తను నాప్యాయితుఁ జేసి రేపు గృహకృత్యంబు లొప్పనర్పం దొడం, గినతల్లిం గినుమాడి తప్పడుగులం గ్రీడారతిం బోయి...హరి. పూ. 5. 165.

గీ. గిలుకుటందెలబలురవల్ వలను మీఱఁ, దప్పటడుగుల నృపపుత్త్రి దనరె నంత. ఇందు. 2. 141.

2. (భయాదులచే) తడఁబడు నడుగులు.

కం. అప్పుడు బ్రహ్మేంద్రాదులు, తప్పక గుమి గూడి మారుతా యని కడకున్, దప్పటడుగు లిడుచుం జని, యొప్పగ నిట్లనిరి భయము నొందుచు నవుడున్. వేం. మా. 4. 56.

తప్పదాఁటు అ. క్రి. (తప్పన్ + దాఁటు) తొలఁగి పోవు, తొలఁగు.

గీ. ధాన్యమం సెద నని తప్పదాఁటె నోర్తు. కృ. శకుం. 3. 33.

తప్పనడుచు - తప్పఁద్రొక్కు. స. క్రి. (తప్పన్ + నడచు) మాను, విడుచు.

గీ. తల్లిదండ్రులమృతతిథి తప్పనడతుఁ, గాని యుడఁజాల బల్సుకూరైనఁ దెచ్చి. జాహ్నవి. 4. 117.

వ. ... అయ్యాటవికుం దప్పనడచికొని కిరాటుండు... కాశీ. 5. 75. (ఇట కొను స్వార్థమున.).

తప్పనదారి వి. (√తప్పు) తప్పుత్రోవ.

ఉ. తప్పనదారు లేసి పెఱతాపములన్ వెఱపించునట్లు నీ, వప్పంమేకు నేయుట వయంబు భరం బని చెప్పఁ జెప్పనా, చెప్పుట యాఁడుకర్జ మని... కు. సం. 5. 564. (తప్పన దారులేసి - దురాలోచనలు చేసి)

తప్ప(ఁగ)నాడు స. క్రి (√తప్పు) 1. నిందించు, దూషించు.

కం. కాపాలికుఁ డనుమాటకుఁ, గోపించుచు జైన నరకకూపమ పాపం, డా పశువ బోడి చండా, లా పరమేశ్వరుని దప్పనాడఁగఁ జనునే. ప్రబోధ. 3. 66.

మ. వను నే మన్నఁ గొఱంత లేదు సభలోనం బుణ్యచారిత్ర మ, జ్జననిం దప్పఁగనాడి తేని కృతికిన్ సైరింపఁగా నేర... జై. భా. 5. 172.

2. (ద్యూతాదులు) తప్పుగా ఆడు, అక్రమముగా ఆడు.

సీ. తప్పనాడినఁ గని తప్పొప్పు వచ్చిన లేదు లేదని తుది వాదు వెట్టి. దశకు. 5. 64.

అ. క్రి. అసత్యమాడు, బొంకు.

ద్వి. అప్పు దీర్పఁగ నుపాయము మఱి లేక, తప్ప నాడక పతి దన్నమ్ముకొనియె. ద్వి. హరిశ్చ. ఉ. 2114 పం.

తప్పరము - తపారము. వి. ఒకవిధమగు కుళ్లాయి.

ద్వి. పట్టుకుప్పసమును బట్టుతప్పరము, పట్టుబిందెయు... పండితా. మహిమ. 279. పా.

తప్పరించు స. క్రి (√తప్పు) తప్పించుకొను; వంచించు, మోసపుచ్చు.

చం. పటుతరదర్ప మొప్ప పరిపంథులఁ గూల్పఁగ శక్తి చాలదే, నట యిట తప్పరించి చన నాయితు గాదు లతాంగిఁ జేకొనం, గుటిలమహీధవుం డిటుల కొంకక నాపయి దాడివెట్ట హా, కటకట కాంత నిచ్చి చనుకంటె శరీరము వీడ మేలగున్. చెన్న. 5. 151.

చ. హరహర యెంతపాపమున కాస్పదవృత్తి వహించె నేఁడు భాస్కరధరణీతలేశ్వరుఁడు చంద్రిణి నేత్రియ వాంఛ దీఱ నే, పరిణయమాడు నాకుటిలభావుని నేత్రియఁ దప్పరింతు నే, సరణి ఘటించునో శరభ సాళువమూర్తి యటంచు నత్తఱిన్. చెన్న. 5. 142. (బ్రా. పా. "దెప్పరింతు" ముద్రి.).

తప్పాడు - తప్పనాడు. స. క్రి. (తప్పు + ఆడు) నిందించు, దూషించు.

మ. ... అట్టిమఱఁదిం దప్పాడి నొప్పించి యీ, దురితం బేటికిఁ గట్టికొంటి... భా. రా. అర. 2. 84.

తప్పించి - తప్ప అవ్య. (√తప్పించు) వినార్థకము కాక, తక్క.

ద్వి మేఘనాదునికి సౌమిత్రిఁ దప్పించి, రాఘవ నిలుతురె రణమున నొరులు. రం. రా. ఉ. 5 పా. 20 పం.

ద్వి. తలపోయ సీతని దప్పించి యొరుల, కలవియె వైదేహి నటపోయి వెదక. రం. రా. ఉ. 90 పా. 21 పం.

గీ. ఆత్మఁ దప్పించి యెఱుఁగఁ డన్యంబు నెవ్వఁడు... అతఁడు యోగలక్ష్మీశ్వరుండు. కాశీ. 5. 233.

గీ. నిద్ర మేల్కాంచి... తగదు వీక్షింప నరునకుఁ దల్లి వదినె, నత్తగారిని దప్పించి యన్యవిధవ. కాశీ 2 83.

తప్పించు స. క్రి. (√తప్పు) 1. తొలఁగించు, పోఁగొట్టు.

కం. ... ఈ, చొప్పవివేకులయది యిది, దప్పించును సద్గతియు నుదాత్తయశంబున్. భార. భీష్మ. 1. 190.

శా. ఇమ్మాడ్కిం దెగి వచ్చితిం దెరువు లే దీపాటుఁ దప్పింపగన్. కళా. 6. 95.

మ. ... వాజిమే, ధనమిద్ధానలభూతిచే నుసిమియున్ దప్పింపలేనైతి నీ,కనటు....పాండు. 1. 41.

2. తప్పించుకొను, తొలఁగించుకొను.

సీ. ... అవ్వాడముడియుఁ గినిసి, కరటిఘోటకశతాంగములచే నొప్పింపఁ దప్పించి కదియ నిద్దఱును మఱియు. జై. భా. 2. 85.

ద్వి. తవిలి నీ యుడిగంబు తప్పించెనేని. బస. పు. 6. 691.

3. కడపు, మించిపోఁజేయు.

గీ. రేపు చుక్కలఁ జూచుచు మాపు తిమిర,వైరి జూచుచు సంధ్య వార్వంగవలయు, నట్టివేళలు తప్పించి యాచరించు, నిత్య సంధ్యావిధానముల్ నిష్ఫలములు. వి. పు. 4. 213.

4. చెడఁజేయు, నశింపఁజేయు.

కం. నినుఁ గొని గెలిచెదఁ గుంతీ, తనయుల నని యున్న తలఁపు దప్పించెడు నీ,వని మిషుల నైనఁ జేకొన,వని మొన వా రింత బలియురగు టేమి యొకో. భార. భీష్మ. 3. 6.

5. విప్పు, విడఁజేయు.

శా. దర్పం బేర్పడ ముగ్ధలం బతులు నూత్నక్రీడకుం దార్చి కం,దర్పుం డార్వఁగ నీవి బంధనములం దప్పింప...కవిక. 1. 17.

6. చేయక విడుచు, మాను.

సీ. తండ్రికి మతతిథిఁ దప్పించునతఁ డెట్లు షణ్ణవతిశ్రాద్ధసరణి కోపు. రామలిం. 57.

7. దొరకకుండఁజేయు; దూరముచేయు.

కం. ఇప్పి తు రాత్మవశుకుఁ, దప్పింతురు పరుల కార్చి తప్పి తురు రా జిప్పగిది వాఁడె యని వే, చెప్పినఁ దెలివారు నమ్మి చేఁకయుఁడన్. ఆము. 4. 229.

తప్పిదము వి. (√ తప్పు) 1. నేరము, అపరాధము.

ద్వి. తనయుఁడు చేసిన తప్పిదంబువకుఁ, గనలుచు బంధువర్గము దెసఁ జూచి. ద్వి. శ. పా. 1. 43 పా. 11 పం.

2. పొరపాటు, ప్రమాదము.

ఉ ఏమిర కర్ణ భీము నటు లేటికిఁ దిట్టి తతండు దోల సి,గ్గేమియు లేక పాఱునెడ నెవ్వరు దిట్టిరి నిన్ను గెల్పు సం,గ్రామములోనఁ దప్పిదము గల్గిన యంతన యింత గర్వమే,లా మును నిన్నెఱుంగమె చలంబున సాత్యకి యుద్దు గెల్వఁడే. భార. ద్రో. 4. 288.

తప్పిదారి అవ్య. (తప్పి+తారి ఇది 'తప్పిదారు' ధాతువుయొక్క క్త్వార్థకరూపము. మూలధాతువునకు ప్రయోగము కానరాదు).

1. గుఱితప్పి.

చం. ... ఒక బాలశుకంబు రకంబుఁ జూచి వా, బలిమి నదల్చుచున్ విరులబంతి నెలఁతుక దాని నేపెను,త్తలమునఁ దప్పిదారి యది తాఁకె నృపాలుని పెన్నురంబువన్. కృ. శకు. 2. 33.

2. చెదరి, చెదరిపడి.

గీ. ఊరి వారెల్ల నేఁచేఁట నొప్పగింపఁ, గడుపు విరియఁగఁ దిని పండుఁ గుడుములెల్ల, వారి కొంపలలోఁ దప్పిదారి యున్న. వెల్ల దినుమని తన తేజి కిచ్చు నెలవు. శుక. 3. 258.

3. ప్రమాదపడి, పొరపడి.

గీ. శఠమతికి నాస్తికునకుఁ బాషండునకును, గర్మము గుఱించి యాచించు గర్హితునకు, నీ పరమగోప్య మోపుత్ర యోపురంధ్రి, తప్పిదారియు నెఱిఁగింపఁ దగవు గాదు పాండు. 1. 221.

గీ. దారితోత్సాహలై తప్పిదారి యతనిఁ జూచితిమె యంచుఁ జూలాంధ్ర సొబగు లెంచి, బ్రమసి యొండొరు నడుగుచుఁ బడఁతు లరుగ. ఉ. రా. 1. 174.

4. దైవవశమున, ఒకవేళ.

చం. .... తప్పిదారి వె,న్నొలసినఁ దారు వెన్నెఱుఁగకుండుట నొచ్చెము సాదికోటి కం,చు....ఆము. 2 27.

ఉ. ఎక్కడిసుద్దు లయ్యయివి యెవ్వరికైనను జెల్లుఁ గాకిలఁ, దక్కినయోజ లావిమల తామరసాక్షికిఁ గల్గ నేర్చునే, యక్కట తప్పిదారి యటులైనను నా హృదయాంబుజాతమా, దిక్కునఁ జిక్కునే పర

సతీ విముఖం బని నీ వెఱుంగవే. సారంగ. 2. 19.

తప్పు అ. క్రి. (క. త. తప్పు) 1. తప్పుచేయు, అపచారము చేయు; అపకారము చేయు.

వ. ... ఇమర్యాద యెవ్వరు దప్పినాను మల్లికార్జున లింగానుకుం దప్పినదోషానం బోవారము...ద. శా. 7[illegible]7.

(సాత్యకివాక్యములు) గీ. .... పాప బుద్ధు, లన్నదెసఁ దప్పి రని నిర్ణయమునఁ జెప్పి. భార. ఉద్యో. [illegible]. 384. (తప్పిరి = అపచారము చేయుచున్నారు అనిభావము)

కం. ఏమిటఁ దప్పితినొకో నా, స్వామికి విశ్వేశ్వరునకు...కాశీ. 5. 160.

చం ..సాధ్వి నహల్యఁ గోరి గౌతమునికిఁ దప్పితి వకట తత్ఫల మియశుభంబు...నిర్వ. 7. 1[illegible].

ఉ...ఎంతటి తప్పిది నాకుఁ దప్పివన్, దైవము సాక్షి యాతనికిఁ దప్ప నొకి తయు మాటఁ లేటికిన్. విక్ర. 5. 151.

2. హానిచేయు, ద్రోహముచేయు.

కం. బాణాంతకుఁ డక్రూరుని, బ్రాణార్థంబులకుఁ దప్ప నని శపథం బక్షీణగతి నిచ్చి పిలువఁగ, క్షోణీసురవరులఁ దగినచుట్టలఁ బనిచెన్. వి. పు. 6. 3[illegible]3.

సీ. రమణులారా ఫలాలు రాల్చినఁ గిరపోతముల ప్రాణములకుఁ దప్పినారు. వరాహ. 3. 95.

3. తొలఁగు.

గీ. పాండుపుత్రుల కేను తప్పనిమనంబు, గలుగుదాననయేని యో కమలమిత్ర. కీచకునిదెస నన్నొకకీడు తెరువు, వోఁయకుండఁగ రక్షింపు కరుణతోడ. భార. విరా. 2. 108.

(పాండుపుత్రులకున్ - పాండవులయెడ)

శ్లో. యథాహమన్యం పార్థేభ్యో నాభిజానామి మానవం, తేన సత్యేన మాం దృష్ట్వా కీచకో మా వశం నయేత్.

శ్లో. యథాహం పాండుపుత్రేభ్యః పంచభ్యో నాన్యగామినీ, తేన సత్యేన మాం దృష్ట్వా కీచకో మా వశం నయేత్. సం. భార. విరా. 17. 5[illegible]. 56.

చం. తమతమదుష్కృతంబు సుకృతంబును నాపదయున్ శుభంబులై, తముఁ దటి యైనఁ బొందు నది దప్పునె...నిర్వ. 7. 15.

మహోగ్రస్గర...దిగ్దం, తిశతుల్ చె ల్వేది మ్రొగ్గన్ దినమణి యదరం దేరు దప్పంగఁ బాఱెన్. భా. రా. యు. 1442. కకు. 4. 51.

4. పొరపడు ప్రమాదపడు.

కం. అనిలజునకుఁ జాలఁడె నాఁతనయుఁడు మోసంబు గాక ధర్మజుఁ డట్లబ్బినఁ బోనిచ్చుట రాధా, తనయునకున్ బుద్ధి యగునె తప్పెం దప్పెన్. భార. కర్ణ. 3. 3.

సీ. మఱచి తప్పియు నన్యమహిమ విమర్శింపఁ జూడ వీ వన్యునిసొబగు వేడ్క. కళా. 4. 129.

5. దొరకకుండు, చిక్కకుండు, వశముగాకుండు.

కం. అవివేకిచంద మట్టిది, సవివేకచరిత్ర మిట్టి చందంబగుటన్, సువివేకహీను సంగతిఁ, దవులఁగ వల దాపదలకుఁ దప్పఁదలఁచినన్. కేయూర. 3. 340.

చం. తబిసివి గానఁ జావునకుఁ దప్పితి....హం. 7. 55.

5. తగులకుండు; చెదరు.

ఉ చెప్పెడి దేమి బాలికల చిత్తము లంబుతరంగలోలముల్, తప్పునొ తాఁకునో కుసుమధన్వుని యేటులు దైవికంబుగాన్. నైష. 2. [illegible]7

సీ భయ మింత లేక తప్పనిజూపుచేఁ జూచుఁ జూచి చూడనియట్టి చూడ్కిఁ జూచు. కవి రా. 2. 13.

8. కడచు, మించిపోవు.

ఆ. తగదు మిగుల నిచటఁ దడయఁగ సంకేతి, తం బగు సమయంబు దప్పకుండ. నేఁ దిరిగి యరిగెద...రాఘవ. 4. 19.

సీ. పైఁ బరామరిక చొప్పడమిఁ బక్వము దప్పి పండఁబాఱిన పొల మెండఁబాఱె. మనుచ. 3. 129.

(పక్వముతప్పి - పక్వము తప్పన్.)

8. వ్యర్థమగు, నిష్ఫలమగు.

కం. అగు నది యట్టిద దైవము, దగ నిచ్చినయవ్వరంబు దప్పునె మనకున్. భార. విరా. 1. 63.

గీ. సకల మునులును నుత్తమసతులు నాకుఁ, దనర నిచ్చు దీవనలెల్లఁ దప్పె నకట. భా. రా. సుం. 259.

సీ. ఎదురైన తమవాని గృహకృత్య మడిగి వాఁ డనునవి తప్ప నూఁకొనెడివారు. ఆము. 4. 2.

9. అసత్యమగు, కల్లయగు.

మ. ఎదుటన్ సత్కృపతోడ దుర్జయధరాధీశాన సేనావనంబు దహింపంగల చక్రదావశిఖి నుద్బోధింప నేతెంచెఁ దప్పదు...వరాహ. 6. 39. (ఇది తప్పదు = ఈ మాట తప్పదు, ఈ మాటసత్యము, ఇది నిశ్చయము.) వసు. 4. 35.

ఉ. ... వాఁడు మన్మన, సాంద్రతరానురక్తికి వశంగతుఁ డౌట కుపాయ మేమొ నిస్తంద్రతఁ జిల్కపల్కుట నిజం బగునో యది గాక తప్పునో. కవిరా. 3. 190.

వ. ... ఈ యంగుళీయకంబు నీ కెట్టు గలిగె నున్నరూపు చెప్పుము తప్పఁ జెప్పితేని భూపాలు సన్నిధిం బెట్టి నిజంబు తెలిపి దండింపింతు. కాశీ. 4. 100.

10. అననుకూలమగు, ప్రతికూలమగు.

చం. ... ఎంతయు భీతిఁ బొంది రా, హరియు నరుండుఁ గర్ణువడి కంత విధాతృఁడు దప్పె వానికిన్. భార. కర్ణ. 3. 377.

ఉ. ఈవనభూమియున్ వసతి కెంతయుఁ దప్పె వసింపఁ బట్టు బృందావన మొక్కఁడు... హరి. పూ 6. 14.

11. విడివడు, (తెగనుండి) వేఱుపడు.

కం. ... విప్రున కే నకల్మషాత్ముఁడనై యిచ్చిన గోవు దప్పి నామందను గలసిన...భాగ. 10. ఉ. 466.

గీ. బ్రెమసి తప్పిన పసరంబు వెదకినట్లు. హర. 2. 44.

12. చ్యుతినొందు, జాఱు.

గీ. బెరసి చేఁ దప్పి పడ్డసొమ్మరసినట్లు. హర. 2. 44. (చేన్ = చేతినుండి).

13. చెడు, పాడగు, నశించు.

కం. చింత యొనర్పక యిది యొక్కింత యుపేక్షించి యున్న నెట్లగునో గోరంతాలస్యంబునఁ గొండంత ప్రయోజనము దప్పు ననఁగా వినమే. కళా. 2. 170.

సీ. దప్పి కిమ్మన మది దప్పినదా యనుఁ జెంబు దెమ్మనినఁ గుచంబె యనును. హంస 5. 70.

గీ. ... ఈ వాయుధారణమున, బ్రహ్మహత్యాది పాతకప్రకరమైనఁ, దప్పు నుపపాతకంబులు చెప్ప నేల. వరాహ. 9. 129.

14. చచ్చు, మరణించు.

చం. ... పాండురాజు దప్పిన పిదపం దదాత్మజులు పెల్కుటి...భాగ. 3. 11.

సీ. అడుగుచొప్పునఁ బార్ష్ణి యైన వ్రేళ్ళయిన ఖండితమైన వాఁ డేడు నెలలఁ దప్పు. జై. భా. 8. 98.

కం. సతికిఁ బతి తప్పినప్పుడు, సుతు లరయం గర్తలట్టిసుతులుఁ బొలసినన్, బిత కర్త...వరాహ. 9. 105.

వాడుకలోని ప్రయోగవిశేషములు:—

మీకు నామీఁద దయ తప్పినది (తొలగినది). పడవ తప్పిపోయినది (ఎక్కుటకు అందలేదు). ఆమెకు నెల తప్పినది. (ఋతుకాలము దాఁటినది, అనఁగా గర్భము తాల్చినది. అని భా.). దినము తప్పి దినము జ్వరము వచ్చుచున్నది. (రోజు విడిచి రోజు). ఆ కార్యము కాక తప్పదు (కాకమానదు, అవశ్యము నెఱవేఱును). నీవు పెండ్లికి రాక తప్పదు (రాక మానఁగూడదు, అవశ్యము రావలెను).

స. క్రి. 1. అతిక్రమించు, మీఱు, ఉల్లంఘించు, దాఁటు.

గీ. సాక్షియును ధర్మదర్శియు సాక్ష్యవిధులు, తప్పఁ గాదు....భార. సభా. 2. 242., భార. అర. 1. 227.

సీ. ఈమాట లాడకు మిందువంశవతంస యాడి తప్పఁగవచ్చునయ్య నీకు. నైష. 3. 68. (ఆడి తప్పగ వచ్చునయ్య = ఆడినమాటను అతిక్రమింప వచ్చునయ్య—అని భావము).

2. విడుచు, వదలు, మాను.

చం. ... అందు సద్గుణోత్తరులరు నీవు నీ యనుఁగుఁ దమ్ముఁడు నీతనయుల్ యశోధురంధర శుభశీలు రీసుచరితక్రమ మిప్పుడు దప్ప నేటికిన్. భార. ఉద్యో. 3. 259.

కం. తప్పితివో యిచ్చెదనని... భాగ. 1. 355.
(తప్పితివో=ఇచ్చుట మానితివో).

చం. ... ఏ, యెడల సపత్నితోఁ జెలిమి యించుక దప్పకుమమ్మ.. సారఁగ. 3. 96.

3. తప్పించుకొను, తొలఁగించుకొను.

కం. తన తప్పుఁ దప్పుఁ జిత్తిని, వనితా యే త్రోవ ద్రొక్కవలయుం జెపుమా. శుక. 2. 128.

4. కోల్పోవు, పోఁగొట్టుకొను (ఈ యర్థమున పెక్కుపట్ల ఇది కొన్ని నామవాచకములతోఁ గూడి శబ్దపల్లవ మగును).

ఉదా : మతితప్పు, పోఁడిమితప్పు, పసిమితప్పు, గారవముతప్పు, పరువముతప్పు, వికాసము తప్పు, మొ.

ఉ. ... వింధ్య శైల మ్మనియెన్ దినేంద్ర యచల ప్రభు నన్నుఁ బ్రదక్షిణంబు నిత్యమ్మును జేయ కేల మతిదప్పితి మేరువుఁ గొల్వ నేటికిన్. భార. అర. 3. 21.

ఉ. ఆఁడుఁదనంబు నిక్కమున కారసి చూచిన లేదు పుంస్త్వముం, బోఁడిమిదప్పి యున్నది... భార. విరా. 1. 238.

గీ. ఎన్ని మన్వంతరంబులు చన్న నెపుడుఁ, బసిమి తప్పదు కాశికా పట్టనంబు. కాశీ. 2. 48.

గీ. మొదల సంఘటియించినఁ బొంది కార్య, మవల విఘటించెనేని గారవముతప్పి, ప్రాణమై నన్ను రమ్మన్న పొమ్మను నృపాలు, నెదురఁ దల వంచికొని యుండ నెట్లు నేర్తు. నైష. 2. 66.

కం. పరిమళము సెడదు వాడదు, పరువము దప్పదు పరాగభరభరితంబై, నిరతము జగదేక మనోహర మగు నీకుసుమరాజ మంబుజవదనా. పారి. 1. 59.

ఉ. కందక గాజువాఱక వికాసము దప్పక మంద హాస నిష్యందము చెక్కుటద్దముల జాఱక నెమ్మది నిద్రవోవున, ట్లందము నొందె ధాత్రి సిరియాలకుమారుని వక్త్రచంద్రుఁడు....హర. 2. 118.

5. మఱచు.

కం. ... చేసిన మేలుం, దప్పితివో.. భాగ. 1. 355.

వి. (సం. దమ్భః) 1 అపరాధము, దోషము, నేరము; పాపము; ద్రోహము

గీ. తప్పు సేసితి రిట్టులు దగునె వీర, లేమిగతిఁ బల్కినను నది యెల్ల మనము, గైకొనవలయు... భార. విరా. 5. 275.

సీ. నాఁటితప్పునకు నీననఁబోండ్లతో నాకు వర వుడై యున్న దీవాలుఁగంటి. యయా. 4. 56.

గీ. భూభుజులతప్పె యది వారిఁ బొందియున్న, ధరణి సామ్రాజ్య భూతంబుతప్పు గాక. కాశీ. 4. 202.

శా. ... తక్రఘటదీవ్యన్మస్త్రయైల,జ్ఞానమ్రత్వముఁ జెందఁ జల్లఁ గొనరో చల్లించు నేతెంచుచో, దానిం జూచినఁ గంతుఁ డైన రతి మీఁదం దప్పు గల్పింపఁడే. శుక. 2. 552.

(గంగ) సీ...జలముల శిశువుల జార్చుతప్పు. ఇందు. 1. 77.

సీ. తప్పనాడినఁ గని తప్పొప్ప వచ్చిన లేదులేదని తుది వాదు వెట్టి. దశకు. 5. 64.

2. లోపము, కొఱఁత.

సీ. తలవాఁకిటను రాణి నిలిపి సమ్మతి జెందెఁ దనరాయసమునకుఁ దప్పు గాదె. ఇందు. 1. 145.

3. బొంకు, అసత్యవచనము.

ద్వి. తప్పాడ వాడినఁ దప్పవు నాకుఁ, దప్పక వరములు దయ నిచ్చితేని, ధరణి కంతటికినిఁ దగ రాజు గాఁగ, భరతుఁ బట్టము గట్టఁ దనువు మొక్కటికి. రం. రా. అయో. 92 పా. 31 పం.

4 (మైకము మొదలగు వానిచే ఆడు) అస్ఫుట వచనము, అవ్యక్తవాక్కు (ఈ యర్థమున ఆమ్రేడితముననే బహువచనాంతముగాఁ బ్రయోగము కనఁబడుచున్నది. 'తప్పతప్పమాటలు' అని వాడుక).

సీ. వనవ వారిజముఖి వలదు వాదులు చాలుఁ గొకొకొ కోమలి యేల కోపవేగ. గీ. మనుచుఁ దపుతప్పు లాడుచు నన్నుఁ గనిరి...మైరేయపాన కేళి. సుధ 3. 104.

5. వైయర్థ్యము, నిష్ఫలత్వము, కొఱగామి

గీ. ఐనఁ దెలిపితి నీమనసయ్య యింక, ధాత వ్రాసిన వ్రాఁతకుఁ దప్పు గలదె. సారంగ 2. 29.

కం. అడుగక యుండినఁ దగువర, మిడు నే నిష్కారణంబ యీశ్వరుఁ డైనన్, బుడమిం జేయవు చేతులు, కుడువదు నో రనెడు మాటకును దప్పగునే. కుచేల. 1. 94.

చం. అవ్వనరుహ పత్త్రినేత్ర తలవ్రాఁతకుఁ దప్పులు గల్గ నేర్చునే శుక. 2. 506.

విశే. దోషయుక్తమయినది, దుష్టము.

సీ. ... నరవర్ణముల తప్పునరణు లుడిపి...గీ.... ఎసఁగవలయు, సాంగరాజ్య మొకెత్తుగ స్వాంగ రాజ్య, మొక్క యెత్తుగ నృపతి యాయుష్యపరత. ఆము. 4. 270.

చం. మనసు గరంచు నేర్పు వగమాటలు నేంని తప్పుపాటలుం, గనఁబడ నవ్వధూటి పతికన్నులు మూసి చరించు నిచ్చలున్. శుక. 3. 109.

ఇ. తప్ప^{2}, తప్పఁజూచు, తప్పఁదార్చు, తప్పఁద్రాగు, తప్పఁద్రొక్కు, తప్పఁద్రోచు, తప్పఁబలుకు, తప్పక, తప్పకుండ, తప్పడుగు, తప్పదాటు, తప్ప నడుచు, తప్పనిదారి, తప్పనాడు, తప్పరించు, తప్పాడు, తప్పించి, తప్పించు, తప్పిదము, తప్పిదారు, తప్పుకొను, తప్పుకోలు, తప్పుచేయు, తప్పుడు, తప్పుడువడు, తప్పుతెరువు, తప్పుదల, తప్పుదారి, తప్పుదెబ్బలు, తప్పునీళ్లు, తప్పుపని, తప్పువట్టు, తప్పువడు

తప్పుకొను అ. క్రి. (తప్పు + కొను - స్వార్థమున)
1. అపసరిల్లు, తొలఁగు.

చం. అదె యిదె యంచుఁ దప్పుకొను మంచుఁ దగున్ బళి యంచు నెందుఁ గన్, బెదురుట లేక యెదుపదిచేయక పోరి పేరువాఱుచున్. కళా. 8. 100.

(వ్యావ.) తమ్ముఁడు బాధపడుచుండఁగా అన్నగా రావ్యవహారములో నుండి చల్లఁగా తప్పుకొన్నాఁడు.

2. తప్పుచేయు, అపరాధముచేయు.

వ. ... గాన యీధర్మార్జనకు యెవ్వరు వక్రమె యవ్వరు తప్పికొంన్నాను వారణాశిలో మాతృపితృవధ ..ద. శా. 803.

తప్పుకోలు వి. (√తప్పుకొను) తప్పుచేయుట.

సీ. చేయప్పు లడిగి తెచ్చెద నంచుఁ జని కాంచుఁ గోడెమిండని తప్పుకోలు మ్రొక్కు. శుక. 2. 568.

తప్పుచే(సే)యు స. క్రి. (√తప్పు) తప్పుగా నెంచు.

చం. అనుటయు రోహిణీరమణుఁ డమ్మునినాథులఁ జూచి దేవమం,త్రినెలఁత నిట్లు నేను గొని తెచ్చిన మాత్రన తప్పుచేసి య,య్యనిమిషభర్త మిమ్ము నిట కంపెనఁటే విశిపింప నిఁక నే,మని మిము దూఱువాఁడ నహహా తనచేఁతలు మీకు వింతలే. వి. పు. 6. 40.

సీ. వెలివెట్టరే బాడబులు పరాశరుఁబట్టి దాశకన్యా కేళిఁ దప్పు సేసి. మనుచ. 2. 73.

తప్పుడు వి. (√తప్పు) తప్పుట (శ. ర., బ్రౌ.)

తప్పుడువడు అ. క్రి. (తప్పుడు) 1. తప్పువడు, దోషియగు (శ. ర., బ్రౌ.). 2. సరితప్పు (శ. ర.).

తప్పుతెరువు వి. (తప్పు) అపథము, పెడత్రోవ.

వ. .... చెంచు వంచనాపరుండై బొక్కసం బెత్తుకొని తప్పుతెరువునం గాఁ దనపల్లెకుం బోయి... కాశీ. 5. 64.

ఇశ్లే:- తప్పుత్రోవ.

గీ. తనరుఁ బెడకంత యనఁగను దప్పుత్రోవ. ఆం. భా. 3. 38.

తప్పుదల — తప్పుడు. వి. (√తప్పు) తప్పుట (శ. ర., బ్రౌ.).

తప్పుదారి — తప్పనదారి. వి. తప్పుత్రోవ. అపథము (శ., ర.).

తప్పుదెబ్బలు వి బ. బడికి ప్రొద్దుపోయి వచ్చినందులకై వచ్చిన క్రమమును బట్టి బాలురను ఉపాధ్యాయులు కొట్టెడు ఒకటి రెండు మున్నగు దెబ్బలు (శ.ర.).

తప్పునీళ్లు వి. బ. (√తప్పు) కల్లు, మద్యము.

సీ. లంకఁ గాల్చినవాని బింక మెంతు ర దేమొ

పెచ్చుమందులకొండఁ దెచ్చు టరుదె. గీ. యనుచు మది తప్పఁ దప్పునీ శ్యాని పూని, తోడి ముదుసళ్ళఁ బెక్కండ్రఁ గూడఁ బెట్టి,పట్టి తల నొవ్వ అవ్వగాఁ బవలురేలు, వట్టిపగ్గెలు ప్రేలు నవ్వార జరఠ. శుక. 3. 23.

తప్పుపని వి. (√తప్పు) తప్పించుకొనుటకు కల్పించిన పని.

ఉ. ఈ వనజాక్షి మెచ్చఁజన దెవ్వరి నెట్టిమహానుభావు తేజోవిభవంబు దెల్పిన నుచుక్కను నెవ్వరి రూప మెంచినన్,దా విననట్లు పోవు నొక తప్పు పనుల్ గదియించి యవ్వలన్. కువల. 3. 72.

తప్పు(లు)పట్టు స. క్రి. (√తప్పు) 1. లోపము గలదిగా నెంచు, న్యూనముచేయు, తక్కువపఱచు.

గీ. తననడలు నెమ్మికొమ్మలఁ దప్పుపట్ట. ఉ. రా. 1. 178 (ఇట ఔపమ్య ద్యోతకము.).

వ. ... మమత నెదిరి పొదువు జలదమాలికాకృతిం బ్రకృతియై యొప్పి విప్పునీలంపులప్పల దెప్పి తప్పులుపట్టు నెఱికప్పుఁ గొప్పు....చంద్రా. 4. 189.

2. దోషిగా నెంచు.

మ. అమరారాతి దితిప్రసూతి మదగర్వాంధుండు నీభక్తివైరమున న్నాయెడఁ బెక్కుదోషములు దుర్వారస్థితిం జేసె నా,కుమతిం దప్పులు పట్టఁగాఁ జనదు తద్ఘోరాఘము ల్వాపి పుణ్యమతిం జేయుము భక్తరక్షణ కళావ్యాపారపారాయణా. వి. పు. 2. 321.

తప్పుపడు అ. క్రి. (√తప్పు) తప్పుదుపడు, తప్పు చేయు, దోషియగు.

ఆ. మాను కేల చెప్ప మాను సరోజాక్షి, దనుజ తనయఁ బొంది తప్పుపడితిఁ, గామి నయిన నన్నుఁ గరుణింపు పతిమాట, తండ్రిమాటకంటెఁ దగును సతికి. భాగ. 9. 543.

తప్పెట[1] వి. చర్మవాద్య విశేషము.

సీ. పూఁదీఁగెలో యవఁ బోలుపొందు పడఁతుకల్ పెల్లుగాఁ బైఁడితప్పెట్లు మఱియుఁ. గీ. గలిగినవి యెల్ల నేర్పుతోఁ దలిరుఁబోండ్లు, కడఁగి మ్రోయింప...యయా. 4. 158.

గీ. తప్పెటలు మ్రోయఁ బ్రోలెల్లఁ ద్రిప్పి మఱియు. అచ్చ. రా. సుం. 165.

గీ కవడె యన నురుమ యనఁగఁ గరిది యనఁగఁ, దప్పెట యనంగ వాద్యభేదములు చెలఁగు. ఆం. భా. 1. 128.

తప్పెట[2] వి. అడవి యులవ, వనకుళుత్థము (వ్య. వి.).

గీ. ... తప్పెట కారుకొల్లి,మాడి యనఁగ వనకుళుత్థ మగు మహేళ. ఆం. భా. 2. 58.

తప్పేల – తపెల (క. తప్పలె - వాడుకలో దీర్ఘాంతముగా నున్నది.).

తప్యమానము సం. విణ. (అ. ఆ. అ.) తపింపఁ జేయఁబడుచున్నది.

తబక వి. తప్ప, పొల్ల; గింజలేని కాయ.

సీ. తుచ్ఛధాన్యాభిధ తోఁచుఁ దాలు తఱక పొల్లకట్టు తబక పొల్లు పొల్ల గీ. తప్ప తంకర తూరు నాఁగను...ఆం. భా. 2. 258.

సీ. కనుఁగొన మోదుగు కాయలో గింజలు గట్టిగా మూఁడు చూపట్టెనేని, గ్రమమున నార్ద్రాది కార్తెలు పదునాల్గు నన్నియు వర్షించు...గీ... పగింజ కడుఁ గొంచెమయ్యె నేనిఁ, దబక యయి యుండెనేనిఁ దక్కార్తెలందు, నల్పవర్షంబు గురియు నంద్రార్యజనులు. రెట్టమతము. 1. 60.

తబము వి. (సం. తపస్. ప్రా. తబ,తవ. త. తపమ్, తవమ్.) తపస్సు.

సీ. గాలి యోగిరము గాఁగను నీటిలోనఁ దబము లొనర్చెడు నిరాహారిగములు. యయా. 2. 43.

తబిసి – తపసి వి. 1. ముని, ఋషి.

చం. తబిసివి కానఁ జావునకుఁ దప్పితి నీ కిది వేఁటపంతమా, యబలుఁడవు...హర. 7. 55.

ఆ. వేఁటకతనఁ గాదె వెర వెల్లఁ గోల్పోయి, తబిసితిట్టు గుడిచె దశరథుండు. తపతీ. 4. 44.

2 సన్న్యాసి.

సీ. .... కనుపట్టు సన్న్యాసి కావిగోఁచి. గీ. దారి బోడ తబిసి నాఁగ...ఆం.భా. 2. 176.

తబుకు వి. తములపాకుల పళ్లెము; పళ్ళెము.

గీ. తబుకు కపురంపుబరిణె గందంపుఁగుడుక, చిన్ని యడపంబు...గల యొక మిద్దెటిమ్ము

నందు. రసిక. 4. 4.

సీ. ... పరఁగుచుండుఁ, దాంబూలపాత్రంబు తబుకంచవంగను గంపె యం చనఁగను గుంపె యనఁగ. గీ. జాలవల్లిక యనఁగను .... ఆం. భా. ౭. 166.

ద్వి. ... రత్నాల తబుకులోపలను, నాకులు పోఁకలు నగరు జవ్వాజి, జోకపా లెత్తుకస్తూరి గందంబు, కప్పుర మాదిగా గానుకలెల్లఁ, దెప్పించి... ద్వి. శ. సా. 24 పొ. 5 పం.

ద్వి. తలఁబ్రాలు బంగరు తబుకుల నునిచి, కెలఁకుల రమణులు కెరలుచుఁ బట్ట. రం. రా. బాల. 76 పొ. 7 పం.

తబేలా — తపెల (చి. ని.).

తబ్బిబ్బు వి. (క. తబ్బిబ్బు) 1. తడఁబాటు, తొట్రుపాటు.

వ. .... మంతనంపు వేళల మాటల తబ్బిబ్బునం బుట్టు పొలయలుకలం దలలు వంచి ... మనుచ. 3. 28.

సీ. మదిరారసముగబ్బు మాటల తబ్బిబ్బు కొదమ గుబ్బలయుబ్బు నిదుఁమబ్బు. దశా. 8 33.

2. వైపరీత్యము, వ్యత్యయము.

సీ. ఇంతలోనన యాఱ యెన్ని తబ్బిబ్బులు దద్దిల్లకుఁ డంచు ధవునివీఁపు, చఱచి...కళా. 5. 24.

3. వ్యత్యస్తవచనము, విపరీతపుమాట.

ద్వి. తనయ నీ వాడిన తబ్బిబ్బులకును, కినుక నామది లేదు కృపపుట్టె....ప్రభులిం. 3 87 పొ. 24 పం.

గీ. విటుని తబ్బిబ్బులకుఁ గేరు వెలమిటారి, నగవు నేలిన డాలు...కలిగి చౌదంతి పొడమెనా జలధి యందు. దశా. 2. 228.

4. టక్కు., మాయ. వంచన.

కం. అబ్బెబ్బులి గనవచ్చెం, దబ్బిబ్బు లిఁ కేమి సేయుదాన ననుచు న,బ్బిబ్బోకవతి మనంబున, నబ్బురమును భయముఁ ద్రొక్కులాడఁగ నుండెన్. శుక. 2. 253.

విశే. 1. తడఁబాటుగలది, తొట్రుపాటునొందినది.

ఉ. సిబ్బితి పేరు పోఁ దుడిచి సీధుమదం బపుడన్నుకొల్పుచుం, బ్రబ్బఁగ మాట లక్షర విభాగము చాలక యేమొ యేమొ త,బ్బిబ్బులు గాఁగ వెల్వడియె...కళా. 6. 128. (చి. ని. పా.).

సీ. ఒకక్రౌంచమును గెల్చి యుబ్బి తబ్బిబ్బైన షాణ్మాతురుని పౌరుషంబు ఘనమె. రంగా. 1. 101.

2. సంకులము. తుములము.

గీ. మమతలును దత్తరింతలు మక్కువలును, జొక్కులును... గాముకతలుఁ దబ్బిబ్బులుగను, సతియుఁ బతియు రతిక్రీడ సలుపునపుడు. పి. శకుం. 3. 219.

3. వ్యత్యస్తము, తాఱుమాఱు; విపరీతము.

ఉ. గుబ్బెత యోర్తు వచ్చె నృపకుంజరుఁ జూడ రతాస్తనీవి దా,గొబ్బున గట్టుచుం బయఁట కొంగది మాన్పఁగఁ బోలెఁ గాళ్లపైఁ, బ్రబ్బికొనం గుచోద్ధత భరంబునకుం బయికాఁపు వోలెఁ ద,బ్బిబ్బుగఁ జేతికిన్ దొంకుపెన్మిటివస్త్ర మురో వృతంబుగాన్, కళా. 8. 140.

సీ. చనఁ డెత్తు లిడక మజ్జనముఖ్య విధులకుఁ జనినఁ దబ్బిబ్బుగాఁ జలుపుఁ గ్రియలు. ప్రభా. 2. 108., విజ. వి. 2. 191.

4. అసత్యము.

వ. ... అవ్వో యవ్వ కడుపుకూటికి దబ్బరాడితినని తలంచి యుండావే అది కల్ల గాదు కైలాటగాదు తరకటబరకట గాదు తబ్బిబ్బు గాదు...వేం. మా. 5. 38.

5. వ్యాకులము కలఁత నొందినది

కం. గబ్బున నెదిరించిన నొక, దెబ్బ గొనుచు... నెదురఁ ద్రిజగముల నొరుల్, తబ్బిబ్బుగ జంగములకుఁ, బబ్బంబులు వెట్టు ముష్టిపరిఘట్టనలన్. శివరా. 4. 81.

తబ్బిబ్బుపాటు — తడఁబాటు.

సీ. ఒక్కండు పట్టుగా నూఁకొనఁ దబ్బిబ్బుపాటు గొల్లసివాలు పాడుకొనుచు. కువల. 2.114.

తమ సం. వి. ఆ. స్త్రీ. రాత్రి

శ్లో: తమీ త్రియామా శయనీ క్షపా యామవతీ తమా. రాజని. సత్త్వాదివర్గువు 46.

తమంగము సం. వి. అ. పుం తమగము, మంచె

(శ. ర.).

తమకపడు అ. క్రి. (తమకము^{1}+పడు) తమకము నొందు.

(వేగిరపడు, తొందరపడు.).

కం. అనిన రజస్వలఁ బరతంత్ర ననుం గవయంగ నీకుఁ దగదని పల్కన్, దనుజపతి పరవశుండై, యను నాతోఁ దమకపడుచు నతిలాలసుఁడై. భా. రా. యు. 1684.

కం. ఈ కరణి వచ్చుతురంగముఁ, బైకొని పట్టంగఁ దమకపడు పుత్రిని నా,లోకించి వలదు వేగము, నీ కని వారించి మనుమనిం గనుఁ గొన్నన్. జై. భా. 2. 22. (శ. ర.).

(ఉత్కంఠనొందు, తహతహపడు.).

గీ. జముని నాలుకతో నెఱసక్కెమాడఁ, దమకపడు క్రొత్తపైఁడిమోళము కటారి. నైష. 6. 84. (ఇట ఔపమ్యవాచకము).

తమకము^{1} వి. (√ తమకు. క. తవక.).

1. మోహము.

గీ. కాని తెరువునఁ బోయినఁ గలుగునయ్య, బ్రదుకుచవి యెంత యైన నపథ్యములకు, వేడ్కసేయుదుఁ యయ్య వివేకు లెవ్విధమున నా బుద్ధి వినవయ్య తమక ముడిగి. భార. విరా. 2. 73.

ద్వి. తమ విలాసంబులఁ దమయుపాయములఁ, దమకంబు పుట్టించి ..రం. రా. బాల. 18 పా. 23 పం.

గీ. తమకమును సిగ్గుఁ దమలోనఁ దడఁబడంగ, మఱపుఁ జెయ్వులు తమలోన మాఱుమలయ. విక్ర. 1. 122.

2. ఉత్సాహము, పూనిక.

వ. .... మరుం డొనర్పఁ గల కోల్తలకుం దివురు తమకపు ముంగలిఫౌఁజులు నిగిడించు క్రొవ్వాఁడి తూపులరూపున...చూపులు...పారి. 2. 52.

సీ. తమకంబు లుప్పొంగఁ దరఁగయుయ్యెల లెక్కి కరము [illegible] రాయంచకన్నియలను. యయా. 3. 54.

3. ఉత్కంఠ, తహతహ.

చం. ... గుబ్బనఁ బతి దివ్యభవ్యమణిపాదుక లంఘ్రుల సంఘటించి యక్కనకపురంబు చొచ్చి తమకంబున నన్నిసి పుచ్చి వేకువన్. విక్ర. 2. 105.

కం. తొలుప్రాయపు మగ కోదమల, తలఁపులఁ దమకములు మిగులఁ దను నెదురుకొనన్, జలజాక్షి జవ్వనము గడు, వెలసెఁ బ్రతిక్షణము వింత వింతగ వంతన్. కళా. 1. 28.

ఉ. కాళియభేదిఁ జూచు దమకంబున మజ్జన మాడి యాడి నీ, లాలక యోర్తు...పారి. 3. 14.

4. త్వర, సంభ్రమము.

ఉ. ... లోక భయంకర మైన ముష్టిచేఁ, గంఠగతాసుఁ జేసి తమకంబున మొత్తఁగ...భాగ. 10 పూ. 1675.

కం. గొనయంబు నెక్కఁ ద్రోచిన, గనయంబున నెక్కకున్నఁ గ్రమ్మిన తమకంబున విల్లు విడిచి వే యొక, యనిమిషభటుఁ డనికి వెడలె నడిదముఁ గొనుచున్. పారి. 4. 71., యయా. 3. 60.

5. డాళి, కాంతి.

గీ. డాళియును గోటవెలిమంటపంబు దోఁచుఁ, దమక మనఁగను మాతృభూతాభిధాన. ఆం. భా. 3. 55.

జ : తమకపడు, తమకి, తమకించు^{1}.

తమకము^{2} — తమగము.

(కోట వెలిమండపము.).

గీ. డాళియును గోటవెలిమంటపంబు దోఁచుఁ, దమక మనఁగను మాతృభూతాభిధాన. ఆం. భా, 3. 55.

తమకము సం. వి. అ. పుం. శ్వాసరోగభేదము.

తమకి విశే. (తమకము^{1}+ఇ^{3}) తమకము గలవాఁడు తమకము గలది.

(లోభి; స్వార్థపరుఁడు)

కం. విను గర్భిణి ప్రజ బ్రతుకున, కనురూపములైన యట్టి యాహారంబుల్, గొనుగతిఁ బతి ధరణీ ప్రజ, మనికికిఁ దగ నడపునది తమకిగా కెపుడున్. భార. శాం. 2. 172.

తమకించు^{1} అ. క్రి. (√ తమకము^{1}) 1. త్వరపడు, తొందరపడు, వేగిరపడు.

ఆ. తన తలంపువెంటఁ దమకించి ప్రజకు నొవ్వఁగఁ

జరించుటయును దగదు పతికి. భార. శాం. 2. 178.

సీ. .... తమ కస్మదీయ ప్రాణ సంరక్షయందుఁ దగిన గీ త్రోవ మాభాగ్యవశమునఁ దోఁచు దాఁక, నోర్చుటయ కాక తమకింప యుక్త మగునె. ప్రభా. 4. 66.

2. గమకించు, ఉత్సహించు, యత్నించు.

వ. ... క్రమంబున సందడికయ్యంబు నూలుకొనినఁ గ్రందునం దమకించి యుభయసైనికు లున్మత్తుల గతిం గవియ... భార. భీష్మ 1. 267.

చం పనివడి రాజుఁ జేరఁ జలపట్టినదానవు చేర కుందువే. విను మఱి రాచవారు మదవిహ్వలు లించుక నేరకున్నఁ గో,పనియతి చేత మొక్కపఱపం దమకింపుదురు... శుక. 2 200.

ఉ. ... ఉ,క్కలయి యుట్లు సృష్టిపనికిం దమకింపఁగఁ జన్నె... హరి. పూ. 1. 72.

3. తలఁకు, జంకు.

చం. వలఁ బడి చిక్కుటొండె వల వ్రచ్చుక పోవుట యొండెఁ గాక పక్షులు వలఁ గొంచు భారము నకుం దమకింపక...పాఱు టిట్లు వెనుకం గను గొన్నది లేదు... నా. పంచ 2. 11. (శ. ర. పా. "తలఁకొందక" ముద్రి.).

4. మోహించు.

సీ. ... పడఁతి విశ్వాచి నా నమరకామిని దివి నరుగఁ జూచి, తమకించి నిజశరీరము డించి వర దివ్యదేహుఁడై దానితో దివికి నరిగి. వా. రా. 3. 20. (చూ. 3. 23.).

తమకించు² స. క్రి. (√తమకు) చలింపఁజేయు; భయపెట్టు.

సీ. హరు నైన దంభోళిధరు నైనఁ దమకించు రాజద్ద్యుమణు లైనరాజమణులు. కృ. శకుం. 1. 5.

తమకు అ. క్రి. చలించు.

సీ. తమచన్నులకు వీఁగి తమకు చందంబునఁ బెల్లుగాఁ గల్వలు తెల్లడిల్ల. యయా. 3. 63. (శ. ర. పా. 'తలఁకుచందంబున' ముద్రి.).

2. భయపడు.

కం. చెట్ట దను మోవ వచ్చిన,పట్టున ధైర్యంబు వదలి పలుమఱు మిగులన్, ఁట్టుపడి తమకి మదిలో, వట్టిట్టనె నేని నవ్వరా సరివారల్. హరిశ్చ. 4. 14.

3. (భయముచే) అడఁగు, దాఁగు.

సీ. వాఁగువంకల కేఁగి మూఁగి గొందుల డాఁగి లోఁగువారలఁ ద్రోచి యీఁగువార, దరుల డుక్కుట కన్నఁ దమకన్న మునుమున్న తమకు వారల ముంచి దుముకువారు. చంద్రా. 6. 94.

4. విధము.

వ. ... వలరాజు నెత్తపలక తమకునం గనుపట్టు వీఁపున నేపారి యాపారిజాతామోదమేదుర విలాసంబుల భాసిల్లె ... పాండు. 3. 178. (శ. ర. పా. 'తళుకునన్' ముద్రి.).

జ తమకించు²

తమగము – తమకము². వి. (సం. తమఙ్గః. ప్రా. తమగ.).

1. రాజాదులు కూర్చుండుట కేర్పఱుపఁబడిన యున్నత స్థలము ('మంచె' అని శ. ర. 'మంచాగ్ర గృహము' అని చి. ని.).

శా. .... హరి కంసప్రాణహింసార్థియై, లంఘించెం దమగంబు మీఁదికి రణోల్లాసంబు భాసిల్లఁగన్. భాగ. 10 పూ. 2372.

కం. తమగమున కెగురు యదుసత్తమగణ్యునిఁ జూచి ఖడ్గధరుఁడై యెదిరెన్. భాగ. 10 పూ. 1373. (చూ. 1375.).

వ. ... అనిన సంప్రీతుండై యతండు వారికి రంగభూమియందుఁ బేర్కొనం గల తమగంబులు రెండు సూప నాజ్ఞాపించి ... హరి. పూ. 9. 59.

2. కోట వెలిమండపము మండపము.

గీ. నడచి తమగపుఁ బైట సన్నాహ మెల్ల,నమర బౌఁజులు దీర్చి నిజాప్తమంత్రి, వరముఖాంతరమున సరివారితోడ, మాటలాడించుకొనుచు సామంత నృపులు. కువల. 2. 51.

సీ. నలువంక శోభనంబులతోడ మిన్నంది కొమరారు నీలంపుతమగ మైన. రామా. 6. 129.

తమట వి. కీల, అగ్నిజ్వాల.

సీ తమటనఁ గీలపదంబగు...అం. శే. 70,

సీ. తమట మంటన జ్వాల దగుఁ దుషాగ్ని,

కు మ్మన....ఆంధ్రపదాకరము. సురవర్గము. 31.

తమటము – తమ్మటము వి. చర్మవాద్యవిశేషము. తప్పెట.

సీ. తమ్మటం బనఁగను దమటం బనంగను దమటాభిధానంబు దనరుచుండు. ఆం. భా. 1. 127.

(ఈ క్రింది పద్యమునందు సంస్కృత సమాసమునఁ గనఁబడుచున్నది.)

సీ. తమట నిస్సాణ మృదంగ భేరీ శంఖ రవములు బోరన రహిఁ జెలంగ. రుక్మా. 1. 121.

తమతము సం. వి అ. పుం. తోలిచే కప్పఁబడిన పెట్టె (వై. ని.).

తమతుఁడు సం. విణ. (అ. ఆ. అ.) తృష్ణాపరుఁడు, ఆస గలవాఁడు.

తమము సం. వి. అ. న. 1. అంధకారము, చీకటి. 2. పాదాగ్రము. 3. తమోగుణము. పుం. 1. రాహుగ్రహము. 2. తమాలము, చీకటిమ్రాను (వృ. వి) స్ – తమస్సు.

తమరము సం. వి అ. న. 1. తగరము. 2. సీసము.

తమరసము – తమ్మరసము.

కం. అమరఁగ లతికలు దరువులు, దమరసమై పసిమి మిసిమి దగ్గక మిగులం, గొమరై ప్రొద్దొక చాయల, గుమురై యోఁదోఁట యనలు గొనలుం బాఱెన్. విప్ర. 2 24. (ఇట తాంబూలరసము వలె నెఱ్ఱనైనది అని భావము.).

తమస సం వి ఆ. స్త్రీ. ఒకనది

తమసము సం. విణ. (అ. ఆ. అ.) నల్లనిరంగు గలది. వి. అ. పుం. 1. అంధకారము, చీకటి. 2. కూపము, నూయి. న. 1. చీకటి. 2. నగరము (వాచ.).

తమస్వతి సం. వి. ఈ. స్త్రీ. 1. రాత్రి. 2. పసుపు (వృ. వి.).

తమస్విని సం – తమస్వతి.

తమస్సు(సు) సం. వి. స్. న. 1. సత్వ రజస్తమోగుణములలో నొకటి. 2. చీకటి. 3. (చీకటి వలె క్రమ్ము) అజ్ఞానము, అవిద్య. 4. అవివేకము, కార్యాకార్యముల వివేచింపమి. 5. శోకము. 6. పాపము. 7. బలము. 8. రాత్రి. 9. నరకము. (కే. ని.) పుం. న. రాహుగ్రహము.

తమాను వి. హిజారు (మిశ్ర. బ్రౌ.).

సీ. పులితోలు సరిగెపూవుల పెచ్చుకిముఖాబు గొప్పతమానుగా నొప్పఁ జేసి. పార్వ. 5. 149.

తమాయించు అ. క్రి. స్తిమితమగు, శాంతించు (శ. ర., బ్రౌ.).

తమాలకము సం. వి. అ. పుం. 1. చీకటిమ్రాను. 2. వంశత్వక్కు, వెదురపై తోలు.

తమాలపత్త్రము సం. వి. అ. న. 1. తమాలపత్త్రము వలె నుండునది- తిలకము, బొట్టు. 2. చీకటిమ్రాను 3. పత్త్రము, ఆకుపత్రి (వృ. వి.).

తమాలము సం. వి. అ. పుం. 1. ఉలిమిరి, వరుణము (వృ. వి.). 2. చీకటిమ్రాను. 3. ఖడ్గము, కత్తి. 4. వంశత్వక్కు, వెదురుపై తోలు. 5. నల్లచంద్ర (వృ. వి.). 6. పత్త్రికము, ఆకుపత్రి. (వృ. వి). 7. తమాలపత్త్రమువలె నుండునది- బొట్టు.

తమాలిక సం. వి. ఆ. స్త్రీ. నేలయుసిరిక (వృ. వి.).

తమాలిని సం. వి. ఈ. స్త్రీ. 1. తమాలవృక్షములు దట్టముగాఁ బెరిఁగిన నేల. 2. నేలయుసిరిక (వృ. వి.).

తమాసా వి. (హిం. తమాషా. తమాశా.) చమత్కారము.

సీ. నిబ్బరఁబుగఁ జూడు నేఁడిదె నా తమాసా యని చెలరేఁగి చాల నలసి. బళిరకటివేల్పు శతకము. 70.

తమాసు వి. బాళి, కోరిక.

గీ. ... విడెములోన, నిచ్చెఁగాఁబోలు లేదేని యింత వాని, పై తమాసున నేవేళఁ బ్రక్కఁజేరి, గడియనే పెడతెగలేక కలసి మెలఁగఁ, గారణం బేమి తెల్పవే కలికిమిన్న. ప్రబంధ. 640. (తాళపత్త్ర ప్రతిపా. 'పైఁదమాసున' ముద్రి. పా.).

తమి-తమకము^{1} వి. 1. ఆసక్తి. అపేక్ష; కుతూహలము.

కం. రంగగు తొడవులఁ బూఁతలఁ, నంగుగఁ గైసేసి యందు నాడెడు తమిచేఁ, బొంగారెడు వేడుకతో, సింగారపుఁదోఁట కరిగెఁ జెలువలుఁ దానున్. యయా. 3. 52.

ఉ. ఆ రజనీశబింబరుచిరాస్యలఁ గాంచి తదామయవ్యథా, భారము మాన్పఁగాఁ దమి నృపాలుఁడు తత్కలధౌతగోత్ర కాం,తార పదంబునం దుపచితంబగు మందును దత్క్రియోచితా,హారము నెమ్మి నిచ్చుచు ననామయధన్యలఁ జేసె వన్నెగాన్. మనుచ. 6. 13.

కం. నెలకొనియె వేఁటతమి న,బ్బలియుఁడు... రాఘవ. 1. 18.

కం. ప్రబ్బినతమిఁ గప్పుకొన్న బలువేల్పునకున్. నీలా. 1. 18.

2. వలపు, మోహము.

కం. కంటికిఁ బ్రియ మగువానిన్, గెంటనితమకమునఁ గామినీభూత మనన్, వెంటఁ బడి కౌఁగిలింపక, యింటికిఁ బో దవ్వధూటి కెంతటి తమియో. శుక. 2. 106.

కం. మేనుగరుపాఱఁ దమి న,మ్మౌని జపముఁ దపముఁ దన్ను మఱచి యనంగ,గ్లానిఁ బడి కదిసి వడఁకుచు, హీనస్వర మెసఁగఁ బ్రోవవే నన్ననుచున్. మనుచ. 6. 34.

3. త్వర, తొందర; తహతహ.

సీ. పొంగారుమైఁ దోఁచు శృంగార చేష్టల తమిఁ దెచ్చికోలు మౌగ్ధ్యమున డాఁచి. మనుచ. 3. 97.

చం. ... చిఱునవ్వులతోఁ దమవారిఁ గూడి యిం,పులతమి దీఱిన న్నిదురవోయిరి నన్ను బొజుంగులత్తఱిన్. కువల. 2. 110.

సీ. ... ఒప్పు సంభ్రమసంజ్ఞ యుత్తలమ్ము, తమకము తహతహ తమి తత్తఱము... విడిముడిపాటు నాఁగఁ దనరారు. ఆం. భా. 1. 140.

సీ. దట్టంపు వలపులతమి బెండుకొని...నీలా. 2. 83.

4. ఉత్సాహము, పూనిక.

గీ. తలవరులు సంచరించి రాతమిని దమిని, రా. వి. 3. 17.

5. పారవశ్యము, మైమఱపు.

గీ. నిదురతమి నైన నుడిగంపు చదురు లిట్లు, వాసనాబలమునఁ బూను వనజముఖుల. వసు. 4. 75.

మ. ... షణ్మాసముల్, తమి నిద్రింపఁగ నొక్కనాఁ డశన మొందన్ జేయవే నావుడున్. ఉ. రా. 2. 203,

జ. తమికొను, తమికొల్పు.

తమి సం. వి. ఇ, ఈ. స్త్రీ. 1. రాత్రి. 2. పసుపు (వ్య. వి.).

తమిఁద - తవిఁద, తవ్విఁద (వృత్తియందు వికల్పముగా బహువచన లోపము).

తమిఁదరొట్టె - చోడిరొట్టె.

గీ. అమరికలఁ గల్గి సంకటి తమిఁదరొట్టె, వేఁటపొట్ట జెన మినుపపిండి...ప్రబంధ. 132.

తమిఁదపిండి - చోడిపిండి.

(మాఱుమనువు చేసికొనిన కిరాతి) గీ. తనదు ప్రాఁతమగఁడు మనిననాఁ డొకమూల, దొంతికుండలోన దొంగతనము,దనర డాఁచినట్టి తమిఁదపిండి యొకింత, పెట్టి పొమ్మటన్న భిక్షుకుండు. చెన్న. 2. 47.

తమికొను అ. క్రి. (తమి+కొను) 1. త్వరపడు. 2. అపేక్షపడు; కుతూహలపడు. 3. మోహపడు (శ. ర.).

తమికొల్పు స. క్రి. (√తమికొను) తమికొనఁ జేయు.

(మోహపఱుచు, వలపించు)

సీ. వేల్పురాయనిప్రోల వెలయునాఁడెపుటచ్చరల నెల్లఁ దమిగొల్పి కలసినాఁడ. అచ్చ. రా. అర. 58.

తమిరె వి. కాఁడినడిమిచీల, శమ్య. (శ. ర., బ్రౌ.).

తమిస్ర సం. వి. ఆ. స్త్రీ. కృష్ణపక్షనిశ, చీకటిరేయి; రేయి, రాత్రి. 2. అంధకారతతి, చిమ్మచీకటి. 3. పసుపు (వ్య. వి.).

తమిస్రము సం. వి. అ. న. 1. చీకటి. 2. అవిద్య. 3. క్రోధము. 4. పసుపు.

తముకు వి. (త. తముక్కు.) చర్మవాద్య విశేషము.

సీ. బరువులెత్తిన యెద్దుపై నొంటితముకు రావములును వేణునాదములు పొసఁగ. శుక. 2. 548.

సీ. ... తమటం బనఁగను దమరాభిధానంబు దనరుచుండుఁ, దుడుమనఁగను దముకు నా గిడియ యనఁగ, నరగజం బనఁ దద్భేదనామములగు. ఆం భా. 1. 127.

సీ. కోవెల తముకుపై కొడుపులగతిఁ బొట్టఁ డోకిచ్చు వ్రేల్చండ్లు బోకినోరు. ప్రబంధ. 622.

జ. తముకువేయు.

తముకువేయు స. క్రి. (√తముకు)
(రాజాజ్ఞను) తలారి తముకు వాయించుచు ప్రకటించు; ప్రకటించు.

సీ. తముకువేసిన వెన్కఁ దాఁ జరించినఁ బట్టియునుపకుండఁ దలార్ల కొసఁగి యొసఁగి. శుక. 4. 111.

(వ్యావ.) రహస్యమని నేను చెప్పినమాట తముకు వేసి వచ్చితివా? (టముకు వేయు అని వా.).

తములపా(పుటా)కు వి. (తములము + ఆకు) నాగవల్లీ దళము.

గీ. ... ఉత్తరించు, తములపాకు నిక్కుడు క్రియ దాఁచె నిట్టి. ఉ. హరి. 4. 28.

సీ. కాళింది వేడ్కతోఁ గాళంజిఁ దాల్ప జాంబవతి తములపాకు మడిచి యొసఁగ. ప్రభా. 2. 15.

చం. గమగమతావులం గులుకుఁ గప్పురబాగము లిచ్చి వేడ్కతో, సమముగఁ గ్రొత్తముత్తియపు సన్నపు సున్నమువెట్టి చొక్కపుం, దములపుటాకు చుట్టి వనితామణి చేతి కొసంగ...రాధికా. 1. 79.

తములము – తమ్ములము.
(పోఁకచెక్కలు మొదలగునవి గల నాగవల్లీ దళము, వీటిక).

మ. ... తములముం బుష్పంబులున్ లోనుగా, లలిత ద్రవ్యము లెల్ల నా కొసఁగె మేలం బాడుచుం బ్రీతితోన్. దశకు. 3. 80.

ఉ....వినిద్రుఁడై నియతమానసుఁడై తములంబుఁ దక్కి శ్రీ,జానిపురాణముల్ వినుటసంగతి శ్రీహరి వాసరంబువన్. రుక్మాం. 1. 96. ('తమలము' ముద్రి.).

(నమలిన నాగవల్లీదళాదికము, తమ్మ.)

చం. తములము కెంపున న్మెఱుఁగు దాఁకిన చెందిర కావికోలలున్. హర. 1. 15. (తమలము అని ముద్రి.).

గీ. మృగమదము మించు తములంపుటిరుల మోవి. ఆము. 4. 135.

తములము సేయు – తాంబూలము వేయు.

కం. తములము సేయనినోరును...హిమధాముఁడు లేనిరాత్రి హీనము సుమతీ. సు. శ. 63.

జ. తములపాకు.

తమోఘ్నుఁడు సం. విణ. (అ. ఈ. అ.) తమస్సును పోఁగొట్టువాడు. వి. అ. పుం. 1. సూర్యుఁడు. 2. చంద్రుఁడు. 3. అగ్ని. 4. విష్ణువు. 5. శివుఁడు. 6. బుద్ధుఁడు. (ఇట్లే – తమోనుదుఁడు, తమోపహుఁడు, తమోహరుఁడు).

తమోగువు సం. వి. ఉ. పుం. చీకటి వలె నల్లని కాంతి కలవాడు – రాహువు.

తమోజ్యోతి సం. వి. స్. పుం. – చీకటిలో మెరయునది – ఖద్యోతము, మిడుఁగుఱుఁబురుగు.

తమోభిదము సం. విణ. (ద్) చీకటిని భేదించునది. వి. ద్. పుం. ఖద్యోతము, మిడుఁగుఱుఁబురుగు.

తమోమణి సం. వి. ఇ. పుం. – చీకటిలో మణివలె ప్రకాశించునది – 1. మిడుఁగుఱుఁ బురుగు 2. గోమేదకమణి.

తమోరి సం. వి. ఇ పుం. – తమస్సునకు శత్రువు – 1. సూర్యుఁడు. 2. చంద్రుఁడు. 3. అగ్ని.

తమోవికారము సం. వి. అ. పుం. 1. రోగము, తెవులు. 2. చీకటిరేయి. 3. తమోగుణ వికారము లగు నిద్ర, అలసత. మొదలగునది.

తమ్మ¹ వి. (త. తంబలమ్.) నమలిన తాంబూలము. చర్విత తాంబూలము.

కం. అనవుడు సిద్ధుం డాశై,నునకుం దనతమ్మ యిడిన నూల్కొని తెలివిన్, వినుతించెను... ప్రబోధ. 3. 61.

సీ. ఎదిరి పీరికి నిర్వహింపని కాళాంజు లోరుల తమ్మలకు నో రొగ్గకున్నె. కవిక. 6. 154.

జ. తమ్మకల, తమ్మతసుకు, తమ్మతొట్టి, తమ్మపడిగ.

తమ్మ² – చేమ్మ¹, తంబ. వి. శింబి, చమ్మ

(వ్యు. వి.).

ఆ. చిల్ల చింత మొగలి చీకిరే మూదుగు, నిమ్మ తమ్మ తుమికి నెమ్మి జమ్మి, వేగి వేము మొదలుగాఁ గలమ్రాఁకుల... వేం. పంచ. 4. 522.

తమ్మంటులు (ట్లు) – అంట్లు, ఒంట్లు. వి. బ. (తమ్మె + అంటులు) కుండలములు, కర్ణభూషావిశేషము.

సీ. పునుక తమ్మంటులఁ బోలుచు వీనువారు నొసల మిక్కిలి చూపు లెసఁగువారు. పాండు. 1. 165.

సీ. ధాతు మించినమంచి తమ్మంట్ల రాగంబు శ్రవణ భాగంబుల సందడింప. వరాహ. 11. 8.

తమ్మకఱ వి. (తమ్మ¹) తాంబూలరసముచే పెదవిపై నేర్పడినరేఖ (బ్రౌ.).

తమ్మటము - తమటము. వి. (త. తంబట్టమ్. క. తమటె, తప్పటె) చర్మవాద్యవిశేషము.

వ. ... ఎద్దులపై తమ్మటమ్ములు తిడిమితిడి మని మ్రోయ వేయుచు... ప్రబంధ. 78.

వ. ... భేరి గౌరు గుమ్మెట తమ్మటంబు ఢుక్క ఢక్క...లోనగు నసంఖ్యాత వాదిత్రత్రితయ పరంపరలు...ఆము. 4. 25.

సీ. తమ్మటం బనఁగను దమటం బనంగను దమ తాభిధానంబు దనరుచుండు. ఆం. భా. 1. 127.

(సంస్కృత నిఘంటువులం దెందును ఈపదము కానరాదు. కాని ఈ క్రింది ప్రయోగములలో సంస్కృత సమాసమధ్యమున కనఁబడుచున్నది).

సీ. పర్యటజ్జన బాహుబంధన దాయకాత్మక నామ తమ్మటధ్వానభరులు. రా. వి. 3. 17.

వ. ... శంఖకాహళ భేరీపటహఝల్లరీ పణవ మర్దళ తమ్మట ప్రముఖ నిఖలవాద్యనిర్ఘోషంబులును...కళా. 6. 69.

గీ. .... తమ్మట భేరిముఖస్వనములు, చెలఁగి యొక్కట దిశ లెల్లఁ జెవుడుపడఁగ. రుక్మా. 4. 3.

వ. ... అతితుములతమ ఢమామికా తమ్మట భేరికా పటహాతుత్తుంభికాది వాదిత్ర గంభీరఘోష సంరంభంబు....వసు. 6. 9. (కొన్నితాళపత్రి ప్రతులలో ఈ పదమే లేదు.).

శ్లో. రాజకన్యావివాహే తు కేవలం తమ్మట ధ్వనిః. అని చాటువు (శ. ర.).

వ. ... లటహ పటహతమ్మటావజనిస్సాణ...భేరులును డోలు గౌరు గుమ్మెట తమ్మెట వీరణ మురుమ....హంస. 3. 29.

తమ్మతసుకు—తమ్మపడిగ. (√తమ్మ¹. శ.ర., బ్రౌ.).

తమ్మతొట్టి – తమ్మపడిగ (√తమ్మ¹. బ్రౌ.).

తమ్మపడిగ(ము) వి. (√తమ్మ¹) పడిగము, పతద్గ్రహము, తమ్ముల ముమియుపాత్రము.

సీ. పాఁపచానలు తమ్మపడిగలు సేకొనఁ బక్కకొమ్మలు బరాబరు లొనర్ప. అచ్చ. రా. సుం. 35.

సీ. జాళువా చందువ జ్జాలవల్లిక తమ్మపడిగము నెత్తంపుఁబలక...రసిక. 4. 4.

తమ్మరసము—తమరసము మి. వి. తాంబూలరసము.

ఉ. తమ్మరస మంటుకొనన్ వెఱవింటివాడు క్రో, వైకధురీణతన్ గఱచి యేసిన సింగిణి కోలయో యనన్. మనుచ. 3.90.

తమ్మళ - తంబళ. వి. శివార్చన చేసి బ్రదికెడు ఒక జాతి.

ఉదా: తమ్మళవాఁడు, తమ్మళది.

వ. .... మాపటిపాలు దేవరకు సమర్పించి తమ్మళవారు అనుభవించువారు. గు. శా. 659.

జ. తమ్మళి.

తమ్మళి(లి) – వి (√తమ్మళ. క. తమ్మడి) తమ్మళ జాతివాఁడు.

కం. ఎమ్మెలు నాముందఱనా, యమ్మక్కరో చెల్ల వగ్రహంములోనన్, దమ్మళిజోస్యము లన్ని వి,ధమ్మిది నీవలన నాకుఁ దథ్యం బయ్యెన్. రుక్మా. 5. 88.

సీ. పిల్లులు పోరాడె బల్లి యూరక త్రుళ్లెఁ దమ్మళి పొడసూపెఁ దుమ్మె నెదురఁ. ద్వా. 1. 213.

గీ. ... తమ్మలి యనఁ, దంబళి యనంగ నంబి నాఁ దనరుచుండు, దేవలుని పేరు....ఆం. భా. 2. 284.

ద్వి. తమ్మళ్లఁ గొందఱఁ దపసులఁ బిలిచి, గ్రమ్మన నొక విమానమ్ముఁ గల్పించి. బస. పు.

5.546 పం.

తమ్మి¹ వి. (త. తమ్మి) 1. పద్మము, తామర పువ్వు.

సీ. వలువ నెమ్మోముఁదమ్ములు కేళిగృహములు తళుకుటద్దంబు సత్కవులమనసు. నైష. 1. 5.

ఉ. ... ఇమ్మగుతమ్మి మేడలో. నీలా. 1. 4.

సీ. ... తామర తమ్మి యనఁగఁ బద్మమమ్మ చెలఁగు. ఆం. భా. 1. 164.

2. పద్మమువలె నుండునది - పద్మవ్యూహము.

సీ. తమ్మిదాల్చినవానిఁ దమ్మిదొల్చినవానిఁ దమ్మి మొల్చినవానిఁ దారసించు. నరస. 1. 64.

జ. తమ్మికంటి, తమ్మికెంపు, తమ్మిచక్కిలింత, తమ్మిచుట్టము, తమ్మిచూలి, తమ్మిచెలికాఁడు, తమ్మిదాయ, తమ్మిదీవి, తమ్మిదొర, తమ్మిదోదు విమ్మజోదు, తమ్మినూలు, తమ్మిపగతుఁడు, తమ్మిపుట్టు, తమ్మిపువ్వుఁబాపఁడు, తమ్మిపూఁజూలి, తమ్మిపొక్కిలి, తమ్మిమొలక, తమ్మియనుఁగు, తమ్మియింటితొయ్యలి, తమ్మివిందు, తమ్మిసూడు, తమ్ములయిల్లు.

3. తామరతీఁగ, పద్మిని (వృ. వి.).

ఉ. తమ్మి పతంగపత్ని తమిఁ దాల్చిన పాండుర కోరకాండముల్, గ్రమ్మి నిమీలితచ్ఛద పరంపరచే...వసు. 4. 134.

తమ్మి² వి. వృక్షవిశేషము (శ. ర.).

తమ్మికంటి వి. (√తమ్మి¹) - కమలములవంటి కన్నులు గలది; కలవాఁడు - 1. సుందరమైన కన్నులు గలది; స్త్రీ.

సీ. కాఁబోలు నీతమ్మికంటి చిరద్యుతుల్ మించఁ బొల్చిన తళుక్కుమించుఁదీవ. చంద్రి. 3. 53.

దండకము...నీవంటి దీవెంటలన్ దంటయై గెంటి పోఁజూచునే తమ్మికంటీ నినుం గంటి నీ వెంటకావో కనుంగొంటి...భోగినీ దండకము.

2. కమలాక్షుఁడు, విష్ణువు.

ఆ. ... చెడుగురే, ద్రిమ్మరుల నడంచి తమ్మికంటి నీలా. 1. 80.

ఇట్లే: తామరకంటి, మొ.

తమ్మికెంపు – తమ్మిమానికము. (√తమ్మి¹) - ఎఱ్ఱతామరవలె నెఱ్ఱగా నుండునది - పద్మరాగమణి.

చం. పులుఁగుహజూమాయిజోదు నెదఁ బూనిన నిద్దపుఁదమ్మికెంపు సొం, పలరెడు దొండపండనుచు నక్కఱ ముక్కున నొక్కఁబోవుకై, చిలుక నదల్ప వైళ మది చేరి తమిం దనమోవిఁ జీఱ రాఁ, బొలుపుగ నవ్వు నయ్యసలుఁబుట్టువునట్టువెలందిఁ గొల్చెదన్. అచ్చ. రా. బాల. 4. అర. 21.

ఇట్లే: తమ్మిమానికము, తామరకెంపు, మొ.

తమ్మిచెక్కిలిగింత వి. (√తమ్మి¹) సూర్యుఁడు.

సీ. నెలజోడు తమ్మిచక్కిలిగింత వేవెల్గు కలువల సూడు చీకటులగొంగ. గీ....నాఁబేళ్లు దనరు, లోకబాంధవునకు....సాం. ని. దేవ. 9.

తమ్మిచుట్టము వి. (తమ్మి¹) సూర్యుఁడు.

గీ. తమ్మిచుట్టము మిను తవమ్ము ప్రొద్దు, ప్రాఁబలుకుఱేఁకి పచ్చగుఱ్ఱముల రౌతు, వేవెలుఁగన సూర్యుఁ డౌ...ఆం. భా. 1. 81.

తమ్మిచూలి వి. (తమ్మి¹.) పద్మోద్భవుఁడు, బ్రహ్మ.

గీ. ఆత్మచాతురి నేమి సేయంగరాదు, తపసి నివ్వేళ ననుఁ బంపు తమ్మిచూలి. చంద్రి. 2. 46.

ఆ. భాగవతము తెలిసి పలుకుట చిత్రంబు. శూలి కైనఁ దమ్మిచూలికైన. భాగ. 1. 19.

ద్వి. ... ఈతని నట్లు వలుకఁ, దమ్మిచూలికిని నాతని వధూమణికిఁ. దగుఁ గాక యొరులకుఁ దరమె వ్యాకరణ, నిగమశాస్త్రంబు లన్నియు నేరఁబోలు. ర. రా. కిష్కిం. 199 పొ. 28 పం.

తమ్మిచెలికాఁడు వి. (తమ్మి¹+చెలికాఁడు) పద్మసఖుఁడు, సూర్యుఁడు.

గీ. ఇంతి యామీఁద మేల్చిన్నె లెడలి నీవు, దమ్మిచెలికాఁడు లేని నెత్తమ్మివోలెఁ. గలువరాయఁడుఁ బాసిన కలువవోలె, నుండు మనుటయు సిబ్బితి నూఁదకుండె. అచ్చ. రా. యు. 476.

తమ్మి(మ్ముల)దాయ - తమ్మిసూడు. వి. (తమ్మి¹+దాయ) కమల విరోధి, చంద్రుఁడు.

సీ. చిమ్మిన నక్కోల యిమ్ములఁ జని పెను బొమ్ము గాడుటయు రాతమ్మిదాయ. అచ్చ. రా. యు. 264. (రాతమ్మిదాయ - రాజచంద్రుఁడు, రాజశ్రేష్ఠుఁడు - అని భావము).

సీ. మోమోటపడక తమ్ములదాయ నిరసించి పలు తెఱంగులఁ గుందముల హసించి. పె. శకుం. 1. 48.

ఇశ్లే: తమ్మిపగతుఁడు, మొ.

తమ్మిదీవి వి. (తమ్మి+దీవి) పుష్కరద్వీపము (శ. ర.).

తమ్మి(మ్ముల)దొర వి. (తమ్మి¹ + దొర) తామరలకు ప్రభువు, సూర్యుఁడు.

గీ. అట్ల కా కని మునివేష మధిగమించి, పంపకడఁ దమ్మిదొరచూలి పంప వచ్చి, గాడ్పుకొమరుండు రామలక్ష్మణులఁ గాంచి, పలికె భయ భక్తి యుక్తు లేర్పడఁగ నిట్లు. రామా. 5. 259.

కం. తమ్ములదొర కైరవజా, తమ్ములచెలి...తపనుఁడు పొడమెన్. రా. వి. 1. 80.

తమ్మిదోదుమ్మిజోదు వి. (తమ్మి¹+దోదుమ్మి+జోదు) - పద్మము ఆయుధముగాఁ గలయోధ - మన్మథుఁడు.

గీ. పికిలి పూబంతి దంతపుఁబిడి కడాని,పోఁత యొఱవంక మొలవంకి పొంకపఱచి, తమ్మిదోదుమ్మి జోదు సాదనల హరువు, వ్రాఁతపని దుప్పటీవలె వాటు వైచి. కువల. 2. 4.

తమ్మినూలు వి. (√తమ్మి¹.) బిసతంతువు, తామరకాఁడ తంతువు.

సీ. హొంస తమ్మినూల్వంటి యసదు లేఁగౌను పై నోరగాఁగఁ బరుండి యొరగఁ గొంకి. ప్రబంధ. 750.

తమ్మిపగతుఁడు – తమ్మిదాయ వి. (√తమ్మి¹.) చంద్రుఁడు, అబ్జారి (శ. ర.).

తమ్మిపుట్టు వి. (√తమ్మి¹+పుట్టు) వి. పద్మజుఁడు, బ్రహ్మ.

సీ. పుట్టుమూఁగను దమ్మిపుట్టుగాఁ గైసేసి పరఁగు ప్రసాదవైభవమువాఁడు. భాను. 1. 3.

తమ్మిపువుఁబాపఁడు వి. (తమ్మి¹+పువు+పాపఁడు.) తమ్మిచూలి.

చం....అ, పృడఁతుకయందుఁ దమ్మిపువుఁ బాపని సృష్టి విచిత్ర మెంతయున్. చంద్రా. 2. 120.

తమ్మిపూఁజూ(చూ)లి – తమ్మిచూలి.

గీ. తమ్మిపూఁజూలిపునుక కంచమ్ము సాఁచి, దిట్టతనమున బిచ్చము దేహి యనుచు, వాడవాడల భిక్షించుకూడు గాని, యిట్టి దివ్యాన్నములు మెచ్చునే శివుండు. హర. 5. 16.

గీ. తమ్మిపూచూలి నీయాగ్రహ మ్మెఱింగి, లోకమవ్యాకులతఁ బొందుఁ గాక యనుచుఁ, దక్కుఁగల కైదువులు మాని దర్పకుండ, విరులు నీకాయుధములు గావించినాఁడు. నైష. 2. 138., అచ్చ. రా. బాల. 6.

తమ్మిపొక్కిలివాఁడు వి. (√తమ్మి¹) పద్మనాభుఁడు, విష్ణువు.

ద్వి. తమ్మిపొక్కిలివాని తమ్ముపైఁ జొమప, వమ్మహోశరము నాగారిబాణమున. అ. మ. క. 4. 202 పొ. 3 పం.

తమ్మిమొలక – తమ్మిచూలి.

ఆ. ఈ ప్రసాదమహిమ యెంచి వర్ణింపఁగ, నలవి యగునె తమ్మిమొలక కైన, చెన్న. 1. 117.

తమ్మియనుఁగు – తమ్మిచేట్టము.

గీ. .... తమ్మియనుఁగు దూర్పు,మలను బొడమక తొల్తనె మరలి వచ్చి, లక్ష్మణుని మన్చి యసముఁ దెల్లముగఁ గనుము. అచ్చ. రా. యు. 403.

తమ్మియింటి తొయ్యలి వి. (√ తమ్మి¹) పద్మాలయ, లక్ష్మి.

సీ. పెనుఁబాఁప నునుఁబానుపునఁ దమ్మియింటి తొయ్యలి యజ్ఞ లొత్తంగ నత్తమిలిన. అచ్చ. రా. బాల. 102.

ఇశ్లే: తమ్మియింటి గరిత, మొ.

తమ్మి(మ్ముల)విందు – తమ్మిచేట్టము.

గీ. సవిధకీర్ణ పరాగాగ్ని సాక్షి గాఁగఁ, దమ్మివిందు కరగ్రహణ మ్మొనర్పఁ, బొలుచుపద్మినికిని నల్లపూసదండ, గట్టినాఁడన నెలదేఁటిగములు పొదలె. రాజ చ. 2. 69.

చం. పెనిమిటియైన వెన్నుఁ డొగిఁ బ్రేముడి నిచ్చినఁ బుట్టుగ్రుంకు గ,ట్లను తన రెండు చేతుల నొయారము మీఱఁగ నేలకొమ్మ దా,ల్చిన పవడంపుఁ జుట్టలుఁగుఁ జిందమునుం బలెఁ జూడనొప్పె నం,తను దగఁ దూర్పునన్ వెనుకఁ

దమ్ములవిందును జందమామయున్. యయా. 5. 30.

తమ్మిసూడు – తమ్మిదాయ (తమ్మి^{1}+సూడు.).

ఉ. ... ఈ గురు మహాత్ముని నెవ్విధి నైనఁ దమ్మిసూ, డలునిశారిఁ ద్రోచి హృదయంబు గలంగ నొనర్చి రేపె నీ, యల్లునిఁ జేసి తెచ్చెద రయంబున నేఁ గనుగీఁటి వీటికిన్. చెన్న. 2. 231.

సీ. అలతమ్మిసూడుదోడాలువాఁ డహి నొంచు డాలువాఁ డసితంపుడాలువాఁడు. ముకుంద. 2. 208.

తమ్ము – తమ్ముఁడు వి. ("తమ్ము" అనురూపము వ్యస్తముగా రెండుచోట్ల శాసనములందు మాత్రమే కానవచ్చుచున్నది).

(అనుజుఁడు, అవరజుఁడు)

ఉ. వ్రి॥ భూపదిలీపుండై పరగుపొత్తపుసిద్ధని తమ్ము మల్లధా, శ్రీపతికిని సమస్తజగతీపతికిని సుతు లుద్భవించ్చిరి...

కం. ఆ పొత్తపిసోమీశ్వర, భూపతికిం దమ్ముమల్లి భూపాలున క,ల్యోపిలిసిద్ధికిందమ్ముండు, దీపితసితకీర్తిఁ మల్లిదేవుండు వరగెను. శా. ప. మ. 58. 15, 16.

తమ్ముఁడు – తమ్ము. వి. (త. తంబి. క. తమ్మ.)

1. అనుజుఁడు, అవరజుఁడు.

గీ. తన కులంబునఁ బుట్టిన ధార్తరాష్ట్రు, లన్నదమ్ములతో విగ్రహంబు గొనుట, కుమ్మలించి వివర్ణత నొందినట్లు, గంది యెంతయుఁ జెలువేదెఁ జందురుండు. భార. ఉద్యో. 2. 107.

(తమ్ముఁడు=తమ్మునివావివాఁడు).

కం. అమ్ముదితఁ జూచి యన్నయుఁ, దమ్ముఁడు నొక్కట మనోజతాడితులై ... భార. ఆది 8. 06.

సీ. తమ్ముఁడం చనఁగను దనరును ననుజుండు... అం. భా. 2. 113., భార. విరా. 2. 97.

2. ఔపమ్యద్యోతకముగా నుపయోగింపఁబడును.

ఉ. ... క్రొ, త్తమ్ములతమ్ములైన కనుదమ్ముల నవ్విభు మేలు సూచుచున్. భా. రా. యు. 277.

గీ. తమ్ములాకొమ్మనెమ్మోముతమ్ము లనఁగ. విక్ర. 4. 18.

3. వాత్సల్య సంబోధనమం దుపయుక్తమగును.

(కౌసల్య రామునితో ననుమాట.) మత్త...విషాద నం,తప్తచిత్తముతోడ నిట్లనుఁ దమ్ముడాఁ నిను మేదినీ, గుప్తికై కని యెట్టకేనియు గొడ్డువీఁగితి నంచు నే, సప్తవింశతి వత్సరంబులు సంతసంబున నుండితిన్. భా. రా. అయో. 73.

వ. అని మఱియు రఘువరుం డాంజనేయుం గనుంగొని.

కం. తమ్ముఁడ విను మేనును నా, తమ్ముఁడు లక్ష్మణుఁడు నీకతమ్మునఁగాదే, క్రమ్మఱఁ గలుగుట... భా. రా. యు. 5, 6.

జ : తమ్ముఁగుఱ్ఱ, తమ్ముగమి, దమ్ముదోయి, తమ్ముపిండు, తమ్మువాఁడు.

తమ్ముఁగుఱ్ఱ వి. (తమ్ముఁడు+కుఱ్ఱ) ప్రియమైన తమ్ముఁడు.

కం. నీ తమ్ముఁగుఱ్ఱ రూపసి, నీతివిదుఁడు సకల సుగుణనిధి మద్భక్తుం, డాతని కెడ రగునో... భార. ద్రో. 4. 136.

కం. ఈ మేలు ప్రజ కొనర్చిన, యా మహిమకు నెలవు గొంతియగ్రతనయుఁడో, భీముఁడొకో తమ్ముఁగుఱ్ఱలో,కో మఱి యెవ్వరొకో తలఁపు కొలఁదికి మీఱెన్. భార. ద్రో. 2. 229.

చం. ... నేలలో, వెడలని తమ్ముఁగుఱ్ఱల... పాండు, 3 38.

తమ్ముగమి – **తమ్ముపిండు** వి. (తమ్ము+గమి) తమ్ముల సమూహము, అనుజబృందము.

కం.... ఉద్ధురతం గర్ణుఁడు మిగిలినఁ, గర ముబ్బు విభుండు దమ్ముగమియుం దానున్. భార. ద్రో. 4. 219.

ఇట్లే : తమ్ముప్రోవు. మొ.

చం. ... భీతికిం, దెరు వగునట్లు చెప్పి కడుదీనత దోఁపఁగ నాడి సంధి క,కురుపతిఁ దమ్ముప్రోవు మొగకొల్పఁగఁజాలన నాకు భీష్ముఁడు, న్గురుఁడును దోడుచెప్పిరి... భార. అశ్వ. 3. 81.

తమ్ముదోయి వి. (తమ్ము+దోయి) 1. తమ్ములజత. 2. కవలుగా పుట్టిన కనిష్ఠసోదరులు.

సీ. ... భీమునిఁ బిల్చి మనుజపతుల, కెల్లను వేపూజ లిమ్మన్న నమ్మరుత్తనయుండు దగఁ దన తమ్ముదోయి, నెలమిఁ గూర్చికొని... భార. అశ్వ.

4. 149. (తన తమ్ముఁడోయి=నకుల సహదేవులని తాత్పర్యము).

తమ్ముపిండు – తమ్ముగమి.

ఉ. మేలిమదావళంబులును మేటి హయంబులుఁ
దమ్ముపిఁడు నా,ఖీలతఁ జుట్టి రాఁగ రథబృంద
ముతోఁ గురురాజు కర్ణదో,ర్లీలకుఁ దోడ్పడం
గడఁగె...భార. కర్ణ. 2. 156.

తమ్ములము – తములము. వి. (సం. తాంబూలమ్. ప్రా. తంబోలమ్. త. తంబళమ్. క. తంబుల.).

1. నాగవల్లి, తములపుతీఁగ ('తాంబూలీదళము, తాంబూలాఖ్యలత' మొదలగు పదములంబట్టి యీ యర్థము గ్రహింపఁబడినది).

2. పోఁకచెక్కలు మొదలగునవి గల నాగవల్లీ దళములు, వీటిక.

చం. ... త,మ్ముల మిడుఁ జెక్కుటద్దముల మోపు
ముఖాబ్జము కామతంత్రముల్, మెలపుగఁ జూపు...
రసా. 4. 36.

సీ. పువ్వులు పూఁత తమ్ముల మర్థిఁ బుచ్చుట
ముచ్చటలాడుట మూల యునికి. విజ్ఞా. 2. 105.

గీ. నీవు మున్నేఁగు మని యతనికి విభూష,ణాం
బరమ్ములతోఁ దమ్ములంబుఁ బెట్టి, వీడుకోలిచ్చి
పుచ్చిన విప్రవరుఁడు, పాండుజనపాల తనయుల
పాలి కరిగె. భార. ఉద్యో. 1. 257.

చం. కలికివరాటరా జడపగప్పురవీడెము వెట్టె
నవ్వుచు,న్నలునడపంబువానికి ఫణాధరవల్లి దళాంత
రంబునన్, బలితపుఁదేలు మైనమునఁ బన్ని యతం
డది సూచి భీతిఁ ద,మ్ముల మిలవైచిన న్నగిరి
మూఁగిన రాజకుమారు లందఱున్. నైష.
6. 141.

గీ. తనరుఁ దాంబూలనామంబు తమ్ముల మన,
వీడె మన వీడియ మ్మన వీడ్య మనఁగ. ఆం. భా.
2. 167.

3. నమలిన నాగవల్లీ దళాదికము, తమ్మ.

చం. ... తత్పరిపోఁ జనం బెఱుంగుఁ ద,మ్ముల
ముచవిన్ విహంగగతిఁ బువ్వులతావి రతిప్రసం
గతిన్. కు. సం. 7. 842.

గీ. అమ్మెఱుఁగుఁబోఁడి పుక్కిటి తమ్ములమున,
బుగులుకొను వాసనయు...ఉ. రా. 4. 184.

తమ్ములము చేయు=తాంబూలము వేయు.

గీ. తమ్ములము సేయుచో నొక్క తలిరుఁబోఁడి,
రాకుమారునిఁ జూచుపరాకుకతన, మఱచి
తాంబూల పత్త్రంబు మాఱుగాఁగఁ, గఱచెఁ
గెంగేలినడికేలి కమలదళము. నైష. 6. 68.

తమ్ములయిల్లు వి. (√ తమ్మి¹) కమలాకరము, సరస్సు.

వ. కని తమ్మికంటి తమ్ములయింటి సొబగునకు మెచ్చుచు...భాగ. 10 పూ. 492.

తమ్మువాఁడు వి. (తమ్ము+వాఁడు) తమ్ముఁడు (శ. ర.).

తమ్మె(మ్మియ) వి. (క. తమ్మె) 1. చెవియొక్క అడుగుభాగము.

ద్వి. అని యప్పు కరముల నద్దైత్యుచెవులు, బెనఁచి
తమ్మెలతోడఁ బెఱికి రాఁదిగిచి. రం. రా. యు.
412 పా. 6 పం.

2. పసుల మెడను తగిలించెడు పలుపుయొక్క ముందుభాగము (శ. ర. ముడి. బ్రౌ. తాడు కొలికి. చి. ని.).

జ : తమ్మంటులు.

తమ్మెట వి. చర్మవాద్యవిశేషము.

వ. ... ఢక్కాహుడుక్కారవణానకలటహాపటహ తమ్మటావజనిస్సాణ ... భేరులును డోలు గౌరు గుమ్మెట తమ్మెట...తప్పెట...హంస. 3. 29.

తరంగము సం. వి. అ. పుం. 1. ఊర్మి, అల, కరడు. 2. సముత్ఫాలము, గుఱ్ఱము మొదలగువాని దాఁటు. 3. వస్త్రము (విల్సన్). 4. నదిగాఁ గాని సముద్రముగాఁ గాని నిరూపింపబడిన గ్రంథముల యవాంతరభాగము (రాజతరంగిణి, రసతరంగిణి, సాహిత్యరత్నాకరము, కథా సరిత్సాగరము మున్నగువాని భాగము).

తరంగి సం. విశే. (న్. జీ. న్.) అలలు కలది.

తరంగిణి సం. వి. ఈ. స్త్రీ. నది, ఏఱు.

తరంగితము సం. విశే. (అ. ఆ. అ.) 1. సంజాత తరంగము, తరంగములు కలది. 2. చంచలమైనది. 3. పొంగిపొరలునది, వెల్లిగొనునది.

తరండపోద సం. వి. ఆ. స్త్రీ. ఒక విధమైన పడవ.

తరండము సం. వి. అ. పుం. న. 1. గాలపు దారమునకు కట్టినచెండు, కఱ్ఱముక్క లోనగునది. 2. ప్లవము, తెప్ప. 3. కుంభప్లవము, నీటియందు కుండలు సొఱకాయబుఱ్ఱలు మొదలగునవి బోరగిలఁబెట్టి వానిపై వెదుళ్ళు మొదలగువానితోఁ గట్టినతెప్ప (పుట్టి. అని కొందఱు). 4. ఓడ వడుపు త్రెడ్డు.

తరంతము సం. వి. అ. పుం. 1. సముద్రము. 2. ఆసారము, జడివాన. 3. కప్ప. 4. తెప్ప. (వాచ.).

తరంతి సం. వి. ఈ. స్త్రీ. నౌక, ఓడ; పడవ (వాచ.).

తరంతుఁడు సం. వి. అ. పుం. 1. భక్తుఁడు. 2. రాక్షసుఁడు (వాచ.).

తరంబుజము సం. వి. అ. న.– నడుమ నీళ్ళుగలది–కరబూజాపండు.

తరఁగ వి. (సం. తరంగః) 1. అల, తరంగము.

మ. ... నం,దినియ న్నేటితరంగలన్ బెనఁగుచున్ దివ్యద్రుమాకీర్ణనం, దనసందోహముఁ దూఱుచున్...భార. ఆది. 8. 7[illegible].

సీ. కర డనఁ గడ లనఁ గర యనంగఁ దరంగయనఁ దరఁగ యనంగ నల యనంగఁ, దెర యనంగను వీచి పరఁగును...ఆం. భా 1. 154.

సీ. దట్టంపుఁ దెలినీటితరఁగచాల్కడ కొత్తి నెలఱాలజగతిఁ దా నిలుచు టేమి. విజ. వి. 1. 75.

చం. కరఁగినపూఁతచేఁ గనకకందుకకాంతి వెలుంగు చన్నులం, బిరిగొను దొడ్డముత్తియపుఁ బేరులు వాయఁగ మన్మథాంకముల్, దరుణుల నంబికావిభుఁడు దార్కొనుచోఁ గనుచాటుమాటుగాఁ, దరఁగలు చల్లు శీకరవితానము మానము గావకుండునే. ఉ. హరి. 5. 68.

2. తరంగమువంటిది–వళి, కడుపుమీఁది ముడుత.

చం. సరవియె కాని దంతురత చాలని సన్నపు ముత్తరంగలన్. కవిక. 3. 1[illegible].

తరఁగలెత్తు=తరంగితమగు; అతిశయించు.

సీ. అమృతంబు విష్ణునామాక్షర మధురగాంధర్వ రూపంబునఁ దరఁగలెత్త. కవిరా. 1. 106.

తర(ఱ)కట విశే. వ్యర్థము, అసత్యము, పొల్లు (ఇది పెక్కువట్ల నీ యర్థమున "బురకట, బరకట" శబ్దములతోఁ గలసి సోదెకత్తె యాడుమాటలయందుపయోగింపఁబడుచున్నది.).

గీ. కానఁ దరకటబురకట గాదు మేలు, చేరు బురకనితో డిదే తారకాణ. ప్రబంధ. 626.

కం తరకటబరకట గాదే, తరుణీ నామాట నీకుఁ దార్కాణగునే. దశా. 7, 289., వేం. మా. 5. 38.

చం. ఎఱుకలసాని లీలఁ దనయింటికి నీగతి వచ్చి మానవే, తెఱవ విచారమేల మదిఁ దెల్పుదునవ్వ నిజంబు నమ్మవే, తఱకట గాదు నా యెఱుక... సమీర. 2. 68.

తరకటించు అ. క్రి. (సం. తర్కః. ప్రా. తక్క.) తర్కించు.

సీ. తన శిరఃకోటీరతపనీయమయరుచుల్ తపనాంశురేఖతోఁ దరకటింప. ఇందు. 5. 46.

(ఇట ఔపమ్యద్యోతకము–'తరగలింప' ముద్రి.).

జ : తరకటింపు.

తరకటింపు వి. (√ తరకటించు) తర్కము.

సీ. ... తరకటిం పనఁగను దర్క మెసఁగు. ఆం. భా. 1. 103.

తరకసము వి. అమ్ములపొది, తూణీరము.

సీ. తరకసమ్ము పొది బత్తళిక పాణివడమ్ము దొనయనఁ దూణీర మొనరియుండు. ఆం. భా. 2. 214.

సీ. రాణ నొప్పారుపైతాణంబుసింగిణి తళుకుల కోరుల తరకసంబు. మనుచ. 4. 28.

శా. తైలాంచత్కచపాళిఁ గూర్చి మెలు లొందం జుట్టి మేల్ పాగలం, గీలున్ సింగిణి చే కటిం దరకసాల్ కెంపైన మీసంబు...విరాజిల్ల...రా. వి. 2. 51. ('తరకసా' చి. ని., శ. ర., ప్రౌ.).

తరక్షువు సం. వి. ఉ. పుం.– దుముకుచుఁ బోయి చంపునది–క్షుద్ర శార్దూలము, సివంగి.

తరగంపె(పియ) వి. ఒక విధమైన అంపము, క్రకచభేదము.

సీ. అంప మనంగను గ్రకచంబు తరగంపె యనఁ

గరపత్త్రి భేదాఖ్య మీఱు. ఆం. భా. 2. 301.

తరగతి వి. గ్రా. వి. (తరము+గతి) 1. తరమును తెలిపెడు భాగము, తెగ.

(వ్యవ.) - అయిదవ తరగతిలో వాఁడు చదువుచున్నాఁడు (శ. ర., బ్రౌ.).

బ. 2. స్త్రీకంఠ భూషా విశేషము.

ఉదా:- తరగతుల పేరు.

తరగతిగుండ్లు – తరగతులు. వి. బ. (√తరగతి) స్త్రీకంఠభూషా విశేషము (శ. ర., బ్రౌ.).

తరణ సం. వి. ఆ. స్త్రీ. పల్చనిగంజి, తరవాణి. (వై. ని.).

తరణము సం. వి. అ. న. ఈఁదుట (వై. ని.).

తరణి సం. వి. ఇ. పుం. 1. సూర్యుఁడు. 2. కిరణము. 3. అర్కము, జిల్లేడు (వృ. వి.). 4. తామ్రము, రాగి. 5. సముద్రము. ఇ, ఈ. స్త్రీ. 1. నౌక, ఓడ. 2. ఘృతకుమారి, పిన్నగోరంట (వృ వి.). 3. నది, ఏఱు. 4. దాఁటుట.

తరణిపేటకము సం. వి. అ. పుం. కాష్ఠాంబువాహిని, పడవలోని నీరు తోఁడి పైకి పోసెడి కఱ్ఱ బొక్కెన.

తరణిపోతము సం. – తరణిపేటకము.

తరణిరత్నము సం. వి. అ. న. - సూర్యునకు ప్రియమైన రత్నము - మాణిక్యము, కెంపు.

తరణీయము సం. విశే. (అ. ఆ. అ.) తరింపఁదగినది, దాటఁదగినది.

తరత్ సం. (శతృ.) తరించుచున్న, దాఁటుచున్న.

తరతమము సం. విశే. (అ. ఆ. అ.) ఎక్కువ తక్కువలు కలది, హెచ్చు తగ్గులు కలది, న్యూనాధిక భావమున ఉండునది (తరతమ భావము - తారతమ్యము. వాచ. విల్యమ్సు.)

తరతరము వి. (తరము+తరము) వంశానుస్యూతుఁడగు ప్రతిపురుషుఁడు (ఇది బహువచనమున వాడుకలో నున్నది).

(వ్యవ.) తరతరాలనుండి భుక్తమగుచున్న భూమి వాఁడిట్టే అమ్మివేసికొన్నాఁడు (వంశానుస్యూత పురుషు లందఱు అని అర్థము).

గీ. ... మనుఁడు మీతరతరంబు. కాశి. 3. 141. (ఏకవంశానుస్యూతు లగుమీరు మనుఁడు. అని భావము).

విశే. పుంజీభూతము, గుంపైనది; తఱుచు· బహుళము.

కం. పురజనులు దిరిగి వచ్చియుఁ, దరతరములు రాముఁ గొల్చి తద్గుణ గణనా,పరవశతన్... భా. రా. అయో. 131

కం. కురుపతి బలముల యేలా, చరాచరము లైన భూతజాలము లెల్లం, దరతరమ యడ్డపడినం, దెంలిచి పడవైతు సింధుదేశాధీశున్. భార. ద్రో. 2. 310.

గీ. ఒకటి నొక్కటి సడ్డసేయక మెలంగు, నా పొలంబునఁ దరతరంబై మెకములు, సారంగ. 1. 68.

క్రి. విశే. 1. క్రమక్రమముగా.

ఆ. కీర్తనీయుఁ డైన కేశవుదివ్యనా. మంబు లివి భవద్ధితంబు గోరి,తరతరంబ కీర్తితంబు లయ్యె.... భార. అను 5. 325.

వ. ... కద్రూగర్భాండంబులు తరతరంబ యవిసిన ... భార. ఆది. 2. 4.

కం. తరిగొండఁ దరువఁ దరువం, దిరుగుడువడు నుదధిలోనఁ దీవ్రముగా ది,ర్దిరఁ దిరుగుఁ దరఁ గలవడిఁ, దరతరమ సుపర్వసురభి దరిశిం జేరెన్. హర. 6. 84., కు. సం. 4. 493.

2. వరుసపెట్టి, మునుమిడి.

గీ. ... అతఁ డమేయభల్ల, తతుల నన్నింటిఁ దును మాడెఁ దరతరంబ. భార. భీష్మ. 2. 177.

గీ. అధిప యాత్మీయమానుష హాని దలఁప,లేక వారలఁ బొదివి యనేకభల్ల, దారితులఁ జేసి రందఱఁ దరతరంబ. భార. సౌ. 1. 197.

3. వంశపరంపరగా.

గీ. నీదుచిత్తంబు కారుణ్యనిలయ మేము, తరతరంబ యాశ్రితులము ధర్మశీల. భార. మహా. 1. 18.

కం. చిరకాలం బది మొదలుగఁ, దరతర మక్కార్ముకంబు దగ మాయింటన్...ఒప్పుచు నుండెన్. భా. రా. బాల. 668.

కం. ... అఖండదీపము నిల్పెం,దరతర మొన్నత

ముగ నీ,ఖరకరజలజారితారకముగ ధరిత్రిని. నా. శా. ప. 15. 6.

4. అత్యంతము, మిక్కిలి.

గీ. అంతరంగంబులో నాత్మహననశంక, తరతర మె యుద్భవిల్లఁగఁ దల్లడిలుచు. నైష. 7. 128.

ద్వి. పండితారాధ్యులఁ బ్రస్తుతించినను, దండి భవాంబుధి దరతర మింకు. పండితా. దీక్షా. 2 పా. 4 పం.

తరత్తు సం. వి. ద్. స్త్రీ. 1. ప్లవము, తెప్ప. 2. కారండవము, కన్నెలేడిపిట్ట.

తరది సం. వి. ఈ. స్త్రీ. కంటకయుక్త వృక్ష భేదము.

తరపణ్యము సం. వి. అ. న. ఓడకూలి, పడవకేవు.

తరపు స. క్రి. 1. తగ్గించు.

గీ. గూనివాఁడును బిచ్చుకకుంటు గుజ్జు...సరకు, దూఁచి పెట్టెడుచోటులఁ దూనిక దరపి.పూర్వ భవమున లాభంబుఁ బొందినారు. భార. అను. 5. 104.

2. ఉల్లంఘించు, దాఁటు.

వ. కోమట్లు తాకట్లు దక్కం దిరిగియు ధారణ దరపియు బేరసారంబులయెడఁ దఱుఁగ మొఱఁగు చేసియు నదనంబుగా ధనంబు గూడఁ బెట్టి... వరాహ. 9. 123 (ధారణ=న్యాయమార్గస్థితి; వృత్తిమర్యాద. "ఔచితి" అని ఆ. ని.).

3. పోఁగొట్టు, హరించు; నిగ్రహించు, అణఁచు.

సీ. ఈ చంపకామోద యీ క్రొవ్విరులతోఁటఁ బ్రోచుఁ దుమ్మెదపిండు వోలయకుండ.

గీ. తావిక్రొవ్విరివాసనల్ తరపు ననుచు. చంద్రా. 4. 193.

గీ. దండిలోభాదిగుణములఁ దరపినాఁడు, మంచి గుణములు తనయందు మఱపినాఁడు. భాగ. 6. 89.

తరబడి వి. (తరము+బడి) 1. కొలఁది, పరిమాణము (శ. ర., బ్రౌ.).

ఉదా: కోట్లతరబడి, వందలతరబడి, మొ.

సీ. దుర్గంబు వెలువడి దూరస్థలంబున సొమ్ముల తరబడి చూచునపుడు. దా్వ 10. 125.

2. తెగ. తరగతి.

గీ. అచటి యొకపాటిదొర మదహస్తులకును, నెత్తుగున్నలు దిక్కులమత్తకరులు, అచటిలేరా చలాయంపుటలఁతి తేజి, కింత రెండవతరబడి యుంద్రహయము. పాంచా. 1. 39.

విశ. 1. సదృశము, సాటి.

గీ. సాటి సాటువ తరబడి సవతు...ఈడనఁగ సదృశాఖ్య లై యొనఁగుచుండు. అం. భా. 2. 302.

2. అర్హము, పాత్రము.

కం. పరికించి పనులవారలఁ, దరబడి పదములను నిల్పుదానికి రాజ్యస్ఫురణ దగు మేన సకలాభరణంబులరీతి వీడుపడకుండ నృపా. చిత్రభా. 5. 49.

అవ్య. ద్రు. వెంబడి, వెంట.

గీ. ఎఱుక గలవారి తరబడి నేఁగునపుడు, కరముల పిఖాలుచేసి ముష్కరతురుష్కు, లవలఁ బొమ్మని కొత్వాల కప్పగింతు, రచ్చటికిఁ జెరఁ బరులకు నలవి గాదు. కృష్ణ 2. 123.

తరబాలిక సం. వి. ఆ. స్త్రీ. కరవాలిక, ఒకవిధమైన కత్తి.

తరమిడి అవ్య. (తరము+ఇడి. క. తరమ్బిడి. ఇట అనుప్రయుక్తమగు 'ఇడు' ధాతువునకు క్త్వార్థక రూపమునం దక్క ఇతర రూపములందు ప్రయోగములు కాన్పింపవు).

1. వరుసపెట్టి, మునుమిడి; వరుసగా, క్రమముగా.

సీ. ... సహస్రబాహుఁ, బరిమార్చి నృపతులఁ దరమిడి తునుమాడె నిఱువదియొక్క మా ఱెల్ల చోట. భార. ద్రో. 2. 212.

కం. పెఱవారి నెల్లఁ దరమిడి, నఱకుదు...భార. ఉద్యో. 4. 150.

ద్వి. తరమిడి కైకేయి దశరథాధిపున, కెఱిఁగింప...రం. రా. బాల. 21 పా. 15 పం.

ద్వి. వరరత్నభూషణావళులఁ దెప్పించి, తరమిడి వేదోక్తదానముల్ సేయ. రం. రా. అయో. 95 పా. 13 పం.

2. వదలక, విడువక.

ద్వి. తరమిడి నామీఁద దయ నేఁగుచుండి, పరువడి యడవిలో బడలెనో యంచ. ద్వి. నల. 42 పా. 812 పం.

ద్వి. వనజభవుఁడు మెచ్చి వర మిచ్చు వేళ, నరుల నెన్నక యున్ననాఁటిత ప్పెల్లఁ, దరమిడి నేఁడిదే తలకూడె నీకు. రం. రా. యు. 421 పా. 6 పం.

చం. గుఱుతుగఁ బాండునందనులు గొన్ని దినంబులు భక్తియుక్తులై, తరమిడి యందు నిల్చిన కతంబునఁ బాండవతీర్థ మంచు ని,త్తరి నరు లెన్ను చుందురు...వేం. మా. 1. 206 ("తఱమిడి"ముద్రి.). భాగ. 2. 111.

3. తారతమ్య మెంచి (బ్రౌ.).

ద్వి. వరుస నార్వురు చక్రవర్తులలోనఁ, దరమిడి మున్నెన్నఁ దగుచక్రవర్తి. ద్వి. హరిశ్చ. పూ. 240 పం.

తరము వి. (సం. అంతరమ్. క. తర. త. తరమ్.).

1. (పురుషుని యొక్క) జీవితకాలము. (ఆమ్రేడిత మందు 'తరతరము')

కం. ... ఎడతెగక యిట్లు వచ్చినవంశం, బురుభుజ నీ వుండఁగ నీ,తరమున విచ్చిన్న మగుట ధర్మువె...భార. ఆది. 4. 221.

కం. తాతల తండ్రుల తరమున, నేతెంచిన వృత్తి దక్క నితరక్షేత్రం, బేతెంచినగతి తెలుపక, ప్రీతిఁ గుడిచి నతఁడు మ్రుచ్చు పెక్కేండ్లయినన్. విజ్ఞా. వ్యవ. 50.

2. పురుషాంతరము, వంశానుస్యూత పురుషుఁడు.

గీ. ఇవుల నేడుదరంబుల నవుల నేడు,దరములను బితృవర్గంబు నరుఁడు గంగ, నాడి శుచిఁ జేయు.... భార. అను. 2. 110.

మ. తరముల్నాల్గయి రెండు నెందుఁ గనుఁ దత్తద్గ్రామనామంబులన్, బరఁగున్ వంశము లెల్ల...ప్రభా. 1. 17.

గీ. తండ్రివంశంబునం దేడుతరములకును, ధవుని వంశంబునం దేడుతరములకును, శాశ్వతస్వర్గసౌఖ్య మీఁజాలు సాధ్వి. కాశీ. 2. 92.

సీ .... తర మనఁగఁ బురుషాంతరము చెలఁగు. ఆం. భా. 2. 112., భీమ. 3. 117.

3. కొలఁది, ప్రమాణము.

చం. వివిధములైన యశ్వములు వేలతరంబులు నీరు ద్రావుచు,న్నవియును బోవుచున్నవియు నైనవి... జై. భా. 2. 16.

ఉ. నైజకళావివేకగుణనవ్యవిలాస సమగ్ర విత్త వి,భ్రాజిత వైభవంబుల తరంబుల జన్నయసిద్ధమంత్రికిన్, రాజును భోజరాజు రతిరాజును గిన్నరరాజు దేవతా,రాజును బోలరండ్రు కవిరాజులు రాజ సభాంతరంబులన్. విక్ర. 2. 52.

4. తారతమ్యము, హెచ్చుతగ్గు, భేదము.

కం. నీయందు వారియందుం, జేయంగలమానుసు లవిశేషంబులఁ జి,త్తాయత్తంబుగఁ జెప్పుము, నీ యెఱుఁగనియవియు లేవు నిక్కపుఁ దరముల్. భార. ఉద్యో. 4. 218.

గీ...పతి యక్లేల నడచు దృష్టి, దండవాగ్దండ ధనదండతనువికార, దండములు సేయునది తప్పు దర మెఱింగి. భార. శాం. 5. 294.

గీ. వేయుఁగన్నులు గలిగిన వేల్పుఱేఁడు, తరము గననేర కిత్తఱి బిరుదు లిచ్చె, రంభ వాదాడు నిట్టి సంరంభమువనె, జుణుఁగు గని యిచ్చె నూర్వశి సుద్దులెల్ల. వాల్మీ. 3. 46.

5. రకము, దినుసు.

కం. కురువీరుల గెలిచి తదం,బరములలోఁ జిత్ర వర్ణభాసురములుగాఁ, దర మెఱిఁగి లోచనోత్సవ,కరములుగా బొమ్మ పొత్తికలకుం దెండీ. భార. విరా. 4. 47.

కం. విను మీ గోమాయువు వ,చ్చినయంతటనుండి మనకుఁ జేసిన హితముల్, గనికొనవలవదె యీ తర,మున వాఁడిటు సేయఁడను సమూహాయు వలదే. భార. శాం. 3. 72. (పరువు, గౌరవము. భా. ల. వ్యా.).

ఉ. చందనగంధి నెన్నుదురు చందురులో సగఁబాలబాలము,ద్దుం దెలిచూపు లంగజుని తూపులలోపల మేత్తరంబు,లు...విజ. వి. 1. 148.

6. తరగతి, తెగ.

మ. ... వీని కెన యీ భూలోకసంచారు లె,వ్వరు లే రితఁడు బ్రాహ్మణుం డనిన భావం బూనఁగా నోర్వమిం, దర మూహింపఁగ లేద కాని జము చందం బయ్యెడుం బోరులన్. భార. ఉద్యో. 4. 228.

గీ. గుంపువంపును లేకుండ గుండుపోఁగు, గాఁ

బదాఱింటితరమును గాఁగ నూలు, వడుకరే యంచు...శుక. 2. 418.

7. దేశ కాలానుసారముగ హెచ్చింపబడినదియు తగ్గింపఁబడినదియు నగు పన్ను.

(వ్యవ.) నా భూమికి హెచ్చుతరము కట్టినారు.

8. క్రమము, వరుస.

చం. తరమునఁ గన్గవల్ పొలయఁ దల్లిముఖాబ్జము సూచు...కు. సం. 10. 446.

వ. అంతర్మగ్నంబు లైన పక్షక్షోణీధరంబులు ఱెక్కలు మడుఁచుకొని మ్రంగి యణంగి తరంబుల నొదుఁగ దుగ్ధార్ణవంబు ఘూర్ణమానం బయ్యె.... భీమ. 4. 60.

9. విధము, తెఱఁగు.

మ. బలవిక్రాంతి యశంబులన్ బలరిపుం బ్రస్ఫార లక్ష్మీవిభా,కలనం బూర్ణశశాంకు శక్తిగరిమన్ గాంగేయు నేభంగి వే,ల్పులలోన న్గణుతింతు రా తరముగాఁ బోల్పం దగుంగాక ని,న్నిలలో మర్త్యునిమాత్రగాఁ దగునె యూహింపంగ మోహాంధతన్. హరి. పూ. 7. 143.

గీ. ... రాజు, దండనీతియు ననఁగ నుదాత్త యుక్త, వస్తువులు రెండు నార్యప్రశస్త కార్య, సిద్ధి గావించుతరములు సెప్పు మనఘ. భార. శాం. 2. 287. (తెఱఁగులు పాఠాంతరము).

చం. ... ప్రవాళమన్ మహా, పరశువుఁ బూని వే యడఁచి బా గగుమంకెనవంకిఁ బట్టి ప, త్తరములఁ గ్రుమ్మి యార్చె....చంద్రి. 2. 89.

10. సామ్యము, పోలిక.

సీ. నరపుంగవులు గాని నరపుంగవులు గారు తర మెన్న వరధర్మధర్మభృతుల. వసు. 1. 41.

గీ. తరము గావింపరాదె యీ తరళనయన, తోడ వారలను...కువల. 1. 44.

11. నిగ్గు.

సీ. మెఱసి నిల్కడ చూపు మెఱపులో నొఱపు బిత్తరములోఁ దరము నిద్దాపసిండి, పసిమిలో మిసిమి...ఘటికా. 2. 87.

12. తత్తఱము.

చం. లలన సమీరధార పొదలన్ బొదలన్ వడిఁ దూఱు శారికా, కుహములు మ్రోయఁ జాలఁ గలఁగుం గలగుండువడన్ మనంబు గో,ర్కు లెడయ హా యటంచుఁ బలుకుం బలుకుందపు మొగ్గ చిల్కుట,మ్ములు మరుఁ డేయఁ బూనుఁ దరముం దరముం జెలిచెంతఁ జేరినన్. చంద్రి. 4. 125.

13. బరువు గల పెద్ద మ్రాఁకులు మున్నగువానిని మోసికొనిపోవుట కుపయోగించు సాధన విశేషము, జడ్డి (తరువు. వా.).

సీ. తరముల నిట్టట్టుఁ దగు శిలల్ దరలించు బలు మానిసులయార్పు కలకలంబు. పరమ. 5. 40.

గీ. తొడరి నన్నుఁ జంపించి నీ కొడుకు రాజుఁ, జేసి మధుర యేలింపఁ జూచెదవు జాల్మ, మెట్టు నకుఁ జన్నె తరములు వెట్టి చూడ. హరి. పూ. 8. 70.

విశే. 1. శక్యము, సాధ్యము.

చం. పరిచితసర్వశాస్త్రపథపారగు లైన వసుంధ రేశ్వరుల్, నిరుపమలీలమై నడచు నీతిపథంబున సంచరింప నా, తరమె మహాత్మ...విక్ర. 4. 12.

గీ. తరమె విష్ణునితోఁ బోరఁ దమ్ములార. ఉ. రా. 2. 13.

కం. తరమా పరమానందే,తరమా జగ మనుచుఁ జూడ ధర మూఢునకు...సీతారా. 2. 141.

2. శక్తము, సమర్థము.

సీ కలికిజక్కవపిట్టకవఁ గూర్ప విప్పంగఁ దర మైన కనుదోయి దయదలిర్ప. దశా. 5. 46.

కం. పౌరందర మణిబృందము, దూఱం దర మైన నెఱులఁ దొరలెడు సిరులన్. శుక. 2. 6.

3. సమానము.

సీ. ధర్మజభీమసాత్యకి మాత్స్యపాంచాల తత్తనూజులు నాకుఁ దర మె క్రీడి, చాపంబు వెరవు నాచూపిన యది గాదె...భార. ద్రో. 1. 199.

గీ. పాటి నూత్న హరిద్రా విభంగమునకుఁ, దరము సౌదామనీదామధామమునకుఁ, గరముఁ బోలుపొందు దీని యంగముల కాంతి. నైష. 3. 156.

ఆ. పవతు మాద్రి యుద్ది జత తరంబు, పురుడు నాఁగ సదృశమున కివి యాఖ్యలౌ. అం. సం. స్థా. 34.

4. ప్రశస్తము.

సీ. రాణించు గొప్ప సుప్పాణియొంటులఁ దాల్చి తరమైన బలుకెంపుతాళి వైచి. వాల్మీ. 1. 18.

సీ. తర మాణి యంచనఁ దనరు శ్రేష్ఠము... ఆం. భా. 3. 15.

జ. తరగతి, తరగతిగుండ్లు, తరతరము, తరబడి, తరమిడి.

తరము సం. విణ. (అ. ఆ. అ.) దాఁటునది.
వి. అ. పుం. 1. తరణము, దాఁటుట. 2. ఓడకూలి, పడవకేవు. 3. అగ్ని.

తరల సం. వి. ఆ. స్త్రీ. 1. యవాగువు, గంజి, 2. సుర, కల్లు. 3. ప్రతిపాదమునకును పందొమ్మిది యక్షరములు గల ఒకానొక వృత్తము.

తర(ఱ)లించు - తరలుచే. స. క్రి. (√ తరలు)
1. తొలఁగించు, పోఁగొట్టు.

కం. నరుని శరీరమున జరా,తరుణి ప్రవేశించి ప్రజ్ఞ దరలించుఁజుమీ, పరకాంత గృహముఁ జేకొని, దురపిలునిల్లాలి వెడలఁ ద్రోచిన భంగిన్. వాసిష్ఠ. 1. 123.

2. లాగుకొనిపోవు, కొనిపోవు.

చం. పరిమిళిత ప్రవాళనవపట్టపట ధ్వజచూత నూతన, స్మరరథరాజమున్ భ్రమరజాలగుణాంచితపాంసు చక్రము, ల్గైరల మహాబలంబు దరలింప లతావనితాళి ఉవ్వలే, మరువపు బంతులట్ల శుకమండలి యాడెడిఁ గంటె పైపయిన్. వసు. 3. 136.

సీ. తరముల నిట్టట్టుఁ దగుశిలల్ దరలించు బలు మానుసుల యూర్పు కలకలంబు. పరమ. 5. 40. (తరలించు=మోసికొనిపోవు అని శా.).

3. ప్రయాణము చేయించు, బయలు వెడలఁ జేయు.

గీ. అనుదు నేమియు నన నేర కయ్యగారి, చిత్తమని సమ్మతించి యా చిగురుఁబోఁడి, తండ్రిఁ బిలిపించి వార్త యంతయును దెలిపి, వీడు దరలింపు మిప్పుడ వీడ ననిన. చెన్న. 2. 304. (వీడు=దొమ్మరుల గుంపు.).

తర(ఱ)లిక – తర(ఱ)లుడు. వి. (√ తరలు) యాత్ర, ప్రయాణము.

గీ. తరలుడు తరలిక యరుగు డరుగడమ్ము, కదలుడు కదలిక కదలు కదలడమ్ము, చనుట యేఁగుట యేఁగుడం చనఁగ యాత్ర, తగును... ఆం. భా. 2. 219.

తర(ఱ)లు, తర్లు అ. క్రి. (క. తెరళు.) 1. చలించు; జంకు, భయపడు.

చం. గరుడ సమర్పితాభినవ గారుడరత్న మయాంగదంబు భూ,వరభుజపీఠిఁ బొల్చె నగవర్య సుతావరణాభ్యసూయచేఁ,దరలనిభూతధాత్రి యన ... వసు. 5. 91.

చం. ఉరుజవశాలి యత్తురగ ముల్ముకచక్రనయావలంబియై, తిరుగు రయంబుచేత నెడద్రెవ్వక కుమ్మరి సారెచాడ్పునన్, బరఁగెఁ గడున్ ధృతాభినవ భాండతకుం దగ నుర్కిపట్టు దాఁ, దరలక పైని దద్భ్రమణ దండగతిన్ హరిపుత్రుఁ డొప్పుగన్. ప్రభా. 2. 34.

చం. ఒఱఁగె వసుంధరాస్థలి మహోరగనాథుఁడుఁ గ్రుంగెఁ గూర్మముం, దఱలె నభంబు మ్రోసె సురదంతులు మ్రొగ్గె.... భా. రా. యు. 1725.

ద్వి. నెగు లొందినప్పుడు నెఱిఁ దూలపోక ... మఱవక వెఱవక మాట వాతప్పఁ దఱలక విసువక తాలిమి గలిగి. ద్వి. హరిశ్చ. పూ. 126 పం.

ద్వి. మెఱుఁగుఁ గోఱలతోడి మృత్యువునోరు, తఱలక డాకాలఁ దన్ని దట్టించి. ద్వి. హరిశ్చ. పూ. 82 పం.

2. నడచు, సంచరించు.

గీ. చనె నరిగె నేఁగె వెడలెను సాగెఁ బోయెఁ, దరలె నన నడచె ననుటకు తనరు నభవ. ఆం. భా. 3. 76.

3. ప్రయాణమగు, బయలువెడలు.

తరల...గ్రక్కునన్ రజతాద్రికిన్, దరలఁగా వలె నంచుఁ జెచ్చరఁ దమ్మిగద్దియ డిగ్గినన్. దశా. 2. 65.

వ. .... తెరువరుల గెలువం తరలు మరునకుం దఱి యనుకమ్మరిఁడు వెరవునం జేసి యునిచినకఱకుటమ్ముల గుంపుల సొంపునఁ బెంపాఱు కలువ క్రొవ్విరులును...నీలా. 3. 10.

ఆ. తనువు విడిచి తాను దర్లిపోయెడివేళ, తనదు భార్య సుతులు తగినవార, లొక్కరైన నేఁగ రుసురు మాత్రమె కాని, తనదు మంచి తోడు తనకు వేమ. వేమన. 2. 120.

4. తొలఁగు, అపసరిల్లు.

గీ. అచలగతి నుండె దనుజసైన్యంబు మిగులఁ, బరఁగి దైవసైన్యంబుచేఁ దరలదయ్యె. ఉ. హరి. 1. 19.

సీ. ఎదురుగా నొక్కరుఁ డేఁగుదెంచిన వానిఁ దరలక చోరుండు దాఁకి చెదరి, యెవ్వండ వనుటయు నే బ్రహ్మరాక్షసుఁడను....నా. పంచ. 3. 200.

వ. అచ్చోటు తర్లి నిల్చినన్...కువల. 2. 62.

5. పోవు, నశించు.

గీ. అనుచు రాముఁడు ఘనరీతిఁ దనపృషత్క, తతి సహస్రకరస్ఫూర్తి దరలఁ జేయఁ, బఱచె నర్జున భూధరపక్షబలము. దశా. 6. 122.

(తరలఁజేయు – పోఁగొట్టు.)

సీ. దర్పణంబులరంగు దరలఁ జేయఁ గడంగు చెక్కులు మక్కువ నొక్కి నొక్కి. పరమ. 2. 42.

(తరలఁజేయు – పోఁగొట్టు. ఇట ఔపమ్య ద్యోతకము).

సీ. నాళీకముఖికి నెన్నడుము గానఁగ నయ్యెఁ దనరు నెత్తఱుల బిత్తరము తరలె. వసు. 3. 20.

న. క్రి. విడుచు, వదలు. (ఈయర్థమున దీని వ్యతిరేకక్త్వార్థకరూపమగు “తరలక అనునది ‘విడువక, మానక; సంతతము, చలింపక” అనునర్థముల నిచ్చుచున్నది).

ద్వి. తఱలకు ధైర్యంబుఁ దలఁపకు మమ్మ, మఱవకు నీ సత్య మహిమంబు ననుచు ద్వి. హరిశ్చ. ఉ. 764 పం.

కం. అరయఁగ సంసారాటవిఁ, దరలక యాపుత్త్ర మిత్త్రదారాదు లనం, బరఁగుచు నుండెడు వృకములు, పరువడి నరబస్తములను భక్షించువడిన్. భాగ. 5. 1. 164.

కం. తరళ యనంగ నొకానొక, తరళవిలోచన తదార్యదంపతిసేవా, తరళమతిఁ దద్గృహమ్మునఁ, దరలక వర్తించు నెంచఁ దగువర్తనలన్. ఘటికా. 2. 18.

చం. ... తదీయహేతికాం, కరి యతిలోహితావయవఁగాఁ దను నాత్మహృదంతరంబులం, దరలక తాల్చువారలకుఁ దార్చు సురీవరణీయ వైఖరుల్. వసు. 1. 43.

జ. తరలించు, తరలిక. తరలుచు, తరలుడు.

తర(ఱ)లుచు (ల్చు) – తరలించు.
(తొలగించు, పోఁగొట్టు.).
పాలసముద్రమునుండి పుట్టుచున్న యప్సరసల వర్ణనము.) సీ. కల్పశాఖిని గెల్చి కర్ణుకీర్తి మరల్చి ఖచరువార్తఁ దరల్చి ఘను నదల్చి. కళా. 1. 76.

సీ. వరుణాలయాంతర వనవాసముఁ దరల్చి చేరెడు కలికిరా చిలుక లనఁగ. దశా. 2. 268.

తర(ఱ)లుడు – తర (ఱ)లిక. ఆం. భా. 2. 219.

తరళ(ల)ము సం. విణ. (అ. ఆ. అ.) 1. చపలము, చలించునది. 2. భాస్వరము, ప్రకాశించునది. 3. మధ్యశూన్యము, బోలు (కన్న. మొ.). 4. ద్రవరూపమయినది. వి. అ. పుం. 1. నాయకమణి, హారమధ్యరత్నము. 2. హారము. 3. వజ్రమణి, మగఱాయి.

తరళలోచన సం. వి. ఆ. స్త్రీ - చలించు కన్నులు గలది - క్రాలుఁగంటి, బెళుకుకన్నులు గల స్త్రీ: స్త్రీ.
ఇట్లే: తరళనయన, తరళేక్షణ, మొ.

తరళి (లి)తము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఆందోళితము, ఊఁపఁబడినది. 2. కంపితము, వడఁకింపఁబడినది; చలింపఁ జేయఁబడినది. 3. తరళము, చంచలమైనది.

తరళుఁడు సం. విణ. (అ. ఆ. అ.) జారుఁడు, షిద్గుఁడు (మే. ని.).

తరవరి(లి) వి. (సం. తరవారిః. ప్రా. తరవారి. హిం. తల్వార్) పట్టాకత్తి, పిరంగికత్తి.
వ. ... తండతండంబు లగు వేదండంబుల తొండంబులు దండెలం దగిలినం గదలనేరని రంగంబులపై మలంగి దంతంబుల కొలందికిం

దరవలికత్తులం దుత్తుమురుగా మొత్తి విడిపించు రవుతులు...ఉ. హరి. 4. 229. (తరువలి, అని అపముద్రి.).

సీ. వాలు ఖండా కరవాలు మేల్కత్తి తరవలి నరాజి పిరంగి యడిద, మన ఖడ్గనామమై యలరుచు నుండును...ఆం. భా. 2. 214.

కం. పినతండ్రి చావు గని యద్దనుజుఁడు యూపాక్షుఁ డంతఁ దరవరిఁ గొనుచుం, దనరథము డిగ్గి సింహ, ధ్వని యొసఁగన్ ద్వివిదుఁ దాఁకె దర్ప మెలర్పన్. భా. రా. యు. 1193.

వ. ... తరవరుల వెరవరుల కిచ్చియు. ఉ. హరి. 6. 50.

తరవాణి వి. (సం. తరణా.) పుల్లనీళ్లు; పులియఁబెట్టినగంజి. (శ. ర.).

తరవాయి – తరువాయి. వి. దే. (త. తరవాయ్ = సమయము) 1. మునుము, వరుస, అనుక్రమము.

ఆ. పగఱలోన నొకనిఁ బాల్పెట్టు మెట్టివాఁ, డైన సమయఁజూచి యరుగువాఁడ, వట్టి తంగిసాల దంచేనిఁ దరవాయి,గొని వధింతు శత్రుకోటి నెల్ల. భార. కర్ణ. 1. 249. (తరవాయి గొని—మునుమిడి.).

ద్వి. అరవాయిగొనక బాహాశక్తి మెఱసి, తరవాయిగొని వైరిదర్పంబు వణఁచి. ద్వి. భార. విరా. 1 ఆ. 19 పా.

గీ. ఒక్కతరవాయి దొరఁకొని యొకటి నొకటిఁ, బృథుభుజాదండమునఁ బట్టి పెలుచ నూఁచె. హరి. పూ. 7. 81. (తరవాయి దొరఁకొని—మునుమిడి, వరుసపెట్టి).

2. వల్లె, చెప్పినది పెక్కుతడవలు చెప్పుట.

గీ. చెలఁగి తొలువాఁడు తరవాయిఁ జెప్పినట్టి, యెల్లపన్నంబు లేకరు విడి పదంబుఁ, గ్రమము గుణియించు నైష్ఠిక బ్రహ్మచారి, నికరములు గొల్వ వచ్చె శాండిల్యమౌని. రా. వి. 2. 85.

3. (వాదము మొ.) అనంతరభాగము, శేష భాగము, పరిశిష్ట భాగము.

కం. లాఁతుల, మా తరవా యుడుగ మాటలాడుం డనుచున్. ఆము. 8. 4. ("ఉపక్రమము" వ్యాఖ్యా. శ. ర.).

ద్వి. దట్టమై పొది గల్గి తరవాయి పెట్టి, కట్టిన పెనుపుస్తకము చంక నలర. ద్వి. పరమ. 8. 225 పా. (ఇట పూర్వదినమున చదువఁగా శేషించిన భాగమున ఆనవాలు పెట్టి అని భావము.).

4. కాలము

చం. చెడు తరవాయి నిట్టిపని చెప్పితిఁ గాని ధనంబు కాంతుకున్, గడపల లేదు...నా. పంచ. 1. 517.

ద్వి. దనుజేంద్ర నాకు రాఁ దరవాయి గాన, వచ్చితి...రం. రా. యు. (శ. ర. యోగ్య కాలము. చి. ని.).

5. తడవ, ఆవృత్తి.

వ్యవ.– ఈ పండితుఁడు సిద్ధాంతకౌముది ఎన్నో తరవాయులు పాఠము చెప్పినాఁడు.

తరవారి సం. వి. ఇ. పుం. కత్తి. (హలా. ని.) స్త్రీ. యష్టి యను నొకానొక ఆయుధము (వై. ని., కే. ని.).

కం. బాణతరవారిగదా, ధనువులుఁ గిరీట కంకణ, కనదంగదములును దఱచుగా ధరఁ దొరఁగెన్. భార. భీష్మ. 3. 134.

తరసము సం. విశే. (అ. ఆ. అ.) 1. వేగము గలది. 2. బలము గలది. వి. అ. న. మాంసము, పొల. స్. న. 1. వేగము. 2. బలము.

తరసానము సం. వి. అ. పుం. నౌక, ఓడ.

తరస్థానము సం. వి. అ. న. ఘట్టము, ఓడకేవు పుచ్చుకొనుచోటు.

తరస్వంతము సం. విశే. (త్. స్వతీ. త్.) 1. వడి గలది. 2. బలిమి గలది.

తరస్వి సం. విశే. (న్. నీ. న్.) 1. వడి గలవాఁడు. 2. బలిమి గలవాఁడు. వి. న్. పుం. 1. వాయువు. 2. గరుడుఁడు. 3. పులి. 4. శూరుఁడు. 5. వడిగా పోయి వార్తలనుతెచ్చు భటుఁడు.

తరస్సు సం. వి. స్. న. 1. బలము, బలిమి. 2. వేగము, వడి. 3. తీరము. 4. వానరము, క్రోఁతి. 5. రోగము, తెవులు (వాచ.).

తరాంధువు సం. వి. ఉ. పుం. సముద్రముపై పోవు

పెద్దయోడ (త్రి. ని.).

తరాలువు సం. తరాంధువు (వాచ. కల్ప.).

తరాసు(జు) - త్రాసు వి. (క. త. తరాసు. హిం. తరాజూ) తూఁచెడు సాధన విశేషము, ఏషణిక.

సీ. త్రాసు తరాసు నాఁ దనరును నారాచి... అం. భా. 2. 600.

ఉ. ... ఈ, రాజులు రాజులా పెనుతరాజులు గాక ధరాతలంబునన్. ఆడిదము సూరన చాటువు

తరి వి. (√తరుచు) 1. త్రచ్చుట, మథనము.

కం. తరతరము తరువఁ దరువం, దరియం దుదయంబు నొందె ధన్వంతరి సాగరమునఁ గడు గరగరనై, కరమునఁ గర మమరునమృతకలశముఁ దానున్. భీమ. 4. 94.

2. కవ్వము; కవ్వపుఁగొండ, మందరపర్వతము.

సీ. గిరిఁ దరిఁ జేసి యాశరధి మథించి సంధిలు సుధారసము సాధించువాఁడు. చమ. 1. 9.

ఉ. ఉరుబలమున నిట్లితరే, తరుల మిగులఁగాఁ బయోధి దరిగొని వేవత్సరములు దరువఁగ ధన్వంతరి దండకమండలువులు దాలిచి పొడమున్. భా. రా. బాల. 474 (చూ. తరితాల్పు).

3. (తరుచుటవలనఁ గలుగునది) వెన్న, నవనీతము.

(వ్యావ.) ఇది తరిగలయావు - చాల వెన్నగల పాలిచ్చు ఆవు.

చం. తన గుహాలోల న్నిలిపి తా మును గ్రోలఁగఁ జిక్కినట్టి చిక్కనితరిపాలు దా నపుడు కంఠము మోవఁగఁ ద్రావఁజేయ ... సారంగ. 3 195. (తరిపాలు - తరిగల పాలు, మిక్కిలి వెన్నగలపాలు.).

తరి సం. వి. ఇ., ఈ. స్త్రీ. 1. నౌక, ఓడ. 2. తోలు మూసిన పెట్టె, చర్మావృత పేటిక (వై. ని). 3. వస్త్రదశ, బట్టయంచు. ఇ. పుం. పొగ, ధూమము (వై. ని).

తరించు సం. స. క్రి. 1. (సముద్రము లోనగు వానిని ఓడ లోనగు సాధనములచే) దాఁటు.

చం. ... ఇంతవిపదంబుధి నేకరణిన్ దరింతు... ఉ. రా. 6. 289.

చం. అగణితజన్మకర్మ దురితాంబుధిలో బహుదుఃఖవీచికల్, దెగిపడ నీఁదలేక జగతీధవ నీపద భక్తినావచేఁ, దగిలి తరింపఁ గోరితి.... దా. శ. 49.

2. (ఆజ్ఞాదులను) ఉల్లంఘించు, మీఱు.

సీ. శాఖామృగస్వామిశాసనంబుఁ దరింప గండమై యుండిన నుండుఁగాక. చం. రా. 6. 92.

3. కడపు, పుచ్చు.

ఉ. ... తుషారమహోరహితాసితాబ్జినీ, రీతి మెయిం దినంబులు దరించుచునుండె నితాంతఖిన్నయై. హ. న. 4. 65.

తరికంబము వి. (తరి+కంబము) కవ్వము దగిలించి త్రచ్చుట కుపయోగించు స్తంభము, కుటరము.

సీ. తరికంబ మనఁగను దనరును గుటరమ్ము... అం. భా. 2. 265.

కం. తరికాండ్రలోన నొకఁడఁట, తరిగడవకుఁ గుదురు నాఁక త్రాడఁట చేరుల్, తరికంబంబును దానఁట, హరిహరి హరిచిత్రలీల హరియే యెఱుఁగున్. భాగ. 8. 205. (చి. ని. పా. 'తరిగవ్వము' ముద్రి.).

తరికాఁడు విశే. (తరి+కాఁడు) త్రచ్చువాఁడు, మథించువాఁడు.

కం. తరికాండ్రలోన నొకఁడఁట, తరిగడవకుఁ గుదురు నాఁక త్రాడఁట చేరుల్, తరికంబంబును దానఁట, హరిహరి హరిచిత్రశీల హరియే యెఱుఁగున్. భాగ. 8. 205 (చి. ని. పా.).

ద్వి. దధి మథియించు నత్తఱిఁ దరికాఁడు మధువైరి చేర యమ్మా యంచుఁ బిలువ. అ. మ. క. 1. 38 పా. 24 పం.

తరికుఁడు సం. వి. అ. పుం. కేవు పుచ్చుకొనెడి యధికారి.

తరిగడవ వి. (తరి+కడవ) పెరుఁగుత్రచ్చెడు కడవ, మంథని. భాగ. 8. 205.

తరిగొండ వి. (తరి+కొండ) మందర పర్వతము, కవ్వపుఁగొండ.

సీ. తరిగొండ వెన్నుపైఁ దాల్చి వేల్పులఁ గూటి చవిఁ దేర్చినట్టికచ్ఛపము వీవ. పారి. 1. 49.

సీ. తరిగొండ కమృతాబ్ధిఁ ద్రచ్చుచోఁ గుదురైన

ముదుక కచ్ఛపములు మూఁడుపదులు. కాశీ. 6. 131. (శ. ర. పా.).

మ. తరిగొండన్ గలశప్రమాణ కుసుమోద్యద్గంధముల్ ఘూనభోం,తరసీమంబున వేయి యోజనములన్ దాఁటంగ భద్రాశ్వవ,ర్షరమాకేతనమై కబంధరణిజం బొప్పు....వరాహ. 10. 118.

శ్లే:- తరిగట్టు, తరిగుండు, తరిమల, మొ.

ఆ. చిలువఱేని చుట్లచిన్నెతో నిత్తరి,గట్టు మిన్ను నొరయుగతిఁ దనర్చె. అచ్చ. భా. 2. 28. పొ.

సీ. తరిగుండు నేను నేతఱి నుండుతల మయ్యగొండకు నాలావు దండ యధిప. చంద్రా. 2. 45.

గీ. వేయు నేటికి తరిమల వెండికొండ,తావిగుబ్బలికడగట్టు తావులందు, నప్పసం బుప్పతిల్లుచు మెప్పుఁగన్న, యట్టికొరవంజు లెల్ల మాసుట్టలయ్యె. ప్రబంధ. 160.

వ. ... కట్టినేస్తి తరిమలమోపరి తమ్మికంటి... ప్రబంధ. 216.

తఱిగొఱ్ఱ వి. (క. తరిగొట్టు) ఒకదినుసుకూరాకు, విశల్య (వృ.వి.) (ఇది పాలగొఱ్ఱెకు మందు. బ్రౌ).

సీ. తనరు విశల్యయై తరిగొఱ్ఱ చెన్నచెఱకు పొత్తి నాఁగ...ఆం. భా. 2. 68.

తరిగోల వి. (తరి+కోల) కవ్వము, మంథానము (శ. ర. బ్రౌ.).

తరిచేట్టు స. క్రి. (తరి+చుట్టు) - పెరుఁగు దేవతాదులకు - నివేదనముచేయు (శ. ర., బ్రౌ.).

తరిచోటు వి. (తరి+చోటు.) మజ్జిగ చిలుకు గది, చల్లగది.

సీ. వంటిల్లు యామినీశ్వరకళా మౌళిఁ దరిచోటు నిఖిలబృందారకులకు. భీమ. 3. 51. (చి.ని.పా.).

తరిటి (టి) వి. రెండు కొనలను రెండు మూటలుగ కట్టి నడుమ బిగించి యెద్దు మున్నగువాని వీఁపు మీఁద వైచెడి గోనెసంచి (శ. ర. బ్రౌ.).

తరిణి సం. వి. ఈ. స్త్రీ. తరణి, నౌక, ఓడ (కల్ప.).

తరిత సం. విశే. (బు. త్రి. బు.). తరించువాఁడు. వి. ఆ. స్త్రీ. 1. తర్జని, చూపుడువ్రేలు. 2. గృంజనము, గంజాయి (వృ. వి.) (వాచ.).

తరితవ్యము సం - తరణీయము.

తరితీపరి విశే. (తరితీపు+అరి) కాముకుఁడు; కాముకి.

(సుగుణావతియను వేశ్య.). ఉ. పెంపుడు గాక హీనకులుఁ బిల్వ మనస్సుదిగాక మిక్కిలిన్, దెంబరి గాక వట్టితరితీపరి గాక విరాళి గాకయే. రంపెలగొట్టు గాక....ధనాభి. 2. 60.

తరితీపు వి. (తరి+తీపు) 1. మోహము, వలపు.

సీ. తరితీపునటనలఁ దమకంబు పుట్టించి వట్టిప్రియంబులగుట్టు తెలిసి. ప్రబోధ. 1. 75.

సీ. తరితీపుఁజూపు బిత్తరపుఁజూపులు చూచి... దశా. 2. 304. విప్ర. 4. 16.

2. విలాసము. వగ, శృంగారచేష్ట.

చం. ... ఇ,ప్పనికిఁ బ్రసూనసాయకుఁడె పైతరువే మన సీక వీనిఁ జెం,దిన వలరాచ వెట్టి తరితీపులచేఁ దలకెక్కఁ జేసెదన్. వైజ. 3. 10.

కం. ఉఱు ముఱిమినట్లు భరముం, దరితీపుమిటారి పలుకు దారినయనంబున్, మెఱయింప నేర్తురిప్పురి, నెఱమద్దెలకాండ్రు వాద్యనివదప్రౌఢిన్. చం.రా. 3. 66. (తరితీపు మిటారి - విలాసవతి.).

3. తమకము, తహతహ.

ఉ. శౌరిసుతుండు బాలికను శయ్యకుఁ దార్చియ దీర్ఘియత్నత, ద్వారణ సంప్రబుద్ధరసతం దరితీపుగ మించుబాహ్యనా, నారతభోగలీలల మనంబునఁ జొక్కుచుఁ జొక్కఁ జేసెఁబో, తారతమల్పమల్పముగఁ దన్మతి యోర్పు కొలందిఁ జేయుచున్. ప్రభా. 5. 45.

గీ. తమకము తహతహ తమి తత్తఱము చిడిము,డి తరితీ పుత్తలమ్ము చిడిముడిపాటు, నాఁగఁ దనరారు...ఆం. భా. 1. 140.

4. ప్రీతి, సంతోషము.

గీ. కాన దోషాత్ములైన దుష్కవులకతన, గరిమ వహియించుఁ గవిరాజ కావ్యమహిమ, బహుళపక్షంబు చీకటి బహుళ మగుటఁ, జాయ వెన్నెల తరితీపు సేయుకరణి. పాండు. 1. 14.

5. ఉపేక్ష.

మ. తరితీ పేల యటంచు రాఘవుఁడు సీతన్ ముంచె రాగాంబుధిన్. ఉ. రా. 6. 51.

6. మథన మాధుర్యము, తరుచుటచేత నైనమాధుర్యము.

సీ. వలపుల తరితీపు నెల జేనికలప్రాపు వల జేనియా అవ చిలుకుఁదూపు. ఘటికా. 2. 51.

సీ. కులములోఁ దరితీపు గలిగి మించిన మేటి... మనుచ. 5. 47.

7. బాధ, యాతన.

చం. నెఱవుగ వన్నెవెట్టి రమణీమణి పయ్యెద సంతరింపఁగా, మఱచి నరేంద్రుఁ జూడఁగ నమంద గతిం జనుదేర హార మ,య్యెఱిచను ముక్కలం దగిలి యెంతయు నొప్పె రథాంగ దంపతుల్, తెఱఁ గొదవంగఁ బట్టి తరితీపులఁ బెట్టు మృణాలమో యనన్. విక్ర. 4. 204.

8. అపేక్ష (శ. ర.).

కం. ... వెండియు దినదినమును తన,దండను వేదండయాన తరుతీపువగల్, మెండుకొన నుండఁ గన్నుల, పండువుగాఁ జూచి కామపరవశుఁ డగుచున్. శశాం. 2. 91.

తరితీపుచేయు స. క్రి. (√తరితీపు.). 1. వలపించు.

ఉ. లెంకఁగ నేలుకోఁగలదులే మగనిం దరితీపు చేసి మీ,నాంకునిపాదమాన మన మాదట వేఁడిన మాఱు వల్కఁగాఁ, గొంకెదు నంచు మీ రిపుడు గోలని చూడకుఁడమ్మ... విజ. వి. 3. 34.

కం. జాలిఁ బడి విటుల వెదకఁగ, నే లంజెనె యిట్లు నిన్ను నిటుతగిలిన ని,ల్లాలితన మెల్లఁ బోయెనె, యేలా తరితీపుచేసి యిట్లుడికింపన్. భోజరా. 4. 156.

2. బాధించు; పీడించు.

ద్వి. పురణించుచును దనపూర్వకర్మంబు,తరుపు కాఁడై వెంటఁ దరితీపు సేయ, నిలిచినచోటఁగాల్ నిలువంగలేక, నలిరేఁగి చిత్రాంగి నగరి కేతెంచె. ద్వి. శ. సా. 1. 20 పా. 17 పం.

ద్వి. కనుఁగొని కామించి కర మంటఁ బట్టి,తనుఁ బొంద రమ్మని తరితీపు సేయ. రం. రా. అర. 190 పా. 30 పం.

అ. క్రి. గర్వించు (శ. ర.).

తరిత్రము సం. వి. అ. న. నౌక, ఓడ, పడవ.

తరిదాలుపు(ల్పు) వి. (తరి+తాల్పు) విష్ణువు.

సీ. తరిదాల్పు పొక్కిటి తమ్మికమ్మని తావి యల్ల నల్దెసలను జల్లిచల్లి నృసిం. 1. 54.

ఉ. ఆతరిదాల్పు నాభిదళితాబ్జమునం దుదయించె బ్రహ్మ... శా. ప. మ. 58. 2.

తరిద్రా(త్రా)డు వి. (తరి+త్రాడు) - చిలుకునప్పుడు - కవ్వము త్రిప్పెడుత్రాడు, మంథరజ్జువు.

కం. తరిద్రాడు చేతికవ్వము, దిరుగక యుండంగ బిట్టు తెమ్మని తిగుచున్. హరి. పూ. 5. 196. (ప్రాఁత ప్రతిపా.).

చం. సురనికరంబు రక్కసులుఁ జుట్టములై యమృతాభిలాష మం,దరగిరిఁ జిల్వరాచతరిత్రాట బిగించి పయఃపయోధి ని,ర్భరగతిఁ ద్రచ్చుచో వడుగుపట్టునఁ దగ్గిరి యెత్తవేధులీ,పరివృఢ మూర్తివై కపట పద్మముఖీత్వ విమోహితాసురా. పారి. 3. 29.

మ. కొఱఁతం జెందని చందురుం డడుగునం గూర్మాకృతిం జొప్పడన్, దరిత్రాడై తొలికారు మించు లమరన్ సౌందర్యమంథాద్రిచేఁ, జెఱకున్ సింగిణిజోదు....చం. రా. 3. 63.

తరియించే సం. స. క్రి. - తరించే. (దాఁటు).

చం....పురీజనంబు లెల్లను దరియింపరాని వగలన్ దురపిల్లుచు...మార్క. 1. 188. (తరియింపరాని-సహింప శక్యముకాని అని భావము.).

తరిరథము సం. వి. అ. పుం. - పడవకు రథము వంటిది, ఓడనడపునది - అరిత్రము, త్రెడ్డు.

తరివట్టు స. క్రి. (తరి + పట్టు) దేవతల నుద్దేశించి పెరుఁగును త్రచ్చక నిలుపు.

సీ. తోడఁ గాలితఱుపుల విడుతురా తోడితోడి జన్నెలఁ దరివట్టుజాడ గలదె. ఉ. హరి. 4. 308.

తరీషము సం. విశే. (అ. ఆ. అ.) సమర్థమైనది. వి. అ. పుం. 1. నౌక, ఓడ. 2. శోభనాకారమగు భేలము, సొగసుగాఁ గట్టినతెప్ప (సుందరాకారము; తెప్ప అని రెండర్థములని కొందఱు.). 3. సముద్రము 4. వ్యవసాయము, పూనిక, కృషి పుం. స్వర్గము (వాచ.).

తరుచే(ర్చె) - త్రచ్చె. స. క్రి. (సం. తక్ష్. ప్రా. తచ్ఛ్.). 1. తరిమెనఁ బెట్టు,సానఁబెట్టు. (చూ,

త్రచ్చు.).

2. చక్కాడు, పోఁగొట్టు.

సీ. అంతఃకరణతతి కాటపట్టవఁ జాలువిషయ సమూహంబుపీకు దరిచి. కు. సం. 12. 999. ("తఱిచి" ముద్రి.).

3. మథించు, చిలుకు.

చం. వడిగొని వార్ధి నిట్లు దరువం దరువన్ విష ముద్భవిల్లి నల్గడలను విస్ఫులింగములు గప్పఁగఁ బర్వెన... భార. ఆది. 2. 15.

కం. తరువం బెట్టిన బానల, పెరువులు మును గిలకరించి పేర్చినవెన్నన్...నురువు లెసఁగఁ గ్రోలి... హరి. పూ. 5. 203.

దండకము...జిడ్డునీర్వామి వే తర్చచో...అచ్చ. రా. యు. 161.

సీ....తరుచుట చిలుకుట త్రచ్చుట యన, మథనాభిధానంబు మను...ఆం. భా. 2. 265.

4. (నిప్పుపుట్టించుటకై దార్వాదులను) రాచు, ఒఱపెట్టు.

కం. కర మొప్పఁగ వేనజనేశ్వరుదక్షిణకరతలంబు సంరంభముతోఁ, దరువంగ నరణిమథన స్ఫురితుం డగుజాతవేదుపోలిక యమరన్. హరి. పూ. 1. 108.

చం. అనలము దోఁచు నే తరువునందుఁ గుఠారముఖంబులైన సాధనములఁ ద్రవ్వ సజ్జనహితా తగఁ దర్చినఁ గాక....భార. శాం. 4. 159 (కరాల. పా. 'సాధనములఁ బ్రవ్వ' ముద్రి. పా.).

5. బాగుగా విచారించు, పరిశోధించు.

సీ. తరిచి ముప్పదిరెండు తత్త్వంబు లూహించి మది సత్త్వసంపద మస్తరించి. పాండు. 2. 8.

సీ. తరిచె నాదిపురాణధర్మశాస్త్రంబులు నేర్చె వీణావేణునృత్యకళలు. శివరా. 2. 82.

చం. తరువుగదమ్మ మామనవి తావకపాదయుగంబు దేవతా,తరువుగదమ్మ...వేం. పంచ. 1. 123 (అనుప్రాసమునుబట్టి 'తరువుగదమ్మ' అనుటయే కవి కభీష్టమైనను 'తరువఁగదమ్మ' అని యుండుట న్యాయ్యము).

జ. తరి, తరికంబము, తరికాఁడు, తరిగడవ, తరిగొండ, తరిగోల, తరిచుట్టు, తరిచోటు, తరితీపరి, తరిపీపు, తరితీపుచేయు, తరిదాలుపు, తరిద్రాడు, తరివట్టు, తరుపు, తరుపుఁద్రాడు.

తరుజీవనము సం. వి. అ. న. 1. వృక్షమూలము, చెట్టువేరు. 2, చెట్లజీవనము.

తరుణజ్వరము సం. వి. అ. పుం. ఏడురాత్రులు మించని జ్వరము.

శ్లో. ఆసప్తరాత్రం తరుణం జ్వరమాహుర్మనీషిణః. చక్రదత్త.

తరుణపీతిక సం. వి. ఆ. స్త్రీ. ఎఱ్ఱపాషాణము. (విల్యమ్సు.).

తరుణము వి. (తరుణమ్.) యుక్తకాలము, అనుకూల సమయము (కాలము అని. శ. ర.).

(వ్యావ.) ఈపని చేయుటకు తరుణము దాఁటినది.

తరుణము సం. విణ. (అ. ఈ. అ.) నవీనము, క్రొత్తది. వి. అ. పుం. 1. ఆముదపుఁజెట్టు 2. కుబ్జపుష్పైరండము, పొట్టిపువ్వుల ఆముదపుఁజెట్టు (కే.ని.).

తరుణి సం. వి. ఈ. స్త్రీ. 1. యౌవనముగల యాఁడుది. 2. ఆఁడుది. 3. ఘృతకుమారి, పిన్నగోరంట (వృ. వి.). 4. దంతీవృక్షము, నేపాళము (వృ వి.). 5. చీడఅను గంధద్రవ్యము. 6. పెద్దజీలకఱ్ఱ. (రాజని.).

తరుణిమ(ము) సం. వి. న్. పుం. తరుణత్వము.

తరుణియ వి. (సం. తరుణీ. ప్రా. తలునీ.). యౌవనవతియైన స్త్రీ; ఆఁడుది.

కం. హరుఁజూచు మగుడఁ బ్రాణేశ్వరుఁ జూచు మహేశుఁ జూచు వల్లభుఁ జూచున్, బోరిఁ బోరిఁ జిత్తము నిల్వక, తరుణియ యొక్కర్తు వికటతాపసి వోలెన్. కు. సం. 8. 68.

చం. తరుణియ లొప్పనాడిరి ముదంబునఁ దమ్ముజనాలి మెచ్చఁగన్, భార. ఆది. 8. 175.

(తరుణులు నొప్పనాడిరి ముదమ్మునఁ గాంతులు దమ్ముఁ జూడఁగన్. అని బరూరి ప్రాఁతప్రతిపా. 'తరుణియ' అనియే భా. ల. వ్యా. పా.).

తరుణీకటాక్షమాలము సం. వి. అ. పుం. తిలకము, బొట్టుగు (వృ. వి.) (దీనికి తరుణుల కడగంటి చూపు దోహదము. "తిలకకురవకౌ వీక్షణాలింగనాభ్యాం" అని మేఘదూతవ్యాఖ్య).

తరుణుఁడు సం. వి. అ. పుం. యౌవనవంతుఁడు, వయసుకాఁడు, కోడెకాఁడు.

తరుతలము సం. వి. అ. న. వృక్షమూలము, చెట్టు క్రింది భాగము.

తరుతూలిక సం. వి. ఆ. స్త్రీ. - చెట్టునందు ఊఁగులాడునది - గబ్బిలము (వాచ.).

తరునఖము సం. వి. అ. పుం. కంటకము, ముల్లు.

తరుపు వి. (తరుచే) తరుచుట, మథనము. (చూ. తరుపుఁద్రాడు.).

తరుపుఁద్రాడు — తరిద్రాడు. వి. (తరుపు + త్రాడు) చిలుకునప్పుడు కవ్వము త్రిప్పెడుత్రాడు, మంథరజ్జువు.
సీ. సర్వసర్వంసహా సంభృతి ప్రవణుండు దండశూకస్వామి తరుపుఁద్రాడు. హర. 6. 40.

తరుభుక్కు-(జము) సం. వి. క్. పుం. - చెట్టుపై మొలచి చెట్టును చెఱుపునది - వృక్షాదని, బదనిక (వృ. వి.).

తరుమృగము సం. వి. అ. పుం. కోఁతి.

తరురాగము సం. వి. అ. న. - చెట్లకు ఎఱుపు కలిగించునది - నవపల్లవము, లేఁతచిగురు.

తరురాజము సం. వి. అ. పుం. 1. శ్రేష్ఠమైన చెట్టు. తాటిచెట్టు.

తరురుహ సం. వి. ఆ. స్త్రీ. - చెట్టుపై మొలచునది - వంద, బదనిక (వృ. వి.).

తరురోహిణి సం. వి. ఈ. స్త్రీ. — తరురుహ.

తరువల్లి సం. వి. ఈ. స్త్రీ. — చెట్టు పైఁబుట్టుతీఁగ - వంద, బదనిక (వృ. వి.).

తరువా(ర్వా)యి - తరవాయి. వి. ఔ. (దీని సప్తమ్యంతమగు 'తరువాతన్' అను దానిని నిఘంటుకర్తలు అవ్యయమనుకొని యిట్లు చెప్పిరి.
సీ. పిమ్మట తరువాతఁ బిదప...అనఁగ బశ్చాదభిఖ్యలు చెలంగు. సాం. ని. మాన. 40. సీ... తర్వాతఁ బిమ్మ. గీ. టనఁగఁ బశ్చాత్సమార్థమై యలరుచుండు. ఆం. భా. 3. 73; ఆం. సం. మాన. 74.).
1. (కథాదుల) పరిశిష్టభాగము, శేషము.
గీ. ఓ తాపసులార మీలోన నూర్ధ్వవదను, లైన వారలు నాందీముఖాఖ్య మెలఁగుఁ, డగుఁడు పితృదేవతలు తిర్యగాస్యులైన, వారలు గృహస్థులకుఁ దరువాయి వినుఁడు. వరాహ. 7. 43.
గీ. ... మగుడఁ జదువు చెప్పఁ దలచె.
కం. తలఁచి యది యపు డొకింతయుఁ, దొలుతటి తరువాయి మఱియుఁ దోఁచక మఱి య, వ్వల నరసినశ్రుతిశబ్దము, పలుకునకున్ రాక వెగడు పఱచినఁ గలఁకన్. పరమ. 2. 112, 113.
2. అనంతరకాలము, అనంతరము.
శా. తా వర్తించి తొలంగినట్టితరువాతన్ శంభుఁ బూజింపఁగా, దానానేకప మేఁగుదెంచి ... కాళ. 2. 119.
మ. అల పౌలస్త్యులకంటె వీరు లగుపూర్వాదిత్యులన్ లంక వా,రలు ప్రాపించుట శౌరివైరమున వీరత్వంబు దీఱన్ రసా,తల మావీరులు సేరుటన్ దెలిపితిన్ దర్వాతి వృత్తాంతమున్, దెలియన్ జెప్పెద నాలకింపుము కథాధీనావధానుండవై. ఉ. రా. 2. 111.
ద్వి. ఇనసుతుతర్వాత నితని రాజుగను, మనువంశతిలకుండు మహి నిల్పవలయు. రం. రా. కిష్కిం. 2.7 పా. 8 పం.
గీ. వినుము తరువాతికథలు సవిస్తరముగ. నిర్వ. 4. 18.

తరువిడు స. క్రి. (తరువు + ఇడు) 1. నిర్బంధించు.
వ. చెంతనున్న పరశురాము విలోకించి తడవు సేయకు మని తండ్రి తరువిడ...దశా. 6. 85.
2. పురికొల్పు.
కం. ఆవేళ దివిజమురజవి,రావము హరిరచిత గిరిపుర ప్రాంగణవీ, థీవితతంబై గిరిజా, వైవాహిక కలనమునకు వడిఁ దరువిడియెన్. వసు. 5. 106.

తరువిలాసిని సం. వి. ఈ. స్త్రీ. - చెట్టునకు విలాసిని వంటిది - నవమల్లిక (వృ. వి. .

తరువు వి. (ఈయవలసిన ధనాదికము లిమ్మని చేయు నిర్బంధము) నిర్బంధము.
చం. హరిదవధి క్షమారమణు లాతురగాళినుదుళ్ల పట్టముల్, తరువుల రాయసంబులవిధంబునఁ గన్గొని శ్వేతమానవేశ్వరునకుఁ దెచ్చి యిచ్చిన

నువస్తుపరంపర లెక్కఁ గూడుపె, వ్వైరనుల రీతిఁ దత్పవనవీథి ఖురాంకములుండు నుర్వరన్. వరాహ. 12. 60.

ద్వి. గ్రక్కునఁ బతిసమ్ముఖమున కేతెమ్ము, అమరంగఁ జెప్పెద మని తలంపకుము, తమ కిది మిగుల నుత్తరువైన తరువు. ద్వి. పరమ. 6. 460 పా.

2. ఇరువురు భుజములపై పెట్టుకొని మోయనను వగునట్లు బరువైన వస్తువునకు కట్టిన త్రాటిలో నుండి చొప్పించిన కఱ్ఱజడ్డి.

(వ్యావ.) ఆ దూలము మూఁడు తరువులమీఁదఁ గాని రాదు.

వి. 1. (ఈయవలసిన ధనాదికము నిమ్మని) నిర్బంధించువాఁడు; నిర్బంధకుఁడు.

ద్వి. గురువాక్య మొనరింపఁ గోరి మీమీఁదఁ, దరువు వచ్చిన మునితనయుఁ డిచ్చోట. ద్వి. హరిశ్చ. పూ. 1798 పం. (తరువు వచ్చు - తరువుగా వచ్చు.).

గీ. తరువు పనిచెను దనదుకింకరుల వారు, నేఁగి ధనము వచ్చుటకునై యిట్టునట్టుఁ, బరుసఁదనములు చూపి తద్విరచితావ,మానులై క్రమ్మఱఁగ వచ్చి మనుజపతికి పరమ. 4. 145.

ద్వి. ముప్పిరిగొను కోపమునఁ గౌశికుండు,నన్ను వీక్షించి యానరనాథుమీఁద, మిన్నక తరు వుండి మితి వోక మున్నె, పన్నుగాఁ దెమ్మన్నపసిఁడి చౌకములు. ద్వి. హరిశ్చ. ఉ. 160 పం.

ద్వి. దినములు ముప్పది తీఱునంతకును, గనలుచుఁ దరు వుండి కడమ గాకుండ, ధనము తెమ్మని పల్కి...ద్వి. హరిశ్చ. పూ. 1615 పం.

2. బాధకము; బాధకుఁడు.

కం. కొంవులె కొఱవులు కేసర, తరువులె తరువులు సమీరతరుణాదరముల్,దరముల్ కలజాగరములు, గరములు మనవంటి విరహకాంతల కబలా. రా. వి. 3. 111.

3 కాచుకొని యుండువాఁడు, కావలికాఁడు.

చం. .... ఇ,ప్పనికిఁ బ్రసూనసాయకుఁడె పై తరువేమన సీక వీనిఁ జెం,దినవలరాచ వెట్టి తరితీపులచేఁ దలక్కెఁ జేసెదన్. వై జ. 3. 10.

ఉ. ... కా,మాతురతాతిరేకమున నాఱడిపోకలఁ బోవఁ జూచినన్, వే తరు వుండి పట్టుకొన నీరజగర్భున కైన శక్యమే. వేం. పంచ. 4. 486.

జ. తరువిడు, తరువుకత్తె, తరువుకాఁడు, తరువు సేయు.

తరువు సం. వి. అ. పుం. వృక్షము, చెట్టు.

తరువుకత్తె వి. (√తరువు) ఇయ్యవలసిన ధనాదికమిమ్మని నిర్బంధించునది; నిర్బంధకురాలు.

ఉ. మాటలఁ దాటకాంతకుఁడు మాటికిఁ దేనియ లొల్క వేఁడినన్, బాటలగంధి సిగ్గు ప్రతిభాషిత చాతురి నడ్డగింపఁగా, గాటపుఁ గాఁక యన్ తరువు కత్తె మదిన్ ద్వర సేయ నల్లవన్, మీటిన మ్రోయు వీణవలె మించు నెలుంగున భర్తతో ననున్. ఉ. రా. 6. 197.

తరువుకాఁడు వి. (√తరువు) ఇయ్యవలసిన ధనాదికము నిమ్మని నిర్బంధపెట్టువాఁడు; నిర్బంధకుఁడు.

గీ. వెఱఁగు నొందుచుఁ దనమీఁది తరువుకాండ్రఁ, జూచి యెంత చేసిన నిందు సొమ్ము లేదు, రండు కంచికి మీరు మీద్రవ్యమిత్తు, నగధరునియాన యని వారి నమ్మఁ బలికి. పరమ. 4. 163.

గీ. ఆన మాయప్పు లీక పోతేని యనుచు, ధరణి పంపునఁ దోలుకారు తరువుకాఁడు, నింగి గుడి వ్రాసి యాఁగినభంగి నపుడు, చండకరుఁ డుండెఁ బరివేషమండలమున. వై జ. 2. 143.

ద్వి. చింతింపఁ దగ దని చెలికాండ్ర నిలిపి, పురుణించుచును దనపూర్వకర్మంబు, తరువుకాఁడై వెంటఁ దరితీపు సేయ. ద్వి. శ. సా. 1. 20 పా. 17 పం.

తరువుసేయు అ. క్రి. (తరువు+చేయు) నిర్బంధించు, బలవంతపెట్టు.

సీ. ఇందఱు ప్రార్థింప నిది యేటిచలము పోదమటంచు సౌమిత్రి తరువుసేయ. దశా. 7. 25.

చం. చెలువుని వెంటఁ బోఁ దరువుసేయు మనోజుని మాట చెల్లనీ, కల మెడు లజ్జకన్న ఘనమైన కటీతటి వ్రేఁగున న్నడ, ల్పైళకఁగ వంచలి త్తరవలె మ్మరిపంబున నమ్మదాలసా, జలరుహగంధి రానృపతి చంద్రుని వెంబడి మేడ డిగ్గినన్. కువల.4. 54.

గీ. ... రత్నపాదుకలు దొడిగి, ధవళచంద్రుండు మోహంబు తరువుసేయ. సారంగ. 3. 138.

తరుళము సం. విణ. (అ. ఆ. అ.) పెక్కుచెట్లు కలది. (వనము, మొ.).

తరుశాయి సం. విణ. (న్. నీ. న్.) వృక్షముమీఁదఁ బరుండునది వి. న్. పుం. పక్షి (వాచ.).

తరుసారము సం. వి. అ. పుం. వృక్షసారము; కర్పూరము.

తరుస్థ సం. వి. ఆ. స్త్రీ. వంద, బదనిక (వృ. వి.).

తర్కకుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. తర్కము చేయువాఁడు, ఊహచేయువాఁడు. 2. యాచించువాఁడు.

శ్లో. కామైస్సంతర్పయామాస కృపణాంస్తర్కకానపి. సం. భార. శాం. 45. 6. (వాచ.).

తర్కణము సం. వి. అ. న. తర్కించుట, ఊహించుట.

తర్కము సం. వి. అ. పుం. 1. కాంక్ష, కోరిక. 2. ఊహము, ఒకవిషయముయొక్క తత్త్వము తెలియవపుడు కారణోపపత్తివలన దాని తత్త్వము తెలియుటకై చేయు ఊహ. 3. మీమాంస, విచారణ. 4. న్యాయశాస్త్రము. 5. మీమాంసాశాస్త్రము. 6. అర్థవాదము. 7. కారణము. 8. వాదము; కలహము.

ఉ. ...కల్వల చెల్వము చూచి వానితోఁ, దర్కము పెట్టఁ బూనిన విధంబున నెక్కువ నిక్కెఁ జుక్కలున్. ద్వా. 8. 91.

తర్కముద్ర సం. వి. ఆ. స్త్రీ. ఒకానొకముద్ర.

శ్లో. తర్జన్యంగుష్ఠయోరగ్రే మిథః సంయోజ్య చాంగులీః, ప్రసార్య బంధనం ప్రాహుస్తర్కముద్రేతి తాంత్రికాః.

తర్కవిద్య సం. వి. ఆ స్త్రీ. తర్కశాస్త్రము, ఆన్వీక్షికి.

తర్కారి సం. వి. ఈ. స్త్రీ తక్కలి, జయంతి (వృ వి).

తర్కి సం. విణ. (న్. ణీ. న్.) 1. తర్కించువాఁడు తర్కశాస్త్రపండితుఁడు.

తర్కించు సం న. క్రి. 1. తర్కము చేయు, ఊహించు.

శా. తర్కింపంగ నశక్యమైన వితతోద్యద్దీప్తిజాలంబుచే, నర్కుండెట్లు వెలుంగు నట్ల బహుపుణ్యశ్రేణికా వాప్తిసం, పర్కస్ఫూర్తినఘాంధకారము లడంపం జాలి లోకంబున, న్మార్కండేయ పురాణరత్న మమరు న్మాంగళ్యసంపాదియై. మార్కం. పీఠి. 16.

మం. .... మనలో దృష్టించి యెవ్వాఁడు దొం,గవిధం బొప్పఁగఁ ద్రవ్వి చేకొనియెనో కా కంచుఁ దర్కించుచున్. ద్వా. 9, 100.

2. చింతించు, భావించు, తలఁచు.

మ. ... పూరించు దృష్టుల్ బలెన్, దదుపేతాంకముఁ బాఁజూచు నృహరి తర్కింతు నిన్నెప్పుడున్. చంద్రా. 1. 78.

తర్కితము సం. విణ. (అ. ఆ. అ.) 1. తర్కము సేయఁబడినది, పరిశీలింపఁబడినది. 2. ఊహింపఁబడినది వి. అ. న. తర్కము, ఊహ.

తర్కుకము సం. వి. అ. పుం. తర్కువు, నూలువడికెడు కదురు.

తర్కుటము సం. వి. అ. న. కత్తిరించు సాధన విశేషము, ఛేదనయంత్రభేదము (త్రి. ని కల్ప.).

తర్కుటి సం వి. ఈ. స్త్రీ. కదురు (వాచ., కల్ప.).

తర్కుపిండము సం. వి. అ. పుం. కదురుయొక్క అడుగుభాగమున అమర్చెడు మట్టియుండ.

తర్కుపీఠము సం. – తర్కుపిండము.

తర్కుపీఠి సం. వి. ఈ. స్త్రీ. తర్కుపిండము.

తర్కులాసకము సం. వి. అ. పుం. – తర్కువును చలింపఁజేయునది – కదురును ద్రిప్పెడియంత్రము, నూలు వడుకురాట్నము; నూలు వడుకునపుడు కదురు క్రింద నుంచుకొనెడుచిప్ప (శ. ర.).

తర్కువు సం. వి ఉ. పుం. 1. (నూలువడికెడు) కదురు. 2. అనలాధార భాజనము, అగ్నికాధారమగు పాత్రము. 3. శేఫము, మగగుఱి (కే. ని).

తర్కుశాణము సం. వి. అ. పుం. కదురు సాన, ఝామరము (కల్ప.).

తర్క్ష్యము సం వి అ. పుం. యవక్షారము.

తర్జకుఁడు సం. విణ. (అ. ర్జికా. అ) బెదరించువాఁడు, అదల్చువాఁడు.

తర్జన సం. వి. ఆ. స్త్రీ. – తర్జనము.

తర్జనము సం. వి. అ. న. 1. భర్త్సనము, బెదరింపు, అదలుపు. 2. బెదరించుటకు చూపుడు వ్రేలు అల్లలాడించుట.

తర్జన సం. వి. ఈ. స్త్రీ. – దీనిచేత తర్జింపఁబడును – ప్రదేశిని, జుట్టనవ్రేలు.

తర్జనీయము సం. విణ. (అ. ఆ. అ.) బెదరింపఁదగినది.

తర్జయత్ సం. (శత్ర.). బెదరించుచున్న, అదల్చుచున్న.

తర్జయమానము సం. విణ. (అ ఆ. అ.) బెదరించుచున్నది, అదల్చుచున్నది.

తర్జయిత సం. విణ. (ఋ. త్రి. ఋ) బెదరించువాఁడు, అదల్చువాఁడు.

తర్జయితవ్యము సం – తర్జనీయము.

తర్జించు సం. స. క్రి. బెదరించు, అదల్చు.

వ. .... పన్నగాభరణులఁ బరిభవించి నిర్జరులం దర్జించి కిన్నరుల వెన్నుసూచి కింపురుషులఁ బంపి... ఏకాతపత్రంబుగాఁ ద్రిలోకంబు నేలుచున్న కొంత కాలంబునకు. హర. 3. 9.

తర్జితము సం. విణ. (అ. ఆ. అ.) భర్త్సితము, బెదరింపఁబడినది, అదల్పఁబడినది. వి. అ. న. భర్త్సనము, బెదరింపు, అదలుపు.

తర్జ్యమానము సం. విణ. (అ. ఆ. అ.) బెదరింపఁబడుచున్నది.

తర్జ్యము సం – తర్జనీయము.

తర్ణకము సం – తర్ణము.

తర్ణము సం. వి. అ. పుం. దూడ; అప్పుడు పుట్టిన దూడ.

తర్తరీకము సం. వి. అ. న. వహిత్రము, ఒకానొక విధమగు అరదము, రథభేదము.

తర్తరీకుఁడు సం. విణ. (అ. ఆ. అ.) పారగుఁడు, అవ్వలిగట్టును పొందినవాఁడు.

తర్దువు సం. వి. ఊ. స్త్రీ. మ్రానిగరిఁటె, తెడ్డు (తర్దువు, శ. ర.).

తర్పకుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. తృప్తిపడువాఁడు. 2. తృప్తినొందించువాఁడు.

తర్పణ సం. వి. ఆ. స్త్రీ. – తర్పణము.

తర్పణము సం. విణ. (అ.ఆ.అ.) తృప్తి కలిగించునది. ఉల్లాసము కలిగించునది. వి. అ. న. 1. ప్రీణనము, తృప్తి కలిగించుట, సంతోషపెట్టుట. 2. తృప్తి, తనివి. 3. పితృయజ్ఞము (గృహస్థులు ప్రతిదినము చేయవలసిన పంచ మహా యజ్ఞములలోనిది.) 4. యజ్ఞకాష్ఠము, సమిధ.

తర్పణీయము సం. – తృప్యత్.

తర్పయిత సం. – తర్పిత.

తర్పయితవ్యము సం. – తర్పితవ్యము.

తర్పిణి సం. వి. ఈ. స్త్రీ. పద్మచారిణి, మెట్టతామర (వృ వి.).

తర్పిత సం. విణ. (ఋ. త్రి. ఋ.) – తర్పకుఁడు.

తర్పితవ్యము సం. విణ. (అ. ఆ. అ.) తృప్తినొందింపఁదగినది.

తర్పితుఁడు సం. విణ. (అ. ఆ. అ.) తృప్తినొందింపఁబడినవాఁడు, సంతోషపెట్టఁబడినవాఁడు.

తర్ప్తృ సం. – తర్పిత.

తర్ప్తవ్యము సం. – తర్పితవ్యము.

తర్ప్యమాణము సం. –తృప్యమాణము.

తర్ప్యము సం. – తర్పితవ్యము.

తర్పటము సం. వి. అ. పుం. 1. వత్సరము. 2. చక్రమర్దము, తగిరస, తంటెపుఁజెట్టు.

తర్మము సం. వి. న్. న. యూపస్తంభముయొక్క మీఁది కొన.

తర్షకుఁడు సం. విణ. (అ. ర్షికా. అ) 1. దప్పిగొనువాఁడు; ఆసగొనువాఁడు. 2. దప్పి కలిగించువాఁడు; ఆస కలిగించువాఁడు.

తర్షణము సం. వి. అ. న. 1. దప్పి. 2. ఇచ్ఛ, ఆశ.

తర్షము సం. వి. అ. పుం. 1. దప్పి. 2. ఇచ్ఛ; ఆశ. 3. సముద్రము. 4. పడవ.

తర్షయత్ సం. (శత్ర.) దప్పి కలిగించుచున్న: ఆస కలిగించుచున్న.

తర్షయిత సం. విణ. (ఋ. త్రి. ఋ.) దప్పి కలిగించువాఁడు; ఆస కలిగించువాఁడు.

తర్షిత సం. విణ. (ఋ. త్రీ. ఋ.) దప్పిగొనువాఁడు; ఆసగొనువాఁడు.

తర్షితుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. తృషితుఁడు, దప్పిగొన్నవాఁడు. 2. ఇచ్ఛగలవాఁడు; ఆశ గలవాఁడు.

తర్షులుఁడు సం — తర్షితుఁడు.

తఱఁకించు స. క్రి. (√తఱఁకు) తొలఁగించు.

సీ. దరహాసరుచి మోవి తళుకించుఁ దఱఁకించు విధుపరిహాసోక్తి వెరవుఁ బొరవు. కు. సం. 9. 346.

తఱఁకు (ఈ పదము ఒక్క కుమారసంభవమునందే కనఁబడుచున్నది.). అ. క్రి. 1. వ్యాపించు, పర్వు.

సీ. మెఱుఁగారు తనువులఁ దఱఁకిన జలబిందు లమల ముక్తాభూషణములు గాఁగ. కు. సం. 9. 290.

గీ. ఒలిఁ దాంబూలవల్లితమాలనీల, భాతి దఱఁ కంగఁ బరిపక్వపనసపూగ, భాసురారుణ ద్యుతులు పైఁ బర్వ పొగడఁ, జాలు వనలక్ష్మి ప్రత్యూష వేళవోలె. కు. సం. 7. 932.

2. తగ్గు. క్షీణించు; తొలఁగు.

ఉ. చాంద్ర నిశీథినీవిమలసాంద్ర సుధాకరభాతి రోదసీ, పూరితమై దివంబుల నభోమణిదీప్తిఁ దఱంకకిమ్ముగాఁ, బేరి ఘనీభవించె నవఁ బెల్లెనఁగన్ సిత మేఘహంసపం, కేరుహాకాశసంహతులు క్రిక్కిఱిసెన్ శరదాగమంబునన్. కు. సం. 6. 778.

గీ. విరహ తాపతపస్తాపవిశిఖ నయము, దఱఁకి కందిన మేఁదీఁగ... కు. సం. 7. 697.

స. క్రి. (– తొఱఁగు) వదలు, విడుచు.

ఆ. చందనంబు గలయ నఖ బల్మిఁ బూసినఁబోలఁతి వదనలీల పొలిచెఁ దెరలు,పుచ్చి బరియఁ గల్లు పూసిన యద్దంబు, భంగివోలె నిజవిభాతిఁ దఱఁకి. కు. సం. 9. 263.

ఆ. ... ఉగ్ర, యోధవరులు గురిసి రురువడి శస్త్రాస్త్ర, వృష్టి నమరవరులు వీకు దఱఁక. కు. సం. 12. 808.

జ. తఱఁకించు.

తఱక వి 1. పొల్లుధాన్యము.

సీ. తుచ్ఛధాన్యాభిధ తోఁచుఁ దాలు తఱక పొల్లు కట్టు తబక పొల్లు పొల్ల. అం. భా. 2. 289. (ప్రాఁతప్రతి పా.).

2. గఱుకుతనము, విషమత్వము (చూ. తఱతఱ కలువాఱు).

జ. తఱతఱకలు, తఱతఱకలు వాఱు.

తఱచు, (ఱుచు, ర్చు) వి. (త. తఱుచు) 1. సాంద్రత, చిక్కన.

ఉదా:- నేఁతతఱుచు. మొ.

సీ. ... తూఱరాని తఱచుతో నభమున భూరితర మహాంధకార మడరె. కు. సం. 8. 97.

గీ. ఉచ్చిపోయినయేటుల నొలుకుశోణి,తమున సర్వాంగకంబులుఁ దడిసి యొప్పెఁ, జిగురుఁ దఱచునఁ గెంజాయ మిగిలి చెలువు, వడయు క్రొమ్మావిచాడ్పున భార్గవుండు. భార. ఉద్యో. 4. 321.

2. బాహుళ్యము.

కం. అఱిముఱి నదరివరథికుల, తఱచునకు సుభద్ర కొడుకు దలఁకక తానం,దఱ కన్నిరూపులై యే, త్తెఱ నవ్వుచు నేటులాడె ధీరత మెఱయన్. భార. భీష్మ. 2. 88.

గీ. ఉడుము గరిమిడికొక్కు దండడియు వెల్ల,యెలుకకల్లెల్క తఱుచను నేమి చెప్ప. మనుచ. 4.25.

వ. ... తవ్విందల సందడియు గంటెకొట్టుతఱుచును గసగసలివయును జెంగలించు జాంగలక్షేత్రంబున... భీమ. 3. 57.

3. పెల్లు. అతిశయము.

సీ. శస్త్రాస్త్రములు రథ్యసారథివర్మాంగతతి నాటు తఱచునఁ దల్లడిలక. భార. విరా. 4. 62.

(బ) బహూక్తులు, పెక్కుమాటలు.

కం. తప్పదు నామాట వినుము తఱుచు లిఁ కేలా. అచ్చ. రా. సుం. 148.

విణ. 1. నిబిడము, సాంద్రము.

కం. మెఱసి యుదయించు గ్రహముల,తఱచు ప్రభలఁ శ్రేణిసేసి దశదిశలం గ్రిక్కిఱిసి వెడలె నావిండ్లన్, మెఱుఁగులు నృపతనయు దృష్ట్లు మిఱుమిట్లు గొనన్. భార. విరా. 4. 114.

కం. నెఱి మిగులఁ గలిగి నలుపై, తఱచై మదన ప్రతాపదావాగ్ని శిఖన్. మెఱయు నవధూమ

మనఁగాఁ, దెఱవకుఁ గచభరము వచ్చె దేవుని కరుణన్. శాశ. 1. 53.

ఆ. యోధవరుల నెల్ల నుఱక తఱుచు,టంపవానఁ దడిపి... భార. భీష్మ. 4. 149.

2. బహుళము.

కం. రథములు తఱచై చెలువగు, పృథుసైన్యము తోడ... భార. భీష్మ. 1. 91.

కం. గ్రామగ్రామంబున నొక, సామంతున కిడిన చలువచప్పరములు త,ఱచై మేదినిఁ గుంపటిలోఁ, దామరలుంబోలె నట్టితఱి నొప్పారెన్. ఆము. 2. 69.

3. అధికము.

కం. ఉఱ వగునారుగ పంటలు, గొఱియలపాఁడి యును దఱచగుం బురుషులకుం, దెఱవల చుట్టము లయ్యెద, రెఱచియ భుజియింతురర్థి నెల్లజనంబుల్. భార. ఆర. 4. 295.

రగడ...కలిగొట్లు ప్రాఁకువేడ్కలె నీకుఁ దఱ చెదను, నలినాక్షి కడిమిగండమున కే వెఱచెదను. మనుచ. 3. 84.

సీ. అధ్వరాదికసత్క్రియల్ ప్రవర్తింపక తెక్కలి బంది యేదిక్కులందుఁ, దఱు చయ్యె ... భార. శాం. 2. 89.

క్రి. విశ. 1. దట్టముగా, నిబిడముగా, సాంద్రముగా.

కం. మెఱుఁగారు నారసమ్ములు, దఱచుగ నించితిఁ గడంగి తద్గాత్రమునన్. భార. ఉద్యో. 4. 320.

గీ. పయ్యెదయు నిగ్గుఁజాలిండ్లఁ బ్రాఁకనీరు, తఱచు పూయుదు రోలగందంపుఁ బసుపు,బండె కత్తెలు సురతప్రపంచవేళఁ, గంచియఱవత లస మాస్త్రఖడ్గలతలు. కాశీ. 3. 109. (చి.ని.పా.).

కం. వెఱచఱవ నింతకంటెం, దఱుచుగ బాణంబు లేసి తడయక పగఱం, జెఱుతు నని యిసుము చల్లుచు, నుఱక ధనంజయుఁడు రణజయోన్నతుఁ డరిగెన్. భార. సభా. 2. 305.

2. అధికముగా, మిక్కిలి.

కం. పసిగొనుచు మేయ వచ్చిన, పసిఁ గొనుచుం గోలుపులులు బలిసెన్ నృప నీ,యసి యాడునేని యచ్చట, నసియాడం దఱచు వెఱచు నఱచుం బఱచున్. రామా. 2. 13.

గీ. గట్టివా యొక్క తె సహస్రకరునిమీఁద, తఱచు గాఱ్కొను శైవాలతమము నించి, తలఁపనిది యొక్కటియె యయుక్తం బటంచు, విభుఁడు చిఱువవ్వు నవ్వ నవ్వించె సఖుల. ఉ. రా. 3.215.

3. ప్రాయికముగా, సామాన్యముగా.

మ. ... తఱ చెందుఁ దల్లిబడికోల్చె స్ఫోటయేకా మహిన్. ఆము. 5. 132.

జ. తఱుచుఁ గన్నులవేల్పు.

తఱ(ర)టు న. క్రి. కొరడాతోకొట్టు (శ. ర.).

వి. కశ, కొరడా.

గీ. చౌకనఁగఁ దఱటనఁగఁ గశాఖ్య వెలయు. ఆం. భా. 2. 199.

కం. నెఱయ గురులఘువివేకం, బెఱుఁగనినస గూఁటులెదుర నేమేఁ గవితల్, మొఱఁగెడు కుకవులఁ బద్యపుఁ,దఱటులఁ గొని వ్రేయవలదె తజ్ఞులు సభలన్ (చి. ని. - నన్నయ భట్టీయ ఛందస్సు శ. ర.).

చం. విరహులఁ బట్టి తెచ్చి మనవీట భటావలి నెవ్వరైనఁ బూఁ,దరటులపాలు సేయమియ తప్పు సుఁడీ యని చాటు...విక్ర. 5. 8., పార్వ. 2.101.

గీ. క్రొత్తముత్తెంపుఁ దెఱలఁ దళ్కొత్తుజాన,మురుమరకతాళి మెఱుఁగొందు తరకసములుఁ, బసిఁడితఱటును గలిగి సొం పెసకమెసఁగు, నుత్తమాశ్వంబుఁ గొని తెచ్చె నొక్కసాది. ఉ. రా. 7. 397.

విశ. మూర్ఖము (శ. ర.).

తఱటువెట్టి - మిక్కిలి వెట్టివాఁడు (బ్రౌ.).

జ. తఱటుగొను. తఱటుసేయు.

తఱటుగొను న. క్రి. (తఱటు+కొను) కశతోఁ గొట్టు (శ. ర., బ్రౌ.).

తఱటుసే(చే)యు న. క్రి. (తరటు+చేయు)కశతోఁ గొట్టు; కశతోఁ గొట్టినడపు.

వ. ... వేడెంబునన్ దురంగంబుఁ బఱపి తెఱపి గని తఱటు సేసి యొఱసి చన నుఱికించి... మనుచ. 4. 115.

ఉ. చేసినసూతుఁడుం బదనుచేసిన రథ్యము లామొగంబుగాఁ,జేసి బళీ యనం దఱటుచేసిన నాడును బర్వ గర్వము, శ్వసరవోవఁగా నొకని వీనుల నంటకమున్న యట్టె య,వ్వాసవవాహను న్మొదలి వానిరథంబు మనోరథం బనన్. కళా. 5. 170.

కం. శితికంఠసుతుఁడు ఖచర,స్తుతుఁడై యాయచ్చరూపుతురికీ నాస్కం, దితధారితకప్లుతరే, చితవల్గితగతులఁ దరటుచేసిన నదియున్. పాండు. 1. 163.

(ఇట్లే. తఱటుగావించు. మొ.).

వ. ... తరటుగావించి ఘోటకంబులమీటి ప్రతిబలంబులు బడలువడం జొచ్చి...శశాం. 5. 21.

తఱతఱ – తత్తఱ వి. (భయాదులచే కల్గు) తొట్రుపాటు (శ. ర., బ్రౌ. "తరతర" చి. ని.).

(వ్యావ.) వానికి తఱతఱ యెత్తినది.

జ. తఱతఱలాడు.

తఱతఱకలు వి. బ. (క. తరకలు – గఱుకుతనము, విషమత్వము – తఱకలు + తఱకలు) మిక్కిలి గఱుకుతనము.

జ. తఱతఱకలువాఱు.

తఱతఱకలువాఱు అ. క్రి. (తఱతఱకలు+పాఱు.). నిమ్నోన్నతమగు, గొగ్గియగు.

కం. విఱుగుట గానక నెరయం, దఱతఱకలు వాఱఁ గొంతతడవది గొఱికెన్, గొఱికిన నొగులదు వగులదు, చిఱుమొఱకలు పోయె బుల్లసిలె దంతంబుల్. వేం. పంచ. 4. 540.

తఱతఱలాడు అ. క్రి. (√తఱతఱ) – భయాదులచే – తత్తరపడు, తొట్రుపడు.

(వ్యావ.) వాఁడు ఆమాటవిని తఱతఱలాడుచున్నాఁడు (శ. ర.).

తఱ(ఱి)పి విణ. ముదురు.

సీ. తఱపి వెన్నెలలోని ధావళ్యమొకకొంత నవసుధాకర్దమద్రవము గాఁగ. కాశీ. 1. 123.

(తఱపివెన్నెల – పండువెన్నెల.).

గీ. తఱపిచంద్రాతపము నేల చఱచి కాయ,వంత దురపిల్లి వెన్నెల వగచి వగచి, గంధవతిపట్టి యొక భంగిఁ గన్ను మోడ్చె. భీమ. 2. 46.

సీ. తఱిపి వెన్నెలవేఁడి తలకించెఁ గలికి నీయధరాధరామృతం బానవిమ్ము. కృ. శకుం. 2. 193.

వి. 1. వత్సతరము, ముదురుదూడ; వత్సతరి.

చం. గొఱియలమంద యాఁబసులగుంపు...తఱపులగాఁడి కోడియలదామెన గాదెలఁగొల్పుఁ గల్గియే,కొఱఁతయు లేక యుండు నొక గొల్లత... వేం. పంచ. 1. 586 (చి. ని. పా.).

గీ. ఎదిరికొమ్ములఁ గ్రుమ్ముచుఁ గదిసి కోడె,తఱపులను బొడ్చుచును....నీలా. 2. 43.

సీ. నీళ్లల కేటిలోనికి డిగ్గఁగాఁ బెద్దతఱిపి పెయ్యలఁ బట్టి నుఱిపె నేఁడు. హరి. పూ. 6. 9.

సీ. ... తఱపి నాఁగను వత్సతరి దనర్చు. ఆం. భా. 2. 263.

2. కోదమ, పిల్ల.

సీ. మెఱపులో వజ్రంపుటొఱపులో శశిరేఖతఱపులో యీవటూత్తమునికోఱ,లు...పాండు. 4. 287.

జ. తఱపియావు.

తర(ఱి)పియావు వి. (√తఱపి) బష్కయణి, ముదురుదూడ గల యావు, చిరకాలముక్రిందట ఈనిన ఆవు.

గీ. అమరు బష్కయణి తఱపియా వనంగ ఆం. భా. 2. 264.

తఱి[1] వి. 1. సమయము; యుక్తసమయము, అదను.

సీ. తఱి వేచి వెనువెంటఁ దగులు కామాంధకారములీలఁ గ్రొవ్వెద గొమరు మిగుల. భార. విరా. 4. 26.

మ. అనిమేషస్థితి మాన్చె బిత్తరపుఁజూపు...గీర్వాణవధూటికిన్ భ్రమరకీటన్యాయమొప్పన్ మను,ష్యుని భావించుట మానుషత్వము మెయిన్ జూపట్టె నా నత్తఱిన్. మనుచ. 2. 33.

చం. వెరవున లావునం గృషికి వేయువిధంబుల మేలొనర్చివన్,దొరఁకొను నే ఫలంబు దఱితోఁ దగు వర్షము లేకయున్న...భార. ఉద్యో. 3. 82.

(తఱితో – యుక్తకాలమందు.).

కం. తఱి యగునంతకు రిపుఁ దన,యఱకడఁ బెట్టుకొని...భార. ఆది. 6. 114.

చం. ... వృకోదరుం డొకం,డ తఱికిఁ జొచ్చి దోర్బలము డాఁపక పోరెడు...భార. భీష్మ. 2. 7.

2. వయఃకాలము, వయసు, ఈడు.

సీ. త్రాళ్లఁ బట్టింపంగఁ దఱి యైనకొదమల సంచంబు లెఱిఁగి శిక్షించు నేర్పు. భార. విరా. 1. 95.

ద్వి. అఱువదివే లేఁడు లవనిఁ బాలించి, తఱి దప్పి ముదిసి యీతనిఁ గంటి నేను, రం. రా. బాల. 22 పా. 24 పం.

3. అవకాశము, తెఱపి.

చం. .... సుస్థిరమతి రాజ్యభోగములు చేకొనఁగాఁ దఱి లేమి....విక్ర. 1. 71.

చం. తఱి గొని యంతలోన మధుదైత్యహారుండు మహేంద్రు శింజినిం, గొఱనెలతూపునం దునిమి... పారి. F. 31.

4. అనంతరము, తరువాత.

ద్వి. అనుటయుఁ జంద్రబింబాస్య నీకూర్మి, తనయుల కిద్దఱతఱిఁ బుట్టువాఁడు. రం. రా. ఉ. 18 పా. 10 పం.

జ. తఱిఁదఱి, తఱిగొను, తఱిగొల్పు, తఱిద్రొక్కు.

తఱి^{2} వి. (సం. తరసమ్.) మాంసము.

శా. ప్రువ్వుల్ గారుచు నీచుకంపుతఱచున్ రోఁతైతఱిం బాసి పెన్,దువ్వన్ బ్రుంగినగర్దభాస్థిఁ దినుచున్ సుప్రీతమై జాగిలం. బవ్వేల్పుం దొరఁ జూచి కొంకదు...మల్లభూ. నీతి. 9.

శ్లో. క్రిమికులచితం లాలాక్లిన్నం విగంధి జుగుప్సితం, నిరుపమరసప్రీత్యా ఖాదన్ ఖరాస్థి నిరామిషమ్. సం. భర్తృ. నీతి. 9.

(దీనికి ప్రయోగాంతరము కనఁబడలేదు.).

తఱి^{3} వి. (క. త. మ. తఱి) 1. త్రాడులోనగు వాని యొత్తుడువలనఁ గలిగిన రేఖ, నొక్కుడు జాడ,

చం. ... తీఁగచుట్టు నె,త్తఱు లయి యున్న పాఁపతఱిత్రాటిమలంకల...కాశీ. 6. 234.

ఉ. బంగరుకమ్మివంటి మనబాలతనూలత వెండితీఁగెతో, సంగతి సల్పెనమ్మ కరశాఖలకుం దఱులిచ్చు గాజులున్, ముంగలి కేఁగెనమ్మ చనుముత్తెము లశ్రునిపాతచూత్క్రియా, సంగము లయ్యెనమ్మ మహిజానిసుధాంశు కథావృథా వ్యథన్. రా. వి. 4. 27.

2. తరంగము, కరడము.

చం. వఱలు జటాటవిం గుసుమవల్లరులై చదలేటి నీటినె,త్తఱుల జనించుక్రొన్నురువు తండములై తలసుట్టుఁబాము మే,నఱువుఁడుఁ గుప్పసంపుఁ బోరలై చెలువారు సితేందుచంద్రికల్, నెఱయఁగఁ బ్రోచు మన్మఖమనీషిత కావ్యకళా కుముద్వతిన్. నృసిం. పీఠి. 4.

(ఆ) వళులు, కడుపుమీఁది ముడుతలు.

ఉ. ... ముత్తఱుల్, తగ్గక యొప్పెఁ గోమలికిఁ దత్సమయోచితయౌవనంబునన్. సుద. 4. 33.

చం. తఱు లర నిక్కఁ బూఁతనెఱతావియ చిక్కనపాంగమాలికల్, మెఱుఁగులు గ్రక్క...వేలుపుం, దెఱవ యొకర్తు చేది జగతీపతికిన్ శిరసంచె వేడుకన్. వసు. 5. 75.

జ. తఱిగోడు, తఱిమెన, తఱిమెనఁబెట్టు, తఱిమెనదొడ్డి. తఱివడు, తఱుల మెకము, తఱుల మొకపు మెకము, తఱుల మోర మెకము.

తఱిఁదఱి క్రి. విశే. ద్వి. (తఱిన్+తఱిన్) తోడ్తో, వెనువెంట.

కం. తఱిఁదఱి నినుతో నడవక,పిఱుఁ దెక్కిన రుచులు దమము బిట్టడరుడు ని,వ్వెఱ నిండ్లలోన డాఁగిన, తెఱఁగున నుద్దీపదీపదీప్తులు వెలిఁగెన్. కు. సం. 8. 95.

కం. అఱసంజవేళఁ జుక్కలు, దఱిఁదఱిఁ బొడసూపెఁ గలువతండము విరిసెన్. పద్మ. 3. 23.

తఱిగించు స. క్రి. (√తఱుగు) తగ్గించు: క్షీణింపఁజేయు.

సీ. తఱిగించు బుద్ధి నిద్రామహోత్సాహక్షుధాకార తేజోబలాది నెద్ది. గీ. అట్టి చింతాజ్వరంబు నన్నలమికొనియె. కాశీ. 1. 111.

సీ. ఎఱిఁగింతు నలయాశయేశ యధ్యానంబుఁ దఱిగింతుఁ బంనిదిధ్యాసగరిమ. చంద్రా. 3. 82.

తఱిగివచ్చు అ. క్రి. (తఱుగు^{1}+వచ్చు.). తఱుగు వచ్చు, క్రమముగా క్షీణించు.

సీ. అత్యంత దుర్భిక్షమై దేశములు నొచ్చె ధారణ లెంతయుఁ దఱిగివచ్చె. వి. పు. 6. 315.

తఱిగొను అ. క్రి. (తఱి^{1}+కొను) యత్నించు, కడఁగు, పూను.

కం. అఱువదికోటులు కపివరు,లుఱక జగత్త్రియ

ముఁ బెలుచ నువ్వెత్తుగొనన్, తఱిగొన్న యట్లు వడవఁగ, నెఱసి కుముదుఁ డరుగుదెంచి నృపవరుఁ గనియెన్. భార. అర. 7. 36.

ద్వి. తెఱఁ గొప్పఁ జూచితి దేవకామినులఁ, దఱిగొని చూచితి దనుజకన్యకల. రం. రా. అర. 169 పు. 17 పం., పారి. 5. 31.

తఱిగొల్పు స. క్రి. (√తఱిగొను) పూనఁజేయు.

కం. చెఱిచినది గన్న తెఱఁగున, మఱచిన తొలి కాము లెల్ల మదిఁ గని నిష్ఠన్, దఱికొల్పెడు యోగస్థితి, తెఱఁ గంతయు బుద్ధికిం బ్రతీతం బైనన్. హరి. పూ. 2. 225.

తఱిగోడు వి. (√తఱిమెన.) తఱిమెనఁబట్టిన ఖట్వాంగము (శ. ర.).

తఱిత్రొక్కు అ. క్రి. (తఱి¹+త్రొక్కు) కాలము సమీపించు, ఆసన్న మరణుఁడగు.

సీ. తఱిత్రొక్కియున్న యీతల్లిదండ్రులఁ జాల పఱచ వై సంతోషపఱచ వైతి. పాండు. 3.36.

తఱిమించు స. క్రి. (√తఱుము) తఱుముఁజేయు. (పలాయితులఁ జేయించు).

సీ. ప్రతిఘటించిన నెంతబలవంతులను బటాపంచగాఁ దఱిమించు ప్రౌఢిమంబు. దశా. 5. 41.

తఱిమెన వి. (√తఱివణి. 'తరవణి' అని కొన్ని గ్రంథములందుఁ గానవచ్చుచున్నది. కాని తనూకరణార్థకమగు తఱికినుండి తఱిమెన పుట్టినదనుట యుక్తియుక్తముగా నుండుటచే దాని యపభ్రష్టరూపమే యది యగును.) 1. కఱ్ఱ మున్నగువానిని నునుపు చేయుటకును, వానిమీఁద నకిషీపని చేయుటకును వడ్రంగు లుపయోగించు నొకానొక సాధనము.

సీ. దారునిర్మథన సాధన విశేషము త్రోపు డనఁ తఱిమెన యన నలరుచుండు. ఆం. భా. 2. 301.

ద్వి. బవిరిగాఁ దఱిమెనం బట్టిన మెఱుఁగుఁ, బవడంపుఁగోళ్లడాపల ...ద్వి. పరమ. 3. 161.

సీ. బంగారు గొలుసులు పవడంపుఁదఱిమెన కోళ్లను....కళా. 2. 15 (తరవణికోళ్లు. చి.ని.పా.).

2. పట్టుకాఱు, సందంశము.

సీ. తఱిమెన సంధించి మెఱమిన క్రియఁ దటద్రుమకోటు లున్మూలితములు గాఁగ. భోజరా. 7. 44.

తఱిమెనఁబెట్టు సం. క్రి. (√తఱిమెన) తఱిమెనతో నునుపుచేయు, తఱిమెనతో నకిషీపని చేయు (శ. ర.).

తఱిమెనఁబట్టు - తఱిమెనఁబెట్టు.

తఱిమెనదొడ్డి వి. తఱిమెనఁబట్టుట కుపయోగించు నొకానొకసాధనము (బ్రౌ.).

తఱియఁజొచ్చు స. క్రి. (తఱియన్+చొచ్చు - స్వార్థమున) 1. చొచ్చు, ప్రవేశించు.

మ. మఱియుం జీకటికొండచంద మయినన్ మాకెల్లఁ బాతాళముం, దఱియంజొచ్చు తెఱంగు దోఁచె నచటన్ ...ఉ. హరి. 2. 49.

వ. ... అది యట్లుండె మహారణ్యంబు దఱియం జొచ్చి యారాజన్యమూర్ధన్యుండు... రాఘవ. 3. 12.

వ. ... కనుంగొని నిరవధికాలోక దురవలోకం బగు నాలోకలోచమలోకంబు దఱియంజొచ్చి యచ్చట...ఉ. రా. 4. 67.

2. (శత్రువులను) తాఁకు, ముట్టు.

సీ. కోల్పులి వీఁకమై గొదగొని లేళ్లకు నుఱుకు తెఱంగునఁ దఱియఁజొచ్చి. భార. ఉద్యో. 2. 139.

గీ. అతఁడు ఫల్గును నేఁబదిశితశరంబుల, నేసి పేర్చునఁ గొంవు లెల్ల నార్వ, నుఱక యాతఁడు గురుసేనఁ దఱియఁజొచ్చె. భార. భీష్మ. 2. 37.

3. కడచు, దాఁటు, అతిక్రమించు.

గీ. ... గోపురంబు, దఱియఁజొచ్చి మహోన్నత గరుడకేతు, రాజి నలరారు హరిహజారంబుఁ జేరి. ఉ. రా. 1. 316.

తఱియఁబడు అ. క్రి. (తఱియన్+పడు - స్వార్థమున.) 1. తెగించు, సాహసించు.

కం. నాఁ డెల్లవారు నీవూఁ, బోఁడి వలదు మాను మనఁగఁ బుయిలోడక తాఁ, దూఁడరియై తఱియఁ బడిన, వాఁ డితనికిఁ నేఁడు వగవ వల దను వారున్. భోజరా. 6. 108.

చం....అనిఁ బెనంగి యంతఁ దఱియంబడి యచ్చటి వాలం గకా,పికలుగఁ దోలి యొడ్లు విడిపించిరి చేరువకాండ్రు మెచ్చఁగన్. కువల. 2. 138.

2. చొచ్చు, ప్రవేశించు.

వ. .... మృగయుండు బిస యొడ్డి సంఘటించిన కాలిబోనులన్ బడి బెగడక యద్దారు పీడ్చుకొని యీరములఁ దఱియంబడి...మనుచ. 4. 37.

తఱియఁబాఱు స. క్రి. (√తఱియన్ + పాఱు.). ఉల్లంఘించు, మీఱు, అతిక్రమించు.

సీ. ... వారుధర్మ. గీ. పథము దప్పుదురే యన్ని పాటు లట్లు, పడినవారలు దఱియంగఁబాఱ నేర్తు, రెట్లు దమకించి నీతివిహీనవృత్తిఁ, దమకు నొకకీడు వచ్చు విధంబుగాఁగ. భార. విరా. 4. 232.

తఱియు స. క్రి. (సం. తర్.) 1. తరించు, దాఁటు.

చం. ... బుద్ధిబాహువి, క్రమమున దుర్గమార్గజల గౌరవభారతభారతీసము, ద్రముఁ దఱియంగ నీఁదను విధాతృనకైనను నేరఁ బోలునే. భార. ఆది. 1. 19.

సీ. ఉగ్రంబులైన యాయుధముల మొనలపై నుఱుకుట యంభోధిఁ దఱిసి చనుట. భార. అర. 6. 111.

2. (శత్రువులను) ముట్టు; తాఁకు, అంటు.

సీ. అభీలమై క్రాల నడరి పాండవసేనఁ దఱిసి మందాకినీతనయుఁ డేచి. భార. భీష్మ. 1. 268.

కం. అగ్గలిక నతఁడు హయముల, పగ్గంబులు సడల విడిచి పటుఁ యమున నా, మొగ్గరముఁ దఱియఁ బఱపిన, క్రమ్మెను రథపంచశతము మత్స్యాధిపు చేన్. భార. విరా. 3. 180.

3. చొచ్చు, ప్రవేశించు.

సీ. ... కన్యాజనులను విప్ర, తతిని గోగణమును దఱిసి పోవుట...నరకంబు నేయు నండ్రు. భార. అను. 2. 62.

శ్లో. బ్రాహ్మణానాం గవాంచైవ కన్యానాంచ యుధిష్ఠిర, యే న్తరాయాన్తి కార్యేషు తే వై నిరయగామినః. సం. భార. అను. 62. 31.

చం. యమునఁ దేరితో నరు మురద్విషునిం గుదియంగఁ బట్టి నిర్భయగతి నభ్రముం దఱిసి పావనితో నను...జై. భా. 8. 25.

గీ. ... మధుకైటభారి, రత్నసోపానకలితమార్గముల డిగ్గి,కులసతియుఁ దాను వేలుపుఁగొలను దఱిసె. పారి. 4. 27., వరాహ. 12. 32.

4. (=తరుచే) విమర్శించు, పరిశోధించు.

సీ. తఱియు నథర్వవేదశిరః ప్రపంచంబు లారణ్యకముత్రోవ లరసిచూచు. కాశీ. 2. 151.

5. కడచు, అతిక్రమించు.

చం. ... అమ్మహానది సుచక్షువు నా విలసిల్లుఁ దద్వనంబును గొలనున్ వడిం దఱిసి పోయి నగంబు లతిక్రమించి. మార్క. 4. 166.

వ. ... మనోవేగంబున ననేకశైలంబులు నరణ్యంబులు దఱిసి లాటదేశంబునకుం జని ... విక్ర. 6. 31.

6. డాయు, సమీపించు.

కం. .... అ, క్కాంచనగర్భాన్వయమణి, యిఁచుక దఱియంగ నచటి కేఁగెడువేళన్. మనుచ. 2. 28.

చం. అఱమఱ లేక నేఁ దఱిసి యాడ వసించినఁ జూచి నానతో, బిఱబిఱ లేచి హేమమణి పీఠము డిగ్గి...రసిక. 5. 125.

గీ. ఇలకుఁ జనియెడు నమృతాంశుకళలఁ బోలి, తఱిసి రారామ లోక నవోద్యానసీమ. సుద. 5. 22.

అ. క్రి. 1. కూడు, చేరు, కలియు.

వ. ... కరాచరిమరకతంపుఁబిడి మెఱుంగులన్ దఱిసి వెన్నెలక్రొన్నురువుల బో రన న్నగు... మనుచ. 5. 71.

గీ. మెఱపు మెఱసిన చాడ్పునఁ దఱియఁ జొఱుము. భార. విరా. 5. 16.

2. తొలఁగు.

సీ. అది ధృతి యనుమహాహ్రదమున శోభిల్లుఁ దమము రజస్సును దఱియఁ ద్రోచి, కొనుచు సత్యము నూఁతగొని చొచ్చి...భార. అను. 4. 241.

జ. తఱియఁజొచ్చు, తఱియఁబడు, తఱియఁబాఱు, తఱుపు^{2}.

తఱి(ఱుటు)పడు అ. క్రి (తఱి^{3} + పడు) నొక్కుపడు, పల్లము లేర్పడు, ఒత్తుడు జాడలుపడు.

సీ. గూనివీఁపులమీఁద గోడిఱ్ఱై బో చెత్తితఱి వడ్డకంకాళతండములును. కాశీ. 3. 138.

కం. వాలము బిగువున నతది,క్ష్వాలునిదేహంబు తఱులువడుటయు భీతిన్, జాఱఁబడి వాలి వేలకుఁ వ్రాలి ప్రణామంబు లెన్ని వలసినఁ జేసెన్. కాళ· 4. 75.

తఱుగరి విశే. (తఱుగు^{2}) తఱుగుబేరగాఁడు, క్రయ విక్రయములు కుదిర్చి అందులకై ప్రతిఫలముగా ద్రవ్యము పుచ్చుకొనువాఁడు.

సీ. జట్టికాఁ డనఁగను జనుఁ గ్రేత తఱుగరి యనఁగను దత్సహాయాఖ్య యగును. ఆం. భా. 3. 11·

తఱుగాకు వి. (√తఱుగు^{1}.). కాయగూర (శ. ర.).

తఱుగు(ర్గు)^1 అ. క్రి. – తఱువు^{1} అ. క్రి. తగ్గు, కృశించు, క్షయించు.

గీ. ఒసరిలెఁ దగ్గెఁ దఱిగె నా నొప్పుఁ దక్కె, వాయె ననుమాట...ఆం. భా. 3. 96.

కం. మఱి రామేశ్వరతీర్థము, కఱకంఠున కాటపట్టు కామిత ఫలముల్, తఱుగనిధాన్యము లగుచును, నెఱయంగ ఫలించు నందు నిష్ఠయుఁ గలుగున్. భీమ. 3. 155.

సీ. గడపమీఁదను నన్నెకల్లున ఱోటిమీఁ దను నున్కి చేతను దఱుగు యశము. పి. శకుం. 4. 79.

కం. అంజెదవుగాక ననుఁజెం,తం జేరఁగనీక యెంత తఱిగిన మిరియా,లుం జొన్నలసరిపోవే, లంజె తనములందుఁ గొమిరెలన్ గెలువవఁటే. ఉ. హరి. 1. 75.

శా. భర్గుండు...తర్గంగా రథపత్త్రిముల్ విరిగి.... కు. సం. 11. 604.

వి. క్షీణత, తగ్గు, క్షయము.

ఉదా :- ఎండతఱుగు, గాదెతఱుగు, మొ.

వ. .... కోమట్లు తాకట్లు దక్కం దిరిగియు ధారణ దఃపియు బేరసారంబులయెడఁ దఱుగు మొఱఁగు చేసియు నదనంబుగా ధనంబు గూడఁబెట్టి... వరాహ [illegible]

విశే. తగ్గినది, మందము.

సీ. మఱుఁగుఁబూఁబొదలఁ గ్రుమ్మఱుగుళుచ్ఛపుఁ దావితఱుగుఁ గైకొను చల్లతఱుగు గాలి. చంద్రా. 4. 278.

జ. తఱిగించు, తఱిగివచ్చు, తఱుగాకు, తఱుపు^{3}.

తఱుగు(ర్గు)^2 – తఱువు^{2} స. క్రి. 1. ఖండించు, కోయు.

సీ. తఱిగె నెవ్వఁడు ఖడ్గధారాంచలంబున నగ్ని నాలుక లేడు వంటఁబట్టి. కాశీ. 3. 32.

సీ. చక్కఁగాఁ దఱిగిన సన్నమాంసంబులు పరి పాటిమై జుఱ్ఱుఁబదను వండి. హర. 2. 121.

సీ. నిత్యసత్యుండవు నీసతి వంచించి దాని వస్త్రార్ధంబు దఱిగి నీకుఁ, బరిధానముగఁ జేసి పాడియే పోవంగ...భార. అర. 2. 157.

శ్లో. క్వను త్వం కితవ చ్ఛిత్వా వస్త్రార్ధం ప్రస్థితో మమ, ఉత్సృజ్య విపినే సుప్తా మనురక్తాం ప్రియాం ప్రియ. సం. భార. అర. 37. 9.

శ్లో. పరిధావ న్నథ నల ఇతశ్చేతశ్చ భారత, ఆససాద సభోద్దేశే వికోశం ఖడ్గముత్తమం. తేనార్ధం వాససః ఛిత్వా నివేశ్యచ పరంతపః, సుప్తా ముత్సృజ్య వైదర్భీం ప్రాద్రవద్గతచేతనామ్. సం. భార. అర. 59. 19,20.

ద్వి. దయ్యాలముక్కులు దఱిగి దండింతు. ద్వి. హరిశ్చ. పూ. 2082 పం.

చం. కడితలవాఁడు ప్రేయఁ గడిఖండములై పడి పండు దర్గిన, ట్లడగొని యుండె ... కు. సం. 11. 759.

ద్వి. చెలఁగి చెండాడి ప్రేవులు సారి ద్రోహి, తలఁ దర్గి పొట్టలోపలఁ బెట్టి గిట్టి. పండితా. మహిమ. 245 పొ., ఆం. భా. 3. 152.

2. తొలివేయు (చూ. తఱువు ^{2})

వి. (త. తఱువు. క. తఱగు) అమ్మెడువానికిని కొనెడు వానికిని వ్యవహారము కుదిర్చి అందుకై పుచ్చుకొను ద్రవ్యము.

సీ. వేళ్లమందు లమర్చి విషవైద్యత వహించి తఱుగు బేరముల నెంతయును మించి. శుక. 3. 375.

సీ. మఱుఁగుఁబూఁబొదలఁ గ్రమ్మఱు గుళుచ్ఛపుఁ దావితఱుగుఁ గైకొను చల్ల తఱుగు గాలి, మెదలి ఝుమ్మనెడు తుమ్మెదలు ... చంద్రా. 4. 278. (పూగుత్తుల తావులు గ్రహించి మంద మారుతము తుమ్మెదల కెఱింగించి ఆ పూఁబొదలకు తార్చుచున్నదని భావము).

విఱ. తఱుగరి, అమ్మెడు వానికిని కొనెడు వానికిని వ్యవహారము కుదిర్చి ప్రతిఫలముగా డబ్బు పుచ్చుకొనువాఁడు.

మ. ... తద్ఘన కర్పూర పటంబు లందుకొని వేడ్కం గోరక వ్యూహమోహన ముక్తావళిఁ దార్చె నీతఱుగుగా దబ్జాక్షి వీక్షించితే. వసు. 3. 142.

జ. తఱుగరి.

తఱుచేఁగన్నుల వేల్పు వి. (తఱుచు+కన్నులు+వేల్పు) సహస్రాక్షుఁడు, ఇంద్రుఁడు.

మ. ... క్రొమ్మెఱుఁగుం జెంద్రిక కావిపట్టు సురభూమీ జార్పితం బిచ్చె నా, తఱుచుంగన్నుల వేల్పు పట్టి వసుగోత్రా మండల స్వామికిన్. వసు. 5.94.

తఱుపు^{1} వి. (మ. త. తఱుప్పు. క. తరుపు.) కృత్రిమ వజ్రము.

సీ. పొలుచును వజ్రంబు మూలరా లన మగరా లనంగను గురుజా లనంగఁ, దత్ప్రతినిధి పేరు తఱుపు నా విలసిల్లు .... ఆం. భా. 2. 278.

తఱుపు^{2} స. క్రి. (√ తఱియు) తఱియఁజేయు. (కూడఁబెట్టు, సంగ్రహించు).

సీ. బూసంబు దఱిపి నేర్పున నమ్మికొనుటకుఁ గఱవుఁ గోరెడు దోసకారి బుడుగ. వేం. పంచ. 1. 763.

తఱుపు^{3} తరపు-స. క్రి. (√తఱుగు^{1}) కొంచెపఱుచు, తగ్గించు.

కం. చెఱువులు గట్టిన పుణ్యులు, తఱుపక ధాన్యమ్ములమ్ముధన్యులు ప్రజలన్, జెఱ విడిపించిన సుకృతులు, నెఱి నరకతనూజ రారు నీ పురము నకున్. రుక్మా. 2. 107. (చి. ని. పా.).

తఱుము అ. క్రి. 1. అఱుము. కవియు. (శత్రువుల పై)పడు.

కం. పెఱవారి నెల్లఁ దరమిడి, నఱకుదు, పాండు క్షితీశనందనులను రూపఱ నేయం జేయాడదు, దఱుమరు నామీఁద నత్యుదగ్రత వారున్. భార. ఉద్యో. 4. 150.

కం. ... రణతత్పరుఁడై కురుసేనమీఁదఁ దఱిమెం బెలుచన్. భార. భీష్మ. 3. 357., ద్రో. 1. 74.

2. విజృంభించు; ఉద్రేకించు, అతిశయించు.

స్రగ్ధర .... వేదండ ద్వంద్వంబు మాడ్కిం దఱిమి కవలు మాద్యద్గతిం దాఁకినన్ .... భార. ఉద్యో. 1. 323.

సీ. తరుణి వలరసంబు తఱిమి పైబడనున్న నెఱ నెఱింగి కూడనేర కేల. బేల నైతి ... కు. సం. 6. 819. (వలరసము - వలపురసము.).

సీ. ద్వాదశాదిత్యులు తఱిమి కాసిన నైనఁ గల్పశతం బేల గ్రాఁగఁ డతఁడు. వాసిష్ఠ 2. 246.

3. త్వరపడు, వేగిరపడు.

ఆ. ... నేఁ, డప్పురంబు సొత్త మని తలంచి, తఱిమి వడచితిమి లతాతన్వి యిది వడ, గొనియొ మోచి తెమ్ము కొంత దవ్వు. భార. విరా. 1.152.

సీ. నెచ్చెలి రాక రానేర దింతకుమున్న తానయై రతులకుఁ దఱుము టెట్లు. కవిక. 4. 178.

సీ. పంపక యటమున్న పరిచర్య లొనరించుఁ దఱిమిన చిత్తంబు తరగఁబట్టు. వీర. 1. 208.

4. తొట్రుపడు, సంభ్రమించు.

కం..... తెఱచినకను మూయ కినునిదెస సూచుచు నే, త్రైల నూర్ధ్వబాహుఁడై మతిఁ, దఱుమక శ్రుతి నొడివికొనుచుఁ దప మొనరించెన్. ఉ. రా. 2. 164.

స. క్రి. 1. (వెన్నాడి) పరుగెత్తించు.

కం. ... మనయోధావలి, ఱిచ్చవడియె వారిమొన దఱిమికొని వచ్చెన్ భార. ద్రో. 1. 381.

కం. ... భూవర నన్నున్, వారత్రయమున నుండియు, దారుణగతి నొక్కయసుర తఱిమెడు వెంటన్. మనుచ. 4. 92.

కం. ... పరాక్రమం బపూర్వంబై యేర్పడఁ గరిహాయనర నికరము, బడలువడం దఱిమె నలినభశ్చరు లార్వన్. భార. విరా. 3. 174.

2. తోలుకొనిపోవు.

చ. ... సూతుఁడు రాజు మేనఁ గ్రమ్మిన పెనుమూర్ఛఁ జూచి తఱిమెన్ వడితోడ రథంబు వీటికిన్. జై. భా. 4. 54.

చం. ... సరసీరుహామిత్త్రు రథ్యముల్, నొగలఁ దొఱంగి నిల్వ వరుణుండు రయంబునఁ జక్కఁ గట్టుచున్, గగనపథంబునం దఱిమెఁ గాలవిలంబన మందకుండఁగన్. పారి. 2. 81., 4. 66.

3. త్రోయు, గెంటు.

సీ. తలుపు గిఱ్ఱవకుండఁ దఱిమి కొంచెం బైన యోరవాకిట దేహ మొయ్యఁ జొనిపి. కాశీ. 4. 121.

సీ. ప్రాణంబు బిగియఁ బట్టి...అటమీఁద నురమందు హత్తించి క్రమ్మఱఁ దాలుమూలమునకుఁ దఱిమి నిలిపి. భాగ. 2. 29., ఉ. హరి. 3. 124.

4. ఉచ్చాటనము చేయు; పోఁగొట్టు.

గీ. .... వెడలించె రొప్పె, వీచెఁ దఱిమెను దోలెను వెళ్ళఁదన్నె, ననఁగ నుచ్చాటనము జేసెననఁ దగు భవ. ఆం. భా. 8. 119.

గీ. ధనముఁ గాపున్నదయ్యాలఁ దఱుమువారు. నైష. 7. 53.

గీ. సోఁకుమూఁకలగొంగ మెచ్చుగను దాళి,బొట్టు మూసికతోఁ గూర్చి పోసఁగ నఱుతఁ, ద్రాడు గట్టక సొగసెల్లఁ దఱిమి యొడల, వ్రేలు వలరాచబలుబూచి వీడఁగలదె. నీలా. 1. 103.

5. క్రమ్ము, కవియు.

గీ. పాడి గలమారుఁ దాపాటి బాలమేను, చెమరుచే ముంచి కొంత రక్షించెఁగాక, తత్ప్రసవ బాణశిఖిశిఖల్ తఱుమునపుడు, మనదు కన్నీరు పన్నీరు మాన్పఁగలదె. కకు. 3. 120.

6. విసర్జించు, పాఱవేయు.

ద్వి. పరఁగంగఁ దొలునాఁడు హరుపూజ చేసి, ధర వెలి మరునాఁడు దఱిమినయట్టి, పత్త్రి యొక్కింత పాటించి తెచ్చి పండితా. పురా. 131 పా.

7. ఉల్లసమాడు, అధిక్షేపించు.

కం. మునిముచ్చులార మీ చే,సినపని యటు గట్టి పెట్టి చేకొని యేలా,ననుఁ దఱిమితి రిఁక నేమియు, ననకుఁడు నాతోడిదొంగ లైతిరి మీరున్. ప్రభా. 5. 80.

8. త్వరపెట్టు, తొందరపెట్టు.

ద్వి. సరగున నింటికి జరుగు లెమ్మనుచుఁ, దన వెంట విప్రుఁడు తఱుముచు నడవ. ద్వి. హరిశ్చ. ఉ. 907 పం.

9. పురికొల్పు. ప్రేరేచు.

కం. ఈ రథికులు తను నిమ్మెయిఁ, బోరికిఁ దఱుమంగఁ దాను బురికొన కిచటం, గౌరవపతి డాఁగినగతి, భోరనఁ జని చెప్పవలయు భూనాథునకున్. భార. శల్య. 2. 37.

కం. ఆకథ వినుమని తద్గా,థాకథన కుతూహలంబు దఱుమఁగ వెంటన్, నాకపథంబునఁ బోవుచు, నా కుండలివిభునితోడ నతఁడిట్లనియెన్. శుక. 3. 539.

10. బలాత్కరించు, నిర్బంధించు.

ఆ. ... ఒల్ల నింక వసుధాధిపత్యంబు,నకును దఱుమ కుడుగు నరవరేణ్య. మార్క. 7. 253.

చం. ... నా, సుతుల నయంబుమైఁ దఱిమి చూచితి వారలఁ బంపుసేయ నేఁ, జతురుఁడఁ గాను....భార. భీష్మ. 1. 13.

11. (చెప్పుటయందు) ఒత్తు, నొక్కు; నొక్కిచెప్పు.

గీ. వినుము నామాట నీ సుయోధనుని విడిచి, కులము రాజ్యంబు తేజంబు నిలుపవయ్య.

కం. అని యిట్లు దఱిమి చెప్పిన, విని దుర్యోధనుఁడు రోషవివశుండై ...భాగ. 3. 63, 34.

కం, అని మఱియుఁ దఱిమి చెప్పఁగ, నను వైనటు లెల్లఁ జెప్ప నది యాతనికం,టెను మఱి యెవ్వఁడు నేమని, నినుఁ దెలిపెడిఁ జెడియెఁ గులము నీకతనఁ దుదిన్. రాఘవ. 4. 108.

గీ. ... నీవు దీని, కియ్యకొనుమని తఱిమె నట్లెంత దఱిమి, నను దయావతియైన యన్నాతి పాప, మునకుఁ జొరదయ్యె బోయ కిట్లనియెఁ బాము. భార. అను. 1. 18.

శ్లో. అసకృత్ప్రోద్యమానాఽపి గౌతమీ భుజగం ప్రతి, లుబ్ధకేన మహాభాగా సా పాపే నాకరోన్మతిమ్. సం. భార. అను. 1. 34.

12. తఱిమెనఁబెట్టు (శ. ర., ప్రా.).

వి. 1. బలాత్కారము, నిర్బంధము.

కం. తరుణులు తఱుములు పెట్టుచు, సరగునఁ దోతేరఁ, దెలియఁ జాలినమతిఁ ద,త్పురమును బేరు నెఱింగినఁ, బరితాపము కొంత డిందుపడదే నాకున్. రాజ. చ. 3. 96.

2. త్రోపుడు.

వ. ... పఱులబలిమికలిమిం దొట్టి నిట్టవోడిచిన నెట్టుకొని తఱిమినం దఱుము లిడి నిబ్బరంపు బిరుసునం దెరల ద్రొబ్బినకడఁకం బడఁకులఁ బెల్లడరి యురులుగిరులచఱులఁ బ్రచండరవంబుగా

డొల్లుగండశైలంబులును...శ్రీరం. 1. 132. (తఱిమివన్ తఱుములిడి:-ప్రవాహము చెట్లను త్రోయఁగా ఎదురు దన్ని దానిని త్రోసి అని తాత్పర్యము).

ఱ : తఱిమించు, తఱుముడు, తఱుముడుచెండు, తఱుముడువడు.

తఱుముడు వి. (√తఱుము) తఱుముట (చూ. తఱుముడుచెండు, తఱుముడువడు).

తఱుముడుచెండు వి. (√తఱుముడు) ఒకానొకయాట, బాలక్రీడా విశేషము.

సీ. సిరిసింగణావత్తి తఱుముడుచెండును వెన్నెలకుప్పలు కన్నుకట్టు. ప్రబంధ. 613.

తఱుముడువడు అ. క్రి. (తఱుముడు+పడు) తఱుమఁబడు, పరుగుతో వెంబడింపఁబడు.

కం. తఱుముడువడి మేన్వడఁకన్...చావు పరువెత్తు చహో, వెఱపున నిలు సొచ్చినఁ గడు, పఱిముఱిఁ జేవెట్టి కలఁచి నట్లయ్యెఁ బఱీ. వేం. పంచ. 1. 605.

తఱుములాడు కళా. 427. 7_127.

తఱులమొకపుమెకము – తఱులమోరమెకము.

వి. (√ తఱి³) వలీముఖము, క్రోఁతి.

గీ. ... తఱుల, మొకపుమెకములపై హెచ్చరికల వెడలె. అచ్చ. రా. యు. 198.

తఱులమోరమెకము – తఱులమొకపు మెకము.

వి. (√తఱి³) క్రోఁతి, వలీముఖము.

ఆ. అంతఁ బ్రొద్దుచూలియానతిఁ గడలకుఁ, దఱుల మోరమెకపుదాఁటు లేఁగి, గట్లు చెట్లు దెచ్చి కడలిపై వైచిన, నవి మునింగిపోయె నబ్బురముగ. అచ్చ. రా. యు. 81.

తఱువు¹ – తఱుగు¹ (శ. ర.).

తఱువు² – తఱుగు².

స. క్రి. (తొలుచు, చిల్లిపొడుచు).

కం. కరవాఁడి సూదితుదమొన, వర దఱువంబడిన ముత్తియంబునుబోలెన్, గర మొప్పె రజనికరిణీ, కరవమధువు హిమము కుశశిఖాశిఖరమునన్. నైష. 8. 6.

తఱునంటి విశే. (తఱనలి అని చి. ని., శ. ర., బ్రౌ. కాని 'తఱునంటి' అని ప్రథమాంతముగా నీ క్రింది ప్రయోగమున కనఁబడుచున్నది).

1. మూర్ఖుఁడు, అజ్ఞుఁడు.

కం. తఱునంటి తన్ను నెదిరిని, నెఱుఁగఁడు... కు. సం. 7. 880.

2. ఘనము, గొప్పది, పెద్దది.

ఆ. ఎల్లవారు నెఱుఁగ నొల్లనిధర్మువు, బేల నీకుఁ జెప్పనేల వలసెఁ, జిఱుతవాని కింత తఱునంటి పలుకులు, సన్నె· వృద్ధజనము లున్నచోట. భార. సభా. 2. 228. (గఱువతనంబిది అని. శ.ర.పా.).

ద్వి. చిఱుతొండ చూచితే చిత్ర మివ్వనిత, తఱునంటి యాఁకలి ధరియింపలేక. బస. పు. 119 పా. 8 పం.

తఱ్ఱి – తఱ్ఱు (శ. ర., చి. ని., బ్రౌ.).

తఱ్ఱు – తఱ్ఱి విశే. నీచుఁడు, తుచ్ఛుఁడు.

ఉ. జుఱ్ఱెద రామనామమున జొబ్బిలుచున్న సుధారసంబు నే, జుఱ్ఱెద జుఱ్ఱుజుఱ్ఱుఁగ రుచుల్ గనువారిపదంబుఁ గూర్పవే, తఱ్ఱుల తోడిపొత్తిడక ...దా. శ. 37.

తల¹ వి. (క. తలె. త. తలై) 1. శిరస్సు (ఈ పదము 1. 2. 3. 4. అర్థములందుఁ దక్క తక్కుపట్ల ప్రయోగములందు వ్యస్తముగాఁ గన్పట్టదు).

కం. ... పృథివీపతి నీ,తలన తనకార్య ఖడ్గం,బుల మోపెక్కించె... భార. విరా. 5. 23.

మ. తలఁ బక్షచ్ఛటఁ గ్రుక్కి బాతువులు కేదారంపుఁగుల్యాంతర,స్థలి నిద్రింపఁగ...ఆము. 1. 65.

సీ. ... తలలు నెత్తురులుర్లఁ దాఁచితాఁచి. నీలా. 2. 66.

గీ. సిరసు తల నెత్తియనఁ దగు శిరము...ఆం. భా. 2. 144.

2. శిరోజములు, తలవెండ్రుకలు.

కం. ... దేవీ తల వట్టి యీడ్చి తిట్టుకొలఁది రో,షావేశము పతి యొందిన, నే విధమున నిన్నుఁ జెప్ప నిది నిజమనినన్. హరి. పూ. 1. 172.

సీ. ధవసంగత నటంచుఁ దల దువ్వి ముడిచిన మురువులా యని ముడ్డి మూఁతి నులుచు. శుక. 2. 115.

3. శిఖరము, అగ్రభాగము.

గీ. ఉవిదనిద్దంపు జంఘలననవతుఁ గోరి, గలమ గర్భంబు లడఁచు లోఁగంటకములు, చాతురుల మించి మఱి దివసక్రమమున, నిలువ కవి బాహింము లైనఁ దలలు వంచు. ఆము. 5. 33.

4. కొన, చివర; ఉత్తరభాగము.

వ. ఆ పొంతపల్లియకు రయంబునం జని పుల్లతల సంగతంబైన యింగలంబు.

కం. కొనివచ్చి పుల్లప్రోవునఁ, దనుకంగాఁ జేసి... భార. శాం. 3. 317, 318.

సీ. వలవంత వఱువట్టు వట్టిన నాలుకతల ముద్దు మాటలు మెలఁగియాడ. కు. సం. 5. 634.

కం. యువతుల సంగతులం గ్గల,చవు లెఱుఁగఁడు పుట్టు మొదలు సత్యము గాదే, నవలాల చూపు దలలన్, దవులనివాఁడుం గలాఁడె ధైర్యము తోడన్. వాల్మీ. 3. 121. (చూపుదల= కటాక్షము.).

కం. వల దీరే యిది మనకడ, నిలిచినఁ గీడొందు మనల నేఁడెల్లిటిలో,పలఁ జేరకున్నఁ గాలము, తలనైనను జేరు నింత తథ్యముసుండీ. కేయూర. 3. 39.

5. ధైర్యము (చూ. తలచెడు.).

6. అందు అను సప్తమీ విభక్తిప్రత్యయార్థము నిచ్చును.

కం. రేతల డెందము తల సం,ప్రీతిగ హిమవారి ధార వెట్టుచు...కు. సం. 5. 638.

గీ. వెఱవ కోడక యొకరుండు వ్రేలఁ జూప, నెంతవాఁ డక్కుమారు నోరంత ప్రొద్దు, గలసి పాసి పోఁ జాలనికతవ మనకు, నేలతలఁ గాళ్ళ నిలువమి నిజముగాక. ఉ. హరి. 5. 282.

కం. మానితమగు గుడరసమున, మానిన తుండీర ఫలమొ యొగి తేనె తల,న్నాని మృదువైన పవడమొ, నా నద్రిజతొప్పమోవి నయమై యొప్పున్. కు. సం. 3. 305.

7. ముందుభాగము, పురోభాగము.

కం. ఉక్కటి సురపతికైనను, మ్రొక్కము నృపధర్మ మూఁది మొనతలఁ బడినన్, మిక్కిలి పేరును నిట దివి, నక్కజముగఁ బెంపుఁ బడయ నగుటనుపేంద్రా. భార. ఉద్యో. 3. 360.

కం. అని యిట్లు బహువిధంబులఁ, దనయోధుల హెచ్చరించి తాను ప్రతాపం,బున వచ్చి నిలిచె మొనతల, ననుసాళ్వుఁడు శౌరితోడి యాహవ కాంక్షన్. జై. భా. 8. 96.

కం. చుట్టంబులు పక్కంబులు, కట్టిఁడియై వీఁడు తల్లిగండము తలగాఁ, బుట్టె నవలక్షణుండిఁ కఁ, గట్టా యెవ్వారిఁ జెఱుపఁగా సున్నాడో. వేం. పంచ. 5. 41.

8. కలయిక, కూడిక.

కం. యెక్కడ కేనియుఁ బోయెద, మిక్కష్టపుఁ బాటు పడఁగ నే మోర్వము నీ, చొక్కపుఁ గొడుకును నీవును, నొక్కతలై స్రుక్కు మాని యుండుఁడు నెమ్మిన్. హరి. పూ. 5. 228. (ఒక్కతలై = ఒకటిగా కలయిక నొంది, ఏకమై అని తాత్పర్యము).

చం. మలసి ఋణానుబంధ మహిమన్ హృదయేశ్వరుఁడత్త నత్తమా, మలతల గాక యుండఁ బతి మాన్తురు కాంతలు వారి కెన్నఁడున్, గలుగవు వన్నెవాసులు ... వేం. పంచ. 4. 769.

9. మొత్తము, సంఘము, గుంపు.

కం. ఒకఁడొకఁడ పాండవులఁ దాఁ,కక సైన్యోపేత గాఢగతి నందఱు నొ,క్కొకతలగాఁ దలపడి వా,రికడంక యుడుపఁగ వలయుఁ గ్రీడయ పోలెన్. భార. శల్య. 1. 100.

వ. ... బోయలు నీకొడుకు మడుపున డాఁగిన యునికిఁ జెప్పిన నయ్యెడకు వచ్చు కౌంతేయులతో వీ డెల్ల నొక్కతలగా వెడలి వేడుకఁ జూడం జనుదేర ... భార. శల్య. 2. 352.

10. ఎడ, పట్టు.

కం. తొలఁగుము తొలంగు మనఁగాఁ, దొలఁగని వారెందుఁ బసులు తురగము లేనుం,గులు వీనివలన నొచ్చినఁ, దొలఁగు మనిన ఈనితలన ద్రోహము గలదే. విజ్ఞా. ప్రా. 131.

గీ. పండ్ల తెలుపును నింద్రియ ప్రతతిగెలుపుఁ, దలల బోడతనంబుఁ గావుల బెడంగుఁ, గలుగు ధర్మంబు శూద్రుల తలన నిలుచు, శాక్త బౌద్ధాది దుర్మత శ్లాఘ లెసఁగు. హరి. ఉ. 9. 38.

ఉ. ... ఇట్టివి నీతల వేగనే ఛలీ. ఆము. 5. 56.

11. వైపు, పక్షము,

ఉ. దాయలు గూడి యెవ్వరు వితా నిను మాతల గాక యుండ నిమ్మాయలు పన్నిరి ... వాల్మీ. 2. 122.

కం. ఒకతల సమస్త జగములు, నొకఁడ జనార్దనుఁడు నిలిచి యొకతల నైనన్, భార. ఉద్యో. 2. 315.

12. ఎత్తు, ఉద్ది.

కం. వా రొకతల యే నొకతల, యీ రెండు తెఱంగు లందు నెయ్యది ప్రియము ... భార. ఉద్యో. 1. 75.

కం. సకలైశ్వర్య సమృద్ధులు, నొకతల సంతాన లాభ మొకతల ... కాశీ. 7. 216.

13. (సం. స్థలమ్. ప్రా. థలం, తల, త. తలమ్) చోటు, ప్రదేశము.

ఉ. ... దీనికి సంభ్రమంబుమై, నిత్తల కేఁగుదే వలవ దేడ్తెఱఁ బొమ్మని చెప్పి పుచ్చినం, జిత్త మెలర్పఁగా సుతుఁడు శీఘ్రము నంజనఁ దా నుదగ్రుఁడై. నిర్వ. 6. 147.

చం. అసితల నీవు పాండుతనయావలి కెప్పుడు మేలుచేయు నా తనయులకుం బరాక్రమము తక్కువయుం బ్రకటింప విందు ... భార. భీష్మ. 2. 258.

ఉ. ... వంగజగతీపతి యెక్కిన కుంజరంబుఁ బెల్లొత్తి యుదగ్రకుంభదళనోద్ధతకేళి యొనర్పఁగా సతం, డత్తల దాఁటి యెంతయు భయాతురుఁడై తొలఁగంగఁ బాఱినన్. హరి. ఉ. 3. 12.., భార. ఉద్యో. 5. 38.

14. ఇది ప్రత్యేకము అను నర్థము నిచ్చును (చూ. తలా).

గీ. మఱియుఁ దల కొకమాటగా మౌనినాథ, తాళు మన సడ్డ సేయక తపసి ... చంద్ర. 3. 19.

(వ్యవహారములో 'తలొక, తల యొక' అనురూపములు కన్పట్టుచున్నవి ఇవి 'తలకొక' అను దాని భ్రష్టరూపములు).

విశే. మొదటివాఁడు, ముఖ్యుఁడు. (చూ. తల మానిసి).

గీ. అతిరథుల కెల్లఁ దల దండ్రి యట్టివాఁడ, యసురవిభుఁడు ఘటోత్కచుం డా హిడింబ, కొడుకు ... భార. ఉద్యో. 4. 267.

తలఁజేయి యొనరించు = తలపై చేయి పెట్టి బాసచేయు.

ద్వి. అనిశంబు ననుఁ బాయనని తలం జేయి, యొనరింపఁగదు నమ్మి యుండి మేల్కాంచి. ద్వి. పరమ. 5. 420 పా.

తలఁదాల్చు = శిరసావహించు, వినయముతో గ్రహించు.

తలకుఁ బోసికొను = అభ్యంజనము చేయు.

(వ్యావ.) ఈవేళ పండుగ కావున వాఁడు తలకుఁ బోసికొన్నాఁడు.

తల తడవి చూచుకొను = కార్యభారము పోయినదని ఆనందించు.

(వ్యావ.) పిల్ల పెండ్లి చేసి తలతడవి చూచుకొంటిని.

తలతిరుగు = 1. శిరస్సు భ్రమించుచున్నట్లు తోఁచు.

(వ్యావ.) నల్లమం దెక్కువై వానికి తల తిరుగుచున్నది.

2. గర్వముకలుగు.

(వ్యావ.) నాలుగు డబ్బులు చేరఁగనే వాని కప్పుడే తల తిరిగినది.

తల త్రిప్పుకొను = గణ్యుఁడుగా నుండు, గౌరవపాత్రుఁడుగా నుండు.

(వ్యావ.) వాఁడు నలుగురిలోను తల త్రిప్పుకొనుచున్నాఁడు.

తలఁదడవి బాసచేయు = నెత్తిమీద చేయి పెట్టుకొని ప్రమాణముచేయు.

గీ. దుర్జనుఁడు వాని నమ్మినఁ దొడర కున్నె, వాని యెటువంటి వానికినైన జగతిఁ, దలఁ దడవి బాస సేసినఁ దగదు నమ్మ. రామలిం. 31.

కం. తలఁ దడవి బాసచేసిన, వెలయాలిని నమ్మరాదు వినరా సుమతీ. సు. శ. 55.

తల దాఁచుకొను = శరణము నొందు, ప్రాపుగొను.

(వ్యావ.) నాకు తలదాఁచుకొనుటకు తావు లేదు.

తలదూఁర్చు = ప్రవేశించు; చిక్కుకొను.

(వ్యవ.) వాఁడా వ్యవహారములో తలదూర్చి బాధపడుచున్నాఁడు.

తలదూర్చుకొను=నివసించు, ఉండు.

గీ. ... సురేంద్రుండు జీర్ణపర్ణాశనమున, నొడలు కడుఁ జిక్కి నొగులుచునున్న తపసి, పడఁతి తల దూర్చుకొను చుట్టు గుడిసె పంచఁ, జేరు మదనుని మహిమంబుఁ జెప్పఁ దరమె. జాహ్నవి. 4. 81.

తల ధరించు=శిరసా వహించు, వినయముతో గ్రహించు.

గీ. తమ్ము లిద్దఱు తనయాజ్ఞ తల ధరించి. హర. పీఠి 26.

తల నిడు=శిరసా వహించు, తలపైఁ బెట్టుకొను, వినయముతో గ్రహించు.

గీ. అతి ముదంబునఁ బ్రణమిల్లి యతని వాక్య, మపుడు దలనిడికొనిన వాఁడగుచు నప్పు,డా మహుని నెమ్మి వీడ్కొని ధర్మసుతుఁడు. భార. భీష్మ. 1. 160.

సీ. పతియాజ్ఞఁ దలనిడి బరి యింత గడవని లలనలకీ యింతి తిలకలక్ష్మ. కేయూర. 1. 36.

తలనె కట్టుకొను = నెత్తిమీఁదనె పెట్టుకొను, వహించు.

(కోపాదులయం దుపయుక్తము).

ఆ. ఓడి వచ్చినాఁడ నుద్ధతి నా కేల, యుడుకు మాని నీవ యుర్వి యేలు, గఱ్ఱములును నేనుఁగులు లేని బయలు నీ,తలనె కట్టుకొనుము ధర్మతనయ. భార. శల్య. 2, 72.

తలపరువు నోరు చెప్పును=మనుష్యుని మర్యాద అతఁడాడు మాటలను బట్టి తెలియును.

తలపుండ్లు గడిగి రక్షించు=అసహ్యపడక నీచోపచారములు చేసి కాపాడు.

ద్వి. కడపట బత్తెంబు గానక తేర, నడుమఁ జావఁగ నీవు నా తలపుండ్లు, గడిగి రక్షించెదో కఱవు కాలమున. ద్వి. హరిశ్చ. ఉ. 1265 పం.

తలపువ్వు(లు)వాడు=ఇంచుక శ్రమము నొందు, కొంచెము నలఁగు (దీనికి వ్యతిరేకార్థమందే ప్రయోగములు కనబడుచున్నవి).

ద్వి. ఆ విధంబునను దావాగ్ని చల్లాఱి, పోవుటయును మహాద్భుతముగా మెఱసి, తల పువ్వు వాడక తరుణీలలామ, యొలనవ్వు సిగురొత్త నెప్పటి యట్టు, లలవడ... ద్వి. హరిశ్చ. పూ. 2387 పం.

ఉ. పొమ్ము నృపాలపుత్ర తలపువ్వులు వాడక యుండ నెమ్మదిన్. భోజరా. 6. 105.

కం. ... తమవా, రరసినఁ దలపువ్వు వాడదని సంతసిలన్. ఉ. హరి. 1. 21.

సీ. భూరిసంపదఁ దలపువ్వు వాడనిభోగి వరసుధర్మావాప్తిఁ బరఁగు సుకృతి. వసు. 2. 4.

తలపేను తలఁ జొచ్చునట్లు=ఒక తలలోని పేను ప్రక్కనున్న తలలోనికి పోవునట్లు, మిక్కిలి దట్టముగా.

ఉ. అచ్చటి వారణంబులు హయంబులు భృత్యులు శౌరిఁ గానఁగా, వచ్చిన రాజ సంఘములు వారిజనేత్రల తండతండముల్, పెచ్చు పెరింగియుండెఁ దలపేను తల న్వెసఁ జొచ్చునట్లుగాఁ, బొచ్చెము లేక పైనిసుక పోసిన రాలని యంత సందడిన్. కుచేల. 2. 11.

బట్టతలలను మోఁకాళ్ళను ముడివెట్టుట=అసాధ్యమైన కార్యమును తెలుపుటయం దుపయుక్తము.

గీ. కడు బట్టతలల మోకాళ్ళను ముడివెట్ట నే నేర్తు మఱియును నేనె నేర్తు. విప్ర. . 28.

తలపై నెక్కించుకొను=నెత్తిమీఁద నెక్కించుకొను, అత్యాదరము చేయు.

శా. ... మోహాపుఁ బురంధ్రీరత్నము న్నీవ కా, వే సర్వజ్ఞుఁడు నిన్ను నేల తలపై నెక్కించుకో జాహ్నవి. విజ. వి. 1. 49.

తలప్రాణము తోఁకకు వచ్చు=(పామును కొట్టి చంపునపుడు బుఱ్ఱ చిదికినను తోఁక కొంచెముసేపు కొట్టుకొనును) ప్రాణావశిష్టమగు, చావునకు సిద్ధమగు; మిక్కిలి కష్టమగు.

చం. సకలుఁడు కాలకూటసహజన్మి సుధాకరుఁడంద్రు నిక్కమౌ, నొకొ యిది యంచు నో సితమయూఖ నినుం దెలియంగఁ గోరి యూరక యటు చేరినంతఁ దలప్రాణము తోఁకకు వచ్చె లెక్కసే,యక దిగమ్రింగె నేని యకటా యలరాహువు మన్కి గాంచునే. సారంగ. 2. 174.

(వ్యవ.) వాని కామాట తెలియఁ జెప్పునరికి నాకు తలప్రాణము తోఁకకు వచ్చినది.

తల(లు)మాయు = క్షౌరము చేసికొనమిచే తలపై వెండ్రుకలు పెరిఁగి యసహ్యముగ నుండు.

కం. తలమాసిన నొలుమాసిన, వలువలు మాసినను బ్రాణవల్లభునైనం, గులకాంతలైన రోయరె... సు. శ. 56.

శా. వాసోనిగ్రహ మెన్న రాఁకలియు నీర్వట్టున్ గణింపర్ తలల్, మాసెఁగా యన రంగముల్ బడలినం బాటింపరు...పాండు. 5. 171.

తలకుమాయు = తలమాయు, క్షౌరము లేక శిరోజములు మిక్కుటముగా పెరుఁగు; క్షౌరమునకు డబ్బు లేకయుండు.

ఉ. దోసెఁడుకొంపలోఁ బసుల ద్రొక్కుడు మంచము దూడరేణమున్, మాసినకుండలున్ దలకుమాసిన ముండలు వంటకట్టెలున్... తలఁప రాదు పురోహితులింటి కృత్యముల్ (శ్రీనాధుని చాటువు).

(వ్యావ.) తలమాసినవానికి (= దరిద్రునకు) పిల్ల నెవఁ డిచ్చును.

తలమీఁద(కు) వచ్చు = ప్రాణాపాయము సంభవించు; తప్పింప రాకుండు.

ద్వి. తలమీఁద వచ్చినఁ దాలిమి దూలి, మఱచి తా నాడినమాట బొంకినను. ద్వి. హరిశ్చ. పూ. 367 పం.

(వ్యావ.) అశ్రద్ధచే ఋణబాధ తలమీఁదకు వచ్చినది.

తలముంచిపాఱు = అత్యుత్కటమగు, మిక్కిలి యెక్కువగు.

సీ. తలముంచి పాఱు నీయలజడిఁ దొలఁగించి వైచి కావక యున్నవాఁడవేమి. జాహ్నవి. 1 76.

తలమోచు = శిరసావహించు, ఆదరముతో గ్రహించు.

వ. ... దేవా దేవరయాజ్ఞం దలమోచి చేయుదాన.. భార. ద్రో. 2. 175.

ద్వి. నీ యాజ్ఞఁ దలమోచి నీకనుసన్నఁ, బాయక నీపంపుపను లొడఁగూర్తు. ద్వి. హరిశ్చ. ఉ. 1530 పం.

కం. అలనెల తనమాటలుగా, నలవున నీతోడ నాడుమని నన్నమపన్, దలమోచి చెప్పవచ్చితిఁ, దెలియన్నిను యూథపతితిప యప్పలుకుల్. వేం. పంచ. 3. 91.

తలయూఁచు, తలలూఁచు = (ప్రశంస, సంతోషము, అంగీకారము మున్నగువానిని సూచించుటకై) శిరస్సు కదలించు.

ఉ. చూచుచుఁ జేరి వ్రేల్మిడుచుచుం దలయూఁచి విలక్షచిత్తయై, యాచపలాక్షి ముక్కుపయి నంగుళముం గదియించి దీనికై, కీచక యింత సేసితి... భార. విరా. 2. 356.

కం. గమ్మత్తుఁ జిమ్మునొకకథఁ, గ్రమ్మఱఁ దెల్పెదను వేణిఁ గ్రమ్మువిరులపైఁ, దుమ్మెదలు ఝుమ్మఝుమ్మనఁ, గొమ్మా తలయూఁచి మెచ్చుకొమ్మానన్నున్. హంస. 2. 6.

ఉ. ...కలకలన్నగుచుండెడి సవ్యసాచి నింద్రోపలరోచిఁ జూచి తలయూఁచి యులూచి రసోచితంబుగన్. విజ. వి. 1. 63.

కం. ఓహో యనువారును బహుధా హావిరామోదములకుఁ దలలూఁచుచుఁదా, రాహా యనియెడువారలు, నై ...వరాహ. 10. 4.

(వ్యావ.) చెప్పినమాట కెల్లను వాఁడు తలయూఁచుచునే యుండును.

తలలోపల (లో, లోని) నాలుకవలె = కలసిమెలసి, అభేదముగా, గాఢమైత్రితో.

కం. తలలోపల నాలుక పూ, సలలో దారంబు పాలఁ జల్లిననీరుం, బలె వెలి యెఱుఁగక మనసులు, గలసి యభేదమునఁ గాఁపుకడ నతఁడుండెన్. పాండు. 3. 59.

(వ్యావ.) వాఁడు తలలో (లోని) నాలుకవలె మాయొద్ద నున్నాఁడు.

తలవంచు = (వినయ లజ్జాదులచే) తల వాల్చు, వినత శిరస్కుఁడగు.

సీ. వినతుఁడయ్యెఁ గళింగవిశ్వంభరాభర్త తల వంచెఁ గాశ్మీరధరణిధవుఁడు. కవిక. 2. 86.

ఉ. ... నీ, వన్నియ కోడెకాండ్రు తగ వారవధూటులకై యొసంగునా, చిన్నెలు నీవు చూచియు నిసీ తలవంపఁగ నేం వన్నిటం, బిన్నతనంబు బాల్చితివి పెద్దగ నిన్నిఁక నాడ నేటికిన్. విప్ర. 4. 27.

భుజములు తల కడచు = సంతోషముచే తలను

దాఁటునట్లు భుజములు పొంగు; సంతోషముచే నుప్పొంగు.

కం. ... నర మహేంద్రజ మిత్రార్జున యంచును, భుజములు దల కడవ రాకపోకలఁ జీరున్. భాగ. 1. 370.

పెద్దతల = పూజనీయము; పూజనీయుఁడు.

చం. .... భానుమ,త్కులమున కెల్లఁ బెద్దతల గోత్రభిదాదులపూజ గాంచి యా,తల మఱి సాటి లేనిదిగదా ధవ నీతల .... రామా. 7. 213.

తలమీఁదఁ దారివచ్చు = ప్రమాదము తలపైకి వచ్చు, దుస్తరమగు అపద సన్నిహితమగు.

ద్వి. ఎప్పుడీ ఘనుఁడిందిరేశుపై నాన, తప్పుఁడు దలమీఁద దారి వచ్చినను. ద్వి. పరమ. 6. 476 పా.

తలమొలవీడు = భయాదులచే తలగుడ్డయు కట్టు బట్టయు విడిపోవు.

ద్వి. ... కంఠగతజీవుఁ డగుచు, బలు వేది చోళ భూపాలసేనాని, తలమొలవీడ దుర్దశఁ బాఱి పోయి. ద్వి. పరమ. 6. 465 పా.

జ : తక్కొను, తలఁదన్ను, తలఁబ్రాలు, తలకట్టు, తలకడచు, తలకాఁడి, తలకాయ, తలకుమీఱు, తలకూడు, తలకూర్చు, తలకెక్కు, తలకెడవు, తలకెడవువడు, తలకొట్లమారి, తలకొను, తలకొనుదెంచు, తలకొలుపు, తలకొఱవి, తలకోల, తలకోలు, తలక్రిందు, తలగడ, తలగడిగించు, తలగడుగు, తలగాము, తలగుంజ, తలగుడ్డ, తలగొండుగండ, తలచమురు, తలచావడి, తలచీర, తలచీల, తలచుంచు, తలచుట్టు, తలచూపు, తలచెడు, తలతంత్రము, తలతల¹, తలత్రాడు, తలదండ. తలదుడ్డు, తలదువారము, తలద్రొక్కు, తలనట్టు, తలనొప్పి, తలపండు, తలపట్టు, తలపడు, తలపని, తలపన్ను, తలపాగ, తలపాటు, తలపాలు¹ తలపాలు², తలపుచ్చు, తలపెట్టు, తలపొలము, తలబిరుసువాఁడు, తలబీకనకాయ, తలమాటు, తలమానికము, తలమాసిసి, తలమాళిగ, తలమాసు, తలమించు, తలమిగులు, తలమిన్న, తలమీఱు, తలముడులు, తలమునుఁగు, తలమునుక, తలమోసల, తలయంపి, తలయె(లె)త్తు, తలయేరు¹, తలయేరు², తలయేఱు, తలవంపు, తలవాకిలి, తలవిడి, తలవిఱువు, తలవీడు, తలవెట్టి, తలవ్రాఁత, తలసాల, తలాఁపి, తలాట, తలాడ, తలేరు.

తల² వి. (క. తల) ఒక విధమగు జలాశయము.

కం. .... కో,నెఱు బుగ్గ వాఁగు దొన తల, పరి గుండము కాల్వ డిగ్గి బావి దొరువులన్. హంస. 4. 210.

జ : తలకప్ప.

తల³ ప్ర. 1. కొన్ని ధాతువులపై భావార్థమున వచ్చు ప్రత్యయము.

ఉదా : పట్టుదల, పాఱుదల, సాఁకుదల మొ.

2. కొన్ని విశేషణముల మీఁద వచ్చు తద్ధిత ప్రత్యయము.

ఉదా : కొత్తల మొ.

తల సం. వి. ఆ. స్త్రీ. గోధ, జ్యాఘాతవారిణి, వింటి దెబ్బ తగులకుండ చేతికి తొడుగుకొనెడి తోలితో చేసిన అత్తెము (వై. ని.).

తల(లయ)ంటు అ. క్రి. (తల¹ + అంటు.)

1. అభ్యంగమునకై తంమీఁద నూనె పెట్టి రాచు.

మ. ... అయ్యజుఁడు లేవన్ బెండ్లిపీఁట న్వసిం,చె లతాతన్వి తలంటి నల్గిడఁగ సుస్మేరాననాంభోజుఁడై. ఇందు. 5. 24.

సీ. తలయంటి రతిపుణ్యతాపసాంగనలు నెంతయు నింగుదీఫలతైలమునను. పి. శకుం. 4. 62.

2. నెత్తిపై కొట్టు.

(వ్యావ.) దొంగలు దారిలో వానిని తలయంటి పంపినారు.

వి. తలమీఁద నూనెపెట్టి రాచుట, అభ్యంగము.

వ. ... అట్లట్లు వస మెడఁ బట్టి త్రోయుట వెడ వెడంబోవు పల్లవులం బండువ తలంటులకు నింటికిం దెచ్చు పణ్యాంగనాభ్రాతల పరిహాస చేష్టలయంద... ఆము. 4. 187.

విశ. తలయంటువాఁడు.

వ. ... కులోత్తుంగచోడ గోంక రాజుల ముదిసెలి తలయంట్టు ముద్దనాయకుండు....

శ్లో. శ్రీమద్గోంకమహీపతేశ్శిరసిజ ప్రక్షాళనైక క్షమః...దా. శా. 1165.

తలఁకాడు అ. క్రి. (తలఁకు^{1}+ఆడు) చలించు, కదలు, తొవఁకు.

కం. సురనది దలఁకాడ సుధా,కరరేఖ సలింప వమరకాంతలకఁచా, మరపవన మథవుజూటాం, తరమున విహరింపఁ దొడఁగెఁ దగుసుఖలీలన్. కు. సం. 9. 534.

తలఁకు^{1} అ. క్రి. 1. భయపడు, వెఱచు.

చం. ....దేవతా,దుల వలనన్ భయంబు ద్రుపదుం డెఱుఁగండు తదీయదేశముల్, తలఁకకయుండు రోగభయతస్కరడామరవర్జితంబులై. భార. ఆది. 8. 8. (శ. ర., చి. ని. ప్రాఁతప్రతి. భా. ల. వ్యా. పా.).

చం. పులిఁ బొడగన్నలేళ్ళగమివోలె సుయోధను నగ్రసైనికుల్, దలఁకి కలంగి నివ్వెఱఁగు దన్కినఁ జేష్టలు దక్కి చిత్రరూ,పులక్రియ నుండిరి... భార. భీష్మ. 2. 157.

ద్వి. జానకి దలఁకెడి సౌమిత్రి యింక, దీని మేలము చాలు దీని శిక్షిఁపు. రం. రా. అర. 159 పా. 21 పం.

2. జంకు, వెనుదీయు; సంకోచపడు.

కం. కురునృప విను సంసారము, దరిద్రొక్కిన వారమింకఁ దలఁకెదమే సంగరమునకు....భార. ఉద్యో. 4. 26.

గీ. అతి రహస్యార్థ మీ రీతి నందఱకును, దెలుపఁ దగునె పాపమునకుఁ దలఁక వొర. గురువిరోధికిఁ దప్పదు నరక మనియె పరమ 5. 315.

గీ. స్థాణు వొక్కండు మగవాఁడు దలఁక కుమియ, ఫల మొసఁగెనట్టె కినియక...ఆము. 5. 129.

3. బాధనొందు, శ్రమపడు.

గీ. ఆ గృహంబున నిచ్ఛావిహారమునకు, మనసు పరువులువాఱ నే మాడ్కినైన, నందు గానక యినుప పంజరములోని, చిలుకపోలికఁ దలఁకు వక్కులుకులాఁడి శుక. 2. 173.

సీ. మును సోఁకుమూఁకల మోవ నోపక నేలచేడియ తలఁకి జేజేలఁ గూడి. నీలా. 1. 70.

4. దుఃఖపడు, చింతించు.

గీ. సమర మొనరించినంతనే చావు రాదు, పాఱి పోయినయంతనే బ్రదుకు రాదు, జీవితంబును మరణంబు దైవకల్పి,తములు వానికి ముదమందఁ దలఁక వలదు మార్క. 1. 54.

5. కలఁగు, క్షోభపడు.

గీ. పోవు టనుచిత మొప్పదు పోవకునికి, యేమి సేయుదు నని యాతఁడిచ్చఁ దలఁకి. కాశీ. 6. 10.

కం. నివ్వెఱఁగు భయము మనమున, నివ్వటిలం గడుఁ దలంకి నిన్నటినడురే, యవ్వలన నున్న గిన్నియ, యెవ్విధమునఁ జనెనొ తెలియ దే మనువాఁడన్. విప్ర. 5. 5.

6. చలించు, కంపించు.

ఉ. ... చేష్టితంబులం, దక్కినయంగముం దలఁకు ధైర్యము నై యతఁడప్పు డయ్యెడన్. భార. విరా. 2. 23.

కం. అప్పురుసున బాణాసురఁ, డప్పటికప్పటికిఁ దలఁకె నధికభయమునన్. ఉ. హరి. 6. 205.

కం. ...సం,ధిల్లెనొకవఱపు ప్రాణులు, తల్లడిలఁగ నిడివి యగుచు ధరణి తలంకన్. కేయూర. 3. 12.

7. విరియు, విడిపోవు.

కం. క్రుంకె నెల మరుడు వేఁటకుఁ, గొంకె నుడూచ్చయము డొంకెఁ గుముదంబుల డా, లింకెఁ దిమిరోత్కరంబు త,లంకె రవిచ్ఛవియు దివిఁ దొలంకెఁ గడంకన్. బహు. 2. 10.

వి. 1. భయము, వెఱపు.

కం. క్షోణీవల్లభ విను మేఁ, బ్రాణముతో నుండ నిన్నుఁ బట్టికొనఁగ నా,ద్రోణునక కాదు సగణ, స్థాణువకైనను వశంబె తలఁ కేమిటికిన్. భార. ద్రో. 1. 120.

ఆ. తలఁకు పుట్టెఁ గొంకు కొలఁదికి మీఱె వె,న్నాటు దోఁచె ముట్టుపాటు దొడరె. భార. విరా. 2. 103.

ఉత్సాహము. అలుక మీఱ నప్పిసాళి యాము దుంత రక్కసుం, దలఁ కొకింత లేక కూడఁ దఱిమి ... అచ్చ. రా. కిష్కిం. 33.

2. చలనము, చాంచల్యము.

చం. తలఁ కఱ నిల్పి శాంత మెదఁ దాల్చి మమత్వము మాన్చి ... భక్తిఁ దలంచిన ముక్తి చేకుఱున్. కు. సం. 6. 727.

3. సంశయము, సందేహము.

ఉ.....మోక్షముం. బొందిన వీరభక్తిఁ గృతపుణ్యులెఱుంగఁ బ్రతిష్ఠసేయుఁ డీ,శుం దలఁ కెల్ల మాని యనుచుం జని రందఱు వారు నంతటన్. కాశ. 4. 134.

4. దుఃఖము, చింత.

కం. పిలిచి ప్రతివచన మొదవమిఁ, గళవళమున నిల్లు సొచ్చి కాననచరు న.న్నెలవునఁ గానక వైశ్యుడు, నలుమూలలు వెదకి నెమ్మనము దలఁ కొందన్. కాశీ. 5. 66.

జ: తలఁకాడు, తలఁకించు, తలఁకొత్తు.

తలఁకు² – తొలఁకు అ. క్రి. తొనఁకు, పైకి ప్రసరించు.

చం. అలసత యొప్ప నల్లనరతాంతమునం బ్రియు నొద్దఁబాసి నె,చ్చెలికడ కేఁగుదెంచు సరసీరుహనేత్ర విలోచనంబులం,దలఁకెడు మందహాసము విధంబున సొంపున మీఱియున్న చెం,గలువలలోన నిం పడరు కౌముది వేడ్క లొనర్చుఁ జూడ్కికిన్. నిర్వ. 6. 54.

మ. ఆలికాగ్రంబునఁ గ్రాలియాడె బొమ లాహ్లాదింపఁ గన్గొనలం, దలఁకెన్ సమ్మదవారి మోవి యదరెన్ దన్వంగిమై నొత్తెము,త్పులకల్ .... కు. సం. 5. 509.

తలఁకించు స. క్రి. √ తలఁకు¹) 1. భయపెట్టు, బెదరించు.

సీ. మఱకత దీప్తులఁ బురుడించు ఖురములు పవనంబుఁ దలఁకించు పటు జనంబు. హరిశ్చ. 2. 41. (ఔపమ్యద్యోతకము.).

సీ. ఘనునైన మనుజవాహనునైనఁ దలఁకించు నార్యాభిజనులైన యర్యజనులు. శృ. శకుం. 1. 5.

ద్వి. తళుకుటద్దపుడాలు దలఁకింపఁ జాలు, చెలువంపుఁ గ్రొంజిగి చెక్కులవాఁడు. ద్వి. తి. సా. 1. 10 పా.. 19 పం.

2. తలఁకఁజేయు, చలింపఁజేయు.

శా. ... మ,త్సేవా ధర్మము నిర్వహించెద బలోత్సేకంబు లోకంబు సం, భావింపన్ విహరించెదన్ మురరిపుం బార్థుం దలంకించెదన్. భార. భీష్మ. 3. 450.

తలఁకొత్తు అ. క్రి. (తలఁకు¹+ఒత్తు) తలఁకునొందు, సందేహించు.

కం. చిత్తము నీకుఁ బ్రసాదా,యత్తంబై యున్నదేని యడిగెద విను రా,జోత్తమ యొక్కటి నినుఁ దలఁ,కొత్తక యది సేయు మమడు నుర్వీశుండున్. మార్క. 5. 207.

తలఁగఁబడు – తలఁగు. అ. క్రి. (తలఁగన్+పడు–స్వార్థమున) వెనుదీయు, నివృత్తమగు.

కం. తనదు గుడారముదాఁకను, గనుకని తలఁగఁబడి వచ్చు ఘననిజసేనం, గనుఁగొని యోడకుఁ డోడకుఁ, డనుచున్ గౌడవిభుఁ డనికి నటి మెనె యనుచున్. కళా. 8. 50.

తలఁగఁబెట్టు స. క్రి. (√తలఁగు) తొలఁగునట్లుచేయు.

సీ. తనక్రేవఁ గనుపట్టు ధరణీధ్రములఁ గిట్టు నెలసి కొమ్మునఁ గొట్టుఁ దలఁగఁబెట్టు. దశా. 1. 205.

తలఁగించు స. క్రి. (√తలఁగు) తలఁగఁజేయు.

(తప్పించు.)

శా. సామీ దేవరవంటి వీరపురుషుల్ సైతంబు నెల్లప్పుడున్, సాముల్ సేయుట వైరిపోటు దలఁగించన్....చంద్రా. 2. 53.

(పోఁజేయు, నశింపఁజేయు.)

సీ. గంగయు యమునయుఁ గలసినయచ్చోటనే నాడుమాఘంబు లెన్నియేవి, గల వందులోన నీ కలుషంబుఁ దలఁగింప నవి మూఁడు దినముల ఫలము నిప్పు, డిచ్చెద...పద్మ. 3. 94.

తలఁగు(వు) – తలుఁగు. అ. క్రి. (దీనికిఁ బ్రార్థనాద్యర్థమందు "తలఁగు(వు)ము, తలఁగు(వు), తలవు(ఁగు)ఁడు, తలము, తలఁడు" అను రూపములును, ఈ యర్థముననే ఆమ్రేడితమున "తల తల, తలతలము, తలతలఁడు, తలఁడుతలఁడు" అను రూపములును సిద్ధించును.) 1. తొలఁగు, అపసరిల్లు; అంతర్ధానమగు.

ఆ. క్షత్త్రబంధుఁ డనఁగఁ గలఁడొక్క నరపతి, యతఁడు మాలవాని నధికదుఃఖ, భాగిఁగాంచె గాలిఁ బఱచు విప్రక్షేత్ర, తలము రేణువునకుఁ దలఁగి చనఁగ. భార. అను. 4. 46.

శా. హుంకారం బొనరించి వే తలఁగుఁ డోహో నేను స్వారోచినే, పంకేజాక్షులతోడ నెల్లపుడు

దర్పస్ఫూర్తిఁ గ్రీడింప... మనుచ. 6. 79.

ఉ. ఆ చెలి రాచరేచెలువు నందము చందము తొంగి తొంగి తాఁ జూచుఁ దలంగు వెండియును జూచుఁ దలంగు మెఱుంగుచాడ్పునన్. కృ. శకుం. 2. 48.

చం. ... మైథిలియు విమానమెక్కి నరదేవులఁ జూచి తపించె నంతలోఁ, దలఁగెను నాగపాశములు తార్క్ష్యగరుత్పవనాంకురంబుచేన్. చం. రా. 8. 73. (ఇట 'విడిపోవు' అని భావము).

చం. ... మవ్వపుఁదీఁగె లాగి పువ్వు లోరులు గోయ నింకఁ దలవుం డని యొప్పుగ జంకె సేయుచున్. నిర్వ. 8. 34.

మ. చని కైలాసముఁ జొచ్చి శంకరునివాసద్వారముం జేరి యీశునిదౌవారికు లడ్డపడ్డఁ దలమంచుం జొచ్చి కుయ్యో మొఱో, వినుమాలింపుము చిత్తగింపుము దయన్ వీక్షింపుమం చంబుజాసనముఖ్యుల్ గని రార్తరక్షణకళాసంరంభునిన్ శంభునిన్. భాగ. 8. 217.

కం. వల్లవబాలకు లని మన, మల్లవరులు పెనఁగి నేఁడు మడసిరి వీరల్, బల్లిదులు తలఁడు తలఁడని, చెల్లాచెదరైరి పాటి చిక్కిన మల్లుల్. భాగ. 10 పూ. 1367.

చం. తలతల మంచివాఁడవుగదా గురుపుత్రుఁడ వంచు నిన్ను నోఁ, బలుకక యున్న నీగతిని బాడి దొఱంగెదు చాలుఁజాలు... భోజరా. 4. 226.

కం. లలితకమనీయ మహిమల, నెలనాఁగయు సఖులు గలిసి యేతేరఁగ ముంగల నడచి కంచుకులునుం, దలతల మనఁ బతియుఁ జతురతరముగ నడచెన్. నిర్వ. 8. 64.

కం. తలతల మను వజ్రంబులఁ, దలతల మను నీదు రదనతతి ... సారంగ. 2. 222.

కం. వలరాజు దండు వెడలఁగ, బలములు నియమించు సైన్యపతు లెదురెదురన్, దలతలఁ డను నెలుఁగుల క్రియఁ, గలకల నెలుఁగిచ్చె నెల్లకడ రాచిలుకల్. పి. శకుం. 2. 131.

(తలతలఁడు :- ముందఱకు నడుపుఁడు. అని భావము).

కం. ఏ నిం దెవ్వఁడ నయినం, గా నంగనలార పరమ కారుణికుండన్, మానస బంధుఁడ నిత్యధ్యానము మీ కొసఁగవలసి తలఁగితిఁ జుండీ. భాగ. 10 పూ. 1076.

2. పోవు; నశించు.

కం. నలుఁడును ధరణీ రాజ్యము, దలఁగఁగ సర్వంబు నపహృతంబైనఁ గడుం, దలరి ... భార. అర. 2. 64.

గీ. కరికరంబులు త్వగ్దోష కల్మషంబు, నపనయింపంగ సతియూరులై పొడమియుఁ, బుష్కరంబుల తగులంబుఁ బూనెఁ జరణ, దంభమునఁ బూర్వ వాసన తలఁగు టెట్లు. పాండు. 3. 183.

రగడ... ప్రాణ పదంబుగాఁ దలఁ తీవ తీవ తలంగ మెట్టకు .... పారి. 4. 16.

గీ. పొసఁగఁ బుండరీకాక్షునిఁ బుష్కరంబుఁ, దలఁచి నంతన పాపంబు తలఁగు ... ఉ. హరి. 4. 227.

స. క్రి. 1. విడుచు, మను, త్యజించు.

చం. తలకొని నీ యొనర్చు పని దప్పి మదిం దలపోయు దుఃఖముం, దలఁగుము నాదులీలకుఁ బ్రధానగుణంబగు సృష్టికల్పనం, బలవడఁ జేయు.... భాగ. 3. 317.

ఉ. ... శంక తలంగు మియ్యెడన్. ఆము. 4. 242.

కం. పురుషుల శౌచములోనం, దరుణుల కర్ధంబు శౌచతంత్రంబు మునీశ్వర నిష్కారణ మింతికిఁ, బురుషునకుం దగదు శౌచముం దలఁగంగన్. కాశీ. 5. 198.

2. తొలఁగించు, పోఁగొట్టు; నశింపఁజేయు.

గీ. ... గంధర్వ సమితి గెలిచి, ధార్తరాష్ట్రాగ్రజుని చెఱఁ దలఁగె నితఁడు. భార. విరా. 5. 338.

చం. తలకొని యున్న తొంటి సుకృతంబు కతంబున వచ్చి మీఁదటం, గలిగెడు శోభనంబులకుఁ గారణమై మఱి వర్తమాన నిశ్చల దురితంబులం దలఁగి సన్మునినాథ కులావతంస నిర్మల భవదీయ దర్శనము మా కొనరించెఁ ద్రికాల యోగ్యతన్. విక్ర. 4. 5.

చం. ... అర్థిఁ గడుఁ గాఱియ వెట్టిన పాతకంబు నక్కట తలఁగంగఁ జాలు నొకో కాలవిలంబము

నాచరించి పిమ్మటఁ దదభీప్సితార్థము, సమర్పణ సేయు ప్రదాత యెమ్మెయిన్. నైష. 3. 54.

జ : తలఁగఁబడు, తలఁగఁబెట్టు, తలఁగించు, తలఁగుడు.

తలఁగుడు వి. (√ తలఁగు) తలఁగుట, తొలఁగుట; అపసరణము, పాఱిపోవుట.

సీ. తొలఁగు డనంగను దలఁగు డనంగను సప సరణాఖ్యలై యలరు చుండు. ఆం. భా. 2. 224.

తలఁచే(ఉ్చ) అ. క్రి. 1. వివేచించు, యుక్తాయుక్త విచారణ చేయు.

కం. మతిఁ దలఁపక నాపుత్రకు, నతిబాలకు ననప రాధు నడిచిరి పెలుచన్. భార. ఆది. 1. 84.

2. విచారించు, యోజించు.

చం. తలఁపఁ దదీయనాయక వితానము కంటెను సాహసక్రియా, కలిత వదాన్యతాది గుణ గౌరవ రేఖల విక్రమార్క భూతలపతి యెక్కుడై వెగడె ... విక్ర. 1. 28.

చం. ... అది మాయ యాటకుఁ దలంపఁ దదీయ మయూర పింఛికా, భ్రమణమె సాక్షి ... ఆము. 2. 64.

మ. తలఁపన్ జొప్పడి యొప్పె ..రాఘవ. 1. 9.

స. క్రి. 1. భావనచేయు; ఊహించు.

చం. పలుకఁ దలంప దవ్వులగు భారత రామ కథార్థముల్ విభా, సిలఁగ నరంటి పండొలిచి చేతికి నిచ్చినరీతి నాంధ్ర వాక్సులలిత శక్తి నంద అకు సుప్రథితంబులు చేసినట్టి ధన్యుల మతియింతు నన్నయ బుధోత్తముఁ దిక్కన నెఱ్ఱసత్కవిన్. కళా. పీఠి. 6.

గీ. ధర్మమార్గంబు తప్పక తలఁపుఁ డొక్క. తెఱఁగు ... భార. ఉద్యో. 1. 11.

గీ. ఎన్ని విధముల మాటాడకున్న యట్టి, గట్టి పూనికి నీయందుఁ గలిగె నేని, దాని కొక యుక్తి మునుమున్నె తలఁచినాఁడ, మిసుగ వచ్చునె విట శిఖాకుసుమ మెదుట. నిరం. 3. 17.

కం. కోలాహల శైలాధిప, లీలాగతుఁడైన పతి యశీకయతీందుద్రిన్, నీలాలకావలోక క, శాలో లతనని పె నని తలంచిరి **ముదితల్**. వసు. 3, 64.

3. ఎంచు. అనుకొను.

కం, తన్నుఁ దనతమ్ములను నాకన్న కొడుకులట్ల తలఁతుఁగాని విభేదం, బెన్నఁడు నామది లేమికి, వెన్నుఁడ దైవంబ సాక్షి వినుము పలికెదన్. భార. ఉద్యో. 3. 193.

పి. తనుఁ గల్పలతికఁగాఁ దలఁచి వ్రాలెడు శారిఁ గరము రత్నఫలాళి నెఱపి నిలిపె. వసు. 6. 16.

చం....తననుడువుల్ దలంచుకొని తా నిటు లంచుఁ దలంచె నెంతయున్. ఉ. రా. 2. 204.

శా. ... ఉదరోద్దీప్యద్బుభుక్షావల, జ్వాలల్ దన్ను లఁపంగఁ దల్పె శితమాంసన్ బొంది భక్షింపగన్. కేయూర. 3. 114.

4. ఉద్దేశించు, సంకల్పించు; వాంఛించు, కోరు.

ఆ. ఇన్ని సంకటముల నిబ్బంగి నెంతయు, నొగులు చిత్తవృత్తి నొవ్వ దీర్ప, వెజ్జ వీవకావె వే యేల యెగతి, నడపఁ దలఁచి తదియ నాకుఁ బ్రియము. భార. ఉద్యో. 3. 26.

కం. ఉరిఁ బాసి యేమి దలఁతో, యరిత్వమున వినుము ప్రబలుఁడైన యతనితో, వెరవున సంధి యొనర్చియుఁ, గరంబు నమ్మమియ నీతిగాఁ గొండ్రు బుధుల్. భార. శాం. 3. 214.

చం. సమయమహర్షి బోధగుణశాలి మహోదయ భూమి భృద్వ్రతం,సమునకుఁ బ్రాగ్వధూటి యెడఁ జక్రహితుండు నశేష దేవతాం,శమునగు సూనునిం దలఁచి సాంధ్యమహోమయ హోమవహ్ని దీప్తముగ నొనర్చెఁ దారచరు భక్తశతాహుతి పూర్వకంబుగన్. వసు. 4. 135.

చం. ... ప్రజ కోర్కు లిచ్చు తన కాత్మఁ దలంచిన దబ్బదే యనన్. ఆము. 5. 142.

చం. అలయక వేదశాస్త్ర సతతాభ్యసన వ్యసన ప్రసంగతిం, దెలివి యొకింతఁ గాంచినగతిన్ నుతి కెక్కియు వెఱ్ఱి దీరె రోఁ,కలి దలఁజుట్టుమన్న క్రియఁ గా నొక కొందఱు దల్తు రప్పటిం, గలుషపథ ప్రవర్తనమె కర్మపు వాసన నన్యుఁ గొల్వఁగన్. కళా. 2. 101.

5. చేయు.

చం. ... ఇట్టి తలఁ పాత్మఁ దలంపక ... ఆము. 5, 49,

6. స్మరించు, జ్ఞప్తికి తెచ్చికొను.

గీ. మఱగి నీ మూర్తిపైఁ గన్ను మనముఁ దగిలి, యుండ నేమఱి యుండి యొక్కొక్క మాటు, దలఁచికొనివారిదెస మది నిలుపవచ్చు, దెఱుఁగనగు వారు నాతెఱం గెఱుఁగుచెల్ల. భార. విరా. 2. 202.

గీ. చెడ్డ యింటి చెదారమై శివుని కరుణ, నివ్వటిలు నిర్వదేనేండ్లు నిన్నుఁ దలఁచి, పదియు నార్వత్సరంబుల భార్యఁ దలఁచి, గోరతనములు మావరాకొడుకుఁగుఱ్ఱ. కాశీ. 4. 91.

ద్వి. అచ్చోట సుతుఁ దల్చి యేడ్చినఁ దిట్టు. పండితా. మహిమ. 288 పౌ.

7. ధ్యానించు.

కం. ... పొలుపుగ ధర్మం, దలఁపుము మఱి యాఁతడె వేల్పులలోపలఁ బెద్ద ధర్మువున సత్యమునన్. భార. ఆది. 5. 92.

గీ. మహిత చింతామణీ దివ్య మంత్రమూర్తిఁ, దలఁప సారస్వతం బయత్నమునఁ గలుగు. నైష. 6. 22.

కం. తనమనమున నెంతయు మించిన తాత్పర్యమున రాజశేఖరు శుభ దర్శనుని రఘునాథుఁ దలఁచుచు ననుపమ భూయస్సమాధి నతడు దలిర్చెన్. రాఘవ. 3. 38.

8. పాటించు, గణించు, లెక్కసేయు.

కం. అరదము లెండనె యుండియుఁ, బరిసరవర్తులకు నీడపట్టై నిలిచెన్, ధరపై నున్నతులు నిజాతురతఁ దలంపుదురె యాశ్రితులఁ బ్రోచునెడన్. కవిక. 2. 98.

సీ. ఎవ్వండు దంభోళిహేతి నిర్ఘృగధారఁ దలఁచె నీలోత్పల ధార గాఁగ. హర. 3. 44.

9. స్తుతించు, కొనియాడు.

సీ. ఫాలలోచను మ్రోల హాలాహలము మెచ్చు శశిమ్రోల రాహువు సన్నుతించు, శరదంబుదము చెంత ఝంఝానిలము నెలచుఁ దుహిన సంతతి చెంత మిహిరుఁ దలఁచు. గీ. మల్ల తిరువేంగళ నృపాలు మహిత కీర్తి యెంత గయ్యాళి రచ్చల కెల్ల నెక్కె. కకు. 1. 25.

గీ. హరిని భామహుఁ గవిరాజు వాత్మఁ దలఁచి. విక్ర. 1. 11.

ఆ. ... కబ్బములు వేల్పుబాసను, గూర్చినట్టి వారిఁ గోరి తలఁతు. నీలా. 1. 8.

10. ప్రసంగించు, ప్రస్తావించు.

చం. ... అమ్మతశరివేలుంవుదపసి మమ్ముఁ దలంపఁగ నేల యచ్చుటన్. పారి. 1. 84.

సా: తానొకటి తలఁప దైవ మొకటి తలఁచును.

జ: తలఁపించు, తలఁపు, తలఁపుఁజూలి, తలఁపుగాని తలఁపుగా, తలఁపుచేయు, తలఁపునఁ బాఱు, తలఁపు బిడారంపు బలియుఁడు, తలఁపు రాయి. రలఁపువాఱు, తలఁపుసాకిరి. తలఁపు సాక్షి, తలపెట్టు, తలపోఁత, తలపోయు.

తలఁదన్ను స. క్రి. (తల^{1} + తన్ను) తలపైని తన్ను.

మ.....తాడిఁ దన్నెడు వానిన్ దలఁదన్ను వాఁడు గలఁ డన్వేషింపనం చెంచితిన్. కళా. 2. 87.

2. అధఃకరించు, మించు, మీఱు.

గీ. పుట్టినప్పుడె జవ్వనంబును సమస్త, భామినీ కోటిఁ దలఁదన్ను పాటి చెలువు, గలిగె దీనికి ... కువల. 3. 67.

సీ. చెలియ పెన్నెఱి గుంపు చీకటిఁ దలఁదన్నె వదనము కళఁ బట్టి చదివె విధుని. బిల్హ. 2. 120. (ఇట ఔపమ్యద్యోతకము).

(వ్యవ.) అతఁడు విద్యలలో నందఱను తలఁదన్నినాఁడు.

తలదిడ వి. (వ్యు. వి.).

సీ. తలదిడ యిబ్బంద నులియ చీకి, వెలఁగ...... హంస. 4. 10.

తలఁపించు స. క్రి. (√ తలఁచు). 1. తలఁపఁజేయు, స్మరింపఁజేయు, జ్ఞప్తికిఁ దెచ్చుకొనునట్లు చేయు.

కం. మఱచినఁ దలఁపింపఁగ వగు, నెఱుఁగని నాఁడెల్లపాట నెఱిఁగింపఁదగున్. భార. ఆది. 4. 71.

కం. దేవవ్రతగురుకర్ణుల, దేవసములఁ బాడి దొఱఁగి తెగటార్చుటయున్, నీవు దలఁపించి వారలతో వెండియు నిట్టు లనుము దుర్జనదూరా. భార. శల్య. 2. 396.

ఉ. .. మధ్యందిన భానుమండల కరావళిహోవళి వాడియున్న తీఁగం దలఁపించు నమ్మగువఁ గన్గొని యెంతయు విస్మితాత్ముఁడై. పారి. 1. 108. (ఇట ఔపమ్యద్యోతకము).

2. తెలియఁబఱుచు, వ్యక్తముచేయు.

మ. ... విహారవిపినక్షోణీ విభాగంబునన్, గలవుం సోక్కిలకంఠకోమలకుహూకార ప్రపంచంబుతోఁ, దలఁపించెన్ రతికాంతమూలరథినీ ధాటీసమారంభమున్. భీమ. 5. 98.

తలఁపు వి. (√ తలఁచు) 1. తలఁచుట, ఎంచుట.

మ. విపినావాసము గూఢచర్యయును గావింపం దలం పొప్పదే. భార. ఉద్యో. 1. 7.

2. అభిప్రాయము, భావము.

గీ. అధిప యోగీశ్వరేశ్వరుండైన కృష్ణుఁడును ధనుర్ధరవర్యుఁ డర్జునుఁడు నెచట, నిలిచి రచ్చట విజయంబు నీతి సిరియు, భూతి నిత్యంబు లగు నిది నా తలంపు. భార. భీష్మ. 1. 280.

ఆ. ఇచ్చఁ బొందు లేక యెయ్యెది ఫల మిచ్చు, దానిఁ గనుట శ్రుతులతలఁపు గనుట. భార. శాం. 5. 193.

సీ. తలఁపెల్ల నక్లిష్టతను బ్రదీపితముగాఁ బునరుక్తిదోషంబుపొంతఁ బోక. ప్రభా. 2. 3.

3. ఆలోచన, చింత.

సీ. తలఁపులసందడి దండడించినతాల్మి కదలు శిరఃకంపగతుల మెఱయ. భార. అర. 7. 28.

చం. ... ఇట్టి తలఁ పాత్మఁ దలంపక....ఆము. 5. 49.

4. సంకల్పము; కోర్కి, ఇచ్ఛ, వాంఛ.

గీ. అతని తలఁపునఁ బ్రభవించె నాకసంబు, దాని యందు జలంబు లుద్భవము నొందె. భార. శాం. 4. 82.

గీ. ఆత్మమూర్త్యంతరం బైన యగ్నిదేవు, నర్చనము సేసి నియతి నయ్యష్టమూర్తి, బహుతపోవ్రత నియమైకఫలవిధాత, తలఁపుచేసెను మది నొక్క తలఁపుఁ జేసి. హర. 3. 33.

గీ. అతని తలఁపున విశ్వంబు నయ్యెఁ గాన, విశ్వమన వేఱె యొక్కటి వెదక నేల. వాసిష్ఠ. 2. 136.

కం. మనకడకు నేమిటికి వచ్చెనొకో యే నమ్మహాత్ము చెప్పిన పను లెల్లను జేయువాఁడఁ గోరిన, కనకాంబరమణులు దలఁపు గడవఁగ నిత్తున్. భార. విరా. 1. 187.

5. వలపు, మోహము.

గీ. సౌంభపురవల్లభుండైన సాళ్వుమీఁదఁ, దలఁపు గలదు నా కతఁడును దగులు గలిగి, యుండె నా దెస నీవు ధర్మోత్తరుండ, వతని పాలికిఁ దగ నన్ను ననుపవయ్య. భార. ఉద్యో. 4. 275.

గీ. ...గొల్లపూవుఁబోండ్ల, చెలిమి గలదని దాని పైఁ దలఁపు మాన, వలదు సుమి....నీలా. 2. 31.

6. జాగ్రత్త; తెలివి, స్మృతి.

కం. అలుచైనను బగతునిదెసఁ, దలఁపు గలుగవలయు.. భార. విరా. 3. 107.

సీ. అధరపల్లవ మాన నంగంబు మఱచు దంతక్షతంబునఁ గొంత తలఁపు గలుగు. కాశి. 2. 20.

7. మనస్సు, హృదయము.

కం. ఓ తల్లి కొదవ యొక్కటి, నా తలఁపునఁ దోఁచినది వినన్ వలయు గుణాన్వితుండు గాని సుతుండు ప్రసూతుం డగునఁట యకాల సురత క్రియలన్. కళా. 4. 131.

ఆ. తలఁపులోన మున్ను దలఁచినరూపంబు, పట్టువడుట జన్మఫలము గాదె. ఉ. హరి. 4. 138., 2. 142.

8. భావన, అనుకొనుట.

గీ. మనము గాండీవిఁ బంపుద మని తలంపఁ, దలఁపులోనన వచ్చెను దక్షిణంబ, భక్తజనులకు ముంగొంగుపసిఁడి గాఁడె, దేవతారత్న మీ వాసుదేవుఁ డనఘ. జై. భా. 1. 116. (తలఁపులోనన-తలఁచుకొనినంతలోనే).

9 ధ్యానము (చూ. తలఁపుచేయు).

తలఁపులోవారు=మనస్సులోనివారు, ఆప్తులు.

గీ. వినుఁడు చెలులార నామాట నెవరు మీఱఁ, దలఁపులోవార లౌ మీకు దాఁప నేల, డెందమంతయుఁ గఱివేల్పునందుఁ దగిలి, మరలఁగా నేరదు...నీలా. 2. 96.

కాఁగానితలఁపు=తగనియిచ్ఛ, మోహము.

(మన్మథుఁడు) వ...కనకగర్భుని సమావిర్భూత

మనోవికారునిం జేసి తన కుమారికయం దతనికిఁ గాఁగాని తలఁపు పుట్టించినవాఁడు....హర. 3. 95. తలఁపుగాని తలంపుగా=అనుకొనకుండగనే, ఆకస్మికముగా.

గీ. అనధిగతపుష్పజాలకంబైన ఫలము, పుణ్యనిధులార నా గృహంబునకు మీరు, తలఁపు గాని తలంపుగా దారసిలుట. హర. 4. 56.

ఇట్లే: తలఁపని తలంపుగా.

(వ్యావ.) వాఁడు తలఁపని తలంపుగా ఇక్కడకు వచ్చినాఁడు.

తలఁపుఁజూలి వి. (√ తలఁపు) భావజుఁడు, మన్మథుఁడు.

సీ. తలఁపుఁజూలి మరుండు వలఱేఁడు చిలుకరౌతామనిచెలి గాడ్పుటరదపుదొర. గీ ... తేఁటి, యల్లెవాఁడన మదనాఖ్యలమరు సాంబ. సాం. ని. దేవ. 8.

తలఁపుచే(సే)యు స. క్రి. (√ తలఁపు) 1. స్మరింపఁజేయు, జ్ఞప్తికిఁదెచ్చు.

కం. ముంగోలు మొలక వెన్నెల, లంగలఁగంబడు తమంబులుం గలగగనో, త్సంగము గంగా యమునా, సంగమముం దలఁపుచేసె సజలాకృతియై. కవిక. 4. 128. (ఇట ఔపమ్యద్యోతకము).

చం. తులసికిఁ బచ్చరాకుదురు తోయదవాహన రత్నవేది యక్కలిమి మెఱుంగుఁబోఁడికిని గౌస్తుభఘుర్మగభస్తికిన్ నభస్థలము ననంగఁ బోల్చి నిరతంబు కృపావిభవంబు నింటి బోత్తలుపుఁ దలంపుసేయుచు నురంబు గరంబు పరిస్ఫురింపఁగన్. పాండు. 2. 36. (ఇట ఔపమ్యద్యోతకము).
2. ధ్యానము సేయు.

గీ. ఆత్మమూర్త్యంతరంబైన యగ్నిదేవు, నర్చనము చేసి నియతి నయ్యష్టమూర్తి, బహు తపోవ్రత నియమైక ఫలవిధాత, తలఁపు చేసెను మదినొక్క తలఁపుఁజేసి. హర. 3. 33.

అ. క్రి. ఎంచు, భావించు.

ఆ. ... ఆతని, తలఁపుఁ దెలిసి తగులఁ దలఁపుచేసి. వి. పు. 6. 18. (శ. ర. పా. తగులుదలఁపు. ముద్రి. పా.).

తలఁపునఁబాఱు – తలఁపువాఱు. అ. క్రి. (తలఁపునన్ + పాఱు) స్మృతికివచ్చు, జ్ఞప్తికివచ్చు.

గీ. నందనమ్మునకును వజ్రనాథదైత్యుఁ, డపుడు చేసిన కష్టపాటబ్జనాభ, యిపుడుఁ దలఁపునఁ బాఱిన హృదయమునకు, నధికతరమైన పరితాపమావహిల్లె. ప్రభా. 1. 93.

చం. అలఫణిభోగరత్నములు నాదిగిభోత్కటగండగంధము, ల్తలఁపునఁబాఱె నవ్వ వసుధాసతి దా భుజకీర్తిమౌక్తికచ్ఛలమునఁ గృష్ణరాయ నృపచంద్రుని బాహువునందు భూషణో, జ్జ్వలమణులు న్మృగీమదము వాసనయుం గని ధూర్తలంగనల్. పారి. పీఠి. 20.

తలఁపుబిడారంపుబలియుఁడు వి. (తలఁపు + బిడారము + బలియుఁడు) మనస్సు స్థానముగాఁ గల బలవంతుఁడు. మన్మథుఁడు.

సీ. తలఁపుబిడారంపుబలియుఁడు వలరాయఁ డామనిచెలి గాడ్పుటరదపుదొర. వేంక. దేవ. 8.

తలఁపురా(ఱా)యి వి. (తలఁపు + రాయి = కోరికల నిచ్చు మణి) చింతామణి.

గీ. కొలుచువారలపాలిటి తలఁపురాయి, రావణానుజదాయి శ్రీరంగశాయి. వాల్మీ. 2. 31.

సీ. అలవేల్పుదొర వంపినట్టి తలంపుఱాపనియడపం బొక్కపడఁతి దాల్ప. యయా. 1. 98.

ఉ. చాన తలంపురాచలువచట్లును వేలుపుఁజెట్లుఁ గమ్మపూఁ, దేనియ కాల్వపట్లును మదీయ నిశాంతమునన్ దనర్చు... రామా. 5. 182.

ఇట్లే: తలఁపుకెంపు, తలఁపుమిన్న, తలఁపు రతనము.

సీ. తలఁపుకెంపిటువంటిదా యంచుఁ దుఱుమునఁ గొనజుట్టునను మేనఁ గూర్చికూర్చి. రా. వి. 1. 87.

ద్వి. తలపుమిన్నయుఁ గామితము లిచ్చు మొదవు, వెలిగారు నలనిక్కువీనులజిక్కె. విష్ణు. 4 ఆ. (శ. ర.).

కం. తలఁపురతనం బనన్ జే, జెలమానిక మనఁగ వెలయుఁ జింతామణి....ఆం. భా. 58.

తలఁపువాఱు – తలఁపువఁబాఱు. అ. క్రి. (తలఁపు + పాఱు) స్మృతికివచ్చు, జ్ఞప్తికివచ్చు.

కం. దీపితముక్తాహారముఁ, బాపినదోషంబు తలఁపు

వాఱినఁ బశ్చాత్తాపమున నొక్కొ సతులకుఁ, బాపటముత్తియము లయ్యెఁ బ్రాలేయంబుల్. కవిక. 6. 28.

తలఁపుసాకిరి – తలఁపుసాక్షి. (√ తలఁపు) శ. ర.

తలఁపుసాక్షి విణ. (√ తలఁపు) స్మారితసాక్షి, ఈ సంగతి నీవెఱిఁగినదే గదా స్మృతికిఁ దెచ్చుకొనుమని యడుగఁబడు సాక్షి.

సీ. మఱవక యీ యర్థ మెఱుఁగు మీ వని యప్డు తలఁపింపఁబడువాఁడు తలఁపుసాక్షి. విజ్ఞా. వ్యవ. 100.

శ్లో. యస్తు కార్యప్రసిద్ధ్యర్థం దృష్ట్వా కార్యం పునః పునః, స్మార్యతే హ్యర్థినా సాక్షీ సస్మారిత ఇహోచ్యతే. యాజ్ఞ. వ్యవ. 68. (వ్యాఖ్య.).

తలఁబ్రాలు వి. బ. (√ తల^1) వివాహకాలమున వధూవరులు దోసిళ్ళతో ఒకరి తలపై నొకరు పోసికొను నానుడుబియ్యము.

మ. ... నాథునిమౌళిన్ దలఁబ్రాలు వోసె నవలా...మనుచ. 5. 84.

సీ. తలఁబ్రాలముత్యముల్ తలఁపించు నంచును గనుపట్టె దివిని నక్షత్రగణము. దశా. 7. 182.

తలకట్టు వి. (√తల^1-క. తలకట్టు. త. తలైక్కట్టు)

1. జుట్టు, కేశపాశము.

సీ. పవడంపుజొత్తులఁ జెపులరూ పడఁగఁగఁ బాపటఁ దలకట్టు భంగి గప్ప. భార. విరా. 1. 228.

గీ. మహితలావణ్యమున సుకుమారమైన, యంగమును బూర్ణచంద్రనిభాననంబుఁ, గ్రొత్త పెంపుగ నెంతయుఁ గొమరు మిగిలి, చెన్ను దలకట్టునై పడియున్నఁ జూచి. భార. ద్రో. 2. 130.

2. కిరీటము; శిరోభూషణము.

సీ. ... కిరీటమ్ము వెలయుఁ, దలకట్టు నాఁగను.... ఆం. భా. 2. 147.

గీ. ఇట్టి భాగ్యంబునకుఁ దలకట్టు గాఁగ, రాక్షసేంద్ర శుభస్యశీఘ్రమ్మనంగఁ, గట్టు దేవేరిపట్ట మాకమలందన, కంచు నెగఁబోసి నారదుం డరుగుటయును. వరాహ. 11. 54.

కం. ... విద్యాదానము రుద్రాత్మకమై, తా నెగడును దానములకుఁ దలకట్టగుచున్. శివధ. 2. 3.

3. పాగచుట్టుట (శ. ర.).

4. పాగ (శ. ర.).

5. హల్లుగుర్తుమీఁదఁ జేర్చు అకారచిహ్నము; అకారము.

సీ. పట్టెవట్రువయును బరిపుష్టి తలకట్టు గుడిసున్న కియ్యయు సుడియు ముడియు. గీ. కీలుకొనవ్రాయ సంబులు వ్రాయ వ్రాయ. పాండు. 1. 71.

కం. చెలులు తలకట్టు లాచాపులు నైత్వోత్వములు మిత్త్రిములు గుడిగవయున్, సుళిగవయు నెత్వ యుగమును, జెలు వగు చుట్టములు ద్వివిధశృంగా త్వమ్ముల్. అప్ప. 3. 45.

విణ. శ్రేష్ఠము, ముఖ్యము, ప్రధానము.

సీ. ...గుండులతలకట్టు పండుదండి. అచ్చ. రా. బాల. 8.

కం. కన్నాకన్నను దలకట్టన్నను మఱి మేలుబంతి యన్నను ధరలో, నిన్నియు శ్రేష్ఠముపేళ్లై, యెన్నంబడు రాజసభల నిభదైత్యహరా. ఆం. సం. స్థా. 27.

చం. కనుఁగొని జన్నికట్లతలకట్టపు డెంతయు నుబ్బి....నీలా. 2. 40.

గీ. నన్ను బ్రతికించుటయ నీదునైపుణముల, కెల్లఁ దలకట్టు...హరి. ఉ. 7. 144.

తలకడచు అ. క్రి. (√తల^1. త. తలైక్కడత్తు)— సంతోషముచే—ఎగయు, పైకి లేచు.

కం. ... నర మహేంద్రజ మిత్రార్జున యంచును. భుజములు దలకడవ రాకపోకలఁ జీరున్. భాగ. 1. 370.

స. క్రి. మీఱు, ఉల్లంఘించు.

వ. ... ఇవ్విధంబున సంయోధకటకుం డాయోధనంబు విడిచి యోధధర్మంబు దలకడచి పాఱిన.... ఉ. రా. 3. 22.

స. క్రి., అ. క్రి. అతిక్రమించు, కడచిపోవు.

కం. అమ్ముఖమున సమరము రౌద్రమ్ము పెనిచె మద్రవిభునిఁ దలకడచి యనీకమ్ము బహులాస్త్రశస్త్రచయమ్ముల ధర్మజునిఁ బొదివె నత్యుగ్రముగన్. భార. శల్య. 1. 243.

వ. ... భూలోకంబునకుం బొడవై భువర్లోకంబు

నతిక్రమించి సువర్లోకంబును దలకడచి మహర్లోకంబు దాఁటి...భాగ. 8. 624.

వ. ... పాండవబలంబు లతనిం దలకడచి తల పడిన సందడికయ్యం బయ్యె...భార. భీష్మ. 3. 56. ("అతనిందలకడచి" కరాలప్రతీ పా.).

వ. ... ఆ సేనకుం దలకడచి భీష్మభూరిశ్రవశ్శల్య దుర్యోధను లడరి...భార. భీష్మ. 2. 164, 345.

సీ. యుష్మదీయశర ప్రయోగవైదగ్ధ్యంబు కంజ గర్భునిఁ దలకడచి పాఱె. చిత్రభా. 2. 78. (క్రొత్తప్రతిపా. "తలగడిగి" ప్రాఁతప్రతి పా.).

తలకప్ప వి. (√ తల^{2}) జలజంతువిశేషము. (జలగోధిక, నీరుడుము. బ్రౌ.).

సీ. నీరు కుమ్మఁపుర్వు నీరిఁగ తలకప్ప...హంస. 4. 186.

తలకము సం. వి. అ. న. పుష్కరిణి, కొలను.

తలకాఁడి వి. (తల^{1}+కాఁడి) బరువు అధికమై రెండెద్దుల కంటె హెచ్చుగా కట్టవలసినప్పుడు సంతన చేసి మొదటి కాఁడికి ముందు కట్టెడు మఱియొకకాఁడి, ప్రాసంగము. (శ. ర.)

తలకాయ వి. (తల^{1} + కాయ) తల, శిరము.

చం. అని వినుతింపఁ గన్యక లనన్యసమాన భుజాపరాక్రమం,బున మహిషాసురాధిప చమూ భటులన్నఱకంగ నిల్చి న,ర్తనములు సల్పు మొండెములు వ్రాలిన పుల్గుల నద్భుతంబు గాఁ,గన వికృతంబులైన తలకాయలు క్రమ్మఱ వచ్చెనో యనన్. వరాహ. 11. 97.

ద్వి. తలకాయలకు మూఁగి తమ తమ వనుచుఁ, గలహించు డాకినీ గణములు. .... ద్వి. హరిశ్చ. ఉ. 1631 పం.

పెద్దతలకాయ – పెద్దవాఁడు, వృద్ధుఁడు; గొప్పవాఁడు.

(వా) వారందఱలోను నీవే పెద్దతలకాయవు.

సా. పెద్దతలకాయ లేనిచో గొఱ్ఱెతలకాయ పెట్టుకొన వలయును.

తలకీటము సం. వి. అ పుం. ఒకానొక వృక్షము.

తలకుమీఱు అ క్రి. (√ తల^{1}) మించు, అతిశయించు.

సీ. భీతిఁ బాఱెడి పురుహూతు వెన్కొని బాడు ధలఁ బట్టి దర్పంబు దలకుమీఱు. వృసిం. 2. 116.

తలకూడు అ. క్రి. (తల^{1}+కూడు త. తలైక్కూట్టు)

1. సిద్ధించు, నెఱవేఱు; ఫలించు.

ఉ. ... నా, కోరిన కోర్కె నేఁడు దలకూడె వరేశ్వర .... భార. అర. 7. 316.

గీ. వాఁడు సభ నాడినంతయు నేఁడ చేయు,నట్టులున్నాఁడు మొనతల ననిలసుతుఁడు, విదురు పలుకులు దలకూడె వేయు నేల. భార. భీష్మ. 3. 74.

ద్వి. వనజభవుఁడు మెచ్చి వరమిచ్చు వేళ, వరుల నెన్నక యున్న నాఁటితప్పెల్లఁ, దరమిడినేఁడిదే తలకూడె నీకు. రం. రా. యు. 221 పా. 6 పం.

2. కలుఁగు, సంభవించు.

ద్వి. రూఢిగా రాకుమారువిఁ జంపె ననెడి, యాడిక తలకూడె నభిమాన మెడలె. ద్వి. హరిశ్చ. ఉ. 248 పం. (తలఁగూడు అని అపముద్రి.)

తలకూ(రుచే)ర్చు స. క్రి. (√ తలకూడు)

1. నెఱవేర్చు, సిద్ధింపఁజేయు, ఫలింపజేయు.

ద్వి. అంతయుఁ బ్రార్థింప నట్లకా కనుచుఁ,బలికె బొంకునఁ గాని భామినికోర్కె, తలకూర్పలేక తద్దయు నున్నవాఁడు.రం.రా. ఉ.20 పా. 10పం.

2. సమకూర్చు, లభింపఁజేయు.

సీ. తగిన సాహాయ్యంబు దలకూర్చుకొని పగసాధింప వలయు నుత్సాహశీల. నా. పంచ. 1. 2[illegible]4.

తలకెక్కు అ. క్రి. (తల^{1}కున్ + ఎక్కు) 1. నెత్తికెక్కు (గర్వమును అవజ్ఞను సూచించును).

సీ. కమలించెఁ గాక యంగజవిరోధిశిరోధిఁ దలకెక్కఁజాలెనే హాలహాలంబు. వసు. 4. 29.

మ. కని యయ్యేటి తెఱంగెఱుంగుటకు నైక్ష్వాకుండు గాంక్షించినం, గొనియాడం దల కెక్కు జెక్కులది పేర్కొ శక్తుఁడా యిట్టి గం,గ నొకండైన ... చం. రా. 3. 2.

చం. శివుఁడిటు రమ్మటంచు దయ చేసినచోఁ దలకెక్కి తుగ్రవై,భవమునఁ జూచుచో వడుగు వట్టితివి. ... విజ. వి. 3. 51.

2. (మందులు మున్నగునవి) తలకు ప్రసరించు; గాఢముగా పట్టు; ముమ్మరించు, అతిశయించు.

మ.... నేడు చిత్రాంగి మం,దులు నీకుం దలకెక్కెనోఁ బరవశాత్ముల్ గారె కామాతురుల్. సారంగ. 3. 68.

సీ. ... రోహిణి రూపరేఖా విశేషంబున హెచ్చు వచ్చామమీఁది, వలపులు తలకెక్కి కలనైనఁ దమ వంకఁ గడకంటఁ జూడమిఁ గడమసతులు.

గీ. విరహసంతాపభరమున వేఁగివేఁగి. వరాహ. 7. 45.

గీ. అదియుఁ దల్లికి జనియించినది మొదలుగ, సంగమాపేక్ష తలకెక్కి చాలఁ దివురు. హంస. 4. 193.

3. మనసున కంటు, నాటు.

(వ్యావ.) నే నెంత బోధించినను నా మాటలు వానికి తలకెక్కలేదు.

తల(ల్ల)కెడవు – తలగెడవు. **విణ.** (తల^{1} + కెడవు. చూ. కెడవు-క. తలకెళగు. త. తలైకవిళ్) తలక్రిందయినది; తాఱుమాఱు, వ్యత్యస్తము.

ఆ. శకటుతలఁ బెఱింగి చయ్యన నాలోన, జరణ మొకటి లీలఁ జాఁచి తాఁచెఁ, దత్క్షణంబ పంది తలకెడవై పాసి, యవుల సందు వెడలి యవనిఁ జెదర. హరి. పూ. 5. 172.

వ. .... తలకెడవైన గోపురంబులును...ఉ. హరి. 1. 53.

వ. ... వినోదంబునకు బేతాలబాలికలు ద్రిప్పుత్రిప్పుటంపుబల్లలచందంబునఁ దల్లకెడవై రక్తాపగావర్తంబుల బిరంబిరం దిరుగు విచిత్రాతపత్రంబుల ...వరాహ. 5. 38.

తలకెడవువడు అ. క్రి. (√ తలకెడవు) తలక్రిందగు.

కం. ఏ మిచట నాడుచుండం, గా మీ కృష్ణుండు తనదు కాలు కడఁకతో, నే మీఁది కెత్తి తాఁచిన, నీ మెయిఁ దలకెడవువడియె నిబ్బండివెసన్. హరి. పూ. 5. 187.

తలకొట్లమారి విణ. (తల^{1} + కొట్లు + మారి) 1. శిరశ్ఛేదనమును బొందినవాఁడు (శ. ర.). 2. కలహశీలుఁడు, జగడగొండి. (అవినీతుఁడు. శ.ర.బ్రా.).

తలకొను - తక్కొను. అ. క్రి. (తల^{1} + కొను) 1. కలుగు, పుట్టు.

కం. ... దుర్యోధన నీ,మార్పుల మె పాండవులకున్, దౌర్బల్యము వాపు శుభము దలకొనుసంధిన్. భార. ఉద్యో. 3. 322.

కం. ... తత్త్వజ్ఞానము, దలకొనినం గర్మశమము దానై కలుగున్. భార. శాం. 1. 69.

కం. ముల్లు తలకొనని నవకపుఁ, బల్లవములతోడ... ఆము. 4. 195.

చం. ... అట్లు దలకొన్నహుతాశనుఁ డంతలోనఁ బూ,విలుతునిఁ జుట్టుముట్టుకొని వ్రేల్మిడిలో నొనరించె నీఱుగన్. హరి. ఉ. 6. 65.

2. నెలవుకొను, ఉండు.

ద్వి. తలఁపులోఁ బాయక దలకొన్న యలుకు, దెలుపుచుఁ జంద్రమతీదేవి పలికె. ద్వి. హరిశ్చ. పూ. 1113 పం.

రగడ. ధానుష్కస్థలిఁ దలకొను జగదీశ్వరునకుఁ బెట్టెద సరిశెంకణ మని. హంస. 4. 213.

3. (త. తలైక్కొళ్-విన్స్లో.) తలయందుండు, తలను జేరు.

కం. ఓయి నెఱజాణ తలకొనఁ, జేయుము విరులివె జవాది చెయిఁబట్టుము...సారంగ. 2. 83.

4. పూను, కడఁగు, యత్నించు.

చం. వినుఁడు మహానుభావుఁ డగువిష్ణు నెఱింగి యెఱింగియే మిముం, గొని వెఱ పేది కాదె పగకుం దలకొంటి జయంబు గోరి... భార. శల్య. 2. 409.

కం. అలజడియె కాక నీకీ, నిలుకడ నొక మేలు గలదె నిజము వినుము మా, పలుకులు సంతతిఁ బడయం, దలకొను మనుటయు నతండు దరహాసముతోన్. హరి. పూ. 4. 106.

కం. పూనఁగ రాదే నా కె,ద్దానిం బూనినను నీవు తలకొని తీర్పం,గా నునికి గలుగ నే నీ,చే నుండఁగ నిట్టు లేల చెప్పుదు చెపుమా. భార. ద్రో. 2. 315.

5. అతిశయించు, మించు; రేఁగు, రెచ్చు.

సీ. దంతమౌక్తికరుచి దలకొన మఱుమాట పలికినఁ గాదె యుత్పలదళాక్షి. భార. విరా. 2. 45.

ద్వి. బలిమిఁ గొమ్ములు బట్టి పడవైచి చంపి, తలకొన్నలావుమైఁ దన్నెఁ దన్నుటయు. రం. రా. కిష్కిం. 206 పా. 14 పం., ద్వి. హరిశ్చ. ఉ. 898 పం.

చం. కలికిపిసాళినవ్వు లెసఁగ న్వటుధూర్తులు గొంద ఱొండొరుం, దలకొన నెచ్చరించి తమ దండపుఁగోలల నున్న మాఱుగోఁ,చులు వెసఁ

బుచ్చి వైచి... ప్రభా. 1. 102.

కం. పొరిఁబొరి నెగయుచు మ్రొగ్గుచు, ధరణీస్థలిఁ బొరలఁబడుచుఁ దలకొని శిశుం, బొరసినవయ్యుపాయంబులు, భరియింపవు కొంతతడవు పల్యాణంబుల్. పారి. 4. 68.

స. క్రి. 1. శిరసావహించు, ఆదరముతోఁ గైకొను.

ఆ. తండ్రియాజ్ఞ నేను దలకొని రాజ్యంబు, విడిచి యిట్లు వైశ్యవృత్తి నున్న, వాఁడ... మార్క. 7. 253.

2. అంగీకరించు, ఇయ్యకొను; అవలంబించు, అనుసరించు.

కం. నరహితముగఁ బ్రార్థించితి, ధరఁ బుట్టుం డనుచు దానిఁ దలకొనిరి దయన్. భార. భీష్మ. 2. 271.

కం. పిలిచిన మరలమి దగ ద, బ్బలములఁ గాచుటయు వలయుపని యైనది నీ, వలసిన విధంబు నేసెదఁ, దలకొను మొకతెఱఁగు దైత్యదర్పధ్వంసీ. భార. ద్రో. 1. 343.

కం. కుల మెంచ రాడికోళ్ళకుఁ, దలఁకరు సడివావి వరుస దలఁపరు నీతిన్, దలకొనరు సత్యమాడరు, కలకంఠులు వారి నమ్మఁగా నెటు వచ్చున్. హంస. 5. 267.

5. తాల్చు, వహించు.

కం. వలవనిచింత యుడిగి ధృతి, దలకొని పాలింపు యజ్ఞదక్షుఁడ వగుచున్. భార. శాం. 1. 113.

కం. అల వెఱఁగి పెనఁగు పెనఁగం, దలఁచిన నది గాక సిగ్గు దలకొని యనికిం, దొలఁగుట యుంకిట దగు వి, చ్చలవిడి నర్జునునికడకుఁ జనుము కుమారా. భార. కర్ణ. 1. 137.

కం. ప్రాణాపానవ్యానో, దాన సమానములు తృప్తిఁ దలకొని మద్దే, హానందం బిడుఁగా కని, జానుగఁ దనకడుపు నిమిరి చదువఁగ వలయున్. విజ్ఞా. ఆచా. 83.

తలకొనుదెంచు అ. క్రి. (తలకొను+తెంచు–స్వార్థమువ) కలుగు, సంభవించు.

కం. ... వలీ, పలితంబు లయ్యె వగరును, దలయేరును నుక్కసయును దలకొనుదెంచెన్. భార. ఆది. 8. 191. (దరికొనుదెంచెన్ = క్రమముగా వచ్చెను. భా. ల. వ్యా.).

తలకొలుపు(ల్పు) స. క్రి. (√ తలకొను) కలిగించు, కావించు.

సీ. కృపుఁడు ధౌమ్యుండు నానృపతినిఁ దగు వారి నర్హా భాషణముల ననునయించి, యెలమి చిత్తంబులఁ దలకొల్పి పౌరులఁ దగఁ దేర్చి పనుల నుత్సాహ మెసఁగ. భార. మహా. 1. 25.

కం. ఏమీ యిది దేవరకను, దామరలకు నింత వెఱఁగు దలకొలిపెడునే. ప్రభా. 1. 56.

రగడ. చెలువు దలకొలుపు తులసీ నవ్యదామమును. పరమ. 1. 38. (సిద్ధింపఁజేయు).

ఉ. ... అం, తం దగఁ దోఁచి మత్పుతు లుదాత్తమతిన్ భవదీయ వాంఛితం, బుం దలకొల్పఁ జాలుదురు ... భార. విరా. 3. 62.

(పురికొల్పు, ప్రేరేపించు.)

కం. .... మును కలఁగిననీ, మొన లెల్ల నొక్కమొగముగ, నొనరిచి తలకొలిపె భూసురోత్తముఁ డనికిన్. భార. ద్రో. 5. 42.

కం. విను మల్పైనను శుభ వ, ర్తన కించుక బుద్ధి జనుఁడు దలకొల్పిన మా, త్రన యది యే నీడేర్చుచు ఘనకారుణ్యమునఁ బ్రోతుఁ గంజదళాక్షీ. కళా. 8. 248, 249.

కం. ... అంగదుఁ డ, త్తటి నిలునిలుఁ డనుచు నిలిపి తరుచరబలమున్.

కం. తలకొలుప ఋషభగజ శత, వలిపనస గవాక్ష పృథులవారిత బాహా, బలము నిగుడంగ మగుడం, దలకొన నత్తారకొడుకు తలకడచి వడిన్. భా. రా. యు. 672. 673.

(తలకెక్కించు, బోధించు)

కం. తెగి చంప రాదు గాకముఁ, దగ వని దుర్నీతులపుడు తలకొల్పఁగ నీ, దగు మంత్రులు నీవును నీ, పగిదిం బడవలసె నిట్టిపాపము గంటే. నా. పంచ. 3. 290.

తలకొఱవి వి. (తల^1+కొఱవి) 1. శవమును తగులఁబెట్టునపుడు తలకడ నంటించు కొఱవి.

ద్వి. పొంత యొలుక్కలలోన బొడ వటి కాలి,

కొంత చిక్కన కడకొఱవులు దెచ్చి, కుఱు ప్రోఁగుగా నిడి కొఱుకు నం దునిచి, కొఱవి నొక్కటఁ దలకొఱవి విడఁబూని. ద్వి. హరిశ్చ. ఉ. 2058 వం.

2. గూఢ శత్రువు. (బ్రౌ.).

తలకోల వి. (తల^1 + కోల) సాధువు కాని యావును పిదుకునపుడు కొనను త్రాడుకట్టి దానికొమ్ములకు తగిలించి పట్టుకొనెడు కఱ్ఱ.

వ...దామెనలు చుట్టి తలకోలలుగట్టి మూఁపులం బెట్టుకొని యీలలు వెట్టుచు గోగణంబులఁ జెదరం దోలి వెనుక చిక్కిన బక్కపసులఁ గూడఁ బిలుచువారును ... వి. పు. 7. 147.

ఆ. ఆవుఁ బిదుకఁబోయి యలివేణి యొక్కతె, దూడ వెనుక కాళ్లతోడ నావు, నడఁగఁ గట్టి యొద్దియాఁబోతుఁ దరకోలఁ, బట్టి యుఱ్ఱు గట్టి బయలు పితికె. వి. పు. 7. 282.

కం. ఓలంబగు సంపద నయ, శీలంబునఁ గాక దుష్ట చేష్టలఁ గలదే, యాలరి మొదవులకుం దల,కోల యిడక చేరి పిదుకుకొనఁ దర మగునే. ద్వా. 2. 155.

ద్వి. సెలకట్టియలుఁ బిల్లు చేఁపు మందులును, తలకోలలును విండ్లు తరకటంబులును. అ. మ. క. 2. 45. పు. 28 పం.

తలకోలు వి. (√ తలకొను) తలకొనుట.

ప్రయత్నము మొ. (శ. ర. బ్రౌ.)

తల(ల్ల)క్రిందు విణ. (తల^1+క్రిందు). 1. అధోముఖమైనది.

సీ. ... తలక్రిందులైన రథవ్రజములు. జై. భా. 2. 28. (తల్లక్రిందైన. శ. గ. పా.).

చం. నికట మహీధరాగ్ర తటనిర్గత నిర్ఝర ధారఁ బాసి లో,యకుఁ దలక్రిందుగా మలఁకలై దిగు కాలువవెంటఁ బూచు మ,ల్లిక లవలంబనంబుగ ... మనుచ. 2. 21.

ఆ. కాళ్లఁ ద్రాళ్ళు బెనఁచి తల్లక్రిందుగను నే,రేడు కొమ్మలందు వ్రేలఁగట్టి, పందిఁ గాల్చినట్టి పగిదిని గాల్చుఁడీ యతిథిపూజ సేయనట్టి జనుల. సానందో. 2. 84 పు.

మ....ప లబ్బెడిం, దలక్రిందైన ననూనవాగ్గ్రహణ మేధాశక్తి బింబాశికిన్. వసు. 3. 143.

2. తాఱుమాఱు, తబ్బిబ్బుపడినది.

(వ్యావ.) ఆమాత్రపుఁ బనిచేయుటకు వాఁడు తల్లక్రిందై పోవుచున్నాఁడు.

తలగ(గ్గ)డ – తలాడ, తలాపి, తలయంపి. వి. (తల^1+కడ–త. తలైక్కడై. మ. తలెక్కడై.) 1. (పండుకొనునప్పుడు) తలయుంచుకొను దిక్కు; తలయుంచుకొను ప్రదేశము.

ఆ. దర్భశయ్యఁ దూర్పు దలగడ గాఁ బండి, కాచి యుండె నాఁటి కాలమునకు. భాగ. 8. 707.

చం. తలగడఁ బాముఁ జేర్చుకొని దయ్యము నెయ్యము నమ్మియేటిలో, నెలవుగ నిల్లు గట్టుగొని నీ విటు లుండఁగ నోర్చు టెట్లు...వాల్మీ. 2. 28., వేం. పంచ. 1. 539.

2. తలక్రింద నెత్తుగా నుంచుకొనెడు దిండు, ఉపధానము.

వ. .... భీమసేనుండును దద్వట వృక్షంబు క్రింద నధిక పథిశ్రాంతులయి పయి పుట్టంబులు పఱచుకొని తమబాహుదండంబులు తలగడలుగా నిద్రితులయి యున్న సహోదరులం దల్లినిం జూచి ... భార. ఆది. 6. 176.

గీ. అర్జునుఁడు వెట్టె నీతని కంపపాన్పు,నకుఁ దగంగ నిశాత బాణముల మూఁట, నలవరించిన తలగడ యస్త్ర జనిత, వారిఁ దృప్తునిఁ జేసె నవ్వీరవరుడు. భార. స్త్రీ. 2. 115.

మ. ... మే, నొఱగన్ ఱెప్పలు మూసి కేల్ దలగడై యుండంగ నిద్రించుచున్. భాగ. 8. 713.

సీ. పలు తెఱంగుల పట్టు తలగడ బిల్లలు మవ్వంపుఁ గుంకుమపువ్వుపఱపు. కళా. 2. 15., ఆం. భా. 2. 163.

తలగడిగించు స. క్రి. (√ తలగడుగు) అభ్యంగస్నానము చేయించు, తలయంటి నీళ్లుపోయు.

చం. తలగడిగించి ధౌత పరిధానము కట్టఁగ నిచ్చి లెస్సగా, వలకలయందుఁ గల్గుతడి యాఱిచి క్రొవ్విరు లావటించి ... పాండు. 3. 27.

తలగడుగు అ. క్రి. (√ తల^1) 1. అభ్యంగముచేయు, తలయంటి నీళ్లు పోసికొను.

కం. ... తలగడిగిన నాఁటి నిద్ర తరుణులయెడ

లన్, బొలయలుక నాఁటి కూటమి, వెల యింతని చెప్పరాదు. ... సు. శ. 89.

2. అంటినతలకు నీళ్ళుపోయు.

చం. ... తామర కంటి యొకర్తు తేట వె,న్నెల పటికంపు బిందియల నించిన గొజ్జఁగిపూపు నీటిచేఁ, దలగడిగెన్ యయాతికి నెద న్గడు సంతస ముల్లఁ సిల్లఁగన్. యయా. 4. 96.

వి. తలంటు, అభ్యంజనము.

చం. తలగడుగంగ మర్దనము ధౌతపటావరణంబు సంస్కృతో,జ్జ్వల కలమాన్న భోజనము చందన చర్చ ప్రసూన దామకం,బులు కపురంపు వీడ్యమును భూషణ పంక్తులు కల్గి నిచ్చలున్, బులుకడుగంగఁ బడ్డ నునుముత్యముఁ బోలుచు వాలుచుం బురిన్· పాండు. 3. 9.

గీ. అనుదినంబును దలగడు గవధరించు, నరిది గందంపు నెలపూఁత లలవరించు. శుక. 1. 434.

సీ. తలయం టనంగను దలగడు గనినను నభ్యంగ నామమై యతిశయిల్లు. ఆం. భా. 2. 160.

తలగాచు స. క్రి. (తల^1 + కాచు) - తల తెగిపోవ కుండ రక్షించు — ప్రాణములు పోకుండ కాపాడు; కాపాడు.

సీ. తగిలి తాఁ జేసిన ధర్మంబు తలగాచు దైవంబు గొలిచినఁ దన్ను మనుచు. నీతి. 43.

సా : నో రున్నఁ దలగాచును.

తలగాము వి. (తల^1 + గాము) రాహువు, రాహు గ్రహము.

ద్వి. తలగాము ముట్టని తరుణేందు రేఖ. ద్వి. భాగ. 8.

తలగుంజె వి. (√ తల^1) నిట్రాడు (శ. ర.).

తలగుడ్డ వి. (తల^1 + గుడ్డ) తలను జుట్టుకొను వస్త్రము, పాగా గుడ్డ.

ద్వి. సన్నపుఁ దలగుడ్డఁ జాటుగాఁ బట్టి, యున్నది చూడరారో యనువారు. ద్వి. శ. సా. 1. 12 పా. 6 పం.

తలగొండు గం(డఁడు)డ విశే. (√తల^1 — క. తలెగొండు. త. తలెగొళ్ — తలతీయుట) తలకోయు కూరుఁడు.

ద్వి. పిండుగాఁ జౌరుబు బిజ్జలునిఁ దల,గొండు గండా యని ఘూర్ణిల్లు చుండ, మగిడి యామల్ల బ్రహ్మయగారుఁ దాను, నగరు వెల్వడి తన నగరికి వచ్చి. బస. పు. 7. 959 పం.

(తలగుండుగండా. అపముద్రి.)

ద్వి. దక్ష ప్రజాపతి తలగొండు గండఁ, డక్షుద్ర భద్రమహో బలశాలి, భద్రకాళీ దత్తభావుండు వీర, భద్రుఁ డారుద్రునిఁ బాయక యుండు. ప్రభులిం. 2, 13 పా. 15 పం. (తల గండ గండఁడు. అప ముద్రి)

తలచేమురు వి. (√ తల^1) తలకు రాచికొనెడి నూనె (శ. ర.).

తలచావడి వి. (√ తల^1) ఇంటి ముందటి చావడి. (శ. ర.).

తలచీర వి. (కర్త బహువచనమం దున్నపుడు 'తలల చీరలు' అనురూపము కొన్నిచోట్ల కన్పట్టుచున్నది- (√ తల^1) 1. ఉష్ణీషము, తలపాగ; తలగుడ్డ.

వ. .... తక్కిన యలంతి మానుసు లెల్లను దలచీర వాటించు తలంపు లేక యొండొరుల నిలునిలుమని పలుకుచుం గాలు నిలువక పలుదిక్కులం బాఱి ... భార. ద్రో. 5. 325.

సీ. ప్రాణముల్ శ్వాసమాత్రమునఁ బర్యవసింపఁ దలలచీర యెఱుఁగనిదశ ఘటిల్ల. కాశీ, 1. 138.

గీ. ప్రీతి మంచంబుపై నుండి పీఁట నుండి, చెప్పు పావలు దొడి తలచీర చుట్టి, నవ్వుచును మాట లాడుచు వడిచి నడిచి, వంగి శయనించి నిలుచుండి వార్వఁ జనదు. విజ్ఞా. ఆచా. 53.

కం. ఇంత యెఱుంగవు సైన్యము, లింత వడిం దలలచీర లెఱుఁగక మోహా,క్రాంతంబుల య్యోఁబని దెగుఁ, గౌంతేయుఁడు సొరఁడుగాని క్రౌర్యంబు నకున్. భార. విరా. 5. 215.

ముందలచీరలు:- తలచీరలు.

ఉ. మోహనబాణ పాతమున ముందల చీర లెఱుంగ కున్నయీ, బాహుబలంబుతోఁ గడఁగి ... భార. విరా. 5. 218.

2. మేలుముసుఁగు, అవగుంఠనము; ముసుఁగు.

గీ. అతివ మనమున సిగ్గు మోహంబు భయముఁ, బొడమ నునుమంచు నెత్తమ్మిఁ బొదువు మాడ్కిఁ,

ప్రథమ చింతా భరమ్మునఁ బద్మనయన, కోరి తల
చీర వాటింపనేర దయ్యె. భాగ. 10 ఉ. 331.

గీ. అతఁడు పెండ్లికిఁ బిలిచినయట్లు వికచ,హృద
యుఁడై తలచీర యాయితము సేసి, ద్రుపద
నందనఁ జూచి నాతోన వెనుక, నల్ల నంతంత
నరుగుదెమ్మని కడంగి. భార. విరా. 2. 323.

శ్లో. అవదాతేన మృదునా పటేనాచ్ఛాదితస్తథా.
సం. భార. విరా. 26. 5.

తలచీల వి. (√తల^1) నిట్రాడును ఏతపుఁ గదురను గలియఁజేర్చి బిగించెడుచీల (శ. ర.).

తలచుంచు వి. (తల^1 + చుంచు) ముందరిజుట్టు (ప్రా.).

సీ. దండ కైదప్పివఁ దప్పుఁగ్రేళ్లుఱికినఁ దల
చుంచుఁ గొన్న నౌబలము గొన్న. ద్వా. 7. 60.

తలచుట్ట - తలచుట్టు.

సీ. బలుపాఁపతలచుట్ట లలవరించినవారు తేఁత
చందురులఁ దాలిచినవారు. పాండు. 1. 165.

తలచుట్టు వి. (√తల^1) 1 తలపాగ, ఉష్ణీషము.

సీ. జలధిపేరిటి పాఁప తలచుట్టు గల ధరిత్రీ
మూర్తి శివుచిత్రతిలక మనఁగ. ప్రభా. 1. 54.

సీ. ... రారాజు ద్రోణ, తనయుండుఁ జుట్టిన తల
చుట్లు నల్లనియవి సూతపుత్రు శిరోంబరంబు, పచ్చని
యది కుంభభవకృపాచార్యుల యుష్ణీషములు
వెల్లలు .... భార. విరా. 5. 210.

2. పాగచుట్టుట, పాగకట్టుట (శ. ర.).

తలచూ(సూ)పు అ. క్రి. (తల^1+చూపు) - కర్త బహువచనమునందున్నప్పుడు 'తలచూపు' అను రూపము కొన్నిచోట్ల కన్పట్టుచున్నది.).

1. పొడచూపు, కనఁబడు; పొడము, పుట్టు.

ఉ. చుక్కలు తోడుతోడఁ దలచూపఁ దొడంగె...
భార. విరా. 2. 319.

సీ. వాఁకలఁ బడి నీరు వలియఁజాఱఁగ మిఱ్ఱు
లొండొండ వెలసి తృణోత్కరముల, తుదలు
పచ్చఁదనంబుతోఁ దలసూపంగ ... హరి. పూ.
7. 166.

ఉ. కోపము చూపివం బగఱకుం దలచూపఁగ
రాదు సుప్రసా,దోపగతిం గనుంగొనిన నొందు
సిరు ల్శరణార్థికోటికిన్. రామా. 1. 102.

గీ. తఱచుగా బుద్బుదమ్ములు తలలుసూపె, నాల్గు
వంకలఁ గలయ ఫేనములు గ్రమ్మె. వరాహ. 7. 61.

గీ. వేఁకి తలచూపె దాహ మావిర్భవించె.
కాశీ. 3. 121.

2. తలయెత్తుకొని తిరుగు, గౌరవముతో మెలఁగు.

సీ. ధరయే యపాంసుల తలచూపరాకుండఁ
దనకూర్మి జేని నప్పనన ముంచె. వసు. 1. 36.

సీ. తలచూపఁ బాసె నందఱలోనఁ దవ కన్న
కైవడి వానెనకట్టు కట్టె. సారంగ. 2. 150.

3. అగ్గపడు, సిద్ధపడు.

కం. తల యూఁచి యతఁడు భళిభళి, కొలువో
యిది రణమొ యిష్టగోష్ఠికథకుం, దలసూపె దిట్ట
తేజము, కలుగునకద యింతకొడుకుఁ గాంచిన
నీకున్. కకు. 2. 121.

తలచెడు అ. క్రి. (తల^1+చెడు) - పరుగెత్తుటచే జుట్టు చెదరు - 1. ధైర్యము గోల్పోవు, అధైర్యపడు.

కం. తలచెడి పాఱక బాహా,బల మొప్పఁగ నాదు
దృష్టిపథమున ధృతితో, నిలిచిన నిష్ఠుర విశిఖా,
ర్భులముంచి మదీయ సఖుని సూడిటుదీర్తున్. భాగ.
10 ఉ. 895.

సీ. ప్రహారి వర్తించెడి రాక్షస వ్యూహంబు తలచెడి
పాఱంగఁ దఱిమి కూల్చి. మై. 3. 27.

ప ... పుట్టలఁ దూరువారును గుట్టలఁ జేరువారును
నై తలచెడి విఱిగి వికావికలైన నిజసేనలం గనుం
గొని ... చంద్రా. 6 93.

2. వైధవ్య మొందు.

వా :- ఆమె తలచెడి పుట్టినింట నున్నది.

సీ. రాయరావుతుగండ రాచయేనుఁగు వచ్చి
యారట్లకోటఁ గోరాడునాఁడు. గీ. ఒడ లెఱుంగవో
చచ్చితో యుర్విలేవో, చేరఁ జాలక తలచెడి జీర్ణ
మైతో, కన్నండ బెట్లు చొచ్చెదు గజపతీంద్ర,
తెఱచి నిలుకుక్క చొచ్చిన తెఱఁగు దోఁప. (పెద్దన
చాటువు.).

తలడించు — తల్లడించు. అ. క్రి. చలించు.

లయవిభాతి .... పెలుకుఱి జరాసుతుని బలమురణ

పీఠిం, జలితదనుజావలికి బలికి భయభీతసుర, ఫలికిఁ ద్రిజగచ్చలికి హలికిఁ దలడించెన్. భాగ. 10 పూ. 1561.

తలడిల్లు – తల్లడిల్లు. న. క్రి. క్షోభపడు; బాధపడు.
చం. ... విరక్తులు తలడిల్లు వేళలు ... భాగ. 10 పూ. 962. (శ. ర. పా. 'తలడించు' ప్రాంతప్రతి. పా. 'వియోగులఁ దలఁకించు వేళలు' ముద్రి. పా.)

తలతంత్రము మి. వి. (√ తల^{1}. క. తంత్రి. త. తందిరం = సేన) తొలిసేన, ఎలగోలుమూఁక.
ఉ. ధారలువట్టఁ బంపు తలతంత్రముఁ దా వడి నంపు రత్నభం, డారము తోడ గుఱ్ఱపుదడంబులు ముంగలి వంపు సందడిం, జేరఁగనీకు మేనుఁగులఁ జిందములన్నొరయింపుము ... కు. సం. 11. 576. (యుద్ధ భూమిలో మొదట సవరణ చేయదగిన నాయకుల సముదాయము. అని వ్యాఖ్య.)

తలతల^{1} అవ్య. (√ తల^{1} త. తలైద్దలై–తల యొక్క ఆమ్రేడిత రూపము.) 1. ప్రతి అనుదాని యర్థము నిచ్చును.
చం, తలతల పారుపత్తెములు తద్దయు మించె గిరీశు చెంగటన్, నిలువఁగ వంచు నెంచి యతనిన్ విడనాడి తనున్ భజించు ... చంద్రా 1. 14. (తలతల పారుపత్తెములు ;- ప్రతివానికి నుండు అధికారము అని తాత్పర్యము.)
కం. గరుడుఁడు తోలుక తిరుగును, పురముల నాడింతు రుదరపోషణమునకున్, బరిజోగులు పెట్టెల నిడి, తరుణు లొలుచుకొంద్రు మణులు తలతలవారిన్, జై. భా. 7. 82.
వ. ... తలతలం దొరఁగు చినుకులన్ ... హరి. 2. 21. (తలతలన్ = బ్రతిదాని నుండి అని భావము.)
2. ప్రత్యేకముగా.
కం. పలుకుల కేమీ రోసము, గలిగిన మగవాఁడ వైనఁ గాచి కడంకం, దలతలఁ బట్టికొనంగా, వల దంటినొ చంపి త్రోవ వల దంటినొకో. వేం. పంచ. 1. 251.

తలతల^{2} – తళతళ. వి. 1. మెఱయుట యందగు ననుకరణము.
కం. గెలుపు ధ్రువము నీకును మెయిఁ దలతల మనుచాయ దోఁచె దైత్యాంతకుఁడుం, దెలివొంది యున్నవాఁడు. .... భార. ద్రో. 3. 17.
చం. ... వేదికం, దలదల మంచు మించు సుమనవ్యరజంబులఁ దాల్చి ... చంద్రి. 4. 80.
కం. .... తలతల మను మల్లికలం, గలఁ కల నిడి తమ్మిపూలఁ గలకల నగుచున్. మిల మిల నై తల తల నై, కల గల కలమాన్న మిడిరి కలగళ లలవల్. బహు. 4. 18.
2. ఇంచుక మెఱయుట యందగు ననుకరణము.
కం. తలతలమను చీఁకటితోఁ, దెలతెలవాఱంగ లేచి తెలియఁగ నపుడా, కలచందము నామనమునఁ, గల చందము నొక్క లైనఁ గడువేడుకతోన్. నిరం. 1. 15.

తలత్రము సం. వి. అ. న. అత్తెము, గోధ, విలుకాఁడు దెబ్బ తగులకుండుటకై చేతికి తొడుగుకొను చర్మకవచము.

తలత్రాడు వి. (√ తల^{1}) పశువుల కొమ్ములకుఁ గట్టెడు త్రాడు.
గీ. క్రేపు వాపోవఁ బట్టి లంకియకుఁ దార్చి, తోల వియఁ గొట్టి మెడ నొక్కతుండు గట్టి, గిడ్డి వెడలించెఁ దలత్రాడు కేలఁ దొట్టి, మారి వెడలించు వడువున మాణవకుఁడు. పాండు. 5. 245.
సీ. దామెన పగ్గముల్ దలత్రాళ్ళు నురిత్రాళ్ళు చిక్కంబులును జల్దిచిక్కములును. శుక. 2. 545.

తలత్రాణము సం. – తలత్రము.

తలదండ విశ. (తల^{1}–సీమ + దండ–ప్రాపు) సీమారక్షకము, మేరను కాపాడునది.
సీ. ఇలకెల్లఁ దలదండ చెలియలి కట్టయే రాజాజ్ఞ నబ్ధి పై రాదు గాక. భా. రా. అయో. 265.

తలదుడ్డు వి. (√ తల^{1}) తల గలదండము.
సీ. కొడిది పూసల నంటు కొలిపిన మొలత్రాడు తలదుడ్డు చీరణంబుల పొదియును. వేం. పంచ. 1. 578.

తలదువారము వి. (తల^{1} + దువారము) తలవాకిలి. ఇల్లు మొదలైనవాని మొదటి ద్వారము.
సీ. తలదువారంపుఁ బొంతల నంటిబోదియలును నిండుకుండలు నొనర నిలిపి. అచ్చ. రా. అయో. 10.

తలద్రొక్కు స. క్రి. (తల^1 + త్రొక్కు) 1. ఎక్కు, అధిరోహించు.

వ. ... దరదతుందిచేది రాజసమేతుండనై యేను ధరణీధరంబు దక్షిణకటకంబుఁ దలద్రొక్కెద ... హరి. ఉ. 1. 84.

2. అధఃకరించు, మించు.

గీ. విశ్వలోకేశ్వరుఁడు రఘువీరుఁ డిట్లు, పనికివత్తు వటంచుఁ జేపట్టినపుడ, భూషణంబులఁ దలద్రొక్కు పూజఁ గొంటి చాలదే యో యలంకారచక్రవర్తి. రామా. 6. 187.

తలనట్టు వి. (√తల^1) వేరుపురుగు కొఱుకుటవలన మోవు ఎండుట (శ. ర.).

తలనొప్పి వి. (√తల^1) 1. శిరోవేదన, తలనొచ్చుట.

కం. తలనొప్పి కడుపుఁగుట్టుం, బలుగురుపుం గాళ్ళతీపు పాటించుచు ... శుక. 2. 2[illegible]5.

2. - తలనొప్పివలె బాధపెట్టునది - బాధకము.

సీ. వాడకుఁ బగ యూరివారల తలనొప్పి పెంపుడు కూఁతుండ్ర పెద్దపిడుగు. గీ. అనఁగ విఖ్యాతిఁ గాంచు నాయాఁడుఁగూచి. శుక. 3. 20.

తలపండు - తలకాయ (√తల^1).

గీ. పలుకుఁ దేనియగల తలపండు వేల్వఁ, దలఁచి తలచిక్కు చక్కఁ మీఁదటికిఁ జెరివి, యొడమ కేలఁ దెమల్చుచు నడిద మెత్తి, మెఱుఁగుమిడుఁగుఱు లెగయఁగా మెడకుఁ బూనె. ద్వా. 2. 89

(వ్యవ.) ఓరి నీతలపండు పగుల.

తలపట్టు వి. (తల^1 + పట్టు) 1. తలనొప్పి వచ్చినప్పుడు శిరస్సునకు వేసికొను మంచి గందము మున్నగువానిపట్టు.

ద్వి. పెట్టిన సొమ్ములు పెట్టెలోఁ బెట్టి, దట్టమౌ కస్తూరి తలపట్టు వెట్టి. రం. రా. అయో. 91 పా. 4 పం.

ద్వి. చల ట్టి క్రొన్నెలచంద మౌనుదుటఁ, దల పట్టు లె యీ తలఁ పెట్టు పుట్టె. రం. రా. అయో. 91 పా. 80 పం.

2. సిగ పట్టుకొనుట; కలహము; పోట్లాట.

ద్వి. విరసంబు పుట్టించి వీనికి వీని, తరుణికి నొక మరి తలపట్లు చేసి, మొగములు వగులంగ మొత్తులాడించి. ద్వి. హరిశ్చ. ఉ. 1026.

తలపట్టి చూచుకొను - తలతడిమి చూచుకొను, కష్టము దాటినతరువాత బ్రతికితి మని చేతులతో తల నిమురుకొను.

ఉ. ...అమ్మని సత్కృప నేము నేమిచె,ప్పం బులి నోరికంద విడివడ్డగతిం దలపట్టిచూచుకొం,చుం బెనుచేటు దప్పె ననుచుం దివి కేఁగితి మొయ్య నొయ్యనన్. ప్రభా. 1. 91.

తలపడు స. క్రి., అ. క్రి. (తల^1 - త. తలైప్పడు) - యుద్ధమున - తాఁకు, కవియు; డీకొను.

వ. ... ఇక్కవచధారణంబుచేత రక్షితుండవై యతనిం దలపడుము. భార. ద్రో. 3. 116.

సీ. శక్రదేవుండును నక్రూరుఁడును దంతవక్త్రునిఁ దలపడి వరుస నొకటఁ, దొమ్మిదింటను నేసి ... హరి. ఉ. 8. 115.

కం. .... మత్స్యకుంజరుఁడును న,గ్గల మగుమగఁటిమి సొంపునఁ, దలపడియె సుశర్మతోడఁ దదనుజు తోడన్. భార. విరా. 8. 198.

కం. మృదువై ముంగలి సని తల,పడి మలయాని లుఁడు ... కు. సం. 5. 490.

అ. క్రి. 1. సిద్ధపడు, తొడఁగు.

కం. కలుషించి తామ్రకేతుఁడు, పలికె గదాధరునిఁ జూచి పాండవుతో న,చ్చలమునఁ బోరఁగ దొమ్మికిఁ,దలపడితివి నీకు వీరధర్మమె యనుచున్. జై. భా. 7. 178.

కం. ఇప్పిఁకను నిరువాఁగును, జివ్వకుఁ దలపడియె ... రామా. 7. 276.

2. కదియు, చేరు, సమీపించు.

గీ. ... కొమ్మ గదలి జల్లు, తలపడకమున్న వంగుళ్ళఁ దడిపెఁ దరులు. ఆము. 4. 180. (జల్లు రాకమున్న అని భావము).

తలపని వి. (√తల^1) క్షౌరము.

(వ్యవ.) వాఁడు నున్నగా తలపని చేయించుకొన్నాఁడు.

తలపన్ను వి. (√తల^1) ప్రతివానినుండియు వసూలు చేయు పన్ను (బ్రౌ.).

తలపాగ వి. (తల^1 + పాగ) శిరోవేష్టనము, ఉష్ణీషము.

సీ. తలపాగ పొరమీఁదఁ జెలఁగెడు నాయుధార్చన సల్పినట్టి దాసనపుఁబూవు. శుక. 8. 158.

సీ. తళుకు బంగరు చెఱంగుల యోరతలపాగ ... దశా. 10. 112.

తలపాటు వి. (√తలపడు) తలపడుట, (యుద్ధమున) తాఁకుట.

ఉ. నావుడు నక్కుమారుఁడు మనంబున నెంతయు రోసి యిట్లసం,భావితుఁ డైన వాని తలపాటరయన్ వగుఁబాటు గాదె ... నిర్వ. 10. 11. (వానితలపాటు – వానితో తలపడుట.).

వ. ... ఉగ్రసేన బలదేవ సాత్యకి కృతవర్మలు మున్నుగా వెడలి ప్రతివీరులం దలపడి రట్టితలపాటున హయంబుల మీఁదివారు హయారోహకులం దాఁకి ... హరి. ఉ. 6. 124.

గీ. ఎట్లు నీకును నాకును నెనయ నగుట,యట్ల కావున నీతోడ నడరి పోర, సిగ్గు గదిరెడు నైన నిస్సీమవృత్తి, దొరయ వలసెను దలపాటు దొంకు కతన. భా. రా. యు. 2086.

తలపాలు¹ వి. (√తల¹) తలపుఱ్ఱె.

గీ. పుఱ్ఱె తలపాలు నాఁ బున్కపుఱియ నాఁగ, ఫాలమున కాఖ్యలై యొప్పు ఫాలనేత్ర. ఆం సం. మావ. 25.

సీ. కమలజుతలపాలు గబ్బిబెబ్బులితోలు కోరగాఁ జీరగాఁ గొఱలునతని. సుద. 1. 116.

తలపాలు². వి. (త. తలై ప్పాళై.) స్త్రీలు ధరించెడి యొకవిధమగు శిరోభూషణము.

(అర్ధనారీశ్వరవర్ణనము) సీ. విన్నులపైఁ బాలు వెల్లి ముత్యపుజల్లి చలువలబచ్చు చెంగలువకచ్చు. పుఱియల చౌకీలు పాలుపైన తలపాలు పన్నగవిసరము బన్నసరము. వరాహ. 9. 83.

సీ. చెక్కుల క్రేవల సిరపుమించులతోడఁ దలపాలు తళుకులు తడబడంగ. విక్ర. 7. 116.

తలపిడుచే వి. ఓషధి విశేషము.

సీ. గురిగింజ ఘురివెంద తురకపత్తియుఁ బత్తితలపిడుచబ్బెంద నులియచంకె. హంస. 4. 10. (వ్రాఁత ప్రతిపా.).

తలపుచ్చె వి. (తల¹+పుచ్చె) తలపుఱ్ఱె, కపాలము.

ద్వి. ఈ యింతిఁ గొనివచ్చు నెఱిఁగిన నన్నుఁ, బోయినప్పుడె తలపుచ్చెను మ్రింగు. ద్వి. హరిశ్చ. ఉ. 1016 పం.

తలపెట్టు¹ స. క్రి. (√తలఁపు) 1. చింతించు, తలపోయు, తలఁచు.

కం. ఔ దల ధరణీపాలక, యాఁ దలవం పాయె నిప్పు డందఱలో నెచ్చోఁ దలపెట్టక నెవరి,చ్చోఁ దలపెట్ట కటు విడువు చూతువు నన్నున్. సారంగ. 2. 284.

2. ప్రస్తావించు, ప్రసంగించు, చెప్పు.

శా. పల్మాటల్ తలపెట్ట కర్కుఁ డుదయింపన్ రేపె యాలోకనిం,ద ల్మానంగ సుమంత్రచోదిత రథాధ్యాసీనఁ గావించి వ,న్య ల్మోదంబునఁ జూడ రమ్మనుచుఁ గాంతన్ నీవు గొంపోయి యా,వాల్మీకుల్ వసియించు నాశ్రమముచేర్వన్ దించి రమ్మా వెసన్. ఉ. రా. 6. 222.

గీ. బయిసిమాలించుఁ దన పిన్నవయసు నాఁటి, పడుపు సుద్దులు దలపెట్టి పాఁతజోలి, నోరు విడివడ్డఁ బచ్చిబూతే రచించు, వివిధమాయామయోపేత వేశ్యమాత. వైజ. 2. 84.

అ. క్రి., స. క్రి. ఉద్యమించు, ప్రారంభించు.

చం. చెలువకు బిడ్డకుట్లు విలసిల్లఁగ భిల్లపురంధ్రు లంతలోఁ, బిలువరె మంత్రసానిఁ దలపెట్టరె కాయముఁ గూర్ప లేమకున్, జలకముఁగాఁ పరే ... కాళ. 3. 26.

కం. వెఱ పాకయింతయు లేకీ, తెఱఁగున మిము నెవ్వఁ డింత తెగి చేసెనొకో, యెఱిఁగెఱిఁగి యుండి యకటా, కొఱవిం దలఁ గోఁకుకొనుటకున్ దలపెట్టెన్. రాజ. చ. 2. 23.

గీ. ... పల,యన్న యిప్పనిఁ దలపెట్టె నైన నేమి, వచ్చితివి కదరమ్మని వానిఁ గొనుచు. ఉ. రా. 2. 302.

తలపెట్టు² స. క్రి. (√ తలపడు) తలపడఁజేయు (తాఁకించు, ఎదుర్కొనఁజేయు).

చం. తనభుజశక్తి లేక యొరుదర్పమ యూఁది పరాక్రమింప వ,చ్చిన నది సెల్లునే కులవిశిష్టుని సువ్రతు వృద్ధు నార్యు భీ,ష్ముని నెసకొల్పి సేవలకు ముఖ్యుఁడ వీ వని యుబ్బఁ జేసి యీ,సునఁ దల

పెట్టి చంపికొనఁ జూచె సుయోధనుఁ డింత నేమగున్. భార. ఉద్యో. 4. 207.

చం. ... ఉపాయపుఁ బ్రేలరిమాట లాడి ధీరుల మదికైన నూరక విరోధ మొనర్చుచు నుండు రాజులం, బెలుచన రేఁచి తెచ్చి తలపెట్టు వినోదపుఁ దీఁట వోవఁగన్. హరి. పూ. 5. 92.

తలపొలము వి. (తల^{1} + పొలము - పొలముతల. త. తలైప్పులమ్) 1. గ్రామము చివరభాగము, పొలిమేర వెంబడి నున్న పొలము.

కం. తఱకలచొప్పయ చాలును, మఱచియుఁ దల పొలముదిక్కు మసలెడిపనికిన్, వెఱతునని పిఱికి తనమున, నెఱి విఱుగుదుగాక సత్యనిష్ఠఁ దలఁపుదే. భోజరా. 4. 211.

2. ఊర్ధ్వప్రదేశము.

కం. తెల తెల వేగిన నగ్గిరి, జలజలఁ బ్రవహించు సెలలచప్పుళ్లు శిఖావలకుల కేకాకల, కలములుగల తలపొలంబు గనుఁగొను వేడ్కన్. మనుచ. 4. 12.

సా: సాదు రేఁగినఁ దలపొలమువఁగాని నిలువదు - సాధు వగునెద్దు చెలరేఁగినచో ఊరిచివరభాగమువఁ గాని ఆఁగదు (సాధు వగు వాఁడు కోపాదులచే చెలరేఁగు నెడల తుదముట్టింపక పూనినపని విడువఁడు అని భావము).

కం. అనుజులకు నడ్డపడి యేమిని జేయఁగనీమిఁ జూచి మెచ్చితిగా కీవును సాదు రేఁగెనేని, న్విను తలపొలమునన కాని నిలువదు సుమ్మీ. భార. ఉద్యో 2. 3.

ద్వి ... నేఁ గినిసితినేని, చక్కఁబెట్టఁగ తేరు సాదురేఁగినను, బొక్కి నిల్వదు తలపొలమునఁ గాని. ద్వి. హరిశ్చ. ఉ. 1260 పం.

శ్లే: సాదు రేఁగినఁ దలపొలమున నిలువదు - సాధు వగునెద్దు చెలరేఁగినచో ఊరిచివరభాగమునఁ గూడ నిలువదు (సాధు వగువాఁడు కోపాదులచే చెలరేఁగినచో హద్దు దాఁటి ప్రవర్తించునని భావము).

గీ. మన్మథావేశ విలసన మహిమ నెఱపు, తపసిఁ గని సాదు రేఁగినఁ దలపొలాన, నిలువ దను మాట నిజ మయ్యె నేఁ డటంచు, మగువ నవ్వుచుఁ జేఁతకు మాఱుచేసె. కళా. 3. 37.

ఉ. ... నిజతపోమహిమంబులు వీటిఁబుచ్చి లజ్జాగరిమల్ దొఱంగుటలు చాలక యాతఁడు దొంగకూటి కేలాగునఁ జొచ్చెఁ దాఁ దల పొలంబున నిల్చునె సాదు రేఁగినన్. విప్ర. 5. 41.

తలపోఁత వి. (తలఁపు + పోఁత) 1. ఊహ; అభిప్రాయము.

కం. కలదో లేదో యనియెడు, తలపోఁతయ కాని నిశ్చితము గాదు సురాదులకుఁ బునర్జన్మంబున, కలిమియు లేమియును వరులు గానమిదప్పె. భార. అను. 5. 162.

ఉ. దేవుఁడొ మానియో యని మదిం దలపోఁతలు నాకె వానినిన్, వేవురు వేయిచందముల నింద యొనర్చెదరు ... పరమ. 2. 176.

ఉ. ప్రాఁతల మేము నీకుఁ బలుమాములఁ బొందక యున్ననాఁటినీచేఁతలు గంటి మందఱకుఁ జిత్తముల న్వెలిఁ దోఁచునూఁతలుం, బూఁతలు నీవ యొండుదలపోఁతలు లేఁతలు మమ్ము నెమ్మెయిన్, లాఁతులఁ గాఁ దలంపకు నలంపకు చాల నలఁగి యుండఁగన్. ఉ. హరి. 4. 93.

2. ఆలోచన.

కం. అటు లేనియుఁ జెప్పెద నీపాటిపాటితలపోఁత లెల్లఁ బోవ నడుపుము. పాండు. 5. 50.

సీ. దైన్యంబు తలపోఁతఁ దలకొన్నఁ జెలువ కాననమున వెల్లఁదనంబు గదిరె. భార. విరా. 2. 106.

కం. తలవరి పలికిన పలుకుల, కలరూపిట్టి దని యెఱుఁగఁగా నేరక వారలవలనఁ దెలియుతలఁపునఁ, దలపోఁతకుఁ జొచ్చి యేను దగ నిట్లంటిన్. దశకు. 4. 17.

3. కోరిక; వలపు, మోహము.

సీ. మెచ్చులు వచ్చిన మిగుల నానందించు మనముల తలపోఁత కనువు గొనుచు. నిర్వ. 8. 76.

చం. ... నన్ను నెత్తెఱఁగుననైనఁ బొందఁగ మదిం దలపోఁతయ కల్గెనేని క్రచ్చఱ మునివర్గ వాహనుఁడవై చనుదెమ్ము ... భార. ఉద్యో. 1. 176.

ఉ. లాఁతితనంబు చేసి యబలా యెఱిఁగింపక నిల్వ నోపుదే ... ఈఁతలున్, మ్రోఁతలు నైన యట్టి తలపోఁతలు గంతునివీఁక చేఁతలున్. పి. శకుం. 3. 58 (ఈఁతలున్ బోఁతలు. అని ముద్రి. పా.).

సీ. ఏఁచినతలపోఁత దాఁచెద మంటిమా నిట్టూర్పు గాడ్పులు రట్టుసేయు. వరాహ. 4. 18,

4. విచారము, చింత.

గీ. తనయు లందఱుఁ బొలియుట వినినయడలు, మానసంబు దహింప నమ్మనుజవిభుఁడు, వొగులుచును వచ్చెనను తలపోఁతఁజేసి, యుల్లమక్కటికమున జొత్తిల్లుచుండ. భార. స్త్రీ. 1. 117.

గీ. ... వగ పన వగ యనఁ తల,పోఁత యనఁ జింతయా .... ఆం. భా. 1. 102.

కం. తనరు ననిష్టాగమనం,బున నగుతలపోఁత పేరువో చింత యనన్. కావ్యా. 1. 71.

కం. ములుకులు గాఁడినగతి ముని,పలుకులు వీనులకుఁ దోఁప భయసంగతి మూ,ర్ఛిలి తనకుఁ దానె తెప్పిఱి, తలపోఁతకుఁ జొచ్చె నిట్లు దశరథుఁ డాత్మన్. చం. రా. 2 62.

తలపోఁటము సం. వి. అ పుం. తంగేడు (వృ. వి.) (సర్వశబ్దసంబోధిని).

గీ. ... తలపోఁట మగును దంగే డన భవ. ఆం. భా. 2. 62.

తలపోయు - తలఁచే. అ. క్రి. (తలఁపు+పోయు. శ. ర.). 1. యుక్తాయుక్త విచారణచేయు, వివేచించు; మంతనముచేయు.

ఉ భూసురవర్య యింత తలపోయవు నీ చదువేల చెప్పుమా. మనుచ. 2. 72.

కం. నాతోఁ దలపోయక రో,షాతురతం బ్రతినవట్టి తవనీ నాథ,వ్రాతంబు వినఁగ నిట్టులు, చేతాఁకువ డెప్పరంబు నేసితి కంటే. భార. ద్రో. 2. 302.

2. సంకల్పించు, ఎంచు.

ఆ. పాఱుఁ డనఁగఁ బరఁగు బ్రహ్మర్షి మాతండ్రి యతఁడు విద్య లెల్ల నభ్యసించి, తపము నిచ్చఁ జేయఁ దలపోసి కీరభృం,గాభిరమ్యమైన యాశ్రమమున. మనుచ. 6. 19.

3. విచారించు, చింతించు.

కం. అని మనమునఁ దలపోయుచుఁ, దనతమ్ముని నల్ల నెత్తి దండడి దొరఁగం, జనుదెంచునశ్రుపూరము, కనుఁగవలో మ్రింగికొనుచుఁ గామిని పలికెన్. భార. విరా. 2. 79.

చం. ... అత్మలో,' హారి తలపోసి సౌఖ్యముల నందఁగ ... విక్ర. 1. 71.

ఉ. భామిని గోరె నావెలఁగ పండులు గోయ నుపాయ మేది యా,భూమిపనందనుండు దలపోసి పథంబునఁ జచ్చియున్న శా,ఖా మృగమందుఁ జొచ్చి తమకంబున వృక్షము ప్రాఁకె ... భోజరా. 5. 245.

స. క్రి. 1. ఎంచు, భావించు, తలంచు.

కం. ... కళేబరము నెవ్వఁ డాత్మగాఁ దలపోయున్. ఆము. 3. 68.

2. విచారణ సేయు, పరిశీలించు.

గీ. తలవకారంబు శ్వేతాశ్వతరము ననెడు,నుపనిషత్తులు తలపోయు నొయ్యనొయ్య. కాశీ. 2. 151.

వ....మీరు నాసారిముఖబర్హిర్ముఖులు జాతిఁ దలపోయ భ్రాతలు ... ఆము. 6. 31.

చం. చిఱుతతనంబునం దగవు చిత్తమునం దలపోయ లేక ... భార. ఉద్యో. 3. 361.

3. అలోచించు.

గీ. దీని కెయ్యది కార్యంబు దాని నీవు, బుద్ధి నుచితంబుగాఁ దలపోయు మనుడు. భార. ద్రో. 1. 225.

4. స్మరించు, జ్ఞప్తికిఁ దెచ్చుకొను.

సీ. కంబుకంధర చెన్నుకైవడి దలపోయు నంగన సౌకుమార్యంబు దలఁచు. భార. విరా. 2. 282.

గీ. చిన్నవాండ్రకు నేమైన సిరులు వేఁడి, తెచ్చి రక్షించుకొనుము నాదేహ మెడలె, నొగిలె సర్వే జనాన్సుఖినో భవం త,నియెడివాక్యంబు తలపోయు నిర్మలాత్మ. కుచేల. 1. 45.

చం. అపుడు మనంబులోన ననయంబు పతిం దలపోసి ... కళా. 4. 90.

కం. ప్రోపు దలపోసి నిలువక, పాపాత్మకమై కిరాతబల మటు పాఱెన్. మనుచ. 4. 104.

5. కోరు, కాంక్షించు.

కం. కనకధరాధరచాపుఁడు, తనపతి గావలె

నటించుఁ దలపోసి మహా,వనమునకుఁ జనియె జననీ, జనకుల యనుమతిఁ దపంబు సలిపెడు కొఱకున్. వరాహ. 6. 15.

తలప్రహారము సం. వి. అ. పుం. అఱచేతిదెబ్బ.
ఇశ్లే: తలఘాతము.

తలబిరుసువాఁడు విశే. (√తల¹) మూర్ఖుఁడు, మొండివాఁడు (బ్రౌ.).

తలబీకనకాయ విశే. (√తల¹) కలఁతనొందినది, చెల్లాచెదరైనది.
కం. చిలువదళవాయు లప్పుడు, తలబీకనకాయలై యథాయథలై కూ,కులువత్తులునై మొనతల, నిలువక శేషాహికడకు నెఱి చెడి పాఱన్. జై. భా. 7. 102. (శ. ర. తలబీకరకాయ అని బ్రౌ.).

తలమాటు వి. (తల¹+మాటు - ఉత్తరభాగము యొక్క మఱుఁగువడుట) భావినాశము, రాఁబోవు చేటు.
కం. అలఘురఘువంశమునకుం, దలమాటించుకయు లేమి తథ్యముగా నీ,వలన సమస్తంబును నేఁ, దెలిసితి నామనము కలఁక దీఱె మహాత్మా. నిర్వ. 9. 63.

తలమానికము వి. (తల¹+మానికము) శిరోరత్నము, అలంకారముగాఁ దలపై బెట్టుకొను రత్నము.
ఆ. కలువ విరుల తేనిఁ దలమానికము గాఁగఁ, దాల్చినట్టి దొరకు ... చెన్న. 1. 117.
విశే. శ్రేష్ఠము.
కం. కన్నియ తలమానిక మగు,నన్నాఁగటిచాలి పేరి యతివన్ .... రామా. 5. 189.
కం. నిలిపిన రాగవుఁ డన్నెలఁ, తలతలమానికముఁ జూచి తలవంచి మదిన్, దలముగ వగపును నానయు, నలుకయుఁ బొడమంగ నిట్టు లని వాక్రుచ్చెన్. అచ్చ. రా. యు. 571.

తలమానిసి వి. (తల¹+మానిసి) ప్రధానపురుషుఁడు, యజమానుఁడు.
ఉ. దాయలు గూడి యెవ్వరు వితా నిను మాతల గాక యుండ ని,మ్మాయలు వన్ని రింత చలమా తలమానిసి వింట వింట నీ, వేయఁగ నేరవో ... వాల్మీ. 2. 122.

తలమాళిగ వి. (√తల¹) ఏనుఁగు కుంభస్థలము నందలంకారముగా నుండెడు వస్త్రాచ్ఛాదన విశేషము.
సీ. డంబు మించిన పగడపుఁ దలమాళిగ నాణెంపుఁ బెద్దకట్టాణిగద్దె. ప్రబంధ. 52.
సీ. వలరాజు మదదంతి తలమాళిగ యనంగఁ గలికి చన్నులఁ బట్టుకంచె లమర. వాల్మీ. 8. 80.

తలమాసు వి. (తల¹+మాసు - క. మాసు - జరాయువు.). తల నంటుకొన్నమావి.
కం. తా నెత్తికొంటి రక్కల, నేనియుఁ దల మాసువోని నెత్తురుకుదుమున్, సేనానిఁ జేసి రజ్జున, దానవపతిమీఁద నడవఁ దగునే నీకున్. కు. సం. 10. 530. (తలమానువోని - అప్పుడే పుట్టిన అని భావము. "నడవఁ దగునే మీకున్"అని యుండఁదగును).

తలమించే అ. క్రి. (తల¹+మించు) అతిశయించు, మించు.
సీ. తలతలమంచుఁ దలమించువలిమంచు వాలించు వలిపపావడలు గట్టి. రా. వి. 3. 117.
కం. పెల్లుకొనఁ గురిసి రప్పుడు, దళ్లుగఁ దమ చూడ్కులకును దలమించుచు భూ,వల్లభుపైఁ బురభామలు, కొల్లలుగా లాజమిళితకుసుమాంజలులన్. కవిక. 3. 160. (శ. ర. పా. దలమిచ్చు అని ముద్రి.).

తలమిగులు అ. క్రి., స. క్రి. (తల¹+మిగులు) ముందటికిపోవు, అతిక్రమించు.
కం. కని యశ్వత్థామయుఁ గృపుఁ,డును గృతవర్ముఁడును నెక్కుడు బరవసమునన్, మన సేనకుఁ దలమిగిలిన, మనుజేశ్వర కవిసెఁ గ్రీడి మద మెలరాఁన్. భార. శల్య. 1. 242.
కం. వడముడిఁ దలమిగిలి రయం, బడరఁగ సహదేవుఁ డత్యుదగ్రత మెఱయం, దొడరి ... భార. శల్య. 1. 376.
(వ్యావ.) వాఁడు ఆవ్యాపారములో తలమిగిలి యీవలఁ బడినాఁడు - నష్టపడి ప్రాణములతో తప్పించుకొనినాఁడు.

తలమిన్న వి. (తల¹+మిన్న) శిరోమణి, శిరో

రత్నము (చూ. మిన్న.).
విశ. శ్రేష్ఠము.
చం. అలరుల తీవయుయ్యల యొయారపుటాటలఁ
గన్న యున్నెలం, తలతలమిన్న .... రావి. 3. 96.
గీ. మిళిత ఘనసారమై నున్న మిగిలి కదిసి,
యంతరము సూత్రమున కీక యలరి జోడు, వదల
కమితరసప్రౌఢిఁ బొదలి మెఱయు. నన్ను తల
మిన్న వలిగుబ్బచన్నుఁ గవకు. వసు. 2. 42.

తలమీఱు అ. క్రి. (తల^1) ముందఱికివచ్చు.
కం. తలపడి తలమీఱినకా, ల్బలములఁ బొడిచే
య ... భార. విరా. 5. 31.
స. క్రి., అ. క్రి. మించు, మీఱు.
ద్వి. కొండంతవేడ్కఁ గైకొని చూచుచుండ,
నొండొరుఁ దలమీఱి యొగి భీష్మనరులు, ను
తవాయువేగ మనోవేగములకు, నతితీవ్రగతిఁ దేరు
లపుడు వర్తింప. ద్వి. భార. 4. 74. పొ.
ఉ. నావుడు వాయునందనుఁడు నందన పొమ్ము
చమూవధూటి నీ, కైవస మైన లెన్న యటుగాక
నినుం దలమీఱె నేని దా, దావుల నిల్చి మద్భుజ
గదాపటువిభ్రమతాడనంబులన్, జీవ యడంతు
నెందు గురుశిష్యుఁగదా మతిగాంతుఁ గనల్.
జై. భా. 2. 51.
ద్వి. దశకంఠుసేనతోఁ దలపడి యుండు, దశకంఠు
మంత్రులఁ దలమీఱి కెడపె. రం. రా. ఉ. 56 పొ.
16 పం.
సీ. తళుకుతో లజ్జకుఁ దలమీఱి క్రాలెడు నిడు
వాలుఁ జూపుల నిశితగతియు. కావ్యా. 3. 41.,
పాండు. 4. 282.

తలము^{1} - తరము.
వి. (విధము, తెఱఁగు.).
చం. నెలకొను జూట సొంతటి నీనవకైరవిణీ వధూ
టితో, లలితసుధాంశుఁ గూర్చిన తలంబున...
కువల. 1. 3.
విశ. (శక్యము.).
కం. ఈసును రోసము గల దు, శ్శాసను నొప్పించి
పఱపి చతురంగములన్, గాసిలఁ జేయుచు
నట్లు, ల్లాసముతో మెలఁగఁగాఁ దలంబె యొరుల
కున్. భార. ద్రో. 2. 139.
చం. ... పౌండ్రకభూ, పతి బహు లోహభార దృఢ
భార దృఢధారకఠోరచక్ర ము, ద్ధతిఁ గొని నీ
తలంబె యిది దాఁకిన నోర్వఁగ నంచు నేసినన్.
ఉ. హరి. 3. 101.
మ. తలమే బ్రహ్మకునైన నీనగమహత్త్వం బెన్న...
మనుచ. 2. 12.
జ : తలముదప్పు.

తలము^{2} వి. పతాము (శ. ర.).

తలము నం. విశ. (అ. ఆ. అ.) చల్లనిది, శీతము.
వి. అ. పుం. 1. చపేటము, చాఁచిన వ్రేళ్ళు గల యఱచేయి. 2. తాటిచెట్టు. 3. శైత్యము, చలువ. 4. గర్తము, గుంట. 5. త్సరువు, కత్తిపిడి. 6. హస్తము, చేయి. న. 1. వింటి దెబ్బ తగులకుండఁగ చేతికి తొడుగుకొనెడి అత్తెము, గోధ. 2. పాతాళము, అధోలోకము. 3. సమప్రదేశము మిట్టపల్లములు లేక సమముగా నుండుచోటు. 4. తాటిపండు. 5. అక్షము, పదునాఱు మాషముల యెత్తు. 6. పరిమాణము. శిశు. 2. 111. 7. కార్యబీజము, కారణము. 8. కాననము, అడవి. 9. పాదముయొక్క క్రిందిభాగము. (ఉదా:- పాదతలము) 10. ప్రదేశము, స్థలము. (భార. అను. 4. 438.) 11. ఆవశ్యకత.
ఉత్సాహ. బలిమిఁ బట్టఁగలిగి పాశుపతము దొడుగ
నేటికి...నీకు నలుగఁగాఁ, దలము గలదె నన్నుఁ
బనుపు దశుఁబట్టి తెచ్చెదన్. కు. సం. 2. 194.
పుం. న. 1. కుడిచేతితో వీణతంతులు మీటుట. 2. క్రిందిభాగము, అడుగు. (ఉదా:-తరుతలము) 3. స్వరూపము.

తలముదప్పు అ. క్రి. (తలము^{1}+తప్పు) 1. శక్తిమీఱు, అశక్యమగు.
ఆ. అనుడు వకులుఁ డిట్టు లను దేవ తమతమ,
నేర్పుపనులవెంట నెగడి బ్రతుక, వలయుఁ గాక
నగరఁ దలముదప్పిన మెలం, కువలకలుపు లియ్య
కొనుట తగునె. భార. విరా. 1. 266.
గీ. కొంతమాత్రపుటీవి గాకింతలేసి, దలముతప్పిన
యీవులు తగునె యియ్య. హరిశ్చ. 4. 80.
2. మేరమీఱు, అమితమగు.
సీ. తన రూపునకుఁ దోడు దలముదప్పిన గర్వ

మరకంటఁ జూడఁ డే నరిగినపుడు. కాశీ. 7. 70.
ద్వి. అలఘుసత్యవ్రతుం డగు హరిశ్చంద్రుఁ, దలము దప్పినయట్టి ధనరాశి వేఁడి. ద్వి. హరిశ్చ. పూ. 441 పం.

తలమునుఁగు అ. క్రి. (√ తల^{1}) అతిశయించు, మిక్కుటమగు; దుర్భరమగు.
కం. అని తలమునిఁగిన వగలం, దను మఱచి దశాననుండు ధరపై మూర్ఛిల్లిన... భా. రా. యు. 1897.

తలమునుక(న్క) వి. (√ తలమునుఁగు. త. తలై ముఱుక్కు) శిరస్స్నానము (శ. ర., బ్రౌ.).
వివ. 1. తలముంచువది (ఒక్క కు. సం. లో తక్క తక్కిన ప్రయోగములం దెల్ల బహువచన రూపమే కాన్పించుచున్నది.).
కం. ఇలఁ జిత్రము తారకుకర, తలసంగతమైన ఘోర తరవారి సారన్, నిలుపగుఁ దనుఁ జొర కదరినఁ, దలమునుక యగు న్విరోధి తతి కబ్జభవా. కు. సం. 4. 370. (బాధకము అని రెండవ యర్థము.).
కం. కట్టా తలమునుకలు నై, దట్టపువిరహాబ్ధి తెరలు తరుణుల నేఁచన్. భాగ. 10 పూ. 1000.
కం. బలశశిహార భాషలకును, బోలుపుగ మితిలేని మాడ్కి మొలబంటై ఱొమ్ములబంటై మెడ బంటై, తలమునుకలు నయ్యె నరసధరణిపు కీర్తుల్. నరస. 5. 84.
ఉ. అత్తరళాయతేక్షణకటాక్ష విలాసరస ప్రవాహముల్, కుత్తుకబంటి తామరలకుం దలమున్కలు గండుమీలకున్. విజ. వి. 3. 15.
ఉ. స్థిరజయుఁడైన శౌన నరదేవు యశోవనరాశి శారదాంబురుహ విశాలనేత్ర తలమున్కలు నై విహరించు మించుగన్. కకు. 1. 70.
2. అతిశయించినది, అధికము, మిక్కుటము.
కం. ఊహలు కుత్తుకబంటై, మోహము తలమునుక లగుచు ముద్దియ మదిలో, బాహాబాహిఁ గచాకచిఁ, గూహకమతి పట్టి పెనఁగి కో యనుచు వడిన్. హంస. 2. 32.
కం. వలచి యతఁడు కడుమోహము, తలమునుకలు గాఁగ మరునితామరవిరితూపుల కకవికలకు లోఁబడి, మలయుచుఁ దా వెంట జాలి మాలం దిరుగున్. హంస. 5. 126.
సీ. మును దలమున్క లౌ మోహాంధకారంబు వెనుక దీసినరీతి వేణిదనర. దశా. 7. 171.
3. దుస్సహము, దుర్భరము; బాధకము.
వ. ... గురుండు మొదలైన యందఱకును నా ధనంజయుపోరు దలమునుక లయ్యె ... భార. భీష్మ. 3. 219.
సీ. మద్బాహువీర్యంబు మహిత వీర్యంబును దలమున్కలైన సద్ధర్మవృత్తి. గీ. సంగరము సేయఁ జాలక శత్రులిట్లు, నొంప సద్గతి వడయుట సొంపు గాదె. భార. శల్య. 2. 408.

తలము(డులు)ళ్లు వి. బ. (√తల^{1}) ఇతరులకు జుట్టు దొరకకుండ దొంగలును క్రూరజంతువులకు శిరస్సు దొరకకుండ వేఁటకాండ్రును ముండ్లలోపల పెట్టి వేసికొనెడుజుట్టు ముడులు; చోర సాధన విశేషము.
సీ. భవన దీపాహిత భ్రమరపేటిక వాలుకాభస్త్రి తలముళ్లు గ్రద్దగోళ్లు. వేం. పంచ. 3. 199.
కం. బలపముఁ గన్నపుఁ గత్తియుఁ, దలముళ్లును జొక్కు నీలిదట్టి యినుముఁ జీమల క్రోలు గ్రద్దగోరును, ములుబంతియుఁ గత్తెరయును మొదలగు వానిన్. పరమ. 4. 184.
ద్వి. మొలనీలి కాసెలు మోటకత్తులును, దలముళ్లు బదనికదండకడెంబుఁ, గలిగి భయంకర కాల కింకరుల, పొలుపున గర్జించు పొలపర్లు గలసి. ద్వి. హరిశ్చ. పూ. 565 పం., పి. శకుం. 1. 113.
సీ. జొత్తుదళ్కొత్తుజుంజురు ముంగురుల కొరశిఖలపైఁ దలముళ్లు చేరఁజుట్టి. ప్రబంధ. 127.
చం. వలలును బోటుకోలలు సివంగులబండ్లు ముకుంద బల్లెముల్, తలముడు లుర్లు బోనులు తెరల్ మెఱుఁగీఁటెలు ప్రోగుచుట్టలున్ ... విచిత్ర గదాధనురాది సాధనంబులు దవరంగ వెంబడిని బోఁగి చెలంగుచు నేఁగి రొఁడొరుల్. ఇందు. 2.58, ద్వి.పరమ. 6. 485 పొ.

తలమోసల వి. (తల^{1} + మోసల) మొగసాల యొక్కతల.
ఉ. ముజ్జగ మేలువేల్పు తలమోసల నుండి వివాహయత్నమున్, సజ్జ మొనర్ప .... వసు. 5. 78.

తలయంపి - తలాఁపి, తల్లఁపి వి. (తల^1) 1. తలగడ, ఉపధానము.

గీ. అట్టిచే దలయంపి గా నవ్విభుండు, దర్భశయనుఁడై వాసరత్రయము నియతి, నుండ .... భా. రా. యు. 213.

వ. ... ఒక్కనాఁడు తనకుఱువు తలయంపి గా నిజనాథుండు నిద్రితుండై యున్న యవసరంబున ... భార. ఆది. 2. 157.

సీ. ఎలమి నొండొరులకుఁ దలయంపులుగఁ జేయు బాహులతలు జన్మఫలము లొంద. నిర్వ. 8. 74.

గీ. కనకశైలంబు తలయంపి గా శయించి, చిదిపి రా లేరఁ బోయినచెలువు గాదె. రుక్మా. 4.65.

సీ. ... తల, గడ తలాడ తలాఁపి తలయంపి యొరగు నా నుపధానసంజ్ఞయై యొప్పుచుండు. ఆం. భా. 2. 164.

2. (పండుకొనునపుడు) తలయుంచుకొనెడు దిక్కు.

చం. అడుగులయందు శౌచవిధి యాత్మ నొనర్పఁ దలంప కీవు గా,ల్గడ దలయంపి గా నిదురఁ గైకొన ... హరి. పూ. 1. 87.

ద్వి. తల నిడి కాల్గడ దలయంపి గాఁగ, నలఁతమై నిద్రించునాదితిఁ జూచి. రం. రా. బాల. 48 పా. 1 పం.

తలయారి – తలవరి.

(ఆరక్షకుఁడు, ఆరెకుఁడు.).

ఉ. ఆతటిఁ గొంచుఁబోయి తలయారులు ఘోర వనాంతరస్థలిన్, జేతులుఁ గాళ్లు దున్కలుగఁ జేసిన ... సారంగ. 3. 170.

తలయుద్ధము సం. వి. అ. పుం. అఱచేతిదెబ్బలతో చేయుయుద్ధము.

తలయె(లె)త్తు అ క్రి. (తల^1 + ఎత్తు) 1. తల పైకెత్తు, ఉన్నమితశిరస్కమగు (గౌరవము, లజ్జాశూన్యత మున్నగు వానిని సూచించును.).

(వ్యావ.) వాఁడు నలుగురిలోను తలయెత్తికొని తిరుగుచున్నాడు.

కం. చెలువుఁడు సెప్పక పోయిన, సొలపున నొక ముగ్ధ మున్ను చూడ ననుచు నొఁ,దల వంచి యుండఁజాలక, దలయెత్తెను లోన మరుఁడు దలయెత్త నృపా. భాగ. 10 పూ. 1066.

కం. ఏ నటె నాకూఁతురి నటె, మానవుఁ డటె నగరు చొచ్చి మాతులమునకున్, హాని యొనరించెఁ గన్నులఁ, గానఁడు దలయెత్త రోఁతగాదే నాకున్. ఉ. హరి. 5. 217.

2. పొడసూపు, కనఁబడు.

సీ. దరహాస చంద్రికాంకురములు దలలెత్తె నుదితేందుబింబమై యొప్పె మొగము. కవిక. 3. 18.

చం. జిలిబిలిపోవుకోరికలు చిత్తములం దలలెత్తి దేహముల్, పులకల నీనఁగా ... విక్ర. 4. 224.

3. పెరుఁగు, వర్ధిల్లు.

కం. ఇల భరియింప నృపాలుఁడు, తలయెత్తిన నాఁడు మొదలు ధైర్యముతోడ, న్దలలెత్తిరి ఫణివల్లభ, కులశైలదిగంత దంతికూర్మకిటీంద్రుల్. తపతీ. 1. 75.

చం. మదువుల నున్నసీ రిపుర మందవిహారము మానె వాయువుల్, పడమర సాగఁ బర్వతములం దవము ల్దలలెత్తె నెండలన్. వేం. పంచ. 4. 465.

4. చెలరేఁగు, విజృంభించు.

గీ. అన్నదమ్ములమై యుండి యకట మనల, నొరులు దలలెత్తి చూడ నొండొరులతోడఁ, బెనఁగ నేటికి .... భార. స్త్రీ. 1. 159.

కం. చెలువుఁడు సెప్పక పోయిన, సొలపున నొక ముగ్ధ మున్ను చూడ ననుచు నొఁ,దల వంచి యుండఁ జాలక, తలయెత్తెను లోన మరుఁడు దలయెత్త నృపా. భాగ. 10 పూ. 1066.

చం. కడు నధికప్రతాపనిధి కాలవశంబున నస్తమింప న,ల్గడఁ దలలెత్తుహీనుల ప్రకారమునన్ రవి గ్రుంకఁ దారకల్, పొడిచె ... వరాహ. 4. 142.

5. తెగు, సాహసించు.

ద్వి. కర మొప్ప నీరక్ష గలిగిన నన్ను, సురరాజు తలయెత్తి చూడంగ వెఱచు. రం. రా. అయో. 104 పా. 11 పం.

ద్వి. పరఁగ మాచేవాని బాధలు వినియు, ధరణీశు లెవ్వరు దలలెత్తరైరి. రం. రా. ఉ. 138 పా. 8 పం.

తలయేరు^{1} – తలనొప్పి. వి. (√ తల^1 + ఏరు^{2})

1. శిరోవేదన, తలనొచ్చుట.

కం. ... వగరును, దలయేరును మక్కసయును దల

కొనుదెంచెన్. భార. ఆది. 3. 191.

కం. సన్నపుఁదలయేరున మయి, యన్నకొనుచు నాము దిన్నయట్లై రాఁగా, ఖిన్నుఁడనై పురి కేఁగితి ... మనుచ. 5. 22.

2. పశురోగవిశేషము.

ద్వి. తలయేరు తొడకువాతము కల్లవాఁపు, వల దొబ్బ తెవులను నాదిగా నెన్నఁ, గలపసరాల రోగ ములకు నెల్ల. వవ. 1. 41 పొ. 5 పం.

తలయేరు² వి. (తల¹+ఏరు¹) పొలము దున్నుట కేర్పఱచిన నాఁగళ్లలో ముందునడచునాఁగలి. (బ్రా.).

తలయేఱు వి. (√తల¹) మందాకినీనది.

గీ. అభ్రగంగ శిఁస్రోద మలరును దల, యేఱు వంగ ... ఆం. భా. 3. 60.

సీ. తలయేఱు దాల్చి గట్టులు వట్టె నగధన్వి ఫణి నాయకుఁడు గూఢపదము నొందె. గీ. ... రాఘ వేశ్వరుఁ డమోఘ,సాయకము వింట సంధించి వేయఁబూన. రామా. 5. 312.

(ఈ రెండు గ్రంథములందును రేఫ శకటరేఫముల కైక్యము చేయఁబడినది).

తలరారు - తనరారు అ. క్రి. (తలరు+ఆరు¹ చూ. తలరు) ఒప్పు.

కం. తలతల మను నపరంజిం,దలదల మనుఁజెలువ బల్లిదపుడాల్పులువిం,తలఁ దలరారెడు నమ్మెలఁ, తలతలమానికము నెన్నఁ దరమే మాకున్. అచ్చ. రా. బాల. 137

తలరు అ. క్రి. చలించు, కంపించు, వణఁకు.

ఉత్సాహ. అతులశౌర్యుఁ డనిలతనయుఁ డమిత వాహినీపదా,హతి ధరిత్రి దలర నిట్టు లరిగి, ... భార. సభా. 1. 244.

శ్లో. స కంపయన్నివ మహీం బలేన చతురంగి ణా. సం. భార. సభా. 31. 19.

2. జంకు, వెనుదీయు.

కం. పలుకుల నొప్పదు బీరము,గలవేని రణంబు సేయఁ గడఁగుము నీదో,ర్బల మిప్పుడ యుడిపెద నని, తలరక యేయుచుఁ బినాకి దాఁకెఁ గిరీటిన్. భార. అర. 1. 309.

చం. ... నా,కొలఁది యెఱుంగ కెవ్వఁడొకో ఘోరపుఁజిచ్చిటు చీరఁ గట్టెడిన్. మార్క. 1. 151.

3. సంభ్రమించు, త్వరపడు.

చం. పెళ పెళ మబ్బు బిట్టురుమ భీతి విదూర శిలాంకురచ్ఛటో,త్పులకిని యై ప్రియు న్నదుర వోవుహరి న్వడిఁ గౌఁగిలింపఁగాఁ, దలరి ధరిత్రి సాఁచుగరు దాల్చినకేలన ... ఆము. 4. 101.

4. కలఁగు, క్షోభించు; బాధపడు.

చం. ... ముక్కున వాతను నెత్తు రొల్కఁగాఁ, దలరఁగ సారథిం జఱచె ... భార. ఆది. 5. 199.

కం. బలదర్పధైర్యశౌర్యో, జ్జ్వలు లగుధృతరాష్ట్ర సుతుల సతులకు నిట్లా, కులత మెయి వనట పెల్లునఁ, దలర వలసె దిక్కుమాలి దైవము చెయిదిన్. భార. స్త్రీ. 2. 52.

చం. తదీయ దేశముల్, దలరక యొప్పె రోగ భయతస్కర డామరవర్జితంబులై. భార. ఆది. 8. 8.

గీ. తాపసిని భీత వంచనఁ దలరఁ జేయు, ట ... భార. అను. 2. 61.

5. చింతించు, విచారించు, దుఃఖించు.

కం. నలుఁడును ధరణీరాజ్యము, దలఁగఁగ సర్వంబు నపహృతం బైనఁ గడుం, దలరి ... భార. అర. 2. 64.

సీ. ఈబాల ... భక్త్యావేశమునఁ జేసి జీవ మొడలఁ, బాసిన మీపొందు పాయ నోపదు పాసి తలరు ... కు. సం. 3. 345.

6. తొలఁగు, చెదరిపోవు.

వ. ... సౌభద్రుండు వడుటయు వారిబలంబులు రిచ్చవడి భండనంబు దక్కి తలరిన ధర్మపుత్రుండు ప్రబలయోధవీరలోకంబు నాలోకించి యి ట్లనియె. భార. ద్రో. 2. 135.

7. తరలు, వెడలు, ప్రయాణమగు.

కం. అలుక మెయి మున్న పలికితి. నలుకని నావ లుకు తీక్ష్ణ మై యింతకు ను,జ్జ్వలదహనాకృతిఁ దక్షకుఁ, దలరఁగఁ బ్రేరేప కేల తా నెడ నుడుగున్. భార. ఆది. 2. 178.

కం. ఘనధర్మకర్మసాధన, ధనసంగ్రహబుద్ధిఁ దావు దలరి బురంబుల్, జనపదములు గడచి యశో,ధన

ధనదాశాభిముఖతఁ దడయక యేఁగెన్. వేం. పంచ. 1. 94. (తావు - తావునుండి.).

8. అతిశయించు, విజృంభించు.

కం. పూఁబోణులకును విటులకు, వేఁబోకలఁ దలరుసొంపు వీడ్కొలుపుఁ బురిన్, వేఁబోకఁ బోఁకతోఁటల, పూఁబాళలకమ్మతావిఁ బొదలిన గాడ్పుల్. భీమ. 1. 95.

ఆ. ... జంటాఱుమేనులు, దాల్చి మిగుల నెగలఁ దలర నెండ,గాయ సాగె నేమి గాములఱేఁ డని, చెలువ మిగుల నలుకుఁ దలఁకి పలుకు. నీలా. 3. 35.

9. తనరు, ఒప్పు, ప్రకాశించు.

కం. లలిఁ జూలింతతనంబులఁ, దలరెడునమ్ముద్దునేలదాలుపునవలా, తలమానికముల కటు ల,న్నెలతేర్పడఁ దొమ్మిదియును నిండారుటయున్. అచ్చ. రా. బాల. 53.

కం. లలి నలరుఁ గొమ్మలను వ,ర్తిలి సద్ద్విజరాజసంగతిఁ దగి సువర్ణో,జ్జ్వల మై సుమనోభినుతిం, దలరి పురముకోట తోఁట తనరు ఘనశ్రీన్. కవిజ. 1. 42.

వి. వెఱపు, జంకు, భయము.

సీ. తల్లడింపు తలఁకు తల్లడము తలరు జళుకు జంకెన జంకు జడుపు జాలి,...అంటిక యుదిల యటన నధృతి యగు ఆం. భా. 1. 133.

జ: తలరారు.

తలవంచే అ. క్రి. (తల^{1}) అవమానపడు.

సీ. కందర్పచంద్ర సంక్రందన సుతులకుఁ దలవంప దెవ్వనిలలితమూర్తి. వి. పు. పీఠి. 46.

తలవంపు వి. (√తల^{1}) 1. తలవంచుట.

గీ. వెలయు నాతనిదేవేరి విజితభర్తృ, దేవతా జననికురంబ తిప్పమాంబ, బహుమహాభోగముల నుంచుభర్తకుఁ దల,వంపు లొనరించిన ధరిత్రి పెంపుఁ దెగడి. చంద్ర. 1. 31.

(అవమానము అని రెండవ యర్థము).

2. అవమానము.

సీ. తేఁకువ లేక పుత్తెంచిన యప్పాండవ జ్యేష్ఠునకుఁ దలవంపు గాఁగ, వచ్చుచో ... భార. ద్రో. 4. 258.

ఉ. ... పతివ్రతామణుల్, వావులు పుత్తురమ్మ తలవంపులు చేతురటమ్మ జాతికిన్. శుక. 1. 70.

మ. తలవంపుల్ ఘటియించి తందఱకుఁ గాంతా యింక నీ కేల యా,దల వంపన్ ... ఉ. రా. 1. 191.

విణ. దుఃఖకరము; అవమానకరము.

ఉ. మారునిమాయపంపు దినమానము మేల్ సడలింపు జారిణీ, జారుల కుత్తరింపు జలజంబులకుం దలవంపు కోకసం,సారముమట్టగింపు ... అ. వి. 4. 1.

తలవరి - తలయారి, తలవారి, తలారి. వి. (సం. స్థలవారః. కిట్టల్. ప్రా. తలారో.) ఆరక్షకుఁడు, ఆరెకుఁడు, రాత్రులందు దొంగతనము మున్నగు నేరములు జరుగకుండ గస్తుతిరిగి కావలికాచు దొర తనపుబంటు (వీరు రాజాజ్ఞచే శిరశ్ఛేదనాది దండనములు చేయుదురు).

సీ. ... ప్రేతవిషయాన్నమును సూతకాన్నంబుఁ దలవరి యన్నంబుఁ గులటయన్న,మును ...
ఆ ... అభోజ్య మండ్రు. భార. శాం. 1. 322.

శ్లో. చికిత్సకస్య యచ్చాన్న మభోజ్యం రక్షిణ స్తథా. సం. భార. శాం. 35. 30.

కం. తలవరికొడుకును దరుణియుఁ, దళుకొత్తెడు వేడ్క మన్మథక్రీడ మెయిన్, ... ప్రొద్దు పుచ్చుచు నుండన్, నా. పంచ. 1. 448., రా. వి. 3. 17.

2. దండనాధికారి.

గీ. అట్టి కాకతి గణపతిక్ష్మాధినాథు,ననుఁగుఁదలవరి ధర్మాత్ముఁ డధికపుణ్యుఁ, డయిన మేచయనాయకు ప్రియతనూజ. మార్క. పీఠి. 35

వ. అన విని యత్తలవరి యతనిం దోడి తెం డని నిజభృత్యులం బనిచినఁ జని వారలు ...

కం. రండిదె వేంచేయుం డిదె, దండమిడన్ వచ్చి నాఁడు తలవరి మీకున్. వైజ. 4. 85,86.

జ. తలవరివాఁడు.

తలవరివాఁడు - తలవరి (√తలవరి).

(దండనాధికారి)

చం. నళినదళాక్షు రాజసగుణంబునఁ బుట్టినతమ్మిచూలికిన్, దలవరివాఁడనై తగిన దండనముల్గడుఁ జేయునాకు ను,జ్జ్వల మహిమాఢ్యులై వెలయు

వైష్ణవు లెల్ల నశేయులు ... వి. పు. 4. 112.

తలవాకిటియిల్లు వి. (తల¹+వాకిలి+యిల్లు) పొరుగిల్లు.

ఉ. ... వాని మద్గృహద్వారముఁ దూఱనీక తలవాకిటియిండ్లకుఁ బోదు నెప్పుడున్. కేయూర. 2. 67.

తలవా(ల్వా)కిలి వి. ఔ. (తల¹+వాకిలి) 1. ఇల్లు మొదలైనవాని మొదటిద్వారము, ముఖద్వారము.

ఉ. ... దివాకరుఁ డిందుకళాకిరీటునా, వాసముఁ జేర వచ్చి తలవాకిట వారితుఁ డయ్యె నందిచేన్. భీమ. 5. 6.

కం. వారలు తమతలవాకిటి, బోరుఁదలుపు వెట్టి సమయములఁ దెఱవక తా, రారసి పదిలము సేయుచు, నారూఢస్థితి వహింతు రాసౌధములోన్. కళా. 6. 141.

చం. మహోనురక్తి భా, వపరత రేఁబవళ్లు తలవాకిలి వేసినయట్టు లుండ ... శుక. 2. 213.

ద్వి. ... ఇమ్మహాసదన, మెవ్వరినిలయమో యెఱిఁగి ర మ్మనిన, నరిగి తల్వాకిట నాతఁ డెవ్వారి, నరసి కానక .... రం. రా. ఉ. 57 పొ. 13 పం.

2. తలకు - వాకిలివంటిది - నోరు.

సీ. వాణియే మితసూక్తి వదలదు తలవాకిలి నిజేశు మాట మోచె ననఁ జేసె. వసు. 1. 36. (ఇది మొదటి యర్థమునకుఁ గూడ ఉదాహరణము).

సీ. తలవాకిటను రాణి నిలిపి సమ్మతిఁ జెందెఁ దనరాయసమునకుఁ దప్పు గాదె. ఇందు. 1. 141 (ఇది మొదటి యర్థమునకుఁ గూడ ఉదాహరణము).

3. గృహబహిఃప్రదేశము (చూ. తలవాకిటియిల్లు).

తలవాకిటను మెలఁగు పొలఁతుక - సరస్వతి.

కం. తలవాకిటను మెలంగెడు, పొలఁతుక పలుకుల వెలంది పొత్తముముత్తో, నలువపడఁతి ... ఆం. సం. దేవ. 11.

తలవారణము సం.- తలత్రము.

తలవారి - తలవరి.

(దండనాధికారి.).

గీ. ముందటను గంచుకొమ్ము మి న్నంది మొరయ, జారచోరుల గుండియల్ ఝల్లనంగ, వెడలి కోలాహలంబుగా వేళవాటిఁ, జేరి యప్పట్టణము తలవారి గాంచె. వైజ. 4. 78.

తలవిడి వి. (తల¹) కాటిచెట్టు మున్నగువాని తల తుండు (శ. ర., బ్రౌ.).

తలవిఱుపు వి. (తల¹) రచనా దోషములలో నొకటి, పద్యమునకుఁ గాని అర్థమునకుఁ గాని ఇంకొకరు చెప్పినదానికి కొంచెము మార్పుచేసి చెప్పుట.

ద్వి. తలవిఱు పసమగ్రత శిథిలబంధ,ము ... పండితా. దీక్షా. 6 పొ.

తలవీడు వి. (తల¹+వీడు=వీటియొక్కతల) తలవాకిలి, గృహముఖద్వారము.

కం. కులకన్యకలకు వేడుకఁ, దలవీడులఁ బరులతోడి తగుమాటలకుం, దలకొనఁ దగునే ... భార. అను. 1. 51. ('తలయిండ్లను,కరాలపత్రి పా.).

వ. అని తలవీళ్ళను కాయం బలికి నిజనందవల బుజ్జగించి వెలయాలికేనంబు లలవడ నోజగొల్పుచు. కు. సం. 8. 141.

సీ. తలవూపు లొసఁగినఁ దలవీటనే వైచు ... దశకు. 6. 125.

తలవెట్టి వి. (తల¹+వెట్టి) పెద్దపిచ్చి, అధికోన్మాదము.

గీ. తలవెట్టి గొని యలగౌతమాంగ, నామణి సురేంద్రునొకనాఁడు నంటుఁ జేసి, యాపదలఁ జెందె సకలలోకాపవాద, మొందు చెఱుఁగవె యట్లు గా కుండవలయు శుక. 1. 76.

తలవ్రాఁత వి. (తల¹+వ్రాఁత) లలాటలిఖితరేఖ, నొసటివ్రాఁత.

చం. ... తలవ్రాఁతకుఁ దప్పులుగల్గ నేర్చునే. శుక. 2. 506.

తలసారకము సం. వి. అ. న. టంగువారు, గుఱ్ఱముయొక్క నడికట్టువారు.

(గుఱ్ఱములకు దాణా పెట్టుట కుపయోగించు పాత్రము అని కొందఱు).

తలసాల (తల¹+సాల) తలవాకిలి. విఱ. గృహముఖద్వారము.

ద్వి. కినిసి తిట్టుచుఁ దనగృహమున కేఁగి, తలసాల నిలుచువత్తఱి నెట్టయెదుట. ద్వి. హరిశ్చ. ఉ. 994 పం.

కం. ... భీతిఁ బులివులి యనుచున్, దలసాలవెడలరం దొక,హాలికుఁడు శరచాపహస్తుఁడయి నిశ్శంకన్. వేం. పంచ. 3. 51.

తలా అవ్య. చెఱి, ఒక్కొకనికి.

గీ. చలిది యతఁ డందఱకు నిట్లు సరిది పెట్ట, నది తలా యొకముద్దెఁడు నారగించి. పరమ. 4. 286.

ఉ. అందఱకుం దలా యొకటి స్వార్థము గల్గుట దోఁపఁ బల్కె ... ప్రభా. 5. 89.

తలాఁపి - తలయంపి వి. (తల^1+ఆఁపి. శ. ర.). తలగడ, ఉపధానము.

చం. ఒదికిలి పాన్పుపైఁ బతికి నొయ్యనఁ గేలు దలాఁపి చేసి ... ఉ. హరి. 5. 205. (పీఠిక. పా.).

సీ. ... తల,గడ తలాడ తలాఁపి తలయంపి యొరగు నా నుపధానసంజ్ఞ యై యొప్పుచుండు. ఆం. భా. 2. 163.

తలాచి సం. వి. ఈ. స్త్రీ. నలము (-కిక్కిసగడ్డి)తో అల్లినచాఁప.

తలాట(ము) వి. (తల^1+ఆట.) 1. గుఱ్ఱమునకు తలయం దుంచెడు భూషణము, తురాయి.

సీ. ... తలాట మం చనఁగ నశ్వశిరోవిభూషణ సంజ్ఞయై పొసఁగుచుండు. ఆం. భా. 2. 199.

గీ. పిలికుంచెతలాటంబు బేరజంబు, మణుల మొగముట్టు వన్ని సాహిణి యొకండు, కర్త యెదుటికిఁ గొనివచ్చె ... సైంధవంబు. మనుచ. 4. 28.

సీ. ఉపసుధర్మాస్థాని నున్న వేలుపుఁగత్తళానికిఁ బెట్టుతలాట మనఁగ. గీ. ... కాంతివిజిత, పక్వ బింబంబు చంద్రబింబంబు వొడిచె. వరాహ. 4. 145.

2. (మురుగులు, మున్నగువాని యొక్క) నకిషీ చేసిన ముఖభాగము.

గీ. .... అద్దనుజవరుని, ద్రొక్కియున్న తలాటంబు దుస్సి తివిచి. సీతావి. 3. 72.

సీ. కామసింహము గెల్వఁగల బిరుదనఁగ సింగపుఁ దలాటపునీలికానె యొసఁగె. సమీర. 8. 217.

ఉదా: సింహపుఁ దలాటపు మురుగులు.

తలాడ – తలగడ వి. (√తల^1) తలక్రింద ఎత్తుగా నుంచుకొనెడు దిండు. ఉపధానము; దిండు.

గీ. బాహువల్లి తలాడగాఁ బవ్వళించె. హర. 4. 12.

చం. బటువులు తాపితాపఱుపు పట్టుతలాడయు మీఁదఁ జల్వదు,ప్పటి ... శుక. 4. 22.

చం. ... మెఱుంగు బంగరవు వన్నె జగాబురుసాతి వాసిపై, ధరణిజతో వసించెఁ బతి తళ్కు తలాడలఁ జేతులూనుచున్. ఉ. రా. 6. 128.

తలాడబటువు - తలగడబిల్ల.

సీ. ... దలాడబటువు లల్లంతటఁ బడఁగ నేమొ, పనికిలేచె ... కువల. 3. 27.

తలాతలము సం. వి. అ. న. అధోలోకములలో నొకటి.

తలారి – తలవరి వి. (క. తలారి) (ఆరక్షకుఁడు, ఆరెకుఁడు.).

కం. చుట్టాలకుఁ దెల్పుదు మదిఁ, దొట్టినకినుకం దలార్లతోఁ జెప్పుదుఁ గూ, పెట్టుదు దొరముం దఱ ... శుక. 1. 453.

గీ. వీటి పెద్దతలారి ... కాలభైరవుఁ గుర్కురగణ పరివృఢు, ననుచరించిరి మునులు నాకౌకసులును. కాశీ. 2. 33.

శా. .... డాఁగఁ బోయినఁ దలారిల్లయ్యో నేఁడేడకున్, బో నా ... దశా. 1. 297.

గీ. మీఱు నారక్షకాభిధ యారెకుఁడు త,లారి తలవరి యనఁగ ... ఆం. భా. 2. 188.

జ: తలారించు.

తలారించు అ. క్రి. (√తలారి) మరలు, మళ్ళు.

వ. ... సహోదరులు మామలు మఱందులు బిడ్డలు వడ్డంబు చని నివారింపన్ దలారింపకయు సంచలించి .... భాగ. 10 పూ. 986.

వ. ... మక్కువం గ్రేపులం దలంచి తలారింపక తమకంబులం తమతమయంత నంభారవంబులు సేయుచు ... భాగ. 10 పూ. 1199.

తలారికట్నము - తలారిపన్ను.

వ. .... తలారికట్నం నగరికట్నం ఉచితంగామాని.

నె 1365. శా. 3 సం. 1121 పా.

తలారికము తలారిపన్ను.

వ. ... ఈతథాతిథిని రథసప్తమి పుణ్యకాలమందు కృష్ణా గర్భమందును సహిరణ్యోదక దానధారా పూర్వకంగాను శ్రోత్రియం సుంకం తలారికం అందికాంతలు చిల్లరలు సహాగాను ... యిస్తిమి. 1476. గు. జి. శా.

తలి –తల్లి (శ. ర., చి. ని.).

గీ. పలుపు లూడ్చి పెయ్యల నెల్లఁ దలులచనులు, గుడువ విడుచు ... హరి. పూ. 5. 206. (చి. ని. పా.).

కం. మొలకలు రాజకుమారులు, తలిదండ్రులు లేని వారు .... జై. భా. 1. 63.

తలిక సం. వి. ఆ. స్త్రీ. టంగువారు (వై. ని.).

తలికె అవ్య. మునుపు, ముందు.

ఉదా: ప్రొద్దుపొడవక తలికె వచ్చినాఁడు (చి. ని., శ. ర. 'తలికి' బ్రౌ. 'తలికె' అనురూపము పామర వ్యవహారమునందుమాత్రమే కన్పట్టుచున్నది).

తలిగ – తళిగ, తళియ, తెలె. వి. (సంస్థాలికా. ప్రా. థాలిఆ. క. తళిగె, త. తళికై.). భోజన పాత్రము, కంచము.

సీ. తెలె హరివాణంబు తలిగ కంచము తట్ట చాకి లనంగఁ గంసఁబు దనరు. ఆం. భా. 2. 244.

తలితము సం. వి. అ. న. వేఁచినమాంసము.

తలినము సం. విశే. (అ. ఆ. అ.) 1. విరళము, పలుచనిది. 2. అల్పమైనది. 3. స్వచ్ఛము, తేటయైనది. 4. దుర్బలమైనది. వి. అ. న. శయ్య, సెజ్జ.

తలిని సం. వి. ఈ. స్త్రీ. ప్రాసాదము, అట్టాలిక (వై. ని.).

తలిమము సం. వి. అ. న. 1. దూదిపఱుపు. 2. మేలుకట్టు, వితానము. 3. కుట్టిమము, ఱాతితో కట్టిన నేల. 4. కత్తి.

తలియ – తెలె. వి. భోజనపాత్రము, కంచము.

సీ. చీకటిచే జడిచేఁ గాన కోకవెల నెలఁతసౌధము సీధ నిలిచియున్న, తటి యది భుజియించి తలియ నెంగిలిసీరు వెలిచల్లె నామేనఁ గలయ నిండ. హారభక్తి విలాసము. 1. ఆ. (చి. ని.).

ఆ. తలియ పళ్ళెరంబు తెలె హరివాణంబు, తట్టి కంచ మనఁగఁ దనరుఁ బాత్ర. ఆం. సం. మాన. 30.

తలిరా(రుటా)కు వి. (తలిరు + ఆకు) చిగురాకు.

కం. తలిరాకుగుత్తిఁ దమిఁ గో,యిల చంచువఁ జించిక్రోలు సీరితి వియో,గులగుండియ లవియింపుడు, బలువిడి నని మరునియెదుటఁ బచరించె ననన్. పారి. 3. 49.

మ. పస రొందెన్ దలిరాకులన్ మరకతప్రత్యగ్రజాగ్రద్ద్యుతిన్. ఉ. రా. 6. 8.

సీ. తలిరుటాకులు కటారులమాడ్కి మెయిసోఁకఁ గపురంబు పెంధూళిగతిని గప్ప. రసిక. 4. 33.

సీ అలివేణి యొఁగిన తలిరుటాకుల సెజ్జ నీరసంబై బూదిదారి గాంచె. రాధికా. 3. 73.

తలిరించు అ. క్రి. (√తలిరు) చిగుర్చు.

ద్వి తలిరించి కడు నివతాళించుచున్న, యెలమావి క్రిందటి కేతెంచి నిలిచి. ద్వి. పరమ. 2. 57 పా.

ద్వి. ... మరుబారిఁ జిక్క, మానంబు పేచెత్త మమత లోహత్తి, పులకించి తిలకించి పొదిగొన్న ప్రేమ, తలిరింప నంత నాతలిరంపకాఁడు. ద్వి. పరమ. 3. 246 పా. (తలిరింప – అతిశయింప అని భావము).

తలిరు వి. (క. తళిరు, త. తళిర్.) చిగురు, పల్లవము.

కం. కలయఁగఁ గరములఁ జరణం,బుల నురమున శోణితంబు బోరనఁ దొరఁగం, దలి రెసఁగిన నడమామిడి, చెలువునఁ బఱతెంచె భీమసేనుఁ డచటికిన్. భార. భీష్మ. 3. 223.

కం. తలిరులతుదఁ జినుకులు జల,జల వడియఁగఁ దడిసి మెలఁగు చలికరువలి ... పారి. 5. 103.

సీ. .... చిగు రిగురు తలి రవంగ మీఱును గిసలయ, నామధేయము ... ఆం. భా. 2. 39., అము. 5. 107.

విశే. లేఁతది, తరుణము.

సీ. తలిరుఁబ్రాయమువాని వలరాజు నలరాజు నలరాజుఁ దెగడు సోయగమువాని. వసు. 3. 46.

సీ. తలిరుఁబాయపు ముద్దుచెలువలఁ గనుగీటి .... నీలా. 1. 76.

సీ. ముంచిన దట్టంపు మంచు జాడించిన తలిరుఁబాయంపు నెత్తమ్మి యవఁగ. రా. వి. 4. 119.

జ: తలిరాకు, తలిరించు, తలిరుఁబోఁడి, తలిరు కటారికాఁడు, తలిరికొను, తలిరుటెల్లి, తలిరు దిండి, తలిరు మేఁతరి, తలిరువిలుకాఁడు, తలిరు విలుతుఁడు, తలిరెల్లి, తలిర్చు, తలిర్పు.

తలిరుఁబోఁడి(ణి) వి. (తలిరు) మనోజ్ఞురాలైన ఆఁడుది; ఆఁడుది.

సీ. త్రైలోక్యమునకుఁ జంద్రకళాధరుఁడు తండ్రి తల్లి యౌఁగాక యీతలిరుఁబోఁడి. హర. 4. 64.

గీ. తడఁబడుచు నిద్రపోయెడి తలిరుఁబోడ్లఁ, బాదముల మెట్టు ... దశా. 1. 272.

గీ. తమ్ములము సేయుచో నొక్క తలిరుఁబోఁణి, రాకుమారునిఁ జూచి ... నైష. 6. 63.

ఇట్లే. తలిరాకుఁబోఁడి, తలరుటాకుఁబోఁడి

సీ. కులుకుఁబాయపు రాచతలిరాకుఁబోఁడులు పగడంపుఁ వజోంపములు గాఁగ. గీ. పాలమున్నీటి పగిది నాప్రోలు దనరు. నీలా. 1. 237.

తలిరుకటారికాఁడు వి. (√ తలిరు) చిగురుబాఁకుగా కలవాఁడు, మన్మథుఁడు.

చం. తలిరుకటారికాని బలుదంటదొనల్ వెనువెంట వంట నుజ్జ్వల శరశాలిసార మొదవన్ మకరాంకము లూని హేమకాహళగరిమన్ జగత్త్రయ జయంబు వహింపఁగ ... చం. రా. 3. 92.

ఇట్లే: తలిరుంగైదువుజోదు, తలిరుజిరావజీరు, తలిరంపకాఁడు.

మ. తలిరుంగైదువు జోదునానతి వధూధైర్యంపుఁ గొన్గోట గండశిలాహార్మ్యఖయంత్రకారుఁ డలుకన్నానాఁటికింద్రెళ్ల ... ఆము. 5. 65.

చం. తలిరుజిరావజీరు బలుదాడికి నోడి కడంక దక్కి యక్కులుకుమిటారి డెందమునఁ గొందల మందుచు .... నీలా. 3. 14,

ద్వి. ధగధగందళుకొత్తు తలిరంపకాని, చిగురుకరాచూరిజీవరత్నంపుఁ, జక్కనిగుమ్మ వాసవల పూరెమ్మ. ద్వి. పరమ. 3. 236. పా.

ద్వి. ... ప్రేమ,తలిరింప నంత నాతలిరంపకాఁడు చెలరేఁగి ... ద్వి. పరమ. 3. 246 పా.

తలిరుకొ(ర్కొ)ను అ. క్రి. (తలిరు+కొను) చిగుర్చు; వ్యాపించు.

చం. .... పుట్టిన యిండ్లను జూడ భూమికై, డిగఁ బడుకార్మొగిళ్లనఁగ దివిఁ దలిర్కొనెఁ జిమ్మచీకటుల్. ఘటికా. 2. 139.

తలరుదిండి వి. (తలిరు+తిండి. త. తళిర్తిన్ని.) కోయిల, పికము

సీ. సకి కెందలిరుదిండులకు వందన మొనర్చి చిగురుటాకులు పాదయుగళిఁ జేర్చె. విజ. వి. 8. 89.

తలిరుమేఁతరి వి. (√తలిరు) కోయిల.

గీ. .... కెంపుకనులపుల్గు, తలిరుమేఁతరి సాఁకుడుపులుఁగు మావి,కొమ్మయిలుపుల్గు కోవెల కోయిలవఁగఁ, బరభృతము నామధేయముల్ పరఁగు సాంబ. సాం. ని. తిర్య. 77.

తలిరువిలుకా(ల్కా)ఁడు వి. (√తలిరు) చిగురు విల్లుగాఁ గలవాఁడు, మన్మథుఁడు.

గీ. తలిరు విలుకాని పట్టపుదంతు లనఁగ, జతనమైరంత దొమ్మరసానులు ... చెన్న. 2. 207.

గీ. తలిరువిల్కాని నగు చక్కఁదనమువాని. దశా. 6. 74,

తలిరివిలుతు(ల్తు)ఁడు వి. మన్మథుఁడు. సాం. ని. దేవ. 8., ఆం. భా. 1. 45.

(ఈ క్రిందిప్రయోగమున తలిరున్విల్తుఁడు అని కన్పట్టుచున్నది).

కం. ... తలిరున్విల్తుండె సాక్షి తామరసాక్షీ. సారంగ. 2. 203.

తలిరెల్లి, తలిరుటెల్లి వి. (తలిరు+ఎల్లి) పల్లవచ్ఛత్రము, చిగురుగొడుగు.

కం. తలిరెల్లి పూవుటమ్ముల, బలసిన పికకీరభృంగ పరివారముతో, వలరాజుఁబోలి మామిడి, సలలితగతి నుతవసంతసంగతి నొప్పెన్. కు. సం. 4. 459.

తలి(రుచే)ర్చు అ. క్రి. (తలిరు. త. తళిర్) 1. చిగిరించు, పల్లవించు.

మానిని. ఏచి తనర్చి తలిర్చినక్రోవుల నిమ్మగుతావుల జొంపములన్. భార. ఆది. 4. 20.

ఉ. భానుఁడు పశ్చిమాద్రిఁ గనుపట్టెఁ దలిర్చిన మావిమో కనన్. భార. విరా. 3. 192.

మ. ... వసంతకుండు దమపైఁ గన్నిడ్డఁ గారాకు గెం,దలిరా కయ్యోవా నాఁ దలిర్చె వడిఁ గాంతారాంతరోర్వీజముల్. కు. సం. 4. 441.

2. తోఁచు, కన్పట్టు.

మ. ... రథ్యప్రచారంబు లో,ప్ప భుజాగర్వము నెమ్మొగమ్ములఁ దలిర్పం గన్నెకయ్యంబు ... భార. భీష్మ. 1. 110.

సీ. చేరఁజేరఁ దలిర్చె వీరలక్ష్మివాస వనజాతదళముపై వప్రశిఖలు. వసు. 4, 91.

3. మించు, అతిశయించు.

గీ. ... తూర్యస్వనములు, నెగసి దివి ముట్టమై మఱు విడి తలిర్చు, నెలమిఁ గోదండతూణీరములు ధరించె. భార. భీష్మ. 1. 169.

గీ. కౌతుకము పూని యొండొరుఁ గాంచఁ దివురు,చంచలాక్షిఁ బతికి నేత్రాంచలములు, గూర్చె వలరాచ యొజ్జ కోర్కులు దలిర్ప,నది గదా భావి శోభనవ్యంజకంబు. వసు. 3. 52.

మ. మృదువాక్కోవిదుఁ డమ్మునీంద్రుఁ డనియెన్ మీ మాతులుం డయ్యుధా, జిదిలాధీశ్వరుఁ డార్యబంధుయుతుఁడై క్షేమాన నున్నాఁడు ప్రే,మ దలిర్పన్ శుభశీలురన్ మిముఁ బరామర్శింప నన్ బంపినాఁ,డు ... ఉ. రా. 8. 156.

4. ఒప్పు.

ఉ. నీవు సుభద్రకంటెఁ గడునెయ్యము గారవముం దలిర్ప సం,భావనసేయు దిట్టినను బంకజనాభ ... భార. ఉద్యో. 3. 110.

సీ. రాగభేదముల వర్జ్యములఁ దొలంగించి లయ తాళశుద్ధి నెంతయుఁ దలిర్ప. కళా. 2. 33.

5. సంతోషించు.

కం. అదె పట్టువడియె ధర్మజుఁ, డదయుం డగు ద్రోణుచేత నక్కట నేఁ డు,న్మదుఁడై సుయోధనుఁడు దం,డ్రి దలిర్పఁగ నేఁగుఁ గరిపురికిఁ గొని యొలమిన్. భార. ద్రో. 1. 120.

గీ. అప్పు డపరానుషంగలబ్ధాంగరాగ మేర్పడఁగ వశిగతుఁ డైనయినునిఁ జూచి, పద్మిని ముడించె నెమ్మోము ప్రభ దలిర్ప,దయ్యె వెంబడిఁ జనక ఛాయయును మఱలె. వసు. 4. 6.

తలి(రుపు)ర్పు వి. (√తలిర్చు. త. శిర్పు) తలిర్చుట, అతిశయము, పెంపు.

కం. మునివర నాదగు చిత్తం,బునఁ గౌతూహలము సాల మొలతెంచి తలి,ర్పున నెలరారెడు నేర్పడ, వినిపింపుము మీఁదికథ సవిస్తారముగన్. భార. అను. 4. 447.

తలివము – తడిబము, తడిమము. వి. (సం. తలిమమ్) పఱపు, శయ్య.

కం. బలునెవరైనవి గూర్పఁగఁ, బొలివోవనిశేఁతపాయవుం బొగరులతోఁ, దలిమము లెక్కడి వెన్నెల,పులుఁగులఁగని తనదు మదిని బొదలు విరాళిన్. యయా. 2. 87. (శ. ర., బ్రౌ.).

తలుఁగు(ల్గు) – తలఁగు. స. క్రి. తొలఁగించు, పోఁగొట్టు; పోఁగొట్టుకొను.

కం. అమరహితంబుగ జగదహి,తము దలుఁగుము పేర్మితో బుధస్తుతగుణ విం,ధ్యము దొల్లి పెరిఁగి జగదహి,తము సేసిన నీవ కావె తలిఁగితి దానిన్. భార. అర. 3. 19.

కం. శరణాగతుఁ గాచియు నని, నరిపోటులఁ బడ్డఁ దెచ్చి యరసియు ధరణీ,సురులం బ్రోచియు నానా,ధ్వరములు సేసియును రాజు దలుఁగు దురితముల్. భార. శాం. 2. 426. ('తలఁగు' - కరాల ప్రతిపా.).

చం. ... తాల్మి యూఁది దు,స్తరతర మానస వ్యథలు దల్గుము సంభృతపౌరుషుండవై. భార. అర. 6. 366.

అ. క్రి. తొలఁగు; పోవు.

సీ. ఇవి చెల్ల కవి యమ్మెడివి కావు దలుఁ డన్న నెఱుఁగుదు మిపు డంట మేము ననుచు. కళా. 8. 19.

చం. అటు దలుఁ డౌర యెంతటి మహాత్ములు మీరలు ... కళా. 5. 38.

సీ. ఇక్కన్య యతిబాల యిం దుద్భవంబగు దౌహిత్రలాభంబు దలుఁగ నెట్లు. ఆ. దీనిఁ బుత్తు ... భార. ఆది. 6. 248.

తలుగు (ల్గు) వి (తగులు. వర్ణవ్యత్యాసము) పసులఁ గట్టెడుపలుపు, సందానము.

కం. తలుగులపాది యొకదెసఁ బె,య్యలదామెన యొక్కవలన ననువై యుండన్, మొల మోపి పెక్కుచుట్లం, బలుద్రాటం జుట్టి గోపభావం బమరన్. భార. విరా. 1. 275.

సీ. ... తలుగు నాఁ బలుపు నాఁ దనరుఁ గంఠ.

గీ. రజ్జు ... ఆం. భా. 2. 231.

చం. వలగొని భక్తితో నెఱఁగి వంచిన మోమునఁ బాష్పపూరముల్, దలముగ రామునాజ్ఞకుఁ గలంగుచుఁ బోవ మహీజ లక్ష్మణుం, బలవుచుఁ జూచుచుండెఁ బశుపాలకుఁ డుద్ధతిఁ గొంచుఁ బోవఁ బె,న్దలుగునఁ జిక్కి హోమగవి తర్ణకముం బొరిఁ జూచు కైవడిన్. జై. భా. 6. 76.

తలునము సం. వి. అ. పుం. వాయువు.

తలుని సం – తరుణి.

తలునుఁడు సం – తరుణుఁడు.

తలుపు(ల్పు) వి. (త. తలైప్పు) కవాటము, గృహద్వారాదులును మూయుటకును దెఱచుటకును వీలుగా నమర్చెడి కఱ్ఱపలకలు మున్నగువానితోఁ జేయఁబడు వస్తువు.

మ. ఒక నేత్రాంబుజ మొక్కగల్ల మొకచన్నొయ్యారపున్ శీల వీ,థిఁ దోఁపన్ దలు పోరగా నొకపురంధ్రీరత్న మీక్షించె రా,జకిశోరంబు ... మనుచ. 5. 69.

చం. తలఁకునఁ గోటనల్గడలఁ దల్పులు వేల్పులు మూసి డాసి కొత్తళములపై నలంగములఁ దార్కొని ... ఉ. రా. 4. 272., హర. 7. 137.

గీ. తలు పనఁ గవాట మౌ .... ఆం. భా. 2. 2..

తలేక్షణము సం. వి. అ. పుం. – క్రిందిభాగమును చూచునది – సూకరము, అడవిపంది (వై. ని.).

తలేరు వి. (తల^{1} + ఏరు^{2}) తలనొప్పి.

సీ. ... తలే రనఁగ శిరస్తోదముదగును .... ఆం. భా. 2. 128.

తలోద సం. వి. ఆ. స్త్రీ. నది, ఏఱు (త్రి. ని.).

తలోదరి సం. వి. ఈ. స్త్రీ. కృశోదరి, సన్నని నడుము గలయాఁడుది; ఆఁడుది.

తల్కము సం. వి. అ. న. వనము, అడవి (త్రి. ని.).

తల్కు(లుకు) – తళుకు^{1}.

(అధిక ప్రకాశము.).

మ. తననీటుల్ మెఱయించు జేనపాడవుందాల్మింటి యందంపుఁగుం, దనపుందల్కులు గ్రుమ్మరించుఁ జిఱుసానాకత్తి చిమ్ముం గళం, బున గోరొత్తుల పేరియారజపు సొమ్ముల్ మోవిపైఁ గెంపుని,గ్గును మీసంబులు దిద్ది నాఁడికొను జగ్గుల్ మిఱు నావీథులన్. కువల. 5. 4.

(మెఱయుట కనుకరణము).

చం. తనతనుకాంతి దల్కను సుధారసపూరము గాఁగ దానిలోఁ, గనుఁగవదీధితుల్ ఝషని కాయములై పొలయంగ భ్రూలతల్, సనులహరిప్రవాహముగ శైలజ వచ్చె సభానికేతనం, బనుమహిఁ గప్పురాగభరితాంబుధి నా మదలీలఁ గ్రాలుచున్. కు. సం. 7. 973.

(ఒప్పు, ఇంపు).

చం. కమలదళేక్షణా యమరకాంతు జయంతుఁడు నేను గూడియుం,టిమికద నాఁడు వాని నెఱ నీటు లవెక్కడ వానివింతయం, దములకు వానియిచ్చకపుఁదల్కులకున్ మఱి వాని మేనిడాల్, కొమరువ కేను మేలువడి గుత్తకు నిచ్చితి నేమి చెప్పుదున్. కువల. 4. 176.

తల్పకీటము సం. వి. అ. పుం. మత్కుణము, నల్లి (వాచ.).

తల్పకుఁడు సం. వి. అ. పుం. పక్కలు వేయుదాసుఁడు (వాచ.).

తల్పము సం. వి. అ. పుం. 1. పక్క, పఱుపు, సెజ్జ. 2. అట్టాలకము, మేడమీఁదిగది. 3. భార్య. 4. మంగము, నౌశిరస్సు, ఓడముందఱి భాగము. 5. యుద్ధము (కే. ని.).

తల్పలము సం. వి. అ. పుం. ఏనుఁగు వెన్నెముక.

శ్లో. సాంద్రత్వక్కాస్తల్పలాశ్లిష్టకణ్డూ అంగీం శోభామాప్నువంతశ్చతుర్థిమ్, కల్పస్యాన్తే మారుతేనాపనున్నాశ్చేలుశ్చండం గండశైలా ఇవేభాః. శిశు. 18. 6.

తల్లఁపి – తలయంపి వి. (పరుండునప్పుడు) తల

యుఁచుకొనెడుదిక్కు.

ఉ. కల్లరిమావు మావికడఁ గట్టి శరంబులు మూల వైచి చే,వి ల్లొకవంకఁ బెట్టి కరవీరపుఁజాయల దట్టిఁ జుట్టి వే, తల్లఁపిదిక్కునందు నిడి తావుల చల్లడ మొప్ప రాజుమే,నల్లుఁడు నిద్రఁ జెందెఁ బథికాహవభోగకషాయ నేత్రుఁడై. రా. వి. 8.28. (శ. ర. పా -తల్లెపుదిక్కు. అపముద్రి.).

తల్లగెడవు – తలక్రిందు (చి. ని.).

కం. హరికులిశాహతిఁ గూలిన,గిరిపరుసునఁ జదిసి తల్లగెడవై ధరపై,వరకుం డొరలుచుఁ గూలుడు, హరి యచటికి డాయ వచ్చి యతనికి వనియెన్. పద్మ. 10. 96. (చి. ని. పా.).

తల్లజము సం. విణ. అ. పుం. శ్రేష్ఠము, ప్రశస్తము. ఇది ఉద్ఘశబ్దమువంటిది. చూ. ఉద్ఘము).

తల్లడకుడుచు అ. క్రి. (తల్లడము+కుడుచు) తల్లడము నొందు (శ. ర., ప్రౌ.).

తల్లడప(వ)డు అ. క్రి. (తల్లడము+పడు) 1. తల్లడము నొందు, చలించు, కంపించు, వడఁకు.

కం. మనుజేశ్వరు లెల్లను భో,రన దమయంతీ స్వయంవరమునకు నొప్పం, జనుదెంచిరి సైన్యస్యం,దనఘట్టన నవనితలము దల్లడపడఁగన్. భార. అర. 2. 29.

కం. అనిమొన సాల్వుఁడు ప్రద్యు,మ్ననిశాత శరాళివిద్ధమర్ముం డయి పె,ల్చన మూర్ఛపోయి పడియెం, దనరథముపయిన్ ధరిత్రి తల్లడపడఁగన్. భార. అర. 1. 165.

2. క్షోభపడు, బాధనొందు.

ఆ. అనిన నేమి యెఱుఁగ దక్కట యీముగ్ధ, యనదఁ జేసి యొంటి నడవిఁ ద్రోచి, యెటుల వత్తు ననుచు నెడఁదఁ దల్లడపడె, లలన యెఱుఁగకుండ లక్ష్మణుండు. ఉ. రా. 6. 231.

గీ. చేదిపాంచాలకేకయు లాదిగాఁగఁ గల్గు భూపాలకోటి మొగ్గరము లెల్లఁ, గలఁగఁ దిరుగుడు వడ నోరగిలఁగఁ బెల్ల,గిల్లఁ దల్లడపడ రణక్రీడ సల్పె భార. భీష్మ. 1. 268.

తల్లడపఱచు స. క్రి. (√తల్లడపడు) తల్లడపడఁ జేయు.

(బాధపెట్టు; క్షోభపెట్టు.).

కం. దిగ విడువక ప్రాణంబులు, తగ నాకంఠమున నిలిచి తల్లడపఱిచెన్, దెగ నడువుఁడు మీరైనను, సుగతికిఁ జనునట్టిభంగి చొప్పడ నన్నున్. నా.పంచ. 3. 172.

తల్లడపాటు వి. (√తల్లడపడు) తల్లడపడుట.

1. కంపము, చలనము.

కం. ఇది యేమో యని యెద వడి, యదవదయై గుండె భగ్గుమని తల్లడపా, టొదవఁగఁ బలుకుల దీనత, గదురఁగ నది యేమి తెల్పఁ గదరయ్య యనన్. సారంగ. 2. 269.

2. కలఁత, సంక్షోభము; బాధ.

మ....మృత్పిండమ,ట్లడఁగున్ గాని యపండితుండు పతితుండై లేవఁగాలేఁడు త,ల్లడపాటొందుచు ధాత్రిలో సురభిమల్లా ... మల్లభూ. నీతి. 83.

గీ. చరణకాంతులు సంజకెంజాయలనుచుఁ,బద్మవన లక్ష్మి తల్లడపాటు జెంద, హేళికులరాజమౌళి కెంగేలు వట్టి, కలికితలమిన్న కొలఁకు లోపలికి డిగ్గె. ఉ. రా. 6. 89.

3. భయము.

ఉ. బల్లిదులైన ఋక్షయదుభర్త లుదగ్రపరాక్రమంబులన్, మల్లు పెనంగునంత మురమర్దన ముష్టిహతాఖిలాంగుఁడై, తల్లడపాటు చిత్తమునఁ దార్కొన బీరముఁ గట్టిపెట్టి యా, భల్లవిభుండు గృష్ణునకు భక్తిమెయిం బ్రణమిల్లి యిట్లనున్. వి పు. 6. 267.

తల్లడపెట్టు స. క్రి. (తల్లడము+పెట్టు) తల్లడ మొందించు.

(క్షోభపెట్టు; బాధపెట్టు)

చం. ... దారుణరోగములన్ నిరంతరా,తురు లగువారు నిర్దయతఁ దొల్లి వినోదము గాఁగ జీవులం, దరమిడి చంపినారు గురుఁ దల్లడ పెట్టినవారుఁ బార్వతీ. భార. అను. 5. 103.

కం. ఇల్లడ గొని యాఁచికొనిన,బల్లిదు లదె యిఱియఁ గట్టఁబడి కీటకముల్, పెల్లుగఁ దేళ్లుం గాకులు, తల్లడ పెట్టంగ నొఱలెదరు నోరెండన్. మార్క. 2. 102.

తల్లడము వి. (సం. తరళం. త. తళ్లాట్టమ్.).

1. చలనము, కంపము, చాంచల్యము.

ఉ. తామరపాకు నీరువలెఁ దల్లడ మందిరి పౌరు లందఱున్. ఉ. హరి. 3. 35.

సీ. బాలకర్ణద్వయీ కూలంకషంబులై తల్లడం బందు నేత్రములతోడ. కళా. 3. 146.

కం. గడగడ నొడలు వడంకఁగ, దడదడదడమంచు గుండె తల్లడ మందన్. దశా. 2. 213.

2. సంభ్రమము. తొందర, తొట్రుపాటు.

చం. తురగము డిగ్గి తల్లడముతో శతధన్వుఁడు పాదచారియై, పరువిడఁ బోకుపోకు మని ... భాగ. 10 ఉ. 90.

ద్వి. సల్లలితాస్య రా శయ్యకు ననుడు, దానికి వేగమె తల్లడం బేల, నే నొండుదెస కింక నేఁగుదు నెట్లు. పండితా. పురా. 121 పు.

3. క్షోభము, కలఁత; బాధ.

ఉ. తల్లియుఁ గన్నయేవుగు నుదాత్తమతుల్ దమ యొద్ద వాసినం, దల్లడ మంది యందఱును దద్దయు దుఃఖితచిత్తులైరి ... భార. ఆది. 8. 53.

చం. కమలవనంబుపొంత నునుగాడ్పొక యించుక యాదరించుఁ జిత్తమునకు దానఁ దల్లడము దన్కుటయుం జని గారవంపుఁజూ. తముకడ నిల్చు ... భార. విరా. 2. 303.

ఉ. వల్లభుఁ డిట్లు కట్టుపడువార్త చెవిం బడ గుండె ఝల్లనన్, దల్లడ మంది ... దశా. 5. 128.

4. భయము.

సీ. తల్లడింపు తలఁకు తల్లడము తలరు జళుకు జంకెవ జంకు జడుపు జాలి, ... బెగ్గిలుట యంజిక యుదిల యటన నధృతి యగు ... ఆం. భా. 1. 183.

సీ. తల్లడం బొందినఁ దన్వికి నవయవంబుల నెల్ల ఘర్మాంబుకళిక లెసఁగ. భార. విరా. 2. 106

గీ. వేషభీషణ దానవితతిలోనఁ, దల్లడంబునఁ బెదవులు దడుపుచున్న, సాధ్వి రఘువీరగేహినిఁ జక్కఁ జూచి, యవునో కాదో కదా యని యనిల సుతుఁడు. రామా. 6. 130., వరాహ. 7. 73.

ద్వి. మఱి వేదవాదుల మనసుతల్లడము, పొలయ సన్యాత్మవాదుల నోరితాళ, మిల నట్లు గావున నెన యెందుఁ గలదె. పండితా. వాద. 173 పు.

(ఇట భయకారణము అని భావము).

జ: తల్లడకుడుచు, తల్లడపడు, తల్లడపఱుచు, తల్లడపాటు, తల్లడపెట్టు, తల్లడించు. తల్లడింపు, తల్లడిల్లు.

తల్లడించే – తల్లడిల్లు. అ. క్రి. (√తల్లడము)

1. చలించు, కంపించు.

చం. కనుఁగవ మ్రాన్పడంగ నెఱక ల్విరియంబడ బోర మోవ నెండినవదనంబులం దెఱచి నిక్కిన యఱ్ఱులు దల్లడించుటల్, గనఁబడ ... పారి. 4. 21.

2. కలఁతపడు, క్షోభపడు.

ఆ. బహుళ సంకటములు ప్రాప్తంబులైనచోఁ, దల్లడింపఁ డాత్మతత్త్వవిదుఁడు, వాయుశీత వహ్నివర్షాతపంబుల, కించుకైన గిరి చలించనట్లు. సీతారా. 3. 173.

చం. అని యని యుగ్గడించు ధృతి యల్లలనాడినఁ దల్లడించు ... భార. విరా. 2. 31.

3. భీతిల్లు, జడియు, జంకు.

ఉ. ... నన్ను విన్న గోవిందధృతాబ్జరోచిరరవిందభవాదులు తల్లడింపరే. దశా. 2. 29.

వ. .... పెల్లు మించినన్ బోగడుచుఁ దల్లడించినన్ దెగడుచుఁ గాలసర్పంబులవలె బుసకొట్టుచు ... గదాయుద్ధంబు సేసిరి ... ఉ. రా. 3. 246.

4. దుఃఖించు.

వ. ... ఇంత దురవస్థ వచ్చునే యని తల్లడించువారును ... ఉ. రా. 4. 94.

స. క్రి. (తల్లడిల్లు) తల్లడిల్లఁజేయు.
(క్షోభపెట్టు; బాధపెట్టు).

మత్తకోకిల. తల్లిదండ్రుల నన్నదమ్ములఁ దల్లడించిన వారలన్, మల్లడించియు మీర లిప్పుడు మాటిమాటికి నెప్పుడున్, భల్లపంక్తులపాలు వేయుఁడు... సానందో. 2. 34. పు.

తల్లడింపు వి. (తల్లడించే) భయము.

సీ. తల్లడింపు తలఁకు తల్లడము తలరు జళుకు జంకెన జంకు జడుపు జాలి .... బెగ్గిలుట యంజిక యుదిల యటన నధృతి యగు ... ఆం. భా. 1. 133.

తల్లడిల్లు(లు) - తల్లడించే అ. క్రి. (√తల్లడిల్లు)

1. చలించు, కంపించు, వణఁకు.

ఆ. వచ్చె నకులుఁ డమితవాహినీ పదహతిఁ, దల్లడిల్లుచుండ ధరణితలము. భార. సభా. 1. 267. 2. 224.

సీ. వెడవిలుకాఁడు బల్విడి నించుపూవంపజల్లు పెల్లున మేను దల్లడిల్ల. నీలా. 2. 83.

చం. ... లతాంగి నేత్రముల్, చటులత లజ్జఁ దల్లడిలె .... మనుచ. 5. 81.

2. బాధపడు.

గీ. ఎగ్గతంబునఁ దానుఁ గారగ్గిఁ గాలె,నచె యనాథయై దీనికి నంతరంగ, మలఁదురక తల్లడిల్లక యారటమున, నుడుక కలమటఁబడక యెట్లుండు చెపుమ. భార. ఆశ్ర. 2. 163.

శా. ... వ, ఉరోజాగ్రద్రమఁ గాంచి తల్లడిలు నీనుం దాపమున్ మీఱఁగాన్. ఆము. 5. 149.

3. జడియు, భీతిల్లు.

సీ. శస్త్రాస్త్రములు రథ్యసారథి వర్మాంగతతి నాటుతఱచునఁ దల్లడిలక. భార. విరా. 4. 62.

ఆ. ... సార్వభౌముఁ డైనభూపతియాజ్ఞ. కెల్లవారుఁ దల్లడిల్ల వలదె. ఆము. 4. 206.

గీ. ద్వంద్వ యుద్ధంబు గావించు దనుజవిభులు, దక్కురక్కసు లెదురంగఁ దల్లడిలుచుఁ, బఱవ వెన్నాడి పొడిచె సుపర్వగణము. దశా. 2. 439.

4. విచారించు, దుఃఖించు.

చం. ...దుర్మతి వయి నీవు నాకుఁ దెగి మ్రగ్గెదవో యని తల్లడిల్లెదన్. కళా. 6. 62.

తల్లము నం. వి. అ. పుం. జలాశయము, చెఱువు. న. బిలము.

తల్లి వి. (సం. తల్లీ. త. తల్లి.) జనని, మాత. (ఇది కొన్నిపట్ల పూజ్యతను వాత్సల్యమును తెలుపుటకు ప్రయోగింపఁ బడుచున్నది. వృత్తియం దిది 'తలి' అని వైకల్పికముగా నగును.).

శా. తల్లిం దండ్రియు నన్నుఁ గానని మనస్తాపంబునం బొక్కఁగా. మనుచ. 3. 98.

సీ. తలిగర్భమున నాఱువెలలైన నుదయించి ... నా. పంచ. 2. 191.

ఉ. ... సోమిదమ్మ సౌఖ్యావహయై భజింప సుఖులై తలిదండ్రులు గూడి దేవియున్, దేవరవోలె నుండి యిలుదిర్పఁగఁ గాఁపురమొప్పు వానికిన్. మనుచ. 1. 53.

సీ. ఏతల్లి వడ్డింప నింపుతో భుజియించు జనులకు మాతృవిస్మరణ మొదవు. దశా. 1. 50.

గీ. తల్లి నీకులగోత్ర సౌందర్యములకు. భార. ఆది. 4. 61.

గీ. భవ్యపతి దేవతాచార పరమపుణ్యధర్మ మేమఱకుండుమీ తల్లి కాన. నైష. 7. 9.

వ. ... భవద్భ్రూవల్లీమతల్లికిం దల్లి యగునించువింటిబద్ద దిగిచి ... శివరా. 3 89. (ఇట నౌపమ్యద్యోతకము.).

విశే. 1. మొదటిది; పైది; పెద్దది.

(చూ. తల్లికొండ్ర, తల్లియొఱ, తల్లివేరు, మొ.)

తల్లితోడుగా - పోషకమును ప్రాపును అగునట్లు.

ఉ. వాలికకన్నులం బొడమువారి సకజ్జలమాశ్రితశ్రవోగోళకమై తదంతికపుఁ గుంతలవల్లికిఁ దల్లితోడుగా. ఆము. 5. 76.

(వ్యావ.) వారును మేమును తల్లితోడుగానున్నాము - మిక్కిలి మైత్రితో కూడియున్నాము.

జ: తల్లికాలువ, తల్లికొండ్ర, తల్లిగోడ, తల్లితల్లి, తల్లియిల్లు, తల్లియొఱ, తల్లివేరు.

తల్లి నం. వి. ఈ. స్త్రీ. జవరాలు, యువతి (మే. ని.).

తల్లిక నం. వి. అ. స్త్రీ. కుంచిక, కుంచెకోల; తాళపుఁజెవి.

తల్లికాలువ వి. (√తల్లి) పిల్లకాలువలకు మూలమైన పెద్దకాలువ (బ్రౌ.).

తల్లికొండ్ర వి. (తల్లి+కొండ్ర) మొదటికొండ్ర. (శ. ర.).

తల్లిగోడ వి. (తల్లి+గోడ) ఇంటికి ముఖ్యమైన గోడ (శ. ర.).

తల్లితల్లి వి. (తల్లి+తల్లి) 1. తల్లినిగన్నతల్లి, అమ్మమ్మ, మాతామహి. 2. (తనతల్లి యగు గంగకు తల్లియైనది) లక్ష్మీదేవి.

గీ. ... తల్లితల్లి, కడలికూఁతురు సిరి లిబ్బిపడఁతి తమ్మి, యింటిగరి తన శ్రీయొప్పు ... ఆం. సం. దేవ. 10.

తల్లియ విశే. శ్రేష్ఠము?
కం. అనినఁ బ్రభావతి తనయా, త్మనె యారా
యాఁడువారితల్లియ యని చి, త్తినిఁ బొగడి ...
శుక. 2. 140.

తల్లియిల్లు వి. (తల్లి + యిల్లు) 1. పుట్టినిల్లు.
సీ. ధనసమృద్ధుల కెల్లఁ దల్లియి ల్లగుటఁ గుబే
రుని వీటికిఁ బెద్ద యనియు. నిర్వ. 1. 46.
2. పుట్టినిల్లువలె అడ్డంకి లేక ప్రవేశింపఁ దగిన
చోటు.

తల్లియొఱ వి. (తల్లి + ఒఱ) నూతికి పైని వైచెడు
పెద్ద యొఱ.
మ. కలయన్ నీలమయంపుఁ దల్లియొఱ దాఁకం
దేటనీ రొప్పుర, థ్యాల కూపంబుల ... ఆము.
1. 57.
మ. తరుణుల్ దల్లియొఱన్ గుచంబు లును
పన్ ... నూతులందు .... ఆము. 2. 66.

తల్లివేరు వి. (తల్లి + వేరు) ముఖ్యమైన వేరు,
కూఁకటివేరు (శ. ర.).

తళతళ — తలతల^2 వి. 1. మిఱుమిట్లుగొల్పు కాంతి.
(దీనికి కర్మధారయమునందు నిగాగమము వచ్చును.)
కం. తళతళని తరణి మెఱుఁగుల ... మనుచ.
5. 100.
వ. ... తళతళం బొలయు తొలకరి మెఱుంగు
మొలక లన ... భీమ. 1. 117,
2. మిక్కిలి మెఱయుట మున్నగువాని కను
కరణము.
సీ. ఉఱుముచుఁ దళతళ మెఱచు చందంబున
గర్జతో మిఱుమిట్లు కడలఁ దోఁప. భోజరా.
4. 287.
సీ. అరుణాంబుజంబుల యంతర్దళంబుల తళతళ
యనుజిగి దళముకొల్పి. భార. ఉద్యో. 2. 114.
చం. ... పై, నలఁదిన చందనంబు నలువై పగు
లంగఁ దదంతరంబులన్, దళదళ మంచు మించు
వనితాతిలకంబుల దేహదీధితుల్. వరాహ. 4. 32.
కం. తళతళ మను వజ్రంబులఁ, దలతల మను
నీదు రదనతతిఁ బోలదె కా, యల చుక్కల నిగనిగ
యో, పొలతీ నీకాలిగోరు పోలఁదు సుమ్మీ.
సారంగ. 2. 222.

తళత్తళ — తళతళ. వి. మిఱుమిట్లుగొల్పు కాంతి.
లయగ్రాహి .... దొర, త్నాంగదము కుంకుమతరం
గముల గుప్ప జిగి వొంగుబురుసాపనిబెడంగు గల
కుళ్లా, నింగికిఁ దళత్తళ లొసంగ నతఁ డంత నృప
పుంగవుహజారమునకుం గదలి వచ్చెన్. రా. వి.
2. 39.
వ. ... దశముఖుని వీరభటుల చేతి విచ్చుకత్తుల
తళత్తళల హత్తుకొని ... ఉ. రా. 4. 163.

తళిగ — తలిగ.
సీ. కా భుజింపఁగ లేక తళిగ వడ్డించినయన్నంబు
సతతంబు నమ్ముకొనుట. రామ. 366.

తళియ — తలిగ.
(భోజనపాత్రము, కంచము.).
సీ. ఆఁకొని యొడఁగూర్చి యన్నంబు దళియకు
వచ్చినఁ గుడువనివాని భంగి. భార. శాం. 1. 64.
(వంట).
సీ. నరమాంసములు దేఁడ నైరృతి దళియకు
జలధీశ్వరుఁడు రాఁడ జలకమార్ప. కు. సం.
10. 555.
(దేవునికి నివేదనచేసిన యన్నము.).
చం. లలనరొ ... మాకు ని, చ్చలుఁ బెరుమాళ్ల
కొవెలఁ బ్రసాదము కట్టడి సాగివచ్చు నా, తళియ
ప్రసాద మీవు సతతంబుఁ బసాపడుము ... వైజ.
2. 128. (చూ. 130.).

తళివెట్టు అ. క్రి. దిబ్బలుపోయు?
ద్వి. తలఁకక వడి నగడ్తలు పూడ్చుకొఱకు, దళ
ముగా వందంద తళివెట్టువారు. ద్వి. పరమ.
6. 463 పా.

తళుకారు అ. క్రి. (తళుకు^{1} + ఆరు) మిక్కిలి ప్రకాశ
వంతమగు.
సీ. తళుకారి నునుపారి పెళపెళ మనుక్రొత్త జింక
తోల్ డావంకఁ బొంక మమర. సానందో.
2. 82 పా.
సీ. మొలక నవ్వులవాఁడు తళుకారు తొలుకారు
బలు కార్మొగులఁ గేరు పొలుపువాఁడు. అచ్చ.
రా. సుం. 83.

తళుకించు స. క్రి. (√తళుకు^{1}) ప్రకాశింపఁజేయు.
సీ. దరహాసరుచి మోవి దళుకించుఁ దఱికించు

విభుపరిహాసోక్తి వెఱవుఁ బోరవు. కు. సం. 9.346. ('తలుకించు' వ్రాతప్రతి. పా. 'తలకించు' ముద్రి. పా.).

తళుకు^{1}(ళుక్కు) – తల్కు తళుక్కు. వి. (దీని యామ్రేడిత రూపములు తళుకుతళుకు, తళుక్కుతళుక్కు, తళుకుతళుక్కు మున్నగునవి.) 1. అధిక ప్రకాశము, తళతళమనుకాంతి.

సీ. నీలిసాలువమీఁదఁ గీలుగొల్పినయట్టి నెలవంక కత్తుల తళుకు లెసఁగ. చిత్ర. భా. 3.125.

సీ. తులకు వచ్చియు రాదు తళుకులగనియైన కోమలి కాంతితోఁ గుందనంబు. విక్ర. 4. 19.

కం. కలికి నిడువాలుఁగన్నుల, తళుకులు మణిదీప శిఖలుఁ దడఁబడ లక్ష్మీ.నిలయుని కిచ్చిరి కొందఱు, నెలఁతలు మౌక్తికవిచిత్రనీరాజనముల్. పారి. 2. 13.

2. మెఱయుటయం దగువనుకరణము.

కం. ఇల నెమ్ముల నాడింపఁగఁ, దొలకరినట్టువ కొలంపుదొర యెత్తినచే, నలరెడు పుత్తడి బెత్తనఁ, దళుకు మనెన్ దీఁగె మెఱుపు ధనదాప్తుదెసన్. ఘటికా. 2. 41.

సీ. తళుక్కుతళక్కను కాంతి బెళుకు కెంపుల ముంగరం దమై కెమ్మోవియందుఁగుల్కు. వీథి. 28.

గీ. తళుకుతళు కని మెఱయు కుందనపుఁ బసిఁడి, డాలు చిందాడు యోగదండము ధరించి. రామా 5. 114.

సీ. మొవవాడిఁ ద్రిప్పి తోమిన మునిపండ్లపైఁ దళుకుతళక్కనెడు కుందనపు రవలు. రా. వి. 2.57.

గీ. మెఱుఁగువలెఁ దళ్కుతళు కనుమేనిదాని. ఉ. రా. 2. 128.

3. కిరణము.

శా. క్రీడామందిర జాలమార్గముల చక్క న్నిక్కి జాబిల్లి ఱా,గోడ ల్నిరుగ జాఱఁ ద్రోచి నెలతళ్కుల్ చొచ్చి వెన్నాడి మై,నాడన్ ... వసు. 4. 26.

సీ. మినుకు తళుకు నిగ్గు మించు కళు కనఁగఁ గిరణనామంబులై కెరలు చుండు. ఆం. భా. 1. 82.

4. అతిశయము. (చూ. తళుకుచూపు, తళుకొత్తు).

విశ. మెఱయునది, ప్రకాశవంతము.

సీ. ... తళుకుటద్దంబు సత్కవులమనసు. నైష. 1. 5.

గీ. తళుక్కుజిగి చిల్కపచ్చరాతాళిఁ బోలి. దశా. 1. 119.

జ : తళుకారు, తళుకించు, తళుకుచూపు, తళుకెక్కు, తళుకొత్తు.

తళుకు^{2} వి. శ్యేనభేదము, ఒకజాతి డేగ.

గీ, వేస్దమును దళు కాదిగ వేఱవేఱ, యొప్పు డేగల జతగూర్చు కుండుటయును. ప్రబంధ. 191. ఇందు. 2. 60.

తళుకుచూపు అ. క్రి. (తళుకు^{1} + చూపు) 1. కాంతి నిచ్చు, ప్రకాశించు.

2. బయలుపడు, ప్రకాశితమగు.

సీ. ప్రోథసంపుటపరిస్ఫురణావసరముల దంతకోరక కాంతి తళుకుచూప. కాశీ. 4. 269.

3. అతిశయించు.

గీ. సహజ సంభ్రమ తాత్పర్య సంభ్రమములు, దళుకుచూపంగ నవరత్న దర్విఁ గొనుచు, నిందిరా దేవి యేతెంచి యిందుధరుని, హస్తపాత్రిక నమృత భిక్షాన్న మిడియె. కాశీ. 5. 119.

4. కలుగు, సంభవించు.

గీ. దక్షిణాయన మొకదివిఁ దళుకుచూపు, నుత్తరాయణ మొకదివి నుప్పతిల్లు. కాశీ. 1. 129.

తళుకుబెళుకు వి. శ్యేనభేదము.

సీ. జలకట్టె గిద్దు చెంచడ మన శ్యేనభేదము లివి గాకయుఁ దళుకుబెళుకు, కంచుమిం చనఁగను గలవు ... ఆం. భా. 2. 90.

గీ. సాళ్వము కణసరము గిద్దు జాలె డేగ, యోరణము వేస్దము లగుడు బైరి కంచు, మించు వేసడము కణుజు చెంచడ మనఁ, దళుకుబెళు కన శ్యేనభేదము లగు హర. ఆంధ్రపదాకరము. చరవర్గము. 37.

తళుకెక్కు అ. క్రి. (తళుకు^{1} + ఎక్కు) ప్రస్ఫుటమగు.

సీ. తలచూపి మోసులై త్రాసులై తళుకెక్కి నిక్కి నక్కులవలె నెరసి బెరసి. వరన. 5. 113.

తళుకొ(క్కొ)త్తు అ. క్రి. (తళుకు^{1} + ఒత్తు)

1. మిక్కిలి ప్రకాశించు; శోభిల్లు, ఒప్పు.

రగడ ... అవ్వీళ్లకు మణికర్ణాదు లేలికలు, దక్షిణమునఁ గిన్నరపుర శతకము దళుకొత్తు విచిత్రత నువ్వీళ్లకుఁ, ప్రతీహారులు ... రాజులు. వరాహ. 10. 144.

కం. చిత్తంబునఁ బైకొని యెదు, నుత్తల మడఁచుచును ముఖపయోరుహమునఁ ద,ళ్కొత్తెడు వెడ నవ్వునఁ బ్రియు, చిత్తం బిగురొత్తఁ జనియెఁ జెలువ యడవికిన్. భార. అర. 7. 210.

మ. దనుజారాతియు నంతఁ బేరురమునన్ దళ్కొత్తు దద్ఘోరసా,ధనమున్ గ్రమ్మఱఁబూని శాత్రవుని మీఁదన్ వైవ సేనానిపం,చిన శక్తిన్ బలె మాల్యవంతునెద సొచ్చెన్ ... ఉ. రా. 2. 100.

2. ప్రసరించు, వ్యాపించు; అతిశయించు.

కం. మునివరుఁడు గంధవతినం,దనుండు నా గురుఁడు కరుణ దళుకొత్తఁగఁ జె,ప్పిన వాక్యంబుల యర్థము ... భార. శాం. 6. 475.

మ. స్ఫురదాలోకనదీప్తు లంగణములన్ బొల్పొందఁగాఁ జూచుచున్, దరహాసద్యుతు లాననాంబుజముపైఁ దళ్కొత్తఁగా నవ్వుచున్. కు. సం. 8. 276.

సీ. కాంతి దళ్కొత్తు నీకడకంటిచూడ్కితోఁ బొందఁ గాననిమేను పొగలుటయును. భార. విరా. 2. 110.

3. కలుగు, పుట్టు.

సీ. తళుకొత్తె మదిఁ దిలోత్తమకు నుత్తలపాటు ... నైష. 3. 36.

కం. ఆమాట కొంత చెవులకు, నా మెతగాఁ బ్రియము విస్మయము నాదుమనో, భూమిఁ దళుకొత్త నృపమణి,ధామాభ్యంతరము సొచ్చి తడయక యంతన్. వసు 4. 77.

శా. చిత్తం బద్భుత మొంద నమ్మృగవధాజీవుండు లోలోనఁ ద,ద్వృత్తంబుం బలుమాఱు మెచ్చి నిజదుర్వృత్తి న్విసర్జించుచున్, దత్తీర్థాంబువు నాడి క్రోలి విగతాతంకాత్ముఁడై శుద్ధిఁ ద,ళ్కొత్తన్ ముక్తశరీరుఁడై కనియె దివ్యల్మెచ్చ నుచ్చస్థితిన్. పాండు. 5. 18.

తళుక్కు - తళుకు^{1}. వి. (దీని యామ్రేడిత రూపములు. తళుక్కు తళుక్కు, తళుతళుక్కు, తళుకు తళుక్కు మొ. 1. అధిక ప్రకాశము, తళతళమను కాంతి.

సీ. మీఱి తళుక్కున మెఱసి నిల్చినయట్టి సోగ క్రొమ్మెఱుఁగు తేఁదీగవోలె. విక్ర. 6. 44.

కం. గ్రక్కునఁ దెర వాపుటయుఁ ద,ళుక్కున వెలుఁగొందె మృగవిలోచన ముఖస,మ్యక్కాంతి మొయిలు దొలఁగినఁ, జక్కఁగఁ జెలువొందు పూర్ణచంద్రుం డనఁగన్. అని. 1. 100.

2. మెఱయుట యందగు ననుకరణము.

ఉ. మేను తళుక్కురంచు తొలుమించు నగం జను దోయిరాయిడిం, గౌ నసియాడ నందియలు గల్లనఁ గిల్జడ పార్ష్ణి రంగసీ,మానటియై రహింప.. చం. రా. 8. 124.

సీ. కల్కి తొల్కరిమించు గాఁబోలుఁ గాకున్న నెఱయఁ తళుక్కని మెఱయఁ గలదె. రసిక. 2. 76.

చం. కలకలనవ్వు వట్రువమొగంబు దరా లనుచే రెఁడేసిక,న్నులు పిడికింటిలో మినుమిను క్కను కొనును ముద్దుగాఱుప,ల్కులుఁ జెవికమ్మచేఁ దళు తళుక్కను చెక్కులుఁ బట్టెఁడేసిగు,బ్బలుఁ గను చూపు మేరకు గుభా లనుతావులు దీనికే తగున్. కువల 3. 32.

కం. .. లేఁ,జెక్కులడాలు తళుక్కుత,ళుక్కుమ నఁగ వాలుఁజూపులు పిసాళింపన్. వరాహ. 7. 3.

సీ. ఫాలభాగమున వజ్రాలపాపటబొట్టు తళుకు తళుక్కని తాండవింప. శశాం. 3. 9.

విణ. తళతళ మెఱయునది, మిక్కిలి ప్రకాశించునది.

మ. ... ఆ కైలాటపుంబుల్గు గ్రక్కున మిన్నందిన మేడమీఁదికిఁ దళుక్కుంగాంతితో జాఱి.... సారంగ. 1. 129.

తళ్లు^{1} వి. బ. గట్టును కొట్టుకొను చిన్న చిన్న అలలు.

సీ. తమమోములకు నుల్కి తగ వడంకెడునట్లు తళ్లు గొట్టెడు నీటితమ్ములలర. యయా. 3. 62.

ద్వి. తళ్లు గొట్టెడిగుంటదరిఁ జాలఁ బ్రబలి, చల్లఁగా నీడయై చలివేంద్రవోలె, మట్టంపుఁ బొడవున మానైన మఱ్ఱి,చెట్టు క్రిందటిపుట్ట చేకొనియుండె.

ద్వి హరిశ్చ. ఉ 1773.

చూ: తళ్లుకొను.

తళ్లు^{2} వి. బ. అవస్థలు, కష్టములు, ఇక్కట్టులు.

గీ. చెల్లఁబో నీకు సాధ్వీమతల్లి వైన,తల్లి కీతళ్లు వచ్చెఁగా దన్నుఁ గనుట,వల్ల నీ వల్లధారుణీవల్లభాజ్ఞ, మీఱి యీరీతి వచ్చుట మేరఁటమ్మ. సారంగ. 3. 95.

సీ. అగ్రహారములు నామావశిష్టము లయ్యె మాన్యంబు లన్నియు మంటఁ గలసె. గీ. ధార్మికస్థానమున కిట్టితళ్లుపుట్టె. రామలిం. 89.

(వ్యావ.) అటువంటి తళ్లు ఎవ్వరికిని రావు.

తళ్లుకొను అ. క్రి. (√తళ్లు^{1}) అతిశయించు.

ద్వి. ... ఆతనియొద్దఁ గూర్చుండి, మురిపంబు నొయ్యారమును దళ్లుకొనఁగ, నొరయుముద్దులు గురియుచు ... ద్వి. పరమ. 6. 386 పా.

ద్వి. పొలయుకంజాప్తదీప్తుల కెంతె మాఱు,మలయు తేజములఁ బల్మరుఁ దళ్లుకొనుచు. ద్వి. పరమ. 7. 497 పా.

తవక్షీరము సం. వి. అ. న. వంశక్షీరి, వెదురుపాలు.

తవటి – తగటి, తగటు, తగడు^{1} వి. జరీ, సరిగ.

మ. అలరుంబుట్ట శిరోవిలగ్న మధుబింద్వాసక్త రేణుచ్ఛటా, కలితస్ఫార ఫణామణీకమధులిట్కాలాహి వే వెల్వడన్, నిలిపెన్ సంపఁగి తావికొమ్మ తవటీనిద్దంపు బెత్తంపువే,టులఁ దద్ధూళి విభూతిలిప్తుఁ డయి గాడ్పుంజోగి యెంతే రహిన్. చంద్రా. 4. 82. ('తవిటీ' ముద్రి. 'తగటిన్బెత్తంపు నిద్దంపువే, టుల' చి. ని. పా.).

తవణించు అ. క్రి. ఒప్పు, ఎసఁగు.

కం. కువలయహిత భవదుదిత, స్తవముదితుఁడ నైతి నీవు దలఁచెడికార్యం, బవలంబితఫలసిద్ధులఁ, దవణించెడు నస్మదీయదర్శనలబ్ధిన్. శ్రీరం. 3. 591.

తవన వి. (త. తపణై – మిత కాలము) 1. మితి, గడువు.

ఉ. తవనదప్పి యమములు దఱు చయ్యె మోమును, బలుకఁబాఱె ... అఖిలార్థముల మీఁద, నరుచి పుట్టెఁ దొడలు మెఱుఁగు లెక్కె. హ. వరాహ. 4. 65. తవనదప్పు – గడువుమీఱు.

తవనిధి వి. (సం. తపోనిధిః) 1. తపోరాశి. తపస్సంపత్తి.

ద్వి. అవలఁ దొల్లిటికంటె నతిశయం బగుచుఁ, దవనిధి దేడరదాసయ్య కలరె. బస. పు. 4. 369 పం.

2. తపస్వి, ముని.

ద్వి. ... శ్రుతుల,శిరము ఘనీభవించిన పరంజ్యోతి, తఱుగని పుణ్యంబు తవనిధినుతుల గుఱి సదాశివుని యంకురము .... పండితా. దీక్షా. 3 పా.

తవరము వి. (త. తమరమ్.) లాక్ష, లక్క.

గీ. తవర ముప్పొంగుగతి గడిదలలపిండు, కలిగి సురలకై తొల్లి పెక్కులు రణముల,నీకు మార్కొన్నవీరుఁ డిట్టావుఁ డితఁడు. కు. సం. 11. 660.

తవరాజము సం. వి. అ. పుం. ఒకవిధమైన చక్కెర, శర్కరాభేదము (తీఁటకసింద నుండి తీయుచక్కెర అని రా. ని.).

ద్వి. తవరాజ మమరి ముందఱఁ బ్రోక యుండఁ, దవుడు బొక్కుదు నని తలఁచినయట్లు. బస. పు. 7. 859 పం.

తవరాజు వి. (సం. తపోరాజః) తపస్వి శ్రేష్ఠుఁడు. భక్త శ్రేష్ఠుడు.

ద్వి. ఘనవిమానస్థుఁడై గగనమార్గమునఁ, జనుదెంచు తవరాజుశవము వీక్షించి, వావిరి తవరాజు వల్లభుచేత, దీవెన లందక పోవంగఁ దగునె. బస. పు. 5. 441, 442 పం. (క్రొత్తప్రతిపా. తపరాజు, తపరాజవల్లభు, ప్రాఁతప్రతిపా.).

తవశి – రవశి వి. అసత్యము, బొంకు.

ఆ. .... డబ్బు తక్కు టక్కు రవశి తవశి, తసుకు వసుకు దుద్దు తటవట రవరవ, సట హుళిక్కినా వసత్య మభవ. ఆం. భా. 1. 119.

తవాయి వి. (హిం. తబాహి. బ్రౌ. మిశ్ర. ని. లౌకికవ్యవహారోపద్రవము (శ. ర., బ్రౌ.).

(వ్యావ.) వానికి గొప్ప తవాయి వచ్చినది.

తవిఁద – తమిఁద, తవ్విఁద. వి. సస్యవిశేషము, చోడిపైరు (వృ. వి.) బ. చోళ్లు.

మ. ... ఏనుఁగు కుంభమ్ములలోని ముత్యములఁ

గన్గ్రిడ్డుల్ వినిర్మించి ఖిల్లగజేంద్రుల్ వెఱ
బొమ్మలం దవేఁద చేలం జేయుదుర్ గాపుగన్.
కాళ. 8. 7.

కం. అఱవడు గంటె తవిందయు, నఱువదిదినము
లకుఁ బండు నని బ్రతుకాసన్, దఱచుగ నేతా
లెత్తఁగఁ, బఱిపఱియై యవియు మల్లెపడి చెడి
పోయెన్. కాళ. 3. 152.

(శ. ర. పా. 'తవిందియ' చి. ని. ముద్రి. పా.).

తవిడాడు – తడవాడు. అ. క్రి. (తడవి+ఆడు - "తడవు"నకు వర్ణవ్యత్యయముచే 'తవుడు' అను రూపము వచ్చినది.) ప్రాఁకియాడు.

కం. తవిడాడ నేర్చెఁ జెవులకుఁ, జవులుగఁ బలు
కంగ నేర్చెఁ జరణాభరణా,రవములు ఘులుఘులుఘు
ల్లన, లివలివ నడుగిడఁగ నేర్చె లీలాగతులన్.
సుద. 2. 124.

తవిరుదాసరి వి. ఒకజాతిదాసరి.

వ. .... పరిహాసకులు సుద్దులకుమాళ్లు కొమ్మూరి
దాసళ్లు తవిరు దాసళ్ళు.... హంస. 3. 29.

తవిలించే - తగిలించే,తగులుచే స. క్రి. (√తవులు) (చిక్కించు, లగ్నముచేయు, బంధించు)

సీ. చెవి బ్రహ్మసూత్రంబుఁ దవిలింప నర్హంబు
విట్ప్రస్రవోత్సర్గవేళలందు. కాశీ. 5. 192.

సీ. యువమనోమృగరాజుఁ దవిలింపఁ దీర్చిన
మదనవాగుర లిందువదనకురులు. నైష. 2. 15.

(నిప్పు అంటించు, ముట్టించు.).

వ. .... పఱుపిడుకల దాళ్ళడి నెల్లికొయ్యలు
ద్రచ్చినుచ్చులంటించిన న్నెచ్చువెరుఁగు చిచ్చు
లాత్రఁపులన్ దవిలించి చిముడ నుడికిన వెలువ
రించి .... మనుచ. 4. 60.

తవిషము సం. వి. అ. పుం. 1. సముద్రుఁడు, 2. స్వర్గము. 3. బలము (కే. ని.).

తవిషి సం. వి. ఈ. స్త్రీ. 1. వాత్య,వాయు సమూహము. 2. ఒకానొకదేవకన్య. 3. భూమి. 4. ఇంద్రపుత్రిక.

తవు^{1}(వ్వు) - త్రవ్వు (చూ. తవుగోల.).
జ: తవుగోల.

తవు^{2} – తొ.తగు. అ. క్రి. 1. ఒప్పు, పొసఁగు.

కం. ద్వివిధంబగు సాధర్మ్యము. భువి నుపమా
నోపమేయముల కొక్కటియై, తవుటయు రెంటికి
ద్వివిధం,బవుట యన ద్వితీయగతియు నలరు ద్వి
విధమై. నంస. 5. 25.

కం. అవకాశ మేమిటికి వ,ట్టి వివాదం బింక నేమి
టికి శుద్ధాత్మం,డవు నితఁ డని నన్నందఱు,దవుఁ
బొగడఁగ సాక్షిఁ దెలిపెదను మీపాలన్. వేం.
పంచ. 1. 727.

2. యుక్తమగు, అర్హమగు.

మధ్యాక్కర ... అత్తపసి, కవిలగడ్డంబును గవిల
జడలును గవిలకన్నులును, దవినయున్నవ నల్లనైన
దీర్ఘపుందనువును జూచి, యువిద కన్నుంగవ
మొగిచి తెఱవక యుండె భయమున. భార. ఆది.
4. 258.

తవుగోల వి. (√తవు^{I}) తవ్వుట కుపయోగించు ఇనుప సాధనము.

గీ. పఱఁగుఁ దవుగోల దోఁకుడుపాఱఁ నాఁగ.
ఆం. భా. 2. 330.

తవుటిపాము – తౌటిపాము. వి. (తవుడు+పాము) ములుగుచేఁప, పాఁపమీను. (శ. ర. బ్రౌ.).

తవుడు – తౌడు. వి. దే. బియ్యము మీఁది మెత్తని పొట్టు, కండనము.

గీ తెఱఁగుమాలి తవుడు దిని చచ్చువానికి, విషము
వెట్టువాఁడు వెట్టివాఁడు. ఉ. హరి. 4. 62.

సీ. ఉటజాంగణమునఁ గాఁ పునిచిరి తవుటితో
వెల్లుల్లి పొగ యిచ్చి పితిహోత్రు. పి. శకుం.
4. 62.

సీ. తండులధూళి యాఁ దవు డన ... ఆం. భా.
2. 254.

జ : తవుటి పాము.

తవులఁబడు – తగులఁబడు, తొలఁబడు. అ. క్రి. (√ తవులు) 1. చిక్కు, లగ్నమగు.

కం. విను సకల భూతముల వ,ర్తనములు గనునపుడు
బుద్ధి దవులఁబడక యొం,డును బరఁగి దివ్య బోధం,
బున నలవడు నట్టిపెంపుఁ బొందు మనింద్రా.
భార. శాం. 2. 124.

గీ. ... చండాల మందిరమునఁ, దవులఁబడియున్న

కపిలధేనువును బోలి, యకట యేరీతి బ్రతికెద వమ్మ ... ప్రబోధ. 3. 4.

2. నిరుద్ధమగు, ఆఁకపడు. అరికట్టఁబడు.

కం. దివిజదనుజసహితము లగు, భువనము లన్నిట మహేంద్ర పుత్రుఁడు విజయో,త్సవలీలఁ గ్రీడ సలుపుం, దవులంబడఁ డెందు నత్యుదగ్రబలమునన్. భార. ఉద్యో. 2. 165.

గీ. ఎవ్వఁ డడ్డము సొచ్చిన నించుకయును, దవులఁ బడక సముద్ధతిఁ దివిరి మనలఁ, దేఱి చూచుచుఁ బార్థుఁ డీదిక్కు గవిసె. భార. కర్ణ. 3. 178.

3. తాఁకు, కవియు.

చం. ప్రకటబలాఢ్యు లొక్కట తిరంబయి పల్వురు వీఁక భూమిపా,లకునకు నడ్డమైనఁ దవులంబడి వాలుమ్మని నోరికండ నాఁ,చికొనిన మ్రోఁగు బెబ్బులి విశేషము దోఁపఁగఁ బార్థుపట్టి సా,యకముల నొంచినం దెరలి రందఱు లేళుల పిండునాకృతిన్. భార. ద్రో. 2. 25.

తవులఁబాఱు స. క్రి. (తవులు + పాఱు. స్వార్థమున) తగులు.

చం. ఉరవడి నేఁగుచోట నొకయుగ్మలి యొల్లె చెఱంగు మేదినీ,శ్వరుని భుజావిభూషణము వజ్రము లం దవులంగఁ బాఱినన్. నైష. 3. 94.

తవులమి - తగులమి. వి. (√ తవులు.). అంటమి, అసక్తత, నిస్సంగము, అంటకుండుట.

చం. అవయవ సంపదన్ (వెలిఁగి) యారయ నింద్రియ గోచరత్వముం, దవులమి శక్తితత్త్వమును దత్త్వముఁ దానె యనంగ నొప్పు భై,రవి జగదేకమాత ... దశకు. 1. 8.

తవులము – తగులము. (√ తవులు).

(అనుబంధము, జంజాటము.)

ద్వి. .. గోష్ఠి, తవులంబు గలిగిన తజ్జంగమాను, భవ మ .. యప్పుడు పాయకుండుదుము. బస. పు. 60 పా.

తవులు – తౌలు, తగులు, అ. క్రి. (త. తహిల్)

1. ఆసక్తమగు, ఆసక్తినొందు.

చం. ... ఈలలితాంగి యందు నా,హృదయము దద్దయుం దవిలె నిప్పులు ఇంకను నమ్మనేరన,య్యెద విజితేంద్రియుం డనఁగ నిమ్మునిఁ బాయక విందు ... భార. ఆది. 4. 30.

గీ. తిరిగి బిందుచ్యుతక కేళిఁ దవిలె దీవు...నైష. 4. 90.

2. చిక్కు, బద్ధమగు.

కం. భవదాజ్ఞానిగళంబునఁ, దవిలి పరాక్రమము విడిచి ధరణీశ్వర నీ, యవరజు లిడుమలఁ బడి కడుఁ, జివికిరి చెఱఁబడిన సింహ శిశువుల భంగిన్. భార. అర. 1. 211.

కం. ఇవి దుస్ససేను వ్రేళ్లం, దవిలి సగము ద్రెవ్వి పోయి దక్కినయవి కౌ,రవులకడఁ దీఱుమాటల, యవసరమునఁ దలఁప వలయు నచ్యుత వినిన్. భార. ఉద్యో. 3. 116.

3. దొరకు, చేపడు, లభించు.

వ. ... సరసీ మధ్యంబునం దనసీడం జూచి కంటిఁ గంటి నంటుకాని ననుచు వంటం బోవ నదియునుం దవుల కవలఁ జన .... వసు. 4. 23.

4. విడువకుండబోవు.

సీ...అహారిణము దిరంబగు పొలుపున, విలసిల్లుచున్న యావేళ యందును రాజుదమ్ములు వతులితోత్కర్ష శాలి, బాణాసన శర ప్రపంచంబు విస్ఫూర్తిఁ బరఁగంగఁ దవిలి వెంబడి నలసిరి. రాఘవ. 3. 125.

5. కలుగు, సంభవించు,

గీ. ... వసుదేవు దేవి దనకుఁ, దవులు దేహదుఃఖం బెల్ల నవధివోవ. హరి. పూ. 5. 106., సీమం. 2. 8.

చం. సవతి మొగంబు చూచుచు నొసంగిన పల్లవు మీఁదికిమ్పునం, దవిలిన నెవ్వగం దనువు తప్తముగాఁ దలవంచియున్న య,య్యువతికరంబు లోని విరులూష్మతఁ గందుట చెప్ప నేటికిన్. కవిక. 4. 30.

6. ప్రియపడు, ఇష్టపడు: కడఁగు, పూను.

(ఈ యర్థములం దిది క్త్వార్థకరూపమునఁ బ్రాయికముగా పాదపూరణార్థ ముపయోగింపఁబడును.)

ఉ. ... కర్ణరం,ధ్రం బను నంజలిం దవిలి త్రావుదురు ... భార. ఆది. 1. 76.

సీ. ఇన్నలోపాఖ్యాన మెప్పుడు దత్తావధానులై వినువారు దవిలి సభలఁ, జదివెడు వారును జగదీశ కలిదోష నిర్ముక్తు లగుదురు...భార. అర. 2. 230.

కం. తవిలి నుతించెద విద్వ,త్కవులన్ వాల్మీకిఁ గాళిదాసు మయూరున్. విప్ర. 1. 9.

గీ. తవిలి మృగతృష్ణలో నీరు ద్రావవచ్చు. భర్తృ. 1. 5 , దశా. 4. 204.

7. సంబంధము కలిగించుకొను, జోలి కలిగించుకొను.

కం. శివధనము మ్రుచ్చిలించిన, శివధన మన్యాయవృత్తిఁ జెడిపోవంగాఁ దవులక యుపేక్ష సేసిన, శివభక్తిద్రోహ మండ్రు శివభక్తివిదుల్. భీమ. 5. 146.

వ. క్రి. 1. పొందు, ప్రాపించు,

చం. తెవులులు గొన్నవారి కవి దీఱుట కౌషధమీగి దుర్గతుల్, దవులు జనాళిఁ బ్రోవు ... ప్రస్తుతి కెక్కిన మేటిధర్మముల్. భార. అను. 5. 214.

కం. కవిరాజవర్య నీ విపు, డవిరళగతి నించుకైన నాత్మ భయంబున్, దవులక దరస్మితాస్యుఁడ వవుటకుఁ గత మెద్ది సెప్పు మమలవిచారా. బిల్హ. 3. 92.

2. ఆశ్రయించు, ఆధారము చేసికొను.

ద్వి. దానిపై నీలావు తవిలి యున్నాఁడ, మానవుండే నన్ను మర్దించువాఁడు. రం. రా. యు. 292 పు. 18 పం.

3. వెంబడించు, తఱుము, పాఱద్రోలు.

గీ. దొడ్డిపట్టుల నిల్వక త్రోవ నెవరి, నెదిరి కొమ్ములఁ గ్రుమ్ముచుఁ గదిసి కోడె, తఱపులను బొడ్చుచును వడి దవిలి ఱంకె, లిడుచుఁ బొగరెక్కి యుక్కున నడరి రెలమి. నీలా. 2. 43.

సీ. భవరోగదుఃఖ విపద్విహంగశ్రేణిఁ దవులనే వేల్పు సాళువముకూన. వరాహ. 2. 105.

4. వలచు, మోహించు.

గీ. దక్షపురిసానికూఁతులఁ దవిలినాఁడు, విశ్వలోక కుటుంబి భీమేశ్వరుండు. భీమ. 1. 110.

వ. క్రి., అ. క్రి. అంటు, తాఁకు.

చం. అవి యచంచలంబులై నయెడ నారయ నే వచలుండ నంచు నీ,ప్రవిమలదృష్టిఁ జూడకుము పావనివానిచలాచలత్వముల్, దవులవు నిన్ను ... సీతారా. 3. 76.

కం. కవితామధురిమ డెందముఁ, దవులం గొలుపుండి సదయతన్ ననుఁ బల్కెన్. మనుచ. 1. 18.

కం. భువిపుత్రస్నేహము మా,నవజాతికె కాక లేదె నరనాయక మీఁ,దు విచారింపక చేసితి, తవిలెఁగదా నీకు బెట్టిదపుఁ బాపము దాన్. భోజరా. 6. 357.

సీ. అటసాగి జమ్మిలోయఁ బడి వేఁగి దహించెఁ గోన బిట్టేర్చెఁ గొట్టానఁ దవిలె. ఆము. 1. 36.

వి. 1. సక్తత, విషయ సంబంధము.

చం. ... మే,త్తవులయినన్ వ్రణం బయినఁ ద్రాఁచయిన న్విడు గైవఁ దీర్చు బే,లవు తను వూరకే చెడ కిల న్గృశు నొక్కనిఁ బ్రోచు టొప్పదే. ఆము. 6. 30.

2. అడ్డు, నిరోధము.

చం. రవి యొసఁగెన్ మునీశ్వర తురంగము నీకిది సత్త్వసంపదన్, గువలయ మెల్ల వ్రేల్మిడిన గ్రుమ్మరు నీళులఁ బర్వతంబులన్, దివి నతలంబునన్ సకలదిక్కులఁ జెక్కు సెమర్ప కెందునుం, దవు లొకయింత లేక సతతంబుఁ జరించు సముల్లసద్గతిన్. మార్క. 2. 280.

3. సంబంధము.

చం. వలికయి విల్లువంకఁ గని వ్రాసెడి నొక్కటి లెక్క యక్కునం, దల యిడి రెంటిలెక్క యిడి నాఁడు ముడించిన కాళ్ల నొంపుచే, నిలిపెడి మూఁటిలెక్క భళి నిద్దురవోవుచు లెక్క మానఁ డీ, బలకర పుందవుల్ గలుగు బక్కనియోగి యటంద్రు తద్భటుల్. రా. వి. 2. 71.

విశే. 1. సక్తము.

మ. తవులై యేలినవారి నిత్యగృహకృత్యం బంతయుం దీర్చి తే,కువతో నిండ్లకు వచ్చునప్పటికిఁ బెకుర్ల్ రూకలున్ రెండు మూఁ,డు విడే లాకులు పోఁక లూని విడివాటున్ గోడెత్తై తత్కుటీ,భవనప్రాంగణసీమఁ ద్రిమ్మరుదు రంభఃకుంభచేటీవిటుల్. వైజ. 2. 41.

2. సంబంధి, సంబంధము కలది.

మ. బటువుంజన్నులు చందమామ తళుకుల్ ప్రస్వాన కాంచీలస,త్కటిలీల ల్గలజవ్వనుల్ తవులు గాఁగాఁ గాక తత్త్వజ్ఞుఁ డు,త్కట రాజన్యుల పంచలం బడుచు నిస్త్రాణింపు సంసారప, ర్యటనన్ గిడ్పడఁ జొచ్చునే ... మల్లభూ. శృం. 81.

3. ప్రియము, ఇష్టము.

కం. చెవులకుఁ జవులై చల్లగఁ, గవులకుఁ దవులై సమస్తకావ్యకళా బంధువులై రససింధువులై, యవురా యనఁ గవిత లవని నలరఁగ వలదా. వాల్మీ. 1. 16.

తవులువడి బేరము – విడువ కుండు బేరగాని నెట్లో విడిపించుకొనుటకై చేయు బేరము.

కం. కామగవీసురతరువులు, వేమాఱును నిచ్చుఁ దవులు విడిబేరముగా, రామానుజయ్యదాన, ప్రామాణికముద్ర కొంగుబంగార మగున్. పాండు. 1. 65. (కామధేనువు, కల్పవృక్షము యాచకులు పీడించునపుడు వారిని తప్పించుకొనుటకై కోరినది యిచ్చి పంపివేయును, రామానుజయ్య కోరకయే యర్థుల కోర్కులు తీర్చుచుండును అని భావము).

ఱ: తవిలించు, తవులఁబడు, తవులఁబాఱు, తవులమి, తవులము, తవులుకొను, తవులుకొలుపు. తవులుకోలు, తవులుగొండి, తవులుచు, తవులుడు, తవులుదల, తవులుపడు, తవులు పఱుచు, తవులుపాటు, తవులుబడి.

తవులుకొ(ల్కొ)ను - తగులుకొను, తౌలుకొను. స. క్రి. (√తవులు) వలచు, మోహించు.

గీ. దాని కోర్కు లివురొత్తఁ దవులుకోఁ గూడు నొడయ. నీలా. 2. 13.

తవులుకొలుపు(ల్పు) – తగులుకొలుపు, తౌలుకొలుపు స. క్రి. (√తవులుకొను) తగులుకొనఁ జేయు, తవులుకొలుపు.

సీ. చతురశ్రకలితవిస్తృత హోమకుండంబుఁ ద్రవ్వించి పావకుఁ దవులుకొలిపి. జై. భా. ర. 114.

తవులుకోలు – తగులుకోలు, తౌలుకోలు (√తవులు.)

తవులుగొండి – తగులుగొండి, తౌలుగొండి (√తవులు).

తవులుచే(ల్చే)–తగులుచే. తవులించే, తౌలుచే. స. క్రి. (√తవులు) 1. చిక్కుకొనఁజేయు, లగ్నముచేయు, కూర్చు.

చం. ఉవిద తదుక్తికింతఁ జెవి యొగ్గక పోఁ బెనఁగ న్విభుండు కేల్దవిలిచి చుట్టు నించుక యెదన్ భుజము ల్వలగొల్పి పొమ్మనన్. ప్రభా. 5. 41.

తవులుడు – తగులుడు. వి. (√తవులు) తగులుట (శ. ర.).

తవులుదల – తగులుదల, తౌలుదల (√తవులు.).

తవులుప(వ)డు – తగులుపడు, తౌలువడు. అ. క్రి. (√తవులు).

తవులుపఱుచే – తగులుపఱుచే, తౌలుపఱుచే. (√తవులుపడు).

తవులుపాటు – తగులుపాటు, తౌలుపాటు (√తవులుపడు).

తవులుబడి – తగులుబడి, తౌలుబడి (√తవులు).

తవ్వ - త్రవ్వ వి. రెండుసోలల కొలఁదిగలమాన విశేషము (శ. ర., బ్రౌ., వా.).

గీ. .... తూము ముంత ముకుసంబు, బల్ల కుంచన సోల తవ్వ పడి యడ్డ, గరిసె పుట్టి సెలగ మెడా కల మనంగ, ధాన్యములు గొల్చువానికిఁ దగును సాంబ. సాం. ని. స్థా. 52.

... నిత్య తవ్వెండు నెయి అడుపంగలవాండు ... దా. శా. 1025.

తవ్విఁద - తమిఁద వి. సస్యవిశేషము, చోడిపైరు (వృ. వి.). బ. చోళ్లు, రాగులు.

వ. ... తవ్విందల సందడియు గంటెకొఱ్ఱతఱుచును గసగసలివయును జెంగలించు జాంగలిక్షేత్రంబున నేత్రంబులకు నింపు సొంపు సంపాదింప ... భీమ. 3. 57.

కం. ఉలవలు చామలు కోద్రవములు కందులు రాజమాషములు నిష్పావంబులు చణకంబులు దవ్విందలు జొన్నలుఁ గాని గూర్పఁదగు ధాన్యంబుల్. జై. భా. 4. 95.

తష్ట సం. విణ. (ఋ. ష్టీ. ఋ.) చెక్కువాఁడు. వి. ఋ. పుం 1. వడ్రంగి. 2. విశ్వకర్మ.

తష్టము సం. విణ. (అ. ఆ. అ.) 1. చెక్కఁబడినది (కఱ్ఱ మొ.). 2. తనూకృతము, చిన్నదిగా చేయఁబడినది. 3. రెండుగా చీల్పఁబడినది. 4. తాడితము, కొట్టఁబడినది.

తష్టి సం. విణ. ఇ. స్త్రీ. తక్షణము, చెక్కుట.

తసి వి. దట్ట మగు నాఱువరుస, సడ. (చి. ని., శ. ర., బ్రౌ.).

తసుకరి విశే. (తసుక + అరి^{2}) టక్కులాఁడు, టక్కులాఁడి.

కం. జూదరివి సుమాళివి నెఱ, వాదివి తసుకరివి గెలువవచ్చునఁటే దా,మోదర ... ఉ. హరి. 3. 113.

తసుకు అ. క్రి. (త. తసుక్కు.) ప్రేమ కలిగినట్లు నటించు (శ. ర.) వి. అసత్యము; టక్కు, మోసము.

వ. ... అవ్వోయవ్వ కడుపుకూటికి దబ్బరాడితి నని తలంచి యుండావే అది కల్ల గాదు కైలాట గాదు తరకటబరకట గాదు తబ్బిబ్బు గాదు తసుకు గాదు ... వేం. మా. 5. 38.

ఆ. ... డబ్బు తక్కు టక్కు ఠవళి తవళి, తసుకు నసుకు దుద్దు తటవట ఠవఠవ, సట హుళిక్కి నా నసత్య మభవ. ఆం. భా. 1. 119.

జ: తసుకరి, తసుకులాఁడి.

తసుకులాఁడి విశే. (తసుకులు + ఆఁడి) టక్కులాఁడి (శ. ర.).

తస్కరము సం. వి. అ. పుం. స్పృక్క, ఒకానొక శాకము, ఒకానొక కూర మొక్క.

తస్కరస్నాయువు సం. వి. ఉ. పుం. - స్పృక్కాశాకము యొక్క నరములవంటి నరములు కలది - కాకనాస, కాకిదొండ (వ్య. వి.).

తస్కరి సం. వి. ఈ. స్త్రీ. 1. కోపన, కోపముగల యాఁడుది. 2. చోరస్త్రీ, దొంగిలించుస్త్రీ.

తస్కరుఁడు సం. వి. అ. పుం. చోరుఁడు, దొంగ.

తస్థివాంసుఁడు సం. విశే. (స్. స్థుషీ. స్.) ఉన్న వాఁడు.

శ్లో. తం తస్థివాంసం నగరోపకంఠే ... రఘు. 5. 61.

తస్సు వి. (త. తస్సై) దుర్మాంసము.

సీ. పుండ్ల కీఁగలు ప్రాలఁ బండ్లు బల్లున రాలఁ గండ్లఁ దస్సలు చీల రొండ్లు ప్రేల. చంద్ర. వి. 3. 147.

గీ. ... తస్సు,యనిన దుర్మాంసనామమై యలరు... ఆం. భా. 2. 131.

తహతహ వి. (క. తహతహ. త. తహైప్పు) 1. తమకము, కుతుకము; వేగిరపాటు, తొందర.

గీ. అతని తహతహ గనుఁగొని యారయ యూతఁ, దేవధూమణిరాకకో యిచట నున్న,వాఁడు ... శుక. 2. 488.

కం. అరుదెంచి యలిగి యుండెడి,యరు దెంచి మదిన్ విశాకుఁడై తహతహతోఁ, దరియంగ నరిగి శాతో,దరియంగం బపుడు గాంచిదయ దయివాఱన్. సారంగ. 3. 197.

కం. శయ్యకుఁ దార్చి యనంగుని,సయ్యాటపుఁ జిట్టకంపుఁ జదురుల కపు డా,యయ్య దొరఁకొని ప్రియోక్తుల, నయ్యువతిన్ గవయు తహతహం బ్రార్థించెన్. రామా. 4. 161.

కం. కనుఁగొని యిది మునియాశ్రమ, మనుతహ తహ వొడమి ... మనుచ. 2. 20.

సీ. .... సంభ్రమసంజ్ఞ యుత్తలంబు. గీ. తమకము తహతహ తమి తత్తఱము చిడిము, డి తరితీపు త్తలమ్ము చిడిముడిపాటు, నాఁగఁ దనరారు ... ఆం. భా. 1. 140.

2. చింత, వ్యథ, దుఃఖము.

కం. ఉప్పర మెగసియజాండము, చిప్పలు రాలంగ మేరు శిఖరంబులపై, గుప్పించి దాఁటికొందునొ, తప్పక నామనసులోని తహతహదీఱన్ కాశీ. 1. 112.

ఆ. అధిప నమ్ము దీని కనుమాన మేమియు, నింక వలదు వగల నింక వలదు.

కం. నావుడుఁ దహదహ వీడ్కొని, దైవాఱిన వేడ్క రాజధానికి వేగన్, దేవియుఁ దానును నరిగి మ,హీవల్లభుఁ డచట రాజ్యమేలుచు నుండెన్. సారంగ. 3. 254, 255.

కం. గ్రహయోగము లపమృత్యువు, గృహకల హములవధి బాలమృతియును లేమిం, దహతహలు రామచంద్రుని,మహిలోపల లేవు తలఁప మఱచివ నైనన్. మై. 1. 58.

సీ. నహుషుని విరహంపుఁ దహతహ ల్బాపెనే సాంద్ర సద్గుణచర్య యింద్రు భార్య. హంస. 1. 127.

3. తమస్సు, అజ్ఞానము.

సీ. మీతేజమున నాదు మేనిలోఁ దహతహ కలు షాంబుపటలంబు గ్రాగిపోయె. హర. 4. 58.

శ్లో. అంతర్గత మపాస్తం మే రజసోఽపి పరం తమః. సం. కు. సం. 6. 60.

జః తహతహపడు, తహతహ పెట్టు, తహపడు.

తహతహపడు అ. క్రి. (√తహతహ) తహతహ చెందు,

(క్షోభపడు, బాధపడు.)

కం. సురధాని యేలరక్కసి, సురధానీలీల నము చిసూదనముఖ్యుల్. దరిదా పెఱుఁగక మేరువు, దరిదాపునఁ గూడి మిగులఁ దహతహపడుచున్. దశా. 4. 122.

వ. ... దైన్యరసంబునకు సదనం బగు శ్రీరామ దేవుని వదనంబుఁ జూచి యేచందంబునఁ దాళుదు నని తహతహపడుచు ... ఉ. రా. 6. 343.

తహతహపెట్టు స. క్రి. (√తహతహపడు) తొందర పెట్టు, వేగిరపెట్టు.

కం. తహతహ పెట్టితిఁగా నినుఁ, గుహనామృగ వాంఛ ఫలము గుడిచితిఁ గా నీ,సహజన్ముఁడె యవ్వలిదొర, మహాత్మ సౌమిత్రి నీవు మాటాడఁ గదే. రామా. 8. 81.

తహపడు - తహతహపడు. అ. క్రి. (√తహతహ) క్షోభపడు, బాధపడు.

కం. మునుదాఁచు మూలదాఁచు మ,టని భార్యను బొడిచియాడె నది దీపము చూ,పినఁ జూచి వీఁడు మ మ్మే,మనునో యనుశంకచేత మది తహపడు చున్. హంస. 3. 109.

తా

తాండవతాళికుఁడు సం. వి. అ. పుం. - శివతాండవ సమయమున తాళము వైచువాఁడు. శివద్వార పాలకుఁ డగు నందీశ్వరుఁడు.

తాండవప్రియుఁడు సం. విశ. (అ. ఆ. అ.) తాండవమునం దిష్టము కలవాఁడు. వి. అ. పుం. శివుఁడు.

తాండవము సం. వి. అ. పుం. న. (తండు - నందికేశ్వర - ప్రోక్తమైనది) 1. పుంనృత్యము, మగవాని నృత్యము. (పుంనృత్యం తాండవం ప్రోక్తం స్త్రీనృత్యం లాస్య ముచ్యతే.) 2. తృణవిశేషము (వృ. వి.).

తాండవించు సం. అ. క్రి. నృత్యము చేయు.

సీ. ఫాలభాగమున వజ్రాల పాపటబొట్టు తళుకు తళుక్కని తాండవింప. శశాం. 3. 9.

తాండవితము సం. విశ. (అ. ఆ. అ.) 1. నర్తితము, నృత్యము చేయింపబడినది, ఆడింపఁ బడినది. 2. (తాండవము కలది.) నృత్యము చేయునది.

శ్లో. ధత్తే కాంతిమకాండ తాండవితయోర్భంగేన వక్రం భ్రువోః. ఉ. చ. 5. 36.

తాండ్ర^{1} - తాఁడి. వి. (త. తాన్ఱి.) 1. విభీతకము, తాఁడి (వృ. వి.).

సీ. తాండ్ర చందన మేపి దాసానము .... హంస. 4. 11.

చం. అలరు విభీతకద్రుమసమాభిధ తాండ్ర యన న్మహేశ్వరా. ఆంధ్రపదాకరము. అచరవర్గువు. 74.

సీ. తాండ్రపాపయ్య ప్రతాప నైపుణ్యంబు పెఱ రాచ తాండ్రల పెంపు డింపు. రంగా. 2. 26.

2. ఒకానొకచెట్టు (ఇది తెల్లకాయలు గలదియు ఎఱ్ఱకాయలు గలదియు రెండువిధములు).

తాండ్రబెత్తు - (బెత్తువలె నుండు) తాండ్రవిత్తు.

(వ్యావ.) తాండ్రబెత్తులతో పిల్లలాడుకొనుచు న్నారు.

తాండ్ర^{2} వి. చాఁప మున్నగువానిమీఁద రాచి యెండఁ బెట్టిన తాటిపండ్ల యొక్కయు మామిడిపండ్ల యొక్కయు రసము.

సీ. మామిడితాండ్ర యామలకముల్ పానకములు రసావళ్లాలముద్దపెరుఁగు. రుక్మా. 1. 132.

సీ. మినుములు పెసలు మామిడితాండ్ర టెంకాయ లల్లంబు తములంపుటాకుకట్లు. రుక్మా. 3. 6. (కట్లు - కట్టలు.).

తాంతము సం. విశ. (అ. ఆ. అ.) 1. మ్లానము, వాడినది. 2. బాధితము, నొప్పింపబడినది — వి. అ. పుం. మాసము, నెల (కే. ని.).

తాంతవము సం. విశ. (అ. ఆ. అ.) 1. తంతు వికారమైనది, తంతువులచేఁ జేయఁబడినది. 2. తంతుసంబంధమైనది వి అ. న. నేఁతవస్త్రము.

తాంతువాయి సం. వి. ఇ. పుం - తాంతువాయ్యుఁడు.

తాంతువాయ్యుఁడు సం. వి. అ. పుం. తంతువాయుని

కొడుకు, సాలెవానికొడుకు.

తాంత్రికము సం. విణ. (అ. ఈ. అ.) 1. తంత్రములందు విధింపబడినది. 2. తంత్రసంబంధమైనది.

తాంత్రికుఁడు సం. విణ. (అ. ఈ. అ.) 1. సిద్ధాంతము తెలిసినవాఁడు. 2. శాస్త్రములను చక్కఁగా నెఱిఁగిన వాఁడు. 3. తంత్రసిద్ధాంతములను అనువర్తించు వాఁడు. 4. రాజ్యతంత్రాదికములు ఎఱిఁగిన వాఁడు.

తాంబాళము వి. (క. తాంబాళ. త. తాంబాళం.) తాంబూలము మున్నగునవి యుంచుకొనుట కుపయోగపడునట్లు ఇత్తడి మున్నగువానితో చేసిన పెద్దపళ్ళెము (శ. ర., బ్రౌ., వా.).

తాంబూలకరంక(డ)ము సం. వి. అ. పుం. అడపము, వక్కలాకుల పెట్టె.

తాంబూలపత్త్రము సం. వి. అ. పుం. (తములపాకుల వంటి యాకులు కలది) పిండాలువు, పెండలము (వృ. వి.).

తాంబూలపేటిక సం. వి. ఆ. స్త్రీ. అడపము, వక్కలాకుల పెట్టె.

తాంబూలము సం. వి. అ. న. 1. తములపాకు. 2. క్రముకము, పోఁకచెక్క. 3. వీటి, వక్కలు సున్నము మొదలగునవి కలిసిన తములపాకులు.

తాంబూలము వేయు - అపహరించు, దాఁచనిచ్చిన ద్రవ్యము తిరిగి యియ్యకుండు.

(వ్యావ.) ఆ రవంతసొమ్మును వాఁడు తాంబూలము వేసినాఁడు.

తాంబూలవల్లి సం. వి. ఈ. స్త్రీ. నాగవల్లి, తములపాకుతీంగ.

తాంబూలి సం. తాంబూలవల్లి.

తాఁకించు స. క్రి. (√తాఁకు) తగిలించు, అంటఁజేయు.

సీ. తాఁకించుకొను జటాస్తబకంబు విరియంగఁ బానవట్టముతోడ ఫాలతలము. భీమ. 3. 193.

సీ. తొడలపై నిడి యొత్తునడుగు పంటవలంతి జఘనంబుఁ దాఁకించు సరసలీల. దశా. 3. 141.

వ. ... దేవరయూడిగపుబంటు గావునఁ గాలుఁ దాఁకింప దోస మని యెద వనియె. ద్వా. 7. 85. (వ్రాఁతప్రతి పా.).

2. శ్రమపెట్టు, ఆయాసపెట్టు.

కం. ఆఁకొని వచ్చిన విప్రులఁ, దాఁకింపక యశన మిడుము తత్పరమతి న,ట్టాఁకలిసేయకు కుడువం, దోకొని రా పర్వ మగుతిథుల మనవారిన్. భోజరా. 6. 161.

తాఁకు అ. క్రి. 1. పొడము, కలుగు, సంభవించు.

కం. ఆఁకలియు నీరువట్టును, దాఁకిన ప్రజ కలముడిగి ... దశకు. 10. 65.

చం. ప్రతిదివసంబు విందుము పురాణముఖంబునఁ గాశియందు సం,తతముగ వంతరాయములు దాఁకుచు నుండు ననంగ నిప్పు డా,శ్రుతి నిజమయ్యె నే నిదె యశోక మనస్కృత నుండఁగా నత,ర్కితగతి వచ్చెఁ జూడు మిదె కిన్నరకంఠి మహాంతరాయముల్. కాశీ. 2. 108.

2, డయ్యు, బడలు; కృశించు.

కం. తగ వెరుసుమాట చెప్పెద, మగనల చంచల కటాక్షమార్గణజాలం,బు గెలువఁ దాఁకినఁ దాఁకవె, జగతిం గోవిదులమతులుఁ జదువులుఁ దెలువుల్. ప్రబోధ. 1. 47. (తాఁకవె - కృశింపవా, మందగించు అని భావము).

స. క్రి. ఒరయు, రాచుకొను.

(చంద్రవర్ణనము). సీ. జననకాలమునాఁడు జలరాశికుక్షిలోఁ దరిగొండ పొరివోవఁ దాఁకెనేని. గీ. విరహిజను లింత పడుదురే వీనిచేత. నైష. 2. 123.

సీ. తొలుదొల్త నుదయాద్రిశిలఁ దాఁకి తీండ్రించు నసిలోహమున వెచ్చనయి జనించె. మనుచ. 1. 37.

స. క్రి., అ. క్రి. 1. తగులు, అంటు, లగ్నమగు.

వ. ... నీచేయు వేదన నన్నుం దాఁక నోపదు ... భార. ఆది. 2. 108.

చం. తములము కెంపున న్మెఱుఁగు దాఁకిన చెందిరకావికోఱలున్. హర. 1. 15.

సీ. తల్లడంబునఁ ద్రయోదశవిధజ్వరునకు విన్నమాత్రన వెఱవేఁకి దాఁకె. జై. భా. 8. 17.

సీ. చెనకె నంటెను సోఁకెఁ జెనసె ముట్టె ననంగఁ దాఁకె నటం చని తనరుచుండు. ఆం. భా. 3. 132.

2, కొట్టు. కొట్టుకొను.

మ. సమరోజ్జృంభితజంభశాసన భుజాస్తంభాగ్ర దంభోళి దు,ర్దమశృంగంబున వేదచోరపుర వప్రశ్రేణికల్ నుగ్గునూఁ, చముగాఁ దాఁకె ... దశా. 1. 277.

సీ. మెడ దన్ను పునుకలనిడు పేరు లొండొంటిఁ బోరిఁబోరిఁ దాఁకి బొణ్ణొణుగు రనఁగ. హర. 5. 16.

సీ. కులపర్వతంబులు గూల్చి యొండొంటితోఁ దాఁకంగ వీఁకమైఁ దన్ని యాడ. భార. విరా. 2. 134.

3. (యుద్ధమున) మార్కొను, కవియు.

కం. ... ఒక్కఖగ మాఖగమున్. వ్యోమమునఁ దాఁకె .... భార. ఆది. 3. 2[illegible].

కం. ... అర్జున, సుతుఁ డయ్యేద్వురను దాఁకె సురలు నుతింపన్. భార. భీష్మ. 2. 175.

గీ. మనబలంబులు పాండుకుమారసైన్య, సమితితోఁ దాఁకె నత్యంత సంకులముగ. భార. భీష్మ. 2. 28.

ఉ. తారకుమీఁద షణ్ముఖుఁడు దాఁకిన ... కు. సం. 12. 915.

వి. 1. (యుద్ధమున) కవియుట, తలపాటు.

గీ. ... తరణి, కిరణములు వెల్కఁబాఱ దిక్కరులు చెదర, నొప్పె నత్తొలితాఁకు మహోగ్రమగుచు. భార. శల్య. 2. 255.

సీ. సైన్యనాథుండు ధృష్టద్యుమ్నుఁ డగు నని తలఁచెద నాతఁడు దక్క నొరులు. గీ. భీష్ముతాఁకోర్వరు ... భార. ఉద్యో. 4. 101, 257.

2. దెబ్బ, హాతి, ప్రహారము; పీడ, బాధ.

చం. తనువు ఘనాస్త్రశస్త్రములతాఁకున నొప్పిని డస్సి పుట్టె .... భార. శల్య. 2. 33.

సీ. బీ టెండతాఁకున బీఁటలువాఱిన పచ్చిగోడల కూఁడిక్కఁ బగిలె డిశలు. భార. ఉద్యో. 4. 116.

కం. పంది వడిఁ బాఱుదెంచెఁ బు,రందరనందన నిశాకరధరుల నడుమన్, దండడి గొరిజల తాఁకునఁ, గందుకములు వోలె శిలలు గరుపాఱంగన్. హరి. 7. 45. (గొరిజలతాఁకు - గొరిజల ఘట్టన.).

కం. చననిమ్ము రథం బని ననుఁ, బనుచుటయును గొంకు దేఱి పఱపితిఁ దే రెం,దుమ దాఁకుఁ దగులు లేకయ, యనుపమహారు లద్భుతంబులై లీలఁ జనన్. హరి. ఉ. 5. 81.

శా. ... చాండాలిక స్మీటుచున్, గుండు ల్నీరుగ నెండగాలిపసితాఁకుం జూడ కాప్రాహ్ణమున్. ఆము. 6. 7., మనుచ. 4. 58

3. క్షతము, గాయము.

గీ. రవిక బిగియింతు నడియును నవల వైచి, కుంకుమపుఁబూఁతఁ జిమచిమగొనెడు చిన్ని, పచ్చికొనగోటితాఁకులు రచ్చసేయ, గుబ్బయరగానరాఁ బైటకొంగు వైతు. కువల. 4. 188.

4. వేసట, విసుగు.

కం. ఆఁకొన్నకూడె యమృతము, తాఁ కొందక యిచ్చువాఁడె దాత ధరిత్రిన్. సు. శ. 9.

తాఁకఁగనాడు - నొవ్వనాడు, మనసు నొచ్చునట్లు పలుకు.

చం. అన విని వాలి రామునకుఁ బ్రాంజలియై జన నాథ బాణవే,దన సహియింపలేక నినుఁ దాఁకఁగ నాడితి నీవు వారిజా,సనదివిజేంద్ర తుల్యుఁడవు ... భా. రా. కిష్కిం. 26.

జ: తాఁకించు, తాఁకుడు, తాఁకుడువేఁకి, తాఁకుదప్పులు, తాఁకుదల, తాఁకుదెంచు, తాఁకులాడు, తాఁ కొను, తాఁకోర్చు, తాఁచు.

తాఁకుడు వి. (√తాఁకు). తాఁకుట, స్పర్శము.

కం. అరుదెంచి యలిగి యుండెడి, యరు దెంచి వితాకు తాఁకుడై ... సారంగ. 2. 197.

(శ. ర. పా. "మదిన్ వితాఁకుడై" ముద్రి. పా.).

తాఁకుఁడువేఁకి వి. (తాఁకుడు + వేఁకి) విడుచుచు తగులుచు వచ్చు జ్వరము, మన్నెపుజ్వరము, మొ. (శ. ర., బ్రౌ.).

తాఁకుదప్పులు వి. బ. (√తాఁకు) దెబ్బకొట్టుటయును తప్పించుకొనుటయును.

గీ. తండ్రివలెఁ గాఁడు తా బంటు తాఁకుదప్పు, తెలుఁగుఁ బ్రజపట్టుమానిసి యితఁడు మగధుఁ, డనెడు పరివారములు గాంచి రతనికొల్వు. రాజవాహన ధాటికాశ్రవణవేళ. రా. వి. 4. 124.

తాఁకుదల వి. (తాఁకు + తల^{3}) - యుద్ధమునందు - కవియుట,మార్కొనుట, తలపాటు.

గీ. వానివా రెల్ల నీపని వాని కెపుడుఁ, గఱవుదురు వాఁడుఁ బూనికమై గడఁగి వచ్చుఁ, దాఁకుదల నేను వార లందఱును మఱచు, నట్లు సేయుదు నరునకునై కుమార. భార. ద్రో. 5. 50.

ఆ. బంటు లుత్సహించి పగఱ పోయిరి పోయి, రంచుఁ గడఁగి బొబ్బ లార్పు లెసఁగ, నతిరయమున నడరునట్లుగ దొర సముద్ధతి యొనర్ప వలయుఁ దాఁకుదలల. భార. శాం. 3. 8.

వ. .... మూఁడొడ్డనంబులై యదుసైన్యంబులు... మాగధసైన్యంబులం దలపడియె నట్టితాఁకుదల నశ్వారూఢు లశ్వారూఢులను ... తార్కొని నన్ ... హరి. ఉ. 2. 39.

తాఁకుదెంచు స. క్రి. (తాఁకు+తెంచు - స్వార్థమున) - యుద్ధమున - కవియు, మార్కొను.

ఆ. తరువుఁ బెఱికికొనుచుఁ దాఁకుదెంచె. భార. ఆది. 6. 292.

సీ. పులి తాఁకుదెంచె నెల్గులపొట్ట లవియఁగాఁ దిగిచి మార్కొని మోరఁ ద్రిప్పికొనుచు. కకు. 4. 105,

తాఁకులాడు స. క్రి., అ. క్రి. (తాఁకులు+ఆడు) కొట్టుకొను, డీకొను.

సీ. సపతత్త్రములలీల శైలముల్ దివిఁ బ్రతిధ్వనులతో నొండొంటిఁ దాఁకులాడె. ఉ.రా. 2. 44.

ఉ. పంతముతోడ దిక్కరులఁ బన్నుగఁ జేతులఁ బట్టి తాఁకులా, డింతునె ... భా. రా. యు. 1341.

తాఁకొను స. క్రి. (తాఁకు+కొను - స్వార్థమున) అంటుకొను, రగులుకొను.

కం. ఘూకంబు లున్నగుహకును, వాకిటఁ గాష్ఠములుఁ దృణము వడిఁ గప్పింపన్, వే కవిసి చిరంజీవియుఁ, దాఁకొనఁ దనముక్కు కొఱవిఁ దగిలించి వడిన్. నా. పంచ. 3. 286.

తాఁకోర్చు అ. క్రి. (√తాఁకు) ఒత్తుడు సహించు.

ద్వి. పోఁకమ్రాఁకులు పాఁళి పువ్వులు నెఱపి, తాఁకోర్వఁ దోరణ స్తంభంబు లెత్తి. ద్వి. భార. విరా. 5. 101. (దృఢ మగునట్లు అని తాత్పర్యము).

తాఁగలి వి. పల్లపుమడి (శ. ర.).

తాఁచు స. క్రి. (√తాఁకు) తాఁకఁజేయు.

(క) తగులునట్లు విసరివేయు.

చం. ... దైత్యు నొక్కరునిపయిన్ మఱొక్కరునిఁ గ్రచ్చఱఁ దాఁచి వధించిరి ... భా. రా. యు. 1484.

(చ) కొట్టు, తాడనమొనరించు.

గీ. దైత్యుఁ బిడికిట మఱియును దాఁచె వాఁడు, నడిదమున వ్రేసె నిద్దఱు నవనిఁ దూలి, తేఱి యొక్కట వడి లేచి తెంపు మిగిలి, బలిమిఁ బోరిరి గజములభంగి దోఁప. భా. రా. యు. 1501. (చి. ని. పా.).

కం. ఆచమనం బొనరింపఁగ, నాచేరువ మేష యుగళ మత్యుగ్రముగాఁ, ద్రోచియును మస్తకంబులఁ, దాఁచియుఁ దమలోనఁ బోరఁ దా నవ్వేళన్. నా. పంచ. 1. 169.

(ట) తన్ను, పాదతాడనముచేయు.

ఉ. తాఁచినఁ దోన బిట్టొడిసి తత్పదయుగ్మముఁ బట్టి బెట్టుగా, వీచి యతండు వానిఁ గడు వేగము లాగము నొప్ప మీఁదికిన్, వైచె. ... హరి. పూ. 7. 87.

కం. ... వామపాదంబునఁ జేడ్పడ వానిఱొమ్ముఁ దాఁచెన్ ... భార. ఆది. 6. 299.

చం. నను భవదీయదాసుని మనంబున నెయ్యపుఁ గిన్కఁ బూని తాఁచినయది నాకు మన్ననయ ... పారి. 1. 123.

(త) అదుము, అడఁగఁ ద్రొక్కు.

(జటాయువు) సీ. తనయున్నగిరి బెట్టు తాఁచి బిట్టెగసిన నది శేషుపడగలఁ గుదియ నదుమ. భా. రా. అర. 2. 118.

తాఁటు^{1} వి. (క. తాటి) 1. చెట్టుపై పట్ట, బరడు. (శ. ర., బ్రౌ.). 2. చర్మము.

ఆ. ... తెడ్డుతోడఁ గూడు తెచ్చి పెట్టి, దానితోన వీపు తాఁట యెత్తఁగ మోఁదె ...చెన్న. 4. 155.

3. ఊకు.

ఉ. ... హేమకాంతి యెన్నాళ్లల కుండుఁ గాని యొకనాఁడు పదంపడి సానఁబట్టినన్, దాళుక యుండునే యినుపతాఁటకుఁ జాయలు పోక

భాస్కరా. భా. శ. 10[illegible].

విశే. పలుచనిది, దళము కానిది.

(వ్యావ.) ఈచెంబు తాఁటగా నున్నది.

తాఁట² వి. మోసము.

ద్వి. టక్కరి పూఁటతాఁటలు సేసి ధనము, చక్కనఁ గైకొని జరిగిన పిదప. ద్వి. హరిశ్చ. ఉ. 642 పం.

జ : తాఁటకత్తె, తాఁటదమ్మఁడు.

తాఁటకత్తె విశే. (తాఁట² + కత్తె) మోసకత్తె.

ద్వి. వెడలి పోఁ జూచెదో వేసాలు వన్ని, లోకంబులో లేనిఁలోట తాఁటకత్తె. ద్వి. హరిశ్చ. ఉ. 1903 పం.

తాఁటదమ్మఁడు వి. (√ తాఁట²) జీవనార్థము సన్న్యాసి వేషము ధరించినవాఁడు, కపటసన్న్యాసి, లింగి (శ. ర.).

ద్వి. తాటోటు మాటల తక్కరిగొంటు, తాఁట దమ్మని నమ్మఁదగునె యోయమ్మ. ద్వి. పరమ. 4. 299 పా.

ద్వి. అలజముఁ డైననాయందమ్ము చూచి, తలఁకు నొక్కింతయుఁ దలఁకవు నీవు, మడియఁ గొట్టుదునొ దిమ్మరి తాఁటదమ్మ. ద్వి. పరమ. 4. 301 పా. (తాటదమ్మ ముద్రి.)

తాఁడి — తాండ్ర¹. వి. (క. తాడి. త. తాన్ఱి)

1. విభీతకము (వృ. వి.).

గీ. ... తాఁడి యనన్ విభీతకంబు విలసిల్లుచుండును ... ఆం. భా. 2. 49.

కం. శరములు నెత్తుర చీరలు, శరపత్త్రివళులుఁ దాఁడిసమిధలు నసితోమరపరిఘాదులు వేల్వఁగ... భా. రా. యు. 1067 (తాడి. ముద్రి.).

శ్లో. జుహువే పావకం తత్ర రాక్షసేంద్రః ప్రతాపవాన్, శస్త్రాణి శరపత్త్రాణి సమిధోథ విభీతకాః. సం. రామా. యు. 73. 23.

2. తాండ్రచెట్టు.

సీ. అయ్యకుఁ గట్ట నెంతరఁటాకు గల్గెరా యీ పచ్చతాఁడిబిళ్ళేడదొక్క. యయా. 1. 120. (పచ్చతాఁడిబిళ్ల — పచ్చతాండ్రబెత్తు.).

తాఁపు వి. (√తాఁచే) తన్ను, పాదతాడనము.

గీ. ఏల వచ్చినవాఁడు బాలేందుమౌళి, విరహితం బైనయీయాగవిధికి జముఁడు, మఱచెనే శూలి డాకాలిమడమతాఁపు. కాశీ. 7. 61.

చం. మునుపటితన్ను గొమ్మనుచు మోములపై నొకతాఁపు తాఁచినన్. రామా. 7. 246.

సరిదన్ను తాఁపులు — సమానమగు ప్రతిఘాతము తన్నునకు సమముగా తాఁచుట.

కం. కరికోటికి బిమ్మటియై, హరిసమితికి గ్రుడ్ల కొలఁదియై రథతతికిన్, సరిదన్నుతాఁపులయి తత్కరవాలకరాళఘాతకరితత పేర్చెన్. హరి. ఉ. 7. 208. (తాళపత్త్రి ప్రతిపా. 'సరిదన్ని తాపలు' ముద్రి.).

తాఁబేలు — తామేలు వి. జొ. (క. తాబేలు, తామ్బేలు.) కూర్మము, కమఠము (ఇది నీటి తాఁబేలు, మెట్టతాఁబేలు అని రెండు విధములు).

సీ. నెత్తమ్ము లనుచుఁ గ్రొన్నెల లంచు వటఫల ము లంచుఁ దాఁబేటిచిప్ప లనుచు. ప్రభా. 2. 64.

సీ. మీఁగాళ్లు తాఁబేళ్లు మెఱుఁగుఁ జేతులు తూండ్లు చెన్నారు పిఱుఁదులు దిన్నియలును. నీలా. 2. 17.

సీ. తామే లనంగను దాఁబే లనఁగ నల్లదాసరిగాఁ డనఁ దగుఁ గమఠము. ఆం. భా. 1. 161.

తాకట్టు వి. (తాకు + కట్టు. శ. ర. అంటఁగూడనిది, ఉపయోగించుకొనఁ గూడనిది అని వ్యుత్పత్త్యర్థము.) నమ్మకమునకై ఉత్తమర్ణుని యొద్ద అధమర్ణుఁడుంచు వస్తువు, కుదువ.

సీ. తాకట్టు కుదవ యుద్ధర వారకం బీ డవంగను నాధి చెలంగుచుండు. ఆం. భా. 2. 229.

వ. ... కోమట్లు తాకట్లు దక్కం దిరిగియు ధారిణ దరపియు ... వరాహ. 9. 23.

ఆ. తప్పుఁ బలుక రోఁత తాక ట్టిడిన రోఁత, విశ్వదాభిరామ ... వేమన. 267.

తాకట్టువడు — కుదువయుంచఁబడు.

సీ. తాకట్టు వడదె యింతకు వైశ్యగృహమున ఘనపు బంగారు భృంగారుకంబు. కాశీ. 4. 108. (గనపబంగారు భృంగారుకంబు. చి. ని. పా.).

తాకట్టువెట్టు — ఆధివెట్టు, కుదువపెట్టు.

వ. ... బంగారుభృంగారు కర్కరీకలాచికలు ... అరకూటఘటంబు లన్నియుం దాకట్టుయువెట్టి

దురోదర క్రీడాపరాయణుం డై ... కాశీ. 4. 100.

సీ. చనుకప్పు దొలఁగఁ బై కొను జక్కవలవద్దఁ గనుమీలడాలు తాకట్టువెట్టి. కలివేల్పు శతకము. 22. (చి. ని.).

తాకట్టు వాకట్టగుట – యుక్తకాలములో అప్పుతీర్చ లేకపోవుటచే తాకట్టుపెట్టిన వస్తువు అప్పిచ్చినవాని స్వాధీన మగుట.

(వ్యావ.) వాఁడు అప్పుతీర్చలేకపోవుటచేత ఆతాకట్టు వాకట్టయినది.

తాకు వి. ఉంగరము మున్నగునవి జాఱిపోకుండ బంగారులోనగువానితో చేసి వేసికొను సన్నని సాదాఉంగరము.

సీ. కారుమొసళ్ల వాకట్టు మందులు చరణాంగుళంబులఁ దాకుటుంగరములు. వేం. పంచ. 1. 614. (శ. ర. పా. 'తాఁకుటుంగరము' ముద్రి. చి. ని. పా.).

జః తాకట్టు, తాగడించు, తాగాఁడి.

తాక్షణ్యుఁడు సం. వి. అ. పుం. వడ్రపువాని కొడుకు.

తాక్ష్ణుఁడు సం. – తాక్షణ్యుఁడు.

తాగడించే స. క్రి. (తాకు+గడించే - శ. ర.). బాధించు, పీడించు.

ఆ. హరికి మామ వగుదు నటమీఁద శ్రీదేవి, తండ్రి నూర కేల తాగడింపఁ, గట్టఁ గట్టి దాఁటు కమలాప్తకులనాథ ... భాగ. 9. 286. (తాకడ, -తాకడించు' చి. ని.).

తాగాఁడి – తాగాణి వి. (తాకు+కాఁడి శ. ర.).

1. నూతి ముఖమునకు అడ్డముగా వైచెడు మ్రాను, రాయి, మున్నగువాని దూలము.

(వ్యావ.) ఆమె నూతి తాగాఁడిమీఁద నిలుచుండి నీళ్లుతోఁడుచున్నది.

2. పినాహము, ఇటుక లోనగువానితో కట్టిన నూతివాతికట్టు.

సీ. .... పి. నాహంబు తాగాఁడి నాఁ జెలంగు. ఆం. భా. 1. 162.

తాగాణి – తాగాఁడి (శ. ర.).

తాగు – త్రాగు స. క్రి 1. నీళ్లు లోనగునవి పానము చేయు (శ. ర.). 2. (పొగ) పీల్చు.

(వ్యావ.) వాఁడు గంజాయి తాగినాఁడు, వాఁడు చుట్ట తాగుచున్నాఁడు.

జః తాగుఁబోతు.

తాగుఁబోతు – త్రాగుఁబోతు. విశే. (√తాగు) మితముదప్పి పానము చేయువాఁడు (శ. ర.).

తాచే – తాపు. స. క్రి. 1. ఖచించు, పొదుగు.

సీ. బాలార్క మనియెడి పద్మరాగముఁ దాచె నొకతాత కంచినాయకుని నాభి. హర. పీఠి. 10.

సీ. చెరివెఁదాచెను దాపెఁ జెక్కుఁ దూర్చె నవంగఁ జొనిపె నటం చని తనరుచుండు. ఆం. భా. 3. 132.

ద్వి. తాచిన నీలాలతళుకు లొక్కింత,చాఁచిన నిజవామ చరణాబ్జమునకు, మసలక మ్రొక్కెడు మండలేశ్వరులు. నవ. 1. 4 పా. 6 పం.

2. తొలుచు, మలఁచు.

సీ. కరులతొండము చిక్కఁ గబళించి మ్రింగిన హరులు నాఁ దొండ మొప్పగుఁ దదశ్మ,హరులఁ దాచినతాప లలర ... ఆము. 1. 53.

3. తాపటమువెట్టు.

సీ. ఇనకరముక్తమై యిలఁబడునభ మని నలువ తాచిన వెండిమొల లనంగ. శివలీలావిలాసము 1. (శ. ర.).

తాచ్ఛీల్యము సం. వి. అ. న. నియతస్వభావము గల దానిధర్మము, నియతస్వభావము.

తాజు వి. కుల్లాయ (శ. ర.).

తాట వి. ఇ. (సం. తాటకః) స్త్రీకర్ణభూషా విశేషము.

గీ. పసిఁడివత్తులు నేవళా లున్నసరులు, చేరు బొట్లును దాటలు చెవులపువులు. ధనాభి. 3. 37.

తాటంకము సం. వి. అ. పుం. దంతము లోనగు వానితో చేయఁబడిన చెవికమ్మ.

తాటంకిని సం. వి. ఈ. స్త్రీ. - తాటంకములు కలది - సువాసినియగుస్త్రీ: స్త్రీ.

శా. ... ఓ కర్ణాట తాటంకినీ. క్రీడా. 60.

ఇట్లే తాటంకవతి, మొ.

ఉ. ... అదితేయతాటంకవతీ పదాంబుజహత

చ్యుతనూపురరాజమో యనన్. చంద్ర. 1. 23.

తాట(డ)క నం. వి. ఆ. స్త్రీ. ఒకానొక రాక్షసి. (సుకేతునికూఁతురు, సుందునిభార్య, మారీచుని తల్లి. దీనిని శ్రీరాముఁడు చంపెను).

తాటకనారాయణుఁడు వి. ఒకానొక బిరుదు.

మ. సకలాధీశనతోత్తమాంగ మణిభూషారమ్య పాదాంబుజు(బ్జు)ఁ డా, టక నారాయణు భాను వంశ నృపచూడారత్ను ... శా. ప. మ. 58. 22.

తాటకుఁడు విశే. మాయావి, టక్కరి.

ద్వి. బాపురే నెఱజాణ బాపురే సుగుణ, బాపురే యాచారపరుఁడ తాటకుఁడ. ద్వి. భా. 10. (చి. ని.).

తాటకేయుఁడు నం. వి. అ. పుం. తాటకకొడుకు, మారీచుఁడు.

తాటన వి. (సం. తాడనమ్. త. తాటణమ్.) కొట్టుట (చూ. తాటనపుచ్చు.).

తాటనపుచ్చు అ. క్రి. (తాటన+పుచ్చు) కొట్టు, వాయించు.

ద్వి. ... ఒడ్డణము గుబ్బల గజ్జియలును, ధ్వనియింప నల్లన తాటనపుచ్చు, చును ... బస. పు. 3. 74 పొ. 520 పం.

తాటబాణము ఒకవిధమైన బాణసంచు.

వ. ... తాట బాణంబులు తేలు బాణంబులు కురుజులు కుండబిరుసులు ... హంస. 3. 28.

తాటనము వి. (బాణములు మున్నగువానికి త్రుప్పు వోవ చమురుతో) మెఱుఁగు పెట్టుట.

చం. పలుచనితేఁత కెంజిగురు బత్తశికం బెకలించి తేనియం, గొలిపిన తాటనంబు గలక్రొవ్విరి తూపుల నిఱుచాపుఁడే, గెలు పొవగూర్చె ... పాండు. 5. 126. (చి. ని. పా.).

తాటస్థ్యము నం. వి. అ. న. - తటస్థుని భావము - 1. ఉదాసీనత్వము. 2. దగ్గఱ, సామీప్యము.

తాటాకుచక్రాలు వి. (√తాడు^{1}) బాలక్రీడా విశేషము.

సీ. ... సింగన్నదాఁటులు జీర్కు రాతి, జాఱుళ్లు తాటాకుచక్రాలు చక్రాల త్రిప్పుడు ... హంస. 3. 146.

తాటాదూటము విశే. అందముకానిది, సౌందర్యహీనము.

కం. తోఁటలు లెస్సైన యున్నవి, తాటాదూటములు గావు తాపసు లుండన్, బేఁటలు దామోదరుచెల్లాటలకు న్నెలవులు మధురాపురిచెంతన్. అప్ప. 4. 882. (శ. ర.).

వి. ఆతుకులపని, చక్కఁగా చేయనిపని.

(వ్యావ.) వాఁడు తాటాదూటము చేసి పోయినాఁడు (తాటాతూటము. బ్రౌ., వా.).

తాటించు స. క్రి. (సం. తాడించు) 1. కొట్టు, ఒకదానితో నొకటి తాఁకించు.

ఆ. తన్ని చీఱి కఱచి తాటించి యొడొంటి, తోన విసరి వైచి ... భా. రా. యు. 1436.

శా. ... కేలన్ ఱొమ్ము తాటించుచున్. సారంగ. 2. 137.

శా. ఆటోపంబునఁ జిమ్ము ఱొమ్ముగల వజ్రాభీల దంతంబులం, దాటించున్ ... భాగ. 8. 57.

ద్వి. పాటి హర్షమున సంబవు లొక్కఁ డొకఁడు, తాటించి తాటించి ధరియించువారు. పండితా. దీక్షా. 55 పొ.

2. పొడుచు.

కం. ... ఇక్కడకున్ వచ్చితె యోరీ, చెడుగా యని యలఁతిముష్టిచేఁ దాటించెన్. ఉ. రా. 5. 46, 48.

వ. ... సుడివడక మడమలన్ దాటించిన ఘోటకంబు వెగ్గలంబుగ మ్రొగ్గియు .... మనుచ. 4. 115.

3. వాయించు. కలిపికొట్టు,

సీ. మసిబొట్టు బోనాన నసలుకొల్పిన కన్ను కొడుపుచేఁ దాటించు నెడపదడప. క్రీడా. 136.

గీ. నింగి నేలయుఁ దాటింప నంగలించు, పగిది నేతెంచెఁ గ్రోధంబు గగనవీథి. నైష. 7. 46.

4. (కోపాదులచే దౌడ లొండొంటితో) కొట్టు, అప్పళించు.

మహాస్రగ్ధర. కుఱుమట్టంబైన తోఁకం గొని విసరు వేసం గూలఁగా సాలపంక్తుల్, పఱచున్ దాటించు దౌడల్ పయికొను సెలయున్ బల్మఱుం గట్ల పట్టున్. వరాహ. 12. 32. (గట్ల పెట్లన్ ముద్రి.)

5. (చిందులు) త్రొక్కు, (నాట్యము) ఆడు.

కం. తాటించెఁ బేరణము నా, స్ఫోటించెఁ గిరీటి వక్షము వృషాంకుఁడు ... హర. 7. 88.

కం. తాటించి నిటలనయనుఁడు హాటకగిరిచాపవల్లి నహిశింజిని నా, స్ఫోటించెఁ దత్కరోగ్రము, హాటంకృతిఁ గమలజాండ మట పగులంగన్. భీమ. 4. 132.

6. (తటతట మనునట్లు) అల్లార్చు, విదుర్చు.
(వ్యావ.) అపక్షి ఱెక్కలు తాటించుచున్నది. ఆకుక్క చెవులు తాటించుచున్నది.

7. కదల్చు.

సీ. తమి దాసనముఁ గేలఁ దాటించి తాటించె జలజ మిచ్చుట నెట్లు మొలిచె ననుచు. చంద్రా. 3, 98.

8. ఆలోచించు.

సీ తమి దాసనముఁ గేలఁ దాటించి తాటించె జలజ మిచ్చుట నెట్లు మొలిచె ననుచు. చంద్రా. 3. 98.

జ: తాటింపు.

తాటింపు వి. (√తాటించు) తాడనము, కొట్టు; తన్ను.

గీ. జంకెనలు బొమ్మతాటింపు సాహసములు, విస్తరించు ... రూఢి మించిన తమితోన రూప సేన. హంస. 6. 27.

సీ. మోముత్రిప్పులు బొమ్మముడి బొమ్మతాటింపు రానిజంకెన కావరంపుఁబోవరు. శుక. 2. 433.

సీ. శాశికావిభుని డాకాలి తాటింపులకమలు చేరని నాఁటి కుముదహితుఁడు. పి. శకుం. 1. 39.

తాటికట్టెడ వి. (√తాడు^{1}) తాటిగిటిపాము.

తాటిగిటిపాము వి. (√తాడు^{1}) తాటిచెట్టు మీఁద నుండెడిపాము (శ. ర. తాడిగిటిపాము. బ్రౌ.).

తాటిచేన్నులు వి. బ. (√తాడు^{1}) గట్టిపడి మగతాటి గెలనుండి వ్రేలాడు పూవులు (బ్రౌ. "తాటి చిడుగులు" వా.). ఇట్లే: తాటివెన్నులు.

తాటిచెట్టాట వి. (√తాడు^{1}) బాలక్రీడా విశేషము.

సీ. అత్తకోడలియాట యాలుమగలయాట తాటి చెట్టాట కోలాటములును. దశా. 8. 81.

తాటిటెక్కెమువాఁడు వి. (√తాడు^{1}) 1. భీష్ముఁడు.

సీ. తాటిటెక్కెమువానితల్లి నెయ్యపుఁబట్టి మించు బీరంబుతో మెఱయువాఁడు. రామ. 3[illegible]0.

2. బలరాముఁడు.

తాటిదండము వి (√తాడు^{1}) మల్లసాధన విశేషము.

సీ. కంబము కొణత లాగను డొల్ల తాటిదండములు త్రోయంగ రెట్టలగమకము ప్రబంధ. 82.

తాటిపడగవాఁడు వి. (√తాడు^{1}) 1. బలరాముఁడు.
2. భీష్ముఁడు.

తాటిబాణము వి. (√తాడు^{2}) తాడు వెలిగించి విడువ సూటిగా మండుచు నేఁగు బాణసంచు.

వ. .... చక్రబాణంబులు నాకాశచక్రంబులుఁబిట్టబాణంబులుఁ దాటిబాణంబులు గజబిరుసులు మొదలయిన బాణవిద్యలవైఖరులు ... హంస. 3. 29.

సీ. తగినట్టిమాస్టీని దండపోల్కి మెఱుంగు మెఱయు కైవడి బిస మీటినగతి ... నీట మునిఁగి లేచుసూటి తాటి, బాణ మేఁగు వితాన ... గీ ... ఆడఁగలచిత్త్రి పత్త్రిమునకు ... ప్రబంధ. 181.

ఉ కొంచక కాఁజుమీఁద నృపకుంజరుఁ డేసినఁ దాటిబాణ మం, టించినమాడ్కిఁ జంచలపుడేగ వడిం జని గిట్టి పట్టి ... చంద్రా. 2. 105. (చి. ని. పా.).

తాటిబెల్లము వి. (√తాడు^{1}) తాటికల్లు వండి చేసెడి యొకవిధమగు బెల్లము.

తాటియాకులచిలుకలు వి. బ. (√తాడు^{1}) బాలక్రీడా విశేషము.

గీ. తాటియాకుల చిలుకలు తాళ్లపాము, లకటయగ చాట్లపోతనై యాడుకొనుచుఁ, జదువుపై సంధ్యపై నాస్థ చాల లేక, పొలఁతి యీరీతి నేఁ బ్రొద్దు పుచ్చుచుండ, హంస. 3. 146.

తాటిరిక్క వి. (√తాడు^{1}) - తాటిచెట్టువలెఁ గాన్పించు నక్షత్రము - జ్యేష్ఠానక్షత్రము (శ. ర., బ్రౌ.).

తాటిరిక్కనెల వి. (√తాటిరిక్క) జ్యేష్ఠమాసము (శ. ర. బ్రౌ.).

తాటిల్లు వి. (√తాడు^{1}) తాటియాకుటిల్లు.

మ. ... పక్కణంబునకు వేగం బోయి యేచక్కఁ జక్కని తాటఁటికి నేఁగి వ్రేఁక మగుకాఁకన్ వెచ్చగా నూర్పుచున్. వాల్మీ. 2. 103.

తాటిసిడముజోడు వి. (√తాడు^{1}) 1. బలరాముఁడు.

వ. ... నందుండు యశోదయుఁ దాటిసిడంబు జోదును బుత్తడిదువ్వలువ దాల్పును బయనంబయి కదలి ... నీలా. 3. 50.

2. భీష్ముఁడు (చూ. భార. విరా. 5. 4.).

ఇశ్లే: తాటిసిడమువాఁడు - భీష్ముఁడు.

ఆ. తాటిసిడమువానితల్లి కూఁతురిబిడ్డ ... ఒప్పు దివిజగంగ. ఆం. సం. దేవ. 83.

తాటోటు-టాటోటు వి. (త. తాటోట్టం). మోసము, టక్కు; వంచన.

ద్వి. కాటుకకన్నీరు కరమునఁ దుడిచి, తాటోటు లెఱుఁగనిదాని చందమున. ద్వి. శ. సా. 2. 50 పా. 12 పం.

కం. ఆటలఁ బాటల మాటలఁ, దాటోటులు చేసి శైలతనయకు మేనన్, గాటపు మరుకాఁకల నొక, పాటిగఁ గనుపింప దించి వజ్జనె నిలువన్. పార్వ. 4. 180. (తాటోటులుచేసి - మఱపించుటకై సంభాషణాదులచే మోసపుచ్చి అని భావము).

గీ. వాటిలో నిసుమంత తాటోటుచేసి, యటమటింపక యుండఁ బైయద్దికముగ, వేవఁ దిరుగాడు విశ్వాసు లెపుడు మాకు, జాగిలంబులు సుమ్ము మాసామికాన. సారంగ. 1. 73.

విశే. వంచకుఁడు; వంచకురాలు; వంచకము.

కం. కుఱకుఱ తొలివేల్పులఁ గొం, దఱఁ గూలిచి నిక్కెదేమొ తాటోట నినుం, బిఱుదీక పట్టుకొని రూ, పఱఁ జేసెద ... అచ్చ. రా. యు. 313.

సీ. కల్లలు పచరించి గద్దించుతాటోటు పూని యొక్కరి కీయలేనిజూటు. గీ. ఎంచఁగల యుచ్చమల్లి యయ్యింతితల్లి. శుక, 3. 13.

వ. ... అవ్వో యవ్వ కడుపుకూటికి దబ్బరాడితి వని తలంచి యుండావే అది కల్లగాదు ... తనుకు గాదు తాటోటుమాటలు గాదు ... వేం. మా. 5. 38.

తాడంకము సం - తాటంకము.

తాడకాఫలము సం. వి. అ. న. తారకాఫలము, నక్షత్రములవంటి పండ్లుకలది - పెద్దయేలకి (వృ. వి.).

తాడకుఁడు సం. విశే. (అ. డీకా. అ.) కొట్టువాఁడు.

తాడఘాతుఁడు సం. వి. అ. పుం. 1. తాళము వాయించువాఁడు. 2. సమ్మెటతోఁ గొట్టువాఁడు, కమ్మరి.

తాడన సం. వి. ఆ. స్త్రీ. – తాడనము.

తాడనము సం. విశే. (అ. ఆ. అ.) కొట్టునది. (అ. ఈ. అ.) కొట్టుటకు సాధనమైనది వి. అ. న. 1. కొట్టుట. 2, (గణిత.) గుణనము, గుణించుట.

తాడని సం. వి. ఈ. స్త్రీ. కశ, చబుకు, కొరడా.

తాడనీయము సం. – తాడయితవ్యము.

తాడపత్త్రము సం. వి. అ. న. 1. తాటియాకు. 2. తాటంకము.

తాడము సం. విశే. (అ. ఆ. అ.) కొట్టునది వి. అ. పుం. 1. కొట్టుట; కొట్టు, దెబ్బ. 2. (గణిత.) గుణించుట. 3. శబ్దము, ధ్వని. 4. పర్వతము. 5. తృణాదులయొక్క పిడికెఁడుకట్ట, పన. (హేమ. ని.).

తాడయత్ సం. శత్ర. కొట్టుచున్న.

తాడయమానము సం. విశే. (అ. ఆ. అ.) కొట్టుచున్నది.

తాడయిత సం. విశే. (ఋ. త్రీ. ఋ.) కొట్టువాఁడు.

తాడయితవ్యము సం. విశే. (అ ఆ. అ.) కొట్టఁదగినది.

తాడి – తాడు^{1}. (సం. తాడిః ?)

గీ. తా డనంగను దాడి నా తాళభూరు, హంబునకు నాఖ్యలై యొప్పు నంబికేశ. ఆం. సం. స్థా. 6.

సా: తాడిదన్నెడువానిని తలఁదన్నువాఁడు - తాటిచెట్టుకొనను తన్నునంతటి పొడుగైన వాని తానుగూడఁ దన్నునట్టివాఁడు. అనఁగా ఎంత యధికుఁడైనను వానినిగూడ మించినవాఁడని, భావము.

మ. .... తాడి ద, న్నెడువానిం దలఁ దన్నువాఁడు గలఁ డన్వేషింప నం చెంచితిన్. కళా. 2. 87.

ఇక్లే: తాడిదన్నువారలఁ దలఁ దన్నువారు.

కం. వలవదు రాక్షస సమర,స్థలమున గర్వించ బాహుదర్పంబున నీ,యిలఁ దాడి దన్నువారలఁ, దలఁ దన్నినవారుగలరు తలపోయంగన్. రుక్మా. 5. 34.

జ: తాడితాల్పు.

తాడి(ళి) సం. వి. ఇ., ఈ. స్త్రీ. 1. శ్రీతాళము, పెద్దయాకులుగల ఒకజాతి తాటిచెట్టు. 2. చెవికమ్మ.

తాడించు సం. స. క్రి. తాడనముచేయు, కొట్టు.

గీ. కాలకంఠుని మౌళిశృంగాటకంబు, గాండివంబునఁ దాడింపఁ బాండవుండు. హర. 7. 79.

సీ. దౌడ లొండొంటితోఁ దాడించి సెలవుల జిహ్వ యార్చుచు నగ్నిశిఖలు సెదర. హరి. ఉ. 9. 225.

తాడితము సం. విణ. (అ. ఆ. అ.) కొట్టఁబడినది.

తాడితాల్పు వి. (√తాడి) తాలాంకుఁడు, బలరాముఁడు.

రగడ. కోనద్రిమ్మరిమూఁక గూరుచుకొన్న నీవును దాడితాల్పును. అచ్చ. రా. యు. 94.

తాడిల్లుపాము (తాడు^{1} + ఇల్లు + పాము) వి. తాటిగిఱిపాము, తాటిచెట్టుమీఁద నుండెడుపాము. (వా.)

తాడు^{1} – తాడి వి. దే. (సం. తాళః. ప్రా. తాలు - బ. తాడులు, తాళులు, తాళ్లు.) తాళవృక్షము.

సీ. దేవత లిచ్చిన తేరు నశ్వంబులుఁ గపికేతనంబును గలవు దైవి, కంబు చే నున్నది గాండివమనఁ దాటియంత విల్లది .... భార. కర్ణ. 3. 61.

గీ. నిట్టతా డనఁ బొడవుచే నిక్కినాఁడు. మనుచ. 4. 73.

సీ. ... తా డనంగఁ, దాళాఖ్యయగు ... ఆం. భా. 2. 77.

గీ. తాళ్లు దెగ రావణాది శాత్రవులయాంధ్ర, తాళ్లు తెగు నిట్ల యనెడు చందమున ... రామా. 5. 299.

సా: తాటాకుచప్పుళ్లకు దయ్యములు వెఱచునా:- సామాన్యపు బెదరింపులకు ప్రబలశత్రువులు పాటి పోరు అని భావము.

కం. పలువిడి నది ఘీంకారం,బులు సేయుచు వచ్చి కవియ భూపతి తాటా,కులచప్పుళ్లకు దయ్యం,బులు వెఱచునె వత్తుఁగాక పొలియఁగ ననుచున్. వరాహ. 3. 55.

సా: తాడిడి ఫలంబు గొనుట -

తాడు - తాటి మొక్క, ఇడి - పెట్టి; నాటి-తాటి మొక్క వేసిన పెక్కేండ్లకుఁగాని ఫలింపదు, ఫలించినను తాళఫలములు చూతాదిఫలములవలె అంత అనుభవయోగ్యములు కావు అని వ్యుత్పత్తి - సద్యఃప్రాప్తము కానట్టియు శ్రమసాధ్యమైనట్టియు అపర్యాప్తమగునట్టియు ఫలము ననుభవించుట.

ఆ. అవ్యదైవవితతి నర్చించికొలుపు తా,డిడి ఫలంబు గొనుట పడయఁ గనెడి, సద్య మిష్ట ఫలదు జంగమ మల్లికా,ర్జునుని గొలుపు మొనరు మునుఁ గఁ గొనుట. కు. సం. 1. 12.

ఇక్లే: తాడిడి పండు దినుట.

ఉ. తాడిడి పండు దిన్నక్రియఁ దద్దయుఁ గాలము గోరుచుండఁగాఁ, జూడఁగ వచ్చునే నృపతి సుందరు నింకొకమాటు గ్రమ్మఱన్, జూడఁగనైన నోఁచునొకొ చూడ్కి కళావతిదేవికాత్మలో, నోడి ప్రమాదకార్య మిది యొప్పదు వా మ్మనునొక్కొ దైవమా. కేయూర. 4. 142.

సా: తాడు దన్నువారలఁ దలఁదన్నువారు - తాడి దన్నువారలఁ దలఁ దన్నువారు.

చం. ... ఒకకన్నె తన్నె నొక తొయ్యలియుయ్యె లతీఁగపగ్గ మ,వ్వెలఁదియుఁ దన్నె నన్నెలఁత వేనలిఁ జూడక తాడుదన్నువా,రలతలఁ దన్ను వార లదిరా మదిరాక్షి చెలంగి రత్తఱిన్. రామా. 1. 181. (త్రాడు - ముద్రితము.)

జ: తాటాకుచక్రాలు, తాటికట్టెప, తాటిగిఱిపాము, తాటిచన్నులు, తాటిచెట్టాట, తాటిచెక్కెమువాఁడు, తాటిదండము, తాటిపడగవాఁడు, తాటిబెల్లము, తాటియాకుల చిలుకలు, తాటిరిక్క, తాటిరిక్కనెల, తాటిల్లు, తాటినిడముజోదు, తాడిల్లుపాము.

తాడు^{2} – త్రాడు వి. దే. రజ్జువు, పాశము (శ. ర., ప్రౌ.).

గీ. త్రాళ్లు తెగె రావణాది శాత్రవులయాంధ్ర,

తాళ్లు తెగు నిట్లు యనెడు చందమున ... రామా. 6. 299.

జ: తాటిబాణము, తాళ్లపాములు.

తాడులము సం. విణ. (అ. ఆ. అ.) తాడకము, కొట్టునది (వాచ., కల్ప.).

తాడ్యమానము సం. విణ. (అ. ఆ. అ.) కొట్టఁబడుచుండునది.

తాడ్యము సం- తాడయితవ్యము.

తాణెము వి. (సం. తాణమ్. త. తాణైయమ్.) ఆక్రమించుకొన్న దుర్గాదులను సేన లుంచి రక్షించుట.

సీ. సవరణలేని విశాలదుర్గం బేల గట్టితాణెము లేనిగడి వశించు. నీతి. శ. 29.

ఉ. కొమ్మరో దండుతాణెమునకున్ వెనుకోఁదగు దావ వీవు నీ, యెమ్మెకు రాముఁ డాసపడు. ... చం. రా. 5. 38. ('తాణము' చి. ని. పా. — దండుతాణెము...దండుచేఁ గావించు తాణెము.)

తాణెముసేయు=(సేనచే దుర్గాదులను) రక్షించు.

మ.... అపూర్వం బగురత్న మేపగిదిఁ గల్గెన్ మౌనికిన్ సర్వకా,ల నిరాహారత నుండువారలకు నేలా దండుతాణెంబు సే,యునరస్వామికిఁ గాక తద్గ్రహణ కృత్యోపాయముల్ సెప్పుమా. వరాహ. 5. 6. (దండు తాణెము సేయు=దండుచే దుర్గాదులను రక్షించు అని భావము.).

తాణెములొనరించు=దుర్గాదులను రక్షించుటకు సేన లుంచు.

సీ. కైకొన్న భూములఁ గాపుగాఁ దాణెంబు లొనరించి మఱి యవ్వలొత్తవలయు. నీతి. శ. 30.

జ: తాణెముండు.

తాణెముండు అ. క్రి. (తాణెము+ఉండు) తాణెములుగా నుండు, దుర్గాదులకు రక్షకముగా నుండు, (సేన) దుర్గాదులకు రక్షకముగా నుండు

గీ. కొమ్మల నెలర్చు సాలజాలమ్ములోనఁ, జిలుక సాంబ్రాణి తేజీవజీరుఁ డనుపఁ, దాణెమున్న వసంతునిరాణు వెల్లఁ, గన్ను గుట్టెడుఁ గడుపుంజి గనుటకతన. కువల. 3. 98.

తాత[1] వి. (త. తాతా) 1. తండ్రి తండ్రి, పితామహుఁడు.

మ. ... కొల్తుమా, యనుఁగుం దాతఁ బ్రదాత శ్రీ కమలనాభామాత్య చూడామణిన్. భీమ. 1. 10.

సీ. ... తాత నా వెలయుఁ బితామహుండు. ఆం. భా. 2. 112.

2. తల్లితండ్రి, మాతామహుఁడు.

గీ. ... లంకాపురాధి, పత్యమున నీవు వెలయు దప్పట్టణంబు, వెలయు నీచేత నని తాత దెలుపుటయును .. ఉ. రా. 2. 224.

3. (వంశమునందలి) పూర్వపురుషుఁడు.

సీ. కట్టించె నొకతాత కంచి హర్మ్యంబులు హరిణాంకమౌళి కేకామ్రపతికి. హర. 1. 10.

4. వృద్ధుల యెడల పూజ్యవాచకముగా నుపయుక్తము.

(వ్యావ.). తాతగా రిటులు దయచేయుచున్నారు.

5. అధికుఁడు, మించినవాఁడు.

చం. ఖరకరనూనుఁ డుగ్రబలగర్వితుఁ డాతనిఁ జెప్ప నేల త,త్పరిసరవర్తులై గిరులతాతలనం గపియూథనాథు లు,ద్ధురగతి నున్న వారు. ... భా. రా. యు. 319.

వ. ... కల్పాంత కాలాది కరాళ కాళ వ్యాళ ఘనాఘన ఘటా కఠోర దీర్ఘ నిర్ఘాతచ్ఛటా పాతంబువకుఁ దాత యగునా నిర్ఘోషంబు విని ... కాశీ. 6. 237.

తాతలతరమునాఁడు=అతిప్రాచీన కాలము.

సీ. లీలఁ గెంగేలఁ గీలించి లేనగవుతో ధరణీశ తాతల తరము నాఁటి, ప్రాఁతపంచారంబు పస లేదు పే చెత్తె నిది వృథాస్థూల మిందేది బలము దశా. 7. 206.

జ: తాతతాత.

తాత[2] వి. (సం. ధాతా.) బ్రహ్మదేవుఁడు.

కం. తాతకు మనుమఁడపై పౌల, మేఁతరి తెగలందు వాసిమీఱి తనపు నీ,కి తెలుఁగునఁ గొదకక పెలు, నాతిం దమి నిగుడ దాకొనందగ వగునే. అచ్చ. రా. అర. 70.

సీ. అన్వయంబుల కెల్ల నాదికారణభూతుఁడగు తాతఁ గనినాతఁ డతఁడె కాఁడె. ఉ. రా. 3. 119.

అ. పలుకువెలఁదిమగఁడు బంగారుకడుపు వాఁడంచ తేజి నెక్కునట్టిరౌతు, బమ్మ తాత ... బ్రహ్మపేరు లబ్జమౌళి. ఆం. భా. 1. 39.
జ : తాతవేల్పు.

తాత సం. వి. అ. పుం. తండ్రి. (దీనికి స్త్రీ సమత్వము నిత్యము.

భుజంగ ప్రయాతము. స్ఫురన్నాభిగర్త ప్రభూతాంబుజాతోదరక్షోణిలో వేల్పుతాతన్ విధాతన్, నిరాతంక సర్గైక నిర్ణేతఁ గంటిన్, హరీ తాతకుం దాతవై యుంట యొప్పున్. పాండు. 4. 83.

(సముద్రుఁడు) వ. ... వియచ్చరుల కమృతాన్న దాతయు వచ్చరులకుఁ దాతయు. ... రామా. 3. 42.

గీ. తాతతాతవు ముది మది దప్పినావు, వైరిహర రంహా సింహాద్రి నారసింహా. సిం. నార. 26.

తాతగువు సం. విశే. (ఉ) తండ్రికి హితుఁడైన వాఁడు. వి. ఉ. పుం. పితృవ్యుడు, పినతండ్రి.

తాతతాత[1] వి. (తాత[1]+తాత[1]) తాతకుతాత, వృద్ధప్రపితామహుఁడు.
సీ. కలువల చెలికాని గారాపుఁబట్టియై తలరారు నేఱేని తాతతాత. యయా. 1. 91. (ఇట యయాతికి తాత ఆయువు, ఆయువు తాత బుధుఁడు.).

తాతతాత[2] వి. (√ తాత[2]) విష్ణువు. సిం. నార. 26.

తాతనము సం. వి. అ. పుం. ఖంజనము, కాటుక పిట్ట.

తాతలము సం. విశే. (అ. ఆ. అ.) తప్తము. కాఁపఁ బడినది; వేఁడియైనది. వి. అ. పుం. 1. రోగము. 2. పాకము. 3. లోహకూటము, ఇనుప గుదియ. 4. మనోజవము.

తాతవేల్పు వి. (తాత[2]+వేల్పు) బ్రహ్మదేవుఁడు.
గీ. ముదిసి ముప్పునఁ బెండ్లికై మొగమువేల్పు, దగవుగా దని రాఁడయ్యెఁ దాతవేల్పు. నైష. 4. 129.

తాతి సం. వి. ఇ. పుం. పుత్రుఁడు. (వాచ., కల్ప.)

తాతుఁడు సం. విశే. (అ. ఆ. అ.) అనుకంప్యుఁడు, కనికరింపఁ దగినవాఁడు.

తాత్కాలికము సం. విశే (అ. ఈ. అ) 1. ఆకాలమందలిది, అప్పటిది. 2. తత్కాలమున నుండునది, అప్పుడు మాత్రమే యుండునది.

తాత్కాల్యము సం. వి. అ. న. సమకాలికత్వము.

తాత్పర్యము సం. వి. అ. న. 1. అభిప్రాయము, ఉద్దేశము, భావము. 2. ఒక్కదానియందు మిక్కిలి తగులు, ఆసక్తి, తత్పరత.

తాత్త్వికము సం. విశే. (అ. ఈ. అ) సత్యమైనది, యథార్థమైనది.

తాదర్థ్యము సం. వి. అ. న. 1. తదర్థమగుట, ఒకదానిని గుఱించినదగుట. 2. ఆయర్థమే కలిగి యుండుట.

తాదాత్మ్యము సం. వి. అ. న. – తదాత్మ భావము– ఒకటే స్వరూపము కలిగియుండుట; అభిన్నమై యుండుట, అభేదము.

తాదృక్కు సం. విశే. (శ్.) దానివంటిది, అటువంటిది.

తాదృక్షము సం. విశే. (అ. ఆ. అ.,. = తాదృక్కు.

తాదృశము సం. విశే. (అ. ఈ. అ.). = తాదృక్కు.

తానకము వి. (సం. స్థానకమ్.) 1. తావలము, నెలవు, స్థానము.
చం. తలఁపుల తిట్ట భావములతానక మాసలపుట్టినిల్లు .... కు. సం. 5. 584.
చం. తనవదనంబు వాక్సతికిఁ దానకమై చెలువొందు ... భోజరా. 2. 28.
సీ. తా వన తా వనఁ దానకం బనఁగను దావలం బనఁగను దలము పేరు,లు .... ఆం. భా. 2. 13., కాశీ. 2. 159.
2. జెట్టిపోరులందు జెట్లు నిలుచుండుటయందలి భేదము; స్థానభేదము.
వ. ... ఉన్నతంబులగు నపసవ్యకరంబుల నాకుంచితసవ్యబాహుతలంబుల నప్పళించు చప్పుళ్లు గలసి యొక్కరుండ మల్లచఱచిన చందంబున వీతేర వింతతానకంబుల నిలిచి కదిసిన యప్పుడు వృకోదరుండు ... భార. విరా. 2. 14.
ద్వి. తడఁబడఁ బెక్కువిధంబులఁ బెనఁగి, కడఁగి యప్పటి తానకములు గైకొనుచు, రం. రా.

యు. 3·9 ఘా. 24 పం.

చం. సరిగ సలాముచేసి ముడిచిన్నపుఁద్రాళ్లు ధరించి మల్లుకై, బిరబిరఁ దానకంబు లిడి పేర్కొని మీసలు దువ్వి ... ప్రబంధ. 81.

3. తులామానము నందలిదాళా సరిపుచ్చుటకై యుపయోగించురాయి, పడికట్టురాయి

సీ. హారుపెండ్లి యగునాఁడు ధర గ్రుంగిపోకుండ దక్షిణతుమ నున్న తానకంబు. తారకబ్రహ్మరాజము 1 ఆ.

4. వినయాభినయము.

ద్వి. తక్కులు నీవట్టితానకంబులును, గొలుపవు మాయెడఁ గుటిలవిచార. ద్వి. హరిశ్చ. పూ. 1186 పం. (దండప్రణామము అని వ్యాఖ్య.).

తానము¹ వి. (సం. స్నానమ్. ప్రా. ణ్హాణ.) మజ్జనము, స్నానము.

సీ. స్నానంబు వెలయును దానంబు ... ఆం. భా. 2. 160.

ఉ. తత్తఱపాటు లేక నదిఁ దాన మొనర్చి ... విశ్వనాథుఁ గరుణోదధిఁ గమ్మనిపూపుగుత్తులం. బత్తిరిఁ బూజసేసి ... కాశీ. 2. 49.

తానము² వి. (సం. స్థానమ్.) స్థానము, తావలము.

కం. తానం బాడి మనీషివి, తానంబున కర్థ మిచ్చి తా నంతట సం,తానం బనఁ దగి మగనం, తానంబున నతఁడు ముదము తానం బయ్యెన్. రా. వి. 2. 16.

తానము³ వి. (సం. తానః) తన్నకారముతోఁబాడెడి పాట.

కం. అంతట నాగసరంబుల, నింతులు తానములు మిగుల హెచ్చించుచు ... యయా. 4. 158.

జ: తానవరుసలు

తానము సం. వి. అ. పుం. విస్తారము. న. గానాంగ విశేషము, ఒకానొక గానాంగము (కే. ని.).

తానవము సం. విణ. (అ. ఈ. అ.) శరీరసంబంధమైనది వి. అ. న. తనుత్వము, అల్పత్వము

సీ. సంకల్పగతయైన పంకజానన కౌను తానవంబంత కంతకు నిగుడ్చ. చంద్ర. 4. 109.

తానవరుసలు మి. వి. బ. (√తానము³) తానము యొక్క వరుసలు.

గీ. తానవరుసలు పెంచు గంధర్వగాయకులను... దశా. 1. 264.

తాను¹ స. ఏ. చూ. తన¹.

తాను² వి. స్పష్టత.

ద్వి. మానితంబగు మంద్రమధ్యతారములు,దానొంద లయ లంకితంబులు నిగుడ. బస. పు. 3. 932.

తానూరము సం. వి. అ. పుం. జలావర్తము, నీటిసుడి (త్రి. ని.).

తాప – తాపరము. వి. 1. సోపానము, మెట్టు, పావంచా.

కం. పాపాబ్ధిఁ గడచువారికిఁ, దేపలు వైకుంఠరమణ దివ్యాకృతిపి, ఉపేక్ష నడచువారికిఁ, దాపలు ధరణీ దశావతారములె సుమీ. వరాహ. 1. 122.

గీ. ఒరఁ గలుఁజులు వడి తాప లూడి ప్రాఁచి, బూరటిలి నీరుగననీక పూరి మొలచు, బావులును గల్గునచట భూపాలసుతులు,చేరి ... చంద్ర. 3. 48.

సీ. ... తాప మెట్టిక తంతె తాపరంబు, మెటిక మెట్టనఁగను మెఱయు సోపానంబు ... ఆం. భా. 2. 22.

2. నిచ్చెన, అధిరోహిణి, నిశ్శ్రేణి.

లయగ్రాహి. ... కపిలుసింగలపుఁజూపుసెక,లంగలయు నాసగరువంగడము మోక్షోత్తుంగ మణిసౌధమునకుం గడపుతాప .... పారి. 2. 93.

సీ. ముంజేతి కంకణంబున కద్ద మేటికి తంగేటిజుంటికిఁ దాప యేల. రామలిం. 55.

గీ. తనరు నిశ్శ్రేణి తాప నిచ్చెన యనంగ. ఆం. సం. స్థా. 24.

3. మణి, రత్నము.

సీ. కులధరాధరపక్షములు విభాళించినపంభోళి తనకటితాప గాఁగ. వరాహ. 8. 65.

సీ. మేలిచేదొడవుల మెఱుఁగుఁదాపలు మించు పెఱకేలు కటిఁ జూఁచి మెఱయువాని. శ్రీరం. 1. 180.

తాపకము సం. విణ. (అ. వికా. అ.) తాపము కలి

గించునది. వి. అ. పుం. 1. జ్వరము. 2. రజోగుణము.

తాపనము నం. విణ. (అ. ఆ. అ.) 1. తాపము కలిగించునది. 2. బాధించునది. వి. అ. పుం. 1. వేసఁగి 2. సూర్యకాంతమణి. 3. మన్మథుని పంచబాణములలో నొకటి. 4. జిల్లేడు (వృ. వి.). న. 1. తాపము కలిగించుట, తపింపఁ జేయుట. 2. బాధించుట. 3. నరక భేదము.

తాపనీయము నం. విణ. (అ. ఆ. అ.). తపింపఁ జేయఁదగినది. (అ. ఈ. అ.) సౌవర్ణము, బంగారుది. వి. అ. న. 1. నిష్క మెత్తుగల బంగారు. 2. ఒకానొక యుపనిషత్తు.

తావనుఁడు నం. వి. అ. పుం. సూర్యుఁడు.

తాపము నం. వి. అ. పుం. 1. వేఁడిమి. 2. నొవ్వి, బాధ, కష్టము. (తాపత్రయము:- ఆధ్యాత్మికము, ఆధిభౌతికము, ఆధిదైవికము).

తాపయత్ నం. శత్ర. తపింపఁ జేయుచున్న.

తాపయమానము నం. విణ. (అ. ఆ. అ.) తపింపఁ జేయుచున్నది.

తాపయిత నం. విణ. (ఋ. త్రీ. ఋ.) తపింపఁజేయువాఁడు.

తాపయితవ్యము నం. విణ. (అ. ఆ. అ.) తపింపఁ జేయఁదగినది.

తాపరము – తాప. వి. మెట్టు, సోపానము.

వ. ... ఒక్కపీఁక నాకసం బెక్క విశ్వకర్మ నిర్మించిన తాపరంబులఁ బోలు గోపురంబుల మీఁదికి... పి. శకుం. 1. 86. (తాపురము - ముద్రి.).

సీ. ... తాప మెట్టిక తంతె తాపరంబు, మెటిక మెట్టనఁగను మెఱయు సోపానంబు .... ఆం. భా. 2. 22.

తాపసతరువు నం. వి. ఉ. పుం. ఇంగుది, గార (వృ. వి.).

తాపసద్రుమసన్నిభ నం. వి. ఆ. స్త్రీ. గారచెట్టు ఆకులవంటి ఆకులుగల యొకమొక్క, పుత్రజీవి (రాజ. ని. ఇది స్త్రీలకు గర్భమునిచ్చును.).

తాపసపత్త్రి నం. వి. ఈ. స్త్రీ. దమనకము, దవనము (వృ. వి.).

తాపసప్రియ నం. వి. ఆ. స్త్రీ. 1. ఋషిభార్య. 2. ప్రియాలము, మోరటి (వృ. వి.). 3. ద్రాక్ష (వృ. వి.).

తాపసి వి. (నం. తాపసః) తపస్వి, ముని.

కం. అసమంజససుతుఁడంతట, వసుమతిఁ బెక్కేండ్లు పూని వలిమలకడఁ దాపసియై తిరిగియు సురనది, వసుధకుఁదే నోఁపఁ డయ్యె ... చం. రా. 3. 18.

కం. అంతటఁ దాపసి మన్మథ, సంతాప శరాంగుఁడగుచు జలజానన గేహాంతరముఁ జేరె ... సురా. 70, 85.

తాపసుఁడు నం. విణ. (అ. ఈ. అ.) తపస్సు చేయువాఁడు. వి. అ. పుం. తపస్వి, ఋషి.

తాపస్యము నం. వి. అ. న. తాపస ధర్మము.

తాపి – తాపి. వి. (√తావు. క. తాపు. త. తాప్పు.) 1. సంకేతము, రహస్యము. (చూ. తాపి యిల్లు.) 2. సంకేత స్థలము, రహస్య స్థానము.

ఉ. ... రుక్మిణీ, కాంతకుఁ దొల్లి తాపి యనఁగాఁదగు దుర్గగృహంబుఁ జూచుచున్. ద్వా. 9. 19.

3. జాడ. (శ. ర., బ్రౌ.) 4. విటీవిటులను సంధానము చేయుట, తాచ్చుట. (చూ. తాపికత్తె, తాపికాఁడు). 5. ఇటుక, రాయి, సున్నము మున్నగు వానితో గృహాది నిర్మాణము చేయుట కుపయోగించు సాధన విశేషము. ఉదా: పెద్ద తాపి, మెఱుఁగుతాపి, చెక్క తాపి. (శ. ర., బ్రౌ.).

6. తాపితో పనిచేయువాఁడు, పలగండుఁడు 7. పడవ ఇటు నటు ఒరగకుండ దానియడుగున వేసెడు బరువు; (బ్రౌ.) స్థైర్యము.

(వ్యావ.) వాఁడిప్పటికి తాపిపడినాఁడు.

జ: తాపించు, తాపిక, తాపికత్తె, తాపికాఁడు, తాపిచేయు, తాపిచోటు, తాపియిల్లు.

తాపి నం. విణ. (న్. నీ. న్.) 1. తపింపఁజేయునది. 2. తాపము కలది. వి. ఈ. స్త్రీ. 1. తపతీనది. 2. యమునానది (త్రి. ని.). నం. వి. ఈ. స్త్రీ. ఒకానొకనది (దీనిదగ్గఱ నుండు గనుల యందు మాక్షిక ధాతువు పుట్టును.)

తాపించు స. క్రి. (√ తాపు. స్వార్థమున 'ఇంచు') 1. ఖచించు, పొదుగు; కూర్చు, అమర్చు.

కం. సురుచిర పల్లవరుచి సుందరతను వగుసీతఁ గదిసి దశముఖుఁ డొప్పెన్, బరఁగఁగఁ గాంచన కాంచిన్, వెరవుగఁ దాపించి యున్న నీలము పోలెన్. భా. రా. అర. 2. 158.

కం. ఆపురమునఁ గలమణిమయ, గోపురముల నంచరించుకోమలు లెపుడున్, నూపురము లందుఁ జుక్కలఁ, దాపింపం గాదె రాజు తనలోఁ గందెన్. మై. 1. 40.

సీ. కండెముల్ దిరిగి బల్ గొండలు దాపించినటు వలె నెగుబుజా లతిశయిల్ల. సారంగ. 2. 42.

వాతోర్మి వృత్తము. ఆమోదం బొప్పఁగ వ్యాసాది కవుల్, భూమీధ్ర శ్రాంతులు పొంగార మహీ, భామాప్రాణేశ మథంబుల్ తవలున్, దా మీవాతోర్మిని దాపింతు రొగిన్. అప్ప. 4. 215 పొ.

2. నెలకొలుపు, నిలుపు.

ద్వి. ... అబ్జ్యాభమీధరంబు, నడుచక్కి దేవతానగముఁ దాపించి. విష్ణు. పూ. 3 ఆ. (శ. ర.).

తాపించు సం. అ. క్రి. తాపమునొందు, తపించు.

మ. ... రతికాంతుం జేర నేతెంచెఁ దత్కల కాంతామణి వారసారసముఖీదుర్వారమారాహవోత్కలికా ఘూర్ణితమానసుం డయి కడుం దాపించు ప్రాణేశ్వరున్. నిరం. 2. 95.

తాపింఛము సం. వి. అ. పుం. తమాలము, చీకటి మ్రాను.

తాపిక - తాపికత్తె. వి. (√ తాపి.) తార్పుకత్తె, కుట్టని, కుంటెనకత్తె.

గీ. చతురికకుఁ జీర దూతికి సందిబొందె, కడెము పరిచారికకు సారికకును రవికె, తాపికకు సొమ్ము వేశ్యమాతకును గాన్కలిచ్చి చెప్పించు రతిసేవ కెచ్చుతమిని. హంస. 5. 135.

తాపికత్తె(త్తియ) - తాపిక. వి. (తాపి+కత్తె.) కుట్టని, కుంటెనకత్తె, తార్పుకత్తె.

చం. ఇలుఁ గలనైన వెల్వడని యాలువుటాండ్రకుఁ దాపికత్తెవై. ఆము. 5. 70.

ఉ. ... విలాసినులన్ విటవ్రజంబున్న రహస్యభూములకు నొయ్యనఁ జేర్చిరి తాపికత్తియల్. శపతీ 3. 75.

సీ. ... కుట్టనీ నామధేయంబు తాపికత్తియ యనఁ నెడ,కత్తియ యనఁ బొంతకత్తియ యనఁగఁ గుంటెనకత్తియ యనంగఁ దనరు...అం. భా. 2. 110.

తాపికము సం. విశే. (అ. ఈ. అ.) వేసఁగికాలము నందలిది.

తాపికాఁడు వి. (తాపి+కాఁడు) 1. విటీవిటులను తార్చువాఁడు, సంధానకర్త, కుంటెనకాఁడు.

సీ. భవదీయ ధైర్యసంపద లెఱింగినయట్టి కాయజన్ముఁడు తాపికాఁడు గాఁగ. చంద్రా. 5. 33.

2. ఆచూకీ యిచ్చువాఁడు.

ఆ. తాన చోరులకును దాపికాఁడై వేష, ధారి మిన్నకేని తపము సేయు. భార. ఆది. 4. 262. ("దాఁచినవాఁడు" భా. ల. వ్యా.).

తాపిచేయు స. క్రి. (తాపి+చేయు) సంధానము చేయు, కూర్చు (బ్రౌ.).

తాపిచోటు - తాపియిల్లు. వి. (తాపి+చోటు). సంకేతస్థలము, రహస్యస్థానము.

సీ. చీర చాకింటఁ దెచ్చెద నంచుఁ జని చేరుఁ దరుణపల్లవుఁ డున్న తాపిచోటు. శుక. 2. 368.

తాపిచ్ఛము సం - తాపింఛము.

ఉదా: రవిమివ తాపిచ్ఛవిరాజితం, వనం...కావ్యకల్పలత. (చూ. అమరటిప్పణము.

రవిపక్షమున తపింపఁజేయు కాంతులచేత విరాజితము, వనపక్షమున తాపిచ్ఛ వృక్షములచేత విభ్రాజితము అని అన్వయము).

తాపితము సం. విశే. (అ. ఆ. అ.) —తపింపఁజేయఁబడినది—1. వేఁడి సేయఁబడినది. 2: బాధింపఁబడినది.

తాపితా(త) వి. మేలైన పట్టువస్త్రము, ప్రశస్తకౌశేయము.

చం. బటువులు తాపితాపఱుపు పట్టుతలాడము మీఁదఁ జల్వదుప్పటి...శుక. 4. 22.

ఉ. గుత్తపుఁదాపితాఱవికకుట్టు పటుక్కున విచ్చె రంభకున్. కృ. శకుం. పీఠి. 1. 80.

సీ. సిగతాయెతులనిగ్గు జిలుఁగుఁదాపిత సన్నసరిగ జంటికుళాయి కొలపు నెఱప. శుక. 1. 160.

సీ. లాలితబాల శైవాలజాలచ్ఛాయ నీలకాయంబు వన్నియఁ బొసంగఁ, బై నిండఁ బర్విన పద్మ పరాగముల్ హాళఁదితాపితచాయ ననుకరింప. వాల్మీ. 1. 94.

తాపియిల్లు – తాపిచోటు. వి. (తాపి+ఇల్లు.) రహస్యగృహము, సంకేతశాల.

కం. ఇది దాట్లమారి యగు వని, పదపడి మఱునాఁడె యొంటిపాటున మేకో,లొదవింపఁ దాపి యింటం, దుద గాననిప్రేమ దానితో రమియించెన్. శుక. 3. 124.

సీ. నాయకునకు మజ్జనజలంబు ఘటియించి తాపి యింటికి నేఁగి తడవు చూచు. శుక. 3. 449.

తాపీ – తాపి (శ. ర.).

తాపీజము సం. వి. అ. పుం. – తాపీనదిదగ్గఱనుండు గనియందు పుట్టినది - మాక్షిక ధాతువు.

తాపు – తాచే. స. క్రి. 1. చెక్కు, ఖచించు, పొదుగు.

శా. పొచ్చెం బింతయు లేక హంసనడతోఁ బొల్పొందు లేనవ్వుతోఁ, బచ్చ ల్దాపినకుల్కు ముంగర రుచిన్, బాగైన కెమ్మోవితో. వీథి. 59.

సీ. చెరివెఁ దాచెను దాపెఁ జెక్కెఁ దూర్చె ననంగఁ జొనిపె నటం చని తనరుచుండు. ఆం. భా. 3. 182.

సీ. దండగా మగరాలు దాపిన బలితంపు గండపెండెరము డాకాలఁ గ్రాల. రసిక. 1. 84.

2. అదుము, నొక్కు.

సీ. పడఁతి యొక్కతె ప్రియుపదములు విరహాగ్నితప్తకుచంబులఁ దాపుకొనియె. భాగ. 10 పూ. 1060.

తాప్యము సం. విణ. (అ. ఆ. అ.) తపింపఁజేయఁదగినది. వి. అ. న. మాక్షికధాతువు.

తాబందు వి. పావడ, గాగర (శ. ర., బ్రౌ., వా.).

తామము సం. విణ. (అ. ఆ. అ.) 1. బడలిక కలిగించునది. 2. భయంకరమైనది. వి. అ. పుం. 1. బడలిక. 2. దోషము.

తామర వి. (సం. తామరసమ్. ప్రా. తామరసమ్. క. తామరె, తావరె. త. తామరై.). 1. పద్మము,తమ్మి.

కం. తామరలు ముడిఁగె జక్కవ, చామలకు న్వెతలు పర్వె ... నీలా. 3. 7.

సీ. ... తా,మర తమ్మి యనఁగఁ బద్మము చెలఁగు. ఆం. భా. 1. 164.

(ఈయర్థమున 'తామెర' యని యీక్రింది ప్రయోగమునఁ గనఁబడుచున్నది.).

మ. ... నినున్ దా మామగా నెంచుఁ దా,మెర తూపుందొర యింతమాత్రమునకై మిన్నందెదే చంద్రమా. కృష్ణ. 4. 85.

2. (యోగ.) శరీరములో పద్మాకారముగా నుండు షట్చక్రములలో నొకటి.

సీ. అంతర్గతములైన యాఱు దామరలకు నభిన వోల్లాసంబు ననునయించి. విక్ర. 2. 248.

3. తామరవలె ఒడలిపై గుండ్రముగా వలముకొను చర్మవ్యాధి విశేషము, దద్రుమండలము.

సీ. ... తామర యనఁ బొడదామర యన.
గీ. మండలక మొప్పు .... ఆం. భా. 2. 128.

కం. వెన్నునఁ బుట్టిన తామర,కన్నెఱికము గాక మున్నె గర్భం బయ్యెన్ (సమస్య.).

(వ్యావ.) వాని కొడలినిండ తామర బయలుదేఱినది.

సా; నీరుకొలఁది తామర – చెఱువులోని నీరెంత హెచ్చుగానున్న తామరపూవంత ఎత్తుగా లేచును.

కం. తమవిద్య నెవ్వ రేమా,త్రముఁ గనఁజాలుదురు వారిదండను దన్మా,త్రమ ప్రకటింతురు బుధులు,త్తముల మహిమ నీరుకొలఁది తామరసుమ్మీ. కళా. 2. 89.

విరిదామర – విరిసిన తామరపువ్వు, వికసించిన పద్మము.

వ. ... అక్కుమార కంఠీరవుం డుక్కునం దమ సేన దిక్కు సూచి యెఱ్ఱవిరిదామరలం దెగడు కన్నులం గౌంతేయాగ్రజు నుపలక్షించి ... భార. ద్రో. 5. 63.

జ: తామరకంటి, తామరకెంపు, తామరచూలి, తామరచెలి, తామరతంపము, తామరతంపర, తామరతూపరి, తామరపాకు, తామరలదేవర, తామరవిందు.

తామరకంటి వి. (తామర+కన్ను.) 1. పద్మాక్షుఁడు, విష్ణువు.
2. పద్మాక్షి; స్త్రీ; భార్య.
ఉ. ... జగంబు లన్నియుం, దల్లడమందఁ జేతుఁ గద తామరకంటిని జూపకుండినన్. అచ్చ. రా. అర. 105.
ఉ. ... చట్టుచం, దమ్మున నున్న పెందపసితామర కంటినిఁ ద్రోచి యిందు వచ్చె .... అచ్చ. రా. బాల. 188.

తామరకెంపు వి. (√తామర.) పద్మరాగమణి, లోహితకము.
సీ. పెద్దతామరకెంపు బిగిపట్టియల చేత సొబగైన ముత్యాల సోరణములు. యయా. 1. 25.

తామరచూలి వి. (√తామర.) కమలగర్భుఁడు, బ్రహ్మ
చం. ... ఇట్టి శశిలాంఛన బింబనిభాస్య నక్కటా, తలపయి మోపు మోవ నిటు తామరచూలి యొనర్చె నాత్మ నుమ్మలికము లేక ... హరిశ్చ. 4. 157.

తామరచెలి వి. (తామర+చెలి.) పద్మమిత్త్రుఁడు, సూర్యుఁడు.
తామరచెలిపట్టి - యముఁడు; సుగ్రీవుఁడు; కర్ణుఁడు.
సీ. చెలిమితోఁ దామరచెలిపట్టి యనిచినబలున రాజీ యొక్క చెలువ పూన. యయా, 1. 98. (నరంజీ. ముద్రి.).

తామరతంపము – తామరతంపర. వి. (√తామర.) కమలషండము, తామరల సమూహము.
సీ. తనయిల్లు తామరతంపమై మెఱయ సంపన్నలినాక్షి గా పున్నచోటు. వసు. 3. 155. ('కడు నభివృద్ధినొందినది' అని రెండవ యర్థము).
సీ. తనదు మెట్టినయిల్లు తామరతంపమై పొగడొందఁ జేయు నంభోజపాణి. చం. రా. 1. 66. ('కడునభివృద్ధినొందినది', అని రెండవ యర్థము.).
విశే. (కమలషండమువలె అలముకొని మిక్కుటముగా వ్యాపించినది) కడునభివృద్ధి నొందినది, అత్యధిక మయినది.
గీ. ధరఁ బ్రజావృద్ధి తామరతంప మయ్యె. మనుచ. 6. 121.
చం. .... పుత్రపౌత్రవర్ధనమున నొప్పెఁ గృష్ణుఁడు ముదమ్మున దామరతంపమై భువిన్. భాగ. 10 ఉ. 276. (చి. ని. పా. 'తామరతంపర' ముద్రి.).

తామరతంపర – తామరతంపము వి. (తామర+తంపర.) తామరల సమూహము, కమలషండము.
సీ. ... తనరును దామరతంపర యనఁ, గీ. గమల షండంబు ... ఆం. భా. 1. 165.
విశే. (కమలషండమువలె అలముకొని మిక్కుటముగా వ్యాపించినది) కడునభివృద్ధి నొందినది, అత్యధిక మైనది.
గీ. వారు మీరును దగ బాంధవమునఁ బొదలి, యింపు దళుకొత్తఁ దామరతంప రైవఁ, జెలులుఁ జుట్టలుఁ గలసి పేరెలమిఁ బొంది, యుల్లసిల్లంగఁ గుల మెంత యొప్పునొక్కొ. భార. ఉద్యో. 3. 353.
చం. నలువగ నెన్నునైన రఘునాథనృపాలుఁడు గల్గఁగా మహీస్థలి నిఖిలైక ధర్మములుఁ దామర తంపరలై చెలంగె ... విజ. వి. పీఠ. 19. సుద. 1. 6.

తామరతూపరి వి. (తామర+తూపు+అరి^{3}.) పద్మబాణుఁడు, మన్మథుఁడు (శ. ర.).

తామరపాకు వి. (తామర+ఆకు.) తామరాకు, నళినీదళము.
కం. ... ధర నొక్కట నక్కజముగఁ బడ నేసిన నీప్రజ దామరపాకునీటిభంగిఁ దలంకెన్. భార. ద్రో. 4. 309.
కం. ప్రజనిత భయకంపమునం, బ్రజ తామరపాకు నీళ్లభంగిం దలఁగెన్. కాశీ. 6. 179.

తామరము సం. వి. అ. పుం. - బడలిక పోఁగొట్టునది- 1. నీళ్లు. 2. నెయ్యి (వాచ.).

తామరలదేవర వి. (తామరలు + దేవర.) సూర్యుఁడు.
చం. ... పుట్టుగుగట్టు మీఁదటన్, దెలివి దలిర్పఁ దామరలదేవర తోఁచిన జేఁడుఁ గొమ్మయున్, పొలపులతోడుతన్ నగరుఁ జొచ్చిరి .... యయా. 5. 151.

ఇట్లే: తామరలయనుఁగు మొ.

గీ. ఉదయవేళ విరించియై యొప్పు దాల్చి, పట్టపగ లెల్ల రుద్రుఁడై ప్రజ్వరిల్లి, మాపు హరిమూర్తియైన తామరలయనుఁగు, భూరితేజంబు మా కిచ్చి ప్రోచుఁగాత. వా. రా. 1. 4.

తామరవిందు వి. (తామర+విందు.) కమలబాంధవుఁడు, సూర్యుఁడు.

సీ. పూపతామరవిందుఁ బోల్ప నీడై తగుగడితంపు నిడుద కెంజడలు వఱల. అచ్చ. రా. యు. 154.

తామరసము సం. వి. అ. న. 1. - జలమందు నిద్రించునది - పద్మము, తామర (వృ. వి.). 2. బంగారు. 3. రాగి (మే. ని.). 4. ఉమ్మెత్త (వృ. వి.).

తామలకి సం. వి. ఈ. స్త్రీ. భూమ్యామలకి, నేలయుసిరిక (వృ. వి.).

తామసకీలుఁడు సం. వి. అ. పుం. 1. రాహువుకొడుకు. 2. కేతుభేదము (బృహత్సంహిత. 3వ అధ్యాయము.)

తామసము సం. విశ. (అ. ఈ. అ.) 1. తమోగుణము గలది; తమోగుణము ప్రధానముగాఁ గలది. 2. అంధకారముగలది. 3. అంధకార సంబంధమైనది. 4. ఖలము, దుష్టమైనది. 5. మూఢమైనది. వి. అ. పుం. 1. సర్పము. 2. గ్రుడ్లగూబ. వి. అ. న. 1. తమోగుణము, 2. చీకటి. 3. ఆలస్యము, జాగు (ఈయర్థ మాంధ్ర గ్రంథములందే కనఁబడుచున్నది. దేశ్యము అని. చి. ని., శ. ర.).

ఉ. నావుడు సత్యభామ నిజనాథున కిట్లను నేల తామసం, బీ విబుధాధినాయక మహీరుహముం బెకలించి లోకసం, భావిత మైననీపలుకుఁ బంతము సెల్ల మఱియ గేహకేళీవనవాటి వేడుక దలిర్పఁగ నిల్పుము జీవితేశ్వరా. పారి. 4. 11.

ఉ. తే తేలక్ష్మణ విల్లు నమ్ములును దేతే తామసం బేటికిం, దైతేయుం డదె పోయెఁ బోయె మనసీతం గొంచు .... దశా. 7. 279.

4. కోపము.

గీ. అర్జునున కెల్లభంగుల నైనశౌరి, కంటికిని ఱెప్ప రీతి నిక్కముగఁ బ్రోవ, నతనితోఁ బార్థుఁ డేల కయ్యంబుఁ జేసెఁ, దామసం బెట్లు పుట్టె నాతనికి ననఘ. చిత్రభా. 1. 19.

ద్వి. తనమనంబునఁ గొంత తామసం బడరఁ, దవరిన యాఁకట దర్పించి పలికె. రం. రా. ఉ. 146 పొ. 15 పం.

జ: తామసించు.

తామసి సం. వి. ఈ. స్త్రీ. 1. చీకటిరాత్రి; రాత్రి. 2. నిద్ర. 3. మహాకాళి. 4. తమోగుణముగల యాఁడుది. 5. జటామాంసి (వృ. వి.) 6. పసుపు (వృ. వి.).

తామసించు సం. అ. క్రి. (తామసము.) ఆలస్యము చేయు, జాగొనరించు.

ఆ. తామసించి సేయఁ దగ దెట్టి కార్యంబు, వేగిరింప నదియు విషమ మగును. వేమన. 1. 26.

గీ. చెల్ల దొక్కింతయును దామసింప నిచట. జై. భా. 3. 10. (శ. ర.).

చం... అమ్ముదిత మున్పటికైవడిఁ గేళిగేహముం, గదియఁ దలంచి వేచి చని గ్రక్కున రాకటు తామసించినన్. శుక. 2. 190.

తామసికము సం. విశ. (అ. ఈ. అ.) 1. చీకటిగలది. 2. తమోగుణము గలది.

తామసుఁడు సం. వి. అ. పుం. 1. చతుర్థమనువు 2. రాహువుకొడుకు, తామసకీలుఁడు.

తామిస్రము సం. విశ. (అ. ఈ. అ.) 1. చీకటికి సంబంధించినది. 2. చీకటిరాత్రికి సంబంధించినది. వి. అ. పుం. 1. చీకటితో నిండియుండు నరకము. 2. కృష్ణపక్షము. 3. ద్వేషము.

తామేలు – తాఁబేలు. వి. ఔ. కూర్మము, కమఠము.

సీ. మెఱుఁగుమీఁగాళ్లు తామేళ్లను జేసి తత్కఠినత పాలిండ్లఁ గలుగ నునిచి. ప్రబంధ. 303.

సీ. భూభారభరణ లీలాభిముఖ్యంబున నేమేటి తామేటి నెగ్గులాడు. వరస. 1. 11.

సీ. తామే లవంగను దాఁబే లనఁగ నల్లదాసరిగాఁడనఁ దగుఁ గమఠము. ఆం. భా. 1. 161.

తామ్ర సం. వి. ఆ. స్త్రీ. 1. సింహపిప్పలి (వృ. వి.). 2. తామ్రవల్లి, మంజిటి (వృ. వి.). (వాచ.).

తామ్రకర్ణి సం. వి. ఈ. స్త్రీ. పశ్చిమ దిగ్గజస్త్రీ.

పడమటిదిక్కునం దుండు అంజనమను దిగ్గజము యొక్క భార్య.

తామ్రకారుఁడు సం. వి. అ. పుం. రాగిపనివాఁడు, శౌల్బికుఁడు.

తామ్రకుట్టకుఁడు సం. — తామ్రకారుఁడు.

తామ్రకుట్టుఁడు సం. - తామ్రకారుఁడు.

తామ్రకూటము సం. వి. అ. పుం. న. ఎఱ్ఱనిబంకనిచ్చు నొక మొక్క (వాచ. 'పొగాకు' అని వనౌషధి నిఘంటువు).

తామ్రకృమి సం. వి. ఈ. పుం. ఇంద్రగోపము, ఆరుద్రపురుగు.

తామ్రగర్భము సం. వి. అ. న. తుత్థము, మైలుతుత్తము (రా. ని.).

తామ్రచూడము సం. వి. అ. పుం. 1. ఎఱ్ఱని జుట్టుగలది - కోడి. 2. గండివనము, కుక్కుటద్రుమము, కుక్కపొగాకు (వృ. వి.). 3. అభినయ హస్తవిశేషము.

తామ్రజీవుఁడు సం. వి. అ. పుం. బ్రాహ్మణస్త్రీయందు మాగధునివలనఁ బుట్టిన సంకీర్ణజాతివాఁడు (వీనికి రాగిపనియే వృత్తి. వై. ని.).

తామ్రత్రపుజము సం. వి. అ. పుం. - తామ్రమునుండియు తగరమునుండియు పుట్టినది - కంచు.

తామ్రదుగ్ధ సం. వి. ఆ. స్త్రీ. గోరక్షదుగ్ధ, ఎఱ్ఱనిపాలుగల యొకానొక మొక్క.

తామ్రద్వీపము సం. వి. అ. పుం. సింహళద్వీపము (విల్యమ్సు).

తామ్రపట్టము సం. వి. అ. న. దానశాసనాదికము వ్రాసియున్న రాగిరేకు, రాగిపట్టా.

తామ్రపత్త్రము సం. వి. అ. పుం. 1. జీవశాకము (వృ. వి.), 2. తామ్రపట్టము, రాగిపట్టా. న. 1. ఎఱ్ఱని ఆకు. 2. క్రొత్త చిగురు.

తామ్రపర్ణి సం. వి. ఈ. స్త్రీ. 1. భరతఖండమున దక్షిణమున నున్న యొకనది (ఇది మలయాళము, తిరునల్వేలి యను జిల్లాలయందుఁ బ్రవహించును.) 2. తామ్రకర్ణి, పడమరదిక్కునం దుండెడు ఆఁడేనుఁగు.

తామ్రపల్లవము సం. విశ. (అ. ఆ. అ.) ఎఱ్ఱని చిగుళ్లుకలది. వి. అ. పుం. 1. అశోకము (వృ. వి.) 2. ఎఱ్ఱని చిగురు.

తామ్రపాకి సం. వి. న్. పుం. గర్దభాండము, కలుజువ్వి (వృ. వి.).

తామ్రపాది సం. వి. ఈ. స్త్రీ. హంసపది (వృ. వి.)

తామ్రపుష్పము సం. విశ. (అ. ఆ. అ.) ఎఱ్ఱని పూవులుకలది. వి. అ. పుం. 1. రక్తకాంచనము (వృ. వి). 2. ఎఱ్ఱనిపూవు.

తామ్రపుష్పి సం. వి. ఈ. స్త్రీ. 1. ధాతకి, ఆరె. (వృ. వి.). 2. పాటల, కలిగొట్టు (వృ. వి.).

తామ్రపుష్పిక సం. వి. ఆ. స్త్రీ. రక్తత్రివృత్తు, ఎఱ్ఱతెగడ (వృ. వి.)

తామ్రఫలకము సం - తామ్రపట్టము.

తామ్రఫలము సం. వి. అ. పుం. 1. అక్షోటకము, కొండగోనుగు (వృ. వి.) 2. ఎఱ్ఱనిపండు.

తామ్రబీజము సం. విశ. (అ. ఆ. అ.) కుళుత్థము, ఉలవ (వృ. వి).

తామ్రము సం. విశ. (అ. ఆ. అ.) రాగివంటి ఎఱుపువన్నెకలది.

వి. అ. పుం. 1. ఎఱ్ఱనిపొడలుగల యొకకుష్ఠరోగము. 2. రాగివంటి యెఱుపువన్నె. న. రాగి.

తామ్రముఖుఁడు సం. విశ. (అ. ఈ., ఆ, అ.) - ఎఱ్ఱనిముఖము గలవాఁడు — వి. అ. పుం. పరంగివాఁడు, యూరపుదేశమువాఁడు.

తామ్రమూల సం. వి. ఆ. స్త్రీ. 1. దురాలభ, తీఁటకసింద (వృ. వి.). 2. లజ్జాలువు, అత్తపత్తి (వృ.వి.). 3. కచ్ఛురం,గంట్లకచోరము (వృ. వి.).

తామ్రవర్ణము సం. వి. అ. పుం. పల్లివాహతృణము, ఒకజాతిగడ్డి (వృ. వి.).

తామ్రవల్లి సం. వి. ఈ. స్త్రీ. 1. మంజిష్ఠ, మంజిటి (వృ. వి.) 2. చిత్రకూటదేశమునందు ప్రసిద్ధమగు లతావిశేషము (వృ. వి.).

తామ్రవృంతము సం. వి. అ. పుం. కుళుత్థము, ఉలవ (వృ. వి.).

తామ్రవృక్షము సం. వి. అ. పుం. 1. రక్తచందనవృ

(వృ. వి.). 2. కుళుత్థము. ఉలవ (వృ. వి.).

తామ్రశిఖము సం. విణ. (అ. ఆ, ఈ. అ.) ఎఱ్ఱని శిఖ గలది. వి. అ. పుం. కోడి.

తామ్రశిఖి సం. వి. న్. పుం. - ఎఱ్ఱని జుట్టుగలది - కుక్కుటము, కోడి.

తామ్రసారకము సం. వి. అ. పుం. 1. రక్తఖదిరము ఎఱ్ఱచంద్ర (వృ.వి.). 2. రక్తచందనము(వృ.వి.). న. ఎఱ్ఱచందనపుకఱ్ఱ.

తామ్రసారము సం. విణ. (అ. ఆ. అ.) ఎఱ్ఱని చేవ గలది. వి. అ. పుం. రక్తచందనము, ఎఱ్ఱచందనము (వృ. వి.).

తామ్రాక్షము సం. విణ. (అ. ఆ. అ.) ఎఱ్ఱని కన్నులు గలది వి. అ. పుం. కోయిల.

తామ్రార్ధము సం. వి. అ. పుం. - రాగిపాలుకలది - కంచు (త్రి. ని.).

తామ్రాశ్మము సం. వి. న్. పుం. పద్మరాగము, కెంపు.

తామ్రి సం. వి. ఈ. స్త్రీ. కాలపరిమాణము తెలిపెడి యొక రాగిపాత్ర, నీళ్లగడియారము (దీనికి క్రిందఁ దూఁటు పొడిచి నీళ్లయం దుంచఁగా ఆరంభమునుండి లోనికెక్కు నీళ్ల పరిమితిచే కాల ప్రమాణము తెలియును. త్రి. ని.).

తామ్రిమ(ము) సం.వి.న్.పుం. రాగివన్నె, ఎఱుపు.

తామ్రోపజీవి సం. వి. న్. పుం. 1. రాగిపనిచేయు కమ్మరి. 2. రాగివర్తకుఁడు.

తాయనము సం. వి. అ. పుం. వృద్ధి, పెంపు.

తాయము వి. అరుదగు వస్తువు (శ. ర., బ్రౌ.).
ఉదా: నీ కొకతాయము పెట్టెదను రమ్ము.
(వాడుకలో 'తాయల్లము' అనియు కలదు.).

తాయి వి. (క. తాయి త. తాయ్.) తల్లి, మాత.
సీ. కన్నబిడ్డలతేవఁ గాందిశీకులఁ బ్రోవ బంగారు తాయి మారంగశాయి. పాంచాలీ. 1. 28.
ఆ. మొదలిసిరియె పంటముగుద గాదిలిపట్టి, యగుచుఁ బోడమె నట్టిజగముతాయిఁ, దెచ్చి యింత కీడు దెచ్చితివి ... అచ్చ. రా. యు. 468.

జః తాయెత్తు.

తాయెత్తు(తు,త.) వి. (క. తాయిత్తు. త. తాయెత్తు- తాయి+ఎత్తు – తల్లి రక్షణార్థము బిడ్డలకుఁ గట్టు-ఎత్తు - సరి. గీ. తల్లి కాపునకై కట్టఁదగినసరులు, తేలఁబల్కఁగఁ దాయెతుల్ దేశ్యమునను. అప్ప. 2. 186.).
1. రక్షార్థము గాని అలంకారార్థము గాని సిగనో కంఠముననో సందిటనో మొలనో కట్టుకొను వస్తువిశేషము.
మ. .... మం,దుల తాయెత్తులు గట్టినన్ శబర పుత్రుల్ గూడియాడం బురిన్. కాళ. 3. 82.
సీ. ఒకకొంత యొరగినసికమీఁది ముడిపువ్వు చెత్తుల దొరయఁ దాయెతులఁ జుట్టి. చంద్ర. 1. 89.
సీ. ఎఱగంటిచూడ్కిఁ దాయెతుల బాహులు వంచి నారాజు లల్లార్చునారజములు. మచుచ. 6. 44. రసిక. 1. 83.
కం. తలఁపున నిది గారడ మని,తలఁపకు మాసింగఁ డల్లతఱిఁ గొండదరిన్, దలమోచి తెచ్చినవి యివి, తలనుంచుము పసిఁడి తాయెతల నుంచి నృపా. శుక. 1. 18.
ద్వి. నెలవంక నాడు వన్నియ సందితాయె,తల దండ గురిగింజదండ లిం పొంద. అ. మ. క. 1. 49 పొ. 15 పం.
గీ. ధరణి నుయ్యేలపయ్యెద తాయెతులను, గల యకారంబులకు వక్రములు నిజంబు ముద్దరాజు రామన వానిమూఁటిని బద,మధ్య యాలని చెప్పె నిమ్మాట మిథ్య. అప్ప. 2. 185.
2. కేయూరము, బాహుపురి.
సీ. కేయూర నామంబు తాయె తవంగను సంది దండ యనంగ సందికడియ, మనబాహుపురి యన నలరు ... ఆం. భా. 2. 150.

తార వి. (క. తార. త. తారై.) సుషిరవాద్య విశేషము (ఊఁదునట్టి యొకానొక వాద్యము. శ. ర.).
ఉ. .... అద్భుత,స్ఫారతరార్భటిన్ బిరుదుసంకులుఁ దారలు బూరగొమ్ములుం, భేరులుఁ దమ్మటమ్ములును భీషణవృత్తిని బిట్టు మ్రోయఁగన్. కళా.

8. 118., మొ రా. యు. 3. 26.

తార నం. వి. ఆ. స్త్రీ. 1. ముత్తెము. 2. వాలిభార్య. (అంగదుని తల్లి.) 3. బృహస్పతిభార్య. 4. బుద్ధదేవి. 5. హరిశ్చంద్రునిభార్య (ఈమెకు 'తారామతి' అనియు 'చంద్రమతి' అనియు నామాంతరములు). 6. బిడ అనుగంధద్రవ్యము (వృ. వి.). 7. కంటినల్లగ్రుడ్డు. 8. నక్షత్రము.

తారక నం. వి. ఆ. స్త్రీ. 1. నక్షత్రము. 2. కంటినల్లగ్రుడ్డు.

తారకజిత్తు నం. వి. త్. పుం. – తారకాసురుని జయించినవాఁడు – కుమారస్వామి,

ఇశ్లే: తారకారి, మొ,

తారకము నం. వి. అ. పుం. న. భేలకము, పడవ. న. 1. కనీనిక, కంటినల్లగ్రుడ్డు. 2. నక్షత్రము. 3. కన్ను. 4. ప్రణవము, ఓంకారము.

తారకా(ర్కా)ణ(ము) వి. (త. తార్కాణం) దృష్టాంతము. నిదర్శనము, ప్రమాణము.

గీ. కానఁ దరకట బురకట గాదు మేలు, చేరు బురకనితో డిదే తారకాణ. ప్రబంధ. 626.

సీ. తారకాణ యనంగఁ దనరుఁ బ్రమాణంబు ... ఆం. భా. 1. 103.

మ. .... చిత్రము నీ కిచ్చిన దేవివాక్యమునకుం దార్కాణగా నామజన్మములు న్వింటిగదమ్మ ... ప్రభా. 3. 85.

గీ. అనిన విస్మయ మంది యయ్యశ్వరత్న, మెంత తార్కాణగాఁ జెప్పె నితఁ డటంచు, నెంచి ... శుక. 3. 422.

కం. అనిన నగి యెందుఁ గలదే, మన సెఱుఁగని కలయు నొడలు మఱచిన సివమున్,గనె దేలా మవసునకున్, మనసే తార్కాణ మని కుమారుఁడు వేగన్. సారంగ. 2. 32.

జః తార్కాణచేయు, తార్కాణయగు, తార్కాణించు.

తారకిణి నం. వి. ఈ. స్త్రీ. నక్షత్రయుక్తమగు రాత్రి, చుక్కలరేయి.

తారకితము నం. విశే. (అ. ఆ. అ.) తారకములు – నక్షత్రములు – కలది (ఆకాశము).

తారకుఁడు నం. విశే. (అ. రికా. అ.) 1. దాఁటించువాఁడు. 2. విపత్తునుండి కాచువాఁడు, ఉద్ధరించువాఁడు. వి. అ. పుం. 1. ఒక యసుర. (వీనిని కుమారస్వామి చంపెను). 2. కర్ణధారుఁడు. ఓడ నడుపువాఁడు, మాలిమికాఁడు.

తారకోపనిషత్తు నం. వి. ద్. స్త్రీ. ఒకానొక యుపనిషత్తు.

తారణ నం. వి. అ. పుం. ప్రభవ మున్నగు సంవత్సరములలో నొకటి.

తారణము నం. విశే. (అ. ఆ. అ.) 1. తరింపఁజేయునది, దాటించునది. 2. ఉద్ధరించునది, విపత్తునుండి విడిపించునది. (అ. ఈ. అ.) తరింపజేయు సాధనము. వి, అ. పుం. 1. పడవ. 2. సౌరమాసము. (కే. ని.) న. 1. దాఁటించుట. 2. ఉద్ధరించుట, విపత్తునుండి విడిపించుట.

తారణి నం. వి. ఇ, ఈ. స్త్రీ. 1. నౌక, ఓడ, పడవ. 2. సభ. (వై. ని.).

తారతండులము నం. వి. అ. పుం. తెల్లజొన్న (వృ. వి.).

తారతమ్యము నం వి. అ. న. తరతమభావము, న్యూనాధిక్యము, ఎక్కువ తక్కువలు.

తారది నం. వి. ఈ. స్త్రీ. తరదీవృక్షము, ఒకానొక ముండ్ల చెట్టు.

తారపుష్పము నం. వి అ. పుం. – వెండివంటి పువ్వులు గలది – కుందము, మొల్ల (వృ. వి.).

తారమాక్షికము నం. వి. అ. న. వెండివలె నుండెడి యొక యుపధాతువు.

తారము^{1} వి. (క. తార – రెండుకాసుల రాగి నాణెము) 1. నాలుగుకాసుల రాగినాణెము. (శ. ర. బ్రౌ.).

కం. తారము నాకుండిన నవ,తారము తారము పసిండి తగువెలనవలా, బేరము మఱి వైశ్యస్త్రం, బేరమునకె తగదుగా కుబేరముఖులకున్. బహు 5. 165.

సీ. బహుదుర్గతులఁ ద్రోచు పంధనంబులకంటె న్యాయార్జితము తారమైన మేలు. నీతి. 80

2. నాలుగుకాసుల రాగినాణెము విలువగలనగ.

మం. ... నాతల్లియుఁ దండ్రి బాంధవులు వేడ్కల్

మీఱఁ జేయించి కిరవణంబుల్ విను వీనిలోన నొక తారంబైన సీఁ జాలఁ ... రుక్మాం. 4. 122.

3. నేయి మున్నగు సరకు లమ్మునపుడు అదియుంచెడు పాత్రముల యొక్క ఎత్తు.

ఉ: నేతిగిన్నెకు తారము కట్టి దానియెత్తుకు వెల తగ్గించి నేతిఖరీదు ఇచ్చినాఁడు (బ్రౌ., వా.).

తారము^{2} ఒకజాతి ముత్తెము.

సీ. ... మౌక్తికం బొప్పును ముత్యము ముత్తియమనఁ, దద్విశేషాభిధ దనరుఁ దారమనంగ ... ఆం. భా. 2. 276.

తారము సం. విణ. (అ. ఆ. అ.) 1. పెద్దధ్వని గలది, ఉచ్చైశ్శబ్దముగలది (రాగము. మొ.). గట్టిది (మ్రోఁత). 2. నిగనిగ మెఱయునది. 3. నిర్మలము, శుద్ధము (ముత్తెము. మొ.) 4. చిత్రవర్ణము కలది. వి. అ. పుం. 1. రదము, పల్లు. 2. తీరము, గట్టు. (దిక్ఛబ్దమునకు పరంబగు తీరశబ్దమునకు ఆదేశముగావచ్చురూపము -దక్షిణ తారము - దక్షిణ తీరము) 3. శుద్ధమౌక్తికము, పులుగడిగినముత్తెము. 4. ముక్తావిశుద్ధి, ముత్తెము పులుగడుగుట. 5. బిగ్గరగాపాడు రాగము. 6. తరణము, దాటుట 7. తరింపఁజేయుట. పుం. న. వెండి, రూప్యము. పుం. 1. కనీనిక, కంటిజల్లగ్రుడ్డు. 2. నక్షత్రము. 3. చిత్రవర్ణము. న. 1. పంకజము, తామరపువ్వు. 2. ప్రణవము, ఓంకారము (కే. ని., వై. ని.).

తారళుఁడు సం. విణ. (అ. ఈ. అ.) 1. చంచలుఁడు. 2. విటుఁడు.

తారళ్యము సం. వి. అ. న. 1. చాంచల్యము, కదలిక, అల్లలాట.
2. జారత్వము, అంకు.

తారవాయువు సం. వి. ఉ. పుం. పెద్దధ్వనితోఁగూడిన గాలి, బోరుగాలి.

తారవిమల సం. వి. ఆ. స్త్రీ. తారమాక్షికము, ఉపధాతుభేదము.

తారశుద్ధికరము సం. వి. అ. న. - వెండిని శుద్ధము సేయునది - సీసము.

తారసపడు అ. క్రి (తారసము+పడు) 1. సమీపించు. 2. ఎదురుపడు, ఎదురగు.
(వ్యవ.) దారిలో నాకు బండి యొకటి తారసపడినది.
3. (యుద్ధమున) కవియు (బ్రౌ.).
4. ఒనఁగూడు, ప్రాప్తించు.
(వ్యవ.). దారిలో నాకు బండి యెక్కడను తారసపడలేదు (బ్రౌ.).

తారసపెట్టు స. క్రి. (√తారసపడు) సమావేశము చేయు (బ్రౌ.).

తారసము విణ (√తారు) 1. సమీపించినది, దగ్గఱినది; గుత్తమైనది.

చం. తలఁగఁగ నిచ్చు చెట్లు వసుధాపతి తారసమైన ... పి. శకుం. 3. 169.

చం. శ్వసనునిఘోటి ఘోటివలెఁ జంగున దాఁటి పయిం జనంగఁ దారసమయి. సారంగ. 1. 104.

కం. ఉసురుకొనం గసరిన వెస, దెసచెడి యుక్కొండ నెక్కితి నతం డిటు దారసమై వచ్చుటకున్ సాధ్వసపడఁ గారణము తేటపడ విను మింకన్. చం. రా. 6. 26.

చం. ... తారసమగు పుష్పకంచుకము రంజిలఁ గాఁ జరియించు వీథులన్. హంస. 4. 40.
ఉ. రా. 4. 291.

2. తటస్థించినది. సంభవించినది, కలిగినది.

కం. అనుటయు విని జనమేజయ జనపతి సంతసము నొంది జైమినితో నయ్యనిలసుత యౌవనాశ్వుల, కును దారసమైన రణముకొలఁ దడుగుటయున్. జై. భా. 1. 139.

చం. ... ఈతరి చని పిమ్మటన్ ముదిమి దారసమైన మ ఱేటిసుద్దులే. విప్ర. 4. 22.

3. కనఁబడినది, గోచరించినది.

చం. కటకరవంబు బోరుకలఁగన్ రమణుల్ తెరచీర వంచినన్, దటుకున రాజుమో మెదుటఁ దారసమైన ... మనుచ. 5. 81.

వి. సమీపము.

కం. పాలు గలవాఁడు మన కొక, జాలి యుడక తానె తారసానకు వచ్చెన్. ఆము. 3. 39.

2. తలపాటు, (యుద్ధమున) ఎదుర్కొనుట.

చం. కదనరిరంసులై యెదురుగాఁ బఱతెంచి

రహంక్రియావళం, వదమతి రెండుకారుల కవారణఁ దారస మయ్యె నయ్యెడన్. చంద్రా. 6. 71.

కం. ఈరీతి నుభయబలములుఁ, దారసమునఁ బోరు నెడల ... జై. భా. 5. 115.

తారసౌరము సం. వి. అ. పుం. ఒకానొక యువని పత్తు.

తారసించు – తారసిల్లు. అ. క్రి., స. క్రి. (√తారసము).

1. (యుద్ధమున) తాఁకు, కవియు, ఎదుర్కొను.

కం. మోహరములు రెండును స,న్నాహంబునఁ దారసించినన్ ఫల్గున పే,నాహంకృతి యుడివోన్ను,త్సాహంబున శౌరి పాంచజన్యం బొత్తెన్. చిత్రభా. 7. 66.

సీ. ఏధన్యసత్కీర్తి యిందుకుందమరాళధారాళరుచులతోఁ దారసించు. రంగా. 1. 49.

సీ. తమ్మిఁ దాల్చినవానిఁ దమ్మిఁ దొల్చినవానిఁ దమ్మి మొల్చినవానిఁ దారసించు. వంస. 1. 64. (ఇట ఔపమ్యద్యోతకము).

2. (సమీపించు, దగ్గఱు).

సీ. తారసించినచోట దారునఁ జొరఁబాటి యొకటి రెంటిని దొబ్బ లురల నడచు. మనుచ. 4. 42.

తారసిల్లు(లు) అ. క్రి. (తారసము) 1. ఎదురుపడు, ఎదురగు.

సీ. ఎచటి కేఁగెద వని యెవ్వరు నడుగక తంబళి వాఁడు దారసిలక. ప్రబంధ. 7. 60.

2. వచ్చు; వెళ్లు.

గీ. అనధిగతపుష్పజాలకంబైన ఫలము, పుణ్యనిధులార నాగృహంబునకు మీరు, తలఁపు గాని తలంపు గాఁ దారసిలుట. హర. 4. 56.

ఉం. ... దేవదే,వీతరళాక్షి యప్పుడమివేలుపు చెంతకుఁ దారసిల్లి హే,లాతిశయంబునన్ బలికె నంకురితప్రమదానురాగయై. విప్ర. 3. 80.

3. కడఁగు, పూను.

గీ. విరులు కొప్పునఁ దుఱిమి యవ్వేలఁది విభుఁడు తారసిలి రప్పుడు పునారతంబునకును. దశా. 7. 15.

4. కలుగు, సంభవించు.

ఆ. మనుజుఁ డెల్లప్రొద్దు మానక సేయంగ, దైవయత్న మొకటి తారసిల్లు. కుచేల. 1. 89.

5. ప్రసరించు.

సీ. తనకరారుణరుచుల్ ఘనలతాదులఁ దారసిలి నవ్యకిసలయావళుల నింప. ఉ. రా. 1. 178.

సీ. పదపద్మములఁ జిక్కి పాయదు నాదృష్టి కనకాంబరమున కేకరణిఁ దెత్తు, శ్రీవత్సమునఁ దారసిలిన రానేరదు కేలుఁదామరల కేక్రియ మరల్తు. కళా. 2. 128.

అ. క్రి., స. క్రి. 1. (యుద్ధమున) తాఁకు, కవియు, ఎదుర్కొను.

ఉ. అత్తఱి రెండు సేనలు రయంబున దారసిలెన్ గడంకమై,నుత్తర దక్షిణార్ణవము లొండొకట న్వడిఁ దాఁకెనో యనన్. కళా. 8. 62.

సీ. హెచ్చుమాటల కేమి యింక నొక్కటి మనే దారులు దాఁటినఁ దారసిలినఁ, బంపుచేతనె పాఱఁ బట్టించినపుడుగదా స్వామివారి చిత్తంబువచ్చు. రా. వి. 5. 41.

సీ. చిత్రరేఖలఁ దారసిలు చక్కఁదనముల రాణించు కన్నడ రాజ్యసతుల. శుక. 1. 19.
(ఇట ఔపమ్యద్యోతకము.).

గీ. అంధకారంబు బ్రహ్మాండమంతయైనఁ, దరణి కిరణైకలవముతోఁ దారసిలునె. సీమం. 4. 150.

2. సమీపించు, డగ్గఱు.

చం. జనపతి దారసిల్ల నొకసంపఁగి తావులకొమ్మ రాగవ,ద్ఘనసుమనోభిరామ యయి ... వసు. 1. 156.

సీ. వెడజాఱుకొప్పుతోఁ గడుమీఱువగలాఁడిఁ దమవియ్య మని తేంట్లు తారసిల్ల. ఉ. రా. 6. 29.

తారహారము సం. వి. అ. పుం. పెద్దవియు పరిశుద్ధములు నగు ముత్తెముల సరము.

తారాకూటము సం. వి. అ. న. (జ్యోతి.) వివాహము చేయఁ దలఁచిన దంపతుల యొక్క శుభాశుభములను దెలుపు నక్షత్రకూటము.

తారాచువ్వ వి. గ్రా. వి. (తారా+చువ్వ) పైకెగుర వేయు నొకవిధమగు బాణసంచు.

వ. ... చెలువార నుదారంబులగు తారాచువ్వలు

తారాపథఁబున కెగసి ... మృ. వి. 3. 43.

తారాడు అ. క్రి. (తార + ఆడు - స్వార్థమున) 1. అట్టిట్టు తిరుగు, తిరుగు.

కం. వడిఁ జనఁ దనయడుగులఁ గల, కడుఁగెంపుఁ దనంబు పుడమిఁ గ్రమ్మినఁ దమిచే, నొడితలిరు వడియె నని యటఁ, దడవఁగ నగి రొక్కకలికిఁ దారాడుచెలుల్. యయా. 4. 16.

ద్వి. వారివారికిని కైవారముల్ సేయు,వారును నలిరేఁగి తారాడువారు. బస. పు. 2. 64 పం.

2. (వస్త్రముకొంగులోనగునవి) వ్రేలాడుచు నేలపై పొరలు, జీరాడు.

మ. అలపర్జన్యుఁడు కేకిపాత్రములగుం పాడించుచో మేఘమం,డలపున్మర్దల గ్రుంగ లేవను మరున్మార్దంగికుం డర్థినె, త్తలలి న్నేలకు వ్రాలుచు న్నెగయుచుం దారాడునత్తెల్లజ,ల్లులుఁ గెంగుచ్చులు నయ్యె ధాఁటులును దల్లోలేంద్రగోపంబులున్. ఆము. 1. 92.

తారాధిపుఁడు సం. విణ. (అ. ఆ. అ.) నక్షత్రాధిపతి. (అశ్వినీకుమారాదులు). వి. అ. పుం. 1. చంద్రుఁడు. 2. బృహాస్పతి. 3. వాలి. 4. సుగ్రీవుఁడు. (ఇట్లే: తారానాథుఁడు, మొ.).

తారాపచ్ఛేడము మి. వి. పైమీఁద వేసికొనునట్టియొకానొక పచ్ఛడము.

శా. శ్రీరామామణి యంకపీఠముపయిం జెన్నార నేత్రంబులం, గారుణ్యామృత పూరము న్మెరయ శృంగారంపు బంగారుమే,ల్తారాపచ్ఛడ మందమై యమర భక్తశ్రేణిఁ బోషింతు వ,య్యారే మేల్భళి యౌ ... రుక్మా. 1. ఆ. (చి. ని.).

తారాపథము సం. వి. అ. పుం. ఆకాశము.

తారాపీఁటు మి. వి. ఎద్దువెన్నుమీఁద వేసెడు పీఁటవంటి వస్తువు (శ. ర., బ్రౌ.).

తారాపీడుఁడు సం. వి. అ. పుం. - నక్షత్రములకు తలమానికమువంటి వాఁడు - చంద్రుఁడు (త్రి. ని.).

తారాభము సం. వి. అ. పుం. - వెండివంటికాంతి గలది గలది - పాదరసము.

తారాభూష సం. వి. ఆ. స్త్రీ. - తారలు భూషలుగా - గలది. 1. రాత్రి. 2. పసుపు (రాజ. ని.).

తారాభ్రము సం. వి. అ. పుం. 1. నిర్మలమైన మేఘము. 2. నిర్మలమైన మేఘమువంటిది - కర్పూరము

తారామండలము సం. వి. అ. పుం. న. 1, స్త్రీవస్త్ర విశేషము

వ. ... సూరవరంబులును దారామండలంబులును హంసావళులును హరిణావళులును...అను పేళ్లుగల పుట్టంబులు గట్టుకొని ... ద్వా. 8. 188.

2. నక్షత్రమండలము. 3. కంటినల్లగ్రుడ్డు.

తారామృగము సం. వి. అ. పుం. మృగశీర్ష నక్షత్రము.

తారామైత్రికము సం. వి. అ. న. 1. (జ్యోతి.) నక్షత్రముల చెలిమి. 2. చూచుకొన్నతోడనే అకారణముగాఁ గలుగు పరస్పరమైత్రి.

గ..... సమానవృత్తే రపి క్వచిదేవ కస్యచి త్తారామైత్రికమ్ ... మురా. 1. 22 ఫా.

తారామైత్రి సం. వి. ఈ. స్త్రీ. - తారామైత్రికము.

తారారి సం. వి. ఇ. పుం. విటమాక్షిక మనెడి యుపధాతువు.

తారి వి. (√తారు.) ఆట ఆడించెడు సూత్రధారుఁడు.

సీ. .... తారి నాఁగను సూత్రధారకుండు. ఆం. భా. 2. 287.

తారి సం. విణ. (న్. ఈ. న్.) 1. దాఁటించునది. 2. ఉద్ధరించునది.

తారిక సం. వి. ఆ. స్త్రీ. తాటికల్లు.

తారితము సం. విణ. (అ. ఆ. అ.) - తరింపఁజేయఁబడినది - 1. దాటింపఁబడినది. 2. ఉద్ధరింపఁబడినది.

తారు అ. క్రి. 1. సంచరించు, మెలఁగు; ఇట్టట్టు తిరుగు, అల్లాడు.

సీ. ముద్దులు తొలఁకాడ మోఁకాలఁ గేలను దడవుచు నెందును దారితారి. హరి. పూ. 6. 190.

సీ. కానలోఁ దారుమృగంబులకై వడిఁ గైకొని యసమాస్త్రకర్మకలన. రాఘవ. 1. 20.

కం. నను దూఱుచు గౌతమముని,వనిఁ దూఱుచుఁ గుసుమలసిత వల్లీవిలస,ద్వనిఁ దారుచు నచ్చెలిఁ బెనఁ,గొనఁ గోరుచుఁ బొంచి ప్రొద్దుగ్రుంకిన యంతన్. ఉ. రా. 5. 29.

సీ. వసికట్టి తోఁకలు విసరి తారుచుఁ జెవుల్

ఠిరించుకొని దిశల్ రేసి చూచు. రసిక. 1. 113.

సీ. దైవంబు దూఱుఁ జిత్తవికారమునఁ దారుఁ దహతహ నెందు వేదనలఁ గుందు. రసిక. 4. 8.

2. పోవు, వెళ్లు.

కం. తరుగుల్మాదులమఱువునఁ, దరతరము చలించి గడిఁ దారుచుఁ బురసం, హారు నెయిదఁ జొచ్చెఁ గాముఁడు ... కు. సం. 5. 493.

గీ. మోసపోక ముసానమ్మముద్దరాలు, దారె సడి సప్పు లేక పాతాళమునకు. కాశీ. 5. 289.

ఉ. ... అక్కట యాతనిజీవరేఖ సా, దామనివోలె నెచ్చటికిఁ దారెడునో చని చూచి వత్తమే. వా. రా. 2. 93.

3. పాయు, తొలఁగు.

ఉ. వైరముచేతఁ జేదినృపవర్గముఁ గామముచేత గోపికల్, మీఱివభక్తి నాశ్రితులు మిమ్ము నహర్నిశమున్ మనంబులం, దారఁగనీక రూపగుణతత్పరులై మిముఁ బొందుకైవడిన్. భాగ. 10 ఉ. 1149.

4. కలుగు, పుట్టు.

కం. అత్తఱి నాపశ్చిమభూ, భృత్తటికిం బ్రొద్దు వ్రాలె నెఱ్ఱిలు దారెన్. రా. వి. 2. 112.

ఉ. సారసలోచనామణులు చల్లడిసేస లొసఁగ, నెమ్మదిన్, దారెడికోరికల్ పెనఁగొనంగ నజుండు సభార్యుఁడై శుభ, శ్రీరహిఁ దల్లిదండ్రులకుఁ బ్రేమఁ బ్రణామము చేసె వేడుకన్. ఇందు. 6. 112.

5. ప్రసరించు, వ్యాపించు.

ఉ. ... కెం, దామర రేకులట్ల జిగి దారెడుకన్నులు విచ్చి సూచి యా, భూమివిభుండు మేల్కనియె ... వా. రా. 2. 102.

6. (– తాఱు). క్షీణించు, తగ్గు, కాంతిహీనమగు.

శా. ఆవేళం బతిసంభ్రమానుగుణగంగాంభోఝరంబు ల్వలెన్, ద్యోవీథిం దెలివెన్నెల ల్నిగుడ నిందుం డందుఁ గ్రీడించుదే, వానాసద్వీప మయ్యోఁ దన్మథితశుభ్రాబ్జంబులై తారెఁ దా, రావర్గంబులు ... వసు. 4. 21.

సీ. ... అనవ్య, జనబుద్ధిఁ జెంది తారనివేడ్కన్ ... హా. న. 2. 12.

స. క్రి., అ. క్రి. సమీపించు, చేరు.

చం. తనహృదయంబు వెంబడిన తప్పక ఘోటకమ తనంతనే, పనుపడ నిల్చి ముందఱకుఁ బాఱి కెలంకులకుం దొలంగి దా, వెనుకకు నేఁగుదెంచి కడువేడ్క యొనర్పఁగ బంతియాడ నెమ్మిని గనకంపుఁగోల వడిమింటనె త్రిమ్మరఁ దారి కొట్టుచున్. ప్రభా. 2. 30.

గీ. అమ్మదాలసపటకుటీరమ్ము దారి, కమ్మతావుల తెమ్మెరల్ గమ్ముదారి. కువల. 4. 2.

ముల్లుతారు – ముండ్లకంచె, ముండ్లకంపల కోరడి.

వ. ... వింధ్యవసుంధరాధరపరిసరారణ్యంబు దరిసి మృగంబులు మెలంగుపట్ల ట్లరసి ముల్లుతారు వేయించి ప్రోగు వారించి వలలును దెరలు నెత్తించి బోనులు దీమంబులు నొడ్డించి ... హరిశ్చ. 2. 15.

జ: తారసపడు, తారసపెట్టు, తారసము, తారసించు, తారసిలు(ల్లు), తారాడు, తారి, తారుకొను, తారుకొలుపు, తారుచు, తార్పు, తార్పులాడు.

తారుకొ(ర్కొ)ను అ. క్రి., స. క్రి. (√తారు.)

1. (యుద్ధమున) కవియు, మార్కొను; పైఁబడు.

కం. తెగగొని బ్రహ్మాస్త్రము యేఁ, దగ నేసిన నొకటి నొకటి దార్కొని రెండున్, గగనం బంతయుఁ దేజఃస్థగితముగాఁ జేసె ... భార. ఉద్యో. 4. 346.

చం. అతులితమోహనాస్త్రము రయంబున వింట నమర్చి విస్ఫుర, ద్రతిరశనాపకర్షణ దురంధరమైన కరంబునన్ సముద్ధతి దెగ నిండఁగాఁ దిగిచి తార్కొని నాహృదయంబు నల్లల, క్షతముగఁ జేసి యేసెఁ....హరి. ఉ. 6. 60.

ఉ. చామనిచాయమేను గలచక్కనివాఁడు వెడందసోగలౌ, దామరరేకులం గెలువఁ దార్కొను కన్నులవాఁడు ... ఇందు. 4. 19.

సీ. బలిమిఁ దార్కొని కలభాషిణివేనలి యొకకేలఁ బట్టి ... కళా. 3. 119.

2. నిండు, వ్యాపించు, క్రమ్ముకొను.

కం. ఘనధూమోదయ మంబర, మునఁ దార్కొని శ్రుతిమనోజ్ఞభూరినినాదం, బున గర్జిల్లఁగఁ దాండవ

మొనరించెన్ సవనశిఖి సముత్సాహమునన్. రామా. 3. 25.

చం. జలధరపంక్తి దార్కొనుచుఁ జండకరుం గననీక దట్టమై, వెలసి మహాంబుధారల దివిన్ భువి నేకము చేసె నత్తఱిన్. ఇందు. 3. 107.

చం. అతని కళేబరంబున మహాపురుషుం డొకరుండు నిర్గమిం,చి తరణిబింబడంబర విజిత్వర దివ్యశరీరకాంతిసం, తతులు దిగంతరాళములు దారుకొనంగ విమాన మెక్కి ... వరాహ. 11. 114.

స. క్రి. చేరు, చెందు, పొందు.

చం. ... ఉ,త్తముల ధనంబు సజ్జనులఁ దార్కొనుఁ బ్రత్యుపకారనిస్పృహన్. నా. పంచ. 1. 72.

సీ. ధనవంతుగర్వంబు తార్కొనకే యుండు ... నా. పంచ. 1. 330.

అ. క్రి. 1. కలియు, మిళితమగు.

వ. ... కటివేఁపాకు పరిమళంబుతో సంబంధించు కమ్మకసిందగంధంబును గమ్మకసింద గంధంబుతోడం దార్కొను నేలకుల సౌరభంబులును ... కాశీ. 7. 185.

చం. అవె దివిజాపగాజలము లల్లవె యాయమునాజలంబు లా,ధవళతయు న్వినీలతయుఁ దార్కొని చూడ్కికి వేడ్క సేసె ... భోజరా. 2. 20.

2. పుట్టు, జనించు.

ఉ. ... ముం మర్దను ముష్టిహతాఖిలాంగుఁడై, తల్లడపాటు చిత్తమునఁ దార్కొన బీరముఁ గట్టిపెట్టి యా,భల్లవిభుండు కృష్ణునకు భక్తి మెయిం బ్రణమిల్లి యిట్లనున్. వి. పు. 6. 267.

ఉ. ... వాడి వత్తలై, తగ్గిన మేనులున్ వణఁకు దార్కొను కౌనులు .... కానుపింపఁగన్. విప్ర. 2. 53., పారి. 2. 52.

3. ఉండు.

చం. వెలుపడి యవ్వధూవరుల వింతలు వేడుకఁ గొంత గన్గొనన్, దలఁచి పిసాళపాళులు ముదంబలరంగ మెఱుంగుబంగరుం. దలుపులు ద్రోచి క్రొంబనులు దార్కొను సోరణగండ్లవెంబడిం, బొలిచిరి ... ఇందు. 6. 131.

4. ప్రవర్తించు, నడచు.

చం. ... అవ్విలాసవతిఁ గౌఁగిటఁ జేర్చక యోర్చు టెట్లు నా,తలఁపుబడిం దదాత్మయును దార్కొన కెట్లది సంఘటిల్లెడున్. ప్రభా. 3. 3.

5. సక్తమగు, తగులుకొను, అంటియుండు.

మ. కులుకుందంతపు బొమ్మచెక్కడపుబల్కంబంపు మేల్పొదెలం, దల మౌ నీలపుఱాలదూలములపైఁ దార్కొన్ననున్ పంచదం, తెల ... దశా. 4. 49.

ఉ....ఉ,త్తుంగగదా పరిభ్రమవిధూతములై ఘనముల్దిగంతమా,తంగ విశాలకర్ణములఁ దార్కొని చామరలీలఁ జూపి ... పారి. 4. 82.

శా. అర్కేందూపలరత్ననిర్మితమహాహర్మ్యాగ్రభాగంబులం, దార్కొన్ తారకమండలంబుఁ గని ముగ్ధస్త్రీలు ... భీమ. 3. 93.

తారుకొ(ర్కొ)లుపు(ల్పు) స. క్రి. (√తారుకొను.) - తార్కొనఁజేయు - (సక్తముచేయు.).

మ. ... తదీయమూర్తివిభవధ్యానంబు గావించి చి,త్తము సర్వాంగ విమర్శనక్రియలకుం దార్కొల్పి ... భాగ. 4. 827.

(కూర్చు. అమర్చు).

సీ. చిగురాకుఁ జేసినఁ జేసెఁగా కజుఁ డందుఁ దాఁబేటి నేసూటి దారుకొలిపె. చిత్రభా. 5. 31.

తారుచే(ర్చు) స. క్రి. (√తారు.) 1. చేర్చు. కూర్చు.

సీ. జారుండు పరకాంత శయ్యపైఁ దారిచి వావిగాదని పల్కి వదలి చనునె. రామలిం. 30.

చం. .... ముద్దుగుమ్మకుం,దటుకున నొక్కపాలసుని దారిచి బిగ్గర నంటఁగట్టి ... నీలా. 1. 110.

కం. ఏవిధముకాంత నైనం, దా విహరణమునకు నెపుడుఁ దార్పఁడు తనయం, దావిష్టము భార్యావ్రత, మావెర వడ్డం బుపస్థ మనువాకిటికిన్. భార. శాం. 5. 320.

చం, ... యథో,చితవిధు లాచరించి పువుసెజ్జకు నొయ్యన మేను దార్చుచున్. వసు. 3. 43.

ఉ. ... కర్ణభీష్మకో,దండగురుప్రతాపవితతప్రథన

ప్రథ నొప్పుమద్భులో,ద్దండత యుంచుకైన మదిఁ దార్ప వి దేమిటినేర్పు సెప్పుమా. రాఘవ. 4. 66.

2. అమర్చు, నిర్మించు.

మ. పొలఁతీ యాపొనగున్న పొన్నవిరికిం బూఁదేనె బల్కాల్వగా,నలరన్ సారెకు నెక్కుచుం దిగుచుఁ జాలై తుమ్మెద లిమ్మంచెని, చ్చలపుంజాయల తావి జాజివిరి నేలాజోదు గైకొన్నక్రొం,దలుకుం బచ్చల మేడఁ దార్చు జలయంత్రంబో యనం గంటివే. కువల. 3. 120.

3. దగ్గరగాఁ దీయు, కదియించు.

ఉ. ... ఇరువాయఁగా ముడిచిఁ దార్చిన వెంట్రుకల నిమ్మషంబునన్. నైష. 1. 51.

గీ. చెలిపలుకుఁ గేరడించుచుఁ జికిలిగోళ్ల, సొగసు సోఁకులఁ గళలు నించుచు మెఱుంగు,ముంగురులు గూడ దువ్వుచు ముడిచిఁ దార్చి. వసు. 5 76.

4. ఉంచు, పెట్టు.

చం. హరికరుణాకటాక్ష మహిమాగత దివ్యవివాహ మందిరో,దరకురువింద వేదియెడఁ దార్చిన నిర్మల వజ్రపీఠిపై, ధరసుత నుంచి ... వసు. 5 108.

5. (యుద్ధమున) కూర్చు, సిద్ధపఱుచు.

మ. అనికిం దారిచి తోడు తెచ్చికొని మిమ్మడ్డం బుగా నొడ్డుచుం, దనమై సోఁకక యుండఁగాఁ దిరిగెడు న్దవ్వై జరాసధుండు ... హరి. ఉ. 1. 110.

6. పొందించు, పొందఁజేయు.

చం. ... తదీయ హేతిశాం,కరి యతిలోహితా వయవగాఁ దను నాత్మహృదంతరంబులం, దరలక తాల్చువారలకుఁ దార్చు సురీవరణీయ వైఖరుల్. వసు. 1. 49.

ఉ. ... దానఁ దత్రపుఱుభితత్వ మేయఘము దార్పదు ... ఆము. 4. 242.

మ. పడవాలున్ ఘటియింపు మంచు దివిజుల్ ప్రార్థింప నవ్వహ్నియుం, దొడుకుందత్తడిజోదు తేటము సుధాంధోవాహినీవారి ని,ల్పుడు నయ్యేఱు వడంకు మెట్టకడ ఱెల్లుందార్ప నాఱెల్లునం, దొడమెన్. చం. రా. 3. 6.

7. పోఁజేయు, పుచ్చు.

ఉ. ... కం,దర్పహుతాశనున్ వెలిచిఁ దార్చు సఖుండునుబోలె వేఁడిని,ట్టూర్పు దళంబుగా నిగిడె ... పారి. 1. 112.

ద్వి. భయములు దార్చు శోభనములు గూర్చు, జయముల నిచ్చు దుర్జయము లడంచు. ద్వి. పరమ. 5. 363. పా.

8. లాగు, తిరుగు, ఆకర్షించు

ఉ. ... పూ,ర్ణేందుని మున్ను గొన్నరుచు లిమ్మని నీటికిఁ దార్చుకై వడిన్. వసు. 3. 152.

సీ. ... ఆకర్షము వికార్యశ్మసారము దార్చువట్లు ఆము. 3. 74.

9. ఒడ్డు, ఒగ్గు.

సీ. చెవి దార్చి విని చీమచిటు కన్న నొకపాఁ సెలవి వెంపర లాడు జిట్టలెల్ల. మనుచ. 4. 17.

సీ. ఉపరిస్థజనవారణోత్తికిఁ జెవి దార్చి యమ్మొగంబై బయ ల్చిమ్మి చిమ్మి ఆము. 2. 24.

10. ప్రసరింపఁ జేయు, వ్యాపింపఁజేయు.

గీ. మోఱకుని చందమున నీఱతాఱుచూపు పాండవేయునిపైఁ దార్చి బ్రాహ్మణుండు పలి నిప్పచ్చరంబైన భాషణముల. హర. 7. 14.

11. వ్రేయు.

చం. కవవటు డించి యే గునుకఁగా నురె గొంకులఁ దార్చి కూలుడున్. ఆము. 6. 81.

12. వహించు, తాల్చు.

గీ. తార్చె నా గొదగొనె ననఁ దనరు నావ హించె ననుమాటగా .... ఆం. భా. 8. 119.

తారుణము సం. విశే. (అ. ఈ. అ.) తరుణ సంబం మైనది, పడుచువారికి సంబంధించినది.

తారుణ్యము సం. వి. అ. న. యౌవనము, జవ్వనము.

తారేయుఁడు సం. వి. అ. పుం. - తారకొడుకు 1, బుధుఁడు. 2. అంగదుఁడు.

తార్కా(రకా)ణచే(సే)యు స. క్రి. (√తార్కాణ సత్యమని చూపు. రుజువుపఱుచు.

సీ. తద్వాక్యములు చెప్ప తార్కాణ చేసి యో యజ్ఞాతి .... కళా. 1. 157.

సీ అట్టిమాట దలంచి యాపలు కింత సే నటుఁచుఁ దార్కాణ సేసె నొకతె, యొకతె .. ఇంత సేసె. గీ. ననుచుఁ దార్కాణ సేసె రెండున

నిజంబు. కళా. 3. 208.

తార్కా(రకా)ణయ(మ)గు అ. క్రి. (√తార్కాణ) 1. అనుభవసిద్ధ మగు, అనుభవముచే సత్య మని తెలియు.

గీ. నాకుఁ దార్కాణమయిన యంతయును దిరుగ, నడుగఁ జెప్పంగ వలవ దోయనఘచరిత. కళా. 2. 57.

తార్కా(రకా)ణించు స. క్రి. (√తార్కాణ.) 1. నిరూపించు, ఋజువుపఱుచు.

వ. .... తనతలంపు యథార్థం బగుట తార్కాణించె ... ప్రభా. 4. 115.

గీ. అనఘమతులార నన్నుఁ జిత్రాంగియెదుట, నునిచి తారకాణింపంగఁ గనఁగ నిట్టి,కల్ల నావల్ల గోరంత గలిగె నేని. సారంగ. 2. 280.

2. నిదర్శన పూర్వకముగా బోధించు.

ద్వి. ఇతరునివలె నది యిది యని కాని,గతులు నీచేతఁ దార్కాణింపఁబడెడు. ద్వి. హరిశ్చ. ఉ. 2522 పం.

తార్కికుఁడు సం. వి. అ. పుం. 1. తర్కశాస్త్రము తెలిసినవాఁడు. 2. తర్కశాస్త్రము చదువుచున్న వాఁడు.

తార్క్షి సం. వి. ఈ. స్త్రీ. పాతాళ గరుడలత (దీనినే కొందఱు 'దూసర' అందురు).

తార్క్షుఁడు సం. వి. అ. పుం. కశ్యపుఁ డనుఋషి.

తార్క్ష్యజము సం. వి. అ. న. - తార్క్ష్యపర్వతమునఁ బుట్టినది - రసాంజనము.

తార్క్ష్యనాయకుఁడు సం. వి. అ. పుం. గరుడుఁడు. ఇట్లే : తార్క్ష్యనాథుఁడు, మొ.

తార్క్ష్యప్రసవము సం. వి. అ. పుం. - తార్క్ష్యపర్వతమున పుట్టినది - అశ్వకర్ణము, ఇనుమద్ది (వృ.వి.).

తార్క్ష్యము సం. వి. అ. పుం. 1. రథము. 2. గుఱ్ఱము. 3. మద్ది; ఇనుమద్ది (వృ. వి.) 4. పక్షి. 5. ఒకానొక పర్వతము. న. 1. రసాంజనము. 2. సౌవర్చల మను లవణము (కే. ని., మే. ని.).

తార్క్ష్యుఁడు సం. వి. అ. పుం. - తృక్షుని వంశమున పుట్టినవాఁడు - 1. అనూరుఁడు. 2. గరుడుఁడు. 3. విష్ణువు; వామనమూర్తి.

తార్ణము సం. విణ. (అ. ఈ. అ.) తృణమునకు సంబంధించినది వి. అ. న. భారతవర్ష మందలి యొకానొక ద్వీపము.

తార్తీయము సం. విణ. (అ. ఈ. అ.) 1. మూఁడవదానికి సంబంధించినది. 2. మూఁడవది.

శ్లో. తార్తీయాం చ వధూం తృతీయపురుష స్తా ముద్వహే న్నోద్వహే, దిత్యన్యే ప్రవదంతి... కాలామృతము.

తార్తీయీకము సం. విణ. (అ. ఈ. అ.) మూఁడవది.

శ్లో. తార్తీయీకం పురారే స్తదవతు మదనప్లోషణం లోచనం వః. మాలతీ, 1. 4.

తార్పు వి. (√తార్చు.) అమరిక, కూర్పు.

ఉ. .... నిగ్గులు దేఱు భావపుం,జిత్తరుప్రాఁతలుం గలికిచెక్కడపు న్మగఱాలతార్పులున్, బుత్తడి యిండ్లతీర్పులును బొందులవిందు లొనర్చు నప్పురిన్. ముకుంద. 1. 26 పా. 3 పం.

సీ. కరికుంభములకు బంగారు తార్పుల యొప్పు శకటాంగముల విప్పుజరిగె నేని. పి. శకుం. 2. 174.

తార్పులాడు అ. క్రి. (తార్పులు+ఆడు) పొట్టేళ్లు మొదలగునవి జగడ మాడు.

చం. ... గొఱ్ఱెపోతులన్, బెడఁగుగఁ దార్పులాడఁగను బెట్టు ... భల్లా. 3. అ. (శ. ర.).

తార్యము సం. విణ. (అ. ఆ. అ.) 1. తరింపఁదగినది, దాఁటఁదగినది. 2. తరింపఁజేయఁదగినది; ఉద్ధరింపఁదగినది. వి. అ. న. ఓడకేవు.

తాఱించు స. క్రి. (√తాఱు) తాఱఁజేయు. (ఉడిగించు, పోఁగొట్టు).

సీ. దరిసించుచో నెల్లఁ దాఱించుఁ దాపమీ యవనీంద్రుచూపు చంద్రాతపంబో. చంద్రి. 5. 104.

తాఱు అ. క్రి. (క. తాఱు.) 1. దాఁగు.

సీ. హెచ్చుమాటల కేమి యింక నొక్కటి మనే దారులు దాఱినఁ దాఁసిలినఁ, బంపుచేతనె పాఱఁ బట్టించినపుడుగదా స్వామివారి చిత్తంబు వచ్చు. రా. వి. 5. 41.

(తారివ. ముద్రి.).

చం. నలదొర మెచ్చఁగా ఘనసువర్ణపలాశకవాన నాగలిన్, గలసి రజస్ఫులింగములు గ్రక్కుచు

వీవలి వేగ చేరి రా, వలినిర్భయానఁదాఱె ... చంద్రి. 4. 63.

2. మఱఁగుపడి యేఁగు, నక్కుచుపోవు.

కం. ఈఱములు గుబురుకొను నెడఁ దాఱుచు వారేఁగు తెరువు దప్పి ... చంద్ర. 3. 42.

ఉ. కాంచి కలక్వణత్కనక కాంచికయై యెదురేఁగి యప్పుడ, కాంచన కేతకీకుసుమగాత్రి వయస్యల డించి తన్నికుం,జాంచల వీథిఁ దాఱుచు ... మనుచ. 3. 89.

వ. .... దెసం గదలి యిక్కలకుం దాఱుచెడిపజవరాంద్రుడు. నీలా. 3. 10.

3. పడు, వ్రాలు (అడఁగు. శ. ర.).

ఉ. ... శలభప్రకరంబు మహీరుహంబుపైఁ, దాఱు తెఱంగు చేసి యతిధైర్యము చూపె నతండు సైరణన్. ఉ. హరి. 3. 58.

4. చొచ్చు, ప్రవేశించు.

ఉ. ... మాతృసంఘము వసించు గృహంబులోనికిం, దాఱఁడు కావరే యనఁడు తాపము నొందఁడు గంటగింపఁడున్. భాగ. 7. 194.

ఉ. ఊఱటచెయ్యులం దివుట లూరఁగ దర్పము లొండొకంటికిన్, మాఱుకొనంగ ముగ్గనిన మంజుల సౌఖ్యరసంబు నిక్కలం, దాఱుచుఁ గోరికల్ గొఱలి దాఁటులునై వగ సోయగంబు పైఁ, దేఱఁగ ... హరి. ఉ. 7. 132.

5. (- తారు.) క్షీణించు, కృశించు; చెడు.

కం. .... పాఱెడునీ రెడ ద్రెవ్వఁగఁ, దాఱ బెడిద మైన యెండ దనుకఁగ నివురం, బాఱె మడువు... భార. శాం. 3. 192.

గీ. రామలక్ష్మణసతతాభిరక్షచేతఁ, బరఁగునీసాధ్వి యక్కటా భయదరాక్షసీ సురక్షితయై భీతిఁ జెంది వగలఁ, దాఱుచున్నది యేమందు దైవగతికి. భా. రా. సుం. 156.

ఉ. తాఱని యొల్పుఁ బప్పును ఘృతంబును దియ్యని పాయసంబులున్. హర. 2. 31. (తాఱని=చెడిపోని, ప్రశస్తమైన అని భావము).

కం. మూఁగిన ఘనములు తాఱం, గ్రాఁగిన ధరణీతలంబు కడసెక లెల్లన్, లోఁగఁగఁ గుంభద్రోణము,గాఁ గురిసె... విప్ర. 3. 61. (తాఱన్ = చెడునట్లు).

జ : తాఱించు, తాఱుపు, తాఱుపుఁబెట్టె, తాఱుమాఱు, తాఱుమాఱు పడు.

తాఱుపు(ర్పు) వి. (√ తాఱు.) కరండము, బరణి; పొణక.

గీ. కలువచెలి దొంగరాయిడి కలుగు నింక, ననుచు మునుమున్న పద్మిని దన వికాస, ధనమునిచి నీట నిడురాగితార్పువోలెఁ, బడియెఁ బడమటి కడలిలోఁ బద్మహితుఁడు. రామా. 2. 91.

చం. ... పద్మకేసరముల భంగిఁ దాఁకలసంగతిఁ దార్పులమాడ్కి .... కమ్మని సైఁదపుఁ బిండివంటలున్. జై. భా. 3. 199.

సీ. ... ముంగిట రెండు రచ్చమ్రాఁకు, లీనుగోడిగ లేగు రింటిబిడ్డలు మాళ్ళతార్పులు నూబపాఁతరలఁ గొలుచు. గీ. ... కలిగి, కాఁపురము సేయు నవ్వీటఁ గాఁపుకొడుకు. వేం. పంచ. 4. 416. (మాళ్ళు=వనకుఱ్ఱములు).

తాఱుపుఁబెట్టె వి. (తాఱుపు + పెట్టె = పెట్టెను మూయునట్టి భాగము) పెట్టెమూఁత.

ఉ. కాంచన తుంగ శృంగములు గల్గి ధరిత్రికిఁ గోటకైవడి, న్మించిన చక్రవాళగిరి మీఁదను దాఱుపుఁబెట్టె మూసిన, ట్లంచితమై బెడంగగు నజాండకటాహము...వి. పు. 3. 89.

తాఱుమాఱు వి (√ తాఱు.) క్రమము తప్పుట, వ్యత్యాసము. (శ. ర. చూ. తాఱుమాఱు పడు) విశే. క్రమము తప్పినది, వ్యత్యస్తము.

ఉ. ఇంత కొఱంత యేల విను మేచి జగంబులు తాఱుమాఱు గా,వింతునొ...అచ్చ. రా. అర. 106.

మ. ఒక్కకృషీవలాచలపయోధరనాయకు ప్రక్కనిద్రకుం, జిక్కి విహంగమ ధ్వనులచే, వెడ మేల్కని తాఱుమాఱుగా, గ్రక్కునఁ గట్టుకొన్న చిటికమ్ముల చీర తగంగఁ దక్కటి, భాక్కుచ కుంభకుంభముప బాగొనరం జనుదెంచె నూతికిన్. శుక. 2. 396.

గీ. ఈఱతాఱు లనంగను దాఱుమాఱు, లలరుచుండును....ఆం. భా. 3. 29.

తాఱుమాఱుప(వ)డు అ. క్రి. (తాఱుమాఱు +

పడు) వ్యత్యాసపడు, వ్యత్యస్తమగు.

వ. .... తటిచ్ఛటులం బగు లోచనప్రభాపటలంబు దిక్తటంబుల బర్వఁ దాఱుమాఱుపడ నిడికొనిన మొగంబులతో... మనుచ. 4. 37.

తాలంకము నం. వి. అ. పుం. తాటంకము, చెవికమ్మ.

తాలఁబోయు – తాలించు. స. క్రి. (తాలన్ + పోయు.)- కూర మొదలగువానిని-తిరుగఁబోయు, పొగచు, తాలింపుపెట్టు.

సీ. ... వలయుసంబారాలు వడియాలు బలియించి దళమైన క్రొవ్వుతోఁ దాలఁబోసి. హర. 2. 121.

తాలకి నం. వి. ఈ. స్త్రీ. తాటికల్లు (వాచ.).

తాలపత్త్రము నం. వి. అ. పుం. 1. కర్ణిక, ఒకానొక చెవి యలంకారము. 2. తాటియాకు.

శ్లో. కర్ణికా తాలపత్త్రం స్యాత్...అమరము.

తాలపత్త్రి నం. వి. ఈ. స్త్రీ. మూషికపర్ణి. ఎలుకజీడి (వృ. వి.).

తాలపత్త్రిక నం. వి. ఆ. స్త్రీ. నేలతాడు (వృ. వి.).

తాలపర్ణము నం. వి. అ. న. ముర అనెడి గంధద్రవ్యము (వృ. వి.).

తాలపుష్పకము నం. వి. అ. న. 1. ప్రపౌండరీకము అను గంధద్రవ్యము (వృ. వి.). (ఇది కూఁతురుబుడమలో భేదము). 2. తాటిపువ్వు.

తాలవృంతము నం. వి. అ. న. – తాటితొడిమవంటి తొడిమ కలది, తాలమందు (=కరతలమందు) వృంతము కలది (=కాఁడ కలది)-వీవన, విసనకఱ్ఱ.

ఇట్లే : తాలవృంతకము.

తాలవ్యము నం. విణ. (అ. ఆ. అ.) తాలువునఁ బుట్టినది.

తాలించు¹ స. క్రి. (హిం. తాలీం=విద్యోపాదానము. తాలీంఖానా=విద్యాభ్యాస స్థానము.) గరిడీచేయు.

వ. .... వాయ దరుగనీక గడిదల లూని జళిపించియును దాలించియు మించియు....ప్రబంధ. 788.

తాలించు² స. క్రి. (√ తాలు²) కూర మొదలగువానిని తిరుగఁబోయు, తిరుఁగబోఁత పెట్టు (శ. ర., బ్రౌ.).

తాలింపు – దాలుపు వి. (√తాలించు².) 1 - కూర మొదలగువాని - తిరుగఁబోఁత, పొగపు, పొగచుట.

వ. ... కర్కంధూఫలోన్మిశ్ర శాకపాకంబుల తాలింపుల కమ్మనికంపు పాంథఘ్రాణంబుల కింపుసొంపును సంపాదించు ... కాశీ. 2. 44.

సీ. మేలింపు చవిగుల్కు తాలింపు వంకాయయూర్పులఁ గొనియాడ నేర్పు గలదె. రా. వి. 2. 105.

సీ. తాలింపు తిరుగఁబోఁత పొగ పనంగ సంస్కారము చెలఁగు ... అం. భా. 2. 252.

2. తాలించినకూర మొదలగు పదార్థము.

మ. తిరువారాధన మిట్లొనర్చి ధరణీదేవాన్వయశ్రేష్ఠుఁ డా,హరి కర్పించుటఁ బావనంబులగు శాల్యన్నంబులు న్నేతులున్, వరుగుల్ చేరులు పప్పులప్పడముల్ తాలింపులున్ ... పాఁడు. 2. 24, 4. 184.

తాలిక వి. (√తాలుచు².) 1. మెలిక.

సీ. నడునెత్తి ముట్టిపా లిడి తాలిక లొనర్చి కడలు కొల్పిన గొప్పజడలదిఁడు. శుక. 2. 32.

చం. అఱువుడుకుప్పసం బమర నొఁదలఁ దాలికలైన వెంద్రుకల్, తఱుచుగఁ దూలియాడ ... భోజరా. 8. 42. (తాలికలైన - మెలికలు దిరిగిన).

2. చాఱిక, చాఱ, రేఖ.

ద్వి. తడ వేల కుడువఁ బోదము రారు యొడలు, కడిగికోఁ గదరె యొక్కై కలా రనుచుఁ, దాలికల్ గట్టి చెంతలఁ గొంత జాఱ, ఫాలముల్ పచ్చగాఁ బనుపులు పూసి. అ. మ. క. 5. 236 పా.

ద్వి. తాలికవెల్లపుత్తడి నైనదర్భ.వ్రేలిపవిత్రంబు వెడవెడఁ దిరుగ. ద్వి. పరమ. 3. 225 పా. (తాలికె. ముద్రి.)

తాలిక నం. వి. ఆ. స్త్రీ. 1. చపేటము. 2. నేలతాడు (వృ. వి.). 3. తామ్రవల్లి (వృ. వి.). (ఇది చిత్రకూటదేశప్రసిద్ధము).

తాలికము నం. వి. అ. పుం. 1. చప్ప[illegible] 2. చపేటము, చాఁచినవ్రేళ్లు గల అఱచేయి

తాలితము నం. వి. అ. న. 1. ఘటవాద్యము, వాద్యభాండము. 2. గుణము, త్రాడు.

తాలి(ళి)దము – తాలింపు. వి. (√తాలు².)

1. పొగవు.

మ. ... తాలిదపుసొంపుల్నింపు వంకాయవేఁ, పుడు గమ్మందన మందుకందయు ... మొదలైన శాకములు నొల్కుంబప్పు వడ్డింపఁగన్. రా. వి. 2. 100.

2. తాలింపుపెట్టిన పదార్థము.

ద్వి. ముప్పిరి సంభారముల మించి నేతఁజిప్పల నగ్గలించిన తాళిదముల. అ. మ. క. 5. 248 పా. 6. పం.

తాలిమి (ల్మి) వి. (√తాలుచు¹ - త. తాళ్మై.)

1. క్షమ, ఓర్పు.

సీ. తాలిమి భూదేవి తగ సాటి యగు నేని...దశకు. 1. 64.

గీ. ఇట్లు తమతమ వర్తించు నెడల సకల,జనములకు హృదయానురంజన మొనర్చి, తాల్మి వుయి లోట యడఁకువ తగవు మెలపు, నెఱితెఱంగును జాటింప నేర్పు గలిగి. భార. విరా. 2. 5.

సీ. ... తాలిమి యనఁగను దాల్మి యనఁగఁ, దాళిక యన క్షాంతి దవరారు ... ఆం. భా. 1. 134., విక్ర. 1. 47.

2. ధైర్యము, మనస్థైర్యము.

ఆ. తాలిమియును బెంపుఁ దనకు నైజములుగ, విజయరోహిణాద్రి వెడలి వెలిఁగె. భార. భీష్మ. 1. 106.

ఉ. ... ధర్మరాజు లో,దాలి మనోభవాగ్నిఁ దన తాలిమి నాహుతిగాఁ గ్రమంబునన్. వేలుచుచున్న వాఁడు ... నైష. 4. 35.

వం. ... రాముండు రాధేయుధైర్యంబు మనంబున నిరూపించి యతనితోడ.

కం. ఈతాల్మి లేదు బ్రాహ్మణ,జాతికి నీ వెవ్వఁడవు నిజం బనవుడు ... భార. శాం. 1. 24, 25.

తాలిమి(ల్మి)కత్తె(త్తియ.) విశే. (√తాలిమి.)

1. క్షమావంతురాలు. 2. ధీరురాలు (శ. ర.).

తాలిమి(ల్మి)కాఁడు విశే. (తాలిమి+కాఁడు.)

1. క్షమావంతుఁడు, ఓర్పరి.

సీ. పరఁగును క్షంత యోర్పరి యనఁ దాలిమికాఁడన ... ఆం. భా. 3. 11.

2. ధైర్యవంతుఁడు (చూ. తాలిమి.).

3. ధీరుఁడు, పండితుఁడు.

కం. వేలుపుబాసఁ దెనుంగున, వాలాయముఁ గబ్బముల నవారిగఁ జేయం,జాలిన తొల్లిటి యిప్పటి, తాలిమికాండ్ర నెఱబల్కుదంటలఁ గొలుతున్. అచ్చ. భా. 1. 2.

తాలిమి(ల్మి)డు స. క్రి. (√తాలిమి.) క్షమించు, సైరించు.

ఆ. ఉగ్రశాసనుండు నిగ్రహింపక రాజు,తనయుఁ డనుచుఁ దప్పు తాలిమిడఁడు. సారంగ. 2. 28.

తాలిశము సం. వి. అ. న. పర్వతము.

తాలీశపత్త్రము సం. వి. అ. న. 1. తాళీసపత్త్రి (వృ. వి.). 2. నేలయుసిరిక (వృ. వి.).

తాలు¹ వి. (త. తాళ్.) 1. ఎన్నుతీయఁబడి ఎండి పోయినపైరు, పంట (శ. ర., బ్రౌ.).

2. పొల్లు, తప్పగింజ.

సీ. తుచ్ఛధాన్యాభిధ దోఁచుఁ దాలు తరక పొల్ల కట్టు తబక పొల్లు తప్ప, తంక రన ... ఆం. భా. 2. 238.

తాలు² అ. క్రి. తిరుగు (చూ. తాలించు, తాలఁ బోయు.).

జ: తాలఁబోయు, తాలించు², తాలింపు, తాలిదము, తాలుపు¹.

తాలుక విశే. కపటముగలవాఁడు (చూ. తాలుకతనము).

జ: తాలుకతనము.

తాలుకతనము వి. (√తాలుక.) కాపట్యము.

సీ. అనువైన తాలుకతనము పాసికలను వలసిన దాయంబు వైచికొనుచు. దశకు. 5. 64. (ప్రాఁతప్రతి, వావిళ్లప్రతిపా. 'డాలుకతనము' వీరేశ. పా.).

తాలుకము సం. వి. అ. న. 1. తాలువు. 2. తాలువు నందు పుట్టురోగము.

తాలుచు¹ (ల్చు) స. క్రి. (వస్త్రాదులను) ధరించు; ధరించు. (ప్రసూనదామము.) గీ. ఇటులఁ దాలిచి సంతుష్టహృదయుఁ డగుచు. దశా. 2. 18.

కం. క్షమయ కడు మెఱయఁదొడవు, త్తమరూపము గోరువారు దాల్తురు దానిన్. భార. ఉద్యో. 2. 40.

ఉ. ఆనవలావలంతి పసు పాడి దుకూలముఁ దాల్చి ... ఆము. 5. 39.

కం. ... వేలుపుముద్దరాలు గర్భముఁ దాల్చెన్. మనుచ. 3. 118.

2. గ్రహించు, కైకొను.

ఉ. సంచితపుణ్యుఁ డంబురుహాసంభవు నంశము దాల్చి పుట్టి .... భార. ఆది. 3. 47.

గీ. చనిన నయ్యేలనాఁగయు సంభ్రమంబు, దెచ్చి కొని తా నెఱుంగని తెఱఁగు దాల్చి భార. విరా. 2. 155.

ఆ. ... జంటూరుమేనులు, దాల్చి మిగుల నెగలఁ దలర నెండ,గాయ సాగె నేమి గాములజేఁడు ... నీలా. 3. 35.

3. పొందు.

చం. క్షితి హలకృష్టిఁ బుట్టి యడఁగెన్ క్షితియందున సీత యంచుఁ ద,త్సతివిరహార్తిఁ బాండిమము దాలిచి రామశరీర మెత్తి ... ఆము. 4. 28.

సీ. భరతాన్వయము జగత్పావనుం డగు ధర్మ తనయునిచేఁ గీర్తిఁ దాల్చుభంగి. జాహ్నవి. 1. 110.

కం. ఏనిద్రఁ జెందువంతకుఁ, దా నొల్లదు నిద్రఁ దాల్ప ... కేయూర. 2. 53.

4. వహించు, మోయు.

చం. ... తా నవాఙ్మనసగోచర మద్భుతరూప మీవియ,త్తల మనుకంబ మొక్కటియ తాల్పఁగ సుస్థిరమై ... భార. సభా. 1. 79.

సీ. ... పూనెఁ దాల్చెఁ దొడిగె మోచె నాఁగఁ.

గీ. దార్చె నాఁ గొదగొనె నవఁ దనరు బావహించె ననుమాట గా ... ఆం. భా. 3. 119., విక్ర 2. 126.

5. పూను, అవలంబించు.

చం. తనరఁగ బ్రహ్మచర్యమును దాల్చె జగద్విదిత ప్రతిజ్ఞుఁడై. భార. ఆది. 4. 242.

మ. ... నవలా లవ్వేళ ... వనీ,ధర నాలంబిత పల్లవ వ్రతవిధుల్ దాల్పన్ ... వసు. 1. 130.

సీ. భుక్తి గానక వృథా బోడులై సన్న్యాసులకట దాల్చెదరు వేదాంత మెల్ల. ప్రబోధ. 2. 7.

6. (గ్రుడ్డు) పెట్టు.

ఉ. తమ్మిపతంగపత్ని తమిఁ దాల్చిన పాండుర కోరకాండముల్. వసు. 4. 134.

జ: తాలిమి, తాలిమికత్తె, తాలిమికాఁడు, తాలుపరి, తాలుపు^{2}, తాలిమిడు.

తాలుచు^{2}(ల్చు) స. క్రి. 1. (నూలు మొ.) పురి ఎక్కించు, పేను, పురివెట్టు.

సీ. గాయత్రి చదువుచుఁ గడఁగి మున్నూలొడ్డి వలచేయి యెక్కంగ వలను దాల్చి, ముమ్మడుం నెగఁదాల్చి క్రమ్మఱ దిగఁదాల్చి స్రుక్కులు వుచ్చి ముచ్చుట్లు చుట్టి. విజ్ఞా. ఆచా. 25.

గీ. ఎసఁగు సంతాపభరమున నిట్టువట్టుఁ, బొరలు శయ్యాతలంబునఁ బువ్వుఁబోఁడి, శివురు విరహానలంబున దివ్వె లెత్తఁ, జిత్తజాతుండు వత్తిఁ దాల్చిన విధమున. ఉ. హరి. 5. 131., కాశ. 3, 15.

2. మెత్తని పిండినుండి నూకను విడఁదీయుటకై చేటతో కోఁడు.

వ. .... తాలిచి వడిగట్టినబూడిద సున్నము గూర్చి వెన్న వేసి కంచముమీఁదఁ జెంబుతో రాచివేయ సకలమైన పుండ్లు మానును. చి. శి. (చి. ని.).

జ: తాలిక.

(వ్యావ.) తాల్చిన పిండితో అరిసెలు వండుదురు.

తాలుజిహ్వము సం. వి. అ. పుం. - తాలువే జిహ్వగా కలది - మొసలి.

తాలుప(ల్ప)రి విశే. (తాలుపు^{2} + అరి^{3} - స్వార్థమున. తఱచు సమాసాంతముననే కన్పట్టుచుండును.) ధరించినవాఁడు; ధరించినది.

సీ. జింకతాలుపరియు జింకతాలుపరియు మఱఁదియు ననుఁగునై మెఱపుఁ జూప. అచ్చ. రా. బాల. 8. (జింకతాలుపరి – 1. చంద్రుఁడు. 2. శివుఁడు.).

మ. ... వి,నొక్రమరుండో విసదారితాల్పరియొ సోఁకుంబెద్దయో గాడ్పుచు,ట్టమొ .... అచ్చ. రా. సుం. 161. (విసదారితాల్పరి - నాగభూష

ణుఁడు, శివుఁడు.)

తాలుపాకము సం. వి. అ. న. తాలువునందు పుట్టు వ్రణము.

తాలుపు¹(ల్పు) - తాలింపు. వి. (√తాలు².) 1. (కూఁ, మొ. వాని) తిరుగఁబోఁత, పొగవు, పొగచుట.

ఉ. ... కమ్మని తాలుపు సొజ్జెపిండితోఁ, నొప్పులుగా భుజించిరి బుధోత్తము లాఁకటిచిచ్చు పెచ్చునన్. భీమ. 2. 139.

2. తాలిక.

సీ. త్రావుచు నెడనెడఁ దాల్పుగా వండిన నంజుడు పొంకలు నంజుకొనుచు. ద్వా. 4. 284.

తాలుపు²(ల్పు) విశే. (√తాలుచు¹) - సమాసాంతమందే తఱచు ఉపయుక్తము. (చూ. నెలతాల్పు, నెలతాల్పరి.) తాల్పువాఁడు, ధరించువాఁడు.

ఉ. ... మంచుఁగొండరా, చూలిని గూడి వేడుకలఁ జొక్కెడు లేనెలతాల్పుఁ గొల్చెదన్. నీలా. 1. 1.

తాలువ వి. (సం. తాలు.) దౌడ.

సీ. తాలువు తాలువ దవడ దౌడ యనంగ నలరును .... ఆం. భా. 2. 143.

తాలువు సం. వి. ఉ. న. కాకుదము, దౌడ; చవర్గము నుచ్చరించునపుడు జిహ్వామధ్యభాగము తగిలెడి ఆస్యభాగము.

తాలూరము సం. వి. అ. పుం. నీటిసుడి.

తాలూషకము సం. వి. అ. న. తాలువు.

తాల్మింటి వి. (క. తాలి - లోహము, మింటి - ఆయుధము.) ఆయుధవిశేషము.

మ. తననీటుల్ మెఱయించు జేనపొడవుం దాల్మింటియందంపుఁగుం, దవపుందల్కులు గ్రుమ్మఱించు చిఱుసానాకత్తి చిమ్మున్ ... కువల. 5. 4.

తాళకము సం. వి. అ. న. 1. పర్వతములందలి ధాతువిశేషము. 2. చిన్నబీగము. 3. తాటిచెట్టు 4. ఒకానొక కర్ణాలంకారము.

తాళకి సం. వి. ఈ. స్త్రీ. తాటికల్లు.

తాళక్షీరము సం. వి. అ. పుం. తాటిచెట్టునుండి పుట్టు త్వక్ క్షీరము, తవక్షీరభేదము.

తాళగర్భము సం. వి. అ. పుం. కల్లు.

తాళగించు అ. క్రి. (సం. తాళః.) 1. (సంగీ.) తాళమువేయు.

గీ. ఒర్తు కరతాళ మొనరింపనొర్తు సమద, గీతిఁ బచరింప జతిఁ దాళగింప నొర్తు, మధుర మదిరారసోల్లాసమత్త యగుచు, నాడె నొక్కతె లలితాంగి హారగతుల. నృసిం. 2. 82.

ఉ. తొండము మీఁది కెత్తుకొని దోర్యుగళంబునఁ దాళగించుచున్. పద్మ. 1. 5.

2. రవళించు, మొఱయు, ధ్వనిచేయు.

చం. కురు లళికంబుపై నెగయఁ గ్రొమ్ముడి వీడఁగ గుబ్బదోయిపై, సరములు చౌకళింపఁ గటిసంగతి మేఖల తాళగింప స,త్స్వరవరకంకణావళులు గర్జిలఁ గొనసియాడ మీఁదుగా, మరుని వినోదముల్ సలిపె మానిని ... భాగ. 6. 101.

తాళగిరి వి. (సంగీ.) తాళము వాయించువాఁడు.

సీ. తాళధారి చెలంగు దాళగిరి యనంగ ... ఆం. భా. 2. 287.

తాళజట సం. వి. ఆ. స్త్రీ - తాళప్రలంబము. తాటిగిలక.

తాళధ్వజుఁడు సం. వి. అ. పుం. - తాటిసిడము వాఁడు - 1. బలదేవుఁడు 2. భీష్ముఁడు. (ఇట్లే తాళకేతనుఁడు, మొ.).

తాళపత్త్రము సం. వి. అ. న. 1. తాటంకము, చెవికమ్మ. 2. తాటియాకు.

తాళపర్ణి సం. వి. ఈ. స్త్రీ. 1. మధురిక, అడవి సదాప (వృ. వి.). 2. మురయను గంధద్రవ్యము (వృ. వి.).

తాళపుఁదాకు వి. (√తాళము) తాళములోపలి తగులూడ్చు దొంగవాని సాధనము.

సీ. జిలుఁగుఁగన్నపుఁగత్తి బలపంబు మొగమాయమందు తాళపుఁదాకు మైలగోఁచి. వేం. పంచ. 3. 199. (చి. ని పా. 'తాళపుటాకు' ముద్రి పా.)

తాళప్రలంబము సం. వి. అ. న. తాళజట, తాటిచన్ను, తాటిగిలక.

తాళమానము సం. వి. అ. పుం. (సంగీ.) తాళప్రమా

ణము, తాళనియమముః

గీ. ప్రౌఢిఁ బలికించుగీత ప్రబంధములకుఁ, గ్రమకర పంకరుహాఁత్నకటక ఝుణఝుణధ్వని స్ఫూర్తి తాళమానములు గొలుప. మనుచ. 2. 27.

చం. ... త, త్తకతక తాళమానముల దారిగఁ గూడెడునన్నుఁ జూచుచున్. శశాం. 4. 65.

తాళము వి. (సం. తాళః) 1. బీగము.

సీ. ... బీగము తాళ మనఁగ న, యోమయార్గళ విశేషోక్తి యొప్పు. అం. భా. 2. 22.

2. మల్లబంధ విశేషము.

కం. పెలుకుటి తాళం బీ మదిఁ, దలఁచి యనువుగాక ధరణితలము గరపుటం, బుల నప్పళించె .... భార. విరా. 2. 19. (తాళంబు - భుజాస్ఫాలనము. భా ల. వ్యా.).

జః తాళపుఁదాకు, తాళవట్టియ.

తాళము సం. వి. అ. పుం. 1. తాటిచెట్టు. 2. చప్పట. 3. కరతలము, అఱచేయి. 4. ఏనుఁగు చెవుల అప్పళింత, ఏనుఁగు చెవులు తటతట కొట్టుకొనుట. 5. (సంగీ.) పాడునపుడు లయానుగుణముగ చేతులతోఁ జఱచెడి చఱపు. 6. అంగుష్ఠ మధ్యమామానము, జేన. 7. త్రపుసము, తగరము. 8. బాణభేదము, నలువదియెన్మిది యంగుళముల పొడవుగల బాణము. 9. త్సరువు, పరుఁజు, బాణముపిడి. న. హరితాళము, అరిదళము. పుం. న. 1. కంచుతోఁ జేసిన తాళపుఁజిప్ప, వాద్యవిశేషము. (కే. ని.) 2 బీగము (ఆ. ని., శ. ర.).

తాళమూలి సం. వి. ఈ. స్త్రీ. నేలతాడి (వృ. వి.) (వాచ.).

తాళయంత్రము సం. వి. అ. పుం. 1. శల్యముల నూడఁదీయుట కుపయోగించునొక సాధనము. 2. బీగము.

తాళవట్టియ వి. (√తాళము.) వీణప్రక్కను తాళము వేయుటకై యమర్చినతీఁగ.

ద్వి. తనరుచు మొగచాళమును నవతాణ, మును మఱి నవతాణమును దీపు మెఱయఁ, దాళవట్టియయు ... లీల సాణయుఁ దలిర్ప. బస. పు. 3. 927 పం.

తాళవృంతము సం. – తాలవృంతము.

తాళాఖ్య సం. వి. ఆ. స్త్రీ. ముర అనెడి గంధద్రవ్యము (వృ. వి.).

తాళి (ళీ) వి. మంగళసూత్రము.

ఉ. తాళి విభుండు గట్టిన మొదల్ పతిదేవత యాసుశీల పెన్, గోలతనంబునన్ మగఁడు కొట్టినఁ దిట్టిన రట్టుచేసినం, దాళి .... పాఁడు. 4. 144. (తాలి. శ. ర. పా.).

ఆ. తాళిఁ గట్టె నపుడె తలిరాకుఁబోఁడికిఁ, బుడమిఱేఁడు వేడ్క గడలుకొనఁగ. యయా. 4. 106.

సీ. కడుఁ జిన్నప్రాయమప్పుడ తాళి గట్టినకులము నిల్లా లెంత కుందవలయు. నిరం. 2. 128.

2. లలంతికావిశేషము, ప్రేలాడు నొకవిధమగు హారము.

మ. ... ఖ్యాతితో, మను మంచున్ హనుమంతుఁ బల్కి రఘురామస్వామి స్వగ్రీవఁ బా, యనివై దూర్యపుఁదాళిఁ గైకొని తదీయగ్రీవ నుంచెం గృపన్. ఉ. రా. 5. 305. (చూ. 306.).

సీ. గొలుసు లుంగరములు మురుంగులును బతక, ములును దాళీలు నేవళంబులును ... అచ్చ. రా. సుం. 84.

3. పతకము.

సీ. పులిగోరుతాళి పచ్చలబాజుబందు నిద్దామెల్క డానిజల్తారుపాగ. వేణు. 59.

వ. .... హంవీరతాయెతులు తాళీలు కంఠమాలికలు కంటసరులు ... ప్రబంధ. 605.

సీ. పులుఁగు రాపచ్చబల్చిలుకతాళి నొక్క సుదతి పేరురమునఁ గుదురుపఱిచె. రసిక. 1. 75.

సీ. కలికి రాచిలుక ఱెక్కల లెక్కగొననిసోయగపుఁ బచ్చలతాళి యఱుత మెఱయ, రసిక. 1. 83.

సీ. పదకము తాళి నేవళము లంబెన సరి పెవ సరపణి గొలుసన లలంతి, కావిశేషం బగు ... అం. భా. 2. 149.

తుమ్మెదతాళి - ఒకవిధమైన పతకము (ఇంద్రనీలముతో తుమ్మెదయాకారముగా చేసిన పతకము.).

సీ. కమికెంఁడు ముత్యాల కంఠమాలికఁ గూడి నీలంపుఁ దుమ్మెదతాళి మెఱయ. దశా. 1. 71.

రగడ ... తళుకుఁదుమ్మెదతాళి కగు నని, తలఁపు

మీ యీళావునీలము ... శుక. 1. 133.

జ: తాళిగోణము, తాళిబొట్టు.

తాళి సం. విణ. (స్. ని. స్.) 1. తాళము కల వాఁడు. 2. తాళము వాయించువాఁడు. వి. స్. పుం. శివుఁడు. ఇ. ఈ. స్త్రీ. 1. నేలయుసిరిక (వృ. వి.). 2. శ్రీతాళము, పెద్దయాకుల తాటిచెట్టు. ఈ. స్త్రీ. 1. తాళమూలి, నేలతాడు (వృ. వి.). 2. ఆఢకి, కంది (వృ. వి.) 3. తాలీస పత్త్రిము, తాళిసపత్తిరి (వృ. వి.). 4. తామ్రవల్లి వృ. వి.). 5. కుంచెకోల, తాళపుఁజెవి. 6. తాటికల్లు. 7. కంచుతో చేసినతాళపుఁ జిప్ప, వాద్య విశేషము (కే. ని.).

తాళించు స. క్రి. జూదమాడునపుడు క్రిందవేయుటకై పాచికలను చేత నుంచుకొని యిటు నటు త్రిప్పు.

సీ. తనకు లా గయిన నెత్తంబు గైకొని పన్ని పాసిక దాళించి పా రెఱింగి. ఉ. హరి. 3. 120.

తాళిక వి. (√తాళు.) శాంతి, ఓర్పు.

సీ. తాళిక యన శాంతి దనరారు .... ఆం. భా. 1. 188.

విణ. 1. సహ్యము, ఓర్వ శక్య మైనది.

ఆ. ధనము లే మెవరికిఁ దాళి కై యుండదు .... వేమ. 3. 117.

2. చాలినది, సమర్థమైనది (శ. ర.).

తాళిగోణము వి. (√తాళి.) పైని పతకము కట్టిన గోఁచి, లంగోటి.

సీ. బహుసంకుమద పంకపాణింధమంబైన తాళి గోణపుఁజుంగు నేల జీర. పాండు. 3. 10.

ద్వి. సారసలోచవల్ సవరింప హరియు, వాలారు చుంగు క్రేవల నాడ మడుపు,తాళి గోణంబు వింతలు మీఱఁ గట్టి. అ. మ. క. 5. 244 పా. 15 పం.

తాళిబొట్టు వి. (తాళి+బొట్టు.) మంగళ సూత్రమున కట్టెడుస్వర్ణాభరణవిశేషము, పుస్తె.

మ. నిను మాయాతరుణి న్వరించు నెడ నానెయ్యంపుఁదోఁబుట్టు విం,దువవోత్తంసుఁడు గట్టఁబోలు గళమందుం దాళిబొట్టు ... విప్ర. 1. 4.

గీ. .... తాళి,బొట్టు మూసికతోఁ గూర్చి పొసఁగ నఱుతఁ, ద్రాడు గట్టక సోగ సెల్లఁ దఱిమి యొడల, వ్రేలువలరాచబలుబూచి వీడఁ గలదె. నీలా. 1. 103.

ఇట్లే: తాళిపతకము.

గీ. సరిపెణలు ముత్తియంపు ముంగరలు తాళి, పతకములు దాల్చి ... ప్రబంధ. 203.

తాళిసపత్తిరి (త్రి) వి. (సం. తాలీసపత్త్రిమ్.) ఒకానొక మందుదినుసు (శ. ర.).

తాళీకుఁడు విణ. కార్యసాధకుఁడు, పూనినపని నిర్వహించువాఁడు.

గీ. పరఁగుఁ దాళీకుఁ డనఁగఁ దీర్పరి యనంగఁ, గార్యకర్తకుఁ బేరు ... ఆం. భా. 3. 4.

తాళీపత్త్రము సం. వి. అ. న. తాళిసపత్రి (వృ. వి).

తాళీశము సం. వి. అ. న. 1. తాళిసపత్రి (వృ. వి.). 2. నేలయుసిరిక (వృ. వి.).

తాళు స. క్రి., అ. క్రి. సహించు, ఓర్చు.

గీ. అజున కౌరౌర విరహతాపార్తివేళ, భావ మెఱిఁగిన చెలులు సంభావనార్హ, గరిమ నుపచారములు సేయఁ గాకయున్న, దర్పకుని బాణవేదన దాళఁ గలఁడె. ఇందు. 2. 218.

ఉ. ... ధైర్యసంపదం, దాళెఁ బయోజగర్భుఁడు రణంబున. ... ఉ. రా. 2. 71.

అ. క్రి. (క. తాళు. త. తాళ్.) ఆఁగు, నిదానించి యుండు.

సీ. తడ వాయె ననుచుఁ జిత్తమున నుంపఁగ నేల యిదె వత్తుఁ దాళుమీ యింతతడవు. దశా. 2. 365.

జ: తాళిక, తాళుకొను.

తాళుకొను అ. క్రి. (తాళు+కొను) - స్వార్థమున.)

1. ఓర్చు, సహించు.

కం. ఉండ్రా యఘాధమ నీ, తండ్రిం గని తాళుకొంటిఁ దగ ... అహ. 1. 64.

సీ. తనభార్య బలిమిఁ బట్టినఁ జూచుకొని తాళుకొన నేనను నుతథ్యమునిని గాను. దశా. 2. 41.

2. ఆఁగు, నిదానించియుండు.

వ. ... ఇందువదనా భవదీయ మనోరథంబు సఫలం

బయ్యెదు మెల్లి యీ ప్రొద్దుదనుకం దాళు కొమ్మ ... విప్ర. 3. 44.

తాళువారము (తాళ్వారము-బ్రౌ.) వి. (త. తాళ్వారమ్-విన్స్లో.) వసారా, పంచాది.

సీ. ... పాలు వోసి చాల, నూర్చవచ్చు ననంగ నొనరు చావడి తాళువారంబు చిన్నిగవాక్షలమరు. శుక. 3. 481.

తాళ్ళపాములు వి. బ. (√ తాడు².) తాళ్ళతో పాముల నల్లి యాడుకొను బాలుర యాట.

గీ. తాటియాకుల చిలుకలు తాళ్ళపాము, లకట యగచాట్ల పోతనై యాడుకొనుచుఁ, జదువుపై సంధ్యపై నాస్థ చాల లేక, పొలఁతి యీరీతి నేఁ బ్రొద్దు పుచ్చుచుండ. హంస. 3. 143.

తావకము సం. విణ. (అ. ఈ. అ.) త్వదీయము, నీ సంబంధమైనవి, నీది.

తావకాళ్లు వి. బ. (తావలము+కాళ్లు.) ఏతము తోఁడువాఁడు కాళ్లుంచుకొనుటకు అమర్చిన కఱ్ఱపట్టెలు (శ. ర., బ్రౌ.).

తావకీనము సం. విణ. (అ. ఆ. అ.) – తావకము

తావగొను – తావుగొను. అ. క్రి. (తావలము+కొను–ఈ పదము కు. సం. లోనే కొన్నిచోట్ల కన్పట్టుచున్నది.).

1. నెలకొను, నిలుచు; ఉండు.

సీ. వినువీథి నెడయాడి బిసినికాఁగింటిలో నిలఁ దావగొని యున్న వెలుఁగు ఱేఁడు. కు. సం. 10. 421.

2.–నిలుకడనొందు, స్థైర్యమునొందు–తాళు, ఓర్చు.

వ. మఱియుం గనుబేటం బైనఁ దావగొనక...కు. సం. 5. 523.

వ. ... అనుచు నతిసంభ్రమంబునం బఱతెంచిన వసంతకుం గనుంగొని రతి మతి నడల నూరడించినం దావగొనక....కు సం. 5. 568.

తావడ(ళ)ము వి. (క. తావడ.) హారము, సరము; భక్తులు ధరించెడి రుద్రాక్షాదిమాల.

ఉ. దేవి తమోమహీరసము తేటఁ బొసంగఁగ గట్టి వెట్టి యం,కావళి వ్రాయఁగాఁ దొడఁగె నంబర సంపుట కాంతరంబునన్, బూవిలుకాని శౌర్య గుణముల్ హరిణాంకుఁడు ముత్తియంబులం, దావడముల్ రచించిన విధంబున రుక్ఖటికా ముఖంబులన్. నైష. 8. 170.

సీ. ... తావడం బన దండ యన...సరము...ఆం. భా. 2. 143.

మ. ... విం,తలుగా వారికిఁ జైత్రుఁ డిచ్చు బురుసాదట్టీలు ముత్యాలతా,వళముల్ వోలెఁదగుం జిగుళ్లఁ గలికావారమ్ము తీరమ్ములన్. చంద్రా. 4. 87.

ద్వి. వలుఁదరుద్రాక్షతావళములు వక్ష,వలయంబులును నిడువాలైన జడలు. నవ. 8. 231 పా. 28 పం.

తావత్ సం. విణ. (త్. తీ. త్.) అంత పరిమితి కలది (తెనుఁగున సమాసపూర్వపదముగానే ప్రయోగింపఁబడును. తావద్బలుఁడు, మొ.).

తావత్కము సం. విణ. (అ. ఆ. అ.) అంత వెల గలది, అంతద్రవ్యముతో కొనఁబడినది.

తావన్మాత్రము సం. విణ. (అ. ఈ. అ.) అంత పరిమితి కలది, అంతటిది. వి. అ. న. అంతమాత్రము.

తావరము – తావలము. విణ. (సం. స్థావరమ్. ప్రా. థావరో.) స్థిరము.

చం. ... రేవగళ్లు దా,వరముగ నుండె నయ్యుట జవాటికఁ దోఁటకుఁ బ్రోది సేయుచున్. విప్ర. 2. 88.

తావరము సం. వి. అ. న. అల్లెత్రాడు, వింటినారి (విల్యమ్స్.).

తావలము వి. స్థానము, ఉనికిపట్టు.

చం. తలఁపఁగ సద్గుణంబులకుఁ దావలమై పెను పొందు నుజ్జ్వలా,త్ములు సనిరి...భార. కర్ణ. 1. 49.

ఉ. ... కమ్మతావులకుఁ దావలమైన లతానికుంజపుం, జమ్ములలోన నారయుచు జాడల వచ్చి కుతూహలంబునన్. పి. శకుం. 2. 1 8.

సీ. అతిమూర్ఖునకు నపాయము రాదె యిట్లని వరునకుఁ జెప్పి తావలము లేమి, గీ. నంబునిధి తీరమునఁ గులాయం బమర్చి,కొని కలంగుచుఁ డిట్టిభి గ్రుడ్డుపెట్టె. వేం. పంచ. 1. 620.

2. ఆధారము, ఆశ్రయము, ప్రాపు.

గీ. ప్రకృతు లేడింటి నెఱి నడపంగ వలయు, దాని కార్జవసత్యముల్ దావలములు. భార. శాం. 2. 169.

సీ. కానక కన్న సంతానంబు శిశువులు జీవనస్థితి కేన **తా**వలంబు. నైష. 1. 107.

3. అవకాశము. తెఱపి.

ఉ. నా విని యింక నేమియు వినన్ రణకోవిద నీకొక్కితయుం, దావల మెద్ది యాకపటదైత్యుఁడు చేర్పున కేఁగుదెంచు నే, మో ... కళా. 6. 11.

4. తార్కాణము, దృష్టాంతము.

కం. ఆవిష్కృతి నొంది మది నా,నావిధముల వలచి వచ్చినను ముక్కు సెవుల్, వోవు నని పలుకు గాథకుఁ, దావలమై నిలిచితిం గదా నేఁడనుచున్. రామా. 5. 1[illegible]9.

5. స్థలము.

సీ. **తా** వన తావనఁ దానకం బనఁగను దావలం బనఁగను దలము పేరు. ఆం. భా. 2. 13.

విణ. (- **తావరము.**) స్థిరము, విడువనిది.

చం. బలరిపుమిత్త్రుఁ డైన యలపార్థివతల్లజపాద పల్లవో,జ్జ్వలనఖరేఖ దనగషండవిఖండన చండిమంబు దా,వలముగ నభ్యసించె నొకో వజ్రము... వసు. 1. 121.

జ: **తావకాళ్లు**, తావగొను.

తావి వి. 1. వాసన; సువాసన, పరిమళము.

కం. వేఁబోకఁ బోఁకతోఁటల, పూఁబాళలకమ్మ **తావిఁ** బొదలిన గాడ్పుల్. భీమ. 1. 95.

శా. **తావుల్** క్రేవలఁ జల్లుచెంగలువ కేదారంబు తీరంబునన్. మనుచ. 2. 22.

మ. పునుఁగుందావి నవోదనంబు ... ఆము. 1. 62.

ఆం. **తావి** యనఁగ నామోదమై తోఁచు. ఆం. భా. 1. 106.

2. (దుర్గంధము.) పండ్లపాచి, దంతమలము.

మ. తలలోఁ జేలును గండ్లలోనఁ బుసి దంత శ్రేణిలోఁ దావి పీ,నులలో జీవిలి ... శుక. 3. 44.

జ: **తావికొను**, **తావిగట్టు**, తావిగుబ్బలి, తావిచెంగలువ, తావితాల్పరి, తావినూనె, తావిమల, తావిమోపరి, తావివిలుకాఁడు, తావిపోవు, తావులకొండ.

తావికొను అ. క్రి. (√తావి.) వాసనచూచు; రుచిచూచు.

గీ. కలహభూమిలో నాలుక గలయఁ బఱపి, **తావి** కొని త్రిప్పి చాముండి దేవి ... రాక్షసుల నెల్ల మ్రింగె ... కు. సం. 12. 332.

(అటు నిటు పొలయించు - వ్యాఖ్య.)

తావిగట్టు వి. (తావి+గట్టు.) మలయ పర్వతము, గంధపుఁగొండ.

చం. ... ని,చ్చలమునఁ దావిగట్టుకడ సంద్రము లోపలి దీవి యేలుచున్. యయా. 2. 61.

తావిగుబ్బలి – తావిగట్టు (√తావి.).

గీ. తావిగుబ్బలిదెస యేలుదేవ రలిగి, పుడమిఁ జూపిన తనబంట్లపూప లనఁగఁ,జూడ మేనుల గరుదాల్పునొంపు గలుగు, నెలుఁగులను జూచి మది సుబ్బి యెలుకు లెదిరి. యయా. 2. 12.

తావిచెంగలువ వి. (√తావి.) పరిమళముగల ఎఱ్ఱకలువ, సౌగంధికము, కహ్లారము.

సీ. హృదయంగమస్ఫూర్తి నెపుడు నామోదంబు గలిగించు తావిచెంగలువ చెలువ. ద. శా. 3. 55.

తావితాల్పరి వి (తావి+తాల్పు+అరి^{3}.) గంధవహుఁడు, వాయువు.

సీ. తావితాల్పరిపగదాయకూటపుఁ దిండి ఱెక్కకట్టెఱపక్కిజక్కివాఁడ. ప్రబంధ. 217. 2.

తావినూనె వి. (√తావి) తావిగలనూనె, అత్తరు (శ. ర.).

తావిమల – తావిగట్టు (√తావి.)

కం. కావున నింకం గొంకక, యీవెడఁగుంగొమ్మ మెకము నిపు డడ లోదవన్, దావిమల చక్కరాయని, తావున కనుపుఁ డని బంట్లఁ దగఁ బనికొలిపెన్. అచ్చ. రా. సుం. 161.

తావిమోపరి – తావితాల్పరి (√తావి.) (శ. ర.).

తావివిలుకాఁడు వి. (√తావి.) పుష్పధన్వుఁడు, మన్మథుఁడు.

చం. చలువ వెలుంగు రేమగఁడు జక్కవనెచ్చెలి

జోడుకోడె చు,క్కలజవరాండ్రలో ననుపు కాఁడు జగంబులచూడ్కి విందు చెం,గలువలకోర్కి తావి విలుకానికిఁ గూర్చినమామ పండువె,న్నెలగని చందమామ కడు నింగిఁ జెలంగి వెలింగె నెంత యున్. రామా. 2. 65. (చి. ని. పా.).

తావిపోవు అ. క్రి. (తావి+పోవు.) నిర్గంధమగు, పరిమళహీనమగు.

చం. అనఘుఁ డతండు నిత్యము నహర్ముఖ కృత్యము లాచరించి పా,వనమతి జిడ్డు లేక కయి వ్రాలక వాడక తావిపోక ప,చ్చని పసిమొగ్గ గాక కడసారిని మేలిమి నేఁప్పటించి గ్ర,క్కునఁ బరువంపుఁ గ్రొవ్విరులఁ గోయుచు వంశపుటీతలంబువన్. విప్ర. 2. 29.

తావిషము సం. వి. అ. పుం. 1. సముద్రము. 2. స్వర్గము. న. తేజస్సు.

తావిషి సం. - తవిషి.

తావు - వి. (త. తావు.) 1. తావలము, స్థానము, చోటు.

ఉ. ....ఒండొరుల కొక్కొకచో నను వైనతావులం, గూడుట యిష్టబంధులకుఁ గ్రొత్తయె యిత్తఱి నింత యేటికిన్. ప్రభా. 1. 94.

ఉ. ... పీ, తాంబరు పాదపంకజము లంటిన తావులు ద్రొక్క నోడి పా,ర్శ్వంబుల సంచరింతురు పరస్పర కేళివచః ప్రసంగతిన్. పారి. 4. 15.

సీ. తా వన తా వనఁ దావకం బనఁగను దావలం బనఁగను దలము పేరు. అం. భా. 2. 13.

2. కళాస్థానము.

ఉ. ప్రాయపుదంపతుల్ బెగడుపాటున నొండొరుఁ గౌఁగిలించి యా,హా యిదె తెల్లవాఱెఁ గద యంచుఁ బునారతివాంఛ నర్మవా,చాయుతిఁ దావు లంటిన వెసం దమి రేఁచి రమింపఁ గొక్కొ,రోకో యని తామ్ర చూడములు కూయఁ దొడంగె నడంగెఁ జీకటుల్. కవిరా. 5. 216.

జః తావుకొను.

తావుకొను అ క్రి. (తావు+కొను.) 1. నెలకొను, వసించు.

మ. స్తనదుర్గంబులచే దురంత మగు కాంతాదేహ కాంతారభూ,మి ననంగుం డనుదొంగ తావుకొని కామిశ్రేణిచిత్తవ్రజం, బను పాంథావళి నడ్డగించుకొని ... మల్లభూ. శృం. 54.

గీ, అర్థు లెల్లఁ గృతార్థులై రందువలన, వ్యర్థులై రన్నదాతలు వసుధలోన, లేమి కెచ్చోట వసియింప గీము లేక, తజ్జనులనామముల యందె తావుకొనియె. ఉ. రా. 8. 36.

2. ఉండు, నిలిచియుండు.

చం. ధర జలజాదిచిహ్నములు దావుకొనంగ జగత్త్రయీశివం,కర మగునీకరంబునకుఁ గంకణమూర్తిని దాన కాననాం,తరతరుమూలకందఖననం బొనరింపు మటంచుఁ గట్టెనో, గురుఁడు .... చం. రా. 4. 38.

ఉ. నీ విఁకఁ జాల ముంచినను నీళ్లను ముంచిన మే లటంచు మీ, లావిరిఁబోఁడికన్నుఁగవ కాశ్రిత వృత్తి వహించి తత్కటా,క్షావళి కాంతిపూర మమరాపగయై యమునాస్రవంతియై, తావుకొనన్ ఘటించె నమృతప్రభ వానిమిషత్వ సంపదన్. చం. రా. 3. 74.

ఉ. ... ఇద్దెసం, దాను సహించి యేమిగతిఁ దావుకొను న్నెయిఁ బ్రాణ మర్జునా. భార. మౌ. 1. 122.

3. చిత్తస్థైర్యముతో నుండు, (మనస్సు) కుదిరిక గలిగియుండు.

ఉ. నావుడు మూర్ఛవచ్చిన మనంబునకున్ ధృతి యూఁత యిచ్చి సం,భావన వారిఁబోఁ బనిచి పార్థివ ముఖ్యుఁడు తల్లడంబునన్. దావుకొనఁగ లేక తనతమ్ముల నప్పుడ పిల్వఁ బంచి నా,నావిధ చింత ముట్టికొనినన్ వెగడందుచు నార్తమూర్తియై. నిర్వ. 8. 109.

తావులకొండ - తావిగట్టు (√తావి.).

సీ. తావులకొండనెత్తము డిగ్గి చెంగల్వదొవలఁ జల్లనినీటఁ దొప్పఁదోఁగి. వేం. పంచ. 4. 211.

తాసునము సం. వి. అ. పుం. శణవృక్షము, జనపమొక్క.

తాస్సీలు వి. (హిం. తహసీల్ - బ్రా. మిశ్ర.). ఆజ్ఞ; పన్ను.

సీ. తలఁపు తాస్సీళ్లలో మెలఁగఁ జేసితిఁగదా

శకసింధుఘూర్జరాశ్మంతపతుల. రంగా. 2. 89.

తి

తి 1. ఇది ఔపవిభక్తికము లగు 'అట్టు' మున్నగు శబ్దములకు ఏకవచనమున అంతాగమముగాను, 'మాయి' మున్నగు శబ్దములకు ఉభయవచనము లందును అంతాదేశముగాను వచ్చును. ఇది పరమగు నపుడు అట్టుప్రభృతుల ద్విత్వ టకారమునకు లోపమును, ఉత్వమున కిత్వమును కలుగును.
(చూ. ఇ^1. 6 వ అర్థము.).
ఉదా: అట్టు, అటితిని, అటితికి, మొ. గోయి, గోతులు, గోతిని, గోతులను, మొ.
2. భూతకాల క్రియావృత్తి యగుధాతువునకు మధ్యమోత్తమ పురుష ప్రత్యయములు పరమగు నపుడు ఆగమముగా వచ్చును.
ఉదా: కొట్టితివి, కొట్టితిరి, కొట్టితిని, కొట్టితిమి.

తింట వి. (√తిను.) తినుట, భక్షించుట.
తరల. కులగురుండు వసిష్ఠుఁ డంత వికుక్షి కుందెలు దింట లో,పల నెఱింగి ... భాగ. 9. 158.

తింటి సం. వి. ఈ. స్త్రీ. త్రివృత్తు, తెగడ (వృ. వి.).

తిండాడు అ. క్రి. (తిండి+ఆడు. త. తిండాడు. విన్స్లో చూ. తిండాట్టమ్.) కృశించు. సత్త్వహీనమగు.
కం. తిండాడు వైరివీరులఁ, తెండాడుట యేమి దొడ్డు చెం డాడుగతిన్,గొండపయిఁ గొండగూలఁగ, గొండికపాయమున నీటుకోల న్మిటున్. సుద. 2. 127.

తిండి వి. (√తిను త. తీని.) 1. భోజనము, తినుట (చూ. తిండిపోతు.) 2. ఆహారము.
సీ. ఉపవాసములఁ దద్దయును గృశింపక మేను తిండిచేఁ బోషించుచుండె నేని, గీ. విధవ పెనిమిటితోఁ గూడ వివిధరక్త,కూపబాధలఁ బడు ... వై. భా. 8. 34.
చం. తిరిసినకూడు దెచ్చి నలుదిక్కుల బోడలు తిండి పెట్టఁగాఁ, బెరిఁగినపొట్టతోడ నొక పీఁట పయిం దోఁవోలె నెవ్వనిన్, సరకుగొనండు ... ఉ. హరి. 4. 46.
విశే. ఆహారముగాఁ గలది, తినునది (సమాసాంతమందే ఉపయుక్తము).
ఉదా: చీకటితిండి, తిరిపతిండి, మొ.

తిండికత్తియ(త్తె) విశే. (√తిండి.) అమితభక్షకురాలు, మిక్కిలి తినునది (శ. ర.).

తిండికాఁడు విశే. (తిండి+కాఁడు.) 1. తిండిపోతు, మిక్కిలి తినువాఁడు (శ. ర.). 2. దురాశావంతుఁడు, లోభి.
కం. విను కొడుకు గొన్న వేఁదుఱ,కొని కొట్టిన తిండికాఁడు కుటిలుం డతఁ డా,జనపతిచందము ధర్మజు, ననుపమశీలంబు నెఱుఁగు దది యట్లుండెన్. భార. ఉద్యో. 1. 56.
ఆ. జున్ను డెప్పరంపుఁజో పైనచటి నున్నఁ, జూచి విఱుఁగఁబడుట చూడ కాత్మఁ,దీపుఁగోరి యుఱుకు తిండికాఁడునుబోలె, నయితి వగచు టింక ననుచితంబు. భార. స్త్రీ. 1. 19.

తిండిపోతు విశే. (తిండి+పోతు.) మిక్కిలి తినువాఁడు, మిక్కిలి తినునది.
ఆ. తిండిపోత నీకు ఖండనం బేటికిఁ, గడవఁ జేరి మనసు కాంక్ష దీఱ, నోపుకొలఁది మ్రింగి యూరక నీ వింటి,కడన యుండు మింక నడిచిపడక. భార. ద్రో. 4. 739.
గీ. వాదులానితోడ వాట్లినితోడను, బూతుతోడఁ దిండిపోతుతోడ, వటమటీనితోడ నడియరితోడను, వెలకు నెత్తమాడ వెరవుగాదు. ఉ. హరి. 3. 112.

తిండీఁడు విశే. (తిండి+ఈఁడు.) ఘస్మరుఁడు, తిండిపోతు.
గీ. తిండికాఁ డన దిండీఁడు తిండిపోత,వంగ భక్షుకునకును దనర్చు పేళ్లు. ఆం. శే. 68.

తింతిడము సం. — తింతిడీకము.

తింతిడి సం. వి. ఇ. ఈ. స్త్రీ — తింతిడిక.

తింతిడి(లి,లీ)క సం. వి. ఆ. స్త్రీ. చింతచెట్టు.

తింతిడీకము సం. వి. అ. పుం. న. చింతచెట్టు న. 1. చింతకాయ 2. చింతపండు.

తింత్రిణి సం. వి. ఈ. స్త్రీ. చింత చెట్టు.

తింత్రిణీకము సం — తింతిడీకము.

తిందుకము సం. వి. అ. పుం. తుమ్మికి (వృ. వి.).

పుం న. (వైద్య.) కర్ష మెత్తు.

తిందుకిని సం. వి. ఈ. స్త్రీ. తుమ్మికి (వృ. వి.).

తిందులము సం. వి. అ. పుం. తుమ్మికి (వృ. వి.).

తిందువు సం. వి. ఉ. పుం. తుమ్మికి (వృ. వి.).

తికతిక విణ. క్షుబ్ధము, కలఁగినది.

కం. తొకతొకల నుడికి మిడుకుచుఁ, దికతికలై
యొండొకళ్లు దెగుకత్తులబల్, చకచకలు నెసక
మెసఁగన్, గకవికలుగ హరిబలంబు కళవళ
మందన్. ప్రబంధ. 796.

తికమక - తికమకము. విణ. కలఁగినది, క్షుబ్ధము.

చం. తికమక గాఁగఁ జేసి నలుదిక్కుల నార్భటి
సేయుసారమే, యకములఁ జెల్గి కొట్టినుఱు
మాడుచు నొక్క వరాహ మేఁగె ... సారంగ ...
1. 94.

వి. 1. బాధ, పీడ.

చం. ఒకపరి పోవఁ దోఁకతుద నూడ విదిర్చిన
నింత వచ్చెఁగా,యిఁక నొకమాటు వోయిపిల
నెక్కడఁ దోఁకనె చుట్టికొట్టునో,తికమక కోర్వఁ
జాల .... సమీర. 6. 179.

2. అవయవముల యస్వాధీనత, శరీరము యొక్క అవశత.

ఆ. ఉవిదపిండుతోడ నవవిమానముతోడఁ, దనదు
విద్యతోడ ధరణిఁ ద్రెళ్లి తిరిగి లేవ లేక తికమక
గుడువంగ, వాలఖిల్యమౌని వానిఁజూచి భాగ.
6. 308. (శ. ర. పా.).

4. తడఁబాటు, తొట్రుపాటు (చూ. తికమక గొను.).

ఉ: తికమకగొను, తికమకలాడు, తికమకలుసేయు.

తికమక(లు)గొను - తికమకలాడు. అ. క్రి. (తికమక+కొను.) తికమకనొందు,
(తొట్రుపడు, తడఁబడు.).

కం. ఒక మొగము గాక దివిజులు, తికమకగొని
వైరు లెల్ల దీకొనఁ దమ్ముం, బికపికలై
నకనకలై, లుకలుకఁ బరువెత్తి రోడి లోఁగొను
భీతిన్. భాగ. 6. 175.

గీ. అబ్జగంధంబు తేఁటుల నామతింపఁ, దికమకలు
గొని నాలుగుదిక్కులకును, విచ్చి విచ్చి చకోర
ముల్ వెళ్లఁబాఱు, నల్లనల్లన తూర్పునఁ దెల్ల
వాఱె. పి. శకుం. 3. 202. భాగ. 6. 325.

తికమకము తికమక. విణ. క్షుబ్ధము, కలఁత నొందినది.

చం. క్రకచునిభార్య కూర్మిచెలిఁ గన్గొని యిట్లనుఁ
బ్రాణవల్లభుం, డకట యె ఱేనిఁ బోయి తడ
వయ్యె విలంబనహేతు వెద్దియో, తికమక మైతి
నానెగులు దీర్పుము నీ విపుడేఁగి చూచి ... వేం.
పంచ. 4. 31., 1. 744,

తికమకలాడు - తికమకగొను అ. క్రి. (తికమకలు+ఆడు.) 1. కలఁతనొందు, క్షోభపడు.
2. తొట్రుపటు, తడఁబడు. 3. (అంగములు) వివశతనొందు (శ. ర. బ్రౌ.)

తికమకలుసేయు స. క్రి. (తికమకలు+చేయు.) తికమకలుపెట్టు, క్షోభపెట్టు, కలఁత నొందించు.

కం. మొక మెఱుక గలదుగదవే, మకరాంకుని
యనుఁగు మేనమామకు నీకుం, దికమకలు సేయవల
దను, మకటా మేడపయి కేఁగునపు డైనఁ జెలి.
విజ. వి. 2. 199.

తికము వి. (సం. త్రికమ్. ప్రా. తికం. క. తిక.) రెండుపిఱుఁదులును వెన్నెముకయుఁ గలియు చోటు, త్రికము, వెన్నెముక యొక్క అధోభాగము, ముడ్డిపూస.

గీ. ... త్రికాభిధాన, మలరుఁ దిక మన ముచ్చునా
నళికనయన. ఆం. భా. 2. 139.

తిక్క - త్రిక్క వి. ఉన్మాదము, వెఱ్ఱి. (చూ. తిక్కగొను, తిక్కపట్టు) విణ. వెఱ్ఱియెత్తినవాఁడు, ఉన్మాది, వెఱ్ఱియెత్తినది.

సీ. వెఱ్ఱి వెంబరవిత్తు వెంగలి వీఱిఁడి వెడఁగు
వేఁదుఱు తిక్క వెకలి యనఁగ, నున్మాది సంజ్ఞలై
యొప్పుచుండును ... ఆం. భా. 3. 7.

కం. అక్కడిఁదిజోదు ముందరఁ, జక్కనిలిచి తేఱి
చూడఁ జాలక దివిజుల్, దిక్క మెకంబులవలె
నలు,దిక్కులకుం బఱచి రేమి దెలిపెద నధిపా.
ఉ. రా. 4. 308.

గీ. ... ప్రజలార మీ కేల తిక్క పట్టె,వీరిబగిసికి
మఱి గారవించి హరుఁడు, కాయసిద్ధి యొసంగు

నే కల్ల గాక. శుక. 3. 64.

ఆ. ఎక్కుడైన యాలి నినుమడి యుండఁగా, దిక్క పట్టి నరుఁడు తిరుగుచుండు. వేమన. 1. 71.

జ: తిక్కగొను, తిక్కపట్టు.

తిక్కగొను అ. క్రి. (తిక్క+కొను.) వెట్టియెత్తు (శ. ర.).

తిక్కటమక్కటు వి. కలఁత, క్షోభము (శ. ర.).

తిక్కటి - త్రిక్కటి. వి. (సం. త్రికాష్ఠి.) ఆయుధ విశేషము.

సీ. ... త్రాలుఁ ద్రికాష్ఠి తిక్కటి యనంగ. అం. భా. 2. 218.

సీ. నలువుర నేవురఁ దల లంటఁ గొన నేయఁ దిక్కట్లతోడన తిరుగువారు. రామా. 3. 16.

తిక్కడి వి. నూలువడికెడి చిప్పకదురు (శ. ర., బ్రౌ.)

తిక్కపట్టు వి. (తిక్క+పట్టు.) విడువనిపట్టు, వెట్టిపట్టు, మూర్ఖపుపట్టుదల.

(వ్యావ.) ఆపిల్లవాఁడు తిక్కపట్టు పట్టి యేడ్చుచున్నాఁడు.

తిక్త సం. వి. ఆ. స్త్రీ. 1. కటుకరోహిణి (వృ. వి.). 2. పాఠ, చిఱుబొద్ది (వృ. వి.). 3. ముక్కుతుమ్మిడి, ఛిక్కని, తుమ్ములు కలిగించు నొకానొక తీఁగ.

తిక్తకందిక సం. వి. ఆ. స్త్రీ. గంధపత్త్రి, అడవి కచోరము (వృ. వి.).

తిక్తకము సం. విణ. (అ. క్తి. కా. అ.) చేఁదైనది. వి. అ. పుం. 1. చేఁదు. 2. పటోలము, చేఁతిపొట్ల (వృ. వి.). 3. చిరతిక్తము, నేలవేము (వృ. వి.). 4. నల్లచంద్ర (వృ. వి.). 5. ఇంగుది, గార (వృ. వి.).

తిక్తగంధ సం. వి. ఆ. స్త్రీ. - గాటువాసన కలది - ఆవ (వృ. వి.).

తిక్తగంధిక సం. వి. ఆ. స్త్రీ. వరాహక్రాంతయను మొక్క.

తిక్తగుంజ సం. వి. ఆ. స్త్రీ. కరంజము, క్రానుగు (వృ. వి.).

తిక్తతండుల సం. వి. ఆ. స్త్రీ. పిప్పలి (వృ. వి.).

తిక్తతుంబి సం. వి. ఈ. స్త్రీ. చేఁతిసొఱ, చేఁతానుగు (వృ. వి.).

తిక్తధాతువు సం. వి. ఉ. పుం. పిత్తధాతువు, పైత్తరసము.

తిక్తపత్త్రము సం. వి. అ. పుం. కర్కోటకము, మారేడు (వృ. వి.).

తిక్తపర్వ సం. వి. ఆ. స్త్రీ. 1. ఒకజాతి గఱిక (వృ. వి.). 2. గుడూచి, తిప్పతీఁగ. 3. యష్టిమధుకము (వృ. వి.).

తిక్తపుష్ప సం. వి. ఆ. స్త్రీ. పాఠ, చిఱుబొద్ది (వృ. వి.).

తిక్తఫల సం. వి. ఆ. స్త్రీ. వార్తాకి, ములగ (వృ. వి.).

తిక్తఫలము సం. వి. అ. పుం. కతకవృక్షము, చిల్ల, ఇందుగు (వృ. వి.).

తిక్తబీజ సం. వి. ఆ. స్త్రీ. కటుతుంబి, చేఁతానుగు (వృ. వి.).

తిక్తభద్రకము సం. వి. అ. పుం. చేఁతిపొట్ల (వృ. వి.).

తిక్తము సం. విణ. (అ. ఆ. అ.) 1. చేఁదైనది. 2. సుగంధి, మంచివాసనగలది. 3. కటువు, కారముగలది. వి. అ. పుం. 1. చేఁదు, 2. కారము. 3. కుటజము, కొండమల్లె (వృ. వి.). 4. వరుణము, ఉలిమిరి (వృ. వి.). 5. సుగంధము. 6. పర్పటము, పర్పాటకము (వృ. వి.). 7. చేఁతిపొట్ల (వృ. వి.). 8. గుగ్గులువు, గుగ్గిలము (వృ. వి.).

తిక్తయవ సం. వి. ఆ. స్త్రీ. శంఖిని, కడిలము (వృ. వి.).

తిక్తరోహిణి సం. వి. ఈ. స్త్రీ. కటుకరోహిణి (వృ. వి.).

తిక్తవల్లి సం. వి. ఈ. స్త్రీ. మూర్వాలత, చాఁగ (వృ. వి.).

తిక్తశాకము సం. వి. అ. పుం. 1. వరుణము, ఉలిమిరి (వృ. వి.). 2. చంద్ర (వృ. వి.). 3. పత్త్రిసుందర మను ఒకానొకచెట్టు.

తిక్తసారము సం. వి. అ. పుం. ఖదిరము, చంద్ర (వృ. వి.) న. కత్తృణము. కామంచిగడ్డి.

తిక్తాఖ్య సం. వి. ఆ. స్త్రీ. కటుతుంబి, చేఁతానుగు

(వ్య. వి.).

తిత్తిక సం. వి. ఆ స్త్రీ. కటుతుంబి, చేఁతానుగు (వ్య. వి.).

తిగ స. (సం. త్రికమ్. ప్రా. తిఅ. క. తిగ.) మూఁడు.

కం. అత్తీవంచ తిగ దుగయు, సత్తా దచ్చౌకవంచ చౌవంచీ రై, దిత్తిగ యిద్దుగ బద్రలు, చిత్తంబునఁ దలఁచినట్లు చేతికిఁ దెచ్చున్. ఉ. హరి 3. 121.

సీ. తిగ రేక తేర్పడ దిద్దిననొసలి నువ్వెలిబూది బొట్టురంగులు సెలంగ. నీలా. 1. 60., ఆం. భా. 2. 306.

తిగప్రోళ్లు – మూఁడు పురములు, త్రిపురములు.

కం. చుఱుకు గల యొక్క కోలను, గుఱిగాఁ దిగ ప్రోళ్ల నేలఁ గూలిచి .... నీలా. 1. 19.

ఇట్లే: తిగకొటకలు.

మాలిని. తిగకొటికలగొంగా దిట్టజేశే బొజుంగా అచ్చ. రా. కిష్కిం. 109.

జ: తిగకంటి, తిగవంచ, తీవంచ.

తిగకంటి వి. (√తిక) త్ర్యంబకుఁడు, శివుఁడు.

సీ. పగలింటికడనాడు తిగకంటియొకిమిని గడితంపు నిడువాలుజడ లనంగ. అచ్చ. రా. అయో. 18.

ఇట్లే: తిగకన్నులవేల్పు.

చం. కలన నెదిర్చె నేనిఁ దిగకన్నుల వేలుపు నైన మార్కొనం, దలఁపుదురు ... నీలా. 2. 86.

తికవంచే – తీవంచే. న (తిగ + వంచ.) నాలుగు.

సీ. ... తిగవంచ చౌకమ్ము తీవంచ యడ్డ, యనఁగ జతుష్కాఖ్య యగును ... ఆం. భా. 2. 306.

తిగి(వి)చికోలు వి. (√తిగుచేకొను) తిగుచుకొనుట, లాగుకొనుట, ఊడఁబెఱుకుట.

ఉ. .... ము,వ్వంటులనాఁడు పూతన యవారణ నెత్తికొనంగఁ జన్నుఁ బా,ల్గొంటయుఁ బ్రాణము ల్దిగిచికోలును నొక్కటి గాఁగ నీతఁడా, గొంటు నిశాచరి న్వసుధఁ గూల్చుట వింటిమి కాదె యేర్ప డన్. హరి. ఉ. 4. 233.

తిగియు – తివియు స. క్రి. ఆకర్షించు (శ. ర.).

తిగు(వు)చే – తిగియు, తివ్వు. స. క్రి. 1. లాగు, ఆకర్షించు; దగ్గఱగా లాగుకొను, చేరఁదీయు.

గీ. వీరశృంగార భయరౌద్ర విస్మయములు, గలసి భామిని యయ్యోనో కాక యనఁగ, నిషువుఁ దొడుగుట దిగుచుట యేయు టెల్ల, నెఱుఁగ రాకుండ నని సేసె నిందువదన. భాగ. 10 ఉ. 177. (చి. ని. పా.).

గీ. మనసుతోఁ గూడఁ గ్రమమున మారుతేంద్రి, యములఁ గూర్మంబు లోని కంగములఁ దిగుచు, వట్లు తిగువఁ బ్రత్యాహారము ... మార్క. 8. 821.

కం. రవి సృజియించును వర్షము, రవియ మగుడఁ గిరణతతుల రస మంతయుఁ దాఁ, దివుచును ... భార. శాం. 6. 599.

చం. తిగిచి కవుంగిలించి జగతీవిభుఁ డక్కమలాయతాక్షి నె, మ్మొగము మొగంబునం గదియ మోవు ... భార. విరా. 1. 247.

2. లాగివేయు, ఊడఁదీయు; తొలగించు; పోఁగొట్టు.

చం. పరమవినీతి నాతి వెలిపావడచేఁ దడి యొత్తి యొత్తి పై పొర, వడిమీనెయుం దిగిచి పొంకముగాఁ గొనగోరఁ ద్రుంచి ... ఆకుమడు పిచ్చిన... సారంగ. 3. 139.

గీ. పట్టుగవుసెన దీసిన భావభవుని, పసిఁడివిలు కమ్మియో నాఁగ ముసుఁగు దిగిచి, పఱుపు మీఁదను గూర్చుండఁబడి కళావ,తీ శిరోమణి యా రాజుదిక్కు సూచి. విక్ర. 8. 101.

ఉ. ... యదువతంసుఁడు శార్ఙ్గనిబద్ధశేషని,ర్మోక నిచోలముం దిగిచి రోషనటద్భ్రుకుటీ విలాసుఁడై. పారి. 5. 4.

కం. చెలువకు సంపెఁగనూనెం, దలయంటె సుగంధవాసితము లగు చూర్ణం,బుల నలుఁగువెట్టి గంధా, మలకం బిడి చమురు దిగిచె మజ్జన మార్చెన్. ప్రభా. 4. 129.

3. తీసికొనివచ్చు, తెచ్చు.

వ. ... అట్లు చని వీతిహోత్రుండు ధాత్రీధవుం గాంచినం గనుంగొని ప్రసంగంబు దిగిచి నీ చేత జన్యంబున విమతసైన్యం బశేషంబు భస్మంబు సేయంబడెనే యని యడిగిన... జై. భా. 4. 48.

ఉ. ... కా,దేని ప్రసంగముం దిగిచి యేల నుతించుఁ దదీయరూపమున్. ప్రభా. 3. 6.

4. పెల్లగించు, పెఱుకు.

వ. ... గంతు లిడు గబ్బి బెబ్బులుల నలఁగుడుల దొడ్డ జనంబులు మంత్రించి పొరక దిగిచిననీరు మే పుడిగి గిరులు గ్రక్కదల వాపోవుచు...మనుచ. 4. 37.

5. వెలికిఁదీయు, పైకిఁదెచ్చు, తోడు.

ఆ. ఇతనిఁ దిగువ లావు నేర్తెఱ లేకున్న, దిక్కుమాలి యిచటఁ జిక్కియున్న, వాఁడ ... దశకు. 11. 76.

వ. ... కొంకి గలనిడుపు వెదురునం జేఁద పుచ్చి నీరు దిగిచి యబ్బాలునిడప్పి దీర్చి...దశకు. 11. 78.

6. విదుల్చు, వదలఁజేయు.

వ. హేమాంగదుండు విని తలంచికొని యదిరిపడి తన్నుఁ దాన నిందించుకొనుచు విలాసవతీకరకీలితంబైన కేలు తిగుచుకొని....విక్ర. 6. 127.

అ. క్రి. తీసిపోవు, తగ్గు.

కం. వసురా జయ్యెడ బలవ,ద్విసృమరపాద ప్రసార దీర్ఘాచలుఁడై, యొసఁగఁగ వసుధా పరికీ,ర్ణ సరిన్నిర్ఝరము తత్క్షణంబునఁ దిగిచెన్. వసు. 2. 154.

జ : తిగిచికోలు, తిగుచుకొను.

తిగుచేకొను – తిగుచే (తిగుచు+కొను స్వార్థమున. చూ. తిగిచికోలు).

తిగు(వు)ట వి. ఆసక్తి, కోరిక, తమి.

కం. నగు మొగ మలరఁగఁ గస్తురి, తిగుటమెయి న్నలఁది కాసె దిటమై మెఱయన్, మగతనముఁ గటారియుఁ దో,డుగ నయ్యేకాంగవీరుఁడుం జను దెంచెన్. ద్వా. 7. 47. ("తిగురు" ముద్రి.).

కం. తగులు విడియైనఁ గడు మె,చ్చుగ నాడుదుఁ బులుల మూఁట జూదంబులలో, మిగులఁగ నేర్పరి ననఁ దగి, తిగుటన్ సొగటాల నే నతిప్రౌఢుండన్. ద్వా. 10. 91.

తిగుళ వి. దేశవిశేషము.

సీ. తిగుళ భూములు తెంకులుగఁ భరించిన దొడ్డ చెవులపోతుల నెల్లఁ జెండివైచి. గీ. సార్వభౌముని బిరుదైన సాళువంబు. జై. భా. 1. 45.

తిగ్మము సం. విణ. (అ. ఆ. అ.) 1. తీక్ష్ణము, వాఁడి యైనది; ప్రచండము, తీవ్రమైనది. 2. గాటయినది.

వి. అ న. 1. వేఁడిమి. 2. గాటు, కారము 3. వజ్రము.

తిగ్మాంశుఁడు సం. వి. అ. పుం. సూర్యుఁడు, వేఁడి వెలుఁగు.

తిజినుఁడు సం. వి. అ. పుం. చంద్రుఁడు.

తిట్ట వి. (క. తిట్టు. త. తిట్టై.) 1. గుట్ట, తిప్ప. రాశి

ఉ. తీరక పోయిపోయి పలుదెంపలఁ గంపల నేళ బీళ్ళఁ బ్రాఁ,బూరుల దారులం గడిఁది పుట్టలఁ దిట్టల...చెట్ల గట్ల నా,హారమతిం జరించి జ రావల మాఱక వచ్చి క్రమ్మఱన్. వేం. పంచ 1. 493.

సీ. ... ఒక్క, పెట్ట త్రోచిన దూది తిట్టలపై బ్రాఁకు నగ్గి చందంబున మ్రగ్గఁజేయు. భార ద్రో. 1. 293.

కం. ఇట్టనిగారవు గొనముల, తిట్టలఁ గనికరమ మాని తెం పొదవంగాఁ, గట్టడవులకుం బనుపఁగఁ గట్టా యమ్ముదుకఁ డెంతకట్టిఁడి చెపుమా. అచ్చ రా. అయో. 83., చిత్రభా. 8. 87.

2. సేనా సమూహము, సేనలగుంపు.

ఆ. అప్పు డే పడంగి యన్ని సేనలు భీష్మ, రథమ పొంత కొదిఁగె రౌద్రరసవి,నోది యైన యర్జునుఁడ ధనుశ్చాలన,దీప్తమూర్తి యగుచుఁ దిట్ట కుఱి భారం. విరా. 5. 154.

వ. కురుపితామహుండు, ధర్మసూతియున్న తి కుఱికి తలలు చెండాడె...భార. భీష్మ. 2. 219.

తిట్టము వి. (క. తిట్ట.) చిత్రప్రారంభము నం వ్రాయు స్థూలాకారము.

వ. అంతం దను సంతాపంబు వాప నోపక ప మేశ్వరురూపు చిత్రించి చూచిననైన నూఱ యగునో యని చిత్రసాధనంబులు గొని పల ఘటించి మెఱుంగిడి త్రివటించి తిట్టంబు కొలందిక దెచ్చిరు (బు?) జ్యాగతంబున రేఖ నూల్కొలిపి,.. కు. సం. 5. 597.

తిట్టాట వి. (√ తిట్టాడు) వాక్కలహము, దూ ణము.

కం. తిట్టాట ఱంకు మ్రుచ్చిమి, యిట్టివివాదముల చోట నెవ్వరినైన, న్నెట్టన సాక్షిగఁ గొవఁ జను, నట్టియెడన్ సాక్షిగుణము లరయరు పెద్దల్. విజ్ఞా. వ్యవ. 103.

తిట్టాడు అ. క్రి. (తిట్టు+ఆడు.) వాక్కలహమాడు.

సీ. ఎవ్వారిఁ బొడఁగన్న నెకసక్కె మాడుచు నంగన ల్గలసి తిట్టాడ వినుచు. విప్ర. 5. 26.

తిట్టు స. క్రి. (క. త. తిట్టు.) 1, దూఱు, నిందించు, దూషించు.

మ. ... చుట్టంబులున్, జెలులున్ దిట్టరె లాఁతి రాజులకు మెచ్చే యివ్విధంబు ... భార. ఉద్యో. 3. 95.

సీ. ... మాయలాఁ డని తిట్టె మంజుఘోష. మనుచ. 3. 109.

2. శపించు.

ఉ. ప్రామిడి కాన కించిదపరాధము సైఁపక యిట్లు దిట్టఁగా, నేమి ఫలంబు గల్గె నశియింపుము నీవు నటంచు సోముఁడు, న్మామ నవంధ్యకోపమున మాఱుకు మాఱు శపించి ... వరాహ. 7. 51.

సీ. గర్వంబుతీవికిఁ గడునోర్వకయు నింద్రు పడిఁ దిట్టినట్టి దుర్వాసుకంటె. పరమ. 2. 67.

వి. 1. దూషణము, నింద, దూఱు.

ఉ. తిట్టులఁ బోయి యక్కొలువు తేఁకునవారల లోని కి తిఁ దా, నట్టులు దుస్ససేనుఁ డద యాకృతి ముందల వట్టి యీడ్వఁగా, నెట్టు సహించె మామ. ... భార. ఉద్యో. 1. 347.

గీ. ... జగము,చేతఁ దిట్టులు పడునట్లు చేసిపోయి తేల ... భార. ఉద్యో. 331.

శా. నీవైశిష్ట్యము తిట్టుల న్మెఱయునే నీకంటె నేఁ దక్కువే. మనుచ. 6. 49., ఆము. 6. 20., భార. కర్ణ. 3. 222.

2. శాపము.

కం. కొట్టువడి యటకు మును పే, తిట్టుం బడి యేడ్చునాదుదెసఁ గని మదిలోఁ, గట్టలుక వొడమి నాసఖు, లిట్టనిరి ... మనుచ. 4. 86.

గీ. వేఁటకతనఁగాదె వెరవెల్లఁ గోల్పోయి, తబిసి తిట్టు గుడిచె దశరథుండు, తపతీ. 4. 44.

గీ. అని నృహార్యఋవర్యు నవ్యమసహస్ర, దివ్య తేజః ప్రవాహు గీర్తించి యతఁడు, తత్పదద్వంద్వమునకు వందన మొనర్చి, తపసి తిట్టునఁ బ్లవ మయ్యెఁ దత్క్షణంబ. పాండు. 5. 282.

జ: తిట్టాట, తిట్టాడు, తిట్టుఁబోతు, తిట్టువడు, తిట్టువాటు, తిట్లమారి.

తిట్టుఁబోతు – తిట్లమారి. విశ. (తిట్టు+పోతు) నిందించు స్వభావము గలవాఁడు (చి. ని.).

తిట్టువడు అ. క్రి. (తిట్టు+పడు.) 1. శాపము నొందు.

గీ. మును కళాపూర్ణుకథ నీవు వినవె ధనదు, పట్టిచే నంత నశ్లేల తిట్టువడితి. కళా. 4. 168.

2. నిందింపఁబడు (శ. ర.).

తిట్టువాటు వి. (√తిట్టువడు.) 1. అపవాదము, నింద.

ద్వి. తిట్టువాటున కోడి తివిరి నాకొడుకు, పట్టంబు మాన్పింపఁ బనిచెఁ గా కధిప. రం. రా. అయో. 122 పొ. 21 పం.

ద్వి. ఆలిఁ గోల్పడిపోయి యక్కటా మగుడఁ, దే లేఁ డితం డను తిట్టువాటునకు, వెఱచి తెచ్చితిఁ గాని వెలఁది నిన్నొల్ల. రం. రా. యు. 545 పొ. 11 పం.

తిట్లమారి – తిట్టుఁబోతు (చి, ని.).

తిడిమి(మ్మి) వి. 1. రథగమనమునం దగుధ్వని కనుకరణము.

కం. పొడవులకు నింగి చాలని,కడఁకం బెలెఁ బుడమికిం దిగంబడి నెమ్మల్,పిడువుల్ ద్రవ్వఁగ వెడలెన్,దిడిమితిడిమ్ములు చెలంగఁ దేరుల బారుల్. రామా. 8. 66.

2. వాద్యధ్వని కనుకరణము.

వ. ఎద్దులపైఁ దిమ్మటమ్ములు తిడిమి తిడి మని మ్రోయ వేయుచు. ప్రబంధ. 78.

తిణిఁగి వి. మల్లబంధవిశేషము, ముప్పదిరెండు విన్నాణములలో నొకటి.

సీ. కన్నాత చాంగణ కరిదణంబు తిణింగి గొంతు మాఱును జేబ కుమ్మరింపు. గీ. ... నాఁగఁ జెన్నలరుచుండు, ముప్పదియు రెండు విన్నాణములకుఁ బేళ్లు. అం. భా. 2. 209., ప్రబంధ. 78.

జ: తిణిఁగించు.

తిణిఁగించు అ. క్రి. (√తిణిఁగి.) తిణిఁగి యను మల్లబంధము నుపయోగించి పట్టు.

ద్వి. దీకొని హరి వానిఁ దిణిఁగించి వైచి, పైకొని జఠరంబుఁ బట్టి లోఁగించి. అ. మ. క. 3. 151 పా. 25 పం.

తితఉవు సం. వి. ఉ. పుం. న. చాలని, జల్లెడ.

తితిక్ష సం. వి. ఆ. స్త్రీ. క్షమ, ఓర్పు. శీతోష్ణాది ద్వంద్వ సహనము.

తితిక్షితుఁడు సం. విణ. (అ. ఆ. అ.) ఓర్పుగలవాఁడు.

తితిక్షువు సం. విణ. (ఉ.) తితిక్షావంతుఁడు, ఓర్పునట్టి స్వభావము గలవాఁడు.

తితిభము సం. వి. అ. పుం. ఇంద్రగోపము, ఆరుద్ర పురుగు.

తితీర్ష సం. వి. ఆ. స్త్రీ. తరింప నిచ్ఛ, దాఁటఁ గోరుట.

తితీర్షువు సం. విణ. (ఉ.) తరింపఁదలఁచువాఁడు, దాఁటఁగోరువాఁడు.

తిత్తి వి (సం. దృతిః. క. త. తిత్తి.) 1. తోలు సంచి, సంచి.

ఉదా: కత్తులతిత్తి, వక్కాకుతిత్తి, మొ.

సీ. దివెదారికొమ్ము దోల్తిత్తియు జోడమ్ము మెడ మీఁది మొగలాకు గొడుగు దనర. ఆము. 6. 6.

చం. ... క్రంతలతిత్తి యైనకీ,చకు ధరణీస్థలిం బడిపి చక్కని ముద్దగఁ జేసెఁ దుష్టుఁడై. భార. విరా. 2. 353., ఘటికా. 1. 128.

సీ. కటురజోగ్నికణాళి గ్రమ్మఁ జెందొవమందు తిత్తుల మునిఁ గప్పె హత్తి యంచ. చంద్రి. 2. 78.

సీ. ఒఱపుగాఁ బొలుపొందు నురగవల్లిదళంబు పూగపూరిత మైన పొరలతిత్తి. శుక. 3. 140. (పొరలతిత్తి - పొరలు కలుగునట్లు కుట్టిన యడపసంచి. అని భావము.)

సీ. పట్టువస్త్రంబునఁ బరివేష్టన మొనర్చి యామూటనఁ దిత్తిలో నదిమి తుఱిమి. కాశీ. 5. 61.

2. భస్త్రి, కొలిమితిత్తి, కొలిమియూఁదుటకై కమ్మరులు మొదలగువా రుపయోగించు చర్మకృత సాధనము (శ. ర.).

సీ. కొలిమితిత్తులఁ బోలుకుచములు పిడించి మరగాళ్లఁ దెగడెడుకరము లంటి. చంద్ర. వి. 3. 155.

3. ఉపాంగము, శ్రుతికై యూఁదెడు చర్మకృత మైన గానసాధనవిశేషము.

గీ. సుతి యనఁగఁ దిత్తి యనఁగను శ్రుతిదనర్చు. ఆం. భా. 1. 129.

ఉ. సేరువ వాడపల్లి నరసిమ్ముడితీరత మోయి బోగమ, మ్మోరుల యాట సూస్తి .... ఒక తిత్తిగుగింతిడకూదె వాని కా,లూరక మొక్కబుద్దెగు నహోయను మూర్ఖుఁడు చంద్రశేఖరా. చంద్రశేఖరశతకము. 73.

4. సారాయి, నీళ్లు, నూనె మున్నగు ద్రవపదార్థములు గొనిపోవుట కుపయోగించు చర్మపాత్రవిశేషము (శ. ర.).

5. కోశాకారముగా నుండు శరీరాంతరావయవము.

ఉదా : ఊపిరితిత్తి, పసరుతిత్తి. మొ.

6 చర్మము, తోలు (ఇది ప్రాయికముగా 'ఒలుచు' అను క్రియతోఁగూడి ప్రయోగము లందుఁ గానఁబడుచున్నది).

గీ. కుళ్లుతిత్తికిఁ గవిసిన కుక్కలవలె, దుష్టవిభునాశ్రయింతు రశిష్టజనులు. రామలిం. 68.

సీ. దిననాథనందనుఁ దిత్తొల్చి విడిచిరి కరుణలే కెముక లేఱిరి దధీచి. నైష. 7. 81.

గీ. త్రోవఁ బోనీక బల్లెముల్ ఉచ్చి తెచ్చి కడిగి జింకల వ్రేలాడఁ గట్టి తిత్తు, లొలుచు బీభత్సరసము మహోగ్రమయ్యె. కువల. 2. 108.

గీ. అంత నచ్చట నడవిలో నమ్మేకంబు, నొఱలఁ బఱియలు చేసి తిత్తొలిచి తెచ్చు. అచ్చ. రా. అర. 78.

జ : తిత్తికాఁడు.

తిత్తికాఁడు విణ. (√తిత్తి.) సుతికై తిత్తియూఁదువాఁడు (శ. ర.).

తిత్తిరము సం. వి. అ. పుం. తిత్తిరి. తీతువు పిట్ట.

తిత్తిరి సం. వి. ఇ. పుం. 1. తీతువు పిట్ట. 2. యాజ్ఞవల్క్యునిచే వెలికిఁ గ్రక్కఁబడిన యజుర్వేదమును గ్రహించిన యొకానొకఋషి.

తిత్తిరికము సం. వి. అ. పుం. తీతువు పిట్ట.

తిథము సం. వి. అ. పుం. 1. అగ్ని. 2. కామము. 3. కాలము. 4. వర్షాకాలము.

తిథి సం. వి. ఇ. పుం; ఇ. ఈ. స్త్రీ. 1. పాడ్యమి లోనగునది (పక్షము మొదటనుండి క్రమముగా అయిదేసి తిథులు: నంద, భద్ర, జయ, రిక్త, పూర్ణ, యను నామములు కలవి యగును. పాడ్యమి, షష్ఠి, ఏకాదశియు నంద యను పేరు కలవి. విదియ, సప్తమి, ద్వాదశియు భద్రసంజ్ఞ కలవి. ఇట్లే: మిగిలినవి గ్రహించునది). 2. శ్రాద్ధదినము. 3. (గణిత.) పదునైదు అనుసంఖ్య.

తిథిప్రణి సం. వి. ఈ. పుం. – తిథులను నడపించువాఁడు - చంద్రుఁడు.

తినాసము వి. (సం. తినిశః. ప్రా. తినిస.) తినిశము, నెమ్మి (వృ. వి.) (శ. ర., చి. ని.)

తినిపించు (√తిను) స. క్రి. తినఁజేయు.

మ. .... క్షణమాత్రలో సమదదేవారాతిరింఛోళి చేఁ, దినిపించెన్ దృణరాజి ... దశా. 2. 400.

తినిశము సం. వి. అ. పుం. తినాశము (వృ. వి.).

తిను స. క్రి. (త. తిన్. క. తిన్ మ. తిన్ను. తు. తిన్పిని.) 1. భక్షించు, భుజించు; అనుభవించు. (తినితిని, తిఁటిని, తినుదురు, తిందురు, తింద్రు, తిండ్రు, తినిన, తిన్న, తింట, మొ. రూపము లూహింపవలెను.).

ఉ. .... ఎల్లవారి బాధించి మనుష్యమాంసములు దించును గ్రొవ్వి ... భార. ఆది 6. 294.

తోటకము. సతతంబును శిష్యులు సద్వినయా, న్వితులై ప్రణమిల్లెడు వీరిపద,ద్వితయంబుఁ గడుం జెడఁ దిన్నవి సూచితె వకృలు దైవము చెద్దుఁ గటా. భార. స్త్రీ. 2. 121.

ద్వి. కందమూలములు శాకములు నేరితిఁ, దిందురో యెట్లు వర్తింతురో యడవి రం. రా. అయో. 116 పా. 16 పం.

కం. పలినవాని ధనంబులు, బాలురు బంధువులుఁ దారు బ్రదికినదినముల్, వ్రేలారిచి తిండ్రాతని, యోలము గని పిదప భీతి నొందుఁగుదు రోజన్. భార. విరా. 4. 219.

ఉ. ... ఒంటికాఁడే యధికారి కావలయు నించుక తిన్నను వాఁడె రూపఱున్. ఆము. 4. 218.

2. కఱచు.

ఉ. ... భీషణోరగం, బుప్పలవాయి దిన్న విష ముగ్రత నెక్కుడుదృష్టి చీకటుల్ గప్పఁగ నోరఁ బెన్నురువు గ్రమ్మ మృతుం డయి కూలె మేదినిన్. కేయూర. 4. 75.

3. నాశముచేయు, చంపు.

గీ. ముద్దుకొడుకుల నార్వుర ముందు తింటి, వింత పాపంబు సేయంగ నేమి గలిగె. వి. పు. 7. 80.

4. బాధించు.

(వ్యావ.) చలి తినివేయుచున్నది. న న్నెంతో పీఁకుకొని తినుచున్నాఁడు. డబ్బుకొఱకు కుఱ్ఱ వాఁడు వేఁచుకొని తినుచున్నాడు.

5. పాడుచేయు.

(వ్యావ.) కుష్ఠరోగము వాని ముక్కు తినివేసినది. పాదరసము మురుగు తినివేసినది.

తిన్నాళ్లఁదిప్పలుపట్టు – స్వగ్రామము లోనే కొండలు పట్టియుండు, ఆశ్రయములేక ఉండు.

గీ. ... ముల్లోకముల నేలు వాసవుండు, నీతురంగ మధాటికి నిలువలేక, పాటి తిన్నాళ్లఁదిప్పలు పట్టినాఁడు, శూరుఁడవు నీవ దుర్జయక్షోణిపాల. వరాహ. 3. 65. (ఊళ్లతిప్పలు. ముద్రి.).

సా: తిన్నయింటి వాసాలు లెక్క పెట్టునట్లు.

వాడుకలోని ప్రయోగవిశేషములు.

వాని సంపదయంతయు గడ్డితిని సంపాదించినది, వాఁడు దెబ్బలు తిన్నాఁడు, తిట్లు తిన్నాఁడు మొ.

జ: తింట, తిండి, తిండికత్తియ, తిండికాఁడు, తిండిపోతు, తిండీఁడు, తినిపించు, తినుబండము.

తినుకు అ. క్రి. (ప్రసవించుట, విష్ఠించుట మున్నగు వానియందు) ఊపిరి బిగఁపట్టి ముక్కు.

ద్వి. మును వెల్ల వేగియుఁ దినికి చాబిడ్డఁ,గనిన చందం బయ్యె జనపాలతిలక. బస. పు. 7. 311 పం,

వి. 1. ముక్కి ముక్కి విష్ఠించుట (శ. ర.).

2. గుదవేదనము.

గీ. ... తిను, కనఁగ గుదవేదనంబుగాఁ దవరు నభవ. అం. భా. 1. 150.

తినుబండము వి. (తిను+బండము.) భక్ష్యపదార్థము (లడ్డు, జంతిక. మొ.).

తినె - తిన్నియ.

చం. ... అ, మ్మొలఁత గృహాంబువంచఁ దినెమీఁదను రంగపతిం దలంచుచున్. విప్ర. 4. 32.

తిన్న విణ. (దీనికి కర్మధారయసమాసమున నిగాగమము నిత్యముగా కన్పట్టుచున్నది). 1. మనోజ్ఞము, ఇంపైనది.

సీ. కలకంఠములచేతఁ గఱచినవిద్య వీణల కిచ్చునట్టి తిన్నని యెలుంగు. భార. విరా. 2. 67.

ద్వి. తిన్ననిసూక్తుల ద్విపద రచింతు. పండితా. దీక్షా. 7 పా.

సీ. కస్తూరికా తిలకంబు వెన్నొసలిపైఁ దిన్నగాఁ గొనగోట దిద్ది దిద్ది. శేష. 4. ఆ. శ. ర.).

సీ. రవణము చొక్కము... జాను తిన్ననిది బాగు... ఆం. భా. 3. 14.

2. యుక్తము.

సీ. ... బుధరక్ష తిన్నగాఁ బూనువారు. పాండు. 2. 121. (శ. ర. పా. "బుధరక్షణోన్నతి" ముద్రి. పా.).

(వ్యావ.) పెద్దమనుష్యులతో వాఁడు తిన్నగా మాటాడ లేఁడు.

3. స్వస్థము, నిశ్చలము.

ద్వి. కన్నులు తెఱవ కుగ్రసమాధిఁ బూని, తిన్నగాఁ బదివేల దివ్యవర్షములు, తపము గావించె ... వి. పు. 3. ఆ. (శ. ర.).

(వ్యావ.) ఒడలు తిన్నగా లేవందున నడవఁ జాలకున్నాఁడు.

3. ఋజువు.

గీ. అలరుఁదీఁగ, తిన్ననికరీర మగుట సందియము గలదె. ఆము. 2. 30.

4. ఉచితము.

ద్వి. తిన్నగ నటు పోయి తెఱఁగొప్పఁ గాంచి, మన్ననచే మౌని మహిమ వీక్షించి. రం. రా. బాల. 11 పా. 29 పం.

5. సౌమ్యము (చూ. తిన్నఁదనము,).

6. అవికలము,ఫలించునది.

చం. ... ఓపినభంగి నిరూఢవృత్తిమైఁ, బదిలము గల్గి తిన్నని యుపాయమునం దెగఁ జూతు నాతనిన్. భార. విరా. 2. 287.

జ: తిన్నఁదనము. తిన్నన.

తిన్నఁదనము వి. (√తిన్న.) 1. మనోజ్ఞత, చక్కఁదనము.

సీ. మానినిగరువంపుమాటపొం దూహించు దళితాబ్జముఖ తిన్నఁదనము మెచ్చు. భార. విరా. 2. 292.

సీ. అమృతంబురుచి మోవి యర్థగంభీరసంపద నాభిసరసి కోమలత మేను, తిన్నఁదనంబు పొందిక మందగమనంబు చాతుర్యములు విలాసక్రమంబు. సమీర. 3. 35.

2. ఋజుత్వము. 3. యుక్తత, ఔచిత్యము. (చూ. తిన్న.) 4. స్వస్థత, కుదిరిక.

గీ. తుంటవిలుదంట గొంటరితంటలకును, దిన్నఁదన మఱి విన్ననై ఖిన్న వగుచు. ఇందు. 3. 3.

5. సౌమ్యత, మంచితనము.

కం. నాపలుకు వట్టి యాగ్రహ, దీపితుఁ డగుటుడిగి మదికిఁ దిన్నఁదనము నీ, వాపాదింపు ... భార. సౌ. 1. 180, అశ్వ. 4. 6.

కం. ఖిన్నుఁడనై పురి కేఁగితిఁ, దిన్నఁదనం బుడిగి కొన్నిదివియలు వెలుఁగన్. మనుచ. 5. 22.

6. మెలఁకువ, జాగ్రత్త.

వ. గమనంబు తిన్నఁదనంబు దలకొనఁ జొచ్చి వాని నాక్రమించి .... భార. సౌ. 1. 16.

కం. ... దందం,దిన్నఁదనంబున నుండుము ... విప్ర. 3. 78.

తిన్నన విణ. (√తిన్న) మనోజ్ఞమైనది, ఒప్పిదమైనది (చూ. కమ్మన.).

చం. ... అహితవాక్యము మున్న విన్నయన్నినదము కన్నఁ దిన్న నయి నీరజలోచన యున్న కోనకుం, జనఁ దివిరింప ... వసు. 2. 56.

వ. .... తిన్న నగునడలు నున్న నగుతొడలు మిన్ను నగు కౌనులు. ఉ. రా. 5. 248., ఆము. 2. 30.

వి. 1. యుక్తత, ఉచితత్వము. 2. ఋజుత్వము. సూటి. 3. స్వస్థత. 4. సౌమ్యత (శ. ర.).

తిన్నియ(న్నె) - తీయని, తినె (క. దిన్నె. మ.

తిణ్ణ. త. తిణ్ణె.).

వి. 1. వేదిక, అరుఁగు, దేవతాపూజ కేర్పఱిచిన చిన్న అరుఁగు.

ద్వి. నెలఱాలతిన్నెల నీడలఁ దోఁచు, నీలాల కంబాలు ... ద్వి. హరిశ్చ. పూ. 173. పం.

ఉ. ... పేరఁటాల్ నిలిచి శాఁపఁడ రెడ్డికిఁ దెల్ప రాదె న,న్నెన్నఁడు తిన్నెఁ బెట్టి నుతియించుచుఁ గొల్వ రటంచుఁ బల్కె ... శుక. 2. 445.

సీ. నునుఁగ్రొత్తసిరిగంధమునఁ దిన్నె యొనరించి ... నీలా. 3. 39.

2. తిప్ప, దిబ్బ; కొండ.

సీ. ఎరియించు మిన్నేటి యిసుకతిన్నెలమీఁద .... భీమ. 2. 44.

సీ. ... నిద్దంపుటిసుకతిన్నియలు గాఁగ. నీలా. 1. 27.

గీ. జాతివైరంబు లేక మజ్జాతి గాఁగఁ,గన్న వినక్కలిదిన్నె ఱేఁ డున్నకతన. ప్రబంధ. 34.

3. హాస్తినఖము, గవనివాకిట వాటముగా నేర్పఱిచిన మట్టిదిబ్బ.

సీ. ... తిన్నె దిబ్బ యనంగ హాస్తినఖ మొప్పు. ఆం. భా. 2. 21.

తిపి(బి)రి విణ. అనురణనము లేని ఉచ్చనాదము గలది (కిన్నెర - ఈ నాదము హ్రస్వప్రవాళమయిన తంత్రివాద్యమందుఁ బుట్టును. అని చి. ని. అల్పము అని శ. ర.).

సీ. అరుదైన తిపిరి కిన్నెర తమ్మపడిగంబు వన్నెకోకల చందువాపిరంగి. ప్రబంధ. 523.

వ. జంట నేస్తగాండ్ర పిరికిన్నెతిరల టింగు టింగురులును ... ప్రబంధ. 78.

వి. మాఱుపాటు, వ్యత్యాసము (శ. ర.).

(వ్యావ.) వాఁడు ఈపనిలో తిబిరిచేసినాఁడు.

జః తిపిరిదండియ.

తిపిరిదండియ(డె) వి. (√తిపిరి.) చిన్నవీణె.

(వేశ్యలు) వ ... తిరిపిదండియలు గైకొని ... రఘు. రా. 2. 105.

సీ. మత్స్వాదరతయు మావువెన్నెఱక గుట్టినయోటి తిపిరి దండెయును మెఱయ. ఆము. 6. 9.

తిపురుకట్టు – తిరుపుకట్టు, (తిరుపు వర్ణవ్యత్యయము వలన తిపురు అయినది.) అ. క్రి. వ్యాపించు.

ద్వి. తాటంకవజ్రాంశు ధాళధళ్యములు, తేట చెక్కులమీఁదఁ దిపురుకట్టఁగను. విష్ణు. ఉ. 4 ఆ. (శ. ర.).

తిపురు(కొ)గొను – తిరుపుగొను. (చూ) అ. క్రి. (తిపురు+కొను సం. వి.) వ్యాపించు.

చం. ... ద్యుతుల్, వొలిచె నవంగఁ గ్రొత్తమెఱుపుల్ తిపురుల్ గొన నంత నంతటన్. ఇందు. 3. 105.

తిప్ప వి. (సం. ద్వీపః. ప్రా. దీఓ. క. తిప్పె. త. తిప్పై.).

1. దిబ్బ; రాశి.

సీ. పలుకప్పురంపుఁదిప్పలు వితర్దులుగాఁగఁ బుప్పొడుల్ వలిగందపొడులుగాఁగ - రసిక. 2. 14.

మ. బలిచూడామణు లందు విష్ణుపదజుల్ వాటించు ధాన్యంపుఁది,ప్పలు .... వసు. 1. 100.

2. గుట్ట, చిన్నకొండ; కొండ.

గీ. ... పెన్రాలతిప్పలు వట్టి తిరుగు. ఆము. 3. 24.

మ. పొడుపుందిప్ప తటాలునం డిగినయంభోజాప్త బింబంబు సం,గడమై రత్నమరీచి వీచికలు దిగ్వాటిన్ మిటారింపఁగా. సుద. 5, 29.

ఆ. .... అన్న యున్నతిప్ప కరిగి యతని,యడుగు దామరలకుఁ గడువడి నెరఁగి .... యిట్టులనియె, అచ్చ. రా. అయో. 107.

కం. గుట్ట యనఁ దిప్ప యనఁ గ,వ్వట్టును శైలాఖ్యలు ... ఆం. భా. 2. 29.

3. (బ. వ.) బాధలు, కష్టములు.

(వ్యావ.) వాఁడు ఎన్నోతిప్పలుపడిపడి వచ్చినాఁడు.

(వ్యావ.) నాయనా! నీవంటి సాధువున కెన్నితిప్పలు వచ్చినవిరా !

జః తిప్పకాయ, తిప్పద్రిమ్మరి, తిప్ప ఱెల్లు, తిప్పలుగొను, తిప్పలుపడు, తిప్పలుపెట్టు, తిప్పవెలుఁగు.

తిప్పకాయ (తిప్ప+కాయ) విణ. ఆకతాయ. పెంకెవాఁడు; పెంకెది.

ద్వి. నన్నైనఁ దలఁపక నాముద్దుకూన, తిప్పకాయవువలెఁ దిరిగి యిల్వరుస,దప్పంగ నడుతురా ... ప్రభులిం. 2. 56 పా. 5 పం.

ద్వి. మలయు దుమ్మెరగలు దిమ్మరిదిప్పకాయ,

లిలఁ జందమామ యెయ్యెడఁ బక్షపాతి, సొలయు
నీచలిగాలి సోమరిపోతు. ద్వి. పరమ. 3. 247 పొ.
('డిప్పకాయ, దిప్పకాయ' అని వాడుక.)

తిప్పతీఁగె(గ) వి. గుడూచి, అమృత (వృ. వి.).

సీ ... తిప్పతీఁగె నాఁగను గుళూచి, చెలఁగును...
ఆం. భా. 2. 54.

సీ. ... నేతి,బీఱ పేరాముట్టి పిఁచర ములుగోలి
మిడి చేఁదుపొట్ల యుమ్మెత్త తిప్ప,తీఁగె ...
హంస. 4. 10.

జ : తిప్పసత్తు.

తిప్పద్రిమ్మరి వి. (తిప్ప+త్రిమ్మరి) నగచరము, కోఁతి

గీ. త్రిప్పద్రిమ్మరినాఁ డెల్లఁ దివిరి ప్రోవు,మనుచు
నొడయనిఁ గావించి యునుచు నంత. అచ్చ. రా. కిష్కిం. 28.

గీ. అప్పు డతికాయుఁ డలుకతోఁ దిప్పద్రిమ్మ
రులఁ బటాపంచలుగఁ దోలి ... అచ్చ. రా. యు. 258.

తిప్పఱెల్లు వి. (√తిప్ప) పెద్దఱెల్లు (వృ. వి.) (శ.ర.).

తిప్పలుగొను అ. క్రి. (తిప్పలు+కొను) ప్రోగులు పడు,రాసులగు.

సీ. ఎరువు తిప్పలుగొని యెల్లమందలు గొఱు
ఱెక్క మేపులచోటు ద్రొక్కఁబడియె. హరి. పూ. 6. 5.

తిప్పలుపడు అ. క్రి. (తిప్పలు+పడు.) బాధపడు.

(వ్యావ.) వాఁడు చిన్నప్పటినుండియు తిప్పలుపడుచున్నాఁడు.

తిప్పలుపెట్టు స. క్రి. (తిప్పలు+పెట్టు) బాధపెట్టు, పీడించు.

(వ్యావ.) తల్లిని తిప్పలు పెట్టక వేళకు తిండితిని బడికిపొమ్ము.

తిప్పవెలుఁగు వి. (తిప్ప+వెలుఁగు.) కొఱవి దయ్యము (చి. ని.) కార్చిచ్చు?

గీ. తిప్పవెలుఁగులు కపురంపు దివ్వె లయ్యెఁ,గా
ర్మొకంబులు తలఁగనికాఁపు లయ్యె,నిన్నుఁ గవఁ
గూడి యడవుల నున్నయపుడు,చాన యెడఁబాసి
యుఁక నెట్లు సైఁచువాఁడ. అచ్చ. రా. అర. 102. (చి. ని. ప్రాఁత ప్రతిపా.).

తిప్పసత్తు వి. (√తిప్పతీఁగ.) తిప్పతీఁగను, ముక్కలుగా నఱికి చితుకఁగొట్టి నీళ్లలో కలిపి మథించి తీయుసారము.

సీ. సరవిఁ జక్కెర తిప్పసత్తు తా నిచ్చిన మూత్ర
కృచ్ఛ్రంబులమూల మడఁగు. చి. కి. (చి. ని.).

సీ. గంధకంబును జాజికాయ సూతంబును బిప్పళ్లు
మే లగుతిప్పసత్తు. చింతామణి (చి. ని.).

తిబ్బి వి. ముందఱికి కుట్టు పోనిచ్చుచు వెనుకకు మరలించి కుట్టెడు గట్టికుట్టు (శ. ర. దీనికి "డిబ్బికుట్టు" అని కూడ వాడుక గలదు.).

తిమి సం. వి. ఇ. పుం. 1. సముద్రము (త్రి. ని.) 2. నూఱుయోజనముల పొడుగు కల చేఁప; చేఁప.

తిమింగిలము సం. వి. అ. పుం. 1. తిమిని మ్రింగెడు చేఁప. 2. ఒకానొక ద్వీపము; ఆద్వీపమందుండు వాఁడు (కల్ప).

తిమింగిలగిలము సం. వి. అ. పుం. తిమింగిలమును మ్రింగెడిచేఁప.

తిమింగిలగిలగిలము సం. వి. అ. పుం. రాఘవము అను చేఁప.

శ్లో. తిమింగిలగిలో౽ప్యస్తి తద్గిలో౽ప్యస్తి రాఘవః.

తిమింగిలాశనము సం – తిమింగిలగిలము.

తిమికోశము సం.వి. అ. పుం. సముద్రము (త్రి. ని.).

తిమిజము సం. వి. అ. న. – తిమినుండి పుట్టినది - ఒకజాతి ముత్యము.

తిమితము సం. విశే. (అ. ఆ. అ.) 1. క్లిన్నము, తడిసినది. 2. నిశ్చలము, కదలిక లేనిది, స్థిరము. 3. నిమ్మళమైనది, నెమ్మదియైనది.

తిమిర సం. వి. ఆ. స్త్రీ. ఒకానొక వాద్యము (కే. ని.).

తిమిరము సం. వి. అ. పుం. న. 1. చీకటి. 2. అంధత్వము, నేత్రరోగ విశేషము.

కం. తిమిరంపు వయసుగుబ్బలి, కొమరాలవు నీకుఁ
దగిన గోవాళ్లమహిన్, నెమకి నగరాదె ముదిసిన
మముఁ జెనకినఁ నేమి కలదు మద మేమిటికిన్.

మనుచ. 4. 83. (తిమిరంపు వయసు కన్ను గానని వయస్సు, ఉత్కట మగు యౌవనము అని భావము. మదము అని. చి. ని.).

3. ఇనుపత్రుప్పు (విల్యమ్సు.).

తిమిరారి సం. వి. ఇ. పుం. చీకటిగొంగ, సూర్యుఁడు.

తిమిరి[1] తిమ్మిరి. వి. (√తిమురు త. తిమర్.) స్పర్శము తెలియని వ్యాధివిశేషము.

తిమిరి[2] వి. (సం. తిమిరమ్.) తిమిర మను నేత్రరోగ విశేషము.

సీ. ... తిమిరంబు వెలయును దిమిరి యనఁగ ఆం. భా. 2. 26.

తిమిరించు అ. క్రి. (√తిమురు - స్వార్థమున ఇంచుగాగమము) త్వరపడు.

ఉ. పాటలు మోము త్రిప్పులును బైఁ దిమిరించుట లోరచూపులున్. హంస. 3. 76.

తిమిరిమీను వి. (తిమిరి[1]+మీను) ఒకజాతి చేఁప (ఇది తాఁకిన శరీరభాగము తిమ్మిరి యెక్కును (శ. ర.).

తిమిషము సం వి. అ. పుం. గ్రామ్యకర్కటి, బూడిద గుమ్మడి (వృ. వి.).

తిమురు అ. క్రి. (త. తిమిర్ - గర్వము.) 1. త్వరపడు, తొందరపడు.

కం. రమణీజనంబు కల్యాణమువాడఁ బవిత్ర తూర్యనాదము లెసఁగన్, సుముహూర్త మయిన వేడ్కలఁ దిమురు వధూవరుల నడిమితెర యెత్తుటయున్. కవిక. 3. 181.

ఆ. సమరమునకు వాలి శతవలి యనువాఁడు, వాఁడె తిమురుచున్నవాఁడు కంటె. భా. రా. యు. 350.

వరాహవృత్తము. రాఁకిల్లున్ దశకుధరవిరతులు మగణరసనసగగలు వరాహాఖ్యన్, జేజే లందఱు పొగడ నుచితుఁ డను తలఁచి భృగువు పలుకఁగ నిత్యంబున్, తేజశ్శ్రీ పెరుఁగఁగ మది దృఢముగ నిడి తిమురుచుఁ గొలిచిరి దాశార్హున్, రాజీవాక్షుని నరహరి రవికులవరు రఘుపతి బలసహజున్ గృష్ణున్. అప్ప. 4. 237 పొ.

2. ఉద్రేకించు, విజృంభించు, అతిశయించు.

ద్వి. భ్రమసి యచ్చటి మునిప్రవరులు వడఁకఁ, దిమిరి దండము కేలఁ ద్రిప్పుచు లేచి. ద్వి. హరిశ్చ. పూ. 1162 పం.

సీ. శిథిలపక్షముల నక్షియుగంబులన్ మోడ్చి శ్రమ నొంది డేగలు సాళువములు. గీ. తిమురు మధ్యాహ్న మయ్యెను ... పి. శకుం. 1. 128.

వ. ... అంబుదంబు చందంబునఁ దిమురుచు మున్నీటినీటునఁ గసరుచు మత్తేభంబువడువునఁ బుష్కరవాలంబు విసరుచు ... చంద్రా. 6. 93.

3. ఒడలువిఱుచు - (శ. ర.) 4. గర్వించు - (శ. ర., బ్రౌ.).

వి. 1. తమకము, త్వర, తహతహ.

గీ. తపసిడెందంబు వెన్నచందమునఁ గరఁగెఁ, గలయికల మీఁది తిమురునఁ దొలఁగుచుండ, జిత్తజుని సేన లెలగోలు సేసినట్లు, కులుకుఁ బలుకులఁ జిలుకలకొలికి పలికె. విప్ర. 3. 87.

2. పొగరు, గర్వము.

గీ. ... త్రుళ్లు క్రొవ్వు తిమురు .... పపు నా గర్వ మొప్పుచుండు. ఆం. భా. 1. 133.

వ. ... మదనహరు నైనఁ జదురునం గదియ గమకించు తిమురున .... మనుచ. 2. 61.

కం. తమి యెల్లఁ దీర్చి తమప్రియతముఁ డగు రాజస్తమింపఁ దఱిగొని వచ్చెన్, దిమురునఁ జండప్రభుఁ డని, కుముదంబులు మోము మోడ్చి కుముదము లయ్యెన్. రసిక. 4. 118.

3. స్పర్శము తెలియని వ్యాధివిశేషము, తిమ్మిరి.

సీ. త్రికమున నొక్కింత తిమురు కన్పించెనా పవనుండు తత్తరపాటుఁ జెందు. పార్వ. 2. 101.

జ: తిమిరి[1], తిమిరించు, తిమిరిమీను, తిమురుకొను, తిమ్మిరి.

తిమురుకొను అ. క్రి. (√తిమురు) ఆగ్రహముతో పెనఁగులాడి వదలించుకొను.

(వ్యావ.) నేను పట్టితిని, వాఁడు తిమురుకొనిపోయినాఁడు (శ. ర., బ్రౌ.).

తిమ్మ వి. స్వాస్థ్యము, నెమ్మది (చూ. తిమ్మవడు.).

విఱ. స్వస్థము అని. (శ. ర., బ్రౌ.).

జ: తిమ్మదీయము, తిమ్మన, తిమ్మపడు;

తిమ్మఁడు వి. (క. తిమ్మ, త. తిమ్మన్.) కోఁతి,

వానరము.

సీ. ... క్రోఁతి తిమ్మఁ డంచన వానరమ్ము తనరు. ఆం. భా. 2. 83.

తిమ్మదియ్యము వి. (తిమ్మ + తియ్యము.) రత్యతృప్తి (శ. ర.).

తిమ్మన వి. (√తిమ్మ) స్వస్థత. (శ. ర.) విశే. చక్కనైనది, మంజులము.

సీ. తిమ్మనైనది యన ... బెళ్లు తనరుచుండు మంజులంబైన దనుటకు ... ఆం. సం. మావ. 54.

తిమ్మనము వి. (సం. తేమనమ్.) పాలు బెల్లమును పిండియు మొదలగునవి గలిపి యుడికించిన యించుక పలుచని పదార్థము.

చం. తెలినులివెచ్చ యోగిరముఁ దియ్యని చేరులుఁ దిమ్మనంబులున్. ఆము. 1. 81.

గీ. కందబజ్జి సమర్పించెఁ గందకబరి, పాలతిమ్మన మిడియె శంపాలతాంగి. బహు. 4. 35.

వ. .... పానకంబులతోడ దిమ్మనంబులతోడ దధి పిండఖండంబులతోడ ... కాశీ. 7. 185.

గీ. తిమ్మన మనఁగ దేమన మగు భవ. ఆం. భా. 2. 251.

తిమ్మప్పఁడు వి. (తిరుమల + అప్పఁడు) తిరుపతి వెంకటేశ్వరస్వామి.

గీ. తమము రేయెండ విబుధామృతంపుటుండ, కొండ మాత్రంబె తిమ్మప్పఁ డుండుకొండ. రా. వి. 1. 31.

ఉ. ... అడిగినన్నివరా లిడుకొండమీఁది తి,మ్మప్పనివంటి కావ్యపతి యబ్బుట యబ్బుర మిబ్బుధాళికిన్. రా. వి. 1. 26.

తిమ్మవడు అ. క్రి. (తిమ్మ + పడు) స్వస్థపడు, సేదదేఱు.

సీ. ఇనవంశమణి తమ్ముఁడును దాను బడలికల్ దీఱ కూర్చుండిరి తిమ్మవడియె, బల మెల్ల ... రామా. 8. 44.

తిమ్మిరి — తిమిరి¹ వి. — 1. స్పర్శము తెలియని వ్యాధివిశేషము.

సీ. తివిరి యంగమ్మునఁ దిమ్మి రెత్తకమున్న యొడ లెల్ల మచ్చలఁ బడకమున్న. కాశ. 8. 177.

(వ్యావ.) కదలకుండ కూర్చుండుటవలన కాలుతిమ్మిరెక్కినది.

2. దురద, కండూతి; తీవ్రవాంఛ.

చంద్ర వి. 2. 50.

3. పొగరు, గర్వము.

(వ్యావ.) వాఁడు నీ తిమ్మిరి వదల్చునులే!

తిమ్ము స. క్రి. నిందించు (దీవించు అని. శ. ర.).

(వ్యావ.) నేను వానిని తిట్టను లేదు తిమ్మను లేదు.

వి. నిందించుట.

కం. సొమ్మున్నది నీయొద్దన్, దెమ్మని నే నదర వైచితే నీతఁడు న,న్నిమ్మాట లాడి తిట్టుం, దిమ్ములకుం జొచ్చి యీడ్చి తెచ్చె న్సభకున్. వేం. పంచ. 1. 722. (చి. ని. పా.).

తియ — తియ్య, విశే. మధురము.

కం. తేనెతోలల్ వలె విలసిలి, తేనెతోలల్ చిగురులనెడు తియవాతెఱలన్. బహు. 4. 29.

కం. వ్రేతెఱవ నిగ్గుతొగరున్, వాతెఱ తియదొండపంటివగ మేల్ చవులన్. అచ్చ. భా. 1. 4 పా.

జః తియతీపి.

తియతీపి వి. (తియ + తీపి.) అనురాగము.

ఉ. ఎంచ మునీంద్రులందు విజితేంద్రియుఁడైన తపస్వి కూర్మి గా,వించి శకుంతలం బెనిచి విస్మృతి నొందిన మోహపాశముల్, త్రెంచుకొనంగ లేక తియతీపులఁ జిత్తము గాసివెట్టె ... పి. శకుం. 4. 85. (తియితీపి. ముద్రి. పా.).

తియ్య — తియ, తీయ. విశే. (త. తీయం.) 1. మధురమైనది, తీపిగలది (దీనికి కర్మధారయమందు నిగాగమము వైకల్పికము).

సీ. పర పైనచెలువంబు గరగరికయుఁ దియ్య తెలినీరుఁ గలిగిన దీర్ఘికలును భార. ఉద్యో. 1. 93.

సీ. మాట లాడుదు రొక్కచోటఁ జక్కెరవింటి జాణతేజికిఁ దియ్యఖాణ మొసఁగ. ఉ. రా. 1. 170.

గీ. తిపుటఁ దియ్యనితమ్మిపూఁదేనె గ్రోలు నైష. 2. 5., భార. ద్రో. 5. 243.

(దీని ఆమ్రేడితరూపము తియతియ్యని మొ.).

చం. తెగువ మనోభవుండు తియతియ్యని సింగిణి వింటికొప్పునన్, దగిలిచె దక్షవాటివనితా చికురంబులఁ బోలు శింజినిన్. భీమ. 5. 95.

2. మనోహరము, ఇంపైనది, ప్రియము.

ద్వి. ... ఎవ్వని కృతులు, దియ్యలై జగముల దీపించుచుండు. పండితా. పురా. 130 పొ.

కం. కనఁబడి యబ్బలు జేజే, కనికరపుంగొనబు చూపు గనుఁగవకొన నె,క్కొనఁ గన్గొని నాతో ని,ట్లనియెన్ నునుదియ్యపలుకు లలరఁగఁ జాలన్. అచ్చ. రా. బాల. 14.

కం. ఆచల్లని తియ్యనిశుభ, వాచావిభవంబు విన్నవాఁడ నయి సుమీ, వాచాలమదనగుణనా, రాచార్భటి కోర్చినాఁడఁ బ్రాణంబులతోన్. వసు. 4. 120.

కం. పిడికిట నడఁగెడువడుమున్, గడు తియ్యని మేను భృంగకలితగుణంబున్, విడివడని కొప్పు నేర్పడి,పడఁతుకగతి యయ్యె మించి పౌరుషవృత్తిన్. చిత్రభా. 2. 85.

జ: తియ్యఁదనము, తియ్యఁబోఁడి, తియ్యకంద, తియ్యగూర, తియ్యదానిమ్మ, తియ్యమామిడి, తియ్యము, తియ్యమునగ, తియ్యమ్రాను, తియ్యవిలుకాఁడు.

తియ్యఁదనము వి. (తియ్య+తనము) మాధుర్యము; మనోజ్ఞత.

ఉ. ... సలిలంబు దప్పి వోఁ, ద్రాగినవారి కిం పగునె తమ్మును దియ్యఁదనంబు వాసనా, యోగముఁ గల్గెనేని విహగోత్తమ నిర్మల వారిపూరముల్. నైష. 2. 81.

సీ. పాటల మేలిమి మాటల తియ్యఁదనంబు గంధర్వ కన్యకల కమరు. ఉ. రా. 4. 90.

తియ్యఁబో(ణి)ఁడి విణ. (√తియ్య) మనోజ్ఞురాలగుస్త్రీ; స్త్రీ.

శా, అయ్యా మీరలు బాడబాగ్రణులో బాహాజన్ములో ద్రౌపదిం, దియ్యంబోఁడి వరింపఁగా వసుధ కేతేఁ జూచునాదిత్యులో. పాంచా. 3. 28.

తియ్యకంద వి. (తియ్య+కంద) దురదలేని ఒకజాతి కంద (వృ. వి.) (శ. ర.).

తియ్యగూర వి. (తియ్య+కూర) పులుసు వేయకుండ వండిన కమ్మనికూర.

వ. .... చేరులఁ దియ్యకూరలఁ బచ్చడులు బజ్జులు .... కాశీ. 7. 185.

సీ. కండచక్కెర లిక్షుఖండముల్ మీఁగడల్తియ్య గూరలు చార్లు తిమ్మనములు. రుక్మా. 1. 132. (చి. ని. పా.).

తియ్యదానిమ్మ వి. (తియ్య+దానిమ్మ) గింజలు తియ్యగానుండు దానిమ్మ (వృ. వి.) (శ. ర.).

తియ్యన - తీయన విణ. (తియ్య+న) (మధురము.).

సీ. ... చనుఁ దీపు తియ్యన యన మధురము. ఆం. భా. 1. 104.

కం. రమణునిమన్నన గల దని, క్రమ మెడలఁగ మాట లాడఁగాఁ దగ వగునే, కమలాక్షి వ్రేళ్లతోడుత, నములుదురే చెఱకు తియ్యన కదా యనుచున్. రుక్మా. 5. 122. (చి. ని. పా.).

వి. తియ్యఁదనము, మాధుర్యము (శ. ర.).

తియ్యనిమ్మ వి. (తియ్య+నిమ్మ) కమ్మనిమ్మ, శర్కరాంకము (వృ. వి.) (శ. ర.).

తియ్యమామిడి వి. (తియ్య+మామిడి) తియ్యనిపండ్లు గల మామిడి, సహకారము (వృ. వి.).

ఆ. తేనె పంచదార తియ్యమామిడిపండు, తిన్నఁగాని తీపి తెలియరాదు. వేమన. 2. 38.

సీ. ... తియ్య,మామిడి యన నెలమావి యన్నను సహకార నామంబుగా మీఱుచుండు ఆం. భా. 2. 45.

తియ్యము-తీయము విణ. 1. మధురము; మనోజ్ఞము.

దండకము ... కడుం దియ్య మంచున్ వడిన్ బాపుకొంచున్ గదన్ జూచుకొంచున్ మెడం ద్రిప్పుకొంచున్ .... చెన్న. 5. 297.

సీ. రవణము చొక్కము రకము చొకాటము నాణెము చొక. గీ. గొనబు తియ్యంబు జాను తిన్ననిది బాగు, చొక్కటం బన వెలయు మంజుల సమాఖ్య ఆం. భా. 3. 14.

ఉ. తొయ్యలి విశ్వభూవిభుని దూరమునం గని రాగసక్తయై, తియ్యపునవ్వు వాతెఱకుఁ దెచ్చె

వడిన్ గుచమండలంబుపైఁ, బయ్యెద చక్కఁ జేర్చె ... కావ్యా. 1. 70.

2. ప్రియము, ఇష్టము; హితము.

ఉ. తెల్లని తమ్మిరేకులకుఁ దియ్యపు నెచ్చెలులైన కన్నులం, జల్లనిచూపు చూచి ... హరి. పూ. 5. 4.

ఉ. వెయ్యన నేల రంగపృథివీవర జాగ్రత నొంది యుండుచే,తియ్యము నెయ్యమైన మదుదీరితనీతి గ్రహింపుము ... రంగా. 2. 13.

వి. (—తీయము 1. తీపి, మాధుర్యము, రుచి; మనోజ్ఞత, ఒప్పిదము. (ఇది ప్రయోగముల యందు ప్రాయికముగా నెయ్యము అను పదముతో కలసి కన్పట్టుచున్నది.).

ఆ. వీరపత్ని నయ్యు వీరసహోదరి, వయ్యు నీకుఁ జూడ ననదవోలె, నున్నదాన నెట్టులున్నను నాకు నిన్,దెలుప నేల పలుకు తియ్య మేల. భార. అర. 6. 184.

సీ. ప్రాణంబులకు నెల్లఁ బ్రాణంబుగా మీరు నెయ్యంబు తియ్యంబు నెఱప నడచి. భార. విరా. 2. 216.

మ. ... తమకుం దియ్యంబు లోఁ దాల్ప వ,గ్గలమై యుండెడు వాని నొండుఁ బొగడంగా నేర మాసుందరిన్. కు. సం. 8. 11.

ఉ. ... నిషధభూపతికై యెడయాడుదృష్టి ల,జ్జావతి యెట్టకేల కొక చందమున న్మగిడించి చేర్చె వా,గ్దేవిముఖేందుబింబమునఁ దియ్యము నెయ్యమునుం దలిర్పఁగన్. నైష. 5. 182.

2. తియ్యనిమాట, ప్రియవచనము.

ఉ. తియ్యము లేనిచాగమును ధీరత లేనియమాత్య కృత్యముం, గయ్యము లేని శూరతయుఁ గైకొని యూఁక మెచ్చవచ్చునే. ఉ. హరి. 5. 31.

3. సంతోషము, ప్రీతి; ప్రేమ, అనురాగము.

ఉ. వీనులఁ దియ్య మెక్క మును విన్కిఁ బర స్వరరాగవృత్తి లో,నూనినఁ జూచు వేడుకల నువ్విళు లూరెడు నెమ్మనంబులు ... భార. విరా. 5. 193.

మ...తియ్య మిడు నెయ్యం బొప్పఁ బైకొన్న... ఆము. 5. 48.

సీ. వారిదీవన మొంది వారికి మొదవుల నన్నంబుఁ జీరల నడిగివట్టు. ఆ. లిచ్చి బాలుఁ దియ్య మెసఁగఁ బానుపు సేర్చి,నిదురవుచ్చి ... భాగ. 10 పూ. 249.

గీ. నెయ్యములకల్మి నొర్తొర్తుఁ దియ్య మెక్కఁ, గూడికొని రహస్యక్రియాకుశల లగుచు. కేయూర. 3. 345.

తియ్యమునగ వి. (తియ్య+మునగ) ఎఱ్ఱమువగ, మధుశిగ్రువు (వృ. వి.).

సీ. మధుశిగ్రునామమై మను నెఱ్ఱమునగ తియ్య మునగ ... అం. భా. 2. 44.

తియ్యమ్రాను వి. (తియ్య+మ్రాను) చెఱకు, ఇక్షువు (వృ. వి.) (శ. ర.)

తియ్యవిలుకా(ల్కా)ఁడు (√తియ్య) ఇక్షుధన్వుఁడు, మన్మథుఁడు.

గీ. తియ్యవిలుకాని విడివడ్డదీమ మనఁగ, నతను మోహనమంత్రదేవత యనంగ. విక్ర. 8. 64.

వ. ... తీఁగెయుయ్యేలల నాడుచుఁ దియ్యవిలుకానిం బాడుచు ... కళా. 6. 224.

సీ. ... తియ్యవిల్కాఁడును జమిలిముక్కాలినారి, విలుకాఁడు చౌవంచములుకులు గలదంట రాచిల్క నెక్కెడురాయరౌతు. గీ. .... లచ్చి, కొమరుఁ డను పేళ్ల నొప్పును గుసుమధన్వి. అం. సం. దేవ 14. (ఇట్లే తియ్యవిలుతుఁడు మొ.).

తిరఃకుడ్యుఁడు సం — తిరస్కుడ్యుఁడు.

తిర(ము)పడు అ. క్రి. (తిరము+పడు) స్థిరపడు, కుదురుకొను.

ఉ. గరుడుని డిగ్గి వీడ్కొలిపి కంసవిరోధి పురంబు లోపలం, దిరపడీ దారుకుం బనిచెఁ దేరలవాటుగఁ దేర నెక్కి ... ఉ. హరి. 3. 91.

తిర(ము)పఱుచు స. క్రి. (√తిరముపడు) స్థిరపఱుచు, నెలకొల్పు.

మహోగ్రధర ... ఇమ్మె,దిని దోర్దండైకపీఠిన్ దిరము పఱిచి కీర్తిద్యుతుల్ రోదసిం బ,ర్వ ... మనుచ. 1. 23.

తిరము విణ. (సం. స్థిరః ప్రా. థిరో. క. తిర, త. తిరమ్.) 1. స్థిరము, నిశ్చలము; శాశ్వతము. (ఇది

మహాస్మహాతీ వాచకములకుఁ గూడ విశేషణమగును.).

గీ. త్రిదశలోకాధిరాజ్యంబు దిరము సేయ. నైష. 3. 29.

చం. ... శివున్ హృదయాంబుజంబునన్, దిరముగ నిల్పి ... భార. అర. 4. 84.

కం. హరి దాను నొచ్చి నొచ్చిన, వరుని తెఱంగెఱిఁగి భీష్మునకు నించుకయుం, గరలాఘవమెడల మియుం, దిరమై పరికించి తనమదిం దలపోయున్. భార. భీష్మ. 2. 146.

కం. అరి కరమున నేఁ దాల్చిన, నరి కరము నగేంద్రధీరుఁ డయినం జెడఁడే, యరి దిరమైన న్నడుగుట, యరిది రమైకాభిలాషు లగు నృపతులకున్ ఉ హరి. 4. 162.

వ. ... నీవు మహాపతివ్రతవు నీబోఁటి పుణ్యవతులు కొందఱు గలుగంబట్టిగదా వసుంధర దిరంబై యున్నయది ... కాశీ. 2. 73., భార. అర. 1. 234.

2. ధ్రువము, నిశ్చితము.

చం. సరసిజ సంభవుండు హరి శర్వుఁ డనంగఁ గలారె వేఱె యొ,క్కరుఁడు జగత్త్రయంబునకుఁ గర్తయు భర్తయు సంప్రహర్తయున్, దిరముగ నేన కాక యని దేవతల ద్విషుఁ డాగమక్రియా, కరులకుఁ దన్ను గొల్వుఁ డని గర్వమున న్నియమించె నెల్లచోన్. నృసిం. 2. 129.

ఉ. ఎందఱు జంగమప్రముఖు లెత్తఱి నేమి పదార్థమెంత యే,కందువ వేఁడినం దిరముగా నతఁ డందఱ కాపదార్థ మా,కందువ నేప్రమాణమెడగా నిడియైన ఘటించి పెట్టు ... హర. 2. 5.

3. నాటుకొనినది, గట్టిగానంటినది.

కం. హరివంశ ప్రథమకాథాం, తరమునఁ గల వింత లెల్లఁ దప్పక మదిలోఁ, దిరమయ్యెఁగదా మీఁదట, నరవర యేకథలోకో వినం బ్రియమనుడున్. ఉ హరి. 1. 3.

వి. నెలవు, ఉనికిపట్టు,

చం. అలికిడి పుట్టనీక నిశితాసి నగల్చి మృగంబు నొంచు బె,బ్బులిగతిఁ బొంచి ఘాంచి ఛని భూపతి యున్నతిరంబు డాయుచున్. రంగా. 3. 253.

జ: తిరపడు, తిరపఱచు, తిరముకొను, తిరముకొలుపు,

తిరముకొను **అ.** క్రి. (√తిరము) స్థిరపడు (చూ. తిరముకొలుపు.).

తిరముకొలుపు(ల్పు) స. క్రి. (√తిరముకొను.)
1. స్థిరముగా నిల్పు, స్థిరపడఁజేయు.

సీ. ... ఇనమండలంబుపై దృష్టి యత్యంతంబుఁ దిరముకొల్పి. పరమ. 1. 112.

గీ. ... రాకుమారులాగురునిరూఢిఁ, దిరము కొలిపెఁ దదచ్యుతతేజ మిలను. రాఘవ. 2. 27.

2. నాటు, స్థాపించు.

లయగ్రాహి. నందనములోని హరిచందనముఖద్రుమములం దశముఖుండు నిజమందిరవనీవా,టిం దిరముకొల్ప ... చం. రా. 2. 28.

తిరశ్చి సం. వి. ఈ. స్త్రీ. 1. ఆఁడుతిర్యగ్జంతువు. 2. అడ్డముగా పోవుస్త్రీ (వాచ.).

తిరశ్చీనము సం. విశ. (అ. ఆ. అ.) 1. అడ్డముగాఁ బోవునది. 2. వక్రము,వంకరైనది.

తిరసకరించు స. క్రి. (సం. తిరస్కరించు) నిరాకరించు, పరిత్యజించు,

కం. హరి నీదుప్రతాపాతప, మర రే బ్రహ్మాండకర్పరావృత మగుటన్, బరులు వడఁకుదురు గొడుగులు, తిరసకరింపుదురు కంటఁ దిమిరము గప్పన్. ప్రబంధ. 215.

తిరస్కరము సం. విశ. (అ. ఈ. అ.) 1. తిరస్కరించునది. అతిశయించునది. 3. మఱుఁగుపఱుచునది, కప్పునది.

తిరస్కరించు సం. స. క్రి. అనాదరముచేయు, పరాభవించు.

ఉ. నన్నుఁ దిరస్కరించితి మనంబున నించుక భీతిలేక వే,గన్నులఁ గాననైతి మదగర్వవికారదురాగ్రహైకసం, పన్నునిరాజ్యలక్ష్మికి నపాయము గల్గక యుండు నెట్లు నీ,యన్నియు వస్తుజాతములు నంబుధిలోఁ బడుఁగాత లక్ష్మితోన్. హర. 6. 22.

తిరస్కరి(ర)ణి సం. వి. ఈ. స్త్రీ. - కప్పునది, మఱుఁగుపఱుచునది. 1. తెర, యవనిక, పరదా, 2. ఒకానొక మంత్రవిద్య. (ఈ విద్య నుపాసించిన వాఁడు పరుల కంటికి అగపడకుండును).

తిరస్కారము సం. వి. అ పుం. 1. అనాదరము, పాటింపమి, అవమానము చేయుట. 2. తెగడిక, నింద. 3 మఱుఁగుపాటు.

తిరస్కారి సం. విణ. (న్. ణీ. న్.) 1. తిరస్కరించువాఁడు. అనాదారము చేయువాఁడు. 2. నిందించువాఁడు. 3. ఆచ్ఛాదించువాఁడు, మఱుఁగుపఱుచువాఁడు, కప్పువాఁడు.

తిరస్కారిణి సం. తిరస్కరిణి.

తిరస్కుడ్యుఁడు సం. విణ. (అ. ఆ. అ) గోడ అడ్డుగాఁ గలవాఁడు, గోడమాటున నుండువాఁడు (విల్యమ్సు.).

తిరస్కృతము సం. విణ. (అ. ఆ. అ.) 1. తిరస్కరింపఁబడినది, అనాదరము చేయఁబడినది 2. నిందింపఁబడినది. 3. మఱుఁగుపఱుపఁబడినది, కప్పఁబడినది. 4. అతకరింపఁబడినది, తక్కువపఱుపఁబడినది.

తిరస్కృతి సం. వి. ఇ. స్త్రీ. – తిరస్క్రియ.

తిరస్క్రియ సం. వి. అ. స్త్రీ. 1. అనాదరము, పాటింపమి. 2. తెగడిక, నింద. 3. మఱుఁగుపాటు.

తిరస్తు వి. (సప్తాంగములలో నొకటియగు) రాష్ట్రము. సీ.... రాజ్యాంగములు దనర్చు. గీ. సామి ప్రెగ్గడ చెలి కొక్కసము తిరస్తు, కోట పాఁజనఁగాను... ఆం. భా. 2. 139.

తిరి వి. (క. త. తిరి.) 1. సుడి, ఆవర్తము.

ఆ. జనులఁ దొలఁగి లోభ మనుతిరిం బడనిసత్యవ్రతులను బరమధార్మికులను, శాపభీత మతులఁ బనిగొను లోభంబుఁ, జెందనీకు నీదు చిత్తవృత్తి. భార. శాం. 3. 399.

చం. పొలఁతులకున్ ... వళులు వీచి పరంపర లయ్యె నిమ్ననాభులు తిరు లయ్యె వాలుకల పుంజము లయ్యె నితంబబింబముల్. కవిక. 4. 35.

సీ. వన్నెలు పింగాణికన్నులు తిరిబొమల్ మిడిడేగచారలు మిద్దెజుట్లు. ప్రబంధ. 132.

(తిరిబొమలు – సుడితిరిగిన కనుబొమలు.)

2. క్షోభము, కలఁత. (చూ. తిరివెట్టు.).

3. జడ, జట.

ఉ. ఈ బసుమంబు కప్పురమె యీతిరి వేణియె పట్టుఁజీరలే, యీబిరు సైన వల్కలము లీతపమిష్ట మనోజభోగమే. ఉ. రా. 3. 108.

4. పురి, పెన, మెలి.

సీ. నలినాక్షి ననుఁ జూచి యలకలు దీర్చి నేఁదిరి విప్ప నడవనే తేఁటినారి. పి. శకుం. 3. 165.

(చాకిబానయాటయందు గుండ్రముగా గూర్చుండిన బాలురలో నొకని వెనుకభాగమునఁ బెట్టి వాఁడు తెలిసికొనలేకున్నయెడల కొట్టుటకు) మెలిపెట్టిన వస్త్రము.

సీ. పంతంబుతోఁ జాకిబానతిర్లకు వంచు బెబ్బులితిత్తోల్తు రబ్బురముగ. చమ. 3. 109.

జ: తిరిక, తిరిగట్టు, తిరిపెట్టు, తిరులుకొలుపు.

తిరిక వి. (తిరి + ఇక) మెలిక. (శ. ర., బ్రౌ.).

తిరికలు వి. బ. దువ్వని వెండ్రుకలు.

సీ. కమ్మసంపెఁగల మొగ్గల నిరుగడ రాయు జేగురు దిరికలు చెంపఁబెట్టి. పాండు. 1. 126.

(వ్యావ.) తిరకలు వ్రేలాడవైచుకొని యెక్కడకు పోవుచున్నావు?

తిరిక(గ)ట్టు, తిరులుక(గ)ట్టు అ. క్రి. (√తిరి)

1. మెలికలు దిరుగు, వక్రమగు.

సీ. కరసానఁ దిగిచిన కలివెగందపుబొట్టు తిరికట్టుకొని మోము దిరిగియుండ. క్రీడా. 226.

2. జడగట్టు, అల్లుకొనిపోవు.

సీ. దీర్ఘదీర్ఘంబులై తిరిగట్టి మడమలు గడచి తూలాడు కెంజడలతోడ. పి. శకుం. 2. 30.

ఉ. .... జుంజురై తిరులుగట్టి నెఱుల్ తుద వీఁట వారి వి,ప్పారెడు కీలుగంటుఁ బెఱయన్ ... విప్ర. 5. 25.

తిరిగించు–త్రిప్పు స. క్రి. (√తిరుగు) తిరుగఁ జేయు. (సంచరింపఁజేయు, పరిభ్రమింపఁజేయు)

కం. డయ్యుఁ దిరిగించి దేవుం, డొయ్యన వెడలించె నోరియూర్పున నమ్మైత్ర, నయ్యమివర్యుఁడు వెలువడి, యియ్యెడఁ గనుగొనియెఁ దొంటి యేకార్ణవ

మున్. హరి. ఉ. 9. 99.

(మఱల్చు, నివర్తించు.)

ద్వి. ఎగసి వ్రేయఁగఁ జూచి యింద్రజితుండు, మొగిఁ దిరిగించె నమ్ములవెల్లి పఱపి. రం. రా. యు. 361 పు. 12 పం.

తిరిగివచ్చు స. క్రి. (తిరిగి+వచ్చు) 1. పరివేష్టించు, చుట్టు.

మ. జలజాంత స్థితకర్ణికన్ దిరిగి రా సంఘంబులై యున్న రేఖలచందంబునఁ గృష్ణునిం దిరిగి రాఁ గూర్చుండి వీక్షించుచున్. భాగ. 10. పూ. 495.

2. వలగొను, ప్రదక్షిణించు.

కం. కని యక్కైలాసతటంబున నమరులు తమ విమానములు డిగ్గి జనార్దనుఁ దిరిగి వచ్చి కొలువఁగ, గనువిచ్చె నతండు నియమగతి సెల్లుటయున్. ఉ. హరి. 2. 169.

తిరిచినాపలి(ల్లి) వి. పురవిశేషము.

ఆ. ... కంచి నాఁగ నోరుఁగల్లు నాఁగఁ, దిరిచి నాపలి యనఁ బురవిశేషము లగు... ఆం. భా. 1. 11.

తిరితీపు అ. క్రి. పెనఁగు (చూ. తరితీపులాడు)

జ: తిరితీపులాడు.

తిరితీపులాడు అ. క్రి. (తిరితీపులు+ఆడు.) పెనఁగులాడు.

ద్వి. రట్టడై తిరిగి పత్త్రంబులు గొనుచుఁ, బెట్ట వచ్చినఁ గల్ల పెనవులు వెనఁచి, తిట్టువారును దానుఁ దిరితీపులాడి. ద్వి. హరిశ్చ. ఉ. 482 పం.

తిరిప(ఁడు) – తిరిపము. విశే. (√తిరిపము) భిక్షుకుఁడు, బిచ్చకాఁడు.

సీ. చెల్లరే యీజాడ శివుఁడు నీసాటియే దేశంబు తిరిగెడు తిరిపకాఁడె. వీర. 3. 11.

(తిరిపె. ముద్రి.)

సీ. పదునైదు దినముల బ్రతుకుకై సరివాని దిననాథు నాసించుతిరిప వీఁడె. పి. శకుం. 3. 180.

ఆ. తిరిపఁ డొంటిగాఁడు దేవుండు చూడఁ డే, మాయ మందు కపటమంత్రములను, మగువ నిన్ను నెట్లు మరగించుకొన్నాఁడో, కాని తగిన వాఁడు కాఁడు కాఁడు. వీర. 2. 269.

(తిరువఁడు – ముద్రి.)

తిరిపకా(గా)ఁడు విశే. (తిరిపము+కాఁడు) భిక్షుకుఁడు.

ఆ. తిరిపగాని మిగుల దీపించఁగా రాదు, వెట్టి వానిమాట వినఁగ రాదు, వెట్టికుక్కఁ బట్టి వేఁటాడ వచ్చునా, విశ్వ .... వేమన. 2. 54.

తిరిపగొట్టు విశే. (తిరిపము+గొట్టు²) విరక్తుఁడు కాక బిచ్చ మెత్తువాఁడు (శ. ర. తుచ్ఛభిక్షుకుఁడు. బ్రౌ.).

సీ. అవిరక్తభిక్షుకుఁ డలరుమ బికిరాలమారి బికాసి బికారి తిట్టి, గొట్టు తిట్టి తిరిపగొట్టు నా ... ఆం. భా. 2. 176.

తిరిపజోగి విశే. (తిరిపము+జోగి) బిచ్చ మెత్తు యోగి, ముష్టివాఁడు.

ఆ. తిరిపజోగిఁ దగునె దేవుఁ డనఁగ. వీర, 1. 135. (శ. ర. పా.)

తిరిప(వ)డు అ. క్రి. (√తిరి) సుడివడు, కలఁతపడు (శ. ర., బ్రౌ.).

చం. తిరివడి పుట్టలం బొదలఁ ద్రిమ్మరి పాముల రోసి రోసి ... భార. ఆది. 1. 152. (చి.ని.పా.).

తిరిపతిండి విశే. (తిరిపము+తిండి) భిక్షాశనుఁడు, భిక్షుకుఁడు.

ద్వి. దండి దుర్వేషి యెవ్వం డేని తిరిప, తిండి య కాక భక్తుండు దా నగునె. పండితా. పురా. 130 పు.

తిరిపము వి. (√ తిరియు) భిక్షము; భిక్షుకవృత్తి.

గీ. భిక్ష తిరిపము బికిరము బిచ్చ మాయ, వారమును జోగు నాఁగను వఱలు నభవ. ఆం. భా. 2. 175.

ద్వి. మారి సంకటములు మరణముల్ లేవు, విరసంబు తిరిపంబు వెఱవును లేదు. ద్వి. హరిశ్చ. పూ. 518 పం.

కం. సరినెలఁత లెన్నియేనియుఁ, దెరువుల ధనములు గడించి తెచ్చుకొనఁగ నో, తరలాక్షి యొక్క దాసరి, తిరిపపుఁబాఁపనికి వలచి తిరుగుట తగునే. పరమ. 3. 246.

ద్వి. తెవులు నొప్పులు లేవు తిరిపంబు లేదు, నవత పొందుట లేదు నరకంబు లేదు. రం. రా. ఉ.

183 పే. 24 పం.

విశే. (తిరిప, తిరిపఁడు) భిక్షుకుఁడు, బిచ్చ మెత్తు వాఁడు; బిచ్చ మెత్తునది.

సీ. కడఁ దిరిపంబ వై కాంతయు నీవును దేశంబులం దెల్లఁ దిరిగి తిరిగి. కవిక. 5. 17.

కం. సిరి గలుగు రాచకొమరుఁడు, తరుణులఁ బది వేలమందిఁ దగుఁ బెండ్లాడన్, దిరిపమున కిద్ద ఱాండ్రా, పరమేశా గంగ విడుము పార్వతి చాలున్. శ్రీనాథుని చాటువు. చాటు పద్యమణి మంజరి 1. భాగము.

తిరిప(పు)గూడ వి. (తిరిపము+గూడ) 1. వైష్ణవుల తిరిమణిపెట్టె. మడిబట్టలు మున్నగునవి యుంచి చంకను దగిలించుకొనుబుట్ట (శ. ర.).

2. భిక్షాపాత్రము.

చం. ... చంక నత్తిరిపగూడ ధరించి సరించి వెంబడిన్. వైజ. 3. 64.

సీ. .... ఒక చంకఁ దిరిపగూడ. పాంచా. 1. 78.

(ముద్రి. పా. తిరుపగూడ అను పాఠము గ్రహించి తిరు+గూడ అని విభాగించి తామరపాకు వంటిది అని శ. ర. చెప్పెను. కాని ప్రౌఢ వ్యాకరణమున తామరపాకువందలిది పుగాగమ మని యుండుటచే ఆసామ్య మిట సరిపడదు).

చం. కరమున మ్రానికుండికయుఁ గంబళ మంసమునందుఁ జంకపైఁ, దిరిపపుగూడయు న్గొని తదీయ నివాసము నిర్గమించి...వైజ. 3. 109.

తిరిపమెత్తు స. క్రి., అ. క్రి. (తిరిపము+ఎత్తు) బిచ్చ మెత్తు, భిక్షించు.

ఆ. తిరిపగాఁ డయినను దిరిప మెత్తినయట్లు, తిరిపమందుఁ దాను దిరిపము దన, తిరిపము తిరిపమున దిగఁబడిపోవునా, విశ్వ...వేమన. 3. 20.

గీ. కొలము కొఱఁత గరాసుల కలవిగాని, దొరతనము గూర్చి కడుబల్లిదుల కదేల, తిరిప మెత్తఁగఁ జేసె...నీలా. 1. 111.

తిరిపరి విశే. (తిరిపము+అరి^{3}.) బిచ్చమెత్తుకొను వాఁడు.

కం. పురుషార్థము వెలిగా నీపురమున ధనవంతులైన పురుషుల నెల్లన్, దిరిపరులఁ జేసి మ్రుచ్చిమి, వెరపున నిక్కంపుసాధువేషముతోడన్. దశకు. 6. 104.

కం. ఇద్ధధర్మం బకులీనుల, కిది విధి మాతాపితృప్రహీణుల కహహా, యిది కట్టడ తిరుపరులకు, నెదిరిం దను నెఱుఁగ కునికి కేలామాటల్. కాశీ. 7. 52. (శ. ర. పా. తిరువరులకు ముద్రి. పా.).

తిరిపె(వె)ట్టు అ. క్రి. (√ తిరి.) 1. గుడ్డ మెలిపెట్టి చెవిలోఁ జొన్పి త్రిప్పు.

(వ్యావ.) తల్లి శిశువులకు నీళ్లు పోసి చెవిలో తిరి పెట్టును.

2. తంత్రము పెట్టు, దుర్బోధము చేయు.

(వ్యావ.) ఈ మహానుభావుఁడు వానికి తిరిపెట్టి నాఁడు.

స. క్రి. కలఁతపఱుచు.

భాస్కరవిలసిత వృత్తము ..వనట తిరివెట్టన్. భార. స్త్రీ. 2. 49. (శ. ర. పా.).

తిరియు స. క్రి. భిక్షించు, బిచ్చమెత్తు.

చం. దురమునఁ బెంపుఁ జేవయును దుర్దమలీల వెలుంగుచుండ సుస్థిరత శమంతపంచక విశిష్ట తలంబునఁ బోరి సద్గతిన్, బొరసెదు నీకునై వగపు పుట్టదు బంధులు రాజు దేవులుం, దిరియుదు రింక వారి దగుదీనత కోర్వక యుమ్మలించెదన్. భార. సౌ. 1. 217.

గీ. తిరిసియేనియు నన్నంబు దెచ్చి శిథిలులైన విప్రుల యాఁకలి యపహరించు, పురుషుఁడు ... భార. అను. 4. 272.

గీ. పొందుఁబట్టుల నప్పులు పొడిచి పొడిచి, దొరతనంబునఁ జుట్టాలఁ దిరిసి తిరిసి, వలఁగి శిశ్నోదరపరాయణత్వమునకు, భార మెఱుఁగక తిరుగు నాబ్రాహ్మణుండు. పాండు. 3. 18., చెన్న. 5. 124.

జ: తిరిప, తిరిపకాఁడు, తిరిపగొట్టు, తిరిపజోగి, తిరిపడు, తిరిపతిండి, తిరిపము, తిరిపమెత్తు, తిరిపరి.

తిరీటము సం. వి. అ. న. కిరీటము. పుం. లొద్దుగు (వృ. వి.) (కల్ప., వాచ.).

తిరు విశే. (సం. శ్రీ. క. త. తిరు.) శ్రీప్రదము, శుభకరము; పవిత్రము, (చూ. తిరునామము మొ.).

జ: తిమ్మప్పడు, తిరుకట్టె, తిరుకణామధు, తిరుకాపు, తిరుకాళత్తి, తిరుకాసెదట్టి, తిరుకొలను, తిరుకోళము, తిరుక్కావేరి, తిరుచిన్నము, తిరు

చుట్టమాలియ, తిరుచూర్ణము, తిరుణామము, తిరుణాపుతిత్తులు, తిరుదండెదీపము, తిరునామము, తిరునాళ్లు, తిరునీఱు, తిరుపందేరము, తిరుపట్టెకురుచ, తిరుపణ్యారము, తిరుపతి, తిరుపతికొప్పు, తిరుపనిపిళ్ల, తిరుపాట, తిరుపావడ, తిరుపుట్టము, తిరుప్పల్లాణి, తిరుబాన, తిరుమంజనము, తిరుమంత్రము, తిరుమజ్జనము, తిరుమణి, తిరుమణివడము, తిరుమన్ను, తిరుమల, తిరుమాళి, తిరుమాళిహ, తిరుముడి, తిరుముత్తము, తిరుమేను, తిరువడి, తిరువడికోల, తిరువరంగము, తిరువాయిముడి, తిరువారాధనము, తిరువిళక, తిరువీథి, తిరువీసము, తిరువుళ్లము.

తిరుఁడు విశే. స్థిరుఁడు (చూ. తిరము.).
చం. ననుపుగ వీనిలక్షణ మొనర్తు ధృతిం దిరుఁడన్న ధృష్టుఁడ, న్ధ్వని యభిభూత వాచ్యముగఁ దత్ప్రథమంబు చెలంగు ... నరస. 2. 99. (ననువుగ అని ముద్రి.).

తిరుకట్టె వి. (√తిరు. క. కట్టె. - చీపురుకట్ట. కిట్టెలు.) పవిత్రస్థలము లూడ్చుట కుపయోగించు చీపురుకట్ట, సమ్మార్జని.
కం. తిరుకట్టెసేవఁ జేసెదఁ. దిరుమాళిహ నలికి పూసి తీర్చెద ముగ్గుల్, తిరువంజనంబుఁ దీర్చెదఁ, దిరుపుట్టము లుతికి. వేగ దెచ్చెద దినమున్. వైజ 2. 115.

తిరుకణామధు(వు) వి. (√తిరు.) పాయసము.
కం. కూరలు నన్నము తిరుప,ణ్యారము పచ్చళ్లు తిరుకణామధు మధురా,హారములు నవ్వధూటికి, సొరుచి ముప్పూఁటలును బసాపడఁ బెట్టున్. వైజ. 2. 131.

తిరుకాపు వి. (√తిరు. త. తిరుక్కాప.) దేవాలయము తలుపు.
వ. ... ఇవ్విధంబునఁ బ్రాతఃకాల మగుటయు రంగనాయకుని సమారాధకులు తదారాధనంబునకు వచ్చి తిరుకాపులు పుచ్చి క్రమంబునఁ బంచపాత్ర విమర్శనంబుసేయుచు ... పరమ. 3. 283.
చం. ... కోవెలం గల యశేషపదార్థచయంబు మండఁగాఁ, గని నలుదిక్కు మూచి తిరుకాపుల వైచితి మిందు నందియం, బనఁగ నొకింత లేదు ... విప్ర. 5. 12.

తిరుకాళత్తి వి. (తిరు+కాళత్తి. సం. శ్రీకాళహస్తి. క. తిరుకాళతి.) కాళహస్తియను పుణ్యస్థలము.
ద్వి. ... అంత నిద్దఱును, వెలయఁ దా రన్యోన్య వీక్షణానంద, కలితాత్ములై తిరుకాళత్తిపురిని. గన్నప్పదేవుఁడు గౌరీశ్వరుండు, సన్నిరీక్షణలీల నున్నవా రిపుడు. బస. పు. 3. 890 పం.

తిరుకాసెదట్టి వి. (√తిరు.) జెట్లు మొలకుఁ గట్టుకొను కాసె.
గీ. బలిమి గనిపెట్టి గంధపట్టె లెఱమట్టి, కావి తిరుకాసెదట్టులు గావుబోట్లు ... గలజోడు బిరుదుజెట్లు. ప్రబంధ. 82. (కాళ అని ముద్రితము.).

తిరుకొలను - తిరుకోళము. వి. (తిరు+కొలను.) పుష్కరిణి. కోనేఱు.
కం. తిరుకొలను నూయి లోటయుఁ, జెఱువు మడువు లొండుకుంట చెలమ పడియ కో, నెఱు బుగ్గ వాఁగు ... హంస. 4. 210. (శ. ర. పా. తిరుకోళము. ముద్రి.).

తిరుకోళము - తిరుకొలను. వి. (√తిరు.) 1. పుష్కరిణి, కోనేఱు.
గీ. తిరుకోళములోనఁ బడిన క్రోఁతియును బోలె, వడఁకుకొంచును నెదుట నెవ్వారిఁ గన్న. గ్రుడ్లు మిడికించుచును గ్రుడ్లగూబరీతి, వేగ దనయిల్లు వెడలె నావృద్ధవేశ్య. శుక. 3. 30.
సీ. కూర్మి వేఱొడ్డ నీ పేర్మి నాటింతుఁబో తిరుకోళంబులవారిఁ బోరయకున్న. బహు. 1. 40. (చి. ని. పా.).
2. మాయ (చి. ని.), బహు. 1. 40.

తిరుక్కావేరి వి. (తిరు+కావేరి.) పవిత్రమైన కావేరినది.
సీ. పుణ్యతీర్థోదకపూరితం బగు తిరుక్కావేరివలశేలఁ గానుపింప. కులశేఖరచరిత్ర. 2 (చి. ని.).

తిరుగ ద్రు అవ్య. (తిరుగుధాతువు యొక్క తుమున్నాద్యర్థకము.).

1. పునరర్థకము, మరల, వెండి.

కం. తిరుగన్ రెండేండ్లకు నీ, సురుచిరహారోత్తమంబుఁ జూడఁగ నాకున్, దొరకెన్ గనుఁగవ చేసిన,యురుపుణ్యము నేఁడు వెండియును ఫలియించెన్. కళా. 5. 4.

గీ. మగుడఁ గ్రమ్మఱఁ గ్రమ్మఱి మరల సారె, వెండి మాటికిఁ దిరుగ నా వెలయును బున, రర్థముగ ... ఆం. భా. 3. 69.

గీ. దేవతాచార్యునకుఁ దారఁ దిరుగ నిమ్ము వరాహ. 7. 26.

2. ఉపర్యర్థకము, అదనముగా, మఱి, ఇఁక.

కం. విను మాత్మతీర్థసంసే, వనము తెఱం గెఱుఁగు నట్టివానికిఁ దిరుగం,బన వలయునె పెఱచో టుల,కు ... భార. శాం. 5. 150.

3. విరుద్ధముగా, వ్యత్యస్తముగా.

మ. బహుభాషల్ దిరుగంగ నాడుటలునుం బ్రామాణికత్వంబులే. కాశీ. 6. 81.

4. తప్పునట్లు, వ్యర్థ మగునట్లు.

చం. అనుటయు నీ విఁకం దిరుగ నాడకుమీ యిపు డన్నమాట .... పరమ. 3. 202.

తిరుగఁదీయు స. క్రి. (తిరుగన్+తీయు.) వ్యతిరేకముగా త్రిప్పు.

(వ్యావ.) డబ్బిచ్చి వానిసాక్ష్యము తిరుగఁదీసినావు.

తిరుగఁదోడు స. క్రి. 1. (నూలు మొ.) మరల చుట్టు.

(వ్యావ.) జమిలిపోఁగున దారము తిరుగఁ దోఁడినాఁడు.

2. పునర్విమర్శనమునకుఁ దెచ్చు.

(వ్యావ.) వానివ్యాజ్యెము తిరుగఁదోడినాఁరు.

తిరుగఁబడు అ. క్రి. (తిరుగన్+పడు. స్వార్థమున.).

1. ఎదిరించు, ప్రతిఘటించు.

గీ. దనుజ సింహనాదములు డెందములు సొరఁగఁ, దిరుగఁబడఁ జొచ్చె నమరకుంజరబలంబు. ఉ. హరి. 1. 19.

గీ. తిరుగఁబడి కురుమతగరుల్ దికొనుగతి, నురిది తలఁ దలఁ దాఁకించు నొకరి కొకరు. ప్రబంధ. 86.

2. విపరీత మగు, వ్యత్యస్త మగు, తలక్రిందగు, తాఱుమాఱగు.

వ. ... అయ్యగ్ని దేవుండు గజంబులకు జిహ్వా దిరుగంబడ శపించుచు ... భార. అను. 3. 146.

కం ఏవిధి సుఖదము దుఃఖద,మై వెస దుఃఖదము సుఖద మై తిరుగఁబడున్. నృ. సిం. 4. 69.

గీ. ప్రాణనిర్యాణవేళ విద్యాధరుండు, గ్రుడ్డు దిరుగంగఁబడి విప్రకులజుఁ జూచి. కాశీ. 5. 154.

3. భేదిల్లు, వేఱుపడు, మాఱు.

గీ. పుడమిపాలు పాండవులకు నడుగఁ బోయి, నీవు ధృతరాష్ట్రుతో ధర్మనిష్ఠమైన, యుచిత మాడిన నందు బో టొడ్డి యున్న, దొరల భృత్యుల మనములు దిరుగఁబడవె. భార. ఉద్యో. 1. 52.

గీ. దాని వినియును నపుడు రాధాసుతుండు, దిరుగఁబడని మనంబుతో ధీరవృత్తిఁ, దల్లి కిట్లను నీమాట తథ్య మగున, ట్లైన నొక్కటి చెప్పెద నవధరింపు. భార. ఉద్యో. 4. 61

4. మరలు, వెనుకకుఁ దిరుగు.

కం. మసమసక నయ్యె దిక్కులు, పసి గ్రేపు దలంచి తిరుగఁబడె ... జై. భా. 2. 101.

చం. మొదల సుషుమ్నఁ జొచ్చు నిడఁ బుట్టిన గాడుపు కొంతసేపునం, బిదప సుషుమ్నఁ బుట్టిన సమీరముఁ జొచ్చు నిడాఖ్య నాడికన్, మొదలను బిమ్మటం బవనముల్ దిరుగంబడి చొచ్చుఁ గాన, న,య్యదనులు సంక్రమంబులని యాడుదు రాగమతత్త్వకోవిదుల్. కాశీ. 2. 113.

5. తిరుగు, సంచరించు.

కం. కడు సంభ్రమమునఁ దిరుగం, బడియెద రిది యేమి తెఱఁగు పండువు మీకొ,ల్చెడు దైవ మెద్ది యెయ్యది, పడయంగా వచ్చుఁ దత్సపర్యానియతిన్. హరి. పూ. 7. 123.

తిరుగఁబాటు వి. (√ తిరుగఁబడు.) 1. [illegible]లుట, వివర్తనము.

సీ. దృఢ సంపదల కింకఁ దిరుగఁబా టని యొ స్తనంబుల ముఖములు నల్లనయ్యె. కవిరా. 2. 178.

2. ఎదురు తిరుగుట, ఎదిరించుట.

(వ్యావ.). సేవలు తిరుగఁబాటు చేసినవి.

తిరుగఁబాఱు అ. క్రి. (తిరుగన్ + పాఱు.). మరలి పోవు, పాఱిపోవు.

ద్వి. ఆరభసంబున కతిభీతి నొంది, వారిధిలోన
జీవంబు లన్నియును, దెఱలుచు నొఱలుచు దిరుగఁ
బాఱుచును, నెరియుచు నటఁ దలలెత్తి చూచు
చును. రం. రా. యు. 815 పు. 3 పం.

తిరుగఁబోత వి. (√ తిరుగఁబోయు.) తాలింపు, పోగపు, శాకాదులకు చేయు సంస్కారము

సీ. ... తాలింపు తిరుగఁబోఁత పోగ పనఁగ,
సంస్కారము చెలంగు ... ఆం. భా. 2. 252.

కం. క్రొంబోగపు కూరవగ తిరు,గంబోఁతల
మెంతి జీరకంబుల వలపుం, దుంబోళ్ళతావి
సిగరుల, గంబూర జగంబు వొగడఁగా నటు సుడి
సెన్. రా. వి. 2. 101.

తిరుగఁబోయు స. క్రి. (తిరుగన్ + పోయు.) పోగచు, తాలించు,

(వ్యావ.). ఇంగువ వేసి కూర తిరుగఁ బోసినది. (శ. ర.).

తిరుగడ వి. (తిరుగు + గడ.). మరపెట్టిన గొట్టము. (శ. ర.).

తిరుగలి^{1} వి, (తిరుగు + కలి–ఇదికొన్ని ధాతువులపై భావార్థమున వచ్చు ప్రత్యయము.). తిరుగుట, భ్రమణము.

కం. అని గద్గద కంఠంబున, వినిపించినఁ గుంభిదాను
వికవిక నగుచుం, గనుతిరుగలిగా కాసతి మనపెట్టిన
చోట లేక మఱి యెందరిగెన్. భోజరా. 5. 58.

(కను తిరుగలి – దృష్టి భ్రాంతి.)

తిరుగలి^{2} వి. దే. (తిరుగు+కలు+ఇ^{3}.) పిండి మొదలగునవి విసరు శిలాయంత్రము, ఘరట్టము.

కం. ... ఘరట్టంబు తిరుగ లనఁ జను శర్వా.
ఆంధ్ర పదాకరము. పరికరవర్గము. 80.

తిరుగవేయు స. క్రి. (తిరుగన్+వేయు.) త్రిప్పు, వ్యత్యస్తముచేయు.

కం. అని నిశ్చయించి హస్తం,బున జలములు పూని
తల్లి పొమ్మని ప్రోక్షిం,చిన మాయగోవు పడుచుం,
గనుగ్రుడ్లం దిరుగవేసి కాలము చేసెన్. వరాహ.
10. 40.

(వ్యావ.) అట్లు తిరుగవేసినారు, చాఁప తిరుగవేసినారు.

తిరుగా(గులా)డు అ. క్రి. (తిరుగు+ఆడు స్వార్థమున.) తిరుగు, సంచరించు, పరిభ్రమించు.

చం. ... ఇది ధర్మనందను మఖాశ్వము దీనికి నై
ప్రయాస మొం,దనిమిషరాట్సుతుండు దిరుగాడెడు
నేనలతోడ వంచు మున్,వినఁబడు ... జై. భా.
8. 125.

గీ గోఁచి విడిపించి వలపులు గొల్పి నిచ్చ,వెంటఁ
దిరుగాడఁ జేయు నవ్విటిలోనఁ, గలుగు వెల
యాండ్రగమి పొల్పువలకుఁ దిగిచి. యయా.
1. 13.

ద్వి. వెఱవకు తేలెమ్మ విపినంబులోనఁ, దిరుగాడ
నేల యిత్తెఱఁగున ... ద్వి. నల. 4. 195.

(చుట్టుదిరుగు, వలయాకారముగాఁ దిరుగు)

ఉ. ... మూ,కాసురసూకరంబు దిరుగాడె వడిన్
శరఘాత వేదనన్. హర. 7. 46.

(వ్యావ.) వాఁడు పనిపాటలు లేక తిరుగులాడుచున్నాఁడు.

తిరుగు(ర్గు) - తిరువు అ. క్రి. (క. తిరుగు. త తిరుహు.) 1. సంచరించు, పరిభ్రమించు.

చం. సురపతిదాడి నంబునిధిఁ జొచ్చిన యద్రులు
నిచ్చ లప్పురిన్, దిరుగఁగ నాత్మఁ గోరి .... విక్ర.
1. 86.

ఆ. ... అంతరిక్షమునను హంస లెల్ల, బిందుకట్టి
తిరుగుచుండె వాతోద్ధూత, శారదాభ్రశకల చయ
ముఁబోలె. భార. అర. 2. 13.

సీ. వెలఁది యల్లచటితీవెలఁ దిర్గి కూయుకోవెల
దిరంబుగఁ జేరువిడుదు లివియు. శుక. 2. 27.,
ఆము. 6. 12.

2. మెలఁగు, ప్రవర్తించు.

కం. వరనాథుఁ గొలిచి యలవడఁ, దిరిగితి నాకేమి
యనుచుఁ దేకువ లేమిన్, మరియాదదప్పి మెలఁ
గినఁ, బురుషార్థంబునకు హాని పుట్టక యున్నె.
భార. విరా. 1. 122.

గీ. వనజముఖులార నాసరివారిలోన, పిరుల
మెఱయుచుఁ దల యెత్తి తిరుగవచ్చు. కాశీ.
4. 35.

ఆ. కలిమి గలుగుపట్లఁ గాంతునకును ప్రియం,
బొనరఁ జేయ వచ్చు నుచితవృత్తిఁ, బేదతనము

వందుఁ జెనిమిటిమనను రాఁ, దిరుగ నేర్చినదియె గరిత యనఘ. కుచేల. 1. 38.

3. (చుట్టు) ఆవరించు.

కం. చుట్టంబులుఁ జెలులుం దన, చుట్టుఁ దిరిగి యుండ ముదము సొంపెసలారన్. నైష. 2. 84.

గీ. పరిఖ గుడివోలెఁ దనచుట్టుఁ దిరిగియుండ. నైష. 2. 38.

4. తిరుగఁబడు, ఎదుర్కొను

కం. పోరానిపట్లఁ బొడుచుట, వైరిబలము దిరుగ జయము స్వర్గము నగు నా, నారూపయంత్ర తంత్రా.కారాదులపట్లఁ బ్రజనె కలియింపఁ దగున్. ఆము. 4. 254.

5. మరలు, (క.) మరలిపోవు, వెనుదీయు.

కం. తిరిగిన పందల నేటికిఁ, బురికొల్పఁగ నున్న వారు పోదురుగాక .... భార. భీష్మ. 2. 52.

గీ. తిరుగఁ డొకమాత్రమున వచ్చు బిరుసుఁ జూడు. శశా. 3. 245.

ఆ. పదరి కృష్ణ దాఁటి పదపద మని వచ్చి, యొక్కమన్నె వాని కోర్వ లేక, తిరిగినట్టులయ్యెఁ దెలియంగ రాయల, యెదుటఁ బడిన రిపులు బ్రదుకఁ గలరె. కృష్ణ. 3. 44., ఆం.భా. 3.114.

(చ) మరలివచ్చు.

చం. హరిహయుఁ డాగ్రహోజ్జ్వలితుఁ డైయనిఁ బాఱుదిశాధినాథులం, దిరుగుఁడు పోకుపోకుఁడని తిట్టి యదల్చి .... పారి. 5. 14.

సీ. వెల యొప్పు కవలఁ బో విఱుచు మోవియుఁ గోప మొదవెడు చూపు మోమోటఁ ద్రిప్పఁ, దిరిగిన సస్మితోక్తియుఁ జూపు టొయ్యారము ... ఆము. 2. 22.

(ట) మరలమరలవచ్చు. పునఃపునరావృత్తమగు.

సీ. ప్రతియుగంబునను నేపట్టణంబునకును దివ్యాభిధానంబు దిరుగుచుండు కాశీ. 3. 103.

వ. ... తృతీయంబైన ద్వాపరయుగంబు తిరుగు సమయంబున ... భాగ. 1, 82. (శ. ర. పా. తీఱు. ముద్రి. పా.).

6. (గత్యాదులందు) పరివర్తనము నొందు, మాఱు.

సీ. ... సవిత దిరుగ, యజ్ఞోపవీతపద్మాక్షమాలికలతో యోగపట్టిక గూడి యుఱము మెఱయ. ఆము. 4. 190.

కం. ఊఁదుకొనఁబడు మధూళిక. యోడికలకుఁ గ్రిందఁ గ్రమ్మియుండెడు తేంట్లన్, నీడలు దిరిగియుఁ దిరుగని, జాడఁ దరు ల్వొలిచె నవ్వసంతపు వేళన్. ఆము. 5. 137.

7. గుండ్రముగా భ్రమించు, చక్రభ్రమణము చేయు.

మ. ధరణీచక్రము దిర్దిరం దిరిగె ... భార. ద్రో. 5. 377.

చం. ఉరుజవశాలి యత్తురగ ముల్మొకచక్రవయావలంబి యై, తిరుగురయంబుచేత నెడ త్రెవ్వక కుమ్మరి సారెచాడ్పునన్, బరఁగె .... ప్రభా. 2. 84.

కం. తరిగొండఁ దరువఁ దరువం, దిరుగుడువడు నుదధిలోనఁ దీవ్రముగా ది.ర్దిరఁ దిరుగుచుఁ దరఁగల వడిఁ, దరతరమ సుపర్వసురభి దరికిం జేరెన్. హర. 6. 89.

8. పర్వడు.

సీ. కండె దిరిగి యుక్కు కంబాలతో మాఱు మలయు బాహువుల యగ్గలికతోడ. పరమ. 3. 48. (కండె – సాముచే మిక్కిలి గట్టిపడిన భుజముఖము. శ. ర.).

వ్యావ. మీసాలు మెలితిరిగి యున్నవి.

స. క్రి. 1. చుట్టు, పరివేష్టించు.

కం. ధరలో జంబూద్వీపము, నరసన్నుత లక్ష యోజనమ్ములు దానిం, దిరిగి లవణాబ్ధి యొంతయు, విరివిం గనుపట్టు లోకవిశ్రుత మహిమన్. వి. పు. 3. 45.

2. వలగొను, ప్రదక్షిణము చేయు.

కం. ఒకమాటు జలక మార్చిన, నొకమా టొక పువ్వు మౌళి నునిచిన నొకమా, టకుటిలమతి గుడిఁ దిరిగిన, సకలేప్సితముల నతండు సంపాదించున్. భీమ. 3. 169.

3. దాఁటు, తప్పు ఉల్లంఘించు.

ఆ. మాటఁ దిరుగ లేరు మానధనులు. భాగ. 8. 599.

వి. తిరుగుట, త్రిప్పుట, పర్యటనము.

సీ. త్రిమ్మట త్రిప్పట తిరుగుడు తిరుగు నాఁ

బర్యటనాఖ్యయై పరఁగుచుండు. ఆం. భా. 2. 174.

కం. తల ముచ్చుట్టులు దిరిగినఁ, దలపోయఁగ వారి లోనిదయ కడి యన్న, ట్లల నేతిరుగులు తిరిగినఁ, గలుగదు గతి విష్ణుసేవఁ గా నించుకయున్. పాండు. 4. 276. (శ. రా. పా. ఏతెఱఁగులఁ దిరిగిన ... గావింపకయున్. ముద్రి. పా.).

నాజిహ్వ తిరుగదు – నే నాడితప్పను.

మ. తిరుగ న్నేరదు నాదుజిహ్వ వినుమా ధీవర్య వే యేటికిన్. భాగ. 3. 593.

(వాడుకలోని విశేష ప్రయోగములు.)

నాతల తిరుగుచున్నది. ఆపనిలో అయిదేండ్లు తిరిగినాఁడు. వాఁడు వేశ్యలతోఁ దిరుగుచున్నాఁడు. వేసికొన్న సాతులు తిరిగి పోయినారు. కుఱ్ఱవానికంత పెద్దమాట పలుకుటకు నోరు తిరుగదు. వాఁడు రాత్రుల గస్తు తిరుగుట కేర్పరుపఁబడినాఁడు. మీవంటివారి మాటకు తిరుగుకలదా? రామబాణమునకు తిరుగులేదు. ప్రొద్దు తిరిగినది - మధ్యాహ్నము దాటినది.

జః తిపురుకట్టు, తిపురులుగొను, తిరిగించు, తిరిగివచ్చు, తిరుగఁదీయు, తిరుగఁదోడు, తిరుగఁబడు, తిరుగఁబాటు, తిరుగఁబాఱు, తిరుగఁబోత, తిరుగఁబోయు, తిరుగడ, తిరుగలి^{1}, తిరుగలి^{2}, తిరుగవేయు, తిరుగాడు, తిరుగుఁబోతు, తిరుగుడు, తిరుగుడుకొలుపు, తిరుగుడుచీల, తిరుగుడుత్రాడు, తిరుగుడుదీపస్తంభము, తిరుగుడునొక్కు, తిరుగుడుపడు, తిరుగుడుపాటు, తిరుగుడుపువ్వు, తిరుగుడుపెట్టు, తిరుగుడుబిల్ల, తిరుగుడుబిళ్ళల త్రిప్పుళ్లు, తిరుగుడుఱాయి, తిరుగుడుదల, తిరుగుబండి, తిరుగుమొగము, తిరుగువాఱు, తిరుపు, తిరుపుగట్టు, తిరుపుగొను, తిరుపుఎద్దు, త్రిప్పరి, త్రిప్పియాడు, త్రిప్పు, త్రిప్పుకొను, త్రిప్పుకొలుపుడు, త్రిప్పుడు, త్రిప్పుడుగొను, త్రిప్పుడుత్రాడు, త్రిప్పుడుపుడుక, త్రిప్పుత్రాడు, త్రిప్పులాడు, త్రిప్పుళ్ళు.

తిరుగుఁబోతు విశే. (తిరుగు+పోతు) 1. తిరుగునట్టి స్వభావము కలవాఁడు. 2. వ్యభిచారి; వ్యభిచారిణి.

సీ. ... తిరుగుఁబోతుల కేల దేవపూజ. దా. శ. 63.

తిరుగుడు వి. (√ తిరుగు) 1. పర్యటనము, సంచారము.

సీ. త్రిమ్మట త్రిప్పట తిరుగుడు తిరుగు నాఁ బర్యటనాఖ్యయై పరఁగుచుండు. ఆం. భా. 2. 174.

(వ్యావ.) వాఁడు కానితిరుగుళ్ళు తిరుగుచున్నాఁడు.

2. తిరుగుట, భ్రమణము.

వ. ... కొమరారు దోరెపుఁ ద్రాళ్ళతోడన్ దిరుగుడుల వెడంగు వడివడి దప్పునట్లు త్రాళ్ళం గట్టువడి పొట్ట లదురంగ నిక్కి పరిసెవంబులు వేయునవియును... మనుచ. 4. 27.

కం. పలువురు పిల్ల మెఱంబులు, తిరుగుడు లంతరమునందుఁ ద్రిమ్మరుటలు దు,ర్భరమత్స్యపుటము లొండొరు, లురువడి సరి చెనఁగుటలు జనోత్సుకమయ్యెన్. చెన్న. 2. 223.

3. మాఱుపాటు, వ్యత్యాసము; చిక్కు.

(వ్యావ.) ఆ లెక్కలో ఒక తిరుగుడు వచ్చినది. (బ్రౌ., శ. ర.) వాఁడు ఆ వ్యవహారములో తిరుగుళ్ళు పెట్టినాఁడు.

4. మర.

ఉదా : తిరుగుడుచీల మొ.

5. తిరుగుచీల గల యిఱుకుదాఁగలి, ఒక విధమగు పనిముట్టు (బ్రౌ.).

6. చక్రము.

గీ. సరకు సేయదు తిరుగుళ్లఁ జామపిఱుఁదు. హం. స. 4. 43. (శ. ర. పా. 'తిరుగండ్లు'. ముద్రి. పా.).

తిరుగుడు కొలుపు స. క్రి. (తిరుగుడు+కొలుపు) తిరుగఁజేయు, భ్రమింపఁజేయు.

ద్వి. తిరముగా ద్వాదశాదిత్యుల నొక్క, తెరువునఁ బోకుండఁ దిరుగుడు కొలిపె. బస. పు. 3. 485 పం.

తిరుగుడుచీల వి. (తిరుగుడు + చీల) తిరుగుడు నొక్కులు గలచీల. (మరమేకు మొ. శ. ర.).

తిరుగుడుత్రాడు వి. (తిరుగుడు + త్రాడు.). పశులను బట్టెడు సాధన విశేషము.

ద్వి. తిరుగుడు త్రాళ్లను దెఱఁ గొప్పఁ గట్టి,యురులొడ్డి జిగురుల నుసురు గాలముల. ద్వి. పల. 3. 319 పం.

తిరుగుడు దీప స్తంభము మి. వి. (√తిరుగుడు) కట్టె సెమ్మెలోని భేదము (వా.).

తిరుగుడునొక్కు వి. (√తిరుగుడు) మేకు మున్నగువానికి కోసి యేర్పఱచిన తిరుగుడుమర. (శ. ర.)

తిరుగుడు(ప)వడు అ. క్రి. 1. భ్రమణము నొందు; కలఁత నొందు, క్షోభపడు,

సీ. ఒరుచేతఁ జిక్కక తిరుగుడుఁ వడక యూర్ములు లేక తగునబ్ధి గలిగె నేవి. గీ. ఈడుజోడని పోల్పంగ నెసఁగు మాద, మంత్రి శేఖరు తిమ్మనామాత్య వరుఁడు చిత్ర భా. పీఠి. 1. 62.

గీ. మందరాచల చటుల విమర్దనమున, ఘూర్ణమానమై గాఢసంక్షోభ మెసఁగఁ దలఁకు జలనిధి నాఁ ద్రిగర్తక్షితీశు, బలము తిరుగుడు వడియె సంకులము గాఁగ. భార. విరా. 8. 173.

కం. దురవస్థం బ్రాణంబులు, తిరుగుడు వడఁ జొచ్చె ... భారా. అయో. 221.

కం. హరిసూను నివ్విధంబునఁ, దిరుగుడు వడఁజేసి మఱియుఁ దీవ్రశరములన్, వరుని చతురంగ సేవల్యను రణంబున బభ్రువాహనుఁడు సమయింపన్. జై. భా. 5. 188., అము. 6. 74.

2. చుట్టు తిరుగు, వలయాకారముగాఁ దిరుగు.

వ. ... ఆవర్త చక్రంబుల యందు గ్రహ తారకా నక్షత్రంబులు తిరుగుడు వడియె ... హర. 6. 59.

వ. ... మందరాచలంబు దిర్దిరన్ దిరుగుడుపడి యమ్మహార్ణవంబు జలంబు లన్నియు దిగంతంబులం బెదరి ... వీర. 3. 211.

3. మరలు, వెనుదీయు, మరలిపోవు.

గీ. ... భూపాలకోటి మొగ్గరము లెల్లఁ, గలఁగఁ దిరుగుడు వడ నోంగిలఁగఁ బెల్లు, గిల్లఁ దల్లడపడ రణక్రీడ సల్పె. భార. భీష్మ. 1. 268.

4. స్ఖలితమగు, జాఱు.

కం. అరయఁగ సంస్పర్శమునన, తిరుగుడువడు శుక్ల మనుట తెఱఁగే సంకల్పరతిం గలదేచోఁ గెడఁ, జరింపకుండంగ వలయు సంకల్పంబుల్. భార. శాం. 4. 306.

తిరుగుడుపాటు వి. (√ తిరుగుడు పడు.). కలఁగుట, క్షోభపడుట; క్షోభము, కలఁత.

చం. హరిఁ గని దేవదూత చరణానతుఁడై యసురేంద్రసేన నిర్జరనగరంబుపైఁ బెలుచ రాకయు నాకము బెగ్గలంబునన్, దిరుగుడుపాటుఁ జెప్పిన... నిర్వ. 3. 2.

తిరుగుడుపువ్వు వి. (√ తిరుగుడు.) 1. ప్రొద్దు తిరుగుడుపువ్వు. (ఇది సూర్యుఁడున్న వైపునకుఁ దిరుగుచుండును.) 2. స్త్రీలు తలను పెట్టుకొను చామంతి పువ్వువంటి ఆభరణ విశేషము (వా.).

తిరుగుడుపెట్టు స. క్రి. (√ తిరుగుడు.) భ్రమింపఁజేయు.

ద్వి. గురుచక్రములఁ దిరుగుడుపెట్టు పిఱుఁదు. ద్వి. పరమ 8. 222 పం. (ఇట ఔపమ్య ద్యోతకము.).

తిరుగుడుబిల్ల(ళ్ళ) వి. (√ తిరుగుడు) స్త్రీల శిరోభూషణము (శ. ర.).

తిరుగుడుబిళ్లలత్రిప్పుళ్ళు వి. బ. (√ తిరుగుడు) బాలక్రీడా విశేషము.

సీ. తిరుగుడుబిళ్ళల త్రిప్పుళ్లు జరుగుళ్లు చిటితాళమీళలు నెటికెతట్లు. హంస. 8. 146.

తిరుగుడుఱాయి వి. (√ తిరుగుడు) గిఱ్ఱునఁ దిరుగుచు పోయి తగులు పిరంగిగుండువంటి ఱాయి.

గీ. ప్రతిబలము వ్రేయుతిరుగుడుఱాళ్ల కతనఁ, గుమ్ము లానిన బంగారుగోడ లురలి, పడివమగరాలు చూర్ణమై పుడమిరాలు, నీలములచాలుఁ జూచి వర్ణించుకొనుచు. కువల. 3. 18.

తిరుగుదల వి. (√ తిరుగు.) మరలుట, నివర్తనము. (వ్యావ.) ఇప్పటికి వ్యాధి తిరుగుదలలోనికి వచ్చినది.

తిరుగుబండి వి.(√తిరుగు) వెనుకకు మరలివచ్చుబండి. (వ్యావ.) వాఁడు తిరుగుబండిమీఁద వెళ్ళినాఁడు.

తిరుగుమొగము వి. (√ తిరుగు) పెడమొగము, వెనుకకు త్రిప్పినమొగము.

(వ్యావ.) నిన్నటనుండి వానివ్యాధి తిరుగుమొగము పెట్టినది (పట్టినది).

తిరుగువాఱు స. క్రి.(తిరుగు + పాఱు.) పరివేష్టించు, చుట్టువాఱు.

సీ. తిరుకాళహస్తీశుఁ దిరుగువాఱంగ... కాళ. 4. 203.

గీ. దివిజకామిను లీరీతిఁ దిరుగువాఁటి. మనుచ. 3. 107.

తిరుచే వి. (దేవుని నూరేఁగించు) పల్లకి, వాహనము.

సీ. హారికి భూమికి నీళ కబ్ధికన్యకు నూతనాంబరాభరణంబు లర్పణములు, చేసి శృంగారముల్ చేసి హాటకరత్నదీధితు లొప్పిన తిరుచయందు, వేంచేపు చేయించి... వేం. మా. 2. 112.

తిరుచిన్నము వి. (తిరు+చిన్నము. త. తిరుచ్చిన్నం.) సన్నకాళె, ఊఁదెడు వాద్యవిశేషము (శ. ర.).

తిరుచుట్టుమాలె(లియ) వి. (తిరు+చుట్టు+మాలియ) దేవాలయమున చిన్నదేవతల నుంచుటకై ఆవరణముచుట్టును కట్టినకట్టడము.

సీ. తిరుచుట్టుమాలెలోఁ దిరమైన గణపతి యేకాంతదుంఠివిఘ్నేశ్వరుండు. భీమ. 3. 31.

సీ. తిరుచుట్టుమాలియ దివ్యలింగంబుల గుళ్ళు వజ్రంపురాకోటగోపురములు పాతాళగేహములు సోపానభాండాగార వివిధ ధాన్యాలయములు. శా. ప. మ. 70.

తిరుచూర్ణము మి. వి. (తిరు+చూర్ణము) పసుపు బియ్యము చేర్చి చేసి వైష్ణవులు నొసట నుంచుకొనెడి పొడి.

చం. కనుఁగొన నొప్పు సత్త్వగుణగర్భిత వైష్ణవరాగరేఖలో, యన ధవళోర్ధ్వపుండ్రముల యందుఁ గడుం దిరుచూర్ణ మొప్ప శోభనమగు మేనివాని... పరమ. 3. 168.

సీ. నడువీథిఁ గలనిల్వు నామంబుపట్టెలు శోభితంబగు తిరుచూర్ణరేఖ. వైజ. 2. 5.

తిరుణాము వి. (√ తిరు) వైష్ణవ దేవతాలయములో నూఁదెడు వాద్యవిశేషము.

వ. ... వీర నరసిహ్వదేవనిదేవులైన గంగామహాదేవులు శ్రీకాకొలని శ్రీవల్లభరాయనికి సమర్పించిన సువస్తువులు (పైహి) ... రు. 108 తోను, సన్నంపూస పేటు 1. ఘంటలు 3 తోను .... పిన్నలి 1. ఒత్తులు 2. పద్మతడుకులు 2. ముత్యాల తిరుణాము 1.... ఈవస్తువులు జ(ద్వి)ంచిన వారు... దా. శా. 4. 975.

తిరుణాపుతిత్తులు వి. బ. తిరుమణి మున్నగునవి ఉంచు సంచి

వ....నిరాఘాట ఝంఝా గంధవహ రభసంబునకు బెదరి చెదరి పలాయితంబులై పవనభుక్పరివృఢంబులు మఱుంగు చొచ్చిన ఘనాఘనంబుల చందంబున భుజభుజంగంబులం బవమానంబులగు తిరుణాపుతిత్తులం జెన్నారు తన్నీరు దాసళ్లను ... విప్ర. 2. 14.

తిరుదండెదీపము వి. (తిరు+దండె+దీపము) దేవుని సన్నిధిని కట్టి ప్రమిదల యందుంచు దీపము.

సీ. ఘన పద్మరాగ మకరతోరణములు నాఁ దిరుదండెదీపముల్ దేజరిల్ల. ప్రబంధ. 74.

తిరునామము వి. (తిరు+నామము) వైష్ణవులు నుదుటను నిడుపుగాఁ బెట్టుకొను బొట్టు.

ఉ. నల్లనిమేను నిల్వుతిరునామము పచ్చని బొట్టు నాభిపైఁ, దెల్లని తమ్మియుం గలుగు దేవుఁడు ... వైజ. 1. 69.

తిరునాళ్లు వి. (√తిరు - త. తిరునాళ్) శుభదివము, దేవోత్సవదినము; దేవోత్సవము.

సీ. రామానుజార్యుండు నా మఱునాఁడు శ్రీగోష్ఠిపురస్థముకుందదేవు, తిరునాళ్ళసేవ కేతెంచి... పరమ. 6. 315.

గీ. ... ఎన్ని, వేఁడినను గొం డనుచుఁ జాటు వేంకటేశు, భక్తజాలంబు తిరునాళ్ళప్రజకు నపుడు. ప్రబంధ. 57.

సీ. పణాతి వేగ మీడేటి నన్నొందెనా చేయింతుఁ దిరునాళ్ళు శ్రీధవునకు. కలు. ౪. 25.

సీ. తిరుపావడ ఘటించి తిరునాళ్ళు సేతుఁగా కరుణఁ బ్రాణేశుండు గలసెనేని. కలు. ౪. 44.

కం. తెప్పతిరునాళ్ళు రా ముద, మొప్పన్...ఆము. 2. 71. (వేదమువారి ప్రతి. పా.).

గీ. తాల్చు శస్త్రాస్త్రములు జారదంపతులకు, నసమబాణుండు తిరునాళ్ళ నన్నినాళ్ళు. క్రీడా. 212.

సీ. తిరునాళ్ళకై పోయి తిరుపతిలోఁ గొన్న నొక్కుపూసలపేరు చెక్కు నూపు. శుక. 2. 411.

గీ. బ్రహ్మతిరునాళ్ళ కరుదెంచి ఫలముఁ గాంచి, కటకకల్యాణఢిల్లీనికటజనంబు. రా. వి. 1. 36.

చం. ... సింహభూధర,ప్రభుతిరునాళ్ళకుం డిగు నుర ప్రకరంబు...ఆము. 1. 40.

తిరునీఱు వి. (తిరు+నీఱు-త-తిరునీఱ్. విన్స్లో.) శైవులు నొసట నుంచుకొనెడు గోమయభస్మము, విభూతి (శ. ర.).

తిరుపందేరము వి. (√ తిరు) దేవుని నగలుంచు కొట్టు.
కం. ఆరంగవిభుని తిరుపం,దేరంబులు తేరుముట్లు తిన్నియ లలరుం, బేరులు దీర్ఘపుఁజెంబుల్, తోరములగు గందవడియలుం గని వారల్. విప్ర. 5. 8.

తిరుపట్టెకురుచే వి. (√ తిరు) మల్లసాధన విశేషము.
సీ. ఒఱపుగఁ దిరుపట్టెకురుచ లెత్తఁగఁ బొంచముల లాడుడింకులు బోరల మెడల. గీ. బలిమి గనిపట్టి ...ప్రబంధ. 82.

తిరుపణ్యారము వి. (√ తిరు—(శ్రీ), సం. పణ్యాహారః) దేవతాదులకు నైవేద్యము చేయుపిండివంట.
కం. కూరలు నన్నముఁ దిరుప,ణ్యారముఁ బచ్చళ్లుఁ దిరుకణామధు మధురా,హారములు నవ్యధూటీ, సారుచి ముప్పూఁటలును బసాపడఁ బెట్టున్. వై. జ. 2. 131.

తిరుపతి వి. (√ తిరు) 1. విష్ణుక్షేత్రము.
ఆ. వినుము తల్లి నూటయెనిమిది తిరుపతు,లందు నెన్న వేంకటాచలంబు, రంగధామమును గరంబు సన్నుతిఁ గాంచు, గ్రహములందు శశియు రవియుఁ బోలె. పరమ. 4. 84.
వ. ... ఇట్లనూనవిభవంబు చిగురొత్త నత్తిరుపతి చొచ్చి యచ్చక్రధరునగరిమోసల నిలుచుటయు... ఆము. 4. 85.
2. వేంకటేశ్వరస్వామి యుండు పుణ్యక్షేత్రము, తిరుమల.

తిరుపతికొప్పు వి. (తిరుపతి+కొప్పు) బోడితల. (తిరుపతికి వెళ్ళిన యాత్రికులు జుట్టు స్వామి కర్పింతురు.)
చం. తిరుపతికొప్పు లందముగఁ దీర్చినబూడిద బొట్లు మంచి వే,గ్రుఱచిన మించినట్టి రుదురక్కల పేరులు...శుక. 3. 91.

తిరుపనిపిళ్ల వి. (తిరు+పని+పిళ్ళ-త. తిరుప్పణి) దేవాలయమందలి సేవకుఁడు.
వ. ... తిరుపనిపిళ్ళలు పొందళిహాల నమర్చి తెచ్చిన బంగారుతీఁగ లిప్పపూరాజనాలు...ప్రబంధ. 112.

తిరుపాట వి. (√ తిరు —త. తిరుప్పాటల్.) దేవస్తుతి గీతము, దేవుని స్తుతించుచు పాడెడుపాట.
ద్వి. పరఁగుమహాభక్తచరితలు నాద,భరితమై చనఁ దిరుపాటలు సేసి, పాడుచు నొక్కొక్క భక్తుని చరిత, వేడుకఁ బొగడు...బస. పు. 4. 858 పం.

తిరుపావడ వి. (తిరు+పావడ. త. తిరుప్పావడై. క. తిరుపావడె.) దేవతల నుద్దేశించి పఱచిన పెద్దబట్టయందుఁ గుప్పగాఁ బోసిన యన్నము; పవిత్రవస్త్రము.
సీ. తిరుపావడ ఘటించి తిరునాళ్ళు సేతుగా కరుణఁ బ్రాణేశుండు గలసె నేని. కలు. శ. 44.
ఇట్లే: తిరుపుట్టము, మొ.
కం. .... తిరుపుట్టము లుతికి వేగ దెచ్చెద దినమున్. వై. జ. 2. 115.

తిరుపు వి. (√ తిరుగు) 1. తిరుగుట, భ్రమణము (చూ. తిరుపుగట్టు).
2. జక్కిణి యను నాట్యవిశేషమునకుఁ గల యంశములలో నొకటి.
గీ. హాయలు క్రమము సిరముల యొఱపు తిరుపు, లాగు మైసరి బెళుకు పల్లటియుఁ గులుక,జక్కిణి నటించినను మెచ్చి శంభు డిచ్చె, మానితవిమాన మొక్కటి వావరేంద్ర. సమీర. 3. 217.
గీ. మెఱుఁగు మెయిదీఁగ వలగొనఁ దుఱుము బొదలఁ, దెఱవ యొక్కతె బిఱబిఱ తిరుపు గట్టె. చంద్ర. 2. 141.
3. లాగుకొనుట.
కం. దొనఁగోల (గొనుట?) గోల వేగం,బున నరి గొల్పుటయుఁ దిరుపుఁ బోరిఁ బోరి విడుపుం, జనుటయు దనుజులఁ గొనుటయు, ననిమిషులకు నైనఁ గాంచు టరు దయ్యెననిన్. కు. సం. 12. 938.

తిరుపు(లు)గట్టు అ. క్రి.(తిరుపు+కట్టు) 1. తిరుగు, భ్రమణముచేయు.
సీ. వనమదేభముఁ గట్టఁ జనెడు మావఁతులు నాఁ దిరిగినవెంటనే తిరుపుగట్టి. నిరం. 4. 69.
గీ. మృగగళగ్రాహికరముల బిగువు వదల,గల

వలలు మీటువారు మూర్ఛల మునుంగ, మిట్టివిను వీథిఁ దిరుపులు గట్టి కట్టి, రణహారులు రాఁగ నొక మహానినద మెసఁగె. కకు. 4. 98.

2. (నాట్యమున) గిరగిరఁ దిరుగు.

వ. అని మఱియు గట్టువాకట్టు చనుకట్టు గట్టి వామిటారులు కలిగొట్టుచెట్టుచుట్టు బిట్టురువడిం దిరుగు రోలంబకుటుంబపాళి వనీవనిత దిరుపుగట్టం గను పట్టుకాసెనీలిమ యంచు నెంచుచు... రా. వి. 3. 114.

గీ. చిఱుతపులితోలు గట్టు జేజేల ఱేఁడు, తిరుపుగట్టు విధంబునఁ దిరిగె గట్టు. దశా. 2. 200.

గీ. మెఱుఁగు మెయిదీఁగ వలగొనఁ దుఱుము బొదలఁ, దెఱవ యొక్కతె బిఱబిఱఁ దిరుపుగట్టె. చంద్ర. 2. 141.

ద్వి. తిరుపుగట్టెడు సురస్త్రీలకాసియల, మురువున శితికంఠములు పురుల్ విచ్చె. అ. ము. క. 2. 70 పా. 15 పం.

3. వ్యాపించు, ప్రసరించు.

చం. మరువిరితూపురూపువస మాపునొయారపుఁ జూపుఁ సూరెలం, దిరుపులుగట్ట విభ్రమవతీమణి యోర్తుక యన్నుగన్నులం, దొరల జలంబుఁ జల్లె నది దోయిటవక్త్రముఁ గప్పె రోహిణీ, చిరవిరహార్తి నొందినశశిం జిగురాకులఁ దార్చుచాడ్పునన్. వేం. పంచ. 4. 147.

తిరుపుగొను – తిరుపుగట్టు, అ. క్రి. (తిరుపు + కొను) నాట్యమున గిరగిరఁదిరుగు.

కం. ఇరువురు నేసినబాణము, నిరుబరులును దాఁకి తిరిగె నిరుదెసలకు న, క్కరి యిరుమొగముల నట్టువ, తిరుపుగొనెడు క్రమముతో నతి త్వరితగతిన్. కాశ. 4. 184.

తిరుపుటెద్దు వి. (తిరుపు + ఎద్దు)-చుట్టు తిరుగు ఎద్దు-గానుఁగయెద్దు.

ఉ. ఈ నలినాక్షి దాఁ దిరుపుటెద్దు ప్రతోదము మోపి రొప్పుచున్, గానుఁగపట్టెపైఁ దిరుగు.... క్రీడా. 103.

తిరుపుట్టము వి. (√ తిరు)-పూజ్యుల-వస్త్రము.

కం. తిరుపుట్టము లుతికి వేగ దెచ్చెద దినమున్. వైజ. 2. 115.

తిరుప్పల్లాణి వి. (√ తిరు. త. తిరుప్పల్.) దర్భశయనము, దబ్బపాన్పు.

మ. బలువిల్లమ్ములు దెమ్ము తమ్ముఁడ మదప్రారంభ గంభీరునిన్, జలధిం గాల్చెద సేసెదం గపుల కస్మద్దోఃప్రతాపంబు దిక్కులఁ బేరెక్కఁగ నంచుఁ బల్కుచు నతిక్రోధానురోధోద్ధతిం, బొలిచెం గార్ముకపాణి యత్తఱిఁ దిరుప్పల్లాణి నుల్లాసియై. చం. రా. 3. 37.

తిరుబాస వి. (√ తిరు) దేవునిపై పెట్టుకొను నొట్టు

వ. .... పట్టినవ్రతంబు చెల్లకుండినం దిరుబాసగా వర్తిల్లుచుండె...హార. 1. 14.

తిరుమ(వ)ంజనము – తిరుమజ్జనము వి. (√ తిరు. త. తిరుమంజనమ్.) అభిషేకము; స్నానము.

వ. ... వరాహస్వామి ముందట మంటపంబున నుంచి పంచామృతస్నానాదితిరుమంజనంబును ... ఆచరించి... వేం. మా. 2. 118.

చం. ... చీర సగంబు మూఁపుపై, నలవడబోఁటి దట్టి మొదలైనవి తేఁ దిరుమంజనంపువే,ళలు తఱి తప్పె నంచు నవలా భయమందుచు నిల్లు వెల్వడన్. శుక. 3. 16.

కం. తిరుకట్టె సేవఁ జేసెదఁ, దిరుమాళిహ వలికి పూసి తీర్చెద మ్రుగ్గుల్, తిరువంజనంబు దీర్చెదఁ, దిరుపుట్టము లుతికి వేగ దెచ్చెద దినమున్. వైజ. 2. 115.

తిరుమంత్రము మి. వి. (తిరు + మంత్రము) అష్టాక్షరి, నారాయణమంత్రము.

కం. కరుణాపరుఁడై ద్వయముం, దిరుమంత్రము మున్నుగాఁగ నిజకావ్యములా, కరణిఁ బరాంకుశమౌనీ, శ్వరుఁ డుపదేశించి యాత్మవసతికిఁ జనుడున్. పరమ. 5. 119.

తిరుమజ్జనము – తిరుమంజనము. మి. వి. (√ తిరు) దేవతావిగ్రహములకుఁ గావించుస్నానము, అభిషేకము.

చం. ... శో,భన మగు మేనివానిఁ దనుఁ బ్రత్యహముం దిరుమజ్జనంపు సే,వ నలరఁ జేయువాని జవవంద్యత నొప్పెడు నొక్క విప్రునిన్. పరమ. 3. 168.

తిరుమ(ణ్ణ)ణి – తిరుమన్ను. వి. (√ తిరు) వైష్ణ

వులు నొసట నుంచుకొనెడు ధవళమృత్తిక.

ఆ. నిడుదపట్టె తిరుమణియు వైష్ణవము గాని, మీర లాడు మాటతీరుఁ జూడ, నవఘ నొసలు బత్తుఁడును నోరు తోడేల, టన్నరితి దోఁచుచున్న దిపుడు. వై. జ. 3. 18.

గీ. వైష్ణవముఁ బట్టెతిరుమణివళముఁ జేసి, బ్రహ్మచర్యంబు జందెముపాలు చేసి, విటజనోచ్ఛిష్టమైన యక్కుటిలవేశ్య. యంటున నతండు బ్రాహ్మణ్య మంటుపఱచె. వై. జ. 3. 65.

మ. చిఱువవ్వుల్ దళుకొత్తు నెమ్మొగములన్ శ్రీచూర్ణపున్ రేఖడా, లొఱపౌ తిర్మణిపట్టె లుల్లసిల ...ఇందు. 5. 62.

తిరుమణివడము వి. (√ తిరు. త. తిరుమణివడం) తామరపూసలదండ.

కం. నడుముక్కు మీఁదఁ దీర్చిన, కడుఁ దోరపుఁ దిరుమణియును గావివలువ చొ, ప్పడఁ గంఠంబునఁ దిరుమణి, వడములు ధరియించి వైష్ణవపువేషము తోన్. పరమ. 3. 204.

సీ. కంఠభాగంబులఁ గమనీయగతిఁ బొల్చు తిరుమణి వడముల గరిమతోడ. పరమ. 3. 13.

తిరుమన్ను – తిరుమణి. వి. (√ తిరు) వైష్ణవులు నొసట నుంచుకొనెడు ధవళమృత్తిక.

కం. పట్టెతిరుమన్ను బెదరుకెంబట్టుచూపు. ఆము. 9. 6.

తిరుమ(ర్మ)ల వి. (తిరు+మల) వేంకటాచలము.

కం. తిరుమలదేవరను దిరిగి తిరిగి పొగడుచున్. పరమ. 2. 207.

ఆ. తిరుమలకును బోవఁ దురక దాసరి గాఁడు, కాశి పోవ లంజె గరిత గాదు, కుక్క సింహ మగునె గోదావరికిఁ బోవ...వేమన. 3. 252.

తిరుమాల వి. (√ తిరు) వనమాల, ఆకులు పువ్వులు చేర్చి కట్టిన తోమాలె.

చం. ... హారి దాల్చువక్షమం, దలి తిరుమాల... ప్రబంధ. 581.

తిరుమాళిగ(గె) వి. (√ తిరు-క. తిరుమాళిగె. త. తిరుమాళిహై.)– గురువు మున్నగువా రుండు పవిత్రగృహము; (వైష్ణవభాషయందు) గృహము.

సీ. హారి తిరుమాళిగ గరుడధ్వజాంచలం బొక కొంత గన్నపుణ్యుండు వీఁడు. వరాహ. 10. 16.

సీ. తిరుమాళిగెకును రాఁదిరదొ యున్నాళ్ళవలెఁ గాదు మించె నైశ్వర్య మోం. కృష్ణ. 2. 4.

తిరుమాళ్హ(ళిహ) – తిరుమాళిగ.

సీ. నే మేల్కనకమున్న తా మేలుకొని దేహశుద్ధియై తిరుమాళ్హ శుద్ధిచేయు. వై. జ. 2. 126.

కం. తిరుకట్టె సేవఁ జేసెదఁ, దిరుమాళిహ నలికి పూసి తీర్చెద ముగ్గుల్. వై. జ. 2. 115.

తిరుముడి వి. (√ తిరు-క. తిరుముడి) 1. జడలుగా నల్లుకొనిన జుట్టు.

ద్వి. ధర రాజ్య మొల్లక తిరుముడి దాల్చి, పరము నమ్మినతిరుపాలునిబంట బస. పు. 4. 1011 పం.

2. భక్తజనము (వైష్ణవుఁడు. అని. శ. ర.).

కం. అనుదినము వేయు దిరుముడి, కిని మృష్టాన్నముల నారగిఁపు లిడక యా, యన భుజియింపఁడు మున్నుగఁ, దనవనితయుఁ దాను నెట్టి తాత్పర్యంబో. పరమ. 4. 143. (ఇట వైష్ణవజనము, అని తాత్పర్యము.).

తిరుముత్తము వి. (√ తిరు. త. ముత్తము – ముందటి ప్రదేశము; ప్రదేశము. విన్స్లో) దేవస్థానము, దేవాలయము.

ద్వి. మ్రొక్కుచు నత్తిరుముత్తంబు లెడలి, చక్కఁ దెర్వునఁ బాదచారియై నడవ. బస. పు. 6. 761.

తిరుమేను వి. (√ తిరు. త. తిరుమేణి.) పవిత్రశరీరము.

సీ. నీలమేఘచ్ఛాయ గేలిచేయఁగఁ జాలు మానితంబగు తిరుమేనితోడ. పరమ. 1. 67.

తిరులు వి. వెట్టి. (కు. సం. వ్యాఖ్య - దీనికి ప్రయోగము తిరులుమరులుకొలుపు అని సముదాయముగనే గన్పట్టుచున్నది.)

సీ. ... ఎట్టివారినైన, గీ. నొరుల నొకవ్రేలిమిడి దిరుల్ మరులుగొలిపి, దివియమే దేవి నీయట్టి దీము గలుగ. కు. సం. 6. 674.

కం. పరమపతివ్రతలై సుర, పురములు సాధింపనున్న పుణ్యస్త్రీలె, వ్వరు గలరు చూపు చూతాం, కుంశరహతిఁ దిరులు మరులుగొలిపెద వారిన్.

కు. సం. 4. 398.

తిరువడి వి. (తిరు+అడి – శ్రీపాదము) 1. దివ్యపాదము, పూజ్యమైన పాదము.

గీ. ఇన్నిగుణములు గణుతింప నిపుడు స్వామి, వలనఁ గలవని మీతిరువడిఘుళాశ్రయింప వచ్చితి ననుఁ గటాక్షింపు స్వామి,నాథ యెవ్వరు లేని యనాథ ననివ వైజ. 2. 60.

గీ. గరిమఁ బలుమాఱు నాచార్యతిరువడిగళె,శరణ మనుపల్కు లమరంగ నరుగుదెంచి, పరమవైష్ణవులు .... పరమ. 3. 15.

(ఈ ప్రయోగమందలి 'ఘళు' 'గళు' అఱవమున బహువచన ప్రత్యయములు).

2. దాసుఁడు, భక్తుఁడు.

కం. ఇరవుకొను తెఱవు దోఁచిన, వెంవున దేవరకు విన్నవించితి నననన్, దిరువడినుడి హారువిడి మదిఁ, బరువడి రఘువీరుఁ డనియె భానుజుతోడన్. సమీర. 3. 159.

తిరువడి – భక్తుఁడగు ఆంజనేయుఁడు.

సిరియ**తిరువడి** – ఆంజనేయుఁడు.

పెరియ**తిరువడి** – గరుత్మంతుఁడు.

3. పుణ్యస్థలము, తీర్థము.

గీ. అట్టితిరువళ్లలో నరు లెట్టివారు, పుండరీకాక్షు సేవించి పూజ్యమైన,యుభయలోక సుఖోన్నతి నొందఁ గలరు. శ్రీరం. మా. 2. 35.

తిరువడికోల వి. (√తిరువడి. త. తిరువడిక్కోల్) దాసరివాని దీపస్తంభము.

వ. ... క్షుత్క్షాములై తిరిగి తిరిగి వేసరి యోసరిలిన దాసరిగుంపువారిపాల గోపాలభిక్ష భిక్షించి భక్షింపఁ దీఁకొని నిలిపిన తోరంపుఁ దిరువడికోలల రంధ్రగోళంబుల నుత్కీలంబులై మండుధగధగని జగజ్జ్యోతిదీపజాలంబుల .... ఆము. 4. 35.

(శ. ర. పా. 'తిరువళికె' కోలల' అని ప్రాఁత ప్రతిపా).

తిరువరంగము వి. (√తిరు) 1. శ్రీరంగము, ఒకానొక దివ్యక్షేత్రము.

ఆ. రమణి యితఁడు తిరువరంగం బెరియకోవె, లనుచు భిక్ష మెత్తినపుడె జనులు, వీఁడె దేవదేవి విటుఁ డన్నఁ దలవంచు,కొనఁగ వలసె వాకుఁ గువలయాక్షి. వైజ 3. 92.

ఆ. తాను మాధుకరము మానక యెప్పటి, యట్ల వైష్ణవాలయముల కరిగి, రంగవసతిఁ దిరువరంగంబె కోవెల, యనుచు భిక్ష మెత్తుకొని భుజించు. వైజ. 2. 132.

2. (ఱ.) శాలిధాన్యవిశేషము (శ. ర.).

(శ్రీరంగాలు అని శాలిధాన్యవిశేము కలదు. దానికి తమిళము తిరువరంగములు కావచ్చును).

తిరువాముడి – తిరువాయిముడి (√తిరు)

కం. తిరువాముడి పఠియించుచు, హరిభక్తులఁ గన్న భక్తి నడియఁడ ననుచున్, శిర మటు వంచుచుఁ బ్రాకృత,పురుషుల నెడగిల్లి దూరమునకున్ జనుచున్. విప్ర. 2. 31.

తిరువాయిముడి – తిరువాముడి. వి. (తిరు. త. తిరువాయ్ ముడి. తిరువాయి – పవిత్రవాక్కు గలవారు, పెద్దలు - ముడి - మాట, వచనము. 'సత్యవాక్కు' విన్స్లో. ద్రవిడవేదము (దీనియందు విష్ణుస్తుతు లుండును).

గీ. ఇవ్విధంబునఁ బట్టణం బేఁగి రంగ,ధాము సన్నిధి కరిగి యతండు దండ, వత్ప్రణామంబు లిడి తిరువాయిముడి ప్ర,బంధసూక్తుల వినుతు లర్పణ మొనర్చి వైజ. 4. 129.

తిరువారాధనము వి. (తిరు + ఆరాధనము) - వైష్ణవపరిభాషయందు - దేవతార్చన (శ. ర.).

తిరువి(ర్వి)ళక – తిర్లిక. వి (√తిరు. త. విళక్కు - దీపము) దీపము.

గీ. మెలపుతోఁ జెట్లపాదుల కలుపు దీయు, నెమ్మి దోహదధూపధూమమ్ము లిడును, సందెప్రొద్దైనఁ గసవూడ్చు మందిరమునఁ, దిరువిళకు వెట్టు ... వైజ 2. 121 (తిరువళము. ముద్రి.).

మ. జగతీజ్యోతులు కాఁగడాలు బలుపంజాయీలు మోంబత్తులున్, పగలొత్తుల్ దివిటీలు దిర్వళకలున్ ... హంస. 3.28. (తిర్వళిఘులు అపముద్రి.)

తిరువీథి వి. (తిరు + వీథి) దేవుఁ డూరేఁగువీథి.

ఉ. వేంకటశైలభర్త తిరువీథుల రా వినిచెన్ ... ప్రబంధ. 76.

తిరువీసము వి. (√తిరు) పాయసవిశేషము, పలుచని

క్షీరాన్నము.

చం. వినుము రమావిభుండు తిరువీసము నిన్నటి రేయి యారగిం,చినతఱి ... విప్ర. 5. 12.

తిరువు - తిరుగు వి.

(తిరుగుడు. భ్రమణము.)

సీ. తిరువుల లాఁగులఁ దరితీపు గల్పించి దళచంచు గతుల బిత్తరము మెఱసి. ప్రబంధ. 110.

(తిరువుగట్టు - తిరువుగట్టు, భ్రమణముచేయు.)

గీ. భావిమంథమహీధర భ్రమణరీతిఁ, దెలుపు పొలుపునఁ గిరగిరఁ దిరువుగట్టి, నబ్ధి నేకాంత లీలా విహారలోలుఁ,డైన హాటకకపట పాఠీనవిభుఁడు. దశా. 1. 225.

(ఈ రెండుదాహరణములందును 'తిరువు, తిరువు గట్టి' అనవచ్చును. పువర్ణాంత మనుటకు నిర్ధారకములు కావు. కాని ముద్రితములందట్లున్నది.).

తిరువుళ్లము వి. (√తిరు. త. తిరు+ఉళ్లము - చూ. ఉల్లము) దివ్యచిత్తము.

కం. నేరము చేసితి నెంతయు, నీరేరుహనాభ కృష్ణ నీతిరువుళ్లం, బేరీతి నానతీవే, శ్రీరంగా రంగరంగ సేవకఫలదా. విప్ర. 3. 43 (తిరువెళ్ళము. ముద్రి.)

తిరోగతుఁడు సం. విశే. (అ. ఆ. అ.) మఱుఁగు పడిన వాఁడు. 2. అడ్డుగా వెళ్ళినవాఁడు.

తిరోధానము సం. వి. అ. న. 1. అంతర్ధానము. మఱుఁగుపాటు, మాయ మగుట. 2. ముసుఁగు, గవుసెవ.

తిరోభావము సం. వి. అ. పుం. మఱుఁగు పడుట.

తిరోహితుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. మఱుఁగు పడిన వాఁడు, మాయమైన వాఁడు. 2. ఆచ్ఛాదితుఁడు, కప్పఁబడినవాఁడు.

తిర్యక్కు సం. విశే. (చ్. తిరశ్చీ. చ్.) 1. వక్రము, వంకరైనది. అడ్డముగాఁ బోవునది (జంతువు.). 3. అడ్డముగానున్నది. వి. చ్. పుం. 1. మృగము. 2. పక్షి.

తిర్యక్ప్రమాణము సం. వి. అ. న. అడ్డకొలత.

తిర్యక్ప్రేక్షణము సం. వి. అ. న. ఓరచూపు, అడ్డచూపు.

తిర్యక్స్రోతస్సు సం. వి. స్. పుం. అడ్డంగా నుండు ఆహారనాళము కలది - పశుపక్ష్యాది తిర్యగ్జంతువు.

తిర్యగము సం. వి. అ. పుం. కన్నుఁగవయందు చేయు చుంబనము.

సీ. చెవుల నిమిత్తంబు చెక్కుల స్ఫుటితంబు నధరోష్ఠమున భ్రాంత మడరఁ గన్నుఁ, గవఁదిర్యగంబును గక్షదేశంబులఁ బ్రథితంబు చనుదోయి నధరకంబు. హంస. 5. 148.

తిర్యగ్గము సం. విశే. (అ. ఆ. అ.) అడ్డముగా నడచునది. వి. అ. పుం. 1. మృగము. 2. పక్షి.

తిర్యగ్జనము సం. వి. అ. పుం. తిర్యగ్జంతువు. (పక్షి, మొ.).

శ్లో. యదద్భుత క్రమపరాయణ శీల శిక్షాస్తిర్యగ్జనా అపి కిము శ్రుతధారణా యే. భాగ. 2. 7. 46.

తిర్యగ్జాతి సం. వి. ఇ. స్త్రీ. పశుపక్ష్యాదిజాతి. (వ్యతి-మనుష్యజాతి.).

తిర్యగ్యానము సం. విశే. (అ. ఆ. అ.). అడ్డముగా నడుచునది. వి. అ. పుం. 1 ఎండ్రి, పీత. 2. పశువు 3. పక్షి. 4. అడ్డముగాపోవుట.

తిర్లిక - తిర్విళక. వి. (త. తిరువిళక్కు.). 1. దేవతా సన్నిధిని పెట్టు దీపము 2. దీపము. (బ్రౌ. తిర్లిక. అని. వా.).

తిఱికి వి. (త. తిరుక్కై.). మత్స్యవిశేషము.

సీ. ... ఉలుచ నాఁ దిఱికి నా మలుఁ గనఁగ, బొమ్మిడాయ యనంగఁ బొలుపారుచుండును మత్స్య భేదంబులు .... ఆం. భా. 1. 150. (చి. ని., శ. ర. తిరికి. ముద్రి).

తిఱ్ఱి¹ వి. బుట్టవలె తాటియాకులతో నల్లిన మత్స్యగ్రహణ సాధన విశేషము.

గీ. కొడమతి జిడ్డకొడమ ద్రొబ్బుడుపటంబు, చాఁప యెత్తెల గూడయుఁ జల్లు దూఁడు,లుంట గాలంబు తెరదీము లుసురుగాల,ము ... హంస. 4. 184.

తిఱ్ఱి² - తిఱ్ఱిగొట్టు. విశే. తిరపగొట్టు, విరక్తుఁడు కాక బిచ్చమెత్తువాఁడు, భిక్షుకుఁడు.

సీ. అవిరక్త భిక్షుకుఁడలరును బికిరాలమారి బికాని బికారి తిఱ్ఱి,గొట్టు తిఱ్ఱి తిరిపగొట్టు నా ... ఆం. భా. 2. 176.

ఱ : తిఱ్ఱిగొట్టు.

తిఱ్ఱిగొట్టు – తిఱ్ఱి^{2}. విశే. (తిఱ్ఱి^{2} + గొట్టు – స్వార్థము న.). తిరిపగొట్టు, విరక్తుఁడు కాక బిచ్చమెత్తువాఁడు, భిక్షుకుఁడు. ఆం. భా. 2. 176.

తిలంతుదుఁడు నం. వి. అ పుం. తిలఘాతుకుఁడు, తెలికవాఁడు.

తిలక నం. వి. ఆ. స్త్రీ. 1. హారవిశేషము. 2. ఒకానొక వృత్తము.

శ్లో. సగణ ద్వితయం భవతీహ యథా, రసవర్ణపదా తిలకేతి తదా. (వాచ.).

తిలకటము నం. వి. అ. న. తిలరజస్సు, నువ్వుపుప్పొడి.

తిలకము నం. విశే. అ. పుం. న. (ఇది తఱచు సమాసాంతములందే ప్రయుక్తము) శ్రేష్ఠము. వి.అ.పుం. 1. బొట్టుగు (వృ. వి.). 2. నువ్వుమొక్క. 3. కురవకము, ఎఱ్ఱగోరంట (వృ. వి.). 4. తిలకాలకము. పుట్టుమచ్చ. 5. చర్మము మీద నల్లని పొడలుగా లేచు రోగ భేదము. 6. అశ్వభేదము, నల్లగుఱ్ఱము (శ. ర.). పుం. న. బొట్టు. న. 1. క్లోమము. కడుపులో కుడిప్రక్క ఎఱ్ఱఁగానుండు మాంసము. 2. నల్ల సౌవర్చలము. 3. (సంగీత.) ధ్రువకము.

తిలకల్కకము నం. వి. అ. పుం. పిణ్యాకము, తెలికపిండి.

తిలకాలకము నం. వి. అ. పుం. 1. పుట్టుమచ్చ. 2. నల్లని మచ్చలు గల్గు రోగభేదము.

తిలకాశ్రయము నం. వి. అ. పుం.-బొట్టుపెట్టుకొనెడు చోటు – నుదురు, నొసలు.

తిలకించు అ. క్రి. 1. కనఁబడు, పొడచూపు; వ్యక్తమగు.

శా. నోరం జేతులు రెండు గ్రుక్కికొనుచు న్మోమెల్ల బాష్పాంజన,స్మేరంబై తిలకింప నేడ్చుచు... హరి పూ. 5. 170.

గీ. సరసకింశుక కోరక సంచయంబు, చెలువు తిలకించె భావినృసింహ దేవు, దీవ్రనఖ పంక్తి ప్రకట దైతేయరుధిర, సేకరుచి నొప్పు తెఱఁగు సూచించునట్లు. నృసిం 2. 63.

గీ. సొలపు వలపును దిలకించు చూడ్కిఁ జూచు, నాటుఁజూపున మరులుకొనంగఁ జూచుఁ, దారతారామనోహరు ... కవిరా. 2. 13.

2. నిదానించు.

సీ. బాలరసాలంబుపైఁ గేలు సాఁపదు తిలకించి చూడదు తిలకతరువు. విక్ర. 1. 133.

కం. కిలకించిత రసపూరముఁ, జిలికించి కటాక్షవీక్షచే నలినాక్షుల్, తిలకించి చూచి నప్పుడు, పులకించక నరులదేహములు లోహములే. వైజ. 2.21.

న. క్రి. 1. వీక్షించు. చూచు.

కం. ... పొసఁగన్, బలుకఁగ నేర్తుగదా యని, చిలుకం దిలకించి ప్రియము చిలుకం బలికెన్. విక్ర. 7. 68.

సీ. ఇటు నిఁడుచేటి పాలిటి కలంకులు దీర్చుగేస్తుగుబ్బలిఁ దిలకించినాఁడ. ప్రబంధ. 149.

సీ. కనుగొనెఁ దిలకించెఁ గాంచెఁ జూచెను గనె ననఁగను గనియె నం చనఁ దెలంగు. ఆం భా. 3.122., శుక. 2. 299.

2. ఆదరముతోఁ జూచు, ఆదరించు.

శా. ... కుకవి ప్రణీతకృతి సామాన్యకృతింబూనిపై, పైవన్నెల్పచరింప దానిఁ దిలకింపంబోరు ధీరోత్తముల్. వసు. 1. 11.

3. ఎంచు, భావించు.

కం. ప్రియ మొక్కటి యేఁ జెప్పెద, నయవినయనిధీ మనంబునం దీవు గడుం, బ్రియముగఁ దిలకింపుము. .... హరి. ఉ. 7. 23.

4. మెచ్చు. మెచ్చుకొను.

గీ. ... సుగుణాలవాలుఁ గృపావిశాలుఁ, జూచి తిలకించి పులకించి చోద్యమంది. భాగ. 10 పూ. 112.

గీ. సోయగముఁ గాంచి తిలకించి సొబగుమించి, మరులు గెరలించి కెరలించి మది గరంచి, యరమరలు దీఱ లాలించి యామతించి, కలికి తొలి కూటమి విభుండు తులకరించె. కృ. శకుం. 3. 50.

5. దిద్దు, పెట్టు.

సీ. తిలకంబు కస్తూరిఁ దిలకించి చొళ్ళెంబు చెంగులపాగతోఁ జెన్నుమీఱ. గీ. ... ఒకఁడు వచ్చె ... ద్వా. 11. 133.

6. చేయు.

చం. సలిలముఁ జొచ్చినం గనకశైలముఁ జేరిన వైరివీరులం, గెలిచిన రాజసేవఁ దిలకించిన వేదము లభ్యసించినం. గళల తెఱం గెఱింగిన ఖగత్వము దాల్చినఁ గర్మనిఘ్నతా,కలన నభావ్యమైనపని గాదు వినాశము లేదు భావికిన్. భర్తృ. నీతి. 99.

తిలకిట్టము సం. వి. అ. న. తెలికపిండి.

తిలకితము సం. విణ. (అ. ఆ. అ.) తిలకము కలది.

తిలఖలి సం. వి. ఇ. ఈ. స్త్రీ. పిణ్యాకము, తెలికపిండి.

తిలఘాతు(త)కుఁడు సం. వి. అ. పుం. గాండ్లవాఁడు, తెలికవాఁడు.

తిలచిత్రపత్త్రికము సం. వి. అ. పుం. తైలకంద మనెడి వృక్షము (వృ. వి.).

తిలచూర్ణము సం. వి. అ. న. 1. నూవుపిండి. 2. తెలికపిండి.

తిలతండులన్యాయము సం. వి. అ. పుం. ఒకానొక న్యాయము (చూ. న్యాయము).

తిలతండులము సం. వి. అ. పుం. 1. ఆలింగన విశేషము. 2. పొట్టు దీసిన నువ్వులు, నువ్వుపప్పు.

తిలతైలము సం. వి. అ. న. నువ్వులనూనె.

తిలపర్ణము సం. వి. అ. పుం. శ్రీవేష్టము. (వృ. వి.) న. చందనము.

తిలపర్ణిక సం. వి. ఆ. స్త్రీ. రక్తచందనము (వృ. వి.).

తిలపర్ణికము సం. వి. అ. న. రక్తచందనము (వృ. వి.).

తిలపింజము సం. వి. అ. పుం. గొడ్డునువ్వుగింజ, పొల్లునువ్వుగింజ.

తిలపీడుఁడు సం. వి. అ. పుం. గాండ్లవాఁడు, తెలికవాఁడు.

తిలపుష్పకము సం. వి. అ. పుం. 1. విభీతకము, తాండ్ర (వృ. వి.). 2. నువ్వుపువ్వు.

తిలపేజము సం - తిలపింజము.

తిలమయూరము సం. వి. అ. పుం. ఒక జాతి నెమిలి.

తిలయంత్రము సం. వి. అ. న. నూనెగానుఁగ.

తిలరసము సం - తిలస్నేహము.

తిలలు సం. వి. అ. పుం. బ. నువ్వులు (దీనికి తెనుఁగున బహువచనాంతముగానే ప్రయోగము కలదు.).

కం.... రమ్యతిలలు...దుహిత్రా,త్మజుఁడుఁ గుతపమును బితృప్రమదకారణముల్. హరి. పూ. 2. 148.

తిలస్నేహము సం. వి. అ. పుం. నువ్వులనూనె.

తిలాన్నము సం. వి. అ. న. కృశరము, నూవులతో కలిపి వండిన యన్నము.

తిలాపత్య సం. వి. ఆ. స్త్రీ. నల్లజీలకఱ్ఱ (వృ. వి.).

తిలిత్సము సం. వి. అ. పుం. గోనసము, కొండచిలువ.

తిలోత్తమ సం. వి. ఆ. స్త్రీ. – సుందర వస్తువులలో నొక్కొక్క దానినుండి తిలమాత్రము సౌందర్యము గ్రహించి సృజింపఁబడినది-ఒకానొక యచ్చర.

తిలోదకము సం. వి. అ. న. పితరులకు నువ్వులతో తర్పణము విడుచు జలము.

తిల్యము సం. విణ. (అ. ఆ. అ.) 1. తిలలు పండునది (పొలము). 2. తిలల కనుకూలమైనది.

తిల్వము సం. వి. అ. పుం. లొద్దుగు (వృ. వి.).

తివ – తిగ.

కం. తివిరి కరవాలు సేకొని, ఱవఱవ లెసగంగ నత్తెఱవపైఁ జనుచోఁ, దివజడలరేయిద్రిమ్మరి, పువుఁబోఁడి యొకర్తు నెయ్యమున నడ్డంబై. అచ్చ. రా. సుం. 58. (తివజడలరేయి ద్రిమ్మరి పువుఁబోఁడి=త్రిజట.).

తివాసీ(సి,చీ.) వి. (హిం. తివాసీ) మేలైన చిత్రాసనము.

సీ. జాలవల్లికలు పచ్చలగద్దెపీఁట హొంబట్టు తివాసీలు వట్టివేళ్ళ, సురఁటీలు...రసిక. 1. 61.

చం. ... మెఱుంగు బంగరపువన్నె జగాబురుసా తివాసిపై, ధరణిజతో వసించెఁ బతి తళ్కుఁ దలాడలఁ జేతు లూనుచున్. ఉ. రా. 6. 128.

గీ. వచ్చి యచ్చక్రి కొల్వుతివాసిమీఁది, పచ్చగద్దియఁ గూర్చుండి ప్రజ భజింప. బహు. 1. 106. (చి. ని. పా.).

రగడ. దుద్దుకంబళ్ళు చందువలు తివాచీలు, పద్దుకుఁ గైకొన్న బలుజంబుఖానాలు. హంస. 5. 356.

చం. సకినెలపట్టెమంచమునఁ బాయనకాసితి వాసిపైఁ దురంగిక మొకమాలులేవున నొగిన్ శయనించి....హంస. 1. 69.

తివియించు స. క్రి. (√ తివియు) తివియఁజేయు.

(పైకి తీయించు.).

ఉ. ... మడుఁగుపొంతకుఁ బోయి జలంబుఁ ద్రావి యా, పట్టున మీలఁ గాంచి యొకజారువలం దివియించి యేపునన్, ద్వా. 1. 289. (ఇట పట్టించు, అని తాత్పర్యము.).

(మరలించు, త్రిప్పు.).

వ. ... అప్పుడమి ఱేఁ డూరివాకిలి వెడలి కడలి వెల్లివిరిసిన పెల్లున సకలబలంబులం గూడుకొని కుమారుని దర్పసారునిఁ గతిపయపరివారునిం గావించి కోటలో నుంచి రాజవాహనుపాలెంబుఁ దివియించెద నని...రా. వి. 5. 2.

కం. అలరుచు లంకకు నిఁకఁ బో, వలయు నని యమాత్యభృత్యవర్గము వినఁగాఁ, బలికి నలుగడల విడిసిన, బలములఁ దివియించి దైత్యపతి పయనంబై. ఉ. రా. 4. 87.

(అపహరింపఁజేయు.).

గీ. కదళి దివియించె నగ్రాంఘ్రికంబు తొడల, పెనుపు నెట్లన్నఁ బొరలపోదన నడంచు, కొన్న యాఁదోఁకపాటును గొప్పు విప్ప, మెఱయు గోర్మ్రిచ్చులను గెంపు గుఱులు గావె. ఆము. 5. 30.

తివియు – తిగియు, తిగుచు. అ. క్రి. 1. మరలు, వెనుకకుఁ దిరుగు; వెనుదీయు.

ఆ. అట్లు దివిసిపోయి యాటుఁబోటు నొడళ్ళఁ, గలయఁ గలిగి డప్పి గదిరి...భార. కర్ణ. 1. 213.

ఆ. .... అని సేయుట, నిలిపి తివియఁ బంచె బలము నెల్ల. భార. భీష్మ. 2. 263, 255.

గీ అతిరథోత్తముఁ డప్పిటియందు మేటి, కృపుఁడు తనపెంపు వాటించి గెలుచుఁ జచ్చుఁ, గాని నాలుగు దెఱఁగుల సేనలకును, దివియఁ డించుకయును వర దేవముఖ్య. భార. ఉద్యో. 4. 226.

2. ఆఱిపోవు.

గీ. పదను దివిసిన కస్తూరి ప్రాఁచియలరు, పాయఁ జాఱినకూడు నీర్వట్టుమడుఁగు, గళితమణి యగు సొమ్మునై కావఁబడియె, దుర్విదగ్ధుఁడు గౌరవ దూరుఁడగుచు. పాండు. 3. 22.

లయవిభాతి....నదు లిసుకలును జిప్పలును, మిసమిస మవన్ విగతరసగరిమ నింకెన్, వసుమతి వడన్ దివిసెఁ గుసుమఫలపత్త్రముల పస దఱిగె... వరాహ. 10. 28.

స. క్రి. 1. ఆకర్షించు, లాగు; తొలఁగించు.

కం. బలహీనుఁ డైనవానికి, వలవిఱె మోపెట్టఁ దివియ నశ్కార్ముకమున్. భార. ఆది. 7. 282.

గీ. .... ఎట్టివారినైన, నొరుల నొక్రేలిమిడి దిరుల్ మరులు గొలిపి. దివియమే దేవి నీయట్టి దీముగలుగ. కు. సం. 6. 674.

కం. అనుయు రెండవపథం, బనిమిషవర తప్ప దెట్టి యర్థమును దగు, ల్కొనఁ దివియక వెలివోని, చ్చునె బుధుఁ డూహించి చేయు సుకవిత్వంబుల్. ప్రభా. 2. 5.

ద్వి. కన్నులారఁగ నిది గనుఁగొను మనుచు, నన్నీలవేణి పయ్యెద వాయఁ దివిసి. నవ. 2. 81 పు. 12 పం.

2. పెఱుకు, ఊడఁదీయు.

కం. విను వల్లభ కన్నుండం, గనుపాపం దివియ నేర్చు గలమునిము చ్చి, వనిత తగ దిచట నుండన్ ... కళా. 3. 188.

కం. సులభమునఁ దీర్చుపనికై, బలు వగు యత్నంబు సేయఁ బతి చూచెనయే, ములుముంటఁ దివియ కడిదము, జళిపించినయట్టి బేల చందము వచ్చున్. కవిక. 2. 46.

3. పైకి లాగు, పైకిఁ దీయు.

గీ. దొవల వలుఁగులు దివియుట తొడుగుటయును, నేయుటయుఁ గాఁడుటయుఁ బయికెగయుటయును, గానరాకుండ నబ్రంబు గాఁగ నట్లు, పెనఁగుచుండిరి బీరంబు లినుమడింప. రసిక. 4. 34.

గీ. వచ్చి యరరనిరోధంబువలను చూచి, కాంతు చేష్ట యొఱింగి చేగడియ దివియఁ, గూడ దెత్తఁగ రా దింకఁ గోరివచ్చు, చెనఁటిచుట్టాలచేత బజీత నగుదు. శుక. 2. 126.

4. దిగలాగు, దించు.

శా. పట్టెం గంఠబిలంబు చెయ్యి దివియన్ రాదయ్యె వారాణసీ, హట్టస్థానమునందు వ్యాసునకు శిష్యశ్రేణి భీతిల్లఁగన్. కాశీ. 7. 107.

5. (క. తివి.) గ్రుచ్చు, నాటు.

గీ. మాట లేటికిఁ జాలింపుమా తపంబు, హరునిఁ గూర్చి సరోజపత్త్రాయతాక్షి, వధ్యు దివియంగఁ బాఁతిన వాఁడికొఱ్ఱు, యూపస్త్రిక్రియ కర్హమై యున్నె చెపుమ. హర. 4. 80.

6. మ్రింగు.

ఆ. కన్నతల్లి కన్నఁ గరుణ లే దొకవేళ, పట్టిఁ బట్టి తివియుఁ బార్థివేంద్ర, గండకముల కిట్టి గండముల్గల విఁకే, మనఁగ వచ్చు నెట్లు మనఁగ వచ్చు. దశా. 1. 137.

7. త్రిప్పు.

మ. శరసంధానముతోనె కొన్ని యడుగుల్ జౌజవ్వనన్ బాటి య,ద్ధరణిన్ గాల్కొని ద్రోణముల్ తివియుదోర్దండంబులన్ జేఁది యే,సిరి బోయల్ ... మనుచ. 4. 111.

జ: తివిరించు.

తివిరించు స. క్రి. (√ తివురు.) తివురఁజేయు.
(త్వరపెట్టు, తొందరపెట్టు).

చం. అని చెలి విన్నవించుటయు సాహితవాక్యము మున్ను విన్నయ, న్నివదముకన్నఁ దిన్ననయి నీరజలోచన యున్నకోనకుం, జనఁ దివిరింపఁ దత్ప్రియవచస్థితికన్న విరాళి నించె న,జ్జనపతికిన్ మనోజభుజ చాపలతాగుణ గుంజితార్భటుల్. వసు. 2. 5.

తివుచు — తిగుచు.

(మరల్చు, వెనుకకు లాగు.)

గీ. కలయ నేతెంచి నైషధక్ష్మావరుండు, దివుటఁ బురలక్ష్మిపై వ్రాలుదృష్టిఁ దివిచె,నాత్మ నొక్కించు కయుఁ బరాకయ్యెనేని, ప్రాణవల్లభ తన్నేమి యనునొ యంచు. నైష. 6. 16.

(తోలుకొనిపోవు.)

కం. ... మూర్ఛా, భ్రాంతుం డయ్యెన్ బలి దివి, జాంతకునరదంబు సూతుఁ డవలికిఁ దివిచెన్. దశా. 2, 426.

(లాగు, ఆకర్షించు.)

ఆ. విను సురేంద్ర పద్మజుని తేరు దివుచు సా,రంధరాఖ్యుఁడగు మరాళవిభుని, బిడ్డ నేను ... ప్రభా. 2. 6.

(ఈ యర్థములో క్రింది ప్రయోగమున నీపదము సంశ్లిష్టముగాను గావచ్చు చున్నది.)

ద్వి. మీఁది లోకములతో మించు నాకసము, రాదివ్పుఁ గ్రిందికిఁ బ్రమథేంద్రుఁ డొకఁడు. పండితా. వాద. 237 పు.

తివుట — తిగుట. వి. (√ తివురు) 1. కోరిక, ఆసక్తి, తమి, కాంక్ష.

సీ. వరుచూడ్కి ముద్దియ వదనంబుపైఁ బాఱె తివుటమై నునుఁగాంతి తీపు గ్రోలు. భార. విరా. 5. 395.

సీ. తివుటతో నిను డాసి కవయంగఁ గోరెడు వనితల కోరిక వమ్ము గాఁగ. కు. సం. 5. 553.

గీ. మాకు భుజియింప వచ్చుఁబో మనసు తివుట. హర. 2. 62.

2. ఉత్సాహము, పూనిక.

ద్వి తివుటమై నట నవద్వీపంబుఁ గడచి, యవల జంబూద్వీప మటమీఁద దాఁటి. రం. రా. కిష్కిం. 225 పు. 9 పం.

గీ. దినదినంబున కొకవింత తివుట గలిగి, జరిగె నాదంపతుల మిథస్సంగమంబు. కవిజ. 3. 122.

ద్వి. బవరాన లంకాధిపతి పదితలలు, తివుట నొక్కమ్మునఁ ద్రెళ్ళంగ నేసి. ద్వి. పరమ. 3. 257 పు.

క్రి. విశ. శీఘ్రముగా, వడిగా,

గీ. ఉద్దవిడి యురవడి హుటాహుటి చుఱుకన జఱజఱన దడద డనఁగఁ జెఱచెఱ యనఁ, దీవరము సుళ్వవైళము తివురు తివుట, వేగిరము తుఱు తన శీఘ్రమౌ గరిశ. ఆం. భా. 1. 65.

తివుడ వి. (సం. త్రిపుటః) తాళ విశేషము.

కం. వదలక ధ్రువమును మఠమును, విదితం బగు జంపె తివుడ విను మెకతాళిన్, బొదలెడి చంచత్పుటమును, మొదలగు నూటొక్క తాళములు విలసిల్లున్. ధనాభి. 2. 42.

తివురు అ. క్రి. 1. ఇష్టపడు, అంగీకరించు, ఒప్పుకొను.

కం. చ్యవనుఁడు గవిజాతుఁడు న,య్యవనీశ్వరుఁ డిచ్చె వరము లడుగుము రెండిఁ, దివిరితి మనుడు నతఁడు మీ,యవిరళ సంప్రీతి కంటె నర్థము గలదే. భార. అను, 2. 186.

ఆ. సోమశేఖరుండు భీమేశ్వరస్వామి, తివిరి నాఁడు సంప్రతిష్ఠ బొంద. భీమ. 4. 177.

2. కుతూహలపడు, తమికొను.

సీ. వడఁతి నీకరములు పట్టంగఁ దివిరి శంకించి వడంకెడుఁ గేలు సూడు. భార. విరా. 2. 47.

సీ. అమ్మహోత్సవము నెయ్యమ్మునఁ జూడంగఁ దివిరి యేతెంచిన దివిజ ఖచర, గరుడ గంధర్వ కిన్నరుల విమానము ల్వెలసిల్లె ... భార. ఆది. 7. 172.

ఉ. చాల మదించి జారజన సంగతికై తివురున్ మనంబునన్. శుక. 4. 93., పరమ. 1. 41.

3, త్వరపడు, వేగిరపడు.

కం. తివురక యింకొక్కటి విను, కవియునెడన్ వలయుఁ గన్నుఁగవయున్ మూయన్. మనుచ. 3. 101.

గీ. చెలియ మును నీవు గోరిన చెలువుఁ డిప్పు, డించువిల్కాని పని కెప్పు డెప్పు డంచుఁ, దివురుచున్నాఁడు పడకింటఁ దవిలి. ... నీలా. 3. 92.

(ఇది కొన్ని యెడల వాక్యాలంకారముగా నుపయోగింపబడును).

చం. తివిరి ధరిత్రి గొన్న సుదతిన్ మరలించుట చూడుఁ డిందఱున్, భువనము లెల్ల భీతిలఁగ భూరి శరాహతి భూమి వ్రచ్చెదన్. ఉ. రా. 8. 110.

గీ. తివిరి యొక్కటి వేఁడెద నవధరింపు. భార. ఉద్యో. 1. 109.

కం. తివిరి సుతజన్మ మెన్నం,డవు నొకో దేవరుని వలన ననుచును .... భార. ఆది. 4. 252.

గీ. పఱవ నోపక యున్న మైమఱచి పెఁటిఁ, బెనఁగియున్నను బ్రసవింప మొనసి యున్నఁ, దెవులుగొని యున్న మృగములఁ దివిరి యేయ, రెఱచి యాహారముగ మనునెఱుకులయిన. భార. ఆది. 5. 53., 4. 36.

4. కడఁగు, పూను, యత్నించు.

గీ. తెనుఁగుబాస వినిర్మింపఁ దివురుటరయ, భవ్య పురుషార్థతరుపక్వఫలము గాదె. భార. విరా. 1. 18.

సీ. హెచ్చువాసనవక్క లిచ్చి చుట్టినయాకు మడుపులీఁ దివిరెడునడపదాని. ఉ. రా. 4. 223.

5. మించు, అతిశయించు.

గీ. ఎసఁగు సంతాపభరమున నిట్టు నట్టుఁ, బొరలు శయ్యాతలంబునఁ బువ్వుఁబోఁడి, తివురు విరహానలంబున దివ్వెలెత్తఁ, జిత్తజాతుండు వత్తి దాల్చిన విధమున. ఉ. హరి. 5. 131.

6. తిరుగు, సంచరించు. (ఈ యర్థమున వర్ణవ్యత్యయముచే తిరువు, తివురు అయినది).

గీ. తనకు దార సోదరభావమునను రణ స,హాయముగఁ దివిరెడువీరు వవలజాతు, మిగులఁ గాన నీల సమాఖ్య మెఱయువాని, భూనుతాజి ధృష్టద్యుమ్ను సేన గావ. రాఘవ. 4. 119.

గీ. తేవ మీఱఁగఁ దల్పంబు డిగ్గి డిగ్గి, తేపతేపకు నిట్టట్టుఁ దివిరి తివిరి, పొలఁతి చెలువంబు మాటికిఁ బొగడి పొగడి, వసుధ వ్రాయుచు మోముఱ వాంచి వాంచి. కృ. శకుం. 3. 4.

6. కోపపడు, కోపించు.

గీ. చెండు బెండాడి రూపఱఁ జేతు ననుచు.

కం. తివిరి శరవాలు సేకొని, ఱవఱవ లెసఁగంగ నత్తెఱవపైఁ జనుచో. అచ్చ. రా. సుం. 57., 58.

8. ప్రమోయు, మాఱుమ్రోఁగు.

సీ. దెసలు బీఁటలువాఱఁ; దివురుచిందముల కోలాహలంబులకుఁ గలంగఁబడక. భార. విరా. 4. 62., ఉద్యో. 3. 406.

మ. వివిధామోదవిమిశ్రితానిల మొగిన్ వీచె న్మరుద్దుందుభుల్, దివిరెన్ ... ఉర్విం గౌరి జన్మించినన్. కు. సం. 3. 273.

ఆ. అతని చక్రరక్షులైన సత్యుని సత్య,దేవుఁ బంపి నభము దివుర నార్చె. భార. భీష్మ. 2. 74.

కం. ప్రాగ్జ్యోతిషంబు గదిసి స,దృగ్జ్యాటంకృతులు లేక దితిజులమీఁదన్, దృగ్జ్యోత్స్న జెవుఱింపఁగ, దిగ్జ్యాగగనాంతరంబు దివురఁగ నార్చెన్. ఉ. హరి. 1. 146.

9. ప్రవర్తించు; సిద్ధపడు.

తరలము ... నీవు పాం,డవకులంబు వెలుఁగఁ

బుట్టి దృఢంబుగా నృపలక్ష్మితో, నవని రాజ్యభరంబు దాల్చినయంతనుండి మఖంబులం, దివిరి యిష్టధనంబు లిచ్చుటఁ దృప్తులై రి మహాద్విజుల్. భార. ఆది. 2. 224.

అ. తమకుఁ దామె ప్రల్లదనమునఁ బనిలేని, కయ్యమునకుఁ జనరు గాని తగిన. దురములైనఁ దివురుదురు తమయంతన, పిరికికండ లేని బిరుదు మగలు. ప్రభా. 2. 60.

విణ. శీఘ్రము.

గీ. ఉద్దవిడి యురవడి హుటాహుటి చుఱుకన, జఱజఱన దడద డవఁగఁ జెఱచెఱఁ యనఁ, దీవరము సుళ్వు వైశము తివురు తివుట, వేగిరము తులు తన శీఘ్రమౌ గిరిశ. అం. భా. 1. 65.

జ: తివిరించు, తివుట.

తివ్వ – తీఁగ. వి. తీఁగ, లత (వృ. వి.).

ఉ. నొవ్వి యలంపఁ గూసెదవు నో రొకమాఱును మూయ వేలొకో,తివ్వలు కాలఁజుట్టినను దెంపఁగ లేవు తరక్షునాథ ... కేయూర. 3. 116.

తివ్వు(వు) – తిగుచు, తివుచు. స. క్రి. 1. లాగు, ఆకర్షించు; లాగికొనిపోవు.

శా...దృ,గ్జాలంబుల్ గలయంగ విచ్చి విట మత్స్యవ్రాతమున్ దివ్వుచున్, రోలంబాలక వచ్చి చూచె .... కు. సం. 8. 58.

సీ. .... ఆ యిగురుఁబోఁడి. గీ. కొప్పుఁ బట్టితివంబోవ నప్పుడంతి, ప్రాణభయమునఁ గలఁగి ... కళా. 3. 117.

మ. ... లోలోన వే, తెరువుల్ వాఱు మనంబుఁ బట్టి బలిమిన్ దివ్వంగఁ దివ్వంగ దు,స్తర దుశ్శాసిక యయ్యెఁ బూర్వవిధిఁ బ్రత్యక్షంబుగా నిమ్మహా, పురుషుం గంటిమి ... హరి. ఉ. 4. 67. (ఇట "నిగ్రహించు" అని భావము).

ఉ. హ్రీగరిమంబు వాపుచు నొకించుక లేవఁగఁ బూను మాను నా,లో గొదగొన్న సిగ్గునఁ జెలుల్ బలిమిన్ దనుఁ దివ్వఁ గోరుచున్. కళా. 7. 117.

కం. బాలుఁడు ఱో లడ్డము దివ,మూలంబులు వెకలి విటపములు విఱిగి మహా,భీలధ్వనిఁ గూలెను ... భాగ. 10 పూ. 402.

1. దిగలాగు, దించు.

కం. ఎవ్వరికిని మోపెట్టను, దివ్వను శక్యంబు గాని దృఢకార్ముకమున్. భార. ఆది. 7. 25.

ఉ. ... వ్రేఁకఁదనంబును గల్గి చేవమై, నెక్కుడఁ దివ్వ నెవ్వరికి నేగతి మానము గాక లీల నీ, వక్కతినోగ్రకార్ముకము నక్కడఁ జూడఁగ రమ్ము రాఘవా. భా. రా. బాల. 300.

3. త్రిప్పు.

మ. ధృతరాష్ట్రుండు తనూజుకీడు సమబుద్ధిం జూడ కన్నించుఁ డే,గతిఁ జన్నం జననిచ్చెఁ గాని మగుడంగాఁ దివ్వఁ డయ్యెన్ ... భార. శాం. 1. 46.

చం. భవదమలాకృతిప్రతిమఁ బర్వినయప్పుడు చూపు క్రమ్మఱన్, దివఁ గదలింప రాక సుదతిన్ గతచేష్టితఁ జేసె ... ప్రభా. 4. 74.

4. ఊడఁదీయు, తీసివేయు.

సీ. గంధామలక మిడఁ గదలింపఁ దొడవులు తిరుగఁ బెట్టఁగఁ దివ్వఁ దీఱ దపుడు. కకు. 3. 70.

ద్వి. పగలు చూచినసొమ్ము పగలు తేఁగలము, మిగిలినకడిమి నెమ్మెయిఁ దివ్వరాని, తాలముల్ గడియ లుద్ధతి మోప వ్రీలి, వ్రాలించు పెక్కైన బదనిక ల్గలవు. ద్వి. పరమ. 7. 520 పూ.

శా. ... సర్పశవమున్ నేఁ డుగ్రుఁడై వైచినాఁ, డేరితిన్ ఫణి గ్రమ్మఱన్ బ్రతుకునో హింసించునో కోఱలన్, రారే తాపసులారఁ దీనిఁ దివ రేరక్షింప రే మ్రొక్కెదన్. భాగ. 1. 476.

వ. ... అమ్మహనీయ రత్నమాలికఁ దనపయ్యెద వెలుపలికిం దిగిచినం జూచి యా జగతీవల్లభుండు. ఉత్సాహ. తివకు మట్ల యుండనిమ్ము ... కళా. 8. 190.

5. చేరఁదీయు, దగ్గఱఁదీయు.

సీ. అర్థిఁ దదారోహణాపేక్షితుండైన ధ్రువునిఁ గనుఁగొని తివక యాద,రింప కుండుటకు... భాగ. 4. 219.

6. కనిపట్టు.

కం. కడుమేటిదైన దొరచేఁ, బడినది మీసొమ్ము వెచ్చపడ నోపిన నీ,గడ కొంత దివ్వ వచ్చున్, బెడిదపురోదచే ఘటింప నేర దొకటియున్. పరమ. 5. 57. (ఈగడ=జాడ.)

తిష్య నం. వి. అ. స్త్రీ. ఉసిరిక. (వృ. వి.). (**వాచ.** తిష్యము. అ. పుం. అని కొందఱు).

తిష్యకము నం. వి. అ. పుం. పుష్యమాసము.

తిష్యపుష్ప నం. వి. అ. స్త్రీ. ఆమలకి, ఉసిరిక. (వృ. వి.).

తిష్యఫల నం. వి. అ. స్త్రీ. ఉసిరిక. (వృ. వి.).

తిష్యము నం. విశే. (అ. ఆ. అ.) 1. శుభమైనది. 2. పుష్యనక్షత్రమునఁ బుట్టినది. వి. అ. పుం. 1. పుష్యనక్షత్రము. 2. పుష్యమాసము. 3. కలియుగము.

తీ

తీ (సం. త్రి. ప్రా. తి.) వృత్తియందు తిగశబ్దమునకు వచ్చు ఆదేశము. అని శ. ర., (బ్రౌ.). - న. మూఁడు – (చూ. తీవంచ.).

తీంట్రము వి. దురద, తీఁట, కండూతి.

సీ. ... తీంట్రమ్ము కసి తీఁట .... దురద యనఁగఁ బరఁగు. ఆం. భా. 2. 129,

తీండ్ర వి. (సం. తీక్ష్ణమ్) 1. వేఁడిమి.

గీ. అతివ పూర్ణేందుభీతిఁ దదశ్మసాలఁ, దెండి యతఁ డందు నినుమడి తీండ్ర దోఁప. ఆము. 5. 146.

2. ప్రతాపము, ప్రభావము.

ఉ. .... మీ, తండ్రి .... పె.క్కండ్ర నిశాటులం దఱిమి కౌశికదైత్యుని నుక్కడంచె నా, తీండ్ర యొకించుకేవి వలదే ... రాజ. చ. 2. 19.

సీ. మీతండ్రి తీండ్ర గామింపంగ వలదె ... నార. 3. 199.

3. కోపము.

ద్వి. అట్టి వారుత్తము లటుగానఁ దీండ్ర, వలిగిన లోకంబు లన్నియుఁ గాలు. ప్రభు. 3. 84 పు, 23 పం.

4. వేగము.

గీ. ... నిగమశర్మ, తీండ్రఁ బుండ్రేక్షుకోదండు తండ్రిఁ బోలి, పరమధామంబునకుఁ బోవు పథము నందు. పాండు. 3. 110. (తేజస్సు అని వ్యాఖ్య)

5. తమి, తీవ్రవాంఛ.

శా. ...మదిన్, దీండ్ర ల్లగ్గిన వారి కేకరణి నేనిన్విద్య రాకుండునే. మనుచ. 5. 17.

సీ. సురలు బంతులు సాఁగి సుధ మిథస్స్పృహాఁ ద్రాగు తీండ్రఁ దేఁటులు పూవుఁదేనె లావ. పాండు. 2. 208.

6. ఉద్వేజనము, లతారూపమున నుండు ఒకానొక యోషధి (వృ. వి.).

సీ. ... తిప్ప, తీఁగె విష్ణుక్రాంత తీండ్రెట్టు చిత్ర మూలము దొండతీఁగె ముల్లఁగి....హంస. 4. 10.

సీ. .... తీండ్రయం చనఁగ నుద్వేజన మగు. ఆం. భా. 2. 66.

జ : తీండ్రించు, తీండ్రిలు, తీఁడిరించు.

తీండ్రము విశే. (సం. తీక్ష్ణమ్) తీక్ష్ణము, ప్రచండము.

గీ. తీండ్ర మనఁ దివర మనంగఁ దీక్ష్ణ నామ,ధేయములుగాను. జగతిని దేజరిల్లు. ఆం. భా. 1. 84- (ప్రాఁతప్రతి. పా.).

కం. తీండ్రమగు రోషమున మీ, తండ్రి నిమిత్తమునఁ జక్రి దారుణమూర్తిన్, వేండ్రము విడువఁడు ... భాగ. 7. 345.

తీండ్రించు–తీఁడిరించు, తీండ్రిల్లు అ. క్రి. (√తీండ్ర)

1. వెలుఁగు, ప్రకాశించు; మెఱయు.

వ. తీండ్రించు శశిమండలంబున వెడలు శిశిరకిరణ ప్రణాళికా మిళదమృత రసగ్రాసంబునం జేసి ... మనుచ. 6. 39.

సీ. తొలుదొల్త నుదయాద్రిశిలఁ దాఁకి తీండ్రించునని లోహమున వెచ్చనయి జనించె. మనుచ. 1. 37.

మ. ప్రతతోర్ధ్వాధర భాగపీఠ యుగళీ భాస్వత్ త్సరుస్తంభసం,స్థితిఁ దీండ్రించెడు జాళువా మొసలివాదీప్తార్చి గా. ఆము. 1. 6.

2. ప్రజ్వలించు, మంటలు గ్రక్కు. (శ. ర.).

సీ. చండ్రనిప్పులు వోలెఁ దీండ్రించు కనుమించు లెసఁగ నొండొంటిపై నెక్కఁబాఱు. మనుచ. 4. 17.

న. క్రి. నిక్కించు; తీడు.

సీ. చర్మ మెత్తుదుము రోసమున మీసములఁ దీండ్రించు ధీర చమూరు రిపులనై న. హ. న. 2.19.

తీండ్రిలు(ల్లు) – తీండ్రించే. అ. క్రి. (√తీండ్ర). (అతిశయించు)

గీ. ... విజయ, రామరాజు వసుంధరారమణుఁ

గాంచి, తాండ్రపాపయ కోపంబుఁ దీండ్రిలంగ. రంగా. 8. 254., కృ. శకుం. 1. 32.

గీ. ఆడుచున్నవి తీండ్రిల్లి యంబరమున,....వేనవేలు పయోరాశి వీచిఘటలు. భీమ. 3. 52. (పింపిళులు చి. ని. పా.).

తీఁగ –తీఁగియ, తీఁగె, తీవ, తీవియ, తివ్వ. వి. (సం° దీర్ఘా, ప్రా. దీహా°. పా. దీఘా°. క. తీగె.). (దీనిని సబిందుకముగా శ. ర. సబిందుక నిర్బిందుకములుగా చి. ని. గ్రహించినవి. హర. 1. 18. లో నిర్బిందుక ప్రాసమున నున్నది. అది కర్ణాటక సమము గావచ్చును. కాని యీ క్రింది భారత, దశకుమార చరిత్ర ప్రయోగములను బట్టి సబిందుకముగా గ్రహింపబడినది.).

1. లత, వల్లి.

సీ. తీఁగయుయ్యెల లెక్క తూఁగి యాడుచుఁ గూడి పాడెదు మత్తాళి బాలికలను. నిర్వ. 8. 30.

సీ. తీఁగలు కప్పార మూఁగి యాలతి సేయు భృంగమాలికలకు బెదరి బెదరి. దశకు. 9. 38.

సీ. సోలెడు నెలదీఁగలీలఁ గ్రాలుచు వింత చెలువంబు దలకొనఁ జేరి నిలిచి. భార. విరా. 2. 64.

చం. అలకలపొల్పు తేఁటిగము లందు .... తను కోమలంబుఁ దీఁగలదెస దృగ్విలాసము మృగంబులచే ... పెట్టెనాఁ దనువికాసము లేదెఁ దపఃప్రసంగతిన్, కు. సం. 6. 748.

గీ. కన్నె క్రొక్కాఱు మెఱుఁగుఁ దీఁగయును బోలె. నైష. 3. 88.

2. లోహతంత్రి, తంతి.

ఉదా: వీణతీఁగ, తంబుఱాతీఁగ. మొ.

సీ. తెలివి వెన్నెల వెండి తీఁగలు నిగిడించు చదలుకమ్మచ్చు బెజ్జము లనంగ. ... చుక్క లమరె. పారి. 2. 36.

3. స్త్రీలు మెడను ధరించెడు ఒక విధమైన బంగారునగ.

సీ. తీఁగయు నాణిముత్తెపుఁ బేర్లు నందిదండలు సూడిగములు గౌడసరములును. కళా. 7. 66.

సీ. బొగడలు నానుఁగ్రోవులు తీఁగ మెడనూలు కుతికంట్లు సరపణ గుండ్ల పేరు. హంస. 2. 190.

సీ. కంఠభూషాలతికలు దోఁచుఁ దీఁగ నా ... అం. భా. 3. 55.

4. యోగులుధరించు రుద్రాక్షాది కంఠమాల.

కం. వేళాకోళపుఁదీఁగలుఁ, బేలికలుఁ గళాసములును బీఱజడలు దాఁ,దాలుచు బెట్లొకామింటన్, లీలాహరిఁ దోల వింతనేర్పరియయ్యెన్. కళా. 3. 72.

5. తీఁగవలె చాఁగు జిగురు పదార్థము.

(వ్యావ.). గేదె చూలుకొని తీఁగలు వేయుచున్నది.

సా:– వెదకఁబోయిన తీఁగ కాళ్లకు చుట్టుకొన్నట్లు:– ప్రయత్నించు కార్యము అనాయాసముగ సిద్ధించుట.

ద్వి. చిక్కెఁబో నేఁడు నాచే మత్తికాఁడు, చిక్కులఁబెట్టి కాశికుని మెప్పింతు, వెదకఁ బోయినతీఁగ విస్మయం బొదవఁ, బదములఁ దగిలె నాభాగ్యంబు కతన. ద్వి. హరిశ్చ. ఉ. 537 పం.

ఇట్లే: రోయుతీఁగ కాళ్లం బెనఁగుట, మొ.

కం. విని రోయు తీఁగ గాళ్లం, బెనఁగెం దాననుచుఁ బొంగి భీష్ముఁడు.... భార. ఆది. 5. 220.

జ: తీఁగఁబోఁడి, తీఁగకానుగు, తీఁగగఱిక, తీఁగజాజి, తీఁగతిగుచు, తీఁగతుమడి, తీఁగతెంపు, తీఁగనవ్వు, తీఁగపాల, తీఁగపేరి కల్కిమగఁడు, తీఁగబచ్చలి, త్తీఁగమల్లియ, తీఁగమెఱుఁగు, తీఁగమోడి, తీఁగయుమ్మ, తీఁగ యొలుఁగు, తీఁగలువాఱు, తీఁగవిలుకాఁడు, తీఁగసరులు, తీఁగసాఁగు.

తీఁగఁబోఁడి వి. (తీఁగ + పోఁడి = తీఁగయొక్క పోఁడిమి కలది.) చక్కనియాఁడుది; ఆఁడుది.

ఉ. ఈ యెలదీఁగఁబోఁడిఁ గృపయించుక కల్గక విక్రయించుట, న్యాయము మేదినీపతికి...హరిశ్చ. 4. 87.

సీ. తేమ క్రాల్గంటియుఁ జామ పొలఁతి కొమ్మ తీఁగఁబోఁడి మడఁతి తెఱవ బోటి. ద్వా. 4. 203.

ఇట్లే: తీవియఁబోఁడి, మొ.

ఉ. కావున నీవు బంగరుమెకంబు తెఱంగున వేగ నేఁగి య, త్తీవియఁబోఁడి క్రేవలను ద్రిమ్మరుచుండిన ... అచ్చ. రా. అర. 37.

తీఁగకానుఁగు వి. (√ తీఁగ) మర్కటి (వృ. వి.). (శ. ర.).

తీఁగఁగఱిక వి. (√ తీఁగ) నిడుపుగడ్డి, గండాలి. (వృ·

వి.). (శ. ర.).

తీఁగజాజి వి. (√తీఁగ) ఒకజాతి జాజి (వృ. వి.). (శ. ర.).

తీఁగతిగుచు అ. క్రి. (తీఁగ+తిగుచు=కమ్మచ్చునఁ బెట్టి బంగారు మున్నగువానిని తీఁగలుగా లాగు) కమ్మచ్చుతో తీఁగతీయు,

గీ. తీఁగ తిగిచినగతిఁ దనతేరు మెఱయ. భార. విరా. 4. 243. (తీఁగ తిగిచినగతి=వంకర గాకుండఁగా, ఋజువుఁగా)

తీఁగతుమడి వి. (√తీఁగ) దీర్ఘమాల. (వృ. వి.). (శ. ర.).

తీఁగతెంపు విణ. (తీఁగ+తెంపు :- అనఁగా తెంపు లేనిది) అవిచ్ఛిన్నము, ఎడతెగనిది.

సీ. విశ్వంబు నెవ్వని విపుల క్రియాశక్తిఁ దిగురుచున్నది తీఁగ తెంపుగాఁగ. కాశీ. 5. 94.

తీఁగనవ్వు వి. (√ తీఁగ) తీఁగవలె సాఁగునవ్వు

సీ. పయ్యెద దిగజార్చి పాలిండ్లు పచరించు దిస్సువాఱఁగ నవ్వుఁ దీఁగనవ్వు. క్రీడా. 68.

సీ. కన్ను లార్చుచుఁ గొన్నిసన్నలు గావించుఁ దీఁగ నవ్వులు నవ్వి దిస్సవాఱు. రాధామాధవము. 5. 112.

తీఁగపాల వి. (√తీఁగ) క్షీరావి (వృ. వి.) (శ. ర.).

తీఁగపేరికల్కిమగఁడు వి. (√ తీఁగ)-వల్లీదేవిభర్త-కుమారస్వామి.

చం. ... తీఁగపేరిక,ల్కిమగఁడు తెల్లుచూలి... నా నగు గుహాఖ్యలు...ఆం. భా. 1. 44.

తీఁగ(గె)బచ్చలి వి. (√ తీఁగ) కలంబి (వృ. వి.).

సీ. ... తీఁగెబచ్చలి యనఁగఁ గలంబాఖ్య యలరు. ఆం. భా. 2. 72.

తీఁగ(గె)మల్లియ(ల్లె) వి. (√ తీఁగ) 1. ప్రాఁకి పూచు నొకజాతి మల్లె (వృ. వి.).

మ. సొరిదిం జేర్చిన తీఁగమల్లియలు ఖర్జూరంబులుం బుష్పమం,జరులున్ ...ఆము. 1. 66.

2. (బ) ధాన్యవిశేషము.

సీ. మండిగండ్రలు నాగమల్లెలు తీఁగెమల్లెలు కృష్ణనీలాలు వెలువడాలు. హంస. 4. 128.

వ. ... రెడ్డివంకెలు చౌటవడులు తీఁగెమల్లెలు సుఖభోగులు సన్ననూదులు...ప్రబంధ. 112.

తీఁగమోడి వి. (√ తీఁగ) తీఁగవలె వడ్రంగులు మున్నగువారు చెక్కు చిత్రశిల్పము (ఇట్టిపని ముత్యములు మున్నగువానితో వస్త్రాదులమీఁద కూడ చేయుదురు. శ. ర., ప్రౌ.).

తీఁగ(గె)యిమ్ము వి. (తీఁగ+ఇమ్ము) నికుంజము, పొదరిల్లు.

సీ. తీఁగెయిమ్ముల నెమ్మిసోఁగ లించుక గన్న మౌళి పింఛ మటంచు మమతఁ బొందు. ముకుంద. 2. 182.

తీఁగయెలుఁగు వి. (తీగ+ఎలుఁగు) సన్నని గొంతు, హీనస్వరము.

ద్వి. అని తీఁగయెలుఁగున నా కోమలాంగి, తన నాథుఁ బేర్కొని తా నేడ్చుకొనుచు. ద్వి. నల. 4. 393 పం.

తీఁగ(గియ,గె)లు(ల్)వా(పా)ఱు అ. క్రి. (తీఁగలు+పాఱు) తీఁగలవలె వ్యాపించు; వ్యాపించు.

ఉ. తీఁగలువాఱుపార్శ్వగతదృష్టిఁ దగం గల యంగఁ జూచినన్. కవిక. 6. 91.

సీ. చిన్నారిమైదీఁగెజిగిఁ జూచి సురపాదపంబులు తీఁగియల్ పాఱ సాఁగె. దశా. 2. 302.

సీ. ముదిమి తీఁగెలువాఱి ముంచినకైవడిఁ గడు మేన నరములు గానిపించు. నీతి. 90.

తీఁగవిలుకా(లా)ఁడు వి. (√ తీఁగ=ఇక్షులత) మన్మథుఁడు.

గీ. తుంటవిల్కాఁడు మరుఁ డించువింటివాఁడు, దీఁగవిలుకాఁడు వలరాజు...ఆం. భా. 1. 45. (ఇక్షురసాలాదులను తీఁగలుగా వర్ణించుట కవిసమయము).

ఇల్లే: తీఁగవిలుతు(ల్తు)ఁడు (శ. ర.).

తీఁగ(వ)సరులు వి. బ. (√ తీఁగ) ధాన్యవిశేషము.

గీ. తెల్లనల్ల చెన్నంగులుఁ దీవసరులు. హంస. 4. 128.

తీఁగ(గె)లుసాఁగు అ. క్రి. (తీఁగ+సాఁగు)

1. తీఁగలుగా వ్యాపించు.

సీ. ... తెలివోరఁ బ్రేపుడు తీఁగెసాఁగ. కా

6. 41.

చం. నిడుదమధూళిక ల్నడుమనే కొని తీఁగెలు సాఁగ...ఆము. 5. 123.

2. దీర్ఘమగు, నిగుడు.

సీ. కడుఁ దీఁగెసాఁగుచు బడుగునెన్నడుము మిక్కిలి గృశంబుగఁ దత్తఱిలుచు నిక్క. కళా. 7. 76.

ఆ. గబ్బిగుబ్బచన్నుఁగవ మీఁది పయ్యెద, జాఱఁ ద్రోచుఁ దీఁగెసాఁగ నవ్వు. వి. పు. 6. 19.

3. వర్ధిల్లు, అతిశయించు.

సీ. అచానమైరంగు లనుతేనెసోనచేఁ దిలకించె వనఁ గోర్కె తీఁగెసాఁగె. యయా. 5. 92.

సీ. భృంగీరవం బహంకృతిఁ దీఁగె సాఁగించెఁ బ్రోషితభర్తృకారోదనముల. మనుచ. 6. 29.

కం. ... ధృతి దానిం జెలుపఁ గోర్కి తీఁగలు సాఁగన్. కేయూర. 2. 21.

తీఁగియ(గె) – తీఁగ.

(లత, వల్లి)

గీ. అలరుఁదీఁగియతో నుద్దియైన యట్టి, కొమ్మ నెమ్మేను వలపులు గొలుపు టరుదె, కవిజ. 1. 68.

కం. చేగానుఁగాడు చెఱకుం, దీఁగెరసంబునఁ బురారిఁ దేల్పక ... హర. 1. 18. (చెఱకుం దీఁగె – చెఱుకుగడ).

గీ. ప్రమదమున నాఁచుఁ దీఁగె కొంపములఁ దూఱు. నైష. 2. 5.

(స్త్రీ కంఠాభరణవిశేషము)

గీ. తీఁగె ధరియించె గళమునఁ దీఁగెఁబోఁడి. ఇందు. 5. 58.

ఉ. శోణితశేంద్రుఁ జూడ నొకకొమ్మ వడిం బఱతెంచె నుల్లస,ద్వేణిభరంబుతో మొగవుఁ దీఁగె వలగ్నమునం దమర్చి యొ,డ్డాణము తీఁగగా నిడి మెడన్వలగో నది చాలమిన్ గొవల్, పాణుల నుండఁ గౌను మఱి బాగుగఁ గామకఁ బెట్టు కై వడిన్, కళా. 8. 139.

జ: తీఁగె మెఱుఁగు.

తీఁగె(గ)మెఱుఁగు వి. 1. విద్యుల్లత, ఉఱుములేక అధికప్రకాశముతో మెఱయుచు తీఁగవలె వ్యాపించు మెఱపు.

ఉ. పాడఱి పాన్పుపైఁ బడిన పద్మని దేహముఁ బొందె జీవుఁ డా,చేడెలు చూడ మేఘమును జెందిన తీఁగెమెఱుంగు చాడ్పువన్. వా. రా. 2. 99.

ఇల్లే: తీఁగ మెఱవు.

గీ. ఒఱపుగాఁ దీఁగె మెఱపాని మెఱయు కరణి. ప్రబంధ. 190.

2. ప్రొద్దుతిరుగుడు చెట్టు (శ. ర.).

తీఁట వి. (క. తీచె) 1. దురద, కండూతి; తమి.

సీ. ... తింత్రిటమ్ము కసి తీఁట తీవరమ్ము ... పరగుఁ గండూతి. అం. భా. 2. 129.

ఉ. చేతులతీఁట వో నిటు లశేషబలంబుల నుగ్గునేసి ... భార. విరా. 5. 157.

చం. ... ధీ,రులమదికైన నూరక విరోధ మొనర్చుచు నుండు రాజులం, బెలుచనఁ రేఁచి తెచ్చి తలపెట్టు వినోదపుఁదీఁట వోనఁగన్. హరి. పూ. 5. 92., దశా. 2. 204.

2. ఒక విధమైన గజ్జి (శ. ర.).

తీఁటకసింద, తీఁటకసివింద, తీఁటకోవెల.

తీఁటకసింద వి. (తీఁట+కసింద) కచ్చూర, రేగడిదూల (వృ. వి.).

తీఁటకసివింద - తీఁటకసింద. వి. (తీఁటకసివెంద అని శ. ర.) కచ్చూర, రేగడిదూల (వృ. వి.).

సీ. ... కచ్చూరాఖ్యగ విరాజిలుఁ దీఁటకసివింద యన ... అం. భా 2. 54.

తీఁటకోవెల వి. కండూర, దూలగొండి (వృ. వి.).

సీ. దూలగొండి యనంగ దురదగొండి యనంగఁ దీఁటకోవెల యనఁ దేజరిల్లుఁ, గండూర ... అం. భా. 2. 54.

తీఁడిరించు – తింత్రిడించు. అ. క్రి. (√తింత్రిడించు).

(ప్రకాశించు, వెలుఁగు)

గీ. త్రిభువనాస్థానపతియైన దివసకరుని, ప్రాక్ప్రతీహారపాలుండు ప్రాచినొసలి, ఘుసృణ లీలా లలామంబు బిసరుహాప్తు, తేరిసారథి యెఱ్ఱనై తీఁడిరించె. కాశీ. 3. 234.

తీఁత వి. (√తీయు). తగ్గుట (ఉదా : వఱదతీఁత).

2. ఉన్మూలించుట, పెఱుకుట (ఉదా: అఱుతీఁత).

3. బాధ (ఉదా: కాళ్లతీఁత).

తీఁపు వి. అగడము (చూ. తీఁపురము).
జ: తీఁపురము.

తీఁపురము వి. అగడము, అకార్యము.
కం. దాఁపురము లేక యీక్రియఁ, గాఁపురములు సేయుచున్న గంతలతో నీ,తీఁపురములు వాక్రుత్తురె, కాఁపుల నినువంటివారిఁ గానవె తులువా. వేం. పంచ. 4. 467.

తీకు వి. (తు. తీక్ = రుచిమంతము) సుఖము, భోగము.
ద్వి. రూపరేఖలును దారుణ్యంబు మేనఁ, జూపట్టుచుండంగ నూనసాయకుని, తీకుల నెడఁబాసి ధీవు వోలెఁ, గోకయు మొలఁగట్టుకొన కాఁడుదాన, పీగతి నీవున్న నిందలు వేఱు లాగుగాఁ జూతురేలా వచ్చి తనిన. ప్రభులిం. 4. 114 పా. 2 పం.
ఉ. లోకము లెల్ల నిండి తనలోనుగ సర్వముఁ జేసి ప్రాణులం, దీకులఁ బెట్టి యెల్లెడలఁ దీపులు నూపెడి విష్ణుమాయ .... భాగ. 6. 431.

తీక్ష్ణ నం. వి. ఆ. స్త్రీ. 1. వస (వృ. వి.). 2. సర్పకంకాళిక, సర్పవిషము పోఁగొట్టు ఒకానొక లత (వృ. వి.). 3. కపిచ్ఛువు, దూలగొండి (వృ. వి.). 4. మహాజ్యోతిష్మతి, మానేరు, ఎక్కుడు (వృ. వి.). 5. అత్యమ్లపర్ణి, ఒక జాతి అడవిదబ్బ (వృ. వి.).

తీక్ష్ణకంటక నం. వి. ఆ. స్త్రీ. కంథారి (వృ. వి.). (వాచ.).

తీక్ష్ణకంటకము నం. విశే. (అ. ఆ. అ.) వాఁడియైన ముండ్లుకలది. వి. అ. పుం. 1. ఉమ్మెత్త (వృ వి.). 2. బర్బురము, తుమ్మ (వృ. వి.). 3. గార (వృ. వి.). 4. వెఱుతురు (వృ. వి.). పుం. న. వాఁడియైన ముల్లు.

తీక్ష్ణకందము నం. వి. అ. పుం. ఉల్లి (వృ. వి.).

తీక్ష్ణకము నం. వి. అ. పుం. 1. తెల్లావ (వృ. వి). 2. ముష్కకము, మొక్కపుఁ జెట్టు.

తీక్ష్ణగంధ నం. వి. ఆ. స్త్రీ. 1. వస, వచ (వృ. వి.). 2. రాజిక, తెల్లావ (వృ. వి). 3. చిట్టేలకి (వృ. వి.).

తీక్ష్ణగంధము నం. వి. అ. పుం. 1. శోభాంజనము, మునగ (వృ. వి.). 2. రక్తతులసి. (వృ. వి.).

తీక్ష్ణతండుల నం. వి. ఆ. స్త్రీ. పిప్పలి (వృ. వి.).

తీక్ష్ణతుండము నం. వి. అ. పుం. మశకము, దోమ.

తీక్ష్ణతైలము నం. వి. అ. న. 1. స్నుహీక్షీరము, జెముడుపాలు. 2. సర్జరసము, ఒకానొక ధూపద్రవ్యము. 3. మద్యము.

తీక్ష్ణదంష్ట్రకము నం. వి. అ. పుం. చిఱుతపులి.

తీక్ష్ణదంష్ట్రము నం. విశే. (అ. ఆ. అ.) వాఁడియైన కోఱలు కలది, వి. అ. పుం. వ్యాఘ్రము, పులి.

తీక్ష్ణధారము నం. విశే. (అ. ఆ. అ.) వాఁడియైన వాదర కలది. వి. అ. పుం. ఖడ్గము, కత్తి.

తీక్ష్ణపత్త్రము నం. వి. అ. పుం. తుంబురు వృక్షము.

తీక్ష్ణపుష్ప నం. వి. ఆ. స్త్రీ. కేతకి, మొగలి (వృ.వి.).

తీక్ష్ణపుష్పము నం. విశే. (అ. ఆ. అ.) తీక్ష్ణమైన పుష్పములు కలది. వి. అ. న. 1. లవంగము (వృ. వి.). 2. ఘాటైనపువ్వు.

తీక్ష్ణఫలము నం. వి. అ. పుం. తుంబురువు అను వృక్షము (వృ. వి.).

తీక్ష్ణము నం. విశే. (అ. ఆ. అ.) 1. వాఁడియైనది. 2. చుఱుకైనది. 3. వేండ్రమైనది. 4. గట్టిది. (ఉదా: తీక్ష్ణోపాయము) 5. క్రూరము, పరుసనిది. 6. ఆత్మత్యాగియైనది, తన సుఖమును విడుచునది. వి. అ. పుం. 1. యవక్షారము. 2. శ్వేతకుశ, తెల్లదర్భ (వృ. వి.). 3. కుందురుకము అను గంధద్రవ్యము. 4. మిరియము. (వృ. వి.). 5. పిప్పలి. (వృ. వి.). 6. నల్లావ. (వృ. వి.). న. 1. ఇనుము. 2. వేఁడిమి. 3. కారము. 4. యుద్ధము. 5. విషము. 6. మరణము. 7. ఆయుధము. 8. సముద్రపుటుప్పు. 9. ముష్కకము, మొక్కపుఁజెట్టు. 10. మకరము మారి మొదలగు వానివలన భయము. 11. చవ్యము (వృ. వి.).

తీక్ష్ణమూలము నం. విశే. (అ. ఈ. అ.) గాటయిన వేరు కలది వి. అ. పుం. 1. శోభాంజనము, మునగ (వృ.వి.). 2. కులంజనము, నల్లజిలకఱ్ఱ (వృ.వి.).

తీక్ష్ణరసము నం వి. అ. పుం. యవక్షారము.

తీక్ష్ణలోహము సం. వి. అ. పుం. ఉక్కు.

తీక్ష్ణశూకము సం. విణ. (అ. ఆ. అ.) వాఁడియైన ముండ్లు గలది. వి. అ. పుం. యవధాన్యము (వ్య. వి.).

తీక్ష్ణసార సం. వి. ఆ. స్త్రీ. శింశుప, ఇరుగుడు (వ్య. వి.).

తీక్ష్ణసారము సం. వి. అ. పుం. ఇనుము.

తీక్ష్ణాంశువు సం. వి. ఉ. పుం. 1. సూర్యుఁడు. 2. అగ్ని.

తీక్ష్ణాయసము సం. వి. అ. న. ఉక్కు.

తీగ వి. తొట్టు, చెఱువుకట్టలోపలి పొలము, తటాక పూర్వప్రదేశము.

సీ. తొట్టునాఁ దీగనాఁ దోఁచుచుండుఁ దటాక పూర్వదేశాభిధ...ఆం. భా. 1. 168.

తీడు స. క్రి. (క. తీడు. త. తీట్టు.) 1. వాఁడిచేయు, పదనుపెట్టు.

ద్వి. తిరముగాఁ గరసానఁ దీడినవాఁడి, మరుని పూఁదూపుల మర్మముల్ గాఁడి. ద్వి. హరిశ్చ. పూ. 1024.

కం. వెలఁదికి మణితాటంకము, లలరు న్దిగ్విజయ కాంతు నతనుఁడు చూపుం, జిలుకులు నిశాతములుగా, నలవడ వడిఁ దీడు శాణయంత్రము లనఁగన్. నరస. 3. 81.

2. నులివెట్టు, మెలిపెట్టు.

మ. ... వీఁడు నిరాతంకత నెట్టువచ్చె నగరాట్పుత్రీ జిఘృక్షాప్రయోజనుఁడై కన్నులఁ గానఁడంచుఁ గొనమీసల్ దీడి తాల్చెన్ భుజంబున.... శూలమున్. వరాహ. 6. 109.

స్రగ్ధర ... మిథ్యాహాసాంకూరోద్గమం బాస్యమున మెఱయ నేత్రాంతముల్ గోరజాఱన్, మీసంబుల్ దీడి పల్కెన్ మృగపరివృఢ గంభీరనాదంబు తోడన్. వరాహ. 8. 20.

3. చీల్చు, చీరు.

ఉ. వాఁడి మెఱుంగుగోట జనవల్లభనందనుఁ డొక్కఁ డెంతయున్, దీడెను గేతకీదళము ... ఇందు. 5. 117.

శ్లో. ... కేతకబర్హ మన్యః, ప్రియానితంబోచిత సన్నివేశైః, విపాటయామాస యువా నఖాగ్రైః. సం. రఘు. 6. 19.

4. (పండ్లు) కొఱుకు.

ద్వి. వాఁడికోఱలఁ దీడి వడి నౌడు గఱచి. ద్వి. హరిశ్చ. పూ. 2096.

5. చిమ్ము, వ్యాపింపఁజేయు; ప్రకటించు.

గీ. వెదకి పువ్వులఁ జిదుముఁ దుమ్మెదలఁ గదుము, ఫలరసంబులఁ దీల్చుఁ జిల్కలను బిల్చు, సిరులు నలుదిక్కులను దీడి చెలులఁ గూడి, కాశి నుప్పొంగి చంద్రమతీలలామ. ఉ. హరిశ్చ. 3. 15.

చం. అనలుని గాఁడుచున్ జముని నాడుచు రాక్షసుఁ జాడుచున్ గపర్దినొసలు చూఁడుచున్ ధనదుప్రేవులు తోఁడుచు గాడ్పు కడ్పులో, గునుకులు గోఁడుచు న్వరుణుగుండియఁ దేఁడుచు వాహనేంద్రునం, దిని జవవేఁడుచున్ నృపతినేర్పులు దీడుచు వెండి వాఁడిగన్. కళా. 5. 128.

జ: తీడుకొను.

తీడుకొను స. క్రి. (తీడు+కొను) పదను పెట్టుకొను.

గీ. ఒక్కతరళాక్షి యప్సరోయువతివోలెఁ, జూచెఁ గనుఱెప్ప వెట్టక రాచవాని, రాజసంబున వల రాచరాచవాఁడు, దేఁటిఱెక్కల గఱియమ్ముఁ దీడుకొనఁగ. నైష. 6. 65.

తీతీపులాడు అ. క్రి. (తీపు^{1}లు+తీపు^{1}లు+ఆడు.) మిక్కిలి మధురమగు.

ద్వి. తమ్ముఁ డన్నను నన్న తమ్మునిఁ జూపఁ, ద్రిమ్మరి తనకోర్కి తీతీపులాడ. రం. రా. అర. 159 పా. 13 పం.

ద్వి. కఱకంటుకడకంటి కలికిచూపులును, దెలివ లోచూపులు తీతీపులాడ. ప్రభు. 2. 12 పా. 3 పం.

తీతువు(వ) వి. (సం. తిత్తిరిః) తిత్తిరిపక్షి (చి. ని., శ. ర. చూ. టిట్టిభము.).

సీ. తను నేలుదొర చిత్తమున మెచ్చుఁ దీతువుఁ జని పట్టి బిట్టొక్కజాలెడేగ. మనుచ. 4. 58.

సీ. చిందఱ లకుముకి చిఱుత తీతువ కోడి కాఱుకోడేకులనారిగాఁడు. ఆ. ఆదియైన పక్షు లతఁడు దీర్చు హంస. 3. 12.

సీ. తీతువ యనఁగను దిత్తిరి....ఆం. భా. 2. 92.

తీతువుకాళ్ళు — సన్నని పొడుగుకాళ్ళు.

(వ్యావ.). జబ్బుచేత వానికి తీతుపుకాళ్ళు పడినవి.

తీదీపు వి. (తీపు^{2}+తీపు^{2}) 1. తీవ్రబాధ.

ద్వి. సారంగధరుఁ జేరి సాఁ మేయములు, చిటిబుటి వరికట్టి చీకాకుపఱుచు, తెఱఁగున నదలించి తీదీపుఁ జేసి, ఘనతరకాలోరగము చిట్టిపట్టు,కొను గారడీఁడులాగునఁ జట్టి పట్టి. నవనాథ. 2. 69 పా. 1 పం.

2. తారాపు, ఒఱయిక.

మ. గగనద్వీపవతీకుఁ ద్రచ్చుటకుఁ దన్ గై కొన్న తీదీపుచేఁ, దగ వాటిల్లు వ్యథాతిరేకమున పూత్కారంబు గావించు జి,హ్మగభూవల్లభు కోఱలన్నిగుడు ధూమజ్యోతులో నాఁగ...లక్ష్మి. 2. 71.

తీనియ(నె) – తిన్నె. వి. 1. అరుఁగు, వితర్దిక.

మ. వెలతాతీనియ మేనుఁ జేర్చి కలకంఠీరత్న మేద్వెం దదా,కులకాషాయవిలోచనాగ్రకు కణముల్ గుప్పించి...చంద్రా. 5. 70.

గీ. మానికవు మెట్ల నెలరాలతీనెమీఁద. ఇందు. 3. 77.

2. దేవతాపూజకై యేర్పఱచువేదిక.

సీ. పూని పాఁపజగంబులోరియ నొచ్చి వెడంద తీనియ యలవర్చి దానియందు. అచ్చ. రా. యు 458.

గీ. ... ఇంకఁ దా నడిగినల్లె, తీనెఁ బెట్టుక కొలిచెదఁ గాని నేఁడు, మొదలు నామాలుగా నీవు మ్రొక్కికొనుము. శుక. 2. 448.

తీపా(పులా)డు అ. క్రి. (తీపు^{1}లు+ఆడు.).

మాధుర్యమును పుట్టించు, మధురమగు, ఇ వగు

ఉ. ... నోయగముం దమకంబు పెల్లు తీ,పాడఁగ దీనివంటి యొఱపైనమిటారిని జూడ మెందులన్. విజ. వి. 2. 102.

తీపారు అ. క్రి. (తీపు^{1}+ఆరు) 1. మిక్కిలి మధురమగు, మిక్కిలి రుచ్యమగు.

ద్వి తీపారుఫలముల దీపించుతరుల. నవనాథ. 5. 202 పా. 9 పం.

2. ఇంపారు, మిక్కిలి మనోజ్ఞమగు.

సీ. తీపారునీపల్కు దెల్లంబుగా వినఁ గానని వీనులు గండుటయును. భార. విరా. 2. 118.

ఉ. కౌరవపాండవప్రవరగౌరవలీలలు నీవు చెప్పఁ దీ,పారెడుభంగి వింటిమి గుణాకర...హరి. పూ. 1. 46.

మ. తెలినవ్వు ల్వెలిదమ్మి నెమ్మొగములుం దీపార నేపారుచూ,పులు దారై మదలోలభృంగరచనల్ పొల్పార...హరి. పూ. 9. 112. (నెమ్మొగములన్. క. ర. పా.).

3. ప్రేమపూర్ణమగు, అనురాగముతో నిండు.

సీ. దేవలోకంబున నీ విప్పు డెవ్వతఁ దీపారు పలుకులఁ దేర్చి కురులు, పుడుకుచు... భార. స్త్రీ. 2. 81.

కం. గోపికలు పొదివికొనఁగాఁ, దీపారెడి చూడ్కి తోడతిన్ననియుచితా, లాపములఁ బ్రియము సలుపుచు, నాపోవనియింపు సొంపు నభినవములుగన్. హరి ఉ. 2. 93.

తీపి – తీపు వి. (√ తీపు^{1}.) 1. మాధుర్యము; రుచి.

గీ. శిష్టజనసూక్తు లవి పెడచెవులఁ బెట్టి, తెఱవ సురతప్రియోక్తులతీపిఁ గోరు. విక్ర. 3. 41.

2. ఇచ్ఛ, అపేక్ష; ప్రేమ.

కం. ముదియనివి రెండు చిక్కెను. బ్రదికెడి తీపి యును విషయపక్షస్పృహాయున్. భాగ. 9. 578.

గీ. దేహ మేనాఁటికానాచి దీనిమీఁది, తీపి కొఱ గాదు...సుద. 2. 58.

విశే. మధురము; ప్రేమాస్పదము.

(వ్యావ.) బెల్లము తీపిగా నుండును. ఎవని ప్రాణము వానికి తీపి.

తీపు^{1} విశే. 1. మధురము; రుచ్యము.

మ...వేఁడఁగ ధర్మజుం డడుగఁ బోఁగాఁ గృష్ణుఁ డాధార్తరా,ష్ట్రులు పాలీక చలంబునం బెనఁగ నిట్లుం గూడు దీపయ్యెనే. భార. ఉద్యో. 3. 95.

గీ. నారికేళాసవపుఁదీపుటూరు పొలయ. ఆము. 2. 61.

మ. ... వేళ్ళతోఁ జెఱకు దీపంచు న్దినం బాడియే. విప్ర. 5. 15.

2. ఇష్టము, ప్రియము, ప్రేమాస్పదము.

ఉ. తేరు మరల్చు ప్రాణములు తీపన మున్ వినవే బృహన్నలా. భార. విరా. 4. 55.

సీ. నరులకు నధిప ప్రాణంబులకంటెను రూపింప నర్థంబు తీపు వినవె. భార. అర. 6. 111.

శా. భూమికిఁ గాఁగఁ బ్రాణములపోక దలంపక రౌద్రఘోర సంగ్రామము చేయు చుండుదురు రాజులు దొల్లియు నెంతదీ పాశో, భూమి .... భార. భీష్మ. 1. 15.

వి.–తీపి. (త. తిత్తిప్పు) 1. మాధుర్యము; రుచి.

మ. ఉరువజ్రంబు శిరీష పుష్పములచే నూహించు భేదింపఁ దీవు రచింపన్ లవణాబ్ధికిన్ మధుకణంబుం జింద యత్నించు నిద్ధరణి న్మూర్ఖులఁ దెల్పు నెవ్వఁడు సుధాధారానుకారోక్తులన్. భర్తృ. 1. 6.

సీ. వరుచూడ్కి ముద్దియవదనంబుపైఁ బాటి తివుటమై నునుఁగాంతితీపు గ్రోలు....భార. విరా. 5. 895.

2. ప్రేమ; అపేక్ష.

ఉ. పాపని నిద్రవుచ్చి తగుపాన్పునఁ దచ్చకటంబు క్రిందఁ దాఁదీ పెసలార నుంచి సుదతీతిలకంబు యశోద వేడుకన్. హరి. పూ. 5. 568.

శా. ... ఇచ్చోఁ బాసె దేహంబుపై, దీపుంజీకటి యింతకంటె వర మేదీ యిట్లు మన్నింపవే. కాశ. 3. 123.

3. మనోజ్ఞత, ఒప్పిదము.

వ. ... సముత్తుంగశృంగశృంగాటకవటన్మయూరంబులకోపులతీపులఁ జూపుల నిలుపుచు...వరాహ. 3. 64.

చూ: తీతీపులాడు, తీపాడు, తీపారు, తీపి, తీపులాఁడి, తీపులుగొను.

తీపు² వి. (√ తీయు.) తీవ్రవేదన, యాతన.

సీ. తెల్లగ్రుడ్డులు తేలగిల్లి తీపులు వుట్టి దోషముల్ పొందుగఁ దొట్టగిల్ల. కవిక. 5. 111.

(వ్యావ.) కుఱుపు తీపు పెట్టుచున్నది.

కం. తలనొప్పి కడుపుకుట్టుం, బలుగుఱుపుం గాళ్ళ తీపు పాటించుచు...శుక. 2. 205.

సీ. బంతులఁ దిరుగ నీ పదములనే తీపు బూరెలం దనుమాట బూటకంబె. పార్వ. 5. 180.

తీపుఁద్రాడు వి. (తీపు²+త్రాడు) వేఁటలో నుపయోగపడెడి యొకానొక సాధనము.

వ. ... జిగురుఁగండెలుఁ దీపుఁద్రాళ్ళు నొడిత్రాళ్లుఁ దలముళ్లును గొని...కాశ. 3. 46.

తీపులాఁడి విశే. (తీపు¹లు+ఆఁడి) మాధుర్యము గలది (స్త్రీ–ఇది తఱచుగా సమాసఘటితముగానే ప్రయోగములం దున్నది.).

సీ. మోవిపానక మిచ్చి మోహదంశకతృష్ణఁ దీర్పు మిప్పుడు మోవితీపులాఁడి. బిల్హ. 2. 187.

తీపులుగొను అ. క్రి. (తీపు¹లు+కొను) తమకించు. కుతూహలపడు.

వ. ... ఎప్పుడా జగదేకమాత సీతం బొడగాంచెదనో యనుచుం జూపులు తీపులుగొనం జని....భా. రా. సుం. 181.

తీయ – తియ్య. విశే. మధురము; మనోజ్ఞము; ప్రియము (దీనికి కర్మధారయమున నిగాగమము వికల్పము).

గీ. తీయవిలుఁ జీమగమి దాల్చి తినియెనేనిఁ, బొదలునావేఁడియూర్పులఁ బువ్వుఁదేరు, కమరెనే బట్టబయలగు గర్వరేఖ, విషమసాయకు విచ్చేయు విడిదలకును. పి. శకుం. 3. 190. (తీయవిలు=ఇక్షుధనువు.).

ద్వి చిఱుతనవ్వులు తీయచెయ్వులు గల్గు, తెఱవలు వలరాజుదీమంబు లనఁగ. రం. రా. ఉ. 110 పా. 11 పం. (తీయచెయ్వులు=శృంగారచేష్టలు).

కం. అనవుడుఁ దీయనివిలుదొర, కనుఁగల్వల నగవు దేరఁగాఁ గనుఁగొని నీ, మనమునఁ గలబలు కూరిమి, వినిపించితి వందు కేమి విను మని పలికెన్. చంద్రా. 3. 59.

గీ. తీయదీయనివింట లేఁదేఁటినారి, శంబరారాతి మోహనాస్త్రంబుఁ దొడిగి. శివరా. 3. 60.

తీయన – తియ్యన. విశే. 1. మధురము.

చం. చిలువసుధారసాధరల చెల్వపుఁబుక్కిటి తావిఁ దీయనై. ఆము. 5. 109.

2. ప్రియము.

చం. ఎఱిఁగి యెఱింగి మున్నతఁడె యొగ్గొనరించెను దానికే కదా, చెఱగొని వచ్చితిం బిదప సీత వృథా కథలింక నేల పెంపఱ బ్రతుకింత తీయనె...భా. రా. యు. 784.

వి. (=తియ్యన.) తియ్యఁదనము, మాధుర్యము; మనోజ్ఞత (శ. ర.).

తీయము – తియ్యము. వి. 1. మాధుర్యము; ప్రియ

త్వము, మనోహరత్వము.

ద్వి. తీయమై పద్మమేలిమి చూపవోలెఁ, దీయమై
యైరమ్మదీయమో నాఁగ. ద్వి. పరమ. 1. 11పొ.

సీ. క్రమ్మిపైఁ దొరఁగెడు కౌముదితీయంబు
సొంపునఁ దనువునఁ జొక్కి చొక్కి. నిర్వ. 6. 48.
(సొంపు=మనోజ్ఞత.).

కం. వీయమువారికి నిట్లు ద,వీయముగా నుండి
వచ్చి విపులశ్రమముల్, దీయ ముదం బొదవించి
కడుఁ, దీయము కనుపింపఁగా యుధిష్ఠిరుఁ డని
యెన్. విజ. వి. 3. 180.

1. అభిరుచి, ఆసక్తి.

కం. ఈయంబరీషు చరితముఁ, దీయంబున విన్నఁ
జదువ ధీసంపన్నుం,డై యుండు.... భాగ. 9. 153.

2. సాంత్వనవాక్యము, బుజ్జగింపుమాట.

సీ. సాంత్వనసంజ్ఞయై చనుఁ దీయ మనఁగను...
ఆం. భా. 1. 117.

తీయు అ. క్రి. 1. తగ్గు, క్షీణించు; పోవు, తొలఁగి
పోవు. (కొన్ని ప్రయోగములందు "తియ్యన్,
తియకు, తీతుము" అను రూపములు కన్పట్టుచున్నవి.
వాని సాధుత్వము విచార్యము.).

మ. ....శశిబింబస్ఫూర్తి తగ్గెన్నవో,త్పల కాంతుల్రి
హిఁ దీసె దాఁగె విరు లంతన్ గహ్వరాంతంబులన్.
విప్ర. 3. 49.

చం. తిరుగని మందరాద్రి కళదీయని పూర్ణ
శశాంకుఁ డాజులన్, సురుఁగని పార్థుఁడు .... నా.
పంచ. 1. 30.

సీ. త్రవ్వించె బలిరసాతలము దాఁకఁ దటాకములు
నీరు తీయక నిలిచి యుండ. ఘటికా. 1. 43.

సీ. కల కంఠములు నోరు కాయక వడిఁగూయఁ
బమ్మినయిల మీఁది తెమ్మ దీయ చెన్నబ. 4. 16.

స. క్రి. 1. లాగు, ఆకర్షించు.

శా. చండాశీవిషఘోర సాయకము చంచజ్జ్వాలస
మేతంబుగా, నిండారం దెగఁ దీసి లోకములు
ఘూర్ణిల్లంగ రామక్షితీ, శుం డాస్ఫోటనసేసె ...
భా. రా. కిష్కిం. 228.

సీ. కమ్మఁ దీసిన లీలఁ గనుపట్టు నెమ్మోనిమి
సమిసల్ గడు మిఱుమిట్లు గొనఁగ. సారంగ.
2. 42.

కం. జాబొమ్మకు గిలిగింతలు, నీ బోఁటని బేలు
పఱచి నేఁ డిదె చుట్టం,బై బమయించెను కన్నున్,
సాబానే బాల వాని సరసకుఁ దియకే ప్రబంధ 680.

2. లాగివైచు.

కం. గాసిలి యప్పుల వారలు, తీసిన కొఱ్ఱులును
గలవె. ... హరిశ్చ. 4. 118.

గీ. చెలువ పయ్యెదఁ జుబుకంబుచేత నదిమి, అవికె
సడలింపఁ దిలకించి రమణుఁ డెంత, సిగ్గరివె
యంచుఁ బైఁటఁ దీసినను నేగఁ, గరయుగంబునఁ
జనుదోయిఁ గప్పుకొనుచు. దశా. 3. 76.

చం. కటకట యాఁడుదానివలెఁ గంజదళాక్షుఁడు
చేరి మమ్ములం,దటవటచేసి తీసి యమృతంబు
సురాళికి. బంచిపెట్టె ... దశా. 2. 382.

3. దిగలాగు, డించు.

చం ... మరుండు తుంటవిల్, బలువిడి నెక్కుఁ
దీసె ... నీలా 3. 44.

4. కొను, పుచ్చుకొను.

చం. విటులఁ గలంచి తీయఁదగు విత్తములుత్తమ
వారకాంతకున్. విప్ర. 4. 23.

5. పట్టుకొను, వశము చేసికొను.

గీ. చెట్టు చెట్టునఁ బిట్టలు పుట్టుకొలఁది, నేతిముద్దల
వంటివి దీతు మెపుడు. ఇందు. 2. 52.

ఉ. ... ఎంతయు శక్యము గానిదుర్గ మా,భూవర
మౌళి గాంచి యొకపూఁటనె దీసెద నంచు
నుగ్రుఁడై. కృష్ణ 3. 59.

6. విడఁదీయు, వేఱుగనుంచు.

చం. ... పచవంబు చేసి యే,ర్పడ మఱి యంతలో
నతిథి భాగము తీసి లతాంగి భర్తకుం, గుడువఁగఁ
బెట్టి ... కుచేల. 1. 34.

7. (రాగము) సాగించు, ఆలాపించు.

గీ. రాగములు దీసి పాడుచు రమణ వచ్చి. భా.
రా. బాల. 66.

8. తెచ్చు.

తం. నెటికలు దీసి యుచ్చకము నేర్చి ప్రసంగము
దీసి యప్పట,ప్పటికి నుతించి మాటలను బందిరివెట్టి
సటల్ ఘటించి ము,చ్చట లెఱిఁగించి బాస సహా
జంబుగ నందఱ కన్నిరూపులై. విప్ర. 4. 23.

ఉ. ... సం,క్రందన నందనుం బిలిచి కయ్యము
దీయఁ గపీంద్రుఁ డంత వా,నిం దెగటార్చి తత్తనువు

నెత్తురుచేతులఁ ద్రిప్పి వైచినన్. చం. రా. 667. (ఇట కయ్యము = యుద్ధ ప్రసంగము అని భావము).

9. (వ్రేళ్ల సంధులను) విఱుచు.

చం. నెటికలు దీసి యుచ్చుకము నేర్చి...విప్ర.4.23.

10. తెఱచు, తెఱపచేయు.

కం...చని దిగ్గనఁ దల్పు దీసి సంభ్రమ మొదవన్. విప్ర. 5. 72.

11. త్రవ్వు.

ఉదా: వాఁడు పొలములో నూయి తీసినాఁడు.

(వ్యవహారములోని ప్రయోగవిశేషములు)

మిరియాల రసము తీసినాఁడు. పసరు తీసినాఁడు. తాళము తీసిలోపల ప్రవేశించినాఁడు. ఆ మహానుభావుఁడు మా కార్యము చెడఁదీసినాఁడు. వాఁడు తిన్నగా పనిచేయక ప్రాణములు తీసినాఁడు. కలుపు తీయని యెడల సస్యము పాడగును.

జ: తీఁత, తీదీపు, తీపు², తీపుఁద్రాడు, తీసివేఁత, తీసివేయు.

తీరము సం. వి. అ. న. తటము, దరి, గట్టు. (ఇది సమాసమున దిగ్వాచక శబ్ద పూర్వకమై తారము అనురూపమును వికల్పముగా పొందును. **ఉదా:** దక్షిణ తారము, దక్షిణ తీరము, మొ.). పుం. తగరము.

తీరి సం. వి. ఈ. స్త్రీ. శరభేదము, చిన్నదియై వేగము గలబాణము. (శే. ని.).

తీరితము సం.విణ. (అ.అ.అ.) తీర్పఁబడినది, సాకల్యానుసారముగా నిర్ణయింపఁబడినది (వ్యాఖ్యేయము, మొ.)

శ్లో. తీరితం చానుశిష్టం చ. ... మను. 9. 233.

వి. అ. న. వ్యవహారాదుల యొక్క సమాప్తి, తీర్పు.

తీరు అ. క్రి. 1. నెఱవేఱు, సిద్ధించు.

సీ. ఏ నేమి చెప్పుదు దీని నెవ్వరికిని మానుషంబునఁ దీరఁగాని దాని. భార. ఆది. 6. 264.

ఆ. వేగపడుట మేలె వినుము కార్యము దీరుఁ, దీరకుండు ... భార. ఉద్యో. 3. 220.

మ... ఒ, క్కలతా తన్వి చెలంగి పొంగు మది కాంక్షల్ దీర... మనుచ. 4. 70.

కం. ఱెక్కల కొనలం గలిగిన, యిక్కాంచన మాసపడియెదే నృప నీకే, యక్కఱ దీనం దీరెడు ... నైష. 1. 103.

2. తెగు. పరిష్కృతమగు, కుదురు.

గీ. జ్ఞాతులకు మాకు నేకార్థ సంగతులకుఁ, బాలు తీరని యర్థంబు పంచి యిమ్ము. భాగ. 8. 305.

3. స్వస్థ మగు.

(వ్యవ.) వాఁడు తీరి కూరుచుండి తంటా తెచ్చుకొన్నాఁడు.

4. తగు, యుక్తమగు.

కం. తగ వెఱుఁగ లేక యిటువలెఁ, దెగువరివై పలుక నీకె తీరెనొ... చంద్ర. 1. 142.

5. (సానఁబట్టుటచే) వాఁడి వొందు; తళుకెక్కు.

చం.... అనంగుని మామ వెలుంగు సానఁ దీ, రినకళ వాఁడి తూఁపు గిఱికించిన యోరమిటారిచూపునన్. సారంగ. 2. 113.

గీ. సానఁ దీరిన వజ్రాంకుశంబుదారి. ప్రబంధ. 53.

ఉ... అవారితసత్కవి కల్పనా విభూ, షావహపూర్వ వృత్తములు సానలఁ దీరిన జాతిరత్నముల్. వసు. 1. 19.

6. సుశిక్షితమగు.

కం. వెలివాఱును గాలుతురును, వలలుఁ దెరలు దీమములును వడి దీరినకు, క్కలు....ఉ. హరి.4. [illegible]2.

ఉ. తీరినతత్తడిన్ జవగతిన్ బిటముల్ దుమికించు చాడ్పునన్. చంద్రా. 2. 13.

7. నిలుచు.

సీ. ... తీరె, ననఁగను నిల్చె నం చని పల్కఁగాఁ దగు...ఆం. భా. 3. 58. (ప్రాఁత, వ్రాఁత ప్రతుల పా).

వి. 1. చక్కఁదనము, సౌందర్యము.

సీ. కలదె యీ చందంబు చెలు లెవ్వరికి నృపోద్భవుల కానోపుదు రవయవముల, తీరు నై ప్రేఁకని తేజంబు గడిఁది యై పొలుపారు దర్పంబుఁ బొల్చెఁ జూడ. హరి. పూ. 9. 8.

ఆ. వెల్ల దమ్మితొగల పీనికందోయితీ, రేపు మాపుఁ గాపె రేపు మాపు. సారంగ. 2. 41.

చం. ... క్రొమ్మొగ్గలువన్నియఁ గేరును గొప్పు తీరు....నీలా. 2. 19.

2. విధము.

కం. ధీరుఁ డొకతీరుతోడన. వారలఁ జేకొని

కకుత్స్థవంశవరేణ్యున్. వారించిన...హరి. పూ. 2. 58.

చం. తెనుఁగు తెలుంగు సంస్కృతము తీరును గాని యపప్రయోగముల్, పెనఁచినకబ్బముల్...వాల్మీ. 1. 13.

సీ. నారికేళపుమట్టతీరుగా నలికినముంగిలి మఱి సాల ముద్దుగులుక. హంస. 1. 151.

చం. అని యిటు లామునిప్రవరులందఱు మోదము నిక్క నొక్కతీరున మురఘుస్మరసన్మరణరూపకథా శ్రవణానుషంగులై, వినుతి యొనర్చు...వాల్మీ. 1. 48.

3 మేర. సీమ, అవధి.

గీ. ఆముచేనుఁగుగున్న యొయ్యారములకుఁ, దీరు...నీలా. 2. 27.

విణ. 1. చక్కనిది, ఒప్పిదమైనది.

ఉ. తెల్లరుమాలువల్లె మొలఁ దిత్తి కరంబునఁ గోల వేళ్ళ సందిల్లినవంకటుంగరము తీరగు పూజలజంటగుండ్లు రంజిల్లఁగ వచ్చి...హంస. 4. 163.

ఉ. తీరుగ మల్చివేసినగతిం దొడలున్నవి యొమ్ము లోని విస్తారము చెప్పరాదు...సారంగ. 3 43.

వ. ... తీరయిన నవరత్న ఘటితకవాటదేహళీ విశేషంబులు....ఉ. రా. 1. 138.

జ: తీరుచు, తీరుపరి, తీరుపు, తీరువ, తీరువడు, తీర్చు¹.

తీరుకు వి. నాట్యగతిభేదము.

గీ. కోపు లన సారు లనఁ దీరుకుల న వెలయు, నాట్యగతిభేదములపేళ్లు...అం. భా. 1. 130.

తీరుచు - తీర్చు¹ (√తీరు.).

(చక్కఁబఱచు. సవరించు. దిద్దు.).

కం. తీరుగ నీగతి నిండులు, తీరఁగఁ గట్టియును గాలిఁ ద్రెవ్వినపోఁగుల్, జాఱినపోఁగులు నదుకం, దీరుపనే కాని నిలువఁ దీంక దినమున్. కాశ. 2. 97.

ఉ తీరిచినట్టు లున్నవికదే కనుబొమ్మలు....విజ. వి 1. 66.

మ. అలకల్ దీరిచి ముద్దువెట్టుకొని సయ్యాటంబునన్ జంటిపై, జిలుగుంబయ్యెదకొంగు జార్చి... దశా. 3. 80.

(నెఱవేర్చు.).

చం. ... చెంతఁ బొసఁగెడిగంగలో సమం, చిత మతి నిత్యకృత్యము లశేషము తీరిచి....దశా. 1. 92.

ఉ. ... కాల్యసముంచిత క్రియల్, దీరిచి....జై. భా. 1. 137.

తీరువ(ర్వ)రి విశే. (తీరుపు+అరి³) 1. తగవరి, ధర్మజ్ఞుఁడు

గీ. ... ఒజ్జ, కాఁపవయ్యలు దీర్వరుల్ బలసి కొలువ. నీలా. 2. 46.

సీ. ... తీర్వరి తగవ రన ధర్మజ్ఞుఁ డలరు. అం. భా. 2. 138.

2. చాఁరుడు, వేగులవాఁడు (శ. ర.).

3. కార్యకర్త, కాశీకుఁడు.

గీ. పఁరగుఁ దాశీకుఁ డనఁగఁ దీర్వరి యనంగఁ, గార్యకర్తకుఁ బేరు....అం. భా. 3. 4.

ఉ. వంచివఁ దీర్వరుల్ సచివుపాలికి నేఁగి కృతప్రణాములై. జై. భా. 3. 57.

సీ. రా జుగ్రసేనుఁడై రాజిల్లఁ దాను దీర్వరితనం బెంతయుఁ బ్రభుతతోడ, నడపువాఁడయ్యె.... హరి. ఉ. 2. 178.

4. పూజ్యుఁడు, పెద్ద (ఇది ప్రాయికముగా శ్రేష్ఠవాచకముగా నుపయోగపడుచున్నది).

చం. ... తెల్వియుం, గలిగిన పిన్నపాపనికిఁ గన్నెనిడం దగు నంచుఁ దీర్వరుల్, వలుకుదురు... నీలా. 1. 92.

ఆ. మిక్కుటంపుజాలిఁ బెక్కు తెఱంగుల, వెక్కివెక్కి యేడ్చి స్రుక్కి సొక్కి, పొలసుదిండి తీర్వరులు బుజ్జగింప నంతందు గొంత దిట మెదం గుదిర్చి. అచ్చ. రా. యు. 361.

5. చక్కనిది, మనోహరము.

కం. జగడంపుఁ గూటివేలుపు, తెగజడదారిగమి కాని తీర్వరిపలుకుం, బొగడిత నుబ్బెడుసామికి... అచ్చ. భా. 1. 4.

వి. న్యాయాధిపతి.

సీ. కోరాయములు వచ్చుకాలఁది విచారించి పది

యూళ్ళ కొక్కరిఁ దీర్పరిఁగఁ జేసె. పి. శకుం. 4. 176.

ద్వి. ఎత్తుగాతై తన యూళ్వరభట్టు,నత్తటి వీరెల్ల వాదిగాఁ గల్గు, ద్విజులును దలవరుల్ దీర్పరులెల్ల పండితా. దీక్షా. 42 పా.

పంచ. రతీశు కామినీమనశ్శరవ్య వింటియల్లెకాఁర తీర్పరుల్ కురుల్...చంద్రా. 4. 142. (ఇట ఔపమ్యద్యోతకము.).

తీరుపు(ర్పు) వి. (√ తీరుచు) 1. చక్కఁబఱుచుట, దిద్దుపాటు, సవరింత.

చం. ... బహుదేశవాసులం,దఱొకటి చేయుచో వెరవు దప్పక చెల్లుటయెట్లు గల్గు ని. తెఱగొకచాలు వాని బలుతీర్పునఁ గాక పొసంగ నేర్చునే. భార. ఉద్యో. 4. 143.

సీ. నెలవంక నామంబు సలలితంబుగ నుంచి తిరుచూర్ణ మామీఁదఁ దీర్పుఁ జేసి. వీథి. 17.

2. ఒప్పు, అందము.

వ. ... కనురెప్పలకప్పు దప్ప నురికి బవరితరితీపు చూపు చూపు తీరుపుల...ప్రబంధ. 78.

3. నృత్యగీతవాద్యములు సమముగా ముగించుట; ముగించుట.

సీ. అభినయంబులకోపు లరుదైన తీరుపుల్ వెలయఁగాఁ బదచాళివిధ మొకర్తు. ఉ. రా. 6. 139.

4. వివాద పరిష్కారము, న్యాయనిర్ణయము.

ఉదా : ఆవ్యాజ్యములో ప్రతివాదిపక్షమున తీర్పు చెప్పినారు.

తీరువ(ర్వ) వి. (√ తీరు¹=నెఱవేఱు) 1. విహిత కృత్యము.

సీ. ఈరేడుజగములవారలఁ బుట్టించు తీరువ యే వేల్పు పారువత్తె,ము...చంద్రి. 2. 34.

2. భూస్వామి పంటరూపముగాఁ గాని ధన రూపముగాఁ గాని రాజుల కిచ్చుపన్ను; పన్ను.

సీ. ... సర్వ మాన్యములును, గడఁద్రోచి న్యాయంబు కౌలు దప్పనికోరు వారతీర్వలవల్ల వచ్చు ధాన్య,ములు...ఉ హరిశ్చ. 1. 68.

వ. ... ఎద్దులుం బసులు యెనుపసులు మొదలయిన జీవధనాలున్నూ నానాధాన్యాలున్నూ రసవర్గాలు చీరసరుకులు మొదలయినటువంటి రమ్యమయిన సరకులకున్ను సుంఖపుతలారిదేవలం తీరువలేక... ఉచితముగా మాని....నె. శా. 3. 1121.

తీరుపడు అ. క్రి. (తీరు+పడు) చక్కనగు, సుందరమగు.

ద్వి. పట్టణంబునఁ దీరుపడఁ దోరణములు, గట్టించి బహుపతాకలు కల్వడములు. రం. రా. బాల. 82 పా. 20 పం.

వ. .... హారముక్తాతారకంబులు నఖకోరకంబులం గీలి తీరుపడం జేయుచు. ... మనుచ. 2. 61.

తీర్చు¹ – తీరుచు స. క్రి. (√ తీరు) 1. నెఱవేర్చు నిర్వర్తించు, కావించు.

ఆ. నిన్ను నిత్యసత్యనిరతుఁగా నెఱిఁగి యు,క్కార్యమునకు వలను గలుగు చెఱిఁగి, పనుప వలసె దూతభావ మపేక్షించి, దేవహితము దీనిఁ దీర్ప వలయు. భార. ఆది. 2. 37.

సీ. దృఢవేధి యాతండు దీర్చు నెంతటి పనినైనఁ గైకొని ... భార. ఉద్యో. 4. 221.

గీ. అగ్నికార్యంబు దీర్చి యనంతరంబ. కాశీ. 5. 218.

కం. రమణునికడ కనుప మనో,రమకున్ మజ్జనము దీర్చి ... మనుచ. 6. 4.

2. సవరించు, చక్కఁబఱుచు.

సీ. నెలఁత చీఱిన యొఱకల నెఱిఁ దీర్చు జక్కవలు చెందొవల కేఁకట యొనర్ప. భార. ఉద్యో. 2. 112.

సీ. జడలు గట్టియు నింత సక్కనైనది వేణిదీర్చిన నెఱు లెంతద్రేణి యగునొ. కు. సం. 7. 838.

ఆ. తప్పు గల్గెనేని తార తీర్చి రసజ్ఞు, లస్మదీయ కవిత ననుమతింతు,రు .... కవిక. పీఠి. 21.

3. (తిలకాదులు) దిద్దు, చక్కగా నుంచు.

సీ. నిటల భాగమునందు నిడుసోఁగ తీరుగా మల్లెపూమొగ్గ నామంబు దీర్చి. వైజ. 2. 47.

4. (న్యాయము, మొ.) పరిష్కరించు, నిర్ణయించు.

సీ. విని ధనవాంఛమై ధనికులదెస ప్రాలి తీర్పక ధర్మంబు తెరువు దప్పకుండఁ జూడిఁ దీర్చి ... భార. శాం. 2. 374.

ఆ. అలిమగని పోరు నర్థవిభాగంబు, జూద మనెడు

నట్టి వాదు పుట్టు, జనులు కోరి వచ్చి సభఁ జెప్పుదురు దీనిఁ, దెలియ నడిగి విభుఁడు తీర్ప వలయు. విజ్ఞా. వ్యవ. 17.

కం. ఇచ్చెద నని సురశైలముఁ, దెచ్చియు శోధించి విలువఁ దీర్పఁగ నడుగన్, బుచ్చుకొనఁ దిరుగ నమ్మఁగ, నచ్చటఁ గల వైశ్యులందు నధముఁడె చాలున్. నిరం. 1. 48.

5. సమాధానపఱుచు, ఒప్పించు.

కం. హరివాక్యము వింటిరె యిది, యిరుదెఱఁగుల జనములకును హితమును ధర్మో, త్తరమును నై యున్నది యీ, వెరవున శక్యంబు మనకు వీరలఁ దీర్పన్. భార. ఉద్యో. 1. 18.

సీ. క్రందుగా రేఁగినం గలఁగ కందఱఁ దీర్చి నిలిపియ మొదలివానికినె మగిడి. గీ. మఱి శ్రుతి స్మృతి సూత్ర సమాజమునకు, నైకకంఠ్యము గల్పించి... ఆము. 3. 6.

6. ఫలింపఁజేయు, సఫలముచేయు.

ఆ. అతఁడు తపము చేసె నాదిత్యుని గుఱించి, దివిజ వరులకైనఁ దీర్పరాని, యట్టి తపము... సేతు ఖండము. 4. 133.

ఆ. వేల్పుమ్రానియందు వేడుకపడు కూర్మి. సతుల కోర్కిఁ దీర్పఁ జాలి యపుడు. పారి. 5. 23.

7. (అశ్వాదులను) శిక్షించి వశపఱుచుకొను.

సీ. పెనఁగుకూకలముల బిరుదుతనంబులఁ జలము డింపక తీర్పఁజాలుటయును. భార. విరా. 1. 95.

అ. క్రి. 1. (శుభాశుభసూచకముగా పక్ష్యాదులు) ఒక ప్రక్కనుండి మఱియొక ప్రక్కకుపోవు.

ఉదా: వారు ప్రయాణ మగునప్పుడు పాలపిట్ట బాగుగా తీర్చినది.

ఆ. తీర్చి కట్టెనేని స్థిరమగు లాభంబు, కట్టి తీర్చె నేని కార్యహాని (చాటువు).

సీ. మిక్కిలుచున్నవి మెఱసి గృధ్రాదులు గర్దభాదులు దీర్చి క్రందుకొనియె. భాగ. 1. 337.

2. అతిశయించు, ముమ్మరమగు.

ఉదా: మూఁడుదినములనుండి యెండ తీర్చి కాయుచున్నది.

తీర్చు^{2} – తీఱుచే స. క్రి. (√ తీఱు^{1}.) 1. ఏర్పఱుచు; నిర్మించు.

చం. ... పెద్దకొల్వు దీర్చె నలువ యంచు నెంచి నడురేయి నిశాంతము సొచ్చి యచ్చటన్. దశా. 1. 263.

ఉ. తియ్యనివిల్లుఁ బుష్పములఁ దీర్చిన యమ్ములు... హర. 3. 66.

గీ. కపిలగవిసర్పిఁ బృథుదీపకళికఁ దీర్చి. ఆము. 5. 92. (తీర్చు :- పెట్టు అని తాత్పర్యము.).

2. అమర్చు; ఒగ్గు; పన్ను.

గీ. దేవపూజోపకరణముల్ తీర్చుటకును. దశా. 3. 34.

సీ. వెగడుమంథరగిరినిలు పెంత కఱకోగి దీర్చిన జిఱ్ఱువఁ దిరిగె వట్టె. కు. సం. 3. 248.

సీ. కట్టాయితంబుగాఁ గటిమండలంబునఁ దీర్చి దట్టీ చేలదిండు గట్టి. కాశీ. 4. 121.

సీ. యువమనోమృగరాజిఁ దవిలింపఁ దీర్చిన మదన వాగుర లిందువదనకురులు. నైష. 2. 15.

కం. మొన లొఱపుగఁ దీర్చికొనుఁడు... భార. విరా. 4. 89.

3. (ఋణము) చెల్లించి పోఁగొట్టుకొను, ఇచ్చి పరిహరించుకొను.

సీ. అనుదినంబును నంతకంతకుఁ బెఁరిగెడి యధిపతి మన్నన యప్పు దీర్ప. భార. విరా. 4. 205.

గీ. అప్పు చక్కంగఁ దీర్చినయనువు మెఱయ. హర. 2. 119.

సీ. అప్పు తీర్పఁగ నైన నపహరింపఁగ నైనఁ దలఁచువానికిని బత్త్రింబు వలదు. రామలిం. 67.

4. తొలఁగఁజేయు, పాపు, పోఁగొట్టు; ప్రతిక్రియచే ఉపశమింపఁజేయు.

ఆ. ... శాపభయము, దీర్చుకొనఁగఁ బోలు... భార. ఆది. 1. 129.

ఆ. కోరగించిన కడగంటికొలికిఁ జూచి, వాఁడి వాలికపూఁదూఁపువంకఁ దీర్చు. నైష. 7. 150.

మ. సకలస్తుత్య తపఃప్రభావనిధి యీ సందేహముం దీర్పవే. ఉ. రా. 3. 74.

సీ. కనకకుంభములవంకలు దీర్చు చనుదోయి యరవిందములఁ బోలు హస్తయుగము. హ. వరావం. 2. 27. (ఇట ఔపమ్యద్యోతకము.).

చం. అలవి యెఱుంగ కొక్కపులి కల్గినవాఁడయి

భీతిఁ జెంది య,క్కొలపగఁ దీర్చుకోఁ దలఁచి
కోడెవయాళివజీరుఁ డెప్పుడున్. శుక. 2. 284.

5. కడపు, వెళ్ళఁబుచ్చు.

కం. త,ద్వనితయును మదనవేదన, దినశేషము
దీర్చె యుగముఁ దీర్చిన భంగిన్. శుక. 2. 377.

6. వ్యర్థముచేయు.

కం. సర్పముఖశరము గలదను, దర్పంబునఁ గ్రీడి-
దొడరఁ దలఁపకు హరి పెం,పేర్పడఁగ నదియ
కా దట, తీర్పవలయువాని నెల్లఁ దీర్చు వరునకై.
భార. ఉద్యో. 2. 273.

కం. ... ఆ,శతధృతి యమోఘ లిఖితము, నితరు
లకును దీర్పఁ దఱమె యుండును నందున్.
కుచేల. 1. 65.

7. చంపు, సంహరించు.

కం. నిన్న యఱసచ్చి పోయితి, వున్నయఱయు
నేఁడు దీర్చి యుడిపెద నీ గ,ర్వోన్నతి... భార.
ఉద్యో. 4. 341.

కం. ... దేవ భవద్భక్తు లరులఁ దీర్చుట యరుదే.
భార. ద్రో. 5. 21.

సీ. తత్తడితో నెత్తి తలక్రిందుగా వైచి యని
నరాంతకుఁ దీర్చె నంగదుండు. రామా. 8. 65.

అ. క్రి. సరిగా జరగు, శుభప్రదముగా ప్రవర్తిల్లు.

కం. వనజారి మీనయుతుఁడై, చనఁగా నాషాఢ
కృష్ణసప్తమి నైనన్, ఘనతర పరివేషంబులుఁ,
గనుఁగొన నగునేని వానకాలము దీర్చున్. సస్యా
నందము. 3 ఆ. 10 పా. 6 పం.

ఆర్చెదో తీర్చెదో = ఓదార్తువా నివారింతువా.

ఉ. ఆర్చెదో తీర్చెదో తెలుప నయ్యెడి దేమని
యంతఁదేటి హా,యోర్చు లెఱుంగ కంటి...
సారంగ. 8. 185.

సా:- ఆర్చెదవా తీర్చెదవా అక్కఱ యున్న మునిఁగెదవా.

సా:- ఆర్చెడువారే కాని తీర్చెడువారు లేరు.

తీర్ణము నం. విశ. (అ. ఆ. అ.) 1. దాఁటఁబడినది. 2. కీడ్పఱుపఁబడినది, మీఱఁబడినది. 3. స్నానము నకై నద్యాదులలో దిగినది, స్నానము చేసినది.

తీర్తిపూదెలు వి. బ. కుండలపై చేయు నలంకార విశేషములు.

సీ. తీర్తిపూదెలు కులుకులు త్రేటగట్లు, గరల
ముఁగువులు వడికట్లు కిఱుదుకట్లుఁ, బ్రొద్దుటీనలు
ననువులు మొదలుగాఁగఁ, బనులు నిర్మించుఁ
గుండలపై వతండు. హంస. 5. 13.

తీర్థకరుఁడు సం. విశ. (అ. ఈ. అ) తీర్థమును రచించినవాఁడు వి. అ. పుం. 1. బుద్ధుఁడు 2. యతి, ముని. 3. విష్ణువు.

తీర్థకాకము సం. వి. అ. పుం. తీర్థములయొద్ద నుండు కాకివలె ఆశచేత నిలుకడ లేక తిరుగువాఁడు.

తీర్థధ్వాంక్షము సం - తీర్థకాకము.

తీర్థమాట మి. వి. (√ తీర్థమాడు) తీర్థమాడుట, స్నానము.

చం. తెరలక కాశికానగరి దేవతరంగిణిఁ దీర్థ
మాటకై యరుగుచు... కాశీ. 5. 49.

తీర్థమాడు సం. అ. క్రి. (తీర్థము + ఆడు) స్నానము చేయు

ఆ. మున్నుఁ జాతకంబు లెన్ని చేసిన వెన్క,
గంగఁ దీర్థమాడఁ గమలహితుఁడు, పొడుపవడఁగు
తిమిరములగతి వణఁగు దే,వత్వమొందుఁ బుడమి
వదలి యతఁడు. జాహ్నవి. 1. 18.

చం. పలపల వేగ రేపకడ పంకజదీర్ఘికఁ దీర్థమాడి
వె,చ్చెలులును దాను నిందుముఖి శేషవిభూషణుఁ
బూజసేయు ని,చ్చలు... కాశీ. 5. 144.

తీర్థమార్చు మి. స. క్రి. (√ తీర్థమాడు) అభిషిక్తునిగాఁ జేయు, స్నానమాడించు.

ఉ. .... చంద్రకళాధరుఁ దీర్థమార్చు వి,స్రంభము
నం గరాంబురుహసంగతమంగళ శాతకుంభకుం,
భోంభితగంధసారరసయోగసుగంధ నవాంబుధార
లన్. కాశీ 6. 270.

తీర్థము నం. వి. అ. పుం. న. 1. అవతారము, రేవు, ఘట్టము. 2. ఉపాయము, మార్గము, సాధనము. 3. పుణ్యక్షేత్రము. 4. ఋషిజుష్టజలము, మహర్షులు స్నానాదులు చేసిన నదీ తటాకాది పుణ్యోదకము; ఉదకము. 5. నూతియొద్ద నుండు తొట్టి, నిపానము. 6. యజ్ఞము. 7. శాస్త్రము. 8. యోని. 9 స్త్రీరజస్సు. 10. అగ్ని. 11. పాత్రము, అర్హుఁడు, పూజ్యుఁడు. 12 ఉపాధ్యాయుఁడు

13. మంత్రి. 14. రాజునొద్ద సహాయులుగానుండు మంత్రి మొదలగు పదునెనమండ్రలో నొకఁడు. 15. సన్న్యాసులనామాంతమునఁ జేర్చు ఉపాధి భేదము (ఆనందతీర్థుఁడు. మొ.).

(11వ యర్థము మొదలు 15వ యర్థమువఱకు తీర్థుఁడు అనియు రూప ముండవచ్చును.).

తీర్థములాడు సం. – తీర్థమాడు.

శా. ... దుఃఖం బాఱ గోదావరీ,వారిం దీర్థములాడి కాంచిరి జగద్వంద్యుం బురారాతి ద,క్షారామాధిపు భీమనాయకుఁ ద్రిలోకాహ్లాదసంధాయకున్. భీమ. 4. 158.

తీర్థయాత్ర సం. వి. ఆ. స్త్రీ. తీర్థసేవకై పోవుట.

తీర్థరాజము సం. వి. అ. పుం. 1. తీర్థశ్రేష్ఠము. 2. ప్రయాగపట్టనము.

తీర్థరాజి సం. వి. ఇ, ఈ. స్త్రీ. – అనేకతీర్థములు కలది–వారణాసి, కాశి (త్రి. ని.).

తీర్థవాయసము సం – తీర్థకాకము.

తీర్థవాసి సం. విణ. (న్. నీ. న్.) 1. పుణ్యక్షేత్రమందు నివసించువాఁడు. 2. తీర్థసేవ చేయువాఁడు (శ. ర.).

తీర్థవిధి సం. వి. ఇ పుం. తీర్థయాత్రకుఁ బోయి ఆ స్థలమందుఁ జేయఁదగిన శ్రాద్ధకృత్యము.

తీర్థసేవి సం. విణ. (న్. నీ. న్.) యాత్రికుఁడు, తీర్థసేవ చేయువాఁడు. వి. న్. పుం. కొంగ.

తీర్థ్యము సం. విణ. (అ. ఆ. అ.) తీర్థమునందున్నది, తీర్థమునఁ బుట్టినది.

తీర్యమాణము సం. విణ. (అ. ఆ. అ.) తరింపఁబడుచున్నది. దాఁటఁబడుచున్నది.

తీఱమి వి. (√ తీఱు¹) అక్కఱ, పోరామి.

కం. వేఱొక తెఱఁగువ నొరులకు, మాఱాడక యునికి లెస్స మనుజేంద్రుకడం,దీఱమి గల చోటులఁ దా, మీఱి కడఁగి వచ్చి పంపు మెయికొన వలయున్. భార. విరా. 1. 128.

తీఱిక వి. (√ తీఱు¹) తీఱుబడి, అవకాశము (శ.ర.).

ఉదా:–తీఱిక లేక వాఁడు రాలేదు.

తీఱిపోవు అ. క్రి. (తీఱు¹+పోవు. స్వార్థమున) చచ్చు, గతించు, అవసాన మొందు.

గీ. వనము కావలి రాక్షసవర్గ మడఁగె, దర్ప జిహ్వుండు నేఁటితోఁ దీఱిపోయె. మొ. రా. సుం. 159.

సీ. సిరినిఁ జేపట్టఁగాఁ జేరి యెన్ని దశావతారముల్గలహించి తీఱిపోయె. హంస. 1. 190. (తీరిపోయె. ముద్రి.).

తీఱు¹ అ. క్రి. 1. ఏర్పడు; నిర్మితమగు; స్ఫుటమగు, బయల్పడు.

(వ్యవ.) సేనలు తీఱి యుద్ధమునకు సిద్ధముగా నున్నవి భోజనమునకు పంక్తులు తీఱి కూర్చున్నారు.

ఉ. ... ఒక్క జెట్టి వాఁ,డుక్కునఁ దీఱినట్లు కఠినోగ్ర శరీరముతోడ మీఱు... శుక. 2. 357.

చం. తెలిమగఱాలకంబములఁ దీఱిన బంగరు కీలుబొమ్మ గుం,పులకు మొఱుంగుఁగొప్పు సొలపుల్ మొలపించెడు కప్పురాలలో,పలఁ గలకల్వచప్పరపు వన్నెలఁ జెన్నగునొక్కమేడలో. ఉ. రా. 1. 317.

కం. తేఱం గొలఁకులు...తీఱం బులినములు.... కు. సం. 6. 771.

2. శక్యమగు, సాధ్యమగు.

ఉ. ... వారును వాని యమ్ములన్, గీఱఁగ నొండు విండ్లు గొని కిన్క యెలర్పఁగ నేసి రెమ్మెయిం, దీఱద గండి గాంచి నరుతేరిపథంబునఁ బోవ వారికిన్. భార. ద్రో. 3. 83.

కం. కృతుల రచియింప, సుకవులకృతు లొప్పఁ గొనంగ నొరునికిన్ దీఱునె...దశకు. 1. 80., వేం. పంచ. 3. 208.

3. కలుగు, పొడము.

సీ. కటితటీచక్రంబుకన్న మున్నుగఁ దీఱు నన్నృతవాక్యస్థాపనాత్మశక్తి. శుక. 3. 618.

కం. ... నీ చెవులకుఁ దనివి తీఱ నే నెఱిఁగింతున్. నీలా. 1. 69.

4. అవకాశము కలుగు, వీలుపడు.

గీ. ... ఇయ్యెడఁ దడవు గాఁగ, నిలువఁ దీఱదు పోయి రా వలయు మాకు భార. ఉద్యో 1. 42.

గీ. పదిలముగ మందసమునందు బరణిలోన, నునిచి దాఁచినదాన మీ యుంగరంబు, దీఱ దిప్పుడు

పెట్టె శోధించి చూడ. కాశీ. 4. 105.

ద్వి. ఆవేళఁ గౌశికుఁ డా హరిశ్చంద్రు, దీవించి నేఁ డింకఁ దీఱదు మాకుఁ, బోయివచ్చెద మెల్లి ...ద్వి. హరిశ్చ. పూ. 1446 పం.

5. తప్పు, గత్యంతరము లేకుండు (ఈ యర్థమున దీనికి వ్యతిరేకముననే ప్రయోగము).

గీ. తామసము సేయఁదగ దింక దీమసమున, నేరుపరినైన నేఁ బోకతీఱ దనుచు. సారంగ. 2. 5.

ఉ. తీఱక పోయిపోయి పలుదెంపలఁగంపల నేళ్ళ బీళ్ళఁ బ్రాఁ, బూరుల దారులన్...వేం. పంచ. 1. 492.

6. ముగియు; అయిపోవు

ఉ. మీఱి యనేకయుద్ధముల మీరు జయించుటెల్ల నింతతోఁ, దీఱె వనం గమంగొమఁడు...ఉ. హరి. 5. 228.

కం. వీరలు నంతట శాపము, దీఱి మదీయప్రసాద ధీయుతు లగుచున్. భాగ. 10 ఉ. 1157.

సీ. ప్రాగ్భుక్తలకె తీఱు బహుజనాన్నము దీఱ నారుల కొదవుఁ బునఃప్రయత్న. గీ. ము... ఆము. 4. 127.

గీ. శరనిధుల మాఘ్యములు దీఱె మరునకు... ఆము. 5. 111.

7. కడచు, గతించు.

ద్వి. దివసములు ముప్పది దీఱునంతకును. ద్వి. హరిశ్చ. పూ. 1614 పం.

గీ. కలియుగము తీఱి కృతయుగకాల మైన, ధర్మమార్గంబు నాల్గుపాదముల నడచు. వి. పు. 6.404.

8. పాయు, తొలఁగు, తొలఁగిపోవు; ప్రతీకారమున ఉపశమిల్లు.

కం. ....శ్రమం,బాఱఁగ నెదఁ బరితాపము, దీఱఁగఁ బై వీచె నన్నదీ పవనంబుల్. భార. ఆది. 4. 19.

సీ. ఆఁకొన్న మనుజుని యాఁకలి దీఱునే ఘనసరసాన్న వర్ణనమువలన...సీతారా. 1. 94.

గీ. దేహనాశంబుతోడన తీఱు నెల్ల, ఋణములును ...భార. ఆది. 5. 71.

సీ. ప్రిదిలి కైరవదళ శ్రేణినొక్కులు దీఱె.... మనుచ. 3. 29., దశా. 1. 175.

కం. ... ఈ, బాలుని కొల దీఱ దనుచుఁ బట్టిన కినుకన్. జై. భా. 2. 74. (కొల=వధమువలనఁ గల్గిన కోపము, లేక దుఃఖము.).

గీ. కటకటా నేఁడు వగ దీఱ నిటులు గలఁప, వలయునే...నీలా. 3. 34.

9. (అగ్ని, మొ.) ఆఱిపోవు, చల్లారు.

కం. బలుగాలిఁ బేర్చుదావానల మొక్కరుఁ డార్పఁ బోయినను దీఱునె...భార. విరా. 4. 114.

10. నశించు, నాశనము నొందు.

గీ. తీఱెఁ గతిపయదినముల దేశమెల్ల, మల్లె వట్టిన చేనిక్రమంబు గాఁగ. మనుచ. 5. 26.

గీ. జ్ఞానమున బూర్వకర్మసంచయము తెల్లఁ, దీఱు...దశా. 1. 222.

ఆ. తనువు దీఱెనేని తలఁపు తోడనె తీఱు. వేమన. ...1. 45.

11. చచ్చు, మరణించు.

సీ. సామ్రాజ్యపట్టంబు సమ్మతిఁ గట్టితి నల్పకాలంబున నతఁడు దీఱె. భార. ఉద్యో. 4. 278.

గీ. అకట మిన్నులు వడ్డచో ననదవోలె, దిక్కుమాలినప్రేత నై తీఱవలసె. కాశీ. 3. 124.

సీ. కాకుత్స్థకుల మంతఁ గడతేఱు రాఘవుల్ దెగఁజూచి రవిజుఁడు దీఱు...భా. రా. సుం.120.

కం. అని శాంతి ప్రలాపించుచుఁ, దననెచ్చెలిఁ గరుణఁ జూచి తథ్యం బిఁక మజ్జననియు నింతక తీఱును, జనియెద నే నగ్ని జొచ్చి జననిం గూడన్. ప్రబోధ. 3. 6.

12. ఉడుగు, విరమించు.

(వ్యావ.) వాఁ డా పని చేసి తీఱును:- చేయక మానఁడు అని తాత్పర్యము,

వి. సంధి, ఒడంబడిక,

చం..... అది సక్కన రాజ్యము పాలు లేక తీ, ఱున కొడఁబాటు గల్గిన నెఱుంగమి వెట్టరె... భార, ఉద్యో. 3. 102,

కం. ఇవి దుస్ససేను ప్రేళ్ళం, దవిలి సగము ద్రెవ్వి పోయి దక్కినయవి కౌ, రవుల కడఁ దీఱు మాటల యవసరమునఁ దలఁప వలయు నచ్యుత వీనిన్. భార. ఉద్యో, 3. 116,

వ... కౌరవపతి యిమ్మెయిం దమ్ములు బంధులుం దెగం బొలియుట దెలిసియైనను దీఱునకుం జొచ్చి యున్నవారినైనను గాచికొనునొకో యని

యూహించుచుఁ గయ్యంబు సేయుచుండె. భార. ద్రో. 4. 156.

సా:- వెట్టి తీఱినది రోఁకలి తలఁజుట్టు మన్నట్లు... వెట్టి దీఱె రోఁకలి తలఁజుట్టు మన్న క్రియ ...కళా. 2. 101.

జ. తీర్చు,² తీఱమి, తీఱిక, తీఱిపోవు, తీఱుగడ, తీఱుచు, తీఱుదల, తీఱువడు, తీఱుపాటు, తీఱుపు, తీఱుబడి.

తీఱు² వి. పన్ను, కప్పము.

ఉ. ... అబ్ధివేష్టిత, క్ష్మాతలనాథులెల్ల నరిగాపుల మాడ్కినఁ దీఱు వెట్ట ...శా. ప. మ. 8. 1.

తీఱుగడ వి. (తీఱు¹ + గడ³) 1. అవసానము. ముగింపు, అంతము.

గీ, అనఘ నీ దేహ మంటిన యట్టి పుణ్య, వశము మై నాకు సురలోక వాస మహిమ, దివ్య దేహంబు శాపంబు తీఱుగడయుఁ, గలిగె. ప్రత్యుపకృతి నీకు నెలమిఁ జేతు. చిత్ర. భా. 5. 40.

2. తీఱిక, తెఱపి (శ. ర.).

విశ. సమాప్తము, ముగిసినది.

ఉ. ద్వారక ముద్దుఁజెల్లెలఁట తన్నగరీమణి సృష్టి యన్నిటన్, దీరుగడైనచో నిదియ నేర్పులమే రని యెంచి చేసెఁబో. విజ. వి. 1. 2.

తీఱుచు = తీర్చు² స. క్రి. (√తీఱు¹) తీఱఁజేయు. (పోఁగొట్టు, పాపు: ప్రతీకారముచే ఉపశమింపఁజేయు).

కం.... కార్తవీర్య సుతులు తం, డ్రిని జంపిన పగ తీఱుచు. కొనవలెనని... దశా. 6. 128.

(ఈ క్రింది ప్రయోగమున మాత్రము ప్రేరణమున చుగాగమమునకు మాఱు పుగాగమము కనఁబడుచున్నది.)

సీ. పెతరుల ఋణముఁ తీర్పెడు సూనుఁ జెందని దౌర్భాగ్య శీలు గోత్రమ్ము త్రమ్ము. రాఘవ. 1. 46.

తీఱుదల వి. (తీఱు¹ + తల³) ముగియుక, సమాప్తి, అంతము.

గీ. భీమసేనుండు నేఁడు సంగ్రామమునకుఁ, దీఱుదల యగుఁ గాకని తీవ్ర కోప, దీప్తుఁడై ...భార. భీష్మ. 2. 203.

చం. అనఘుఁడు కుంభసంభవుని యజ్ఞము తీఱుదలం దదీయ దర్శనమున కర్థి నేఁగెదము...నిర్వ. 10.84.

గీ. మోము మోమున గదియించి ముద్దుగొనుట, యదియె మోహంపుఁబనికిఁ దీఱుదల యేమొ. ఉ. రా. 6. 302.

తీఱుపడు అ. క్రి. (తీఱు¹ + పడు-స్వార్థమున) తెఱపి యగు. (చూ. తీఱుపాటు.)

జ. తీఱుపాటు.

తీఱుపాటు వి. (√తీఱుపడు) తీఱిక, అవకాశము. (శ. ర.).

తీఱుబడి వి. (√ తీఱు¹.) తీఱుపాటు, అవకాశము (శ. ర.).

తీలగు అ. క్రి. (తీలు + అగు.) అడఁగు. తగ్గు. బలహీనమగు.

ఉ. తీలగు కంతు వెంబడిన తెమ్మెరలున్ రవిదీప్తి కల్కి పా,తాళముఁ బట్టుచుండు....ఆము. 2. 63.

తీలు – డీలు, దీలు. వి. అడఁగుట, తగ్గుట. (చూ. తీలువడు.) విశ. అడఁగినది: క్షీణమైనది అల్పము.

ద్వి. కోప, మెక్కువ దయాగుణము కొఱంత, చాపల్య మధికంబు సత్యంబు తీలు ద్వి. తి. సా. 16 పా. 2 పం.

జ : తీలగు, తీలువడు

తీలువ(ప)డు అ. క్రి. (√ తీలు) 1. అడఁగు, మఱుఁగుపడి యుండు.

సీ, భూమి క్రిందుగఁ బాఱెఁ బోరిఁబోరిఁ గురువేరు తిమిరంబు గుహలలోఁ దీలువడియె. ఇందు.2. 165

2. దుర్బలమగు, నిస్సత్త్వమగు.

ఉ. ...మేఁ,దీవ నటింప నెన్నడుము దీలుపడం గటి గుల్కి ... వేం. పంచ. 1. 581.

గీ, బేలువోవని పొలదిండ్ల నూలుకొనుచుఁ, దీలువడఁ గొట్టునట్టి గగ్గోలువాఁడ. ప్రబంధ. 224.

3. తగ్గు, క్షీణించు.

గీ. ఇట్టు లత్యుగ్ర మగు గ్రీష్మ మేసరేఁగి, కాలవశమునఁ దనుదానఁ దీలుపడియె. పాండు. 4. 18.

తీవ – వి. తీఁగ.

(లత, వల్లి)

సీ. మావిమ్రోఁకల నెలదీవలఁ జెన్నొందు తోఁటల కడ నలితోడఁ జెంది. భార. శాం. 3. 882.

రగడ. ఎనయు ప్రాణపదంబు నాఁ దలఁ తీవ తీవ తలంగ మెట్టకు. పారి. 4. 6.

తీవనవ్వు - తీఁగవలె మృదువుగా నుండునవ్వు, లేనవ్వు, మందహాసము.

సీ. తియ్యతేనియ లొల్కు తీవనవ్వులతోడి తొల్కు పల్కులు విని చొక్క తేరు. కవిక. 1. 39.

జ: తీవఁబోఁడి, తీవయిల్లు.

తీవఁబోఁడి వి. (తీవ+పోఁడి) – తీఁగవలె మనోజ్ఞమైనది – కోమలి; ఆఁడుది.

గీ. ... ఎట్లు, గావు మని వేఁడుకొనువాఁడఁ దీవఁ బోఁడి. అచ్చ. రా. యు. 474.

ఆ. అతని పితరు లెల్ల నాకల్పశతములు, తృప్తు లగుట నిజము తీవఁబోఁడి పద్మ. 5. 83.

తీవయిల్లు వి. ఔ. (తీవ+యిల్లు) నికుంజము, పొదరిల్లు.

కం. వగ ముట్టికొనినఁ జిత్తము, వెగ డొందఁగ మేను గలయ వెమ్మఁగ ధృతిపాఁ,తగల నొక తీవ యింటికిఁ, దగి యుండెడు చంద్రకాంత తల్పము సేరెన్. భార. విరా. 2. 303.

తీవంచే – తిగవంచే (తిగ+వంచ) నాలుగు.

మ. జత కారా పది దచ్చి యుత్తిగ దుగా చౌవంచ తీవంచ ... అంచునాడె నుభయాంగీకార మేపారఁగన్. నిరం. 8. 20.

సీ. తీవంచములుకుల మావుల నొప్పించి యైదు చిల్కల సిడం బవియఁజేసి. అచ్చ. రా. యు. 351.

సీ ప వేల్పు గుదెతాల్పు తీవంచ మోములతులు వలబలు క్రొవ్వు దొలఁగ పీఁచె. నీలా. 1. 12.

తీవరకత్తె(-త్తియ) విశే. (తీవరము+కత్తె) 1. వేగిరపడునది, తొందరపాటు కలది.

చం. ... తా,నలఘు జవంబుతోడ నెఱు లార్చుచు మేడకుఁ జేరి చూచెఁ గో,సల విభునందనుం జెలిమి చానలు తీవరకత్తె లౌననన్. ఇందు. 6. 6.

2. ధృష్టురాలు, చండి, తీవ్ర స్వభావురాలు

ఉ. ఏవనితల్ మముం దలఁప నేమిపనో తమ రాఁడువారు కా,రో వలపించు నేర్పెఱుఁగరో తమ కౌఁగిటిలోన నుండఁగా, రావది యేమిరా విజయ రామయటం చిలు దూఱి బల్మిమైఁ, దీవరకత్తెనై పెనఁగి తీసుకవచ్చితినా తలోదరీ. రంగాజమ్మ - చాటువు.

తీవరపడు అ. క్రి. (తీవరము+పడు) త్వరపడు, తొందరపడు (శ. ర.).

తీవరపాటు వి. (√ తీవరపడు) తీవరపడుట, తొందరపడుట, వేగిరపాటు (శ.ర.).

తీవరపెట్టు న. క్రి. (తీవరము+పెట్టు) త్వరపెట్టు, తొందరపెట్టు.

కం. వరు నెదుట నంతఁ గన్యా, వరణం బొనరించి మంచి వైభవ మెసఁగన్, దెర గట్టించిరి హరిమది తెఱఁ గెట్టిదో మఱియు మరుఁడు తీవరపెట్టన్. ముకుంద. 3. 381.

తీవరము వి. (సం. తీవ్రమ్. కం. తీవరవు. త. తీవరమ్, తివిరమ్) 1. త్వర, తొందర, వేగము.

కం. ఆవనజాక్షిని డగ్గఱి, తీవరమునఁ గొంగుఁ బట్టి తిగిచెం గినుకన్. కళా. 3. 223.

గీ. తీవరము సుళ్వు వైశము ... శీఘ్రమమా గిరీశ. ఆం. భా. 1. 65.

చం. ... అవ్వధూ,వరులకుఁ దెల్పి చల్పుఁడు వివాహవిధుల్ హాలి గావకుండఁ దీ,వరమున లగ్నవేళ కటు వత్తు నటంచు నమర్చి దేవికిన్. విజ. వి. 3. 71.

2. చిరాకు, కోపము.

గీ. సంధ్య యన్న .శిరోవ్యథ సంభవించు, భస్మధారణ మన్నఁ దీవరము వొడము. నిరం. 2. 25.

జ: తీవరకత్తె, తీవరపడు, తీవరపాటు, తీవరపెట్టు తీవరించు.

తీవరించు న. క్రి. (√ తీవరము) త్వరపెట్టు, తొందరపెట్టు.

వ....తను వరించి మరులునం దీవరించిన యక్కన్యకు గర్భాధానంబుం బ్రసాదించిన. ఉ. రా. 2. 136.

చం....మే,లొదవెడుఁ బోయి రమ్మనుచు నొజ్జలు వేమఱుఁ దీవరింపఁగన్. శశాం. 4. 24.

అ. క్రి. కోపించు, చిరాకుపడు

సీ. తమకాన ధవుఁడు కందర్పకేళిఁ బెనంగ నెంత సేవని తీవరింప సాగు. శశాం. 4. 31.

తీవరుఁడు సం. వి. అ. పుం. 1. సముద్రుఁడు. 2. వ్యాధుఁడు, బోయవాఁడు. 3. చేఁపలఁబట్టు వాఁడు, కైవర్తుఁడు.

తీవియ(వె) – వి. తీఁగ. (లత, వల్లరి)

సీ. రవళిఁ బాతరలాడు పువుబోండ్ల మేనుదీవియలు మెఱుంగుఁ దీవియలు గాఁగ. అచ్చ. రా. బాల. 164.

గీ. హారువు మెఱయఁగఁ బాతరలాడుగడన, వెలఁదుకలు పవడంపుఁదీవియలు గాఁగ. అచ్చ. రా. బాల. 190.

గీ. ముదురుఁదీవెల బిగువుగా మోపు గట్టి. హార. 1. 20.

తీవిరము వి. తీఁట, కండూతి.

సీ. .... తీంట్రమ్ము కని తీఁట తివిరమ్ము ... పరఁగుఁ గండూతి. ఆం. భా. 2. 129. (ప్రాఁత వ్రాఁతప్రతులపా.).

తీవ్ర సం. వి. ఆ. స్త్రీ. 1. గండదూర్వ, తీఁగగఱిక (వృ. వి.). 2. కటుకరోహిణి (వృ. వి.). 3 రాజిక, తెల్లావ (వృ. వి.). 4. మహాజ్యోతిష్మతి (వృ. వి.). 5. తరది (వృ. వి.). 6. తులసి (వృ వి.). 7. నదీభేదము.

తీవ్రకంఠము సం. విశే. (అ. ఆ, ఈ. అ.) తీవ్రమైన కంఠము కలది. వి. అ. పుం. తినుటచే కంఠమున బాధ కలిగించునది – సూరణము, కంద (వృ.వి.).

తీవ్రకందము సం. విశే. (అ. ఆ. అ.) తీవ్రమైన దుంపకలది. వి. అ. పుం. సూరణము, కంద (వృ. వి.).

తీవ్రగంధ సం. వి. ఆ. స్త్రీ. ఓమము (వృ. వి.).

తీవ్రజ్వాల సం. వి. ఆ. స్త్రీ. 1. ధాతకి, ఆరె (వృ. వి.). 2. భయంకరమైన జ్వాల.

తీవ్రము సం. విశే. (అ ఆ. అ.) 1. తీక్ష్ణము, వాఁడిమి గలది. 2. హెచ్చైనది, నితాంతము, అధికము. 3. అత్యుష్ణము, మిక్కిలి వేఁడిమిగలది. 4. కటువు, కారముగలది. 5. ఉగ్రము, భయంకరము, బెడిదము. వి. అ. పుం. 1. వాఁడిమి. 2. వేఁడిమి. 3. కారము. 4. అతిశయము. 5. తీరము, దరి. 6. ఇనుము; ఉక్కు. 7. తగరము.

తీసివేఁత వి. (√తీసివేయు) 1. తొలఁగించుట. 2. (గణిత.) ఒక సంఖ్యనుండి ఒక సంఖ్యను తగ్గించుట, వ్యవకలనము.

తీసివేఁత సరకు – తక్కువరకపు సరకు (వా.).

తీసివేయు స. క్రి. (తీసి+వేయు) 1. ఖండించు, తెగఁగొట్టు.

ఉదా: వానితల తీసివేసినారు.

2. తొలఁగించు.

ఉదా: వానిని ఉద్యోగమునుండి తీసివేసినారు.

3. (గణిత.) ఒక సంఖ్యనుండి ఒకసంఖ్య వ్యవకలనము చేయు.

(వ్యవ.) పదింటిలో ఆఱు తీసివేసిన నాలుగు మిగులును.

తు

తుంగ వి. (క. తుంగ.) తృణవిశేషము, పరిమళించు దుంపలు గల ఒక జాతిగడ్డి (వృ వి.).

కం. తుంగమడువుఁ జొచ్చిన మా, తంగమునకు మిగిలి...భార. ద్రో. 3. 101.

(తుంగమడువు=తుంగగడ్డి యలమిన మడువు.).

ఆ. ఒడలు వెంచి తుంగమడువు సొచ్చి కలంచు, నాముశేన్గుపోల్కి... అచ్చ. రా. యు 429.

కం. నవఁ గూడి తుంగ తలకెక్కినవిధమున నిన్నుఁ గూడి కేశవమూర్తిన్, గనుఁగొంటి మింక... దశా. 1. 200., ఆం. భా. 2. 74.

(తుంగలో భేదములు:- 1. తోమరిక తుంగ. 2. గలిబితుంగ. 3. కఱ్ఱతుంగ. 4. గోడుతుంగ. 5. తెగడతుంగ. 6. సాలితుంగ. 7. శాకతుంగ. 8. కుసితుంగ. 9. గురపశాకతుంగ. 10. బుడ్డతుంగ. 11. కొండతుంగ. (బ్రౌ.).

నిర్వంకతుంగ – నీటివడికి లోనికి వంగినను నీటితోఁ బోక యొడ్డున నిల్చియుండు తుంగ. (ఇతరులకు వశమయినట్లుండియు వశము కాకుండుటను తెలుపును. ఇది వైతసవృత్తి వంటిది.).

సీ. కూర్మి యొక్కఁడఁ బాదుకొననీని యార్జంపు దొరలకు నీర్వంకతుంగఁ జేసి. విప్ర. 3. 17.

చూ: తుంగకసవు, తుంగముస్తియ.

తుంగ సం. వి. ఆ. స్త్రీ. 1. వంశలోచన, తవక్షీరి (వృ. వి.). 2. శమి, జమ్మి (వృ. వి.).

తుంగకము సం. వి. అ. పుం. పున్నాగము, పొన్న (వృ. వి.).

తుంగకసవు వి. (√ తుంగ) తుంగగడ్డి.

సీ. మనకతిత్తులు తుంగకసవుచాఁపలు వసిగొయ్యలు జనపమోకులును వలలు. చెన్న. 2. 204.

తుంగబీజము సం. వి. అ. పుం. శివవీర్యము, పాదరసము.

తుంగభద్ర సం. వి. ఆ. స్త్రీ. కృష్ణానదియొక్క ఉపనదులలో నొకటి.

తుంగభద్రము సం. వి. అ. పుం. మదపుటేనుఁగు.

తుంగము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఉన్నతము, ఎత్తైనది; పొడుగైనది. 2. ఉచ్చక్షేత్రమున నున్నది (గ్రహాది.). 3. ప్రధానము. 4. ఉగ్రము. వి. అ. పుం. 1. పొడుగు; ఎత్తు. 2. కొండ. 3. శిఖరము, కొన. 4. గండకము, ఖడ్గమృగము. 5. బుధగ్రహము. 6. కొబ్బెరచెట్టు. 7. (జ్యోతి.) ఉచ్చస్థానము. 8. పొన్న. పున్నాగము (వృ. వి.). న. కింజల్కము, అకరువు.

తుంగముఖము సం. వి. అ. పుం. ఖడ్గమృగము (ఆ ని).

తుంగముస్తియ (స్తె) వి. (తుంగ + ముస్తియ) తుంగగడ్డియొక్క దుంప (ఇది పరిమళద్రవ్యము.).

గీ. .... గొట్టె, జెట్లు నింజెట్లుఁ దుంగముస్తియలు నీఁత, గుంజు మొదలుగఁ దిన దొరఁకొనియె జనము. కాశ. 3. 151.

ఇల్లే: తుంగగడ్డ.

ద్వి. గరువునేలలఁ దుంగగడ్డలు ద్రవ్వి, గురు గురు మనుపందిగున్నలబార్లు. ద్వి. శ. పా. 2. 80 పొ. 18 పం.

తుంగాకు వి. తృణవిశేషము.

గీ. ... ఉప్పుగడ్డి, పుల్లపూరూచయును బూదపూలగడ్డి, కతురు తుంగాకు....హంస. 5. 42.

తుంగశేఖరము సం. వి. అ. పుం. 1. ఎత్తైన కిరీటము. 2. కొండ.

తుంగి సం. విశే. (న్. నీ. న్.) 1. ఉన్నతము, ఎత్తైనది; పొడుగైనది.
2. (జ్యోతి.) ఉచ్చస్థానమందున్నది (గ్రహాది.).
వి. ఈ. స్త్రీ. 1. హారిద్ర, పసుపు (వృ. వి.) 2. వర్వర, వాయింట (వృ. వి.). 3. రాత్రి.

తుంగుఁడు సం. వి. అ. పుం. శివుఁడు.

తుంచు – త్రుంచు. స. క్రి. (√ తునియు.)
1. ఖండించు, తునుకలుచేయు.

కం. ఆతని చనుమఱి విశిఖ, స్యూతము సేయుటయు నొచ్చి త్రుక్కి హలాంకుం, డాతతరోషసముద్ధతుఁడై తుంచెం బిడికొలఁదికి వహితునిధమువున్. హరి. ఉ. 6. 163. ('త్రుంచె' ముద్రి. ఈపద్యమున సంయుతా సంయుత ప్రాసము. చూ. అప్ప. 3. 315.).

2. ఉత్తరించు, చించు.

గీ. అలవరించి చతుర్విధాహారములను, దుష్టిచేసి దుకూలము ల్తుంచి తుంచి, కట్ట నిచ్చిన యతులను గమలనాభు, వీడుకొని మున్ను వచ్చిన జాడఁ జనిరి. ఉ. హరి. 4. 115.

(వావిళ్ల. పా. 'త్రుంచు' శ.ర.పా., వీరేశ.పా.).

తుంట¹–తూఁట¹, తూడ వి. 1. తునుక, ఖండము, ముక్క.

శా. ఘంటాకర్ణుని మించు కర్ణ మొకొ నాకర్ణంబు మానీంద్రులం, దుట ల్సేయఁడె ... ఆము. 6. 58.

మ. సమరోర్విన్ రఘునాథ రాజవరుఁడు .... త్రుంచెను దురుష్కాధీశులన్ రౌతుబ,ల్లము గుజ్జంబును నాఱుతుంట లయి డొల్లన్ ... రామ. 240.

ఆ. తోఁచు శకలసంజ్ఞ తునుక తుండెము తుండె, తుండు తుంట పఱియ తునియ ముక్క. ఆం. భా. 1. 79.

2. ఇక్షువు, చెఱకు (వృ. వి.) (ఈయర్థము తుంటవిల్లు, తుంటవిల్తుఁడు, తుంటఁట కార్ముకంబు మున్నగు మన్మథధనువు అను నర్థము చెప్పుచోట్లనే కనఁబడుచున్నది.)

ఉ. తుంటఁట కార్ముకంబు కరదొట్టిన తేంట్లఁట వింటి నారి ... మన్మథా. కృ. శకుం. 2. 179.

చం. ఉరుకుచ డెంద మెంత మృదువో మఱితియ్యని

తుంటవింటనే, విరవిరఁ బోవునారిఁ గొని పెన్నెఱి గొజ్జెఁగతూపుచేత, న,చ్చెరువుగఁ బొంచి క[illegible] దిసింపనివాఁ డప్డు డేసి ... సారంగ. 2. 38.

3. గడ్డిపిరి, నిప్పు నిలువచేయుటకై వట్టిగడ్డితో లావుగాను పొడువుగాను చుట్టిన వెంటి.

జ : తుంటవిలుతుఁడు.

తుంట² - తూఁట², తూఁడ. విశే. (సం. దుష్టః. ప్రా. దుట్ఠ. కం. తుంట.) తుంటరి, దుష్టుఁడు; దుష్ట, దుష్టము, తుచ్ఛుఁడు; తుచ్ఛురాలు.

వ. ... వికలంబు లయిన దధికుంభ శకలంబులఁ బొడగని తుంటకొడుకు వెన్నఁ దింట యెఱింగి .... భాగ. 10 పూ. 360.

గీ. తుంటతనమున నెఱుఁగక గంటిచేసి, తనకుఁ గొఱగాని యట్టి గేదంగి ఱేకు. ప్రద్యుమ్న చరిత్ర. 5. 97.

జ : తుంటరి.

తుంటరి - తూఁటరి, తూఁడరి, తొట్టరి. విశే. (తుంట² + అరి³ స్వార్థమున) దుష్టుఁడు; తుచ్ఛుఁడు; తుచ్ఛురాలు; తుచ్ఛము.

ఉ. తుంటరిమారు బారిఁ బడఁ ద్రోయక పూవునఁ దావిపోలె లో, గెంటని కూర్మి నన్నుఁ బ్రతికించి యశంబు వహించి తంచు ... పె. శకుం. 2. 227.

ద్వి. ఒక విచారము మాకు నొదవె నిరాజు, సుక వాసి పనిపంద చూపుగుఱ్ఱంబు ... బూమె తుంటరి యెనుపోతుపై వాన. ... ద్వి. హరిశ్చ. ఉ. 1498 పం.

ద్వి. గడుసుతుంటరి... ద్వి. హరిశ్చ. ఉ. 649 పం.

తుంటవిలుతు(ల్తు)ఁడు వి. (√తుంట¹) ఇక్షుధన్వుఁడు, మన్మథుఁడు.

సీ. తన గభీరత నాభిహ్రదంబునందుఁ, దనమునో విస్తృతి నితంబతలమునందు, వెలయ నిలుఁ డంతలోఁ దుంటవిలుతుచెలువ, భంగిఁ దులకించు నొక మోహనాంగి యయ్యె ఉ. రా. 3. 42.

గీ. చెలువమెడ తుంటవిల్తునిచింద మరయ. యయా. 4. 41.

ఇల్లే: తుంటవిలుకా(ల్కా)ఁడు, తుంటవింటిదొర, తుంటవింటివాఁడు.

గీ. తుంటవిల్కాఁడు...మగుడఁ బుడమికి దిగి యెనో....బిల్హ. 1. 94.

గీ. తుంటవిల్కాఁడు మరుఁ డించువింటివాఁడు, ...మరునాఖ్య లగు...ఆం. భా. 1. 45.

ఉ. .... తుంటవింటిదొరలీలల మీఱినమేటిపోఁటి యీ, పంటవలంతి ఱేఁడు...రా. వి. 3. 132.

ఆ. తుంటవింటివాని తూపులఘాతకు ... వేమన. 2. 117.

తుంటి వి. నితంబము, పిఱ్ఱ.

సీ. కందూతికై రాయుఁ గర్కశం బగు తుంటిఁ బీఁటవెట్టిన మ్రాను పెల్లగిల్ల. మనుచ. 4. 17.

సా: తుంటిపైఁ గొట్టిన పండ్లూడినట్లు (కార్య కారణ సంబంధము లేమిని తెలుపును).

తుంటికూర - తూఁటికూర, తూఁడికూర. వి. నీటి పట్టులందు కాఁడలుగా ప్రాఁకి పెరుఁగు ఒక విధమైన కూరాకు (వృ. వి.).

ఆ. గోఁగుకూర యీలకూర చెంచలికూర, తుంటికూర పొన్నగంటికూర, నల్లతోఁటకూర పుల్ల బచ్చలికూర, శ్రాద్ధములకు గాదు సంతరింప. వి. పు. 4. 275.

తుండకేరి సం. - తుండికేరి.

తుండము - తుండు, తుండె, తుండెము. వి. (సం. తోడనమ్. త. తుండం) ఖండము, తునక, ముక్క.

వ. ... ఆ ధృష్టద్యుమ్నుండు గురుపుత్రు కోదండం బుదుండంబులు సేసినం గుపితుండై ...భార. కర్ణ. 3. 332.

వ. పాండవాగ్రజుం డతని కోదండంబు తుండంబులు సేసిన...భార. ద్రో. 2. 68.

తుండము సం. వి. అ. న. 1. నోరు; ముఖము. 2. పనిముట్టుమొన.

తుండి సం. వి. ఇ. పుం. 1. ముఖము; నోరు. 2. చంచువు, పక్షిముక్కు. ఈ. స్త్రీ. 1. బింబిక, దొండ (వృ. వి.). 2. వంద, బదనిక (వృ. వి.). 3. నాభి, బొడ్డు. న్. పుం. పక్షి.

తుండించు స. క్రి. (√ తుండు. క. తుండిసు.) ఖండించు, నఱకు.

వ. ... కరంబులు ఖండించియు శిరంబులు తుండించియు....ఉ. హరి. 6. 129.

స్రగ్ధర. తుండించెన్ మన్నుబిళ్ళన్ దునిమెఁ గణుతులన్ ద్రుంచెఁ జివ్వంగిమూఁకన్. యయా. 2. 32.

కం. ఖండించెద నీ చేతులు, తుండించెద నడుము రెండు తునుకలు గాఁగన్. మొ. రా. సుం. 200.

తుండిక సం. వి. అ. స్త్రీ. 1. బింబిక, దొండ (వృ. వి.). 2. నాభి, బొడ్డు.

తుండికేరి సం. వి. ఇ. ఈ. స్త్రీ. 1. కార్పాసి, ప్రత్తిచెట్టు (వృ. వి.). 2. బింబిక, దొండ (వృ. వి.).

తుండికేశి సం. వి. ఈ. స్త్రీ. బింబిక, దొండ (వృ. వి.).

తుండిభుఁడు సం. విణ. (అ. ఆ. అ.) తుందిలుఁడు, ఉబుకుబొడ్డువాఁడు.

తుండిలుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. ఉబుకుబొడ్డువాఁడు. 2. ముఖరుఁడు, వదరుఁబోతు.

తుండీరము సం. వి. అ. పుం. తుండికేరి, దొండ (వృ. వి.).

కం. మానిత మగు గుడరసమున, నూనిన తుండీరఫలమొ యొగిఁ దేనెతల,న్నాని మృదువైన పవడమొ, నా నద్రిజతొప్పమోవి వయమై యొప్పున్. కు. సం. 3. 305.

తుండు – తుండము. వి. (క. త. తుండు) 1. ఖండము, తునుక, ముక్క. (చూ. తుండించు) ఆం. భా. 1. 79.

2. దారుఖండము, లావైన మ్రానితునుక.

ఆ. ఇంకఁ గోమలాంగి వేలుకొమ్మని మండు, తుండు దెచ్చి ప్రక్కదండఁ జేర్చి, యిట్టి భోగమీవు నే కాలమందైన, ననుభవించి యెఱుఁగ వంచు భటులు. సానందో. 2. 27 పొ.

గీ. క్రేపు వాపోవఁ బట్టి లంకియకుఁ దార్చి,తోలవియఁ గొట్టి మెడ నొక్కతుండు గట్టి, గిడ్డి వెడలించెఁ దలత్రాడు కేలఁదొట్టి, మారి వెడలించు వడువున మాణవకుఁడు. పాండు. 5. 245.

3. కమ్మరిసాధనము (వా.).

కంకటితుండు = మంచపుఁగోడు.

సీ. చేతఁ గంకటితుండు చెంప జాబిలిచెండు గెడల జేజేపిండు జడలదిండు. చెన్న. 4. 80.

ఱ : తుండించు, తుండుపడు.

తుండుపడు అ. క్రి. (తుండు+పడు.) మ్రోడువలెనగు, మొండి యగు.

గీ. నల్లనై తుండుపడి బ్రాహ్మణత్వమునకుఁ, దావలంబైన వెడజన్నిదములు దాల్చి. దశకు. 3. 4.

తుండె(డియ) – తుండము.

ఆ. తోఁచు శకలసంజ్ఞ తునక తుండెము తుండె, తుండు తుంట పరియ తునియ ముక్క. ఆం. భా. 1. 79.

తుండెము – తుండము.

మ. ... వల్లము గుఱ్ఱమున్ రవుతునున్ వేటాఱు తుండెంబులై, చెదరంగా వడి వ్రేయు...విలసద్ఘోరాసిధారాహతిన్. విక్ర. 6. 79.

గీ. గండభేరుండమును గండతుండెములుగ, నండఁజనుచుండఁ జెండుబెండాడె నొకఁడు. రా. వి. 3. 64.

తుంతుర్వని వి. (క. తుంతుర్వని.) శీకరము, తుంపర, తుప్పర.

సీ. ఎలమి లేఁదరఁగల వెలయు తుంతుర్వని సదమల మౌక్తికాకృతలు గాఁగ. కు. సం. 9. 271.

తుందకూపి సం. వి. ఈ. స్త్రీ. నాభి, బొడ్డు.

తుందపరిమార్జుఁడు సం. విణ. (అ. ఈ. అ.) బొజ్జ నిమురుకొనువాఁడు.

తుందపరిమృజుఁడు సం. విణ. (అ. ఆ. అ.) – బొజ్జ నిమురుకొనుచుఁ గూర్చుండువాఁడు–సోమరి.

తుందము సం. వి. అ. న. ఉదరము, కడుపు; బొజ్జ.

తుంది సం. విణ. (న్. నీ. న్.) పెద్దకడుపువాఁడు, బొజ్జవాఁడు. వి. ఇ. స్త్రీ. న. ఉదరము, కడుపు. ఇ, ఈ. స్త్రీ. తుండి, బొడ్డు (ఆ. ని.).

తుందికరుఁడు సం. వి. అ. పుం. తుందిలుఁడు, పెద్దబొజ్జవాఁడు (త్రి. ని.).

తుందికుఁడు సం. – తుందిలుఁడు.

తుందితుఁడు సం. – తుందిలుఁడు.

తుందిభుఁడు సం. – తుందిలుఁడు.

తుందిలము సం. విణ. (అ. ఆ. అ.) 1. గొప్పది, అధికము.

శ్లో. యదగారఘటాట్ట కుట్టిమ ప్రసవదిందూపల తుందిలాపయా ... అభ్రగంగయా. సం. నైష. 2. 89.

2. భరితము, సంపూర్ణము, నిండినది.

మ. .... నభోవాహినీ, లహరీశీతలగంధవాహపరిఖేల న్మంజరీ సౌరభ, గ్రహణేందిందిర తుందిలంబు లివి మత్కాంతార సంతానముల్. మనుచ. 2. 45.

తుందిలుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. పెద్దబొజ్జవాఁడు, పెద్దకడుపువాఁడు. 2. ఉబుకుబొడ్డువాఁడు.

తుందుడు – తుందుడుకు (దుడుకు + దుడుకు.).

ద్వి. త్రొక్కరా దని విని తుందుడు గొనుచు, నతుల శేషాంశ మైనట్టి యనంత, పతిశిష్యముఖ్యు లేర్పడఁగ నిట్లనిరి. ద్వి. పరమ. 8. 616 పొ.

తుందుడుకు – తుందుడు, దుందుడుకు. విణ. (√ దుడుకు) తొందరపడి పని చేయువాఁడు, అనాలోచనశీలుఁడు.

సీ. కొడుకు తుందుడుకైనఁ గోడలు దొంగైన సహజుండు తనకు నసాధ్యుఁడైన. వేణు. 12.

వి. 1. తొందరపాటు, అవిమృశ్యకారిత్వము, ఆలోచింపకుండఁ జేయుట.

సీ. పెనఁగి చే విడిపించుకొనిన నేరమి పోవఁ గెలన నెన్నఁడు నిల్వఁ గలుగు నొక్కొ, ప్రియ మెఱుంగక యడ్డపెట్టు తుందుడుకు వోఁ గల్యాణ మెన్నఁడు గలుగు నొక్కొ. విజ. వి. 3. 23.

2. తమి, ఉత్కంఠ, తహతహ.

చం. ... మేనితోఁ, గదియఁగఁ గూడకున్నను సుఖస్థితిఁ జెందెద వూర్ధ్వలోకమున్, దుది యది గాదటం చనినఁ దుందుడు కేటికిఁ బొమ్మ యింటికిన్. ఉ. హరిశ్చ. 4. 153.

3. కంపము, చలనము.

సీ. ఘనమైన రారాపు చనుదోయి రాయిడిఁ దుంబీ ఫలంబు తుందుడుకుఁ జెంద. మనుచ. 1. 5.

4. ఔద్ధత్యము, గర్వము (చూ. దుందుడుకు.).

5. కలఁత, క్షోభము.

కం. అందని మ్రానిఫలం బిది, యందుకొనుట యెట్టు లొక్కొ యనుచు మనమునన్, దుందుడుకుచే ధరామర, కందర్పుం డతఁడు మేలుగలవాఁ డగుటన్. కళ. 1. 357.

గీ. .... యువరాజు తగిన రీతి, దొరల భృత్యుల సఖుల నందఱను బనిచి, తుందుడుకు డెందమునఁ జాల సందడింప. సారంగ. 2. 144., కళ., 4. 58.

6. సంతాపము; మనోవ్యథ.

కం. పతి పరదేశాంతరపరి,గతుఁడై క్రమ్మఱక యచటఁ గడు మసలుటయున్, మతిఁ దుందుడుకుం జెందెడు, సతిఁ బ్రోషితభర్తృక యనఁ జను నంద్రు బుధుల్. కావ్యా. 3. 62.

కం. ఈపాటి తనకు నెప్పుడు, నాపై దయ కలిగినందులకు నిఁక నన్నుం, జేపట్టు మనుము కంతుని, తూపుల నగు నాదు మనసుదుందుడు కడఁగున్. విప్ర. 4. 79.

కం. ఈ లింగములోఁ బ్రాణము, కాలము గడదాఁక నోడఁ గట్టిన దూలం, బైలంకె నుండఁ జేసితి, నేలా దుందుడుకు పల్లె కేఁగుఁడు మీరల్. కాశ. 3. 80.

7. మోసము.

కం. అందులను దనివి చాలక, యందఱు నొకచోటఁ గూడి యదిరా మన కీ, సందడిజుణుఁగులఁ దీరునె, తుందుడుకులసామి సొమ్ము దోఁచక యున్నన్. ప్రబంధ. 772.

తుందునుక(న్క)లు – తుత్తునుకలు, వి. బ. (తునుకలు + తునుకలు) మిక్కిలి చిన్న తునియలు, అత్యల్పఖండములు.

వ. ...పరిఘాఘాతంబులఁ బలకలతోడన పునుకలు తుందునుకలై రూపుచెడి మడిసినచోట్లును. కవిక. 2. 197.

తుంపర – తుంపురు, తుప్పర, తునర, తువ్వర, తూపర, తూవర, తూర. వి. (సం. తుషారః, క. తూపఱు, తుంతుఱు.) 1. గాలిచేత చెదరిపడు నీరు లోనగువానిబొట్టు; శీకరము, తుషారము.

వ. ... అలరులయం దుండియున్ దొరంగు మరంద ధారాబృందంబు వాఁకలం గలిసి ప్రవహించు సెలయేటి నీటి తుంపరలన్ దొరసి... ఉ. రా. 3. 191.

సీ. ... బొట్టు లనఁ దుంపర లన నల్పశీకరము లెసఁగు. ఆం. భా. 1. 75.

ద్వి. భవ్యవీచీపరంపరలఁ దుంపరల. విష్ణు. ఉ.

4. ఆ. (శ. ర.).

2. లాలాద్రవబిందువు, చొల్లుబొట్టు.

గీ. ... తుంపర లుట్టిపడెడు, చట్టి కెనయగు నోరును...చంద్ర. వి. 1. 55.

తుంపిళ్ళు వి. బ. 1. తూరవాన (శ. ర.).

2. (త. తొండన్-నృత్యము.).

తుంపిళ్ళు గునియు-నటించు, నృత్యముచేయు.

ద్వి. వలుఁదలై చనుకట్టు వదలఁ బాలిండ్లు, తొలఁకెడు పాలతోఁ దుంపిళ్లుగునియ, మిసిమిమై తన గబ్బు మెఱయించుమనటు, వనతాయొకులు సంది వల నొప్పఁ గట్టి. అ. మ. క. 1. 26 పొ. 15 పం. ('కురియు' అని అపముద్రి.).

గీ. లేనగవుడాలు కైదండవూనుచూపు, తళుకుచేమ్రొక్కు గొనెడు ముత్యాలశెట్ట, పేట పావటబొట్టు తుంపిళ్ళుగునియ, నచటి కేతెంచె నొక చకోరాయతాక్షి. కువల. 4. 138. (కుఱియు, అపముద్రి.).

తుంపురు — తుంపర.

సీ. ... చెమటతుంపురులు...యయా. 3. 83.

సీ. .... మంచుతుంపురుల్...రా. వి. 2. 70.

గీ. ... హాలాంకుఁ డొక్కనాఁ డుదయవేళ, మితిమెఱుంగక తుంపురు ల్మీఁదఁ బడఁగ, జొన్నకూడును మజ్జిగ జుట్టి లేచి. శుక. 2. 411.

సీ. అడుసుతుంపురు చెక్కుటద్దంబులను బర్వ మళ్ళుకు మడవలు మార్చి మార్చి. కళా. 4. 99. (ఇట 'తుంపురు' జాత్యేకవచనము.).

తుంపెనలాడు — తుంపెనలుగునియు. అ. క్రి. (తుంపెనలు+ఆడు) 1. నర్తించు, క్రీడించు, ఆడు; చలించు.

చం. తొకతొకమాటలు న్నొసలఁ దుంపెనలాడెడు ముంగరంపు వెంట్రుకలును .... కవిరా. 2. 43.

చం. తుంపెనలాడు కుంతలముద్రవతసంతతి ... సొంపెనలారుకొమ్మ నినుఁ జూచితి నివ్వనభూతలంబునన్. పె. శకుం. 2. 139.

సీ. బిసభుక్తిఁ గ్రొవ్వి తుంపెనలాడు రాయంచ కొదమ వెట్టిన తెలిగ్రుడ్లవంగ. చంద్రా. 4. 38.

ఉ. కంపనలీలమై నసదుఁగా నసియాడఁ గుచద్వయంబు నర్తింప లలాటరేఖ చెమరింపఁగ హారలతాగుళుచ్ఛముల్, తుంపెనలాడ... పారి. 2. 9.

2. ఒప్పు, ఇంపగు.

సీ. పదపడి తలిరుజొంపములఁ దుంపెనలాడి పసరు మొగ్గలకీవి నెపక మెసఁగె. కృ. శకుం. 1. 71.

తుంపెనలు వి. బ. బాలికాక్రీడావిశేషము.

వ. ... మచ్చికలు హెచ్చ నచ్చునగండ్లు వెన్నెలకుప్పలు గుజ్జెనగూళ్ళు తుంపెనలు డాఁగిలిమూఁతలు....భోజనుతా. 2. 9.

జ : తుంపెనలాడు, తుంపెనలు గునియు.

తుంపెనలు గునియు — తుంపెనలాడు (తుంపెనలు+గునియు).

సీ. ... నొసలిపైఁ గురులు తుంపెనలు గునియ. భాగ. 10 ఉ. 488.

సీ. ... ముంగురుల్ నొసలిపై ముసరి తుంపెనలు గునియ. నీలా. 1. 85. ('తుంపెనలు గూయు' ముద్రి.).

తుంబ సం. వి. ఆ. స్త్రీ. 1. అలాబువు, సొఱ. 2. ఆమలకి, ఉసిరిక (వృ. వి.). 3. ఆవు. (త్రి. ని.) 4. బండిచక్రము నడిమిరంధ్రము, తూము (వై. ని.).

తుంబము సం. వి. అ. పుం. 1. ఆనుగు, సొఱ (వృ. వి.). 2. వీణెకాయ.

తుంబరము సం. వి. అ. న. వాద్యభేదము, తంబుర.

తుంబి సం. వి. ఇ, ఈ. స్త్రీ. 1. అలాబువు, సొఱ (వృ. వి.). 2. తుమ్మి^{1}.

తుంబిక సం. వి. ఆ. స్త్రీ. 1. ఆనుగు, సొఱ (వృ. వి.). 2. కటుతుంబి, చేఁదిసొఱ (వృ. వి.). 3. బట్టయుంచు (వై. ని.).

తుంబిని సం. వి. ఈ. స్త్రీ. కటుతుంబి, చేఁదిసొఱ, చేఁదానుగు (వృ. వి.).

తుంబవము సం. విశే. (అ. వికా. అ.) నంగి, ముక్కుతో పలుకఁబడునది (మాట). వి. అ. న. సొఱకాయ.

తుంబురి సం. వి. ఈ. స్త్రీ. 1. కుని, ఆఁడుకుక్క (మే.ని.). 2. కుస్తుంబురువు, కొత్తిమిరి (వృ.వి.).

తుంబురుఁడు సం. వి. అ. పుం. వింధ్యపర్వతమందు నివసించు నొక జాతివాఁడు. రూ. పుం. (తుంబురువు) ఒకానొక గంధర్వుఁడు.

తుకతుక వి. 1. ఉడుకుట, క్రాఁగుట, నవ్వుట లోనగు వానియం దగు ధ్వని కనుకరణము.

కం. తనచేతనె తన బలమున్, దునిమించుట కింద్ర జిత్తు తుకతుక నుడికెన్. రామా. 6. 225.

చం. అకట నిదాఘతాపమున నగ్ని యొకించుక దాళలేక మే,నికఁ దగుచల్వ గావలసి నీట మునుంగఁగఁ బోలు లేనిచోఁ, దుకతుకఁ గ్రాఁగ నేటికి నదుల్ ... చంద్రా. 2. 24.

కం. ఒక రిరువురు గా కందఱు, నకటా చాగంబుఁ గుక్క యని పోయెద రే,టికి బ్రమసి వేఁపిఁ దెచ్చితిఁ, దుకతుక నను వవ్వకుండుదురె తత్త్వజ్ఞుల్. వేం. పంచ. 3. 148.

2. ఉడుకుఁబోతుఁదనము.

కం. ఒకతలమానిసి లేఁ డిం,టికి మాయలచెంచు రాయునికి నని వెవక,య్యకు నాతని వెవకయ్యకు, తుకతుక బుట్టించి నవ్వుదురు మన చెంచుల్. చంద్రా. 2. 56.

కం. ఒకనాఁ డా ముని సాగర,సికతాస్థలి నొంటి జపము సేయఁగఁ దనలోఁ, దుకతుకఁ దాళఁగ లేకచ,టికి సత్యాత్మజుఁడు చని నొడివెను మృదూక్తిన్. చంద్ర. 1. 186.

3. సంతాపము, దుఃఖము,

ద్వి. తుకతుక లేక కీర్తులు మిన్నుముట్ట, సకల రాజ్యము నొక సంయమి కిచ్చి. ద్వి. హరిశ్చ. పూ. 1791.

4. కోపము.

ద్వి. నీచభామల నొల్ల నీరాజ్య మొల్లఁ, ద్రోచి పోనిమ్మంకఁ దుకతుక మాని ద్వి. హరిశ్చ. పూ. 1639.

కం. తుకతుక నవ్వు డలవనపా,లిక యగుబాలిక మృగాంకలీలారేఖా, ప్రకటితకోపవిశంకట, వికట నటద్భ్రూకుటీసువిభ్రమముఖయై. శుక. 1. 286.

గీ. అనుచుఁ బ్రియదూతికలతోడ నాడికొనఁగఁ, బలుకు లవి చాటువడి వించుఁ బతులలోని, తుకతుకలు మాని క్రొత్తవేడుకలు పొదల, బయలువడి వల్లభల సిగ్గుపఱచి రపుడ. కవిక. 4. 147.

తుకము వి. (త. తుకమ్=భూఖండము; వరిమడి.).

1. నారుమడి.

సీ. పొదివి మేనులఁ దోఁచు పులకాంకురంబుల తుకము జాజాల పాలికలు చేసి. అని. 3. 76.

2. ఉత్పత్తిస్థానము.

ద్వి. శుకసారణుల యిండ్లు చూచి సంపదల, తుకమైన మేఘజిత్తుని గీము వెదకి. రం. రా. సుం. (చి. ని.).

తుకాటము విశే. మిక్కిలి ప్రాఁతది (శ. ర.).

తుక్కు వి. పనికి మాలినగడ్డి మొదలగునది, చెత్త. (వ్యావ.). ఇంటిముందటి తుక్కు తుడిచి పాఱవేసినారు.

2. (క. త. తుక్కు) లోహదోషము, త్రుప్పు.

గీ. పొలఁతి కుచయుగళంబుతోఁ బోరుటకును, గాదె చక్కని సౌవర్ణ కలశతతులు, నొక్కలై చిక్కువడి చాలఁ దుక్కుపట్టి, సుత్తెపెట్లకు లోనయ్యెఁ జోద్యముగను. సీతా. 2. 123.

తుక్కురేఁగఁగొట్టినారు=దిట్టముగా కొట్టినారు. (వ్యావ.). వానిని తుక్కు రేఁగఁ గొట్టినారు.

విశే. పనికిమాలినది, నిస్సారము, అల్పము.

(వ్యావ.). వాఁడు వ్రాసిన వ్రాఁత యంతయు తుక్కు వ్రాఁత.

తుక్కుమూక=తుచ్ఛజనసమూహము.

జ: తుక్కుడు.

తుక్కుడు – తుక్కు. విశే. (√ తుక్కు.) పనికిమాలినది, నిస్సారము, అల్పము.

ఉదా: తుక్కుడు ధాన్యము.

తుక్ఖారము సం. వి. అ. పుం. ఘోటకము, గుఱ్ఱము. (ఈపదము సంస్కృత కావ్యములందును నిఘంటువులందును గానరాదు. కాని ఆంధ్రకవులు మాత్రము సంస్కృత సమాస మధ్యమున వాడియున్నారు.)

శా. ముక్తామండువ పండువా భయద దోర్మాహాత్మ్యలీ ధాటీ మహా, తుక్ఖార ప్రతిరుద్ధభూభువన....నరస, 5. 243.

గీ. అల్లడాధీశ వేమక్షమాధినాథ, భూరి నిష్ఠుర ధాటీ విహారచటుల, సైన్యనాసీర తుక్ఖార శఫ

పుటోత్థ, వింధ్య పార్శ్వ వసుంధరా విపులధూళీ. కాశీ. 1. 54.

తుక్ఖారుఁడు సం. వి. అ. పుం. వింధ్య పర్వతమందు నివసించు ఒకానొకజాతివాఁడు.

తుగ సం. వి. ఆ. స్త్రీ. త్వక్క్షీరి. తవక్షీరి.

తుగాక్షీరి సం. వి. ఈ, స్త్రీ. తవక్షీరి.

తుచ్ఛ సం. వి. ఆ. స్త్రీ. నీలిచెట్టు.

తుచ్ఛద్రువు సం. వి. ఉ. పుం. ఏరండము, ఆముదపుఁజెట్టు.

తుచ్ఛము సం. విణ. (అ. ఆ. అ.) 1. శూన్యము, రిత్త. 2. అల్పము, చిన్నది. 3. హీనము, నీచము. 4. మందము. 5. అలీకము, బొంకైనది. 6. దీనము. వి. అ. న. 1. పులాకము, పొల్లు. 2. దుఃఖము.

తుజాగు విణ. (హిం. తుజుగు.) త్వరపడువాఁడు, తొందరపడువాఁడు (చి. ని., శ. ర.).

తుటాయించు — తుటారించు స. క్రి. అలక్ష్యము చేయు, తిరస్కరించు (శ. ర., బ్రౌ.).

తుటారము విణ. 1. దిట్టమైనది, దృఢమైనది, ధైర్యము కలది.

గీ. పసిఁడి గొలుసులు జరతారుపట్టెడలును, మేలి హొంబట్టుజూలును మెడల గొప్ప, వెండి మువ్వలు పొదలంగ గండుమీఱి, సాగె వేగఁ దుటారంపు జాగిలములు. రసిక. 1. 106.

ఉ. ... కూఁత లిడఁ జాగెఁ దుటారపుటజ్జవాల్గముల్. అచ్చ. రా. అయో. 38.

2. పరుషము (వాక్కు, మాట.).

చం. ఘనులఁ దుటారముల్ వలుకఁగా నవి విన్న దురాత్ము వీనులన్ ... చీలలు గొట్టియున్. శేషధర్మము. చి. ని.

వ. ... ఇది యెక్కడి మిటారిం గొనితెచ్చితివని తుటారంపుమాట లాడుచు ... హరిశ్చ. 4. 169.

వి. 1. దిట్టతనము, దార్ఢ్యము.

వ. ... మిటారంపుటారెలం బటాలు పటాలునఁ దుటారం బడర నడిచి .... అచ్చ. రా. యు. 463.

2. (సం. తుతారః) పరుషవచనము, నిష్ఠురోక్తి.

గీ. తొచ్చెము తుటార మనఁగను దుచ్ఛవచన, మొప్పు ... ఆం. భా. 1. 117.

3. నింద, తిట్టు.

కం. నేరక దుష్కవు లట్లు తు,టారపుఁబద్యముల మొదల డాసినతనతో, నారవిగణంబుఁ గూడిన, మారుతగణ మధిపు బ్రదుకు మట్టము సేయున్. కవిగజాంకుశము. (చి. ని.). తుటారమా(ములా)డు—పరుష వాక్యములాడు, తిట్టు.

ఉ. ... అంచబీ,రాలఁ దుటారమాడు నుడురాజనిభాననమందయాన మో,రా... చంద్రా. 2. 127. (ఇట ఔపమ్యవాచకము.).

ఉ. ... అల్లప్రభావతి వచ్చె మీనుడాల్, పొందిన రాచవాని యొఱలోని కటారిఁ దుటారమాడుచున్. శుక. 2. 96. (ఇట ఔపమ్య వాచకము).

ఉ. కొన్ని గొణింగి కొన్గినిని కొన్ని తుటారములాడి మానరా, కెన్నక యిన్నినాళ్ళ కివి యున్నని మాటికిఁ బిచ్చపాటి గొ,మ్మన్న మహాప్రసాదమని హర్షసోల్లసదాననాబ్జయై, యన్నలినాక్షి భర్తయిడు నన్నియ గైకొను మ్రుక్కు ధాన్యముల్. పాండు. 4. 147.

జ : తుటారి, తుటారించు, తుటారికత్తె, తుటారికాఁడు.

తుటారి విణ. (తుటారము + ఇ³) 1. దిట్టఁదనము గలది: ధృష్టుఁడు.

సీ. చానలతలమిన్నఁ గానరుగద గొరవంకలార తుటారిజింకలార. అచ్చ. రా. అర. 86.

చం. చిలుకతుటారిబోఁటియును. ... నీలా. 1.6.

గీ. ... రాచపుడమి, వేలుపుఁదుటారితాపసి వెంట నరుగు, మనుచు నీరాము నేరీతిఁ బనుచువాఁడ. చం. రా. 2. 65.

2. ప్రేలరి, వదరుఁబోతు.

కం. నా విని యోసితుటారి ద,యావారిధి నధిపుఁ గూర్చి యనకు మొకటియున్, నావెట్టికినుక యింతకుఁ, దావల మని చెప్ప వినవె తరుణీ యని యెన్. ప్రభా. 5. 168.

3. చెడుగు, దుష్టుఁడు.

చం. ... వారిజము తూఱిన నామదిలో లకోరి వాఁ,కలబకదారి మారి కలకంఠ మెఱుంగ కొకింత దారి కే,వలము తుటారి శారి యని వాఁడి కడున్ వలరాకటారికిన్. చంద్రా. 4. 183.

ఉ. టక్కరు లుక్కువుల్ బలుతుటారులు క్రూరులు వేషధారులున్, ఠక్కను తొ .... సమీర...4. 22.

సీ. కుచ్చితు నపకారిఁ గుటిలాత్ము నవివేకిఁ గైలాట కానిఁ దక్కరిఁ దుటారి. నీతి. 9.

తుటారించు – తుటాయించు స. క్రి. (√తుటారము) తిరస్కరించు.

శా. మారుం జేర్కొని దూఱు గంధవహుఁ బల్మాఱుం దుటారించు. ... శుక. 1. 314.

ద్వి. తర మెఱుంగక నీవు తఱుచుగా నిట్లు, గురువుఁ దుటారించి గొట్టులాడెదవు. ప్రభు. 3. 84 పు. 7 పం.

మ. ... కెంపురవకెంజాయన్ దుటారించుమో, వి...రఘు. 3. 119. (ఇట ఔపమ్యవాచకము).

తుటారికత్తె(త్తియ) విశే. (తుటారి+కత్తె–స్వార్థమున) 1. దిట్టఁదనముగల స్త్రీ, ధృష్టురాలు.

చం. .. చుఱుకుఁ జూపులచేఁ దెరువర్ల డెందముల్, గలఁపుదు రందులన్ బొలముకాపరికాఁపుఁ దుటారికత్తియల్. వీలా. 1. 39.

2. తుంటరి, దుష్టురాలు, కూళ.

ఉ. కంతుదురాపతాపహతిఁ గ్రాఁగుచు నజ్జగవన్నెకాఁడు న,న్నెంతతుటారికత్తె యని యెగ్గులు వల్కెనొ...రసిక. 4. 178.

తుటారికాఁడు విశే. (తుటారి+కాఁడు–స్వార్థమున) 1. దిట్టఁదనము గలవాఁడు. 2. తుంటరి, దుష్టుఁడు, కూళ (శ. ర.).

తుటుక్కు వి. (ఆమ్రేడితమున – తుటుకుతుటుక్కు) గుండెలు అదరుటయందగు ననుకరణము.

చం. ... గుండియల్, తుటుకుతుటుక్కువన్ దిగులు దొట్టిన ఘూఘుఘుఁ దయ్యె నయ్యెడన్. పాంచా. 2. 42. (శ. ర. పా. 'తొటుకు తొటుక్కువన్' వ్రాఁతప్రతి, ముద్రి. పా.).

తుటుమము సం. వి. అ. పుం. ఉందురువు, ఎలుక (త్రి. ని.).

తుటుము¹ – తుడు¹ము. వి. గుంపు, సమూహము.

కం. వనితా కృష్ణుఁడు వల్లని,ఘన మనియున్ వేణురవము గర్జన మనియున్, మనమునఁ దలంచి రొప్పుచు, ననవరతము నెమలితుటుము లాడెడిఁ గంటే. భాగ. 10 పూ. 784.

సీ. కొండలవలె నున్న కొమ్ముఁగత్తులభద్రదంతావళముల మొత్తములు బలసి, యంబుధితెరల చందంబునఁ దుటుములై భాసిల్లు కంభాణబలము లొదవి. విజ. వి. 3. 152.

కం. అటు లేఁగినతొలివేలుపు, తుటుములఁ బొడగాంచి కోఁతిదొర లందఱు...అచ్చ. రా. యు. 479., ఆం. భా. 2. 100.

గాడ్పుతుటుము—వాయువుల సమూహము.

తే. ఉసురు లూడాడ విసవిస విసరి ముసరి,దొసఁగు లెసఁగించు సురగాడ్పుతుటుము దాడి, కదలి తద్దయు గడగడ వడఁకుదాని. రసిక. 4. 47.

చెట్టుతుటుము - చెట్ల సమూహము.

వ. ... పట్టుగల చెట్టుతుటుమునీడల నొప్పుచున్న యినుకతిప్పలవిప్పు నూచి...భాగ. 10 పూ. 492.

తమ్మితుటుము–పద్మముల సమూహము.

కం. ... దులదులఁ దుమ్మెదలు దమ్మితుటుములు వెదకెన్. హంస. 1. 158.

జ : తుటుములుగట్టు.

తుటుము² వి. మల్లవిద్యాసంబంధ మగు షోడశోపవీతములలో నొకటి.

వ. ... అవ్వీరుండు ... దండనిల్కడ కదలు తుటుము ... కరలాఘవంబు లాదియౌ షోడశోపవీతంబులరీతులు నేర్చి...హంస. 1. 208.

తుటుములుగట్టు అ. క్రి. (తుటుము¹లు+కట్టు.) ప్రోఁగగు, గుంపుగూడు.

చం. తుటుములుగట్టి మింట విబుధుల్ గొని యాడఁగ....జాహ్నవి. 1. 52.

వ. గోపిక లోపికలు లేక తమతమ పొత్తుకత్తెలం దారును దత్తఱంబునఁ బదుగురు నేగురుఁ దుటుములు గట్టి బిలిబిలిముచ్చటలకుం జొచ్చి...భాగ. 10 పూ. 770.

తుట్టతుద వి. (తుద+తుద–క. తుట్ట, తొట్టు.) కేవలము చివర (ఈ క్రింది ప్రయోగమందు మాత్రము 'తుట్టందుద' అని కానిపించుచున్నది).

ఉ. కొందఱు పన్నిదంబులకుఁ గొండలు చేతుల రెంట మింటితు,ట్టందుదదాఁక వైచి మగుడం బడ

నొక్కొక్కకేలఁ బట్టుచున్, గందుకకేళి సల్పుదురు ...భా. రా. యు. 264.

చం. తడఁబడ మింటితుట్టతుదదాఁక రయంబునఁ బోవుచున్ ...భా. రా. అర. 2. 141.

తుట్టతుది వి. (తుది+తుది) చిట్టచివర.

ద్వి. గిరి తుట్టతుదినుండి క్రిందుఁ జూడంగ, నురగ లోకము గాఁడి యునికి బెదరి. పండితా. పర్వ. 349 పు. 70 పం.

తుట్టమర క్రి. విశే. బొత్తిగా, పూర్ణముగా.

ఉదా : పిల్లవాఁడు తుట్టమర చదువఁడు (శ.ర.).

తుట్టు వి. (క. తుట్టిసు) 1. పీడ, బాధ.

వ. అప్పు డవ్విభీషణుం గాంచి మండోదరి సోపాలంభముగా నిట్లనియె.

ఆ. చాలుఁ జాలు పగవఁ గాలంబుగా దివి, లంక చేరె రాజ్యలక్ష్మి గేరెఁ, గొఱఁత దీఱె నెల్ల కోర్కులు సమకూరెఁ, దుట్టు వానె నింక దొసఁగు లేదు. భా. రా. యు. 2252, 2253.

రగడ. తగిలి పట్టు మనుచుఁ దిట్టుతన్విఁ దుట్టుపెట్టె నొకతె. రా. వి. 3. 121.

2. నష్టి.

ఉదా : ఈ వ్యాపారములో నాచేతిసొమ్ము తుట్టు పెట్టుకొన్నాను (శ. ర., గ్రా.)

విశే. బాధకము,

చం. చలువలరచ్చపట్టు జలజంబులతుట్టు విరాళి కల్కిప్రో,గులకముట్టు జక్కవలగొట్టు చకోరుల మేలియట్టు... రా. వి. 3. 8.

తుట్టె¹(ట్టియ) విశే. క్షుద్రము, నీచము (చూ. తుట్టె పురుగు.).

స : తుట్టెపురుగు.

తుట్టె²(ట్టియ) – **త్రుట్టె**. వి. 1. సమూహము, గుంపు.

వ. అని వనిం జుట్టుకొని తెట్ట తెరువు మెకంబులఁ గొట్టి తుట్టెలుగాఁ బెట్టి చెట్టులకుం బిట్టుఱికిన ఖడ్గంబుల ఖడ్గంబుల... చెండాడుచు... రా. వి. 3. 65.

సీ. దొవదొవ మను నీఁగతుట్టెల రూ పేఱుపడక క్రంపలవ వ్రేలెడుగరుసులు. ఆము. 6. 17.

2. అడ, అట్ట.

ద్వి. ముంజెగబ్బులతుట్టె ముదుకవెండ్రుకలు, జుంజురింపఁగ విదుర్చుచుఁ జుట్టు మనుచు. అ. మ. క. 2. 83 పు. 17 పం.

3. తేనెపెర.

గీ. ... తుట్టె యనఁగఁ, బెర యనఁగ క్షౌద్ర పటలంబు పేరు చెల్లు. ఆం. భా. 2. 280.

స : తుట్టెగట్టు.

తుట్టె(లు)గట్టు అ. క్రి. (తుట్టె² + కట్టు.).

1. అడలుగట్టు, జడలుగట్టు.

(కల్లు త్రావి మత్తిల్లిన భల్లూకవిషయము) వ... అచటి యొలువులు తమ నెలవులకు వచ్చిన మచ్చరంబున విచ్చలవిడిఁ గదిసి పయిం బడి బెడిదములగు నిడుద మొనగోళ్ళ గ్రుచ్చినఁ దాము నెదిరి పైకొని కొట్టుతఱిఁ దుట్టెలుగట్టిన రోమములం దవిలి తివియఁ దరంబుగాక.

చంద్రా. 3. 84.

2. పురుగు పట్టి ఉండలుగట్టు (శ. ర., చి. ని.).

తుట్టెపురుగు వి. (తుట్టె¹ + పురుగు) తుచ్ఛసర్పము.

కం. ఈ తుట్టెపురుగు లేమగు, నీ తేజీ వచ్చినపుడు నిఖిలేశ్వర... రామా. 8. 40.

గీ.... క్షుద్రాహిసంజ్ఞ, తుట్టె పురు గని పల్కఁగఁ దోఁచి యుండు. ఆం. భా. 1. 147.

తుట్ర వి. 1. మంచువంటి తూరవాన, తుషారవృష్టి.

గీ. తుట్ర యన మంచుఁబోలిన తూరవాన. ఆం. భా. 1. 75.

2. పెంటకుప్ప, ఊడ్చి రాసిగాఁ బోసినచెత్త (గ్రా.).

స: తుట్రిల్లు.

తుట్రిల్లు(లు) అ. క్రి. (√ తుట్ర) ఉఱియు, కురియు.

సీ. గుడిసె నెన్నడు చక్కఁ గుడువ వల్పిరిఁగొన్న గడలు దుట్రిల వడవడ వడంక. రా. వి 2. 70.

తుఠారము – **తుటారము**. వి. పరుషవాక్యము.

వ. ... వార లాడిన తుఠారంబులు కర్ణకఠోరంబు లగుటయు.... వరాహ. 1. 137.

తుడిపించే స. క్రి. (√ తుడుచే) చెఱిపివేయించు.

వ. ... సాళువనాయండు శిలాశాసనము తుడిపించి ...ద. శా. 815.

తుడుచు(డ్చు) స. క్రి. (త. తుడై) 1. ఊడ్చు, ఊడ్చిపోఁగొట్టు.

కం. వరవుళ్ళఁ గలసి తనయులు, పరువడిఁ దుడువంగఁ గృష్ణఁ బమచువగన్ భా,సురరాజ్యవిభవ మొప్ప వి,దురుఁ దెచ్చిరఁ బంచె దానిఁ దోడ్కొని తేరన్. భార. సభా. 2. 200.

శ్లో. ఏహి క్షత్త ద్రౌపదీ మానయస్వ ప్రియాం భార్యాం సమ్మతాం పాండవానాం, సమ్మార్జతాం వేశ్మ పరైతు శీఘ్రం తత్రాస్తు దాసీభి రపుణ్యశీలా. సం. భార. సభా. 89. 21.

ద్వి. కడఁగి నీ హస్తపంకజములఁ బట్టి, తుడువ దేమిటికి శత్రుఘ్నుపై ధూళి. రం. రా. అయో. 131 పొ. 21 పం.

గీ. అరుగుచో నాభిఁ దుడిచి కప్పురంపునాభిఁ, బెట్టు ...ఆము. 4. 50.

2. రాచు, రాచి పోఁగొట్టు.

చం. ... త,ద్ఘనమణి వాని కియ్యఁ దన కామిని రత్నముగా నెఱుంగుచున్.

చం. పొరిఁబొరి నొత్తుఁ గన్నులఁ గపోలయుగంబున నప్పళించు...కోర్కి చే, నురమున నున్నుఁ దుడ్చుఁ గడునొప్ప మనోభవభూతశాంతికై. భోజరా. 5. 149, 150.

ద్వి. అరుదుగా రౌతును హయముఁ బల్లమును, దురమున వేటాఱుతునియలు గాఁగ, వడిగొని యడిదానవైచి కందానఁ, దుడుచు రౌతులు...ద్వి. హరిశ్చ. పూ. 130.

కం. చదురునకు బ్రహ్మ వ్రాసిన, నుదిటి లిపులు దుడువఁగలవె నూల్కొనువెరవుల్. హరి. ఉ. 9. 29.

కం. .... పయ్యెంటపయిన్, దడిఁ దుడుచుచుఁ జెలి యాకున్, మడుపు లొసఁగి...దశా. 3. 75., వాసిష్ఠ. 1. 124.

3. ఒత్తివేయు, ఒత్తి పోఁగొట్టు.

కం. అట్టియెడ నమ్మృగేక్షణఁ, బట్టి సఖిజనము వెడఁగుఁబట్టి తగవే, యిట్టితెగు వనుచుఁ జెక్కులఁ, దొట్టినకన్నీరు వోవఁ దుడుచుచుఁ బలికెన్. మనుచ. 3. 82.

సీ. చెక్కుచెమ్మట చేల చెఱఁగుఁన దుడుచుట చెలిమికి నది తుదిచీటి యేమొ. ఉ. రా. 6. 302.

4. క్షాళనము చేయు, కడిగిపోఁగొట్టు.

సీ. పద్మిని కన్నీరు పన్నీటఁ దుడువుము....నైష. 2. 141.

రగడ. జడఁ బరాగము నిండెఁ దుడువు రసాలసాల మరందసేచన. పారి. 4. 16., విక్ర. 4. 162.

5 నిమురు, తడవు.

వ. ... కందంబుఁ జఱచి మొగంబుఁ దుడిచి... మనుచ. 4. 115.

6. పోఁగొట్టు, మానుపు.

కం. నినుఁ గడచిన తలిదండ్రులు, విని నా దుందుడుకుఁ దుడిచి విడువంగలదే, యని యేనేరికిఁ జెప్పక, చనుదెంచితి ననఁగ వచ్చె శబర బలంబుల్. కకు. 4. 58.

7. చంపు.

సీ. తుడిచె నొక్కని వాలు దొరసియు ధనదుండు పొడిచె నొక్కని శూలమునఁ బురారి. ల. వి. 2. 97.

జ : తుడిపించు, తుడుపు, తుడుపువెట్టు.

తుడుపు(డ్పు) వి. (√ తుడుచు.) 1. తోముట, తుడుచుట, మార్జనము.

సీ. తోముడు ప్రాముడు తుడుపు రుద్దుడు పులుము డన మార్జనసంజ్ఞ పొలుచుచుండు. ఆం. భా. 2. 160.

2. కొట్టివేసిన వ్రాఁత.

(వ్యావ.)తుడుపులు లేకుండ చక్కఁగా వ్రాయుము.

విజ. తుడుచునది, తుడిచివేయునది.

గీ. పరమదానస్రవాతపాపంబు లెల్లను గడలకుఁ దుడుపు మోఁకాళ్ళముడుపు. ప్రబంధ. 24.

తుడుపువెట్టు స. క్రి. (తుడుపు + పెట్టు) తుడిచివేయు.

సీ. తన దానపటిమంబు వనదాహరణమిషోద్ధురతమై నుడుపతిఁ దుడుపువెట్టు. బహు. 1. 60.

తుడుము¹ — తుటుము¹.

కం. నడుమొండె మదియు నతనిది, కడలిన్ సగము వడి యొక సగం బిలఁ బడ నం,దడవులఁ గొండలుఁ గ్రోఁతుల, తుడుములుఁ బెక్కొక్క పరియ తుత్తుము రయ్యెన్. రామా. 8. 158.

వ. ... లుబ్ధకమానసాఖర్వగర్వపరిపాకంబు లైవ

యేకలంబులు తుడుముతుడుములై నిలుచు చోట్లు ...చంద్రా. 2. 84.

మ. తడవిండ్లున్ గటిమేనులున్ బికిలిపూదండల్ మిటారించుపెన్, విడెముల్ జేగురునామముల్ బదనికల్ పెంపొందులేఁ దీఁగలున్, గడియంబుల్ పులితోలు చల్లడములున్ గానెల్ పిసాళింపఁగాఁ, దుడుముల్ గూడుక వచ్చి చెంచులు నరేంద్రున్ గాంచి హర్షంబునన్. ఉ. రా. 7. 387.

తుడుము^{2} వి. మద్దువు. వాద్యవిశేషము.

సీ. భేరులు కాహళుల్పిల్లఁగ్రోవులు పెద్దబూరలు తుడుములు బోరు కలఁగ. రసిక. 1. 80.

తుణికము సం. వి. అ. పుం. నందివృక్షము.

తుతి(త్తి)నాగము వి. లోహవిశేషము (బ్రౌ.).

తుత్తము వి. (సం. తుత్థమ్.) మయూరతుత్థము, మైలుతుత్తము, నీలిరంగు గల యొక విధమైన తామ్రక్షారము.

ఆ. డించి యాఱనిచ్చి యంచితభస్మంబు, కుమ్మరించి తొలుతఁ గూర్చినంత, తుత్తముగము (మి?) గూర్చి మెత్తనగా నూఱి, వెదురుఁగ్రోవియందు వెలయ దాఁచి. చికి. చి. ని.

తుత్తి - తుత్తిరి. వి. కంగునిపత్త్రిము (వృ. వి.) (శ. ర.). నూఁగుబెండ (వృ. వి.) (బ్రౌ.).

సీ. ముయ్యాకుపొన్నయు మొగబీఱ తుత్తిరి బంక తుత్తిరి హంసపాదిగంచె. హంస. 4. 10. ('తుత్తెర'. ముద్రి.).

తుత్తుంభిక సం. వి. ఆ. స్త్రీ. వాద్యవిశేషము.

వ. .... అతితుములతమ ధమామికా తమ్మట భేరికా పటహ తుత్తుంభికాదివాదిత్ర గంభీరఘోష సంరంభంబు...వసు. 6. 9.

తుత్తునియ(నె)లు వి. బ. (తునియ(నె)లు+తునియ(నె)లు చిన్నచిన్న తునుకలు, అత్యల్పఖండములు.

కం. కరులును జోడులు డొల్లఁగఁ, దురగంబులు రావుతులును దుత్తునియలు గాన్. భార. భీష్మ. 2. 99.

చం. ... మారుతపుత్త్రుఁడు కట్టులెల్లఁ దుత్తునియలు గాఁగఁ ద్రెంచుకొని దుష్టనిశాచరకోటిఁ గ్రొవ్వఱం, దునిమి...భా. రా. సుం. 490.

సీ. కత్తి కత్తి నగల్చి తుత్తునెలై రాల విసరి యొండొరువులఁ గసిమసంగి. రంగా. 3. 200.

తుత్తునుక(న్క)లు – తుందునుకలు. వి. బ. (తునుకలు + తునుకలు) మిక్కిలి చిన్నతునియలు, అత్యల్ప ఖండములు.

ద్వి. కాళ్లుతుత్తునుకలుగాఁ గొట్టి కొట్టి. పండితా. పురా. 109 పు.

ద్వి. నెఱయఁ దుత్తునుకలై నీమేను నేఁడు. నవనాథ. 5. 188 పు. 12 పం.

ద్వి. తుత్తున్కలై యున్నయత్తన్వి చెయ్యి. బస. పు. 4. 546 పం.

తుత్తుమురాడు స. క్రి. (తుత్తుమురు + ఆడు) తుత్తుమురు చేయు, మిక్కిలి నలి చేయు, పొడిచేయు.

ఉ. ... తావక పుత్రుఁడితండు నేఁడు.....తుత్తుమురాడి వచ్చు నల దుర్మదు నొండు దలంపకుండుమీ. రాజ. చ. 2. 89.

తుత్తుమురు వి. (తుమురు+తుమురు) అత్యల్పఖండము; మిక్కిలిపొడి.

వ. ... కరిదంతంబులు నరదంబులనొగలు నొండొంటిం దాఁకి తుత్తుమురులైన తుములంబుకతన ...భార. భీష్మ. 1. 267.

ఉ. ... మహాశిలా,వృత్తకఠోరవక్షమున వృక్షచరావళి వైచు శైలముల్, తుత్తుమురై పడిం జెదరి తూలఁగఁ దాఁకెను...భా. రా. యు. 910.

ద్వి. తోఁటలఁ జెఱకుఁ దుత్తుమురుగాఁ జేసి. ద్వి. హరిశ్చ. పూ. 496.

వ. ... అత్తెరఁ దుత్తుమురుగాఁ జించుకొని పాఱినన్. మనుచ. 4. 87.

కం. అత్తోరణంబె కొని వదు,నెత్తి వగుల సూర్యభానునిన్ మొత్తినచోఁ, దుత్తుమురై వాఁడిలఁ బడె...ఉ. రా. 3. 26.

తుత్తుఱుగొను అ. క్రి. (త. తురు-చిలుము. మ. తురువు.) కలుషితమగు, వికలమగు ?

చం. అఱిముఱి రుద్రునెంత చెనవాడెదు... కలయ నిమ్మఖధూమము గప్పికొన్నఁ దుత్తుఱుగొని ప్రేలెదో ముదిసి దుర్మతివై కడు విభ్రమించి... కు. సం. 2. 131. (ధూమముచే దృష్టి చెడుటవలన

బుద్ధి కలుషితమైన దని భావము.).

తుత్థ సం. వి. అ. స్త్రీ. 1. నీలిచెట్టు. 2. చిట్టేలకి (వృ. వి.).

తుత్థకము సం. వి. అ. న. మయిలుతుత్తము.

తుత్థము సం. వి. అ. పుం. 1. అగ్ని. 2. ఱాయి. న. అంజనవిశేషము, మయిలుతుత్తము.

తుత్థాంజనము సం. వి. అ. న. మయిలుతుత్తము.

తుత్థిక సం. – తుత్థ.

తుద – తుది. వి. (ఆమ్రేడితమున-'తుట్టతుద'చూ.)

1. అగ్రము, కొన, చివర.

కం. చెడ విఱిగి యడవిఁ బడి యొడ,నెడ గట్టుల తుదలఁ గోటియుడి...ఆము. 3. 17.

రగడ. ఎదిరింపఁబోలు నీ వింతి రతిపతిఁ దెగడఁ, బొదలఁ జిగురులతుదలఁ బూచియున్నది పొగడ. మనుచ. 3. 84.

శా. తారుణ్యంబున నమ్మహీసురుఁ డొగిన్ ధర్మార్థ కామ క్రియా,చారంబుల్ సరిగాఁ జరించి తుద మోక్షశ్రీ నపేక్షించి...విక్ర. 1. 194.

గీ. తుద కొకానొక కపటసిద్ధుం డొనర్చు, శక్తిపూజకుఁ బశు వైతిఁ జర్చసేయ, నెంతవారికిఁ దప్పింప నెట్లు వచ్చు, బ్రహ్మ తా మున్ను వ్రాసిన వ్రాఁతఫలము, కళా. [illegible]. 42,

2. వినాశము, చేటు (చూ. తుది.).

విశే. చివరిది, కడపటిది, అంత్యము.

కం. మదనక్రీడాసౌధము, తుదనిలువున నిలిచె రథము తోయదవీథిన్. నైష. 8. 25.

సీ. చదలుగేదఁగితూర్పుతుదకొమ్మ నరవిరి యై కానుపించు పూరేకు లనఁగ. పారి. 2. 86.

అవ్యా. ప్రధ. అనంతరము, తరువాత.

చం. సుమధురమూర్తిఁ గృష్ణవిభుఁ జూడనియింతు లెటన్న నంద్రు గా,ని మది నొకింతఁ జేర్చి యతనిం గనుఁగొన్న తుదన్ సుధాంశు రూ,పము ప్రియమన్నవారు మఱి భావజు మేలనువారు గల్గుట, బ్రమిదియ సాక్షి యాన్నృపుని రాజమనోజుల రూపువాసికిన్. కళా. పీఠి. 93.

జ : తుట్టతుద, తుదగట్టు, తుదచేరు, తుదమీఱు, తుదముట్టు.

తుదకు అవ్యా. ప్రధ. వఱకు, దనుక, దాఁక.

కం. ... అని యుండుదు నేఁటితుదకు నది బొంకయ్యెన్. వేం. పంచ. 4. 534.

తుదగట్టు వి. (తుద+గట్టు) అస్తాచలము, క్రుంకుమల.

మ. ఉదయం బందుచు నంబుజాసనతచే నొప్పెన్ సువర్ణద్యుతిన్, బిదపన్ సోముఁడుగాన శోభన రుచుల్ పెంపొందె నామీఁదటన్, దుద గట్టందిసితేతరాంగుఁ డగుచున్ దోఁచె న్విధుం డౌట... లక్ష్మివి. 4. 118.

తుదచేరు అ. క్రి. (తుద+చేరు) కొనసాగు, నెఱవేఱు.

ఉ ఈ తెఱఁ గాచరించి రథ మెక్కి మురారిధరాధినాథ నీ, తాతపితామహుం డయిన ధర్మతనూజుఁడు రాజసూయవి,ఖ్యాతి వహించునయ్యెడల హంసుఁడు ప్రాణముతోడనున్న నే,లా తుదచేరు నధ్వరము లావున వాఁడొరు నేల కైకొనున్. ఉ. హరి. 4. 294.

తుదమీఱు అ. క్రి. (తుద+మీఱు) అతిశయించు.

ద్వి. తదవసరమున యుధాజిత్తు ప్రేమ, తుద మీఱఁగా భరతుని మేనమామ. రం. రా. బాల. 34 పొ. 5 పం.

తుదముట్టు – తుదిముట్టు (√ తుద.).

(ముగియు.).

సీ. ఇప్పటి మనవృత్త మీకథ సర్వంబు తుదముట్టనేమి సెప్పెదరొ యనుచు. కళా. 5. 39.

(పోవు, గతించు.).

కం. ... వీఁడు జీవితేశ్వరుఁ డైనన్, మదిఁ గల దుఃఖంబెల్లను, దుదముట్టు నటంచు మోహదుర్దశ నొందున్. హంస. 4. 81.

తుది – తుద. వి. (క. తుది.) 1. కొన, చివర, అగ్రము.

సీ. మది నిగిర్చినమాట మగువ నీపెంపునఁ గుదిసి నా నాలుకతుదికి రాదు. భార. విరా. 2. 47.

సీ. తోయజదళములతుది మంచుదొంఁగెడు గతిఁ గన్నుఁగవ నశ్రుకణము లురుల. భార. విరా. 2. 138.

కం. కంటికిఁ గూరుకురా దాఁ, కంటికిఁ దుదిలేదు చిక్కకయె యెట్లుండున్. శుక. 3. 411.

కం. సాలోక్యము తుది నిచ్చెద, నేలు మిల ద్వితీయ మనువ వీవై .... మనుచ. 6. 119.

2. వినాశము, చేటు; మరణము.

కం. నీమూలం బే నెఱిఁగితిఁ, గామమ సంకల్పమునన కలిగెదు సంకల్పామర్శ రహితమగుచే, తోముద్రం దాల్తు నేను దుది యది నీకున్. భార. 4. 45.

సీ. సమయుట యీల్గుట చావు చక్కడఁగుట క్రుంగుట త్రుంగుట కూలుట తుది....ఆం. భా. 2.225.

చం. ఎడపక పంచె దాతఁడు ... అకట మెచ్చక సింగపువేఁట లాడఁగాఁ, గడఁగెద రిట్ల యైనఁ దుది గా కెడ నింద్రుఁడు నీవుఁ దక్కఁజే. కు. సం. 4. 418.

విశే. 1. చివరది, కడపటిది, అంత్యము.

కం. ముద మొదవ రమ్యహర్మ్యము, తుది నిలువునఁ బ్రణయసఖులతోడ విహారాస్పదమగు నెలవున మెలఁగెదు, సుధేష్ణ తజ్జాలకములఁ జూచెం బ్రీతిన్. భార. విరా. 1. 301.

చం. మదనుఁడు రెండుచేతులను మార్పడ నేయఁగఁ దూపులై దుమంబది యయి వేఱు వేఱ పరిపాటి నవస్థలు సంఘటింపఁగాఁ, దుదిదశ రాజునందు వెడ దోఁచుచు నున్నది... నైష. 2. 90, (తుదిదశ:- కడపటిదశ, మన్మథావస్థలలో తుదియగు మరణము.

2. సర్వోత్కృష్టము, అగ్రగణ్యము.

కం. అది విప్రున కిచ్చు టరయఁ, దుది దానంబులకు నఱకు దురితాటవులన్. భార. అను. 3. 19.

జ : తుట్టతుది, తుదితాఁకు, తుదిముట్టు, తుదిరేయి, తుదివాఁడు, తుదివోవు.

తుదితాఁకు అ. క్రి. (తుది+తాఁకు) 1. సిద్ధించు, నెఱవేఱు.

ఉ. కయ్యము గల్గినట్లయిన గంధగజ ప్రకరంబు కుంభముల్, వ్రయ్యఁదురంగపఙ్క్తులు ధరం బడఁ దేరిగముల్ బడల్పడన్, డయ్యమి కీవు వెక్కన పడన్ గదపండువు సేయఁ గోరినా, దయ్యము నెత్తికోలు దుదిదాఁకుట గాదె భుజంగభంజనా. భార. ఉద్యో. 3. 67.

ఉ. నీ వొకరుండు దక్కఁగ ననింద్య పరాక్రమశాలి భీష్మునిం, జావఁగ నేయ నెవ్వఁడును జాలఁడు సీతలఁ బెన్నిభంగులన్, దైవము పూఁపువోలెఁ దుదిదాఁకునె ... భీష్మ. 3. 613.

గీ. నలుని దమయంతితోఁ గూర్పఁ దలఁచియున్న ధాతమది యెత్తికోల్తుది దాఁకకున్నె. నైష. 1.80.

3. ప్రసిద్ధమగు, పరఁగు.

ఉ. .... హృత్తామరసస్థితుండగు సదాశివుఁ గాంచి తదేకచింత చింతామణియై దలిర్పఁ దుదిదాఁకిన యున్నతిఁ గన్నశంకర, స్వామి గురుండు ... హరి. పూ. 1. 10.

ఉ. దారుణ కార్యవృత్తిఁ దుదిదాఁకిన వారును దొల్లి దుర్దశల్, సేరినచో నొకం డొకనిచేఁ జెడరైరె ... కు. సం. 10. 654.

తుదిముట్టు – **తుదముట్టు.** అ. క్రి. (తుది+ముట్టు)

1. నెఱవేఱు, సిద్ధించు, కొనసాగు.

వ. ... నామనోరథంబు తుదిముట్టవలయు. ... భార. విరా. 2. 234.

కం. ఇట్టాఁగద నీచూచిన, యట్టి మహాయోగి యీతఁ డాఁగద మును నేఁబట్టిన ప్రతిజ్ఞ యిట తుదిముట్టెఁగద చూడుమీ ముముక్షువరేణ్యున్. విప్ర. 4. 7.

కం. ఏ నొకటి చేయఁ దలఁచినఁ, దా నొకటి దలంచె విధి లతాతన్వీ కి నాపూనిన పని తుది ముట్టంగా నిఁక నీనైతిఁ బటము గపటపుఁ జెలిమిన్. ఉ. హరి. 5. 187.

2. ముగియు; సంపూర్ణమగు.

మ. హృదయాహ్లాది చతుర్థ మూర్జిత కథోపేతంబు నానారసాభ్యుదయోల్లాసి విరాటపర్వ మట యుద్యోగాదులుం గూడఁగాఁ, బదియేనింటిఁ దెమంగుబాస జనసంప్రార్థ్యంబులై పెంపునం, దుది ముట్టన్ రచియించు టొప్పు బుధ సంతోషంబు నిండారఁగన్. భార. విరా. 1. 7.

ద్వి. బ్రదికితి నాజన్మఫల మెల్ల నేఁడు, తుదిముట్టె ననుచు సంతోషాబ్ధిఁ దేలి. పండితా. పురా. 182పు.

ఉ. మోహతమంబు వాసెఁ దుదిముట్టిన నీదు ప్రవృత్తి వీతసం, దేహుఁడ నైతి. ... భార. భీష్మ. 1. 228.

మ. ... దుర్మద సంయుక్త వసుంధరాధిపతులన్ మర్దించి కంసాదులం, దుదిముట్టన్ వధియించి

కృష్ణుఁడు...భాగ. 11. 6. (తుదిముట్టన్—నిశ్శేషముగా అని భావము).

3. దృఢమగు, రూఢమగు.

కం. ఇమ్ముగఁ జెలిమి యొనర్చినఁ, గుమ్మరిపుర్వుల విధంబు కుజనులు చూడన్, సొమ్మిత్తురు తుదిముట్టినఁ, దమ్మిత్తురు నీతిపరులు తగు మిత్త్రులకున్. కేయూర. 3. 236.

4. కడచు, కడచను.

గీ. సర్వపార్థివులును జరాసంధుఁ గూడి, యెంతయెంతలు సేసిరి యెఱుఁగ రెట్లు, మనము వోకళంగి నెడ రెల్లమఱచి యిట్టు, లున్న వారము తుదిముట్టమనికి వ్రేఁగు. హరి. ఉ. 2. 97. (తుదిముట్టమనికి :— చిరకాలము ఉండుట అని భావము.).

5. అయిపోవు, వ్యయమగు.

కం. ఇది దైవవిరోధం బని, మదిఁ దా నూహించి ప్రకృతి మార్గణములు జెట్టిదముగ సేయఁగనవియుం, దుదిముట్టఁగ రిత్తలయ్యె దొనలు నరేంద్రా. భార. మౌ. 1. 147.

6. పోవు, గతించు: చచ్చు.

ఉ. ముజ్జగ మైనఁ ద్రిప్పుఁ దుదిముట్టదు దా ధనకాంక్ష యేరికిన్. కవిక. 5. 121.

కం. ఇది మొదలు వాలి యిచటికిఁ, బదపడి చనుదెంచె నేని భగ్నశిరుండై, తుదిముట్టు ననియె నిటు రాఁ, డది దెలిసి ... అధ్యా. కిష్కిం. 105 పు. 16 పం.

తుదిరేయి వి. (తుది + రేయి.) కల్పాంతము, కాళరాత్రి, సంహారరాత్రి (శ. ర., బ్రౌ.).

తుదివాఁడు విశే. (√ తుది.) చివరవాఁడు.

సీ. బ్రాహ్మణు నర్థంబు పదిపాళ్లుగాఁ జేయ నాలుగు బ్రాహ్మణీనందనుండు, క్షత్త్రియాత్మజుఁడు, భాగములు మూఁడును వైశ్యతనయుండు రెండు శూద్రాతనూజుఁ, డొకపాలు గొనుటకు నొడయులు తుదివాఁడు వలచి పెట్టఁగఁ గొనువాఁడు ... భార. అను. 6. 285.

తుదివోవు అ. క్రి. (తుది + పోవు) అంతమగు, గతించు, పోవు.

కం. మది ఖేదము మై దప్పియుఁ, గదిరిన నే శరణు వేఁడఁగాఁ దమ మెల్లం, దుదివోయి లేక తక్కెను ... భార. అను. 1. 367.

(తుదిఁబోయి — కరాల ప్రతిపా.).

స. క్రి. — తుదినొందు — పూర్తిచేయు, నెఱవేర్చు.

కం. తుదివోయి క్రూరకర్మాస్పద మగు తెఱఁగునకుఁ జొచ్చిబంధుల గురులన్, వెదకి వధియించు సౌఖ్యం, బది యేటికి, ... భార. ఉద్యో. 1. 330. (తుదివోయి=సత్కర్మములను పూర్తిచేసి అని భా. ల. వ్యా. తుదిఁబోయి. ముద్రి. పా.).

తుథూ వి. ఉమియుట యందగు ధ్వని కనుకరణము.

చం. పిరిగొనఁ దార్చి నెట్టెముగఁ బ్రేవులు చుట్టి కపాలపాత్రలో, విరియఁ గలంచుఁ గ్రొమ్మెదడు వెంట్రుక లేటి తొలంగవైచు నెత్తురు చవిచూచుఁ గండలు తుథూ యని క్రాయు ... ఉ. హరి. 2. 124.

తునికోల — తూనుకోల. వి. (తూనిక + కోల — శ. ర. బ్రౌ.). తూఁచునట్టికోల, తులాదండము.

కం. మును వెండికొండ తూఁచిన, తునికోలగదా మదీయదోర్దండ మితం, డన నెంత ... రామా. 9. 122.

తునికోలదుడ్డు వి. (√ తునికోల) గవుండ్లవాఁడు కత్తి నూఱుకొనుటకును కల్లుబుడ్డి తగిలించుకొని పోవుటకును ఉపయోగించు తునికోలవంటి దుడ్డుకోల (శ. ర.).

తునిమి(న్మి)తూఁటాడు స. క్రి. (తునిమి + తూఁట + ఆడు). 1. త్రుంచి ముక్కలుచేయు.

శా. లోలంబాలక యొత్తు గ్రుంకి బిసవల్లుల్ దున్మి తూఁటాడి కెంగేలం బట్టి తటాలున న్నెగసె. .... వసు. 3. 162.

2. చంపు; హరింపఁ జేయు, పోగొట్టు.

మ. బలిమిన్ వేవురు పార్శ్వరక్షకు లెదుర్పన్ దున్మి తూటాఁడి. ... జై. భా. 7. 4.

సీ. అతిభక్తిఁ దర్పణం బాచరించిన మర్త్యుఁ డఘకోటిఁ దున్మి తూఁటాడఁ జాలు. కాశీ. 6. [illegible].

తునియ(నె) వి. (తునియు + అ^{2}) 1. ఖండము, తునుక, ముక్క; (అగ్న్యాది) కణము.

గీ. దివిజపతి నీకు నిచ్చిన తీవ్రశక్తి, చేతఁ గవ్వడి వడు నని చూతువేని, వాసుదేవునిచే నది వ్రయ్య

లయ్యెఁ, దునియలయ్యెను బోడియయ్యెఁ దొరఁగు ధరణి. భార. ఉద్యో. 2. 272.

గీ. మగువ మొగమున కెన గాక మిగులఁ బొగిలి, తొగల చెలికాఁడు పదియాఱు తునియలయ్యె. నీలా. 2. 21., ఆం. భా., 79.

సీ. నిద్దంపుఁ జాన్పుపై నిప్పుల తునియలు నింపఁ జెల్లునె ... నీలా. 3. 34.

ద్వి. అనిమిషుల్ మిను పెచ్చునం దిడ్డనిప్పు, తునెలన రిక్కలు దోఁచె నగ్రమున. ద్వి. తి. సా. 29 పొ. 27 వం.

తునియ పెంట = పెంటతుక్కుతో నిండినది.

గీ. మిడుక మిడుకంగఁ జంపి యిప్పుడమి యెల్లఁ, దునియ పెంటగఁ గరివాజి మనుజతతుల, నెల్ల నఱకితిన్ ... భార. సౌ. 1. 228.

తునియించు – తునుము. స. క్రి. (√ తునియు) తునియఁజేయు.

(త్రుంచు, విఱుచు.).

చం. జనకునిపట్టి గట్టిజిగి చన్గవ సామజకుంభ దంభనో, దనగరిమన్ రహించు టరుదా కరిదారణ కారియైన యా, కనకగిరీంద్రధన్వి వరకార్ముకముం దునియించు ప్రాయపుం, ఘనత వహించి యున్న దనఁగా నిఁక భానుకులాధినాయకా. చం. రా. 3. 85.

(కనకగిరీంద్రధన్వి వరకార్ముకము = మేరువును, తునియించు = విఱుచు. అనఁగా నిట 'పోలు' అని భావము.)

చం. అవి నడుమన్ హతంబుగ రయంబునఁ జేసి సుమిత్త్రిపట్టి విల్లవింశలీల, నొక్కచటులాస్త్రమునం దునియించి యొక్కటన్, వివశునిఁ జేయ ... సీతావి. 4. 30.

తునియు - తునుఁగు. అ. క్రి. 1. ఛిన్నమగు; తెగు, ఖండితమగు; విఱుగు.

గీ. కుడుచు వెడ వాని పెన్ప్రేలు కూటిలోనఁ, దునిసి పడియున్నప్రేవ్ వుచ్చి తోయజాక్షి. భార. ఆది. 7. 256.

సీ. అరిగి సాత్యకి ద్రుపదాత్మజుఁ గనుఁగొని నీ జిహ్వా దునియద నీ శిరంబు. గీ. వగులదు ... భార. ద్రో. 5. 365.

గీ. త్వష్ట చనుదెంచి లోకబాంధవునిఁ గాంచి, దేవి సంజ్ఞ విధం బెల్లఁ దెలియఁ జెప్పి,యతని తీవ్ర మయూఖ సహస్రకమున, నెనిమిదవ పాలు కరసానఁ దునియఁ బట్టె. వి. పు. 4. 39.

సీ. కడిదివిల్ దునియు చప్పుడు వీనులకు విందుసేయునెప్పు. డటంచు సీత దలఁప. ఉ. రా. 1. 88.

సీ. తునియ కొండొంటితోఁ బెనఁగొను కలమాన్న మొలిచినపప్పు సద్యోఘృతంబు. ఘటికా. 2. 16.

2. చినుఁగు, ఛిన్నమగు.

కం. ఆఱువుడు గావిముసుంగును. విఱిగిన దండంబుఁ దునిసి వ్రేలెడు గోఁచిం, బఱియలయిన కరకమునై, చుఱచుఱయై వేఁడి తెఱఁగు చూపుల తోడన్. ఉ. హరి. 4. 79.

సీ. కాషాయపటములు కటితటంబుల నూడి త్రొక్కుడుపాటుచేఁ దునియుచుండ. దశా. 1. 178.

3. చెడు, వికలమగు.

ద్వి. కలఁగె గర్భంబులు గలఁగె ధైర్యములు, తొలఁగెఁ బ్రాణంబులు దునిసెఁ జిత్తములు. ద్వి. భార. విరా. 2. 45 పొ.

4. నశించు.

చం. ఘనుఁ డధిక ప్రయత్నమున గంగను దోడ్కొని యాభగీరథుం,డును గపిలాక్షిపావక పటుస్ఫుట కీలల భస్మరాసులై తునిసిన తాతలంగని సుదుఃఖితుఁడయ్యె సమస్త దోషనా, శనసుర వాహినీ సలిల సంప్లుత మయ్యెఁ దదీయభస్మమున్. జాహ్నవి. 2. 179.

తునిసిపడు – తునియు, చెడు. భగ్నమగు.

గీ. తోడుతోడుతఁ గడఁకలు దునిసి పడఁగ, వెఱఁగుపాటులు వెఱపులుఁ దుఱఁగలింపఁ, జేష్టితంబులుఁ దలఁపులుఁ జేవసెడఁగ, నుసుఱుతోడి పీనుంగయి యుడుకుచుండె. హరి. పూ. 8. 52.

జ: తుత్తునియ, తునిమితూఁటాడు, తునుము.

తునుఁగు – తునియు.

(విఱుఁగు; తెగు, ఖండితమగు)

కం. నునుగాలి సోఁకినంతనె. తునిఁగెడునెన్నడుము. ...రాజ. చ. 2. 181.

కం. స్రుక్కి తునింగిన కాళ్లను, ఱెక్కలు నై పడ్డ

పక్కఱేనిం గని...అచ్చ. రా. అర. 109.
(చచ్చు, మరణించు)

గీ. మడిసె యూపాక్షుఁ డట జంబుమాలి తునిఁగె. మొ. రా. సుం. 159.

జ : తుందునుకలు, తుత్తునుక, తునుక, తునుచు.

తునుక(న్క) వి. (√ తునుఁగు) ఖండము, ముక్క.

మ. .... ఇంద్రు విలసద్బాణాలిఁ దోడ్తోన నా, బలి ద్రెవ్వన్ వడినేయ నేయఁ దునుకల్ ప్రద్యోతమానాకృతిన్, శలభశ్రేణులు వోలె మూసె దెసలు...హరి. ఉ. 10. 174.

గీ. .... ప్రతిధ్వని కుధరగుహాల, వెడల వెడవెడ నార్చుచుఁ బిడుగుతునుక, వంటి నారాచమున నదరంటనేయ. వరాహ. 7. 80.

సీ. తూలఖండములట్ల తునుకలై పాథోధరములు రోదోంతరాళమున నెఱసె. ఉ. రా. 2. 44.

చం. కలఁక దొలంగ వేదవతి గ్రక్కున బెత్తిలి యెత్తి వ్రేయుడున్, మలచపువేణి నట్టవడుమ న్దెగి చేతికిఁ దున్క చిక్కె...ఉ. రా. 3. 123., ఆం. భా. 1. 79.

తునుచే స. క్రి. (√ తునుఁగు) త్రుంచు, ముక్కలు చేయు.

సీ. అనుకువెన్నెలఁ దాల్చి తునిచి సేవెలు చేసి వెన్నెలపాలను జున్నొనర్చి. యయా. 2. 64.

తునుమా(న్మా)డు స. క్రి. (తునుము + ఆడు—స్వార్థమున) 1. త్రుంచు, ఖండించు.

ఆ. ... మఱియు ద్రుపదసుతుఁడు, పెక్కు శక్తులొక్క పెట్ట వైచినఁ దును,మాడె రయము మెఱయ నగ్గురుండు. భార. భీష్మ. 2. 53.

ఆ. నిన్నుఁ బట్టి యపుడ నీఱుగ దలలు దు,న్మాడ నాకు శక్యమగునయైన, జగముచేతినిందఁ జచ్చిన వాఁడవు, మున్న కాన శవము ముట్టననిన. నిర్వ. 4. 88.

మ. శరజాలంబుల నీ యుదగ్రగళముల్ చక్కాడితున్మాడఁడే. భా. రా. అర. 2. 202. (చక్కాడితున్మాడఁడే=చెక్కి ముక్కలు చేయఁడా అని తాత్పర్యము.).

2. చంపు.

కం. కేళ్ళంగి వ్రేసినట్లా, త్రుళ్ళడమున మోహుఁ బట్టి తునుమాడక యీ, పిల్లలఁ దునుముట కూకటి, వేళ్ళుండన్ ముసిఁడికొనలు విఱుచుట గాదే. ప్రబోధ. 5. 3.

కం. శరములు బలువిడి నిగుడుచుఁ, బరువడి నయ్యాతుధానభటముక్తశిలా, తరుశస్త్ర పరంపరలెడఁ, దొరఁగించుచు వారిఁ దోన తునుమాడు నెడన్. భా. రా. అర. 1. 214.

తునుము(న్ము) స. క్రి. (√తునియు) 1. ఖండించు, నఱకు, త్రెంచు.

కం. ... శల్యతనయుని సిడముం, దునిమి వెస నీదు తనయుని, ధనువు విఱిచి...భార. భీష్మ. 2. 179.

కం. .... తునుముము సంసారరజ్జు దురితవిదూరా. భార. శాం. 4. 25.

కం. ... మునినాయక వేగపడకు మూఢునిఁ బౌండ్రా,వనివిభుని నీవు చూడఁగఁ, దునుముదు నేఁడెల్లిలోనఁ దుత్తునియలుగాన్. ఉ. హరి. 3. 22.

చం. అవవుడు నవ్వుచున్ నృపకులాగ్రణి సింహముఁ దున్మి వైచి...సుద. 3. 160.

2. చిదుము, కోయు.

సీ. అలరులు దునుమరే యశివిలాసము వాయఁగలఁశచే బ్రమయనీ చెలువలార. చంద్రి. 4. 65.

చం. ... వలినంబు మొనల్ నఖరాంచలంబులన్, దునుముచు నుండె...వసు. 5. 30.

3. చించు, చీల్చు.

చం. తునుమఁగ రానిజోళ్ళు నొకతూరియు వమ్మయిపోని తూపులున్. అచ్చ రా. యు. 70.

4. చంపు, నశింపఁజేయు.

కం. అని విన్నవించు సురలం, గనుఁగొని మధుకైటభారి కలవ దనుజులం, దునుమఁగ నిదె వచ్చెదఁ బొం,డనుడు నమస్కృతులు చేసి హరిహయముఖ్యుల్. వరాహ. 4. 53.

శా. ఓరి నీ విపు డంటుకొన్న మెయి నే నొల్లన్ జ్వలద్వహ్నిలో, నీఱై నిన్దునిమించు పూనికను జన్మింతున్ ధరన్ గ్రమ్మఱన్. ఉ. రా. 3. 125.

మ. వినుఁడీ సర్వజనంబులుం గడఁగి యీ విప్రున్ దురాలాపు దుర్జనునిన్ దున్మెద...భార. అర.

4. 355.

5. పోఁగొట్టు; పొల్లుచేయు, వ్యర్థముచేయు.

సీ. ప్రజలఁ గావనివాని పాయసంబను సుద్ది దునుమవా దృష్టి యంధునకు నిచ్చి. రా. వి. 1. 86.

కం. ఈగతిఁ జేర్చిన నఖిల, త్యాగము నీ కబ్బెదెందు నవనీశ తనూ,వాగుంయు జన్మమరణో,ద్యోగ కరంబైన మనసుఁ దునుమకయున్నన్. వా. రా. 6. 164.

తున్నము సం. విశే. (అ. ఆ. అ) 1. హతము, గాయపఱుపఁబడినది, కొట్టబడినది. 2. వ్యథితము, నొప్పింపఁబడినది. 3. ఛిన్నము, త్రుంపఁబడినది. వి. అ. పుం. వంది (వ్యు. వి.).

తున్నవాయుఁడు సం. వి. అ. పుం. సౌచికుఁడు, కుట్రపువాఁడు, కుట్టువాఁడు.

తున్నసేవని సం. వి. ఈ. స్త్రీ. (వైద్య.) శస్త్రచికిత్సలో కుట్టుట కుపయోగించు నొక రకము సూది.

తుపాకి(కీ) వి. (క. తు. తుపాకి. త. తుపాక్కి. హిం. తుఫక్కి.) మందుగుండువేసి గట్టించి కాల్చు ఇనుపగొట్టము గల యుద్ధసాధన విశేషము.

గీ. ... గుంటిక్రోవి, జబురుజంగి తుపాకి జజాయవంగ, వెలయు నగ్నిప్రసారణాఖ్యలు... ఆం. భా. 2. 218.

ద్వి. తమ్మితుపాకి కెందలిరాకువంకి...ద్వి. నల. 1. 87 పం.

కం. కేడెము కత్తి తుపాకీ, లాడియు విండ్లమ్ము లీటెలం గొని...ప్రబంధ. 782.

జ : తుపాకిమంది.

తుపాకిమంది వి. (√ తుపాకి.) తుపాకులతో యుద్ధము చేయు సైనిక సమూహము.

మ. .... రౌతు లొండొక్కరిన్. గడవం జేరి తుపాకిమంది యెదురెక్కం దాటి వేట్లాడి కాల్పడి మిఱంగ ధమంధమంధిమిధిమి ధ్వానంబు మిన్నంటఁగన్. చంద్రా. 6. 73.

జల్లె :— తుపాకిమూఁక.

సీ. చేతిక్రోవులు వైచి భీతిఁ జెయ్వులు జాటె బగ్గముపాడై తుపాకిమూఁక. రా. వి. 5. 15.

తుపాను వి. (క. తుపాను. హిం. తు. తూఫాన్. మహా. తుఫాన్.) గాలివాన (శ. ర.. బ్రౌ.).

తుపాసి — దుబాసి. వి. (సం. ద్విభాషీ. హిం. దుబాసీ. త. తుపాషి.) 1. రెండుభాషలు వచ్చినవాఁడు, ఒకభాషను మఱియొక భాషలోనికి మార్చి చెప్పెడు ఉద్యోగి. 2. ప్రభువు.

వ. ... మొసలివాయొంటులనాయఁడ బూరగొమ్ముగల తుపాసి....ప్రబంధ. 216.

సీ. మన్నెతుపాసి వజీరుండు పబు వనఁ బతి .... వేంక. మాన. 32.

తుపుక్కు - తుప్పు^{2} వి. ఉమియుటయందగు ధ్వని కనుకరణము.

(వ్యావ.). వాఁడు తమ్మ తుపుక్కున ఉమిసినాఁడు. (శ. ర.).

తుప్ప వి. చిన్నపొద, డొంక.

వ. ... ఉప్పతిల్లిన చప్పుళ్ళకు దెప్పరంబైనఁ దుప్పలందూఱుదుప్పులను...ఉ. హరి. 4. 29.

కం. ... తుమ్మెద నీత్రుళ్ళు పెద్దతుప్పలఁ బట్టన్. నీలా 3. 28. (తుప్పలుపట్టు — అడవులఁబట్టిపోవు. అని ధ్వని).

విశే. (త. తుప్పమ్=పనికిమాలినది.) నిస్సారము, పొల్లు (చూ. తుప్పదూలు.).

జ: తుప్పదూలు.

తుప్పటిల్లు అ. క్రి. (సం. తృప్.) తనియు, తృప్తినొందు.

గీ. అప్పటప్పటికిని జిహ్వ తుప్పటిల్ల, నామెత లెఱింగె నీ తుషారాద్రికతన. మనుచ. 2. 11. (శ. ర. వ్రాఁత ప్రతిపా- త్రుప్పుడుల్ల, తుప్పుడుల్ల, ముద్రి. పా.).

తుప్ప(లు)దూలు (తుప్ప+తూలు. అ. క్రి.—తూలు+తూలు—అని శ. ర., బ్రౌ.)— నిస్సారమై చలించు—1. మిక్కిలి చలించు; కంపించు, వణఁకు.

ద్వి. జడిగొన్న భావజసాయకనిహతిఁ, దొడరఁ దొప్పఁగఁ దోఁగి ధృతి దుప్పదూలి. నవ. 2. 79 పా. 8 పం.

చం. హరి వికచామలాంబుజసహస్రము పూన్చి మృగాంకు కందు విస్ఫురితమలాసితాబ్జ మని పుచ్చఁగఁ జాఁచినచేయి చూచి చం,దురుఁ డది

రాహుసావి నెఱ దుప్పలుదూలఁగఁ జాఱుచున్న న,య్యిరవునఁ జూచి నవ్వె పరమేశ్వరుఁ డీవుత మా కభీష్టముల్. కు. సం. 1. 3. (తుప్పాఁ దూఁగఁగ. వ్రాఁతప్రతిపా. తుప్పాఁదూలఁగ. ముద్రి.).

చం. తపముఁ బోనిపాపములు దానగుణంబులఁ బోని దోషముల్, జపములు నాఱిపోనికలుషంబులు దుప్పలు దూలిపోవు....నృసిం. 1. 67. (తుప్పఁ దూలు. ముద్రి.).

చం. ... జముఁ దుప్పలు దూలఁగఁ దోలనైన... చాలుదో,ర్బలముల గెల్తు రాజిఁ బరిపంథుల నందుల వీరసద్భటుల్. భా. రా. బాల. 3[illegible].

2. కలఁగు, క్షుబ్ధమగు.

గీ. .... అతఁడు వెఱచి చాల, దూరముగఁ బోయి తుప్పలుదూలి యుండె. భార. శాం. 5. 470. (శ. ర. పా. తుప్పలఁ దూలి యుండె. ముద్రి.).

తుప్పర – తుంపర (శ. ర., బ్రౌ., చి. ని.).

తుప్పు¹ – త్రుప్పు. వి. (త. తుప్పు.) వాడుక లేని యినుమునకు పట్టు మలిన పదార్థము.

చం. క,య్యపుబలు పాడె దప్పు మనయర్జును నమ్ములు తుప్పు వట్టెనే. భార. కర్ణ. 2. 6.

గీ. తుప్పు డుల్లిన నొప్పారు తోయజాస్త్రు చికిలి నిద్దంపుఁగైదువు ... హంస. 5. 215

ఉ. మాసితి నిస్సిరో యనుచు మాకుల కాయిమైన వేఁట య,య్యో నెలనుండి తుప్పు దినకు డునె తూపులు వేయు నేటికిన్. కకు. 4. 57.

(ఈ క్రింది ప్రయోగమున అతిశయార్థము బహు వచనము).

ఉ. తుప్పలుపట్టె నేఁ బలుతూపులు నీగురికిం జదండకుం, దప్పితి నేమి నావుడు నతఁడును దిగ్గన లేచి దేవరా, యిప్పటి కమ్ము లీత చెడియెం గడి నోరికిఁ బోదుదూపకుం, దప్పల సీరె మాగుడుఁ దీ యనిపాలు రుచింప వేమియున్, కకు. 4. 51.

తుప్పు² – తుపుక్కు. వి. 1. ఉమియుట యందగు ధ్వని కనుకరణము. (ఆమ్రేడితమున "తుప్పు తుప్పు").

గీ. ఉమిసెఁ దుప్పున మొగముపై నొక్కరుండు, బెట్టు నవ్వుచు దౌడలఁ గొట్టె నొకఁడు, హరిశ్చ. 4. 162.

కం. అఱుంబ్రాయపుఁ గన్నుల, కలికికి ముదిమగఁడు బూచి గావునఁ గవియన్, దిలతైలమువలె నెనయక, తొలఁగుం జెలి సెట్టిఁ గన్నఁ దుప్పున నుమియున్. వేం. పంచ. 3. 160.

వ. విలూనఘ్రాణగళితంబై వాతెఱకు వచ్చు నెత్తురు తుప్పుతుప్పున నుమియుచు. రామా. 8. 150.

2. పడుటయందగు ధ్వనికి అనుకరణము.

కం. పవికల్ప ప్రదరంబున, నవనీపతి దుప్పుతుప్పురనఁ బడ నేసెన్. వేం. పంచ. 2. 202.

తుప్పుడు – త్రుప్పుడు. వి. తిర్యగ్రోమము. (చి. ని.)

తుమికి – తుమ్మికి. వి. (క. తుమకి.) తిందుకము (వృ. వి.).

ఆ. చిల్ల చింత మొగలి చీకిరే నూడుగు, నిమ్మ తమ్మ తుమికి నెమ్మి జమ్మి, వేగి వేము మొదలు గాఁగల మ్రాఁకుల ... వేం. పంచ. 4. 522.

చం. తుమికి ఫలంబు చందమున నున్నని యౌదల మీఁది పచ్చి గం,దము ... హర. 1. 15.

సీ. ... తిందుక పంజ్జు తుమికి యనంగను దుమ్మికి యనఁ గీ. బ్రక్కి ప్రక్కె యనన్. ... ఆం. భా. [illegible]. 46.

తుమురగు అ. క్రి. (తుమురు + అగు) ఖండితమగు, విఱుగు.

ద్వి. భ్రమ గానక దధీచిపయిఁ బ్రయోగింపఁ,దుమురైన చక్రంబు తుమురుతే సాక్షి. పండితా. వాద. 228.

తుమురు వి. సూక్ష్మఖండము; నలి, పొడి, ధూళి.

కం. అమరేంద్రతనయుఁ డుగ్రా,స్త్రములు వడిం గురియ నడుమఁ, దరమిడి వానిం,దుమురుగఁ జేయుచు వచ్చెను, సమరోల్లాసంబు మెఱయ శంతనసుతుఁడున్. భార. విరా. 5. 170.

గీ. ఇపుడు పుట్టిన పాషాణ మెల్లఁ గొట్టి, తుమురుగాఁ జేసి ధరణిపైఁ దూరుపెత్త, రాజుఁ బట్టిన యా బ్రహ్మరాక్షసుండు, విడుచుఁ గాని మఱేమిటఁ విడువఁ డనిన. నిరం. 4. 84.

కం. నేలన్ దుము రడఁగించెన్, వాలాయమ్ము

పలుచ నయ్యె వలఁ దగు జల్లుల్. అచ్చ. భా. 3. 51., ఆం. భా. 2. 220.

జ : తుత్తుమురాడు, తుత్తుమురు, తుమురగు,

తుములము సం. విణ. (అ. ఆ. అ.) సంకులము, సందడియైనది, దొమ్మియైనది (యుద్ధాది.). వి. అ. పుం. న. 1. దొమ్మి యుద్ధము, సందడి కయ్యము. 2. కలివృక్షము, తాండ్ర (వృ. వి.).

తుమ్మ వి. ముండ్లుగల యొకానొక చెట్టు. (తెల్లతుమ్మ, నల్లతుమ్మ, కంపుతుమ్మ, కస్తూరి తుమ్మ, మొ. దీని భేదములు అని బ్రౌ.).

సీ. పుడుకుమ్రాన్వలితావి పువ్వుఁదేనియ లాను మగతేఁటి తుమ్మకొమ్మలకుఁ జనునె. నీలా. 2.76., ఆం. భా. 2. 48.

జ : తుమ్మకాయ గొలుసు.

తుమ్మకాయ గొలుసులు వి. బ. (తుమ్మ+కాయ+గొలుమలు) తుమ్మకాయలవలె నుండు స్త్రీపాద భూషావిశేషము.

తుమ్మి వి. (సం. తుంబీ.) ద్రోణము, ఒకానొక జాతి కూరాకు. (వృ. వి.) (దీనిపూవులు ఈశ్వరునకు ప్రీతికరములు).

మ. గురుగుం జెంచలిఁ దుమ్మి లేఁదగిరిసాకుం దింత్రిణీ పల్లవో,త్కరముం గూడఁ గొరంటి నూనియలతోఁ గట్టావికుట్టారుగో, గిరము ల్మెక్కి ... ఆము. 4. 134.

దరువు. తుమ్మి మొక్కలు నాటరే యోయక్కలార. మృ. వి. 1. 25., ఆం. భా. 2. 78.

జ : తుమ్మిపూరాజనాలు.

తుమ్మికి — తుమికి. వి. తిందుకము (వృ. వి.).

సీ. ... కలివె, పండులుఁ దొడివెందపండ్లుఁ దుమ్మికిపండ్లు జానపండులు గంగరేమపఁడ్లు కాశ. 3. 69, ఆం. భా. 2. 46.

తుమ్మిపూరాజనాలు వి. బ. (√ తుమ్మి). తుమ్మి పూవులవలె తెల్లగా నుండు బియ్యముగల వడ్లు.

సీ. తుమ్మిపూరాజనా లమ్ముదుకొణిగెలు జీనువ ముక్కులు చిలుకముక్కు,లు...హంస, 4. 128.

తుమ్ము అ. క్రి. తుతము సేయు.

సీ. కుంథితం బౌనె యొక్కఁడు తుమ్మఁ గ్రతు యత్న మింకిపోవునె యనావృష్టి జలధి. రామలిం. 58.

వి. తుతము

ఆ. ఆవులింత తుమ్ము హాసంబు నిష్ఠీవ,వంబు గుప్త వర్తనములు గాఁగఁ, జలుపవలయు నృపతిగొలువున్నయెడల బా,హిరము లైనఁ గెలని కెగ్గు లగుట. భార. విరా. 1. 137.

సీ ... తుమ్ము నా తుత్సంజ్ఞ దోఁచుచుండు. ఆం. భా. 1. 141, 2. 126.

సా: దగ్గిన నుండని ముక్కు తుమ్మినచో నుండునా? ఆవులింత కన్నదమ్ము లుందురు గాని తుమ్మునకు తమ్ముఁడైనను లేఁడు.

తుమ్మెద వి. భృంగము, తేఁటి.

గీ. తుమ్మెదలతోడఁ గూడిన తమ్మివోలె, నెల వుగాఁ దోఁచె గిరికన్య నెమ్మొగంబు. హర. 4. 82., ఆం. భా. 2. 95.

కం. మృదు మధుర రచనఁ గావ్యము, గదియించిన యట్ల తత్త్వగాఢార్థము చె,ప్పుదుఁ బువ్వుఁదేనె గొనుతు,మ్మెద మ్రాఁకులు దొల్చు నేర్పు మెఱసిన భంగిన్ వాసి. రా. 1. 14.

ద్వి. కెలయుకీరంబు మిక్కిలి వాతఱట్టు, తలపోయ నీతుమ్మెదలు కూడఁగొంట్లు. ద్వి. పరమ. 5. 418.

జ : తుమ్మెద కంటు, తుమ్మెద మామిడి.

తుమ్మెదకంటు వి. (తుమ్మెద+కంటు=విరోధి.). చంపకము, సంపెఁగ (వృ. వి.).

ఉ. తుమ్మెద కంటుపూ మొగడతోఁదులదూఁగు లతాంగిముక్కు ... రామా. 4. 66.

తుమ్మెదమామిడి వి. (√ తుమ్మెద.) కోశామ్రము, కొండమామిడి. (వృ. వి.) (శ. ర.).

తుమ్మెదరేఁపుళ్ళు వి. బ. (√తుమ్మెద) పూవులో నణగియున్న తుమ్మెదను రేఁపి దానికి దొరుకకుండ బరుగెత్తుచు బాలు రాడుకొనునాట.

సీ....తుమ్మెదరేఁపుళ్ళు కుమ్మరసారెలు బండారు బసవన్న పత్తికాయ. హంస. 3. 146.

తురంగద్విషము సం. వి. ష. పుం. మహిషము, దున్న.

తురంగద్వేషిణి సం. వి. ఈ. స్త్రీ. మహిషి, గేదె (రా. ని.).

తురంగప్రియము సం. వి. అ. పుం. న. యవధాన్యము.

తురంగబ్రహ్మచర్యకము. సం. వి. అ. న. ఘోటక బ్రహ్మచర్యకము, స్త్రీ దొరకకపోవుటచే చేయు బ్రహ్మచర్యము, అభావమునఁ గలుగు స్త్రీ విషయక విరక్తి.

శ్లో॥ అభావాదంగనా త్యాగ స్తురఁగబ్రహ్మచర్యకమ్ (త్రి. ని.).

తురంగమము సం. వి. అ. పుం.–వేగముగా బోవునది–గుఱ్ఱము.

తురంగము. సం. వి. అ. పుం. –వేగముగా బోవునది– 1. గుఱ్ఱము, 2. చిత్తము, మనస్సు. 3. (గణిత.). ఏడు అను సంఖ్య.

తురంగవదనుఁడు సం. వి. అ. పుం. –గుఱ్ఱపు మోము వాఁడు–కిన్నరుఁడు.

శ్లే: తురంగవక్త్రుఁడు, మొ.

తురంగవళ్ళు – తురగవల్లు.

గీ...పొడలు పచ్చలును హరిణవల్లు హంసవళులుఁ దురఁగ, వళ్లుఁ బొదలును సామంతవళులు ననఁగఁ దనరెడు పసందుపటములు గొనియె వెలకు. హంస. 5. 355.

తురంగశాల సం. వి. ఆ. స్త్రీ. సాహిణము, లాయము, గుఱ్ఱపుసాల.

తురంగసాది సం. వి. న్. పుం. గుఱ్ఱపురౌతు.

తురంగారి సం వి. అ. పుం. 1. మహిషము, దున్న, 2. కరవీరము, గన్నేరు (వృ. వి.).

తురంగి సం. – తురగి.

తురంగిక. సం. వి. ఆ. స్త్రీ. దేవతాళము, డావరడంగి (వృ. వి.).

తురక (ర్క) వి. (సం. తురుష్కః.) మ్లేచ్ఛుఁడు.

సీ. తురక యనంగను దోఁచుఁ దురుష్కుండు...ఆంభా. 2. 290.

కం. గోవధము సేయు తురకల, దైవంబవు నీవు మొదలఁ దక్కక పాంథ, స్త్రీవధముసేయ రోయు, నీవర్తవ మేమి చెప్ప నీరజవైరి. మనుచ. 3. 42.

సీ అదె పాండవులగుడి యట దక్షిణంబునఁ గర్తారు దుండుతుర్కల మసీదు. క్రీడా. 149.

సా: తుద కబ్బెరా తురకభాష.

జ: తురకగ్రుద్దు, తురకదొగ్గలి, తురకపత్తి తురక పికిలి, తురకబంతి, తురకఱాయి, తురకవేము.

తురకగ్రుద్దు. వి. (√తురక.) తురుష్కముష్టి ప్రహారము.

గీ. తిప్పనరపాల కరవాలదీర్ణయవన, ముష్టిహతి రంభ నెడసి సమ్ముఖముఁ జేరు, తనయుఁ గని రాజరాజు సంతసముఁ జెందుఁ, దురకగ్రుద్దును బనికి వచ్చెర యటంచు కువల. 1. 34.

విశే. తురకవాని గ్రుద్దువలె అమోఘము - అమోఘము, వ్యర్థము కానిది.

(వ్యవ.) ఆమందు తురకగ్రుద్దు.

తురకదొగ్గలి వి. (√తురక.) ఒక జాతి దొగ్గలి (వృ. వి.) (శ. ర.).

తురకపత్తి వి (√ తురక.) ఒకజాతిపత్తి (వృ. వి.).

సీ. గురిగింజ గురివెంద తురకపత్తియు ... హంస. 4. 10.

తురకపికిలి వి. (√ తురక) ఒకజాతి పికిలిపిట్ట (శ. ర. బ్రౌ.)

తురకబంతి వి. (√తురక) ఒకజాతి బంతి (వృ. వి.).

తురకఱాయి వి. జౌ. (√ తురక) బొంతఱాయి (శ. ర.).

తురకవేము వి. (√తురక) తృణనింబము (వృ. వి.). (శ. ర.) పెద్దాకులు తెల్లపువ్వులు గల ఒకవిధమగు వేఁపచెట్టు.

సీ. దేవదారుసిరిక తిలకము తెల్లనగిర వేము కరివేము తురకవేము. హంస. 4. 11.

తురగగంధ సం. వి. ఆ. స్త్రీ. అశ్వగంధ, పెన్నేరు (శ. ర.).

తురగప్రియము సం. విశే. (అ. ఆ. అ.) 1. గుఱ్ఱమునకు ప్రియమైనది. 2. గుఱ్ఱములయం దిష్టము కలది. వి. అ. పుం. న. యవసస్యము.

తురగబ్రహ్మచర్యకము సం. – తురంగ బ్రహ్మచర్యకము.

తురగము సం. తురంగము.

తురగవల్లు – తురంగవల్లు. మి. వి. (సం. తురగావళిః) వస్త్రవిశేషములు.

గీ. గరుడపచ్చలు నేత్రముల్ తురగవల్లు, హంస

వల్లును పద్మాలు హారిణవళ్లు, మొదలుగా వల్వలు ధరించి ముదిత లపుడు. ప్రబంధ. 27.

తుర(రం)గారోహుఁడు సం. వి. అ. పుం. సాది. గుఱ్ఱపురౌతు

తుర(రం)గి సం. విణ. (న్. నీ. న్.). గుఱ్ఱముకలవాఁడు. వి. న్. పుం. గుఱ్ఱపురౌతు. వి. ఈ. స్త్రీ. 1. అశ్వగంధ, పెన్నేరు (వృ. వి.). 2. గోడిగ, ఆఁడు గుఱ్ఱము.

తురము సం. విణ (అ. ఆ. అ.) వేగము గలది. వి. అ. పుం. వేగము.

తురా – తురాయి. వి. 1. మృదువై విలువ కలిగిన పక్షియీఁకలతోను రత్నములతోను కూడిన శిరోభూషావిశేషము (దీనిని గుఱ్ఱముల తలయందు కూడ నలంకారముగా పెట్టుదురు.)

సీ. తనచీటి యష్టదిక్తటి నేలు వేల్పుల జిలుపు పాగలఁ దురాచెల్వు చూప. దశా. 1. 119.

2. స్త్రీ రత్న భూషావిశేషము (చూ. తురాయి 2. అర్థము.).

కెంపుతురా–కెంపులు చెక్కినతురా.

ద్వి. పొసఁగఁ జెంగల్వ కెంపుతురా ధరించి. చిలుకతేజీలఁ బూన్చిన కమ్మగాలి,బలుతేరుపై నెక్కి ... మృ. వి. 1. 32.

చిల్కతురా–చిలుకయాకారము గల తురా.

చం. ... బొ,దల నవకంపుఁగెంపు జిగిదట్టపుఁ జిల్కతురా ఘటించి వె,న్నెలరుచిఁ జిమ్ము మేల్ రవలనిగ్గుల చొక్కపు మోముపట్టనీ, టలరిచి రాజుమ్రోలకు హాయం బొకసాహిణి దెచ్చి చెచ్చెరన్. వె. శకుం. 1. 117.

జాతిమిన్నలతురా – శ్రేష్ఠమగు మణులు చెక్కిన తురా.

సీ. చెంద్రిక పూవన్నె జిలుఁగు రుమాలుపై జాతిమిన్నల తురా చౌకళింప. దశా, 1. 71.

ముత్తెపుఁదురా – ముత్యములతో చేసిన తురా.

సీ తన తల నెలమొల్క తళతళ జిగి గుల్కవెలయు ముత్తెపుఁదురా బెళుకు గాఁగ ఇందు. 1. 7.

తురాయి – తురా. వి (క తురాయి. త. తురాయ్. హిం. తురాహ్). 1. మృదువై విలువగల పక్షియీఁకలతోను రత్నములతోను కూడిన శిరోభూషావిశేషము (దీనిని గుఱ్ఱముల తలయందు కూడ అలంకారముగా పెట్టుదురు).

శా ... కెం,పున్నాణెంపుఁ దురాయి దీవపవడంపున్నాగయిన్ బన్నుచున్, మిన్నాతేజిని దెచ్చినన్ విభుఁడు నెమ్మిం గాంచి యెక్కెన్వెసన్. ఉ. హరిశ్చ 4. 29.

2. స్త్రీ శిరోభూషా విశేషము, ఒక విధమైన వాలపాశ్య.

సీ. ... తవరును వాలపాశ్యా విశేషములు నూసక తురాయి...జిలిబిలి ఒల్లియు....ఆం భా. 2. 147.

చం. ప్రవిమల మౌక్తికంబుల తురాయి నిగన్నిగలన్. ... శుక. 2. 305.

3. కర్ణావతంసము.

చం. తదచలకన్యకిన్ ప్రజనితంబయి పొల్చు తమాలపాదపం, బిది శుభగంధ గంధిల తదీయ మనోహర పల్లవ బునే, నదన గ్రహించి తావక యవాంకుర పాండు కపోల పాళికన్, బొదలు తురాయి గాఁగ ననఁబోఁడి ఘటించితిఁగాదె యిచ్చటన్. రఘు. 7. 103.

4. ఖడ్గపుఁ బిడికొన యందు అలంకారముగా కట్టిన పూఁగుత్తి (దీనికి ఈకారాంత రూపము ఈ ఒక్క ప్రయోగమందె కాన్పించు చున్నది.).

వ. ... పూఁతురాయీల రాణించు చేకత్తుల గిలగిలలును ... ప్రబంధ. 88.

5. వృక్షవిశేషము (దీనిపువ్వులు ఎఱ్ఱగా నుండి రాజులు ధరించు తురాయివలె నుండును).

సీ. అల్లిపువ్వులును నందావర్తములు వాడగన్నేరులు తురాయిగట్టిపూలు. హంస. 1. 184.

ముత్తెపుఁదురాయి – ముత్తెపుఁదురా.

సీ ఎనయు ముత్తెపుఁ దురాయిఁ జెలంగు బలురంగు జాహ్నవీ కల్లోలసరణి యనఁగ. ఇందు. 1. 110.

తురాషాహుఁడు సం. వి. హ. పుం – త్వరితముగా శత్రువులను అణఁచువాఁడు – ఇంద్రుఁడు.

తురి సం. వి. ఇ. ఈ. స్త్రీ. నాడె, నడుము నూలికండె నుంచి నేసెడు సాలెవాని సాధన విశేషము.

తురికి(కీ) వి (సం. తురుష్కః. క. తురికి) 1. తురుష్క దేశపు గుఱ్ఱము; గుఱ్ఱము.

సీ. .... దేశభేదహయాభిధలు హారబ్రి తురికి కచ్చి

యవంగఁ దోఁచుచుండు. ఆం. భా. 2. 186.

ఆ. ...దినమణి తేజీల, కంటె నొప్పు తురికిగములు గలిగి. భా. రా. యు. 2271.

కం. శితికంఠసుతుఁడు ఖచర,స్తుతుఁడై యాయచ్చ రూపుతురికీ నాస్కందిత ధౌరితకప్లుతరే, చిత వల్గిత గతులఁ దరటి చేసిన నదియున్. పాండు. 1.163. (తురికిని నాస్కందిత అని శ.ర.,బ్రౌ.పా.)

2. వాహనము.

ఉ. కీరము కాక చిల్కతురికీదొర రాణి ధరించు మౌక్తికా. హారము ... ఘటికా. 2. 72.

సీ. చాయజక్కవ చంటిసాహేబు పావని తురికి మానిక మగుదుంత యొకటి. ప్రబంధ. 162.

తురితము క్రి. విశే. (సం. ద్రుతమ్. త. తురుతమ్. క. తురివా. హిం. తురంత్.) శీఘ్రముగా (శ. ర., బ్రౌ. ప్రయోగములు లేవు. వాడుకలో "దురితము" అని కలదు).

తురితి వి. సకంటక వృక్ష విశేషము (ఇది మారేడుం బోనియాకులు గలిగియుండు. చి. ని.).

తురిన క్రి. విశే. ద్రు. ఉటాలున, హఠాత్తుగా; శీఘ్రముగా.

సీ. లలితంపుఁ దులసిప్రోఁగులు ద్రుంచి నోటిలో వైచి కొంచుఁ దురిన వచ్చువారు. కువల. 2. 143.

పంచచామరము. దరిం గరంబు నిల్పి పొల్చి దాఁటి నీటిలోఁ బొరిం,బొరి న్మునింగి తేలి తేలి పొల్తుక, ల్దలిర్తు రచ్చరల్ మలం గలంచ మించుసంద్ర మందుఁ బుట్టుచున్, దురీన లేచునట్టి జాడ దోఁపఁ జూప చెన్నఁగన్. యయా. 3. 71.

తురీయకము సం. విశే. (అ. యుకా. అ.) తురీయము, నాలుగవది.

తురీయము సం. విశే. (అ ఆ. అ.) చతుర్థము, నాలుగవది. వి. అ. న. (వేదాంత.) నాల్గవ యవస్థ, సమాధ్యవస్థ, జాగ్రత్స్వప్నసుషుప్తులను మూఁడవస్థలను మించిన యవస్థ.

తురుంజు వి. మాదీఫలము (బ్రౌ.).

తురుజ వి. ఒకజాతి కూరాకు, గండీరము (వృ. వి.) (శ. ర.).

తురుఫీ – తురుపు. వి. (హిం. తురుఫ్.) అశ్వదళము, గుఱ్ఱపుదండు

ఉ. మందరధీరుఁ డన్యనృపమర్దనుఁ డాపురమేలు రాజు ... హయోత్తమ మొక్కఁడెక్కి వ,చ్చెం దురుఫీలు కొన్ని తన చేరువ రా నుపలంబుఁ జేరఁగన్. నిరం. 4. 63.

తురుపు – తురుఫీ (శ. ర., బ్రౌ.)

తురుష్కము సం. వి. అ. పుం. 1. కుందురుష్కము, చిల్లమడ్డి, గంధద్రవ్యవిశేషము. 2. తురకలదేశము (టర్కీ).

తురుష్కుఁడు సం. వి. అ. పుం. తురుష్క (టర్కీ) దేశస్థుడు, తురక.

తుర్యము సం. విశే. (అ. ఆ. అ.) చతుర్థము, నాలుగవది వి. అ. న బ్రహ్మము.

ద్వి. సతతంబు సురల నాశ్చర్య మొందించు, నతని తుర్యపుభక్తి నరయనికతన. ద్వి. పరమ. 7. 227 పా.

తుర్వము వి. తొఱ్ఱ.

ఆ. దోసముల్లునంటి తుర్వమం దాత్మను, జూచి యాసల వటు గోసివేసి, వాసనల్ దెలిసినవాఁడె పో బ్రహ్మంబు. వేమన. 1. 230.

తుఱఁగలి వి. (క. తుఱుంగల్, తుఱుగల్.) ప్రకాశము, కాంతి.

సీ. ధూమంబు వొదివినఁ దుఱఁగలి మెఱుఁగులు నలఁగి మాసిన దీపకళిక పగిది భార. విరా. 1. 294.

జ: తుఱఁగలించు, తుఱఁగలిగొను.

తుఱఁగలించు అ. క్రి. (√ తుఱఁగలి) 1. ప్రకాశించు, మెఱయు, ఒప్పు.

గీ. అవని గంపింప లలితపీతాంబరంబు, చెఱఁగు దూలఁ జక్రాంశులు దుఱఁగలింప. భార. భీష్మ. 2. 155.

సీ. గద లొక్క టొకటి దాఁకఁగ నుప్పతిలు మిడుఁగుఱుల దిక్తటములు దుఱఁగలించె. హరి. ఉ. 6. 130.

సీ. ... క్రాలెను వరలెఁ దుఱంగలించె...అలరె ననంగ, నొప్పె నన్మాటగాఁ జెప్పఁబడును. ఆం. భా. 3. 83.

2. అతిశయించు, హెచ్చు.

గీ. ... శోణితమునఁ, దోఁగి యతఁడొప్పెఁ దలిరాకు దుఱుఁగలింప, మెఱయు నవపారిజాతంబు తెఱఁగు దాల్చి. భార. భీష్మ. 2. 48.

సీ. నాకవిద్యాధరి నాట్యశాలలయందుఁ దూర్యత్రయంబులు దుఱుఁగలింప. హర. 7. 140.

పంచచామరము. మెఱుంగుబోఁడి కిట్లు చల్వ మీఁద మీఁదఁ జేసినన్, గుఱుంగట న్నిలంగ రాక కూర్మి వెచ్చ హెచ్చఁగాఁ, దుఱుంగలించు చింతతోడ దూఱి పల్కు రంత వేమఱున్ మరున్ మరున్మృగాంక మత్తకోకిలాదులన్. విజ. వి. 8. 42.

తుఱుఁగలిగొను అ. క్రి. (తుఱుఁగలి+కొను)

1. ప్రకాశించు; ఒప్పు.

కం. మఱునాఁడ యగుట లెస్సగ, నెఱిగె నినుం డపుడు వేఁడి యొడలినదీప్తుల్, దుఱుఁగలిగొనఁ బశ్చిమగిరి, చఱికి వనతిదూరమున విశదుఁడై తోఁచెన్. భార. మౌస. 169.

కం. వెఱఁగుపడి మేనఁ బులకలు, దుఱఁగలిగొని పొదల నెలుఁగు దొట్రిలఁ జెయ్వుల్, మఱచి యదుసత్తముఁడు కనుదెఱచి హరిం గాంచి వెస నుతింపఁగఁ దొడఁగెన్. పద్మ. 9. 284.

2. అతిశయించు, హెచ్చు.

కం. మునుమును నెగడెడురశ్ముల, కొన లెల్లం బట్టికొని చకోరంబులు ద్రుంచిన నచటనచటఁ దుఱఁగలిగొని పెరిఁగెడు మాడ్కి దలముకొని ప్రభ లెసఁగెన్. నిర్వ. 6. 45.

చం. ... దశవాటికన్, దుఱుఁగలిగొన్న సమ్మదముతో గమనింపుము...భీమ. 2. 155.

వ. ఆత్తెఱంగున నంతరంగంబునం దుఱుంగలిగొను వెఱంగునం గుఱంగట నిలువం జాలక...కృ. శకుం. 3. 36.

సీ. నెఱుల నున్ననికప్పు దుఱుఁగలిగొనఁ గూడి పొదలు వెడ్రులు కొప్పునకు నెయిద. హరి. పూ. 6. 177.

తుఱిగొను అ. క్రి (తుఱుగు+కొను) గుంపుగూడు, పుంజీభవించు, క్రిక్కిఱియు.

సీ. తూలగోలలు నాటి తుఱిగొని తన కుంచిపొది నమర్చిన కోలపురులు....కు. సం. 12. 927.

తుఱుగు – తుఱుము. స. క్రి. (క. తుఱుగు, త. తుఱు.) క్రుక్కు, అదిమి దోఁపు.

వ. వెంగలు లగు మ్రుచ్చు లప్పాలుం బట్టి నోరం జీర దుఱిగి యడవికిం గొనిపోయి యొడలు జల్లించి పసిండి గావక పీనుంగు వైచిపోయిరి... భార. శాం. 1. 263.

సీ. .... కఱవున నాలిని గన్నప్రజల, విడిచి తా నొక్కఁడు కడుపుఁ బ్రోచికొనిన ఖలుని పండ్లన్నియు డులిచి యొడలు, దఱిగి కండలు నోరఁ దుఱిగెద రదె...మార్క. 2. 101.

వ. ఉలూకమూలోత్పాటనంబునకుఁ బృథ్వీరుహదుర్గకోటరద్వారంబుల నీరంబులుగాఁ బూరిఁ గూరి నీరసేంధనంబులు దుఱిగి కరీషపిండ ఖండంబులు గ్రుక్కి యక్కడ నిలువక మేఘవర్ణుఁ గావం బోయి...వేం. పంచ. 3. 321.

జ; తుఱిగొను.

తుఱుతు వి. (సం. త్వరితమ్. ప్రా. తురితో.) వేగిరపాటు, తొందర.

చం. విరహుల గెల్వఁ గోరి నవవిల్తుఁడు బల్తుఱుతూని...రసిక. 4. 67.

కం. ... గుఱి దప్పుటయుం, దుఱుతును బిగియును గల్లయు, నెఱుఁగఁడు...నీలా. 1. 44.

గీ. వేగిరము తుఱు తవ శీఘ్రము మా గిరీశ. ఆం. భా. 1. 65.

క్రి. విశ. శీఘ్రముగా, వడిగా.

ఉదా: నీ వక్కడకు పోయి తుఱుతుగ రమ్ము (శ. ర.).

జ: తుఱుతుతీర్పు.

తుఱుతుతీర్పు వి. (తుఱుతు+తీర్పు) ద్రుతలయ (బ్రౌ.).

తుఱుము¹(ఱ్మ) స. క్రి. (క. తుఱుబు, తుఱుమ్ము.)

1. ముడుఁచు.

కం. వడిగేలు వట్టికొనినన్, విడు విడుమని పోవనట్టి వెంవైనను వెంబడి నేఁగెడు తలఁపునఁ గ్రొమ్ముడి యొకచేఁ దుఱుముకొనుచు మోమలరింపన్. యయా. 5. 117.

సీ. తిరముగా ముడువమి విరియఁబాఱెడు కొప్పు

తోడ్తోడ నొకకేలఁ దుఱిమి కొనుచు. కళా. 3. 156.

2. (కొప్పున పుష్పాదులు) చెరువు, గ్రుచ్చు.

సీ. అతివ యువ్విళ్ళూరె నారకూటపిశంగ మకుటాగ్రమునఁ జందమామఁ దుఱుమ. కాశీ. 4. 5.

సీ. వరసినసిగలోన వంబివాఁ డిచ్చిన గన్నేరు పూవులు కొన్ని తుఱిమి. శుక. 2. 486.

సీ. కుసుమావతంసముల్ కోరి తుఱుమటఁ జేసి ధమ్మిల్లములు గురుత్వమును వెనయ. కిరా. 3. 22.

3. సవరించు, చక్కఁజేయు.

సీ. పుత్రికానిర్మాల్య పుష్పదామంబులఁ దొట్టి కొప్పులలోనఁ దోఁపి తుఱిమి. వైజ. 3. 70.

4. తుఱుగు, క్రుక్కు, అదిమి దోఁపు.

కం. విలసిల్లుచునుండఁగ మ్రుచ్చిలి పట్టి కుమారు నోరఁ జీర తుఱిమి వెంగలు లగు క్రూరులు గొందఱు, వెలువడఁ గొనిపోయి యొక్క విపినములోనన్. భార. ద్రో. 2. 192.

వి. 1. స్త్రీ ధమ్మిల్లము, కొప్పు.

కం. వలపలిదిక్కున కించుక, మలఁగంగాఁ దుఱిమి కుఱుమాపుడుఁ బుట్టం, బలవడఁగట్టి... భార. విరా. 1. 291. (తుఱిమి అని. శ. ర. పా.).

ఉ. శయ్యకుఁ దార్పఁగాఁ దుఱుము జాఱెన దంతటఁ జక్కదిద్దఁబోఁ, బయ్యెద జాఱె నయ్యెదిరిపాటున గ్రక్కున నీవి జాఱె... విజ. వి. 1. 107., అం. భా. 2. 145.

2. (పురుషుని) జుట్టుముడి, శిఖ.

సీ. పువ్వులు తుఱుమున భోగిరై తుఱుమఁడు వెలిపింత లేక రేవెలుఁగుఁ గాని... వీర. 2. 274.

తుఱుము² స. క్రి. (తుఱుముపీఁటతో) కొబ్బెరను కోరు, ఖండ ఖండములుగాఁ జేయు (శ.ర., బ్రౌ.).

వి. అల్పఖండము, పొడి (శ. ర., బ్రౌ.).

జ: తుఱుముపీఁట.

తుఱుముపీఁట వి. (తుఱుము² + పీఁట) కోరపుపీఁట, కొబ్బెరకాయ కోరుట కనువగు సాధన మమర్చిన పీఁట.

తుఱ్ఱు వి. గమనవేగము నందలి ధ్వని కనుకరణము. (వ్యావ.) పిట్ట తుఱ్ఱున నెగిరిపోయెను. వాఁడు నేను వచ్చునప్పటికే తుఱ్ఱు మని పరుగెత్తినాఁడు.

తుల సం. విణ. అ. స్త్రీ. సదృశము (చూ. సూ. తుల్యార్థైరతులోపమాభ్యాం.... కౌముది.).

వి. 1. త్రాసు. 2. దండె, తులాదండము, త్రాసుకొయ్య. 3. నూఱుపలముల కొలఁది. 4. తోలనము, తూఁచుట. 5. సాదృశ్యము, పోలిక. 6. (జ్యోతి.) మేషమునకు ఏడవరాశి. 7. స్తంభపీఠము (కే. ని.).

తులకరించు – తులకించు. అ. క్రి. 1. ప్రకాశించు.

సీ. కివిగాఁ దిరుపుగట్టి తటాల్నఁ దివురుచోఁ దొలుకరి మెఱుపులు తులకరింప. దశా. 7. 1. 286.

2. ఆనందించు.

గీ. అఱమఱలు దీఱ లాలించి యామతించి, కలికి తొలికూటమి విభుండు తులకరించె. కృ. శకుం. 3. 50.

3. ఒప్పు, కలుగు.

వ. ... భావిపుంభావ సంభావనా పరిచయంబు సంపాదించు సొంపునం బింపిళ్ళు గూయు కలికి కొమిరెల మొలకచమ మోసులం దులకరించిన తళుకు సిబ్బెంపు తళతళల దళము కొనియెనో యన... వసు. 4. 23.

తులకించు – తులకరించు. అ. క్రి. (త. తులంకు = ప్రకాశించు.) 1. ప్రకాశించు; ఒప్పు, మనోజ్ఞమగు.

చం. ... నిశాచ నాథు పాదపం, కరుహములందుఁ గోకముల కైవడి నంచలరీతిఁ దేంట్ల వైఖరిఁ దులకించె నిర్జరశిఖామణిమౌళిఁ దనర్చు జాతికెంపురవలు ... దశా. 2. 122.

సీ. తులకించు తొలుకారు బలుమించుఁ బలుమాఱు వలయించు మేనికాంతులు రహింప. ఉ. రా. 1. 99.

ఉ. విడ్లంకు మేల్తరంబు ఘనవేణి కనుంబొమదోయి బంగరుం, గిండ్లకు మేటిసాటి తులకించు చనుంగవ శేఁతతమ్మి పూఁ, దూండ్లకు మిన్న యన్నుజిగి దొల్కెడు చేతులు లోకమందుఁ బూఁ, బోండ్లను గానమో వినమొ పోలరు తత్సతికాలిగోరునన్. హంస. 1. 61.

2. ప్రకటితమగు, తోఁచు, కనఁబడు.

చం. ... నెచ్చెలితోడఁ బల్కి మెచ్చులు దులకింప వాఁడు తనుఁ జూచినఁ బక్కున నవ్వు వీథులన్. శుక. 2. 104.

చం. వకుళ ఫలానుకారులయి వట్రువలై మెఱుఁగారు క్రొత్త మౌక్తికములపై రోకిత దులకింపఁగ నిర్మల హేమరత్న కర్ణికలు చలింప ... కాశీ. 4. 145.

3. కుతూహలపడు, తమిగొను.

ఉ. గుమ్మను కమ్మ తెమ్మెరలకుం దులకించి వసంత వేళలన్, గొమ్మలు కాననాంతర నికుంజములన్ జెలువార నంటిమైఁ, బమ్మిన రక్తిచే నెవయు పల్లవకోటులఁ దూఱ నేలకో, కొమ్మని కూడి క్రొవ్వలపుఁ గూర్చె బళీ సుమవస్సమూహముల్. కృ. శకుం. 1. 73.

4. ఆనందించు.

ఉ. ఈ విరిఁబోఁడిఁ గైకొను మిదేటికి సందియమంచుఁ గూరిమిన్, దేవర యానతిచ్చిన మదిందులకించుచుఁ బెండ్లియాడెదున్, రావలరాజు నన్నును దిరంబుగ సొంపువఁ బెంపు మీఱఁగాఁ, గావునఁ గూతుఁ గావలసి కాదనకీచను వీయఁగాఁ దగున్. యయా. 4. 70.

జ : తులకింపు.

తులకింపు అ క్రి (√ తులకించు.) ప్రకాశించు.

సీ. తళుకుఁ జెక్కుల వానిఁ దులకింపు పలుకెంపు పలుకెంపు లోలయు నవ్వొలుకు వాని. వసు. 3. 46. ఇక్కడ మాత్రమే ఈ రూపము గాన్పించుచున్నది.)

వి. ప్రకాశము, కాంతి.

కం. వాతెఱకు నమృతమే తుల, మేతులకింపుల పిసాళి మిసిమికిఁ గ్రొమ్మిం, చేతుల చేతుఁ గబ్జము, లే తుల లేతుల వెలదు లీ చెలితులయే విజ.వి 1.181.

తుల(లు)దూఁగు మి అ. క్రి. (తుల + తూఁగు) సాటియగు, సమానమగు.

ఉ తుమ్మెద కంటు పూమొగడతోఁ దులదూఁగు లతాంగిముక్కు ... రామా. 4. 66

గీ. పట్టణంబున దేవతాభవనకోటి. తుహినగిరి కూటములతోడఁ దులలు దూఁగు. శివరా. 2. 5.

చం. ... నిండు చంద్రునినునుసోఁగ వెన్నెలలతోఁ దుల దూఁగెడు తద్గుణంబులన్. నైష. 1. 48.

తులన సం. వి. ఆ. స్త్రీ. 1. ఔపమ్యము, పోలిక. 2. తూనిక, తూఁచుట. 3. ఎత్తుట. 4. మదింపు వేయుట, అంచన మీఁద వస్తుపరిమితిని చెప్పుట.

తులనము సం. వి. అ. న. 1. తూనిక. 2. పయికెత్తుట. 3. ఉపమించుట, పోల్చుట.

తులనీయము సం. తులయితవ్యము.

తులము వి. (సం. తులా. క. తొలె. త. తోలా). తులామాన విశేషము, పలమునందు మూఁడవ భాగము (ఒక రూపాయయెత్తు.).

వ. శ్రీగంధము తులము ఒకటికి. గ. 1. 1166. గుంజి, మోటుపల్లి శా.

తులయత్ సం. శత్ర. 1. సాటిచేయుచున్న, పోల్చుచున్న. 2. కదల్చుచున్న.

తులయిత సం విణ. (ఋ. త్రి. ఋ.) 1. కదల్చువాఁడు. 2. సాటిచేయువాఁడు, పోల్చువాఁడు.

తులయితవ్యము సం. విణ. (అ. ఆ. అ.) 1. కదల్పఁదగినది. 2. సాటిచేయదగినది, పోల్పఁదగినది.

తులసి సం.వి ఈ. స్త్రీ — తులలేనిది—తొళసి (వృ. వి.).

తులసి వనమాలికలు వి. బ. ధాన్యవిశేషము.

వ. ... చిలుకముక్కులు మధురములు చామరాలు పెండెముడువులు రాచవన్నెలు తులసి వనమాలికలు సింధుకర్పూరాలు రాయమెచ్చులు నేరుమల్లెలు ... ప్రబంధ. 112.

తులసీద్వేష. సం. వి. ఆ. స్త్రీ. వర్వరి. వాయింట (వృ. వి.) (అడవి తులసి అని కొందఱు.).

తులసీవివాహము సం. వి అ. పుం. కార్తిక శుక్లపక్ష ద్వాదశియందు శ్రీకృష్ణునకును తులసీదేవికిని జేయు వివాహము (ఇది యొక వ్రతము).

తులాకూటము సం వి. అ. న. తప్పుతూనిక.

తులాకూటుఁడు సం. వి. అ. పుం. తప్పుతూనిక తూఁచువాఁడు.

తులాకోటి సం. వి. ఇ. ఈ. స్త్రీ. 1. నూపురము, అందె. 2. త్రాసుదండెకొన. 3. అర్బుదము, దశకోటి సంఖ్య (ఆ. ని.).

తులాదానము సం. వి. అ. న. తన ఎత్తు తూనికగల బంగారము లోనగు వానిని దానము చేయుట.

తులాధటము సం. వి. అ. పుం. 1. త్రాసుదండె.

2. పత్త్రిజాలము (త్రి. ని.).

తులాధరుఁడు సం. వి. అ. పుం. వణిజుఁడు, వర్తకుఁడు, బేహారి.

తులాధారము సం. వి. అ. పుం. 1. త్రాసుత్రాడు. 2. త్రాసుదండె. 3. తులారాశి (ఆ. ని.).

తులాధారుఁడు సం. వి. అ. పుం. వణిజుఁడు వర్తకుఁడు.

తులాపురుషము సం. వి. అ. పుం. – తులాదానము.

తులాప్రగ్రహము సం. వి. అ. పుం. తులాసూత్రము, త్రాసుచేరు, త్రాసుత్రాడు.

తులాప్రగ్రాహము సం – తులాప్రగ్రహము.

తులాబీజము సం. వి. అ. న. గుంజ, గురివెందగింజ.

తులామానము సం. వి. అ. న. 1. త్రాసునఁ దూఁచెడు తూనిక. 2. తూనికఱాయి; తూనిక గుండు. 3. తులాదండము, త్రాసుదండె.

తులాయష్టి సం. వి. ఇ. స్త్రీ. త్రాసుదండె.

తులాసూత్రము సం. వి. అ. న. త్రాసుచేరు, త్రాసుత్రాడు.

తులిక సం. వి. ఆ స్త్రీ. ఖంజనిక, ఆఁడుకాటుకపిట్ట

తులితము సం. విశే. (అ. ఆ. అ.) 1. తూనిక వేయఁబడినది. 2. సరిపోల్పఁబడినది; సాటియైనది. 3. చాలితము, కదల్పఁబడినది, ఎత్తఁబడినది.

శ్లో. ... పౌలస్త్యతులితస్యాద్రేః... సం. రఘు. 4. 80.

తులిని సం. వి. ఈ. స్త్రీ. తూలిని, బూరుగు (వ్య.వి.).

తులిఫల సం. - తూలిఫల.

తులుకాడు – తొలఁకాడు. అ. క్రి. (తులుకు + ఆడు) తొనఁకు, చిందు.

ద్వి. తొమ్మిదిరసములు దులుఁకాడు దాని, యిమ్మడి వర్ణన లెసఁగంగఁ ద్విగుణ, మగు వలంకారంబు లసలారు దాని. పండితా. దీక్షా. 5 పా.

తులుకు వి. (క. తుళుకు.) చలనము, కదలిక. లయవిఘాతి ... పూ,ములుకులకు రాచిలుక పలుకులకుఁ దెమ్మెరల బెళుకులకుఁ గ్రొన్నవల తులుకులకు నెమ్మె,యలఁపులకుఁ బారువపు సొలపులకుఁ గ్రమ్ముకొను తలఁపులకు ముమ్మరపు వలపులకుఁ దెల్వె,న్నెలలకును గొమ్మగను కలలకును జెంతఁ దగు మలలకును గోర్కులను వలలకును లోఁగున్. యయా. 5. 104.

జ : తులుకాడు

తులుచే విశే. వేగముగలది. (దీనికి కర్మధారయమందు నిగాగమము వికల్పముగా వచ్చును).

ద్వి. తులుచని గాలిచేఁ దొడిమలు వ్రిదిలి, గలగలరవములఁ గారాకు డుల్లె. ద్వి. భాగ. 10 స్కం. (శ. ర.).

తులుచేన వి. వేగము (శ. ర.).

తులుచు న. క్రి. చెట్టునుండి పండు మొ. రాల్చు. (బ్రౌ.)

జ : తులుదెంచు.

తులుదెంచు న. క్రి. (తులుచు + తెంచు–స్వార్థమున.) తులుచు.

సీ. అలికలభములు పైఁ దులుదెంచు తనిరేకులలకలఁ జిన్నిపువ్వై వెలుంగ. కు. సం. 9. 325. (తులుతెంచు, వ్రాఁత ప్రతిపా. తులతెంచు. ముద్రి.).

తులుము – తులుచు. న. క్రి. రాల్చు.

మ. ధరఁ బాంథుల్ బెగడొందఁ ద్రిమ్మరెను భద్రశ్రీమహీభృన్మృషా, సరసాలానవ సత్యశృంఖలిత చంచన్మారుతేభంబు కే,సరసాలా నవపత్రముల్ తులుముచున్ ... చంద్రి. 4. 32, (త్రిమ్మరియె అపపా.).

తులువ(ల్వ) విశే. (తూలు + వాయి.) 1. తుంటరి, దుష్టుఁడు; తుచ్ఛము, నీచము.

గీ. ... రాధేయుబోఁటి, తులువ లెల్లను నతని సద్బుద్ధి యంద్రు. భార. ఉద్యో. 1. 36.

కం. అని యాడుతులువ మాటలు, విని బీభత్సుంబు సిగ్గు విపుల విషాదం,బులు నొక్కపెట్ట పుట్టఁగ... భార. భీష్మ. 3. 186.

కం. గెలుపును నోటమియును వనిఁ, గలుగవె యెడపెట్టి యెట్టిఘనులకు నిమ్మైఁ, బలుకుదురే తగువారిం,దులువా నీకుఁము గుణముఁ దోఁచెం బ్రజకున్. భార. ద్రో. 4. 289.

కం. మనవంశంబున వృత్తం,బును బెంపును గావఁ జాలు పుణ్యసతివి దు,ర్జనులగు తులువలతలఁపులు,

గనుఁగొని యేమఱక మెలఁగఁగా వలయుఁజుమీ. భార. విరా. 1. 110.

సీ. ఏదంట యొనఁగునున్నూది దోసపుఁదుల్వగాఁడు దిండులకు వాకట్టు మందు. అచ్చ. రా. బాల. 11.

2. అవివేకి, మూర్ఖుఁడు.

కం. మొదల విచారింపక చే,యుదు రది దుది నొప్పకున్న నుక్కడఁగి ముదుం, గుదురు విను దులువ లప్పను, లోదవక చెడు బూది నిడిన హుతముల కరణిన్. భా. రా. యుద్ధ. 101.

తులువకత్తి వి. (తులువ+కత్తి) వంపు చురకత్తి (శ. ర.).

తుల్యపానము సం. వి. అ. న. సజాతీయులు పెక్కండ్రు ఒక్కచోటఁ గూడి చేయు పానము.

తుల్యము సం. విణ. (అ. ఆ. అ.) తులాసమ్మితము - సరితూఁగినది, సరి, సాటి.

తుల్యయోగిత సం. వి. ఆ. స్త్రీ. ఒక యర్థాలంకారము.

కం. ప్రకృతంబుల కైనను న,ప్రకృతంబులకైనఁ దుల్యభావము గలుగం, బ్రకట మగుఁ దుల్యయోగిత, యశలంకౌపమ్యగమ్యమై యెట్లన్నన్.

ప్రకృత తుల్యయోగిత:—

కం. నరసింహరాజశేఖర, నరమతమగు నీదు వితరణంబును రణమున్, నిరత స్వార్థంబునఁ గ్ర,మ్మఱ దేహి యనంగ నీక మనుచున్ బరులన్.

అప్రకృత తుల్యయోగిత :—

కం. కొండలు రంభాదుల చనుఁ,గొండలు వడి వదరు చుండు ఘోరాజుల వీ, చండ జయపటహ రవముల,జాండంబులు నిండ వోబయ ప్రభునరసా. నరస. 5. 148, 149, 150.

తుళు వి. (క. తుళువ.) కన్నడ దేశమునకు పడమట నుండు దేశమందలి భాష.

తుళువ (త. తుళువమ్=కన్నడ దేశమునకు పడమట నుండు దేశము; అచ్చటి భాష. క. తుళువ=తుళు దేశమువాఁడు - ఈ క్రింది మనుచ. లో కృష్ణరాయని వంశము తుర్వసుని వంశ మనియు, తుర్వసు శబ్దము నుండియే 'తుళువ' శబ్దము పుట్టె వనియు చమత్కరింపఁబడెను. వాస్తవమునకు తుళువ దేశము పాలించువారు తుళువ రాజులై యుందురు.). వి. 1. ఒకానొక దేశము 2. తుళువ దేశమును పాలించువాఁడు.

గీ. ఆదిగాఁ గల్గు రాజులు మేదురగతిఁ, దుళువ దొరలును బోయలు దురుసు గాఁగఁ, బ్రతిదినంబును ఘోర మౌ రణ మొనర్ప, నిలిచి పోరాదె గజపతి బలము లపుడు కృష్ణ. 3. 58.

3. కృష్ణరాయలు జన్మించిన వంశము.

కం. ... వారిలో వి,శ్రుత కీర్తి వహించెఁ దుర్వసుఁడు గుణనిధియై.

గీ. వాని వంశంబు తుళువాన్వవాయ మయ్యె. మనుచ. 1. 21; 22.

తువర¹=తుంవర (శ. ర.).

తువర² - తుస్సి. వి. తువర భూమి, ఒగరయిన నేల. (సువాసనగల భూమి. అని. బ్రౌ.).

ఆ. .... తువర తుస్సి నాఁగఁ దువరభూమి. ఆం. భా. 2. 4.

తువరము సం. విణ. (అ. ఆ. అ.) కషాయరసము కలది, ఒగరైనది. వి. అ. పుం. న. కషాయ రసము, ఒగరు. పుం. కంది (వృ. వి.).

తువరి సం. వి. ఈ. స్త్రీ. 1. తొగరి, ఆఢకి, కంది (వృ. వి.). 2. అడవి తొగరితీఁగ. 3. సౌరాష్ట్రమృత్తిక, తొగరిమన్ను, పటిక.

తువరీశింబము సం. వి. అ. పుం. రక్తచక్రమర్దనము, ఎఱ్ఱతంటెము (వృ. వి.).

తువరుఁడు సం. వి. అ. పుం. శ్మశ్రుహీనుఁడు, గడ్డము మీసము లేనివాఁడు (వాచ.).

తువ్వర - తుంపర. వి. 1 శీకరము, నీరులోనగు వాని బొట్టు.

కం. అవ్వనముఁ జేరిఁ మవ్వపు, జవ్వనపున్ రాచకొమరుఁ జల్లని మంచుం,దువ్వరల నివ్వటిల్లెడు, పువ్వుం బొదరింట నునిచి భుజగకుమారుల్. కువల. 4. 134.

కం. అవ్విబుధవరులు గురిసిరి, పువ్వులజడివాన తావిబుగులు కొనంగా, మవ్వంపుఁ గమ్మఁదేనియ, తువ్వరతండమున కళులు తొకతొకలాడన్. సుద. 2. 107.

2. చిన్న చిన్న బొట్లుగల జల్లు.

కం. ముప్పురమీఁద మరందపుఁ, దుప్పరఁ జల్లుచుఁ బరాగ తోయధరంబుల్, ఉవ్వఁగఁ గొంచెం దఱుచుగఁ, బువ్వులజడివాన వేలుపులు గురియింపన్. జై. భా. 4. 234.

ద్వి. పువ్వుల నెత్తావిఁ బొదలు తేనియల తువ్వర వడు నెలదోఁటలో నిలిచి. ద్వి. పరమ. 7. 207పా. 18 పం.

తుషగ్రహము నం. వి. అ. పుం. అగ్ని, నిప్పు (త్రి.ని.).

తుషము నం. వి. అ. పుం. 1. ధాన్యత్వక్కు, ఉముక, ఊఁక. 2. తాండ్ర (వ్యా. వి.).

తుషారకిరణుఁడు నం. వి. అ. పుం. చంద్రుఁడు, చలివెలుఁగు (ఇట్లే. తుషారకరుఁడు, మొ.).

తుషారము నం. విశే. (అ. ఆ. అ.) శీతలము, చల్లనిది. వి. అ. పుం. 1. హిమము, నీహారము, మంచు. 2. పేరినమంచు, గడ్డమంచు. 3. తుంపర, తువ్వర, శీకరము. 4. కర్పూరవిశేషము. 5. ఒకానొక దేశము.

తుషారాద్రి నం. వి. ఇ. పుం. హిమవంతము, మంచుకొండ (ఇట్లే తుషారగిరి, మొ.).

తుషితులు నం. వి. అ. పుం. బ. గణదేవతా విశేషము (వీరు ముప్పదియాఱుగురు. పన్నిద్దఱని కొందఱు.)

తుష్టి నం. వి. ఇ. స్త్రీ. 1. సంతోషము. 2. తృప్తి, తనివి.

తుష్టిలెక్క మి. వి. అసత్యమైన పెచ్చులెక్క (నష్టి. వ్యతి. తుష్టి. అని. బ్రౌ.).

సీ. నెల కేఁబది దినాలనెడు తుష్టిలెక్కల కరణాలఁ బొడఁగని కదియువారు, బంతికూళ్ళకుఁ బాలుపడు పోటుబంట్లు వాఖేరయా యని యని కేఁగువారు. రా. వి. 5. 5.

తుష్టుఁడు నం. విశే. (అ. ఆ. అ.) 1. సంతోషము పొందినవాఁడు. 2. తృప్తుఁడు, తనివి నొందినవాఁడు.

తుష్టువు నం. వి. ఉ. పుం. చెవియందు తాల్చుమణి.

తుష్యత్ నం. (శత్ర.) 1. సంతోషించుచున్న. 2. తృప్తినొందుచున్న.

తుస్తము నం. వి. అ. పుం. 1. జట, జడ. 2. ప్రదీపనము, మండించుట (కే. ని.).

తుస్సి - తువర² వి. (√ తుస్సు) తువరభూమి, ఒగరయిన నేల (విశే. అని. శ. ర.).

ఆ. ... తువర తుస్సి నాఁగఁ దువరభూమి. ఆం. భా. 2. 4.

'సువాసన గల భూమి' అని బ్రౌ.).

తుస్సు విశే. (సం. తుచ్ఛమ్.) నీచము. (శ. ర.) (చూ. తుస్సువోవు, తుస్సుపెంజెర.).

జ : తుస్సి, తుస్సుపెంజెర, తుస్సువోవు.

తుస్సుపెంజెర వి. (√ తుస్సు.) ఒకజాతి సర్పము (శ. ర. తుచ్ఛపెంజెర. బ్రౌ.).

తుస్సువోవు అ. క్రి. (తుస్సు+పోవు.) నీచదశ నొందు, నీచత నొందు.

కం. ... తుది నీవును తుస్సువోదు తుఱ్ఱు టుడుగుమీ. భార. శాం. 4. 399.

తుహినకరుఁడు నం. వి. అ. పుం. హిమకరుఁడు, చంద్రుఁడు, చలివెలుఁగు.

తుహినము నం. విశే. (అ. ఆ. అ.) చల్లనిది, శీతలము. వి. అ. న. 1. హిమము, మంచు. 2. పేరినమంచు. 3. చంద్రతేజస్సు, వెన్నెల. 4. కర్పూరము, చలియిసుక.

తుహినశర్కర నం. వి. ఆ. స్త్రీ. పేరినమంచు; మంచు.

తుహినశైలము నం. వి. అ. పుం. హిమవంతము, మంచుకొండ (ఇట్లే-తుహినాచలము, మొ.).

తూ

తూ వి. (సం. థూత్. క. తూ.) 1. ఉమియుటయందగు ధ్వని కనుకరణము.

చం. చనునెడ దాని మన్మథపిశాచము సోఁకిన నొచ్చె నంచుఁ దూ,యని పలుమాఱుఁ దూఁపొడిచి యల్లనఁ బుప్పొడి రక్ష వెట్టి...విక్ర. 8. 59.

2. ఊఁదుటయందగు ధ్వని కనుకరణము (చూ. తూపొడుచు.).

3. బాకా మున్నగువానిని ఊఁదుటయందగు ధ్వని కనుకరణము.

(వ్యావ.) తూతూయని బాకా పట్టినాఁడు (చూ. తూఁగొమ్ము.).

4. ఇది చీవతె నిందించునపు డుపయోగింపఁ

బడును (గ్రా.).

(వ్యావ.) తూ తూ వానిమాట యెత్తకుము.

తూ నాబొడ్డు, నా బొడ్డువకు తూ=పిల్లలు ఆటల యందు కార్యాంతరము కొఱకు నియమాబద్ధతను గోరునపుడు ఉమియుచు ఆ యుమ్మిని చూపుడు వ్రేలితో బొడ్డున కంటించుచు అను వాక్యము.

జ: తూఁగొమ్ము, తూపొడుచు.

తూఁగా(గియా)డు అ. క్రి. (√ తూఁగు. త. తూంగియాడు. క. తూగియాడు) 1. తూలు; చలించు; కంపించు.

గీ. రయము మెఱయంగ నొక్కనారసము ఫాల, దేశమునయందు నాటించి తీవ్రశక్తి, నురము వైచినఁ దూఁగాడి యొఱగ నూఁది,పట్టి యకృత వ్రణుఁడుదీర్చెఁ బరశురాము. భార.ఉద్యో.4.344.

వ. .... పరివహపవనఝుంపాసంపాతంబులం దూఁగియాడు కరళ్ళచప్పుళ్ళ దిక్పుటంబుల నాస్ఫోటింప ...నైష. 8. 28.

2. ఊఁగు, ఊఁగాడు.

సీ. తూఁగాడుహారవంక్తులదీప్తి వెలవెల్లవగు దీప రుచులను వతకరింప. హరి. పూ. 8. 168.

చం. గురుకుచకుంభభారమునఁ గోమలగాత్రము తూఁగియాడఁగా. గంధ. 148.

తూఁగు అ. క్రి. 1. (త్రాసునందు) తూనికపడు, తోలనము నొందు.

గీ. వినుము తుల నిడి యెత్తుచో వేయితురగ, మేధములకంటె సత్యంబు మిగులఁ దూఁగెఁ, గాన సత్యయుక్తుండవు గమ్ము సొమ్ము, దెమ్ము మమ్ము రమ్మనకు నీదెసకు నింక. మార్క. 1. 207.

2. తుల్యమగు, సమమగు.

(వ్యావ.) వారితో మేము తూఁగలేము.

3. శక్తమగు, సమర్థమగు.

సీ. ఆవేళ కటుదోఁచినంత మాత్రమె కాక కోర్కికెచ్చిచ్చెనే యర్కసూతి, తూఁగిన మాత్ర మిత్తు ననెఁగా కిచ్చ వచ్చినది కొమ్మనియెనే శిబివిభుండు విజ. వి. పీఠి. 25. ('తూనికపడు' అర్థాంతరము.).

4. సిద్ధమగు, సన్నద్ధమగు.

కం. విమతతఁగొని యొక్క దివా,ణము వారెక్కడికిఁ దూఁగి నడచిరయేనిన్, సమయానుగుణక్రమమే,గమనాగమనంబు లెన్నఁగా నుచితంబుల్. రంగా. 2. 185.

ద్వి. తూఁగి కాకుల మెడఁ దునుచు నొండొండ, మూఁగుములూకసమూహభారముల, వీఁగుబంధుర వటవృక్షశాఖలును. నవ. 2. 102 పు. 13 పం.

5. చలించు, కదలు.

సీ. తూఁగెడునునుఁగురుల్దోతెంచుఘర్మాంబువులఁ దోఁగి నుదుటిపై మలఁగుచుండ. నిర్వ. 8. 78. (శ. ర– 'తూలెడు' ముద్రి.).

ద్వి. దొడ్డుకట్టలచీర తూఁగుపయ్యెదయు,... అలర, గంప చాఁకిట నిడి గౌరియు....పండితా. దీక్షా. 45 పు.

6. తూలిపోవు, దుర్బలమగు, నిస్సత్వమగు.

ఉ. పాండవ సైన్యముల్గలగిఁ పాఱెడు సిగ్గఱి వీరిలోన నొ,క్కండును భీష్ము మార్కొని మగంటిమి నూపఁగలేఁడ యింద్ర పు,త్రుండును జాల నొవ్వ డరి తూఁగెడు నిట్టిదయైన నేఁడ తీ,ర్పండె యితండు కౌరవ నృపాలు సమస్త మనోరథంబులున్. భార. భీష్మ. 2. 147.

శా. తూఁగెం జల్లని గాడ్పులేమి ఫణిసందోహంబు పేరాఁకటన్. పారి. 4. 20.

7. ఊఁగు.

మ తమిఁ బూదీఁగెలతూఁగుటుయ్యెలలఁ బంతాలాడుచుం దూఁగునా, కొమరుం బ్రాయపు గబ్బిగుబ్బెతల యంఘ్రుల్చక్కఁగాఁ జాఁగి మిం,టి మొగంబై చనుదెంచు తీవి గనుఁగొంచే దివ్యమానీంద్ర. ... కళా. 1. 42.

ఉ. మూఁగుచు నోలి నెచ్చెలుల ముచ్చటలం గికురించి యొండుచో, దాఁగుచుఁ బుష్పసౌరభకదంబములన్ గల తీవయుయ్యెలన్, దూఁగుచు నిండుజవ్వనముతో మురిపెంబున విఱ్ఱవీఁగుచున్. చిత్రభా. 2. 121.

(వైజయంతీ వర్ణనము.) సీ. మున్నిటికన్నె యన్ పెన్నిధానంబు దూఁగుటకు, వైచినయట్టి గొలుసనంగ. రా. వి. 1. 4.

8. (త. తూంగు. క. తూగు). కూరుకు, కునికిపడు, తంద్రఁజెందు.

ఆ. మేను మ్రానువడఁగ మీలితోన్మీలిత, లోచనాంబుజ యుగళుండ వగుచుఁ, దూఁగ నేల నాదు తొడలపై నెమ్మది, నిదురవోదు రమ్ము నృప

కుమార. విక్ర. 2. 88.

వ. ... నక్షత్రంబులు దర్శించి వచ్చి కూర్చుండి గుమిగూడువారును గొంద ఱావలించుచుఁ దూఁగితి మని లేచి పదంబులు తొట్రుపడ నీవలా వలం దిరుగాడు వారును. సానందో. 5. 81 పా.

కం. మ్రోఁగుచుఁ దూపులు తూపుల, నాఁగుచు దుస్తర శరక్షతారుణ వారిం, దోఁగుచు మూర్ఛా దశలం, దూఁగుచు రేఁగుచు బెనంగ దొఁరకొని రాజిన్. రామా. 8. 117.

9. జరగు, సాగు, ప్రవర్తిల్లు.

గీ. ... ఈ వాలుఁగంటి, పెండ్లిఁ దూఁగించు టది యెంత పెద్ద మాట. యయా. 3. 101.

ఆ. పద్మనయనుఁ డతని పయనంబు తూఁగింపు, మనుచు నంబితోడ నానతిచ్చె. ఆము. 2. 94.

10. ఉద్గతమగు, వెడలు,

సీ. మెఱుఁగులు దూఁగెడు మృదుకరవల్లిక లల్లాడఁ జల్లుపో రాడియాడి. నిర్వ 8. 49.

విణ. ఊఁగునది (చూ. తూఁగుటుయ్యెల).

వి. కునికిపాటు, తంద్ర.

గీ. ... తూఁగు తందర యనంగ, మనును నిద్రా విశేషంబు మాతృభూత. అం. భా. 1. 141.

తూఁగనోపు=ఓర్చు, తట్టుకొను.

ఉ. ఓమనుజేంద్ర నీవెనుక నుద్దవడిం బఱతెంచుదావ నీ, వామహనీయ వేగమున కంకిలి సేయక తూఁగ నోపినం, గామితసిద్ధి పొందు...భోజరా. 7. 17.

జ: తూఁగాడు, తూఁగుటుయ్యెల, తూఁగుదివియ, తూఁగుపలక, తూఁగు మంచము, తూఁచు, తూకము, తూకు^{1}, తూకువ^{2}, తూకొను^{2}, తూనిక, తూనికవేయు, తూనిక, తూను, తూనుకోల, తూన్చు.

తూఁగుటుయ్య(య్యా)ల – తూఁగు మంచేము. వి. (తూఁగు+ఉయ్యల) ఉయ్యాల మంచము, తరుణులు విలాసముతో నూఁగుట కనుకూలముగా వ్రేలాడఁగట్టిన మంచము, మొ

కం. ఒకచోటఁ బువ్వుఁబందిరి, యొకచోఁ జప్పరము దూఁగుటుయ్యాల యొకచో, సకినలగిలిగిలి మంచం. బొకచోఁ గప్పురపుఁ బలుఁగుటోవరి యొకచోన్. నైష. 7. 148.

సీ. ముత్తియంబుల పేరు చిత్తజన్ముని తూఁగుటుయ్యాలపగిది నుఱ్ఱూఁత లూఁగ. వరాహ. 4. 164.

గీ. .... చంద్ర, శాలలందును దూఁగుటుయ్యాలలందు, మహిత నయహిత యగు మహిదుహితఁ గూడిఁ యవారహాంబును విహరించె మిహిరకులుఁడు., ఉ రా. 6. 173, 6. 24.

గీ. అబ్జనాభుని తూఁగుటుయ్యాలలు గంటె, వేనవేలు పయోరాశి వీచిఘటలు. భీమ. 8. 52.

తూఁగుదివియ వి. (√ తూఁగు) నిలువున పాఁతిన వెదురు మున్నగునిడుపాటి కఱ్ఱకొనను త్రాళ్ల యాధారమున వ్రేలుచు ఊఁగుచు వెలుఁగు దీపము. (ఆకాశ దీపము, మొ.)

కం. పగటిసెగ వదలి పడమర, దిగియెన్ రవి మండలము వడిన్ రశ్ములు పై, నిగుడ నల విష్ణు పదమున, దిగ దిగ యని వ్రేలు తూఁగుదివియ వోలెన్. చంద్ర. 4. 64.

తూఁగుపలక వి. (√ తూఁగు) తాపీపనివాఁడు గోడల మట్టము చూచుటకై వ్రేలఁగట్టిన నిడు పైనపలక. (శ. ర.)

తూఁగుమంచేము – తూఁగుటుయ్యాల. (√ తూఁగు)

గీ. ... బంగారు కోళ్ల, తూఁగుమంచముపై వేల్పు దొరయపోలె. యయా. 5. 13.

సీ. మాణిక్యభూషా సమాజంబు గల్గియు నెఱ్ఱని గురివెందలేటి కనరు, మంచి మెచ్చుల తూఁగు మంచము ల్గల్గియుఁ జాలుఁ బూఁదీఁగయుయ్యాల లనరు. గీ. ఎంతసంపద గల్గియు నెట్టివారుఁ, దమ కులాగత ధర్మకర్మములు విడువఁ, జాలరు. ... కాశ. 3. 6.

తూఁగొమ్ము వి. (తూ+కొమ్ము) బూకావంటి ఒక విధమగు సుషిర వాద్యము.

వ. ఆనగరంబు దెసనుండి దిమ్మురేఁగిన యట్లు తూఁగొమ్ములును దప్పెట్లును గుంట్లును డక్కులును బెక్కు విధంబుల దిక్కులఁ జెవుడు పఱుపుచు మ్రోయ. ... ద్వా 11. 26.

(ముద్రి. పా. "కొమ్ములు" అని వ్రాఁత ప్రతిపా.)

తూఁచు – తూన్చు. స. క్రి. (√ తూఁగు) తూనిక వేయు, తోలనము చేయు.

ఆ. అవనినాథ దీనియంత నీమాంసంబు, దూఁచి

నాకుఁ బెట్టు తొలఁగ కిపుడు. భార. అర. 3. 234.

గీ. ... సంకు, దూఁచి పెట్టెడు చోటునఁ దూన్కి దరపి. భార. అను. 5. 104.

కం. చనుగవ ఘనమో జఘనము, ఘనమో యని వడిమి చక్కఁ గమిచి విధి గరం,బునఁ దూఁచె దీనిఁ గా కి,ట్లనువుపడునె వళుల పేర నంగుళిరేఖల్. నైష. 5. 16.

తూఁటు^{1} – తుంట.

(ఖండము, ముక్క)

కం. దాఁటి తనుఁ బూఁచి వ్రేయఁగ, మాటాడెడు నతనిఁ గృష్ణుఁ డొకయమ్మున నొ,క్కూఁటువ నడిదముఁ బలుకయుఁ, దూఁటలుగా నేయ వాఁడుఁ దొలఁగక కడిమిన్. పద్మ. 10. 32.

(చెఱకు, ఇక్షువు.).

(చూ. తూఁటవిలుకాఁడు.).

(గడ్డిపిరి, నిప్పు నిలువ చేయుటకై వట్టిగడ్డితో లావుగా పొట్టిగా చుట్టిన వెంటి).

(వ్యవ.) వాఁడు తూఁటకట్ట లాగున చుట్ట ముట్టించి నాఁడు.

జ; తూఁటకట్టు, తూఁటవిలుకాఁడు, తూఁటాడు.

తూఁటు^{2} – తుంట^{2}, తూఁడ. విశే. దుష్టుఁడు (చూ. తూఁటరి.).

జ : తూఁటరి.

తూఁటకట్టు అ. క్రి. (√ తూఁట^{1}) ఖండితమగు (శ. ర., బ్రౌ.).

ఁటరి – తూఁడరి, తుంటరి. విశే. (తూఁట^{2} + అరి^{3}. స్వార్థమున) దుష్టుఁడు, తుంటరి.

ఉ. తూఁటరి దోసకారి పెనుదోసి యజామిళుఁ డంత మొందుచున్. భాగ. 6. 182.

తూఁటవిలుఁకాడు వి. (తూఁట^{1} + విలు + కాఁడు^{3}) తుంటవిల్తుఁడు, ఇక్షుధన్వుఁడు, మన్మథుఁడు.

వ. ... నొసలిచిట్టంటుఁ జెమట మాటిమాటికిఁ గొనగోట మీఁటుచుఁ దూఁటవిలుకాని మోహావశక్తియుంబోలె నున్న యెడ. పి. శకుం. 2. 139.

తూఁటాడు స. క్రి. (తూఁట^{1} + ఆడు–తూఁటు + ఆడు. శ. ర., బ్రౌ.) ఖండించు, ముక్కలుచేయు; శిథిలముచేయు, జర్జరితముచేయు.

(ఇది ప్రయోగములందు "త్రుంచి, తునిమి" అను పదముల కనుప్రయుక్తమైయే కాన్పించుచున్నది).

సీ. చటులఖురోద్ధృతాశ్వశ్రేణిఁ బొదివి రయంబునఁ దునిమి తూఁటాడి యాడి. భార. విరా. 5. 56.

శా. లోలంబాలక యోర్తు గ్రుంకి బిసవల్లు ల్దున్మి తూఁటాడి కెం,గేలం బట్టి తటాలున న్నెగసె... వసు. 3. 162.

మ. మృగరాజున్ గిగరాజుఁ గుంభి మఱి గింభిన్ ద్రుంచి తూఁటాడు స,త్వగరిష్ఠుల్ గల రింతె కాని స్మరదోర్దండావలేపం బడం,పు గుణోదగ్రుఁ డొకండు లేఁడు....మల్ల భూ. శృం. 73.

తూఁటికూర – తుంటికూర. వి. (√ తూఁడి. త. తుడుప్పుక్కిలై) ఒక విధమైన కూరాకు.

గీ. తనయుఁ డజ్ఞానియై చేయు తప్పు లెల్లఁ, గన్నతండ్రికి లోఁగొని కరుణఁ గావఁ, జనదె యిటు తూఁటికూరకుఁ జంద్రహాస, మెత్తుదురె యేల నా మీఁద నింతకినుక. హరిశ్చ. 2. 166.

తూఁటు వి. (క. తూతు) చిల్లి, రంధ్రము.

సీ. .... కౌముదిఁ దవనీడఁ దూఁటుసూచిన నొక్కయేఁట నది వి,మోళియైయున్న షణ్మాసమాత్రంబున...గీ. మరణ మొలయు నంద్రు. భార. అను. 3. 304.

మ. ఘనసూచీముఖసూచికాగ్రధవళాంగ స్తబ్ధరోమాళి దు,స్సిన బ్రహ్మాండము తూంట్లబానవలె భాసిల్లంగ మై వెంచుచున్. దశా. 3. 183.

సీ. తూము తూఁ టనఁగను దూపరమనఁగను... తగుఁ గందరంబు. ఆం. భా. 1. 145.

జ : తూఁటుకట్టు, తూఁటుపడు, తూఁటులుపుచ్చు, తూఁటులుసేయు, తూఁటువోవు.

తూఁటుకట్టు – తూఁటుపడు, తూఁటువోవు. అ. క్రి. (తూఁటు + కట్టు) చిల్లివోవు, రంధ్రముపడు.

కం. ఘనతరగర్జాధ్వనులును, ఘనపథ మఖిలంబుఁ దూఁటుకట్టెడు తూర్య, స్వనములునుం గబళించుచు, ననిలతనయు సింహానాద మడరెం బెలుచన్. భార. భీష్మ. 1. 236.

ఆ. ఒకటి కొకటికంటె నుబ్బుచు వర్తించు, చాడ్పు దోఁప రెండు సైన్యములును, బొలిచె నపుడు పెలఁగె భూరిభేరీముఖ,తూర్యములు నభంబు

తూఁటుకట్టె. భార. కర్ణ. 1. 71.

గీ. విడియుటకు సూచకంబుగ విష్ణుఁ డొత్తెఁ, బాంచజన్యంబు ధర్మజపార్థు లాది, గాఁగఁ దమతమ వీరశంఖంబు లెల్ల, దొరలు నొత్తిరి దివి మ్రోఁతఁ దూఁటుగట్ట. భార. ఉద్యో. 4. 131.

తూఁటుపడు – తూఁటుకట్టు. అ. క్రి. చిల్లివోవు, రంధ్రముపడు (గ్రా.).

తూఁటులుపు(వు)చ్చు – తూఁటులు సేయు. (√ తూఁటులువోవు) స. క్రి. చిల్లులుపడఁ జేయు, రంధ్రములు కలదిగా చేయు.

మానిని... పెం,పెక్కిన సాధుజనంబుల మర్మము లెప్పుడుఁ దూఱఁగ నాడు ఖలున్. ద్రొక్కి ఖగంబులు ముక్కున నంగము దూఁటులుపుచ్చుచు మన్న వాఁగిన్. మార్క. 2. 94.

తూఁటులుసేయు – తూటులుపుచ్చు. స. క్రి. (తూఁటులు + చేయు) చిల్లులువోఁజేయు, రంధ్రములు పడఁజేయు.

ఉ. తొమ్మిది యమ్ములం దనువు దూఁటులు సేసిన సూతుఁ బిల్చి.... భార. భీష్మ. 2. 232.

తూఁటు(లు)వోవు – తూఁటుకట్టు. అ. క్రి. (తూఁటు + పోవు) చిల్లివోవు. రంధ్రముపడు.

చం. నను మది తూఁటువోవు వచనంబుల నేటికి నిట్లు నొంప న,ర్జునుని జయింపరామి పలుచోటులఁ జెప్పనె... భార. ద్రో. 5. 28.

ద్వి. పొడిచె నొక్కఁడు తూఁటువోవఁగనెత్తి. ద్వి. హరిశ్చ. ఉ. 958 పం.

ఉ. ... సూతుమైఁ, దూఱఁ దురంగమాంగములు దూఁటులువోవఁగ శల్యునెమ్ములన్, గీఱ సిడంబు గాఁడఁ బరఁగించె సముజ్జ్వల చండకాండముల్. భార. శల్య. 1. 197.

తూఁడ – తూఁట^2, తుంట^2. విశే. దుష్టుఁడు. (చూ. తూఁడరి).

జ : తూఁడరి.

తూఁడరి - తూఁటరి, తుంటరి. విశే. (తూఁడ + అరి^{3}. స్వార్థమున. త. తుండరిక్కన్) దుష్టుఁడు.

కం. నాఁ డెల్లవారు నీ పూఁబోఁడి వలదు మాను మనఁగఁ బుయిలోడక తాఁ, దూఁడరియై యత్తటియఁ బడిన, వాఁ డితనికి నేఁడు పగవ వల దనువారున్. భోజరా. 6. 108.

తూఁడి వి. దే. ఒక విధమైన కూరాకుమొక్క (చూ. తూఁటికూర.).

సీ. దొండయు కృష్ణధుత్తూరంబుఁ దూఁడియుఁ జైఁడిపత్తియు హంసపాది తముల,పాకు....చి. శి. (చి. ని.).

జ : తుంటికూర, తూఁటికూర.

తూఁడు వి. దే. (త. తండు) బిసము, మృణాళము.

కం. ఛందోజ్ఞునకైనను దన, నందన నధ్వరధురీణు నకునైనను వా,నందముగ నిచ్చుటం బో,లుం దూఁడులకట్ట మ్రుచ్చిలుట తలపోయన్, భార. అను. 8. 247.

సీ. ... తోఁచు మృణాళంబు తూఁడు నాఁగ. ఆం. భా. 1. 165.

శా. తమ్మితేఁ,దూండ్లా బాహువు లింత చక్కదన మెందుం గానము...విజ. వి. 1. 184.

తూఁటిగాసపుఁ దేజీగలబోఁటి = తామరతూఁడు తిను (హంస) గుఱ్ఱముగల స్త్రీ, సరస్వతి.

కం. కలని తలిసితల్లి తూఁటిగాసపుఁ దేజీ,గలబోఁటి యనఁగ భాషా,జలజాక్షికిఁ బేరులా... ఆం. భా. 1. 42.

జ : తూఁడుదిండి.

తూఁడుతీఁగ - తూఁడు.

చం. ... తూఁడుతీఁ,గలపొది మ్రుచ్చిలించుటని కశ్యపసంయమి వల్కె భూవరా. భార. అను. 8. 282.

తూఁడుదిండి వి. (తూఁడు + తిండి) హంస.

ఆ. తూఁడుదిండి మావుదొర వంగడంబునఁ, బుట్టి ... పెఱ, తెఱవఁ గొనుట నీకు నెఱతనంబె. అచ్చ. రా. యు. 80.

ఇట్లే: తూఁడుమేపుడు పుల్గు.

సీ. తూఁడుమేపుడుపుల్గు దూర్పు రాయని జక్కి మొల్ల క్రొవ్విరియొత్తు తెల్లుపువ్వు. అచ్చ. రా. యు. 572.

తూఁతకొమ్ము వి. (త. తూదవకొంబు) మురళి, పిల్లఁగ్రోవి.

తూఁపర
ఆ. తూఁతకొమ్ము చంకఁ దోఁపిన యెడ మెట్టు... వేం. పంచ. 1. 588.

తూఁపర – తుంపర.
సీ. పన్నీటి తూఁపరఁ బరఁగించు ధారాగృహంబుల ఖేలనాడంబరముల. కళా. 7. 370.
(వావిళ్ల ప్రతిపా.).

తూకణి వి. నాట్యవిశేషము.
ద్వి. డిల్లాయి తూకణి శేవణి జంకె. పండితా. పర్వ. 378 పా.

తూకము – తూకు. వి. (√ తూఁగు) సమభారము; ఎత్తు; బరువు, భారము.
కం. మోఁకును నిచ్చెనయును రా,టాకుల బందంబు మెత్తనగు వడదోలున్, జోకగు కత్తుల దోవయును, దూకంబునఁ బూని నిల్చెఁ దొయ్యలి యెదుటన్. సురా. 58.
(వ్యవ.) ఆ వెండిగిన్నె తూకము ఎంత ?
శా. మూఁక ల్గట్టిన యోధయూథపహరుల్మొండెంబులై రాలఁగాఁ, దూకంబుల్సెడి తేరు లాకసమునం దూలంబులై తూలఁగా, నా కౌంతేయుశరాగ్ని ... మణిపురిన్ భస్మంబు గావించివన్. జై. భా. 7.40.
(వ్యవ.) ఆ మూట మిక్కిలి తూకముగా నున్నది.

తూకు^{1} – తూకము, తూకువ. వి. (√ తూఁగు) 1. భారము, బరువు. (శ. ర.). 2. కొలఁది, ప్రమాణము.
కం. వరుణుండు విప్రచిత్తియు. దుర మెవరింపంగ నొక్క తూకున శౌర్యం, బరుదై చెల్లఁగ దైత్యుఁడు, పరిభవముగఁ దలఁచె నట్టి భావముఁ దవకున్. హరి. ఉ. 10. 153.

తూకు^{2} వి. 1. సమయము, తఱి.
కం. పోరులు పుట్టిన దనుజులు.తోరా నతఁ డరిగి యలుక దొడరిన తూకే, ఘోరాహవ కాలం బని, నారాయణుఁ డానతిచ్చినాఁ డాతనికిన్. కకు. 5. 102.
2. తూఱి, తడవ, మాఱు.
గీ. ... ఎద్దువేఁట, మొదలుగాఁ గలవేఁటలయద నెఱింగి, తిన్నఁ డొక్కొక్క తూకు వర్తింపఁ దొడఁగె. కాళ. 3. 47.
చం. తొవలయనుంగుఁ బ్రొద్దు నొకతూకున మ్రింగుదు ... అచ. రా. కిష్కిం. 84.

తూకువ – తూకు.^{1}
(బరువు, భారము.)
ద్వి. హృజ్జన్మరిపు భక్తుఁడిల గుగ్గిలంబు, భావించి ధాతుకప్పడమునఁ గప్పి, కావడి తూకువగా వడిఁ దాల్చి. పండితా. పురా. 127 పా.

తూకొను^{1} అ. క్రి. (తూఱు+కొను) 1. చొచ్చు, ప్రవేశించు; అతిశయించు.
కం. ఎఱిఁ గెఱిఁగి బ్రహ్మహత్యా, దురితంబున నీ మనంబు దూకొనెఁ బాపో,త్తరణ ప్రాయశ్చిత్తము, దొరఁకొని కావింపుమయ్య దుర్జన హరణా. భాగ. 10 ఉ. 931.
గీ. తూకొనెను జొచ్చెఁ జొరఁబాఱెఁ దూఱె దూఱె, వనఁ దటాకించె ననుమాట కర్థమగును. ఆం. భా. 3. 122.
చం. దుసికిలఁబాఱు చీకటులఁ దూకొనుచుండెడు కీలుగంటుపైన్. హంస. 4. 40. (శ. ర. పా.).
ఉ. చెంగటి బోఁటికత్తియలు సిగ్గులు రేఁచఁగ లేఁతనవ్వుతోఁ, దొంగలి ఱెప్పల న్వలపు దూకొనఁ బయ్యెదకొంగు జాఱఁగా, ముంగిటి మేడపైఁ జిలుకముద్దులు చూచుచు నిల్చియున్న యయ్యంగన నిన్న రాత్రి బసవాధిపు లక్ష్మని గూడెనే చెలీ. వి. పు. పీఠి. 1. 73.
2. పూను, కడఁగు, ఉద్యమించు.
ఉ. మీకరుణావలోకన సమేతులఁ గా మముఁ జేయఁ జిత్తముల్, దూకొనెనేని మాచనవు ద్రోయక యీఁదగు ... భాగ. 3. 530.
సీ. తనయుఁడు గోత్రభేదముఁ జేసియును బుణ్య జనుల హింసింపఁ దూకొనియె ననుచు. శివధ.1.71.
ఉ. తూకొని ముందరం దఱుము దుస్సహ రాగ శరంబుడంబువన్, జేకొని త్రస్తరిన్ దిగుచు సిగ్గును ముంగిలికిన్ బిఱిందికిన్, బోకడరాకడల్వాశము పోవక మన్మథుఁడాన వెట్టిన,ట్లా కలకంఠి నిల్చె నచలాకృతిఁ జిత్తరు బొమ్మకైవడిన్. కృ. శకుం. 2. 58. (తూఁకొని అప ముద్రి.).
3. కలుగు.
ఉ. తూలిన మోముచెల్వుఁ బయిఁ దూకొను ఘర్మజలంబు వెల్లువం, దేలిన మేను ... కవిక. 3. 95.

తూకొను² స. క్రి. (తూకు¹+కొను) గ్రహించు.

ఉ. కాఁడినయమ్ముచే నొలసి కంసవిరోధి శిరోధి వ్రేలఁ జే,యాడక మూర్ఛవోయి భుజగాంతకు ఱెక్కల కొక్కలాగునం, దోడుగఁ దాలవృంత ములఁ దూకొని చల్లనిగాలి చల్లెఁ దో,డ్తోడనె సత్యభామ విభుఁడుం గనుఱెప్పలు విచ్చెఁ జెచ్చెరన్. ఉ. హరి. 1. 155.

కం. మందానిలుచే నలరుల, కందువఁ గని తావు లెల్లఁ గైకొను వశిమా,ఢ్యం దగు గురువశమున నృప,నందనుమతి శాస్త్రవాసనలఁ దూకొనియెన్. కనిక. 1. 57.

ద్వి. జక్కవకవ రాజసముఁ బిసాళించు, చక్కని నా గుబ్బ చన్నులమొనలు, దాకొని నీయురస్థ్సల మున నొత్తి, తూకొన సౌఖ్యంబు దొరకదుగాక. వవ. 1. 47 పా. 11 పం.

తూచా తప్పకుండు అ. క్రి. (తు+చ+తప్పక+ఉండు.)—తు,చ, అనునవి సంస్కృతమున పాదపూరకము లైన వ్యర్థపదములు. అట్టివి కూడ వదలిపెట్టకుండు – (ఇవి ప్రాయికముగా వ్యవహితముగాఁ గాని, అవ్యవహితముగాఁ గాని 'తప్పు' ధాతువుతో కూడి ప్రయోగింపఁబడును) సరిగా సంపూర్ణముగా అనుసరించి వర్తించు.

మ. జనలోకోన్నతమైన తత్పురము తూచా తప్పకుండంగ వ,ర్ణనసేయ వ్వశమౌనె... కాశ. 1. 20.

శా. ... రామచంద్రుం డహో, తూచా జానకి వాణి తప్పఁడుగదా....దశా. 8. 48.

మ. చతురామ్నాయములున్ దదంగములుఁ దూచా తప్పకుండన్ గ్రహిం,చి...విక్ర. 1. 100.

తూణ సం. వి. ఆ. స్త్రీ. – తూణము.

తూణధరుఁడు సం. వి. అ. పుం. అమ్ములపొది ధరించినవాఁడు, ధన్వి, విలుకాఁడు (ఇట్లే తూణధారుఁడు, మొ.).

తూణము సం. వి. అ. పుం. (బాణములచే నిండింపఁబడునది.) నిషంగము, అమ్ములపొది.

తూణి సం. విశే. (న్. నీ. న్.)–తూణము కలవాఁడు–విలుకాఁడు. ఈ. స్త్రీ. 1. అమ్ములపొది. 2. నీలిచెట్టు. 3. మూత్రకోశ గుదస్థానములయందు బాధ కలిగించు నొక రోగము.

తూణీరము సం. వి. అ. పుం. నిషంగము, అమ్ములపొది.

తూదము సం. వి. అ. పుం. 1. తూలవృక్షము, బూరుగు (వృ. వి.). 2. గంగరావి (వృ. వి.).

తూనరతుక్కము – తూరనతుంకములు. వి. బాల క్రీడా విశేషము (శ. ర., బ్రౌ.).

తూనిక – తూన్కి. వి. (√ తూను. చూ. తూఁగు.) ఉన్మానము. (త్రాసుతో) తూన్చుట.

(వ్యావ.) తప్పు తూనిక తూఁచిన వానిని ప్రభువులు శిక్షింతురు.

తూనికకోల – తూనుకోల. వి. త్రాసుదండె, తులాదండము (శ. ర.).

సీ. ... తూనికకోల నాఁదూనుకోల, యనఁ దులాదండాఖ్య యలరును ... ఆం. భా. 2. 800.

తూనికవేయు స. క్రి. (తూనిక+వేయు) తూఁచు. (వ్యావ.). సరకు ఎంతయొత్తున్నదో తూనిక వేసినఁ గాని తెలియదు.

తూనికి(న్కి) – తూనిక. వి. (√ తూను) త్రాసుతో తూఁచుట, ఉన్మానము.

గీ. ... సరకు, దూఁచి పెట్టెడు చోటులఁ దూన్కి దరపి, పూర్వభవమున లాభంబుఁ బొందినారు. భార. అను. 5. 104.

తూనిగ - తూనీఁగ. వి. పతంగిక, సెనగగింజవంటి తల గలిగి నిడుదతోఁకగలిగి యగిసె యాకుల వంటి నాలుగు ఱెక్కలు గల కీటము. (ఈ కీటములు మిక్కుటమయి యెగురుట వర్షసూచకము. చి. ని. 'తూనీఁగ' అను పదము కలదనియు రూపాంతరము తూనిఁగ అని సానుస్వారరూపమగు ననియు శ.ర. మతము. కాని 'తూనీఁగ' అనుటకుఁ గాని, తూనిఁగ సబిందుక మనుటకు గాని ప్రయోగములు కానరావు. చి. ని. మతమున నిరనుస్వారము.).

కం. సొలయక తూనిగలం గొ,బ్బులఁ బెట్టితి నీవు నీ చిఱుత కాలము ... భార. ఆది. 4. 270.

ఉ. తూనిగ లాడెఁ దోయనిధిఁ దోరపు మోఁత జనించె, ... విక్ర. 4. 23.

ఉ. తూనిగ లాడఁ జొచ్చె దివి ధూళి భ్రమింపఁగ జొచ్చె ... హం. 2. 19. (తూనిఁగ, ముద్రి.).

తూనిగతానిగ వి. (త. తూక్కుత్తాక్కు) బాలక్రీడా విశేషము.

సీ. తూరనతుంకముల్ తూనిగతానిగ చిడుగుడు మొగమాట చిల్లకట్టె. హంస. 3. 146,

తూనీఁగ – తూనిగ.

తూను – తూఁగు. (√ తూఁగు. చూ. తూన్చు.).

తూనుకోల – తూనిగకోల (√ తూను).

సీ. ... తూనికకోల యనఁ దూనుకోల, యనఁ దులాదండాఖ్య యలరును ... ఆం. భా. 2. 300.

తూన్చు – తూఁచు. స. క్రి. (√ తూను) తూనిక వేయు, తోలనముచేయు.

సీ. శృంగార రాజ్యలక్ష్మికి ... సౌభాగ్యలావణ్య సతులఁ దూన్చియ చూచుగతిఁ గర్ణముల వస్తుభచితకర్ణ. గీ. పూరములు వెట్టె.... కు. సం. 9. 212.

చం. జలజదళస్థ తోయములు సందుల క్రిందుగఁ దోఁచుమింటి నీడలు గనుపట్టె నత్తఱిఁ దటాకముల న్లఘిమంబు రెంటిలోఁ, దెలియఁ దరంగఁ బై కెగయు తేఁటుల చేరులఁ దూన్పఁదోయము,ల్పులుచనఁ దేలె మిన్నదుగుఁ బట్టెఁగడుం దళమౌటనో యవన్. ఆము. 4. 151.

ఆ. సత్య మశ్వమేధ శతముఁ ద్రాసునఁ బెట్టి, తూన్ప ముల్లునూపెఁ దులకు సత్య,ము ... కృ. శకుం. 3. 188.

తూపరము వి. 1. చిల్లి, రంధ్రము (శ. ర., బ్రౌ.). 2. కందరము, గుహ.

సీ. తూము తూఁటనఁగను దూపర మనఁగను .... కందరంబు. ఆం. భా. 1. 145.

విశే. భ్రష్టము, చెడిపోయినది: ఛిద్రితము.

కం. చూచెదవుగాక యేనిటు, చూచిన నయ్యసుర తపము సొంపఱి వ్రతని,ష్ఠా చరణము తూపరమగు, గోచరమై మనసు ద్రిప్పుకొని సోలంగన్. నృసి. 2. 57.

తూపరము సం. వి. అ. న. యూపస్తంభము యొక్క అక్షతమగు ముందటి భాగము.

తూపరాణ(ము) – తూపరాణి. వి. నీళ్ళు బయటికి వచ్చుతూము, జలదారి.

సీ. తూపరాణ పుటమ్ము తూమొప్పరము జలదారి యంచనఁగను దనరును జల, నిర్గమము ... ఆం. భా. 1. 154.

జ: తూపరాణి.

తూపరాణి – తూపరాణ. (√ తూపరాణ.).

వ. ... గుడిలాఁ పరాతూపరాణికడ నిలిచి ... ఆము. 6. 10.

తూపి వి. (సం. స్థూపః. ప్రా. థూప.) గుడిలో మూల విగ్రహముండెడు చోటునకు మీఁద విమానమువలె ఎత్తుగా కట్టిన కట్టడము (శ. ర.).

తూపు వి. బాణము, అమ్ము.

కం. ఆపార్థుఁడు ... అ,త్తూపులగమి నేర్చి జముని, ప్రోపు గుడువఁ బుచ్చె ... భార. ద్రో. 1. 258.

సీ. వనజాక్షి చూపులు వలరాజు తూపులు ... విక్ర. 1. 119.

మ. తన రాజీవశరం బెఱుంగదు నిశాతత్వంబు తేఁగల్వ తూ,పునకుం జాలదు వేగలీల యని యాపూముల్కు లెగ్గించి ... వసు. 2. 48.

(అప్పకవి తిమ్మకవి మొదలగు లాక్షణికులు దీనిని సానుస్వారముగా గ్రహించినారు. కాని యది నిరాకరంబని యెఱుంగునది. చి. ని.).

జ: తూఁపురిక్క, తూపురిక్క వెల.

తూపురిక్క వి. (తూపు + రిక్క) – బాణాకారముగా నుండు నక్షత్రము – శ్రవణా నక్షత్రము (శ. ర.).

తూపురిక్కనెల వి. (తూపు + రిక్క + నెల) శ్రావణ మాసము (శ. ర.).

తూపొడుచు(డ్చు) అ. క్రి., స. క్రి. (√ తూ).

1. (తూతూ యనుచు) ఉమియు.

వ. అచ్చటి భూరజంబు పుచ్చి పిడిచివైచి తూపొడిచిరి. ... హరి. పూ. 5. 1[illegible]9.

చం. చనునెడ దాని మన్మథపిశాచము సోఁకిన నొచ్చెనంచుఁ దూ,యని పలుమాఱుఁ దూపొడిచి యల్లనఁ బుప్పొడి రక్షవెట్టె .... విక్ర. 8. 69.

2. ఊఁదు.

ద్వి. ఆపొత్తి యప్పుడ తూపొడ్వఁ దడవ, కోపించి యాతఁడు గొంతి కిట్లనియె, పాపికా బ్రమసితే

ప్రాణవల్లభునిఁ, దూఁపాడ్వఁ గూడునే తుంపురుల్నిండ ... నీవు దూఁపాడిచిన తావు దక్కంగ, దేవునిమే నెల్లఁ జూవె ప్రేలినది. బస. పు. 3. 290 పం.

కం. వదనము విదుర్చుకొనుచును, దుదనాలుక యెత్తుచేతఁ దూఁపాడుచు క్రియన్, గదలించు దౌడ లొరగన్, మెదలించుం దగ్గు మ్రొగ్గు మేదినిఁ బొరలున్. ద్వా. 1. 191.

తూబ(వ)రము సం. విశే. (అ. ఆ. అ.) తువరము, ఒగరైనది. వి. అ. పుం. 1. ఒగరు. 2. యుక్తకాలమున కొమ్ములు మొలవని పశువు (వై. వి.).

తూబరి సం. వి. ఈ. స్త్రీ. 1. ఆఢకి. కంది. (వృ.వి.). 2. సౌరాష్ట్రమృత్తిక, తొగరిమన్ను.

తూబ(వ)రుడు సం. వి. అ. పుం. 1. ప్రాయమున గడ్డము మీసము రానిమగవాఁడు, పేడి.

తూము వి. 1. నాలుఁగు కుంచముల కొలత మానము, ద్రోణము, ఆఢకము.

గీ. తూము నా నాఢకాభిధ దోఁచుచుండు. ఆం. భా. 2. 280.

కం. అచ్చులఁ ద్రాసులఁ దూములఁ, బొచ్చెం బుగఁజేసి కపటమున నమ్మెడియా, ముచ్చు వణిజులొక్కొక్కఁడ, యచ్చుగఁ బండ్రెండు మాడ లరువఁగవలయున్. విజ్ఞా. ప్రా. 65.

కం. రమ్మా పయ్యెంకుఱ్ఱఁడ, పొమ్మా వెసఁ దూము పేరఁ బోలు పగుమలకున్. అచ్చ. రా. యు. 405., దశా. 5. 100. (తూము పేరఁ బోలు పగుమల=ద్రోణాచలము.)

2. ఒకానొక భూమానము, ఎకరములో అయిదింట రెండు వంతులు.

వ. ...యిది వియకుడం గేటభూమి ఖ 1 తుములు 10. యిలుపట్టు 5. దా. శా. 1148.

3. బండిచక్రము నడిమి రంధ్రము (శ. ర. బ్రౌ.).

4. (సూది, వగలు మున్నగు వానిలోని) తొలి, రంధ్రము.

ఉ. .... నీ, విందుధరుండ వేని వరమిచ్చెద వేనియు సూది తూములో, నందుద దారముం జొరఁగ నా కిపు డిమ్ము వరంబు సత్కృపన్. పరమ. 1. 162.

(వ్యావ.). కంసాలి కాసులకు తూములు పెట్టినాఁడు.

5. జలనిర్గమ ద్వారము, జలదారి.

మ. ఘనశృంగార రసోత్తరంగ రుచిరంగ ద్వేణికిం బాసికం,బున దండం బలుగట్ట కట్టి విలసన్ముక్తాకలాపచ్ఛలం,బునఁ దూమేర్పడఁ బెట్టి బోటి గిరిజా భ్రూపుండ్ర సౌభాగ్యము,ల్దనరం గస్తురిరేఖ దీర్చె నవకుల్యా వైఖరి నిర్మించగన్. వసు. 5. 117.

తూముకాలువ – 1. మురికినీరు పోవుట కేర్పఱచిన చిన్న కాలువ.

(వ్యవ.) మొన్న కురిసిన అధికవర్షముచేత ఊరి తూముకాలువ లన్నియు శుభ్రపడినవి.

2. జలనిర్గమద్వారములు గల కాలువ.

కం. నెల్లూరి తూము కాలువ, హల్లకముల కమ్మఁదావి నపలాపించున్, సల్లలితలీలఁ దిప్పయ, వల్లభరాయ ప్రధానవాగ్డంబరముల్. క్రీడా. 29.

తూర^1 – తువర. వి. (√ తూఁరు^{1}) 1. వానబొట్టు; శీకరవర్షము (శ. ర., బ్రౌ.) 2. ధార, జల్లు.

సీ. తూర జల్లనఁగను ధారాభిధాన మౌ....ఆం. భా. 1. 95.

సన్నతూర – ముసురు.

గీ. తనరు నంబుదకాండ వేదండయూధ, గర్జితోర్జిత భూరిభూత్కారగళిత, వమధుశీకరవారదుర్వార మగుచుఁ, జలువతెమ్మెర లేతేర సన్నతూర. శుక. 2. 342.

తూరగోలలు – జల్లుగా పడిన బాణములు.

సీ. గుణతాడనధ్వని...తూరగోలలు నాఁటి తుటి గొని తనకుంచి పొది నమర్చినకోలపురులు గాఁగ. కు. సం. 12. 927.

తూర^2 – తూల. వి. 1. పండుచేఁప. (శ. ర.) 2. లావైన ఒకజాతిచేఁప.

(వ్యవ.) వాఁడు తూరలాగున బలిసియున్నాఁడు.

గీ. తూల యనఁ దూర యనఁగను దోఁచు ఝషము. ఆం. భా. 1. 159.

తూరనఁగోలలు – తూరనతుంకములు. వి. బ. బాల క్రీడావిశేషము.

సీ. కోలక్రోఁతులు బిల్లగ్రోళ్ళు దూరనఁగోల

లందలంబులు మఱి కుందికాళ్లు. గీ. నాదిగా శైశవక్రీడ లాడి రచట, రామకృష్ణులు గోప దారకులఁ గూడి. వి. పు. 9. 202.

తూరన(ర్న)తుంకములు – తూరనఁగోలలు. వి. బ. బాలక్రీడావిశేషము.

సీ. తూరనతుంకాలు గీరనగింజలు పిల్లదీ వాలంకి బిల్లగోఁడు. గీ. .... ఆది,యైన శైశవక్రీడా విహారసరణి. కాశ. 8. 83.

సీ. తూరనతుంకము ల్తూనిగతానిగ చిడుగుడు మొగమాట చిల్లకట్టె. హంస. 3. 146. (తూరనడుక్కాలు ముద్రి.).

మహాస్రగ్ధర. బిరిగాయ ల్కందుకంబు ల్పెనకు వవితము ల్బిల్లగ్రోళ్ళుకుఁటికెల్, సరిబేసుల్ తూర్నతుంకాల్...సరివాండ్ర న్గూడియాడె వ్రజవరసుతుఁడా శైశవక్రీడలందున్. ఇందు. 2. 18., ప్రబంధ. 613.

తూరనెత్తు స. క్రి. (√ తూరు^{2}) తూరుపెత్తు, పొల్లులోనగునవి పోవునట్లు ధాన్యాదులను గాలి కెగురఁబోయు.

ఆ. పొడవుచూడ మగలపొల్లలు నాతుల,పొల్లలును నిజంబపోలె నుండుఁ, గలవఁ దూరనెత్తఁగాఁ బోర నప్పుడ, కాని చూచి యెఱుఁగఁ గాదు మున్ను. కు. సం. 11. 616.

తూరము సం. వి. అ. న. వాద్యభేదము (సన్నాయి అని వాచ.).

తూరి వి. పర్యాయము, ఆవృత్తి, తడవ (ఇది సంఖ్యావాచకము లగు ఒకటి రెండు మున్నగు పదములతోను, ఈ, ఆ, మొదలగు మఱికొన్ని పదములతోను కలసియే ప్రయోగింపఁబడును.).

కం. ఒక తడవ యనఁగ మఱియు నొక తూరి యనన్.

గీ. ఏకవారం బనుట కొప్పు నిన్నిపేళ్లు. ఆం. సం. మాన. 62, 63.

సీ. పదిమారు లపసవ్యపాణిపల్లవమున నిరుగేలు లందును నేడు తూరు, లంఘ్రిద్వయంబున యందొక్కమాఱు...నిశ్శబ్దంబుగాఁ బ్రకృత్యంబు సంక్షాళనంబు. గీ. కలుగువట్లుగ...ఒనర్ప,వలయు శౌచంబు మది కెక్కఁ గలశజన్మ. కాశీ. 5. 195.

కం. మోరలు దివికెత్తుచు భౌ,భౌరవములతోఁ జెలంగె భషకము లపుడ,త్తారాపథ మంతయు నొక, తూరియె కబళింపఁ బూని తొడరె ననంగన్. రసిక. 1. 107.

తూరి సం. వి ఈ. స్త్రీ. ఉమ్మెత్త (వృ. వి.).

తూరు^{1} అ. క్రి. (సన్నగా) తుంపరరాలు, శీకరవర్షము కురియు (శ. ర.).

జ : తూర^1.

తూరు^{2} స. క్రి. (క. తూఱు, త. తూఱ్ఱు.) పొల్లుపోవుటకై ధాన్యాదులను గాలి కెగురఁబోయు (చూ. తూరనెత్తు.).

వి. తుచ్ఛధాన్యము, పొల్లధాన్యము ('గల్లపొట్టు' శ. ర.).

సీ. తుచ్ఛధాన్యాభిధ దోఁచుఁ దాలు తరక....గీ. తప్పు తంకర తూరు నాన్...ఆం. భా. 2. 238.

జ : తూరనెత్తు, తూరుపాఱఁబట్టు, తూరుపు^{2}, తూరుపెత్తు, తూర్పాఱు, తూర్పిడి.

తూరుపా(ర్పా)ఱఁబట్టు – తూరుపు వాఱఁబట్టు. తూరుపు^{2}+పాఱన్+పట్టు.) స. క్రి. తూర్పెత్తు, పొల్లు పోవుటకై ధాన్యాదులను గాలి కెగురఁబోయు; ఎగురఁబోయు (శ. ర.).

తూరుపు^{1} (ర్పు) వి. సూర్యుఁ డుదయించు దిక్కు, ప్రాగ్దిశ. (తూఱు - సూర్యుఁడు ప్రవేశించు - అనఁగా ఉదయించు దిక్కు. బ్రౌ.).

ఉ. దయ్యము నెత్తికోలు తుదిదాఁకఁగఁ దూరుపు తెల్లవాఱె తె,ల్పయ్యెను ... హర. 2. 24.

ఉ. తూర్పరుణంబు గాఁదొడఁగె దుష్ట నిశాచర వేళ యయ్యెడున్. భార. ఆది. 6. 213.

వ. ... కోటికాకం(డి) శ్రీ కి(త్రిగో)పి నాథునికి గ్రామ చతు(ష్ట)యమునంగ్గల క్షేత్రము తూర్పుదిగు భాగమున....దా. శా. 4. 700.

ఉ. తూరుపు తెల్లవాఱుటయుఁ దోడనె మంగళపాఠకస్తుతుల్, మీఱ....జై. భా. 1. 137.

జ ; తూరుపుకొండ, తూరుపుగట్టు, తూరుపుగుబ్బలి, తూరుపుదొర, తూరుపుమల.

తూరుపు^{2}(ర్పు) వి. (√తూరు^{2}.) సద్గ్రహణము, ఎగురఁబోసి మంచిధాన్యము పొల్లునుండి విడఁదీయుట.

సీ. ... సద్గ్రహాణంబు తూర్పునా వెలయును... ఆం. భా. 2. 239. (మూర్పు, వ్రాఁత ప్రాఁత ప్రతులపా.).

తూరుపు(ర్పు)కొండ – తూరుపుగుబ్బలి (తూరుపు^{1} + కొండ.).

సీ. ... పొడుపు,కొండనఁ దూరుపుకొండన నుదయాద్రి యమరు...ఆం, భా. 2. 28.

తూరుపుగట్టు – తూరుపుగుబ్బలి (తూరుపు^{1} + గట్టు.).

మ. ... తూ,రుపు గట్టెక్కఁగఁ బోవు చీకటుల బారుం బోలి నీడ ల్పుదూ,రపథాక్రాంతి వహించె భానుతనయాప్రస్ఫీతకుల్యారుచిన్. ఉ. రా. 4. 151.

తూరుపు(ర్పు)గుబ్బలి – తూర్పుకొండ, తూరుపుగట్టు, తూరుపుమల. వి. (తూరుపు^{1} + గుబ్బలి.) ఉదయపర్వతము, పూర్వాద్రి.

సీ. తూరుపుగుబ్బలిదొర చెంతఁజేర్చినసూరెపుటపుటల్లిజొంపము లన. ప్రబంధ. 124.

గీ. కలువలయనుంగు తూర్పుగుబ్బలిని బొడమె. అచ్చ. రా. అయో. 18.

తూరుపు(ర్పు)దొర వి. (తూరుపు^{1} + దొర) పూర్వదిక్పతి, ఇంద్రుఁడు.

కం. ... తూరుపుదొర మ,బ్బురపుతు....అనన్, సురనాధునిపేళ్ళు....ఆం. భా. 1. 46.

గీ. తూర్పుదొర వేఁడివేలుపు దుంతరౌతు, రేయినడకరి సంద్రంపుఱేఁడు గాడ్పు. భోజసుతా. 1. 25.

ఇశ్లే : తూర్పురాయఁడు, తూరుపుఱేఁడు, మొ.

సీ. తూఁడు మేపుడుపుల్గు తూర్పురాయనిజక్కిమొల్లక్రొవ్విరియెత్తు ఱెల్లుపువ్వు. అచ్చ. రా. యు. 592.

తూరుపుమల – తూరుపుగుబ్బలి (తూరుపు^{1} + మల.).

గీ. ... తమ్మియనుఁగు దూర్పు,మలను బొడమక తొల్తనె మరలివచ్చి, లక్ష్మణుని మన్చి యసము దెల్లముగఁ గనుము. అచ్చ. రా. యు. 403.

తూరుపు(ర్పు)వాఱఁబట్టు – తూరుపాఱఁబట్టు. (తూరుపు^{2} + పాఱన్ + పట్టు) స. క్రి. పొల్లుపోవుటకై ధాన్యాదులను గాలి కెగురఁబోయు; ఎగురఁబోయు.

చం. తొలఁకెడు తావిగందవొడి తూరుపువాఱఁగఁ బట్టి మల్లెపూ,వలపులు కొల్లలాడి హిమవారిఁ గలంచి మెఱుంగుఁబోండ్ల గు,బ్బలపయి చంద్రకావిజిగిపయ్యెదకొంగు లెడల్చి యొ దుమై,దెలియక తూలికొంచు వలిదెమ్మెరలాహిరికాఁడు త్రిమ్మరున్. కువల. 1. 33.

తూరుపె(ర్పె)త్తు స. క్రి. (తూరుపు^{2} + ఎత్తు)

1. పొల్లుపోవుటకై ధాన్యాదులను గాలి కెగురఁబోయు.

గీ. మఱిపి తూర్పెత్తి కడలకు బిరుసు దిగిచి, గండ్రలుగఁ జేసి రాశి దొంకముగ నిలిపి. శివధ. 5. 9.

2. గాలి కెగురఁబోయు, గాలికి వాటముగా ఎత్తి విడుచు.

గీ. ఇపుడు పుట్టినపాషాణమెల్లఁ గొట్టి, తుమురుగాఁ జేసి ధరణిపైఁ దూరుపెత్త, రాజుఁ బట్టిన యాబ్రహ్మరాక్షసుండు, విడుచుఁ గాని మఱేమిట విడువఁ డనిన. నిరం. 4. 84.

కం. వెదకితి నచ్చోఁ గానక,కద యంతటఁ బ్రొద్దువోవఁగా భయమున నె,మ్మది నింటికి జని తూర్పె,త్తెద నని యచ్చోటియిసుము దెచ్చితి గంపన్. శుక. 2. 578.

3. ఎగురఁగొట్టు, రేఁపు.

ఆ. వనరుహాప్తతనయవాహినీవానర,వరులు సహ్యమలయగిరులు గడచి, త్రోవ లంకదెసకు దుమ్ము తూర్పెత్తుచుఁ, జనిరి వెడ మహేంద్ర శైలమునకు. రామా. 9. 34.

4. (వెంద్రుకలు మొ.) దులుపు, జాడించు.

గీ. ఎలయుసీత్కారములతోడ నీళ్ళు గ్రుక్కి, యంటుసంటులు పరికించి యంట్లఁ బొడిచి, గోరుముక్కుల దిగదువ్వి తూరుపెత్తి, నెఱులఁ గలిగిన పేల నన్నింటిఁ దిగిచె. పాండు. 3. 30.

5. వేధించు, బాధించు.

ఉ. అత్తటి తోడిచెల్వ లహహా యిదిగో వలిగాడ్పు మమ్ముఁ దూ,ర్పెత్తె వసంతుఁ డెంతయు రహించఁగ నాకులపాటుఁ జూపె...చంద్రా. 3.

88. (ధాన్యాదులను ఎగురఁబోయు అని 2 వ యర్థము.).

తూర్ణము సం. విణ. (అ. ఆ. అ.) వడిగలది. వి.అ.న. త్వర, వేగము.

తూర్ణి సం. వి. ఇ. స్త్రీ. త్వరితము, వేగము
పుం. 1. మనస్సు. 2. శ్లోకము, పద్యము. 3. మలము.

తూర్పాఱు వి. (√ తూరుపు^{2}) పవనము, తూర్పెత్తుట.

సీ. ... తూర్పాఱు యం చనఁగను బవన మొప్పు. ఆం. భా. 3. 52.

తూర్పిడి వి. (√ తూరుపు^{2}) తూరుపాఱఁబట్టుట (శ. ర.).

తూర్యఖండము సం. వి. అ. పుం. వాద్యభేదము.

తూర్యము సం. వి. అ. పుం. న. (ఢక్క, పటహము మున్నగు వాద్యము).

తూఱ వి. (√ తూఱు) పిల్లకాలువలలోనుండి పంట చేలకు నీరుపాఱుటకై తాటిబొందలు మున్నగు వానితో నేర్పఱిచిన తూము.

(వ్యావ.). వాఁడు తూఱలోగడ్డి కుక్కుచున్నాఁడు.

తూఱఁబడు అ. క్రి. (తూఱన్ + పడు. స్వార్థమున) తూఱు, చొచ్చు.

సీ. పాఱఁ + జాలక ముట్టఁబడి జాడ దప్పంగఁ దొలఁగి పెన్గొందులఁ దూఱఁబడియు. నిర్వ. 4.76.

తూఱిపోవు అ. క్రి. (తూఱి + పోవు) తప్పించుకొని పోవు.

గీ. ... అయ్యక్కజుండు, పవనుచందంబుగతిఁబట్టు పడక తూఱి, పోయెఁ దోడియాతఁడుఁ దాను భూపసింహ. హరి. పూ. 9. 48.

తూఱు అ. క్రి., స. క్రి. (క. తూఱు. త. తూరల్.) చొచ్చు, ప్రవేశించు (దీనిని కొందఱు 'దూఱు' అని సరళాది గ్రహించిరి).

కం. పాండుసుతుఁడంత నానా, కాండ సహస్రముల నేసి ఘనముగఁ జేసెన్, ఖాండవ గృహము నఖండా, ఖండలధారలకుఁ దూఱఁ గాకుండంగన్. భార. ఆది. 8. 271. (ఘనముగ = దట్టమైనదిగా)

ఉ. వేఱొకవిల్లు పుచ్చికొను వేగములోనన కౌరవేంద్రుమైఁ, దూఱి వృకోదరుండు పదితూపులు పాములు పుట్టలోనికిం, దూఱినయట్లుగాఁ బ్రబల ద్రోర్బల మేర్పడ నేయ నెమ్ములన్, గీఱిన మూర్ఛ వచ్చి యొఱగెం దఱచై రుధిరంబు గ్రమ్మఁగన్. భార. భీష్మ. 2. 398.

ఉ. ... కూటసాక్షు లత్యంత కఠోర ఘోర నిరయంబులు దూఱఁగఁ బోవు కైవడిన్. జై. భా. 2. 65.

ఆ. వాఁడిసూదిచేత వనజదళంబులు, నూఱుఁ గూడఁ బట్టి తూఱఁబొడుచు, కాల మది క్షణంబు క్షణములు పది గూడఁ, గాష్ఠ కాష్ఠ లేదు కళ దలంప. హ. వరాహ. 3. 35.

(దీని తుమున్నంత మగు 'తూఱన్' అనునది 'కాఁడు, నాటు, వగచు' మున్నగు క్రియలతోఁ గలసి "లోఁతుగా, గాటముగా, మిక్కిలి" అను నర్థము లిచ్చును.).

వ. అనుచు ననుజుల దెసకుఁ దూఱవగచి దగ్గుత్తిక వెట్టి మఱియును. భార. విరా. 1. 182.

సీ. తనువునఁ దూఱఁ గాఁడినగంట్లు పరికించు యధిపతి యుత్తరీయమునఁ బొదిగి. జై. భా. 2. 89.

చం. తొడిఁబడ బాణ మేయుటయుఁ దూఱఁగ నాటెనె... భా. రా. అయో. 182.

ద్వి. దుర్మేఘపటలంబు దూఱఁ గప్పియును, నిర్మలరవి దివి నిలిచినయట్లు. పండితా. పురా. 133. (కొందఱు దీని నీ యర్థమున లఘు రేఫముగా గ్రహించిరి).

2. (క్రిందనుండి) చొచ్చిపోవు, చొచ్చి బయలు వెడలు.

కం. ... నా, చల్లడము క్రిందఁ దూఱని, మల్లురు లే రెందు ధరణిమండలమందున్. భాగ. 10 పూ. 1359.

గీ. కార్తికవేళ భీమశంకరునినగర, వింధ్యసంస్తంభయుత దూఱె విమలబుద్ధిఁ, దొయ్యలియుఁ దానుఁ జిచ్చరతోరణంబు. కాశీ. 3. 24.

అ. క్రి. పైఁబడు, కవియు.

ఉ. చావున కోహటింప కనుసాల్వుఁడు సాళ్వము దూఱినట్లు యో, ధావళి గిట్టిపట్టె సవనాశ్వము విశ్వభయంకరంబుగన్. జై. భా. 3. 90.

సీ. మూఱుమానిసిఁ గన్నఁ దూఱువేఁపులజోళ్లు కొలికిచెప్పులు జమ్ముగూడలు... శుక. 2. 545.

ఉ. అటవికుం డొకానొకఁ డహంక్రియఁ దూఱిన యేకలంబుపై, సూటి చివుక్కన న్నెగసి స్రుక్కఁగఁ బెందొడలం బిగించి... చంద్రా. 2. 99.

జ : తూకొను, తూఱఁబడు, తూఱిపోవు, తూఱుకొను, తూఱుచు, తూఱుదండెము, తూఱుదండెములాడు.

తూఱుకొను స. క్రి. (తూఱు+కొను-స్వార్థమున). తూఱు, చొచ్చు, ప్రవేశించు.

గీ. అలిగి దేవేంద్రుఁ డేయు నుగ్రాస్త్రములు గు, మారు భేదింప నోపక మగిడె వీత, రాగియై యున్న నిర్వాణయోగిఁ దూఱు, గొవక క్రమ్మఱు సతుల చూడ్కులను బోలె. కు. సం. 10. 429. (తూఱఁగొను. ముద్రి.).

ఉ...ముసలి మ్రుచ్చువలెన్ జొరఁబాఱి యింటిలో, మంచము క్రిందఁ దూఱుకొని మౌనము గైకొని యుండె నంతటన్. వేం. పంచ. 3. 244.

తూఱుచు(ర్చు) స. క్రి. (√ తూఱు) తూఱఁజేయు, చొన్పు; నాటించు.

ఉ. .... లోకపాల దు,ర్వాచిక సూచికాంకుర పరంపరఁ దూర్చెదుమాటి మాటికిన్, నాచెవు లందు నీకుఁ దగునా ... నైష. 4. 81.

కం. కాకోదరాహితుల వ,ల్మీకంబులఁ దూర్చె మెఱసి మేఘుం డని ... ఆము. 4. 108.

ఉ. సాంతము గాఁగ శబ్దహృదయజ్ఞులు గా రుచిత ప్రయోక్తలై, వింతలుగాఁ బ్రబంధముల వీథులు ద్రొక్కఁగ లేరు శక్తులై, దొంతర జల్లి కొంత వెడదూర్చి గతార్థము కూర్చుదుష్కవి, భ్రాంతుల సందడిం దడవఁ బాసె రసజ్ఞులకుం గవిత్వముల్. కవిక. పీఠి. 16.

కం. అమ్మాద్రీసుతుఁ డేవునఁ, దొమ్మిదివాలమ్ము లొడలఁ దూర్చిన నతిరో,షమ్మునఁ గర్ణుండు ... భార. ద్రో. 5. 156.

తూఱుదండెము వి. (తూఱు+దండెము) భూమిపైని ముంగాళ్లు ముంజేతులు నుంచి మీఁద శరీరమంతయు ధనురాకారముగా నిలిపి ఆనిన ముంజేతుల నడిమి యవకాశము నుండి ఱొమ్ముపైకి వచ్చునటుల చేయుగరిడి సాదనలలో నొకటి (చూ. తూఱుదండెము లాడు.).

తూఱుదండెములాడు అ. క్రి. (√తూఱు దండెము.)- తూఱుదండెముల సాదనచేయు - తూఱు దండెముల సాదన యందువలె నొకదాని యందొకటి చొచ్చుకొని పోవు, కలసిపోవు.

సీ. తూఱుదండెములాడు తొడవులరుచి దీపకళికలు మంగళార్తులుగఁ జేసి ... అని. 3. 76.

తూల – తూర^2.

గీ. తూల యనఁ దూర యనఁగను దోఁచు ఝషము. ఆం. భా. 1. 159.

జ : తూలి, తూలికాఁడు.

తూల సం. వి. ఆ. స్త్రీ. 1. ప్రత్తి (వృ. వి.). 2. దీపపువత్తి.

తూలఁదోలు స. క్రి. (తూలన్ + తోలు) పాఱఁద్రోలు.

చం. పడఁతుక దేహవల్లికకుఁ బ్రాయపు సంపద కాపువచ్చినన్, నొడువుల రాజకీరములనున్న నిపల్కులఁ దూలఁదోలె ... విక్ర. 6. 45.

(ఇట ఔపమ్యద్యోతకము.).

తూలబాఱు అ. క్రి. (తూలన్+పాఱు. స్వార్థమున) చలించు.

శా. తూలంబాఱియు బీరువోక సురనాథు ల్చేవ మీఱన్....కాశ. 2. 60. (తొలఁగు అని శ. ర.).

తూలకము సం. వి. అ. న. దూది.

తూలకార్ముకము సం వి. అ. న. దూది యేకెడివిల్లు

తూలగించు స. క్రి. (సం. తూలమ్. ఇది కోపగించు వంటిది). తృణీకరించు.

ద్వి. నీమీఁద మోపుట నిక్కంబు వలదు, నామాట చేకొని నన్ను మన్నించి, తూలగించక మోరతోపుఁదనంబు, చాలింపు మనవుడు....నవ. 1. 55 పు. 22 పం.

ద్వి. తాలిమిఁ జెఱుపఁ బంతముఁ బూని యేయఁ, దూలగించుచు వచ్చి తుంటవిల్కాఁడు. నవ. 4. 165 పు. 8 పం.

తూలధనువు సం. వి. న్. న. తూలకార్ముకము.

తూల(ఁగ)నాడు స. క్రి. (తూలన్ + ఆడు) దూషించు, నిందించు, తిట్టు.

సీ. దుష్కరం బని చెప్పెఁ దోయాధినాయకుఁ డపకీర్తి యని తూలనాడె గాలి. కాశీ. 4. 215.

ఉ. దూతకు నిష్టసిద్ధికయి దూలఁగనాడఁగఁ జెల్లు భూపతిన్. కాశీ. 6. 223.

చం. అని తనుఁ దూలనాడిన జనాగ్రణి కన్నులు విచ్చి దైత్యునిన్, గనుఁగొని ... ఇట్టి పరుషంబులు వల్కకు పొమ్ము రావణా. ఉ. రా. 8. 168.

ఇట్లే: తూలఁబలుకు, మొ.

కం. అని తన్నుఁ దూలఁబల్కిన, యనుమతి మాట లకుఁ గలఁగి యజనకుఁడు ము,న్నమ నిది యిట్టులు పల్కెని, తనివలనం దెలియవలయుఁ దత్కథ యనుచున్. భోజరా. 5. 306.

తూలనాళి సం. వి. ఇ, ఈ. స్త్రీ. పింజిక, దూదిచుట్ట, ఏకు.

తూలపిచువు సం. వి. ఉ. పుం. దూది.

తూలపుచ్చు స. క్రి. (√ తూలపోవు) 1. లాఘవ పఱచు, తక్కువ పఱచు, అవమానించు.

ఉ. ... వాసవ యియ్యదితి ప్రమాత వం,శమ్ము ఖలమ్ముఁ దాల్తు వొకసన్నపుటీఁకవ యిట్టివన్ను నీ,విమ్మెయిఁ దూలపుత్తెయని యీతణ రోచులఁ గెం పెలర్పఁగన్. భార. ఉద్యో. 3. 298.

2. స్రుక్కించు, నిస్సత్వము చేయు, వాడించు.

గీ. గాలికొమరునిఁ బెక్కంటఁ దూలపుచ్చి, వలువ గ్రద్దుపఱఁటులు వగులఁగ నార్చె. అచ్చ. రా. యు. 151.

3. పోఁగొట్టు, హరించు.

సీ. ఇవి వేల్పుజవరాండ్ర నీడ్చి మానము దూల పుచ్చు సంకేతపుఁ బువ్వటిరవు,లు ... రామా. 7. 157.

తూలపోవు అ. క్రి. (సం. తూలమ్) 1. తూలు, చలించు.

సీ. ఉరవడి సేనలు దెరలఁ బైఁదోతెంచు ధూళి పెల్లడరివఁ దూలపోక. భార. విరా. 4. 69.

2. లాఘవము నొందు, భంగపడు.

వ. ... తూలపోయిన రీతి విషం బెక్కవలీల. ... ఓసరిల్లుచు .... కాశీ. 2. 188.

వ. అని యిట్లు నాలవనాఁడు ధార్తరాష్ట్రులు దూలపోవుట సెప్పిన విని. భార. భీష్మ. 2. 257. ('తేలిక పడుటను' భా. ల. వ్యా. చిన్నవోవు. శ. ర.).

సీ. దుర్ద్యూతమునఁ దారు దూలపోవుటయును నా సభ నపకీర్తియగు తెఱంగు, వాటిల్లుటయు... భార. ఆశ్ర. 1. 166.

3. స్రుక్కు, బడలు, బాధపడు.

గీ. భావజునిచేత నొవ్వక పవనుచేతఁ, దూలపోవక యలిచేతఁ దొట్రుపడక .... గాసి గాక శకుంతలఁ గనుట మేలు. పి. శకుం. 3. 35.

ఉ. వెగ్గలమైన శంకరుని వీర్యము దాలిచి యా పథంబునన్, మ్రొగ్గుచు సగ్గుచుం బడుచు మూల్గుచు నీల్గుచుఁ దూలపోవుచున్. సమీర. 2. 21. (తూలఁ బోవు, ముద్రి.).

తూలము సం. వి. అ పుం. న. దూది. న. 1. ఆకాశము 2. గంగరావి (వృ వి.).

తూలశర్కర సం. వి. ఆ. స్త్రీ. ప్రత్తిగింజ.

తూలసేవనము సం. వి. అ. న. నూలువడుకుట.

తూలా(లియా)డు అ. క్రి. (తూలి + ఆడు).

1. చలించు.

ద్వి. గాలిఁ దూలాడెడు గడ్డంబుఁ జంక, మూల నుంచిన భూతి బుఱ్ఱకాయయును. నవ. 4. 119 పా. 5 పం.

ద్వి. మేలిమువ్వన్నెల మెకముమైతోలు, చేలఁగట్టిన కాసె చెఱఁగు దూలాడ. ద్వి. హరిశ్చ. ఉ. 2572 పం.

ఆ. గగనమండలమునఁ గాలాయసపుఁదేర, మూల కాకిపడగ దూలియాడ. నైష. 7. 92.

2. వణఁకు. కంపించు.

గీ. అలసి మేనులు దూలాడ నిలిచి రంత, వంత నయ్యోధముఖ్యులాహవము దక్క. భార. విరా. 5. 184.

3. (మద్యపానాదులచే) ఊఁగాడు, తూఁగాడు.

వ. ... క్రొత్త విరియు నెత్తమ్మివిరుల కేసరంబుల వాసనలు గ్రోలి మత్తిల్లి యుల్లాసంబునఁ దూలి యాడుకొదమ తుమ్మెద కదుపులు... నైష. 8. 14.

తూలి — తూలికాఁడు. విశ. (తూల + ఇ^{1}) చేఁపలను

బట్టి జీవించెడి యొకానొక జాతివాఁడు (శ. ర.).

తూలి – సం. వి. ఇ, ఈ. స్త్రీ. 1. ప్రత్తి. 2. దీపపు వత్తి. 3. సాలెవానికుంచె. 4. చిత్రకారుని కుంచె. 5. తూలశయ్య, దూదిపఱుపు (శాముది.).

తూలించు – తూలుచు. స. క్రి. (√ తూలు)
1. తొలగించు, జార్చు.
సీ. ఎడమేని నెత్తావి సుడియంగఁ బయ్యెద సగము దూలించి పై మగుడఁ దిగిచి. భార. విరా. 2.64.
2. చెదరగొట్టు.
వ. మహాబలంబున వాతూలంబు తూలరాశింబలెఁ దూలించుచు నవిరతశరాసార వర్షంబుతో. ... చం. రా. 8. 77.
3. పడునట్లు చేయు.
వ...చెందిరంబు ధూళిఁ దూలించి...హరి. 6. 16.
4. స్రుక్కించు, బాధించు.
కం...వాలమ్ములచేఁ, గారింపక తూలింపక, కారింపక యున్నె యతివ గైకొన కున్నన్. భా. రా. సుం. 184.
సీ. పాలచేరులు వట్టి తూలింప బలిమి నీడ్చుకొని డొంకలఁ దూటి చుట్లఁ బెట్టు. మనుచ. 4. 42.
5. పోఁగొట్టు.
సీ. తూలించె నీఁగిచే దుర్వార బుధ బంధుయాచక వ్రాతదైన్యంబు లెల్ల. చిత్ర భా. 1. 56.
శా. ... శా, రారంభాకర చామరానిలము మార్గశ్రాంతిఁ దూలింపఁగన్. పారి. 3. 8.

తూలిక సం. వి. అ. స్త్రీ. 1. చిత్తరువు వ్రాసెడు వాగఱ, కుంచె. 2. వీరణాదిశలాక, అవురుగడ్డి లోనగువానిపుడుక, 3. వ్రాసెడుకలము. 4. చిన్న యీఁక. 5. మూస. 6. తూలాదిశయ్య. దూది మొ॥ వానితోఁ జేసినపఱుపు. 7. నీలిచెట్టు. 8. వర్తి, వత్తి.

తూలికాఁడు – తూలి వి. (తూలి + కాఁడు, స్వార్థమున) కైవర్తుఁడు, జాలరి.
గీ. ... తూలిఁకాఁడు, జాలరి యనఁగఁ గైవర్త సంజ్ఞ పరఁగు. ఆం. భా. 1. 158.

తూలికొను అ. క్రి. (తూలు + కొను. స్వార్థమున)
1. వ్రాలు, పడు.
చం. పొలయు నశోకవల్లి విరిపువ్వుల గుత్తుల మీఁదఁ గ్రోలు కెం, దలిరులొ నాఁగ మై నడరి దండడి వహ్నిశిఖాకలాపముల్, గలకొనఁ ప్రేలి తూలికొని కాలె రయంబున....కు. సం. ?. 180.
2. (మత్తు మొ. వానిచే) తూఁగు, ఊఁగాడు.
చం. ... మెఱుంగుఁ బోండ్ల గుబ్బలపయి చంద్రకావిజిగి పయ్యెదకొంగు లెడల్చి యొందు మై, దెలియక తూలికొంచు వలిదెమ్మెర లాహిరికాఁడు త్రిమ్మరున్. కువల. 1. 88.

తూలిని సం. వి. ఈ. స్త్రీ. బూరుగు (వృ. వి.).

తూలిపోవు అ. క్రి. (తూలి + పోవు.) 1. అవమానము నొందు, లాఘవపడు.
ఆ. త్రుళ్ళుఁబోత నీవు తూలిపోఁ బలికిన, సారమేమి తలఁగుఁ జక్రమునకు. ఉ. హరి. 3. 17.
2. నిస్సత్వమగు: కృశించు.
(వ్యావ.) ఈవ్యవహారములో వాఁడు మిక్కిలి తూలిపోయినాఁడు. ఆరోగముతో వాఁడు చాలఁ దూలిపోయినాఁడు.

తూలిఫల సం. వి. అ. స్త్రీ. శాల్మలి, బూరుగు (వృ. వి.).

తూలు అ. క్రి. (క. తూఁకు) 1. చలించు, కదలు.
సీ.....పరుషకేశ, జాలంబు గాడ్పునఁ దూలంగఁ గాలోపమానుఁడై చనుదెంచి మానుషాదుఁ,డు... భార. ఆది. 6. 201.
కం. కుడిచినయప్పుడ యోగము, దొడఁగుటయును వలదు మనసు దూలక యుండన్, మృడ వినుము ... భార. అను. 4. 208.
ఆ.....గాలిఁ దూలు దీపకళికఁ బోలు విక్ర. 3.133.
2. (భయాదులచే) వణఁకు, కంపించు.
ఆ. అని ప్రతిజ్ఞ సేయ నఖిలలోకంబులు, వడఁకె గిరులు దూలె వార్ధు లింకె. చిత్ర భా. 6. 167.
చం. గరళ మహోత్తరానిల శిఖానివహంబులు దూఱిపాఱిన౯, దరికొనియె న్జగత్త్రియము ... దిక్పతులు తూలిరి ఘూర్ణిలె నేడువార్ధులున్. హర. 6. 64.
ఉ. .... లోఁ, జేవ గొనంగ లేక ధృతి చీలఁగ మానము దూలఁ దూలుచున్. భా. రా. అయో. 40.
3. (మత్తుమున్నగు వానిచే) ఊఁగు, ఊఁగాడు.
ఉ. .... పొల్చు నగమ్యతఁ దూలుచు న్బురో, ద్యానముల న్మదేభములు ప్రాణముతోడి నగంబులో యనన్. ఆము. 2. 25.
(వ్యావ.). కల్లు త్రావి వాఁడు నడచుచు తూలి

తూలి. పడుచున్నాఁడు.

4. ఎగయు; ప్రతిఘాతమున వెలి కుఱుకు.

ఉ. కాలిన మోటు వంటి కొఱగాని శరీరము నల్ల వెంట్రుకల్ ... పీవరంబులతోడి కుక్షియున్, దూలెడు వక్రదంతముల నోరునుగల్గి యొకండు పుట్టినన్. వి. పు. 2. 134. (తూలెడు = ఉన్నత మగు, మిట్టయగు అని తాత్పర్యము).

(వ్యావ.) బంతి గోడకు తగిలి వెనుకకు బాగుగా తూలినది, క్రింద పాఱఁబోసిన నీళ్లు తూలి అతని మీఁద పడినవి.

5. ఒఱగు, వ్రాలు.

మ. ... సురేంద్రుఁడు నెత్తుట జొత్తిల్లుచు మూర్ఛవోయి కరిపైఁ దూలె న్విచైతన్యుఁడై. ఉ. హరి. 1. 45.

సీ. నీవిఁ జుట్టినభోగి నిట్టూర్పుగమి నుబ్బి సడలె నానొడ్డాణ మెడలి తూల. వసు. 6. 11.

గీ. ... తూలి రాదు. చిక్కనే తాలపాడఱు సీమఁ జనుచు. ఆము. 6. 13.

6. చెదరు, చెదరిపోవు.

కం. పెనుగాలిఁ దూలు మొగిళులో, యన నిశములు విఱిగి నిజబలావళి సడియన్. భార. భీష్మ. 2. 216.

కం. గాంగేయుఁ డవష్టంభో,త్తుంగతనుం డగుచు నిట్లు దూలిన కురుసే, నాంగంబులఁ బురికొలిపి ... భార. విరా. 5. 67.

గీ. వృజిన తూలౌఘములఁ దూల విసరుఁగాత. ఆము. 1. 3.

7. తొలఁగు, అపసరిల్లు.

కం. తూలెడు తనప్రాణమ్ములఁ, దాలిమితోఁ గాచెనేని దాసుని దాస్యం, బేలినపతి విడువ కతనిఁ, బోలన్ రక్షింపవలయుఁ బుత్రుని సరిగన్. విజ్ఞా. ప్రా. 32.

చం. తన సౌందర్యముఁ జూచి కామశర సంతాపంబునుం బొందకుం,డిన కాంతామణిఁ దాల్మిదూలని వధూటిం గౌఁగిలింపం దలం, పని శంపాలలితాంగి బోటులకుఁ జెప్పంబోని పంకేరుహా,ననఁ గీర్తింపని లేమ మందునకు నైనం గాన మూహింపఁగన్. కాశ. 1. 32.

కం. ఈలీలఁ బురములోపల, మేలౌప్రాయంపు రూపు మీటగు వారిం,జాలి భయలజ్జ లన్నియుఁ, దూలి చనన్ వెన్నుఁ జఱచి తొలఁగక కలయున్. హంస. 1. 22.

8. స్రుక్కు,డయ్యు, కృశించు; దుఃఖపడు.

గీ. గాలి తూలెను ధనపతిఘనత యణఁగె, ... రాక్షస గణము లెల్ల.భీమలింగు కృపఁ బెచ్చు పెరుఁగునపుడు భీమ 4 107.

గీ. అనుమతి యట్లు నొగిలి గేహంబుఁ జేరి, యంతయును దెల్పఁ బద్మిని యడరువగలఁ, దూలి మండోదరీకాంతతోడ నేల, దెలిపితి నటంచు మిగులఁ జింతిలఁ దొడంగె. శుక. 3. 285.

చం. దురితము సేసి తాపమునఁ దూలిన నింకిటు సేయ నన్మతిం, బొరసిన ధర్మసంచరణ బుద్ధియ మేలని యూఁదివన్ ... భార. శాం. 3. 363.

కం. ఏలయ్యా భూసురోత్తమ, తూలెదు నీయట్టివారు దుఃఖాంబుధిలోఁ, దేలుదురే. .... ఉ. హరి. 2. 11.

9. తగ్గు; చెడు; నశించు.

ఆ.....తూలె నణంగె, వనఁగఁ దగ్గె ననుట యలరు వశవ. ఆం. భా. 3. 88.

సీ. జనులు గాంచిన మానుషము దూలఁ దన కనుపు యిలోటమున మోము పుల్లగిలఁగ. భార. విరా. 2. 70.

ఉ. దారుణవృత్తి నున్న ననుఁ దక్కులు బెట్టఁగఁ జూచెదేని, నీ, పేరును బెంపుఁ దూలఁగ శపింతుఁ జుమీ యుఁక నొండు పల్కినన్. వి. పు. 1. 144

ఉ. తూలు సమస్త ధర్మములుఁ దొయ్యలి నేఁ డిలు నేరకుండినన్. మనుచ. 2. 53.

ద్వి. ముద్దుల నెమ్మోము మురిపెంబు దూలె. ద్వి. హరిశ్చ. పూ. 1699 పం.

10. అవమాన మొందు.

(వ్యావ.). వాఁడు మాటలు తూలనాడెను.

స. క్రి. (అవమాన మొందునట్లు) పలుకు.

(వ్యావ.). వాఁడు మాట తూలెను.

విశ. (హిం. తూలు=అధికప్రసంగము) పరుషము, దూషణము. (మాట, శ. ర.).

(వ్యావ.). తూలుమాటలు చాలింపుము.

జ : తులువ. తులువకత్తి, తూలఁదోలు. తూలనాడు, తూలపుచ్చు, తూలపోవు, తూలఁబాఱు, తూలాడు, తూలించు, తూలికొను, తూలిపోవు, తూలుచు.

తూలుచే(ల్చు) – తూలించే. స. క్రి. (√ తూలు)

1. చలింపఁజేయు.

కం. తూలక తూలిచెఁ బవనునిఁ, దేలక దేలించె జలధిఁ దీవ్రానలునిన్, బ్రేలక ప్రేలిచె నీయెడఁ, జాలక చాలించెఁ బ్రసవశర మాకడఁకల్. కళా. 1. 196.

2. తొలఁగించు, జార్చు.

గీ. అద్రిశృంగములను శంక వధిగమింపఁ, గౌరి యును బోలెఁ బలుమాఱు వారిధరము, లాత్మ పవనంబుచేత నయ్యమరసతుల, పయ్యెదలు దూల్చి కుచములు బయలు పఱిచె. కవిక. 6. 76,

3. చెదరఁగొట్టు.

ఉ. ... ఆతత పక్ష మహానిలంబు లం,భోవహ పంక్తిఁ దూలముల పోలికఁ దూల్పఁగ ... పారి. 2. 76.

ఉ. ... ఘనస్ఫుటనిశ్వసితానిలంబులం, దూలిచె దేవయానములఁ దోరములైన భుజంగ సంఘముల్. భా. రా. యు. 1568.

4. స్రుక్కించు, బాధించు.

ఉ. అంగను మ్రోఁత మ్రోఁగుచును ఱెక్కల పాములువోలె శారిచే, సింగిణి వింట వెల్లిగొను చిత్రశరంబులు సూతు నొంచిర,థ్యాంగకముల్దళించుచు నిజావయవంబులు దూల్ప దేవతా,పుంగవుఁ డోసరించుటయు బోరన నడ్డమువచ్చె సైన్యముల్. పారి. 5. 16.

శా. స్వచ్ఛాయ న్వనితాళిఁ దూల్చుటలు దీవ్యచ్ఛక్రమోదచ్ఛిదా, స్వచ్ఛందోహాయమాన ధామ హృతచంచత్తా వకోజోఖిల, స్వచ్ఛందోహాయమాన మేఁచుటలో యుష్మద్భేద నాధ్యాంఘ్రిభా, స్వచ్ఛందోహాయమాన మేఁచుటలో నిచ్చ ల్దలుపుమా హృత్స్థలిన్. చంద్రి. 4. 110.

5. అణఁచు, పోఁగొట్టు.

ఉ. లజ్జకుఁ బాపు శీలముఁ గులంబు వడి న్విడిపించు సూనృతం,బుజ్జన సేయఁ జేయు మొగమోటమిఁ దూలుచుఁ బాతకంబులన్, మజ్జన మార్చు నార్చు నభిమానము రోఁతల కియ్యకొల్పు నీ,ముజ్జగమైనఁ ద్రిప్పు దుదిముట్టదు దా ధనకాంక్ష యేరికిన్. కవిక. 5. 121.

చం. అల వెనయంగ జారుల హృదంతరముల్ నలి నజ్జుసేసె సం,ధిలు తమి ఋక్ష సంఘముల తేజముఁ దూలిచెఁ బుండరీక మం,డలిఁ దెగటార్చె ... సారంగ. 1. 101.

6. చంపు.

శా. అమల్లక్షితినాథరత్న కరదీవ్యన్మండలాగ్రాంశుమ,ద్ధామస్థేమ రణాగ్రసీమ నరిగోత్రశ్రేణులం దూల్చు మ,ద్ధామప్రౌఢిమఁ గేతువుం దునుము ... చంద్రి. 1. 88. ("బాధించు" అని సూర్యపక్షము.)

తూవరి సం. వి. ఈ. స్త్రీ. 1. కంది. (వృ. వి.). 2. సౌరాష్ట్రిమృత్తిక, తొగరిమన్ను. (గోపీచందన మని కొందఱు.)

తూష్ణింభావము సం. వి. అ. పుం. మౌనము, మాటలాడకుండుట, మిన్నకుండుట.

తూష్ణింశీలుఁడు సం. – తూష్ణీకుఁడు.

తూష్ణీకుఁడు సం. విశే. (అ. ఆ. అ) మిన్నకుండు వాఁడు. మాటలాడకుండువాఁడు.

తూష్ణీమ్ సం. అవ్య. (దీనికి తెలుఁగున వ్యస్త ప్రయోగము లేదు) ఊరక, మిన్నక.

ఉదా : తూష్ణీంభావము, తూష్ణీంభూతుఁడు, మొ.

తూస్తము సం. వి. అ. న. 1. జట. జడ. 2. పాపము 3. రేణువు, ధూళి.

తృ

తృంధము సం. విశే. (అ. ఆ. అ.) హింసితము. హింసింపఁబడినది.

తృంహము సం. వి. అ. న. హింసనము, హింసించుట.

తృఖము సం. వి. అ. న. జాతీఫలము, జాజికాయ.

తృట్టు సం. వి. ష్. స్త్రీ. 1. పిపాస, దప్పి.

చం. ... ననవిల్తుసాధననికాయము వేలముపట్టు

లంగనా.కుల మటుగాన దాని విడఁగొట్టక తృష్ణైక దోట్ల వీతరా.గుల మని విఱ్ఱవీఁగెదరు కొందఱు బోడలు నానగండలై. పాండు. 5. 182.

2. ఆకాంక్ష, మిక్కుటమైన యిచ్ఛ. 3. లాఁగలీ వృక్షము, కొబ్బెర (వృ. వి.).

తృణకము నం. వి. అ. న. 1. గడ్డి, పచ్చిక. 2. కొఱమాలిన గడ్డిపోఁచ.

తృణకాండము నం. వి. అ. పుం. న. 1. తృణ సమూహము. 2. గడ్డికాఁడ.

తృణకీయ నం. వి. ఆ. స్త్రీ. పచ్చికపట్టు.

తృణకుటి నం. వి. ఈ. స్త్రీ. పూరిగుడిసె.

తృణకుటీరము నం. వి. అ. న. తృణకుటి.

తృణకూటము నం. వి. అ. న. తృణములప్రోవు; గడ్డిమేటి.

తృణకూర్మము నం. వి. అ. పుం. శ్వేతతుంబి, తెల్ల సొఱ (వృ. వి).

తృణకేతువు నం. వి. ఉ. పుం. వెదురు (వృ. వి.).

తృణగోధ నం. వి. ఆ. స్త్రీ. ఒకజాతి తొండ, ఊసర వెల్లి.

తృణగౌరవము నం. వి. అ. న. కాశ్మీర దేశపు కుంకుమ పూవు.

తృణగ్రంథి నం. వి. ఇ. స్త్రీ. స్వర్ణజీవంతి (వృ. వి.).

తృణగ్రాహి నం. వి. న్. పుం. – తృణమును పట్టుకొనునది – ఇంద్రనీలమణి.

తృణచరము నం. విశ. (అ. ఈ. అ.) గడ్డియందు సంచరించునది వి. అ. పుం. గోమేదమణి.

తృణజంభము నం. విశ. (న్. ఆ, న్. న్.) 1. తృణమును భక్షించునది. 2. తృణమువంటి దంతములు గలది.

తృణజలాయుక నం. – తృణజలూక.

తృణజలూక నం. వి. ఆ. స్త్రీ. (తృణముల యందు సంచరించెడు జలగ వంటిది.) ఒకజాతి పురుగు.

తృణజ్యోతి నం. వి. స్. న. జ్యోతిష్మతి, మానేరు తీఁగ.

తృణత నం. వి. ఆ. స్త్రీ. 1. తృణభావము. 2. విల్లు.

తృణద్రుమము నం. వి. అ. పుం. -కొమ్మలు లేకుండ తృణమువలె పెరుఁగుచెట్టు – 1. తాటిచెట్టు. 2. కొబ్బెర (వృ. వి.) 3. పోఁక (వృ. వి.) 4. మొగలి (వృ. వి.) 5. ఈఁతచెట్టు. 6. ఖర్జూరపు చెట్టు.

తృణధాన్యము నం. వి. అ. న. 1. విత్తక పండెడు గునుకు, నివ్వరి, దూసరి, లోనగునది. 2. గడ్డివలె నుండు మొక్కలనుండి కలుగు శ్యామాకము (చామలు) లోనగునది.

తృణధ్వజము నం. వి. అ. పుం. – తృణకేతువు.

తృణనింబము నం. వి. అ. పుం. 1. నేపాల నింబము (వృ. వి.). 2. కిరాతతిక్తము, నేలవేము (వృ. వి.).

తృణపత్త్రిక నం. వి. ఆ. స్త్రీ. ఇక్షుదర్భ (వృ. వి.).

తృణపీడము నం. వి. అ. న. తృణమువలె ఒండొరులఁ గదిసి చేయు యుద్ధము. యుద్ధభేదము (బాహాబాహి యుద్ధ మని కొందఱు.).

తృణపుష్పము నం. వి. అ. న. తృణకుంకుమము, సుగంధద్రవ్యభేదము.

తృణపుష్పి నం. వి. ఈ. స్త్రీ. సిందూరపుష్పి (వృ. వి.).

తృణప్రాయము నం. విశ. (అ. ఆ. అ.) గడ్డిపోఁచతో సమానమైనది; అల్పమైనది.

తృణబీజము నం. వి. అ. న. శ్యామాకధాన్యము, చామ (వృ. వి.).

తృణమణి నం. వి. ఇ. పుం. – తృణగ్రాహి.

తృణము నం. వి. అ. న. కిక్కస లోనగు గడ్డి.

తృణరాజము నం. వి. అ. పుం. 1. టెంకాయచెట్టు. 2. చెఱకు (వృ. వి.) 3. వెదురు (వృ. వి.) 4. తాటిచెట్టు. 5. గిఱక తాటిచెట్టు (కే. ని.).

తృణవల్వజ నం. వి. ఆ. స్త్రీ. తృణవిశేషము, మోదయము (వృ. వి.).

తృణవృక్షము నం – తృణద్రుమము.

తృణశీతము నం. వి. అ. న. 1. కత్తృణము, కామంచి గడ్డి (వృ. వి.) 2. నీరుపిప్పలి (వృ. వి.) 3. డావర డఁగి (వృ. వి.).

తృణశూన్యము నం. విశ. (అ. ఆ. అ.) తృణము

లేనిది. వి. అ. న. (తృణమువలె ఫలము లేనిది). 1. కేతకి, మొగలి (వృ. వి.). 2. మల్లె (వృ. వి.).

తృణశూల్యము నం. వి. అ. న. 1. కేతకి, మొగలి (వృ. వి.). 2. మల్లె (వృ. వి.).

తృణశోషకము నం. విశే. (అ. షి. అ.) గడ్డిని ఎండించునది. వి. అ. పుం-గడ్డిని సైతము ఎండించునది–సర్పభేదము.

తృణషట్పదము నం. వి. అ. పుం. వరోలము, కందురీఁగ.

తృణసార నం. వి. ఆ. స్త్రీ. అరఁటి (వృ. వి.).

తృణసింహము నం. వి. అ. పుం. కుఠారము, గొడ్డలి.

తృణాంజనము నం. వి. అ. పుం.–తృణమందు బల్లివలె నుండునది – కృకలాసము, తొండ.

తృణాన్నము నం. – తృణధాన్యము.

తృణావర్తము నం. వి. అ. పుం. – గడ్డిని గిరగిరఁ ద్రిప్పునది – సుడిగాలి.

తృణాసృక్కు నం. వి. క్. న. సుగన్ధిద్రవ్యవిశేషము.

తృణీకరించు నం. న. క్రి. తృణముగాఁ జేయు, అలక్ష్యము చేయు.

శా. ఏమీ యస్త్రము సంహరింపఁదగు నంచే తండ్రి
మద్వీర్యమున్, సామర్థ్యంబుఁ దృణీకరించి యిటు
లీ సప్తర్షులన్ సఖ్యులన్, సామర్థ్యాత్మకులై యకార
ణము యీవ్యాళాధముల్ గ్రూరు లుద్దామ
క్రోధులు చంపియుండఁగను నీ తప్పేను సైరింతునే.
మార్క. 8. 254.

తృణేంద్రము నం. వి. అ. పుం. తృణరాజము, తాటి చెట్టు.

తృణేక్షువు నం. వి. ఉ. పుం. ఒకజాతి దర్భ (వృ. వి.).

తృణోత్తమము నం. వి. అ. పుం. ఉఖర్వల మను తృణవిశేషము (వృ. వి.).

తృణౌషధము నం. వి. అ. న. ఏలావాలుకము, కూఁతురు బుడమ, నూఁగుదోస (వృ. వి.).

తృణ్య నం. వి. ఆ. స్త్రీ. 1. గడ్డిమోపు. 2. గడ్డిమేటి; తృణసమూహము.

తృతీయ నం. వి. ఆ. స్త్రీ. 1. తదియ, తిథులలో మూఁడవది. 2. (వాక్య.) తృతీయావిభక్తి.

తృతీయకము నం. విశే. (అ. ఆ. యుశా. అ.) 1. మూఁడవది. 2. మూఁడవసారి కలుగునది. 3. రెండేసి దినములు వదలి మూఁడవ దినమున వచ్చునది (జ్వరము మొ.).

తృతీయము నం. విశే. (అ. ఆ. అ.) మూఁడవది.

తృతీయాకృతము నం. విశే. (అ. ఆ. అ.) మూఁడు సారులు దున్నినది (నేల).

తృతీయా తత్పురుషము నం. వి. అ. పుం. తత్పురుష సమాసభేదము.

ఉదా: శస్త్రహతుఁడు, నెలతక్కువవాఁడు. మొ.

తృతీయాప్రకృతి నం. వి. ఇ. పుం. స్త్రీ. 1. నపుంసకుఁడు, పేడి. 2. నపుంసక లింగము.

తృపత్ నం – తృప్యత్.

తృపతుఁడు నం. వి. అ. పుం. చంద్రుఁడు.

తృపాన నం. వి. ఆ. స్త్రీ. లత, తీఁగ (వాచ.).

తృప్తము నం. వి. అ. న. తనివి (శ. ర.).

తృప్తి నం. వి. ఇ. స్త్రీ. 1. తనివి. 2. సంతోషము.

తృప్తుఁడు నం. విశే. (అ. ఆ. అ.) తనివి నొందినవాఁడు, తనిసినవాఁడు.

తృప్ణువు నం. విశే. (ఉ.) తృప్తిశీలుఁడు, తనివి నొందు స్వభావము గలవాఁడు.

తృప్యత్ నం. (శక్రి.) తృప్తి నొందుచున్న; తృప్తి నొందించుచున్న.

తృప్యమాణము నం. విశే. (అ. ఆ. అ.) తృప్తి నొందింపఁబడుచున్నది.

తృప్రము నం. వి. అ. పుం. పురోడాశము.

తృఫువు నం. వి. ఊ. స్త్రీ. సర్పజాతి.

తృష నం. వి. ఆ. స్త్రీ. – తృట్టు.

తృషితము నం. వి. అ. న. దప్పి; ఇచ్ఛ.

తృషితుఁడు సం. విణ. (అ. ఆ. అ.) దప్పిగొన్నవాఁడు; ఆసగొన్నవాఁడు.

తృష్ణ సం. వి. ఆ. స్త్రీ. దప్పి, ఇచ్ఛ; పేరాస.

తృష్ణక్ సం. విణ. (జ్) 1. ఇచ్ఛగొన్నవాఁడు. 2. దప్పిగొన్నవాఁడు.

తృష్యత్ సం. (శతృ.) దప్పిగొనుచున్న.

తృష్యము సం. విణ. (అ. ఆ. అ.) కోరఁదగిన. వి. అ. న. ఇచ్ఛ; అత్యాశ.

శ్రీసూర్యరాయాంధ్ర నిఘంటువు
తృతీయ సంపుటము
సంపూర్ణము.

Blank Page

808

Check List

Book Number	GVPOIP 128	**Date**	08/03/2021
Front Cover	yes	**Back Cover**	yes
Blank Pages	CI, 4, 8, 12, 22, 807		
Missing Pages	NO		
Prepared	Yameema	**Scanned**	Swathi
BOOK SIZE	**H** 9.9 **W** 6.9	**Pages**	837

7·[illegible]. తొలఁగించు, పోఁగొట్టు.

మ. వరమృష్టాన్నసువస్త్రపీడితులమై వర్తింపఁగా నేల శ్రీహరి సేవించినవారికిం గలవె త్రోయన్ రానిదారిద్ర్యముల్. కుచేల. ౧. ౫౧.

వి. 'కొట్టు, చేయు' మన్నగు ధాతువులవలె కొన్ని ధాతువులతుమున్నంతరూపములతోఁ గూడి ఆయాక్రియలప్రేరణార్థమునిచ్చును.

ఉ. ఏసవిరి న్విరించి నొకయేటునఁ దామరపాన్పుపైఁ బడం ద్రోసినజోదు మన్మథుఁడు ...సైమ. ౧. ౮౨.

త్రోలు=తోలు^{1}.

(తఱుము, వెన్నాడి పరుగెత్తఁజేయు.)

క. మొన్న నొకనిఁ ద్రోలితి వాఁ, డిన్నగ మిక్కెక్కె వాని నిది గరుణాసం,పన్ననిక్రియలో నిడుకొని, నిన్న విఱిచి చంపె మంచినిజమరివోలెన్. ద్వా. ౧. ౨౬౧. (వ్రాత ప్రతి పా.)

గీ. తోలఁగ కెడసొచ్చు మానవాదుల సుశర్మ, యోధులను బాఱఁ ద్రోలి యిట్లురుభుజావి, భూతి నెదిరించు నాకపికేతను సతఁ, డాజి నొప్పించి మడిసె వాహనముతోడ. రాఘవ. ౪. ౧౩౯.

(సంహరించు, చంపు.)

సీ. నరమృగాకృతి వై జనశ్లాఘ వ్రాలి ప్రహ్లాదు నేలితి పలలాశిఁ ద్రోలి. వరాహ. ౧. ౫౨.

గీ. లీలఁ బొలదిండిమూఁకలఁ ద్రోలువాఁడు...బాలవేంకటశౌరి నామ్రోల నిలిచె. ప్రబంధ. ౨౮.

(ఇది 'కొట్టు' ధాతువువలె కొన్నితుమున్నంత రూపముల కనుప్రయుక్తమై ప్రేరణార్థము నిచ్చును)

ఉ. దిట్టల నీఁతకాండ్ర జలధిం బడఁద్రోలియుఁ దజ్జనుల్ గరం,బట్టిరొడన్ రయఁబు మెఱయ స్వేదకించిరి వారిఁ బల్మఱున్. కళా. ౬. ౧౦౬.

త్రోవ. వి. (√త్రోచు) ౧. మార్గము, దారి; పద్ధతి.

ఆ...మార్గంబు, తెరువు త్రోవ దారి...అనంగ... ఆం. భా. ౨. ౮.

క. ఇంద్రియముల గోచరముల,కుం ద్రోవలు చేసి భక్తకోటులలో నెల్లం ద్రిమ్మరు నాత్మవు రవి, చంద్రవిలోచన...ఉ. హరి. ౨. ౨౦౪.

క. కావున శుకస్థితికిం, గావించినయట్టిపుణ్యకర్మము లగుస, త్సేవితయమనియమాదుల, త్రోవ సొరఁగ వలయు విషయదూరాత్మకుఁడై. భార. శాం. ౪. ౩౦౯.

చ...వచ్చినత్రోవయుఁ బోయినట్టిత్రోవయు నొకటం గనంబడద ...కళా. ౮. ౬౨.

ఉ. నన్నయభట్టతిక్కకవినాథులు చూపినత్రోవ పావనం,బు...హరి. పూ. ౧. ౪౦.

౨. ఉపాయము, సాధనము, వెరవు; విధము, రీతి.

గీ. జంతువులు దండధరుచేతఁ జచ్చి తీవ్రవేదనలఁ గుందుచుందురు వీర లధిక,దుఃఖములఁ బొంద కుండెడు త్రోవ గలదె. వి. పు. ౪. ౧౦౪.

ఉత్సాహము. కానలో మృగంబు లోలగంబు సేయ నుండు న,మ్మానిమండలేశ్వరుండు మనలఁ గూడుజాడలే,దైన నొక్కత్రోవద్రొక్కకతని మానరాదు గా,వూని చూడు మెవ్వఁడెఱుఁగుఁ బుణ్య మున్న నయ్యెడున్. రామా. ౨. ౭౬. (త్రోవద్రొక్కు=సాధనమవలంబించు.) కళా. ౩. ౫౫.

శా. దేవా కయ్యముతోడివేడుక మదిం దీండ్రించు మర్త్యుండ నే. త్రోవం జేతులతీఁట వుత్తునని కోరున్...ఉ. హరి. ౫. ౨౧.

సీ. లయ యొక్కత్రోవ తాళం బొక్కత్రోవ

గా నేమేమొ ఘక్కు వాయించుకొనుచు. కువల. ౨. ౧౧౪.

౩. గతి, దిక్కు; అపస.

ఉ. ఈవుసు నేసపోలెను మునీశ్వర భాగ్యము లేమిఁజేసి క్షా,శిరహాగ్ని తాపమునఁ జేడ్పడినాఁడవు చెప్పవయ్య నా, త్రోవ మహాత్త దక్షపురి ధూర్జటి శంభుఁడు భీమనాథుఁ డా, ర్యావిభుఁ డాశ్రయార్హుఁ డగు నా నను నేలికొనం దలంచునా. భీమ. ౩. ౫.

క. నీమేనల్లుఁడు గావునఁ, గాముఁడు నీకరణి దుండగము చేసి కెడా, మాపకఫాలాగ్ని శిఖా, స్తోమాహుతి యయ్యె వానిత్రోవయె నీకగున్. శశాం. ౫. ౯౭.

౪. జోలి, సంబంధము.

ఆ. పద్దనయనుమీఁదిభక్తియోగం బెల్ల, ముక్తియోగ మనుచు మొద లెఱుంగు, వారి వారి వారి వారిఁ జేరనవారి, త్రోవ దలఁప వలదు దూతలార. భాగ. ౬. ౧౯౧.

సీ...ఇటువంటిదుండగముల, నూని కాలప్రాప్తులైనవారల నిర్నిమిత్తంబు మిక్కిలి మీకు నెగ్గు, చేయువారలఁ గఱచి వధింపుఁ డన్యుల త్రోవఁ బోవకుఁడు...వరాహ. ౬. ౮౫.

త్రోవపె(వె)ట్టు. అ. క్రి. (త్రోవ+పెట్టు) దారి చూపు.

ఉ...పోవలతేనియుఁ ద్రోవపెట్టెదన్. కళా. ౨. ౫౩.

సీ. పరువంపువిరిగొందు లరసి చాలై త్రోవ పెట్టి యీరము లీఁగుపిందు దగిలి. ఆము. ౫. ౧౧౮.

త్రోవరి. విశ. (త్రోవ+అరి) ౧. మార్గము నెఱిఁగినవాఁడు. (శ. ర. బ్రౌ.) ౨. బాటసారి, త్రోవ నడచువాఁడు.

సీ...వేల్పులు మింటిత్రోవరులు నిద్దుర లేనిప్రోడలు ...సాం. ని. దేవ. ౧౪.

త్ర్య

త్ర్యంకటము. సం. వి. అ. న. ౧. (మూఁడు చేర్లుగల) చిక్కము, ఉట్టి, మొ. ౨. ధాతాంజనము, ఒకరకముకాటుక. (మే. ని.)

త్ర్యంబక. సం. వి. ఆ. స్త్రీ. పార్వతి. (కల్ప.)

త్ర్యంబకసఖుఁడు. సం. వి. అ. పుం-ముక్కంటి చెలి-కుబేరుఁడు.

త్ర్యంబకుఁడు. సం. వి. అ. పుం. ముక్కంటి, శివుఁడు.

త్ర్యంశము. సం. వి. అ. పుం. ౧. త్రిగుణితాంశము, మూఁడుపాళ్లు ౨. తృతీయాంశము, మూఁడవపాలు.

త్ర్యక్షము. సం. విశ. (అ. ఈ. అ) మూఁడు కన్నులు గలది. వి. అ. పుం. నారికేళము, కొబ్బరకాయ.

త్ర్యక్షరము. సం. విశ. (అ. ఆ. అ) మూఁడు అక్షరములు కలది. వి. అ. పుం.-అకార ఉకార మకారము లనుమూఁడక్షరములు గలది-ప్రణవము.

త్ర్యక్షుఁడు. సం. వి. అ. పుం. ముక్కంటి, శివుఁడు.

త్ర్యబ్ద. సం. వి. ఆ. స్త్రీ. మూఁడేండ్లపెయ్య; మూఁడేండ్లబాలిక.

త్ర్యశీతము. సం. విశ. (అ. ఈ. అ) ఎనుబది మూఁడవది.

త్ర్యశీతి. సం. విశ. (ఇ) స్త్రీ. ఎనుబదిమూఁడు.

త్ర్యశీతితమము. సం=త్ర్యశీతము.

త్ర్యశ్రము. సం. విశ. (అ. ఆ. అ) త్రిభుజా

కారము కలది, మూఁడుకోణములు గలది. వి. అ. న. (క్షేత్రగ) త్రికోణము, త్రిభుజము.

త్ర్యస్రము. సం=త్ర్యశ్రము.

త్ర్యహము. సం. వి. అ. పుం. ౧. మూఁడుదినములసమూహము. ౨. మూఁడుదినములు జరుపఁబడుపండుగు, మొ.

త్ర్యా

త్ర్యాహణము. సం. వి. అ. పుం. - మూఁటిచేత (ముక్కుతోను కాళ్లతోను) కొట్టునది-విష్కరము, పక్షి.

త్ర్యు

త్ర్యుషణము. సం=త్ర్యూషణము. (కల్ప)

త్ర్యూ

త్ర్యూషణము. సం. వి. అ. పుం. ఊషణత్రయము, సొంటిపిప్పలిమిరియాలు.

త్వ

త్వంకారము. సం. వి. అ. పుం. మైత్ర్యాదిసూచకముగా నుపయోగించు 'త్వమ్' అనుశబ్దము. (ఇది యుష్మచ్ఛబ్దైకవచనమాత్రమున కుపలక్షకము.)

త్వక్కు. సం. వి. చ్. స్త్రీ. ౧. తోలు, చర్మము. ౨. చెట్టుపట్టు; వల్కలము. ౩. లవంగపుపట్ట, దాల్చినిచెక్క. ౪. స్పర్శేంద్రియము.

త్వక్క్షీరి. సం. వి. ఈ. స్త్రీ. తవక్షీరి, వంశరోచన†.

త్వక్తరంగకము. సం. వి. అ. పుం. చర్మముయొక్క ముడుత. (విల్యమ్సు.)

త్వక్త్రము. సం. వి. అ. న. [illegible] ము. (వై. ని.)

త్వక్పత్త్రము. సం. వి. అ. న. ౧. లవంగపుపట్ట, దాల్చినిచెక్క. ౨. ఇంగుపఆకు. ౩. తేజపత్త్రము, ఆకుఁబత్రి†.

త్వక్పుష్పము. సం. వి. అ. పుం. గగుర్పాటు. (త్రి. ని.) న. కిలాసము, సిబ్బెము అను చర్మముమీఁదిపొడరోగము. (వాచ.)

త్వక్పుష్పిక. సం. వి. ఆ. స్త్రీ. సిబ్బెము అను చర్మముమీఁదిపొడరోగము. (త్రి. ని.)

త్వక్సార. సం. వి. ఆ. స్త్రీ. వంశరోచన, తవక్షీరి†.

త్వక్సారము. సం. వి. అ. పుం. ౧-గట్టిపట్టు కలది-వెదురు†. ౨. లవంగపుపట్ట, దాల్చినిచెక్క. ౩. శోణము, దుండిగము†.

త్వక్స్వాద్వీ. సం. వి. ఈ. స్త్రీ. లవంగపుపట్ట, దాల్చినిచెక్క.

త్వక్సుగంధ. సం. వి. ఆ. స్త్రీ. ఏలావాలుకము, కూఁతురుబుడమ†.

త్వగంకురము. సం. వి. అ. పుం. రోమాంచకము, గగురుపాటు. (త్రి. ని.)

త్వగాక్షీరి. సం. వి. ఈ. స్త్రీ. వంశరోచన, తవక్షీరి†. (వాచ.)

త్వగింద్రియము. సం. వి. అ. న. స్పర్శగ్రాహకేంద్రియము.

త్వగ్గంధము. సం. వి. అ. పుం. -సువాసనగల తొక్క గలది-నారంగము, నారింజ†. (వై. ని.)

త్వగ్జము. సం. విశే. (అ. ఆ. అ.) త్వక్కునందు పుట్టినది. వి. అ. న. రక్తము, నెత్తురు. (రాజని.)

త్వగ్దోషము. సం. వి. అ. పుం. కుష్ఠము.

త్వగ్దోషాపహా. సం. వి. ఆ. స్త్రీ. వాకుచి, [illegible]

http://telugulthesis.com

త్వగ్దోషారి. సం. వి. ఇ. పుం. హస్తికందము†.

త్వచము. సం. వి. అ. న. ౧. చెట్టుపట్ట. ౨. లవంగపుపట్ట.

త్వచాపత్త్రము. సం. వి. అ. న. త్వక్పత్త్రము, లవంగపుపట్ట, దాల్చినిచెక్క.

త్వచిసారము. సం. వి. అ. పుం. త్వక్సారము, వెదురు†.

త్వచిసుగంధ. సం. వి. ఆ. స్త్రీ. చిట్టేలకి†.

త్వచ్యము. సం. విణ. (అ. ఆ. అ) త్వక్కునకు హితమైనది, చర్మారోగ్యకరమైనది.

త్వద్. సం. సర్వ. నీయొక్క, మొ. (ఇది ప్రత్యయముగాని ఉత్తరపదముగాని పరమగునపుడు యుష్మచ్ఛబ్దమునకు ఏకవచనార్థమందు వచ్చు రూపము. (ఉదా: త్వదీయము, త్వత్కృతము, త్వద్దత్తము, త్వద్భయము, త్వత్సుతుఁడు, త్వదేకపుత్త్రుఁడు, త్వద్విధుఁడు మొ.)

త్వర. సం. వి. ఆ. స్త్రీ. వేగము, వేగిరపాటు.

త్వరణము సం. వి. అ. న. త్వరపడుట, వేగిరపడుట.

త్వరపడు. మి. అ. క్రి. తొందరపడు.

క... మంత్రులుఁ దారున్, జను లపుడు వసిష్ఠ
శాసనంబున నభిషేచనసంభారాహరణం,
బునకుం ద్వరపడఁగ నృపతిపుంగవుఁ డం
తన్. చం. రా. ౪. ౧౪.

త్వరమాణుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) తొందరపడుచున్నవాఁడు.

త్వరి. సం. వి. ఇ, ఈ. స్త్రీ=త్వర. (వై. ని. అమరసుధ.)

త్వరితము. సం. విణ. (అ. ఆ. అ.) వడిగలది. వి. అ. న. త్వర, వేగము.

త్వష్ట. సం. విణ. (ఋ. స్త్రీ. ఋ.) కఱ్ఱలు మొ. వానిని చెక్కువాఁడు. వి. ఋ. పుం. ౧. వడ్లవాఁడు. ౨. దేవశిల్పి, విశ్వకర్మ. ౩. ద్వాదశాదిత్యులలో నొకఁడు.

త్వష్టము. సం. విణ. (అ. ఆ. అ.) తష్టము, చెక్కఁబడినది.

త్వా

త్వాచము. సం. విణ. (అ. ఈ. అ.) త్వక్కునకు సంబంధించినది.

త్వాదృక్కు. సం. విణ. (శ్) నీవంటివాఁడు. (రూ. త్వాదృశము.)

త్వాదృక్షుఁడు. సం. విణ(అ. ఆ. అ) త్వాదృశుఁడు.

త్వాదృశుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) నీవంటివాఁడు.

త్వాష్ట్రము. సం. విణ. (అ. ఈ. అ.) త్వష్టృసంబంధమైనది.

త్వాష్ట్రి. సం. వి. ఈ. స్త్రీ. ౧. చిత్రానక్షత్రము. ౨. చిన్నరథము. ౩. సంజ్ఞాదేవి, సూర్యపత్ని, యమునితల్లి (త్రి. ని.)

త్వాష్ట్రుఁడు. సం. వి. అ. పుం. వృత్రాసురుఁడు.

త్వి

త్విట్టు. సం. వి. ష్. స్త్రీ. ౧. కాంతి, దీప్తి. ౨. కిరణము, వెలుఁగు. ౩. మంట. ౪. వాక్కు. ౫. జిగీష, జయేచ్ఛ. ౬. వ్యవసాయము, పూనిక. (హేమ. ని.)

త్విట్పతి. సం=త్విషాంపతి.

త్విషాంపతి. సం. వి. ఇ. పుం. వెలుఁగుఱేఁడు, సూర్యుఁడు.

త్విషి. సం. వి. ఇ. పుం. కిరణము.

త్స

త్సరుకుఁడు. సం. విణ. (అ. ఆ. అ) ఖడ్గయుద్ధనిపుణుఁడు, కత్తిపట్టుటయందు నేర్పరి.

త్సరువు. సం. వి. ఉ. పుం. ఖడ్గముష్టి, కత్తిపిడి.

థ

థ. సం. ఒకానొకయక్షరము.

థ. సం. వి. అ. పుం. ౧. శిలోచ్చయము, కొండ. ౨. భయరక్షకుఁడు. న. ౧. రక్షణము, కాపాడుట. ౨. మంగళము. ౩. సాధ్వసము, భయము.(దీనికి తెనుఁగున వ్యస్తప్రయోగము లేదు.)

థు

థుడనము. సం. వి. అ. న. ఆచ్ఛాదించుట, కప్పుట; మఱుఁగుపుచ్చుట.

థుత్కారము. సం. వి. అ. పుం. ఉమియునపుడు చేయు 'థుత్' అనుశబ్దము.

థూ

థూత్కారము. సం=థుత్కారము.

థూత్కృతము. సం. వి. అ. న=థుత్కారము.

థూత్కృతి. సం. వి. ఇ. స్త్రీ. థుత్కారము.

ద

ద. ఉభ. ఒకానొకయక్షరము.

దంగు=డంగు. అ. క్రి. (బియ్యము మొదలగునవి) పొట్టుపోవునట్లు శుభ్రముగా నలఁగు. (శ.ర.)
విణ. శుభ్రముగా నలఁగినది, దంపఁబడినది.
జః దంగుడు, దంగుడులు, దంచు, దంపు, దంపుటిల్లు, దంపుడు, మొ.

దంగుడు. విణ. (√దంగు) దంచినది. (దంగుడు బియ్యము. శ. ర.)

దంగుళ్లు(డులు). వి. బ. (√దంగు) చేరుళ్లు, అక్షుణ్ణతండులములు, చేబియ్యము.

సీ. అక్షుణ్ణతండులాహ్వయము చేరుళ్లు నా దంగుళ్లు నాఁగను దనరు చుండు. ఆం. భా. ౨. ౨౪౪.

సీ. బోయకల్కికి భక్ష్యభోజ్యంబుల నొసంగి వెమురుదంగుళ్లఁ బో వీడఁ దీయు. పార్వ. ౨. ౨౩.

దంచేసపుఁజేయి. వి. (దంచనము + చేయి) ౧. శత్రువులు కోట నెక్కకుండ క్రిందకుఁ ద్రోయుటకు ఱాలను విసరుయంత్రవిశేషము, దంచనము.

సీ. ఎనసి మాస్తురు లగ్గ నెక్కకుండంగఁ దార్చిన కాంచనంపుదంచనపుఁజేతు,లు... కువల. ౩. ౧౮.

౨. దుడ్డుకఱ్ఱ. (బ్రా.)

దంచేనము=దెంచేనము. వి. (దీనికి కొన్నియెడల వ్యుత్పత్తియందు మువర్ణలోపము.) ౧. కోటలు మున్నగునవి బద్దలుకొట్టుటకు ఉపయోగించుఆయుధవిశేషము. (పెద్దపిరంగి అని.శ.ర.)

వ...పౌండ్రభూపాలుండు యదువీరనగరంబు కలుకోట వికటంబుగా వలుఁదటంకంబుల నఱకించియు దంచనపుగుండ్లఁ బడవైచియు ...ఉ. హరి. ౩. ౩౬.

సీ...దంచనముల నొడిసెలలను, జాలంగ నెందును సవరించుట...గీ. ఓలిఁ గర్జంబుగా నెల్లయోధులకును, జెప్పి...హరి. ఉ. ౨. ౧౬.

౨. శత్రువులు కోట నెక్కకుండ క్రిందికి త్రోయుటకు ఱాలను విసరుయంత్రవిశేషము.

ద్వి. ముంచి కొండలు కరమ్ముల బెట్టువట్టి, దంచనాలకు నివె దంచనా లనుచుఁ, గ్రచ్చఱనటు విఱుగంగ వైచుచును. రం. రా. యు. ౩౬౩ పా. ౧౩ పం.

ద్వి. దంచనగుండ్లచేఁ దాఁకించి కడిమి, ముంచిన లగ్గయిమ్ముల విడిపించి. రం. రా. యు. ౩౬౩ పా. ౨౩ పం.

సీ. తగు శిలాయంత్రంబు దంచన మనఁగను...
ఆం. భా. ౨. ౨౧౭.

జః దంచనపుఁజేయి.

దంచు=దంపు. స. క్రి. (√దంగు)దంగఁజేయు.

(క) ధాన్యము మున్నగువానిని నలఁగఁజేయు.

చ. హాలమున వచ్చుధాన్యముల నప్పటికప్పుడు
దంచుకోఁగ రోఁకలిఁ గయికొంటి...దశా. ౭. ౫౪.

(చ) ధ్వంసముచేయు; చూర్ణముచేయు.

ఉ. దంచె నతం డనేకజననంబులఁ జేసినపాతకౌఘముల్. కాశీ. ౩. ౧౦౭.

స్రగ్ధర...విఘట్టించె దంచెన్,ద్రుంచెన్...కరిసురప్రత్యనీకుండు హేలా,సంచారోదగ్రభంగిన్ జలముకొని వనీసౌధవప్రాట్టవీథుల్. కాశీ. ౬. ౧౪౬.

(ట) నలఁగఁద్రొక్కు; జయించు.

క. దంచున్ జరణాంచలములఁ, గించుఁదనం బంచు ముదలకించున్ ముంచున్, నొంచున్ విదళినచుంచూ, దంచచ్చంచూపుటస్ఫుటాఘాతములన్. రామా. ౫.౧౯౭.

ఉ.దంచెదఁ గాలకింకరుల దాశరథీ కరుణాపయోనిధీ. దా. శ. ౬౦.

దంటు¹. విణ. (సం. ధృష్టః. ప్రా. ధట్ఠో.) సమర్థుఁడు, దిట్టతనము గలవాఁడు; జంత, ధూర్తురాలు.

గీ. అచటిపొందమ్మికోలఁకులు నభవునింట, నైనవాదంటుబలువింట నైనఁ గల్గె. వసు. ౨.౫.

సీ. మాయామృగమువెంట మగఁడు పోవఁగ దంటమఱఁది నంపిన నాఁటిమంటుతనము.కృ. శతం. షీ. ౫౦.

సీ. దంటు నా జాణ నాఁ దగు సమర్థుఁడు ...ఆం. భా. ౩. ౩.

శా. ఏజాతి నిన్నువంచిదంటు [illegible]

త్రిలో నంచు వి,భ్రాజన్నానధురంధరుండు నృపుఁ డుగ్రవ్యగ్రరోషాత్ముఁ డై. శుక. ౧. ౨౨౭.

దంటుమాటలు=ప్రౌఢవాక్యములు, వక్రోక్తులు.

సీ. ఈదంటుమాటలు నిట్టిభావంబులవిధము నేనిచ్చినవిద్యల కద. కళా. ౫. ౩౯.

సీ. దంటుమాటలకు ధూర్త్యమునకు నానతి పడి పట్టినట్టిసత్త్వజ్ఞులార. ప్రభా. ౧. ౧౦౪. కళా.౭.౧౯.

జః దంటుతనము¹.

దంటు². విణ. జంటయైనది.

గీ.కలయ నాపాదమస్తకాంగములయందు, ఖించి పటలీలఁ దరళితోదంచిత మగు,యువతిలావణ్యమును గన్నుఁగవయు నతను,దంటమీలచెక్కుయ మనఁ దనరుఁ జూడ. ప్రభా. ౨. ౪౨.

వి. జంట, కవ, యుగ్మము.

సీ...దోయి జోడు, జంట జమిళి కవ దంటు యమడ యన ద్వంద్వమై పరఁగును...ఆం. భా. ౨. ౧౦౦.

జః దంటగొను, దంటతనము², దంటపోరు, దంటమెట్టెలు, దంటమోములదేవర, దచ్చపుక, దచ్చి, దచ్చికాళ్లమెకము.

దంటగొను. స. క్రి. (దంట²+కొను) కలియు.

గీ. దైత్యమెఱుఁగుఁదూపులు దళితములు సేయఁ, దత్తనూజచూపులు ఫలితములు సేయఁ, నుదుటుఁదనమును వలపు నొండొంటితోడ, దంటగొని క్రమ్మెనమ్మదిఁ దాల్చె నతఁడు. ప్రభా. ౪. ౭౯.

దంటతనము. వి. (దంటు¹+తనము) ౧. సామర్థ్యము, ప్రౌఢత్వము; చాతుర్యము.

సీ. సంగరంబున ధనంజయరథస్థాయి యై థవళాశ్వములఁ బట్టుదంటతనము. దశా. ౧. ౯౪.

గీ. రమ్మ నావెంటఁ గొంతదూరమున నుండి, దంటతనమున నను వెన్ను నంటి చూడు. శుక. ౨. ౨౪౯.

లయగ్రాహి. అంత వడిఁ దాఁకి యదరంటఁ బడవ్రేసి పెనుమంట లెగయం జటిచి దంట తన మొప్పన్, వెంటఁబడి పట్టుకొని... భా. రా. యు. ౧౪౩౦.

౨. ధార్ష్ట్యము, గయ్యాళితనము.

క. తొల తొలఁగు తొలఁగు మనుచున్, దల తల తల మనుచు వట్టిదంటతనంబుల్, వలదు వల దనుచుఁ బల్కఁగఁ, గలకంఠుల కపుడు మిగులఁ గలహము ముదురన్. రాజ. చ. ౩. ౪౫.

ఉ. దంటతనంబె కాని యుచితజ్ఞత లేదు వనాటుఁ డౌటనా, వంటిమహామహుండు తనవాలముఁ బ్రాఁకఁగ నూరకున్నవాఁ, డొంటిమి యేల ముందరఁ బ్రియోక్తులఁ బిల్చెదఁ బల్కఁడేని నా, బంటుతనంబుఁ జూపఁగ నెపం బగుఁ గా కని నిశ్చితాత్ముఁడై. సమీర. ౬. ౧౬౫.

దంటపోరు. వి. (√దంట^{2}) ద్వంద్వయుద్ధము.

సీ. దంటపోరనఁ దగు ద్వంద్వయుద్ధము... ఆం. భా. ౨. ౨౨౨.

దంటమెట్టెలు. వి. బ. (√దంట^{2}) కాలివ్రేలి యందు ధరించెడుఆభరణవిశేషము.

ద్వి. దంటమెట్టెలు వింతతళుకొత్తుచుండ, జరిబుటాచీరయు జాజిపూఱవికె. ద్వి. శ. సా. ౧. ౧౪ పా. ౧ పం.

దంటమోములదేవర. వి. (దంట^{2} + మోములు + దేవర)-రెండుముఖములు గలదేవుఁడు-అగ్ని.

గీ. దంటమోములదేవర దనివి దీఱ, బుగులుకొని మెక్కఁ దద్ద యబ్బురము గాఁగ. అచ్చ. రా. యు. ౨౮౦.

ఇట్లే: దంటమోములసామి, మొ.

సీ. మలగొంగ యలరు పెత్తులు గట్టి యిడుచుండు దంటమోములసామి వంట సేయు. అచ్చ. రా. సుం. ౪౧.

దంటు. వి. (సం. దండః. క. దంటు) జొన్నలోనగువాని కాఁడ.

వ... విషవిస్ఫురద్భుజంగముల నల్లడన్ గబళించి గొంటుకుండ దంటు చప్పరించుగతిం జప్పరించుచు... మనుచ. ౪. ౩౭.

సీ. యావనాశ్వాదిదండాఖ్య దంటన మీఱు... ఆం. భా. ౨. ౭౭.

జ: దంటుకొను.

దంటుకొను. అ. క్రి. (√దంటు) పూరికటుచు.

సీ. చేబల్మిచేఁ గ్రమ్మి చిమ్మివేతుసుగదా నోట దంటుకొనంగ నీఁటెమునల. కృష్ణ. ౩. ౧౯.

దండ^{1}. వి. ౧. వైపు, ప్రక్క, పార్శ్వము.

క. వేదండపురాధీశుఁడు, కోదండము సేతఁ బట్టుకొని గహనములో, వేదండాదుల నొకనాఁ, డేదండలఁ బోవనీక రయుగ చెన్ బలిమిన్. భాగ. ౧. ౪౫౩.

సీ. వెనుదండ నుద్దండవేదండకాండముల్ సమదమందరయానసరణి నడవ. దశా. ౨. ౧౯.

సీ. పూరుషార్థములు తత్ప్రవృత్తంబు లందులో మొదటిది నాల్గుకొమ్ముల వృషభము, రెండవదర్థ మాదండది కామ మీమూఁడును లయమైన మోక్ష మనఁగఁ, బరఁగె... వరాహ. ౯. ౨౧. (ఆదండది=దాని పిమ్మటిది యని భావము.)

౨. స్థానము, చోటు.

గీ. వినుతసుకృతములకు దండ వెండికొండ. భాగ. ౪. ౧౩౪.

సీ. ఒకవంక సకలంకయోగివర్యసపర్య లొకదండ సఖుదండనోచితవిధులు... హా. న. ౩. ౭

http://telugothesis.com

౩. సమీపము.

ఉ...తాం,బూలము తావి బుగ్గురని ముంచు
కొనం జెవిదండఁ బన్ని—నన్. కళా. ౪. ౧౦౯.

మ. అని ప్రద్యుమ్నుని మానిదండ నిడి చింతా
యత్తచిత్తంబునన్. పారి. ౧. ౧౦౩.

౪. అందు, సప్తమీవిభక్త్యర్థకము.

క. ఆదండ జడలదండను, వే దండఁ జెలంగఁ
జెరివి...వి. పు. ౧. ౧౩౬.

సీ. హురుముంజిముత్యాలయొంటుల చకచకల్
తళుకుఁ జెక్కులదండఁ దాండవింప. చం. రా.
౨. ౬౧.

౫. ప్రాపు, ఆధారము.

వ...బారిసమరుటకు వలచుట్టునన్ జెట్టు దండ
గొని నిలువ నలువు గలపుళిందులఁ గొందఱ
నిలిపి...మనుచ. ౪. ౩౭.

సీ. తరిగుండు నేను నేతటి నుండుతల మయ్యె
గొండకు నాలావు దండ యధిప. చంద్రా.
౨. ౪౫.

౬. ఎద్దుముడ్డిమీద ముల్లుకోలతో పొడువఁగా
నేర్పడు బొరుసు. (శ. ర)

జః దండపడు, దండపాటు.

దండ². వి. (సం. దండః. క. దండె. త. తండి
హై.) ౧. మాల, హారము.

గీ. ఇప్పపూదండఁ గైసేసె నెలమి నొర్తు.
హర. ౪. ౮౦.

ఉ...మున్ను గొంటి నేవ న్ననదండ యొక్క
మగవాఁ డిడ...ఆము. ౧. ౧౪.

౨. బాహువు.

గీ. అతివచన్నులు జక్కవ లగుట కేమి,సంది
యం బింక దండలచాయ నిగిడి, రెక్కలై
యుండ సొంపునఁ బిక్కటిల్లి, వలిపెపయ్యెద
యనుచిన్నివలను దగుల. యయా. ౪.౪౪.

గీ. చూచినప్పుడె విలు పా

రసభీమతరగదాదండ మెత్తి, దండ హత్తి
మనోజుండు దండవెట్టె, నమ్మహీదేవునెమ్మది
రిమ్మ వొడమ. శుక. ౨. ౪౫౩.

౩. భుజబలము.

గీ. దండ గల్గినబుద్ధిమంతుండు దనకు, బలిమి
కలిమియుఁ గొనసాగ వలసె నేని, శత్రువు
బుణంబుఁ జిచ్చు నెచ్చరికతోడఁ, గడమ
పెట్టక కడముట్ట నడఁపవలయు. ప్రబోధ.
౫. ౪.

౪. హస్తావలంబనము, కైదండ.

గీ. తమ్మికే లుండఁ బెఱకేల దండ యిచ్చు,
లేము లుడిపెడు లేఁజూపు లేమతోడ. ఆము.
౧. ౧౨.

౫. ముష్టియుద్ధమున మొదటిగతి; మల్లయుద్ధవిశే
షము, పదిరెండుదండలలో నొకటి.

గీ. దండ యనఁగను ముష్టియుద్ధాదిమగతి,మించు నందున మద్దెళ సంచు మొదలు, కొన్ని
భేదంబులు చెలంగు...ఆం. భా. ౨.౨౦౮.

వ...పాదలిక దండయడుగడుగుపాదలికదండ మ
ద్దెళసంచు కుక్కటుపుదండ మొదలుగాఁగ
లపదిరెండు దండలును ... ప్రబంధ. ౭౮.

౬. మల్లుని సాధనదండనము.

సీ. తగినట్టిమాస్టినిదండపోల్కి మెఱుంగు మె
ఱయుకైవడిబిసమీటినగతి. ప్రబంధ. ౧౮౧.

దండగోల=ఊఁత, అవలంబము.

ఉ...నినుఁ గొల్చి వచ్చి భద్రావతిలోన నుండెడు
తురంగముఁ దెచ్చెదఁ గూయి వచ్చినన్,
నీ వటు దండగో లగుచు నిల్చినఁ జాలు
నగ స్త్వమూర్తి యై, యీవృషకేతనుం డరిమ
హీశబలాంబుధి నోరఁ బట్టెడున్. జై. భా.
౧. ౧౦౦.

జః దండకడెము, దండచేయి, దండచేరు, దం
డాటు, దండాడింపు.

దండక. సం. వి. ఆ. స్త్రీ. దండకారణ్యము.

శ్లో. క్వాయోధ్యాయాః పునరుపగమో దండ
కాయాం వనే పః. ఉ. చ. ౨. ౧౩.

దండకడెము. వి. (దండ² + కడెము. క. దండెకడగ. త. తండైకడైయం) భుజవలయము, సందికడియము.

ద్వి. మొల నీలికాసెలు మొటకత్తులును, దల
ముళ్లు బదనిక దండకడెంబు. ద్వి. హరిశ్చం.
పూ. ౫౬౫. పం.

దండకము. సం. విణ. (అ. డికా. అ) దండించునది. వి. అ. పుం. న. ౧. (ఛంద) ఒకానొక వృత్తము. ౨. సమాసప్రాయవాక్యము. (కే. ని.) ౩. అరణ్యవిశేషము. (ఆ. ని.) ౪. మహారాష్ట్రదేశము. (కే.ని.)

దండకవిలె(లియ). వి. ప్రాంతలెక్కలపుస్తకపుకట్ట. (శ. ర.)

దండకాకము. సం. వి. అ. పుం. బొంతకాకి, మాలకాకి.

దండకాష్ఠము. సం. వి. అ. న. దుడ్డుకఱ్ఱ.

వ. దండకాష్ఠమవలంబ్య స్థితః. సం. శాకుం. ౨.

దండగ్రహణము. సం. వి. అ. న. ౧. దండమును దాల్చుట. ౨. సన్న్యసియగుట.

దండచేయి. వి. (దండ² + చేయి) సందిలి, ప్రగండము.

గీ. దండచేలావు గలగట్టిపండువెదురు, తండము
లఁ గొమ్ముపంగల మెండు చెట్టి, బెండు విఱిచి
నక్కివడిఁ జెనఁచి విఱుచుఁ, బోతరించినదు
ప్పులప్పాలములోన. చంద్రా. ౨. ౬౧.

దండచేరు. వి. (దండ² + చేరు) ఏనుఁగులు మున్నగువానిని స్వాధీనముచేసికొనుట కుపయోగించు తోరము.

సీ. అలుగునేనుంగుకై యలుఁగుఁ [illegible]
యండ నీదండచే రుండెనేని. చంద్రా. ౨.
౪౩.

దండఢక్క. సం. వి. ఆ. స్త్రీ. కాలపరిమితిని దెలుపుటకు జాముజామునకు వాయించుఢక్క. (త్రి. ని.)

దండదాసుఁడు. సం. వి. అ. పుం. దండుగు (జుల్మాన) చెల్లింపలేక దానికి బదులుగా దాసత్వమును అవలంబించువాఁడు. మను. ౨. ౪౧౫.

దండధరుఁడు. సం. విణ. (అ. ఆ. అ) ౧. కఱ్ఱను దాల్చువాఁడు. ౨. దండనము చేయువాఁడు, దండనాధికారముగలవాఁడు. వి. అ. పుం. ౧. రాజు. ౨. యముఁడు.

దండన. సం. వి. ఆ. స్త్రీ.=దండనము.

దండనము. సం. వి. అ. న. ౧. దండించుట. ౨. దండుగు విధించుట.

దండనాయకుఁడు. సం. వి. అ. పుం. ౧. దళవాయి, సేనానాయకుఁడు. ౨. రాజు. (వా ద.) ౩. అపరాధికి శిక్ష విధించెడియధికారి.

దండనిల్కడ. వి. మల్లయుద్ధములోని మెలఁకువ.

వ. దండనిల్కడ కద లుదుటు కలయు మెలఁకువ
వింగలింపు దిశాపదిశలు... మొదలగువిత్తము
లెఱింగి... ప్రబంధ. ౭౮.

దండనీతి. సం. వి. ఇ. స్త్రీ. ౧. శిక్ష విధించుట; న్యాయపరిపాలనము. ౨. నీతివిద్య, అర్థశాస్త్రము. (కామందకీయాది.)

దండనీయుఁడు. సం. విణ. (అ. ఆ. అ) దండింపఁదగినవాఁడు.

దండపడు. అ. క్రి. (√దండ¹) ౧. సమీపించు (శ. ర.) ౨. ఎద్దుముడ్డిమీఁద ముల్లుకోలతో [illegible]వలన బారుసుగా ఏర్పడు. (శ.ర.)

దండపాటు. వి. (√దండపడు) దండపడుట, సమీపించుట.

చ. బలములపాటు జాయతలపాటును జూచెదు
దండపాటు కో, ల్లల కొడఁబాటు లెస్స
యని లక్ష్మణుఁ డన్నయనుజ్ఞ గాంచి...రా
మా. ౪. ౯౪.

దండపాణి. సం. వి. ఇ. పుం. ౧. యముఁడు. ౨. కాశియందలిఒకానొకదేవత.

దండపాతనము. సం. వి. అ. న. దండనమును విధించుట.

దండపారుష్యము. సం. వి. అ. న. అతిక్రూరముగా దండించుట.

దండపాలకము. సం. వి. అ. పుం. శకుల మను మత్స్యము (కల్ప.)

దండపాలకుఁడు. సం. వి. అ. పుం. ౧. శిక్ష విధించెడి యధికారి. ౨. సేనానాయకుఁడు. (వై. ని.)

దండపాలము. సం. వి. అ. పుం. మత్స్యభేదము.

దండపాలుఁడు. సం=దండపాలకుఁడు.

దండపాశికుఁడు. సం. వి. అ. పుం. చోరోపద్రవము లేక పట్టణమును కాపాడెడియధికారి. (వై. ని.)

దండపెట్టు. మి. స. క్రి. కొట్టు, ప్రహరించు.

గీ. చూచినప్పుడె విలు పాఱవైచి సరస,తామ
రస భీమతరగదాదండ మెత్తి, దండ హత్తి
మనోజుండు దండపెట్టె, నమ్మహీదేవు నెమ్మ
ది రిమ్మ వొడమ. శుక. ౨. ౪౫౩.

దండప్రణామము. సం. వి. అ. పుం. సాష్టాంగనమస్కారము, కఱ్ఱవలె నేలఁ జాఁగిలఁబడి మ్రొక్కుట.

దండభృత్తు. సం. విణ. (త్) దండముధరించువాఁడు. వి. త్. పుం. దండధరుఁడు, యముఁడు.

దండమత్స్యము. సం. వి. అ. పుం. (దండాకారముగు) శకుల మనుమత్స్యము, బేడిసమీను.

దండమాథము. సం. వి. అ. పుం. - దండాకారముగా నుండుమార్గము - ప్రధానపథము, రాజమార్గము. (వాచ.)

దండము. వి. నమస్కారము.

సీ...మ్రొక్కు దండము కేలుమోడ్పుఁగుడు,
నాఁగఁ జెన్నొందును నతి...ఆం. భా. ౨.
౧౭౫.

వ...శివా నీకు నవాంజలి భవా నీకు నభివాద
నంబు పాండురాంగా నీకు దండంబు రాజ
శేఖరా నీకు జేజే...భీమ. ౩. ౨౧౧.

దండము. సం. వి. అ. పుం. న. ౧. లగుడము, కఱ్ఱ. ౨. ప్రకాండము, చెట్టుబోదె. ౩. వీణాదండము. ౪. మంథనదండము, కవ్వము. ౫. దమనము, అడఁచుట. (వాగ్దండము, మనోదండము, కాయదండము.) ౬. దండనము, రాజు ప్రజలకు చేయుశాసనము, రాజశిక్ష. ౭. దండుగు, అధికారి అపరాధివలన అపరాధమునకై పుచ్చుకొనుసొమ్ము. ౮. రాజు శత్రువులయెడఁ బ్రయోగించుచతురుపాయములలో నాల్గవది. (ఇది వధించుట, ధన మపహరించుట, పీడించుట యని మూఁడువిధములుగ నుండును.) ౯. సైన్యము, దండు. ౧౦. అడ్డముగా పన్నిన వ్యూహము. ౧౧. భూమిని గొలుచునాలుగు హస్తములకొలఁది గలమానము, బార. ౧౨. మగగుజి. ౧౩. అభిమానము. ౧౪. దేహము. ౧౫. సూర్యకిరణములుగాని వాయువుగాని మేఘములుగాని దండాకారముగ నాకాశమునఁ గనఁబడుట. (ఇది రాజాదులకు అశుభసూచకము.) ౧౬. వరుస; సమూహము. ౧౭. గుఱ్ఱము. ౧౮. ఘటిక, గడియ, అఱువదివిఘటికలు. ౧౯. కోణము, మూల. (మధ.)

దండముఖుఁడు. సం. వి. అ. పుం. సేనాని, దళవాయి. (విల్యమ్సు.)

దండయత్. సం. శత్ర. దండించుచున్న.

దండయమానుఁడు. సం. విణ. (అ. ఆ. అ) దండించుచున్న వాఁడు.

దండయాత్ర. సం. వి. ఆ. స్త్రీ. ౧. పెండ్లియందలియూరేఁగింపు. ౨. యుద్ధయాత్ర, రాజు మొదలగువారు శత్రువుపై దాడివెడలుట, దిగ్విజయయాత్ర. ౩. సమ్యగ్గమనము, సరిగాఁబోవుట, తిన్నగాఁబోవుట. (మే. ని.)

దండయామము. సం. వి. అ. పుం. దినము. (మే. ని.)

దండయాముఁడు. సం. వి. అ. పుం. ౧. యముఁడు. ౨. అగస్త్యుఁడు.

దండయిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) దండించువాఁడు.

దండయితవ్యుఁడు. సం=దండనీయుఁడు.

దండలాసకము. సం. వి. అ. పుం. నృత్యవిశేషము, కోలాటము.

సీ. కుండలీప్రేరణీదండలాసకముఖ్యనృత్యంబు లచ్చరల్ నెఱపుచుండ. కవిరా. ౧. ౧౯౪.

దండలాస్యము. సం. వి. అ. న. నాట్యభేదము.

సీ. జంభారివ్రాల నచ్చరలట్లు గణికాంబుజాస్యలు దండలాస్యములు సలుప. ఉ. రా. ౩. ౨౫౬.

దండవాది. సం. వి. న్. పుం. ౧. ద్వారపాలుఁడు. ౨. దండనమును వచించువాఁడు, ప్రాడ్వివాకుఁడు.

దండవాలధి. సం. వి. ఇ. పుం. - దండమువలె నుండుతోఁక కలది-ఏనుఁగు. (విల్యమ్సు.)

దండవాహి. సం. వి. న్. పుం. తలారి, ఆరెకుఁడు, ఆరక్షకుఁడు. (విల్యమ్సు.)

దండవికల్పము. సం. వి. అ. పుం. శరీరదండన ధనదండనములు రెంటిలో అధికారికి తోఁచినట్లు విధించునొకశిక్ష.

దండవిధి. సం. వి. ఇ. పుం. దండనమున కేర్పఱచినశాసనము; శిక్షాస్మృతి.

దండవిష్కంభము. సం. వి. అ. పుం. తరిగంబము, కవ్వముగట్టురాడు. (విల్యమ్సు.)

దండవృక్షము. సం. వి. అ. పుం. స్నుహీ, జెముడు†.

దండవ్యూహము. సం. వి. అ. పుం. దండాకారముగ పన్నినవ్యూహము, పంక్తులుగాఁ దీర్చిన సైన్యము.

దండసి(లు)ల్లు. అ. క్రి. ౧. ఇఱుకుకొను.

చ. మగువకుచద్వయంబునడుమం బడి రాయిడి దండసిల్లి... శైవ. ౩. ౧౪౯. (దండసిల్లు. ముద్రి. పా.)

గీ. వెనుకముందటి సమ్మర్దమునఁ గరంబు, దండసిలి మధ్యమున నున్నధరణివిభుఁడు. శైవ. ౪. ౧౨౫.

౨. అదుముడుపడు, అణఁగు.

సీ. దండశూకాధీశుతలలు దండసిలంగఁ దాటింతునే కాల ధర మహేశ. కాశీ. ౭. ౩౯.

దండహస్తము. సం. వి. అ. పుం. తగరపుష్పము, నందివర్ధనము†.

దండహస్తుఁడు. సం. వి. అ. పుం. ౧. ద్వారపాలుఁడు. ౨. యముఁడు. ౩. బ్రహ్మచారి. ౪. సన్న్యాసి.

దండాజినము. సం. వి. అ. న. ౧. (బ్రహ్మచారి ధరింపఁదగిన) దండకృష్ణాజినములు. ౨. డాంభ్య

వేషముమాత్రము ధరించుట; దంభము; మోసము. (వై. ని.)

దండాట=దండాడింపు.(దండ² + ఆట), డేగాట. (శ. ర.)

దండాడింపు=దండాట. పెండ్లిలో ఐదవనాఁడు వధూవరులను ఎత్తుకొని ఆడెడియాట. (వా.)

దండాదండి. సం. అవ్య. పరస్పరము దండములతోఁ గొట్టుకొనుచుఁ జేసినయుద్ధము.

దండారము. సం. విణ. (అ. ఆ. అ.) దండమును పొందునది. వి. అ. పుం. ౧. బండి మున్నగువాహనము. ౨. కులాలచక్రము, కుమ్మరిసారె. ౩. మదపుటేనుఁగు. ౪. శరయంత్రము, విల్లు. (మే. ని.)

దండావతానకము. సం. వి. అ. పుం. కొయ్యవాఱుట, వాతరోగభేదము.

దండాసనము. సం. వి. అ. న. (యోగ) ఆసనభేదము. పుం. ఒకవిధ మగుబాణము, మూఁడవవంతు శల్యము గలబాణము. (వై. ని.)

దండాహతము. సం. వి. అ. న.-కవ్వముతో తరిచినతక్రము-కాలశేయము, మజ్జిగ.

దండి¹. వి. ౧. ప్రతాపము.

ఉ. చండకరాన్వయాంబునిధిచంద్రుఁడు భూరమణుం డతండు...రాజ్యము సేయుటెట్టు లీ, దండికి మెచ్చినారము ప్రతాపవిహీనుఁడు భూమిపాలుఁడే. కాశీ. ౫. ౩౦౦.

౨. శౌర్యము, పరాక్రమము.

క. వెండిమలం బండి మొలం, దండి సెలఁగ వెలుఁగుతోలుదాల్పువలఁతికిన్, మెండుగఁ బెనుపండుగుగను, గొండయనుఁగుఁగూఁతుఁ గలిసి కులికెడువొరకున్. అచ్చ. రా. బాల. ౨౩.

గీ. కడఁగి హస్తంబులను కెలఁకుకడల నున్న, కెండుతలలును వెసఁ బట్టి దండి మెఱయ, నడిమిశిర మెక్కి కడుఁ గఠినంబులైన, పాదఘట్టనములచేతఁ బగులఁ దన్నె. వి. పు. ౭. ౧౬౫. సమీర.౧.౬౧.

౩. ధైర్యము.

వ...అవ్వేల్పు రాకొమరుండు ... మే సెల్లచెయ్వులఁ గొఱఁత డస్సినం గొండవడువున దండి విడువఁడయ్యె...అచ్చ. భా. ౪.౫౯.

క. దండిం బితరులు వెస మే,షాండంబులు ద్రెంచి తెచ్చి హత్తించిన ... భా. రా. బాల. ౫౧౨.

విణ. ౧. ప్రతాపవంతుఁడు. (శ. ర.) ౨. శౌర్యవంతుఁడు, పరాక్రమవంతుఁడు.

గీ. తగునె యర్జున యీపెంటితనము నీకు, దండివైలెమ్ము మనసు పేదఱిమి విడిచి. భార. భీష్మ. ౧. ౧౯౨. ఉద్యో. ౪. ౨౫౩.

క. వెండియు మిడుఁగుఱు లుమియుచు, మండెడువాల్తూపుగముల మానిసితోఁడున్, దండిపొలదిండిరాయఁడు, నండ గొనక పోరుచుండి రక్కజ మొదవన్. అచ్చ. రా. యు. ౩౯౩.

౩. సంపూర్ణము.

ద్వి. వామనత్వము దాల్చి వచ్చి యద్దనుజు, భూమి మూఁడడుగులు పొసఁగంగ నడిగి, రెండడుగులనే ధరిత్రియు దివియు,దండిమైఁ గొలిచి యాధన్యు బంధించి. రం. రా. బాల. ౩౦ పా. ౨౧ పం.

౪. (త. తండి) గొప్ప, పెద్ద.

ఉ...సైన్యపు లిద్దఱు భర్తఁ గూడి యొం,డొండ హరిన్ హలాయుధుని నొక్కట నేసిరి వారి ముప్పురన్, దండిమగండు పంకరుహనాభుఁడు నొంచె శరత్రయంబునన్. హరి. ఉ. ౨. ౩౨.

ద్వి. నిండుకొలంకులలో నిండార, విరిసి, దండి

http://telugothesis.com

యా రక్తసంధ్యకపువ్వు మనఁగ. విష్ణుమా.
పు. ౨ ఆ. (శ. ర)

ఉ. దాఁటక మాన రిక్కడలి దాశరథుల్ తమ
దండిమూఁకతోఁ. రామా. ౭. ౭౬.

జ. దండితనము, దండివాఁడు.

దండి². వి. రీతి, విధము.

సీ. కొట్టిపైచినతలల్ గుట్టలై కాటుకకొండల
దండిని మెండు చూప. దశా. ౬. ౧౩౭.

దండి. సం. విణ. (న్. నీ. న్) ౧. దండము గల వాఁడు. ౨. దండించువాఁడు. వి. న్. పుం. ౧. సన్న్యాసి, భిక్షువు, ౨. ద్వారపాలకుఁడు. ౩. యముఁడు. ౪. ఒకానొకసంస్కృతకవి, కావ్యాదర్శదశకుమారచరిత్రాదిగ్రంథములను రచించినవాఁడు. ౫. దమనకము, దవనము. ౬. చిలుక. (కే. ని)

దండించు. సం. స. క్రి. శిక్షించు, దండన చేయు.

క...త్వద్రోహము లరసి ప్రియాప్రియులను,
సమఁడై దండింపవలయు జనపతి పుత్రా.*
మార్క. ౩. ౧౩౭.

సీ...ఒకనాఁడు యతుల నుగ్రత దండించు...
భాగ. ౭. ౯౯.

దండిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. దండము, దుడ్డుకఱ్ఱ. ౨. ఒకవిధ మగుహారము. ౩. రజ్జువు, త్రాడు. ౪. దండరూపమున నుండి అల్పకలధ్వని నిచ్చువాద్యభేదము. (వై. ని, కే. ని)

దండికము. సం. వి. అ. పుం. ఒకజాతిచేఁప.

దండితనము. వి. (√దండి¹) ౧. శౌర్యము, పరాక్రమము.

క. వెండియు ధనార్జనంబులు, గొండల వలనన
ఘటించికొన నగు నేర్పుల్, దండితనంబు
ను పాడియు, నొండొంటికి మిగులఁ గలిగి
యున్నట్టియువల్. భార. భీష్మ. ౧. ౩౭.

ఉ. దండితనంబు నీయెడన తక్కెనె నాదెస
మైత్రి పెన్పు మిం,కొండొకమాట దక్క
ము రణోత్సహానం బొనరింపు గ్రక్కునన్.
భార. విరా. ౪. ౩౭.

౨. అతిశయము, గొప్పతనము.

వ...వేల్పుఁజెట్టుపూదండలదండితనంబున మెం
డుకొని...ఉ. రా. ౪. ౧౬౩.

వ...నీలంపుదూలంబులదండితనంబు లెచ్చరించి
...ఉ. రా. ౧. ౧౩౯.

దండితుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) దండింపఁబడినవాఁడు.

దండియ(డె). వి. (సం. దండికా.) ౧. దండాకారవాద్యవిశేషము.

ఉ. మేళము ఘుమ్మనన్ శ్రుతిసమేతమునన్
జతగూర్చి మద్దెలల్, దాళము లావజంబు
లును దండెలు జంగులు నొక్కమ్రోఁతగా.
శ్రీరం. మా. ౪. ౧౫౩.

౨. వీణా; కిన్నెర.

సీ. దండియలును మీఁరు దడియంగఁబడక యంత
క యటువోండు గంధర్వముఖ్యులు ... నృ
సిం. ౧. ౯౧.

గీ...పిదపఁ జేతిదండియ యటు వెట్టి కేలు,
మొగిచి భక్తిరసం బాత్త ముంచుకొనఁగ,
కోరి కీర్తించెఁ బ్రభువు సన్నారదుండు.
హరి. ఉ. ౩. ౩౩. (ప్రాఁతప్రతి. శ. ర. షా.)

వ...తంబురులు కిన్నరలు రావణహస్తంబులు
రబాబులు మీఁటుసురతాణులు కామాతులు
ముఖవీణలు పిల్లఁగ్రోవులు దండెలు డక్కులు
...ప్రబంధ. ౬౦౫.

(మాల్దాసరి.) క...అవ్వర్ణతరజాతి మెచ్చి ద
య నిడ్డప్రసాదము దండె సాఁచి శ్రద్ధాతిశ
యంబునన్ వినతి నంది భుజించుఁ గొనుం డ
దంబువుల్. ఆము. ౬. ౯౬.

౩. తంబుర. (గ్రా.)

వ...మృదంగం బుపాంగం బావజంబు దండె తాళం బురుమ కిన్నెర సన్నగాళె వీణె ముఖవీణె వాసెగ్రోలు డోలు...ఆము. ౪. ౩౫.

౪. పల్లకీబొంగు.

సీ. వెలయింపఁ బన్నాగములకుఁ బై నిడినయబ్బురపుదండెలుపోలె బొమలు దనర. కళా. ౭. ౧౪౪.

ద్వి. వల నొప్ప దండెలవజ్రాల మించు,దోలఁ కాడుచున్నయాందోళిక లేవి. ద్వి. హరిశ్చ. ఉ. ౨౨౯ పం.

౫. త్రాసుకోల,తక్కెడకఱ్ఱ. (శ. ర.)

౬. పడుగు నేల రాచుకొనకుండ మగ్గపుగుంత కెదుట అడ్డముగా పాఁతినకొయ్య.

సీ. పరిపరి యచ్చులు చరికుండ యూడిత చీడు దబ్బలు దండె నాడె క్రోవి. హంస. ౨. ౧౧.

౭. ఏతపుకడవకు మీఁద నడ్డముగా నుంచి కట్టెడుకొయ్య. (శ. ర.)

౮. ఆయుధవిశేషము.

వ...భారతీదేవిముక్కు చిదిమి గాలి వధ్యంబు చేసి జముని పెడ దండె దగిల్చి యదితియధరపల్లవంబు చక్కడఁచి...కాశీ. ౭. ౯౫.

దండియ(డె)ము. వి. (సం. దండికా) ౧. వస్త్రములు ఎండవేయుట మొదలగువానికై అడ్డముగా కట్టెడుకఱ్ఱ,పెం.

వ...ఫులుం గెతెంగి...పాండురంగాయతనంబు మధ్యరంగంబుఁ జొచ్చి యచ్చట నిచ్చం దనయిచ్చ నుండుదండియంబుపై వ్రాలక్...పాండు. ౪. ౨౩౭.

గీ. ఉదికినమడుంగుదోవతు లుంచినట్టి,దండె పాసనము సేయుచుండ మమర. హంస. ౧. ౧౫౧.

౨. గరిడిసాధనములలో నొకటి.

సీ. దండెము ల్దోసినకండెము లలభుజాకాండములను సానకత్తు లమర. శశాం. ౨. ౧౬.

జః దండెపుఁబీఁటలు.

దండివాఁడు. విణ. (√దండి^{1}) బలాఢ్యుఁడు.

సీ. బలువిడి యనఁగను బల్లిదుం డనఁగను దండివాఁ డన బలాఢ్యుండు చెలఁగు. ఆం. భా. ౩. ౧౧.

దండు^{1}=తండు. స. క్రి. (ధనాదికమును) గ్రహించు, సంపాదించు.

మ...కానరే యీజప్యాకలనాతంద్రు మునీంద్రు నంచుఁ బొగ రెక్కెన్ జెక్కెసామ్రాణిదం,టలివన్ దాఁటుచుఁ దస్తనోధనము దండన్ దండ నేతేరఁగన్. చంద్రా. ౩. ౯౮.

(వ్యవ.) వాఁడు ఊర నాలుగుడబ్బులు దండుకొన్నాఁడు.

దండు^{2}. వి. (సం. దండః. క. దండు.) ౧. సేన.

సీ...దండు దడ మనంగఁ దనరు సేన. ఆం. భా. ౨. ౨౧౦.

చ. పొలుపుగఁ జంద్రశేఖరుతపోవన మంగజచక్రవర్తి దోర్బలమున ముట్టి చూఱకొనఁ బంచినదండొకొ నాఁగ...కు. సం. ౩. ౩౫౦.

౨. దండయాత్ర.

వ...వారలు ప్రియంబునం బనిపూని వెడలి దండు సాటించి తగువారల కెల్ల నెఱింగించి పుచ్చిన...భార. ఉద్యో. ౪. ౧౩౬.

చ. మగువరో వీఁడె లక్ష్మణుఁడు మన్మథమన్మథుఁ డీశుభాంగుఁ డేతగులును లేక యీయడవి దం డొనరింపఁగ వచ్చినాఁడు... చం. రా. ౫. ౩౪.

౩. సమూహము.

గీ. తాండవం బాడె మిన్నెటితరఁగ దండు. హర. ౭. ౯౦.

గీ. తివిరి జేజేలు మానిసిదిండికాండ్ర,దండులును
గూడి ప్రాతేలు ద్రచ్చుతటెని. అచ్చ.రా.
బాల. ౧౫౨.

౪. దండము.

వ...శ్రీ భీమేశ్వరమహాదేవరకుం గమ్మనాణ్టి త్రి
భువనమల్లదేవరాజుపెగ్గడ అ(రి)యపె(గ్గడ)
అఖణ్డవర్తిఁ లోహదణ్డు గణ్టికి నాచంద్రా
ర్కము సెయి పరియించ్చువారుగా...
దా. శా. ౧౦౫౬. (దండాకార మైనకాఁ
గడా అని భావము.)

వ...శ్రీ భీమేశ్వరమ ...కు నుత్తరాయణసం
క్రాంతినిమిత్తమునం బెట్టిన అఖణ్డవర్తిఁలో
హదణ్డుదివియలు రెణ్టికి నాచంద్రార్కము
నిత్యపడి సారపచ్చకప్పూఁరపు...దా. శా.
౧౦౬౯.

వ...శ్రీభీమేశ్వరదేవరకుంబెట్టిన అఖణ్డవర్తిఁ
లోహరూపారదివియదణ్డుగణ్టికి బోలు నలు
వురుంబూణ్ణగా నాలవునడపున...దా. శా.
౧౧౪౭.

జః దండుకదలు, దండుచేయు, దండుడిగ్గు, దండుదివియ, దండునడచు, దండుబాటు, దండులంజె, దండువచ్చు, దండువిడియు, దండుపెట్టు, దండువెడలు, దండుపోవు, దండెత్తు.

దండుఁడు. సం. వి. అ. పుం. ౧. యముఁడు. ౨. రాజు. ౩. సూర్యుని ప్రక్కనుండువారిలో నొకఁడు. (దండుఁడు, పింగళుఁడు, మాఠరుఁ డను మువ్వురు. సూర్యుఁడు దైత్యులకు వర మీయకుండఁగ చూచుటకు రుద్రాగ్నియములు క్రమముగా పయిమూఁడునామములతో వర్తింతురు.)
౪. ఇక్ష్వాకుపుత్త్రుఁ డగుసూర్యవంశపురాజు.

దండుక(గ)దలు=దండుచేయు. అ. క్రి.
(దండు² + కదలు) దాడివెడలు, దండెత్తు.

సీ. గర్వించి సర్వసుపర్వసామ్రాజ్యంబు గెకొం
దు నని దండుకదలఁ దలఁచి. వరాహ. ౧౧.
౧౨౨.

క. కావున శూరుం డుత్సాహావేశం బైనయపు
డె యహితులమీఁదన్, వేవేగ దండుగదలం,
గా వలయును...కళా. ౬. ౨౪౯.

దండుగు(గ)=దండువు. వి. (సం. దండః) ౧. (ధనాదుల) నష్టము.

(వ్యవ) నాకు ఆవ్యవహారములో పదిరూపాయల దండుగు వచ్చినది.

(వ్యవ) ఇది దండుగబేరము. దీనిలో లాభము లేదు.

౨. అధికారి అపరాధివలన అపరాధపరిహారము నకుగాను పుచ్చుకొనుధనము.

గీ. దండు వన దండు గనఁగను దండమునకుఁ,
బ్రతినిధిగఁ దీయుద్రవ్యంబు పరఁగు...ఆం.
భా. ౨. ౧౯౦.

క...కొంకక యేనూఱు దండుగుం గొనవల
యున్. విజ్ఞా. ప్రా. ౧౨౯.

క. నెమ్మదిఁ గనలుచు దండుగఁ, దె మ్మనినన్
సెట్టి యేడఁ దెచ్చు...శుక. ౨. ౨౧౭.

౩. రాజు ధనవంతుని బలాత్కారముచేసి పుచ్చుకొనెడుధనము.

ద్వి. కలవారిఁ గని దండుగలు వెట్టె నృపుఁడు.
విష్ణు. పూ. ౩. (శ. ర.)

దండుచే(సే)యు=దండుకదలు. అ. క్రి. (√దండు²) దండెత్తు.

గీ. ఒక్కకదినంబు తమయింటియొద్దివారిఁ,దలఁ
చికొన్నప్పు డొదవుసంతాపభరము, పూన
కుండుట యొప్పు భవానిపతియు,వాసిఁ బూని
థరం దండుచేసె నేని. రా. వి. ౨. ౭౯.

దండుడి(ది)గ్గు(గు)= దండువిడియు. అ. క్రి.
(√దండు²) సేనలు బసచేయు.

చ...ఇల యెల్లను ముంచి రసాతలంబుప్రా, విడి

యఁగ దండుడిగ్గిన సవిద్యుదురుస్తన యిత్నులో యనఁ. ఆము. ౪. ౧౨౮.

గీ. దండుదిగినాఁడు భండనోద్దండుఁ డగుచు. దశా. ౫. ౧౯.

దండుదివియ. వి. (√దండు²) దీపపుసెమ్మె. (శ.ర.)

దండునడచు=దండుకదలు. అ. క్రి. (√దండు²) యుద్ధమునకు వెడలు.

ద్వి. కైకొని యింక నిక్ష్వాకువల్లభుఁడు, నాకారిపై దండునడచుచున్నాఁడు. రం. రా. కిష్కిం. ౨౧౯ పా. ౫ పం.

దండుబాట. వి. (√దండు²) ఘంటాపథము. (శ.ర.)

ఇట్లే: దండుదారి మొ.

దండులంజె= గుత్తలంజె. వి. (√దండు²) బజాఱి, దండుతోఁ బోవువ్యభిచారిణి.

సీ...తగు బజాఱి యనంగ దండులంజె. ఆం. భా. ౨. ౧౧౩.

దండువ. వి. మత్స్యవిశేషము.

సీ. వెలిమొట్టలను దండువలఁ దలార్లకు నిచ్చెఁ గొడిసెల పరిహాసకులకు నిచ్చె. ద్వా. ౧. ౨౪౦. (దండువుల. ముద్రి. పా.)

దండువచ్చు. అ. క్రి. (√దండు²) జైత్రయాత్రకు వచ్చు.

ఉ. ఇంటికిఁ బొమ్ము క్రమ్మరఁ జెలీ నిలు నిన్నిలు సేర్చి వత్తునో, వెంటనె దండువచ్చెదవొ వేగమె రా మతి యేల యందువో. రా. వి. ౨. ౫౮.

దండువిడియు=దండుడిగ్గు. అ. క్రి. (√దండు²) ౧. సేనలు బసచేయు.

గీ. జిష్ణుతో మాటలాడ హేజీబు ననుతు, కారతిప్పనృపాలబాహాసినిహతు, లైనయలహిందుఖాన సేనాధిపతులు, నిండి సురపత్తనము చెంత దండువిడిసి. కువల. ౧. ౩౩.

గీ. దండువిడిసె బలీంద్రు [illegible]

దశా. ౨. ౫౬.

౨. దండువెడలు.

గీ. అవధరింపుము కుంభసంభవమహర్షి, చంద్రుఁడిట్లను శ్రీరామచంద్రుఁ జూచి, జానకీనాథ యిటు లద్దశాననుండు, విత్తవిభువీటిపై దండువిడిసె నపుడు. ఉ. రా. ౩. ౨.

దండువు(వ)=దండుగు.

(అధికారి అపరాధివలన అపరాధమునకుఁ గాను పుచ్చుకొను ధనము.)

క. కావఁ గొనిపోయి యేమతిఁ, గోవులఁ దాఁ జెఱిచె నేని గొల్లఁడు పతికిన్, గోవులవెల యరువం దగు, భూవరునకుఁ గొంతదండువును బెట్టఁ దగున్. విజ్ఞా. ప్రా. ౧౧.

సీ...దండువులు దర్శనములు కోలాసఁగొన కూళ్లు గుత్తకీక. గీ. డాఁపవలయు విభుండు భండారమునను. పి. శకుం. ౪. ౧౩౫.

చ. వణిజులు తప్పుచేసినను వారల దండువఁ బెట్టఁ బంచి...దశకు. ౬. ౧౦౧.

దండువెట్టు. స. క్రి. (√దండు²) దండించు.

ద్వి. వెడ్డునాగయగారి వెడఁగుపర్చితివొ, దసగణసింగయ్య దండువెట్టితివొ. పండితా. మహిమ. ౩౦౬ పా.

దండువెడలు=దండుకదలు. అ. క్రి. (√దండు²) దాడివెడలు, దండెత్తు.

ఆ. ప్రతిన వలదు వైరిపట్టున నృపతికి, దండు వెడలఁ దీరకుండుఁ దీరుఁ, గాక...ఆము. ౪. ౨౬౩.

గీ...అలరువింటు, గొనయ మెక్కించి వలరాజు కినుక మీఱ, విరహిజనములపై దండువెడలె నపుడు. పారి. ౨. ౪౯.

దండు(పో)వోవు=దండుకదలు. అ. క్రి. (√దండు²) దండువెడలు.

సీ. చేతఁ గైకొని యాళ్లు చెరిగద నని పోవు

దండువోమ్మన్న సంతాప మఱఁదు. శుక. ౨. ౨౦౯.

ఉ. పంచశరుండు పాంథజనబంధనబంధురబుద్ధి
దండువో, వెంచఁగ...సమీర. ౧. ౧౨౫.

సీ. కొనినబలంబులు కొమరారఁగాఁ గొల్వ భూ
తేశుపై దండువోదుగాక. వీర. ౨. ౪౯.

దండెత్తు=దండుకదలు. అ. క్రి. (√దండు³) దాడివెడలు.

మ...ఉత్కటదర్పోద్ధతవృత్తి నొత్తి నడచెక్
దండెత్తి యుద్దండుఁడై. దశకు. ౧౧. ౧౧౯.

మ. తనలోఁ జొచ్చినశాంకరజ్వరముపై దండె
త్తఁ గల్పించె నద్దనుజారాతి ప్రతిజ్వరంబు
...ఉ. హరి. ౬. ౯౪. ఆపు. ౧. ౧౧.

దండెపుఁబీఁటలు. వి. బ. (దండెము+పీఁటలు) గడచీల తగుల్చుటకు దండెనడుమ గ్రుచ్చినరంధ్రములు గలరెండుపీఁటలు. (శ. ర.)

దండోత్పలము. సం. వి. అ. న. తెల్లపువ్వుల సహదేవచెట్టు.(దీనిఆకులు టోపీ కుట్టి ధరించిన జ్వరము పోవును.)

దండ్యమానుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) దండింపఁబడుచున్నవాఁడు.

దండ్యుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. దండింపశక్యమైనవాఁడు. ౨. దండనార్హుఁడు.

దంతకము. సం. వి. అ. పుం. ౧. పల్లు. ౨. శిఖరము, కొండకొన. ౩. పర్వతమునుండి జాఱి పడినపెద్దఱాయి. (వాచ)

దంతకర్షణము. సం. వి. అ. పుం. జంబీరము, నిమ్మ🌳.

దంతకారుఁడు. సం. వి. అ. పుం. దంతపుఁబనివాఁడు.

దంతకాష్ఠకము. సం. వి. అ. న. తంగేడు🌳. (దీని పుడుకలు దంతధావనమున [illegible])

దంతకాష్ఠము. సం. వి. అ. న. పలుదోముపుడుక.

దంతకుఁడు. సం. విణ. (అ. తికా. అ.) పండ్లు శుభ్రపఱుచుకొనుటయం దాసక్తి కలవాఁడు.

దంతకూరము. సం. వి. అ. పుం. (దీనియందు వీరులు పండ్లు కొఱుకుదురు.) యుద్ధము, పోరు.

శ్లో. మాద్రీపుత్రస్సహదేవః కలింగాన్ సమా
గతానజయద్దంతకూరే. సం. భార. ఉద్యో.
౨౩. ౨౪. (దంతకూరే=సంగ్రామే. నీలకంఠవ్యాఖ్య.)

దంతక్షతము. సం. వి. అ. పుం. పలునొక్కు, పల్లొత్తు, కొఱుకుటవలనిగాయము.

దంతక్షతి. సం. వి. ఇ. స్త్రీ=దంతక్షతము.

దంతఘర్షము. సం. వి. అ. పుం. పండ్లు పెటపెట కొఱుకుట.

దంతఘాతము. సం. వి. అ. పుం. దంతక్షతము, పలుకాటు, పంటితో కొఱుకుట.

దంతచ్ఛదము. సం. వి. అ. పుం- దంతములను కప్పునది- ఓష్ఠము, వాతెఱ, పెదవి.

దంతచ్ఛదోపమ. సం. వి. ఆ. స్త్రీ- అధరమున కుపమాన మైనఫలము గలది- బింబి, దొండ🌳. (కల్ప)

దంతజాతుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) జాతదంతుఁడు, పండ్లు వచ్చినవాఁడు. (శిశువు.)

దంతజాహము. సం. వి. అ. న. దంతమూలము, పంటికుదురు.

దంతధావనము. సం. వి. అ. న. ౧. పలుదోముట. ౨. దంతకాష్ఠము, పలుదోముపుడుక. పుం. వకుళము, పొగడ🌳. ౨. ఖదిరము, చండ్ర🌳.

దంతన్యాసము. సం. వి. అ. పుం. దంతక్షతము, [illegible]

http://telugathesis.com

దంతపత్త్రకము. సం. వి. అ. న. ౧. కర్ణభూషణము, చెవికమ్మ. ౨. కుందము, మొల్ల‡.

దంతపత్త్రము. సం. వి. అ. న.ఒకవిధ మగుకర్ణభూషణము, చెవికిఁ బెట్టుకొనెడియొకరీతినగ.

దంతపత్త్రిక. సం.వి. ఆ. స్త్రీ. దంతపత్త్రకము.

దంతపవనము. సం. వి. అ. న. ౧.-పండ్లను శుద్ధిచేయునది- పలుదోముపుడుక. ౨. దంతధావనము, పలుదోముట.

దంతపుప్పుటము. సం. వి. అ. పుం. ఇగుళ్లయందలి వ్రణము, పంటికురుపు.

దంతపుష్పము. సం. వి. అ. న. ౧. కుందము, మొల్ల‡. ౨. చిల్ల, కతకము, ఇందుగు‡.

దంతఫల. సం. వి. ఆ. స్త్రీ. పిప్పలి‡.

దంతఫలము. సం. వి. అ. పుం. వెలఁగ. న. చిల్లగింజ, ఇందుగుకాయ.

దంతబీజము. సం. వి. అ. పుం. (పండ్లవంటిగింజలు కలది) దానిమ్మ‡.

దంతభాగము. సం. వి. అ. పుం. ఏనుఁగుదేహమున ముందటిభాగము. (కల్ప.)

దంతము. సం. వి. అ. పుం. ౧. దశనము, పల్లు. ౨. ఏనుఁగుదంతము. ౩. పర్వతనితంబము, కొండనడిమిప్రదేశము ౪. కుంజము, పొదరిల్లు. ౫. ముప్పదిరెండు అనుసంఖ్య.

దంతమూలీయము. సం. వి. అ. పుం. దంత్యాక్షరము. (ఌ, త, థ, ద, ధ, న, ల, స) అనువర్ణములు.

దంతలేఖకుఁడు. సం. వి. అ. పుం. దంతములపైచిత్తరువులు వ్రాయువాఁడు; పండ్లపై పువ్వులు మొదలగునవి చెక్కువాఁడు.

దంతవల్కము. సం. వి. ఆ. న. పంటియిగురు, పలుకుదురు.

ఇట్లే: దంతమాంసము, దంతమూలము.

దంతవస్త్రము. సం. వి. అ. న. పెదవి. (వై. ని)

దంతవాసస్సు. సం. వి. స్. న. పెదవి.

దంతవేష్టము. సం. వి. అ. పుం. ౧. పంటియిగురు. ౨. ఏనుఁగుదంతములకు వేసినపొన్ను. ౩. పలుఁగురుపు.

దంతశంకువు. సం. వి. ఉ. పుం. పండ్ల నూడఁదీయుపట్టుకాఱు.

దంతశఠ. సం. వి.ఆ.స్త్రీ. చాంగేరి, పులిచింత‡.

దంతశఠము. సం. విశ. (అ. ఆ. అ) పుల్లనిది. వి. అ. పుం. ౧.-దంతములకు బాధ కలిగించునది-పుల్లన. ౨. జంబీరము, నిమ్మ‡. ౩. కపిత్థము, వెలఁగ‡. ౪. కర్మరంగము‡. ౫. నాగరంగము, నారింజ‡. ౬. ఆమ్లము,చింత‡. (కే. ని.)

దంతశర్కర. సం. వి. ఆ. స్త్రీ. దంతరోగభేదము, దంతములయందలిమలమును (పాఁచి) తాయివలె ఘనీభవింపఁజేయురోగము.

దంతశాణము. సం. వి. అ. పుం. దంతచూర్ణభేదము, ఒకవిధ మగుపండ్లపొడి.

దంతహర్షకము. సం. వి. అ. పుం. జంబీరము, నిమ్మ‡.

దంతహర్షము. సం. వి. అ. పుం. దంతములు పులియుట.

దంతాఘాతము. సం. వి. అ. పుం. ౧. దంతక్షతము, పల్లొత్తు. ౨. దంతముయొక్క దెబ్బ. ౩. నిమ్మ‡.

దంతాదంతి. సం. అవ్య. ఒండొరులు పండ్లతో కఱచుచు చేయుయుద్ధము, కాట్లాట.

దంతాదము. సం. వి. అ. పుం. దంతములను భక్షించుక్రిములు గలరోగము.

దంతాయుధము. సం. వి. అ. పుం. - దంతము

http://telugüthesis.com

లాయుధము గాఁ గలది-సూకరము, పంది. (త్రి. ని)

దంతార్బ్బుదము. సం. వి. అ. పుం. న. పండ్లయి గురువాఁపు.

దంతాలయము. సం. వి. అ. న. నోరు, వాయి.

దంతాళి. సం. వి. ఈ. స్త్రీ. ౧. వల్గ, గుఱ్ఱముకళ్లెపుత్రాడు. (వై. ని.) ౨. పలువరుస.

దంతావళము. సం. వి. అ. పుం. - ప్రశస్తదంతములు కలది-ఏనుఁగు.

దంతి. సం. విణ. (న్. నీ. న్) ౧. దంతములు కలది. ౨. పెద్దదంతములు కలది. వి. న్. పుం. ౧. ఏనుఁగు. ౨. శిఖరి, కొండ. ఈ. స్త్రీ. ఉదుంబరపర్ణి, నేపాళము†.

సీ...ఊడుగ దంతి పెట్టెనిమ్ము. హంస. ౪. ౯.

దంతిజ. సం.వి. ఆ. స్త్రీ. నేపాళము†.

దంతిని. సం. వి. ఈ. స్త్రీ. దంతి†.

దంతిమూలిక. సం=దంతిజ.

దంతియ¹ (తె). వి. (సం. తండకః) ౧. ఇండ్లకు వేయుకమ్మి? మిద్దెటింటికి అడ్డముగా వేసెడు పట్టె-శ. ర.

మ. ధళధళానీలపుతాలదూలములఁపై దార్వ్యా
న్ననున్పంచదం, తెలఁ దాపించినకెంపుటిట్టిక
లసందిం బొంది రా వజ్రగా, రెలఁ జె స్నా
నొకగట్టిచప్పరములో రేరాచరాతిస్నై
పెక. దశ. ౪. ౪౯.

౨. స్తంభముమీఁదిపీఁట.

సీ. పటికంపుగుండుఁగంబముతళ్తళరుచుల్ దరిఁ
జేర్చుదంతంపుదంతెలు... రా. వి. ౫. ౭౫.

౩. కృషిసాధనవిశేషము, నేల చదునుచేసెడి అచ్చుకట్టు. (శ. ర.)

సీ. గుంటక నాఁగను గొఱ్ఱు నా దంతె నాఁ
బాపట మనఁగను బరఁగును గృషి,సాధనభే
దము... ఆం. భా. ౨. ౨౩౩. (ప్రాత ప్రతిసా.)

దంతియ² (తె). వి. (సం. దంతీ) నేపాళము†.

గీ...దంతె యనఁగ దంతి, మనును...ఆం.భా.
౨. ౭౮.

దంతీబీజము. సం. వి. అ. న. నేపాళపుగింజ.

దంతురచ్ఛదము. సం. వి. అ. పుం. మాదిఫలము, బీజపూరము†.

దంతురము. సం. విణ. (అ. ఆ. అ) ౧. మిట్టపండ్లు కలది. (వై. ని.) ౨. విషమము, నిమ్నోన్నతము, మిట్టపల్లమైనది. (మే. ని.)

దంతురితము. సం. విణ. (అ. ఆ. అ) దంతురముగాఁ జేయఁబడినది, నిమ్నోన్నతముగాఁ జేయఁబడినది.

దంతూలము. సం. విణ. (అ. ఆ. అ) పండ్లు కలది; ప్రశస్తదంతములు కలది.

దంతోలూఖలి. సం. వి. న్. పుం. - దంతములే ఉలూఖలము(రోలు)గాఁ గలవాఁడు-దంతములచేత వడ్లుమొదలగువానిపైపొట్టు తీసి తినెడు నియమము గలవానప్రస్థుఁడు. (విల్యమ్సు)

దంతోలూఖలికుఁడు. సం. వి. అ. పుం = దంతోలూఖలి. (విల్యమ్సు)

దంత్యము. సం. విణ. (అ. ఆ. అ) ౧. దంతమునందు పుట్టినది. (వర్ణాది.) ౨. దంతములకు హితమైనది. (దంతచూర్ణాది.)

దండడి. వి. (క. దందలె). ౧. సంకులరణము, దొమ్మి.

సీ. అలరు దండడి దొమ్మి యన సంకులరణాఖ్య
...ఆం. భా. ౨. ౨౨౨.

౨. సాంద్రత; ఆధిక్యము.

క. చని మదనాగ్నిజ్వాలలు, దనుకఁగ నిట్టూ
ర్పుగాడ్పుదండడి నిగుడఁగ. భార. విరా.
౨. ౯౧.

చ... నేత్రములఁ బ్రమోదబాష్పములదండడి గ్రందుకొనంగ నందఱుఁన్. మార్క. ౨. ౧౬౧.

౩. సమర్దము, రాయిడి.

చ. గిరిసుహారస్థితంబు లగుకేసరులుఁన్ వడిఁ జే ర్చునప్పయో, ధరపటుగర్జలం దలఁకి దండడి నున్నవి యున్నచోన య, చ్చెరువుగ గుండి య ల్వాగిలి చేష్టిత మేమియు లేక యుం డె...హరి. పూ. ౭. ౧౭౦.

విణ. అధికము; సాంద్రము, తఱచైనది.

సీ. కడఁగి ధర్మముతోడ నడచుచు నే మిట్లు దండడిదుఃఖంబుఁ బొందుటయును, నేపుస నెప్పుడు పాపంబు సేయుచు ధృతరాష్ట్రి జులు సుఖోన్నతు లగుటయు. భార. ఆర. ౪. ౧౬౯.

క్రి. విణ. ద్రు. అధికముగా.

క. శిరము లలాటంబును గం, ధరమును బాహువులు నురము దండడి వ్రయ్యన్...దృఢ దీప్తశాతభల్లము లేసెన్. భార. విరా. ౫. ౧౦౨.

క. పంది వడిఁ బాఱుదెంచెఁ బు, రందరనందనని శాకరధరులనడుమన్, దండడి గొరిజలతాఁ కునఁ, గందుకములువోలె శిలలు గఱుపారం గన్. హర. ౭. ౪౫.

జః దండడించు, దండడిపడు, దండడివెట్టు.

దండడించు. అ. క్రి. (√దండడి) అధికమగు; సాంద్రమగు.

సీ. తలఁపులసందడి దండడించినతాలికదలు శిరః కంపగతుల బెరయ. భార. ఆర. ౭. ౫౯.

గీ. దండడించుమనోరథోద్ధతవిహార, సరణిఁ జంపకమాలినీతరుణిఁ గూడి, మానినులు గోసి రవ్వనమంజరులను. జై. భా. ౮. ౭౩.

దండడిపడు. అ. క్రి. (√దండడి) సాంద్రమగు; రాయిడిపడు, కలఁతనొందు.

క. నందనవని నిన్నన్ సం, క్రందనుఁ గనుఁగొంటి నతనిఁ గనినంతనె నా, డెందము గబీలుమని యెన్, దండడిపడువానిదీనదశ యే మందున్. అహ. ౩. ౮.

దండడివెట్టు. స. క్రి. (√దండడి). సమర్దము కలిగించు.

ఉ. ముందర రాజుఁ బుచ్చి బలముల్ గలయం బడి గోవ్రజంబులన్, దండడివెట్టకుండఁ బిఱుఁదన్ నడపింపఁగఁ బంచి...భార. విరా. ౪. ౧౮౪.

దండన(ము). వి. మాయ; జాలము. (శ. ర. చి. ని.)

జః దండనకత్తె, దండనకాఁడు, దండనసేయు.

దండనకత్తె(త్తియ) విణ. (√దండన) మాయ చేయునది (శ. ర)

దండనకాఁడు. విణ. (√దండన) మాయకాఁడు. (శ. ర)

దండనసేయు. అ. క్రి. (√దండన) మాయ చేయు, మోసగించు.

క...కొందఱకుం గూరలొసఁగి కొందఱ కిడకే, దండనసేయుచు గెంటుచుఁ, గొందఱఁ దిట్టుచును వెళ్లఁగొట్టుచుఁ గడఁకన్. చంద్ర. వి. ౧. ౬౦.

దందశూకము. సం. వి. అ. పుం. సర్పము.

దందశూకుఁడు. సం. వి. అ. పుం. రాక్షసుఁడు.

శ్లో. ఇషుమతి రఘుసింహే దందశూకాన్ జిఘాంసౌ. భట్టి. ౧. ౫౬.

దంద్రమ్యమాణము. సం. విణ. (అ. ఆ. అ) మిగుల కాల్పఁబడుచున్నది.

దంధనము. సం. విణ. (అ. ఆ. అ) శాశ్వతము కానిది.

గీ. స్వప్నలబ్ధపదార్థంబు చందమునను తలఁచి

http://telugudthesis.com

చూడంగ వట్టిదంధనము ధనము. కవిరా. ౧. ౧౩౩.

దంధమాలు. వి. బ. పిరంగులవారు.

చ. బలముల నెచ్చరింపుచుఁ దుపాకులమూఁక
లు దంధమాలు నిట్టలముగ మోరిజాల్బుసజు
డాయఁ గిలార్పుచు...రంగా. ౩. ౭౭.

వి. మల్లవిద్యావిశేషము, చౌరవనేర్పులలో నొకటి. మల్లుపు. ౩. ౬౯.

దంపకత్తి. వి. (దమ్ము+కత్తి) దంపనాఁగలి. (శ. ర)

దంపతులు. సం. వి. ఇ. పుం. ద్వి. జాయాపతులు, ఆలుమగలు.

దంపనాఁగలి. (దమ్ము+నాఁగలి) దమ్ముచేయుటకుపయోగించు నాఁగలి. (శ. ర)

దంపు=దంచు. స. క్రి. (√దంగు) నలఁగఁగొట్టు.

వ...సైంధవంబులదంపియు...భాగ. ౬. ౩౭౦.

గీ. వంపుగుడిసెల సామగ్రి దంపుటోళ్లు, కుఱు
చరోఁకండ్లు చిన్నిదాఁగరలు మొదలు, గాఁ
గలుగువస్తుజాతంబు గార్దభములు, మోచి తే
వెంట సూకరములు చనంగ. చెన్న. ౨. ౨౦౪.

వి. దంచుట, దంపుడు, నలఁగఁగొట్టుట. (శ.ర.) (వ్యవ) వారు దంపునకు రారు.

దంపుటిల్లు. వి. (దంపు+ఇల్లు) దంచునట్టియిల్లు. (శ. ర.)

దంపుడు= దంపు. (శ. ర).

దంభకుఁడు. సం. విణ. (అ. భికా. అ) ప్రతారకుఁడు, మోసగాఁడు.

దంభనము. సం. వి. అ. న. మోసము; బడాయి.

దంభము. సం. వి. అ. పుం. ౧. కపటము, మోసము. ౨. డంబము, బడాయి. ౩. పాపము. (మే. ని)

దంభోళి. సం. వి. ఇ. పుం. ౧. హింసించునది- ఇంద్రునివజ్రాయుధము. ౨. వజ్రమణి [illegible]

దంశకము. సం. విణ. (అ. శికా. అ) కొఱుకునది, కఱచునది. వి. అ. పుం. ఒకజాతిఈఁగ.

దంశనము. సం. వి. అ. న. ౧. కాటు. ౨. కవచము. పుం. పల్లు.

దంశనీయము. సం.విణ. (అ. ఆ. అ) కఱవఁదగినది, కొఱుకఁదగినది.

దంశభీరువు. సం. వి. ఊ. పుం. దున్న, ఎనుపోతు.

దంశము. సం. విణ. (అ. ఆ. అ) కొఱుకునది, కఱచునది. వి. అ. పుం. ౧. కఱచుట, కొఱుకుట. ౨. ఈఁగ. ౩. రత్నదోషములలో నొకటి. ౪. దంతము, పల్లు. ౫. కవచము. ౬. అవయవసంధి, మర్మస్థానము. ౭. ఒకజాతిదోమ. (హేమ. ని, కే. ని.)

దంశి. సం. వి. ఈ. స్త్రీ. చిన్నఅడవియీఁగ.

దంశిక. సం. వి. ఆ. స్త్రీ. పటుకాఱు. (శ. ర.)

దంశితుఁడు. సం. విణ. (అ. ఆ. అ) ౧. జాతదంశుఁడు, కాటుపడ్డవాఁడు. ౨. వర్మితుఁడు, కవచము తొడిగినవాఁడు.

దంశేరము. సం. విణ. (అ. ఆ. అ) ౧. కఱచునది, కాటు వైచునది. ౨. పీడ కలిగించునది, బాధకము.

దంశ్యము. సం=దంశనీయము.

దంష్ట. సం. విణ. (ఋ. ష్ట్రీ. ఋ) కఱచునది.

దంష్టవ్యము. సం=దంశనీయము.

దంష్ట్ర. సం. వి. ఆ. స్త్రీ. కోఱ, పల్లు.

దంష్ట్రాయుధము. సం=దంతాయుధము.

దంష్ట్రాలము. సం. విణ. (అ. ఆ. అ) ౧. దంష్ట్రి, కోఱలు కలది. ౨. పెద్దకోఱలు గలది.

దంష్ట్రాస్త్రము. సం. విణ. (అ. ఆ. అ) కోఱలు అస్త్రముగాకలది. వి. అ. పుం. అడవిపంది.

దంష్ట్రి. సం. విణ. (న్. ఈ. న్) కోఱలు గలది. (మృగాది) వి. న్. పుం. ౧. అడవిపంది. ౨. పాము. ౩. దుమ్ములగొండి. (విల్యమ్సు.)

దంష్ట్రికము. సం. విణ. (అ.ఆ.అ) కోఱలుకలది.

దకము. సం. వి. అ. న. ఉదకము, నీరు.

శ్లో... 'భువన మమృతం జీవనీయం దకం చ' హలా.ని.

శ్లో...కమలం నీరం వారా స్త్రియా మిరా, కం దకం జలమ్...త్రి. ని.

దకోదరము. సం. వి. అ. పుం. జలోదరరోగము.

దక్కఁగొను. స. క్రి. (దక్కన్ + కొను) దక్కించుకొను, వశముచేసికొను.

గీ. ఘోరతపముల హరు దక్కఁగొన్నవారు, కరటిదైతేయకుంభముక్తాలలామ, వారిభుజమ ధ్యములవా రుదారయశులు, ప్రమథవీరులు గొలిచి రాబాహులేయు. పాండు. ౧. ౧౬౫.

క. ఈలాగు వానితో నవ్వుటాలకుఁ బన్నిద మిడి పొగటా లాడఁగ నోటా లగు నీ కర్ధేందునిటాలా యని దక్కఁగొనుఁ గటా లలితాంగిన్. ప్రబంధ. ౬౩౬.

దక్కించు. స. క్రి. (√దక్కు) దక్కఁజేయు; నిలుపు, నిలఁబెట్టు.

(వ్యవ) సాకు మాట దక్కింపుము. (సామర్యాద నిలుపు మనుట.)

సీ...సభలో నులూకునిఁ బంచి యాడించిన పరుసములును, గక్కించి బీరంబు దక్కించుకొన నీక తెగఁజూడఁ గాంచితి... భార. భీష్మ. ౨. ౩౯౪.

దక్కినదిక్కు. వి. (దక్కినము + దిక్కు) దక్షిణదిక్కు.

గీ. అక్కజంబుగ దక్కినదిక్కునందు, దివిజులకు నెల్లఁ దుల యయి తివిరి నిలిచె. భా. రా. అర. ౧. ౪౬.

దక్కినపురాయఁడు. వి. (√దక్కినము) దక్షిణదిగధిపతి, యముఁడు.

సీ...అడవి ద్రిమ్మ. గీ. రులు గడిందిగ శద్రిమ్మరులను జుట్టుముట్టి పలుచందములఁ బడఁగొట్టి దక్కినంపురాయనివీడున కంపివైవ. అచ్చ. రా. యు. ౨౫౦.

ఇట్లే: దక్కినపుఱేఁడు, వె.

గీ. దక్కినపుఱేఁ డన యమాఖ్య దనరు సభవ. ఆం. భా. ౧. ౫౦.

దక్కినము. వి. (సం. దక్షిణా. క. దక్షిణవు.) దక్షిణపుదిక్కు. (దీనికి వ్యుత్పత్తియం దొకానొక చో నంత్యవర్ణలోపము. చూ. దక్కిన దిక్కు.)

సీ. తనరు దక్షిణసంజ్ఞ దక్కినం బన వలకడ యన...ఆం. భా. ౧. ౪౧.

జః దక్కినదిక్కు, దక్కినపురాయఁడు.

దక్కు=డక్కు. అ. క్రి. ౧. లభించు, చేకూరు; లొంగు, వశమగు.

క. భుజబలదుర్జయుఁ డింద్రుం, డజయ్యుఁ డవు నీవు నీకు నతనికి మీలో, విజయము దక్కదు మీ కేచి జగంబులు నొవ్వ రణము సేయఁగ నేలా. భార. ఉద్యో. ౧. ౧౩౩.

ఉ...ఉద్ధతి నేయుచుఁ బెక్కువిండు లుద్దండత నుగ్రసేనిఁ భుజదర్పధురంధరుఁ డీతఁ డింత దక్కుం డని యర్ధచంద్రవిశిఖప్రహతిం దల డొల్ల నేసినన్. భార. ద్రో. ౧. ౨౯౧.

ఉ. పత్రిరిఁ బూజ సేసి నుతిపాఠములన్ దవణించువారికిన్, దొత్తులువోలె దక్కుదురు తొప్పలుదోరలు ముక్తిభామినుల్. కాశీ. ౪.

http://telugutthesis.com

౨. అనుభవయోగ్యమగు.

చ...నాథ నాకు ని, న్ననుచితభంగి నిష్ఠురములాడినపాపము దక్కెఁ జూచితే. భా.రా. అయో. ౨౨౬.

౩. నిలుచు.

రగడ. మానగంధి వెదకు తావిఁ జొక్కఁ జొక్క మైనదిక్కు, మానవతి గయాళిపొత్తు మాను మానుమంటె దక్కు. వరాహ. ౩.౮౨.

(వ్యవ) నేను చెప్పినట్లు విననిచో నీ కింక మాట దక్కదు. (మాటదక్కదు=మర్యాద నిలువదు.)

వి. (=దక్కోలు) వశము.

చ...దివిజాగ్రణి దీని నిచ్చె దక్కఁగ నిజ కాంత కాకుసుమకోమలియాజ్ఞ భయంబు నొందుఁ దేఁటిగములు దీనిచెంగట నటింపఁగ నిందులతావి గ్రోలఁగన్. పారి. ౪.౫౬.

జః దక్కఁగొను, దక్కించు, దక్కొను, దక్కోలు, దక్కోలుకొను, దక్కోలుచేయు, దక్కోలుపడు.

దక్కొను=డక్కొను. అ. క్రి. (దక్కు+కొను) స్వతంత్రుఁడగు.

చ...నరుఁడు దక్కొన నేర్చునె తన్ను మ్రుచ్చిలన్. భార. ఆది. ౪. ౭౬.

దక్కోలు=(దక్కు-). వి. (√దక్కొను) వశము.

సీ. ధననాథునిధులను దక్కోలు గాఁ జేసి శూలిఁ గాఁడవులపాలు చేసి. భా. రా. యు. ౧౩౯౧. (విణ. స్వాధీనము. అని. శ. ర.)

దక్కోలుకొను. స. క్రి. (దక్కోలు+కొను) లభింపఁజేసికొను, దక్కించుకొను, పొందు.

గీ. పచ్చకపురంబువంటిసుపర్వభోగి;నీలలామంబుచనువు దక్కోలుగొనిరొ, బంతమున నాన్నపాలుఁడు...కవిరా. ౫. ౨౬౭.

దక్కోలుచేయు. స. క్రి. (√దక్కోలు) వశముచేయు, అప్పగించు.

సీ. అపరంజిపసిఁడిచాయలనీదు మైమెఱుంగులకుఁ గన్నవలు దక్కోలుచేసి. కవిరా. ౩. ౮౪.

దక్కోలుపడు. అ. క్రి. (√దక్కోలు), వశమగు. (శ. ర.)

దక్ష. సం. వి. ఆ. స్త్రీ. భూమి. (వై. ని.)

దక్షజాపతి. సం. వి. ఇ. పుం. ౧.-అశ్విన్యాది తారలవిభుఁడు-చంద్రుఁడు. ౨.- సతీపతి-శివుఁడు. ౩. -అదిత్యాదులభర్త-కశ్యపుఁడు.

దక్షము. సం. వి. అ. పుం. ౧. నంది, శివునియెద్దు. ౨. కోడి.

దక్షసావర్ణి. సం. వి.ఇ.పుం. తొమ్మిదవమనువు.

దక్షాధ్వరధ్వంసి. సం. వి. న్. పుం. శివుఁడు.

దక్షాయ్యము. సం. వి. అ. పుం. గృధ్రము, గద్ద.

దక్షిణా. సం. వి. ఆ. స్త్రీ. ౧. యజ్ఞాదులలో ఋత్విజులులోనగువారి కిచ్చెడుధనము. ౨. దక్షిణదిక్కు. ౩. యజ్ఞాభిమానిదేవత. (ప్రజాపతికూఁతురు) ౪. గుర్వాదుల కిచ్చుధనము.

దక్షిణాదిక్పతి. సం. వి. ఇ. పుం. ౧. యముఁడు. ౨. అంగారకుఁడు.

దక్షిణాపశ్చిమ. సం. వి. ఆ. స్త్రీ. నైరృతవిదిక్కు, దక్షిణదిక్కునకును పశ్చిమదిక్కునకును నడిమిమూల.

దక్షిణాపార్శ్వభృంగి. వి. మల్లవిద్యావిశేషము.

వ...గజదండభృంగి దండవామపార్శ్వభృంగి దక్షిణపార్శ్వభృంగి పటులము...మల్లుపు. ౩. ౬౯.

దక్షిణాపూర్వా. సం. వి. ఆ. స్త్రీ. దక్షిణపూర్వదిక్కులనడిమిమూల, ఆగ్నేయవిదిక్కు.

దక్షిణాప్రాచి. సం. వి. ఈ. స్త్రీ.=దక్షిణపూర్వ.

దక్షిణామథుర. సం. వి. ఆ. స్త్రీ. పాండ్యమండలములో నున్నయొకప్రాచీనపట్టణము.

గీ. తనరు దక్షిణమధుర సాంద్రద్రుమధుర. ఆము. ౨. ౩.

దక్షిణమార్గము. సం. వి. అ. పుం. ౧. దక్షిణాచారము. ౨. పితృయాణమార్గము, పితృదేవతలు పోవుమార్గము. ౩. దక్షిణదిక్కునకుఁ బోవుత్రోవ.

దక్షిణము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. వలపలిది, కుడి; కుడిప్రక్కనున్నది. ౨. దక్షిణపుదిక్కుది.

దక్షిణస్థుఁడు. సం. వి. అ. పుం. సారథి, తేరు నడపువాఁడు.

దక్షిణాగ్ని. సం. వి. ఇ. పుం. దక్షిణాగ్ని గార్హపత్యాహవనీయము లనుమూఁడుశ్రౌతాగ్నులలో మొదటిది.

దక్షిణాచలము. సం. వి. అ. పుం. మలయపర్వతము, గంధపుఁగొండ.

దక్షిణాచారము. సం. వి. అ. పుం. వేదవిరుద్ధముకాని శాక్తులయాచారము. (వ్యతి. వామాచారము.)

దక్షిణాపథము. సం. వి. అ. పుం. ౧. వింధ్యపర్వతము మొదలు సేతువువఱకును గలదేశము, దక్షిణదేశము. ౨. దక్షిణదిక్కునందలిమార్గము

శ్లో. భోజరాజేన భోక్తవ్య స్సగాఢో దక్షిణాపథః. భోజచరిత్రము.

వ. అస్తి దక్షిణాపథే పద్మపురంనామ నగరమ్. మాలతీ. ౧. అం.

దక్షిణాపర. సం=దక్షిణపశ్చిమ.

దక్షిణాభిముఖుఁడు. సం. విణ. (అ. ఆ, ఈ. అ) దక్షిణపువైపునకు తిరిగినవాఁడు.

దక్షిణామూర్తి. సం. వి. ఇ. పుం. ఋషులకు జ్ఞానోపదేశము చేయుట కవతరించినశివమూర్తి.

దక్షిణాయనము. సం. వి. అ. న. ౧. సూర్యుఁడు దక్షిణపువైపుగాఁ బోవుట. ౨. సూర్యుఁడు దక్షిణదిక్కునకుఁ బోవుఆఱుమాసములకాలము (వ్యతి. ఉత్తరాయణము.)

దక్షిణావర్తకి. సం. వి. ఈ. స్త్రీ. వృశ్చికాలి.

దక్షిణావర్తము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కుడివైపుగాఁ దిరిగినవంక గలది. (శంఖము). ౨. దక్షిణదిక్కున నుండునది.

దక్షిణావహము. సం. వి. అ. పుం.-దక్షిణపువైపునుండి వీచునది-దక్షిణపుగాలి.

దక్షిణీయుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) దక్షిణకు అర్హుఁడు, దక్షిణ ఈయఁ దగినవాఁడు. (ఋత్విజుఁడు.)

దక్షిణుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. సమర్థుఁడు, నేర్పు గలవాఁడు. ౨. ఋజువైనవాఁడు, నిష్కపటుఁడు, చక్కనిమనస్సు కలవాఁడు; ఉదారుఁడు. ౩. పరులమనస్సునుబట్టి నడచుకొనువాఁడు, దాక్షిణ్యము గలవాఁడు. వి. అ. పుం. అనేకనాయికలయెడల సమముగాఁ బ్రవర్తించునాయకుఁడు.

దక్షిణేతరము. సం. విణ. (అ. ఆ. అ) కుడిదికానిది, ఎడమది.

దక్షిణేర్మము. సం. వి. న్. పుం. కుడివైపున వేఁటకానిదెబ్బవలన గాయము పడినమృగము.

దక్షిణోత్తరవృత్తము. సం. వి. అ. న. (భూగోళ) దక్షిణపుదిక్కునుండి ఉత్తరపుదిక్కుగా వ్యాపించురేఖ.

దక్షిణ్యుఁడు. సం=దక్షిణీయుఁడు.

దక్షుఁడు. సం. విణ. (అ. ఆ. అ) ౧. సమర్థుఁడు, నేర్పరి. ౨. అభిజ్ఞుఁడు, తెలిసినవాఁడు. ౩. సోమరికానివాఁడు, చుఱుకైనవాఁడు. వి. అ. పుం. ౧. ప్రజాపతులలో నొకఁడు. (ఇతఁడు బ్రహ్మమానసపుత్రుఁడు. చంద్రుని భార్యలగు అశ్విన్యాదులును కశ్యపుని భార్యలుపదుమువ్వ

రకును, శివునిభార్యయగు సతీదేవికిని తండ్రి) ౨. వహ్ని. (విల్యమ్సు.)

దగ. వి. (సం. దాహః. ప్రా. దాఘో. క. దగె)

౧. దప్పి, పిపాస.

చ...అగ్గురభుజు లందఱుం గదిసి కో యని యార్చుచు దాని నెమ్మెయిం, దరలఁగఁ దీయ లేక దగ దట్టముగా మదిఁ దొట్టగిల్ల నొం,డొరుఁ గడవంగ వేచని పయోరుహ నాభుని కంతఁ జెప్పినన్. భాగ. ౧౦ ఉ. ౪౫౫.

గీ. హరులు దగ దొట్టి మెలఁగలే వనిన వాజి, తృష్ణ వారించె నిపు డీయతిప్రతాపుఁ, డద్భుతంబున నవని శాతాస్త్రనిహతి, గ్రొచ్చి కీలాలములు వెలిగొన వెలార్చి. రాఘవ. ౪. ౧౭౩.

సీ...దగ డప్పి నీర్వట్టు దప్పి దూప. గీ. యవఁ జనుఁ బిపాస... ఆం. భా. ౨. ౨౬౦. అభి.సం. మాన. ౩౪.

౨. తాపము, బాధ.

క. దగ దొట్టి శౌరిమనుమఁడు, జగతిం బడి మిగులఁ బరవశత నొంద దిశల్, వగులఁగ జార్చి సుచిత్రుం, డగలిచెఁ బ్రద్యుమ్నవక్ష మైదస్త్రములన్. జై. భా. ౬. ౧౬౫.

గీ...ప్రయాసమునఁ గరంబులు ముకుళించుకొని మొగంబు, లెత్తి దగ దొట్టికొన వార లిట్టు లనిరి. ఉ. రా. ౫. ౧౧౩.

సీ. కార్చిచ్చుతోఁ జెల్మిఁ గన నేర్చుదగ నేర్చు మలయానిలము వేఁడి నిలువరాదు. ఇందు. ౩. ౧౨.

౩. ఆయాసము, అలసట.

చ. అలమి త్రిలోకముల్ గెలుచునత్తఱిఁ దేరు వహించుతోడిచిల్కలు దగ దొట్టి ముందరికి లాగక యుండిన... పాండు. ౪. ౨౨౪.

క. దివి బిసరుహబాంధవసైంధవసంఘం బెంత దవ్వు దగ లే కరుగున్. మనుచ. ౧. ౬౬.

మ...భీతి పీడనిశీఘ్రంబున దూర మేఁగ దగ దొట్టన్ వ్యాఘ్రము మాదండ నున్న నిగండ్లోపల మెక్కి... శుక. ౨. ౨౬౫.

జః దగలుకొట్టు.

దగదగ. వి. (క. దగ్గె.) మెఱయుట, మండుట లోనగువానియం దగుననుకరణము.

చ. జగదుపకారి ఖగప్లవగచంద్రుఁ డటంచుఁ దలంచి భానుఁడున్, దగదగ మండుచుండు కిరణంబుల వేఁడిమిఁ జూపఁ డయ్యె... ఉ. రా. ౫. ౨౦౨.

క. బిసరుహరజమునఁ బైకం, దుసిమిన దగదగ వెలుంగునుడురాజు క్రియన్, బిసరుహపాణి ముఖాంబుజ, మసమాయుధసాధకుంభ మై జృంభించున్. పాండు. ౩. ౧౯౬.

జః దగదగమను, దగదగలాడు.

దగదగమను=దగదగలాడు. అ. క్రి. (√దగదగ) దగదగ యని ప్రకాశించు, మెఱయు.

చ. దగదగమంచుఁ గ్రొమ్మెఱుఁగుతండము కైవడి గంటు లాఱునుం, బగుల మనంబు చించుకొని మానిని విద్య యనంగఁ బుట్టి... ప్రబోధ. ౫. ౧౦౫.

క. తెగి యపుడ నిగిడి మగుడన్, జిగిరించిన పగటిపేరిచెట్టును బోలెన్, దగదగమని యొడికంపునఁ, దగి సంజ దనర్చి మిగులఁ దార్కొను తెలివిన్. యయా. ౨. ౧౦౫.

దగదగలాడు=దగదగమను. (√దగదగ)

దగర=డగర. వి. ~~ఖ~~ పిశాచము. (శ. ర.)

విణ. (పశు పక్ష్యాదులలో) మగది, గండు.

సీ. చిగురాకులే కత్తులగునేని నింతకు దగర కోయిలనోరు దెగక యున్నె. రాజ. చ. ౧౧౧.

సీ. దగరతేఁటులకప్పుపగఱనీటులఁ గప్పువలుఁ దవెన్నెటికొప్పు వదలె నేల. చంద్ర. ౪. ౫౮.

వ...సరోజలక్ష్మి ధరించినవజ్రమణిమయభూషణంబులతళుకులవిధంబున నెగురుదగర మీలం గనుంగొని...వరాహ. ౩. ౯౮.

కోయిలదగర=గండుకోయిల.

సీ. మేను గా దిది మధుశ్రీ నూనఁ గోయిలదగర గానని మ్రానిచిగురు గాని. కృ. శకుం ౩. ౧౨౨.

దగరము=డగరము. వి.కీడు. (శ. ర.)

దగరు వి. యుద్ధసాధనవిశేషము.

వ...దగరు మొదలుగాఁ గలసాధనంబులచేఁ జీకాకుపఱచియు...ఉ.హరి.౩. ౩౬.

దగలుకొట్టు. అ. క్రి. (దగలు+కొట్టు) దప్పికలుగు.

ఉ. పట్టెపుజుట్టు నిక్క మెడ బాగుగఁ జిహ్వనయారెపొంకముల్, చెట్టులబల్మి నెమ్మిఁ బురణించినయాఁకలజోకలుల్ దగల్, కొట్టక యుండ మేపుపలుకోయపుమందులు గల్గు పుంజుఁ జే, పట్టి...కువల. ౪.౨౦౪.

దగలుబాజి. వి. (హిం. దగల్ బాజ్) మోసగాఁడు, మాయావి, దొంగ.

సీ...విసపాలవిత్తు చిల్విసము దగలు,బాజి హరాంకోరు,...హంస. ౫. ౧౧౩.

దగా. వి. (హిం. దగా.) మోసము. చూ. దగాకోరు.

(వ్యవ)ఈ వ్యవహారములో వాఁడు మమ్ము దగా చేసినాఁడు.

జః దగాకోరు.

దగాకోరు. వి. (√దగా. హిం. దగాఖోర్.) దగా చేయువాఁడు, మోసగాఁడు.

సీ. దరిజేవి చెడుగొట్టు బెళికి దగాకోర విసపాలవిత్తు చిల్విషము...హంస. ౫. ౧౧౩.

దగ్గఱ=దగ్గఱ. వి. (√దగ్గఱు) సమీపము.

గీ. దండ చేరువ చెంగట యండ సరస; ప్రాపు చక్కి కుఱంగలి పజ్జ చెంత, కెలను డాపంజ దగ్గఱ క్రేవ పొంత, యంచ యొద్ద నా నికటాఖ్య యగు మహేశ. ఆం. భా. ౩. ౨౧.

దగ్గఱఁదీయు=౧. వేశ్యాదులను భోగార్థ ముంచుకొను.

(వ్యవ.) వాఁ డొకవేశ్యను దగ్గఱఁదీసినాఁడు.

౨. బిడ్డలు లేనివారు ఒరుల పిల్లలను పెంచుకొను.

(వ్యవ.) వాఁడు పిల్లలు లేక అన్నకొడుకును దగ్గఱఁ దీసినాఁడు.

దగ్గఱించు=దగ్గఱించు. అ. క్రి. (√దగ్గఱు)ఇంచు స్వార్థమున)
(సమీపించు.)

గీ. తడవు సేసె ముహూర్తంబు దగ్గఱించె, నేమొకో యన్న రాఁ డని యెదురుసూడఁ,దనదు గారాబుఁ జెలియాలిమన సెఱింగి, మాటలోపల వచ్చె సమ్మోదవృంద. విజ. వి. ౩. ౯౬.

దగ్గఱిల్లు(లు)= దగ్గఱిల్లు అ. క్రి. స. క్రి. (√దగ్గఱు)
(సమీపించు.)

గీ. సర్వసంగంబు మిక్కిలి సంతఁ బెట్టి, తపసియై యున్నతనుఁ జంప దగ్గఱిల్లునీదురాచారవర్తనుఁ డెల్లవారి, హతులఁ గావించె విధి యెంతయధికుఁడొక్కొ. శేష. ౪.౪౨.

దగ్గఱు=దగ్గఱు. స. క్రి. అ. క్రి.
(సమీపించు.)

గీ. దగ్గఱె ముహూర్తవేళ యోదశరథేంద్ర, యేల యాలస్యము...రామా. ౪. ౧౧౪.

జః దగ్గఱు, దగ్గఱించు, దగ్గఱిల్లు.

దగు=దగు. అ. క్రి. కాసముచేయు. (శ. ర.)

(వ్యవ)వాఁడు రాత్రియంతయు దగ్గుచునే యున్నాఁడు.

వి. కాసము.

ఆ. వగరు పుట్టె నంతఁ బెగలె దంతంబులు,
నుక్కిసయును దగ్గుఁ బిక్కటిల్లె. భాగ.
౬. ౬౧.

సీ. పొడిదగ్గు కఫంబుఁ బొరిపుచ్చకయమున్న
...కాశీ. ౩. ౭౪.

గీ...కాసంబు పేరు దనర్చుచుండు, నుబ్బస మ
నంగ దగ్గన నుక్కిస యన. ఆం. భా. ౨.
౧౨౬.

జః దగ్గుత్తిక.

దగ్గుత్తిక=డగ్గుత్తిక. వి. (దగ్గు+ఉత్తిక) గద్గద స్వరము.

క. డగ్గతి పెనఁగొనుదురితపుఁ, బగ్గంబులఁ ద్రెంచి
వైచి ప్రమదాశ్రుతతుల్, దృగ్గోళంబులఁ
దొరఁగఁగ, దగ్గుత్తికతోడఁ దనదుదయిత
యుఁ దానున్. కాళ. ౧. ౧౧౧.

దగ్ధ. సం. విణ. (బు. గ్ధి). బు.) కాల్చువాఁడు.

వి. ఆ. స్త్రీ. సూర్యాధిష్ఠిత మగుదిక్కు, సూర్యుఁ డున్నదిక్కు.

దగ్ధకాకము. సం. వి. అ. పుం. ద్రోణకాకము, మాలకాకి.

దగ్ధము. సం. విణ. (అ. ఆ. అ) ౧. కాల్పఁబడినది. ౨. భస్మీకృతము, బూడిదచేయఁబడినది. ౩. (జ్యోతి) అశుభమైనది. (దగ్ధయోగము, దగ్ధతిథి, మొ.) ౪. తుచ్ఛము; పాడైనది, పనికిమాలినది.

శ్లో. అస్య దగ్ధోదరస్యార్థే కః కుర్యాత్పాతకం
మహత్. హితో. ౧. ౬౭.

వి. అ. న. కాల్చుట.

దగ్ధరుహము. సం. వి. అ. పుం. తిలకము, బొట్టుగు.

దగ్ధవ్యము. సం=దాహ్యము.

దగ్ధిక. సం. వి. ఆ. స్త్రీ. మాఁడినయన్నము; మాఁడు.

దఘ్నము. సం. ప్ర. (ప్రమాణార్థమున వచ్చు తద్ధిత ప్రత్యయము. ఈ ప్రత్యయ మంతమందుఁ గలది విశేషణ మగును. స్త్రీలింగమున ఈకారాంత మగును.) బంటి.

ఉదా:—జానుదఘ్నము=మోఁకాలిబంటి (నదము, మొ.)—జానుదఘ్ని. (నది. మొ.)

చూ. ఊరుదఘ్నము, కంఠదఘ్నము. మొ.

దచ్చవు(చ్చొ)క=దచ్చి. స. (దంటు² + చవుక- సం. ద్విచతుష్కం) ఇరునాలుగు, ఎనిమిది.

మ...చారుద్యూతగేహంబు ద్రొత్తగ నీ వొక్క
టిఁ జూపఁ దోడ్కొని బనం దచ్చొక చా
వంచ యిత్తిగ బారా దుగ యంచుఁ జిల్క
కొద లుద్దీపింపఁ దౌదవ్వలక్. కళా. ౩.
౧౩౧.

క. అత్తివంచ తిగ దుగ యు, సత్తా దచ్చొక
వంచ చావల చీకె, దిత్తిక యిద్దుగ బద్రలు,
చిత్తంబునఁ దలఁచినట్లు చేతికిఁ దెచ్చున్.
ఉ. హరి. ౩. ౧౨౧.

దచ్చి=దచ్చవుక. స. (దంటు² + చౌక) ఎనిమిది.

సీ. వడి దచ్చియోనుఁగుల్ కడభూమిఁ జేరుట
మాడాక కటు నిల్వ నోడికాడె. సారంగ.
౧. ౮౪.

గీ...మాటలో దచ్చికడలఁ, బఱచి క్రమ్మఱు నచ
టిబాబాతుటుములు. నీలా. ౧. ౩౪.

సీ. దచ్చి యంచ నఁగను దసరు నప్పుకసుంజ్ఞ...
ఆం. భా. ౨. ౩౦౬.

దచ్చికాళ్లమొకము. వి. (దచ్చి+కాలు+మొకము.) అష్టాపదము, శరభము.

సీ...ఎనుబోతులును రేఁచు లిర్లు దచ్చి,కాళ్ల
మొకంబులుఁ గడఁతులు దుప్పులుఁ గుండేళ్లు

http://telugudthesis.com

నక్కలుఁ గొండముచ్చులు... అచ్చ. రా. ఆర. ౪.

వ...పదయుగసఖాంచలంబులఁ జంచచ్చంచూపుటంబుల కెట్టిత్రావుడు బొబ్బ మెకము దచ్చి కాళ్ల మెకంబుల నిఱికించి కఱచుక యుప్పరంబున కుప్పరం బెగసి... ప్రబంధ.౧౭౬.

దట్ట=దట్టా. వి. కుతూముఖాచ్ఛాదనము, సిద్దెకు వేసెడుమంటిమూఁత.

గీ...కుతూముఖాచ్ఛాదనంబు, దట్ట యనఁ దగు...ఆం. భా. ౨. ౨౪౩.

దట్టకెంపు. వి. (దట్టము + కెంపు—దీనికి వృత్తియందు వికల్పముగా మువర్ణలోపము. శ.ర.) అధికరక్తిమ, ఎక్కువయెఱుపు.

క. ముంచుమహోద్ధతి యాలోకించి తనదుచూడ్కి దట్టకెంపెసఁగం గోపించి శరనికరములు గుప్పించుచు ధర్మజుఁడు గవిసె భీషణభంగిన్. భార. కర్ణ. ౨. ౨౫౫.

గీ...నరకుండు నా నలిననాభునంగకంబులఁ గీలించె నాఱుతీవ్రసాయకంబులు నొచ్చియా చక్రధరుఁడు, దట్టకెంపున లోచనాంతములు మెఱయ. హరి. ఉ. ౪.౧౪౫.

(సహదేవుఁడు) చ. కవిసిన దట్టకెంపడరుకన్నులతోడఁ గృపాణపాణియై యవనికి దాఁటి ...భార. శల్య.౧. ౧౬౪.

దట్టన. వి. (√దట్టించు) అదలుపు, అదలించుట.

గీ. పురుషసింహంబు లిమ్మెయిఁ బోరి ముష్టిఘట్టనంబుల నదలించుదట్టనలకు, వెక్కసంబుగ నిర్జరుల్ వెఱచి యింత, వలదు వలదంచు నించుకవడిఁ దలంక.ఉ.హరి.౬.౯౨.

ఉ...అక్కపిసింహుఁడు సింహలీల నద్దంతికి దాఁటి బిట్టోరల దట్టనతో నఱచేత వ్రేసి ...భా. రా. యు. ౯౯౫.

దట్టము. విశ. ౧. తఱచైనది, సాంద్రము.

గీ. అలరు సాంద్రంబు నెగ్గడ మనఁగ దట్టమనఁగ...ఆం. భా. ౩. ౧౬.

చ...వాహినీ, తరుణులు మేన దట్టముగఁ దాల్చినముత్తెపుఁబేరులోయనన్. ఆము. ౨.౫౧.

చ. మదకలకుంభి కుంభనవమౌక్తికము ల్గనుపట్టు దట్టమై. మనుచ. ౧. ౪౧.

౨. అధికము, గొప్పది.

క. బెట్టిద మగుశాపమునకు, దట్టపుఁగ్రోధంబు గాదు ధరణీకాంతున్, గట్టా యేల శపించితి...భాగ. ౧. ౪౭౦.

వి. ౧. పావడ; వస్త్రము.

సీ. దట్టంబు నీకట్టినట్టిచెంగావికి బాగు గా దని కేలఁ బయఁట నిమిరె. మనుచ. ౬. ౭.

గీ. దట్టి కుళ్లాయి తగ జగాజెట్టిదట్ట, మట్టెటో తొలంగఁ జటులాట్టహాస మెసఁగ, శంభుతాండవసంరంభ జృంభణమున, సాధన రొఱ నర్చురఘుమహీజానిసుతుఁడు.ఇందు.౨.౨౧

౨. (గుఱ్ఱము మొదలగువానిపొట్టకుఁ గట్టెడి) కాసె, దట్టి.

సీ. పొట్టపట్టెడ గాఁగఁ గట్టినపెనుఁబాఁపదట్టంబుతోడ...కళా. ౩. ౬౨.

-సుకదట్టము=వస్త్రవిశేషము.

రగడ. గింటెంబులు బఱినీల్ దసలీలును...సుకదట్టములు. కవిక. ౩. ౧౯౫.

జః దట్టకెంపు.

దట్టా=దట్ట. వి. (హిం. దట్టా) ౧. సిద్దెకు వేసెడి మంటిమూఁత. (శ. ర.) ౨. బిరడా. (చి. ని)

దట్టి=దట్టీ. వి. (బ. దట్టులు, దట్లు—సం. ధటీ. క. దటి. త. తటి) కాసె, కాసెకోక.

చ. నివిడినబొజ్జపై మిగులనిద్ధపుద్రోవతిదట్టి డొల్లి రాఁ, దివిచి...ఆము. ౬. ౭౧.

గీ. తిరిగి చూచుచు దట్టిగఁదీర్చికొనుచు, మనుచ.౪. ౧౦౩.

సీ. మెఱుపుపచ్చనిదట్టి యొఱపుగాఁ గటిఁ గట్టి యపరంజిపిడిపిడియంబుఁ జెక్కి. వాల్మీ. ౧. ౧౮.

దట్టించు. స. క్రి. (త. తట్టు) ౧. తర్జించు, అదలించు; కేకవేసి అదల్చు.

ద్వి. మ్రొక్కిన దట్టించి మునినాథుఁ డతనిఁ, దక్కక తలవట్టి తన్ని...ద్వి. హరిశ్చ. పూ. ౧౧౩౫ పం.

గీ...అయ్యతివ నెచట, నడఁచి తని నన్ను దట్టించి యడిగె నతఁడు. కళా. ౩. ౧౬౧.

శా. తల్లీ తల్లియు నన్న నిన్నుఁ గినుకన్ దట్టించి రం చాత్మఁ జింతిల్లం బోకు వివేకశాలి యగువానిన్ వానరుం బెండ్లియై, ముల్లోకంబులు నెంచ సర్వగుణధాముం బుత్త్రునిం గాంచి రంజిల్లంగాఁగలవు...సమీర. ౧. ౨౨౫.

శా...దట్టించున్ గెరలించు నవ్వు రథ ముద్దండాగ్రతుండంబునం, బట్టున్...భా. రా. అర. ౨. ౧౨౯.

౨. (క. దట్రిసు, దట్టయిసు.) గట్టిగా కూరు. (వ్యవ) తుపాకిలో మందు దట్టించినాఁడు.

౩. నశింపఁజేయు, పోఁగొట్టు.

సీ. ఖురధూతగురుధూళి శరధిలీనసగాళిగుట్టు దట్టించు నారట్టజములు. వసు. ౨. ౧౫౨.

మ...అల జగత్కంపప్రదాస్తోకభీ,కరదోషాయతిశాలిఁ జుట్టుకొని లగ్గ ల్వట్టి దట్టింతునం, చరవిందాప్తుఁ డుదీచి కేఁగెఁ బ్రబలుండై మాని దాక్షిణ్యమున్. వసు. ౧. ౧౩౧.

౪. జయించు.

సీ...శ్రౌతకర్మమును దక్షత వహించిన ప్రతిస్పర్థి విఱుగ, దట్టించి నాల్గువేదములు విభాళించి బ్రహ్మరథం బెక్కి...వరాహ. ౬. ౨౦.

సీ. దట్టించినాఁడవు తస్కరకవిరాజుఁ గోలు సింగనమంత్రికొలువులోన. వై. ౧. ౧౮.

క. కట్టింతురు రుద్రునయిన, దట్టింతురు హరుల నైనఁ దలఁగనికడిమిం, గొట్టింతురు యము నైనను, బట్టింతురు రిపుల నెల్ల భటు లప్పురిలోన్. బిల్హ. ౧. ౩౬.

౫. గ్రహించు, పూను.

మ. గద దట్టించి నిశుంభుమస్తకము నక్కాలుండు వ్రేయన్...ఉ. హరి. ౧. ౩౫.

అ. క్రి. యత్నించు, పూను.

సీ. అల్లులు దట్టించి యంఘ్రులగజ్జెలు మొరయఁ దన్నుదు రోలి ముమ్మరముగఁ, బన్నిదంబులు వైచి ఫలమంజరులు గూల్చి వ్రేటులాడుదురు ప్రావీణ్య మొప్ప,...గీ...ఆకుమారులు బాల్యవిహారు లగుచు. భాగ. ౧౦ పూ. ౮౩౦.

సీ. మెఱుఁగుఁగోఱలు దుల్ల మృత్యుదేవత నోరు దట్టించి యఱకాలఁ దన్నినాఁడు. భీమ. ౧. ౧౧౦. (దట్టించు. ముద్రి. పా.)

జః దట్టన.

దట్టీ= దట్టి.

సీ. కట్టాయితంబుగాఁ గటిమండలంబునఁ దీర్చి దట్టీచేల దిండుగట్టి. కాశీ. ౪. ౧౨౧.

సీ. మొలల హొంబట్టు క్రొందళుకు దట్టీలపై రతనంపు మొలత్రాళ్లు రంగులీన. అచ్చ. రా. బాల. ౭౩.

సీ. పులితోలుకచ్చడంబులమీఁద బిగి మీఱఁ గీలించునీలిదట్టీలవారు. సుద. ౩. ౨౬౬.

దట్టుఁడు. విణ. (సం. ధృష్టః. ప్రా. ధట్టో.) ధీరుఁడు.

ఉ. పుట్టినయాఱునాళ్లకున పొంపిరివోయి జగంబు లన్నియున్, దట్టుఁడ వై జయించితి...భార. అర. ౫. ౨౨౩.

క. పెట్టియమారమ గాంచెను, దట్టుల భీమయ్యఁ బోలధరణీధవునిన్, మట్టురగండని ముమ్మయ

http://telugathesis.com

సెట్టస విలసిల్లువీరశేఖరు నరిక్ష. శివరా. ౧. ౨౫.

దడ¹. వి. (క. దడ)-గుండె మొ. వాని-చలనము; అట్టిచలనమున కనుకరణము. (దీనియామ్రేడితరూపము 'దడదడ, దడదడదడ')

ద్వి. సమిధలు దల కత్తి చను మస్త మొగము, చెమరింపఁ గూఁకటి చీకాకుపడఁగ, దడ వడంకులు గొంచుఁ జను వెల్లఁ గంద. ద్వి. హరిశ్చ. ఉ. ౧౬౯౪ పం.

క. గడగడ వడఁకుచు నుతున్నలు, దడబడ సిగ్గర గొడఁది దడదడ మనఁగా. ఉ. రా. ౪. ౨౦౩.

క. అడుగులు తడఁబడఁ బెదవులు, దడుపుచు గుండియలు పగిలి దడదడ మన...దశా. ౩. ౧౮౩.

క. గడగడ నొడలు వడంకఁగ, దడదడదడ మంచు గుండె తల్లడ మందన్. పశా. ౨. ౧౨౩.

క్రి. విణ. (క. దడదడనె. త. తడతడలెను) వడిగా, శీఘ్రముగా.

గీ...చుఱు కన, జఱజ అన దడద డనఁగఁ జెఱ చెఱ యనఁ, దీవరము కుశ్వైశము తిపురు తిపుటు, బేగిరము తుఱు తన శీఘ్ర జా గిరిశ. ఆం. భా. ౧. ౬౫.

(వ్యవ) వాఁడు దడదడ వచ్చినాఁడు.

„ వాఁడు దడదడ చదువుచున్నాఁడు.

దడ.² వి. (సం. ఘటా.) ౧. కొయ్యత్రాసు,తక్కెడ, తుల.

సీ. కిసలయంబులతోడఁ గొంగెలు దడఁ బెట్టి విరులపై నఖకాంతి విజ్జ రాల్చి. ఉ. హరి. ౫. ౫౦.

౨. దాళా. (శ. ర.)

చూ. దడకట్టు.

దడకట్టు=దాళాకట్టు. స. క్రి. (√దడ.²)-నెయ్యి నూనె మొదలగునవి తీయుపాత్రలనుగాని అవి యుంచియున్నపాత్రలనుగాని-సరియెత్తుటాలను దడతట్టునుంచి తూఁచు. (శ. ర.)

దడము=దళము. వి. ౧. సేన.

సీ...దండు దడ మనంగఁ దనరు సేన. ఆం. భా. ౨. ౨౧౦.

క. వడిఁ బురము వెడలి విడిసిన, దడములపై నడువ విఱిగి...కొందఱు బలములు రూ, పడఁగం జెడిపోయి రంత నదరినభీతిన్. భా. రా. బాల. ౬౪౩.

౨. సమూహము.

క. కొడుకులుఁ దానును గుఱ్ఱపు, దడములఁ గరిఘటల భటరథవ్రాతములం, బుడమి చలింపఁగ ద్రుపదుఁడు, గడువేసుకఁ దోడుసూపెఁ గాంతేయులకున్. భార. ఉద్యో. ౧. ౨౨౦.

ఉ. ధారలు వట్టఁ బంపు...రత్నభాం, డారము తోడ గుఱ్ఱపుదడంబులు ముంగలి పంపు... కు. సం. ౧౧. ౫౪౫.

విణ. దట్టము.

ఉ. దడముగ మర్దళధ్వనులుఁ దాళరవంబులు బిక్కటిల్ల...ఉ. రా. ౬. ౧౩౯.

దడవట. వి. కపటవ్యాపారము.

క. నటులు దడవటలు నటనలు, మటుమాయలు చాటువ గలమాటలవింతల్, గుటిలతయుఁ దెలిసి పాటుఁడు, విటవిద్యకు బిరుదు వేసి వికవిక నగుచున్. ప్రబంధ. ౬౧౪.

దడి. వి. (క. దడి. త. తట్టు. బ. దడులు, దళ్లు.) వెదురు మున్నగువానితోఁ జేర్పఱచినతడిక.

సీ. బండ్ల పెట్టింపు పై బరువు లెక్కింపుమీ దళ్లను బూన్పఁ గావళ్ల మనుపు. హరి. పూ. ౬. ౨౧.

సీ. కల్వరేకుల మిద్దె గావించి యాచుట్టు కురు
వేరుదడి గట్టి విరులదేనెఁ, బూసి...య
యా. ౫. ౯౮.

సీ...తళుకుగేదఁగిరేకుదళ్లుగట్టి.నీలా. ౩. ౩౭.

సా:దడిఁ గట్టవఁ బోవువేఁపి=ఫలము లేకయే కలహించువాని కుపమానముగ వాడుదురు.

గీ. దడిఁ గట్టవఁ బోవువేఁపిచందమునఁ బట్టి,
పరుస మెచ్చఁగ నూరుజప్రముఖుఁ బలికె.
శుక. ౩. ౩౨.

దడిగ. వి. ఖేటకము, పలక, డాలు.

మణిగణనికరము...పెం,దడిగలుఁ బడగలు దఱచు ముత్తియలై, పుడమిఁ గలయుటకుఁ బొగులాలయ మదిన్. భార. స్త్రీ. ౨. ౩.

దడిపము. వి. దుప్పటి, మేలివస్త్రము,

ఉ. బంగరుపీఁటఁ బెట్టి దడిపం బిడి రాజకు
మారి దానిమీఁదం గదియించి తూర్యనిన
దంబుల రోదసి ఘూర్ణిలంగ... వేం. పంచ.
౪.౩౩౭.(చి.ని.పా.దడివంబిడి.ముద్రి.పా.)

విణ. సన్ననిది, మృదువైనది.

ద్వి. నిడివోఁగచంద్రికనిగ్గు లల్లార్చు,దడిపంపుఁ
బావడఁ దడివాయ నొత్తి. ద్వి. పరమ.౪.
౩౧౪ పొ. ౧౮ పం.

దడిబము=దడిమము. వి. (సం. తలిమమ్. ప్రా. తలిమ) పఱపు, శయ్య.

గీ...శయ్యాఖ్య చెల్లు సెజ్జ, పఱపు దడిమము
దడిబము పాన్పు మెత్త, యన...ఆం. భా.
౨. ౧౬౩. (ప్రాఁత ప్రతి పా.)

దడిమము=దడిబము, దలిమము. వి. పఱపు. ఆం. భా. ౨. ౧౬౩.

విణ. సన్ననిది.

సీ. దడిమంపుఁ జేలలఁ దడి యొత్తి పసుపుకొం
గుల తెల్లపట్టుదువ్వలువ గట్టి.కళా. ౭. ౬౫.

సీ. కుఱుమాపుదడిమంపుఁగో [illegible]

కంపమాననితంబకాంతిసొంపు. కళా. ౪. ౧౦౫.

దడియ. వి. కొండచేరువనేల, ఉపత్యక.

ఆ. కర్షకులకు నెలవు గ్రామసీమావళి,యవ్వుల
నడవు లిండు లాటవికుల, కడవులందుఁ గొం
డదడియలు మనబోంట్లు, కింతవట్టు దెలియ
నెఱుఁగ వలయు. హరి. పూ. ౭. ౧౩౩.

దడియఁ(గఁ)బడు=దడియు. అ. క్రి.(దయకడి + పడు. స్వార్థమున) క్రిక్కిఱిసియుండు.

సీ. దండిమూలును మీఱు దడియంగఁబడక యం
తక యటు వొందు గంధర్వముఖ్యులు ...
నృసిం. ౧. ౮౦.

దడియ(డె)ము^{1}=దడ్డియము^{1}. వి. (క. దడె, దడియ.) రెండువీసెలు.

గీ. వీసె యనఁగను గన్పట్టు వింశతిపలి, దడియ
మన నల్వదిపలముల్ దగును శర్వ.ఆం.భా.
౨. ౨౬౯.

దడియ(డె)ము^{2}=దడ్డియము^{2}.

దడియు=జడియు. అ. క్రి. భయపడు, వణఁకు
జః దడియఁబడు.

దడ్డియ(డ్డె)ము^{1}=దడియము^{1}. (శ. ర)

దడ్డియ(డ్డె)ము^{2}=దడియము^{2}. వి. శరావవిశేషము, ఒకవిధమైనమూఁకుడు.

సీ. సిబ్బి మూఁకు డనంగఁ జెలఁగు శరావంబు
పరఁగు దడ్డెము సావ బళ్లె మల్ల, యనఁగను
దద్విశేషాభిధ...ఆం. భా. ౨. ౨౪౮.

దడ్డు. (వి.సం.దండః క.దడి.)శిశ్నము, మగగుఱి.

సీ. అచ్చినవానియి ల్లరికట్టఁ గాఁ జూచుఁ దా
నీయమోచిన దడ్డుఁ జూపు. రామలిం.౨౬.

చ. సడి గలవరటుగుంటుకులసంభవవేంకటభట్లు
యింటిలోఁ, వడు గని చేరవత్తు రఁటు వచ్చిన
[illegible] కేమి పెట్టునో, పిడుకలఁ బెట్టునో

మఱియుఁ బీఁటలఁ బెట్టునో ఊాలఁ బెట్టునో, తడఁబడ లేవఁద్రోలి తనద డ్డొక టడ్డము వెట్టి కొట్టునో. క్రీడా. పీఠి. ౬౮ పా.

దఢ. వి. శస్త్రవిద్యాభేదము, పదునాల్గువిధములగువిసరులలో నొకటి.

వ...దారుధాణు దఢ యుద్దడ యాంత్రటీక... మొదలగుపదునాలుగువిసరులు...ప్రబంధ. ౪౮.

వ...దఢ ధారు ధాణు ఆంత్రటీక టీక...మొదలగు విసరులును...మల్లుపు. ౩. ౬౮.

దణా. వి. (సం. దళః) సేన. (చూ. దణాపెద్ద, దణాయఁడు.)

జః దణాపెద్ద, దణాయఁడు, దణి.

దణాపెద్ద. వి. (దణా + పెద్ద) సేనానాయకుఁడు, సేనాధిపతి.

భుజంగప్రయాతము. దణాపెద్దయాజ్ఞన్ సుధాభుగ్విరోధ్యగ్రణీసేనలన్ మించె గంభీరభేరీ, ధణంధాణముల్...ఉ. రా. ౨. ౨౪.

దణాయఁడు. వి. (దణా + నాయఁడు) ౧. సేనాని, కుమారస్వామి.

చ. పడమటిగాలి వెట్ట నొకపారియుఁ గ్రోలమి నీరసంబులై, జడిసినచిల్వగుంపు నొకసారియు మ్రింగమి సొమ్మసిల్లి మ్రాన్పడినగుఱాని నొల్లనిదణాయనికిం దనవాహనంబులన్, బడిబడి యంపెనో యమరభర్త యనం దగె దావధూమముల్. శుక. ౩. ౪౪౮.

౨. పరాకు దెల్పువాఁడు, ప్రతీహారి.

పంచచామరము. దణాయలు న్దలారులుం ముదంబునన్ క్రమంబుగా, క్షణక్షణంబునన్ బరాకు సారె సారెఁ దెల్పఁగా, రణాంగణావధీరితారిరాజరాజితైౖ శుభే, క్షణక్షణాభివీక్ష్యరక్ష్యసత్కవీంద్రపాలియై. కృష్ణ. ౨. ౧౨. (సేనానాయకుఁడు అని శ. ర.)

దణి. వి. (√దణా. సం. ధనీ. క. దణి) ౧. ప్రభువు, ఱేఁడు (శ. ర) ౨. సేనానాయకుఁడు.

సీ...దళపతినామము ల్గగుఁ బడాలు, దళవాయి పడవాలు దణి యనంగను...ఆం. భా. ౨. ౧౮౪.

దత్తకుఁడు. సం. వి. అ. పుం. దత్తపుత్త్రుఁడు.

దత్తము. సం. విణ. (అ. ఆ. అ) ౧. ఇయ్యఁబడినది. ౨. ఉత్సృష్టము, విడువఁబడినది. వి. అ. న. దానము, ఈవి.

దత్తశుల్కా. సం. వి. ఆ. స్త్రీ. ఎవతెనిమిత్తము శుల్కా మీయఁబడెనో యట్టివధువు, ఓలి యిచ్చి తెచ్చికొన్నస్త్రీ.

దత్తాత్రేయుఁడు. సం. వి. అ. పుం. ఒకముని. (ఇతఁడు అత్రిమహామునికి అనసూయయందుఁ బుట్టినవాఁడు.)

దత్తానపకర్మము. సం. వి. న్. న. దానము చేసినతర్వాత అది అశాస్త్రీయ మని తెలిసి మరల దానిని పుచ్చుకొనుట. (ఇది అష్టాదశవివాదములలోనిది).

దత్తాప్రదానికము. సం. వి. అ. న=దత్తానపకర్మము.

దత్తి. వి. చెప్పినట్లు నడచుకొనువాఁడు, బంటు.

ద్వి. మీదత్తి మీప్రాఁత మీధర్మకవిలె, మీదాసు ననుఁ గావరే దయతోడ. బస. పు. ౪. ౧౦౨౨ పం.

దత్తి. సం. వి. ఇ. స్త్రీ. ఈవి, దానము.

దత్తు. వి. విధము, రీతి; ఒప్పు.

సీ. క్రమమునఁ బువ్వుగుచ్ఛముమీఁద మగతేఁటిమొత్తంబు వ్రాలెడుదత్తు మీఱి. గీ. నీరజారాతిబింబము ... గ్రసించెనురాహువు [illegible] ౫. ౩౧౩.

http://telugothesis.com

వ...నిదురలేమిం దేలగిలుకడకన్నులం గనుపట్టుకట్టెఱ్ఱ మఱుంగుపఱచుటకు ఘటియించినచలువకలువవిరిబంతులు హత్తించుదత్తులును ...ప్రబంధ. ౭౮.

దత్తు². వి. (సం. దత్తం) స్వీకారము. (శ. ర.)

దత్తు. సం. వి. త్. పుం. దంతము, పల్లు.

దత్తుఁడు. సం. వి. అ. పుం. ౧. దత్తపుత్రుఁడు పెంపుడుకొడుకు. ౨. దత్తాత్రేయుఁడు. ౩. వైశ్యులనామాంతమున గుప్తశబ్దమునకు మాఱుగాఁ జేర్పఁబడెడియుపాధి.

శ్లో: శర్మా దేవశ్చ విప్రస్య వర్మా త్రాతా చ భూభుజః, భూతి ర్దత్తశ్చ వైశ్యస్య దాసః శూద్రస్య కారయేత్. (ఉద్వాహతత్త్వము-కల్ప.)

దత్త్రిముఁడు. సం. విణ. (అ. ఆ. అ.) దానముచేత పొందఁబడినవాఁడు. (దాసుఁడు మొ.) వి. అ. పుం. దత్తపుత్రుఁడు.

దదత్. సం. శత్రు. ఇచ్చుచున్న.

దదనము. సం. వి. అ. న. ఈవి, దానము.

దదము. సం. విణ. (అ. ఆ. అ.) ఇచ్చునది.

దద్దడము= దద్దళము. వి. బోడిమిద్దె, అల్పశిలాకుటీరము; చిన్నగుడి, దేవాలయము.

గీ. అట్టివెనువానలోన సరోభిధానుఁ, డొకనికిని బ్రయాసంబున నొదిఁగియుండఁ, జాలునల్పాంతరావకాశంబుతోడి, కడప గలయొకరాతిదద్దడముఁ జేరి. పరమ. ౧. ౮౨.

చ. మెఱుఁగుఁగడానిదద్దడపుమెట్టుపయిన్ దశకంధరుండు క్రొం, దఱుచిగురాకుఁబోఁడు లిరుదారుల రా నడఁ దూలియాడున, త్తఱి ... చం. రా. ౨. ౨౫.

ద్వి. కామారినగరోపకంఠదేశమున, దా మతియొక్కదద్దడ ముండు నందు, లో నొక్కక్షేత్రపాలునిస్వరూపంబు. పండిత. పర్వ. [illegible]

౨. ఫిరంగులు మున్నగుయుద్ధసాధనములు నిలిపెడిబాతిమిద్దె.

సీ. వంకదారకుఁ జేరి వాకిటిదద్దడంబులు సెర్చి కొమ్మల మోకు వైచి. ఉ. హరి. ౩. ౩౪. ("వాకిటిబద్దకంబుల"అని వ్రాతప్రతి, వావిళ్ల ప్రతి పా.)

సీ. దంచనంబులును దద్దడములు సొత్తించి పలుగాఁడితలుపులు బలుపుచేసి. ఉ. హరి. ౨. ౯౨.

దద్దటిల్లు(లు)=తత్తటిల్లు, దద్దఱు, దద్దిల్లు. అ. క్రి. (ఇందు శకటరేఫ మని చి. ని, శ. ర. ప్రయోగములందు లఘురేఫము కూడ కన్పడుచున్నది. నిర్ధారకము లేదు.)

౧. తబ్బిబ్బుపడు, వ్యత్యయమునొందు.

సీ...వాణి హాసంబుతోఁ గ్రక్కునఁ గ్రమ్మతి కౌఁగిలించి, యింతలోనన యూర యెన్ని తబ్బిబ్బులు దద్దటిల్లకుఁ డంచు ధవునివీపు. గీ. చఱిచి ...కళా. ౫. ౨౪.

సీ. కడపటఁ బ్రాణాంతకాలంబు రాఁ జైని శ్లేష్మరోగంబుల జీర్ణు లగుచు, దేహంబు లెఱుఁగక దీనభావంబులఁ గడు దద్దటిల్లంగఁ గాలభటులు. సానందో. ౨. ౩.

౨. సంభ్రమమునొందు, కంగారుపడు; అదరిపడు, త్రుళ్లిపడు; భయపడు.

ఉ. కాంత యనంతరంబ మణికంధరుఁ గన్గొని నీ విఁకన్ విని, శ్చింతత దేవి కర్ణముసేయుము కొంకక దద్దటిల్ల కొ, క్కింతయు శంకలేక ...కళా. ౪. ౧౭౩.

గీ. వెనుక ముందఱ నిరుచక్కి వేఁటలోన, సందఱుందఱుఁ ద్రోలిన సెచటు సేని, తప్ప సెగసినఁ దాఁకినఁ దద్దటిలక, పిట్టసేయుదు మడ డేఁగఁ బట్టి యైన. చంద్రా. ౨. ౭౮.

గీ. దివమునను సంజకడ యంచు దివ్వె లెత్తు,

దద్దఱిలినట్లు నడుకేయి ప్రొద్దు వోడిచె, నసెడుమతిఁ బాఁచిపనులు చేయంగఁ బూను, వలపువెట్టికిఁ జిక్కి యవ్వనజగంధి. శుక. ౨. ౫౬౧.

క. ఇద్దఱిలోపల నెవ్వతె, దద్దఱిలక యతని ధైర్యధనముఁ గొనెడు నా,ముద్దియకే యీబిరుదుల, పద్దులు దగు నిది నిజంబు భామినులారా. వాశ్రీ. ౩. ౮౧.

ఆ. అంజె నళికె వెఱచె సదరె దద్దఱె దద్ద, ఱిల్లె జడిసె ననఁగఁ జెల్లు భయముఁ, జెందె ననుటుకాఖ్యలు...ఆం. భా. ౩. ౯౨.

దద్దఱు= దద్దఱిల్లు.
(భయపడు)

ఆ...దద్దఱెదద్ద,ఱిల్లె...అనఁగఁ జెల్లు భయముఁ జెందె ననుట, కాఖ్య...ఆం. భా. ౩. ౯౨.

సీ. తల యెత్తి చూడఁ డెవ్వలనఁ బగస్త్రీల ధైర్యంబు విడఁ డెట్టిదద్దఱుటల. పాండు. ౨. ౬.

దద్దలిక. వి. ధైర్యము.

సీ. పులిమీస లాడిసి దద్దలిక నుయ్యాల లూఁగు గండుమీఱినకోడెదండిమగలు. సానందో. ౩. ౫౩.

దద్దళము=దద్దడము. (శ. ర.)

దద్దిర్లు=దద్దఱిల్లు.(శ.ర.)

దద్దు=దద్దురు. వి. (సం. దద్రుః. ప్రా. దద్దు. క. దద్దు.) ౧. చీమ మున్నగునవి కుట్టుటచేతను పైత్యముచేతను బెత్తము మొదలగువానితోఁ గొట్టుట మున్నగువానిచేతను కలిగెడువాఁపు.

సీ. బలుకట్లు దద్దు లేర్పడుభుజార్గలలతోఁ నలఁగిన చలువదువ్వలువతోడ. ఉ. రా. ౫. ౨౦.

సీ. జవరాలినునుకీలుంజడవేటుదద్దు ముద్దుల వెన్ననను కవదోనలు మెఱయ. శశాం. ౫. ౧౪.

౨. కణఁతి.

ద్వి. బరుసుమీసము చెక్కు

నుఱుకుబొద్దును మేన నొదవినదద్దుఁ, బిల్లికన్నులు బల్ల పెరిఁగినకడుపు. నవ. ౩. ౧౦౩ పొ. ౧౯ పం.

జ: దద్దుఁగంబళి.

దద్దుగంబళి. వి.(దద్దు + కంబళి)కంబళివిశేషము.

వ...రత్నకంబళములు దద్దుఁగంబళులు ... ప్రబంధ.౬౦౫.

దద్దురు=దద్దు.

సీ...దద్దురం చనఁగను దద్దనంగ, దద్రువు వెలయు...ఆం. భా. ౨. ౧౩౧.

దద్రుఘ్నము. సం. వి. అ. పుం. చక్రమర్దము, తంటెపుఁజెట్టు.

దద్రుణము. సం. విశ. (అ. ఆ. అ.) దద్దురులు గలది, దద్రురోగము గలది.

దద్రువు. సం. వి.ఉ.స్త్రీ.దద్దురు, రోగవిశేషము.

దధత్. సం. శత్ర. ౧. ధరించుచున్న. ౨. పోషించుచున్న.

దధము. సం. విశ. (అ. ఆ. అ) ౧. పోషించునది. ౨. ధరించునది.

దధానము. సం. విశ. (అ. అ. అ) ౧. ధరించుచున్నది. ౨. పోషించుచున్నది.

దధి. సం. వి. ఇ. పుం. సరళమనుధూపద్రవ్యము. (వై. ని.) న. ౧. పెరుఁగు. ౨. వస్త్రము. (వాచ.) ౩. మద్ది. (శ. ర.)

దధికూర్చిక. సం. వి. ఆ. స్త్రీ. ఆమిక్ష, కూడు, కాఁచినపాలలో పెరుఁగు కలుపఁగాఁ గలుగు విఱుగు.

దధిచారము. సం. వి. అ. పుం. మంథానదండము, కవ్వము.

దధిజము. సం. వి. అ.న.-పెరుఁగువలన బుట్టినది-నవనీతము వెన్న.

దధిత్థము. సం. వి. అ. పుం. కపిత్థము, వెలఁగ‡.

దధిత్థాఖ్యము. సం. వి. అ. పుం. సరళద్రవ్యము, ధూపద్రవ్యభేదము.

దధిపుష్పి. సం. వి. ఈ. స్త్రీ. కోలశింబి, కంబళిచిక్కుడు‡.

దధిపుష్పిక. సం. వి. ఆ. స్త్రీ. తెల్లదింటెన, శ్వేతాపరాజిత‡.

దధిఫలము. సం=దధిత్థము.

దధిశోణము. సం. వి. అ. పుం. గోలాంగూలము, ఒకజాతికోఁతి. (త్రి. ని.)

దధిసారము. సం. వి. అ. పుం. నవనీతము, వెన్న.

దధిస్నేహము. సం. వి. అ. పుం. ౧. కద్వరము, మజ్జిగతేట. (విల్యమ్సు) పెరుఁగుమీఁదిమీఁగడ? ౨. నవనీతము. (వాచ).

దధిస్వేదము. సం. వి. అ. పుం. తక్రము, మజ్జిగ.

దధీచాస్థి. సం. వి. ఇ. న. ౧. ఇంద్రునివజ్రాయుధము. ౨. వజ్రమణి, మగఱాయి.
ఇశ్లే: దధీచ్యస్థి.

దధీచి. సం. వి. ఇ. పుం. ఒకానొకముని. (దేవతలకాయుధములుగాఁ దనయెముక లొసంగి మహాదాత యని ప్రఖ్యాతి వడసినవాఁడు.)

దధీచుఁడు. సం. వి. అ. పుం=దధీచి.

దధ్యమ్లము సం. వి. అ. పుం. ఉప్పు నెయ్యి నువ్వులు మినుములు వేసి ఉడికించిన పెరుఁగు.
శ్లో: దధ్యమ్లోలవణస్నేహతిలమాషవిపాచితమ్.
(వై. ని.)

దధ్యాకరము. సం. వి. అ. పుం. పెరుఁగుసముద్రము.

దధ్యాని. సం. వి. ఈ. స్త్రీ. సుదర్శనలత.

దధ్యుదకము. సం=దధ్యుదము.

దధ్యుదము. సం. వి. అ. పుం. పెరుఁగుసముద్రము.

దధ్యోదనము. సం. వి. అ. పుం. న. మిరియములు మున్నగువానితోఁ పొఁగిచి పెరుఁగుతోఁ కలిపిన అన్నము.

దనియాలు. వి. బ. (సం. ధనికః. ప్రా. ధనిఆ. క. దనియ. త. తనియా.) కొత్తిమిరివిత్తులు, ధాన్యాకము.

దనియు. స. క్రి. (త. తణి) కూడు, సంగమించు. (శ. ర.)
జ: దనివు.

దనివు. వి. (√దనియు. త. తణివు.) కూడిక, సంగమము.

గీ. దనివు మొదలైనఁ జిగురొత్తుతమకమునకుఁ,
బ్రాఁకువెట్టుచు మగుడఁ బైఁబడుచు నింతి,
వింతభంగుల కెలయించి వెకలిఁ జేసి, యభి
మతక్రీడనములకు నలవరింతు. భార. విరా.
౨. ౩౧౦.

దనుక=దాఁక. అవ్య. ద్రు. (√దనుకు. క. తనక, ఇది దనుకుధాతువుయొక్క తుమున్నంతరూపమైనను ప్రయోగములయందు 'పర్యంతము' అను అర్థమున వాడఁబడుచున్నది. "దనుక" యే 'దాఁక'గా మాఱియుండును.) వఱకు, పర్యంతము.

గీ. ఇంక నొక్కటి వినుము పూర్ణేందువదన,
వ్రతము చెడ సౌఖ్యమైనను వలయుఁ గలు
గ, వాంఛితము దీఱ నను నీవు వదలఁ జెల్ల,
దేను నిను సమ్మతిలఁ జేసి యేఁగుదనుక. మ
నుచ. ౩. ౧౦౩.

ఆ... తేఁటికదుపు లామనిఁ దలమూపెఁ, జూపు
దనుక నెల్లచోటఁ దోఁట, యందుఁ దాను
యగుచు...పారి. ౩. ౫౧. (చూపుదను
కన్=చూపునంతవఱకు అని భావము.)

దనుకు(నుక్కు). స. క్రి. పొందు.

చ. వను బిగియారఁ గౌఁగిట మనం బలరారఁ గఁ జేర్చి మోదమునుం, దనుకఁగ నంచితాధర సుధారస మిచ్చి...భాగ. ౧౦. ఉ. ౩౪౩.

ఉ. తాన... వగలపోక యైనయట్టిదు, స్తనపుటు నిక్కు కొల్లఁబాటు దన్కుఁ డించు కేనియక్క్. భార. స్త్రీ. ౧. ౪౯. ('ఒల్లఁబాటుఁదన్కుఁడు' ముద్రి. పా.)

సీ. జగ మెల్ల గెలువఁ గెంజిగురుటాకుజిరావ జీరున కిదిగదా జీవగఱ్ఱ. గీ. యనక కినుకి శిఖాకృతి దనుకఁ దిట్టి, సమరపతి పంపఁ దనదు డెందము గలంప, వచ్చురుచిరోరురంభ యౌవనవిజృంభ,మానసంరంభ రంభ నిష్టాని వరుఁడు. చం. రా. ౩. ౪౫.

(చ) సహించు.

క. ముందటియుత్పాతములకు, డెందంబుల నోర్చి యిప్పటికిఁ బాయఁగ లేకిం దుండఁగ మన కిమ్మాడ్కిం దనుకఁగరానికడిఁది డెప్పర మొందెక్. హరి. పూ. ౬. ౧౧.

(ట) అనుభవించు.

సీ. ఆత్మసాక్షాత్కార మై యున్నయతనికిఁ దమయౌవనంబులు దన్కనిచ్చి. కవిరా. ౧. ౯౨.

జః దనుక, దాఁక.

దనుజవిద్వేషుఁడు. సం. వి. ష. పుం. ౧. వేలుపు, దేవత. ౨. విష్ణువు.

దనుజారి. సం. వి. ఇ. పుం. ౧. వేల్పు, దేవత. ౨. విష్ణువు.

దనుజుఁడు. సం. వి. అ. పుం. -దనువుపుత్త్రుఁడు- అసురుఁడు, తొలివేల్పు.

ఇట్లే: దనుపుత్త్రుఁడు, దనుసంభవుఁడు, మొ.

దనువు. సం. వి. ఉ. స్త్రీ. దక్షునికూఁతులలో నొకతె. (కశ్యపునిభార్య, దానవులతల్లి.)

దప్పము. విణ. (క. దప్ప, దొడ్డ.) దట్టము.

ఉ...ఎట్లు దాఁటితే, యీవిరిదేనెవాఁకగము లీతెలిదప్పపుఁగప్పురంపుబల్దీవులు...భాను. ౩. ౪౦. (శ. ర. పా. "దట్టపుఁగప్పురంపు" ముద్రి. పా.)

దప్పర. విణ. (క. దప్ప నే=మోటైనది) కఱకు, మోటైనది.

ద్వి. ములుగత్తి నుచ్చుఁగోకలుఁ జూడుఁగోడుపు, మొలతిత్తి నిడి దొడ్డమొలకచ్చ గట్టి, గాలి దప్పరవెండ్రుకల్ దూలి యాడ, నీల వెట్టుచు...బస. పు. ౩. ౧౧౯ పం. (దబ్బఱ అని క్రొత్త ప్రతి పా.)

దప్పళము. వి. రెండు మూఁడుకాయదినుసులు చేర్చి పలుచగాఁజేసిన వ్యంజనవిశేషము, పులుసు.

ఉ. దప్పళ మెత్తి పంక్తులకుఁ దప్పక వడ్డన నీవు పూనుచో, గుప్పున రొయ్యగారిచటుఁ గొట్టె...పార్వ. ౫. ౧౨౭.

దప్పి=దప్పి, దప్పిక. వి. (√దయ్యు) ౧. గ్లాని, శ్రమ, బడలిక.

క. పాండవబల మల్పం బైయుండం గృష్ణుఁడు ధనంజయుండును దప్పిం, బెండువడఁగ... భార. శల్య. ౧. ౩౦౯.

చ. నిలుపఁగ రానియుక్కిసయు నెమ్మెయి నెక్కొనుదప్పి పెంపుఁ జే,వెలుఁగునఁ జూచు చూపుఁ గలవృద్ధమహీసురుఁ డమ్మహీశ్వరుక్. విక్ర. ౨. ౧౫౫ ఉ. రా. ౩. ౨౪౬.

క. పదములు తొట్రుపడంగా,వదనంబున లేని దప్పి వాతెఱ యెండం, గదియఁగ వచ్చి వసంతుఁడు, హృదయమున భయంబు దోఁపని ట్లని పలికెక్. విక్ర. ౮. ౩౪.

౨. నీరువట్టు, పిపాస, దాహము.

ఉ...సలిలంబు దప్పి వోఁ, దాఁగినవారి కిం పగునె తన్నును దియ్యఁదనంబు వాసవా

రోగముఁ గల్గెనేని విహగోత్తమ నిర్గలవారిపూరముల్. నైష. ౨. ౯౧.

సీ...వలకాఁక పెనుదప్పి వదలు పెట్టు. నీలా. ౨. ౩౬.

దప్పిక. వి. (దప్పి + ఇక-స్వార్థమున.) దాహము, పిపాస.

దప్పికిచ్చు=దప్పిపోవుటకునిచ్చు.

సీ. గుడ్డులు మిడికించుకొని దప్పికి మ్మనుఁ దమవారి నొక్కచేతాళమాళి. కువల.౨.౧౫౦.

సీ. దప్పికి మ్మన మది దప్పినదా యనుఁ జెంబుఁదెమ్మనినఁ గుచంబె యనును. హంస.౫.౭౦.

దప్పిగొను=డప్పిగొను. అ. క్రి. (దప్పి + కొను) పిపాసితుఁడగు, నీరువట్టుగలవాఁడగు.

గీ. దప్పిగొన్నట్టివారి కాదప్పి దీఱ, సలిలపూరంబు హితవో యాజ్యంబు హితవో. నైష. ౪. ౫౨.

దబదబ. వి. తలుపుకొట్టుట, మొత్తుట మొదలగువానియం దగుధ్వని కనుకరణము.

(వ్యవ.) తలుపులు దబదబ ఎంతకొట్టినను ఎవ్వరును పలుకలేదు.

„ వాని నందఱు కలిసి దబదబమొత్తినారు.

దబ్బ[1]. వి. నారంగవిశేషము. (దీని భేదములు:- నారదబ్బ, పుల్లదబ్బ, తియ్యదబ్బ, దూదిదబ్బ, మొ.)

గీ. పనసపండులు దబ్బపండ్లనఁటిపండ్లు. నీలా. ౨. ౪౬.

దబ్బ[2]. వి. (త. తప్పై.) పెదురుబద్ద, వేత్రము. (చూ. దబ్బవాఁడు.)

వ...అప్పాపాత్తుల...మడమతాఁకులం బఱచియుం బెడచేతులం జఱచియుఁ బచ్చదబ్బల నొదియు ... ఇట్లధికావస్థలం బెట్టుచు... సానందో. ౨. ౨౪ పా.

మ. పలుమాఱుఁ సముఖా యటంచుఁ బలుదబ్బ ల్వాని వేర్వేఱ దిక్తలరాజన్యులనెల్లఁ గంచుకులు వక్కాణింప...చంద్ర. ౧. ౧౧౩.

జ: దబ్బవాఁడు.

దబ్బ[3]. వి. (సం. దర్భః, ప్రా. దబ్భో) కుశ.

గీ. కొన్నె ద బ్బన దర్భ యగు న్మహాశ.ఆం. భా. ౨. ౨౮౭.

జ: దబ్బపాన్పు, దబ్బయుంగరము,దబ్బవ్రేలు, దబ్బసంబెల.

దబ్బడము. వి. మూఁకుడు. (శ. ర.)

జ: దబ్బడించు.

దబ్బడించు. స. క్రి. (√దబ్బడము) ౧. మూఁకుటితో మూయు. ౨. చేతులతోఁ జఱచు.(శ.ర.)

దబ్బనము. వి. పెద్దసూది, గోనెలు కుట్టెడుసూది.

సీ. సూది యంచనఁగను నూచి యౌ నది గొప్ప యైన దబ్బన మన నలరుచుండు. ఆం. భా. ౨. ౭౫.

దబ్బపాన్పు. వి. (√దబ్బ[3]) దర్భశయ్య.

సీ. చెంగల్వవిరిశయ్య నంగ మొత్తుట కుల్కుబిబ్బోకరాశికా దబ్బపాన్పు. పాంచా. ౩. ౨౩.

దబ్బయుంగరము. వి. (√దబ్బ[3]) పవిత్రపుముడివలె బంగారముతోఁ జేసినయుంగరము.

ఉ...కమలాక్షునియంగుళిదబ్బయుంగరం,బప్పరకాలుఁ డెంతయును నారసి చూచి మనంబులోపలన్. పరమ. ౪. ౨౦౭.

దబ్బఱ=డబ్బఱ. వి. ౧. బొంకు. అసత్యము.

మ. కడుఁ జోద్యం బిది పంచభూతపరిపాకప్రపచైతన్య మీ,యొడలే యాత్మనుసత్యవాదు

లఁట యోహో నా స్త్రీకుల్ దేహముం,బడఁ
గా నాత్మయు వేఱ యుండు నని దబ్బ
ఱ్లాడువా రా స్త్రీకుల్, పుడమిం బూజ్యులు
నైనవార లఁట యీబొంకుల్ వినం బోలు
నే. ప్రబోధ. ౨. ౩౨.

ఉ...బే,తాళుఁడు వచ్చి డగ్గఱిన దబ్బఱ గా
వొకదెబ్బదీయఁగాఁ, జాలుదు రేమి చెప్ప
...విజ. వి. ౧. ౧౦.

క...గొబ్బున నొకముద్దఁ జేసికొని మ్రింగుఁ
జుమీ, దబ్బఱలఁగఁ జూడకు మో,యబ్బా
...నీలా. ౨. ౫౫.

౨. మోసము.

గీ. విని పుడమిఱేఁడు లెంతయు వెఱఁగుపడు
చు, నద్దిరా కొండ కుద్దియై కొద్ది గాక,
యున్నవిలు దెచ్చి యందఱ బన్న మొందఁ,
జేసెఁ బో ర్వీఁడు దబ్బఱ చేసి నేఁడు.
అచ్చ. రా. బాల. ౧౮౩

౩. నిందావాక్యము.

గీ. తోడికోడ లటంచును దోడిచెలిని, దబ్బఱ
లె తిట్టు నొక్కతె దాని తనదు, కోడ లం
చును జెక్కిలి గొట్టె నొకతె, మదిరఘూ
ర్ణన గోపికామానవతులు. దశా. ౯.
౧౨౫.

సీ. ధర్తరాజు లటన్న దబ్బఱలే తిట్టుఁ గంబ
మయ్యె యటన్నఁ గ్రాసి యుమియు. శుక.
౩. ౪౯.

౪. తప్పు.

క. వనజభవుఁ డవయవమ్ములు, దనరార సృజించి
సావధానమతి న్గన్గొని కా నొక్కటె దబ్బ
ఱ, యని బుజ యిడుపగిది నాభి యంగన
కలరున్. చంద్రా. ౪. ౧౩౨.

౫. విపత్తు.

ద్వి. పనసుఁ దెలింగి దబ్బఱ వచ్చె ననుచు.
రంగ. రా. యు. (శ.ర.)

విణ. ౧. అసత్యమైనది, కల్ల; కృతకము, తెచ్చి
పెట్టినది.

ద్వి. తగు నీకు దమయంతి దమయంతి కీవు,
దగుదువు నామాట దబ్బఱ గాదు. ద్వి.
నల. ౧. ౩౮౬.

ఉ. దబ్బఱ కానుమాట వనితామణి కాను మె
ఱుంగుజాళువా,గుబ్బలి తేనికోట వలిగుబ్బె
తచన్గవ...కువల. ౩. ౩౧.

చ...అలధూర్తచకోరశుకాగ్రగణ్యముం, దన
గృహసీమ నుంచుకొని దబ్బఱసెయ్యము
నిబ్బరంబుగన్. శుక. ౩. ౫౪.

మ...ఆప్తాదితో, పణమా దబ్బఱ సత్యమా
హులి గణించన్ వాని కద్రిస్తనీ. హంస.
౫. ౧౧౧.

౨. బొంకువాఁడు, అసత్యమాడువాఁడు.(శ.ర.)

౩. మోసగాఁడు.

క. గుబ్బలి ద్రిమ్మరి సింగము, దబ్బఱరక్కసుఁడు
న న్గొదవ పల్కుటయున్, దబ్బున వింటివి
గద యిది, గొబ్బున నీ వరిగి దొరకు గుఱు
తుగఁ జెపుమా. అచ్చ. రా. సుం. ౮౦.

క. నెఱయంగా నీఛందము,తెఱఁ గెఱుఁగక
కవిత చెప్పఁ దివురునతఁడు ద,బ్బఱ చీకు
చీకుగుఱ్ఱము, బఱపినగతి నిఖిలహాస్యపద
నిరతుఁ డగున్. కవిజనా. సంజ్ఞా. ౧. ౪.

౪. భయంకరము.

సీ. పఱచుంచుఁదలలును బఱుఁకులు దబ్బఱమిడి
సినగ్రుడ్డులు బడఁకి చెవులు.కు.సం.౬.౬౯౪.

జః దబ్బఱకత్తియ,దబ్బఱకాఁడు,దబ్బఱయాటు,
దబ్బఱి.

దబ్బఱకత్తియ(త్తె.) విణ. (√దబ్బఱ) దబ్బఱ
లాడునది. (శ. ర.)

దబ్బఱకాఁడు. విణ.(దబ్బఱ + కాఁడు) ౧.దబ్బ
ఱలాడువాఁడు, అసత్యమాడువాఁడు.

[illegible] సత్యవాక్యత్వ మ్యాదేశం దబ్బఱ

కాఁడవైతిగద యింకేరీతి సైరింపుదున్.
శుక. ౨. ౨౯౯.

క. కొఱఁతవడుఁ దొంటినోములు, దఱుఁగున్
మఱి బ్రతుకునెండ్లు తలఁగును సిరి దబ్బఱ
కాండ్రకు ...అచ్చ. రా. అయో. ౩౨.

౨. మోసగాఁడు.

గీ. నిన్న నే నన్ను మొఱఁగి నాచిన్నదాని, న
క్కటా యోడరేవున నమ్మికొందు, వేమి
టికో జాఱవిడిచితి వింతె కాని, యంతదబ్బ
ఱకాఁడ వీ వౌదొ కాదొ. శుక. ౩. ౩౭.

౩. విలాసవంతుఁడు.

గీ. చాఱపప్పును గసగసల్ జాజికాయ, సెనగ
లనుములు పత్రియు మునగపువ్వు, కొబ్బె
రయు మందపాలతోఁ గూర్చి త్రావి, యు
బ్బుదబ్బఱకాఁడునీ కబ్బుటగునె. ప్రబంధ.
౬౪౧.

దబ్బఱయాట. వి. (√దబ్బఱ) విలాసక్రీడ.

చ...పరిపంథుల నుద్ధతిఁ గూల్చి కూల్చి యు,
గ్గడు వగు నెత్తురుల్ బహుళ గైరికధారలఁ
బోల నారదుం, డుడుగక కుంచె వీచుచును
నుబ్బున దబ్బఱయాట లాడఁగన్. హరి.
ఉ. ౭. ౧౯౭.

దబ్బఱి. విణ. (దబ్బఱ + ఇ³.) దబ్బఱకాఁడు, దబ్బఱకత్తె. (శ. ర.)

దబ్బవాఁడు. వి. (√దబ్బ²) మేదరవాఁడు. వెదురుబద్దలతో బుట్టలు మొ. అల్లుకొని జీవించు ఒకజాతివాఁడు.

దబ్బప్రేలు. వి. (√దబ్బ³) పవిత్రపుప్రేలు, అనామిక.

గీ. దబ్బప్రేలియుంగరము మేదావిబొట్టు, మడుఁ
గు పేలికపిరిచుట్టు బెడఁగు గాఁగ, వడుఁగు
చందంబు...హరి. ఉ. ౧౦. ౨౩౩.

దబ్బసంబెళ. వి. (√దబ్బ³) దర్భలతోఁ జేసిన సజ్జవంటిపాత్రము, దబ్బసంచి. (శ. ర.)

గీ. జాఱుబొజ్జయు నునుదబ్బసంబెళయును, జె
త్తగొడుగును జక్కఁ దాల్చి కుతుకమున.
హర. ౭. ౧౨.

దబ్బాటు= డబ్బాటు.

దబ్బిచిప్ప. వి. తాటిచెట్టు బ్రద్దలుచేయునపుడు పయోగించెడుసాధనవిశేషము. (శ. ర.)

దబ్బు=డబ్బు¹. స. క్రి. ౧. చెప్పు.

ఉ. ఉల్లములోన నే మనుచు నుందువొ యే
నొకదబ్బు దబ్బెదన్. సారంగ. ౧. ౭౧.

౨. బొంకు.

సీ. ఎంత సేసినది నేఁ డిది విన్నఁ గన్నఁ జో
ద్యము గాదె మఱి దబ్బు దబ్బిన నిట్టువలె
నుండవలె మెచ్చవలదె యిందులకు ...సా
రంగ. ౩. ౨౦౫.

వి. ౧. మాట.

ఉ. ఉల్లములోన నే మనుచు నుందువొ యే
నొకదబ్బు దబ్బెదన్. సారంగ. ౧. ౭౧.

౨. బొంకు.

సీ. ఎంత సేసినది నేఁ డిది విన్నఁ గన్నఁ జో
ద్యము గాదె మఱి దబ్బు దబ్బిన నిట్టువలె
నుండవలె మెచ్చవలదె యిందులకు ...సా
రంగ. ౩. ౨౦౫.

౩. దబ్బడము, మూఁకుడు (శ.ర.); మూఁత.

సీ. అన్న మొప్పుగఁ గప్పి యటికదబ్బుగ మూసి,
గడియవోయినయంత గవ్యఘృతము (చి. ని,
చి. కి.)

జః దబ్బుడు, దబ్బువెట్టు.

దబ్బుడు. వి. (√దబ్బు) మూఁత, దబ్బడము. (చి. ని, శ. ర.)

దబ్బున. క్రి. విణ. ద్రు. (√దబ్బు) శీఘ్రముగ.

క. గుబ్బలి ద్రిమ్మరిసింగము, దబ్బఱరక్కసుఁడు
న గ్గొదవ పల్కుటయున్, దబ్బున వింటివి
గద యిది, గొబ్బున నీ వరిగి దొరకు గుఱు
[illegible] చెప్పుమా. అచ్చ. రా. సుం. ౯౬.

క. గొబ్బున లేచి బుజంబులు, దబ్బునఁ జఱచు
కొని...నీలా. ౩. ౬౨.

దబ్బర = డబ్బర. వి. గిన్నె.

చ. గరిత యొకర్తు హేమచషకంబునఁ జందురు
నీడఁ జూచి హా, వెఱవక గిన్నెలో నిఱికి
వీఁడు హరింపఁగఁ జాగె సీధు వీ, సెఱ వగు
దొంగఁ బట్టుకొని నేఁడుమొదల్ పదియా
ఱు వ్రక్కలై, ధరఁ గృశియింపఁ జేతు నని
దబ్బరలోన మథించెఁ జేతులన్. రుక్మి.
౩. ౯౨.

దబ్బవెట్టు. స. క్రి. (దబ్బ+పెట్టు) మాయు.

ఆ. మగనిరాక యెఱిఁగి మగువ యొయ్యన అంత్య,
మగనిఁ దెచ్చి యింటిమఱుఁగునందుఁ, గల్ల
గోలెమునను గదియించి యామీఁద, గంప
దబ్బవెట్టెఁ గదలకుండ. భల్లా. ౧. ఆ. ౪. ౮.

దభ్రము. సం. విణ. (అ. ఆ. అ.) సూక్ష్మము, అల్పమైనది, సన్నము. వి. అ. పుం. సముద్రము.

దమకర్త. సం. విణ. (ఋ. ర్త్రీ. ఋ) శాసనము చేయువాఁడు, ఏలిక.

దమకుఁడు. సం. విణ. (అ. మిశా. అ.) ౧. అడఁచువాఁడు. ౨. దండించువాఁడు, శిక్షించువాఁడు.

దమథము. సం. వి. అ. పుం. ౧. దండనము. ౨. క్లేశమును సైఁచుట. ౩. ఇంద్రియనిగ్రహము.

దమనము. సం. విణ. (అ. ఆ. అ) అణఁచునది; శాసించునది. (అ. ఈ. అ) అణఁచుటకు సాధనమైనది. వి. అ. పుం. ౧. కుందము, మొల్ల‡. ౨. దవనము, పుష్పచామరము‡. న. ౧. అణఁచుట. ౨. దండనము, శిక్షించుట. ౩. బాహ్యేంద్రియనిగ్రహము.

దమని. సం. వి. ఈ. స్త్రీ. అగ్నిదమని, ఆకులపై నూఁగు గలయొకజాతిదవనము‡.

దమనీయము. సం=దమితవ్యము.

దమనుఁడు. సం. వి. అ. పుం. ౧. వీరుఁడు, శూరుఁడు. ౨. ఒకానొకముని. ౩. దమయంతి సోదరులలో నొకఁడు.

దమము. సం. వి. అ. పుం. ౧. అడఁచుట. ౨. దండనము, శిక్షించుట. ౩. బాహ్యేంద్రియనిగ్రహము, బాహ్యేంద్రియములను విషయములనుండి మరల్చుట. ౪. అంతరింద్రియనిగ్రహము, కుత్సితకర్మములనుండి మనస్సును నివారించుట. ౫. క్లేశమును సహించుట. ౬. కర్దమము, అడుసు. (మే. ని.)

దమయంతి. సం. వి. ఈ. స్త్రీ. ౧. విదర్భరాజగుభీమునికూఁతురు, నలచక్రవర్తిభార్య. ౨. బ్రహ్మచారి ధరించుపలాశదండము- (కే. ని.)

దమయిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ) ౧. అణఁచువాఁడు. ౨. దండించువాఁడు.

దమి. సం. విణ. (న్. నీ. న్) ౧. అడఁచువాఁడు. ౨. శిక్షించువాఁడు, దండించువాఁడు. ౩. బాహ్యేంద్రియనిగ్రహము గలవాఁడు.

దమి(యి)ంచు. సం. స. క్రి. ౧. అణఁచు, అణఁగఁద్రొక్కు.

సీ. యుగవిరామమున నుజ్జ్వలత లూఁపఁగఁ జా
లుగాలి కొండ దమింపఁ జాల దెట్లు. కాశీ.
౨. ౧౦౫.

సీ. సర్వలోకాంగనాసౌభాగ్యగరిమంబు దమి
యించుకతమున దానినామ. గీ. మభ్రభారతి
దమయంతి యంచు నొడివె. నైష. ౨. ౯.

౨. దండించు, శిక్షించు.

క. దమియింపఁ దగినవారల, సమయమున ..ద
మించి వారిసంపదలు మహీ, రమణుండు
దనదుబండారము గా సమకూర్చు జనము
[illegible]లుగన్. భార. శాం. ౨. ౩౯౫.

http://telugthesis.com

దమిత. సం. విణ. (ఋ. త్రి. ఋ) ౧. అణఁచువాఁడు. ౨. శిక్షించువాఁడు, దండించువాఁడు.

దమితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. అణఁపఁబడినది. ౨. దండింపఁబడినది, శిక్షింపఁబడినది. ౩. మచ్చిక చేయఁబడినది, మరపఁబడినది. (ఎద్దు మొ.) ౪. దమము గలది.

దమితవ్యము. సం. విణ. (అ. ఆ. అ) ౧. అణఁపఁదగినది. ౨. దండింపఁదగినది.

దము. సం. విణ. (అ. ఆ. అ)—ఉపపదసమాసాంతమునందే—౧. ఇచ్చునది. (జలదము, సుఖదము, దుఃఖదము, ధనదుఁడు మొ.) ౨. ఖండించునది.

దమునసుఁడు. సం. వి. స్. పుం. -శోషింపఁజేయువాఁడు-అగ్ని.
ఇట్లే: దమునుఁడు.

దమ్మఁడు. వి. (√దమ్మము². సం. ధార్మికః. ప్రా. ధమ్మిఅ.) ధార్మికుఁడు, కపటము లేనివాఁడు.

ఉ. ఎయ్యెడనుండి వచ్చితివె యియ్యెడకున్
హరిభక్తురాల పేరెయ్యది యార్తిఁ బొందఁ
గత మెయ్యది నీకును మే మొనర్పఁగా,
నయ్యెడుకార్య మెయ్యది భయంపడ కిం
కెఱిఁగింపు వాపుసం, దొయ్యలి చిక్క
దమ్మఁ డని దుర్భరహార్ష నిమగ్నచిత్తయై.
విప్ర. ౩. ౯.

గీ. ...అంగడికి వచ్చి మేదినీశు,మాట లాలించి
మిగుల సమ్మదముఁ బొంది, దమ్మఁ డీక నేఁడు
నాచేతఁ దగులువడియెఁ, గౌశికునిఁ బ్రీతి
నొందింపఁ గలిగె నాకు. హరిశ్చ. ౪. ౧౦౧.

దమ్మము¹. వి. (సం. ద్రమ్మః?) కాకణీచతుష్టయము, నాలుగుకాసులనాణెము.

సీ. దమ్మ మనంగను దార మనంగను దచ్చతుష్ట
యసంజ్ఞ దనరుచుండు. [illegible]

దమ్మము². వి. (సం. ధర్మః. ప్రా. ధమ్మో. క. దమ్మ.) ధర్మము.

సీ. తమవారి గుమిగూడి దమ్మరాజులకతల్
నోటి కడ్డము లేక నొడివికొనుచు. శుక.
౨. ౧౧౪. దమ్మరాజులకత=ధార్మికు లగురాజులచరిత్రము.

జః దమ్మఁడు.

దమ్మిడి. వి. (హిం. దమ్డీ.) అయిదుకాసులనాణెము. రెండుకాసులనాణెము అని కొందఱు. (శ. ర.)

దమ్ము. వి. ౧. అడుసు, పంకము. (శ. ర) ౨. పొలము నీరుపెట్టి దున్నుట.
(వ్యవ) మాపొలము దమ్ము చేసినారు.
జః దంపకట్టు, దంపనాఁగలి, దమ్ముకొను.

దమ్ముఁడు. వి. అజ్ఞుఁడు, తెలివిలేనివాఁడు.

సీ. ...అజ్ఞుండు దగు దమ్ముఁ డంబ స్తనంగను...
ఆం. భా. ౩. ౧౨.

దమ్ముకొను. అ. క్రి. (√దమ్ము) అడుసగు, పంకిలమగు, బురదయగు. (శ.ర.)

దమ్యమానము. సం. విణ. (అ. ఆ. అ) ౧. అణఁపఁబడుచున్నది. ౨. దండింపఁబడుచున్నది.

దమ్యము. సం. విణ. (అ. ఆ. అ) ౧. దండింపఁదగినది, దండనమునకుఁ దగినది. ౨. అడఁపఁదగినది. వి. అ. పుం. దున్నుటకుఁగాని బండి లాగుటకుఁగాని అలవాటు పఱుపఁదగినయీడు గలకోడెదూడ.

దయ. సం. వి. ఆ. స్త్రీ. కనికరము, కృప.

దయసే(చే)యు. స. క్రి. (క. దయెమాడు.) -కరుణించు-ఇచ్చు.

సీ. తనుఁ జూచి శిథిలబంధశిరోజయగుట నయ్య
తివకు ముక్తకేశాహ్వయంబు, దయచేసి...
నరములనొసఁగి...పాండు. ౫. ౧౫౪.

http://telugthesis.com

వ...ఇద్దేవరకు నాచంద్రార్కము ననుభవింపంగలవారుగా దయసేసిరి. దా. శా. ౪. ౧౨౨౬.

అ. క్రి. ౧. వచ్చు.

(వ్యవ) తమరు ఇటకు దయచేయవలయును.

౨. పోవు.

(ఇది గొప్పవారిని గూర్చి ప్రయోగింపఁబడును. ఈ యర్థమం దిది తఱచు బహువచనమందే యుండును.)

(వ్యవ) తమరు దయచేయుఁడు, నాకుపని కలదు.

దయాకరుఁడు. సం. విణ. అ. పుం. దయానిధి, దయకు స్థానమైనవాఁడు, చాలదయ గలవాఁడు.

దయాదాక్షిణ్యములు. సం. వి. అ. న. కనికరము ఔదార్యమును.

శా. తల్లిం జంపినదుండగీనికి దయాదాక్షిణ్యముల్గల్గునే. చం. రా. ౩. ౧౪౨.

దయాళువు. సం. విణ. (ఉ) కనికరముగలవాఁడు.

దయావీరము. సం. వి. అ. పుం. (అలం) వీరరస భేదము. (దీనికి దయయందుఁ జూపు నుత్సాహము స్థాయిభావము)

దయావీరుఁడు. సం. వి. అ. పుం. దయావీరరసప్రధానుఁ డగు నాయకుఁడు. (నాగానందమందలి జీమూతవాహనుఁడు, మొ.)

దయిత. సం. వి. ఆ. స్త్రీ. ప్రియురాలు, భార్య.

దయితుఁడు. సం. విణ. (అ. ఆ. అ) ఇష్టుఁడు, ప్రియుఁడు. వి. అ. పుం. ప్రియుఁడు, పతి.

దయిత్నువు. సం. విణ. (ఉ) దయగలవాఁడు.

దయివాఱు=దైవాఱు. అ. క్రి. (త. తైవా) ౧. అతిశయించు.

ఉ. పైపయిఁ గౌతుకంబు దయివాఱి యిటుండఁగ నంత మజ్జనం, బై [illegible] యారముగాఁ గయిసేసి...విజ. వి. ౧.౬౩.

క. చెయువులసాకిరికఱ్ఱుఁడు, సెయిదోయి మొగిడ్చి రాచసింగముతోడన్, దయివాఱు వేడ్క నిట్టులనియె...ఆచ్చ. రా. యు. ౨౮౩.

౨. పొంగిపొరలు; పొరలు.

సీ. ఆసుగుణాబ్ధిచర్యామృతం బెల్లచో దయివాఱఁదెరలె నామయవిభూతి. వసు. ౬. ౯౯.

౩. ఈడేఱు.

ఉ. నోములు నోచినమ్మలు మనోరథముల్ దయివాఱి నిత్తఱిన్, దామరతంపరై ప్రియులు దారు విహారము సల్ప...మనుచ. ౩. ౨౯.

దయ్యపుతట్టుకాయ. వి. (√దయ్యము) లోపల కొబ్బర లేనికొబ్బరకాయ. (వా)

దయ్యము. వి. (సం. దైవమ్. ప్రా. దేవ్వం, దఇవ్వం, దఇవం.) ౧. దేవుఁడు.

క. దయ్యము నా కేల యిట్టిదైన్యము దెచ్చెన్. భార. భీష్మ. ౩. ౨౭౬.

ఉ. దయ్యము యేమి సేతు నని తల్లడ మందుచుఁ జేరి యిట్లనున్. భోజరా. ౩. ౨౧౭. వాల్మీ. ౩. ౧౨౮.

౨. వేలుపు, దేవత. (ఈయర్థమందు తఱచు బహువచనమం దుండును.)

చ...దయ్యపుమూఁకలు పైఁడికొండపై ననయముఁ గాపురంబులుగ సన్నియుఁ గాచుచు నుండు నెంతయున్. యయా. ౧. ౧౨.

౩. (క. దెవ్వ.) పిశాచము.

ఉ...భవత్తనూజ కేదయ్యము సోఁకెనో మిగులఁ దాపము నొందుచు నాఁడునాఁటికిన్, దయ్యఁదొడంగె...భోజరా. ౫. ౨౩౩.

క...వనేచరు లేచినవెఱ, తవిలిసమతి నద్దిరయ్య దయ్యం బనుచున్. మనుచ. ౪. ౧౦౨.

సీ. [illegible]దయ్యంబు పొరుగింటికిని గూబ యే

దురింటివారల కెదురుచుక్క. శుక. ౩.౨౦.

౪. విధి, అదృష్టము.

క. అయ్యెరుదెఱఁగున కప్పుడు, కయ్యమునకుఁ
బరమసాధకంబుగఁ గలిగెన్, ముయ్యంచు
తుంగ యచ్చట, దయ్యము నేర్పు విను సె
ప్పెదం గురునాథా. భార. మా. ౫౪.

ఉ...ఈవు వెక్కసపడన్ గదపండువు సేయఁ
గోరునా, దయ్యము నెత్తికోలు దుది దాఁకు
టగాదె భుజంగభంజనా. భార. ఉద్యో.
౩. ౬౭.

ఉ. ఒయ్యన వేల్పు నూపి జడి నుబ్బరవోయెడు
ప్రాణికోటికిన్, దయ్యము నెత్తికోలు దుది
దాఁకఁగఁ దూరుపు తెల్లవారి తెల్పవయ్యెను
...హర. ౨. ౨౪.

జ: దయ్యపుతట్టుకాయ.

దయ్యు=డయ్యు. అ. క్రి. ౧. బలహీనమగు, బడలు.

ఉ. తాపము నొంది నెవ్వగల దయ్యుచుఁ గ్రు
య్యుచు బిట్టు గూయుచున్. భాగ. ౧౦.
౨౬౭.

౨. అలయు, శ్రమనొందు; కృశించు.

ఆ. కడిఁదిప్రాఁత మేషకంఠీరవంబులు, తాఁకి
తాఁకి దప్పి తట్టువాఱె. క్రీడా. ౨౩౦.

ఉ...భవత్తనూజ కేదయ్యము సోఁకెనో మి
గులఁ దాపము నొందుచు నాఁడునాఁటికిన్,
దయ్యఁ దొడంగె...భోజరా. ౫. ౨౩౩.

జ: దప్పి, దప్పిక, దప్పిగొను.

దర. (సం. ధారణ-క. దర.) వెల, మూల్యము, క్రయము.

గీ. కొనుట దర దారణ యనంగ మనును
గ్రయము. ఆం. భా. ౨. ౨౬౭.

దరణము. వి. ఎనిమిదిడబ్బుల నాణెము. (శ. ర.)

దరత్తు. సం. వి. ద్. స్త్రీ. ౧. [illegible] కూలము, గట్టు. ౩. పర్వతము. ౪. ప్రపాతము, చఱియ. (హిమవత్తటము అని కొందఱు). ౫. భయము. ౬. నది. ౭. పురీషము. (వై. ని, కే. ని)

దరదము. సం. వి. అ. పుం. న. ౧. హింగుళము, ఇంగిలీకము. ౨. కాశ్మీరప్రాంతమందలియొకానొకదేశము. పుం. భయము.

దరదరకలు. వి. బ. నిగ్గులు.

క. తెరతెరలై శిల లురులన్, దరదరకలు దేరి
సునుపు దాల్కొన శరధిన్, మఱిమఱి మం
దరగిరి యత్తఱిఁ దరిత్రాడుసను సౌఖ్యదం
బై తిరిగెన్. ల. వి. ౨. ౬.

దరదుఁడు. సం. విణ. (అ. ఆ. అ) ౧. భయము కలిగించువాఁడు, వెఱపించువాఁడు. ౨. దరద దేశస్థుఁడు.

దరమము. వి. (సం. ధర్మః) ధనుస్సు.

సీ. దరమంపుటొజ్జకుఁ దన వ్రేలొసంగినయే
నాది మా కిత వైన నోఁడు. ప్రబంధ. ౧౬౦.
(దరమంపుటొజ్జ=ధనురాచార్యుఁడు.)

దరము. సం. విణ. (అ. ఆ. అ) ౧. చీల్చునది, చించునది. ౨. అల్పము, ఇంచుకైనది. (దరహాసము, మొ) వి. అ. పుం. న. ౧. గర్తము, గొయ్యి. ౨. శంఖము. ౩. భయము.

దరపిసు. స. క్రి. చలింపఁజేయు.

క. వనరుహలోచన దక్కెం, దనమునఁ దనమనము
మరుఁడు దరవీడఁగ సుజ్ఞానభోజనములు దీ
రిచి, జనపతి చనుదెంచెఁ గేళిసదనంబు
నకున్. కవి. ౪. ౯.

దరవు. వి. భక్ష్యవిశేషము.

ద్వి. వరుగు లప్పడములు వడియముల్ గంగ, ను
రుఁగులు దరవులు నుప్పుటుండలును, వడలు
మడ్డెంగ లడ్వములు పేణీలు. ప్రభులిం.
౪. [illegible] పా. ౧౯ పం.

దరాలు. వి. చలించుట ప్రకాశించుట మున్నగు వాని కనుకరణము.

చ. కలకల నవ్వువట్రువమొగంబు దరా లను చేరెఁడేసికన్నులు పిడికింటిలో మినుమిను క్కునుకొనును ముద్దుగాయపల్కులుఁ జెవి కిమ్ముచేఁ దళుతళు క్కునుచెక్కులు పట్టెఁ డేసిగుబ్బలుఁ గనుమూపుమేఁగడ గుభాలను తావులు దీనికే తగున్. సువల. ౩. ౩౨.

దరి. వి. (సం. తీరం) ౧. గట్టు, తీరము, ఒడ్డు.

క. తము విశసించుట కాభ్యా, రమణుని వేఁడంగ నతఁడు రాజీవాక్షీ, క్రమమున విశసింపఁగఁ జర్మములు దరులు గాఁగఁ బాఱె రక్తము నదియై. భార. ఆను. ౫. ౬౧.

క. ఉన్నట్లు యుండఁగా దరి, కి న్నరులను నావ చేర్చు క్రియ... ఆను. ౨. ౮౯.

క. దరి యొక్కు వారినీడలు, సరసిం గనుపట్టెఁ గూడి సలిలక్రీడల్, జరపి తమపురికి నరుగం, దిరిగినపాథోధిపతి సతీతతిభంగిన్. వరాహ. ౩. ౧౦౬.

౨. హద్దు, మేర, అంతము.

సీ... పశ్చాత్తాపమునఁ దత్ప్రసన్నగతియు. గీ. తలఁచితలఁచి యెందును దరి దాఁక లేక, కాలధర్మము నొంది నాకమున కరిగి. హరి. పూ. ౨. ౧౫౨.

గీ. మఱియు దరి లేనిసొగసు లేమఱక చేసి, పలుదెఱంగుల వాయిదమ్ములు సెలంగ. నీలా. ౩. ౪౭.

౩. సమీపము.

గీ. బొబ్బలిడుకొంచు నరిగిరి ప్రోలిదరికి. నీలా. ౨. ౬౬.

క. అనునంతలోన దరికిన్, జనుదెంచినయత్తఱిన్ ...దశా. ౧. ౧౭౩.

గీ. దరికిఁ జేరిన నరికోటి దరికిఁ జేరు, శరము పూనిన నహితాళి శరము పూనుఁ, గొమరు మీఱినయారాచకొమరుతోడ, సరియె శూరులు మనుజకేసరియు కాక. రసిక. ౧. ౫౭.

౪. సానువు, చఱియ.

ఆ. అధికదర్పయుక్తమై బలీవర్దంబు, శృంగముదరి విదారణంబు సేయఁ, గాలుద్రవ్వునట్లు ...భార. సభా. ౨. ౧౭౩.

క. సిరిగుబ్బచన్నుఁగొండల, దరులం గతిమొగులుపగిదిఁ దవిలి తిరుగున, మ్మరుతండ్రి మనుప్రనసముల, నెరయునమీన్ఖాన సింగిణీసుల్తానా. యయా. ౩. ౧.

౫. దిక్కు, శరణము.

ఉ... బ్రతుకుత్రోవకు వచ్చితి లేకయున్న నా, కుం దరి లేక యొంటి నిటుఁ గుందుదుఁ గాదె యనుంగుపల్లవా. హంస. ౨. ౧౨౫.

జః దరిదాఁపు.

దరి. సం. వి. ఇ. ఈ. స్త్రీ. గుహ.

దరికొను. అ. క్రి. ౧. (నిప్పు మొ.) మండు, జ్వలించు; విజృంభించు.

ఆ. కొడుకుచావుకంటెఁ గోడలియడలునఁ, బెరిఁగి శోకవహ్ని దరికొనంగ, నంతరంగ మిప్పు డగ్గల మెరియంగఁ, దొడఁగె... భార. స్త్రీ. ౨. ౪౪.

చ... బుభుక్షుకుక్షిలో, దరికొన జీర్ణపర్ణములు దా నొకనాఁడు దినంగఁ బోయినన్. వరాహ. ౮. ౯౫.

సీ. దరికొను నిబ్బంగి దైత్యులహృదయంబు లనుమాడ్కి నర్కోపలాలి మండె. రాజ. చ. ౨. ౬౭.

౨. (నిప్పు, ఆఁకలి మొదలగువానిచే) దగ్ధమగు, కాలు.

వ... ప్రాణేశ్వరి యేచందంబున మద్విరహావేదనాదవానలంబునం దరికొనియెదవు... వైజ. ౨. ౧౦౯.

క. కుక్షి దరికొన్నపట్టున, పీక్షించుమనె దేహి
రుచులు వేళలు మునిహృ,న్యక్షుడు విశ్వామి
త్రుఁడు భక్షింపఁడె సారమేయపలలముఁ
దొలుతన్. వేం. పంచ. ౧. ౫౧౫.

మ...ఆశేషంబు బంగారగు,బ్బలియుం దొక్క
డఁ జిందినం దరికొనెన్ భస్మావశేషంబు గా.
ఉ. హరి. ౬. ౭౫.

౩.(అడవి మొదలగువాయంచునిప్పు)అంటుకొను.

క. ఎండినయడవిన్ దరికొని, మండెడుకార్చి
చ్చు మాడ్కి...భార. భీష్మ. ౧. ౨౯౪.

స. క్రి. దహించు, కాల్చు.

చ. ఉరవడి నుగ్రసేవణపయోనిధి బాడబవ
హ్ని చాడ్పునన్,దరికొని...దశకు. ౧. ౮౯.

క.కడుఁ బెల్లగునాఁకలి నా,యొడ లెరియింపంగఁ
దొడఁగె నొక్కట జగముల్, పొడిపొడి
గా దరికొనియెద, నెడపక యించుక యు
నుజ్ఞ యిమ్ము మహాత్మా. హరి. పూ. ౪.౧౧౫.

జః దరికొల్పు.

దరికొల్పు(లుపు). స. క్రి. (√దరికొను).
౧. (క) మండించు, జ్వలింపఁజేయు.

వ...ఈకృష్ణచతుర్దశీనాఁటిరాత్రి పురోచనుం
డు లక్కయింటు దహనంబు దరికొల్పం గా
వున ...భార. ఆది. ౬. ౧౫౭.

సీ. కపటారివాహినీకాంతారములఁ గాని దరి
కొల్పఁడతుల ప్రతాపవహ్ని.వి.పు.౧.౪౦.

(చ) రగులుకొల్పు.

క. చని వెడ వికసిల్లెడునా,ననపద్మముతోడ
ననిలనందనునకు ని,ట్లనియెఁ జతురోక్కిరీటి
య్యతనిగూఢక్రోధవహ్ని దరికొల్పంగన్.
భార. విరా. ౨. ౨౭౦.

ఈ...ధూర్తగో,పాలుఁడు తాలవృంత మొకభా
మిని సత్యపిఱుంద నుండి మం,దాలసలీలపై
విసర నాదటఁ గైకొని వీఁచెఁ దద్వపుః, కీలి
తపంచసాయకశిఖిం దరికొల్పుచున్నకైవ
డిన్. పారి. ౧. ౧౦౯.

౨. కాల్చు, దహించు.

వ...ఇట్లు కాశీపురంబు దరికొలిపి కృత్యాసం
హారణంబునం గృతకృత్యంబై సుదర్శనంబు
దామోదరదేవునకుం బొడసూపి సుఖంబుం
డె...ఉ. హరి. ౩. ౧౫౬.

వ...అసహ్యవిషజిహ్వాలకలాపంబులు బ్రహ్మాం
డకర్పరంబు నప్పళింప నిప్పులు చెదరి చదలు
దరికొల్పునుల్కాపాతంబులుంబోలె దిక్కు
లం జురజుర స్రుక్కి లా వెక్క...భీమ.
౪. ౬౦.

౩. సంభవింపఁజేయు, కలిగించు.

క. పాపంబులేనికులసతిఁ, గోపంబునఁ గుటిలప
ఱచుకుత్సితునకుఁ ద,త్పాపంబులు బహు
తరపరి,తాపం బిహపరములందు దరికొల్పు
నృపా. హరి. ఉ. ౯. ౭౭.

దరితము. సం. విణ. (అ. ఆ. అ.) జాతదరము, భయముకలది; పిఱికి.

దరిదాపు. వి. (√దరి.) ౧. ఆశ్రయము, ఆధారము.

క. సురధాని యేల రక్కసి, సురధానీలీల నము
చిసూదనముఖ్యుల్, దరిదా పెఱుఁగక...
దశా. ౪. ౧౨౨.

౨. సమీపము.

క...మేరువు,దరిదాపునఁ గూడి మిగులఁ దహ
తహపడుచున్. దశా. ౪. ౧౨౨.

ఆ. ధనములేమియను నెడిదావానలంబును, దన్నుఁ
జెఱుచును దరిదాపుఁ జెఱుచు. వేమన. ౩.
౬౫. (చుట్టుపట్టులు. అని భావము.)

౩. హద్దు, మేర.

గీ. కుంది తలపోఁతలకు మదిఁ గొల్లవిడుచు,
విడిచి దరిదాపు లేమిఁ బెన్వ్యతల మునుఁగు.
షభా. ౨. ౧౧౧.

దరిద్రత్. సం. శతృ. దుర్గతి నొందుచున్న, పేదయగుచున్న.

దరిద్రాణము. సం. వి. అ. న. దారిద్ర్యము, బీదతనము.

దరిద్రాయకుఁడు. సం. విణ. (అ. యి కా. అ) ౧. దుర్గతినొందువాఁడు. ౨. దరిద్రుఁడు, బీద.

దరిద్రిత. సం. విణ. (బు. త్రీ. బు)=దరిద్రాయకుఁడు.

దరిద్రితుఁడు. సం. విణ. (అ. ఆ. అ) ౧. దుర్గతి నొందినవాఁడు. ౨. దరిద్రుఁడు.

దరిద్రుఁడు. సం. విణ. (అ. ఆ. అ) ౧. నిర్ధనుఁడు, బీదవాఁడు. ౨. దుర్గతుఁడు, చెడ్డస్థితియం దున్నవాఁడు.

దరిబేసి. వి. దీనుఁడు, దైన్యము కలవాఁడు; దేవురగొట్టు; పిసినిగొట్టు.

సీ. భుజమునఁ గూబరంబు ధరించుకొని సోలు
దరిబేసి యగుచు బేతాళుఁ డొకఁడు. జై. భా. ౫. ౧౯౬.

సీ. దరిబేసి చెడుగొట్టు బేరికి దగాకోరు విస
పాలవిత్తు చిల్విసము...హంస. ౫. ౧౧౩.

సీ. ధర్మకార్యములలో దరిబేసి నుంచిన నీచ్చు
నా తన్నుక చచ్చుఁ గాక. వేణు. ౩౪.

దరిసించు. స. క్రి. (సం. దృశ్. ప్రా. దరిసేఇ.) చూచు.

క...తత్పుత్రశోకమునఁ దనచిత్తం, బెరియఁగ
దేవకి వారల, దరిసింపఁగఁ గోరి పనుపఁ దగ
నసురేంద్రా. భాగ. ౧౦. ఉ. ౧౧౫౫.

క. పరిచితవిద్యానిధి వై, గురునాథునిచే ననుజ్ఞ
గొని యుటు మిమ్ముక్త్, దరిసించు నభిమతంబున,
నరుదెంచుచు నుండి మండలాధిప యంతన్.
విక్ర. ౫. ౧౬౭.

దరిసెనము. వి. (సం. దర్శనమ్. ప్రా. దరిసణం.) ౧. చూచుట.

క. ధరణీసురనందన నీ,దరిసెనమున మేను పా
దలెఁ దనిసెను చిత్తం, బిరవుగ మన్మందిర
ములు, పరమపవిత్రంబు లయ్యె భాగ్యము
లబ్బెన్. కుచేల. ౨. ౭౬.

౨. రాజాదులను జూడఁబోవునపుడు తీసికొని పోయి యిచ్చెడుకానుక.

క. గిరిరాజు తన్ను డగ్గఱ, నరుదెంచిన సమ్రుఁ
డగుచు నబ్జదళాక్షిన్, దరిసెనము వెట్టి నిలి
చిన...వీర. ౧. ౧౯౬.

సీ. దరిసెనం బిచ్చె మతంగవీరన్నకుఁ గట్టాణి
ముత్యాలకంఠమాల. నార. ౧. ౧౨౪.

దరుజే. వి. గచ్చుపూఁతతో రాళ్లను కలుపుట. (శ. ర.)

దరువు. వి. (సం. ధ్రువా.) ౧. గీతివిశేషము, ధ్రువ.

సీ...చిందు నా దరు వనంగను ధ్రువ దనరు
చుండు. ఆం. భా. ౧. ౧౩౧.

మ. పనివడి నిచ్చలుం బరమభాగవతేంద్రులు
తానమాడి పోవునపుడు శౌరిమీఁదిదరు
వుల్ సరసంబుగఁ బాడ...వరాహ. ౯.
౧౪౫.

౨. తాళము. (శ. ర.)

జః దరువుచేయు, దరువులువెట్టు.

దరువుచేయు. అ. క్రి. (√దరువు) తాళముచేయు. (శ. ర.)

దరువులువెట్టు. వి. (దరువులు + పెట్టు) గీతికలు పాడు.

ద్వి. దాకొన్నగతులతో దరువులువెట్ట, వైకుం
ఠమునసుండి వచ్చి శౌరి, యతనికిఁ బ్రత్యక్ష
మయ్యె నావేళ. ద్వి. పరమ. ౮. ౫౬౬పా.

దరోదరము. సం=దురోదరము.

శ్లో. ఆశ్రిత్య దుర్గం గిరికందరోదరం, క్రీడం

http://telugudthesis.com

త్యముష్మిన్ సతతం దరోదరం. (వాచ.)

దరోదరుఁడు. సం=దురోదరుఁడు.

దర్దరము. సం. విణ. (అ. ఆ. అ) ఇంచుక పగిలినది. (పాత్రము, మొ.) వి. అ. పుం. ౧. ఇంచుకపగిలినకుండ. ౨. కొండ. (మే. ని.)

దర్దరీకము. సం. వి. అ. పుం. ౧. కప్ప. ౨. మబ్బు. ౩. వాద్యవిశేషము.

దర్దుర. సం. వి. ఆ. స్త్రీ. దుర్గాదేవి.

దర్దురచ్ఛద. సం. వి. ఆ. స్త్రీ. బ్రాహ్మి, సరస్వతి†.

దర్దురము. సం. వి. అ. పుం. ౧. కప్ప. ౨. మబ్బు. ౩. వాద్యవిశేషము. ౪. మలయపర్వతసమీపమున నున్నయొకానొకపర్వతము. ౫. ఏనుఁగు మెడయొక్కపార్శ్వము. (కే. ని.) ౬. గ్రామసమూహము. (మే. ని.)

దర్దుఘ్నము. సం. వి. అ. పుం. చక్రమర్దకము, తగిరిస, తంటెము†.

దర్దుణము. సం. విణ. (అ. ఆ. అ) దద్దురోగము గలది.

దర్దువు. సం. వి. ఉ, ఊ. స్త్రీ. దద్రువు, దద్దు.

దర్పకుఁడు. సం. విణ. (అ. ఆ. అ) దర్పము కలిగించువాఁడు. వి. అ. పుం. మన్మథుఁడు.

దర్పణము. సం. వి. అ. పుం. న. ౧. ముకురము, అద్దము. ౨. కుబేరునియునికిపట్టయినయొకానొకపర్వతము.

దర్పము. సం. వి. అ. పుం. ౧. అహంకారము, గర్వము, కావరము. ౨. మృగమదము, కస్తూరి. ౩. ఉచ్ఛృంఖలత్వము, కట్టునకు లోఁబడమి. ౪. ఉత్సాహము. (వాచ.) ౫. విధము, పోలిక.

మ...రభసోన్మాదక్రియన్ సంభ్రమప్రద మై
మందర మంబుధిం గలఁచుదర్పం బొప్ప
నొప్పించుచున్, దదనీకంబులు వాటి...
భార. భీష్మ. ౩. ౧౫.

దర్పించు. సం. అ. క్రి. గర్వించు, త్రుళ్లు.

వ...తప్పించుకొను నేర్పునం దర్పించి పైఁబడం
గుప్పించుచు...ఉ. రా. ౩. ౨౪౬.

దర్పితుఁడు. సం. విణ. (అ. ఆ. అ) గర్వించినవాఁడు; దర్పము గలవాఁడు.

దర్భ. సం. వి. అ. పుం. కుశ, తృణవిశేషము†.

దర్భటము. సం. వి. అ. న. ఏకాంతగృహము, రహస్యపుగది. (త్రి. ని.)

దర్భపత్త్రము. సం. వి. అ. న. కాశము, రెల్లు†.

దర్భపోటు. మి. వి.–దర్భలపోటుగలది–శ్రాద్ధములయందు భోక్తలు తినునాహారము.

గీ. దర్భపోటులఁ దిని లేనితఱుల మైత్రి, నంటి
పితృశేషము భుజించి...ఆము. ౬. ౬౯.

దర్భముద్రిక. సం. వి. ఆ. స్త్రీ. దబ్బయుంగరము, పవిత్రపు ముడివలె బంగారముతో చేసిన యుంగరము.

సీ. శోకించు వృద్ధభూసురుఁ డాత్తపితృదత్త
దర్భముద్రికకుఁ జిత్తంబు గలఁగి. పాండు.
౩. ౫౦.

దర్భాహ్వయము. సం. వి. అ. పుం. ముంజిగడ్డి†.

దర్వము. సం. వి. అ. పుం. పిశాచము.

దర్వరీకము. సం. వి. అ. పుం. ౧. వాద్యభేదము. ౨. గాలి.

దర్వరీకుఁడు. సం. వి. అ. పుం. ఇంద్రుఁడు.

దర్వి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. ౧. మిళ్లి; గరిఁటె, త్రెడ్డు. ౨. పాముపడగ.

దర్వీకరము. సం. వి. అ. పుం. చేతివంటిపడగ కలది– సర్పము, పాము.

దర్వుఁడు. సం. విణ. (అ. ఆ. అ) హింస్రుఁడు, ఘాతకుఁడు, హింసించువాఁడు.

దర్శకుఁడు. సం. విణ. (అ. ర్శికా. అ.) ౧. చూచువాఁడు. ౨. పరిశీలించువాఁడు. ౩. చూపువాఁడు. ౪. నేర్పరి, నిపుణుఁడు. వి. అ. పుం. ద్వారపాలకుఁడు.

దర్శనప్రతిభువు. సం. వి. ఊ. పుం. అపరాధి మున్నగువానిని చూపుట కొప్పుకొన్న పూఁటకాఁపు.

దర్శనము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. చూచునది. ౨. చూపునది. ౩. బోధించునది. (అ. ఈ. అ.) ౧. చూచుటకు సాధనమైనది. ౨. చూపుటకు సాధనమైనది. వి. అ. న. ౧. చూచుట. ౨. చూపు, దృష్టి. ౩. చూపుట. ౪. పరిశీలించుట. ౫. కన్ను. ౬. బుద్ధి. ౭. జ్ఞానము, తెలివి. ౮. అధ్యాత్మవిషయకశాస్త్రభేదము. (బౌద్ధదర్శనము, సాంఖ్యదర్శనము, ఇం.) ఆస్తికమతముల దర్శనము లాఱు- న్యాయ, వైశేషిక, సాంఖ్య, యోగ, మీమాంసా, వేదాంత దర్శనములు. (కొందఱు యోగమునకు మాఱుగా పాణినీయమును దర్శనముగా గ్రహించిరి.)

శ్లో. పాణినే ర్జైమినే శ్చైవ వ్యాసస్య కపిలస్య చ,
కణాదస్యాక్షపాదస్యదర్శనాని షడేవహి.

౯. ధర్మము. ౧౦. స్వప్నము, కల. ౧౧. రంగు. ౧౨. అద్దము. ౧౩. యజ్ఞము.

దర్శని. సం. వి. ఈ. స్త్రీ. ఉపరథ్య, పుంత.

దర్శనీయము. సం. విణ. (అ. ఆ. అ) ౧. చూడఁదగినది; సుందరము. ౨. చూపఁదగినది.

దర్శము. సం. వి. అ. పుం. ౧. దర్శనము, చూచుట, చూపు. ౨. అమావాస్య. ౩. అమావాస్యనాఁడు చేయఁదగినయిష్టి.

దర్శయిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ) చూపువాఁడు. వి. ఋ. పుం. ద్వారపాలకుఁడు.

దర్శవిపత్తు. సం. వి. ఉ. పు

డు కనఁబడనివాఁడు-చంద్రుఁడు. (కల్ప.)

దర్శి. సం. విణ. (న్. నీ. న్)-సమాసాంతములం దే. ౧. చూచువాఁడు. ౨. ఎఱుఁగువాఁడు. ౩. పరిశీలించువాఁడు. ౪. చూపువాఁడు.

దర్శించు. సం. స. క్రి. వీక్షించు, చూచు. (గౌరవవిధేయతలతోఁ బెద్దలను చూచుట యందు తెలుఁగున ప్రాయికముగా నుపయుక్తము.)

గీ. నేను బనివడి దర్శింప నేఁగుదెంతుఁ, గాని
నిచ్చలు వెదకియుఁ గాన లేను. వరాహ. ౯. ౮౧.

క. దేవర దర్శించుటకై, తా వచ్చుచు నున్న
వాఁడు దపనుం డిదె...హరి.పూ.౩.౧౨౭.

దర్శింపించు. సం.స. క్రి. దర్శనముచేయించు.

ఆ...అచటిమంత్రివరుల, వాఁడు దోడికొనుచు
వచ్చి దర్శింపించెఁ, గనకరత్నచయము మును
ము గాఁగ. ద్వా. ౧౧. ౧౭౧.

దర్శితము. సం. విణ. (అ. ఆ. అ) ౧. చూపఁబడినది. ౨. తెలుపఁబడినది.

దర్సెనము=దరిసెనము.

(కానుక)

సీ. సవరఁగాఁ గొంచు దండువులు దర్సెనము
లు కోలాసఁ గొన కూళ్లు గుత్త కీక.పి.శకుం.
౪. ౧౭౫.

సీ. దర్సెనం బిచ్చె సెద్దానిఁ గోమటి...కాశీ.
౪. ౯౯.

దలపము. సం.వి.అ.పుం. ముఖత్రాణము. (శ.ర.)

దలము=దళము. వి. ఆధిక్యము, గొప్పతనము.

సీ. తనుమధ్య లోపరిస్తనభార మని విధి దల
మిచ్చె నాఁ గృశోదరము లెసఁగె. కు. సం.
౧౦. ౪౦౩.

విణ. (=దడము, దళము.) ౧. అధికము; దట్టము.

ఁ జంపించితి, తనిప్పితివే సంత

http://telugdthesis.com

సంబు దల మయ్యె నయో, మనుజేశమిత్ర
నీ కిటు, గినియఁగ దళకంఠుఁ డేమికీ డొనరిం
చెన్. భా. రా. యు. ౨౨౫౪.

క... రాగవుఁ డన్నెలఁ, తలతలమానికము జూచి
తల వంచి మదిన్, దలముగ వగపును సాన
యు, నలుకయుఁ బొడమంగ నిట్టు లని
వాక్రుచ్చెన్. అచ్చ. రా. యు. ౫౭౧.

చ. దలమగువానకాలము...పద్మ. ౯. ౭౯.

చ. దల మగుపచ్చకప్పురపుఁదావులు పైపయి
సోఁడు ముట్ట...విక్ర. ౧. ౧౩౬.

వ... జిలుఁగుకురుమదలంపుదసిలీకసీదురుమాలు
ముచ్చుంగుల బురుసాకుచ్చుల రింగులును
...ప్రబంధ. ౭౯.

దలి. సం. వి. ఇ. పుం. స్త్రీ. లోష్టము, మట్టిబెడ్డ. (కల్ప.) ఈ. స్త్రీ. చిన్న ఆకు. (వై.ని.)

దలిమము= దడిమము. విణ.
(సన్ననిది.)

క. ఎలనాఁగ యోర్తు దలిమపు, వలిపంబులు గట్టి
నిచ్చె వడినడుగులఁ బా, వలు దొడిగె నొక
తె యొక్కతె, తలఁ బావడ యొత్తి తిగిచి
తడి యార్చెఁ దగన్. యయా. ౪. ౧౯.

దల్భము. సం. వి. అ. పుం. ౧. చక్రము. ౨. మోసము. ౩. పాపము. (కల్ప.) న. వల్కలము. (కే. ని.)

దల్మి. సం.వి.ఇ. పుం. ౧. ఇంద్రునివజ్రాయుధము. ౨. ఇంద్రుఁడు.

దల్లు=జల్లు^{1}. వి. వాన.

క. వెల్లుకొనఁ గురిసి రవ్వాను, దల్లుగఁ దమ
చూడ్కులకును దల మిచ్చుచు భూ, వల్లభు
పైఁ బురభామలు, కొల్లలు గా లాజమిళిత
కుసుమాంజలులన్. కవిక. ౩. ౧౬౦.

దళకొను= దళముకొను. అ. క్రి. (√దళము.) అధికమగు.

చ. దళకొని యున్న తొంటిసుకృతంబుకతంబు
న వచ్చి మీఁదటం, గలిగెడుశోభనంబులకుఁ
గారణమై మరి వర్తమానని, శ్చలదురితంబులం
దలఁగి సన్మునినాథకులావతంస ని, ర్మలభవదీయ
దర్శనము మా కొనరించెఁ ద్రికాలయోగ్య
తన్. విక్ర. ౫. ౫. (శ. ర. పా.)

దళకోశము. సం. వి. అ. పుం. మొల్లకుందము†.

దళగించు. అ. క్రి. (√దళము.) దళముకొను, దట్టమగు. (శ. ర.)

దళనము. సం. విణ. (అ. ఈ. అ.) భేదించుటకు సాధనమైనది. వి. అ. న. భేదించుట.

దళని. సం. వి. ఈ. స్త్రీ. లోష్టము, మట్టిబెత్తిక. (కల్ప.)

దళనిర్మోకము. సం. వి. అ. పుం. (కూసమువంటిపైపట్టు గలది.) భూర్జము, బుజపత్తిరి†.

దళపము. సం. వి. అ. పుం. ౧. ఆయుధము, ప్రహరణము. ౨. స్వర్ణము, బంగారు. (విల్యముని.)

దళపుఁడు. సం. వి. అ. పుం. సేనానాయకుఁడు. (కల్ప.)

దళపుష్ప. సం. వి. ఆ. స్త్రీ. మొగలి†.

దళము. వి. ౧. ఆధిక్యము; పరిమాణము.

సీ. దహనుండు వేఁడిమిదళము చూపఁగ లేఁడు
పద్మబంధుఁడు దపింపంగ వెఱచు. భా. శా.
యు. ౧౫౭౯.

క. రెండును నాలుగుపణములు, దండు వగున్
క్షుద్రపశువుఁ దగుపశువును న్యుద్దండత నడి
చిన నతనికి, దఁడువు దా నెక్కు నొప్పి
దళమున నెపుడున్. విజ్ఞా. ప్రా. ౫౫.

క. కొలు చాదిగఁ గలబండముఁ, గొలుచు నెడం
దూఁచుచోటఁ గుటిలత దఱుఁగన్, గొలిచినఁ
[illegible]చిన బండము, దళమున బేహారిమీఁద

http://telugutheis.com

దండువు దగులన్. విజ్ఞా. ప్రా. ౬౮.

౨=దడము. (సం. దళః. క. దళవు.) సేన. (చూ. దళవాయి, మొ.)

౩. సమూహము. (చూ. దళముకొను.)

విశే. ౧. దట్టము, దళసరియైనది, మందము.

సీ. బూఁజుపట్టినదేహములపై దళంబుగా మలయజపంకంబు లలఁదినారు. నైష. ౭. ౬౩.

గీ. అట్టికలధౌతశిఖరిఁ బుష్పాపచయము, సేయువేడుకఁ బొదరిండ్లచాయలందుఁ,దిరుగుచుండి యొకానొకదెసఁ దృణంబు,దళముగా వాత మొలచినబిలమునందు. మనుచ. ౪. ౭౮.

గీ...నీలత్వమున సరిగావు తెలియ, నెఱి గలిగి యొక్కమొత్తమై నిడుఁదలై దళములై మెఱుఁగులై కారుక్రమ్ముచున్న, వికచకమలాక్షి నునుసోగవెండ్రుకలకు. విజ. వి. ౧. ౩౫.

౨. చిక్కనిది (మజ్జిగ, మొ.)

ద్వి. దళమైనమకరందధారలఁ దోఁగి, పొలుపారఁ బవనుండు పోలయుచున్నాఁడు. రం. రా. ఉ. ౪౩ పా. ౨ పం.

చ...తూన్పఁ దోయముల్,పలుచనఁ దేలె మిన్నడుఁగుపట్టెఁ గడుం దళమై వాటనోయనన్. ఆము. ౪. ౧౫౧.

౩. నిబిడము, సాంద్రము, దట్టము.

ఉ...ధరాపరాగముల్,గప్పటనైన-చీకటి దళంబయి చూడ్కులు గప్ప...భా. రా. యు. ౬౫౨.

౪. అధికము, హెచ్చయినది.

చ...నిక్కనయస్త్రులు తల్లడించుటల్, గనఁబడ నూరుపుల్దళముగా నిగుడ న్వడఁ గుంది యూరెలుం,గునఁ దమవానిఁ బిల్చుచు శకుంతము లయ్యెడ నిల్చె ప్రాఁకులన్. పారి. ౪. ౨౧.

క. దళమయ్యె వర్షమంబుధిఁ, దలక్రిందుగఁ బట్టినట్లు ధారాశ్రేణీ,ఝుళఝుళ [illegible] లబ,లద్ధళధళలన్ స్తనితఫెళఫెళ ల్వ్యాలసిల్లన్. శుక. ౩. ౨౫౧. మనుచ. ౫. ౫౧.

౫. పూర్ణము,సమృద్ధము.

గీ. అతనికై ధారవోసితిఁ బ్రాణమెల్ల, నటిప్రాణేశ్వరునితోడఁ నలిగి యుంటిఁ, జేయఁగలదేమియో యమ్మచెల్ల నాకు, దళముగాఁజాల దోయమ్మ దైవబలము. గంధ. ౧. ౧౧౨.

చ. చిగురుఁ బికాళికిన్ ఫలముఁ జిల్కలకుం బునకు న్నధూళిఁ దేఁటిగమికిఁ దావి గాలికి విటీవిటకోటికిఁ బువ్వులుం దళం,బుగఁ గృపనీనియు న్సగభి పుంస్త్వముఁ బాంథులచోటఁ బూనె...ఆము. ౫. ౧౪౨, ఆము. ౩. ౧౧.

జ: దళకొను, దళముకొను, దళముకొలుపు,దళమెక్కు, దళవరి, దళవాయి, దళసంచు, దళసరి.

దళము. సం. వి. అ. పుం. న. ౧. భాగము, పాలు. ౨. అర్ధము, సగము. ౩. ఖండము,తునక. ౪. విదళనము, భేదించుట, త్రుంచుట. ౫. ఎత్తు, ఉన్నతత్వము. ౬. ఆకు,పత్త్రము. ౭. పువ్వుదళము, ఱేకు. ౮. తమాలపత్త్రము,చీకటిమ్రానియాకు. ౯. సైన్యము.

మ...అత్తమూలబలముల్ జాఱన్ దళాడంబరం, బఱుగన్...వసు. ౧. ౪౫.

గీ. ఇటు చతుర్విధదళము లుద్భటము గాఁగ. ఉ. హరిశ్చం. ౩. ౧౩.

దళముకొను= దళకొను,దళగించు. అ. క్రి. (√దళము.) ౧. అధికమగు, బలముకలదియగు, ప్రబలమగు.

గీ. దర్శనప్రీతి వారికైఁ దగుల మీల,వలనియరిలి మనమున దళముకొనఁగ. భార. అను. ౨. ౨౮౩.

చ...నిబిడాంధకారముల్, దళముకొనంగ మూధుమదిలాగున నున్న గుహాంతరంబులో. ఉ. రా. ౫. ౫౧.

సీ. ప్రొద్దువన్నెలకాక యుద్దిరమే తమ్మిమొగ్గలు చక్రములఁ గూడి దళముకొనిన. వసు. ౨. ౪౨.

౨. గుంపుగూడు.

గీ. లలితకలకంఠకోలాహలంబు లెసఁగ, దళము కొని రెండుగడలఁ గాదంబకోటి, గొల్వ రాచిల్కసాంబ్రాణిగుఱ్ఱ మెక్కి, దర్పకుఁడు పాంథజనులపై దండువెడలె. ఉ. రా. ౪. ౧౫౬.

దళముకొలుపు(ల్పు.) స. క్రి. (√దళము కొను.) ౧. అధికముచేయు, పెంచు, హెచ్చించు.

సీ. అరుణాంబుజంబుల యంతర్దళంబుల తళతళ యనుజిగి దళముకొల్పి. భార. ఉద్యో. ౨. ౧౧౪.

గీ. తనపెదవి సాంధ్యరాగంబు దళముకొలుప. ఉ. రా. ౫. ౧౫౪.

౨. దట్టముచేయు, సాంద్రముగఁ జేయు.

సీ. పరమసౌఖ్యాయత్తపరిరంభణంబునఁ దనువల్లిఁ బులకలు దళముకొలుప. విక్ర. ౪. ౨౨౩.

౩. పూరించు, నిండించు.

గీ. నవవిధం బైనహరిభక్తినలువు మెఱసి, దళదిశలఁ గీర్తివిస్ఫూర్తి దళముకొలిపి. పరమ. ౩. ౩౪.

దళమెక్కు. అ. క్రి. (√దళము) దళసరికలుగు.

సీ. భూషణానుషక్తిఁ బోలఁతికపోలంబు దళమెక్కి...దశకు. ౯.౯.

చ. కనుఁగవదోరగల్లులవికారపుఁ జూపులకోపులానుతోఁ, డనె దళమెక్కునాలుక తడంబడుమాటలవచ్చి...శుక. ౩.౧౧౯.

సీ...దళమెక్కుపనసపెందొలలతోడ. ఆము. ౨. ౭౩.

దళవరి. వి. (దళము+వరి) ౧. ధాన్యవిశేషము.

౨. సేనానాయకుఁడు. (శ. ర.)

దళవాయి. వి. (దళము+వాయి) ౧. సేనానాయకుఁడు.

సీ...దళవాయి యై కొల్చుఁ జెలువతాల్పు. అచ్చ. రా. సుం. ౪౧.

క. దళవాయి రాజయత్నుం, బిలిచి మనము చిత్రపురికిఁ బెండ్లికిఁ బోవన్, వలె నీబలగము నీవుఁ గదలి రమ్మని పలుక నులికి తత్సభలోనన్. జై. భా. ౮. ౧౬.

ఉ. నావుడు వారు మంత్రివచనంబులఁ గార్యము నిశ్చయించి భూ,పావరుపాలికిం జని నిశాటవరేణ్యులబాధ చెప్పి దేవా వలె మాకు నొక్కదళవాయి ధరాధరవైరికిన్ మహా,దేవచమూకదంబకపతిత్వము దాల్చుట బెట్టు గావునన్. వరాహ. ౭. ౮౦.

౨. సుంకరికి సహాయుఁడైనయుద్యోగి. (శ.ర.)

దళసంచే. వి. (దళము+సంచు) దళముజాతి. (శ. ర.)

దళసరి. వి. (దళము+సరి) గొప్పతనము, మహత్త్వము.

వ...గోపగోపికాజనంబులు హరిదళసరి యెఱుంగక గోపాలగోగణపరివృతుం డైనకృష్ణుం డెక్కడనైనం జిక్కనోపు నని...భాగ. ౧౦ పూ. ౬౪౯.

విశే. ౧. మందము, పలుచన కానిది.

రగడ. కడు దళసరికర్పూరము హస్తయుగళములఁ దాల్చుచు గళములఁ దాల్చుచు. చమ.౧. ౬౭.

౨. తఱచు.

(వ్యవ.) ఆబట్టనేఁత దళసరిగా నున్నది.

దళసూచి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. ముల్లు.

దళస్నస. సం. వి. అ. స్త్రీ. పత్త్రసిర, ఆకునం [illegible]

దళాఢకము. సం. వి. అ. పుం. ౧. తనంతటఁ బుట్టిననువ్వుచెట్టు. ౨. పృశ్ని, నాఁచు†. ౩. గైరికము. ౪. నురుఁగు. ౫. కందకము, అగడ్త. ౬. నాగకేసరము†. ౭. కుందము, మొల్ల†. ౮. ఏనుఁగుచెవి. ౯. శిరీషము, దిరిసెనము†. ౧౦. వాత్య, సుడిగాలి.

దళాఢకుఁడు. సం. వి. అ. పుం. మహత్తరుఁడు, మిక్కిలిగొప్పవాఁడు. (విల్యమ్సు, మే. ని.)

దళామలము. సం. వి. అ. న. ౧. మరువకము†. ౨. దమనము†. (కల్ప.)

దళారున. విణ. హఠాత్తుగా.

ఉ. ...వా, ల్గంటి మెఱుంగుఁజూపులు దళారున
వచ్చె మహాద్భుతంబు గాఁ. కువల. ౨. ౯౧.

దళించు. సం. స. క్రి. ౧. విఱుచు.

సీ. భువనాధిపుఁడ వాట కవిరతోద్ధతి శూలివిలు
దళించినబాహుబలమె సాక్షి. ఉ. రా. ౧. ౧౫౧.

౨. నఱకు.

గీ. ముసలముల మోఁది కరవాలముల దళించి. కవిక. ౨. ౧౫౪.

దళికము. సం. వి. అ. న. కఱ్ఱ, కొయ్య. (కల్ప.)

దళితము. సం. విణ. (అ. ఆ. అ) ౧. ఖండింపఁబడినది, ఛేదింపఁబడినది, చీల్చఁబడినది. ౨. వికసించినది, విరిసినది. ౩. అర్ధీకృతము, సగముగాఁ జేయఁబడినది. ౪. విక్షిప్తము, ఇటునటు చిమ్మఁబడినది.

శ్లో. దళితే పలాలపుంజే వృషభం పరిభవతి
హాలికే కుపితే, నిభృతనిభాలితవదనా హాలిక
వధూదేవరా హసతః. ఆర్యాసప్తశతి. ౩౦౨.

దళియించు. సం. స. క్రి. దళించు.

క. ఖలుఁడట రథంబును దురగ[illegible]
నూతు నముచి భూరిశరములన్, దళియించి
యింద్రునంగకములు సించిరి మించి యతఁ
డు మూర్ఛ మునుంగన్. దశా. ౨. ౪౨౯.

దవ. వి. ౧. దుమ్ము. (శ. ర.)

౨. (=దవ్వ) ఇక్ష్వగ్రము.

సీ. వాడె దవ యన నిక్ష్వగ్ర మొప్ప. ఆం. భా. ౨. ౭౫.

గీ. వఱలు నిక్ష్వగ్ర మిల దవ వాడె యనఁగ. ఆం. పదా. అచర. ౬౬. సాం. ని. స్థా. ౯.

౩. మ్రానినడిమి మెత్తనిభాగము; గెలవేసిన అరఁటిచెట్టు లోపల నుండుభాగము, దూఁట.

దవంత్రి. వి. అగడ్త, కందకము. (శ. ర.)

దవతి. వి. (హిం. దవాత్) సిరాబుడ్డి, మషీపాత్రము.

గీ. రసికుఁ డైనట్టి కాలంపురక్తవాను, తనరు బ్ర
హ్మాండమను పెద్దదవతిలోన, సాయి నిండారఁ
బోసినచందమునను, గారుతిమిరంపుగుంపు
సొంపారఁ బర్వె. హంస. ౧. ౧౪౧.

దవథువు. సం. వి. ఉ. పుం. పరితాపము, బాధ; చక్షురాదిదాహము, కన్నుమున్నగువానిమంట.

దవనము. వి. (సం. దమనః.) వాసనగలమూలికావిశేషము†.

సీ. వాట మాదవనంపుఁదోఁటకంపు వెలుంగు తో
లఁగి పో నెవ్వరో త్రోసినారు. శుక. ౧. ౨౮౭.

గీ. మాచిపత్రియుఁ గురువేరు మరువకంబు, దవ
నమును గగ్గెరయు బిల్వదళము లాద్యమైన
పూజార్హవస్తువు లపుడు తెచ్చి వంతులకుఁ
గొండపాడవుగా వచ్చుటయును. ఉ. రా.
౩. ౨౦౧.

దవము. సం. వి. అ. పుం. ౧. వనము, అడవి. ౨. కార్చిచ్చు, చిచ్చు. ౩. ఉపతాపము, రోగము.

[illegible] (సం. ధవళః.) గీతవిశేషము.

http://telugutthesis.com

స్త్రీలు పాడెడుఒకవిధమగుపాట.

క. ఎడ లేదు లగన మనుచున్, బడిబడి ఓలు
వంగ నపుడ బలువాయిదముల్, గడలుకొ
నంగా నచ్చర,పడఁతులదవళములు పెండ్లిపా
టలు సెలఁగన్. యయా. ౪. ౧౦౧.

దవసము. వి. (క. దవసవు. త. తవసం.) ధాన్యము, కొల్చు.

—సీ. దవసంబు కొలుచు నా ధాన్యంబు రాజిల్లు
...ఆం. భా. ౨. ౨౩౬.

సీ. పాలుపొందుఫాల్గునంబున నమావాస్యనాఁ
డల తొంటిస్వాతులే యలరె నేని, దవసం
బు గొని మఱి దగ నాల్గునెల లున్న మీఁద
నమ్మిన లాభ మినుమడి యగు. రెట్టమతము.
౩. ౩౮.

దవిష్ఠము. సం. విణ. (అ. ఆ. అ) మిక్కిలిదూరమైనది, దూరతమము.

దవీయము. సం. విణ. (స్. యసీ. స్) చాల దూరమైనది, దూరతరమైనది.

దవు=దవ్వు, దా. వి. (సం. దవీయః).

గీ...దక్షుధర్మపత్ని వచ్చి పురుషభైక్షంబు
వేడుచుఁ, జాల దవుల నభవుమ్రోలఁ బడి
యె. కు. సం. ౨. ౨౨౧.

గీ. దవులజల్లని తూఱు నంతకు మునుపటి, జల్లునీ
రాని...ఆము. ౪.౧౩౦.ఉ.హరి. ౧.౬౩.

(దీనికి (ఆమ్రేడితమున దవుదవు, దౌదవు, దాదా, దాదావు) అనియగును.)

ఉ. నావుడు వాయునందనుఁడు నందన భామ్ము
చమూవధూటి నీ, కైవస మైన లెస్స యటు
గాక నినుం దలమీఱెనేని దా, దావుల
నిల్చి మద్భుజగదాపటుఃవిభ్రమతాడనంబు
లం, జేవ యడంతు...జై. భా. ౨. ౫౧.

దవుడ=దౌడ. వి. (సం. దంష్ట్రా). ప్రా. దాఢా. క. దవడె. త. తవడై, తాడై)

వి. ౧. తాలువు.

సీ. తాలువు దాలువు దవుడ దౌడ, యనంగ నల
రును...ఆం. భా. ౨. ౧౪౩.

౨. చెక్కిలి; బుగ్గ.

దవ్వ=దవ.

దవ్వగు. అ. క్రి. (√దవ్వు) దూరమగు.

ఉ...ఈ,చివ్వకు నీవు సల్కమెయిఁ జేసినయా
పని గూఢవృత్తికిన్, ద వ్వగు నేని యయ్యు
భిమతం బొడఁగూడియు నిష్ఫలం బగున్.
భార. విరా. ౨. ౨౮౬.

(గూఢవృత్తికి దవ్వగు=వెల్లడియగు.)

గీ. సంతతికి ద వ్వగుజనుండు...చం. రా. ౧.
౯౨.(సంతతికిదవ్వగు=సంతతిలేనివాఁడగు.)

దవ్వు. విణ. ౧. దూరము, దగ్గఱకానిది. (దేశకాలములు.)

క. ఎఱుఁగఁడొకో నన్ను నెఱిఁగియు, నెఱుఁ
గనియ ట్లుండునొక్కొ యెడ ద వ్వగుటన్.
మఱచెనొకో...భార. ఆది. ౪. ౬౮.

శా...నీ, వెంతే దవ్వుగ నేఁగుదెంచితిగదే
యోలమ్మ...నైష. ౨. ౪౭.

చ. పనివడియొండొరుం గడవఁ బాఱెడియా
సను వారు దవ్వుగాఁ,జనుట యెఱింగి...
విక్ర. ౨. ౧౨.

౨. దూరస్థము, దూరమం దున్నది.

క. దవ్వై దివమునఁ దిరిగెడు,నవ్విలసత్కనక
మత్స్యయంత్రముఁ జేసెన్. భార. ఆది.
౭. ౨౫.

శా. తల్లీ ప్రాణముతో డిచావు మగఁడుం దవ్వైన
నిల్లాలికిన్. దశకు. ౧౦. ౧౧౭.

క. నరనుత నైమిశమునఁ బుష్కరముల మూఁ
డును జగత్ప్రకాశిత మై యుద్ధరణిఁ గురు
క్షేత్రము దుస్తరదురితౌఘముల కెల్ల ద
వ్వగు చుండున్. భార. అర. ౨. ౨౫౭.

http://telugudthesis.com

గీ. ద్రోణకర్ణదివ్యాస్త్రముల్ క్రూరభంగిఁ, గవియునప్పుడు మము నీవు గావకున్న, బ్రదుకు టెంతద వ్వధికశుభంబులకు భ,వత్ప్రసాదంబు గనికాదె వాసుదేవ, భార. శల్య. ౨. ౩౩౯. (ఎంతదవ్వు=అసంభవము, అని భావము.)

క్రి. విణ. దూరముగా.

గీ...పోయెద మన్న ద వ్వనిచి సిరికిఁ, దగిన సత్కృతిఁ జేసి ఖేదమున మగిడి. ఆము. ౧. ౪౬.

వి. దూరప్రదేశము.

సీ. ఎదురుగా వచ్చిన నెంతయేనియు దవ్వు గలుగ వేఱొకత్రోవఁ దొలఁగువారు. భార. విరా. ౩. ౩౬.

సీ. తీర్థసంవాసు లేతెంచినా రని విన్న నెదురుగా నేఁగు ద వ్వెంత యైన. మనుచ. ౧. ౫౪.

(దీనికి ఆమ్రేడితమునందు దవ్వుదవ్వు, దవుదవ్వు, దాదవ్వు, దాదాదవ్వు, అని రూపము లగును.)

చ...ఆత్మయో,గమునఁ జలింప కున్న శివుఁ గాంచె మనోజుఁడు దవ్వుదవ్వులన్. కు. సం. ౫. ౮౭౧.

గీ. అవసరము వేచి యున్న నానావనిపులు, దవ్వుదవ్వుల నిలిచి వందన మొనర్ప. నైష. ౮. ౯౩.

క. శివనింద సేయుపాతకు,దవుదవ్వులఁ జూచి తొలఁగఁదగు శైవులకున్. కాశీ. ౬. ౨౭౬.

మ. తటికిం జొచ్చి కడంగి పోరువిజయున్ దాదవ్వులం జూచి...భార. భీష్మ. ౨. ౧౭౩.

శా. లోపాముద్రయుఁ దాను వచ్చుముని సాలోకించె దాదవ్వులన్. భీమ. ౨. ౪౯.

క. కవ్వడి రొమ్మెయి సేసిన,నవ్విధమున సాశరంబు లన్నియు దాదా,దవ్వులన నిలువరింపఁగ, వివ్వచ్చుఁడు గినిసి యేసె విలు విఱుఁగంగన్. భార. విరా. ౫. ౧౪౨.

దవ్వులగు=దూరములగు.

ఉ. పలుకఁ దలంప దవ్వులగుభారతరామకథార్థముల్ విభా,సిలఁగ నరంటిపం డొలిచి చేతికి నిచ్చినరీతి నాంధ్రవా,క్సులలితశక్తి నందఱకు సుప్రథితంబులు చేసినట్టిధ,న్యుల... కళా. ౧. ౬. (దవ్వులగు = అశక్యములగు, అని భావము.)

దవ్వులది=దూరమం దున్నది.

సీ..ఆర్చుచు గోపాలు రందఱు నందంద బడియల రాలను బడఁగ వైచి, కొన్ని దవ్వుల వానిఁ గొమరార వానిన కొని ధాత్రిఁ ఖాశారఁగించి...హరి. పూ. ౬. ౭౩.

దవ్వులవాఁడు=దూరమం దున్నవాఁడు.

చ...విహితోపదేశ మా,దరమున వీనులం జొనుపు దవ్వులవాఁడవు గాకు నీతికిన్. వేం. పంచ. ౩. ౭౫.

జః దవ్వగు, దవ్వుపఱచు.

దవ్వుపఱచు. స. క్రి. (√దవ్వు) దూరస్థునిగాఁ జేయు.

క. చేయూఁక వాని మొనలకుఁ, బాయఁగ నెలయించి దవ్వుపఱచె నవధ్యో,పాయుఁడు హరి యడుగడుగుం, జే యందినయట్లు యాససేయుచు వీఁకన్. హరి. ఉ. ౨. ౧౩౮.

దశ. సం. విణ. (న్) పది. (దీనికి తెలుఁగున వ్యస్తప్రయోగము లేదు. వి. బ. అ. పుం, ఆ. స్త్రీ. ౧. వస్త్రపుచెఱఁగు, బట్టయంచు. (కే.ని, వై.ని.) ఆ. స్త్రీ. వర్తి, దీపపువత్తి. ౨. అవస్థ, స్థితి. ౩. (జ్యోతి) సూర్యాదిగ్రహములఫలదానకాలము. ౪. చిత్తము. ౫. పంక్తి, వరుస. (విల్సన్.)

దశకంఠుఁడు. సం. వి. అ. పుం.-పదికంఠములవాఁడు-రావణుఁడు.

ఇట్లే: దశకంధరుఁడు, దశగ్రీవుఁడు. మొ.

దశకము. సం. విణ. (అ. శికా. అ) పదిపరిమాణము కలది. వి. అ. న. పదింటిసమూహము.

దశగ్రామి. సం. వి. న్. పుం. పదిగ్రామములయధికారి. ఈ. స్త్రీ. పదిగ్రామములసమూహము.

దశత్. సం. (శతృ) కఱచుచున్న.

దశతయము. సం. విణ. (అ. ఈ. అ) పదియవయవములు గలసముదాయము.

దశత్తు. సం. వి. త్. స్త్రీ=దశకము.

దశధా. సం. అవ్య. పదివిధములుగా. (దీనికి తెనుఁగున వ్యస్తప్రయోగములు కానరావు.)

దశనచ్ఛదము. సం. వి. అ. పుం. వాతెఱ, పెదవి.

దశనపదము. సం. వి. అ. న. దంతక్షతము, పలునొక్కు.

దశనబీజము. సం. వి. అ. పుం- దంతములవంటి బీజములు కలది- దానిమ్మ.

దశనము. సం. వి. అ. పుం. ౧.-కొఱుకునది-దంతము, పల్లు. ౨. పర్వతశిఖరము. న. ౧. కవచము. ౨. కఱచుట, కాటు.

దశనవాసస్సు. సం. వి. స్. న- పలువలువ-పెదవి.

దశనాంకము. సం. వి. అ. పుం. దంతక్షతము, పల్లొత్తు.

దశనాఢ్యా. సం. వి. ఆ. స్త్రీ. చుక్రిక, పులిచింత.

దశనోచ్ఛిష్టము. సం. వి. అ. పుం. ౧. (అధరాది) చుంబనము, ముద్దిడుట. ౨. నిశ్వాసము, నిట్టూర్పు, ౩. పెదవి. (కే. ని).

దశపాతకి. సం. విణ. (న్. నీ. న్.) (అయిదు) మహాపాతకములును (అయిదు) ఉపపాతకములును చేసినవాఁడు.

క. పశువధయు సేసె వీఁడుం, దశపాతకి యల్ల
వాఁడు దాక్షిణ్యకళా,విశదస్వహీనుఁ డీతఁ
డు, శిశుహత్య యొనర్చె వీఁడు సిద్ధప్రవరా.
సానందో. ౪. ౪౦.

దశపురము. సం. వి. అ. న. ఒకానొకపట్టనము, రంతిదేవునిరాజధాని. మేఘ. ౧. ౪౭.

దశబలుఁడు. సం. వి. అ. పుం. (పదిబలములు= ౧. దానము ౨. శీలము ౩. క్షమ ౪. వీర్యము ౫. ధ్యానము ౬. ప్రజ్ఞ ౭. బలము ౮. ఉపాయము ౯. ఏకాగ్రచిత్తత. ౧౦. జ్ఞానము-కలవాఁడు.) బుద్ధుఁడు.

దశభుజ. సం. వి. ఆ. స్త్రీ. దుర్గ.

దశభూమిగుఁడు. సం=దశబలుఁడు. (కల్ప, విల్యమ్స్- కృష్ణోదక్వాండుసంఖ్యాపూర్వాయాభూమే రజిష్యతే. కా. వా. ౫౦౪౬- అనుటవలన దశభూమగుఁ డనఁదగు.)

దశమము. సం. విణ. (అ. ఈ. అ.) పదియవది.

దశమి. సం. విణ. (న్. నీ. న్)- వయసున పదియవపది జరుగుచున్నవాఁడు- శతవృద్ధు, మిక్కిలివృద్ధు. వి. ఈ. స్త్రీ. ౧. పక్షమునందు పదియవతిథి. ౨. నూఱేండ్లలో పదియవపది.

దశమీస్థుఁడు. సం. విణ. (అ. ఆ. అ) ౧. తొంబదియేండ్లు గడచినవాఁడు, మిక్కిలి వృద్ధు. ౨. క్షీణరాగుఁడు. (అమరము.) నష్టబీజుఁడు. (మే. ని.)

దశములు. వి. బ. ధాన్యాదులపరిమాణవిశేషము(కుంచములు, తూములు మొదలగువానివలె.)

వ. ...ఆచేనం బండినధాన్యం కోరివల్లుయెన్ని దశ
ములుయివచ్చును అన్నిదశములు సేయించు
కొండవు. ఆచేనిదశముల పుణ్యం అల్లాడ

http://telugothesis.com

సాధునిసన్నిధిని మాఱు ధారవోసియు స్థిరి.
ఈపూరుశాసనము (గు. జి.)

దశమూలము. సం. వి.అ.న. ఔషధవిశేషము. (పల్లేరు, ముయ్యాకుపొన్న, ములక, వాఁకుడు, మారేడు, తక్కిలి, గుమ్ముడు, దుండిగము, కలిగొట్టు, నెల్లి. అనుదశమూలములతో చేసినయౌషధము.)

దశరథుఁడు. సం. వి. అ. పుం. సూర్యవంశ్యుఁడగునొకరాజు. (రామునితండ్రి.).

దశరశ్మిశతుఁడు. సం. వి. అ. పుం. -వేయికిరణములవాఁడు- సూర్యుఁడు, వేవెలుఁగు. రఘు. ౮. ౨౯.

దశరాత్రము. సం. వి. అ. న. పదిరాత్రులసమూహము. పుం. పదిదినములు జరుగుయజ్ఞవిశేషము.

దశరూపభృత్తు. సం. వి. త్. పుం.-దశావతారము లెత్తినవాఁడు_ విష్ణువు.

దశవార్షికము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. పదియేండ్లు ఉండునది. ౨. పదియేండ్లకు ఒకమాఱు వచ్చునది.

దశవిధము. సం. విణ. (అ. ఆ. అ) పదివిధములు గలది.

దశశతము. సం. వి. అ. న. ౧. పదినూఱులు, వేయి. ౨. దశోత్తరశతము, నూటిపై పది.

దశశతాక్షుఁడు. సం. వి. అ. పుం. వేగన్నుల వేల్పు, ఇంద్రుఁడు.

ఇట్లు: దశశతనయనుఁడు, మొ.

దశశతి. సం. వి. ఈ. స్త్రీ. వేయి.

దశసహస్రము. సం. వి. అ. న. పదివేలు.

దశహార. సం. వి. ఆ. స్త్రీ. ౧.(సొంతకాఁడీయకుండఁ బరులసొత్తు పుచ్చుకొనుట, హింసయు, పరదారగమనము అను కాయి [illegible] క్పారుష్యము, అసత్యసంభాషణము, కొండెములుచెప్పుట, అసంబద్ధప్రలాపము, అనువాచాదోషములను; పరద్రవ్యాభిలాషము, ఒరులకు కీడుదలఁచుట, పనికిమాలినపట్టుదల అనుమానసికదోషములను; మొత్తము పదిదోషములను హరించునది.) గంగ. ౨.గంగోత్పత్తిదివస మగు జ్యేష్ఠశుద్ధదశమి. (ఆనాఁడు గంగోత్సవము చేయుదురు.)

దశాంగుళము సం. విణ. (అ. ఆ. అ) పదియంగుళములకొలఁది గలది. వి.అ.న. ఖర్బూజము, కరబూజా†.

దశాకర్షము. సం. వి. అ. పుం- వత్తిచే నూనెను పీల్చునది-దీపము.

దశాకర్షి. సం. వి. ఇ. పుం. దీపము.

దశానికము. సం. వి. అ. పుం. నేపాళము, దంతి†.

దశారుహ. సం. వి. ఆ. స్త్రీ. కైవర్తీముస్తకము, కైవడిముస్తె†.

దశార్ణము. సం. వి. అ. పుం. ఒకానొకదేశము.

దశార్ధము. సం. వి. అ. న. అయిదు.

దశార్హము. సం. వి. అ. పుం. దశార్హులదేశము, యదుదేశము.

దశార్హుఁడు. సం. వి. అ. పుం. ౧. బుద్ధుఁడు. ౨. దశార్హదేశస్థుఁడు.

దశావదిశ. వి. మల్లవిద్యావిశేషము.

వ...వింగళింపు...దశావదిశ... పాదవీక్షణము
మొదలగువితంబులును...మల్లుపు. ౩. ౬౯.

దశాశ్వుఁడు. సం. వి. అ. పుం- (రథమునకు) పదిగుఱ్ఱములుగలవాఁడు-చంద్రుఁడు. (వై. ని.)

దశాహము. సం. వి. అ. పుం. ౧. మృతినొం [illegible] మొదలు పదియవదివసము. ౨. పది

దినములసమూహము.

దశేంధనము. సం. వి. అ. పుం. - వత్తియే కట్టెగాఁ గలది-దీపము. (త్రి. ని.)

దశేరము. సం. విణ. (అ. ఆ. అ) హింసించునది. వి. ౧. తుక్క. ౨. సర్పము. (కే.ని.)

దశైకాదశికుఁడు. సం. విణ. (అ. ఈ. అ)-పదియిచ్చి పదునొకండు పుచ్చుకొనువాఁడు-నూటికి పదివంతున వడ్డి కిచ్చువాఁడు.

దశ్యమానము. సం. విణ. (అ. ఆ. అ) కఱవఁబడుచున్నది.

దష్టము. సం. విణ. (అ. ఆ. అ) ౧. కఱవఁబడినది. ౨. కొఱుకఁబడినది.

దసరా. వి. (సం. దశరాత్రం. ప్రా. దసరాత్రి, దసరత్తి. హిం. దశహరా.) ఆశ్వయుజశుద్ధప్రతిపత్తు మొదలు విజయదశమివఱకుఁ గలదివసములు.

దసిలీ(లి). వి. ౧. ఒకవిధ మగుపట్టు.

సీ. రత్నంపుఁజిలుకలు రాయంచప్రతిమలు ప
సిఁడిపువ్వులవ్రాఁతపనులసొబగు, వివిధంబు
లగుచిత్రవిరచనములును దసిలీనూలుపట్టెయ
ల్లికబెడంగు. కళా. ౨.౧౫.

సీ. ఒక్కఁడు చెంపకై యొఱఁగుపువ్వులతో
డిదసిలీరుమాలు నందముగఁ జుట్టి. కువల.
౪. ౨౧౨.

వ...కత్తెరవరుసపూవు పెత్తులపైని బోమ లఱ
నిక్కఁ గట్టినజిలుఁగుకురుమదలంపుదసిలికసీ
దురుమాలు ముచ్చుంగులబురుసాకుచ్చులరిం
గులును...ప్రబంధ. ౬౭.

౨. ఒకవిధ మగుపట్టుతో నేసినవస్త్రము.

సీ. శశికాంతిచెంగావిదసిలి మించినకేలిస్వర్ణరత్న
రువు వాఁడివాలు మెఱయ. ఆము. ౨. ౬౫.
(దశ మలంచినకేల. వేదము. పా.)

వి. వదలు. (శ. ర.)

దసువంది. వి. గ్రుద్దులాటకు జెట్టులను గూర్చువాఁడు.

సీ. గ్రుద్దులాటకు జెట్లఁ గూర్చువానికిఁ బేరు
దసువంది యనఁగను దనరుచుండు. ఆం.భా.
౨. ౨౦౭.

(జెట్లు.) గీ. కడఁగి దిశలు ప్రతిధ్వనుల్ పొడ
మునటులు, గా మిగుల మల్లచఱచి సలాము
లిడుచు, ముందరను నిల్వఁగా దసువంది
తత్కరమ్ము లిరుగేలఁ బూని పరా కటంచు.
ప్రబంధ. ౭౩. (దసదంది. అపముద్రి.)

దసెన(నా). వి. ఆయుధవిశేషము. (శ.ర.)

క. తనువు జయంతునిపక్కన్, మన సాధనరా
జవరకుమారునిచెంతం, జొనుపుదుఁ గోరక
దశనా, నసదసెనాజోదుదురమునం బెనఁగు
నెడన్. కువల. ౫. ౩౪.

దసేరకము. సం. వి. అ. పుం. ౧. ఒకానొక దేశము. (త్రి. ని.) ౨. గాడిద. (విల్యమ్సు.)

దస్తము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. క్షీణించినది. ౨. త్రోసి వేయఁబడినది.

దస్తరము. వి.. కాగితములమూట.

సీ. నడికట్టులో మొల నిడినకలందాను హస్తా
గ్రమున వ్రేలుదస్తరంబు. హంస. ౨. ౨౯.

దస్తూరి. వి. (హిం. దస్తకారీ) వ్రాఁత, చేవ్రాలు.

గీ. దట్టముగఁ బెట్టియలలోనఁ బెట్టియున్న, తళు
కుబంగారుజిగికాగిదములలోన, సారముగ
వ్రాసియున్నదస్తూరిఁ జూచి, చదువుకొను
నాత్మలోన విస్మయము గదుర. కృష్ణ. ౬.
౧౦౬.

దస్ముఁడు. సం. విణ. (అ. ఆ. అ) దర్శనీయుఁడు, రూపసి. వి. అ. పుం. ౧. యజమానుఁడు. ౨. చోరుఁడు. ౩. హుతాశనుఁడు, అగ్ని. (విల్యమ్సు.)

http://telugutthesis.com

దస్యుఁడు. సం. వి. ఉ. పుం. ౧. చౌర్యాదులు చేసెడియొకానొకజాతివాఁడు. ౨. అసుర, రాక్షసుఁడు. ౩. దొంగ. ౪. శత్రువు.

దస్రదేవత. సం. వి. ఆ. స్త్రీ- అశ్వినీకుమారులు దేవతగాఁగలనక్షత్రము-అశ్విని.

దస్రము. సం. విణ. (అ. ఆ. అ) హింస్రము. (వాచ). వి. అ. పుం. గాడిద. న. ౧. శిశిరము, శీతకాలము. ౨. అశ్వినీనక్షత్రము.

దస్రుఁడు. సం. వి. అ. పుం. దొంగ. ద్వి. ౧. అశ్వినీకుమారులు. (మే. ని.) ౨. రెండు అను సంఖ్యను తెలుపుటకు సంకేతము.

దహత్. సం. శత్రు. కాల్చుచున్న.

దహనకేతనము. సం. వి. అ. పుం- అగ్నిదేవుని ధ్వజము- ధూమము, పొగ. (విల్యమ్సు)

దహనప్రియ. సం. వి. ఆ. స్త్రీ. స్వాహాదేవి.

దహనము. సం. విణ. (అ. ఆ. అ) ౧. కాల్చునది. ౨. నాశముచేయునది. (అ. ఈ. అ) కాల్చుటకు సాధనమైనది. వి. అ. పుం. ౧. పావురము. ౨. మూఁడు అనుసంఖ్య. ౩. భల్లాతకము, నల్లజీడి†. ౪. చిత్రమూలము†. ౫. కృత్తికానక్షత్రము. న. ౧. కాల్చుట. ౨. (వైద్య) అగ్నికర్మము, కాల్చుట. ౩. పులికడుగు.

దహనరిపువు. సం. వి. ఉ. పుం=దహనారాతి.

దహనసహాచరుఁడు. సం. వి. అ. పుం. గాలి, వాయువు.

దహనసారథి. సం. వి. ఇ. పుం. గాలి.

దహనాగురువు. సం. వి. ఉ. న. దాహాగురువు, సుగంధద్రవ్యవిశేషము†.

దహనారాతి. సం. వి. ఇ. పుం- అగ్నిశత్రువు- జలము.

దహనీయము. సం. విణ. (అ. ఆ. అ) దహింపఁదగినది, కాల్పఁదగినది.

దహనుఁడు. సం. వి. అ. పుం. ౧. అగ్ని, ౨. ఒకానొకరుద్రుఁడు. విణ. (అ.ఆ.అ.) దుష్టుఁడు. (మే. ని)

దహనోపలము సం. వి. అ. పుం. ౧. సూర్యకాంతమణి. ౨. అగ్గిఱాయి, చెకుముకిఱాయి.

దహరము. సం. విణ. (అ. ఆ. అ) ౧. స్వల్పము, సూక్ష్మము. ౨. చిన్నవయసుది. ౩. దుర్బోధము, తెలిసికొనుటకు కష్టమైనది. వి. అ. పుం. ౧. మూషికము, ఎలుక. ౨. నరకము.

దహరాకాశము. సం. వి. అ. పుం. చిదాకాశము, పరబ్రహ్మము.

దహరుఁడు. సం. వి. అ. పుం. ౧. బాలకుఁడు. ౨. తమ్ముఁడు. ౩. వరుణుఁడు.

దహి(యి)ంచు. సం. స. క్రి. కాల్చు.

వ...యోగికి మున్నాత్మజయంబు వలయు దానికి నుపాయంబు వినుము ప్రాణాయామంబున దేహదోషంబు దహించునది. మార్క. ౩. ౩౧౪.

మ...మహా,గహనంబున్ దహియించుదావశిఖిశేఖన్ మిత్రభూభృత్తులన్,దహియించెన్ నిమిషంబులో భువన మత్యాశ్చర్యమున్ బొందఁగన్. ఉ. రా. ౩. ౩౩౯.

దహ్యమానము సం. విణ. (అ. ఆ. అ) కాల్పఁబడుచున్నది.

దహ్రము. సం. విణ. (అ. ఆ. అ) సూక్ష్మమైనది. వి. అ. పుం. ౧. అగ్ని. ౨. కార్చిచ్చు. ౩. జఠరము, కడుపు. (వాచ)

దా

దా. (దాపలయొక్క లుప్తశేషరూపము. ఇది సమాసపూర్వావయవముగానే కన్పట్టుచున్నది.) విణ. ఎడమ, సవ్యము.

ఈపా: దాకాలు,దాకేలు, తెను.

దాండ. సం. వి. ఆ. స్త్రీ. కఱ్ఱలతో ఆడెడి యొకయాట. కాశికా. ౪. ౨. ౫౭.

దాండపాత. సం. వి. ఆ. స్త్రీ. ఫాల్గుని, ఫాల్గున మాసపూర్ణిమ, కామునిపున్నమ.

దాండము. సం. విణ. (అ. ఈ. అ.) దండమునకు సంబంధించినది. వి. అ. న. ౧. ఆయుధజీవిసంఘము. ౨. కఱ్ఱలమోపు.

దాండాజినికుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) కపటముచే ధనముగడించుటకై దండాజినములు ధరించినవాఁడు; మోసగాఁడు. (వాచ.)

దాంతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. దమితము, అడఁపఁబడినది. ౨. శిక్షితము, అలవఱుపఁబడినది; మరపఁబడినది, సాధువుగాఁజేయఁబడినది. (ఎద్దు మొ.) ౩. బహిరింద్రియముల నిగ్రహించినది. ౪. తపఃక్లేశాదులను సహించినది. (అ. ఈ. అ.) దంతములకు సంబంధించినది. వి. అ. పుం. దవనము.

దాంతి. సం. వి. ఇ. స్త్రీ. ౧. బ్రహ్మచర్యాది తపఃక్లేశము నోర్చుట, ౨. కర్మేంద్రియనిగ్రహము, కర్మేంద్రియములను యోగ్యకర్మములయందుఁ బ్రవర్తింపఁజేయుట.

సీ. శాంతి బుద్ధీంద్రియసన్నివారణ దాంతి
కర్మేంద్రియములయోగ్యప్రవృత్తి. భార. అను. ౫. ౧౮౧.

దాంపత్యము. సం. వి. అ. న. భార్యాభర్తృభావము.

దాంభికము. సం. వి. అ. పుం. బకము, కొంగ.

దాంభికుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) దంభము గలవాఁడు.

దాఁక = దనుక. అవ్య. ద్రు. వఱకు, పర్యంతము.

సీ...అవసరం బెఱిఁగి వాఁ [illegible] ష్యులఁ దుదిదాఁక దూషించు మనలను ...భార. ఆది. ౬. ౧౫౬.

ఉ. ఊపులు భీమలింగముగుఱించి జపం ఘొవ
రించి నిచ్చలుఁ, మాపటిదాఁకఁ దీర్థముల
మజ్జన మాడుచు నుండువాని...భీమ. ౨. ౭౧.

ఆ. హదను వచ్చుదాఁక నపరాధిపై దోష,మాఁగి
చెఱపవలయు హదను వేచి. ఆము. ౪. ౨౪౬.
నీలా. ౨. ౫౨.

దాఁకొను = డాఁకొను. అ. క్రి. (దాఁగు + కొను- స్వార్థమున.) తిరోహితమగు, మఱుఁగుపడు.

ఉ. మించినయాముటేనుఁగులమీఁదికిఁ జంగున
దాఁటి యాదలల్, చించిన గోళ్లలోఁ దవిలి
చిందినముత్తెము లెల్లఁ జట్లపై, మంచునఁ
జేరి డాఁకొనిన మాటికి నమ్ములఁ ద్రవ్వి త్రవ్వి
యు,చ్చెంచు సెలంత లేఱుదురు సింగపుజాడ
లెఱింగి యచ్చటన్. యయా. ౨. ౩౭.

దాఁగనమ్రుచ్చిళ్లు = డాఁగనమ్రుచ్చిళ్లు. (√దాఁగు- శ. ర.)

దాఁగనమ్రుచ్చులు = డాఁగనమ్రుచ్చులు. వి. బ. (√దాఁగు) దాఁగిలిమూఁతలు, బాలక్రీడావిశేషము. (శ. ర.)

దాఁగర. వి. వరుగులు మొదలగునవి ఎండఁబెట్టెడితట్ట, ప్రసేవకము.

గీ. వరుగుతో దాఁగరయు సొండపలసినట్లు.
ఉ. హరి. ౪. ౫౪.

గీ. వంపుగుడిసెలసామగ్రి దంపురోళ్లు, కుఱుచ
రోఁకండ్లు చిన్నిదాఁగరలు మొదలు, గాఁ
గలుగువస్తుజాతంబు గార్దభములు, మోచి
తే వెంట నూకరములు చనంగ. చెన్న.
౨. ౨౦౪.

దాఁగిలిమూఁతలు = డాఁగిలిమూఁతలు. వి. బ. (దాఁగిలు + మూఁతలు) బాలక్రీడావిశేషము, గుప్తక్రీడ. (శ. ర.)

ఉ. దాఁగిలిమూఁత లాడుతఱిఁ దా నొకకెంజిగురాకుజీబులేఁ, దీఁగపొద న్నిల న్నెమకి తెచ్చెద నంచు...పార్వ. ౨. ౨౦.

సీ. పూరెమ్మ వంచుచో జాఱుపయంట దాఁగిలిమూఁత లాడుగుబ్బలబెడంగు. విజ. వి. ౨. ౧౪౧. హంస. ౩. ౧౪౬.

దాఁగిలిముచ్చులు=డాఁగిలిముచ్చులు. వి. బ. (దాఁగిలు+ముచ్చులు) దాఁగిలిమూఁతలు, బాల్యక్రీడావిశేషము.

గీ. గుళ్లు దాఁగిలిముచ్చులు గోడిపట్టె, తేలపాటలు సరిబేసు లీలదూఁత, లాదిగా శైశవక్రీడ లాడి రపుడు, రామకృష్ణులు గోపదారకులఁ గూడి. వి. పు. ౭. ౨౦౨.

గీ. గచ్చకాయలు దాఁగిలిముచ్చులాట, బంతి మొకమాట చిందఱపఱపులాట, లనెడు శైశవదుర్వృత్తి నధిగమించి. ప్రబంధ. ౬౧౩.

దాఁగిలు=దాఁగు.

క. బలవంతుతోడఁ బగయును, బలహీనునితోడఁ జేయుబంధుత్వము దాఁగిలి ధన మిచ్చియు నూరక, కలహమునకుఁ గాలు ద్రవ్వఁగా రాదుసుమీ. వి. పు. ౪. ౨౪౩.

దాఁగు=డాఁగు, దాఁగిలు. అ. క్రి. (త. తాంగు.) తిరోహితమగు, మఱుఁగుపడియుండు.

ఉ...కల్లతెల్వితో, నేవలవంత డాఁగఁ జరియించిన డాఁగమి జూచి నెవ్వగన్. అము. ౫. ౧౫౫.

జః దాఁకొను, దాఁగనముచ్చిళ్లు, దాఁగనముచ్చులు, దాఁగిలిమూఁతలు, దాఁగిలిముచ్చులు, దాఁగుడుమూఁతలు, దాఁగురించు, దాఁగురింత, దాఁగురుమూఁతలు, దాఁగురుముచ్చులు, దాఁచు, దాఁపన, దాఁపరము, దాఁపరి, దాఁపరించు, దాఁపరీఁడు, దాఁపటికము, దాఁపించు, దాఁపు, దాఁపుడు, దాఁపురము.

దాఁగుడుమూఁతలు=డాఁగురుమూఁతలు. వి. బ. (√దాఁగు) దాఁగిలిమూఁతలు, బాల్యక్రీడావిశేషము.

సీ. పైఁడిమెట్టిక లెక్కి పై కేఁగి చేఁతగట్లందు దాఁగుడుమూఁత లాడియాడి. యయా. ౩. ౫౫.

దాఁగురించు=డాఁగురించు. స. క్రి. (√దాఁగు) — ౧. దాఁచు. ౨. వంచించు. (శ. ర.)

దాఁగురింత=డాఁగురింత. వి. (√దాఁగు) దాఁగురించుట. (శ. ర.) వి. బ. దాఁగురుమూఁతలు.

చ...దాఁగురింతలన్, గలకల నవ్వుచుం జెలఁగుకల్లరివేలుపుసామిఁ గొల్చెదన్. అచ్చ. భా. ౧. ౧.

దాఁగురుమూఁతలు=డాఁగురుమూఁతలు. వి. బ. (√దాఁగు) దాఁగిలిమూఁతలు. (శ. ర.)

దాఁగురుముచ్చులు=దాఁగిలిముచ్చులు, డాఁగిలిముచ్చులు, దాఁగురుమూఁతలు. వి. బ. (√దాఁగు) దాఁగిలిమూఁతలు.

వ...కదిసి విశంకటకోటరకుటీరంబుల దాఁగురుముచ్చు లాడుకిన్నరకన్యకల ... వరాహ. ౧౨. ౪౫.

దాఁచు=డాఁచు. స. క్రి. (√దాఁగు) ౧. మఱుఁగుపఱుచు, కనుపడకుండఁజేయు.

గీ. అది గనుంగొని భూపాలుఁ డద్భుతమున, జేయు నేటికి నితఁడె నారాయణుండు, నిక్కువం బని చాఁగిలి మ్రొక్కి దేవ, చూపు నీరూపు నా కింక దాఁప కనిన. వరాహ. ౯. ౪౫.

శా...ఆగోపికావల్లభుం, డేమే మాడెను రుక్మిణీసతియు నీ వింకేటికిం దాఁచెదే, నీమాటలు మాని నీరజముఖీ. నిక్కం బెఱింగింపవే. పారి. ౧. ౭౩.

http://telugutthesis.com

౨. భద్రపఱుచు, పదిలపఱుచు; నిక్షేపముగా నుంచు.

ఉ...రెండు పండ్లు నీవప్పరమేశుచేఁ బడసి యందొకఁ డిచ్చి యొకండు దాఁచుకో, నిప్పుడు కానవచ్చెఁ జనునే యిటు వంచన సేయ...విక్ర. ౩. ౨౧.

క. మఱుఁ దరనెలకడ దాఁచిన, విరిదూపును నల్ల చెఱకువిల్లును బలె వేమఱు నలరుచేరుచుక్కయు, నరు దగుకనుబొమలు మిగుల నతివకు నమరెన్. యయా. ౪. ౩౫.

తనువుదాఁచు=ఒడలియందలిశక్తిని దాఁచుకొను.

సీ...తనువుదాఁచు. గీ. సమయమే యిది సంభృతోత్సాహలీల, జయముఁ గీర్తియుఁ గోరి యస్ఖలితభంగిఁ, దేరు నడపుము చేతులతీఁట వోవ, నడచి రథికజనంబు వేఁటాడవలయు. భార.ద్రో. ౧. ౧౯౯.

దాఁటుడుగుపరువడి. వి. (√దాఁటు^{1}) పండ్రెండుపరువడులలో నొకటి. (పదునాల్గువిసరులలో నొకటి. అని హంస.)

వ. ఎడమడుగుపరువడి కుడియడుగుపరువడి కదలుపరువడి దాఁటుడుగుపరువడి కోపుపరువడి ...మొదలుగాఁ గలపదిరెండు పరువడులును ...ప్రబంధ. ౭౪.

వ. ఎడమడుగుపరువడి కుడియడుగుపరువడి కదలుపరువడి దాఁటుడుగుపరువడి...మొదలైన పదునాలుగువిసరులమర్తంబుఁ జూపి...హంస. ౧. ౨౦౬.

దాఁటుడుగుమొన. వి. (√దాఁటు^{1}) మల్లవిద్యావిశేషము, పండ్రెండుమొనలలో నొకటి.

వ...చాటడుగుమొన దాఁటడుగుమొనయరమీటుమొన నెరమీటుమొన...ఆదిగాఁ గలపదిరెండుమొనలు...ప్రబంధ. ౭౪. హంస. ౧. ౨౦౬.

దాఁటరి. వి. (√దాఁటు^{1}+అరి^{3}.) కప్ప.

సీ...దాఁటరి చలికాఁపు కప్ప యనఁగ భేక మొప్పు...సాం. ని. తిర్య. ౪౩.

దాఁటించు. స. క్రి. (√దాఁటు^{1}) దాఁటఁజేయు, ఎగిరించు.

మ. హరి దాఁటించెఁ బురోపకంఠమున...కాశీ. ౧. ౫౩.

దాఁటు^{1}. స. క్రి. (క. దాణ్టు. త. దాండు) ౧. తరించు; లంఘించు

చ...పాయక చలదూర్మికానికరమైనమహోదధి దాఁట వచ్చు...భర్తృ. నీతి. ౪.

దండకము...ఉప్పుసంద్రంబుఁ బూఁదోఁటకాల్వం బలెం దాఁటి.....నీలా. ౨. ౪౧.

ద్వి. మాట నీ కెఱిఁగించి మదురునో డైన, దాఁటి పోయెద నింక దాఁపుర మేల. ద్వి. హరిశ్చ. ఉ. ౧. ౧౦౪౦. పం.

౨. అతిక్రమించు, కడచు.

వ...వనంబులు గడచి శైలంబులు దాఁటినదులు లంఘించి చనిచని...నైష. ౨. ౩౫.

వ. ఇవ్విధంబున వసుదేవనందనుండును నేమును... మ్లేచ్ఛంబు మెట్టిదరదంబు దాఁటి కాశ్మీరంబు గడచి...ఉ. హరి. ౨. ౩౭.

౩. అతిక్రమించు, ఉల్లంఘించు, మీఱు.

వ. తనభార్యకుం గలశివభక్తివిశ్వాసంబులును జంగమారాధననిష్ఠయుఁ దనయానతి దాఁటమియు...ఎఱింగి...హర. ౨. ౬౫.

ద్వి. తనజనకునిమాట దాఁటినవాఁడు, తనయుఁడే తలపోయ దాయాది గాక. రం. రా. అయో. ౯౭ పొ. ౭ పం.

గీ. దైవగతి యెవ్వరికి దాఁటఁ దరముగాదు. దశా. ౨. ౧౧౪.

౪. (కాలము) కడచు, అతిక్రమించు.

వ...పదునాలుగుసంవత్సరంబులు దాఁటునంతకుఁ బురుషుండు బాలుండు...భార. ఆది. ౪. ౨౩౧.

వ...తండ్రి గుఱించి తపంబుఁ జేయుచుండ... సంవత్సరంబు దాఁటె...హర. ౭.౧౧.

౨. లంఘించు, ఉఱుకు; ఎగురు.

క...కృతవర్మని తేరిపైకి లంఘించెను శల్యుఁడు గిరికి దాఁటుసింగముభంగిన్. భార. భీష్మ. ౧. ౨౯౫.

ఉ...అక్కపిసింహుఁడు సింహలీల నద్దంతికి దాఁటి బిట్టొఱల దట్టనతో నఱచేత వ్రేసి ...భా. రా. యు. ౯౯౫.

గీ...చేతఁ గరవాలు వెలుఁగుచుండ, దాఁటి గజకుంభములఁ గాలఁ దన్ని...ఉ. హరి. ౧. ౪౬.

ఉ. తామరదోయిలోఁ దగిలి దాఁటెడు తేఁటులఁ బోలఁ బెన్నెరుల్. పారి. ౨. ౧౦.

౩. ప్లుతగతివిశేషముతో (గుఱ్ఱము) నడచు.

సీ. జోడన వీడి యచ్చో నిబ్బరపుఁబర్వనను దాఁటఁ దొడఁగె గంధర్వకులము. దశా. ౨. ౬౦.

వి. ౧. లంఘనము, ఉఱుకు.

ఉ...ముగ్ధనవమంజులసౌఖ్యరసంబు నిక్కలం, దాఱుచుఁ గోరికల్ గొఱలి దాఁటులు వైవఁగ నోయగంబుపైఁ, దేఱఁగఁ బ్రౌఢదంపతులతీరునఁ దెంపెసలారి రిద్ధఱుకన్. హరి. ఉ. ౭. ౧౮౨.

౨. అశ్వగతిభేదము.

గీ...ప్లుతగతిభేదంబు జంగ గంతు, దాఁటు... పాఁ దనరు నభవ. ఆం. భా. ౨. ౧౯౮.

జః దాఁటుడుగుపరువడి, దాఁటుడుగుమొన, దాఁటరి, దాఁటించు, దాఁటుకొను, దాఁటుడువల, దాఁట్రాయి, దాఁట్లమారి.

దాఁటు². వి. (సం. దండః.) సమూహము, గుంపు, మంద.

ఉ. భంగము లై నగంబులు గుభాలునఁ ద్రెళ్లఁగ గరళ్లదాఁటుతో, నింగికిఁ బొంగువారిధి... వరాహ. ౮. ౧౬.

ఉ. కమ్మనికుందనంబు కసుగందని మే నెలదేఁటి దాఁటులన్, బమ్మెరవోవఁ ద్రోలుఁ దెగబారెఁడు వెండ్రుకలు...మనుచ. ౩. ౬. విక్ర. ౧. ౭౬. కవిక. ౩. ౨౮.

జః దాఁటుకట్టు, దాఁటువడు.

దాఁటుకట్టు=దాఁటువడు. అ. క్రి. (దాఁటు² + కట్టు.) గుంపుగూడు.

గీ. చినుకుతోఁ గూడుకొని గాలి చెలఁగఁ జూచి, దాఁటుకట్టుచు మృగములు దాఁటుచుండ. సా. పంచ. ౨. ౧౯౪.

దాఁటుకొ(గొ)ను, దాఁటులుగొను=దాఁటు¹. అ. క్రి. (దాఁటు¹ + కొను.) లంఘించు, ఎగురు; ఉఱుకు.

వ...అజ్జాలపాదంబును నబ్బాలతలం బెఱింగి రొగసియుం దప్పఁ గ్రుంకియు దాఁటుకొనియు...నైష. ౨. ౪౬.

క. ఉప్పర మెగసి యజాండము, చిప్పలు రాలంగ మేరుశిఖరంబులపైఁ, గుప్పించి దాఁటుకొందునొ...కాశీ. ౧. ౧౧౨.

క. గిరి గ్రుంగఁ ద్రొక్కి చెంగున, హరి నింగికి దాఁటుగొనిన హరిహరి యపు డాహరి యెగసినట్లు తోఁపక, గిరి యెగసినయట్లు దోఁచెఁ గెళవుల కల్లన్. రామా. ౬. ౯౪.

ద్వి. దాఁటులుగొని లతాంతంబులమీఁద, తేఁటులపరిగాళ్లఁ ద్రెవ్వనో యనుచు. పండితా. పురా. ౮౯౬.

దాఁటుడువల. వి. (√దాఁటు¹.) జాలభేదము.

క. మెడవల సన్నపువల త్రోఁపుడువల డొంక
వల మింటముక్కిడివల దాఁటుడువల సిం
గితమనుకువ, లెడవల కుందెవల లాదు లెసఁ
గెడివలలున్. హంస. ౪. ౧౭౫.

దాఁటువడు=దాఁటుకట్టు. అ. క్రి. (దాఁటు² + పడు.) ౧. గుంపుగూడు.

క. పదియును బదియేనును నిరువదియును ము
ప్పదియు దాఁటువడి నిత్యంబున్, గొదగొని
తిరిగి వధింపఁగఁ, గదలఁగ రా దయ్యె గొల్ల
గమి కెచ్చోటన్. హరి. పూ. ౬. ౮.

౨. దూరమగు.

క. వేఁట మెయి వచ్చి నృపమా, బోఁటికిఁ జిట్టం
ట్ల నంటి పోయినపిదపన్, దాఁటువడం గుల
మునకును, మాటయుఁ గణ్వునకు వచ్చె మౌ
నులచేతన్. పి. శకుం. ౩. ౮౮.

దాఁట్రాయి. వి. (√దాఁటు¹.) క్రీడావిశేషము.

సీ. దాయాలు సొగటాలు దాఁట్రాయి చదరం
గమును జోడురాళ్లును మూఁతపొడుపు.
హంస. ౩. ౧౪౩. ('దాటురా' క్రొత్త
ప్రతి పా.)

దాఁట్లమారి. వి. (√దాఁటు¹.) వ్యభిచారిణి.

క. ఇది దాఁట్లమారి యగు నని, పదపడి మఱి
నాఁడె యొంటిపాటున మేకో,లాదవింపఁ
దాపియుంటుం, దుద గానని ప్రేమ దానితో
రమియించెన్. శుక. ౩. ౧౨౪.

దాఁపన. వి. (√దాఁగు.) దాఁచుట, గోపనము. (శ. ర.)

దాఁపరము. వి. (√దాఁచు.) దొంగిలించుట. (చూ. దాఁపరి, దాఁపరించు, మొ.)

దాఁపరి=దాఁపరీఁడు. విణ. (దాఁపరము + ఇ³.) వంచకుఁడు, మోసగాఁడు.

క. విరితేనె మేపగులకున్, హరినీలపుసరుల కీ
రుల కబ్జాక్షికురుల్, గురు లై వెడపిలుతుని
బెడ, గుఱు లై తగు నెమ్మిపురుల కొకదాఁప
రు లై. చం. రా. ౩. ౨౪.

దాఁపరించు. స. క్రి. (√దాఁపరము.) దొంగిలించు, అపహరించు.

గీ. ముద్దులాఁ డయి వ్రేతల మొఱఁగి పాలు,
వెన్నలును దాఁపరింపఁగఁ దన్ను బట్టి, తల్లి
ఱోలితో దామెనత్రాటఁ గట్టి, నితఁడ కాదె
మద్దులఁ గూల్చి యేపు నూపె. పారి. ఉ.
౫. ౨౬.

దాఁపరీఁడు. విణ. (దాఁపరి + ఈఁడు³. స్వార్థము న.) వంచకుఁడు, మోసగాఁడు. (వి. దొంగ. శ. ర.)

సీ. వీఁడటే మందలో వెన్నలు దొంగిలి దర్పిం
చి మెక్కినదాఁపరీఁడు. భాగ. ౧౦ పూ.
౧౨౪౯.

దాఁపఱికము. వి. (దాఁపన + ఱికము.) దాఁపరము, గోపనము. (శ. ర.)

దాఁపించు. స. క్రి. (√దాఁపు.) దాఁచునట్లు చేయు.

గీ. బొక్కసమువారిచేత నాభూషణంబు, లపు
డు దాఁపించి రతిరహస్యంబు గాఁగ, వైష్ణవు
లమీఁద ముచ్చు లన్యాదు మోపి. పరమ.
౩. ౫౫.

దాఁపు. వి. (√దాఁచు.) దాఁచుట, దాఁపరము.

వ...ఇంక దాఁ పేల కోడెగానితోఁ దక్కిరబి
క్కిరలాడుకుంటూ కులుక నున్నావె ...
మృ. వి. ౨. ౪౫.

దాఁపుడు. వి. (√దాఁపు.) దాఁచుట, గోపనము. (శ. ర.)

విణ. దాఁచుకోఁబడునది.

సీ. ఇపుడు గా కిది యుండి రే మంచు

http://telugusthesis.com

డెంపుచేఁ గట్టినదాఁపుడుఘట్టుకోక, పార్వ. ౫.౨౧౮.

దాఁపురము. వి. (√దాఁచు).౧.గోపనము,దాఁచుట, మఱుఁగుపఱుచుట.

ఉ. ఏమను దాఁపురం బెఱుఁగ కేర్పడఁ జెప్పితి ...కళా. ౫. ౪౮.

ద్వి. మాట నీ కెఱిఁగించి మదురుగో డైన,దాఁటి పోయెద నింక దాఁపుర మేల. ద్వి. హరిశ్చ. ఉ. ౧౦౪౦.

౨. రహస్యము.

చ. నరవరుఁ జూచి యప్పుడు సునందుఁ డసం దగుముఖ్యదాసుఁ డొక్కరుఁ డరుదెంచి నీకుఁ దనకల్గినదాఁపుర మీశ్వరుండు శా, హీరముగఁ జేసెఁ జూడు...కకు. ౧.౨౨౧.

౩. దాఁచుకొనుట, భద్రపఱుచుట; . సంచయముచేయుట.

క. అతిసంచయఫల మిది పో, రతిబోఁటీ వలదు దాఁపురం బన నగుచుం, బతికి సతి వలికె దాఁపక, గత మేమీ ధాన్య మొదుగుగా లే దింటన్. వేం. పంచ. ౨. ౧౧౦.

౪. గోపనస్థానము, దాఁచుకొను తావు.

వ...బుధులకు నవనిధులదాఁపురంబును విపులవిజయలక్ష్మికిఁ గాఁపురంబును...అగునాపురంబున కధీశ్వరుండు. రామా. ౧. ౧౫౩.

౫. నిధి, నిక్షేపము; దాఁచినసొమ్ము. (శ. ర.)

సీ...ఇడుఁపు,లేక చిత్రము వ్రాయ నాకాశమున దాఁపురములిడ మంచుఁ గుంచమునఁ గొలువ. కు. సం. ౭. ౧౩౫.

మ...కావలయు వేళన్ వచ్చి కొంపోదు నేఁ, డివి నీ పెట్టియ నాదుదాఁపురము గా నిం దుండని మ్మన్నియున్. సారంగ. ౨. ౭౫.

విణ. గుప్తము, దాఁచఁబడినది.

ఉ...ఎవ్వరికిన్, బజ్జకుఁ జేరనీక తనభావము లోపల దాఁపురంబు గా, [illegible]

నృపచంద్రుఁడు సాంద్రవియోగవేదనన్. పి. శకుం. ౨. ౧౬౮.

దాక¹. వి. మూఁతివెడల్పు గలచిన్నకుండ,అటిక. (జా.)

దాక². వి. (సం. ద్రాక్షా. ప్రా. దక్ఖ.) ద్రాక్ష.

సీ. దాకతీవను బూవుదండ చేరిచి మెడ యిడి యంగ నురి బిగియించుదాన. రసిక. ౪.౩౫.

సీ...దా కన ద్రాక్ష యగు ...ఆం. భా. ౨. ౫౮.

దాకరేమి=డాకరేమి. (చి. ని. సానుస్వారము గా గ్రహించెను.)

దాకలి=డాకలి, డాకల్లు², దాగలి. వి. దే. (దాయి+కలు². శ. ర, 'దాఁకలి' అని చి. ని.) ౧. లోహసంతాడనాధారము,అగసాలి మున్నగువారు లోహములు సాగఁగొట్టుటకు ఆధారముగా నుంచుకొనెడియినుపదిమ్మ.

గీ. మేటిజమ్మేటియసటఁ గ్రమ్మించుమించుఁ, బోదివి మదనప్రతాపాగ్నిఁ బుటము వెట్టి, తమ్మిగద్దియదాకట గ్రమ్మి యట్టి,కొమ్మఁ గావింపఁ బోలు నె తమ్మిచూలి. వసు. ౨. ౩౨.

ఉ. దాకటిమీఁదఁ బెట్టి బెడిదంబుగ సమ్మెట వేయ భిన్న మై, శోక జలంబులోఁ మునిఁగి పోవక నెప్పుడు లోహపత్రికన్, జేకొని వ్రాయ రేఖ విలసిల్లినవజ్రము శుద్ధ మిద్ధరన్. రత్న. ౨౬. వ్యా. వి. ౩. ౨.

౨. సమీపము. (చి. ని.)

ద్వి. ఊఁకర లిచ్చుచు నొగి బోరగిలుచు,దాకట నాఁకటం దడవియాడుచును. ద్వి. భాగ. ౧౦. స్కం. (చి. ని.)

దాకల్లు=డాకల్లు¹. వి. (దాపు+కల్లు².) బండికంటి కడకమ్మి. (శ. ర.)

దాకొను. అ. క్రి. (దాపు+కొను.) ౧. సమీపించు.

క. దాకొని రతిసమయంబుల, జోక న్వలిగాడ్పు లీనుసుగంటివి నీవే, యాకాంత పేదపేర్పవు, నీకుఁ బటాంతరము సవతు నేఁ గానఁ జుమీ. రామా. ౫. ౭౮౨.

క. తగువారిఁ బిలిచి యిదిగో, లగనము దాకొనియె నెల్లి లలిఁ బుడమికి ఱేనిఁగఁ జేయ వలయు రక్కసి, మగువం బొరిగొన్నవాఁడి మగనిఁ గడఁకన్. అచ్చ. రా. అయో. ౮.

౨. ఆవరించు, కవియు; కలియు.

ఉ. ...పురంబు సర్వమున్, దాకొని కాచుచున్న కుముదప్రముఖుల్ సతతంబు గొల్వఁగాన్. పరమ. ౧. ౩౬.

ద్వి. ...అవనీశుబంట్లు, ఆకాశవాణికిన, ...వనికాంతకును, దాకొని చేరెత్తి దండముల్ పెట్టి. ద్వి. శ. సా. ౨. ౮౨ పొ. ౧౦ పం.

స. క్రి. (త. తాక్కు.) అధిరోహించు, ఎక్కు; చేరు, పొందు.

ఉ. కుంకుమపంకశోణ యగుకొండలమండలనాథుపట్టి వ్యామాంకము దాకొనన్ ఘుణఘుణారవభూరికపాలమాలికాలంకృతు లోంకృతుల్ నొడువులా గడరన్ ... పాండు. ౨. ౧౯౨.

ఉ. రా కలుషంబు లెల్ల బయలంబడఁ ద్రోచిన మా కవాటమై, దీకొని ప్రోచు నిక్క మని ధీయుతు లెన్నఁ దదీయవర్ణముల్, గైకొని భక్తిచే నుడువఁ గానరుగాక విపత్పరంపరల్, దాకొను నే జగజ్జనుల... దా. శ. ౨౬.

ఉ. ఆకుముదప్రియాన్వయునవాభ్యుదయంబున వర్ధమానలీ, లాకృతి నొప్పెఁ గీర్తులు మహార్ణవసప్తకలంఘనోద్ధతిన్, దాకొని చక్రపర్వతనితంబములం దదధీనభూమియుం, డాఁకనగుంజుమీ యని నిదానము ముందుగఁ దెల్పుకైవడిన్. కవిరా. ౩. ౧

దాకొలుపు. స. క్రి. (దాకు+కొలుపు.) చేర్చు.

సీ. పైఁ బండ్లు గలిగి లోపలఁ బుచ్చుతరుశాఖ గొంగళిపూల దాకొలుపురాయి. శాఘలిం, ౩౧.

దాక్షము. సం. విణ. (అ. ఈ. అ.) దక్షసంబంధమైనది.

దాక్షాయణము. సం. వి. అ. న. బంగారము. (కే. ని.)

దాక్షాయణి. సం. వి. ఈ. స్త్రీ. ౧. అశ్విన్యాద్యన్యతమము, అశ్విన్యాదులలో నేదేనియు నొకటి. ౨. సతీదేవి. ౩. పార్వతి. ౪. కద్రువ, నాగమాత. ౫. వినత, గరుడమాత. ౬. అదితి, దేవమాత. ౭. దితి, రాక్షసమాత. ౮. భూమి. ౯. లక్ష్మి. (కే.ని.) ౧౦. దంతి, నేపాళము. (వాచ.)

దాక్షాయణీపతి. సం. వి. ఇ. పుం. ౧. ఈశ్వరుఁడు. ౨. చంద్రుఁడు. (వాచ.)

దాక్షాయణుఁడు. సం వి. అ. పుం. దక్షుని యువాపత్యము. (వాచ.)

దాక్షాయ్యము. సం. వి. అ. పుం.—శీఘ్రముగాఁ బోవునది—గ్రద్ద.

దాక్షి. సం. వి. ఇ. పుం. దక్షునియపత్యము, దక్షసంతతి. ఈ. స్త్రీ. ౧. దక్షునికూఁతురు. ౨. పాణినితల్లి. ౩. కపిలగోవు. (కే. ని.)

దాక్షిణాత్యము. సం. వి. అ. పుం. నారికేళము, కొబ్బరి. (రా. ని.)

దాక్షిణాత్యుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) దక్షిణపుదిక్కువాఁడు, దక్షిణదేశపువాఁడు.

దాక్షిణికుఁడు. సం. వి. అ. పుం. ఇష్టాపూర్తాదికర్మములు చేసి దక్షిణమార్గమునుండి చంద్రలోకమున కేఁగువాఁడు. (వాచ.)

దాక్షిణ్యము. సం. వి. అ. న. ౧. కనికరము.

౨. అనుకూల్యము, ఒద్దిక. ౩. పటుత్వము. సామర్థ్యము; నైపుణ్యము. ౪. దక్షిణనాయకునిధర్మము. ౫. దక్షిణదిగ్భవత్వము, దక్షిణపువైపుది యగుట.

దాక్షిణ్యుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) దక్షిణీయుఁడు, దక్షిణకు తగినవాఁడు.

దాక్షేయుఁడు. సం. వి. అ. పుం-దాక్షీపుత్రుఁడు-పాణిని.

దాక్ష్యము. సం. వి. అ. న- దక్షత్వము-౧. కౌశలము, నేర్పు; పటిమ, సామర్థ్యము. ౨. ఆర్జవము, చక్కఁటి.

దాగలి=దాకలి. (శ.ర, 'దాఁగలి' అని చి.ని.)

దాఘము. సం=దాహము. (వాచ.)

దాడకము. సం. వి. అ. పుం. దంతము, కోఱ.

దాడి¹. వి. (సం. ధాటీ. ప్రా. ధాడీ. క. దాడి.) ౧. దండయాత్ర, శత్రుజయార్థమై దండెత్తిపోవుట.

ఉ. కందువ సెప్పి యొక్కెడఁ ద్రిగర్తులు దాడికిఁ గూడువారు...భార. విరా. ౩. ౧౨౬.

ఉ. ఆతనిదాడికిం దలఁకి యచ్చటివీడులరాజులెల్ల నత్యాతురులై...హరి. పూ. ౩. ౧౨౬.

మహాస్రగ్ధర... ఇతనియశోమండలీపూర్ణరాకా, తుహినాంశుల్ దాడిమైవత్తుర వడిఁ దనపైఁ దొమ్మిగా నంచు...నైష. ౫. ౧౬౦.

౨. ఔద్ధత్యము, ఉదుటు.

ఉ. అట్టియెడన్ గడంగి జగమంతయు నాఁగెడుమంచుదాడి క్కిట్టటు చనంగ లేక శరణంబుచుఁ దమున్ భజియించువెట్టుకున్, దట్టుపునుంగువాసనలతా వగు లేజవరాండ్ర చొక్కపున్, గట్టిమెఱుంగు చన్గవలు గట్టె నిజోపరిఁ బట్టుబంధమున్. చం. రా. ౫. ౨౬.

చ. తలిరుఁజిరావజీరుభలుధాటికి నోడి కదంక దక్కు...నీలా. ౩. ౧౪.

రగడ. వేసు వేసుక నిత్తు నీ కివ్వేళ వేలతికాంతవారము, దాడి దాడిమగమికిఁ జేరఁగఁ దగునె దగు నెడ కెరిగెఁ గీరము. చంద్ర. ౪. ౬౩.

జః దాడికాఁడు, దాడిగొను, ~~దాడిపడు~~, దాడిచేయు, దాడిపోవు, దాడియాడు, దాడివచ్చు, దాడివెట్టు.

దాడి². వి. (సం. దాఢికా.) శ్మశ్రువు, గడ్డము.

దాడి. సం. వి. ఈ. స్త్రీ. ౧-బద్ద లగుపండ్లు గలది- దానిమ్మ. ౨. దానిమ్మపండు. (వాచ, విల్యమ్సు.)

దాడింబ=దాడిమ.

సీ. దాడింబ యనఁగను దాడిమం బలరును... ఆం. భా. ౨. ౫౦.

దాడింబము. సం. వి. అ. పుం. దానిమ్మ. (వాచ.)

దాడికాఁడు. వి. (√దాడి¹) ౧. దండెత్తువాఁడు.

చ. తిమిరపుదాడికాఁడు చను దేరఁ దొడంగెను నా కెదుర్పఁగా, సమయము కాదు...విప్ర. ౩. ౨౩.

చ. జలజవనంబుకూర్చి చెలి జక్కవదోయిముదంబు నిక్కుచు, క్కలపయి దాడికాఁడు త్రిజగంబుల మ్రొక్కులయిక్క వేదముల్, మొలచినపాఁదు...ప్రాణికోటికిన్, వెలుఁగన నొప్పున వ్వెలుఁగు వేగమ తూర్పునఁ దోఁచె నత్తఱిన్. కేయూర. ౪. ౨౮.

౨. వేగులవాఁడు.

చ. ఇదె చనుదెంచెఁ జైత్రుఁ డని యెల్లవనంబులకున్ బ్రమోదముల్, పొదలఁగ మేలి వార్తఁ గొని బోరన వచ్చినదాడికాఁ డన, మృదువనదేవతాముఖసమీర మెదుర్కొన నుల్లసిల్లె నిం, పొదవఁగ దక్షిణానిల మమానమనోహరఖేలనంబునన్. నృసిం. ౨. ౬౦.

దాడిగొను. అ. క్రి.(√దాడి¹.) ఒకవానివెంబడి నొకటి వచ్చు.

తన్వీవృత్తము. పాడి వినోదంబులు సలిపినగోపాలుఁ డటంచును భతనసభాన్యల్, దాడిగొనన్ విశ్వవిరమణముతోఁ దన్వినిఁ జెప్పఁగఁ దనరుఁ గవీంద్రుల్. అప్ప. ౮.౨౩౬ పా.

దాడిచేయు. అ. క్రి. (√దాడి¹) దండెత్తు, యుద్ధయాత్ర చేయు.

వ...పదునెనిమిదవమాఱు దాడిచేసి శత్రులం దోలి విజయంబు చేకొంటి...భాగ. ౧౦. పూ. ౧౪౫౯.

దాడినిమ్మ=దాడిమ.

మత్తకోకిల. పూచె నిమ్మలు దాడినిమ్మలు పొన్నలున్ సురపొన్నలున్. యయా. ౮. ౪.

దాడిపో(వో)వు. అ. క్రి. (√దాడి¹.) దండెత్తు.

ద్వి. ఖరదూషణాదులఁ గడికండములుగ, ధరణిపైఁ గూల్చెఁగదా యని మీరు, తలఁచెద రతనిపై దైత్యులపోక, తలఁపుచు వారిపై దాడిపోఁ దగునె. రం. రా. యు. ౨౮౯. పా. ౨౦ పం.

చ. వెడవెడ నిద్రవొంది కనువిచ్చినపాంథుల మీఁద దాడివోఁ, దడఁబడ నొండొరుం బిలుచుదర్పకుపంపుబలంబులోనియు, ల్కాడుకరణిం జెలంగె శుకకోకిలభృంగతతుల్ వనంబునం, దెడ వెడఁ బల్కుఁ గూయ పాగియింపఁగ మ్రోయఁగఁ దద్విరావముల్. భార. ఉద్యో. ౨. ౧౧౧.

దాడిమ=దాడింబ, దాడినిమ్మ, దాడిమ్మ, దానిమ్మ. వి. (సం. దాడిమః. క. దాడింబె.) దాడిమము🌳.

రగడ. దాడి దాడిమగమికిఁ జేరఁగఁ దగునె దగునెడ కరిగెఁ గీరము. పండి. ౮. ౬౨.

దాడిమపత్త్రకము. సం. వి. అ. పుం. రోహితకము, ములుమోదుగు🌳.

దాడిమపుష్పము. సం=దాడిమపత్త్రికము.

దాడిమప్రియము. సం. వి. అ. పుం. శుకము, చిలుక.

దాడిమము. సం. వి. అ. పుం. న. ౧. దానిమ్మ🌳. ౨. ఏలకి🌳. న. ౧. దానిమ్మపండు. ౨. ఏలకీఫలము. (కే. ని.)

దాడిమి. సం. వి. ఈ. స్త్రీ. ౧. దానిమ్మ🌳. ౨. ఏలకి🌳.

దాడిమీసారము. సం. వి. అ. పుం. దానిమ్మ🌳.

దాడిమ్మ=దాడిమ. సాం. ని. స్థా. ౫౪.

దాడియాడు. స. క్రి. (√దాడి¹). ముట్టడించు. (మార్క్యాను. శ. ర.)

ద్వి. ఈడఁబోవక యింద్రుఁ డీమనపీడు, దాడియాడుచు వస్తుతతిఁ గొల్లవిడిచి. ద్వి. భాగ. ౪ స్కం. (శ. ర.)

దాడివచ్చు. అ. క్రి. (దాడి¹+వచ్చు.) దండెత్తివచ్చు, దాడివెడలివచ్చు.

శా. దేవారక్కసుఁ డొక్కరుం డతిబలోద్రేకంబునన్ దాడిరా. వరాహ. ౧౧. ౧౨.

దాడివెట్టు. అ. క్రి. (దాడి¹+పెట్టు.) దండువెడలు, దండెత్తు.

సీ. అమ్మహోత్తులవెంట నడవికి ఘోషయాత్రావిధినెపమున దాడివెట్టి. భార. కర్ణ. ౩. ౩౫౬.

ఉ...సేన నా, సేనయు దాడివెట్టెద విశృంఖలతం బ్రతిపక్షువెంట...హరి. ఉ. ౩. ౯౯.

సీ. ఒకనాఁడు దనుజనాయకుసేనతో దివ్యధామంబుపై కటు దాడివెట్టి. ఉ. హరి. ౧. ౧౮.

దాఢ. సం. వి. ఆ. స్త్రీ. ౧. కోఱ, దంష్ట్రి. ౨. ప్రార్థన, కోరిక. ౩. సమూహము, గుంపు.

దాఢిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. దాఢ. ౨. శ్మశ్రువు, దాడి.

శ్లో. కేశేషు గృహ్ణతో హస్తౌ ఛేదయేదవిచారయన్, పాదయో ర్దాఢికాయాం చ గ్రీవాయాం వృషణేషుచ. మను. ౮. ౨౮౩.

('దాఢికాయాం=శ్మశ్రుణి' కుల్లూకభట్టవ్యాఖ్య.)

దాణ. వి. (సం. ధాన్యమ్. హిం. దానా.) గుఱ్ఱము మొదలగువానికి పెట్టు ఉలవలు లోనగు ఆహారము.

చ. ...ఏ, తతేఁ గలలోనను౯ బడేఁడు దాణ యొ
ఱుంగను...హంస. ౫. ౪౧.

దాణము. వి. సుంకము, శుల్కము. (శ. ర.)

దాణుధోడ. వి. మల్లవిద్యావిశేషము, పదునాల్గు విసరులలో నొకటి.

వ. ...అవ్వీరుండు...దాణుధోడ ఝూటునివి మొదలయినపదునాలుగువిసరులమర్మంబులుం జూచి...హంస. ౧. ౨౦౬.

దాత. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) ౧. దానశీలుఁడు, ఇచ్చువాఁడు. ౨. ఖండించువాఁడు, త్రుంచువాఁడు. ౩. శుద్ధిచేయువాఁడు.

దాతము. సం. విణ. (అ. ఆ. అ) ౧. భిన్నము, త్రుంపఁబడినది. ౨. శుద్ధమైనది.

దాతవ్యము. సం. విణ. (అ. ఆ. అ) ౧. ఇయ్యఁదగినది. ౨. కోయఁదగినది. ౩. శోధింపఁదగినది.

దాతి. సం. వి. ఇ. స్త్రీ. ౧. ఛేదనము, ఖండించుట. ౨. శుద్ధి.

దాతికట్టు=దాదుంగ. వి. (దాయి+కట్టు.) ఉద్ఘనము, చెక్కడుమ్రానికి ఊఁతగా క్రింద నుంచు కొసెడిబల్లలోనగునది. (శ. ర.)

దాతు. వి. (సం. ధాతుః.) గైరికాదిధాతువు. (చూ. దాతుబొట్టు.)

జః దాతుబొట్టు.

దాతుబొట్టు. వి. (దాతు+బొట్టు.) గైరికాదిధాతువిశేషముచేఁ జేయఁబడినతిలకము.

మత్తకోకిల. తమ్మిపూసలపేరు సొఱ్ఱనిదాతుబొట్టును జూడ సంగమ్మువైఁదగుసొమ్ముగా...చెంచరుదెంచిన౯. ద్వా. ౭. ౯. ('ధాతుబొట్టు' ముద్రి.)

దాత్యుఁడు. సం. వి. అ. పుం. దాత, ఇచ్చువాఁడు. (కౌముది.)

దాత్యూహము. సం. వి. అ. పుం. ౧. కూకుయ, గుండఁగిపక్షి. ౨. చాతకము, వానకోయిల. ౩. నీరుకాకి. ౪. మేఘము, మబ్బు.

దాత్రము. సం. వి. అ. న.-ఖండించునది; కోయునది- లవిత్రము, కొడవలి.

దాదాపు. వి. (దాపు+దాపు.) మిక్కిలిసమీపము. (శ. ర.)

దాది=దాదిలి. వి. (సం. ధాత్రీ. ప్రా. ధాఈ, ధత్తీ. క. దాది. త. తాది.) పెంచినతల్లి, ఉపమాత.

గీ. పతి కళావతి యనుదానిఁ బద్మనయన, దమ
సహోదరి గాఁ బాపుదాదికూఁతు, నంతికము
నను రప్పించి యాదరించి, నర్మసాక్షిణిఁ గా
వించి నగుచుఁ బలికె. శైవ. ౭. ౫౪.

సీ. పలుదాదు లగుచు బెబ్బులులబిడ్డల నిచ్చ
విసువక పెంచు నాఁబసులపదుపు. యయా.
౨. ౪౯. దశా. ౪. ౧౩౭.

దాదిలి=దాది. వి. (సం. ధాత్రీ.) దాది, ఉపమాత.

క. తాదృశపురహర్మ్యములను, దాదిలి యగుచు
దినకరసుధాకరతేజః, ప్రాదుర్భావనిదానము,
హాదీధితి తెలియఁ దరమె యాసఖమహీ
పల్. కళ. ౩. ౧౪.

దాదుంగ=దాతికట్టు. వి. (దాయి+దుంగ.)

ఉద్ఘనము, వడ్రంగి కఱ్ఱలు చెక్కునపుడు క్రింద ఊఁతగా నుంచుకొనుదుక్క. (శ. ర.)

దాధికము. సం. విణ. (అ. ఈ. అ.) పెరుఁగులో వేయఁబడినది, పెరుఁగుతోఁ గలుపఁబడినది. వి. అ. న. (పెరుఁగుతోఁ జేయఁబడిన) గుల్మాది నాశక మగుఔషధభేదము. (విల్యమ్సు.)

దాధికుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) ౧. పెరుఁగుతో భుజించువాఁడు. ౨- పెరుఁగుతోఁ దిరుగువాఁడు-పెరుఁ గమ్మువాఁడు. (విల్యమ్సు.)

దానకము. సం. వి. అ. న. ౧. అల్పదానము. ౨. కుత్సితదానము.

దానపతి. సం. వి. ఇ. పుం. ౧. బహుప్రదుఁడు, మహాదాత. ౨. అక్రూరుఁడు. (కృష్ణుని చెలికాఁడు. వాచ.)

దానపత్త్రము. సం. వి. అ. న. దానము చేసినట్లు వ్రాసి యిచ్చినపట్టము.

దానము. సం. వి. అ. న. ౧. త్యాగము, ఈవి, ఇచ్చుట. (దశదానములు—గోదానము, భూదానము, తిలదానము, హిరణ్యదానము, ఆజ్యదానము, వస్త్రదానము, ధాన్యదానము, గుడదానము, రౌప్యదానము, లవణదానము;—షోడశమహాదానములు—గోదానము, భూదానము, తిలదానము, హిరణ్యదానము, రత్నదానము, విద్యాదానము, కన్యాదానము, దాసీదానము, శయ్యాదానము, గృహదానము, అగ్రహారదానము, రథదానము, గజదానము, అశ్వదానము, ఛాగదానము, మహిషీదానము.) ౨. గజమదము. ౩. పాలనము, రక్షణము. ౪. భేదనము, ఖండించుట. ౫. శుద్ధి. ౬. రాజ్యాంగచతురుపాయములలో నొకటి. (ఇది పంచవిధములు-తనకుఁ గలధనము నంతయు నిచ్చుట, ఎక్కడనేని ధనము తీసికొన్నచో దానికి తాను అనుకూలుఁడై యుండుట, అపూర్వవస్తువుల నిచ్చుట, అన్యులధనముఁ బుచ్చుకొనఁ బ్రవర్తింపఁజేయుట, అప్పుతీర్చుట.)

దానవారి సం. వి. ఇ. పుం - రాక్షసులశత్రువు-౧. దేవుఁడు, వేలుపు. ౨. విష్ణువు. న. మదోదకము, గజమదజలము.

దానవీరము. సం. వి. అ. పుం. దానముచేయుటలో నుత్సాహము చూపుట, వీరరసభేదము.

దానవీరుఁడు. సం. వి. అ. పుం. దానముచేయుటలో మహాశూరుఁ డగునాయకుఁడు, దానవీరరసప్రధాననాయకుఁడు.(శిబికర్ణదధీచ్యాదులు.)

దానవుఁడు. సం. వి. అ. పుం- దనుసంతతివాఁడు- తొలివేల్పు, రాక్షసుఁడు.

దానవురాలు. మి. వి. రాక్షసస్త్రీ, రక్కసి.

క. అవివేక ముడిగి దైత్య ప్రవరునియంతిపురము
నఱుఁ బడ మనుచుఁ దానవురాండ్రు వ
లుకుపలుకుల్, చెవిఁ దాఁకి చులుక్కు మ
నినఁ జిత్తం బొఱలన్. రామా. ౬. ౧౪౧.

దానవేయుఁడు. సం=దానవుఁడు.

దానశీలుఁడు. సం=దానశౌండుఁడు.

దానశూరుఁడు. సం. = దానశౌండుఁడు.

దానశౌండుఁడు. సం. విణ. (అ. ఆ. అ) బహుప్రదుఁడు, మిక్కిలి దాతయగువాఁడు.

దాని. సం. విణ. (న్. నీ. న్.) ౧. ఈవికాఁడు, దాత. ౨. మదము గలది. (గజము.)

దానిమ్మ=దాడినిమ్మ. సాం. ని. స్థా. ౫౩.

దానీయము. సం. విణ. (అ.ఆ. అ) ౧. ఇయ్యఁదగినది. (ధనాది.) ౨. దానపాత్రము, దానసంప్రదానము. వి. అ. న. దానము.

దానువు. సం. విణ. (ఉ.) ౧. పరాక్రమవంతుఁడు, మగఁటిమి గలవాఁడు. ౨. దాత, ఈవికాఁడు.

http://telugutthesis.com

వి. ఉ. పుం. ౧. సుఖము. ౨. వాయువు. ౩. యజమానుఁడు. ౪. సూర్యుఁడు. (కే. ని, వాచ.)

దాపనము. సం. వి. అ. న. ఇప్పించుట.

దాపరము=దాపురము. వి. (√దాయు) ప్రాప్తి. (శ. ర.)
జః దాపరించు.

దాపరించు. అ. క్రి. (√దాపరము) ప్రాప్తించు. (శ. ర.)
(వ్యవ) వీఁడు మా కెక్కడ దాపరించినాఁడు. (ఇది నిందాద్యోతకము.)
స. క్రి. ప్రాప్తింపఁజేయు, లభింపఁజేయు, చేకూరఁజేయు.
కళిక. తటిని సద్గురుసుతుల దాపరించినసదయ, పెరిమె నాగపురంబు పెక్కులించినవిజయ. అప్ప. ౪. ౩౩౩.

దాపల=డాపల. వి. ఔ. ఎడమవైపు. (చూ. దా.)
వ...వలపటఁ గృపాశ్వత్థామలును దాపటఁ గృతవర్మమద్రేశ్వరులును వెనుక బాహ్లీకసోమదత్తభూరిశ్రవసులును...భార. భీష్మ. ౧. ౧౦౩.
చ. కటకట కాశికాపురి నొకానొకనిద్దురఁ గన్నమోడ్చి యప్పటఁ గను విచ్చునప్పుడు కుడిభాగము గన్గొని చోద్యమందు దాపటి దెసఁ జూచి యచ్చెరువుపాటు వహించు మనస్సరోజసం, పుటమున నాఁడులాఁగు మగపోఁడిమియుం గలజంతుసంతతుల్. కాశీ. ౩. ౯౯.
గీ. కారణము లేక దాపలికను ద్రవించు. భార. శాం. ౬. ౧౨౯.
ఉ. పచ్చలకంకణమ్ములను భాసిలు దాపలికేలఁ జాళువా, కుచ్చెలకొంగు దాల్చి...ఉ. రా. ౪. ౧౯౨.
జః దాపలించు, మొ.

దాపలించు=డాపలించు. స. క్రి. (√దాపల) ఎడమవైపుగా నుంచు.
వ...బకవైరి దాపలించి తిరిగిసం బెరిఁగినయీరసంబున నుల్లసితుండై యాభూవల్లభుండు...భార. శల్య. ౨. ౨౬౭.

దాపించు. అ. క్రి. (√దాయు.) సమీపించు. (శ. ర.)

దాపితము. సం. విణ. (అ. ఆ. అ) ఇప్పింపఁబడినది. (ధనాది)

దాపితుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) దండితుఁడు, దండువు గొనఁబడినవాఁడు.

దాపు=డాపు. స. క్రి. (√దాయు.) చేర్చు.
క. తమవారిం బిలిచిన వైశ్యమ చని వా రందఱుఁ బొలసుమేపరిక ల్గుమొగన్ దాపిన పెనుఱాయి మొగిం బడఁ దన్ని లోని కేఁగి కడంకన్. అచ్చ. రా. యు. ౪౪౬.
ఉ. వచ్చినకృష్ణునిన్ సుజనవత్సలుఁ గన్గొని ద్వారకాజనుల్, ముచ్చట లెల్ల దాపుకొని మ్రొక్కుచు సొక్కుచు సంతసంబునన్, మచ్చికలుం బ్రమోదములు మన్ననలుం గనిరి ...వి. పు. ౬. ౨౭౨.
(వ్యవ.) పెండ్లిలో అగ్ని దాపుదురు.
" అగ్నిహోత్రమును చూచి కొంచెము దాపుము. (ఆఱిపోకుండ సమిధలు చేర్చుము అని భావము.)
వి. ౧. ఆధారము, అండ, శరణము.
ఉ...మానవోగతులు నిర్భరహర్షము నొందె నింక నెప్పట్టున నేము ధన్యులము ప్రాపును దాపును నీవు గల్గుటన్. హరి. ఉ. ౧. ౧౪౫.
ఉ. స్థాణునిలోచనాంచలము దాపుగఁ దీవ్రతరార్చులన్ నిజ, ప్రాణము గొన్న నాఁటిపగ యాతఁ దలంచియొ...నైష. ౪. ౩౧.

మత్తకోకిల. ఆపదైనను రానిచుట్టము నాజ్ఞ మీఱినపుత్రుఁడున్,దాపు లేనిరణంబు నేటికి దానవోత్తమ చూడఁగాన్. మై. ౧. ౯౧. (భయము అని. శ. ర.)

౨. అవలంబము, ఊఁత.

గీ. ఏడుపాతాళముల క్రిందియిఱుకుఁగొంది, కరిగి తోయాత్మయై యున్నధరణిఁ జూచి,మొగము దాపుగ నిచ్చి నిర్ముద్రశక్తి,గరిమ గడలొత్తగా నెత్తెఁ గరుణఁ బ్రభుఁడు. హరి. పూ. ౪. ౧౬.

గీ. యమనియమవర్తనములతో నాసనాదు, లభ్యసింపఁగఁ దొడఁగె వత్స్యాదరమునఁ, దాను మును విన్నభంగులు దాపుగాఁగ, వచటిశక్తిని గురువు గా నాత్మ ననిచి. కళా. ౩. ౧౩౩.

౩. సమీపము,చేరువ.

సీ. డాకాలిగండపెండారంబు దాపున బొమ్మలై వైరిభూభుజులు వ్రేల. కాశీ. ౧. ౪౫.

దాపుకొను. స. క్రి. (దాపు+కొను.) ఆశ్రయించు, అండగొను.

వ. ఇట్లఱుగుదెంచి ప్రాంతరత్నస్తంభంబు దాపుగొని సఖీజనంబులమఱువున లజ్జావనతవదనారవింద యగుసుందరిం గడచి...కవిక. ౩. ౨౦౫.

దాపురమగు. అ. క్రి. (దాపురము+అగు) ప్రాప్తమగు, దాపరించు.

గీ. కారణం బన్నిటికి నల్ల పొరువమొక,దా యదెక్కడ దాపురమాయెఁ దనకు. సారంగ. ౨. ౧౪౫.

దాపురము= డాపురము. వి.(√దాయు.)ప్రాప్తి. (శ. ర.)

ద్వి. నీరఁ జిచ్చెగయింప నేర్చినతల్లి,యెచ్చటు నుండి నీ విట దాపురముగ వచ్చి[illegible]తి వాస మీ ననుచు. ద్వి. హరిశ్చ. ఉ. ౧౨౦౧. పం. (దాపురముగ వచ్చితివి=దాపరించితివి.)

దాప్యము. సం. విణ. (అ. ఆ. అ.) ఇప్పింపఁదగినది. (ధనాది.)

దాప్యుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) దండుగగొనఁదగినవాఁడు, దండ్యుఁడు.

దామ. సం. వి. ఆ. స్త్రీ. దామము.

దామని. సం. వి. ఈ. స్త్రీ. ౧. పెక్కుపలుపులు గలనిడివిత్రాఁడు, దామెన. ౨. పలుపు.

దామము. సం. వి. న్. న. స్త్రీ. ౧.పాలుపితుకునపుడు పసులకు కాలికిఁ గట్టెడుత్రాఁడు, బందము. ౨. దామెనత్రాఁడు, పెక్కుపలుపులు గల నిడివిత్రాఁడు. ౩. రజ్జువు, త్రాఁడు. ౪. మాల, దండ, హారము. ౫. (పసులను గట్టెడు)తలుగు, సందానము, పలుపు. ౬. (మెఱపులోనగువాని) రేఖ, గీఱ. (విద్యుద్దామము, మొ.)

దామర. వి. ౧. ఉరిత్రాఁడు.

చ. ఎలమి మనోజలుబ్ధుఁ డెనయించినజక్కవదీముపెంటి పే,రెలుఁగునఁ బిల్చి చూడ్కిఁగదియించి యెదుర్కొని మేనుమేను ని,శ్చలగుణసంగతిం బెనఁచి చక్రము దామర తెంకిఁ జేర్పఁ ద,త్కులకలశంకఁబోలె విహంగంబులు వీడెఁ గులాయకూటముల్. వసు. ౪. ౧౩౨.

౨. మండలాకార మగుపుష్పము. (శ. ర.)

దామాంచలము. సం. వి. అ. న. అశ్వాదులకాళ్లకుఁ గట్టెడుత్రాఁడు.

దామాంజనము. సం = దామాంచలము. (విల్సను.)

దామెన. వి. (సం. దామనీ) పెక్కుపలుపులుగలపెద్దత్రాఁడు, త్రాఁడు.

http://telugutthesis.com

క. తలుగులపొది యొకదెసఁ జెయ్యలదామెన
యొక్కవలన ననువై యుండన్, మొల మోపి
పెక్కుచుట్లన్, బలుత్రాటం జుట్టి గోపభా
వం బమరన్. భార. విరా. ౧. ౨౪౫.

సీ. ...విశ్వమెల్ల, నతిలీలమై మహాద్భుతసమగ్ర
స్ఫూర్తి నుండును గోక నూ లున్నభంగి,
దామెనఁ బశువులు దగిలి యుండెడుమాడ్కి
...భాగ. ౬. ౧౬౯.

గీ. దక్షునల్లుండ్ర మెడల సూత్రములు గట్టి,
యూపముల సూత్రములతోడ నుద్దిచేసి,
దామెనలు గూర్చి నడిపించెఁ దరతరంబ,
వీరభద్రుండు పశువుల వెల్చునట్లు. కాశీ.
౪. ౭౭.

దామెనత్రాడు=దామెన.

మ. చనుమా చూతము నీ తెఱంగనుచు నుత్సా
హంబుతోఁ దల్లి దా,మెనత్రాటన్ ఘనుఁబో
టితోన మును బల్మిన్ గట్టినన్...హరి.ఉ.
౮. ౨౩౫.

సీ. చిక్కము ల్లోలలు మాసినచింపిబొంతలు దా
మెనత్రాళ్లు గోతములు వెండ్రు, కలమోపులు
ను...చెన్న. ౨. ౨౦౮. హంస. ౨. ౪౫.

దామెనపగ్గము=దామెన.

సీ. దామెనపగ్గముల్ తలత్రాళ్లు నురిత్రాళ్లు
చిక్కంబులును జల్దిచిక్కములును. శుక.
౨. ౫౮౫.

దామెనమోసు=దామెన.

సీ. దామెనమోసులు దగిలి యించుక మొగ్గ
గడలు పగ్గము లూఁతగా నిలుచుచు. చెన్న.
౨. ౨౯౨.

జః దామెనకొయ్య, దామెనవేఁట.

దామెనకొయ్య. వి.(√దామెన.) దామెన కట్టు
స్తంభము.

గీ. తలుగు లూడ్చి పెయ్యల నెల్లఁ దల్లిచన్ను,
గుడువ విడుచుఁ గొన్ని టి[illegible]
నుఱక దామెనకొయ్యలు పెఱికి పాఱ,వైచు
గాకళ్ల నుట్లను వ్రచ్చి త్రెంచు. హరి. పూ.
౫. ౨౦౬.

దామెనవేఁట. వి. (√దామెన.) మృగయావిశే
షము, అచ్చటచ్చట దామెనలు గూర్చి చేయు
వేఁట.

సీ. దీమంబువేఁటలు దామెనవేఁటలు తెరవేఁ
టలును నేర్చు తెరలికలును. ద్వా. ౭. ౨౨.

దామోదరము. సం. వి. అ. పుం. ౧. వర్ధమాన
(బర్ద్వాన్) పురసమీపమున నుండెడియొకానొక
నదము. ౨. సాలగ్రామవిశేషము.

దామోదరుఁడు. సం.వి.అ.పుం. ౧. (దామ+
ఉత్+అర-దమాదులచే ఉత్కృష్టమగుబుద్ధికి
విషయ మగువాఁడు) విష్ణువు. ౨. (దామ+ఉ
దరుఁడు=యశోదచేతఁ గట్టఁ బడినత్రాఁడు ఉద
రమునఁ-నడుమున-గలవాఁడు) కృష్ణుఁడు.

దామ్యత్. సం. శత్ర. ౧. అణఁచుచున్న.
౨. దండించుచున్న.

దాయ. వి. (√దాయు- సం. దాయాదః. ప్రా.
దాయాదో. క. దాయ.) జ్ఞాతి, సగోత్రుఁడు;
శత్రువు.

ఆ. అనఘ పితృపితామహప్రపితామహ,పూజన
ములు శిష్టపూర్వకముగఁ, జేయవలయు నియ
తి దాయ దొడ్గినజన్ని,దంబుతోడ భక్తిధా
మ మగుచు. భార. అను. ౩. ౧౯౯.

గీ. దాయ యనఁగ సగోత్రాభిధాన మొప్పు.
ఆం. భా. ౧. ౧౧౨.

గీ. జలరుహములకుఁ దచ్ఛయచ్ఛాయ దాయ,
యనఁగ నతఁ డొప్పె నవయౌవనాగమమున.
నైష. ౧. ౫౭.

ఆ. చక్కఁ జలము పెనఁగఁ జన దింక నినుఁడు
పశ్చిమధరాధరంబు సేరఁ బోయె, దీని
[illegible]ాయ మేఘ గల్పించెద,దానఁజేసి

కాని దాయ వడఁడు. భార. ద్రో. ౪. ౩౧౨.
ఉ. వాలినదాయవారి దొరవారి ననేకులఁ గూర్చుకొన్నఁగా, కేల జయింప వచ్చు... కు. సం. ౧౧. ౬౬౧.

దాయఁగట్టు. స. క్రి. (దాయఁన్ + కట్టు.) ౧. బందము వేయు. (శ. ర.) ౨. పశువుల నొండొంటితో లంకెవేయు.
(వ్యవ) బంతిలో ఆయెద్దును దాయఁగట్టిన బాగుగా నడచును.

దాయకాలము. సం. వి. అ. పుం. దాయవిభాగము చేసికొనుకాలము.

దాయకుఁడు. సం. విణ. (అ. యి కా. అ) ౧. ఇచ్చువాఁడు. ౨. ఖండించువాఁడు. ౩. శోధించువాఁడు. వి. అ. పుం. దాయాదుఁడు, జ్ఞాతి.

దాయబంధువు. సం. వి. ఉ. పుం- దాయభాగము పుచ్చుకొనుబంధువు- భ్రాత, తోఁబుట్టినవాఁడు.

దాయభాగము. సం. వి. అ. పుం. ౧. దాయములోనిభాగము. ౨. దాయవిభాగము, పిత్రాదిధనమును పంచుకొనుట.

దాయము. వి. (క. దాయ. త. దాయం.) ౧. (జూదము గవ్వలాట మొ. వానిలోని) పందెము.
సీ. కైయధికంబుగఁ గల్లసారెలు వైచి యెక్కుడాయంబుల యొడలు గడపి. దశకు. ౫. ౬౪.
సీ. ఒకదాయ మాడిన నున్నదాయం బాడు మనకవాటులు రెండు గొని చెలంగి. ఉ. హరి. ౩. ౧౨౭.
ద్వి. వలవ దచ్చాకమాటలు నీకు ననుచు, నలఘుఁడు దచ్చాక మని దాయ మాడు. పండితా. పురా. ౧౨౫ పా.
౨. విపత్తు, ఇడుమ, ఆపద.
ద్వి. వడి నుక్కుడాయము వచ్చుచో ధైర్య, మడిగిన దైన్యంబు నొందిన [illegible] రిశ్చ. ఉ. ౫౯౫. పం. (గొప్పయిడుమ, అని టీక.)
౩. క్రీడావిశేషము.
గీ. దాయముల నాడు వామనగాయ లాడుఁ, బాటలను బాడు... ఆకుశీల జగన్మోహనాంగి యగుచు. బ్రహ్మో. ౩. ౩౦.
సీ. దాయాలు పొగటాలు దాఁట్రాయి చదరంగములు జోటురాళ్లను మూఁతపొడుపు. హంస. ౩. ౧౪౬.

దాయము. సం. వి. అ. పుం. ౧. దానము, ఈవి.
శ్లో. అస్వామినా కృతో యస్తు దాయో విక్రయ ఏవ వా. మను. ౮. ౧౯౯.
౨. వివాహకాలమందు కన్యకిచ్చుధనము, అరణము. ౩. కన్యాదానకాలమున అల్లున కిచ్చుకట్నము, అరణము. ౪. విభాగార్హపిత్రాదిధనము, పంచుకొనఁదగినతండ్రిలోనగువారిసొత్తు. ౫. లయము, నాశము. ౬. ఖండనము, ఛేదించుట. ౭. సోల్లుంఠనభాషణము, ఉల్లికుట్టుమాట, ఎత్తిపొడుపుమాట. ౮. ఈయఁదగినధనాదికము. ౯. స్థానము, తావు ౧౦. శుద్ధి, నైర్మల్యము. (వాచ.)

దాయాద. సం. వి. ఆ. స్త్రీ. ౧. దాయాధికారిణి, జ్ఞాతి. ౨. కూఁతురు.

దాయాది. సం. విణ. (న్. నీ. న్) దాయమును అనుభవించువాఁడు. వి. న్. పుం. ౧. దాయాదుఁడు, జ్ఞాతి. ౨. పుత్త్రుఁడు. ఈ. స్త్రీ. ౧. పుత్త్రిక. ౨. దాయాధికారిణి.

దాయాదుఁడు. సం. వి. అ. పుం- దాయమును పుచ్చుకొనువాఁడు, దాయమును భుజించువాఁడు- ౧. దాయాధికారి, జ్ఞాతి. ౨. పుత్త్రుఁడు.
శ్లో. నమ స్తస్మై యశోదాయా దాయాదాయాస్తు తేజసే, యద్ధి రాధాముఖాంభోజం భోజంభోజం వ్యవర్ధత.

దాయాద్యము. సం. వి. అ. న. జ్ఞాతిత్వము, దాయాదత్వము.

దాయి^{1}. వి. ఔ. (√దాయు) సమీపము.

ఉ. ఆతరళాక్షి డెందమున నారట మొందుచు నేఖి పేయుదుఙ్, రాతికిఁ దోడు వోయి నది రాఘుతుడెందము మెత్తగాదు ధా, దాతికి వచ్చియుండ నిఁకఁ దాలిమి చెల్లునె మూరఁ దంటిమా, ఘాతకుఁ డోర్వరాదు సముఖంబున నేటికి తాయభారముల్. సారంగ. ౨. ౮౬.

దాయి^{2}=డాయి వి. ౧. డాకలి, నిఘాతిక. (శ. ర.)

౨. ఉద్ఘనము, చెక్కుడిమ్రాని క్రింద ఊఁతగానుంచుకొను సెడుదుక్క.

ద్వి. భామిని నప్పుడ పడఁగొట్టి రెండు, చేతులఁ గట్టి డాచేతఁ దాఁ బట్టి, దాతిపై నిడి బాడితయు నెత్తి పూఁచి. పండితా. పురా. ౯౬ పా.

సీ...దాయి యనంగ నుద్ఘననామ మా...ఆం. భా. ౨. ౩౦౦. (ఉత్పతనాఖ్యయా. అపముద్రి.) ప్రబంధ. ౮౮.

దాయి. సం. విణ. (న్. నీ. న్) ఇచ్చువాఁడు, దాత. (ఇది సమాసాంతమునందే యుండును. క్లేశదాయి=క్లేశము ఇచ్చునది, క్లేశము కలిగించునది.)

దాయించు=డాయించు. (√దాయు.)

దాయు=డాయు. అ. క్రి. ౧. అంటు, లగ్నమగు.

క. భూపాల మెఱుఁగుఁబోఁడుల, చూపులకుం దాయు నీదుసొబగ గట్లగుటన్, మాపిన్నది యినువింతల, చూపుల నరగంట వెఱచుచున్నినుఁ జూచున్. శైవ. ౮. ౬౧.

౨. కలుగు, పుట్టు.

ద్వి. తగవును ధర్మంబు తలపోసి [illegible] దాయ నబ్బోయపై నల్క వోడమి. రం. రా. బాల. ౬ పా. ౧౩ పం.

స. క్రి. అ. క్రి. చేరు, సమీపించు.

గీ...తా నడుగడుగునకును, దడఁబడి పడుచుఁ బార్వతి దాయ వచ్చి, యీరెలుంగున దీవించి యిట్టు లనియె. వరాహ. ౬. ౧౪.

ఉ. తక్కులయాలవాలములు దాయుదురే తరుణీజనంబులన్. విక్ర. ౩. ౨౯.

సీ. వచనామృతౌఘప్రవాహాభిషిక్తుఁ గాఁ జేయుచుఁ బరమేష్ఠి దాయఁ బిలిచె. కు. సం. ౪. ౯౯౦.

జ: దాకలి, దాకల్లు, దాకొను, దాకొలుపు, దాగలి, దాతికఱ్ఱ, దాదాపు, దాదుంగ, దాపరము, దాపరించు, దాపించు, దాపు, దాపుకొను, దాపురమగు, దాపురము, దాయ, దాయి, దాయించు.

దార^{1}. వి. (సం. ధారా. క. దారె.) ౧. (నీరు మొదలగువాని) ధార, నీటిజాలు.

క. ఓరమణి నీమపిక్కలు, దారల నగు మోవి పంచదారల నగు స్వర్దారల నగుఁ జెలువమృతపు, దారల నగు నుడి నఖాళి దారల నవ్వున్. ప్రబంధ. ౬౩౪.

రగడ. తమ్మిపువ్వులమీఁదిజలములదార దారక యుండఁ జల్లుము. పారి. ౮. ౧౬. (శ. ర. పా. "మీఁద జలములు తార, తారక యుండ." ముద్రి. పా.)

౨. (ధారాపూర్వకము గనీయఁబడిన) దానము.

ద్వి...విప్రులకవనివల్లభులు, దగినదానము లీశోధన మీయఁగొనరో, పగఁగొని యీరీతిఁ బట్టియ ఱదిమి, దారలెక్కలకునై తరువులు వెట్టి, దారల నమ్మించి ధనములు గొనెడి, కఠినచిత్తులు లేరు...ద్వి. హరిశ్చ. ఉ. ౮౨౯ పం.

౩. (కవిత్వాదుల) ధార, అవిచ్ఛిన్నగతి.

http://telugutthesis.com

మత్తకోకిల. దార తప్పక చెప్ప నేర్తు వుదారవా
క్చతురత్వ మో,హాళి నాఁగఁ బ్రబంధ మొ
క్కటి యొక్క నాఁటనె...సమీర.౧.౧౫.

౪. క్రమము, విధము.

గీ. తప్ప నాడక తొల్లింటిదార చెడక.ఉ.హరి. ౩.౧౨౪. (శ. ర. పా.)

జః దారపోయు.

దార². వి. కాహళి, బాకా.

క. ఓరఘణి నీదుపిక్కలు,దారల నగు మోవి
పంచదారల నగు...ప్రబంధ. ౬౩౭.

ద్వి. భేరి డమామీలు పిల్లగ్రోవులును, దారలు
గిడిగిళ్లు తమ్మటధ్వనులు. (పల్నాటివీరచరిత్ర. బ్రౌ.)

గీ. పాళెమున నక్కడక్కడఁ బదిలమునను,
మ్రోయఁ జేసినతముకుల మొదలిపోటు, దార
మ్రోఁతలపటహపుధణధణలను, దొంతి గా
నిండ్ల నిటు లున్నయంతలోన. కువల. ౨. ౧౧౫.

దార. సం. వి. ఆ. స్త్రీ.-భర్తను సోదరులనుండి విడఁదీయునది- భార్య, పెండ్లాము. ("క్రోడా హారా తథా దారా త్రయ ఏతే యథాక్రమం, క్రోడే హారేచ దారేషు శబ్దాః ప్రోక్తా మనీషిభిః. ఇతి వ్యాడిశుభాంగా". అని సుధ.)

చ...తొలుసంజగబ్బిబో, యెత తటి వేచి విం
టఁ గదియించినవేగురుఁజుక్కయుంట ను,
ద్ధతగతిఁ దద్ద్విజాధిపతిదారఁ దమిం గడపన్
...హ. న. ౪. ౩౦.

చ...సద్గుణై, కనిధి నిజాగ్రదార హితకార్యభ
రాత్తత నుండఁ జూచి...రాఘవ ౧. ౪౩.

శా. ఆరూఢాప్రతిమానవిక్రమకళాహంకారతే
జోనిధిన్, శ్రీరామున్ సుగుణాభిరాముఁ
దెగడన్ జేకొన్నని న్నాజిలోదారన్, దొం
గిలి తంచు నిష్ఠురగతిన్ దండించి ఖండింప
ము,న్నీ శైలైనను దాఁటి వచ్చు నలుకన్ నే
డెల్లి శాంతింపుమా. ఘు. రా. ఘుం. ౬౫.

దారకము. సం. వి. అ. పుం. ఊరఁబంది.

దారకర్మము. సం. వి. న. న. వివాహము, పెండ్లి.

దారకుఁడు. సం. విణ. (అ. రి కా. అ)-చీల్చువాఁడు. వి. అ. పుం. ౧. పుత్రుఁడు. ౨. బాలకుఁడు.

దారక్రియ. సం. వి. ఆ. స్త్రీ. పెండ్లి.

శ్లో. దారక్రియాయోగ్యదశం చ పుత్రం, ప్ర
స్థాపయామాస ససైన్యమేనం...సం. రఘు. ౫. ౪౦.

దారగ్రహణము. సం. వి. అ. న. పెండ్లి.

దారణ. వి. (త. తారణై. క. దారణె. మహా. ధారణ.) ౧. క్రయము, కొనుట.

గీ. కొనుట దర దారణ యనంగ మనును గ్ర
యము. ఆం. భా. ౨. ౨౬౭.

౨. (ధాన్యాదుల) వెల.

గీ. తేనెతల వడఁ బండె ధాత్రీతలంబు, పాడ
లి దారణ పోఁకనుఁ బుట్టెఁ దయ్యె, నన్నివం
కల దుర్భిక్ష మడఁగిపోయె,...రాము రాజ్య
మునను. జై. భా. ౬. ౯.

క. ప్రా లేడుమానికెలకుం, దైలము మానెఁడు
పురమ్ముదారణ గలుగన్, బ్రాలసరి తైల మడి
గిన, జాలియ యగుఁ గాని నీకుఁ జను శేల
బ్బన్. కేయూర. ౨. ౧౦.

జః దారణకొమ్ము.

దారణకొమ్ము. వి. (దారణ + కొమ్ము.) ధాన్యాదుల వెలను దెలియఁజేయు (చంద్రుని) శృంగము.

సీ. వర్షగర్భము నడపక పోయె విదియలఁ గుము
దాప్తుదారణకొమ్ము దతిగ. కాళ. ౩. ౧౪౯.
(చి. ని. పా. ధారణకొమ్ము. ముద్రి. పా.)

దారణము. సం. విణ. (అ. ఆ. అ) చీల్చునది. (అ. ఈ. అ.) చీల్చుసాధన మైనది. వి. అ. న. ౧. చీల్చుట. ౨. -జలకాలుష్యమును విఱుచు

http://telugudthesis.com

నది- కతకము, చిల్లగింజ. ౩. వ్రణాదులను బద్ధలుచేసెడిఔషధవిశేషము. (వాచ)

దారదము. సం. వి. అ. పుం. పాదరసము. ౧. పుం. న. విషభేదము. ౨. సింధుదేశము. ౩. హింగుళము, ఇంగిలీకము.

దారపరిగ్రహము. సం.వి.అ. పుం. దారోపసంగ్రహము, భార్యను గ్రహించుట.

దారబందము. వి. (√దారము³ సం. ద్వారబంధః. క. దారబందవు.) ద్వారబంధము.

వ...ఒరగం ద్రోచినదారబందములును...ఉ. హరి. ౧. ౫౩.

సీ...దారబంద,మన ద్వారబంధ మొప్పును... ఆం. భా. ౨. ౨౧.

దారము¹. వి. (క. దార.) ౧. నూలిత్రాడు సూత్రము.

సీ...తనరు సూత్రము త్రాడు దార మనఁగ. ఆం. భా. ౨. ౨౯౫.

౨. త్రాడు, చేత్రాడు.

ద్వి. పదపడి యాత్రియఁ బగ లెల్ల నడచి, పెదకుచు మాపటు వేళముల్ చేరి,చనఁ జన ముందట వెనుకకు నోడి, జను లెల్ల దార మొసంగరా యనుచు. పండితా. పర్వ. ౩౪౪ పు.

ద్వి. తా మఱియొకఁడు లేఁడా మల్లినాథ, దార మొసంగరా ధర్మాత్ములార. పండితా. పర్వ. ౩౪౫ పు.

దారము²=దమ్మము¹. వి. కాకిణీచతుష్టయము, నాలుగుకాసులపరిమితి గలనాణెము.

సీ. కా సనఁగాను గాకిణీ పేరు విలసిల్లు...,దమ్మమనంగను దార మనంగను దచ్చతుష్టయ సంజ్ఞ దనరుచుండు. ఆం. భా. ౨. ౨౮౪.

దారము³. (సం. ద్వారమ్. ప్రా. దారం.) ద్వారము. (చూ. దారబందము.)

జః దారబందము.

దారములు. సం.వి.అ.పుం. బ. భార్య. (చూ. అహోబలపండితీయము.)

క. పరదారములందును సఖి,గురువృద్ధనృపాలబాలకులబాంధవభూ, సురవైద్యభృత్యబుధనా, గరకులసతు లాయువునకుఁ గడుఁ జేటనఘా. భార. అను. ౪. ౯౩. (పరదారలయందును అని పాఠాంతరము.)

దారవో(పో)యు. స. క్రి. (దార¹ + పోయు.) ౧. దానముచేయు.

క...విప్రులకుఁ, ధేనువులం బదివేలను, మానసమున దారవోసె మఱి యిచ్చుటకుఁ. భాగ. ౧౦. పూ. ౧౧౩.

గీ. అంచితాకృతి సాక్షాత్కరించినట్టి, రమకుఁ బ్రతివచ్చుసురమనోరమ మనోర,మ యను దాని ననుంగుజామాతఁ గైట,భారి సరిగాఁగ నర్చించి దారవోసె. మనుచ. ౫. ౮౭.

క. అని కృతనిశ్చయుఁడై య,ద్దనుజమణికి దారవోసెఁ దనపుత్త్రి మయుం,డనలునిసన్నిధి నతఁడుఁ, దనరుచుఁ బాణిగ్రహణము దగనొనరించెఁ. ఉ. రా. ౨. ౨౭౧.

౨. అర్పించు.

గీ. శాంతి పుంభావ మొందినసౌష్ఠవమున, బంతినడిమికి నేతెంచి భవనభర్త, తపసులకు భక్తి నన్నంబు దారవోసె. కాశీ. ౮. ౧౭౬.

ఆ. ఈశ్వరుని దలంచి యేఁడుపాళ్లుగఁ జేసి,తనదుమూర్తి నెల్ల దారపోసి, నిత్యకర్మములను నిలుచురా నెఱయోగి...వేమ. ౧. ౪౦౩.

దారి¹. వి. (సం. ద్వారమ్; ద్వార్. ప్రా.దారం. క. దారి.) ౧. మార్గము,త్రోవ.

ఆ...మార్గంబు, తెరువు త్రోవ దారి తెన్ను సరవి, చనుప నడవ చొప్పు జాడ డొంక యనఁగఁ,బొలిచియుండు...ఆం.భా.౨.౭.

చ. గజపతి వచ్చె నంచు నొకగంధగజంబుగు

http://telugutthesis.com

టించి యొక్కఁ డక్కజపడి పల్కినన్ వెఱచి కాననభూమికి వీటిఁ బాటి ద్వారి జడత నిద్రలోఁ గలవరింప...నైష. ౫. ౧౩౩.

౨. విధము, రీతి, పద్ధతి.

సీ. ఎటువలె వ్యయ మొనర్చుటకును మర్యాద
యేదారి శత్రులయే పణంప.కృష్ణ.౨.౪౭.

సీ. తాళంబు తప్పక తనువుఁ గదల్పక బాగు
మీఱఁ బదంబుఁ బాడుదారి. కువల. ౪. ౧౧౧.

సీ. తలిరాకుగుములు దులకించువైఖరిఁ గెంపు
రాజిగిసొంపు గెరలుదారి. గీ...కాననయ్యె,
సరగ సంధ్యారుణప్రభ జనుల కెల్ల. ఇందు. ౪. ౩౧.

౩. స్థానము, చోటు.

వ...ఒక్కయెడ జాతివిరోధం బైన వెలవెలం బాఱుచు నొక్కచాయ రాశిమిత్రత్వంబు చాలకుండిన బెండువడుచు నొక్కదారి గణవైపరీత్యం బయిన నత్యంతం బనుతాపించుచు...శుక. ౨. ౧౬౦.

సీ. ఏదారి వీక్షింప మృగనాభికాసంకుమదపం
కనవకుంకుమవ్రజంబు, ఏవంక దర్శింప హే
రాళిబహువిచిత్రాంశుకస్వర్ణపట్టాంబరములు.
ఇందు. ౪. ౮.

౪. పార్శ్వము, ప్రక్క, వైపు.

చ. చరణములందుఁ బావ లొకజవ్వని పూను
పఁ జామరంబు లిద్దఱు మఱుచిక్కటూరు
లిరుదారులయం దిడ నొక్కపాటలాధర
కయిదండ యీయఁగ మదావళిమంథరుఁడై
మరుత్సభాగురు వగుకొల్వుకూటమునకుం
జనుదెంచి తదంతరంబునన్. చం. రా. ౨. ౫౫.

౫. సూత్రధారుఁడు.

సీ...దారి నాఁ దగు సూత్రధారకుండు.ఆం. భా. ౨. ౨౭౮.

దారికిఁదెచ్చు=అలవఱుచు, అలవాటుచేయు.

సీ. దారికిఁదెచ్చుకొ మ్మారూఢిఁ బౌలోమి సైరం
ధ్రికాసదాచారమునకు. కువల. ౪. ౬౭.

దారికివచ్చు=వశమగు, లొంగు.

సీ. రాచిల్క రాయఁబారమున దారికిరాక సడ్డిం
పఁ గోరమీసములు దువ్వి. కువల. ౪. ౫౧.

దారిలోఁబడు=మంచిత్రోవకు వచ్చు.

(వ్యవ.) మునుపటికంటె ఇపుడు మావాఁడు కొంచెము దారిలోఁబడుచున్నాఁడు.

జ: దారికట్టు.

దారి^{2}. విణ. (సం. ధారీ.) ధరించువాఁడు.

(ఇది కర్తృవాచక ముపపదముగా నుండఁగనే ప్రయోగములందు కానవచ్చుచున్నది. మఱియును, సముదాయమునరూఢిశక్తి గలస్థలమున,వి.గా నుండును. ఉదా:-జడదారి.యోగశక్తి గలస్థలమున, విణ. గా నుండును. ఉదా:-మాయదారి.)

దారి. సం. విణ. (ఇ. ఈ. ఇ.) చీల్చువాఁడు, బ్రద్దలుకొట్టువాఁడు. వి. ఈ. స్త్రీ. క్షుద్రరోగభేదము, పాదములు పగులుట. (వాచ.)

దారించు. సం. స. క్రి. భేదించు, చీల్చు.

మ. తనదంభోళి హనుస్థలిం బెరసియున్ దా
రింపలే కుండుటన్, హనుమంతుం డను పేర
మీఱు నని జంభారాతి వజ్రాయుధం,బున
నిర్భీతుఁడుగా వరం బొసఁగె ... సమీర.
౩. ౧౭౪.

దారిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. కూఁతురు. ౨. కులటు, అంకుటాలు. ౩. ఆఁడుపిల్ల.

దారికట్టు. వి. (దారి^{1} + కట్టు.) మార్గమును నిరోధించుమూలిక.

క. ఇది దారికట్టు మొనకట్టిది కాంతావశ్యకర
ణ మిది నీమది కింపొదవించు నోనరేశ్వర,
పదిలం బని తెల్పి కొన్ని బదనిక లొసఁగెన్.
[illegible] ౧౪.

http://telugutthesis.com

సీ. చనువుతో దారికట్టును మొనకట్టును దెలుపువారలమనవులు ఫలించె. కువల. ౫. ౫౬.

దారితము. సం. విణ. (అ. ఆ. అ.) చీల్పఁబడినది.

దారిద్ర్యము. సం. వి. అ. న. బీదతనము.

దారుక. సం. వి. ఆ. స్త్రీ. కఱ్ఱబొమ్మ.

దారుకదళి. సం. వి. ఈ. స్త్రీ. వనకదళి†.(కల్ప)

దారుక(గ)పాలు. వి. మల్లవిద్యావిశేషము, పదునాల్గువిసరులలో నొకటి.

వ...ఉద్దడ నాట్య దారుధాణు దారుకపాలు ధాణుధార ఝూటు... మల్లుపు. ౩. ౬౯.

వ...ఝూటుధాణు కపాలు దారుగపాలు ధాణుధార కధాకు ధాణుదారు ఝూటు మొదలగుపదునాలుగువిసరులు... ప్రబంధ. ౭౪.

దారుకము. సం. వి. అ. పుం. దేవదారువు†.

దారుకర్మము సం. వి. న్. న. మ్రానిపని, కఱ్ఱపని.

దారుకీటము. సం. వి. అ. పుం. ఘుణము, కఱ్ఱను దొలుచుపురుగు.

దారుకుఁడు. సం.వి.అ.పుం. శ్రీకృష్ణునిసారథి.

దారుగర్భ. సం. వి. ఆ. స్త్రీ. ౧. కాష్ఠకదళి, అడవిఅరఁటి†. ౨. సాలభంజిక, కఱ్ఱబొమ్మ.

దారుజము. సం. విణ. (అ. ఆ. అ.) కఱ్ఱనుండి పుట్టినది. వి. అ. పుం. మర్దళము, మద్దెల.

దారుణము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. పరుషము, పరుసనిది. (మాట, మొ.) ౨. క్రూరము, నిర్దయము, కనికరము లేనిది. ౩. ఘోరము, భీషణము. ౪. ఉగ్రము, దుస్సహము. (దుఃఖాది) ౫. తీక్ష్ణము, వాఁడియైనది. (కత్తి, మొ.) వి. అ. పుం. ౧. భయానకరసము. ౨. చిత్రమూలము†. న. మూలార్ద్రాజ్యేష్ఠాశ్లేషానక్షత్రములలో నే దేని యొకటి.

దారుధాణు. వి. మల్లవిద్యావిశేషము, పదునాలువిసరులలో నొకటి.

వ...ఉద్దడ నాట్య దారుధాణు దారుకపాలు ... మల్లుపు. ౩. ౬౯.

వ...దారుధాణు... దారుగపాలు ధాణుధార ఝూటు మొదలగుపదునాలుగువిసరులు... ప్రబంధ. ౭౪.

దారున. క్రి. విణ. ప్ర. ౧. ఝటితీత్యర్థకము, శీఘ్రముగా.

వ... అంత నిక్కడ నాశ్రమపదంబున శకుంతలయుం దారున వచ్చినవిప్రునివలన రాజుతనజస్సప్రకారం బడిగినవిధంబును...పర్ణశాలాభిముఖుండై గమనించుటయు ... చెప్పినన్...పి. శకుం. ౨. ౧౮౯.

చ...పా,యని పెనుచింతతోఁ గలఁగ నాంతరమే నటు వాసి యీవినూ,తనమణిమండపోత్తమము దారునఁ జేరి వసించి యున్నెడన్. చంద్రి. ౨. ౧౩౬.

క...కొండతు,దల మిన్నే యనఁగఁ బౌజు దారున డిగియెన్. అచ్చ. భా. ౩. ౩౭.

౨. ఆకస్మికముగ, హఠాత్తుగా.

సీ. తారసించినచోట దారునఁ జొరఁబాఱి యొకటి రెంటిని దొబ్బ లురల నడుచు. మనుచ. ౪. ౪౨.

వ... నాఁడు ఋతుధ్వజవసుంధరాపురందరు దారునం జూచుటం జేసి డోలాయమానమానసుండై...కువల. ౪.౪౩.

గీ. ఘనఘటానీలవేణియుఁ గలతరంగి,ణీరమణి నిత్యనిర్మలాకారకాంతి,ధార దారున నెదిరి వంతనె నగేంద్రు,గాఢతరధైర్యము మువ్వెత్తుగా హరించె. వసు. ౨. ౧౧౦.

దారునిశ. సం. వి. ఆ. స్త్రీ. మ్రానిపసుపు†.

దారుపీత. సం=దారునిశ.

దారుపుత్రి. సం. వి. ఈ. స్త్రీ. కఱ్ఱబొమ్మ.

దారుయంత్రము. సం. వి. అ. న. ౧. కీలుబొమ్మ. ౨. మ్రానియంత్రము.

దారువధువు. సం.వి.ఊ. స్త్రీ. ౧.కాష్ఠపుత్తళిక, కఱ్ఱబొమ్మ. ౨. కఱ్ఱతో చేయఁబడినస్త్రీప్రతిమ.

దారువు. సం. విణ. (ఉ) ౧. ఖండనశీలము, చీల్చునది. ౨. దాత, ఇచ్చువాఁడు. వి. ఉ.పుం. శిల్పి. పుం. న. కాష్ఠము, కఱ్ఱ, కొయ్య. న. ౧. దేవదారువు♣. ౨. ఇత్తడి. (కే.ని, మే.ని.)

దారుసారము. సం. వి. అ. పుం-కఱ్ఱలలో శ్రేష్ఠమైనది- చందనము, మంచిగంధపుచెట్టు.

దారుసిత. సం. వి. ఆ. స్త్రీ. గుడత్వక్కు, లవంగపుపట్ట, దాల్చిని.

దారుహారిద్ర. సం. వి. ఆ.స్త్రీ. మ్రానిపసుపు♣.

దారుహస్తకము. సం.వి.అ.పుం.చేతివలె నుండు కఱ్ఱతెడ్డు.

దార్ఢ్యము. సం. వి. అ. న. దృఢత్వము.

దార్దురము. సం. విణ. (అ. ఈ. అ.) దర్దురసంబంధమైనది. వి. అ. న. ౧. దక్షిణావర్తశంఖము. ౨. నీరు. ౩. లక్క. (కల్ప.)

దార్భము. సం. విణ. (అ. ఈ. అ) దర్భసంబంధమైనది.

దార్భ్యము. సం. విణ. (అ. ఆ. అ) దర్భయందుఁ బుట్టినది.

దార్వాండము. సం. వి. అ. పుం-కఱ్ఱవలె గట్టిగా నుండు గ్రుడ్లు కలది_నెమలి.

దార్వాటము. సం. వి. అ. న. మంత్రగృహము, రహస్యగృహము.

దార్వాఘాటము. సం. వి.అ.పుం. వడ్రంగిపిట్ట, మ్రానిపోటుపులుఁగు.

దార్వి. సం. వి. ఈ. స్త్రీ. ౧. మ్రానిపసుపు♣. ౨. బెండ♣. ౩. దేవదారు[illegible] (వి. ని.)

దార్వికా. సం. వి. ఆ. స్త్రీ.౧.గోజిహ్వ, బెండ♣. ౨. మ్రానిపసుపు♣. ౩. మ్రానిపసుపున వండినయంజనవిశేషము.

దార్వీపత్త్రిక. సం.వి.ఆ.స్త్రీ. గోజిహ్వ,బెండ♣.

దార్శనికుఁడు. సం. వి. అ. పుం. దర్శనములు తెలిసినవాఁడు, షడ్దర్శనములు తెలిసినవాఁడు.

దార్శము. సం. విణ. (అ. ఈ. అ) ౧. నేత్రభవము, కంటిలో పుట్టినది. ౨. దృక్సంబంధమైనది. ౩. దర్శ (=అమావాస్యా)సంబంధమైనది.

దార్షదము. సం. విణ. (అ. ఈ. అ) ౧. దృషత్తునకు(=ఱాతికి)సంబంధించినది. ౨.ఱాతిమీఁద పొడిచేయఁబడినది. (సక్తువు, ము.) ౩. సన్నెకంటిమీఁద నూఱఁబడినది.

దార్ష్టాంతము. సం. విణ. (అ. ఈ. అ.) ఉపమేయము, దృష్టాంతముతో వివరింపఁబడినది.

దార్ష్టాంతికము. సం= దార్ష్టాంతము.

దాల. సం. వి. ఆ.స్త్రీ. మహాకాలము, ముసిఁడి♣.

దాలనము. సం. వి. అ. పుం. ఒకానొకదంతరోగము.

దాలము. సం. వి. అ. న.చెట్టుతొఱ్ఱలో నుండు తేనె. పుం. కోద్రవధాన్యము.

దాలవము. సం. వి. అ. పుం. స్థావరవిషభేదము.

దాలి. వి. (క.దాలి) అగ్నికుండము, నిప్పులగుంట.

సీ...పిటకయంత్రాభిధ వెలయు దాలి. గీ. యనఁ
గఁదంపి యనంగ...ఆం. భా. ౨. ౨౭౧.

గీ...దాలిఁ గాఁగినచీ రాడి నీలికమ్మి,మడుఁగుఁ
బైఁగప్పుగొని కాళ్లు ముడిచిపట్టి, మంచమునఁ
గూలి నిదురించు మగని లేపి. వేం. పంచ.
[illegible]

వ...ఉపరిప్రదేశంబులఁ గారెనుపపెంటపట్లనీ రాలునేలుఁబిడుకలదాళ్లిడి...మనుచ. ౪. ౬౦.

జః దాలిగుంట, దాలితోఁక.

దాలి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. ౧. దేవదాలీలత. ౨. శమీధాన్యము,పొట్టుతో కూడినధాన్యము. (మినుములు, పెసలు, మొ.)

దాలిగుంట(త). వి. (దాలి+గుంట)దాలివేయుటకుపయోగించుగుంట.

(వ్యవ) వాఁడు దాలిగుంటలోనికుక్క.

గీ...రబ్బు,బోలు పిడుకలకుచ్చెల దాలిగుంత,
తపర నిరతంబు వెలయు వాతనిగ్రహంబు.
శుక. ౨. ౪౦౮.

దాలితోఁక. వి. (√దాలి) నీళ్లు మొదలగునవి కాఁచుటకు ఆదోఁకగా సమర్చినపిడుకలప్రోగు.

చ. పెనిమిటి చేనిపాటు పడి పేర్చుశ్రమంబున
నింటి కేఁగుదెంచినతటి దాలితోఁకపయిఁ
జేర్చినకాఁగులనీరు మజ్జనంబున కమరించి
...శుక. ౨. ౩౩౫.

దాలిమము. సం=దాడిమము.

దాల్చిని. వి. (హిం. దాల్‌చీనీ.) సుగంధద్రవ్యవిశేషము, లవంగపుపట్ట. (శ. ర.)

దాళా. వి. ౧. తక్కెడలోని హెచ్చుతగ్గు.(పడియొక్క హెచ్చుతక్కువ. శ.ర.) ౨.(నెయ్యి నూనె మొదలగునవి తీయుపాత్రములను గాని అవి యుంచియున్నపాత్రములనుగాని)సరియొత్తురాలను దడతట్టనుంచి తూఁచుట. (శ. ర.)

దాళి. సం. వి. ఈ. స్త్రీ. ౧. దేవదాలీలత. (కల్ప.)౨. సెనగలు లోనగువానిపప్పు. (శ. ర.)

శ్లో. ముద్గదాళీ గదవ్యాళీ కవీంద్ర వితుషా
కథమ్. (భోజచరిత్రము.)

దాళిమి. సం = దాడిమి.

దాళిమ్మ=దాడిమ. (శ. ర)

దాళీకుఁడు=తాళీకుఁడు. విణ. కార్యకర్త.(శ.ర.)

దాళు. వి. వర్ణలేశము.

ద్వి. రస మెక్కి యీనెలు రయమునఁ బలిసెఁ,
బసుపుఁదాళెక్కి యేర్పడఁ బల్చ లగుచు.
ద్వి. భాగ. ౧౦ స్కం. (శ. ర.)

దాళువా(ళ్వా). వి. ౧. సస్యవిశేషము.(శరదృతువు మొదలు నీటియాధారమున పండుపల్లపు పంట. శ. ర.)

(వ్యవ) దాళువా ఊడ్చినారు. దాళువా కోసినారు.

౨. శాల్యంకురము.

సీ. ఒసపరి మొసలివాయొంట్లు దాళ్వా చెక్కు
నిద్దంపుఁజెక్కుల నీడఁ జూప.దశా. ౮.౧౩.

౩. ధాన్యవిశేషము.

సీ. రామబాణాలు రెక్కములు వెన్నముద్దలు
జిల్లబుడుతలు దాళువాలు. హంస. ౪. ౧౨౮.

వ...కస్తూరినిగశాలు ముత్తెసరు లేనుఁగుకొమ్ములు గంగాజలములు కేసరులు చంద్రవంకలు వెన్నముద్దలు దాళువాలు నారళ్లు...ప్రబంధ. ౧౧౨.

దాళువాళించు. అ. క్రి. ఒప్పు, ప్రకాశించు.

వ...దాళువాళించుసన్నసున్నంబుచేత లేఁతవెన్నెలలు నెమ్మించుక్రొమ్మించులుం గలమేడలును...పా. శకుం. ౧. ౮౬.

దావ. వి. తగవు.(శ.ర.)

ద్వి...నీసకలరాజ్యంబు, గోడు గుడువఁ బుచ్చు
కొని యొకజిఙ్ఞత్రాడుగా మరువనిజావలఁ బె
నఁచి. ద్వి. హరిశ్చ. పూ. ౮౮ పా.౧౮౬ పం.

[illegible] (త. దావఁదం) దుఃఖము.

http://telugüthesis.com

ద్వి. దైవమా యీమాఱు తప్పించు మనుచు,
దావంతమున మదిఁ దలపోయు చుండె.ద్వి.
శ. సా. ౧. ౩౪పా. ౪ పం.

దావము. సం. వి. అ. పుం- పీడించునది- ౧. దవము, కార్చిచ్చు. ౨. అడవి. ౩. ఉపతాపము, రోగము. ౪. బాధ, నొవ్వు.

దావరడంగి=డావరడంగి. వి. దేవతాళము‡.(చి. ని, శ. ర.)

దావరము=దావా. వి. చౌర్యము.

సీ. దావర మనఁగను దావా యనంగను మ్రుచ్చి
మి యనఁగను మ్రుచ్చిలి యన. గీ...చౌ
ర్యంబు చెల్లు...ఆం. భా. ౨. ౨౯౩.

దావరి=దావరీఁడు. విణ. (త. దావరి=యుద్ధము. విన్స్లో) వీరుఁడు.

క. దేవరఁ గొలిచెద ననవుడు, నీవిధమున జీత
మడుగఁ డెవ్వఁడును గడఁకన్, దావరి కాఁ
బోలును వీఁ, డీవీరుఁడు మలయు ననుచు
హృదయం బలరన్. షోడ. ౫ ఆ. (శ.ర.)

దావరీఁడు=దావరి. విణ. (దావరి+ఈఁడు-స్వార్థమున) దావరి, వీరుఁడు.

ఇంద్రవజ్రము. కుఱంగటం గ్రచ్చెడుకుచ్చితం
పుల్, మెఱుంగుకోకల్ గొని మీఱు చాకిన్,
వెఱుంగు వీ డొందఁగ వ్రేటులోనన్, దరిం బ
డం గొట్టిన దావరీఁడా. అచ్చ. భా. ౪. ౬౪
పా.

దావలచేయి. వి. ఔ. (దా+వలను+చేయి=దాపటివలనియందున్న చేయి) ఎడమచేయి,వామహస్తము.

ఉ. ద్రోవది బంధురం బయినక్రొమ్ముడి గ్రమ్మన వి
డ్చి వెండ్రుకల్, దావలచేతఁ బూని...భా
ర. ఉద్యో. ౩. ౧౧౪.

శ్లో. కేశపక్షం వరారోహా గృహ్య వామేన
పాణినా. సం. భార. [illegible] (౪౨.)

దావళి. వి. (క. డావళి) మడికి ధరించుకొనుకంబళివస్త్రము.

సీ. డావళి మడిపట్టుదోవతి దేవపూజాపేటి గల
మూట...ఇందు. ౨. ౧౧౫.

దావా=దావరము. వి. ౧. చౌర్యంము.

సీ. దావర మనఁగను దావా యనంగను మ్రుచ్చి
మి యనఁగను మ్రుచ్చిలి యన ...చౌర్యంబు
చెల్లు...ఆం. భా. ౨. ౨౯౨.

౨. తగవు, వ్యాజ్యెము. (శ. ర, ప్రా.)

దావికము. సం. విణ. (అ. ఈ. అ.) దేవికానదియందు పుట్టినది.

దాశ(స)పు(పూ)రము. సం. వి. అ. న. కైవర్తీముస్తకము, కైవర్తిముస్తే‡.(వాచ)

దాశరథి. సం. వి. ఇ.పుం. ౧. దశరథాపత్యము, దశరథునికొడుకు. (రాముఁడు, భరతుఁడు, లక్ష్మణుఁడు, శత్రుఘ్నుఁడు.) ౨. రాముఁడు.

దాశరథుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) దశరథసంబంధి. (రాముఁడు, మొ.)

దాశరాత్రికము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. దశరాత్రసంబంధ మయినది. ౨. పదిరాత్రులు జరుగునది. (యజ్ఞాది.)

దాశార్హుఁడు. సం. వి. అ. పుం. ౧. దశార్హసంతతివాఁడు, యాదవుఁడు. ౨. కృష్ణుఁడు.

దాశుఁడు. సం. వి. అ. పుం. ౧-చేఁపలను హింసించువాఁడు - ధీవరుఁడు, బెస్తవాఁడు. ౨ - కూలి పుచ్చుకొనువాఁడు - భృత్యుఁడు,దాసుఁడు.

దాశేయి. సం. వి. ఈ. స్త్రీ. ౧. జాలరిదానికూఁతురు. ౨. సత్యవతి.

దాశేయుఁడు. సం.వి.అ.పుం.జాలరిదానికొడుకు.

దాశేరకము. సం. వి. అ. పుం. మాళవదేశము.

దాశేరకుఁడు. సం. వి. అ. పుం. ౧. మాళవదేశపురాజు. ౨. మాళవదేశస్థుఁడు. ౩. దాశేరుఁడు, జాలరిదానికొడుకు. (వాచ)

దాశేరి. సం. వి. ఈ. స్త్రీ. జాలరిదానికూఁతురు.

దాశేరుఁడు. సం. వి. అ. పుం. జాలరిదానికొడుకు.

దాసనము. వి. (క. దాసివాళ.) ౧. జపావృక్షము. ౨. జపాపువ్వము.

చ...ఇంగిలికంబుచాయచేఁ, గమిసినదాసనం
పుఁబువుకాంతికి డాసికకూర్మిచుట్టమా, కొ
మరున సంజ యంబరముకొంగున నూన్చెఁ
గుసుంభరాగముల్. భీమ. ౨. ౨౯.

సీ. తలపాగపైరమీఁదఁ జెలఁగెడునాయుధా
ర్చన సల్పినట్టిదాసనపుఁబూవు. శుక. ౩.
౧౫౮.

క. ఎఱసంజ దాసనంబుల, తెఱఁ గయ్యెను...
ఉ. హరి. ౨. ౨౪.

దాసమయ్య. వి. (√దాసము) దాసుఁడు, సేవకుఁడు.

సీ. షణ్ణవతిశ్రాద్ధచయ మారఁ బెట్టు శంకరదాస
మయ్య భక్తప్రతతికి. ఆము. ౪. ౪౩.

దాసము. వి. (సం. దాస్యమ్) సేవ, ఆరాధన, కొలువు. (చూ. దాసమయ్య.)

జః దాసమయ్య.

దాసరయ్య. వి. (దాసరి+అయ్య) ౧. విష్ణుభక్తుఁడు.

ఆ. అని తదీయదాస్య మంగీకరించె న,ద్దాసర
య్య యచట నాసరోజ,లోచనయును మ్రాని
లోఁ జేవ చొచ్చిన,గతిఁ బ్రవేశ మంది ప్రతి
దినంబు. వైజ. ౨. ౧౧౬.

౨. ముని.

క. అని పెన కొదవఁగ నిట్లు [illegible]
పుఁదిండిదాసరయ్య దెలిపినన్. అచ్చ. రా.
అయో. ౧౧౬.

౩. తాఁబేలు, దాసరిగాఁడు.

క. వలఁ జిక్కక చని మృగ మవ్వలఁ జిక్కె
ను దాసరయ్య వలవనిజాలిన్, దలఁకంగ
నేల నేఁ డీకొలఁదికిఁ గూడయ్యె ననుచుఁ
గొనిపోవుతతిన్. నా. పంచ. ౨. ౨౧౨.

దాసరి. వి. (సం. దాసేరః. క. దాసరి—బ. దాసరులు, దాసర్లు, దాసళ్లు.) వైష్ణవమతావలంబియగు నొకజాతిశూద్రుఁడు; విష్ణుభక్తుఁడు; బిచ్చగాఁడు.

సీ...పొలుపొందు శ్రీహరిదాసుఁడు దాహరి
దాసరి యన. ఆం. భా. ౨. ౨౮౫.

గీ. వాద మే మాయె నన్న భూవరునిపక్ష,పాత
మాదాసరికిఁ గల్గి బ్రతికె ననెడు,వారు...
ఆము. ౪. ౭.

సీ. దాసర్లమిత్తి సన్న్యాసులతెరబొమ్మ జోగి
జంగాలకు సొంటికొమ్ము. శుక. ౩. ౨౦.

వ...కొందఱు నోటిబీగములదాసళ్లెల్లున నో
రులఁ బూరులు గఱచువారును...ప్రబంధ.
౩౮౮.

తన్నీరుదాసళ్లు = దేవాలయములందు స్థలాదిశుద్ధికై జలమును దెచ్చుభక్తులగు సేవకులు.

వ...నిరాఘాటఝుంఝూగంధవహారభసంబునకు
బెదరి చెదరి పలాయితంబు లై పవనభుక్పరి
వృఢంబుల మఱుంగుసొచ్చినఘనాఘనంబు
లచందంబున భుజభుజంగంబులం బ్లవమానం
బు లగుతిరుణాపుతిత్తులం జెన్నారుతన్నీరు
దాసళ్లును...విప్ర. ౨. ౧౪.

జః దాసరయ్య, దాసరికొయ్య, దాసరికోఱచేఁప, దాసరిగాఁడు, దాసరిపాము, దాసరిపిట్ట, దాసరిబుట్ట.

దాసరికొయ్య = దాసరికోఱచేఁప. వి. (√దాసరి) [illegible]ము.

సీ. కొరద దాసరికొయ్య కొఱ్ఱమీ సులస ము
చ్చంగి బేడిస జెల్ల చాఱమీను. హంస. ౪.
౧౪౭.

దాసరికోఁఅచేఁప= దాసరికొయ్య. (బ్రా.)

దాసరిగాఁడు. వి. (దాసరి + కాఁడు-స్వార్థమున) తాఁబేలు. (చి.ని-మెట్టతాఁబేలు-బ్రా.)

దాసరిపాము. వి.(√దాసరి)సర్పవిశేషము.(బ్రా.)

దాసరిపిట్ట. వి. (√దాసరి) నామాలపిట్ట. (బ్రా.)

దాసరిబుట్ట. వి. (√దాసరి) భిక్షమెత్తుకొనెడు బుట్ట.

ఉ. వేసరి యే పటున్న నిలు వెల్వడఁ జాలఁడు
చేత నంటిమా, దాసరిబుట్టయుఁ జుదుకదా
వళిదట్టియుఁ గాని కాన మో, కేసరిమధ్య
నీ ప్రతిన గెల్చె... వైజ. 3. ౯౪.

దాసానము వి. వృక్షవిశేషము.

సీ. శాంద్ర చందన మేపె దాసాన మెఱ్ఱదా
సానము చిందుగ చాఱ జొన్న. హంస.౪.
౧౧.

దాసాని. వి. దేశవిశేషము.

ఉ...హురుమంజిపల్ల మిం, పైనఖలీనముఁ బిరు
దుటుండియ గజ్జెలపేరుఁ బూని దా, సానిప
టానిఁ దెచ్చె మహీజానికి రాతెఱఁగంటి తే
నికిఁ. రా. వి. ౨. ౪౬. (దాసానిపటాని=
దాసానిదేశపుగుఱ్ఱము.)

జః దాసానిపాడి.

దాసానిపాడి. వి.(√దాసాని) పండ్లకు వేసికొనెడినల్లపొడి, కప్పు. (బ్రా.):

దాసి. సం. వి. ఈ. స్త్రీ. ౧. కాకజంఘ, కాకిదొండతీ. ౨. నీలఝుంటి, నల్లగోరంటుతీ. ౩. పీతఝుంటి, పచ్చగోరంటతీ. ౪. ఒకానొకనది. ౫. పరిచారిక, పనికత్తె; వెల[illegible]

(శైవకవులు పురుషులకుఁగూడ ఈస్త్రీలింగరూపము నుపయోగించినారు.)

ద్వి. జంగమకోటికి సడిసన్నదాసి. బస. పు.
౧.౬ పం.

ద్వి. చెన్నాగఁ గాళిదాసియు శివుచేతఁ, గొన్న
యా ముయ్యేశుఁగన్నులలోన. పండితా.
మహిమ. ౨౭౩ పా.

దాసీపుత్రుఁడు. సం. వి. అ. పుం. ౧. పరిచారికకొడుకు. ౨=దాస్యాఃపుత్రుఁడు.

దాసు. సం=దాసుఁడు. (ఇది వృద్ధాదులలోనిది.)
(భర్తుఁడు)

ఉ...విష్ణుదా, సెక్కుడిభర్త గాఁగ స్పృజియించె
నజుండు ...హంస. ౧. ౪౯.

దాసుఁడు. సం. వి. అ. పుం. ౧. భృత్యుఁడు; వెలకుఁగొన్నపనివాఁడు, బానిసీఁడు. ౨. భర్తుఁడు. ౩. జ్ఞాని. ౪. శూద్రుఁడు. ౫. శూద్రుల నామముకడపట చేర్చు ఉపాధి.

శ్లో. శర్మాంతం బ్రాహ్మణస్య స్యాద్వర్మాంతం క్ష
త్రియస్య చ, గుప్తదాసాంతకం నామ ప్ర
శస్యం వైశ్యశూద్రయోః. (వాచ.)

౬. దానపాత్రుఁడు. ౭. శాస్త్రవిహితసంస్కారము లేకయే పెంచుకొనఁబడినవాఁడు. ౮. దాశుఁడు, జాలరి. (మే. ని.). ౯. వృత్రాసురుఁడు. ౧౦. దస్యుఁడు. (వాచ)

దాసేయుఁడు. సం. విశ. (అ.ఈ. అ.) దాసికిఁ బుట్టినవాఁడు. వి. అ. పుం. ౧. దాసుఁడు, పనివాఁడు. ౨. కైవర్తుఁడు, జాలరివాఁడు.

దాసేర(క)ము. సం: వి. అ. పుం. లొట్టియ, ఉష్ట్రము.

దాసేరుఁడు. సం=దాసేయుఁడు.

దాష్టికము. వి. (క. ధాష్టిక.) అధికార మంధలి [illegible]

ఉ. వారు దివాణ మాట బలవంతుల రింతటి
కెన్నఁగా జమీం,దారులు మీర లట్లగుట
దాస్టిక మెల్లను వారిసొమ్ము ...రంగా. ౨.
౨౩౧.

దాస్యమానము. సం. విణ. (అ. ఆ. అ) ౧. ఈయఁబడఁబోవునది. ౨. భవిష్యత్కాలమున ఇయ్యఁబడునది.

దాస్యము. సం. వి. అ. న. దాసత్వము.

దాస్యాఃపుత్త్రుఁడు. సం. వి. అ. పుం. తొత్తుకొడుకు. (ఇదియొకతిట్టు).

దాస్రము. సం. వి. అ. న. అశ్వినీనక్షత్రము.

దాహకము. సం. విణ. (అ. హికా. అ.) ౧. దహించునది, కాల్చునది. ౨. తాపము కలిగించునది. వి. అ. పుం. ౧. చిత్రమూలము†. ౨. అగ్ని.

దాహకాష్ఠము. సం. వి. అ. న. దాహాగురువు.

దాహజ్వరము. సం. వి. అ. పుం. దేహమున మంట పుట్టించుజ్వరము, తాపజ్వరము.

దాహనము. సం. వి. అ. న. కాల్పించుట.

దాహము. సం. వి. అ. పుం. ౧. కాల్చుట. ౨. కాఁక, వెట్ట. ౩. దేహమునఁ గలుగు సంతాపము. ౪. దప్పిక. (ఈయర్థము సంస్కృత నిఘంటువులలో కనఁబడదు.)

చ. ..దప్పిగొన్నమర్త్యునకు మనోహరాంబువు
లు గ్రోలక మంచున దాహ మాఱునే. జై.
భా. ౯. ౨౩౩.

గీ. పెదవి పేఁలెత్తు నాలుక పిడుచగట్టు, గొం
తు తడితీయు నెక్కుటఁ గొంతతడవు,
దాహమున కుదకము లేక దడసె నేని. దశా.
౨. ౧౩౬.

దాహముగొను=దప్పిగొను.

సీ. పలుచనివెన్నెలపాలు దాహముగొని దండ
డిఁ గడుపారఁ ద్రావునవియు. (నిశ్శంకకొమ్మ
నశివలీలావిలాసము.)

దాహహరణము. సం. విణ. (అ. ఈ. అ.) దాహమును అణఁచునది. వి. అ. న. ఉశీరము, వట్టివేరు†.

దాహారి=దాసరి.

(విష్ణుభక్తుఁ డగునొకజాతిశూద్రుఁడు.)

సీ. ..పొలుపొందు శ్రీహరిదాసుఁడు దాహరి
దాసరి యన. ఆం. భా. ౨. ౨౪౫.
(విష్ణుభక్తుఁడు)

వ. ..కహకహ నవ్వి యద్దాహారికి సురద్రోహి
యి ట్లనియె. అము. ౬. ౩౧. (శ. ర,
బ్రౌ. పా.)

దాహసరము. సం. వి. అ. పుం- కాల్చుచోటు-శ్మశానము. (కల్ప.)

దాహస్థలము. సం. వి. అ. న. శ్మశానము, వల్లకాడు.

దాహాగురువు. సం. వి. ఉ. న. ఒకదినుసు అగురువు, గంధద్రవ్యభేదము. (ఇది కాలినపుడే వాసన నిచ్చును.)

దాహి. సం. విణ. (న్. నీ. న్.) ౧. దాహకము, కాల్చునది. ౨. తాపము కలిగించునది. ౩. దాహము గలది, తాపము కలది.

దాహ్యము. సం. విణ. (అ. ఆ. అ) కాల్పఁ దగినది.

ది.

ది^{1}. స. సంబంధమును తెలుపునపుడు అనుప్రయుక్తమగు 'అది' శబ్దముయొక్క ఆద్యక్షరము లోపింపఁగా మిగిలినరూపము. (చూ. అది.)

ఆ. ఘోరతపము చెతిచి కోమలి నాదైన, దేవ
రాజ్యమహిమఁ దివిరి నీవు. భార. ఆది.
౪. ౩౬. (నాది=నా+అది.)

చ. తలఁచినయట్ల యెంతయు నుదాత్తతరంబగు
నాస్పదంబు పెం, పలరఁగ నిట్లు నాదగు
జనావళికిన్ సమకూరె నింక ...హరి. ఉ.
౨. ౧౬౫.

దీ² =డీ,ఢీ,దీ. అవ్య. పందెకాండ్రు పొట్టేళ్లను పోట్లాటకై ప్రేరించునపు డుపయోగించుమాట. (దీని ఆమ్రేడితరూపము-దిదిదీ.)

చ. ఉభయము భావవీథి జయ మొందినభంగి
భయం బొకింత లే,కభిముఖ మయ్యె వెన్వె
నుకకై యటఁ గొన్ని పదంబు లేఁగుచున్,
రభసముతోఁ దువాళిగొని భృగ్గునఁ దాఁకెడుఁ
జూడు పెట్టిట్టి,ట్టిభ దిదిదీ యనంగను గడింది
యదభ్రము లీయురభ్రముల్. క్రీడా. ౨.౨౮.

దించు=దింపు, దిగుచు. స. క్రి. (√దిగు.) ౧. అవరోహింపఁజేయు, ~~ఊనిచ్చు~~, క్రిందికి రానిచ్చు.

గీ. ఈచెలువ నన్నుఁ జేరిన నింక నెపుడు,బొమ్ము
దించక యుందు ముదమ్ము మీఱ. దశా.
౨. ౨౬౪.

గీ...మహారాజికులకుఁ,గలిగెఁ దలఁగంప దింపని
వలసపాటు, రాక్షసులు సేయురాయిడి
రఘువరేణ్య. ఉ. రా. ౧. ౨౭౫.

౨. భ్రష్టముచేయు, చెడఁగొట్టు.

చ. సడి కొడిగట్ట లేనికనుచాటుమెలంతవతిఁ
గఁబోండ్లకున్, కడుపులు దించ నింతులకుఁ
గాంతవశీకరణార్థమంత్రముల్, నొడువఁగ
...శుక. ౨. ౨౪.

దండకము...భక్తియు న్దించి యేమంత్రసంసక్తి
యున్ లేక...చిత్ర భా. ౮. ౧౨౦. ('విడిచి'
అని భావము.)

దింటెన. వి. గిరికర్ణిక.

సీ. తెల్లదింటెనపువ్వుఁ దెచ్చి తద్రస మిడి కలి
నెపువ్వులు గోసి వలిచి పిడిచి. కాళ. ౩.
౧౧౦.

సీ. గింటెన యనఁగను దింటెన యన గిరికర్ణిక
చెలువొందు...ఆం. భా. ౨. ౫౬.

సీ. కందర్పదేవుశృంగారంపుఁదోఁటలోఁ బొలు
పారుదింటెనపు వ్వనంగ. వైజ. ౩. ౩౫.

దిండడ. వి. (√దండు.) తిర్యగారోపితదారువు, నాఁగలి కడ్డుగా వేసెడికఱ్ఱ.

సీ. దిండడ నాఁగను దిర్యగారోపితదారువు
...ఆం. భా. ౨. ౨౩౩.

దిండీఁడు. విణ. (దిండు+ఈఁడు.) కాసె కట్టినవాఁడు. (శ.ర)

దిండు=ద్రిండు. వి. ౧. తలగడ.

వ...క్రొమ్మావిపండ్లకై మలసి చుట్టు వ్రాలినరాచిలుకల తెఱంగునఁ బచ్చపూలకెంపురవలచెక్కడంబు రంగారుబంగారుచిలుకలదిండ్లను... ప్రబంధ. ౬౦౫.

ఉ...పెద్దదిండుపై,సోలుచు నల్గడ ల్బొగడి చూ
చుచుఁ గ్రమ్మఱఁ గన్నుమూయుచున్, గే
లెదఁ జేర్చుచున్ జలువక్రేవల కేఁగుచు
నీరు ద్రావుచున్. చెన్న. ౫. ౧౩.

౨. దట్టి.

చ. నును పగుపచ్చపట్టునఁ గనుంగొన నొప్పగ
దిండు గట్టి నూ,తన మగుబర్హిబర్హకృతదా
మము నెట్టెము సుట్టె ... హరి. పూ. ౬.
౧౬౯.

సీ. కుడివంక గోణముకొంగు రింగులువాఱ నిం
డుచెంద్రికచేల దిండు గట్టి. వరాహ. ౩.
౧౦౯

ఉ. కట్టిననీలిదిండ్లు సెలకట్టియుదిండ్లును విండ్లగా
నెసల్, చుట్టి నొసళ్లపై నిడినఝుంఝుఱుఁ
బల్లసిగల్...మనుచ. ౪. ౩౩.

౩. చుట్టు.

సీ. నడుపెత్తి మఱ్ఱిపా లిడి తాలిక లోనర్చి
కడలుకొల్పినగొప్పజడలదిండు. శుక. ౨.
౩౭.

౪. నూలువడుకురాట్నపుకదురునకునూలుమున్న గువానితో నేర్పఱచుపిడి.

క. వడి దారము చెవులుం ద్రొక్కుడుపలకయు
దిండు కదురు గుంజలునుం ద్రొక్కుడుబొమ్మ
యునుం ద్రిప్పుడు పుడుకయునుం గలుగు
రాట్నములు గైకొనుచుక్. శుక. ౨. ౪౧౯.

౫. ఆధిక్యము, అతిశయము.

ద్వి. రాచమొత్తము లెక్క రాణువయుక్కు,
గోచయంబులదిండు కోమట్లమెండు. ద్వి. తి. సా. ౧: ౩ పా. ౨ పం.

౬. భిత్తి, గోడ.

వ. మఱియు నిక్కొండ వెండిదిండురంగులఁ బొసంగు వేఁడివెలుంగువెలుంగుపొడరెండలు దండిగలత్రాఁకునాకులయెడలు... అచ్చ. భా. ౨. ౨౯ పా.

శ్లో. సమ్మూర్ఛతాంరజతభిత్తిమయూఖజాల్లైరా
లోలపాదపలతాంతరనిర్గతానాం, ఘర్మద్యు
తేరిహ ముహుః పటలాని ధామ్నా, మాద
ర్శమండలనిభాని సముల్లసంతి. సం. కిరా. ౫. ౪౧.

౭. దీపము.

ఉ... ఆ, దారిని దానుఁ జేరసముఁ దాల్తు
నటంచుఁ దలంచి లంక నెం, తే రఘునాథు
దూతసరణిక్ నెల కన్పడె దిండుకై వడిక్.
చం. రా. ౭. ౨౭.

శ్లో... రఘునాథదూతసరణౌ చంద్రేణ దీపాయితం. సం. చం. రా. సుంద. ౧౪.

౮. మెఱుఁగుబిళ్ల లోనగునవి యంటించెడు ఱాళ్ల పనివాని సానతిరుగుడుకొయ్య. (శ. ర.)

జ: దిండడ్డ, దిండీఁడు.

డిండిమము. వి: భేరీమృదంగాదివాద్యధ్వని విశేషము;

వ.. నిస్సాణంబులధణంధణలు [illegible]మ్ములు విజయశంఖంబుల ఘుమంఘుమలు ... ప్రబంధ. ౭౮౮.

డింపు=డించు. స. క్రి. (√దిగు) అడఁచు, పోఁగొట్టు.

వ... ముల్లలతావులఁ గొల్లలాడు భ్రమరదంపతులయింపుసొంపులు డింపు సంపెంగలసంపదలకు... ఉ. రా. ౬. ౨౪.

వి. ౧. వ్రేలుట, లంబనము. (శ. ర.) ౨. చెట్లనుండి కాయలు మొదలగునవి క్రిందికి తెచ్చుట. (వ్యవ) కొబ్బరితోఁటలో నాలుగుడింపులు దింపితిమి.

డింపులకుఁదెచ్చు. స. క్రి. (డింపులకు + తెచ్చు) తిరస్కరించు.

వ ... ధనుర్లతలవంపు డింపులకుఁదెచ్చు కొమరుగలకనుబొమలును గమలదళవిదళనావహచరిత్రంబు లగు నేత్రంబులును ... చం. రా. ౩. ౯౫. (ఇట ఔపమ్యవాచకము.)

డింపులువోవు. అ. క్రి. (డింపులు + పోవు) వ్రేలాడు.

సీ. అందంద వక్షోరుహములు డింపులువోవఁ దోడుక నిచ్చుట యెట్లు దుగ్ధరసము. కాశీ. ౪. ౧౫.

డికరము. సం. వి. అ. పుం. కరభము, ఏనుఁగుగున్న.

డికరమొక(గ)ము=దిక్కుమొకము. విణ. కాందిశీకుఁడు, భయాదులచే తోఁచినదిక్కు మొగమై పాఱిపోవువాఁడు.

ఉ... మేనిగాడ్పుచే, నక్కట నుగ్గు లయ్యె జల
దాళివిమానము లింక వీనిచే, నెక్కుడిపద్మ
జాండ మని యేఁగిరి దిక్కుమొకంబులై సు
రల్. సమీర. ౨. ౧౩౪.

ఆ. ఒక్కమొగము గాక యుఱికిరి సైనికుల్, డికరమొగములు గాఁగఁ జిక్కుభటులు, మొక్క

రీఁటియలు దటుక్కునఁ బడవైచి, యక్కిరీటి యెదుట నాఁగఁ గలరె. విజ. వి. ౩. ౧౫౭. (శ.ర.పా.)

ఉ. కంజవిరోధియందులధి గా దది కందు దశా
స్యుచేతిభీ,తిం జరియింపుచున్ బెదరి దిక్క
మొగంబులువోలె నేతద, ద్రిం జెఱ నున్న
దిక్పతిసతీజనపంక్తులపక్ష్మలాక్షికో, ణాంజన
బాష్పపాతముల నైనకళంకము గాని రాఘ
వా. రామా. ౭. ౧౪౭.

దిక్కరి. సం. వి. న్. పుం. దిగ్గజము.

దిక్కరిక. సం. వి. ఆ. స్త్రీ. ఒకానొకనది.

దిక్కామొక(గ)ము=దిక్కమొకము.

సీ. కాందిశీకుఁ డగు దిక్కామొగం బనఁగను ...ఆం. భా. ౩. ౯.

సీ. పోయినపోకలై పోయిరి సిద్ధులు దిక్కా
మొకము లైరి దిగధిపతులు. పారి. ౫. ౩౭.

గీ. గబ్బిమేకములు దిక్కామొగంబు లయ్యె. రా. వి. ౩. ౩౬.

దిక్కు. సం. వి. శ్. స్త్రీ. అవకాశమునిచ్చునది- ౧. దెస, కడ. (తూర్పు, మొ.) ౨. మార్గము, పద్ధతి, రీతి. (దిక్ప్రదర్శనము, మొ.) ౩. పది యనుసంఖ్య. ౪. దంతక్షతము, పలునొక్కు. (విల్యమ్సు.) ౫. రక్షకుఁడు; పుత్త్రాద్యాధారము.

సీ. అదియు వెన్నడి నస్త్రమై తోల నక్కాకి
త్రిజగంబు గ్రుమ్మఱి దిక్కు లేక. ఆ. మ
గుడ నేఁగుదెంచి మనుజేంద్ర యపరాధిఁ,
గావు మనుచు...భా. రా. అయో. ౧౬౪.

ఆ. అరివిమర్ది యితనికై వగ పేటికిఁ, బుణ్యలో
కమునకుఁ బోయె ననుచు, నుండ నోపెనేని
నుల్లంబు ధృతరాష్ట్రి, దిక్కులేమిఁ దలఁచి
పొక్కకున్న. భార. స్త్రీ. ౨. ౨౫.

౬. ఎడ, విషయము.

క. ఎక్కువతక్కువమాటలు, నుక్కివగులు నెం
దుఁ గీడు లొందించుటలుం, బెక్కు దనయ
న్నదమ్ముల, దిక్కుల నన్నియును సైపఁ దేజ
ము సేయున్. భార. శాం. ౨. ౩౫౯.

క...కుక్కలఁ జంపి తినుజనులఁ గూడి తిరుగు
నీ,దిక్కునఁ బుత్త్రిఁ దనుమమత, నెక్కొన
దేమియును నాకు నిజము దురాత్మా. హరి.
పూ. ౨. ౩౭.

క. హరిదిక్కున మును గలమ,చ్చర మించుక
యాత్మ వదలి సంప్రీతిపుర,స్సరముగ నీ నో
డఁబడియెను, హరిపౌత్త్రున కాత్మపౌత్త్రి
నన్నరపతియున్. హరి. ఉ. ౩. ౨౨౩.

౭. పక్షము; వైపు.

ఆ. ఇట్లు దఱిమెనేని యిప్పుడ యీతఁడి, ద్ది
క్కువారి నెల్ల నొక్కయెత్తు,గాఁగఁ బిలు
కుమార్చు...భార. ద్రో. ౫. ౧౯౬.

గీ. తొంటిచవి గని యిప్పుడుఁ దోఁచి పాండు,
సుతులు రాజ్యంబు సేయంగఁ జూచుకలుచ,
నాకు నీఁ దీఱునే యింత నాఁటిచూఱ,
లెక్కడివి ద్రోణభీష్ము లీదిక్కు సుమ్ము. భార.
ఉద్యో. ౩. ౩౬౨. (ఈదిక్కు=ఈపక్షము
వారు.)

గీ. ధనముకలిమియు లేమియుఁ ద్రాసునందు,
నిలిపి యెత్తంగ ములునూపె నిర్ధనత్వ; మె
క్కుడై దానిదిక్కున...భార. శాం. ౪.33
హరి. పూ. ౩. ౧౨౪.

౮. నెలవు, స్థానము.

క. రక్కసులగురువు గురునకు, వెక్కస మగు
మతికి నిరవు వెరవుల కెల్లన్, దిక్కు నుతి
కెక్కువేగురుఁ, జుక్క దివిన్ విటులు గడు
నుచు క్కనఁ బొడిచెన్. వి ప్ర. ౩. ౪౭.

గీ. అకట దిక్కుల కెల్ల దిక్కైనమాకు,నొక్క
దిక్కును లేదు కాలాఁదవైన,దిక్కుగావయ్య
నేఁడు మాదిక్కుఁ జూచి, దిక్కులేకున్న
వారలదిక్కు. నీవ. భాగ. ౬. ౩౩౯.

విణ. రక్షకుఁడు, శరణము.

గీ. వెసలు గలయంగఁ జూచుచు దిక్కు తనకు,
నెవ్వరును లేమి వెగడందు...భార. స్త్రీ.
౧. ౪౬. భాగ. ౬. ౩౩౯.

దిక్కుమాలు. మి.అ. క్రి. గతిలేకుండు.

క...శాకంబులు పఱవఁగ నిడుదనిదుర,నొలసి
తెలుప దిక్కుమాలి యున్నాఁడుగదే.భార.
ఆశ్ర. ౨. ౧౬౨.

శా...ఇవ్వారిప్రచారోత్తముఁడ,వారింపం దగు
వార లెవ్వ రఖిలవ్యాపారపారాయణుల్,
లేరె మ్రొక్కెద దిక్కుమాలినమొ ఱాలిం
పఁగ బ్రపుణ్యాత్మకుల్. భాగ. ౬. ౮౧.

దిక్పతి. సం. వి. ఇ. పుం=దిక్పాలుఁడు.

దిక్పాలుఁడు. సం. వి. అ. పుం. ౧. దిక్కుల
యేలిక.(ఇంద్రాది.)

శ్లో. ఇంద్రో వహ్నిః పితృపతిర్నైరృతో వరు
ణో మరుత్, కుబేర ఈశః పతయః పూర్వా
దీనాం దిశాం క్రమాత్.

౨. సూర్యాది.

శ్లో. సూర్యశ్శుక్రః క్షమాపుత్రస్సైంహికేయశ్శ
నిశ్శశీ, సౌమ్యస్త్రిదశమంత్రీ చ ప్రాచ్యాది
దిగధీశ్వరాః.

దిగ. వి. జూదమాడుట కుపయోగించు పాచికల
మీఁదిముద్రావిశేషము.

సీ. మేటిజూదరి యన వాటుపై తివుటపై నా
డు చుండుదు నే నహర్నిశంబు,దృష్టి యేమ
ఱక సందియు జాగరంబును దిగయును గర
యు నాఁ దేటపడిన, యచ్చులలోన నేయ
చ్చైనఁగైకొని మాటలాడినయట్లు వేటుగలు
గ. ద్వా. ౧౦. ౬౬.

దిగంబరము. సం. వి. అ. న. -వస్త్రమువలె
దిక్కులను కప్పివేయునది- చీకటి.

దిగంబరుఁడు. సం. విణ. (అ.ఆ.అ.) ౧. దిక్కు
లే వస్త్రములుగాఁ గలవాఁడు, నగ్నుఁడు, దిస
మొలవాఁడు. ౨. దరిద్రుఁడు. వి. అ. పుం.
౧. శివుఁడు. ౨. క్షపణకుఁడు.

దిగఁగాఱు. అ. క్రి. (√దిగు) -క్రమముగా-
కృశించు, దిగజాఱు.

క. మగువలు గరగరనై తగు, మగవానిం జూచి
వీఁడు మగఁడైనఁ గదా, తెగు దుఃఖం బను
కొంచుం, దిగఁగాఱుదు రెపుడు నెమ్మది న్వ
గ మిగులన్. శుక. ౩. ౫౨౦.

దిగఁజూచు. స. క్రి. (√దిగు) తక్కువగాఁ
జూచు.

సీ. హారతారధరహీరశరగారదీప్తుల నగఁజూచు
దిగఁజూచుఁ బొగడఁ దెగడు. సేతుఖండ
ము. ౧. ౬౭.

దిగఁదన్ను=దిగఁదాచు. స. క్రి. (√దిగు) దిగవి
డుచు.

చ. తగఁ గుసుమాస్త్రకేళి దిగఁదన్నినచీరలు
గాఁగిలింతలం, బగఁగొని యడ్డగింపఁగఁ దె
మల్చినహారములున్ ... వేం. పంచ. ౪.
౩౦౯.

దిగఁదాఁచు=దిగఁదన్ను. స. క్రి. (√దిగు)
విడుచు, దిగవిడుచు.

చ...వినిర్జితా,తనుఁ దను నవ్వధూమణికిఁ దత్స
మయంబునఁ జూప వేఁడి యొ,య్యన దిగఁ
దాఁచె భూపతి దిశాధిపకల్పిత మైనశాంబ
రిన్. నైష. ౩. ౨౯౧.

దిగఁదీయు. స. క్రి.(√దిగు) ౧. దిగఁదుడుచు.
(శ. ర.) ౨. తగ్గించు, మానిపించు.

(వ్యవ) ఆపని చేయుచుండఁగా వీఁడు వానిని ది
గఁదీసినాఁడు.

దిగఁదుడుచు(డ్చు)=దిగమోపు స. క్రి. (√దిగు)-దృష్టిదోషము పోవుటకు ఉప్పులోనగువానిని-చుట్టు త్రిప్పు.

ద్వి. క్రమ్మన భసితంబుఁ గలయంగఁ జల్లి, ముష్టాఱు దిగఁదుడ్చి ముట్టె నంతటను. బస. పు. ౯. ౧౮౩ పం.

దిగఁదుడుపు. వి. (√దిగు) - దృష్టిదోషపరిహారార్థము ఉప్పు మిరపకాయ మున్నగునవి-చుట్టు ద్రిప్పుట.

(వ్యవ) మిరపకాయలు దిగఁదుడుపుపెట్టి నిప్పులో వేసినారు.

దిగఁద్రావు=దిగఁద్రోచు. స. క్రి. (√దిగు) ౧. పరిత్యజించు, విడుచు.

గీ. చింత దిగఁద్రావి పాలింపు శాంతవృత్తి. భార. అను. ౫. ౪౩౪.

ఉ. భూధరరాజకన్య మణిభూషణముల్ దిగఁద్రావి ...హర. ౪. ౬. విజ. వి. ౧. ౮౫.

౨. దిగు.

క. కన్నంతన తనయేనిక, దున్న దిగంద్రావి రభసదోలాయితహో, రోన్నతవక్షస్స్థలుఁడై, యన్నలినాక్షునకు వంచె నాత్మశిరంబున్. హరి. పూ. ౮. ౧౯౪.

దిగఁద్రోచు=దిగఁద్రావు. స. క్రి. (√దిగు) విడుచు.

గీ. కలఁక యెంతయు దిగఁద్రోచి చెలువ మెసఁగఁ, జేర వచ్చినప్రియభామ గారవించి. పారి. ౨. ౧౫.

దిగఁబడు. అ. క్రి. (√దిగు.) ౧. (బురద మొ. వానిలో) కూరుకొను, గ్రుచ్చుకొను.

గీ. పంకము గొరిజ దిగఁబడఁ బఱవ లేవు, మన్నులివ్వేళ రేగటిమన్నులందు. మనుచ. ౪. ౨౦.

వ...ప్రాణంబులు పిడికిటం బట్టుకొని పోవుచు వివిధకేదారంబులం ద్రెళ్లి చట్టలు దిగంబడి వెడల లేకుండ ...ఆము. ౪. [illegible]

౨. అడఁగు, క్రుంగు.

క...పాతాళమునకు డిగఁబడ నయ్యాచలముఁ జరణాంగుష్ఠమున నలఘుగతి నదిమెన్. భా. రా. అర. ౧. ౭౪.

చ. గగనము మ్రోసె వీచె సుడిగాలి సముద్రములింకె మేరువున్, దిగఁబడె భూమిచక్రము గతిన్ దిరిగెన్ ...ఉ. రా. ౨. ౧౬౩.

చ. జడధులు నింకఁ గూలఁ గులశైలచయంబును ధాత్రియున్ దిగం, బడఁ బెడబాయ భానుశశిభవ్యపదంబులు ...నృసిం. ౫. ౫౨. (శ. ర. పా. డిగంబడుము ప్రి. పా.)

౩. జాఱు.

ఆ. గొంతికడుపునందుఁ గొడుకుఁ జూలై నీవు, దోఁప కుండ వైతి తోఁచినట్టిపిండ మెడలియైనఁ బిదప దిగంబడ, దయ్యె నింత పుట్టదట్టులైన. భార. కర్ణ. ౩. ౯౯.

౪. పోవు, నశించు; తగ్గు.

చ...ఇప్పు డద్దెస భయంబు దిగంబడ నీవు వోయి పార్థునిఁ గని సింహనాదమున రోదసి నింపుము మాకు నింపుగన్. భార. ద్రో. ౪. ౧౩౫.

ఉ. పావనశీల తైలపరిపక్వము లెన్నియుఁ దెమ్ముగా దనన్, లేవడి యైనభుక్తిఁ గొవ్విశ్లేవ దిగంబడ దాఁక లింతయున్. పాండు. ౪. ౧౬౬.

౫. వ్రేలాడు, (చూ. డిగఁబడు.)

౬. ఉండిపోవు, నిలుచు.

క. వెలఁదికటిపేర నిల వాక్ష్వపులినము దిగఁబడియె సింధుపులినపుఁబంక్తుల్, నలువ యుదిపడఁగఁ గాదే, తెల్లియుటు క్రం ధర్మచక్రము తిరముగ నిలిచెన్. ఆము. ౫. ౨౮.

ఉ. కారణ మైనశత్రువులు కాక దిగంబడ వెన్నిగొందులం, దూరినవెంతవార్లకును..భా. ౪. [illegible]

http://telugothesis.com

(వ్యవ.) మీరు జాగ్రత్తగ పొండు. నే నీపాటికి దిగఁబడెదను.

దిగఁబాఱమ్రింగు=దిగమ్రింగు. (√దిగు)
ద్వి. ఆమట్టిబేతాళుఁ డమరులనైన,దీమసం బడఁగించి దిగఁబాఱమ్రింగు. ద్వి. హరిశ్చ. పూ. ౧౭౫౯ పం.

దిగఁబాఱు. అ. క్రి. (√దిగు) ౧. దిగు. (చూ. దిగఁబాఱమ్రింగు.) ౨. క్షీణించు, తగ్గు.
గీ. కాంతి దిగఁబాఱఁ బ్రాచిముఖంబునందుఁ, బద్మినీముఖవికసనప్రౌఢి సడలె, భానుఁ డప్పుడు మధ్యస్థభావ ముడిగి,కాంతు నపరానురక్తి రాగము వహింప. కవిక. ౪. ౬౩.
౩. మీఁదినుండి క్రిందికి జాఱు, దిగజాఱు.
సీ. వెళ్లఁబెట్టునో పూర్ణవిధుకాంతి మొగమున దిగఁబాఱునో పైఁడితెలివి మేన. నిరం. ౪. ౯౧.
(వ్యవ) ఆమె నెయ్యి దిగఁబాఱఁ గొలిచినది.

దిగఁబెట్టు. స. క్రి. (√దిగు) ౧. విడుచు.
(వ్యవ) నన్నొక్కదాని నిక్కడ దిగఁబెట్టి మావారు ఊరికి వెళ్లినారు.
౨. మిగుల్చు.
(వ్యవ) మామిడిపండ్లన్నియు నీవే తినివేయక కొన్ని నాకు దిగఁబెట్టుము.

దిగఁబోఁత. వి. (√దిగు) దిగువకు వ్యాపించుట.
ఉదా. వానికి చెమట యెగఁబోఁతదిగఁబోఁతలుగా నున్నది. (శ. ర.)

దిగజాఱు=దిగు. అ. క్రి. (√దిగు) ౧. మీఁదినుండి క్రిందికిఁ బడు; చ్యుతమగు.
సీ. పాణిపంకజమునఁ బ్రభవించి యొండొండ దిగజాఱుతళుకుముత్తైపుసరి యన. ధశా. ౨. ౧౩.
గీ. నీటుబెళుకున దిగజాఱు పైఁటచెఱఁగు, జగ్గుత్రోద్రోఁపుఁ గాటుకనిగ్గుకనులు, మిక్కుటపుఁజూపు మెఱుఁగు తళుక్కు మసఁగ, వెడలు నొకవేళ గృహము నవ్వప్రవనిత. హంస. ౨. ౧౪౬.
గీ. ధవళకిరణుండు చరమదిక్తటము వెంట,నల్లనల్లన దిగజాఱె వెల్ల నగుచు. కవిక. ౪. ౧౯౩. మనుచ. ౩. ౯౪.
గీ. అంతఁ జంచలకుంభికుంభాగ్రనిహిత,పుష్పదామంబు దిగజాఱి భూమిఁ బడియె. ధశా. ౨. ౨౦.
౨. స్రవించు, కాఱు.
వ...అశ్రుజలధారాప్రవాహంబులు...జాళువా మెఱుంగుఁబయ్యెదమీఁదికి దిగజాఱి...ఉ. రా. ౬. ౨౭౬.
ఆ. వదనచంద్రికాప్రవాహంబు దిగజాఱి,సందులేనిఘనకుచములనడుమ,నరుగ రాక త్రొట్టెనన మించు నాచకో,రాయతాక్షి తారహారతతులు. వరాహ. ౧౧. ౪౯.
౩. పోవు.
రగడ. ఇగురుఁబోండ్లెన్నరై రీవులును గీవులును, దిగజాఱ విడిచి రటు రీవులును వావులును. రాఘవ. ౨. ౬.
౪. క్రుంగు, దిగఁబడు.
సీ. ఎలుకలు ద్రవ్వినయింటిచందంబున దిగజాఱి నీమేను మిగుల డస్సె. వాసిష్ఠ. ౧. ౨౬.

దిగదిగ వి. ౧. విసరుట, మెఱయుట లోనగు వానియందు అగుననుకరణము.
వ...దిగదిగన విసరి బగబగన మండుచిదుఁగు పొదమంటల కడ్డంబువట్టి...మనుచ. ౪. ౬౦.
గీ. అబ్జరుచిఁ దూర్పు దిగదిగ యంచు మెఱసె. (శ.ర.)
క. పగటిసెగ వదలి పడమర,డిగియె న్రవిమండ లము వడి న్రక్షులు పైఁ, బిగుడ సలవిష్ణుపద

మున, దిగదిగ యని వ్రేలుతూఁగుదీవియవోలెన్. చంద్ర. ౪. ౬౪.

౨. నిక్కించుటయం దగునను కరణము.

ద్వి. మృగములు బిట్టుల్కి మెడలెత్తిచెవులు, దిగదిగ నిక్కించి దిశ లాలకించి. సవ. ౧. ౫౦ పా. ౧౫ పం.

క్రి. విణ. శీఘ్రముగా.

క...శేఁ, జగురరఁటాకులు పెట్టిరి, దిగదిగ నద్దేవి యాజ్ఞ దివ్యపురంధ్రుల్. భీమ. ౨. ౧౨౮.

గీ. కలభిరత్నాంశువులఁ గట్టు తెలుపు చిత్ర, మగుట కోర్వక దిగదిగనరిగి...ఆము. ౬. ౯౪.

దిగనాడు. స. క్రి. (√దిగు) ౧. విడిచిపెట్టు, త్యజించు.

సీ. రంభ విస్రంభంబు దిగనాడె...నైష. ౩. ౩౬.

వ...అనిన విని లోపాముద్ర మానముద్ర దిగనాడి మునీంద్రున కిట్లనియె...కాశీ. ౩. ౬౩.

చ. నను దిగనాడి యిట్లు చనినన్ వెత నెట్లు భరింతుఁ బ్రాణముల్. ఉ. రా. ౭. ౧౦౧.

౨. తిరస్కరించు.

సీ. చల మాని యలయేనుఁగులనూడు దిగనాడి మగతాలజిగి నేలఁ దగుచు నెగడి. నీలా. ౧. ౪౫. (ఇట నౌపమ్యవాచకము.)

దిగనాఱు. అ. క్రి. (√దిగు) - క్రమముగా - కృశించు, క్షీణించు.

(వ్యవ) వాఁడు నానాఁటికి దిగనాఱుచున్నాఁడు.

దిగమోపు=దిగఁదుడుచు. (√దిగు)

చ...కోర్కిచే, సురమునఁ ద్రుంచు దుడ్పుఁ గడు నొప్ప మనోభవభూతశాంతికై, యరుదుగ రతిపూస యఖిలాంగములన్ దిగమోపు చాడ్పునన్. భోజరా. ౫. ౧౫౦.

దిగమ్రింగు=దిగఁబాఱమ్రింగు. స. క్రి. (√దిగు) ౧. (నమలకయే) గొంతు దిగు[illegible]

ఉ...కడతేఱఁగనిత్తునె యింక వారలన్, మిక్కిలి శక్తి మీఱ దిగమ్రింగెద నంచుఁ బరిప్లవింపఁగన్. దశా. ౨. ౩౭౨.

చ. వననిధు లన్నియున్ గలఁచివైవ వసుంధరఁ బెల్లగింప సూర్యుని దిగమ్రింగ ఘోరలయ రుద్రునివైనను మార్కొనంగ నో, పినఘను లీమహాకపులు ...ఉ. రా. ౫. ౨౨౭.

చ...ఊరక యటు చేసినంతఁ దలప్రాణము తోఁకకు వచ్చె లెక్కసేయక దిగమ్రింగ నేని యకటా యలరాహువు మన్కి గాంచునే. సారంగ. ౨. ౧౭౪.

౨. అపహరించు.

(వ్యవ) వాఁడు నాడబ్బంతయు దిగమ్రింగినాఁడు.

దిగరోఁజు. వి. (√దిగు) కుట్టూపిరి.

(వ్యవ) వాఁడు ఎగరోఁజు దిగరోఁజులుగా పరుగెత్తుచున్నాఁడు. (శ. ర.)

దిగవిడుచు. స. క్రి. (దిగన్ + విడుచు) త్యజించు, విడిచిపెట్టు.

క. తగ నీలో నూహింపుము, దిగవిడువకు ధర్మతనయు దృఢమతివై పాం, డగు చందము గొడుకులకుం, బ్రెగడలకుం జెప్పి తీర్పవెం పేర్పడఁగన్. భార. ఉద్యో. ౨. ౯౫.

క. మగఁ డింక నన్ను నైఁచునె, దిగవిడుచుం జంపుఁ గాక తెల్లము మది న, మ్మగ పుట్టునె యిది చెప్పిన ...హరి. పూ. ౫. ౨౨౨.

దిగవైచు=వైచు. స. క్రి. (√దిగు)

(పడవేయు.)

గీ. చచ్చినవి మున్న యని తాను జంపుటుడిగి, వటముక్రింద నన్నిటి దిగవైచు వాఁడు. కేయూర. ౩. ౭౦.

(విడుచు.)

క. చెప్పెడి దే మింక నొకచో, దెప్పర మగును [illegible] దిగవైచిన వే, నెప్పుడొని కదల

http://telugusthesis.com

కుండెను, కప్పలితీయనను దేయ గదలక నిలిచెన్. శుక. ౨. ౧౧. (పెన్నెప్పన. శ. ర. పా.)

దిగసన. విణ. (√దిగు) తక్కువ.

(వ్యవ) నీకు ఏం డ్లెగసన కాఁగా బుద్ధి దిగసన యగుచున్నదేమి.

క్రి. విణ. ద్రు. దిగువగా. (చూ. ఎగసన.)

గీ. భూసుర్తలఁ బ్రోవ వేమి మహాసురారి, యిప్పుడేటికిఁ ద్రుంప వేం డ్లెగస నైన, బుద్ధి దిగసన వచ్చెనో పో మ ఊమి. సిం. నార. ౯౧౯.

దిగాలు. వి. వ్యాకులత. (చూ. దిగాల్పడు.)

దిగాల్ప(లుప)డు. అ. క్రి. వ్యాకులపడు, చిన్నపోవు.

ఉ. భూసురవర్యునందనుఁడు బుద్ధికిఁదోఁచినయట్లు వల్క ది, గ్వ్యాసుఁడు కానరామికి దిగాల్పడి దిక్కులు చూచి...చెన్న. ౩. ౧౪౯.

దిగు=డిగ్గు. స. క్రి. (క. దిగు.) అవరోహించు, అవతరణముచేయు (చూ. డిగు.)

(వ్యవ) వాఁడు బండి దిగుచున్నాఁడు, నీవు చెట్టు దిగుము.

అ. క్రి. ౧. పైనుండి క్రిందికివచ్చు, అవరోహించు.

క. బృందారకపథమున దిగి, యిందీవరపత్త్ర నేత్ర యిరువంకలవా, రుం దమక తమక రా రా, యిం దనఁగా రెండువీళ్ల యెడమున విడిసెన్. హర. ౬. ౧౦౧.

మ. సరి నంతంతకుఁ గ్రుంకి క్రుంకి కనకస్తంభంబు చిత్రంబుగా, సరసీపూరసమస్థితం బగుటయున్ సర్వంసహాధీశుఁడున్, వెర వాఱం దిగి వచ్చి యప్పురిని దా విశ్రాంతచేతస్కుఁడై. విక్ర. ౨. ౧౧౫.

వ...వివిధకేదారంబులం ద్రెళ్లి చట్టలు దిగంబడి వెడల లేకుండం దాయ దిగ నిమ్ము లేక ... ఆము. ౪. ౩౫.

౨. (క్రిందికి) వ్రేలు.

గీ. కట్టి తోడి ఫూసి కై సేసి కౌతుకమునఁ, గోస దిగఁగ నీలిపుట్టంబు ముసుఁగు వెట్టి, గాజు లెగఁద్రోసి చప్పుడు గాకయుండ, వచ్చె నూర్వశి యర్జునావాసమునకు. హర. ౬. ౧౧౯.

౩. దిగఁబడు, జాఱు.

గీ. దేవకీదేవికడుపులోఁ దేజరిల్లు, దీప్తగర్భంబు మెల్లన తిగిచి యోగ, నిద్ర రోహిణికడుపున నిలిపి చనియెఁ, గడుపు దిగె నంచుఁ బౌరులు గలఁగఁ బడఁగ. భాగ. ౧౦పూ. ౬౨.

౪. (వేఱుతావులనుండి) వచ్చు.

శా...వర్షంపు నెవ్వాన్ రజన్, హావళ్లన్ దిగున న్యభూప్రజల రా జాయాయిజాత్యోచితిన్, బ్రోవంగాఁ దగు...ఆము. ౪. ౨౪౫.

చ...సింహభూధర, ప్రభృతియనాళ్లకుం దిగు సుర ప్రకరంబు...మనుచ. ౧. ౩౭.

క. మే లైనసరకు లాతని, కొలున దిగు మాట నిజము గలవాఁ డగుటన్. శుక. ౧. ౮౭.

౫. ప్రవేశించు, చొచ్చు.

ఉ. అవ్వసుధాసుధాశనకులాభరణం బతిరమ్య మైన య్యా, జవ్వన మాజవంజవవిశాలసుఖానుభవైకయోగ్య మై, నివ్వటిలన్ విరక్తిసరణిం దిగ నిందుముఖుల్ రతిచ్ఛచే, నువ్విళులూరు డెందముల నోలిఁ జివుక్కురటంచు నుండఁగన్. విప్ర. ౧. ౮౧

చ. ఒదవెడుజవ్వనంబు వెలి కొత్తఁగఁ బయ్యెద సిగ్గుఁ గూడి బి, ట్టుదుమఁగ లేఁత లౌట దిగ సాఁకకు మీఱను లేక...పొదలె ననంగఁ జిక్కుటిలెఁబొల్తుకచన్నులు...ఆము. ౫. ౨౧.

౬. (ప్రయాణమునందు దారిలో) విడియు. (శ. ర.)

(వ్యవ) సేన లాచోట దిగినవి.

౭. (పనసచెట్టు మున్నగువానికి పిందెలు) ఉత్పన్నమగు, కాయగు.

ఆ. పాత్రభూతు లెస్సఁ బరికించి యతఁడును, గకయు నొకఁడు సెప్పకయు మనుపుగఁ, బనసపండ్లు డిగినపడిగ స్వప్నము గన్న, నెతిగ నొసఁగి వెరఁగుపడుచు టొప్పు. ఆము. ౪. ౨౩౪.

(వ్యవ.) కందకు వేళ్లు డిగినవి.

౮. తగ్గు.

క. ఇవ్విధమున రుక్మిణిమదిఁ, బువ్వుం బరిమళముఁ బోలెఁ బొలఁపుగ నెత్తం, బువ్వాయి గలిగె శౌరికి, మవ్వము దిగఁ దొడఁగె నలుపు మట్టం బయ్యెన్. ఉ. హరి. ౩. ౧౨౫.

సీ. సాంద్రచంద్రికలయుజ్జ్వలభావములు దిగ నరుణోదయప్రభాస్ఫురణ లెదుగ. విక్ర. ౨. ౧౦౩.

ద్వి. అక్కడఁ బలుమాఱు నరదంబు చన్నదిక్కుఁ గన్గొనుచును దిగనిశోకమున. రం. రా. ఉ. ౧౨౨ పా. ౨౫ పం.

౯. వ్యయమగు.

క. వానికిని వేశ్యఁ బొందినఁ, గాసులు చే దిగును సుగతి కలుగక పోవున్. మల్హణ. ౨. ౧౩౫.

౧౦. గ్రుచ్చుకొను.

(వ్యవ.) కాలిలో ముల్లు దిగినది.

గుండెగూడుదిగు=నిర్బాధముగా నుండు, సుఖముగా నుండు.

చ. వరులకు గుండెఁగూడుదిగ నాఁకలంబులు నిద్రపోయె...కాశీ. ౨. ౭౧. (తిన్న యన్నము ఒంటఁబట్టు- అని భావము.)

ఎగంగ దిగంగ=ఎగన్ దిగన్, ఎగాదిగన్.

ద్వి. అంగ మెగంగ దిగంగఁ జూచు మను. బస. పు. ౪. ౩౨౪ పం.

జః దించు,దింపు,దింపులకుఁదెచ్చు,దింపులుపోవు, దిగఁగాఱు, దిగఁజాఁచు, దిగఁ[illegible], దిగఁదాఁచు, దిగఁదీయు, దిగఁదుడుచు, దిగఁదుడుపు, దిగఁద్రావు, దిగఁద్రోచు, దిగఁబడు, దిగఁబాఱ మ్రింగు, దిగఁబాఱు,దిగఁబెట్టు,దిగఁబోఁత, దిగజాఱు, దిగనాడు,దిగనాఱు, దిగమోపు, దిగమ్రింగు, దిగరోఁజు, దిగవిడుచు, దిగవైచు, దిగసన,దిగుచు,దిగుజాతి,దిగుడు, దిగుదల, దిగుమతి, దిగువ, దిగువాటు, దిగువాయి, దిగువాఱు, మొ.

దిగుచు. స. క్రి. (√దిగు) దిగఁజేయు, దించు, గ్రుచ్చు.

క. నెతి మాలి బందె వెట్టిన, నతిముతిఁ జంపినను గజము నశ్వము గ్రుచ్చె, పతిగొనిన నట్టివారలఁ, గొఱుల దిగిచి చంపు టొప్పుఁ గువలయపతికిన్. విష్ణు. ప్రా. ౯౭.

దిగుజాతి. వి. (దిగుడు+జాతి) తక్కువజాతి, నిమ్నజాతి.

తే. ఆలు పతిభక్తి స్త్రీపుంసపాళి వావి, యతివశిత్వము దిగుజాతు లగ్రజాతి, ననుసరించుట...నృపదండభీతిఁ జుమ్ము. ఆము. ౪. ౨౩౩.

దిగుడు=డిగ్గుడు. విశే. (√దిగు) ౧. ఆనతము, పల్లమైనది.

(వ్యవ.) నేల దిగుడుగా నున్నది.

౨. తక్కువది, హీన మగునది.

క. ఇటువంటివి యిటు లెక్కుడు, విటు దిగుడువి యొంద నెన్నరే నిదియును నొక్కటి యొకనాఁటిద కా దొక, త్రుటిగీతఫలంబు నొసఁగుదు నె యిమ్మెయికిన్. ఆము. ౭. ౭౦.

దిగుడుబావి=వాపి, దిగి నీరు తెచ్చుకొనుటకు వీలుగఁ ద్రవ్విన మెట్లు గలనుయ్యి.

[illegible] (√దిగు) క్రిందిభాగము. (శ.ర.)

దిగుభాగము. వి. (దిగు+భాగము) దిగువభాగము, క్రిందిభాగము.

వ... క్షేత్రముతూర్పుఽదిగుభాగమున ౫౪ ఎల్లకా (ర్వ)గుంటన...గుం. శా. ౬౦౦.

దిగుమతి. వి. (√దిగు) ఓడలో నున్నసరకును రేవునందు దింపుట. (శ. ర.)

(ఓడ మొదలగువానిలోనిసరకును) దింపుట. (చూ. ఎగుమతి.)

దిగులు. వి. (క. దిగులు. త. తిగిర్.) ౧. భయము; అధైర్యము.

గీ. వారిసేనల గోపికావరుఁడు నరుఁడుఁ, దెగిరి తెగి రనుపలుకుల దిగులు వుట్ట. భార.ద్రో. ౧. ౩౪౯.

సీ. జక్కులరాయిక్కఁ జొక్కు నెక్కటియుద్ది కడిఁదిముక్కొటికసోఁకుడులదిగులు. అచ్చ. రా. బాల. ౯.

సీ. పుయిలోటు జలదరింపు దిగులు వెఱ పఱ్కు వెఱ యుత్తలము బీతు బెదరు బెగ్గలుట యంజిక యుదిల యటన నధృతి యగు... ఆం. భా. ౧. ౧౩౩.

౨. (గుండె) అదరు, దడ.

చ. దళముగఁ గల్వరేకులతుదన్ దిగజారెడుమంచునట్లు కన్గొలుకుల డిగ్గునీరుఁ గని గుండె దిగుల్లనఁ దల్లి యిట్లనున్. యయా. ౪. ౧౩౯.

ఉ. ఈసున నేకహేలన మహీసురుఁ డొక్కరుఁ డొక్కవార్ధి య్యాపోసనమెత్తుచో దిగులు పుట్టి పయోనిధిపంచకంబు సంత్రాసము నొందునప్డు... నైష. ౫. ౭౯.

గుండెదిగులు=భయము.

గీ. కేరి నవ్వేన మీాబోఁటివారి కెల్ల, గుండెదిగులగు... ఉ.రా. ౨. ౧౯౭.

సీ. దిగ్గజంబులకు గుండెదిగు [illegible]

శేషాహి బిట్టుల్కి చెవుడువడియె. వై. ౨. ౩౬.

జ: దిగులుకొను, దిగులుపడు, దిగులుపాటు.

దిగులుకొ(ల్కొ)ను. అ. క్రి. (దిగులు+కొను) దిగులుపడు, భయపడు.

క. పొన్నలకుం దెలిజాబిలి, మిన్నలకుం దలఁకుఁ జిలుకమేలిమిపలుకుల్, విన్న నగున్ విన్ననగుం, గ్రొన్ననగుంపులకు దిగులుకొని మదిఁ బొగులున్. కువల. ౩. ౯౩.

చ. తనసుతు లోఁగిటన్ వెదకి తల్లి దిగుల్కొని పల్లెకూటమందునఁ దిలకించి బాలకులతోఁ జని యాడుచునుండె నేమొ రాఁడని చని... చెన్న. ౩. ౧౭౬.

సీ. గొంతు మోచిన దిగుల్కొని నోర వ్రేలిడి క్రక్కు నొక్క పిశాచికావిభుండు. కువల. ౨. ౧౫౦.

దిగులుప(ల్ప)డు. అ. క్రి. (దిగులు+పడు) భయపడు.

క. దిగులుపడుబిడ్డ నచ్చో, డిగవిడిచి చనం గలంగుడెందముతో నే, పగిదిఁ జనువాఁడ దైవమ, పగవారికినైన నాఁడుఁబడుచుల నీకే. వరాహ. ౨. ౧౨౬.

గీ. మొగులుచిఱుదాయయాతోఁటమొగలు దాఁటు, దిగులుపడి చింత గుండియల్ వగులుకొంతఁ, బొగులువారాజుతోఁ గూర్చి నెగులు దీర్చి, తగులుసేయమిఁ బరుఁడు వెన్దగులు మరుఁడు. రా. వి. ౪. ౨౯.

గీ. అది దిగుల్పడి యెట్లు నో రాడె నార్య, పలుక నీరీతి నోవెఱ్ఱిబాఁపనయ్య. శుక. ౧. ౩౭౦.

దిగులుపాటు. వి. (√దిగులుపడు) భయము. (శ. ర.)

దిగ్గుల్లు. వి. గుండె అదరుట కనుకరణము.

ఉ. కూరిమిప్పెద్దిగుండియ దిగుల్లని తల్లడమం [illegible]. శివరా. ౩. ౧౨౭.

http://telugutesis.com

క. మనమున దయ పుట్టఁగ నీ,పనిపాటలు విన్న
వించుఁ బ్రాణేశున కీ, యనఘుఁ డకారణబం
ధుం,డని తెలియఁ బలికి గుండియ దిగు ల్లనఁ
గన్. రాజ. చ. ౩.౨౧౪.

దిగువ. వి. (√దిగు) క్రిందిభాగము.

గీ. తగునె గదపోర నాభికి దిగువ నొంచి,చం
ప నత్తెఱఁ గుల్లంబు నొంప కున్న. భార.
స్త్రీ. ౧. ౧౫౪.

సీ. నీమీఁదు దిగువయు నీరజాహితుఁడు వాసు
కియు రక్షింతురు ప్రకటకరుణ. హరి.పూ.
౫. ౧౬౦.

గీ. తిలలు పైనెత్తి చల్లిన దిగువఁ బడని,యంత
సందడి పెంద్రోవలందుఁ గలిగె. నైష. ౪.
౧౨౩.

విణ. క్రిందిది.

వ...గదాయుద్ధంబున నాభికి దిగువ యగుశరీర
భాగంబు నొప్పించుట ధర్మంబు గాదు...
భార. శల్య. ౨. ౨౯౫.

వ...గాలి పరికించి దిగువదెస దొడ్డివల పన్ని...
మనుచ. ౪. ౩౭.

దిగువాటు. వి. (√దిగు) దిగువ, క్రిందివైపు.

క. మినుకుమిను కనెడిమింటన్, బానపొన నల
తెల్లమబ్బుపొంతన దిగువాటున నదె కలదో
లేదో, యనుమాత్రము గాఁగఁ గంటివా నృ
పతనయా. సారంగ. ౧. ౧౨౪.

దిగువాయి. విణ. (√దిగు) న్యూనము,తక్కువది.

ఆ. దీను లయినవారి దిగువాయిగాఁ జూచి,పర
ము గనక నూతఁ బడును వేమ. వేమన. ౩.
౧౨౬.

దిగువాఱు. అ. క్రి. (√దిగు) ౧.జాఱు, కాఱు,
ప్రవహించు.

ఉ...వెక్కస మగుమన్యువేగమునఁ గాటుక
కన్నులనీరు సోనలై, [illegible]
పయోధరము ల్దిగువాఱునట్లుగన్. కాశీ.
౫. ౧౬౭.

వ...దృక్కోణంబులం దిగువాఱుకన్నీరు చె
న్నారుకర్ణద్వయీగోళంబులు నిండి ...మ
నుచ. ౩. ౯.

౨. మీఁదనుండి క్రిందికి పడు.

ఉ. రంగుగ నొక్కరొక్కరిశిరంబుపయిం దలఁ
బ్రాలు వోసి ర,య్యంగమరీచి నవ్యమణు లై
దిగువాఱఁగ నవ్వధూవరుల్. అని. ౧. ౧౦౧.

౩. నిండు; నిండిపాఱు.

సీ. తగ వార్చి మూఁకుల్ల దిగువాఱ నుంచిన
కూటిబల్లావు లాగుబ్బుకొనియె. శివల. ౨.
౧౦౮.

క. ప్రాలొక్కటఁ గొని జానన, తైలము దిగు
వాఱఁ బోయుదానను నీకుం, బోలినప్రాలం
గొలువుము...కేయూర. ౨. ౧౩.

దిగ్గజము. సం. వి. అ. పుం. దిక్కులందలియే
నుఁగు. (ఐరావతము, పుండరీకము, వామనము,
కుముదము, అంజనము, పుష్పదంతము, సార్వ
భౌమము, సుప్రతీకము. ఇవి యష్టదిగ్గజములు)
ఇట్లే: దిగ్వారణము, మొ.

దిగ్గన. క్రి. విణ. ద్రు. (√దిగ్గు²) తటాలున.

ద్వి. కడు నొగ లలమి దిగ్గన నేలతోఁడ, నడఁచి
యుఁ జఱచి యల్లంతి పైచియును. రం. రా.
యు. ౪౦౭ పా ౧౦ పం.

చ...తల్పము దిగ్గన దిగ్గిపోయి ... మార్క.
౨. ౨౯.

క. అని యానతిచ్చినను దిగ్గన మేల్కని యద్ది
రయ్య గలిగెఁగదా నేఁ, డనుకూలనాయకుఁ
డు మోహానమత్కృతి యనెడికన్నె కని
ముదమందన్. ప్రబంధ. ౪౦.

దిగ్గనాడు= దిగనాడు. స. క్రి. (దిగ్గన¹ + ఆడు)

సీ. పయ్యెదఁ దివ నీక పట్టు నింతకు మున్న సిగ్గు
నేసంగతి దిగ్గనాడె. కవిక. ౪. ౧౪౮.

దిగ్గాటు. అ. క్రి. (దిగ్గన్^{1} + కాటు) కృశించు.

క. గుగ్గిలపుఁబొగ్లఁ గొని తా,మగ్గని రగులుకొ
నరీతి నతివేగముగా, బగ్గుమన మరుఁడు
దిగులున, దిగ్గాటి గిరీంద్రకన్య తేఁకువ
దప్పన్. పార్వ. ౩. ౫౯.

దిగ్గి(గి)య = డిగియ, డిగ్గియ, వి. (√దిగ్గు^{1}. సం. దీర్ఘికా. ప్రా. దిఘిఆ.) నడబావి.

ఉ. దిగ్గియ నంచ తూఁడు గొని తీరవనేతువు
వంకమీఁదుగా, నగ్గెడ ఫుల్లకేసరమునందు
వసింపఁగ...ఆము. ౫. ౧౨౨.

గీ. దేవనిర్మిత మైనట్టిదిగ్గియఁ గని, దిగ్గి యగణిత
విభవముల్ దేజరిలఁగ. సారంగ. ౧.౧౧౨.

దిగ్గు^{1} = దిగు. అ. క్రి. (మీఁదనుండి క్రిందికి వచ్చు) అవరోహించు.

చ...తల్పము దిగ్గన దిగ్గి పోయి పద్మముఖి మ
నోజుఁ డార్వ సఖిమాటున నిల్చెఁ బ్రకంపి
తాంగియై. మార్క. ౨. ౨౯౪.

గీ. చేరి యరదంబు దగ్గృహద్వారసీమ, దిగ్గి
యరుదెంచి ప్రణమిల్లి దేవ యిపుడు, నీకు
మారుల సౌభాగ్యనిధుల బుధుల, డించి వ
చ్చితి గంగాతటీవసతిని. రామా. ౫. ౪౩.

గీ. దేవనిర్మిత మైనట్టిదిగ్గియఁ గని,దిగ్గి యగణిత
విభవముల్ దేజరిలఁగ. సారంగ. ౧. ౧౧౨.

జః దిగ్గనాడు, దిగ్గాటు, దిగ్గియ, దిగ్గుడు.

దిగ్గు^{2}. వి. (క. దిగ్గనె. త. తిక్కెన.) భయముచే గుండె అదరుటకు అనుకరణము. (దీనికి అనుధాత్వనుప్రయోగమున 'దిగ్గుమను, దిగ్గురను' రూపములును గల్గును.)

ఆ. మూర్ఛవోక నిలిచి మూఁడుమొగంబుల,
శూల మెత్తికొని కరాళవృత్తి, నడఁచి నె
మ్మొగమునఁ బొడిచె నిజాయుధములు దేవతలు
మనంబు దిగ్గనంగ. నిర్వ. ౩. ౩౦.

క. డగ్గఱిలి మైత్రిభామిని, డగ్గుత్తిక యిడుచు
నక్కటా ప్రాణసఖీ, బెగ్గిలి నన్ను నెఱుం
గవు, దిగ్గనె గుండె యని తన్నుఁ దెల్పిన
పిదపన్. ప్రబోధ. ౩. ౪౫.

క. భువనములు దలఁక మునులును, దివిజు లడల
ధనదుగుండె దిగ్గుమనఁగ రాహువు శని మొ
దలగుదుర్గ్రహనివహము నికటస్థలమున నిలి
చినవేళన్. ఉ. రా. ౨. ౧౩౭.

చ...ఎందును గోద లేక నీకు నిదె దుస్సహక
ర్ణనిపాతసూచియై, వినఁబడు గుండె దిగ్గురన
వేగిర మేల దురంబు కోరిసన్. రాఘవ.
౪. ౧౧౨. సమీర. ౪. ౪౪.

గీ. భాస్కరుఁడు మున్న దేవునిపాలి కరిగెఁ,
గలియుగంబున నిఁక నుండఁ గష్ట మనుచు,
దివిజకవివరుగుండియల్ దిగ్గురనఁగ, నరుగు
చున్నాఁడు శ్రీనాథుఁ డమరపురికి. శ్రీనా
థునిచాటువు.

జః దిగ్గన, దిగ్గున.

దిగ్గుడు = డిగ్గుడు, దిగుడు. విణ. (√దిగ్గు^{1})
(న్యూనము, తక్కువది.)

చ. అలహరియాననాంబుజమునందు జనించుటఁ
జేసి మేము ముఖ్యులము తదీయనాభికమ
లోద్భవుఁ డావిధి మాకు నెవ్విధిన్, దెలి
సిన నీడు గాఁగలఁడె దిగ్గుడు మా కని గ్రే
ణి సేయుచున్, బొలుతురు విప్రపుంగవులు
ప్రోలున వేదరహస్యవేదులై. రామా. ౧.
౧౩౪.

మ. నిరతం బాత్తకరాంఘ్రిబాహు నఖకాంతి
స్ఫూర్తికిన్ దిగ్గుడై,శరణం బొందుప్రవాళ
పద్మబిసపుష్పశ్రేణికిన్ గ్రమ్మఱన్,శరణం
బందుట హీన మంచునో మదిన్ శైత్యోప
చారక్రియా,గరిమం బొల్లదు మానినీమణి
వరాహ. ౩. ౧౩౦.

దిగ్గున=దిగ్గన. (√దిగ్గు^{3})

క. అగ్గజగామిని కాముని,యగ్గలికకు బెగ్గడిల్లి
యాళిజనములన్, దిగ్గునఁ గనుమొఱఁగి క
డకన్, సిగ్గున కేకాంతసదనసీమకుఁ జని
యెన్. విక్ర. ౧. ౧౨౬.

దిగ్దర్శనము. సం. వి. అ. న. ౧. పద్ధతిమాత్రము చూపుట. ౨. దిక్కులను చూపుయంత్రము.

దిగ్దాహము. సం. వి. అ. పుం. ఉత్పాతభేదము. (ఇందు దిక్కులు అస్వాభావికముగా అగ్న్యాది వర్ణములు గలిగి రాజాదులకు భయసూచకములై యుండును.)

దిగ్ధము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. లిప్తము, పూయఁబడినది. ౨. లిప్తకము,పూయఁబడినవిషముకలది. (అము.) వి. అ. పుం ౧. చమురు, స్నేహము. ౨. అగ్ని. ౩. ప్రబంధము. (కల్ప)

దిగ్భ్రమము. సం. వి. అ. పుం. దిగ్భ్రాంతి,ఒక దిక్కును మఱియొకదిక్కుగా గ్రహించుట.
ఇశ్లే: దిఙ్మోహము, మొ.

దిగ్విజయము. సం. వి. అ. పుం. దిక్కులను (దిక్కులయందలిరాజులను) గెలుచుట.

దిఙ్నాగుఁడు. సం. వి. అ. పుం. కాళిదాసుకాలపువాఁడును కుందమాలాదినాటకకర్తయు నగు నొకకవి. (మేఘదూతలో ౧-౧౪ శ్లోకవ్యాఖ్య యందు మల్లినాథుఁడు ఇతఁడు కాళిదాససమకాలికుఁ డని చెప్పెను.)

దిఙ్మ(గ్మ)ండలము. సం. వి. అ. పుం. న. దిక్చక్రము,దిక్సమూహము.

దిఙ్మ(గ్మ)ండలి. సం. వి. ఈ. స్త్రీ=దిఙ్మండలము.

దిఙ్మూ(గ్మూ)ఢుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) దిగ్భ్రమము నొందినవాఁడు.

దిచ్చరి. వి. (√దిచ్చ. సం. దిక్చారిణీ.) వ్యభిచారిణి; మాయలాడి.

క. తెచ్చి కుసూలములోపలఁ, జొచ్చినబోజఁ
గెగసి యొగసి చూడఁగ నవుడా,దిచ్చరి హె
చ్చరికఁ బ్రియుం,గుచ్చి రతిక్రియల సొంపు
గులుకుచు నుండెన్. వేం. పంచ. ౧. ౫౯౬.

క. ఎచ్చరిక నెఱిఁగి వెంటన,వచ్చితి నీయిల్లు
సొచ్చి వాఁ డులుకున నేఁ,డిచ్చట లేఁడెం
దరిగెన్,దిచ్చరి నిక్కువముఁ జెప్పితే మే
ల్గాదే. వేం. పంచ. ౧. ౭౦౮.

ద్వి. నీవు చెప్పెడిమాట నిక్కంబు చెప్పు,మా
విప్ర యనుఁడు నమ్మానివల్లభుఁడు,దిచ్చరి య
గునట్టిదీనిమాటలకు,వచ్చెనా నిలువెల్ల వణు
కులపుట్ట. ద్వి. పరమ. ౪. ౩౩౪ పా.

దిచ్చరించు. అ. క్రి. (√దిచ్చరి) బయలుపడు, పైకి వ్యాపించు.

సీ. మోము వంచిన నేమి మొలకనవ్వులకాంతి
చెక్కుటద్దములపై జీరువాఱెఁ, జూడకుం
డిన నేమి సొబగురెప్పల మించి తేటవాల్తె
ఱుఁగులు దిచ్చరించె. క్రీడా. ౯౫.

దిచ్చ. విణ. జూదరి; మాయలాఁడు.

క. వచ్చి గుడి సొచ్చి యందఱు, దిచ్చలు
తమతిండికొఱకుఁ దీపులు వెట్టన్,మెచ్చుచు
వేడుకయాటల,నచ్చోటం బ్రొద్దు పుచ్చి య
ల్లన మగిడెన్. ద్వా. ౧౦. ౪౪.

ఉ...ఏ,యొచ్చెముఁ జూడ కాడుచును నోడు
చు నిర్ధనుఁ డౌచు నున్నయా,దిచ్చున కెల్లకా
లము నతిద్రవిణం బొసఁగం దలంపుమా.
ద్వా. ౧౦. ౧౫౯.

జ: దిచ్చరి, దిచ్చరించు.

దిచ్చమొగము. విణ. (√దిచ్చ) అదృశ్యము. (శ్రా. శ. ర.)

దిట=దిట్ట, దిటము,దిట్టము, దిటవు. వి. (క.దిట.) (శక్తి, దార్ఢ్యము.)

క. దిట చెడి లోఁబడె దైత్యుఁడు...భాగ. ౩.

(ధైర్యము.)

క. ఔనా నెచ్చెలి నామదిఁ, జేనుకొనుదు రాళికతనఁ బేరొకట్లై నా,వీనుల సోఁకె నమంగళ,దీనికి మాతల్లి సహతు దిట చెడి పడితిన్. ప్రబోధ. ౩. ౧౯.

గీ. భ్రమసి దిట దప్పి నివ్వెఱపడియె ధాత. కాశీ. ౫. ౨౬౮.

జ: దిటదేరు.

దిటదేఱు అ. క్రి. (√దిట.) సమర్థమగు, గడిదేఱు.

చ. మొనసిన నెయ్యపున్ గలిమి ముద్దులమాటలఁ గోరునంతటన్,దిన మొకవింత గాఁగ దిట దేఱె వధూమణి కేళిచాతురిన్. సీమం. ౪. ౪.

దిటము. వి. (సం. దృఢమ్.) ౧. దార్ఢ్యము,శక్తి.

చ. దిటమున రెడ్డి పాటుపడి తెచ్చి యిడంగను గూటిప్రొద్దు సం,కటితటి వెన్నమజ్జిగలు... శుక. ౨. ౩౩౪.

౨. ధైర్యము.

గీ. తత్తటంబున దిటముతో దండు విడిసె. ఉ. రా. ౧. ౧౧౧.

సీ. దిటముచే భుజబలోత్కటముచే రణజయార్భటముచేఁ బెంపొందుపవనజుండు. అని. ౨. ౧౨౪.

ఉ...నీకు నేఁ,నిగ్గురుభీతిహేతు విపు డింతయుఁ జెల్పెద నన్య లెవ్వ రీ,డగ్గఱ లేరుగా మన దిటంబు కనుంగొన నంచు ...శుక. ౨. ౨౮౯. (ఇట వ్యతిరేకలక్షణచే పిఱికితనము అని యర్థము)

౩. అతిశయము.

గీ. బెట్టు నిబ్బరము దిటము బిటు గాటు, మనఁగ నతిశయ మగును సూర్యావతంస. ఆం.భా. ౧. ౬౬.

సీ. రథచక్ర నేమిఘుర్ఘురరావములు కేతుపటపటాత్కృతులకు దిటము దెలుప. దశా. ౨. ౩౮౮.

విణ. ౧. దృఢము.

చ...మేన విభూతి యలంది పెన్నెఱుల్,జడలుగఁ దాల్చి డెందమునఁ జాల దిటం బగు భక్తిఁ బూని యప్పడఁతుక యబ్బురంబుగఁ దపం బొనరింపఁ దొడంగె నెంతయున్. రసిక. ౬. ౧౨౩.

౨. ధ్రువము, నిశ్చితము.

క. వేయేల నీవె దిక్కని, డాయం జనుదెంచి తిమి దిటంబుగ దనుజుం, డీయెడ మృతిఁ జెందుటకు న్,పాయంబు ఘటింపవయ్య పరమమునీంద్రా. ఉ. హరిశ్చ. ౪. ౯౬.

౩. స్ఫుటము, స్పష్టము.

క. కుమ్మెలు దాఁకినబంగరు, బొమ్మరములయె మ్మెఁగడకుఁ బొమ్మను రేఖా, సమ్మిళిత స్తనకుంభతటము దిటమ్ముగను జూపి డగ్గుత్తికతోన్. సారంగ. ౨. ౨౩౦.

క. ఆచంద మెల్ల దిటముగ, నీచెవులకుఁ దనివి తీఱ నే నెఱిఁగింతున్. నీలా. ౧. ౬౯.

దిటవు=దిట; దిటు. వి. దార్ఢ్యము. (శ.ర.)

విణ. దృఢము. (శ. ర.)

దిట్ట=దిట, దిటము, దిటవు, దిట్టము. వి.(సం. ధృష్టః. ప్రా. దిట్ఠో. క. దిట్ట.) ధైర్యము.

గీ. విశ్వసించిన నీరు ద్రావినను నిద్ర,పోయినను జూలుకొన్నను బొర్లుచున్న,దెవులువడ్డను గుంటైన దిట్ట చెడినఁ, జంపఁ డనుకంప నెట్టి హింస్రంబునైన. కాశీ. ౪. ౬౦.

విణ. ౧. చతురుఁడు, నేర్పరి.

క. వరవర్ణిని యగునీకుం, బురుషుఁడు బలుదిట్ట యతనిఁ బొందుము లీలన్. భా. రా. ౭౪.

http://telugudhesis.com

క. అట్టియెడఁ బెండ్లిపనులన్, దిట్ట లగుపురంధ్రు లచట నిలిపిరి వహ్నిన్. మను చ. ౫. ౪౬.

౨. శక్తిగలవాఁడు, సమర్థుఁడు.

వ. అఖండలా యఖండలాఘవాలాపములం గోపంబు పుట్టించితి దిట్టవేని గ్రీటితనం బేర్పడ నిప్పర్వతశిఖరంబుఁ బెఱుకు మన్న...పాంచా. ౩. ౪౯.

గీ. దితిజు మెట్టినయాపొట్టిదిట్ట వీవ. పారి. ౧. ౪౯.

౩. ధీరురాలు; ధీరుఁడు, ధైర్యము కలవాఁడు.

వ. అజ్జోటి దిట్ట గావునఁ దలంకక...ఉ.హరి. ౧. ౫౬.

ఉ. దీనినిగారపుందొడలు దీనిమెఱుఁగంబును దీని కన్నులున్, దీనివిలాసముం గని మదిం గడు సోలరె యెట్టిదిట్టలున్. రసిక. ౩. ౫౬.

౪. ధృష్ణువు, ఉద్ధతుఁడు, ఎదిరించుస్వభావము కలవాఁడు.

గీ. వీరజపుగట్టిజంత పాడూరిసంత, చలము సాధించుదిట్ట రోసాలపుట్ట. కుశ. ౩.౧౪.

ఉ. మానముచేత మూఁగయు సమంచితవక్తృప్రలాపి చెంగటన్, బూని వసించ దిట్ట దమముందట దవ్వగ నుండెనేని శాలీనుఁడు ...భర్తృ. ౧. ౪౭.

౫. శ్రేష్ఠుఁడు.

ఆ. పెట్టువార లెవరు పెట్ట కుందు రెవరు, పెట్టిపుట్టినట్టిదిట్ట లెవరు, పట్టు దప్పకుండ భావించి చూడరా...వేమన. ౩.౧౨౦.

జ: దిట్టతనము, దిట్టపడు, దిట్టాడు.

దిట్టఁడు= దిట్ట. విశే. ౧. సమర్థుఁడు.

ఉ. గట్టుల మట్టుపెట్టుబలుకైదువుఁ బట్టినయట్టి దిట్టఁడున్, దిట్టతనంబు వాసి పొలదిండికి లోఁబడి గాసిఁ జెందఁగా. ఉ.రా.౫.౧౧.

౨. ధీరుఁడు, ధైర్యశాలి.

క. కట్టినకట్టులు దనువున, దెట్టిన వెనుకొండపాదలు దీటిచికొనుచున్, ఒట్టు జలధి వెడలిన యా, దిట్టని తెలుఁగ సురవిభుఁడు తెలియ న్వినియెన్. నృసిం. ౫. ౩.

చ. పగ మరలింపఁ దండ్రి వనుపం బనిబూని యవంతికోటపై, జగడము సేయఁ బూని యటుపాయకురాక యరాబుకొమ్మచాల్, తెగువను దేఱిచూచుటకు దిట్టఁడు గాఁడఁట రాజహంసికిన్, మగతన మేడదా యనియె మాళవభృత్యుఁడు కొత్తడంబునన్. రా. వి. ౫. ౨౪.

౩. ధృష్టుఁడు, ఉద్ధతుఁడు, ఎదిరించుస్వభావము కలవాఁడు.

గీ. పొదుగు దిగజాఱ విడచి పాల్వెలుపుగాను బట్టు నిండింపఁగాఁ జూచి దిట్టఁడైన, గోపఁ డప్పుడు తనచేతిగొడ్డ లెత్తి, గోవునడినెత్తిపై మించి కొట్టఁబోవ. వేం. మా. ౪. ౧౬౦.

దిట్టతనము. వి. (√దిట్ట.) ౧. శక్తి, సామర్థ్యము; చాతుర్యము, నేర్పు.

క. ఈదుడుకుఁగోఁతిఁ గొని చని, మీదిట్టతనంబు నెల్ల మెఱయఁగ నిపుడో, గా దనక తోఁక గాలిచి, వీదుల వీదులను ద్రిప్పి విడువుఁడు కడఁకన్. అచ్చ. రా. సుం.౧౬౪. (శర. పా.)

ఉ. దిట్టతనంబు మీఱ నుపదేశము సేయుచునుండు బ్రహ్మమున్. కాశీ. ౧. ౭౬.

క. నెట్టుకొని యాఁడువారల, దిట్టతనం బెఱుఁగ బ్రహ్మదేవునివశమే. విక్ర. ౭. ౪౭.

౨. ధైర్యము.

ఉ. చుట్టఱికంబునన్ మనసు సొచ్చి ననుం గరఁగించి వేఁడినన్, దిట్టతనంబు పో విడిచి తీవ్రరణంబునకడంక దక్కి నేఁ, బట్టినయా

యుధంబు సెడఁబాసినఁ గాని వధింపఁ బోల
దు. భార. భీష్మ. ౧. ౧౫౯.

ఉ ... ఇంద్ర శే, ద్రిమరిదొమ్మికయ్యమున దిట్టత
నం బతి పూరిమేసితో. దశా. ౨. ౪౧౩.

౩. మహిమము, గొప్పతనము.

వ. అట్టిచుట్టుకెదువజ్ఞజెట్టికి విడిదిప ట్టయిన
పెట్టెంబెట్టుబిట్టుగట్టు కట్టుమట్టుదిట్టతనం బె
ట్టిదనిన. రా. వి. ౧. ౨౯.

దిట్టపడు. అ. క్రి. (దిట్ట + పడు.) అలముకొను.

ద్వి. జలజారినడుకప్పుచాయఁ గెంగేలఁ, బులుము
కాటుక మొగంబున దిట్టపడఁగ. అ. మ. క.
౧. ౨౫ పా. ౧౫ పం.

దిట్టము=దిటము. విణ. ౧. దృఢము, గట్టిది; స్థిర
ము, శాశ్వతము.

దండకము...సద్భోగినీపట్టముఁ దిట్ట మౌనట్టు
గా వే ప్రసాదించి తన్మాత రావించి...భో
గినీదండకము.

౨. నిర్ణీతము, నిశ్చితము.

సీ...దేహికి మరణంబు దిట్ట మగును. శివధ.
౫. ౯౩.

వి. ౧. ధైర్యము.

గీ. కొసర నెఱుఁగనికూరిమి కుదురుపా టె,
ఱుఁగనిదిట్టంబు నిలుక డెఱుఁగనిమనము, నై
పతికిఁ దమి రేఁచె నత్యధికలీల, నంగనామణి
నూతనసంగమంబు. చంద్రా. ౬. ౧౪౯.

౨. నిర్ణయము, నిశ్చయము.

సీ. దిట్ట మం చనఁగఁ గన్పట్టు నిర్ణయముగ...
ఆం. భా. ౧. ౧౦౩.

దిట్టాడు. అ. క్రి. (దిట్ట + ఆడు.) అతిశయించు.

శా. దేవా కయ్యముతోడివేడుక మదిన్ దిట్టాడు
మర్త్యుండు నే, త్రోవం జేతులతీఁట వుత్తు
నని కోరున్...ఉ. హరి. ౫. ౨౧.

దిడ్డి. వి. (క. దిడ్డి. త. తిట్టి.) పాలకీ మొదలగు
వానిద్వారము; చిన్నద్వారము.

ఉ...పైఁడిపాలకీ, నప్పువుఁబోఁడి నుంచి మేలుఁ
గా రెకుబంగరుప్రాంతపచ్ఛదం, బొప్పుగ దిడ్డి
వైచికొని యుబ్బుమెయిం గొనిపోయె నింటి
కిన్. పరమ. ౨. ౩౯.

సీ. తగువాహనముల నంతఃపురకాంతల నిడి దిడ్డి
వైపించు హెగ్గడులును. కళా. ౯. ౨౯.

చ...అంతటఁ బుట్టుగుట్టుమీఁదటన్, దెలివి
దలిర్పఁ దామరలదేవర తోఁచిన ఱేఁడుఁ
గొమ్మయున్, సాలపులతోడుత న్నగరుఁ
జొచ్చిరి లోపలిదిడ్డిత్రోవచేన్. యయా.
౫. ౧౫౧.

ఏనుఁగు నెక్కియు దిడ్డిదూఱు = తనగొప్పతనము
నకు తగనిపని చేయు.

ఉ. ఇంతవిచార మేల తరళేక్షణ యెంతటివాని
నైన నీ, కాంతునిఁ జేయుదాన రతికాంతుని
పాదము లాన నీవు నా, యంతటిబోఁటి గల్గఁ
దగవా వగఁ జెందఁగ నీమనోరథం, బింత
యుఁ జెప్ప మేమిటికి నేనుఁగు నెక్కియు
దిడ్డిదూఱఁగన్. విక్ర. ౪. ౧౪౯. యక్షా.
౫. ౧౦౫.

గీ. వైభవంబునఁ గొనిపోవ వలయుఁ గాని, తే
అవ యేనుంగు నెక్కిల దిడ్డిఁ దూఱ. పి.
శకుం. ౩. ౨౪౪.

ఉ. ఎన్నిక కెక్కి నవ్వరమదేభము నెక్కి
తదీయసాలసం, ఛన్నమరుత్పురిన్ వెడలి సం
దడి నేనుఁగు నెక్కి దిడ్డిదూ, ఱన్నను నవ్వ
రే యని పురందరుఁ డప్పురిపెద్దవాకిటన్,
జన్నపుఁగూటికై యరుగు సారె బహిస్థితయ
జ్ఞవాటికిన్. చంద్రా. ౧. ౬.

జః దిడ్డిగంత, దిడ్డివాకిలి.

దిడ్డిగంత. వి. (దిడ్డి + కంత) దిడ్డికన్నము.

గీ. ద్విపదకావ్యంబు ముదికాంత దిడ్డిగంత, యు
య్యానేరనిరండ నాగ్లేకరాశి. వేము. ౫౫.

దిడ్డివాకిలి. వి. (√దిడ్డి- క. దిడ్డిబాకలు. త. తిట్టి

http://telugutthesis.com

వాయిల్.) చిన్నద్వారము.

ద్వి. తిర మగుచున్నట్టిదిడ్డివాకిళ్ల, నుపసత్త్వ లుండును రాకొక్కక్కోటి. రం.రా.యు. ౩౦౩ పా. ౨౫ పం.

దితము. సం. విణ. (అ. ఆ. అ.) ఛేదింపఁబడినది, నఱకఁబడినది.

దితి. సం. వి. ఇ. స్త్రీ. ఖండనము, నఱకుట. ఇ, ఈ. స్త్రీ. దైత్యులతల్లి, కశ్యపునిభార్య.

దితిజుఁడు. సం. వి.అ. పుం. దితికొడుకు, దైత్యుఁడు. ఇట్లే: దితితనయుఁడు, మొ.

దిత్యుఁడు. సం. వి. అ. పుం. రాక్షసుఁడు. (వాచ, కల్ప.)

దిత్స. సం. వి. ఆ. స్త్రీ. ఈయవలయునను కోరిక, దానేచ్ఛ.

దిత్సువు. సం. విణ. (ఉ) ఈయఁగోరువాఁడు, దానేచ్ఛువు.

దిదృక్ష. సం. వి. ఆ. స్త్రీ. చూడవలయు నను కోరిక.

దిదృక్షువు. సం. విణ. (ఉ) చూడవలయు నను ఇచ్ఛగలవాఁడు.

దిద్దు. స. క్రి. (క. తిద్దు. త. తిరుత్తు) ౧.(విద్యాదులందు) తీర్చు, శిక్షించు.

ఉ. అంతఁ గ్రమంబునం బ్రియునియాజ్ఞను సత్యయు భోజకన్యయున్, సంతస మొప్ప నప్పరమసంయమి నొక్కకయేఁడు దిద్ది ర,త్యంతమనోజ్ఞగానపటిమాతిశయోన్నతుఁ గాఁగ నవ్విభుం, డంతటఁ దాను దిద్దె నొకయబ్దము పూర్ణము గాఁగ నాతనిన్. కళా. ౨. ౩౫.

క. ఉద్దవిడిఁ గవియుకుక్కలు, గద్దఱిసివ్వంగు లిర్లు గడు నేచినమే, లెద్దులు మొదలుగ వేఁటకు, దిద్దినయవి ప్రోఁగుదాళ్లు దెఱచీరగముల్. యయా. ౧. ౩

౨. చక్కఁబఱచు, చక్కఁజేయు.

వ...తుఱుము దిద్దుచుఁ దద్వారణాభినయవత్ప్రాచీనకరాబ్జులై...ఆము. ౪. ౩౫.

శా. ఆలీలన్ రతికేళిఁ దేలి తుదయం దాయిద్దఱున్ గేలిభి,న్నాలంకారములొక్కరొక్కరికి నిం పౌనట్లుగా దిద్దుచున్. కళా. ౩. ౧౮౦.

౩. అలుకు.

క. నును పగుమృగమదపంకం,బునఁ దీనియ దిద్ది కప్రపుంబొడిముగ్గుల్, నినిచి లవలీదళము లప్పై, మనసిజరతిసతుల వ్రాసి మఱి యద్దరులన్. రసిక. ౪. ౧౪.

౪. విభూతి తిలకము, మొ. పెట్టుకొను; ధరించు.

సీ. తిగరేక తేర్పడదిద్దిననొసలినున్వ్రేలిబూదిబొట్టురంగులు సెలంగ. నీలా. ౧. ౬౦.

గీ. మణికిరీటంబు జాఱించి మగుడ దిద్దుఁ, దళుకుఁగొనగోర మీసలనులి యొడల్చు, నాచకోరాక్షి తనుఁ జూచు టరసి యరసి. కళా. ౫. ౧౧౩.

౫. నియమించు, నియోగించు.

గీ. అనఘ జాత్యభిమానదేహాభిమాన,లేశములు దాసురాలికి లేవు మాధు,కరము నలవాటె మీవంటిఘనులు దిద్దు,పనులు సేయుటకంటె శుభంబు గలదె. వైజ. ౨. ౧౧౦.

౬. త్రవ్వు.

మ. తనశృంగారవనంబులోన గిరిపాంతం జక్కగా దిద్ది తీ,ర్చినపూఁదేనియ యేటికాలువదరిన్...పారి. ౧. ౭౧.

౭. (ఉపాయము) పన్ను.

క. తదుపాయము దిద్దుటకున్, మది నెన్నఁ బ్రభావఘనులు మఱి లేరు మహా,భ్యుదయానుభావగుణసం,పదఁ బొదలినమీర తక్కఁ బావనచరితా. కళా. ౩. ౫౬.

౮. తేయు.

ద్వి. అట్టివా కనమండ్రు నఖిలకార్యములఁ, బట్టున
దిద్దఁ దీర్పను జాలి కొలువ. రం.రా.బాల.
౧౦ పా. ౩ పం.

౯. సవరించు.

ఉ. ...ఆనృపతిప్రాలికిఁ బోయెదవేమొ పొమ్ము
నీ, యిచ్చకు వచ్చినట్లు రమియింపు మొకా
నొకమాట పుట్టినన్, నెచ్చెలి లేదుబంతి
యను నేర్పున దిద్దుకొనంగఁ జాలినన్. శుక.
౨. ౯౭.

౧౦. వ్రాసి యిచ్చినయక్షరములపై మరలవ్రాయు.

సీ. గద్దించి వడిఁ దిట్టి దిద్దు మంచును వ్రేలు
వెట్టింప నచటు నేఁ బెట్టుకుందు. హంస. ౩.
౧౪౨.

౧౧. మార్చు.

క. ...త ప్పొప్పు మదిన్, భావించి దిద్దకుండను,
దేవానాంప్రియుల మ్రొక్కి తెలుతుఁ గుక
వులన్. రాఘవ. పీఠి. ౫. (శ.ర.పా)

౧౨. (అప్పు) తీర్చు.

ఉ. ఏయెడ కేల బోవు నతఁ డెవ్వరికైనను
జిక్కువాఁడె తా, నాయన మీకు నీవఋకు
నచ్చినయ ప్పిట దిద్ది తా సుఖో,పాయత
నున్నవాఁడు శ్రుతిపాఠము సేయుచుఁ దోఁట
లోన నే,మాయయగా రటంచు నలమాయల
మారి చనెం దటాలునన్. వైజ. ౪. ౧౬.

జః దిద్దుకొను, దిద్దుగడ, దిద్దుడు, దిద్దుపాటు, దిద్దుబడి, దిద్దువడు.

దిద్దుకొను. స. క్రి. (√దిద్దు.) చక్కఁబఱచుకొను.

క. విను వల్లభ కన్నుండేం గనుఁబాపం దివియ
నేర్పు గలమునిమ్రుచ్చి వనిత తగ దిచటు
నుండకన్, వెనుకను దిద్దుకొన వచ్చునే యొక
పైనన్. కళా. ౩. ౧౫౫.

దిద్దుగడ=దిద్దుడు. వి. (√దిద్దు) దిద్దుపాటు, అనుశాసనము.

మ. మిముబోం ట్లాఁడుది పల్కుదిద్దుగడకున్
మే లందురే... అచ్చ. భా. ౧. ౪౧.

దిద్దుడు=దిద్దుగడ. (√దిద్దు-శ.ర.)

దిద్దుపాటు. వి. (√దిద్దు) ౧. సవరించుట. ౨. శిక్షించుట. (శ. ర.)

దిద్దుబడి=దిద్దుపాటు. (దిద్దు + బడి-శ.ర)

దిద్దువడు. అ. క్రి. (దిద్దు + పడు) శిక్షణముపొందు.

గీ. నాట్యసంగీతకళల నెన్నంగ నన్ను, రంభ
బోలుట యెంతదూరంబు దలఁప, దేవకుల
నాథ నాయొద్ద దిద్దువడిన, పొలఁతి యెన్నఁ
టికిని నన్నుఁ బోలఁ గలదె. వాల్మీ. ౩.
౩౭.

దిధక్ష. సం. వి. ఆ. స్త్రీ. దహింపవలెననుఇచ్ఛ.

క ... లంకాపురీదిధక్షాదీక్షా,రూక్షప్రతాపుఁ
గంటే, పాక్షాల్లయసమయపవనసఖు సా
మీరిన్. రామా. ౭. ౧౯౭.

దిధక్షువు. సం. విణ. (ఉ) కాల్ప నిచ్ఛ గలవాఁడు, దహింపఁ దలఁపు గలవాఁడు.

దిధిషువు. సం. వి. ఉ, ఊ. పుం. మాఱుమనువుదానిమగఁడు, పునర్భూపతి. ఊ. స్త్రీ. ౧. మాఱుమనువు చేసికొనినస్త్రీ. ౨. చెల్లెలికి పెండ్లియై తనకు పెండ్లి కానిస్త్రీ.

దిధిషూపతి. సం. వి. ఇ. పుం. ౧. మృతుఁడయినభ్రాతయొక్క భార్యను అనురాగముచే పొందినవాఁడు. (మను. ౩. ౧౭౩.) ౨. దిధిషువుయొక్క మగఁడు, మాఱుమనువుదానిమగఁడు.

దిధీర్ష. సం. వి. ఆ. స్త్రీ. ౧. ధరింపవలెనను నిచ్ఛ. ౨. పోషింపఁవలెననునిచ్ఛ.

దిధీర్షువు. సం. విణ. (ఉ) ౧. ధరింప నిచ్ఛగించువాఁడు. ౨. పోషింప నిచ్ఛగించువాఁడు.

దినకరతనయ. సం. వి. ఆ. స్త్రీ. ౧. తపతీనది. ౨. యమునానది.

దినకరతనయుఁడు. సం. వి. అ. పుం. ౧. సుగ్రీవుఁడు. ౨. కర్ణుఁడు. ౩. శని. ౪. యముఁడు.

దినకరము. సం. వి. అ. పుం. జిల్లేడు.

దినకరుఁడు. సం. వి. అ. పుం. సూర్యుఁడు.

దినక్షయము. సం. వి. అ. పుం. ౧. తిథి తగ్గుట. ౨. సాయంకాలము, మాపు.

దినగో(కో)రు. మి. వి. (దినము + కోరు²) ౧. దినభాగము, దినమున కొక్కనివంతు.

సీ. తిపుటఁ జుక్కల తేని దినగోరు మెసఁగిరి
పండ్లుదుల్చిరి కల్పపాదపంబు. నైష. ౭. ౮౧.

౨. దినరోజు, దినభృతి, రోజుకూలి.

గీ... దినకోరనంగ, వెలయు దినరోజు... ఆం.
భా. ౩. ౩౨.

దినచర్య. సం. వి. ఆ. స్త్రీ. దినకృత్యము, ప్రతిదినము చేయవలసినపని.

దినచల్వాలు. మి. వి. బ. (దినము + చల్వాలు) దినమునకు ఒక్కొక్కటిచొప్పున ఉపయోగించుచలువచేసినవస్త్రములు.

క. నిద్దంపుమేలిసొమ్ములు, దిద్దినకస్తూరిబొట్టు దిన
చల్వాలు నై, ప్రొద్దొకసింగారముతో, ముద్ది
య చనుదేర మిగుల మోహాతురుఁ డై. విజ.
వి. ౨. ౧౪౪.

దినజ్యోతి. సం. వి. స్. న. ఎండ, ఆతపము.

దినదుఃఖితము. సం. వి. అ. పుం.-పొగలు దుఃఖముకలది-చక్రవాకము, జక్కవ.

దినపతి. సం. వి. ఇ. పుం. ౧. -పగటిఱేఁడు- సూర్యుఁడు. ౨. వారాధిపతి, సూర్యచంద్రాంగారకబుధగురుశుక్రశనులలో ఒకఁడు. ౩. జిల్లేడు.

దినపాతము. సం=దినక్షయము.

దినపిండము. సం. వి. అ. న. (జ్యోతి) అహర్గణము, దినములసముదాయము.

దినపుఁడు. సం=దినాధీశుఁడు.

దినప్రణీ. సం. వి. ఈ. పుం. ౧-దినమును చేయువాఁడు-సూర్యుఁడు. ౨. జిల్లేడు.

దినబంధువు. సం. వి. ఉ. పుం = దినపతి.

దినబత్తెము. మి. వి. (దినము + బత్తెము.) ప్రతిదినము ఇచ్చెడుబత్తెము.

ఉ. నావుడు భూమిపాలుఁడు మనంబునఁ గోప
ము సంభవింపఁగా, నావటుధూర్తుఁ జూచి
వసుధామర యీగతి నిష్ఠురోక్తు లేలా వచి
యింప నీకు మొదలన్ దినబత్తెము నే నొ
డంబడన్, నీవు గురుప్రయోజనము నెమ్మి
నొనర్పఁగ వచ్చి తిమ్మెయిన్. హరిశ్చ. ౪.
౧౯౨.

దినమణి. సం=దివామణి.

దినమయూఖము. సం. వి. అ. పుం. జిల్లేడు.

దినమయూఖుఁడు. సం. వి. అ. పుం. సూర్యుఁడు.

దినము. సం. వి. అ. పుం. న - ౧. చీకటిని ఖండించునది - దివసము, పగలు. (దీనిభాగములు పదునేను. ౧. రౌద్రము. ౨. శ్వేతము. ౩. మైత్రము. ౪. కారభటము. ౫. సావిత్రము. ౬. విజయము. ౭. గాంధర్వము. ౮. కుతపము. ౯. రౌహిణేయము. ౧౦. విరించము. ౧౧. సోమము. ౧౨. నిర్ఋతి. ౧౩. మాహేంద్రము. ౧౪. వరుణము. ౧౫. భటము.)
౨. అఱువదిగడియలకాలము, అహోరాత్రము, రేయితోఁ గూడినపగలు. ౩. (చాంద్రమానమున) తిథి. ౪. ఒకచాంద్రమాసపుఁబరిమితి గలపితృదేవతలదినము, మనుష్యమానమున ౩౦ దినము

http://telugutthesis.com

లు. ౫. సౌరసంవత్సరరూప మగు దేవతల దినము, మనుష్యమానమున ౩౬౦ దినములు. ౬. 8,64,0000,000 మనుష్యసంవత్సరకాలపరిమితి గలకల్పము, బ్రహ్మదినము. ౭. ప్రతిదినము, దినదినము.

శా. ...హారాళంబుగా నద్రిక,న్యాజానిం భజియించు నిత్యనియతిం దత్కాలపూజాక్రియా, భ్రాజిష్ణుత్వమునన్ జపించు దినముం బంచాక్షరీమంత్రమున్. విప్ర. ౧. ౨౦.

దినముఖము. సం. వి. అ. న. అహర్ముఖము, ప్రభాతము, వేకువ.

దినమూర్ధము. సం. వి. న్. పుం. ఉదయపర్వతము, పొడుపుఁగొండ.

దినయౌవనము. సం. వి. అ. న. మధ్యాహ్నము.

దినరత్నము. సం. వి. అ. న. ౧. సూర్యుఁడు. ౨. జిల్లేడు†.

దినరోజు. మి.వి.(దినము+రోజు) ఏరోజు చేసిన పనికి ఆరోజున ఇచ్చుకూలి, రోజుకూలి.

సీ. పగటిగాసంబు దప్పక యుండ దినరోజు మాదిరి నొంటరిజోదుమూఁక. రా.వి.౫.౧౩.

వ. ఇట్టితెఱంగున బిట్టు వడి గుట్టు చెడి గట్టువడిం జేరుటకై యగడతం బడి మునింగి దరిం జేరి పారి రోఁజుదినరోజురాహుత్తులును... రా. వి. ౫. ౩౨.

దినవహి. వి. జమాఖర్చు.

చ. ...శో, భనతరచంద్రదీధితులపంక్తి జమాఖరుచుల్ గణించి యిం, తనుకొని కాల మక్కణకుఁ దప్పుడు తీర్చి లిఖించినట్టియా, దినవహి లెక్కవ్రా లనఁగఁ దెల్పెఁగఁ జుక్కలు పర్వె నత్తఱిన్. హంస. ౧. ౧౪౨.

దినవెచ్చము. మి. వి. (దినము+వెచ్చము) దినదినమును జరిగెడివ్యయము.

సీ. కైలాసగిరిఁ బండె మైలారువిభుఁ డేఁగి దిన, వెచ్చ మేరాజు తీర్పఁగలఁడు. వీథి. ౪౯.

సీ. దినవెచ్చమునకు నై తనమేనఁ గలసొమ్ము కొదుకక బచ్చింటఁ గుదువవైచు. పాండు. ౩. ౧౬.

దినసరి. వి. సస్యవిశేషము†.

ద్వి. దినసరి సరి యయ్యెఁ దీఱె సంబావు. విష్ణు. పు. ౩౮. (చి.ని. శ.ర.)

బ. ధాన్యవిశేషము. (శ.ర)

దినసరులు. వి. బ. (సం. దినచర్యా) దినచర్య, ప్రతిదిన కార్యక్రమము.

చ. వినఁడు ప్రమోదలీలఁ బృథివీవరు లంపిన రాజకార్యపుం, దినసరులన్ జను ల్తనవి దెల్పుకొన న్నఱుమాటఁ బల్కఁడు...ఇందు. ౨. ౨౦౯.

౨. ప్రతిదినకార్యక్రమము వ్రాయుపుస్తకము; ఉత్తరము.

పాట. ఒఱపు మీఱ దినసరు లొడి నుంచి గంటంపు, టొఱ చల్వదుప్పటిపొరలోనఁ జెక్కి, గరిమతో వచ్చిరి కైకానుకలు గొంచు,పరను లైనరాయసమ్ములవారు. రఘునా. ౧౧౯.

సీ. ఒకచక్కి రాయసాల్ ప్రకటవాగ్వైఖరిఁ జదురులై దినసరుల్ చదువుచుండ. భోజసుతా. ౧. ౧౦౪.

క. ఘనతరభేదోపాయం,బునకుం దగినట్టియుక్తిఁ బుట్టించి రయం, బొనరఁగ రాయలపేరిటి, దినసరు లాక్షత్రియులకుఁ దేటపడంగన్. కృష్ణ. ౩. ౧౦౪.

దినాంతకము. సం. వి. అ. పుం. ౧. దినాంతము, సాయాహ్నము, మాపు. ౨. చీకటి,అంధకారము.

దినాంతము. సం=దినాత్యయము.

దినాగమము. సం. వి. అ. పుం. ప్రాతఃకాలము

http://telugthesis.com

దినాత్యయము. సం. వి. అ. పుం. సాయంకాలము, మాపు.

దినాది. సం. వి. ఇ. పుం. ప్రాతఃకాలము.

దినాధీశుఁడు. సం. వి. అ. పుం. సూర్యుఁడు.

దినారంభము. సం. వి. అ. పుం=దినాది.

దినారి. వి. (సం. దీనారః) పైఁడి, బంగారము.

ఉ. పొందుగ దుష్టబుద్ధియు సుబుద్ధియు నాఁగ వణిక్కుమారు లా,నందముతోఁ జరింప నొకనాఁ డొకచోట సుబుద్ధి గాంచెఁ బెం,పొంద దినారిటంకముల నుంచినకాంచనకుంభ మట్టియా,కుందన మొక్కచోట నిడి కూర్చినకోమటిఁ జేరి చెప్పినన్. నా. పంచ. ౧. ౫౦. (శ. ర. పా.)

దినావసానము. సం=దినాత్యయము.

దినిక. సం. వి. ఆ. స్త్రీ. దినభృతి, దినబత్తెము.

దినుసు(స్సు). విణ. (త. తిణిచు. క. దినుసు) సమము, తుల్యము.

సీ. తాఁబేలు కడుపులోఁ దలఁ గ్రుక్కుకొని యోఁబో తెలివమీఁగాళ్లతో దినుసు గాక. అచ్చ. రా. అర. ౨౨.

చ. ఎన యగు బెట్టు కెంజిగి వహించినయంత నె కెంపు విద్రుమం, బున గతినంబు లౌట మృదువుల్ గద డాసనముల్ గిసాలముల్, దినుసన దీటుగా వవియుఁ దియ్యఁదనంబును సౌరభంబునున్, గన్గొమి లతాంగి మోవికి జగత్త్రయి దీటుగువస్తు వెద్దియో. ఇందు. ౨. ౧౫౮.

వి. (క. హిం. దినుసు=వస్తువు) ౧. వస్తువు.

చ. పయిఁబయిఁ బండుకొల్చి విరిపైఁడియు గట్టి దినుస్సు ... అన్నవితీర్ణికి వెచ్చపోవఁగా. కళా. ౬. ౭౫.

౨. విధము, ప్రకారము, రీతి.

సీ. వెనుగట్టులను బెట్టుకొనునట్టు కసపట్టునను కట్టు పుటముఁలదినుసు చూప. పార్వ. ౫. ౧౪౫.

౩. రకము, జాతి.

ద్వి... పెంచు హేమంబును నొక్కదినుసుగాఁ గనుఁగొను దీనుండు గాఁడు. ప్రభు. ౨. (౨౨.౬)

గీ. జిలితోఁగలరాజనములు నలవరులును, దెల్ల నల్లచెన్నంగులు దీవసరులు,నాది యగు పేర్లు గలుగువ డ్లతనియింట, నుండు శతకోటిపుట్లు లొక్కొక్కదినుసు. హంస. ౪. ౧౨౭.

బ. దినుసులు=అపరాలు.

సీ. కాయధాన్యంబులకణఁజము ల్బియ్యంపుగరిసెలు దినుసులు గలకొటార్లు. హంస. ౨. ౨౨౯.

జః దినుసుమీఱు, దినుసువచ్చు.

దినుసుమీఱు. అ. క్రి. (√దినుసు) సాటిలేనిదగు, నిరుపమాన మగు.

సీ. తెలిగంటిదొర లెల్ల దినుసుమీఱిన లెంక లరువిద్దొల్పు ముద్దులమఱంది. అచ్చ. రా. బాల. ౬.

దినుసువచ్చు. అ. క్రి. (√దినుసు.) సాటివచ్చు.

సీ. కంటి కింపగు రేఖ గల్గియుండుటఁ జేసి మినుకుఁగాటుక కొంత దినుసువచ్చు. గీ. వికచకమలాక్షి నునుసోఁగ వెండ్రుకలకు. విజ. వి. ౧. ౩౫.

దినేశము. సం. వి. అ. పుం. జిల్లేడు.

దినేశుఁడు. సం. వి. అ. పుం. సూర్యుఁడు.

దినేశ్వరాత్మజ. సం. వి. ఆ. స్త్రీ. ౧. యమున. ౨. తపతి.

దినేశ్వరాత్మజుఁడు. సం. వి. అ. పుం. ౧. శని. ౨. కర్ణుఁడు. ౩. సుగ్రీవుఁడు. ౪. యముఁడు.

దినేశ్వరుఁడు. సం=దినేశుఁడు.

దిన్నె. వి. వృక్షవిశేషము.

సీ. సంపాతి తాఁడియు శరభుఁడు దిప్పయు
నలుఁడు మత్తియు...అచ్చ. రా. యు. ౩౩౨. ('దిస్న' శ.ర. పా.)

దిప్పకాయ. విణ. కొంటెవాఁడు.

ద్వి. తలపోయ నీతుమ్మెదలుకూడ గొట్లు, మల
యమారుతము ద్రిమ్మరి దిప్పకాయ. ద్వి.పర
మ. ౩. ౨౪౮ పా. ౧౩ పం.

దిబ్బ. వి. (సం. ద్వీపః. త. తిప్పై) ౧. ద్వీపము.

గీ. బల్లిదపుఁబేటియిల్లాండ్రయల్లిబిల్లి, మేర ద
ప్పక నిలిచిననీరువెల్లి,నిట్ట నేరేడుదిబ్బకుఁ
జుట్టువాఱు, తీరు చెన్నారుమున్నీరు తెఱ
వ గాంచి. కవిరా. ౪. ౬౩.(నేరేడుదిబ్బ=జంబూద్వీపము.)

౨. ఉన్నతభూమి.

మ...పక్షీంద్రుండు చంచద్గతిం, జనియెక్ దా
నురగాభిధాన మగునాశైలంబుపెన్దిబ్బకున్.
భార. అను. ౧. ౨౨౯. (చి. ని, ప్రాఁత ప్రతులపా.)

ఉదా: శ్మశానపుదిబ్బ, గోరీలదిబ్బ.

౩. మట్టి మొదలగువానికుప్ప.

ఉదా: పెంటదిబ్బ.

౪. హస్తినఖము, దుర్గద్వారమున వాటముగా నేర్పఱిచినమట్టిదిబ్బ.

గీ. తిన్నె దిబ్బ యనంగ హస్తినఖ మొప్పు.
ఆం. భా. ౨. ౨౧.

౫. పర్వతము, కొండ.

సీ. గుబ్బలా యపరంజిలిబ్బులా రుచి మించు
దిబ్బలా యనిపాంథధీరు లెన్న. హంస. ౩. ౨౦.

జః దిబ్బచూపు.

దిబ్బచూ(సూ)పు. అ. క్రి. (దిబ్బ+చూపు) దిబ్బగా ఏర్పడు.

వ...అస లడుగువడియె [illegible]
నిద్ర చవి యయ్యె...కాశీ. ౩. ౨౩.

దిబ్బడ. వి. శైత్యాదికముచేత ముక్కు చెవులందు కలిగెడిబాధావిశేషము. (చూ. దిబ్బడవేయు)

దిబ్బడము=దబ్బడము. వి. మూఁకుడు (శ. ర.)

దిబ్బడవేయు. అ. క్రి. (√దిబ్బడ) శైత్యాదికము చేత ముక్కు చెవులందు ఒకవిధ మగుబాధ కలుగు.

(వ్యవ) నాకు చెవులు దిబ్బడవేసినవి.

పడిసెముపట్టి ముక్కులు దిబ్బడవేసినవి.

దిబ్బె(బ్బియ)ము వి. (సం. దీపః.) దీపము.
(చూ. దిబ్బెమెత్తు.)

జః దిబ్బెమెత్తు.

దిబ్బెమెత్తు. అ. క్రి. (దిబ్బెము+ఎత్తు.) దీప మెత్తి ప్రమాణముచేయు.

సీ. దిబ్బెమెత్తఁగ వచ్చు నబ్బురం బగుకల్మిమేర
మీఱినరీతి మెలఁగఁ డనుచు. పాండు. ౧. ౬౩. ('దిబ్బమెత్తు' చి. ని. పా.)

దిమికిట. వి. తుడుము మున్నగువాద్యములధ్వని కనుకరణము.

సీ. తతుపెటదిమికిటధ్వను లోలిఁ బుట్టింపఁజాలు
గుమ్మెట చంక వ్రేలుచుండ. క్రీడా. ౨౨౬.

దిమిదిమి. వి. మద్దెలమ్రోఁత కనుకరణము.

ద్వి. దిమిదిమి యనుచు మద్దెల మ్రోయఁబాటు,
లమర నారీమణు లాడుచందమున, ఘుమ
ఘుమ మనుచు మేఘుండు గర్జింప.రం. రా.
కిష్కి. ౨౧౯ పా. ౧౭ పం. (శ. ర. పా.)

దిముకు. వి. మృదంగరవము, మద్దెలమ్రోఁత.

సీ...దిముకు నా మృదంగరవము వెలయు...
ఆం. భా. ౧. ౧౨౧.

దిమ్మ^{1}. వి. ౧. దిబ్బ; రాశి, ప్రోవు.

గీ.కమ్మవిల్కానిచేతిపూఁగొమ్మ ముద్దు, గుమ్మ రతి
[illegible]డికీల్బొమ్మ వలపు,గ్రమ్మని మ్మగు

http://telugutthesis.com

కపురంపుదిమ్మసుమ్ము. రసిక. ౫. ౩౯.

గీ. తమ్మికొలఁకుల నోలాడి కమ్మపూవుఁ, గొమ్మలు గదల్చి కపురంపుదిమ్మ లెక్కి. ఆచ్చ. రా. బాల. ౧౨౧.

సీ...తెచ్చినాఁడ ధనంబు దిమ్మలుగను. కాశీ. ౬. ౨౪౪.

౨. స్తంభము మంచపుఁగోడు మున్నగువాని క్రింద నుంచుకొయ్య తాయి మున్నగువాని ఖండము.

(వ్యవ) గుంజక్రింద మంచిదిమ్మ వేయుము. మంచపుఁగోళ్ల క్రింద దిమ్మలు పెట్టినారు.

౩. బంగారు మున్నగువానిని పై నుంచి సాఁగఁగొట్టుట కుపయోగించుఇనుపముక్క.

(వ్యవ) కమసాలి దిమ్మపై ఒడ్డాణపు రేకు సాఁగఁగొట్టుచున్నాఁడు.

౪. మన్ను ఇటుక మున్నగువానితో కట్టు స్తంభము.

(వ్యవ) అపాక దిమ్మలమీఁద కట్టినారు.

జ. దిమ్మపడు.

దిమ్మ². వి. వికారము.

ద్వి. జనకనందనతోఁడ సకలరాజ్యంబు, సెనయ రామున కిమ్ము నీదిమ్మ తెలిసి. రంరా. యు. ౫౧౬ పా. ౧౧పం. (చి. ని. పా. రాఘవున కు నిమ్ము వేవేగ. ముద్రిపా.)

ఆ. విశ్వక్షమహిమ లనుభవించుచు నుండియు, మండుజఠరవహ్ని మాన్ప రాని,దప్పితోడఁ గూడి నొప్పింపఁ గన్నులు,మేను దిమ్మఁ దిరిగి మిడికిపడుచు. వరాహ. ౧౨. ౬౪.

[illegible] ఇట్లు వైచి దాన నిలమీఁద దనుజుండు, దిమ్మఁ దిరిగి పడుటఁ దేటి చూచి,యనుభవింపు చేసినంతయు నని పొళ్కె,మునకు మరలి విభునిఁ గని భజించె. రామా. ౭. ౨౬౬.

దిమ్మడుచు. అ. క్రి. (దిమ్ము¹ + అడుచు)-చెవులు-దిమ్మువట్టు, దిబ్బడవేయు.

వ...గుంటలు వడినకన్నులు దిమ్మడుచుకర్ణంబులు గలిగి...దశా. ౨. ౫౩.

వ...దిమ్మడుచు చెవులును సొమ్మసిల్లిన తనువులు నుం గలిగి యప్పు డప్పాపాత్ములు...సానందో. ౨. ౨౫ పా.

దిమ్మపడు. అ. క్రి. (√దిమ్మ¹) మొద్దువాఱు.

ద్వి.నదులు వేగము మాని నలి నట్టె నిలిచె,గదల వీవక సదాగతి దిమ్మపడియె, నినుతేరితురగంబు లేఁగక నిలిచె, ఘనుఁ డైనహరివాంశికత్వంబుఁ జూచి. సిం. భాగ. ౨. ౨౯.

దిమ్మిస. వి. ౧. (నేల) చదును. (శ. ర.)

౨. నేల చదును చేసెడిసాధనవిశేషము.

(వ్యవ) ఆదిమ్మిసతో నేల చదునుచేయుము.

దిమ్ము¹. వి. ౧. సమూహము, గుంపు.

వ.కోలలు గుప్పలుగూర నాఁటిన నిలువున గతాసులై యమ్ములదిమ్ములుంబోలె వ్రాలుదానవులును...భా. రా. అర. ౧. ౨౦౫.

గీ.తుమ్మెదలదిమ్మురొద తలదిమ్మొనర్ప. ఇందు. ౩. ౧౨.

సీ. ఎలతుమ్మెదలదిమ్ము తలఁ గ్రమ్మకయెమున్నచిగురు చేపట్లకు డిగకమున్న. వసు. ౪. ౨౫.

౨. (త.తిమ్మై.క.దిమ్ము.) జడత్వము,మాంద్యము.

ద్వి. కన్నుల మిఱుమిట్లు గదిసి దిమ్మెసఁగి,నిలిచి నభూపాలుని వ్వెఱపాటు, దెలియుటను...మంత్రి యిట్లనియె,జగదీశ నీ వొకజడునిచందమున. ద్వి. హరిశ్చ. పూ. ౧౨౫౬. పం.

మ. అనినం గాలినశూలముల్ చెవులలో నటించిన ట్లైన న్యూ,నినపెందిమ్మున సొమ్మసిల్లి మగుడ న్వే తేటి...సారంగ. ౨. ౯౯.

శా...అక్కాపులగాకల్ మల్లి వీక్షింపుచున్, దిమ్ముం జేకొని పిల్చినం బలుక కింతే ఖిన్నులై సొరకుం, దిమ్ముం గావు మటంచు నిల్చిన...సీతావి. ౩. ౧౦౫.

౩. మదము.

http://telugucthesis.com

గీ. పాడి దప్పిరి నృపతులు బలిసెఁ గొండె, మడఁగెఁ దాలిమి మాత్సర్య మతిశయిల్లెఁ, జెల్లె దయ పాతకంబులు వెల్లివాఱెఁ, గ్రమ్మె దుర్వ్యసనంబులు దిమ్ము రేఁగె. వరాహా. ౭. ౩౧.

౪. తల, మొ. వానియందలిబాధావిశేషము.

క... ఓ చెలి ఝుమ్మని విరహులకుం, దల దిమ్ము ఘటించుఁ దుమ్మెదలది మ్మిచటన్. విజ. వి. ౨. ౧౯౮.

గీ. తుమ్మెదలదిమ్ముఱొద తల దిమ్మొనర్ప. ఇందు. ౩. ౧౨.

జః దిమ్మడుచు, దిమ్మువట్టు, దిమ్మువడు.

దిమ్ము². వి. ౧. గొప్పధ్వని కనుకరణము.

చ. అరుదుగ వాద్యవిద్య బిరుదందినవాయిద కాఱు లత్తఱిన్, గరములు రెండు నొక్క సరిగా మురజంబులు ముట్టి దిమ్మనన్, మొరయఁగఁ జేసి... వినిపించి రుక్తగతి జంపె ధ్రువాద్యటముఖ్యతాళముల్. వైజ. ౧. ౧౨౩.

౨. పెద్దవస్తువు భూమి, మొ. వానిమీఁదఁ బడినపుడు కలిగెడుధ్వని కనుకరణము.

ఉ. ఆమఘవాత్మజన్ము నొకయమ్మున దిమ్మనఁ గూలనేసి... రామా. ౫. ౩౨౬.

వ. ఆనగరంబుదెసనుండి దిమ్ము రేఁగిన యట్లు తూఁగొమ్ములును... ద్వా. ౧౧. ౨౩.

దిమ్మువ(ప)ట్టు. అ. క్రి. ౧. బాధగొను.

క. ముక్కున నోరున నెత్తురు, గ్రక్కుచుఁ దల దిమ్మువట్టఁ గడు దీనతతోన్. విష్ణు. ౮. ౧౪౨.

౨. మత్తు గలుగు.

(వ్యవ) వీనికి తల దిమ్ముపట్టినది. (శ. ర.)

సొమ్ముపోయి దిమ్ము పట్టినది.

(వానికి సొమ్మును పోయినది, దిమ్మును పట్టినది.)

దిమ్ముపడు. అ. క్రి. డిందుపడు.

గీ... దిమ్ముపడియె ననఁగ డిందు, పడియె ననుట దోఁచు... ఆం. భా. ౩. ౧౧౬.

దిమ్మె. వి. ౧. తామరదుద్దు. (శ.ర.)

౨. రాళ్లు మొ. వాని చిన్నమిట్ట, దిప్ప.

గీ...వలపు, గ్రమ్మ నిమ్మగుకపురంపుదిమ్మెసుమ్ము. నీలా. ౨. ౩౨.

౩. మద్దెలయంచు.

ద్వి. సంధించి బంధించి సప్తతాళములు, బంధురగతులు తప్పకయుండ శ్రుతులు,...పరిపాటిగా దిమ్మెపై రాతఁ బొడిచి, కరవేగమున వాద్యకౌశల్య మెసఁగ. ప్రభులిం. ౨. ౨౬ షా. ౧౮పం.

౪. కొయ్యబిరడా. (శ. ర.)

దిమ్మెస. వి. కాసెవానికొఱముట్టు, ఔతిపనివాని పనిముట్టు. (శ.ర.)

దిరదిర=దిద్దిర. వి. ౧. తిరుగుటయందగుధ్వని కనుకరణము.

గీ. ధరణి దిరదిరఁ దిరుగుచందమునఁ దోఁచె. ఉ. రా. ౬. ౨౩౫.

దిరిసెనము=దిరిసెము. వి. (సం. శిరీషః. ప్రా. సిరిసో.) శిరీషము.†

సీ. దిరిసెనపూవంటితిన్ననిమై కేల నలమిన వాడుగా ననుచుఁ గొంకి. చంద్ర. ౫. ౭౫.

గీ...సన్న, విరిగి సోమింద గున్నంగి దిరిసెనంబు, మొదలుగాఁ గల్గు బహువిధభూరుహములు. హంస. ౪. ౧౧.

దిరిసెము=దిరిసెనము. శిరీషము†.

గీ. దిరిసెంపుఁబువ్వులఁ దెగడుదోర్వల్లక్రి, యుగ్గమునఁ గౌఁగిటి కొనరఁ జేర్చ. భా. రా. యు. ౧౬౬౯.

చ. దిరిసెపుఁబువ్వకంటెను మతింపఁగ మెత్తనై చాలఁ జిత్తముల్. పి. శకుం. ౨. ౩౭.

సీ...దిరిసెము గిరిసెము దిరిసెన మనఁ, జనునా శిరీషము...ఆం. భా. ౨. ౪౯.

దిద్దిర=దిరదిర. వి. తిరుగుటయందలిధ్వనికనుకరణము.

క. తరిఁగొండఁ దరుసఁ దరుసన్, దిరుగుడువడు సుదధిలోనఁ దీవ్రముగా ది,ద్దిరఁ దిరుగుచుఁ దరఁగలవడిఁ, దరతరమ సుపర్వసురభి దరికిం జేరెన్. హర. ౬. ౪౯.

ద్వి... కారాకుసుడిగాలి గడువడిఁ, ద్రిప్పుతీరున వాని దిద్దిర మింటఁ ద్రిప్పి. రం.రా.సుం. ౨౬౨ పా. ౧౫ పం.

దిలీపుఁడు. సం. వి. అ. పుం. ఒకసూర్యవంశపు రాజు.(అంశుమంతునికొడుకు.భగీరథునితండ్రి, షోడశమహారాజులలో నొకఁడు)

దిలీరము. సం.వి.అ.న.శిలీంధ్రము,పుట్టగొడుగు⚘.

దిల్ల(ము)=డిల్ల.వి.అధైర్యము, పిఱికితనము.(గ్రా) విణ. నిస్సత్త్వము, బలహీనము-(చూ.దిల్లవడు. జః దిల్లవడు.

దిల్లవడు. (√దిల్ల) అ. క్రి. శోకాదులచే దేహము బలహీనమగు.

క. ఉల్లము జల్లన దేహము, దిల్లవడఁగ ధృతి దలంక దెప్పర మొందన్. భా. రా. అర. ౨. ౨౫౬.

దివంగమము. సం. విణ. (అ.ఆ.అ.) ౧. స్వర్గగామి, ౨. ఆకాశగామి, ఆకాశమునకుఁ బోవునది, స్వర్గమునకుఁ బోవునది.

దివటి(టీ)=దివ్వటి.

సీ.దీవటీ దివ్వటి దివటీ పంజసఁగను గరదీపికాఖ్యలై పరఁగుచుండు. ఆం. భా. ౨. ౧౬౫.

దివము. సం.వి. అ. న-ఇందు ప్రకాశింతురు-౧. స్వర్గము.

చ. దివమునసుండి దేవతలు దివ్యము లైనని జాంశజన్మముల్,భువిఁ గలిగించి...ఉ.హరి. ౧౦. ౩౧౪.

౨. ఆకాశము. ౩. పగలు. ౪. వనము.

దివసకరము. సం. వి. అ. పుం. జిల్లేడు⚘.

దివసకరుఁడు. సం. వి.అ.పుం.సూర్యుఁడు.

దివసము. సం. వి. అ. పుం. న. -ఇందు ప్రకాశించును-౧. పగలు. ౨. అహోరాత్రకాలము. (దీనికి శాసనములయందు మువర్ణలోపము గానఁబడియెడి.)

దివసపడి=నిత్యపడి, ప్రతిదినము నీయవలసినపరిమాణవిశేషము.

వ...బోలవసమునం బెట్టిన ఎడ్లు 50 దివసపడి వోయంగలత్రిభువనాంకుశమున...దా. శా. ౧౦౧౨.

వ...ఇనుపఎడ్లు 50 దివసపడి వోయంగ్గల...దా. శా.౧౦౧౩.

దివసముఖము. సం=దినముఖము.

దివసముద్ర. సం=దినిక. (విల్యమ్స్.)

దివసవిగమము. సం.వి.అ.పుం.సాయంకాలము. మేఘ. ౨. ౧౬.

దివస్పతి. సం.వి.ఇ.పుం.స్వర్గాధిపతి,ఇంద్రుఁడు.

దివస్పృథివులు.సం.వి.ఈ.స్త్రీ.ద్వి. ౧.ఆకాశమును భూమియును.౨. స్వర్గమును భూమియును.

దివా. సం.అవ్య. పగలు. (దీనికి తెలుఁగున వ్యస్తప్రయోగము లేదు)

దివాంధ. సం. వి. ఆ. స్త్రీ-పగటియందు గ్రుడ్డియైనది-౧. తెలపాయిక,గబ్బిలము. ౨. ఆఁడుగ్రుడ్లగూబ.

దివాంధకి. సం.వి.ఈ. స్త్రీ. చుచుందరి,చుంచు.

దివాంధము. సం. విణ. (అ. ఆ. అ.) పగటగ్రుడ్డియైనది. వి.అ. పుం.ఉలూకము,గ్రుడ్లగూబ.

దివాంధిక. సం. వి. ఆ. స్త్రీ=దివాంధకి.

దివాకరము. సం. వి. అ. పుం. ౧. కాకి. ౨. జిల్లేడు⚘. ౩. ప్రొద్దుతిరుగుడుపువ్వు.

దివాకరుఁడు. సం. వి. అ. పుం. సూర్యుఁడు.

http://telugu305thesis.com

దివాకీర్తి. సం. వి. ఇ. పుం. ౧. చండాలుఁడు, మాలవాఁడు. ౨. నాపితుఁడు, మంగలి. ౩. ఉలూకము, గ్రుడ్లగూబ.

దివాచరము. సం. వి. అ. పుం. కోయిల.

దివాచరుఁడు. సం. వి. అ. పుం-పగటనే గ్రామమునఁ దిరుగఁ దగినవాఁడు-చండాలుఁడు, మాలవాఁడు.

దివాటనము. సం. వి. అ. పుం-పగటఁ ద్రిమ్మరునది-కాకి.

దివాణము. వి. (సం. దేవాయనమ్. ప్రా. దేవాణ. క. మ. దివాణ. హిం. దీవాన్.)

౧. రాజభవనము.

క. కుంభోద్భవుపాశమున ని,కుంభుదివాణమున భృంగి కులపతి గాఁగా. హర. ౫. ౯.

ద్వి. అడపకత్తెయుఁ దెల్లనాకు లందియ్య,వడిగఁ జిత్రాంగిదివాణంబుఁ జొచ్చి. ద్వి. శ. సా. ౧. ౩౮ పా. ౮ పం.

చ. చదువులపుట్టినిండ్లు శమసంపదయిక్కలు పుణ్యలక్ష్మికిన్, మొదలిదివాణముల్...భూసురోత్తములభూరిపవిత్రశరీరవల్లరుల్. పాండు. ౧. ౧౦౯.

౨. సభాస్థానము.

ఉ...పాండ్వుఁడు దివాణము న్నెఱయ నించినఁ బ్రేలెడుదుర్మదాంధులన్, బోఁడిమి మాన్చి... ఆము. ౨. ౭౭.

ఉ. వెన్నునికిన్ దివాణ మగువేంకటశైలముఁ జూచు వేడుకన్. ఘటికా. ౨. ౧౬౮.

దివాణపువారు=రాజుకొలువుకూటములోనివారు, రాజభృత్యులు.

చ. కొలుచు సమగ్రభంగి నొనఁగూడ దివాణపువారిచేతికాఁ,కలు· హొసిపోవఁగాఁ గటువుఁగాల మెఱుంగక... శుక. ౨. ౪౦౬.

దివాతనము. సం. విణ. (అ. ఈ. అ.) దివాభవము, పగటియందైనది.

దివానిశము. సం. వి. అ. న. రేయుంబవలు, అహోరాత్రము.

ఉ...తోయ్యలియున్ శశియున్ దివానిశం, బయ్యెడ నుండి రిట్లు మదనాహవమోహవశానురక్తులై. శశాం. ౩. ౧౧౪.

దివాభీతము. సం. వి. అ. పుం. ౧. కలువకొలను, కుముదాకరము. ౨. గ్రుడ్లగూబ.

దివాభీతి. సం. వి. ఇ. పుం-పగలు భయముకలది- ౧. ఘూకము, గ్రుడ్లగూబ. ౨. చోరుఁడు, దొంగ.

దివాభీతుఁడు. సం. వి. అ. పుం. చోరుఁడు, దొంగ.

దివామణి. సం. వి. ఇ. పుం. సూర్యుఁడు.

దివామధ్యము. సం. వి. అ. న. మధ్యాహ్నము.

దివావసానము. సం. వి. అ. న. దినాంతము, సాయంకాలము.

దివావసువు. సం. వి. ఉ. పుం. ౧. సూర్యుఁడు ౨. జిల్లేడు.

దివాశయము. సం. విణ. (అ. ఆ. అ.) పగలు నిద్రించునది.

దివాస్వప్నము. సం. వి. అ. పుం. ౧. పగటి నిద్ర. ౨. పగటికల.

దివాస్వాపము. సం. విణ. (అ. ఆ. అ.) పగలు నిద్రించునది. వి. అ. పుం. ౧. పగటినిద్ర. ౨. గ్రుడ్లగూబ.

దివి. సం. వి. వ్. స్త్రీ. (ఆంధ్రనామసంగ్రహమతమున తద్భవము.) ౧. స్వర్గము; ఆకాశము.

గీ. కృష్ణరాయలతో దివి కేఁగ లేక, బ్రతికి యున్నాఁడ జీవచ్ఛవంబు నగుచు. పెద్దన చాటువు.

గీ...నింగి,దివి మొగులుదారి...గాడ్పుతంద్రన [illegible]...ఆం. సం. దేవ. ౨౧.

http://telugutthesis.com

(గరుత్మంతుఁడు) గీ. ఇది సునిశ్చిత మని దివి
కేఁగె... హరి. ఉ. ౪. ౨౨౧.

౨. దినము, పగలు. ౩. పుం. చాసము, పాలపిట్ట.

దివిజుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) స్వర్గమునఁ బుట్టినవాఁడు. వి. అ. పుం. దేవత, వేల్పు.

దివిదారికొ(ర్కొ)మ్ము. వి. రెండు జింకకొమ్ములు జతచేసి ఏర్పఱిచినఆయుధవిశేషము, సింగోటు.

సీ. జింకకొమ్ములు రెండు చేర్చి యుగ్గు లమర్చి
డాకేలఁ బూన నొడ్డగనఁ బొడువ, సంగతి
గలయది సింగోటు యనఁగను దివిదారికొమ్ము
నాఁ దేజరిల్లు. ఆం. భా. ౨. ౨౦౫.

(చూ. ఒడ్డగ. ఇట్లే శ్రా, శ. ర.—కాని ఈపద్యమున పర్యాయపదమధ్యమున అర్థవివరణవాక్యము కలదు. ఇది కోశశైలీవిరుద్ధము. కావున "...డాకేలఁ బూని యొడ్డఁగను బొడువ," అని వైభాషార్ణవపాఠము సవరించుట యుక్త మని తోఁచెడిని. ఒడ్డఁగను=ఒడ్డుటకును. ఇంకను విచార్యము.)

కం. చను సింగోట దివిదార్కొ, మ్మన శృంగ
యుగళికిసమాఖ్యలుఁగా... ఆం. పద. పరి. ౫౪.

దివియ=దివ్వ, దివె, దివ్వియ, దివ్వె, దీవె, దీవియ. వి. (సం. దీపికా. ప్రా. దీవియా.) దీపము,

గీ. దివ్వె దివ్వియ దివె దీవె దివియ దీప్తి యయన
దీపాహ్వయంబు... ఆం. భా. ౨. ౧౫౪.

ఉ. సరసిక చారవిందరుచి నవ్వెడుకన్నులచాయ
చుక్కలన్, దివియల మాయఁజేయ నలు
దిక్కుల ప్రెక్కలపేర పొద్పుయ్యాదవక
రకైరవంబులకతంబునఁ గంటి మురారిభా
స్కరున్. ఉ. హరి. ౪. ౧౭౦.

సీ. ఆకాశవీథియం దవతంసరత్నంబు నబ్జాండ
గృహంబునందు దివియ. గీ. యగుచు శాలా
తపము జగం బాక్రమింప, భానుబింబంబు
పొడిచె... కాశీ. ౩. ౨౩౯.

చూ: దివియకంబము, దివియకోల, దివియలవాఁడు.

దివియకంబము=దివెకంబము, దివ్వెకంబము. వి. (దివియ+కంబము.) దీపస్తంభము.

గీ. సప్తపాతాళనాగేంద్రచంద్రముఖులు, ఫణ
మణిజ్యోత్స్న దివియకంబము లగుదురు.
భీమ. ౩. ౬౨.

క. అని యిట్లు దివియకంబము, జనవినుతరస
ప్రసంగసంగతరచనా, జనితకథామధుధార
ల, మనుజేంద్రుని చెవులఁ జవులు మరగించెఁ
దగన్. విక్ర. ౬. ౧౩౭.

దివియకోల=దివ్వెకోల. వి. (దివియ+కోల.) దివ్వటీ.

చ. కడుఁ బెనుమంటలైనయుదకంబు తొలంకున
వారిబిందువుల్, మిడిసి సమీపభూజముల
మీఁద వెసం బడి మండుచుండ నెక్కు
డురభసంబుతో దివియకోలలకైవడి భంగ
సంగతిన్, బొడమిన ఫేనముల్ మెఱసె...
వి. పు. ౪. ౧౫౫.

దివియలవాఁడు. వి. (√దివియ) దీపము పట్టుకొన్నవాఁడు.

క. చవుదంతి వియన్నదిఁ గ్రొనవగాహ మొనర్చి
చల్లునలవమథులొ నా, దివియలచుక్కలచేఁ
దగ, దివియలవారిఁ గొని యపుడు తెగువఁ
దలారుల్. పారం. ౩. ౨౪.

దివివెలయాలు. యి. వి. దేవవేశ్య.

సీ. దివివెలయాలికై తెగునన్నదమ్ములం దగ్ర
జుఁ గాల్ద్రొక్కినట్టిజంత. చం. రా. ౨. ౫౪.

దివిషదుఁడు సం. వి. ద్. పుం. దేవత, వేల్పు.

దివిష్ఠుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. అంతరిక్షమం దుండువాఁడు. ౨. స్వర్గమందుండువాఁడు.

దివిస్పృక్కు. సం. విణ. (క్) ఆకాశమును తాఁకునది, మిన్నంటునది. ఆము. ౩. ౭౩.

[illegible] దిగు.

http://telugutthesis.com

క. మగలయిలువరుసఁ గలపెను,దగవరు లొకఁ
డొకఁ డొకొక్కతనయురుచిరశ్రా, ర్యగతి
నుతిఁ జెంద ఘనకీ,ర్తిగ నలరం గలరు ద్రోవ
దివ రక్రమతన్. రాఘవ. ౨. ౯౯.

దివె=దివియ.

ఉ. ఇక్కడఁ గ్రొమ్మెఱుంగుదివె లిక్కడఁ గేతకి
గంధవైభవం, బిక్కడ భూరిగర్జితములు...
భర్గ. ౨. ౯౩. ఆం. భా. ౨. ౧౬౪.

జః దివెకంబము, దివెగూఁడు, దివెదారికొమ్ము,
దివెలు, దివెలపండువ.

దివెకంబము=దివియకంబము. (√దివె)

వ...పైఁడికొప్పెరలు వెండికొప్పెరలు...వెండి
దివెకంబంబులు...ప్రబంధ. ౬౦౫.

చ...కుఱంగటఁ బడిగంబుఁ గంచుదివెకంబము
గల్గినపట్టెమంచ ముత్కటరుచి నించమించు
రతిధామము...శుక. ౪. ౨౨.

దివెగూఁడు. వి. (దివె+గూఁడు.) దీపపుగూఁడు.

సీ. తెల్లజిల్లెడువేఱుపిల్లారి దివెగూఁడు గాజుటు
ద్దము కావుకరవటంబు. బహు. ౫. ౧౨౯.

దివెదారికొమ్ము. వి. (దివె+దారి+కొమ్ము) దా
సరులదీపస్తంభము. (శ. ర.) భజన మొ. వాని
లో అనేకదీపము లుంచెడిదీపస్తంభము.

సీ. దివెదారికొమ్ము దోల్తిత్తియు జోడమ్ము మెడ
మీఁదిమొగలాకుగొడుగు దనర. ఆము.
౬. ౬.

దివెల=దివ్వెల.వి. (√దివె.) దీపావళ్యమావాస్య,
దివెలపండువ.

క. ఎడ లేదు దివెల నడుమ నెగడుచుఁజ మీ
పురముఁ జేరఁగా లేమా...చెన్న. ౩.౧౬౪.

క. ఓయప్ప నీవు బావయుఁ, బాయక నాతోడ
దివెలపండువ కిటు రమ్మా ...చెన్న. ౩.
౧౫౧.

దివోకసము. సం. వి. స. పుం=దివౌకసము.
(మే. ని.)

దివోకసుఁడు. సం=దివౌకసుఁడు. (మే. ని.)

దివోకుఁడు. సం=దివౌకసుఁడు.

దివోదాసుఁడు సం. వి. అ. పుం. రిపుంజయుఁ
డను మనువంశపురాజు.

దివోద్భవ. సం. వి. ఆ. స్త్రీ. ఏలకి 🌳.

దివౌకసము. సం. వి. స. పుం. ౧. చాతకము,
వానకోయిల. ౨. పక్షి.

దివౌకసుఁడు. సం. వి. స. పుం. -స్వర్గము ని
వాసముగాఁ గలవాఁడు- దేవత,వేల్పు.

దివౌకుఁడు. సం=దివౌకసుఁడు.

దివ్య=దివియ.

వ...ఇనుపయెద్దు ౫౦ వాలవుదివ్యకు చేకొన్న
వాడ్డుమ...దా. శా. ౧౧౭౦.

...దివ్య[తప్పి]న శ్రీభీమేశ్వరమహాదేవరయా
న...దా. శా. ౧౧౭౪.

జః దివ్యాలుపుఁబ్రువ్వ, మొ.

దివ్యా. సం. వి. ఆ. స్త్రీ. ౧. ఆమలకి, ఉసిరిక🌳.
౨. వంధ్యాకర్కోటకి, గొడ్డుకాఁకర🌳. ౩.
శతావరి,పిల్లపీఁచర🌳. ౪. మహామేద🌳. ౫.
బ్రాహ్మి 🌳. ౬. స్థూలజీరకము,పెద్దజీలకఱ్ఱ. ౭.
తెల్లగటిక 🌳. ౮. హరీతకి,కరక 🌳. ౯. పుర
యనుగంధద్రవ్యము. (కల్ప.) ౧౦. నాయి
కాభేదము. ఉదా:-దివ్యా=శచి, మొ. అదివ్యా=
వాసవదత్త, మొ. దివ్యాదివ్యా=సీత, మొ.

దివ్యగంధ. సం. వి. ఆ. స్త్రీ. పెద్దయేలకి 🌳.

దివ్యగంధము. సం. వి. అ. పుం. గంధకము. ౨.
లవంగము 🌳.

దివ్యగాయనుఁడు. సం.వి.అ.పుం.గంధర్వుఁడు

http://sanskritebystrar.com/

దివ్యచక్షువు. సం. విణ. (స్) ౧. దివ్యదృష్టి గలవాఁడు. ౨. అంధుఁడు, గ్రుడ్డివాఁడు. ౩. మంచికన్నులు గలవాఁడు. వి. స్. పుం. ౧. మర్కటము, కోఁతి. ౨. సుగంధవిశేషము. న. అలౌకికవస్తుదర్శనసమర్థ మగుజ్ఞానము.

దివ్యజ్ఞానము. సం. వి. అ. న. అలౌకికవస్తుదర్శనసమర్థ మగు తెలివి; అతీంద్రియజ్ఞానము.

దివ్యదర్శి. సం. విణ. (న్. నీ. న్.) అతీంద్రియ మగువిషయములను దర్శించువాఁడు.

దివ్యదృక్కు. సం. విణ. (శ్) అతీంద్రియవిషయములను జూచువాఁడు, దివ్యదృష్టి కలవాఁడు. వి. శ్. పుం. దైవజ్ఞుఁడు, జోస్యుఁడు. (విల్యమ్స.) శ్. స్త్రీ. దివ్యదృష్టి.

దివ్యదోహదము. సం. విణ. (అ. ఆ. అ.) ఉపయాచితకము, అభీష్టసిద్ధికై దేవతల కర్పింపఁబడునది. (పశ్వాది.)

శ్లో. యద్దీయతే తు దేవేభ్యో మనోరాజ్యస్య
సిద్ధయే, ఉపయాచితకం దివ్యదోహదం త
ద్విదుర్బుధాః. హారావళి. (కల్ప.)

దివ్యనది. సం. వి. ఈ. స్త్రీ. ఆకాశగంగ.

దివ్యపుష్ప. సం. వి. ఆ. స్త్రీ. మహాద్రోణ ‡. (కల్ప.)

దివ్యపుష్పము. సం. వి. అ. పుం. కరవీరము, గన్నేరు‡. (కల్ప.)

దివ్యపుష్పిక. సం. వి. ఆ. స్త్రీ. ఎఱ్ఱపువ్వుల జిల్లేడు‡.

దివ్యము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. స్వర్గమునఁ బుట్టినది. ౨. స్వర్గమందయినది. ౩. ఆకాశమునఁ బుట్టినది. ౪. మనోజ్ఞము, ఇంపయినది. ౫. ప్రకాశించునది. ౬. లోకాతీతము, అమానుషము. (ఉదా: దివ్యదర్శి, దివ్యదృష్టి, మొ.) వి. అ. పుం. ౧. ఉత్పాతభేదము ([illegible]ము.) ౨. గుగ్గిలము‡. ౩. యవలు‡. న. ౧. లవంగము‡. ౨. హరిచందనము‡. ౩. గంగాజలాదులను స్పృశించి చేయుశపథభేదము, ఖాస. (వాచ.) ౪. (వ్యవహార) వాదిప్రతివాదులం దొకఁడును సాక్ష్యాదిప్రమాణములను చూపలేనప్పుడు తత్త్వనిర్ణయమునకై చేయవలసినతులాదిపరీక్షారూపదివ్యప్రమాణము. (ఇది తులాదివ్యము, అగ్నిదివ్యము, జలదివ్యము, విషదివ్యము, కోశదివ్యము అని పంచవిధము.) ౫. ఆకాశమునుండి వచ్చుజలము. (ఇది ధారాజము, కరకాజము, తౌషారము, హైమము అని చతుర్విధము.) ౬. సాతపవర్షస్నానము, ఎండకాయునపుడు కురియువర్షములో చేయుస్నానము.

దివ్యరత్నము. సం. వి. అ. న. చింతామణి.

దివ్యరథము. సం. వి. అ. పుం. వ్యోమయానము, విమానము.

దివ్యరసము. సం. వి. అ. పుం. పాదరసము.

దివ్యసరిత్తు. సం. వి. త్. స్త్రీ. ఆకాశగంగ.

దివ్యసారము. సం.వి.అ.పుం. సాలము, మద్ది‡.

దివ్యస్త్రీ. సం. వి. ఈ. స్త్రీ. ౧. దేవతాస్త్రీ. ౨. అప్సరస, అచ్చర.

ఇట్లే: దివ్యనారి, మొ.

దివ్యాంగన. సం. వి. ఆ. స్త్రీ = దివ్యస్త్రీ.

దివ్యాంశువు. సం. వి. ఉ. పుం. సూర్యుఁడు.

దివ్యాఋపుఁ (ర్పుఁ) బ్రువ్వ (బురువు). వి. (√దివ్య.) దీప మార్పెడిఒకజాతిపురుగు; దీప మార్పుట కుపయోగించుచోరసాధనవిశేషము.

గీ. గ్రువ్వ గ్రద్ద దివ్యాఋపుఁబ్రువ్వ గూబ,
యిల్లు సొచ్చిన శాంతి సేయింప వలయు.
భార. అను. ౪. ౧౧౮.

గీ. నల్లదట్టిసబిల్ల కన్నంపుఁగత్తి, బూది దివ్యా
[illegible] విను మూఁడుఁగ్రోవి, తోలునిచ్చెన

మొదలు ముందుగ ధరించి. ప్రబంధ.౭౫౯. (దివ్వార్పుపురువు. ముద్రి.)

ద్వి. ఇఘుముఁ గన్నపుఁగత్తి యొడదట్టిలోనఁ, బొసఁగినదివ్యార్పుఁబ్రువ్వులక్రోవి. ద్వి. పరమ. ౬. ౪౧౫. (దివ్యార్పుఁబ్రువ్వులక్రోవి=దీపమార్పెడిపురువు లుంచుగొట్టము.)

దివ్యాసనము. సం. వి. అ. న. (యోగ.) ఆసనభేదము.

దివ్యుఁడు. సం. వి. అ. పుం. ౧. దేవత, వేల్పు. ౨. యముఁడు. ౩. నాయకభేదము (నాయకుఁడు_దివ్యుఁడు, అదివ్యుఁడు, దివ్యాదివ్యుఁడు అని ముత్తెఱఁగులు. ఉదా:- దివ్యుఁడు=ఇంద్రుఁడు, మొ. అదివ్యుఁడు=మాధవుఁడు, మొ. దివ్యాదివ్యుఁడు=రాముఁడు, మొ.)

దివ్యోపపాదుకుఁడు. స. వి. అ. పుం. -అయోనిసంభవుఁడు- దేవత, వేల్పు.

దివ్యౌఘుఁడు. సం. వి.అ.పుం. గురువిశేషము.

శ్లో. మహాదేవో మహాకాలః త్రిపుర శ్చైవ
భైరవః,దివ్యౌఘాగురవఃప్రోక్తాః...(కల్ప.)

దివ్యౌషధి. సం. వి. ఇ. స్త్రీ. ౧. మనశ్శిల. ౨. దివ్యమైనయోషధి.

దివ్వటి(టీ)=దివటి, దీవటి. వి. (సం. దీపయష్టిః. ప్రా. దీవఅట్టి, దీవట్ఠి. క. దీవటి.) కరదీపిక, ఇనుపసలాకకు గుడ్డలు చుట్టి ముట్టించెడి దీపము.

సీ. ఒడలిమేల్రవణంపుటొరపుమానికములు మలయుదివ్వటులతో మాఱ్వెలుంగ. అచ్చ. రా. సుం. ౧౧. (దివ్వెలలతో. ముద్రి.)

సీ. నలువంకలను నిండి నవనభోమణికాంతి సెడలేక దివ్వటు లెసకమెసఁగ.ఉ.రా.౬.౪౪.

సీ. హాటకోన్నతకాంతపాతులద్యుతి మించుదివ్వటీ ల్వెనవేల్ తేజరిల్ల [illegible]

గీ. పఱపుటంగడివీథు లేర్పఱచి కొంచె,పాటి నడగని సెక్కి యాపాలె మెల్ల, విడియనియమించి తిరిగె వేవేలుదివ్వ,టీలవెలుఁగున సంగీతమేల మమర. కువల. ౨. ౧౫.

దివ్వటీలవాఁడు=దివ్వెలవాఁడు.

చ. నరవర వింటివే బసవనాథునియల్లునిసన్నిధానమం, దిరువురు పూరుషోత్తము లహీనబలాఢ్యులు దివ్వటీలవా, రరుదుగ నున్నవారు...చెన్న. ౫. ౪.

జః దివ్వటీఁడు.

దివ్వటీఁడు. వి. (దివ్వటి+ఈఁ^{5}+డు.) దీపముపట్టుకొనువాఁడు.

ద్వి. జాలవారిని దివ్వటీలను బల్లగోలలవారిని గుడిపూజరులను. బస. పు. ౩.౫౧౦ పం.

ద్వి. మడివాలు మడివాలు మాచదేవయ్య, కడమలనంబి చొప్పడ దివ్వటీఁడు. బస. పు.౨. ౪౬౬ పం.

దివ్విய=దివియ.

ఆం. భా. ౨. ౧౬౪.

జః దివ్వియకంబము, దివ్వియకోల.

దివ్వియకంబము=దివియకంబము. వి. (√దివ్విय.) దీపస్తంభము.

క. అయ్య యవుఁగాక యంచును, దియ్యమెసఁగ రాజుఁ జూచి దివ్వియకంబం, బియ్యకొని...విక్ర. ౬. ౪౦.

దివ్వియకోల=దివ్వెకోల. వి. కాష్ఠదీపిక.

సీ. జుంజుము దుందురు సురుడు దివ్వియకోలయనఁ గాష్ఠదీపికాహ్వయము చెలఁగు. ఆం. భా. ౨.౧౬౫.(ప్రాఁత ప్రతిపా.దివ్వెనకోల. చి. ని. బ్రౌ. వ్రాఁతప్రతులపా.)

దివ్వె=దివియ. వి. (సం.దీపః.ప్రా.దీవీ.) దీపము.

చ.రవి యనుదివ్వెఁ గేతువుచెఱంగున మూసి... [illegible] ౧౨.

దివ్యచక్షువు. సం. విణ. (స్) ౧. దివ్యదృష్టి గలవాఁడు. ౨. అంధుఁడు; గ్రుడ్డివాఁడు. ౩. మంచికన్నులు గలవాఁడు. వి. స్. పుం. ౧. మర్కటము, కోఁతి. ౨. సుగంధవిశేషము. న. అలౌకికవస్తుదర్శనసమర్థ మగుజ్ఞానము.

దివ్యజ్ఞానము. సం. వి. అ. న. అలౌకికవస్తుదర్శనసమర్థ మగు తెలివి; అతీంద్రియజ్ఞానము.

దివ్యదర్శి. సం. విణ. (న్. నీ. న్.) అతీంద్రియ మగువిషయములను దర్శించువాఁడు.

దివ్యదృశుఁ. సం. విణ. (శ్) అతీంద్రియవిషయములను జూచువాఁడు, దివ్యదృష్టి కలవాఁడు. వి. శ్. పుం. దైవజ్ఞుఁడు, జోస్యుఁడు. (విల్యము.) శ్. స్త్రీ. దివ్యదృష్టి.

దివ్యదోహదము. సం. విణ. (అ. ఆ. అ.) ఉపయాచితకము, అభీష్టసిద్ధికై దేవతల కర్పింపఁబడునది. (పశ్వాది.)

శ్లో. యద్దీయతే తు దేవేభ్యో మనోరాజ్యస్య
సిద్ధయే, ఉపయాచితకం దివ్యదోహదం త
ద్విదుర్బుధాః. హారావళి. (కల్ప.)

దివ్యనది. సం. వి. ఈ. స్త్రీ. ఆకాశగంగ.

దివ్యపుష్ప. సం. వి. ఆ. స్త్రీ. మహాద్రోణ †. (కల్ప.)

దివ్యపుష్పము. సం. వి. అ. పుం. కరవీరము, గన్నేరు †. (కల్ప.)

దివ్యపుష్పిక. సం. వి. ఆ. స్త్రీ. ఎఱ్ఱపువ్వుల జిల్లేడు †.

దివ్యము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. స్వర్గమునఁ బుట్టినది. ౨. స్వర్గసంబంధ మయినది. ౩. ఆకాశమునఁ బుట్టినది. ౪. మనోజ్ఞము, ఇంపయినది. ౫. ప్రకాశించునది. ౬. లోకాతీతము, అమానుషము. (ఉదా: దివ్యదర్శి, దివ్యదృష్టి, మొ.) వి. అ. పుం. ౧. ఉత్పాతభేదము

ము.) ౨. గుగ్గిలము †. ౩. యవలు †. న. ౧. లవంగము †. ౨. హరిచందనము †. ౩. గంగాజలాదులను స్పృశించి చేయుశపథభేదము, బాస. (వాచ.) ౪. (వ్యవహార) వాదిప్రతివాదులం దొకఁడును సాక్ష్యాదిప్రమాణములను చూపలేనప్పుడు తత్త్వనిర్ణయమునకై చేయవలసినతులాదిపరీక్షారూపదివ్యప్రమాణము. (ఇది తులాదివ్యము, అగ్నిదివ్యము, జలదివ్యము, విషదివ్యము, కోశదివ్యము అని పంచవిధము.) ౫. ఆకాశమునుండి వచ్చుజలము. (ఇది ధారాజము, కరకాజము, తౌషారము, హైమము అని చతుర్విధము.) ౬. సాతపవర్ష స్నానము, ఎండ కాయునపుడు కురియువర్షములో చేయుస్నానము.

దివ్యరత్నము. సం. వి. అ. న. చింతామణి.

దివ్యరథము. సం. వి. అ. పుం. వ్యోమయానము, విమానము.

దివ్యరసము. సం. వి. అ. పుం. పాదరసము.

దివ్యసరిత్తు. సం. వి. త్. స్త్రీ. ఆకాశగంగ.

దివ్యసారము. సం. వి. అ. పుం. సాలము, మద్ది †.

దివ్యస్త్రీ. సం. వి. ఈ. స్త్రీ. ౧. దేవతాస్త్రీ. ౨. అప్సరస, అచ్చర.

ఇశ్లే: దివ్యనారి, మొ.

దివ్యాంగన. సం. వి. ఆ. స్త్రీ = దివ్యస్త్రీ.

దివ్యాంశువు. సం. వి. ఉ. పుం. సూర్యుఁడు.

దివ్యాఱుపుఁ (ర్పుఁ) బ్రువ్వ (బురువు). వి. (√దివ్య.) దీప మార్పెడిఒకజాతిపురుగు; దీప మార్పుట కుపయోగించుచోరసాధనవిశేషము.

గీ. గ్రువ్వ గ్రద్ద దివ్యాఱుపుఁబ్రువ్వ గూబ,
యిల్లు సొచ్చిన శాంతి సేయింప వలయు.
భార. అను. ౪. ౧౧౯.

గీ. నల్లదట్టిసబిల్ల కన్నంపుఁగత్తి, బూది దివ్యా
ర్పుఁబురువు నిసు మూఁదుఁగ్రోవి, తోలునిచ్చెన

మొదలు ముందుగ ధరించి. ప్రబంధ. ౭౫౯.
(దివ్వార్పుపురువు. ముద్రి.)

ద్వి. ఇరుముఁ గన్నపుఁగత్తి యొడదట్టిలోనఁ,
బొసఁగినదివ్వార్పుఁబుర్వులక్రోవి. ద్వి. పరమ. ౬. ౮౧౫. (దివ్వార్పుఁబుర్వులక్రోవి=దీపమార్పెడిపురువు లుంచుగొట్టము.)

దివ్యాసనము. సం. వి. అ. న. (యోగ.) ఆసనభేదము.

దివ్యుఁడు. సం. వి. అ. పుం. ౧. దేవత, వేల్పు. ౨. యముఁడు. ౩. నాయకభేదము (నాయకుఁడు_దివ్యుఁడు, అదివ్యుఁడు, దివ్యాదివ్యుఁడు అని ముత్తెఱఁగులు. ఉదా:- దివ్యుఁడు=ఇంద్రుఁడు, మొ. అదివ్యుఁడు=మాధవుఁడు, మొ. దివ్యాదివ్యుఁడు=రాముఁడు, మొ.)

దివ్యోపపాదుకుఁడు. స. వి. అ. పుం. -అయోని సంభవుఁడు- దేవత, వేల్పు.

దివ్యౌఘుఁడు. సం. వి.అ.పుం. గురువిశేషము.

శ్లో. మహాదేవో మహాకాలః త్రిపుర శ్చైవ
భైరవః,దివ్యౌఘాఃగురవఃప్రోక్తాః...(కల్ప.)

దివ్యౌషధి. సం. వి. ఇ. స్త్రీ. ౧. మనశ్శిల. ౨. దివ్యమైనయోషధి.

దివ్వటి(టీ)=దివటి, దీవటి. వి. (సం. దీపయష్టిః. ప్రా. దీవఅట్టి, దీవట్ఠి. క. దీవటి.) కరదీపిక, ఇనుపసలాకకు గుడ్డలు చుట్టి ముట్టించెడి దీపము.

సీ. ఒడలిమేల్రవణంపుటొరపుమానికములు మ
లయుదివ్వటులతో మార్వెలుంగ. అచ్చ. రా. సుం. ౧౧. (దివ్వెలలతో. ముద్రి.)

సీ. నలువంకలను నిండి నవనభోమణికాంతి నెడ
లేక దివ్వటు లెసకమెసఁగ. ఉ. రా. ౬. ౮౮.

సీ. హాటకోన్నతకాంతపాటలద్యుతి మించుది
వ్వటీ ల్వ్యేనవేల్ తేజరిల్ల

గీ. పటుపుటంగడివీథు లేర్పఱచి కొంచె,పాటి
నడగని నెక్కి- యాపాలె మెల్ల, విడియ
నియమించి తిరిగ వేవేలుదివ్వ,టీలవెలుఁగున
సంగీతమేల మమర. కువల. ౨. ౧౫.

దివ్వటీలవాఁడు=దివ్వెలవాఁడు.

చ. నరవర వింటివే బసవనాథునియల్లునిసన్ని
ధానమం, దిరువురు పూరుషోత్తము లహీన
బలాఢ్యులు దివ్వటీలవా, రరుదుగ నున్న
వారు...చెన్న. ౫. ౮.

జః దివ్వటీఁడు.

దివ్వటీఁడు. వి. (దివ్వటి+ఈఁ^{5}+డు.) దీపము పట్టుకొనువాఁడు.

ద్వి. జాలవారిని దివ్వటీలను బల్ల,గోలలవారిని
గుడిపూజరులను. బస. పు. ౩.౫౧౦ పం.

ద్వి. మడివాలు మడివాలు మాచదేవయ్య, కడ
మలనంబి చొప్పడ దివ్వటీఁడు. బస. పు.౨. ౮౬౬ పం.

దివ్వియ=దివియ.
ఆం. భా. ౨. ౧౬౮.
జః దివ్వియకంబము, దివ్వియకోల.

దివ్వియకంబము=దివియకంబము. వి. (√దివ్వియ.) దీపస్తంభము.

క. అయ్యా యవుఁగాక యంచును, దియ్యమె
సఁగ రాజుఁ జూచి దివ్వియకంబం, బియ్య
కొని...విక్ర. ౬. ౮౦.

దివ్వియకోల=దివ్వెకోల. వి. కాష్ఠదీపిక.

సీ. ఝుంఝుము దుందురు సురడు దివ్వియకోల
యనఁ గాష్ఠదీపికాహ్వయము చెలఁగు. ఆం. భా. ౨.౧౬౫.(ప్రాఁతప్రతిపా.దివ్వెవకోల. చి. ని. బ్రౌ. వ్రాఁతప్రతులపా.)

దివ్వె=దివియ. వి. (సం.దీపః.ప్రా.దీవీ.) దీపము.

చ.రవి యనుదివ్వెఁ గేలువుచెలంగున మాపి...
ఆము. ౨. ౧౩.

http://telugutthesis.com

క...దివ్వెలు నలుదిక్కులందుఁ దేజము లెసఁగన్. బ్రహ్మో. ౪. ౧౩౨ పా.

దివ్వెలవాఁడు=దివ్వటీలవాఁడు.

చ...ఓ,యనఘ భవత్సమీపగతులై తగుదివ్వెలవారి నిద్దఱన్, ననుఁ గొలువంగఁ బంపుము ...చెన్న. ౫. ౬.

జ: దివ్వెకంబము, దివ్వెకోల, దివ్వెల, దివ్వెలయమాస, దివ్వెలెత్తు, దివ్వెసుడి.

దివ్వెకంబము=దివియకంబము, దీవియకంబము. (√దివ్వె.) దీపస్తంభము.

గీ. గంటు మాకులుఁ గొని దివ్వెకంబ మింత,యెనయఁ గూర్చుండి యాపూర్ణిమేందువదన. శుక. ౪. ౩౧. విక్ర. ౬. ౩౭.

దివ్వెకోల=దివియకోల, దివ్వియకోల. వి. (√దివ్వె) దివ్వటీ.

ద్వి. ఆలీల కొఱవిదయ్యంబుల దివ్వె,కోలలవారిఁ గాఁ గొని గస్తుదిరిగి. ద్వి. హరిశ్చ. ఉ. ౧౬౬౮ పం.

దివ్వెల=దివెల, దివ్వెలయమాస. వి. (√దివ్వె.) దీపావళ్యమావాస్య.

క. మాదాయాదులు బంధువు,లాదివ్వెల కాత్తసుతల నల్లుండ్రను స,మ్మోదమునఁ దోడితెత్తురు...చెన్న. ౩. ౧౬౩.

దివ్వెలయమాస=దివ్వెల. వి. (√దివ్వె.) దీపావళ్యమావాస్య.

ఉ. మా సరివారు దివ్వెలయమాసకు సల్లుర నాఁడుబిడ్డలన్, వాసి యెసంగఁ దోకొనుచు వచ్చుచు నుండిరి...చెన్న. ౩. ౧౪౪.

దివ్వెలెత్తు. అ. క్రి.(√దివ్వె.)దీపములు పెట్టు.

గీ. దివమునను సంజకడ యంచు దివ్వెలెత్తు. శుక. ౨. ౫౬౧.

దివ్వెసుడి. వి. (√దివ్వె.) గోడయందు దీపము పెట్టుఁగూడు. (శ.ర.) దీపము [illegible] కొయ్య, మొ. వానితో చేసినసాధనము. (బ్రౌ.) (వా.) ఈదీపము ఆదివ్వెసుడిమీఁద పెట్టుము. దివ్వెసుడి విఱిగి క్రింద పడినది.

దిశ. సం. వి. ఆ. స్త్రీ. దిక్కు, కడ.

దిశత్. సం. (శతృ) ౧. ఇచ్చుచున్న. ౨. ఉపదేశించుచున్న. ౩. నిర్దేశించుచున్న. ౪. ఆజ్ఞాపించుచున్న.

దిశాగజము సం=దిగ్గజము.

దిశాదిశి. సం. వి. ఇ. న? ఒకానొకరాగము.

ఉ. భైరవి నాట తోడి సిరిపాళి దిశాదిశి దేశి మారువా,గౌరి బిళాహురీ...చెన్న. ౨. ౨౩౬. (ఇది సంస్కృతనిఘంటువులలోఁ గానరాదు. ఇంకను విచార్యము.)

దిశాపట్టము. క్రి. విణ. (క. దిశాపటు=పాఱిపోవుట.)దిక్కులకు పాఱునట్లుగా,చెల్లా చెదరగునట్లుగా.

శా. పాళిం బాఱఁగఁ దోలి యంతకు దిశాపట్టంబు గారించి పూ,ర్వాశాధీశ్వరు వెన్నడింజని...ఉ. హరి. ౧. ౯౧. (దశాపట్టంబు గావించి. ప్రాఁత ప్రతిపా.)

క...అతఁ డేఁగె మును దిశాపట్టముగాన్. ఉ. హరి. ౧. ౯౮. (దశాపట్టముగాన్.ముద్రి.)

దిశాపాలుఁడు సం=దిక్పాలుఁడు.

దిశ్యమానము. సం.విణ. (అ.ఆ.అ) ౧. ఇయ్యఁబడుచున్నది. ౨. నిర్దేశింపఁబడుచున్నది. ౩. ఆజ్ఞాపింపఁబడుచున్నది. ౪. ఉపదేశింపఁబడుచున్నది.

దిశ్యము. సం. విణ. (అ. ఆ. అ) ౧. దిక్కునందు పుట్టినది. ౨. దిక్కునం దున్నది.

దిష్టము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కథితము, చెప్పఁబడినది; ఉపదేశింపఁబడినది. ౨. నిర్దిష్టము. నిర్దేశింపఁబడినది. ౩. ఇయ్యఁబడినది. ౪.

ఆజ్ఞాపింపఁబడినది. వి. అ. పుం. ౧. కాలము, సమయము. ౨. ప్రానిపసుపు. న. ౧. భాగ్యము. ౨. నిర్దేశము, ఏర్పాటు. ౩. ఆదిష్టము, ఆజ్ఞ.

శ్లో. వహామ సర్వే వివశా యస్య దిష్టం... భాగ. ౫. ౧. ౧౧.

దిష్టాంతము. సం. వి. అ. పుం. ౧. మరణము, చావు. ౨. భాగ్యనాశనము.

దిష్టి. సం. వి. ఇ. స్త్రీ. ౧. కథనము, చెప్పుట. ౨. ఉపదేశము. ౩. ఉత్సవము. ౪. భాగ్యము. ౫. హర్షము, సంతోషము. ౬. ఏర్పాటు. ౭. పరిమాణము, కొలఁత.

దిష్ణువు. సం. వి. ఉ. పుం. దాత, ఇచ్చువాఁడు.

దిసంత(తుల)డుచు. స. క్రి. (దిసంతు + అడుచు) నిందించు.

సీ. ఇచ్చకం బాడిన హితమాను విభునికి మత్రి దిసంతడిచిన మనసు విఱుగు. నీతిసీ. ౯౨.

మ. అదిగో తల్లిఁ గడుం దిసంతడిచి...పరమ. ౩. ౨౭౧ (శ. ర. పా 'తల్లిని జాల దూరుచును' ముద్రి.)

శా. పంకేజాతములన్ దిసంతులడుచున్ బాలామణీపాదముల్. విజ. వి. ౨. ౧౬. (ఇట ఔపమ్యవాచకము.)

దిసంతు. వి. అపవాదము, నింద.

సీ... దిసంతు సడి రోయి రోఁత... అపవాద సంఘము యలరుచుండు. ఆం. భా. ౧. ౧౧౫.

జః దిసంతడుచు, దిసంతుకొట్టు.

దిసంతు(లు)కొట్టు. స. క్రి. (దిసంతు + కొట్టు.) దూఱు, దూషించు, నిందించు.

ఉ. పట్టఁగలేమి కొండొరులఁ బల్కుఁ జాల దిసంతుకొట్టుచున్. కళా. ౬. ౧౦౬.

సీ. చెలి సేఁచి తని విసంతులుకొట్టె మేనక ...మనుచ. ౩. ౧౦౯.

వ. అని యవ్విటకంటకి యివ్విధంబునం గూఱిమి పట్టిఁ గిట్టి దిసంతులుకొట్టి...విప్ర. ౪. ౨౪.

దిసమొల=దెసమొల, దిస్సమొల. వి. (√దిస.) వస్త్రవిహీన మైనమొల.

(వ్యవ) ఆయోగి దిసమొలతో నున్నాఁడు.

విణ. నగ్నుఁడు, దిగంబరుఁడు.

వ. రుద్రా నీవు భద్రదేవక్రమాటవీవాటియందు దిసమొల దూఁబఱదిండి మిండజంగంబవై...భిక్షాటనక్రీడను నటించితి...భీమ. ౩. ౨౧౦.

సీ. పాల వెక్కుఁ బోక పక్కి పై రొప్పక పొనుఁగుపడినయగ్గి బొగ్గులు దిస. గీ. మొలనరు...ఎదురుగాఁ గానఁబడక. ప్రబంధ. ౭౬౦.

గీ. వెలయు నగ్నుండు దిసమొల బిత్తలి యన. ఆం. భా. ౩. ౧౨. దశా. ౧౦. ౮౯.

దిసమొలవాఁడు= దిస్సమొలవాఁడు. విణ. (√దిసమొల.) వస్త్రవిహీన మైనమొల గలవాఁడు, దిగంబరుఁడు. (శ. ర.)

దిసమొలవేల్పు=దిస్సమొలవేల్పు, దెసమొలవేల్పు. వి. (√దిసమొల.) ౧. శివుఁడు. ౨. కాలభైరవుఁడు.

చ. దిసమొలవేల్పుసాహిణపుఁదేజులు పోషకగేహరక్షకుల్. కవిరా. ౨. ౯౨. (శ. ర. పా. దెసమొలవేల్పు. ముద్రి.)

దిసించు. అ. క్రి. కనఁబడు, గోచరమగు.

చ. ఉరుమచ డెంద మెంతమృదువో మతి యియ్యనితుంటవింటు...కంటికి దిసింపనివాఁడవు డేసి యార్చె...సారంగ. ౨. ౩౯.

చ. తెరువరు లైనయట్టిపరదేశమహీసురు లర్థవాంఛఁ దత్పురమున కేఁగుదేర వెడదోస్యములం బచరించి వారి నిర్భరగతి నోడఁ గూయుఁ దమబాషఁడె గెల్చె నటంచుఁ

http://telugudthesis.com

గాపు ల,చ్చెరువడ నాదుకంటికి దిసింతు రె
వీ రని యాతఁ డుబ్బునన్. శుక. ౨. ౪౩౭.

స. క్రి. మీఱు, మించు.

గీ. కులుకుఁజెక్కులు పసిఁడియాకుల దిసింపఁ,
జిన్నికుచములు పోఁకలచెన్ను మీఱ. ముకుంద. ౧. ౨౯ పా. ౨ పం. (ఇట ఔపమ్య ద్యోతకము.)

దిస్టి. వి. (సం. దృష్టిః. క. దిష్టి.) ౧. దృష్టి, చూపు.

సీ...చూడ్కి; పొరువ దిస్టిచూపన వీక్షణము లొప్పు... సాం. ని. మాన. ౧౫.

౨. దృష్టిదోషము, కిసరు. (గ్రా.)

(వ్యవ) మాపిల్లవానికి దిస్టి తగిలినది.

జః దిస్టికొట్టు, దిస్టితీయు, దిస్టిపిడుత, దిస్టిబొమ్మ.

దిస్టికొట్టు. అ. క్రి. (దిస్టి+కొట్టు) దృష్టిదోషము కలుగఁజేయు.

(వ్యవ.) నిన్న వచ్చినఅమ్మలక్కలు మాపిల్లవానికి దిస్టికొట్టిరి.

దిస్టితీయు. అ. క్రి. (దిస్టి+తీయు.) దృష్టిదోషము పోవుటకై మిరెపకాయలు, మొ. దిగదుడుచు.

(వ్యవ.) వానికి దిస్టితీయఁగనే జ్వరము తగ్గినది.

దిస్టిపిడుత. వి. (√దిస్టి.) సస్యాదులకు దృష్టిదోషము తగులకుండుటకై సున్నపుబొట్లుపెట్టిన పిడుత.

(వ్యవ.) ఆకాఁకరపాదుకు దిస్టిపిడుత పెట్టినారు.

దిస్టిబొమ్మ. వి. (దిస్టి+బొమ్మ.) సస్యాదులకు దృష్టిదోషము తగులకుండుటకై గడ్డి, మొ. వానితో మనుష్యరూపముగ చేసి వ్రేలాడఁ దీసినబొమ్మ.

(వ్యవ.) మాతోఁటలో రెండుదిస్టిబొమ్మలున్నవి.

దిస్స. (స). వి. (సం. దిశా. ప్రా. దిసా.) దిక్కు. దీనికి వ్యస్తముగా ప్రయోగము కానరాదు. (చూ, దిస్సమొల.)

జః దిసమొలవాఁడు, దిసమొలవేల్పు, దిస్సమొలదేవుఁడు, దిస్సమొలయ్యవారు, దిస్సమొలవాఁడు, దిస్సమొలవేల్పు.

దిస్సమొల=దిసమొల, దెసమొల. వి. (√దిస్స.) వస్త్రవిహీనమైనమొల.

సీ. వ్రేతలవలపుఁ గొల్పెడుదిస్సమొలహత్తిగచ్చ
కాయలత్తి రచ్చసేయ. ఘటికా. ౧. ౧౨౭.

విణ. నగ్నుఁడు.

గీ. దిస్సమొలవేల్పుఁ బార్వతీదేవిపట్టిఁ, గాల
భైరవుఁగుర్కురగణపరివృఢు. కాశీ. ౨. ౩౭.

దిస్సమొలదేవుఁడు. వి. (√దిస్సమొల.) ఈశ్వరుఁడు.

చ. దివిజవిరోధి దోఁచుకొన దీనత నాతఁడు
భైక్షవృత్తికిన్, దివురుచుఁ గాదె దిస్సమొలదేవునితో నొనరించె సఖ్యమున్. ధరాత్మజాపరిణయము. ౨. ౫౫.

దిస్సమొలయ్యవారు. వి. (√దిస్సమొల.) కాలభైరవుఁడు.

ఉ. నిస్సమసింహకేసరవినిర్మితరజ్జులఁ బూన్చి
తెచ్చి రా,దిస్సమొలయ్యవారిబలు తేజులరాజులు మెచ్చ వేఁటకున్. సుద. ౩. ౧౬౪.

దిస్సమొలవాఁడు. విణ. (√దిస్సమొల.) బట్టలేని మొల కలవాఁడు.

గీ. దిస్సమొలవానిఁ బసిఁ గానఁ ద్రిప్పువాని,
మురళి గలవాని మువ్వంకమురువువాని. పాండు. ౧. ౨౧౩.

దిస్సమొలవేల్పు. వి. (√దిస్సమొల.)–వస్త్రవిహీనమైనమొల గలవాఁడు – ౧. శివుఁడు. (చూ. దిసమొల.) ౨. కాలభైరవుఁడు.

మ...పొల్పు గడల్కొల్పుచుఁ బోవు దిస్స
మొలవేల్పుందత్తడుల్ మొత్తమై. రామా. ౨. ౨౧. (దిస్సమొలవేల్పుందత్తడులు=శునకములు)

http://telugutthesis.com

దిస్సు. వి. నవ్వుట పాము బుసకొట్టుట మున్నగు వానియం దగుధ్వని కనుకరణము.

సీ. పయ్యెద దిగజార్చి పాలిండ్లు పచరించు,
దిస్సువాఱఁగ నవ్వుఁదిఁగెనవ్వు. క్రీడా. ౮౪.

గీ. ఉగ్రతిమిశిరోరంధ్రనిష్ఠ్యూత మగుచు, నె
గయుసలిలౌఘ మది యెందు మిగుల నొప్పు,
నది పేరిటికుండలితాంగభోగి, దిస్సునన్ దన
పడగ యెత్తెనో యనంగ. కళా. ౪. ౧౯౫.
(శ. ర. పా.)

దిహాత్. సం. శత్రు. పూయుచున్న.

దిహ్యమానము. సం. విణ. (అ. ఆ. అ.) పూయఁబడుచున్నది.

దీ

దీ=డీ. అవ్య. పందెకాండ్రు పొట్టేళ్లను పోట్లాటకై ప్రేరించుమాట.

చ. ఉభయము భావవీథి జయ మొందినభంగి
భయం బొకింత లేక, కభిముఖ మయ్యె వెన్వె
నుకకై యటఁ గొన్నిపదంబు లేఁగుచున్,
రభసముతో దువాళిగొని బగ్గునఁ దాఁకెడుఁ
జూడు సెట్టిట్టిభ దిదిదీ యనంగను గడింది
నదభ్రము లీయురభ్రముల్. క్రీడా. ౨౨౪.

జ: దీకు, దీకొను, దీకొలుపు, దీకోలు.

దీకు=డీకు. వి. (√దీ.) ౧. ప్రేరణ, పురికొల్పుట. (శ. ర.)

క. ఏ నపుడు ధర్మపాశా, ధీనుఁడ నై కోపము
నకు దీకొనరింపం, గా నేరకున్న మెయి
మెయిఁ, బో నయ్యెం గాక యింకఁ బొమ్మా
యిచటన్. భార. విరా. ౫. ౯౧.

౨. (శ. దీంకు) చిక్కు, కష్టము.

ఉ. లోకము లెల్ల నిండి తనలోనుగ సర్వముఁ
జేసి ప్రాణులన్, దీకులఁ బెట్టి యొల్లెడలఁ
దీవులఁ నూపెడివిష్ణుమాయ నేఁ, డేకమతిం
దరించి తిదియేల మహాసురరూపు మానిసు,
శ్లోకపురాణపూరుషుని శోభనమూర్తి ధరింపు
మింపునన్. భాగ. ౮. ౪౨౧. (వ్రాఁతప్రతిపా.)

శ్లో. భవా నతాక్షీ న్యాయాం వై వైష్ణవీం జన
మోహినీం. సం. భాగ. ౮. ౧౨. ౨౦.

దీకొను=డీకొను. అ. క్రి. సక్రి. (√దీ.) ౧. (పొట్లేళ్లు పోరిలో) ఒండొంటిని తాఁకు.

గీ. తిరుగఁబడి కురుమతగరుల్ దీకొనుగతి,
నుటిదిటి తలఁదలఁ దాఁకించు నొకరి కొకరు.
ప్రబంధ. ౪౮.

౨. ఎదిరించు, మార్కొను.

ఉ. తెం పెసలారఁగా మనల దీకొని యున్నది
యొక్కలేమ,.. కాశీ. ౮. ౨౩౩.

క. ఒకమొగము గాక దివిజులు, తికమకగొని
వైరు లెల్ల దీకొనఁ దప్పుం, బికపికలై నకనక
లై, లుకలుకఁ బరువెత్తి రోడి లోఁగొను
భీతిన్. భాగ. ౮. ౨౪౫.

చ. తెగి యొకకొండతోఁ దగరు దీకొని తాఁ
కిన నేమి భాస్కరా. భా. శ. ౪౮.

ఉ. రాకసుధాంశుమండలము రాకకు మాఱు
మొగంబు సేయుచో, దీకొని వచ్చుదండధర
దిక్పవమాన మదక్షిణం బవున్. నైష. ౨.
౧౩౪.

అ. క్రి. ఉత్సహించు; పూనుకొను, సిద్ధపడు.

ఉ. ఆఁకలిగొన్న క్రేపులు రయంబున నీఁకలు రా
నిపక్షులున్, దీకొని తల్లికిన్ మఱి విదేశగ
తుం డగుభర్త కంగజవ్యాకులచిత్తయైన
జవరాలును దత్తఱ మందుభంగి నో, శ్రీకర
పంకజాక్ష నినుఁ జేరఁగ నామది గోరెడుం
గదే. భాగ. ౮. ౪౦౦.

క. దాకొని ఖడ్గాఖడ్గినొ, కాక కచాకచినొ బా
ణకాశలముననో, నీ కెద్ది యిష్ట మనికిన్
దీకొనుమా యొకటు మెచ్చితిమి నృపతన
యా. రామా. ౫. ౧౪౯.

http://telugthesis.com

ద్వి. ఈకౌశికునిబుణం బీకాశిలోన, దీకొని తీర్పంగాఁ దెరువు గల్పింపు. ద్వి.హరిశ్చ.ఉ. ౧౨౦ పం.

స. క్రి. చేయఁబూను.

ఉ. ఈకొఱగానికార్య మిటు లెవ్వఁ డొకో యనుకూలశత్రుఁడై, నీకుఁ బ్రియంబుగాఁ బలికె నీవును నిత్తెఱఁ గాచరింపఁగ, రాక తలంచి చూడ నిది రాక్షసవంశవినాశకాలమో, కా కిటుగాను దీకొనునె కాదన కీదృశ మెవ్వఁ డేనియున్. భా. రా. ఆర.౨.౧౪.

దీకొలుపు(ల్పు)=డీకొలుపు. స. క్రి. (√దీకొను.) దీకొనఁజేయు.

(పురికొలుపు)

క. నగుఁ డన్నపాటు గనుఁగొని, దిగిభనిభద్విపము నలుక దీకొలుపుచు బెట్టుగ శక్తిన్ వైవఁ గుశుఁ డర్వనగుచుఁ దునిమి దాని మూఁడు నారాచములన్. జై. భా. ౬. ౧౪౨.

(ఎదుర్కొనఁజేయు.)

గీ. ఎదురు లేక రణంబులో నేపు చూపె భట్టి జగజెట్టి దీకొల్ప భద్రగజము. విక్ర. ౪. ౧౧౧.

క. ఆవేళ మూర్ఛఁ దేఱి శచీవనితావిభుఁడు రాజసింహముపై నైరావణకరి నెక్కి ధరిత్రీవలయము సంచలింప దీకొలుపుటయున్.
వరాహ. ౩. ౫౪.

క...వారణతిలకంబు నెక్కి వడి బుమభునిపై, ఘోరగతిఁ గాలదంష్ట్రుఁడు, ధీరాటోపంబు లొడ దీకొలుపుటయున్. భా. రా. యు. ౬౪౩.

దీకోలు=డీకోలు. వి.(√దీకొను)డీకొనుట.(శ.ర)

దీక్ష. సం. వి. ఆ. స్త్రీ. ౧. యజ్ఞవివాహాదికర్మములయందు అవలంబించునియమము;నియమము. ౨. దృఢాభినివేశము, గట్టిపట్టుదల. ౩. మంత్రోపదేశము. ౪. మంత్రోపదేశమునొందుట. ౫. ఉపనయనసంస్కారము.

దీక్షణము. సం. వి. అ. న. ౧. దీక్ష. ౨. దీక్ష పట్టుట, దీక్షపూనుట.

దీక్షణీయ. సం. వి. ఆ. స్త్రీ. ఇష్టిభేదము.

దీక్షణీయము. సం. వి.అ. న. దీక్షకు సాధనమైన హవిర్భేదము.

దీక్షాంతము. సం. వి. అ. పుం.౧.దీక్షాసమాప్తి. ౨. యజ్ఞదీక్షాసమాప్తి, అవభృథము.

దీక్షించు. సం. అ.క్రి.దీక్షవహించు, దీక్షపూను.

వ. ఇట్లు ఫాల్గునశుక్లపక్షంబున దీక్షించి...అనుష్ఠానంబులదెస నతిగరిష్ఠ యగునిష్ఠ నవలంబించి...హరి. ఉ. ౬. ౨౦.

క. వేయేఁడులవ్రతమునకై, ధీయోగము సిద్ధి నొంద దీక్షించి మనః, కాయవచోనియమము నిరపాయంబుగఁ దొడఁగి దురుతపస్సాధనమున్. హరి. ఉ. ౧౦. ౧౭౯.

దీక్షిత. సం. వి. ఋ. పుం. దీక్షపూనువాఁడు.

దీక్షితాయని. సం. వి. ఈ. స్త్రీ.దీక్షితునిపత్ని.

శ్లో. ఇతి శ్రుత్వాథ తద్వాక్యం భీతా సా దీక్షితాయనీ. సం. కాశీ. ౧౩. ౭౯.

దీక్షితుఁడు. సం. విణ. (అ. ఆ. అ) ౧. వివాహోపనయనాదివిహితకర్మములందు దీక్ష వహించినవాఁడు. ౨. తలఁచినపని నిర్వర్తించుటకై గట్టిపట్టు పట్టినవాఁడు. ౩. పట్టాభిషిక్తుఁడు. ౪. హవిర్యాగములు మున్నగు శ్రౌతకర్మముల నాచరించినవాఁడు.

దీక్షిష్యమాణుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) దీక్షపొందఁగలవాఁడు, దీక్షపొందనై యున్న వాఁడు.

గీ. ఈవు దీక్షిష్యమాణుండ విద్ధమహిమ.కాశీ. ౩. ౫౩.

దీటు=తీడు స. క్రి. ౧. సరిచేయు, సవరించు, చక్కఁబఱచు; ఆకర్షించు. (ఉదాహరణములలో సందర్భానుసారముగా భిన్నార్థము లగపడుచున్నవి.)

చ. తిలకము దిద్దుచున్ గురులు దీటుచు... నద్దముఁ జూచె నొకర్తు వేడుకన్. నృసిం. ౨. ౭౬.

ఉ. చంచువు దీటి పక్షములు జల్లున విచ్చి పదంబు లెత్తి కుప్పించి నభంబుపై కెగసి... భాగ. ౧౦పూ. ౪౪౫.

చ. కలకల నవ్వు మోవిపలుగంటుల దీటుఁ గుచంబు లొరగా, వెలువడఁ బైఁట వేయు ...హంస. ౧. ౨౧౩.

గీ. మొగముపైఁ జిమ్మచీకటి ముడివడంగ, మాటిమాటికి మీసాలు దీటుకొనుచుఁ, జనియె సంబళిసంబళి యనుచుఁ బంక, జాప్తకులపుంగవుఁడు వచ్చునంగడికిని. హరిశ్చ. ౪. ౨౧౫.

సీ. మొలఁ గట్టుపాఱుటాకులు జాఱకుండఁగ దీటి కట్టినబలుతీవకట్టు. చంద్రా. ౨. ౩౭.

మ. అతిశీఘ్రంబుగ శార్ఙ్గ మెక్కిడి గుణం బాభీలతన్ దీటుచున్. ఉ. రా. ౨. ౫౬.

౨. కఱచు, (కోపాదులచే పెదవి, మొ. పండ్లతో)కొఱుకు. (ఈయర్థమున నిది ఓడు,రదము, కోఱ మొదలగు పదములతో కలసియే కనఁబడుచున్నది.)

ద్వి. అదె గవాక్షుం డనునతఁ డాలమునకుఁ, ద్రిదశారి యోధులు దీటుచున్నాఁడు. రం. రా. యు. ౩౩౦ పా. ౨౫ పం.

మ. పదవిక్షేపములన్ సవృక్షధరణీభాగంబు కంపింపఁగా, రదముల్ దీటుచుఁ గత్తిరించి నచెవుల్ రాజిల్ల...భాగ. ౧౦ పూ. ౬౧౩.

వ...వేఁడిమిడుంగుఱులు వొడమ నిడుదకొవ్వాఁడికోఱలు దీటుచు...ద

మ...అవ్వీరుఁడున్,దశనాగ్రంబులు దీటుచున్ వయిచె నుత్తాలాద్రికూటంబునన్. భా.రా. యు. ౧౦౦౪. ('తీడుచు' ముద్రి.)

చ. ఘనతరఫాలపట్టికల ఘర్మకణంబులు గ్రమ్మ భీకరాననములు జేవురింపఁగ ఘనభ్రుకుటిస్ఫుటకోపదీప్తుఁడై, కనదురువిస్ఫులింగములు కన్నుల రాలఁగ నాడు దీటికొం,చెనుబదివేల రక్కసుల నెక్కుడుశౌర్యము గల్గువారలన్. భా. రా. సుం. ౩౪౪.

సీ. వాలంబు నేలతో వడి వ్రేయుచును లంక దృష్టించి యోధులు దీటుకొనుచు. భా. రా. యు. ౩౨౬.

౩. ఊఁపు, చలింపఁజేయు.

పంచచామరము. ఛటచ్ఛటాతరంగపంక్తిసారెఁ బేటి దీటఁగా, నెటో యెటో కటా మునుంగు నేది దిక్కుటంచుఁ దాఁ, దటాతటాన గుండెసారెఁ దల్లడింపు చుండఁగాఁ, బొటాపొటాన నశ్రులాటుఁ బోటు నై దొరంగఁగాన్. ఉ.హరిశ్చ. ౨. ౧౨౭.

విణ. (క. దీటు) ౧. సరి, సమానము.

ఉ...నీ,కేసురలైన దీటగుదురే భవదుక్తులం నన్నుఁ బ్రీతునిన్, జేసె... ఉ. రా. ౨. ౧౯౨.

గీ. అవుర వీనికి దీటైనయతఁడు గలఁడె, వసుధఁ బరికింప...బిల్హ. ౧.౧౦౪.

గీ. పాలమీఁగడ శర్కర పానకంబు, పూవుఁదేనియ లైన నీమోవియందుఁ,దనరుమాధుర్యమునకు దీటనఁగరాదు. ఇందు. ౬. ౧౩౬.

౨. అర్హము, తగినది.

చ. ఎన యగు లెట్లు కెంజిగి వహించినయంతనె కెంపు విద్రుమంబును గఠినంబు లౌట మృదువుల్ గద దాసనముల్ కిసాలముల్, దిను సన దీటు గా వవియుఁ దియ్యఁదనంబున సౌరభంబునన్, గనమి లతాంగిమోవికి

జగత్త్రయి దీటగువస్తు వెద్దియో. ఇందు ౨. ౧౫౪.

౨. విధము, రీతి.

ఆ. పొన్నపువ్వుదీటు పోల్చులోకులమాట, నో
టు చేసి వేల్పుబోటినాభి, విస్తరిల్లె నపుడు
వెడఁదబావిని బోల్చు, నేర్పుకాంద్రమాట
నేటుచేసి. రసిక. ౬. ౧౦౦.

క్రి. విశే. తిన్నగా, సూటిగా.

క...దిట మింతయు విడక యతఁడు దీటుగఁ
గడు సుందటికిఁ జని... నీలా. ౩. ౬౮.

జ: దీటుకట్టు, దీటుకొను, దీటుకొలుపు, దీటువచ్చు.

దీటుకట్టు=దీటుకొను. అ. క్రి. (దీటు+కట్టు) నిండు.

వ...దేవదుందుభిధ్వానంబు రోదసీకుహరంబు
నం దీటుకట్టె... సైమ. ౬. ౨౯.

దీటుకొను=దీటుకట్టు. అ. క్రి. (దీటు+కొను)

౧. నిండు; వ్యాపించు.

గీ. జనులు విహ్వలు లగునట్టిఘనరవంబు, దిశల
యందు నాకసమున దీటుకొనఁగఁ, గర్ణుఁ
డట్లు భేదించె... భార. కర్ణ. ౩. ౩౨౨.

ఉ. గర్భముఁ దాల్చి మైఁ గలయఁ గన్గొని వె
క్కసపాటు మున్నుగా, దుర్భర మైనసం
భ్రమముతోడ విషాదభయానుతాపముల్,
నిర్భరభంగిఁ బుట్టి తన నెమ్మది దీటుకొనంగ
...నిర్వ. ౨. ౨౨.

మ...అస్త్రశస్త్రచయశుంభద్దీప్తిజాలంబు సర్వ
దిశాభాగములందు దీటుకొన... దశకు.
౧౨. ౬౨.

౨. కలుగు, పుట్టు.

క...విధి, త్రిప్పుల కచ్చెరువుపాటు దీటుకొనం
గన్. దశకు. ౨. ౯౪.

వ...కల్యాణంపుఁబాటలన్ దీటుకొనుతిన్ననిర
వంబులన్... మనుచ. ౫. [illegible]

౩. అతిశయించు.

మ. అసురన్ బార్వతిఁ జూచి నవ్వుచు శివుం
డామూర్ధముల్ గొంచు ర, మ్మని శైలాదికి
నానతిచ్చిన నతం డట్లేఁగి పక్షీంద్రునిన్,
గని రోషస్ఫురణంబు దీటుకొన హుంకా
రంబు గావింపఁ దద్ఘనవాతాహతిఁ దూలె
నాతఁడు త్రిలోకవ్యాప్తి సంధిల్లఁగన్. శై.
భా. ౫. ౯౬.

దీటుకొలుపు. స. క్రి. (√దీటుకొను.) దీటుకొనఁజేయు.

(నిండఁజేయు; వ్యాపింపఁజేయు.)

గీ. దేవదుందుభు లుడువీథి దీటుకొలుప,నమరు
లందంద పుష్పవర్షములు గురియ, దక్ష
వాటంబు చొచ్చె గౌతమతనూజ.భీమ.౮.
౧౯౩.

సీ. అఖిలైకనందకం బగునందకము ప్రోల దీప్తి
పరంపర దీటుకొలిపె. నృసిం. ౧. ౪౫.

(పరఁగఁజేయు)

సీ...సచరాచరం బైనజగము లెల్ల. గీ. నొక్క
మొగమై కడంగినఁ జిక్కవలుచు, దివ్య
బాణజాలంబుల దీటుకొలిపి, ప్రాణములఁడాఁ
పఁ డీతనిపాటిదొరలఁ, గాన మేరాజ్యముల
యందుఁ గౌరవేంద్ర. భార. ఉద్యో. ౮.
౨౨౯.

గీ. తెఱపి లేకుండ శరములు దీటుకొలిపి,ప్లవగ
చక్రము నంతయుఁ బడలుపఱిచి. భా. రా.
యు. ౧౨౪౧.

(పుట్టించు, కలిగించు.)

వ...హాసకుందంబులు సాంద్రతరచంద్రికాకం
దంబులం దీటుకొలుప. ఆము. ౮. ౩౫.

దీటువచ్చు. స. క్రి. (దీటు+వచ్చు.) పోలు.

చ. అనఘుఁడు పిన్ననాఁడె సుజనావనదక్షత రూ
పరేఖలన్, వినుతపరాక్రమంబునను విశ్రుత
దానగుణంబు పెంపునన్,వనజదళాక్షుఁ దత్త

నయు వానివిరోధిని వానిమిత్తుఁ డా,నైన
యగు దీటువచ్చు మతి యెంతయు సా
టగుఁ జూడ జోడగుణ్. రామ. ౧౯౬.

అ. క్రి. సమమగు.

సీ. లచ్చికోడలికన్నులకు దీటువచ్చునీలోత్పల
శరపంక్తు లానరఁ దాల్చి. ఉ.రా.౪.౧౫౬.

సీ. కుదు రేర్పడి పాదుకొనుకుచాంకూరముల్
పోఁకలతో దీటురాకమున్న. ముకుంద.
౨. ౮౮.

దీదివి. సం. వి. ఇ. పుం. స్త్రీ. న. అన్నము. పుం. ౧. భక్ష్యము. ౨. స్వర్గము. ౩. అగ్ని. ౪. బృహస్పతి. (వై. ని, కే. ని.)

దీధితి. సం. వి. ఇ. స్త్రీ. ౧. కిరణము. ౨. కాంతి,జిగి. ౩. అంగుళి,వ్రేలు. ౪. రఘునాథశిరోమణిచే రచింపఁబడినయొకతర్కగ్రంథము.

దీధితిమంతుఁడు. సం. విణ. (త్. మతీ. త్.) వెలుఁగు గలవాఁడు,ప్రకాశము కలవాఁడు. వి. త్. పుం. సూర్యుఁడు.

దీన. సం. వి. ఆ. స్త్రీ. మూషిక,ఆఁడెలుక. (మే. ని.)

దీనము. సం. వి. అ. న. పుం. ౧. పున్నాగము, సురపొన్న †. ౨. కేతకి,మొగలి †. ౩. తగరము,నందివర్ధనము †.

దీనారము. సం. వి. అ. పుం. ౧. ఒకవిధమైన బంగారునాణెము. ౨. స్వర్ణభూషణము,బంగారునగ. ౩. రెండుకర్షములబంగారు. ౪. నిష్కపరిమాణము. ౫. ముప్పదిరెండు రతులయెత్తుబంగారు. ౬. ముద్ర.

దీను. వి. మనోజ్ఞత,చక్కఁదనము.

గీ. బ్రహ్మతీర్థంబునకు దండపాణియాశఁ,గులశిఖ
రిపుత్రి దీపించుఁ గలశతీర్థ,మేనుబోరలనిడు
పున దీను మిగిలి,యదియు యమృతామహాదే
వి కాస్పదంబు. పాండు. ౧. ౧౪౪.

దీనుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. దరిద్రుఁడు, బీద. ౨. దుఃఖితుఁడు. ౩. దర్ప ముడిగినవాఁడు. ౪. భయపడినవాఁడు. ౫. జాలిగొలుపువాఁడు, శోచనీయుఁడు.

దీపకము. సం. విణ. (అ. పికా. అ.) ౧. రగుల్చునది,దరికొల్పునది. ౨. ప్రకాశింపఁ జేయునది. ౩. వివరించునది, స్పష్టపఱచునది. ౪. ఉద్దీపకము,ప్రేరేఁచునది. ౫. దీపనకారి, జఠరాగ్నిని వర్ధిల్లఁజేయునది. ౬. దీపము వెలిఁగించుటయందు నేర్పరి. వి.అ.పుం. ౧. దీపము. ౨. దీమము, పక్షిమృగాదులను పట్టుటకై వేఁటకాఁడు పెంచిన పక్షి మృగము లోనగునది. ౩. ఓమము. ౪. లోచమస్తకము, సెమ్మిజుట్టుచెట్టు. ౫. (సంగీ) రాగభేదము. న. ౧. కుంకుమము. ౨. దీపకాలంకారము.

క. ప్రకృతము లప్రకృతంబులుఁ, బ్రకటంబుగఁ
గూడి తుల్యభావముఁ జెందన్, సుకవీంద్రుల
మతమున దీ,పక మగు నది గమ్యసామ్య
పర మెట్లన్నన్.

క. ధారణి సదాళిసన్నుత,సారస్యం బగుచు
విమలజలజము రాకా,నీరేజవైరిబింబము,నీర
మ్యయశంబుఁ బోల్చు నెమ్మి నృసింహా.నరస.
౫. ౧౫౧,౧౫౨.

దీపకళిక. సం.వి. ఆ.స్త్రీ.౧. దీపశిఖ.౨.యాజ్ఞవల్క్యసంహితకు శూలపాణి రచించినటీక.

దీపకిట్టము. సం.వి. అ. న. కజ్జలము,దీపపుమసి. (వాచ.)

దీపకూపి. సం. వి. ఈ. స్త్రీ. దీపవర్తిక, దీపపువత్తి. (వాచ.)

దీపఖోరి. సం=దీపకూపి.

దీపగంబము. మి. వి. దీపస్తంభము.

వ. శ్రీభీమేశ్వరమహాదేవరకు శ్రీమతు సకలదే
శాధిపతి యైనరేసెల్ల పెద్దగణపతిరడ్డివారు

http://telugūthesis.com

తమకు ధర్మార్థముగాం ఘట్టిన లోహపుదీ
పగంబ్బుము ఒక్కట్టిపలములు ౧౮ ... దా.
శా. ౪. ౧౨౭౭.

ద్వి. ఆ పరంజ్యోతిస్స్వరూపంబునకును, దీపగం
బంబు లెత్తించినయట్లు. బస. పు. ౧.
౧౨౩ పం.

దీపధ్వజము. సం.వి.అ.పుం.దీపపుమసి, కాటుక.

దీపనము. సం. విశే. (అ. ఈ. అ.)-దీపసాధనమయినది-౧. రగుల్చునది, దరికొల్పునది. ౨. దీపనకారి, జఠరాగ్నిని వర్ధిల్లఁ జేయునది. ౩. ప్రేరేఁచునది, ఉద్దీపకము. వి. అ. న. ౧. రగుల్చుట, దరికొల్పుట. ౨. ప్రకాశింపఁ జేయుట. ౩. జఠరాగ్నిని వృద్ధిచేయుట. ౪. కుంకుమము. పుం. ౧. మయూరశిఖ, సెమ్మిజుట్టుచెట్టు. ౨. కాసమర్దము, కసింద‡. ౩. పలాండువు, నీరుల్లి‡. ౪. పాఠ, చిఱుబొద్ది‡. ౫. మెంతికూర‡. ౬. ఓమము.

దీపనీయము. సం, విశే. (అ. ఆ. అ) ౧. దీపింపఁజేయఁదగినది, అగ్నిదీప్తిని కలుగఁ జేయఁదగినది. ౨. జ్వాలనీయము, మండింపఁ దగినది. వి. అ. పుం. ఓమము. ౨. ఔషధవర్గభేదము.

శ్లో. పిప్పలీ పిప్పలీమూలం చవ్యచిత్రకనాగరం,
దీపనీయస్స్మృతో వర్గః కఫానిలగదాపహః.
(వాచ.)

దీవపాదపము. సం. వి. అ. పుం. వృక్షాకారముగ నుండుదీపస్తంభము.

ఇట్లే: దీపవృక్షము, మొ.

దీపపుష్పము. సం. వి. అ. పుం-దీపశిఖవంటి పువ్వులు గలది-చంపకము, సంపెంగ‡.

దీపభాజనము. సం. వి. అ. న. దీపము పెట్టు పాత్రము. (ప్రమిద, మొ.)

దీపము. సం. వి. అ. పుం- దీపింపఁ జేయునది- ౧. దీపిక, దివ్వె. ౨. మయూరశిఖ, సెమ్మిజుట్టుచెట్టు.

దీపశత్రువు. సం.వి. ఉ.పుం.శలభము, మిడుత.

దీపశిఖ. సం. వి. ఆ. స్త్రీ. ౧. దీపపుకొన. ౨. కజ్జలము, కాటుక.

దీపశృంఖల. సం. వి. ఆ. స్త్రీ. దీపములవరుస.

దీపాన్విత. సం. వి. ఆ. స్త్రీ.దీపావళ్యమావాస్య, ఆశ్వయుజమాసమందలియమావాస్య.

దీపారాధనము. సం. వి. అ. న. దీపము వెలిగించి భగవంతుని సేవించుట.

దీపావళి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. ౧. దీపములవరుస. ౨. ఆశ్వయుజమాసమందలియమావాస్యపండుగ.

దీపి. సం. విశే. (న్. నీ. న్) ౧. రగుల్చునది, దరికొల్పునది. ౨. ప్రకాశించునది. ౩. దీపనము కలిగించునది.

దీపించు. సం.అ.క్రి.౧.ప్రకాశించు,ప్రజ్వలించు.

క. స్త్రీపున్నపుంసకత్వము, లాపరతత్త్వమున
లేమి నది విను తత్తద్వ్యాపారాపేతం బయి,
దీపించుచు నుండు బోధదేహాత్వమునన్.
భార. శాం. ౪. ౧౭౫.

సీ. నాసీర మై వచ్చునలినబాంధవు పెక్కియం
బుపై దీపించునద్ద మనఁగ. గీ ... వేగుఁ
జుక్క పొడిచె. మనుచ. ౩. ౫౪. పాండు.
౨. ౧౪౪.

౨. అతిశయించు, హెచ్చు.

మ. త్రిశిరుం డాతనిపాటు నూచి మదిలో
దీపించుకోపంబుతో. భా.రా.యు.౧౦౦౪.

మ. చని యింద్రాదిసుపర్వులం గని మనస్తాపం
బు దీపింప ని, ట్లనె...మార్క. ౧.౧౨౨.

స. క్రి. (కాంతిని) కలుగఁజేయు, పుట్టించు.

ద్వి. దిక్కుల కెల్లను దెలివి దీపించు, చుక్కల
గమికాఁడు చూపట్టె మింట. రం. రా.సుం.
౨౪౩ పా. ౧౪ పం.

దీపిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. దీపము, దివ్వె. ౨.

చిన్నదీపము. ౩. దీపమువలె నీత్యాదివిషయములను స్పష్టపఱుచు గ్రంథము.

ఉదా: నీతిదీపిక, న్యాయదీపిక, ముహూర్త దీపిక, మొ.

దీపితము. సం.విశే.(అ. ఆ.అ.) ౧.రగుల్పఁబడినది. ౨.కాల్పఁబడినది. ౩.ప్రకాశింపఁజేయఁబడినది. ౪. ప్రకటింపఁబడినది. ౫.రేఁపఁబడినది.

దీపిలు. సం. అ. క్రి. ప్రకాశించు.

శా. పైపై దీపిలు నాతపంబు లను సోపానంబులే
ప్రాపుగా, భూపోత్తంసమ మేనితోడ దివి
కిన్ బోపో వడిన్ నాఁ దదీ,యాపూర్ణ ప్రథిత
ప్రభావగమితుండై గోపురిం జేర నీ, పాపా
త్ముం డిట కర్హుఁడే యనుచు జంభద్వేషి
రోషంబునన్. గాథే. ౪. ౭౪ పా.

దీపురము. విశే.(సం.దీప్రమ్.) ప్రకాశించునది.

క. ఆపురమున నొక డుండును, గాఁపురముగ
బలిజెసెట్టి గణదాసుఁ డనన్, దీపురము
గాఁగ నయ్యల,-కాపురమున ధనదుఁ డుండు
గతిఁ గడువేడ్కన్. హంస. ౫. ౯౩.

దీపోత్సవము. సం.వి.అ.పుం.౧.దీపావళ్యమావాస్య. ౨. దీపములు వెలిగించెడియుత్సవము.

దీప్త. సం. వి. ఆ. స్త్రీ. ౧. జ్యోతిష్మతి, మానేరు♣. ౨. నీరుపిప్పలి♣.

దీప్తకము. సం.వి. అ.పుం. న. ముక్కులోమంట గలిగించురోగము. న. బంగారు. (విల్యమ్స.)

దీప్తకిరణుఁడు. సం. వి. అ. పుం. సూర్యుఁడు.

దీప్తజిహ్వా. సం. వి. ఆ. స్త్రీ. ౧. ఉల్కాముఖి యగుఆఁడునక్క.(వాచ.) ౨. గయాళి,గట్టివా. (ఆ.ని.)

దీప్తపింగళము. సం. వి. అ. పుం- బంగారువలె పచ్చనిసటలుకలది-సింహము.

దీప్తము. సం. విశే. (అ. ఆ. అ) ౧. వెలిఁగినది, ప్రకాశించినది. ౨. కాలినది. ౩. మండినది. ౪. రేఁగినది. వి. అ. పుం. ౧. సింహము. ౨. నిమ్మ♣. న. ౧. బంగారు. ౨. ఇంగువ.

దీప్తరసము. సం. వి. అ. పుం. మహీలత, ఎఱ్ఱ.

దీప్తలోచనము. సం. విశే. (అ. ఆ. అ) ప్రకాశించు నేత్రములు కలది. వి. అ. పుం. పిల్లి.

దీప్తలోహము. సం. వి. అ. న. ౧. కంచు. ౨. ప్రకాశించులోహము.

దీప్తాంగము. సం. విశే. (అ.ఆ, ఈ. అ.) ప్రకాశించుఅవయవములు కలది. వి. అ.పుం. నెమిలి.

దీప్తాంశువు. సం. వి. ఉ. పుం. ౧. సూర్యుఁడు. ౨. జిల్లేడు♣.

దీప్తాక్షము. సం. విశే. (అ. ఈ. అ) ప్రకాశించు నేత్రములు కలది. వి. అ. పుం. పిల్లి.

దీప్తాత్ముఁడు. సం. విశే. (న్. ఆ, న్. న్.) ౧. ప్రకాశించు ఆత్మ కలవాఁడు. ౨. మండిపడుస్వభావము గలవాఁడు.

దీప్తి. సం. వి. ఇ. స్త్రీ. ౧. ప్రకాశము, వెలుఁగు. ౨. (స్త్రీదేహాదుల) కాంతి. ౩. అభివ్యక్తి, బయలుపడుట. ౪. లక్క. ౫. లత్తుక, లాక్షారసము. ౬. కంచు.

దీప్తోపలము. సం.వి.అ.పుం. సూర్యకాంతమణి.

దీప్యకము. సం. వి. అ. పుం. ౧. ఓమము. ౨. యవసస్యము. ౩. నెమిలిజుట్టుచెట్టు.

దీప్యము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. దీపనమున కనుకూల మయినది. ౨. జఠరాగ్ని దీపనమున కనుకూల మయినది. వి. అ. న. ౧. ఓమము. ౨. జీలకఱ్ఱ♣. ౩. రుద్రజట♣.

దీప్రము. సం. విశే. (అ. ఆ. అ.) - దీపించునది- ౧. ప్రకాశించునది. ౨. మండునది. వి. అ. పుం. అగ్ని.

దీమము=దీము. వి. (సం. దీపకః.) ౧. పశుపక్ష్యాదులను వశముచేసికొనుటకై యేర్పఱచిన పశుపక్ష్యాదికము.

క. బలవద్రిపులు ప్రయోజనములకై లోఁబడుట గల్గుఁ బోలముల నేనుంగులు దీమంబులపజ్జఁ దగిలి సెట్టన పట్టువడినక్రియఁ జతురమతీ. భార. శాం. ౩. ౨౨౯.

ఉ...మోహితుఁ జేసి నేర్పుతోఁ, దెచ్చిరి దీమముల్ మృగముఁ దెచ్చినకైవడి ముగ్ధ సంయమిన్. భా. రా. బాల. ౮౩.

చ...పురిం జెలంగుదురు కామునిదీమములట్లు కామినుల్. విక్ర. ౧. ౭౯.

౨. ఎఱయుంచినబోను.

సీ. ఒకమరి దీమంబు లొడ్డి పాదులు దీర్చి బహువిహంగంబులఁ బట్టి తెచ్చి. కాళ. ౩. ౪౭.

సీ. దీమంబువేఁటలు దామెనవేఁటలు దెరవేఁటలును నేర్చు తెరలికలను, బందె మాడిసభంగిఁ బందుల నొప్పింపఁ బూఁటకాండ్రనఁ దగు వేఁటకాండ్రు. ద్వా. ౮. ౨౨. పి. శకుం. ౧. ౧౧౬.

౩. (సం. ధామ) గృహము.

సీ...భాసిల్లు గృహసంజ్ఞ దీము వీమం బిల్లు గీమనంగ. ఆం. భా. ౨. ౧౩.

దీమసము=దీవసము. వి. ౧. ధైర్యము.

గీ. ఎట్టిలా వెట్టిదీమస మెట్టితెగువ, యెట్టికడిమి కృష్ణుఁడు జగదేకవీరుఁ, డగుచుఁ గూడియున్నధరాధిపతుల,భంగపఱిచె నింకేమని పలుకఁ గలదు. హరి. ఉ. ౩. ౯౭.

చ...మత్స్యనాథుఁ డనునట్టిమహాత్మునిదండ నీదుగా,దిల్లిసుతుఁ డున్నవాఁడు కడు దీమసమేది తలంక నేటికిన్. సారంగ. ౩. ౨౭౦.

ద్వి. ఏపార నింగితం బెఱిఁగెడియట్టిచదురాలు గాన సంశయలేశ మయిన, మది లేక నలెక్క దీమసము పెంపునను. ద్వి. హరిశ్చ. ఉ. ౧౮౪ పం.

౨. పూనిక, యత్నము.

ద్వి. సామదండోపాయసాధనంబులను, దీమసంబున జాడఁ దీయకపోరు. ద్వి. శ. సా. ౨. ౭౧ పా.

క. వే మింటిదాఁకఁ బెరిఁగిన, దీమసమున నతలమునకు దిగఁబడి చనినన్, భూమి గలయంతఁ దిరిగినఁ, దా మును పెట్టనిది రిత్త దన కేలబ్బున్. విక్ర. ౨. ౧౮౨.

౩. (పనులందు)ఉత్సాహము, కార్యోద్యోగము.

చ...మనోగతుల్, దెలిసి మెలంగ నేర్చుటకు దీమసమున్ వినయంబుఁ దాల్చియున్, గలుగుట కుబ్బి తాపసుఁ డొకానొకనాఁ డల కన్యతో ననున్. ఉ. రా. ౧. ౨౦౧.

౪. ఉపాయము; నేర్పు.

ఉ...అందుఁ బోనొల్ల ననంగ రాదచటికూరక పోవను రాదు నేర్పు సంధిల్లఁగ దీనిఁ బాపికొనుదీమస మెట్టిది యొక్కొ దైవమా. భార. విరా. ౨. ౯౧.

సీ. నొసలిలోపలిచక్కి నెసఁగుచంద్రుఁడు దిద్దెనో మింట ప్రేలెడుదీమసంబు. పాండు. ౩. ౧౩౮.

దీము=దీమము. వి. ౧. పశుపక్ష్యాదులను వశము చేసికొనుటకై యేర్పఱచినపశుపక్ష్యాదికము; తత్ప్రతిరూపము.

గీ...ఎట్టివారికైన, నొరుల నొక ప్రేలిమిడిఁ దిరుల్ మరులు గొలిపి, దివియమే దేవినీయట్టిదీము గలుగ. కు. సం. ౬. ౬౭౪.

గీ. రాజశుద్ధాంతభామినీరత్నరాజి, దీము గావించి వలరాజధీశు నేసె. శైవ. ౩. ౯౨.

మ. తరుణు ల్దలియొఱ న్గుచంబు లనుపం దచ్ఛైత్యము ల్దీములై, పెరకేఁపం జనుదెంచెఁ గాక

రవిదీప్తిం గ్రుంకి పాతాళగహ్వరముం దూఱినవాని నీయదుకుత్రాళ్లా తెచ్చు నా దీర్ఘత, చ్చిరకృష్టిం గనునట్టిశైత్య మలరించెన్ నూతులం దత్తఱిన్. ఆము. ౨.౬౬.

గీ. చలము లాదవ ముండ్లు గలమ్రాఁకుదీములఁ, గొరలి తాఁకి కొమ్ము లురులఁ దగిలి, వాని లేవ నీడ్చి కానకే కొనిపోవుఁ, బోతరించి యిఱ్ఱిపోతు లచట. మనుచ. ౪. ౨౨. (మ్రాఁకుదీములు=కఱ్ఱతోఁజేసిన యిఱ్ఱులు.)

౨. మత్స్యగ్రహణసాధనవిశేషము.

గీ...చల్లు దూఁడు, లుంటగాలంబు తెరదీములుసురుగాలము...హంస. ౪. ౧౭౪.

౩. గృహము. ఆం. భా. ౨. ౧౩.

౪. స్థానము, నెలవు.

ఉ. తామరతూఁడు పట్టుకొని ధాత యధోముఖుఁడై చనం జనన్, సోమరిపాటు భీతియును జూచెనె కాని సరోజమూల మీ, దీమున నున్న దంచుఁ గను తేఁకువ జాలకనాళమూఁతగాఁ, దా మొదలింటియట్ల నిజధామసరోజముఁ జేరెఁ జింతతోన్. శ్రీరం. ౩. ౧౩౦.

జ: దీముకొను, దీముకొల్పు.

దీముకొను. అ. క్రి. (దీము+కొను.) నెలవుకొను. (చూ. దీముకొల్పు.)

దీముకొల్పు(లుపు.) స. క్రి. (దీము+కొల్పు) నెలకొల్పు.

సీ. శాత్రవోత్కర జయోత్సాహసాహసమున భీమార్జునులపోల్కి దీముకొల్పి. రంగా. ౧. ౩౧.

దీర్ఘ. సం. వి. ఆ. స్త్రీ. పృశ్నిపర్ణి, కోలపొన్న‡.

దీర్ఘకంటకము. సం. వి. అ. పుం. బర్బురము, తుమ్మ‡.

దీర్ఘకంఠము. సం. వి. అ. పుం. ౧. కొంగ, బకము. ౨. దీర్ఘమైనకంఠము.

ఇశ్లే: దీర్ఘగళము.

దీర్ఘకందము. సం. వి. అ. న. ౧. మూలకము, ముల్లంగి‡. ౨. నేలతాడి‡. (వాచ.)

దీర్ఘకణ. సం. వి. ఆ. స్త్రీ. శ్వేతజీరకము, తెల్లజీలకఱ్ఱ‡. (వాచ, విల్యమ్సు.)

దీర్ఘకాండ. సం. వి. ఆ. స్త్రీ. పాతాళగరుడీలత.

దీర్ఘకీలము. సం. వి. అ. పుం. అంకోలము, ఊడుగు‡.

దీర్ఘకూరము. సం. వి. అ. న. ఆంధ్రదేశమున పండు రాజనపువడ్లు, రాజాన్న మనుధాన్యవిశేషము. (వాచ.)

దీర్ఘకేశము. సం. వి. అ. పుం- పొడువైనవెంట్రుకలు కలది-భల్లూకము, ఎలుఁగుబంటి.

దీర్ఘకోశ. సం. వి. ఆ. స్త్రీ. దుర్నామ, ఏనుఁగుజలగ.

దీర్ఘకోశిక. సం=దీర్ఘకోశ.

దీర్ఘగతి. సం. వి. ఇ. పుం- దూరదేశగమనము కలది- లొట్టియ, ఉష్ట్రము.

దీర్ఘగ్రంథి. సం. వి. ఇ. పుం- పొడువైనకనుపులు కలది- గజపిప్పలి‡.

దీర్ఘగ్రీవము సం. వి. అ. పుం- పొడువైనమెడ కలది- ౧. ఉష్ట్రము, లొట్టియ. ౨. ఒకజాతికొంగ.

దీర్ఘఘాటికము. సం. వి. అ. పుం- పొడువైనపెడతల కలది- ఉష్ట్రము, లొట్టియ.

దీర్ఘచ్ఛదము. సం. వి. అ. పుం- నిడుదయైన యాకులు కలది-చెఱకు‡.

దీర్ఘజంఘము. సం. వి. అ. పుం- నిడుపాటిపిక్కలు గలది-౧. ఉష్ట్రము, ఒంటె. ౨. బకము, కొంగ.

దీర్ఘజిహ్వము. సం. వి. అ. పుం- నిడు పైన నాలుక కలది- సర్పము, పాము.

దీర్ఘతరువు. సం. వి. ఉ. పుం. తాటిచెట్టు.

దీర్ఘతిమిష. సం. వి. ఆ. స్త్రీ. కర్కటి, దోస‡.

దీర్ఘతుండ. సం. వి. ఆ. స్త్రీ. చుచుందరి, చుంచు.

దీర్ఘదండము. సం. వి. అ. పుం- నిడుపయిన దండము కలది-౧. తాటిచెట్టు. ౨. ఆముదము, ఏరండము‡. ౩. పదిహస్తములకొలఁది, ౨౪౦ అంగుళములకొలఁది. (వై. ని.)

దీర్ఘదర్శి. సం. విణ. (న్. నీ. న్.) ౧. దూరాలోచన కలవాఁడు; భావికార్యజ్ఞుఁడు, రాఁగలకార్యముల నెఱింగినవాఁడు. ౨. దూరమందున్న దానిని చూచునది. వి. న్. పుం. ౧. పండితుఁడు. ౨. గ్రద్ద. ౩. ఎలుఁగుబంటి.

దీర్ఘదృష్టి. సం. విణ.(ఇ)-దూరాలోచన కలవాఁడు- వి. ఇ. పుం. ౧. పండితుఁడు. ౨. దూరమున నున్నదానిని చూచుటకు సాధన మయిన యంత్రభేదము,(దుర్భిణి.)

దీర్ఘదేహి. సం. వి. ఈ. స్త్రీ. పందికొక్కు, మూషిక.

దీర్ఘనాదము. సం. విణ. (అ. ఆ. అ) ౧. దూరముగా వ్యాపించుధ్వని కలది. ౨. దీర్ఘకాలముండుధ్వని కలది. వి. అ. పుం. ౧. కుక్క. ౨. కోడి. ౩. శంఖము ౪. ఘంట.

దీర్ఘనాళము. సం. వి. అ. పుం. యావనాళము, జొన్న‡. న. దీర్ఘశాహిషకము, కామంచిగడ్డి‡.

దీర్ఘనిద్ర. సం. వి. ఆ. స్త్రీ. ౧. దీర్ఘకాలము పోవునిద్ర. ౨. పెద్దనిద్దుర, చావు.

దీర్ఘపక్షము. సం. వి. అ. పుం-పొడుగైన ఱెక్కలు కలది- కళింగపక్షి, కూఁ

దీర్ఘపత్ర. సం. వి. ఆ. స్త్రీ. ౧. చిత్రపర్ణిక, కోలపొన్న‡. ౨. హ్రస్వజంబువు, పొట్టినేరేడు‡. ౩. కూరనెల్లి‡. ౪. కేతకి, మొగలి‡.

దీర్ఘపత్రకము సం. వి. అ. పుం. ౧. ఉల్లి; నీరుల్లి‡. ౨. ఆముదపుచెట్టు. ౩. హిజ్జలము, ఎఱ్ఱగన్నేరు‡. ౪. వేతసము, ప్రబ్బ‡. ౫. కరీరము, వెణుతురు‡.

దీర్ఘపత్రము. సం. వి. అ. పుం. ౧. రాజపలాండువు, పెద్దనీరుల్లి‡. ౨. విష్ణుకందపు అనుదుంప‡. ౩. ఒక దినుసుదర్భ‡. ౪. కుందరము అనుతృణము‡. ౫. తాటిచెట్టు. ౬. కుపీలువు, నల్లతుమికి‡. ౭. తెల్లగలిజేరు‡. ౮. ఒకజాతి చెఱకు‡ (విల్యమ్సు.)

దీర్ఘపత్రి. సం. వి. ఈ. స్త్రీ. ౧. పలాశిలత‡. ౨. మహాచంచశాకము‡. (వాచ.)

దీర్ఘపత్రిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. శ్వేతవచ, తెల్లవస‡. ౨. శాలపర్ణి, ముయ్యాకుపొన్న‡. ౩. కలబంద‡.

దీర్ఘపర్ణి. సం. వి. ఈ. స్త్రీ. పృశ్నిపర్ణి, కోలపొన్న‡.

దీర్ఘపర్వము. సం. వి. న్. పుం. -దూరముగానుండుకనుపులు కలది- చెఱకు‡.

దీర్ఘపల్లవము. సం. వి. అ. పుం. శణము, జనపమొక్క. (వాచ.)

దీర్ఘపవనము. సం. వి. అ. పుం. ఏనుఁగు. (విల్యమ్సు.)

దీర్ఘపాత్తు. సం. వి. ద్. పుం. రాపులుఁగు.

దీర్ఘపాదపము. సం. వి. అ. పుం. ౧. పోఁక‡. ౨. తాటిచెట్టు. ౩. నారికేళము, కొబ్బరి‡.

దీర్ఘపాదము. సం. వి. అ. పుం. కంకపక్షి, రాపులుఁగు.

దీర్ఘపృష్ఠము. సం. విణ. (అ.ఆ.అ.) నిడు పగు వీపు గలది. వి. అ. పుం. సర్పము, పాము.

దీర్ఘప్రజ్ఞుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) దూరదర్శి, దూరాలోచన కలవాఁడు.

దీర్ఘఫలకము. సం. వి. అ. పుం. అగిసె†.

దీర్ఘఫలము. సం. వి. అ. పుం. ఆరగ్వధము, రేల†.

దీర్ఘఫలిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. నల్లద్రాక్ష†. ౨. జన్ని, కోరింద†.

దీర్ఘమారుతము. సం. వి. అ. పుం. ఏనుఁగు. (త్రి. ని.)

దీర్ఘము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నిడుద యైనది. ౨. దూర మైనది. (ఉదా: దీర్ఘదర్శి, మొ.) ౩. ఎత్తైనది; పొడుగైనది. ౪. (వ్యాక) రెండు మాత్రలకాల ముచ్చరింపఁ దగినయచ్చు. (ఆ, ఈ, మొ.) వి. అ. పుం. ౧. ఉష్ట్రము, లొట్టియ. ౨. రామశరము, ఒకజాతి రెల్లు†. ౩. (జ్యోతి) సింహకన్యాతులావృశ్చికరాసులలో ఏదే నొకటి.

దీర్ఘముఖి. సం. వి. ఈ. స్త్రీ. చుంచు.

దీర్ఘమూల. సం. వి. ఆ. స్త్రీ. ౧. శ్యామ, ప్రేంకణము†. ౨. దురాలభ, తీఁటకసింద†. ౩. తీఁగతుమడి†.

దీర్ఘమూలకము. సం. వి. అ. పుం. మూలకము, ముల్లంగి†.

దీర్ఘమూలము. సం. వి. అ. పుం. ౧. మోరటు, చాఁగ†. ౨. ఒకజాతిమారేడు†. ౩. లామజ్జకము, వట్టివేరు.

దీర్ఘరంగ. సం. వి. ఆ. స్త్రీ. పసుపు†. (విల్యమ్సు.)

దీర్ఘరదము. సం. విణ. (అ. ఆ. అ.) నిడుపైనకోఱలు కలది. వి. అ. పుం. పంది.

దీర్ఘరసనము. సం. విణ. (అ. ఆ. అ.) నిడుపైన నాలుక కలది. వి. అ. పుం. సర్పము, పాము.

దీర్ఘరాగ. సం=దీర్ఘరంగ.

దీర్ఘరోమము. సం.వి. న్. పుం. ఎలుఁగుబంటి.

దీర్ఘరోహిషకము. సం. వి. అ. న. కత్తృణము, కామంచిగడ్డి†.

దీర్ఘలోహితయష్టిక. సం. వి. ఆ. స్త్రీ. ఎఱ్ఱచెఱకు†. (విల్యమ్సు.)

దీర్ఘవంశము. సం.వి. అ. పుం. ౧. నలతృణము, కిక్కసకసవు†. ౨. పొడుగైనవెదురు. ౩. చిరకాల ముండువంశము.

దీర్ఘవక్త్రము. సం. విణ. (అ. ఆ. అ.) నిడివియైనముఖము కలది. వి.అ. పుం. ఏనుఁగు. ఇట్లే: దీర్ఘాస్యము మొ.

దీర్ఘవచ్ఛిక. సం. వి. ఆ. స్త్రీ. కుంభీరము, మొసలి.

దీర్ఘవర్షాభువు. సం. వి. ఊ. పుం. స్త్రీ. శ్వేత పునర్నవ, తెల్లగలిజేరు†.

దీర్ఘవల్లి. సం. వి. ఈ. స్త్రీ. ౧. పలాశి, లాక్ష, లక్క. ౨. పాతాళగరుడీలత. ౩. మహేంద్ర వారుణి, పెద్దపాఁపర†. (వాచ.)

దీర్ఘవాలము. సం. వి. అ. పుం- పొడుగైన తోఁకగలది-చమరమృగము, సవరపుమెకము.

దీర్ఘవాలి సం. వి. ఈ. స్త్రీ. చమరి, ఆడుసవరపుమెకము.

దీర్ఘవృంతము. సం. వి. అ. పుం-నిడుపైనతొడిమకలది-శ్యోనాకము, దుండిగము†.

దీర్ఘవృంతిక. సం.వి. ఆ.స్త్రీ. ఏలాపర్ణి, రాస్న, సన్నరాష్ట్రము†.

దీర్ఘవృక్షము. సం. వి. అ. పుం. ౧. సాలము,

మద్ది†. ౨. తాటిచెట్టు. ౩. పోఁక†.

దీర్ఘశరము. సం. వి. అ. పుం-పొడుగైనదంటు కలది-యావనాళము, జొన్న†.

దీర్ఘశాఖము. సం. వి. అ. పుం. సాలము, మద్ది†.

దీర్ఘశాఖిక. సం. వి. ఆ. స్త్రీ. ఏలాపర్ణి, రాస్న, సన్నరాస్టము†.

దీర్ఘశింబిక. సం. వి. ఆ. స్త్రీ. శువము, సల్లాఁక†.

దీర్ఘశూకము. సం. వి. అ. పుం. రాజాన్నము, రాజనపుధాన్యము.

దీర్ఘసురతము. సం. వి. అ. పుం- దీర్ఘకాలరతి కలది-కుక్క. (త్రి. ని.)

దీర్ఘసూత్రి. సం. వి. న్. పుం=దీర్ఘసూత్రుఁడు.

దీర్ఘసూత్రుఁడు. సం. వి. అ. పుం. చిరక్రియుఁడు, పూనినపని చిరకాలమునకుఁగాని చేయనివాఁడు, మిక్కిలి మందముగా పని చేయువాఁడు.

దీర్ఘస్కంధము. సం. వి. అ. పుం. తాటిచెట్టు.

దీర్ఘాధ్వగుఁడు. సం. వి. అ. పుం. కాలరి, పత్త్రవాహకభేదము, జాబులు మొదలగువానిని కడు దూరము కొనిపోవుదూత. ౨. ఒంటెలొట్టియ.

దీర్ఘాయుధము. సం. విశ. (అ. ఆ. అ.) పొడుగైనఆయుధము కలది. వి. అ. పుం. ౧. కుంతము, ఈఁటె. ౨. నిడుదయైనఆయుధము. ౩. సూకరము, పంది.

దీర్ఘాయువు. సం. విశ. (స్) చిరకాలజీవి, దీర్ఘకాలము బ్రదుకువాఁడు. వి. స్. పుం. ౧. చిరజీవి, కాకి. ౨. మార్కండేయుఁడు. ౩. బూరుగు†. ౪. జీవకము†. ౫. అశ్వత్థామాది. (అశ్వత్థామ, బలి, వ్యాసుఁడు, హనుమంతుఁడు, విభీషణుఁడు, కృపుఁడు, పరశురాముఁడు.)

దీర్ఘాయుష్యము. సం. వి. అ. పుం. [illegible] కాకి. ౨. బూరుగు†. ౩. జీవకము†. ౪. శ్వేతమందారము†. న. దీర్ఘమైనఆయుస్సు.

దీర్ఘాయుష్యుఁడు. సం. విశ. (అ. ఆ. అ)=దీర్ఘాయువు. వి. అ. పుం. ౧. మార్కండేయుఁడు. ౨. అశ్వత్థామాది.

దీర్ఘాలర్కము. సం. వి. అ. పుం. ఒకజాతి జిల్లేడుచెట్టు.

దీర్ఘాహము. సం. విశ. (న్. హ్నీ, న్, ఆ. న్.) పొడుగైనపగలు గలది. వి. అ. పుం. పొడుగైనపగలు.

దీర్ఘిక. సం. వి. ఆ. స్త్రీ. డిగ్గియ, నడబావి, నాలుఁగువందలధనువులుపరిమాణముగలజలాశయము.

దీర్ఘోర్వారువు. సం. వి. ఉ. పుం. దంగరి, దీర్ఘకర్కటి, నిడివిదోస†.
ఇట్లే: దీర్ఘోర్వారువు.

దీర్ణము. సం. విశ. (అ. ఆ. అ) ౧. విదారితము, చీల్పఁబడినది. ౨. భీతము, భయపడినది. వి. అ. న. ౧. విదారము, చీలిక. ౨. భయము.

దీల. వి. (√దీలు) డిల్లపడుట, సత్త్వహీనమగుట. (చూ. దీలపోవు.)

దీలపోవు. అ. క్రి. (దీల+పోవు) డిల్లపడు, సత్త్వహీనమగు, దుర్బలమగు.

మత్తకోకిల...వాతధూతదవానల,జ్వాలకుఁ వన
రాశివేలకసంఖ్యయాదవసేనకుఁ,దీలపోవక
చక్కనయ్యెడుధీరులెవ్వరు పోరిలోఁ.
భార. ఆది. ౮. ౨౦౫.

దీలు=డీలు. అ. క్రి.

(డిల్లపడు, బలహీనమగు.)

సీ. అతివ మిక్కిలి దీలె నాలసింపగ నేల చల్లఁ
గాఁ బన్నీరు చల్లరమ్మ. యయా. ౫.౧౧౫.
(శ్రీ. పా. తూ. తె. ముద్రి. పా.)

(ఊతము, ఊడిపడు.)

మ. చదిసెం దేరులు పాఱె వారణము లశ్వ
ముల్ ధరం గూలెఁ గం,జేవరక్ సైన్యము
ల్వ్రాలె బాహువులు ద్రెస్సె నంసము
ల్రాలె నం,గదము ల్దీలెఁ గిరీటముల్ పఱచె
రక్తశ్రేణి కయ్యంపుఁజొక్కు దనర్పక్
భుజదర్ప మొప్ప నిరువాగుం జేరి పోరాడఁ
గక్. కువల. ౨. ౧౪౬.

విణ. డిల్లము, బలహీనము. (శ.ర.)

జః దీల, దీలపోవు, దీలుపడు, దీలుపాటు.

దీలుపడు=డీలుపడు. అ. క్రి. (దీలు+పడు) బలహీనమగు, దుర్బలమగు;కృశించు.

సీ. భీమేశ్వరేశ్వర స్వామి మహాదేవ త్రిపుర
దైత్యులబాధ డీలుపడితి. భీమ. ౪. ౧౦౯.

ఉ...అనికి న్పలనూదముఁ డెత్తి వచ్చినక్, దీలు
పడంగఁ దోలి యిటఁ దెచ్చెద నిచ్చెదఁ
బారిజాతముక్. పారి.,౧. ౧౩౫.

గీ. చిన్ని పదముల హాలరేఖచేత సీత,దీలుపడు
కానుచేత విదేహజాత. అహ. ౨. ౬౪.

దీలుపాటు. వి. (దీలు+పాటు) దౌర్బల్యము.

గీ...పం డ్లిగుల్చుచు దీలుపాటుఁ, బ్రకటదై
న్యంబుఁ దోఁప లోభంబు వచ్చె. నైష. ౭.
౫౨.

దీవటి(టీ)=దివ్వటి. వి. కరదీపిక.

సీ. పవమానసూనుండు పగలు దీవటీఁ బూని
స్వప్రతాపంబు సాక్షాత్కరింప. దశా.
౭. ౨. ౧౭౩.

సీ. దీవటీ దివ్వటి దివటి పం జనఁగను గరదీపి
కాఖ్య దై పరఁగుచుండు. ఆం. భా. ౨.
౧౬౫.

దీవన=దీవెన. వి. (√దీవించు) ఆశీర్వాదము, ఆశీర్వచనము.

క. అనుజులుఁ దానును ము[illegible]
యొక్క సమధికవీర్యం,బున నొప్పె బ్రాహ్మ
ణులదీ,వన లెసఁగఁగ ధర్మసుతుఁడు వాసవ
లీలన్. భార. అర. ౩. ౧౨౩.

క. అవసుదేవునిపిమ్మట, నీ వొకఁడవు సకల
మేదినీతలమున సం,భావనయోగ్యుఁడ వను
చుక్, దీవన లిచ్చెక్ దయార్ద్ర దృష్టిం
గనుచుక్. దశకు. ౧౨. ౯౧.

క. అని యుభయార్థంబుగ దీ,వనతోఁ డెంకాయ
యొసఁగ వామనుచేఁ గై,కొని...దశా. ౫.
౯౧. భార. విరా. ౧. ౧౪౪.

దీవనఁబ్రాలు వి. బ. (దీవన+ప్రాలు.) ఆశీర్వచనాక్షతలు.

గీ. జగము గెల్వంగ దండెత్తుమగనిమీఁద,లీల
రతి చల్లుదీవనఁబ్రా లనంగ. పారి. ౨. ౩౬.

దీవసము=దీమసము. వి. (సం. ధీవశః అని భా. ల. వ్యా.) ౧. ఆలోచనము, అభిప్రాయము.

క. గోవులకు వెనుక యై వెసఁ,బోవుచు నున్నా
రు గడవఁ బోవకయుండం,బో వలయు నడ్డ
పడియెదు, దీవస మెదఁ గలిగెనేని దేవర
కడఁకక్, భార. విరా. ౩. ౧౩౭.

౨. ఉపాయము.

క...తడయుక యింకక్, గావింపు కొఱఁత కార్య
ము, దీవసమున నాతలంపు దీర్చెద నేనుక్.
దశకు. ౬. ౧౨౭.

దీవి. వి. (సం. ద్వీపః. ప్రా. దీవో.)౧. నీటినడిమి దిబ్బ, ద్వీపము; స్థానము.

ఉ. ఓవనితాలలామ లవణోదధిచక్రపరీత మైన
యా,దీవికి రాజజంబువు ప్రదీపితలాంఛనము
...నైష. ౫. ౭౯.

ఉ. నా విని పంక్తికంధరుఁడు నారదు వీడ్కొని
వేడ్క మీఱ నద్దీవిఁ గనుంగొనక్ దలఁచి
శీఘ్రముగాఁ జను చుండి వార్ధులక్, దీవులు

http://telugudthesis.com

పర్వతంబులు నదీప్రతతుల్ ద్వీపాంతరం
బులున్, ద్రోవను జూచుచున్ గడచి దుగ్ధ
సముద్రముఁ గాంచె ముందటన్. ఉ. రా.
౫. ౨౦౫. పారి. ౫. ౬౫.

సీ. తావిఁగంబూరంపుదీవి నీమొగ మొక్కపలు
కింత నాపైని జిలుకరాదె. వసు. ౬. ౭౮.

(సీతావర్ణనము) సీ...వలపులదీవి చెంగలువబావి.
అచ్చ. రా. బాల. ౧౩౬.

౨. లంక, రావణునిపట్టణము.

ఆ. అనుచు దానిచంద మంతయు నెఱిఁగించి,
సుక్కురుండు పనుప సోఁకుఱేఁడు, మరల
దీవి కరిగి మఱి మీఱి కోటలు,గట్టి సేసి
మూఁకఁ గాపు పెట్టె. అచ్చ. రా. యు.
౪౩౯.

జః దీవిచక్కెర, దీవిపుట్టువు, దీవిరాయఁడు, దీవిఱేఁడు.

దీవించు. స. క్రి. ఆశీర్వదించు.

వ...కుంభసంభవుఁ డతని దీవించి...కాశీ. ౨. ౧౬౪.

సీ. తమ సేగిఁ జెప్ప లో దయ మీఱ విని చీరఁ
జించిచ్చువారి దీవించువారు. ఆము. ౬. ౭౫.

క. క్రూరుఁ డగుకుంభకర్ణుని,బాఱిఁ బడి విభీష
ణోక్తి బ్రదికి మునులు త,త్కారుణికుని
దీవింపుదు, రాగవితారకముగ బ్రదుకు మ
న్నా యనుచున్. ఉ. రా. ౨. ౧౫౧.

జః దీవన, దీవనఁబ్రాలు, దీవెన, దీవెనకోలు.

దీవిచక్కెర. వి. (√దీవి.) జావా మొద లగునితరద్వీపములనుండి వచ్చుపంచదార.

సీ. రణదళిఝుంకారమణితముల్ ఘటియించి
దీవిచక్కెర లూఱుమోవి యాని. వేం. పం
చ. ౩. ౧౩౪.

దీవిపుట్టువు. వి. (√దీవి. ద్వైపాయనుఁడు, వ్యాసుఁడు.

వ...కవ్వడియినుమనుమనికి దీవిపుట్టువుకడఁ జదు
వరి యి ట్లనియె...అచ్చ. భా. ౩. ౩౬౪.

దీవియ=దివియ. వి. దీపము; కరదీపిక.

చ. చెలులు నృసింహుగీతమును జేరికగా నపరంజి
వీణెలో,పలఁ బలికింప నూర్చుచును బాలిక
యూర్పులచేత దీపికా,కలిక చలింప నెచ్చె
లులు గంటిరె మామృదుగానలక్ష్మి కిం, దెలి
యఁగ మెచ్చుచున్నయది దీపియ యంచు
హసించు నెంతయున్. సరస. ౩. ౧౧౨.

చ. వెలవెలఁబాఱుదీవియలు...అఖర్వపద్మినీ,వి
లసితగంధవాతములు వేసువఁ దెల్ప...విక్ర.
౨. ౧౦౬.

క...తమతమయావా,సములకు నరిగి రుభయసై,
న్యములజనంబులును దీవియలు వెలుఁగం
గాన్. భార. భీష్మ. ౨. ౩౪౨.

జః దీవియకంబము.

దీవియకంబము=దివ్వెకంబము. వి. (దీవియ+కంబము.) దీపస్తంభము.

క. దీవియకంబంబునకును, జీవము గల్పించి క
థలు చెప్పింపంగాఁ, బ్రావీణ్యము గల్గియు నీ,
వీవిధమునఁ దప్పఁ జెప్ప టిది నిపుణతయే.
విక్ర. ౬. ౧౪౧.

దీవిరాయఁడు. వి. (√దీవి) - లంకేశుఁడు- రావణుఁడు.

గీ. తమ్ముఁడును దాను నెమ్మితోఁ గొమ్మమెకపు,
మొత్తములఁ గూడి పోరికి మొనయుచుండె,
నంత నత్తెఱఁ గంతయు నాలకించి, దీవిరా
యఁడు తద్దయు దిగులు పూని. అచ్చ. రా.
యు. ౪౩౩, ౧౫.

దీవిఱేఁడు. వి. (√దీవి) - లంకానాయకుఁడు - రావణుఁడు.

ఆ. అటులు జంబుమాలి దిట మంతయును దూలి
[illegible] పోరఁ గూలి జమునిప్రోలి, శేఁగినట్టి

జోలి యొఱచి మేపరు లోలిఁ, దెలుప నవుడు గఱచి దీవిటేఁడు. అచ్చ. రా. సుం. ౧౧౬.

ఆ. దీవిటేఁడ వయ్యెఁడు సావును ముదిమియు, గలుగ కుండునట్లుగా నొనర్చె. అచ్చ.రా. యు. ౪౭౦.

దీవె=దివ్వె. వి. దీపము.

ఆం. భా. ౨. ౧౬౪.

జః దీవెలవాఁడు, దీవెసుడి.

దీవెన=దీవన. వి. (√దీవించు) ఆశీర్వాదము.

క. విను మనుమఁడ వినుమనుమఁడ,వనఁ దనరిన నీకు నెందు నడ్డము గలదే, యని కౌఁగిట నిడుకొని దీ,వెన లెన్నేనియు నొసంగి వీడ్కొలుపుటయున్. అచ్చ. రా. యు. ౪౦౬.

గీ. బ్రాహ్మణులచేత దీవెనల్ వడసి పుణ్య,భామ లిచ్చు హేమాక్షత ప్రతతిఁ దాల్చి. నైష. ౩. ౧౦౭.

ద్వి. వినుతించి వారిదీవెనలు గైకొనుచు, మన మునఁ దత్పద స్మరణంబు సేయ. ప్రభులిం. ౨. (చి. ని.)

దీవెనకోలు. వి. (√దీవెన.) నమస్కారవిశేషము.

రగడ. వృష పురస్థలిని విడియువృషాశ్రయదేవుని కిదుగో దీవెనకో లని. హంస. ౪. ౨౧౩.

దీవెలవాఁడు. వి. (√దీవె.) దీపముపట్టువాఁడు.

సీ...పగలు దీవెలవారు పంజు లెత్త. మనుచ. ౫. ౪౪.

దీవెసుడి. వి. (√దీవె.) దీపముంచు సాధన విశేషము.

సీ. విను మేము ప్రాలుమాలినదీవెసుడి గాక కినిసిన రెండుగుగ్గిళ్లు గాక. విప్ర. ౫. ౧౮.

దీవ్యత్. సం. (శతృ.) ౧. ప్రకాశించుచున్న. ౨. జూదమాడుచున్న; క్రీడించుచున్న.

దు

దు. అప. ౧. యుష్మదస్మదాత్మార్థకశబ్దములకు షష్ఠీసమాసమున ఉత్తరపదము పరమగునపుడు వైకల్పికముగా నగుఆగమము.

క. నీదుకులమునకుఁ దగఁగఁ బ్రతోదముఁ గొని రథముఁ గడపఁ దొడఁగుము...భార. ఆది. ౬. ౫౪.

చ. సదయమనీష పంచశిఖసంయమి మోక్షముఁ దెల్పె నంటి నీ,హృదయము నాదుచొచ్చుటకు నెంతయు రోసితి...భార. శాం. ౬. ౨౦౨.

క. దక్షునకు నెఱింగించిన,దక్షుఁడు బోధించెఁ దనదుదౌహిత్రు జగ,చ్చక్షుని...భార. శాం. ౩. ౪౮౬.

గీ. వ్యాసుచేఁ బాండవులు కాళిదాసుచేత భోజుఁడు ప్రసిద్ధి నొందిరి భువినిఁ దమదు నడకిలెల్లను...అప్ప. ౧. ౧౪౫.

౨. వ్యతిరేకార్థమున అమహత్కర్తృకము లగు ధాతువులకు వచ్చు ప్రథమపురుషైకవచన ప్రత్యయము.

క. ఆళివచఃకార్పణ్యం, బాలేమలచెవుల సోఁక దు...ఆము. ౧. ౬౩.

౩. తద్ధర్మార్థమున "వు,రు" మొదలగు ప్రత్యయములు పరమగునపుడు ధాతువుమీఁద వచ్చెడి యాగమము.

ఉదా: వండుదువు, వండుదురు మొ.

దుఃఖగ్రామము. సం. వి. అ. పుం. - దుఃఖభూయిష్ఠమైనది - ౧. సంసారము, ఐహికయాత్ర. ౨. దుఃఖసముదాయము.

దుఃఖజాతము. సం. విణ. (అ. ఆ. అ) జాతదుఃఖము; దుఃఖి, దుఃఖముకలది. వి. అ. న. దుఃఖసముదాయము.

దుఃఖత్రయము సం. వి. అ. న=తాపత్రయము. (వాచ.)

దుఃఖదోహ్యా సం. వి. ఆ. స్త్రీ. కష్టముతోఁ బిదుకఁ దగినయావు.

దుఃఖపడు. మి. అ. క్రి. (దుఃఖము+పడు.) నొగులు. (ప్రే. దుఃఖపఱుచు. శ. ర.)

దుఃఖపాటు. మి. వి. దుఃఖపడుట.

చ. ...ఈవు బంధురభుజశక్తితో మహిజఁ దోడ్కొని వచ్చిన సీత నీకడం, జిరతరకాల మింపుగ వసింపక నీ వతిదుఃఖపాటుతో, నెరియుచు నుండ భూమిఁ జోరని మనుచున్ శపియించెఁ గిన్కతోన్. భా. రా. కిష్కిం. ౩౦౩.

ఆ. దుఃఖపాటు గలిగి తోడరంగ వచ్చిన, వారు గాన యలఁతిఁ బోరు... భార. ఉద్యో. ౪. ౨౫౪.

దుఃఖపెట్టు. మి. స. క్రి. (దుఃఖము + పెట్టు.) దుఃఖపఱుచు. (శ. ర.)

దుఃఖప్రాయము. సం. విణ. (అ. ఆ. అ) ౧. మిక్కిలి దుఃఖముకలది. ౨. దుఃఖముతో సమానమైనది.

దుఃఖబహుళము. సం. విణ. (అ. ఆ. అ) మిక్కిలిదుఃఖముకలది, అనేకదుఃఖములుకలది.

దుఃఖభాక్కు. సం. విణ. జ్. దుఃఖమును పొందినవాఁడు, దుఃఖవంతుఁడు.

దుఃఖభోగము. సం. వి. అ. పుం. దుఃఖమును అనుభవించుట, కష్టానుభవము.

దుఃఖము. సం. విణ. (అ. ఆ. అ) ౧. దుఃఖకరమైనది, బాధించునది.

శ్లో. సింహానాం నినదా దుఃఖాః శ్రోతుం దుఃఖ మతో వనం. సం. రామా. అయో.

౨. కష్టమైనది, సుకరముకానిది. వి. అ. న. బాధ, వ్యథ.

దుఃఖశీలుఁడు సం. విణ. (అ. ఆ. అ) దుఃఖానుభవస్వభావముకలవాఁడు, కష్టము లనుభవించువాఁడు.

దుఃఖాంతము. సం. విణ. (అ. ఆ. అ) దుఃఖము అంతమందుకలది, దుఃఖముతో ముగియునది. వి. అ. పుం. ౧. కష్టములముగియుక. ౨. ముక్తి.

దుఃఖి. సం. విణ. (న్. నీ. న్) దుఃఖముకలవాఁడు.

దుఃఖించు. సం. అ. క్రి. నొగులు, దుఃఖపడు.

మ. అని దుఃఖింపఁగఁ గౌశికుం డచటి కుద్యద్వేగుఁడై వచ్చినన్. మార్క. ౧. ౨౨౦.

శా. దుఃఖింపం బని లేదు పొమ్ము బలసందోహములం దెమ్ము చే, తఃఖేద మ్మెడలంగ రమ్ము... భాగ. ౧౦ పూ. ౧౫౪౬.

దుఃఖితము. సం. విణ. (అ. ఆ. అ) దుఃఖము నొందినది. వి. అ. న. బాధ, దుఃఖము. (కల్ప.)

దుంకము వి. రంధ్రము.

గీ. బడలి యున దుంక మన రంధ్ర మడరు... ఆం. భా. ౧. ౧౪౫.

దుంగ. వి. స్థూలదారుఖండము, మ్రానిమొద్దు.

సీ. ...దుంగ యనంగను స్థూలదారు, ఖండంబు వెలయు... ఆం. భా. ౨. ౩౪.

దుండగము. వి. (సం. దుండుకః. త. తుండరిక్కం.) ౧. దౌష్ట్యము, దుర్మార్గత; ధార్త్యము.

సీ. దుండగంబునఁ బూల గుండాడ వికళితవృత్తిఁ గల్పకవాటి వీటిఁబోయె. వరాహ. ౧౦. ౧౫.

వ. అని పొగడిన నవ్వి యవ్వటువులు దుండగంబున. ప్రభా. ౧. ౧౦౫.

గీ. దుర్ణయులు మీఁ దెఱుంగక దుండగమునఁ, గార్యములు మింపఁ జేసి తత్కార్యఫలము, లనుభవింపుదు రాయాయియవసరముల. శా [illegible]

ఉ. కొండొకసేపు నిన్ను మదిఁ గూర్చినమాధవు
నంత్రవానికిం, బండె వధూవధ ప్రబలపాతక
జాతకళంక మింక నీ,దుండగ మేమి చెప్పఁ
దగుఁ దోయజవైరి శిఖండవీథి నీ,ఖండము
పూనుశంకరుఁ డఖండజగన్నథనుండు గాఁ
డొకో. వసు. ౪. ౩౩.

౨. దుష్టకృత్యము, చెడుపని.

సీ...ఇటువంటిదుండగముల, మాని కాలప్రాప్తు
లైనవారల నిర్నిమిత్తంబు మిక్కిలి మీకు
నెగ్గు,చేయువారలఁ గఱచి వధింపుఁ డన్యుల
త్రోవఁ బోవకుఁడు... వరాహ. ౬. ౮౫.

౩. కీడు, ఆపద.

ఆ. ద్రుపదుపట్టిలోన దొమ్మికయ్యము రేఁచెఁ,
బసులఁ బట్టె విరటుపట్టణమున, మఱియు
నెన్ని లేవు మార్తాండతనయుండు, దొడరి
మనకుఁ జేయుదుండగములు. జై. భా. ౧.
౯౨.

క...అఖండల నీవచ్చినట్టికత మెట్టిది యే,దుండ
గము లేక నాక మ,ఖండితమహిమానుభూతిఁ
గర మొప్పఁగదా. శ్రీరం. మా. ౪. ౧౦౫.

౪. ధూర్తకృత్యము.

ఉ...ఇన్నేలపడంతిదుండగ మనీతియుఁ జూ
చితిరే కదా యిఁకన్. ఉ. రా. ౭. ౧౦౯.

ఆ. పెద్దఱోలితోడ బిగువుదామెనతోడఁ, బడి
నమద్దిచెట్లనడుమ ముద్దు,లైనతొక్కుఁబలుకు
లాడుచు నిలుచున్న,కపటబాలుదుండగము
లు చూచి. వి. పు. ౮. ౧౪౦.

౫. అపరాధము, తప్పు.

ద్వి. కలయంగ నిఖిలాంగకంబులు నొచ్చెఁ,
దులువ నీచేసినదుండగంబులకు. ద్వి. హరిశ్చ.
పూ. ౧౧౯౦. పం.

గీ...తప్పిదం బాగడంబు, దుడుకు నేరము నేర
మి దుండగంబు, తప్పనఁగ నపరాధము తన
రు నభవ. ఆం. భా. ౨.

జః దుండగీఁడు, దుండటికము.

దుండగీఁడు. విణ. (దుండగము + ఈఁడు.) దుర్మా
ర్గుఁడు, ధూర్తుఁడు.

ఉ. లాఁతితనంబు చేసి యబలా యెఱిఁగింపక
నిల్వ నోపుదే, లేఁతలు గాక గుండె లగలిం
చెడుకోయిలదుండగీలవెన్నాఁతలు గంపుఁ
దుమ్మెదలగుంపులమ్రోఁతలు...పి. శకుం. ౩.
౫౯.

శా. తల్లిం జంపినదుండగీనికి దయాదాక్షిణ్యము
లుల్లునే. చం. రా. ౩. ౧౪౨.

సీ. లేఁదీఁగఁ బులికిఁ గట్లముఁ బెట్టె నయ్యాళిఁ
దోలుఁ గారడవి నీదుండగీఁడు. ఉ. రా.
౭. ౩౯౨. వి. పు. ౮. ౧౨౮.

దుండటికము. వి. (√దుండగము.) దుండగము.

వ...పెద్దలు గన్న నేమందురో యనక యిటు
వలె దుండత్రికమ్ములు సేతురే యనుచు...
చంద్రా. ౫. ౬౩ (చి. ని. పా.)

దుండి. వి. ౧. దొరసాని. (శ. ర.)

౨. కాంత, ప్రేయసి; ఆఁడుది, స్త్రీ.

గీ. జంత యిటు లల్గియుండ రా జంత నచట,
సరసి చెంత బిసాగ్రంబు సరసి కొంత, మగని
కందిచ్చుకోకి ప్రేమ గని తనదు,దుండియెడఁ
దగు లెంచి యం దుండి యపుడు. సారంగ.
౨. ౧౫౨.

గీ. కానఁ దరకటుబురకట గాదు మేలు,చేరు
బురకనితో డిదే తారకాణ, యొండు రెం
డేదినాలనో దుండి నాదు,మాట మఱవకు
మని పోయె మఱచినావె. ప్రబంధ. ౬౨౬.

సీ. వసథిఁ గ్రోలినవానికినుకచేఁ దనయుండుఁ దా
నును బొలదిండి యైనదుండి. చం. రా. ౨. ౮౪.

విణ. తుందిలము, పెద్దపొట్టగలది. (శ్రా.)

దుండిక(గ)ము=దుండిలము, దుండుగ.

సీ...దుండిల మనఁగను దుండిక మనఁ బగు దుండుకంబు. ఆం. భా. ౨. ౪౯.

గీ. దుండిగము దుండిక మనంగ దుండుకంబు. ఆం. పదా. అచర. ౮౮.(దుండుగము.అప ముద్రి.)

దుండిలము=దుండికము.

క. దుండిలపాకులు గానుఁగుఁ, బిండియు రేపక డఁ బొరఁటి ప్రేమం దినఁగా, రెం డైదుదిన ములకుఁ దా, ముంచుట లే దనుచుఁ బోవును గ్రపుబల్లల్. (చికి. చి. ని.)

సీ. దుట్టుగు వ్రాఁకుడు దుండిలం బగ్నియు గాంధారి మిరియపుఁగాండ్ర నీలి. (చికి.చి.ని.)

దుండుకుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) దుష్టచిత్తుఁడు. (వాచ.)

దుండుగ=దుండికము.

గీ... పొలంబు,దుండుగలమల్లయారులఁ దూలి రాడు,చిక్కనేతాలపాడబుసీమఁ జనుచు. ఆము. ౬. ౧౩.

సీ. తంగేడు మెట్టబందారి దుండుగ బ్రహ్మదండి భూతుల సెఱ్ఱిదొండి...హంస. ౪. ౧౦.

దుండుబలి. విణ. సోమరి.

సీ...చండి సోమరి నలితిండికాఁడు, దుండుబలి యనంగఁ దోఁచుఁ బ్రాల్మాలినవాని పేరై... ఆం. భా. ౩. ౬.

దుండుభము. సం=డుండుభము.

దుంత. వి. దున్న, మహిషము.

సీ. కోయిల రొద సేయఁ గూయదే కాకంబు దంతి వచ్చినబాట దుంత రాదె. రామలిం. ౩౫, ౬౩.

సీ. దుగ్ధము కాఱుపోతుల లోను సేయుమీ తోలిముద్దగా నిత్తు దుంత నొకటి. యయా. ౨. ౩.

సీ...మహిషవాచకముగా మనుచు నుండు. గీ. దున్న యన నెనుపో తన దుంత యనఁగ. ఆం. భా. ౨. ౨౬౪. ఆ. సం. తిర్య. ౧౦.

జః దుంతబాబావజీరుఁడు, దుంతరౌతు, దుంతవయాళికాఁడు, దుంతహుమాయివజీరుఁడు.

దుంతబాబావజీరుఁడు. వి.(√దుంత)యముఁడు. దండకము...ఆమీఁదటందుంతబాబావజీరుండు గాతింప...నీలా. ౨. ౪౧.

దుంతరౌతు. వి. (√దుంత) యముఁడు.

గీ. తూర్పుదొర వేఁడివేలుపు దుంతరౌతు,రేయి నడకరి సంద్రంపుటేఁడు గాడ్పు. భోజ సుతా. ౧. ౨౫.

దుంతవయాళికాఁడు. వి. (√దుంత)యముఁడు.

ఉ...శీఘ్రముగాఁ బరవీరరాజులకున్, దుంతవయాళికానిపురిఁ ద్రోచెదఁ జండపరాక్రమోన్నతిన్. కృష్ణ. ౩. ౩౧.

దుంతహుమాయివజీరుఁడు. వి. (√దుంత)యముఁడు.

ఉ. ఉల్లమునందు నీకు వెఱ పూనఁగ నేటికిఁ దమ్మిచూలిబల్, త్రుళ్లడఁగింతుఁ బంతమున దుంతహుమాయివజీరుఁ బట్టి యే, పెల్ల నడంతు...అచ్చ. రా. ఆర. ౧౦౫.

దుందమము. సం. వి. అ. పుం. వాద్యవిశేషము. (విల్యమ్సు.)

దుందిలము=దుండికము.

క. అత్తఱిఁ దనచిత్తంబునఁ, దత్తరపాటొందు లేక ధరణీరమణుం, డత్తలము వైవఁ గని యది, తుత్తుమురుగఁ బొడిచె లేఁతదుందిలము క్రియన్. ద్వా. ౪. ౩౮.

దుందుడుకు=తుందుడుకు.వి.(దుడుకు+దుడుకు) (ఔద్ధత్యము, గర్వము.)

ఉ. దుందుడు కాఱ శాత్రవులదోర్బలసంపదఁ

జక్కుఁ జేసి ధా, త్రిం దనబాహుపీఠమునఁ
దిన్నఁదనంబుగ నిల్పి...నిరం. ౪. ౭౦.
(మిక్కిలితొందర.)

క. పడఁతుక నతఁ డీగతి లోఁ,బడఁ జేసుక మురి
పె ముట్టిపడఁ గడుఁ దమి దుం,దుడు కొనరిం
పఁగఁ గోరిక, లడరఁగ రతిసేన రతుల కాయ
త్తం బై. హంస. ౫. ౧౩౭.
(మిక్కిలిదుడుకు, మిక్కిలితొట్రుపాటు.)

క. నినుఁ గడచినఁ దలిదండ్రులు, విని వాదుందు
డుకుఁ దుడిచి విడుఁపం గలకే,యని యే నేరి
కిఁ జెప్పక, చను దెంచితి ననఁగ వచ్చె శబరబ
లముల్. కమ. ౪. ౫౭.
(కష్టము, ఆపద.)

సీ. తండ్రి దక్షుండు చిత్తంబున ననుఁ గలకా
లంబు రిపుభార్యగాఁ దలంచి, గారవింపక
మానునో రమణుండు రుద్రుండును శాత్ర
వదుహిత గాఁగ, భావించి విశ్వసింపక మాను
నో నాకుఁ గడవంగ రానిదుందుడుకు పుట్టె.
వరాహ. ౬. ౩.

దుందుభి. సం. వి. ఇ. పుం. ౧. భేరి. ౨. విష భేదము. ౩. ఒకానొకరాక్షసుఁడు. (వీఁడు వాలిచే హతుఁ డయ్యెను.) ౪. వరుణుఁడు. ౫. ఒకసంవత్సరము. ఇ. స్త్రీ. ఇత్తిగ, పాచికయందలిబిందు త్రికద్వయము; అట్టిపాచిక.

దుందుము. వి. కాష్ఠదీపిక. (చక్రాకారపుదివిటీ. శ. ర.)

చ. వడిఁ దనుఁ బాఱఁగాఁ దఱుము వాసరకర్ష
కుచేతి భానుఁడ,స్ఖడిదపుదుందు మార్చి
...కళా. ౭. ౧౦.

సీ. జుంజము దుందుము సురుడు దివ్వియకోల
యనఁ గాష్ఠదీపికాహ్వయము చెలఁగు. ఆం.
భా. ౨. ౧౬౫. (ప్రాఁతప్రతిపా.)

దుందుఱు=జొంజోఱు. వి. జుం[illegible]

దుందువు. సం. వి. ఉ. పుం. ౧. వసుదేవుఁడు. ౨. దుందుభివాద్యము.(వాచ.కల్ప.విల్యమ్స.)

దుంప. వి. ౧. మూలము, కందము.

దండకము...కారాకులున్ దుంపలున్ మెక్కి
...నీలా. ౨. ౪౧.

సీ...ఆరణ్యమింపార విని తనిపండ్లును మేలి
దుంపలును శీత,జలకుంభములు గలసర్వకామ
సమృద్ధి గలిగించునన్న మిం పొలయ నొసఁ
గఁ. గీ. దగు...హరి.ఉ. ౧౦. ౩౦౦.

౨. గెనుసుగడ్డ. (ఇది వ్యవహారసిద్ధము.)
౩. వేరు, మూలము.

సీ...వే రన దుం పన వెలయు మూల,ము...
ఆం. భా. ౨. ౩౯.

౪. నాఁగేటిగొడగ, కూటకము.(శ.ర.)
జః దుంపనాగులు, దుంపబచ్చలి,దుంపరాష్ట్రము.

దుంపనాగులు. వి. బ. (√దుంప.) సర్పవిశేషము, నాగుపాములలో నొకజాతివి.

సీ. కూఁకవేటులు చిల్లుగులియలు త్రాఁచులు పె
రజులు గుఱ్ఱపుఁబెరజు లచటుఁ. గీ. గలవు
తక్కినజెఱ్ఱిపోతులును దుంప,నాగులును...
ద్వా. ౭. ౧౦౦.

దుంపబచ్చలి. వి. (√దుంప.) ఉపోదక, ఉపోదకి, మట్టుబచ్చలి.

సీ...దుంప. గీ. బచ్చలి యన నుపోదకి పరఁగు
చుండు. ఆం. భా. ౨. ౯౨.

దుంపరాష్ట్రము. వి. (√దుంప.క. దుంపరాష్ట్రె.) రాస్నావిశేషము. (శ. ర.)

దుంబొడి. వి. (దుమ్ము¹+పొడి) మెంతిజీలకఱ్ఱ,ము. చేర్చి చేసినమెత్తనికూరపిండి. (శ.ర.)

క. క్రొంబొగపుఁ గూరవగ తిరు,గంబోఁతల
మెంతిజీలకఱ్ఱలవలపుం, దుంబొళ్లకావి...
౨. ౧౦౧.

దుకాణము. వి. (క. తు. దుకాను. హిం. దూకాన్.) ఆపణము, అంగడి.

చ. తొలకరిమించుఁదీవగతి దోఁప దుకాణము మీఁద నున్న యయ్యలికులవేణితోఁ దముల పాకులబేరము లాడఁ బోయి...శ్రీనాథుని చాటువు.

దుకూలము. సం. వి. అ. న. ౧. క్షౌమము, పట్టుబట్ట. (నారవస్త్రము అని కొందఱు.) ౨. సన్ననివస్త్రము. ౩. తెల్లబట్ట.

దుక్కి. వి. ౧. దున్నట, కృషి.

సీ. కందకంబులు ద్రవ్వి గట్టిగా ళ్లించి దుక్కులు దున్నింపఁ దోఁటలవును. రామలిం. ౯౪.

గీ. గానుఁగలఁ ద్రిప్పి...రెండుదుక్కులు వెళ్ల దున్ని, యఱ్ఱు గడిగి పోఁదోల ని బైతి సుమ్మి. హంస. ౫. ౩౫.

౨. నాఁగేటిచాలు.

గీ. దుక్కిలోనుండి మనతాచతిక్కఁడేని, యక్కఱకుఁ బుట్టినట్టియాయనుఁగుఁబట్టిఁ, బెండ్లియాడఁగ నేతెంచుపిన్న యితఁడు, చూడఁ గదరమ్మ కన్నులవాడు తీఱ. బహు. ౪. ౮౨.

ఆ. దుక్కిమన్ను పురుగు చెక్కినమన్నును, శౌచమునకుఁ గాదు సంగ్రహింప. వి. పు. ౪. ౧౮౩.

౩. దుక్కిమునుఁగుటకుఁ దగినవర్షము.

(వ్యవ.) మొన్నరాత్రి రెండుదుక్కులవర్షము కురిసినది.

జః దుక్కికైదువు, దుక్కిచాలు, దుక్కిటెద్దు, దుక్కిముచ్చు, దుక్కియెనుపోతు, దుక్కివాలు, దుక్కివాలుతాలుపు, దుక్కెద్దు.

దుక్కికైదువు. వి. (√దుక్కి.) నాఁగలి, హలము.

సీ. ఇవి గదా దుక్కికైదువు సంకు రవ తమ్మి కంటివా రైరలుబొక్కసము లయ్యె. ముకుంద. ౧. ౩౪ పా. ౧ ప.

దుక్కిచాలు. వి. (√దుక్కి.) నాఁగటిచేదున్నఁగా నేర్పడినరేఖ.

సీ. రెండవదుంత లేకుండెఁ గా కినసూతి రొంపిలోదుక్కిచాల్నింపినాఁడె. రా. వి. ౧. ౫౪.

దుక్కిటెద్దు=దుక్కెద్దు. వి. (దుక్కి+ఎద్దు.) దున్నుటకేర్పఱచినవృషభము.

సీ...కోరినయన్ని దుక్కిటెద్దుల బత్తితోడ నిచ్చు. నీలా. ౧. ౪౯.

చ. గొఱియలమంద యాఁబసులగుంపు కృషిక్రియదుక్కిటెడ్లదో, డ్డిఱికిటిపెల్లుకంప బలియించినలోఁగిలి... వేం. పంచ. ౧. ౫౭౭.

దుక్కిముచ్చు. వి. (√దుక్కి.) కర్షకుఁడు, హాలికుఁడు.

గీ. ప్రొద్ద లాకవేళఁ బోరాడఁ బొలఁతి వాని, పక్కఁ జేరఁగ వచ్చు నాదుక్కిముచ్చు, గుటగుటలు దొట్టఁ బులిఁబోలె గుఱకఁ బెట్టి, నిదురవోవఁగఁ గని వెళ్లు బెదరి యిల్లుః ఉ. హరిశ్చ. ౪. ౧౫.

సీ...దుక్కిముచ్చనఁగను దోఁచుచుండు. గీ. హాళికాభిధ...అం. భా. ౨. ౨౦౯.

దుక్కియెనుపోతు. వి. (√దుక్కి.) దున్నుటకేర్పడినదున్న.

క. త్రిమ్మరి మాపటికై తన, యిమ్మున కేతేర దుక్కియెనుపోతులు రెం, డిమ్ములఁ గొమ్ములఁ జిమ్ముం, గ్రమ్మిననిర్దయతఁబసులగాఁడింగట్టన్. శుక. ౩. ౪౦౯.

దుక్కివాలు. వి. (√దుక్కి.) హలము, నాఁగలి.

దండకము ... దుక్కివాల్వాని పేరుక్కనన్ రేఁగవా...నీలా. ౨. ౪౧.

దుక్కివాలుదాలుపు. వి. (√దుక్కి.) హలాయుధుఁడు, బలరాముఁడు.

ఆ...దుక్కివాలుదాలుపుతాట్పిపడఁగ వాఁ డనం [illegible] రుద్ర. అం. సం. దేవ. ౨౯.

http://telugutthesis.com

దుక్కెద్దు=దుక్కిటెద్దు. (√దుక్కి)

సీ. ప్రాణాంతకావస్థఁ బడినయప్పుడు కాని కలుగదు సిద్ధి యీ కాశియందు, నంత చేయఁగఁ గల్గునవి తోలు-చీరలుఁ బునుకపేరులు జటాభూతిధారణంబులు భిక్షాటనముఁ గపాలపుఁగోర భూతసంగతి ప్రేతభూమియునికి, యివి యేల నాకు దుక్కెద్దు దేశాంతర మరిగిన ట్లగును...భోజరా. ౨. ౧౬.

దుగ=దుగా, దుగుణము, దువ. స. (సం. ద్వికం. ప్రా. దుకం, క. దుగ.) రెండు.

గీ. దుగ యనఁగ రేచ యనఁగను దోఁచు ద్వికము. ఆం. భా. ౨. ౩౦౫.

మ. ...ద్యూతగేహంబు క్రొత్తగ నీ వొక్కటిఁ జూపఁ దోడ్కొని చనం దచ్చోక చావంచయి, త్తిగ బారా దుగ యంచుఁ జిక్కురొద లుద్దీపింపఁ డా దవ్వులన్. కళా. ౩.౧౩౧.

గీ. బార దుగ దచ్చి యని వచఃప్రౌఢి దనర, నెత్త మాడఁ దొడంగెడినృపకుమారులు... ఇందు. ౫. ౧౧౬.

జః దుగతిగ, దుగమొగములపుల్గు,దుగమొగములవేల్పు, దుగమోములయ్య, దుగ్గాని, దుబాసి,దుబాసికుఁడు.

దుగతిగ. స. (√దుగ.)ఆఱు.

సీ. దుగతిగమొగములజగజెట్టితోఁబుట్టు పొగడువారలనట్టుపుడుకుఁజెట్టు. అచ్చ. రా. బాల. ౮. (దుగతిగమొగములజగజెట్టితోఁబుట్టు = షణ్ముఖునిసోదరుఁడు, విఘ్నేశ్వరుఁడు.)

దుగమొగములపుల్గు. వి. (√దుగ.)రెండుమొగములు గలపక్షి, గండభేరుండము.

సీ. కులుకుచుఁ బలికింపఁ జిలుకబారులు గావు దుగమొగంబులపుల్గుతెగలు గాని. అచ్చ. రా. అయో. ౮౮.

దుగమొగములవేల్పు. వి. (√దుగ.) అగ్నిదేవుఁడు.

క. పొగయును మంటలు సదలున, కెగయఁగ మిడుఁగుఱులు సెదర నేడ్తెఱ నపు డా దుగమొగములవే ల్పాగు,బ్బగ దరికొని కాల్పఁ దొడఁగెఁ బ్రోలెల్లెడలన్. అచ్చ. రా.యు.౨౮౯.

దుగమోములయ్య. వి. (√దుగ.) అగ్నిదేవుఁడు.

క. దుగమోములయ్య వేల్పుల,మొగ మంటని వేల్పు మబ్బువూనిసు పనఁగాఁ, దగు నగ్నిదేవతాఖ్యలు...ఆం. భా. ౧. ౪౮.

దుగ(గు)లము. వి. రెండుబేడలు, వరహాలో పదాఱవపాలు.(శ. ర. బ్రా.)

సీ. దీనారమందు ద్వాత్రింశదంశం బైన బేడయం చనఁగను వెలయుచుండు. సీ. దుగలమం చనఁగఁ దద్యుగళంబు విలసిల్లు... ఆం. భా. ౨. ౨౮౩.

దుగా=దుగ. స. రెండు.

సీ. కంకణంబులు మ్రోయఁగా దుగా...అంచుఁ బందెముల్ వైచువారు. చమ. ౧. ౧౦౨.

ఉ. ...మిద్దియలందు నక్షవి,ద్యాపటిమంబు నూపువెలయాండ్రును దాను వినోదలీల బారా పది దచ్చి యిత్తిగ దుగా యని పన్నిద ముగ్గడించుచున్. నిరం. ౨. ౨౨.

దుగినుఁడు. వి. (సం. ద్రుహిణః. ప్రా. దుహిణ.) బ్రహ్మ.

ఆ. పలుకువెలఁదిమగఁడు బంగారుకడుపువాఁ, డంచతేజి నెక్కునట్టిరౌతు,బమ్మ తాత నలువ తమ్మిచూలి దుగినుఁ,డనఁగ బ్రహ్మపేరు-లబ్జమాళి. ఆం. భా. ౧. ౩౯.

దుగుణము=దుగ. విణ. (సం. ద్విగుణమ్. ప్రా.

దిగుణో.) రెండురెట్లు గలది, రెండింతలు. (శ. ర.)
ప. రెండు.

సీ. దుగుణంబు సేసినతోడనే మూఁ డని వా
రించి లే దని పలుముసేసి. ఉ. హరి. ౩.
౧౨౨.

దుగ్గ=దుగ్గి. వి. (సం. దుర్గా. ప్రా. దుగ్గా. క. దుగ్గె.) పార్వతి, శక్తి.

ఆ. సత్తి సామితల్లి చండి యమ్మిక దుగ్గ, య
నఁగ నీవెలంత యలరు నభవ. ఆం. భా.
౧. ౪౦.

సీ. దుగ్గమ్మ కాలుపోతుల లోను సేయుమీ తో
లుముద్దగా నిత్తు దుంత నొకటి. యయా.
౨. ౩.

దుగ్గాని. వి. (దుగ + కాని.) ఒకానొకనిష్కవిశేషము.

సీ...టంక మనఁగ నిష్కాహ్వయంబు. గీ. ద
ద్విశేషాభిధలు గాను దగును డబ్బు, లనఁగ
దుగ్గాను లనఁగ దుడ్లనఁగ జగతి. ఆం. భా.
౨. ౨౪౯. (రెండుదమ్మిళ్లు. శ. ర.)

దుగ్గి=దుగ్గ. వి. పార్వతి. (శ. ర.)

దుగ్గు. వి. చూర్ణశాకము, తొక్క.

సీ. చూర్ణశాకాభిధ శోభిల్లు దుగ్గు నా... ఆం.
భా. ౨. ౨౪౪. (వ్రాఁత ప్రతి పా. 'తొక్క
డు' ప్రాఁత ప్రతి పా.)

విణ. రూపము చెడినది- తృణము-అని శ. ర.)

దుగ్ధతాలీయము. సం. వి. అ. న. ౧. దుగ్ధామ్రము, పాలును మామిడిపండ్లరసమును కలిపి వండినఆహారపదార్థము. ౨. చక్కెర కలిపిన పాలమీఁగడ. ౩. క్షీరఫేనము.

దుగ్ధద. సం. వి. ఆ. స్త్రీ. పాఁడియావు.

దుగ్ధపాచనము. సం. వి. అ. న. పాలు కాఁచెడి పాత్రము.

దుగ్ధఫేనము. సం. వి. అ. పుం. ౧. పాలనురుఁగు. ౨. చక్కెర కలిపినపాలమీఁగడ.

దుగ్ధబంధము. సం. వి. అ. పుం. పాలు పిదుకునపుడు ఆవునకు కట్టుబందము.

దుగ్ధము. సం. విణ. (అ. ఆ. అ.) పిదుకఁబడినది, పిండఁబడినది. ౨. నింపఁబడినది, ప్రపూరితము. వి. అ. న. ౧. పాలు. ౨. చెట్టు మొదలగు వానిపాలవంటిరసము. ౩. దోహనము, పాలు పిదుకుట.

దుగ్ధసముద్రము. సం. వి. అ. పుం. పాలసముద్రము.

దుగ్ధాబ్ధి. సం. వి. ఇ. పుం. పాలసముద్రము.
ఇట్లే: దుగ్ధాంబుధి, మొ.

దుగ్ధామ్రము. సం = దుగ్ధతాలీయము. (వాచ.)

దుగ్ధి. సం. వి. ఈ. స్త్రీ. దుగ్ధిక, చిఱుపాల†.

దుగ్ధినిక. సం. వి. ఆ. స్త్రీ. రక్తాపామార్గము, ఎఱ్ఱ ఉత్తరేను†.

దుఘము. సం. విణ. (అ. ఆ. అ. ఇది ఉపపదసమాసాంతమునందే యుండును) ౧. పూరించునది, ౨. ఇచ్చునది.
ఉదా:- కామదుఘము, మొ.

దుట్టుపు(గు, వు.)=జుట్టుపు. వి. అజశృంగి†.

సీ. దుట్టుపు దుట్టువు జుట్టు పనంగను ద్వంద్వ
ఫలాఖ్య యై తనరుచుండు. ఆం. భా. ౨.
౬౧. (బ్రా, వ్రాఁత, ప్రాఁత ప్రతులపాఠము)

సీ. దుట్టుగు వ్రాఁకుడు దుండిలం బగ్నియు గాం
ధారి మిరియపుఁగాంద్ర నీలి. (చికి. చి. ని.)

దుడదుడ. వి. మంచము మొదలగువానిని వేగముగా నెక్కుటయం దగుధ్వని కనుకరణము.

చ. దుడదుడ మంచ మెక్కి నొకదొడ్డమిటా
రపుఁగమ్మకూఁతురున్, దొడదొడ మంచ మె
క్కి నొకదొడ్డమిటారపు రెడ్డికూఁతురున్.
[illegible] ౩౦.

దుడిదుడి. వి. ఏనుఁగులు మున్నగు జంతువులు జనులు వేగముగా నడుచుటయం దగుధ్వని కనుకరణము.

ద్వి. అడవియేనుఁగులు నీరాస నీనదికి, దుడిదుడి వచ్చి తత్తోయంబు దొడరి. రం. రా.ఆర. ౧౬౩ పా. ౨౦ పం.

క. ఒకలాగున మాటలు తొక,తొకలై వెడలంగఁ జొచ్చె దుడిదుడి నెందే,నొకఁడ చనఁ దొడఁగెఁ గన్నులు,పెకలించుక చూడ సాఁగెఁ బ్రీతి దలిర్పన్. నిరం. ౪. ౬౬.

దుడుకఁడు. వి. బాలుఁడు, పిల్లవాఁడు.

సీ...బాలక సంజ్ఞ నప్ప నవ్వ, పాప పాపఁడు దుడ్డె పడుచఁడు దుడుకఁడు...గీ...చెలఁగు ...ఆం.భా.౨.౧౧౭.(ప్రాఁత, తాళ ప్రతి. పా.)

క. ఉడుఁగఁడు మధురిపుకథనము, విడివడి జడు పగిదిఁ దిరుగు వికసనమున నే,నొడివిననొడువులు నొడువఁడు, దుడుకనిఁ జదివింప మాకు దుర్లభ మధిపా. భాగ. ౮. ౨౫౩.

క...తాఁ, బొడగనినపెంపు దలఁచుచు,దుడుకనిమహిమాబ్ధి నజుఁడు దుడుకడిచె నృపా. భాగ. ౧౦. పూ. ౫౪౬.

దుడుకడుచు. అ. క్రి. (√దుడుకు) మునుఁగు.

క. అడుగులపైఁ బడు లేచుం, బడుఁ గ్రమ్మఱ లేచు నిట్లు భక్తిన్ మునుతాఁ,బొడఁగనిన పెంపుఁ దలఁచుచు, దుడుకనిమహిమాబ్ధి నజుఁడు దుడుకడిచె నృపా. భాగ. ౧౦.పూ. ౫౪౬.

వ...మిఱ్ఱుపల్లంబులు సమతలంబు లయి యేకార్ణవంబున దుడుకడుచుచు...(భాగ.చి.ని.)

దుడుకు. వి. (త. తుటుక్కు. క. దుడుకు.) ౧. దౌష్ట్యము.

ఉ. అందఱుఁ జూచి యంతదుడుకా యని దూఱఁగ...వి. పు. ౭. ౯

క. ఏ నెఱుఁగకుండ నాసుత,తో నెనయుట యెట్టు లిట్టిదుడుకులు గలవే, కానీ రొక్కం బీయక,పోనీ మాచెదము తన ప్రభుత్వం బనుచున్. శుక. ౩. ౨౯.

౨. ఔద్ధత్యము.

ద్వి. మనుజేంద్రసుత యొక్కమనవిఁ గావింతు, వినఁ దగు దుడుకు గావింపఁగ రాదు. ద్వి. శ. సా. ౨. భా. (శ. ర.)

సీ..., ఆలక్రేపులతోఁక లలమిపట్టి, విడువ నేరక వానివెనువెంట జరగుదు రప్పంకముల దుడుకడరఁ జొత్తురు...భాగ. ౧౦.పూ.౨౯౯.

౩. దుష్కార్యము, చెడ్డపని.

ఉ...సరోజనేత్రు ని,చ్చోట వసింపనీక యొక చోటికిఁ బో విధియించి పిన్నబి,డ్డాటలు సేసె నీదుడుకు లక్కట భారతికైనఁ జెప్ప రే. భాగ. ౧౦. పూ. ౧౨౧౨.

క. ఆవార్త లెల్ల నారదు,చే విని వీఁ డెంత దుడుకు చేసె నటంచున్. దశా. ౧. ౨౪౯.

౪. తొందర, వేగము.

ఉ...పంతము దీఱెనోటు కైకా యను నేర యిట్లు దుడుకా యనుఁ బాయఁగఁ గోరికా యనున్. అచ్చ. రా. అయో. ౯౦.

(వ్యవ.) నీనోటిదుడుకు అడఁచికొని మాటలాడుము.

విశ. ౧. దుష్టుఁడు; దుష్టము.

క. ఈదుడుకుఁగోఁతిఁ గొని చని,మీదిట్టతనంబు లెల్ల మెఱయఁగ నిపుడొ,గా దనక తోఁకఁ గాలిచి...అచ్చ. రా. సుం. ౧౬౪.

౨. వేగవంతము, సత్వరము.

గీ...వడిసేయు కత్తివేల్పుకొడుకు దుడుక్కటంప జడివానసోనలయులజడికిని, మిగుల నెద నొడి యాడు నమ్మించుఁబోఁడి. నీలా. ౩. ౧౫.

సీ. భర్తకుఁ బ్రాతరాపాసనాగ్ని యొసంగి దుడుకుగాముంగిటఁదొంగిచూచు. శుక. ౩. ౪౯౯.

http://telugutthesis.com

జః దుందుడుకు, దుడుకడుచు, దుడుకుచేయు, దుడుకునడక, దుడుకుమెకము.

దుడుకుచేయు. అ.క్రి. (√దుడుకు.) త్వరపడు.
తే. అటుల నిజనాయకుం జేగి యన్యరాజపుర
వరముఁ జేరె నంతటఁ బొలఁతి యలరి,తోడు
సు మాసెఁగదా యంచు దుడుకుచేసి,యిటుల
నలరించె నిచ్ఛానువృత్తి మీఱి. హంస. 3. ౮౪.

దుడుకునడక. వి. (√దుడుకు) దుష్టప్రవర్తనము, చెడునడత.
వ...కదళీరామద్దుకొడుకు మేనల్లునిదుడుకునడకలమిడుకులకు వెగులుపడి...ఇందు. ౪. 3౮.

దుడుకుమెకము. వి. (√దుడుకు) దుష్టజంతువు.
గీ. పుడమి యీనినచందానఁ గడలఁ దిరుగు,
దుడుకుమెకములు మాచేతఁ బొడవడఁగునె.
పె. శకుం. ౧. ౧౦౪.

దుడ్డు[1]. వి. (క. దుడ్డు. త. తుట్టు) ౧. రెండు గ్గానులయెత్తురాగినాణెము. (చి. ని.)
సీ...టంక మనఁగ నిష్కాహ్వయంబు.గీ.తద్వి
శేషాభిధలు గాను దగును డబ్బు,లనఁగ దు
గ్గాను లనఁగ దుడ్లనఁగ జగతి. ఆం.భా.౨. ౨౭౮.
గీ...తమముని చెఱఁగులందుఁ,గాసు దుడ్డును బం
గారుపూస వెండి,తునుక మొద లింటిచిఱు
వాడు కనిన దెల్లఁ, గొనుచు మగనాండ్రు త
మకల్లగుట్టు మెఱయ. శుక. 3. ౧౧౭.
౨. దుగ్గాని. (చి. ని.)
3. డబ్బు, ద్రవ్యము.
(వ్యవ.) వాఁడు దుడ్డు లేక చాల బాధపడుచున్నాఁడు.

దుడ్డు[2]=ద్రుడ్డు. వి. (సం. దండః. త. తుట్టుత్తడి)
౧. దృఢ మగుకఱ్ఱ; లావుకఱ్ఱ.
ద్వి. దుడ్డున వీఁపు కంతులు గట్ట మోఁది. ద్వి. హరిశ్చ. ఊ. ౧౫౦3 ...
కం. తిండికతంబునఁ గండలు,మెండుగఁ దాఁ
బెంచి మగఁడు మెదలఁ డనుచు న,ద్దండత
నది మిండనికిన్, వండినకుడు మనఁగ దుడ్డు
వైఖరి మెలఁగున్. శుక. ౨. ౧౦౨.
౨. ముద్గరము, ఇనుపగుదియ.
గీ. గుదె గుదియ దుడ్డు గునుపము గుడుప య
నఁగ, ముద్గరము... ఆం. భా. ౨. ౨౧౯.
3. గద.
గీ. గుదె యనఁగ దుడ్డనంగను గదకుఁ బేళ్లు.
ఆం. శే. ౧౭.
విశే. ౧. మోటుకాఁడు. (శ. ర.)
క. దుడ్డునకుఁ బోయిన ట్లొక,త్తె డ్డుడుకుంబాయసంబుఁ దెచ్చి యతనిచే,నిడ్డ నడిచిపడి కన
లెడి,గుడ్డులు తెలియంగఁ దెలిచికొని కనుఁ
గొనుచున్. భోజరా. 3. ౮౨. (శ.ర.పా)
౨. స్థూలము, లావయినది. (చూ. దుడ్డుఁగఱ్ఱ.)
జః దుడ్డుఁగఱ్ఱ, దుడ్డుఁగోల, దుడ్డుమంగ.

దుడ్డుఁగఱ్ఱ. వి. (దుడ్డు[2]+కఱ్ఱ) లావుకఱ్ఱ. (శ.ర.)

దుడ్డుఁగోల. వి. (దుడ్డు[2]+కోల) లావగుకఱ్ఱ, స్థూలదండము. (శ.ర.)

దుడ్డుమంగ. వి. (√దుడ్డు[2]) వృక్షవిశేషము.
సీ. కలివిరి గుండ్రయు గచ్చపెన్నంగయు దుడ్డు
మంగయు భూతతొట్రుకోలె. హంస.౪.౯.

దుడ్డె. ౧. వి. బాలకుఁడు. (విశే. అని శ. ర.)
క. దుడ్డెలు రా కటు మసలిరి, జడ్డున నున్నా
రటంచుఁ జను దెంచి గురుం,డొడ్డెన యడవి
నిఁ బొడఁగని, దొడ్డున మన్నించు టెఱుఁ
గుదువుగద మనలన్. కుచేల. ౨. ౯౧.
సీ...బాలకసంజ్ఞ నప్ప నవ్వ, పాప .పాపఁడు
దుడ్డె పడుచఁడు... గీ...చెలఁగు ... ఆం.
భా. ౨. ౧౧౮.
౨. (సం. ధూర్తః.) విటుఁడు; విటి.
(చూ. దుడ్డెకాఁడు; దుడ్డెతనము.)
జః దుడ్డెకాఁడు, దుడ్డెతనము.

దుడ్డెకాఁడు. వి. (దుడ్డె+కాఁడు- స్వార్థమున.) విటుఁడు.

చ. అటువలె వేఁగుచుండి మగఁ డత్తయు మామయు నింట లేమి వెల్పటికి హుళారుసంజని గుబాదెబ వీథులవెంట జంటలై, చిటిలి సపూఁతగంధముల సిస్తగుపాగల నిండు చల్వదుప్పటుల విభూషణావళుల బాగుగ నేఁగెడు దుడ్డెకాండ్రలోన్. హంస. ౫. ౧౬౦.

దుడ్డెతనము. వి. (√దుడ్డె.) విటీత్వము. (ధూర్తత్వము అని శ. ర.)

గీ. పసిమిఁ జిల్కొడుముంజేతిపచ్చ లమర, దుడ్డెతనమునఁ దిరుగు నారెడ్డిసాని. హంస. ౪. ౧౩౮.

దుత్త¹. వి. ౧. చిన్న మూతి గలచిన్నకుండ.

గీ. కడవ ముంత గరిగ దుత్త పిడుత గురిగి. హంస. ౫. ౧౧.

౨. పాలకుండ.

సీ. దుత్త యనంగను దుగ్ధభాండం బొప్పు... ఆం. భా. ౨. ౨౪౭.

ఆ. అధిక మైనయజ్ఞ మబ్బుఁడు తాఁ జేసి, మొనసి శాస్త్రము విడి మురువు దక్కి, ద్రొబ్బ నేర్చుకుక్క దుత్తలు మోయునా... వేమన. ౨. ౯౭.

దుత్త²=జొట్టు, జొట్టిలి, జొత్త, జొత్తిలి. వి. చాఁపఁబడినబొటన ప్రేలిచూపుడుప్రేలినడిమికొలఁత, ప్రాదేశము.

చ...లేటివెంటఁ బడి దుత్తెడు మేరన పటువేగవంతులఁగని మెచ్చి లేనగవుతోడ నభీష్టము లెల్ల నిచ్చుచున్. వరాహ. ౪. ౮౬.

దుత్తాయి. వి. చిన్నచొక్కా.

సీ...కూర్పాసాఖ్య యలరును దుత్తాయి యరచట్టకుప్పసం బంగి తమ [illegible] భా. ౨. ౧౫౬.

దుత్తూరము. వి. కపటము. (శ.ర.బ్రౌ.)

దుత్తూరము. సం. వి. అ. పుం. ఉమ్మెత్త.

దుద్దు¹. వి. (క. దుద్దు.) ౧. తామరపువ్వులోని దిమ్మె, కర్ణిక; మూలస్థానము.

గీ. పొలుచుఁ గర్ణిక దుద్దు నా ముద్దె యనఁగ. ఆం. భా. ౧. ౧౬౬.

ద్వి. జపసమాధుల ప్రొద్దు తపములదుద్దు ... శివభక్తిశిఖరంబు శ్రీనగేంద్రంబు. పండితా. పర్వ. ౩౧౩. పా.

౨. కర్ణిక, చెవికమ్మ.

సీ. కర్ణిక దుద్దనఁగాఁజెలఁగు ... ఆం. భా. ౨. ౧౪౭.

౩. తాటియాకుజాబుమీఁదిచెంద్రిక. (శ. ర.)

౪. జాబులు మున్నగునవి వ్రాయుటకై చివ్వి చక్కఁబఱిచినతాటాకులకట్ట.

చ...రాయసపుటార్యులగంటము లాకుదుద్దులున్, వదలక మోసి చూచె నొకపట్టునఁ బొట్టకు లేక తక్కినన్. హంస. ౪. ౩౦.

౫. (త. తుత్తు.) అసత్యము.

ఆ. తసుకు నస్కుకు దుద్దు తటవట రవరవ, సటుహుళిక్కి నా నసత్య మభవ. ఆం. భా. ౧. ౧౧౯.

విణ. ముదుక, దళ మైనది. (చూ. దుద్దుకంబళి.)

జః దుద్దుకంబళి, దుద్దెక్క.

దుద్దు². ౧. వి. మత్తు. (చి. ని.) ౨. మోసము. (చూ. దుద్దుపెట్టు.)

జః దుద్దుపెట్టు.

దుద్దుకంబడి(ళి). వి. (√దుద్దు¹.) దళమైనకంబళి.

గీ. సన్నజాదపు నేఁతమంచంబుమీఁద, దుద్దుకంబడిఁ బఱచి నిద్దురకుఁ దూలు, మగనిఁ గూర్కెడు మనుచు నమ్మాయలాఁడి. వేం. [illegible] ౪౫౬.

కగడ. దుద్దుకంబళ్లు చందువతివాచీలు,పద్దులకుఁ గైకొన్న బలుజంబుఖానాలు. హంస. ౫. ౩౫౬.

ఇట్లే: దుద్దుగొంగడి.

ఆ. కోళ్లు మీఁద దుద్దుగొంగడిఁ బఱచిన, మంచమునకుఁ గ్రొత్తమగనిఁ గొనుచుఁ, గులుకు నడల నరిగి కూర్చుండె దానిక్రిం, దింటిమగఁడు డాఁగు టెఱుఁగలేక. వేం. పంచ. ౩. ౨౮౭.

దుద్దువెట్టు. స. క్రి. (దుద్దు^{2} + పెట్టు.) మోసపుచ్చు, కనుమొఱఁగు.

ఉ...ఇప్పుడు దోసము పెద్దచేసి య్యాదున్నవయాళికానిఁ గడు దొడ్డగఁ జెప్పి భయంబు చూపి చక్కన్నను దుద్దువెట్టి యుఱుకంగఁ దలంచెదు మాను మీవగన్. సారంగ. ౨. ౧౧౮.

ఉ. అత్తల మామలన్ మగల నన్నలఁ దమ్ములఁ దల్లిదండ్రులన్, జిత్తుల దుద్దువెట్టుచును జీటికి మాటికి నన్నె చేరఁగా, వత్తురు...దశా. ౯. ౩౫౫.

చ. మగనిఁ దృణీకరించితివి మామను నత్తను దుద్దువెట్టితిన్. రస. ౩. ౫. (దుద్దుబట్టితిన్ అని ముద్రి.)

దుద్దెక్కు. అ. క్రి. (√దుద్దు^{1}.) అతిశయించు, దళమగు.

ద్వి. పెద్దయౌ ప్రమదంబు భీతియు భక్తి, దుద్దెక్కితనలోనఁ దొట్రికొనంగ. బస. పు. ౧. ౫౭౬ పం.

దుద్రుమము. సం. వి. అ. పుం. పచ్చనీరుల్లి.

దునీఁడు. వి. (దునె + ఈఁడు.) ౧. ప్రభువు, ఱేఁడు.

సీ. వినువాఁకమోపరి తెండికొండదునీఁడు ... పాం. ని. దేవ. ౩.

సీ. కకుబంతముల నేలఁ గలవేలుపుదునీలు సమయము లేక మోసలను గాయ. పార్వ. ౧. ౧౭.

శా. ఆమూఁడిండ్లదునీలు నేక మగుసౌహార్దంబుతోఁ దావకీ, నామేయస్థిరకార్యనిర్వహణశౌర్యారూఢి విన్నంతనే, సీమన్ దుర్గములందుఁ గోటలను విస్తీర్ణస్థితిన్ ధాన్యపున్, సామగ్రుల్ సమకూర్ప నెంచిరి నితాంతస్వాంతచాంచల్యులై. కృష్ణ. ౨. ౧౨౧.

దును=దున్ను. స. క్రి. దుక్కిచేయు,కృషిచేయు.

క. ధర్మంబు పెరుఁగు వైదిక,కర్మఫలము లెసఁగు ఋతునికాయము ప్రజకున్, శర్మం బొనర్చు నాయువు,పేర్మిఁ బొరయు దునక పెద్ద పృథివి ఫలించున్. భార. శాం. ౨. ౨౯౦.

క. దునకయుఁ వెదపెట్టకయున్, దనరె నఖిలసస్యములును...హరి.పూ. ౧. ౧౧౭.

క. దున నీయకున్న కృషికుఁడు, దునకయ యున్నని యొకని దున్నింపఁ దగున్,దునక దుననీక యూఁగినఁ, గొనఁగా నగుఁ జేనియరియఁ గోరునతనిచేన్. విజ్ఞా. వ్యవ. ౧౫౧.

దునుకు. వి. (త. తునుక్కు.) భయము; కంపము, వణఁకు. (బాధ. అని శ.ర.)

క. అనిలజుసారథియును గురు,తనయునిరథచోదకుఁడు నతని నాతనినిం, గొని యుల్లంబుల బలితపు,దునుకు పొరఁగ ననికిఁ దోలఁగఁ దోలిరి రథముల్. భార. కర్ణ. ౧. ౧౧౯.

మ. తనఘోరధ్వనికిం గలంగఁబడుతత్సైన్యంబు దైన్యంబునన్,దును కొందం బరిఘంబు పై విసరుచున్ దుర్వారుఁ డై...ఉ. హరి. ౫. ౨౨౮.

దునె(నే). వి. (సం. ధనుః?) ఆయుధము?(హిం. దునియా?) రాజ్యము? (చూ. దునెదారి.)

ఇ. దునీఁడు, దునెదారి.

దుసె(నే)దారి. వి. (√దుసె.) ప్రభువు; శూరుఁడు.

చ. కొలువున కేఁగి వేత్రధరకోటి నిజాయతదృష్టి వారఁచోఁ, బలసి తటాలునం బగిలి పాటి బరాబరిసేయ మన్నెవా,రలు దుసెదారులున్ దొరలు రాజులు మంత్రులు నిష్టబాంధవా,వళులు పురోహితు ల్పనులవార లనేకులు నిండియుండఁగన్. సారంగ. ౩. ౧౫౭.

గీ. కోఱకైదువదుసెదారిగుఱుతుగట్టు,సామి సంతోషమున నున్నసమయమునను. ప్రబంధ. ౨౧౦.

వ ... గండుతేఁ, టిదుసేదారులవెండిగిండిగమిఘూటి నించుఁ బూఁదేనెసంపద నొక్కింత చుక విచ్చుక్రొమ్మొగడజొంపంబు ల్వనీవీథులన్. చంద్రా. ౪. ౯౬.

వ. కంటి విస్ఫాలిదంటపేరిఁటి,గుంటియొకిమీఁడ యీ౯రైదుతూపుల సొసఁగుదుసేదారీ తెల్లదీవిరాజ... ప్రబంధ. ౨౧౬.

విరిలకోరిదుసేదారి = పుష్పబాణుఁడు, మన్మథుఁడు.

గీ. విరిలకోరిదుసేదారిదురముఁ గోరి,మీఱి పోరాడుసుకుమారమిథునతతుల,వైభవముఁగాంచి హో యంచు వడిఁ దపించు, సంగమవిహీన రైనరయాజలజనయన. హంస. ౩. ౨౦౫.

తలిరుకైదువు(ల)దుసేదారి = పుష్పాయుధుఁడు, మన్మథుఁడు.

క. ఈరీతి నుండునాతని,గారాబుమిటారి తలిరుకైదువులదున్నే,దారికటారి సులక్షణ, శ్రీరింటివధూటి లేమిఁ బిమ్మటఁ గొనుచున్. శుక. ౨. ౩౬౪.

పచ్చవింటిదుసేదారి = ఇక్షుధన్వుఁడు, మన్మథుఁడు.

గీ. అయ్యలరుఁబోఁడి సిగ్గరి యయ్యు నిచ్చఁ, బచ్చవింటిదుసేదారి హెచ్చరింపఁ, బతికి విడెమిచ్చి యడుగుల బత్తి నొత్త, బాళి గనుపింపఁ దమి హెచ్చి పలికె బుధుఁడు. ఉ. రా. ౭. ౪౭౩.

దున్న. వి. (√దున్న-త. తున్న.) ౧. మహిషము.

ఉ. కాలునిదున్న నంది నయి గంటలు దున్నకమంటి నా మహా,కాలునినంది దున్న నయి కర్దమమగ్నత లేక మంటి నా,హాలికు తెన్నడుం దెగనియారులచేలును జొడుమళ్లును,గా లలి నేరసాఁగి రిలఁగల్గుపసింగొని పేద మున్నగన్. ఆము. ౪. ౧౨౪.

క. పెల వెడలియు నెతి సడలియుఁ, జల ముడిగియు నిదుర చెడియు జంతు లెడసియున్, గలహము లడఁగియుఁ బఱచెన్, బులి కిరి కరి మన్ను దున్న మొదలగుమెకముల్. మనుచ. ౪. ౩౯.

గీ. దుంత యొనుపోతు జమ్ముశెక్కరింత దున్న, అవఁగ మహిష సమాహ్వయము లమరు. ఆం. సం. తిర్య. ౧౦.

ద్వి. కా దన కేతెంచి కరతలం బార్చి, చాదున్న నిలు మని జంకింపఁ దడవ. బస. పు. ౪. ౧౯౭. పం. (ఇట నిందాసూచకము)

౨. పశుజాతిలో మగది. (చూ. ఏనికదున్న.)

ఏనికదున్న = మగయేనుఁగు.

క. కన్నంతన తనయేనిక,దున్న దిగం ద్రావి రభసదోలాయితహా,కోన్నతవక్షస్స్థలుఁడై, యన్నలినాక్షునకు వంచె నాత్తశిరంబున్. హరి. పూ. ౭. ౧౯౪.

ద్వి. ఏనికదున్నకు నేల లంకించు. బస. పు. ౪. ౯౧ పం.

దున్నపోతు = దున్న. (√దున్న.)

సీ. చదువుచుఁ జెడివేళ్ళ సభలోనఁ గూర్చుండి
దున్నపోతులకొడు కెన్నఁ దప్పు. వేణు.
౩౬. (ఇది నిందాద్యోతకము.)

సా:-దున్నపోతు ఈనిన దనిన దూడను కట్టివేయు మన్నట్లు.

దున్నవయాళికాఁడు. వి. (√దున్న.) - మహిష వాహనుఁడు - యముఁడు.

ఉ...దోసము పెద్ద చేసి యా,దున్నవయాళి
కానిఁ గడుఁ దొడ్డఁగఁ జెప్పి భయంబు నూపి
చ,క్కన్నను దుద్దువెట్టి యఱుకంగఁ దలం
చెదు మాను మీవగల్. సారంగ.౨.౧౧౪.

దున్నించు. స. క్రి. (√దున్ను.) దున్నఁజేయు.

గీ. జనకజననాయకుఁడు యాగశాలఁ గట్టు,చోట
దున్నింప నాఁగేటిసుదను దోఁచి,సీత యను
పేరు వహియించి చెలువు గాంచి, ప్రేమ
శ్రీహరి వగునిన్నుఁ బెండ్లియాడె. ఉ.రా.
౩. ౧౩౦.

దున్ను=దును. స. క్రి. దుక్కిచేయు, కృషి చేయు.

మ. అలుకక్ ఘోటకధట్టికాఖురపుటీహల్యక్
ఖురాపానిప్ర,చ్ఛలు వో దున్ని చలచ్చమూ
గజమదాసారప్లుతిక్ కీర్తిపు,ష్కలసస్యం
బిడి...ఆము. ౧. ౪౨.

జః, దున్న, దున్నపోతు, దున్నవయాళికాఁడు, దున్నించు.

దున్వత్. సం. శత్రు. ౧. తపించుచున్న. ౨. తపింపఁజేయుచున్న.

దుపటము=దుప్పటము, దుప్పటి.

క. శిరసుతడి యొత్తి దుపటపు,నెఱిసెల్లా గట్టి
వారినిలయము వెడలెక్. ల. వి. ౫. ౩౬.

దుప్పటము=దుప్పటి.

(కోక, చీర.)

వ...దుప్పటంబు ధరియించి [illegible] నిజగృహంబు వెలువడి యక్కాంచీనగరము నందు. హర. ౨. ౪౨.

(ఉత్తరీయము)

ఉ. బంగరు దుప్పటంబువలెవాటుగ నొప్పు...
చమ. ౩. ౭౭. ౧.౨౦.

శా. అంగంబుల్ హిమవారిచేఁ గడిగి రమ్యం
బైనకూటంబులో,బంగారంపుఁజెఱుంగుదుప్ప
టములం బాటీరజంబాలచ,ర్చం గల్పప్రస
వంబులక్ మణివిభూషారాజి నందంబుగా,
శృంగారించిరి సంభ్రమంబున సుకేశిక్ మి
త్రకేశిక్ సఖుల్. వరాహ. ౪. ౪౬.

(తుడుచుకొనుబట్ట)

గీ.ఒకచకోరాక్షి నిజకరద్యుతులు మీఁదఁ,గప్పి
చెంద్రికవన్నియ గాఁగ దుప్ప,టమునఁ దడి
యొత్తె నొకహంసగమన సురటి,విసరుచు
నఖాగ్రమున నాఱ విప్పెఁగురులు.వరాహ.
౪. ౧౨౪.

(కవచము.)

గీ.తనరు పేళ్లు తనుత్రాణమునకుఁ గత్తళంబు జో
డు జిరా దుప్పటంబు బొంద,ళం బనఁగ...
ఆం. సం. స్థా. ౨౬. సాం. ని.మాన.౪౫.

దుప్పటి(టీ)=దుపటము, దుప్పటము. వి. (సం.ద్విపటీ. ప్రా. క. దుప్పటి.) వస్త్రము.

(క) వెలగల సన్నపాటివెడల్పు వస్త్రము.శ.ర.

గీ...విఘ్నుండు వచ్చెఁ,బక్షిపతి నెక్కి పైఁడిదు
ప్పటిచెఱంగు, దూలఁగా బిట్టు వాగెలఁ దో
లుకొనుచు. వరాహ. ౬. ౧౧౪.

సీ. జీరాడుదుప్పటిచెఱఁగు చేఁ బూని వెంబడి
గిండి కొని వచ్చుబుడుతఁ డొదుఁగ.ఉ.రా
౬. ౧౯౦.

గీ. మిసిమిబంగారుతళుకులమేలిదుప్ప,టీచెఱం
గులు లలితాంజనాచలమున, నలరు నరుణా
తపచ్ఛాయ నవలఁ దోయ్య,రాముఁ డఖిలై
కనయనాభిరాముఁ డయ్యె.ఉ.రా.౬.౨౦.

(చ) ఉత్తరీయము.

గీ. తమ్మిదోదుమ్మిజోదు పాదనలహరువు, వ్రాత
పని దుప్పటీ వలెవాటు వైచి. కువల.౨.౪.

(ట) పక్కపయి పఱచుబట్ట.

చ. బటువులు తాపితాపఱుపు పట్టుతలాడము
మీఁదఁ జల్వదుప్పటిపయిఁ జప్పరంపుజిగి
బంగరువ్రాఁతమరాళముల్...శుక. ౪.౨౨.

(త) కప్పుకొనుమతకబట్ట,నిచోళము.

ఉ...చెవులసంకులు లోవంకభుజంబులు కొరికిసి
గలు కావిదుప్పటులు నొప్ప ... ఆము. ౪.
౩౫.

సీ. పిల్లఁగ్రోవులు సొక్కువెట్టినవిండ్లు కంబళ్లు
దుప్పట్లును వల్లెత్రాళ్లు. శుక. ౨. ౫౪౫.

దుప్పి. వి.౧. పృషతము, మచ్చలు గలహరిణము.

సీ...పృషతాఖ్య యడరు దుప్పి యనంగ ...
ఆం. భా. ౨. ౯౫.

వ... మఱియు నప్పటప్పటికిం జొప్పరులవలన
నుప్పతిల్లినచప్పళ్లకు దెప్పరం బైనతుప్పలం
దూఱుదుప్పులును...ఉ. హరి. ౪. ౨౯.

క. పొడ చెదరి బూది చఱచిన,యొడళ్లతో
నాల్గు రెండు నొకటియుఁ బ్రంగల్,వెడలిన
కొమ్ముల బరువున,నడుగిడఁగా లేవు బలిసి
యందలిదుప్పుల్. మనుచ. ౪. ౨౧.

౨. రామము, పెద్దదుప్పి.

సీ...దుప్పి. గీ. యనఁగ రామంబు చను...ఆం.
భా. ౨. ౯౫.

మృగవిశేషవాచకములు మృగసామాన్య వాచకములై కవుల వ్యవహారమునఁ గలవు.

చ. అడవికి వేఁటమై నరిగి యాతఁడు...బీదక
న్నవడి బూడిదపండును బోలె బ్రుదుపా,
రెడు నొకదుప్పికిం గవియఁ బ్రేలి భయజ్వర
తప్తచిత్తమై.

గీ. ఆచమూరువు యూథంబుఁ ద్రోఁచి-పఱచె.

ఉ. ఆరురు పీఁగతిం బఱచి...
పాండు. ౫. ౧౪, ౧౫, ౧౬.

వ...అప్పు డప్పుడమిఱేఁ డయ్యేటినీటిలో నీఁ
దుచు నొక్కపిడిదుప్పి చేరిన దానితోఁక
పట్టుకొనియె...అమ్మృగి తపఃకృశుండును మ
హాభాగుండు నగునతనిఁ దిగిచికొని చను
నప్పుడు...మార్క. ౫. ౨౩౧. పిడిదుప్పి=
ఆఁడుదుప్పి.

దుబాసి=దుబాసీ. (శ. ర.)

దుబాసికుఁడు=దుబాసి. (√దుగ.)

క. ఆరాయబారి వచ్చిన, దూరాగమనంబుఁ
జూచి దోడ్తో నడిగెన్, నీరాక కేమి కత
మని, గోరుందొర తనదుబాసికులమూలమున్
గాన్. రంగా. ౨. ౧౧౬.

దుబాసీ=దుబాసికుఁడు. వి. (√దుగ. సం. ద్విభాషీ. ప్రా. దుభాసి. హిం. దుభాషీ.) రెండుభాషలు వచ్చినవాఁడు; భాషాంతరీకరణము చేయువాఁడు.

క. మూసాబూసీవారిదు,బాసీ లక్ష్మణసమాఖ్యఁ
బరఁగు నతఁడు...రంగా. ౨.౬౧.

దుబ్బ. వి.(క.దుబ్బి.) ౧.కూజా,పాత్రవిశేషము.

సీ. తొల్లుగట్టెయుఁ జలదుబ్బ చిల్కుడుగుంజ
పూజెబిందెలు వెన్నపూసచట్టి. హంస. ౨.
౪౫.

౨. ఆఁడుగుఱ్ఱి.

సీ...పాపలఁ గనుతావు పత్తబుయ్య, మరునిల్లు
దుబ్బన మదనమందిర మొప్పు...పాం. ని.
మాన. ౧౯.

దుబ్బు. వి. తృణమూలము.

సీ...నలు సన నలరు కుప్ప. గీ. తృణము దు
బ్బనఁగా మూల మెసఁగు...ఆం. భా. ౨.
౪౬.

సీ. దుబ్బు నిబ్బరముగఁ ద్రొడిగి కన్నులు గట్టి
కటిదఘ్నముగను ప్రేకంబుఁ జూపి. శివ
౪. ౭౯.

దుమగతికేతు. వి. (సం. ధూమకేతుః.) ధూమకేతువు, అరిష్టకసూచక మగునక్షత్రవిశేషము, తోఁకచుక్క.

సీ. దుమగతికేతు నా ధూమకేతువు నోఁచు... ఆం. భా. ౧. ౯౮.

దుమదుమ. వి. తడియునప్పు డగుధ్వని కనుకరణము.

క. సమదగజదానధారల, దుమదుమ లైయున్న పెద్దత్రోవలత్రోడన్, రమణీయ మయ్యె నప్పురి...భాగ. ౯. ౩౨.

క. తమపాటఁ జినుకు చినుకుల, దుమదుమ నాఁ దడిసినట్టి దువ్వలువలతోఁ, ఘుమఘుమ యనుపరిమళబృందముతో నప్పు డొకయింపొనర్చిరి వారల్. కళా. ౩. ౬౮.

విణ. కలిసినది, మేళగించినది.

చ. అమృతరసంబు లుట్టిపడ నాలతిఁ జేసినవీణ లోపలన్, దుమదుమగా వచోమహిమ దోఁపఁగ గీతముఁ బాడుచున్న...నిరం. ౨. ౨౯.

దుమాదూళి. వి. (దూళి + దూళి.) అధిక మగు దుమ్ము.

మ. మడిసెన్ గారెనుపోతు లేదు లిలిగెన్ మ్రగ్గెన్ వృకవ్రాతముల్, గడుఁతుల్చిక్కె గజాళి చొక్కె నపు డక్కాననన్ దుమాదూళిగన్. సారంగ. ౧. ౧౦౪.

దుమారము=దుమ్మరము. వి. (ఆకాశమందు వ్యాపించు) పెంధూళి, పెద్దదుమ్ము.

ఉ. మన్ననఁ గాంచి కప్రపుదుమారము రేఁచు సమీరడింభముల్. వసు. ౧. ౧౧౨.

చ...అప్పుడు సుడిగాలిఁ బట్టుక నభోగతిఁ బాఱె దుమార మెంతయున్. చంద్రా. ౨. ౨౮.

గీ. మఱియుఁ గపురంపుకమ్మదుమార మెగయ, వీఁకఁ బైకొను చిఱుగాడ్పు సోఁకుడులును, నలముకొనఁగ...రసిక. ౩. ౧౪౮.

౨. దుమ్ము. (శ. ర.)

దుమారము రేఁగు=దుమారము రేఁగునట్లు రేఁగు.

సీ. మలయానిలముచే దుమారంబు రేఁగుసౌగంధికంబురజంబు కఱకుదుమ్ము. మనుచ. ౫. ౩౮.

దుమారము రేఁచు=దుమారమువలె రేఁగఁజేయు.

గీ. అనుచు నిందించి వలవంత యినుమడింప, నవ్విరారోహ విదళితపల్లకముల, కమ్మపుప్పొడి పై దుమారమ్ము రేఁచు, మలయమందరపవనుపై నలుక వోడమి. మనుచ. ౩. ౮౯.

దుమాలు. విణ. బ. సమూలము. (శ. ర. ఇంకను విచార్యము.)

ద్వి. కొండొకసేపులోఁ గొట్టె దుమాలు, రెండుగా నాశూద్రబృందంబుతలలు. ద్వి.భాగ. ౬ స్కం. (శ. ర.)

దుమికించు=దూఁకించు. స. క్రి. (√దుముకు.) (గుఱ్ఱము మొ.) ఉఱికించుచు నడిపించు.

సీ. గంధర్వులగ్రభాగమున జోడన మించుఘోటుల దుమికించుకొనుచు నడవ. దశా. ౨. ౧౯.

ఉ. తీరినతత్తడిన్ జవగతిన్ బుటముల్ దుమికించుచాడ్పునన్, దీరనితత్తడిన్ జవగతిన్ బుటముల్ దుమికించు వాగెఁ బెంపార బిగించి... చంద్రా. ౨. ౧౯.

దుమికియాడు. అ. క్రి. (√దుముకు.)-గుఱ్ఱము-వల్గిత మనుగతితో పోవు.

సీ. గండజానిగ్గుచొకాటుంపు మోముట్టు తొగరీఁకలపటాణి దుమికియాడ. ఉ. హరిశ్చం. ౩. ౧౩౧.

దుము=దుమ్ము¹. (శ. ర.)

జః దుముదుమ్ము, దుముదారు, దుముదారుదొర.

http://telugathesis.com

దుముకు=దూఁకు. అ. క్రి. (క. డుముకు.) ౧. ఉఱుకు, గంతువేయు.

మ. ...కరిణీఘాలంబుపై సింహ మ్మర్భక మయ్యున్ దుముకున్ స్వభావ మిది శూరశ్రేణికిన్... మల్లభూ. నీతి. ౩౦.

చ. ఉరుతిమిరేభభేదనచణోగ్రకనత్కరజాతశాలి యా, హరి యనివారితాస్తకుధరాధిపశృంగముఁ జేరి యత్తఱిన్, హరి యని వారితాత్తతనుహార్యనుబింబముఁ గాంచి రాగవైఖరి వడి గుప్పునం దుముకువై వడిఁ గ్రుంకెఁ బయోనిధిస్థలిన్. చంద్రి. ౪. ౯౪.

౨. పడు.

చ. చెమటలు దొప్పఁదోఁగుజిగిచెక్కులు పువ్వులు రాల మూఁపులం, దుమికెడికొప్పులు న్నొసటఁదుంపెసలాడెడుచేరుచుక్కలున్. రా. వి. ౩. ౭౭.

౩. ఉట్టిపడు, ఉట్టు.

గీ. దూదిపాటలఁ దేనియల్ దుముకుచుండఁ, జిలుతోడల నంటఁగాఁ గోక నెతిక క్రిక్కి, జియ నడంచుచుఁ గూర్చుండి శెడ్డిపడుచు, తింగుతింగున రాట్నంబు ద్రిప్పుచుండె. ఉ. హరిశ్చ. ౪. ౨౪.

వి. ౧. గంతు, ఉఱుకు.

క. దుముకులు వైచుచు నాయా, సమయంబుల జలము లెత్తి చల్లుచు వలల, క్రమలీల వై వ... వేం. పంచ. ౧. ౫౧౭.

౨. మల్లవిద్యావిశేషము.

క. మోన చేసినచోటన దుముకును దుముకును జేయుతఱిని గొంచెపు మోనయున్, మోన దుముకు దుముకు మోనయును, గనుపింపక చేసి యంతఁ గాంతాళమునన్. ప్రబంధ. ౪౭౪.

జః దుమికించు, దుమికియాడు, దుముకులాడు.

దుముకులాడు. అ. క్రి. (√దుముకు.) గంతులువేయు, ఉఱుకులువేయు. (శ.ర.)

దుముక్కు. వి. ఉఱుకుటయందగుధ్వని కనుకరణము, వేగానుకరణము.

ఆ. అసురభటులయార్పు లడఁగువట్టి చనంగ, నతని చెవులు గూబ లంటఁ బెఱికి, ముక్కుఁ గొఱికికొని దుముక్కునఁ దనసేన, సరస కుఱికి రామచంద్రుఁ గాంచె. రామా. ౭. ౧౪౭.

దుముదారు¹. వి. (హిం. దుముదార్.) ముందటి సైన్యమునకు కాపుగా వెనుకనుండు సేనానాయకుఁడు సేన మున్నగునది. (దుము + తారు - దండు. అని శ. ర.)

గీ. సరస మన్నీలు దుముదార్లు చతురవితత, సకలసేనాసమేతులై సందడింప, రమణఁ జెలువొందు రాజమార్గమున వచ్చె, రమ్యగుణశాలి శ్రీకృష్ణరాయమౌళి. కృష్ణ. ౨. ౧౪౯.

గీ. ...దుముదారుగా హయాళిఁ, జేరవకు నూకి ...దశా. ౨. ౩౭౭.

దుముదారు². వి. గుఱ్ఱములోనగువానిగతివిశేషము.

సీ. మూఁపురంపుగతికి మేపరి ముకుమచ్చెత్తడి వడి దుముదారుఁ జూప. ఉ. హరిశ్చ. ౩. ౧౩౧.

దుముదారుదొర. వి. (√దుముదారు¹.) సేనానాయకుఁడు; రాజునకు వెనుకకాపుదలకైయుండు సేనానాయకుఁడు.

సీ. సకుటుంబముగ వీఁగి చరమశైలముఁ జేరఁ దుహినాంశుదుముదారుదొర యనంగ. మను చ. ౩. ౫౪.

దుముదుము. వి. (√దుము.) దుమున కామ్రేడితరూపము.

క. తల్లీ విను తెలిపించుచు, విల్లే ఱెత్తించుకొని

http://telugthesis.com

డు వెలిబొమ్మల నీ, కల్లరికక్కసిజంతల, త్రు
ళ్లడఁతునె వనము వెలుకుదుఁగా దుముదుము
గాఁగ. రామా.౬.౧౯౯.(శ. ర. పా. 'త్రు
ళ్లఁడతునె వనము పెరుకుదునె ముదలఁగదా'.
ముద్రి. పా.)

దుమ్మరము=దుమారము.

(దుమ్ము.)

సీ. ఒసపరి మైఁ గ్రమ్ముకుసుమపరాగము మైఁ జ
ల్లుకొన్న దుమ్మరము గాఁగ. సుదంతా. ౨.
౧౨౬.

దుమ్మాడు. అ. క్రి.(దుమ్ము^{1}+ఆడు.) ధూళిచల్లు
కొను.

గీ. కొమ్మ లందఱు రతనంపుసొమ్ము లూడ్చి, సూ
నరజములు సోఁకినసొలపుమేను, లమరగం
టులు దీసి దుమ్మాడినట్టి,మరునిమద మేనుఁగుల
రీతి సరసిఁ జొరఁగ. కృ. శకుం. ౨.౧౬౨.

దుమ్ము^{1}=దుము. వి. ధూళి, పరాగము.

గీ. ఇలకు డిగి చుట్టిచుట్టి దుమ్మెత్తి యెగసి,పోయి
తము ముంచుసుడిగాలి పుష్కరముల, కడ
లినీ రభ్రకలభముల్ గ్రాసె...ఆము.౪.౯౧.

సీ. పువ్వుఁబుప్పొడిదుమ్ము పొదలె నిప్పొదలలో
సిద్ధాళు లెపుడు వసించునేమొ. ఉ. రా.
౩. ౬౫.

సీ. శిరము కప్రపుదుమ్ము మరువంపుపాదుల కెర
వాటు వైచినయింపుసొంపు.రా.వి.౩.౯౧.

సీ. క్రుంకుమెట్టున వేల్పుఁగొమ్మ లాడుచుఁ జల్లఁ
దులకించు చంద్రపుదుమ్మనంగ. యయా.
౨. ౭౦. మనుచ. ౧. ౪౨.

దుమ్మెత్తిపోయు = మిక్కిలిగా తిట్టు.

(వ్యవ.) ఆమె వానిని దుమ్మెత్తిపోసినది.

పూదుమ్ము=పుప్పొడి, పరాగము.

ఉ. కమ్మనిపువ్వుఁ దేనియలఁ గాక లడంచుఁ
బ్రవాళితాళవృం, తముల వేఁదేరు, విరి
తావులఁ జల్వలు గ్రుమ్మరించుఁ బూదుమ్ములఁ
బూజ సల్పు వ్రతతుల్ వరమంజు లతాది
రాజ్యయోగమ్మునఁ బొల్చు నాసుగుణకల్పక
వల్లి వనిం జరింపఁగన్. హ. న. ౩. ౩౫.

జ: దుంబొడి,దుమ్మాడు,దుమ్ముదూళి,దుమ్ము సేయు.

దుమ్ము^{2}. వి. ఎమ్ము, ఎముక.

సీ. పొట్టలు చట్టలు బొమ్మలు దుమ్ములు మోవు
లు ప్రేవులు పొలలు దలలు.అచ్చ.రా.యు.
౧౩౫.

జ: దుమ్ములగొండి.

దుమ్ముదూళి. వి. (√దుమ్ము^{1}.) పిండిపిండి.

ఉ. కొన్నిటిహస్తము లదియఁ గొన్నిటికొమ్ములు
దుమ్ముదూళి గాఁ, గొన్నిటికుంభము ల్వగుల
...భార. భీష్మ. ౨. ౨౧౧.

దుమ్ములగొండి వి.(√దుమ్ము^{2}.) మృగవిశేషము,
కొర్నవగండు. (ఇది వాసనచూచినచో ఎముక
లు మెత్తపడు నందురు. ఇది ఎముకలఁ దినును.)

దుయు(య్యు)ముడి= దూముడి, దూయుముడి.
(√దుయ్యు.) సులభముగా నూడఁదీయుటకై
వేయుముడి, జాఱుముడి.

సీ. జాగిలాలపసిండిసరిపెణల్ సడలించి పట్టె
డల్ దుయుముడిఁ గట్టువారు. చంద్ర. ౨.
౩౫.

దుయ్యు=డుయ్యు, డూయు, దూయు. స. క్రి.
౧. (ఒఱనుండి కత్తి మొ.) తీయు, లాగు.

క. అని మరుబాములఁ బడ లేనని కైదువు దుస్సి
దాఁటునాయితము బలెన్, పెనఁగునలయుతి
యచే సురియ నులిమి బలిమి విడిపించి యను
ననురక్తిన్. సారంగ. ౨. ౨౩౫.

గీ.తన్ని యంతటఁ బోక యద్దనుజవరుని, ద్రొక్కి
యున్న తలాటంబు దుస్సి తివిచి, యేపునను

గొని యెప్పటిరూపుతోడ, నచట వీడ్కొని
రఘుపతి నాత్మఁ దలఁచె. సీతావి. ౩.౮౮.

౨. త్రెంచు.

గీ. పూసత్రాడు దుయ్యను లేదు పొలఁతి మెడకుఁ,
బెరవు పొలింట నేడ్చిన బిడ్డకైన, మిడువ
లే దెల్లదానను జెడితి మొల్లఁ,బోయితిమి
ప్రాలుఁగలపట్టి పుట్టఁ బట్టి. హరి. పూ. ౫.
౨౧౯.

అ. క్రి. ౧. వెడలు.

వ...నిన్ను శపియింప నే మెంతవార మని యు
పచారోక్తులు పలుకుచు దుస్సిపోయిరి...భో
జరా. ౮. ౯౪.

౨. (బాణము, మొ.) రంధ్రముచేసికొని పోవు.

క. వీరుద్ధ్రమిథునమేళన్కై రతిపతి యేయ దు
స్సి హరితద్యుతిఁ బైనా రెగయఁ బొటమ
రించిన,నారసముల మొన లనంగ ననలవిమిం
చెన్. ఆము. ౫. ౧౧౫.

దుయ్యఁబట్టుకొను=(సమాధానము చెప్పు మని) నిర్బంధించు.

(వ్యవ.) అప్పులవా రందఱు వానిని దుయ్యఁబట్టుకొనినారు.

(వ్యవ.)ఆపాడుపని చేసి వాఁడు వచ్చునప్పటికి వీథిలో వానిని అందఱు దుయ్యఁబట్టుకొన్నారు.

దుర్. సం. అవ్య. (ఇది ప్రాదులలోనిది. సమాసపూర్వపదముగా నుపయుక్తమగు.)౧.దుష్టము. (దుర్జనుఁడు, మొ) ౨. కష్టము. (దుర్జయము, మొ) ౩. నిషిద్ధము. (దుర్దానము, మొ) ౪. అల్పము. (దుర్బలుఁడు, మొ) ౫. అభావము, లేమి. (దుర్భిక్షము, మొ.)

దురంతము. సం. విణ. (అ.ఆ.అ.)-దుర్లభ మగు అంతము కలది- ౧. అనంతము, తుదిలేనిది. ౨. దుఃఖముతో అంత మొందునది. (వ్యసనాది) ౩. దురతిక్రమము, అతిక్రమింపరానిది. (వి. అ. పుం. దుష్ట మగుఅంతము, దుఃఖకరమగు పర్యవసానము.

దురక్షము. సం. వి. అ. న. ౧. చెడ్డయింద్రియము. అ.పుం.౧. దుష్టపాశకము, మోసగించు పాచిక. ౨. దుష్టద్యూతము, కపటపుజూదము.

దురక్షుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) ౧. చెడ్డ కన్నులు గలవాఁడు. ౨.వికృత మయినకన్నులు కలవాఁడు. (అ. ఆ. అ.) చెడ్డయింద్రియములు గలవాఁడు.

దురటిల్లు=దురపిల్లు. అ.క్రి. (ఈరూపమును గ్రహింపక చి. ని. శ. ర. లు దురపిల్లు అనియే గ్రహించినవి. ప్రతులయందు ఉభయవిధము లగు రూపములు గానవచ్చుచున్నవి. దీనికినిర్ధారకము లేదు. ఇంకను విచార్యము.) ౧. శోకించు, దుఃఖించు.

ఉ...అ,త్యావిలచిత్తుఁ డయ్యె సుహృదాప్తమ్మ
తిం దురటిల్లు నెవ్వగం, బోవఁగఁ ద్రోవు నీద
యిన పుణ్యశమస్ఫుటవాక్యపద్ధతిన్. భార
శాం. ౨. ౧౦౯.(భాలవ్యాకరాల ప్రతిపా)

క. చిరకారి యెట్లునుం దన,చిరకారితఁ జూపుఁ
గాక శీఘ్రపుఁజేతం,దురటిల్లఁజేయునే నను,
వెరవరి వాఁ డిట్టిపనికి వేగిరపడునే. భార.
శాం. ౫. ౨౭౩.

వ...పెక్కుచందంబుల నందఱున్ దురటిల్లన
య్యాస్థానంబు శోకదైన్యనిదానం బై యుం
డె. ఉ. రా. ౬. ౯౪.

౨. పరితపించు.

ఉ. వారలు శౌరిఁ గానమికి వందురుచున్ దుర
టిల్లి యక్కటా,శ్రీరమణీమనోహరుఁడు...
మా,కోరిక నీయఁడయ్యె ... ఘటికా. ౨.
౨౩౯. రాఘవ. ౪. ౨౩౬.

దురతిక్రమము. సం. విణ. (అ.అ.అ.) ౧. అతిక్రమింపరానిది. ౨. దుర్లంఘము, దాఁటరానిది.

౩. గెలువరానిది. ౪. దుర్వారము, నివారింపరానిది.

దురత్యయము. సం. విణ. (అ. ఆ. అ.) దురతిక్రమము, దాఁటరానిది. ౨. దుర్లభ మగుఅత్యయము కలది, నాశము లేనిది. వి. అ.పుం.దుష్ట మగుఅత్యయము.

దురద. వి. (సం. దద్రుః.) ౧. కండూతి, జిల,

గీ. దూల జిల నవ నస గాఁడు దురద యనఁగ,
బరఁగుఁ గండూతి...ఆం. భా.౨. ౧౨౯.

౨. కసరు. (శ. ర.)

జ: దురదకంద, దురదగొండి, దురదగోవెల, దురదవేయు.

దురదకంద. వి.(√దురద.)మహాకందము, కసరుగలకంద. (శ.ర.)

దురదగొండి=దురదగోవెల. వి. (√దురద) కండూర, దూలగొండి.

సీ. దూలగొండి యనఁగ దురదగొండి యనఁగఁ
దీఁటుకోవెల యనఁ దేజరిల్లుఁ, గండూర,...
ఆం. భా. ౨.౫౪.

దురదగోవెల=దురదగొండి, వి. (√దురద) కండూర, తీఁటుకోవెల, దూలగొండి. (శ.ర)

దురదపెట్టు, దురదవేయు. అ.క్రి. (√దురద) దురద కలదియగు.

(వ్యవ) కాలు దురదపెట్టుచున్నది. నావీపు దురదవేయుచున్నది.

దురదుర. వి. గమనాదులశైఘ్ర్యానుకరణము.

(ద్రు. క్రి. విణ. శీఘ్రముగా. (శ. ర.)

చ...దు, స్తరతరమూర్తియై వృషభదైత్యుఁడు
గన్నుల నిప్పు లొల్కఁగా, దురదుర వచ్చి
తాఁకె రిపుదుర్దర మోచనుఁ బద్మలోచనున్.
భాగ. ౧౦ పూ. ౧౧౪౨.

క. పెట్టక పో నని యాఁకటఁ, దొట్టిగిలం బడు
చుఁ బడుచు దురదురఁ [illegible] నటింపఁ
గూరుచుండిన, నెట్టు ననం జాల కష్టప్రగేష్
ణ భీతిన్. పాండు. ౪. ౧౬౫.

క. దురదురఁ బరువిడి బిరుసున, హరిహరి నిలు
నిలువు మనుచు నసురయుఁ గదిసెన్.భాగ.
౧౦. ఉ. ౧౬౧.

దురదృష్టము. సం. వి. అ. న. చెడ్డయదృష్టము, దౌర్భాగ్యము.

దురధిగమము. సం.విణ. (అ.ఆ.అ.)౧.దుష్ప్రాపము, పొందరానిది. ౨. కష్టముచేత చదువఁదగినది. ౩. కష్టముచేత గ్రహింపఁదగినది. ౪. కష్టముచేత అతిక్రమింపఁదగినది, అతిక్రమింపరానిది.

దురధిగము. సం=దురధిగమము.

దురధీతము. సం. విణ. (అ.ఆ.అ.) దుష్టముగాఁ జదువఁబడినది. వి.అ.న. దుష్ట మగు అధ్యయనము, వర్ణములను యథాస్థానముగను యథాస్వరముగను ఉచ్చరింపక చదువుట.

దురధ్యయము. సం. విణ. (అ.ఆ. అ.) ౧.చదువుటకు కష్టమైనది. ౨.పొందుటకు కష్టమైనది.

దురధ్యవసాయము. సం. విణ. (అ. ఆ. అ.) చెడ్డపూనికకలది. వి. అ. పుం. చెడ్డపూనిక.

దురధ్వము. సం. వి. అ. పుం. కదధ్వము, చెడ్డత్రోవ.

దురన్వయము. సం. విణ. (అ.ఆ.అ.) ౧. కష్టముచేత అనుగమింపఁదగినది, అనుసరించుటకుఁ గష్టమైనది. ౨. దుర్బోధము, గ్రహించుటకుఁ గష్టమైనది. ౩. దుష్ట మగుఅన్వయము కలది. (పద్యాది) ౪.దుష్ట మగువంశము గలది. ౫. అననురూపము, తగనిది. వి.అ.పుం. ౧. దుష్ట మగు అన్వయము. ౨. దుష్టవంశము.

దురపిల్లు(లు)=దురటిల్లు. అ.క్రి.(చూ.దురటిల్లు) ౧. శోకించు, దుఃఖించు.

ఉ...ఎవ్వరుఁ, ధర్మజుపాటి గా రనఁగ ధాత్రిఁ బ్రసిద్ధుఁడ వైనయట్టినీ, పేర్మికి నీడ దుర్దశలవెల్లునకుఁ దురపిల్లు టారయఁ. భార. విరా. ౧. ౫౧.

క. గురుసుతుఁడు పాండవులకుఁ,గర మల్గను వారిఁ బొదువఁగా నతఁ డీప్సా,ద్దురవడిఁ గదియును జోరెద, దురపిల్లకుమయ్య మది విధూతకళంకా. భార. శల్య. ౨. ౩౪౫.

క. దురపిల్లుచుఁ గన్నీళులు, దొరఁగంగా వెడలి ...దశకు. ౧౦. ౧౬౪.

౨. పరితపించు.

గీ. ద్రుపదనందనపరిభవదుఃఖమునకు, నుల్లమున దురపిల్లుచు నున్నసరసి,వేఁడినిట్టూరుపో యన వెడలెఁ గ్రొత్త,తావి మాతులువిచ్చునెత్తమ్మివిరుల. భార. విరా. ౨. ౨౩౬.

క. పరిభవకరుఁ డగుకీచకుఁ, బరిమార్చుట యిపుడు గడవఁబడియెనె యిమ్మై, దురపిల్ల నేల వ్రేల్మిడిఁ, బోరిగొని నీమనముకలఁక పుత్తులతాంగీ. భార. విరా. ౨. ౧౮౩.

ఆ. అనుచు నుత్తలంబు పెనఁగొని దురపిల్లు, నెడల నింద్రజితుఁడు నేఁగుదెంచి.ఆచ్చ.రా. సుం. ౧౨౬. యయా. ౩.౧౮.

క. నరునిశరీరమున జరా,తరుణి ప్రవేశించి ప్రజ్ఞఁ దరలించుఁజుమీ,పరకాంత గృహముఁజేకొని, దురపిలునిల్లాలి వెడలఁద్రోచినభంగిన్. వా. రా. ౧. ౧౨౩.

౩. కలఁగు, కలఁతనొందు.

ఉ...నామనంబు చే,పెట్టి కలంచినట్లు దురపిల్లెడు...జై. భా. ౬. ౫౫.

వ...అబ్బాహువు మహాభుజంగంబు చందంబున శోభిల్లె; నిచ్చటిసేన లెల్లదురపిల్లె.భార.ద్రో. ౮. ౨౬౪.

౪. వ్యథ, దుఃఖము.

సీ...వందురు దురపిల్లు కొందలంబు,సలుపు నోవి యనంగ చను వ్యథ...ఆం. భా. ౧.౧౫౦.

దురభిగ్రహ. సం. వి. ఆ. స్త్రీ. ౧. దురాలభ, తీఁటకసిందకు. ౨. కపికచ్ఛువు, దూలగొండికు.

దురభిగ్రహము. సం. విణ. (అ. ఆ. అ.) పట్టుకొనుటకుఁ గష్టమైనది, గ్రహింపఁ గష్టమయినది. వి. అ.పుం. ౧. దుష్టమగుఅభిగ్రహము. ౨. అపామార్గము, ఉత్తరేనుకు.

దురభిమానము. సం. విణ. (అ. ఆ. అ.) దుర్గర్వము కలది. వి.అ.పుం. దుష్టమైన అభిమానము, దుర్గర్వము.

దురభిమాని. సం. విణ. (న్. నీ. న్.) దుర్గర్వము గలవాఁడు, దురభిమానము గలవాఁడు.

దురము. వి. (సం.ఉదరమ్.) ౧. యుద్ధము.

క. అరివీరుల ఘోరం బగు, దురమున వధియించు పేల దోసం బయ్యెన్. భార. శాం. ౧. ౧౧౨.

క. సురవీరుఁ డొకఁడు సతిచే,దురమునకు ననుజ్ఞ వేఁడి తొల్లిటియలుకం,జిరకాలదుర్లభం బగు, పరిరంభముఁ గాంచి వెడలెఁ బ్రమదం బెసఁగన్. పారి. ౮. ౪౩. ఉ. రా. ౧. ౧౫౫.

౨. నృత్తగీతవాద్యములందలివేగము; వేగము.

క. లయ కొప్ప దృష్టియును నభినయ ముదుటు దురము మోడి నయ మున్నతి రేకయును బ్రమాణము హరువుకా...ప్రబంధ. ౧౦౮.

చ. రమణి క్రమక్రమంబున దురంపువగఁ నటియించె వింతగా. శశాం.౩. ౧౧౦.

దురవగమము. సం. విణ. (అ. ఆ. అ.) తెలియఁ గష్టమయినది, గ్రహింపఁ గష్టమయినది.

దురవగ్రహము. సం. విణ. (అ. ఆ. అ.) నిగ్రహించుటకుఁ గష్టమైనది, అడఁపరానిది. వి. అ. పుం. దుష్టమగుఅవగ్రహము.

దురవబోధము. సం. విణ. (అ. ఆ. అ.) దుర్జ్ఞేయము, తెలిసికొన శక్యము కానిది.

దురవస్థ. సం. వి. ఆ. స్త్రీ. చెడ్డస్థితి (దారిద్ర్యాదిః)

దురవస్థము. సం. విణ. (అ. ఆ. అ.) చెడ్డస్థితి గలది.

దురవాపము. సం. విణ. (అ. ఆ. అ.) పొంద రానిది.

దురవేక్షితము. సం. విణ. (అ. ఆ. అ.) కష్టము చేత చూడఁబడినది. వి. అ. న. దుష్టదృష్టి, చెడ్డచూపు.

దురా=దురాయి. వి. ఆజ్ఞ. (చి. ని. శ. ర.) జః దురావెట్టు.

దురాకృతము. సం. వి. అ. న. అకృత్యము.

దురాకృతి. సం. విణ. ఇ. వికృతరూపము గలది. వి. ఇ. స్త్రీ. చెడ్డరూపు, వికృతాకారము.

దురాక్రమణము. సం. వి. అ. న. ౧. అధర్మముగా పయిఁబడుట. ౨. కష్టమయినఆక్రమణము. ౩. దుష్టమయినఆక్రమణము.

దురాక్రమము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ఆక్రమించుటకుఁ గష్టమయినది. ౨. దాఁటరానిది. వి. అ. పుం. ౧. దుష్టమగుఆక్రమణము. ౨. కష్టమగుఆక్రమణము.

దురాగమము. సం. వి. అ. పుం. ౧. అక్రమముగా పొందుట, అన్యాయమగుప్రాప్తి. ౨. దుష్టమగుఆగమము.

దురాగ్రహము. సం. విణ. (అ. ఆ. అ.) దుష్టమగుఆగ్రహము గలది, చెడ్డపట్టుదల గలది. వి. అ. పుం. దుష్టమగుఆగ్రహము, చలపాదితనము.

దురాచరము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ఆచరించుటకుఁ గష్టమైనది. ౨. [illegible] వ్యాధి, మొ. (అ. ఈ. అ.) దుష్టముగా ఆచరించునది.

దురాచారము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. చెడ్డనడవడి కలది, చెడ్డయలవాటు గలది. వి. అ. పుం. ౧. చెడ్డనడవడి, చెడ్డయలవాటు.

దురాత్ముఁడు. సం. విణ. (న్. ఆన్. న్) దుష్టాంతఃకరణము గలవాఁడు, చెడ్డమనస్సు గలవాఁడు.

దురాధర్షము. సం. వి. అ. పుం. తెల్లావ†.

దురాధర్షుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ఎదిరింపరానివాఁడు, చెనకరానివాఁడు. ౨. ఉద్ధతుఁడు, అడఁకువ లేనివాఁడు.

దురానమము. సం. విణ. (అ. ఆ. అ.) వంపరానిది. (విల్లు మొ.)

దురాపము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. దుష్ప్రాపము, పొందరానిది. ౨. చేరరానిది.

దురాబాధము. సం. విణ. (అ. ఆ. అ.) బాధింపరానిది.

దురాయి=దురా. వి. ఆజ్ఞ, శాసనము. (చి. ని. శ. ర.)

సీ. జగదధిష్ఠానభాస్వజ్జ్యోతి యగువాఁడు బ్రహ్మదు లదరుదురాయివాఁడు. కృష్ణ. ౧. ౨.

జః దురాయిత్రాడు.

దురాయిత్రాడు. వి. (√దురాయి) ఆజ్ఞ చేయుత్రాడు, శాసన మగుత్రాడు, ఇది దాఁటి రాఁగూడదని హద్దు పెట్టుత్రాడు.

సీ. అరిశౌర్యలీలకు నాఁ పొదురాయిత్రాడనురీతిఁ దోరణం బలవరించి. ఇందు. ౫. ౧౯.

దురారుహ. సం. వి. ఆ. స్త్రీ. ఖర్జూరి†.

దురారుహము. సం. వి. అ. పుం. ౧. బిల్వము†. ౨. కొబ్బెర†.

దురారోహ. సం. వి. ఆ. స్త్రీ. ౧. శాల్మలి, [illegible] ౨. శ్రీవల్లి†. (శా. చ.)

దురారోహము. సం. విణ. (అ. ఆ. అ) ఆరోహింపరానిది, ఎక్క శక్యము కానిది. వి. అ. పుం. ౧. కష్టముచే నెక్కుట, దుఃఖముతో ఎక్కుట ౨. కొబ్బెర‡. ౩. తాటిచెట్టు ౪. ఖర్జూరము‡. ౫. తొండ,సరటము.:

దురాలభ. సం.వి. ఆ. స్త్రీ. తీఁటుకసింద‡.

దురాలభము సం. విణ. (అ.ఆ. అ) దుర్లభము, పొందరానిది.

దురాలాపము. సం. వి. అ. పుం. ౧. తిట్టు. ౨. చెడ్డమాట.

దురాలోకము. సం. విణ. (అ. ఆ. అ.) దుర్దర్శము, చూడశక్యముకానిది (కాంతి మొ.)

దురావారము. సం. విణ. (అ. ఆ. అ.) ఆవరింపరానిది. ౨. నివారింపరానిది, ఆఁపరానిది.

దురాపెట్టు. అ. క్రి. (దురా + పెట్టు) శాసించు, ఆనపెట్టు.

క. నుదు రాజిగిక్రొన్నెలచే,న్నుదురాగత మ
మను దేంట్లను దురాపెట్టు న్నదురా యని
ముంగురులె న్నదురా నెటివేణి జీవనదురా
జసముఁ. శశాం. ౩. ౪౪.

దురాశ. సం. వి. ఆ. స్త్రీ. ౧. దుష్టమైన ఆశ, పేరాస.

దురాశయము. సం.విణ. (అ.ఆ. అ.) ౧. చెడ్డ మనస్సు గలది, దురభిప్రాయముకలది. ౨. చెడ్డ ఆశ్రయము గలది. వి. అ. పుం. ౧. చెడ్డమనస్సు, చెడ్డ అభిప్రాయము. ౨. చెడ్డఆశ్రయము

దురాసదము. సం. విణ. (అ.ఆ. అ.) ౧. పొందరానిది, దుష్ప్రాపము. ౨. దుర్ధర్షము, మార్కొనరానిది. ౩. దుర్గమము, పోరానిది. (అడవి మొ.)

దురితదమనము. సం. విణ. (అ. ఆ. అ) పాపములను పోఁగొట్టునది. (అ. ఈ. అ) పాపములను పోఁగొట్టుటకు సా[illegible]

దురితదమని. సం. వి. ఈ. స్త్రీ. శమి, జమ్మి‡.

దురితము. సం. విణ. (అ. ఆ. అ.) దుర్గతిని ప్రాపింపఁజేయునది; పాపముతోఁ గూడినది. వి. అ. న. ౧. పాపము. ౨. కష్టము, ఆపద.

క. పరహిత చరితులకు శుభం,బరుదే యనుబుధు
లపలుకు లనృతంబులు గా,వరయఁగ దైవము
మత్సఖు, దురితములఁ బెట్టె ననుచు దురపిల్లి
మదిన్. దశకు. ౨. ౮౬.

దురిష్టము. సం. వి. అ. న.౧. అభిచారక్రతువు, ఒకనికి కీడు గావించుతలఁపుతో చేయుక్రతువు ౨. చెడ్డకోరిక, శాపము.

దురీన. ద్రు. క్రి. విణ. తటాలున.

పంచచామరము...పొల్తుకల్ దలిర్త్త ర,చ్చరల్
మలం గలంచ మించుసంద్రు నందుఁబుట్టుచు
స్దురీన లేచునట్టిజాడ దోఁపఁ జూప నెన్నఁ
గన్. యయా. ౩. ౮౧.

దురుక్తము. సం. విణ. (అ. ఆ. అ) పరుషముగా పలుకఁబడినది. వి. అ. న. దుష్టవచనము, చెడ్డమాట.

దురుక్తి. సం. వి. ఇ. స్త్రీ. చెడ్డమాట.

దురుచ్ఛేదము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ఛేదింపరానిది; పెకలింపరానిది ౨. నశింపఁజేయరానిది.

దురుత్తరము సం. విణ. (అ.ఆ. అ.) ౧. బదులుచెప్ప శక్యము గానిది. ౨. దుస్తరము, దాఁటరానిది. వి. అ. న. ౧. చెడ్డయుత్తరము. ౨. కష్టముతో దాఁటుట.

దురుదాహారము. సం. విణ. (అ. ఆ. అ.) ఉదాహరింపరానిది, చెప్పుటకు శక్యము కానిది. వి. అ. పుం. దుష్టమైనయుదాహరణము.

దురుద్వాహము. సం. విణ. (అ. ఆ. అ.) భరింప[illegible]చుటకు శక్యము కానిది.

http://telugutthesis.com

దురుపదములు. వి. బ. (దురుసు+పదములు.) త్వరగా వేయుపాదవిన్యాసములు.

గీ. దురుపదంబులు సొక్కుమైసిరులు వొసఁగ,
సరిగ నిరుఁగేలఁ గుంచియల్ సవదరించి,
పెక్కువగజక్కిణీ కొప్పుద్రొక్కి నొక్కి,
చక్కనిమిటారి... దశా. ౭. ౧. ౨౮౭.

దురువరము. వి. నీచజాతి.

సీ. పొసఁగినఘనవిధంబులవా రటుండఁగా దు
రువరంబులవారిమురువు హెచ్చె. కువల. ౧. ౪౦.

దురుసు. విణ. ౧. కఠినము.

(క) గట్టిది, అభేద్యము.

సీ. దారుశిలాయంత్రతతి కొమ్మకొమ్మలఁ దోరం
బు గావించి దురుసు సేయ. ఉ. రా. ౪. ౨౭౮. ౬. ౧౯౮.

క. అడుసుదుక్కులను మళ్లిడలఁగాఁ బాఱల
దురుసైనగనిమలు నతికినతికి. ఉ. హరిశ్చ. ౪. ౧౩.

(చ) క్రూరము, నిర్దయము.

గీ. అనుచుఁ జెల్వపుఁ జెంగల్వయరిదికిరుసు, దు
రుసుమాస్టీని బదరి యయ్యరుసుపట్టి, గురు
సుమద్యోతనుని దూఱి గరుసు మీఱి, శ్వే
కములు వాఱెడుమరుత్కుమారు ననిరొ.
కువల. ౪. ౩౧.

గీ. దురుసుదండనలతో ధర యేలుదొరఁ గన్న
హింసాపరుం డని యెంచ రతని. ఉ. రా. ౬. ౧౯౮.

(ట) సడలనిది.

సీ. దురుసుగాఁ బై కెగఁద్రోసి కట్టినవాలుచను
దోయి బిగి చూపుజంటఁబికె. దశా. ౮. ౩౭౮.

౨. హెచ్చైనది, అధికము.

క. పరహితుఁడు మిన్నుఁ గను [illegible]
సిఁకమీఁద వానతూరల్నిజసుందరు లెదు
రెదురే చూతురు, మరుబారికిఁ జిక్కక్కాన
మగుడ న్వలయుఁజా. శుక. ౨. ౩౪౫.

సీ. తొలిచూలుకా న్పాటు దురుసొనా ప్రస
వార్తియిలువేల్పులకును మీఁద దెత్తి రాఁజె.
ఇందు. ౨. ౫.

వి. ౧. వేగము, తొందర.

సీ. దురుసుగా వెడలెడిబిరుసులపూవులు భూ
నభోంతరములఁ బొదివికొనఁగ. దశా. ౭. ౧.
౨౫౩.

చ... కరపాటవమొప్ప నలుండు సేతు వచ్చెరు
వుగఁ సంఘటించె నది సీతకు భూమి యభీ
తిహస్తమున్, దురుసుగఁ జాచెనొయనఁగ
దోఁచె వనేచరవీరకోటికిన్. చం. రా. ౮.
౪౬.

చ... వేఁటకుం, దురుసుగ మారుఁ డస్త్రములు
నూఁకె... ఉ. రా. ౫. ౨౩౯.

౨. కాఠిన్యము.

ద్వి... ఇంత, దురుసు గైకొనుట నీకోపంబు
గాదు. విష్ణు. పు. ౨ ఆ. (శ. ర.)

చ. దురుసున నామదిన్ గినుక దోఁపకముంద
ర సీతఁ దెచ్చి యిద్ధరణి యొసంగినన్
బ్రతుకును... ఉ. రా. ౮. ౧౧౧.

౩. విధము.

వ... చట్టంబున నెగయు నాకాశబాణంబుల దురుసున... ప్రబంధ. ౭౮౮...

జః దురుపదములు.

దురూహము. సం. విణ. (అ. ఆ. అ.) వితర్కింప నలవి గానిది, ఊహింపరానిది. వి. అ. పుం. చెడ్డయూహ.

దురేషణ. సం. వి. ఆ. స్త్రీ. ౧. చెడ్డకోరిక. ౨. శాపము, తిట్టు.

దురోదరము. సం. వి. అ. న. ౧. జూదము

http://telugudthesis.com

౨. పందెము. ౩. అక్షము, పాచిక.

దురోదరుఁడు. సం. వి. అ. పుం. జూదరి.

దుర్గ. సం. వి. ఆ. స్త్రీ. ౧. దుర్గాదేవి. ౨. నల్లపిచ్చుక. ౩. నీలిచెట్టు.

దుర్గంధము. సం. విణ. (అ. ఆ. అ.) చెడ్డకంపు గలది. వి. అ. పుం. ౧. చెడ్డకంపు, గబ్బు. ౨. ఉల్లి. న. సౌవర్చలవణము.

దుర్గంధి. సం. విణ. (న్. నీ. న్.) చెడ్డకంపు గలది, గబ్బు కలది.

దుర్గతి. సం. విణ. (ఇ) దుష్టమైనగతి కలవాఁడు. వి. ఇ. స్త్రీ. ౧. దౌర్భాగ్యము, దుస్థితి. ౨. దారిద్ర్యము, పేదఱికము. ౩. విపత్తు. ౪. నరకము. ౫. చెడ్డత్రోవ.

దుర్గతుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) దీనుఁడు, దైన్యము నొందినవాఁడు. ౨. దరిద్రుఁడు, బీద. ౩. విపన్నుఁడు, ఇడుమ నొందినవాఁడు.

దుర్గపతి. సం. వి. ఇ. పుం. దుర్గాధ్యక్షుఁడు.

దుర్గపాలుఁడు. సం. వి. అ. పుం. ౧. ఆపదలందు రక్షించువాఁడు. ౨. దుర్గరక్షకుఁడు, కోటకాపరి.

దుర్గమము, సం. విణ=దుర్గము.

దుర్గము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. పోవుటకు కష్టమైనది. ౨. పొందుటకు కష్టమైనది. ౩. తెలిసికొనుటకు కష్టమైనది. వి. అ. పుం. న. ౧. వనపర్వతప్రవాహాదులందు కష్టముగా నుండుత్రోవ. ౨. కోట. (దుర్గము లాఱువిధములు. ౧. ధన్వదుర్గము, నలుప్రక్కలను అయిదామడలమరుభూమిగలకోట. ౨. మహీదుర్గము, చుట్టును మట్టిదిబ్బలు గలకోట. ౩. వార్క్షదుర్గము, చుట్టును వృక్షములుగలకోట. ౪. జలదుర్గము, చుట్టును నీరుగలకోట. ౫. నరదుర్గము, చుట్టును చతురంగబలములుగలకోట. ౬. గిరిదుర్గము, చుట్టును కొండలు గలకోట.) ౩. ఒడుదొడుకు భూమి. ౪. కష్టము, విపత్తు.

శ్లో. విద్యాతపః సమృద్ధేషు హుతం విప్రముఖాగ్నిషు,నిస్తారయతి దుర్గాచ్చ...మను. ౩.౯౮.

క. వినుఁ డెల్లవారు దుర్గం,బును గడచి శుభంబు
నొంది పురుషార్థములం, గనువార కాక య
నియెడు, ననుగ్రహము వలదె యిట్టు లనఁ
దగ వగునే. భార. శాం. ౬. ౨౯౯.

గీ...తన్నుఁదాన, కనుచు నుండెడుయోగి దుర్గం
పుఁజోటు,వెడల నరిగి సుఖస్థానవిభవ మొం
దు. భార. శాం. ౫.౪౯౨.

దుర్గలంఘనము. సం. వి. అ. న. -దుర్గములను దాఁటుట- కష్టములను దాఁటుట. వి. అ. పుం. లొట్టియ, ఉష్ట్రము.

దుర్గసంచరము. సం. వి. అ. పుం. దుర్గము లగు ప్రవాహాదులు దాఁటుటకు కట్టినవంతెన మొ. ౨. దుర్గమందు సంచరించుట.

(ఇట్లే: దుర్గసంచారము.)

దుర్గాధ్యక్షుఁడు. సం. వి. అ. పుం. ౧. దుర్గమునకు ఒడయఁడు; ౨. దుర్గరక్షకుఁడు.

దుర్గ్రహా. సం. వి. ఆ. స్త్రీ. అపామార్గము, ఉత్తరేను.

దుర్గ్రహము. సం. విణ. (అ. ఆ. అ.) పట్టుకొనరానిది. ౨. తెలిసికొనరానిది. ౩. దురాసదము, పొందరానిది.

దుర్ఘటము. సం. విణ. (అ. ఆ. అ.) ఘటింపరానిది, కూర్ప శక్యము గానిది.

దుర్ఘోషము. సం. విణ. (అ.ఆ. అ.) దుష్టమైనధ్వని కలది. వి. అ. పుం. ౧. దుష్టధ్వని. ౨. ఎలుఁగుబంటి. (వాచ.)

దుర్జనుఁడు. సం. వి. అ. పుం. దుష్టజనుఁడు, ఖలుఁడు.

దుర్జయుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) గెలువరానివాఁడు, జయింపరానివాఁడు.

దుర్జరము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ముదియనిది. ౨. దుష్టమైనజరకలది. ౩. జీర్ణముకానిది. (ఆహారాది.)

దుర్జాతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. చెడ్డపుట్టుకగలది. ౨. సమంజసముకానిది, అనుచితము. వి. అ. న. ౧. కష్టము, విపత్తు. ౨. అయుక్తత.

దుర్జాతి. సం. విణ. (ఇ) ౧. దుష్టుఁడు. ౨. నిందితవంశపువాఁడు. ౩. నిందితమగుపుట్టుక గలవాఁడు. వి. ఇ. స్త్రీ. ౧. దుష్టమగుజాతి. ౨. దుష్టమగుపుట్టుక.

దుర్జ్ఞానము. సం. విణ. (అ. ఆ. అ.) తెలిసికొనరానిది. వి. అ. న. చెడ్డజ్ఞానము.

దుర్జ్ఞేయము. సం. విణ. (అ. ఆ. అ.) తెలిసికొనరానిది.

దుర్ణయము. సం. వి. అ. పుం. దుర్నయము, దుర్నీతి.

క. కర్ణుండు రేఁచిపెట్టఁగ, దుర్ణయపరులైనశకు
నిదుశ్శాసను లీ,నిర్ణయమెమే లనఁగ నీ,
కర్ణములకు నించు నెట్లు కార్యవచనముల్.
భార. ఉద్యో. ౨. ౨౮౭.

దుర్దమనము. సం = దుర్దమము.

దుర్దమము. సం. విణ. (అ. ఆ. అ.) అడఁపరానిది.

దుర్దర్శనము. సం. విణ = దుర్దర్శము. వి. అ.న. దుష్టమగుదర్శనము.

దుర్దర్శము. సం. విణ. (అ. ఆ. అ.) చూడశక్యముకానిది.

దుర్దశ. సం. వి. ఆ. స్త్రీ. దుస్థితి, దురవస్థ, కష్టదశ.

దుర్దాంతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. అడఁపరానిది, నిగ్రహింపరానిది. ౨. ఉద్ధతమైనది, గర్వించినది, వి. అ. పుం. ౧. వత్సతరము, దూడ. ౨. కలహము. (వాచ.)

దుర్దినము. సం. విణ. (అ. ఆ. అ.) దుష్టమగు దినము కలది. వి.అ.న. ౧. మబ్బుక్రమ్మినదినము. ౨. చెడ్డదినము. (వ్యతి. సుదినము.) ౩. అంధకారము, కటికిచీకటి.

దుర్దివసము. సం. విణ = దుర్దినము. వి. అ. పుం. దుర్దినము.

శ్లో. దుర్దివసే ఘనతిమిరే దుస్సంచారాసు నగ
రవీథీషు, పత్యుర్విదేశగమనే పరమసుఖం
జఘనచపలాయాః. హితోప. మిత్రభేదము.
౧౮౪.

దుర్దురూఢుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) నాస్తికుఁడు. (ఇది కర్మధారయసమాసమున ఉత్తరపదముగానే యుండును.)

ఉదా: మీమాంసకదుర్దురూఢుఁడు = నాస్తికమీమాంసకుఁడు.

దుర్దృష్టము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. చెడ్డదృష్టితోఁ జూడఁబడినది. ౨. (వ్యవహారమున) రాగాదిదోషములచే అన్యాయముగా తీర్పు చేయఁబడినది. (వ్యాఖ్యేయము వెం.)

దుర్దైవము. సం. వి. అ. న. దౌర్భాగ్యము, దురదృష్టము.

దుర్ధరము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ధరింపరానిది. ౨. దుర్భరము, భరింపరానిది. వి. అ. పుం. ౧. పాదరసము. ౨. నరకవిశేషము. ౩. ఋషభము†. ౪. భల్లాతకము, నల్లజీడి†.

దుర్ధర. సం. వి. ఆ. స్త్రీ. నల్లయుప్పి†.

http://sanskritcedkal.com/

దుర్ధర్షుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ఎదిరింపరానివాఁడు, తిరస్కరింపరానివాఁడు. ౨. దరిచేరరానివాఁడు, భయంకరుఁడు.

దుర్ధీ. సం. విణ. (ఈ) దుష్టబుద్ధి కలవాఁడు. (వ్యతి. సుధీ.)

దుర్ధీకుఁడు. సం. విణ. (అ. ఆ. అ.)=దుర్ధి.

దుర్నయము. సం. విణ. (అ. ఆ. అ.) దుర్నీతి కలది, చెడ్డనడవడి కలది. వి. అ. పుం=దుర్నీతి.

దుర్నామ. సం. వి. ఆ. స్త్రీ. ఏనుఁగుజలగ.

దుర్నామకము. సం. వి.అ.పుం. మూలరోగము.

దుర్నామము. సం.విణ. (న్.న్,అ,మ్నా. న్.) చెడ్డపేరు కలది. వి. న్. న. ౧. చెడ్డపేరు. ౨. అర్శోరోగము,మూలవ్యాధి.

దుర్నామారి. సం. వి. ఇ. పుం. అర్శోఘ్నము, సూరణము, కంద.

దుర్నిగ్రహము. సం. విణ. (అ. ఆ. అ.) నిగ్రహింపరానిది; అడఁపరానిది.

దుర్నిమితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కష్టముచే ఉంపఁబడినది. ౨. తొందరతో ఉంపఁబడినది. (పాదము మొ.)

శ్లో...పదేపదే దుర్నిమితే గళంతీ, కస్యాశ్చిదాసీద్రశనా తదానీ, మంగుష్ఠమూలార్పిత సూత్రశేషా. సం. రఘు. ౭. ౧౦.

దుర్నిమిత్తము. సం. వి. అ. న. ౧. అవశకునము. ౨. కుచ్చితపునెపము, దుష్టహేతువు.

దుర్నీతి. సం. విణ. (ఇ) ౧.చెడ్డనడవడి కలవాఁడు, దుష్టనీతి కలవాఁడు. వి. ఇ. స్త్రీ. ౧.చెడ్డనీతి; దుష్టపరిపాలనము. ౨. చెడ్డనడవడి.

దుర్నీతుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) దుర్నీతి కలవాఁడు, చెడ్డనడవడి కలవాఁడు.

దుర్బలము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. స్వల్పబలము కలది. ౨. కృశము, బక్క. ౩. శిథిలము; బిగి లేనిది.

దుర్బుద్ధి. సం.విణ. (ఇ) ౧. దుష్టబుద్ధి కలవాఁడు. ౨. మూఢుఁడు. వి. ఇ. స్త్రీ. దుష్టమగుబుద్ధి.

దుర్బోధము. సం. విణ. (అ. ఆ. అ.) తెలిసికొన శక్యముకానిది, తెలియరానిది, గ్రహింపరానిది. ౨. దుష్టమగుబోధము కలది. వి. అ. పుం. దుష్టమగుబోధము.

దుర్భగ. సం.వి.ఆ. స్త్రీ. ౧. మగఁడొల్లనియాఁడుది. ౨. గయాళి, ధూర్తస్త్రీ.

దుర్భగుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. దురదృష్టవంతుఁడు; అదృష్టహీనుఁడు. ౨. అందములేనివాఁడు, వికృతాకారము కలవాఁడు.

దుర్భరము. సం. విణ. (అ. ఆ. అ.) భరింపరానిది, సహింపరానిది.

దుర్భాగ్యము. సం. విణ. (అ. ఆ. అ.) దురదృష్టవంతము. వి. అ. న. దురదృష్టము.

దుర్భావన. సం. వి. ఆ. స్త్రీ. చెడ్డతలంపు.

దుర్భిక్షము. సం. వి. అ. న. ౧. క్షామము, కఱవు. ౨. లేమిడి. అవ్య. భిక్షాభావము, భిక్షలేమి.

దుర్భిషజ్యము. సం. విణ. (అ. ఆ. అ.) చికిత్స చేయరానిది, కుదుర్పరానిది. (రోగము మొ.) వి. అ. న. ౧. దుష్టమైనచికిత్స. ౨.కష్టమైన చికిత్స.

దుర్భేదము. సం. విణ. (అ. ఆ. అ.) భేదింప శక్యముకానిది, భేదింపరానిది.

దుర్మంత్రణ. సం. వి. ఆ. స్త్రీ. చెడ్డయాలోచన.

దుర్మంత్రణము. సం=దుర్మంత్రణ.

దుర్మంత్రము. సం. వి. అ. పుం. ౧.చెడ్డయాలోచన. ౨. చెడ్డమంత్రము.

http://telugthesis.com

దుర్మతి. సం.విణ. (ఇ) ౧. దుష్టబుద్ధి కలవాఁడు. ౨. మూఢబుద్ధి కలవాఁడు. వి. ఇ. పుం.ఒకసంవత్సరము. స్త్రీ. చెడ్డబుద్ధి, దుర్బుద్ధి.

దుర్మదము. సం. విణ. (అ. ఆ. అ.)-దుష్టమైనమదము కలది-మత్తుగొన్నది, ఉన్మత్తము. వి. అ. పుం. దుష్ట మగుమదము.

దుర్మను(నసు)ఁడు. సం. విణ. (స్) వ్యాకులమైనమనస్సు కలవాఁడు, కలఁగినమనసు కలవాఁడు. ౨. చెడ్డమనస్సుకలవాఁడు, దుష్టమనసుకలవాఁడు.

దుర్మర. సం. వి. ఆ. స్త్రీ. ౧. దూర్వ†. ౨. శ్వేతదూర్వ †.

దుర్మరణము. సం. వి. అ. న. (విషభక్షణాదులచేతఁ గలుగు) చెడ్డచావు.

దుర్మరము. సం=దుర్మరణము.

దుర్మర్యాదుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) మరియాద లేనివాఁడు, మేర మీఱినవాఁడు.

దుర్మర్షణుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) సహింపశక్యముకానివాఁడు, సహింప రానివాఁడు.

దుర్మర్షుఁడు. సం=దుర్మర్షణుఁడు.

దుర్మల్లిక. సం. వి. ఆ. స్త్రీ. ఉపరూపక భేదము, నీచనాయకప్రధానమును కైశికీభారతీవృత్తులు కలదియు నగు నాలుగంకములయుపరూపకము. సా. ద. ౬. ౫౫౩.

దుర్మిత్త్రుఁడు. సం. వి. అ. పుం. ౧. కుచ్ఛితపుచెలికాఁడు. ౨. అమిత్రుఁడు,శత్త్రువు.

దుర్ముఖము. సం. విణ. (అ.ఆ,ఈ.అ.)౧.వికృతమగుముఖము కలది. ౨. అప్రియము పలుకునది, ప్రేలరి. వి. అ. న. దుష్ట మగుముఖము. పుం. ౧. అశ్వము, గుఱ్ఱము. (కల్ప.) ౨. ఒకానొక సంవత్సరము. (దుర్ముఖి అని వాడుక.)

దుర్ముఖుఁడు. సం. వి. అ. పుం. ఒకరాక్షసుఁడు.

దుర్మూల్యము. సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి విలువ గలది, న్యాయ్య మగువెలకంటె నెక్కువ వెల గలది. వి. అ. న. అన్యాయ్యమగువెల.

దుర్మేధు(ధసు)ఁడు. సం. విణ. (స్). ౧.మూఢబుద్ధిఁగలవాఁడు, మందమతివాఁడు. ౨. దుష్టమగుబుద్ధి కలవాఁడు.

దుర్యశము. సం. విణ. (స్.)చెడ్డయశస్సు కలది. వి. స్. న. దుష్కీర్తి,అపకీర్తి.

దుర్యోగము. సం. వి. అ. పుం. ౧. చెడ్డపన్నుగడ,దుష్టోపాయము. ౨. (జ్యోతి) దౌర్భాగ్యసూచక మగుగ్రహయోగము; అట్టిగ్రహయోగముచే సూచిత మగుదురవస్థ. ౩. దుస్సాంగత్యము.

దుర్యోధనుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) యుద్ధము చేయశక్యము కానివాఁడు. వి.అ.పుం. ౧. ధృతరాష్ట్రునిపెద్దకొడుకు. ౨. మనువంశస్థుఁడగునొకానొకరాజు.

మ. మనువంశంబునఁ బుట్టి సర్వజనతామందా
రమై నేల యెల్లను బాలించి జగత్త్రయీ
ప్రణుతలీలం బొల్చె దుర్యోధనుం, డను
రాజు...భార. అను. ౧. ౪౪.

దుర్యోని. సం. విణ. (ఇ) నీచపుఁబుట్టుక కలది. వి. ఇ. పుం. స్త్రీ. దుష్టమైనయోని.

దుర్లక్షము. సం. విణ. (అ. ఆ. అ.) చూడశక్యము గానిది.

దుర్లభ. సం. వి. ఆ. స్త్రీ. ౧.దురాలభ,తీఁటసింధ †. ౨. శ్వేతకంటకారి,తెల్లవాఁకుడు†.

http://telugutthesis.com

దుర్లభము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. పొంద శక్యముకానిది. ౨. అతిప్రశస్తము. ౩. ప్రియము. వి. అ. పుం. ౧. కచోరము. ౨. గంట్లకచోరము.

దుర్లలితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. అమితముగా లాలనచేయఁబడినది, అతిమాత్రము బుజ్జగింపఁబడినది.

వ. హా వత్స దుశ్శాసన హా విక్రమైకరస హా
మదంకదుర్లలిత క్వాసి...సం. వేణీ. ౪.

౨. దుశ్చేష్టలు కలది. ౩. చపలమైనది. ౪. దుష్టేచ్ఛ కలది. వి. అ. న. ౧. దుష్టమగు ఇచ్ఛ; దుర్లభవస్తువులందలివాంఛ. ౨. దుశ్చేష్టితము, దుష్కృత్యము. ౩. చాపల్యము.

దుర్లసితము. సం. వి. అ. న. దుశ్చేష్ట, చెడ్డపని.

దుర్లేఖము. సం. విణ. (అ. ఆ. అ.) వ్రాయుటకు శక్యము కానిది.

దుర్వచము. సం. విణ. (అ. ఆ. అ.) చెప్పశక్యము కానిది.

దుర్వర్ణము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. చెడ్డరంగు కలది. ౨. చెడ్డయక్షరములు కలది. వి. అ. న. ౧. వెండి. ౨. సాఁగుదోస. ౩. కుష్ఠభేదము. పుం. న. దుష్టమైనయక్షరము. పుం. చెడ్డరంగు.

దుర్వసతి. సం. వి. ఇ. స్త్రీ. ౧. కష్టము కలిగించుగృహము. ౨. దుఃఖముతో నుండుట, కష్టమైనయునికి.

దుర్వసము. సం. విణ. (అ. ఆ. అ.) వసింపరానిది.

దుర్వహము. సం. విణ. (అ. ఆ. అ.) వహింపరానిది, మోయ శక్యము కానిది.

దుర్వ్యసనము. సం. వి. అ. న. ౧. చెడ్డవ్యసనము (ద్యూతాది.) ౨. కూడనియాసక్తి.

దుర్వాక్కు. సం. విణ. (చ్. [illegible] కలవాఁడు; నింద్యవచనము లాడువాఁడు. ౨. అప్రియములు పలుకువాఁడు. వి. చ్. స్త్రీ. ౧. నింద్యమగువాక్కు, చెడ్డమాట. ౨. అప్రియమగుమాట.

దుర్వాదము. సం. వి. ఆ. స్త్రీ. ౧. అపకీర్తి. ౨. అప్రియము లాడుట. ౩. అపవాదము, సడి. నింద. ౪. చెడ్డవాదము, అశాస్త్రీయవాదము.

దుర్వారణము. సం=దుర్వారము.

దుర్వారము. సం. విణ. (అ. ఆ. అ.) నివారింప శక్యముకానిది.

దుర్వార్త. సం. వి. ఆ. స్త్రీ. ౧. అప్రియమగు వార్త. ౨. చెడ్డవృత్తాంతము.

దుర్వాసన. సం. వి. ఆ. స్త్రీ ౧. దుష్టమగువాసన, దుర్గంధము, చెడ్డకంపు. ౨. దుష్టమగు సంస్కారము, దుష్టమగుజన్మాంతరవాసన. ౩. పూరింప రానికోరిక, గొంతెమకోరిక.

దుర్వాసు(ససు)ఁడు. సం. విణ. (స్) దుష్టమగువస్త్రము కలవాఁడు. వి. స్. పుం. ఒకానొకముని. (అత్రికి అనసూయయందుఁబుట్టినవాఁడు. ఇతఁడు ముంగోపి.)

దుర్వాసితము. సం. విణ. (అ. ఆ. అ.) దుర్వాసన కలదిగాఁ జేయబడినది. (వ్యతి. సువాసితము.)

దుర్విచింత్యము. సం. విణ. (అ. ఆ. అ.) చింతింపరానిది, తలపోయ శక్యముకానిది.

దుర్విదగ్ధుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నేర్పరి కానివాఁడు. ౨. మూర్ఖుఁడు. ౩. గర్వితుఁడు, విఱ్ఱవీఁగువాఁడు.

దుర్విద్యుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) దుష్టమగువిద్య కలవాఁడు. ౨. విద్య లేనివాఁడు. (విల్యమున.)

[illegible] సం. విణ. (అ. ఆ. అ.) ౧. దరిద్రుఁడు.

౨. ఖలుఁడు, దుర్జనుఁడు. ౩. మూర్ఖుఁడు, మొఱకు. ౪. నీచుఁడు, అధముఁడు.

దుర్వినయము. సం. విణ. (అ. ఆ. అ.). ౧. దుష్టవినయము, దొంగవినయము. ౨. అడఁకువ లేమి. ౩. చెడ్డనడవడి.

దుర్వినీతము. సం.విణ. (అ. ఆ. అ.) శిక్షితము గానిది (గుఱ్ఱము మొ.)

దుర్వినీతుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. వినయము లేనివాఁడు. ౨. విద్యలందు శిక్షితుఁడు కానివాఁడు. ౩. చెడ్డనడవడి కలవాఁడు.

దుర్విపాకము. సం. విణ. (అ. ఆ. అ.) చెడ్డఫలము కలది; దుష్టమగుపర్యవసానము కలది. వి. అ. పుం. చెడ్డఫలము, ఈజన్మముననో పూర్వజన్మముననో చేసినకర్మములయొక్క చెడ్డఫలము.

దుర్విమోచనము. సం. విణ. (అ. ఆ. అ.) విడిపింపరానిది. వి. అ. న. కష్టమగువిమోచనము.

దుర్విలసితము. సం. వి. అ. న. ౧. దుశ్చేష్టితము, చెడ్డపని. ౨. దుష్టవిలాసము, దుష్టమగులీల.

దుర్విలాసము. సం. వి. అ. పుం. ౧. దుష్టమగు లీల. ౨. దుష్టచేష్ట, చెడ్డపని.

దుర్వృత్తము. సం. విణ. (అ. ఆ. అ.) చెడ్డనడవడి కలది. వి. అ. న. చెడ్డనడత.

దుర్వృత్తి. సం. వి. ఇ. స్త్రీ. ౧. చెడ్డనడవడి. ౨. చెడ్డవ్యాపారము.

ధుర్వేదము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. తెలిసికొనరానిది. ౨. పొందరానిది.

దుర్హితుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) అహితుఁడు, హితుఁడు కానివాఁడు.

దుర్హృదయుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) చెడ్డహృదయము గలవాఁడు.

దుర్హృదుఁడు. సం. విణ. (ద్) చెడ్డమనస్సు కలవాఁడు. వి. పుం. పగవాఁడు, శత్రువు. (వ్యతి. సుహృదుఁడు.)

దులదుల. వి. ౧. వెడలుట మొ. వానియందలి శైఘ్ర్యానుకరణము. (సంభ్రమము అని శ. ర.)

క. తెలతెల నయ్యెను దిక్కులు, పలపల నుడు
గణము మాయఁబాఱెను బయల్, కలకలఁ
గూయఁ జొచ్చెను, దులదులఁ దుమ్మెదలు
తమ్మితుటుముల వెడలెన్. హంస. ౧. ౧౩౪.

క. చెలి తీవయుయ్య లూఁగఁగ, నలరుల్ జడ
యు న్నొగంబు నలుకమెయిన్ జా, బిలిదిండి
దగుల నెలయున్, దులదుల వెనుకకును
గదిమి త్రోపాడురహిన్. యయా. ౪. ౨౨.

వ... కొందఱు దులదులఁ బఱతెంచి దడదడ
గుండెలు దల్లడము లందఁ గన్నులు చీకట్లు
గ్రమ్మ... డప్పి డప్పి యనువారును. ప్రబం
ధ. ౬౪౬, ౧౪౯.

౨. పొడి. (చూ. దులదులనగు.)

జః దులదులనగు.

దులదులనగు. అ. క్రి. (√దులదుల.) పొడియగు.

గీ. కాలి దులదులనై పిండిపోలె రాలి, నట్టియిం
జేట్లు గలవు నీ వారగింప. కాళ. ౩. ౯౭.

సీ. అవనిపంకము పొంక మఱి దులదులనయ్యె
నెల్లురెల్లలఁ బువ్వు మొల్లమయ్యె. పద్మ.
౫. ౨౨౯.

దులి. సం. వి. ఇ. పుం. ముని. ఇ, ఈ. స్త్రీ. ఆఁడుతాఁబేలు. (కల్ప.)

దులు(ల్లు)=డుల్లు. అ. క్రి. రాలు, పడు. (చూ. దులుపు.)

జః దులుపు.

దులుపు. స. క్రి. (√దుల్లు.) ౧. రాల్చు, ఝడ్య చేయు; (ప్రక్కల నంటుకొన్న గింజలు మొ.) రాల్చు.

గీ. ఆగదాదండ ముద్దండ మగుచుఁ దాఁకి, తోఁకవెంట్రుక యైనను దులుప దయ్యె. దశా. ౧. ౨౯౯.

గీ. గాదె తెఱచి చూచి కలభియ్యమున్నయుఁ, జెగిన నందుఁ జొచ్చి తిరుగువాఱుఁ, దుడిచి దులిపి యొక్కదోసెఁ డుండినఁ దెచ్చి, వారిజాక్షి వండి వార మోపె. భోజరా. ౬. ౧౭౫. (శ. ర. పా.)

క. తల గోఱిగి విడిచిపెట్టిన, దులుపుకొనుచు వెళ్లఁదనము దుఃఖము సిగ్గున్, గలఁపఁగ బీరము లావును, బొలివోయి విదర్భరాజపుత్త్రుఁడు మరలెన్. పద్మ. ౧౦. ౩౪.

౨. జాడించు, విదిలించు.

సీ. జడముడుల్వీడిన సవరగాఁ ముడుఁచుచు జిలుఁగువన్నియలబొంతలు దులుపుచు. చెన్న. ౫. ౩౨౭.

క. ప్రాతఃకాలమునం దర, శేతిరి యేతెంచి వేఁడశే దనక కడున్, భీతైకలంత యొసఁగితిఁ, జేతులు దులుపుకొని యుంట శివుఁడే యెఱుఁగున్. శైవ. ౨. ౫౩. (చేతులు దులుపుకొని యుండు=చేత ద్రవ్యము లేకుండు.)

౩. మేల్కొనఁజేయు.

శా. మూలం గూర్కెడుపాఁపకన్నె దులుపన్ మూర్ధాభిషేకంబునన్. పి. శకుం. ౨. ౧౧౪.

దులిపివేయు = జాడించు, నిందావాక్యములు పలుకు.

(వ్యవ.) వాఁడు వానిని నడువీధిలోవెట్టి దులిపివేసినాఁడు.

దువ=దుగ. వి. (సం. ద్వౌ. ప్రా. దువే.) రెండు. (శ. ర.)

జః దువ్వలువ.

దువారము. వి. (సం. ద్వారమ్. ప్రా. దుఆరమ్.) వాకిలి. ద్వారము.

సీ. కదళికాస్తంభముల్ కనకకుంభంబులు దలదువారంబులఁ దగులుపఱచి. రసిక. ౬. ౧౭౯.

సీ. తలదువారంపుఁబొంతల నంటిబోదియలును నింపుఁగుండలు నొనర నిలిపి. అచ్చ. రా. అయో. ౧౦.

దువాళము=దువాళి. వి. వేగమైన అంతమేరయు పథముగా పాఱెడిఅశ్వధార, ప్లుతము.

ఉ. చూపులు వారకామినులచొక్కపుగుబ్బలపై దువాళపుంగోపులు నూప దూష్టమునఁ గోయిలమూఁకలఁ బచ్చవిల్లుఁ బూఁ,దూపులు దాఁచి దేహలతతో విహరించెడుమారుఁడో యనన్. మాపులు గాఁగ భూసురకుమారుఁడు నిచ్చలు వచ్చు వీథికిన్. నిరం. ౨. ౧౯. ఆం. భా. ౨. ౧౯౭.

దువాళి=దువాళము, దువ్వాళి. వి. ౧. అశ్వధారావిశేషము, అశ్వప్లుతము; పరుగు, గంతు.

సీ...దువాళి మన దు. గీ. వాళి యనఁగను ప్లుతముగా వఱలుచుండు. ఆం. భా. ౨. ౧౯౭.

శా. స్వచ్ఛాయన్ సుముఖిన్ సహస్రకరుఁ గొల్వం బెట్టి హేలావిహారేచ్ఛన్ గోడిగయై దువాళిఁ జనియెన్...వరాహ. ౫. ౯౦.

ఉ. ఉక్కళ మైనమంచినునుదొప్పెడునావయరత్న మెక్కినన్, గక్కప మేమి లేక రవగాలును జోడన యడ్డవేడెమున్, లుక్కుదువాళి జంగనడలుం గనిపించుచుఁ బోయిపోయి రాజక్కడ వన్నె సోఁక నటు హా యనినన్ గదలెన్ జరీలునన్. సారంగ. ౧. ౭౨. (బ్రౌ. పా.) జై. భా. ౫. ౧౯౬.

క. హాలికుఁడు నీవా యనుచుం, జలి విడిచి ప్రహాస మెసఁగ శయములఁ గాళ్లం, బిలపిల నెదురుగఁ బఱచిన, నలగాడిదయున్ దువాళి నటిలికి వచ్చెన్. వేం. పంచ. ౩. ౫౦.

http://telugutheses.com

రగడ. వనిత తాదురా దువాళి వలదు వల దుప
వనపీమ. చంద్ర. ౪. ౨౧.

తా. పాలకీబోయలు పలుకు మాటలలో నొకటి.

వ... బెస్తలు... పదిలము మించడుగు దువాళి ...అన విని సంతసిల్లి కంసారి... ప్రబంధ. ౬౦౫.

రూ: దువాళించు, దువాళిఁదోలు, దువాళిచేయు.

దువాళి(డి)ంచు=దువాళిఁదోలు. స. క్రి. (√దువాళి. క. దువాళిను.) ౧. -అశ్వాదులను-దువాళిము చేయించు, ఏకధాటిని పరుగెత్తించు, ప్లుతగతివిశేషముతో నడిపించు.

సీ. కౌస్తుభరత్న మొక్కటి పూని గాలిపోఁ
తలకడియంబును దాల్చె నొకటి, శేలిహోనా
రి దువాళించె నొక్కటి తోడుకుబాబా నె
క్కి తోలె నొకటి. వరాహ. ౫. ౧౧౪.

ఉ... యిమ్మాయించిన నేల గ్రక్కదల నిట్టట్టు
గా వడిఁ ద్రొక్కుచున్ దువాళించిన గట్టు
గుట్టనక లెక్కకు మిక్కిలి దవ్వు వాఱు
చున్. యయా. ౧. ౭౨.

సీ. ఇది గాడ్పుబాబాల పెక్కు క్రొవ్విరితావి
యచిపీల్ దువాళించునట్టిబయలు. చంద్రా.
౪. ౧౯౨. నిరం. ౩. ౧౨.

౨. ప్రసరింపఁజేయు, వ్యాపింపఁజేయు.

మ. చెఱఁగు ల్వ్రేఁలపడిన్వ్రాఁతమినిమిం జి
త్రాతిచిత్రంబులై, మెఱయన్ రత్నపుఁగు
చ్చులంచులబడిన్ నించుల్ దువాళించుక్రొ,
మ్మెఱుఁగుంజెంద్రికకావిపట్టు సురభూమీజా
శ్రితం బిచ్చె వ్రాఁతఱుచుంగన్నులవేల్పుపట్టి
వసుగోత్రామండలస్వామికిన్. వసు. ౫. ౯౪.

మ... మానికపుఁగెంజాయల్ దువాళించుపావ
లు పాదంబుల పెట్టి ప్రాణవిభుఁ గొల్వం
గొల్వసోపాలకున్. శాశ. [illegible]

అ. క్రి. ౧. ప్రసరించు.

సీ. వెలిక్రొత్తము త్తియంబులఢా ల్దువాళింప నె
ఱుఁగురాజాహూరంగులు వెలుంగ. నీలా.
౨. ౪౮.

మ... హారాలంకృతిస్తోమముల్, సరసత్వంబున
నిచ్చి పంచి కొలువుం జాలించి తాఁ జో
టె భూపరతీశుండు మనంబు హేమవతి
పై బాలిం దువాళింపఁగన్. హంస. ౧. ౬౪.

౨. (అశ్వాదులు) ప్లుతగతివిశేషముతో నడుచు.

ద్వి. బకమురూపమున డంబకము సూపుచును,
జంచు వాడించి పక్షములు జాడించి, వంచి
గోడించి తీవ్రత దువాడించి, జలజాక్షుఁ
గబళింప జాలియై యసుర. అ. మ. క. ౧.
౫౧ పా. ౬ పం.

దువాళిఁదోలు= దువాళించు. స. క్రి. (√దువాళి.) అశ్వాదులను ప్లుతగతితో నడిపించు; పరుగెత్తించు.

సీ. నలువుగాఁ బులుఁగురాబలుగుజానిదువాళిఁ
దోలువాఁ డభయంబు కేలువాఁడు. చంద్రా.
౧. ౬౦.

ఉ. తేజము మీఱఁగా మరుఁడు థే యని వన్ని
య మీఱఁ జిల్కరా, తేజిఁ దువాళిఁదోలి...
దశా. ౨. ౩౦౦.

దువాళిగాఁగఁదోలు = దువాళిఁదోలు.

గీ. నాతి మొఱుఁగుదువా యల్లనాఁడు డేఁగ,
చేత వహియించి చిన్నతేజీ దువాళి, గాఁగఁ
దోలుచు నీత్రోవగా నె చనియె, నామనసు
వానిమీఁద నె నాఁటెనమ్మ. కువల. ౩. ౧౧౧.

దువాళిసే(చే)యు. స. క్రి. (√దువాళి.) పరుగెత్తించు, తఱుము.

శా. ప్రాలేయంబు దువాళిసేసిన భయభ్రాంతం
బులై యూష్మముల్, వాలాయంబుగఁ
[illegible] ధ్రువనితావక్షోజశైలాగ్రముల్

శ్రీడా. ౪౮.

డిండిమవృత్తయుక్తకర్ణాటచాపది. విరివిగా నెల పండువెన్నెలలు గాయ, పురి విచ్చి నెమ్మిగుంపు తటాన నాడ, మురు వౌచిలుక వార్వము దువాళిసేయ, తటిగాదు మనుపు మందటను రతిరాయ. ప్రబంధ. ౨౪౨.

చ. వలపు దువాళిసేయఁ బికవాణి కదంబపుఁగమ్మవాసనల్, గులుకుపయోధరంపు మెఱుఁగుల్ హృదయంబున నాఁటునంబకం,బులబెడిదంపువాఁడితనముం గనుపింపఁగ...సారంగ. ౨. ౪౬.

దువ్వ. వి. దుమ్ము, ధూళి; పరాగము.

శా. ప్రువ్వుల్ గాఱుచు నీచుకంపుతఱచుక్ రోఁతై తత్తిం బాసి పెక్, దువ్వక్ బ్రుంగినగర్దభాస్థిఁ దినుచుక్ సుప్రీతమై జాగిలం, బవ్వేల్పుం దొరఁ జూచి కొంకదు... మల్లభూ. నీతి. ౯. ఆం.భా. ౨.౨౨౦.

చ...వచ్చెఁ గ్రొవ్విరిరవదువ్వచాల్ గొని దివిక్ మలయాచలవాతపోతముల్. చంద్రా. ౪. ౮౦.

సీ.చందురులో మైల జలజంబులో దువ్వ యూడ్చి పోఁద్రోచి రెం డొకటిఁ జేసి. అహల్యా. ౨. ౧౧.

దువ్వంట=దుగలము.

ద్వి. పాలుపార దువ్వంటఁ బురుడు పుణ్యాహ, ములు దీర్చి యుత్సవాంబుధి నోలలాడి. ద్వి. భా. ౧౦ స్కం. (చి. ని.)

దువ్వటము=దుప్పటము, దువ్వలువ. వి. (సం. ద్విపటీ.) విలువగలసన్ననివస్త్రము.

క. ఎవ్వరు దెచ్చిరొ కస్తురి, దువ్వటు మీఱవిక కెలవతులు సవరం బీ,జవ్వాది యన్న నవ్వెల, జవ్వని యూరవ్వు నయనసంజ్ఞం జూపెక్. బహు. ౫. ౧౧౯.

సీ. బంగారుసరిగంచు రంగుముగ్గడితంపుఁ జె[illegible] దువ్వటము బెళబెళల నీన. ఘటికా. ౨.౧౬.

ద్వి. దువ్వటంబులమీఁదఁ దోయజనేత్ర, యెవ్వియుఁ బనికిరా విచ్చలోఁ దెలియు,ము... ద్వి. భాగ. ౧ స్కం. (శ. ర.)

దువ్వలువ(ల్వ)=దుప్పటము, దుప్పటి, దుప్పటీ, దువ్వటము. వి. (దువ+వలువ.) విలువ గలసన్ననివస్త్రము; వస్త్రము.

సీ...దువ్వల్వ వీణము దుప్పట మన. ఆం.భా. ౨. ౧౫౬.

సీ. కుదురు నిండినమించుగుబ్బచన్నులమీఁద జిలుఁగుదువ్వలువకంచెలయుఁ దొడిగి. శైవ. ౬. ౨౨.

సీ. జిలుఁగుఁబైఠాణిదువ్వలువలోఁ జిఱుతొడ జెంగావి పావడరంగు లీన. దశా. ౨. ౩౫౨.

గీ. కదిసి చెంగావిదువ్వల్వఁ గట్టె నొకతె. యయా. ౪. ౮౯.

సీ. చెంద్రికపూవన్నె జిలుఁగుదువ్వలువను దడియొత్తె నొక్కకాంతాలలామ. పారి. ౨. ౧౨.

పసిఁడిదువ్వలువతాల్పు=పీతాంబరధరుఁడు,విష్ణువు; కృష్ణుఁడు.

గీ. వలపు గులుకంగఁ బసిఁడిదువ్వలువతాల్పు, మేన...కలప మలఁదఁగ నెన్నఁడు గలుగు నొక్కొ. నీలా. ౧. ౧౦౫.

తోలుదువ్వలువ=చర్మాంబరము.

సీ...వైష్ణవి తోలుదువ్వలువ మడిఁచె. హర. ౪. ౮౭.

దువ్వాళి=దువాళి.

(పరుగు.)

ద్వి. బారుగా నిలిచినపారసీకముల, వారణంబులును దువ్వాళి చేతేర. ప్రభు. ౫. ౧౪౩ పా. ౧౨ పం.

దువ్వి=దువ్వ¹. వి. (సం. ద్వీపి.) ౧. పెద్దపులి. (శ. ర.) ౨. చిఱుతపులి.

సీ. దువ్వులు లేఁచులు చివ్వంగు లడిదపు మెకములు సవరపు మెకము లిడ్లు. రసిక. ౧.౬౬.

దువ్వ¹= దువ్వి. వి. ౧. పెద్దపులి, వ్యాఘ్రము.

ఆ. ఈశువరముచేత నెవ్వఁడే నిప్పాటు, శూరుఁడైన దువ్వఁ జూచి నక్క,యొడలు గాల్చికొన్న వడువున మీ రంత,లావు మాట లాడ లజ్జ గాదె. ఉ. హరి. ౪. ౧౬౫.

౨. చిఱుతపులి.

సీ...ఒకదువ్వ వైర మెత్తి. గీ. కఱవ వచ్చిన నమ్మునికడకుఁ బాఱు,తెంచె నాకుక్క ... భార. శాం. ౩. ౭౨.

దువ్వ². స. క్రి. ౧. (తల) చిక్కుదీయు; చక్కఁజేయు.

చ. తెఱవకు వల్లభుండు ఫరదేశము వోయిన... కుఱుమఱుఁగైనపుట్టమును గూడఁగ దువ్వని మైలకొప్పు నైనమఱుఁగిడి యింటిలోఁ బతిసమాగమము న్మతియింపుటొప్పగున్. ఫి. శకుం. ౪. ౭౧.

సీ...అలకలు దువ్వి...ఆము. ౫. ౩౭.

సీ. చెదరినముంగురుల్ చెమటచే నుదురంటఁ గొనగోళ్లచే దువ్వుకొను బెడంగు. దశా. ౨. ౩౬౦. మనుచ. ౩. ౨౭.

౨. వాత్సల్యమున స్పృశించు,నిమురు; బుజ్జగించు.

క. కవ్వముఁ బట్టిన ప్రియసుతు, నవ్వనరుహనేత్ర దిగిచి యంకతలమునన్, నవ్వుచు నిడుకొని కూఁకటి, దువ్వుచుఁ జన్నిచ్చె నతఁడు దూఁటుచుఁ గుడిచెన్. భాగ. ౧౦ పూ. ౩౫౭.

క. అన సార మెఱుఁగ నేర్చితె, తనయా యని చుంచు దువ్వి తద్దయుఁ బ్రేమం,బున ... దశా. ౪. ౧౫౬.

(వ్యవ.) తనకార్యము సాధించుకొనుటకై అతఁడు వానిని దువ్వుచున్నాఁడు.

జః దువ్వెన.

దువ్వెన. వి. (√దువ్వ².) దువ్వుటకుపయుక్తమైన సాధనము, కంకతిక.

క. అంతటఁ బ్రాచి నిశాపతి, యంతికగతుఁ డౌట విని ముఖాలంబితమః,కుంతలములు దీర్పఁగఁగొను,దంతపుదువ్వెన యనంగ ధవళిమ దోఁచెన్. మనుచ. ౩. ౨.

సీ...పెండ్రు,కలమోపులును దువ్వెనలు గేదెకొమ్ములు పాఁతకుండలు చిన్నిబాడితలును. చెన్న. ౨. ౨౦౪.

చ...విరు లద్దముల్ సురఁటులుం దెలిదంతపు దువ్వెనల్ ముదం, బడర ధరించి...కువల. ౪. ౧౩౮.

దుశ్చరము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ఆచరింప రానిది. ౨. దుష్టముగా చరించునది. ౩. దుర్గమము. (వనాది.) వి. అ. పుం. ౧. ఎలుఁగుబంటి. ౨. శంబూక,కప్పచిప్ప.

దుశ్చరితము. సం. విణ. (అ. ఆ. అ.) చెడ్డనడత కలది. వి. అ. న. చెడ్డనడత.

దుశ్చర్మము. సం. వి. న్. పుం. ౧. కోతరోగము, మండలాకారకుష్ఠరోగము. ౨. పుట్టుకలోనే శిశ్నమునకు ముందోలు లేకపోవుట.

దుశ్చర్ముఁడు. సం. విణ. (న్) దుష్టమగుచర్మము కలవాఁడు, చర్మరోగము కలవాఁడు. వి. న్. పుం. స్వభావముచే శిశ్నమునకు ముందోలులేనివాఁడు.

దుశ్చికిత్సము. సం. విణ. (అ. ఆ. అ.) చికిత్సచేయ శక్యముకానిది.

దుశ్చేష్టితము. సం. విణ. (అ. ఆ. ఆ.) దుష్ట

మగుచేష్ట కలది. వి. అ. న. చెడ్డపని, దుండగము, తప్పుపని.

దుశ్చ్యవనుఁడు. సం.వి.అ. పుం- యుద్ధమునుండి తొలఁగింపరానివాఁడు; దుస్సహుఁడైన చ్యవనుఁడు కలవాఁడు- ఇంద్రుఁడు. (ఇది అప్రయుక్తమని యాలంకారికమతము. శ్లో. విముఖా దైవతాస్సర్వే తే నో దుశ్చ్యవనాదయః, అరణ్యాగ్రహ మేధిన్యో యైర్వ్యయం హంత కల్పితాః. అత్ర ... దుశ్చ్యవన ఇతిచేంద్రపరత్వేనకవిభిర్నప్రయుక్తః. ప్రతాపరుద్రీయము. దోష ప్రకరణము.)
సీ. పొమ్ము దుశ్చ్యవన నీపోయెడుతెరు వన్న
నాతండు నవ్వుచు నతనిఁ జూచి. భార. శాం. ౪. ౩౯౨.

దుశ్శకము. సం. విణ. (అ. ఆ. అ.) అశక్యము.

దుశ్శకునము. సం. వి. అ. న. దుష్టశకునము, అపశకునము.

దుశ్శాసనుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. శాసింపశక్యముకానివాఁడు, శాసింపరానివాఁడు. ౨. దుష్టమగుశాసనము కలవాఁడు. వి.అ.పుం. దుర్యోధనునితమ్ములలో నొకఁడు.

దుశ్శీలుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) చెడ్డస్వభావము కలవాఁడు; చెడ్డనడవడి కలవాఁడు.

దుశ్శృంగి. సం. వి. ఈ. స్త్రీ - దుష్టమగుమన్మథోద్రేకము కలది- చెడిప యగు పెండ్లము; దుష్టభార్య.

దుష్కరము. సం. విణ. (అ. ఆ. అ.) చేయుటకు శక్యము కానిది. (వ్యతి. సుకరము.)

దుష్కర్మము. సం. వి. న్. న. ౧. చెడ్డపని. ౨. పాపము.

దుష్కర్ముఁడు. సం. విణ. (న్) ౧. చెడ్డపని చేయువాఁడు. ౨. పాపి, పాపము చేయువాఁడు.

దుష్కాలము. సం. వి. అ. పుం. ౧. చెడ్డకాలము. ౨. ప్రళయము.

దుష్కులము. సం. విణ. (అ. ఆ. అ.) చెడ్డకులము కలది, దుష్కులీనము. వి.అ.న. చెడ్డకులము.

దుష్కులీనుఁడు. సం. విణ.(అ.ఆ.అ.) చెడ్డకులమునందుఁ బుట్టినవాఁడు.

దుష్కృతము. సం. విణ. (అ. ఆ. అ.) దుష్టముగా చేయఁబడినది. వి. అ. న. ౧. చెడ్డపని. ౨. పాపము.

దుష్కృతి. సం. విణ. (ఇ) దుష్టకర్మములు కలవాఁడు; చెడ్డపని చేయువాఁడు. వి. ఇ. స్త్రీ. ౧. చెడ్డపని. ౨. పాపము. (వ్యతి. సుకృతి.)

దుష్కృత్తు. సం. విణ. (త్) ౧. చెడ్డపని చేయువాఁడు. ౨. దుష్టుఁడు. (వ్యతి. సుకృత్తు.)

దుష్క్రమము. సం. విణ. (అ. ఆ. అ.) దుష్టమగుక్రమము కలది, తప్పుపద్ధతి కలది. వి. అ. పుం. తప్పుపద్ధతి, చెడ్డక్రమము.

దుష్క్రియ. సం. వి. ఆ. స్త్రీ. దుష్టకార్యము; చెడ్డపని.

దుష్క్రీతము. సం. విణ. (అ. ఆ. అ.) రూపసంఖ్యాదులను పరీక్షింపక కొనఁబడినది, పరిశీలనము చేయక కొనఁబడినది.

దుష్ట. సం. వి. ఆ. స్త్రీ. ౧. దుష్టస్త్రీ. ౨. లంజె.

దుష్టగజము. సం. వి. అ. పుం. ౧. చెడ్డయేనుఁగు. ౨. గంభీరవేది, ఒడ లెఱుఁగనంతమత్తెక్కినయేనుఁగు.

దుష్టచారి. సం. విణ. (న్. ణీ. న్.) దుష్కార్యములు చేయువాఁడు; దుష్టముగా సంచరించువాఁడు.

దుష్టము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. చెడ్డది, చెడినది. ౨. అధమము, తక్కువైనది. ౩. దుండగము కలది, దుడుకైనది. (దుష్టవృషభము మొ.) ౪. దోషయుక్తము, దోషము కలది, తప్పు గలది. వి. అ. న. ౧. దోషము. ౨. ఒక జాతికుష్ఠము.

దుష్టవ్రణము. సం. వి. అ. పుం. చికిత్సచేయఁ గష్టమగు వ్రణము.

దుష్టాత్ముఁడు. సం. విణ. (న్.ఆ,న్.న్.) చెడ్డ మనస్సు కలవాఁడు.

దుష్టి. సం. వి. ఇ. స్త్రీ. దోషము; చెడుట.

దుష్ఠు. సం. అవ్య. దుష్టము. (దీనికి తెలుఁగున వ్యస్తప్రయోగము లేదు.)

దుష్పచము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. వండ శక్యము కానిది. ౨. జీర్ణముచేయ శక్యము కానిది.

దుష్పత్త్రము. సం. విణ. (అ. ఆ, అ.) చెడ్డయాకులు కలది. వి. అ. పుం. ౧. దుష్టమగు పత్త్రము. ౨. నల్లకచోరము †. (బలుగక్కుసి. అని కొందఱు.)

దుష్పరిగ్రహము. సం. విణ. (అ. ఆ. అ.) పరిగ్రహింపశక్యము కానిది. వి. ఆ. స్త్రీ. చెడ్డ భార్య. అ. పుం. దుష్టమగు ప్రతిగ్రహము, చెడ్డ దానము పుచ్చుకొనుట.

దుష్పానము. సం. విణ. (అ. ఆ. అ.) త్రాగుటకు కష్టమయినది. వి. అ. న. దుష్టమగు పానము.

దుష్పారము. సం. విణ. (అ.ఆ.అ.) ౧. దాఁట శక్యము కానిది. ౨. నెఱవేర్ప శక్యము కానిది.

దుష్పూరము. సం. విణ. (అ.ఆ.అ.) ౧. పూరింప శక్యముకానిది. ౨. పూర్తిగావింప శక్యము కానిది, తీర్పరానిది (ఆశ, ఆకలి, మొ.)

దుష్ప్రకృతి. సం. విణ. (ఇ) దుష్టస్వభావము కలది. వి. ఇ. స్త్రీ. దుష్టమగుస్వభావము.

దుష్ప్రజము. సం. విణ. (స్) దుష్టజనము కలది. (దేశము మొ.) ౨. దుష్టసంతతి కలది. (వంశము మొ.)

దుష్ప్రజసము. సం = దుష్ప్రజము.

దుష్ప్రజ్ఞానము సం=దుర్జ్ఞానము.

దుష్ప్రజ్ఞుఁడు. సం. విణ. (అ.ఆ.అ.) ౧. దుష్టమగు ప్రజ్ఞ కలవాఁడు. ౨. మందప్రజ్ఞుఁడు; ప్రజ్ఞ లేనివాఁడు.

దుష్ప్రధర్ష. సం. వి. ఆ. స్త్రీ. ౧. దురాలభ, తీఁటకసింద †. ౨. ఖర్జూరి †.

దుష్ప్రధర్షణము. సం. విణ. (అ.ఆ.అ.) ౧. ఎదిరింప శక్యముకానిది. ౨. తాఁక శక్యముకానిది.

దుష్ప్రధర్షణి. సం. వి. ఈ. స్త్రీ. వార్తాకి, ములక †.

దుష్ప్రధర్షము. సం=దుష్ప్రధర్షణము.

దుష్ప్రధర్షిణి. సం. వి. ఈ. స్త్రీ. కంటకారి, వాఁకుడు †.

దుష్ప్రమేయము. సం. విణ. (అ. ఆ. అ.) అపరిచ్ఛేద్యము, కొలఁది యిడ శక్యము కానిది, ఇంత యని చెప్ప శక్యము కానిది.

దుష్ప్రవాదము. సం. వి. అ. పుం. అపవాదము, సడి, దూఱు.

దుష్ప్రవృత్తి. సం. వి. ఇ. స్త్రీ. ౧. చెడ్డనడత. ౨. చెడ్డవార్త.

దుష్ప్రవేశ. సం. వి. ఆ. స్త్రీ. కంథారి, ఒకానొకముండ్లచెట్టు.

దుష్ప్రవేశము. సం. విణ. (అ. ఆ. అ.) ప్రవేశింప శక్యము కానిది, చొరరానిది.

దుష్ప్రసహము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. సహింప శక్యము కానిది. ౨. క్రూరమైనది; బెట్టిదమైనది.

దుష్ప్రాపము. సం. విణ. (అ. ఆ. అ.) ప్రాపింప శక్యము కానిది.

దుష్ప్రీతి. సం. వి. ఇ. స్త్రీ. ౧. దుష్టమగుప్రేమ, కూడనిప్రేమ. ౨. అసంతుష్టి.

దుష్యంతుఁడు. సం. వి. అ. పుం. ఒకచంద్రవంశపురాజు. (శకుంతలభర్త, భరతునితండ్రి.)

దుష్యత్. సం. (శత్ర) దుష్టమగుచున్న, చెడుచున్న.

దుష్షమము. సం. అవ్య. ౧. విషమము, పొసఁగనిది, అసంగతము. ౨. ప్రతికూలము. ౩. దుష్టము, అసమంజసము. ౪. నింద్యము. (దీనికి తెనుఁగున వ్యస్తప్రయోగము కనఁబడలేదు.)

దుసరులువాఱు. అ. క్రి. క్రేళ్లుఱుకు.

ద్వి. మిసిమిసిలంపులు మేసి తాఁ గ్రొవ్వి, దుసరులువాఱి గంతులుగొనులేళ్లు. నవ. ౧.౪౬ పా. ౧ పం.

దుసికిలఁబడు= దుసికిలు. (దుసికిలన్ + పడు.) (జాఱు.)

క. కలకంఠకమ్రగాత్రలు, గలవంటకుఁ జవులు తెలుపఁ గలకంఠమునన్, బెళుకంటఁ జెలఁగఁ జెలిబం, తులవెంటఁ బయంటచెఱఁగు దుసికిలఁబడియెన్. బహు. ౪. ౩౨.

దుసికిలఁబాఱు=దుసికిలు. (దుసికిలన్ + పాఱు.) (జాఱు.)

చ. దుసికిలఁబాఱుకోరసిగ దుప్పటినీటు లలాటపట్టికం, బొసఁగువిభూతిపైఁ బసుపుబొట్టును దొట్టినకల్లుచొక్కు వెక్కసముగ నెఱ్ఱవాఱినవికారపుఁజూపులు గాఁ గనంబడన్, వెసఁ జనుదెంచె నొక్క [illegible] మీపభూమికిన్. శుక. ౨. ౪౧౩. (దుసికిలజాఱు. ముద్రి. పా.)

చ. దుసికిలఁబాఱుచీకటులఁ దూకొనుచుండెను కీలుగంటుపైఁ, బసు పొసరించునిగ్గు గలఫాలతలంబునఁ జాఁదుబొట్టు... హంస. ౪. ౪౦. (దుసికలజాఱు. ముద్రి. పా.)

దుసికిలు(ల్లు) అ. క్రి. (√దుసుకు) ౧. జాఱు.

గీ. అట్టివేసవి బెడిదంపువెట్టకతన, హస్తము సెమర్చ సారెకు లస్తకంబు, దుసికిలఁగఁగాదె సవరింప వసము గాక, పువ్వుబాణునిచెఱకువిల్పుడమిఁ బడియె. ఆము. ౨. ౭౫.

గీ. కనుఁగొని భయాన నెమ్మేను గడగడమన్న, చెమటలు గ్రమ్ముఁగెంగేలఁ జెఱకువిల్లుఁ, బూవుటమ్ములు దుసికిలి భూమిఁ బడిన, మగుడఁ దెంపునఁ గైకొనుమారుఁజూచి. పార్వ. ౩. ౩౭.

సీ. జాఱినవెండ్రుకల్ సవరించి కట్టినపసిఁడివ్రాఁతరుమాలు దుసికిలంగ. నిరం. ౨. ౨౧.

౨. తప్పుకొను, తొలఁగు.

చ. ..వీరవినోదచాతురీ,రసికుల రామలక్ష్మణుల రాజకుమారుల మోసపుచ్చి నే,దుసికిలి డాఁగి పోయి రొకతుచ్ఛుఁడు నేఁ డని చింత నొందుచున్. రామా. ౬. ౨౦.

దుసుకు=దుసికిలు. అ. క్రి. జాఱు.

చ. ఒసపరి గబ్బిగుబ్బగవయుబ్బునఁ గౌనసియాడఁ గ్రొమ్ముడిన్, దుసికి పిఱుందుపై సరులు తుంపెసలాడ చిరాన సిగ్గుతో, ముసిముసినవ్వు మోముపయి ముచ్చటలాడ రవందెవ్రాఁతతో, గుసగుసలాడ నంచగమి గూడఁ జనెన్ జెలి శౌరిమ్రోలకున్. ముకుంద. ౩. ౨౪౩.

జః దుసికిలఁబడు, దుసికిలఁబాఱు, దుసికిలు.

దుస్తరము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. తరిం శక్యము కానిది; దాఁటరానిది. ౨. మీఱరానిది.

దుస్తర్కము. సం. వి. అ. పుం. కుతర్కము, చెడ్డతర్కము.

దుస్తు. వి. (క. దుప్తు.) ౧. వస్త్రము, బట్ట.
సీ. శుభశోభనముల దుస్తు లొసంగ వెన్కముం
దులను నష్టైలు సేయఁగలరుగాక. చంద్రా.
౩. ౪౫.

౨. అందము. (శ. ర.)

విశే. అధికము.
శా. అస్తోకక్రతుహోమధూమములచాయల్ శి
ర్థరుండంబులన్, దుస్తై తోఁపఁగఁ జూచి
... చంద్రా. ౩. ౮౯.

దుస్త్యజము. సం. విశే. (అ. ఆ. అ.) విడువ కూడనిది.

దుస్పర్శ. సం. వి. ఆ. స్త్రీ. వాఁకుడుచెట్టు.

దుస్సంచారము. సం. విశే. (అ. ఆ. అ.) సంచరింపశక్యముగానిది. వి. అ. పుం. చెడ్డసంచారము.

దుస్సంధానము. సం. విశే=దుస్సంధేయము. వి. అ. న. ౧. దుష్టమగుసంధానము. ౨. కష్టమగుసంధానము.

దుస్సంధేయము. సం. విశే. (అ. ఆ. అ.) సంధింప శక్యము కానిది, కూర్పరానిది.

దుస్సర=దూసర. వి. ౧. సుదర్శనలత.
సీ...దుస్సర యనఁగ సుదర్శనలతపేరు దనరు
చుండు. ఆం. భా. ౨. ౫౫.

౨. వత్సాదనిచెట్టు.
చ...చెంచలియుఁ గుచ్చులి చిత్తి తగిర్స తుమ్మి
దుస్సర...హంస. ౪. ౧౩౨.

దుస్ససేనుఁడు. వి. (సం. దుశ్శాసనః) దుర్యోధనునితమ్ముఁడు, దుశ్శాసనుఁడు.
ఆ. కర్ణునగవు లోకగర్హితుం డగుదుస్ససేనుచె
ద్దికంటె ఁఖియ పోలె, నడరి సామసంబు
నతిదారుణక్రియ, నేర్పుచున్నయది మహీ
ధరుండ. భార. అర. ౧. ౧౩౯.

దుస్సహము. సం. విశే. (అ. ఆ. అ.) సహింపరానిది.

దుస్సాధము. సం. విశే. (అ. ఆ. అ.) సాధింప శక్యము గానిది.

దుస్థ(స్థ)ము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. చెడ్డస్థితిలో నుండునది; కష్టములో నుండునది. ౨. అస్వస్థము, ఆరోగ్యము లేనిది. ౩. నిలుకడ లేనిది, కుదురుపాటు లేనిది. వి. అ. పుం. ౧. కోడి. ౨. కుక్క.

దుస్థి(స్థి)తము. సం. విశే=దుస్థము.

దుస్థి(స్థి)తి. సం. విశే.(ఇ.)దుష్టస్థితి గలది. ౨. నిలుకడ లేనిది. వి. ఇ. స్త్రీ. ౧. చెడ్డస్థితి. ౨. నిలుకడలేమి.

దుస్స్ప(స్ప)ర్శము. సం. విశే. (అ. ఆ. అ.) స్పృశింప శక్యము కానిది. వి. అ. పుం. ౧. దుష్టమగుస్పర్శము. ౨. తేఁటుకసిందచెట్టు.

దుస్స్మరము. సం. విశే. (అ. ఆ. అ.) స్మరింప శక్యము కానిది.

దుస్స్వప్నము, సం. వి. అ. పుం. చెడ్డకల.

దుహిత. సం. వి. ఋ. స్త్రీ - తల్లిదండ్రులయొద్ద ధనమును పాలు పిదికినట్లు అరణముగా తీసికొనిపోవునది-కూఁతురు, పుత్రిక.

దుహిలీ. వి. హస్తాభరణవిశేషము.
ద్వి. తోరంపువజ్రాలదుహిలీలడాలు, పేరింపు
గెంపులపిడి మీఁదఁ దిరుగఁ, గరప దమ్మ
మించు గమకించుగచ్చు, నురటి వట్రువగాఁ
నుడియుంగఁ ద్రిప్పి. నవనాథ. ౧. ౫౩ పా
౯౯ పం.

దూ

దూఁకలి. వి. ఘా. (సం. దుఃఖమ్. ప్రా. దుక్ఖో.) బాధ.

క. ఆఁకొంటి రిన్నిదినములు, పోఁకంతయు భిక్ష వీటఁ బుట్టకయునికిన్, ఆఁకటిదూఁకటు నలిఁగితి, కేఁకట్ల వాయంగ భిక్ష లిడియెద రండీ. భీమ. ౨. ౧౨౪.

ద్వి. పెద్దమాటలెకాని వేల్పులకన్న, దొడ్డవాఁ డప్పుర నాదూఁకలి దీర్ప. ద్వి. శ. సా. ౧. ౩౦ పా. ౧ పం.

దూఁకు= దుముకు.

(ఊఁకు, గంతువేయు.)

చ...రవి దూఁక లేచుతో, యమునను జిందు బిందువులయట్లు నభంబున భంబు లేర్పడెన్. ముకుంద. ౩. ౪౩.

దండకము...నింగికై చంగునన్ దాఁటుచుం గ్రిందికిన్ దూఁకుచున్...దశా. ౪. ౨౩౨.

చ...జెట్టి వగ దూఁకొని మింటికిఁ దూఁకె దూఁకినన్, గెలువు కకుత్స్థ యీయసుర గెల్వకమున్న...కకు. ౫. ౧౮౦.

సీ. అనిలంబురీతి జివ్వున దూఁకి ధరణిపైఁ బదములు నిలుపక పఱచి పఱచి. అని. ౪. ౩౨.

(శ. ర. పా. దూఁగి. ముద్రి. పా.)

జ: దూఁకుడు.

దూఁకుడు. వి. (√దూఁకు.) ౧. వల్గితము, అశ్వగతివిశేషము.

సీ. చాకళిం పనఁగను దూఁకు డనంగను వల్గితమ్మగును...ఆం. భా. ౨. ౧౯౭.

౨. వేగము, త్వర.

(వ్యవ.) నీదూఁకు డణఁచెదను. నీ కింత దూఁకుడు పనికిరాదు.

విణ. ఎగుడుదిగుడు (శ. ర.)

దూఁకొను. స. క్రి. (దూఁటు[illegible]

(క) ప్రాపించు.

ఉ. తొమ్మిదివెన్నిధానములు దూఁకొని యర్థ విభుం డనం బ్రశ, స్తమ్మగుపేర్మి నిందుధరు సఖ్యముఁ గాంచినమేటి యొండుచో, టిమ్మెయి మెచ్చ కివ్వరమహీధరపాదము నాశ్రయించి సౌ, ఖ్యమ్మున మూరిఁబోయె...హరి. ఉ. ౬. ౧౦.

ఉ. నేత్రమ నేను జీరయును నేత్రమ చీరకు నాశ్రయింపఁగాఁ, పాత్రత గల్గె నాకు నిటఁ బాత్రత లే దని నామసామ్యమై, చిత్రకతంబునన్ బలిమిఁ జేకొనినట్టులు రాజదృష్టి యా, క్షత్త్రియకన్యచారుకటిచక్రము నూరుయుగంబు దూఁకొనెన్. నైష. ౩. ౧౫౨.

క. ఆయుంగరంబుఁ గనుఁగొని, తోయజముఖి మోహమూర్ఛ దూఁకొని యుండెన్. రామా. ౬. ౧౩౩.

(చ) స్వీకరించు.

చ. అహిమరుచిప్రతాపుఁ డగునాకుశనాభుఁడు బ్రహ్మదత్తుకై, దుహితృశతంబు నీ నతఁడు దూఁకొని వారిఁ గ్రమంబునన్ గర, గ్రహణము సేయ నావిభుకరం బటు మోపినయంతలోన నృపమహిళలు కుబ్జరూపములు మానఁగ నొప్పిరి చారుమూర్తులై. భా. రా. బాల. ౩౨౨.

(ట) ఆస్వాదించు; త్రావు.

ఉ. తోంగలిపువ్వుఁదేనియల దూఁకొని మత్తిలి తుమ్మెదల్...యయా. ౪. ౪౪.

అ. క్రి. అతిశయించు.

క...రమా, వరుఁ డంబుదగంభీరమ, ధురభావలఁ బల్కెఁ బ్రియము దూఁకొను చుండన్. భాగ. ౪. ౯౦౪.

మానిని...జని పొందెను వైష్ణవపూజితధర్మ్మిషి[illegible]న కాసురకేశవుఁ డస్మహిదేవకులా

క్రణికిన్, దోషవిదూరత దూఁకొనుచైత్రకఘూర్జటితారవిధుం డెసఁగన్. పరమ. ౫. ౨౦౬.

దూఁట. వి. అరఁటియూఁచ, గెలవేసినయరఁటిచెట్టులోపల నుండుభాగము, దవ్వ. (శ. ర.)

దూఁటిపుచ్చు. స. క్రి. (√దూఁటు.) తిరస్కరించు.

సీ. లేఁటిముత్తమునేపు దూఁటిపుచ్చఁగ నొప్పుకమనీయనీలాలకములు చూచి. పి. శకుం. ౨. ౧౪౦.

దూఁటు. స. క్రి. ౧. పొడుచు, కుమ్ము; (పశువులు ము.) ముక్కుతో పొడుచు.

ఉ. ఆదివరాహ మప్పు డమరాహితుఁ గూలఁగ దూఁటి తీక్ష్ణదంష్ట్రిదళితాంగుఁ జేసి... హ. వరాహ. ౩. ౪౧.

సీ. ఎండ్రిశాలిజేకిన నెగసి యొక్కించుక డొలఁగి శితత్రోటి దూఁటి తినుచు. ఆము. ౨. ౫౩.

సీ. ఇగురంచు గండుఁగోయిల దూఁటు నంచునో తరళాక్షి పెదవి గదల్ప వేమి. దశా. ౨. ౩౨౪.

౨. (క)- దూడ పాలు త్రాగునపుడు ముట్టెతో తల్లిపొదుగు- పొడుచు.

ఉ. తల్లులచన్నుఁబాలు మును త్రావుతఱిం దమ కర్ణవీథులన్, వల్లభ మైనమాధవునివంశరవామృతధార సొచ్చినన్, దుర్లక పాలు రాఁ దివక దూఁటక మానక కృష్ణుమీఁద దృగ్వల్లులు సేర్చి నిల్చె నదె వత్సము లంగనలార గంటిరే. భాగ. ౧౦. పూ. ౯౮౮.

(చ) -పిల్లలు పాలు త్రాగునపుడు తల్లులజొమ్మున మూతితో- పొడుచు.

సీ. ఎత్తిచన్నిచ్చుచో నిరుదెసఁ జాలిండ్లు చేతులఁ బుడుకుచుఁ జేఁపు [illegible] టుదురు గ్రుక్క గ్రుక్కకు... భాగ. ౧౦. పూ. ౨౮౯.

౩. (క. దూఁటు, దూంటు) లంఘించు, దాఁటు, దుముకు.

(వ్యవ.) వాఁడు గోడ దూఁటి పోయినాఁడు.

గీ. ఏడుపాతాళములు దాఁటి యిలయు దూఁటి, యంబరము దాఁకె నవ్వారణాంబుధార. కాశీ. ౫. ౧౩౭.

అ. క్రి. పాఱిపోవు, పోవు.

శా. తానే దొంగిలి గిన్నె శిష్యవరుచేతం బంపి చౌర్యంబు పై, పైనం దూఁటి చనంగ నేరమిని... విప్ర. ౫. ౬౨.

క. వాలమ్ముల దంష్ట్రికర, వాలమ్ముల నొత్తి పైచి వాలమ్ముల వే, జాలమ్ములఁ దగిలినకిటి, జాలమ్ములు దూఁటె నింద్రజాల మ్మనఁగన్. సారంగ. ౧. ౧౦౨.

సీ. కెంగేల జలపాత్ర గీలించి యొలదోఁటు త్రోవగా నవ్వల దూఁటె నొకతె. దశా. ౭. ౨౩౭.

౨. చొచ్చు, ప్రవేశించు.

చ. జలనిధిలోన దూఁటి కులశైలము మీఁటి... దా. ౪. ౩౩.

వి. పొడుపు.

సీ. పొదుగుదూఁటులు మాని యొదిగి క్రేపుల గుంపు జననీనికాయంబుచాటుఁ జేర. శుక. ౨. ౩౪౨.

జః దూఁకొను, దూఁటిపుచ్చు, దూఁటుకట్టు, దూఁటుకొను.

దూఁటుకట్టు. అ. క్రి. (దూఁటు + కట్టు.) నిండు, నిండుకొను. (తూటుకట్టు. అని ప్రా.)

సీ. కంఖాణఖురగరింఖాపూరితక్ష్మాధూళి నభ్రపథంబు దూఁటుకట్టు. వరాహ. ౫. ౨౯.

గీ. గుహునిపై నిట్లు యత్యుగ్ర కోషభాతిఁ, దారకాసురుఁ డేసినఁ దత్ [illegible]

బ్రహ్మాండకుహరంబు దెఱపి యెల్ల, దొనవిధంబున నమ్ముల దూఁటుకట్టె. కు. సం. ౧౨. ౯౨౦.

దూఁటుకొను. అ. క్రి. (దూఁటు + కొను.) ఎగురు.
వ. ...వానివదననిశ్వాసపవనంబు... భూనభోంతరంబెల్లను నిరంతరసికతారజఃపటలంబు దూఁటుకొనం జేయు...భార. అర. ౪. ౩౮౪.

దూఁబిడి. వి. (దూయు + పిడి.) నూలు తోడున పుకు చీకు తగిలించుటకు నిలిపెడిపీఠ మమర్చిన కొయ్య. (శ. ర.)

దూగఱ.¹ వి. (దూపము + కఱ.) కఱదూపము. (శ. ర.)

దూగఱ.² వి. ధాన్యములో నుండుధూళి.
(వ్యవ.) ధాన్యము కొలిచినప్పుడు దూగఱ మీఁదఁ బడుటచే శరీర మంతయు దురదపెట్టుచున్నది.

దూగిలాట. వి. బాలక్రీడావిశేషము.
సీ. గోటదొల్లుడుకాయ గొబ్బిళ్లు మోపిళ్లు నీగ పోగిస బంతి దూగిలాట. హంస. ౩. ౧౪౬.

దూచి. వి. బాలక్రీడావిశేషము.
సీ. దూచియు జాబిల్లి బూచి కన్నులకచ్చి గుడుగుడుగుంచాలు కుందెనగిలి. హంస. ౩. ౧౪౬.

దూడ. వి. ౧. పశుజాతిశిశువు, లేఁగ; క్రేపు.
క. కాంచి హర్షించి శబలీ, యంచుక్ బిలుచుటయు నోడయఁ దరుదెంచినవాఁ, డంచు నది దూడతోఁ జను, దెంచి తనువు మూర్కొనంగ...ఉ. రా. ౬. ౩౫౯.
చ. కఱ వరుదెంచినక్ ఘటముగర్భమునం గల సత్త్వంతయుక్, దఱుఁగక యమ్మి మేఁకఁ గోన దానికిఁ బిల్లలు రెండు గల్గు నమ్మఱకలు రెంటికిం గలుగు మానుగ దూడలు నాల్గు... సా. పంచ. ౫. ౧౧.
చ. అలయక లేడిదూడగుమి...ఉ. రా. ౭. ౪౧౭.
౨. ఇది నిందయందు మనుష్యశిశువులకుఁ బ్రయుక్తమగు.
సీ. పసుచుదూడలచేత పనియౌనె వీరేల యన నూయఁ బోతేరఁ బనుపరమ్మ. కుచేల. ౨. ౨౬.
బ. పశువులు.
(వ్యవ.) దూడలుత్రొక్కినదారి యగుటచే ధూళి యధికముగ నున్నది.
(,,) వాఁడు సంతకు వెళ్లి నాలుగు కాఁడులదూడలనుకొన్నాఁడు.
క. తలిదండ్రులయనుమతి దూ, డలఁ గాయఁగఁ బూని గొఱుపడము చల్లడముం, దలచీర కోలకిఱుచెప్పులు బిల్లనగ్రోవి యమరఁ బోలము దిరుగుచుక్. చెన్న. ౩. ౩౧.
సా. దూడలతరమా దంటులు కొఱుకక్.- అల్పులు గొప్పపని చేయఁజాల రనుట కుపమానముగా గ్రహింపఁ బడును.
క. నాదుమనోరథ మాల, త్మీదయితుని చేతఁ గాని మిముబోఁటులచేఁ, గాదు చనుఁడు దూడలతర, మాదంటులు కొఱుక ననిన మానివతంసుల్. వరాహ. ౪. ౪౧.
జః దూడపాల.

దూడపాల. వి. (√దూడ) గోపిక, సుగంధిపాలకి.
సీ...దూడ, పాల యన గోపికాఖ్యయై పరఁగు ...ఆం. భా. ౨. ౫౭.

దూత(తుఁడు.) సం. వి. అ. పుం. ౧. రాయబారి.
క. తనకడకు వచ్చి మొగమోడనివాఁ డగు దూత వల్కుటకుఁ గోపింపం, జనదు జననాథునకు దూతునిఁ జంపిన నరక మగుట ధ్రువ మని రార్యుల్. భార. శాం. ౨. ౩౩౮.
[illegible] దూత నీకుఁ దగనొల్లక రయుండుట

నీపరాక్రమం,బారసి కాదురా వెఱవ కాడుము దూతుఁ డవధ్యుఁ డెంచు నీ,వీరుల నిన్ను సన్మెటనె ప్రేయుదు డాయుదుఁ బోర శౌండికిన్,నీకిక బాహుసార మెడసే యుదుఁ జేయుదు రాజసూయముల్. ఉ. హరి. ౪. ౨౦౫.

౨. కుంటెనవాఁడు.

గీ. అనిలుఁ డనుదూత వోయి తోడ్కొనియుఁ దెచ్చె... అతిపరిశ్రాంతుఁ డైనయయాతి నంత. భార. ఆది. ౩. ౧౫౬.

దూతఘ్ని. సం. వి. ఈ. స్త్రీ. - పరితాపమును బోఁగొట్టునది - కదంబపుష్పి, పెద్దబోడసరము.

దూతము. సం. వి. అ. న. పరితాపము.

దూతి. సం. వి. ఈ. స్త్రీ. ౧. రాయబారము చేసెడియాఁడుది. ౨. కుంటెనకత్తె.

దూత్యము. సం. వి. అ. న. ౧. దూతధర్మము. ౨. దూతకృత్యము, రాయబారము.

దూది. వి. (క. దూది.) విత్తు దీసినప్రత్తి, తూలము.

ఉ. సూదులు ద్రిప్పుచంద మగుచున్ వెతవెట్టకయుండ నెచ్చెలుల్, దూదులు వెట్టరే చెవులలోపల సంతతపాంథలోకహృ, ద్భేదులు మత్తరాజశుకభీషణభావలు బాలపల్లవా, స్వాదకషాయకంఠవిలసత్కలకంఠకటుస్వనంబులున్. పి. శకుం. ౩. ౧౩౪.

ఉ...దూది రాశిగాఁ,జేసినరీతి నున్నయొకజీర్ణమునిం గని కౌతుకంబునన్. మనుచ. ౪. ౮౯.

జః దూదిదబ్బ, దూదినిమ్మ, దూదిపింజె, దూదమడుఁగు.

దూదిదబ్బ. వి. (√దూది.) ఒకజాతిదబ్బ,తోలు దళసరిగా నుండుదబ్బ. (శ. ర.)

దూదినిమ్మ. వి. (√దూది.) ఒకజాతినిమ్మ.(దూదిదబ్బ అని చి. ని.)

దూదిపింజె. వి. (దూది + పింజె.) దారము తీయుటకు అను వగునట్లు చక్కగా చేసినదూదిముద్ద. (వ్యవ.) ఆమెశరీరము దూదిపింజెవలె అతిమృదువుగా నున్నది.

దూదిమడు(ఱు)ఁగు. వి. (√దూది.) భక్ష్యవిశేషము.

సీ. అప్పడాలకొటారు లమృతఫలాదులు వడలకుప్పలు దూదిమడుఁగుగిరులు. శ్రీరం. మా. ౬. ౧౧౦.

దూదేకు. వి. (√దూది.) తురకలలో నొకజాతి; ఆజాతివాఁడు.

గీ. ఎసఁగుఁ బింజారి నాఁగ దూదేకువాఁడు. ఆం. భా. ౨. ౨౭౪.

సీ. దూదేకులహుశేను దొమ్మరిగోపాలు... వేణు. ౮౧. చంద్ర. వి. ౨. ౫౬.

దూనము. సం. విణ. (ఇ. ఆ. అ.) ౧. ఉపతప్తము, సంతాపము నొందినది. ౨. దుఃఖితము, దుఃఖము నొందినది. ౩. పరిశ్రాంతము, బడలినది.

దూప. వి. ౧. పిపాస, దప్పి.

సీ.. చాన నీకెమ్మోవిపానకం బానక తీరలేదు బలుదూప దీఱిపోదు. రసిక. ౭. ౮౯.

క. అదె కొలను దూర్పుదెసఁ జెన్నొందెడు నటకేఁగి దూప యుడుగఁగఁ దెలినీరు దగన్ ద్రోలిటు రమ్మా,పదపడి కర్జంబు లెల్ల బాగగు ననుడున్. అచ్చ. రా. యు. ౪౧౫. కవి. ౪. ౫౧. ఆం. భా. ౨. ౨౬౦.

౨. శ్రమము, అలసట; తాపము.

సీ.తోరంపుటూర్పులఁ దొడరి పాతాళము దాఁకంగ సాఁగ శోషములు గలఁగ, వికటంపుటెఱకలవిసరున నుష్ణాంగుతుష్పర డెందంబుదూపడంగ. హరి. ఉ. ౫. ౧౬౧.

గీ. తనయనుఁగుఁగూన చెఱ నుంట దలఁచి వెత
లఁ, దూలు నేలపాలంతుక దూప యడఁప, మొ
గిలుకడవల జేజేలు ముంచి నించు, వలిచదలు
వాఁకనీ రన వాన లెసఁగె. అచ్చ. రా.
కిష్కిం. ౬౨. ప్రబంధ. ౭౪౪.

జః దూపటిలు, దూపట్టు, దూపించు¹, దూపిడు, దూపిలు.

దూపటిలు(ల్లు)=దూపించు, దూపిలు. అ. క్రి. (దూప+ఇలు.) ౧. దగగొను, దప్పిగొను.

గీ. అలసి బడలికఁ గడు దూపటిలి ప్రభాత,
సమయరతితాంతకాంతాకుచప్రరోహ, కలి
తకర్పూరశీతలఘర్మవారిఁ, గ్రోలి మెలఁగు
మరుద్బాలజాల మచట. చంద్రా. ౧. ౪౧.
(చి. ని. పా.)

ద్వి. కడు దూపటిలి యుదకంబులు గ్రోలఁ, దడ
యక యయ్యేటిదరి కేఁగుదెంచి. నవనాథ.
౩.౨౦౮ పా. ౧౫ పం.

౨. అలయు, శ్రమపడు.

వ...పతులప్రార్థనంబులం బుంభావసురతాడంబ
రంబునకుం దోడునూపిదూపటిలి...మనుచ.
౩. ౨౮.

చ. అదియునుగాక గంధకరియాకృతి శేపటిఁ
బట్టి యొక్కటిం, గద కపిరాట్సుమూకదళికా
వనవాటిఁ జెకల్చి యాడి తిం, తదడవుదాఁక
దూపటిలి నాఁడవు కయ్యము సేయ నెల్లి వ,
చ్చెద విపు డేమి దప్పి నిలు చేరి సుఖంబున
నుండు నేఁటికిన్. రామా. ౮. ౧౩౫. భీమ.
౨. ౧౦౧.

దూపట్టు. అ. క్రి. (దూప+పట్టు.) అలయు, శ్రమపడు.

సీ. దూరంబు వచ్చినవా రిటు సైన్యంబు ప్రజలె
ల్లఁ జాల దూపట్టినారు. పి. శకుం. ౧. ౧౨౩.

దూపము. వి. (సం. ధూపః.) సుగంధద్రవ్యము. (వాసన గలపొగ అని శ.ర.)

సీ. తఱచుగాఁ బెట్టినతావిదూపపుఁబొగల్ గుం
పులై మెలఁగుమొగుళ్లుగాఁగ. యయా. ౪.
౧౫౩.

జః దూగఱ, దూపార్తి, దూపించు².

దూపార్తి. వి. (దూపము+ఆరతి.) దూపము వేసెడుపాదము పెట్టినతట్ట, దూపము వేయుపాత్రవిశేషము. (శ. ర.)

దూపించు¹=దూపటిలు. (√దూప.)
(శ్రమనొందు, అలయు.)

క. క్రేపుఁ దలఁచి పసి మేయుచుఁ, జేపినపా
ల్గలయ నెండచేఁ బాంథజనుల్, దూపింపమి
కజుఁ డంపిన, యాపాగా యనఁగ నదుల
నంచలు మెఱసెన్. అము. ౪. ౧౬౭.

శా. ఏపై చీకటి సూది మోప నెడయీ కేర్పడ్డ
వేళ ధ్వనుల్, చూపట్టన్ జిటిపొట్టిచిన్కుల
ఘనాళుల్ మింట వర్తిల్లఁగా, దూపించున్
జెలఁగున్ దళుక్కునఁ దటిత్తుల్ దోఁచిన
ట్లెల్ల వెల్లాపుంగతై చరించుచున్...మల్ల
భూ. శృం. ౬౪.

దూపించు². అ. క్రి. (√దూపము.) ధూపము వేయు.

ద్వి. అగలు దూపించిన నలరులు దుఱిమి, మృగ
మదపంకంబు మెయినిండ నలఁది. నవనాథ.
౨. ౭౪ పా. ౪ పం.

దూపిడు. స. క్రి. (దూప+ఇడు.) అలయించు, శ్రమపెట్టు.

ద్వి. తొమ్మిదియమ్ముల దూపిడ్డవానిఁ, గొమ్మని
గిరి యెత్తికొని వైచె నతఁడు. రం. రా.
యు. ౩౫౫ పా. ౮ పం.

దూపిలు(ల్లు)=దూపటిలు. అ. క్రి. (√దూప.) ౧. దప్పిగొను, దగగొను.

http://telugudthesis.com

నీపరాక్రమం,బారసి కాదురా వెఱవ కాడుము దూతుఁ డవధ్యుఁ డెంచు నీ,వీరుల నిన్ను సమ్మెటనె వ్రేయుదు డాయుదుఁ బోర శౌరికిన్,సీరికి బాహుసార మెడసేయుదుఁ జేయుదు రాజసూయముగన్. ఉ. హరి. ౪. ౨౦౫.

౨. కుంటెనవాఁడు.

గీ. అనిలుఁ డనుదూత వోయి తోడ్కొనియుఁ దెచ్చె... అతిపరిశ్రాంతుఁ డైనయయాతి నంత. భార. ఆది. ౩. ౧౫౬.

దూతఘ్ని. సం. వి. ఈ. స్త్రీ. - పరితాపమును బోఁగొట్టునది - కదంబపుష్పి, పెద్దబోడసరము🌳.

దూతము. సం. వి. అ. న. పరితాపము.

దూతి. సం. వి. ఈ. స్త్రీ. ౧. రాయబారము చేసెడియాఁడుది. ౨. కుంటెనకత్తె.

దూత్యము. సం. వి. అ. న. ౧. దూతధర్మము. ౨. దూతకృత్యము, రాయబారము.

దూది. వి. (క. దూడి.) విత్తు దీసినప్రత్తి, తూలము.

ఉ. సూదులు ద్రిప్పుచంద మగుచున్ వెతవెట్టకయుండ నెచ్చెలుల్, దూదులు వెట్టరే చెవులలోపల సంతతపాంథలోకహృ, ద్భేదులు మత్తరాజశుకభీషణభాషలు బాలపల్లవా, స్వాదకషాయకంఠవిలసత్కలకంఠకటుస్వనంబులున్. పి. శకుం. ౩. ౧౯౪.

ఉ...దూది రాశిగాఁ,జేసినరీతి నున్నయొకజీర్ణమునిం గని కౌతుకంబునన్. మను చ. ౪. ౭౯.

జః దూదిదబ్బ, దూదినిమ్మ, దూదిపింజె, దూదిమడుఁగు.

దూదిదబ్బ. వి. (√దూది.) ఒకజాతిదబ్బ,తోలు దళసరిగా నుండుదబ్బ🌳. (శ. ర.)

దూదినిమ్మ. వి. (√దూది.) ఒకజాతినిమ్మ🌳.(దూదిదబ్బ అని చి. ని.)

దూదిపింజె. వి. (దూది + పింజె.) దారము తీయుటకు అను వగునట్లు చక్కగా చేసినదూదిముద్ద. (వ్యవ.) ఆమెశరీరము దూదిపింజెవలె అతిమృదువుగా నున్నది.

దూదిమడు(ఙు)ఁగు. వి. (√దూది.) భక్ష్యవిశేషము.

సీ. అప్పడాలకొటారు లమృతఫలాదులు వడలకుప్పలు దూదిమడుఁగుగిరులు. శ్రీరం. మా. ౬. ౧౧౦.

దూదేకు. వి. (√దూది.) తురకలలో నొకజాతి; ఆజాతివాఁడు.

గీ. ఎసఁగుఁ బింజారి నాఁగ దూదేకువాఁడు. ఆం. భా. ౨. ౨౭౪.

సీ. దూదేకులహుశేను దొమ్మరిగోపాలు... వేణు. ౮౧. చంద్ర. వి. ౨. ౫౬.

దూనము. సం. విణ. (ఋ. ఆ. అ.) ౧. ఉపతప్తము, సంతాపము నొందినది. ౨. దుఃఖితము, దుఃఖము నొందినది. ౩. పరిశ్రాంతము, బడలినది.

దూప. వి. ౧. పిపాస, దప్పి.

సీ.. చాన నీకెమ్మోవిపానకం బానక తీరలేదు బలుదూప దీఱిపోదు. రసిక. ౬. ౭౯.

క. అదె కొలను దూర్పుదెసఁ జెన్నొందవెడునటు కేఁగి దూప యుడుగఁగఁ దెలినీ,రు దగన్ గ్రోలిటు రమ్మా,పదపడి కర్జంబు లెల్ల బాగగు ననుడున్. అచ్చ. రా. యు. ౪౧౫. కకు. ౪. ౫౧. ఆం. భా. ౨. ౨౬౦.

౨. శ్రమము, అలసట; తాపము.

సీ.తోరంపుటూర్పులఁ దొడరి పాతాళము దాఁకంగ సాగరౌఘములు గలఁగ, వికటంపుటెఱకలవిసరున నుప్పొంగుతుప్పర డెందంబుదూపడంగ, హరి. ఉ. ౫. ౧౬౧.

http://telugthesis.com

గీ. తనయనుఁగుఁగూన చెఱ నుంట దలఁచి వెతలఁ,దూలు నేలపాలంతుక దూప యడఁప, మొగిలుకడవల జేజేలు ముంచి నించు, వలిచదలు వాఁకనీ రన వాన లెసఁగె. అచ్చ. రా. కిష్కిం. ౭౨. ప్రబంధ. ౫౮౮.

జః దూపటిలు, దూపట్టు, దూపించు1, దూపిడు, దూపిలు.

దూపటిలు(ల్లు.)=దూపించు, దూపిలు. అ. క్రి. (దూప+ఇలు.) ౧. దగగొను, దప్పిగొను.

గీ. అలసి బడలికఁ గడు దూపటిలి ప్రభాత, సమయరతితాంతకాంతాకుచప్రరోహ, కలితకర్పూరశీతలఘర్మవారిఁ, గ్రోలి మెలఁగు మరుద్బాలజాల మచట. చంద్రా. ౧. ౪౧. (చి. ని. పా.)

ద్వి. కడు దూపటిలి యుదకంబులు గ్రోలఁ,దడయక యర్యేటిదరి కేఁగుదెంచి. నవనాథ. ౩.౨౦౮ పా. ౧౯ పం.

౨. అలయు, శ్రమపడు.

వ...పతులప్రార్థనంబులం బుంభావసురతాడంబరంబునకుం దోడుసూపిదూపటిలి...మనుచ. ౩. ౨౮.

చ. అదియునుగాక గంధకరియాకృతి రేపటిఁ బట్టి రొక్కటిం, గద కపిరాట్చమూకదళికావనవాటిఁ జెకల్చి యాడి త్రిం,తదడవుదాఁక దూపటిలి నాఁడవు కయ్యముసేయ నెల్లి వచ్చెద విపు డేమి దప్పె నిలు చేరి సుఖంబున నుండు నేఁటికిన్. రామా. ౮. ౧౩౫. భీమ. ౨. ౧౦౧.

దూపట్టు. అ. క్రి. (దూప+పట్టు.) అలయు, శ్రమపడు.

సీ. దూరంబు వచ్చినవా రిటు సైన్యంబు ప్రజలెల్లఁ జాల దూపట్టినారు. పి.శకుం.౧.౧౨౩.

దూపము. వి. (సం.ధూపః.) సుగంధద్రవ్యము. (వాసన గలపొగ అని శ.ర.)

సీ. తఱచుగాఁ బెట్టినతావిదూపపుఁబొగల్ గుంపులై మెలఁగు మొగుళ్లుగాఁగ. యయా. ౪. ౧౯౩.

జః దూగఱ, దూపార్తి, దూపించు2.

దూపార్తి. వి. (దూపము+ఆరతి.) దూపము వేసెడుపాదము పెట్టినతట్ట, దూపము వేయుపాత్రవిశేషము. (శ. ర.)

దూపించు1=దూపటిలు. (√దూప.) (శ్రమనొందు, అలయు.)

క. క్రేపుఁ దలఁచి పసి మేయుచుఁ, జేపినపాల్గలయ నెండచేఁ బాంథజనుల్, దూపింపమి కజుఁ దంపిన, యాపాగా యనఁగ నదుల నంచలు మెఱసెన్. ఆము. ౪. ౧౭౮.

శా. ఏపై చీకటి సూది మోప నెడయీ కేర్పడ్డ వేళ ధ్వనుల్, చూపట్టన్ జిటిపొట్టిచిన్కుల ఘనాళుల్ మింట వర్తిల్లఁగా, దూపించున్ జెలఁగున్ దళుక్కునఁ దటిత్తుల్ దోఁచిన ట్లెల్ల వెల్లాపుంగత్తె చరించుచున్...మల్లభూ. శృం. ౬౪.

దూపించు2. అ. క్రి. (√దూపము.) ధూపము వేయు.

ద్వి. అగలు దూపించిన నలరులు దుఱిమి,మృగమదపంకంబు మెయినిండ నలఁది. నవనాథ. ౨. ౫౪ పా. ౪ పం.

దూపిడు. స. క్రి. (దూప+ఇడు.) అలయించు, శ్రమపెట్టు.

ద్వి. తొమ్మిదియమ్ముల దూపిడ్డవానిఁ,గొమ్మని గిరి యొత్తికొని వైచె నతఁడు. రం. రా. యు. ౩౯౯ పా. ౮ పం.

దూపిలు(ల్లు)=దూపటిలు. అ. క్రి. (√దూప.) ౧. దప్పిగొను, దగగొను.

http://telugothesis.com

ఉ... తాపసపుత్రుఁ డాత్మవిద్యాసముద్గు
లైనతలిదండ్రులు దూపిలియుండ వారలన్,
గాసిల కుండఁ గుండ నుదకంబుల ముంపఁగ
...రామా. ౨. ౩౬.

సీ. శివుఁ డైన దూపిలి చిక్కఁడే జాహ్నవి
నెలమితో శిరసావహింపఁడేని. చమ. ౩.
౧౨౭.

౨. పరితపించు.

గీ. జెవరుఁగన్నీట నించు దూపిలుఁ గృశించుఁ,
బంచశరఘోరశితచూతభల్లభగ్న, మానసాం
భోజ యగుచు నమ్మంజువాణి. రసిక. ౪. ౭.

వ... పార్వతీవల్లభుండు దనకుఁ జేసిన యవమా
నంబునకు దూపిల్లుచుండెను...భీమ. ౨.
౩౩. (శ.ర. పా. దురపిల్లుచుండె. ముద్రి.)

దూబ. వి. ౧. షండుఁడు, నపుంసకుఁడు.

సీ. పంద యనంగ దూబ యనంగఁ బేడి నా
షండనామంబు గాఁజనును...ఆం. భా. ౨.
౧౧౮.

౨. అవలక్షణము.

సీ. అవలక్షణభగాఖ్య లలరు దూబ యనంగ...
ఆం. భా. ౩. ౪౫.

౩. భగము, ఆఁడుగుఱి.
ఆం. భా. ౩. ౪౫.

౪. దిబ్బ, ఎత్తైన ప్రదేశము.

సీ. ఎలమావిజొంపముల్ బలసిన నెత్తమికొలని
లోపలిదూబ నెలమిఁ బొదలి. కు. సం.
౫. ౬౨౮.

విణ. ౧. అధముఁడు; అధమురాలు.

సీ. భృతికి వేదంబు సెప్పెడిదూబ వేదనిందకుఁ
డు విమోహపాతంబు గనుట. గీ. చూచి దశ
కంధరుఁడు తల లూచి మఱియు. ఉ. రా. ౩.
౩౨౫.

గీ. కొంటె కసుమాలమును దూ[illegible] [illegible]గి చెలుల్ మఱుంగున నడంగి,
పు. హంస. ౫. ౧౧౩.

౨. లజ్జితుఁడు; లజ్జితురాలు.

సీ. నిర్జరాంగన లెల్ల నీఱంకు వెలిపుచ్చ దూబ
వై యిచ్చోట దూఱితొక్కొ. (అడిదము
సూరకవిచాటువు.)

దూబఱ. విణ. నిష్ఫలము, పనికిమాలినది.

(వ్యవ.) వానికి యింట దూబఱఖర్చు ఎక్కువ
గుటచే ఎంతధనము సంపాదించినను నిల
చుట లేదు.

జః దూబఱదిండి.

దూబఱదిండి. విణ. (√దూబఱ. త. తూపిర
తంటి- 'దూబఱఁదిండి' చి. ని. 'దూఁబఱదిండి.
దూయు + పఱ + తిండి = మిగులఁబెట్టక ఎంత
ఉన్నను అంతయు వెచ్చించి తినువాఁడు' అని
శ. ర.) ౧. దుష్టుఁడు; దుష్టురాలు.

సీ. నక్కచిక్కులమారి పెక్కుకురూపి దూ
బఱదిండి బొంకులబాన మొండి. చెన్న.
౨. ౨౪.

సీ. ఓగు దూబఱదిండి మోచవాఁ డవలక్షణ
ములాఁడు గోల వ్రాత్యము బజారి. హంస.
౫. ౧౧౩.

౨. తేరదిండికాఁడు, అక్రమముగా లభించిన
కూడు తిని జీవించువాఁడు.

వ... రుద్రా! నీవు భద్రదేవద్రుమాటవీవాటి
యందు దిసమొలదూబఱదిండిమిండజంగం
బవై ఋషులపుణ్యాంగనలయీలువు లపాం
గరంగస్థలీలాస్యలంపటంబు లగుకటాక్షవీక్ష
ణంబుల హరింపుచు భిక్షాటనక్రీడను నటిం
చితి...భీమ. ౩. ౨౧౧.

దూబూచి. వి. (దూయు + బూచి- దోబూచి.
బ్రా. వా.) బాలుర నాడించుటయందు ఆనెడు
మాటకు అనుకరణము.

తొంగిచూచి దూబూచి యన్నం గిక్కాకి, కన్నగఁ గుమారుఁ గౌఁగిట గారవించి. సారంగ. ౧. ౪౯.

౨. బాలక్రీడావిశేషము. (శ. ర.)

సీ. పచ్చతాజినుఁగుఁగ్రొంబనులసారణగండ్ల బుడిబుడిఁ బొదలి దూబూచు లాడి. చంద్రా. ౧. ౪౨.

దూముడి=దూయుముడి. వి. (దూయు+ముడి.) జాఱుముడి.

ఉ. కంగులడాల్ చెలంగుఱవికన్ సడలించి చెఱంగుబంగరున్, రంగు లెసంగువల్వలు తెరల్చుచుఁ బావడదూముడిన్ గళల్, సింగపుఁజిన్నికౌనులను జిక్కగదించి బిగించి కాంతు లుప్పొంగెడుమేనులం దుదుటు భూషలు గొన్ని దొలంగఁ జేసినన్. ఉ. హరిశ్చ. ౩. ౩౪.

దూయమానము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. తపించుచున్నది. ౨. తపింపఁజేయఁబడుచున్నది.

దూయు=డుయ్యు, డూయు, దుయ్యు. స. క్రి. ౧. (ఒఱనుండి కత్తి) లాగు, పైకి తీయు.

గీ. అసి జరీలున దూసి దైత్యాధినేత. దశా. ౪. ౧౫౯.

చ...నృపశిఖామణి...కటారి జరీన దూసి... ఉ. రా. ౭. ౨౧౧.

౨. పుచ్చుకొను; లాగుకొను, బలవంతముగాఁ దీసికొను.

ఉ...కోమటివారిఁ జేరి శం,కాసమవాప్తి నొల్లమనఁగాఁ దనుమర్దన మాచరించుచుం, గాసును గీసు దూసికొని గాని విడం డతఁడేమి చెప్పుదున్. శుక. ౨. ౩౬౨.

౩. (చింత మొ. చెట్లఆకులను) గుప్పిటిపట్టుతో ఒక్కసారిగా కోయు.

శా. దూయం జొచ్చె మరుఁడు తేఁజిగురుగుత్తుల్ జంక నిక్కింపుచున్, గూయం జొచ్చెఁ ద్వితీయయామకృకవాకుల్ కొక్కొరొక్కో ధ్వనిన్. నిరం. ౨. ౧౦౩.

ఆ. వెలఁదిచేతివిడెము విభునకు నిప్పించి, విభునిచేతివిడెము వెలఁది కొసఁగఁ, జేసి కల్లపనులు చెప్పక యొండొరుల్, దూసి రిండ్ల కాకు దూసినట్లు. రుక్మి. ౫. ౧౧౧.

౪. (అప్పు అధికముగా) తీసికొను, చేయు.

సీ. తాతతండ్రులనాఁటిధన మెల్లఁ బోకార్చి, తులువ యై యప్పులు దూయఁ జొచ్చె. శేష. ౪ ఆ. (శ. ర.)

వ్యవహారములోని ప్రయోగవిశేషములు:

నేఁడే ఈచాఁప దూసితిని. (చాఁపను పార వేసితి నని భావము.)

ఆగ్రామమువా రందఱును ఆకపటసన్న్యాసిని దూయఁబట్టుకొనిరి. (వారిమాటలకు సమాధానము చెప్పలేనట్లు చేసి బాధించి రని భావము.)

ఊరందఱును వానిని దూసివేసిరి. (నిందించి రని భావము.)

అ. క్రి. ౧. చిల్లిపడు.

ఆ. షణ్ముఖుండు దివ్యశరమున ఘననితంబంబు దూయనేయఁ బాలవెల్లిఁగరిమఁ దడుపుచుండు వరుణుండు రక్షింప...భాగ. ౫. ౨౬౫.

౨. చొచ్చు, తటాకించు.

గీ. తూఁకొనెను జొచ్చెఁ జొరఁబాఱెఁ దూఱె దూసె, ననఁ దటాకించె ననుమాట కర్థ మగును. ఆం. భా. ౩. ౧౨౨.

౩. వెళ్లు. (పాఱు అని శ. ర.)

ఆ...కల్లపనులు చెప్పక యొండొరుల్, దూసి రిండ్ల కాకు దూసినట్లు. రుక్మి. ౫. ౧౧౧.

౪. (నాఁటి) వెడలు; రాచుకొనిపోవు.

శా. [illegible]లోన నెంతయును జాణ వటంచును

నేను గౌఁగిలించితి నిటు మాఱుమో మిడఁగఁ జెల్లునె యౌరసికాగ్రగణ్య యద్భుత మగునట్టిబంగరపుబొంగరపుంగవఁ బోలునీ కుచద్వితయము బొమ్మ నాఁటి యల వీపున దూసె నటంచుఁ జూచితిక్. (కూచిమంచి తిమ్మకవిచాటువు.)

సీ. మందేహదైతేయసందోహదేహముల్ దూసి పోఁబెడువాఁడితూపు లనఁగ. గీ... తనరారెఁ గ్రమముతో నరుణకిరణ, బాలభానువు లాకాశభాగమునను. భాను. ౩. ౭౫. (చి. ని. పా.)

(వ్యవ.) అజాయి వాని ప్రక్కనుండి దూసికొని పోయినది.

జః దూఁబిడి, దూబూచి, దూముడి, దూయుతీఁగ, దూయుముడి.

దూయుతీఁగ= దూసర, దుస్సర. వి. (√దూయు.) సుదర్శనలత.

సీ...దూసర యనంగ, దూయుతీఁగ యనంగ దుస్సర యనఁగ సుదర్శనలతపేరు దనరుచుండు. ఆం. భా. ౨. ౬౫.

దూయుముడి= దుయ్యుముడి, దూముడి. వి. (√దూయు.) జాఱుముడి, సులభముగా నూడఁదీయునట్లు మొన మడిచి వేసినముడి.

సీ. బ్రహ్మాస్త్రబంధంబు పట్టుఁదోరపుదూయుముడియొ యనాయాసముననె విడుచు. రామా. ౭. ౭.

దూరగతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. దూరముగా పోయినది. ౨. మిక్కిలి హెచ్చినది, మిక్కుటమైనది.

వ...దూరగతమ స్తథా క్షమేయం కాలహరణస్య...శాకుం. ౩.

దూరగ్రహణము. సం. వి. అ. న. దూరమందున్నవానిని గ్రహించుట.

దూరదర్శనము. సం. విణ. (అ. ఆ. అ.) దూరవస్తువులను చూడ సాధనమైనది.(యంత్రాది.) వి. అ. న. దూరమందలివస్తువులను చూచుట. ౨. దూరాలోచన. పుం. గ్రద్ద.

దూరదర్శనుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. దూరస్థవస్తువులను చూచువాఁడు. ౨. దూరాలోచన కలవాఁడు. వి. అ. పుం. పండితుఁడు.

దూరదర్శి. సం. విణ. (న్. నీ. న్.) ౧. దూరమందలివానిని చూచువాఁడు. ౨. దూరస్థవస్తువును చూపునది. వి. న్. పుం. ౧. గ్రద్ద. ౨. పండితుఁడు. ౩. ఋషి. (విల్యమ్సు.)

దూరదృక్కు. సం. విణ. (శ్)=దూరదర్శనుఁడు. వి. శ్. స్త్రీ=దూరదృష్టి. శ్. పుం. ౧. పండితుఁడు. ౨. గ్రద్ద.

దూరదృష్టి. సం. విణ. (ఇ) దూరదృష్టి కలవాఁడు. వి. ఇ. స్త్రీ. ౧. దూరముగా వ్యాపించుచూపు. ౨. దూరాలోచన.

దూరపాత్రము. సం. విణ. (అ. ఆ. అ.) దూరమైనతటాంతరము కలది, రెండుఒడ్లకు నడుమ విశాలమైనప్రదేశము కలది. (నద్యాది.)

దూరపార. సం. వి. ఆ. స్త్రీ. గంగానది.

దూరపారము. సం. విణ. (అ. ఆ. అ.) దవ్వుల నున్నయవ్వలిగట్టు కలది, మిక్కిలి వెడలుపు కలది. (నది మొ.) వి. అ. పుం. వెడలుపు కల నది.

దూరబంధువు. సం. విణ.(ఉ)దూరమందున్న బంధువులు కలవాఁడు, బంధువులకు దూరమందున్నవాఁడు. వి. ఉ. పుం. ౧. దూరదేశమందున్న బంధువు. ౨. అసన్నిహితబంధువు, దూరపుచుట్టము.

దూరము. సం. విణ. (అ. ఆ. అ.) విప్రకృష్టము, దవ్వున నున్నది. వి. అ. న. విప్రకర్షము, దవ్వు.

http://telugudthesis.com

దూరవర్తి. సం. విణ. (న్. నీ. న్.) దూరమం దున్నవాఁడు.

దూరవిలంబి. సం.విణ.(న్. నీ. న్.) చాలక్రిందికి వ్రేలునది.

శ్లో. నవాంబుభిర్దూరవిలంబినో ఘనాః. శాకుం. ౫. ౧౨.

దూరవేధి. సం. విణ. (న్. నీ. న్.) దూరమునుండి వేధించునది. (బాణము మొ.)

దూరసంస్థము. సం. విణ. (అ. ఆ. అ.) దూరమం దున్నది, దవ్వులది.

దూరస్థితుఁడు. సం = దూరస్థుఁడు.

దూరస్థుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) దూరమం దున్నవాఁడు.

దూరారూఢము. సం. విణ. (అ. ఆ. అ.) దూరముగా నెక్కినది, మిక్కిలి పై కెక్కినది; మిక్కిలి యుత్కటమైనది.

దూరారోహి. సం. విణ. (న్. ణీ. న్.)=దూరారూఢము.

దూరించు. సం. స. క్రి.(సం. దూరమ్.) దూరముగా చేయు.

క. పంచాననుసేవకు దూ, రించితి రతితంత్రములకు రిత్తకు రిత్తే, వంచనఁ బొందితి నిన్ను న, రించుట కెంటికిని జెడ్డరేవనికరణిక్. రుక్మా. ౪. ౮౩.

సీ. అఖిలేష్టదాయకుం డగువాఁ డొసంగఁడే దూరింపక స్వసనోరథంబు. ల.వి.౪.౧౦౬.

దూరీకృతము. సం. విణ. (అ. ఆ. అ.) దూరముగా చేయఁబడినది.

దూరీభూతము. సం. విణ. (అ. ఆ. అ.) దూరమైనది.

దూరేత్యుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) దూరమం దున్నవాఁడు.

దూరేరితేక్షణుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) దూరముగా ప్రసరింపఁజేయఁబడినకన్నులు కలవాఁడు. ౨. కేకరుఁడు, మెల్లకంటివాఁడు.

దూర్యము. సం. వి. అ. న. -దూరముగా విసర్జింపఁ దగినది- ౧. విష్ఠ, మలము. ౨. శల్య, గంట్లకచోరము !.

దూర్వ. సం. వి. ఆ. స్త్రీ. గఱిక !.

దూర్వాష్టమి. సం. వి. ఈ. స్త్రీ. భాద్రపద శుక్లాష్టమి.

దూఱగు. అ. క్రి. (√దూఱు.) నింద్యమగు.

ఉ. ...దూఱగునాఁడిచావు మాన్పఁగాఁ, జూచుట మేలు...దశకు. ౩. ౧౪౦.

దూఱనాడు. స. క్రి.(దూఱు+ఆడు- స్వార్థము న.) నిందించు, దూషించు; తిట్టు.

క. ఈకరణి దూఱనాడిన, యాకృష్ణమృగంబు పల్కు,లు...తనమనంబు వెఱియంజేయక్. మనుచ. ౬. ౮౨.

సీ. అతని నెవ్వరు దూఱనాడినవారితోఁ జలపట్టి పట్టివాదులకుఁ బోదు.కువల. ౪.౧౮౦.

దూఱు. స. క్రి. (త. తూఱు. క. మ. దూఱు- చూ. సర్వ. సా. ఇది లఘురేఫక మని చి. ని. లఘురేఫప్రకరణమున, సీ. దూరులు పలుకుట నారచీరలు వింటివారి విన్నారు కన్నారొ మనఁగ. అప్ప. ౨. ౧౫౬ను, సీ. ఆఱడి యవసడి యగడాఱు దూఱు దూరు దిసంతు పడి రోయి రోఁత రొచ్చు. ఆం. భా. ౧. ౧౧౫_ఇట్లు పఠించి ఆఱు దూఱు భిన్నపదములు అని కొందఱు. ఆము. ౬. ౧౧౩.)

౧. నిందించు, దూషించు; తిట్టు.

క. వీఱిఁడితనంబు వెట్టుచు,దూఱం బని లేదు నిన్నుఁ దొల్లిటిచెయువుల్, దీఱ వని యనుభవింపక, వేఱుండునె పూర్వజన్మవివిధకృతంబుల్. భా. రా. యు. ౨౨౫.

సీ. ఇంతకీ డొసరించెనే రాజు నూడ నీదుష్టాత్ముం డని దూఱువారు. భార. విరా. ౨. ౧౪౬.

సీ. ప్రాభవంబులు మాలి బాహుశక్తులు దూలి పొఱువారను విధి దూఱువారు. వరాహ. ౩. ౪౩. మనుచ. ౩. ౧౦౯.

వి. నింద,అపకీర్తి; తిట్టు.

గీ. అనుజతనుజులఁ జెలులు వియ్యములు నడు
గు,మాలి పోదురు నీకుఁగా మనుజనాథ,
దొరకుఁ గులనాశనం డనుదూఱు మేలె.
భార. ఉద్యో. ౩. ౩౪౧.

చ...దశానన దుష్టచరిత్ర మింకనైనను నిది
మాని సత్పథమునం జను దూఱు లడంగు
సంతతోన్. నిర్వ. ౪. ౨౯.

క. మన మెంతలావు నేసినఁ,బని దీఱదు నేను
అందు పగతుఁడు లోకం,బున దూఱు రాదె
యితరుల,ననిఁ జంపినఁ గాన వలవ దాహవ
మింకన్. హరి. ఉ. ౬. ౧౭౬.

గీ. వెలఁది దూఱినదూఱులు వినఁగదయ్య. వసు. ౪. ౧౦౭.

వెడదూఱు=వట్టిదూఱు, అపదూఱు.

చ. మది మదిఁ దప్పితోయి మునిముఖ్య భవత్త
నయన్ గృహంబునన్, బదిలము చేసి వచ్చి
మఱి బట్టబయల్ వెడదూఱు దూరె దా,స
దన మిఁ కొక్కమా టరసి చంచలలోచనఁ
గానకున్న దూ,రెదు మఱి కాని బుద్ధి విప
రీతతఁ బొందక పోయి చూడుమా. ఆము.
౬. ౧౧౩.

జః దూఱగు, దూఱనాడు, దూఱుచెప్పు, దూఱువడు, దూఱెక్కు.

దూఱుచెప్పు. అ. క్రి. (√దూఱు.) తగవుపెట్టు.

గీ. అమరపతికొల్వునకు వచ్చె సుమశరుండు,
గులుకుఁబాలిండ్లగయ్యాళితలిరుబోఁడ్ల, యా
రజపుఁ బేరజపుఁజేఁత లపుడు [illegible]
కొని దూఱు చెప్పంగ వచ్చుకరణి. చంద్రా.
౩. ౨౩.

దూఱుదుంకములు=దూఱుదుంకెనలు. వి. బ. బాలక్రీడావిశేషము.

సీ. వక్షోజములు జాతి వ్రాలిపో మీఁగాళ్లకడ
దాఁక దూఱుదుంకంబు లాడ. విప్ర. ౪. ౧౯.

దూఱుదుంకెనలు=దూఱుదుంకములు. (శ. ర. వి. బ. తూరనతుంకములు, తూరనగోలలు. చి. ని.) బాలక్రీడావిశేషము.

సీ. తొంగలిఱెప్పల దూఱుదుంకెన లాడు
సోలుఁజూపులు మరు మేలుకొల్పు. విక్ర.
౭. ౧౦౧.

దూఱువడు. అ. క్రి. (దూఱు+పడు.) నిందింపఁబడు. (శ. ర.)

దూఱెక్కు. అ. క్రి. (√దూఱు.) నింద పొందు, అపకీర్తి నొందు.

ఉ...బంధుసుహృజ్జనంబు లాదిక్కున నున్న
వారు గణుతింపక సంపదకై వధించి దూ,
ఱెక్కుట దోషమందు టనునీదురవస్థల
కోర్వవచ్చునే. భార. ఉద్యో. ౩. ౧౩.

దూల. వి. కండూతి, దురద, నవ.

గీ. దూల జిల నవ నస గాఁడు దురద యనఁగఁ,
బరఁగుఁ గండూతి...ఆం. భా. ౨. ౧౨౯.

జః దూలగొండి, దూలగోవెల, దూలపోతు, దూలాలు.

దూలగొండి=దూలగోవెల. (√దూల.)

సీ. దూలగొండి యనంగ దురదగొండి యనఁగఁ
దీఁటకోవెల యనఁ దేజరిల్లుఁ, గండూర...
ఆం. భా. ౨. ౫౪.

దూలగోవెల. వి. (√దూల.) కండూర, దురద గొండి †.

సీ. [illegible]ను నేలమాఱెన యటికమా

మిడి దూలగోవెల మేఁక మేయు. గీ. నాకు ...హంస. ౪. ౧౦.

దూలపోతు. వి. (√దూల.) ౧. ఎప్పుడును దూల గలవాఁడు. (శ. ర.) ౨. పామనుఁడు, గజ్జి కలవాఁడు.

గీ...పామనుండు, దూలపోతన విలసిల్లు దురిత దూర. ఆం. భా. ౨. ౧౨౨.

దూలము. వి. (సం. స్థూలమ్. ప్రా. థూలమ్. క. దూల.) ౧. ఇంటిగోడలపై అడ్డుగా వేయు పెద్దకఱ్ఱ.

క. విమలమణిమయము లగుదూలములం గంబముల గోడలను వేదులఁ గుట్టిమములఁ జుట్టి సప్రాకారములను గర మొప్పుచుండ రచియించె సభ౯. భార. సభా. ౧. ౧౧.

౨. తనాబి, గృహస్థూలతిర్యగ్దారువు.

మ. కులుకుందంతపుబొమ్మచెక్కడపుబల్కాంబంపుమేల్పోదెలం,దళ్ మానీలపుఱాలదూలములపై దార్కొన్ననున్నంచదం,తెలఁ దాపించినకెంపుటిట్టికలసందిం బొంది...దశా. ౪. ౪౯.

వ...గట్టురాయనిపట్టి నెమ్మేనిచాయలం దొట్టిన గట్టినీలంపుదూలంబులదండితనంబు లెచ్చరించి...ఉ. రా. ౧. ౧౩౮.

దూలాలు. వి. (దూల + ఆలు.) వ్యభిచారిణియగుస్త్రీ.

క. దూలాలు ఇంటి నుండిన, వాలాయము చేటు వచ్చు వసుమతిలోన౯, లోలాక్షి విడిచిపెట్టిన, మేలిమిగా బ్రతుకవచ్చు మేదిని వేమా. వేమన. ౩. ౨౪౬.

దూలి. సం. వి. ఈ. స్త్రీ. నీలి

లోదయమునఁ గలిగె...భార. అను. ౪. ౫౦.

పెంమూళి=పెద్దమూళి.

సీ. పెంమూళి యెసఁగ నందంద కాల్ద్రొవ్వను గ్రతె మహీతలము గ్రక్కదలుచుండ. మార్క. ౬. ౧౦౭.

దూశ్యము. సం. వి. అ. న. దూష్యము, గుడారము. (వాచ.)

దూషకుఁడు. సం. విణ. (అ. షి. కా. ~~ఆ.~~) ౧. చెఱుపువాఁడు, దోషయుక్తముగాఁ జేయువాఁడు. ౨. తప్పు చేయువాఁడు, నేరము కావించువాఁడు, అపరాధి. ౩. నిందించువాఁడు. ౪. దుష్టుఁడు.

దూషణ. సం. వి. ఆ. స్త్రీ. దూషణము, దూషించుట.

దూషణము. సం. విణ. (అ. ఆ. అ) ౧. చెఱుపునది, దోషము కలిగించునది. ౨. అవమానపఱచునది, భంగపఱచునది. ౩. నిందించునది. ౪. నేరము చేయునది, తప్పు చేయునది. వి. అ. న. ౧. చెఱుపుట, దోషము కలదిగాఁ జేయుట. ౨. (స్త్రీ లోనగువారిని) భంగపఱచుట. ౩. (ఒడంబడిక లోనగువానిని) అతిక్రమించుట. ౪. నిందించుట, దూఱుట. ౫. ప్రతివాదముచేయుట, ఆక్షేపించుట. ౬. (యుక్తిలోనగువానిచే) ఖండించుట. ౭. దోషము, తప్పు. ౮. పాపము.

దూషణీయము. సం. విణ. (అ. ఆ. అ) దూషింపఁదగినది.

దూషయత్. సం. (శతృ.) ౧. దూషించుచున్న. ౨. చెఱుపుచున్న.

౧. దూషించువాఁడు. ౨. చెఱుచువాఁడు.

దూషి. సం. విణ. (న్. ణీ న్.) దూషించువాఁడు. వి. ఇ, ఈ. స్త్రీ. నేత్రమలము, కంటిపుసి.

దూషించు. సం. స. క్రి. ౧. నిందించు, దూఱు.

మ. తల లింగంబులు మేన బూడిదలు గంతల్
బొంతలుం దాల్చి శాస్త్రుల వేదజ్ఞుల సర్వ
దైవతములన్ దూషించుపాషండు లై.

క. పోవుదురు గాక...వరాహ. ౧౦. ౬౬, ౬౩.

౨. త్యజించు, విసర్జించు, వీడు.

క. కులమునకు నఖిలలోకం,బులకు నపాయంబు
సేయుపురుషాధము ని,మ్ముల దూషించి జగం
బును, గులమును రక్షించు టుఱిదె కువలయ
నాథా. భార. ఆది. ౫. ౧౧౧.

వ...ఒక్కని కారణంబునఁ గులంబున కెగ్గగు
నేని వాని దూషించి కులంబు రక్షించుట
ధర్మంబు...భార. సభా. ౨. ౧౯౯.

దూషిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. కంటిపుసి. ౨. తూలిక, కుంచె. ౩. సాలెపురుగు. ౪. కోపిష్ఠియగుకన్య. ౫. వర్తి, వత్తి. ౬. వీణ. (కే. ని.)

దూషికము. సం. విణ. (అ. ఆ. అ.) దూషించునది. వి. అ. న. కర్ణమలము, గులిమి. (కే. ని.)

దూషిత. సం. వి. ఆ. స్త్రీ. కన్యాత్వము చెడినస్త్రీ, చెఱుపఁబడినకన్య.

దూషితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. చెఱుపఁబడినది. ౨. భంగపఱుపఁబడినది. ౩. నిందితము, దూఱఁబడినది. ౪. అభిశస్తము, మైథునాపవాదము నొందినది, అంకు మోపఁబడినది. వి. అ. న. దోషము, తప్పు.

శ్లో. యదస్యాః పత్యుర్వా రహసి పరమం దూ
షితమభూత్. ఉ. చ. ౪. ౧౪.

దూషితవ్యము. సం=దూషణీయము.

దూషుఁడు. సం. విణ. (అ. ఆ. అ.)- సమాసాంతములందే- చెఱుపువాఁడు. (పంక్తిదూషుఁడు మొ.)

దూష్య. సం. వి. ఆ. స్త్రీ. ఏనుఁగునడుమునఁ గట్టెడుతోలుమోకు.

దూష్యమాణము. సం. విణ. (అ. ఆ. అ.) దూషింపఁబడుచున్నది, చెఱుపఁబడుచున్నది.

దూష్యము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. చెఱుపఁదగినది, దూషింపఁదగినది. ౨. నిందింపఁదగినది, దూఱఁదగినది. వి. అ. న. ౧. గుడారము, డేరా. ౨. వస్త్రము. ౩. విషము. ౪. పూయము, చీము.

దూష్యుఁడు. సం. వి. అ. పుం. రాజ్యోపఘాతకుఁడు, రాజద్రోహి.

దూసర=దుస్సర. వి. ౧. సుదర్శనలత.

సీ...దూసర యనంగ, దూయుతీఁగ యనంగ
దుస్సర యనఁగ సుదర్శనలత పేరు దనరు
చుండు. ఆం. భా. ౨. ౬౫.

౨. వత్సాదని†. (శ.ర.)

దూసరి^{1}. వి. తృణవిశేషము†. (శ.ర.)

బ. తృణధాన్యవిశేషము, ఒకదినుసువడ్లు.

సీ...తృణధాన్యములు చెలంగు, నుసుకలు దూస
రుల్ గోలివెలనంగను...ఆం.భా.౨.౨౩౯.

చ. పిడికెఁడుదూసరొడ్లు కడుఁబేర్చి దినంబును
నేటి తెచ్చి యా, పడఁతికిఁ దద్విభుం డొ
సఁగ ... కుచేల. ౧. ౩౪. (ఇట యీకవి
వడ్లు అనుదానికి అపరూపము 'ఒడ్లు' అని
ప్రయోగించినాఁడు.)

జః దూసరిబియ్యము.

దూసరి^{2}. వి. అపవాదము.

(చూ. దూసరికాఁడు.)

దూసరికాఁడు. విణ. (దూసరి^{2} + కాఁడు.) అప

వాదము వేయువాఁడు.

ఆ. దోసకారి యైన దూసరికాఁడైనఁ, బగతుఁడైన వేదబాహ్యుఁడైన, వట్టిలేనిపేదవానికిఁదగు నీవి, ధనికునకు నొసంగఁదగదు వేమ. వేమన. ౩. ౨౦౬.

దూసరిబియ్యము. వి. (√దూసరి^{1}.) అడవిలోఁ పండెడిధాన్యవిశేషము.

వ...ఒడిసెప్రాలు దూసరిబియ్యంబు నివ్వరివడ్లు గునుకు లూద లాదిగాఁ గలుగువన్యధాన్యంబులు...పి. శకుం. ౩. ౧౨.

దూసలు. వి.బ.ధాన్యవిశేషము.

వ...తేటచలములు నూఁదుఘుటికలు గాజుకడియములు జాజికుసుమలు దూసలు భీమగుడెలు నేడాకుమొలకలు గుజ్జరులు...ప్రబంధ. ౧౧౨. (దూసరులు?)

దృ

దృంఘువు. సం=దృన్ఘువు.

దృంభువు. సం. వి. ఊ. పుం. ౧. వజ్రాయుధము. ౨. సూర్యుఁడు. ౩. రాజు. ౪. అంతకుఁడు, యముఁడు. స్త్రీ. సర్పము, పాము.

దృంహితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ప్రవృద్ధము; ప్రవర్ధితము. ౨. దృఢము, దృఢీకృతము.

దృకము. సం. వి. అ. న. రంధ్రము, బొక్క. (వాచ.)

దృక్కర్ణము. సం. వి. అ. పుం. చక్షుశ్శ్రవము, పాము.

దృక్కు. సం. విణ. (శ్) ౧. చూచువాఁడు. ౨. కనుఁగొనువాఁడు, తెలియువాఁడు. వి. శ్. స్త్రీ. ౧. దృష్టి, చూపు. ౨. కన్ను. ౩. (గణిత.) రెండు అనుసంఖ్య. ౪. [illegible]

దృక్పథము. సం. వి. అ. పుం. ౧. దృష్టిమార్గము. ౨. చూపుమేర.

దృక్ప్రసాద. సం. వి. ఆ. స్త్రీ. -కన్నులకు తేట తెచ్చునది - ౧. కుళుత్థము, ఉలవలు. ౨. కుళుత్థాంజనము.

దృక్ప్రియ. సం. వి. ఆ. స్త్రీ. - కంటికింపైనది- శోభ. (రాజ. ని.)

దృక్శ్రుతి. సం. వి. ఇ. పుం. చక్షుశ్శ్రవము, కనువినికి, పాము.

దృగధ్యక్షుఁడు. సం.వి. అ. పుం. సూర్యుఁడు.

దృగ్గోచరము. సం. విణ. (అ. ఆ. అ.) కంటికి అగపడునది. వి. అ. పుం. కనుచూపుమేర.

దృగ్గోళనము. సం. వి. అ.న. ౧. ఖగోళాంతర్గత మగుగోళభేదము. ౨. కనుగ్రుడ్డు.

దృగ్జ్యా. సం.వి. ఆ. స్త్రీ. (జ్యోతి.) దినమానాదులు తెలియుటకై శంకుచ్ఛాయ కుపయోగించునదియు దృష్టియోగ్యము నగుదృగ్వృత్తక్షేత్రమందలిమౌర్వీరూపసరళరేఖ.

దృగ్లంబనము. సం.వి. అ. న. (జ్యోతి.) గ్రహణదర్శనమున కుపయోగించునదై దృక్క్షేత్రమందున్నలంబరేఖ.

దృగ్వృత్తము. సం. వి.అ.న. (జ్యోతి.) వృత్తాకార మగుదృక్ప్రచారస్థలము.

దృఙ్నతి. సం. వి. ఇ. స్త్రీ. (జ్యోతి.) గ్రహణదర్శనమున కుపయోగించుటకై దర్శిత మగుదృక్ప్రచారముయొక్క నతివిశేషము.

దృఢకాండము. సం. విణ. (అ. ఆ. అ.) గట్టిబోదె కలది. వి.అ.పుం.౧. వెదురు†. ౨. కత్తృణము†.

దృఢగాత్రిక. సం.వి.ఆ. స్త్రీ. ౧. ఫాణితము, కండచక్కెర, పటికబెల్లము. ౨. దృఢశరీరము కల స్త్రీ.

http://sanskritcentre.com/

http://telugutthesis.com

దృఢగ్రంథి. సం. విణ. (ఇ) గట్టికనుపులు కలది. వి. ఇ. పుం. వెదురు❢.

దృఢతరువు. సం. వి. ఉ. పుం. నారింజ❢. (చంద్ర❢ అని కొందఱు.)

దృఢతృణము. సం. వి. అ. పుం. ముంజికసవు❢.

దృఢత్వక్కు. సం. విణ. (చ్) దృఢమగుత్వక్కు కలది. వి. చ్. పుం. యావనాళశరము, ఒకజాతి ఱెల్లు❢.

దృఢదంశకము. సం. వి. అ. పుం- దృఢముగా కఱచి పట్టుకొనునది-నక్రము, మొసలి.

దృఢధన్వుఁడు. సం. విణ. (న్. ఆన్. న్.) ధృఢమగుధనుస్సు కలవాఁడు.

దృఢనీరము. సం. వి. అ. పుం- క్రమముగా గట్టిపడి కొబ్బెరగా మాఱునీరు కలది- కొబ్బెర❢.

దృఢపత్త్రము. సం. వి. అ. పుం - గట్టిఆకులు కలది- వెదురు❢.

దృఢపాది. సం. వి. ఈ. స్త్రీ. నేలయుసిరిక❢.

ధృఢప్రతిజ్ఞుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ప్రతిజ్ఞ తప్పనివాఁడు, ఆడి తప్పనివాఁడు.

దృఢప్రత్యయము. సం. విణ. (అ. ఆ. అ.) గట్టి నమ్మకము కలది. వి. అ. పుం. గట్టినమ్మకము.

దృఢప్రరోహము. సం. విణ. (అ. ఆ. అ.) గట్టి మొలక కలది. వి. అ. పుం. వటము, మఱ్ఱి❢.

ధృఢఫలము. సం. వి. అ. పుం. కొబ్బెర❢.

దృఢబంధిని. సం. వి. ఈ. స్త్రీ. శ్యామ, ప్రేంకణపుఁదీఁగ.

దృఢబీజము. సం. వి. అ. పుం. ౧. బదరము, రేఁగు❢. ౨. చక్రమర్దము, తగిరిస❢.

దృఢభూమి. సం. వి. ఇ. పుం. ౧. (యోగ.) మనస్థైర్యము కలిగించుఅభ్యాసభేదము. ౨. గట్టినేల.

దృఢమతి. సం. విణ. (ఇ) దృఢబుద్ధి కలవాఁడు, దృఢనిశ్చయము కలవాఁడు. వి. ఇ. స్త్రీ. దృఢమగుమతి.

దృఢము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కఠినము, గట్టిది. ౨. పట్టుగలది, పూనిక విడువనిది. ౩. అశిథిలము, గుత్తమైనది. ౪. బలము కలది. ౫. స్థూలము, లావైనది. వి. అ. న. ౧. ఇనుము. ౨. అతిశయము, పెల్లిదము.

దృఢముష్టి. సం. విణ. (ఇ) ౧. గట్టిగా పట్టినపిడికిలి కలవాఁడు. ౨. పిసినిగొట్టు, కృపణుఁడు. (త్రి. ని.) వి. ఇ. పుం. ౧. -పిడి కలది- ఖడ్గాద్యాయుధము. ౨. గట్టిపిడికిలి.

దృఢమూలము. సం. విణ. (అ. ఆ. అ.) గట్టి వేరు కలది. వి. అ. పుం. ౧. కొబ్బెర❢. ౨. ముంజిగడ్డి❢.

దృఢరంగము. సం. వి. అ. పుం. -దీనికూడికవలన రంగు నిలఁబడును- పటిక, పటికారము.

దృఢలత. సం. వి. ఆ. స్త్రీ. పాతాళగరుడీలత.

దృఢలోమము. సం. విణ. (న్. న్, ఆ, మ్నా. న్.) గట్టిరోమములు కలది. వి. న్. పుం. అడవిపంది. న. గట్టిరోమము.

దృఢవల్క. సం=దృఢవల్కల.

దృఢవల్కల. సం. వి. ఆ. స్త్రీ. చిఱుబొద్ది, అంబష్ఠ❢.

దృఢవల్కలము. సం. విణ. (అ. ఆ. అ.) గట్టి పట్టు కలది. వి. అ. పుం. పూగము, పోఁక❢.

దృఢవైరి. సం. విణ. (న్. ణీ. న్.) గట్టిపగవాఁడు, బద్ధవైరము కలవాఁడు.

దృఢవ్రతుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) విఘ్నములచేత చలింపనిసంకల్పము కలవాఁడు, గట్టి

సంకల్పముతో కూడినవాఁడు; గట్టిపట్టుదల కలవాఁడు.

దృఢసంధి. సం. విశే. (ఇ) గట్టిగా సంధింపఁబడినది, గుత్తముగా కూర్పఁబడినది. వి. ఇ. పుం. దృఢ మగుసంధి.

దృఢసూత్రిక. సం.వి.ఆ.స్త్రీ.మూర్వ,చాగ.

దృఢస్కంధము. సం. విశే. (అ. ఆ. అ.) గట్టిబోదె కలది. వి. అ. పుం. క్షీరవృక్షము, పాలచెట్టు.

దృఢహస్తుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) గట్టిచేయి కలవాఁడు; ఖడ్గాదిధారణమందు ఆరితేఱినచేతులు కలవాఁడు.

దృఢాంగము. సం. విశే. (అ. ఆ, ఈ. అ.) దృఢ మైనఅవయవయములు కలది. వి. అ. న. వజ్రము, మగఱాయి.

దృఢీకరణము. సం. వి. అ. న. దృఢపఱచుట; స్థిరపఱచుట.

దృఢీకరించు. సం. స. క్రి. దృఢపఱచు.

వ...నారాయణుండు సమస్తపరిపూర్ణుం డని
భావంబున దృఢీకరించి నానావిధోపచారం
బుల...ఆరాధింపుము...వరాహ.౧.౧౪౯.

దృఢీకారము. సం = దృఢీకరణము.

దృఢీకృతము. సం. విశే. (అ. ఆ. అ.) దృఢముగా చేయఁబడినది.

దృత. సం. వి. ఆ. స్త్రీ. జీలకఱ్ఱ. (వాచ.)

దృతము. సం. విశే. (అ. ఆ. అ.) ఆదృతము, ఆదరింపఁబడినది.

దృతి. సం. వి. ఇ. పుం. స్త్రీ. ౧. నీళ్లు మోపోయుతోలుతిత్తి. ౨. కొలిమితిత్తి. ౩. తోలు, చర్మము. ౪. చేఁప. ౫. గళకంబళము, గంగడోలు. ౬. మేఘము.

దృతిహారి. సం. వి. ఇ. పుం - తోలితిత్తిని హరించునది - కుక్క.

దృతిహారుఁడు. సం. వి. అ. పుం. తిత్తితో నీరు తెచ్చువాఁడు.

దృన్ఫువు. సం.వి.ఊ.స్త్రీ.౧.సర్పము. ౨. వజ్రాయుధము. ౩. చక్రము. పుం. సూర్యుఁడు.

దృన్భువు. సం = దృంభువు.

దృప్తుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) ౧. దర్పించినవాఁడు. ౨. హర్షించినవాఁడు, ఉబ్బు కలవాఁడు.

దృప్రుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) ౧. బలయుక్తుఁడు. ౨. గర్వించినవాఁడు.

దృబ్ధము. సం. విశే. (అ. ఆ. అ.) గ్రథితము, గ్రువ్వఁబడినది. ౨. భీతము, భయపడినది. వి. అ.న. ౧. గ్రథనము,గ్రుచ్చుట. ౨. భయము.

దృబ్ధి. సం. వి. ఇ. స్త్రీ. గ్రథనము, గ్రుచ్చుట.

దృశ. సం. వి. ఆ. స్త్రీ. కన్ను. (వాచ.)

దృశత్తు. సం = దృషత్తు.

దృశాకాంక్ష్యము. సం. వి. అ. న. - కంటికి కోరఁదగినది - తామర, పద్మము.

దృశానము. సం. వి. అ. న. జ్యోతి, తేజస్సు.

దృశానుఁడు. సం. వి. అ. పుం. - చూచువాఁడు, కనుపెట్టి చూచువాఁడు - ౧. ఆచార్యుఁడు; ఉపాధ్యాయుఁడు. ౨. బ్రాహ్మణుఁడు. ౩. లోకపాలుఁడు. ౪. సూర్యుఁడు.

దృశి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. ౧. కన్ను. ౨. శాస్త్రము. ౩. ప్రకాశము. ౪. దృష్టి,చూపు; చూచుట.

దృశించు. సం. అ. క్రి. కనఁబడు, ప్రత్యక్షమగు.

ఉ.ఆతప మిచ్చ మెచ్చి శివుఁడు...జగదద్భుత
శశి దృశింప సమర్థుం, డాతతభక్తియుక్తి

నతుఁడై నుతియించె ననేకరీతులన్. ఉ. రా. ౮. ౩౬.

దృశోపమము. సం. వి. అ. న. తెల్లతామర పువ్వు. (వాచ.)

దృశ్యమానము. సం. విణ. (అ. ఆ. అ.) చూడఁబడుచున్నది.

దృశ్యము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. దర్శనీయము, చూడఁదగినది. ౨. కంటి కింపయినది. ౩. జ్ఞేయము, తెలిసికొనఁ దగినది. వి. అ. న. ౧. కనఁబడువస్తువు. ౨. మాత్రికభేదము.

సీ. మూఁడుమూలలు గలముత్యంబు దృశ్యంబు
ప్రక్క గుంతలదియె పార్శ్వకృశము. రత్న. ౫౦.

దృశ్వుఁడు. సం. విణ. (న్. శ్వరీ. న్.) -సమాసాంతములందు- ౧. చూచినవాఁడు. ౨. తెలిసినవాఁడు. (ఉదా:- బ్రహ్మవిద్యాపారదృశ్వుఁడు మొ.)

దృషత్తు. సం. వి. త్. స్త్రీ. ౧. ఱాయి. ౨. సన్నెకల్లు.

దృషత్పుత్రి. సం. వి. ఈ. స్త్రీ. కల్వపుగుండు, నూరెడుఱాయి.

దృషదిమాషకము. సం. వి. అ. పుం. పిండి విసరుట మొదలగువ్యాపారము చేయువాఁడు రాజున కీయఁదగినమాషపరిమితి గలపన్ను.

దృషద్వతి. సం. వి. ఈ. స్త్రీ. ఒకనది. (ఇది సరస్వతీనదిలోఁ గలియునొకయుపనది.)

దృష్టకూటము. సం. వి. అ. న. - గూఢ మైన యర్థము కలది- ప్రహేళిక.

దృష్టపృష్ఠుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) - యుద్ధాదులందు శత్రువులచేఁ జూడఁబడినవెన్ను కలవాఁడు - పలాయితుఁడు, వెన్నిచ్చి పాఱిపోయినవాఁడు.

దృష్టము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. చూడఁబడినది, విలోకితము. ౨. జ్ఞాతము, తెలియఁబడినది. ౩. అనుభవింపఁబడినది. (ఉదా:-దృష్టకష్టుఁడు, దృష్టదుఃఖుఁడు మొ.) వి. అ. న. ౧. దర్శనము, చూపు. ౨. రాజునకుఁ దనరాష్ట్రమందలిజనులవలనఁ గాని పరరాష్ట్రజనులవలనఁ గాని కలుగుభయము. ౩. సాక్షాత్కారము, ప్రత్యక్షత. ౪. దృష్టాంతము. (ఈయర్థమున నాంధ్రగ్రంథములందు మాత్రమే ప్రయోగము కన్పట్టుచున్నది.)

చ. సదయుఁ డహోబిలేశుఁడు...ముక్, జదివిన
భార్గవాదులకు సన్నిధిఁ జేసెను దైత్యజా
తుఁ డయ్యదన సమస్తమందుఁ గలఁ డంటకు
దృష్టము చూపినట్లుగన్. భోజరా. ౧. ౮౨.

చ...మీ రెఱుంగరె యనంతఫలప్రద మన్న
దానమే, తెలుపఁగ నేల వేఱె యొకదృ
ష్టము చెప్పెదఁ జిత్తగింపుఁడా. భోజరా.
౩. ౨౫౮.

దృష్టరజ. సం. వి. స్. స్త్రీ. రజస్వల యైనస్త్రీ, సమర్తాడినపడుచు.

దృష్టాంతము. సం. వి. అ. పుం. ౧. ఉదాహరణము. ౨. ఒకయర్థాలంకారము.

క. బింబప్రతిబింబత్వమ్మునం బరఁగినవాక్యయు
గమునం గలసాధర్మ్యంబు చెలంగిన దృ
ష్టాంతం బగు నది కృతులయందు ధర
నెట్లున్నన్.

క. అసదసురవిసరవిశసన, రసవిస్ఫురసాహ
సుండు రాముఁడె ధరలోఁ, నసమసమరతలస
మద్వారిసమూహవిభేది వీవె శ్రీనరసింహా.
నరస. ౫. ౧౫౫, ౧౫౬.

౩. శాస్త్రము. ౪. దిష్టాంతము, చావు. (మే. ని.)

దృష్టాంతీకరించు. సం. స. క్రి. ఉదాహరించు.

క. ఓరాజవదన రాజపాణిగ్రహణంబు దృష్టాం

తీకరించి పలికిననీసుభాషితంబులకు సర్వం
భెయ్యాది యంతిమవర్ణంబునకు వేదవర్ణంబు
నుంభోలె నయ్యర్థంబు నావీనులు ప్రవే
శింప నర్హంబుగాదె...శైవ. ౨. ౬౫.

దృష్టార్థము. సం. విణ. (అ. ఆ. అ.) చూడఁబడినయర్థము కలది, కనుఁగొనఁబడినయర్థము కలది. ౨. చూడఁబడినప్రయోజనము కలది, స్పష్టమైనప్రయోజనము కలది.

దృష్టి. సం. వి. ఇ. స్త్రీ. (బ. దృష్టులు, దృష్ట్లు.) ౧. చూపు, చూచుట, దర్శనము. ౨. కన్ను. ౩. అభిప్రాయము. ౪. ఎఱుక, జ్ఞానము. ౫. ప్రకాశము. ౬. కనుఁబాటు, దృష్టిదోషము.

సీ. తెలియఁ జూచినయెడ దృష్టి తాఁకునో
యని వేడ్కదీఱఁగఁ జూడ వెఱతు నిన్ను.
సారంగ. ౩. ౧౦౦.

మ...కీర్తిప్రవృద్ధలసస్యం బిడి యేకధాటి బళి
రా కట్టించి తా దృష్టి కేదులఖానోగ్రక
పాలమర్ధపహారిద్యూభజాంగలశ్రేణికన్. ఆము.
౧. ౪౨.

క ... రాగమ్మున నన్యోన్యస్నేహమ్ములు సెడి
దృష్ట్లు నిలిపి రయ్యువతిపయిన్. భార. ఆది.
౭. ౧౦౬.

దృష్టించు. సం. స. క్రి. చూచు.

శా...నలుగడన్ దృష్టించుచున్ స్రుక్కఁగన్.
ఉ. రా. ౨. ౫౯.

ద్వి...వగలఁ, బొగులుచుఁ గళలచేఁ బున్నమ
చంద్రుఁ, డెగడురామునిమోము దృష్టించి
మఱియు. రం. రా. అయో. ౧౧౧ పా.
౧౪ పం.

అ. క్రి. దృష్టినిలుపు, ఏకాగ్రత కలిగియుండు.

ద్వి. దృష్టికి దాఁటిన తేజంబునా[illegible] దృష్టించి
చూచినఁ దెలు పగువాఁడు. బస. పు. ౧౪౫
పా. ౧౫ పం.

ద్వి. దృష్టించి బ్రహ్మాదిదేవత లెఱుఁగ, సృష్టికిఁ
బ్రతిసృష్టి చేసినయట్టిరేఁ డుండ ... ద్వి.
హరివం. పూ. ౩౦౮ పం.

దృష్టిక్షేపము. సం. వి. అ. పుం. ౧. దృష్టిపాతము; దృష్టిప్రసరించుట. ౨. దృష్టి ప్రసరింపఁజేయుట.

దృష్టిగోచరము. సం. విణ. (అ. ఆ. అ.) కంటికగపడునది, కనఁబడునది. వి. అ. పుం. చూపుమేర.

దృష్టిదండ. మి. వి. దృష్టిదోషము తగులకుండుటకు వేయుదండ.

ఉ...పూదెలగొల్సును బెద్దగంటు సింగారపు
దృష్టిదండ మెడ గజ్జెలపేరులు సందె లో
ప్ప...హంస. ౫. ౯౬.

దృష్టిపట్టు. మి. అ. క్రి. (దృష్టి + పట్టు.) కనుపట్టు, చూపట్టు.

క. ఒకసరునివిక్రమము మాటికి బొగడెద వింత
కడుఁగడిందిగ మనయేలికకుఁగలయోధవీర,
ప్రకరము నీ కేల దృష్టిపట్టదు చెపుమా.
రాఘవ. ౪. ౫౮.

దృష్టిపథము. సం. వి. అ. పుం. ౧. చూపుమేర. ౨. చూపు ప్రసరించుమార్గము.

దృష్టిపాతము. సం.=దృష్టిక్షేపము.

దృష్టిపిడుత. మి. వి. సస్యాదులకు దృష్టిదోషము తగులకుండుటకు సున్నముతోను మసితోను బొట్లు పొడిచి తగిలించుపిడుత.

సీ. నగలపేరింటిసున్నపుబొట్లతో దృష్టిపిడుతల
చందాన వీను లొప్ప. చంద్ర. వి. ౧. ౬౭.

దృష్టిపూతము. సం. విణ. (అ. ఆ. అ.) దృష్టిచే పరిశోధింపఁబడినది. (నేల మొ.)

దృష్టిబంధువు. సం.వి. ఉ. పుం. మిణుఁగుఱుఁ బుర్వు.

దృష్టిబొట్టు. మి.వి. దృష్టిదోషనివారణకై పెట్టుకొనుబొట్టు.

మ. తొలుగెం పన్నలఁ గింపుమై నలఁది తోడ్తో
ప్రాగ్దిశాతన్వి క్రొన్నెల యన్ పాపనిఁ దాన
మార్చి మును గన్నీ రుబ్బినా నూత్నరక్షలు
మించెన్ పిదపన్ నిరుద్ధసలిలంబు ల్పర్వె నా
వెన్నెలల్, నలువొందెం బయి దృష్టిబొట్ట
నఁగఁ జిహ్నం బొప్పె నీలద్యుతిన్. చంద్ర.
౪. ౮౩.

దృష్టివిక్షేపము. సం. వి. అ. పుం. ఓరచూపు, కడకంటిచూపు.

దృష్టివిద్య. సం.వి.ఆ.స్త్రీ. నేత్రవిద్య, చూపును గుఱించినవిద్య, దానిగుణదోషాదులను దెలుపు శాస్త్రము.

దృష్టివిభ్రమము. సం.వి.అ.పుం.దృష్టివిలాసము.

దె

దెంగ. వి. భూమిపరిమితివిశేషము.

వ...ఉత్తరదక్షిణములకెనిమిదిదెంగ్గలు తోఁపు
గా...దా. శా. ౧౩౦౩.

దెంగు. స. క్రి. (క. దెంగు.) సంభోగించు, రమించు.

చంద్ర. వి. ౨. ౪౯.

వి. సంభోగము.

క్రీడా.పీఠి.౫౩ పా.

దెంచెనము=దంచెనము.

(కోటలు మున్నగునవి బ్రద్దలుకొట్టుట కుపయోగించుఆయుధవిశేషము.)

సీ. క్వథితతైలములఁ బక్వము సేయఁబడువారు
దెంచనంబుల వ్రేయఁ ద్రెళ్లువారు. కవిక.
౫. ౧౧౩.

దెంచిక. వి. దూలముమీఁద నడ్డముగా నుంపఁబడుగృహావయవవిశేషము.

చ. పగడపుఁగంబముల్ తళుకుబంగరుబోదెలు
కెంపుదూలముల్, జగమగజాలదెంచికలు
చక్కనినీలపుఁబల్కచాల్ మెఱుం, గగు
తెలిమిన్నలోవయును నచ్చపుబంగరుపేర
రంగునం, దగఁ గనుపట్టు నొక్కవికపస్తణి
మండప మడ్డు దోఁపఁగన్. చంద్రి. ౨. ౨౩.

దెందము=డెందము.

(హృదయము, మనసు.)

ఉ...విప్రమాత్రుఁగా, దెందమునం దలంచి
తివో దెప్పర మప్పని... దశా. ౨. ౨౯.

దెపగుప. వి. (బాణములు) తాఁకుటయం దగు ధ్వని కనుకరణము.

చ. అపుడు యుగంధరోజ్జ్వలశరాసనముక్తశర
ప్రతానముల్, దెపగుపఁ దాఁకి వక్షములఁ
ద్రెంచి డొనల్ దెగటార్చ... చంద్రా. ౬.
౧౦౬.

దెప్పము. వి. బాణాదుల కెదుట నిలిపినకృత్రిమలక్ష్యము, కూటలక్ష్యము; లక్ష్యము.

చ. అలికులవేణి అప్పయిడ కానరపాలుఁడు
నూచుచుండె నిశ్చలమతిఁ గాముశరాపు
లకు జానుఁగ నిల్పినదెప్పమో యనన్.
షోడ. ౭. ౪౫.

సీ...అయ్యతివరూప, మచ్చొత్తినట్లు నాయం
తరంగంబునఁ బాయ కున్నది మరుబాణము
లకు. ఆ. దెప్ప మైతి...భోజరా. ౮. ౮౦.

దెప్పరము=డెప్పరము. వి. ౧. ఆపద.

క. దెప్పర మప్పురపాగ్రణి, కెప్పాటను గలుగ
నేర దెందును...భా. రా. అర. ౨. ౮౧.

క...రామునస్త్రహతుం డై, దెప్పర మొందిన
వాలినిఁ, దప్పక వీక్షించి రచటితరుచరు లె
ల్లన్. భా. రా. కిష్కిం. ౨౬౮.

http://telugutthesis.com

౨. అతిశయము, ఆధిక్యము.

గీ. దినదినంబును గసికాటు చెనకువలన,దప్పి తీఱ
నితమకంబు దెప్పరంబుఁ,బాపసమకట్టి జారుఁ
డప్పాలుఁ డసతి, నెత్తుగొనిపోవ నిందందు
నెడరు పేచె. పాండు. ౩. ౭౨.

౩. విధము, రీతి, ప్రకారము.

వ...ఊఁతలు గ్రమ్మినలీలను పొంగు పాటినచా
యను వలలు వేసినపొందికను సుడిగాలి
వీచు దెప్పరంబునఁ గొంగలకుఁ దూలుబైరి
డేగలగతిని...ప్రబంధ. ౭౮౮.

౪. దుష్టవచనము.

చ. పరమపతివ్రతన్ సభఁ దపస్వినిఁ బాండవ
ధర్మపత్ని ధ,ర్మరత నయోనిజం బ్రకృతి
మానవభామినిఁ గాఁ దలంచి దె,ప్పరములు
వల్కఁగాఁ దగునె... భార. సభా. ౨.
౨౫౫.

విణ. ౧. అధికము, గొప్పది.

ఉ. దిగ్గన వచ్చె శంకరుఁడు దెప్పరమైనవడిం
జెమర్చుచున్. హార. ౧. ౨౧.

క. తెప్పిరి లేచి బిరాలున, ముప్పిరి గొనుకినుక
విత్తు మోసులు నూపన్, దెప్పరపుదిటముఁ
దాల్చుచు, కప్పెరశివసత్తిపోల్కి ఖానుం
డంతన్. రంగా. ౩. ౧౩౧. శుక. ౨. ౧౧.

౨. విషమము.

క. దెప్పరపుఁజోటు నీకీ,యొప్పనివిధ మేచటు
నుండి యొదవెను విను మీ,చొప్పవివేకుల
యది యిది, దప్పించును సద్గతియు
నుదాత్తయశంబున్. భాగ. భీష్మ. ౧. ౧౯౦.

శ్లో. కుతస్త్వా కశ్మలమిదం విషమే సముపస్థి
తం, అనార్యజుష్ట మస్వర్గ్య మకీర్తికర మ
ర్జున. సం. భార. భీష్మ. ౨౬. ౨.

క...అరుల తెఱం,గరయుచు వా రెదురనడచు
నట్టి దయిన దెప్పరపుందెరువున డప్పిం, బో
రసినయెడ విడియుచోటఁ బొడుచు టుర
వగున్. భార. శాం. ౩. ౪. భోజరా. ౫.
౯౮.

౩. ఆపత్కారము, కష్టదాయకము.

సీ. ఎదిరివా ఖండించు టిది దెప్పరము సుమ్మి...
హార. ౨. ౫౧.

ఉ...ఓరి సం,క్రందన నన్ను నెవ్వనిఁగఁ గాం
చితి విష్ణుఁడు విప్రమాత్రుఁగా, దెంగనా
నం దలంచితివో దెప్పర మప్పని నన్ను
విన్న గో,విందధృతాబ్జరో,చిరరవిందభవా
దులు దల్లడింపరే. దశా. ౨. ౨౯.

వ...చెవులసంకులు లోవంకభుజంబులు కొంకి
సిగలు గావిదుప్పటులు నొప్ప నిమ్ము దెప్ప
రం బై ముప్పున నప్పురంబు సేరి...ఆము.
౪. ౩౫.

జః దెప్పరించు, దెప్పరిలు, దెప్పతికము.

దెప్పరించు. స. క్రి. (√దెప్పరము.) ఆపదనొందించు, సంహరించు.

చ...చంద్రిణి నేక్రియ వాంఛ దీర నే,పరిణ
య మాడు నాకుటిలభావుని నేక్రియ దెప్ప
రింతు నే,సరణి ఘటించునో శరభసాళువ
మూర్తి...చెన్న. ౫. ౧౪౨.

దెప్పరిలు(ల్లు) అ. క్రి. (√దెప్పరించు.) కష్టమునొందు, బాధచెందు.

క. అప్పుడు సాందీపని మన,చొప్పరయుచు
వచ్చి వానసోఁకునను బలిం,దెప్పరిలుటఁ గని
ఖేదం, బుప్పతిలం బలికె...భాగ. ౧౦. ఉ.
౧౦౦౩. (తెప్పిరిలుట అపముద్రి.)

శ్లో. ఏతద్వితిత్వా ఉదితే రవౌసాందీపనిర్గురుః,
అన్వేషమాణోనశ్శిష్యా నాచార్యోపశ్యదా
తురాన్. సం. భాగ. ౧౦. ౮౦. ౩౯.

దెప్పతికము = దెప్పతికము. వి. (దెప్పరము + తికము.) బాధ, కష్టము.

http://telugutthesis.com

క. పఱతెంచి కరి మదమునే, త్తెఁ దొండం
బెత్తి వ్రేయ దెప్పతికమునఁ, గొఱసంది
దాఁకి నేలకు నొఱఁగిన సింగంపుఁ గొదమయొ
ప్పమరంగన్. నిర్వ. ౧౦. ౨౯.

దెప్పిచెప్పు. అ. క్రి. (√దెప్పు.) ఎత్తిపొడుచు, (ఒకఁడు చేసినదుష్కార్యమును) ఉటంకించి పలుకు.

వ... మోమోటము లేక చుల్లరపువాకుల దెప్పి
చెప్పి పరబశులన్ చేయువారును ...ప్రబం
ధ. ౭౮౮.

ఇశ్లే: దెప్పిపలుకు.

సీ. పాతకం బని దెప్పిపలికె దండధరుండు
దౌరాత్మ్య మనియెను దానవుండు. కాశీ.
౪. ౨౧౫.

దెప్పు=డెప్పు. స. క్రి. ౧. దూఱు, నిందించు, తిట్టు. (ఒకఁడు చేసినకీడును తాను చేసినమేలును ఎదుట చెప్పు అని శ. ర.)

ఆ. వాలుఁగన్నుఁగవయు వలిచన్నుఁగవయు నే,
కాని యొండురూపు గానరాక, యిగురుఁ
బోఁడి యుండె నీకఁ జిక్కినయవస్థ, చెప్ప
నేల విధిని దెప్ప నేల. రామా. ౬. ౧౩౬.

వ...మమత నెదిగి పొదువుజలదమాలికాకృతి
కిం బ్రకృతియై యొప్పి విప్పునీలంపులప్పల
దెప్పి తప్పులవట్టు గొప్పనెఱికప్పుఁ గొప్పు
చెదరి గుప్పునం గప్పికొన... చంద్రా. ౪.
౧౮౯. (ఇట ఔపమ్యవాచకము.)

వ...అమృతంబుపై నాళమఱలం ద్రిప్పుచు
బెబ్బులులరీతి రొప్పుచు నొండొరులం దె
ప్పుచు...ల. వి. ౨. ౭౩.

౨. చేసిన ఉపకారమును పలుమాఱు చెప్పు; ఎత్తిపొడుచు.

(వ్యవ.) ఒకనికి ఉపకారము చేసి యెన్నడు దెప్పరాదు.

(వ్యవ) ఆమె యెంతదెప్పినను అతఁడొక్క మాటయైన నాడఁడు.

జ: దెప్పిచెప్పు, దెప్పుడు.

దెప్పుడు. వి. (√దెప్పు.) దెప్పుట.

(వ్యవ.) ఇఁక నీదెప్పుడులు కట్టిపెట్టుము, నీదెప్పుడు కేమి లెమ్ము.

దెబ్బ. వి. ౧. అడఁపు; పెట్టు, వేటు.

క... నే నొక, దెబ్బం బరిమార్తు ధరణి నొబ్బునఁ
గూలన్. దశా. ౨. ౪౨౪.

౨. (క. దెబ్బె.) గాయము, గంటు.

(వ్యవ.) ఆతనిదెబ్బ ఎన్నికట్టులు కట్టినను ఇంకను మానలేదు.

౩. -దెబ్బవంటిది- నష్టము; కష్టము.

(వ్యవ.) ఆవర్తకమున వానికి దెబ్బ తగిలినది.

(వ్యవ.) ఈసమయమున ఆతనిభార్యపోవుట ఆతనికి పెద్దదెబ్బ.

౪. దెబ్బకొట్టునంతకాలము; అల్పకాలము.

(వ్యవ.) వాఁడొక్కదెబ్బను పాఠము అప్పగించఁ గలఁడు, ఈపని నే నొకదెబ్బను చేయఁగలను.

సా: దెబ్బకు దయ్యమైన భయపడును, దెబ్బ దేవేంద్రలోకము చూపును.

జ: దెబ్బగొను, దెబ్బదీయు, ~~దెబ్బపడు~~, దెబ్బలాడు, దెబ్బాటు.

దెబ్బగొను అ. క్రి. (దెబ్బ+కొను.) కొట్టు, అడఁచు.

క. గబ్బున నెదిరించిన నొక, దెబ్బగొనుచు...
ఎదురఁ ద్రిజగముల నొరుల్, తబ్బిబ్బుగ
జంగములకుఁ, బబ్బంబులు పెట్టు ముష్టిపరి
ఘట్టనలన్. శివరా. ౪. ౮౧.

దెబ్బదీయు. స. క్రి. (దెబ్బ+తీయు.) ౧. కొట్టు, అడఁచు; సంహరించు. (ఈయర్థములో నిది ఒకశబ్దపూర్వకముగాఁ గన్పట్టుచున్నది.)

గీ. అందునందున మేకముల నబ్బురముగ, సేవి
[illegible] నొకదెబ్బ దీసినార, మైన బలు

http://telugutthesis.com

జంతువుల నెక్కు డైనదొడ్డ,కానఁ గలదొ
క్కు జాడ రాకలువ తేఁడ. ఇందు. ౨.౫౦.
ఉ. గాళీకు లాపురీభటశిఖామణులు... బే,
తాళుఁడు వచ్చి డగ్గతిన దబ్బరగా దొక
దెబ్బదీయఁగాఁ, జాలుదురు... విజ. వి. ౧.
౧౦. సిం. నార. ౪.

౨. (స్త్రీలను) పొందు, కూడు.

ఉ...ఈ,వారవధూశిఖామణిని వంతులు వేసుక
దెబ్బదీయుఁడీ. (తెనాలి రామలింగకవి
చాటువు.)

దెబ్బలాడు. అ. క్రి. (దెబ్బలు + ఆడు.) పోరు, యుద్ధముచేయు; కలహించు.

సీ. సరి దెబ్బలాడుచో జాంబవంతుని గ్రుద్దు
కోరక్కులోఁ గుట్లు పోరె నొక్కొ. సిం.
నార. ౩౩.

(వ్యవ.) వారింటిలో అత్తకోడండ్రెప్పుడును దెబ్బలాడుకొను చుందురు.

దెబ్బసలు. వి. బ. ధాన్యవిశేషము.

సీ. నివ్వరుల్ దెబ్బసల్ నీరుకావులు గాజు
కప్పెరల్ కురువడాల్ కంటసరులు. హంస.
౪. ౧౨౯.

దెబ్బాటు. వి. బలిష్ఠమైనవాన. (శ.ర.)

దెబ్బు. వి. శీఘ్రము.

సీ. కటిసూత్ర మేపాటిగట్టి బాపఁడ యని
దెబ్బున మొలత్రాడు ద్రెంచె నొకతె.వృ.
వి. ౨. ౭౨.

దెస¹. వి. (సం. దిశా. ప్రా. దిసా. క. దెసె.)

౧. దిక్కు.

సీ. పణవవీణావేణురణితానుసారమై రసగీత
రవ మెల్ల దెసల నెసఁగె. భార. ఆది. ౭.
౧౭౨.

క. తలవెండ్రుక లెగఁగట్టెడు,కొలఁదిని నా
నృపకుమారకుఁడు కడిమి [illegible]
కరులఁగండ,స్థలఫలకములన్ లిఖించె జయశా
సనముల్. నైష. ౧. ౬౨.

౨. వంక, వైపు, పార్శ్వము.

క. తెరు విమ్మని యటు లడుగుచు, సరభసగతి
నుదక మిరుదెసలఁ బాయఁ గడున్, బరు
వునఁ బోవఁగ నయ్యెడుఁ, దరుణీ యరుగు
మఱకాలు తడి గాకుండన్. భోజరా. ౩.
౨౩.

సీ. ఉడివోనిమిన్కు లీనెడుపేరు లిరుదెస నెరు
దెసఁ గమలబంధురకరంబు. వసు. ౧. ౬.

గీ. ప్రమద మెసలార పాంచాలరాజసుతకు,
వలచి చేసితివో సత్యవాక్ప్రతిజ్ఞ, యన్య
కాంతలదెసఁ బోవ ననుచు నీవు, భామలకుఁ
జేయుసత్యంబు పాడి గాదు.హార.౭.౧౩౦.
భార. ఉద్యో. ౪. ౧౯.

౩. గతి, శరణము, ఆశ్రయము.

సీ...మునీంద్ర యేము, గలుగంగ దెస లేని
పులుమానిసికిఁబోలె నక్కురువృద్ధున కట్టి
చావు, పాటిల్లె...భార. ఆశ్ర. ౨.౧౬౧.

క...పాపకు దెస లేమి నేడ్వ పాటిలెఁ గొడు
కా. దశకు. ౨. ౧౧౨.

౪. పక్షము, తెగ.

క. విఱుగుట నొచ్చుట మనదెసఁ, దఱచుగ
నాడెదవు పాండుతనయులబల మే,త్రెఱ
దఱుఁగక పెనఁగుట పల్కుమఱుఁ జెప్పెద
వకట యేమి మాయయొ తలఁపన్. భార.
భీష్మ. ౩. ౩౧. హరి. ఉ. ౧. ౯.

క...ఇది కళ్యాణాభ్యుదయనిధానము మా
కని, హృదయంబులఁ దలఁచుచుండి రిరు
దెసవారల్.హార. ౬. ౧౦౭.

౫. చోటు, ప్రదేశము.

క. సురదూత మగుడఁ జని...తా, నరిగినదెసి
కార్యము వి,స్తరముగ నెఱిగించుచున్న తద
వసరమునన్. కు. సం. ౧౦. ౫౨.

గీ. అటికలధౌతశిఖరిఁ బుష్పాపచయము, సేయు
వేడుకఁ బోదకిండ్లచాయలందుఁ, దిరుగుచుం
డి యొకానొకదెసఁ ద్రుణంబు, దళముగా
నాత మొలచికలిలమునఁదు. మనుచ. ౪.
౬౭.

౫. సప్తమీవిభక్త్యర్థకము. (దీనికి సందర్భానుసారముగ అందు, మీఁద, విషయము, ఎడ, మొ. అర్థములు వచ్చును.)

మ. అలకలపొల్పు తేఁటిగములందు మదాలస
యానలీల హంసలకడ వక్త్రభాతి జలజం
బులపైఁ దనుకోమలంబుఁ దీఁగలదెస దృ
గ్విలాసము మృగంబులచే నగజాత యిల్ల
డల్, గలయఁగఁ బెట్టె...కు.సం.౫.౬౪౭.

ఉ. ఎక్కుడిమాట గొల్లతన మించుక యేనియు
లేదు నీదెసన్. భార. విరా. ౧. ౨౭౧.

క. నీదెసఁ గోపింతునె కుల, భేదముగాఁ బలు
కుటయును బిడ్డలఁ జెఱుపం, గా దని కినియు
దు...భార. భీష్మ. ౩. ౪౪౨.

క. అభిముఖులై యేలొకొ నా, సభ కిప్పుడు
రారు నృపతిసత్తము లనఘా, యభిశాప మొ
నర్పరుగా, త్రిభువనసంస్తుత్య నాదుదెస నర
నాథుల్. నైష. ౩. ౧౨.

క. కొడుకులదెస నెవ్వగఁ జేడ్పడి వందురి యు
న్నయానృపాలునడుగులం, బడి భీష్మపాటు
సెప్పుచు, నడలి కరుణనాద మెసఁగ నాక్రం
దించెన్. భార. భీష్మ. ౧. ౪౫.

వ. పార్థుదెసఁ బలుకు పుట్టినన్ గ్రోధంబున నూ
ర్పులు సందడింపఁ గర్ణుండు... భార. కర్ణ.
౧. ౨౧౪.

తే. ఏలమో పుట్టె నాదెస నిట్టికోఁత, దీని
సైరింపఁదగు నీకు దివిజవంద్య. హరి. పూ.
౬. ౨౦౧.

౬. పంచమీవిభక్త్యర్థకము.

(వలన)

తే. రాజవర రాజుదెసఁ బ్రతిగ్రహము విష
ము. భార. అను. ౩. ౨౧౫.

గీ. పాండుపుత్త్రుల కేను దప్పనిమనంబు, గలుగు
దానసయేని గొరాకమలమిత్త్ర, కీచకునిదెస
నన్నొకకీడు తెరవు, వారయకుండఁగ రక్షిం
పు కరుణతోడ. భార. విరా. ౨. ౧౦౭.

క. నరసఖుఁడవ నీవు సఖుఁడును, నరలోకము
నన్ జనించి నానాదైతే, శ్వరులదెసఁ బీడ
లుడుపుము, ధరణీభారంబు వాయఁ దాత్ప
ర్యమునన్. భార. భీష్మ. ౨. ౨౫౭.

౭. దగ్గఱ, సమీపము.

చ. నలినదళాక్షరాజసగుణంబునఁ బుట్టినతమ్మి
చూలికిన్, దలవరివాఁడవై తగినదండనముల్
గడుఁ జేయునాకు నుజ్జ్వలమహిమాఢ్యులై
వెలయు వైష్ణవులెల్ల నజేయులట్టివా, రలదెసఁ
బోకుమీ బ్రదుకు బ్రాణములు న్వలతేని
కింకరా. వి. పు. ౪. ౧౧౨.

పంచచామరము. ఇసీ యిసీ మొగంబు సూడ కిల్లు
వెల్వరించినన్, వెసన్ విసింగి పోవు సిగ్గు
వీసమంతలేదు నీ, దెసం బసల్ ఘటించె దేర
త్రిమరీచు ట్రిట్లు వ,చ్చి...పా మిన్కన్.
విప్ర. ౪. ౫౯. జాహ్నవీ. ౩. ౭౧.

దెసలదొరలు=దిక్పాలురు.

గీ. జలధి సొఱఁబాఱు హరియును జడధి యగు
చు, గట్టు మెట్టును బలితోఁటగట్టుదంటు,
దెసలదొరలకు నిటువంటిదెసలు దొరయఁ,
గలరె పరు లింక నతనితోఁ గలని కెదుర.
దశా. ౧. ౨౩౭.

జః దెసకట్టు, దెసచెడు, దెసమొల.

దెస². వి. (సం. దశా. ప్రా. దసా.) ౧. అవస్థ, స్థితి.

క. కీచకుఁడు వ్రేటువడి తన, నీచపుదెస యొరు
లెఱుంగ నేరక యుండన్, లేచి వెనుకఁ జని

విస్తయి, గోచరుఁడై యసురకతనఁ గుంఠితుఁ
డగుచున్. భార. విరా. ౨. ౧౩౦.

గీ. కొసర కాఁబోతు నాఁబోతుఁ గ్రుమ్ములాడ,
నడిమి లేఁబెయ్యదెస వచ్చె నాకు నిపుడు.
కాశీ. ౨. ౧౦౪. (శ.ర. పాఁగతి ముద్రి.)

౨. దురవస్థ, కష్టదశ.

వ. అనుచు ననుజులదెసకుఁ దూర వగచి డగ్గుత్తిక వెట్టి మఱియును...భార. విరా. ౧. ౧౭౨.

క. ఈదుఃఖము సుఖ మయ్యెడు, నాదుఃఖముల
కును నగ్గ మైతిమి విధిచే, నీదుస్స్వప్నము
నెపమున, నీదుర్దశకంటె నింక నేదెస య
గునో. మార్క. ౧. ౨౪౦.

చ. ఇనుదెసఁ జూడ నోడి తల లెత్తక నీటఁ
దదీయబింబముం, గని వగ జక్కవల్ మొగ
మొగంబులు సూచుచుఁ గుంది మూర్ఛ జెం,
దినదెసఁ జూడలేక వనదేవత హా యని కన్ను
మోడ్చె నా, వనరుహముల్ ముడింగె సహ
వాసులదుఃఖము నెయ్యు రోర్తురే. పారి.
౨. ౩౧.

౩. విధము, రీతి.

క. తాదృశమీనంబులు న, న్నేదెస వసియింప
నిచ్చు నిట దిగవిడువం, గా దెసఁగినకారు
ణ్యము, నాదెస నుంపంగదయ్యె నరనాథ
మణీ. దశా. ౧. ౧౫౪.

క. ఏదఱిక ముదుపునవలా, గాదిలి సైదోడుతో
డఁ గనుఁగొన నెపుడున్, మాదిరి యగు
నీ నెమ్మొగ, మీదెస సాం పెడలి యుంటు
కెటు లోర్వనగున్. అచ్చ. రా. యు. ౩౯౫.
రం. రా. ఆర. ౧౭౬ పా. ౨౬ పం.

జః దెసపడు.

దెసకట్టు. వి. (√దెస^{1}.) చోరసాధనవిశేషము.

సీ. ములుదోరణముబట్ట మొలత్రాటికుఱువాఁడి
కెదువు దెసకట్టు కావుబాటు. వేం. పంచ.
౩. ౧౯౯.

దెసచెడు. అ. క్రి. (√దెస^{1}.) దిక్కుమాలు.

వ...నరనారాయణు లసహాయపరాక్రములై యసు
రవీరులఁ బెక్కండ్రం జంపిన నక్కడఁగి
దెసచెడి యసురులు...సముద్రంబు సొచ్చిన
...భార. ఆది. ౨. ౨౫.

సీ. దీనులై గరుడులు దెసచెడి పాఱి...ఉ.
హ. ౧. ౨౭౫.

దెసపడు. అ. క్రి. (√దెస^{2}.) దురవస్థ నొందు.

క. వడి నొడిసి పట్టుకొని దెస, పడ కొడలుం దో
డలు బడలుపడ నొక్కి ముదం, బడర దిగ
మ్రింగి వలపిన, కడ కరిగెన్...వేం. పంచ.
౩. ౩౮౫

దెసమొల=దిసమొల. వి. (√దెస^{1}.) వస్త్రశూన్య
మగుమొల. (బ్రౌ.)

దే

దేండ్ర=జేండ్ర. వి. తంతువాయభేదము, సాలీ
లలో నొకతెగవాఁడు.

సీ. తంతువాయాభిధ దనరు మగ్గరి యన నేఁత
కాఁడనఁగను నేఁతరి యనఁ, దోఁచుఁ దద్భేద
ముల్...దేండ్ర యనంగను జేండ్ర యనఁగ.
ఆం. భా. ౨. ౨౭౩.

దేఁకు=డేఁకు. అ. క్రి. పిఱ్ఱలతో జరుగు. (చి.ని,
శ.ర.)

దేగ్ధ. సం. విణ. (ఋ. గీ. ఋ.) పూయువాఁడు.

దేగ్ధవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) పూయఁ
దగినది.

దేదీప్యమానము. సం. విణ. (అ. ఆ. అ.) మి
క్కిలి ప్రకాశించునది.

దేనము. వి. (సం. ధ్యానమ్.) ధ్యానము.

ఆ. దాన మొసఁగుకన్న దేనంబు మఱి హెచ్చు,
దేన మొసఁగుకన్న తెలివి హెచ్చు, తెలివి
కన్న నాస దెగ నేసినది హెచ్చు...వేమన.

http://telugthesis.com

దేబె=ద్రాబ.

విణ. (మూర్ఖుఁడు, అధముఁడు.)

సీ. పద్మినీరతివేడ్క పాంచాలునకుఁ గాక దే
బైనమండుండు తెలియఁగలఁడె. వేణు. ౫౧.

(వికృతము.)

ద్వి...వయసు, దిగిపోయి పల్లికదేబెరూపమున,
వగమాలి బ్రతికి యెవ్వరి నుద్ధరింప. ద్వి.శ.
సా. ౨. ౯౯ పా. ౫ పం.

దేయము. సం. విణ. (అ. ఆ. అ.) ఇయ్యఁదగినది.

దేరి(రీ)జ. వి. ఒకవిధమైనగుడారము.

క. ఈరీతి సైన్యమంతయుఁ జేరిన నొకబయట
రాజసింహము భటులన్, దేరిజ వేయం
బనిచి గు,డారము లెత్తించి యంతటన్
రవి గ్రుంకన్. కువల. ౨. ౧౪.

సీ. రాజుపై నెత్తినప్రత్యూషనృపుతోఁపు ద
ళుకొత్తుదేరిజత్రాడు లనఁగ. గీ. నవ్యఖద్యోత
కాంతులు నభముఁ బ్రాఁకె. ప్రబంధ.౧౨౪.
కృష్ణ. ౩. ౩౧.

మ. చల మొప్పన్ మరుపాదుసాహి జగముల్
సాధింప దండెత్తి మ,త్తిలి బ్రహ్మాండపుఁగం
పుఁదళ్కుబురుకా దేరీజ లెత్తింప నం,దలి
యస్తాచలపూర్వశైలశిఖరస్తంభాగ్రభాగం
బులం, గలమాణిక్యపుబిళ్లలో యనఁ దగం
గంజాప్తచంద్రాకృతుల్. భాను. ౪. ౫౪.
(దేరీజు అని ముద్రి.)

దేవ. సం. వి. ఆ. స్త్రీ. ౧. పద్మచారిణి, మెట్టతామర🌳. ౨. ఆసనపర్ణి🌳. వి. ఋ. పుం. దేవరుఁడు, మగనిసోదరుఁడు.

దేవఋషి. సం=దేవర్షి.

దేవకన్య. సం. వి. ఆ. స్త్రీ. ౧. అప్సరస. ౨. దేవతాకన్య.

దేవకర్మము. సం. వి. న. దేవకార్యము.

దేవకార్యము. సం.వి.అ.న. ౧. దేవప్రియమగు కార్యము. (పూజాది.) ౨. దేవతలు చేయుపని.

దేవకాష్ఠము. సం. వి. అ. న. దేవదారువు🌳.

దేవకి. సం. వి. ఈ. స్త్రీ. వసుదేవునిభార్య.

దేవకీనందనుఁడు. సం. వి. అ. పుం. కృష్ణుఁడు. (ఇట్లే: దేవకీపుత్త్రుఁడు మొ.)

దేవకీయము. సం. విణ. (అ. ఆ. అ.) దేవసంబంధమైనది, దివ్యము.

దేవకుండము. సం. వి. అ. న. తనంతటఁ గలిగిన ఊటనీటిపట్టు, దేవఖాతకము.

దేవకుఁడు. సం. విణ. (అ. వికా. అ.) ౧. ప్రకాశించువాఁడు. ౨. జూదమాడువాఁడు; క్రీడించువాఁడు. ౩. దేవతాతుల్యుఁడు. వి. అ. పుం. యదువంశమునందు పుట్టినఒకానొకరాజు, శ్రీకృష్ణునకు మాతామహుఁడు.

దేవకురుంబ. సం. వి. ఆ. స్త్రీ. మహాద్రోణి, పెద్దతుమ్మి🌳.

దేవకులము. సం. వి. అ. న. ౧. దేవవంశము. ౨. దేవసమూహము. ౩. అల్పముఖము కల గుడి, దేవళము.

దేవకుల్య. సం. వి. ఆ. స్త్రీ. గంగానది.

దేవకుసుమము. సం.వి. అ. న.-దేవతలకు ప్రియమగుకుసుమముకలది-లవంగము🌳.

దేవక్రియ. సం. వి. ఆ. స్త్రీ. (సంగీ.) ఇరువదినాలుగుస్త్రీరాగములలో నొకటి.

సీ. దేవక్రియాందోళి దేవగాంధారియు గౌళ
గుండక్రియాహిరి...హంస. ౫. ౧౨౩.

దేవఖాతము. సం. విణ. (అ. ఆ. అ.) దేవతలచే త్రవ్వఁబడినది, మనుష్యకృతము కానిది, అకృత్రిమము. వి. అ. న. ౧. గుహ. ౨. అఖాతము, అకృత్రిమమైనమడుఁగు. ౩. గుడికి చేరువైనకొలను, కోనేఱు.

http://telugutthesis.com

దేవగంధ. సం. వి. ఆ. స్త్రీ. మహామేద🌴.

దేవగంధర్వుఁడు. సం. వి. అ. పుం. ౧. నారదుఁడు. ౨. దేవసమీపమున గానము సేయు గంధర్వభేదము.

దేవగణిక. సం.వి.ఆ.స్త్రీ. స్వర్వేశ్య, అప్సరస.

దేవగర్భుఁడు. సం. వి. అ. పుం. దేవతలవలన దేవతేతరస్త్రీలగర్భమున పుట్టినవాఁడు, దేవపుత్రుఁడు. (మనుష్యాది.)

దేవగాంధారి. సం. వి. ఈ. స్త్రీ. (సంగీ.)రాగిణీభేదము.

సీ...దేవగాంధారియు గౌళ గుండక్రియాహిరి...హంస. ౫. ౧౨౩.

దేవగాయనుఁడు. సం. వి.అ.పుం.గంధర్వుఁడు.

దేవగిరి. సం. వి. ఇ. పుం. పర్వతభేదము.

దేవగురువు సం. వి. ఉ. పుం. ౧-దేవతల ఆచార్యుఁడు-బృహస్పతి. ౨-దేవతలతండ్రి-కశ్యపుఁడు.

దేవగుహ్యము. సం. వి. అ. న.-దేవతలకు మాత్రము తెలిసినరహస్యము; ప్రాణులకు వైరాగ్యము కలుగకుండుటకై దేవతలచే దాఁపఁబడినది-మరణము.

దేవగృహము. సం. వి. అ. న. ౧. గుడి. ౨. రాచనగరు.

దేవచర్య. సం. వి.ఆ. స్త్రీ. ౧. దేవకృతమగు కృత్యము. ౨. దేవార్థము చేయఁబడినక్రియ. (హోమాది.)

దేవచికిత్సకులు. సం. వి. అ. పుం. ద్వి. ౧. అశ్వినీపుత్రులు, వేల్పువెజ్జులు. ౨. (గణిత.) రెండు అనుసంఖ్య.

దేవచ్ఛందము. సం. వి. అ. పుం.-దేవతలచే ప్రార్థింపఁబడునది- హారభేదము. (వాచ. దీనికి

నూఱు పేట లుండు నని అమరము. నూటయెనిమిది పేట లుండు నని వైజయంతి. నూటమూఁడు గాని ఎనుబదియొకటి గాని పేట లుండు నని విశ్వము.)

దేవజగ్ధము. సం. విణ. (అ. ఆ. అ.) దేవతల చేత భక్షింపఁబడినది. వి. అ. న. కత్తృణము, కామంచిగడ్డి🌴.

దేవటుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) శిల్పి.

దేవత. సం. వి. ఆ. స్త్రీ. ౧. దేవత్వము, దేవభావము. ౨. వేలుపు. ౩. (గణిత.) ముప్పదిమూఁడు అనుసంఖ్య. ౪. జ్ఞానేంద్రియము.

దేవతలపుట్టము. మి. వి. పట్టుబట్టు మడుఁగు దోవతి ?

చ...కాఁగులనీరు మజ్జనంబున గమరించి దేవతలపుట్టు మొసఁగుచు బొడ్డుగిన్నెలో ననుతురు రాగిసంకటిఁ దలోదరు లద్భుతభక్తిఁ జూపుచున్. శుక. ౨. ౩౩౫.

దేవతరువు. సం. వి. ఉ. పుం. ౧. అశ్వత్థము, రావి🌴. ౨. చైత్యము, రచ్చమ్రాను. ౩. కల్పవృక్షము.

దేవతాగృహము. సం=దేవగృహము.

(ఇట్లే: దేవతాగారము మొ.)

దేవతాళ(డ)ము. సం.వి.అ.పుం. దేవతాడి, డావరడంగి🌴.

దేవతాడి. మి.వి.(సం.దేవతాళః.) దేవతాళము.

సీ. డావరడంగినా దేవతాడన...దేవ. గీ.తాళనామంబు...ఆం. భా. ౨. ౫౧.

దేవతాడుఁడు. సం. వి. అ. పుం. ౧. అగ్ని. ౨. రాహువు.

దేవతాప్రతిమ. సం. వి. ఆ. స్త్రీ. దేవతావిగ్రహము, అర్చావిగ్రహము.

దేవతార్చన. సం. వి. ఆ. స్త్రీ. దేవతార్చనము, దేవతను పూజించుట.

దేవతార్చనము. సం. వి. అ. న.=దేవతార్చన.

దేవతీర్థము. సం. వి. అ. న. ౧. దేవతలపుణ్యస్థలాదికము. ౨. అంగుళ్యగ్రభాగము.

దేవత్యము. సం. విణ. (అ. ఆ. అ.)-సమాసాంతమునందే-దేవతకై యుద్దేశింపఁబడినది. (ఉదా: అగ్నిదేవత్యము.)

దేవదండ. సం. వి. ఆ. స్త్రీ. నాగబల,బీఱ†.

దేవదత్తము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. దేవతలచేత నియ్యఁబడినది. (వరాది.) ౨. దేవతలకు అర్పింపఁబడినది. (గ్రామాది.) వి. అ. పుం. ౧. అర్జునునిశంఖము. ౨. ఆవులింతను గలిగించునొకఉపవాయువు. ౩. వాహీకదేశములోని ఒకగ్రామము. (కాశికావృత్తి.)

దేవదత్తుఁడు. సం. వి. అ. పుం. ౧. బుద్ధునితమ్ముఁడు. (త్రి. ని.) ౨. శాస్త్రములలో ఉదాహరణము చెప్పుటకై ఉపయోగించుపదము. (ఉదా: దేవదత్తః పచతి.)

దేవదారి. మి.వి.(సం. దేవదారు. క. దేవదారు.) దేవదారువు†.

గీ. దేవదారి యనం జను దేవదారు. ఆం. భా. ౨. ౪౭.

దేవదారు(వు). సం. వి. ఉ. పుం. న. ఒకానొకవృక్షము, దేవదారి†.

దేవదాసి. సం. వి. ఈ. స్త్రీ. ౧. దేవతలపరిచారిక. ౨. వేశ్య. ౩. వనబీజపూరకము, అడవిమాదీఫలము†.

దేవదాసుఁడు సం. వి. అ. పుం. దేవునకు దాసుఁడు, దేవపరిచారకుఁడు.

దేవదీపము. సం. వి. అ. పుం. [illegible]లో దీపమువంటిది-౧. కన్ను. ౨. దేవనిమిత్తమగుదీపము.

దేవదుందుభి. సం. వి. ఇ. పుం. ౧. దేవతలఢక్కావాద్యము. ౨. ఎఱ్ఱతులసి†.

దేవదూత. సం. వి. అ. పుం. దేవతలరాయబారి.

దేవదూతి. సం. వి. ఈ. స్త్రీ. వనబీజపూరము, అడవిమాదీఫలము†. (వాచ.)

దేవదేవుఁడు. సం. వి. అ. పుం-దేవతలకు దేవుఁడు-౧. బ్రహ్మ. ౨. విష్ణువు. ౩. శివుఁడు.

దేవద్రోణి. సం. వి. ఈ. స్త్రీ. ౧. దేవయాత్ర, దేవతావిగ్రహముల నూరేఁగించుట. ౨. స్వయంభూలింగాదులఅవస్థానగహ్వరము, స్వయంభూలింగాదు లుండుగుహ.

దేవధనము. సం. వి. అ. న. దేవతలకు సమర్పించినధనము.

దేవధాని. సం. వి. ఈ. స్త్రీ. ఇంద్రపురి, అమరావతి.

దేవధాన్యము. సం. వి. అ. న. ధాన్యభేదము.

దేవధూపము. సం. వి. అ. పుం. గుగ్గిలము.

దేవన. సం. వి. ఆ. స్త్రీ. ౧. జూదము. ౨. క్రీడ. ౩. పరిదేవనము, విలాపము. ౪. సేవ, కొలువు.

దేవనది. సం.వి. ఈ. స్త్రీ. ౧. గంగ. ౨. పుణ్యనది.

దేవనము. సం. వి. అ. పుం. పాశకము, పాచిక. వి. అ. న. ౧. దీప్తి, జిగి. ౨. క్రీడ. ౩. వ్యవహారము. ౪. జిగీష, గెలువ నిచ్ఛ. ౫. స్తుతి, పొగడిక. ౬. జూదము. ౭. లీలోద్యానము, ఆటతోఁట. ౮. పద్మము, తామరపువ్వు. ౯. గతి, పోక. ౧౦. పరిదేవనము, విలాపము.

దేవనలము. సం. వి. అ. పుం. నలతృణభేదము, [illegible]సకసవు†.

దేవనాగరి. సం. వి. ఈ. స్త్రీ. దేవభాషాలిపి.

దేవనాళము. సం. వి. అ. పుం. అడవికిక్కిస కసవు 🌴. (వాచ.)

దేవనిందకుఁడు. సం. వి. అ. పుం. దేవతాదూషకుఁడు; నాస్తికుఁడు.

దేవనికాయము. సం. వి. అ. పుం. ౧- దేవతలయునికిపట్టు-స్వర్గము. ౨. దేవతాసమూహము.

దేవనిర్మిత. సం. వి. ఆ. స్త్రీ. గుడూచి, తిప్పతీఁగ.

దేవనిర్మితము సం. విణ. (అ. ఆ. అ.) దేవతలచే నిర్మింపఁబడినది; మనుష్యకృతము కానిది, అకృత్రిమము.

దేవపతి. సం. వి. ఇ. పుం. ఇంద్రుఁడు.

దేవపత్ని. సం. వి. ఈ. స్త్రీ. ౧. దేవభార్య. ౨. మధ్వాలుకము, ఒకానొకతియ్యనిదుంప.

దేవపథము. సం. వి. అ. పుం. ౧. ఆకాశమందలిఛాయాపథము. ౨. దేవయానము, అర్చిరాదిమార్గము. ౩. దేవస్థానమునకు పోవుటకైనమార్గము.

దేవపరుఁడు. సం. విణ. (అ.ఆ. అ.) ౧. దేవునే నమ్మియున్నవాఁడు. ౨. దేవునియందాసక్తుఁడు.

దేవపర్ణము. సం. వి. అ. న. సురపర్ణము, మాచిపత్రి 🌴.

దేవపశువు. సం. వి. ఉ. పుం. (యజ్ఞాదులయందు) దేవతలకీయఁబడినపశువు.

దేవపురము. సం. వి. అ. న. దేవధాని.

దేవపూజ్యుఁడు. సం. వి. అ. పుం. బృహస్పతి.

దేవప్రతికృతి. సం. వి. ఇ. స్త్రీ. దేవతావిగ్రహము, అర్చావిగ్రహము.

దేవప్రతిమ. సం॰ దేవతాప్రతిమ.

దేవప్రశ్నము. సం. వి. అ. పుం. ౧. జోస్యము. ౨. దేవతలను గూర్చి శుభాశుభవిషయమై చేయుప్రశ్నము, ఉపశ్రుతి. (సోదె అనికొందఱు.)

దేవప్రియము. సం. విణ. (అ. ఆ. అ.) దేవతలకిష్టమైనది. వి. అ. పుం. ౧. పీతభృంగరాజము, పచ్చగుంటగలగర 🌴. ౨. ఒకవృక్షము, ఒకానొకపూలచెట్టు.

దేవబల. సం. వి. ఆ. స్త్రీ. ౧. సహదేవి, పెద్దముత్తవపులగము 🌴. ౨. త్రాయమాణ, కలుఁగానుఁగు 🌴.

దేవబ్రాహ్మణుఁడు. సం. వి. అ. పుం. దేవలుఁడు, దేవపూజవలన జీవించువాఁడు, పూజారి.

దేవభవనము. సం. వి. అ. న. ౧. స్వర్గము. ౨. దేవాలయము, గుడి. ౩. అశ్వత్థము, రావి 🌴.

దేవభూతి. సం. వి. ఇ. స్త్రీ. ౧. గంగ. ౨. దేవతలయైశ్వర్యము.

దేవభూమి. సం. వి. ఇ. స్త్రీ. ౧. స్వర్గము ౨. దేవతలకు ప్రియమగుభూమి.

దేవభూయము. సం. వి.అ. న. దేవత్వము, దేవసాయుజ్యము, దేవుఁడగుట.

దేవభోజనము. సం. వి.అ.న. అమృతము, వేల్పుబువ్వ. (ఇట్లే: దేవభోజ్యము మొ.)

దేవమణి. సం. వి. ఇ. పుం. కౌస్తుభమణి, విష్ణువక్షమందలిమాణిక్యము. ౨. సూర్యుఁడు. ౩. గుఱ్ఱముమెడయందలిసుడి. ౪. దేవతలలో శ్రేష్ఠుఁడు. ౫. శివుఁడు. ౬. చింతామణి.

దేవమాత. సం. వి.ఋ. స్త్రీ. దేవతలతల్లి-అదితి.

దేవమాతృకము. సం.విణ. (అ. ఆ. అ)-మేఘమే మాతగా కలది-వాననీళ్లచేత పండెడుసస్యము గలదేశము. (వర్షాధారకము. వ్యతి: నదీమాతృకము.)

దేవమానకము. సం.వి. అ. పుం - దేవతలయందు మానము (గౌరవము) కలది-కౌస్తుభమణి.

దేవమానము. సం. వి. అ. న. దివ్యమానము, దేవతలయొక్క దినాదిపరిమాణము.

దేవమాయ. సం.వి.ఆ.స్త్రీ. ౧. దేవతలమాయ. ౨. (వేదాంత.) అవిద్య.

దేవమార్గము. సం. వి. అ. పుం. ౧. దేవతలు పోవుమార్గము ౨. అర్చిరాదిమార్గము. ౩. గుదము, మూఁడి.

శ్లో. పాణిభిర్నిహతాః కేచిత్ కేచి జ్జానుభిరాహతాః, ప్రకృష్టాశ్చ యథా కామం దేవమార్గం చ దర్శితాః. సం.రామా.సుం. ౬. ౩౬.

దేవమాసము. సం. వి. అ. పుం. గర్భాష్టమమాసము, గర్భము కలిగినది మొదలు ఎనిమిదవ మాసము (త్రి.ని.) ౨. దేవతామానము ననుసరించినమాసము,మనుష్యమానప్రకారము ముప్పదిసంవత్సరములకాలము.

దేవము. సం. వి. అ. పుం. ౧. పాదరసము. ౨. క్రీడ, ఆట. (ఆ. ని.) న. ఇంద్రియము. (మేని-పుం. అని కే. ని.)

దేవముని. సం.వి.ఇ. పుం. దేవర్షి. (నారదాది.)

దేవయజనము. సం. వి. అ. న. ౧. యాగము చేయుస్థానము, వేది. ౨. దేవతల నుద్దేశించి యాగము చేయుట.

దేవయజి. సం. విణ. (ఇ) దేవయాజకుఁడు, దేవత నుద్దేశించి యాగము చేయువాఁడు.

దేవయజ్ఞము. సం. వి. అ. పుం. గృహస్థులు నిత్యము చేయవలసినహోమరూపయజ్ఞము. (ఇది పంచమహాయజ్ఞములలో నొకటి.)

దేవయాజి. సం.విణ. (న్.నీ.న్.) దేవతల నుద్దేశించి యాగము చేయువాఁడు.

దేవయాత్ర. సం. వి. ఆ. స్త్రీ. దేవోత్సవాదులయందు దేవుని ప్రతిమలను స్థానాంతరమునకు తీసికొని వెళ్ళుట ౨. దేవుని దర్శింపఁ బోవుట.

దేవయానము. సం. వి. అ. న. విమానము. పుం. అర్చిరాదిమార్గము.

దేవయాని. సం. వి. ఈ. స్త్రీ. శుక్రాచార్యుని కూఁతురు, యయాతిభార్య.

దేవయుగము. సం.వి.అ. న. ౧. కృతయుగము ౨. నాలుగుమనుష్యయుగములపరిమితి కల కాలము, మనుష్యమానమున 43,20,000 సంవత్సరములకాలము, మహాయుగము. (విల్యమ్సు.)

దేవయోని. సం.వి.ఇ. పుం. విద్యాధరాది.

శ్లో. విద్యాధరోఽప్సరో యక్షరక్షోగంధర్వకిన్నరాః, పిశాచో గుహ్యకస్సిద్ధో భూతోఽమీ దేవయోనయః. (అమరము.)

దేవయోష. సం.వి.ఆ.స్త్రీ. దేవతాస్త్రీ, అప్సరస.

దేవర. వి. (సం. దేవః. ప్రా. దేవ్వో-బ. దేవళ్ళు.)

౧. దేవుఁడు.

వ...శ్రీహరి హరేశ్వర దేవరకు... దా. శా. ౧౦౫౬.

సీ. కన్నులు చల్లఁగాఁ గనుఁగొందు నేను మిమ్మురువుర దేవి దేవరను బోలె. నైష. ౨.౭౬.

గీ. ఇన్ని దేవళ్లఁ గొలిచి నే నేమి గంటిఁ,బోయి పచ్చనిపులుకాసిపులుఁగుచేత,మోసపోయితి నని కుందు...శుక. ౩. ౪౯.

౨. ప్రభువు, రాజు.

క. కైవడి మెకములఁ గ్రుమ్మెడి,కైవడి మాయావచేవ కనఁబోయెదు గా,దేవర మాదేవరవలె, వేవేగమె సామి వేఁట విచ్చేయవయా. సారంగ. ౧. ౮౯.

క. సిరిరాచవేల్పు కడు నీ,వరితనమున నీటిదా[illegible] వలమూరిసుడివాల్, దొరవంటిరొప్పు

http://telugudthesis.com

గలదే,వరజాణ యమీనుఖాన వలపుల ఱేఁడా. యయా. ౫. ౧.

౩. 'నీవు' అనునర్థ మిచ్చును. (ఇది గొప్పవారి యెడ 'నీవు' అనుటకు బదులుగా నుండును. దీనిక్రియ తఱుచు బహువచనమందే కనఁబడుచున్నది.)

ఉ. దేవర పంపఁగాఁ జని యుధిష్ఠిరునిం గని వచ్చినాఁడ నా,భూవిభుఁ డప్రమేయగుణ పూజ్యుఁడు మీకు నమస్కరించె...భార. ఉద్యో. ౨. ౩.

మ. మొదలం దేవర యానతిచ్చితిర యేముం జిత్రమం దెంతుము...హర. ౨. ౧౩౧.

గీ...దేవరానతి దప్పకున్నఁ,జాలు...ఆము.౪. ౬౪.

విణ. శ్రేష్ఠుఁడు. (ఇది పురుషులవిషయమున నే ప్రయుక్తము.)

ఉ. రాజశశాంకశేఖరుఁడు రాజకిరీటవతంస మట్టది,గ్రాజమనోభయంకరుఁడు రాజులదేవర రాజరాజు,...కాశీ. ౧. ౪౨.

గీ. పతితు లారాధ్యదేవళ్లె ప్రాప్యు లనుచు,నుపనిషత్తులు వారిచే నుబ్బి వినుచు. ఆము.౪. ౪౩. (ఆరాధ్యదేవళ్లు. మిశ్రసమాసము.)

దేవరవారు(రలు)=దేవర.

ఉ. దేవరవారు మున్ను వసుదేవకుమారకభక్తవృత్తముల్, పావనసూక్తులం దెలియఁ బల్కితిరి...కులశేఖరమహీపాలచరిత్రము. చి.ని)

ఉ. నా విని హావభావపరిణామవిదుండు విశారదుం డనున్, దేవరవార లిందు నరుదే శకునములు మంచి వయ్యెవే,రావలె శోభనోత్సవపరంపరలు...విజ. వి. ౧. ౧౪౦.

జా: దేవరమిద్దె, దేవళ్లగుడి, దేవళ్లపెట్టె.

దేవరథము. సం. వి. అ. పుం. విమానము.

దేవరమిద్దె. వి. (దేవర + మిద్దె) దేవతాగృహము, దేవునిగది.

సీ. నిండుసున్నపుఁబూఁత నెఱచాఁదుబోదెలు దిద్దినదేవరమిద్దె కనరె. హంస. ౧. ౧౫౧.

దేవరహస్యము. సం.విణ.(అ.ఆ.అ.)-దేవతలకు కూడరహస్య మైనది-అతిగోప్యము.

దేవరాజ్. సం. వి. అ. పుం. ఇంద్రుఁడు.

దేవరాట్టు. సం. వి. జ్. పుం. దేవరాజు.

దేవరాతుఁడు. సం.వి. అ.పుం. - దేవునిచే రక్షింపఁబడినవాఁడు- ౧. పరీక్షిత్తుఁడు. (అర్జునుని మనుమఁడు, అభిమన్యునిపుత్త్రుఁడు.) ౨. విశ్వామిత్రునిచే రక్షింపఁబడినశునశ్శేఫునిరెండవపేరు.

దేవరాయఁడు. మి. వి. (సం. దేవరాజః) ఉత్తమదేవుఁడు.

ద్వి. దేవరాయఁడు రమాదేవితో భక్త,సేవితుం డై...ద్వి. పరమ. ౧. ౩౬. పా. (ఇట వరదరాజస్వామి అని భావము.)

దేవరుఁడు. సం. వి. అ. పుం. మగనితోఁబుట్టినవాఁడు.

దేవర్షి. సం=దేవఋషి.

దేవలకుఁడు. సం=దేవలుఁడు.

దేవలత. సం. వి. ఆ. స్త్రీ. నవమల్లిక,విరజాజి.

దేవలాంగుళిక. సం. వి. ఆ. స్త్రీ. వృశ్చికాళిక,తేలుకొండిచెట్టు. (వాచ.)

దేవలింగము. సం. వి. అ. న. ౧. దేవతాప్రతిమ. ౨. దేవతాచిహ్నము. (విల్యమ్సు.)

దేవలుఁడు. సం. వి. అ. పుం. ౧. దేవార్చనమువలన జీవించువాఁడు, పూజారి. ౨. దేవతాప్రతిమలను గ్రహించి ఇంటింట బిచ్చమెత్తుకొనెడియొకజాతి. (జీవికార్థేచాపణ్యే సూత్ర తత్త్వబోధిని.) ౩. ధాత్రికుఁడు. ౪. నారదుఁడు. ౫. దేవరుఁడు, మగనితోఁ బుట్టినవాఁడు. ౬. ఒకా [illegible]స్త్రకర్త.

http://telugufthesis.com

దేవలోకము. సం. వి. అ. పుం. స్వర్గము.

దేవళము. వి. (సం. దేవాలయః. ప్రా. దేవలం.) కోవెల, గుడి.

క. కౌశేయక మిట్లనియెను, గాలాంజన మనెడి
గిరినిఁ గలదేవళముం, బాలింప నితనిఁ బను
పుము, చాలు నదియె దండ మనిన జనపతి
నగుచున్. ఉ. రా. ౭. ౨౧.

చ. బలమునఁ గాకినాడశలపాకమహాస్థలరాజ్య
భారనిర్భరులుఁ డయి దేవళంబులును సద్వ
నముల్నిరతాన్నసత్త్రముల్, జలవిలసత్త
టాకములు సత్కృతిముఖ్యసమస్తకర్మముల్,
పొలుపుగ నాచరించెఁ బరిపూర్ణుఁడు నందురి
తిమ్మఁ డన్నిటన్. జాహ్నవీ. ౧. ౬౨.

(ఈపదము శాసనములందు దేవుళము అనురూపముతోఁ గానవచ్చుచున్నది.)

వ...గుంటూరి తెలువు పడమటను క్షేత్రం ఖ౧
వీశేశ్వరుని దేవుళం సేసిన కాశవారు...కా.
శా. ౪. ౭౦౨.

వ...గాన యిధర్మము తెలుంగురాయలదేవు
ళం గలకాలం సాగి...శ్రీ. శా. ౪. ౯౮.

దేవళ్ల(ర)గుడి. వి. (√దేవర.) దేవాలయము.

సీ. నీవు గల్గుటకుఁగా దేవళ్లగుళ్లఁ బ్రాణాచార
విధు లెల్ల నలవరించి. ప్రబంధ. ౬౪౫.

సీ. ఇరవులు రోసి దేవరగుళ్లు నెమకి యుప్పరిగ
లు వెదకి చప్పరములరసి. అచ్చ. రా. సుం. ౮.

దేవళ్లపెట్టె. వి. (√దేవర.) దేవతార్చనపుఁబెట్టె, దేవవిగ్రహము లుంచుపెట్టె.

సీ. నట్టింట దేవళ్లపెట్టెఁ బెట్టినతిన్నెఁ గొట్టించి
వెసఁ బందిగూఁడు సేసె. శుక. ౩. ౫౦.

దేవవక్త్రము. సం. వి. అ. న. ౧. దేవతలముఖము. ౨-దేవతలకు ముఖమువంటివాఁడు-అగ్ని.

దేవవర్ధకి. సం. వి. ఇ. పుం. దేవతలవండ్రంగి, విశ్వకర్మ.

దేవవర్త్మము. సం. వి. న్. న. ౧. దేవతల మార్గము. ౨. ఆకాశము.

దేవవల్లభము. సం. వి. అ. పుం. సురపున్నాగము, సురపొన్న†.

దేవవాణి. సం. వి. ఈ. స్త్రీ. ౧. ఆకాశవాణి, ఆకాశాదులనుండి వినఁబడు దేవతలవాక్కు. ౨. సంస్కృతభాష.

దేవవాహనుఁడు. సం. వి. అ. పుం. -దేవతలకు హవిస్సును దీసికొని పోవువాఁడు- అగ్ని.

దేవవృక్షము. సం. వి. అ. పుం. ౧. దేవతల చెట్టు, కల్పవృక్షము. ౨. గుగ్గిలపుఁజెట్టు. ౩. ఏడాకులఅరఁటి†.

దేవవ్రతము సం. వి. అ. న. ౧. దేవత్వము పొందుటకై చేయువ్రతము. ౨. దేవతల కిష్టమగువ్రతము. ౩. దేవతలఆహారము.

దేవవ్రతుఁడు. సం. వి. అ. పుం. - ఇంద్రియనిగ్రహమే వ్రతముగాఁ గలవాఁడు - భీష్ముఁడు.

దేవశిల్పి. సం. వి. న్. పుం. విశ్వకర్మ.

దేవశుని. సం. వి. ఈ. స్త్రీ. దేవప్రభావము గలశునకమాత,సరమ.

దేవశేఖరము. సం. వి. అ. పుం. న. ౧. -ప్రకాశించుఅగ్రభాగము కలది. - దమనకము, దవనము†. ౨. దేవతల శిరోభూషణము. (వాచ.)

దేవశ్రుతము. సం. వి. అ. పుం. శాస్త్రము. (వాచ.)

దేవశ్రుతుఁడు. సం. వి. అ. పుం. ౧. - దేవతలలోఁ బ్రసిద్ధుఁ డైనవాఁడు - ఈశ్వరుఁడు. ౨. నారదుఁడు. ౩. జైనులలో నొకఁడు. (వాచ.)

దేవశ్రేణి. సం. వి. ఈ. స్త్రీ. ౧. మూర్వ, చాఁగ†. ౨. దేవతలపంక్తి.

దేవసభ. సం. వి. ఆ. స్త్రీ. ౧. సుధర్మ, దేవతల సభ. ౨. రాజసభ. ౩. జూదమాడెడుచోటు.

దేవసభ్యుఁడు. సం. విణ.(అ. ఆ.అ)-౧. క్రీడార్థ మగుసభకు వచ్చినసభికుఁడు-జూదరి.౨. దేవసభలో నున్నవాఁడు. (వాచ.)

దేవసర్షపము. సం. వి. అ. పుం. ఎఱ్ఱనివేళ్లును చిన్నయాకులును గలసర్షపవృక్షవిశేషము, ఒకజాతి ఆవ🌳.

దేవసహా. సం. వి. ఆ. స్త్రీ. సహదేవి,పెద్దముత్తవపులగము 🌳.

దేవసాయుజ్యము. సం. వి. అ. న. దేవభావము, దేవుఁడగుట.

దేవసృష్ట. సం. వి. ఆ. స్త్రీ. మదిర,మద్యము.

దేవసేన. సం. వి. ఆ. స్త్రీ. ౧. దేవతలదండు. ౨. కుమారస్వామిభార్య.

దేవస్వము. సం. వి. అ. న. ౧. దేవధనము,దేవతలసొమ్ము. ౨. దేవతల కర్పించినసొమ్ము. ౩. యజ్ఞము చేయువారిధనము. (వాచ.)

దేవహూతి. సం. వి. ఇ. స్త్రీ. ౧. దేవతలను పిలుచుట. ౨. కర్దమప్రజాపతిభార్య. (స్వాయంభువమనువుకూఁతురు, కపిలమహర్షి తల్లి.)

దేవాంగన. సం. వి. ఆ. స్త్రీ. ౧. అప్సరస, అచ్చర. ౨. దేవతాస్త్రీ.

దేవాంగి. వి. (చి. ని, బ్రౌ. సం. వి. న్. పుం. బ అని శ. ర) ౧. జేండ్రవాఁడు. బట్టలు నేసి జీవించు నొకజాతివాఁడు. ౨. ఒకజాతికోఁతి. (బ్రౌ)

దేవాజీవి. సం. వి. న్. పుం - దేవార్చనమువలన జీవించువాఁడు_దేవలుఁడు, పూజారి.

దేవాజీవుఁడు. సం. వి. అ. పుం = దేవాజీవి.

దేవాటము. సం. వి. అ. పుం. - దేవతలు సంచరించుస్థలము. - హరిహరక్షేత్రము. (పాటలిపుత్రమున కుత్తరదిక్కున గంగాద్వారమునమున్న దివ్యక్షేత్రము.)

దేవాత్మము. సం. వి. న్. పుం. ౧. దివ్యాత్మ, పరమాత్మ. ౨. అశ్వత్థము, రావి 🌳.

దేవాత్ముఁడు. సం. విణ. (న్.ఆ,న్.న్.) ౧. దేవస్వభావము కలవాఁడు. ౨. దివ్యస్వరూపము కలవాఁడు.

దేవాధిపుఁడు. సం. వి. అ. పుం. ౧. ఇంద్రుఁడు. ౨. దేవోత్తముఁడు, దేవశ్రేష్ఠుఁడు.

దేవానాంప్రియము. సం. వి. అ. పుం. మేఁక. (త్రి. ని.)

దేవానాంప్రియుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) (దేవులకు_క్రీడాసక్తులకు_ప్రియుఁడు; యాగములయందు దేవతలకు ప్రియ మగుపశువువంటివాఁడు; బ్రహ్మజ్ఞానరహితుఁ డయి యాగము చేసి దేవతలకుఁ బ్రియము చేయువాఁడు.)మూర్ఖుఁడు.

క. ఈవిధి నభీష్టసిద్ధికి, దైవతకవినుతి యొనర్చి
తప్పొప్పు మదిన్,భావించి దిద్దకుండఁగ,
దేవానాంప్రియుల మ్రొక్కి తెలుతుఁ గుక
వులన్. రాఘవ. ౧. ౫.

దేవాన్నము. సం. వి. అ. న. ౧. అమృతము, వేల్పుబువ్వ. ౨. దేవతావిగ్రహమునకు నివేదనము చేసినయన్నము.

దేవాభీష్ట. సం. వి. ఆ. స్త్రీ. తాంబూలీతమలపాకుతీఁగ🌳.

దేవాయతనము. సం. వి. అ. న. గుడి,దేవళము.

దేవాయుధము. సం. వి. అ. న. ౧. దేవతల ఆయుధము. ౨. ఇంద్రధనుస్సు.

దేవార్చన(ము) సం. వి. ఆ. స్త్రీ. దేవతాపూజనము.

దేవాలయము. సం. వి. అ. పుం. ౧. స్వర్గము. ౨. గుడి,దేవళము.

దేవావాసము. సం. వి. అ. పుం. ౧. స్వర్గము. ౨. గుడి. ౩. అశ్వత్థము 🌳. ౪. మేరుపర్వతము.

http://telugthesis.com

దేవి. సం. విణ. (న్. నీ. న్.) ౧. ప్రకాశించువాఁడు. ౨. జూదమాడువాఁడు; క్రీడించువాఁడు. వి. ఈ. స్త్రీ. ౧. దేవతాస్త్రీ, ౨. దేవపత్ని. ౩. పార్వతి. ౪. సరస్వతి. ౫. (నాట్య) రాజుపట్టపురాణి, పట్టాభిషిక్తయగుభార్య. ౬. చటక, ఆఁడుఊరఁబిచ్చుక. ౭. మూర్వ, చాఁగ †. ౮. పిక్కి, స్పృక్కి. ౯. పూజ్యస్త్రీలనామాంతమునఁ జేర్చుపదము. (ఉదా: సీతాదేవి మొ.) ౧౦. చిఱుబొద్ది, పాఠ †. ౧౧. భూతుంబి, నేలానఁగు †. ౧౨. ప్రొద్దుతిరుగుడు †. ౧౩. లింగిని †. ౧౪. వంధ్యాకర్కోటకి, గొడ్డుకాఁకర †. ౧౫. సాలపర్ణి, ముయ్యాకుపొన్న. †. ౧౬. మహాద్రోణి, పెద్దతుమ్మి †. ౧౭. నాగముస్త †. ౧౮. మృగేర్వారుక, పెద్దపాఁపర †. ౧౯. హరీతకి, కరక †. ౨౦. అతసి, అగిసె †. ౨౧. సంక్రాంతి, సూర్యుఁడు మేషాదులయందు ప్రవేశించుట.

దేవిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. ఒకానొకనది. ౨. ఉమ్మెత్త †.

దేవిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) ౧. ప్రకాశించువాఁడు. ౨. జూద మాడువాఁడు; క్రీడించువాఁడు.

దేవిలి. వి. (సం. దేవలకః.) దేవలకుఁడు, పూజారి.
వ...శ్రీభీమేశ్వరమహాదేవరగుడి యఖణ్డవర్త్తి దివియలు... డాకరేమిదొణ్డవ అయ్న్నవణ్డినవేలకు పుట్టి ౧ ణ్టికిచి ౫ దేవిలి ౧ ణ్టికిచి ౫ కొఱ్ఱ ఆరువువరువుపుట్టి ౧ ణ్టికిచి ౬... దా. శా. ౧౩౮౪.

దేవీగృహము. సం. వి. అ. న. ౧. అమ్మవారిగుడి. ౨. రాణినగరు, అంతఃపురము.

దేవు. స. క్రి. ౧. నీళ్లు పాలు మొదలగువానిలోనుండి తడవి తీయు; తడవు; కలఁచు.
శా. అరం గాఁగినపాలమీఁగడల [illegible]లం దేవి లీలారమ్యంబుగఁ దోడిబాలురకు నెల్లం బెట్టి తానుం గొనుక్. హరి. పూ. ౫. ౨౦౪.
క. దేవా యీకసుమాలము, దేవెదు కేల్దోయి నీదు దేహం బంటం,గా వెఱ పయ్యెడు... కాశీ. ౩. ౯౭.
ద్వి. తడయక పదపదార్థంబులు దేవి,కొని వచ్చి జంగమకోటికి వరవుఁ,బను లాచరించుచు ...బస. పు. ౫. ౩౪౫ పం.
(వ్యవ.) నాకేలనోకడుపులో దేవుచున్నట్లున్నది. ౨. సంగ్రహించు, దొంగిలించు.
ద్వి. ఎల్లయర్థము దేవి యిహపరంబులకు, దూరమైనట్టిలుబ్ధులయిండ్లు సొచ్చి. బస. పు. ౫. ౩౯౨ పం. (ప్రాఁతప్రతి పా. 'తెచ్చు' క్రొత్తప్రతి పా.) ౩. వెదకు.
సీ. మందసంబులు దేవి మాడఁవు ల్వాడఁగని కొత్తడంబులు చూచి...అచ్చ. రా. సుం. ౮.

దేవుఁడు. సం. వి. అ. పుం. ౧.- ప్రకాశించువాఁడు- దేవత, వేల్పు. (ఈయర్థమున బహువచనము లేదు) ౨. వర్షాధిదేవత, ఇంద్రుఁడు; మేఘుఁడు. ౩. బ్రాహ్మణులయుపాధిభేదము. (గోవిందదేవుఁడు, పురుషోత్తమదేవుఁడు, మొ.) ౪. (నాట్య) రాజు. (యదాజ్ఞాపయతిదేవః - శాకుం.) ౫. పరమాత్మ. ౬. క్రీడాసక్తి కలమనుజుఁడు.

దేవురించు. అ. క్రి. (√దేవుర.) దైన్యపడు, దీనత్వమునొందు.
సీ. దేవురించుచు వాజదేఱెడు మొగమును బడఁబాఱుచుండెడుబడుగుటొడలు. హరిశ్చ. ౪. ౧౦౩.

దేవురింపు. వి. (√దేవురించు.) ౧. దేవురించుట, దీనుఁడగుట. ౨. పరిదేవనము, విలపించుట.
సీ...దేవురిం పనఁగను దేవు రనగఁ. గీ. బరఁగుఁ [illegible]... ఆం. భా. ౧. ౧౧౬.

దేవురు. వి. దైన్యము.

క. ఈవఱదనుకను రోఁతల, దేవుళ్లం బడితి... వేం. పంచ. ౪.౩౯౫. ఆం.భా. ౧.౧౧౬.

జః దేవురించు, దేవురింపు, దేవురుగొట్టు, దేవుళ్లాడు.

దేవురుగొట్టు. విణ. (√దేవురు.) దైన్యదీనుఁడు. (శ. ర.)

దేవుళ్లాడు. అ. క్రి. (దేవుళ్ళు+ఆడు.) ౧. చింతించు, విచారించు.

(వ్యవ.) వాఁడు డబ్బు పోవుటచే దేవుళ్లాడుచున్నాఁడు.

౨. కాలము గడపు.

(వ్యవ.) అతఁడు ఆలోఁదిజీతముతో సెట్లో దేవుళ్లాడుచున్నాఁడు.

దేవెరి=దేవేరి.

రగడ... సౌరుల,తిట్ట యగుచాల్పేరినాడెపు చేవెరిం గొని... అచ్చ. రా. యు. ౬౪. (శ. ర. పా. తెలియఁగైకొని ముద్రి.)

దేవేంద్రుఁడు. సం. వి. అ. పుం. ఇంద్రుఁడు.

దేవేజ్యుఁడు. సం. వి. అ. పుం. దేవపూజ్యుఁడు, బృహస్పతి.

దేవేట్టు. సం.విణ.(జ్)దేవతలనుపూజించువాఁడు

దేవేరి=దేవెరి. వి. మహిషి, రాజుభార్య; భార్య.

గీ. మహిషి దేవేరి యనఁగను మనును... ఆం. భా. ౨. ౧౦౫.

సీ.వీరె సప్తర్షులు వారె యశ్విన్యాదు లిరువాడ దేవేరు లిందుభార్యలు... హర. ౩. ౧౧౩.

క. దేవేరి వైతి వా వసుధావల్లభమణికిఁ గేళి తత్పరమతివై. శుక. ౨.౪౬. చం.రా. ౫. ౨.

క. ఆవిభు ననంతరంబ ధరావలయముఁ దాల్చెఁ గృష్ణరాయఁడు చిన్నాదేవియు శుభమతి తిరుమలదేవియునుం దనకుఁ గూర్చు దేవేరులు గాఁ. మను.

శా...కావేరి దేవేరిగా, నంగీకార మొనర్చి నే ...ఆరత్నాకరేంద్రుఁడు నీయంగం బంటి సుఖించు నేని గుణభద్రా తుంగభద్రానదీ. పాండు. ౧. ౧౩౯.

దేవేరిపట్టము=మహిషీత్వము,పట్టపురాణితనము.

గీ. ఇట్టిభాగ్యంబునకుఁ దలకట్టు గాఁగ, రాక్షసేంద్ర శుభస్య శీఘ్రం బనంగఁ, గట్టు దేవేరిపట్టు మాకమలవదన, కంచు నెగఁబోసి నారదుం డరుగుటయును. వరాహ. ౧౧.౫౪.

చందమామదేవేరి=తారక, నక్షత్రము.

క. చెఱఁబట్టెను దశముఖుఁ డేదైఱ నిచ్చటఁ చందమామదేవేరుల నందఱ ననఁ గను మిగ్గిరి తన, చఱులఁ దగుల్పడినచుక్కచాలునఁ బొల్చెన్. రామా. ౩. ౧౪౪.

దేవేశి. సం.వి.ఈ. స్త్రీ. పరమేశ్వరి.

దేవేశుఁడు. సం. వి. అ. పుం. దేతలకు ప్రభువు; పరమేశ్వరుఁడు.

దేవేష్ట. సం.వి.ఆ. స్త్రీ.౧.మహామేదకీ.(వాచ.)

దేవేష్టము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. దేవతలకుఁ బ్రియ మయినది. వి. అ. పుం. గుగ్గిలముకీ. అ. న. దేవతలయిచ్చ.

దేవోద్యానము. సం.వి.అ.న. ౧. నందనవనము. ౨. దేవునితోఁట.

దేశకాలజ్ఞుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) దేశమును కాలమును తెలిసినవాఁడు.

దేశకుఁడు. సం. విణ.(అ.శికా.అ.)౧. శాసించువాఁడు, ఆజ్ఞాపించువాఁడు. ౨. ఉపదేష్ట, ఉపదేశించువాఁడు.

దేశజము. సం. విణ. (అ. ఆ. అ.) దేశమునఁ బుట్టినది, విదేశీయము కానిది.

దేశధర్మము. సం. వి.అ.పుం. దేశమందలిధర్మము.

దేశభాష. సం. వి. ఆ. స్త్రీ. దేశమున వాడుకొనుభాష.

దేశము. సం. వి. అ. పుం. ౧. ప్రదేశము, చోటు. ౨. అనేకపట్టనములు గలభూభాగము, విలాతి.

(దేశములు ౫౬:—అంగము, వంగము, కళింగము, కర్ణాటము, కేరళము, కామరూపము, గౌడము, వనవాసము, కుంతలము, కొంకణము, మగధము, సురాష్ట్రము, మాళవము, లాటము, భోటము, వరాటము, శబరము, కుకురము, కురువు, అవంతి, పాండ్యము, మద్రము, సింహళము, ఘూర్జరము, పారశీకము, మిథిలము, పాంచాలము, శూరసేని, గాంధారము, బాహ్లికము, హైహయము, తౌళవము, సాల్వము, పుండ్రకము, ప్రాగ్జ్యోతిషము, మత్స్యము, చేది, బర్బరము, నేపాళము, గౌళము, కాశ్మీరము, కన్యాకుబ్జము, విదర్భము, ఖురసాణము, మహారాష్ట్రము, కోసలము, కేకయము, అహిచ్ఛత్రము, త్రిలింగము, ప్రయాగము, కరహాటకము, కాంభోజము, భోజము, చోళము, హూణము, కాశి-దేశములు మఱియు అనేకములు కలవు. అందు ఇవి ముఖ్యములు అని శ.ర.) ౩. ఏఁబదియాఱు అనుసంఖ్య ౪. భాగము, ఏకదేశము.

దేశరూపము. సం. వి. అ. న. ౧. న్యాయము, సమంజసము. ౨. ప్రశస్తదేశము.

దేశాంతరము. సం. వి. అ. న. ౧. అన్యదేశము, మఱియొకదేశము. ౨. మఱియొకప్రదేశము. (భాష. వేఱుగాఁ గలదిగాని పర్వతముచేతనో మహానదిచేతనో వేఱుపఱుపఁబడినదిగాని యగు దేశము దేశాంతరము అని మనువు.)

దేశాంతరి. సం. విణ. (న్. ఈ. న్.) పరదేశపువాఁడు.

దేశి. సం. విణ. (న్. నీ. న్.) ౧. దేశకుఁడు ౨. దేశము కలవాఁడు, వి. ఈ. స్త్రీ. ౧. సంగీతవిశేషము; ఆయాదేశజనులకు హృదయరంజకముగా నుండు ప్రత్యేకసంగీతము. (సంగీతములో వేఱొకభేదము మార్గము.)

శ్లో. తత్తద్దేశస్థయా రీత్యా యత్స్యాల్లోకానురంజనం, దేశేదేశే తు సంగీతం తద్దేశీత్యభిధీయతే. (కల్ప.)

ద్వి. లాలితశుద్ధసాళగములు బెరయఁ, గ్రాలుచు
దేశిమార్గంబులు వెలయ. బస. పు. ౩. ౯౩౩ పం. హార. ౨. ౧౧౧.

౨. ఇరువదినాల్గుస్త్రీరాగములలో నొకటి.

సీ... దేశాక్షి ఘూర్జరి దేశి తోడి. గీ. వెలయు
నారాయణియుఁ జతుర్వింశతివిధ, ములను
దనరారుస్త్రీరాగములును మఱియు. హంస. ౫. ౧౨౩.

౩. దేశభాషాకవిత్వము.

క. మార్గకుమార్గము దేశియ, మార్గము వదలంగఁ
దవకు మది వదలక దు, ర్మార్గపదవర్తు లనఁ
దగు, మార్గవులం దలఁప నలఁతి మహి సుకవు
లకున్. కు. సం. ౧. ౨౭.

క. మును మార్గకవిత లోకం, బున వెలయఁగ దేశి
కవితఁ బుట్టించి తెనుం, గు నిలిపి... కు. సం.
౧. ౨౩.

౪. నాట్యవిశేషము.

ఉ. దేశివిధంబు రట్టణము దివ్యకలాసియు... లేక
యున్... నాట్యకలనం బ్రకటించెను హావ
భావముల్. శ్రీరం. మా. ౪. ౧౬౨.

సీ. శివుఁ డొక్కనాఁడు దేశికి మెచ్చి నా
కిచ్చెఁ బెద్దవజ్రపుఁగుచ్చు బిరుదురవిణ.
వాశి. ౩. ౩౬.

౫. తెనుఁగుదేశమున వాడఁబడునొకభాష.

గీ. వెలఁది చిగురు రెల్లి వేనలి వేనవేలు, నాఁగఁ
[illegible]ములు దేశినామకములు; వీనఁ జెప్పి

http://telugutthesis.com

నకవితల వినుచు మెచ్చు. కావ్య. ౮.౧౪.

చ. తెనుఁగునఁ జేఁటగాఁ గథలు దెల్పినఁ గావ్యము పొందు లేదు మె, త్తనపస చాల దండ్రు విశదంబుగ సంస్కృతశబ్ద మూఁదఁ జెప్పిన నవి దర్భముం డ్లనుచుఁ బెట్టుదు వీనులఁ గావునన్ రుచుల్, దనరఁ దెనుంగు దేశియును దద్భవముం గలయంగఁ జెప్పెదన్. ద్వా. ౧. ౩౨. (తెనుంగుదేశి = దేశి తెనుఁగుఅని భావము.)

దేశికాకు. సం. వి.ఉ.పుం.ఒకానొకస్వరస్థాయి.

ద్వి. గాథంబు లలిరాగ కాకును బొచ్చు,గాథంబు మతిదేశికాకును సింధు,నలిఁగరు రాకాకునఖ కర్తరియును.బస.పు.౩.౮౦ పా.౮౪౦ పం.

దేశికుఁడు. సం. వి. అ. పుం. ౧. గురువు. ౨. పథికుఁడు, బాటసారి.

దేశిని. సం. వి. ఈ. స్త్రీ. తర్జని, చూపుడువ్రేలు.

దేశీయము సం. విణ. (అ. ఆ.అ.) -దేశభవము- ౧. దేశమునఁ బుట్టినది, దేశమం దైనది. ౨.(ఒకానొక తద్ధిత ప్రత్యయము. ఇంచుక తక్కువయైనది అనునర్థము కలది. ఉదా: అష్టాదశవర్ష దేశీయుఁడు=కొంచెము తక్కువగా పదునెనిమిదిసంవత్సరములవయసువాఁడు - పటుదేశీయుఁడు=కొంచెము తక్కువగా సమర్థుఁడు.)

దేశీయవరాడి(ళి). సం. వి. ఈ. స్త్రీ. (సంగీ) రాగిణీభేదము. (వాచ.)

దేశ్యము సం. విణ. (అ. ఆ. అ.) -దేశభవము- ౧. దేశమునఁ బుట్టినది, దేశమునం దున్నది. ౨. దేశమునకుఁ దగినది. ౩. ఉపదేశింపఁ దగినది. ౪. (ఒకానొక తద్ధిత ప్రత్యయము. కొంచెముతక్కువయైనది అనునర్థము కలది. ఉదా: అష్టవర్షదేశ్యుఁడు=కొంచెము తక్కువగా ఎనిమిదిసంవత్సరములవయసువాఁడు- విద్వద్దేశ్యుఁడు=కొంచెము తక్కువగా విద్వాంసుఁడు.)

వి. అ. న. (వాదమున) పూర్వపక్షము.(వాచ.)

దేష్ణువు. సం. విణ. (ఉ.) ౧. దాత, ఇచ్చువాఁడు. ౨. శుద్ధిచేయువాఁడు. ౩. మద్దమము, లొంగనిది. (ఆ. ని.) వి. అ. పుం. -వస్త్రాదులు శుద్ధిచేయువాఁడు - చాకలి. (విల్యమ్సు.)

దేసము. వి. (సం. ద్వేషః.) వైరము, పగ.

గీ. నూఁడు పగ దేస మనఁగఁ బొల్చును విరోధ,నామములు... సాం.ని. మాన. ౩౧.

దేసి. విణ. మనోహరము, అందమైనది.

సీ. అనులేపనములు మండనములు లేకయు భాసురాంగము లింతదేసి యగునె. కు. సం. ౬. ౪౦౮.

ఉ. వాసనగా శివాగమము వర్జన కెక్కఁ ద్రయీసదర్థముల్, దేసిగ నాత్మశిష్యులకుఁ దెల్పుచు... కు. సం. ౮. ౧౬.

ద్వి. ప్రాస మైనను యతిపై వడి యైన, దేసిగా నిలిపి యాదిప్రాసనియతి, దప్పకుండఁగ ద్విపదలు రచియింతు.పండితా.దీక్షా.౬౪ పా.

జః దేసిక.

దేసిక. వి. (సం. దేశి - దేసి + క. - స్వార్థమున.) సంగీతభేదములలో నొకటి.

ఉ. దేసిక గానిమార్గములఁ దిన్ననిరీతులఁ బాడి పాడి యా,శ్వాసమునొంది...హర.౩.౬౨.

దేహకరుఁడు. సం. వి. అ. పుం. తండ్రి.

దేహకర్త. సం. వి. ఋ. పుం. జనకుఁడు, తండ్రి.

దేహకుఁడు. సం. విణ. (అ. హి. కా. అ.) పూయువాఁడు.

దేహకృత్తు. సం. వి. త్. పుం. తండ్రి.

దేహక్షోభము. సం. వి. అ. పుం. - దేహమునకు

ఆచ్ఛాదకము - ౧. పక్షము, ఱెక్క. ౨. తోలు, త్వక్కు.

దేహక్షయము. సం. వి. అ. పుం. ౧. దేహము నశించుట. ౨. - దేహమును క్షీణింపఁజేయునది - రోగము, తెగులు.

దేహజ. సం. వి. ఆ. స్త్రీ. కూఁతురు, పుత్త్రి.

దేహజుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. దేహమువలనఁ బుట్టినవాఁడు. ౨. దేహమునఁ బుట్టినవాఁడు. వి. అ. పుం. పుత్త్రుఁడు, కొడుకు.

దేహత్యాగము. సం. వి. అ. పుం - దేహమును విడుచుట-మరణము, చావు.

దేహదము. సం. విణ. (అ. ఆ. అ.) దేహము నిచ్చునది. వి. అ. పుం. - దేహమును శుద్ధిచేయునది, దేహమునకు పుష్టి నిచ్చునది. - పాదరసము.

దేహదీపము. సం. వి. అ. పుం - దేహమునకు దీపమువంటిది - కన్ను.

దేహధర్మము. సం. వి. అ. పుం. దేహముయొక్క స్వాభావికవ్యాపారము.

దేహధారకము. సం. విణ. (అ. రికా. అ.) ౧. దేహము ధరించునది. ౨. దేహమును నిలఁబెట్టునది. వి. అ. న. అస్థి, ఎముక.

దేహధారణము. సం. వి. అ. న. ౧. దేహము దాల్చుట. ౨. జీవిక, జీవనోపాయము. ౩. మనుగడ, బ్రదుకు.

దేహధారి. సం. విణ. (న్. ణీ. న్.) శరీరి, దేహము ధరించినవాఁడు, ప్రాణి.

దేహధి. సం. వి. ఇ. పుం. - దేహమున కాధారమైనది - పక్షము, ఱెక్క.

దేహధృక్కు. సం. విణ. (జ్.) దేహధారకుఁడు. (మనుష్యుఁడు, మొ.) వి. జ్. పుం. ప్రాణవాయువు. (వాచ.)

దేహనీయము. సం=దేగ్ధవ్యము.

దేహబంధము. సం. వి. అ. పుం. ౧. మేనికట్టు, బొంది. ౨. దేహముయొక్క బంధము.

దేహబద్ధము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. దేహముచే కట్టఁబడినది. ౨. దేహమునందు బద్ధమైనది. ౩. దేహము దాల్చినది, మూర్తిమత్తు.
శ్లో. దేహబద్ధమివేంద్రస్య చిరకాలార్జితం యశః. సం. కు. సం. ౨. ౪౭.

దేహభాక్కు. సం. విణ. (జ్.) దేహమును పొందినది, దేహముతో కూడినది. -వి. జ్. పుం. దేహధారి, ప్రాణి. (మనుష్యుఁడు, మొ.)

దేహభుక్కు. సం. వి. జ్. పుం. - దేహమందు కర్మఫలము లనుభవించునది - ఆత్మ.

దేహభృత్తు. సం. వి. త్. పుం. జీవుఁడు, ప్రాణి. (మనుష్యుఁడు, మొ.)

దేహము. సం. వి. అ. పుం. న. - వృద్ధి పొందునది - శరీరము, మేను. పుం. ౧. పూయుట. ౨. (జ్యోతి) తనుభావము, జన్మలగ్నము.

దేహయాత్ర. సం. వి. ఆ. స్త్రీ. ౧. -దేహస్థితిని సాఁగించునది - జీవనోపాయము. ౨. -దేహమునుండి యమపుర్యాదులకుఁ బోవుట.- మరణము, చావు.

దేహల. సం. వి. ఆ. స్త్రీ. మద్యము. (వాచ.)

దేహళి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. (దేహము-పసుపు మున్నగువానిపూఁత-కలది.) ఇంటిగడప, గృహావగ్రహణి.

దేహళీదీపము. సం. వి. అ. పుం. గడపమీఁద నుంచిన దీపము. (ఇది రెండుప్రయోజనములనెఱవేర్చెడియేకకార్యమున కుపమానముగా నుపయుక్తము.)

[illegible]. సం. విణ. (త్. తీ. త్.) దేహ

ము కలవాఁడు. వి. త్. పుం.౧. మనుష్యుఁడు. ౨. జీవాత్మ.

దేహసారము. సం.వి. అ. పుం. ౧. మజ్జ, ఎముకలలోనిక్రొవ్వు. ౨. శరీరబలము.

దేహాంతరము. సం. వి. అ. న. ౧. మఱియొకదేహము. ౨. జన్మాంతరము.

దేహాత్మజ్ఞానము. సం. వి. అ. న. దేహమే ఆత్మయని అనుకొనుట.

దేహాత్మవాదము. సం. వి. అ. పుం. దేహమే ఆత్మగాని వేఱగుఆత్మ లేదు అనువాదము. (చార్వాకులు మొదలగువారీవాదము నాశ్రయింతురు.)

దేహాత్మవాది. సం. వి. న్. పుం. నాస్తికుఁడు, (చార్వాకుఁడు, మొ.)

దేహాధ్యాసము. సం. వి.అ.పుం. దేహమే ఆత్మయనుభ్రాంతి, దేహధర్మములే ఆత్మధర్మములను భ్రాంతి.

దేహావరణము. సం. వి. అ. న. - దేహమును కప్పునది - ౧. కవచము. ౨. చొక్కా మొ.

దేహి. సం. విణ. (న్. నీ. న్.) ౧. దేహము కలవాఁడు. ౨. పూయువాఁడు. వి. న్. పుం. ౧. ప్రాణి. (మనుష్యాది.) ౨. జీవుఁడు.

దేహిక. సం.వి. ఆ. స్త్రీ.ఒకజాతిచీమ. (కల్ప.)

దేహిని. సం. వి. ఈ. స్త్రీ.భూమి.(విల్యమ్స్.)

దేహ్యము. సం. విణ. (అ. ఆ. అ.) ౧.పూయఁదగినది. ౨. శరీరమునకు హితమైనది.

దై

దైతేయమేదజ. సం. వి. ఆ. స్త్రీ. (ప్రపంచమంతయు జలమయమైనపుడు విష్ణువు మధుకైటభులను చంపఁగా వారిమెదడు భూమాయమయ్యెను అని పురాణప్రసిద్ధి.) మేదిని,భూమి. (ఇట్లే: దైత్యమేదజ మొ.)

దైతేయుఁడు. సం. వి. అ. పుం. - దితిసంతతివాఁడు- రాక్షసుఁడు.

దైత్య. సం.వి.ఆ. స్త్రీ. ౧. సుర, కల్లు. ౨. మురయనుగంధద్రవ్యము‡.

దైత్యగురువు. సం.వి. ఉ. పుం-రాక్షసగురువు - శుక్రుఁడు. (ఇట్లే: దైతేయగురువు మొ.)

దైత్యదేవుఁడు. సం.వి.అ.పుం. ౧. వరుణుఁడు. ౨. వాయువు. (విల్యమ్స్.)

దైత్యనిషూ(సూ)దనుఁడు. సం. వి. అ. పుం- దైత్యులను చంపినవాఁడు- విష్ణువు.

దైత్యమదనము. సం. వి. అ. పుం. కందరు‡.

దైత్యమేదజము. సం.వి. అ. పుం. గుగ్గిలము‡.

దైత్యయుగము. సం. వి. అ. న. దేవయుగమునకువలెనే దేవమానమున పండ్రెండువేలసంవత్సరములపరిమితి కలకాలము, రాక్షసయుగము.

దైత్యారి. సం. వి. ఇ.పుం.-దైత్యులకు శత్రువు - ౧. విష్ణువు. ౨. వేలుపు.

దైత్యాహోరాత్రము. సం. వి. అ. పుం. దైత్యులపవలు రాత్రియు.(ఇది మనుష్యమానముచే సంవత్సరము పరిమితి కలది.)

దైత్యుఁడు. సం. విణ. (అ. ఆ. అ.)౧. దితిసంబంధమైనవాఁడు. ౨. దితిసంతతివాఁడు. వి. అ. పుం. తొలివేల్పు, రాక్షసుఁడు, అసుర.

దైత్యేజ్యుఁడు. సం. వి. అ. పుం. దైత్యగురువు, శుక్రాచార్యుఁడు. (వాచ.)

దైనందినప్రళయము. సం.వి. అ.పుం. బ్రహ్మయొక్క ప్రతిదినముతుదను లోకములకు కలుగు ప్రళయము.

దైనందినము. సం.విణ. (అ.ఈ.అ.) ప్రతిదినము కలుగునది; ప్రతిదినము నుండునది.

దైనము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. దినమందుండునది. ౨.దినసంబంధమైనది. ౩. దీనసంబంధమైనది.

దైనిక. సం. వి. ఆ. స్త్రీ. దినభృతి, దినబత్తెము.

దైనికము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. దినమున నుండునది. ౨. దినమందలిది.

దైన్యము. సం.వి. అ. న. ౧. దారిద్ర్యాదులచేతఁ గలుగుదురవస్థ, దీనత్వము, ౨. పేదఱికము. ౩. దుర్బలత్వము. ౪. నీచత్వము, హైన్యము.

దైర్ఘ్యము. సం. వి. అ. న. దీర్ఘత్వము, నిడుపు.

దైలువాఱు=దైవాఱు.

(అతిశయించు, అధికమగు)

ఉ. ఏమితపం బొనర్చితిమొ యేసుకృతం బొన
రించినామొ యే,నోములు నోచినారమొ
మనోరథముల్ మది దైలువాఱఁగా ...
వేంకటాచల,స్వామినిఁ జూడఁ గఁటిమి...
ఘటికా. ౨. ౧౯౦.

దైవకృతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. దైవముచే చేయఁబడినది. ౨. మనుష్యకల్పితము కానిది,స్వాభావికము.

దైవకోవిద. సం. వి. ఆ. స్త్రీ. దైవజ్ఞ,సోదె చెప్పునాఁడుది.

దైవకోవిదుఁడు. సం. వి. అ. పుం. దైవజ్ఞుఁడు, జోస్యుఁడు.

దైవగతి. సం. వి. ఇ. స్త్రీ. దైవముయొక్క పోక,అదృష్టము వర్తించుమార్గము; శుభాశుభ ఫలములు కలుగువిధము.

దైవజ్ఞ. సం. వి. ఆ. స్త్రీ. ౧. సోదెకత్తె,సోదె చెప్పునది. ౨. గృహగోధిక, బల్లి. (శే. ర.)

దైవజ్ఞుఁడు. సం.వి.అ.పుం.౧. జోస్యుఁడు, జ్యోతిశ్శాస్త్రము తెలిసినవాఁడు. ౨. త్రికాలవేది, భూతభవిష్యద్వర్తమానములు ఎఱిఁగినవాఁడు.

దైవతంత్రము. సం. విణ. (అ. ఆ. అ.) దైవమునకు లోనయినది, దైవాధీనము. వి. అ. న. దైవముయొక్క తంత్రము.

దైవతము. సం. వి. అ. న. ౧. దేవత,వేలుపు. ౨. దేవతాసమూహము.

దైవతాయతనము. సం. వి. అ. న. కోవెల, దేవాలయము.

సీ. ఉపవాస ముండి సముత్సుకుం డై దైవతా
యతనమున నారేయి గడపి.ద్వా.౭.౧౨౩.

దైవత్యము. సం. విణ. (అ. ఆ. అ.) దేవతనిమిత్తము ఉద్దేశింపఁబడినది. (ఇది అగ్ని మొ. పదములు పూర్వమందుఁ గలిగియే యుండును.)

వ...గోపాలదేవుండు దేవేంద్రదైవత్యం బగు
సాయకం బేసిన. హరి. ఉ. ౪. ౧౪౦.

వి. అ. న. దేవత.

దైవదీపము. సం=దేవదీపము.

దైవదుర్విపాకము. సం. వి. అ. పుం. దైవము దుష్టముగా పరిణమించుట, దౌర్భాగ్యము, దురదృష్టము.

దైవపరుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) అన్నియు అదృష్టముచేతనే కలుగు నని తలఁచి యత్నింపక యుండువాఁడు.

దైవప్రశ్నము. సం. వి. అ. పుం. ౧. శుభాశుభకర్మఫలము తెలియఁ గోరుట. ౨. జోస్యము. ౩. ఆకాశవాణి; ఉపశ్రుతి. (సోదె అని కొందఱు.)

దైవము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. దేవసంబంధమైనది. ౨. దేవునినుండి వచ్చినది.

http://telugutthesis.com

౩. ఆకాశమునఁ బుట్టినది. వి. అ. పుం. జ్యోతిష్టోమాదియజ్ఞమునందు యథావిధిగాఁ దత్కర్మము నడపినఋత్విజుని అలంకరించి కన్య నిచ్చి చేయువివాహము. న. ౧. భాగ్యము, అదృష్టము. ౨. దేవత, వేలుపు.

గీ. ఆరమాసతిరూపరేఖాతిశయము,వర్ణనము సే
యఁ దరమె యెవ్వారికైనఁ, గాంచినప్పుడె
చిత్రతఁ గాంచె సకలదైవదానవరాజి చి
త్రంబు గాఁగ. దశా. ౨. ౨౪౫.

శ్లో: అపిస్విదన్యేచ నిజాత్మదైవమనన్యవృత్త్యావి
సమనువ్రతా యే. సం.భాగ. ౩.౧. ౩౪.
(ఆత్మనఃదైవం=శ్రీకృష్ణం.వ్యాఖ్యా.)

౩. దైవతీర్థ మగుఅంగుళ్యగ్రస్థానము, దైవతర్పణస్థానము.

దైవయుగము. సం=దేవయుగము.

దైవయోగము. సం. వి. అ. పుం. ౧. జన్మాంతరకర్మఫలము కూడుట, శుభాశుభకర్మము ఫలించుట. ౨. దైవమువలన కలిగినయోగము.

దైవలేఖకుఁడు. సం. వి. అ. పుం-జాతకము ననుసరించి త్రికాలఫలము వ్రాయువాఁడు - జోస్యుఁడు, దైవజ్ఞుఁడు.

దైవవశము. సం. విణ. (అ. ఆ. అ.) దైవాధీనము. వి. అ. పుం. న. ౧. దైవశక్తి. ౨. దైవాధీన మగుట.

దైవవాణి. సం. వి. ఈ. స్త్రీ. ౧. ఆకాశవాణి, ౨. సంస్కృతభాష.

దైవవిదుఁడు. సం. వి. ద్. పుం. దైవజ్ఞుఁడు.

దైవహతుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) అదృష్టముచే వంచితుఁడు,దురదృష్టవంతుఁడు.
ఇట్లే: దైవహతకుఁడు.

శ్లో: ప్రాయో గచ్ఛతి యత్ర దైవహతకస్తత్రై
వ యాంత్యాపదః. సం.భర్తృ. నీతి.౮౫.

దైవహీనుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) అభాగ్యుఁడు, దురదృష్టవంతుఁడు.

దైవాకరి. సం. వి. ఇ. పుం-దివాకరపుత్త్రుఁడు - ౧. శని. ౨. యముఁడు. ౩. సుగ్రీవుఁడు. ౪. కర్ణుఁడు. ఈ. స్త్రీ. యమునానది.

దైవాత్యయము. సం. వి. అ. పుం. ౧. ఉల్కాద్యుత్పాతములవలనఁ గలుగునాశము. ౨. అదృష్టముయొక్కనాశము. ౩. దైవము నతిక్రమించుట.

దైవాధీనము. సం. విణ. (అ. ఆ. అ.) దైవమునకు లోనయినది, దైవవశమైనది.

దైవాయత్తము. సం=దైవాధీనము.

దైవాఱించు. స. క్రి. (√దైవాఱు.) పొంగి పొరలునట్లు చేయు.

క. అవమానవైర లనియెడి, యవనిజములఁ బెఱి
కివైచి యభిమానమునం,దివిరితి దైవాఱిం
చితి, భువనముల ననింద్యకీర్తిభూమామృత
ముల్. భా. రా. యు. ౨౩౩౬.

దైవాఱు=దయివాఱు, దైలువాఱు.అ. క్రి. ౧. అతిశయించు, అధికమగు.

ఉ...కింక దై,వాఱఁగఁ బట్టె బిట్టు దితిపట్టి
నృసింహుఁడసహ్యతీవ్రతన్. నృసిం. ౫.౯౫.

ఉ. జోఱున వర్షము ల్గురియ సువ్రతుఁ డాచిఱు
తొండనంబి దై,వాఱెడుభక్తిఁ బెట్టు శివభ
క్తుల కర్థిఁ జతుర్విధాన్నముల్. హర.
౨. ౩౧.

క...కొమ్మ మెకపుఁబోటరి యత్త్వావునఁ దరలి
మెల్లమెల్లనఁ, జని యొకచో మిగుల సంత
సము దైవాఱన్. అచ్చ. రా.సుం. ౨౪.

౨. పొంగిపొరలు, పొరలు.

సీ. [illegible]మున రసము దైవాఱఁ గొలిచి,

http://telugthesis.com

కొమరుజంగఁబునకు నిచ్చెఁ గోర్కి దీఱ. హార. ౧. ౨౩.

మ...ఏసామ్యుఁ డైకొనఁ డేకానుక లిచ్చినం గొనఁడు గోర్కు ల్నిండి దైవాఱఁగన్. వసు. ౩. ౯౫.

ఉ. మీఱినయన్న శైలములమీఁద సమగ్రఘృతప్రవాహముల్, పాఱఁగ యానపాత్రముల భంగి నపూపము లొప్పె నెవ్వరున్, మాఱిడ నీక కన్దనియఖమాత్రఁగఁ బాత్రలయందు నిండి దైవాఱెఁ బదార్థసంఘములు భాతిగ నవ్విభుపెండ్లియామతిన్. భోజరా. ౪. ౧౦౨.

౩. ఒప్పు.

మ...భూవరసేనాజన మాయితం బగుచు దైవాఱెన్ రణోత్సాహతన్. చంద్రి. ౩. ౧౦౬.

జః దైవాఱించు.

దైవాహోరాత్రము. సం. వి. అ. పుం. దేవతలయొక్క రేయును పగలును, మానుషసంవత్సరము.

దైవి. సం. వి. ఈ. స్త్రీ. దైవవివాహపద్ధతిని పెండ్లిసేయఁబడినస్త్రీ. వి. న్. పుం. దైవజ్ఞుఁడు, జోస్యుఁడు.

దైవికము. సం. విణ. (అ.ఈ.అ.) ౧. దేవతలకు సంబంధించినది. ౨. దేవునివలన కలిగినది; దైవవశమున కలిగినది.

దైవోపహతుఁడు. సం= దైవహతుఁడు.

దైవ్యము. సం. విణ. (అ. ఈ. అ.) దివ్యము, దేవసంబంధ మైనది.

దైశికము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. దేశసంబంధ మైనది. ౨. ప్రదేశసంబంధ మైనది, స్థానికము.

దైశికుఁడు. సం. వి. అ. పుం. దేశికుఁడు, ఉపదేశించువాఁడు.

దైష్టికము. సం = దైవికము.

దైష్టికుఁడు. సం. వి. అ.పుం. ౧. దైవపరుఁడు, దైవమే కార్యసిద్ధికి హేతు వని తలఁచువాఁడు. ౨. దైవము కల దనుబుద్ధి కలవాఁడు.

దైహికము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. దేహభవము, దేహమున పుట్టినది; దేహమం దున్నది. ౨. దేహసంబంధ మైనది. వి. అ. పుం. ప్రాణిద్యూతము, కోడి పొట్టేలు మొద లగుజంతువులతో నాడుజూదము.

దొ

దొంకు=డొంకు. (చూ. దొంకెన.)

జః దొంకెన.

దొంకెన=డొంకెన. వి. (√దొంకు.) ఆయుధవిశేషము.

ద్వి. వడిగొని యడిదాన వైచి కందానఁ, దుదుచురాతులు గత్తిదొంకెనఁ బొడిచి, పోటుగంట్లనె కూలిపోవుసద్భటులు. ద్వి. హరిశ్చ. పూ. ౧౩౪ పం.

దొంగ. వి. (√దొంగు. త. తొంగన్.) ౧. చోరుఁడు.

రగడ. గురివెంద నదె గిలుబుకొనియెఁ బయ్యెరదొంగ, విరులఁ గరికుంభకుచ వెరఁజు మైయర గ్రుంగ. మనుచ. ౩. ౭౪.

సీ. ప్రామినుకులదొంగఁ బాతాళకుహరంబుఁ జొఱఁబాతి చీఱినచోఱ వీవ. పారి. ౧. ౪౯.

౨. అరఁటిపువ్వులలోపల నుండుగట్టికాఁడ.(శ. ర.-దీనిని 'దొంగవాఁడు' అని వాడుదురు.)

విణ. వంచకము, మోసపుచ్చునది.

ఉదా: దొంగనిద్ర:—ఇతరులను మోసపుచ్చుటకై నిద్రించుచున్నట్లు పండుకొనుట.

ఇట్లే: దొంగభక్తి.

సా. దొంగపడినఆఱునెలలకు కుక్క మొఱిఁగినట్లు. ⊛ See on page 405 left.

ఇది కొన్నిపట్ల విశేషార్థముల నిచ్చును.

ఉదా: దొంగకూడు=తన్నొరు లెఱుఁగకుండఁ బోయి కుడుచుకూడు.

దొంగగొడ్డు=దొంగమేఁత మేయుపసరము.

దొంగనేల = మోసము చేసి యపహరించిన నేల.

దొంగబీగము=మాఱుతాళము.

దొంగయూబి=క్రిందిలోఁతు తెలియకుండ మీఁద వ్యాపించియుండెడుబురద.

(ఇట్లే: దొంగయిసుక.)

దొంగప్రొద్దు=దొంగలు దొంగిలించుటకు అనుకూల మైనసమయము,అర్ధరాత్రము.

ఇట్లే: దొంగరేయి. (శ.ర.)

దొంగతనము. వి. (√దొంగ.) చోరత్వము, చౌర్యము, దొంగిలించుట.

గీ...విను మెంతవానికైన, దొంగతన మున్నయప్పుడె దొడరు భయము. దశా. ౧. ౨౬౨.

దొంగపని. వి. (√దొంగ.) చోరకృత్యము, దొంగతనము.

సీ. తడకద్రోపరి ముడివిడుపులు మఱి దొంగపని చుక్కవా లైనఁ బస్తుపారల. వేం. పంచ. ౪. ౨౪౦. (తాళపత్త్రప్రతిపా.)

దొంగమేపు. వి. (√దొంగ.) లంపు.

గీ. లంపు నా దొంగమేపు చెలంగు నభః౫. ఆం. భా. ౩. ౩౫.

దొంగటికము, దొంగరికము. వి.(√దొంగ.) దొంగతనము, చౌర్యము.

గీ. ద్రోహబుద్ధి నైన దొంగటికమునైన, సటలనైన సాహసమున నైన,సంపదధికుచేత సాధించి ధనమును, బడుగు కిచ్చి బాగుపడును వేమ. వేమన. ౩.౧౩౭.

క. రంగప్పసొమ్ము మేము తి,నంగను సుతులమయి పుట్టినారము నిజ [illegible] వలనను, దొంగటికంబులును నింతద్రోహము లెందుఁ. విప్ర. ౫. ౧౮.

మ. దురము స్వర్గము రాజబారము మఱిన్ దొంగరికము వైద్యముఁ, నరనాథాశ్రయ మోడబేరమును బెస్తంత్రంబు సిద్ధించినఁ, అరయఁ దొడ్డఫలంబు గల్గు ...కాళ. ౪. ౧౧౧.

దొంగలవైరి= వేఁటకుక్క కిడినపేరు.

చ...బెబ్బులులఁగండఁడు దొంగలవైరి...నాఁగఁజే, ర్లలరెడిసారమేయముల నత్తఱిఁ దెచ్చి రి కొండ నుద్ధతిఁ. ఇందు. ౨. ౫౯.

amend pp 404

సా:-దొంగను తేలు కుట్టినట్లు. దొంగలతల్లి యేడువ భయము.

దొంగసొమ్ము. వి. (√దొంగ.) దొంగ తెచ్చిన సొమ్ము.

శా...దొంగసొమ్ములకునై యిట్లేల ప్రాల్మాలితే. విప్ర. ౫. ౩౫.

దొంగిలించు= దొంగిలు, దొంగు. స. క్రి. (√దొంగిలు.) ముచ్చిలు, అపహరించు.

క. మరకతమయవజ్రమహాస్ఫురణ మెయిం దొంగిలించి పొదలినభంగిఁ. కు. సం. ౭. ౯౩౮.

సీ. సీధుపానక్రీడఁ జెంగల్వపూచాయ దొంగిలించెడుకన్నుదోయివాఁడు. పి.శకుం.౧.౫.

(ఇట ఔపమ్యవాచకము.)

దొంగిలు=దొంగు. స. క్రి. (√దొంగు - త. తొంగు.) దొంగిలించు, అపహరించు.

మ. జలజారాతి సఖీముఖామితకళాసౌభాగ్యలేశంబు దొంగిలి పోలేక పెనంగ నబ్జముతదంఘ్రిద్వంద్వముం దా సముజ్జ్వలరేఖాకృతిఁ జేరి యాత్తరుచి లంచం బిచ్చి తోపింపఁగా, నెలనిగ్గుల్ గనుపట్టె...చంద్రా. ౪. ౧౩౯.

http://telugutthesis.com

తన్వీవృత్తము. దూడలతోఁ గాపరులను గుహ లోఁ దొంగిలి దాఁచిన విధి సదలింపన్. అప్ప. ౪. ౨౩౬ పా.

క. వెంగలివై రాపాలఁతిన్, దొంగిలి తెచ్చితివి
చేటుత్రోవ నయో నీ, వంగడ మద్దారములు
కుల, యింగలమునఁ బడకమున్నె యిడు మిఁక
నైనన్. అచ్చ. రా. యు. ౧౧౪. రా. వి. ౩. ౧౧.

౨. వంచించు, మోసగించు.

ఉ. ఎక్కడి కేఁగుదెంచితి వహీనవిహార చికిత్స
నీవు నేఁ, జక్క నొనర్చెదం దెలుఁచఁ జంపితి
దొంగిలిము త్వదీయులన్, రక్కసులన్...
పాండు. ౫. ౧౦౩.

దొంగిల్లు. వి. బ. ఒకవిధ మగు నేత్రరోగము.

గీ. రెండుతుత్తంబులు...ఇట్టికపొడిఁ గూర్చి చాఁ
గనీట, నిమ్మపండ్లను వెన్నను నీరొనర్చి, యి
డిన దొంగిళ్ళుఁ బురుగుకా టుడిగిపోవు.
(చికి. చి. ని.)

గీ. బరణి నిడి కన్నులను బెట్టఁ బ్రబల మైన,
పురుగుకాటును దుర్మాంసపూరితములు, నీరు
పాటును దొంగిల్లు నిశ్చయముగఁ, దీఱు ననిరి
భిషగ్వరు లుక్కరి మలరి. (చికి. చి. ని.)

దొంగు=దొంగిలు, దొంగిలించు. స. క్రి. అపహ
రించు, ముచ్చిలు. అ. క్రి. (తె. ఒదుఁగు=దొంగు,
డొఁగు, డొగు.
~~డొంగు, డొఁగు. [illegible] అని శ. ర.~~)

జః దొంగ, దొంగతనము, దొంగపని, దొంగమేపు, దొంగటికము, దొంగసొమ్ము, దొంగిలించు, దొంగిలు.

దొండ. వి. (సం. తుండీ. ప్రా. తుఁడీర.) బింబిక, ఒకదినుసుతీఁగ.

సీ...అలరును దొండ యంచనఁగఁ దుండి.
ఆం. భా. ౨. ౬౦.

గీ. సకలదిశలకు శాఖోపశాఖ [illegible]
ఫలియించుదొండయుఁ బోలి ప్రబలి, యాత్మ
సంతతి పుత్రపౌత్రాదిబహుపరంపరల నొప్ప
వెలసె భర్తయును దాను. ప్రభా. ౧. ౧౬.

ఉ. సంతతి లేకము న్నతనిజాయ సభక్తిని సూ
ర్యసేవ య,శ్రాంతముఁ జేయఁగా నతఁడు
సద్విజుఁడై కలవచ్చి దొండచె,ట్టిఁతికినిచ్చి
బాల ఫలియించును నీకిది ప్రోదిచేసికొ, మ్మెం
తయునంచుఁ బల్కె ... ప్రభా. ౧. ౧౫.

జః దొండపండు, దొండముక్కువడు.

దొండపండు. వి. (√దొండ.) బింబఫలము.

సీ. నేరేడుపండులు నెలయూటిపండులుఁ గొం
డ మామిడిపండ్లు దొండపండ్లు. కాశీ. ౩.
౬౯.

గీ. పండి వాడినయలదొండపంటిపగిది, మొనసి
పరవట్లు వట్టి కెమ్మోవి దనరఁ, జెన్ను దఱిగిన
సొగసుతో విన్న నైన, దేవయానఁ గనుం
గొని తెగచి వగచి. యయా. ౩. ౮౩.

క. పగడము మంకెనవిరియును, జిగురాకును
దొండపండు చెందిరమును ...నీలా. ౨. ౨౨.

సా:-కాకిముక్కునకు దొండపండు కట్టినట్లు.

దొండముక్కువడు. అ. క్రి. (√దొండ.) దొం
డపండువలె గింజలకొన లెఱ్ఱఁబడు.

మ. బలుసుల్ పండెను దొండముక్కువడియెం
బ్రాసంగుఁజేల్ పోఁకమో, కల పూఁబాళల
తావిఁ గ్రోలి పొరలెన్ గాబేరదిగ్వాయు
వుల్. శివరా. ౪. ౧౯.

దొండి=తొండి. వి. ౧. చిల్లి, రంధ్రము.

సీ. జలజాతభవశివాదులు గూడ బ్రమయుట
దుర్గంధ మగునుచ్చదొండికె గద. వేణు. ౨౬.

సీ. తూ మనఁ దూఁటనఁ దూపర మనఁగను
దొండి నాఁ జిల్లి నాఁ దొలి యనంగ. ఆం.
భా. ౧. ౧౪౫.

౨. [illegible]గము, అఁడుగుటి.

http://telugutthesis.com

సీ. చినిఁగినదొండి బల్సేఁతకు వెఱచునా వెస
నూత్నబాలిక వెఱచుఁగాక. వేణు. ౨౪.

జ: దొండివోవు.

దొండివోవు. అ. క్రి. (√దొండి.) చిల్లిపడు, తూఁటుపడు.

సీ. పోర మాయుసు రేల పోసికొనెదవురా తో
రంపునీమేను దొండివోను. బిల్హ. ౨. ౬౪.

దొండు. వి. ఒకవిధ మగుచేఁప,మత్స్యవిశేషము.

గీ. మోర పక్కెర దొండును గూరముక్క,
పుల్లరుజు గెచ్చె గండెయు బొమ్మిడాయ.
హంస. ౪. ౧౭౭.

దొంతర=దొంతి. వి. (దొంతి+తరఁగ.)౧. ఒకదానిపై నొకటిఁ నుంచినవస్తువులవరుస.

గీ. దోర యన దొంతి యనఁగను దొంతర యన,
దనరు నుత్పంక్తి...ఆం. భా. ౨. ౩౪.

క. వెస లలనామణి బంగరు,వెసలలదొంతరలు
డించి వినయము మది కిం, పొసఁగఁగఁ
గంకణరవములు, పొసఁగఁగ నారసి రసా
న్నములు వడ్డింపన్. విజ. వి. ౨. ౧౫౨.

౨. పరంపర, వరుస.

క. సంతోషబాష్పధారలు, దొంతరగాఁ జూ
చి మ్రొక్కి తోయధివరసీ,మంతిని నాత్రి
జగద్వ్యాంతిని భాగీరథీస్రవంతినిఁ బొగ
డన్. విజ. వి. ౧. ౪౭.

గీ. సంతసంబునఁ బంటువలంతి వేల్పు, దొంతరగ
నన్నకతివేల్పువింత లెల్ల, మంతనంబునఁ
దలఁచుచు నంతఁ బొగిలి. నీలా. ౧.౧౦౧.

దొంతర(లు)గొను. అ. క్రి.(దొంతర+కొను.) దొంతులగు; సాంద్రమగు, దట్టముగా వ్యాపించు.

ష. (చంద్రికావర్ణనము.)క్ష్వే.పదతాడనంబు గా
వించుకించు వెలయాంధ్ర చరణనఖకాంతుల
పై దొంతరలుగొని...ఉ. రా. ౪. ౧౬౩.

దొంతరముద్దు. వి. (దొంతర+ముద్దు.) చుంబనభేదము.

గీ. ముద్దునాఁగను జుంబనం బొప్పుచుండుఁ, బొ
ల్చుచుండును దొంతరముద్దనంగఁ, దద్విశే
షంబు... ఆం. భా. ౨. ౧౭౦.

దొంతి=దొంతర. వి. (త. తొందిప్పు.) ౧. ఒకదానిపై నొకటిగా నుంచినవస్తువులవరుస, ఎత్తువరుస.

గీ. కుకవికృతులందు దోషంబు గుణముసేయు,
నేరఁ డది యట్లు దొంతులు నేరి నాయి,
దోర్పు నేర్పుఁగాకది యేమి నేర్పు నేర్పు.
కు. సం. ౧. ౨౯.

గీ. దోర యన దొంతి యనఁగను దొంతర యనఁ,
దనరు నుత్పంక్తి...ఆం. భా. ౨. ౩౪.

గీ. దొంతిబుఱ్ఱలచిక్కంబు పొంతఁ బెట్టి, వగలఁ
బొగిలెడువాని నిర్వాణి నెక్క, తరుణతా
పసిఁగాంచితి ధరణినాథ. దశకు. ౫. ౪౦.

గీ. అమ్మహాశక్తి రత్నపుబొమ్మరిండ్లఁ, బేర్చుఁ బ
న్నారుదొంతులఁబిసరుహాస, నాండభాండం
బు లీరీతి నుండ దొంతి,పేర్తు నని లోకమున
కుఁ జూపెడువసువున.వరాహ. ౬. ౮. భా.
రా. సుం. ౫౩౬.

౨. పరంపర.

ఉ. మాయలు డాయనీక యసమానత నత్యుప
మానమై మున్ని,ధ్యేయత భక్తితత్పరవిధేయ
మనం దగువిష్ణుతత్త్వమున్, బాయనిచూ
డ్కి సర్వసమభావనఁ గ్రాలెడుబాలు బాలి
శుం, జేయ నతండు నూవెఁ దనచెన్నఁటిమా
యలదొంతు లన్నియున్. నృసిం. ౪. ౧౪౧.

విణ. ౧. ఒకదానిపై నొకటిగా నున్నది,దొంతరయైనది.

క. కరసరసిరుహంబున నొక్కసరసిరుహం బమర
వదనసరసిరుహమ్మునన్,బరిమళవశమున నె

పిన,ధరణీధరతనయదొంతితా మరఁజూపెన్.
ఉ. హరి. ౫. ౭౦.

౨. అధికము.

ఉ. (లక్ష్మీదేవివర్ణనము.) క్రొం తని కాదు చాలఁ దొడుగుల్ మడుఁగుల్ గొడుగుల్ సువర్ణముల్, దొంతిగనుప్పతోఁ గలుగుతో మ్మిదియుం గొని యేఁటికేఁటి కీ,వంతుగ నా పెచే మననివారలు లేరు...ఘటికా.౧.౪౩.

క. మొదలఁ గుల మెల్లఁ ద్రుంచుట, యదయతి గురులయెడఁ గల్లలాడుట యది గా, కిదియు ను జేయఁ దలంచిన,గొద లే దీవేళ దొంతి కొల సిద్ధించున్. జై. భా. ౧. ౬౯.

సింగారపుదొంతి = శృంగారములపరంపరకుస్థానము.

ఉ...అందముల కన్నిటికిం దగుపట్టుఁగొమ్మ సిం,గారపుదొంతి యైనకులకాంత నయో యెడఁ బాయ నేర్తునే. శుక. ౧. ౬౪.

సొగసులదొంతి=సొగసులగని.

సీ. ముగుదలమేల్బంతి సొగసులదొంతి క్రొంబొగడపూబంతి యబ్బురపుటింతి. అచ్చ. రా. బాల. ౧౩౬.

క. ఇంతయుఁ గనికర మూనక, వంతల నిడి చనఁ గఁ దగునె వలిగొజ్జఁగపూ,బంతీ యింతీ సొగసుల,దొంతీ క్రొందుంటవింటిదొరమదదంతీ. రసిక. ౬. ౫౦. అచ్చ. రా. అర. ౯౯.

జ: దొంతర, దొంతరగొను, దొంతరముద్దు,దొంతిమన్నెవిభాళుఁడు.

దొంతిమన్నెవిభాళుఁడు. వి.(√దొంతి.)ఒకానొకబిరుదము.

వ...గజగంధవారణ గండగోపాల చలమర్తి గండరాయగజకేసరి దొంతిమన్నెవిభాళాది నానాబిరుదవిఖ్యాతుల...వాసిష్ఠ.౧.౧౦.

దొంద=దొందు², దొద్దు. విణ. (సం. తుందీ.) తుందిలుఁడు, స్థూలకాయుఁడు.

సీ. దొం దన దొందు నా దొద్దునా లంద నాఁ దుఁదిలనామ పై తోఁచుచుండు.ఆం.భా. ౨. ౧౨౦.

దొందడి. వి. (దొందు¹+దడి - సమ్మర్దము, సందడి అని శ.ర.) ౧. సంఘర్షము, రాయిడి.

ఉ...ఇద్దఱున్, దుర్జయశత్రుసైన్యములదొందడి నే మయిరొక్కొ...భార. ద్రో. ౪.౧౨౯.

క. వడిఁ బొదివి భీముఁ డార్చినఁ, జెడ విఱిగిన సేన నేమి సెప్పెదుఁ దనదొం,దడిఁ దాన చదిసె వెనుకొను,కడిఁదిమగలచేత గాసిగాదె నరేంద్రా. భార. కర్ణ. ౨. ౩౫౪.

క. ఎందఱు గంధర్వులు వడి, రెందఱు గుహ్యకులు మడిసి రెందఱు నృపసం,క్రందను లీల్గిరి యపు డా,దొందడి మితి మీఱి వారి తూపులు దొరఁగన్.కళా. ౫. ౯౭. హరి. ఉ. ౩. ౧౩౦.

౨. త్వర, వేగము.

ఆ. రాజుకొడుకుఁ జూచె రాజీవదళనేత్ర,రాజవదనఁ జూచె రాజుపట్టి, దొంగకాముఁ డంత దొందడిఁ జిగురాకు,వాలు వెఱికి యుఱికి వారి మొత్తె. భాగ. ౯. ౨౬.

వ...తమకంబుల గమకించుచు హురుమత్తున తూరి యంపఱలపరంపరల వెంపరలాడిన హుసి యని దొందడినిఁ బుళిందులు కఱకు మీఱిచుఱుకుఁజూపులు చూచి...ప్రబంధ. ౭౪౪.

విణ. సంకులము.

క. ఇందాఁక నీ వొనర్చిన,దొందడిపని మెచ్చ నేను దొడరి తిపుడు లా,వుం దాల్మియుఁ జూపిగదా యెందుఁ బొగడుగనుట నిలువు మించుక యాజిన్. హరి. ఉ. ౭. ౧౯౬.

దొందడించు. అ. క్రి. (√దొందు¹.)కలియు.

సీ. కరతాడనములఁ జగ్గవలపై లత్తుకచట్టలు

చఱిచినచాడ్పు దోఁపఁ, దెగి రాలుహార
మౌక్తికములు నక్షత్రబిందువు లేర్పఱుపరాక
దొండడింప. హరి. పూ. ౯. ౧౩౯.

దొండము. వి. (సం. ద్వంద్వమ్. ప్రా. దొంద.) ద్వంద్వరోగము, వాతపిత్తశ్లేష్మములలో నేరెండిటివల్లనైనను గలిగినరోగము.

సీ. ద్వంద్వరోగంబు నివ్వటిలు దొంద మనంగ
...ఆం. భా. ౨. ౧౨౫.

దొందు¹. వి. (సం. ద్వంద్వమ్.) జత. (శ.ర.)
జః దొందడి, దొందడించు, దొంబులిగొట్టు.

దొందు²=దొంద.
ఆం. భా. ౨. ౧౨౦.
జః దొందుమేను.

దొందుమేను. వి. (√దొందు².) మిక్కిలి స్థూలమగుశరీరము.

వ...కొందఱు దొందుమేనుల నిటునటు కదల
లేక చీనిపందులపొందికను రక్తార్ద్రవస్త్రంబు
లతోఁ బ్రాణాచారంబుల మెలఁకువ నొదిఁగి
...ప్రబంధ. ౬౮౮.

దొంపు. వి. ౧. చేను. (మళ్లవరుస అని శ. ర.)

సీ. లేఁతనివ్వరిదొంపు లేటిపిల్లల కింపు కాచియుం
డెడ నంచుఁ గదలెనోర్తు. కృ. శకుం. 3. 33.

౨. వేరుపురుగు కొఱుకుటవలన మోవు లెండుట. (శ. ర.)

దొంబర=దొమ్మర. (చూ. దొంబరి.)
జః దొంబరి.

దొంబరి=దొమ్మరి. వి. (దొంబర+ఇ-త. దొంపమ్. క. దొంభమ్=గడకట్టి చేయునాట్యము.) దొమరవాఁడు, గడకట్టియాడి జీవించుజాతివాఁడు.

వ...శంబరారి యనుదొంబరి విడంబంబునం దూ
ఱు నంబరంబునం బన్ని నవలయంబు లనం బొ
ఱుచునవలగ్నంబుల విలగ్నంబు లగునొడ్డె
[illegible]ంబుల...వరాహ.

దొంబులిగొట్టు. వి. (దొఁదు¹ + పులి + కొట్టు.) - వ్యతిరేక లక్షణచే - పిఱికి, భీరువు. (రెండుపులులను కొట్టువాఁడు అని శబ్దార్థము - శ. ర. - "దొంబులగొట్టు" చి. ని. ప్రా.)

గీ...పంద కోఁచ, పిఱికి దొంబులిగొట్టిన భీతుఁ
డభవ. ఆం. భా. ౨. ౨౨౧. (వావిళ్లప్రతిపా. "బొబ్బలగొట్టు" ప్రాఁతప్రతిపా. "దొబ్బలగొట్టు" వ్రాఁతప్రతిపా.

సీ...సమరభీరువునకుఁ బేళ్లగుఁ బాఱుఁబోతుపిఱికి.
గీ. కోఁచ పందయు దెబ్బలుగొట్టన ...
వేంక. మాన. ౫౭. "దొ(బ్బ)లగొట్టు" వ్రాఁతప్రతి, బ్రౌ. పా. - "దొబ్బల = పిఱికి, గొట్టు = పిఱికి. అని పర్యాయపదములుగా బ్రౌ. క. చను భీతుఁడు కోఁ చనఁ బం, దవ దెబ్బలగొట్టు పిఱికి యనఁ బాఱ్పోత, న్నను ...ఆంధ్రపదాకరము. నరవర్గము. ౪౦. ఇంకను విచార్యము.)

దొగ్గలి. వి. రక్తబాష్ప మనునొక మొక్క.
(బ. దొగ్గలులు, దొగ్గళులు, దొగ్గళ్లు.)

చ...దొగ్గలి పొన్నగంటి ద్వేదరి...హంస. ౪. ౧౩౨.

సీ...దొగ్గలి యన రక్తబాష్పాఖ్యయై ప్రబలుచుం
డు. ఆం. భా. ౨. ౬౩.

గీ. పెంటదొగ్గళ్లలోఁ గడు పంటి శష్పచలన
ములఁ గ్రుక్కు జీర్ణోతువుల...ఆము. ౬. ౧౩.

దొగ్గుడుకొను. అ. క్రి. వ్యాపించు.

వ...మంటల గెంటించి యగ్గి దొగ్గుడుకొన మొ
దలంటఁ బొదివి యొదవ నీకున్న యగ్గికోల
జగ్గు బొగ్గయ్యె నంత. అచ్చ. భా. ౫. ౯౬.

వ... గుజ్జంపుడెక్కల నెక్కొనుమిక్కిలిబుగ్గి
మింటు దొగ్గుడుకొని...అచ్చ. భా. ౫.

దొట్టదొట=తొటతొటు, దొడదొడ. వి. (నిష్పు

లు మొ.) రాలుటయం దగుధ్వని కనుకరణము.

చ. దోటదోట రాలు మి న్నవిసి తోరపునిప్పు
లవాన లొక్కటన్. సానందో. ౨.౫.

ద్వి...కన్నులను,దోటదోట నిప్పులు దొఱఁగ
హు మ్మనుచు. ద్వి. నల. ౨. ౬౩౮.

దోడదోడ. వి. (త. తోడతోడ.) ౧.(నీరు మొ.) కాఱుటయం దగుధ్వని కనుకరణము.

ద్వి. దోడదోడ నోట నెత్తురు గ్రక్కుకొనుచు.
రం. రా. యు. ౩౭౫ పా. ౨ పం.

౨=దుడదుడ.

చ. దుడదుడ మంచె యెక్కి నొకదొడ్డమిటా
రపుఁ గమ్మకూఁతురున్, దోడదోడ మంచమె
క్కి నొకదొడ్డమిటారపురెడ్డికూఁతురున్.
వీథి. ౩౦.

విణ. దోడదోడయనుధ్వని కలది.

క. ఉడువీథిఁ గొండశిలపైఁ, బిడుగెగసినవడువు
దోఁప బిట్టెగసి వడిన్, బెడతల గుప్పునఁ
దన్నినఁ, బడియెం దోడదోడలు గాఁగఁ బది
మకుటంబుల్. రామా. ౭. ౨౮౩.

దోడవ. విణ. (త. తోడువ్వై=కొండీఁడు.) నీచుఁడు.

క. మగక్రోఁతి యైనదోడవకుఁ, దగునే కన్నియ
నొసంగ ధరణీశునకున్. షోడ. ౭. ౯౦.

దోడిదోడి=దుడిదుడి. వి. ౧. జనులు వేగముగా నడచుటయం దగుధ్వని కనుకరణము.

క. దోడిదోడి వెడలెదుమీ రెక్కడ పోయెద
రెవ్వ రేమికార్యం బని నేనడిగిన నూరక
దురదుర, నడిచిరి నామాట విని వినని చంద
మునన్. వరాహ. ౧౦. ౮౧.

చ. బడలినమోము గువ్వగుమిపట్టులఁ బాఱెడు
చూపు మించఁగా, దోడిదోడి నూడిగంపుఁ
వెగతోఁ జనియెన్ మముఁ జూడఁ డేమి
యున్. శివల. ౩. ౭౫.

౨. (పిడుగు మొ.) పడుటయం దగుధ్వని కనుకరణము.

సీ. పెల్లుగాఁ బెటిలు పెకిల్లున మ్రోయుచుఁ బిడు
గులు దోడిదోడిఁ బడియెఁ జదల. ద్వా.
౧౦. ౪౫.

దొడ్డ=దొడ్డు. విణ. (క. దొడ్డ.) ౧. పృథువు, గొప్పది.

ఆ...పెను పేరు బలు దొడ్డు, దొడ్డ వలుఁద
నాఁగఁ దోఁచుఁ బృథువు. ఆం. భా. ౩. ౧౬.

గీ. సిడము నడిమికి వెసఁ ద్రుంచె వేఁదవాతి,
దొడ్డతూపునఁ గురుసేన దొంగలింప. భార.
భీష్మ. ౨. ౮౯. (నిశితమైన అని భావము.)

ఆ. పాప గానిదొడ్డపగ పుట్టె నిఁక నెట్టు, లిం
దుముఖిక్కిఁ జక్రి యెపుడు పుట్టు. భాగ. ౧౦
పూ. ౮౩.

గీ...కడు దొడ్డ లగుచుఁ, బొడమె మొగ్గలగము
లగ్గిబొబ్బ లట్లు. ఆము. ౨. ౫౬.

౨. శ్రేష్ఠము; శ్రేష్ఠుఁడు.

సీ...సాత్యకి వానిగుణము బాణాసనంబుఁ, దుని
మె నంతట వాఁడు దొడ్డకోదండంబుఁ గొని
శరంబుల నొంచె శినిమనుమని. ఉ. హరి.
౩. ౫౭.

గీ. సోమపితరులు తమలోన మేమ మేమ, దొడ్డ
వార మటంచు వాదునకుఁ జొచ్చి, రొదలు
చేయంగ...వరాహ. ౫. ౭౯.

గీ. అంబికయును నితం డెవ్వఁ డనుచు నడిగి,
యధిపుఁ డశ్వతరుండు గాఁడా యటన్న,
నీతఁడా యశ్వతరుఁడు సంగీతవిద్య, దొడ్డవాఁ
డఁట యనిన రుద్రుండు చెలఁగి. శివల. ౪.
౧౦౬. దశా. ౨. ౪౦౯.

౩. దుష్కరము, చేయరానిది; కష్టము.

చ. చలనవిహీనవృత్తి నడిసన్న పరాశరుఁ డాది
యైనయ, య్యలయలరాయివంటిహృదయంబు
లు నీరుగఁ జేయుబోయపు, విలుతున కెం
తదొడ్డపని వెన్నెల బిఱ్ఱునఁ గాసినంతలో,
పలన కరంగి పొంగుపసిబాలురచిత్తము.

http://telugutthesis.com

మెత్తచేయఁగన్. పాండు. ౫. ౨౧౨.

శా...ఇప్పరమపావనితపోధనంబులు డాసి గాసి
కోర్చి ప్రాణంబులు భరించుట దొడ్డనువా
రును...ఉ. రా. ౭. ౮౧.

౪. మహిమకలది; మనోహరమైనది.

చ...ఇన్నెలవు దొడ్డది మేనులు కంప మొందె
డిన్, నిలిచెద షేము పుష్పకము నిల్చినచో
నఘుకేంద్ర నావుడున్. ఉ. రా. ౫. ౨౧౧.

గీ. అట్టియజుపట్టి కెదురుగా నరిగి పురికిఁ,దోడు
కొనితెచ్చి రతనపుదొడ్డనగ రొక్కటి విడిది
చేసి తలఁప శక్యంబు గాని,యులుప వట్టించి
నిఖిలవంశతిలకుఁ డంత. చం. రా. ౩. ౧౦౫.

దొడ్డకొంచెము = ఎక్కువతక్కువలు.

సీ. దొడ్డకొంచెము లేక తుద నెట్టివరమైన నను
వున నిచ్చు...చిత్రభా. ౪.౧౨౦.

క. ఎక్కడిమగఁ డెక్కడిసఖు, లెక్కడినీయ
త్తమామ లెక్కడిచుట్టా, లిక్కలఁది దొడ్డ
కొంచెము, లెక్కింపకు మరునిహావళిం బడు
వేళన్. హంస. ౧. ౧౦౧.

దొడ్డవయసు = ప్రౌఢవయస్సు.

గీ. దొడ్డవయసున శీతాంశుఁ డొడ్డగిల్లెఁ, దఱపి
చంద్రాతపము నేల చఱచి కాయ. భీమ.
౨. ౪౬.

జః దొడ్డతనము.

దొడ్డతనము. వి.(√దొడ్డ.) గొప్పతనము.

క. మృగములు పదివే లుండఁగ, మృగయారతి
సొంపుఁ దెంపుమెయి నొకశాఖా,మృగవని
తమీఁదఁ జూపుట, తగవే దీన నగుదొడ్డత
న మేమి యొకో. భోజరా. ౫. ౯౦.

క. అంబుజభవాదివిబుధగ,ణంబులదొడ్డతనమెల్ల
వాకు వెనుక త,థ్యం బని చూపె ననంగా,
బింబాధర దొడ్డతనము పిఱుఁదున దా
ల్చెన్. వరాహ. ౬. ౧౦.

దొడ్డి. వి.(సం.ద్రోణీ.) ౧. పసులు మేయుబీడు.

శా...పలుదెసలం బొడవుగా నమర్చినబలితంపు
ములు వెలుంగులం గరంబు జతనంబు లై
యొప్పు పెనుదొడ్లం గ్రమంబునం బ్రమోదం
బున వేఁకువం బోఁకు మేసి వచ్చి... హరి.
పూ. ౫. ౧౪౨.

౨. (త. తొట్టి.) పెరడు; పసులకొట్టము, పసుల
సాల.

(వ్యవ.) మాదొడ్డిలో చాలపాఁదులు పెట్టినాము.

శా...తోఁట దొడ్డి గను లాప్తు ల్పాడఁ బంపం
దగున్. ఆము. ౪. ౨౪౫.

చ. కడఁక యొలర్ప దొడ్లకును గ్రంపలు వైచి
యు కొక్కనాఁటిలో ,నడరఁగఁ బ్రాఁతకాఁ
పు లయి రక్కడ గోపకుటుంబు లందఱున్.
హరి. పూ. ౬. ౨౫.

సీ. పండినపెరటికల్పకము వాస్తవ్యుండు దొడ్డిఁ
బెట్టినవేల్పుగిడ్డి కాఁపు. మనుచ. ౧. ౬౬.

సా: దొడ్డిఁడుగేదెలను దొంగలు తోలుకొనిపో
వఁగా గొడ్డుగేదె శ్రీమహాలక్ష్మి యైనట్లు.

౩. ఇల్లు. (చూ. దొడ్డివేల్పు.)

జః దొడ్డికట్టు, దొడ్డికాళ్లు, దొడ్డికొను, దొడ్డిప
ట్టు, దొడ్డివల, దొడ్డివేల్పు.

దొడ్డికట్టు. వి. (√దొడ్డి-త.తొట్టిక్కట్టు.)నడుమ
బయలును చుట్టును కట్టడములును గల యిల్లు,
చుట్టుకోలారము.

సీ. దొడ్డికట్టుగ సాఁగి తొలఁగి పోవఁగ నీక
యచ్ఛభల్లములఁ బె ల్లార్చి తెచ్చి.పి.కవుం.
౪. ౬౯.

సీ. దొడ్డికట్టై యున్నతోరంపుటీరంబుఁ జొరఁ
జొప్పి వెనువెంటఁ దిరిగి తిరిగి. భా. రా.
అర. ౨. ౫౧.

గీ. అప్పు డసల్లకు డిగక మేఘాళి పొదువు,నచ
లములపైని దొడ్డిక ట్టగుమృగాలి, జాడ
చూపటె మీఁదిపర్జన్యధన్వి,నృపున కగుతెర

http://telugathesis.com

వేఁట యాయిత మనంగ. ఆము. ౪.౧౧౮.

దొడ్డికాళ్లు. వి. బ. (√దొడ్డి.) పంగటికాళ్లు, ఎడముగా నున్నకాళ్లు.

గీ. దొడ్డికాళ్లను నల్లనిచెడ్డమొడలు, గలిగి యత్యంతనీరసాకార యైన,కలహకంటకి నవ్వి ప్రకాంతఁ జూచి, భయము జనియింప ధారుణీపాలుదేవి. హరిశ్చ. ౪. ౧౬౭.

దొడ్డికాళ్లవాఁడు=పంగటికాళ్లవాఁడు, ప్రజ్ఞావు.

సీ...తోఁచును బ్రజ్ఞుండు దొడ్డికాళ్లవాఁ డన ...ఆం. భా. ౨. ౧౨౨.

దొడ్డికొను. అ. క్రి. (√దొడ్డి.) సెలవుకొను,నిండు.

ఆ. కోరికొమ్ము నీదుకోరిక యీడేఱ, నర్థి నిత్తు వలయునర్థ మనిన, విని విరించునకును వినతుఁడై ధర్మవ్రతుండు పలికె ముదము దొడ్డికొనఁగ. శేష. ౪. ౨౦.

దొడ్డిపట్టు. వి. (√దొడ్డి.) గోష్ఠస్థానము.

గీ. దొడ్డిపట్టుల నిల్వక త్రోవ నెవరి, నెదిరి కొమ్ములఁ గ్రుమ్ముచుఁ గదిసి కోడె, తఱపులను బొడ్చుచును వడిఁ దవిలి ఱంకె, లిడుచుఁ బొగ రెక్కి యుక్కున నడరి రెలమి. నీలా. ౨. ౪౩.

దొడ్డివల. వి. (√దొడ్డి.) వేఁట కుపయోగించు నొకవిధ మైనవల, జాలవిశేషము.

వ...గాలిఁ బరికించి దిగువదెస దొడ్డివల పన్ని ...మనుచ.౪.౩౮.

గీ. లేటివలలును...నవదండవలలు దొడ్డివలలుఁ బందిటివలలును...యయా ౧.౩౭.కాళ్.౩.౪౬.

దొడ్డివేల్పు. వి. (√దొడ్డి.) ఇలువేల్పు,కులదైవము.

సీ. గెలుపు పేరువజీరుఁ గినిసినకప్పమైదువరాచ సెంచు మాదొడ్డివేల్పు. ప్రబంధ. ౧౬౦.

దొడ్డు=దొడ్డ. విణ. ౧. పెద్దది, అధికము.

తరళము...ఆద్య సన్నము దొ[illegible] రణకార్యరూపము లైన యీసకలంబు నీ, కదుపులోనిది గాదె పాపఁడఁ గాక నేమని యెవ్వఁడన్. భాగ. ౧౦. పూ. ౫౧౭.

౨. శ్రేష్ఠము, ప్రశస్తము; శ్రేష్ఠరాలు.

చ...క్షణభంగుర మై చనుమేటిభాగ్యముం, దలఁతురె దొడ్డుగా జగతిఁ దావకభక్తులు మానసంబులన్. చెన్న.౪. ౧౦౧.

వ. అనిన విభుండు లోకాపవాదంబునఁ గళత్రాభిమానంబు విడుచుట దొడ్డు గా దని మాట జవదాఁటక యిప్పరమపావని తపోవనంబులు డాసి... ఉ. రా. ౭.౭౧.

శా. నన్నే పాయఁడు రాత్రులం దివములన్ నన్నేకృపం జెందెడిన్, నన్నే దొడ్డుగఁ జూచు వల్లభలలో నాథుండు ... భాగ. ౧౦ ఉ. ౨౨౪.

౩. దుష్కరము, అసాధ్యము; కష్టము.

గీ. గోపసూనులఁ గ్రేపుల గోధనములఁ, గమలజుఁడు దాఁచి సత్యలోకమున నున్న, నపుడె ప్రతిసృష్టి యొనరించె నాప్తుఁడైన, క్రీడి బ్రతికించు టేదొడ్డు కేశవునకు. జై. భా. ౮.౭౫.

మ. దుడుకుల్ మీయెడ నిన్ని సల్పెదుపలాదుం గైదువుం బంపి యిప్పుడె దండించుట దొడ్డు గా దయినచోఁ బొల్పోవు నీయంచత, త్రడిరాహుత్తునిమాటచెల్లుబడి ... చం.రా. ౨. ౩౫.

మ. పడఁతీ తల్లిని దండ్రిఁ జంపుట తృణప్రాయంబు తోఁబుట్టులన్, మఱియం జూచుట లెక్క గా దనిన జన్మజ్ఞాతికీటంబులన్, గడపం బూనుట నాకు దొడ్డె ... ప్రబోధ. ౨. ౬౮. ~~రాజశే. ౯. ౨.~~

వి. ౧. మాలిన్యము, మురికి.

ఆ. పాదమునను గురునిముఖ్యకరణచేత, తొమ్మిదిస్థలముల దొడ్డు వాయ...వేమన. ౧. [illegible]

౨. ఆధిక్యము.

మత్త. మీర లున్నెడ కేఁగుదెంచితి మేలు మీకొకఁ డెద్దియేఁ, గోరి చేపెద నందు దొడ్డును గొంచెముం దలపోయకుం, డేరి కిందు నసాధ్యమైనది యిత్తు నుత్తములార ... నా. పంచ. ౧. ౪౬౫.

దొడ్డుకొంచెములు=హెచ్చులొచ్చులు.

గీ. దొడ్డుకొంచెంబు లున్నవే దొరవు నీక, టాక్షమున కెవ్వఁ డైనచో నాశ్రయింపఁ, గదిసి రక్షించుటయె నీకుఁ గలగుణంబు, రఘుకుల క్షీరనిధిచంద్ర రామచంద్ర. ఉ. రా. ౭. ౧౫.

వ. మఱియు ననేకవిధంబు లగుదురితంబు లాచరించినపురుషాధములదొడ్డుకొంచెము లరసి మద్వాక్యోల్లంఘనంబు గాకుండ...సానందో. ౨. ౩౪ పా.

జ: దొడ్డుకఱ్ఱ, దొడ్డువాఱు.

దొడ్డుకఱ్ఱ. వి. (√దొడ్డు.) పెద్దచాఱ.

ద్వి. అడ్డంపుముక్కఱ యసియాడునడుము, దొడ్డుకఱ్ఱలచీర తూఁగుఁబయ్యెదయు. పండితా. దీక్షా. ౪౫ పా.

దొడ్డువాఱు. అ. క్రి. (√దొడ్డు.) అధికమగు. (శ.ర.)

దొత్త. విణ. వ్రేలాడునది. (శ.ర.)

దొత్తు. స. క్రి. తన్ను.

ద్వి. భోరునఁ దాటి తెప్పున నెత్తి దొత్తి, క్రూరత మెదడు ముక్కుల గ్రుచ్చి మ్రింగ. అ. మ. క. ౫. ౨౨౩ పా. ౨ పం.

దొద్ద. వి. కొల్ల, దోఁపిడి.

సీ. తొలఁగి పొం డడియాస దొద్దకుఁ జొచ్చినఁ దల లేఱి యుర్వికి బలి యొనర్తు. భార. మా. ౧౭౫.

ద్వి. అద్దిరా మేలు వో హరహర యిదియు, దొద్ద వో తనకు నీతోడికూటంబు. పండితా. పురా. ౧౧౪ పా.

జ: దొద్దకత్తె, దొద్దకాఁడు, దొద్దగొను, దొద్దయిచ్చు, దొద్దలాడు, దొద్దలువుచ్చు, దొద్దలుసేయు, దొద్దవోవు.

దొద్దకత్తె. విణ. (√దొద్ద.) కొల్లపెట్టునది. (శ. ర.)

దొద్దకాఁడు. విణ. (√దొద్ద.) కొల్లపెట్టువాఁడు.

గీ. అచ్చెరువు నొంద మేడలు సొచ్చి యార్చు, దొద్దకార్లచేఁ బడిపోయెఁ దూర్పుదిక్కు. ఉ. హరి. ౩. ౩౪.

దొద్ద(లు)గొను. స. క్రి. (దొద్ద+కొను.) కొల్లగొను, దోఁచు.

గీ. తక్కఁగలయింతిగముల నాదస్యు లడరి, పట్టుకొని యేచి వీ డెల్ల బన్నపడఁగ, దొద్దగొని...భార. మా. ౧౭౭.

సీ. చనుదోయి యలకలు జక్కవకవపొందుఁ దుమ్మెదచాయలఁ దొద్దగొనఁగ. కేయూర. ౪. ౧౩౪. (ఇట ఔపమ్యవాచకము.)

ద్వి. అలరుచు భూమీశుఁ డందఱ నొక్కయిలు సొర నడిపించి యీశుగాదియల, దొద్దలు గొన్నయాద్రోహుల కింత, పెద్దగా దనిపొంగి తద్దఁ గోపించి. పండితా. పురా. ౯౬పా.

దొద్దయిచ్చు. స. క్రి. (√దొద్ద.) కొల్లగానిచ్చు, అంతయు నిచ్చు.

సీ. శశిరవిగ్రహజపస్నానాదికము లెల్ల దొరల వాకిండ్లకే దొద్దయిచ్చి. ఆము. ౬. ౯౯.

దొద్దలాడు. స. క్రి. (దొద్దలు+ఆడు.) కొల్లగొట్టు, కొల్లలాడు.

మ. కరమూలంబున మించుఁ బొంచు లిడి కాంతుం గ్రోలుఁ గప్పూరముం, గురు లర్థిం గబళించు వాతెఱ మెఱుంగుల్ దొద్దలాడుం

ఋయో, ధరకుంభంబుల నెక్కు డిగ్గు మెలు
పొందం నీవి కల్గుం దలో, దరిన్నాభీనవదీ
ర్ఘికం బొలుచు సద్ధాత్రీశచూడక్కల్ వె
సన్. కేయూర. ౪. ౧౪.

దొద్దలువుచ్చు. స. క్రి. (√దొద్దలువోవు.) కొల్లపుచ్చు.

ఉ. నిద్దము లైనభూషణమణిప్రకరద్యుతు ల
న్నిదిక్కులం, దొద్దలువుచ్చి తల్లిచనుదో
యి నడిం దలకట్టు మించఁగా, ముద్దులు
చూపుచుం బసిఁడిముద్దగతిం దొడమీఁద
నాడునా,ముద్దుగణేశునిం దలఁచి మ్రొక్క
ద నీకృతికార్యసిద్ధికిన్. ద్వా. ౧. ౫.

దొద్దలుసేయు. స. క్రి. (దొద్దలు + చేయు.) కొల్లగా నిచ్చు, అంతయు నిచ్చు.

ఉ. పెద్దల సర్థులన్ హితులఁ బెద్దగ నందఱఁ
గూర్చి యర్థమున్, దొద్దలుసేసె దానినిర
తుం డనఁ బైకము సిక్క కుండఁగన్. ద్వా.
౩. ౯౮.

దొద్ద(లు)వోవు. అ. క్రి. (√దొద్ద.) కొల్లపోవు. (శ. ర.)

దొద్దు=దొంద. ఆం. భా. ౨. ౧౨౦.

దొన¹. వి. (సం. తూణం. ప్రా. తోణో.) అమ్ముల పొది, తూణీరము.

గీ. గుహునిపై... నెఱయ బ్రహ్మాండకుహరం
బు తెఱపి యెల్ల, దొనవిధమ్మున నమ్ముల
తూఁటుకట్టె. కు. సం. ౧౨. ౯౨౦.

గీ. ఇట్టియేఁ దేర గడపంగ నేఁడు నుతికి, నె
క్కు గాండీవ మెత్తెఱ నెక్కువెట్టి, రెండు
దొనలును బూని కిరీటి యనికి, వచ్చు నేఁ
డెల్లి యెందుఁ బోవచ్చు మీకు. భార. ఉ
ద్యో. ౨. ౧౩౦.

గీ. తొల్లు దెగ రావణాదిశాత్రవులయాండ్ర,
త్రొల్లు తెగు నిట్టు లనెడుచందమున నంత,
మరలి దొన చొచ్చె రఘువీరవరశరంబు,శర
ము దొన చేర ఔఁదు నైజంబు గాదె.
రామా. ౫. ౨౯౯. భాను. ౩. ౨౯.

దొన². (సం. ద్రోణీ. ప్రా. దోనీ.) ౧. కొండమీఁదిగుంట, నీటితోఁ గూడిన కొండమీఁది పల్లము.

ఆ. దుర్గమంపుఁజోటు దొనదొన గుహగుహ,
యాదిగాఁగ నెందు నరసియరసి. భార. విరా.
౩. ౭౨.

సీ. గొజ్జంగిపూఁబొదల్ గుబియంగఁ బటికంపు
దొనల నిండినయట్టితుహినజలము. మను చ.
౨. ౫౫.

మ. అని యూరార్చి కుమారుఁ గొంచుఁ జని
వే యమ్మీననాథుండు చల్లనిచెంగల్వదొనం
దనూరుధిర మెల్లం దోమి నీరార్చి... సా
రంగ. ౩. ౧౯౪.

౨. (సం. ద్రోణః.) చెఱువు; మడుఁగు.

ద్వి. పనివడి మబ్బులోపలినీళ్లు నమ్మి,దొననీళ్లు
తెగఁ గొట్టుదురె వెఱ్ఱులైన. ద్వి. సారంగ.
౧. ౨౯ షా. ౧౦ పం.

చ. చలువవెలుంగు వేల్పులరసాయనపుందొన
పాలవెల్లిలో, మొలచినముద్దుపాపఁడు కుము
ద్వతివేఁడుకకాఁడు తమ్మిలోఁ,గిలిగలచంద్ర
బింబముఖికిన్ సయిదోడు చకోరభోజనం,
బులనెఱదాత చందురుఁడు పూర్వదిశాస్థలి
నొప్పె నయ్యెడన్. కవిరా. ౫.౧౭౦.

౩. ఈండ్రవాఁడు కత్తు లుంచుకొనెడు పొది, తోలుసంచి.

క. మోకను నిచ్చెనయును దా, టాకులబందం
బు మెత్త నగువడదోలున్,జో కగుకత్తుల
దొనయును, దూకంబునఁ బూని నిల్చెఁ దొ
య్యలియెదుటన్. సురా. ౫౭. (ఈండ్రవా
నికత్తిపిడి అని శ. ర.)

జః దొనయుప్పు.

దొనదొన. వి. (త. తొణతొణ.) ఈఁగలు ముసురుటయందగుధ్వని కనుకరణము.

ఆ. మురిసి మురిసి రాలె మునివ్రేళ్లు నడుముక్క, చదుకఁబడియెఁ జీము జాలుకొనియెఁ, దనువు మీఁద ముసరె దొనదొన నీఁగలు, వేగిరంబె పెద్దరోగమునను. వరాహా. ౯. ౭౯.

సీ. దొనదొన మనునీఁగతుట్టెలరూ పేఱుప డక క్రంపలను వ్రేలెడుగరుసులు. ఆము. ౬. ౧౭.

దొనయుప్పు. వి. (దొన² + ఉప్పు.) సంభరిదేశమందలి 'రుమ' అనుగనియందు కట్టెలవలనఁ గలుగు ఉప్పు, రౌమకము. చవుటియుప్పు అని కొందఱు. (శ. ర.)

దొన్నియ=దొన్నె. (త. తొన్నై.)

సీ. చేపట్టుఁ జేసి మ్రాల్చివర గల్గినచిగు రరఁటి యాకులదొన్నియల ఘటించి. ఘటికా. ౨. ౧౫.

దొన్నె=దొన్నియ. వి. (సం. ద్రోణీ. క. దొన్నె.) పత్త్రచషకము; నీళ్లుమొ. త్రాగుట కుపయోగించుదొప్ప.

గీ. పత్త్రచషకంబు దొన్నె దొప్పన మను భవ. ఆం. భా. ౨. ౨౪౪.

దొప్ప=డొప్ప. వి. ఆకులు మొదలగువానితోఁ గట్టినదొన్నె, పత్త్రచషకము.

సీ. నునుఁబోఁకపొత్తిఁ గుట్టినదొప్పగమితోడ రంభావిశాలపర్ణము పఱచి. ఆము. ౧. ౭౬.

మ. కులదైవం బని యల్కి పూసి గుడి ముగ్గుల్ వెట్టి కైసేయ లోపలికి బ్లెంగిలిమంగలంబు లగుదొప్పల్ రాఁ గతం బేమి ... కాళ. ౩. ౯౬.

సీ. ఆసనిడ్డన సేతనద్ది నిల్పినదొప్ప వైచప్ప రింతలపనసతొనలు. పాంచాలీ. ౪. ౫౯.

జ: దొప్పలుగట్టు.

దొప్పలుగట్టు. అ. క్రి. (దొప్పలు + కట్టు.) మడుఁగులుకట్టు.

క. తిరుఁగక విఱుగక యాభీ,కరమేఘము లాహవంబు గావింపంగా, సరి రెంటినడుమ నెత్తురు, దొరఁగెం బ్రవహించి నిండె దొప్పలు గట్టన్. వేం. పంచ. ౧. ౨౩౩.

దొప్పు. వి. (క. దొప్ప.) పడుట కొట్టుట మొ. వానియందగుధ్వని కనుకరణము.

ద్వి. విని రుద్రుఁ డతికోపవివశాత్ముఁ డగుచుఁ, దప్పక చూచుచుఁ దరణియు ధరణి, దొప్పునఁ బడి శివస్తుతులు సేయుచును. పండితా. దీక్షా. ౩౯ పా.

జ: దొప్పుదొప్పు.

దొప్పుదొప్పు. వి. (√దొప్పు. త. తొప్పుతొప్పు.) నోరు అడిచికొనుటయందగుధ్వని కనుకరణము.

క. వ్రేలెడువెండ్రుక లిరుగడఁ, దూలఁగఁ దల యూఁచు దొప్పుదొప్పున నోరుం, గేల నడిచికొను పెలవుల, లాలలు దొరఁగంగ నన్నలా యని యొఱలున్. ఉ. హరి. ౪. ౩౦౨.

దొబ్బ. వి. (త. తొప్పై.) ౧. మాంసఖండము, మాంసపుతునుక.

సీ. తారసించినచోట దారునఁ జొరఁబాఱి, యొకటి రెంటిని దొబ్బ లురల నడుచు. మనుచ. ౪. ౪౨.

ద్వి. బల్లిదుచేతిలోఁ బడినధనంబు, పిల్లివట్టిన దొబ్బ ప్రిదులక పోయె. ద్వి. హరిశ్చ. ఉ. ౧౩౦౭ పం.

౨. ఘనీభూతరక్తము, గడ్డకట్టిననెత్తురు.

సీ... దొబ్బ సాఘనీభూతరక్తంబు... ఆం. భా. ౨. ౧౩౨.

దండకము...కండలుఁ దొబ్బలుఁ మాంసముం గ్రొవ్వు నొండొంటఁ రాఁ దీయుచుఁ... దశా. ౮. ౨౩౨.

సీ. పాలసు దొబ్బల నుబ్బుపులుల పెనొబ్బబ్బలఁగ దలియుఁ బలుమాఱు గలఁగి పారల. యయా. ౪. ౨౨౩.

దొబ్బు=ద్రొబ్బు. స. క్రి. ౧. అపహరించు, దొంగిలించు.

(వ్యవ.) వాచేతిసంచి రైలులో నెవరో దొబ్బి వేసినారు.

౨. రమించు, సంభోగించు.

(వ్యవ.) అది వానిచేత దొబ్బించుకొనినది. (గ్రా.)

వి. బ. (ప్రా. దొబ్బోల్లో.) ఉపాలంభనము, నింద. ("దుబ్బోల్లో ఉపాలంభః" అని దేశీయ నామమాల.)

దొబ్బులుపెట్టు = నిందించి బుద్ధిచెప్పు.

(వ్యవ.) పెద్దవారు చిన్నవారిని దొబ్బులుపెట్టుటలో దోషము లేదు.

దొమ్మ. వి. పశురోగవిశేషము.

క. మేఁ తునుఁగు నెమరువెట్టదు, చేఁత యుడుగు ...ఈ తెఱఁగున నుండు దొమ్మ లెఱుఁగుడు పశులకు. (చికి. చి.ని.)

దొమ్మడోలు. వి. అశ్వగంధ, పెన్నేరు.

సీ. పెన్నేరసంగను బెన్నేరసంగను దొమ్మడోలనఁగను దోఁచు నశ్వగంధ...ఆం. భా. ౨. ౬౩.

దొమ్మర=దొంబర. వి. (తు. దొమ్మర = స్తంభము మీఁదను త్రాటిపైనను ఆడువాఁడు.) గడకట్టియాడి జీవనముచేయుజాతి.

ఉదా: దొమ్మరవాఁడు, దొమ్మరది. (శ.ర.)

ఱ: దొమ్మరి, దొమ్మరికొమ్మ, దొమ్మరీఁడు.

దొమ్మరి=దొంబరి. వి. (దొమ్మర+ఇ.) దొమ్మరవాఁడు, లఘువిద్యవాఁడు.

గీ. వెలయు దొమ్మరి యన లఘువిద్యవాఁడు. ఆం. భా. ౨. ౨౮౪.

వ. ...కొందఱు దొమ్మరులగుఱు తన సహహా యని బడిఁ దీఁగెలవెంబడి నెగఁబ్రాకువారును... ప్రబంధ. ౪౮౮.

దొమ్మరికొమ్మ. వి. (√దొమ్మరి.) దొమ్మరిసాని.

క. దొమ్మరికొమ్మఁ దగులొక్కని, ద్రిమ్మరె నను లోకనిందఁ ద్రెళ్లెద మిదె శీఘ్ర మ్మేను మరలి వత్తు నిజమ్ముగ నామాట నమ్మి చనుము...చెన్న. ౨. ౩౦౩.

దొమ్మరీఁడు. వి. (దొమ్మర+ఈఁడు.) దొమ్మరి.

సీ. అంతటు చామయ్య యనుదొమ్మరీలమేఁతరి తన వీడును దాను గదలి. చెన్న. ౨. ౨౦౩.

ఆ. దొమ్మరీనిలంజతోఁ గూడ దోసంబు, పాపి యైన మనసు పట్టరాదు. వేమన. ౨. ౨౪౧.

దొమ్మి. వి. (సం. తుములమ్.) ౧. అందఱు కలియఁబడి చేయుయుద్ధము, సంకులయుద్ధము.

ఉ. అంతులు మీఱి మిక్కిలిగ ఱాఁగతనంబున దొమ్మి చేసి దుర్దాంతపరాక్రమోన్నతులు దానవదైత్యులు వేల్పువెజ్జు ధన్వంతరి చేతి దుగ్ధమయవార్ధి సుధారసపూర్ణ కుంభముఁ, సంతనకట్టి పుచ్చుకొని చయ్యన నేఁగిరి నిర్విశంకతన్. భీమ. ౮. ౯౬.

ఉ. అంధకకాలకేయమహిషాదులు దైత్యులు బాహుశైలదర్పాంధులు గూడి యొక్క మొగమై వడి దొమ్మి యొనర్చి...హర. ౬. ౯౫.

౨. యుద్ధము, జగడము.

క. ఆయతభుజైకచక్రుం, డాయదుపతి దొమ్మిఁ గెలువ నడేరుఘరుని క్ష్వాలాయపచక్రపరం పర్వలో యన నుంగరపుఁగురులు ధూమవతికి

http://telugu117thesis.com

నలరుక్. ఆము. ౫. ౯.

ద్వి. మితితోడ నొసఁగుము మేకొన్నగాధి,సుతునిబుణం బెల్లఁ జొప్పడఁ దీర్చి, పొమ్మన్న దీవించి పోదు నీతోడ, దొమ్ములు రేఁపక దొసఁగెల్ల నుడిగి. ద్వి.హరిశ్చ. ఉ.౧౨౩౨పం.

సీ. నమ్మియున్నను గ్రమ్మి దొమ్మి సేయు నటంచు నెమ్మిరూపు సురాధినేత దాల్చె. ఉ. రా. ౩. ౧౪౧. కిరా. ౩. ౨౦.

౩. సమ్మర్దము, రాయిడి.

సీ. అలరుపుప్పొడికుమ్ము కెలనఁ జల్లుచుఁ గ్రమ్ము చలువతెమ్మెరదొమ్మి సొలసి సొలసి. సమీర. ౩. ౧౯.

సీ. వడిఁ జల్లులాడుచు జడియక నిలుచుచు దొమ్మిఁ బల్వు రొకర్తుఁ గ్రమ్ముకొనుచు. పరమ. ౪. ౧౦౭.

౪. సమూహము, గుంపు.

క. నెమ్మిగబా నడ తుమ్మెద, దొమ్మిగదా బెడఁగుఁగురులు తొలకరిమించుం,గమ్మికదా మెయి మరుదో, దుమ్మిగదా తగినచూపు తొయ్యలికి భళీ. కువల. ౩. ౨౯.

విణ. సంకులము.

సీ. వలకారిదొమ్మితేఁటుల నల్గడల రేఁపు మరున కందిచ్చు ముత్తరముతూపు. ప్రబంధ. ౨౨.

సీ. గ్రుచ్చి చేతుల మేను ముచ్చట్లు రాఁ జుట్టి దొమ్మియూర్పులతావి గ్రమ్మరించి. కవిక. ౪. ౧౬౬.

జః దొమ్మికయ్యము,దొమ్మిగూఁడు, దొమ్మిజగడము, దొమ్మిరేఁగు, దొమ్ములాడు.

దొమ్మికయ్యము=దొమ్మిజగడము. వి. (దొమ్మి+కయ్యము.) తుములయుద్ధము, సంకులసమరము.

ఉ...శ్రేద్రిమ్మరి దొమ్మికయ్యమున దిట్టతనం బతిపూరి మేసితో. దశా. ౨. ౪౧౩.

ఆ. ద్రుపదుపీటిలోన దొమ్మికయ్యము రేఁచె, బసులఁ బట్టి విరటుపట్టణమున [illegible] తనయుండు...జై.భా. ౧. ౯౭. ప్రబంధ. ౭౮౮.

దొమ్మిగూఁడు. అ. క్రి. (దొమ్మి+కూఁడు.) గుంపగు, కలియు.

గీ. తమ్మిపూమిద్దెగద్దెనైఁ గమ్మపిల్లు,నిమ్ముగా నిల్పియెమ్మెను గొమ్మ లెల్లఁ, గ్రమ్ముకొని పెక్కులాగుల దొమ్మిగూఁడి, పూజ లొనరించి యిట్లని పొగడి రపుడు. నీలా. ౩. ౩౭.

దొమ్మిజగడము=దొమ్మికయ్యము. వి. (దొమ్మి+జగడము.) తుములము, అందఱుఁ గలియఁబడి చేయుయుద్ధము.

వ...అనేకప్రకారంబులదొమ్మిజగడంబులఁ జిమ్మిరేఁగి యహర్నిశంబులు వింశతిదినంబు లెడతెగక...ఉ. హరిశ్చ. ౪. ౯౮.

దొమ్మిరేఁగు. అ. క్రి. (√దొమ్మి.) అందఱు నొకమాఱు పైఁబడు.

ఉ. అంతటఁ దర్కవిద్యలు వృథాతిశయంబున దొమ్మిరేఁగి యీ,జంత జగల్లయంబున విశంకటముక్తి ఘటించు నంచు నత్యంతముఁ బ్రేలుచున్నయది నాస్తికురాలిటుఁ బట్టి కట్టి బా,ధింతమటంచు నందఱు నతిత్వరితంబున వెంటఁ బట్టినన్. ప్రబోధ. ౫. ౯౬.

దొమ్ములాడు. అ. క్రి. (దొమ్ములు+ఆడు.) ౧. దొమ్మియుద్ధముచేయు (శ.ర.) ౨. పెనఁగులాడు.

ఉ...రోషముఖ్ ప్రణయసంభ్రమము న్మది దొమ్ములాడ...నరస. ౩. ౧౧౮.

దొయి=దోయి.వి.(సం.ద్వయి.)జంట,యుగ్మము.

క. ఇదె నీరాయనిఁ దెచ్చెద,నెద నుమ్మలికంబు మాని యెలనాఁగరో న్నెమ్మది నుండు మింకనని చే,యిదోయిన్ మొగిడిచి జోహారులిడి చనువెడలన్. అచ్చ. రా. సుం. ౧౭౩.

దొర. వి. (క. దొరె. త. తురై. దీనికి చివర [illegible] అనుపదములు కొన్ని ప్రయో

గములందు కాన్పించుచున్నవి.) ౧. ప్రభువు, రాజు; సామంతరాజు.

ద్వి. దొర మేలుకొనఁ డంచు దొరకొన్న చింతఁ, బరిచారకులు వచ్చి పతిసెజ్జ డాసి. రం. రా. అయో. ౧౨౮ పొ. ౧౫ పం.

చ. తిరిసినకూడు దెచ్చి నలుదిక్కుల బోడలు తిండి పెట్టఁగాఁ బెరిఁగినపొట్టతోడ నొక పేఁటపయిం దొరవోలె నెవ్వరిన్, సరకుగొనండు...ఉ. హరి. ౪. ౪౬.

క. కురుపతి పడవాళ్లం దగు,దొరలకడకు సత్వరముగ దురమునకు భటో,త్కరము ననువుసేయుటకైఁ, బరవసము దలిర్పఁ బనిచెఁ బారివముఖ్యా. భార. శల్య. ౧. ౯౫.

వ...నిశ్చేష్టితులై పడి యేమఱించి చనుతోడు చూపరిసోమరిదొరపోతులును ... రా. వి. ౭. ౩౨.

సీ. సామిసామి పరాకు చక్కనిరాచదొరయ్య దండాలు నీయడుగులకును. ఇందు. ౨. ౪౯.

౨. సేనాధిపతి, మొనగాఁడు, నాయకుఁడు.

ఆ. దొరలు వడిన సేన దూలక యవ్వీరుఁ,జుట్టుముట్టుటయును...భార. ద్రో. ౩. ౧౪౯.

క. కురుపాండవసైన్యంబుల,దొర లడియాలము లనొప్పుతో మెఱయ... భార. భీష్మ. ౧. ౨౪౬.

సీ. బలములు గెడసినఁ గలగుండువడుదొరల్ దొరలు ప్రెల్లినఁ బొదల్దూఱుబలము. చంద్రా. ౬. ౧౧౩.

౩. విధము, ప్రకారము.

చ. తులువలు గాక యిట్టిదొరదుర్ణయవృత్తిఁ జొత్తురయ్య పుత్త్రులు ననుజన్ములుం జెలులు దుష్టపథంబునఁ బోవకుండఁ జుట్టలు దగువారు దండ్రియు నొడంబడఁ జేయుదు కార్యము...భార. ఉద్యో. ౩. ౩౩౧.

౪. సాదృశ్యము, సామ్యము.

క. దొర యెఱిఁగి కోరవలదే, స్మరహరునకు నీకుహస్త్రిపుశకాం,తరము...కు. సం. ౬. ౬౬.

విశే. ౧. సమానుఁడు, సాటియైనవాఁడు.

మ...ఇద్ధతేజంబునన్,దొర సప్తార్చికి లావునం బవనుతోఁ దుల్యుం డగణ్యుండు సం,గరసంక్రీడలయందు...భార. కర్ణ. ౩. ౨౯.

క. సురపురి మధురకు నెక్కుడె, సురకాంతలు మాకు దొరయె సురభంజన నీ, వరుగుట యొప్పనిపని...హరి. పూ. ౯. ౧౪౯.

క. మీలుం దామరపూలున్, మే లగునముద్దరాలిమినుకుఁగనుఁగవన్, బోలక నీట మునింగెన్, మూలకు దొర గాక యిట్లు మూలకుఁ జేరెన్. అచ్చ. రా. బాల. ౧౩౧. విజ. వి. ౨. ౮౫.

౨. శ్రేష్ఠుఁడు, ఉత్తముఁడు.

వ. అంతఁ దెఱఁగంటిదొరలు వేడుక రక్కసులం గూడుకొని కలశజలనిధి మథియించుసమయంబున. దశా. ౨. ౨౫౮.

సీ. తేజునఁ బడగ లెత్తియు నిరుబుట్టువుదొరలఁ గన్గొని మూల దూఱుకొనుచు. అచ్చ. రా. బాల. ౧౦౬.

క...గొల్లదొర యొకఁడు పేర్మిఁ జెలంగున్. నీలా. ౧. ౪౮.

౩. (వయోవిద్యాదులచే) పెద్దవాఁడు, గొప్పవాఁడు.

క...ఇంక జననాయకుఁడె,ప్పరుసున నానతియిచ్చెను, దొర లేమని రట్లు చేయఁ దుదిఁ గార్య మగున్. భార. విరా. ౩. ౧౨౨. (యోధవరుఁడు అని శ. ర.)

గీ. ఏఁగు నెడ దుర్నిమిత్తంబు లెన్నియేనిఁ, గనియు వినియు నిశ్శంకతఁ జనకు మనుచు, దొరలు నిల్పిన నిల్వక...విక్ర. ౩. ౮౩.

సీ. శశిరవిగ్రహజపస్నానాదికము లెల్ల దొరల వాకిండ్లకే దొద్దయిచ్చి. ఆము. ౬. ౬౯.

దొరవచ్చు=సమానమగు, సరియగు.

http://telugudthesis.com

సీ. దొరవచ్చు ననవచ్చుఁ దోయజాతునిమూర్తి కభిరామలక్ష్మిసమగ్రమహిమ. భీమ. ౧. ౧౦౬.

సీ. చంద్రాస్యయారుతో సౌరుతో దొరరావు నీలముల్ చంచలాజాలములును. భోజసుతా. ౨. ౩౪.

దొరవాఁడు=రాజసంబంధి.

ఉ. వాలినదాయవారి దొరవారి ననేకులఁ గూర్చుకొన్నఁగా, కేలజయింపవచ్చు...కు.సం. ౧౧. ౬౬౧.

పెండిలిదొర=పెండ్లిపెద్ద.

సీ. సమరసంక్రీడనసందర్శనాగతసురకోటి పెండిలిదొరలు గాఁగ. విక్ర. ౪. ౧౨౮.

వేవెలుంగులదొర=సూర్యుఁడు.

గీ. వేవెలుంగులదొరజోడు శవెలుంగు. ఆము. ౧. ౧౯.

జ: దొరసాని.

దొరఁకొను. స. క్రి. ౧. ఉపక్రమించు, ప్రారంభించు.

క. దొరఁకొని పుణ్యము పాపము,నరుఁ డర్థింజేయుచుండ నడుమ నొకట న,వ్వెర వెడలి తప్పినను దత్పరిణతిఫల మొందు నండ్రు ధర్మవిధిజ్ఞుల్. భార. ఉద్యో. ౩. ౨౪౦.

ఆ. సురతనాటకంబు దొరఁకొన రాతిరి,కరపుటమునఁ జల్లువిరు లనంగ, నెఱసె నంబరమున నెత్తీఁ దారకలు వియ,జ్జలధిఁ బెరుఁగు ఫేనసమితి యనఁగ. భా. రా. యు. ౨౬౪౨.

క. దొరఁకొన్నకొలఁది విడువక, చరణపదార్థములనడక సరిసాగెడు వి,స్ఫురణ యది సమత యనఁ జను ...కావ్యా. ౪. ౭౫. మనుచ. ౫. ౨౬.

౨. ప్రాపించు, పొందు.

ద్వి. జననాథ నీచేత సమరంబులోన, దునియలై పడి ముక్తి దొరఁకొందు ననుచు, ఘనబాహుఁ డగుపంక్తికంఠుండు సీతఁ, గొనిపోయె ...రం. రా. ఉ. ౧౦౪ పా. ౨౨పం.

అ. క్రి. ౧. యత్నించు, పూను.

క. తను నూరార్పఁగ సఖి దొరఁ,కొనమికి వెనుఁబడుచుఁ గీచకుం డాసతితోన్. భార. విరా. ౨. ౬౦.

సీ...క్రమఱ జీవుండు దేహసంబంధంబు దివిరితాల్చు,దొరఁకొని పురుషరేతోబిందుసంబంధియై వధూగర్భంబునందుఁ జొచ్చి. భాగ. ౩. ౯౯౧. విక్ర. ౧. ౮౧.

౨. సిద్ధపడు. (యత్నించు శ. ర.)

శా. పుట్టం బుట్ట శరంబునన్ మొలవ సంభోయానపాత్రంబునన్, నెట్టం గల్గను గాలిఁ గొల్వను బురాణింపన్ దొరంకొంటి మీఁ,ద శ్లేమెంటఁ జరింతు ...భాగ. ౧. ౭.

క. ఉరి ద్రవ్యఁ గొఱికి యిప్పుడు,వెర వారఁగ నీవు నేను విడుగర సేయం, దొరఁకొనుట నీదుభాగ్యం, బరిత్యము దొఱంగి మైత్రియలవఱపు మదిన్. భార. శాం. ౩. ౨౦౫. నీలా. ౧. ౮౪.

దొరకించు. స. క్రి. (√దొరకు.) ౧. లభించునట్లుచేయు, చిక్కునట్లుచేయు.

ఉ...నిన్ను న,ల్లంతన చూచి దైవ మకటా దొరకించెనె యిట్టినిర్దయ,స్వాంతునిచేతికిన్ భువనసారము నంచుఁ గడుం గలంగితిన్. కళా. ౩. ౭౫.

క. ధనహీనుఁ డైననాకుం, దనుశక్తియుఁ బౌరుషంబుఁ దఱిగినకతనన్, విను మాహారము మాత్రంబును దొరకించుటకు వెరవు పుట్టకయున్నన్. వా. పంచ. ౨. ౧౦౧.

౨. కలుగఁజేయు, సంభవింపఁజేయు.

ఉ. కొండలిరాకుమారుదొరకన్ దొరకించు భ

వంబు చెల్లఁగే, చందనగంధిచన్నుఁగవ చంద్రుఁడో యింద్రుఁడో యాయుపేంద్రుఁడో. కృ. శకుం. ౨. ౧౨.

దొరకించుకొను. స. క్రి. (√దొరకు.) చిక్కనట్లుచేసికొను, పట్టుకొను.

సీ. దుర్యోధనాదులు దొరకించుకొనువేళ విశ్వ
రూపముఁ జూపువింత యేల. సిం. నార. ౩౪.

గీ. అనఁగఁ బరఁగి నల్దెఱఁగుల నలరుమందు,
లరసి దొరకించుకొని తమ్మియనుఁగు దూర్పు
మలను బొడమక తొల్తనె మరలి వచ్చి,
లక్ష్మణుని మన్చి యసముఁ దెల్లముగఁ గను
ము. అచ్చ. రా. యు. ౪౦౩.

ద్వి. నీలకంఠుండు పాణిగ్రహణంబు, గావించె
నించువిల్కాఁడు ... మావిలేఁజిగురు జొం
పముతరవారి, దొరకించుకొన్నట్లు తొయ్య
లి కంత, శిరమున నిడె గుడజీరంబు మదనుఁ,
డలిబలంబుల కిడునాహార మనఁగ. మృ. వి.
౩. ౫౦.

దొరకు=దొరకొను. అ. క్రి. (క. దొరకు.) ౧. లభించు, చిక్కు.

సీ. హాలజీవిసందోహములకు బలాకికావిసరంబు
లకు మంచివెదలు దొరకె. ఆము. ౪. ౧౨౩.

గీ. పెక్కు లేటికి నిం దొక్కటక్కులాఁడి, యి
పుడు దొరకినఁగద యిన్ని యిం పొసర్చు.
ఉ. రా. ౪. ౧౭౨. వరాహ. ౫. ౫౪.

౨. సంభవించు, కలుగు.

క. అకలంకత నిట్లనుఁ గొంచక యేమీ మనము
సమరసముద్దారక్రీడకు నొండొరు మార్కొ
నుట దొరకు నని వచ్చితి నెఱుంగ రావాకిను
కల్. రాఘవ. ౨. ౭౧.

గీ. ...నీతోడ నడరి పోర, నీగు గనిరెదు నైన
నిస్సీమవృత్తి, దొరయవలసెను దలపాటు
దొరకుకతన. భా. రా. యు. ౨౦౭౬.

క. పతిరతిఁ దీఱదు తమి పర, పతిరతి యేరీతి
దొరకు...హంస. ౫. ౨౭౦.

౩. శక్యమగు, వీలగు.

క...పాతాళమహా, లోకముకంటెను లోతెం,
తో కల దాపరిఖ రొఱుఁగ దొరక దొకరి
కిల్. భాగ. ౧౦ పూ. ౧౫౬౩.

గీ. ఆబలీంద్రునితోడి నెయ్యంబు గోరి, తేనియీ
రీతి సేవకవృత్తి గాని, దొరతనంబులు మెఱ
యింప దొరక దింక. దశా. ౨. ౧౧౨.

౪. గృహీతమగు, పట్టుపడు.

ఆ. చిక్కుపడియె దొరకెఁ జేపడె నగపడెఁ,
దవిలె పట్టువడియె దగులువడియె, నబ్బె
నన గృహీత మయ్యె నసం దగు...ఆం.
భా. ౩. ౧౧౫.

జః దొరకించు, దొరకించుకొను, దొరకుపడు, దొరకుసన్నాసి, దొరకొను, దొరకొల్పు, దొరకోలు, దొరకోలుసన్నాసి.

దొరకుపడు. అ. క్రి. (దొరకు+పడు-స్వార్థమున.) లభించు, చిక్కు.

క. అరుదెం దన నికటంబున, కరిగిన దధికర్ణుఁ
డంఘ్రిహతి నారెంటిన్, దొరకుపడఁ బట్టు
కొని కంధర విరియం గొఱికి చంపి తగ
భక్షించెన్. వేం. పంచ. ౩. ౧౩౩.

ఈ క్రింది ప్రయోగమునందుమాత్రము శకటరేఫము గానవచ్చుచున్నది.

గీ. వీర లిందఱకంటెను వెరవు మిగుల, నెఱుఁ
గ నీ కిప్పు డెందుండి దొఱకిపడియె. కు.
సం. ౨. ౧౬౪.

దొరకుసన్నాసి = దొరకోలుసన్నాసి. వి. (√దొరకు.) నమ్మించి మోసపుచ్చి దొంగిలించుకొనిపోవుదొంగ.

http://telugathesis.com

గీ. యతి ననుచు వేషభావల నటుమటించి,
పొంచి తటి వేచి కన్నియఁ గొంచు నరిగె,
దొరకునన్నాసి యనుమాట తిరము గాఁగ,
నజ్ఞునుం డద్దిరా యెంతదుర్జనుండు. విజ. వి. ౩. ౧౬౧.

దొరకొను=దొరకు. అ. క్రి. (దొరకు+కొను-స్వార్థమున.) ౧. లభించు, చిక్కు.

క. దొరకొన్న ననుభవించుచు, దొరకొనమికిఁ జింత నొంది దురపిల్లక...భార. శాం. ౫. ౩౭౬.

చ...ఉత్తరుఁ డిట వచ్చుచుండి యరదంబు దగం గడపంగ నెవ్వరుం,దొరకొన కున్నఁ దా నితనిఁ దోడ్కొని వచ్చినవాఁడు నూడఁగన్. భార. విరా. ౪. ౭౭.

౨. సంభవించు, కలుగు.

ఉ. పుత్త్రుల కేల ఖేద మగు భూనుత యేనును నీవు జాహ్నవీ,పుత్త్రుఁడు నుండఁగా నహిత ముల్ భయముల్ దొరకొన్న ...భార. సభా. ౨. ౧౩౩.

ద్వి. దొర మేలుకొనఁ డంచు దొరకొన్నచింతఁ, బరిచారకులు వచ్చి పతిసెజ్జ డాసి. రం. రా. అయో. ౧౨౭ పు. ౧౯ పం. కాశీ. ౭. ౧౩౮.

౩. శక్తమగు, సమర్థమగు.

చ. ఒరులకు నందరానిపద మూర్జితపుణ్యాని రూఢిఁ బొందఁగా, దొరకొని యున్కి నీవికృతదూరమనస్కతఁ గాదె ...భార. మహా. ౭౩.

౪. స్ఫురించు, తోఁచు.

క. కురువంశము ద్రుంచుటకుం, జొరఁ జాలక నామనంబు సుడివడియెడు నే,వెరవును దొరకొనదుగదే, సరసీరుహనాభ పొందు సంపాదింపన్. భార. ఉద్యో. ౪. ౯౬.

౫. సిద్ధించు, నెఱవేఱు.

క. దొరకొను ధర్మము గామమ్మును, బరమగతియు నర్థమునన పౌరవముఖ్యా. భార. శాం. ౧. ౫౦.

క. తనవగచినకార్యము దొర,కొనుటకు ధృతరాష్ట్రపుత్త్రకుఁడు పొంగి పురో,చనుఁ బిలిపించి... నెయ్యమున నిట్లనియెన్. భార. ఆది. ౬. ౧౩౭.

౬. చెల్లు, శక్యమగు.

క. నీ వఖిలధర్మవిదుఁడవు,గావున నీ కిట్లు చేయఁగా దొరకొనియెన్. భార. ఆది. ౪. ౧౯౯.

క. క్రతుఫలములు వడయఁగ దుర్గతులకు దొరకొనదు...భార. ఆర. ౨. ౨౪౨.

శ్లో. న తే శక్యా దరిద్రేణ యజ్ఞాః ప్రాప్తుం మహీపతే. సం. భార. ఆర. ౯౦.౧౪. భార. ఉద్యో. ౪. ౩౬౬.

దొరకొల్పు. స. క్రి. (√దొరకొను.) ౧. దొరకొనఁజేయు ౨. లభింపఁజేయు.

సీ. తల్లికిఁ దండ్రికిఁ దద్దయు భక్తుఁడై ఫలమూలమధుమాంసములును మేలి, కూడుగూరలు దొరకొల్పి వారికిఁ దృప్తి యావహించుచు...భార. శాం. ౩. ౧౭౭.

మ. పరదారాభినివేశబుద్ధి దలఁపం బాపంబు ధర్మార్థముల్, దొరకొల్పంగ నుపాయ మైన నది నిర్దోషంబు...దశకు. ౭. ౯౪.

దొరకోలు. వి. (√దొరకొను.) లభించుట, చిక్కుట; సంభవించుట.

మ...నీయాజ్ఞం బ్రవర్తిల్లఁగా, దొరకో లల్పమె యెల్లకార్యముల సంతోషంబ మాబుద్ధులన్, శరణం బాపదలందు నీవ యనువిశ్వాసంబు భాసిల్లఁగన్. హరి. పూ. ౭.౧౪౦.

మ. వెరవే సంపదఁ గోరి గాండివగుణావిర్భూతబాణాళి కి, ల్లెరయై వచ్చుట యిమ్మహీపతి కితఁ డేలొక్క యత్యంతని,ష్ఠుర

శౌర్యోన్నతి నిన్నుఁ దాఁకఁ దలఁపం జో
ద్యంబు వీఁడగ్గమై, దొరకోలఁజ్జున నీకు తొం
టిసుకృతస్తోమంబుకల్గిఁజుమీ. భార. ద్రో.
౩. ౧౯౫.

దొరకోలుసన్నాసి. వి. (√దొరకు.) నమ్మించి మోసపుచ్చుదొంగ.

గీ. వేసములు వేసి నమ్మించి వెనుక నాఁచుకొ
నిన దొరకోలుసన్నాసి యనఁగ వెలయు.
ఆం. భా. ౨. ౨౯౧.

గీ. కొదమసింగమనాయక గూఁటికురుజ, ము
చ్చ దొరకోలుసన్నాసి చిచ్చుపిడుగ.
ప్రబంధ. ౮౯౪.

దొరపు. స. క్రి. (√దొరయు.) ౧. కలుగఁజేయు.

సీ. నెరసినచో నెల్ల దొరపు దేవత్వ మీయరి
భేదిమాట నవ్యాపృతంబొ. చంద్రి. ౫.
౧౦౪.

౨. ఉంచు.

వ...మంజీరశింజారవంబులు కర్ణ్గాని మాన్ప
నొరదొరపిన వలదొరపరువంపుఁగైదువుతెఱఁ
గున నిండార దువ్వలువఁ గప్పి...చంద్రి.
౪. ౧౦౭.

దొరయించు. స. క్రి. (√దొరయు.) ౧. కలిగించు.

సీ. చికిలిచూపులవాని సిరిమించుదొరయించు
దొరయించుకాంచనాంబరమువాని. వసు.
౩. ౪౬.

౨. ఉంచు.

క. భరతాగమపర్యంతము, ధరణీపాలకుని మేను
తైలద్రోణిన్, దొరయింపఁ దత్ప్రధానుల, న
రుంధతీప్రాణబంధుఁ డాజ్ఞాపించెన్. చం.
రా. ౪. ౮౬.

దొరయు. స. క్రి. (క. దొరె.) ౧. పోలు.

క. ఆరయఁగ నాలుగువిభవము [illegible]
ప్పాదవృత్తిఁ బరఁగినగోవున్, దొరయుచు
నం దొరకఁ డెడలిన, నరవర సద్రత్నరత్నము
గుంటువడున్. భార. అను. ౪. ౨౮౫.

శా...లోకైకాపకారిన్ మహాకోపుం గంసు
వధించి యాతఁడు లసత్కుంభీంద్రనిర్భేదన,
వ్యాపారోగ్రమృగాధిపున్ దొరసె నుద్య
ద్వీర్యధారేయతన్. హరి. ఉ. ౩. ౮౮.

క. రేదొర మొగమున కెన చిగు, రే దొర పల్వ
ల్వతోడ నిజెగుబ్బ లయా, రే దొరయున్
జక్కవకవఁ, బైదలి నలు వెన్న నలువపడఁ
తికిఁ దరమే. అచ్చ. రా. బాల. ౧౩౫.

౨. చేరు, సమీపించు.

మ...రఘువంశాంభోధిచంద్రుండు తమ్ముని నె
మ్మోము ప్రసన్నదృష్టిఁ గని సమ్మోదంబు వా
టిల్లె నీ యనవద్యోక్తి హజారమున్ దొరసి
యన్నా నాల్గునాళ్లయ్యె...ఉ. రా. ౬.
౩౫౧.

సీ. అన్యరాజన్యరాజ్యస్థితుం డగు వేళ సరిదొరల్
సంధింప దొరయువేళ. శుక. ౧. ౨౪౬.

౩. స్పృశించు, తాఁకు.

శా. శ్రీరాధాధరబింబముం దొరయురాచిల్కన్
నిజోరస్స్థలీ, రారాజన్మణికాంతి రాఁ బిలిచి
...ఉ. రా. ౧. ౧.

వ...మరందధారాబృందంబువాఁకలం గలసి
ప్రవహించు సెలయేటినీటితుంపరలన్ దొరసి
మందగతులం దిరుగుమందపవనంబులన్ దా
ర్కొని...ఉ. రా. ౩. ౧౯౧.

అ. క్రి. ౧. తగులు, అంటుకొను.

చ. అలరుమొగంబుతోడఁ గడు నద్రిలి నా
కెదు రేల రావు చేతులు పచరించుచుం
దనువుధూళి మెయిం దొరయంగ నేల త,
న్నెలమిని గాఁగిలించుకొనవు ...మార్క.
౧. ౨౫౧.

౨. [illegible]ను, సక్తమగు.

http://telugutthesis.com

క. మఱఁ డనుమేటికిరాతుఁడు, సరభసముగ
ముగ్ధమతుల జనవిహగములన్, దొరసి పడ
నడఁప నొగ్గినయురులుసుమీ సంయమీంద్ర
యువిదలు తలఁపన్. వాసిష్ఠ. ౧. ౧౧౯.

౩. సాటియగు, సమానమగు.

చ...నూతననూజుఁడు షోడశాంశమున్, దొర
యఁడు నాకు వాసవసుతున్ మురమర్దనుఁ
జీరికిం గొనన్. భార. కర్ణ. ౧. ౨౫౧.

గీ. కూరగాయ కట్టియ విచ్చికొనఁగ వలసి,
యునికి ప్రేపల్లె వీటిపట్టునకు దొరసె. హరి.
పూ. ౬. ౫.

మ...రాజీవపత్త్రాక్షుతో, దొరయంగా నరుఁ
డెట్టివాఁడును సమర్థుండే మహేంద్రాదిని,
ర్జరు లాదేవునిపాదసేవకులు గారా మీరె
చర్చింపుఁడీ. వరాహ. ౧. ౧౩౯. హర,
౬. ౬౮.

౪. తగు, యుక్తమగు.

చ. నరసుతు నిమ్మహేంద్రగిరినాథు వరింపుము
రూపసంపదన్, దొరయు నితండు నీకు...
నైష. ౫. ౧౩౨.

గీ. తాము మాదేవదేవియుఁ దమకములను, గర
గరికలందు నొక్క రొకరికి దొరసి, జోడు
వాయక మెలఁగంగఁ జూచునప్పు, డనఘ సం
తోష మాత్త్ర నింతంత గాదు. విప్ర. ౪. ౬౭.

క. తెరలక మనము సుభద్రా, కరనాళీకగ్రహే
చ్ఛఁ గప్పఁగఁ జనునా, దొరయదు పురిఁ
జేరి జనవిసరముల కెఱుకపడ నీ కశౌర్యతను
ఘృణన్. రాఘవ. ౨. ౯౫.

౫. కలుగు, జనించు.

చ. కరియుఁ గరేణువున్ బెనఁగుకైవడి నిచ్చ
లు హెచ్చుమచ్చికల్, దొరసి సుఖించువా
రలకుఁ దోడనె పుట్టిరి...మువ్వు రాత్మజుల్.
ఉ. రా. ౧. ౨౭౨.

గీ. అన్నపానాదు లొకయింత యధిక మైనఁ దటి
నజీర్ణంబ మైనఁ దో దొరయు శ్లేష్మపైత్త్యవా
తాదికజ్వరబాధలు...దశా. ౨. ౧౩౭.

గీ. దెసలబోరలకు నిటువంటిదెసలు దొరయఁ,
గలరె పుడమిఁ గ నతనితోఁ గలని కెదుర.
దశా. ౧. ౨౩౪. ఉ. రా. ౨. ౩౦౬.

౬. ప్రవర్తిల్లు, జరగు.

మ. మెరసెన్ జందనశైలమారుతము గంభీరా
ప్సరోనృత్యముల్, దొరసెం గన్నులపండు
వై జనులు సంతోషించి ఘోషింపఁగన్.
విక్ర. ౧. ౧౮౦.

క. కురిసె విరిసోనవానలు, దొరసె సుధాంధో
వధూమధురగానంబుల్, మొరసె దివిఁ దూ
ర్యరవములు, విరిసెన్ మునిమానసారవింద
ము లంతన్. రామా. ౩. ౧౧౭. దశా. ౫. ౮౦.

౭. శోభిల్లు, ప్రకాశించు.

బంధురవృత్తము...మే, గరగరికలు సిరి గలనగు
మొగములు కల్కి మెఱుంగుఁగనుంగవలున్,
దొరయఁగ వెలపడఁతులు విటధనముల దోఁ
తురు చొప్పడ నప్పురిలోన్. కళా. ౧. ౧౮.

చ...హరి కిరుగేలఁ దామరలయందును జక్రము
పాంచజన్యమున్, దొరయుఁగతిన్...రామా.
౧. ౮౨.

ద్వి. దొరసి కోసాన్వయదుగ్ధాంబురాశిఁ, బరి
పూర్ణచంద్రుఁడై భాసిల్లువాఁడు. రం. రా.
బాల. ౩పా. ౧౫ పం.

౮. ఉండు, వర్తిల్లు.

సీ. పులకలు నిండారఁ బొడమినదేహంబు ధూళి
ధూసరిత మై దొరయువీపు. హంస. ౨.
౧౦౮.

క. అరదం బరదము హరి హరి, కరి కరియున్
భటుఁడు భటుఁడు గాఢచ్ఛలనం, జొరఁబా
తి ప్పోరతటి బంధుర మై తర మెన్న రానిదుర

మై దొరసెన్. రా. ఐ. ౫. ౯.

దొరయఁగనిచ్చు = చేరనిచ్చు.

చ. మరునకుఁ జైత్రమంత్రి వనమండలరాజ్య
ఫలైకకాంచనో,త్కరము కరం బొసంగుట
యుఁ దావులబచ్చులు చేసి తచ్ఛదా,వరణ
ముఁ బాయ విప్పి పరువంబుగ నెన్నిక కె
క్కఁజేయుచున్, దొరయఁగనీవు గంటె
చెలి ధూర్తవతంసమలీమసాళులన్. వసు.
౩. ౧౩౮.

జ: దొరపు, దొరయించు.

దొరల(ంగ)నాడు. స. క్రి. (దొరలన్¹ + కన్ + ఆడు.) తిరస్కరించు, నిరాకరించు.

సీ. ఉదయార్కబింబంబునొఱపు విడంబంబు
దొరలంగనాడుకౌస్తుభముతోడ. ఆము. ౧.
౧౨.

దొరలించు = దొరల్చు, దొలుచు, దొలుపు, దొల్చు దొల్పు. స. క్రి. (√దొరలు².) దొరలఁజేయు, కలుపు.

గీ. ఇట్లు తలయంటి యటకలి యిడి సులక్ష,ణా
సరోజాక్షి యిఁక నెట్లు నాథ జలము, తె
రలి యున్నది దొరలింపఁ దెచ్చికొనఁగ, బా
గుగా దూరియవ్వలిబావినీళ్లు. శుక. ౨.
౩౮౨.

దొరలు¹(ర్లు) = తొరలు¹. అ. క్రి. పరిభ్రమించు, తిరుగు.

క. మరలన్ గర్భము జన్మము, మరణము నిర
యమును మఱియు మఱియు నటు నిరం,తర
సంసృతిచక్రంబున, దొరలి నరుం డొందు
సర్వతోదుఃఖములన్. కవిక. ౫. ౧౧౬.

సీ. పాలను దొర్లఁగఁ జూచుకలికిచూపులమీలు
దెలిగన్న లగుట సందియము గలదె. ఆము.
౨. ౩౦.

గీ. కప్పడం బెల్ల గాలిచేఁ గదిలి యురియు, నిం
ట దొర్లెడుకుండలు నినుపకట్లు, మానిముం
తలు నిలిచె నమ్మల్లపతికి, వార్ధికన్యాకటాక్ష
మవ్వలికిఁ జనిన. శుక. ౨. ౩౬౦.

౨. రాలు, పడు.

సీ. భానూష్మభీతి మున్ పడినచుక్కలభంగి దొ
రలె వేకువగాలిఁ దరుల మంచు. మనుచ.
౫. ౪౦.

ఆ. గణికవలని దెంతఘన మైనసుఖమేని, దాని
తల్లివలనఁ దప్పిపోవు, మదిఁ దలంప నెట్టి
మధురాన్న మేనియు, నీఁగ దొరలె నేని నిం
దు బెట్లు. కవిక. ౪. ౧౧౧.

(వ్యవ.) కుఱ్ఱవాఁడు అరుఁగుమీఁదనుండి క్రిందికి దొర్లినాఁడు.

౩. కలుగు, సంభవించు.

గీ. రక్కసులఱేఁడ నీ కిటుల్ ప్రక్క నేల,
దురములోపల మార్తురఁ దొడరి గెలుచు,
జాడ లెన్నేని గల వెద జంకు మాలి, చెఱు
పు దొరలని ప్రేలిమి సేయు మొకటి. అచ్చ.
రా. యు. ౪౩౫.

సీ. వెఱ పెఱుంగఁడు వైరివీరులఁ బొడగన్న
వెఱచు బొం కేయెడ దొరలునొ యని. మొ.
రా. బాల. ౨౦.

౪. అతిశయించు.

మ. మదనమనోహరాంగ మణిమండన నీగురు
వాన యంచుఁ బ్రేమ దొరల విన్నవించి
నృపుమన్ననఁ గాంచి... శుక. ౧. ౨౫౧.

గీ. అనుచుఁ బరిభావవోలెఁ దమ్మాస దొరల,
నాడ... ఆము. ౨. ౨౧.

౫. యత్నించు. (స. క్రి. అనుభవించు అని
శ. ర.)

క. ఇరువదియేఁడులు తనపాల, పొరఁడు గ
డుచు చునికి మొఱఁగి యున్నెనియుఁ దా,

దొరలక యున్నేనియుఁ దత్పరిభోగము గుడిచినతనిపాలై పోవున్. విజ్ఞా. వ్యవ. ౪౬.

శ్లో. పశ్యతోఽబ్రువతో భూమే ర్హాని ర్వింశతి వార్షికీ. యాజ్ఞ. వ్యవ. ౨౪.

జః దొరలనాడు.

దొరలు²=తొరలు². అ. క్రి. కలియు, కూడు.

గీ. ద్రోహు లగు వేలుపులలోన దొరలియున్న, పదియు నొక్కండ్రు రుద్రులఁ బాఱవిడిచె. కాశీ. ౩. ౧౫.

ద్వి. తొల్లింటిధనముతో దొరలినరాజ్య, మెల్ల నిచ్చితిని మీ కిది నిక్కువంబు. ద్వి. హరిశ్చ. పూ. ౧౫౬౪ పం.

(కందర్పస్యందనము.) వ... అంతరిక్షమహాప్లక్షంబునకు నక్షామచంచుపుటప్రవాళఖండప్రభాహిండనంబున దొరలుఫలవిటపలక్ష్మి నావహించుచు... పాండు. ౪. ౨౩౩.

దొరల్చు=దొరలించు. స. క్రి. (√దొరలు²) ౧. కలుపు.

(చకోరవిషయము) సీ. నిగరంపుమోవి తేనియలతోన దొరల్చి చెలువ లిచ్చిన సంతసించుఁ గొన్ని. వేం. పంచ. ౪. ౨౪౧.

౨. ఒకదానికి మాఱుగా కైకొను, మార్చు.

ఉ. ఆయతి కాని కీడు మమరాలయముఖ్యము లాతఁ డర్థతృష్ణాయుతుఁడై నిజోర్వి నగు నష్టికిఁ దద్ధనముం దొరల్చి రాజాయతనంబుఁ జేర్చు... ఆము. ౪. ౨౧౮.

దొరవి=దొరువు.

(కొలను.)

క. క్రీడి వెఱ గంది కనుఁగొనఁ, గేడించుచు నొండుదొరవికిం జని యచటం, జాడ భయంకర మగుచును, గోడిగ తద్రూప ముడిఁగి కోల్పులి యయ్యెన్. జై. భా. ౫. ౯౩.

దొరసాని. వి. (√దొర.) రాజ్ఞి, రాణి.

సీ. దొరసాని రాణి నాఁ [illegible] రాజ్ఞి... ఆం. భా. ౨. ౧౦౩.

సీ. దొడ్డిపట్టుల దొడ్డదొరసానులమెడళ్ల సామ్ము లు సామ్ములు సొంప్ర సెజప. అచ్చ. రా. బాల. ౩౩.

దొరసెము. వి. నిరుటికి వెనుకసంవత్సరము, పూర్వతరవత్సరము.

చ. దొరసెమునందు చుట్టుకొని తోరణకట్టెనరోవిభాగమున్, నిరుడు పయోజకోశరమణీయతఁ దాల్చెను వర్తమానవత్సరమున నొప్పె హేమకలశంబులబాగున ముందటేఁటికిన్, గరినిభయానచన్నుఁగవ కౌఁగిలిపట్టులు గాక యుండునే. క్రీడా. ౨౭౭.

శ్లో. పరారి సందర్శితసన్నివేశా, పరుత్ పఘాఘాతసరోజకోశా, ఇహైవ మస్తాళఫలోపమేయా, కుచా కియంతా పురతో భవేతామ్. (చాటువు.)

దొరుగండి. వి. (దొరువు+గండి.) నిండినపుడు నీళ్లు వెలుపటికి పోవుటకై యేర్పఱిచినదొరువు తూము.

సీ. మడువులు పసులకాల్మడిఁ బ్రచ్చె దొరుగండి వ్రంతలు పెనురొంపి వ్రంత లయ్యె. హరి. పూ. ౬. ౫.

దొరువు(ర్వు)=దొరవి. వి. ౧. నడబావి, ఒకవిధమైన చెలమ.

క. తిరుకోళము నాయి లోటయుఁ, జెఱువు మడువు లొంపు కుంట చెలమ పడియ కో, నెఱు బుగ్గ వాఁగు దొన తల, పరి గుండము కాల్వ డిగియ బావి దొరువు లన్. హంస. ౪. ౨౧౦.

౨. చెఱువు, కొలను.

గీ. తోఁచె హరిణాంకబింబంబు నాఁచుతోడి, దొరువుగతి సంబరము మడికరణి నుండె. [illegible]. ౪. ౧౪౩.

వ...తమ్ములపొత్తుమొత్తంబుతోఁ దగుదొరువు ను...అచ్చ. భా. ౨. ~~౧౩ పా.~~

శ్లో. వికచవారిరుహం దధతం సరః ... సం. కిరా. ౫. ౧౩.

గీ. ఎండకాఁకలఁ బొరలాడు నేకలముల,చముఱు దేఱెడుదొరువుల జలముఁ గ్రోలి. చంద్రా. ౨. ౬౫.

జ: దొరుగండి, దొరువుపట్టెడ.

దొరువుపట్టెడ. వి. (దొరువు + పట్టెడ.) ఎద్దుముడ్డికి తగిలించెడుపట్టిక. (బ్రా.) గంతయెద్దులతోఁక క్రింద తగిలించెడుపట్టెడ. (శ. ర)

దొఱయు. స. క్రి. ౧. పొందు, ప్రాపించు.

చ...మనోభ్రమెంతయున్, మెఱయఁగ నం
తకన్న మును మించె శ్రమోదకవృష్టి చిత్ర
తన్, దొఱయఁగ మున్నె క్షేత్రమునఁ దో
రముగాఁ బులకాఖ్యసస్యముల్. చంద్రి. ౩. ౪౫.

రగడ. కుఱుచ లైనను నిచ్చ పదమునఁ గొఱ
లు నీరేనుంగుగున్నలు, దొఱయ నొకపరి
పాటిదొరలకు దొరక వీవిడికెంపుమిన్నలు.
శుక. ౧. ౧౩౩.

ఉ. చఱచి కలంగఁ జేసియును జంపఁగ నొల్లక
గోస్వరూపతన్, దొఱసినరాక్షసాంగనలఁ
దోలె నతండు నిమేషమాత్రలోన్. హరి.
పూ. ౬. ౭౭. కాశీ. ౫. ౨౬౧.

౨. పొందు, కూడు, రమించు.

క. గొఱకై బ్రాహ్మణకన్యక, దొఱసినశూద్రుం
డు ప్రీతితో నొక్కటియై, వెఱవక పుట్టిం
చినయా, జఱభికిఁ బుట్టినయతండు చండా
లుఁ డగున్. విజ్ఞా. ఆచా. ౧౩౯.

అ. క్రి. కలియు, కూడు.

చ. ఎదురుగ వచ్చి పాండ్యధరణీశ్వరుఁ డర్జునుఁ
గాంచి నేఁడుగా, సుదిన [illegible]
గలుగుశోభన మెన్నఁడు గల్గుఁ బ్రోలికిన్,
బదఁ పని యుద్ధఱుం దొఱసి భద్రగజం
బుల నెక్కి వచ్చిరి...విజ. వి. ౧. ౧౫౫.

సీ. గళదసర్గళఘుర్కణపరంపరలతో నఱుతము
త్తెపుసరుల్ దొఱసి యాడ. శుక. ౧. ౩౯౮.

దొలుక=డొలుక. వి. (√దొలుచు.) అంతస్సారహీన మగు కాయ మొదలగు పదార్థము, లోపల సారము లేనివస్తువు.

క. పలుచని నెత్తురుమడుఁగులఁ, బొలిచెన్ రథ
నేమికలయములు రణహతవీరులు దూఱఁగ
రవిబింబము, దొలుకై రుచి మాలి నీడఁ
దోఁచినమాడ్కిన్. కవిక. ౨. ౧౯౩.

దొలుచు(ల్చు.)=దొరలించు. స. క్రి. ౧. దొరలఁ జేయు.

సీ...అన్యోన్యసంఘట్టనారవంబు, లెసఁగంగ
సంగ్రామ మేర్పడఁ జేయక యక్షముల్
దొలిచి యే నక్రమమున. భార. సభా.
౨. ౧౪౮.

శ్లో...అక్షాన్ క్షిపన్. సం. భార. సభా. ౭౨. ౩.

గీ. అభిమతాక్షముల్ దొల్చి మాయావిదుండు,
సుబలరాజాత్మజుఁడు ధర్మసుతు జయించె.
భార. సభా. ౨. ౧౮౬.

ద్వి. ముద్దియ యాతండె మొగి ఱోలు దొలిచి,
మద్దులఁ గెడపినమహితశౌర్యుండు. ద్వి. భా
గ. ౩. ౪౯ పా.

౨. రంధ్రముచేయు, ఛేదించు.

సీ. తమ్ముఁ డాల్చినవాని తమ్మి దొల్చినవానిఁ
దమ్మి మొల్చినవానిఁ దారసించు. నరస.
౧. ౬౪.

చ. వడిఁ దలఁ ద్రొక్కి ముక్కున నవారణఁ
[illegible] దొల్వఁ బొల్పుబ,ల్విడిఁ దమకించు

వాయసములీల మదీయసమీపవర్తియై యుండుగాక కీడు వాఁడు గడు నుగ్రముగా నొనరించె ...హరి. పూ. ౮. ౬౭.

జః దొలుక, దొలుపు.

దొలుపు(ల్పు.)=దొరలించు. స. క్రి. (√దొలుచు.) దొరలఁజేయు.

ఉ. కమ్మనియూర్పుగాడ్పు చలకమ్రకుచమ్ముల పూఁతయూఁతఁ గా, నెమ్మెయి ఘర్మముల్ దొలుప...పాంచా. ౫. ౨౮.

సీ. ...పరికరద్రవ్య మెల్ల. గీ. మఱచి పదిలంబు సేయ నేమఱె తదీయశాల నిద్రింప శునక మచ్చాయ నొకటి, యిచ్చఁ జొచ్చి పురోడాశ మెల్ల మెసవి, యాజ్యపాత్రలు దొలిపి తనంతఁ జనియె. శ్రీరంగ. ౬. ౮౭.

వి. ఇరుసు పెట్టుటకు ఉపయోగపడునట్లు దొలిచి చేసినదారుమయశకటావయవము.

(వ్యవ.) ఈబండిదొలుపుపట్టె గట్టిగా నున్నది.

దొల్లు=డొల్లు. అ. క్రి. (దొరలు.)

ద్వి. లాలాసుధారసోల్లసితమై చంద్రుపోలిక ముఖబింబమును దేజరిలఁగ, దొల్లుబండి యను దైత్యుని ప్రక్కి నేల, డొల్లంగఁ దన్ని... అ. మ. క. ౧. ౨౮ పా. ౨౩ పం.

జః దొల్లుపుచ్చకాయ.

దొల్లుపుచ్చకాయ. వి. (√దొల్లు.) పిల్లలఆటలయందు కొంతసే పాకపక్షమునను మఱికొంతసే పాకపక్షమునను ఉండువాఁడు, పుచ్చకాయ దొర్లినట్లు దొల్లువాఁడు.

(వ్యవ.) ఆటలో ఆపిల్లవాఁడు దొల్లుపుచ్చకాయగా నున్నాఁడు.

దొసఁగు=దొసవు. వి. ౧. ఆపద, చిక్కు.

చ. దొసఁగులు వచ్చువేళ గుణధుర్యులధైర్యగుణంబు సర్వముం, బసచెడు నంచుఁ జాచెదవు పాపపుదైవమ ...

క. అసురుల కమృతము పోయుట, పాసఁగదు పాములకుఁ బాలు పోసినమాడ్కిన్, దొసఁగగు నంచును వే ఱొక, దెసఁ గూర్చుండంగఁ బెట్టె దేవహితులన్. భాగ. ౮. ౩౧౬.

౨. కష్టము, పీడ, బాధ.

గీ. అన్న వడియును బంధుక్షయంబు సేయ, నొల్ల కెల్లవిధంబుల నుపశమంబ, కోరి రప్పాండవేయులు వారి కట్టి, దొసఁగు వచ్చెనె...భార. ఉద్యో. ౪. ౫౫.

ఆ. కొఱఁత తీఱె నెల్లకోర్కులు సమకూరెఁ, దుట్టువానె నింక దొసఁగు లేదు. భా. రా. యు. ౨౨౫౨.

దండకము...దుంతబాబావజీరుండు గాఱింప మీఱక్ దొసంగు ల్వెసం బొంది ...నీలా. ౨. ౪౧. భార. ద్రో. ౧. ౧౧౧.

౩. కీడు, అపకారము.

ద్వి. పొలపు దీఱఁగ వసిష్ఠునియింటఁ గుడిచి, తొలఁగి పోవుచు నెన్ని దొసఁగులు సేసె. ద్వి. హరిశ్చ. ఉ. ౪౪౬ పం.

౪. విఘ్నము.

సీ. నేలతాలుపురాచచూలిగాదిలికందు దొసఁగుఁజీకటిచాల్పుతొఁగలవిందు. అచ్చ. రా. పీఠి. ౭.

గీ. కవదొనలు పూని వెంట లక్ష్మణుఁడు నడవ, రామభద్రుండు నావెంట రా నియోగ, మొసఁగితివయేని రాకాసిదొసఁగు మాని, యవబృథస్నాత నగుదు నోయధిప యనుఁడు. చం. రా. ౨. ౬౧.

౫. (కావ్య) దోషము, తప్పు.

(వ్యవ.) నాకవితయందలిదొసఁగులు విడిచి గుణంబున్న గ్రహియింప వేఁడుకొలు.

౬. పాపము.

సీ. దోస మనంగను దొసఁగు దొసంగు నాఁగ సటు నాఁ బాపంబుఁ గాఁ దనర్చు. ఆం. ౫. ౧౧౧. ౮.

౨. సంబంధము, సాంగత్యము.

సీ. చదువులోడిదోసంగు చాలించె ముసు
మున్న తీర్థ మాడెద నన్న తెర్వ వదలె.
రక్షా. ౪. ౧౦౨.

జ: దోసఁగులఁబెట్టు.

దోసఁగులఁబెట్టు. స. క్రి. (దోసఁగులన్ + పెట్టు.) పీడించు, బాధించు.

చ...శరాళి రుద్రులన్, దోసఁగులఁబెట్టి చార
ణులదోహళముల్ సడలించి యమ్మరు,ద్విస
రము నొంచి భాస్కరుల బీరముమాన్చి
పరాక్రమించినన్. ఉ. రా. ౪. ౨౯౪.

దోసవు=దోసఁగు. (శ. ర.)

దో

దో. సం. వి. స్. పుం. న. బాహువు.

ఉ...తదీయదంతములు దోల నమర్చినఁ జూడ
నొప్పి రా,చెంగటఁ గాలదండములు చేకొని
యున్న యమద్వయం బనన్. వి. పు. ౮.౪౦౮.

దోఁకిస. వి. దోఁకుట. (శ. ర.)

దోఁకు^{1}=డోంకు. అ. క్రి. ఇంకు; అడఁగు.

సీ. ఉద్వేల మగుచుఁ బె ల్లుబ్బెడురాగవా
రిధులు లేశమైనను దోఁక వయ్యె. పి. శకుం.
౩. ౨౧౯.

దోఁకు^{2}=డోఁకు^{2}. స. క్రి. నేలను ఎదురుగా చెక్కు. (శ. ర, వా.)

జ: దోఁకిస, దోఁకుడు, దోఁకుడుపాఱ.

దోఁకుడు. వి. (√దోఁకు^{2}.) దోఁకిస, దోఁకుట. (శ. ర.)

దోఁకుడుపాఱ. వి. (√ దోఁకు^{2}. త. తోండు పాఱై.) దోఁకునట్టిపాఱ, చెక్కుడుపాఱ.

గీ. పరఁగుఁ దవుగోల దోఁకుడుపాఱ నాఁగ.
ఆం. భా. ౨. ౨౩౦.

దోఁకుడుబార. వి. బాలక్రీడావిశేషము,గూఢఘణి. (శ. ర.)

దోఁగాడు, దోఁగియాడు=డోఁగాడు. అ. క్రి. (√దోఁగు^{2}.) బిడ్డ నేలపైని జేతు లూఁది మోకాళ్లతో నడచు, ప్రాకు.

క. బోరగిలి పొట్టజీరలు, నేరిచి దోఁగాడి
లేచి నిలుచుచుఁ బడుచున్, నేరమివలెనే
మోనక,కోరిక చిచ్ఛక్తి కొంత కొనసాఁగిం
చెన్. పార్వ. ౨. ౧౮.

సీ. కొమరొప్పఁ దనుదాన కూర్చుండఁగా
నేర్చె నాడకాడకు దోఁగియాడ నేర్చె.
చంద్రా. ౨. ౪.

ద్వి. అంత నొయ్యన దోఁగియాడంగ నేర్చె.
ద్వి. పరమ. ౫. ౩౮౮ పా (చి.ని. పా.)

దోఁగు^{1}=డోఁగు^{1}. చర్మముఊడు, తోలుఒలియు.

సీ...చెక్కుఁ బోయినవాఁడుఁ బ్రక్కయెముక,
మురిసినవాఁడును మొగము దోఁగినవాఁడు
నై నొచ్చి...రామా. ౬. ౧౩౮.

దోఁగు^{2}=డోఁగు^{2}. అ. క్రి. ప్రాకు.

వ...నొచ్చియుఁ జొచ్చియుఁ దెరలియుఁ బొర
లియు దోఁగియు డాఁగియు...కృతాంతు
సన్నిధికిం బోయిరి. శివరా. ౪. ౬౩.

జ: దోఁగాడు.

దోఁగు^{3}. అ. క్రి. (క. దోగ.) కన్నమువేయు; చొచ్చు. (చూ. దోఁగురు.)

జ: దోఁగురు, దోఁచు, దోఁపరి, దోఁపిడి, దోఁపిడికాఁడు, దోఁపిడియాటలు, దోఁపు, దోఁపుకాఁడు, దోఁపుచూఱు, దోఁపుడు, దోఁపుడుకాఁడు, దోఁపుపడు, దోఁపువోవు, దోయిడి.

దోఁగురు. వి. (√దోఁగు^{3}.) చౌర్యము, దొంగతనము.

సీ. దోఁగురు నాఁగను దోఁపడ మనఁగను దోఁపు
డు నాఁగను దోఁపు నాఁగ, దొంగతిక మనం
గ దొంగతన మనంగఁ జౌర్యంబు చెల్లు...
[illegible] ౨. ౨౯౨.

దోఁచు. స. క్రి. (√దోఁగు³.) ౧. కొల్లగొను, కొల్లగొట్టు.

సీ...కుశస్థలి యుగ్రులైన. గీ. రాక్షసులు దోఁచికొనుటయు రాజసూను, లఖిలదిశలఁ జెల్లాచెదరైరి భీతి. హరి. పూ. ౨. ౧౪.

సీ. మునులభార్యల దోఁచుకొని పురోడాశంబు మెక్కి వేదులు గొఱచక్కలాడి. వరాహ. ౫. ౧౧౫.

క. ఈనియమం బీడేఱుట, కై నిశ్శంకతను ద్రోవ లరికట్టి ప్రజం, బోనీక దోఁచియును నిం, పూవంగాఁ గన్నపెట్టియు ధనము గూర్చున్. పరమ. ౪. ౨౦౦.

౨. అపహరించు.

(క) దొంగిలించు.

ఉ...నేఁ డిదె ప్రొద్దు దోఁచుకో, నిక్కడ వాట మంచు మది నెంచఁగ వారికి నక్కడక్కడన్. కాశీ. ౪. ౬౬.

ఆ. దోఁపు నిచ్చువాఁడు తోడనె నెఱదాత, దోఁచుకొన్నవాఁడు ద్రోహియయ్యె. వేమన. ౩. ౬౯.

చ. కరువలిరక్కసుల్ కినుక గ్రమ్మి వడంకఁగ మ్రాఁకువేల్పులన్, దొరకొని యాకురెంబె ములు దోఁచఁగఁ గోవెల కూఁతఁ జెప్పఁగా, నరయుచు వారలం గడిమి నామనివెన్నుఁడు నొంపఁ జిందునెత్తురుబలె లేఁజిగుళ్లలరెఁ దోఁపులఁ జూపఱచూడ్కిపండువై. యయా. ౪. ౩.

(చ) బలత్కారముగా తీసికొనిపోవు.

క. ప్రాణముల కెక్కుఁడగు నా, ప్రాణేశ్వరి దోఁచికొనియె...భా. రా. కిష్కిం. ౧౦౪.

(ట) బలాత్కారమున లాగు.

సీ...కృష్ణసారప్రేక్ష ప్రబలోగ్రతను స్వకపటము ధోఁప, మలయుడు [illegible] న శంకితత్వంబు నొంది సత్వాంత యగుచుఁ. రాఘవ. ౩. ౨౦.

గీ. వల్కలంబులు దోఁచిన వంగువారుఁ, జెఱలు వోయినవారలఁ జేరువారు. ఉ. హరి. ౧. ౧౦౨.

(త) మోసముచే గ్రహించు.

సీ. అన్నదాతల మంచు యాయజూకుల మంచు దొరలచే రూకలు దోఁచువారు. దశా. ౧౦. ౧౦౫.

బంధురవృత్తము. గరగరికలు సిరి గలనగు మొగముల్ కల్కి మెఱుంగుఁగనుంగవలున్, దొరయఁగ వెలపడఁతులు విటధనముల దోఁతురు చొప్పడ నప్పురిలోన్. కళా. ౧. ౧౮. ప్రబంధ. ౨౧.

దోఁటమ్ము. వి. (దోఁటి+అమ్ము-త. తోఱట్టుంబు.) దోఁటివలె వంపైనఅలుఁగు గలబాణము, కర్ణి శరము. (శ. ర.)

దోఁటి. వి. (క. దోఁటి. త. తోఱట్టి.) ౧. డొంకెన, అందనిపండ్లు మొ. వానిని కోయుటకుపయుక్తముగా వంకరచిల్ల దోఁపినకోల.

రగడ. గుమగుమనివాసనలగేదఁగికొమ్మ కొమ్మకు నందె దోఁటికి. పారి. ౪. ౧౬.

చ...సిరి గలవాఁడు లభ్య మగుఁ జిత్తమునందుఁ దలంచినంతనే, నరులకు నెట్టికార్యమ యినన్ జతకాదు బహుప్రయత్నముల్, జరిపిననైన లేమియెడ సత్యముసుమ్మది చేతికందు పండరయఁగ దోఁటి కందదుగదా యనుసామ్యముపోల్కి భాస్కరా. భా. ౪. ౧౦౫.

జః దోఁటమ్ము, దోఁటిముక్కర.

దోఁటిముక్కర. వి. (√దోఁటి.) దోఁటివంటిముంగర, డొంకెనవలె వంపయిననాసాభరణము. (శ. ర.)

దోఁటు. స. క్రి. ఇచ్చు. (ఇదివాడుకలోనిది. శ. ర.)

దోఁపరి. విణ. (దోఁపు+అరి³.) ౧. దొంగ.

సీ. దొంగ తెక్కలికాఁడు దోఁపరి ముచ్చు జా
జరకాఁ డనంగఁ దస్కరుఁడు వెలయు. ఆం.
భా. ౨. ౨౯౧.

౨. కొల్లగాఁడు. (శ. ర.)

దోఁపిడి. వి. (దోఁపు+ఇడి.) ౧. దోఁచుకొనుట, అపహరించుట. ౨. కొల్ల (శ. ర.)

బ. బాలక్రీడావిశేషము.

సీ. పెంచులబేరి దోఁపిళ్లు గాలిపటంబు సరిబేసి
పుటచెండు చాకిమూటు. హంస. ౩.౧౪౬.

దోఁపిడికాఁడు. విణ. (దోఁపిడి+కాఁడు.) ౧. దొంగ. ౨. కొల్లకాఁడు (శ. ర.)

దోఁపిడియాటలు. వి. బ. (√దోఁపిడి.) బాలక్రీడావిశేషము.

సీ. తూరన తుంకముల్ దోఁపిడియాటలు...ప్ర
బంధ. ౬౧౩.

దోఁపు. స. క్రి. (√దోఁగు³.) చొప్పించు, చొనుపు, (పువ్వులు మొ. తల మున్నగువానిలో) పెట్టుకొను.

ద్వి. తెలిమోము లరదోఁపఁ దిగిచినకావి, జిలుఁ
గుముసుంగులోఁ జెంగల్వ రేకు,లొసపరిగా
దోఁపియున్నకహ్లార, కుసుమగంధంబు లా
గుబ్బుగా నొలయ. ద్వి. హరిశ్చ. పూ.
౯౨౪ పం.

సీ. శిరమున దోఁపినసురమహీరుహపుష్పముల
తావి దిక్కులఁ గలయఁ బొలయ. చిత్రభా.
౫. ౬౯.

చ. ...మట్టికాసెలన్, బిడియము లంట దోఁపి పృ
థుభీషణబాహుల సాళువంబులన్, దడవి
కెరల్చుచున్ జనిరి నాథునిమ్రోల నృపాల
నందనుల్. మనుచ. ౪. ౩౦.

౧. వి. కొల్ల, దోఁపిడి.

గీ. కలవి మామాఁక నిప్పింతు [illegible]

కట్టి,యాఁడుఁదానిఁ జేసఁటకుఁ డనుచుఁ బెద్ద,
తనము నభిమానమును డెంపు గనఁగఁ బలికి,
నిలిపి దోఁపిచ్చువారు నై తొలఁగి రపుడు.
ఆము. ౬. ౮౮.

ఉ. ఇంకిట దోఁపె కాక పుర మెయ్యది నీకు
నిశాచరేంద్ర...దశా. ౨. ౪౧౦.

ఆ. దోఁపునిచ్చువాఁడు తోడనె సెటిదాత,
దోఁచుకొన్నవాఁడు ద్రోహి యయ్యె. వే
మన. ౩. ౬౯.

౨. పూర్ణానకము, ఉత్సవాదులందు సర్వస్వము నిచ్చుట.

గీ. లాస్య మొనరించె నక్కమలాస్య యపుడు,
కోపుకోపున దొర లెల్ల దోఁపు లొసఁగ.
వైజ. ౧. ౧౨౯.

గీ. దోఁ పొసంగక పోదువే దొడ్డదొరవు. దశా.
౨. ౪౦౯.

నిలువుదోఁపు = సంతోషముతో దేవున కిచ్చు దేహమునందలిసర్వాభరణముల మొత్తము.

దోఁపుకాఁడు. విణ. (దోఁపు+కాఁడు.) ౧. దొంగ. ౨. కొల్లగాఁడు. (శ. ర.)

దోఁపుచూరు. వి. (దోఁపు+చూరు.) అంతశ్ఛది, అరుఁగులు మున్నగువానికి జల్లు కొట్టకుండుటకై తాటియాకులు మొదలగునవి చెరివి పెంచిన చూరు.

సీ. దోఁపుచూ రనఁగను దోఁచు నంతశ్ఛది...
ఆం. భా. ౨. ౨౧. ('దోఁపుదూల్పు' ప్రాఁ
తప్రతిపా.)

దోఁపుడు. వి. (√దోఁగు³.) ౧. దోఁచుట. ౨. కొల్ల. (శ.ర.)

దోఁపుడుకాఁడు. వి. (దోఁపుడు+కాఁడు.) ౧. దొంగ. ౨. కొల్లగాఁడు. (శ. ర.)

దోఁపుపడు. అ. క్రి. (దోఁపు+పడు.) కొల్ల [illegible], [illegible]గిలింపఁబడు.

సీ. భవమూయసంభవబహువైశ్యకోటికా తురక
లచే నిట్లు దోఁపుపడుట. సిం. నార. ౪౮.

దోఁపువోవు. (దోఁపు + పోవు.) నులివడు.

ఆ. దోఁపువోయె ననుట దోఁచు నులివడె న,
నంగ...ఆం. భా. ౩. ౧౧౬.

దోగ్ధ. సం.విణ. (ఋ. గ్ధ్రి. ఋ.) పాలు పిదుకు వాఁడు.వి. ఋ. పుం.౧. గొల్లఁడు.౨. దూడ. ౩. అర్థోపజీవి, ధనమునకై యెవరికేని యేపని యేని చేసి బ్రదుకువాఁడు. ౪. ధనమునకుస్తుతించుచు కవిత్వము చెప్పి జీవించెడుకవి.

దోగ్ధ్రి. సం. వి. ఈ. స్త్రీ. ౧. ఈనినఆవు, పాఁడియావు. ౨. పాలిచ్చుదాది. ౩. గొల్లది.

దోణ(ణా)ము=ద్రోణము. వి. (క. దోణవు.) ౧. భుజములకు బలము వచ్చుటకై త్రిప్పెడు జెట్టివానియుపకరణవిశేషము. ౨. మ్రాను సుకరముగాఁ జీల్చుటకై యక్కడక్కడఁ జెక్కిన కొయ్యమేఁకులను దిగఁగొట్టుఉపకరణవిశేషము. (శ. ర.)

దోతి. వి. (హిం. ధోతీ.)=దోవతి.

ఉ...తడిదోతులు మూఁపులఁ దాల్చి స్తోత్రపా,
ఠావలితాస్యులై నిజశయంబులఁ జెంబులు
బూని యేఁగునీ, కేవలపుణ్యమూర్తుల నకించ
నవృత్తుల రంగనాథస, ప్తావరణప్రదక్షిణ
బరాయణులం గనుఁగొంటె మన్మథా.
చంద్రభా. ౨. ౧౧౪. (చి. ని. పా. తడి
దోవతి, ముద్రి.)

దోదసి. వి. (సం. ద్వాదశీ. ప్రా. దాదసి, దోదసి. క. దోదసి.)పక్షములో వచ్చుపండ్రెండవతిథి, ద్వాదశి. (శ. ర.)

దోదుమ్మి(మి,మ్ము,ము). వి.ఖడ్గవిశేషము;ఖడ్గము. (ఆయుధవిశేషము. అని శ. ర.)

సీ. తేనియబొప్పంబు నూనియజిగిఁ జిమ్ముతమ్మి
పూరెమ్మదోదుమ్మికత్తి. [illegible]

గీ. మోదమున నైమతూపులఁ బాముసాహ్వితమ్మి
దోదుమ్మిఁ గొంది డెందమ్ము గ్రుమ్మి క్రమ్ము
కొని దొమ్మి సేసిన సొమ్మసిల్లి, యమ్మహా
మహుఁ డి ట్లను నెమ్మనమున. ఉ. రా. ౩.
౪౫౬.

ద్వి. దుమ్ములచేత దోదుమ్ములచేత...,కత్తులచేతఁ
జీకాకుసేయించి. రఘునా. ౧౨ పా. (బ్రాహ్మణవసిష్ఠన్యాయమున 'దోదుమ్ములచేత కత్తులచేత' అని యుభయమును గ్రహింపఁబడినది.)

గీ. నెమ్మి దోదుమ్మి బంగారునీటుకమ్మి, చమర
వాలమ్ము వాలమ్ముసాటి యాను, గతియు
నూఁగారు నెమ్మేను కచము చూపు, బాలికా
మణి కెపుడు భూపాలతిలక. కృష్ణ.౪.౫౯.

ఉ. తమ్మి గదా మొగంబు నెఱతావులకీవుల
నీనుజాళువా,కమ్మి గదా మెఱుంగుమెయి
కల్వకటారిమిటారికమ్మదో, దుమ్మి గదా మదా
ళితతిఁ దోలెడుకీల్జడ ముద్దుగుమ్మచె,ల్వ
మున కెంతయైన విలువా చెలువా మఱియు
న్జగంబునన్. రా. వి. ౪. ౧౦.

జః దోదుమ్మిదారి.

దోదుమ్మి(ము)దారి. వి. (దోదుమ్మి + దారి.) ఖడ్గవిశేషము; ఖడ్గము.

గీ. తిమ్మనరపాలుచికిలిదోదుమ్మిదారి, బలిమిఁ దెగ
టారి సురపురప్రాంగణమున, వఱలెడుకటారి
రాహుత్తవరులచేతఁ, గీడుసేయుదె మడియల
తోడిచెలిమి. కువల. ౧. ౩౯.

సీ. కలువనెచ్చెలికానిబలిమిఁ దామరతోడుచికిలి
దోదుముదారి చెడఁగఁ జూచి. చంద్రా. ౩.
౧౧౩.(ప్రతులయందు దుముదారి యని షోకారముగనే కావచ్చుచున్నది. నిర్ధారకము లేదు. నేకారమనుట యుక్తము. ఇంకను విచార్యము.)

దోదుల్యమానము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. మిక్కిలి యూఁగులాడుచున్నది. ౨. మాటిమాటికి ఊఁగులాడుచున్నది.

దోదూయమానము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. మిక్కిలి తపించుచున్నది. ౨. మాటిమాటికి తపించుచున్నది. ౩. మిక్కిలి తపింపఁజేయుచున్నది. ౪. మాటిమాటికి తపింపఁజేయుచున్నది.

దోదూయ్యమానము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. మిక్కిలి తపింపఁజేయఁబడుచున్నది. ౨. మాటిమాటికి తపింపఁజేయఁబడుచున్నది.

దోధకము. సం. వి. అ. పుం. ఛందోవిశేషము.

శ్లో. దోధకవృత్త మిదంభభభాగౌ. వృత్తరత్నాకరము. ౩. ౬.

దోధకము. తోరపువేడుక దోధక మెందుక్, భూరివిరామము భూధరసంజ్ఞం, బారుచు భాభ గగాన్వితమై లక్ష్మీరమణా విరచింపనెసంగుక్. అప్ప. ౪. ౨౧౪ పొ.

దోధూయమానము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. మిక్కిలికదలుచున్నది. ౨. మాటిమాటికి కదలుచున్నది. ౩. మిక్కిలి కదల్చుచున్నది. ౪. మాటిమాటికి కదల్చుచున్నది.

దోధూయ్యమానము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. మిక్కిలికదల్పఁబడుచున్నది. ౨. మాటిమాటికి కదల్పఁబడుచున్నది.

దోనమ్ము. వి. (దోని + అమ్ము.) అల్పశరము, చిన్నబాణము.

సీ. దోనమ్ము లం చన నొ నల్పశరములు...ఆం. భా. ౨. ౨౧౩.

దోని=దోనె. వి. (సం. ద్రోణీ. ప్రా. దోనీ.) ౧. దొన, నీరు నిలుచుట కేర్పఱచినపల్లము.

సీ. పటికంపుదోనులఁ బరఁగుగొజ్జెంగపూనీటిబజ్జ కహ్లార ద్దాఁటిదాఁటి. రసిక. ౨. ౬౧.

ద్వి. కలువరారాదోనిగములజాల్వాఱు, చలువ క్రొవ్విరితేనెజక్కురల్ దాఁటి. ద్వి. తి. సా. ౧. ౯ పొ. ౧౭ పం.

౨. అరిణ, ఎత్తుడునీరు పోయుటకై తొలిచి కాలువమొదట నుంచెడుతాటిమ్రాను లోనగునది, ద్రోణి.

వ...అయ్యోతంబు ముంగిసమ్రానికి వెదురునకు నంటఁగట్టినవాఱుపరిమళంబు బాఘ్రాణించి దోనిం బడి చని...హంస. ౧. ౧౯౨.

౩. నీరు పాఱుటకు ఏర్పఱచినచిన్నకాలువ. (కాలువతూము అని శ. ర.)

గీ. కైరవములకు వెన్నెలనీరు వఱపఁ, బూని చేర్చినపటికంపుదోను లనఁగ. పారి. ౨. ౩౭.

సీ. పచ్చఱాపలకలబవిరిదోనులఁబడి ఘుమఘుమస్వనముల దుముకుచున్న. భాను. ౩. ౪౬.

విణ. చిన్న. (చూ. దోనమ్ము.)

దోనివిల్లు=అరిణెవలె నుండువిల్లు.

చ. అలకలు నాసికామణియు నన్నువకౌనుఁగుచద్వయంబుఁ గుండలములుఁ జంచలింప జతనంబున హాస్తము లూఁది జీర్కొంబ, డల దిగజాటి రొండొరుకడం దరళాక్షులు దోని వింటఁ బిం, జలుగొన నేయుపువ్వశరుసంపెఁగవాలికతూపులో యనక్. పారి. ౪. ౩౭.

జః దోనమ్ము.

దోనె=దోని. వి. (సం. ద్రోణీ, ప్రా. దోనీ.) ౧. చిన్నపడవ, ద్రోణి. (శ. ర.) ౨. కాంస్యాబువాహిని.

గీ. ద్రోణి యగు దోనె యనఁగను...ఆం. భా. ౧. ౧౫౪.

౩. జలగడుగువానిసాధనము. (శ. ర.)

౪. సాలెవాఁడుచాఁపు చుట్టెడుమ్రాను.

సీ. కుంచె మగ్గపుగుంత గూటంబు పగ్గంబు పరఁటె ద్రొక్కుడుపట్టె పలక దోనె. హంస. ౨. ౧౧.

http://telugthesis.com

జః దోనెడొగ్గు.

దోనెడొగ్గు. అ. క్రి. (√దోనె.) క్రిందికి మోఁకటించుకొను.

సీ. కరఘాతపతదబ్ధఘటఁ గొమ్ముకొనఁ జివ్వుతమి
దోనెడొగ్గి చాదంతి డిగియె. వసు. ౫. ౬.

దోమ. వి. (క. దోమె.) మశకము.

సీ. నే శుకకీటంబ నేఁ బుండరీకంబ నే ఖంజరీ
టంబ నేను దోమ. గీ. నేను మానిసి ము
న్నించు నేకతమున, నొండొరులతోడఁతను
జెప్పుకొందు రుబుసుఁ, దారక బ్రహ్మణి
పేటివక్షవాటి, సంభవించిన ప్రత్యగ్ర చంద్ర
ధరులు. భీమ. ౪. ౩౩.

క. సామజరాజము దోమల,తో మార్కొని
పోరునటుల తోఁచెన్...ఉ.రా. ౩.౩౦౪.

క. రామునకు నీకు హస్తికి, దోమకుఁ గలవాసి
యతని దుర్వారశర, స్తోమమునఁ బొలియఁ
దలఁచి తొల్కొ...భా. రా. అర. ౨.౧౦౦.

జః దోమతెర.

దోమటి. వి. అన్నము. (చి.ని.శ.ర. ఈ క్రిందిప్రయోగములనుబట్టి ఔపవిభక్తికముగాఁ దోఁచుచున్నది. కాని ప్రథమాంతరూపమునకుఁ బ్రయోగములు కానరావు.)

సీ. దోమటిఁ దొడుకునే ప్రేమఁ గోకిలములు
పాటలసహకారపల్లవముల. చంద్ర. ౩.౧౧౩.

సీ. కడుపిగ్గుదేరుతొల్పడుపుదోమటఁ జొక్కి
యానందమునఁ జిందులాడుఁ గొన్ని. వేం.
పంచ. ౪. ౨౪౧.

దోమతెర. వి. (√దోమ.) దోమలు లోనికి చొరకుండ మంచమునకు నల్వంకలను మూయువలగుడ్డ, చతుష్కి.

ఉ. ...క్రమంబున ఘర్మశంకనై, నుప్పతిలంగ
దోమతెర లుప్పర మెత్తిరి ... ఆము. ౫.
౧౦౪.

దోము. వి. (ఆహారము దేహమున పట్టక పిల్లలు పశువులు మొ.) పాటుకొనుట.

(వ్యవ.) పిల్లవానికి దోముగా విరేచన మైనది.

౨. కడుపువాఁపు, ఉదరశోఫ.

సీ...ఔదరశోఫ యై యలరు దోము. ఆం.
భా. ౨. ౧౨౬.

దోయము=దాయము.

(బాలికాక్రీడావిశేషము.)

గీ. దోయముల్ సరిబేసులు దొరయునాల్గు, గం
బములయాట లచ్చనగండ్లు మొదలు,గాఁగ
శైశవగరిమ శృంగార మలర, బాలికలతోడ
నాడు భూపాలపుత్రి. ఇందు. ౨. ౧౪౩.

సీ. అచ్చనగండ్లు దోయాలును దాఁగిలిమూఁతలు
నాలుగుమూలలాఁట. దశా. ౯. ౯౧.

దోయి. వి. (సం. ద్వయీ. ప్రా. దఈ.) ౧. జత, జోడు. (దీనిబహువచనము 'దోయులు, దోలు' చూ. కుత్రచిన్నులోపశ్చసూత్రాహోబలపండితీయము.)

సీ. మంకి నాఁ బరఁగుబ్రాహ్మణుఁడు ధనే
చ్ఛమై వర్తించు శిక్షింపవలయునట్టి, గుజ్జు
దోయిని జట్టిగొని ప్రీతి లంకించి యొండె
లంకియతోన గండుమీఁటి, పాఱె నక్కొ
డియల్...భార. శాం. ౪. ౪౦. (గుజ్జు
దోయి = పొట్టికోడెలజత.)

క. నీయుపదేశముఁ దనచే, దోయిబలువుఁ దోఁ
డుఁ గాఁగ ద్రోణుఁ గడచి...సైన్యము...
పఱవఁగఁజేసెన్. భార. ద్రో. ౨. ౨౩౧.

ఉ. వేలుపుటిల్లు విల్లు వెడవీఁకలపోకలనారి రెం
డుచే, దోల వెలుంగుతూ పెచటఁ దోలివఁ
బాఱనితేరు మాటలై, గ్రాలెడుతేజు లెవ్వ
నికిఁ గల్గు నతండు చళుక్యవిశ్వభూ, పాలు
మనంబునం బరవిభంజనుఁడై విహరించుచుం
డెడున్. కావ్యా. ౪. ౯౨.

జోడు, జఁటు జమిలి కవ జంట యు

మడ యన ద్వంద్వమై పరఁగు ...ఆం.భా. ౨. ౧౦౦.

౨. సాటి, సామ్యము.

ఉ. ఎక్కుడిదోయి పో యలమృగేక్షణ మేనికి నక్కఁడానికిన్. విజ. ౨. ౩. ౧౪.

విణ. సహాయము, తోడు.

సీ. యమునాజలానీల మాచిమ్మచీకటిపెల్లున జగమెల్ల నల్లనైన, నీదెస మతి గానరా దని హరి లక్ష్మి దోయి గా నమృతాబ్ధిఁ బాయకుండ. ద్వా. ౪. ౧౦౨.

జః దోయికట్టు, దోయిలి, దోయిలించు, దోయిలితీర్చు.

దోయికట్టు. అ. క్రి. (√దోయి.) రెండుభాగము లగు.

వ...అందఱు హరిణక్రీడనం బను నాటకుం దొడంగి రెండుసంగడంబులై కృష్ణుండును శ్రీదాముండును బెన్నుద్దులు గాఁ దక్కిన వారును దమలోన దొరయుభంగి దోయిగట్టిరి. హరి.పూ.౮.౯౨. (జతగూడుకొ.ర.)

దోయిడి. విణ. (√దోఁచు.) రిక్తము, శూన్యము.

గీ. అనిన వృషకేతుఁ గనుగొని యనిలసుతుఁడు, పలికినారము తురగసంబంధమైన, ప్రతినలెస్సేని ధర్మసంభవునియెదుర, మనముదోయిడిచేతుల మగుడు టెట్లు. జై.భా.౨.౧౫.

చ. నలుఁ డనురాజు మున్ను కలి నష్టముచేసిన రాజ్యసంపదల్, దొలఁగి పదాతియై యటకు దోయిడిచేతుల వచ్చి [illegible] పంపలో, జలక మొనర్చి యిందుధరు శంకరు నద్రిసుతామనోవిభుం, గొలిచి నుతింప నవ్విభుఁ డకుంఠదయన్ దివి నిల్చి యిట్లనున్. శేష. ౫.౩౧.

దోయిలి=దోసిలి.వి.ఔ.(√దోయి.) ౧. దోసిలి, అంజలి. (బ.దోయిలులు,దోయిళులు,దోయిళ్లు.)

ఉ. అత్తఱి భద్రయున్ హరయు నాతపరస్పరసమ్మదంబులున్, బొత్తు లొనర్చుచుండ మునుమున్నుగ నొండొరు మీఱి దోయిలె, త్తెత్తి యిరుంగడన్ జెలువ లెత్తినపాత్రల నించినించి వే ముత్తెపుఁబ్రాలు పోసిరి సమున్నతి నొండొరుపాళిసీమలన్. ముకుంద. ౩. ౨౯౩.

చ. అలికులవేణి యోర్తొకనిహస్తముల న్ముఖమజ్జనాంబువుల్, గలఁతియ యెత్తి పోయ నవి గార్చుచునుండె నతండు దోయిటన్. సైష. ౬. ౧౧౨.

లయగ్రాహి. కుత్తుకలబంటి యగునెత్తురులు దోయిళుల, నెత్తి చవి గ్రోలుచును ... భార. స్త్రీ. ౨. ౭.

క. పలుమఱుఁ దలయంటి తగన్, నలుఁగిడి దోయిళ్ల జలమునన్ బోర్కాడించి ... కళా. ౬. ౧౯౩. రాజ. చ. ౩. ౧౪౫.

౨. సతివిశేషము.

వ...అయోధ్యయందలిరఘూద్వహునకు దోయిలి మధుర నున్నబాలకృష్ణునకు సాఁగిలి... ప్రబంధ. ౭౭౦.

అలరుదోయిలి=పుష్పాంజలి.

సీ. అలరుదోయిళ్లు పువ్వులవింటిదొరకు గంధము గంధగిరిమరుద్బాంధవునకు. వసు. ౩.౧౮౦.

సీ. వరతనూమిత్రతావాప్తిఁ జెన్నగుతీవ లలరుదోయిళ్లుపాయనముఁ బట్టు. పె. శకుం. ౩. ౧౯౩.

పువ్వుదోయిలి, పూవుదోయిలి=పుష్పాంజలి.

సీ. కూలినదలితేభకుంభమౌక్తికతతు లిచ్చినపువ్వుదోయిళ్లు గాఁగ. భా. రా.యు.౫౪౦.

గీ. ఖండపరశుతనుప్రభాఖండదుగ్ధ, జలధిజలశీకరము లనఁ బొలుచువేల్పు, టెలికలు చల్లుపూవుదోయిళ్లు గలుగు, నగము మునిముఖ్యునకు దృగానంద మొసఁగె. పాండు. ౨. ౧౭౭.

http://telugutthesis.com

వీనుదోయిలి = శ్రోత్రాంజలి, చెవు లనెడుదోసిలి.
సీ. శౌరికథాసుధాసారంబు తోరంబుగా వీను
దోయిళ్లఁ ద్రావువారి. ఘటికా. ౧. ౧౪౨.

దోయిలించు=దోసిలించు. స. క్రి. (√దోయిలి.)
౧. దోయిటఁ బట్టు, దోసిలితో గ్రహించు.
చ. పనఁటులవాఁత, మూతి యిడి పాలును నేతు
లుఁ బుక్కిలించి యొంద్రు నమియు దోయి
లించి కరతోయరుహంబులఁ జల్లి...హరి. పూ. ౫. ౨౦౨.
ఉ. పంకజనేత్ర గౌతమునిపంపున లాజలు దో
యిలించి ధూమాంశునియందు వేల్చె...
నైష. ౬. ౧౦౨.
చ. ముడివడుకంకణప్రభలముత్తెపుసేసలు దోయి
లించి యొత్తెడుతఱి...మనుచ. ౫. ౯౫.
౨. (చేతులను) చేర్చు; అంజలిగాఁ గూర్చు.
వ...అద్దేవికి దండప్రణామంబు లాచరించి కర
కమలంబులు దోయిలించి యి ట్లనియె...
భాగ. ౬. ౪౧౯.
ఉ...కేలుఁగెందమ్ముల దోయిలించుకొని ...అ
చ్చ. రా. యు. ౫౩.
చ. చిలుక పురోహితుం డగుచుఁ జెంగట నుం
డఁగ సిగ్గుపెందెరల్, దొలఁగఁగఁ ద్రోచి బం
ధుగతిఁ దోరపుఁగోర్కులు సందడింపఁగాఁ,
దలఁపు లతాంగికన్నె మను తాన కనుంగవ
దోయిలించి చూపులఁ దలఁబ్రాలు పోసె
నృపపుత్రునిపై విరహాగ్ని సాక్షి గాన్.
రాజ. చ. ౩. ౧౩౧. (దోయిలించి = దో
యిలిగాఁ జేసి అని భావము.)

దోయిలితీర్చు. అ. క్రి. (√దోయిలి.) నమస్కరించు.
రగడ. ఒప్పుగ నుండుయథోక్తసలము యథోక్త
కారుసరు దోయిలిదీర్చుచు. హంస. ౪. ౨౧౩.

దోర¹. వి. ౧. రాశి. (శే. ర.)
౨. ఉత్పంక్తి, దొంతర.
గీ. దోర యన దొంతి యనఁగను దొంతర యనఁ,
దనరు నుత్పంక్తి...ఆం. భా. ౨. ౩౪.
శా. ఓర న్బుట్టినయప్పళాలు కడలం దొప్పారు
నేదొప్పులున్, దోరన్ బెట్టిన చంద్రఖండము
లు దొంతు ల్గన్న వెన్నప్పముల్. పాంచా.
౪. ౫౯.
ఉ. ఆరయ వాక్కుభంగిగ రహస్యపుఁజోటను
రాజసన్నిధిన్, నూరిసభాంతరంబులను జొ
ప్పడి తప్పక గద్యపద్యముల్, దోరలు పేర్చి
నట్లు మదిఁ దోఁపఁగఁ జేయుట సంతతంబు
వ్యాభారమ కాదె వీని కనుభారతి మాకుఁ
బ్రసన్న యయ్యెడున్. మార్క. పీఠి. ౫.
౩. పండఁబాఱినకాయ.
ద్వి. పూపలఁ బిందెలఁ బులుసుదోరలను, దీపా
రుఫలముల దీపించుతరుల. నవనాథ. ౫.
౨౦౨ పా. ౭ పం.
విణ. (పాకోన్ముఖమగుట, వేఁగుట మొదలగు
వానిచే) ఎఱ్ఱఁబాఱినది.
ద్వి. ఈపండు కడుదోర యిది సార మనుచు,
నేపున నయ్యింద్రునిభమున కొగవి. రం. రా.
ఉ. ౯౩ పా. ౨౬ పం.
(వ్యవ.) దోరగా వేఁగినగారెలు నా కిష్టము.
ఉ. కన్నుల దోరచాయ లలికంబున లేఁజెమరు
...గల్గునట్లుగాఁ, గన్నియ నిన్నుఁ గూడి
రతికాంక్షలు మీఱ సుఖించు టెన్నఁడో,
చంద్ర. ౪. ౧౧౧.
జః దోరగాయ, దోరగించు, దోరగిలఁబాఱు,
దోరగిలు, దోరపండు, దోరవాఱు.

దోర². విణ. ఒఱగినది. (చూ. దోరగల్లు, దోర
పాక, మొ.)
జః దోరగలువడు, దోరగల్లు, దోరపాక.

దోరగలు(ల్లు)వడు. అ. క్రి. (దోరగలు+పడు.)
[illegible]

క. తగులువడి యపుడు వడి సెడి, గగనమణిరథం
బు దోరగలువడి నిలిచెన్. కాశీ. ౧.౧౩౩.

ఆ. సాంధ్యనటనచండచండీశపదహతిఁ, ధరణి
చక్ర మొఱగి శరధిఁ గ్రుంగ, దోరగల్లువడి
యె భూరథేతరభాగ, చక్ర మనఁగ నపుడు
శశియుఁ దోఁచె. మనుచ. ౫. ౩౫.

వ...అందాక నొక్కక్షణంబు లేకుండిన సాక్షా
చక్రంబుదోరగల్లువడు...పి.శకుం. ౩.౨౭౬.

దోరగల్లు(లు). విణ. (దోర² + కల్లు. త. ఉదిరల్=అవనతమగు.) ఒడ్డగెడవైనది, ఒకప్రక్కక్రింది జాఱగి మఱియొకప్రక్కపైకి లేచియున్నది.

సీ. ఒకదిక్కు దోరగ ల్లాఱగి పైఁ బడుదునో
తొలఁగి కమ్ములు మ్రోయ నిల చలింప. హరి.
పూ. ౫. ౧౮౨.

౨. ఒడ్డగెడవు.

చ. కనుఁగవదోరగల్లుల వికారపుఁజూపులఁ గొప్పు
లానతో, డసె దళమెక్కునాలుక తడం
బడుమాటల...శుక. ౩. ౧౧౯.

దోరగాయ. వి. (√దోర¹.) పండఁబాఱినకాయ.

వ...పిందె పూఁప కాయ దోరగాయ పండు...
భాగ. ౭. ౪౪౮.

దోరగించు. స. క్రి. (√దోర¹.) దోరగిల్లఁజేయు. (శ.ర.)

దోరగిలఁబాఱు. అ. క్రి. (√దోరగిలు.) దోరగిలు.

వ...దోస దోరగిలంబాఱె. కాశీ. ౩. ౨౩.

దోరగిలు(ల్లు). అ. క్రి. (√దోర¹.) ౧. ఎఱ్ఱఁబాఱు; పండఁబాఱు.

క. అని విన్నపంబు చేసిన, తనయుల నూరార్చి
వచ్చి దక్షుఁడు తాఁ జెప్పినబుద్ధి విననిశశి
పైఁ, గినిసి కనుంగొనలు దోరగిల నిర్దయుఁ
డై. వరాహ. ౮. ౪౯.

సీ. వెలయ రెండుపలాలు వెల్లుల్లి పాయలు రా
జిల్లఁ దఱిగి దోరగిల వేఁచి [illegible]

చ. తొలినుడిమానికంపుఁగని దోరగిలె న్నొగి
లెన్ రథాంగముల్. హ. స. ౪. ౪.

(వ్యవ.) ఆచెట్టుకాయలు దోరగిల్లినవి.

దోరణపుఁగమ్మి. వి. (దోరణము + కమ్మి.) తోరణముకట్టెడికమ్మి, ద్వారముమీఁదియడ్డుకమ్మి. (శ.ర.)

దోరణపుఁబట్టె. వి. (దోరణము + పట్టె.) కపిలెబిల్లక్రిందియడ్డపట్టె. (శ. ర.)

దోరణపుసాటిరిక్క. వి. (దోరణము + సాటి + రిక్క.) అనూరాధానక్షత్రము. (శ. ర.)

దోరణము. వి. (సం. తోరణమ్. ప్రా. తోరణ. క. తోరణవు.) మంగళార్థము ద్వారములు మొదలగువానికి కట్టుమామిడాకులు లోనగువాని దండ, తోరణము.

సీ. తలిరులు దొగలు చెంగలువలు గూర్చి యం
దముగ నించినదోరణములవలన. అచ్చ. రా.
బాల. ౧౬౬.

సీ. తోరంపుముత్యాలదోరణంబులకాంతి చొ
క్క వకాచుక్కలబెక్కు నూప. దశా.
౧. ౨౬౨.

సీ. ఎడ లేక యుండంగ నిడినదోరణములు పె
ల్లు పైఁబడెడుకరళ్లు గాఁగ. యయా. ౪.
౧౫౪, ౭౦.

౨. బహిర్ద్వారము.

సీ...దోరణ మనంగ నవు బహిర్ద్వారము...ఆం.
భా. ౨. ౨౧.

జ: దోరణపుఁగమ్మి, దోరణపుఁబట్టె, దోరణపుసాటిరిక్క.

దోరపండు. వి. (దోర¹ + పండు.) పండఁబాఱినకాయ.

చ. క్రమమునఁ బిందెలుం బసరుఁగాయలుఁ
గాయలు దోరపండులుం, గమిసినపండులుం
గెలలు గట్టి తదున్నతశాఖ లన్నియున్.
[illegible] ౬. ౭౨.

సీ. ప్రబలంపుగాడ్పుచే రాలినయెలమావిదోర
పం డ్లెవ్వరో యేఱినారు. శుక. ౧.౨౪౭.

దోరపాక. వి. (√దోర².) ఓరపాక.

సీ. దోరపా కనఁగను నోరపా కనఁగను బాదలి
యుంచనఁ బరఁగుచుండు, భిత్త్యర్థఃకృత
గృహాభిధ...ఆం. భా. ౨. ౧౬.

దోరము=దువారము. వి. (సం. ద్వారమ్, ప్రా. దోరం. క. దోర.) ద్వారము. (శ. ర.)

దోరము. సం. వి. అ. పుం. ౧. తోరము, వ్రతాదులందు చేతికి కట్టుకొనెడిదారము.

దోరవాఱు. అ. క్రి. (దోర¹ + పాఱు.) ఎఱ్ఱవాఱు, ఎఱ్ఱపడు.

ద్వి. పరిపక్వ మై దోరవాఱి కన్నులకు, నరు
దైనవరుఁగులు నప్పడంబులును. అ. మ. క. ౫. ౨౪౭ పా. ౮ పం.

దోరు. అ. క్రి. ౧. చచ్చు.

మ...సింగముల్, కడగొట్టైన మనుబిళ్లు గం
తుగొనె జింకల్ బిడ్డ దోరెం గిటుల్,
మడిసెన్ గాటెనుపోతులు... సారంగ. ౧. ౧౦౮.

సీ...దుర్వ్యాధితద్విరదవైరిఁ, జేరి తద్దంష్ట్రిల
దోరినఖరము గాఁ దలఁపకు నన్ని బలిము
ఖుండు. గీ.పలుక...వేం.పంచ. ౪. ౫౭౦.

ఆ. పెద్దనిదురవోయె బిడ్డ దోరెను గంతు, గొని
యె ననుట పేళ్లగును మృతునకు. ఆం. సం. మాన. ౫౩.

౨. (తలమొ.) తిరుగు. (చూ. దోర్చు.) ౩. వ్రాలు. (శ. ర.)

జః దోర్చు.

దోరు(వ)వా. వి. పక్షివిశేషము. (బ్రౌ. శ. ర.)

సీ. కాఁజులు పూరేళ్ళు కన్నెలేళ్ళు నెమళ్ళు
లావుక ల్దోరువా ల్లకుముకులును. రసిక. ౧. ౬౮.

దోరెము. వి. (క. దోర=త్రాడు. ఇది త్రాడు శబ్దముతో కలిసియే యుండును.) దేఁకలకు కట్టెడుత్రాడు.

వ...బర్వాబగ్వా నిబద్ధాగ్రంబులై కొమరారుదోరెపుఁద్రాళ్లతోడన్ దిరుగుడుల వెడంగువడి ...మనుచ. ౪. ౨౭.

గీ. అఱుత దోరెపుఁద్రాడుచే నత్తె మమరఁ, ద
ళుకుచేఁ దొల్త వాసకోయిలలఁ దునిమి,
శైరిచే వెన్కఁ గొంగలబాఱుఁ గొట్టి, సాళు
వముచేతఁ గుండేళ్లఁ జీర నంత. ప్రబంధ. ౨౩౩.

చ. జిలుగు మెఱుఁగు బంగరువిచిత్రపుదోరెపు
త్రాటిగజ్జియల్, ఘలు ఘలు ఘల్లు ఘల్లు ర
నఁగా... డేగ యూర్ధ్వముగఁ జయ్యనఁ బ
క్షులపైఁ గడంగినన్. ఇందు. ౨. ౬౯.

దోర్గంతువు. సం=దోర్గడువు. (వాచ.)

దోర్గడువు. సం. విణ. (ఉ) కుంఠితహస్తుఁడు, ఈఁచఁబోయినచేయి గలవాఁడు.

దోర్గ్రాహము. సం. విణ. (అ.ఆ.అ.) ౧. బాహువులతో పట్టుకొనునది. ౨. బలిమి కలది. వి. అ. పుం. ౧. బాహువును పట్టుకొనుట. ౨. బాహువులను స్తంభింపఁ జేయునొకానొకరోగము.

దోర్చు(రుచు). స. క్రి. (√దోరు.) ౧. (తల) త్రిప్పు, ఇటునటు కదల్చు.

క. విపులార్తిఁ గూరి మనుజాధిప యాభూవల్ల
భుండు ధృతి లేమిం జండపవనపతితం బగు
పాదపంబు చందంబు దోఁప ధరణిం బడి
యెన్.

వ. పడియుండి తల దోర్చికొనుచు నిట్లనియె. భార. స్త్రీ. ౧. ౭, ౯.

క. ఇలఁ జదికిలఁబడి పలుమఱుఁ దల దోర్చుచు
నిక్కత మగుశద్ధవమున లాలాజలములు తీఁ

http://telugùthesis.com

గెలుపొఁగఁగఁ బలుకు నతం డాలిగు త్రిచి పరి
చితర క్తిక్. పాండు. ౩. ౯౨.

౨. పడఁగొట్టు, పడఁద్రోయు.

గీ. చెనసి గుణమైన దోషంబు సేయ నేర్చుఁ,
గుకవి కృతులందు దోసంబు గుణము సేయ,
నేరఁ డది యట్లు దొంతులు నేరి నాయి,
దోర్వ నేర్చుఁగా కది యేమి నేర్వ నేర్చు.
కు. సం. ౧. ౨౯.

దోర్దండము. సం. వి. అ. పుం. దండమువంటి బాహువు.

దోర్మధ్యము. సం. వి. అ. న. ౧. బాహువుల మధ్యభాగము. ౨. మోచేయి.

దోర్మూలము. సం. వి. అ. న. బాహుమూలము, కక్షము, చంక.

దోర్యుద్ధము. సం. వి. అ. న. బాహుయుద్ధము, మల్లయుద్ధము.

దోల=డోల. సం. వి. ఆ. స్త్రీ. ౧. డోలి, ఉయ్యాలవంటి యానము. ౨. తొట్ల, ఉయ్యాలతొట్టి. ౩. ఆందోళిక, అందలము. ౪. ఉయ్యాల, ఉద్యానములందుఁ గ్రీడార్థమగు దోలనయంత్రము. ౫. నీలిచెట్టు. ౬. ఊఁగుట, ఉరియాట; సందేహము. (విల్యమ్సు.)

దోలము. సం. వి. అ. పుం. ౧. ఊఁగులాడుట, ఊఁగుట. ౨. శిబిక, పల్లకి. ౩. తొట్ల. ౪. బాలకృష్ణునియుత్సవవిశేషము. (ఇది ఫాల్గున పూర్ణిమనాఁడు జరుగును.)

దోలాయమానము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ఊఁగులాడుచున్నది, ఉరియాడుచున్నది. ౨. కుదురు లేనిది, కొందలపడునది, సందేహపడునది. (మనస్సు.)

దోలాయితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ఊఁగులాడినది. ౨. సందిగ్ధమైనది, కుదురు లేనిది. (మనస్సు.)

దోలాయుద్ధము. సం. వి. అ. న. జయాపజయములనిశ్చయము తెలియనియుద్ధము.

దోలి. సం. వి. ఈ. స్త్రీ. ౧. డోలి. ౨. ఉయ్యాల, తొట్ల.

దోలిక=డోలిక.

దోలితము. సం=దోలాయితము.

దోవతి=దోతి. వి. (క. దోతర. త. తోవత్తి. హిం. ధోతీ.) మగవార్లికట్టుబట్ట, పరిధానము. (ఆఁడుదానికట్టుకోకను స్త్రీబు అందురు.

క. మది రోష మొదవ దోవతి, వదలిన బిగియించుకొనుచు... భాగ. ౧౦. ఉ. ౪౬౭.

క. వెడ వీడెడుదోవతియును, బెడతలచేతులు వడంకు పెదవులు తూఁగా, డెడు వెండ్రుకలును... ఉ. హరి. ౨. ౭.

సీ. గడితంపు నీర్కావిమడుఁగుదోవతి కటీర
స్ఫురత్పీతాంబరంబుగాఁగ. వరాహ. ౯. ౪౬.

కావిదోవతి=కాషాయవస్త్రము, ఎఱ్ఱబట్ట.

సీ. కావిదోవతియును గంత్రోత్తరీయంబు నిష్టి
కోలయుఁ జంక నిత్తితోలు. హర. ౭. ౧౨.

దోవి. వి. ఎఱ్ఱనిబట్ట.

సీ. కటితటీహాటకపటముతోఁ బచ్చచెఱఁగు
వల్పపుదోవి రంగు నిల్ప. రా. వి. ౫. ౭౯.

దోశ్శాలి. సం. విణ. (న్. నీ. న్.) ప్రశస్తబాహువులచే ప్రకాశించువాఁడు, బలవంతుఁడు.

దోశ్శిఖరము. సం. వి. అ. న. భుజాగ్రము, మూఁపు.

దోష. సం. వి. ఆ. స్త్రీ. ౧. రాత్రి. ౨. భుజము.
వ ... ఘుర్మకాలదివసఇవ క్షయితదోషః ...
కాదంబరి.

దోషకము. సం. వి. అ. పుం. గోవత్సము,

http://telugudthesis.com

ఆవుదూడ. (కల్ప.)

దోషకారి. సం. విణ. (న్. ణీ. న్.) దోషము చేయువాఁడు.

దోషగ్రాహి. సం. విణ. (న్. ణీ. న్.) దోషములనే గ్రహించువాఁడు, తప్పు లెన్నువాఁడు, ఖలుఁడు.

దోషజ్ఞుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) దోషముల నెఱుఁగువాఁడు. వి. అ. పుం. ౧. పండితుఁడు. ౨ - వాతాదిదోషముల నెఱిఁగినవాఁడు - వైద్యుఁడు.

దోషదృష్టి. సం.విణ. (ఇ) దోషములందే చూపు కలవాఁడు. వి. ఇ. స్త్రీ. తప్పులెన్నుటయందు దృష్టి.

దోషభాక్కు. సం. విణ. (జ్) దోషి, దోషము కలవాఁడు.

దోషము. సం.వి.అ.పుం.౧.తప్పు,పొరపాటు.౨. దుష్టత్వము.(ఆహారదోషము మొ.)౩.(న్యాయ.) లక్షణదోషము. ఇది అవ్యాప్తి,అతివ్యాప్తి,అసంభవము అని మూఁడువిధములు.౪. (మీమాంస.) ప్రత్యవాయము, విధ్యతిక్రమమువలనఁ గలుగు అదృష్టభేదము, పాపము. ౫. వాతపిత్తకఫములలో నొకటి. ౬. వాతపిత్తకఫములవికారము. ౭. రాగద్వేషమోహాదికము. ౮. కావ్యదోషము. (ఇది పదదోషము, వాక్యదోషము, అర్థదోషము అనిమూఁడువిధములు. అందు పదదోషములు ౧౭. అప్రయుక్తము, అపుష్టార్థము,అసమర్థము, నిరర్థకము, నేయార్థము, చ్యుతసంస్కారము,సందిగ్ధము,అప్రయోజకము, క్లిష్టము, గూఢార్థకము, గ్రామ్యము, అన్యార్థము, అప్రతీతికము, అవిమృష్టవిధేయాంశము, విరుద్ధమతికరము, అశ్లీలము, పరుషము. వాక్యదోషములు ౨౪. శబ్దహీనము, క్రమభ్రష్టము, విసంధి, పునరుక్తము, వ్యాకీర్ణము, వాక్యసంకీర్ణము, అపూర్ణము, వాక్యగర్భితము, భిన్నలింగము, భిన్నవచనము, న్యూనోపమము, అధికోపమము, భగ్నచ్ఛందము, యతిభ్రష్టము, అశరీరము, అరీతికము, విసర్గలుప్తము, అస్థానసమాసము, వాచ్యవర్జితము, సమాప్తపునరాత్తము, సంబంధవర్జితము, పతత్ప్రకర్షము, అధికపదము, ప్రక్రమభంగము. అర్థదోషములు ౧౮. అపార్థము, వ్యర్థము, ఏకార్థము, ససంశయము, అపక్రమము, భిన్నము, అతిమాత్రము, పరుషము, విరసము, హీనోపమము, అధికోపమము, అసమోపమము, అప్రసిద్ధోపమము, హేతుశూన్యము, నిరలంకృతి, అశ్లీలము, విరుద్ధము, సహచరచ్యుతము.) ౯. గోవత్సము, ఆవుదూడ. ౧౦. దూషణము,ఖండనము. వి. ష్. పుం. న. భుజము, చేయి. (తెలుఁగున దోర్యుగము మొదలగుసమాసములయందు పూర్వపదముగా నుండును. అహోబలపండితీయోక్తరీతిని ప్రథమావిభక్తియందు దోశ్శబ్దమునకు దోషము అనురూపము గ్రహింపఁబడినది.)

దోషలుఁడు. సం.విణ. (అ. ఆ. అ.) దోషయుక్తుఁడు.

దోషాకరుఁడు. సం. వి. అ.పుం. ౧. - రాత్రిని కలిగించువాఁడు-చంద్రుఁడు. ౨. -దోషములకు స్థానమైనవాఁడు- దుష్టుఁడు.

దోషాచరుఁడు. సం.వి.అ.పుం. - రాత్రియందు సంచరించువాఁడు- ౧. చంద్రుఁడు. ౨. రాక్షసుఁడు.

దోషాతనము. సం. విణ. (అ. ఈ. అ.) మాపటిది, రాత్రిది.

దోషాతిలకము. సం. వి. అ. పుం. - రాత్రికి తిలకమువంటిది - దీపము.

దోషారోపణము. సం. వి.అ.న. దోషారోపము.

దోషారోపము. సం. వి. అ. పుం. దోషమును మోపుట.

దోషాస్యము. సం. వి. అ. పుం. ౧. రజనీముఖము, ప్రదోషము. ౨.-రాత్రికి ఆస్యమువంటిది - దీపము.

దోషి. సం. విణ. (న్. ఈ. న్.) దోషయుక్తము, దోషము కలది.

దోషించు. సం. అ. క్రి. దోషమును పుట్టించు.

దోషికము. సం. విణ. (అ. ఆ. అ.) దోషము కలది. వి. అ. పుం. - వాతాదిదోషములు కలది - రోగము.

దోషైకదృక్కు. సం. విణ. (శ్) దోషమందే కన్ను కలవాఁడు, దోషములనే వెదకువాఁడు, తప్పు లెన్నువాఁడు.

దోషైకదృశుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) = దోషైకదృక్కు.

దోస. వి. కర్కటి, ఉర్వారువు.

వ...కాసర గాచె దోస దోరగిలంబాఱె... కాశీ. ౩. ౨౩.

ఆ. దోసముల్లువంటి తుర్వ్యమం దాత్మను, జూచి యాసల నటు గోసివేసి, వాసనలు దెలిసిన వాఁడెపో బ్రహ్మంబు...వేమన. ౧. ౨౩౦.

(దీని భేదములు: — చేఁదిదోస, నక్కదోస, ములుదోస మొ.)

జః దోసకాయ, దోసతోఁట.

దోసకాయ. వి. (√దోస.) కర్కటీశలాటువు.

ఉ. చూడఁగ దోసకాయలె విశుద్ధయశోధనయన్యచిత్తముల్. పార. ౨. ౬౪.

దోసకారి=దోసి. విణ. (దోసము + కారి.)- దోసముచేయువాఁడు - దుష్టుఁడు; పాపాత్ముఁడు.

సీ. ఆదోసకారి సన్న్యాసి దవ్వులఁ గాంచి రోలంబునకు దారి యొదిగియుండు. నైష. ౭. ౧౩౦.

శా. ఆహా దైవము దోసకారులకె తోడై వచ్చు నెప్పట్టునన్. మనుచ. ౩. ౪౭.

గీ. నిర్మలుం డట్టివానికి నిందమోవఁ, జేసెఁ గా విధి కటకటా దోసకారి, దయ్యమున కేల సత్యంబు దలఁచి చూడ. సారంగ. ౨. ౨౬౩. నీలా. ౩. ౨౦.

దోసతోఁట. వి.(√దోస.)దోసపాదులతోఁ గూడినచేను. (బిడ్డపాపలతో నిండిన యింటిని దీనితోఁ బోల్తురు.)

(వ్యవ.) వారియిల్లు దోసతోఁటవలె చూడ ముచ్చటగా నున్నది.

దోసము. వి. (సం. దోషః. ప్రా. దోసో. క. దోస.) ౧. దోషము, పాపము.

ఉ...పే రడుగం దలంచెదవొ భీమతనూభవయావిచారముల్, దూరము సేయు మెవ్వరికి దోసము తాఁ దనపేరు సెప్పుట...నైష. ౪. ౫౬.

క. ఎదఁగుదు రగుబత్తిని గొల్చెదఁ బలుపుట్టువులఁ గూరిచినదోసంబుల్, చిదుమంగ... నీలా. ౧. ౧౯.

గీ. దోసమును నపకీర్తియుఁ దొలఁగఁబెట్టి, వాఁడు గురుఁ గాచుకొంటివి నేఁడు నన్ను, సుతునిఁ గాచితి త్రిస్థానశుద్ధి గాను. విక్ర. ౩. ౧౨౯.

౨. నేరము, అపరాధము.

క. చేసినదానికి మాఱుగఁ, జేసినఁ బగ యంతతోడఁ జెడుఁ గాక గుణుల్, డాసినయమ్మేలు విడిచి, దోసముఁ బట్టుదురె యొట్టి తుచ్ఛులఁ జతురా. భార. శాం. ౩. ౨౫౪.

ఉ. దోసము పెద్ద లే దనక ధూర్జటి నిష్ఠురకంఠహుంక్రియా,భ్యాసముపై నదల్చి యదయస్థితిఁ గాని పెలార్చి... భీమ. ౩. ౧౧.

క...విలాసవతి తన,చేసినదోసమునఁ గాదెశిఖిఁ బడి వీరల్, వాసవుపురికిం జని రని,వాసిగఁ దనమేను నిచ్చె వహ్నికి నంతన్.విక్ర. ౬. ౧౨౯.

౩. కీడు, హాని.

క. ఆసామ్రాణికిఁ జూపుల,దోసము పాయంగ నగరుధూపంబు మహోల్లాసంబుగ నిడి పూజలు, చేసి జయధ్వనులు నిగుడ శ్రీకర లీలన్. చిత్రభా. ౪. ౨౦. (చూపులదోసము=దృష్టి దోషము.)

౪. కొఱఁత, లోపము.

ఉ. ఆమదిరాక్షిఁ జూచి పరిహాసము మీఱ బలీంద్రుఁ డిప్పుడో, కోమలి నీవు చే నమృతకుంభము పూనినఁ జూచి గోపబాలామణి వంచుఁ బాల్గొనఁ దలంచెద మన్నను నవ్వుచు న్మృగాక్షిమణి జావ నీవు దధిఁ జిల్కఁగ గోపిక నైన దోసమే. దశా. ౨. ౩౫౩.

జ: దోసకారి.

దోసి=దోసకారి. విణ.(సం.దోషీ.)పాపాత్ముఁడు.

ఉ. ఏటికి జాలిఁ బొంద నరు లీక్రియఁ గృష్ణుని కీర్తనంబు పాపాటవులన్ దహింపఁగల దౌటకు సందియ మేల యిప్పు డీతూఁటరి దోసకారి పెనుదోసి యజామిళుఁ డంత మొందుచుం, బాటిగ విష్ణునామసుతుఁ బల్కుచుఁ గేవలముక్తి కేఁగఁడే. భాగ. ౬. ౧౮౨.

దోసియ(సె). వి. (క. దోసె.) భక్ష్యవిశేషము, అట్టు.

వ...అపూపంబులు ... జిల్లేడుకాయలు దోసియలు సేవియలు... కాశీ. ౭. ౧౮౨.

సీ...జొన్న కండచక్కెరలు దోసెలు వడలన్నవె పాసెములతోడ. భీమ. [illegible]

ఉ. మంచముఁ జేరి శంభుఁడు కుమారునిఁ దొట్లను బెట్టి నీవు చేలాంచల మేల పట్టుకొనె దవ్వకడం జను మన్న భక్ష్య మిమ్మం చని పోరఁ జంద్రకళ నక్కఱఁ గైనిడఁ గేలఁ ద్రోయుచున్, త్రుంచినదోసె యంచనెడుతోరపుబొజ్జగణానిఁ గొల్చెదన్. పార్వ. ౧. ౩.

దోసిలి=దోయిలి. వి. ౧. అంజలి.

సీ. అమృతంబువెల్లువ యని నిలింపాదులు మునుకొని దోసిళ్ల ముంచి క్రోల.విక్ర. ౬. ౬౯.

౨. నతివిశేషము.

గీ. అల్లొనేరేళ్లు నీకు మహానుభావ, మ్రొక్కులివె నీకు సూనసమ్యక్కృపాణ, యిదిగొ దోసిలి నీకు లోకైకవీర,యోమురారికుమార ప్రణామ మయ్య. ఇందు. ౩. ౮౭.

దోసిలిప్రాలముద్దుగుమ్మ=తలఁబ్రాలుపోసినభార్య, పాణిగృహీతి.

గీ. అందుఁ దనరారు వీరాఖ్యుఁ డైనయొక్క, రాతు వానికి దోసిలిప్రాలముద్దు,గుమ్మ మదవతి యన నొక్కకొమ్మ గలదు, కమ్మపూవుల రెమ్మ బంగారుబొమ్మ. శుక. ౨. ౫౦౩.

జ: దోసిలించు.

దోసిలించు=దోయిలించు. (శ. ర. √దోసిలి.)

దోస్తి. వి. (హిం.దోస్తీ.) సఖ్యము, ఎక్కువపరిచయము.

వ...తమతమను స్త్రీదులతో సిస్తుగా దోస్తిని జుట్టుముట్టి కోపాటోపంబున. ప్రబంధ. ౭౮౮.

దోస్యము. వి. ప్రసంగము.

చ. తెరువరు లైనయట్టిపరదేశమహీసురు లర్థవాంఛఁ దత్పురమున కేఁగుదేర వెడదోస్యములం బచరించి వారి న్నిర్భరగతి నోడఁ [illegible] శుక. ౨. ౪౩౮.

దోష్ణము. సం.వి.అ.పుం. ౧. క్రీడ. ౨. సేవ.

దోష్ణుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) బాహువు నందుండువాఁడు. వి. అ. పుం. - బాహువ్యాపారమున నుండువాఁడు, పార్శ్వస్థుఁడు-౧. భృత్యుఁడు, సేవకుఁడు. ౨. క్రీడకుఁడు, ఆటకాఁడు.

దోహజము. సం. విణ. (అ. ఆ. అ.) పిదుకుట వలన పుట్టినది. వి. అ. న. పాలు.

దోహదము. సం. వి. అ. పుం. న. ౧.గర్భిణ్యభిలాష, వేవిళ్లు. ౨. తరుగుల్మలతాదులకు అకాలమందు పుష్పాదులను పుట్టించు స్త్రీల పాదతాడనాదిక్రియ. (అశోకమునకు దోహదము పాదతాడనము, పొగడకు ముఖసీధువు, గోరంటకు ఆలింగనము, బొట్టుగునకు వీక్షణము, మామిడికి కరస్పర్శము, సంపెఁగకు ముఖరాగము,కొండగోఁగునకు సల్లాపము, వావిలికిఊర్పు, మోరటికి పాట, సురపొన్నకు నవ్వు అని శ. ర.- ప్రేంకణమునకు కరస్పర్శము, పొగడకు మద్యగండూషము, అశోకమునకు పాదతాడనము, బొట్టుగునకు వీక్షణము,గోరంటకు ఆలింగనము, మందారమునకు నర్తవాక్యము, చంపకమునకు మందహాసము, చూతమునకు వక్త్రవాతము- ఊర్పు-, సురపొన్నకు గానము, కొండగోఁగునకు పురోనర్తనము అని మేఘదూత. ౨. ౧౫. మల్లినాథవ్యాఖ్య.) ౩. అకాలపత్త్రపుష్పోత్పాదకద్రవ్యము. (ఎరువు మొ.) ౪. గర్భము, చూలు. ౫. గర్భలక్షణము. ౬. ఇచ్ఛ. ౭. లాలస, తీవ్రేచ్ఛ.

దోహదలక్షణము. సం. వి. అ. న. ౧. గర్భచిహ్నము. ౨. యౌవనసంధి.

దోహదవతి. సం. వి.ఈ. స్త్రీ. శ్రద్ధాళువు, వేవిళ్లు కలయాఁడుది.

దోహనము. సం. వి. అ. న. ౧. పిదుకుట. ౨. కోరికల నిచ్చుట. ౩. పాలుపిదుకుపాత్రము.

దోహని. సం.వి.ఈ.స్త్రీ. పాలుపిదుకుపాత్రము.

దోహము. సం.వి. అ. పుం. ౧. దోహనము, పాలుపిదుకుట. ౨. దుగ్ధము, పాలు. ౩. పాలుపిదుకుపాత్రము. ౪. (కోరికలు మొదలగువానిని) పూర్తిచేయుట; ఇచ్చుట.

దోహారి. వి. చండాలుఁడు.

సీ. దీవింప నున్నాఁడు తెలిసి దోహారిబంటుఁ
జెవి నక్షమాలికఁ జెరివి ద్విజుఁడు. కాశీ. ౭.
౨౪౦.

దోహలము. సం. వి. అ. పుం. ౧. ఇచ్ఛ. ౨. దోహదము. ౩. ఉత్సాహము.

గీ. అధిప సాలకటంకటు లనఁగఁ జనిన, నాఁటి
వారుఁ బౌలస్త్యులు నాఁగ బరఁగు, నేఁటి
వారు సమానులు నిక్కి మరయ, బాహుబ
లమున సాహసదోహలమున. నిర్వ. ౩.౩౭.

దోహలవతి. సం=దోహదవతి.

దోహలి. సం. విణ. (న్. నీ. న్.) ౧. దోహదము కలది. ౨. ఇచ్ఛకలవాఁడు. ౩. ఉత్సాహము కలవాఁడు.

ఉ. శ్రీరమణీగృహాంగణము చెన్ను వహింప
నలంకరింపఁగా, దోరణముం బ్రదీపమును దో
హలియై యొడఁగూర్చి నాఁ దగం, జేరి యు
రంబునందుఁ దులసీవనమాలయుఁ గౌస్తుభం
బు నొ,ప్పారఁగ నుల్లసిల్లుహరి యన్నమతి
క్కని ధన్యుఁ జేయుతక్. దశకు. ౧. ౧.

వి. ఈ. స్త్రీ. అశోకము.

దోహాపనయము. సం. వి. అ. పుం. -పిదుకుట వలన పొదుఁగును తగ్గించునది- దుగ్ధము, పాలు.

దోహి. సం. విణ. (న్. నీ. న్.) ౧. దోహనశీలుఁడు, పిదుకువాఁడు. ౨. (కోరిక మొదలగు

http://telugthesis.com

వానిని) పూర్తిచేయువాఁడు; ఇచ్చువాఁడు.

దోహితము. సం. విణ. (అ. ఆ. అ.) పాలుపిదుకఁబడినది. (ఆవు మొ.)

దోహ్యా. సం. వి. ఆ. స్త్రీ. -పిదుకఁదగినది-ఆవు.

దోహ్యము. సం. విణ. (అ. ఆ. అ.) పిదుకఁదగినది. వి. అ. న. పాలు.

దౌ

దౌ=దవు. వి. ౧. దూరప్రదేశము.

సీ. తమరాక ప్రియుల కెంతయు దౌల వినరాఁ బిసాళించుకిఱ్ఱుఁబాగాలు మెట్టి. వైజ. ౨. ౪౫.

శా. అప్పు ల్వారిధిచేతఁ బుచ్చికొని కార్యం బైన మున్గొన్నయ,య్యప్పుల్ దౌ చనియున్ సవృద్ధికముగా నవ్వార్ధికే తీర్పఁగా, నప్పుణ్యాతివిశుద్ధజీవుఁడు...ఒప్పారెన్...ఆము. ౪. ౧౫౭.

క్రి. విణ. దూరముగా. విణ. దూరము. అని (శ.ర.)

శా. మేయుం బచ్చిక మచ్చికం గదిపి నమ్మించుం దనుం బట్టఁ బోఁ, బాయున్ బిట్టలయించు దౌ దిగుచు నప్పాటన్ మృగం బీగతిన్. రామా. ౫. ౧౬౩.

(దీనియామ్రేడితరూపము దౌదౌ.)

శా...అద్దోషాచరుం డల్క నా,త్మామాత్యుండయి దానిఁ ద్రుంచె నడుమం దౌదౌల భల్లంబునన్. భా. రా. యు. ౬౪౯.

దౌకూలము. సం. విణ. (అ. ఈ. అ.) దుకూలసంబంధమైనది. వి. అ. పుం. దుకూలముచేత కప్పఁబడినరథము. వ. దుకూలము, సన్నబట్ట.

దౌడ=దవుడ.

(చెక్కిలి,చెంప.)

సీ. ఆశేయిఁ గల పెల్లవారను గోరదౌడలుమ నల్లనిమోముఁ గలపెలంత, సొచ్చి యుబిదల నీడిచికొని పోవ...కనిరి. భార. మా. ౨౫.

సీ. వికృతాననంబులు విరళదంతంబులు నిడుపైనదౌడలునిక్కు మెడలు. ఉ. హరి. ౨. ౧౨౨.

గీ. ఉమిసెఁ దుప్పున మొగముపై నొక్కరుండు, బెట్టు నవ్వుచు దౌడలఁ గొట్టె నొకఁడు. హరిశ్చ. ౪. ౧౬౨.

(చెక్కిలి లోపలిభాగము.)

సీ. దౌడ లొండొంటితోఁ దాటించి సెలవుల జిహ్వ యార్చుచు నగ్నిశిఖలు సెదర. హరి. ఉ. ౯. ౨౨౫.

దౌ(దవు)డు. వి. ౧. జోడన, అశ్వగతివిశేషము. ౨. దండయాత్ర. ౩. పరుగు. (శ.ర.)

దౌత్యము. సం. వి. అ. న=దూత్యము.

దౌరాత్మ్యము. సం. వి. అ. న-దురాత్మభావము-చెడ్డతనము, దుండగము.

దౌ(దవు)రు. వి. ౧. కాంతిగల హారము.

క. హారులు జయపెట్టఁగఁ బరిచారకు లరచట్టదౌర నవరింపఁగఁ దుక్ఖారతురంగము నెక్కి యొయ్యారంబులఁ జొక్కి చైత్రయాత్రోన్ముఖుఁడై. రా. వి. ౨. ౪౩.

౨. రుచి.

ఆ. చిగురుఁజెట్టుమీఁదఁ జింతపూవులు పూసి నిమ్మపండు పండునిమిషమునను, దౌర చెడక యుండ దానిని దినవలె...వేమనచాటువు.

౩. కాంతి.

సీ. తళుకొంద నడుదట్టిదవురుఁ దన్నడియింద్రగోపంపుపాపోసు లేపు చూప. రా. వి. ౫. ౩౫. (శ. ర. పా. దౌరు. ముద్రి. పా.)

దౌర్గత్యము. సం. వి. ఆ. న. ౧. దారిద్ర్యము. ౨. దుఃఖిత్వము, దుఃఖము కలిగి యుండుట.

దౌర్గము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. దుర్గసం

బంధ మైనది. ౨. దుర్గాసంబంధ మైనది.

దౌర్జన్యము. సం. వి. అ. న. దుర్జనభావము, చెడ్డతనము.

దౌర్బలము. సం=దౌర్బల్యము.

దౌర్బల్యము. సం. వి. అ. న. దుర్బలత్వము, అల్పబలము కలిగియుండుట.

దౌర్భాగినేయుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) ౧. దురదృష్టవంతురాలికొడుకు. ౨. మగఁడొల్లనిదానికొడుకు.

దౌర్భాగ్యము. సం. వి. అ. న. ౧. దుర్భగభావము, దురదృష్టము. ౨. దుర్భగాభావము, మగఁడొల్లనిదానిధర్మము, దుర్భగగా నుండుట.

దౌర్భ్రాత్రము. సం. వి. అ. న. దుర్భ్రాతృభావము, సోదరుల అన్యోన్యకలహము. (వ్యతి. సౌభ్రాత్రము.)

దౌర్మంత్ర్యము. సం. వి. అ. న. చెడ్డబోధనము, చెడుకఱపు; దురాలోచనము.

దౌర్మనస్యము. సం. వి. అ. న. ౧. ఖేదాదులవలన మనస్సు దిటము తప్పి యుండుట, మనస్సు చెడుట. ౨. దుష్టమనస్సు కలిగియుండుట.

దౌర్లభ్యము. సం. వి. అ. న. దుర్లభత, దుర్లభముగా నుండుట.

దౌర్వణము. సం. వి. అ. న. ౧. దూర్వయొక్క రసము. ౨. మృష్టపర్ణము, పరిశుద్ధ మైనఆకు.

దౌర్హార్దము. సం. వి. అ. న. దుర్హృద్ధర్మము, దుష్టహృదయము కలిగి యుండుట; శత్రుత్వము. (వ్యతి. సౌహార్దము.)

దౌర్హృదము. సం. వి. అ. న. చెడ్డహృదయము కలిగి యుండుట; విరోధము.

దౌర్హృదయము. సం. వి. అ. న. దుర్హృదయత్వము, చెడ్డమనస్సు కలిగి యుండుట.

దౌవారికుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) ద్వారపాలకుఁడు.

దౌశ్చర్యము. సం. వి. అ. న. ౧. దుశ్చరత్వము, చెడ్డనడవడి. ౨. చెడ్డకార్యము.

దౌశ్శీల్యము. సం. వి. అ. న. దుశ్శీలత, చెడ్డనడవడి.

దౌష్కుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) ౧. దోశ్చరుఁడు, బాహువులతో సంచరించువాఁడు. ౨. (నీట) బాహువులతో చరించువాఁడు, ఈఁదువాఁడు.

దౌష్కులుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) చెడ్డకులమున పుట్టినవాఁడు.

దౌష్కులేయుఁడు. సం=దౌష్కులుఁడు.

దౌష్ట్యము. సం. వి. అ. న. దుష్టత్వము, చెడ్డతనము.

దౌష్ఠవము. సం. వి. అ. న. దుష్ఠుత్వము, చెడ్డతనము; అడఁకువలేమి. (వ్యతి. సౌష్ఠవము.)

దౌష్యంతి. సం. వి. ఇ. పుం. దుష్యంతునికొడుకు, భరతుఁడు.

దౌస్సాధికుఁడు. సం. వి. అ. పుం. -దుష్టులను సాధించుటయందు నియుక్తుఁడు-౧. ద్వారపాలకుఁడు. ౨. గ్రామాధ్యక్షుఁడు.

దౌహిత్రము. సం. విణ. (అ. ఈ. అ.) దుహితృసంబంధ మైనది. వి. అ. న. ౧. దుహిత్రపత్యము, కూఁతుయొక్క సంతతి. ౨. తిలలు. ౩. కపిలగోవునెయ్యి. ౪. ఖడ్గమృగము. (కల్ప.)

దౌహిత్రాయణుఁడు. సం. వి. అ. పుం. దౌహిత్రునికొడుకు.

దౌహిత్రి. సం. వి. ఈ. స్త్రీ. దుహితకూఁతురు, మనుమరాలు.

దౌహిత్రుఁడు. సం. వి. అ. పుం. దుహితకొడుకు,మనుమఁడు.

దౌహృదము. సం. వి. అ. న. గర్భిణీలక్షణము, వేవిళ్లు. ("స్వహృదయేన గర్భహృదయేన చ ద్విహృదయేన చద్విహృదయాగర్భిణీ." రఘు. ౩. ౧. శ్లో. చూమల్లి. వ్యా.(ద్విహృదయాంచనారీం దౌహృదినీమాచక్షతే.) శ్లో. సా ప్రాప్తదౌహృదా పుత్రం జనయేతగుణాన్వితమ్,అలబ్ధదౌహృదాగర్భ లభేతాత్మని వాభయమ్." సుశ్రుతము. శరీరస్థానము. ౧౮. ౨౦.

దౌహృదిని. సం. వి. ఈ. స్త్రీ. - రెండుహృదయములు కలది - గర్భిణి, చూలాలు. "ద్విహృదయాంనారీం దౌహృదినీమాచక్షతే." సంగ్రహము.(చూ.సం.రఘు.౩.౧.మల్లి.వ్యా.)

ద్యా.

ద్యావాక్షమలు. సం. వి. ఆ. స్త్రీ. ద్వి. మిన్నుమన్నులు,ఆకాశమును భూమియును.

ద్యావాపృథివులు. సం. వి. ఈ. స్త్రీ. ద్వి. మిన్నుమన్నులు, ఆకాశమును భూమియును.

ద్యు.

ద్యు. సం. దివ్ శబ్దము సమాసపూర్వపద మగునపుడు వచ్చెడిరూపము. (ద్యుమణి మొ.)

ద్యుగణము. సం. వి. అ. పుం. అహర్గణము,దినసముదాయము.

ద్యుగము. సం. వి. అ. పుం. ఖగము,పక్షి.

ద్యుచరము. సం. వి. అ. పుం. - ఆకాశమున సంచరించునది- ౧. గ్రహము. ౨. పక్షి.

ద్యుతి. సం. వి. ఇ. స్త్రీ. ౧. దీప్తి,కాంతి,తేజస్సు. ౨. వెలుఁగు,కిరణము. ౩. శోభ,రూపయౌవనాదిప్రయుక్త మగుదేహకాంతి.

ద్యుతికరుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) కాంతిని కలిగించువాఁడు. వి. అ. పుం. ధ్రువుఁడు. (కల్పా.)

ద్యుతితము. సం=ద్యోతితము.

ద్యుదళము. సం. వి. అ. పుం. మధ్యాహ్నము, దినమధ్యము. (ఆ. ని.)

ద్యుధుని. సం=ద్యునది.

ద్యునది. సం. వి. ఈ. స్త్రీ. ఆకాశగంగ, మందాకిని.

ద్యుపతి. సం. వి. అ. పుం. ౧. ఆకాశపతి, సూర్యుఁడు. ౨. స్వర్గపతి,ఇంద్రుఁడు.

ద్యుమణి. సం. వి. ఇ. పుం. -దివికి మణివంటివాఁడు-చదలుమానికము, సూర్యుఁడు.

ద్యుమ్నము. సం. వి. అ. న. - దీప్తిని ఇచ్చునది- ౧. ధనము. ౨. బలము. ౩. పరాక్రమము.

ద్యుయోషిత్తు. సం. వి. త్. స్త్రీ. ౧. దేవతాస్త్రీ. ౨. అప్సరస.

ద్యులోకము. సం. వి. అ. పుం. దేవలోకము, స్వర్గము.

ద్యువు. సం. విణ. (ఉ.) దేవకుఁడు, జూదరి. (అక్షద్యువు మొ.) వి. ఉ. న. ౧. దినము. ౨. ఆకాశము. ౩. స్వర్గము. ౪. ప్రకాశము; కాంతి. పుం. అగ్ని. (మే. ని.)

ద్యుసత్తు. సం=ద్యుసదుఁడు.

ద్యుసదుఁడు. సం. వి. త్. పుం. ౧. దివిషదుఁడు,వేల్పు. ౨. ఆకాశమున సంచుగ్రహము.

ద్యుసరిత్తు. సం. వి. త్. స్త్రీ. ఆకాశగంగ, మిన్నేఱు.

ద్యూ.

ద్యూతకరుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) జూదరి, జూద మాడువాఁడు.

ద్యూతకారకుఁడు. సం. విణ. (అ. రికా. అ.) ౧. జూదమాడువాఁడు. ౨. జూదమాడించువాఁడు.

ద్యూతకారుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) =ద్యూతకారకుఁడు.

ద్యూతకృత్తు. సం. విణ. (త్. తీ. త్.)=ద్యూతకరుఁడు.

ద్యూతపూర్ణిమ. సం. వి. ఆ. స్త్రీ. కోజాగర పూర్ణిమ, ఆశ్వయుజపూర్ణిమ.

ద్యూతప్రతిపత్తు. సం. వి. ద్. స్త్రీ. కార్తిక శుక్లప్రతిపత్తు. (నాఁడు ప్రజలు జూదముతో కాలక్షేపము చేయుదురు.)

ద్యూతబీజము. సం. వి. అ. న. జూద మాడు గవ్వ.

ద్యూతము. సం. వి. అ. పుం. న. జూదము.

ద్యూతసభ. సం. వి. ఆ. స్త్రీ. ౧. జూదపుట్టిల్లు. ౨. జూద మాడుసభ.

ద్యూతి. సం. వి. ఇ. స్త్రీ. జూదము.

ద్యూనము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. క్రీడించినది. ౨. స్తుతింపఁబడినది. ౩. సంతోషించినది. ౪. నిద్రించినది. ౫. మదించినది. వి. ఆ.న. ౧. (జ్యోతి.) లగ్నమునుండి ఏడవరాశి. ౨. క్రీడించుట. ౩. స్తుతించుట. ౪. సంతోషించుట. ౫. నిద్రించుట. ౬. మదించుట.

ద్యో.

ద్యో. సం. వి. ఓ. స్త్రీ. (దీనికి తెలుఁగున వ్యస్తప్రయోగము లేదు.) ౧. స్వర్గము. ౨. ఆకాశము.

ద్యోతకము. సం. విణ. (అ. తికా. అ.) ౧. ప్రకాశించునది. ౨. ప్రకాశింపఁజేయునది. ౩. తెలుపునది; స్ఫురింపఁజేయునది.

ద్యోతనము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ప్రకాశించునది. ౨. ప్రకాశింపఁజేయునది. ౩. తెలుపునది; స్ఫురింపఁజేయునది. (అ. ఈ. అ.) ప్రకాశింపఁజేయు సాధనము. వి. అ. పుం. దీపము. న. ౧. ప్రకాశించుట. ౨. ప్రకాశింపఁ జేయుట. ౩. తెలుపుట; స్ఫురింపఁజేయుట. ౪. వెలుతురు.

ద్యోతనిక. సం. వి. ఆ. స్త్రీ. - గ్రంథభావమును తెలుపునది- వివరణము, వ్యాఖ్య. (విల్యమ్సు.)

ద్యోతమానము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ప్రకాశించుచున్నది. ౨. స్ఫురించుచున్నది.

ద్యోతము. సం. వి. అ. పుం. ౧. ప్రకాశము; కాంతి. ౨. ఆతపము, ఎండ.

ద్యోతించు. సం. అ. క్రి. ప్రకాశించు.

క. ఆతతమణిరుచిరసభము, ద్యోతింపఁగ...ను. సం. ౨. ౧౪౯.

ద్యోతితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ప్రకాశించినది; ప్రకాశముకలిగినది. ౨. స్ఫురించినది, తోఁచినది. ౩. ప్రకాశింపఁజేయఁబడినది. ౪. స్ఫురింపఁజేయఁబడినది; తెలుపఁబడినది.

ద్యోతిరింగణము. సం=జ్యోతిరింగణము.

ద్యోభూమి. సం. వి. ఇ. పుం. - ఆకాశమే గమనస్థానముగా కలది - పక్షి.

http://telugutthesis.com

ద్యోభూములు. సం=ద్యావాభూములు.

ద్యోసత్తు. సం. వి. ద్. పుం ౧.- ఆకాశమున నుండునది - గ్రహము. ౨. - స్వర్గమున నుండువాఁడు- దేవత, వేల్పు. (రూ. ద్యోసదుఁడు.)

ద్యై

ద్యైత్రము. సం. వి. అ. న. = జ్యోతి. (వాచ.)

ద్ర

ద్రంక్షణము. సం. వి. అ. న. తోలము,తులము, పండ్రెండుమాషములయెత్తు. (వాచ.)

ద్రగడము. సం. వి. అ. పుం. నిదురపోవువారిని లేపుటకు వాయించువాద్యము (త్రి. ని.)

ద్రఢిమ(ము). సం. వి. న్. పుం. దార్ఢ్యము, దిట్టతనము.

ద్రప్సము. సం. వి. అ. పుం. జలబిందువు, నీటిబొట్టు. న. తోడుపెట్టినకుండలోనియడుగుపెరుఁగు. (తోడుపెట్టినకుండలోనిపైపెరుఁగు అని కొందఱు నీళ్లు కలిసినపెరుఁగు, ఘనేతరదధి. అనికొందఱు.)

ద్రబ్బ=బ్రద్ద. వి.(ఇది బ్రద్దకు వ్యత్యస్తరూపము.) బద్ద, శకలము.

ఉ. దబ్బఱ కొనుమాట వనితామణి కొను మె
ఱుంగుజాళువా, గుబ్బలిఱేనికోట వలిగుబ్బె
తచన్గవ వేల్పురాచరా,ద్రబ్బలమేలితేట య
లరాజముఖీమణివేణికారుచుల్, లిబ్బిపడంతి
పట్టి కవలీల జయంబగు దీనిప్రాపునన్. కువ
ల. ౩. ౩౧. (ద్రబ్బ. ముద్రి.)

ద్రబ్బెడ. వి. ౧. భక్ష్యవిశేషము.

సీ. ఒకకొన్ని ద్రబ్బెడ లొకకొన్ని తాలింపులొ
కకొన్నివిధముల యొబ్బిచేరు,లు...పాండు.
౪. ౧౨౪.

వ...చలిమిడియును ద్రబ్బెడయు వడయుఁ ను
క్కెరలుఁ జక్కెరలును...కాశీ. ౮.౧౭౫.
(ద్రెబ్బెడ. ముద్రి.)

౨. అడుగంటి మాఁడిన అన్నము.

(జడభరతుఁడు.) వ...ఊఁక తవుడు తెలికపిండి
పొట్టు మాఁడు ద్రబ్బెడ యాదిగాఁగల ద్ర
వ్యంబులయందు నమృతంబు పగిది రుచిచేసి
భక్షించుచు...భాగ. ౫. ౧. ౧౨౮.

వ...కణపిణ్యాకఫలీకరణకుల్మాష స్థాలీపురీషాదీ
న్యమృతవదభ్యవహరతి. సం. భాగ. ౫. ౯.
౧౧. ('స్థాలీపురీషం=స్థాలీలగ్నం దగ్ధాన్నం'
అని వ్యాఖ్య.)

ద్రమిళము. సం.వి. అ. పుం. ఒకానొకదేశము. (వాచ.)

ద్రమ్మము. సం. వి. అ. పుం. పదియాఱుపణములు, నిష్కమున పదియాఱవవంతు.

శ్లో. వరాటకానాం దశకద్వయం య్యత్సా కా
కిణీ తాశ్చ పణశ్చతస్రః, తే షోడశ ద్ర
మ్మ ఇహావగమ్యో, ద్రమ్మైస్తథా షోడశభిశ్చ
నిష్కః. లీలావతి. ౨.

ద్రవంతి. సం. వి. ఈ. స్త్రీ. ౧. స్రవంతి, నది. ౨. మూషికపర్ణి, ఎలుకజీడి.

ద్రవజము. సం. వి. అ. పుం. - ద్రవమునుండి పుట్టినది- గుడము, బెల్లము.

ద్రవత్. సం. (శతృ) ౧. కాఱుచున్న. ౨. కరఁగుచున్న. ౩. పరుగెత్తుచున్న.

ద్రవద్రవ్యము. సం. వి. అ. న. నీటివలె పలుచగా నుండుపదార్థము.

ద్రవపోతము. సం. వి. అ. పుం. గంభారి, గుమ్ముడు.

ద్రవము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. పరుగెత్తునది. (అశ్వాది.) ౨. స్రవించునది, కాఱునది. ౩. కరఁగునది. ౪. ద్రవరూపముగా నుండు

http://telugthesis.com

నడి, నీటివలె పలుచ నైనది. (వ్యతి. ఘనము.) వి. అ. పుం. ౧. గమనము, పోక. ౨. పరుగెత్తుట. ౩. కరఁగుట. ౪. కాఱుట. ౫. వేగము. ౬. పరిహాసము; స్త్రీపురుషులపరిహాసము. ౭. తడి. ౮. రసము. ౯. కషాయము. ౧౦. (నాటక.) విమర్శసంధ్యంగములలోనొకటి, శోకవేగాదులవలన కలుగుగురుతిరస్కారము. సా. ద. ౬. ౧౦౩. ౧౧. తోడుపెట్టినకుండలోని యసుగుపెరుఁగు.

ద్రవరస. సం. వి. ఆ. స్త్రీ. ౧. లాక్ష, లక్క. ౨. బంక.

ద్రవాధారము. సం. వి. అ. పుం. ౧. చుళుకము, పుడిసిలి. ౨. ద్రవద్రవ్యముంచుపాత్రము. (కల్ప.)

ద్రవించు. సం. అ. క్రి. కాఱు; నీరుకాఱు.
గీ. కారణము లేక దాపలికను ద్రవించు. భా. ర. శాం. ౬. ౧౨౯.

ద్రవిడము. సం. వి. అ. పుం. ౧. అఱవదేశము. ౨. ఆంధ్రకర్ణాటద్రావిడఘూర్జరమహారాష్ట్రులు నివసించుదేశము.

ద్రవిడి. సం. వి. ఇ. స్త్రీ. స్త్రీలింగరాగములలో నొకటి. (కల్ప.)

ద్రవిడుఁడు. సం. వి. అ. పుం. సంకరజాతివిశేషము, వ్రాత్యక్షత్రియునకు క్షత్రియస్త్రీయందుఁ బుట్టినవాఁడు. (వాచ.)

ద్రవిణనాశనము. సం. వి. అ. న. ౧. ధనముయొక్కనాశనము. ౨. శోభాంజనము, మునగ. (దీనిని సేవించుటవలన ధనము నశించును. కావుననే స్మృతినిషిద్ధమని వాచ.)

ద్రవిణము. సం. వి. అ. న. ౧. ధనము, సొమ్ము. ౨. బంగారము. ౩. శరీరబలము. ౪. పరాక్రమము. ౫. వాంఛ, కోరిక. (వాచ.)

ద్రవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ద్రువికారము, వృక్షవికారమైనది. ౨. ద్రుతుల్యము, ఫలపుష్పాదులతో నిండినవృక్షమువలె శుభప్రాప్తికి తగినది, భవ్యము, యోగ్యము.
(ఈయర్థమున నిత్యనపుంసకము.)

శ్లో. ద్రవ్యంజిగీషు మధిగమ్య జడాత్మనోపి నే
తుర్యశస్విని పదే నియతా ప్రతిష్ఠా. ముద్రా. ౭. ౧౪.

వి. అ. న. ౧. విత్తము, ధనము. ౨. వస్తువు, పదార్థము; (న్యాయ.) పృథివ్యాది. (ఇవి తొమ్మిది. పృథివి, అప్పు, తేజస్సు, వాయువు, ఆకాశము, కాలము, దిక్కు, ఆత్మ, మనస్సు.) ౩. పిత్తలము, ఇత్తడి. ౪. విలేపనవస్తువు. ౫. విలేపనము, పూఁత. ౬. ఔషధము, మందు. ౭. వినయము, అడఁకువ. ౮. జతువు, లక్క. ౯. మద్యము. ౧౦. నిర్యాసము, బంక.

ద్రవ్యవంతుఁడు. సం. విణ. (త్. వత్. త్.) ద్రవ్యము కలవాఁడు.

ద్రవ్యవాచకము. సం. విణ. (అ. చికా. అ.) పదార్థమును తెలుపునది. వి. అ. న. నామము, విశేష్యము.

ద్రష్ట. సం. విణ. (ఋ. ష్ట్రీ. ఋ.) ౧. చూచువాఁడు. ౨. మనస్సుచే కనుఁగొనువాఁడు. (ఋషులు మంత్రద్రష్టలు.) ౩. గుణదోషములను కనుఁగొనువాఁడు; నిర్ణయకర్త, న్యాయాన్యాయములు పరిశీలించువాఁడు.

ద్రష్టవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. చూడఁదగినది. ౨. దర్శనీయము, చూచుట కింపైనది. ౩. మనస్సుచే కనుఁగొనఁ దగినది, గ్రహింపఁ దగినది.

ద్రహము. సం. వి. అ. పుం. (వర్ణవ్యత్యయము.) హ్రదము, లోఁతైనమడుఁగు. (వాచ.)

ద్రా

ద్రాక్. సం.అవ్య.(తెలుఁగున దీనికి వ్యస్తప్రయోగములు లేవు.) తోడనే, వెంటనే.

గీ. ద్రాగ్విదాహచ్ఛిదావినిద్రాణమదవ, దంజనా
లానమూలశయ్యావిధాన, వారణాధోరణా
కల్పితోరుశోణ, మృత్తికారాశియో యన
మెఱసె సంధ్య. మను. ౩. ౧౭.

ద్రాక్ష. సం. వి. ఆ. స్త్రీ. మృద్వీక, దాక్ష.

ద్రాక్షారసము. సం. వి. అ. పుం. ౧. ద్రాక్షపండ్లరసము. ౨. ద్రాక్షసారాయి.

ద్రాఘిమ(ము). సం. వి. న్. పుం. దైర్ఘ్యము, నిడివి.

ద్రాఘిష్ఠము. సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి దీర్ఘము, అన్నిటికంటె పొడువయినది.

ద్రాఘీయము. సం. విణ. (స్. యసీ. స్.) దీర్ఘతరము, ఒకదానికంటె పొడువైనది.

ద్రాణము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. పలాయితము, పాఱిపోయినది. ౨. సుప్తము, నిద్రించినది. వి. అ. న. ౧. పాఱిపోవుట. ౨. నిద్ర.

ద్రాప. వి. కవిత్వదోషములలో నొకటి.

ద్వి. ద్రాప ఛందోవిరుద్ధం బాదియగునపలాపప్ర
లాపోక్తి లాఘవం బనక, వసిఁ గూర్చు కృతు
లు నావద్దను బెరుఁగుఁ, బిసుకుచందపుబిలి
బిలికృతుల్ గృతులె. పండితా.దీక్షా.ఉపో.

ద్రాపము. సం. వి. అ.పుం. ౧. పంకము, అడుసు. ౨. ఆకాశము, మిన్ను.

ద్రాపుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) మూర్ఖుఁడు. వి. అ. పుం. శివుఁడు.

ద్రాబ. వి. (సం. ద్రాపః.) అసారోక్తి.

గీ. ద్రాబ యనఁగ నసారోక్తి దనరుచుండు.
అం. ఖా. ౧.౧౧౭.

చ...ము,మక్కవితలు లక్షణం బెఱుఁగఁ జాలకె
ద్రాబలు గూర్చి యల్లుచుఁ. కవిసర్ప. ౧.
(శ. ర.)

విణ=దేశె. మూర్ఖుఁడు, అధముఁడు; చేతఁగానివాఁడు.

క. మీబుద్ధిబలముప్రాపున, నాబాహుపరాక్ర
మమున నడచితిమి తుదిఁ, గూఁబలచే ని
ల్లైతిమి, ద్రాబలమై మీఁదికార్యతంత్రము
చెప్పుఁడీ. నా. పంచ. ౩. ౨౧.

చ. ద్రవిణము వొవ్వఁ గొఁటు నోర ద్రాబలతో
నిడుచుంటు భూమి గొం, తవలికి నిచ్చు
చుంటు...భూధవుఁడు...తనయుం డిడి మా
న్పకొఁ దగుఁ. ఆము. ౪. ౨౪౪.

ద్రామిళుఁడు. సం. వి. అ. పుం. ౧. ద్రమిళదేశపువాఁడు. ౨. చాణక్యుఁడు. (ఇతని పూర్వులు ద్రమిళదేశమున నుండిరి.)

ద్రావకకందము. సం. వి. అ. పుం. తైలకందము, ఒకానొకదుంప.

ద్రావకము. సం. విణ. (అ. వికా. అ.) ౧. కరఁగునది. ౨. కరఁగించునది. ౩. మనస్సును హరించునది. ౪. పరుగెత్తించునది. వి. అ. పుం. ౧. వెలిగారము, టంకణము. ౨. చంద్రకాంతమణి. ౩. రసగంధకపాషాణాదులనుండి తీసెడి రసవిశేషము. న. ౧. సిక్థకము, మైనము. ౨. ప్లీహాదుల కుపయోగించు ఔషధవిశేషము. పుం. న. అయస్కాంతము, సూదంటురాయి.

ద్రావకరము. సం. వి. అ. న. శ్వేతటంకణము, తెల్లవెలిగారము.

ద్రావకుఁడు. సం. విణ. (అ. వికా. అ.) ౧. దొంగ. ౨. మోసగాఁడు. ౩. విదగ్ధుఁడు, నేర్పరి. ౪. జారుఁడు.

ద్రావణము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. పాఱద్రోలునది. ౨. కరఁగించునది. వి. అ. న.

౧. తఱుమఁగొట్టుట, పాఱఁదోలుట. ౨. కరఁగించుట. ౩. చిల్లగింజ, ఇందుగుకాయ.

ద్రావణీయము. సం = ద్రావ్యము.

ద్రావము. సం. వి. అ. పుం. ౧. గతి, పోవుట. ౨. వడిగా పోవుట, పరుగెత్తుట. ౩. కాఱుట. ౪. కరఁగుట. ౫. పశ్చాత్తాపము.

ద్రావయితవ్యము. సం=ద్రావ్యము.

ద్రావిక. సం. వి. ఆ. స్త్రీ - స్రవించునది- లాల, చొంగ.

ద్రావిడకము. సం. వి. అ. పుం. కచోరము!. న. బిడలవణము, ఒకదినుసు ఉప్పు.

ద్రావిడము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. ద్రవిడదేశసంబంధమైనది. ౨. ద్రవిడదేశమున పుట్టినది. వి. అ. పుం. కచోరము!. న. ద్రవిడదేశస్థులభాష.

ద్రావిడి. సం. వి. ఈ. స్త్రీ. ౧. చిట్టేలకి!. ౨. ద్రవిడదేశస్త్రీ.

ద్రావిడుఁడు. సం.వి.అ.పుం.౧.ద్రవిడదేశస్థుఁడు, అఱవదేశపుజనుఁడు. ౨. ఆంధ్రకర్ణాటఘూర్జరద్రావిడ మహారాష్ట్రిలలో నొకఁడు.

ద్రావితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. తఱుమఁగొట్టఁబడినది, పాఱఁదోలఁబడినది. ౨. కరఁగింపఁబడినది.

ద్రావ్యమాణము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కరఁగింపఁబడుచున్నది. ౨. పరుగెత్తింపఁబడుచున్నది.

ద్రావ్యము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. పాఱఁదోలఁ దగినది, పరుగెత్తింపఁ దగినది. ౨. కరఁగింపఁ దగినది.

ద్రి

ద్రిండు=దిండు.

(దట్టీ.)

సీ. చట్టువం బొకచేతఁ బట్టి ఖడ్గము సంకఁ దగి
లించి సురియతోఁ బిగియ ద్రిండు, గట్టిన
నునుఁజేల కప్పెంతయును జెన్ను సేయఁగ
...భార. విరా. ౧. ౨౧౧.

సీ. బాలారుణప్రభ పసిమి నూనినభంగి నిండు
గెంజిగిచేల ద్రిండు గట్టి. హరి.ఉ.౭.౫౧.

సీ. కుండబొజ్జలక్రింద ద్రిండుగా బిగియించి
గడితంపుమడుఁగులుగట్టినారు. సైవ.౪.౬౩.

(చుట్ట.)

సీ. ముసలాగ్రములు సొన్పి మొదలిపాఁ తగ
లించి దీర్ఘపాశంబుల ద్రిండు సుట్టి, పెకలిం
చి...భాగ. ౮. ౧౭౩.

ద్రిమ్మరించు. స.క్రి.(కడవలతో) క్రుమ్మరించు.

సీ. అంతె మాచెలి తాన మాడు మంచు ఘటం
బు వంచి నీర్తల ద్రిమ్మరించె నొకతె.
మృ. వి. ౨. ౪౨. (దిమ్మరించు. బ్రౌ.వా.)

ద్రు

ద్రుకిలిమము. సం.వి.అ.న. దేవదారువృక్షము.

ద్రుగ్ధము. సం. విణ. (అ. ఆ. అ.) ద్రోహము చేయఁబడినది. వి. అ. న. ద్రోహము.

ద్రుఘణము. సం. వి. అ. పుం. ౧. లోహముద్గరము, ఇనుపగుదియ. ౨. పరశువు, గండగొడ్డలి. ౩. భూమిచంపకము, నేలసంపెఁగ!.

ద్రుఘణుఁడు. సం=ద్రుహిణుఁడు.

ద్రుడ్డు=దుడ్డు².

(ముద్గరము.)

గీ. ... ఆలెంకలినుపద్రుడ్ల గుదియలఁ బిడికిళ్ల

http://telugothesis.com

రోకళులను, మొత్తి...అచ్చ. రా. యు. ౨౨౪, ౪౫౫.

ద్రుణా. సం. వి. ఆ. స్త్రీ. అల్లెత్రాడు, వింటినారి.

ద్రుణము. సం. వి. అ. పుం. ౧. తేలు. ౨. తుమ్మెద. న. ౧. విల్లు. ౨. కత్తి.

ద్రుణసుఁడు. సం.విణ. (అ.ఆ.అ.) -కఱ్ఱవంటిముక్కు కలవాఁడు-పొడు వైనముక్కు కలవాఁడు.

ద్రుణహము. సం. వి. అ.పుం- కఱ్ఱతో కూర్పఁబడినది- కత్తియొఱ.

ద్రుణి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. ౧. ద్రోణి, కఱ్ఱతొట్టి, కఱ్ఱబొక్కెన. ౨. కర్ణజలూక, జెఱ్ఱి. ౩. కచ్ఛపి, ఆఁడుతాఁబేలు.

ద్రుణుఁడు. సం. వి. అ. పుం. కొండెగాఁడు; దుష్టుఁడు.

ద్రుతప్రకృతికము. సం. వి. అ. న. (ఆంధ్ర వ్యాక.) ద్రుతము అంతమందు కలపదము. (ప్రథమాకయిపట్టియొక్కేతరము లయిన విభక్తులు ఉత్తమపురుషైకవచనములు భూతతద్ధర్మాద్యర్థక ప్రథమపురుషైకవచనములు ఆశీరాద్యర్థకము లైనయెడుతవర్ణకములు శత్రృతుమానంతర్యచేదాద్యర్థకములు నేను తానుపదములును వలె ప్రభృతులును ద్రుతప్రకృతికములు. ఉదా:- సన్నున్, నాచేతన్, నాతోడన్, నాకొఱకున్, నావలన్, నాకంటెన్, నాకున్, మాలోపలన్, మాయందున్, వత్తున్, వచ్చెదన్, వచ్చెన్, వచ్చున్, వచ్చెడున్, ప్రసన్నులయ్యెడున్, కావుతన్; కొట్టుచున్, కొట్టన్, కొట్టుడున్, కొట్టినన్, వలెన్, ఎంతయున్, పోలెన్, అయ్యున్ మొ.)

ద్రుతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. వడికలది. ౨. పాఱిపోయినది. ౩. కరఁగినది. క్రి. విణ. త్వరితము, వేగ. వి. అ. పుం. ౧. తేలు. ౨. ద్రుమము, చెట్టు. ౩. బిడాలము, పిల్లి. ౪. (ఆంధ్ర వ్యాక.) ప్రత్యయాగమాత్మక మగునువర్ణము.(దీనియుకారమునకు లోపము బహుళము. ఉదా: వచ్చును, వచ్చున్. వచ్చెను, వచ్చెన్. నాచేతను, నాచేతన్ మొ.)

ద్రుతవిలంబితము. సం. విణ. (అ. ఆ. అ.) వడియును విలంబమును కలదీ. వి. అ. న. (ఛంద.) వృత్తభేదము.

ద్రుత.ద్రుతవిలంబితరూప మగున్ శుభ్ర,ద్యుతిన
భారయుతంబుగఁజెప్పినన్.అప్ప.౨౧౪పొ.

ద్రుతి. సం. వి. ఇ. స్త్రీ. ౧. ద్రవణము, కరఁగుట. ౨. ద్రవము.(గంధకద్రుతి మొ.) ౩.గతి, పోక. ౪. పరుగు, పలాయనము.

ద్రుపదము. సం.వి.అ. న. ౧. కొయ్యతో చేసిన పాదుక, పావకోడు. ౨. బొండకొయ్య.

ద్రుపదాత్మజ. సం. వి. ఆ. స్త్రీ.-ద్రుపదుని కూఁతురు - ద్రౌపది. (పాండవులభార్య.)

ద్రుపది. సం. వి. ఈ. స్త్రీ. చెట్టువలె దీర్ఘముగా నుండుకాళ్లు కలస్త్రీ.

ద్రుపదుఁడు. సం. వి. అ. పుం. పాంచాలదేశపురాజు. (ద్రౌపదితండ్రి.)

ద్రుమనఖము. సం. వి. అ. పుం - చెట్టునకు గోరువంటిది - కంటకము,ముల్లు.(శ్లే: ద్రు.నఖము.)

ద్రుమ(మ)రము. సం. వి. అ. పుం. కంటకము, ముల్లు.

ద్రుమము. సం. వి. అ. పుం - కొమ్మలు కలది - ౧. వృక్షము. ౨. పారిజాతవృక్షము.(మే.వి.)

ద్రుమశ్రేష్మము. సం. వి. అ. పుం. తాడికి.

ద్రుమామయము. సం. వి. అ. పుం. ౧ -చెట్టునకు వ్యాధివంటిది-లాక్ష, లక్క. ౨. వృక్షరోగము.

ద్రుమారి. సం. వి. ఇ. పుం. ఏనుఁగు.

ద్రుమాశ్రయము. సం. విణ. (అ. ఆ. అ.) చెట్టును ఆశ్రయించికొని ఉండునది. వి. అ. పుం. సరటము, తొండ. (రా.ని.)

ద్రుముఁడు. సం. వి. అ. పుం. ౧. కుబేరుఁడు. ౨. ఒకానొకకింపురుషాధీశ్వరుఁడు.

ద్రుమేశ్వరుఁడు. సం. వి. అ. పుం.-చెట్లకు ప్రభువు-చంద్రుఁడు.

ద్రుమోత్పలము. సం. వి. అ. పుం. కర్ణికారము, కొండగోఁగు.

ద్రువయము. సం. వి. అ. న. -కఱ్ఱతో చేసినది- మానము, పరిమాణమును తెలుపుసాధనము. (వాచ.)

ద్రువు. సం. వి. ఊ. పుం. -కరఁగునది- బంగారు. ఊ. పుం. ౧. కఱ్ఱ, మ్రాను. ౨. వృక్షము, చెట్టు. ౩. శాఖ, కొమ్మ.

ద్రుసల్లకము. సం. వి. అ. పుం. ప్రియాలవృక్షము, మోరటి. (ఇట్లే: ద్రుమసల్లకము.)

ద్రుహణుఁడు. సం. వి. అ. పుం. బ్రహ్మ.

ద్రుహి. సం. వి. ఈ. స్త్రీ. కూఁతురు. (కల్ప.)

ద్రుహిణము. సం. వి. అ. పుం. ముద్గరము, కుఱుచయినుపదుడ్డు.

ద్రుహిణుఁడు. సం. వి. అ. పుం - దుష్టులకు హానిచేయువాఁడు - ౧. బ్రహ్మ. ౨. విష్ణువు. ౩. శివుఁడు.

ద్రుహుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ద్రోహము చేయువాఁడు, హానిచేయువాఁడు. వి. అ. పుం. -ధనాశచేత తండ్రికి ద్రోహము చేయువాఁడు- కొడుకు. (వాచ.)

ద్రూ

ద్రూఘణము. సం. వి. అ. పుం. ద్రుఘణము, ముద్గరము, గుదియ.

ద్రూణము. సం. వి. అ. పుం - హింసించునది - వృశ్చికము, తేలు. (వాచ.)

ద్రే

ద్రేక్కణము. సం = ద్రేక్కాణము. (వాచ.)

ద్రేక్కాణము. సం. వి. అ. పుం. (జ్యోతి.) రాశిలో మూఁడవభాగము.

ద్రొ

ద్రొబ్బించు. స. క్రి. (√ద్రొబ్బు.) పడఁద్రోయించు.

సీ. కట్టించి కొట్టించి కాంచినదారులఁ బట్టించి
ధట్టించి గట్టుచఱుల, ద్రొబ్బించి నరకాగ్నిఁ
దూలించి...ఘటికా. ౩. ౧౪.

ఉ. ముంచితి వార్ధులం గదల మొత్తితి శైలత
టంబులందుద్రొబ్బించితి...భాగ. ౭. ౨౦౧.

సీ. శరిష్ఠ నాఁగ నీచాన వన్నెలవాఁడు నీట
ద్రొబ్బించినతెలఁతగాదె. యయా. ౪. ౫౬.

ద్రొబ్బిలు. స. క్రి. (√ద్రొబ్బించు.) పగులఁగొట్టు.

ద్వి. నిబ్బరంబుగ డాసి నెరసి గుండియలు,
ద్రొబ్బిలు నటుకంగఁ ద్రొక్కఁ బాదముల.
రం. రా. యు. (చి. ని.)

ద్రొబ్బు. స. క్రి. ౧. త్రోయు, గెంటు; త్రోసివేయు.

ఉ...అష్టచక్రంబు నయోమయంబును ధరా
ధరమూర్తియుఁగాలమేఘతుల్యంబునునైన
మందస బలంబున నందఱు ద్రొబ్బి తెచ్చి
...భా. రా. బాల. ౬౭౬.

క. మెడ బట్టి వెడల ద్రొబ్బినఁ, గడు నతఁడీడి

గిలఁబడఁగఁ గ్రమ్మఁ దపసిం,బుడిసిటిపట్టుగఁ-బట్టుచు, వడి నొకజరఠయును బాను వాకిట వైచెన్. విప్ర. ౪. ౩౦.

శా. కందర్పత్వరఁ గానలేవనుచు నాకంజాక్షిఁ బో ద్రొబ్బె...కళా. ౩. ౨౩౫.

౨. పడఁగొట్టు,పడఁద్రోయు.

మ. పరిఖల్ పూడిచి యంత్రముల్ దునిమి వప్రవ్రాతముల్ ద్రొబ్బి...భాగ. ౧౦. ఉ. ౩౬౪.

ఉ...ఎం,తేరుప ద్రొబ్బ నంతలును నింతలు నై పడుతన్న భక్ష్యతాం,గారశిఖ ప్రతానముల కైవడి రాలె సురేంద్రగోపముల్. ఆము. ౪. ౧౦౮.

౩. వెడలఁద్రోయు,వెడలఁగొట్టు.

క. తరుణుఁ డగుశీతకరునిన్,మరగి వియల్లక్ష్మి దన్ను మాని ముదుకఁడున్,ఖరకరుఁడు ననుచు ద్రొబ్బిన,కరణిన్ రవి పశ్చిమాద్రికడఁ గ్రుంకె నృపా. భాగ. ౧౦. పూ. ౧౨౭౪.

ఉ...ఒం,డాడఁగ వద్దు పీనఁ గపటాత్ముని నిచ్చట నుండనీక పం,డ్లూడఁగ వ్రేసి ద్రొబ్బుఁ డని యుగ్రతఁ బల్కునఁ గాంత లందఱున్. వీర. ౨. ౨౭౪. కవిక. ౪. ౯౬.

వి.౧. త్రోయుట,త్రోపు.(చూ.ద్రొబ్బులాడు.)

పోద్రొబ్బు = పోగొట్టు; అడఁచు, నశింపఁజేయు.

ఉ...పాతకంబుపో,ద్రొబ్బెడులీలఁ జాల్తిరుపతుల్గనుగొంటిని నందు రందులన్,సిబ్బెపునిబ్బరంపుబిగిఁ జిక్కనిచక్కనిగుబ్బగుబ్బెతల్. హంస. ౧. ౫౨.

జః ద్రొబ్బించు, ద్రొబ్బిలు, ద్రొబ్బుడుపటము, ద్రొబ్బులాడు.

ద్రొబ్బుడుపటము. వి. (√ద్రొబ్బు.) మత్స్యగ్రహణసాధనవిశేషము, చేఁపలను పట్టుకొనుసాధనములలో నొకటి.

గీ. కొడవలి ఱడకొడవ ద్రొబ్బుడుపటంబు చాఁప యెత్తైల గూడయు ... హంస. ౪. ౧౭౪.

ద్రొబ్బులాడు. అ. క్రి. (ద్రొబ్బులు+ఆడు.) త్రోపులాడు.

సీ. పరఁ బోఁ ద్రిప్పగ జాఱువైఁటలోఁ గన్పట్టు గుబ్బలమిసమిస ద్రొబ్బులాడ.హంస. ౨. ౨౨.

ద్రో

ద్రోగ్ధ. సం.విణ. (ఋ.గ్ధి.ఋ.)ద్రోహము చేయువాఁడు.

ద్రోణ. సం. వి. ఆ. స్త్రీ. ద్రోణపుష్పి, తుమ్మి🌳.

ద్రోణంపచుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ద్రోణముకొలఁది ఆహారపదార్థములను పచనము చేయువాఁడు.

ద్రోణక. సం. వి. ఆ. స్త్రీ. శ్వేతసురస, తెల్లవావిలి🌳.

ద్రోణకాకము. సం. వి. అ. పుం. మాలకాకి.

ద్రోణక్షీర. సం. వి. ఆ. స్త్రీ. తూమెఁడుపాలిచ్చెడియావు.

ద్రోణగంధిక. సం. వి. ఆ. స్త్రీ - ద్రోణపుష్పమువంటివాసన కలది_ రాస్న, సన్నరాస్టము🌳.

ద్రోణదుగ్ధ. సం = ద్రోణక్షీర.

ద్రోణదుఘ. సం = ద్రోణక్షీర.

ద్రోణపది. సం.వి. ఈ. స్త్రీ- ద్రోణమువంటి పాదములు కలది - వికృతముగ నుండు పెద్దపాదములు కలస్త్రీ.

ద్రోణపర్ణి. సం. వి. ఈ. స్త్రీ. భూమికదళి🌳.

ద్రోణపుష్పి. సం. వి. ఈ. స్త్రీ. ఏనుఁగుతుమ్మి🌳.

ద్రోణ(ణా)ము= దోణము. వి. ౧. భుజములకు బలమువచ్చుటకై త్రిప్పెడు జెట్టివానిఉపకరణ

http://telugutthesis.com

విశేషము.

మ...ద్రోణముల్ దివియుఁడో ర్దండంబులం జేది
యే,సిరి బోయల్...మనుచ. ౪. ౧౧౧.

౨. చాపకర్షణబలసాధనము.

సీ...చాపకర్షణబలసాధనంబు, ద్రోణ మనంగ
న డోఁచు...ఆం. భా. ౨.౨౧౨.

౩. తాడిచెట్టు మొ. చీల్చుటకై అక్కడక్కడ కొట్టినచీలలను దిగఁగొట్టు సాధనవిశేషము. (శ. ర.)

ద్రోణము. సం. వి. అ. పుం. ౧. నాలుగువందల విండ్లకొలఁది కలజలాశయము; మడుఁగు. ౨. బొంతకాకి, మాలకాకి, ౩. తేలు; ఎట్రతేలు. ౪. ఒకానొకకొండ. ౫.-సస్యములకు ద్రోణముల నుండి కుమ్మరించినట్లు వర్షము కురియునది - మేఘభేదము. ౬. చెట్టు. ౭. తుమ్మి🌳. పుం.న. ౧. ఆఢకము; తూము. ౨. నాలుగుతూములు. న. ౧.కలశము, కుండ. ౨. కట్టతొట్టి. ౩.బొక్కెన.

ద్రోణముఖము. సం. వి. అ. న. నాలుగువందల గ్రామములలో మనోహరమును ముఖ్యము నగు గ్రామము.

ద్రోణి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. ౧. దోనె, అరికె.(ఎత్తుడునీరు పోయుటకై తొలిచి కాలువ మొదట నుంచెడుతాటిమ్రాను లోనగునది.) ౨. ఆకు లోనగువానితో చేసినదొప్ప, దొన్నె. ౩. జలాధారము. ౪. కట్టబొక్కెన. ౫. రెండుపర్వతములనడిమిపల్లపుప్రదేశము. ౬.కదళి, అరటి🌳. ౭. నీలి🌳. ౮. పసులు మేయుభూమి, బీడు. ౯. ద్రోణీజలవణము. ౧౦. చిన్నయోడ. ౧౧.రెండుచేతులకొలఁది,౧౨౮ శేర్లు.(ఆ.ని.)౧౨. నదీభేదము. ౧౩. జలగడుఁగువానిసాధనము. ౧౪. దేశవిశేషము. ఈ. స్త్రీ. ద్రోణునిభార్య, కృపి. ఇ. స్త్రీ. కర్ణజలూక, చెవిదూఱుపాము.

ద్రోణీదళము. సం. వి. అ. పుం - దోనెలవంటి ఆకులు కలది - కేతకి, మొగలి🌳.

ద్రోణీముఖము. సం = ద్రోణముఖము.

ద్రోణీలవణము. సం. వి. అ.న. ద్రోణజలవణము, ఉపకర్ణాటదేశమున పుట్టులవణవిశేషము.

ద్రోణుఁడు. సం. వి. అ. పుం. - భరద్వాజుఁడు ఘృతాచి యనునప్సరసను జూచి మోహమున తనరేతస్సును ద్రోణమందు విడువఁగా దానియందు పుట్టినవాఁడు - ద్రోణాచార్యుఁడు.

ద్రోవది. వి. (సం. ద్రౌపదీ. ప్రా.ద్రావది.) ద్రౌపది, పాండవులభార్య.

సీ. ఏపురయందును ద్రోవది ప్రీతితో నొక్కొ
క్కయింటఁ దా నొక్కయేఁడు, క్రమమున
నుండఁగ...భార. ఆది. ౭. ౧౧౫.

ఉ. ద్రోవది బంధురం బయినక్రొమ్ముడి గ్రమ్మన
విచ్చి వెండ్రుకల్, దావలచేతఁ బూని...
భార. ఉద్యో. ౩. ౧౧౪.

క. భూవరు లెల్లను నొక్కట, ద్రోవదికై తొ
డరి యతనితోఁ బెనఁగి కడుం, జేవ సెడి
పోవునప్పుడు, నీ వచ్చటఁ గలవో లేవో
నిక్కము సెపుమా. భార. విరా. ౪.౨౧౧.
రాఘవ. ౨. ౯౯.

ద్రోహము. సం. వి. అ. పుం. ౧. అనిష్టచింతనము, కీడు చేయుతలఁపు. ౨. జిఘాంస, హింసించునిచ్ఛ. ౩. ఛద్మవధము, కపటముచే చంపుట. ౪. హింస.

ద్రోహాటుఁడు. సం. వి. అ. పుం. ౧. బైడాలవ్రతికుఁడు, పరులహింసించుటకై కపటవ్రతధారి యగువాఁడు, మోసగాఁడు. ౨. మృగలుబ్ధుఁడు, మృగములవేఁటకాఁడు.

ద్రోహి. సం. విణ. (న్. ణీ. న్.) ద్రోహము

చేయువాఁడు.

ద్రోహితుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ద్రోహబుద్ధి కలవాఁడు, కీడుతలఁపు కలవాఁడు.

ద్రౌ

ద్రౌణి. సం. వి. ఇ. పుం. అశ్వత్థామ. ఈ. స్త్రీ. ద్రోణి, దోనె; తొట్టి.

ద్రౌణికము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. ద్రోణపరిమితి కలధాన్యము చల్లుటకుఁ దగినది. (పొలము.) ౨. ద్రోణముపరిమితి కలధాన్యాదిపదార్థములచే కొనఁబడినది.

ద్రౌపది. సం. వి. ఈ. స్త్రీ-ద్రుపదునికూఁతురు-ద్రోవది. (పాండవులభార్య.)

ద్రౌపదీస్వయంవరములు. సం. వి. అ. న. బ. వస్త్రవిశేషము.

వ...నాగబంధంబులును బూజాబంధంబులును జలపంజరంబులును గామవరంబులును ద్రౌపదీస్వయంవరంబులును వసంతవిలాసంబులును ...అను పేళ్లు గలపుట్టంబులు గట్టుకొని ... ద్వా. ౩. ౨౦౬.

ద్రౌపదేయుఁడు. సం. వి. అ. పుం. ద్రౌపదికొడుకు.

ద్వ

ద్వంద్వచరము. సం. వి. అ. పుం — కవలుగా సంచరించునది - చక్రవాకము, జక్కవ.

ద్వంద్వచారి. సం. వి. న్. పుం. = ద్వంద్వచరము.

ద్వంద్వజము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. వాతపిత్తశ్లేష్మములలో రెండుదోషములవలన పుట్టినది. (రోగము.) ౨. కలహమువలన పుట్టినది. ౩. కవలవలన పుట్టినది; రెంటివలన పుట్టినది; ఇద్దఱివలన పుట్టినది.

ద్వంద్వభావము. సం. వి. అ. పుం. ౧. విరోధము. ౨. జత యగుట. ౩. దాంపత్యము.

ద్వంద్వభూతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కవ యైనది. ౨. సందిగ్ధమైనది.

ద్వంద్వము. సం. వి. అ. న. ౧. స్త్రీపురుషుల జత. ౨. కవ, జత. ౩. పరస్పరవిరుద్ధము లగు రెంటికవ. (శీతోష్ణాది.) ౪. రహస్యము. ౫. ఇద్దఱికలహము; కలహము, వివాదము. ౬. సందేహము, అనిశ్చయము. ౭. దుర్గము, కోట. పుం. ౧. ఒకానొకసమాసము. (ఇది ఉభయపదార్థప్రధానము. ఉదా: రామలక్ష్మణులు, తల్లిదండ్రులు మొ.) ౨. రోగవిశేషము. (వాతపిత్తశ్లేష్మములలో రెంటివలన పుట్టినది.) ౩. మిథునరాశి.

ద్వంద్వయుద్ధము. సం. వి. అ. న. ఇద్దఱకు పరస్పరము జరుగుయుద్ధము.

ద్వయము. సం. వి. అ. న - రెండవయవములు కలది - జత, యుగ్మము.

ద్వయవాది. సం. విణ. (న్. నీ. న్.) రెండుమాట లాడువాఁడు, రెండుపక్షములు పలుకువాఁడు, రెండునాలుకలు కలవాఁడు.

ద్వయసము. సం. ప్ర. (ప్రమాణార్థమునవచ్చు తద్ధిత ప్రత్యయము. ఈ ప్రత్యయ మంతమందు కలది విశేషణ మగును. స్త్రీలింగమున ఈకారాంతమగును.) బంటి.(ఉదా:-సరస్సు కటిద్వయసము, నది కటిద్వయసి.)

ద్వయాతిగుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) రజస్తమస్సులను కడచినమనస్సు కలవాఁడు, రజస్తమోగుణములు వీడి సత్త్వప్రధానుఁ డగు పురుషుఁడు.

ద్వయి. సం. వి. ఈ. స్త్రీ. జత, కవ.

ద్వా

ద్వాఃస్థితుఁడు. సం. వి. అ. పుం. ద్వారపాలకుఁడు.

ద్వాఃస్థుఁడు. సం.వి.అ.పుం. ద్వారపాలకుఁడు.

ద్వాచత్వారింశత్తమము. సం=ద్వాచత్వారింశము.

ద్వాచత్వారింశత్తు. సం. విణ. (త్) నలువది రెండింటియం దుండుసంఖ్య కలది. వి.త్.స్త్రీ. నలువదిరెండింటియం దుండుసంఖ్య.

ద్వాచత్వారింశము. సం. విణ. (అ.ఈ.అ.) నలువదిరెండవది.

ద్వాత్రింశత్తమము. సం=ద్వాత్రింశము.

ద్వాత్రింశత్తు. సం. విణ. (త్) ముప్పదిరెండింటి యందుండుసంఖ్య కలది. వి. త్. స్త్రీ. ముప్పదిరెండింటియం దుండుసంఖ్య.

ద్వాత్రింశము. సం. విణ. (అ. ఈ. అ.) ముప్పదిరెండవది.

ద్వాదశ. సం. విణ. (న్) పండ్రెండు. (తెనుఁగున 'దశ' శబ్దమువలె సమాసపూర్వపదముగానే యుండును. ద్వాదశవర్షములు=పండ్రెండువత్సరములు.)

ద్వాదశకము. సం. విణ. (అ.శికా.అ.)-పండ్రెండుపరిమాణము కలది - ద్వాదశకదమము = పండ్రెండుపణములశిక్ష. వి. అ. న. పండ్రెండు.

ద్వాదశము. సం.విణ.(అ.ఈ.అ.)పండ్రెండవది.

ద్వాదశవార్షికము. సం.విణ. (అ. ఈ. అ.) ౧. పండ్రెండేండ్లవయస్సు కలది. ౨. పండ్రెండేండ్లు జరిగినది. ౩. పండ్రెండేండ్లకు జరుగఁబోవునది; పండ్రెండేండ్లకొకమాఱు వచ్చునది.

ద్వాదశసాహస్రము. సం. విణ. (అ. ఈ.అ.) పండ్రెండువేలుపరిమాణము కలది; పండ్రెండువేలు. (వాచ.)

ద్వాదశాంగుళము. సం. వి. అ. న. పండ్రెండు అంగుళములకొలఁది, వితస్తి, జేన.

ద్వాదశాంశువు. సం. వి. ఉ. పుం. బృహస్పతిగ్రహము.

ద్వాదశాక్షుఁడు. సం. వి. అ.పుం - పండ్రెండు కన్నులు కలవాఁడు- కార్తికేయుఁడు, కుమారస్వామి. (ఇశ్లే: ద్వాదశలోచనుఁడు.)

ద్వాదశాత్ముఁడు. సం. వి.న్.పుం.సూర్యుఁడు.

శ్లో. ధాతా మిత్రోఽర్యమా రుద్రో వరుణస్సూర్య ఏవచ, భగో వివస్వాన్ పూషాచ సవితా దశమస్స్మృతః, ఏకాదశ స్తథా త్వష్టా విష్ణుర్ద్వాదశ ఉచ్యతే, అరుణోమాఘమాసేతుసూర్యోవై ఫాల్గునేతథా, చైత్రేమాసిచ వేదజ్ఞో వైశాఖే తపనస్స్మృతః, జ్యేష్ఠేమాసి తపేదిన్ద్ర ఆషాఢే తపతే రవిః, గభస్తిశ్శ్రావణే మాసి యమోభాద్రపదే తథా, ఇషే హిరణ్యరేతాశ్చకార్తికేచ దివాకరః, మార్గశీర్షే తపేచ్చిత్రః పౌషే విష్ణుస్సనాతనః, ఇత్యేతే ద్వాదశాదిత్యాః కాశ్యపేయాః ప్రకీర్తితాః. (వాచ.)

ద్వాదశాదిత్యులు. సం.వి. అ. పుం. బ. పన్నిద్దఱుఆదిత్యులు. (చూ. ద్వాదశాత్ముఁడు.)

ద్వాదశాధ్యాయి. సం. వి. ఈ. స్త్రీ - పండ్రెండు అధ్యాయములు కలది - జైమిని రచించినపూర్వమీమాంస.

ద్వాదశాయతనుఁడు. సం. వి. అ. పుం. జ్ఞానేంద్రియములు ఐదు కర్మేంద్రియములు ఐదు మనోబుద్ధులు రెండు మొత్తము పండ్రెండును పూజాస్థానములుగా కలవాఁడు- బుద్ధుఁడు.

ద్వాదశాయువు. సం. విణ. (స్)-పండ్రెండేండ్లవయస్సు కలది - వి. స్. పుం. కుక్క.

ద్వాదశాహము. సం. వి. అ. పుం. పండ్రెండవదినము.

ద్వాదశి. సం. వి. ఈ. స్త్రీ. పండ్రెండవతిథి.

ద్వానవతము. సం. విణ. (అ. ఈ. అ.) తొంబదిరెండవది.

ద్వానవతి. సం. విణ. (ఇ) స్త్రీ. తొంబదిరెండింటియందుండు సంఖ్యకలది. వి. ఇ. స్త్రీ. తొంబదిరెండింటియందుండు సంఖ్య.

ద్వానవతితమము. సం=ద్వానవతము.

ద్వాపంచాశత్తమము. సం=ద్వాపంచాశము.

ద్వాపంచాశత్తు. సం. విణ. (త్) ఏఁబదిరెండింటియందుండుసంఖ్య కలది. వి. త్. స్త్రీ. ఏఁబదిరెండింటియందుండుసంఖ్య.

ద్వాపంచాశము. సం. విణ. (అ. ఈ. అ.) ఏఁబదిరెండవది.

ద్వాపరము. సం. వి. అ. పుం, న. సందేహము, సంశయము; -వేదప్రామాణ్యాదులయందు సంశయమును కలిగించునది - కృతత్రేతాద్వాపరకలియుగములలో మూఁడవయుగము.

ఉ. కోప మొకింత లేదు బుధకోటికిఁ గొంగుఁ బసిండి సత్యమా,రూపము తారతమ్యము లెఱుంగుస్వతంత్రుఁడు నూతనప్రియా,టోపము లేనినిశ్చలుఁ డిటుల్ కృతలక్షణుఁడై చెలంగఁగా, ద్వాపరలక్షణుం డనఁగ వచ్చునొకో యలధర్మనందనుక్. విజ. వి. ౧. ౨౩.

ద్వారక. సం. వి. ఆ. స్త్రీ. -ప్రశస్తద్వారములతో ప్రకాశించునది - గుజరాతిదేశమందలి యొకపట్టనము, శ్రీకృష్ణునిరాజధాని.

ద్వారకంటకము. సం. వి. అ. పుం. ౧. తలుపు, కవాటము. (త్రి. ని.) ౨ - తలుపునకు ముల్లువంటిది - తలుపుగడియ. (ఆ. ని.)

ద్వారదర్శి. సం. వి. న్. పుం. - వాకిటనుండి చూచుచుండువాఁడు - ద్వారపాలకుఁడు.

ద్వారదారువు. సం. వి. ఉ. పుం. టేఁకు.

ద్వారపట్టము. సం. వి. అ. పుం. ౧. కవాటము, తలుపు. ౨. కవాటపుతెర.

ద్వారపాలకుఁడు. సం. వి. అ. పుం. వాకిటికావలివాఁడు, పడిహారి.

ఇట్లే: ద్వారగోప్తుఁడు, ద్వారనాయకుఁడు, ద్వారపాలుఁడు, ద్వారపుఁడు మొ.

ద్వారపిండి. సం. వి. ఈ. స్త్రీ. దేహళి, గడప. (వాచ.)

ద్వారబంధము. సం. వి. అ. పుం. ద్వారమునకు అమర్చినమ్రానిచట్టము.

ద్వారబలిభుక్కు. సం. వి. జ్. పుం. ౧. కాకి. ౨. పిచ్చుక. (ఆ. ని.)

ద్వారబాహువు. సం. వి. ఉ. పుం. ద్వారబంధపునిడుపుకమ్మి.

ద్వారము. సం. వి. అ. న.ర్. స్త్రీ. ౧. వాకిలి. ౨. ప్రవేశము. ౩. ఉపాయము. ౪. దేహమందలిరంధ్రము. (చెవి, ముక్కు, నోరు మొ.)

ద్వారయంత్రము. సం. వి. అ. న. ౧. తాళము. ౨. తలుపుగడియ.

ద్వారవతి. సం=ద్వారావతి.

ద్వారశాఖ. సం.వి. ఆ. స్త్రీ=ద్వారబాహువు.

ద్వారస్తంభము. సం. వి. అ. పుం. ద్వారబంధపునిడుపుకమ్మి.

ద్వారస్థుఁడు. సం. వి. అ. పుం. ద్వారపాలకుఁడు, ద్వాస్థుఁడు.

ద్వారావతి. సం. వి. ఈ. స్త్రీ. ద్వారక, శ్రీకృష్ణునిరాజధాని.(ఇది మోక్షప్రదములగు సప్త

పురములలో నొకటి.)

ద్వారి. సం. వి. న్. పుం=ద్వారపాలకుఁడు.

ద్వారికుఁడు. సం. = ద్వారపాలకుఁడు.(వాచ.)

ద్వావింశతి. సం. విణ. (ఇ) స్త్రీ. ఇరువదిరెండింటియం దుండుసంఖ్య కలది. వి.ఇ.స్త్రీ. ఇరువదిరెండింటియం దుండుసంఖ్య.

ద్వావింశతితమము. సం. విణ. (అ. ఈ. అ.) ఇరువదిరెండవది.

ద్వావింశము. సం=ద్వావింశతితమము.

ద్వాషష్టము. సం. విణ. (అ. ఈ. అ.) అఱువదిరెండవది.

ద్వాషష్టి. సం. విణ. (ఇ) స్త్రీ. అఱువదిరెండింటియం దుండుసంఖ్య కలది.వి.ఇ.స్త్రీ. అఱువదిరెండింటియం దుండుసంఖ్య.

ద్వాషష్టితమము. సం=ద్వాషష్టము.

ద్వాసప్తతము. సం. విణ. (అ. ఈ. అ.) డెబ్బదిరెండవది.

ద్వాసప్తతి. సం. విణ. (ఇ) స్త్రీ. డెబ్బదిరెండింటియం దుండుసంఖ్య కలది. వి. ఇ.స్త్రీ. డెబ్బదిరెండింటియం దుండుసంఖ్య.

ద్వాసప్తతితమము. సం=ద్వాసప్తతము.

ద్వాస్థితుఁడు. సం=ద్వాఃస్థితుఁడు.

ద్వాస్థుఁడు. సం=ద్వాఃస్థుఁడు.

ద్వి

ద్వి. సం. విణ. (ఇ) రెండు. (ఇది తెనుఁగున వృత్తియందు పూర్వావయవముగానే యుపయుక్తము. ఉదా: ద్విగుణము, ద్వికము మొ. దీనికి "దశ, వింశతి, త్రింశత్" శబ్దములు పరమగునపుడు నిత్యముగా ఆకార మంతాదేశమగును.ఉదా: ద్వాదశ, ద్వావింశతి, ద్వాత్రింశత్. "చత్వారింశత్, పంచాశత్, షష్టి, సప్తతి, నవతి" శబ్దములు పరమగునపుడు వికల్పముగా ఆకారము అంతాదేశమగును. ఉదా: ద్విచత్వారింశత్, ద్వాచత్వారింశత్ మొ. అశీత్యాది శబ్దములు పర మగునపుడుఆకారమురాదు. ఉదా: ద్వ్యశీతి మొ.)

ద్వికకుత్తు. సం. వి. ద్. పుం. - రెండుమూఁపురములు కలది-లొట్టియ, ఒంటె.

ద్వికకుదము. సం. విణ. (అ. ఆ. అ.) రెండు మూఁపురములు కలది.

ద్వికము. సం.వి.అ.న, ద్వయము. పుం. - రెండు కకారములు కలది - ౧. కాకము, కాకి. ౨. కోకము, జక్కవ.

ద్విగుణము. సం. విణ. (అ. ఆ. అ.) ఇనుమడియైనది, రెండురెట్లు కలది.

ద్విగుణాకృతము. సం. విణ. (అ. ఆ. అ.) రెండుచాళ్లు దున్నఁబడినది. (నేల.)

ద్విగుణితము. సం. విణ. (అ. ఆ. అ.) రెట్టింపఁబడినది, ఇనుమడిగా చేయఁబడినది; (గణిత.) రెంటితో గుణింపఁబడినది.

ద్విగుణీకృతము. సం. విణ. (అ. ఆ. అ.) రెండు రెట్లు చేయఁబడినది. (ఉత్సాహము మొ.)

ద్విగువు. సం.విణ.(ఉ) రెండుగోవులు కలవాఁడు. వి. ఉ. పుం. (వ్యాక.) తత్పురుషసమాసభేదము. (ఇదిసంఖ్యాపూర్వకము. త్రిలోకి మొ.)

ద్విచత్వారింశత్తమము. సం = ద్వాచత్వారింశము.

ద్విచత్వారింశత్తు. సం=ద్వాచత్వారింశత్తు.

ద్విచత్వారింశము. సం = ద్వాచత్వారింశము.

ద్విజ. సం. వి. ఆ. స్త్రీ. ౧. భార్ఙి, భారంగి. ౨. రేణుక యనుగంధద్రవ్యము.

ద్విజన్మము. సం. విణ. (న్. న్, ఆ. న్.) రెండుపుట్టుకలు కలది, రెండుమాఱులు పుట్టినది. వి. న్. పుం. ౧- మొదట గ్రుడ్డుగా జన్మించి పిదప రూపాంతరము నొందునది- పక్షి, పాము, చేఁప మొ. ౨- మొదట పుట్టుటయు ఊడి మరల పుట్టుటయు అను రెండుజన్మములు కలది- దంతము, పల్లు.

ద్విజన్ముఁడు. సం. వి. న్. పుం. - మాతృగర్భమున జన్మించుటయు ఉపనయనసంస్కారమున శుద్ధజన్మము నందుటయు నను రెండుజన్మములు కలవాఁడు - ౧. బ్రాహ్మణుఁడు. ౨. క్షత్త్రియుఁడు. ౩. వైశ్యుఁడు.

ద్విజపతి. సం. వి. ఇ. పుం ౧. - బ్రాహ్మణులకు రాజు - చంద్రుఁడు. ౨. గరుడుఁడు. ౩. శేషాహి, పాఁపఱేఁడు. ౪. కర్పూరము. ౫. ఉత్తమద్విజుఁడు.

ద్విజప్రప. సం. వి. ఆ. స్త్రీ. ౧- పక్షులు నీరు త్రాగుటకు ఏర్పడినచలిపందిరి వంటిది - ఆలవాలము, పాదు. ౨. ద్విజులకై యేర్పఱిచిన చలిపందిరి.

ద్విజప్రియ. సం. వి. ఆ. స్త్రీ - సోమయాగసాధన మగుటచే ద్విజులకు ప్రియమైనది- సోమలత.

ద్విజబంధువు. సం. వి. ఉ. పుం. అపకృష్టబ్రాహ్మణుఁడు. (పుట్టుకచే తప్ప బ్రాహ్మణధర్మములు లేనివాఁడు, జాతిమాత్రబ్రాహ్మణుఁడు.)

ద్విజబ్రువుఁడు. సం. వి. అ. పుం. అపకృష్టబ్రాహ్మణుఁడు.

ద్విజము. సం. వి. అ. పుం. ౧- రెండుపుట్టుకలు కలది, మొదట గర్భమునుండియు రెండవమాఱు గ్రుడ్డునుండియు పుట్టునది - పక్షి, పాము, చేఁప మొ. ౨- ఒకమాఱు ఊడి మరల పుట్టునది - దంతము, పల్లు.

ద్విజముఖ్యుఁడు. సం. వి. అ. పుం. - బ్రాహ్మణక్షత్త్రియవైశ్యులలో ముఖ్యుఁడు - బ్రాహ్మణుఁడు. (ఇట్లే: ద్విజాగ్ర్యుఁడు మొ.)

ద్విజరాజము. సం. వి. అ. పుం. కర్పూరము. (వాచ.)

ద్విజరాజు. సం. వి.అ. పుం. ౧ - బ్రాహ్మణులకు ప్రభువు-చంద్రుఁడు. ౨. గరుడుఁడు. ౩. శేషాహి. ౪. ఉత్తమద్విజుఁడు.

ద్విజలింగి. సం. విణ. (న్. నీ. న్.) బ్రాహ్మణవేషధారి. వి. న్. పుం. క్షత్త్రియుఁడు. (త్రి. ని.)

ద్విజవాహనుఁడు. సం. వి. అ. పుం. గరుడవాహనుఁడు, విష్ణువు.

ద్విజశప్తము. సం. వి. అ. పుం. - ద్విజులచే శ్రాద్ధాదులందు నిషేధింపఁబడినది - రాజమాషము, బొబ్బర.

ద్విజాంగి. సం. వి. ఈ. స్త్రీ.- పక్షియాకవంటి వేరు కలది- కటుకరోహిణి.

ద్విజాగ్ర్యుఁడు. సం=ద్విజముఖ్యుఁడు.

ద్విజాతి. సం. విణ. (ఇ) రెండుజన్మములు కలది. వి. ఇ. పుం. ౧= ద్విజన్ముఁడు. ౨= ద్విజన్మము.

ద్విజాతీయము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ద్విజసంబంధమైనది. ౨. రెండుజాతులకు సంబంధించినది. ౩. రెండువిధములు కలది.

ద్విజాయని. సం. వి. ఈ. స్త్రీ. - దీనిచేత ద్విజుఁడని తెలిసికొనఁబడును - యజ్ఞోపవీతము, జందెము. (త్రి. ని.)

ద్విజిహ్వము. సం. విణ. (అ. ఆ. అ.) రెండు నాలుకలు కలది వి. అ. పుం. పాము.

ద్విజిహ్వుఁడు. సం. వి. అ. పుం. ౧- రెండు నాలుకలు కలవాఁడు - సూచకుఁడు, కొండె

గాఁడు. ౨. -సకృత్తుల్యుఁడు- దొంగ; ఖలుఁడు, దుష్టుఁడు.

ద్విజుఁడు. సం. వి. అ. పుం = ద్విజన్ముఁడు.

ద్విజేంద్రుఁడు. సం=ద్విజరాజు.

ఇష్టే: ద్విజేశుఁడు.

ద్విట్టు. సం. వి. ష్. పుం. శత్రువు. (రూ. ద్విషుఁడు.)

ద్విట్సేవ. సం. వి. ఆ. స్త్రీ. ౧. ద్రోహము. ౨. శత్రుసేవ.

ద్విఠము. సం. వి. అ. పుం. ౧- రెండుఠకారముల యాకారము కలది- విసర్గము. ౨ - విసర్గశబ్దవాచ్యమగుత్యాగార్థము కలది - స్వాహాకారము. (వాచ.)

ద్వితయము. సం. వి. అ. న. జోడు, ద్వయము.

ద్వితయి. సం. వి. ఈ. స్త్రీ = ద్వితయము.

ద్వితీయ. సం. వి. ఆ. స్త్రీ. ౧. రెండవతిథి, విదియ. ౨. (వ్యాక.) రెండవవిభక్తి. ౩. పత్ని, భార్య.

(ఉలూచి.) ఉ...అంగభూపతా, కాయతేయం
త్రమత్స్య మిపు డల్లనఁ ద్రెళ్లఁగ నేసి యేలు
కో, తీయఁగఁ బంచదార వెనుదీయఁగఁ బల్కు
నమజ ద్వితీయగఁ. ౫ జ. వి. ౧. ౯౪.

ద్వితీయకము. సం. విణ. (అ. యకా, యికా. అ.) ౧. రెండవది. ౨. రెండవదినమున వచ్చునది, దినము విడిచి దినము వచ్చునది. (జ్వరాది.)

ద్వితీయాకృతము. సం. విణ. (అ. ఆ. అ.) రెండుచాళ్లు దున్నినది, ఇనుమాఱు దున్నినది. (పొలము.)

ద్వితీయాభ. సం. వి. ఆ. స్త్రీ-పసుపునకు రెండవ రూపముగా ప్రకాశించునది - మ్రానిపసుపు.

ద్వితీయాశ్రమము సం. వి. అ. పుం - బ్రహ్మచర్యగార్హస్థ్యవానప్రస్థసన్యా [illegible]

శ్రమములలో రెండవది - గృహస్థాశ్రమము.

ద్వితీయికము. సం. విణ. (అ. ఆ. అ.)- రెండవదిగా ఈయఁబడినది - మూలధనమునకు అదనముగా నీయఁబడినది. (వడ్డి లాభము మొ.)

ద్వితీయుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. రెండవవాఁడు. ౨. సహాయుఁడు.

ఉదా: కృష్ణద్వితీయుఁడు=అర్జునుఁడు. కర్ణద్వితీయుఁడు=దుర్యోధనుఁడు.

ద్విత్రములు. సం. విణ. బ. (అ. ఆ. అ.) రెండుకాని మూఁడుకాని.

ఉదా: ద్విత్రఘటికలు = రెండుమూఁడు గడియలు, ద్విత్రదినములు = రెండుమూఁడుదినములు.

ద్విత్వము. సం. వి. అ. న. ౧. రెంటిధర్మము, సంఖ్యావిశేషము. ౨. (వ్యాక.) ద్విరుచ్చారణము, ఒకదానిని రెండుమాఱులు పలుకుట.

ద్విదండి. సం. అవ్య. ఇ. న. రెండుదండములతో కొట్టుకొనుచు చేసినది. (యుద్ధాది.)

ద్విదళము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. రెండు శాఖలు కలది. (దర్భపవిత్రాది.) ౨. రెండుదళములు కలది. వి. అ. పుం. కందిగింజ మొ.

ద్విదశము. సం. విణ. (అ. ఆ. అ.) - రెండుపదులు కలది - ఇరువది.

ద్విదామ్ని. సం. వి. ఈ. స్త్రీ. రెండుత్రాళ్లచే కట్టఁదగినదుష్టగోవు, పెంకెయావు.

ద్విదేహుఁడు. సం. వి. అ. పుం - రెండువిధము లగుదేహము కలవాఁడు - గజముఖుఁడు, విఘ్నేశ్వరుఁడు.

ద్విదైవతము. సం. విణ. (అ. ఆ. అ.) ఇద్దఱు దేవతలు కలది. వి. అ. న. విశాఖానక్షత్రము.

ద్విధాకులి. సం. వి. ఈ. స్త్రీ. తంగెడు.

ద్విధాగతి. సం. విణ. (ఇ) రెండువిధము లగు

గతి కలది, నీటను నేలనుగూడ చరించునది. (జంతువు.) వి. ఇ. పుం. ౧. మొసలి. ౨. కర్కటకము, ఎండ్రి. (వై. ని.)

ద్విధాతువు. సం. విణ. (ఉ)-రెండు ధాతువులతో - లోహములతో - చేయఁబడినది- కంచు,ఇత్తడి మొ. వి. ఉ. పుం. - దేవగజరూప మగు రెండువిధములు కలదేహము కలవాఁడు - గణేశుఁడు మొ.

ద్విధాత్మకము. సం. విణ. (అ. త్మికా. అ.) రెండువిధము లైనస్వరూపములు కలది. వి. అ. పుం. న. జాతికోశము, జాజికాయ.

ద్విధాలేఖ్యము. సం.విణ. (అ. ఆ. అ.) రెండు విధములుగా వ్రాయఁదగినది. వి. అ. పుం. హింతాలము, గిఱకతాడు†.

ద్వినగ్నకుఁడు. సం. వి. అ. పుం. స్వభావము చేతనే అనావృతమగు (తోలుకప్పులేని) మగగుఱి కలజనుఁడు; దుశ్చర్మరోగము కలవాఁడు.

ద్వినవతము. సం=ద్వానవతము.

ద్వినవతితమము. సం=ద్వానవతము.

ద్వినవతి. సం= ద్వానవతి.

ద్విపంచాశత్తమము. సం=ద్వాపంచాశము.

ద్విపంచాశత్తు. సం= ద్వాపంచాశత్తు.

ద్విపంచాశము. సం= ద్వాపంచాశము.

ద్విపక్షము. సం. వి. అ. పుం - రెండుపక్షములు కలది - ౧. పక్షి. ౨. నెల, మాసము.

ద్విపటి. సం. వి. ఈ. స్త్రీ. ౧. దుప్పటము, వెలఁగలసన్నివస్త్రము.

శ్లో. పట్టసూత్రమయీసాపి ద్విపటీ క్వ నృపార్పితా. సం. కాశీ. ౧౩. ౪౫.

౨. నిచోళము, దుప్పటి.

ద్విపత్త్రకము. సం. వి. అ. పుం. ౧. చండాలకందము, ఒకానొకదుంప[illegible]

ద్విపథము. సం. వి.అ.న. రెండుదారులు కలియుచోటు.

ద్విపద. సం. వి. ఆ. స్త్రీ. రెండుపాదములు కలబుఱ్ఱ. ౨. తెనుఁగున రెండుపాదములు కలపద్యభేదము. (ఈయర్థమున ఇది దర్భాదులలోనిది.)

క. చిన్నన్న ద్విపద కెఱఁగును, బన్నుగఁ బెద
తిరుమలయ్య పదమున కెఱఁగున్, మిన్నంది
మొరసె నరసిం, గన్నకవిత్వంబు పద్యగద్య
శ్రేణిన్. అప్ప. ౨. ౨౭౫.

క. వెలయంగఁ దెనుఁగుబాసకు, దలమయ్యెడు
సీసములును దరువోజలు గీతులు నక్కఱలు
ను ద్విపదలు...కవిజనా. ౩. ౧౦.

ద్విపదము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. రెండు పాదములు కలది. (మనుష్యపక్ష్యాది.)

ద్విపదరాశి. సం. వి. ఇ. పుం. ౧. మిథునము. ౨. తుల. ౩. కుంభము. ౪. కన్య. ౫. ధనుస్సులోని మొదటిసగము. (వాచ.)

ద్విపమదము. సం. వి. అ. పుం. ౧. గంధద్రవ్యభేదము. ౨. గజమదము.

ద్విపము. సం.వి.అ. పుం.౧-రెంటితో త్రాగునది, తుండముతో పైకి తీసికొని నోటిలో పోసికొని త్రాగునది - రెంటఁద్రావుమెకము, ఏనుఁగు. ౨. నాగకేసరము†.

ద్విపరి. సం. అవ్య. ఇ. న. అక్షక్రీడావిశేషము. (పంచిక యనుద్యూతమును ఐదుశలాకలతోఁగాని ఐదుపాచికలతోఁగాని ఆడుదురు. ఇందైదింటిలోను మూఁడు బోరగిలఁగాను లేక వెల్లకిలఁగాను తక్కినవి తద్విపరీతముగాను పడుట.)

ద్విపర్ణి. సం.వి.ఈ.స్త్రీ. వనకోలి, అడవిరేఁగు†.

ద్విపాత్తు. సం. వి. ద్. పుం - రెండుకాళ్లు కల జంతువు - ౧. మనుష్యుఁడు. ౨. పక్షి.

http://telugudthesis.com

ద్విపాద్యము. సం.వి.అ.పుం.న. ద్విగుణదండము, ఇనుమడిశిక్ష.

ద్విపాయి. సం.వి.న్.పుం. ద్విపము, ఏనుఁగు.

ద్విపాస్యుఁడు. సం. వి. అ. పుం. గజముఖుఁడు, వినాయకుఁడు.

ద్విపుట. సం.వి.ఆ.స్త్రీ. మాలతి, జాజి†.

ద్విపుటము. సం.వి.అ.పుం. ౧. చణకము, సెనగ†. ౨. పరిమళముతో కూడిన తెల్లనిపువ్వులు కలయొకానొకచెట్టు. (వాచ.)

ద్విబిందువు. సం. వి. ఉ.పుం - రెండుసున్నలు కలది - విసర్గము.

ద్విభాషి. సం. విణ. (న్. ణీ.న్.) రెండుభాషలు తెలిసినవాఁడు, దుబాసి.

ద్విభూమము. సం. విణ. (అ. ఆ. అ.) రెండంతస్తులుకలది, రెండునిలువులు కలది. (మేడ మొ.)

ద్విమాతృకుఁడు. సం. విణ. (అ.ఆ.అ.) ఇద్దఱు తల్లులు కలవాఁడు. వి. అ. పుం. ౧. గణేశుఁడు. ౨. జరాసంధుఁడు.

ఇశ్లే : ద్విమాతృజుఁడు.

ద్విమాత్రము. సం. విణ. (అ. ఆ. అ.) రెండు మాత్రలు కలది. వి. అ. పుం. దీర్ఘాచ్చు.

ద్విమాష్యము. సం. విణ. (అ. ఆ. అ.) రెండు మాషముల పరిమాణము కలది. (బంగారు మొ.)

ద్విముఖ. సం. వి. ఆ. స్త్రీ. జలగ. (వాచ.)

ద్విముఖము. సం. విణ. (అ. ఆ, ఈ. అ.) రెండుముఖములు కలది. వి. అ. పుం. ౧. రాజసర్పము, రెండుతలలపాము. ౨. ఒకానొక కృమిరోగము.

ద్విముఖి. సం. వి. ఈ. స్త్రీ. ౧. విషవంతము లగురెండుశిరస్సులు కలసర్పము. ౨. ఉభయతోముఖి యగుగోవు, ఈనుచున్నయావు.

ద్విమూర్ధము. సం. విణ. (అ.ఈ.అ.) రెండుతలలు కలది.

ద్విరదము. సం. వి. అ. పుం. ౧ - రెండుదంతములు కలది - ఏనుఁగు. ౨. నాగకేసరము†. (వాచ.)

ద్విరదాంతకము. సం. వి. అ. పుం. ఏనుఁగుగొంగ, సింహము. (ఇశ్లే: ద్విరదాశనము మొ.)

ద్విరశనము. సం. వి. అ. న. దినమునకు రెండుపూఁటలు తినుట.

ద్విరసనము. సం. వి. అ. పుం. ద్విజిహ్వము, పాము.

ద్విరుక్తము. సం. విణ. (అ. ఆ. అ.) రెండుమాఱులు చెప్పఁబడినది. వి. అ. న. పునరుక్తి, రెండుమాఱులు చెప్పుట.

ద్విరుక్తి. సం. వి. ఇ. స్త్రీ. పునరుక్తి, రెండుమాఱులు చెప్పుట.

ద్విరేఫము. సం. వి. అ. పుం- రెండురేఫములు కలది- భ్రమరము, తుమ్మెద.

ద్విరేఫారి. సం. వి. ఇ. పుం. -తుమ్మెదకు శత్రువు - చంపకము, సంపెఁగ†.

ద్విర్భావము. సం. వి. అ. పుం=ద్విత్వము.

ద్విర్వచనము. సం. వి. అ. న. రెండుమాఱులు చెప్పుట.

ద్వివచనము. సం. వి. అ. న. (వ్యాక.) రెండింటిని తెలుపుప్రత్యయము.

ద్వివజ్రకము. సం. వి. అ. పుం. (వజ్రమునకు ఎనిమిదికోణము లుండును గాన ఎనిమిది అను సంఖ్యకు సంకేతము) - పదియాఱుకోణములు గలది- ఒకజాతిగృహము. (వాచ.)

ద్వివర్షము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. రెండు సంవత్సరములవయస్సు కలది. (దూడ మొ.)

౨. రెండుఏండ్లు నియోగింపఁబడినది. 3. రెండుఏండ్లు పోషింపఁబడినది. ౪. రెండుసంవత్సరములు ఉన్నది; రెండుఏండ్లు నిలిచి యున్నది. ౫. రెండుసంవత్సరములు జరిగినది.

ద్వివర్షిక. సం. వి. ఆ. స్త్రీ. రెండేండ్లయీడు కలపెయ్య.

ద్వివింశతి. సం=ద్వావింశతి.

ద్వివింశము. సం=ద్వావింశము.

ద్వివేశర. సం. వి. ఆ. స్త్రీ. రెండువేసడములు పూన్చినచిన్నబండి, లఘురథము.

ద్విశతిక. సం. వి. ఆ. స్త్రీ. రెండేసినూర్లు, రెండేసివందలు.

ద్విశత్యము. సం. విణ. (అ. ఆ. అ.) రెండువందలకు కొనఁబడినది.

ద్విశఫము. సం. విణ. (అ.ఆ.అ.) రెండుడెక్కలు కలకాళ్లు కలది, రెండుగా చీలినడెక్కలు కలది. (ఆవు, మేఁక మొ.)

ద్విశీర్షుఁడు. సం. వి. అ. పుం -రెండుశిరస్సులు కలవాఁడు- అగ్ని.

ద్విషంతపుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) పరంతపుఁడు, శత్రువులను తపింపఁజేయువాఁడు.

ద్విషత్. సం. శత్ర. ౧. ఏవగించుచున్న, అనిష్టముగా తలఁచుచున్న. ౨. విరోధించుచున్న.

ద్విషత్తు. సం. వి. త్. పుం. - ద్వేషించువాఁడు - శత్రువు, పగవాఁడు.

ద్విషష్టము. సం=ద్వాషష్టము.

ద్విషష్టి. సం=ద్వాషష్టి.

ద్విషష్టితమము. సం = ద్వాషష్టము.

ద్విషాణము. సం. విణ. (అ. ఆ. అ.) ద్వేషించునది.

ద్విష్టము. సం. విణ. (అ. ఆ. అ.) ద్వేషింపబడినది. వి. అ. న. తామ్రము, రాగి.(వాచ.)

ద్విషుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ఉభయసుఁడు, రెండుపక్షములందును ఉండువాఁడు.

ద్విష్యమాణము. సం. విణ. (అ. ఆ. అ.) ఏవగింపఁబడుచున్నది, అనిష్టముగా తలఁపఁబడుచున్నది.

ద్విస్. సం. అవ్య. రెండుమార్లు. (తెలుఁగున దీనికి వ్యస్తప్రయోగము లేదు.)
ఉదా: ద్విరుక్తము, ద్విరాగమనము, ద్విఃప్రోక్షణము మొ.

ద్విసప్తతము. సం = ద్వాసప్తతము.

ద్విసప్తతి. సం = ద్వాసప్తతి.

ద్విసప్తతితమము. సం = ద్వాసప్తతము.

ద్విసమత్రిభుజము. సం.వి.అ.పుం. (క్షేత్రగ.) రెండు సమభుజములు కల త్రిభుజము.

ద్విసహస్రాక్షుఁడు. సం. వి. అ. పుం. - రెండు వేలకన్నులు కలవాఁడు - ఆదిశేషుఁడు.

ద్విసీత్యము. సం. విణ. (అ. ఆ. అ.) రెండు చాళ్ళు దున్నినది. (పొలము.)

ద్విస్స్విన్నాన్నము. సం. వి. అ. న. ద్వివార పక్వతండులము, ఉప్పుడుబియ్యముతో వండిన యన్నము. (కల్ప.)

ద్విహాల్యము. సం= ద్విసీత్యము.

ద్విహాయనము. సం. విణ. (అ. ఈ. అ.) రెండేండ్లయీడు కలది. (దూడ మొ.)

ద్విహృదయ. సం. వి. ఆ. స్త్రీ - రెండుహృదయములు - తనహృదయమును శిశుహృదయమును కలది- గర్భిణి, చూలాలు.

ద్వీ

ద్వీపజము. సం. విణ. (అ. ఆ. అ.) ద్వీపమున పుట్టినది. వి. అ. న- ద్వీపాంతరమున పుట్టినది-

కూడచెట్టు, ఒకజాతిపక్షి క్రౌంచి‡.

ద్వీపము. సం. వి. అ. పుం. న. (ద్వి+అప్.) -రెండుదిక్కులనీళ్లు కలది-౧. దీవి, నీళ్లనడిమి స్థలము, చుట్టును నీరు కలదిబ్బ. ౨. భూభాగ విశేషము. ఇవి పదునెనిమిది. అందుముఖ్యములు ఏడు:- జంబువు, ప్లక్షము, కుశము, క్రౌంచము, శాకము, శాల్మలము, పుష్కరము. ౩. వ్యాఘ్రము, పులి. న - రెండురంగులు కలది - పులితోలు. (వాచ.)

ద్వీపవంతము. సం.వి.త్.పుం-ద్వీపములు కలది- ౧. సముద్రము. ౨. నదము.

ద్వీపవతి. సం. వి. ఈ. స్త్రీ. - ద్వీపములు కలది - ౧. నది. ౨. భూమి.

ద్వీపశత్రువు. సం. వి. ఉ. పుం. - వ్యాఘ్రవిరోధి - శతావరి, పిల్లపీఁచర‡. (వాచ.)

ద్వీపి. సం. వి. న్. పుం. ౧. పులి. ౨. చిఱుతపులి. ౩. సముద్రము. ౪. నదము.

ద్వీపిక. సం. వి. ఆ. స్త్రీ. ద్వీపిశత్రువు, పిల్లపీఁచర, శతావరి‡.

ద్వీపిచిత్రము. సం. వి. అ. పుం. చిఱుతపులి.

ద్వీపినఖము. సం. వి.అ.పుం. న. ౧. పులిగోరు. ౨. వ్యాఘ్రనఖ మనుగంధద్రవ్యము‡.

ద్వీపిని. సం= ద్వీపవతి.

ద్వీపిశత్రువు. సం = ద్వీపశత్రువు.

ద్వే

ద్వేషకుఁడు. సం. విశే. (అ. షి. కా. అ.) ౧. ఏవగించువాఁడు, అనిష్టముగా తలఁచువాఁడు. ౨. విరోధించువాఁడు.

ద్వేషణము. సం. వి. అ. న. ౧. ద్వేషించుట. ౨. పగ, విరోధము. ౩. ఏవ.

ద్వేషణీయము. సం = ద్వేష్యము.

ద్వేషణుఁడు. సం. వి. అ. పుం. శత్రువు.

ద్వేషము. సం. వి. అ. పుం. ౧. శత్రుత్వము, పగ. ౨. ఏవ, రోఁత. (అన్నద్వేషము, బ్రహ్మద్వేషము మొ.)

ద్వేషి. సం. విశే. (న్. ణీ. న్.) ద్వేషించువాఁడు. వి. న్. పుం. శత్రువు, పగవాఁడు.

ద్వేషించు. సం. స. క్రి. అనిష్టముగాఁ దలఁచు, ఏవగించు. అ. క్రి. విరోధించు, పగగొను.

ద్వేష్ట. సం. విశే. (ఋ. ష్ట్రీ. ఋ.) ద్వేషించువాఁడు. వి. ఋ. పుం. శత్రువు, పగవాఁడు.

ద్వేష్టవ్యము. సం =ద్వేష్యము.

ద్వేష్యము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. ద్వేషింపఁదగినది. ౨. ఏవగింపఁదగినది, అసహ్యించుకొనఁదగినది.

ద్వేష్యుఁడు. సం. వి. అ. పుం. శత్రువు.

ద్వై

ద్వైగుణికుఁడు. సం. విశే. (అ. ఈ. అ). వృద్ధ్యాజీవుఁడు; నూటికి నూఱువంతున వడ్డి పుచ్చుకొనువాఁడు.

ద్వైగుణ్యము. సం. వి. అ. న. ౧. ద్విగుణభావము, రెండురెట్లగుట. ౨.సత్త్వాదిత్రిగుణములలో రెండుగుణములు గలిగి యుండుట.

ద్వైతము. సం. వి. అ. న. ౧. రెండుగా నుండుట, రెండువిధములుగా నుండుట. ౨. జీవాత్మపరమాత్మలకు భేదము చెప్పెడిమతము. ౩. ఒకవనము.

ద్వైతవాది. సం. విశే. (న్. నీ. న్.) జీవాత్మపరమాత్మలకు భేదమును చెప్పువాఁడు.

ద్వైతి. సం. విశే. (న్. నీ. న్.) ద్వైతమతావలంబి.

http://telugutheesis.com

ద్వైధము. సం. విణ. (అ. ఈ. అ.) ద్విప్రకారము, రెండువిధములు కలది. వి. అ. న. ౧. రెండువిధములు. ౨. భేదము. ౩. సందేహము. (శ్లో. ఛిన్నద్వైధా యతాత్మానః...గీత. ౨. ౨౫. ఛిన్నద్వైధాః = ఛిన్నసంశయాః అని శ్రీశంకరభాష్యము.) ౪. రాజులసంధ్యాదిషడ్గుణములలో నొకటి, శత్రువులయెడల లోపల నొకవిధముగాను వెలుపల నొకవిధముగాను నుండుట. (ఈద్వైధము చతుర్విధము - ౧. బలాఢ్యు లగునిరువురశత్రువులనడుమ నుండువాఁడై యొండొరు లెఱుఁగకుండ ప్రత్యేకము నీవాఁడనని ఇరువురతోడను చెప్పుట. ౨. అధికబలునితో సంధించి దుర్బలునితో విరోధించుట. ౩. శత్రువుయొక్క మంత్రిసామంతాదులతో సంధిచేసికొని యాతనితో కలహించుట. ౪. శత్రువుతో సంధివిగ్రహముల నొసర్చుట కనువగుదుర్గము నాశ్రయించుట. అమరసుధ.) అవ్య. రెండుభాగములుగ, రెండువిధములుగ.

ద్వైధీకృతము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. రెండువిధములుగా చేయఁబడినది. ౨. ఎట్లును తోఁపకుండునట్లు చేయఁబడినది. (మనస్సు.)

ద్వైధీభావము. సం. వి. అ. పుం. ౧. రాజుల షడ్గుణములలో నొకటి, ద్వైధము. (శత్రువులయెడల లోపల నొకవిధముగాను వెలుపల మఱియొకవిధముగాను నుండుట.) ౨. రెండువిధములుగా నుండుట. ౩. భేదము. ౪. సందేహము.

ద్వైధ్యము. సం. వి. అ. న. ౧. రెండువిధములుగా నుండుట. ౨. పైకొకవిధముగాను లోపల మఱియొకవిధముగాను ఉండుట; కపటము. ౩. భేదము. (విల్యమ్సు.)

ద్వైపము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. ద్వీపమునకు సంబంధించినది, ద్వీపమునందలిది. ౨. ద్వీపికి -పులికి- సంబంధించినది. వి. అ. పుం. పులితోలు కప్పినరథము. న. పులితోలు.

ద్వైపాయనుఁడు. సం. వి. అ. పుం - ద్వీపము ఉత్పత్తిస్థానముగా కలవాఁడు - వ్యాసమహర్షి.

ద్వైప్యము. సం. విణ. (అ. ఆ. అ.) ద్వీపమందలిది.

ద్వైమాతురుఁడు. సం. వి. అ. పుం. - ఇద్దఱు తల్లులబిడ్డఁడు - ౧. వినాయకుఁడు. ౨. జరాసంధుఁడు.

ద్వైమాతృకము. సం. విణ. (అ. ఈ. అ.) వర్షజలముచేతను నదీజలముచేతను పండునది. (దేశము.)

ద్వైయహ్నికము. సం. విణ. (అ. ఈ. అ.) రెండహములందగునది. (ఉత్సవము మొ.)

ద్వైవర్షికము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. రెండుసంవత్సరములకు జరుగునది. ౨. రెండుసంవత్సరములవఱకు నుండునది, రెండేండ్లకు సరిపడునది. (ధాన్యము మొ.)

ద్వైవిధ్యము. సం. వి. అ. న. ౧. రెండువిధములగుట, రెండువిధములుగా నుండుట. ౨. భేదము.

ద్వైసమికము. సం. విణ. (అ. ఈ. అ.) రెండేండ్లయీడు కలది. (దూడ మొ.)

ద్వ్య

ద్వ్యంగుళము. సం. విణ. (అ. ఆ. అ.) రెండంగుళములపరిమితి కలది. (దారువు.)

ద్వ్యణుకము. సం. వి. అ. న. రెండుపరమాణువులు కారణముగా కలపదార్థము, రెండుపరమాణువులు కలియఁగా నేర్పడినపదార్థము.

ద్వ్యర్థము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. రెండర్థములు కలది. (శబ్దాది.) ౨. రెండుప్రయోజనములు కలది. (కార్యము.)

http://telugutheis.com

ద్వ్యక్షి. సం. విణ. (న్. సీ. న్.) రెండక్షములు కలది. (కావ్యాది.)

ద్వ్యశీతము. సం. విణ. (అ.ఈ.అ.) ఎనుబదిరెండవది.

ద్వ్యశీతి. సం. విణ. (ఇ) ఎనుబదిరెండిటియందుండుసంఖ్య కలది. వి. ఇ. స్త్రీ. ఎనుబదిరెండిటియందుండుసంఖ్య.

ద్వ్యశీతితమము. సం = ద్వ్యశీతము.

ద్వ్యష్టము. సం. వి. అ. న. - వెండిబంగారములను పొందునది - తామ్రము, రాగి.

ద్వ్యహము. సం. వి. అ. పుం. రెండుదినముల సమాహారము, రెండుదినములు.

ద్వ్యహీనము. సం. విణ. (అ. ఆ. అ.) రెండుదినములచేత సాధింపఁదగినది. (క్రతువు.)

ద్వ్యా

ద్వ్యాముష్యాయణుఁడు. సం. వి. అ. పుం. కన్నతండ్రికిని స్వీకారముచేసికొన్నతండ్రికిని ఇద్దఱకును పుత్త్రుఁడై యుండువాఁడు.

ద్వ్యాయుషము. సం. వి. అ. న. ద్విగుణిత మయినఆయుష్కాలము.

ద్వ్యాహికము. సం. విణ. (అ.ఈ.అ.) రెండు దినము లుండునది. (జ్వరాది.)

ధ

ధ. సం. ఒకానొకయక్షరము. వి. అ. పుం. ౧. ధర్మము. ౨. కుబేరుఁడు. ౩. బ్రహ్మ. న. ధనము. (దీనికి తెనుఁగున వ్యస్తప్రయోగము లేదు.)

ధంధంధణ. వి. భేరీధ్వని కనుకరణము.

దండకము ... భేరిధంధంధణారావముల్ ...దశా. ౪. ౨౩౨.

ధగధగ. వి. ప్రకాశించుట మున్నగువానియం దగు ననుకరణము.

క. తొలుకాఱు మెఱుఁగు కైవడిఁ, దళతళమని
మేను మెఱవ ధగధగమనుచున్, గలుముల
నీనెడిచూపులఁ, జెలువంబుల మొదలిటెంకి
సిరి పుట్టె నృపా. భాగ. ౮. ౨౬౫.

క. ధగధగయను పదకంబున, నిగనిగ యనుక్రొ
మ్మెఱుంగు నేత్రపటమునన్, భుగభుగ యను
మేపూఁతన్, భగభగ యనిపించె నతఁడు
నాహృదయంబున్. కళా. ౨. ౪౮.

విణ. ధగధగ యనుకాంతి కలది. (కర్మధారయమున నిగాగమము.)

వ... సెలయేటిచిలుపచిలుపనీరు పగలు గగనమణిధగధగనికిరణముల మిగుల సెగ రెగయురవికాంతశిలాతలంబులం దెకతెక నుడుకెత్తి జాలువాఱ... పారి. ౨. ౭౪.

వ... తిరువడికోలలరంధ్రగోళంబుల నుత్కీలంబులై మంచుధగధగనిజగజ్జ్యోతిదీపజాలంబులు... ఆము. ౪. ౩౫.

లయవిభాతి. ధగధగనిదేహరుచి నిగనిగనికుం
దనపుఁదగడు దెగడన్ జిగురుజిగి నెగచు
మోవిన్. మనుచ. ౪. ౧౧౪.

ధగధగద్ధగలు. వి. ధగధగమని మెఱయు కాంతి. (మనులు.) గీ. ధవళతరదేహధగధగద్ధగలు మె
ఱయఁ, గదియ నేతెంచునొకభుజంగంబుఁ
గనిరి. దశా. ౧. ౨౦౬.

ధగధగాయమానము. సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి ప్రకాశించునది.

ధగిడి(డీ). వి. (హిం. ధగడా=ఱంకుమగఁడు.) నీచపురుషుఁడు, దుష్టపురుషుఁడు. (నీచస్త్రీ అని శ. ర.)

సీ...ఖరాబు కూళ్ బందెలమారి ముందటిపాపా
లముద్ద ధగిడి. హంస. ౫. ౧౧౩.

చ. చెనఁటి గరాస యీసభను జెప్పినటుల్
మఱి నీవు సేయకుం,డిన విడ రాచకోచ
ధగిడీ యని దిగ్గున లేచె వీఁకతోన్. అహ.
౧. ౯౫. వేణు. ౩౬.

ధటకము. సం. వి. ఆ. పుం. ౧. నలుపదిరెండు గురిగింజలయెత్తు. ౨. త్రాసు.

ధటము. సం. వి. అ. పుం. ౧. త్రాసు; తక్కెడ. ౨. త్రాసుతోఁ జేయునొకదివ్యపరీక్ష. ౩. (జ్యోతి.) తులారాశి. (శ. ర. యందును ఈ క్రింది ప్రయోగమునను స్త్రీలింగరూపము కన్పట్టుచున్నది.)

శ్లో. అహో మే సౌభాగ్యం మమచ భవభూ
తేశ్చ పణితా,ధటాయా మారోప్య ప్రతిఫ
లతి తస్యాం లఘిమని. (చాటువు.)

ధటి. సం. వి. ఈ. స్త్రీ ౧. దట్టి. ౨. గోఁచి; వస్త్రఖండము. (మే. ని. ప్రోఁతవస్త్ర మని కొందఱు.) ౩. గర్భాధానానంతరమున స్త్రీకి ఈయఁదగువస్త్రము. (వాచ.) న్. పుం. ౧. (జ్యోతి.) తులారాశి. ౨. తులాధారకుఁడు, వర్తకుఁడు.

ధటికము. సం. వి. అ. పుం. న. పదితులములు. (వై. ని.)

ధటిని. సం. వి. ఈ. స్త్రీ. ౧. నూలిమొలత్రాడు. ౨. ధటి.

ధట్టము. సం. వి. అ. పుం. సమూహము. (శ.ర.)

సీ. తురగఘట్టఖలీనధుతఫేనతారకావళి శరత్కా
లంబువరుసఁ జూప. ఉ. హరి. ౪. ౨౨౩.

ధట్టించు -

ధణంధణ=ధణధణంధణ. వి. శంఖభేర్యాదిధ్వనుల కనుకరణము.

వ ... శంఖమర్దళపటహభేరీధణంధణధ్వనులకు
...దశా. ౨. ౧౬౨.

వ...నిస్సాణంబులధణంధణలు ధమామిలదిండి
ములు విజయశంఖంబులఘుమఘుమలు పిరం
గులధింధిములు... ప్రబంధ. ౪౭౭.

గీ. అందు భేరీధణంధణల్ క్రందుకొనియె.
ఉ. రా. ౭. ౧౬౫.

ధణధణంధణ=ధణంధణ.

(బలిచక్రవర్తి దండయాత్ర.) గీ. కడమకిన్నర
గంధర్వఖచరసిద్ధ,సాధ్య విద్యాధరాంగనల్
చకిత లగుచు, నేమియైరొకో తెలియ దుద్దా
మభీమ,రణరణద్భేరిధణధణంధణల నపుడు.
దశా. ౨. ౫౫.

ధత్తూరము. సం. వి. అ. పుం. ఉమ్మెత్త.

ధత్ర. సం.వి.ఆ.స్త్రీ. దివి, స్వర్గము. (కే. ని.)

ధత్రము. సం. వి. అ. పుం. జిల్లేడుచెట్టు. న. ౧. గృహము. ౨. ఆకాశము. ౩. త్రాడు, సూత్రము. (కే. ని.)

ధత్రుఁడు. సం. వి. అ. పుం. సూర్యుఁడు.(కే.ని.)

ధనంజయము. సం. వి. అ. పుం. ౧. శరీరమందలివాయువులలో నొకానొక ఉపవాయువు. (ఇది మృతకళేబరమును కూడ విడువక వ్యాపించియుండును.) ౨. సర్వవిశేషము. ౩. అర్జునము, మద్ది. ౪. చిత్రమూలము.

ధనంజయుఁడు. సం. వి. అ. పుం. ౧- సకలజనపదములను జయించి ధనమును తెచ్చినవాఁడు-అర్జునుఁడు. ౨- సేవించుటవలన ధనము ఇచ్చువాఁడు-అగ్ని. ౩. ఇంద్రుఁడు. (వై. ని.)

ధనకాముఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ధనము కోరువాఁడు.

ధనకామ్యా. సం.వి.ఆ.స్త్రీ. ధనముసందలికోరిక.

ధనకేళి. సం. వి. ఇ. పుం - ధనముతోఁ క్రీడించువాఁడు-కుబేరుఁడు.

ధనదండము. సం. వి. అ. న. రొక్కపుదండుగు, ధనరూపమగుదండనము.

ధనదాక్షి. సం. వి. ఈ. స్త్రీ. కుబేరాక్షి అను లత.

ధనదాయి. సం. విణ. (న్. నీ. న్.) ధనమును ఇచ్చువాఁడు, దాత. వి. న్. పుం. - ఉపాసించినవారికి ధనము ఇచ్చువాఁడు - అగ్ని.

ధనదుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ధనమును ఇచ్చువాఁడు. వి. అ. పుం. ౧. కుబేరుఁడు. ౨. అగ్ని.

ధనధాని. సం. వి. ఈ. స్త్రీ. ధనస్థానము, భాండాగారము, బొక్కసము.

ధనధారణము. సం. వి. అ. న. ౧. ధనమును ధరించుట. ౨. జమాఖర్చుపుస్తకము. (కే. ని.)

ధనపతి. సం. వి. ఇ. పుం. ౧. కుబేరుఁడు. ౨. కోశాధ్యక్షుఁడు, బొక్కసముపై అధికారి.

ధనపాలుఁడు. సం. వి. అ. పుం=ధనపతి.

ధనపిశాచి. సం. వి. ఈ. స్త్రీ. పిశాచివలె విడువకుండుధనాశ, ధనమందలియత్యాశ.

ధనప్రయోగము సం. వి. అ. పుం. కుసీదము, ధనము వడ్డికిచ్చి బ్రతుకుట. (వాచ.)

ధనప్రియ. సం. వి. ఆ. స్త్రీ. కాకజంబువు, కాకినేరేడు†.

ధనము. సం. వి. అ. న. ౧. విత్తము, సొమ్ము. ౨. గోరూపధనము, ఆలమంద. (కే. ని-పూర్వమొకప్పుడు గోవులు నాణెములకు బదులుగా క్రయవిక్రయసాధనములుగా నుండుటచే వానికి ధనమని పేరు కలిగెను.)

గీ. ఆరయ దెస లేక నీధనం బడవిలోనఁ, జెల్లచెదరయ్యె నీ వింత నేపు దక్కి, యిట్టు లేమఱఁ గాఁడియె యీక్షణంబ, వెదకి వసుదెచ్చి సనుఁ బ్రోవవే కుమార. హరి. పూ. ౭. ౩౯. (ప్రాఁతప్రతులపా. గోధనము అని క్రొత్త ప్రతి పా.)

౩. మూలద్రవ్యము, సంచిమొదలు. ౪. (జ్యోతి.) ధనిష్ఠానక్షత్రము. ౫. (జ్యోతి.) ధనస్థానము, లగ్నమునుండి రెండవస్థానము. ౬. (బీజగ.) కలియఁ గూర్పఁదగినసంఖ్య. (వ్యతి=ఋణము. తీసివేయఁ దగినసంఖ్య.) ౭. ధాన్యాకము, దనియాలు.

ధనవతి. సం. వి. ఈ. స్త్రీ. ధనిష్ఠానక్షత్రము.

ధనస్యకము సం. వి. అ. పుం. గోక్షురము, పల్లేరు†.

ధనహారి. సం. వి. ఈ. స్త్రీ. ౧. చోరనామక గంధద్రవ్యము†. ౨. బలురక్కాసి†. ౩. నల్లకచోరము†. (శ. ర.)

ధనహార్యము. సం. విణ. (అ. ఆ. అ.) ధనముచే వశపఱచుకొనఁ దగినది.

ధనాధిపుఁడు. సం. వి. అ. పుం. కుబేరుఁడు.

ధనాశ్రీ. సం. వి. ఈ. స్త్రీ. (సంగీ.) రాగిణీభేదము. (వాచ.)

ధనాసరి. వి. (సం. ధనాశ్రీ.) ౧. ఒకానొకరాగము. (చూ. కిట్టెల్.)

ఉ. ...వరాళి కన్నడ ధనాసరి ఘూర్జరి పూరి బేగడా, యారభి...తగురాగము లింపుమీఱఁగన్. చెన్న. ౨. ౨౩౭.

౨. గోఁగులో నొకభేదము. (వా.)

ధని. సం. విణ. (న్. నీ. న్.) ౧. ధనము కలవాఁడు. ౨. ఉత్తమర్ణుఁడు, ధనము వడ్డికిచ్చువాఁడు. వి. న్. పుం. కుబేరుఁడు. ఈ. స్త్రీ. యువతి, జవరాలు.

ధనిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. యువతి, యౌవనము కలఆఁడుది. ౨. వర్తకునిభార్య. ౩. ప్రియంగువు, ప్రేంకణము†.

ధనికము. సం. వి. అ. పుం. న. ధాన్యాకము,దనియాలు.

ధనికుఁడు. సం. విణ.(అ. ఆ. అ.) ౧. మిక్కిలి ధనము కలవాఁడు. ౨. ధనస్వామి, కుబేరుఁడు. ౩. ధనము వడ్డి కిచ్చువాఁడు, ఉత్తమర్ణుఁడు. ౪. వణిక్కు, వర్తకుఁడు.

ధనిష్ఠ. సం.వి.ఆ. స్త్రీ. ఒకానొకనక్షత్రము.

ధనిష్ఠుఁడు. సం. విణ.(అ. ఆ. అ.)ధనవంతులలో శ్రేష్ఠుఁడు.

ధనీయ. సం.వి.ఆ. స్త్రీ. ధనము కావలెనని కోరుట, అర్హమైనధనాశ.

ధనీయకము. సం. వి. అ. న = ధనికము.

ధనీయకుఁడు. సం.విణ. (అ.యకా, యికా.అ.) కావలసినధనముమాత్రము కోరువాఁడు.

ధనుర్గుణ. సం. వి. ఆ. స్త్రీ. మౌర్వి, చాఁగ†.

ధనుర్దండము. సం. వి. అ. పుం. తొంబదియాఱంగుళములకొలఁది.

ధనుర్ద్రుమము. సం. వి. అ. పుం. వెదుర†.

ధనుర్ధరుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ధనుస్సు ధరించినవాఁడు, విలుకాఁడు. వి. అ. పుం. దుర్యోధనునిసోదరులలో నొకఁడు.

ధనుర్మాల. సం= ధనుర్గుణ.

ధనుర్మాసము. సం. వి. అ. పుం. సూర్యుఁడు ధనూరాశియం దుండునెల.

ధనుర్యాగము. సం. వి. అ. పుం. ఒకానొక యాగము.

వ...ధనుర్యాగంబు పేరు సెప్పి ప్రవర్తించిన ప్రకారంబును నెఱింగించిన...భాగ. ౧౦పూ. ౧౨౦౪.

ఇట్లే: ధనుర్మఖము.

ధనుర్యాసము. సం.వి.అ. పుం. దురాలభ, తీఁటకసింద†.

ధనుర్లత. సం.వి.ఆ. స్త్రీ. సోమవల్లి, తిప్పతీఁగ.

ధనుర్వృక్షము. సం.వి. అ. పుం. ౧. వెదుర†. ౨. రావి†. ౩. భల్లాతకము, నల్లజీడి†. ౪. తడచెట్టు. (వాచ.)

ధనుర్వేదము. సం. వి. అ. పుం. విలువిద్యను బోధించు ఒకానొక ఉపవేదము.

ధనువు. సం. వి. ఉ. పుం. ౧. విల్లు. ౨. ప్రియంగువు, మోరటి†. ౩. నాలుగుమూరలకొలఁది. ౪. (జ్యోతి.) ఒకరాశి. ౫. వింటినారి. స్త్రీ. ౧. విల్లు. ౨. ఉత్తమస్త్రీ. ౩. వింటినారి. (వై. ని.) ఊ. స్త్రీ.౧. విల్లు. ౨. వింటివారి. (కే.ని.)

ధనుశ్శాఖ. సం.వి. ఆ. స్త్రీ. మౌర్వి, చాఁగ†.

ధనుశ్శ్రేణి. సం.వి. ఇ, ఈ. స్త్రీ. ౧. మౌర్వి, చాఁగ†. ౨. మహేంద్రవారుణి, పెద్దపాఁపర†.

ధనుష్కరుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) చేత విల్లు కలవాఁడు. (అ. ఈ. అ.) వింటిని చేయువాఁడు.

ధనుష్పటము. సం. వి. అ. పుం. ప్రియాలము, మోరటి†.

ధనుష్పాణి. సం.విణ. (ఇ)విల్లు చేతపట్టినవాఁడు. వి. ఇ.పుం.రాముఁడు. (వై.ని.)

ధనుష్మంతుఁడు. సం.విణ. (త్. ష్మతీ. త్.)ధనుస్సు కలవాఁడు, విలుకాఁడు.

ధనుస్స్తంభము. సం. వి. అ. పుం. (వైద్య.) ధనుర్వాతము, వింటివలె దేహమును వంగునట్లు చేయువాతరోగము.

ధనుస్సు. సం. వి. స్. పుం. న. ౧. విల్లు. (బహువ్రీహిసమాసాంతముల విధి 'ధన్వన్' అగును.

ఉదా:-ప్రవృద్ధధన్వుఁడు, అధిజ్యధన్వుఁడు మొ.) ౨. చతుర్హస్తప్రమాణము, నాలుగుమూరల కొలఁది. ౩. (జ్యోతి.) ఒకరాశి. పుం. ప్రియాళువు, మోరటీ♣.

ధనేయకము. సం. వి. అ. న. ధాన్యాకము, దనియాలు.

ధన్యా. సం. వి. ఆ. స్త్రీ. ౧. ఆమలకి, ఉసిరిక♣. ౨. దాది, ఉపమాత. ౩. దనియపుమొక్క.

ధన్యము. సం. విణ. (అ. ఆ. అ.) ధనహేతుకమయినది, ధనలాభమును కలుగఁజేయునది; ధనానుకూల మయినది. వి.అ. పుం. ౧. అశ్వకర్ణము, ఇనుమద్ది♣. ౨. దనియపుమొక్క.

ధన్యవాదము. సం. వి. అ. పుం. ఉపకారము చేసినవారితో ధన్యోస్మి - ధన్యుఁడ నైతిని - అనుట; కృతజ్ఞతను సూచించుచు పలుకుట; కృతజ్ఞతను సూచించుమాట.

ధన్యాకము. సం. వి. అ. న. దనియపుమొక్క, కొత్తిమిరి♣.

ధన్యాసి. సం. వి. ఈ. స్త్రీ. ఇరువదినాలుగు స్త్రీరాగములలో నొకటి. (కిట్టెల్. కాని సంస్కృతనిఘంటువులలో కానరాదు.)

సీ...బిలాహరి కురంజి ధన్యాసి పూర్వగౌళ
వరాళి నాట భల్లాతకి...హంస. ౫.౧౨౩.
సీ. దేవక్రియ కురంజి దేశాక్షి రామక్రియాం
ధాళి నాట ధన్యాసి పూర్వ,గౌళ ... ప్ర
బంధ. ౯౫. మత్స్యపు. ౫. ౫౪.

ధన్యుఁడు. సం.విణ. (అ. ఆ. అ.) ౧. శ్లాఘ్యుఁడు. ౨.సుఖము కలవాఁడు. ౩. సుకృతి, పుణ్యము చేసికొన్నవాఁడు, అదృష్టవంతుఁడు. ౪. ధనమును పొందినవాఁడు. ౫. ఇష్టకార్యము నెఱవేర్చుకొనినవాఁడు, కృతార్థుఁడు. ౬. ఔదార్యము కలవాఁడు. (వై. ని.)

ధన్వేయము. సం = ధన్యాకము. (వై. ని.)

ధన్వాంతరము. సం. వి. అ. న. నాలుగుమూరల కొలఁది కలపరిమాణవిశేషము. (వాచ.)

ధన్వంతరి. సం. వి. ఇ. పుం. ౧. దేవవైద్యుఁడు, వేల్పువెజ్జు. (ఆయుర్వేదము రచించినవాఁడు.) ౨. సూర్యుఁడు. (వై. ని.)

ధన్వంతరిగ్రస్తా. సం. వి. ఆ. స్త్రీ. కటుకరోహిణి♣.

ధన్వదుర్గము. సం. వి. అ. న. నలుప్రక్కల ఐదుయోజనములమరుభూమి కలకోట.

ధన్వధి. సం. వి. ఇ. పుం. వింటిగవుసెన, విల్లు ఉంచుసంచి.

ధన్వనము. సం = ధనుర్వృక్షము.

ధన్వము. సం. వి. న్. పుం. న. ౧. నిర్జలభూమి, మరుదేశము, ఎడారి. ౨. విల్లు; ఎనిమిదిహస్తములపొడుపు కలవిల్లు. (వై. ని.)

ధన్వయాసము. సం. వి. అ. పుం. దురాలభ, తీఁటుకపెంద♣.

ధన్వి. సం. విణ. (న్. నీ. న్.) ౧. దనుర్ధరుఁడు, విలుకాఁడు. ౨. విదగ్ధుఁడు, నేర్పరి. వి. న్. పుం. ౧. అర్జునుఁడు. ౨.(జ్యోతి.) ధనూరాశి. ౩. అర్జునము, మద్ది♣.

ధమనము. సం. వి. అ. పుం. నలము, కిక్కసకసవు♣. పుం. న. నాసానాళము, ముక్కుఁగ్రోవి.

ధమని. సం. వి. ఇ, ఈ. స్త్రీ. ౧ - గొట్టమువలె నుండునది - బోలునరము, నాడి. ౨. (అగసాలెవాని) ఊఁదుగొట్టము; కొలిమితిత్తి. ౩. కంఠము. ౪. నాడిక, ఒకదినుసుకూరాకు♣. ౫. నలి, గువ్వగుత్తిక అనుగంధద్రవ్యము♣. ౬. హాటవిలాసిని, నఖ మనుగంధద్రవ్యము♣. ౭. హ

రిద్ర, పసుపు‡. ౪. పృశ్నిపర్ణి, కోలపొన్న‡.

ధమనుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) ౧. కొలిమితిత్తి నూఁదువాఁడు. ౨. క్రూరుఁడు. వి. అ. పుం. అగ్ని. (మే. ని, కే. ని.)

ధమామీ. వి. వాద్యవిశేషము.

వ...నిస్సాణంబులధణంధణలు ధమామీలడిం డిమ్ములు విజయశంఖంబులఘుమంఘుమలు పిరంగులధింధిమ్ములు... ప్రబంధ. ౭౪౪.

ధమ్మిల్లము. సం. వి. అ. పుం. కొప్పు, సంయతకేశములు; లోపల పువ్వులు తుఱిమి పైని ముత్తెములు లోనగువానిచే నలంకరించి ముడిచిన కేశకలాపము.

ధయనము. సం. వి. అ. న. పానము, త్రాగుట. (వై. ని.)

ధర. సం. వి. ఆ. స్త్రీ. ౧- సమస్తమును ధరించునది- భూమి. ౨. స్త్రీలగర్భాశయము. ౩. మేదస్సు, ఎముకలలోనిక్రొవ్వు. ౪. రక్తనాళము.

ధరణము. సం. విణ. (అ. ఆ. అ.) ధరించునది, తాల్చునది. (అ. ఈ. అ.) ధరించుసాధనమైనది. వి. అ. పుం. ౧. హిమాలయపర్వతము. ౨. లోకము. ౩. స్థలము. ౪. సేతువు. ౫. ధాన్యము. ౬. అర్కము, జిల్లేడు‡. ౭. స్తనము, చన్ను. న. ౧. ధరించుట, ధారణము, తాల్చుట. ౨. నలువదియెనిమిదియవలయెత్తు.

శ్లో. తుల్యా యవాభ్యాం కథితాత్ర గుంజా
వల్లస్త్రిగుంజో ధరణంచ తేఽష్టా. లీలావతీ గణితము.

౩. ఆధారము, ఆదరువు; ఆశ్రయము. ౪. పదునాలుమాషములవెండియెత్తు. (వై. ని.)

ధరణి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. ౧. భూమి, నేల. ౨. రక్తనాళము, నాడి. ౩. శాల్మలి,బూరుగు‡. ౪. ఒకదినుసుకంద‡.

ధరణి(ణీ)కందము. సం. వి. అ. పుం. కందా కంపు, ఒకదినుసుకంద‡.

ధరణి(ణీ)కీలకము. సం. వి. అ. పుం. - భూమికి కీలకము- మేకు- వంటిది - పర్వతము. (వాచ.)

ధరణి(ణీ)జ. సం. వి. ఆ. స్త్రీ. భూపుత్రి, సీత. (ఇశ్లే: ధరణిసుత మొ.)

ధరణి(ణీ)జాని. సం. వి. ఇ. పుం- ధరణి జాయగా కలవాఁడు - భూపతి, రాజు.

క. దాని కహింసయ మూలము, దానన హరి
ప్రీతుఁ డగు నతం డన ధరణీజానీ క్షే
త్రజ్ఞుం డనఁగా నొక్కఁడ యగుట దెలియఁ
గా వలయుఁ గడున్. భార. శాం. ౬. ౪౯౯.

ధరణి(ణీ)జుఁడు. సం. వి. అ. పుం.- భూపుత్రుఁడు ―౧. అంగారకుఁడు. ౨. నరకాసురుఁడు.

ఇశ్లే: ధరణిపుత్రుఁడు, ధరణీపుత్రుఁడు, ధరణిసుతుఁడు, ధరణీసుతుఁడు మొ.

ధరణి(ణీ)ధరము. సం. వి. అ. పుం. ౧. పర్వతము, కొండ. ౨. ఆదికూర్మము. ౩. దిగ్గజము.

ధరణి(ణీ)ధరుఁడు. సం. వి. అ. పుం. ౧. ఆదిశేషుఁడు. ౨. విష్ణువు. ౩. శివుఁడు. ౪. రాజు.

ధరణి(ణీ)పతి. సం. వి. ఇ. పుం. భూపతి,రాజు.

ధరణి(ణీ)పూరము. సం. వి. అ. పుం. సముద్రము. (అ. ని.)

ధరణి(ణీ)ప్లవము. సం=ధరణీపూరము. (త్రి.ని.)

ధరణి(ణీ)భృతము. సం.వి.అ. పుం. పర్వతము.

ధరణి(ణీ)భృతుఁడు. సం.వి.త్.పుం. ౧.రాజు. ౨. విష్ణువు. ౩. శేషుఁడు.

ధరణి(ణీ)భృత్తు. సం. వి. త్. పుం. ౧. కొండ ౨. రాజు. ౩. విష్ణువు ౪. శేషుఁడు.

ధరణి(ణీ)రుహము. సం. వి. అ. పుం. చెట్టు.

ధరణి(ణీ)సురుఁడు. సం. వి. అ. పుం. భూదేవుఁడు, బ్రాహ్మణుఁడు.

ధరణీయము. సం. విణ. (అ. ఆ. అ.) ధరింపఁదగినది.

ధరణుఁడు. సం. వి. అ. పుం. సూర్యుఁడు.

ధరత్. సం. శత్రు. ధరించుచున్న.

ధరమాణము. సం. విణ. (అ. ఆ. అ.) ధరించుచున్నది.

ధరము. సం. విణ. (అ. ఆ. అ.) ధరించునది, తాల్చునది. వి. అ. పుం. ౧. పర్వతము, కొండ. ౨. కార్పాసతూలకము, ప్రత్తి. ౩. వెల. (ఈ యర్థమున నిది దర్భాదులలోనిది. దీనికి ప్రయోగములు లేవు. కాని బ్రౌను, వాడుకలయందు కలదు.)

ధరయండు. వి. బిరుదనామము.

వ... వీరరాజేంద్రచోడియధరయణ్ణుఁ డనయున్న యుత్త(మచో)డణ్ణైన రాజేంద్రచోడచేడియధరయనికి...దా. శా. ౪. ౧౨౬౨.

ధరాభుక్కు. సం. వి. జ్. పుం. రాజు.

ధరాభృత్తు. సం. వి. త్. పుం. ౧. నేలతాలుపు, కొండ. ౨. రాజు.

ధరామరుఁడు. సం=ధరణిసురుఁడు.

ఇట్లే: ధరాదేవుఁడు, ధరాసురుఁడు మొ.

ధరి(యి)ంచు. సం. స. క్రి. ౧. తాల్చు.

వ. ఇట్లు వర్ణితాశేషవిభూషణుండై తరువల్కలంబులు ధరించి యున్నరేంద్రుండు...మార్క. ౧. ౧౬౫.

వ...వరాహనరసింహవామనాదిరూపంబులు గైకొని ధరణి ధరియించి హిరణ్యాక్షు సంహరించి హిరణ్యకశిపు హరించి బలి నణంచి జగంబులయలజడి యడంచు ... మార్క. ౧. ౧౧౬.

౨. భరించు.

ద్వి. ధరియింపరాని వేదనలతో రామ, ధరణిపల్లభుఁడు గౌతమి చేరఁబోయి. రం. రా. ఆర. ౧౫౪ పా. ౨౪ పం.

ద్వి...వారు, తనయునిపైఁ గూర్చి ధరియింపలేక, పోయెదమే మిదె పుత్రశోకమున, మాయట్ల నీవును మరణంబు నొందు, మని ఘోరమగు శాప మలిగి నాకిచ్చి, తనువులు విడిచిరి...రం. రా. అయో. ౧౨౪ పా. ౩ పం.

ద్వి. చిఱుతొండ చూచితే చిత్ర మి వ్వనితఁ, దఱుసంటియాఁకలి ధరియింపలేక, క్రమమెర్గఁ డొకబూరె గ్రక్కున డిగిచి, నమలెనో నమలఁడో నాతి వీక్షించి...నిజాత్తజుఁ జంపి, జలజల నీడ్చి యా చక్కటి వైచె. బస. పు. ౪. ౪౦౪పం. దశా. ౩. ౪౯.

ధరిత్రి. సం. వి. ఈ. స్త్రీ. భూమి, నేల.

ధరుఁడు. సం. వి. అ. పుం. ౧. కూర్మరాజు; విష్ణువు. ౨. వసువులలో నొకఁడు.

ధరుణము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ధరించునది. ౨. సమ్మతము. (వే. ని.) వి. అ. పుం. ౧. స్వర్గము. ౨. అగ్ని. ౩. లోకము. ౪. స్తనము. (వై. ని.) ౫. ఉదకము. (వై. ని.)

ధరుణుఁడు. సం. వి. అ. పుం. ౧. బ్రహ్మ. ౨. సూర్యుఁడు. (వై. ని.)

ధర్త. సం. విణ. (ఋ. స్త్రీ. ఋ.) ధరించువాఁడు.

ధర్తవ్యము. సం = ధరణీయము.

ధర్తూరము. సం. వి. అ. పుం. దుత్తూరము, ఉమ్మెత్త.

ధర్మకవిలె. మి.వి. (ధర్మము+కవిలె.) ధర్మముల పుస్తకములోనిదానముల ననుభవించువాఁడు.

ద్వి. మీదత్తి మీప్రాఁత మీధర్మకవిలె, మీదాసు ననుఁ గావరే దయతోడ. బస. పు. ౪. ౧౦౨౨ పం.

ద్వి. అవుదలల్ వంచుచు నయ్య మీధర్మ, కవిలెల మనుచును గడు దైన్యపడుచు. బస. పు. ౭. ౩౯౪ పం.

ధర్మకాముఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ధర్మమునం దాసక్తి కలవాఁడు. ౨. ఫలాపేక్ష లేక విహితధర్మ మాచరించువాఁడు.

ధర్మకార్యము. సం. వి. అ. న. ధర్మానుకూల కర్మము, సత్కర్మము. (ఇట్లే: ధర్మకృత్యము.)

ధర్మకీలకము. సం. వి. అ. పుం - ధర్మమును కీలమువలె నిబంధించునది - బ్రహ్మశాసనము, బ్రహ్మయొక్క ఆజ్ఞ. (వాచ.)

ధర్మకీలము. సం. వి. అ. పుం. - ధర్మమును నిబంధించునది - రాజశాసనము, రాజాజ్ఞ. (త్రి.ని.)

ధర్మకేతువు. సం. వి. ఉ. పుం. అహింసాధర్మమే జెండాగా కలవాఁడు; అహింసా ధర్మమే ప్రధానముగా కలవాఁడు - బుద్ధుఁడు.

ధర్మఘటము. సం. వి. అ. పుం. వైశాఖమాసమందు ప్రతిదినము ధర్మార్థముగా దానము చేయఁబడుగంధోదకభోజ్యాదిసహితమగుఘటము. ఇట్లే: ధర్మకుంభము మొ.

ధర్మచక్రుఁడు. సం.వి.అ.పుం-ధర్మసమూహము కలవాఁడు- బుద్ధుఁడు. (త్రి. ని.)

ధర్మచరణము. సం. వి. అ. న=ధర్మచర్య.

ధర్మచర్య. సం. వి. ఆ. స్త్రీ. ధర్మములను - విహితకృత్యములను - ఆచరించుట, ధర్మములను చేయుట.

ధర్మచారి. సం. విణ. (న్. ణీ. న్.) ధర్మమాచరించువాఁడు, ధర్మప్రకారము సంచరించువాఁడు.

ధర్మచారిణి. సం. వి. ఈ. స్త్రీ. ధర్మమాచరించుస్త్రీ. ౨. ధర్మసహచారిణి, పతివ్రత యగు భార్య.

ధర్మచింత. సం. వి. ఆ. స్త్రీ - ధర్మములను గురించి యాలోచించుట - ధర్మవిచారణము.

ధర్మజుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ధర్మప్రకారము పుట్టినవాఁడు. వి. అ. పుం. ౧. ఔరసపుత్రులలో మొదటివాఁడు. ౨. యమధర్మరాజుకొడుకు, యుధిష్ఠిరుఁడు. ౩. బుద్ధుఁడు. (వాచ.)

ధర్మజ్ఞుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ధర్మములు తెలిసినవాఁడు.

ధర్మణము. సం. వి. అ. పుం.౧.తడ[illegible]. (వాచ.) ౨. సర్పవిశేషము. (మే. ని.)

ధర్మ(పు)దార. మి. వి. (ధర్మము+దార.) యుద్ధము పూర్తియైన దని సూచించుటకు ఊఁదు బాకా.

ద్వి. అని వేఁడికొనిన దయాదృష్టిఁ జూచి, తన రువేడ్కల ధర్మదార వట్టించి, సమరంబు చాలించి చయ్యన మరలి.(సౌగంధికాపహరణము. కృత్యవతరణిక.)

ద్వి. జయలక్ష్మి సేకొని స్వామివారపుడుదయ మీఱఁగా ధర్మదార వట్టించి. రఘునాథాభ్యుదయము. ౧౨ పా.

ఉ. మంచన వింటివో వినవొ మన్మథుఁ డేకశిలాపురంబులోఁ, జంచలనేత్రలం బతుల శయ్యలపై రతికేళి రాత్రి పోఁరించి ప్రభాతకాలము పరిస్ఫుటమైనను ధర్మదార వట్టించుచు నున్నవాఁ డవె కటిఁగతకుక్కుటకంఠనాదముల్. క్రీడా. ౫౪.

http://telugathesis.com

క. అనవుఁడు నేటికి బ్రమసెదు, విన వృద్ధశ్ర
వ్రుఁడ వౌట వినవో యేలా, వినవైతి కోడ
గూసెం, దనరప మై మరునిధర్మదార య
సంగన్. దశా. ౭. ౧. ౧౪౫.

చ. కుముదసరస్తటస్ఫటికకూలనవోత్పలశయ్య
వ్రాల పూర్ణిమలఁ పికాళిగుట్టుసుదత్రిక్కఁ
గ ధర్మప్రదారవట్టు శ్వసము రెయి మల్లికా
శిరతి చక్కఁగఁ జేయకయుండ నిల్పు నా,
యమ మఱునాఁటికిం గలుగ నాంతగళ
స్ఫాతిగుంభితాశ్రువుల్. ఆము. ౫. ౧౫౦.

ధర్మద్రవి. సం. వి. ఈ. స్త్రీ. పుణ్యతరంగిణి, గంగానది.

ధర్మద్రోహి. సం. వి. న్. పుం - ధర్మములను పాడుచేయువాఁడు - రాక్షసుఁడు.

ధర్మధ్వజ. సం. వి. న్. పుం = ధర్మధ్వజుఁడు.

ధర్మధ్వజుఁడు. సం. వి. అ. పుం. ధార్మికవేషధారి, కపటధార్మికుఁడు.

ధర్మనందనుఁడు. సం. వి. అ. పుం. - యమధర్మరాజుకొడుకు - యుధిష్ఠిరుఁడు.

ధర్మనిబంధి. సం. విణ. (న్. నీ. న్.) ధర్మనిబంధమును అనుసరించువాఁడు, ధార్మికుఁడు.

ధర్మనివేశము. సం. వి. అ. పుం. ధర్మమందలి అభినివేశము, ధర్మమందలిఆస్థ.

ధర్మపత్త్రము. సం. వి. అ. పుం. యజ్ఞోదుంబరము, మేడి.

ధర్మపాలము. సం. వి. అ. పుం. కత్తి. (కే.ని.)

ధర్మప్రతిరూపకము. సం. వి. అ. పుం. ధర్మాభాసము, అవశ్యము పోషింపఁదగినతల్లిదండ్రులు లోనగువారు గతిలేక దుఃఖించుచుండఁగా కీర్తికొఱకు ఇతరులకు దానము చేయుట.

ధర్మప్రవచనము. సం. వి. అ. న. ౧. ధర్మశాస్త్రము. ౨. ధర్మములను నిర్ణయించి చెప్పుట.

ధర్మభాగిని. సం. వి. ఈ. స్త్రీ - భర్త చేసినధర్మములలో భాగము పొందునది - భార్య; ధార్మికురాలగుభార్య.

ధర్మభ్రాత. సం. వి. ఋ. పుం. ౧. గురుపుత్రాది. ౨. సమానధర్మము కలిగియుండుటచేత సోదరుఁడుగా భావింపఁబడువాఁడు. ౩. సతీర్థ్యుఁడు. (వై. ని.)

ధర్మము. సం. వి. అ. పుం. న. -లోకమును ధరించునది; లోకమును మంచిస్థితియందు నిలఁబెట్టునది - ౧. శ్రుతిస్మృత్యాదులందు విహితమగు కృత్యము. (ఇది పదివిధములు. శ్లో. ధృతిః క్షమా దమో ఽస్తేయం శౌచ మింద్రియనిగ్రహః, ధీర్విద్యా సత్యమక్రోధో దశకం ధర్మలక్షణం. మను. ౬.౯౨.) ౨. సుకర్మములు చేయుటచేక లుగుఅదృష్టము, పుణ్యము. ౩. న్యాయము. ౪. ఆచారము. ౫. స్వభావము; గుణము. ౬. అహింస. ౭. యజ్ఞము. ౮. ఉపనిషత్తు, వేదాంతము. ౯. దానాది. ౧౦. ఉపమ, సామ్యము. పుం. ౧. విల్లు. ౨. కత్తి. (వై.ని.) ౩. సత్సంగము. ౪. (జ్యోతి.) భాగ్యస్థానము, లగ్నమునకు కాని చంద్రునకు కాని నవమస్థానము. (ఒకపదముమాత్రము పూర్వపదముగాకలబహువ్రీహిసమాసమున 'ధర్మన్' అని నకారాంతమగును. ఉదా: గృహీతధర్మా, అదృతధర్మా, నివృత్తిధర్మా.)

ధర్మమూలము. సం. వి. అ. న.-ధర్మమునకు ప్రధానప్రమాణము- వేదము; వేదావిరుద్ధమగు, స్మృత్యాదికము.

ధర్మమేఘము. సం. వి. అ. పుం. - ధర్మములను వర్షించునది - (పాతంజలయోగశాస్త్రమున) సంప్రజ్ఞాతసమాధి, నిర్వికల్పసమాధి.

ధర్మయుగము. సం. వి. అ. న. ధర్మప్రధానమగు యుగము, కృతయుగము.

ధర్మరాజే. సం. వి. అ. పుం. ౧. యముఁడు. ౨. యుధిష్ఠిరుఁడు. ౩. ధర్మపాలనము చేయురాజు. ౪. బుద్ధుఁడు.

ధర్మరాట్టు. సం. విణ. (జ్) ధర్మముచే ప్రకాశించువాఁడు, ధార్మికుఁడు. వి. జ్. పుం. యముఁడు.

ధర్మవాణిజకుఁడు. సం. వి. అ. పుం. ధర్మకార్యమువలన వణిజునివలె లాభమును పొంద చూచువాఁడు, ధర్మకార్యములను వణిజునివలె లాభార్థము చేయువాఁడు.(ఇ శ్లే: ధర్మవాణిజ్యకుఁడు.)

ధర్మవాసరము. సం. వి. అ. పుం. - ధర్మ మాచరింపఁ దగినదినము - పున్నమ. (త్రి.ని.)

ధర్మవాహనుఁడు. సం. వి. అ. పుం. శివుఁడు. (త్రి. ని.)

ధర్మవిదుఁడు. సం. విణ. (ద్) ధర్మము తెలిసినవాఁడు.

ధర్మవీరము. సం. వి. అ. పుం. (అలం.) ధర్మమందలిమహోత్సాహమే స్థాయిభావముగా కల వీరరసము.

ధర్మవీరుఁడు. సం. వి. అ. పుం. (అలం.) ధర్మవీరరసము ప్రధానముగా కలనాయకుఁడు.

ధర్మవృద్ధ(ఁడు). సం. విణ. (అ. ఆ. అ.) ధర్మాచరణముచే పెద్దవాఁడు, ఎక్కువధర్మ మాచరించువాఁడు.

ధర్మవైతంసికుఁడు. సం. వి. అ. పుం. ధార్మికుఁడను పేరు సంపాదించుకొనుటకై దానము చేయువాఁడు, లోకమునకు తనయందు ధార్మికుఁడను విశ్వాసము కలుగుటకై ధర్మకార్యములు చేయు పాపాత్ముఁడు; లోకమును మోసము చేయుటకై ధర్మ మాచరించువాఁడు.

ధర్మశాల. సం. వి. ఆ. స్త్రీ. ధర్మమునిమిత్తము అన్నాదిదానములకొఱకు కట్టఁబడినఇల్లు, ధర్మసత్త్రము.

ధర్మశాస్త్రము. సం. వి. అ. న. ధర్మములను చెప్పునట్టిశాస్త్రము.

ధర్మసంహిత. సం. వి. ఆ. స్త్రీ = ధర్మశాస్త్రము.

ధర్మసావర్ణి. సం. వి. ఇ. పుం. చతుర్దశమనువులలో పదునొకండవమనువు.

ధర్మసువు. సం. వి. ఊ. పుం. ధూమ్యాటపక్షి, కూఁకటిమూఁగ. (వాచ.)

ధర్మాంగము. సం. వి. అ. పుం. ధర్మమువలె తెల్లనైనదేహము కలది- బకము, కొంగ. ఈ. స్త్రీ. ఆఁడుకొంగ. (వాచ.)

ధర్మాత్ముఁడు. సం. విణ. (న్) పుణ్యాత్ముఁడు.

ధర్మారణ్యము. సం. వి. అ. న. ఋష్యాదులు వసించెడియరణ్యము, తపోవనము.

ధర్మాలీకుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ధర్మము ఆచరించువానివలె నటించువాఁడు, కపటధార్మికుఁడు.

ధర్మాసనము. సం. వి. అ. న. ధర్మనిర్ణయార్థము ధర్మాధికారి కూర్చుండుపీఠము.

ధర్మి. సం. విణ. (న్. ణీ. న్.) ధర్మము కలది. వి. న్. పుం. విష్ణువు. (వాచ.)

ధర్మిష్ఠుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ధార్మికతముఁడు, మిక్కిలి ధర్మాత్ముఁడు.

ధర్ముఁడు. సం. వి. అ. పుం. ౧. యముఁడు. ౨. సోమయాజి. (హే. ని.) ౩. బుద్ధుఁడు. (హేమ. ని.)

ధర్మువు. సం. వి. ఉ. పుం. వ = ధర్మము.

చ. భువనభయంకరంబు లగుపోరులఁ దమ్ముల
తోడఁ గూడ నీవు వెడలఁబాటు లెన్న

http://telugthesis.com

యలవుం జలముఁ జెలయించుచోఁ ధర్మ
పున కొక్కింతయుం బోలఁగఁ ద్రొక్కమి యెం
తయు మేలు దీనఁ గౌరవకులముఖ్య యు
ష్మలిక గ్రాఁచితె చిత్తము ప్రీతిఁ బొందెనే.
భార. శాం. ౧. ౪.

క. ఇవి మూఁడు తెఱంగులు ధర్మపుసూక్ష్మత ని
శ్చయింప ముఖ్యపదంబుల్, దివిరికొని యివి
య చూచుట, యవనీశ్వర పూర్వమునుల
యందుఁ గలుగుటఁ. భార.అను.౫.౪౧౯.

ఉత్సాహ...ఈ, వేళ నిట్లు సేయ ధర్మవే నిశా
చరాధిపా, ద్వేలమాయ లీ వెఱుంగవే యహా
సహోదరా. రామా. ౫. ౨౧౬.

ధర్మేంద్రుఁడు. సం. వి. అ. పుం. ౧. యముఁడు. ౨. యుధిష్ఠిరుఁడు, ధర్మరాజు.
ఇట్లే: ధర్మేశుఁడు.

ధర్మోపదేశము. సం. వి. అ. పుం. ౧. ధర్మముల యొక్క ఉపదేశము. ౨. మనుస్మృత్యాదిధర్మశాస్త్రము.

ధర్మ్యము. సం.విణ.(అ.ఆ.అ.) ౧. ధర్మానపేతము, ధర్మమునుండి తొలఁగనిది, ధర్మయుక్తము. ౨. ధర్మముచేత పొందఁ దగినది. ౩. న్యాయ్యము, న్యాయమునుండి తొలఁగనిది.

ధర్షకారి. సం. విణ. (న్. ణీ. న్.) ౧. పరిభవించువాఁడు, తిరస్కరించువాఁడు. ౨. ప్రాగల్భ్యము చూపువాఁడు.

ధర్షకారిణి. సం. వి. ఈ. స్త్రీ. అసతి, దుష్టురాలు, ఱంకుటాలు.

ధర్షకుఁడు. సం. విణ. (అ.ర్షికా.అ.) ౧. ధర్షించువాఁడు, తిరస్కరించువాఁడు. ౨. ప్రగల్భుఁడు. ౩. ఓర్పు లేనివాఁడు. ౪. నటుఁడు. ౫. దూషకుఁడు, స్త్రీలను చెఱుపువాఁడు.

ధర్షణ. సం. వి. ఆ. స్త్రీ = ధర్షణము. వి.

ధర్షణము. సం. విణ. (అ. ఆ. అ.) ధర్షణముచేయునది. వి. అ. న. ౧. ప్రాగల్భ్యము. ౨. తిరస్కారము, అవమానము. ౩. అసహనము, ఓర్వలేమి. ౪. సురతము. ౫. దూషణము, చెఱుపుట. (ఉదా: నారీధర్షణము వెు.) ౬. కావరము, పోతరము.

ధర్షణి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. కులట, ఱంకుటాలు.

ధర్షణీయము. సం.విణ. (అ. ఆ. అ.) ధర్షింపఁదగినది.

ధర్షము. సం. వి. అ. పుం. ౧. ప్రాగల్భ్యము. ౨. తిరస్కారము,అవమానము. ౩. అమర్షము, సహనము లేమి. ౪. నిర్బంధము చేయుట, బలిమిచే స్త్రీ లోనగువారిని చెఱఁబట్టుట, చెఱుపుట. ౫. హింస.

ధర్షించు. సం. స. క్రి. ౧. తిరస్కరించు. ౨. ధర్షణము చేయు. (శ. ర.)

ధరిణి. సం=ధర్షణి.

ధర్షిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) ధర్షణము చేయువాఁడు. వి. ఆ. స్త్రీ. కులట, ఱంకుటాలు.

ధర్షితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. పరాభూతము, అవమానింపఁబడినది; తిరస్కృతము. ౨. దూషితము, చెఱుపఁబడినది. (స్త్రీ వెు.) వి. అ. న. = ధర్షణము.

ధర్షితవ్యము. సం = ధర్షణీయము.

ధర్షుఁడు. సం. వి. అ. పుం. కంచుకి, అంతిపురపుకావలివాఁడు.

ధళ. వి. ప్రకాశము, కాంతివిశేషము; దానియనుకరణము.

మ... నాథునిమాళిక దలఁబ్రాలువోసె నవలా
దోర్మూలకూలంకష, స్తనవిస్ఫూర్తికి సంది
దండలధళల్ సాహోనినాదం బిడన్.
మను చ. ౫. ౮౪.

(దీనియామ్రేడితరూపము "ధళధళ")

చ. ధళధళ లీనుచొక్కటపుఁ దావికదంబపు
పావిపువ్వులై, త్తులవరుసల్ బయ ల్నిగిడి
తోఁచఁగ... చంద్రా. ౬. ౧౦. హంస. ౨. ౨౨.

ద్వి. మెఱపులు ధళధళ మెఱయక మున్నె.
ద్వి. హరిశ్చ. పూ. ౨౧౪౩ పం.

చ. ధళధళ నాయుధద్యుతివితానము గ్రమ్మఁ
గఁ జాల నొప్పుచున్, కళా. ౮. ౩౬.

ధళుధళుక్కు. వి. మెఱపు మొదలగునవి మెఱయుట కనుకరణము; మెఱపు మొదలగు వాని కాంతివిశేషము.

సీ. బకములు లోఁగఁ జాతకసంఘములు మూఁ
గఁ దనుకాంతి ధళుధళుక్కనుచు మెఱయ.
చంద్రా. ౪. ౨౦౧.

సీ. ధళుధళుక్కన నింగిఁ దాటించెఁ బలుమాఱు
నీరాళ్లగొండిఁ గన్నియ మెఱుంగు. పాండు.
౪. ౨౧.

ధవము. సం. వి. అ. పుం. ౧. కంపనము, కదల్చుట. ౨. కదలుట. ౩. వృక్షవిశేషము. (దీని ఆకులు జామిఆకులవలె నుండును. దీనిపట్ట తెల్లగానుండును. పండ్లు మిక్కిలి చిన్నవి. దీని కఱ్ఱతో రోఁకళ్లు ఎడ్లకాడులు చేయుదురు. దీనిని వెలమచెట్టని కొందఱందురు.)

ధవళ. సం. వి. ఆ. స్త్రీ. ౧. తెల్లనిచాయ కలస్త్రీ. ౨. తెల్లయావు.

ధవళగిరి. సం. వి. ఇ. పుం. హిమాలయముయొక్క శిఖరవిశేషము.

ధవళపక్షము. సం. వి. అ. [illegible] ౨. శుక్లపక్షము.

ధవళము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. తెల్లనిది. ౨. అందమైనది. ౩. తేటయైనది, నిర్మలమైనది. వి. అ. పుం. ౧. తెలుపు. ౨. చీనకర్పూరము. ౩. ధవవృక్షము. ౪. శ్వేతవృషభము.

ద్వి. ఏను ధర్మజునకు నీరాజ్య మిచ్చి, యే
నున్నపుర మిచ్చి యిభకోటి నిచ్చి, ధనధా
న్యముల నిచ్చి ధవళంబు లిచ్చి, నను వచ్చి
సేవించునాథుల నిచ్చి. ద్వి. భార. విరా.
౪. ౯౫ పం.

న. ౧. తెల్లమిరియము. ౨. స్త్రీలు వివాహాదులందు పాడెడియొకవిధ మగుపాట.

మ. ధవళాంశూజ్జ్వలపీఠిపై నునిచి యంతన్
జోడుగాఁ గూడుచున్, ధవళం బింపుగఁ
బాడుచున్... రా. వి. ౫. ౫౧.

గీ. కంచుగీసినతెఱఁగున ఖంగు రనఁగఁ, జేడి
యలు గూడి ధవళముల్ పాడుచుండ.
చమ. ౩. ౯౦.

క. అలలనామణి కాఁగ, య్యాళి యొకానొక్క
వేళ నక్కఱతో సువ్వాలున్ శోభనములు
ధవళాలున్ మొదలైనపాటలందగ నేర్పన్.
శుక. ౧. ౪౩౪. పాంచా. ౪. ౨౪.

ధవళాంగి. సం. వి. ఈ. స్త్రీ - తెల్లనిశరీరము కలది- సరస్వతి.

ధవళితము. సం. విశే. (అ. ఆ. అ.) తెల్లగా చేయఁబడినది.

ధవళిమ(ము). సం. వి. న్. పుం. తెలుపు, తెల్లఁదనము.

ధవళోత్పలము. సం. వి. అ. న. కుముదము, తెల్లకలువ.

ధవాణకము. సం.వి. అ. పుం - చెట్లను కదల్చు[illegible] (వాచ.)

http://telugutthesis.com

ధవిత్రము. సం. వి. అ. న. ఇఱ్ఱితోలుతో చేసిన వీవన, కృష్ణాజినముతో చేసినవిసనకఱ్ఱ.

ధవ్యుఁడు. సం. వి. అ. పుం. ౧. మనుష్యుఁడు. ౨. భర్త, మగఁడు. ౩. ఒడయఁడు, అధిపతి. ౪. వంచకుఁడు, మోసగాఁడు.

ధా

ధా. ప్ర. ఇది సంఖ్యావాచకములపై వచ్చి క్రియా ప్రకారరూపార్థము నిచ్చును. ఉదా:-ఏకధా, ద్విధా, త్రిధా, చతుర్ధా, శతధా మొ. (దీనికి తెలుఁగున వ్యస్త ప్రయోగము లేదు.)

ధాంధ. సం. వి. ఆ. స్త్రీ. ఏలకి.

ధాంధ్యము. సం. వి. అ. న. అపాటవము, అశక్తత. (త్రి. ని.)

ధాకము. సం. వి. అ. పుం.–ధారకమైనది, ఆధారమైనది– ౧. ఎద్దు. ౨. అన్నము. (కే.ని.) ౩. ఆశ్రయము. ౪. స్తంభము, కంబము. (వాచ.)

ధాటి. సం. వి. ఈ. స్త్రీ. దండయాత్ర, దాడి.

ధాణకము. సం. వి. అ. పుం. దీనారమం దొకభాగము, ఒకానొకనాణెము.

ధాణు. వి. మల్లవిద్యావిశేష. మగుపదునాలుగు విసరులలో నొకటి.

వ...దధ ధారు ధాణు ఆంత్రటీక టీక ఉద్దడ నాట్య దారుధాణు దారుకపాలు...మల్లు పు. ౩. ౬౯.

వ...అవ్వీరుండు...ధాణు...ఝాటు నివి మొదలయినపదునాలుగువిసరులమర్మంబులుం జూచి...హంస. ౧. ౨౦౬.

ధాణుధారు. వి. మల్లవిద్యావిశేష మగుపదునాలుగువిసరులలో నొకటి.

వ...ధాణుధారు కధాకు ధాణుదారు ఝాటు మొదలగుపదునాలుగువిసరులు...ప్రబంధ. ౯౮.

వ...ఉద్దడ...ధారుధాణు...ధాణుధారు... మల్లుపు. ౩. ౬౯.

వ...అవ్వీరుండు...ధాణుధారు ఝాటు నివి మొదలయినపదునాలుగువిసరులమర్మంబులుం జూచి...హంస. ౧. ౨౦౬.

ధాత. సం. విశే. (ఋ. త్రీ. ఋ.) ౧. ధరించువాఁడు. ౨. పోషించువాఁడు. ౩. సృజించువాఁడు. ౪. త్రాగువాఁడు. (కే. ని.) వి. ఋ. పుం. ౧. బ్రహ్మ. ౨. ఆత్మ. ౩. ఒకానొక ఆదిత్యుఁడు. ౪. ఒకానొకసంవత్సరము.

ధాతకి. సం. వి. ఈ. స్త్రీ. ఆరె, ఏఱుజాజి.

ధాతవ్యము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. ధరింపఁదగినది. ౨. పోషింపఁదగినది. ౩. త్రాగఁదగినది. ౪. సృజింపఁదగినది; చేయఁదగినది.

ధాతుకాసీసము. సం = కాసీసము.

ధాతుక్రియ. సం. వి. ఆ. స్త్రీ. లోహశోధన విద్య.

ధాతుక్షయము. సం. వి. అ. పుం. ౧. ధాతువులక్షీణావస్థ. ౨. కాసరోగభేదము.

ధాతుఘ్నము. సం. విశే. (అ. ఆ. అ.) – పాదరసము మున్నగువానిని మారణముచేయునది– ధాతువులను నాశనము చేయునది. వి. అ. న. కాంజికము, కలి, కడుగు.

ఇక్లీ: ధాతునాశనము.

ధాతుజము. సం. విశే. (అ. ఆ. అ.) ధాతువు వలన పుట్టినది. వి. అ. న. సిలాజిత్తు.

ధాతుద్రావకము. సం. విశే. (అ. విక. అ.) ధాతువులను ద్రవింపఁజేయునది. వి. అ. పుం. [illegible]

http://telugutthesis.com

ధాతుపము. సం. వి. అ. పుం. - దేహధాతువులను పోషించునది - దేహమందలిరసరూపమగుప్రథమధాతువు. (ఇది వసాదు లేడింటికి మూలమైనది.)

ధాతుపుష్పి. సం. వి. ఈ. స్త్రీ. ధాతకి, ఆరెకె.

ధాతుభృత్తు. సం. విణ. (త్) ౧. ధాతువులను ధరించునది. ౨. ధాతువులను పోషించునది. వి. త్. పుం. కొండ.

ధాతుమంతము. సం. విణ. (త్. మతీ. త్.) ప్రశస్తమగుధాతువులు కలది.

ధాతుమలము. సం. వి. అ. న. ౧. దేహధాతువులమలము. (స్వేదాది.) ౨. లోహముల మలము. (కిట్టము.) ౩. సీసము.

ధాతుమాక్షికము. సం. వి. అ. న. ఒకానొక ఉపధాతువు.

ధాతుమారిణి. సం. వి. ఈ. స్త్రీ. సర్జిక, సర్జాకారము.

ధాతురాజకము. సం. వి. అ. పుం. న. -దేహధాతువులలో ఉత్తమము- శుక్రము, రేతస్సు.

ధాతువల్లభము. సం. వి. అ. న. -బంగారుమున్నగుధాతువులకు ప్రియమైనది- టంకణము, వెలిగారము.

ధాతువాది. సం. వి. న్. పుం. రసవాది, రసాయనాదులచేత బంగారు వెండిలోనగునవి చేయువాఁడు.

ధాతువిట్టు. సం. వి. ష్. స్త్రీ. -ధాతుమలము- సీసము.

ధాతువు. సం. వి. ఉ. పుం. ౧-ఆధారమైనది- దేహమునకు ఆరంభకమైనరసములోనగునది. (రసము, అసృక్కు, మాంసము, మేదస్సు, అస్థి, మజ్జ, శుక్రము అని ఇవి ఏడు. సత్వాంతరమున రోమ, త్వక్, మాంస, అస్థి, స్నాయు మజ్జా, ప్రాణములు.) ౨. వాతము లోనగునది. (వాతము, పిత్తము, శ్లేష్మము.) ౩. మణిశిల లోనగుశిలావికారము, గైరికాదిధాతువు. ౪. పృథివి లోనగునది. (భూతము.) ౫. శబ్దము లోనగునది. (గుణము.) ౬. త్వక్కు లోనగునది. (ఇంద్రియము.) ౭. (వ్యాక.) క్రియావాచకమగు భూ ధాతువు లోనగునది. ౮. లోహము. (బంగారు, వెండి, యినుము లోనైనది.) ౯. ఏడు అనుసంఖ్య. ౧౦. ఆత్మ; పరమాత్మ. ౧౧. ఎముక. ౧౨. ధనము. ౧౩. రేతస్సు. ౧౪. స్వభావము. ౧౫. ఆకారము. (కే. ని.)

ధాతువైరి. సం. వి. న్. పుం. గంధకము.

ధాతుశేఖరము. సం. వి. అ. న. కాసీసము, అన్నభేది.

ధాతుశోధనము. సం. వి. అ. న. సీసము.

ధాతుసంభవము. సం. వి. అ. న. సీసము.

ధాతూపలము. సం. వి. అ. పుం. పలకమీఁద వ్రాయుసాధనము, బలపము.

ధాతృపుష్పి. సం=ధాతుపుష్పి.

ధాత్రి. సం. వి. ఈ. స్త్రీ. ౧. భూమి. ౨. దాది, ఉపమాత. ౩. తల్లి. ౪. ఉసిరికె.

ధాత్రీపత్రము. సం. వి. అ. న. తాళిసపత్రికె.

ధాత్రుఁడు. సం. వి. అ. పుం. కితవుఁడు, జూదరి. (కే. ని.)

ధాత్రేయి. సం. వి. ఈ. స్త్రీ. ౧. దాదికూఁతురు. ౨. భూమి.

ధాన. సం. వి. ఆ. స్త్రీ. ౧. మొగ్గ. ౨. దనియము, కొత్తిమిరికె. ౩. సక్తుచూర్ణము, యవాదులపిండి. ౪. అభినవాంకురము, క్రొత్తమొలక. ౫. వేఁచినయవలు.

శ్లో. ధానా స్త్రీ భూరుహాం బీజే కుస్తుంబురు
ణిచాప్యసౌ, భృష్టే యవే భూమని చ హాగ్ష
నం జీత్వవోచత. (కే. ని.)

ధానకము. సం. వి. అ. న. ౧. దనియము, కొత్తిమిరి. ౨. మానభేదము, ఆఱురతులయెత్తు.

ధానము. సం. వి. అ. న. ౧. ఉంచుటకు ఆధారము; స్థానము. ౨. ధారణము, ధరించుట. ౩. పోషణము, పోషించుట.

ధానాక. సం = ధాన.

ధాని. సం. వి. ఈ. స్త్రీ. ౧. ఆధారము, స్థానము; వాసస్థానము.
ఉదా: రాజధాని = రాజస్థానము; యమధాని= యమపురి; మషిధాని = సిరాబుడ్డి; మత్స్యధాని=చేఁపలబుట్ట.
౨. దనియము, కొత్తిమిరి. ౩. పీలువృక్షము, గోఁగు.

ధానీయము. సం=ధాతవ్యము.

ధానుర్దండికుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) వింటిచే జీవించువాఁడు, విలుకాఁడు.

ధానుష్కుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) ధనుస్సు ఆయుధముగా కలవాఁడు, విలుకాఁడు.

ధానుష్యము. సం. వి. అ. పుం. - వింటికి ఉపయోగించునది- వెదురు.

ధానేయము. సం. వి. అ. న. దనియము, కొత్తిమిరి.

ధాన్యా. సం. వి. ఆ. స్త్రీ. దనియము, కొత్తిమిరి.

ధాన్యచమసము. సం. వి. అ. పుం. చిపిటములు, అడుకులు. (త్రి. ని.)

ధాన్యత్వక్కు. సం. వి. చ్. స్త్రీ. ధాన్యపుపొట్టు, ఊఁక.

ధాన్యబీజము. సం. వి. అ. న. దనియాలు.

ధాన్యము. సం. వి. అ. న. ౧. - ధానమునకు (పోషించుటకు) అనుకూలమయినది - కొలుచు. ౨. దనియాలు. ౩. నాలుగునూవుగింజల కొలఁది.

ధాన్యవీరము. సం. వి. అ. పుం - బలకరమగుటచే ధాన్యములలో వీరునివంటిది - మాషము, మినుములు.

ధాన్యశీర్షకము. సం. వి. అ. న. సస్యమంజరి, ధాన్యపుకంకి, ఎన్ను.

ధాన్యసారము. సం. వి. అ. పుం. తండులము, బియ్యము.

ధాన్యాకము. సం. వి. అ. న. దనియాలు.

ధాన్యామ్లము. సం. వి. అ. న. కాంజికము, కలి; పులికడుగు.

ధాన్యోత్తమము. సం. వి. అ. పుం. శాలిధాన్యము, వరి.

ధాన్వనము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. మరుదేశమందలిది. ౨. ధనుస్సంబంధమైనది.

ధామకము. సం. వి. అ. పుం. ఒకమాషము ఎత్తు.

ధామకేశి. సం. వి. న్. పుం. - కిరణములు కేశములుగా కలవాఁడు - సూర్యుఁడు.

ధామనిధి. సం. వి. ఇ. పుం. - కిరణములకు స్థానము - సూర్యుఁడు.

ధామము. సం. వి. న్. న. ౧. ఇల్లు. ౨. స్థానము, చోటు. ౩. వెలుఁగు, కిరణము; కాంతి. ౪. ప్రభావము, శక్తి. ౫. దేహము. ౬. జన్మము, పుట్టువు. ౭. ప్రతాపము. ౮. అన్నము. ౯. ఆకాశము. ౧౦. భోజనము, తినుట. (వై. ని.) ౧౧. సారము. ౧౨. ధనము. ౧౩. చిహ్నము. ౧౪. బృందము, సమూహము.

http://telugufthesis.com

శా. చండాలీవ్రజగీతరావముల నుత్సాహంబు
తోనొక్క వేదండస్వామి మదంబు సే
సెం గరిణీధామంబు లల్లాడఁగాన్. వు.సం.
౧. ౭౬.

అ. న. ౧. తిలకము. ౨. తేజస్సు. (కే. ని.)

ధామార్గవము. సం. వి. అ. పుం. ౧. అపామార్గము, ఉత్తరేను‡. ౨. అవడ, చేఁతిబీఱ‡.

ధాయకము. సం. విణ. (అ. యికా. అ.) ౧. ధరించునది. ౨. పోషించునది.

ధాయము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ధరించునది. ౨. పోషించునది. ౩. త్రాగునది.

ధాయ్య. సం. వి. ఆ. స్త్రీ. సామిధేనిబుక్కు, యాగమునం దగ్నిని ప్రజ్వలింపఁజేయునపుడు పఠించుమంత్రము.

ధాయ్యుఁడు. సం.వి. అ. పుం. పురోహితుఁడు. (కల్ప.)

ధార. సం. వి. ఆ. స్త్రీ. ౧. పైనుండి పడునీరు లోనగువానిచాలు. ౨. కత్తి లోనగువానివాదర. ౩. కుండ లోనగువానిచిల్లి. ౪. పరంపర, ఎడతెగనివరుస. ౫. జడివాన, ముసురు. ౬. సేనాగ్రభాగము, దండుముందటిభాగము. ౭. అంచు, కొన. ౮. రథచక్రము, బండికన్ను. ౯. ఉత్కర్షము, మేలిమి. ౧౦. సమూహము. ౧౧. కీర్తి. ౧౨. వాక్కు. ౧౩. జనప్రవాదము, కింవదంతి. ౧౪. ఒకానొకపట్టనము. ౧౫. అశ్వగతివిశేషము. (అశ్వధారలు అయిదు: ఆస్కందితము, ధౌరితకము, రేచితము, వల్గితము, ప్లుతము.) ౧౬. పోలిక, రీతి.

మ. నటదీశానశిరస్తటత్రుటితరత్నచ్ఛాయఁ గ
ల్లోలినీ, విటమధ్యంబున వ్రాలె నభ్రమణి
తద్వేగాభిపాతోన్నమత్స్ఫుటపాథోలవధా
రఁ దార తెగఁ బెం ద[illegible]
త్కటసంధ్యానలధూమకందళము లై కన్ప
ట్టెఁ గ్రౌంచికటుల్. వసు. ౪. ౧౦.

ధారకము. సం. వి. అ. పుం. పాత్రము, కలశము.

ధారకుఁడు. సం. విణ. (అ. ఇకా. అ.) ౧. ధరించువాఁడు. ౨. పోషించువాఁడు. ౩. అధమర్ణుఁడు, అప్పు పుచ్చుకొన్నవాఁడు.

ధారగొను. వి.స. క్రి. (ధార+కొను.) ధారాపూర్వకముగా దానము పట్టు, పుచ్చుకొను.

చ. అనవుడు నాతఁ డిట్లనియె నాతఁడె తో ని
వు డేను దీని నీ,జనపతిచేత ధారగొని సా
ధుగతిం జన నీది యంటి వెం, ట్లనిన నతండు
నేనును ధరాధిపుచే మును ధారగొన్నయా,
వని వినిపింప నిద్దఱకు నయ్యె నహంకవివాద
మచ్చటన్. భాగ. ౧౦. ఉ. ౪౬౯.

ధారణ. సం. వి. ఆ. స్త్రీ. ౧. ధరించుట. ౨. పోషించుట. ౩. జ్ఞప్తియం దుంచుకొనుట. ౪. జ్ఞాపకశక్తి, స్మరణపటుత్వము. ౫. కుంభక మనెడిప్రాణాయామభేదము, గాలిని పీల్చి లోపల నిలఁబెట్టుట. ౬. అధమర్ణత్వము, అప్పుపడుట. ౭. స్థైర్యము, నిలుకడ. ౮. రాజులన్యాయ్యమార్గస్థితి, మర్యాద.

శ్లో. సంస్థాతుమర్యాదాధారణాస్థితిః. అమరము.

౯. భగవంతునితప్ప మఱియొకటి ఎఱుఁగమి. (ఇది యోగాష్టాంగములలో నొకటి.)

శ్లో. మూర్తం భగవతోరూపం సర్వోపాశ్ర
యనిస్పృహం. ఏషా వై ధారణా జ్ఞేయా
యచ్చిత్తం తత్ర ధార్యతే,తచ్చ మూర్తం
హరే రూపం తద్విచింత్య నరాధిప,తచ్ఛ్రూ
యతామనాధారా ధారణా నోపపద్యతే.
ప్రసన్నవదనం చారుపద్మపత్రనిభేక్షణం,
సుకపోలం సువిస్తీర్ణలలాటఫలకోజ్జ్వలం,
చింతయేద్బ్రహ్మభూతం తం పీతనిర్మలవాస
సం. ([illegible])

శ్లో. ధానా స్త్రీ భృష్టయవే బీజే కుస్తుంబురు ణిచాప్యసౌ, భృష్టే యవే భూమని చ హర్ష నం జీత్వవోచశ. (కే. ని.)

ధానకము. సం. వి. అ. న. ౧. దనియము, కొత్తిమిరి. ౨. మానభేదము, అఱురతులయెత్తు.

ధానము. సం. వి. అ. న. ౧. ఉండుటకు ఆధారము; స్థానము. ౨. ధారణము, ధరించుట. ౩. పోషణము, పోషించుట.

ధానాక. సం = ధాన.

ధాని. సం. వి. ఈ. స్త్రీ. ౧. ఆధారము, స్థానము; వాసస్థానము.

ఉదా: రాజధాని = రాజస్థానము; యమధాని= యమపురి; మషిధాని = సిరాబుడ్డి; మత్స్యధాని=చేఁపలబుట్ట.

౨. దనియము, కొత్తిమిరి. ౩. పీలువృక్షము, గోఁగు.

ధానీయము. సం=ధాతవ్యము.

ధానుర్దండికుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) వింటిచే జీవించువాఁడు, విలుకాఁడు.

ధానుష్కుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) ధనుస్సు ఆయుధముగా కలవాఁడు, విలుకాఁడు.

ధానుష్యము. సం. వి. అ. పుం. - వింటికి ఉపయోగించునది- వెదురు.

ధానేయము. సం. వి. అ. న. దనియము, కొత్తిమిరి.

ధాన్యా. సం. వి. ఆ. స్త్రీ. దనియము, కొత్తిమిరి.

ధాన్యచమసము. సం. వి. అ. పుం. చిపిటములు, అడుకులు. (త్రి. ని.)

ధాన్యత్వక్కు. సం. వి. చ్. స్త్రీ. ధాన్యపుపొట్టు, ఊఁక.

ధాన్యబీజము. సం. వి. అ. న. దనియాలు.

ధాన్యము. సం. వి. అ. న. ౧. - ధానమునకు (పోషించుటకు) అనుకూలమయినది - కొలుచు. ౨. దనియాలు. ౩. నాలుగునూవుగింజల కొలఁది.

ధాన్యవీరము. సం. వి. అ. పుం - బలకర మగుటచే ధాన్యములలో వీరునివంటిది - మాషము, మినుములు.

ధాన్యశీర్షకము. సం. వి. అ. న. సస్యమంజరి, ధాన్యపుకంకి, ఎన్ను.

ధాన్యసారము. సం. వి. అ. పుం. తండులము, బియ్యము.

ధాన్యాకము. సం. వి. అ. న. దనియాలు.

ధాన్యామ్లము. సం. వి. అ. న. కాంజికము, కలి; పులికడుగు.

ధాన్యోత్తమము. సం. వి. అ. పుం. శాలిధాన్యము, వరి.

ధాన్వనము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. మరుదేశమందలిది. ౨. ధనుస్సంబంధమైనది.

ధామకము. సం.వి.అ. పుం. ఒకమాషము ఎత్తు.

ధామకేశి. సం. వి. న్. పుం. - కిరణములు కేశములుగా కలవాఁడు - సూర్యుఁడు.

ధామనిధి. సం. వి. ఇ. పుం. - కిరణములకు స్థానము - సూర్యుఁడు.

ధామము. సం. వి. న్. న. ౧. ఇల్లు. ౨. స్థానము, చోటు. ౩. వెలుఁగు, కిరణము; కాంతి. ౪. ప్రభావము, శక్తి. ౫. దేహము. ౬. జన్మము, పుట్టువు. ౭. ప్రతాపము. ౮. అన్నము. ౯. ఆకాశము. ౧౦. భోజనము, తినుట. (వై. ని.) ౧౧. సారము. ౧౨. ధనము. ౧౩. చిహ్నము. ౧౪. బృందము, సమూహము.

శా. చండాలీవ్రజగీతరావముల కుత్సాహంబు
తో నొక్క వేదండస్వామి మదంబు నే
సెఁ గరిణీధామంబు లజ్జాడఁగాన్. కు.సం.
౧. ౮౬.

అ. న. ౧. తిలకము. ౨. తేజస్సు. (కే. ని.)

ధామార్గవము. సం. వి. అ. పుం. ౧. అపామార్గము, ఉత్తరేను†. ౨. ఆవడ, చేఁతిబీఱ†.

ధాయకము. సం. విణ. (అ. యికా. అ.) ౧. ధరించునది. ౨. పోషించునది.

ధాయము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ధరించునది. ౨. పోషించునది. ౩. త్రాగునది.

ధాయ్య. సం. వి. ఆ. స్త్రీ. సామిధేనిఋక్కు, యాగమునం దగ్నిని ప్రజ్వలింపఁజేయునపుడు పఠించు మంత్రము.

ధాయ్యుఁడు. సం.వి. అ. పుం. పురోహితుఁడు. (కల్ప.)

ధార. సం. వి. ఆ. స్త్రీ. ౧. పైనుండి పడునీరు లోనగువానిచాలు. ౨. కత్తి లోనగువానివాదర. ౩. కుండ లోనగువానిచిల్లి. ౪. పరంపర, ఎడతెగనివరుస. ౫. జడివాన, ముసురు. ౬. సేనాగ్రభాగము, దండుముందటిభాగము. ౭. అంచు, కొన. ౮. రథచక్రము, బండికన్ను. ౯. ఉత్కర్షము, మేలిమి. ౧౦. సమూహము. ౧౧. కీర్తి. ౧౨. వాక్కు. ౧౩. జనప్రవాదము, కింవదంతి. ౧౪. ఒకానొకపట్టనము. ౧౫. అశ్వగతివిశేషము. (అశ్వధారలు అయిదు: ఆస్కందితము, ధారితకము, రేచితము, వల్గితము, ప్లుతము.) ౧౬. పోలిక, రీతి.

మ. నటదీశానశిరస్తటత్రుటితరత్నచ్ఛాయఁ గ
ల్లోలినీ, విటమధ్యంబున వ్రాలె నభ్రమణి
తద్వేగాభిహతోన్నమత్పటుపాథోలవధా
రఁ ధార తెగసెం దద్[illegible]
త్కటసంధ్యానలధూమకుండళము లై కన్ప
ట్టెఁ గ్రొంజుక్కటుల్. వసు. ౪. ౧౦.

ధారకము. సం. వి. అ. పుం. పాత్రము, కలశము.

ధారకుఁడు. సం. విణ. (అ. ఇకా. అ.) ౧. ధరించువాఁడు. ౨. పోషించువాఁడు. ౩. అధమర్ణుఁడు, అప్పు పుచ్చుకొన్నవాఁడు.

ధారగొను. ద్వి. స. క్రి. (ధార+కొను.) ధారాపూర్వకముగా దానము పట్టు, పుచ్చుకొను.

చ. అనవుడు నాతఁ డిట్లనియె నాతనితో ని
పు డేను దీని నీ జనపతిచేత ధారగొని సా
ధుగతిం జన నీది యంటి వెం, ట్లనిన నతండు
నేనును ధరాధిపుచే మును ధారగొన్నయా,
వని వినిపింప నిద్దఱకు నయ్యె నహోవివాద
మచ్చటన్. భాగ. ౧౦. ఉ. ౪౬౯.

ధారణ. సం. వి. ఆ. స్త్రీ. ౧. ధరించుట. ౨. పోషించుట. ౩. జ్ఞప్తియందుంచుకొనుట. ౪. జ్ఞాపకశక్తి, స్మరణపటుత్వము. ౫. కుంభకము నెడిప్రాణాయామభేదము, గాలిని పీల్చి లోపల నిలఁబెట్టుట. ౬. అధమర్ణత్వము, అప్పుపడుట. ౭. స్థైర్యము, నిలుకడ. ౮. రాజులన్యాయ్యమార్గస్థితి, మర్యాద.

శ్లో. సంస్థాతుమర్యాదాధారణాస్థితిః. అమరము.

౯. భగవంతునితప్ప మఱియొకటి ఎఱుఁగమి. (ఇది యోగాష్టాంగములలో నొకటి.)

శ్లో. మూర్తం భగవతోరూపం సర్వోపాశ్ర
యనిస్పృహం. ఏషా వై ధారణా జ్ఞేయా
యచ్చిత్తం తత్ర ధార్యతే,తచ్చ మూర్తం
హరే రూపం తద్విచింత్య నరాధిప,తచ్ఛ్రూ
యతామనాధారా ధారణా నోపపద్యతే.
ప్రసన్నవదనం చారుపద్మపత్రనిభేక్షణం,
సుకపోలం సువిస్తీర్ణలలాటఫలకోజ్జ్వలం,
చింతయేద్ద్రష్టుమాభూతం తం పీతనిర్మలవాస
సం. ([illegible].)

ధారణకుఁడు. సం. విణ. (అ. తికా. అ.) అధమర్ణుఁడు, అప్పుపడినవాఁడు.

శ్లో. వినా ధారణకా ద్వాపి విక్రీణీత ససాక్షికం. యాజ్ఞ. ౨. ౬౩.

ధారణము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ధరించునది, తాల్చునది. ౨. పోషించునది. (అ.ఈ. అ.) ౧. ధరింప సాధన మయినది. ౨. పోషింప సాధన మయినది. వి. అ. న. ౧. = ధారణ. ౨.ఉదకము. పుం. ౧. స్తనము. ౨. లోకము. (కే. ని.)

ధారణి. సం. వి. ఈ. స్త్రీ. ౧. వరుస, బంతి. ౨. వాఁడి, నరము. ౩. నిలుకడ; ఏకాగ్రత. ౪. ధరణి, భూమి.

ద్వి. అమర వేవేగ చిత్రాంగి నంటఁ గనె, రక్క-
సివలెనె ధారణి పిక్కటిల్ల, మొక్కలంబు
గఁ గుయ్యో మొఱ్ఱో యనంగ, బిగువుపగ్గం
బుల బిరబిరఁ దెచ్చి, తగ నంటఁ గట్టి రా
స్థానంబునందు. ద్వి.శ.సా.౧౦౬పొ.౪పం.

ధారణుఁడు. సం. వి. అ. పుం. ౧. బ్రహ్మ. ౨. సూర్యుఁడు. (కే. ని.)

ధారము. సం. విణ. (అ. ఆ. అ.) ధరించునది. వి. అ. పుం. ౧. వడగల్లు, వర్షోపలము. ౨. ఋణము, అప్పు. ౩. గ్రావాంతరము, ఒకదినుసురాయి. (పర్వత విశేష మని కొందఱు.) ౪. గంభీర ప్రదేశము, లోఁతైనచోటు. న. వర్షమువలన పుట్టినజలము, వర్షపునీరు.

ధారయితృ. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) ధరింపఁజేయువాఁడు.

ధారయిత్రి. సం. వి. ఈ. స్త్రీ. - ధరించునది- భూమి.

ధారవో(పో)యు = దారవోయు. మి. స. క్రి. (ధార + పోయు.) ధారాపూర్వకముగా నిచ్చు.

గీ. నీవు తెచ్చినకడవలో నీళ్లు [illegible]
వోసెద నావిప్రధర్మ మెల్ల. శుక. ౨. ౪౭౬.

క. క్షమ మూఁడడుగులు బలి యుత్తమభక్తి
సదక్షిణం సతాంబూలం తుభ్య మహం
సంప్రదద యిదం, న మమ యనుచు ధార
వోసె నలినాక్షునకుఁ. దశా. ౫. ౧౦౯.

క. దేవబ్రాహ్మణభూములు, భూవరునకుఁ జెప్పి
ధారవోయించె బళీ. భీమ. ౧. ౬౩. వరా
హ. ౧౦.౪౮.

ధారాంకురము. సం. వి. అ. పుం. ౧. శీకరము, వానతుంపర. ౨. వడగల్లు. ౩. నాసీరము, ముందుగా పోవుసేన. (మే. ని.)

ధారాంగము. సం. వి. అ. పుం. ౧. ఖడ్గము. ౨. తీర్థము. (కే. ని.)

ధారాకదంబము. సం.వి.అ.పుం. నీరుకడిమి.

ధారాగృహము. సం. వి. అ. పుం. ధారాయంత్రాదులు కలగృహము, స్నానపుగది.

ధారాటము. సం. వి. అ. పుం. ౧.-వర్షధారలకై తిరుగునది - చాతకము, వానకోయిల. ౨. -ఆస్కందితాదిపంచధారలతో సంచరించునది- గుఱ్ఱము. ౩. - వర్షధారలతో సంచరించునది- మేఘము. ౪- మదధారలతో సంచరించునది- మదపుటేనుఁగు.

ధారాదత్తము. సం. విణ. (అ. ఆ. అ.) ధారాపూర్వకముగా నీయఁబడినది. (భూమి, కన్యమొ.)

ధారాధరము. సం. వి. అ. పుం. ౧.-వర్షధారలను ధరించునది - మేఘము. ౨. - వాదరధరించునది - ఖడ్గము, కత్తి.

ధారాఫలము. సం. వి. అ. పుం. - వాఁడిముండ్లు కలఫలము కలది - ఉమ్మెత్త.

ధారాయంత్రము. సం. వి. అ. న. నీళ్లు ధా

కలుఁగ పడుటకై గొట్టములతో జేర్పఁబఱచిన యంత్రము.

శ్లో. ధారాయంత్రవిముక్తసంతతపయఃపూరప్లు
తే సర్వతః. రత్నా. ౧. ౧౧.

ధారాళము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ధార కలది; ప్రశస్తమైనధార కలది. ౨. అడ్డుపాటు లేనిది.

గీ. కనకకర్ణికాధారాళకాంతు లదికి, బాహుల
తికలు బిరుదుసంపంగిదండ, లిరుగడల ప్రే
లవైచినకరణిఁ బరఁగఁ, గంబువిజయము ప
చరించుఁ గాంతగళము. ప్రభా. ౨. ౩౫.

క. ధారాళమైననీతులు, నోరూరఁగఁ జవులు
వుట్ట నుడివెద సుమతీ. సు. శ. ౧.

(వ్యవ.) వాఁడు ధారాళముగా ఉపన్యసించెను. వాఁడు ధారాళమైనహృదయము గలవాఁడు. ఈపనిని ధారాళముగా చేయఁగలను. ధారాళమైనవర్షము కురిసెను.

ధారావర్షము. సం = ధారాసంపాతము.

ధారావాహి. సం. విణ. (న్.నీ.న్.) ౧. ఎడ తెగక ప్రవహించునది. ౨. ఎడతెగక యుండునది; తెంపు లేక కలుగుచుండునది.

ధారావిషము. సం. వి. అ. పుం. - వాదరయే విషముగా కలది - ఖడ్గము, కత్తి. (త్రి. ని.)

ధారాసంపాతము. సం. వి. అ. పుం. ఆసారము, జడివాన, ముసురు.

ధారాస్నుహి. సం. వి. ఈ. స్త్రీ. త్రిధారయగుస్నుహి, మూఁడుఅంచులు కలజెముడు†.

ధారి. సం. వి. న్. పుం. పీలువృక్షము, గోఁగు†.

ధారిక. సం. వి. ఆ. స్త్రీ. ముహూర్తము, రెండు గడియలకాలము. (వై. ని.)

ధారిణి. సం. వి. ఈ. స్త్రీ. ౧. భూమి. ౨. బూరుగు†.

ధారితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ధరింపఁ జేయఁబడినది. ౨. అప్పుగా పుచ్చుకొనఁబడినది. (ద్రవ్యాది.)

ధారు. వి. మల్లవిద్యాసంబంధ మగుపదునాల్గువిసరులలో నొకటి.

వ...అవ్వీరండు...ధారు...ఝాటు నివి మొ
ద లయినపదునాలుగువిసరులమర్మంబులఁ
జూచి... హంస. ౧. ౨౦౬.

వ...ధారు ధాణు అంత్రటీక ... మల్లుపు.
౩. ౬౯.

ధారుణి. సం. వి. ఈ. స్త్రీ. ధారిణి, భూమి. (ధరుణము = జలము. "ధరుణస్స్మతే నీశే స్వర్లోకే పరమేష్ఠిని" అని మే. ని. దానినుండి పుట్టినది. ధారుణి. "అద్భ్యః పృథివీ" అనుశ్రుతి భూమి జలమువలన పుట్టుటను బోధించుచున్నది.)

చ. గుణముల నొప్పి బ్రాహ్మణులకుం గడుభక్తుఁ
డవై సమస్తధారుణిప్రజ గూర్పఁగా విగత
రోషుఁడవై సుఖ ముండు మింక బ్రాహ్మణు
ల కవజ్ఞ సేయక శమత్వము సేకొను మిందుఁ
డైన బ్రాహ్మణుల కవజ్ఞ సేసి యవమానముఁ
బొందుఁ బ్రతాపహీనుఁడై. భార. ఆది. ౭.
౧౨౫.

మ. మణికోదండము లింద్రచాపములుగా మ
త్తిల్లి గర్జిల్లువా, రణముల్ లీల ఘనాఘనం
బులుగ వీరవ్రాతముల్ గార్చుమ్మార్గణవర్షం
బతివర్షమై కురియ నాకాశాంతరాళంబు
ధారుణియుం గప్పుచుఁ ద్రోచి కోలి దొల్లు
కారుం బోలె నాధోరణుల్. కు. సం. ౧౧.
౭౦౫.

ధారుధాణు. వి. మల్లవిద్యాసంబంధ మగుపదునాల్గువిసరులలో నొకటి.

వ...ధారుధాణు... మొదలగు పదునాలుగు
విసరులు ...ప్రబంధ. ౭౫. మల్లుపు. ౩. ౬౯.
హంస. ౧. ౨౦౬.

http://telugudthesis.com

ధిగధిగ=ధిగద్ధిగ. వి. కస్తురిబొట్టు మొదలగువాని కాంతివిశేషమున కనుకరణము.

చ. మొగమున ప్రేలుముంగురులు మొల్లప్రబొట్టెపలించి యింతికిన్, ధిగధిగ లీనుబొట్టొకతె దిద్దె బళీ యనఁ బచ్చికస్తురిన్. చమ. ౩. ౪౩.

క. గగనపథంబున రాఁగా, ధిగధిగ మనునొక్క దివ్యతేజంబు సభో,లగనంబై పొడకట్టిన, బెగడి దివాకసులు చనిరి భీతిం గడలన్. శ్రీరం. మా. ౪. ౬౯.

ధిగద్ధిగ= ధిగధిగ.

సీ... దివ్యతేజము ధిగద్ధిగ వెలింగె. వసు. ౫. ౩.

ధిగ్దండము. సం. వి. అ. పుం. చీయనుట, చీకొట్టుట, చీవాట్లుపెట్టుట. (ఇది దండనవిశేషము.)

ధిగుల్లు. వి. గుండె యదరుట కనుకరణము.

క... ప్రసాదము... వేగ భుజించితి నన విని, తా గుండె ధిగుల్లు మనఁగఁ దలపోసె మదిన్. చెన్న. ౧. ౧౨౩.

క. వనితామణి కౌఁగిటఁ జేర్చిన గుండె ధిగుల్లు రనఁగ శ్రీగురుఁ డనియెన్. చెన్న. ౨. ౩౦౨.

ధిగ్వణుఁడు. సం. వి. అ. పుం. బ్రాహ్మణునికి ఆయోగవస్త్రీయందు పుట్టినసంకీర్ణజాతివాఁడు. (వీనివృత్తి చర్మకార్యము.)

ధితి. సం. వి. ఇ. స్త్రీ. ధారణము. (వాచ.)

ధిప్స. సం. వి. ఆ. స్త్రీ. మోసము చేయ నిచ్ఛ.

ధిప్సువు. సం. విణ. (ఉ) మోసము చేయ నిచ్ఛ కలవాఁడు.

ధిమిధిమి. వి. భేరి మొదలగువాని ధ్వనికనుకరణము.

క...విరులపోవ గురిపెట్ట నొరసెన్ ధిమిధిమిని దివ్యదుందుభు, లమరమనోహర్ష హేతు వగునవ్వేళన్. విప్ర. ౧. ౭౪.

వ... తిరువడికోలలరంధ్రగోళంబుల నుత్కీలంబులై మండుధగధగని జగజ్జ్యోతిదీపజాలంబులమధ్య ధూపకుండికాంగారంబుల నీరాజఁ గ్రాఁచి నాదుఁ బరికింప వాయించు ధిమిధిమిధ్వానంబులకు... ఆము. ౪. ౩౫.

ధిమ్ము. వి. ౧. మద్దెలధ్వని కనుకరణము. (ఆమ్రేడితమున "ధింధిమ్ము")

గీ. ధిమ్మనెడి మద్దెలలమ్రోఁత గ్రమ్ముకొనియె. కువల. ౨. ౧౦౯.

౨. పిరంగులధ్వని కనుకరణము.

వ... విజయశంఖంబులఘుమంఘుమలు పిరంగుల ధింధిమ్ములు జబురుజంగులఖంగురింగులు... ప్రబంధ. ౭౮౮.

ధిషణ. సం. వి. ఆ. స్త్రీ. ౧. బుద్ధి, మనీష. ౨. వాక్కు. ౩. స్తోత్రము. ౪. గౌరి. ౫. భూమి. ౬. స్త్రీచిహ్నము. ద్వి. భూమ్యాకాశములు. (కే.ని.)

ధిషణము. సం. వి. అ. న. వాసస్థానము; స్థానము.

ధిషణాధిపుఁడు. సం. వి. అ. పుం. - వాచస్పతి- బృహస్పతి.

ధిషణుఁడు. సం. వి. అ. పుం. బుద్ధికలవాఁడు- బృహస్పతి.

ధిష్ణ్యము. సం. వి. అ. న. ౧. స్థానము. ౨. గృహము. ౩. నక్షత్రము. ౪. శక్తి. ౫. బలము. (వై. ని.)

ధిష్ణ్యుఁడు. సం. వి. అ. పుం. ౧. శుక్రాచార్యుఁడు. ౨. స్థానాభిమానిదేవత. ౩. అగ్ని. (వై.ని.)

ధీ

ధీ. సం. వి. ఈ. స్త్రీ. ౧. బుద్ధి, జ్ఞానము; తెలివి. ౨. భావన, ఊహ. ౩. ఆలోచన.

ఉదా:- ధీసచివుఁడు, ధీగుణములు.

శ్లో. శుశ్రూషా శ్రవణం చైవ గ్రహణం ధారణం తథా, ఊహాపోహార్థవిజ్ఞానం తత్త్వజ్ఞానంచ ధీగుణాః.

౪. కర్మము.(కే. ని.)

ధీంద్రియము. సం. వి. అ. న. జ్ఞానేంద్రియము.

ధీత. సం. వి. ఆ. స్త్రీ. ౧. కూఁతురు. ౨. మనస్సు. (వై. ని.) ౩. కన్య. (కే. ని.)

ధీతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. త్రాఁగఁబడినది, పీల్వఁబడినది, జుఱ్ఱఁబడినది. ౨. అనాదృతము, అనాదరముచేయఁబడినది. ౩. ఆరాధింపఁబడినది. (వాచ.)

ధీతి. సం. వి. ఇ. స్త్రీ. ౧. పీల్చుట, త్రాగుట. ౨. అనాదరము. ౩. వ్రేలు. ౪. ఆధారము. ౫. వ్యవస్థ. (కే. ని.)

ధీద. సం. వి. ఆ. స్త్రీ. ౧. బుద్ధి. ౨. కన్య. (వాచ.)

ధీప్స. సం=ధిప్స.

ధీప్సువు. సం=ధిప్సువు.

ధీమంతుఁడు. సం. విణ. (త్. మతీ. త్.) ప్రశస్తబుద్ధి కలవాఁడు. వి. త్. పుం. ౧. బృహస్పతి. ౨. విద్వాంసుఁడు.

ధీమకము. సం. వి. అ. న. ఇనుము. (వై.ని.)

ధీయమానము. సం. విణ. (అ.ఆ.అ.) ౧. ధరింపఁబడుచున్నది. ౨. పోషింపఁబడుచున్నది.

ధీర. సం. వి. ఆ. స్త్రీ. ౧. ధీరురాలు. ౨. (అలం.) మానముతో కూడిననాయిక. (వ్యంగ్యముగా భర్తయందలికోపము ప్రకటించునాయిక. చూ. ధీరాధీర.) ౩. కాకోలి, కాయకొల్లి†. ౪. మహాజ్యోతిష్మతి, పెద్దమానేరు†.

ధీరపత్త్రి. సం. వి. ఈ. స్త్రీ. ధరణీకందము, ఒకదినుసుకంద†.

ధీరము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. గంభీరము. (ధ్వని మొ.) ౨. మందము. (గాలి మొ.) "ధీరసమీరే యమునాతీరే"...గీతగో. ౫. ౧. వి. అ. న. కుంకుమపువ్వు†.

ధీరలలితుఁడు. సం. వి. అ. పుం. ధీరుఁడును కళాసక్తుఁడును అగునాయకుఁడు, చతుర్విధనాయకులలో నొకఁడు, మృదుచిత్తము కళాసక్తియు కలిగి సమస్తభోగములు అనుభవించుచు నిశ్చింతుఁడై యుండునాయకుఁడు. (ఉదా:- రత్నావళిలోని వత్సరాజు మొ.)

శ్లో. నిశ్చింతో మృదు రనిశం కలాపరో ధీరలలిత స్స్యాత్. సా. ద.

ధీరశాంతుఁడు. సం. వి. అ. పుం. ధీరుఁడును శాంతుఁడును అగునాయకుఁడు, చతుర్విధనాయకుల లోనొకఁడు. (ఉదా:- చారుదత్తుఁడు మొ.)

శ్లో. సామాన్యగుణై ర్భూయాన్ ద్విజాతికో ధీరప్రశాంత స్స్యాత్. సా. ద.

ధీరాధీర. సం. వి. ఆ. స్త్రీ. (అలం.) తప్పుచేసిన నాయకునియందలికోపమును వ్యంగ్యముగాను అవ్యంగ్యముగాను ప్రకటించునాయిక, ధీరాలక్షణమును అధీరాలక్షణమును కల నాయిక. మధ్యాధీరాధీర = తప్పుచేసినభర్తయెదుట నిలిచి కంటఁ దడిపెట్టుకొనుచు కుటిలవాక్యము లాడునది. ప్రగల్భధీరాధీర= తప్పుచేసిన భర్తయందలి కోపమును సురతమందలియౌదాసీన్యముచేతను తరనతాడనాదులచేతను ప్రకటించునది.

వ...వ్యంగ్యావ్యంగ్యంబులఁ గోపప్రకాశంబు సేయునది ధీరాధీర యగు. అందు మధ్యధీరకు కోపవచనంబు వ్యంగ్యంబు మధ్యాధీరకు పరుషవచనంబు మధ్యధీరాధీరకు వచనరుదితంబులుం గలిగియుండు. ప్రౌఢధీరకు రతి సంభ్రమ మెంచకుండుటయు ప్రౌఢాధీరకు తర్జనతాడనంబులఁ గోపప్రకాశంబును ప్రౌఢధీరాధీరకు సురతౌదాస్యతర్జనతాడనంబులఁ గోపప్రకాశంబునుం గలిగియుండును... రస. ౧.౧౬.

ధీరుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ధైర్యము కలవాఁడు, జంకనివాఁడు. ౨. నిలుకడ కలవాఁడు, చలింపనివాఁడు. ౩. దృఢచిత్తము కలవాఁడు, గట్టిపూనిక కలవాఁడు. ౪. గంభీరుఁడు, నిర్వికారచిత్తుఁడు. ౫. పండితుఁడు. ౬. స్వైరుఁడు, స్వతంత్రుఁడు. ౭. బలము కలవాఁడు. ౮. వినీతుఁడు, వినయవంతుఁడు, సుశిక్షితుఁడు. ౯. మందుఁడు, మూర్ఖుఁడు. ౧౦. తెగువరి, సాహసికుఁడు. వి. అ. పుం. ౧. బుద్ధుఁడు. ౨. చిదాత్ముఁడు, ౩. బలిచక్రవర్తి. ౪. సముద్రుఁడు.

ధీరోత్తమగండ(ఁడు). వి. ధీరోత్తముల కెల్ల ధీరుఁడు. (ఇది బిరుద నామము.)

సీ. దర్పితాహితనృపోత్తములు నిన్నాదరింపఁ
గలరె ధీరోత్తమగండబిరుద. నరస. ౫.౨౦.

ధీరోదాత్తుఁడు. సం. వి. అ. పుం. -ధీరుఁడును ఉదాత్తుఁడు నైననాయకుఁడు- చతుర్విధ నాయకులలో నొకఁడు. (ఉదా:- శ్రీరాముఁడు.)

శ్లో. అవికత్థనః క్షమావా నతిగంభీరో మహాస
త్వః, స్థేయాన్ నిగూఢమానో ధీరోదాత్తో
దృఢవ్రతః కథితః. సా. ద.

క. ధీరుఁడు గంభీరుఁడు సత్కారుణ్యుఁడు న
స్వయంకృతస్తుతినిరహంకారుఁడు నగు నా
యకుఁ డిల, ధీరోదాత్తుండు నాఁగ ధృతిఁ
బెంపారున్. కావ్యా. ౩. ౫.

ధీరోద్ధతుఁడు. సం. వి. అ. పుం. -ధీరుఁడును ఉద్ధతుఁడు నైననాయకుఁడు- చతుర్విధ నాయకులలో నొకఁడు. (ఉదా:- భీమసేనుఁడు.)

శ్లో. మాయాపరః ప్రచండ శ్చపలో హంకార
భూయిష్ఠః, ఆత్మశ్లాఘానిరతో ధీరై ర్ధీరో
ద్ధతః కథితః. సా. ద. కావ్యా. ౩. ౭.

ధీలటి. సం. వి. ఇ.ఈ. స్త్రీ. దుహిత, కూఁతురు. (వాచ.)

ధీవము. సం. వి. న్. పుం. ౧. చేఁప. (కే. ని.) ౨. వ్యాధి, రోగము. (కే. ని.)

ధీవరము. సం. వి. అ. న. ఇనుము. (వై. ని.)

ధీవరుఁడు. సం. వి. అ. పుం. ౧. కైవర్తుఁడు, జాలరి. ౨. ఘంటాపథములను సంరక్షించుమాగఘుఁడు. (వై. ని.)

ధీవుఁడు. సం. విణ. (న్. వరి. న్) ఆలోచన కలవాఁడు, ధ్యానయుక్తుఁడు; నిపుణుఁడు. వి. న్. పుం. ౧. శిల్పి. ౨. జాలరి. ౩. దేవుఁడు. (కే. ని.)

ధీసచివుఁడు. సం. వి. అ. పుం. ౧. ఆలోచనము చెప్పుమంత్రి. ౨. మంచి ఆలోచనము చెప్పువాఁడు. (వ్యతి. కర్మసచివుఁడు = కార్యము చేయుమంత్రి. ఉదా:- ఇంద్రునకు బృహస్పతి ధీసచివుఁడు. ఉపేంద్రుఁడు కర్మసచివుఁడు.)

ధు

ధుంధుమారము. సం. వి. అ. పుం. ౧. ఇంద్రగోపము, ఆరుద్రపురుగు. ౨. పట్టుపురుగు. ౩. గృహధూమము, ఇంటిపొగ; కఱదూపము.

ధుంధుమారుఁడు. సం. వి. అ. పుం. - ధుంధు వనురాక్షసుని చంపినవాఁడు- కువలయాశ్వుఁ [illegible] బృహదశ్వునిపుత్రుఁడు.

http://telugulthesis.com

ధుక్షిమము. సం. వి. అ. న. వెన్న తీసి కాఁచిన పాలు తోఁడుపెట్టినపెరుఁగు. (వై. ని.)

ధుతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. విఘాతము, ఎగురఁగొట్టఁబడినది; కదలింపఁబడినది. ౨. త్యక్తము, విడువఁబడినది.

ధుత్తూరము. సం. వి. అ. పుం. ఉమ్మెత్త.

ధుని. సం. వి. ఇ. ఈ. స్త్రీ.-వాయువుచే కదలునది- నది.

ధున్వత్. సం. (శతృ.) ౧. కదలుచున్న. ౨. కదలించుచున్న.

ధుర్. సం. వి. ర్. స్త్రీ. (ఇది తెనుఁగున సమాసావయవముగానే యుండును. ఉత్తరపదము పరమగునపుడు "ధూర్" అనురూపము నొందును. ఉదా:- ధూర్వహుఁడు. తా నుత్తరపద మైనపుడు తత్పురుషాదులయందు "ధురా" యని ఆకారాంత మగును. ఉదా:- రాజధురా. అక్షమునకు సంబంధించినదానిని చెప్పునపుడుమాత్రము ఆకారాంతము కాదు. ఉదా:- అక్షధూః. దృఢధూ రథః.) ౧. బండి లోనగువానియగ్రభాగము, నొగ. ౨. నొగచివర. ౩. ఇరుసు బండికంటినుండి వీడకుండునట్లు దానిరంధ్రములయందు వైచుచీల. ౪. భారము, బరువు; కార్యభారము. ౫. అగ్రస్థానము.

శ్లో. ఆపాంసులానాం ధురి కీర్తనీయా. సం. రఘు. ౨. ౨.

౬. పీడ. ౭. అంగుళి, వ్రేలు. ౮. వికృతగానము. ౯. గాయత్రీనామకసామము. (కే. ని.)

ధుర. సం. వి. ఆ. స్త్రీ. భారము, బరువు. (కల్ప.)

ధురంధరము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కాఁడిని మోయునది. ౨. బరువు మోయునది. (ఎద్దు, గుఱ్ఱము మొ.) పుం. ధవవృక్షము, ఒకానొకచెట్టు. (వై. ని.)

ధురంధరుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కార్యభారము వహించువాఁడు, కార్యనిర్వాహకుఁడు. ౨. అగ్రేసరుఁడు, ముఖ్యుఁడు, శ్రేష్ఠుఁడు.

ధురీణము. సం. వి. అ. పుం.-బరువు మోయునది- ౧. వృషభము, ఎద్దు. ౨. గుఱ్ఱము.

ధురీణుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. బరువు మోయువాఁడు. ౨. కార్యభారము వహించువాఁడు. ౩. అగ్రేసరుఁడు, ముఖ్యుఁడు.

ధుర్యము. సం. వి. అ. పుం. = ధురీణము.

ధుర్యావక్త్రికుఁడు. సం. వి. అ. పుం. అధోముఖుఁడై ధూమపానము చేయువ్రతి.

శ్లో. పిబ త్వధోముఖో ధూమం యః స స్యా ద్ధుర్యావక్త్రికః. (వై. ని.)

ధుర్యుఁడు. సం = ధురీణుఁడు.

ధువనము. సం. విణ. (అ. ఆ. అ.) కదల్చునది.

శ్లో. అయ మంచతి పంచశరానుచరో నవనీపవనీధువనః పవనః. సా. ద.

వి. అ. న. కదల్చుట. పుం. అగ్ని.

ధూ

ధూంక్ష్ణ. సం. వి. ఆ. స్త్రీ. తెల్లకాకి. (వై. ని.)

ధూక. సం. వి. ఆ. స్త్రీ. వ్యాధి, రోగము; కామిలారోగము. (కే. ని.)

ధూకము. సం. వి. అ. పుం. ౧. వాయువు. ౨. కాలము. ౩. వ్యాధి; కామిలారోగము.

ధూకుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ధూర్తుఁడు. (వాచ.)

ధూతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కంపితము, కదల్పఁబడినది; వడకింపఁబడినది. ౨. త్యక్తము, విడువఁబడినది. ౩. భర్త్సితము, అదల్పఁబడినది. ౪. వీవనతో విసరఁబడినది. ౫. తిరస్కరింపఁబడినది. ౬. తర్కింపఁబడినది.

ధూతి. సం. వి. ఇ. స్త్రీ. ౧. కదల్చుట; వడఁకించుట. ౨. పిసనతో విసరుట.

ధూనకము. సం. విణ. (అ. నికా. అ.) చాలకము, కదలించునది. వి. అ. పుం. యక్షధూపము, సర్జరస మనుధూపద్రవ్యము. (త్రి. ని.)

ధూననము. సం. విణ. (అ.ఆ.అ.) కదలించునది. వి.అ.న.చాలనము, కదలించుట.పుం.వాయువు.

ధూనము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కంపితము, కదల్పఁబడినది. ౨. (ఎండదప్పి లోనగువానిచే) పీడింపఁబడినది.

ధూని. సం. వి. ఇ. స్త్రీ. కంపనము, కదలించుట. (వాచ.)

ధూపకుఁడు. సం. విణ. (అ. పికా. అ.) ౧. ధూపము వేయువాఁడు. ౨. సంతాపము కలిగించువాఁడు, తపింపఁ జేయువాఁడు.

ధూపనము. సం. వి. అ. న. ౧. ధూపము వేయుట, పొగ వేయుట. ౨. సంతాపము కలిగించుట, తపింపఁ జేయుట. ౩. సర్జరస మను ధూపద్రవ్యము.

ధూపము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. పొగవేయునది. ౨. సంతాపము కలిగించునది. వి. అ. పుం. ౧. ధూపము, సుగంధిద్రవ్యములనుండి వచ్చుపొగ. ౨. పొగకు సాధన మైనసుగంధిద్రవ్యము.

ధూపవాసము. సం. వి. అ. పుం. స్నానానంతరము తడి పోఁగొట్టుటకును శిరోజములను పరిమళింపఁజేయుటకును సుగంధిద్రవ్యములతో పొగ వేసికొనుట.

ధూపవృక్షము. సం. వి. అ. పుం. - ధూపద్రవ్యమున కాధార మగువృక్షము - సరళము అను వృక్షభేదము.

ధూపాంగము సం. వి. అ. పుం. - ధూపమున కుపయోగించుఅవయవములు కలది - ధూపవృక్షము.

ధూపాయితము సం = ధూపితము.

ధూపార్హము. సం. విణ. (అ. ఆ. అ.) - ధూపమునకు తగినది — వి. అ. న. కృష్ణాగరువు, నల్లఅగలు‡.

ధూపితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ధూపము వేయఁబడినది, కర్పూరాదికముచేత వాసన కలదిగా చేయఁబడినది. ౨. (ఎండ దప్పి లోనగువానిచే) తపింపఁ జేయబడినది.

ధూమకము. సం. వి. అ. పుం. న = ధూమిక.

ధూమకేతనము. స. వి. అ. పుం. ౧. -పొగ చిహ్నముగా కలది- అగ్ని. ౨. ఉత్పాతవిశేషము, తోఁకచుక్క.

ధూమకేతువు. సం. వి. ఉ. పుం.=ధూమకేతనము.

ధూమగంధి. సం. విణ. (ఇ) పొగకంపు కలది. వి. ఇ. న. కామంచిగడ్డి‡.

ధూమగ్రహము. సం. వి. అ. పుం. రాహువు.

ధూమజము. సం. వి. అ. పుం - ధూమమువలన పుట్టినది - ౧. మేఘము. ౨. ముస్తకము, తుంగముస్తె‡.

ధూమజాంగజము. సం.వి.అ.న. వజ్రక్షారము, నవాసారము. (వాచ.)

ధూమధ్వజుఁడు. సం. వి. అ. పుం. - పొగచిహ్నముగా కలవాఁడు - అగ్ని.

ధూమపథము. సం. వి. అ. పుం. ౧. పితృయానము, కర్మప్రాప్యమార్గము. (వ్యతి. అర్చిరాదిమార్గము.) ౨. పొగ వెలువడుమార్గము. (గవాక్షాది.)

ధూమమహిషి. సం. వి. ఈ. స్త్రీ. - ధూమమునకు భార్యవంటిది - కుజ్ఝటి, పొగమంచు.

http://telugutthesis.com

ధూమము. సం. వి. అ. పుం. ౧. పొగ. ౨. ఆవిరి. (ఆ. ని.) ౩. ధూమకేతువు, తోఁకచుక్క. ౪.(వైద్య.) ధూమపానము, పొగనుపీల్చుట. ౫. అజీర్ణపుత్రేనుపు. ౬. ఆగ్నేయదిక్కున నున్నయిల్లు.

శ్లో. ధ్వజధూమమృగేంద్రాణాం శ్వోక్షరాసభ
హస్తినాం, వాయసస్య చ. పర్యాయాః
క్రమాత్ పూర్వాదివేశ్మని. (వై. ని.)

ధూమయోని. సం. వి. ఇ. పుం. ౧. -ధూమము కారణముగా కలది- మబ్బు, మేఘము. ౨. ముస్తకము, తుంగముస్తె❢.

ధూమలము. సం. విణ. (అ. ఆ. అ.) ధూమ్రము, నలుపుకలసినయెఱుపు కలది, పొగవన్నె కలది. వి. అ. పుం. నలుపుకలసినయెఱుపు, పొగవన్నె. పుం. న. దేవతాపూజలయందు వాయించుమద్దెల. (వై. ని.)

ధూమవేధి. సం. వి. న్. పుం. లోహాదులను సువర్ణముగా చేయు ఔషధవిశేషము.

వ... పంచలోహమయంబై యొప్పునప్పుడమి తే
నికొలువుచవికెం దనచేతిధూమవేధి యను
నౌషధంబుచేత శుద్ధసువర్ణంబు గావించి...
భోజరా. ౧. ౯౭.

ధూమాయితము. సం. విణ. (అ.ఆ.అ.) ధూమముకలదిగా అయినది, ధూమము కలది.

ధూమి. సం. విణ. (న్.నీ.న్.) ధూమము కలది.

ధూమిక. సం. వి. ఆ. స్త్రీ. కుజ్ఝటి, పొగమంచు.

ధూమిని. సం. వి. ఈ. స్త్రీ. అగ్నిజిహ్వలలో నొకటి.

ధూమోత్థము. సం. వి. అ. న. వజ్రక్షారము, నవాసారము.

ధూమోద్గారము. సం. వి. అ. పుం. ౧. పొగ వెలువడుట. ౨. త్రేఁచుట, త్రేఁపు.

ధూమోర్ణ. సం. వి. ఆ. స్త్రీ. యమునిభార్య. (త్రి. ని.)

ధూమ్యా. సం. వి. ఆ. స్త్రీ. ధూమసమూహము, దట్టమైనపొగ.

ధూమ్యాటము. సం. వి. అ. పుం. కూఁకటిమూఁగపక్షి.

ధూమ్రకము. సం. వి. అ. పుం - ధూమ్ర వర్ణము కలది - ఉష్ట్రము, లొట్టియ.

ధూమ్రకర్ణము. సం. వి. అ. పుం. గాడిద.

ధూమ్రపత్త్ర. సం. వి. ఆ. స్త్రీ - ధూమ్రవర్ణముకలఆకులు కలది _ పొగాకు❢.

ధూమ్రము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నలుపు కలసినయెఱుపు కలది, పొగవన్నె కలది. ౨. వేఁడియైనది. వి. అ. పుం. ౧. నలుపు కలసిన యెఱుపు, పొగవన్నె. ౨. సిహ్లకము, చిల్లమడ్డి. ౩. కళింగము, కూఁకటిమూఁగపిట్ట. ౪. వేఁడిమి. (వై. ని.)

ధూమ్రమూలిక. సం. వి. ఆ. స్త్రీ. శూలీతృణము❢.

ధూమ్రలోచనము. సం. వి. అ. పుం _ ధూమ్రవర్ణము కలకన్నులు కలది-కపోతము, పావురాయి.

ధూమ్రవర్ణకము. సం. వి. అ. పుం. నక్క.

ధూమ్రవర్ణము. సం. విణ. (అ. ఆ. అ.) ధూమ్రవర్ణము కలది, పొగవన్నె కలది. వి. అ. పుం. ౧. నలుపు కలసినయెఱుపు, పొగవన్నె. ౨. తురుష్కము, చిల్లమడ్డి.

ధూమ్రశూకము. సం. వి. అ. పుం - ధూమ్రవర్ణరోమములు కలది- లొట్టిపిట్ట.

ధూమ్రాంకము. సం. వి. అ. పుం. మౌక్తికమణిదోషము.

సీ. అతిరక్తమగుదోష మది విద్రుమచ్ఛాయ
ధూమ్రాంకమగునదిధూమకాంతి. రత్న. ౫౦.

ధూమ్రాక్షి. సం. వి. ఇ. పుం. ౧. చేపవిశేషము కెలమత్స్యము. (దీనినే "ధూమాక్షి" అని కొందఱు.) ౨. ధూమ్రవర్ణనేత్రములు కలస్త్రీ.

ధూమ్రాటము. సం=ధూమ్యాటము.

ధూమ్రాహ్వ. సం. వి. ఆ. స్త్రీ. పొగాకు‡.

ధూమ్రిక. సం. వి. ఆ. స్త్రీ. కృష్ణశింశుప, నల్లయిరుగుడు‡.

ధూయమానము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కదల్పఁబడుచున్నది. ౨. వడఁకింపఁబడుచున్నది.

ధూర్గతుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కాఁడిమీఁద నున్నవాఁడు. ౨- అందఱకు ముందఱ నున్నవాఁడు- ముఖ్యుఁడు, అగ్రేసరుఁడు.

ధూర్జటి. సం. వి. ఇ. పుం-బరువైనజటలు కలవాఁడు-శివుఁడు.

ధూర్తకము. సం. వి. అ. పుం. వంచకము, నక్క.

ధూర్తమానుష. సం. వి. ఆ. స్త్రీ. రాస్న, సన్నరాష్టము‡.

ధూర్తము. సం. వి. అ. పుం. ౧. ఉమ్మెత్త‡. ౨. చోరకము, కచ్చోరము‡. ౩. రక్తచందనము‡. (వై.ని.) న. ౧. బిడలవణము. ౨. లోహకిట్టము, ఇనుపత్రుప్పు.

ధూర్తు. సం=ధూర్తుఁడు. (ఇది గృహస్థువంటిది.)

ద్వి. వేవేగ నాలోని వెఱపెల్ల మాన్పు,మని వేఁ
డుకొనుటయు నవ్వేటుధూర్తు, మనసులో వే
ఱొక్కమతము చింతించి. ద్వి. హరిశ్చ. ఉ. ౧౦౨౩ పం.

ధూర్తుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. మోసకాఁడు, వంచకుఁడు; మాయావి. ౨. జూదరి. ౩. హింసకుఁడు, పీడించువాఁడు. వి. అ. పుం. ౧. (అలం.) వంచకుఁ డగు నాయకుఁడు, శఠనాయకుఁడు. ౨. శివుఁడు, మహాదేవుఁడు. (శే.ని.)

ధూర్వహము. సం = ధురంధరము.

ధూర్వహుఁడు. సం = ధురంధరుఁడు.

ధూర్వీ. సం. వి. ఈ. స్త్రీ. రథాదులముందటి భాగము.

ధూర్వోఢ. సం. విణ. (ఋ. ఢ్రీ. ఋ.) ౧. = ధురంధరుఁడు. ౨. = ధురంధరము.

ధూలకము. సం. వి. అ. న. విషము.

ధూళి. సం. వి. ఇ. ఈ. స్త్రీ. దుమ్ము, పరాగము.

ధూళిఁగల(లు)పు. మి. స. క్రి. (ధూళిన్ + కలుపు.) దుమ్ములోఁ కలుపు; నశింపఁజేయు.

గీ. దొరతనము నీతి నియమంబు ధూళిఁగలపు,
నంగనాజనలోలుఁ డైనట్టినరుఁడు. రుక్మాం.౫.
౧౮౮. (ఇట విడుచు అని భావము.)

ధూళిఁగల(లి)యు. మి. అ. క్రి. (ధూళిన్ + కలయు.) దుమ్మునఁ గలయు; నశించు.

సీ. ఊరక విరఁబడు మారనారాచంబు దుండగం
బునఁ దన్ను ధూళిఁగలయ. వరాహ.౮.౨౧.

ధూళిక. సం. వి. ఆ. స్త్రీ. కుఝ్ఝటి, పొగమంచు.

ధూళికేదారము. సం. వి. అ. పుం. దున్నిన వరిమడి.

ధూళిగుచ్ఛకము. సం. వి. అ. పుం. పటవాసకము, బుక్కా.

ధూళిజంఘము. సం. వి. అ. పుం - బూడిదవన్నెపిక్కలు కలది-వాయసము, కాకి. (వై.ని.)

ధూళిధ్వజుఁడు. సం. వి.అ. పుం - ధూళి జెండాగా కలవాఁడు - వాయువు, గాలి.

ధూళిపటలము. సం.వి. అ. పుం. పైకెగసి కప్పువలె ఏర్పడినదుమ్ము. న. ధూళిచయము. (కల్ప.)

ధూళిపుష్పి. సం. వి. ఈ. స్త్రీ - పరాగ మధికముగా కలపూవులు కలది - కేతకి, మొగలి‡.

ధూళిభక్తము. సం. వి. అ. న. వివాహభోజనము, పెండ్లివిందు. (వై. ని.)

ధూళీకదంబము. సం.వి.అ.పుం.౧-పరాగసమూహము కలది - నీపము, కడిమిచెట్టు. ౨. వరుణము, ఉలిమిరిచెట్టు. ౩. తినిశము, నెమ్మిచెట్టు. ౪. ధూళిపటలము.

ధూళీగుచ్ఛము. సం. వి. అ. పుం. కర్పూరకుంకుమమిశ్రచందనచూర్ణము, ఫల్గుచూర్ణము, ఒకదినుసుబుక్కా.

ధూసర. సం. వి. ఆ. స్త్రీ. పాండుఃఫలి అను మొక్క.

ధూసరచ్ఛద. సం. వి. ఆ. స్త్రీ. పాఠ, చిఱుబొద్దిచెట్టు.

ధూసరపత్త్రిక. సం. వి. ఆ. స్త్రీ. హస్తిశుండిచెట్టు.

ధూసరము. సం. విణ. (అ. ఆ. అ.) బూడిదవర్ణము కలది. వి. అ. పుం. ౧. బూడిదవర్ణము. ౨. గాడిద. ౩. లొట్టియ. ౪. పావురము.

ధూసరితము. సం. విణ. (అ. ఆ. అ.) ధూసరవర్ణము కలదిగా చేయఁబడినది, బూడిదరంగు కలదిగా చేయఁబడినది.

ధూసరుఁడు. సం. వి. అ. పుం. తైలకారుఁడు, గాండ్లవాఁడు, తెలికవాఁడు.

ధృ

ధృక్కు. సం. విణ. (జ్) పొందువాఁడు. (ఇది తఱుచు సమాసాంతమునందే ఉండును.)

ఉదా:- కాలరూపధృక్కు, శక్తిధృక్కు మొ.

ధృతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ధరింపఁబడినది, తాల్పఁబడినది. ౨. గృహీతము, పట్టుకొనఁబడినది. వి. అ. న. ౧. పతనము, పాటు. ౨. స్థితి, ఉనికి. ౩. ధారణము, తాల్చుట. ౪. గ్రహణము, పట్టుకొనుట.

ధృతరాష్ట్రము. సం. వి. అ. పుం. మంచిరాజు కలదేశము.

ధృతరాష్ట్రి. సం. వి. ఈ. స్త్రీ. ధార్తరాష్ట్రములనుహంసలజాతికి ఆదిమాత.

ధృతరాష్ట్రుఁడు. సం. వి. అ. పుం. ౧. దుర్యోధనాదికౌరవులకు తండ్రి, పాండురాజునకు అన్న. ౨. సర్పవిశేషము. ౩. ఒకానొక గంధర్వుఁడు. ౪. రాజు.

ధృతాత్ముఁడు. సం.విణ. (న్. ఆన్. న్.) ధైర్యముతో కూడినచిత్తము కలవాఁడు.

ధృతి. సం. వి. ఇ. స్త్రీ. ౧. ధరించుట, తాల్చుట. ౨. గ్రహించుట, పట్టుకొనుట. ౩. ధైర్యము. ౪. స్థిరత. ౫. సంతోషము. ౬. సుఖము. ౭. (జ్యోతి.) విష్కంభాదియోగములలో నొకటి. ౮. ఒకానొకఛందస్సు. ౯. మాతృకాభేదము. పుం. యజ్ఞము.

ధృతిమంతుఁడు. సం. విణ. (త్. మతీ. త్.) ౧. ధైర్యము కలవాఁడు. ౨. సంతోషము కలవాఁడు.

ధృతిముషము. సం. విణ. (ష్) ౧. ధైర్యమును అపహరించునది. ౨. సంతోషమును హరించునది. (రూ. ధృతిముట్టు.)

ధృత్తు. సం. విణ. (త్) ధరించువాఁడు. (ఇది తఱుచు సమాసాంతములందే ఉండును.)

ఉదా:- రూపధృత్తు, అవతారధృత్తు మొ.

ధృత్వము. సం. వి. న్. పుం. ౧. ధర్మము. ౨. ఆకాశము. ౩. సముద్రము. (వాచ.) ౪. పర్వతము. (శే. ని.)

ధృత్వరి. సం. వి. ఈ. స్త్రీ. ధాత్రి, భూమి.

ధృత్వుఁడు. సం. విణ. (న్. వరీ. న్.) ౧. బుద్ధిమంతుఁడు. ౨. ధరించువాఁడు. వి. న్. పుం. ౧. విష్ణువు. ౨. బ్రాహ్మణుఁడు.

http://telugudthesis.com

ధృవ. సం. వి. ఆ. స్త్రీ. ముయ్యాకుపొన్న‡.

ధృషద్వు. సం. విణ. (ఉ) ౧. దిట్ట, ప్రగల్భుఁడు. ౨. దక్షుఁడు, సమర్థుఁడు; సేర్వి. వి. ఉ. పుం. సంఘాతము, గుంపు.

ధృష్ట. సం. వి. ఆ. స్త్రీ. అసతి, జంకుటాలు.

ధృష్టద్యుమ్నుఁడు. సం. వి. అ. పుం. ద్రుపద రాజుపుత్త్రుఁడు, ద్రౌపదియన్న.

ధృష్టి. సం. వి. ఇ. స్త్రీ. ధృష్టత్వము, దిట్టతనము.

ధృష్టుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. దిట్టఁడు, ప్రగల్భుఁడు. ౨. నిర్లజ్జుఁడు, సిగ్గు లేనివాఁడు. ౩. నిర్దయుఁడు, కనికరములేనివాఁడు. ౪. గర్వి, అహంకారము కలవాఁడు. వి. అ. పుం. (అలం.) శృంగారనాయకులలో నొకఁడు, తప్పు చేసియు జంకనివాఁడును బెదరింపఁబడియు సిగ్గు నొందనివాఁడును, చేసినతప్పు ప్రత్యక్షముగా కనఁబడుచున్నను అసత్యమాడువాఁడు నగునాయకుఁడు.

శ్లో. కృతాగా అపి నిశ్శంక స్తర్జితో౽పి నలజ్జితః,
దృష్టదోషో౽పి మిథ్యావాక్ కథితో ధృష్ట
నాయకః. సా. ద. ౩. ౩౬.

ధృష్ణజుఁడు. సం. విణ. (జ్)=ధృష్టుఁడు.

ధృష్ణి. సం. వి. ఇ. పుం. ఘృష్టి, కిరణము.

ధృష్ణువు. సం. విణ. (ఉ) ౧=ధృష్టుఁడు. ౨. కంచుకి.

ధృష్యము. సం=ధర్షణీయము.

ధే

ధే. వి. గుఱ్ఱము మొదలగుజంతువులను తోలుటయందలిధ్వని కనుకరణము.

(సైనికులు.) చ. . . . మహోపలంబుతో, నదికినరీతి
నున్న సవనాశ్వము ధే యని కక్కసంబులన్,
పదసదగాఁగ వ్రేసియును . . . కదలుపలేక . . .
జై. భా. ౪. ౭౭.

క. నింగికి ధే యని కదలిం, చెంగడు వడిఁగలు
గులెనదుసింగముఁ బలుమ్రాఁకులన్ . . . కళా.
౩. ౬౫.

ధేన. సం. వి. ఆ. స్త్రీ. ౧. నది. ౨. కొత్తిమిరి‡.

ధేనము. సం. వి. అ. పుం. ౧. సముద్రము. ౨. నదము.

ధేనుంభవ్యా. సం. వి. ఆ. స్త్రీ. భావుకధేనువు, శుభప్రద మగుగోవు.

ధేనుక. సం. వి. ఆ. స్త్రీ. ౧. లేఁగటియావు. ౨. కొత్తిమిరి‡. (మే. ని.) ౩. ఆఁడేనుఁగు. (కొన్నియెడల సమాసాంతమందుఅల్పార్థకమున కానవచ్చుచున్నది. ఉదా:- అసిధేనుక = చిన్న కత్తి.)

ధేనుకము. సం. వి. అ. పుం. ౧. చీరపేను. ౨. రతిబంధవిశేషము.

ధేనుకుఁడు. సం. వి. అ. పుం. ఒకరాక్షసుఁడు. (వీఁడు బలరామునిచే హతుఁ డయ్యెను.)

ధేనుధుగ్ధకరము. సం. వి. అ. పుం- ఆవులకు పాలు వృద్ధిచేయునది- గర్జరము అనుదుంప‡.

ధేనుధుగ్ధము. సం. వి. అ. న. ౧. చిర్భటము, నక్కదోస‡. ౨. ఆవుపాలు.

ధేనువు. సం. వి. ఉ. స్త్రీ. - దూడలను త్రాగించునది - లేఁగటియావు; ఆవు. (ఇదిమృగజాతివాచకములతో ఉత్తరపదముగా సమసించునపుడు స్త్రీవాచక మగును. ఉదా:- అశ్వధేనువు = ఆఁడుగుఱ్ఱము. ఖడ్గధేనువు= ఆఁడుఖడ్గమృగము.)

ధేనుష్యా. సం. వి. ఆ. స్త్రీ. తాకట్టుపెట్టిన పాఁడియావు; తాకట్టుపెట్టినపాఁడిబఱ్ఱె. (క్షీర [illegible] సర్వస్వము.)

http://telugutthesis.com

ధేయము. సం. విణ = ధాతవ్యము. వి. అ. న. ౧. పోషణము. ౨. త్రాగుట. ౩. ధరించుట. ౪. భాగరూపనామశబ్దములకు స్వార్థమున వచ్చు ప్రత్యయము. (ఉదా: భాగధేయము, రూపధేయము, నామధేయము.)

ధై

ధైనవము. సం. విణ. (అ. ఈ. అ.) ధేనుసంబంధమైనది.

ధైనుకము. సం. విణ. (అ. ఈ. అ.) ధేనుకాసంబంధమైనది. వి. అ. న. ౧. ధేనుకలసమూహము. ౨. ధేనుకము, రతిబంధవిశేషము.

ధైర్యము. సం. వి. అ. న. ౧. ధీరత్వము. ౨. మనస్సు కలఁగమి, నిర్వికారచిత్తత. ౩. గంభీరత. ౪. అవిధేయత, ధృష్టత్వము.

శ్లో... అర్హసి త్వం న ధైర్యా, న్మోఘీకర్తుం చ
టులశఫరోద్వర్తనప్రేక్షితాని. మేఘ.౧.౪౦.

ధైవతము. సం. వి. అ. పుం. (సంగీ.) సప్తస్వరములలో ధ అను ఆఱవస్వరము.

ధైవత్యము. సం. వి. అ. న.–ధీవునిభావము–దక్షత, నేర్పు.

ధో

ధోఢము. సం. వి. అ. పుం. డుండుభము, ఇరుదలపాము.

ధోతుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) శతుఁడు. వి. అ. పుం. వాయువు.

ధోరణము. సం. వి. అ. న. ౧. ఎక్కఁదగిన యేనుఁగు లోనైనవాహనము. (గజరథతురగాది– త్రి. ని.) ౨. (అశ్వాదుల) గతి. పుం. హంస. (శే. ని.)

ధోరణి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. ౧. పరంపర, పంక్తి. ౨. రీతి, పద్ధతి. (వాచ.)

ధోరితము. సం. వి. అ. న. ౧. వధము, చంపుట. ౨. గతి.

ధౌ

ధౌతకౌశజము. సం. వి. అ. న. చలువ చేసిన పట్టుబట్ట.

ధౌతకౌశేయము. సం = ధౌతకౌశజము.

ధౌతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ప్రక్షాళితము, కడుఁగఁబడినది. ౨. మార్జితము, తుడువఁబడినది. ౩. శోధితము, పరిశుద్ధముచేయఁబడినది. ౪. స్వచ్ఛముగా చేయఁబడినది, తెల్లగా చేయఁబడినది. వి. అ. న. ౧. ప్రక్షాళనము, కడుగుట. ౨. శుద్ధిచేయుట. ౩. కలధౌతము, వెండి.

ధౌతశిలము. సం. వి. అ. న. స్ఫటికము. (త్రి. ని.)

ధౌతి. సం. వి. ఈ. స్త్రీ. హఠయోగప్రకారము తడిపిన సన్నని వస్త్రము మ్రింగి మరల వెలికి తీయుట. (దీనివలన శ్లేష్మము ఊర్ధ్వముఖముగా పోవును.)

ధౌతేయము. సం. వి. అ. పుం. న. సైంధవలవణము, ఇందుప్పు.

ధౌరంధర్యము. సం. వి. అ. న. ధురంధరత్వము.

ధౌరితకము. సం. వి. అ. న. అశ్వగతిభేదము, జోడన, ఆస్కందితముకంటె నధికమై చతురమైనయొకయశ్వధార.

ధౌరితము. సం = ధౌరితకము.

ధౌరేయము. సం = ధురీణము.

ధౌరేయుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) = ధురీ

http://telugutthesis.com

ధౌర్తకము. సం = ధౌర్త్యము.

ధౌర్తిక. సం. వి. ఆ. స్త్రీ. ధౌర్త్యము, వంచన.

ధౌర్త్యము. సం.వి.అ.న. ధూర్తత్వము, వంచన.

ధౌర్యము సం. విణ. (అ. ఈ. అ.) ధుర్యసంబంధమైనది. వి = ధౌరితకము.

ధ్మా

ధ్మాకారుఁడు. సం. వి. అ. పుం - కొలిమిగొట్టమూఁదువాఁడు - కమ్మరి.

ధ్మాత. సం.విణ. (ఋ.త్రీ.ఋ.) = ధ్మాయకుఁడు.

ధ్మాతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ఊఁదఁబడినది. (అగ్ని మొ.) ౨. ఊఁది వాయింపఁబడినది, శబ్దితము. (శంఖము, సన్నాయి మొ.) ౩. ఉబ్బినది, ఉబికినది. ౪. దగ్ధము, కాల్పఁబడినది.

ధ్మాతవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ఊఁదఁదగినది. (అగ్ని, శంఖము మొ.) ౨. గాలిచే ఉబ్బింపఁదగినది.

ధ్మానము. సం. వి. అ. న. ౧. (అగ్ని శంఖము మొ.) ఊఁదుట. ౨. కాల్చుట. ౩. ఉబ్బుట.

ధ్మానీయము. సం = ధ్మాతవ్యము.

ధ్మాపనము. సం. వి. అ.న. ౧. గాలి ఊఁది యుబ్బించుట. ౨. కాల్పించుట.

ధ్మాపితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ఊఁదింపఁబడినది. (అగ్ని, శంఖము మొ.) ౨. ఉబ్బింపఁబడినది. ౩. దాహితము, కాల్పింపఁబడినది.

ధ్మాయకుఁడు. సం. విణ. (అ. యికా. అ.) అగ్ని, శంఖము మొదలగువానిని ఊఁదువాఁడు. ౨. ఉబ్బించువాఁడు.

ధ్మాయమానము. సం. విణ. (అ. ఆ. అ.) ఊఁదఁబడుచున్నది. (అగ్ని, శంఖము మొ.) ౨. ఉబ్బింపఁబడుచున్నది.

ధ్యా

ధ్యాత. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) ౧. ధ్యానించువాఁడు. ౨. చింతించువాఁడు.

ధ్యాతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ధ్యానింపఁబడినది. ౨. చింతింపఁబడినది.

ధ్యాతవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ధ్యానింపఁదగినది. ౨. చింతింపఁదగినది.

ధ్యానము. సం. వి. అ. న. ౧. చింతనము, చింతించుట. ౨. పరమాత్మను చింతించుట; అద్వితీయవస్తువునందు అవిచ్ఛిన్నమగునంతరింద్రియవృత్తిప్రవాహము; నేను బ్రహ్మస్వరూపుఁడను అని సత్స్వరూపవృత్తితో నిరాలంబముగా నుండుట; (విశిష్టాద్వైతమున) చిత్తచాంచల్యము లేక ఏకాగ్రముగా తలంచుట; ధారణానిరుద్ధుఁడగుఈశ్వరునిపుండరీకాక్షత్వాద్యాకారముతో చింతించుట. (విషయములందలిరాగము నశించుట అని సాంఖ్యులు.)

ధ్యానయోగము. సం. వి. అ. పుం. ధ్యానరూపమగుయోగవిశేషము. (ఇది కర్మజ్ఞానాది యోగములలో నొకటి.)

ధ్యానస్థుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ధ్యాననిష్ఠుఁడు, ధ్యానమం దున్నవాఁడు.

ధ్యానించు. సం. స. క్రి. ధ్యానముచేయు, చింతించు.

(రావణుఁడు.) సీ. తనహృదయాకాశమునఁ బి
తామహు నుంచి ధ్యానించి...గీ. వీరహో
మంబుఁ గావించె విస్మయముగ. ఉ. రా.
౨. ౧౬౪.

ధ్యానికము. సం. విణ. (అ. ఈ. అ.) ధ్యాన

http://telugutheses.com

ముచే కలుగునది. మను. ౬. ౭౨.

ధ్యానీయము. సం = ధ్యాతవ్యము.

ధ్యామము. సం. వి. అ. న. ౧. కామంచిగడ్డి. ౨. దవనము.

ధ్యాయకుఁడు. సం. విణ. (అ. యికా. అ.)= ధ్యాత.

ధ్యాయత్. సం. (శతృ.) ధ్యానించుచున్న.

ధ్యాయమానము. సం. విణ. (అ. ఆ. అ.) ధ్యానింపఁబడుచున్నది.

ధ్యే

ధ్యేయము. సం=ధ్యాతవ్యము.

ధ్రా

ధ్రాజి. సం. వి. ఇ. స్త్రీ. ౧. ఒకజాతిపక్కిరోగము, బొబ్బ. ౨. వాయుసమూహము. (కే. ని.)

ధ్రాడి. సం. వి. ఇ. పుం. పుష్పాపచయము, పూలు కోయుట. (వాచ.)

ధ్రి

ధ్రియమాణము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ధరింపఁబడుచున్నది. ౨. ధరించుచున్నది.

ధ్రు

ధ్రుట్టు. సం. విణ. (హ్) ద్రోహము చేయువాఁడు. (రూ. ధృక్కు.)

ధ్రువ. సం. వి. ఆ. స్త్రీ. ౧. స్రుగ్భేదము, యజ్ఞపాత్రభేదము. (ఇది ఒకరీతిమ్రానితెడ్డు.) ౨. సాధ్వి, మంచియాఁడుది. ౩. గీతివిశేషము. ౪. పిదుకునప్పుడు సాధువుగా నుండుఆవు. ౫. మూర్వ, చాఁగ. ౬. సాలపర్ణి, ముయ్యాకుపొన్ని. ౭. గుఱ్ఱపుసుడి. ౮. గుఱ్ఱపుసుడి ఉండు చోటు. ౯. భూమి. (కే. ని.)

ధ్రువక. సం. వి. ఆ. స్త్రీ. తాళప్రాణక్రియావిశేషము.

ధ్రువము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. స్థిరము, నిలుకడ కలది; అచంచలము, కదలనిది. ౨. శాశ్వతము, ఎప్పుడును ఉండునది. ౩. సంతతము, ఎడతెగనిది. ౪. నిశ్చితము. వి. అ. పుం. ౧. ధ్రువనక్షత్రము, ఉత్తరధ్రువము దక్షిణధ్రువము అనఁబడు ఆకాశమందున్న రెండు తారలలో నొకటి. ౨. (జ్యోతి.) విష్కంభాదియోగములలో నొకటి. ౩. స్థాణువు, మ్రోడు. ౪. శంకువు, గసిక. ౫. పదునాలుగుఅక్షరముల కాలము కల తాళము. ౬. శరారి, బాతు. ౭. నాసాగ్రము ముక్కుకొన. ౮. అశ్వరోమావర్తభేదము, ఒక జాతిగుఱ్ఱపుసుడి. ౯. మఱ్ఱి. ౧౦. యజ్ఞపాత్రభేదము. ౧౧. (జ్యోతి.) ఉత్తరోత్తరాషాఢోత్తరాభాద్రారోహిణులలో ఏదేని ఒకటి. ౧౨. (జ్యోతి.) గ్రహనక్షత్రాద్యానయనమున నుపయుక్తమగు అంకె. న. ౧. ఆకాశము. ౨. తర్కము. ౩. నిశ్చయము.

ధ్రువుఁడు. సం. వి. అ. పుం. ౧. బ్రహ్మ. ౨. విష్ణువు. ౩. శివుఁడు. ౪. ఉత్తానపాదుని కొడుకు. (ధ్రువనక్షత్రాధిష్ఠాత.) ౫. అష్టవసువులలో నొకఁడు.

ధ్రౌ

ధ్రౌవ్యము. సం. వి. అ. న. -ధ్రువత్వము- ౧. స్థిరత్వము. ౨. నిశ్చయము.

ధ్వ

ధ్వంసకుఁడు. సం. విణ. (అ. సికా. అ.) ౧. ధ్వంస మగువాఁడు, నశించువాఁడు. ౨. భ్రష్టు,

అధఃపతితుఁడు. ౩. ధ్వంసము చేయువాఁడు, నశింపఁజేయువాఁడు.

ధ్వంసనము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నాశము చేయునది, ధ్వంసము చేయునది. ౨. భ్రంశము చేయునది. (అ. ఈ. అ.) ధ్వంసము చేయు సాధనము. వి. అ. న. ౧. నాశము. ౨. నాశము చేయుట, నశింపఁజేయుట. ౩. భ్రంశము, జాఱుట. ౪. అధఃపతనము, క్రిందపడుట.

ధ్వంసనీయము. సం=ధ్వంసయితవ్యము.

ధ్వంసమానము. సం. విణ. (అ. ఆ. అ.) నశించుచున్నది.

ధ్వంసము. సం. విణ. (అ. ఆ. అ.) ధ్వంసము చేయునది. వి. అ. పుం. ౧. నాశము. ౨. క్రింద పడుట, కూలుట. ౩. జాఱుట.

ధ్వంసయత్. సం. (శత్రు.) ధ్వంసము చేయుచున్న.

ధ్వంసయమానము. సం. విణ. (అ. ఆ. అ.) ధ్వంసము చేయుచున్నది.

ధ్వంసయిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) నశింపఁజేయువాఁడు.

ధ్వంసయితవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) ధ్వంసము చేయఁదగినది.

ధ్వంసిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) ౧. నశించువాఁడు. ౨. భ్రంశము నొందువాఁడు.

ధ్వంసితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ధ్వంసముచేయఁబడినది, నశింపఁజేయఁబడినది. ౨. భ్రంశము చేయఁబడినది.

ధ్వంస్యమానము. సం. విణ. (అ. ఆ. అ.) ధ్వంసము చేయఁబడుచున్నది, నశింపఁజేయఁబడుచున్నది.

ధ్వంస్యము. సం=ధ్వంసయితవ్యము.

ధ్వజద్రుమము. సం. వి. అ. పుం. తాటిచెట్టు.

ధ్వజభంగము. సం. వి. అ. పుం. నపుంసకత్వమును కలిగించురోగభేదము. (వాచ.)

ధ్వజము. సం. వి. అ. పుం. న. ౧. పతాక, టెక్కెము. ౨. ధ్వజస్తంభము, టెక్కెపుకంబము. ౩. చిహ్నము, గుఱుతు. ౪. గర్వము,దర్పము. ౫. ఖట్వాంగము, మంచముకోడు. ౬. మగగుఱి. ౭. తూర్పున ఉండుగృహము. ౮. కల్లంగడియొక్క చిహ్నము. పుం. ౧. చెట్టు. ౨. తాడిచెట్టు. (కే. ని.)

ధ్వజవంతుఁడు. సం. విణ. (త్. వతీ. త్.) ౧. ధ్వజము కలవాఁడు. ౨. గుఱుతు కలవాఁడు. వి. త్. పుం. ౧. టెక్కెమును కొని పోవువాఁడు. ౨. కల్లుఅమ్మువాఁడు, శౌండికుఁడు.

ధ్వజారోపణము. సం=ధ్వజారోహణము.

ధ్వజారోహణము. సం. వి. అ. న. దేవోత్సవాదులందు ధ్వజమును ఎత్తుట. (ఇది ఉత్సవప్రారంభమును తెలుపును.)

ధ్వజాహృతము. సం. వి. అ. న. యుద్ధమున కొల్లఁగొనఁబడినధనము. (వాచ.)

ధ్వజాహృతుఁడు. సం. వి. అ. పుం. యుద్ధరంగమున పట్టుకొనఁబడి దాసుఁడుగా చేసికొనఁబడినజనుఁడు. (వాచ.)

ధ్వజి. సం. విణ. (న్. నీ. న్.) ౧. ధ్వజము కొనిపోవువాఁడు, జెండా పట్టుకొనిపోవువాఁడు. ౨. గుఱుతు కలవాఁడు. ౩. సురాభాజనచిహ్నుఁడు, కల్లుఅమ్మువాఁడు. వి. న్. పుం. ౧. రథము, తేరు. ౨. కొండ. ౩. పాము. ౪. నెమిలి. ౫. గుఱ్ఱము. ౬. బ్రాహ్మణుఁడు.

ధ్వజిని. సం. వి. ఈ. స్త్రీ. ౧. సేన, దండు. ౨. సీమాభేదము, ఒకవిధ మగుఎల్ల.

ధ్వజీకరణము. సం. వి. అ. న. ౧. ధ్వజముగా చేయుట. ౨. నెపముగా చేసికొనుట; కారణముగా చేసికొనుట.

శ్లో. ఉపకర్తాధికారస్థః స్వాపరాధం న మన్యతే, ఉపకారం ధ్వజీకృత్య సర్వ మేవావలుంపతి. హితో. ౨. ౯౯.

ధ్వజుఁడు. సం. వి. అ. పుం. ౧. శౌండికుఁడు, కల్లు అమ్మెడివాఁడు. ౨. శ్రేష్ఠుఁడు, ఉత్తముఁడు. (ఇది ఈయర్థమున తఱచుగా సమాసాంతమం దుండును. ఉదా:- కులధ్వజుఁడు = కులశ్రేష్ఠుఁడు.)

ధ్వజోత్థానము. సం. వి. అ. న. ఇంద్రధ్వజమును లేవనెత్తుఉత్సవవిశేషము. (త్రి. ని.)

ధ్వనత్. సం. (శతృ.) ధ్వనిచేయుచున్న.

ధ్వననము. సం. వి. అ. న. ౧. శబ్దించుట, ధ్వని చేయుట. ౨. ఝుంకారాదిధ్వని, రవళి. ౩. (అలం.) వ్యంగ్యము, ధ్వని.

ధ్వనము. సం. వి. అ. పుం. ౧. శబ్దము. ౨. అవ్యక్తధ్వని, తుమ్మెదలు లోనగువానిరవళి.

ధ్వనమోది. సం. వి. న్. పుం - అవ్యక్తధ్వనిచే సంతోషపెట్టునది- తుమ్మెద.

ధ్వని. సం. వి. ఇ. పుం. ౧. శబ్దము, చప్పుడు; వాద్యము; మేఘము మున్నగువానిశబ్దము. ౨. (అలం.)వ్యంజనావృత్తిచే తోఁచెడియర్థము. ౩. వ్యంగ్యప్రధానకావ్యము, ఉత్తమకావ్యము.

ధ్వనించు. సం. అ. క్రి. శబ్దించు, మ్రోయు. (శ. ర.)

ధ్వనిగ్రహము. సం. వి. అ. పుం. ౧- ధ్వనిని గ్రహించునది- చెవి. (త్రి.ని.) ౨. ధ్వనిని గ్రహించుట, వినుట.

ధ్వనిత. సం. విణ. (ఋ. త్రి. ఋ.) = ధ్వానకుఁడు.

ధ్వనితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. మ్రోసినది, ధ్వని చేసినది. (భేర్యాది.) ౨. (అలం.) వ్యంజితము, సూచితము. (అర్థాది.) వి. అ. న. ౧. శబ్దము. ౨. ఉఱుము, మేఘగర్జనము.

ధ్వనినాళ. సం. వి. ఆ. స్త్రీ. ౧. వీణ. ౨. వేణువు. ౩. కాహళవాద్యము.

ధ్వనిబోధకము. సం. వి. అ. పుం. రోహిషతృణము, కామంచిగడ్డి†.

ధ్వన్యమానము. సం.విణ. (అ. ఆ. అ.) ధ్వనిచే తెలుపఁబడుచున్నది, సూచింపఁబడుచున్నది.

ధ్వస్తము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నాశమునొందినది, నష్టమైనది. ౨. క్రిందఁబడినది. ౩. జాఱినది. ౪. గ్రాసీకృతము, కబళముగా చేయఁబడినది. ౫. నీతిహీనము. (కే.ని.)

ధ్వస్తి. సం. వి. ఇ. స్త్రీ = ధ్వంసము.

ధ్వా

ధ్వాంక్షజంఘ. సం. వి. ఆ. స్త్రీ. ౧. కాకజంఘ, కాకిదొండ†. ౨. వెలమసంది†.

ధ్వాంక్షజంబువు. సం. వి. ఊ. స్త్రీ. కాకివేరేడు†.

ధ్వాంక్షతుండి. సం. వి. ఈ. స్త్రీ. కాకనాస, కాకిదొండ†.

ధ్వాంక్షదంతి. సం. వి.ఈ.స్త్రీ. కాకిదొండ†.

ధ్వాంక్షనఖి. సం. వి. ఈ. స్త్రీ. కాకిదొండ†.

ధ్వాంక్షనామ్ని. సం. వి. ఈ. స్త్రీ. కాకోదుంబరిక, కాకిమేడి†.

ధ్వాంక్షనాశిని. సం.వి.ఈ.స్త్రీ.బోడతరము†.

ధ్వాంక్షనాస. సం. వి. ఆ. స్త్రీ. కాకనాస, కాకిదొండ‡.

ధ్వాంక్షపుష్టము. సం. వి. అ. పుం. పరభృతము, కోకిల.

ధ్వాంక్షమాచి. సం = కాకమాచి‡.

ధ్వాంక్షము. సం. వి. అ. పుం. ౧. కాకి. ౨. బకము, కొంగ.

ధ్వాంక్షవల్లి. సం. వి. ఈ. స్త్రీ. కాకనాస‡.

ధ్వాంక్షాదని. సం. వి. ఈ. స్త్రీ. కాకిదొండ‡.

ధ్వాంక్షారాతి. సం. వి. ఇ. పుం. గుడ్లగూబ. ఇట్లే : ధ్వాంక్షారి మొ.

ధ్వాంక్షి. సం. వి. ఈ. స్త్రీ. ౧. కాకోలి, కారుకొల్లి‡. ౨. ఆఁడుకాకి.

ధ్వాంక్షుఁడు. సం. వి. అ. పుం. ౧. భిక్షుకుఁడు. ౨. తక్షకుఁడు, వడ్రంగి.

ధ్వాంక్షోలి. సం. వి. ఈ. స్త్రీ. కాకోలి, కారుకొల్లి‡.

ధ్వాంతమణి. సం. వి. ఇ. పుం. స్త్రీ. ఖద్యోతము, మిణుఁగుఱుపురుగు. (వై. ని.)

ధ్వాంతము. సం. వి. అ. న. అంధకారము, చీకటి.

ధ్వాంతారాతి. సం. వి. ఇ. పుం. ౧. సూర్యుఁడు. ౨. చంద్రుఁడు. ౩. అగ్ని. ౪. తెలుపు. ఇట్లే : ధ్వాంతారి మొ.

ధ్వాంతోన్మేషము. సం. వి. అ. పుం - చీకటిలో ప్రకాశించునది - ఖద్యోతము, మిడుఁగుఱుపురుగు.

ధ్వానకుఁడు. సం. విణ. (అ. నికా. అ.) ధ్వని చేయువాఁడు.

ధ్వానము. సం. వి. అ. పుం. [illegible]

న

న్¹=ను¹.

న్²=ను².

న. ఉభ. ఒకానొకయక్షరము.

న¹. అప. ౧. ఉదంతములకును ఋకారాంతములకును ఏకత్వమున కు కై కయి ప్రత్యయములు పరమగునపుడు ఆగమముగా వచ్చును.

క. నీ విజయోత్సాహమునకు, లావునకు జవంబు
నకు నలౌల్యమునకు సద్భావమునకు మెచ్చి
వరం, బీ వచ్చితి వేఁడు మెద్ది యిష్టము నీ
కున్. భార. ఆది. ౨. ౧౦౮.

చ. అమలినతారకాసముదయంబుల నెన్నను స
ర్వవేదశాస్త్రములయశేషసారము మదం
బునఁ బొందను బుద్ధిబాహులి,క్రమమున దు
ర్గమార్థజలగౌరవభారతభారతీసము,ద్రముఁ
దఱియంగ నీఁదను విధాతృనకైనను నేరఁ
బోలునే. భార. ఆది. ౧.౧౯.

చ...ఏమిటన్, గొనకొన నేరఁడయ్యె నినుఁ
గూడ సుయోధనుఁ బట్టి యట్టికర్ణున కయి వీ
కు నేటికి మనోవ్యథ...భార. శాం. ౧. ౩౪.

౨. కంటె అందు వర్ణకములు ద్వితీయైకవచనము పరమగునపుడు ఉదంతజడవాచకములకు ఆగమముగా వచ్చును.

చ...ఒక్కసత్క్రతు వది మేలు తత్క్రతు
శతంబునకంటె సుతుండు మేలు ... భార.
ఆది. ౪. ౯౩.

చ. అనఘ గృహస్థధర్మమునయందుఁ జరించి న
రుండు మృత్యుసం,జనితభయంబు వాపికొ
నఁ జాలునొ...భార. అను. ౧. ౪౩.

క. విను పిండదానసమయం,బునయందును ...
[illegible] ౨. ౧౪౮.

మ. అనురాగంబునఁ బొందుచుండె నొకఁ డేకాంతప్రదేశంబునన్. దశకు. ౧౦. ౧౦.

౩. షష్ఠీ సప్తమీ తత్పురుషములందు ఉదంత జడవాచకములకు వచ్చు ఆగమము.

క... సత్యమ్ము వలనన మునునూఱు గౌరవంబున పేర్మిన్. భార. ఆది. ౪. ౮౪.

ఉ. భానునిభుండు పాండుజనపాలుఁడు... ధర్మానిలవాసవాశ్వినులదైన వరంబున శక్తి పేర్మితో, నీనరవాధనందనుల నేవుర ... పడసె... భార. ఆది. ౫. ౧౫౩.

క... ప్రమత్తుసంపదయు ధర్మబాహ్యప్రభురాజ్యము భిన్నకుంభమునతో, యములట్టుల యధ్రువంబు లగు... భార. ఆది. ౨. ౧౩౪.

గీ... నీదుగర్భమునవాఁ డఖిలభువనవహనమహనీయుఁ డగుచక్రవర్తి సుమ్ము. భార. ఆది. ౪. ౭౧.

న.² ప్ర. ౧. గుణవాచకము లగు నల్ల ఎఱ్ఱ మొదలగుశబ్దములకు భావార్థమున వచ్చు తద్ధితప్రత్యయము.

ఉదా:- నల్లన, ఎఱ్ఱన మొ.

౨. కొన్ని ధాతువులమీఁద వచ్చు కృత్ప్రత్యయము.

ఉదా :- గడన, దీవన, గట్టన మొ.

౩. భూతకాలక్రియకు విశేషణవివక్షయందు వచ్చు ప్రత్యయము. (ఇది పర మగునపుడు తుది ఉకారమునకు ఇకారము ఆదేశమగును.)

ఉ. పంచినకోపమున్ సమయభంగభయంబును నగ్గలించి యుల్లంబు పెనంగొనన్... భార. విరా. ౨. ౧౩౯.

క. ...నిద్రితుఁడైన ప్రభం, జనసుతు సర్వాంగ మర్మసంధుల నెల్లన్. భార. ఆది. ౫. ౧౯౫.

ప్ర. ద్వి. ౧. ఉదంతము లగుజడవాచకములకు వచ్చు సప్తమీవిభక్త్యేకవచనము.

చ... అంబుజపాణిన యగ్నిసాక్షికంబునఁ బరిణీత యైనసతిఁ బొల్పగ నొక్కతెఁ గాని యన్యలన్, మనమున నేనియుం దలఁప ... భార. ఆది. ౪. ౧౩౨.

వ. ఋతుమతి వయిన యష్టమదివసంబున నేని చతుర్దశదివసంబున నేని శుచివై శయనంబున నుండి నన్నుఁ దలంపుము... భార. ఆది. ౫. ౮౪.

౨. ఉదంతజడవాచకములకు వచ్చు తృతీయైకవచనము. (ఒక్కొకచో అజడవాచకమునకును కనఁబడుచున్నది.)

సీ. గమనవేగంబున ద్రుమలతాజాలసంచాలన సేయుచు ... భార. అర. ౩. ౩౧౨.

ఉ. ఏపునఁ గిట్టి యేనుఁగున నేనుఁగు వైచుచు వాజి వాజిచే, రూ పడఁగంగ మోఁదుచును ... భా. రా. యు. ౯౮౦.

౩. క్రియలకు చేదాద్యర్థమునందు వచ్చును. (ఇది పరమగునపుడు తుది ఉకారమునకు ఇకారమాదేశముగా వచ్చును.)

చ. తెగ మొదలెత్తిపోవఁ బగఁ దీర్పఁగ వచ్చినఁ గ్రౌర్య మొందునే, మిగతిఁ దలంచినం బగకు మేలిమిలేమి ధ్రువంబు కేశవా. భార. ఉద్యో. ౩. ౨౧.

౪. క్రియావిశేషణత్వవివక్షయందు కొన్నియెడల ఉదంతముల కనుప్రయుక్త మగును.

వ... కుంతిని బ్రియపూర్వకంబున సంభావించి... భార. ఆది. ౫. ౧౫౨.

న³. అప. తూమెఁడు(భూమి)అనుటకు గుఱుతు.

వ. తాల్లూరిచన్నకేశవపెరుమాళ్లు ప్రతిష్ఠ కాలమైనప్పుడు... చింతగుంటుపట్టున బందుము వరిచేను న ౧౦. బాదుమాత్రుడికొడుకు ... ఈ పొలానను బందుముచేను న. ౧౦. ౧౨౨౩. శా. శా. ౧౩౯౧.

http://telugithesis.com

వ. శ్రీ భీమేశ్వరమహాదేవరకుఁ బెట్టిన... యిలుపట్టులోపుత్రాం బెట్టిన భూమి ఖ. ౨. న౧౫...దా. శా. ౧౧౭౬.

న. సం. వి. అ. పుం. ౧. మౌక్తికము. ౨. విఘ్నేశ్వరుఁడు. ౩. ధనము. ౪. బంధము. ౫. యుద్ధము. ౬. బుద్ధుఁడు. ౭. ఈయఁబడినవస్తువు.
విణ. (అ. ఆ. అ.) ౧. పలుచనిది. ౨. వట్టిది, శూన్యము. ౩. అలయనిది. ౪. విభజింపఁబడనిది. (ఆ. ని.)
అవ్య. = అ. నఞ్. అవ్య. (దీనికి తెలుఁగున వ్యస్తప్రయోగము లేదు.)
(భిన్నము, వేఱైనది.)
ఉదా:- నాత్యుష్ణము, నాతికఠినము.
(అభావము, లేమి.)
శా...రాజ్యము గీజ్యముల్ సతతమే కాయంబు నాపాయమే. భాగ. ౮. ౫౮౨.

నంకు. వి. (త. నంకు.) పరిహాసము, నవ్వులాట.
క. జంకెలు బుజ్జవములునుం, గింకలు దళుకొత్త నోర్తు గీరంబులకున్, నంకులుఁ జదుల్లు కరములు, యంకనములఁ జదువు గఱపె హాసితోక్తులచేన్. నృసిం. ౨. ౧౪౪. (కరములు నంకణములు సదువు అని అపముద్రి.)
స. క్రి. నేలను కోరాడు. (శ.ర.)

నంగ= విణ. నంగనాచి. (శ. ర.)

నంగనాచి. వి. (క. నంగనాచి.) వడ్లచిలుక. (శ. ర.) విణ. ఎంతసాహసపుఁబనియైనను చేసి ఏమియు తెలియనిదానివలె నటించువాఁడుది; చతురురాలు.
రగడ. రంగలర సారంగముల నారంగములఁ జేరంగఁ దలఁచితి, నంగనాచి యనంగవైరమునం గడంగి మనంగఁ దలఁచితి. చంద్రా. ౪. ౨౩౪.
చ...నిక్కము గాఁగను నాతఁ డేమియున్, దెలియఁడు పాదుబిడ్డఁడని [illegible] లవాడి గా, దిలిసుతుచేతఁ జక్కటులు దిద్దెద వెంతటినంగనాచివే. పారం. ౩. ౫౫.
వ...పాదకిండ్లకుం జార్చి కాంతులం గవయు నంగనాచు లగుపంగనల...మనుచ. ౩. ౨౪.
వ... అయ్యంగనారత్నంబునకు నంగనాచి యగురాజదూతిక మఱియు మఱియు బోధించి ...శుక. ౧. ౫౭. కువల. ౫. ౫౯.
సా:- నంగనాచి వంగముల్లు.

నంగి. విణ.(√నంగు.) ౧.ముక్కుతో పలుకబడునది. (మాట.శ.ర.)౨.స్పష్టముకానిది.(మాట.) (వ్యవ.) నాదగ్గఱ ఇట్టినంగినంగిమాటలు పనికిరావు.

నంగు. అ. క్రి. (త. నంగు.) ముక్కుతో మాటలాడు. (శ. ర.)
జః నంగి.

నఁగుఁడు. సం. వి. అ. పుం. జారుఁడు.

నంచు=నంజు. (చూ. నంచుకొను.)
జః నంచుకొను.

నంచుకొను=నంజుకొను. (√నంచు.)
(కూరలు లోనగువ్యంజనములు తిను.)
గీ. జంభరసగుంభితార్ద్రకశకలములును, సర్షపామ్రాదికోపదంశకశతంబు, నంచుకొంచు నొకించుక దింపఁబోక,లోపలికి దించెఁ బాపసద్విపిచయము. బహు. ౪. ౫౦.

నంజె¹. వి. (√నంజు.) ౧. నంజుకొనువస్తువు, ఉపదంశము. (శ. ర, చి. ని.)
వ...కెంజిగురాకుమోవినంజలం జపిగొనుచుఁ గ్రోలి సోలి పూఁజవికలఁ బొంపిరివోవు కామినీకాముకులును... పారి. ౨. ౫౨.

నంజె². వి. (త. నంజై.) మాగాణిభూమి. (శ. ర, బ్రౌ.)

నంజి(జు)కొను. స. క్రి. (క. నంజు. √నంజు.) ౧. తిను, భక్షించు.

వ. బాహ్లీకదేశమునవారు గోమాంసంబు నంజికొని మద్యపానంబు సేసి ...భార. కర్ణ. ౨. ౧౦౯.

౨. కూరలు లోనగువ్యంజనములను తిను; ఆస్వాదించు.

ఉ. వెన్నెలగుజ్జు నంజుకొని వెన్నెలప్రోవు భుజించి...చకోరదంపతుల్, మిన్నులు ముట్టి వెన్నెలలు మేపుచుఁ బిల్లలఁ దాము నాడఁగన్. కాశీ. ౪. ౯౩.

వ...గుజ్జువెన్నెలల నంజికొన నచ్చికల బుజ్జగింపుచుఁ గూరిమి మీఱఁ జేరి...ఘటికా. ౨. ౧౪౬.

ఉ. గ్రుక్కెఁడు గ్రుక్కెఁడే మధువు గ్రోలుచు మోవులు నంజుకొంచు వా, రెక్కుడుగాఁగఁ దన్పిరి నిజేంద్రియపంచకదైవతంబులన్. కళా. ౬. ౧౨౮.

నంజలి. వి. సంకోచము. (చూ. నంజిలిపడు.)
జః నంజిలిపడు.

నంజిలిపడు. అ. క్రి. (√నంజిలి.) సంకోచపడు.

క. రంజిలి తా మునుమున్నఁగ, నంజిలిపడ కిచ్చెనేని నయముగ వారుం, గొంజక యిత్తురు క్రమ్మఱ, ముంజేయియు నాడెనేని మోఁచే యాడున్. కుచేల. ౧. ౧౦౭.

నంజే=నంచు. స. క్రి. (కూర లోనగువ్యంజనములను) తిను. (కూర లోనగువానిని) నంజుకొను; భక్షించు.

సీ. కార్తెఁ బాయస మబ్జగర్భునితార మావములు మాంసంబు నంజంగఁ గలుగు, నన్నంబు...భార. అను. ౨. ౩౮౭.

శ్లో. రోహిణ్యాం ప్రసృతైర్మాషై(స్త్రై)ర్మాంసైరన్నేనసర్పిషా, పయోఽన్నపానందాతవ్యమనృణార్థం ద్విజాతయే. సం. భార. అను. ౯౯. ౬.

స్రగ్ధర...శోణితంబుల్, గ్రోలు మాంసంబు నంజుం గొఱుకు నెముకలనుగ్గుంప్రు లై సోలుచున్నై, తాళక్రవ్యాదభూతోత్కరములు ... భాగ. ౧౦. ఉ. ౭౭౩.

గీ. మునుపు మధురాన్నములు చవిగొనియె నేని, నడుమ లవణాన్నతిక్తముల్ నంజెనేని, పిదప కటుకార్ద్రిభోజనం బొదవెనేని, బలము నారోగ్యమును జాలఁ గలిగియుండు. వి. పు. ౪. ౨౧౧.

వి. ౧. (కూర, పచ్చడి మొ.) వ్యంజనము.

ఉ. కప్పురభోగివంటకము కమ్మనిగోధుమపిండివంటయున్, గుప్పెఁడుపంచదారయును గ్రొత్తగఁ గాఁచినయాలనే పెసర్పప్పును గొమ్మునల్లఁటిపండ్లును నాలుగు నైదునంజులున్, లప్పలతోడఁ గ్రొంబెరుఁగు లక్షణవజ్ఝలయింటు రాకమున్. క్రీడా. ౧౬౮.

౨. (క. త. నంజు.) విషము.

(శేషాహి.) ఉ. నాలుకబంతి వ్రేలఁబడి నంజునఁ దోఁగి...పగ్గ మయినట్టియవస్థఁ దలంతు నెప్పుడున్. మనుచ. ౫. ౫౦.

౩. (ఒడలు) నీరుపట్టుట, ఉబ్బుట. (వా.)

జః నంజ, నంజికొను, నంజుడు, నంజుడుదిండి, నంజుడుమేపరి.

నంజేడు. వి. (√నంజే.) ౧. మాంసము.

క. శతవర్షదుష్కరతప, స్కృతి నంజుడుదినమి నగుసుకృత మివి రెండున్, మతిఁ దలఁప నొక్కరూప...భార. అను. ౪. ౨౯౯.

క...కొడుకున్ ... చంపి నంజుడుఁ, గుడుపుల జోగులకుఁ బెట్టుక్రూరులు గలరే. హర. ౨. ౮౫. వరాహ. ౪. ౧౩౬.

క...డేగా యిదె నంజుడుఁ గొమ్మని యొకరొలమ్మా, మిడిచిగురటు చూపుచుండె మెలఁతుక యుత్తెన్. భోజరా. ౩. ౨౦౩.

౨. వ్యంజనము, పచ్చడి; కూర.

వ... డంగుంబ్రాల కుంచ ౪ ౨ ౩ పప్పుకుంచ్చా ౩ నేతికుండ ౧ నంజుళ్లు ౪ మిరియముల అరసోల ౧ ... దా. శా. ౧౦౧౫.

వ... నివేద్యమునకుం బెల్లంబ్రాలకు ౮ నేమా ౧ నంజుళ్లు రెడ్డాను ఆచంద్రార్కము నడచునట్లుగా... దా. శా. ౧౧౦౧.

నంజేఁదిండి. వి. (నంజుడు + తిండి.) మాంసాశనుఁడు, రాక్షసుఁడు.

క. కడయొడయలఁ దతిమెసఁనం,జుడుదిండులు మిమ్ము మనుపఁ, జూతురె ... అచ్చ. రా. సుం. ౧౫౫.

ఉ. వెన్నునిఁ జూపు మంచుఁ బదివేలవితంబులఁ గన్నబిడ్డనిన్, మిన్నక స్రుక్కఁజేయు మిడిమేలపునంజుడుదిండిరాచబ, ల్మన్నియఁ జెండవే...అచ్చ. రా. బాల. ౧౫౪.

విణ. మాంసము తినువాఁడు. (శ.ర.)

నంజేసుమేపరి. వి. (నంజుడు + మేపరి.) రాక్షసుఁడు.

క. ఒడయునిదరిఁ జేరిన నతఁ, డడరెడునెయ్యమున వారియళు కుడుపుచు నెవ్వడి విలుగైకొని యానం, జుడుమేపరికోలపుమేటిజోదు వెదిర్చెన్. అచ్చ. రా. యు. ౩౭౨.

నంజేవాఱు. అ. క్రి. (నంజు + పాఱు.) నీరుపట్టు, ఉబ్బు. (వా.)

నంటు. వి. (క. నంటు. త. నంటు.) ౧. స్నేహము.

గీ. తొలుదొలుతఁ గృష్ణవర్త్మకుఁ గళ యొ
సంగి, నంటుగావించు టెల్ల ననాథయువతి,
జనతమూదావహపాహయ్యమునకుఁ గాక, కా
నవా వారి కెవ్వారిఁ గమలవైరి. వసు. ౪. ౩౬.

ఉ. అనిలకుమారుఁ డిట్లు వారిజాసన[illegible]రియు నైనభానునం,దనునకు రామచంద్రునకు నంటిఁకమీఁదట బ్రహ్మ నాదునే, ననుమహిమన్ ఘటింప హరి యై సమవర్తియు నైనభానునం, దనునకు వాలికి న్నలువ నంటొనరింపఁ దలంచు టబ్రమా. చం. రా. ౬. ౧౯.

ఉ. నంటున రాజదూతిక దినంబును నొక్కనెపంబుఁబూని వ్వారింటికి రాకపోక ఘటియింపుచు... ఉ. హరిశ్చ ౪. ౪౫.

౨. సంపర్కము, తాఁకుడు.

సీ. రేలెల్ల నమృతమరీచినంటున నంటుఁ గరఁగి నిర్మలపయోఝరులఁ దొరఁగి. వసు. ౨. ౨౧.

౩. ఆసక్తి.

గీ. కడునొయారంబు లైననీనడలకరణి, నడువఁ
గనెఱుంగ వంచునో నంటుతోడ, నంచ
బోదల నడిపించి పెంచ వేల. సారంగ.
౨. ౨౦౦.

౪. (త. నట్టోర్.) బంధువు.

మ. తొవకుం దూరపునంటు రేమగువపొందుం బూర్వపక్షంబు ... వసు. ౪. ౧౨౯.

కలువకన్నియనంటు = కుముదినీప్రియుఁడు, చంద్రుఁడు.

సీ. తెలికీర్తిచే నంటుఁగలువకన్నియనంటు పటుదత్తి నెరసూను భానుసూను. శశాం. పీఠి. ౩౩.

తమ్మినంటు = పద్మబాంధవుఁడు, సూర్యుఁడు.

గీ. ... గాడుపుకుఱ్ఱవాఁ డవ్వాలు నడుమఁ,
బట్టుకొని కిన్క మోఁకాలఁ బెట్టి విఱిచె,
నందులకుఁ జాల రక్కసుఁ డలిగి తమ్మినం
టుకొమరుని సొమ్మగొనంగ నడఁచె. అచ్చ.
రా. యు. ౨౫౨.

జ: నంటుకత్తె, నంటుకాఁడు.

నంటుకత్తె. విణ. (నంటు + కత్తె.) ప్రియురాలు.

గీ. నంటుకత్తెలు తమపయనంబు సమ్మతించ
[illegible] చెప్పుకొంచు మించి, దుక్కళపు

నల్లమందులయొంటికాండ్రు. కువల. ౨. ౧౧౪.

నంటుకాఁడు. విణ. (నంటు + కాఁడు.) ప్రియుఁడు, వలపుకాఁడు.

సీ. మేనకాంగననంటుకాని మెత్తుర దేమొ సృష్టికిఁ బ్రతిసృష్టి సేయు టురుదె. శుక. ౩. ౨౩.

నండుఁడు. సం. వి. అ. పుం. నటుఁడు. (వై. ని.)

నండ్రకాయ. వి. (త. నండు.) ఎండ్రకాయ. (బ్రౌ.)

నంత. సం. విణ. (ఋ. త్రి. ఋ.) ౧. నమస్కరించువాఁడు. ౨. వంగువాఁడు.

నంతవ్యుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నమస్కరింపఁదగినవాఁడు. ౨. పూజింపఁదగినవాఁడు.

నంద. సం. వి. ఆ. స్త్రీ. ౧. అలింజరము, మృణ్మయపాత్రము. (కుండ మొ. కాఁగు మొ. అనికొందఱు.) ౨. సంపద, కలిమి. ౩. పాడ్యమి, షష్ఠి ఏకాదశి అనుతిథులలో ఏదేని ఒకటి. (ఇవి ఆనందకర మగుతిథులు.) ౪. ననాంద, మగని సోదరి, ఆఁడుబిడ్డ. ౫. దుర్గామూర్తిభేదము. ౬. ఆనందము.

నందంతి. సం. వి. ఈ. స్త్రీ. ౧. కూఁతురు. (విల్యమ్సు.) ౨. సఖీజనము. (కే. ని.)

నందంతుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) సంతోషపెట్టువాఁడు, ఆనందింపఁజేయువాఁడు. వి. అ. పుం. ౧. కొడుకు. ౨. స్నేహితుఁడు. ౩. రాజు. (విల్యమ్సు.)

నందకము. సం. విణ. (అ. దికా. అ.) ౧. సంతోషించునది, ఆనందించునది. ౨. సంతోషపెట్టునది, ఆనందింపఁజేయునది. వి. అ. పుం. ౧. విష్ణుఖడ్గము. ౨. కప్ప. ౩. ఖడ్గము, కత్తి. ౪. ఆనందము.

నందకి. సం. వి. ఇ. పుం. పిప్పలి ✱. న్. పుం. విష్ణువు.

నందగోపిత. సం. వి. ఆ. స్త్రీ. రాస్న, సన్న రాష్ట్రము ✱.

నందన. సం. వి. ఆ. స్త్రీ. కూఁతురు. అ. పుం. ఒకానొకసంవత్సరము.

నందనజము. సం. వి. అ. న - నందనవనమున పుట్టినది - హరిచందనము ✱.

నందనమాల. సం. వి. ఆ. స్త్రీ. కృష్ణప్రీతికర మగుమాలాభేదము.

నందనము. సం. విణ. (అ. ఆ. అ.) - హర్షకము - ౧. సంతోషపెట్టునది. ౨. సంతోషించునది. (అ. ఈ. అ.) సంతోషసాధనమైనది. వి. అ. న. ౧. ఇంద్రునియుద్యానవనము. ౨. ఉద్యానవనము. ౩. ఆనందించుట, సంతోషించుట; ఆనందము. పుం. ౧. కప్ప. ౨. యజ్ఞములందు హవిస్సును కలియఁబెట్టుటకు ఉపయోగించెడుకత్తివలెనుండుసాధనవిశేషము. (వై. ని.)

నందనుఁడు. సం. వి. అ. పుం -సంతోషమును కలిగించువాఁడు - కొడుకు.

నందపాలుఁడు. సం. వి. అ. పుం. వరుణుఁడు.

నందము. సం. వి. అ. పుం. ౧. ఆనందము, హర్షము. ౨. తొమ్మిది అనుసంఖ్య. ౩. పదునొకండంగుళములకొలఁది కలవేణువిశేషము, ఒకవిధ మైనపిల్లఁగ్రోవి. ౪. కప్ప. ౫. కుబేరుని నవనిధులలో నొకటి. (కల్ప.) ౬. ఒకానొక మృదంగము. ౭. క్రౌంచద్వీపమున కలఒకానొక వర్షపర్వతము.

నందయంతి. సం. వి. ఈ. స్త్రీ. ౧. పార్వతీదేవి. ౨. బంగారము. ౩. సుఖము. (కే. ని.)

నందయంతుఁడు. సం. వి. అ. పుం. ౧. పుత్త్రుఁడు. ౨. రాజు. (కే. ని.)

http://telugufthesis.com

నంది. సం. విణ. (న్. నీ. న్.) ౧. ఆనందించువాఁడు. ౨. ఆనందింపఁజేయువాఁడు. వి. న్. పుం. ౧. కొడుకు. ౨. (నాటక.) నాందీశ్లోకములను చదువువాఁడు. ౩. నందికేశ్వరుఁడు. ౪. శివునివృషభము. ౫. మఱ్ఱి!. ౬. గర్దభాండము, కలుజువ్వి!. ౭. పుం. స్త్రీ. ఆనందము. పుం. ౧. నందికేశ్వరుఁడు. ౨. హావము, మినుము!. పుం. న. ద్యూతాంగము. ఈ. స్త్రీ. సుగంధివృక్షభేదము, నందివృక్షము.

నందించు. సం. అ. క్రి. ఆనందించు, సంతోషించు.

క. అందఱు హరిదెసఁ బ్రణయు, స్యందిమనో
జ్ఞులును లబ్ధసంతానలునై, నందించిరి హరి
మహిమల, చందము నజునకును బొగడ
శక్యమె బుద్ధిన్. హరి. ఉ. ౪. ౨౫౫.

మ... తోడిపపత్నులం గని మదిన్ నందింప
కాసక్తితోన్. భా. రా. కిష్కిం. ౨౪౩.

నందిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. ఇంద్రునిక్రీడావనము. ౨. మణికము, ముంత. ౩. ననాంద, మగనిసోదరి, ఆఁడుబిడ్డ. ౪. పాడ్యమి షష్ఠి ఏకాదశి తిథులలో నొకటి.

నందికము. సం. వి. అ. పుం. ౧. ఆనందము. ౨. ఆలింజరము, ముంత. ౩. నంది!.

నందికుఁడు. సం. వి. అ. పుం. శివపార్శ్వచరుఁ డగు సేవకుఁడు.

నందికేశ్వరుఁడు. సం. వి. అ. పుం. శివునిపార్శ్వచరుఁ డగుసేవకుఁడు, నంది.

ఇట్లే: నందికేశుఁడు.

నందిగ్రామము. సం. వి. అ. పుం. రాముఁడు వనవాసమునఁ కేగియున్నపుడు భరతుఁడు వసించియుండిన గ్రామము.

నందిఘోషము. సం. వి. అ. పుం. ఆనందదాయకమగుధ్వని కలది - అర్జునునిరథము. [illegible]

నందితరువు. సం. వి. ఉ. పుం. ధవవృక్షము.

నందితూర్యము. సం. వి. అ. పుం. ఒకానొక మంగళవాద్యము.

నందిని. సం. వి. ఈ. స్త్రీ. ౧. కూఁతురు. ౨. ననాంద, ఆఁడుబిడ్డ. ౩. వ్యాడి యనువ్యాకరణకర్తయొక్కతల్లి. ౪. కామధేనువుకూఁతురు. ౫. రేణుక యనుగంధద్రవ్యము!. ౬. గంగ. ౭. దుర్గ. ౮. కరక!. ౯. సన్నయేలకి!. ౧౦. వాస్తుభూతలము, నివేశనస్థలము. (కే. ని.)

నందివర్ధనము. సం. వి. అ. పుం. ౧. పక్షాంతము. (అమావాస్య, పూర్ణిమ.) ౨. స్వర్గము. ౩. నంద్యావర్తము, ఒకానొకపూలచెట్టు. (దీనిపూవులు శివప్రీతికరములు.)

సీ. బొండుమల్లె లశోకములు మంకెనలు నంది
వర్ధనములు విరవాదివిరులు. ఉ. రా. ౩. ౨౦౧.

మ... కల్గుం గదా నందివర్ధనముల్ గల్గుశివాల
యంబునను... అటంచుఁ బల్కు... పుష్ప
లీలావధూజనముల్ వేడుకకాండ్రతో ...
సానందో. ౩. ౫౬.

నందివర్ధనుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) సంతోషమును వృద్ధిపఱచువాఁడు. వి. అ. పుం. ౧. శివుఁడు. ౨. మిత్త్రుఁడు. ౩. పుత్రుఁడు.

నందివృక్షము. సం. వి. అ. పుం. ౧. కొంకణదేశప్రసిద్ధ మగువృక్షవిశేషము, అశ్వత్థాకారము కలిగి పాలు కాఱుఒకానొకచెట్టు. ౨. అజశృంగీవృక్షము, జుట్టుపు!.

నందీముఖి. సం. వి. ఈ. స్త్రీ. గాఢనిద్ర. (వై. ని.)

నందీసరస్సు. సం. వి. స్. న. ఇంద్రునిసరస్సు. (కల్ప.)

నందుఁడు. సం. వి. అ. పుం. ౧. విష్ణువు, పరమేశ్వరుఁడు. ౨. కృష్ణుని పెంచినతండ్రి. ౩. పాటలీపుత్రమును పాలించిన ప్రభువులలో

ఒకఁడు, నందవంశమునకు కూటస్థుఁడు.

నంద్యావర్తము. సం. వి. అ. పుం, న. పడమటఁ దక్క తక్కినమూఁడుదిక్కులను వాకిళ్లు కలగృహము. పుం. నందివర్ధనము, తగరము.

నంబి. వి. (క. త. నంబి.) ౧. భగవంతుఁడు.

చ. ఇతరులు నీకు నీడె మతి యాధృతి నీస్తు
తి నీబు తేరిత,స్థితగతి నీమురారిపదసేవనజీ
వనవన్నతిక్ సమాదృతకలగానసింధులహరీ
ప్లవనప్లవభావభాగురు, శ్రుతితతబద్ధతుంబికిఁ
గురుంగుడినంబికృపావలంబికిన్. ఆము. ౬.
౪౯.

౨. (దేవుని) భక్తుఁడు, దాసుఁడు.

ఉ. నంబి శివార్థము న్ననుసమిక శంక యొకిం
తయేని చిత్తంబునయందు లేక వనితామణి
యూరువు దాపుఁజేసి తీక్ష్ణం బగుకత్తిమో
ప మెడఁగ్రక్కునఁ ద్రెవ్వనమళ్ళివాయమం,
త్రంబుఁ బఠించుచుండెను పిరాలుశిరంబు
వసుంధరాస్థలిన్. హర. ౨. ౧౧౩.

౩. విష్ణుపూజకుఁడు; వైఖానసుఁడు, వైఖానససూత్రానుసారముగ విష్ణ్వాలయమున పూజ చేయువాఁడు.

ఆ. పద్మనయనుఁ డతనిపయనంబుఁ దూఁగింపు,
మనుచు నంబితోడ నానతిచ్చె. ఆము. ౨.
౭౪.

ద్వి. నంబి దగ్గఱఁ బిల్చి నాదుభక్తుండు, పంబిన
యాఁకట బడలి యున్నాఁడు. ద్వి. పరమ.
౩. ౫౩౪ పా.

క. అని నంబి నారసింహుం, డను వొప్పఁగ
నిట్లు చెప్ప నాతంబళివీరన యావలికథ
లెప్పఁగ, వినయంబునఁ జెప్పు మనుచు వెస
వేఁడుటయున్. చంద్ర. వి. ౧. ౧౦౦.

౪. శివార్చకుఁడు, దేవలుఁడు.

గీ. నీరుపందిరిచెంత గన్నె[illegible]
జించుక్రొత్తకాణాచిఁదంబి, పొంత నించిన
దారువిభూతిపాత్ర, మమరఁ గనుపట్టె నచ
టి విఘ్నాధినేత. శుక. ౩. ౪౪౨.

గీ...తమ్మలి యనఁ, దంబళి యనఁగ నంబి నాఁ
డనఁబరుచుండు, దేవలునిపేరు ...ఆం. భా.
౨. ౨౭౪.

సా: నంబిపెట్టినదే ప్రసాదము.

జ: నంబెరుమాళ్లు.

నంబెరుమాళ్లు. వి. బ. (నంబి + పెరుమాళ్లు - నమ్ + పెరుమాళ్లు అని శ. ర.) శ్రీరంగనాయకులు.

ఉ. నంబెరుమాళ్లు చిత్తమొకనాఁడు ప్రసన్న
తఁ జేసి...మాయతిచంద్రుఁ బోల లోకము
లలోఁ గలండె యుపకారుఁ డటంచుఁ దలం
చి వేడ్కతోన్. చమ.౧.౧౩. (భక్తరక్ష
కుఁడు అని భావము.)

నంష్ట. సం = నశిత.

నకనక. వి. ౧. ఆఁకలితో నున్నపుడు కడుపులో కలుగుబాధ కనుకరణము. (చూ. నకనకఁబడు.)

౨. కృశత్వము, కార్శ్యము.

వ... ఇప్పపూమొగ్గలం బోనిబుగ్గలం దగ్గలిక
నూపుకమ్మపంజుల వజ్రపుంజకచకలనకనకలు
వీడుకొని...మనుచ. ౩. ౨౭.

౩. అలయిక, బడలిక.

గీ. ఉదరగతపద్మనాభతల్పోరగేంద్రజనితపూ
త్క్రియలో నాఁగ నినుమడించె, నొడ
లియలసత నకనక లొదవఁ గొదలు, బెట్టుని
ట్టూర్పు లాచంద్రబింబముఖికి. రామా.
౩. ౯౦.

విణ. ౧. కృశము, సన్నమైనది.

చ. ఒకయెడు గెత్తి జంగ యిడ నూరుధుమల్
దలచూపఁ దీవ యం,దుకొవ విగుడ్పుట
[illegible] చూడ్కిచూఁజగా,

నకనకకొను సాఁగి నతిసాక్షి జయల్పడ నీవి
జాఱ...సుదతిమణి చేరుకఁ గోసెఁ గ్రొవ్వి
రుల్. కవిక. ౬. ౭౪.

సీ. ఒకవిలాసిని నకనక నైనకొను గంపించఁగ
నంటె సంపెంగసూనె. వరాహ. ౪. ౧౨౪.

క. నకనకనినడుము నక్కాల, చకచకల వెలార్చు
తొడలచక్కన తొగలఁన్, వికవిక నగు తెలి
కన్నులు, వికచకమలవదన కొనరె వేడుక
మీఱన్. ప్రబంధ. ౪౯౦.

౨. కలఁతనొందినది, వ్యాకులపడినది.

క. ఒకమొగము గాక దివిజులు, తికమకగొని
వైరు లెల్ల దీకొనఁ దమ్ముం, బికపిక లై నక
నక లై, లుకలుకఁ బరువెత్తి రోడి లోఁగొను
భీతిన్. భాగ. ౬. ౨౭౫.

౩. బడలినది, అలసినది.

వ. ... పువ్వుల రువ్వుచుఁ గ్రొవ్వుల నవ్వుచు
వికవిక నగుచు నకనక నగుచుఁ తలతల మ
నుచుఁ గొలకొల మనుచు ... విహరించిరి
...రా. వి. ౩. ౧౧౪.

౪. మంద మైనది.

సీ. నకనక లైననెన్నడలయొక్కులతాంగి చా
క్కుపుఁజెంగల్వసురటి విసరె. ప్రబోధ.
౫. ౫౯.

జః నకనకఁబడు, నకనకలాడు, నకనకలుగుడుచు.

నకనకఁబడు. అ. క్రి. (√నకనక.) ఆఁకలిచే బా
ధపడు, వాడు, కృశించు.

క. ... కుక్కపడుపు వెనుకరున్, జడిసెఁ గబ
ళింప నొల్లక, కడుపులు నకనకఁబడంగఁ గొ
రవముఖ్యా. భార. శాం. ౩. ౫౦౭.

చ. కడుపు మహాక్షుధ న్నకనకం బడ ...
ఆము. ౬. ౫౨.

వ...పద నగ్గలించి కూయుచుం గడుపు నక
నకంబడం గనుకట్టుతోడ మోములు మలం
చుచు...మనుచ. ౪. ౨౩.

నకనకలాడు. అ. క్రి. (నకనకలు + ఆడు.) ౧.
ఆఁకలిచే బాధపడు.

(వ్యవ.) ఆపేదవానికడుపు నకనకలాడుచున్నది.

౨. కృశమగు.

ద్వి. నకనకలాడు నెన్నడుముపైఁ జికిలి, పికిలి
పూదండ తుంపెసలాడుచుండ. అ. మ. క.
౧. ౪౩ పా. ౨ పం.

నకనకలుగుడుచు. అ. క్రి. (నకనకలు + కుడు
చు.) నలఁగు ; అలయు.

సీ. నడుము లేఁదీవియ నకనకల్గుడువ నింపువఁ
దగుమోపులు మోసీ మోసి. కళా. ౪. ౭౬.

నకాసి(సీ). విణ. (హిం. నకాశీ.) నకిషీపని చేసినది.

చ. సకినెలపట్టిమంచమునఁ జాయన కాసితివాసి
పై...హంస. ౧. ౬౯.

మ...బాలారత్నముం దాను గో,ల్యునకు న్వ
చ్చి కడాని రేకుపని బెళ్కుల్గుల్కు ప్రాఁగెం
పుతళ్కునకాసీపనిపీఁటపైఁ జెలువుతోఁ
గూర్చుండి పిల్పించఁగన్. సత్య. సాం. ౪. ౯.

నకిషీ. వి. (హిం. నక్శీ.) చెక్కడపుఁబని.

చ... బలరిపురత్నపుంబెళుకు భాసిలు మేలుక
డానిబంగరున్, దళుకులకోలపట్టియలఁ దా
ర్కొను క్రొంజిగిపట్టుపట్టె సం, ధిలు సెఱ
నేఁత వింతనకిషీ గలమంచము మించుమం
చి చెం,గలువలపాన్పుపై నృపశిఖామణినం
దనుఁ డుండునంతటన్. ఇందు. ౬. ౧౨౬.

నకీబు. వి. వేత్రధరుఁడు, చోపుదారుఁడు.

సీ. మిన్నుముట్టినప్రాఁతమినుకునకీబులహుంకృతి
దిగ్భిత్తు లురలి పడఁగ. వరాహ. ౧౦. ౫.

ఉ...రథంబు చాఁగు బళి యంచు నకీబులు మ్రో
య నెక్కెనన్. మనుచ. ౫. ౪౨.

క. పరతత్త్వరాజుముందటు, మొరయునకీబుల
విధాన మ్రోయుచు నుండెన్. వరాహ. ౯.
౨౨.

నకుట(క)ము. సం. వి. అ. న. నాసిక, ముక్కు. (వై. ని.)

నకులము. సం. వి. అ. పుం. ముంగి.

నకులాంధత. సం. వి. ఆ. స్త్రీ. దృష్టివికారము, నేత్రరోగభేదము.

నకులాఢ్యా. సం. వి. ఆ. స్త్రీ. గంధనాకులి, సర్పాక్షి‡.

నకులి. సం. వి. ఈ. స్త్రీ. ౧. ఆఁడుముంగి. ౨. కుక్కుటి, కోడిపెట్ట. ౩. జటామాంసి‡. ౪. శంఖిని‡. ౫. కుంకుమపువ్వు‡.

నకులుఁడు. సం. వి. అ. పుం. ౧. పాండురాజునకు మాద్రియందు అశ్వినీదేవతలవలన పుట్టినకవలలో నొకఁడు, పాండవులలో నాల్గవవాఁడు. ౨. కొడుకు. ౩. శివుఁడు.

నకులేష్ట. సం. వి. ఆ. స్త్రీ. సర్పాక్షి‡.

నకూబారుఁడు. సం. వి. అ. పుం. దేవరుఁడు, భర్తృసోదరుఁడు, మగనితోఁబుట్టినవాఁడు.
విశే. (అ. ఆ. అ.) నిరాశ్రయుఁడు. (కే. ని.)

నకేర=నక్కెర. వి. రక్తోర్వారువు, ఎఱ్ఱదోస‡. (దీనిపండ్లు జేనెఁడుపొడుగున ఎఱ్ఱగ నుండును.)

సీ. నకేరపండులవన్నెఁ బకపకనగుచును దా
డింబకాంతిని దాగడించి. రత్న. (చి.ని.)

నక్క. వి. (√నక్కు -క. నక్కె. త. నక్కణ్.) జంబుకము.

సీ. నేను బకంబను నేను గర్కటకంబ నే
నచ్ఛభల్లంబ నేను నక్క. భీమ. ౪. ౩౩.

సీ. సుడిగాడ్పు తేరినల్చుట్టుఁ జుట్టలువెట్ట గడిఁ
దిమంటలు వెళ్లఁగ్రక్క నక్క. ఉ. రా. ౬. ౨౩౫.

విశే. చిన్నది.

ఉదా:-నక్కదోస, నక్కవిరిగి మొ. (శ. ర.)

కలనినక్క = యుద్ధరంగమున నున్న జంబుకము. (ఇది ఎల్లప్పుడు మనుష్యులచావే కోరుచుండును.)

గీ. కలనినక్కైన యధికారి గలనృపతికి, నేమి
దీవులు గొన్న సమృద్ధి లేదు. ఆము. ౪. ౨౩౪. (అశుభమును గోరువాఁడు అని భావము.)

కొంకనక్క = క్షుద్రజంబుకము.

గీ...కొంకనక్క యనఁగ, క్షుద్రజంబుక మంచు
నెంచు కొనఁ దగును. ఆం. భా. ౨. ౯౩.

ముడి దిన్న నక్క = తుదివఱకు విడువక బాధించువాఁడు.

ద్వి. గడుసు తుంటరి జోగి గ్రక్కనముడుము,
ముడిదిన్న నక్క ముమ్మోటు పిసాళి. ద్వి. హరిశ్చ. ఉ. ౬౫౦ పం.

నక్కను త్రొక్కి వచ్చినవాఁడు = అప్రయత్నముగ ఎక్కువలాభమును పొందినవాఁడు.

సా. నక్క ఒకచోట ఊల వేసి మఱియొక చోట గారికల్యాణము పాడునా = నీచుఁడొకచోట అకార్యమును మఱియొకచోట సుకార్యమును జేయఁడు.

నక్కను గన్నవాఁడెల్ల వేఁటకాఁ డనునట్లు.

ఆ. ఒక్కనక్క వల గతుక్కనఁ గొఱికి తా,
నవలఁ జనఁగ వెంటఁ దవిలె బలము, వసుధ
నక్కఁ గన్నవాఁ డెల్ల వేఁటకాఁ, డనెడు
వార్త నిక్క మయ్యె ననఁగ. శుక. ౧. ౧౪౪.

నక్క ముదిరి వరడయినట్లు.

నక్క పుట్టి నాల్గువారములు కాలేదు, నే నెన్నఁడు నింత గాలివాన యెఱుఁగ నన్నది.

నక్క యెక్కడ నాకలోక మెక్కడ. (అలభ్యమైనవస్తువు నాసించునపు డీలోకోక్తిని వాడుదురు.) నక్క రేలకాయ తినునట్లు. (రేలకాయ తినుటచే నక్కకు కడుపునొప్పివచ్చును. ఐనను నొప్పి తగ్గగనే నక్క మరల దానినే తినునట్లు.)

నక్కవినయము = కపటవినయము.

నక్కకొమ్ము. వి. ఒకవిధ మైన వన మూలిక. (నక్క + కొమ్ము.)

ఆ. ఒక్క యెలుకు ఱేఁడు నక్కకొమ్మును నిచ్చె,
గోరజంబు జున్నుఁ జాఱపప్పు...కాను కిచ్చి
కరయుగంబు మొగిచి. మనుచ. ౪. ౧౪.

నక్కచిక్కులమారి. విణ. (√నక్క.)-నక్కచిక్కులు కలవాఁడు - దుష్టుఁడు; దుష్టురాలు.

సీ. నక్కచిక్కులమారి పెక్కుకురూపి దూబర
దిండి బొంకులఖాన మొండి. చెన్నబ. ౨. ౨౪.

నక్కజిత్తులు. వి. బ. (√నక్క.) మోసములు. (వ్రా.)

నక్కతోఁక. వి. (√నక్క.) ౧. జంబుకపుచ్ఛము. ౨. నక్కతోఁకవలె నుండుతృణవిశేషము, క్రోష్టువిన్న †.

చ. గునుగును పొంటి బిప్పరయు గోఁగడ యూ
దర నక్కతోఁకయున్. ప్రబంధ. ౨౦౦.

గీ. జంబు నూదర తుంగ వెఱ్జంబు పెద్ద, తుంగ
భోజవతీ నక్కతోఁకవిటిచి. హంస. ౫. ౪౪.

నక్కతోఁకకసవు. వి. (√నక్క.) సింహపుచ్ఛి. (దీనిని కొందఱు నక్కతోఁకపొన్న అందురు. అని శ. ర.)

నక్కతోఁకపొన్న. వి. (√నక్క.) నేలపొన్న †.

సీ. ... నేలపొన్న, నా నక్కతోఁకపొన్న
న ... రూఢి కెక్కు. ఆం. భా. ౨. ౫౫.

నక్కతోఁకబియ్యము. వి. (√నక్క.) ధాన్యవిశేషము. (శ. ర.)

నక్కదోస. వి. (√నక్క.) క్షుద్రోర్వారుకము, చిన్నదోస †.

సీ. ...నక్క, దోస యనంగ క్షుద్రోర్వారుకము
మీఱు...ఆం. భా. ౨.

నక్కసరము. వి. (√నక్క.) ఒకదినుసువేరు. (శ. ర.)

నక్కనేరెడు. వి. (√నక్క.) కాకినేరెడు †. (శ. ర.)

నక్కపోతు. వి. (√నక్క.) మగనక్క.

క. కొలఁది యెఱుంగక కృష్ణులఁ, గలన గెలుతు
ననియె దీవు గంటిమె సింగంబుల నెత్తి
సైనను నే, పొలమున నేనియును నక్కపో
తు గెలువఁగన్. భార. కర్ణ. ౨. ౩౫.

(చి. ని, కరాళి ప్రతిపా. నక్కపోరి అనియు ద్రి.)

నక్కమోరు. వి. (√నక్క.) కుదురనికంతి.

సీ. మందుమాఁ కిడి గండమాల మాన్పఁ గలండె
చక్కఁజేయఁ గలండె నక్కమోరు. రామ
లిం. ౭౩.

(వ్యవ.) పశువులకు నక్కమోరు దిగినది.

నక్కరేను. వి. (√నక్క.) లకుచము, గజనిమ్మ †.

గీ. ...లకుచాఖ్య కమ్మరే ననఁగ నక్క, రే ననఁగ
వెలయును...ఆం. భా. ౨. ౪౫.

నక్కవిరిగి. వి. (√నక్క.) శేలుభేదము, క్షుద్రశేలువు †.

సీ. క్షుద్రశేల్వాఖ్య యగును నక్కవిరిగి నా
... ఆం. భా. ౨. ౪౫.

నక్కిళ్లు. వి. (త. నక్కల్ • నక్కు + కీళ్ళు.) ప్రక్కపండ్లకీళ్ళు. (శ. ర.) అంకిళ్లు, దౌడకీళ్లు. (చూ. నక్కిళ్లుపడు.)

నక్కిళ్లువ(ప)డు. అ. క్రి. (నక్కిళ్లు + పడు.) దౌడకీళ్లు కదలకుండు; నిరుత్తరుఁ డగు.

ద్వి. ఉక్కఱి స్రుక్కి యయ్యార్యపు లుడిగి,
నక్కిళ్లు వడి గ్రుక్కుమి క్కనలేక. బస.
పు. ౬. ౯౭౫. పం.

సీ...ధరణీశ రాజులా ధరణిసురులా.

ఆ. యెక్కుడనిన వినియు నక్కిళ్లుపడి యున్న,
[illegible]...భార. అను. ౫. ౩౪౫.

http://telugthesis.com

నక్కు. అ. క్రి. (క. నక్కు. త. నక్కు.) ఒదుఁగు, డాఁగు.

ఉ. నాలితనంబు నేర్చుకొని నక్కుచు నక్కుచు వాడవాడ వేలాలవలీలతావలికెలంకుల నుండిటు వచ్చి వచ్చి దం,భోళియుఁ బోలె మీఁదఁ బడిపోయెను...రామా. ౭. ౪౭.

శా. మైనాకాద్రికిఁ జెల్లునే యకట యాత్మప్రాణసంరక్షయేలా నక్కెన్ జలరాశిలో ...మల్ల. నీతి. ౨౭.

ఆ. అంతఁ బ్రొద్దు వుచ్చి యంధకారంబులోఁ, బొన్న యెక్కి నక్కి పొంచి మించ. ద్వా. ౧౧. ౫౧. శివధ. ౫. ౧౨.

వి. ౧. కట్ట మొ. వానియతుకు.

(వ్యవ.) ఇది నక్కుదూలము. (శ. ర.)

౨. (బంగారపు) బిళ్ల; ఖండము, ముక్క.

ద్వి. వేడుక మదిఁ దులుకాడ వేయేసి, మాడల యెత్తుగాఁ గూడ ఖండించి, యున్న జంగమకోటి కొక్కొక్క నక్కు, చెన్నగా నర్పణ సేసి మ్రొక్కుడును. బస. పు. ౫. ౩౦౩పం.

(స్తనవర్ణనము.) సీ. తలచూపి మోసులై త్రాసులై తళుకెక్కి నిక్కి నక్కులవలె నెరసి బెరసి. నరస. ౫. ౧౧౩.

గీ. చొక్కపుఁబసిండినక్కులఁ జెక్కుఁజెక్కు, లక్కలికికొప్పు నీలాంబుముక్కు ముక్కు, కనకగంధఫలీసారకంబు కంబు, కలితరేఖావిలాసమంగళము గళము. రామా. ౪. ౬౯. ప్రబంధ. ౪౯౦.

౩. బంగారు నఱుకఁగా నడుమ కనుపట్టెడినిగ్గు.

గీ. వన్నె హెచ్చినయట్టిక్రొంబసిఁడికడ్డి, కత్తిరించినతావునఁ గానిపించు, నిగ్గునఁ జేరు నక్కునా నెగడుచుండు. ఆం. భా. ౩. ౪౨.

ఆ. విన్నుచెన్ను దన్నుఁ గన్నియతేఁగొను, సోముగోము దోము భామమోము, నక్కు జెక్కుఁ జెక్కు నాఁతుకచెక్కులు, మించు నంచు మించు మెఱఁతమేను. చంద్రా. ౪. ౧౪౫.

ద్వి. అక్కజం బంద నందంద కడాని, నక్కులై వెడలంగ నక్కజం బండి. బస. పు. ౪. ౩౫౪ పం.

౪. నాఁగటికఱ్ఱు. (శ. ర.)

జః నక్క, నక్కకొమ్ము, నక్కచిక్కులమారి, నక్కజిత్తులు, నక్కతోఁక, నక్కతోఁకకసవు, నక్కతోఁకపొన్న, నక్కతోఁకబియ్యము, నక్కదోస, నక్కవరము, నక్కనేరేడు, నక్కపోతు, నక్కమోదు, నక్కరేను, నక్కవిరిగి, నక్కిళ్లు, నక్కిళ్లువసు, నక్కేఱు.

నక్కెర¹=నకెర. వి. ఎఱ్ఱదోస. (చి. ని.)

నక్కెర². వి. కంది, తొగరి †. (శ. ర.)

నక్కేఱు. వి. (నక్క+ఏఱు.) ఒకానొకచెట్టు. (శ. ర.)

నక్తంచరము. సం. విణ. (అ. ఈ. అ.) రాత్రియందు తిరుగునది. వి. అ. పుం. ౧. గ్రుడ్లగూబ. ౨. గుగ్గిలము †.

నక్తంచరుఁడు. సం. వి. అ. పుం. ౧. రాత్రించరుఁడు, రేద్రిమ్మరి, రాక్షసుఁడు. ౨. దొంగ.

నక్తంచారి. సం. వి. ఇ. పుం. = నక్తచారి.

నక్తంతనము. సం. విణ. (అ. ఈ. అ.) రాత్రియందలిది, రాత్రిది.

నక్తందినము. సం. వి. అ. న. రేయునుబవలును.

నక్తందివము. సం. అవ్య. రేయుంబవలు. (బ. నక్తందివములు = రేయుంబగళ్లు.)

దండ. ... సురూపప్రకాశుల్ మహాశక్తి నక్తందివంబుల్ ప్రవేశించి యున్నారు ... భోగినీదండకము.

నక్తకము. సం. వి. అ. పుం. ౧. చినిఁగినగుడ్డ. ౨. తుండుగుడ్డ. ౩. నల్లగ్రుడ్లగూబ. (వై. ని.)

నక్తచారి. సం. విణ. (న్.ణీ.న్.) రాత్రి తిరుగువాఁడు. వి. న్. పుం. ౧. గ్రుడ్లగూబ. ౨. పిల్లి. ౩. దొంగ. ౪. రాక్షసుఁడు.

నక్తభోజి. సం. విణ. (న్. నీ. న్.) రాత్రిభుజించువాఁడు; వ్రతార్థము పగలు తినక రాత్రులుమాత్రము తినువాఁడు.

నక్తమాలము. సం. వి. అ. పుం. కానుగు †.

నక్తము. సం. వి. అ. న. ౧. రాత్రి. ౨. వ్రతభేదము, రాత్రిమాత్రము భోజనముచేయునొక వ్రతము.

సీ. భానువారంబునఁ బ్రారంభ మొనరించి క్రమ
మున భానువారంబు లేడు, నక్తంబు నియతి
తో నడపి యేడవవారమున యథాశక్తి జాం
బూనదమున, రవిఁ జేసి రక్తవస్త్రద్వయం
బును జుట్టి ... వరాహ. ౧౨. ౫౫.

నక్తముఖము. సం. వి. అ. న. రజనీముఖము, సాయంకాలము.

నక్తవ్రతము. సం. వి. అ. న. ౧. రాత్రులు మాత్రమే భుజించువ్రతవిశేషము. ౨. రాత్రియం దాచరింపఁబడువ్రతము.

నక్రము. సం. వి. అ. పుం - భూమిమీఁద చరింపనిది - ౧. కుంభీరము, మొసలి. ౨. మకరరాశి. ౩. తేలుమణిచెట్టు. న. ౧. ద్వారబంధమునకు పైనుండు అడ్డుగమ్మి. ౨. నాసిక, ముక్కు.

నక్షత్రకంటకి. సం. వి. ఈ. స్త్రీ. అనాస †.

నక్షత్రకాంతివిస్తారము. సం. వి. అ పుం. ౧. నక్షత్రములకాంతియొక్క ఆధిక్యము. ౨. తెల్లయావనాళము, తెల్లజొన్న †.

నక్షత్రదర్శుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) నక్షత్రములు చూచువాఁడు. వి. అ. పుం. నక్షత్రఫలమును సూచించువాఁడు - గణకుఁడు.

నక్షత్రనేమి. సం. వి. ఇ. పుం. ౧ - నక్షత్రములకు నేమివంటివాఁడు - చంద్రుఁడు. ౨. ధ్రువనక్షత్రము. ౩. విష్ణువు. స్త్రీ. రేవతీనక్షత్రము. (వై. ని.)

నక్షత్రపంక్తి. సం. వి. ఇ. స్త్రీ. = నక్షత్రమాల. (ఇరువదియేడు పద్యములతోఁ గూర్పఁబడిన క్షుద్రప్రబంధవిశేషము.)

సీ. ... నక్షత్రపంక్తి యిరువదియు నేడు ...
అప్ప. ౧. ౧౩౪.

నక్షత్రపథము. సం. వి. అ. పుం. నక్షత్రమార్గము, ఆకాశము.

నక్షత్రపాఠకుఁడు. సం. వి. అ. పుం. జ్యోతిషికుఁడు; జోస్యుఁడు.

నక్షత్రమాల. సం. వి. ఆ. స్త్రీ. ౧. చుక్కలవరుస; అశ్విన్యాది నక్షత్రములపంక్తి. ౨. ఇరువదియేడుముత్యములు గ్రుచ్చినయొంటిపేటహారము. ౩. ఏనుఁగులకు వైచునొకవిధ మగుమాలిక. ౪. నక్షత్రపంక్తి, ఇరువదియేడు పద్యములతోఁ గూర్పఁబడినక్షుద్రప్రబంధవిశేషము.

నక్షత్రము. సం. వి. అ. న - నశింపనిది - ౧. అశ్విని మొ. రిక్కలు. (ఇవి ఇరువదియేడు. అశ్విని, భరణి, కృత్తిక, రోహిణి, మృగశిర, ఆర్ద్ర, పునర్వసు, పుష్యమి, ఆశ్లేష, మఘ, పుబ్బ, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, విశాఖ, అనూరాధ, జ్యేష్ఠ, మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ, శ్రవణము, ధనిష్ఠ, శతభిషము, పూర్వభాద్రపద, ఉత్తరభాద్రపద, రేవతి. అభిజిత్తు అనువేఱొకనక్షత్రము కలదు. చూ. అభిజిత్తు.) ౨. తార, చుక్క. ౩. ముత్యము. ౪. నక్షత్రమాల, ఇరువదియేడుముత్యముల సరము.

http://telugthesis.com

నక్షత్రయాజకుఁడు. సం. వి. అ. పుం. నక్షత్రదోషములకు శాంతి చేయించి దానివలన జీవించుబ్రాహ్మణుఁడు.

నక్షత్రయోని. సం. వి. ఇ. స్త్రీ. (జ్యోతి.) వధూవరుల నక్షత్రముల ననుసరించి వివాహాదులయానుకూల్యము తెలిపెడుయోనికూటము.

నక్షత్రవిద్య. సం. వి. ఆ. స్త్రీ. జ్యోతిషము.

నక్షత్రవీథి. సం. వి. ఇ. స్త్రీ. (జ్యోతి.) ఆకాశమున నక్షత్రవిశేషములచేత ఏర్పడినవీథి, ఛాయాపథము. (చూ. ఐరావతము.)

నక్షత్రశూలము. సం. వి. అ. పుం. -శూలతుల్య మగునక్షత్రము-పూర్వాదిదిక్కుల నుద్దేశించి ప్రయాణమందు నిషేధింపఁబడిననక్షత్రము.

నక్షత్రసూచకుఁడు. సం. వి. అ. పుం. శాస్త్రమెఱుఁగకయే జ్యోతిష్కుఁడ నని చెప్పుకొనువాఁడు.

శ్లో. తిథ్యుత్పత్తిం నజానంతి గ్రహాణాం నైవ
సాధనం, పరవాక్యేనవర్తంతే తేవై నక్షత్ర
సూచకాః. అవిదిత్వైవ యశ్శాస్త్రం దైవ
జ్ఞత్వం ప్రపద్యతే, స పంక్తిదూషకః పాపః
జ్ఞేయో నక్షత్రసూచకః. (వాచ.)

నక్షత్రసూచి. సం. వి. న్. పుం = నక్షత్రసూచకుఁడు.

నక్షత్రాకృతి. సం. వి. ఇ. పుం. తారతండులము, తెల్లజొన్న†. స్త్రీ. నక్షత్రములయాకారము.

నక్షత్రేశుఁడు. సం. వి. అ. పుం. చంద్రుఁడు.

నఖంపచము. సం. విణ. (అ. ఆ. అ.) గోరు కొచ్చునది.

నఖకర్తరి. సం. వి. ఈ. స్త్రీ. ఒకస్వరస్థాయి.
ద్వి...మతి దేశికారుమ సింధు, నలిగరుడాకాంతి నఖకర్తరియును, ...ఆది గా సాగయుం కాయములు...బస. పు. [illegible]

నఖకుట్టుఁడు. సం. వి. అ. పుం - గోళ్లుతీయువాఁడు - మంగలి.

నఖక్షతము. సం. వి. అ. న. గోరొత్తు, గోటినొక్కు.

నఖగుచ్ఛఫల. సం. వి. ఆ. స్త్రీ. నిష్పావభేదము, ఒకదినుసుఅనుము†.

నఖజాహము. సం. వి. అ. న. నఖమూలము, గోటిమొదలు.

నఖదారణము. సం. వి. అ. పుం-గోళ్లతో చీల్చునది- డేగ. న. ౧. గోళ్లను కత్తిరించుట. ౨. గోళ్లు కత్తిరించుమంగలిపనిముట్టు, గోరుగల్లు.

నఖనికృంతనము. సం. వి. అ. న. ౧. గోళ్లు కత్తిరించుమంగలిసాధనము, గోరుగల్లు. ౨. గోళ్లు కత్తిరించుట.

నఖనిష్పావము. సం. వి. అ. పుం. నఖఫలిని, ఒకదినుసుఅనుము†.

నఖన్యాసము. సం. వి. అ. పుం. నఖక్షతము, గోటినొక్కు.

శ్లో. 'అతిశస్త్రనఖన్యాసః' సం. రఘు. ౧౨. ౭౩.

నఖపదము. సం = నఖక్షతము.

నఖపర్ణి. సం. వి. ఈ. స్త్రీ. వృశ్చికాళి, తేలుమణి†.

నఖపుష్పి. సం. వి. ఈ. స్త్రీ. స్పృక్కు, పిక్కు అనుగంధద్రవ్యము†.

నఖఫలిని. సం. వి. ఈ. స్త్రీ. నఖనిష్పావము, ఒకజాతిఅనుము†.

నఖము. సం. వి. అ. పుం. న. ౧. -ఛిద్రములేనిది- గోరు. ౨. ఇరువది అనుసంఖ్య. పుం. భాగము, అంశము. న. ౧. గోటిచిప్ప. ౨. నఖమనుగంధద్రవ్యము†.

నఖముఖము. సం. వి. అ. న. నఖాగ్రము,

http://telugudthesis.com

కొనగోరు.

నఖముఖములు = ఎల్లదిక్కులు. (బ్రౌ, వా.)

(వ్యవ.) ఈయేఁడు తీర్థమునకు ప్రజలు నఖముఖములనుండియు వచ్చిరి.

,, శత్రువులు నఖముఖముల చెదరిపోయిరి.

నఖరంజని. సం. వి. ఈ. స్త్రీ. ౧- గోళ్లను రంజింపఁజేయునది - గోళ్లను కత్తిరించుపనిముట్టు, గోరుగల్లు. ౨. - గోళ్లను ఎఱ్ఱగా చేయునది - గోరంట ♣.

నఖరజని. సం. వి. ఈ. స్త్రీ. నఖరంజని, గోరంట ♣.

నఖరము. సం. వి. అ. పుం. న. ౧. నఖము, గోరు. ౨. ఆయుధవిశేషము.

నఖరాయుధము. సం. వి. అ. పుం. -నఖములే ఆయుధములుగా కలది- ౧. పులి. ౨. సింహము. ౩. కోడి. (రా. ని.)

నఖరాహ్వము. సం. వి. అ. పుం. కరవీరము, గన్నేరు ♣.

నఖలేఖ. సం. వి. ఆ. స్త్రీ. ౧. గోటితో గీసిన గీఁత. ౨. గోటిమీఁద చిత్రించినచిత్తరువు.

నఖలేఖకుఁడు. సం. విణ. (అ. ఖికా. అ.) గోళ్లమీఁద చిత్రించుట వృత్తిగా కలవాఁడు.

నఖవిష్కిరము. సం. వి. అ. పుం. -నఖములతో చీల్చునది- మాంసాహారి యగుపక్షి. (డేగ మొ.)

నఖవృక్షము. సం. వి. అ. పుం. నీలి ♣.

నఖవ్రణము. సం. అ. పుం. న. నఖక్షతము.

నఖశంఖము. సం. వి. అ. పుం. చిన్నకప్పచిప్ప, నత్తగుల్ల.

నఖాంకము. సం. వి. అ. పుం. ౧. నఖక్షతము, గోటినొక్కు. ౨. పులిగోరు ♣.

నఖాంగము. సం. వి. అ. పుం. నఖి యనుగంధద్రవ్యము ♣.

నఖాఘాతము. సం. వి. అ. పుం. నఖక్షతము.

నఖానఖి. సం. అవ్య. ఒకరి నొకరు గోళ్లతో గిల్లికొని చేయునట్టిపోరు.

నఖాలువు. సం. వి. ఉ. పుం. నీలి ♣.

నఖాళి. సం. వి. ఇ. పుం. ౧. క్షుద్రశంఖము, నత్తగుల్ల. ౨. నఖపంక్తి, గోటివరుస.

నఖాశి. సం. విణ. (న్. నీ. న్.) నఖములు తినునది. (కల్ప.) వి. న్. పుం. గ్రుడ్లగూబ.

నఖి. సం. విణ. (న్. నీ. న్.) ౧. పెద్దనఖములు కలది. ౨. ముండ్లు కలది. (చెట్టు మొ.) వి. న్. పుం. ౧. సింహము. ౨. పులి. ఈ. స్త్రీ. నఖమనుగంధద్రవ్యము ♣.

నఖోత్పాటని. సం. వి. ఈ. స్త్రీ. గోళ్లుతీయు సాధనము, గోరుగల్లు.

నగ. వి. (త. నగై.) ౧. భూషణము.

సీ. నారదుం డెన్నిచ్చె నగలు రత్నంబు లహల్య నీ కేయగ్రహార మిచ్చె. నృసింహశతకము. ౭౧.

సీ. నగ లేల మెయి నిండ నగ లేల విభుఁ డిట్లు దూరీకరించి హా తొలఁగినపుడు. కలు. శ. ౩౬.

౨. లోహపాత్రము. (శ. ర.) ౩. పొగాకు దూది మొదలగువానికంట్లపుమూట. (శ. ర.) ౪. సిద్దెలజోడు. (శ. ర.) ౫. బంగారు వెండి మొదలగువాని పరిమితివిశేషము. (ఇది కర్షము మాషము వంటిది.)

వ. (నా) గనబోయుండు నే ఇంచిన కిరీటము ౧. దీనియొత్తునగ అర వన్నె ౧౫. బె. శా. ౭౬౫.

౬. అంగీ. ౭. ఎద్దుమీఁదిబరువు. (చి. ని.)

౮. నగలు. గుళ్లు మండపములు మొ. కట్టడములకు తీర్చిన రాళ్లు. (బ్రౌ.)

నగజ. సం. వి. ఆ. స్త్రీ. పార్వతి.

నగజము. సం. విణ. (అ. ఆ. అ.) కొండలయందు పుట్టినది. వి. అ. పుం. ఏనుఁగు.

నగధరుఁడు. సం. వి. అ. పుం. విష్ణువు, గట్టుతాలుపు.

నగనందిని. సం. వి. ఈ. స్త్రీ. పర్వతపుత్త్రి, పార్వతి.

నగపతి. సం. వి. ఇ. పుం. ౧ - పర్వతరాజు - హిమవంతుఁడు. ౨ - ఓషధులకురాజు - చంద్రుఁడు.

నగభిత్తు. సం. విణ. (ద్) పర్వతములను బ్రద్దలుకొట్టువాఁడు. (రా.ని.) వి.పుం. ౧. ఇంద్రుఁడు. ౨. పర్వతములను పగులఁగొట్టుపనిముట్టు.

నగభూషణము. సం. వి. అ. పుం. హరితాళము, అరిదళము. (కే. ని.)

నగము. సం. వి. అ. పుం. - గమనము లేనిది- ౧. కొండ. ౨. ఏడు అనుసంఖ్య. ౩. చెట్టు. ౪-పన్నగము-పాదములతో నడువనిది- పాము. (ఆ. ని.) ౫. కస్తురి. (వై. ని.)

నగరంధ్రకరుఁడు. సం. వి. అ. పుం. క్రౌంచదారణుఁడు, కుమారస్వామి.

నగరకీర్తనము. సం. వి. అ. న. నగరమందు తిరుగుచు చేయుభగవన్నామసంకీర్తనము.
ఇట్లే: నగరసంకీర్తనము.

నగరఘాతము. సం. వి. అ. పుం- పట్టనమును నశింపఁజేయునది- ఏనుఁగు.

నగరమార్గము. సం. వి. అ. పుం. రాజమార్గము, నగరమున రథాదులు పోవుటకుఁ దగిన పెద్దబాట.

నగరము. సం. వి. అ. న. - కొండలవలె నుండు పెద్దమేడలు కలది - పట్టనము, పురము. (వ్యతి. గ్రామము.)

నగరస్థుఁడు. సం. వి. అ. పుం. పట్టనవాసి, పౌరుఁడు, నాగరుఁడు. (వ్యతి. గ్రామస్థుఁడు.)

నగరాధ్యక్షుఁడు. సం. వి. అ. పుం. ౧. నగరరక్షణకొఱకు రాజనియుక్తుఁడగుఅధికారి. ౨. పెద్దతలారి.
ఇట్లే: నగరాధికృతుఁడు, నగరాధిపుఁడు.

నగరాలు. వి. బ. (√నగరు.) ౧. పౌరులు.
ఉ...దొంగచేరానకుఁ బాలుపడ్డ నగరా నగరాలు దురాత్మ నావృషఁగా. వేం.పంచ. ౧. ౪౧౧.
౨. ఆంధ్రదేశమందలిశూద్రులలో నొకతెగవారు. (వా.)

నగరి. సం. వి. ఈ. స్త్రీ. నగరము.

నగరీబకము. సం. వి. అ. పుం. కాకి.

నగరు=నవరు. వి. దే. (బ. నగరులు, నగర్లు,నగళులు,నగళ్లు.) ౧.అంతఃపురము; రాజభవనము.
గీ.కమలనాభుండు కక్ష్యాంతరములు గడచి, యలబలము లేనినగరిల్ల నరసి చూచి. పారి. ౧. ౧౦౫.
గీ. నీనగరు పోతుటీఁగకు నిలువ రాని, దయ్యె వెల్లాటకత్తె వీ పాటు యరిది.శుక.౧.౨౨౪.
గీ. నట్టువొజ్జనై మెలఁగుదు నగళులందు, నిత్తణనైపథ్యవిధులకు నేర్తు నధిప. భార.విరా. ౧. ౧౪౨.
(చంద్రుఁడు.) క. ముల్లోకంబుల జనములు, తోళ్లఁ రోఁకండ్లఁబాడ రోయక మతియుఁ, వెల్లివిరిగాఁగఁ దిరిగి న్నగళ్లకు నయగారి నెలఁతుకం గొనిపోయెఁ.వరాహ.౪. ౨౨.
ద్వి. నగరివాకిట సమున్నతి రథంబు డిగ్గి, వెంగి చెడి తాను దమ్ముఁడు శూన్య మైన్వయంతఃపురమున కరుగ...రం.రా.అయో.౧.౨౫౬. పం,

క. మంతుల శాంధవఘటస్యామంతుల సౌశ్రీ
తుల నిలిపి మహిశాంతు నిశా,కాంతమణి
కాంతికందళి,కాంతం బగునొక్కెడ దొరనగర
విడియించెన్. మనుచ. ౫. ౫౪.

౨. సభాగృహము, కొలువుకూటము.

క. తెలుపు లగుచీరలును బూం,తలఁ బువ్వుల
నొప్పి రాజతనయానుగుణో,జ్జ్వలమాననీయ
వేషము, లలవడఁ గూడుకొని నగరి కరిగిరి
ప్రీతిన్. భార. విరా. ౫. ౩౧౫.

క. నీనడకలు గంటిఁ గదే, కానీ నే నగరఁ జెప్పి
కారించెద ని, న్నే నంచు...శుక. ౩. ౩౫౬.

౩. గుడి, దేవగృహము.

గీ. నగరితోఁ గూడ సేకామ్రనాథు మించెఁ,
గంచిఁ దెప్పలఁ దేల్చె నకాలవృష్టి. హర.
౨. ౨౨.

వ...అత్తిరుపతి సొచ్చి యచ్చక్రధరునగరిమో
సల నిలుచుటయు...ఆము. ౪. ౩౫.

నగరివారు=ప్రభువువారు.

ఉ...వా,పిన్నతనం బాకల్లచెవిఁ బెట్టకు పెట్టిన
సిగ్గునోవు నా, వన్నియ సన్నమా నగరివా
రికి దండుగఁ బెట్ట నిమ్మగుణ్. వేం. పంచ.
౪. ౭౧౧.

గీ. జంగమార్చనలకును ... నగరివారి, ప్రాపుఁ
గలిగినవారికి...కొదువ వడకుండ కుండ లా
కుమ్మరిచ్చు. హంస. ౫. ౧౪. (బ్రా.పా.)

లోపలినగరు = అంతఃపురము, అభ్యంతరగృ
హము.

క. తగవే కులకన్యకలకు, మగవారలతోడ రూ
పమహనీయులతో, మిగులంగఁ దడవు లో
పలినగరులలో మాటలాడ నయతత్త్వనిధీ.
వైజ. ౪. ౬౧.

బః నగరాలు.

నగరోత్థ. సం. వి. అ. స్త్రీ. నాగరముస్త.

నగరౌకసుఁడు. సం. వి. స్. పుం. నగరవాసి,
నాగరకుఁడు, పౌరుఁడు.

నగరౌషధి. సం. వి. ఇ. ఈ. స్త్రీ - నగరమం
దలియోషధి- కదళి, అరఁటి.

నగవరి. విణ. (నగవు+అరి³.) ౧. నవ్వు కల
వాఁడు. (శ. ర.) ౨. పరిహాసకుఁడు.

క. నగవుల నవిద్యపోఁడిమి, నగుఁబాటుగఁ జే
య నేర్చునగవరి యంతన్, నగుమొగము
తోడ మెల్లన, నగుమొగములనతులఁ జూచి
నగ నేర్చె నృపా. భాగ. ౧౦ పూ. ౨౯౩.

నగవు=నవ్వు. వి. (√నగు.) నవ్వు, హాసము.

మ.జగతీనాథునిముందట న్నిలిచె...శారద...
నగవుం దేటయు దివ్యదేహరుచియున్ స
మ్మేళన మ్మొందించె, ల్వగుచుండన్...వైజ.
౪. ౧౪౦.

గీ. తెగువ లోలోననే నవ్వునగవు తెలుప.
ఆము. ౫. ౬౦.

సీ. నగవులు నురువులు నడలు రాయంచలు...
నీలా. ౨. ౧౮.

౨. నర్మవచనము, పరియాచకము.

క. ఏ సెలుఁగమి నిల్లుడిగితి, నా నేరమి పైప
లయును నగవుగఁ గొనుమీ, మానిని నాపలు
కులు...భార. అర. ౫. ౩౧౧.

క. నగ వవు టెఱుఁగక యది యురి, తగులున
సౌమిత్రిఁ జేరి దానవి దనకున్, మగఁడ
వగు మనిన నాతఁడు, నగ వొదవిన నగక
శూర్పణఖ కిట్లనియెన్. భా. రా. అర.
౧. ౧౪౬.

క. తదనంతరంబ బోటులు, చదురుల నగవు
లను బ్రొద్దు జరిగినఁ గేళీసదనము...వెడలు
టయు...మనుచ. ౬. ౮.

౩. వింత, ఆశ్చర్యము.

క. ఈజలముపబె చూడ మ, హాజగ మట్టు

http://telugutthesis.com

కప్ప ప్రుఖ్వలఁట యందుఁ బ్రజల్, పూజింపవాని కెల్లక్, రా జఁట యొకకప్ప యట్టి నగవులు గలవే. కేయూర. ౩. ౨౫౭.

విణ. హాస్యాస్పదము, పరిహాసపాత్రము.

ఆ... నాదుసతులఁ, బుణ్యశీలయుతలఁ బోకార్చుకొన్నట్టి, నాకుఁ బుత్రులనుట నగవు కాదె. కళా. ౬. ౪౫.

మొలకనగవు=మందహాసము.

గీ. మొలకనగ వొప్ప శ్రీదేవిమోము చూచి. ఆము. ౨. ౯౨.

ఇట్లే: అలఁతినగవు.

సీ. పాశపాణికిఁ గుచప్రాంతోరుదర్శనం బంధకాసురునకు నలఁతినగవు. హర. ౬. ౧౦౩.

నగవుటీఁగి. వి. (నగవు + ఈఁగి.) పరిహాసమున కిచ్చినధనము.

సీ. మఱపునఁ గొన్నసొమ్మఱఁగొన్నలంచంబు తగనివాఁ డిచ్చిన నగవుటీఁగి. గీ. మగుడ నీకుంట యింతయుఁ దగవు గాదు. విజ్ఞా. ప్రా. ౨౭.

నగవులాడు=నవ్వు. అ. క్రి. (నగవులు + ఆడు.) నవ్వు.

ఉ. అప్పచు లాడుచుక్ నగవులాడుచు బారలు చాఁచి చాఁచి...చంద్రా. ౨. ౬.

నగవైరి. సం. వి. ఇ. పుం. ఇంద్రుఁడు, గట్టుదాయి.

నగాటనము. సం. వి. అ. పుం. ౧. చెట్లమీఁద తిరుగునది- కోఁతి. ౨. పర్వతములమీఁద తిరుగుట. ౩. చెట్లపై తిరుగుట.

నగాధార. సం. వి. ఆ. స్త్రీ. భూమి. (వై. ని.)

నగాధిరాజము. సం. వి. అ. పుం. ౧. శ్రేష్ఠపర్వతము. ౨. హిమవత్పర్వతము. ౩. సుమేరువు. ౪. కైలాసము. (ఇట్లే [illegible]

నగారా. (హిం. నగారా.) దే. పెద్దఢంకా.

సీ. కదళీకకర్లచర్మకుల నాఱడిసేయు గొప్ప నగారాలకుంజరములు. కంసా. ౧. ౧౫౬.

నగావాసము. సం. వి. అ. పుం. ౧. పర్వతముల మీఁద నివసించునది - నెమిలి. ౨. నగముల మీఁదినివాసము.

నగాశ్రయము. సం. విణ. (అ. ఆ. అ.) నగము మీఁద నివాసము కలది. వి. అ. పుం. హస్తికందము, ఒకజాతికంద.

నగి(యి)ంచు. స. క్రి. (√నగు.) ౧. నవ్వించు.

చ. వెలికిలి సెజ్జమీఁదఁ గడు విప్పగుకన్నుల చాయ లొప్పఁ జెక్కిలి గిలిగించి వ్రేఁతలు నగింపఁగ నుండుట యాదిగాఁగ ... హరి. పూ. ౮. ౧౩౮.

చ. దరహసితాస్యుఁడై తనులతక్ మెడ వాల్చి నగించి వేడుకల్, గెరలఁగఁ జేసి...వరాహ. ౮. ౧౬౧.

౨. సంతసింపఁజేయు.

ఉ...విపంచి వాయించి తనుక్ నగించి యెలయించినప్రేయసి సల్లదించి మోదించి ... మించినవిరించి మముం గరుణించిప్రోవుతక్. వాశి. ౧. ౨.

౩. అపహసింపఁజేయు, ఎగతాళిచేయించు.

చ. ఘనతరఘూర్జరీకుచయుగక్రియ గూఢము గాక ద్రావిడీస్తనగతిఁ దేట గాక యరచాటగు నాంధ్రవధూటిచొక్కపుంజనుఁగవఁ బోలి తేటయును జాటుదనంబును లేకయుండఁ జెప్పినయది పో కవిత్వ మనిపించు నగించుట గాక యుండినక్. వేం. పంచ. ౧. ౧౭.

నగింపు. వి. (√నగించు.) నవ్వించుట.

వ... తెగింపులు నగింపులు వింపులు సొంపులు... భీమ. ౮. ౬౦.

http://telugutthesis.com

నగి(గు)పించు. స. క్రి. (√. నగు.) నవ్వించు.

మ...నాలుకతుదన్ ముక్కుఁటీకొష్టా విలాసిని దేనమ్మెద నంచు బ్రహ్మ నగిపించెన్ మేలుమాటన్ సతిన్. కళా. ౫. ౫౯.

క. తెప్పించి తొడుగు మీ వని,యొప్పించిన నిట్టు నట్టు నొఱవలు గా మై, గప్పికొని యా బృహన్నల, యప్పుడు నగుపించె నచటి యబలాజనమున్. భార. విరా. ౪. ౩౯.

చ...ఒండొకచందముమాట లాడితిన్, నిను నగుపింపఁగా వలసి నీదగుమన్ననశంక వాసినన్. భార. శాం. ౬. ౨౧౮.

నగిర=నక్కెర. వి. వృక్షవిశేషము. (చూ. తెల్ల నగిర.)

నగు. అ. క్రి. (క. నగు. త. నకు.) ౧. నవ్వు, హసించు.

వ...రాచూలిం జూచి చెలులు గలకలం జేచఱచి నగిరి. నైష. ౨. ౪౬.

చ. వెడవెడఁ గన్ను మూయుఁ గను విచ్చు నగుం దల యూఁచు...పారి. ౧. ౧౦౧.

౨. ఆనందించు.

గీ...సౌధ, శిఖరవాతాయనాగతాచిరరుగంశు,

గీ. నన్ను నాతోడిసవతులు నగకమున్న, పంత మలరంగ నిన్ను మెప్పింతుఁగాన. పారి. ౧. ౧౩౧.

క. భృగునారదకపిలాదులు, నిగమాంతజ్ఞులును యోగనిర్ణయనిపుణుల్, త్రిగుణాతీతు మహేశ్వరు, నగ రెన్నఁడు వారు ధర్మనయ మెఱుఁగరొకో. భాగ. ౬. ౪౨౫.

రగడ. పద్మరాగమాణిక్యంబుల నగుపలువరుసలు గలయది మణికర్ణిక. కాశీ. ౬. ౧౨౬.
(ఇట ఔపమ్యవాచకము.)

చ. పగడపుఁజాయ చెందిరముఁ బ్రామినపాండ్యవధూకుచంబులన్, నగునరుణంపుబొండ్లముల నారికెడఁబులు...ఆము. ౧. ౫౪.

నగుమొగము=నవ్వుతో కలకలలాడుమొగము.

చ. నగుమొగమున్ సుమధ్యమును నల్లనిమేనును లక్ష్మికాటపట్టగునురమున్...కల్గువెన్నుఁడిమ్ముగఁ బొడనూపుఁగాక కనుమూసిన యప్పుడు విచ్చినప్పుడున్. భాగ. ౯. ౬౩౨.

ఇట్లే: నగుముద్దుమోము.

సీ. నగుముద్దుమోమున మృగనాభితిలకంబు గులుకుడాల్సిరులు ముంగురుల నొరయ. దశా.

కళా. ౫. ౫౪.

వ...నీవు లోకంబుచేత నగుఁబాటును బొందెద వింతియ...భార. అర. ౬. ౩౦.

విణ. అపహాస్యము, ఎగతాళిచేయఁదగినది.

ఉ... ఇట్లుసం, భావితుఁ డైనవానితలపాటర యక్ నగుఁబాటు గాదె రా, మావనినాథు తమ్ములకు...నిర్వ. ౧౦. ౧౧.

ఉ...కడువట్టిప్రజ్ఞ చే, నిచ్చకు వచ్చినట్లు చరియించును దుష్కవి తచ్చరిత్ర మే, యచ్చిన వెన్ని చూచిన నహో నగుఁబాటు గదా గణింపఁగన్. విప్ర. ౧. ౧౪.

ఆ. జననమరణములకు సరి స్వతంత్రుఁడు గాఁడు, మొదల కర్త గాఁడు తుదను గాఁడు, నడుమకర్త ననుట నగుఁబాటు కాదొకో, విశ్వ...వేమన. ౧. ౧౮౭.

నగుఁబాట్లపని = హాస్యాస్పద మయినపని.

ద్వి. నగుబాట్లపని యిది నమ్ము నామాట, తగదు నీ కతనికిఁ దరళాయతాక్షి. వ్యా. వి. ౨. ౬౭.

సా: నగుఁబాటుపెండ్లికి నాఁడే నాగవల్లి.

నగౌకము. సం. వి. న్. పుం. ౧. పక్షి. ౨. కాకి. ౩. సింహము. ౪. శరభమృగము.

నగౌకసము. సం = నగౌకము.

నగ్గు. అ. క్రి. (క. నగ్గు.) నలినలి యగు, ముక్కలుముక్క లగు, చూర్ణ మగు. (ఈపదమునకుఁ బ్రయోగాంతరము కానరాదు.)

ద్వి. దిక్కరీంద్రులు మ్రగ్గ దిక్కులు మ్రొగ్గ, నక్కులాద్రులు నగ్గ నహిపతి నుగ్గ. బస. పు. ౧. ౨౦౯. (చి. ని. పా. దిక్కరీంద్రులు ద్రుంగ దిక్కులు గ్రుంగ, నక్కులాద్రులు స్రగ్గ నహిపతి మ్రొగ్గ. ముద్రి. పా.)

నగ్న. సం. వి. ఆ. స్త్రీ. ౧. దిసమొలయాఁడుది. ౨. రజస్వలకానిపడుచు. (పది పండ్రెండు సంవత్సరములవయసు కలది.)

నగ్నంకరణము. సం. విణ. (అ. ఈ, ఆ. అ.) దిస్సమొలవానినిగా చేయుటకు సాధన మైనది.

నగ్నంభవిష్ణువు. సం. విణ. (ఉ.) దిస్సమొలవాఁడుగా అగువాఁడు.

నగ్నంభావుకుఁడు. సం. విణ. (అ. ఏకా. అ.)= నగ్నంభవిష్ణువు.

నగ్నచ్ఛద. సం. వి. ఆ. స్త్రీ. విష్ణుక్రాంతము.

నగ్నముషితుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) వస్త్రాదులపహరింపఁబడుటచే దిసమొలవాఁ డైనవాఁడు.

నగ్నహువు. సం. వి. ఊ. పుం. (ఉ. న. అని కొందఱు.) సేవించుటవలన నగ్నునిగాఁ జేయునది- కిణ్వము, నానాద్రవ్యములతో చేయఁబడినసురాబీజము.

నగ్నాటుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) దిసమొలతో తిరుగువాఁడు. వి. పుం. దిగంబరబౌద్ధుఁడు. (వై. ని.)

నగ్నిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. దిసమొలయాఁడుది, దిగంబరస్త్రీ. ౨. కన్యక, సమర్తాడనిపడుచు.

నగ్నీకృతుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) నగ్నుఁడుగా చేయఁబడినవాఁడు.

నగ్నుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) వివస్త్రుఁడు, దిస్సమొలవాఁడు, దిగంబరుఁడు. వి. అ. పుం. ౧. దిగంబరసన్న్యాసి. ౨. దిగంబరబౌద్ధుఁడు. ౩. బట్టువాఁడు. ౪. వేదదూషకుఁడు; వేదమభ్యసించియు వేదమార్గమును విడిచి యపమార్గమున వర్తించువాఁడు.

ఉ. ధీమతిఁ జిన్ననాఁ డఖిలదేవతలన్ భజియించి ఋగ్యజుస్సామము లభ్యసించి బహుశాస్త్రపరాయణుఁడై మహీసురుం, డేమి

యు బుద్ధి లేక క్షత్రు లెంతయు నింద యొ
నర్చువానిఁ బో, పాముఁడైన నగ్నుఁ డని
పల్కెరి వేదవిదుల్ మునీశ్వరా. వి. ప్ర. ౮.
౨౭౦.

ఆ. వేద మభ్యసించి వేదమార్గంబులు, విడిచి
పెట్టి దుర్వివేకబుద్ధి, బహుమతముల నడచు
పామఁడుఁడే నగ్నుఁ, డు...వి. ప్ర. ౮. ౨౭౧.

౫. అవైదికకులోత్పన్నుఁడు.

శ్లో. యేషాం కులే న వేదోస్తి న శాస్త్రం నైవ
చవ్రతమ్, తే నగ్నాః కీర్తితా స్సద్భిః తేషా
మన్నం విగర్హితమ్. మార్కండేయపురాణ
ము. (వాచ.)

నచకేము. సం. వి. అ. పుం. రాత్రి మూఁడవ జామునం దైనస్వప్నము. (వై. ని.)

నచికేతసుఁడు. సం. = నచికేతుఁడు.

నచికేతుఁడు. సం. వి. స్. పుం. ౧. ఒకానొక ఋషి, నాచికేతుఁడు, ఉద్దాలకునికొడుకు. ౨. ఒకానొకఅగ్నిహోత్రుఁడు.

నచిరము. సం = అచిరము.

నచ్చిక(గ). వి. (√నచ్చు¹. క. నచ్చిగె, నచ్చికె. త. నచ్చు.) నమ్మిక.

క. నిను గీతిసాహితీమో,హనవాణులు చెవులు
వట్టి యాడింపంగాఁ, గనియుండి కాముకుఁ
డఁగా, వని వల్కిన నాకు నచ్చి కానె
నృపాలా. విజ. వి. ౧. ౯౦.

క. ఈరీతిఁ బొదల మెదలుచు, నారీతిలకంబు
మేనినచ్చిక యిచ్చం, గోరక నవసహకా
రక, కోరక మూరుకొని వడి నిగుడ గమకిం
చెన్. వసు. ౩. ౧౧౯.

నచ్చికము = అచ్చికము. వి. (త. నచ్చిక.) కొఱఁత, లోపము.

క. అకటా న న్నిటఁ డేలిన, నొకటా నచ్చికము
లేక యుండఁగ వచ్చున్. [illegible]

క. సకలజనంబులు సిరులం, దొకటను నచ్చిక
ము లేక యుండ...రామ. ౧౪౮.

నచ్చు¹. అ. క్రి. హితమగు, ఆప్తమగు; రుచించు.

చ...ఆలలితాంగి నాకు న,చ్చినచెలి...మార్క.
౫. ౨౦౯.

ఉ. కైటభదైత్యవైరిపదకంజమునం దుదయంబు
నొందె మి,న్నేటికి భూతధాత్రికిని నెంత
యు నచ్చినతోడఁబుట్టు వై, హాటకగర్భ
ముఖ్యనిఖిలామరమౌళిమహామణి ప్రభా,పా
టలవర్ణ మైనయొకపావనవర్ణముదీర్ణసంపదన్.
భీమ. ౧. ౩౦.

క. వల్లభునకుఁ గడు నచ్చిన,యిల్లాలవె యేను
లాఁతినే పోఁ దోలన్. కళా. ౩. ౧౭౦.

౨. నమ్మకము కలుగు, విశ్వాసయుక్తమగు.

క. నీ వింక నేఁటినుండియు, నావచనము లాద
రించి నచ్చినమదితో, దేవతలకైన దొరకని,
యావారుణిసేవ సేయు మతులితభక్తిన్.
వి. ప్ర. ౮. ౩౯.

చ. అలవి యెఱుంగ నేరక దశాస్యుఁడు లో
కముతోడివానిఁ గాఁ, దలఁచి జితాఖిలా
ధ్యుఁడఁ గదా యని నచ్చి కడంగి వచ్చి
సం,కలియకుఁ జొచ్చె...నిర్వ. ౪. ౫౫.

౩. సక్తమగు, లగ్నమగు.

గీ. అట్టినీయందు నాచిత్త మనవరతము, నచ్చి
యున్నది నీయాన నాన లేదు, కరుణఁ జూడు
ము కంసారి ఖలవిదారి. భాగ. ౧౦. పూ.
౧౪౦౨.

శ్లో. రూపం దృశాం దృశిమతా మఖిలార్థలా
భం, త్వయ్యచ్యు తావిశతి చిత్త మపత్రపం
మే. సం. భాగ. ౧౦. ౫౨౩౯.

స. క్రి. (క. త. నచ్చు.) నమ్ము.

ఆ. కొఱంత నుఱుకుఁ గాని కోడు కన్నఁడుమ
నార్వ, [illegible] త్రమునకుఁ జొరఁడు దాని నీవు,

మాన్ప నొల్ల వతనిమగటిమియును లావు, నచ్చి లోభ మెదఁ బెనంగొనంగ. భార. స్త్రీ. ౧. ౧౭.

క. మెచ్చితి నేవర మైనను, నిచ్చెద నను వేఁడు మనిన నీశ్వర నిన్నున్, నచ్చిన రక్షింతువు పౌర, పొచ్చెము సేయక మహేశ పురహర యభవా. భాగ. ౧౦ ఉ. ౫౨౯. భార. విరా. ౨. ౩౫౮.

సీ. ... నచ్చె ననం దగు నమ్మె ననుట. ఆం. భా. ౩. ౧౩౩.

నచ్చు.² స. క్రి. బాధించు, పీడించు.

గీ. కాననము చొచ్చి శార్దూలఖడ్గసూక,రప్రముఖజంతుసంతతి వ్రచ్చి నచ్చు,నారసంబున మృగవేషధారి యైన,యతికులస్వామిఁ గూల నేసితివి నీవు. వరాహ. ౨. ౮౯.

వి. ౧. మాంద్యము, ఆలస్యము.

క. జడకుచ్చును మెడపెచ్చును, నడనచ్చును గచ్చు లేనినలు పగుమేనున్. చంద్ర. వి. ౧. ౩౧.

౨. బాధ. (శ. ర.)

జః నచ్చుకాఁడు, నచ్చుకుప్ప, నచ్చుగొట్టు, నచ్చుపెట్టు.

నచ్చుకాఁడు. విణ. (√నచ్చు².) ౧. అలసుఁడు, మందుఁడు. ౨. బాధకుఁడు, పీడించువాఁడు. (శ. ర.)

నచ్చుకుప్ప. విణ. (నచ్చు² + కుప్ప.) నచ్చుగొట్టు, బాధకుఁడు. (శ. ర, చి. ని.)

నచ్చుగొట్టు. విణ. (నచ్చు² + గొట్టు².) నచ్చుపెట్టువాఁడు, బాధించు స్వభావము కలవాఁడు. (శ. ర.)

నచ్చుపెట్టు. స. క్రి. (√నచ్చు².) తొందరపెట్టు, బాధించు. (శ. ర.)

నజరు. వి. (హిం. నజర్.) కానుక.

చ. కడువడి పిన్నపెద్ద లగుఖానులకున్ నజరు ల్నయించుచున్, బాదుశనిమోన్...హైదరు జంగు వొయ్యనన్. రంగా. ౨. ౯౮.

గి...హైదరుజంగుఁ గాంచి, నజరు గుజరాను పఱచె సాన్నాకడాని, జాలెము... రంగా. ౨. ౯౫.

నజీబు. విణ. (హిం. నజీబు = కులీనుఁడు, ఉత్తమకులుఁడు.) మంచిది.

వ...చాయలం గ్రక్కుమక్కుపని పెంపెక్కు నజీబుసైబుపట్టా నటీటు ఝళిపించుచుఁ దెంపుసొంపు దీపింప రయంబున ...మల్లుపు. ౨. ౮౯.

నజ్జు= నఱుజో. వి. (క. నజ్జు.) నలి, చిన్నముక్క, అల్పఖండము.

చ. ఒకపెనుఁబాఁపఱేఁడు చల మొప్ప రసాతలసీమకున్ జక్కో,రకములు భూతధాత్రికి సురల్ దివికిన్ బగ దీఱునట్లుగా, మెకమెకపాటుతోడ నిను మ్రింగకపో రెపుడున్ ద్రిలోకకం,టకుఁడవు గాన నీయొడలు నజ్జుగఁ జేసి కురంగలాంఛనా. మనుచ. ౩. ౩౯.

వ...పదయుగనఖాంచలంబులఁ జంచచ్చంచూపుటంబుల శిటిత్రావుడుబొబ్బమెకము దచ్చికాళ్ల మెకంబుల నిరికించి కఱచుక యుప్పరంబున కుప్పరం బెగసి మలలపెలయేళ్ల పులినతలంబుల నజ్జుగా నజ్జుగాఁ జెండుగండభేరుండకాండంబులును...ప్రబంధ. ౧౮౭.

విణ. మిక్కిలి నలఁగినది.

ఉ. వాడినమేను నజ్జయినవాతెఱయున్ గడు విన్నఁబాటుతోఁ, గూడిననెమ్మొగంబు...సమీర. ౩. ౨౮౭.

(దీనిఆమ్రేడితరూపము నజ్జునజ్జు.)

చ. నలినలి యయ్యెఁ గౌను జఘనస్థల మెల్లను నజ్జునజ్జ వై, గులగుల లయ్యె గబ్బిసను

గుబ్బలు...శుక. ౧. ౨౧౫.

చ. మెఁటలు వల్లభుల్ మొదల మెచ్చఁగ
నుండికి నాకతంబునన్, నిలువునఁ గత్తికోఁత
లయి సిద్ధప్రమోద్రులు నజ్జునజ్జులై, యలజడి
వాడివత్తలయి రక్కుటి యే నీక నున్న
నేమి గాఁ, గలరో యి దేల వోదు సనుకై
వడిఁ దో నిని యేఁగె నేఁగినన్. కవిక. ౪.
౧౮౧. రా. వి. ౪. ౩౫.

జః నజ్జుచేయు.

నజ్జుచే(సే)యు. స. క్రి. (నజ్జు+చేయు.) ౧.
నలఁగఁగొట్టు, ముక్కముక్కలు చేయు,
(రాజు.) చ. అల వెనయం గజాయలహ్యాదంతర
ముల్ నలినజ్జుచేసె సంధిలుతమి బుఱసం
ఘములతేజముఁ దూలిచె ... సారంగ. ౧.
౧౦౧. (ఇట కలఁతనొందించె నని భావము.)
సీ. రథ్యసారథికేతురథికాంగనిర్దళనప్రౌఢిఁ దేర
లు నజ్జుసేసి. మార్క. ౮.౧౦౪. (నగ్గుచేసి
అని శ. ర. పా.)

కుఁడు. సం = నటుఁడు.

సం. (శత్రు.) నాట్యము చేయుచున్న.

సం. వి. ఆ. స్త్రీ. నటనము, విలాసము.
అటులున్నకొమరుఁబ్రాయఁపుఁ, గుటిలాలకఁ
జూచి మదనగుంఫితమాయా,నటనంబో య
ది గంగా,ఘటనంబో యని విచారఘటనా
శయుఁడై. విజ. వి. ౧. ౬౬.
బొట్టు మిక్కిలి నొఱపుగ నవరించి, నట
నగాఁ జిన్నారినామంబుఁ దీర్చి. ద్వి. పర
మ. ౨. ౫౪ పా.

ము. సం. వి. అ. న. ౧. నాట్యము. ౨. అ
యించుట, నర్తనము. ౩. కపటప్రవర్తనము.

రాయణము. సం. వి. అ. పుం. రాగవి
ము. (వాచ.)

నటనీయము. సం = నటితవ్యము.

నటపలిక్. వి. తల పద్దునప్పటిసంస్కారవిశేషము?
క. అటఁ గలికి యొకతె గంధపుఁ,టటుకలికిఁ బసిం
డిగిన్నియలఁ బన్నీరం,తటఁ జిలికి యలకవిక
లత,నటపలికి వసుంధరాధినాథున కిడియెన్.
రా. వి. ౫. ౫౩.

నటభూషణము. సం. వి. అ. న. హరితాళము,
అరిదళము.

నటమండనము. సం = నటభూషణము.

నటము. సం. వి. అ. పుం. ౧. శ్యోనాకము,దుం
డిగము?. ౨. అశోకము?. ౩. నలతృణము,
కిక్కస?.

నటరంగము. సం. వి. అ. పుం. నాటకమాడు
స్థానము.

నటవరుఁడు. సం. వి. అ. పుం. ౧. నటశ్రేష్ఠుఁడు.
౨. సూత్రధారుఁడు.

నటవాలు= నట్వాలు. వి. అశ్వగతివిశేషము.
(శ. ర, చి. ని, బ్రౌ.)

నటసంజ్ఞకము. సం. వి. అ. న. గోదంత మను
హరిదళము. (త్రి. ని.)

నటసూత్రము. సం. వి. అ. న. శిలాలి అను
వానిచే రచింపఁబడి నటులకృత్యములను తెలుపు
గ్రంథభేదము, నాట్యశాస్త్రము.

నటాంతిక. సం. వి. ఆ. స్త్రీ. - నటకృత్యము
యొక్క అంతము దేనివలన కలుగునో అది,
నటకృత్యమును మాన్పించునది. లజ్జ, సిగ్గు.

నటి. సం. వి. ఈ. స్త్రీ. ౧. నట్టువురాలు, ఆట
కత్తె. ౨. (నాటక.) సూత్రధారునిభార్య యగు
నర్తకి. ౩. వేశ్య. ౪. దీపకరాగముయొక్క భా
ర్య యగురాగిణీభేదము. ౫. నలి అనుగంధ
ద్రవ్యము?. ౬. కాకిదొండ?.

నటించు=నటియించు. సం. స. క్రి. ౧. అభినయించు, (నిజముగా లేనిసిగ్గు మొ. ఉన్నట్లు) కనఁబఱుచు.

(శ్రీకృష్ణుఁడు.)మ. యదువంశంబున లోకరక్షణపరుం డై పుట్టి వ్రేపల్లెను, న్నదబాల్యంబు నటించి కంసముఖ నానాదైత్యులం ద్రుంచి ...భార. ద్రో. ౧. ౯౪.

చ...పల్లఱు పొరుగిండ్ల కేఁగు నొకమట్టున నిల్వదు చంటిమీఁద ముంజెఱఁ గెడలించు వైశికఁపుసిగ్గు నటించుచు జార ధారుణిన్. వై. భా. ౩. ౨౮.

ఉ. చేరి నృపాలుఁ దర్పణముచేసినచక్కెర లుప్పతిల్లుపంజేరము లారగించుచు నటింపఁ దొడంగ మహేశుఁ డింపునన్, పారెకుఁ గుత్తుకన్ విషము నాలుక బెల్లము వెట్టి యాడుటల్, మేర లటయ్య సామి యని మేలము లాడుచు గౌరి నవ్వఁగన్. సారంగ. ౧. ౨౩. (శ. ర, ప్రాఁతప్రతి. పా. "పంజేరము...నుతింపఁదొడంగ..." ముద్రి.)

౨. అనుసరించు.

మ. మును తన్ గూడిననీళ్లకున్ నిజగుణంబుల్ పాలిడున్ పాలు గ్రాఁగునెడన్ వాని నటించి యజ్జలము గ్రాఁగున్ దానె తన్మిత్రవ్యాళసముం గన్గొని వహ్నిఁ గూలఁ జనుఁ బాల్ శాంతం బొనర్చున్ జలం, బనయం బట్టివి సఖ్యముల్...మల్లభూ. నీతి. ౬౬.

అ. క్రి. ౧. నాట్యముచేయు, నర్తించు; ఆడు.

క...దివి దివిషజ్జలజముఖులు దెలిపి నటింపన్. మనుచ. ౪. ౧౧౭.

ఉ. చిట్టుము లంకురించె జిగిచెక్కులఁ దెల్పు నటించెఁ గోరిక, లట్టు దొరంగ వెన్నడల మాంద్యవిధంబు చెలంగ,...వేవిళుల్, దట్టమ్మూరై జనించె...ఇందు. ౨. ౧౩౫. (క్షట వ్యాపించె నని భావము.)

౨. నటనచేయు, కపటముగా ప్రవర్తించు.

సీ. పతిసమ్ముఖమ్మునఁ బలుమాటల నటించుసరసిజాసనురాణి సాటి యగునె. ఇందు. ౧. ౧౧౨. (నాట్యము చేయుట అని అర్థాంతరము.)

౩. వర్తించు, ఉండు.

శా. ఏకవ్యాపకమై సమస్తగతమై హేవాకమై శ్రీకరంబై కల్యాణవిహారమై నిబిడమాయాతీతమై నిర్గుణంబై కైవల్యవిహారమై జననాశాతీతమై యుత్తమశ్లోకంబై పరమార్థతత్త్వము నటించున్ నిత్యశుద్ధస్థితిన్. వి. పు. ౩. ౩౩౪.

౪. తోఁచు.

క. పతయాళుతురగనిభృతో;న్నతకర్ణద్వయము నందునం గెంపులమేల్పతక మమరె రవికిరణం, బతిరయమున సమప వచ్చనవు నటింపన్. కువల. ౨. ౪౦.

నటిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) నటించువాఁడు, నర్తనముచేయువాఁడు.

నటితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నటింపఁబడినది, అభినయింపఁబడినది. ౨. నటించినది.

వి. అ. న. నటించుట; నటనము.

నటితవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) నటింపఁదగినది.

నటితి. సం. వి. ఇ. స్త్రీ. నాట్యము. (వై.ని.)

నటియించు. సం=నటించు. అ. క్రి. ఆడు.

క. నిటలంబునఁ గుటిలభ్రూకుటి నటియింపంగ మొగ మిగుర్పఁగ మేనం, జొటచొటఁ జెమటలు గాఱఁగఁ, గటమర లదరంగ నాడు గఱచుచుఁ బలికెన్. వరాహ. ౨. ౧౨౫.

నటుఁడు. సం. వి. అ. పుం. ౧. నర్తకుఁడు, నాట్యము చేయువాఁడు. ౨. దృశ్యకావ్యార్థ [illegible]యించువాఁడు. ౩. శౌచికియందు

గుబ్బలు...హర. ౧. ౨౧౫.

చ. మెఱఁతలు పల్లఘల్ మొదల మెచ్చుగ నుండికి నాకతంబునన్, నిలువునఁ గత్తికోఁత లయి నిద్దపుమోవులు నజ్జునజ్జులై, యాలజడి వాడివత్తలయి రక్కుట యే నిఁక నున్ననేమి గాఁ, గలరో యి దేల వోదు సనుకై వడిఁ దో నిని యేఁగె నేఁగినన్. కవిక. ౪. ౧౭౧. రా. వి. ౪. ౩౫.

జ: నజ్జుచేయు.

నజ్జుచే(సే)యు. స. క్రి. (నజ్జు + చేయు.) ౧. నలఁగఁగొట్టు, ముక్కముక్కలు చేయు,

(రాజు.) చ. అల వెనయం గజాయలవ్యాదంతర ముల్ నలినజ్జుచేసె సంధిలుతమి బుతుసంఘములతేజముఁ దూలిచె ... సారంగ. ౧. ౧౦౧. (ఇట కలఁతనొందించె నని భావము.)

సీ. రథ్యాపారథకేతురక్షికాంగనిర్దళనప్రౌఢిఁ దేరులు నజ్జుసేసి. మార్క. ౮. ౧౦౪. (నగ్గుచేసి అని శ. ర. పా.)

నటకుఁడు. సం = నటుఁడు.

నటత్. సం. (శత్రు.) నాట్యము చేయుచున్న.

నటన. సం. వి. ఆ. స్త్రీ. నటనము, విలాసము.

క. అటు లున్నకోమరుఁబ్రాయఁపుఁ, గుటిలాలకఁ జూచి మదనగుంఫితమాయా,నటనంబో యది గంగా,ఘటనంబో యని విచారఘటనాశయుఁడై. విజ. వి. ౧. ౪౭.

ద్వి. బొట్టు మిక్కిలి వొఱపుగ సవరించి, నటనగాఁ జిన్నారినామంబుఁ దీర్చి. ద్వి. పరమ. ౨. ౫౪ పా.

నటనము. సం. వి. అ. న. ౧. నాట్యము. ౨. అభినయించుట, నర్తనము. ౩. కపటప్రవర్తనము.

నటనారాయణము. సం. వి. అ. పుం. రాగవిశేషము. (వాచ.)

నటనీయము. సం = నటితవ్యము.

నటపలికి. వి. తల దుద్దునప్పటిసంస్కారవిశేషము?

క. అటఁ గలికి యొకతె గందపు,టటకలికిఁ బసిండిగిన్నియలఁ బన్నీరం,తటఁ జిలికి యలకవికలత,నటపలికి వసుంధరాధినాథున కిడియెన్. రా. వి. ౫. ౫౩.

నటభూషణము. సం. వి. అ. న. హరితాళము, అరిదళము.

నటమండనము. సం = నటభూషణము.

నటము. సం. వి. అ. పుం. ౧. శ్యోనాకము, దుండిగము?. ౨. అశోకము?. ౩. నలతృణము, కిక్కస?.

నటరంగము. సం. వి. అ. పుం. నాటకమాడు స్థానము.

నటవరుఁడు. సం. వి. అ. పుం. ౧. నటశ్రేష్ఠుఁడు. ౨. సూత్రధారుఁడు.

నటవాలు = నట్వాలు. పి. అశ్వగతివిశేషము. (శ. ర, చి. ని, బ్రౌ.)

నటసంజ్ఞకము. సం. వి. అ. న. గోదంత మను హారిదళము. (త్రి. ని.)

నటసూత్రము. సం. వి. అ. న. శిలాలి అను వానిచే రచింపఁబడి నటులకృత్యములను తెలుపు గ్రంథభేదము, నాట్యశాస్త్రము.

నటాంతిక. సం. వి. ఆ. స్త్రీ. - నటకృత్యము యొక్క అంతము దేనివలన కలుగునో అది, నటకృత్యమును మాన్పించునది- లజ్జ, సిగ్గు.

నటి. సం. వి. ఈ. స్త్రీ. ౧. నట్టువురాలు, ఆటకత్తె. ౨. (నాటక.) సూత్రధారునిభార్య యగు నర్తకి. ౩. వేశ్య. ౪. దీపకరాగముయొక్క భార్య యగురాగిణీభేదము. ౫. నలి అనుగంధద్రవ్యము?. ౬. కాకిదొండ?.

http://telugthesis.com

నటించు = నటియించు. సం. స. క్రి. ౧. అభినయించు, (నిజముగా లేనిసిగ్గు మొ. ఉన్నట్లు) కనఁబఱుచు.

(శ్రీకృష్ణుఁడు.)మ. యదువంశంబున లోకరక్షణపరుం డై పుట్టి వ్రేపల్లె ను,న్నదబాల్యంబు నటించి కంసముఖ నానాదైత్యులం ద్రుంచి ...భార. ద్రో. ౧. ౬౮.

చ...పల్లఱు పొరుగిండ్ల కేఁగు నొకమట్టున నిల్వదు చంటిమీఁద ముం,జెఱఁగడలించు వైశికఁపుసిగ్గు నటించుచు జార ధారుణిన్. జై. భా. ౩. ౨౪.

ఉ. చేరి నృపాలుఁ డర్పణముచేసినచక్కెర లుప్పతిల్లుపం,డేరము లారగించుచు నటింపఁ దొడంగె మహేశుఁ డింపునన్, పారెకుఁ గుత్తుకన్ విసము నాలుక బెల్లము వెట్టి యాడుటల్, మీర లటయ్య సామి యని మేలము లాడుచు గౌరి నవ్వఁగన్. సారంగ. ౧. ౨౩. (శ. ర, ప్రాఁతప్రతి. పా. "పం,డేరము...నుతింపఁదొడంగె..." ముద్రి.)

౨. అనుసరించు.

మ. మును తన్ గూడిననీళ్లకున్ నిజగుణంబుల్ పాలిడున్ పాలు గ్రాఁగునెడన్ వాని నటించి యజ్జలము గ్రాఁగున్ దాన తన్మిత్రవ్యాశనముం గన్గొని వహ్నిఁ గూలఁ జనుఁ బాల్ శాంతం బొనర్చున్ జలం, బనయం బట్టివి సఖ్యముల్...మల్లభూ. నీతి. ౭౭.

అ. క్రి. ౧. నాట్యముచేయు, నర్తించు; ఆడు.

క...దివి దివిషజ్జలజముఖులు దెలిసి నటింపన్. మనుచ. ౪. ౧౧౪.

ఉ. చిట్టుము లంకురించె జిగిచెక్కులఁ దెల్పు నటించెఁ గోరిక, లట్టు దొరంగె పెన్నడల మాంద్యవిధంబు చెలంగె...నేవిళుల్, దట్టము లై జనించె...ఇందు. ౨. ౧౩౫. (ఇట వ్యాపించె నని భావము.)

౨. నటనచేయు, కపటముగా ప్రవర్తించు.

సీ. పతిసమ్ముఖమ్మునఁ బలుమాటల నటించు సరసిజాసనురాణి సాటి యగునె. ఇందు. ౧. ౧౧౨. (నాట్యము చేయుట అని అర్థాంతరము.)

౩. వర్తించు, ఉండు.

శా. ఏకవ్యాపకమై సమస్తగతమై హేవాకమై శ్రీకరం,బై కల్యాణవిహారమై నిబిడమాయాతీతమై నిర్గుణం,బై కైవల్యవిహారమై జనననాశాతీతమై యుత్తమ, శ్లోకంబై పరమార్థతత్త్వము నటించున్ నిత్యశుద్ధస్థితిన్. వి. పు. ౩. ౩౩౬.

౪. తోఁచు.

క. పతయాళుతురగనిభృతో,న్నతకర్ణద్వయము నందునం గెంపులమే,ల్పతక మమరె రవికిరణం, బతిరయమున ననుప వచ్చుననువు నటింపన్. కువల. ౨. ౪౦.

నటిత. సం. విణ. (ఋ. త్రి. ఋ.) నటించువాఁడు, నర్తనముచేయువాఁడు.

నటితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నటింపఁబడినది, అభినయింపఁబడినది. ౨. నటించినది. వి. అ. న. నటించుట; నటనము.

నటితవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) నటింపఁదగినది.

నటితి. సం. వి. ఇ. స్త్రీ. నాట్యము. (వై.ని.)

నటియించు. సఁ=నటించు. అ. క్రి. ఆడు.

క. నిటలంబునఁ గుటిలభ్రూ,కుటి నటియింపంగ మొగ మిగుర్పఁగ మేనం, బొటచొటఁ జెమటలు గాఱఁగఁ, గటమర లదరంగ నాడు గఱచుచుఁ బలికెన్. వరాహ. ౨. ౧౯౫.

నటుఁడు. సం. వి. అ. పుం. ౧. నర్తకుఁడు, నాట్యము చేయువాఁడు. ౨. దృశ్యకావ్యార్థములను అభినయించువాఁడు. ౩. శౌచికియందు

శౌఁడికునివలన బుట్టినసంకీర్ణజాతివాఁడు. ౪. వ్రాత్యస్త్రీయందు క్షత్రియునివలనఁ బుట్టిన కొడుకు.

నటేశ్వరుఁడు. సం. వి. అ. పుం. నటరాజు, శివుఁడు.

ఇట్లే: నటేశుఁడు మొ.

నట్ట. వి. పాచిక, సారె, ద్యూతమందలికాయ.

ఉ. నట్టలు రెండుఁ దాన జతనంబునఁ జేకొని యున్నయిండులం, గట్టి నృపాలుసారెలకుఁ గాలిడ నొందునఁ జోటు లేక యున్నట్టుగఁ జేసి యెట్టిసమయంబున నొడ్డినసారె దిక్కు గన్పట్టి దృఢాస్త్రవేదిగతిఁ బెక్కుగఁ దాఁకఁగ వైచె వైచినన్. భోజరా. ౭. ౧౩౦.

నట్టకనడుము= నట్టనడుము. వి. (√నడుము.) సరినడుము. (చూ. నట్టకనడురేయి.)

నట్టకనడురేయి= నట్టనడురేయి. వి. (√నట్టకనడుము.) సరియైనఅర్ధరాత్రము.

క. కట్టి తనమాఱుగా నీ,దిట్ట గృహస్తంభమునఁ బ్రతిష్ఠించి నరుల్, మిట్టాడనియాబెడిదఁపు,నట్టకనడురేయి మబ్బునం జెలి చనియెన్. వేం. పంచ. ౧. ౨౫౯.

నట్టకోఁతి. వి. బాలక్రీడావిశేషము.

సీ...నాల్గుకంబాలాట నట్టకోఁతి. హంస. ౩. ౧౪౬.

నట్టడవి. వి.(నడుము+అడవి.) అరణ్యమధ్యము.

క. కట్టా మన్మథుకోలలు, నెట్టన నోనాఁటు తెగడి నీపాదంబుల్, వట్టికోవఁగ వచ్చిన మము, నట్టడవిని డించి పోవ న్యాయమె కృష్ణా. భాగ. ౧౦ పూ. ౧౦౫౪.

ఆ. మృగసమాజములకు మేపు నీ కెవ్వఁడు, పెట్టి ప్రోచు నెలమి నట్టడవుల. కుచేల. ౧. ౫౫.

ఉ. పెట్టెడుసొమ్ముచే సొగసువెట్టెడునిట్టిమిటారికత్తెతో, నట్టడవిం జరించెదరు న్యాయపదానము లాలకింపరో. చం. రా. ౫. ౬.

నట్టనడుము= నట్టకనడుము. వి. దే. (నడుము+నడుము.) సరియైనమధ్యము.

గీ. పాల్కడలినట్టనడుమ సంప్రభవ మైన, యమృతలింగంబ వైనని న్నాశ్రయింతు. భీమ. ౪. ౧౧౦.

గీ...వారుఁ,బుట్టి యెక్కి పోఁ గావేరినట్టనడుమ.

క. పరకాలనియుక్తుం డగు,పురుషుం డది ముంచి నేరుపున నీఁది వెసన్,దరి చేరె...పరమ. ౫. ౪౯, ౫౦.

చ. కలఁక దొలంగ వేదవతి గ్రక్కున బెత్తిలి యెత్తి వ్రేయుడున్, మలచపువేణి నట్టనడుమన్ దెగి చేతికిఁ దున్క చిక్కె... ఉ. రా. ౩. ౧౨౩. ఉ. రా. ౪. ౨౯౧.

నట్టనడితెరువు = మధ్యేమార్గము,మార్గమధ్యము.

వ. ... రచ్చపట్టుకొట్టంబున నట్టనడితెరువుం బట్టుకొని ... ఉ. రా. ౩. ౨౨.

నట్టనడురేయి= నట్టకనడురేయి.(√నట్టనడుము.)

గీ. ఉనిచి కడుగారవంబున ననఘచరిత, నట్టనడురేయి చెప్పుచున్నాను మమ్ము, నరమరలు లేక మీయుపాధ్యాయువలెను, నడుపుకొను వార లెవ్వ రున్నారు గనుక. విప్ర. ౪. ౨౫.

నట్టాడు. అ. క్రి. (√నట్టు^{3}.) ౧. నర్తించు,నాట్యముచేయు. (శ.ర.) ౨. చలించు.

క :... మిఱుమిఱుచూడ్కుల్, నట్టాడునడుముఁ దేనియ, లుట్టెడుమోవియును మనము నూరింపంగన్. భాగ. ౯. ౬౦౮.

౩. తోఁచక తిరుగు.

(వ్యవ.) వాఁడు ఊరకే నట్టాడుచున్నాఁడు.

నట్టించు. అ. క్రి. (√నట్టు^{3}.) నటించు, క్రీడించు, ఆడు.

వ. ... దారకులునుం బోలె నట్టించి పనిఁ దిరు
గు వెరవరులునుం బోలె మసల కలవడి ...
ఉ. హరి. ౪. ౨౫౬.

నట్టిల్లు. వి. ఔ. (నడుము + ఇల్లు.) గృహమధ్య
భాగము.

క. పెట్టక పో నని యాఁకట, దొట్టిగిలం బడఁ
చుఁ బడఁచు దురదురఁ జని వే, నట్టింటఁ
గూరుచుండిన, నెట్టు ననం జాల కమ్మాకే
క్షుధ భీతిన్. పాండు. ౪. ౧౬౫.

సీ. ఎలగోలుజల్లు ముక్ష పెళపెళ నేటువాల్
పడి గాలి నట్టిండ్లఁ దడిపి చనఁగ. ఆము.
౪. ౯౧.

నట్టింటిశత్రువు = గృహమధ్యమందలిశత్రువు, నిత్య
శత్రువు ; సమీపశత్రువు.

గీ. పాలనము సేయఁ జేపట్టి ప్రజలఁ బాపు,
సకలజనులకు నట్టింటిశత్రుఁ జేయు, నయము
కెడ యాక యెల్లవెంటలను జెఱచు, మాట
పరుసదనంబు ... పి. శకుం. ౪. ౧౬౩.

నట్టు¹. అ. క్రి. ౧. అడ్డు, ఆఁగు.
(వ్యవ.) వాఁడు చదువుచు నట్టుచున్నాఁడు.
,, నీవు నట్టి నట్టి చదువకుము.
వి. ౧. ఆలస్యము. (చూ. నట్టుకొట్టు.)
(వ్యవ.) నట్టు చేయక వేఁగిరము పొమ్ము.
౨. ఆటంకము, అడ్డు. (చూ. నట్టుపడు.)
(వ్యవ.) నేను తలఁచినపనికి దైవికముగా నట్టు
వచ్చినది.
జ : నట్టుకొట్టు, నట్టుపడు, నట్టుపఱుచు.

నట్టు². ౧. నివాసస్థానము, గృహము.

గీ. నెట్టుకొని యెల్లవేతలనట్టులందు, గుట్టులర
యుచు మెలఁగునప్పటి... నీలా. ౧. ౭౫.

వ... అమ్మహేశ్వరి నీకుం బట్టియై వెండి
గట్టు నట్టుగాఁ బరఁగుజగజెట్టిని వరియించి
మనకుం బరమానందంబు సేయు ... శా
హ్నకీ. ౧. ౩౫. ఆం. భా. ౩. ౪౫.

ఆ. అప్పుడు గొల్లనాయఁడందముగాఁ దన నట్టు
లలకఁ జేయునట్టుగాను. నీలా. ౩. ౪౬.

౨. స్థానము, ప్రదేశము.

సీ. పాటలఁ బగుజటాజూటంబునడునట్టు పూఁ
పచుక్కలగాజు పొదవుచూపు. భీమ. ౩.
౧౯.

సీ. పొదరింటిపట్టులఁ జదరంపునట్టులఁ బంతు
గా గోరంటు బంతులాడు. ఉ. హరిశ్చ.
౩. ౧౫. చంద్రా. ౩. ౬౪.

౩. పొలము, క్షేత్రము.

ఉ. పూని వసంతపాళికుఁడు పొంగెడురాగర
సంబుచేఁ గడున్, మానుజనాళిమానసపు
నట్టులు దున్ని మనోజకందళిం, గానఁగఁ
జేసి ... చంద్ర. ౯. ౧౦౩.

౪. దేశము, విలాతి.

గీ. అతఁడు దిరుగనియూరును నతనిచేత, నడుగఁ
బడనిమానవుఁడును నతఁడు చూరని, తోఁట
యును జూడ లేదు మందునకునైన, నగవు
గా దిది నిక్క మానట్టునందు. భోజరా.
౨. ౫.

౫. గృహప్రదేశము, ఇంటిపట్టు.

గీ. నట్టు నా గేహతద్దేశనామ మెసఁగు. ఆం.
భా. ౩. ౪౫.

మున్నీటినడిమివీటినట్టురాకాసి = సముద్రముయొ
క్క నడుమ నున్నపట్టనము నివాసస్థానముగా
కలరాక్షసుఁడు, రావణాసురుఁడు.

గీ. అహమికను బోలె నచ్యుతోహం శివోహ,
మనుపలుకుతోడ నిజతుంగఘనశతాంగ, ము
డుపడవి మాటి మున్నీటినడిమివీటినట్టురా
కాసి దొరకునన్నాసి యగుచు. చం.రా.
౫. ౬౮.

జ : నట్టుకొను.

http://telugutthesis.com

నట్టు³ = నట్టుగుఁడు, నట్టువ. వి. (సం. నటః. త. నట్టు.) ౧. నర్తకుఁడు, నటుఁడు.

క. అనుచుఁ దలఁకి పోక యిట్టు నట్టుం బొట్టు
మెట్టాడుచిట్టివడుగుల నానట్టు నగవునుం
గోపంబుఁ గదుర నదలించుచు... ప్రభా.
౧. ౧౦౮.

సీ. నటుఁ డొప్ప నట్టన నట్టువుం డనఁగను
...ఆం. భా. ౨. ౧౭౭.

౨. నాట్యము. (చూ. నట్టాడు, నట్టుపులుఁగు.)

౩. నాట్యోపాధ్యాయత్వము, నాట్యము నేర్పుట. (చూ. నట్టుసేయు.)

జః నట్టాడు, నట్టించు, నట్టుఁగుడు, నట్టుపులుఁగు, నట్టువ, నట్టువకాఁడు, నట్టువచావడి, నట్టువపక్కి, నట్టువము, నట్టువముట్టుకాఁడు, నట్టువాఁడు, నట్టువుఁడు, నట్టువొజ్జ, నట్టుసేయుము.

నట్టు⁴. వి. (క. నట్టు.) ౧. తృణవిశేషము, దూర్వ, గఱికగడ్డి.

ఉదా: కుందురునట్టు, గఱికనట్టు. (బ్రౌ.)

౨. గఱికవలె నిస్సారమగుట, శుష్కించుట.

గీ. ఇట్టి చెట్టుగువెట్టకు నట్టుఁ జెంది, జడలఁ
జదలేఱుఁ దాలిచెఁ జంద్రమౌళి. ధర్మ.
౨. ౮౬.

౩. వికృతి, మార్పు. (చూ. నట్టువడు.)

౪. సస్యరోగవిశేషము. (శ. ర.)

జ: నట్టువడు.

నట్టు. సం. వి. ట్. పుం. నర్తకుఁడు. స్. స్త్రీ. నాశము.

నట్టుకొట్టు. అ. క్రి. (నట్టు¹ + కొట్టు.) ౧. ఆలస్యముచేయు. (శ. ర.) ౨. సంకోచించు, సందేహించు, వెనుదీయు.

క. పలికిన నిమఁ గా దన భీ,తిలి యిటు నటు
నట్టుకొట్టు తెఱవ తెఱఁగు [illegible]

చూచి యిది యే, మలికుంతల తెలుపు మను
చు నడిగెఁ బోరిఁ బోరిఁ. కళా. ౮. ౧౮౦.

వ...తమవిన్నపంబులకుం దఱి యాఱయుచు
నింతనంతఁ గొంత దగ్గఱి యిట్టట్టు నట్టు
కొట్టుచున్నం జూచి. పరమ. ౩. ౨౭.

స. క్రి. అడ్డుకొను, నిరోధించు.

రగడ. తగిలి పట్టు మనుచుఁ దిట్టుతన్నీఁ దుట్టు
పెట్టె నొకతె, మగుడి పెట్టుకానియొట్టు
మాన్ప నట్టుకొట్టె నొకతె. రా. వి. ౩. ౧౨౧.

నట్టుకొను = నెట్టుకొను. అ. క్రి. (నట్టు² + కొను.) (నివసించు, నెలకొను.)

చ. పడితిమి కుక్కలుం బడనిపాటులు దుర్భర
మైనవృత్తి వెన్బడితిమి గర్భయాచకులభంగి
దరిద్రత నట్టుకొంచు లోఁ, బడితిమి... హర.
౩. ౧౫.

ద్వి. కొఱవిదయ్యము నట్టుకొనియున్న కరణి, ను
న్న భేతాళవటోర్వీరుహంబు. ద్వి. హరిశ్చ.
పూ. ౨౦౦౭ పం.

నట్టుగుఁడు = నట్టువ, నట్టువకాఁడు, నట్టు³, నట్టువుఁడు. (శ. ర.)

నట్టుపడు. అ. క్రి. (నట్టు¹ + పడు.) నిరుద్ధమగు. (చూ. నట్టుపఱుచు.)

నట్టుపఱుచు. స. క్రి. (నట్టు¹ + పఱుచు.) అడ్డుకొను, నిరోధించు.

గీ. నట్టడవిలోన నన్నిట్టు నట్టుపఱిచి, గొట్టుమి
ట్టాడ నేటికిఁ బట్టుభద్ర, పుట్టునకు మున్న
లేమకు బొట్టు గట్టి, చెట్టపట్టుట కొకరుండు
పుట్టెఁ జూవె. కృ. శకుం. ౨. ౮౪.

నట్టుపులుఁగు = నట్టువపక్కి. వి. (నట్టు³ + పులుఁగు.) నాట్యముచేయుపక్షి, నెమిలి. (శ. ర.)

నట్టువ = నట్టు³, నట్టుగుఁడు. వి. (√నట్టు³. క నట్టువ. త. నట్టువన్. హిం. నటువా.) ౧. నాట్యము నేర్పెడువాఁడు, నాట్యోపాధ్యాయుఁడు.

[illegible] ఁతయొ యుపాంగము గాఁగఁ

బికాగ్రనాదమే, గానము గాఁగ నాప్ర
గశుకస్ఫుటపత్త్రరవంబు మర్దళ,ధ్వానము
గాఁగ లేఁజివురుబాహులు ద్రిప్పులతాంగనా
ళి నెం, తేనియు నాడఁజేయుఁ బుడెఁ దెమ్మెరన
ట్టువ పూవుఁదోఁటలన్. ప్రబంధ. ౪౭.

ఉ. చిత్తరుచిత్తరుల్ నడ భజించి రసన్ జిగి
నీలికాసె దళొక్కత్తెమపాత్రకత్తియల కొ
జ్జరికంబు వహించి కోహళుం, దత్తిలునైనఁ
గా దనెడునైపుణి మార్గవిధంబు దేశియున్,
బెత్తము కేలఁ బూని వినిపింపఁగ నోపుదు రిం
దు నట్టువల్. చం. రా. ౩. ౬౪.

౨. నటుఁడు; నటి.

గీ. పాఠకులకొజ్జు నట్టువపాలియదుర్యఁ, గ్రోవి భర
తంపుటయగారిగుండెదివులు. శుక. ౩. ౨౦.

(సోమకాసురుఁడు.) గీ. తానవరుసలు పెంచు
గంధర్వగాయ, కులనుజతగూడు నట్టువకుల
మువార్చి,...చూచుచు...దశ. ౧. ౨౬౪.

క. ఇరువురు నేసినబాణము, లిరుబరులును దాఁకి
తిరిగె నిరుదెసలకు న్నక్కిరి యిరుమొంగముల
నట్టువ, తిరుపుఁగొనెడుక్రమముతో నతిత్వ
రితగతిన్. కాళ. ౪. ౧౭౧.

౩. నాట్యము.

వ. మఱియు విరితేనియ లాని పూని మత్తలి
త త్తరంబునం దిరుగు తేఁటిమొత్తంబులయొఱ
కలసన్నంగరువలిగట్టిననట్టువ గఱప నామ
నిరాతేనికడ నాడుతీవపాతరలముందఱ...
యయా. ౪. ౧౩.

నట్టువ(వల్)ద్రొక్కు = నాట్యముచేయు; చలించు.

చ. నొసలను ముంగురుల్ చెదర నూల్కొని
ముక్కెరడాలు మోవిపై, పెసఁ గొనసాఁగఁ
జన్నుఁగవ నిక్కుచు నట్టువద్రొక్క హార
ముల్, ముసరి పెనంగులాడ నగుమోము
చెమర్ప నొకర్తు చంపక,ప్రసవసుగంధి తైల
మున భద్రసకుం దలయంటె నేర్పునన్. జా
హ్నవీ. ౧. ౧౪౬.

సీ. నట్టువల్ ద్రొక్కఁగా నవయామునీయకూలం
బుగాను రణస్థలంబు గాని. సిం. నా. ౧౫.

నట్టువకాఁడు = నట్టుగుఁడు. వి. (నట్టువ + కాఁడు.)
ఆటకాఁడు, నర్తకుఁడు.

సీ. పంచాంగమయ్యకుఁ బాగ సమర్పించు నట్టు
వ కానికిఁ బెట్టు మురువు. హంస. ౫. ౧౩౪.

నట్టువచావడి. వి. (√నట్టువ.) నాట్యశాల. (గ్రా.)

నట్టువడు. అ. క్రి. (నట్టు^{4} + పడు.) వికృతినొందు.

క. కటపెట తోటతోట రాలెడు, పాటుపాటచి
నుకుల ధరిత్రి పాడ నట్టువడన్, సాటుసాట
నాఁకట సోలుచుఁ, దటతటపడుచాతకముల
దైన్యము వాసెన్. వైజ. ౨. ౧౪౬.

వ... వెన్నెలచేత నట్టువడినమణికుట్టిమంబులు
తుడిచి... ఉ. హరి. ౩. ౧౩౫.

నట్టువపక్కి = నట్టుపులుఁగు. వి. (నట్టువ + పక్కి.)
-నాట్యముచేయుపక్షి- నెమిలి, మయూరము.

క. కొక్కును నట్టువపక్కియు, నెక్కుడులు
గ నమరకొమరు లిరువురు మ్రోలన్, విక్కు
చు నాడఁగ వెలమిన్, జొక్కు వేలుపు
లరాయ సోఁకుడురాయా. అచ్చ. రా.
యు. ౫౭౭.

ఇట్లే: నట్టువపిట్ట, నట్టువపులుఁగు.

సీ. కొదమనట్టువపిట్టకొదలు తాలిమిఁ ద్రొయు
వెలిలావుపులుఁగుచాల్విసము గ్రాయ. రసిక.
౩. ౯౪.

సీ. పురి విచ్చి నట్టువపుల్గు లాడెడుచోటఁ బడఁ
తి వేనలి యంచుఁ బరువువెట్టు. అచ్చ. రా.
అర. ౭౫.

నట్టువము. వి. (√నట్టు^{3}. సం. నాట్యమ్. ప్రా.
నట్టం.) నాట్యము. (ఆ. వి.)

నట్టువముట్టుకాఁడు. వి. (నట్టువ + ముట్టు + కాఁడు.) నాట్యపరికరములు కలవాఁడు.

ఉ. నట్టువముట్టుకాండ్రు కెలనం బొరిఁ గుండెలు ప్రవ్వపండలుక్, బట్టికబూదిగిన్నెయలు పళ్లెరముల్ పయిఁగంటె మగ్గువ్రు,బట్టువవారమట్టు శివపాఁపనతండెము దండఁ గోడెకాం, డ్రటునిటుక్ బరాబరుల నక్రమునం దతకారు లేఁగఁగక్. పాంచా. ౧. ౮౯.

నట్టువాఁడు. వి. (నట్టు³ + వాఁడు.) నట్టువుఁడు, నటుఁడు.

సీ. బండలు బూతులు పరిహాసకులు నట్టువారాదిగాఁ గలవారు దక్కఁ, జెఱవారియాలు తాఁ బ్రియుఁడు వారింపంగఁ బరుశోడఁ బల్కనఁ బణశతంబు. విజ్ఞా. ప్రా. ౧౧౬.

నట్టువుఁడు = నటుగుఁడు. వి. (√నట్టు³. సం. నర్తకః. ప్రా. నట్టఓ.) నాట్యముచేయువాఁడు, నటుఁడు. (వేశ్యల కాటుగఱపునటుఁడు అని శ. ర.)

సీ. నట్టు నట్టువుఁ డన నటుఁ డగు...ఆం. పదా. సర. ౨౯.

వ...గొండ్లి పరిభవించునట్టువులునుం బోలెఁ జాశెలు చూపి...పోరునవసరమున...ఉ.హరి. ౪. ౨౫౬.

మ... నాలిగ్యాడ్వులపేరం గలనట్టువుల్ గఱపఁ గోపుల్ చూపులేఁదీవపాత్రల కయ్యామని పూవుముత్తెపుసరుల్ దాల్పంగ నిచ్చెం గడుక్. యయా. ౪. ౧౨.

నట్టువోజ. వి. (నట్టువ + ఒజ్జ.) నాట్యోపాధ్యాయుఁడు, నృత్యము నేర్పువాఁడు.

గీ. ఇన్ని తెఱఁగుల క్రమము సేయింతుఁ జతుర,తావిహీనము లైనపాత్రములనైన, నట్టువొజ్జ నై మెలఁగుదు నగళులందు. భార. విరా. ౧. ౨౪౨.

నట్టుసేయు. అ. క్రి. (నట్టు³ + చేయు.) నాట్యోపాధ్యాయత్వముచేయు.

సీ. వజ్రకుట్టిమశోభ వరమౌక్తికస్యందనచ్ఛాయ కేప్రొద్దు నట్టుసేయు. నిరం. ౧.౪౫. (పెంపొందించు అని భావము.)

నట్టె. వి. ౧. సంతోషముచే చేయునాట్యము.

సీ. శుభశోభనముల దుస్తులొసంగ వెన్కముందులకు నట్టెలు సేయఁగలరుగాక. చంద్రా. ౩. ౪౫. ~~(తాళపత్ర ప్రతులు, మాద్రి. పా. వడ్డెలు. శ. ర. పా. చూ. దుస్తు.)~~

నట్టెండ. వి. (నడుము + ఎండ.) తీక్ష్ణాతపము, తీక్ష్ణముగా కాసినఎండ.

మ. ఇవముం గందువలం జలంబునను నట్టెండల్ వెసం గాయువే,సవులం బంచమహాగ్నిమధ్యమున...నిల్చి చేసెఁ దపముం దాత్పర్యధైర్యంబునక్. పి. శకుం. ౨. ౧౧౨.

నట్టెము. వి. భిక్షాపాత్రము.

ద్వి. కప్పెరనట్టెంబుఁ గక్షపాలయును, నొప్పుగా బిగిసినయోగపట్టెయును. ద్వి. పరమ. ౨. ౭౨ పొ.

నట్టేఱు. వి. జా. (నడుము + ఏఱు².) ఏటిమధ్యము, నదీమధ్యము.

సీ. నట్టేట దాశకన్యకకు నువ్విళులూరి జాలిఁ బొందినపరాశరువిరాళి. నైష. ౮. ౧౫౧.

సీ. నెఱసు పెట్టితి పరాశరులంతవాని నట్టేటఁ బామరకన్యగాటు మఱపి. పి. శకుం. ౩. ౧౪౯.

సీ. పాఱుఁడ నని పట్టపగలు నట్టేటిలోఁ బలువచేతలకుఁ బాల్పడినవాని. విప్ర. ౪. ౪౪.

నట్టేటికెదురీఁదు = మిక్కిలి కష్టమునొందు.

క. మాటికి నీఁకసంసారం, బేటికి ననుబుద్ధి పుట్టబృథ్వీశ్వర నట్టేటికి నెదురీఁదినగతి, వీటికి వచ్చితి విమరలివిన్నఁదనముతోక్. వరాహ. ౨. ౫౩.

నట్టేటఁద్రోయు = పరిత్యజించు, విడిచిపెట్టు.

క...చనునే నట్టేటఁ ద్రోయ శరణాగతులన్. దశా. ౧. ౧౩౨.

నట్యా. సం. వి. ఆ. స్త్రీ. నటులసమూహము.

నట్లొట్లు. వి. బ. జలధార లోనగునవి నిరంతరముగా పడి ఉడిగినవెనుక అచ్చోట నిలిచి నిలిచి పడెడుబొట్లు; చూరునుండి పడిన నీటిబొట్లు.

సీ. నవమాలికలతేనె నట్లొట్లు పడుచోట మాణిక్యదీపముల్ మలయుచోట. మనుచ. ౩. ౧౧౧. ("తేనె నట్టొట్లుపడుచోట" శ. ర. పా, "తీవె నట్లుట్టిపడుచోట" ముద్రి.పా.)

గీ. వాన వెలిసియుఁ జూరునఁ బడిననీరు, బొట్లు వంగుళ్లు వాఁగ నట్లొట్లు వాఁగఁ, బేరులు వహించు...ఆం. భా. ౧. ౮౫.

నట్వాలు=నటువాలు. (శ. ర, బ్రౌ, చి. ని.)

నడ=నడక, నడత. వి. (√నడచు. క. నడె. త. నడై. మ. నట.) ౧. నడక, గమనము.

సీ. కొలఁకులకెలఁకులఁ గూడి క్రీడించుచుండెడునంచతండంబునడబెడంగు. భార. అను. ౧. ౧౪౧.

క. భువి నంతదవ్వె నేమును, దవదవ లే కరుగుదుము హుటాహుటినడలన్. మనుచ. ౧. ౮౬.

ఆ. వీరసేనసుతుఁడు వీరుండు హంసల, నడబెడంగుఁ జూచి నగుచు వాని, నెగచి యెగచి యందు నెగయకుండఁగ నొక్క,హంసఁ బట్టుకొనియె నతిరయమున. భార. అర. ౨. ౧౨. రా. వి. ౨. ౫౯.

౨. అశ్వగతివిశేషము.

చ. జవమున భంజళిన్ మురళిఁ జౌకమునన్ నడపైదుధారలన్...యూథి కెక్కి యా,హవజయశీలముల్ గలుగునశ్వము లెన్నఁగఁ బెక్కులవ్వరిన్. భా. రా. బాల. ౩౦.

విణ. నడచునది. (చూ. నడ[illegible]

నడక=నడ, నడత. వి. (√నడచు.) ౧. గమనము.

గీ. ఇపుడు ఘటికాద్వయం బయ్యె నినుఁడు పొడిచి, దవ్వు చాల దిచ్చోటికి దక్షవాటి, కేవలము మంచినడకైనఁ గీన వెత్తి,రెండుజాములు నిట నూరకుండ నేల. భీమ. ౪. ౪౬.

౨. ప్రవర్తనము.

క. ననుఁ దేఁటిచూడఁ జెల్లదు,నినుఁ జేసిన బ్రహ్మకైన నిక్కువ మిది యీ,యనుచితపునడకనాయువు, కొనసాగమి నెందు నీకుఁ గొఱగా దంటిన్. రామా. ౬. ౧౬౧.

చ. శివుఁ డిటు రమ్మటంచు దయ చేసినచోఁ దల కెక్కి తుగ్రవై,భవమునఁ జూచుచో నడుగు వట్టితి వే మన వచ్చు నీగుణం,బవు నవు నందినన్ సిగయు నందకయున్నను గాళ్లుపట్టుకొం,దువు హరిణాంక వేలకొలఁదుల్ గద నీనడకల్ దలంపఁగన్. విజ. వి. ౩. ౫౧.

౩. వృత్తి, జీవనోపాయము.

సీ. నడక యనంగను నడత యనంగను నడవడి యనఁగను నడరు వృత్తి. ఆం. భా. ౨. ౨౭.

నడకము. సం. వి. అ. న. మూఁపులనడుమ కిక్కసకసవువలె నుండునొ కానొకయెముక. (వాచ.)

నడకీయము. సం. విణ. (అ. ఆ. అ.) కిక్కసగడ్డి కలది. (దేశాది.)

నడకొలఁకు= నడబావి. వి. (నడ+కొలఁకు.) దిగుడుబావి.

క. ఒడికపుఁదనసొబగున కృష్ణుడు చెన్నలు గలుగఁ జూచి కొల సాయన్నన్, నడకొలఁకు లంచు వారికిఁ, గడువేడుకఁ దమ్మితావి కానుకఁ జేసెన్. యయా. ౩. ౫౮.

నడగఁడు. వి. (√నడ.) అశ్వవిశేషము, ఒకజాతి [illegible] గుఱ్ఱము.

క. ఒసరించినసీలని నడగని బొల్లనిఁ గత్తలానిఁ
హైరని సారంగని జారని జన్నని నిమ్మవని,
మొదలుగఁ దెచ్చి నిలిపె వాహకుఁ డెదు
రన్. ద్వా. ౩. ౧౪౧.

వ...మందరకును దూరంబుగా వచ్చితిమి నడఁగను నడతెగె...పి. శకుం. ౨. ౮.

గీ. పఱపుటంగడివీథుఁ దేర్పఱచి కొంచెపాటి
నడగని నెక్కి యాపాళి మెల్లవిడియ నియ
మించి తిరిగె...కువల. ౨. ౭౫.

గీ. తత్తడిరవాలు నడగఁడు కత్తలాని, తురికి ఖా
ఖా యనఁగ నొప్పుఁ దురగమునకు. సాం. ని.
తిర్య. ౬౧.

నడకొ(గొ)ండ. వి. (నడ+కొండ.) నడక కల కొండ.

వ...నడుచునడకొండగమియునుం బోనిగజరాజిత్తో రాజు రథారూఢుండై...భార. భీష్మ. ౧. ౧౩౦.

చ. తనువున నెల్ల రక్తజలధారలు గ్రమ్మఁగ
వారణేంద్రుఁ డేపున నెలయేఱు లొక్క
మొంగి బోరనఁ బెక్కడరంగ లీలఁ గై
కొని ఘనకేళి సల్పునడకొండగతిన్ సము
దగ్రమూర్తి యై. భార. భీష్మ. ౨. ౨౪౦.

గీ. క్రొవ్వి నడగొండకైవడి గునుకునొక్కయొం
టిగాని మహీనాథుఁ డొడిఁగి యేయ. మను
చ. ౪. ౪౬.

నడగొట్టు. అ. క్రి. (నడ+కొట్టు.) నిలుచు, ఆఁగు, ఉండు.

క. పోక నడగొట్టి తేనియు, రాకింతుఁజుమీ
మొగంబు రాచట్టుపయిం, శ్రీకాశిక నిందిం
చిన, నీ కింతటు నేల పోవు నీచచరిత్రా.
భీమ. ౨. ౧౫౩. (ప్రయోగాంతరము మృగ్యము.)

నడగోట. వి. (నడ+కోట.) నడక కలకోట.

సీ. రంగదుత్తుంగతరంగసంఘాతంబు నడగోటల
తెఱంగు నడుపుచుండ. ప్రభా. ౧. ౬౪.

నడచియాడు=నడచు. (√నడచు.)
(ప్రవర్తించు.)

సీ. ధర్మంబు కాశికాస్థానమధ్యంబున నాల్గుపా
దంబుల నడచియాడు. కాశీ. ౨. ౫౦.

నడచు=నడిచియాడు, నడయాడు, నడుచు. అ. క్రి. (త. నడక. క. నడె. మ. నటక్కు. తు. నడపుణి.)

౧. గమనముచేయు, చరించు.

వ...మార్తాండుండు కొండప్రక్కం జిక్కి కడలి మొగయక్కలిం దగులువడినజోగునుం బోలె నెదుర నడవ మఱలం బఱవ లేక చీకాకుపడి యున్నవాఁడు...కాశీ. ౨. ౯౮.

ద్వి. కడఁగి దుశ్శకునముల్ గనిపింప నిటకు, న
డచితి నటు గాన నావివాహమున, కేకీడు పు
ట్టునో యెఱుఁగంగ రాదు. ద్వి. నల. ౨.
౬౦౮. (ఇట వచ్చు అని భావము.)

౨. పోవు, వెడలు.

క. సేన మొగ మీఁతఁ డైనం, బూని మహీశ్వ
రులు నీకుఁ బొడిచెదరే, దుర్మాని యని కాదె
యీతనితో నడచుట కొల్లనైతి దురమున
కధిపా. భార. ఉద్యో. ౪. ౨౪౪.

గీ. నడచెఁ దుండీరదేశంబునడిమిచాయ, గగన
ఘంటాపథంబునఁ గమలహితుఁడు. కాశీ.
౧. ౧౨౬.

క. విడిపించుకొని మఱుంగున, నిడినతనదుభూ
షణంబు లెల్లను బ్రేమన్, దొడిగి గృహం
బున కల్లన, నడచెఁ బతిచరిత్రభావనల మన
మలరన్. కళా. ౪. ౧౦౨.

౩. ప్రవర్తించు, నడచుకొను.

ఆ. యోగ్యత్వపూర్ణదారు లుచితంపుఁగొలఁదిమై,
నడచినట్టివారు పెడిదములకు, నంత సొత్తు
లెట్టు... భార. ఉద్యో. ౧. ౩౦౬.

క. ఇది చెప్పినట్లు చేయుదు, మిది పంచినయట్ల నడతుమిది కల్యాణాభ్యుదయనిధానము మాకని, హృదయంబులఁ దలఁచుచుండి రిరుదెస వారల్. హార. ౬. ౧౦౭.

క... తాశే దిక్కుగ నడతు రశంక నల్లికొని దుస్సచివుల్. ఆము. ౪. ౨౮.

౪. జరుగు.

గీ. నాముఖంబునఁ గార్యంబు నడవ దేమి, సేయువాఁడ నొం డెద్దియుఁ జెప్పలేదు. భార. ఉద్యో. ౩. ౩౨౬.

క. ము న్నొక్కపట్టనంబున, సొన్నారిమిటారి సేర్చు శూరత్వము గైకొన్నది యై నడచిన కథ, చెన్నుగ విని పొమ్ము కడువిచిత్రము కొమ్మా. హంస. ౨. ౧౭౭.

౫. చెల్లు.

క. దేవా క్రమక్రమంబునఁ, బావనులై సృష్టిఁ గలుగుప్రజ లీకరణిఁ, గైవల్యంబున కేఁగదు, హావళిచే మాకు నడవ దధికారంబుల్. వరాహ. ౧౦. ౧౭.

౬. (గ్రాసము) కడచు.

గీ. తగినవేషంబు దనుఁ దాన పొగడుకొనమి, నొచ్చియును గీడు వలుకమి యిచ్చి నగవ, కునికి దన కెంత నడవక యున్నఁ బథము, దప్ప కుండుట నడవడి కొప్పు సేయు. భార. ఉద్యో. ౨. ౪౫.

సీ. గతి లేక దాస్యంబు గైకొని దానిచే గ్రాసంబు నడవక కడుఁ గృశించి. కవిక. ౫. ౧౭.

౭. ఉండు.

సీ. ఇఁకఁ గావు మర్థింతు నే నోయఖండదయాసముద్రుండ నాయందుఁ గరుణ, నడవఁ గట్టి పగఱ నడగించి తే నేమి చెప్ప నమోఘవాంఛితుఁడ నగుదు. రాఘవ. ౪. ౭౧.

౮. కవియు.

ఆ. స్వశ్రితనికురంబవనశిఖి [illegible] నుఁ డాబలాఢ్యుమీఁద, నడచి దుకమొనర్చె సభమున నుండి నిర్జరులు జెగడ నిగుడుపాయకముల. రాఘవ. ౪. ౨౧౬.

నడనిచ్చు=నడువనిచ్చు.

సీ. అడుగైన నడనీక యాఁకవెట్టినసిగ్గు సంపూర్ణమదధారసరణిఁ బోదల. కవు. ౫. ౧౦.

జః నడ, నడక, నడకొండ, నడకోలఁకు, నడగఁడు, నడగొట్టు, నడగోటు, నడచియాడు మొ.

నడజోదు. వి. (నడ + జోదు.) పదాతి, కాలిబంటు.

వ... అడిదంబులఁ బోడి పాడి గా నడుచునడజోదుభటులును ...ఉ. హరి. ౪. ౨౯.

నడత=నడ, నడక, నడితి. (√నడచు.)

(నడవడి, ప్రవర్తనము.)

సీ. కామపాలాఖ్యుఁడై గరిమ సర్వజ్ఞుఁడై నరవరోచితమైననడత యెఱిఁగి. నరస. ౧. ౭౦.

శా... బలిమి యెవ్వాఁ డొందు వాఁడేకదా, త్రైలోక్యంబున మేటి యానడతయే ధర్మంబు యత్నేశుపై, నేలా యీమొగమోటు యాతనిపురంబే లంక శంకింపఁగన్. ఉ. రా. ౨. ౨౨౭.

గీ. ఇట్టిమీవారినడతలు గట్టిపెట్టి. శశాం. ౩. ౮౧.

(వృత్తి, జీవనోపాయము.)

సీ. నడక యనంగను నడత యనంగను నడవడి యనఁగను నడరు వృత్తి. ఆం. భా. ౨. ౨౮.

నడతాడి. వి. (నడ + తాడి.) నడక కలవాడి.

క. పొడుపున బోడియునై యిల, నడతాడిం బోలి కరమునం బుస్తకపుం, దడక ధరియించి కటిఁ జిం, పుడువల్కము దూల బుద్ధముని శిష్యునితోన్. ప్రబోధ. ౩. ౨౦.

నడతెంచు. అ. క్రి. (√ నడచు.) ౧. వచ్చు.

ఉ. దంతిఘటల్ మహోగ్రసముదగ్రతతో నడతేర... భార. కర్ణ. ౧. ౭౫.

ఉ. [illegible] లింక మకరాలయ మేఁగతిసైన

http://telugutheses.com

దాఁటి సుగ్రీవపురస్సరంబుగ నొగిన్ నడతెంతురు తప్ప దాహకం,జేవెర వాచరించిన జయింతుము చెప్పఁడు...భా. రా.యు. ౫౦.

ఉ. అన్న కుమారచంద్ర తగునయ్య నిరంతర దుఃఖవార్ధిలోన న్నిటు ముంచి యీవిధము నన్ భయజాతువులం దపంబు సేయ న్నడతెంచి తిట్టు ...వి. పు. ౭. ౫౦.

౭. పోవు.

వ...నాకంబు వెడలి యాకసంబున నడతెంచుచున్న సమయంబున...ప్రభా. ౧. ౫౩.

ఉ. పాండవకోటిచూడ్కులకుఁ బండువు గాఁ జనుదెంచె ధృష్టకేతుండు సహోదరుండు తనతో నడతేరఁ బరాక్రమోద్ధతిన్.భార. భీష్మ. ౧. ౧౧౪.

చ...దిగంతభాగములు వగుల్పఁగా నెదురుగా నడతెంచిరి వైరికోటికిన్.హరి.ఉ.౯.౧౬౪.

నడతెగు. అ. క్రి. (నడ+తెగు.) నడక తెగినదగు, శ్రాంతమగు, డయ్యు.

వ...మందకును దూరంబుగా వచ్చితిమి నడఁగఁడు నడతెగ మానిసి మట్ర చిట్టాడవియాచిట్టడవి నెట్లు చన నేర్తు... పి.శకుం.౨.౯.

నడత్రోవ. వి. (నడ+త్రోవ.) నడుచుట కుపయోగించుమార్గము.

(విష్ణుపాదవర్ణనము.) చ. బలికి మణికిరీటము సుపర్వులకున్ నడత్రోవ శూలికిన్, జలకము దిండె మానిజనవాధునికాంతకు జీవనావఢం, బు...చంద్రా. ౧. ౫౬.

నడది(దీ)వియ. వి. (నడ+దివియ.) కరదీపిక, దివటీ, కాఁగడా.

సీ. నడదివియలు సేసె నగరికి మాణిక్యమకుటముల్ పూనినమనుజపతుల. భార. విరా. ౫. ౩౭౦.

వ...నడదివియలై మకుటారవిందరాగంబులు వెలుఁగ నలుగడల సామంతసందోహంబు క్రందుకొన ...మనుచ. ౫. ౨౧.

వ...ముందఱం జనుమూర్ధాభిషిక్తుల మణికిరీటంబు లనునడదీవియలతోడం గూడి...సైమ. ౬. ౪౦.

నడదీఁగె. వి. (నడ+తీఁగె.) నడక కలతీఁగె.

ద్వి. నడదీఁగెలో యన నవకంపుఁగాంతి, కడు నొప్పుమేనులు ఘననితంబములు, చిఱుతనవ్వులు తీయచెయ్వులు గల్గు,తెఱవలు వలరాజుదీమంబు లనఁగ. రం. రా. ఉ. ౧౧౦ పొ. ౧౦ పం.

నడపందిరి. వి. (నడ+పందిరి.)-నడక కలపందిరి-ప్రయాణకాలములందు రాజాదులయుపచారమునకై పరిచారకులు మోసికొనిపోవుపందిరి.

ద్వి. ఉడువీథి గప్పి సమున్నతలీల,నడపందిరులు వెలిగొడుగులుదనర్ప.బస.పు. ౭. ౧౬౭ పం.

నడపాడు=నడుపాడు. అ. క్రి. (నడపు+ఆడు.) నడచు, సంచరించు.

(పార్వతి.) సీ. కలహంసకులమందగమనంబున య మిట్టిదని చూపుగతి నడపాడఁ దొడఁగె. కు. సం. ౩. ౭౨౫.

సీ. నడపాడ నేర్చిననవకంపులత లనఁ బోలు పొందువెన్నెలబొమ్మ లనఁగ. ధనా. ౭. ౭౩. కు. సం. ౫. ౬౦౦.

నడపించు=నడపు.

(గమనింపఁజేయు, చరింపఁజేయు.)

సీ. పూరియుఁ గట్టియల్ నీరును గలపథంబున సేన నడపించుభూరికీర్తి. ఉ.రా.౪.౧౪౬.

గీ...నీయడుగుఁదమ్ము, లెంతదూరము నడపింప నిచ్చగించె. సైమ. ౪. ౨.

(ప్రవర్తిల్లఁజేయు.)

గీ...నీయభ్యనుజ్ఞ, ననుమతింపుము...రాజు నడ[illegible] ధర్మంబు నథము.కాశీ. ౬. ౩౧.

http://telugudthesis.com

నడపీనుఁగు. వి. (నడ + పీనుఁగు.) నడచునట్టి శవము.

ఆ...అర్థంబు నువ్వో సకలధర్మకారి, యొడమె లేనివాఁడు నడపీనుఁ గనుసహృషోక్తి వినమె దాని నూఁద వలదె. భార. శాం. ౧. ౪౯.

క. గడనుడుగుమగనిఁ జూచిన, నడపీనుఁగు వచ్చె ననుచు నగుదురు సుమతీ. సు. శ. ౪౩.

నడపు= నడపించు, నడిపించు, నడుపు. స. క్రి. (√నడచు.) ౧. గమనింపఁజేయు.

ఆ. మూలబలముతోడ మోహరంబుగఁ దీర్చి, సుమతిసుతుఁడు సైన్యసమితి నడపె. విక్ర. ౫. ౮౪.

క...ప్రహస్తుఁడు ముంగలి, యై రాక్షససేన నడపె నపుడు నృపాలా. ఉ. రా. ౨. ౩౨౯.

౨. ప్రవర్తింపఁజేయు.

క. నానావిధభూతమయము, మే నతిచంచలము మనము మెయికొని నిక్కం, బేసరుననుఁ జెల్లింపం, గా నగు సత్యంబు నడపు క్రమ మట్లుండెన్. భార. విరా. ౧. ౧౯౩.

గీ. క్షత్రియునిఁ దెచ్చి తొలితొలి గద్దియనిడి, పట్టబద్ధుఁ గావించుచోఁ బ్రజలు దమ్ముఁ, గావ ధర్మంబు నడపను గాదె సమయ, మరిఁ బలుకుదురు రీ వది యరయ వలదె. హరి. పూ. ౧. ౧౦౩.

౩. జరుపు.

సీ. వెలివెలివస్తువుల్ విడిచెఁబో నరుఁడు కర్మిమతం గాదె శరీరయాత్ర, నడపువాఁ డది మోక్షణంబు కానేరదు...భార. శాం. ౧. ౮౪.

గీ. ఇట్లు తనుయాత్ర నడపు మున్నితని తాత. ఆము. ౪. ౧౯౦.

ఆ. తా నెఱిఁగినకొలఁది నానారివృత్తాభి, ధాన కథ లొకింత తడవు నడపె. రాఘు. ౪. ౩౮. (చెప్పె నని భావము.)

౪. ఆచరించు.

క...అద్దనుజునిఁ, బోడ నడఁగింపఁ దలంచి భూరి వ్రతమున్.

చ. నడప మదాత్మ యగ్ని యయి నావదనంబున నిర్గమించి...భార. అను. ౪. ౪౦౭,౪౦౮.

గీ. వరుస నడపిరి వీరశైవవ్రతంబు. హర. ౨. ౧౧౯.

౫. పోషించు.

చ. పదసితి నిమ్మహోత్రుల సహాయము నొందక యుండఁ బెంచుచున్, నడపు మటంచు నన్ను మునినాథుఁడు మీజనకుండు పంచి ...భార. ఆది. ౮. ౩౦౫.

ఉ...ఆ తత్తురగంబుల కెల్లను సన్న యుక్తిఁ గా, నత్తిలి నిల్చి యూఁగియుఁ బ్రియంబున నాయెడ నాఁడునాఁటికిం, జేర్చి వహించుచుండ నడపెం దనతమ్ములలో విపావిగాన్. భార. విరా. ౧. ౨౬౭.

సీ. పడఁతి నే నడపినబాలసారంగంబు ఋషి నివాసముల కర్పింపు మమ్మ. చంద్ర. ౪. ౯౬.

౬. సమకూర్చు.

క. ఆకోడండ్రకు సొమ్ములు, కోకలు ననులేపనములు కొదయించుకయున్, లేక ప్రవర్తిల నడపె న, నాకులతం గొమరు డెంద మలరారుటకై. కళా. ౬. ౮౧.

౭. పొందు.

సీ. రాజుగ్రసేనుఁడై రాజిల్లఁ దాను దీర్ఘరితనం బెంతయుఁ బ్రభుతతోడ, నడపువాఁ డయ్యె సన్మాన్యుఁ గాశ్యపుఁ డనువిప్రుఁ బురోధ గావించె...హరి. ఉ. ౨. ౧౭౮.

౮. ఇచ్చు.

వ...త్రిభువనాంకుశమానవనిత్య మానెందునె ఇ నడపంగ్గలాండు ఆచంద్రార్కము గాను. దా. శా. ౧౧౯౧.

౯. [illegible], నడక.

ఆ... పాదతలముఁ జనుకట్టుఁ గచము న్యాసనము నడపు నద్రితనయ కమరు. కు. సం. ౮. ౧౨.

సీ. అల్లఁదనంబున యనువు మైకొనఁ జూచు నడపు కాంతికి వింతతోడవు గాఁగ. భార. విరా. ౧. ౨౪౫.

చ. నడపుతెఱంగు మాటజతనంబు నపాంగవిలాసమున్ ముసుం,గిడినబెడంగు ముద్దుమొగ మించుక వంచినసిగ్గుఁ బార్వతిం,దడ మఱుపంగ నొప్పెసఁగె దర్పకవైరికి...ఉ.హరి. ౫. ౫౮.

నడపుకొను= నడుపుకొను. స. క్రి. (నడపు+కొను.) పోషించుకొను.

గీ. ఉనిది కడుగారవంబున ననఘచరిత, నట్టనడుశేయి చెప్పుచున్నాను మమ్ము, నరమరలు లేక మీయుపాధ్యాయువలెను, నడపుకొనువార లెవ్వరున్నారు గనుక. విప్ర. ౪. ౬౫.

నడప్రాయము. సం. విణ. (అ. ఆ. అ.) కిక్కిసకసవు అధికముగా కలది. (దేశాది.)

నడబావి. వి. (నడ + బావి.) నడచిపోవుటకు మెట్లేర్పఱచినబావి, దిగుడుబావి, దీర్ఘిక.

ఉ. ఆనడబావిదండఁ గలయం జిగిరించినదేవదారుశా,ఖానికరంబు క్రిందట నొకానొకచో... ధరాధిపుఁ డొంటిసమాధినిష్ఠుఁడై. తపతీ. ౩. ౯.

సీ. విమలంబు లైనకూపములు నూటికిం బెట్టఁ బరికింప నొకనడబావి మేలు. కృ. శకుం. ౩. ౧౧౪.

సీ. కడ లేనియమృతంపునడబావి సంసారి ... మనుచ. ౧. ౬౬.

భక్తము. సం. విణ = నడప్రాయము.

మామిడి. వి. (నడ+మామిడి.) నడక [illegible] మామిడిచెట్టు.

క. కలయఁగఁ గరములఁ జరణం,బుల నురమున శోణితంబు బోరనఁ దొరఁగం, దలి రెసఁగిననడమామిడి,చెలువునఁ బఱతెంచె భీమసేనుఁ డచటికిన్. భార. భీష్మ. ౩. ౨౨౩.

నడమీనము. సం. వి. అ. పుం. కిక్కిసకసవు నడుమనుండుచేఁప, చిలిచిమము, తేలుమీను.

నడము. సం. వి. అ. పుం. కిక్కిసకసవు.

నడయాడు= నడచు. అ. క్రి. (√నడ.)

(నడచు; సంచరించు; విహరించు.)

సీ... ఇవ్వామనయన, నడయాడఁ గఱచిననాఁడ చిత్తంబునఁ గాంతిమతీకన్యక్రమముఁ దలఁచి. దశకు. ౮.౮౫.

గీ. ఇందు రావయ్య విందులు విందు లనుచు,నర్థిఁ దనుఁ బిలువఁగ నడయాడి యాడి,యుల్లసిల్లెఁ గృష్ణుఁడు శైశవోత్సవముల. హరి. పూ. ౫. ౧౯౦.

సీ. ఘులుఘులు మని యందియలు మ్రోయ నడయాడునడుగులా యివి ప్రోదియనుఁగుఁజూల. సారంగ. ౩. ౨౪౬.

(వీచు, వీతెంచు.)

క. వాడెం బయిరులు కాఁకలు, గూడెం గొలఁకులు దవాగ్నిఁ గుజనిచయంబుల్, మాడెం బ్రాణులపై నడ, యాడెం బలుసెకలగాడుపక్కాలమునన్. సమీర. ౨. ౯౩.

శా. త్వంగద్వ్యాహఖురాగ్రభిన్నధరణీతత్వంబు రేణ్వాకృతిన్,మ్రింగె న్వ్యాధులన్ గ్రసించె హిమరుజ్మిత్రాదులం బుష్కరం,బుం గప్పెన్ నడయాడ దయ్యెఁ బవనంబున్ ... దశా. ౨. ౩౭౯.

(ఉండు, నివసించు.)

క. వచ్చెఁ గద బెడఁద మన కిఁక, నిచ్చట నడయాడఁ గూడ దెటకేనియు నే, వచ్చెద ర

మ్తటు లైన, న్విచ్చలవిడి నడువవచ్చు వెఱవకు మదిలోన్. శుక. ౩. ౫౦౨.

నడలింగమూర్తి. వి. (√నడ.) నడక కలలింగ మూర్తి, చరలింగము.

సీ. నాకు మీపాదార్చనము సేయ నడలింగ మూర్తి చేకుఱె ... కాళ. ౧. ౩౫.

నడ(డు)వ. వి. (√నడచు. క. నడవ. త. నడై.)

౧. అళిందము, తలవాకిటికిని నడిమివాకిటికిని నడిమిచోటు.

(వ్యవ.) నీవు మాయింటినడవలో కూర్చుండుము.

౨. సేతువు.

క. ఆచేఁప లిపుడు మీరలు, వైచినమల లెల్ల మ్రింగి వైచెఁ జుమీ యో, రాచల్వ కేఁడ పదిలుఁడ, వై చెచ్చెర నడవఁ గట్ట నంపుము నలునిన్. అచ్చ. రా. యు. ౭౪, ౭౭.

గీ. నడవ గావించు చున్న యన్నలుని సేతు,కర్తకా శల మీక్షించు గగనచరుల, కనిమిషత్వంబు చరితార్థమయ్యె నపుడు. భా. రా. యు. ౨౫౨

౩. ~~(త. నడప్రై.)~~ మార్గము; సోపానము.

ఆ. ...మార్గంబు, తెరువు త్రోవ దారి తెన్ను సరవి, చనుప నడవ చొప్పు జాడ డొంక యనంగఁ, బొలుచుచుండు... ఆం. భా. ౨. ౭.

వ. ...కూలినబావితెఱంగున నడవ లేక...కవిక. ౪. ౧౧౩.

నడవడి. వి. (√నడ.) ౧. గమనము, నడక.

సీ. నడవడి గలదివ్యనాగదంతము లట్లు...గీ... కెలని రన్నలువురంత. చం. రా. ౨. ౫౩.

సీ. హిమరౌప్యగిరులఁ జేరెదబల్మి నదలించి నడవడిఁ జౌదంతిఁ గడకుఁ ద్రోచి. వె. శకుం. ౧. ౪౩.

క. కుడిఁరెడమనాడులందున్, నడచున్ వాయువులు వానినడవడి తెలి [illegible] బోధగమున

నెపుడు మెలఁగున్, నడిమినడక నంటి నెమ్మనంబు కుమారా. సీతారా. ౧. ౧౭౦.

౨. ప్రవర్తనము, నడవడిక.

క. నడవడి యనుమున్నీటిం, గడవం బెట్టంగ నోడకరణిం దగి... భార. ఉద్యో. ౨. ౩౬.

చ. నడవడి మంచి దైనను జనంబులు పెద్దఁగఁ జూతు రాతనిన్, నడవడి చక్కఁగానిదు నచ్చినచుట్టము లైనఁ జేరనీ, కెడ గలుగంగఁ దోలుదురు...నా. పంచ. ౧. ౧౦౯.

క. తెలిపితివి సోమసూర్యుల, కులవిస్తారంబు వారికులము ధరిత్రీ, కులనడవళ్లును వింటిమి ... భాగ. ౧౦ పూ. ౩.

౩. ధర్మము, న్యాయము.

సీ... తమకు, నధిపతియుఁగ నొరు నాసపడక యుండి నడవడి బహుకారణములఁ జిక్కి, వడిన విపన్నులై బ్రహ్మఁ గానఁగఁ బోయి మాకు రక్షకుఁడుగ మహిపుఁ డొకఁడు. గీ. వలయు రూపింపుము ... భార. శాం. ౨. ౨౫౮.

ఆ. ఎమ్మెకాఁడ యగ్గి యెలగాఁగఁ జెండిల్లియైన చెలిని డించి యకట యొంటి, నేఁగ దగునె మీర తెఱుఁగనినడవను, లింకఁ బుడమిఁ గలవె యేర్పఱింప. అచ్చ. రా. అయో. ౮౦.

౪. జీవిక, వృత్తి.

సీ. నడక యనంగను నడత యనంగను నడవడి యనఁగను నడరు వృత్తి. ఆం. భా. ౨. ౨౨౭.

నడవడిక. వి. (√నడవడి. త. నడవడిక్కై.) ప్రవర్తనము. (శ.ర, చి.ని.)

నడవడికాఁడు. విశే. (√నడవడి.) ప్రవర్తనము కలవాఁడు.

చ. అడిగినఁ దెచ్చువాఁడొ గడు నందమునన్ గన నెవ్వాఁడొ మే, ల్నడవడికాఁడొ వీటఁ

http://telugutesis.com

దగునాయకమై చరియించువాఁడో ...ప్రబంధ.౬౩౪.

నడశేషము. సం. విణ. (అ. ఆ. అ.) నడముతో కూడినది.

నడసంహతి. సం. వి. ఇ. స్త్రీ. కిక్కిసగడ్డిమేటి.

నడి. సం. విణ. (న్. నీ. న్.) నడతృణము అధికముగా కలది. (కొండ మొ.)

నడిఁకించు=నడుఁకఁజేయు. స. క్రి. (√నడుఁకు.) వడఁకించు.

సీ... తురగచయము. ఆ. నాల్గుసాయకముల నడిఁకించి సారథి, నొక్కమార్గణమున నుబ్బణంచి, యార్చుటయును ద్రోణుఁ డలిగి ...భార. ద్రో. ౪. ౮.

నడికట్టు. వి. (నడుము+కట్టు.) కాసె, దట్టీ.

సీ.అరచట్ట మయిఁ గుంకుమాంబువు నడికట్టుచెంగావి మెఱిగిఁ జికిలిసేయ. రా.వి.౩.౧౨౫.

(కలికిమూర్తి.) సీ. కడవన్నె జిగిపట్టునడికట్టు పడుదలపట్టంబు నేజాయు బాగుదేర. గీ.వెడలు దిగ్విజయార్థియై...దశా. ౧౦. ౧౧౨.

రగడ. నడికట్లు మేఘవర్ణంబులును ద్రోపులును మొకమాలులును...హంస. ౫. ౩౫౬.

నడికట్టుత్రాడు. వి. (√నడుము.) ఏనుఁగు మొదలగువానినడుమునకు కట్టెడుత్రాడు.

(కళాపూర్ణుడు.) క...తద్వేదండము నడికట్టుత్రాళ్లఁ దగ బంధించెన్. కళా. ౭. ౭౬.

నడికలను. వి. (√నడుము.) యుద్ధరంగముయొక్క మధ్యభాగము.

వ...నడికలవ నింటివారిం దలంచుకొని కేడించి వచ్చి యచ్చటచ్చట మచ్చరంబుల నెదిరి బలంబుల సొచ్చి ద్రచ్చి నొచ్చువారిం జచ్చువారిం జూచి...ఉ.రా. ౪. ౨౭౧.

నడికిరే(యి)=నడిరేయి. వి.(√నడుము.) అర్ధరాత్రము.

సీ. అతఁడును దద్భావ మరయంగ మదిఁ గోరి రూపించి యొకమరి రేప వత్తునని పోయి నడికిరే యర్థితోఁ జనుదెంచు...భార.ఆర. ౮. ౩౨౨.

ఉ...త్రెక్కొనుకాఁకచే నడికిరే లరుదెంచిన గోపికావళిన్, బొక్కఁగఁ జేసి...ఆము. ౫. ౬౭.

గీ. ఈనడికిరేయి నొంటిమై యింతదూర,మేమి కార్యంబు మదిఁ గోరి యేఁగుదెంచి,తి... హర. ౮. ౧౨౩.

గీ. వండ నలయదు వేవురు వచ్చిరేని, అన్నపూర్ణవు నుద్ది యా నతనిగృహిణి, యతిథు లేతేర నడికిరే యైనఁ బెట్టు,వలయుభోజ్యంబు లింట నవ్వారి గాఁగ. మను చ. ౧. ౫౬.

నడిగండి. వి. (√నడుము.) యోని,ఆఁడుగుఱి.

సీ. తొడపల్చ నగునింతినడిగండి కడుఁ బెద్దరిత్తునిమనసుకోరికలు పెద్ద. వేణు. ౨౦.

నడితల. వి. (√నడుము.) శిరోమధ్యము.

(భీమజరాసంధులు.) చ. నడితల లూరుజానుజఘనప్రకరంబులు బిట్టు వ్రయ్యఁగాఁ,బిడుగులఁ బోలు పెన్గదలఁ బెట్టుగ వ్రేయుచుఁ బాయుచున్ వెసన్. భాగ. ౧౦. ఉ. ౮౩౬

వ...అంత నెగసి పగతునడితల బెడిదంపుఁగడంక నడువ...కూలినఁ బ్రతిభటుండు పాలిసె ననుచు...హరి. ఉ. ౨. ౬౧.

నడితి=నడత. (త. నడత్తై.) ప్రవర్తనము. (బ్రౌ. శే. ర.)

నడిని. సం. వి. ఈ. స్త్రీ. ౧. నడతృణసమూహము. ౨. నడతృణ మధికముగా కలనది.

నడిపించు=నడపు. (√నడుచు.)

(గమనింపఁజేయు.)

గీ. ఘల్లుఘల్లునఁ బెండెంబుగండుమీలు,గదల న
ల్లన నడిపించి పొదివి తెచ్చె,నెచ్చెలులపిండు
యువతి నాన్నపతికడకు. మనుచ. ౬. ౫౧.

క. నలకూబరమణికంతులు, బలముల నడిపింప నర్థ
పతి తురగముపై, ధళధళితచంద్రహాసో,జ్జ్వ
లితభుజుం డగుచు నడచె వాసవుప్రోలన్.
పారి. ౮. ౯౩.

(జరుపు, జరిగించు.)

గీ.అనినఁ జిఱునవ్వు నవ్వి యజ్ఞవరాగ్ర,గణ్యుఁ
డతనికిఁ గట్టువర్గంబు లొసఁగి, మంచి దటు
వలెనే నడిపించుకొండ,మంచు వీడ్కొల్ప
నాదైత్యుఁడరుగుటయును. కువల. ౨. ౧౦౮.

(రథము మొ. కడపు, తోలు.)

క. అరదము దశముఖుమీఁదం, బరువడి నడి
పింపు వేగ మాతలి యనుచున్. ఉ. రా.
౮. ౩౩౮.

నడిమికట్టు. వి. (√నడుము.) నడుమునకు కట్టుకొ
నెడుకట్టు.

సీ. కటిమండలంబునఁ గరకంచుపుట్టంబు మడఁ
చి కట్టినమేలినడిమికట్టు. హర. ౨. ౯౩.

నడిమిన్ను. వి. (నడుము + మిన్ను.) ఆకాశ
మధ్యము.

చ...కడువేడ్క యొనర్పఁగ బంతి యాడ నె,
మ్మిని గనకంపుఁగోల నడిమింటను త్రిప్పరఁ
దారి కొట్టుచున్. ప్రభా. ౨. ౩౦.

క. నడిమింటఁ దపసి డెందపు,నడిమింటం జెలఁ
గుతమ్మినంటు వెలుంగన్. ఘటికా. ౨. ౧౧౩.

నడిమిలోకము. వి. (నడుము+లోకము.) భూ
లోకము.

గీ. కారణం బేమి నడిమిలోకమునుండి,నరప
తులు రారు మునుపోలె నాకమునకు. శైవ.
౩. ౯.

నడిమివాఁడు. విశ. (√నడుము.) మధ్యముఁడు.

సీ. కూడు శే కాతనిచేడియ ముప్పురుకొడుకు
లలోపల నడిమివాని, మెచ్చఁ బ్రాపు వోపి
యమ్మెద నూఱుగోవులఁ కెవ్వరేఁ గొనుఁ డను
నెడ...హరి. పూ. ౨. ౮౦.

నడిరాతిరి=నడిరేయి. (త. నడురా.) నిశీథము.

సీ...నడిరాతిరి యన, నడిరేయి యనఁగఁ గాం
దారిమాందారిప్రద్దన...నిశీథాఖ్య దగు...
ఆం. భా. ౧. ౯౮. ("అపరాతిరి యన నడిరే
యి యనఁగ." ప్రాఁతవ్రాఁతప్రతులపా.)

నడిరేయి=నడికిరేయి, నడిరాతిరి. వి.(√నడుము.
త. నడు ఇరవు.) అర్ధరాత్రము.

సీ. నరవర మనవీడు నడిరేయి కృతవర్మయును
గృపాచార్యుండుఁ దనకుఁ దోడు,గా వచ్చి
...భార. సౌ. ౨. ౩.

ఉ...కొక్కరొ,కో యని కూయఁడే యతఁడు
కుక్కుటమై నడిరేయి గౌతమ,ప్రేయసిఁ
బొందఁ గోరి...శైవ. ౯. ౬౯. ఆం. భా.
౧. ౯౮.

నడిలము. సం. విశ. (అ. ఆ. అ.) కిక్కసకసవు
కలది. (నేల మొ.)

నడివంక. వి. (√నడుము.) మధ్యభాగము.

సీ. బెట్టుగా నడివంకఁ జుట్టివచ్చినమబ్బు వెల
యునేనికతోలు వలువ గాఁగ. యయా.
౨. ౩౬.

నడివీథి. మి. వి. (√నడుము.) వీథియొక్క మధ్య
భాగము.

గీ. పెద్దనడివీథి నిలుచుండి భిక్ష యడుగు, నాశ్ర
మంబునయందుఖట్వాంగపాణి.హర.౫.౫౫.

నడివీపు. వి. (√నడుము.) వీపునడిమిభాగము.

క. ఉఱుకుచు నె కఠినముష్టిన్, నెతి చెడ నడి
వీపు వొడిచి నిజభుజముల నేన్గైల మెఱయ

వానిసందులు, బిఱుసున వెనుకకుఁ గుదించి వెఱకేల్పట్టెన్. కళా. ౪. ౪౫.

నడిప్రేలు. వి. (√నడుము.) మధ్యమ, నడిమిప్రేలు.

గీ...నడిప్రేలన మధ్యమ నెగడు...ఆం. భా. ౨. ౧౩౯.

నడుఁకఁబడు. అ. క్రి. (నడుఁకు+పడు. స్వార్థమున.) నశించు.

వ...నిజదాసజనపాపతాపత్రయచయమ్ముల నడుగక నడుఁకఁబడఁ జేయునడుగుతండంబులును ...ఘటికా. ౨. ౬౫.

నడుఁకు(గు). అ. క్రి. (త. నడుంకు. క. నడుగు. మ. నడుంగు. తు. నడుంగుణి.) ౧. చలించు; వడఁకు.

చ. నడుఁకక బాల్యచాపలమునన్ దనపిమ్మటివ్రేలఁ జొక్కపుఁగడియపుటట్టుంచుఁ ద్రిజగజ్జను లచ్చెరువంది చూడ న్వక్కడపటి కొండసాంపు లెఱుఁగం దవిలించి నటించుశౌరి పెన్గోడుకు ...వేం. పంచ. ౧. ౭.

ద్వి. కనుఁగొని యిది యేమి కాంత నీచంద, మనవుడు నాలేమ హస్తముల్ మొగిచి, నడుఁకుచుఁ బలుకను నాలుక రాక. రం. రా. ఉ. ౭౨ పా ౭. పం. (నడకు ముద్రి.)

గీ. అమరబృంహితహేషితఘుమఘుమితభుజాసమాస్ఫాలితంబులజడికి నడిఁకె, కులకుధరమండలము కలగుండువడియె. వసు. ౨. ౧౫౨.

౨. ఒదుఁగు, సంకుచితావయవుఁ డగు.

గీ. వామనుం డైనకైటభవైరివిధము, నభినయించు క్రమంబున నధిపసుతుఁడు, నడిఁకి నడిఁకి యల్లల్లన నడిచి పట్టెఁ, బాణిపద్మద్వయంబునఁ బవిఁడియంచ. నైష. ౧. ౧౦౨.

క. ప్రబ్బికొనినవెంటికట్టి, నిబ్బరముగ నడిఁకి నింగికి వడితో, గొబ్బున నెగసి తటాలున, బెబ్బులి మందావుఁ బట్టెఁ బెలుకుటి యఱకన్. భాగ. ౬. ౩౫.

ఉ...వాఁడుం దగఁ బోయి యల్లన నడుంకుచు భూవిభుఁ జేరి నమ్రుఁడై. నిర్వ. ౨. ౫.

౩. నమ్రుఁ డగు.

గీ. బ్రతుకఁ దలఁతేని వినుము నాపనుపు సేసి, చక్రమాదిగ విడిచి మత్సంజ్ఞ యుడిగి, నడిఁకి చనుదెమ్ము నాశరణమ్ము సొరఁగ. హరి. ఉ. ౬. ౧౯౦.

౪. భయపడు, జంకు; వెనుదీయు.

క. వెఱవార లధికభీతిన్, విఱిగి చనిరి భీష్ముఁ డేచి వీరరథికు లందఱఁ జూచి రాచకొడుకుల, నలుమాడెదు భీముఁ డిట్లు నడుఁకం దగునే. భార. భీష్మ. ౨. ౨౩౭.

చ. నడిఁకెడువాఁడు గాఁడు గురునందనుఁ డక్కట తండ్రిచావునప్పుడు మొగ తప్పి యొండుగడఁ బోరుచు నుండెనో ...భార. ద్రో. ౧. ౯౨.

క. యాదవులు కృష్ణప్రాపున, నాదగువేఁడిమికి నోర్చి నడుఁకక యెదురై, యేదియు నెఱుఁగరు శౌర్యోన్మాదంబున నున్నవారు మహీమోద్ధతులై. హరి. ఉ. ౬. ౪౯.

గీ. ఉడుము నడిఁకిన నడుఁకునే బడియపెట్టు. కాశీ. ౨. ౧౪౪.

౫. ఆపదనొందు, ఇక్కట్లుపడు.

చ. అడవులఁ గందమూలముల నాఁకలి దీర్పంబు సేయుచున్, బడలినవృద్ధతాఁగబాలికలన్ సుకుమారమూర్తులన్, గడుసుఖులైనవారలను గట్టెఁడిపై వెసఁ గట్టి త్రోచితిన్, నడుఁకుచు వార లెవ్విధమునన్ దుపిల్లుచు నున్నవారొకో. వి. పు. ౫. ౧౬౩.

౬. నశించు. (చూ. నడుఁకఁబడు.)

[illegible] చలనము; భయము.

http://telugutthesis.com

(వ్యావ.) నన్నుచూడఁగనే వానికి నడుఁకు పుట్టినది. (శ.ర.)

(నడుఁగు ప్రయోగములకు చూ. నడునడు.)

జః నడుఁకఁబడు, నడుఁకొత్తు.

నడుఁకొత్తు. అ. క్రి. (నడుఁకు + ఒత్తు.) నిర్భయుఁడగు.

ఉ. దేవకి మున్నుగాఁ గలసతీనివహంబులకెల్లఁ
జూపవద్దేవునియాజ్ఞ వాహకులు దెచ్చునె
డన్ నడుఁకొత్తి యొంటిమైఁ, గావున శోహ
టింప కనుసాళ్వుఁడు సాళ్వము దూఱినట్లు
యోధావలిఁ గిట్టి పట్టె సవనాశ్వము విశ్వభ
యంకరంబుగన్. జై.భా. ౩. ౯౦.

సీ. దేవర ముఖ్య కేతెంచిరి వారిలో నడుఁ
కొత్తి కొంతసైన్యము వధించి. గీ. సవన
హరిఁ గొంచు నేగెను నద్దివికి నొక్కఁడు
...జై. భా. ౨. ౪౧.

నడుగడ్డ. వి. (నడుము + గడ్డ. క. నడుగడ్డ.) ద్వీపము, నలుదిక్కుల జలము కలభూభాగము.

క. నడుగడ్డలిసుకతిప్పలు, మడలు దరులు వాఁ
కలును గ్రమంబున నొకఁడుఁకన్, గడవఁబడ
కుండఁ గృష్ణుఁడు, పడఁతులకును యమున
యాటుపట్టుగఁ జేసెన్. హరి. పూ. ౭. ౩౮.

(క్రొత్తప్రతి. పా. నడకట్ట ప్రాఁతప్రతిపా, నడుకట్ట. శ. ర. పా.)

నడుగాలు. వి. (√నడుము.) గుఱ్ఱములకు శరీరలాఘవమునకై వెనుకకాళ్లకును ముందుకాళ్లకును కట్టెడుసాధనము.

గీ. కట్టుఁగొయ్యలతో నడుగాళ్లతోడ, రత్న
ఖారమయూరమరాళమేవ, బలిముఖప్రము
ఖములతోఁ బంచవర్ణరజ్జువులతోడ బహు
మందురలు జనించె. వరాహా. ౪. ౧౧౪.

నడుగుంటు. వి. (√నడుము.) తలనడిమిపల్లము, బ్రహ్మరంధ్రము.

సీ. చను రూక నడుగుంట నిమురుచుఁ దల
యంటి యంగంబు లెల్లఁ జక్కఁగఁ దీటి.
చంద్రా. ౨. ౩.

నడుచెక్కి. వి. (నడుము + చక్కి.) మధ్యప్రదేశము.

వ...ఆయ్యాశ్రమంబునడుచక్కి నుండి యమ్ము
నీంద్రుండు హరిణవత్సంబులకుఁ జేయువా
త్సల్యంబునకు నద్భుతంపడి...పార. ౧. ౩.

క. చందురుఁ గనునరవిందము, చందంబున మో
ము వంచి సంయమికులసంక్రందనుఁ డారా
మద్రుమబృందమునడుచక్కి నపు మపేక్షిం
జనుడున్. వైజ. ౨. ౭.

గీ. ప్రోలిపల్గోటకొమ్మలఁ బులుఁగుటాలు, గతిక
యని డాసి చెంతఁ జెక్కడపుసింగములను
గన్గొని నడుచక్కిఁ బోవ వెఱచి, ప్రొద్దుతే
జీలు బలువడిఁ బోవుఁ గడల. నీలా. ౧. ౩౨.

నడుచు=నడచు. అ. క్రి. గమనముచేయు, సంచరించు.

చ. అడిగిడి నొక్కనాఁడు గమలాసను తేరికి
వారువంబ వై, నడుచుచు...వైవ. ౨. ౫౭.

మ...ద్రవిడాంగనల్ నడుతు రుద్యానంపులోఁ
ద్రోవలన్. ఆము. ౧. ౫౬.

క. ఇటు నవ్వరూథినియు నొక్కటఁ గతిపయ
సఖులు దన్నుఁ గొలిచి నడువఁగాఁ, జటుల
ఝణంఝణరవపద, కటకసమాకృష్టకేళికల
హంసిక యై. మనుచ. ౩. ౮౨. (వచ్చు
అని భావము.) దశా. ౩. ౧౮౧.

౨. వెడలు, పోవు.

వ...లేదు నడువుండు పొందు కూడ దనునిషేధ
వాక్యంబులు చెవులు నిండఁగొన...భీమ.
౨. ౧౦౧.

సీ. నగభామనో వాఘనగరికి నడుచువా రెడ

పక క్రొన్నెల నడుచువారు. భల్లా. ౨. ఆ. (శ. ర.)

౩. ప్రవర్తించు, నడచుకొను.

వ...ఇంత విచారించి రుచించినట్లు నడువుము ...ఆము. ౬. ౩౧.

౪. జరుగు, ప్రవర్తిల్లు.

ఉ. ఆగమమంత్రతంత్రములు సాంగము లై నడువంగ...భోగివిభూషణుం గొలుచుపుణ్యుల కబ్బును భోగమోక్షముల్. భీమ. ౩. ౧౦౫.

వ...గుడులకుఁ బూజ నడువ దనియు... ఆము. ౪. ౫౩. వి. పు. ౪. ౪.

౫. పుట్టు, కలుగు.

క. కామం బనుపురుషార్థము, నామము వినియు నిదిదక్క నలినానన యే, నేమియు నెఱుంగఁ జెపుమా, యేమిట నది నడుచు సిద్ధి యెమ్మెయిఁ బొందున్. దశకు. ౫. ౨౬.

౬. ఉండు.

క. వచ్చెఁగద పెడఁద మన కిఁక, నిచ్చట నడయాడఁ గూడ దెటకేనియు నే, వచ్చెదర మ్మటులైనన్, విచ్చలవిడి నడువవచ్చు వెఱవకు మదిలోన్. శుక. ౩. ౫౦౨.

క...సత్యం, బనఁగా దైవం బనఁగా, జనులకు లేకున్న నెట్లు జగములు నడుచున్. కళా. ౩. ౧౮౨.

౭. అనుభూతమగు, భుక్తమగు.

క...మన్నవజీర్లకు, నడుచు ముఖాసాలుగాక ...ఉ. హరిశ్చ. ౧. ౬౬.

౮. సరిపడు, అనుకూలమగు.

(వ్యావ.) ఈమందు వేడితత్త్వముమీఁద నడువదు.

౯. అందు, చేరు.

సీ. పని గల్గి యుండినఁ దనకు మంత్రులకు లేఁ

జిగురుఁబోఁడులచేతఁ జెట్లు నడువ. కువల. ౪. ౧౦౧.

జః నడిపించు, నడుపాడు, నడుపు, నడుపుకొను.

నడుజాము. వి. (√నడుము.) అర్ధరాత్రము.

ద్వి. వారక నడుజాము వచ్చి వేఁడినను, కోరిన ధనములు కొండు కొం డనుచు. ద్వి. హరిశ్చ. ఉ. ౪౭౫ పం.

నడుత(ద)ల. వి. (నడుము + తల.) నడునెత్తి.

సీ. నడుతల యందంద పిడికిట మొదళులు గలఁగంగఁ బొడిచి మోఁకాల నురము, దాఁకింప ...హరి. పూ. ౯. ౧౩౭.

గీ...గువ్వ...గ్రద్ద వాయస మాదిగాఁ గలుగు పులుఁగు, లడరి నడుతల వ్రేసిన నమ్మనుష్యుఁ, డాఱునెలలుగాని మనఁ డుదాత్తపుణ్య. మార్క. ౩. ౩౪౮.

సీ. చేతులు నడుదల నేర్చు టుత్కటశోక మాకారములు దాల్చినట్టు లుండ. భార. స్త్రీ. ౧. ౯౮.

నడుదింపు. వి. మాంసవిశేషము. (శ. ర.)

వ... మృగంబులనడుదింపునఁజూడు నవులినయతం డంధుండును బంగుండును నై యావిర్భవించు...మార్క. ౨. ౧౧౫. (శ.ర. పా. మృగముల నడిచి వీపునంజూడు అని ముద్రి.)

నడుదీవి. వి. (నడుము + దీవి.) మధ్యద్వీపము.

సీ. పుష్పకేతనువలపులయేటినడుదీవి శంబరారాతియార్జవపురీవి. వైజ. ౧. ౧౦౨.

నడుదెస. వి. (నడుము + దెస.) మధ్యప్రదేశము.

క. వెలయుఁ బెనుబైలు నిషధాచలకూటము నందు నడుదెసన్...వరాహ. ౧౦. ౧౩౫.

నడునట్టు. వి. (నడుము + నట్టు.) మధ్యస్థానము.

సీ. పాటలం బగుజటాజూటంబునడుమట్టుపూప
చుక్కలరాజు పొడవుచూపు. భీమ. ౩. ౧౯.

నడునడు. వి. నడుఁకుటయం దగునమకరణము.

సీ...భండనమున, వారిహేతిచ్ఛత్రవాహనధ్వజములు నఱకిన నడునడు నడికి వార, లభయంబు వేఁడిన నందఱఁ గృపఁ గాచి... భార. ద్రో. ౨. ౨౦౬.

క. పాలుపయి నడచున ట్ల,బ్బాలిక నడునడు నడింగి భయమున...భార. ఆది. ౨. ౧౫౫.

వ. అక్కన్యకయు నట్టితేజోరూపంబు చూచి విస్మయంబునను భయంబునను గడు సంభ్రమించి నడునడు నడుంగుచున్న దాని నోడకుండు మని సూర్యుండు ప్రసన్నుండై... భార. ఆది. ౫. ౨౧. (వ్రాఁతప్రతి. పా. నడునడనడుంగు ముద్రి. పా.)

(సతీదేవి.) వ... భయంబున నడునడు నడుంగుచు...కు. సం. ౨. ౧౮౪. వ్రాఁతప్రతిపా.

నడునీరు. వి. ఔ. అనా. (నడుము + నీరు.) నీటినడుము, జలమధ్యము.

క. వననిధినడునీటఁ గలము, మునిఁగిన బెగడందు చిత్తములు గలిగినత,జ్జనులక్రియ నున్న సేనలు... భార. ద్రో. ౧. ౨౬.

నడునె(డ్నె)త్తి. వి. (నడుము + నెత్తి.) శిరోమధ్యము.

ద్వి. హనుమంతువదనాబ్జ మర్ధచంద్రాస్త్రమున నొంచి పదిబాణముల బాహుయుగము, నాఁటించి యొకశక్తి నడునెత్తి పగుల, మేటి యై యేసిన మిగుల రోషించి. రం. రా. సుం. ౨౬౩ పా. ౨౩ పం.

క. అత్తోరణంబె కొని నడు,నెత్తి పగుల సూర్యభానునిన్ మొత్తినచోఁ, దుత్తుమురై వాఁ డిలఁ బడె... ఉ. [illegible]

ద్వి. ఇవురుఁ బోరెడికేల నెత్తి నడ్నెత్తి, నిఖరంగ నంటి మై నివ్రఁగా నిమిరి. ఆ. మ. శ. ౧. ౨౪ పా. ౧౯ పం.

నడుపాడు=నడపాడు. అ. క్రి. (నడుపు + ఆడు.) నడుచు, సంచరించు.

ద్వి. పట్టి మెల్లన నెత్తి పాదంబు లుర్వి, మెట్టింప ధైర్యంబు మిగుల రాసుతుఁడు, లాగుగా నూఁది మెల్లనె నడుపాడ. నవనాథ. ౨. ౧౩౨ పా. ౧౩ పం.

సీ. నడుపాడ నేర్చిననవకంపుమనుఁదీఁగ మురిపెంబుఁ బూనిన విరులయెత్తు. కేయూర. ౪. ౩౦.

నడుపు=నడిపించు, నడపు. స. క్రి. (√నడుచు.)

(ప్రవర్తింపఁజేయు.)

క. పెక్కండ్రు గూడి సమయం, బొక్కటి కల్పించి నడుపుచుండుదు రేనిన్, నిక్కముగా నాసమయము, దక్కొని చెల్లించుటయును ధర్మము పతికిన్. విజ్ఞా. ప్రా. ౩౯.

(జరుపు, జరిగించు.)

క. ఎప్పుడును మీవచస్స్థితిఁ, దప్పక యే నడుపుచున్నదాన నిపుడు నా,తప్పొప్పులు మీరరయుట, యొప్పున్... కళా. ౨. ౩౧.

(ఆచరించు, చేయు.)

సీ. నైజంబు లగునిత్యనైమిత్తికంబులు నడుపుచో బ్రహ్మార్పణంబు సేసి. కాశీ. ౧. ౨౩.

గీ. దివిజు లరు దందఁగా జయంతీవ్రతంబు, నడిపి చంద్రప్రభుం డనుకొడుకుఁ గాంచి. శేష. ౪. ౨౬.

(పోషించు.)

క. ఇడ నని విడువం జెల్లునె, నడుపవలయు నేర్చినట్లు నమ్మకయె కృపన్. ఆము. ౪. ౨౩౩.

(రథము మొ. నడిపించు, తోలు.)

గీ. అమరవిభుతేరు మాతలి యప్పుడు నడిపె. ఉ. రా. ౪. ౩౨౧.

వి. (గమనము, నడక.)

గీ. మురిపముల నొజ్జగించిన ముగుదనడుపు, కలికిచూపుల వీడ్కొన్న కన్నుఁగవయు. ఉ. హరి. ౧. ౫౮.

మణిగణనికరము. పడఁతులు చిడిముడి పడియెడుమదితో, నడుగులు తడఁబడ నడరెడు నడుపుం, గడఁకలనడుములు గడగడవడఁకం, బడిబడిఁ బోడముఁగ బడలికఁ జెమటల్. కళా. ౬. ౨౫౦.

నడుపుకొను. స. క్రి. (నడుపు + కొను.) పోషించు.

శా. మాభోగంబులె యాత్మభోగములు గా మా మాటయే మాట గా, నోభవ్యాత్మక మమ్ముఁ దా నడుపుకొంచున్నాఁ డితండు... కళా. ౫. ౨౧౫.

నడుభూమి. వి. (నడుము + భూమి.) మధ్యభాగమున నున్నభూమి.

క. కడపటిభూములు నడు మగు, నడుభూములు కడప లగు వినమ్రస్థలి నిల్లడ గొండ్రు జనులు పెఱుపఁబడుఁ జేనులు చిత్రవృష్టిఁ బండవు మిఱ్ఱుల్. హరి. ఉ. ౭. ౪౦.

నడుమంతరము = నడుమంత్రము. వి. (నడుము + అంతరము. శ. ర. నడుము + మంతరము?) ౧. నడుము, అవలగ్నము.

విణ. మధ్యకాలమున కలిగినది.

గీ. చక్రభావనచేఁ గాంచి శక్తి దనకుఁ, బ్రాపు గలుగుటనో లేమిఁ బాపుకొనియె, వెలఁది నడు మంతమాత్రనే విఱ్ఱవీఁగె, నహహ నడుమంతరపుఁగల్మి కడి విజంబు. అని. ౩. ౧౦౦. (వి. విణ. లకు ఇదియే యుదాహరణము.)

నడుమంత్రము = నడుమంతరము. వి. (నడుము + మంత్రము?) ౧. కౌను.

క. నడుమంత్రము కుచభారము, నడుమంత్రము సైఁపదు... శృంగారరసాలవాలము. ౨. ఆ. (శ. ర.)

౨. మధ్యకాలము.

మ. నడుమంత్రంబున బల్మిఁ దెచ్చుకొని యన్యాయంబునన్ మూర్ఖుఁ డెక్కుడువారిన్ దొడరంగఁ బోయి మడియున్... ఉ. రా. ౨. ౪.

విణ. మధ్యకాలమున కలిగినది.

చ. వఱలు మరాళికాగమనవాతెఱతియ్యఁదనంపుసొంపుతోఁ, గుఱుచఁదనంబుఁ దాల్చి మఱి కుంభినిలోపల వ్రేటుఁబడ్డది, నఱచి వరేఖూపంక్తి నడుమంత్రపు సంపదచేతఁ గ్రిందుమీఁ, దెఱుఁగక సాటివత్తు నని హెచ్చిన నాటకుఁ బెట్టకుందురే. భానుమతి. ౨ ఆ. (చి. ని.)

చ. అతివకుచంబులున్ మెఱుఁగుటారును వేనలియున్ ధరాధిపోన్నతియు నహీనభూతికలనంబు ఘనాభ్యుదయంబు నిప్పుడొం, డితి మని మాటిమాటికిని నిక్కెడు నీల్గెడు విఱ్ఱవీఁగెడున్, క్షితి నటు గాదె యొక్కొకరికిన్ నడుమంత్రపుఁగల్మి కల్గినన్. విజ. వి. ౧. ౩౪.

సీ. నడుమంత్రమా యిది నరులయాకర్ణంబు నేఁటిదా జగము వర్ణించి చూడ. నీతి. ౪౦. వి. పు. ౮. ౧౫౬.

నడుము(ద్ము). వి. ఔ. (క. త. నడు. వృత్తియందు వికల్పముగా 'నడి, నడు' అగును.) ౧. మధ్యము, కౌను.

చ. నడు మన దింతి చన్నులతనర్పన ముందఱ [illegible]... కు. సం. ౭. ౧౬.

సీ. ఘన మైనరారాపుచసుదోయిరాయిడి నిఱు
పేదనడిమికి వెఱపుఁ జూప. కాశీ. ౧. ౯౦.

సీ. పిడికిలింపఁగ వచ్చు నడిమి యొప్పిదముతో
నురము విస్తారంబు సిరి వహింప. పి. శకుం. ౨. ౮౦.

చ. తురగరథంబు లాశ్వికులతోడఁ నడుము
ద్రెవ్వి ధారుణిన్, దొరఁగ... కు. సం. ౧౧. ౭౧౨.

౨. మధ్యభాగము.

చ...ఎదిర్చినదుస్ససేనువిల్, నడిమికిఁ ద్రుంచి
గాండివగుణధ్వని దిక్కులు పిక్కటిల్ల ...
భార. కర్ణ. ౧. ౨౦౨.

చ. కడువడి వీరధన్వుఁడు త్రిగర్తులు వొంగఁగ
ధృష్టకేతువిల్, నడిమికిఁ ద్రుంచినన్ మొఁగ
మునం దళుకొత్తెను కెంపుసొంపుతో. భార. ద్రో. ౩. ౨౫౦.

ద్వి...లోకకంటకుఁడు, మెఱసి పోవుచు నడ్డ
మేరుశృంగమున, నోఱపుగా విడిసి యం
దొకరాత్రి పుచ్చి. రం. రా. ఉ. ౬౦ పా.
౨ పం. ఉ. హరి. ౫. ౧౫౯.

౩. మధ్యప్రదేశము, అంతరము.

క. కడు నలిగి వాని నన్నియు, నడుమన తుని
యంగ నేసె నరుఁ డస్త్రములన్. భార. ఆది. ౬. ౮౧.

౪. మధ్యకాలము.

క. అనఘా యీయజ్ఞము విధి,సనాథబుత్విక్ప్ర
యోగసంపూర్ణం బయ్యును గడచన నేరదు
నడు,మన యుడుగును భూసురోత్తమనిమిత్త
మునన్. భార. ఆది. ౨. ౨౦౯.

ఆ. మీఁదమీఁద సుఖనిమిత్తంబు లొదవుచో,
నడుమఁ జెందు నిజజనంబుపీడ. కళా. ౫. ౩౨.

విణ. మధ్యనుండువాఁడు, మధ్యనుండినది.

ఆ. పూర్వదత్తమైనభూమి నెవ్వఁడు హరించి,
కొనియె నతఁడు తనముకులమువారి, నిరువ
దొక్కతరము నరకవాసులఁ జేయు, దాను
నడుము గాఁగ ధర్మనిరత. భార. అను. ౨. ౩౬౫.

క. మగఁడును మాఱుమగఁడును, దగ నిరువురఁ
జక్కఁ జేయఁ దా నడుమై యొప్పఁగ శయ
నించె... విక్ర. ౮. ౯౫.

జ: నట్టుకనడుము, నట్టుకనడురేయి, నట్టడవి, నట్ట
నడుము, నట్టనడురేయి, నట్టిల్లు, నట్టెండ మొ.

నడుముకట్టు. అ. క్రి. (నడుము + కట్టు.) ౧. సిద్ధపడు.

(వ్యవ.) దేవుని కల్యాణమున కందఱు నడుముకట్టి పనిచేసిరి.

౨. సంభోగమును విడుచు.

(వ్యవ.) వాఁడు నడుముకట్టినాఁడు కనుకనే అంతబలము కలిగియున్నాఁడు.

నడుముకట్టుకొను. అ. క్రి. (√నడుము.) సిద్ధపడు.

(వ్యవ.) ఏమి జరిగినను ఈపని మాన నని వాఁడు నడుముకట్టుకొని వచ్చినాఁడు.

నడుముకొను. అ. క్రి. (నడుము + కొను.) సన్నద్ధమగు.

లయవిభాతి. కడలుకొను రౌద్రమునఁ గడఁగి
సమరోత్సవము వెఱపడక యూఁడ వొగి
నడుముకొని శక్తిం, దడఁబడక పేర్చి వడి
నడుగు లిడు వేగమున... భా. రా. యు. ౧౮౪౩.

నడుముక్కు. వి. (నడుము + ముక్కు.) ముక్కు యొక్క మధ్యభాగము, నాసామధ్యము.

ఆ. మరిసి మరిపి రాతె మునివ్రేళ్ల నడుము
క్కు, చదుకఁబడియెఁ జీము జాలుకొనియెఁ,
దనువుమీఁద మూసరిదొనదొన వీఁగలు, వే
గిరంతె పెదరోగమునను. వరాహ. ౯. ౪౯.

నడుముదాఁకు. స. క్రి. (నడుము + తాఁకు.) ఎదుర్కొను, ఎదిరించు.

సీ. నల్లచీమలబారు నడుముదాఁకినపీఁక నున్న దీచెలువంపుఁగన్నెయారు. విజ. వి. ౨. ౧౦౬. (ఇది ఔపమ్యవాచకము.)

నడుమువిఱుగు. అ. క్రి. (నడుము + విఱుగు.) దుఃఖాదులవార్త వినుటచే వివశుఁడగు.

(వ్యవ.) ఈదుఃఖవార్త వినఁగానే నాకు నడుము విఱిగినది.

ఇట్లే: నడుముజాఱు మొ.

నడురాతిరి=నడురే. వి. (√నడుము.) రాత్రియొక్క నడిమిభాగము, అర్ధరాత్రము.

ఉ. ఆతరళాక్షి యొక్కతెయ యానడురాతిరి పెక్కుమోసలల్, వే తఱియంగఁ దూరి... వా.రా. ౨. ౧౭౮.

నడురే(యి)=నడురాతిరి. వి. (నడుము + రేయి.) అర్ధరాత్రము.

క. అవ్వృష్ణివరుం డాత్తజు, నావిర్భావం బెఱింగి యంతర్గృహముల్, వేవేగఁ జొచ్చి నడురే, యా వనజాప్తుండు పొడిచి నట్లై యుండన్. హరి. పూ. ౫. ౧౧౯.

క. నడురేయి సంధ్యలందును, నడవఁగ నోడుదురక్తసరులు... భార. ఆది. ౮. ౩౯.

నడులేఁత. విశే. (నడుము + లేఁత.) మిక్కిలి లేఁత ముదురుకానిది.

ద్వి. పరిపూరితం బైన బంధురం బైన, నడులేఁతయై సువర్ణప్రాప్తమైన. పండితా. పురా. ౧౨౮ పా.

నడువానకాలము. మి. వి. (√నడుము.) వానకాలముయొక్క మధ్యము.

వ... ఉభయవ్యూహంబులును... నడువానకాలంబునం బొంగినగంగాయమునలుంబోలె కొండొంటిం దాకొనుచున్నయంబున

భార. ద్రో. ౧. ౨౩౧.

నడువీపు. వి. (√నడుము.) వీపుయొక్క మధ్యభాగము.

ఆ. ఖంగు రనఁగ నాదికమఠంబు నడువీపు, దాఁకఁ ద్రవ్వి త్రవ్వి... వరాహ. ౮. ౧౪౮.

నడుసొ(చొ)చ్చు. అ. క్రి. (నడుము + చొచ్చు.) నడుమఁ బ్రవేశించు, మధ్యభాగముచేరు.

ద్వి. ఎనసి సుగ్రీవుతో నేను బోరాడ, నను నేయఁ దగునయ్య నడుసొచ్చి నీవు. రం.రా. కిష్కిం. ౨౧౧ పా. ౨౦ పం. (చి.ని.పా.)

నడ్డి. వి. ౧. నడుము.

గీ. పెతికయే చాలు నానడ్డి విఱుగఁ జేయ, దానిపైఁ దాను నెక్కు నింతయును గాక. శుక. ౩. ౪౦౬.

క. నెతి సరిగ దానిపైఁ బడి, కడవక లాఘవము లేమిఁ గాళ్లీడ్చుచు న, డ్డ్వాఱువం గదిసిన నత్తెఱఁ, గెఱఁగి ఖరం బదరి తిరిగి యేఁగుచు నుండెన్. వేం. పంచ. ౪. ౫౮౦.

౨. పూర్వకాయము వెనుకకు వంగియుండుట. (పూర్వకాయము ముందటికి వంగియుండుట, గూనుఅని శ. ర.)

విశే. చప్పటి.

ద్వి. నరసినగడ్డంబు నడ్డినాసికము. నళ. ౩. భా. (శ. ర.)

జః నడ్డిగుంట, నడ్డిముక్కువాఁడు.

నడ్డిగుంట. వి. (√నడ్డి.) కుకుందరము, నడ్డిక్రింది గుంట. (శ. ర.)

నడ్డిముక్కువాఁడు. విశే. (√నడ్డి.) అవటీటుఁడు, చప్పటముక్కు కలవాఁడు.

సీ... నడ్డిముక్కుగలాఁడన నతనాసుఁడగు... అం. భా. ౨. ౧౨౧.

నడ్డి=నడితి. (శ. ర.)

http://telugthesis.com

నద్య. సం. వి. ఆ. స్త్రీ. కిక్కసగడ్డిమేటి.

నడ్వంతము. సం. విణ. (త్. డ్వతీ. త్.) కిక్కసకసవు అధికముగా కలది. (నేల మొ.)

నడ్వలము. సం. విణ. (అ. ఆ. అ.) కిక్కసకసవు అధికముగా కలది (దేశము మొ.)

నతనాసికుఁడు. సం. విణ. (అ. ఆ, ఈ. అ.) చప్పటిముక్కు కలవాఁడు.

నతభ్రువు. సం. వి. ఊ. స్త్రీ. వంకరకనుబొమలు కలస్త్రీ.

నతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నమ్రీభూతము, వంగినది. ౨. నమస్కరించునది. ౩. కుటిలము, వంకరైనది. అణఁగినది; లోఁతైనది.

మ. అతఁడావాతపరంపరాపరిమళవ్యాపారలీ
లన్ జనాన్వితమిచ్చోటని చేరఁబోయి
కనియెన్ విద్యుల్లతావిగ్రహన్, శతపత్రే
క్షణఁ జంచరీకచికురన్ జంద్రాస్యఁ జక్ర
స్తనిన్, నతనాభిన్నవలానొకానొక మరు
న్నారీశిరోరత్నమున్. మనుచ. ౨. ౨౫.

౪. తగరము, నందివర్ధనము.

నతాంగము. సం. విణ. (అ. ఆ, ఈ. అ.) వంగినదేహము కలది, వంగినది.

నతాంగి. సం. వి. ఈ. స్త్రీ. వంగినదేహము కల స్త్రీ; నారి, ఆఁడుది. (రూ. నతాంగ.)

నతి. సం. వి. ఇ. స్త్రీ. ౧. వంగుట. ౨. వంపు, వంకర. ౩. నమస్కారము, మ్రొక్కు.

నతోన్నతము. సం. విణ. (అ. ఆ. అ.) నిమ్నోన్నతము, మెరకపల్లములుగా నుండునది.

నత్త. వి. క్షుద్రశంఖకీటకము, క్షుద్రశంఖపుగుల్ల యందుండు పురుగు.

గీ...నత్తనాఁ జెలఁగు క్షుద్ర, శంఖకీటంబు...
ఆం. భా. ౨. ౧౨.

జః నత్తగుల్ల.

నత్తగుల్ల. వి. (నత్త+గుల్ల.) క్షుద్రశంఖము.

సీ...నత్తగుల్ల చుట్టుఁగుల్ల కదిమించ...గీ.ఆ
దిగొ ఆగానిజంతువ్రజంబు...హంస. ౪. ౧౨౬.

చ. అనయము సత్కవుల్ ఘనపదప్రితకావ్య
రసంబు మెత్తురొ, హ్యానఁ గుకవుల్ వ్యసన్
నెరసు లారయుచుందురు నేమిచిత్రమో,
ఘనసరసీలసత్కమలకైరవసౌరభ మేఁగిం
పుమన్, మునుకొని నత్తగుల్లలకు ముక్కులు
సాఁచుజకంబులున్నవే. కులశేఖరమహీ
పాలచరిత్రము. ౧. ఆ. (చి. సి.)

నత్తి. వి. (√నత్తు^{1}.) మాటలాడునప్పుడు మొదటియక్షరము పలుమాఱు లుచ్చరించుటయు ఆఁగి యాఁగి కష్టముమీఁద మాటలాడుటయు మొదలగులక్షణములు కలజిహ్వాదోషము.

(వ్యవ.) వానికి నత్తియుండుటచే అట్లు మాట్లాడుచున్నాఁడు.

నత్తివాఁడు. విణ. (√నత్తు^{1}.) నత్తి కలవాఁడు, లోహలుఁడు.

సీ...నత్తివాఁడన లోహలవాచకమగు. ఆం.
భా. ౩. ౧౨.

నత్తు^{1}. అ. క్రి. (క. నత్తు.) తడఁబడుచు మాటలాడు. (శ. ర.)

జః నత్తి, నత్తివాఁడు.

నత్తు^{2}. వి. (త. క. నత్తు.) ముక్కుపోఁగు, స్త్రీల నాసాలంకారవిశేషము.

ఉ. కెంపులఁ జేసె మోవి నునుఁగెంపుచొకాటు
పునత్తుముత్తెపుం, గుంపులఁ జెక్కుటద్దము
లఁ గూర్చినకస్తురివ్రాఁతగంబురా, సొంపొన
రించె జెక్కుతెలిచూపులు కుంకుమచిత్ర
కంబు ఫాలంపుఁగురుల్ మృగీమదవిలాస
పుశోభ నొనర్చె నింతికిన్. ముకుంద. ౨. ౧౫.

http://telugutthesis.com

సీ. అఘరంబునకు నష్ట మగునత్తుము త్తెంబు నోర
గావించె సుహాయులు దలఁచి. కవివేల్పు
శతకము. ౪౩. (చి. ని.)

నదనువు. సం. వి. ఉ. పుం- గర్జించునది- ౧. సింహము. ౨. మేఘము. (వై. ని.) ౩. యుద్ధము. (కే. ని.)

నదపతి. సం. వి. ఇ. పుం. సముద్రము.

నదము. సం. వి. అ. పుం- శబ్దించునది- ౧. పడమరగా పాఱెడియేఱు. (సింధువు, శోణము, భిద్యము, బ్రహ్మపుత్రము, ఘర్ఘరవము, దామోదరము మొ. నదములు. తూర్పుగా పాఱెడివి నదులు; పడమరగా పాఱెడివానిలో నర్మదానది తప్ప తక్కినవి నదములు.) ౨. (నీటి)మడుఁగు. ౩. సముద్రము. ౪. ధ్వని, మ్రోఁత.

నదరు=నజరు. వి. (హిం. నజర్.) కానుక.

సీ. వాహనరాజముల్ వానికి నద రుంచి యిడు
మలకును లోకమెల్లఁ జుట్టి. మల్లుపు. ౩. ౫౩.

నది. సం. వి. ఈ. స్త్రీ. ఏఱు; ఆమడకు మీఱి పాఱెడియేఱు.

నదీకదంబము. సం. వి. అ. పుం. మహాశ్రావణిక, పెద్దబోడసరము†. న. నదీసమూహము.

నదీకాంత. సం. వి. ఆ. స్త్రీ. ౧. జంబువు, నేరేడు†. ౨. కాకజంఘ, కాకిదొండ†.

నదీకాంతము. సం. వి. అ. పుం. ౧. హిజ్జలము, ఎఱ్ఱగన్నేరు†. ౨. సిందువారము, వావిలి†. ౩. నిచులము, ప్రబ్బ†.

నదీకాంతుఁడు. సం. వి. అ. పుం. ౧. సముద్రుఁడు. ౨. గంగాధరుఁడు, శివుఁడు.

నదీకూలప్రియము. సం. విణ. (అ. ఆ. అ.) నదీతీరమం దిష్టము కలది. వి. అ. పుం. జలవేతసము, నీటిప్రబ్బ†.

నదీజ. సం. వి. ఆ. స్త్రీ. అగ్నిమంథము, [illegible]

నదీజము. సం. విణ. (అ. ఆ. అ.) నదియందు పుట్టినది. వి. అ. పుం. ౧. అర్జునము, ఏఱుమద్ది†. ౨. యావనాళశరము, ఒకజాతి రెల్లు†. ౩. హిజ్జలము, ఎఱ్ఱగన్నేరు†. న. ౧. స్రోతోంజనము. ౨. ఒకజాతిఅనుము, ఎఱ్ఱఅనుము†.

నదీజుఁడు. సం. వి. అ. పుం. భీష్ముఁడు, గంగాపుత్త్రుఁడు.

నదీదోహదము. సం. వి. అ. పుం. ఏఱు దాఁటుటకై పడవవాని కిచ్చుపాలు, తరపణ్యము, ఓడకేవు.

నదీభవము. సం. విణ=నదీజము. వి. అ. న. సైంధవలవణము, ఇందుప్పు.

నదీమాతృకము. సం. విణ. (అ. ఆ. అ.) ఏటినీళ్లచేత పండెడుపైరు కలది. (వ్యతి. దేవమాతృకము.)

నదీముఖము. సం. వి. అ. న. ఏటినీరు సముద్రములోనికి పోవుద్వారము, ఏఱు సముద్రములో కలియుచోటు.

నదీశుఁడు. సం. వి. అ. పుం. ౧. సముద్రుఁడు. ౨. వరుణుఁడు.

నదీష్ణుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) నదీస్నానమునందు కుశలుఁడు, నదిలో మునుఁగుట ఈఁదుటలలో నేర్పరి.

శ్లో. తతస్సమాజ్ఞాపయదాశు సర్వానానాయిన
స్తద్విచయే నదీష్ణాన్. సం. రఘు. ౧౬. ౭౫.

౨. కుశలుఁడు, నేర్పరి. (కే. ని.)

నదీసర్జము. సం. వి. అ. పుం. వీరతరువు, ఏఱుమద్ది†.

నద్ధము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. బద్ధము, కట్టఁబడినది. ౨. కూర్పఁబడినది. ౩. ఖచితము, తాపఁబడినది. ౪. ఉద్వృత్తము, పైకెత్తఁబడినది. (నిక్కినది అని కొందఱు.) వి. అ. న. [illegible] కట్టు, ముడి.

http://telugutthesis.com

నద్ధి. సం. వి. ఇ. స్త్రీ. బంధించుట, కట్టుట.

నద్ధ్రీ. సం. వి. ఈ. స్త్రీ. వరత్ర, టంగువాఱు, గుఱ్ఱమునకు కట్టెడువాఱు.

నద్యామ్రము. సం. వి. అ. పుం. సమష్ఠిల, ఏఱువంగ, గండీరము.

నన=అన³. వి. (√ననుచు. క. ననె. త. ననై.)
౧. పువ్వు, పుష్పము.
ఆ... వేగుఁబోక తెమ్మెర లెలదీఁగ,కొనలవంక లొత్తు ననలఁ బ్రోచు. భార. ఉద్యో. ౨. ౧౧౨.
రగడ. ననలు వేఁడిన మొఱఁగి తప్పడు వాలి నా లికుచంబు ముట్టకు. పారి. ౪. ౧౬. విక్ర. ౫. ౬.
౨. పల్లవము, చిగురు. (చూ. ననలెత్తు.)
౩. మొగ్గ, కోరకము.
చ. కుసుమము లెల్లఁ గామినులకొప్పుల నుండ నటుండ లేమి సిగ్గెసఁగఁగ వంగినట్లు జనియించె ననల్...ఆము. ౫. ౧౧౩.
క. గురివెందఁ జైత్రుఁ డొందఁగఁ, గర మలుక న్మావి యపుడుగఱచిననునువా, తెరమీఁదఁ గాన నగుపల్కు,వరుస యన న్ననలు పల్లవముపై మొనసెన్. పారి. ౩. ౪౯.

ననంద. సం=ననాంద.

ననందిని. సం. వి. ఈ. స్త్రీ.=ననాంద.

ననఁబోణి(ఁడి). వి.(√నన.)పుష్పమువలె మనోజ్ఞురా లగుస్త్రీ.
సీ. నుడువుల ననఁబోణి జడియకు మని వెన్ను సఱచుప్రాణేశు తిచ్చవడి చూచె. దశా. ౨. ౫౫.
క...ఆ, ననఁబోఁడి వెంట రాఁగా, ధనవంతుఁడు గంగగుడి కుదగ్రత నరిగెన్. శుక. ౨. ౭౫.
చ...ఇపుడీననఁబోఁడి కందమూ,నెనిమిటిఁ గూర్చి సొం పలరఁ బెండ్లి యొనర్ప మదిం దలంచెదన్. నీలా. ౧. ౪౯.
పల్కుననఁబోఁడి = సరస్వతి.
గీ. పల్కుననఁబోఁడి జానగు పల్కు లిడుచుఁ, గనికరం బెచ్చ మము నిచ్చఁ గాచుఁగాత. అచ్చ. రా. బాల. ౬.

ననకారు. వి.(√నన.)వసంతకాలము.(చి.ని,శ.ర.)

ననతేనియ. వి.(√నన.) మకరందము,పూఁదేనె.
సీ. నునుఁగావిజిగిమోవి ననతేనియలబావి ...
గీ...అమ్మించుఁబోఁడి కరయు. నీలా. ౧. ౫౬.

ననదండ. వి. (√నన.) పుష్పమాల.
ఉ...మున్ను గొంటి మేవ న్ననదండ యొక్క మగవాఁ డిడ... ఆము. ౧. ౧౪.
క. అన దండ మిడి తదాజ్ఞన్, ననదండఁగతిన్ శిరంబునం దాల్చి ధరా,వనమునకై రఘువీరుఁడు, వనమునకై చనుకడంక వర్తిలె సంతన్. చం. రా. ౪. ౩౮.

ననసీరు. వి. జౌ (√నన.) మధువు, పూఁదేనె.
సీ. ననసీట గుప్పలించెను గళావతి యోర్తు జిగిమోవి బీఁటిక లెగయకుండ. భాను. ౨. ౮౪.

ననయు. అ. క్రి. (√నన. క.ననె.) ౧. పూచు.
౨. చిగిరించు. (శ. ర. అప్ర. అని శ. ర.)

ననలెత్తు=ననుచు. అ. క్రి. (ననలు+ఎత్తు.) ౧. మొలకలెత్తు.
గీ. పడినగింజల ననలెత్తి పండె ధరణి, రఘుకులోత్తంస మీరేలు రాజ్యమునను. ఉ. రా. ౫. ౩౧౯.
౨. పల్లవించు, చిగుర్చు.
సీ. తొలుదొల్తఁ బండుటాకులు రాలి ననలెత్తి యొండురెండిపురుల నొఱపుమీఱె. కృ. శతకం. ౧. ౮౧.
సీ. [illegible]కలకంఠకంఠములు స్థాణువుల్ ననలెత్త

మధురగానంబు సేయ. దశా. ౨. ౨౬౮.

ననలొత్తు=ననుచు. అ. క్రి. (ననలు+ఒత్తు.) మొలకలెత్తు; కలుగు, పుట్టు.

చ...రోమశుండు తత్ప్రణుతికి లేఁతనవ్వు ముఖపద్మమునన్ ననలొత్త...హ. వరాహ. ౧. ౩ పా.

ననవింటిజోదు=ననవింటిదంట, ననవింటిదొర, ననవింటిమన్నెవాఁడు. వి. (నన+విల్లు+జోదు.) పుష్పధన్వుఁడు, మన్మథుఁడు.

సీ. జటినిటలానలోత్కటపీడితుఁడు గాక సొం
పారుననవింటిజోదనంగ. విక్ర. ౪. ౨౫౮.

ననవింటిదంట=ననవింటిజోదు. వి. (నన+విల్లు+దంట.) పుష్పధన్వుఁడు, మన్మథుఁడు.

సీ. ననవింటిదంట సెట్టన బూదిఁ గలిపినకడిఁది
చిచ్చుఱకన్ను గలుగువాఁడు. పె. శశం. ౧. ౧౩.

సీ. ననవింటిదంటఁ గన్నమిటారినూఁగారుతీరు
లా యీనాఁచుతీవెచాలు. దశా. ౧. ౧౬౪.

ద్వి. మనవి చేకొను మని మదవతి మ్రొక్క,
ననవింటిదంట యాననఁబోఁడి కనియె. మృ. వి. ౧. ౪౩.

ననవింటిదొర=ననవింటిజోదు. వి. (నన+విల్లు+దొర.) పుష్పధన్వుఁడు, మన్మథుఁడు.

ద్వి. ననవింటిదొర ఫాలనయను జయింపఁ, దన
మేనమామ చెంతను దాఁచుకొన్న, విలు నమ్ము
లనఁగ భ్రూవిలసదపాంగ, ములు వొల్చె...
మృ. వి. ౧. ౧౧.

ననవింటిమన్నెవాఁడు=ననవింటిజోదు. వి. (నన+విల్లు+మన్నెము+వాఁడు.) మన్మథుఁడు.

వ...ననవింటిమన్నెవానికీర్తి మూర్తీభవించి భువనంబుల వ్యాపించె...ఉ. రా. ౪. ౧౬౩.

నన(ల)విలుకా(లా)ఁడు=ననవిల్తుఁడు. వి. (నన+విలు+కాఁడు.) పువ్విలుకాఁడు, మన్మథుఁడు.

చ...శపథంబు చేసెన్, ననవిలుకానిపాదవలి
నంబుల పైరతిచన్నదోయి పై. వైజ. ౨. ౪౭.

చ. ననవిలుకాఁడు సంతసమునన్ దనపూనిక
యొాట కుబ్బఁగన్. యయా. ౫. ౨౫.

గీ. తనకుఁ జెయి మించినట్టిఁడు ధరణి లేని, ఘనుఁ
డు వాళంబుతోడిపంకజముఁ గేల, నిరవు
గాఁ బట్టి సురలు వర్ణింప నపుడు, ననలవి
ల్కాఁడు యుద్ధసన్నద్ధుఁ డయ్యె. చిత్రభా.
౨. ౧౦౪.

ననవిలుకానిపోరు. వి. ఔ. అనా. (నన+విలు+కాఁడు+పోరు.)-మదనకదనము- సురతము, మైథునము.

చ...ఇద్దఱు నేక కాంత్యుతో, ననవిలుకానిపో
రునఁ బెనంగెడువేళ నిజేశ్వరుం డొగిన్.
హంస. ౩. ౧౦౩.

ననవిల్తుఁడు=ననవిలుకాఁడు. వి. (నన+విల్తుఁడు.) పుష్పధన్వుఁడు, మన్మథుఁడు.

వ...ననవిల్తునకుఁ బసగలపసిండిమెఱుంగుములుకు లనం గలికిచిలుకలకొలుకు లగుబిసరుహదళనయనలు...భీమ. ౩. ౨౧౧.

సీ. ననవిల్తుశాస్త్రంపుమినుకు లావర్తించుపని వె
న్నతోడఁ బెట్టినది మాకు. మనుచ. ౨. ౪౩.

ననసానాగడకెంచెపుమాస్టీఁడు. వి. (న
సానా+గడ+కెంచము+మాస్టీఁడు.)
థుఁడు.

క. కాంచిన ననసానాగడ, కెంచపుమాస్టీఁడు
ట్టు గెరలుచుఁ జెలిఁ బై, కొంచు నెదఁ
దటాయించన్, గొంచించక మొగలిరేకు
గుమ్మితిఁ జిమ్మెన్. ఉ. హరిశ్చ. ౪. ౧౧౪.

ననాంద. సం. వి. ఋ. స్త్రీ- ఎంతసేవ చేసినను సంతోషపడనిది- మగనితోఁబుట్టువు, ఆఁడుబడుచు.

ననుఁబ్రా(ఁబ్బా)యి. వి. (నాను¹+ప్రాయి.)
చక్కఁగా నుడుకనిబియ్యము, ఉడికియు నుడుకనిబియ్యము.

సీ. రాగిలోహండి నఁబ్రాయి లే కుండఁగ వండి
డించిన యుపుర్వంటకంబు. కాశీ. ౩.౧౨౧.

ననుఁబ్రాయివడు. అ. క్రి. (ననుఁబ్రాయి+పడు.)
ననుఁబ్రాయి యగు.

క. బిరు సింత గాక నడిమికి, మురియక ననుఁ
బ్రాయివడి చిముడఁబాఱక యే, జెరికియును
లేక మిక్కిలి, గరగర నగు నేఱుప్రాలకలమా
న్నంబుల్. జై. భా. ౮. ౧౯౮.

ననుచు=ననలెత్తు, ననలొత్తు. అ. క్రి. ౧. పూచు.

గీ. ప్రావృషేణ్యపయోధర ప్రభవ మైన, గాలి నని
చిననీపవృక్షంబువోలె. నైష. ౩. ౪౮.

మ. విను మింతు ల్దిలకంబుఁ జంపకముఁ గ్రోవిన్
సిందువారంబుఁ బ్రేంకసమున్ మామిడి గోఁ
గుఁ బొన్నఁ బొగడన్ గంకేళి నూహించి
కన్గొన మో మెత్తఁగఁ గౌఁగిలించుకొన
మూర్కొఁ బాడఁ జేనంటఁ బల్క నగం
గ ల్లుమియంగఁ దన్న ననుచుం గల్పాగ
మాయావిరుల్. పారి. ౪. ౯.

చ. తరుణులకౌఁగిటన్ ననుచు తమ్ము వృథా
విరు లెత్తి చేసె మోపరులుగఁ జైత్రుఁడు...
ఆము. ౫. ౧౨౬.

౨. చిగుర్చు, చిగిరించు.

ఆ. ఏచి ననిచి పూచి కాచి పండినయమ్మి,న్ప
రము మేలితోఁట లరసి కాంచు, ముసలివారి
కైనఁ బసిబిడ్డలకునైనఁ, బండ్లు వచ్చు నలరుఁ
బ్రాయ మొదవి. యయా. ౧. ౩౭.

౩. మొగ్గయెత్తు, కోరకితమగు.

గీ....కోరకితం బొప్పు ననిచిన దన. ఆం. భా.
౨. ౩౫.

౪. వికసించు.

సీ. ననిచె నాఁగఁ జిగిర్చె ననుటయు వికసించె
ననుటయు నర్థమై యలరుచుండు. ఆం. భా.
౩. ౧౦౧.

చ. అనిన మహాప్రసాద మిప్డు డానతియిచ్చి
తి కేశవా యిఁకం, గనఁబడఁ జెల్వ నేమి
టికిఁ గార్యముఖంబున స్వామిచిత్తమే, నను
చు న దేల కావలసినన్ దనుజున్ వధియింపఁ
జాలరే, ననఁ గరుణావలోకనమునన్ ఘనుఁ
జేయఁగఁ గాక వచ్చుటల్. కుచేల. ౨.౪౪.

౫. అనురాగమొందు, అనురక్తుఁడగు; ఇష్టపడు.

సీ. పీతాంబచెలి యోగపీఠి హుంకృతిమగ్గ ననిచి
కాపుండు నేనగరికెలన. భీమ. ౨. ౫౨.

క. ననిచిన ప్రియుఁడవు భర్తవు, ననుపమబంధుఁ
డవు నాకు ...భా. రా. కిష్కిం. ౩౪౦.

ద్వి. అని యూఱడించిన నర్కనందనుఁడు, నని
చినబంటుగా నన్ను నైకొంటి. రం. రా.
కిష్కిం. ౨౦౧ పు. ౩౦ పం.

క. చాళుక్యవిశ్వవిభుఁడు మహీలలనాపాలన
మున నెసక మెసఁగుచో, నోలి యతీంద్రులు
మనముల, నాలవపురుషార్థసరణి ననిచిరి మి
గులన్. కావ్య. ౧. ౧౩౫.

౬. అతిశయించు.

ద్వి. వనిత రాముఁడు వచ్చి వనధి బంధించి, ననిచి
నకడిమిమై నన్ను సాధించి, గొనకొని వేడ్క
తోఁ గొనిపోవు నిన్ను, నని విచారించెద వా
తలో నీవు. రం. రా. సుం. ౨౪౯. పు. ౨౨పం.
(క్రొత్తప్రతి. పా. పనిచిన ప్రాఁతప్రతిపా.)

వ. అని యమ్మంజులాలాప కెంజిగురుంటివచం
దంబునఁ గేలుఁగెందమ్మి నగ్రజహస్తంబునం
బన్నిదం బని చరచి యనుచరనిచయంబు
తోడం గూడ నిజనగరంబున కనిచి ననిచినకు
తుకంబునం గపటనటన పరిచయంబునం గాని
పినిఁజొక్కింప రా దనివితర్కించి...విప్ర.
నా.

గీ. అనుచు ననిచినప్రేముడి నాఁడ నచటు, గదలి వదలనివేడ్కఁ బొదలి వార, లరిగిరిమ్ములకిమ్ముల...అచ్చ. రా. బాల. ౪౩.

౭. ఇంపగు. (శ. ర.)

౮. కలుగు, పుట్టు.

సీ. కావు కా వనుట రక్కసులమూఁకకె కాని ననిచె నీయెడ సింహానాదవిస్ఫూర్తి. పాండు. ౧. ౧౮౫.

చ. అనఘుఁడు యాజ్ఞవల్క్య గురుసంఘములకుం బ్రణమిల్లి నామదిన్, ననిచినభక్తితోఁ బలికినాఁడను గర్వము లేదు దుష్ట గా, ననుటయు...వి. పు. ౮. ౭౪.

జః నన, ననఁబోణి, ననకారు, ననతేనియ, ననదండ, ననసీరు, ననయు, ననలెత్తు, ననలొత్తు, ననవింటిజోదు, ననవింటిదంటు, ననవింటిదొర, ననవింటిమన్నెవాఁడు, ననవిలుకాఁడు, ననవిలుకానిపోరు, ననవిల్తుఁడు, ననసానాగడకెంచపుమాస్టీఁడు, ననుపు, ననుపుకత్తె, ననుపుకాఁడు, ననుపువాఁడు, నన్పు.

ననుపు=నన్పు. స. క్రి. (√ననుచు.) వికసింపఁ జేయు.

సీ. కళ లూను నెలకూన కాదేని యాచాన నయనోత్పలంబుల ననుపు బెట్టు. దశా. ౨. ౩౦౬.

విణ. ౧. అనురాగము కలవాఁడు.

వ...బహువల్లభ నైననాకు నిదుర గలదే బహువల్లభ నెల్లైతి నంటేని మొదల మహామోహుండు ననుపువిటుండు కామక్రోధలోభులు మచ్చికబోఁటుంగులు ...ప్రబోధ. ౨. ౬౯.

మ. ననుపుంజుట్టము లెందఱేని గల రింటన్ వారు సూకై చలం,బునఁ బోరాడుదురు... చంద్రా. ౩. ౧౦౭. (నమవు ముద్రి.)

క. అని యొడఁబడుటయు నమ్ముని, యనురాగము చెంగలింప నంబురుహాని [illegible] సుఖముల, నను పై పెక్కేఁడులు నటనంబులు చేసెన్. వి. పు. ౨. ౨౨౦.

౨. అధికము, అతిశయము కలది.

గీ. స్వప్నసంభోగశతసహస్రములు వోయె, భ్రమసమీక్షావినోదార్బుదములు సనియె, మనములో నిండి యున్నది ననుపుఁగూర్మి, యింక లజ్జాభయంబుల కెడము గలదె. నైష. ౪. ౧౯౧.

గీ. పురము మేడల నుండి యంభోజముఖులు,కమ్మకస్తురి కలుపుఁగొమ్మమూఁక, కర్పణము సేసి వారిచే నందికొండ్రు, ననుపుఁదావులహరిచందనద్రవంబు. ఘటికా. ౨. ౨౦౧.

వి. ౧. అనురాగము, ప్రేమ; ~~జీవనోపాధి.~~

ఆ...వనితమనముఁ జొచ్చి క్రీడకుఁ జొచ్చి, యిచ్చ మెఱసి ననుపు నిచ్చ క్రొత్త, చేసికొనుచు ... దశ. కు. ౬. ౧౭౦.

ఉ. కావున నెన్నఁడున్ దెగనికాంక్ష నెపంబొకఁ డెన్ని రోసి నేఁ, బోవఁ దలంతు నేని వలపున్ ననుపున్ దగవున్ బ్రియంబునున్, నీవలనన్ సమగ్రములు...మనుచ. ౩. ౧౩౮.

~~౨. జీవనోపాధి.~~

సీ. తనవాసుల సమస్తవనవాసులకుఁ దాననవాసుల హరించి ననుపు లిచ్చె. రా. వి. ౨. ౪౬.

౩. ఇంపు, ఒప్పు; ననుపు.

ఉ. చామనిమేనులున్ ననుపుఁ జల్లెడుమోములలోనఁ గల్గుబల్,గోములు మానపుం బొడవులుం బిడికింట నడంగుకొనులున్. శుక. ౨. ౩౩౧.

ననుపుకత్తె. విణ. (ననుపు+కత్తె.) ౧. ప్రియురాలు. (శ. ర.) ౨. విటురాలు. (శ. ర.)

ననుపు(న్పు)కాఁడు. విణ. (ననుపు+కాఁడు.) విటుఁడు, వలపుకాఁడు.

సీ. ననుపు[illegible] డై వేల్పునాగవాసముఁ గూడి

మహిమఁ గోల్పడియెనే మాంధకర్ణి. మను చ. ౨. ౭౩.

వ...పెందలకడనె వచ్చెద మని వాక్రుచ్చి ప్రొద్దు పోయి వచ్చిన ననుపుకాండ్రఁ గటాక్షింపక...ఉ. రా. ౪. ౧౬౩.

సీ. చని చూడఁ గల్గినఁ జాలుఁ జేయుచు నన్పు కాని గాఁ బూవిలుకాని నైన. యయా. ౧. ౧౩.

చ. అలికముఁ జూచుక్రొన్నెలలు నందపుమోమును గల్గి నన్నగాం, డ్రెలమి వహింప బాల్యమున నెంతయుఁ బొల్చితి నూత్నసంపదన్. జాహ్నవీ. ౪. ౩౪.

లోననుపుకాఁడు=అంతరంగికవిటుఁడు.

చ. చలువవెలుంగు రేమగఁడు జక్కవనెచ్చెలి జోడుకోడె చుక్కలజవరాండ్ర లోననుపుకాఁడు...చందమామ కడు నింగిఁ జెలంగి వెలింగె నెంతయున్. రామా. ౨. ౯౫.

ననుపువడు. అ. క్రి. (ననుపు+పడు.) అనురక్తమగు, ప్రియపడు.

వ...మార్గాంతరంబులు వెదకుచుం బెక్కుదినంబులు ననుపువడియును నెడయ గలిగిన నొండొక్కనిం గూడుకొనునది స్వభావగుణంబు...కవిక. ౪. ౧౨౦.

ననువు. వి. ౧. అందము.

ద్వి. ననువుమిటారుల నాలిచేష్టలకు, మన స్సొగ్గి వలచు దుమారంబుసేయు. రం. రా. సుం. (చి. ని.)

గీ. అంతకంతకుఁ దనుకాంతి యతిశయించి,నవకమెక్కిన పూఁదీఁగననువు దోఁప. పద్మ. ౨. ఆ. (చి. ని.)

౨. ఒప్పు, ఇంపు, ననుపు.

సీ. మొగలివాకిలిఁ దూటి దిగువ శాక్వరరాజు నగరిపై వెన్నునిననువుఁ జూచి. భీమ. ౧. ౧౧౩.

చ. ననుపుగ వీనిలక్షణ మెఱుత్త ధృతిన్ జెఱుఁ దన్న ధృష్టుఁ డన్, ధ్వాని...నరస. ౨. ౯౯.

౩. నర్మవచనము.

చ. నవ్వులు మంచె మేలములు నాయలకెన్నొ యల్కనేళ్లలన్, జెనఁగి కవుఁగిలించు నెడ పేయలమొత్తులు గోటకొత్తులుఁ, ననువుల మీఱఁగా...చిత్ర భా. ౨. ౬౫.

చ...నెచ్చెలుల్, ననువులు పల్కఁ గగ్గెల సర్వధరాసుత మమ్ముఁ బ్రోవుతన్. హైజ. ౧. ౨.

నన్న. విణ. (హిం. నన్హా.) కుఱుచ. (శ. ర, చి. ని, బ్రౌ.)

నన్నడుము. వి. దే. (నడుము+నడుము.) మిక్కిలి మధ్యభాగము.

గీ. నడుమరవి తేఱ మింటినన్నడిమిచక్కి, బ్రగ్గనఁగఁ దాఁకె వింధ్యపర్వతముచరుల. కాశీ. ౧. ౧౩౨.

నన్ని. విణ. (క. నన్ని. త. నన్ఱు.) ౧. ప్రియము. ౨. సుందరము. ఉదా:-నన్నినారాయణాయు. నందంపూడిశాసనము. నన్నిమార్తండ. ద. శా. ౪. ౯౭౬. (ప్రాచీనశాసనములందు నామాంతములవచ్చు 'అయ్య' శబ్దమునకు బదులుగా 'ఇయ' కానవచ్చుచున్నది. చూ. ఇయ./ఉదా:- నన్నియ, నన్నయ, నన్నియచోడుఁడు నన్నచోడుఁడు మొ.)

నన్పు=ననుపు. విణ. (√ననుచు.) (అనురక్తుఁడు.)

చ...తమి దీఱినన్ నిదురవోయిరి నన్పుబాంగులతతిన్. కువల. ౨. ౧౧౦.

వి. (అనురాగము.)

చ. నయమున భీతి వాపి మది నన్పునఁ దేఱుప నాపి...కు. సం. ౯. ౩౪౫.

http://telugutthesis.com

(స్నేహము, మైత్రి, పరిచయము.)

చ. తన కఁటె యిల్లు కల్గె నఁటె తా దొర
నా కఁటె యిల్లు లేదు నన్నాఁ గదుఁ గ్రొ
వ్వు నీపులుఁగు పుచ్చెద డీసిపడం బటం
చుఁ దెల్లనఁ దరుశాఖ విచ్చి కపి యప్పటి
చేరుఁ బల్వలోదకం,బుసఁ బదవెచె నంత
వెఱ పుట్టి ఖగాంగన గూయుచుండెఁగన్.
కేయూర. ౩. ౨౪౦.

నపాత్. సం. (శత్రు.) రక్షింపని.

నపాత్తు. సం. వి. త్. పుం. సర్పము, పాము. (కే. ని.)

నపుంసకము. సం. వి. అ. న. ౧. నపుంసకలింగము. ౨. నపుంసకలింగశబ్దము.

నపుంసకుఁడు. సం. వి. అ. పుం. న- పురుషుఁడు స్త్రీ కానివాఁడు - షండుఁడు.

నప్త. సం. వి. ఋ. పుం. - పితృదేవతలు అధోగతిని పొందకుండ చేయువాఁడు - ౧. మనుమఁడు, కొడుకుకొడుకు; కూఁతుకొడుకు. ౨. ప్రపౌత్రుఁడు, మునిమనుమఁడు. (కే. ని.)

శ్లో. "వ్యాసం వసిష్ఠనప్తారం శక్తేః పౌత్రమ
కల్మషం, పరాశరాత్మజం వందే శుకతాతం
తపోనిధిమ్."

నప్తృక. సం. వి. ఆ. స్త్రీ. ఒకజాతిపక్షి.

నప్త్రి. సం. వి. ఈ. స్త్రీ. ౧. కొడుకుకూఁతురు. ౨. కూఁతుకూఁతురు.

నప్ప. వి. బాలుఁడు.

సీ...బాలకసంజ్ఞ నప్ప నవ్వ, పాప పాపఁడు...
ఆం. భా. ౨. ౧౧౯. (ప్రాఁత తాళపత్రప్రతి, బ్రౌ. పాఠములు.)

నప్రుఁడు. సం. వి. అ. పుం. నటుఁడు. (వై. ని.)

నఫీరి. వి. (హిం. నఫీరీ = బాకా ఊఁదువాఁడు.) ఒకవిధ మగుఊఁదెడివాద్యము. (మి. బ్రౌ.)

క. మానయుతనాళ మూనన, మానం గ్రేంకార
మొనగ్హహంస మొనర్చెన్, మానిను లట
రా జలఖగ,సేనల కెఱఁగింప నఫీరి సేసె న
నంగన్. చంద్ర. ౪. ౨౪.

నబాబు. వి. (హిం. నవాబ్.) మహమ్మదీయప్రభువు.

చ. అపుడు శ్రీగాకుళాఖ్యపురమందు వసించు
నబాబుగారు... రంగా. ౧. ౧౧౪.

నభఃకేతనుఁడు. సం. వి. అ. పుం. ఆకాశమునకు జెండావంటివాఁడు - సూర్యుఁడు.

నభఃక్రాంతి. సం. వి. న్. పుం. సింహము.

నభఃపాంథుఁడు. సం. వి. అ. పుం. - ఆకాశమునందు ప్రయాణము చేయువాఁడు - సూర్యుఁడు.

నభఃప్రాణము. సం. వి. అ. పుం. వాయువు.

నభము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. కాంతి లేనిది. ౨. నక్షత్రములు లేనిది. ౩. హింసకము, హింసించునది. వి. స్, అ. పుం. -వర్షముచే కీటాదులను హింసించునది - మేఘావృతమగుటచే కాంతిలేనిది- శ్రావణమాసము. స్. పుం. ౧. వర్షాకాలము. ౨. ఘ్రాణము, ముక్కు. ౩. తమ్మపడిగము, పతద్గ్రహము. ౪. తామరతూఁటిదారము, బిసతంతువు. ౫. పలితశీర్షము, నరసినతల. ౬. (జ్యోతి.) లగ్నమునకు దశమస్థానము. అ. స్. న. ౧. ఆకాశము. ౨. మేఘము.

నభశ్చక్షువు. సం. వి. స్. పుం. - ఆకాశమునకు కంటివంటివాఁడు- సూర్యుఁడు.

నభశ్చమసము. సం. వి. అ. పుం. ౧. ఆకాశమండలిదేవతాపానపాత్రము, చంద్రుఁడు. (దేవతలు అమృతరూపమగుచంద్రకళలు త్రావుదురని ప్రసిద్ధి.) ౨. చిత్రాపూపము, ఒకవిధమైనభక్ష్యము. ౩. ఇంద్రజాలము.

నభశ్చరము. సం. విణ. (అ. ఈ. అ.) ఆకాశమున సంచరించునది. వి. అ. పుం. ౧. పక్షి. ౨. సూర్యాదిగ్రహము.

నభశ్చరుఁడు. సం. వి. అ. పుం. ౧. దేవత, వేల్పు. ౨. విద్యాధరుఁడు.

నభసంగమము. సం. వి. అ. పుం- ఆకాశమున సంచరించునది- పక్షి, పిట్ట.

నభసము. సం. వి. అ. పుం. ౧. ఆకాశము. ౨. సముద్రము. (వై. ని.)

నభస్యము. సం. వి. అ. పుం- మేఘములకు అనుకూలమైనది- భాద్రపదమాసము.

నభస్వంతుఁడు. సం. వి. త్. పుం- ఆకాశము గమనస్థానముగా కలవాఁడు - వాయువు, గాలి.

నభస్సదము. సం. వి. ద్. పుం- ఆకాశమున తిరుగునది- ౧. పక్షి. ౨. నక్షత్రము.

నభస్సదుఁడు. సం. వి. ద్. పుం. దేవత, వేల్పు.

నభస్స్పృక్కు. సం. విణ. (శ్)-ఆకాశమును తాఁకునది- మిక్కిలి ఉన్నతమైనది.

నభస్స్పృశము. సం. విణ. (అ. ఆ. అ.)=నభస్స్పృక్కు.

నభాక. సం. వి. ఆ. స్త్రీ. ౧. చక్రవాకమను పక్షిజాతి. ౨. ఆఁడుకాకి. (కే. ని.)

నభాకము. సం. వి. అ. పుం. న- కాంతిలేనిది- ౧. తమస్సు, చీకటి. ౨. తమోగ్రహము, రాహుగ్రహము. (వాచ.) పుం. కాకి. (కే. ని.)

నభోంబుపము. సం. వి. అ. పుం- ఆకాశమునందలినీరు త్రాగునది- చాతకము, వానకోయిల.

నభోగజము. సం. వి. అ. పుం. మేఘము. (త్రి. ని.)

నభోగతి. సం. విణ. (ఇ) ఆకాశమునందు గమనము కలది. (పక్షి మొ.) వి. ఇ. స్త్రీ. ఎగురుట, ఆకాశమున పోవుట.

నభోగము. సం. విణ. (అ. ఆ. అ.) ఆకాశమున పోవునది. (పక్షిదేవగ్రహాది.)

నభోదుహము. సం. వి. అ. పుం- ఆకాశమునుండి ఉదకము ఇచ్చునది - మేఘము,

నభోద్వీపము. సం. వి. అ. పుం. మేఘము.

నభోధూమము. సం. వి. అ. పుం. మేఘము.

నభోనది. సం. వి. ఈ. స్త్రీ. ఆకాశగంగ, మిన్నేఱు.

నభోమండలదీపము. సం. వి. అ. పుం. చంద్రుఁడు. (కల్ప.)

నభోమణి. సం. వి. ఇ. పుం. చదలుమానికము, సూర్యుఁడు.

నభోరజస్సు. సం. వి. స్. న. చీకటి. (వాచ.)

నభోరేణువు. సం. వి. ఉ. స్త్రీ. దట్టమైనమంచు.

నభోలయము. సం. వి. అ. పుం - ఆకాశమున లయమగునది - ధూమము,

నభోలిహము. సం. విణ. (హ్) - ఆకాశమును నాకునది- అభ్రంలిహము, ఆకాశము నొరయునది, మిక్కిలి యెత్తయినది.

నభ్యము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నాభికి- బండికంటినడిమిభాగమునకు - హితమైనది. (తైలాది.) ౨. నాభికి తగినది. వి. అ. పుం. అక్షము, ఇరుసు. న. ౧. (రథచక్రమునకు అనుగుణమైన) కందెన, మసి. ౨. బండిచక్రమునడిమి భాగము, బండికుంచము. (వాచ. మాత్రము.)

నభ్రాట్టు. సం. విణ. (జ్) ప్రకాశింపనిది. వి. జ్. పుం. నల్లనిమేఘము, కారుమబ్బు.

నమత్. సం. (శతృ.) ౧. వంగుచున్న. ౨. నమస్కరించుచున్న, పూజించుచున్న.

నమతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నమ్రము, వంగినది; కుటిలము, వంకరైనది. ౨. హ్రస్వము, పొట్టిది. (కే. ని.) వి. అ. పుం. ౧. ధూమము,

పోఁగ. ౨. కంబళి. (వై. ని.)

నమతుఁడు. సం. వి. అ. పుం. ౧. నటుఁడు. ౨. ప్రభువు. ౩. సూర్యుఁడు. (వై. ని.)

నమనము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. వంగునది. ౨. వంచునది. ౩. మ్రొక్కునది. ౪. మ్రొక్కించునది. వి. అ. న. ౧. వంగుట, నమ్రమగుట. ౨. మ్రొక్కు.

నమసీయుఁడు. సం= నమ్యుఁడు.

నమయత్. సం. (శత్రు.) ౧. వంచుచున్న. ౨. నమస్కరింపఁజేయుచున్న.

నమయమానము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. వంచుచున్నది. ౨. నమస్కరింపఁజేయుచున్నది.

నమలఁబెట్టు. స. క్రి. (√నమలు.) ౧. నమలించు.

సీ. భూపాలనందన పుత్తెంచె నీ కని నాతమ్మ
యింపార నమలఁబెట్టి. దశకు. ౬. ౧౨౫.

౨. స్తన్యమొసఁగు, పాలిచ్చు.

(వ్యవ.) పిల్లవాఁ డేడువకుండ నమలఁబెట్టుము.

నమలి= నమిలి. వి. (త. ఇమలి. క. నవల్.) కేకి, మయూరము.

ద్వి. నాకాధినాథుండు నమలి యై జముఁడు, కా
కరూపం బైనఁ గడు భీతి నొంది. రం. రా.
౩౭ పా. ౧౮ పం.

నాకాధినాథుండు నమలి నీక్షించి. రం. రా.
ఉ. ౩౯ పా. ౧౬ పం.

గీ. నమలిపింఛంబుతోడ నీరమణివేణి, చెలిమి
సేయుట బగగొంటఁ దెలియ సరిది, యం
దుఁ బువ్వులఁ బూజించునట్టి తెఱఁగు, నర్ధచం
ద్ర ప్రహారచిహ్నముల కలిమి. నైష. ౩.
౧౫౯. (చి. ని. పా. నెమిలి ముద్రి. పా.)

నమలు. స. క్రి. (త. నమై.) ౧. (తినెడిపదార్థము నలఁగునట్లు) దంతములతో పలుమాఱు ఖండించు.

చ. గుములు గట్టి యీఁకెలు గుటి ప్రవాళము
వట్టి కింకతో, నమలక మ్రింగి ... ఆమనిని
రేయిఁ బగల్ వడిఁ గూయుఁ గోయిలల్.
కు. సం. ౪. ౪౬౩.

ఆ. నమలి మ్రింగఁ గేలఁ జమరి మొగంబునఁ,
బూసికొనఁగ ... కు. సం. ౧౦. ౫౩౮.

౨. భక్షించు, తిను.

గీ. ... మహాదాదిమత్స్యకూర్మములఁ దిగిచి,
హావులలాటాగ్నిలోపల నెరియఁ బెట్టి, నమలు
నిజభుజభూరివిక్రమము మెఱయ. కు. సం.
౧౦. ౫౩౫.

గీ. ... అధిప యాషాఢముఖ్యంబు లైన నెలలు,
నాలుగింటను మాంసంబు నమల కుడుగు.
భార. అను. ౪. ౩౦౧.

౩. ఆస్వాదించు, అనుభవించు.

క. విని చెవుల ముట్టి తోలం, గని కన్నుల న
మలి నాలుకను మూర్కొని ముక్కున...
కు. సం. ౬. ౮౨౪.

క. అమృతరుచు లారఁ బాకము, లమరించిన
మోదకంబు లాదిగ బహుభక్ష్యము లాగి
నిచ్చిన నానందముతో నందుకొని నమలి
తనిసినమదితోఁ జ. భా. రా. బాల. ౮౦.

నీళ్లునమలు = సమాధానము చెప్పలేక అస్పష్టముగా మాటాడు.

(వ్యవ.) నీళ్లు నమలక నే నడిగిన దానికి సమాధానము చెప్పుము.

సా : నమల వశము కాని నారికేళము.

ద్వి. నమల వశము కాని నారికేళంబుఁ, దెమలక
మ్రింగ దంతికి జీర్ణ మైన, వడువున... ప్రభు
లిం. (చి. ని.)

జ : నమలఁబెట్టు.

నమసము. సం. వి. అ. పుం. ౧. వేత్రము, బెత్తము. ౨. ప్రణామము, నమస్కారము. (కే. ని.)

నమసితుఁడు. సం= నమస్యితుఁడు.

నమసుఁడు. సం.విణ. (అ.ఆ.అ.) అనుకూలుఁడు.

నమస్కరణము. సం. వి. అ. న. వందనము, చేమోడ్పు.

నమస్కరించు. సం. అ. క్రి. ఎఱఁగు, వందనము చేయు.

గీ. విష్ణుఁ బ్రభవిష్ణు నచ్యుతు విగుణు సగుణు,
హరిఁ జతుర్వ్యూహు నవ్యయు నభవుఁ బరము, నెలమిఁ దమచిత్తముల నావహించి
హర్ష,మగ్నులగుచు నందంద నమస్కరించి.
మార్క. ౧. ౧౦౪.

నమస్కారము. సం. వి. అ. పుం. ౧. వందనము, చేమోడ్పు. ౨. విషభేదము. (వాచ.)

నమస్కారి. సం. విణ. (న్. ఈ. న్.) నమస్కరించువాఁడు. వి. ఈ. స్త్రీ. ముడుఁగుఁదామర.

నమస్కృతి. సం. వి. ఇ. స్త్రీ. నమస్కారము.

నమస్కృతుఁడు. సం.విణ. (అ.ఆ.అ.) ౧. నమస్కరింపఁబడినవాఁడు. ౨. పూజింపఁబడినవాఁడు.

నమస్యా. సం. వి. ఆ. స్త్రీ. ౧. నమస్కారము. ౨. పూజ.

నమస్యితుఁడు. సం. విణ. (అ. ఆ.అ.) ౧. నమస్కరింపఁబడినవాఁడు. ౨. అర్చితుఁడు, పూజితుఁడు.

నమస్యుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నమస్కరింపఁ దగినవాఁడు. ౨. పూజింపఁ దగినవాఁడు. ౩. నమస్కరించువాఁడు. ౪. పూజించువాఁడు.

నమస్సు. సం. అవ్య. వి. స్. న. నమస్కారము, వందనము.

గీ. విధిగృహక్షయవిత్తసేవధికి శరణు,నతమృడా
దికసుమనస్సునకు నమస్సు. ఆము. [illegible]

నమాజ్. వి. (హిం. నమాజ్.) మహమ్మదీయుల దైవప్రార్థనము.

సీ. పాశ్చాత్యులనమాజుపై బుద్ధి పుట్టెనో మా
మలజపముపై మనసు రోసి. హం.నా. ౫.

సా:- నమాజు చేయఁబోయిన మసీదు విఱిగి మీఁదఁ బడ్డట్లు.

నమించు. సం. స. క్రి. నమస్కరించు.

ఉ. ...వాల్మీకిఁ దలంతు వ్యాసుని నమింతు ను
తింతును గాళిదాసునిన్. శశాం. ౧. ౧౮.

నమిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) ౧. వంచువాఁడు. ౨. నమస్కరింపఁజేయువాఁడు.

నమితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. వంపఁబడినది. ౨. నమ్రమైనది, వంగినది. ౩. నమస్కరింపఁబడినది.

నమిలి=నమలి, నమ్మి, నమ్మిలి, నెమలి, నెమిలి, నెమ్మి, నెమ్మిలి. వి. (క.నవిల్.) కేకి, మయూరము.

ఆ. వేఁటకాఱు ముట్టి వెనుకొనఁగా శ్వేత,నగ
ముచఱికిఁ దాఱునమిలివోలె. కు. సం. ౨. ౨౦౫.

సీ. ప్రణవాక్షరాభ్యాసపరిపాటిఁ జాటించు నా
నావిధంబుల నమిలిపిండు. భీమ. ౩.౭౭.

ద్వి. నక్కల నుడుతల నమిళులఁ బంది,కొక్కుల
...పండితా. పర్వ. ౩౪౩ పు.

నముచి. సం. వి. ఇ. పుం. ౧. ఒకఅసురుఁడు. (ఇంద్రహతుఁడు.) ౨. మన్మథుఁడు.

నముచిసూదనుఁడు. సం.వి.అ.పుం.ఇంద్రుఁడు.

నమురు. వి. ఆము, మదము.

వ ... జలగ్రహంబు లొండొండ నంటునంటుగ
నొరసి...కలహంబునకుఁ దిమురుచు నమురు
గవిసి యప్పటప్పటికి జిఱజిఱం ద్రిప్పివేయు
చటులవాలఘాతంబుల...శ్రీరం.౧.౧౩౨.

http://telugthesis.com

నమేరువు. సం. వి. ఉ. పుం. ౧. సురపొన్న♣. (దీనికి దోహదము స్త్రీహాసితము.)౨. రుద్రాక్ష♣.

నమోగురువు. సం. వి. ఉ. పుం - నమస్సునకు తగినపూజ్యుఁడు- బ్రాహ్మణుఁడు. (వాచ.)

నమోవాకము. సం.వి.అ. పుం. ౧. నమో అని పలుకుట, వాగ్రూపముగా నమస్కరించుట. ౨. నమస్కారము, వందనము.

క. వాకిటికి వచ్చుసతులన్, గైకొని వినయావలోకగతి నలరించున్, శ్రీకార్యపరులకు నమోవాకం బొనరించి వికచవదనాంబుజయై. ఘటికా. ౨. ౨౨.

నమ్మకము=నమ్మిక. వి. (√నమ్ము.) విశ్వాసము.

(వ్యవ.)వానిమాటమీఁద నాకు నమ్మకము లేదు.

నమ్మదుంప. వి. గొట్టిగడ్డ, కశేరుకము♣. (శ. ర.)

నమ్మి=నమిలి.

లయగ్రాహి. నమ్ము లఁకొప్పులు ఘనమ్ము లని నైజసదనమ్ములను బొంగి నటనమ్ములఁ దగన్ రయా, నమ్ములకు లోఁగి పులినమ్ములను హంసమిథునమ్ము లతిమందగమనమ్ములను రా ... చంద్రా. ౩. ౯౭.

గీ. శీతగిరిమీఁద మదకరుల్ సీత్కరించు, నెలుఁగు నవఘనారవ మని యెసఁగి యాడు, నమ్మిపదుపులు గడు నొప్పు నగవిభునకు, బలసి పట్టినపింఛాతపత్రభాతి. కు. సం. ౩. ౨౫౦.

సీ. రాయంచ దే నమ్మి రా యంచమర్షియై సాదితో వాదించె షణ్ముఖుండు. దశా. ౧. ౨౨.

నమ్మించు. స. క్రి. (√నమ్ము.) విశ్వసింపఁజేయు.

గీ...నమ్మించి చంపఁ,జనదు మాయాబలంబునఁ జనదు చంప. భార. ఆది. ౫. ౫౭.

నమ్మిక= నమ్మకము, నమ్మిగ.వి. (√నమ్ము.క.నంబికె. త. నంబిక్కై.) ౧. విశ్వాసము.

గీ. ప్రజకు నమ్మికగా నిన్నుఁ బట్టబద్ధుఁ, జేసి ...దశకు. ౭. ౫౧.

మ...మీ తేజంబునం దొల్లి యీ,జగ మే నోర్చితి నాదునమ్మిక వృథాసంకల్ప మయ్యెం దుదిన్. హరి. ఉ. ౪. ౧౭౭.

౨.నమ్ముటకు ఆధారమగువాక్యము,ప్రమాణము.

ఉ. నాకు మనంబు నిండ నొకనమ్మిక సేయుము ...శివరా. ౩. ౪౯.

సీ. నాదు సేయ నటంచు నమ్మి కిచ్చినఁ గాని మినుకుఁజెక్కిలి ముద్దుగొనఁగనీయ. దశా. ౪. ౧. ౧౩౪. శుక. ౨. ౨౯౯.

నమ్మికకాఁపు. విణ. (√నమ్ము.) నమ్మకముతో కాచువాఁడు.

చ. జలరుహమిత్త్రుఁ డాత్మరుచిసంపదఁ జీకటి బందెకానికిం, గలఁగుచు వీనిలోన నిడి కైకొని నమ్మికకాఁపులంచు...పారి.౨.౫౯.

నమ్మిగ=నమ్మిక. వి. (√నమ్ము.) నమ్మకము, విశ్వాసము.

క. తగుమాట లాంబికేయుం, డగు నని కైకొను నెన్నఁడైనను గొడుకున్, మగఁటిమి గలఁ డనియెడునమ్మిగఁ జూచుచు నుండు విషము మ్రింగనయేనిన్. భార. ఉద్యో. ౧. ౩౧౫.

క. మగఁ డింక నన్ను నైఁచునె, దిగవిడుచుం జంపుఁగాక తెల్లము మది న్నమ్మిగ పుట్టునె యిది చెప్పిన, మొగమోటన మనుపు చుండి మూసితి వబలా. హరి. పూ. ౫. ౨౨౨.

నమ్మినకాఁపు. విణ. (√నమ్ము.) విడువక కనిపెట్టుకొనియుండువాఁడు. (బంటు.)

ఉ...క్రీ,నాళనివేశనమ్మునకు నమ్మినకాఁపు పగుపంక్తి కంఠుఁడున్, నీళరవృష్టి నీల్గు... భా. రా. యు. ౧౩౦౩.

నమ్మినవాఁడు. విణ. (√నమ్ము.) ౧. ఆప్తుఁడు.

http://telugutheses.com

సీ. నమ్మినవాఁ డన నచ్చినవాఁ డనఁ జనవరి య
సఁగను దనరు నాప్తుఁడు... ఆం. భా. ౨. ౧౭౩.

౨. విశ్వసించినవాఁడు.

ఉ...హారిం బలి సేయుమమ్మ నిన్, నమ్మినవారి
కెన్నఁడును నాశము లేదు గదమ్మ యీశ్వరీ.
భాగ. ౧౦ పూ. ౧౮౪౨.

ఉ...ఇమ్ముగ నమ్మినవారిఁ బేల్పనుల్, చక్కఁ
గఁ జేయు దేవరకు... నీలా. ౧. ౮.

ఇట్లే: నమ్మినబంటు.

క. అన విని ధృతరాష్ట్రుం డి, ట్లను నమ్మినబం
టు పిఱికి యై యిటు పఱవం, గని మంద
బుద్ధి దుర్యోధనుఁ డే మని తలఁచెనొక్కొ
తనచిత్తమునన్. భార. ద్రో. ౪. ౧౮౭.

నమ్ము. స. క్రి. ౧. విశ్వసించు.

(దుష్యంతుఁడు.) చ. ఇది మునికన్య యేని మతి
యేలొకొ యీలలితాంగియందు నా, హృద
యము దద్దయుం దవిలె నిప్పలు కింకను నమ్మ
నేరన, య్యెద... భార. ఆది. ౪. ౩౦.

చ...ఆత్మ నమ్మినం, జెఱుపఁ దలంతు రే ఘనులు
చిత్తమునం బగవారి సేనియున్. శైవ. ౧.
౧౦౪.

సీ...ఇతనిమాటలు నమ్ము బెట్టు లనక. ఉ.రా.
౧. ౩౦౬. ఆము. ౪. ౨౩౫.

౨. ఆశ్రయించు.

సీ. నమ్మితి మన్న నెంతటిదరిద్రులనైన శ్రీలచేఁ
జెల్వొందఁ జేయుకరుణ. దశా. ౧. ౪౧.

నమ్ముకొను
జః నమ్మించు. నమ్మిక, నమ్మికకాఁపు, నమ్మిగ, నమ్మి
నకాఁపు, నమ్మినవాఁడు.

నమ్యమానము. సం. విణ. (అ. ఆ. ఆ.) ౧. వం
పఁబడుచున్నది. ౨. నమస్కరింపఁబడుచున్న
ది; పూజింపఁబడుచున్నది.

నమ్యుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నమస్క
రింపఁదగినవాఁడు; పూజనీయుఁడు. ౨. వంపఁద
గినవాఁడు.

నమ్రకము. సం. విణ. (అ. ప్రా. అ.) నతము,
వంగినది. వి. అ. పుం. వేతసము, ప్రబ్బలి.

నమ్రము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నతము,
వంగినది. ౨. లోఁతయినది, లోపలికి అణఁగినది.
౩. అడఁకువ కలది, వినయాన్వితము. ౪. మ్రొ
క్కినది.

నమ్రితము. సం. విణ. (అ. ఆ. అ.) నమ్రముగా
చేయఁబడినది, వంపఁబడినది.

నయ=నయము. వి. (క. నయ=మృదుత్వము.) అం
దము, మనోజ్ఞత.

సీ. నయ కలవ్రేళ్ల మట్టియలుఁ ఘల్లాం ఘల్లని పా
యవట్టుముఁ బెట్టెఁ బై వాకట్టు. ఆము. ౬.
౧౨౭.

గీ. జాఱునలరుల తేనియ గార యిచ్చి, గాడ్పు
సంధించు నయ కాని యూడ్పవెఱచు, నెం
దునయ్యాఁకవిరితోఁట నిందుముఖుల, నగవు
నునుముంచుసానవో లె నయము దఱిగె. పాం
డు. ౫. ౨౯౪. (గాడ్పుసంధించు నయ
కాని యూర్పవెఱచు. అని ముద్రి. ఇట
యతిభ్రంశము. అర్థము విచార్యము.)

నయకోవిదుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) నీతి
చక్కఁగా తెలిసినవాఁడు.

నయగారము. వి. (నయము+కారము^{3}.) మనోజ్ఞ
త, ఒప్పు, అందము. (మృదుత్వము అని శ. ర.)

క. ప్రియ మై రమణీయమణీమయ మై యతి
చిత్రభిత్తిమంజిమనయ మై, నయ మైనచిలు
కపలుకుల, నయగారమునం జెలంగినయగార
[illegible] సారంగ. ౧. ౧౩౫.

సీ. చెలిమాటనయగారముల నెన్నికొనిరెమె జే గొణిఁగ జేల తపస్వికులవతంస. చంద్రా. ౩.౧౦౩.

౨. విలాసము.

సీ. పలుకుఁదీయములకు వెలిగొడుగులు గావె నయగారములలోనినగవుపసలు. రామా. ౨. ౭౮. (మృదువచనము అని శ. ర.)

౩. ప్రియవాక్యము.

ఆ. నక్కవినయములును నయగారములుఁ బల్కి, కుడువ కెల్లధనము కూడఁబెట్టు. వేమన. ౧. ౪౮.

సీ. నర్తగర్భోత్థితులు నక్కటక్కులు వింతనయగారములు బహునాటకములు. పాండు. ౩. ౪౩.

౪. అలంకారము.

చ... అన్నపాలునిం, గలయఁ దలంచి మేన నయగారము గీల్కొనఁ జేసి చేరె నిర్మలగుణశాలి యైనశుకమండలవాలిసమీపభూమికిన్. శుక. ౧. ౨౫౮.

విణ. కపటమైనది.

క. ఈకేయి నన్ను నిలువున, నీరుగఁ గరఁగింపవలయు నేఁ డున్నవి నీ, నేరుపు లన్నియు వని నయ,గారపువగలాడి యనుచుఁగా నతఁ డరిగెన్. శుక. ౨. ౧౮౬.

ఉ. ఈనయగారపుంబ్రియము లీపస లీమొగమిచ్చుమాట లేలా... పారి. ౧. ౧౨౫.

క. నయగారపుఁదమిఁ గపట, ప్రియముల మెఱమెచ్చుఁబల్కరింతను మిథ్యా,చయనములను బైపచారపు,నయమున మునిఁ గూడి కొన్నినాళ్లు రమింపన్. విప్ర. ౪. ౧౩.

నయగారి. విణ. (నయగారము + ఇ³.) మనోహరము, ప్రియము.

ద్వి. నయగారిమాటల నటనచూపులను [illegible] ముల నయముల జెల్లించి పొంచి. ఆ.మ.క. ౩. ౧౨౯ పా. ౧౯ పం.

నయగారితనము. వి. (నయగారి + తనము.) మృదువాచాలత, మనోహరముగ మాటలాడుట.

సీ. నయగారితనమున నాథుఁ డాశ్లేషింప లోఁగక యెదురొత్తి కౌఁగిలించు. చంద్రా. ౬. ౧౫౦.

నయచక్షువు. సం. వి. స్. పుం - నీతిశాస్త్రమే కన్నుగా -ప్రమాణముగా- కలవాఁడు-రాజనీతినిపుణుఁడు.

నయజ్ఞుఁడు. సం= నయకోవిదుఁడు.

నయత్. సం. (శతృ.) ౧. కొనిపోవుచున్న. ౨. నడపించుచున్న. ౩. పొందించుచున్న.

నయనగోచరము. సం. విణ. (అ. ఆ. అ.) కంటికి కనఁబడునది, చూపుమేరలోనిది.

నయనచ్ఛదము. సం. వి. అ. పుం- నేత్రగోళమును కప్పునది- కంటిరెప్ప.

నయనజలము. సం. వి. అ. న. బాష్పజలము, కన్నీరు.

ఇట్లే : నయనసలిలము మొ.

నయనపా(పుపా)రువ. వి. మల్లబంధవిశేషము.

వ. ... అవ్వీరుండు ... దండనిల్కడ కదలు నయనపారువ ... కరలాఘవంబు లాది యాషోడశోపవీతంబులరీతులు నేర్చి... హంస. ౧. ౨౦౬.

వ...హస్తపుపారువ దేహపుపారువ నయనపుపారువ ... మొదలగువితంబు లెఱిఁగి ... ప్రబంధ. ౭౮.

నయనపుటము. సం. వి. అ.న. ౧. పుటమువంటి కను[illegible] ౨. కనురెప్ప.

http://telugudthesis.com

నయనము. సం. వి. అ. న. ౧. కొనిపోవుట, తోడ్కొనిపోవుట. ౨. యాపనము, జరపుట, పుచ్చుట. (కాలము కడపుట.) ౩. ప్రాపణము, పొందించుట. ౪. ఏలుట,పాలించుట. ౫- బుద్ధి విషయమును పొందునట్లు చేయునది- కన్ను.

నయని. సం. వి. ఈ. స్త్రీ. కంటినల్లగ్రుడ్డు.

నయనీయము. సం= నేతవ్యము.

నయనోత్సవము. సం. విణ. (అ.ఆ.అ.) నేత్రములకు ఉత్సవము కలిగించునది. వి.అ.పుం.౧. నేత్రోత్సవము, కన్నులపండువు. ౨. దీపము.

నయనోపాంతము. సం. వి. అ. పుం. అపాంగము, కడకన్ను.

నయనౌషధము. సం. వి. అ. న. పుష్పకాసీసము,కొంచెము తెలుపువన్నె కలపచ్చనిఅన్నభేది.

నయపీఠి. సం. వి. ఈ. స్త్రీ. నెత్తపలక, జూదమాడుపలక.

నయమానము. సం. విణ. (ఆ.ఆ.అ.) పొందించుచున్నది.

నయము=నయ. వి. ౧. మనోహరత్వము, పొలుపు, అందము.

మ. మును సౌరభ్యము నివ్వటిల్లఁగ మనోమోదంబునం దేఁటు ల్లల్లన యోలిన్ వెడలంగ కేసులు సముల్లాసంబునన్ బింక మెక్కన యం బెక్కుచు గద్దెపొం దెడలి వీఁకం గేసరంబుల్ గడ,ల్కొనఁ దోడ్తో మధు వుచ్చి పేరెలమిఁ బొల్పొం జెందె నంభోజముల్.
- భార.ఉద్యో.౨.౧౧౦.(నునుపు అని శ.ర.)

గీ. పొలుపు వలపును గొలుపునిచ్చలపుఁ దెలుపు, నగవు మల్లెల కొకవింతనయము దెలుప. యయా. ౧. ౮౪.

గీ. ఈడవిడిచిన మోఁదీఁగ యింతనయము, గలిగి యున్నది. ... కు.సం.

ఉ. తప్పి నయమ్ము దప్పఁ గుముదమ్ము ముదమ్ముగ నొప్పఁ జక్రవాకమ్ములు శోకముఁ విప్ప ... భాస్కరుం, డమ్మెయి నస్తమించె... కవిరా. ౫. ౧౭౩.

౨. రీతి, విధము.

సీ. అలపాలవెల్లి జాబిలిరేక యుదయించి నానాఁట రహిఁగుల్కు నయము గాంచి. ఇందు. ౨. ౧౩౮.

గీ. ... కిటిసంగతి మాంధాతనయమునను యయాతికరణి దిలీపుని యట్ల... హంస.౧.౪౨.

క. ఈనయమునఁ గడునెయ్యము, నా నమునఁగ విశ్వసించె ఖచరాధీశున్.దశా. ౨. ౧౩౦. మనుచ. ౨. ౧౦.

౩. నేర్పు.

క. విను మధిప యిట్లు గొనిపోయి నయంబున నొక్కనావ యెక్కించె...కళా.౬.౧౦౦.

చ. అరవిరివెండిచెంబులనయంబునఁ దేవియపానకంబు లేఁ,బరు వగుగుజ్జుమావిచలిపందిరులన్ లతకూన లియ్యఁగా. శివల.౩.౧౨౨.

చ. తనమృదుగీతికాపరిణతధ్వనివైఖరిఁ బల్కు మంచు మిం,చినరహిఁ జేతివీణియకుఁ జెక్కులు గీటుచు నేర్పుచున్నదో, యన నఖరాంకురంబులనయమ్మునఁ దంత్రులు మీటి గానమిం, పొనరఁగఁ జేయువాణి...పారి.పీఠి.౫.

౪. ఆసక్తి.

చ... ముగ్ధ యొక్కతె వికాసినియై నవకంపు దీఁగఁ బ్రా,కినయెలగొమ్మకుత్తిసవి చేరి నయంబునఁ బట్టి కోయఁ జా,చిన ... నిర్వ. ౮. ౩౬.

గీ. నయము మీఱంగఁ బెనుప నానాఁటఁ బెరిఁగి. మనుచ. ౬. ౪౧.

మ. నిను మున్నెంతయు నమ్మి పాండవులు యుష్మన్మంబు నేఁ జేరితిం, గొన నీపోరదుచంత ముల్ దెలియఁ జెక్కు ల్వాచితిం జేం జే,

http://telugutthesis.com

రినయం బిచ్చు మనోంప నూల్కొనకె వారిం బట్టి పోలార్చెదు... భార. శాం. ౩. ౧౭౦.

౫. లాభము.

గీ. నయము పేదకు నరిఁ గోయనను నొసంగి, ప్రబలఁజేసిన నక్షధర్మములు పెరుఁగు. అను. ౪. ౨౩౬.

౬. స్వాస్థ్యము.

గీ. నయ మొకించుకయైనఁ గానంగ రాదు, చలువమందుల శైత్యంబు సంఘటిలదె, నిమఁడు గుడిచిన నీ కరయ్యె నింతి మేన, సంతకంతకు సంతాప మగ్గలించె. పి. శకుం. ౩. ౪౪.

విణ. ౧. రమ్యము, అందమైనది.

క. ప్రియమై రమణీయమణీ, మయమై యతిచిత్రభిత్తిమంజిమనయమై, నయమైన చిలుకపలుకుల, నయగారమునం జెలంగినయగారమునన్. సారంగ. ౧. ౧౩౫. (అతిచిత్రమంజుమంజీరములన్ అని శ. ర. పా.)

మధురగతిరగడ. నవరత్నంబుల నయ మగు మేడలు కవగూడిన పటికంబులగోడలు. కుచేల. ౧. ౨౩.

క. మానిత మగుగుడరసమున, నూనితతుండీరఫలమొ యొగిఁ దేనెతల, న్నాని మృదువైన పవడమొ, వానద్రిజతోప్పమోవి నయమై యొప్పున్. కు. సం. ౩. ౩౦౫.

౨. సుకుమారము, మృదువు.

చ...చెక్కులం, దొఱఁగెడుఘర్మముల్ దనదు దుప్పటిచేఁ దుడిచెన్ నయంబుగన్. దశా. ౨. ౩౧౬.

౩. వాక. (శ. ర.) ౪. సమమైనది, సన్ననిది. (శ. ర.) ౫. మేలైనది.

ద్వి. కత్తిబోటియాటు నయంబయి ...వి. పు. ౨. ఆ. (శ. ర.)

వ...శఫలకారనిర్ణయమ్ములకు నయమ్మును యమకమ్ములకు గమకమ్మును...ప్రబంధ. ౬౨.

నయముచూపు=వృద్ధిపొందు.

సీ. శివపూజనాసక్తిఁ జిన్నిచన్నుల పెక్కువయు బ్రత్యహంబును నయముచూప. కాశీ. ౪. ౨౩.

నయమెక్కు=వృద్ధిపొందు.

ద్వి. గుమురులు నయ మెక్కి క్రొమ్మోసు లొదవి, కొమరార...నవనాథ. ౧. ౧౧ పా. ౧౦. పం.

జ: నయగారము, నయగారి, నయగారితనము.

నయము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నడపునది. ౨. కొనిపోవునది. ౩. పొందించునది. ౪. న్యాయ్యము, న్యాయమునుండి తప్పనిది. వి. అ. పుం. ౧. కొనిపోవుట. ౨. నడపుట. ౩. పొందించుట. ౪. నీతి. ౫. న్యాయము, ధర్మము, పాడి. ౬. (న్యాయవైశేషికసాంఖ్యాది) దర్శనము; శాస్త్రము. ౭. ద్యూతవిశేషము; జూదమాడుట కుపయోగించుపాచిక. న. అనునయము, సాంత్వనము.

క. నయమునఁ బాలుం ద్రావరు, భయమునను విషమ్మునైన భక్షింతురు గా, నయ మెంత దోసకారియొ, భయమే చూపంగవలయు బాగుగ సుమతీ. సు. శ. ౬౩.

క. నయ మున్నఁ బాలు ద్రావరు, భయ మున్న నమేధ్యమైన భక్షింతురు నా, నయము భయంబులలోపల, భయమే నయ మండ్రు బుధులు బద్దెనరేంద్రా. బద్దెన నీతిశాస్త్రముక్తావళి. ౧౧౨.

సా. నయము నష్టము, భయము భాగ్యము.

నయవాది. సం. వి. న. పుం. రాజనీతి చెప్పువాఁడు, నీతిశాస్త్రవేత్త.

నయవిదుఁడు సం. వి. ద. పుం. నీతిశాస్త్రజ్ఞుఁడు.

నయశాలి. సం. విణ. (న. నీ. న.) నీతిచే నొప్పువాఁడు, న్యాయశీలుఁడు.

నయశాస్త్రము. సం. వి. అ. న. నీతిశాస్త్రము.

నయించు. సం. స. క్రి. ౧. ప్రవర్తిల్లఁజేయు, నడుపు.

చ...ఋత్విజుల్, సవనము లుక్తమార్గము ప్రశంసకు నెక్క నయించి వేదవాక్యైకహిత వృత్తిమె నభినవాభ్యుదయం బొనరించిరి... భార. అశ్వ. ౪. ౧౬౪.

వ...అద్దండదేవుని నతులధర్మంబున నయించు భూపాలుం డైహికాముష్మికసిద్ధులం బొందు. భార. శాం. ౩. ౧౨౦.

సీ. దక్షుఁడై భూపతి దండనీతి నయింప కున్న సన్న్యాసులు నుత్పథప్రవర్తను లగుదురు ...భార. శాం. ౧. ౧౦౯.

౨. పొందించు. (శ. ర.)

నర=నరపు. వి. (√నరయు. క. నరె. త. నరై.)౧. పలితము, ముదిమిచే వెండ్రుకలు తెల్లనగుట.

ఉ. చన్నులనిక్క దప్పెఁ గచసంతతిపై నర నూపెఁ జెక్కులం, జెన్ను దొలంగె ... జాహ్నవీ. ౪. ౫౫. (నెర. అపముద్రి.)

సీ. స్నేహార్ద్రుఁ డగుచు నశేషంబుఁ బోషించి నర వర్ణములతప్పు సరణు లుడిపి. గీ...ఎసఁగవలయు...నృపతి...ఆము. ౪. ౨౬౦.

౨. ముదిమిచే తెల్లఁబాటిన వెండ్రుక.

క. నరలు గలకాముకైనను, దరుణులు రోయుదురు...భార. ఆది. ౩. ౧౯౪.

ఆ. కలయ నరలు వచ్చి తల తెల్లనైనంతఁ, జేసి రొట్టు నీకుఁ జేరు నెటుక. భార. అర. ౪. ౨౦౧.

సీ. దేవి నాలిలఁ బ్రార్థించుచుండఁగ వచ్చె నరలు నా కప్పుడె నాథుసేవ, యెక్కడిది... కళా. ౪. ౧౪౨. వెం. పంచ. ౪. ౩౩౯.

నరవెండ్రుక=పలితకేశము, నరసినవెండ్రుక.

ఉ. వేసవి పాటుపాటు నరవెండ్రుకలో [illegible] దంష్ట్రులాస్యయుక్తి నటియింప...పెకమంజుల భాషిణివచ్చె వీథికిన్. కాశీ. ౭. ౧౫౯.

సీ. పసిమి పో నెండిసకసవుబుట్టయుఁ బోలె నరవెండ్రుకలు పయ్యశిరమువలన. కళా. ౩. ౯౩.

సీ. నరవెండ్రుకన రాదు నాఁ డెల్ల జగడించు వాటుఁగాలన రాదు చేటుఁ దెచ్చు. గీ... అయ్యొద్దు మొద్దు. శుక. ౩. ౨౧.

నరంగము. సం. వి. అ. న. ౧. మగగుజ్. ౨. మొగమున లేచుబొటిమ. (వాచ.)

నరకఁడు. వి. ౧. మోటువాఁడు, మొద్దు.

గీ. కటకటా పద్దగయ్యఁ డెక్కడిరసజ్ఞుఁ, డింత్ర నరకుని కిటువంటితీండ్రవయుష్య, టోఅచూపు లసెఱహాంతకారిఁ దెచ్చి, యాలుగాఁ గూర్చి పాపాత్ముఁ డాయె సహహ. పురా. ౫౯.

గీ. నరకఁడదె వచ్చె ననుచు నొండొరులతోడ, గుసగుసలువోయి రాతనిమూర్తిసతులు. శుక. ౨. ౩౪౯.

౨. క్రూరుఁడు, దుష్టుఁడు.

క. మరుకేళిఁ గవయ కవ్వలి, కరుగవె చీ అంతు లాడి యని నను నిచ్చల్, నిరసింతువు యోగివి గన, నరకా నీవాకె తాఁకె నాకుం జూడన్. హంస. ౩. ౨౩౪.

ద్వి. చుట్టంబువరెనె కృష్ణుని నలయింపఁ, గట్టెఁడి నరకఁ డెక్కడ నుండి వచ్చె. అ. మ. క. ౧౨౯ పా. ౧౦౫౦.

నరకకుండము. సం. వి. అ. న. నరకమందలి యాతనాస్థానవిశేషము. (ఈకుండములు ౮౬.)

నరకము. సం. వి. అ. పుం. న. నిరయము, పాప ఫలము లనుభవించులోకము.

(నరకములు ౨౧. తామిస్రము, లోహశంకువు, మహానిరయము, శాల్మలి, రౌరవము, కుంభలము,

http://sanskritdentral.com/

పూతిమృత్తికము, కాలసూత్రము, సంఘాతము, లోహితోదము, సవిషము, సంప్రపాతనము, మహానరకము, కాకోలము, సంజీవనము, మహాపథము, అవీచి, అంధతామిస్రము, కుంభీపాకము, అసిపత్త్రవనము, తాపనము.)

నరకాంతకుఁడు. సం.వి.అ. పుం. శ్రీకృష్ణుఁడు.

నరకీలకుఁడు. సం. వి. అ. పుం - మనుష్యులలో మేకువంటివాఁడు - హింసకుఁడు-గురుఘ్నుఁడు, గురువును చంపినవాఁడు.

నరకుఁడు. సం. వి. అ. పుం. ఒకయసురుఁడు. (ప్రాగ్జ్యోతిషపురరాజు, శ్రీకృష్ణునిచే హతుఁడయినవాఁడు.)

నరకేసరి. సం. వి. న్. పుం. ౧. నరసింహుఁడు, విష్ణునినాల్గవయవతారము. ౨. మనుష్యులలో శ్రేష్ఠుఁడు.

నరగ=నరగజేము. వి. (హిం. నగారా.) వాద్యవిశేషము, భేరి. (శ. ర.)

నరగజేము=నరగ.

గీ. తుడుమనంగను దముకు సాగిడియ యనఁగ,
నరగజం బనఁ దద్భేదనామము లగు. ఆం. భా. ౧. ౧౨౩.

ద్వి. మురువుతో ఘోటకములమీఁద వచ్చునర
గజంబులు మీఱ నన్నూఱుకోట్లు. రం. రా. యు. (చి. ని.)

నరద. వి. పగులు, బీఁట.

(వ్యవ.) ఈయెండలకు నేల నరదలు తీసినది.

నరదము. సం. వి. అ. న. నళదము, వట్టివేరు.

నరద్విషుఁడు. సం. వి. ష్. పుం. రాక్షసుఁడు.

నరనారాయణులు. సం.వి.అ. పుం. ద్వి. ధర్ముని పుత్త్రు లగునిద్దఱుఋషులు. (వీరిలో నరుఁడర్జునుఁడుగాను నారాయణుఁడు శ్రీకృష్ణుఁడుగాను అవతరించి రని పురాణప్రసిద్ధి.)

నరపు=నర, నరుపు. వి. (క. నెరహు.) పలితము.

ఆ. అవనిరాజ్యసుఖము లనుభవించుచుఁ బెద్ద,
కాల మున్నఁ జెంపకడలనుండి, కలయ నరపు
వచ్చి గడ్డంబు మీసలు, గప్పుఁగోరుబాగు
కానవచ్చె. కకు. ౪. ౨౪.

సీ. నర పన నర యనఁ బరఁగును బలితము...
ఆం. భా. ౨. ౧౧౫.

నరపమీసము=నరపు కలమీసము.

ఆ. గూనివీపు లదుర గొణఁగి తిట్టుచు నేకుఁ,
గఱచినట్టికుక్కఁగండ్లనంగ, మూతినరపమీ
సములబోయముసళ్లు, పందివలలు మోచి
పఱచి రపుడు. మనుచ. ౪. ౩౬.

ఇట్లే: నరపవెండ్రుకలు.

సీ. అపగతకేశోత్తమాంగంబుకెలఁకులం దూఁగా
డునరపవెండ్రుకలతోడ. విక్ర. ౨. ౧౧౩.

నరపుంగవుఁడు. సం. వి. అ. పుం. మనుష్యశ్రేష్ఠుఁడు.

నరప్రియము. సం. విణ. (అ. ఆ. అ.) మనుజుల కిష్టమైనది. వి. అ. పుం. నీలి, నీలవృక్షము.

నరబలి. సం. వి. ఇ. పుం. దేవతలకు వేయుమనుష్యరూప మగుబలి.

నరభుజుఁడు. సం. వి. జ్. పుం - మనుష్యభక్షకుఁడు- రాక్షసుఁడు.

నరమానిక. సం. వి. ఆ. స్త్రీ = నరమానిని.

నరమానిని. సం. వి. ఈ. స్త్రీ- తన్ను పురుషునిగా తలఁచుకొనుస్త్రీ, మగవానివలె మొగమున మీసలు గడ్డము లోనగునవి కలస్త్రీ-పోటు, మాచకమ్మ.

నరమాలిని. సం. వి. ఈ. స్త్రీ. - మగవానివలె ముఖమున రోమమాల కలది-పోటు, మాచకమ్మ.

నరము. వి. (సం. నాలమ్. ప్రా. నాలమ్. త. మ. నరమ్పు. క. నర.) నాడి.

(శల్యభీమసేనులు.) క. ఇరువురును సందు నూడక, వెర వెడలిన యాగ్రహముల వ్రేసినగదలొం, డొరుల మెడలకెలంకుల బల్నరములు వాఁకుటయు వారిలం బడి రథిపా. భార. శల్య. ౧, ౧౭౦.

శ్లో. భృశం మర్మస్వభిహతావుభావాస్తాంసువిహ్వలౌ. సం. భార. శల్య. ౧౧. ౨౫.

ఉ. అంపెలు గట్టి చేత నొకయష్టి ధరింపుచు నెత్తివెండ్రుకల్, చెంపల వ్రేలఁగా ముదిమిఁ జిక్కి నరంబులె తక్కి స్రుక్కి...యుందు విప్రునిన్. ద్వా. ౧౦. ౮౦.

గీ...నర మన నాడి నివ్వటిల్లు. ఆం. భా. ౨. ౧౩౨. ఉ. రా. ౨. ౬౧.

బీఱనరము = ౧. పెద్దనరము.

ఉ. ఊసరవెల్లిచందమున నొక్కటి బీఱనరాలు దేరఁగా...దూది రాశిగాఁ, జేసినరీతి నున్నయొకజీర్ణమునిం గని కౌతుకంబునన్. మనుచ. ౪. ౮౯.

౨. పీతనాడి.

గీ...బీఱ,నరము నాఁగను దగుఁ బీతనాడి... ఆం. భా. ౨. ౧౩౨.

నరపవాలు=నరములతో ఏర్పఱిచినత్రాడు, నరపుఁబటుకా.

సీ. మొలఁ గాసెఁ బోసినమురికిపాఁతయు నందు నడుము బిగించిననరపవాలు. హరిశ్చ. ౪. ౨౧౩.

రము. సం. వి. అ. పుం- బరువుమో. తీసికొని పోవునది-గుఱ్ఱము. న. ౧. రామకర్పూర మను తృణము†. ౨. నరయంత్రము. (మే. ని.) ౩. ఉదకము, నీరు. (కే. ని.)

నరమేధము. సం. వి. అ. పుం. మనుష్యుని యజ్ఞపశువుగా చేసి జరుపుయాగవిశేషము.

నరయంత్రము. సం. వి. అ. [illegible] కాలమును తెలియుటకై ఉపయోగించు ద్వాదశాంగుళపరిమాణము కలిగియుండు యంత్రము.

నరయు=నరియు. అ. క్రి. ముదిమిచే వెండ్రుకలు తెలుపగు.

ద్వి. నరసినబొమలును నరసినశిరము, గర మొప్పఁ బెద్దయు గౌరవం బొప్ప. రం. రా. యు. ౨౯౨ పొ. ౩౦ పం.

చ. నరసినవెంట్రుకల్ జనపనారతెఱంగున విప్రవరాలికిన్. శేష. ౧. ఆ. (శ. ర.)

గీ. నరసి వ్రాలినబొమ లెత్తి పరమవృద్ధు, శివుని కారుణ్య మనుచు నాశీర్వదించె. హర. ౨. ౪౭. వరాహ. ౬. ౨౮.

జః నర, నరపు.

నరవ. వి. కొండత్రోవ.

వ...మురువులై సింగపుజంగిలి కిరవులై విరువులగునరవలం గరువలిమేపుడుదొరపడగలకంగులు తొంగలించి మీఁదికిం బచరించె నన మించుతలిరుమ్రాఁకులును...యయా. ౨. ౪౦.

సీ...గిర్యయన మొప్పు నరవ నా...ఆం. భా. ౨. ౯.

నరవండు. వి. ఓషధివిశేషము†.

సీ. కుప్పి సూర్యక్రాంత ముప్పాడు నరవండు గాడిదగడపర కన్నెకొమర. హంస. ౪. ౧౦. (నరవంజి అని శ్రా.)

నరవాహనుఁడు. సం. వి. అ. పుం. కుబేరుఁడు.

నరవిష్వణుఁడు. సం. వి. అ. పుం. ౧. మనుష్యభక్షకుఁడు, రాక్షసుఁడు. ౨. నరహింసకుఁడు. (వాచ, కల్ప.)

నరశార్దూలుఁడు. సం. వి. అ. పుం. మనుష్యశ్రేష్ఠుఁడు.

నరసింగము. మి. వి. మల్లవిద్యావిశేషము, ముష్టిరెండువిన్నాణములలో నొకటి.

సీ...నరసింగము సరి బిత్తరము కిల్లి...గీ...నాఁ
గఁ జెన్నలరుచుండు, ముప్పదియురెండువి
న్నాణములకుఁ జెల్లు. ఆం. భా. ౨.౨౦౯.

నరసింహుఁడు. సం. వి. అ. పుం. ౧. నరసింహమూర్తి యగువిష్ణువు. ౨. నరశ్రేష్ఠుఁడు.

నరహరి. సం. వి. ఇ. పుం = నరసింహుఁడు.

నరాంగము. సం = నరంగము.

నరాజి(జీ)=నారాజి. వి. కత్తి, ఖడ్గము.

సీ ... తరవలి నరాజీ పిరంగి యడిద, మన ఖడ్గ
నామ మై యలరుచు నుండును...ఆం.భా.
౨.౨౧౪.

చ. కలువకటారి యీచెలువ గాదలసంపఁగి
తూపు గాదుగా, తళుకులబిత్తరంపుఁదమిఁ
దమ్మిమెఱుంగులనేజ కాదు క్రొం,దలిరునరా
జి కాదు జిగిఁ దార్కొనుగేదఁగిచిక్క
టారు కా, దలరులవింటివానికిఁ బ్రియం
బగుమోహనబాణ మెన్నఁగన్. ఘటికా.
౨. ౭౭.

సీ. ఒక్కొక్కకెందలి రుదయించెఁ దరురాజిఁ
దోర్గమై తనరెఁ గంతునినరాజి. కృష్ణ. ౪.
౪౨.

సీ. తననరాజీచిల్వ్యకును మార్తురాలెండ్లయును
రుగాడుపు లింపు లొసఁగుచుండ. యయా.
౧. ౫౭. (పరంజీ అని అపముద్రి.)

నరాధిపుఁడు. సం. వి. అ. పుం. రాజు.

ఇట్లే: నరేశుఁడు,నరేశ్వరుఁడు,నరదేవుఁడు మొ.

నరాశంస. సం.వి.అ.పుం.౧. యజ్ఞము. ౨.అగ్ని.

నరాశుఁడు. సం. వి. అ. పుం.-మనుష్యులను తిను వాఁడు - రాక్షసుఁడు.

నరి. వి. మర్యాద, హద్దు.

ద్వి. వెరిమెంబోని మ్మని ప్రియము గావింప,నరి
మీఱి పల్కెదు స్తుచందమున. ద్వి. పరమ.
౩. ౧౧౨ పా. ౬ పం.

ద్వి. పరమబాంధవుఁ డైనపంకజోదరుని, నరి
మీఱి యేము నిందనుక దూఱితిమి. ద్వి.
పరమ. ౩. ౧౫౬ పా. ౧౦ పం.

నరి. సం. వి. ఈ. స్త్రీ. నరునిభార్య.

నరిడి. వి. పశువులకు వచ్చుగుండెయుబ్బరపురోగవిశేషము.

ఆ. నరిడి పుప్పి కప్పనాపురు కడుపూఁద, యు
దురు ద్రిక్క యనఁగ నదరి మఱియుఁ, దెవు
ళు లెన్నియేని... హరి. పూ. ౬. ౪౫.

నరియఁడు=నరియకొక్కు. వి.సర్పవిశేషము.

సీ. నరియఁడు దెరు వాఁగె గరుడియుఁ బాలయు
నెడమనుండియు వచ్చి కుడిని నిలిచె. ఉ.
రా. ౬. ౨౩౫. (నక్క అని శ. ర.)

నరియకొక్కు=నరియఁడు. వి. సర్పవిశేషము.

గీ. కలవు తక్కినజెఱ్ఱిపోతులును దుంప,నాగులు
ను గొంటిగాఁడులు నరియకొక్కులు...
ద్వా. ౭. ౯౭.

నరియు=నరయు.

క. సురకుంజరములకొమ్ములు, మురిసెన్ దొండ
ములు విరిసె మోములు నరిసెన్. నృసింహ.
౪. ౪౭. (శ.ర.పా. విరిసెన్. ముద్రి.పా.)

జః నరుపు.

నరుఁడు. సం. వి. అ. పుం. ౧. మనుష్యుఁడు.
౨. మగవాఁడు. ౩. అర్జునుఁడు. ౪.ఒకఋషి.
(నరనారాయణ ఋషులలో మొదటివాఁడు.)
౫. బ్రహ్మదేవుఁడు. (త్రి. ని, మే. ని.)
౬. పదాతులు, కాల్బలము.

మ. కరులం గూల్చుచుఁ దేరులన్ నఱకుచున్
గరిజ్జి ఘోటమ్ములన్, నరులన్ నెత్తుటఁ దే
ల్చుచున్ దొరల నానారూపఖండంబులై,
[illegible] జేయుచు...భార.ద్రో.౫.౩౦౩.

నరుదకన్ను. వి.(పశువుల) నేత్రరోగవిశేషము.
ద్వి. నరుదకన్నను నీరు వాలుక చేర్లు, గురుసు దెవులు...నవనాథ. ౧.ఆ.౪౧పా.౨౫పం.

నరుపు=నరవు. (శ. ర. √నఱియు.)

నరేంద్రమార్గము. సం. వి. అ. పుం.రాజవీథి, పెద్దవీథి.

నరేంద్రము. సం. వి. అ. పుం. వృత్తభేదము. (వాచ.)

నరేంద్రాభము. సం. వి. అ.పుం. పచ్చరంగు కల అగురువు౯.

నరేంద్రుఁడు. సం. వి.అ.పుం.౧. నరశ్రేష్ఠుఁడు, ౨. రాజు. ౩. విషవైద్యుఁడు, పాములవాఁడు. ౪. భూతవైద్యుఁడు, పిశాచములను పోఁగొట్టువాఁడు. (వాచ.)

నరోత్తముఁడు. సం. వి. అ. పుం. ౧. నరశ్రేష్ఠుఁడు. ౨. పురుషోత్తముఁడు, నారాయణుఁడు. ౩. బుద్ధుఁడు.

నర్మిలి=అర్మిలి.
సీ. దేహంబు నివురు మోదించుఁ గౌఁగిటఁ జేర్చు నర్మిలితో నిట్లు నన్ను మనుప. భాగ. ౧. ౧౧౬. (చి. ని, ప్రాఁత ప్రతుల, పా.)
ఉ...నీసుతఁ బెండ్లియాడఁగా, నాయము నాకు మారునకు నర్మిలి హత్తఁగ ... విజ. వి. ౩. ౧౨౬.

నర్కు=నఱకు, నఱుకు. స. క్రి. ౧. ఖండించు.
ద్వి. ఏఁగుదెంచినకాళ్ల నిల నర్కి వైచి, కోఁగిలింపఁగఁ గోరుకరములు దునిమి. పండితా. పురా. ౧౪౪ పా. ౧౦ పం.
౨. చంపు, సంహరించు.
ఉ. జోడనలుక్ రవల్ ములుకుజుట్లును దాడులు నాగబంధముల్, వేడెము లాది యోగతుల వేమఱు వాజుల

మల్లుపు. ౨. ౩౧.

నర్కుటకము. సం. వి. అ. న. ముక్కు. (వాచ.)

నర్తకము. సం. వి. అ. పుం. ౧. ఏనుఁగు. ౨. నలతృణము, కిక్కిసకసవు౯. ౩. మయూరము, నెమిలి.

నర్తకి. సం. వి. ఈ. స్త్రీ. ౧. ఆటకత్తె. ౨. ఆఁడేనుఁగు. ౩. నళి అను గంధద్రవ్యము, గువ్వగుత్తిక౯. ౪. ఆఁడునెమిలి.

నర్తకుఁడు. సం. విశే. (అ. ఈ. అ.) ౧. నాట్యమాడువాఁడు. ౨. ఆలోచించునప్పుడు సందేహాదులచే ప్రేఙ్ఖు తల మొ. ఆడించువాఁడు. వి. అ. పుం. ౧. నటుఁడు. ౨. (రంజకునికి - రంగులువేయువానికి - వేశ్యయందు పుట్టిన) సంకీర్ణజాతివాఁడు. ౩. చారణుఁడు, కీర్తిసంచారకుఁ డగునటుఁడు. ౪. కేలకుఁడు, కత్తివాదరమున్నగు వానిపై నాట్యము చేయువాఁడు. ౫. శివుఁడు. ౬. నృపుఁడు, రాజు.

నర్తనప్రియము. సం. వి. అ. పుం. నట్టువపులుఁగు, నెమిలి. (వై. ని.)

నర్తనప్రియుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) నాట్యమందు ఇష్టము కలవాఁడు. వి. అ. పుం. శివుఁడు.

నర్తనము. సం. వి. అ. న. ౧. నృత్యము. ౨. ఆలోచనాదులయందు సందేహాదులచే ప్రేఙ్ఖు తల మున్నగునవి ఆడించుట.

నర్తనశాల. సం. వి. ఆ. స్త్రీ. నర్తనము చేయు సాల, నాట్యశాల.

నర్తనశాలము. సం. వి. అ. న = నర్తనశాల.

నర్తనుఁడు. సం. వి. అ. పుం = నర్తకుఁడు.

నర్తము. సం. విశే. (అ. ఆ. అ.) నర్తించునది, వి. అ. పుం. నృత్యము, ఆట.

నర్తయిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) నర్తింపఁజేయువాఁడు, ఆడించువాఁడు. వి. ఋ. పుం. నాట్యము నేర్పువాఁడు, నట్టువయొజ్జ.

నర్తించు=నర్తిలు. సం. అ. క్రి. ౧. నర్తిల్లు, నర్తనముచేయు. (శ. ర.) ౨. ఎగురు.

మ. నలువంకన్ మలయానిలాంచలముచే నర్తించుభృంగాళితో...సుఖకరంబుల్ కేళికాంతారముల్.వరాహ. ౪. ౧౧౩.

నర్తితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ఆడింపఁబడినది, నృత్యము చేయింపఁబడినది. ౨. నర్తించునది, ఆడునది.

నర్తిలు(ల్లు)=నర్తించు. సం. అ. క్రి. (నర్తనముచేయు, నటించు.)

ఉ. అంగదముల్ వెలుంగ మణిహారము లక్కుచ నర్తిలంగ మేల్బంగరురావిరేక నొసలన్ మసలంగ...సారసలోచన క్రీడ సేయుచున్. రుక్మి. ౧. ౪౫.

(శ్రీకృష్ణుఁడు.) మ...వక్షస్స్థలిన్, నవలీలన్ వనమాల యుజ్జ్వలరుచిన్ నర్తిల్ల ... హరి. పూ. ౪. ౧౧౨.

నర్తువు. సం. వి. ఊ. స్త్రీ. నటి. (త్రి. ని.)

నర్దనము. సం. విణ. (అ. ఆ.అ.) ధ్వనిచేయునది, అఱచునది. వి. అ. న. ౧. అర్చుట, బొబ్బరించుట. ౨. శబ్దము, రవళి, కూఁత.

నర్దము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. శబ్దించునది, మ్రోఁగునది. ౨. అర్చునది, బొబ్బరించునది.

నర్దితము. సం. విణ. (అ.ఆ.అ.) ఘోషించినది. మ్రోఁగినది. వి. అ. పుం. పాచికలు వేయువిధములలో నొకటి.

శ్లో. నర్దితదర్శితమార్గః...మృచ్ఛ. ౨. ౪. న. ౧. శబ్దము, మ్రోఁత. ౨. అర్చు,బొబ్బ.

నర్మకీలుఁడు. సం. వి. అ. పుం. పరిహాసమునకు బంధనస్థానము- భర్త, మగఁడు. (త్రి. ని.)

నర్మగర్భము. సం. విణ. (అ. ఆ. అ.) పరిహాసము లోపల కలది. (మాట మొ.)

నర్మఠము. సం. వి. అ. పుం. ౧. చిబుకము, గడ్డము. ౨. చూచుకము, చనుమొన.

నర్మఠుఁడు. సం. వి. అ.పుం. ౧. పరిహాసకుఁడు, మేలమాడువాఁడు. ౨. కాముకుఁడు. (కల్ప.)

నర్మద. సం. వి. ఆ. స్త్రీ. ౧. ఒకనది. (వింధ్యపర్వతమున పుట్టి పశ్చిమ - అరేబియా - సముద్రములో పడుచున్నది.) ౨. పురుకుత్సునిభార్య. ౩. పృక్క- అనుగంధద్రవ్యము†.

నర్మదుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. పరిహాసము చేయువాఁడు. ౨. వినోదము నిచ్చువాఁడు. వి.అ.పుం. నర్మసఖుఁడు, కేళీసఖుఁడు.

నర్మము. సం. వి. న్. న. ౧. వినోదము, క్రీడ. ౨. పరియాచకము, మేలము; స్త్రీపురుషులపరస్పరపరిహాసము.

నర్మర. సం. వి. ఆ. స్త్రీ. ౧. దరి,గుహ. ౨. భస్త్రి, కొలిమితిత్తి. ౩. సరళి, తెల్లతెగడ†. ౪. నిష్కళి, ముట్లుడిగిన ఆఁడుది.

నర్మవంతము. సం. విణ. (త్. వతీ. త్.) ౧. వినోదము కలది. ౨. నవ్వుటాలతో కూడినది.

నర్మసచివుఁడు. సం. వి.అ.పుం. ఆటచెలికాఁడు, కేళీసఖుఁడు.

నర్మసుహృత్తు. సం. వి. ద్. పుం = నర్మసచివుఁడు.

నర్యము. సం. విణ. (అ. ఆ. అ.) నరునకు హితమైనది.

నఱకించు. స. క్రి. (√నఱకు.) నఱకఁజేయు, తెగఁగొట్టించు.

[illegible] భూపాలుండు యదువీరునగరంబు

కలుకోటు వికటంబుగా వలుదటుంకెంబుల నఱకించియు...ఉ. హరి. ౩. ౩౬. (బ్రద్దలుకొట్టించి అని భావము.)

నఱకు= నఱ్కు, నఱుకు. స. క్రి. (త. నఱుంకు. క. నరకు.) ౧. ఖండించు, తెగఁగొట్టు.

గీ. అతివ యతఁ డొంపుకోదండ మందికొన్న, నఱకె వేఱె వి ల్లెత్తిన విఱుగ నేసె. ఉ. హరి. ౧. ౧౬౫.

మ. మఱియుం గోటులసంఖ్యలై ధవళసద్మంబుల్ విచిత్రంబుగా, నెఱి చూపె న్మహీంబువహ్నివియదన్వీతంబు లాయిండ్లలో, మెఱుఁగుంబోడి వసించె నోర్తు బహుసంభిబింబితార్కాకృతిన్, నఱకెం దద్గృహమస్తకంబులు మహీనాథుండు శీఘ్రంబునన్. వరాహ. ౯. ౧౮.

(రావణుఁడు.) మ. ప్రహతిన్ సేనలఁ జెక్కుచున్ నఱుకుచున్ భంజించుచున్ ద్రుంచుచున్ ... మ్రగ్గంజేసె నొక్కుమ్మడిన్. ఉ. రా. ౩. ౨౩౮. విక్ర. ౬. ౪౯.

౨. చంపు, సంహరించు.

క. పెఱవారి నెల్లఁ దఱిమి, నఱుకుచుఁ బాండుక్షితీశనందనులను రూపఱ నేయం జేయాడదు ...భార. ఉద్యో. ౮. ౧౫౦.

క. పఱపి రథికులను సూతుల, నఱకిన మ్రోడు వడి యుండె నానారథముల్. భార. భీష్మ. ౨. ౩౯.

౩. తొలఁగించు, పోఁగొట్టు.

మ...దైత్యాంతకుం డుద్ధతిన్, నఱకెం దత్తిమిరంబు...ఉ. హరి. ౨. ౮౯.

౪. క్షతము, కత్తిదెబ్బ. (చూ. నఱకువడు.)

జః నఱకించు, నఱుకువడు, నఱకువడు.

నఱకుడువడు=నఱకువడు, నఱుకువడు. అ. క్రి. (√నఱకు.) ఖండితమగు, తెగు; భిన్నమగు.

ద్వి. నరనాథ మొదలంటు నఱకుడువడిన, తరువున క్రొరసినదశకంఠుఁ జూచి. రం. రా. ఉ. ౮౮ పా. ౧౫ పం.

నఱకువడు=నఱకుడువడు, నఱుకుడువడు.

గీ...ఫలకాలంబె నఱకువడుట, సరసులగువారి లెక్కించు కెఱుఁగలేక. సురా. ౩౨.

గీ. సాగరమునీరు పేరుట శైలకులము, తెఱపి యిచ్చుట చీకటి నఱకువడుట, దివ్యతేజంబు దోఁచు టప్రాప్తి నీవు, సొచ్చుట కుమారులం గొనివచ్చు టేమి. ఉ. హరి. ౨. ౫౬.

నఱను. విశే. కృత్రిమమైన, కపటముగల.

గీ. ఇంక నెన్నండు దయఁ బరమేశ్వరుండు, గన్ను దెఱచునో యని తన కున్నరూపు, నెఱయఁ జెప్పిన విని కేలు చఱచికొనుచు, నఱమపాఱుండు ప్రక్కలు విఱుగ నగుచు. కు. సం. ౪. ౭౫౦.

నఱిముఱి. వి. విలాసము.

ద్వి. నందనవనతరుల్ నఱిముఱి విఱిచి, తం దండ బాధించి తఖిలసంయములు. రం. రా. ఉ. ౩౦౦ పా. ౨౬ పం.

నఱుకాడు=నఱుకులాడు. స. క్రి. (√నఱుకు.) (శత్రువులను) సంహరించు.

సీ. రాజుల మంచు బొఱ్ఱలు తివిరినఁ గాద యని మొనలో నఱుకాడవలయు. వేణు. ౫౪.

నఱుకులాడు=నఱుకాడు. స. క్రి. ఒకరి నొకరు నఱుకుకొను. (శ.ర.)

నఱుకు=నఱ్కు, నఱకు స. క్రి. (త. నఱుక్కు.) (ఖండించు.)

(దేవాసురులు.) వ...వాజుల కుఱికియు వాలంబుల నఱికియుఁ దొడలు తుండించియుఁ దొండంబులు ఖండించియు ... అతిఘోరభంగిం బెనంగిరప్పుడు. భాగ. ౬. ౩౪౦.

(ఇంద్రుఁడు.) క... పాకద్విడ్విగ్రహంబుల నెల్ల నఱికి కవ్వముచేసెన్. దశా. ౨. ౧౮౨.

(చంపు, సంహరించు.)

క. ఎఱిఁగిన్నఁ జేరఁడు చేరుట, దెఱఁకి మెయిన్ మనకు దైవ మిచ్చినసిరి యిట్లఱిమిన యీలోఁ గ్రక్కున, నఱుకు మితఁడు దెగిన మనమనఃపీడ తెగున్. భార. ద్రో. ౩. ౧౮౪.

(చి. ని, కరాల ప్రతుల. పా.)

వి. (కత్తిదెబ్బ.)

సీ. కొంగవాల్ నఱుకు లంగుళులఁ బట్టుక జబ్బలంటఁ గుట్టిడ వెజ్జ నరయువాడు. ఆము. ౬. ౯౫.

(శస్త్రవిద్యావిశేషము.)

వ... గజ్జదుముకు నఱుకు లనునఱుకులును... మల్లుపు. ౩. ౬౯.

(సాదన.) గీ. నఱుకు పరువడి గాయమానంబు విసరు, మొన లనంగను... చెలంగు. ఆం. భా. ౨. ౨౦౫.

వ... లోవెలి గజ్జదుముకు చూరణ నఱుకు మొద లగునఱుకులఁ దగులుం గనుంగొని... హంస. ౧. ౨౦౬.

జః నఱ్కు, నఱుకాడు, నఱుకుడువడు, నఱుకుబియ్యము, నఱుకులాడు.

నఱుకుడువడు=నఱకుడువడు, నఱకువడు. అ. క్రి. (√నఱుకు.) ఖండితమగు, కోఁతపడు.

క. పడుతలలు తఱుచు నఱుకుడ్వడుచేతులు జడిసి బెండుపడుగుండెలు ఛేద్వడుమేనులు గడుఁ ద్రొక్కుడు, వడునడుగులు పంక్తిముఖువిభటులకుఁ గలిగెన్. ఉ. రా. ౪. ౨౯౨.

నఱుకుబియ్యము. వి. (√నఱుకు.) నూఁబ్రాలు, ఉడికియు నుడుకనిబియ్యము. (శ. ర.)

నఱుఱుఱు. వి. గుండె యదరుట కనుకరణము. (దిగులుపడుటయం దగునను కరణము అని శ. ర.)

క. అప్పుడు సురనాయకుఁడు కకుప్పతియుతుఁ డగుచు హరుని గొలువఁగఁ జనుచున్, ముప్పిరిగొనియెడువగతో, నప్పాలుని జూచె గుండియ నఱుక్కనఁగన్. చంద్రా. ౩. ౨౫.

నఱుజే. విణ. అణువు, చిన్నది.

క. నఱుజుమెయి పూని యాద,బ్బఱపాలఁతుక లోనఁ దూఱి పరువడి వెలికిన్, బఱచి తటాలునదానిం, బఱియలు గావించి యెలమి పరఁగం జనియెన్. అచ్చ. రా. కిష్కిం. ౧౦౪.

వి. అల్పత్వము.

క. ఉల్లమున నఱుజుఁ జూపని, తల్లడమున నడుగుఁదోయి తడఁబడ విల్లున్, బల్లెపుఁగోలలు నైకొని, యల్లనఁ బఱతెంచె నన్న యరిగిన త్రోవన్. అచ్చ. రా. అర. ౫౧.

నఱుమాడు=నుఱుమాడు. స. క్రి. (నఱుము+ఆడు.)

(పొడిచేయు.)

క. వెఱవార లధికభీతిన్, విఱిగి చనిరి భీష్ముఁ డేచి వీరరథికులం, దఱఁ జూచి రాచకొడుకుల, నఱుమాడెడు భీముఁ డిట్లు నడుఁకం దగునే. భార. భీష్మ. ౨. ౨౩౬.

నఱుము=నుఱుము. స. క్రి. పీడించు, బాధించు.

కళిక. మఱియుఁ బెఱయ నెఱయ నుఱియుమధునిఁ గూల్చినట్టిహరికి, నఱిమి తఱిమి చఱిమి నుఱుమునకు గ్రాల్చినవితకరికి. అవ్వ. ౪. ౩౨౬

వి. నలి; పొడి.

చ. అఱిముఱిఁ ద్రెళ్లెఁ బేరులు గజావళి గూలెఁ దురంగమాంగముల్, గిఱికొనియెన్ మహీన్ భటులు లెక్కకు మిక్కిలి సేన పాడుగా, నఱు మయి రష్ట్ర కృష్ణుఁడు నినాదము భూగగనాంతరంబునన్, దఱచుగ నొత్తె నిర్ఘతదానవసైన్యముఁ బాంచజన్యమున్. భార. ద్రో. ౩. ౨౧౦.

చ...అస్త్రఘట్టనన్, నఱు మగురూపులుం బ్రఘురణంబున నగ్గల మయ్యె నయ్యెడన్. కు. సం. ౧౧. ౪౦౦.

(ఇంద్రజిత్తు రెండవయుద్ధమున.) చ. అఱువదియేడుకోటు లరయన్ సురసంభవు లైనయూథపుల్, నఱు మయిరి ... భా. రా. యు. ౧౦౭౨.

క. తరువులు నఱుముగఁ బుష్పోత్కరములు రాలంగ ధరణిధరశిఖరంబుల్, చరణప్రహతుల విఱుఁగఁగ...భా. రా. కిష్కిం. ౫.

క...కృతయుగాది నెఱకలతోడం, బఱతెంచి జనపదంబులు, నఱుముగఁ బడుచుండు నెల్ల నగములు ధరణిన్. భా. రా. సుం. ౩౩.

జః నఱుమాడు.

నఱువు=నఱుము. వి. (పాడి.)

వ...విఱిగి పడినకుఱుంగడలును విటతాటంబు లైనఖేటంబులును దుండెంబు లైనకండెంబులును దుత్తుము లైనయుత్తళంబులును నఱువు లైనమైమఱువులును నందంబు చెడినచిందంబులును... సగరకుమారులపై బహుముఖంబులం బ్రవహించుభాగీరథి విడంబించె... జై. భా. ౫. ౨౦. (ప్రయోగాంతరము కానరాదు.)

నఱ్ఱ=అఱ్ఱ¹. వి. ౧. పాలు పిదుకనీయనియావు.

సీ. నఱ్ఱులైనను నలు వైనవెరవున ముట్టె యంటఁగఁ బట్టి కట్టి విడఁవ.గీ... నేర్తు...భార. విరా. ౧. ౧౦౧.

౨. బండి కెం. వానికి పూన్పఁదగినయెద్దు; పెంక యెద్దు.

క. గుఱ్ఱములపరువు మెచ్చని, నఱ్ఱులఁ గట్టినరథముల నందప్రముఖుల్, గుఱ్ఱలయార్పులు సెలఁగఁగ, దొఱ్ఱలగమిఖెంటు నంటఁ దోలి [illegible]. శా.వ.౧౨. పూ. [illegible].

ద్వి. నఱ్ఱైనను నొంటి నడిపించి యొంటి, నఱ్ఱఁ గట్టంగ నే నలవరింపుదును. నవనాథ. ౧. ౩౦ పా. ౯ పం.

నల. సం. వి.అ.ప్రం. ఒకానొకసంవత్సరము.

నలఁక. వి. (√నలఁగు.) ౧. నలఁకువ. (శ. ర.)

౨. రేణువు, చిన్నముక్క.

(వ్యవ.) నాకంటిలో నలఁక పడినది.

నలఁకన. విణ. (√నలఁగు.) సూక్ష్మము.

సీ. నలఁక నై తోఁచు నెన్నడు మించుసొగ్గారుమాటున నొక్కింత మఱుఁగుపడఁగ. కావ్యా. ౩. ౩౪.

నలఁకువ=అలఁకువ, నలఁగుడు. వి. (√నలఁగు).

౧. ఆపద, కష్టము.

ద్వి.కలలోన నైనను గలవరింతలను,నలఁకువ వచ్చిన నవ్వుల కైనఁ, గులసతిఁ బాసినఁ గొడుకు వోయినను. ద్వి. హరిశ్చ. పూ. ౩౬౯. పం.

వ. కావున నలుక నలఁకువలకు నిలుకడ యగుట దాని విడువవలయు...యయా. ౩. ౮౮.

౨. శ్రమము; బాధ.

వ...పశుశిశుదాసదాసీజనంబులఁ దనవారిం గాపెలంగించి నలంకువలం దొలంగించుచు... పాండు. ౩. ౨౮.

సీ. ననుఁ దా వలచి పడ్డనలఁకువల్ దీరంగఁ గైపేయ నెన్నఁడు గలుగునొక్కొ. విజ. వి. ౩. ౨౩.

గీ. నెమ్మిఁ దత్కరములు మృణాళమ్ము లనుచుఁ, బొడిచి పొడిచి నోరికిఁ దగుల్పఁదకయున్న, విడిచి విడిచి నలంకువ నడలునట్టిబడుగుటంచలఁ గాంచి [illegible]. చంద్రా. ౮. ౫౭.

నలఁగించు=నలఁచు, నలఁపు, నలుచు, నలుపు, మలుచు, మలుపు, నల్పు. స.క్రి. (√నలఁగు.) [illegible], పీడించు, బాధించు.

మ... ప్రతాపోదగ్రోజ్జ్వలసంయద్రభసంబు
రుద్రమఖసంచారక్రియన్ మీఱఁగా, నలఁ
గించెం బ్రతివీరు...రాఘవ. ౪. ౨౧౯.

సీ. విమలసంధ్యారాగసముదితనవచంద్రు నలఁ
గించురాహుమండల మనంగ. భాను. ౩. ౭.

నలఁగు=అలఁగు, నలుఁగు. అ. క్రి. (త. నలంకు.)

౧. నలియగు, ముక్కలగు.

ఉ. ఆవనజాక్షి కాఁకఁ బొరలాడ నలంగిన సా
మ్ముఁ జీరలున్, వేవిన నూడ్చి యూడ్చి...
ఆము. ౫. ౧౫౧.

౨. పీడితమగు, పీడనొందు, మృదితమగు.

చ. పొదివి నభోవిహారమునఁ బువ్వనుబోఁతె
నలంగకుండ న్మదనసమానుఁ బట్టికొని...
ఉ. హరి. ౫. ౧౯౦.

సీ. బలుకట్లదద్దు లేర్పడుభుజార్గలలతో నలఁ
గినచలువదువ్వలువతోడ. ఉ. రా. ౫. ౨౦.

౩. నశించు; చెడు, పాడగు.

సీ. ధూమంబు వొదివినఁ దుఱఁగలి మెఱుఁగులు
నలఁగి మాసినదీపకళికపగిది...భార. విరా.
౧. ౨౯౪.

సీ. రూపు గంటఁ జెలంగఁ జూపుమంటు నలంగఁ
బంచబాణుఁడు వీరిపాలఁ గనియె. ఉ.హరి.
౨. ౧౮౧.

సీ...మావసియించు వేళ మవగ్రహమున, నలఁ
గిన నాహారములు లేక యిందఱుఁ బండిన
భూముల కొండుకడకు, నరిగెదము...కే
యూర. ౩. ౮౮.

౪. శ్రమపడు; బాధపడు.

గీ. శీతవాతోష్ణబాధలచేత నరులు, నలఁగకుం
డంగ నుపకరణములు దగినభంగి సృజియిం
చి భూషణాంబరవిలేప,నాదులెల్లను గల్పిం
చె నవ్విధాత. వి. పు. ౧. ౧౦౧.

క. తలపోయుచుఁ దనతలఁ ప్యాయెలనాగం
బాయు కుణికి నితరవిచారంబులు విడిచి
తాపమునఁ గడు, నలఁగుచు నేకాంతగృహ
మునన్ వర్తిలుచున్. కళా. ౭.౪.

గీ. పొందుపట్టుల నప్పాలు పొడిచి పొడిచి, దొ
రతనంబునఁ జుట్టాలఁ దిరిసి తిరిసి, నలఁగి
శిశ్నోదరపరాయణత్వమునఁ బార మె
ఱుఁగక తిరుగు నాబ్రాహ్మణుఁడు. పాండు.
౩. ౨౮. రాఘవ. ౪. ౧౪౨.

జః నలఁక, నలఁకన, నలఁకువ, నలఁగించు, నలఁగుడు, నలఁగుడువడు, నలఁగుడువెట్టు, నలఁచు, నలఁపు, నలఁతె, నలవడు.

నలఁగుడు= నలఁకువ. వి. (√నలఁగు.) బాధ, కష్టము.

వ...గంతు లిడుగబ్బిబెబ్బులులనలఁగుడుల...
మనుచ. ౪. ౩౭.

నలఁగుడువ(ప)డు=నలుఁగుడుపడు.అ.క్రి. (√నలఁగుడు.) శ్రమపడు; బాధపడు.

క. అయిందుముఖులచేఁ బడి, రాయిడిఁ బడి నలఁ
గుడువడి రావణుఁడు వడిన్,గాయము నొ
చ్చినఁ దొలఁగును,పాయము మఱి లేక యొక
తెపాణిఁ గఱచినన్. ఉ. రా. ౫. ౨౨౧.

(వ్యవ.) ఈపిల్లపెండ్లిలో మావాఁడు చాల నలఁగుడుపడినాఁడు.

నలఁగుడువె(పె)ట్టు. స. క్రి. (√నలఁగుడు.) శ్రమపెట్టు, బాధపెట్టు.

చ. అలయక యిట్లు ద్రిమ్మరుచు నద్దళకంధరుఁ
డూర్ధ్వలోకముల్, నలఁగుడువెట్ట నెంచి...
ఉ. రా. ౫. ౨౮౭. (శ.ర. పా. నలఁకువఁ
బెట్టు. ముద్రి.)

నలఁచు=అలఁచు,నలఁగించు.స.క్రి. (√నలఁగు.)

౧. మృదితముచేయు, నలఁపు.

ఆ. మందు నలఁచి కన్నులం దిడి ముక్కునఁ,
బిడిచి చెవులఁ బోసి...దశకు. ౫. ౯౯.

౨. శ్రమపెట్టు; బాధించు, పీడించు.

http://telugudthesis.com

మ. గెలిచెం బూర్వనరేంద్రులం బఱపె నాగ్నేయావనీనాథులన్, నలఁచెన్ దక్షిణరాజపంక్తి ...ఉ. హరి. ౫. ౧౬.

౩. మెదుపు, కలియఁగలుపు.

గీ. అనుచుఁ దనపాదమున నున్నయట్టిమన్ను, నలఁచి యుండఁగఁజేసి...పరమ. ౧.౧౭౯.

౪. నశింపఁజేయు, చంపు.

ఉ. ఓడక వచ్చి నాయెదుర నూరక ప్రేలెడు దీని మత్క్రుధా,బాడబకీలలన్ నలఁచి పాఱఁగవైచెద నంచు నుగ్రుఁడై. రాజ. చ. ౩. ౫౬.

నలఁత=అలఁత. విణ. (√నలఁగు.) అల్పరోగము కలవాఁడు.

(వ్యవ.) ఈవేళ నేను కొంచెము నలఁతగా నున్నాను.

వి. ౧. పురాణించినరోగము. (శ్రా.)

౨. అల్పరోగము.

(వ్యవ.) ఈపాటినలఁతకు పెద్దవైద్యము అనవసరము.

నలఁపు=నలఁగించు, నలఁచు, నలుపు.

(మృదితముచేయు.)

గీ. అలిగి పూవైన నలఁప లే దబల దాను. కు. సం. ౫. ౫౬౯.

గీ. నలఁపఁ దీపు వలచి పరిమళసుకాంతి,భరితములు నగుపువ్వులు నరులమెచ్చు. భార. అను. ౪. ౯.

శ్లో. మనోహృదయనందిన్యో విమర్దే మధురాశ్చ యాః, చారురూపా స్సుమనసో మానుషాణాం స్మృతా విభో.సం. భార. అను. ౧౫౫. ౩౨.

(బాధించు, పీడించు.)

ఉత్సాహము. ఎన్న నే వరించువరసమిస్తపోవనంబులో, నన్నగారిఁ గినిసి నను [illegible] దకాండవృష్టి న్నలంప వచ్చు జగదజేయదండ నుండుమా, యన్న బ్రాహ్మణునకు విరచితాంజలి యగు భక్తితోన్. రాఘవ. ౨. ౧౦౫.

గీ. నన్ను నదశద వణఁకించి నలఁప వలసి, వర్ష మిదె యీఁదయును దాను వచ్చె ననుచు. విప్ర. ౩. ౫౬.

నలకము. సం.వి. అ. న. ౧. మోఁకాలియెముక. ౨. ధనుస్సు మొదలగువానికవచము. (వై. ని.)

నలకిని. సం. వి. ఈ. స్త్రీ. జంఘ, పిక్క.

నలకీలము. సం. వి. అ. పుం. మోఁకాలు.

నలకూబరుఁడు. సం. వి. అ. పుం. కుబేరుని కొడుకు.

నలదము. సం. వి. అ. న. ౧. ఉశీరము, వట్టివేరు. ౨. మకరందము, పూఁదేనె. ౩. జటామాంసి. (మే. ని.)

నలపట్టిక. సం. వి. ఆ. స్త్రీ. కిక్కిసకసవుతో అల్లినచాప.

నలమీనము. సం. = నడమీనము.

నలము. సం.వి.అ.పుం.నడము, కిక్కిసకసవు.

న. తామరపువ్వు, పద్మము.

నలవడు. అ. క్రి. (నలఁగు + పడు.) నలఁగుటను పొందు.

చ. మలహర నేఁడు దక్షుఁడు రమావరదిగ్వరవాగ్వరాదులం, బిలిచి హిమాద్రిపై మనలఁ బిల్వక యాగముఁ జేయుచున్నవాఁ, డలపున మీరు వేగఁ జని యచ్చటికూరుల వానితోడుతన్,నలవడఁ జెండి క్షీచము లణంచి ననుం బ్రమదాత్మఁ జేయరే. వీర. ౪.౪౯.

నలి. వి. (త. నలి. √నలియు.) ౧. బాధ.(చూ. నలిపెట్టు. రోగము అని శ. ర.)

౨. పొడి, తుమురు.

ద్వి. నలి యైనమాంసఖండములు మొండెములు,
గలిగి లోకైకభీకర మయ్యె రణము. రం. రా.
ఆర. ౧౬౩ పా. ౧౩ పం.

సీ. మఱి కొండవీ డెక్కి మార్కొన నలి యైన
యలకసవాపాత్రు నంటి కాఁజె. ఆము. ౧.
౩౬. బస. పు. ౩. ౫౩౨ పం.

౩. ఎండుగడ్డి, శుష్కతృణము.

సీ...నలి యన నలు సవ నలరు శుష్క. గీ.
తృణము ...ఆం. భా. ౨. ౭౬.

౪. ఇంచిమంచి, చిఱుదిండి.

సీ...నలితిండి యొప్పును నలి యనఁ దగు...
ఆం. భా. ౩. ౪౫.

౫. ఒప్పు, అందము. ఆం. భా. ౩. ౪౫.

౬. ప్రేమము, అనురాగము.

సీ. మావిమ్రాఁకల నెలదీవలఁ జెన్నొందుతోఁట
లకడ నలితోడఁ జెంది. గీ... కేలిసలిపెడు
నీదగులీల మఱవ, నావశంబె ... భార.
శాం. ౩. ౩౩౨. నిర్వ. ౪. ౭౩.

గీ...పురుషులుఁ గాంతలుఁ గామహర్షలీల లేసఁ
గఁ గ్రోధాదులు లేక రుజయు, జరయు నెఱుఁ
గక నలిఁ జరింతురు దివంబు, నందు సంతత
నిర్భరానంద మొంద. భార. అను. ౫.
౨౧౭. (యోగ్యముగా అని శ. ర.)

౭. ఉత్సాహము.

మ. విను నేఁ డర్జునుఁ డన్యసైన్యముల నుర్విం
గూల్చుచుఁ జైత్రభూ, తనికాయంబులు మాం
సభక్షణము రక్తస్వైరపానంబుఁ జేసి నలిం
గ్రాలఁగఁ గ్రీడ సల్పు...భార. ద్రో. ౩. ౧౫.

చ. నలిఁ గమలావనిన్ మృదునినాదములన్ వె
డదొక్కుఁ బల్కులన్, సొలవక చిల్కలన్
వెడలఁ జోఁపు వెలుంగులు దప్పు డాయ రాఁ,
విలుచుట గాఁగ...కు. సం. ౭. ౯౨.

౮. లాఘవము; శక్తి, సామర్థ్యము.

క. ఉరగాంగన నలిఁ బట్టెడు, గరుడుని క్రియ
శక్తి వట్టి క్రమ్మఱ వైచెన్, నరసుతుఁడు శ
ల్యసూతుని...భార. ద్రో. ౧. ౧౭౬.

శ్లో. వైనతేయో యథా కార్ష్ణిః పతంతముర
గోత్తమమ్, తస్య లాఘవ మాజ్ఞాయ సత్త్వం
చామితతేజసః, సహితాస్సర్వరాజానస్సిం
హనాదమథానదన్. సం. భార. ద్రో.
౧౪. ౭౯. ౮౦.

ద్వి. నా కేల రాముఁడు నా కేల సంధి, నా
కేమిటికి వేఁడ నలి దూలి యొకని. రం. రా.
కిష్కిం. ౨౧౦ పా. ౨౭ పం.

విణ. సన్ననిది.

గీ. వళులలావున నలికొను బలిపి నిలువఁ, జూచు
వారిచూడ్కికి నొప్పు చూఱలిడుచు, లీలఁ
బాడుచుఁ దీఁగయుయ్యాల నెక్కి, పోయి
యూపఁగ నొప్పారెఁ బోలఁతి యొర్తు.
నృసిం. ౨. ౮౫.

కవిరాజవిరాజితము. కరములఁ గంకణముల్ మొ
రయన్ నలికా నసియాడ...భాగ. ౧౦. ఉ.
౪౮౮.

(దీనియామ్రేడితరూపము 'నలినలి')

ఆ. నలినలీలసంచు నలినలి గావించు, నించుమిం
చు లాడు నించుమించు, లేమనగవుఁ జూపు
లేమన నగు...విజ. వి. ౧. ౩౬.

చ. పులిపులి యయ్యె నంగలత పొక్కె సుధా
ధరబింబ మింతికిన్, నలినలి యయ్యెఁ గొను
జఘనస్థల మెల్లను నజ్జునజ్జునై...కం, దలి
రుకటూరివాని బెడిదంపుదురంబు విభుం డొన
ర్చన్. శుక. ౧. ౨౧౫.

క్రి. విణ. ద్రు. ౧. క్రమముగా; అత్యంతము.
(సంశ్లిష్టములు.) క. సరినైదై దేయఁగ నన్న
ఉఁ డందఱు రెంటురెంటు నలి నొప్పించెన్.
భార. ద్రో. ౧. ౨౪౧.

ద్వి. సిద్ధవీరవ్రతశీలాన్వితుండ, నలిఁ బాల్కు
రికిసోమనాథుఁ డనంగ, వెలయువాఁడను
...పండితా. దీక్షా. ౫ పా.

సీ. పలుఁదశూలముతోడ నలి నుబ్బు నలమబ్బు
వెలి ద్రొబ్బుగరళభృద్గళముతోడ. ఉ. రా.
౧. ౨౭౦.

౨. అర్హముగా, తగునట్లుగా.

ఆ. వాదుప్రశ్నములకు నలి నుత్తరము లిచ్చి,
వారిఁ గొనుము నీకు వలసినట్లు. భార. అర.
౪. ౩౯౩.

౩. నిశ్చలముగా.

ద్వి. నదులు వేగము మాని నలి వట్టె నిలిచెఁ,
గదల వీవక సదాగతి దిమ్మపడియె. సిం.
భాగ. ౨. ౨౯.

నలి. సం. వి. ఈ. స్త్రీ. ౧. మణిసిల. ౨. సుగంధద్రవ్యభేదము, గువ్వగుత్తిక.

నలిక. సం. వి. అ. స్త్రీ. ౧. నలి యనుసుగంధిద్రవ్యము, గువ్వగుత్తిక. ౨. సాలెవానిఒకానొకకొఱముట్టు. ౩. ఆకొఱముట్టువంటిఅస్త్రము.

నలికండ్లపాము. వి. (నలి + కండ్లు + పాము.) రక్తవృశ్చిక, నలికీఁచు. (చి. ని, శ. ర, బ్రా.)

నలికము. వి. (√నలియు.) సన్నఁదనము, తనుత్వము.

ద్వి. పాడ వైనయట్టిమూఁపులును జానువులు,
గడచుచేతులు నలికము కలనడుము. నవనా
థ. ౨. ౧౦౩ పా. ౩ పం.

విణ. సన్ననిది; చిన్నది.

క. మారుమఖవేదిమధ్యమె, యారతియద్దంబు
పిడిరొ యన నెంతయుఁ బొల్పారుఁ గడు
నలికమై నుకు, మారికి మధ్యంబు సింహామ
ధ్యముపోలెన్. కు. సం. ౬. ౨౯౮.

ద్వి. నలికంపుఁబూప లై నలి తీగ లెక్క, కా
య లై పులుఁగునఁ గలి [illegible]
క ఫలము లై ... నవనాథ. ౧. ౧౧ పా.
౧౩ పం.

నలికము. సం. వి. అ. న. ధనుస్సు మొ. వానికవచము.

నలికిరి. వి. (√నలి.) నలికండ్లపాము. (చి. ని, శ. ర.)

నలికీఁచు. వి. (√నలి.) నలికండ్లపాము. (శ. ర.)

నలిగులి. విణ. (√నలి.) ౧. మిక్కిలి నలఁగినది, అత్యంతమృదితము.

సీ. తోరంపుగొరిజలత్రొక్కున వొడ తెల్ల నలి
గులి యై సర్పనాథుఁ డొదుఁగ. హరి. పూ.
౮. ౧౬.

౨. బ్రద్దలైనది, బీటలువాఱినది.

క. నిలిచి మహాస్త్రం బెఱమం,టులు క్రమ్మఁగఁ
బెలుచ వేయుటయు నడుమన చెక్కులు
గాఁగ నేసి దిక్కులు, నలిగులి గా నతఁడు
సింహనాదము సేసెన్. భార. భీష్మ. ౩.
౧౧౭.

౩. క్షీణించినది, తఱిగిపోయినది.

క. కలియుగమున ధర్మంబును, నలిగులి యగు
నని సుధీజనంబులవాక్యం,బుల విందుఁ ద
త్ప్రకారం, బలఘువచోవిభవ నాకు నానతి
యీవే. హరి. ఉ. ౯. ౩౧.

నలిగొట్టు. విణ. (√నలి.) సన్నమైనది, హీనస్వరమైనది.

ద్వి. అడవికి నీ వేఁగునపుడు గన్నీరు, వెడలెడు
నీవాలువెడఁదకన్నులును, చిన్న వై పెదవు
లు విఱిచి దైన్యమున, సన్న ర మ్మనిపిల్పు
నలిగొట్టుపలుకు. ద్వి. హరిశ్చ. ఉ. ౧౯౪౬. పం.

నలిగొను. అ. క్రి. (నలి + కొను.) ఉత్సాహపడు.

ద్వి. కలపటిదెస మహావరభక్తరాజి, నలిగొన
సింహాసనములఁ జేసి. పండితా. వాద.
౧౩౯ పా.

నలితిండి. వి.(√నలి.) చిఱుదిండి, నలి.(చూ. నలితిండికాఁడు.)

నలితిండికాఁడు. విణ. (నలితిండి + కాఁడు.) సోమరి.

సీ... సోమరి నలితిండికాఁడు, దుండుబలి యనంగఁ దోఁచుఁ బ్రాల్మాలినవానిపై రై... ఆం. భా. ౩. ౬.

నలి(ళి)నము. సం. వి. అ.పుం. ౧. సారసపక్షి. ౨. కృష్ణపాకఫలము, కలివె!. న. ౧. పద్మము, తామరపువ్వు. ౨. నీరు. ౩. నీలిక, నీలిచెట్టు.

నలి(ళి)ని. సం. వి. ఈ. స్త్రీ. ౧. పద్మిని, తామరతీఁగ. ౨. తామరకొలను. ౩. పద్మసమూహము, తామరతంపర. ౪. నది. ౫. కొబ్బెర!. ౬. నలిక, నలి అనుగంధద్రవ్యము!. ౭. పాదమునకు పదునైదుఅక్షరములు కలవృత్తభేదము.

నలి(ళి)నీరుహము. సం. వి. అ.న. మృణాళము, తామరతూఁడు.

నలిపెట్టు. స.క్రి. (నలి + పెట్టు.) బాధపెట్టు, బాధించు.

సీ...పుష్పోద్భవుధనము లెల్లఁ, గొని వాని నలిపెట్టి...దశకు. ౪. ౯౨.

క. భూపాల యిపుడు రొక్కము, చేపడినధనంబు విడిచి సీమాంతరముల్, నీపజ్జఁ దిరుగుచుండఁగ, నాపాపమె యింత యేల నలిపెట్టంగన్. హరిశ్చ. ౪. ౧౯౨.

నలిబిలి. విణ. (√నలి.) కొఱుకఁబడినది.

సీ. ఈపాలి యీఁకమీఁద నామోము మునిపంటి ఘాతచే నలిబిలి గాకయున్నె. కవల. ౩. ౫౪.

నలియు = నులియు. అ. క్రి. ౧. నలఁగు, పొడియగు.

ఉ. కొన్నిటిఁ బార్శ్వముల్ నలియఁ గొన్నిటి వీపులు పిండుపీఁచు గా, [illegible] ద్భుతగదాహతి నేనికవేఁట లాడఁగన్. భార. భీష్మ. ౨. ౨౧౧.

క. తొరఁగుచుఁ దునియుచు నలియుచు, ధరణీభాగమునఁ బడిరి తఱచై యుండన్. దశకు. ౨. ౧౩.

ఉ. ... కార్ముకముక్తబాణముల్, పైఁ దొరఁగించి కూల్చుచును బాదహతిన్ నలియంగ ద్రొక్కుచున్. హరి. ఉ. ౧. ౧౦౧.

౨. ముక్కలగు, విఱుగు.

వ. ... ఎమ్ములు నలియఁ బొడిచియు ... ఉ. హరి. ౩. ౭౦.

సీ. ఆపాపజాతి మాసోపవాసినినీడ లంఘింపఁబోయి కాల్నలియఁ గూలు. నైష. ౭. ౧౩౦.

౩. మృదితమగు.

క. వలుఁదకుచంబుల నఖములు, నలియఁగ ననుఁ గౌఁగిలించి నాతొడమీఁదన్, జెలువా కూర్చుండుము ... ప్రబోధ. ౨. ౭౨. (నఖములు=నఖక్షతములు అని భావము.)

మ ... శిరోజాతముల్, బలిమిం బట్టి వెసం బడం దిగిచి లీలన్ వక్షమున్ మస్తమున్, నలియం బెట్టుగఁ గుప్పిగంతుగొని విన్నాణంబు గావించినన్. వి. పు. ౭. ౪౧౪.

౪. చచ్చు. (చూ. నలిసిపోవు.)

౫. చిదుకు.

సీ. క్రతురక్షకులఁ దాఁకి ...బలిమి సదస్యుల నలియ మోఁది. కు. సం. ౨. ౨౦౦.

జ: నలి, నలికండ్లపాము, నలికము, నలికిరి, నలికీఁచు, నలిగులి, నలిగొట్టు, నలిగొను, నలితిండి, నలితిండికాఁడు, ~~నలిబిలి~~, నలిపెట్టు మొ.

నలిరేఁగు. అ. క్రి. (నలి + రేఁగు.) విజృంభించు.

క... కాంపిల్యనగరమున జను లెల్లన్, నలిరేఁగి యార్చి కౌరవ, బలసుభటులఁ బొడిచి రాజి [illegible]ఁగన్. భార. ఆది. ౬. ౭౧.

గీ. అట్టియెడ వేల్పు వచ్చినయట్లు మేను,వొంగ
నలిరేఁగి పాండవపుంగవుండు, మత్స్యనృప
నందనునిబలుమాటతోడి,యేపు సెవికినిఁ జూ
డ్కికి నింపు నొసఁగ. భార. విరా. ౫.
౪౦. ద్వి. సారంగ. ౨. ౪౭౪.

నలివాహుఁడు. సం. వి. అ. న. గుఱ్ఱమునకు గడ్డి తీసికొనివచ్చువాఁడు. (వై. ని.)

నలిసిపోవు. అ. క్రి. (√నలియు.) చనిపోవు, చచ్చు.

సీ. ఈఁగలు వడి మూఁగు నీడేఱ వెంతైన నల్లు
లు జనియించి నలిసిపోవు. నీతిసీ. ౫౮.

నలుఁగిడు. అ. క్రి. (నలుఁగు+ఇడు.) ఉద్వర్తనముచేయు,ముఱికి పోవుటకై దేహమున పిండి రాచి నలుచు.

సీ. చెలి యొార్తు కుంకుమ నలుఁగిడె భసితావలి
ప్తదేహము హైమదీప్తి మెఱయ.దశా. ౬.
౨౭.

క. పసుపుల నలుఁ గిడి రైదువ,విసరుహాలోచన
లు పెండ్లిపెద్దలయాజ్ఞన్. మనుచ. ౫.౫౬.

నలుఁగు= నలఁగు. అ. క్రి. (త. నలుంకు.) నలియగు; కృశించు, తగ్గు.

క. అని తలఁచి కదలి కతిపయ,దినముల నను
జపురి చేరు తెరువున డస్సెన్, దనువు మును
పేద యై నలిఁగినమానముకంటె మిగులఁ
గృశమై యుండన్. కేయూర. ౩. ౩౧౧.

వి. ౧. (తలంటుకొనునప్పుడు నూనె మొ. పోవుటకు దేహమునకు రాచు) పిండి.

సీ. అలఁదు నలుంగు దేహమున వేణ్ణీళ్ళార్చుఁ
దడియొత్తు మెత్తనిధవళవస్త్రమున...కాశీ.
౪. ౧౧.

౨. ఉద్వర్తనము, తలంటుకొనునప్పుడు నూనె మొ. పోవుటకు పిండి రాచుకొనుసంస్కారవిశేషము.

సీ. కమనీయలోధ్రకల్కంబునలుఁగున నశ్యాం
గతైలంబు నపనయించి. హర. ౪. ౭౮.

సీ. నలుఁగున నుద్వర్తనంబు రాజిలు...ఆం.
భా. ౨. ౧౬౦.

ద్వి. నలుఁగురి కొక్కట నలుఁగులు పెట్టి, కల
మృదుధ్వనులఁ గంకణములు మొఱయ.రం.
రా. బాల. ౭౪ పా. ౨౬ పం.

౩. మైపూఁత కుపయోగించుకుంకుమ చందనము మొదలైనది.

ఉ. కుంకుమపంక మిచ్చునలుఁగుల్ మణుఁ
గుల్ నునుఁగీలుఁగంటులుం, బొంకముఁజూపఁ
దాపసునిపుత్రిక లుజ్జ్వలహేమపాత్రికల్,
కంకణనిక్వణాంకకరకంజములన్ ధరియించి
రత్నతాటంకరుచుల్ దటిల్లతల డాపఁగ
బంతులవెంబడిన్ వడిన్. రా. వి. ౨.౯౯.

జ: నలుఁగిడు, నలుఁగుడు,నలుగుఁడుపడు, నలుఁగువెట్టు.

నలుఁగు(ల్గు)డు=నలఁకువ. వి. (√నలుఁగు.) శ్రమము; బాధ, కష్టము.

(వ్యవ.) ఈ నలుఁగుడు నే పడలేను.

ఆ. తా వసించుచోటఁ దగ నల్గు డాయెనా,
సౌఖ్యభూమి కపుడు జరుగవలయు, కొలఁకు
లింక నేని కొంగ లందుండునా ... వేమన.
౧. ౬౩.

నలుఁగుడుపడు=నలఁగుడువడు. అ. క్రి. (√నలుఁగుడు.) బాధపడు.

క. నీమగని వంతఁ జేసెద,నామాటన్ విను మ
తండు నలుఁగుడుపడరా, దోమగువ యెఱని
కన్నము, ప్రేమంబునఁ గంచ మరపి పెట్టు
ము దినమున్. శుక. ౩. ౩౬౩.

నలుఁగు(ల్గు)వె(పె)ట్టు. స. క్రి. (√నలుఁగు.) నలుచు, (కుంకుమ పసుపు మొ.వానితో) ఉద్వర్తనము చేయు.

సీ. పసుపుతోఁ గూడఁ గప్రము చాల మేదించి నలుఁగుపెట్టెను గూర్మి మెలఁత యోర్తు. యయా. ౮. ౭౭.

గీ. కలపములతోడిసవయతకర్దమమున, నలుఁగు పెట్టించుకొని రాజనందనుండు, మహితమృగనాభిపంకంబు మాళిఁ దాల్చి, జలజలోచన లార్పంగ జలకమాడె. నైష. ౭. ౯౬.

శా. హారిద్రద్యుతిభాసితాంగి యగునయ్యబ్జాక్షి నెమ్మేనఁ గర్పూరంబున్ మదకుంకుమంబు నెద నేర్పల్ మీఱఁగా నల్గువెట్టూరూఢిన్ దలయంటె నొక్కచెలి నృత్యత్కంకణారావముల్, మీఱన్ సంపఁగితావినూని యల...ఇందు. ౫. ౪౪.

(వ్యవ.) ఆమె బిడ్డకు నలుఁగుపెట్టినది.

నలుఁడు. సం. వి. అ. పుం. ౧. షట్చక్రవర్తులలో నొకఁడు. (నిషధదేశాధీశుఁడు.) ౨. ఒక వానరుఁడు. (విశ్వకర్మకొడుకు, సముద్రమునకు సేతువు కట్టినవాఁడు.)

నలుకా(గా)లు. వి. (నాలుగు+కాలు.) నాల్గుకాళ్లు, పాదచతుష్టయము.

క...ధర్మము పాదలి చరించుఁ గాత మహి నలుకాలన్. హరి. పూ. ౮. ౧౭౫.

వ...ధర్మంబును బ్రబలంబై నలుకాళ్లను మోపి నడచె...హరి. పూ. ౮. ౧౩౫.

క. ధరణివరాహం బగుపతి, ధరణి వరాహంబవోలెఁ దాల్చిన నేఁకా, తురచరణ మైనధర్మము, కరిగతి నలుగాల నిలిచెఁ గలియుగవేళన్. కావ్యా. ౫. ౩౦.

నలుగాలియది=నాలుగుకాళ్లు కలజంతువు.

గీ. అనిన నలుగాలివాన గోవును నశేషశబ్దముల మంత్రమును లోహజాతిఁ గాంచనమును మనుజుల విప్రుండు నధికతమ్ము, భాజనము లండ్రు వేదప్రపంచవిదులు. భార. శాం. ౧. ౨౧.

శ్లో. చతుష్పదాం గౌః ప్రవరా లోహానాం కాంచనం వరం, శబ్దానాం ప్రవరో మంత్రో బ్రాహ్మణో ద్విపదాం వరః. సం. భార. శాం. ౧౧. ౧౧.

క. నలుగాలివానిఁ బశుల, జలచరముల విధియుతముగ సంయోజింపం, బొలిచెన్ బశువులు మున్నా, అలఘుయశోమహిత యమ్మహాయజనమునన్. భార. అశ్వ. ౮. ౧౭౧.

నలుకు. వి. (√నలియు.) ముక్క.

గీ. లలిత మగునొక్కవిజనస్థలంబునందు, నెల్ల మనుజులు దుష్కరం బిది యటంచుఁ, బలుకఁ గలబందనలుకులభక్షణమునఁ, బ్రాణములు నిల్పికొనుచుఁ దపంబుఁ జేసె. భీమం. ౧. ౨౨.

నలుగంబాలాట=నాల్గుగంబాలాట. వి. (√నాలుగు.) నాలుగు స్తంభములఆట, బాలికాక్రీడావిశేషము.

మ...బొమ్మపెండ్లిండ్లు గుజ్జెనగూండ్లచ్చనగండ్లు పింపిళులు కుచ్చి ళ్గీరసంగింజ లోమనగుంటల్ కనుమూసిగంత నలుగంబాలాట లోనైన ఖేలనముల్ మీఱఁగ బోట్లతో నలరు బాలారత్న మెల్లప్పుడున్. కళా. ౬. ౨౦౨.

నలుగడ(లు). వి. (నాలుగు+కడలు.) నాలుగుదిక్కులు.

క. ఛటఛటఁ బేలుచు నలుగడఁ, బటుతరశిఖిశిఖలు నెగయ...కు. సం. ౬. ౭౦౦.

గీ. బలము లిది యేమి నలుగడఁ బాఱఁ జొచ్చె. భార. ద్రో. ౫. ౩౨౯.

క. పసిపాపఁ డొందకొనలును, మసమసకని యిరులు కలిసి మన మలరించెన్, దెసల నలుగడల గుంపు, విసరంబులసరులు క్రేళ్లడిచిన భంగిన్. నైష. ౭. ౧౨.

వ. ఇత్తెఱంగున వత్తురంగగ్రీవుండు...నలుగడలం గడలి విలోకించుచు...దశా.౧.౨౬౧.

నలుగురు=నలువురు.

(అందఱు.)

(వ్యవ.) నీవు చేసినపనికి నలుగురును నవ్వుచున్నారు.

నలుగేలు. వి. (√నాలుగు.) నాలుగుచేతులు.

చ. సరసపుటల్కఁ దీర్చుతఱి శార్ఙ్గసుదర్శనదరకాబ్జసంభరణగుణాప్తి నెన్నడుముపైఁ గటిపై జడపై గళంబుపై, హరినలుగేలుఁ బైకొన సుఖాంబుధి నిచ్చలు నోలలాడునిం, దిర కృపఁ జూచుఁ గాత...పారి. పీఠి. ౪.

నలుచు(ల్చు)=నలుపు. స. క్రి. (√నలియు.) మృదితముచేయు, మర్దించు.

క. ఎవ్వరికిని గనఁబడకయె, యవ్వీరుల నడుమ నుండ నపు డొకకపి తాఁ, గ్రొవ్వున నార్చుచు నొకగిరిఁ, జువ్వునఁ గబళించి నలిచెఁ జూర్ణము గాఁగన్. సీతావి. ౨.౧౪౫.

(ఇంద్రజిత్తు.) గీ. కోఁతిఁ దెచ్చితి ననఁ బోయి కొఱవిఁ దెచ్చి, నాఁడ ననువు ముక్కులు నలుచుకొనిరి, కొలువువా రెల్ల నపుడు పక్కున నగుచు. దశా. ౪. ౨. ౯౮.

నలుజాము(లు.) వి. (√నాలుగు.) నాల్గుజాములు.

గీ. పొదుపుమలనుండి పడమటికడలి కరుగఁ, బవలు నలుజాములును బట్టుఁ దొవలనూడ్చు, తత్తడుల కని మాటలో దచ్చికడలఁ, బఱచి క్రమ్మఱు నచటిఖాఖాతుటుములు. నీలా. ౧. ౩౪.

నలుతూ(ల్తూ)ము. వి. (√నాలుగు.) నాలుగుతూములు.

సీ. చతురాఢకసంజ్ఞ చనును నల్తూ మనఁగ...ఆం. భా. ౨. ౨౬౧.

నలుది(ద్రి)క్కు(లు)=నలుదెస. వి. (√నాలుగు.)

గీ. కన్నెక్రొక్కాఱు మెఱుఁగుఁ దీఁగ యను బోలె, బోలిచి యప్పుడ పడఁగుప్పఁ బోణిమూర్తి, నక్కుమారుఁడు నలుదిక్కులందుఁ గాంచు. నైష. ౩. ౯౭.

క...శివుఁడును...నల్దిక్కులఁ జెదిరి నిలిచి యావులించుచు నుండెన్. ఉ. హరి. ౬. ౧౬౭.

నలుదెస(లు)=నల్దెస. (√నాలుగు.)

వ...తారు దిగ నిమ్ము లేక ఓమిటిగోని నలుదెసలుం జూచి...ఆము. ౪.౩౫.

నలుపలము. వి. (√నాలుగు.) నాలుగుపలములు.

సీ...నలుపలం బనఁ జతుఃపలము దనరు. ఆం. భా. ౨. ౨౬౯.

నలుపు¹=నలుచు. స. క్రి. (√నలియు.) మర్దించు.

రగడ. నలిపివైవకే నవకలికావలి యలినీలాలక యది మాకావలి. రాజ. చ. ౨. ౧౪౯.

నలుపు²(ల్పు). వి. ౧. నీలవర్ణము.

గీ. దాపి చేసినయప్పరిహాసమునకు, హాసపరిపాండురం బైనయక్కలువున, నాన్పపాలు ముఖగ్లాని నానఁబడియె, నలుపు గానఁగఁబడుఁగదా తెలుపులోన. నైష. ౫. ౧౨౯.

సీ. పాలుపారనాయలనలుపుతోడను గూడ నలుపు చన్నొనలందు నాటుకొనఁగ. గీ. గర్భసంపద నొప్పి రక్కమలముఖులు. విక్ర. ౧. ౧౬౬.

ఉ. మునుముక్ దెల్పను దూఱఁ దూఱ వతికింపుక్ వెండియుక్ దూఱఁగం, దవగాయుం గలనల్పు దోఁప...ఆము. ౪. ౨౩.

౨. కళంకము.

గీ. ఇంతనాఁడు కరగ్రహవంతురాలి, జేసి తోడ్కొనివచ్చితి చెప్పినట్లు, చేయుచుంటివి గోత్రంబు మీఁదుమఱచి, నలుపు నా కేమొదల [illegible] గలదె. విరం. ౨. ౫౪.

విణ. నల్లనిది, కృష్ణము.

గీ. జ్యోత్స్న నాఁగఁ దమిస్ర నా నుభయభా
ర్య, లుడుపతికి నందు నొకతె దె ల్లొప్పు న
లుపు, తాను వారికి మెచ్చుగాఁ దాల్పుఁ
బోలుఁ, దెలుపు నలుపును నగుమేను నెలఁత
యితఁడు. నైష. ౮. ౧౨౪.

గీ. ఆనతిమ్ము మహాదేవ యభవ నీదు,కంఠమూ
లంబు నలు పైనకారణంబు. హర. ౭. ౭.

చ. మృగమదపంకిలాంగు లొకమే నొకమే ఘ
నసారచందనస్థగితలు నైనకామినులు సాటి
గ నొండొరుఁ జల్లి యాడుచో, నగమున న
ల్పు దెల్పు లగుచాయలు నొందఁ గళిందక
న్యకా,గగననదీసమాగమము నైవడిఁ బద్దిని
యొప్పె నత్తఱిన్. విక్ర. ౫. ౪౭.

జః నలుపెక్కు.

నలుపెక్కు. అ. క్రి. (నలుపు^{2} + ఎక్కు.) నల్లవాఱు, నల్లపడు.

గీ. రోమరాజి తమాలవల్లీమతల్లి,పగిది నలుపెక్కి
మెఱసె నా పడఁతినడుమ, నింద్రసామ్రా
జ్యహానికి హేతు వైన,ధూమకేతువు నభ
మునఁ దోఁచె ననఁగ. వరాహ. ౩. ౩.

క. అలివేణికిఁ జనుముక్కులు, నలుపెక్కె విలా
సవతికి నవనవలవలీ,దళములగతిఁ బాండుర
రుచి, నలరెం జెలు వమరుచెక్కుటద్దములం
తటన్. జాహ్నవీ. ౧. ౮౭.

నలుమడి. వి. (√నాలుగు.) నాలుగురెట్లు. (చూ. నలుమడించు.)

నలుమడించు. అ. క్రి. (√నాలుగు.) నాలుగంత లగు, నాలుగురెట్లధిక మగు.

ఆ. ప్రీతి నలుమడింప భీమునిఁ గవల న్వాలింగ
నంబు సేసి... భార. విరా. ౫. ౩౪౧.

వ...అని యాదేశింపం బ్రమోదంబు నలుమ
డింపఁ జతుర్ముఖుండును...కవిక. పీఠి. ౩౯.

స. క్రి. చతుర్గుణించు, నాలుగు రెట్లు చేయు, (చూ. నలుమడించుకొను.)

నలుమడించుకొను. స. క్రి. (నలుమడించు + కొను. స్వార్థమున.) నాలుగురెట్లు చేయు.

ఆ. అస్థి గలిగి హీన మగుజంతు వైనఁ ద,ద్ద్విగుణ
వృత్తి వలయుఁ బ్రగుణజంతు,వునకు నలుమ
డించుకొనునది...నరమాత్ర, హింస యష్ట
గుణకృతిహాఁ బాయు. భార. అను. ౩.
౨౯౪.

నలుమాఱు. వి. (నాలుగు + మాఱులు.) నాలుగుపర్యాయములు.

క. కలయఁగ సంబుద్ధ్యంతర,ముల ననుపఁగ వల
యు నందముగ జయజీవో,జ్జ్వలదేవాదిపదం
బులు, నలి నిడుచతురుత్తరంబు నలుమా ఱై
నన్. కావ్యా. ౪. ౩౮.

నలుమొ(ల్మొ)గంబులప్రోడ. వి. (√నాలుగు.) చతుర్ముఖుఁడు, బ్రహ్మ.

క...తద్దయుఁ బొగడెద వేలుపు, బెద్ద యనన్
జగము లెల్లఁ బెంచుచుఁ బల్కు, సుద్దియతో
నెఱతామర, గద్దియఁ గొలువుండునల్మొగం
బులప్రోడన్. నీలా. ౧. ౧౫.

ఇట్లే: నలుమొగంబులయన్న, నలుమొగంబుల
వేల్పు.

వ... కాంచనగిరిశిఖరంబుపై నిండోలగం బున్న
యన్నలుమొగంబులయన్న విన్నాణంబు వ
హించి... ఉ. రా. ౫. ౨౪౮.

సీ. పెనఁటాఁగ రై మ్రోఁగుచును పోసలకు
నేఁగునలుమొగంబులవేల్పు చెలువ దొరయు.
నీలా. ౧. ౫౨.

నలుమోమయ్య. వి. (√నాలుగు.) చతుర్ముఖుఁడు, బ్రహ్మ.

మ. ఎలమిం బంగరుఱెక్కపక్కి రహిమాయా
తేజి దాఁటించుచున్, నలుమోమయ్య

http://telugthesis.com

హుటాహుటిం గదలె...దశా. ౨. ౭౭.

నలువ=నల్వ. వి. (నాలుగు+వా.) చతుర్ముఖుఁడు, బ్రహ్మ.

సీ. నలువనెమ్మోముఁదమ్ములు కేళిగృహములు తళుకుటద్దంబు సత్కవుల మనము. గీ. ఎపుడు నేదేవి కాదేవి...మామకస్వాంతవీథి, నిండు వేడుక విహరించుచుండుఁగాత. నైష. ౧. ౫.

ద్వి. నలువచే వరము లున్నతిఁ గాంచినాఁడు, చెలఁగి దిగ్విజయంబు చేసినవాఁడు. రం. రా. ఆర. ౧౯౨ పా. ౨ పం. కాశీ. ౨. ౧౨౩.

ఆ. పలుకువెలఁదిమగఁడు బంగారుకడుపువాఁ, డంచతేజి నెక్కునట్టిరాజు, బమ్మ తాత నలువ తమ్మిచూలి దుగినఁ, డనఁగ బ్రహ్మపేరు లబ్జహాళి. ఆం. భా. ౧. ౩౯.

నలువచూలి = నారదుఁడు.

క. శుక్రాంతేవాసివనీ, శుక్రుఁడు శక్రుండు నలువచూలికి ననియెన్. దశా. ౪. ౭౦.

నలువతమ్ముఁడు=మన్మథుఁడు.

గీ. నలువతమ్ముఁడు ముక్కంటి గెలువ నెంచి. ప్రబంధ. ౪౯౩.

నలువతూపు=బ్రహ్మాస్త్రము.

(రామతమ్ముఁడు.) సీ. నలువతూపు పరివోసి బలిమిమై నద్దోసకారిరక్కసు మేలిగానిమీఁద, నేసిన...అచ్చ. రా. యు. ౨౭౪.

నలువతేజి = హంస, అంచ.

సీ. పాలతో నునుమగతాలతో నలువతేజీలతో బేడిసమీలతోడ. అచ్చ. రా. ఆర. ౨౭.

నలువపట్టి = నారదుఁడు.

గీ...అని వేఁడుకొనిన నన్నలువపట్టి, చిలువపట్టునఁ బుట్టినబలియుఁ గాంచి. అచ్చ. రా. బాల. ౨౪.

వ...రావణునకు రసాతలజయోద్యోగంబునందు బుద్ధి పుట్టించి యన్నలువపట్టి యంత నిలువక...ఉ. రా. ౩. ౩౦౭.

నలువపాగా=హంససమూహము.

(కుమారస్వామివర్ణన.) సీ. నలువపాగాబాట యలవరించినమేటి రాకాసిమూకకుఁ గాఁకదాకవాని. చం. రా. ౩. ౮.

నలువప్రోలు=సత్యలోకము.

గీ. లలి నిరాబాధతే యుండునలువప్రోలు, బలసి విసదారు లుండుపెంజిలువప్రోలు,...అమ్మేటి వీటి కెనయె. అచ్చ. రా. బాల. ౩౧.

నలువబాబా=హంస.

సీ. పాలసంద్రము లయ్యె నోలి నేర్లన్నియుఁ నలువబాబా లయ్యెఁ బులుఁగు లెల్ల. అచ్చ. రా. అయో. ౨౦.

సీ. నలువబాబాపిండునలివు లెంతయుఁ బెచ్చెఁ గొలముపొంకల నెల్లఁ బూయఁ దొచ్చె. అచ్చ. రా. కిష్కిం. ౭౯.

నలువరాణి=సరస్వతి, వాణి.

గీ. నలువరాణి మదాత్మలో నెలయుఁగాత. మనుచ. ౧. ౫.

క. నీకొలఁది నలువరాణికిఁ, గాకొరులకు నెట్లు తెలియఁగా వలయు ననన్, లోకమున నెవ్వరైనను, నీకు నసాధ్యములు గలవె నిర్మలహృదయా. రాజ. చ. ౩. ౯౨.

నలువ(ల్వ)ంక. వి. (నాలుగు+వంకలు.) నాలుగుదిక్కులు.

మ. నలువంకన్ మలయానిలాంచలముచే నర్తించుపూధూళితోఁ, గొలఁదుల్ మీఱ ఫలావళుల్ మెసఁగుచున్ గ్రొమ్మావులం బల్కుచిల్కలతో... వరాహ. ౪. ౧౧౭.

వనమయూరము ...ఉద్యత్పంకజహితాయత సబాంధవరుచుల్ నల్వంక వెదచల్లు కమలావిభుఁడు దోఁపన్. వరాహ. ౧౦. ౨౨.

సీ. అదరింప నల్వంక బెదరుచేనలతోడ నరిగ

ఐవ్వక్కెనుఁ డడటు నూని. దశా. ౪. ౧౦౧.

నలువండ్రు. స. బ.(√నాలుగు-నలువదికి మహన్మహత్త్వార్థకరూపము.) నలువదిమంది.

వ...కేశిదుర్జయాదు లైనదానవులు నలువండ్రు పుట్టిరి...భార. ఆది. ౩. ౬౩.

నలువందు=నలువమరు. అ. క్రి. (√నలువు.) ఒప్పు.

సీ. నాలుగువాకిళ్ల నలువంద వేడుకల్ సవరించు ముత్యాలచవిక లైన. రామా.౬.౧౨౪.

నలువ(ల్వ)ది. స.జో. (నాలుగు+పది.) నాలుగుపదులు.

(రావణుఁడు.) సీ. వెసఁ జేర్చి నలువదివేలయక్షౌహిణుల్ నడచువేగంబునఁ బుడమి వడఁక. గీ... మధునిపట్టణముమీఁద విడిసె... ఉ. రా. ౪. ౧౩౩.

మ...సారథిశిరఃపాతంబురథ్యధ్వజచ్ఛిదనున్ నల్వదిసాయకంబుల నొనర్చెన్ వేల్పులుప్పొంగఁగన్. ఉ. రా. ౪. ౩౦౨.

నలువదుగురు. వి. (√నాలుగు.) నలువదిమంది' నలువండ్రు.(నలువదికిమహన్మహత్త్వార్థకరూపము.

సీ...భద్రమతి యనువిప్రోత్తముఁ డొకండు... ఆతనికిభార్య లాఱ్వురు నందను లిన్నూటనలువదుగురు, గలరు... దశా. ౫. ౧౦౪.

నలువమరు=నలువొందు. (√నలువు.)

సీ...గాయక సంగీతగాంధర్వగానముల్ ద్విజవరాశీర్వాద వేదఘోష.గీ.నలువమర వజ్రసింహాసనప్రదీప్త శారదాసక్తుఁడై... ఉ. హరిశ్చ. ౧. ౬౦.

నలువా(ల్వా)రు. అ. క్రి. (√నలువు.) ఒప్పు.

సీ. వరియించు టెన్నఁడో వరమనోమోదంబు నలువార రాజకన్యాలలామ. చంద్రి.౪.౩.

క. కనవే భిరాన నల్వా, రి[illegible]

గురించినజడలన్, బెనువంకమీఁదలు గలయ, మ్మునిజడులన్ సొంపు వెడల ముల్లోకములన్. వాల్మీకి. ౩. ౧౨౦.

నలువు(ల్వు). విశే. (క.నలువు.) ౧.చక్కనిది; ఒప్పుకలది.

సీ. నఖలనైనను నలు వైనవెలువున ముట్టె యంటఁగఁ బట్టికట్టి విడువ. గీ... సేర్తు...భార. విరా. ౧.౧౦౧.

ఉ. కొండలు తమ్మిపువ్వనఁగ...కోమలపారథముల్ మనోద్భృగానందకశాస్థితుల్ బెరయన ల్వగుతళ్కులు గుల్కనట్టియా, చందనగంధిముద్దునగుచక్కనిమోము చెలంగు భూవరా. ఇందు. ౨. ౧౬౨.

౨. సమర్థము, శక్తికలది.

చ. ... నరపాల నిజంబు సమిత్రియుండ నై, నలువుగ నర్జునచ్ఛిద యొనర్పఁగ వచ్చితినంచు రాముఁడున్. దశా. ౬. ౧౧౯.

వి. సౌందర్యము, అందము.

గీ. చిఱుతనవ్వున నిండారుజిగి యుదార,లలితనేత్రాంచలంబులనలువు లెడల, వెన్నుఁ డఖిలైకమూర్తి దా వేణునాద,ఘనసుధాంభోధి యొండొండఁ గడలుకొలిపె. హరి. పూ. ౪. ౮.

సీ. ఎలతుమ్మెదలదిమ్ము వెలిఁ జిమ్ముచెలువము గలవేణి కొకవింతనలువు మీఱె. పారి.౧. ౫౬.

ద్వి. చెన్నును వన్నును చెలువును నలువు, నున్నతి సన్నుతి యొప్పును మెప్పు. పండితా. దీక్షా. ౬౦ పా.

౨. ప్రేమము, అనురాగము.

సీ. చూర్ణాలకంబుల సుక్కుఁ జక్కఁగఁ దీర్చి నలువు నెమ్మనములో మొలవఁ బెట్టు. నైష. ౮. ౧౮౨.

౩. శక్తి, సామర్థ్యము.

గీ. నలువు మెఱయంగఁ బెద్దలవాఁటునుండి, ము
న్న దమయింట డాఁకొనియున్నవిన్న,
మూలదేవరవిల్లెత్తఁ జాలుమేటి, కిత్తుఁ దన
కన్నె నంచు నొట్టిడుక యతఁడు. అచ్చ.
రా. బాల. ౧౨౯.

ద్వి. నిలువుము నీ వన్న నిలువక తోన, నలు
వున నమ్మేఘనాదుండు నడువ. రం. రా.
ఉ. ౭౬ పొ. ౨౩ పం. మార్క. ౨.౧౨.

౪. రీతి, విధము.

చ. నలువమొగంబు లెట్లు సృజనప్రథమాహ
ఘునం దలిర్చు నన్నలువున సిద్ధసాధ్యసర
సాగమరుద్వరయోగిమండలీకలకలగుంఫితం
బు లయి కాంచనచారువులైననాల్గువాక్కిళు
లమెలుంగుచున్నతనికేతనరాజమునంబ్రసన్నుఁ
డై. పాండు. ౨. ౩౭.

వ...నలువనలుమోములందు వెడలునలుతోలుఁ
బలుకులనలువున...దశా. ౫. ౧౧౫.

జ: నలువందు, నలువమరు, నలువారు, నలువు
మిగులు, నలువొందు.

నలువుమిగులు. అ. క్రి. (√నలువు.) ఒప్పు.

గీ. బ్రహ్మసంవేద్య మాదిగాఁ బట్టిసాంత, మతివ
గోదావరీనదీహారమునకు, నడుమ నాయక
రత్నమై నలువుమిగులుఁ, బంచలింగాశ్ర
యము వీరభద్రశిఖరి. కాశీ. ౩. ౩౪.

నలువు(ల్వు)రు= నలుగురు. స. బ. (√నాలుగు.
త. నాల్వర్. నాలుగుశబ్దముయొక్క మహన్మ
హత్యర్థకరూపము.) ౧. నాలుగుమంది.

చ. అనుజులు నల్వురుం దనకు నత్యనురాగము
నన్ విధేయులై, తనరుచు నుండ... భార.
ఆది. ౮. ౮౧.

ఉ. అంబరవర్తినైనఁ గని యక్షునిచే నగపడ్డ
వీరిప్రాణంబులు మున్ను నిన్నడిగి నల్వుర
కున్ నయవిక్రమప్రభావంబుల వేఁడికొ
న్న నతివత్సలభావముఁ బొంది యాదరా,
ద్రిఁ జగుచూడ్కిఁ దోఁ బ్రియహితక్షిరభావ
ల మాఱడింపవే. భార. విరా. ౧. ౧౮౩.

గీ. ఆసపడి వీఁకినలువురయందు నొకని, క్షేమ
మా మాచెదను నీ వివేకశక్తి. శైవ. ౪. ౭౮.

౨. అందఱు.

చ. చెలఁగమఁ దాల్చి దగ్గఱయఁ జేరఁ దానిని
రావణస్వసన్, నలువురు నవ్వ నత్తెఱఁగొన
ర్చక యేలిన వియ్యమై యుతం, డలుగఁడ...
ఆము. ౫. ౪౯.

నలువొందు. అ. క్రి. (√నలువు.) ఒప్పారు, శో
భిల్లు.

తోటకము. ఇలపై లవణాసురుఁ డిట్లొఱగన్
కలకాలము వానియధారమునన్, వలనొప్పె
డుమునొనవాల్ శివుచే, నలువొందెనుభూ
లమునన్ గలసెన్. ఉ. రా. ౭. ౧౪౩.

సీ. నలువదినంబుల నలువొందుశివుఁ డెందుఁ
గలిగె నంచు విరించిఁ గనిరి మునులు. దశా.
౧. ౨౨. ఉ. రా. ౧. ౨.

నలుసాల. వి. (√నాలుగు.) చతుశ్శాల, చుట్టు
కొల్లారు, నాలుగిండ్లబవంతి.

సీ...చుట్టుకొల్లారు నలుసాల యనఁ జతుశ్శాల
మా...ఆం. భా. ౨. ౧౪.

నలుసు=నలి. వి. (√నలుఁగు.) ౧. సూక్ష్మతృణము.

సీ... నలి యన నలు సన నలరు సూక్ష్మ. గీ.
తృణము...ఆం. భా. ౨. ౭౬.

౨. తృణము మున్నగువానిలేశము; రేణువు.

ఆ. సంతనగ వియోగిసంతతిపై నలు, సంతయు
దయ లేక సంతసమున, సంతపింపఁ జేయు
...రసిక. ౬. ౬౬.

(రావణుఁడు). చ. మురలకు గుండెతల్లడము
మూఁపులడెందము లోఁకొట్టు ఖే, చరతతికం
టిలో నలుసు...భా. రా. యు. ౨౪౧౯.

నల్గడ(లు)=నలుగడ.

మ...వారిద ప్రతతుల్ సొల్పడి నల్గడం జెద
రంగా బాలిశ మనోవేగుండై, పతగేం
ద్రుం డమృతాంతికంబునకుఁ దత్పాలు ర్భ
యం బందఁగన్. భార. ఆది. ౨. ౯౧.

ఉ. వేటొకచాప మెత్తి యదువీరుఁడు డెబ్బది
రెండుబాణముల్, మీఱినపాంద్రభూవిభుని
మేను కలంతటు నాఁటి నల్గడం, బాఱఁగవేసి
...ఉ. హరి. ౩. ౫౮.

గీ...నల్గడలఁ దిరుగుఁ, గుంభకర్ణుండు నడయాడు
కొండకరణి. ఉ. రా. ౨. ౧౪౮.

ద్వి. గగన మొక్కింతయుఁ గాన రాకుండ, మొ
గులు గ్రాక్కుమ్ముచు ముంచె నల్గడల.
ద్వి. పరమ. ౪. ౨౯౦ ప.

నల్దెస= నలుదెస. వి. (√నాలు|గు.) నలుగడ.

ఉ. క్రన్నన వేవ యన్నియును గైకొని యే
లెద నీసహాయు లై, చెన్నసలారువీరు
గతచేష్టత నల్దెసఁ దూలి పాఱఁగన్. హరి.
ఉ. ౨. ౧౨౮.

నల్పు(లుపు)దేఱు. అ.క్రి. (నలుపు+తేఱు.) నల్లనగు.

(చెంచుదొరలు.) ఉ. మిక్కిలి నల్పుదేఱుబలు
మేనులు జుంజుఱుగడ్డముల్ ... వన్నెలు
చూప నెంతయున్. ఇందు. ౨. ౪౬.

నల్ల¹. వి. ౧. నెత్తురు, రక్తము.

ఆ. నల్లఁ గ్రోల నిచ్చి మెల్లనె చివ్వంగి, నోరి
జింకఁ దివియు నేరు పొదవ, వేఁటకాఁడు వో
లె...ఆము. ౪. ౧౯౩.

సీ. బలుపచ్చిపొలనుండి నెలవుల దిగజాఱునల్ల
వాలుక సాఁచి నాకికొనుచు. ఉ. రా. ౭.
౧౨౦.

౨. రక్తవిశేషము, గట్టిపడిన నెత్తురు.

సీ. రక్తవిశేషంబు రాజిల్లు [illegible]

భా. ౨. ౧౩౨.

జః నల్లద్రావరి, నల్లద్రావుడు, నల్లాసకప్పెర, నల్లి, నల్లిక, నల్లిపాడ.

నల్ల²=నల. వి. (సం. నైల్యం. ప్రా. నేల్లం. త. నల్లం.) ౧. నలుపు.

గీ. అమ్మహాశ్వంబుధవళదేహంబునందు, నల్లగలి
గిన నీ విడ్డు నాకు దాసి, వగుము మఱి
యందు నల్ల లేదయ్యెనేని, నీకు నే దాసి
నగుదుఁ బన్నిదము సఖుము. భార. ఆది.
౨. ౩౨.

చ. కొడుకులఁ బంచి తెల్పెసఁగుగుఱ్ఱమువాల
మునందు నల్ల గ,ల్గెడు క్రియఁ దీర్చి...భార.
అను. ౧. ౨౬౬.

౨. కళంకము.

వ. కని కద్రువ వినతం జూచి చూడవె యల్ల
యతిధవళం బైనయశ్వంబునందుఁ బూర్ణ
చంద్రునందు నల్లయుం బోలె వాలప్రదేశం
బునందు నల్ల యై యున్నది...భార. ఆది.
౨. ౩౧.

౩. తప్పు.

గీ. అహహ యలచంద్రుఁ డనువాఁ డహంకరించి,
రోహిణీదేవి నొల్లక రోసి యుండఁ, బాపి
నతని క్షయవ్యాధిబాధితునిగఁ, గినిసి శపి
యింప నే నల్లఁ గనిన నోర్వ. కాశీ. ౭.౫౧.

౪. బొగ్గు.

సీ. అళిసమూహంబు నల్లలు మందపవనుఁడు చ
ర్మభస్త్రిక మావిచయము తలిరు, టాకుజొం
పములు తీవ్రానలజ్వాలలు ... ప్రబంధ. ౪౪.

గీ...బొగ్గు, న ల్లనంగను గాళికానామము లగు.
ఆం. భా. ౨. ౨౪౨.

౫. నల్లనిది. (దీనికి వృత్తియందు వికల్పముగా నిగామము.)

సీ. [illegible] తెల్లని తురగోత్తము వాలంబు నల్ల సేసితి

శేని సాపు దాసి, యగు మన వినత...భార. ఆది. ౨. ౩౪.

సీ. పొలసినగబ్బుకంపులు సోడుముట్టెడుసీనల్ల తిరునామ మెచటు దొరకె. జై. భా. ౩. ౭౪.

ఉ. నల్లనివాఁడు పద్మనయనంబులవాఁడు కృపారసంబుఁ జైఁ, జల్లెడువాఁడు...మల్లియలార మీపొదలమాటున లేఁడుగదమ్మ చెప్పరే. భాగ. ౧౦ పూ. ౧౦౨౦.

జ: నలుపు, నలుపెక్కు, నల్పుదేఱు, నల్లఁబాఱు, నల్లకచోరము, నల్లకలువ, నల్లకాఁచి మొ.

నల్లఁబాఱు=నల్లవడు. అ. క్రి. (నల్ల^{2} + పాఱు.) నల్లనగు.

గీ. భావిపురుహూతకుంభికుంభములు మీఁద, నల్లఁబాఱునిజార్తజభల్లహతుల, నని యొఱఁగించువిధమున సామరాశి,గమనపాలిండ్లకొనలు నీలిమ వహించె. వరాహ. ౩. ౪.

గీ. చన్నుగుబ్బలపోరాటఁ జక్కఁబెట్టఁ, బోయి మధ్యస్థభావంబు పొందలేని,కతన లజ్జించె ననఁగ మొగాలు నల్లఁ,బాఱుగుఱువిందపూసలపేరు వైచు. వరాహ. ౨. ౧౧౫.

నల్లకచోరము. వి. (√నల్ల^{2}.) చోరము†. (శ.ర.)

నల్లకాఁచి. వి. (√నల్ల^{2}.) ఒకదినుసు మొక్క.

సీ. కామజీలుగు మెట్టదామర వెత్తిసెనగ జంబిరము కాఁచి నల్లకాఁచి. హంస. ౪. ౧౦.

నల్లగగ్గెర. వి. (√నల్ల^{2}.) కతింజరము†. (శ. ర.)

నల్లగఱిక. వి. (√నల్ల^{2}.) బాలతృణము†. (శ.ర.)

నల్లగల్వ(లువ). వి. (√నల్ల^{2}.) ఇందీవరము, నీలోత్పలము.

చ. అవనిజచూపులున్ రవికులాగ్రణి మైజిగి నల్లగల్వలున్, గువలయనేత్రనవ్వులు రఘుప్రభుచూపులుఁ దెల్లగల్వ లెక్కువ యయి నిండె నీటు మను గోసినపువ్వులకంటె రెట్టిగా. ఉ. రా. ౫. ౧౧౦.

గీ. ...నల్లఁగల్వప్రావంపుఁ జేఁ బూని కత్తి చెలఁగ. దశా. ౨. ౭౬౧.

సీ. నల్లగల్వ యనంగఁ జెల్లు నీలోత్పలంబు... ఆం. భా. ౧. ౧౬౫.

నల్లగింజెన. వి. (√నల్ల^{2}.) నీలపుష్పి†.

సీ. నల్లగింజెన భూరి తెల్లగింజెన యుత్తరేణు గుబ్బిరి సంబరేణు... హంస. ౪. ౧౦. (శ. ర. పా.)

నల్లగినియ. వి. (√నల్ల^{2}.) గినియ†. (శ. ర.)

నల్లగిసియ. వి. (√నల్ల^{2}) అతసి†. (శ. ర.)

నల్లగురిగింజ. వి. (√నల్ల^{2}.) కృష్ణపాకి†. (శ.ర.)

నల్లగురిజ. వి. (√నల్ల^{2}.) కృష్ణగుంజ†. (శ. ర.)

నల్లగూబ. వి. (√నల్ల^{2}.) కృతమాలకము†. (శ.ర.)

నల్లగెనుసు. వి. (√నల్ల^{2}.) కృష్ణాలువు, ఒకజాతి గెనుసు†. (శ. ర.)

నల్లగొలిమిడి. వి. (√నల్ల^{2}.) నీలమాష్య†. (శ.ర.)

నల్లగోరఁటు. వి. (√నల్ల^{2}.) ఆర్తగళము†. (శ.ర.)

నల్లగ్రుడ్డు. వి. (√నల్ల^{2}.) కనీనిక, కంటిలోని గ్రుడ్డులోనినల్లనిభాగము. (శ. ర.)

నల్లచీమ. వి. (√నల్ల^{2}.) మర్కటపిపీలిక. (శ.ర.)

నల్లచెన్నఁగులు. వి. బ. (√నల్ల^{2}.) ధాన్యవిశేషము.

గీ. జిలితొగలరాజనములు వలవరులును, దెల్ల నల్లచెన్నంగులు దీవసరులు,నాది యగు పేరుగలవడ్లు...హంస. ౪. ౧౨౭.

నల్లచెఱకు. వి. (√నల్ల^{2}.) అనిక్షువు, నిజమయిన చెఱకుగాక దానివలె మధురరసము కలఒకజాతి తెల్లు†. (శ.ర.)

నల్లచేమ. వి. (√నల్ల^{2}.) కృష్ణాలుకము, ఒకజాతి చేమ†. (శ. ర.)

నల్లచ్చికాఁడు. వి. (నల్ల^{2} + లచ్చనము + కాఁడు.)

పక్షివిశేషము. (భరద్వాజము అని శ. ర.)

సీ...నల్లచ్చిగాఁడును జల్లపిట్ట. గీ. యనఁగ నిట్లని పక్షిభేదాఖ్య లలరు. ఆం. భా. ౨. ౯౮.

నల్లజీలకఱ(ఱ్ఱ). వి. (√నల్ల^{2}.) సుషవిక, జీలకఱ్ఱలో నొకభేదము.

సీ. నల్లజీలకఱ నాఁ జెల్లును సుషవిక...ఆం. భా. ౨. ౨౪౯.

నల్లతీఁగె(గ). వి. (√నల్ల^{2}.) సర్పాక్షి†.

గీ...సర్పాక్షి ప్రబలు నల్ల, తీఁగె నా|...ఆం. భా. ౨. ౫౯.

సీ...చల్ల, పిల్లిమాడపు చారపిల్లడు చిత్రమూలము నల్లతీఁగె కోలాకుపొన్న. గీ...మొదలు, గాఁ గలుగు నట్టిచిఱుచెట్లఁ గాంచి యంత. హంస. ౪. ౧౦.

గీ. నల్లతీఁగ గోడముల్లంగి వెలఁగాకు, చిత్తి
వెల్లరసము సేవసేయు, నొడల నలఁద రస
సముద్భూతవేదనల్, నిలుచు వంగపండ్ల
నీళ్లు గనిన. (చి.కి. చి.ని.)

నల్లతుమికి. వి. (√నల్ల^{2}.) కాకతిందుకము, ఒకజాతితిందుకము†. (శ. ర.)

ఘురు వినుమూఁదుఁగ్రోవి, తోలునిచ్చెన మొదలు ముందుగ ధరించి. ప్రబంధ. ౭౫౯.

నల్లదాసరిగాఁడు. వి. (√నల్ల^{2} + దాసరి + కాఁడు.) తాఁబేలు. (నల్లనితాఁబేలు అని బ్రౌ.)

సీ. తాషే లనంగను దాఁబే లనఁగ నల్లదాసరిగాఁడనఁదగుఁగమఠము. ఆం. భా. ౧. ౧౬౧.

గీ. తాను సురవరానినృపతనుల్ దాల్చి య
కట, కామినీతతి నుడికించుకంటె నట్టె, గం
డెమును నల్లదాసరిగాఁడు కిరియు, హరియు
నై పోవుటయమంచి దనుయుగంబు. ఆము. ౫. ౪౧.

నల్లదేవర. వి. (√నల్ల^{2}.) కటివేల్పు, విష్ణువు.

సీ. ఇటు నల్లదేవరయింట నంటిననీళ్లజోటిఁ బాయనికొండేఁ జూచినాఁడ. నరస. ౫. ౨౨. (తెల్లజోటివాయన ముద్రి. పా.)

క. అటు పసిఁడిసరులయమ్మల, దిటు మగుపక్కి దొర నల్లదేవర పోలెన్. అచ్చ. భా. ౨. 50 ~~ఆ. ౫౫ షా.~~

నల్లద్రావరి=నల్లద్రావుడు. (√నల్ల^{1}.)

శా...ద్రేపల్లెలోఁ, గాలం గోడియనల్లద్రావరి నడంగం జేయుమేల్త్రేవటరీ. అచ్చ. భా. 3.

http://telugthesis.com

నల్లన. వి. (√నల్ల³.) కృష్ణవర్ణము.
సీ...నల్లన నల్పు కప్పు కం దనఁగను నొప్పుఁ గృష్ణ,వర్ణంబు...ఆం. భా. ౧. ౧౦౮.
విణ. నల్లనిది.
గీ...శ్రీహరి తద్విషంబు, ధీరుఁడై యారగించిన దేహ మెల్ల, నల్ల నయ్యెను వ్యాపించి నాఁటనుండి. దశా. ౨. ౨౨౦.
సీ. మేరుశృంగములపై మేఘముల్ దిగురీతి నాతిచూచుకములు నల్ల నయ్యె. ఉ. రా. ౨. ౧౩౪.

నల్లనయ్య. వి. (√నల్ల³.) కటివేల్పు, కృష్ణుఁడు, విష్ణుమూర్తి.
(మన్మథోపాలంభనము.) సీ. మాయచే నిన్నుఁ గ్రమ్మఱ నుండఁ జేసెనో నలువొందుమీయయ్య నల్లనయ్య. ఇందు. ౪. ౪౮.

నల్లనాగు. వి.(√నల్ల³.)కృష్ణసర్పము,నల్లత్రాఁచు.
సీ. కన్నులు మిణుఁగుఱుల్ గ్రమ్మఁగా మ్రోఁగుచు బుస్సనుచో వేఁడిపొగలు నిగుడఁ, బ్రల్లదంబునఁ ద్రుళ్లునల్లనాగులు నాగపెంజెరలు మ బొట్టపెంజెరలును. ద్వా. ౭. ౧౦౦.

నల్లపజే=నల్లప్రజ. వి. (√నల్ల².) ౧. కిరాతసంఘము, ఆటవికసంఘము. ౨. కోకిలమూఁక.
చ. కలరవ మూన్చు నల్లపజ కప్పుక రా శెను వెంట రాజమండలి నడతేరఁ జైత్రబలనాథునిఁ గూడి...చంద్రి. ౪. ౭౯. (ఉభయార్థములకు నిదియే యుదాహరణము.)

నల్లపాము. వి. (√నల్ల³.) నల్లత్రాఁచు.
సీ. హరినీలసోపానసరణి కాఁబోలును బగటుచున్నది నల్లపాఁపపేరు. ప్రభా. ౧. ౬౩.

నల్లపూస. వి.(√నల్ల³.) నల్లనిగాజుపూస.(వివాహములో నాగవల్లిసమయమున వరుఁడు వధువు మెడలో సౌభాగ్యమునకై ఈ నల్లపూసలపేరు కట్టును. దీనినే నాగవల్లిసూత్రము అందురు.)
గీ. నేఁటి కీపాటి నీవు నాత్రాటిమహిమ, నింటికే తేరఁ జల్లగాఁ గంటి నింక, నిదియ పదివేలు వైభవం బెల్లనాఁడు, నల్లపూసలు చెవియాకు నాకుఁ జాలు. శుక. ౨. ౭౪.
గీ. తమ్మివిందు కరగ్రహణ మ్మొనర్పఁ, బోలుచు పద్మినికిని నల్లపూసదండ, గట్టినాఁ డన నెలదేఁటిగములు పొదలె. రాజ.చ. ౨.౬౯.

నల్లపేటితాటికాయ=నల్లపేటిపండు.వి.(√నల్ల³) నల్లనిపేడు- చర్మము- కలతాటికాయ.
గీ. హస్తిపురరాజశరశతహతిని ద్రెళ్లి, రాసులై యుండె సంగ్రామరంగమునను, నరిది ప్రోవులు శేసినల్లపేటి, తాటికాయలగతి దైత్యతతులతలలు. పి. శకుం. ౩. ౧౨౭.

నల్లపేటిపండు=నల్లపేటితాటికాయ. (√నల్ల³.)
సీ. తాళీవనము మించుఁ దఱచు నున్నతమునై పెరిఁగి యందలినల్లపేటిపండ్లు, కస్తూరికాలిప్తకుచరాంగనాఘనస్తనకుంభసఖ్యంబు సలుపు నెప్పుడు. వరాహ. ౧౦. ౧౨౮.

నల్లప్రజ=నల్లపజే. మి. వి. (√నల్ల³.) కిరాతసంఘము, ఆటవికజనము.
వ. ఇట్లు వెడలి విండ్లు వంచుకొని ముంచుకొను నన్నల్లప్రజం జూచి... ఆము. ౬. ౪౬.
క. ఏలలఁ బాడుచుఁ దగ విల్లుగోలలఁ గొని నల్లప్రజలు గుములై నడువఁగ, నీలాంబరుఁడై విభుఁ డుద్వేలాళుకశావిరాజితేజి నెక్కెన్. వేం. పంచ. ౨. ౧౭౫.

నల్లబలుసు. వి. (√నల్ల³.) వృక్షవిశేషము.
సీ. బండచింతయు నల్లబలుసు సురభి చీకిరేను కూఁకుడు నెమ్మి ప్రేంకణమ్ము. హంస. ౪. ౧౧.

నల్లబల్లెడ. వి. (√నల్ల¹.) వృక్షవిశేషము.
రగడ. నల్లబల్లెడలతో నదగారడవిభంగి...పి. శకుం. ౩. ౨౯౫.

నల్లమందు. వి. (√నల్ల³.) అభిని.

గీ. నల్లమందును గంజాయిఁ గల్లుఁ బోతుఁ, బిచ్చు
కల మెక్కి... చంద్ర. వి. ౨. ౬౪.

నల్లమడుఁగు. వి. (√నల్ల^{2}.) మిక్కిలిలోఁతైన మడుఁగు. (శ. ర.)

నల్లముసురు. వి. (√నల్ల^{2}.) మేఘములచే చీకటియైననాఁటిముసురు.

ద్వి. మొగులు గాక్రమ్ముచు ముంచె నల్గడల,
ముంచి నల్గడ నల్లముసురుగాఁ బట్టె. ద్వి.
పరమ. ౮. ౨౯౦ పా.

నల్లమేఁకతప్పు. వి. (√నల్ల^{2}.) జారత్వము.

సీ. బలభేది గౌతముభార్య నహల్యఁ గామించి
చేయఁడె నల్లమేఁకతప్పు. ప్రబోధ. ౧. ౫౦.

(నల్లమేఁక=చింబోతు. దీనికి కామ మెక్కువ.)

నల్లలుదీయు. అ. క్రి. (నల్ల^{2}లు+తీయు.) బొగ్గులు మొ. దిగఁదుడుచు.

ఉ. పట్టెపుజుట్టు నిక్క మెడ బాగుగఁ జివ్వన
యారెపొంక ముక్కు, రెట్టలబల్మి నెమ్మిఁ బురణిం
చినయాఁకలఁజోకులుఁ గాదగల్, గొట్టకయుండ
మేపుపలుకోయపుమందులు గల్గుపుంజుఁ జే,
పట్టి గ్రహంబు వెన్కఁ గనుపట్టఁగ నల్లలు
దీసి యంతటన్. కువల. ౮. ౨౧౪.

నల్లవ(ఁబ, ప)డు. అ. క్రి. (నల్ల^{2}+పడు.) నల్లనగు.

(వరూథినికి.) క ... చను మొనలు నల్లవడియెన్
...మనుచ. ౩. ౧౧౯.

సీ. తులుకుమించులయంచు గులుకుమించులసం
చు లెడఁగు వెన్నెల నల్లఁబడఁగ వేలె. చంద్రా.
౮. ౧౫౯.

(వ్యావ.) మీవాఁ డీనడుమ చాలా నల్లపడిపోయి
నాఁడు.

నల్లవలువదాల్పు. వి. (√నల్ల^{2}.) నీలాంబరధరుఁడు, బలరాముఁడు.

సీ. నల్లవలువదాల్పుఁ దెల్లనిబలుదీవిఁ గన్నులు
చెవులుగాఁ గలుగుతేని. రామ. ౨౧౩.

నల్లవేల్పు. వి. (√నల్ల^{2}.) కఱివేల్పు, కృష్ణుఁడు, విష్ణువు.

చ. పొలుపుగ నల్లవేల్పునునుఁ బొక్కిటితామ
రపువ్వుముద్దుఁ గ్రొం, దలిచెలువంబుఁ జూచి పొ
గడన్ ముఖపంకజ మొక్క టెట్లు నా,
కలవడు నంచు మోములు రయంబున నాలు
గు దాల్చి మెచ్చునా, నలినజుఁ డిచ్చుగాఁ
త... చిరాయురున్నతిన్. చిత్రభా. ౧. ౮.

నల్లవో(వో). అవ్య. (త. నల్ల=మంచిది, పో=శే) ప్రశంసనార్థకము. (ఔర అని శ. ర, చి. ని. అయ్యో అని బ్రౌ.)

ఉ. నల్లవో నిక్క మాడె నృపనందనుముందట
ద్రోణుఁ డొక్కఁడున్. భార. విరా. ౩. ౯౯.

గీ. ఇంతప్రొద్దు కిరీటికెట్టెదుర నిలువ, వెఱవకు
న్నప్డు ద్రోణుండ వింటివాఁడు, నల్లవో తన
యున్న సేనకు నొకండ, బలిమిఁ దలమీఱు నే
యిట్లు నిలువవలదె. భార. విరా. ౫. ౧౩౬.

ద్వి. నల్లవో పండిత నతపండితౌఘ, నల్లవో పం
డిత నందితకీర్తి. పండితా. దీక్షా. ౪౦ పా.

ద్వి. అల్లమప్రభురాయ యస్తత్సహాయ, నల్లవో
యల్లమ ననుఁ గన్నతండ్రి. ప్రభులిం. ౨.
(చి. ని.)

నల్లసేనము. వి. (√నల్ల^{2}.) ఒకజాతిఱాయి.

గీ. నల్లసేనపుగుండులు నడచినట్లు, మంపుగొని
మే యెఱుంగక మలసిమలసి, ... మన్నుఁ,
బోతు లెడచొచ్చె... ఉ. హరి. ౮. ౨౬.

ద్వి. నలుపారునల్లసేనపుజంగటాల, నలఘువైభ
వమున నటు రెండుసాల, ములును... ద్వి. పర
మ. ౪. ౫౧౮ పా.

నల్లి. వి. (నల్ల^{1}+ఇ^{3}.) మత్కుణము.

సీ. తేనె తెట్టెకుఁ జుట్టు రానీఁగ లున్నట్లు పట్టె
కంకటి నల్లి పట్టినట్లు. వైజ. ౩. ౧౨౫.

సీ... నల్లినాఁ,గాను మత్కుణ మొప్పు ...
ఆం. భా. ౨. ౭౭.

నల్లింద. వి. వృక్షవిశేషము, ఒకానొకచెట్టు.

వ... మఱియును బెదపిచ్చి పిసపిచ్చి నల్లింద నుల్లింద యిప్ప కప్పుర మద్ది... మొదలగు పెక్కు తెఱంగుల మ్రాకులు... పి. శకుం. ౨. ౧౪.

నల్లిక. వి. (√నల్ల^{2}.) రక్తపుచ్ఛిక,నలికండ్లపాము,

సీ... నల్లికం చన నలికిరి యన మిండ యం చనఁగ
ను మీఱు రక్త, పుచ్ఛి... ఆం.భా.౨.౭౬.

నల్లిపొడ. వి. (√నల్ల^{2}.) పికిలిపిట్టలశరీరమందలి వన్నె, మచ్చ.

సీ. మెడతెరువులు నల్లిపొడలు కాలీఁకలు సోఁగ
లాగులునిక్కు రాగి కాళ్ళు. ప్రబంధ. ౧౩౦.

నల్లిల్లు. వి.(నల్ల+ఇల్లు. శ. ర. త.నల్లార్=పవిత్రమైన.) హోమధూమముచే పవిత్రమైనగృహములు కలది, అగ్రహారము.

ఆ. నందనుండు వనము నల్లిల్లు నిధి సుర, గృహ
ము చెఱువు మేలుకృతి యనంగ, జగతి వెల
యు సప్తసంతానములు... కేయూర. ౧.౭.

క. జనులు కవితైవవిద్యా, యని చదువుటఁ గా
వ్య మధిక మదియును నల్లిల్లును గుడియుఁ
జెఱువు నిధియును, వనము సుతుఁడు సంత
తము భవస్థితిగతికిన్. ద్వా. ౧. ౨౪. (చి. ని. పా.)

సీ. అనఘుఁడై యెనుబదియెనిమిదివేవురు బ్రా
హ్మణప్రవరుల బ్రహ్మవిదుల, వెలయంగ
నల్లిండ్ల నిలిపి ప్రత్యేకంబ ముప్పంద్రుదానుల
నొప్ప నిచ్చి. భార. సభా.౨.౧౨౧.

సీ. కొమరారఁ జెఱువులు గుళ్లు ప్రతిష్ఠించి లోక
సంభావ్యంబులుగ నొనర్చి, నిధులు నల్లిండ్లు
ను నిలిపె... హరి. పూ. ౧. ౧౯. కేయూర. ౧. ౪౨.

నల్లె(ల్లియ). వి. చతురంగుళపరిమాణము.

క. వేలకు నల్లెఁడుపొడవునఁ, గ్రాలుచు మును
మెఱయుఁగుఱునిరథచక్రము లక్కాలంబున
సమరజయ, శ్రీలోపము దెలియ నంటునిలఁ
బడియె నృపా. భార. ద్రో. ౫. ౩౧౬.

శ్లో. తస్య పూర్వం రథః పృథ్వ్యా శ్చతురం
గుళ ముచ్ఛ్రితః, బభూ వైవంచ తేనో క్తే
తస్య వాహాః స్పృశ న్మహీమ్. సం. భార.
ద్రో. ౧౯౧. ౫౫.

ద్వి. నల్లెంట నొక్కొక్క నవలత గలదు. పండితా. పర్వ. ౩౭౪ పా.

క. వ్రేలెఁడు నల్లెఁడు జుత్తెఁడు, నేల లెడల్గాఁగ
నిలిచి నిర్జరమనుజ, వ్యాళవరులు... కను.౫.
౭౧. హరి. ఉ. ౬. ౧౧౨.

నల్లెరు= నల్లేరు. (చి.ని,శ.ర.)

నల్లేరు. వి. వజ్రవల్లి†.

సీ. వజ్రవల్ల్యాఖ్య యై వఱలు నల్లే రన ... ఆం.
భా. ౨. ౬౦.

గీ. ... నల్లేరు నులిచెను డాకుజెముడు, వేలకీఁ
ట కసిందెయుఁ గోలజెముడు ... మొదల్కొ,
గాఁగలుగునట్టిచిఱుచెట్లు... హంస.౪.౧౦.

నల్లేరుపైబండివలె=నిరాతంకముగా.

(వ్యవ.) వీఁడు వానిమీఁదికి నల్లేరుపై బండివలె పోవుచున్నాఁడు.

నల్వ=నలువ.

చ. అమలమరాళయానవతురానన భావమువర్ణ
దేహవి,భ్రమముల నిద్దఱుం దొరపి బ్రహ్మ
యు శక్తియు నైనతా రభే,దమున నటించు
లీల విశదంబుగఁ దెల్పుచు నల్వయుఁ
వచో,రమణియు నిత్తు రీప్సితవరంబులు...
ప్రబోధ. ౧. ౫.

ఉ. వేలుపుఱేఁడు నల్వయును వెన్నుఁడుఁ గొ
ల్వఁగ మంచుఁగొండరా, చూలిని గూడి వేడు
కలఁ జొక్కెడు లేనెలతాల్పుఁ గొల్చెదన్.
శిలా. ౧. ౧.

నల్వకొమరుఁడు=జాంబవంతుఁడు.

సీ... గాలి, కొడుకు కంగదుఁడు నల్వకొమరుఁడు
మొదలగుదొరలును దమ్ముఁడు బెరసి కొల్వ.
అచ్చ. రా. యు. ౫౮౫.

నల్వగ్రుడ్డు=బ్రహ్మాండము.

చ. పగ లిరు లెల్లెడన్ గలియఁ బర్వవె సంద్ర
ము లింకఁ బాఱవే, రగులదె నల్వగ్రుడ్డుగమి
రామున కించుక కీడు గల్గినన్. అచ్చ. రా.
ఆర. ౪౮.

నల్వము. సం. వి. అ. పుం. నాలుగువందలమూరలపరిమాణము.

నవ. వి. (√నవయు. క. నవె.) దురద, కండూతి.

గీ. దూల జిల నవ నస గాఁడు దురద యనఁగఁ,
బరఁగుఁ గండూతి... ఆం. భా. ౨. ౧౨౯.

నవ. సం. వి. ఆ. స్త్రీ. ప్రత్తిచెట్టు. (కే.ని.) విణ. బ. (న్.) తొమ్మిది. (తెలుఁగున సమాసపూర్వపదముగానే యుండును. ఉదా:- నవగ్రహములు, నవధాన్యములు మొ.)

నవఁత. వి. (√నవయు.) కష్టము, శ్రమ. (దుఃఖము అని శ. ర.)

ద్వి. పట్టంబు నామీఁదిభక్తి పై మాని, నారచీర
లు జడల్ నవఁత పైఁ బాల్చి, నాకాఁక గోరు
చున్న మహామహుండు. రం. రా. అర. ౧౫౩
పా. ౨౩ పం.

ద్వి. తెవులు నొప్పులు లేవు తిరిపెంబు లేదు,
నవఁతఁ బొందుట లేదు నరకంబు లేదు. రం.
రా. ఉ. ౧౩౩ పా. ౨౪ పం.

౨. క్షయరోగము.

సీ... క్షయము నవఁత నాఁగ వెలసిల్లు... ఆం.
భా. ౨. ౧౨౪.

నవకము. వి. ౧. అత్యంతమార్దవము; మృదుత్వము.

సీ. నవకంబు మీఱుక్రొన్ననదండ సవరించి వలి
చన్నుఁగవకుఁ జెన్నొలయఁ జేసి. హరి.
ఉ. ౪. ౨౫౦.

గీ. నవశిరీషసుమంబుల నవకమునకు, నన్నదమ్ము
లు వోనినీయడుగుఁదమ్ము, లెంతదూరము నడి
పింప నిచ్చగించె, నొక్కొ నిర్దయ మైననీ
యుల్ల మిపుడు. నైష. ౪. ౭.

౨. అందము, ఒప్పు.

సీ. అళికులంబులకప్పు గలయంతయును బుచ్చి
నాఱువోసినభంగి నవక మెక్క. భార.
విరా. ౨. ౫౨.

సీ. నన లంకురము నొంది నవకంబుతోఁగూడ
బలసి లేఁదావులకలిక లయ్యె. పి. శకుం.
౨. ౧౨౬.

విణ. ౧. మృదులము, కోమలము.

క. ముల్లు తలకొననినవకపుఁ, బల్లవములతోడ...
పువ్వులుల్లసిలు నలర్కొకాక మొదుగఁగఁ గొ
నుచున్. ఆము. ౪. ౧౮౫.

గీ. శ్యామలోపరినిబిడపత్త్రాభ్రములకుఁ, గాండ
షండంబు దిగువానకాళ్లు కాఁగఁ, బంకరు
హనేత్ర వర్షర్తుశంక నొసఁగు, పోఁకబోది
యనవకంపుమోకఁ గంటె. మను చ. ౩. ౪౯.

సీ. నడపాడ నేర్చినవకంపులత లనఁ బోలు పొం
దువెన్నెలబొమ్మ లనఁగ. ధనా. ౨. ౨౩.

౨. అందమైనది.

చ. నవకపుమావిమోకలఁ బెనంగినతీవలు వేడ్కఁ
బెంపఁ బల్లవముల సజ్జ లుల్లముల లజ్జ లడం
పఁగ... నిర్వ. ౭. ౩౨.

క. వాడక వాలక తెవుళులఁ, గూడక తగ నల్ల
గరలుగొని నవకము లై, చూడఁగ భద్రము
లగుచున్న, పీడన్ సస్యంబు లిడుమ వీడెం
[illegible]. భాగ. ౧౦. పూ. ౭౫౭.

సీ. ధవళతరచ్ఛాయ నవకంబులైన పచ్ఛసరాలు విపులవక్షమున వైచి. వరాహ. ౬. ౪౦.

నవకము. సం. వి. అ. న. తొమ్మిదింటిసమూహము, తొమ్మిది.

నవకారిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. నవోఢ, క్రొత్త పెండ్లికూఁతురు. ౨. నూతన మగుకారిక. ౩. నూతన మగుకృత్యము.

నవగోజే. వి. గొప్పగుడారము.

సీ... నవగోజ యనఁగను గొప్పగుడార మై యొప్పుచుండు. ఆం. భా. ౨. ౧౫౯.

నవగ్రహములు. సం. వి. అ. పుం. బ. సూర్యచంద్రాంగారకబుధబృహస్పతిశుక్రశనిరాహుకేతువు లనుతొమ్మిదిగ్రహములు.

నవచత్వారింశత్తమము= సం. నవచత్వారింశము.

నవచత్వారింశత్తు. సం. విణ. (త్) స్త్రీ. నలువదితొమ్మిదింటియం దుండుసంఖ్య కలది. వి. త్. స్త్రీ. నలువది తొమ్మిదింటియం దుండుసంఖ్య. (వాచ.)

నవచత్వారింశము. సం. విణ. (అ. ఈ. అ.) నలువదితొమ్మిదవది.

నవతము. సం. విణ. (అ. ఈ. అ.) తొంబదియవది. వి. అ. పుం. ౧. కుథము, ఏనుఁగుపైని పఱచుకంబళి. ౨. కంబళము.

నవతి. సం. విణ. (ఇ) స్త్రీ. తొంబదింటియం దుండుసంఖ్య కలది. వి. ఇ. స్త్రీ. తొంబదింటు నుండుసంఖ్య.

నవతిక. సం. వి. ఆ. స్త్రీ. ౧=నవతి. ౨-తొంబది వెండ్రుకలు కలది - క్రొత్తదిగా చేయునది - ముచ్చువానికుంచె, వాగఱ.

నవతితమము. సం=నవతము.

నవత్రింశత్తమము. సం=నవత్రింశము.

నవత్రింశత్తు. సం. విణ. త్. స్త్రీ. ముప్పదితొమ్మిదింటియం దుండుసంఖ్య కలది. వి. త్. స్త్రీ. ముప్పదితొమ్మిదింట నుండుసంఖ్య.

నవత్రింశము. సం. విణ. (అ. ఈ. అ.) ముప్పదితొమ్మిదవది.

నవత్వము. సం. వి. అ. న. ౧. క్రొత్తఁదనము. ౨. తొమ్మిదింటిధర్మము, నవత్వసంఖ్య.

నవదశ. సం. వి. న్, న. బ. ఏకోనవింశతి, పందొమ్మిది.

నవదశము. సం. విణ. (అ. ఈ. అ.) పందొమ్మిదవది, ఏకోనవింశము.

నవదీధితి. సం. విణ. (ఇ) ౧. క్రొత్తకాంతి కలవాఁడు. ౨. తొమ్మిదికిరణములు కలవాఁడు. వి. ఇ. స్త్రీ. ౧. క్రొత్తకాంతి. ౨. క్రొత్తకిరణము. ఇ. పుం. అంగారకుఁడు.

నవదుర్గలు. సం. వి. ఆ. స్త్రీ. బ. తొమ్మిదిమూర్తులుగ కూడినదుర్గలు.

శ్లో. ప్రథమం శైలపుత్రీచ ద్వితీయం బ్రహ్మచారిణీ, తృతీయం చంద్రఘంటేతి కూష్మాండీతి చతుర్థకం, పంచమం స్కందమాతేతి షష్ఠం కాత్యాయనీతిచ, సప్తమం కాళరాత్రిశ్చ మహాగౌరీతి చాష్టమం, నవమం సిద్ధిదా ప్రోక్తా నవదుర్గాః ప్రకీర్తితాః. బ్రహ్మకైవర్తపురాణము.

(కుమారిక, త్రిమూర్తి, కళ్యాణి, రోహిణి, కాళి, చండిక, శాంభవి, దుర్గ, భద్ర అని కొందఱు.)

నవద్వారము. సం. విణ. (అ. ఆ. అ.) తొమ్మిది ద్వారములు కలది. వి. అ. న. దేహము.

ఇట్లే: నవరంధ్రము, నవచ్ఛిద్రము.

నవధాతువులు. సం. వి. ఉ. పుం. బ. తొమ్మిది

విధము లగుధాతువులు.

శ్లో. హేమతారారనాగాశ్చ తామ్రరంగేచ
తీక్ష్ణకం,కాంస్యకం కాంతలోహంచ ధాత
వో నవకీర్తితాః. (బంగారు, వెండి, ఇత్తడి, సీసము, రాగి, తగరము, ఇనుము. కంచు, కాంతలోహము.)

నవధాన్యములు. సం. వి. అ. న. బ. తొమ్మిది విధము లగుధాన్యములు. (గోదుమలు, యవలు, కందులు, పెసలు, సెనగలు, బొబ్బరలు, నువ్వులు, మినుములు, ఉలవలు.)

నవనము. సం. వి. అ. న. స్తోత్రము చేయుట.

నవనవతము. సం. విణ. (అ. ఈ. అ.) తొంబది తొమ్మిదవది.

నవనవతితమము=సం. నవనవతము.

నవనవమను=నవనవలాడు. అ. క్రి. (నవనవ+అను.) మృదువగు, కోమలమగు.

క. నవనవమను నెమ్మేనులు, రివరివమను మధ్య
ములు ద్విరేఫశ్రేణుల్,జవజవమను వేణికి మ
ది,రవరవమను మరుఁడువారిరంగులు గనినన్.
చమ. ౩. ౧౦౮.

నవనవలాడు=నవనవమను.

(పార్వతి)ద్వి. మాటలఁ జేతుల మహిఁ జేసుకొన్న,
విద్దెల బుద్ధుల వెల లేనిపనుల, ముద్దులముద్దు
లమురి పెంపుగతుల,మేటియై నూటియై మిం
చినలీల,నాఁటికి నాఁటికి నవనవలాడు,తనువున
కొకవింత తళుకుప్పతిల్ల,వనిత కంతంత జవ్వన
మంకురించె. మృ. వి. ౧. ౮.

(వ్యవ.) ఈనీటివంకాయలు నవనవలాడుచున్నవి.

నవనీ. సం. వి. ఈ. స్త్రీ - క్రొత్తగా తీయఁబడినది– నవనీతము, వెన్న.

నవనిధులు. సం. వి. ఇ. పుం. బ. కుబేరునితొమ్మిదినిధులు. (మహాపద్మము, పద్మము, శంఖము, మకరము, కచ్ఛపము, ముకుందము, కుందము, నీలము, ఖర్వము. వరము అని కొందఱు.)

నవనీతంపుఘుటికలు. వి. బ. భక్ష్యవిశేషము.
వ...తిరువీసంబు పరమాన్నం బానవాలు జున్నులు మీఁగడతెరలు నవనీతంపుఘుటికలు... ప్రబంధ. ౧౧౨.

నవనీతకము. సం. వి. అ. న. ౧. నెయ్యి. ౨. వెన్న. (వాచ.)

నవనీతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. క్రొత్తగా పొందింపఁబడినది. ౨. క్రొత్తఁగా తీయఁబడినది. వి. అ. న. వెన్న.

నవనీయము=నోతవ్యము. సం. విణ. (అ.ఆ.అ.) నుతింపఁదగినది.

నవపంచాశత్తమము. సం=నవపంచాశము.

నవపంచాశత్తు. సం. విణ. త్. స్త్రీ. ఏఁబది తొమ్మిదింటు నుండుసంఖ్య కలది. వి. త్. స్త్రీ. ఏఁబదితొమ్మిదింటు నుండుసంఖ్య.

నవపంచాశము. సం. విణ. (అ. ఈ. అ.) ఏఁబదితొమ్మిదవది.

నవపాణిగ్రహణ. సం=నవోఢ.

నవప్రసూత. సం. వి. ఆ. స్త్రీ. క్రొత్తగా ప్రసవించినస్త్రీ; పురుటాలు.

నవప్రసూతి. సం. వి. ఇ. స్త్రీ. క్రొత్తగా ప్రసవించినయాఁడుది, పురుటాలు.

నవఫలిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. క్రొత్తగా రజస్వల యైనపడుచు. ౨. నవోఢ, క్రొత్తగా పెండ్లియైనబాలిక. (విల్యమ్సు.)

నవమము. సం. విణ. (అ.ఈ.అ.) తొమ్మిదవది.

నవమల్లిక. సం. వి. ఆ. స్త్రీ. విరజాజి.

నవమాలిక. సం=నవమల్లిక.

నవమి. సం. వి. ఈ. స్త్రీ. పక్షమునందు తొమ్మిదవతిథి.

నవము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. క్రొత్తది, క్రొత్తది. ౨. ఆధునికము, ఇప్పటిది. వి.అ.పుం. ౧. స్తోత్రము. ౨. ఎఱ్ఱగలిజేరు, రక్తపునర్నవ.

నవయించు=నవయఁజేయు. స.క్రి.(√నవయు.) కష్టపెట్టు, బాధపెట్టు.

చ. ఎలపారవోని మేని నవయించియు ...తుదిఁదపంబున నయ్యెడి దేమిసెప్పుమా. కు.సం. ౮. ౭౮౨.

నవయు. అ. క్రి. (క. నవె.) ౧.(రోగాదులచే) కృశించు, చిక్కు, ఎండిపోవు.

క. నాగాయుతసత్త్వుఁడు దిఙ్నాగాయతహస్తుఁ డనిలనందనుఁడు మహోద్వేగాత్తుఁడగుచు డస్సిన, నాగముక్రియ నుండకున్నె నవసి వనమునన్. భార. ఆర. ౫. ౩౩౦.

గీ. పవనపర్ణాంబుభక్షు లై నవసి యినుపకచ్చడాల్ గట్టుకొనుమునిముచ్చు లెల్లఁ, దామరసనేత్ర లిండ్ల బందాలు గారె. మనుచ. ౨. ౮౩.

గీ. సవనకృత్యంబు లడఁగిన నవసినవసి, వాసవాదిసుపర్వులు వరుగు లైరి. వరాహ. ౮. ౫౨.

౨. క్షీణించు, తగ్గు.

క. మండలము నవయ నరి కొదిగుండినసింహాసనంబు లుర్వి విన మే. ఆము. ౪. ౨౧౬.

౩. శ్రమపడు, కష్టపడు.

సీ. వసుమతీరాజ్యంబువలన నిరస్తు లై మునివృత్తి నత్యుగ్రవనములోన, నవయుచుఁ బాండుభూనాథనందను లున్నవా రని విని ...భార. ఆర. ౧. ౧౨౨.

శ్లో. ...శ్రుత్వా ...పాండవాన్ దుఃఖసంతప్తాన్ సమాజగ్ము ర్మహావనే. స[illegible]

ఆ. అలుఁగిడ్డ లాఁటు లై లేమిఁ గుందుచుఁ, దెవులుచేతఁ బడుచు నవయుజనులు, మున్ను క్రోధలోభముల నాస్తికతఁ బక్క, పీనంబు సేసి పేర్చినారు. భార. అను. ౫. ౯౭. ౯

ఆ. మునివరేణ్యుశాపమునఁ జేసి యిప్పాటనవయుచున్నవాఁడ నాఁటఁగోలె. భార. ఆర. ౪. ౧౧౯.

శ్లో. సోహం శాపా దగస్త్యస్య బ్రాహ్మణా నవమత్య చ, ఇమా మవస్థా మాపన్నః పశ్య దైవ మిదం మమ. సం. భార. వన. ౧౯౧.౧౪.

జః నవ, నవఁత, నవయించు.

నవరత్నములు. సం.వి.అ.న. బ.౧. ముక్తికము, మాణిక్యము, వైడూర్యము, గోమేదకము, వజ్రము, విద్రుమము, పుష్యరాగము, మరకతము, నీలము అనుతొమ్మిదివిధముల రత్నములు. ౨. ధన్వంతరి, క్షపణకుఁడు, అమరసింహుఁడు, శంకువు, బేతాళభట్టు, ఘటకర్పరుఁడు, కాళిదాసుఁడు, వరాహమిహిరుఁడు, వరరుచి అను విక్రమాదిత్యుని యాస్థానపండితులు. (వాచ.)

నవరసములు. సం. వి. అ. పుం. బ. (అలం.) శృంగారవీరకరుణాద్భుతహాస్యభయానకబీభత్సరౌద్రశాంతములు అనుతొమ్మిదిరసములు.

నవరసు=నవరసు. వి. ఒకవిధ మగు బంగారునాణెము, కాసు.

క. కేళికి కన్యతె నవరసా, యాలేమం బిలుపు మనిన యధికార్యార్థో, త్కాలబిలో పె సరసో, న్మిలఝుళంఝుళితకింకిణీనిక్వణ యై. బహు. ౫. ౬౨.(నవరసు=శ్రేష్ఠురాలుఅనిభావము.)

నవరాత్రములు. సం. వి. అ. న. బ. తొమ్మిదిరాత్రులు. (౧.వసంతనవరాత్రములు. చైత్రశుద్ధప్రతిపత్తు మొదలు తొమ్మిదిరాత్రులు. ౨. గణపతినవరాత్రములు. భాద్రపద శుద్ధ చతుర్థి మొదలు తొమ్మిదిరాత్రులు. ౩. దేవీనవరాత్రములు.

ఆశ్వయుజశుద్ధప్రతిపత్తు మొదలు తొమ్మిదిరాత్రులు.)

నవరు= నగరు. వి. రాజగృహము. బ. నవళులు నవళ్లు.

క. వివిధోత్పాతంబులకుఁ,నవళులలోఁ దోఁచు
కీడునకుఁ దోడ్తో శాం,తివిధానంబున నిరస
వ్యమవ్రను బురోహితునిచేతననవద్యముగన్.
భార. శాం. ౨. ౩౦౮.

నవశతము. సం. వి. అ. న. నవోత్తరశతము, నూటతొమ్మిది.

నవశాయకుఁడు. సం. వి. అ. పుం. ఆయాయి నిమ్నజాతివాఁడు. (వీరు తొమ్మండ్రు.)

శ్లో. గోపో మాలీ తథా తైలీ తంత్రీ మోదక
వారుజీ,కులాలః కర్మకారశ్చ నాపితో నవ
శాయకాః. పరా. (వాచ.)

నవశ్రాద్ధము. సం. వి. అ. న. మరణదినము మొదలుకొని బేసిదినములందు చేయఁదగినశ్రాద్ధభేదము.

నవషష్టము. సం. విణ. (అ. ఈ. అ.) అఱువదితొమ్మిదవది.

నవషష్టి. సం. విణ. ఇ. స్త్రీ. అఱువదితొమ్మిదింటియం దుండుసంఖ్య కలది. వి.ఇ.స్త్రీ.అఱువదితొమ్మిదింట నుండుసంఖ్య.

నవషష్టితమము. సం=నవషష్టము.

నవసప్తతము. సం. విణ. (అ. ఈ. అ.) డెబ్బదితొమ్మిదవది.

నవసప్తతి. సం. విణ. ఇ. స్త్రీ. డెబ్బదితొమ్మిదింట నుండుసంఖ్య కలది. వి.ఇ. స్త్రీ. డెబ్బదితొమ్మిదింట నుండుసంఖ్య.

నవసప్తతితమము. సం=నవసప్తతము.

నవాతు. వి. (త. నవాత్తు.) శర్కరాభేదము.

సీ. శర్కరాభేదసంజ్ఞలు నవా[illegible]
కండ మనఁగను బొలుపు కాంచు. ఆం. భా.
౨. ౨౫౧.

సీ. పూతనచనుఁబాలఁ బొడముచేఁ దడఁగనో
వ్రేఁతవాతెఱమేల్నవాతు గొనుట. బళిర
కఱివేల్పుశతకము. ౭. ప. (చి.ని.)

క. కొమ్మపయి పక్షపాతము,నెమ్మెయి నెఱపుదు
వి దేల యేఁచెద వకటా,కమ్మఁగ నవాతుచ
క్కెర,క్రమ్మఁగ మాటాడు తవర కలకంఠవ
రా. విజ. వి. ౩. ౫౬.

నవారు. వి. (హిం. నవార్.) చిత్రాలపట్టిక,పట్టెడ,పట్టెమంచమునకు నేసెడుపట్టెడ.

సీ. చిత్రాలపట్టిక చెలఁగు నవారన...ఆం. భా.
౨. ౧౬౪.

సీ. తగటిరుమ్మాతాపుతానవారు కసీదుసిస్తుబం
దరుచీటిల స్తరీలు. హంస. ౫. ౩౫౦.

నవాశీతము. సం. విణ. (అ. ఈ. అ.) ఎనుబదితొమ్మిదవది.

నవాశీతి. సం. విణ. ఇ. స్త్రీ. ఎనుబదితొమ్మిదింటియందుండుసంఖ్య కలది. వి. ఇ. స్త్రీ. ఎనుబదితొమ్మిదింటియం దుండుసంఖ్య.

నవాశీతితమము. సం=నవాశీతము.

నవాసారము. (సం. నవక్షారః.) ఒకదినుసు ఉప్పు. (శ. ర. నవాసాగర మని వ్యవహారము.)

(వ్యవ.)గిన్నెలు కళాయి చేయుటకు నవాసారముపయోగించును.

నవి. వి. ౧. కరగోడ పెట్టుటకు నిడుపున త్రవ్వి యెత్తిన మట్టిపల్లము. (శ.ర.) ౨. తోఁట మొ. వానికట్టనకు పెట్టుచిన్నగోడకై దానిప్రక్కనే త్రవ్వినకాలువ.

శాసనము...దూర్పున నాగుమురితోట్ల నవియు
ను...దా. శా. ౧౦౧౬.

http://telugu503thesis.com

నవిత. సం.విణ. (ఋ. త్రి.ఋ.) నుతించువాఁడు.

నవితవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) నుతింపఁదగినది.

నవిష్ఠము. సం. విణ. (అ. ఆ. అ.) నవతమము, మిక్కిలి క్రొత్తది, పెక్కింటిలోఁ క్రొత్తది.

నవీనము. సం. విణ. (అ. ఆ. అ.) క్రొత్తది, ఆధునికము, ఇప్పటిది.

నవీయము. సం. విణ. (స్. యసీ. స్.) నవతరము, రెండింటిలోఁ క్రొత్తది.

నవుకు=నాకు. విణ. (√నవి.) పల్లము, నిమ్నము.

సీ...పల్లము నవుకుఁ బల్లనఁగ నిమ్నంబు దనరు.
ఆం. భా. ౧. ౧౭౮.

వి. మొట్టి. (చూ. నాకు.)

నవుడుకొట్టు=నౌడుకొట్టు. అ. క్రి. మిణకరించు.

ద్వి. అని యిట్లు దేవేంద్రుఁ డాడినమాట,విని
యును విననట్లు విస్మయం బంది, చ్యవనుఁ
డూరకయుండె భార్గవుండు, నవుడుకొట్టె
ను నీళ్లునమలెఁ గశ్యపుఁడు. ద్వి. హరిశ్చ. పూ.
౨౧౬ పం.

నవుబత్తు=నౌబత్తు. వి. చర్మవాద్యవిశేషము.

సీ...రాజాబహదరు, మొదలైనబిరుదులు ముఖ్య
మౌ తెల్లజెండా నవుబత్తును ఢక్కయాది,
గలిగినరాజచిహ్నలొసంగఁబడె...రంగా.
౧. ౧౧౬.

నవురు=నారు. విణ. (క. నవుర.) మృదువు, మెత్తనిది. (శ. ర.)

నవోఢ. సం. వి. ఆ. స్త్రీ. క్రొత్తగా పెండ్లియైనది,నూతనవివాహిత.

నవోద్ధృతము. సం.విణ. (అ.ఆ.అ.) క్రొత్తగా ఎత్తఁబడినది. వి. అ. న. నవనీతము, వెన్న. (వాచ.)

నవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. క్రొత్తది, ఆధునికము, ఇప్పటిది. ౨. నుతింపఁదగినది. వి. అ. న. స్తుతి. పుం.న [illegible].

నవ్వ. వి. బాలకుఁడు.

సీ...బాలకసంజ్ఞ నప్ప నవ్వ,పాఁప పాఁపఁడు...
ఆం.భా. ౨. ౧౧౮. (ప్రాఁతవ్రాఁత ప్రతులు,
బ్రా. పా.)

నవ్వాడు. అ. క్రి. (నవ్వు+ఆడు.) నవ్వుతో నొప్పు.

ఉ. జాఱెడుపైఁటతోఁ గులుకుచక్కనిగుబ్బల
తోఁ మిటారినవ్వాలెడుచూపుతో నిలుకు
టందెలతో నసియాడుకౌనుతో, సారసగం
ధి...ఒయ్యారము మీఱ నవ్వునాఁడో...
దశా. ౨. ౩౫౦.

నవ్వించు=నగించు. స. క్రి. (√నవ్వు.) నవ్వఁజేయు, హసింపఁజేయు.

గీ. విభుఁడు పరిహాస మాడి నవ్వించుఁగాని,పడ
యలేఁడయ్యె నెన్నియుపాయములను,రాజ
బింబాస్యతాంబూలరాగసుభగ, దంతకురు
విందమాలికాదర్శనంబు. నైష. ౭. ౧౪౩.

క. కడు నవ్వించుచుఁ జెఱఁగులు,ముడివెట్టక
చేర్చుకొందు ముదితకుచు బొమల్, ముడివెట్టె
నాలి సిగ్గున,ముడివెట్టెక నారి చెఱకువో
మున మదనుఁడున్. మనుచ. ౫. ౯౪.

సీ. అతివపదాహతి కనువయ్యెఁ గంకేళి పడఁతి
నవ్వింపఁ బొల్పడియెఁ బొన్న. చం. రా.
౬. ర. ఉ. రా. ౩. ౨౧౫.

నవ్వు(వు)=నగు,నౌ. స. క్రి. ౧. అపహసించు, గేలిసేయు.

గీ. మిగుల నామనిఁ బచ్చచాంపేయకముల,నమ్మి
కడపల్లెఁ దము వైచినాఁడు మగుడ, నాసప
డువారి నవ్వినట్లుల విచ్చెఁ, గలయమూఁకలై
కేతకీనవశతులు. ఆము. ౪. ౯౪.

http://telugthesis.com

సీ. ఇంకఁ దాఁ గాక న న్నెవ్వరు నవ్వెద రాహవంబున నోడి యరుగుచుండ. దశా. ౨. ౪౧౭.

చ. వనిత యొకర్తు ... హరిఁ జూచెఁ గేకిసలు కొట్టుచు జోటులుఁ దాని నవ్వఁగన్. పారి. ౩. ౧౨. విక్ర. ౧. ౪౯.

౨. పోలు.

సీ... నెలతాల్పుబలువేల్పుచెలువు నవ్వి.గీ... వెలుఁగొందు నారాచవేల్పు ఱేఁడు. నీలా. ౧. ౪౫.

గీ. విద్యకై వడి ముక్తికి విడిది యగుచు, నాత్మ
విధమున నానంద మైనయిచట, నున్నసర్వే
శునాదలపిన్నచంద్రు, నవ్వుచున్నది గంగ
ఫేనములచేత. ప్రబోధ. ౪. ౪౫.

శా. ఆదివ్యాసధరాజిచేఁ దమమహావ్యాధివ్యథల్ దీఱినన్, మోదం బంది లతాంగు లంబుజకులంబున్ నవ్వుకందోయితో...చెలంగి సురనారీనూనుఁ గీర్తించుచున్. మనుచ. ౬. ౧౪. కళా. పీఠి. ౩౬.

అ. క్రి. ౧. హసించు, హాసముచేయు.

చ. అనవుడు బ్రాహ్మణప్రవరుఁ డల్లన నవ్వుచు నిన్ను జారయన్, మనమున వేడ్క పుట్టి నరనాయక వచ్చితి నేను ధర్మ్యుఁడన్. భార. అశ్వ. ౨. ౯౫.

శ్లో. తతః ప్రహాస్య జనకం బ్రాహ్మణః పునరబ్రవీత్. సం. భార. అశ్వ. ౩౩. ౨౫.

చ...నిముర మాని నవ్వ సురపొన్న ముఖాంబుజ మెత్తఁ జంపకం,బు...పూచు...పారి. ౪. ౧౦.

గీ. ఔర మధుమద మమరఁ బుష్పాసవంబుఁ,
గ్రోలిన సుమాళ మపుడు తత్కోకిలకుఁ,
జూతపున్నాగకురవకాశోకతరులు, నవ్వె
నవ్వులు పువ్వు లై నివ్వటిల్ల. రామా. ౨. ౧౦౦.

౨. ఆనందించు, సంతోషించు.

క. అని కుంభజుఁ డెఱిఁగించిన, విని నవ్వుచు
రాముఁ డవల వింశతిభుజుఁడున్, ధనవిభుఁ
డును బోరినవిధ, మనఘా వినవలతుఁ దెల్పు
మని యడుగుటయున్. ఉ. రా. ౨. ౩౩౨.

౩. అపహసించు, మేలమాడు.

ఉ. నామది నొంచు లేదు విను నవ్వితి నీతని తోడ...భార. ఆశ్ర. ౧. ౧౮౦.

ఉ. ఇవ్విధి మున్న యే నెఱిఁగి యెంతయుఁ జెప్పననాదరంబుతో, నవ్వితిగాని పట్టదు మనంబున మీఁదటిహాని ధీనిధీ. నా. పంచ. ౧. ౪౬౧.

వి. ౧. హాసము, నగవు.

క. నగవు నగు నవ్వు నవు న్నానగు నాఖ్యలు హా
సమునకు నగజాధీశా. ఆం. సం. మాన. ౩౪.

చ. సరసులనర్మ మింపుల నొసంగఁ గదంబపు దండఁ గట్టుచోఁ, గరఁగుటఁ దెల్పుదృక్తరళకాంతులు నుత్తర మిచ్చునంతరాం,తరముల నవ్వులున్ గలువతండము మొల్లలు నంచు మిన్ను గ్రుచ్చి రహిని రిత్తనూ లొసఁగి సిగ్గు వహింతురు పువ్వులావికల్. ఆము. ౨. ౨౦. విక్ర. ౧. ౧౧౯.

౨. పరిహాసము.

క. అన్నృతము పాతక మగు నైనను వనితలయొ
డను బెండ్లి నవ్వున మృతి వచ్చిన సర్వధన
ముఁ జెడుచో, విను మది పాపంబు గాదు వి
మలచరిత్రా. భార. శాం. ౩. ౪౩౭.

ఉ...ఎట్లురుదెంచితివయ్య నీవు నే, నవ్వులుగావు నీతలఁపునం గలమే లొనరింతు ధీమమణీ. భాగ. ౧౦ పూ. ౧౮౦౦.

౩. వింత, ఆశ్చర్యము.

క. ఒకటి గలదు వత్తురు వ్యోలోకగర్భంబునను

http://telugthesis.com

వృతులు నక్కావ మౌనక్కాకు నేటి బుద్ధి హీనుఁగు,నకు బ్రదు కఁటె గలుగు నిట్టినవ్వులు గలవే. భార. శాం. ౩. ౩౮౭.

నవ్వు దేఱు=నవ్వు తేటపడు.

క. నావుడు జాహ్నవిఁ బేర్కొని, నీ వద్భుతభవ్యభావనిరుపమ వంటిన్, నావాక్యమునకుఁ గృప నద్దేవియుఁ బొడసూపె నవ్వుదేఱుచూడ్కిన్. హరి. ఉ. ౫. ౨౨. (ప్రసన్నమగు అని భావము.)

నవ్వులఁబెట్టు=పరిహసించు.

ఉ. ఇవ్విధ మెల్ల నెచ్చెలుల కేర్పడఁ జెప్పిన దిట్టకూళ్ వై, నవ్వులఁబెట్టి యందఱు వినంగడు నాయనఁ ద్రుళ్లుకొంచుఁ దా,రవ్వల ఆవ్వలం బఱపి యంకిలి సేయక మాన నేర్తురే. రసిక. ౪. ౧౧.

సా: నవ్వినయూళ్లే పట్టనము లగును:-ఒకప్పుడు హీనస్థితియం దున్నవారే కాలాంతరమున నున్నతస్థితియం దుందురు.

జ: నవ్వారు, నవ్వించు, నవ్వుఁబాటు, నవ్వుకొను, నవ్వుచేయు, నవ్వుటాల, నవ్వుదేఱు, నవ్వుపడు, నవ్వుపఱచు, నవ్వులబండి, నవ్వులాట.

నవ్వుఁబాటు=నగుఁబాటు. వి. (√నవ్వు.) అపహాస్యత, దూఱు.

గీ. నాకతంబున వచ్చిననవ్వుఁబాటు, మాటువడఁజేసి నీకూర్మిమగనిఁ దెత్తు. ఉ. హరి. ౫. ౧౪౧.

గీ...గతజలసేతుబంధ,నంబు చేసిన రాదటె నవ్వుఁబాటు. ఉ. హరి. ౧. ౧౮౪.

విణ. అపహాస్యము, నవ్వఁదగినది.

గీ. నాఁడు గోమంతనగమున నన్ను నాజిఁ, గదిసి చూచినవాఁడవు గావె నీవు, నాఁటివాఁడన నేనును నవ్వుఁబాటు,గాదె యిట్లుంట యీవితర్కంబు వలదు. హరి.

నవ్వుకొను. అ. క్రి. (నవ్వు+కొను. స్వార్థమున.) నవ్వు.

చ...మాటిమాటి జగడంబులు చూపి యతండు పోయినన్,గలకల నవ్వుకొండ్రు తమకాల మాతఁ డెఱుంగలేమికిన్. శుక. ౨. ౩౩౮.

నవ్వుచేయు. స. క్రి. (√నవ్వు.) చిన్నఁబుచ్చు.

ద్వి. సురియచాడయగారిఁ జొక్కువెట్టితివొ, నాచిదేవయగారి నవ్వుచేసితివొ. పండితా. మహిమ. ౩౦౭ పు.

నవ్వు(వు)టాల=నవ్వులాట. వి. (√నవ్వు. ఇట వర్ణవ్యత్యయము.) ౧. పరిహాసము,పరియాచకము.

ఉ. నావుడు నవ్వుటాల కనినన్ బవనాత్మజ యింత యేటికిన్. భార. ఉద్యో. ౩. ౫౦.

గీ...వరకళత్రికలన రాజు,శిల్పముల నవ్వుటాలకుఁ జేయుచుండఁ, దరుణి కుతుకత్రపాద్భుతాతంకభార, సంకటస్థాయినై సారిణాంక యయ్యె. నైష. ౮. ౧౬౯.

సీ. తపము సేయుచు నున్న ధన్యుఁ గణ్వుని గాంచి యక్కుమారులు నవ్వుటాల కందు, సాంబుని స్త్రీరూపసంపన్నుఁ గావించి... పద్మ. ౧౦. ౨౬౯.

చ. నసలు జనించె నిందు నదనంబుగఁ గామిను లెవ్వరేనియున్, గనఁగలరే యటంచు వికకంజవిలోచన నవ్వుటాలకై, యనఁగ ... సీమం. ౪. ౧౮. (నవ్వుతాలకై. అపముద్రి.)

క. ఈలాగువానితో నవ్వుటాలకుఁ బన్నిద మిడి సాగటా లాడఁగ నొ,టా లగు నీ కర్థం బున్నిటాలా యని దక్కఁగొను కటా లలితాంగీ. ప్రబంధ. ౫౩౭.

౨. లీల, అలవోక.

మ...రామస్వామి తా నవ్వుటా,లటు లొక్కమున తక్కరద్వయము వ్రయ్యం జేసె...

ఆధ్యా. అర. ౯౭౫. (నవ్వుటాలటు=నవ్వుటాలవలె అని భావము.)

నవ్వుపఱుచు. స. క్రి. (√నవ్వు.) నవ్వుఁబాటు కలుగఁజేయు.

ఉ...అయుక్తదర్పమ్మున నిట్లు నవ్వుపఱుపక సమకట్టె నితండు విప్రవంశమ్మున వారినెల్ల... భార. ఆది. ౮. ౧౩౬.

నవ్వులబండి. విణ. (√నవ్వు.) నవ్వెడుస్వభావము కలది. (చి. ని, శ. ర.)

నవ్వులాట=నవ్వుటాల.

(పరిహాసము, పరియాచకము.)

మ. తనకుం గూర్చువధూమణుల్ చనవుచేతన్ మందెమేలంబువంకను వేసారియు నవ్వులాటలకుఁ బల్కుం బల్కువాక్యంబు లెల్లను నిక్కంబులుగాఁ దలంచి తగ దల్గన్... విప్ర. ౪. ౮౧.

నవ్వులుపడు. అ. క్రి. (√నవ్వు.) అపహాసమునందు, నవ్వులపాలగు.

సీ, దీని దగ్గఱ నేల దీని కోడఁగ నేల పరులచే నవ్వులుపడఁగ నేల. మొ. రా. బాల. ౮౫.

నశము. సం. విణ. (అ. ఆ. అ.) నశించునది.

నశి(యి)ంచు. సం. అ. క్రి. నాశమొందు.

దండకము ...లోకముల్ లోకబీజంబులున్ నిత్యసందోహమై నీమహాదేహమం దుల్లసించున్ వసించున్ నశించున్...భాగ. ౧౦. పూ. ౧౨౩౩.

వ...అమ్మహీకాంతుండు మంత్రిరహితుండు విగతపరివారుండు నై నశించు... మార్క. ౧. ౭౬.

వ...కర్తనాశనంబునం ద్రివిష్టపవాసులకుం బుష్టిహీనతయు దాన ననావృష్టియు నగు ననావృష్టిదోషంబున జగంబు నశియించు... మార్క. ౨. ౧౭౬.

నశికుఁడు. సం. వి. అ. పుం. సోదరీభర్త. (వై. ని.)

నశిత. సం. విణ. (ఋ. త్రి. ఋ.) నశించువాఁడు.

నశ్యత్. సం. (శత్రు.) నశించుచున్న.

నశ్యము. సం. విణ. (అ. ఆ. అ.) నాశార్హము, నశింపఁదగినది. (ఉదా: యజ్జన్యం తన్నశ్యమ్.')

నశ్వరము. సం. విణ. (అ. ఈ. అ.) నశించునది. నాశశీలము, నశించుస్వభావము కలది; శాశ్వతము కానిది.

నష్ట. సం. వి. ఆ. స్త్రీ. సంస్పృష్టమైథున యగు స్త్రీ. (వై. ని.)

నష్టచేతనుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) తెలివి తప్పినవాఁడు, మూర్ఛిల్లినవాఁడు.

ఇట్లే: నష్టచేష్టుఁడు, నష్టసంజ్ఞుఁడు మొ.

నష్టజాతకము. సం. వి. అ. న. జన్మకాలము తెలియనపుడు ప్రశ్నలగ్నాదులచే జన్మకాలమును తెలిసికొని గణింపఁబడుజాతకము.

నష్టము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నశించినది. ౨. తిరోహితము, మఱుఁగుపడినది. ౩. దూషితము, చెడినది. వి. అ. న. ౧. నాశము. ౨. అదర్శనము, మఱుఁగుపడుట. ౩. చెడుట.

నష్టస్మృతి. సం. విణ. (ఇ) చెడినస్మృతి కలది, మఱపు కలది. వి. ఇ. స్త్రీ. నష్ట మగుస్మృతి, మఱపు.

నష్టాప్తిసూత్రము. సం. వి. అ. న- పోయిన ద్రవ్యమును పొందుటకు సాధన మైనది - లోప్త్రికదేశము, దొంగిలించినసొమ్ములో కొంత భాగము. (వాచ.)

నష్టి. సం. వి. ఇ. స్త్రీ. ౧. నాశము. ౨. కనఁబడకపోవుట. ౩. చెడుట, దూషిత మగుట.

౪. నష్టము, లోటు.

ఉ. ఆయతికాని కీడు మమరాలయముఖ్యము
లాతఁ డర్థతృష్ణాయుతుఁడై నిజోర్వి నగు
నష్టికిఁ దధనముం దొరల్చి రాజాయతనం
బుఁ జేర్చె...ఆము. ౪. ౨౧౮.

నస. వి. (క. నస.) ౧. దురద, కండూతి.

సీ...తీంట్రము కవి తీఁట తీవరము. గీ. దూల
జిల నవ నస గాఁడు దురద యనఁగఁ, బరఁ
గుఁ గండూతి...ఆం. భా. ౨. ౧౨౮.

౨. కామము.

గీ. అనుచు విప్రుండు తమకించి యంటుకొనియె,
సమ్మతించియ యుండె నాచంద్రవదన,కూక
లాశ్వంబు నస రేఁపఁ జొచ్చినప్పు, డనుమ
తింపదె యత్తళు వైనబడబ. శివరా. ౩. ౭౯.

వ...మెడసాఁచి కూణితదృక్కోణంబులతోడ
వదనంబు గదియించి నస చేసిన బిసరుహా
ప్తునిగా నెఱింగి...వరాహ. ౫. ౯౬.

౩. (త. నసల్.) ఉపద్రవము.

ఉదా: ప్రొద్దున లేచిన నీనస నాకుఁ బెద్దదిగా
నున్నది. (శ. ర.)

జ: నసకించు, నసగూఁటి, నసగూఁటితనము,
నసగూఁడు, నసగొంటు, నసగొట్టు.

నస. సం. వి. ఆ. స్త్రీ. నాసిక, ముక్కు.

నసకించు. స. క్రి. (√నస.) మోహింపఁజేయు.

ద్వి. ముసిముసినగవులు మురిపెంపునడలు, నస
కించునేర్పులు నాగరకములు, కల్లమోహం
బులు కపటకృత్యములు. ప్రభులిం. ౪.
౧౪౩ పా. ౨౪ పం.

నసగూఁటి. విణ. (నసగూఁడు + ఇ౩.) కామో
ద్రేకము కలవాఁడు; కామోద్రేకము కలది.

సీ. పిసవెత్తి కసరెత్తి రిమ్మెసరేఁగునసగూఁటిపూఁ
బోండ్లు తమయిండ్లపగాంత కడుగ పూరెప. ౧
౧౩౬.

ఉ. కైక్యానఁ బ్రాంతపక్వఘనకేళీఫలంబుల వె
క్కలాప్పముఁ, గుక్కుటకోటి ప్రాకె నస
గూఁటిమిటారులవ్వటీల్ల నృత్తకేళిసమజ్ఞ
లైలగుహ కీఁ దికెర్ వెలుగొందె ... వేం.
పంచ. ౩. ౧౦౬. (చి. ని. పా. నెసగూరు.
అపముద్రి.)

నసగూఁటితనము. వి. (√నసగూఁటి.) కామో
ద్రేకము.

ఉ...నాకూరిమిపట్టి విట్టినసగూఁటితనంబున
జేలువెట్టి తా, రాక గణింప నన్ను విడవా
మతి యిప్పురిలోనితక్కరిక్. విప్ర. ౪. ౨౪.

నసగూఁడు. వి. పొ. (√నస.) కామోద్రేకము.

ఉ. ఓరి దురాత్మ నీవును బ్రియుండవె నాప్పా
దయేశుకాలివ్రైగోరును బోల వీవు నస
గూఁటుఁ గమఁక్ జపలస్వభావ లై, నారులు
రూపయౌవనమునక్ నిలుపోపక యివ్వలవ్వ
లక్, జారహితంబు సేయ విభుచక్కటి
మోహముమాన నేర్తు శే. వా. పంచ. ౩. ౨౩౭.

నసగొంటు=నసగొట్టు. వి. (√నస.) కామోద్రిక్తుఁ
డు; విటుఁడు.

గీ. కుచ్చితం బింత యెఱుఁగ దమ్మచ్చెకంటి,
కంటి విఖ్యాతి నాతిఁ గైకొంటి వనుచు,
నచటిజాఁటలు నసగొంటు లతని వేఁడి,
వేఁడి మీఁదనె దోఁచిరి వెత్తి రేఁచి. బహు.
౫. ౧౦౮.

నసగొట్టు= నసగొంటు. విణ. (నస + కొట్టు.)
కామోద్రేకము కలవాఁడు; విటుఁడు.

క. నసగొట్టుబాపన య్యాఁపిసవెత్తికిఁ దగులా
వడి తపింపఁగ నేల్యాబసవెద్దు గదలకుండె
డ్డు, వసతికి రమ్మచటి కేను వచ్చెదఁ బొమ్మా.
శుక. ౨. ౪౬౯.

http://telugthesis.com

నసనస. వి. (రక్తముమున్నగువానితో) తడిసినచర్మము మొ. వానిధ్వని కనుకరణము.

క. విసమును మెసవుచు నీసుబక, నసనస యను
కళవసంబునం దాలుచు నృమ్మసనంపురుద్రు
తోడుత, వసియింపఁగ నీమెసెత్తివ్రాఁతా
బోటీ. పార్వ. ౪. ౯౩.

నసిమిరి=నస. వి. ౧. దురద, కండూతి. (శ.ర.)
౨. జలజంతువిశేషము.

సీ. గులకరింతయు నీరుగుట్టు శంఖనఖంబు ఫ్రలు
కాసి నసిమిరి బుంగపురువు. హంస. ౪.
౧౪౩.

నసుకు. వి. అసత్యము.

ఆ. జల్లి బురుడ బొంకు పొల్లు దబ్బఱ కల్ల...,
తనుకు నసుకు...నా నసత్య మభవ. ఆం.
భా. ౧. ౧౧౯.

విణ. అసత్యమైనది. (శ. ర.)

నసుగు. అ. క్రి. స. క్రి. అస్పష్టముగా చెప్పు.
(వ్యవ.) ఏమాట చెప్పినను వానికి నసుగుటం అలవా టైనది.
వి. అస్పష్టముగా చెప్పెడిమాట.
(వ్యవ.) నీనసుగులు మాని నీయుద్దేశము తెలుపుము.

నసెము. వి. (సం. నస్యమ్.) ముక్కులో వేయు రసాదులు మొదలయినది. (చూ. నసెముచేయు.)
జః నసెముచేయు.

నసెముచేయు. అ. క్రి. (√నసెము. రోగనివృత్తికై ముక్కురంధ్రములలో రసాదుల నుంచు.

గీ. పరఁగ నాముదంబుపలుకులు పొంటిరొమ్ము,గో
రిమత్కుణముల గుంటగలగ, రాకురసము
చేత రాచి నాసికయందు, నసెముచేయ
వెల్లిపస యడంగు. (చింతామణి. చి.ని.)

నస్త. సం. వి. ఆ. స్త్రీ. ౧. వృష[illegible] కుట్టినముక్కురంధ్రము. ౨. ఆభరణాదు లుంచుటకు కుట్టిననాసికాచ్ఛిద్రము.

నస్తము. సం. వి. అ. పుం. నాసము, ముక్కు.
న. నస్యము, ముక్కుపొడి.

నస్తితము. సం. వి. అ. పుం. ముకుఁద్రాళ్లు పోయుటకై ముక్కు కుట్టినయెద్దు.

నస్తోతము. సం. వి. అ. పుం. - కుట్టఁబడిన ముక్కు కలది.- ౧. ముకుఁద్రాళ్లతో నడుపఁబడెడియెద్దు; ముకుఁద్రాళ్లు పోసినయెద్దు.

నస్య. సం. వి. ఆ. స్త్రీ. ౧. ముక్కు. ౨. పశ్వాదులముకుఁద్రాడు. (విల్యమ్సు.)

నస్యము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నాసికకు హితమైనది. ౨. నాసికయందు పుట్టినది. ౩. నాసికయం దున్నది. వి. అ. న. ౧. ముక్కునందలివెండ్రుక. ౨. ముక్కుపొడి, ముక్కుపొడుము. (విల్యమ్సు.)

నస్యోతము. సం. విణ. (అ. ఆ. అ.)=నస్తోతము.

నస్రము. సం. వి. అ. పుం. నాసాపుటము. (కే.ని.)

నహి. సం. అవ్య. (అభావము తెలుపును.) లేదు, లేవు, లేదు, లేరు.

క. వలపు నట వావులా నహి, యల సత్యము
సున్న తలఁపు లభ్రచ్ఛాయల్, తలఁ దడవి
బాస చేసిన, జలజాక్షుల నమ్మరాదు సారంగ
ధరా. సారంగ. ౨. ౯.

ఉ. ఓచతురాగ్రగణ్య భువి నున్న నరేంద్రులలో
భవన్నిభుం, డీచతురబ్ధివేష్టితమహి న్నహి
యంచు జనుల్ నుతింప...శుక. ౧. ౨౪౫.

నహుషుఁడు. సం. వి. అ. పుం. ౧. చంద్రవంశపురాజులలోనొకఁడు, యయాతితండ్రి. (ఇతఁడు స్వర్గరాజ్యమును పాలించి అగస్త్యమహాముని శాపమున సర్పజన్మమెత్తి యుధిష్ఠిరునివలన శాపవిముక్తి నొందినాఁడు.) ౨. మనుష్యుఁడు.

నా.

నా¹. స. అస్మదర్థకము. (దీనికి ప్రథమాదివిభక్త్యేకవచనముల 'నేను, నేన్, నన్ను, నను, నన్, నాచేత,' మొ. రూపములును, బహువచనమున 'మేము, నేము, ఏము, మమ్ము, మము, మాచేత, మొ. రూపములును అగును.)

వ. నావిన్నవింపం బూనునాముక్తమాల్యదామహాప్రబంధమునకుం గథాక్రమం బెట్టిదనిన. ఆము. ౧. ౫౦.

చ...స్సర్వమునను నేన నిల్తు సుఖవాసత నన్ దగం జెంది నిల్చు స్సర్వము...భార. అశ్వ. ౩. ౩౭.

క. నానీసంవాదము...భార. అను. ౫. ౩౦౨.

క. క్రతుపరులు నన్ను తగ సంస్తుతించి ఫలమందం గంద్రు...భార. అశ్వ. ౩. ౪౦.

క. ననుబోటిజోదునుం గ్యాదని పలుకంగ నేర్తు నీకు నంత గలదె య్యట్లును గాక వినుము కర్ణుం, డినుమా లోకశరము దొడుగు వే పరులు నగన్. భార. కర్ణ. ౩. ౩౧౭.

మ...వారు నన్ బ్రహ్మహా, లవరిష్టావ్యయసౌఖ్యమొందు మని లీలం జెప్పినన్ వచ్చితిన్. భార. అను. ౪. ౭౩.

వ...త్రివేదమయురావించినయీయపరాధంబు నాకు సహింపవలయు. భార. ఆది. ౫. ౨౧.

ఉ. నేము భవన్నియోగసరణిం జరియించుచు నొక్కశూద్రు న్సుద్దాముని...శ్రీరం. ౩. ౫౯౧.

గీ. కృతి విని ర్మింపు మికం మాకుం బ్రియము కాంగ. ఆము. ౧. ౧౩.

జః నాయన.

నా²=అన³. అవ్య. ద్ర. "అను" ధాతువునకు తుమున్నర్థకము.

శా. త్రైలోక్యంబు వడంకు గాటునికి రాజీవాక్షి నాకాంబ నాన్యా శీలం జేయించె... శా. ప. మ. ౧౪. ౧.

ఉ. మేరుధరాతతాయుం దగు మేదినికిం గలు వారక్షి అంత్యోదయహసేత్రి. అన్వయ[illegible] పణి నాం దగు మేదమాంబ కరుం... శా. ప. మ. ౧౫. ౩.

సీ. దక్షిణాంగంగ నాం వద్దయు నొప్పినగోవా వరియు జగజావి మైవ్యక్తీ మేక్పాటంబును... భార. ఆది. ౭. ౧౩౯.

మ...సౌభాగ్యప్రభానిత్యలక్ష్మికి సంకేతనివాసమై మదనత్రింశంబు నా ఖీమకన్యక నాంగా దమయంతి నాం బరంగు...నైష. ౩. ౧౭, ౭. ౧౭౪.

నాంచారు=నాంచారు. (త. నాచ్చియార్.) ౧. దేవత, అమ్మవారు.

గీ. తోడుశ్రీరంగనాంచారుతోడం గూర్చి,లీల నొరయూరునాంచారు నేలె సరణి. శ్రీరం. మా. ౧౦. ౧౧౬.

సీ. నెచ్చెలుల్ గొల్వంగా నొచ్చి నాంచారు దేవిని గనుంగొని...ప్రబంధ. ౨౭౫.

౨. స్త్రీ, ఆండుది.

గీ. పాలు పోయించుకొని యాక్పాపూమా ర్తి, శూలినాంచారుపాలిండ్లచూచుకములు,పాల చేంపున గిలిగింత వారుటయును. పార. ౨. ౯౫. (నాంచారి. ము ద్రి.)

సా: నాంచారమ్మవంటు నక్షత్రదర్శనము ఒక మాటె.

నాంతము. సం. విణ. (అ.ఆ.అ.) ౧. అనంతము, అంతము లేనిది. ౨. నకారము అంతమందు కలది. (శబ్దము.) వి. అ. న. ౧. శాస్త్ర. ౨. వైచిత్ర్యము. (శే. వి.)

http://sanskritdocuments.org http://sanskritcentral.com/

నాంతరీయకము. సం. విణ. (అ. ఆ. అ.) అవినాభూతము, వేఱుపడియుండనిది, వీడనిసంబంధము కలది.

నాంత్రము. సం. వి. అ. న. స్తోత్రము.

నాంది. సం. వి. ఈ. స్త్రీ. (దీనివలన దేవతలానందింతురు.) ౧. ఆనందము, సంతోషము. ౨. సమృద్ధి, పెంపు. ౩. కర్మారంభమందు చేయుదేవతాస్తోత్రము; నాటకము తొలుత మంగళార్థము పఠింపఁబడుపద్యాది. ౪. దేవతలు బ్రాహ్మణులు లోనగువారు చేయునట్టియాశీర్వాదము. ౫. భేరి. (శ. ర.)

నాందీకము. సం. వి. అ. పుం. ౧. తోరణస్తంభము, మంగళార్థము తోరణములు కట్టుటకు పాఁతిన స్తంభము. ౨. నాందీముఖశ్రాద్ధము, వివాహాదిశుభకర్మములందు కర్మారంభమున పితృదేవతాతృప్తికై చేయుశ్రాద్ధము.

నాందీకరుఁడు. సం. వి. అ. పుం. ౧. నాందీశ్లోకాదులను పఠించువాఁడు, సూత్రధారుఁడు. ౨. నాందీవాది, భేరిమొదలగువానిని మంగళార్థము వాయించువాఁడు.

నాందీపటము సం. వి. అ. పుం. కూపముఖబంధనము, నూతిపైకప్పు.

నాందీముఖము. సం. వి. అ. న. వివాహాదులకు పూర్వము పితృాదులను గూర్చి చేయఁబడువృద్ధిశ్రాద్ధము.

నాందీముఖుఁడు. సం. విణ. (అ.ఈ.అ.) నాందీముఖశ్రాద్ధమును అనుభవించువాఁడు. (పితృమాత్రాది.)

నాందీవాది. సం. వి. న్. పుం=నాందీకరుఁడు.

నాందీశ్రాద్ధము. సం=నాందీముఖము.

నాఁగటిచాలుకూర. వి. (√నాఁగలి) తతిగొల్లి, లాంగలికీ. (శ. ర.)

నాఁగటిచాలుపేరియతివ. వి. (√నాఁగలి) సీత, జానకి.

క. కన్నియతలమానిక మగు, నన్నాఁగటిచాలుపేరియతివను సిరికిం, బెన్నుద్దినెత్తుకొనిచని, యన్నీచుఁడు రథముమీఁద నపుడిడుకొనియెన్. రామా. ౫. ౧౭౯.

నాఁగటిచిప్ప. వి. (నాఁగలి+చిప్ప.) నాఁగటిపణత, నాఁగటిగొడగ. (శ. ర.)

నాఁగటిజోదు. వి. (నాఁగలి+జోదు.) హలాయుధుఁడు, బలరాముఁడు.

ఉ. లాలసరీగజాంకుశుఁడు లావున నాఁగటిజోదునైనఁ గెం, గేలను గీటడంచి బలుగెల్వఁబయిండెనెలంత నేలుకోఁ, జాలినవాఁడు... యయా. ౧. ౪౭.

నాఁగటిదుంప. వి. (నాఁగలి+దుంప.) నాఁగటిచిప్ప. (శ. ర.)

నాఁగలి= నాఁగేలు. వి. దే. (సం. లాంగలః. ప్రా. ణాంగలో. క. నేగిల్, నేగిలు.) హలము, దున్నెడుసాధనము.

ఉ... రోఁకట, ద్రోఁచుచు నాఁగటం దిగిచి నొంచుచుఁ గార్ముకముక్తబాణముల్, పైఁ దొరగించి కూల్చుచును... హరి. ఉ. ౧. ౧౦౧.

గీ. అతఁడు నాఁగట నెత్తినయంతనుండి, యేటిదిక్కున కంతయు నెగసి యుండు, హస్తినాపురి... ఉ. హరి. ౧. ౧౦.

సీ. తొడరి రావణుతలద్రుంచినయలఁతరో యమున నాఁగట గ్రుచ్చినట్టి యలఁతొ. పరమ. ౨. ౧౦౪.

జ: నాఁగటిచాలుకూర, నాఁగటిచాలుపేరియతివ, నాఁగటిచిప్ప, నాఁగటిజోదు, నాఁగటిదుంప.

నాఁగు. వి. ధాన్యమునకు వడ్డిగా నిచ్చుధాన్యము.

సీ. [illegible] నలహాలాయుధపాణి

http://telugutthesis.com

నాఁగున కడుగు ధాన్యంబు కొంత. పాం
చా. ౧. ౩౯.

నాఁగురు=నావురు. (చి. ని.) ఆం. భా. ౨.౬౨.

నాఁగె(గే)లు=నాఁగలి. వి. ఔ.

గీ. అన్యముల డించి ముఖవర్ణ మఖిలషించి, కూడె
నాఁగెలు సంపంగి కోమలాంగి,నాస యన
మించెఁ గాకున్న నాతిముక్కు, వానివలె
నున్న దన నెట్లు వానికెక్కు. చంద్రా.
౪. ౧౧౯.

క. ఆయనయాజ్ఞానుసృతిన్, డాయుచు నాగర
మణుల్ జడతఁ దొలఁగంగా, నాయతనవ
సుధ నాఁగెటి,చాయను బుజభమ్ము లమర
సవరించుతటిన్. అచలా. ౨. ౫.

సీ...ఓపి దున్న, నాఁగేటి మొనఁ జచ్చు నానావి
ధప్రాణు లన్నరుఁ బొందునే యఘము...
భార. అను. ౫. ౫౪.

ద్వి. ఏల యీనాఁగేలు హృదయంబు చీక,
నేల యీగుద్దలి యిటఁ బాఱవైచి, రమ్ము
... రం. రా. అయో. ౧౦౮ పా. ౨౩ పం.

సీ...నాఁగేలు నాఁగలి యనఁగాను లాంగలస
మాఖ్య, పరఁగు...ఆం. భా. ౨. ౨౩౨.

నాఁచారు=నాంచారు.

(స్త్రీ, ఆఁడుది.)

క. ఆచూతము చెంగటఁ గని, నాఁచారును దొ
డుక చెలులు నయమార్గాతి, ప్రాచుర్యప్రౌఢో
క్తి, శ్రీచాతురి మనముఁ బొదలఁ జేయుచు
డాయన్. ప్రబంధ. ౨౮౪.

నాఁచికొను=నాఁచు¹, ఆఁచికొను. స. క్రి. (నాఁ
చు¹+కొను. స్వార్థమున.) ౧. అపహరించు;
లాగుకొను.

గీ. కాకుమారుని దైవంబు నాఁచికొనక, యున్న
వీనిప్రాయంబున నుండకున్నె. వి. పు. ౪. ౮౧.

క. కొమరారునీకుమారుకు, [illegible]

ము గురుధైర్యము శౌర్యమును బరాక్రమ
మును నొక్కొమొగి న్స్వామనసు నాఁచి
కొనియెం దంక్రీ. మార్క. ౫. ౧౨౯.

శా...మరా,పారాగ్రకరుఁ డాధరాసురుఁడు
కాంక్ష స్వల్పపూసాదిగా, సారామామణిసా
ము నాఁచికొని వేశ్యావాటిఁ కేఁగెన్ స్వపా.
నిరం. ౨. ౧౦౬. భార. విరా. ౨. ౪౩.

చ. ప్రకటబలాఢ్యు లొక్కటఁ దిరం బయి
పట్టుచు వీఁక భూమిపాలకునకు నడ్డమైనఁ
దవులంబడి హుమ్మని నోకకండ నాఁచికొనిన
క్రొఁగు జెబ్బులిపిశేవము దోఁపఁగ ...
భార. ద్రో. ౨. ౨౫.

క. పతిమనసు నాఁచికొనియెదు, చతురోపా
యంబు నీకుఁ జపలాక్షి సునిశ్చితమతిఁ
జెప్పెద విను...భార. అర. ౫. ౩౧౩.

శ్లో: ఇమం తు తే మార్గ మపేతమోహం,
వక్ష్యామి చిత్తగ్రహణాయ భర్తుః. సం.
భార. ౨౩౩. ౧.

౨. వశపఱుచుకొను; ఆక్రమించుకొను.

ఉ. రంగదుదారకీర్తి యగురక్కసగంగనఁ జెం
జలంబుమై,భంగ మొనర్చి మ స్వజనపాలుఁడు
బల్విడి నాఁచికొన్న రాజ్యాంగము లెల్ల
నిచ్చి తనయాశ్రితవత్సలవృత్తి యేర్పడన్,
గంగ యసాహిణిం బదము గైకొనఁ బంచెఁ
బరాక్రమోన్నతిన్. నిర్వ. ౧. ౪౧.

క. మున్నెను మేన నలఁదిన,ప్రసన్నవిభపితంబు
నణఁచి శ్రమవారి కడన్, జె స్నేహఁగ
మంచుమలసం,చు న్నాఁచికొని ప్రవహిం
చుసురనదిపగిదిన్. పాండు. ౫. ౧౩౧.

నాఁచికోలు. వి. (√నాఁచికొను.) అపహరిం
చుట.

ఉ...ఫల్గునుఁ డేఁదఱి మీఱి సైంధవ, ప్రాణము
నాఁచికోలు నరపాల తలంపఁగ మద్యశ్చిత్
తే. భార. శల్య. ౧. ౪౯.

నాఁచు¹ = నాఁచికొను. స. క్రి. అపహరించు; లాగుకొను.

రగడ. కోరకోరసిజ రతి నది నేఁ గోర గోరఁ టు లజ్జ నాఁచెను. చంద్రి. ౪. ౬౩.

సీ. ద్విరసనాళికి వేల్పువెను నూఁడి సుధ నాఁచి యెల్లులో నటు పాఱఁజల్లినాఁడు. రా. వి. ౧. ౮.

సీ. పినుఁ గీక పెనఁగినఁ బెద్ద నొంపక యొత్తుఁ బాటించి చేఁగలపాటి నాఁచి. ఆము. ౬. ౭౮.

ఉ. ...శూలము పూని జక్కి య్యాపక్కని వ్రక్కలింపఁ గని పక్కన శూలము నాఁచి త్రుంచె నా, చక్కనికాల నేమితల...దశా. ౨. ౪౦౧.

వి. దొంగ.

సీ. ...నాఁచు నా దొంగయుఁ బ్రాఁచి దనరు. ఆం. భా. ౩. ౪౫.

జః నాఁచికొను, నాఁచికోలు.

నాఁచు². వి. శైవాలము, నీటిలో పుట్టెడితీఁగ, ప్రాఁచి.

సీ. ...నాఁచన శైవాల నామ మెసఁగు. ఆం. భా. ౧. ౧౬౫, ౩. ౪౫.

సీ. నాడెంపుజడ పెంపు నాఁచుతీవలగుంపు కలికి కన్నవడాలు గండుమీలు. నీలా. ౧. ౫౬.

గీ. ...మనోహారవాసనల్ గలయునాఁచు, నాఁచుజలదంతికరములయతిశయమున, యమునరహిఁ గాంచునత్తోయజాకరమునఁ, గరము నయ మొప్పఁ దీర్చితిఁ గాల్యవిధులు. ఉ. రా. ౭. ౨౮౩, ౨. ౫౩.

సాః మాటకు మాట తెగులు నీటికి నాఁచు తెగులు.

జః నాఁచుఁదీఁగ, నాఁచుఁద్రాఁచు, నాఁచుడు, నాఁచువన్నె.

నాఁచుఁదీఁగ(౯). వి. (√నాఁచు².) శైవాలలత.

సీ. సడలిననిడుద కెంజడలును ముదురఁ బండిన నాఁచుఁదీఁగలు బెనఁగొనంగ. హరి. ఉ. ౭. ౭౪.

(హంసము.) గీ. ప్రమదమున నాఁచుఁదీఁగె జొంపములఁ దూఱు. నైష. ౨. ౫.

నాఁచుఁద్రాఁచు. వి. (√నాఁచు².) నాఁచులో నుండుసర్పవిశేషము.

వ. ...సరీసృపనారీవారంబులతో మసకముల దనివిసనక సంచరించు నాఁచుఁద్రాఁచులఁ గాంచి మేను లుప్పొంగ ... ప్రబంధ. ౧౮౬.

నాఁచుడు. వి. (√నాఁచు².) క్షుద్రజలజంతువిశేషము, నీటిలోనుండు ఒకానొక చిన్నజంతువు.

సీ. ...నత్తగుల్ల చుట్టుపుగుల్ల కురుమింద నాఁచుడు...హంస. ౪. ౧౮౯.

నాఁచువన్నె. వి. (√నాఁచు².) నాఁచురంగు కల వస్త్రవిశేషము.

సీ. ముత్తెలపందిళ్లు నుత్తరగోగ్రహణంబులు కరకంచు నాఁచువన్నె, నిండువన్నెలు... గీ. మొదలుగా వల్వలుధరించి ముదిత లపుడు. ప్రబంధ. ౨౭౨.

నాఁటించు = నాఁటు. స. క్రి. (√నాఁటు.)

(గ్రుచ్చు.)

క. అందఱమేనుల గంగానందనుఁడు శరత్రయములు నాఁటించెను శల్యుం దాఁకె నుత్తరుఁడు...భార. భీష్మ. ౧. ౨౮౧.

క. వడి నొక్కపెట్ట లక్ష్మణుఁ, డడరించె నిశాతశరము లారక్కసుపైఁ, గడఁగి యతఁడు నాతనిపై, నెడపక నాఁటించెఁ గలయ గా నిమిదియమ్ముల్. భార. అర. ౭. ౧౩౨.

(పాఁతించు.)

(పారిజాతమును.) గీ. పెరటిచెట్టుగ నాఁటించుఁ బెంపు గనుము. పారి. ౧. ౧౩౬.

గీ. మఱియుఁ గలదివ్యసరసులు నెఱయఁ జెఱచి, తనదు కేళిదీర్ఘికలందుఁ గనకనలినజాతు లెల్ల నాఁటించినాఁ డాతఁ డింద్రు, యటు చనక మేఁత నడుమనే హంసములకు. ప్రభా. ౧. ౧౨౦.

నాఁటు=నాఁటించు. స. క్రి. (ఇది నిర్బిందుకము అని చి. ని, శ. ర. కాని యీక్రిందినిర్ధారకప్రయోగములఁబట్టి సబిందుకముగా గ్రహింపఁబడినది.) ౧. గ్రుచ్చు.

సీ. ..ఆతఁ డతని, ఘనశరాసనముఁ ద్రిఖండంబుగాఁ జేసి నారాచ మొక్కటి నాఁటె మేన. భార. భీష్మ. ౧. ౨౫౬.

ఆ. సత్యజిత్తుమేన సాయకదశకంబు, నాఁటి కుంభజుండు నగుచు విల్లు, దునుమ... భార. ద్రో. ౧. ౨౯౯. నీలా. ౨. ౨౩.

౨. (భూమిలో మొక్కలు మొ.) పాఁతు.

గీ. నాఁటె మందారతరువులు తోఁటలందు... ఇంద్రుఁడు దక్షిణకాశియందు. భీమ. ౫. ౯౮.

గీ. కొమ్మ నాఁటుంగఁ దగినచోఁ గొమ్మ నాఁటు ...హెచ్చు, పాళితోఁడను శాలినఁ డవిరతంబు. కళా. ౪. ౮౯. వసు. ౫. ౬౪.

౩. పాఁతుకొనఁజేయు.

ఉ. ...అనంతకేవలానందము దానియందు మది నాఁటుము మానుము నీచభోగముల్. భర్తృ. ౩. ౪౦.

గీ. వెలఁది నామీఁదఁ గడుఁ గృపావిలసనంబు, నాఁటి చూచినచూపుమన్ననయ చాలు. నైష. ౪. ౬౩.

౪. భేదించు, చీల్చు.

సీ. ఇరుమెయిఁ దోలిచి బెట్టిలఁ దూఱునవి యును నలువుర వేవుర నాఁటునవియు. భార. విరా. ౩. ౧౬౧.

గీ. అత్రిశూలాయుధంబు తీవ్రాంశుకోటిశిఖాశ్ఛటాభాసురము గుండెఁపడము నాఁటి, రక్తధారలతోన యారాక్షసేంద్రు, కలుషములు గాల్చియేతెంచెఁ గ్రమ్మఱంగ. కాశీ. ౬. ౧౯౧.

౫. కలిగించు. చంద్రా. ౧. ౮౮.

అ. క్రి. (=నాఁడు.) ౧. గ్రుచ్చుకొను.

ఉ. దాఁటక మాన రిక్కడలి దాశరథుల్ తమ దండిమూఁకతో, దాఁటెడుదాఁకఁ జూడక కదా కని కావు మటంటివేని న్యాపూఁటయ కాచుఁ గాంచుటకుఁ బొమ్మిది మంచిది పోనినాఁటికిన్, నాఁటక పోవు నీయురమునన్ రఘువీరకఠోరబాణముల్. రామా. ౭. ౮౬.

ఆ. వాఁడితూపు లొడల వడి నాఁటుటయు నొచ్చి, కోవ కలుషరోషధూమకేతుఁ, డతిశయిల్ల... భార. అర. ౬. ౧౩౩. కళా. ౫. ౧౬.

౨. పాదుకొను, స్థిరపడు.

క. మనమున నాఁటినమాటలు, విను మెన్నియు పాయములను వెడలునె యధిపా. భార. ఉద్యో. ౨. ౬౨.

క. నీనగవులు నీచూడ్కులు, నీనానావిహారణములు నీధ్యానంబుల్, నీనర్మాలాపంబులు, మానసముల నాఁటి నేఁడు మగుడవు కృష్ణా. భాగ. ౧౦ పూ. ౧౦౪౫.

గీ. నామనసు వానిమీఁదనె నాఁటె నమ్మ. కువల. ౩. ౧౧౧. ఆము. ౪. ౨౫.

౩. అంటు, తగులు.

ఉ. ...వాని కన్నిజన్మంబుల నైనఁ బాపములు నాఁటవు పుణ్యపరుండు గావునన్. వి. పు. ౩. ౧౩౯.

ఉ. ...పార్థివకదంబముఁ గూల్చినమేటి రామ [illegible]పున నాఁటి రాఁగదవె దాశరథీ కరు

ణాపయోనిధీ. దా. శ. ౩౩.

సీ. అనుమాట చెవి నాట నాగ్రహవ్యగ్రుఁడై యసురనాయకుఁడు శుక్రాత్మజులను, గనుఁగొని...దశా. ౪. ౧౫౯.

౪. కలుగు, పుట్టు.

చ...వెక్కసమగు నెవ్వగల్ వొడమెఁ గంపము పుట్టెఁ జెమర్చె మేను మానసమున విన్నఁబాఁటొదవె నాఁటెఁ గడుం బరితాపవేదనల్. పారి. ౧. ౧౦౦.

క. విను మట్లాడఁగఁ బెద్దలు, ననుఁ గని పనిసేయుమనుచు నాఁటినకోపంబున నేవలాడ వినలేకను దేశభ్రమణవృత్తిఁ గైకొని మఱియున్. హంస. ౩. ౧౪౮.

వి. ౧. క్షతి, దెబ్బ; రంధ్రము, గండి.

సీ. పలుమొననాఁటు లేర్పడినకెమ్మోవితోఁ జిఱుచెమటంటుముంగురులతోడ. మృ. వి. ౩. ౯౧.

చ. కడలి మునుంగ నప్పుడమి గ్రక్కునఁ గొమ్మున నెత్త నందు మ్మున్పడినయహార్యకూటములు నాఁటిననాఁటులవెంబడిం బడింబడిఁ బడునీరధారలు సుపర్వులు నించినపుష్పవృష్టిక్కవడి వెలయించుదంభకిటివర్య నినున్మది నాశ్రయించెదన్. చంద్రా. ౧. ౮౮.

౨. కుదురు, భూమిలో దిగినపర్వతము మొదలగువానియడుగుభాగము.

గీ. నడుమ చతురశ్రవృత్తమా నాఁటు గలిగి; ధగధగాయితకనకరత్నప్రతానకిరణములు నాలుకలు గ్రోయుకీలములుగ, సురనగంబు విధూమాగ్నికరణి మెఱయు. వరాహ. ౧౦. ౧౦౮.

౩. నాట్నము, మొక్కలు మొదలగునవి పాఁతుట.

(వ్యవ.) ఆచేనియందు నాఁటు ముగిసినదా.

నోనాఁటు = నొచ్చునట్లుగా నాఁటు.

క. ఒకమొగి నఱువదియమ్ములఁ, బ్రకటబలుండైనపరశురాముఁడు నాయంగకములు దాఁకఁగ నశ్వప్రకరము నోనాఁట నూతుప్పైఁబడ సేసెన్. భార. ఉద్యో. ౪. ౩౧౮.

సీ. బ్రహ్మదండంబులపాటియై మస్త్రంబు లిట్టు నోనాఁటు నేయుతనిచేత. భార. భీష్మ. ౩. ౪౦౫.

వాడుకలోని ప్రయోగవిశేషములు:—

౧. వాని కింకను సంసారము నాఁటలేదు.

౨. వానికి నీవు చెప్పినమాట నాఁటలేదు.

౩. ఎవరికైనను కష్టసుఖములు నాఁటినఁగాని మంచియుద్దేశములు కలుగవు.

జ: నాఁటించు, నాఁటుకొను, నాఁటుకోలుపు, నాఁటుఢీఱు, నాఁటువడు.

నాఁటుకొను. అ. క్రి. (నాఁటు + కొను.)

౧. పాదుకొను, స్థిరపడు.

సీ. పాపంబు లోకభంగిఁ బ్రక్షయం బొందిన నామీఁద దృఢభక్తి నాఁటుకొనును, నామీఁద దృఢభక్తి నాఁటుకొన్నప్పుడు ధర్మంబు వర్తించుఁ దరతరంబు. భీమ. ౫. ౧౫౮.

గీ. నాఁటనుండియుఁ గంసుండు నాఁటుకొన్న, దిగులు పెంపున వసుదేవదేవకులను. వి. పు. ౮. ౩౪. ఆము. ౫. ౫౫.

౨. కలుగు, సంభవించు.

గీ. నాకవల్లభ నీమీఁద నాఁటుకొన్న, మానికోపాగ్ని దివిజసంపదలమీఁదఁ, బోయె నంతియ చాలు నీపుణ్యమునను, వేయు నేటికిఁ బులి నాకి విడిచినట్లు. వి. పు. ౧. ౧౫౬.

గీ...ఈక్షణంబున నాఁటుకొనిన,పాటు మదిఁ జిత్తగింపవే పార్థివేంద్ర. వసు. ౨. ౧౪౫. పారి. ౪. ౯౯.

౩. పాఁతుకొను, వేళ్లుపాఱు.

(వ్యవ.) మొన్నపాఁతినవంగమొక్క నాఁటుకొన్నది.

నాఁటుకొలుపు(ల్పు)= నాఁటించు. స. క్రి. (√నాఁటుకొను.) ౧. గ్రుచ్చు, గ్రుచ్చుకొనఁజేయు.

వ...నూఁటిగ నీఁటియలు నాఁటుకొల్పి యసురు లెడల మీఁటుచు...అచ్చ. రా. యు. ౩౬౪.

౨. అతుకుకొనఁజేయు, అతికించు.

గీ. తెగువ దక్షునికంఠంబుఁ ద్రెవ్వ వేసి, వ్రేల్చెఁ దల నధ్వరాగ్నిని వీరభద్రుఁ, డా ప్రజాపతి మెడపైని నాషణంబ, నగుచుఁ బొట్టేలితలఁ దెచ్చి నాఁటుకొలిపె. భీమ. ౬. ౫౯.

౩. పుట్టించు, కలిగించు.

సీ. అయ్యింతికడ నిల్చి యనువునఁ గాంతకు నకు మది రాగంబు నాఁటుకొలిపి. దశకు. ౬. ౧౨౧.

నాఁటుదీఱు. అ. క్రి. (నాఁటు + తీఱు¹.) మొక్క మొ. పాఁతుకొని చక్కఁగా వ్యాపించు.

చ. కరిశిర మాడ మత్తముఖుఁడు గైఁపున వ్రేయుడుఁ గుంభమౌక్తికో, త్కర మసిధారఁ బొల్పెసఁగెఁ దారకుభంగము నూఁచి నవ్వసం, గరజయకాంత కాంతరద కాంతియొ కా దని నాఁటుదీఱె వి, స్ఫురదవదాతఖడ్గలత పూచెనొ నా జయచైత్రసంపదన్. కు. సం. ౧౨. ౯౬౧.

నాఁటువడు. అ. క్రి. (√నాఁటు.) నఱుకువడు, తెగు.

చ. చిరముగ నొల్వువడ్డనరసింహునికంఠెను బెద్దవే శిరం, బురలఁగ నాఁటువడ్డజలజోద్భవుకంఠెను బెద్దవే...కు. సం. ౪. ౪౩౨.

నాఁడిక=నాఁడు. వి. (నాఁడు + ఇక. స్వార్థమున.) దేశము.

క. అన్నాతియు నొడయఁడు నటు, లన్నారని నీవు కోన కెఱలించినచో, నన్నా యన్నాఁడిక యన్నన్నా యనుకొనఁ జాలనటంచె చెప్పుమా. అచ్చ. రా. అయో. ౧౧౦.

నాఁడు. వి. ఔ. (బ. నాళులు, నాళ్లు.) ౧. దినము, దివసము. (ఈపదము ఈక్రిందినిర్ధారక ప్రయోగముల ననుసరించియు చి. వి. ననుసరించియు కాలవాచక మగునప్పుడు డకారాంతమనుట నిర్వివాదాంశము. ఇఁక దేశవాచక మైనప్పుడు సైతము ముద్రితప్రతులందు డకారాంతమే యయి యుండుటచేతను దేశకాలార్థములకు సన్నిహితసంబంధ ముండుటవలనను నిర్ణయమునకు నిర్ధారక ప్రయోగములు లేకపోవుటచేతను శాసనముల ననుసరించియు నీరూపమే రెండెడల గ్రాహ్యమనుట యుక్తము.)

క. మీఁటు గలరాజరక్షకుల, నాఁటికి వేవుర వధింతు నపశరములు నో, నాఁటి పడవైచు నంతకు, వేఁగాదెదఁ బ్రతిబలంబుపీనుల పెల్లన్. భార. ఉద్యో. ౪. ౪౦౭.

క. పూఁట నగుకార్యగతు లొక, నాఁటన్ మతి నాఁటఁ గపెసునయకార్యము లొ, క్కొఁటం జేయుట మే లగు...రా. వి. ౨. ౩౬.

గీ. ఉత్తమక్షత్రియుల వెల్ల నుగ్రవృత్తి, నేఁడు పదినాళులేని నానిశితశరచ, యములఁ గూల్చితి వేసరినట్లు లయ్యె. భార. భీష్మ. ౩. ౩౬౪. (పదినాళులేని=పదిదినములును.)

క. బలవిక్రమములు వినుతం, బులు గా మన మొనలఁ బాండుపుత్రానీకం, బులు రెండు నాళ్లు పోరుట, దెలియంగాఁ జూచి వచ్చితిం గురునాథా. భార. కర్ణ. ౧. ౩.

౨. ఆదినము.

గీ. నాఁడు సభ నాడినంతయు నేఁడు చేయ, నట్టు లున్నాఁడు మొనకెల ననిలసుతుఁడు. భార. భీష్మ. ౩. ౭౪.

ఉ. వేఁడిన వేఁడిమాట నృపవీరుఁడు సైఁపక కర్ణరంధ్రముల్, నాఁడినభంగిఁ దాఁకుటయు స్రుక్కి మనంబున నొచ్చి నిన్ను నే, నాఁడు నృపాలపుత్త్రి వని నమ్మి వరించితిఁ గాక యిమ్మెయిన్, నేఁ డొక కాలసర్ప మయి నీ విటు సేయుట నాకుఁ దోఁచెనే. భా.రా. అయో. ౧౯.

౨. నాఁడు మొదలుకొని యాపూఁబోఁడి యనారతముఁ దెచ్చి భోజన మిడఁగా, నేఁ డొక్కటి చనునంతకు, వాఁ డక్కడ నుండు నుచితవర్తనల మెయిన్. భోజరా. ౨. ౧౮౭. కాశీ. ౪. ౯౯.

౩. సమయము, కాలము.

ఉ. నేఁ డలతోఁటలోన నప్పుడు నిబ్బర మైన మదీయభాగ్యమున్, బోఁడిమి యేమిపాకమునఁ బొందెనో మీకృప యట్లు గాంచి పెన్వాఁడి దనర్చు వాచనవునన్ మిము నెమ్మెయి నంటిఁ గాని యే,వాఁడును బుణ్యసాధ్వికి గుణం బిది గా దని నే నెఱుంగుదున్. కళా. ౪. ౧౧౩.

ఉ. సత్యవతీవధూటి మును శంతనుపెండ్లము కానివాఁడు సాంగత్యమునం బరాశరుఁడు గర్భము చేసిన... భాగ. ౯. ౬౬౯. కాశీ. ౧. ౮.

౪. ఆకాలము, ఆసమయము.

గీ. పార్థివ మెయ్యది జలజాక్ష శక్తి మెఱసి, వాఁడె స్వర్గంబు గైకొనినాఁడు బలియె. దశా. ౨. ౮౭.

ఉ...పరమేశ్వర యావరణాంబురాశి ఱేకుండిన వాఁడె పాక్కువడకుండునె పద్మభవాండభాండముల్. కాశీ. ౧. ౧౨౩.

ఉ. నాఁటికి నెట్టిదైవఘటనంబుననో నిను నొల్లకింతయుం, గాటపుఁగోపమున్ బెనుపఁగాఁ దను నెమ్మెయి నంటిఁ గాక [illegible] జీతగాఁడ్రు మనతొల్లిటివారలు లేరె నీవిభుం, డేఁటికిఁ బోవఁగా వలయు నీ వటు పోవఁగ నేల కూఁతురా. కళా. ౪. ౧౩౨. హర. ౬. ౪౭.

౫. పక్షమున, ఎడల.

గీ. అఖిలలావణ్యపుంజంబు నబ్జభవుఁడు, మెలఁతగా దీనియందు నిర్మించె నొక్కొ, కాని నాఁ డిట్టికాంతి యేకాంతలందు, నేల లే దని సామర్షహృదయ లయిరి. భార. సభా. ౨. ౧౬౦.

క. తారకు నోర్వఁగ వేఱ కుమారకుఁ బడయంగ సంగమము సేయను మున్, వారలపైఁ బంపని నాఁ, డారిపుపైఁ బంపు మాతఁ డధికుఁడై నాకున్. కు. సం. ౪. ౪౦౮.

క. ధనధాన్యపశుసమగ్రుం, డనఁ బరఁగెడునట్టి వైశ్యుఁ డధ్వరముం జే,యని నాఁడు బ్రాహ్మణాధ్వర,మునకు నతని సొమ్ము రాజు పుచ్చి యిడఁ దగున్. భార. శాం. ౩. ౪౩౧. నైష. ౫. ౯౧.

౬. (క.త.నాడు)=నాఁడిక, దేశము; ప్రదేశము.

చ. అరిసరపాలమౌళిదళితాంఘ్రియుగుం డయి పాఁకనాఁటియం, దిరువదియొక్క వేయిటి కధీశుఁడు నాఁ జనుచోడబల్లికిన్. కు. సం. ౧. ౫౩.

సీ. మూఁడుగ్రామగ్రాసములతోడఁ గూడంగ మోపూరు పాలించె ముల్కినాఁట. క్రీడా. ౨౨.

ద్వి. నాఁ డెల్ల నేలెడునాఁడు నాపిన్న, నాఁడొక్కనాఁ డేను నడురేయిఁ బోయి. రం.రా. అయో. ౧౨౩ పా. ౧ పం.

ద్వి. పురములు దేశముల్ పుణ్యతీర్థములు,నరనుతం బగునూళ్లు నాళ్లను గడచి. ద్వి. హరి. ౨౨౧౬ పం.

సీ. దినకరకులుండైన త్రిభువనమల్లుఁడు కమ్మనాఁ
డును గుండికల్లు మొట్టు,వాడియుం జేకొని
రూఢిగా నేలంగ...శా. ప. మ.౧.౩౦.

చ. ఇల వెలనాంటిచోడినృపునిచ్చినదత్తము...
శా. ప. మ. ౧. ౪౨. నైష. ౧. ౧౦.

౮. జనపదము, గ్రామము, పల్లె.

వ...ఇవ్విశ్వంభర నెద్వీపంబున నెదేశంబున
నెనాఁటు నెవీటు నెత్రోవ నెక్రేవ నెవేళ
నెవ్వండేమి సేయఁ దలంచె...ఆము. ౪.
౨౯౫. (శ. ర. పా.)

సీ. నాఁడు నా జనపదనామధేయం బగు...
ఆం. భా. ౨. ౮.

ఆనాఁడునిక్క = ఆనాఁడు మొదలుకొని, అప్పటి నుండి.

సీ...నాఁడు మొదలు నాఁటఁబట్టి యానాఁడునిక్క
యదిమొదల్ నాఁటఁగోలె, యనఁగఁ దదా
రభ్య యనుట...సాం. ని. మాన. ౩౩.

తలనాఁడు=నాఁటఁగోలె.
సాం. ని. మాన. ౩౩.

నాఁటఁ(టం)గో(గొ)లె=ఆసమయము మొదలు.

మత్తకోకిల. నాఁటఁగోలెను నామనంబున నాఁ
టుకో వెఱనాకు నిం,కేఁటిజీవన మంచు నీ
తప మిట్లు వన్నితి...భా. రా. ఆర.౨.౯.
సాం. ని. మాన. ౩౩.

(అయ్యురగులు.) వ...నాలుకలు రెండుగా వ్ర
య్యుటంజేసి నాఁటంగోలె ద్విజిహ్వులు నాఁ
బరఁగిరి... భార. ఆది. ౨. ౧౨౨.

శా. ఆగంధర్వుఁడు వచ్చి నాఁటఁగొలె సత్యా
నందసంయుక్తుఁడై,రాగప్రౌఢిమ మీఱ గీత
ములు నేర్పన్...చంద్ర. ౨. ౧౮౫.

నాఁటఁబట్టి=నాఁటఁగోలె.

గీ. నాఁటిసుత నాఁటినుండియు నాఁటఁగోలె,
నాఁటఁబట్టి నాఁడు మొదలు నాఁగ నాహ్వ,
యమ్ము లయ్యెఁ దదారభ్య యనుట కవని
ఆం. సం. మాన. ౪౯.

నాఁటిసుత=నాఁటఁగోలె.

గీ. నాఁటిసుత నాఁటినుండియు నాఁటఁగోలె.
ఆం. సం. మాన. ౪౯.

నానాఁడు=౧. క్రమక్రమముగా,కాలక్రమమున.

గీ...నానాఁటి కీర్తి నాఁటికి క్రియము, చప్పఁ
యైనట్టి యిచ్చపుఁ జనము నిలుప.ఆము.౫.౮.

గీ...పసపుకప్పు, పూఁటపూఁటకు నెక్కుఁ గప్పు
నపుఁ దగిన,మెఱుఁగు నానాఁటికిని మీఁద
గిఱికొనఁగ. మను. ౬. ౨౮.

శా. ఖద్యోతద్యుతి వృద్ధిఁ బొందెఁ బక్షకఘం
జేసె నానాఁటికిన్. ఉ. రా. ౧. ౨౫౨.

౨. దినదినము, ప్రతిదినము.

శా. ఈయైశ్వర్యముఁ జూపఁబోలుదురు నే
నెప్పాటి నానాఁటికిన్. కాశీ. ౧. ౧౧౫.

క. భూనాయక యీదివ్యవిమానం బసమాన
దివ్యమణికలశేలా,కానీకనిచిత్రం బిది, నా
నాఁటి కనంతకాంచనంబులు గురియున్.
వసు. ౩. ౧౨. విక్ర. ౧. ౫౫.

నాఁడునాఁడు=౧. క్రమక్రమముగా, కాల
క్రమమున.

ఉ...ఆత్తతురగంబుల కెల్లను నన్నయుక్తుఁగా,
నత్రిలి నిల్పి యీఁగియుఁ బ్రియంబున
నాయెడ నాఁడునాఁటికిం, జేత్రి వహించు
చుండ నడపెం దనతమ్ములలోనివానిఁగాన్.
భార. విరా. ౧. ౨౬౮.

గీ. ఉత్తరోత్తర మభివృద్ధి నొందుచుండఁ,గాఁ
ధర్మార్థకామమోక్షములు నాల్గు, చంద్రకళ
యట్లు శుక్లపక్షంబులేలు, నాఁడునాఁటికి నభి
వర్ధనంబు నొందు. కాశీ. ౨. ౫౨.

౨. ప్రతిదినము, దినదినము.

చ. అలయిక నాఁడునాఁటికి లతాంగి యపూ
ర్వము లైనభోజనంబులు గడుభక్తిఁ బెట్టు
భార. ఆది. ౯. ౧౯౩.

వ...నాఁడు నాఁటికిన్ బాటించి వేఁటకాండ్రద
నెఱింగి మేఁప్రమేప్రులచమత్కారంబుల ని
రాకరించి పిరునన్ దిఱిగి తిరిగి యీఁక చీ
ర్చుకొనుచుపియును...మనుచ. ౪. ౨౮.

పిన్న(టి)నాఁడు=చిన్నతనము,బాల్యము.

ద్వి. నాఁ డెల్ల నేలెడునాఁడు నాపిన్న,నాఁ
డొక్కనాఁ డేను నడుచేయిఁ బోయి,యరు
దైనవేఁటల నాసక్తిఁ బొంది. రం. రా.
అయో. ౧౨౩ పా. ౧౫౦.

ఉ. పిన్నటినాఁడు సత్కరుణఁ బిల్లలమఱ్ఱిమహా
ప్రధాని పెద్దన్న గురూత్తముండు తగ నక్ష
రశిక్షయు దైవమార్గసం,పన్నతయు న్వివేక
పరిపాటియునుం గృపసేసె...హర. పీఠి.
౧౨౯.

జః నాఁడిక.

నాఁపచేను. వి. దే. (నాము¹ + చేను.) నాము కలపొలము.

వ...నాఁపచేనికిం దలపడు నాఁబసరంబులపస
మూరుకొని మెక్కి యా మెక్కిన లెక్కిం
చి మిక్కిలిం జొక్కి పసుజక్కవపడంతులు
ను...బహు. ౩. ౬౦.

నాఁపతాయి. వి. (నాము¹ + తాయి.) నాము వలె నున్నగ నుండుతాయి. (విషశిల. దీనినిత్రొక్కినను ఆపోటు నొప్పి కలుగును అని శ. ర.)

(వ్యవ.)మాయరుఁగుమీఁద నాఁపతాయి పఱిచి
నాము.

నాక. స. క్రి. (√అను. అనుధాతువుయొక్క వ్యతిరేకక్త్వార్థకరూపము.) అనక.

చ. కొలఁది యెఱుంగ కిట్టిపలుకుల్ వలుకం
దగు నాక...భార. ఆది. ౯. ౨౦౩.

గీ...నలువపట్టి, యొండె నాక యొక్కింతసే
పూరకుండి. కాశీ. ౧. ౧౦౧.

నాకబలి. సం. వి. ఇ. పుం. నాగవల్లి, వివాహాంగముగ అయిదవనాఁడు చేయు[illegible] విశేషము.(నాగబలి=నాగపూజ. వివాహసంస్కారవిశేషము. ఆపస్తంబ. గృహ్యా. ౨. ౧౯ సూ. అని విల్యమ్సు.)

సీ. పొలుపు మీఱఁగ నాకబలికృత్యములు సల్పి
...కళా. ౮. ౭౩.

నాకము. సం. వి. అ. పుం. ౧. - అకము-దుఃఖము-లేనిది - స్వర్గము. ౨. ఆకాశము.

నాకవనిత. సం. వి. ఆ. స్త్రీ. దేవతాస్త్రీ; అప్సరస, అచ్చర.

నాకసదుఁడు. సం. వి. ద్. పుం. - స్వర్గము నివాసముగా కలవాఁడు - వేల్పు.

నాకి. సం. వి. న్. పుం. - స్వర్గము నివాసముగా కలవాఁడు - దేవత, వేల్పు.

నాకిని. సం. వి. ఈ. స్త్రీ. దేవతాస్త్రీ.

నాకు. స. క్రి. (త. నక్కు.) ౧. లేహనముచేయు, నాలుకతో రాఁచి లోఁగొను.

సీ. సనకాదిదివిజమస్కరిఫాలగోపిచందనపుండ్ర
వల్లికల్ నాకి నాకి. ఆము. ౧. ౪౧.

వ...బోరనన్ గాఱుధారాళరుధిరాసారపూ
రంబు నాకి నాకి...మనుచ. ౪. ౬౦. వే
మన. ౨. ౨౯౧.

౨. స్పృశించు, తాఁకు.

క...ధగధగ లర్చి, స్తంభ నింగులు నాకెడు,
నింగలములు నాల్గుదెసల నిడుకొని కడఁకన్.
మనుచ. ౬. ౨౧.

సీ. అరుణచోదితరథం బట్టిటుగాఁ బట్టి నలినా
ప్తుబింబంబు నాకి విడుచు. ఉ. రా. ౨. ౧౪౭.

సా: పులినాకి విడిచినట్లు.

గీ. నాకవల్లభ నీమీఁద నాఁటుకొన్న, హాని
కోపాగ్ని దివిజసంపదలమీఁదఁ, బోఁడు
నంతియ చాలు నీపుణ్యమునను, వేయు
కోటికిఁ బులినాకి విడిచినట్లు. వి. పు. ౧. ౧౯౬.
([illegible]పద తప్పినది అని భావము.)

(కాలకౌశికుఁడు.) ద్వి. పెడగొడ్డుఁ బులి నాకి వి
డిచిన ట్లుసఁ, జడిసి తొల్లిటితనజంజాట మె
ల్ల, నుడిగి...ద్వి. హరిశ్చ. ఉ. ౯౩౮ పం.
సా: అఱచేతిలో తేనె వేసికొని మోఁచేతివాఁక
నాకించినట్లు.

నాకుఁడు. సం. వి. అ. పుం. ౧. సూర్యుఁడు. ౨. కొడుకు, పుత్త్రుఁడు. (కే. ని.)

నాకము. స. క్రి. (√అను. అనుధాతువుయొక్క వ్యతిరేకప్రార్థనాద్యర్థకమధ్యమపురుషైకవచనరూపము.) అనకుము.

చ. అనుటయుఁ గంకుఁ డిట్లనియె నక్కడ
వచ్చి సుశర్మ యోడెఁ గావున నిటు వీరికిఁ
జయ మవుఁ బెఱ పేటికి నీకు నుత్తరుం,డని
నొకరుండ నాకుము బృహన్నల సారథి
గాన గెల్చు నయ్యనిమిషకోటికైన నతఁ
డద్భుతవిక్రమజృంభణంబునన్. భార. విరా.
౫. ౨౩౫.

నాకులము. సం. విణ. (అ. ఈ. అ.) నకుల సంబంధమైనది.

నాకులి. సం. వి. ఈ. స్త్రీ. ౧. సురస, సర్పాక్షి. ౨. యవతిక్త. ౩. శ్వేతకంటకారి, తెల్లవాఁకుడు.

వాకువు. సం. వి. ఉ. పుం. ౧. వల్మీకము, పుట్ట. ౨. పర్వతము, కొండ. ౩. వనస్పతి. (కే. ని.)

నాకేశుఁడు. సం. వి. అ. పుం. స్వర్గాధిపతి, ఇంద్రుఁడు. (ఇట్లే: నాకేశ్వరుఁడు మొ.)

నాకౌకసుఁడు. సం. వి. స. పుం - స్వర్గము నివాసముగా కలవాఁడు - దేవత, వేలుపు.

నాక్రము. సం. విణ. (అ.ఈ.అ.) నక్రసంబంధమైనది. వి. అ. పుం. మొసలిమాతినక్క.

నాక్షత్రము. సం. విణ. (అ. ఈ. అ.) నక్షత్రకాయథమైనది. వి. అ. న. ౧. నక్షత్రమానమున ఉదయాదిగ తిరుగునహోరాత్రము. ౨. అట్టి అహోరాత్రములు ముప్పది కలమాసము.

నాక్షత్రికము. సం. విణ. (అ. ఈ. అ.) నక్షత్రమువలన కల్గినది; నక్షత్రము నిమిత్తముగా కలది. వి. అ. పుం. చంద్రుఁ డశ్విన్యాదులందు చరించునియతవిధియేర్పఱచినముప్పదిదినములమాసభేదము.

నాగ. విణ. (సం. నాగః.) ౧. పూజ్యము. (చూ. నాగశెత్తము.) ౨. పెద్దది. (శ. ర.)
జ: నాగగన్నేరు, నాగకేసరము, మొ.

నాగఁడు. వి. (సం. నాగః.) శేషుఁడు. (శ. ర.) మొ.

నాగకందము. సం. వి. అ. పుం. హస్తికందము.

నాగకన్యక. సం. వి. ఆ. స్త్రీ. నాగజాతికన్య; సర్పజాతిస్త్రీ, భోగిని.

నాగకర్ణము. సం. వి. అ. పుం-ఏనుఁగుచెవివంటి ఆకులు కలది - ౧. ఏరండము, ఆముదపుచెట్టు. ౨. ఏనుఁగుచెవి.

నాగకింజల్కము. సం. వి. అ. పుం. నాగకేసరము.

నాగకుమారిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. గుడూచి, తిప్పతీఁగ. ౨. మంజిష్ఠ, మంజిడి.

నాగకేసరము. సం. వి. అ. పుం. పుష్పప్రధానమైనఒక మొక్క.

నాగకేసరులు. వి. బ. (సం. నాగకేసరాః.) ధాన్యవిశేషము.

సీ. నాగకేసరులు చెన్నంగులు కురువులు భోజనప్రియములు రాజనములు...శాలి. గీ. ధాన్య మెసఁగును...సాం. ని. మాన. ౫౨.

నాగగంధ. సం. వి. ఆ. స్త్రీ. సర్పాక్షి.

నాగగన్నేరు. వి. (√నాగ.) పెద్దగన్నేరు, ఒకజాతిగన్నేరు.

సీ...నాగగన్నేరులు మానాళ్లపాబగు. భల్లా. ౩. ౫. (శ. ర.)

నాగగర్భము. సం. వి. అ. న - సీసము గర్భమందు కలది - సిందూరము.

నాగచూడుఁడు. సం. వి. అ. పుం - పాములు తలయందు భూషణములుగా కలవాఁడు - శివుఁడు.

నాగచ్ఛత్ర. సం. వి. ఆ. స్త్రీ. గురుగు, శ్రీహస్తిని!.

నాగజము. సం. వి. అ. న - సీసమునుండి పుట్టునది - ౧. సిందూరము. ౨. వంగము, తగరము.

నాగజిహ్వా. సం. వి. ఆ. స్త్రీ - పామునాలుకవలె ఉండునది - శారిబ, మామెన!.

నాగజిహ్వక. సం. వి. ఆ. స్త్రీ - ఏనుఁగునాలుకవలె ఎఱ్ఱగా ఉండునది - మణిసిల.

నాగజీవనము. సం. వి. అ. న. వంగము, తగరము.

నాగజెముడు. వి. (√నాగ.) బొమ్మజెముడు, ఒకజాతిముండ్లచెట్టు.

నాగతుంబి. సం. వి. ఈ. స్త్రీ. భూతుంబి, సేలానుగు!.

నాగదంతము. సం. వి. అ. పుం. ౧. ఏనుఁగు దంతము. ౨. బట్టలు మున్నగునవి తగుల్చుకొనుటకై ఏనుఁగుదంతమువలెగోడకు అమర్చబడి కొయ్య, చిలుకకొయ్య.

నాగదంతి. సం. వి. ఈ. స్త్రీ. ౧. శ్రీహస్తిని, గురుగు!. ౨. కుంభము, ఏనుఁగుతుమ్మి!.

నాగదంతిక. సం. వి. ఆ. స్త్రీ. వృశ్చికాళి, తేలుమణి!.

నాగదమని. సం. వి. ఈ. స్త్రీ - సర్పములను అణఁచునది - ౧. ఈశ్వరి!. ౨. గొడ్డుఆఁగాఁకర!.

నాగదాళి. వి. (క. నాగదాళి.) ఒకజాతిముండ్లచెట్టు. (శ. ర.)

నాగద్రువు. సం. వి. ఉ. పుం. [illegible] జెముడు!.

నాగనక్షత్రము. సం. వి. అ. న - సర్పదేవతాకనక్షత్రము - ఆశ్లేషానక్షత్రము.

నాగనామము. సం. వి. న్. పుం. తులసి!.

నాగనాస. సం. వి. ఆ. స్త్రీ. ఏనుఁగుతొండము.

నాగనిర్వ్యూహము. సం. వి. అ. పుం. నాగదంతము, ఏనుఁగుదంతమువలె గోడకు అమర్చిన కొయ్య; చిలుకకొయ్య.

నాగనేరెడు. వి. (√నాగ.) పెద్దనేరెడు, ఒకజాతినేరేడు!. (శ. ర.)

నాగప=నాగప్ప, నాప. వి. నాగవల్లి. (చూ. నాగపసాని.)

జ: నాగపసాని.

నాగపంచమి సం. వి. ఈ. స్త్రీ. ౧. శ్రావణశుక్లపంచమి. ౨. (దేవీపురాణానుసారముగ) ఆషాఢకృష్ణపంచమి.

నాగపడగలదండ. వి. (నాగ + పడగలు + దండ.) స్త్రీకంఠభూషావిశేషము.

ద్వి. భాసురం బగునాగపడగలదండ, యాసలఁ
జేరె నయ్యతివ నీదండ. ద్వి. భాగ. ౧౦. (శ. ర.)

నాగపడగలు=నాగుపడిగప్రోగులు, నాగులపడగలు. వి. బ. (నాగ + పడగలు.) పాముపడగలవలె నుండుకర్ణభూషావిశేషము. (శ. ర.)

నాగపడిగకోల=నాగబెత్తము. వి. (నాగ + పడిగ + కోల.) పాముపడగవంటిపడగకలబెత్తము.

సీ. ఎడమచేఁ బళ్లిక నిడినబండా రన్యపాణిఁ
బట్టిననాగపడిగకోల. శుక. ౨. ౪౨౫.

నాగపత్త్ర సం. వి. ఆ. స్త్రీ. నాగదమని, ఈశ్వరి!.

నేయు

నాగపదము. సం. వి. అ. పుం. ౧. ర.౧౫౬. శేషము. ౨. (నాగముయొక్క పాదము.)

నాగపసాని= నాగమసాని. (√నాగప. శ. ర.)

నాగపాశకము. సం. వి. అ. పుం. రతిబంధవిశేషము.

నాగపాశము. సం. వి. అ. పుం. ౧. పామువలె చుట్టుకొనెడిఅస్త్రవిశేషము. ౨. పాశము, వరుణుని ప్రధానాస్త్రము.

నాగపురము. సం. వి. అ. న. ౧.(కౌరవనివాసమగు) హస్తిపురము. ౨. పాతాళము. ౩. భరతఖండమున మధ్యరాష్ట్రమం దున్నయొక ప్రసిద్ధపట్టనము.

నాగపుష్పము. సం. వి. అ. పుం - ఏనుఁగుమదమువంటివాసన కలపువ్వులు కలది-౧. పున్నాగము, పొన్న🌳. ౨. చంపకము, సంపెఁగ🌳. ౩. నాగకేసరము🌳.

నాగపుష్పి. సం. వి. ఈ. స్త్రీ. నాగదమని, ఈశ్వరి 🌳.

నాగపుష్పిక. సం. వి. ఆ. స్త్రీ. స్వర్ణయూథిక, పచ్చపూలగోరంట 🌳.

నాగపెంజెర. వి. (నాగ + పెంజెర.) ఒకజాతిపెంజెర, సర్పజాతివిశేషము.

సీ. ప్రల్లదంబునఁ ద్రుళ్లుసల్లనాగులు నాగపెంజెరలును బొట్టపెంజెరలును. ద్వా. ౭.౧౦౦.

నాగప్ప= నాగప, నాప. (చూ. నాగప్పసాని.) జః నాగప్పసాని.

నాగప్పసాని= నాగమసాని. వి. (నాగప్ప + సాని. క. నాగమసాని.) నాకబలిచిరంటి, నాగవల్లి వడపెడుముత్తైదువ.

సీ. నాగప్పసాని నా నాపసాని యనంగ నాకబలిచిరంటినామ మెసఁగు. ఆం. భా. ౨. ౧౦౭.

నాగఫలము. సం. వి. అ. పుం - పాములవంటి కాయలు కల్గది - పటోలము, పొట్ల🌳.

నాగబంధము. సం. వి. అ. పుం. ౧. అభినయహస్తవిశేషము. ౨. చిత్రకవిత్వమందలి సర్పాకారబంధము. ౩. మల్లబంధవిశేషము.

వ... రాముబాణంబును నాగబంధంబును తోలకరిమెఱపును...మల్లుప్ర. ౩. ౬౯.

౪. వస్త్రవిశేషము.

వ...నాగబంధంబులు బూజాబంధంబులును... అనుపేళ్లుగలపట్టంబులు గట్టుకొని...ద్వా. ౩. ౨౦౬.

నాగబంధువు. సం. వి. ఉ. పుం - ఏనుఁగులు రావిరొట్టను సంతోషముతో తినును గాన ఏనుఁగులకు ఇది బంధువువంటిది- రావిచెట్టు.

నాగబల. సం. వి. ఆ. స్త్రీ. బీఱ🌳.

నాగబలాకార. సం= నాగబల.

నాగబెత్తము= నాగపడిగకోల. వి. (నాగ + బెత్తము.) యోగవేత్రము, పొన్న వేసినమంత్రపూత మైనచిన్న పేము.

క. జననాథ యేమి చెప్పుదుఁ, గనలుచు నవ్వగుఁదపసి కటము లదరఁగాఁ, దనచేతినాగబెత్తముఁ, గొని పసరముఁ గొట్టినట్టు గొట్టె నదయుఁడై. మనుచ. ౪. ౭౫.

గీ. భసితభస్త్రిక పులితోలుపచ్చడంబు, నాగబెత్తము దంతప్రయోగవాగ, లమరఁ జెట్టన డిగినటు లవనినాథుఁ, జేర వఱదెంచె నొకమహాసిద్ధుఁ డపుడు. వేం. పంచ. ౪. ౧౦౧. కళా. ౨. ౪౭.

నాగభగిని. సం. వి. ఈ. స్త్రీ. వాసుకిభగిని, జరత్కారువు.

నాగభూషణుఁడు. సం. వి. అ. పుం - సర్పములు అలంకారముగా కలవాఁడు-శివుఁడు.

నాగమండలికుఁడు. సం. వి. అ. పుం. పాములవాఁడు.

నాగమల్లము. సం. వి. అ. పుం - ఏనుఁగులలో మల్లునివంటిది-ఐరావతము.

నాగమల్లె. వి. (క. నాగమల్లిగె.) ఒకజాతిమల్లె, అష్టపత్త్రిక†.

సీ. నాగమల్లె యనంగ నాగమల్లిక మీఱు ... ఆం. భా. ౨. ౫౨.

(బ.) ధాన్యవిశేషము.

సీ. మంచిగండ్రలు నాగమల్లెలు తీఁగెమల్లెలు కృష్ణనీలాలు వెలువడాలు. గీ. అది యగు పేర్ల గలుగువ డ్లతనియింటు, నుండు శతకోటిపుట్లు లొక్కొక్కదినుసు. హంస. ౪. ౧౨౮.

వ... సీతాభోగాలు గౌరీకుంకుమలు నాగమల్లెలు... ప్రబంధ. ౧౧౨.

నాగమసాని= నాగపసాని; నాగప్పసాని. వి. (నాగమ + సాని.) నాకబలిచిరంటి.

మ. నరలం గూర్చినకొప్పుతోఁ బసుపుమిన్నల్
జేటుసెమ్మోముతో, గరిమన్ నాగమసాని
ప్రోలు దిరుగంగా అంతుగై తూర్యముల్,
మొరయంగాఁ గడు నొప్పె నాకబలి ...
వేం. పంచ. ౪. ౩౭౦.

నాగమాత. సం. వి. ఋ. స్త్రీ. ౧. సర్పమాత, కద్రువ. ౨ - ఏనుఁగులను తల్లివలె అలంకరించునది - మణిశిల.

నాగమారము. సం. వి. అ. పుం- ఏనుఁగులను చంపునది - భృంగరాజము, గుంటకలగర†.

నాగము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. కొండలకు సంబంధించినది. ౨. క్రూరమైనది. ౩. (సమాసమం దుత్తరపద మైనపుడు) శ్రేష్ఠుఁడు. (ఉదా: పున్నాగము,పున్నాగుఁడు మొ.) ౪.ఏనుఁగువలె స్థూల మైనది. (అ. ఆ. అ.) పామువలె పొడుగైనది. వి. అ. పుం. _అగము-పోవనిది-కానిది-౧. పాము, త్రాఁచు. ౨. పాతాళమున వసించునది సర్పజాతివిశేషము. (అష్టనాగములు:-అనంతుఁడు, వాసుకి,తక్షకుఁడు, శంఖపాలుఁడు, కుళికుఁడు, పద్ముఁడు, మహాపద్ముఁడు, కర్కోటకుఁడు.) ౩.గజము, ఏనుఁగు.౪. కొండ. ౫. మేఘము. ౬.నాగదంతము,చిలుకకొయ్య. ౭. తములపాకు తీఁగ,తాంబూలి†. ౮. దేహమందలిఉపవాయువులలో వాగ్ద్వారమందుండుఉపవాయువు. ౯. గ్రహము. ౧౦. నాగకేసరము†. ౧౧. పున్నాగము, పొన్న†. ౧౨. ముస్తె†. ౧౩. దేశభేదము. ౧౪. జలజంతువిశేషము. (వై. ని.) న. ౧. తగరము. ౨. సీసము. ౩. (జ్యోతి.)ఒకానొకకరణము. (దీనికి నాగవమని వాడుక.) ౪. ఆశ్లేషానక్షత్రము.

నాగముస్తె. వి. భద్రముస్తకము†. (శ.ర.)

నాగయష్టి. సం. వి. ఇ. స్త్రీ. ౧. ఉలిమిరిలో నగుకఱ్ఱలతో చేసి తటాకాదులయందు అనంత వాసుక్యాదినాగులలో నొకనికి అధిష్ఠానముగా నాఁటిన స్తంభవిశేషము. ౨. క్రొత్తగా త్రవ్విన చెఱువు లోనగువానియందు నీటిలోఁతు తెలియుటకై నాఁటినకొలత స్తంభము. ౩. నేలతో లఁచుకఱ్ఱ.

నాగరంగము. సం. వి. అ. పుం. నారంగము, నారింజ†.

నాగరకుఁడు. సం. విణ. (అ. రికా. అ.) ౧. నగరమందు పుట్టినవాఁడు. ౨. ప్రవీణుఁడు, నేర్పరి. ౩.నగరదురభ్యాసములు అలవడ్డవాఁడు. ౪. దొంగ. ౫. శిల్పి.

నాగరక్తము. సం. వి. అ. న. సిందూరము.

నాగరఘనము. సం. వి. అ. పుం. నాగముస్తె†.

నాగరము. వి. (క. నాగరు.) స్త్రీశిరోభూషావిశేషము.

[illegible] పిల్లకు నాగరము చేయించితిని.

నాగరము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. నగరమున పుట్టినది. ౨. నగరమున ఉన్నది. ౩. నగరమునకు సంబంధించినది. వి. అ. పుం. ౧. (జ్యోతి.) పౌరము అను గ్రహయుద్ధవిశేషము. ౨. నారింజచెట్టు. ౩. కపటము, మోసము. ౪. దేశభేదము. ౫. గోరంటచెట్టు. న. ౧. సొంటి. ౨. ఒకజాతిముస్తెచెట్టు. ౩. ఒకానొకలిపి. ౪. రతిబంధవిశేషము.

నాగరముస్త. సం. వి. ఆ. స్త్రీ. నాగముస్తెచెట్టు.

నాగరి. సం. వి. ఈ. స్త్రీ. ౧. లిపివిశేషము, దేవనాగరి. ౨. పట్టనవాసపుస్త్రీ. ౩. స్నుహి, జెముడుచెట్టు.

నాగరికము. సం. వి. అ. న. నగరమునుండి వచ్చుసుంకము.

నాగరికుఁడు. సం. విణ. (అ. ఈ. ఆ.) ౧. నగరరక్షణమందు నియుక్తుఁడు. ౨. నగరము రక్షించువాఁడు.

నాగరుఁడు. సం. వి. అ. పుం. ౧. నగరవాసి, పౌరుఁడు. ౨. దేవరుఁడు, మగనిసోదరుఁడు. (వాచ.)

నాగరుకము. సం. వి. అ. పుం. నాగరంగము, నారింజచెట్టు.

నాగరేణువు. సం. వి. ఉ. పుం. సిందూరము.

నాగరేయకము. సం. విణ. (అ. ఈ. అ.) నగరియందు పుట్టినది. ౨. నగరియం దున్నది.

నాగరోత్థ. సం. వి. ఆ. స్త్రీ. నాగముస్తెచెట్టు.

నాగర్యము. సం. వి. అ. న. నాగరకత, వైదగ్ధ్యము. (వాచ.)

నాగలత. సం. వి. ఆ. స్త్రీ. ౧. మగగుఱి. (త్రి. ని.) ౨. తమలపాకుతీఁగ, నాగవల్లి. (వాచ.)

నాగలోకము. సం. వి. అ. పుం. పాతాళము.

నాగవ(ప)డిగెలు= నాగపడిగెలు. వి. బ. కన్నె భూషావిశేషము.

సీ. మొగపాటియుత్తె మంచినాగపడిగెలు బిగు
కొప్పుఁ గొండిగెఁబిళ్లచెప్పు. హ. శాంక... రా.
వి. ౨. ౪౪.

నాగవల్లరి. సం=నాగవల్లి.

నాగవల్లి(లి)= నాగవ్రేలిమి. వి. (సం. నాగబలిః. ప్రా. నాగవెల్లీ. క. నాగవలి.) పెండ్లిలో కడపటినాఁడు చేయుసంస్కారవిశేషము. (దీనిని కొందఱు పెండ్లినాలవనాఁడును కొందఱు ఆయిదవనాఁడును జరిగింతురు.)

గీ. అట్లు వైవాహికార్హకృత్యములు వెలసి,
నాలుగవనాఁడు సకలబాంధవులుఁ జెలఁగ,
నరవరాగ్రణి లోచనానంద మొదవ, నాగ
వల్లి యొనర్చుటకై గుతించ. రాజ. చ.
౩. ౧౭౪.

క. తగఁ బ్రాకెనయును దీఱిచి, నగవులపను లైన
వెనుక నాలవఁనాఁ డొప్పుగ నాగవల్లి సేయఁ
గఁ, బగడపుటుప్పరిగలోనఁ బడఁతుక తె
ల్లఁ. యయా. ౪. ౧౧౪. రా. వి. ౫. ౭౦.

ఆ. అటుల దినచతుష్టయం బైన యంత నా,
గవలియును నొనర్చె క్ష్మావరుండు. ఇఁదు.
౬. ౬౬.

క. విలసితబహువైభవముల, నలరుచు నాగవలిఁ
జేసి యఖిలార్థిజనంబులకు వరహాలు మా
ర్ప్రుచ్చలవిడి పచ్చడము లిచ్చె జనవరుఁ డం
తఁ. కృష్ణ. ౪. ౧౨౯.

సీ. వడుగు పెండ్లిండ్లలోపలఁ ద్వితీయదినంబు
ప్రాక్కన్న యనఁగను బరఁగుచుండు, నాఁటి
కిని శేషా యగుచు నంత్యదినంబు లప్రమగం
బవలి నాగవలి యనఁగ. ఆం. భా. ౨. ౧౬౭.

నాగవలిలోపలనిష్ఠురము = పెండ్లి యంతియు నైనపిమ్మట నాగవల్లినాఁడు పెండ్లివారి కొండొరుల నొకరి నొకరు మాటలాడుట. (పని తెలువేతిన

http://telugulthesis.com

తర్వాత ఒండొరులు కలహించుటవలన మనస్సులు చెడుటయే కాని కలపివచ్చునది లేదు అని భావము.)

ఉ. మాలిమి లేదు గాన ననుమానము నామదిఁ
దోఁచె నప్పుడే, బాలిక సేవసేయఁ బనుపన్
వల దంటిని గాదె దాని క్షేమీలువు కల్గు మేన
మఱఁ దింతయు యాతఁడు నైన దైన ద్వేలోలత
నింక నాగవలిలోపల నిష్ఠుర మేల పల్కెఁగన్.
విజ. వి. ౩. ౧౪౦.

ఇట్లే : నాగవల్లినిష్ఠురము.

(వ్యవ.) ఎంతజాగ్రత్తగా నున్నను మాయింటు పెండ్లిలో నాగవల్లినిష్ఠురము తప్పినదికాదు.

నాగవల్లి. సం. వి. ఈ. స్త్రీ. తాంబూలి, తమలపాకుతీఁగ.

నాగవారికము. సం. వి. అ. పుం. ౧ - ఏనుఁగులను వారించునది - రాజకుంజరము, పట్టపుటేనుఁగు. ౨. ఏనుఁగుగుంపులో పెద్దయేనుఁగు. ౩-పాములను వారించునది-నెమిలి.

నాగవారికుఁడు. సం. వి. అ. పుం. ౧ - ఏనుఁగులను వారించువాఁడు- హస్తిపాలకుఁడు, మావటివాఁడు. ౨- పాములను వారించువాఁడు-గరుడుఁడు. ౩.గణస్థుఁడు, ముఖ్యసభ్యుఁడు.(వై.ని.)

నాగవాసమ(పుట)లరుఁబోఁడి. వి. (నాగవాసము² + అలరుఁబోఁడి.) వారాంగన, వేశ్య.

ఆ. కలితభోగవతులు ఘనభుజంగాన్వితరతులు
కంచుకాభిరామ్యయుతలు, సగుట నాగవా
సమలరుఁబోఁడులు నాగవాసయువతులట్ల
వఱలి రచట. ఇందు. ౧. ౧౫౫.

(అయోధ్యాపురము.)వ...రత్నస్యందనద్వారంబుల నమరాగంబోవరం గూర్చుండి లీలార్థంబుగ నాగవాసపుటలరుఁ బోఁడు లమరాగంబులు చిగిరించినతదీయ స్తంభములఁ గలచిగురుటాకు లన ... ఒప్పుచుండు. ఇందు. ౧. ౧౫౪.

నాగవాసము¹. వి. ౧. ఘంటాప్రతీకము, గంటలోనిచీల.

సీ. నాగవాస మన ఘంటాప్రతీకమునకు వేశ్య
లకును బేరు విశ్వనాథ.ఆం.సం.నానా. ౨౮.

౨. గొండ్లెము మొ. వానిని తగిలించుటకు ద్వారబంధము మొ. వానికి రెండుకొనలు వంచి బిగించినయినుపకమ్మి.

చ. కులుకుమెఱుంగుఁగెంపుతటిగోళ్ల నమర్చిన
నాగవాసపుం,గొలుకుల జాళువాగొలుసుగో
ళ్లఁ దగుల్కొని వ్రేలుపచ్చతా,చిలుకల
తూఁగుమంచమున శ్రీరమణుండు వసించున
త్తఱిన్. చంద్ర. ౧. ౯౧.

(వ్యవ.) ద్వారబంధమునకు నాగవాసము విఱిగిపోయినది.

నాగవాసము². వి. ౧. వేశ్యాసమూహము.

సీ. ననుపుకాఁడై వేల్పునాగవాసముఁ గూడి
మహిమ గోల్పడియె నే మాందకర్ణి.మనుచ.
౨. ౭౩. ఆం. సం. నానా. ౨౮.

౨. భోగముమేళము.

క. ... పురముకై సేసి ప్రజల్తో నరుగ నా
గవాసముతో నెదురుగ నేఁగి రంత తూ
ర్యము లులియన్. అము. ౮. ౩౮.

ఆ. నాగవాస మనఁగ నామ వకా వేశ్యాజనంబు
మేళమునకు నంబికేశ. ఆం. సం. మాన. ౭.
ఆం. భా. ౧. ౧౩౦. హంస. ౧. ౬౪.

జః నాగవాసమలరుఁబోఁడి.

నాగవాసము. సం. వి. అ. పుం. నాగలోకము.

నాగవీథి. సం. వి. ఈ. స్త్రీ. ఆకాశమండలమందు ఉత్తరదిక్కున అశ్విని భరణి కృత్తిక యను మూఁడునక్షత్రములు కలఆకాశవీథిభాగము. (చూ. ఐరావతము.)

నాగవ్రేలిమి= నాగవల్లి.

[illegible] వి ప్రజ్ఞానాలు విధానాలు

భోజనాలును మేలిక,వ్రేలిమి గలుగఁగ ము
దముల,వ్రేలి మిగుల నవల నాగవ్రేలి మె
సర్పక. ముకుంద. ౩. ౨౯౬.

నాగశుండి. సం. వి. ఈ. స్త్రీ. కోలదోస†.

నాగసంభవము. సం. వి. అ. న - సీసమువలన కలిగినది- సిందూరము.

ఇట్లే: నాగసంభూతము.

నాగసరము. వి. (సం. నాగస్వరః. ప్రా. నాగసరో.) ౧. పాములవాఁడూఁదెడిబుఱ్ఱ.

గీ. నాగసింధుప్రభేదనానావరాటు,రాగగంధర్వ
లహరికారంభణముల, మిహిపదంబుగఁ బా
ములమెంగఁ డూఁదె, భోగిరాజులు నర్తింప
నాగసరము. క్రీడా. ౨౨౪.

౨. పాములకుఆనందము కలిగించుస్వరవిశేషము.

గీ...ఆలకించి చనియె, నాగసరములమ్రోఁత య
న్నాగరికుఁడు. క్రీడా. ౨౧౯.

సీ...నాగస్వరం బగు నాగసర మన... ఆం.
భా. ౧. ౧౨౯.

౩. సన్నాయి.

క. సంగీతపు మేళపుజత, సంగతితాళములు నా
గసరములు ఢక్కీల్, చెంగులు ముఖవీణి
యలు న్యపాంగము తప్పెటలు గజ్జె లందుక
చేరక. ప్రబంధ. ౯౩.

క. అంతట నాగసరంబుల, నింతులు తానములు
మిగుల హెచ్చించుచు సా,మంతముపరవక
బువులు వ్వసంతము లోనుగనుఁ గొనుచుఁ
జనుదే మతియుక. యయా. ౪. ౧౫౭.

నాగసాహ్వయము. సం. వి. అ. న - ఏనుఁగుతో సమాన మగుపేరు కలది- కౌరవవాసస్థాన మగుహస్తిపురము. (వాచ.)

నాగసుగంధ. సం.వి.ఆ.స్త్రీ.నాకులి,సర్పాక్షి†.

నాగస్తోకము. సం. వి. అ. న - సర్పవిషలేశము కలది - వత్సనాభము, వసనాభి†.

నాగస్ఫోత. సం. వి. ఆ. స్త్రీ. నేపాళము, దంతి†.

నాగస్వరము. సం. వి. అ. పుం. ౧. పాములకు ఆనందమును కలుగఁజేయుగానవిశేషము. ౨. పాములవాఁడూఁదెడిబుఱ్ఱ.

క. నాగస్వరసుషిరసర,స్వానకరాళ్యాదివివిధ
నానారాగ,ప్రాగల్భ్య ప్రకటఫణా,భోగము
లై యాడఁజొచ్చె భోగీంద్రంబుల్. క్రీడా.
౨౨౦.

నాగహంత్రి. సం. వి. ఈ. స్త్రీ - సర్పవిషమును పోఁగొట్టునది - వంధ్యాకర్కోటి, గొడ్డు ఆఁగాఁకర†.

నాగహనువు. సం. వి. ఉ. పుం. నఖ మనుగంధద్రవ్యము†.

నాగాంచల. సం. వి. ఆ. స్త్రీ=నాగయష్టి.

నాగాంజన. సం. వి. ఆ. స్త్రీ. ౧=నాగయష్టి. ౨. హస్తిని, ఆఁడేనుఁగు.

నాగాంతకము. సం. వి. అ. పుం. - పాములను చంపునది - ౧. గరుడపక్షి. ౨. నెమిలి. ౩ - ఏనుఁగులను చంపునది - సింహము.

నాగాఖ్యము. సం. వి. అ. పుం. నాగకేసరము†. (త్రి.ని.)

నాగారి. సం. వి. ఇ. పుం - పాములకు శత్రువు- ౧. గరుడపక్షి. ౨. నెమిలి. ౩ - ఏనుఁగులకు శత్రువు-సింహము. (ఇట్లే: నాగారాతి మొ.)

నాగాశనము. సం. వి. అ. పుం - పాములను తినునది - ౧. గరుడపక్షి. ౨. నెమిలి.

నాగి. సం. విశే. (న్. నీ. న్.) పాములు కలది. (పుట్టు. మొ.) వి. ఈ. స్త్రీ. ౧. ఆఁడుపాము. ౨. ఆఁడేనుఁగు. ౩. పాతాళలోకము. (వై. ని.) న్. పుం. పాములుఆభరణముగాకలవాఁడు, శివుఁడు.

నాగిని. వి. (సం. నాకినీ.) లోకాంతరగత దై

దేవత యైనముత్తైదువ. (శ. ర.)

నాగిని. సం. వి. ఈ. స్త్రీ. ౧. గొల్లజిడ్డు.

గీ...నాగినియగు,గొల్లజిడ్డ...ఆం.భా.౨.౬౬.

౨. నాఁగురు, నాపురు.

గీ...నాగిని నాపుర నాఁగు రనఁగ.ఆం.భా.౨.౬౨. (ఈపదము సం. ని. లలో కన్పడలేదు.)

నాగు(వు). వి. (సం. నాగ.) పాము.

గీ. నాగముల పేరు వెలయును నాగు లనఁగ. ఆం. భా. ౧. ౧౪౬.

ఆ. నంది యెక్కు గిత్త నాగులు సొమ్ములు,చేఁదు మెడను బునుకచేరు బూది,నుదుట సరలు గొన్న రుదురాక లెదఁ గల్గు,నయ్యయొరపు దెలుప నలవి యగునె. చెన్న. ౩. ౩౯.

చ. తలఁ బ్రతిబింబభానుమణిఁ దాల్చి విహార వనాంతరంబునన్, మలఁగి మలంగి పెంజిలుమునాగువుభంగి...నైష. ౮. ౧౫౪.

గీ. కుబుస మూడ్చెడి మేటినాగువునుబోలె. భీమ. ౫. ౮౦.

జః నాఁగుఁబాము, నాగుపడిగెప్రోగులు, నాగులచవుతి, నాగులపడగలు.

నాఁగుఁబాము. వి. (నాగు+పాము.) నాగము, త్రాఁచు.

గీ. కినుక నిగుడంగ నొడుపు దప్పినపిసాళి, నాఁగుఁబామును బోలుచు నవుడుగఱచి. ఆచ్చ. రా. సుం. ౫౫.

గీ...నాఁగుఁబా మనఁ ద్రాఁచన ఫణి దనర్చు. ఆం. భా. ౧. ౧౪౮.

నాగుపడిగెప్రోగులు= నాగపడగలు. వి. బ. (√నాగు.) పాముపడగపోలికి కలకర్ణాభరణ విశేషము.

గీ ... చెవులనాగు,పడిగెప్రోగులు మెలిగొన్న పచ్చడములు, నమర గుమిగూడి జాలరు లరుగుదెంచి, రలరుమొగములతోఁ బ్రాటి కలలుగొనుచు. వేం. పంచ.

నాగులచేవృతి. వి. (√నాగు.) నాగచతుర్థి. (వ్యవ.) నాగులచవుతినాఁడు పుట్టలో పాలు పోయుదురు.

నాగులపడగలు=నాగపడగలు.

చ...వెన్నునం,దొలకెడు నెత్తిజుట్టు తెలిదుప్పటి వీనుల మానికంపు నా,గులపడగల్ రహిం దగ నొకం డగునొంటరిబోయఁ డుద్ధతిన్. కువల. ౪. ౨౦౨.

నాగేంద్రము. సం. వి. అ. పుం. ౧. సర్పరాజము. ౨. శేషాహి. ౩. గజశ్రేష్ఠము. ౪. ఐరావతము.

నాగోదము. సం. వి. అ. న. ఉదరత్రాణము.

నాగోదరము. సం. వి. అ. న. ౧. ఉదరత్రాణము. ౨. గర్భిణి యొక్క గర్భోపద్రవభేదము,

నాగోదరి. సం. వి. ఈ. స్త్రీ. ఉదరత్రాణము. పొట్టకు తొడుగుకొనుకవచము.

నాచి. వి. (త. నాచ్చి.) స్త్రీ. (ఏకవీర.) గీ. కలికి పల్లిక దేబెలఁ గన్నతల్లి,వాసికెక్కినయట్టిపోలాసయిల్లు, చక్కమెప్పులమాహురమ్మక్క నాచి. క్రీడా. ౧౨౯.

నాట. సం. వి. అ. పుం. రాగవిశేషము.

శా. వాలారుంగొనగోళ్ల నీ వలసతన్ వాయించుచో నాటకున్,మేళం బైనవిపంచి నిన్న మొదలున్ నీ వంటమిం జేసి యా,యాలాపంబె యవేళఁ బల్కెడుఁ బ్రభాతాయాత వాతాహతా,లోలతంత్రుల మేళవింపఁగ దవే లోలాక్షి దేశాక్షికిన్. మనుచ. ౩. ౫౮.

సీ...శంక,రాభరణము మేఘరంజి తోడి వరాళి నాదనామక్రియ నాట...హంస. ౫. ౧౨౪.

ఉ...తుంబురుండు తా,గౌళ వరాళి నాటలను గాయనరూఢికి నాఁటి చూపినన్. శ్రీరం. [illegible] ౧౫౩.

http://telugudthesis.com

నాటకము. సం. వి. అ. న. ౧. శృంగారవీరరసములలో నొకరసము ప్రధానముగా నుండి ప్రఖ్యాతచరిత్రమును తెలుపుచు అయిదు మొదలు పదివఱకు అంకము లుండుదృశ్యప్రబంధము.

౨. నర్తనము.

దండకము... గోవర్ధనక్షోణిభృత్కందరక్షోణిఁ గ్రీడించువిన్నాణి వెన్నాటకం బైనక్రాల్గన్నులన్ గల్గుపెన్దళ్కులన్ సల్గడన్ జెల్వుమైమోముజాబిల్లి శోభిల్ల... పాండు. ౪. ౭౮.

౩. చరిత్రము.

గీ. పుండరీకాక్షునకు శూలి పూజ లిచ్చె, సంయములు చూడ బదరికాశ్రమమునందు, నాఁగ విందు మయ్యెరుపురనాటకంబుఁ, జెప్పి చెవులకుఁ బండువు సేయు మనఘ. ఉ. హరి. ౨. ౭౦.

౪. కపటోపాయము.

ఉ. నా మొగమోటకై వలనినాటకముల్ ఘటియించి రుక్మిణీ, కామినిమీఁదటం గలుగు గౌరవమున్ గృపయున్ బ్రియంబుఁ దా, నేమియుఁ గాననీక యిట నిన్నిదినంబులు సన్నఁ దేల్చె... పారి. ౧. ౪౯.

(వ్యవ.) నీనాటకములు నాదగ్గఱ సాఁగవు.

నాటకీయము. సం. విణ. (అ. ఆ. అ.) నాటకసంబంధమైనది.

నాటకుఁడు. సం. విణ. (అ.టికా.అ.) నటుఁడు, ఆటకాఁడు.

నాటనము. సం. వి. అ. న. ౧. నటింపఁజేయుట.

౨. నటనము.

సీ. శ్రీకరోదయవధూలోకాననప్రభా నాటితబహుచంద్రనాటనంబు. గీ. దీపితం బగుశ్రీకాశికాపురంబు. పాండు. [illegible]

నాటము. సం. వి. అ. పుం. ౧. నృత్యము. ౨. కర్ణాటదేశము. (వాచ.)

నాటామ్రము. సం. వి. అ. పుం. - నటులకు ప్రియమైనరసము కలది - కరబూజా[illegible].

నాటారుఁడు. సం. వి. అ. పుం. నటీయొక్కకొడుకు. (కల్ప.)

నాటి. సం. విణ. (న. నీ. న.) నటించువాఁడు, నర్తనము చేయువాఁడు.

నాటిక. సం. వి. ఆ. స్త్రీ. ఉపరూపకము లనెడి దృశ్యకావ్యములలో నొకటి. (ఇది నాలు గంకములు కలిగి స్త్రీపాత్రబహుళముగా నుండును. ఇందలికథ కల్పితమై యుండవలెను. నాయకుఁడు ధీరలలితుఁ డగురాజు. నాయిక అంతఃపురసంబంధగాని సంగీతవ్యాపృతగాని అయి నవానురాగ యగురాజకన్యక. ప్రౌఢయు నృపవంశమందు పుట్టినదియు నగుపెద్దభార్య యుండవలెను. ఇందు వృత్తి కైశికి.)

నాటితము. సం. విణ. (అ. ఆ. అ.) కృతాభినయము, అభినయింపఁబడినది; అనుకరింపఁబడినది.

నాటేయుఁడు. సం=నాటారుఁడు.

నాట్య(ము.) వి. మల్లవిద్యాసంబంధమగుపదునాల్గువిసరులలో నొకటి.

వ...దథ ధారు ధాణు అంత్రటీక టీక ఉద్దడ నాట్య దారుధాణు దారుకపాలు... మల్లపు. ౩. ౬౯.

వ...అంత్రటీక టీక నాట్యము... మొదలగు పదునాలుగువిసరులు... ప్రబంధ. ౮౫.

నాట్యధర్మిక. సం. వి. ఆ. స్త్రీ. నాట్యవిధుల తెలుపువిద్య.

నాట్యప్రముకము. సం. వి. అ. న. తూఁడు

http://telugutthesis.com

పాళ్లు కుంకుమపువ్వు కలపినగంధపొడి, ఒకదినుసుబుక్కా.

నాట్యభాష. సం. వి. ఆ. స్త్రీ. నాట్యమందాయాపాత్రములకు తగునట్లు ప్రయోగించుభాష.

నాట్యము. సం. వి. అ. న. -నటునికృత్యము - ౧. నృత్తము. ౨. నృత్తగీతవాద్యాత్మక మగులాస్యము, తౌర్యత్రికము. ౩. నాటకాదిదశరూపకాభినయము.

నాట్యరాసకము. సం. వి. అ. న. రూపకభేదము, దృశ్యకావ్యవిశేషము.(దీనికి అంక మొక్కటియే. నాయకుఁడు ధీరోదాత్తుఁడు. పీఠమర్దుఁడుపనాయకుఁడు. హాస్యరసము అంగి. శృంగారము అంగము. నాయిక వాసకసజ్జిక. వాచ.)

నాట్యాంగము. సం. వి. అ. న. నాట్యముయొక్క అంగము. (ఇది "గేయపదము, స్థితపాద్యము, ఆసీనము, పుష్పగండిక, ప్రచ్ఛేదనము, త్రిగూఢము, సైంధవము, ద్విగూఢకము, ఉత్తమోత్తమకము, ఉక్తప్రత్యుక్తము" అని పదివిధములు.)

నాట్యాలంకారము. సం. వి. అ. పుం. ౧. నాట్యమునకు అలంకారము, ఆశీస్సు ఆక్రందము కపటము క్షమ గర్వము ఉద్యమము పశ్చాత్తాపము మొద లగుముప్పదియాఱింటిలో నొకటి.

నాట్యోక్తి. సం. వి. ఇ. స్త్రీ. నాట్యమందలి పరిభాష, నాటకపరిభాష.

నాడము. సం=నాళము.

నాడా. వి. (హిం. నాడా.)నూలు మొదలగువానితో నేసినపట్టె.

వ...అల్లనఁ గనుపట్టుపెనుపట్టునాడాలబిగిని దగినవిగవిగనిజిగి... మల్లుపు. ౪. ౬౭.

నాడి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. ౧. నాళము, కాఁడ. ౨. బోలుగా నుండుకాఁడ. (తామరలోనగువాని) కాఁడ. ౩. (ఆకులోనగువాని) ఈనె. ౪. శరీరమందలిబోలునరము, రక్తనాళము. ౫. క్రోవి, గొట్టము. ౬. నారికుఱుపు. ౭. గడియకాలము. ౮. గండదూర్వ, ఒకజాతిగఱిక†. ౯. కుహకచర్య, మోసకానినడక, మాయ. ౧౦. వాతపిత్తశ్లేష్మనాడులలో నొకటి. ౧౧. (జ్యోతి.) వధూవరులపొంతనములు చూచుటకై నక్షత్రవిశేషములతో నాడ్యాకారముగా గీసినరేఖ. ౧౨. (యోగ.) ఇడ, పింగళ, సుషుమ్న అను మూఁడునాడులలో నొకటి.

నాడింధమము. సం. విశే. (అ. ఆ. అ.) నాడులను చలింపఁజేయునది; శ్వాసమును అధికముగా కలిగించునది. (భయాది.)

నాడింధముఁడు. సం. వి. అ. పుం- గొట్టము ఊఁదువాఁడు - స్వర్ణకారుఁడు, కంసాలి.

నాడింధయుఁడు. సం. విశే. (అ. ఈ. అ.) గొట్టముతో పాలు లోనగునవి త్రాగువాఁడు.

నాడికేలము. సం=నారికేళము. (వాచ.)

నాడిచీరము. సం. వి. అ. పుం. ౧. నలి యను గంధద్రవ్యము, గువ్వగుత్తిక†. ౨. సూత్రవేష్టననలిక, నూలు చుట్టెడుచిన్నక్రోవి, సాలెవానియొకానొకపనిముట్టు.

నాడిపత్త్రము. సం. వి. అ. న. నాడీచము అను శాకము†.

నాడీకము. సం. వి. అ. పుం. కాఁడలు ప్రధానముగా కలయొకదినుసు శాకము†.

నాడీకలాపకము. సం. వి. అ. పుం. సర్పాక్షి†.

నాడీకూటము. సం.వి.అ. న. (జ్యోతి.) వివాహమున వధూవరులపొంతనములు చూచుటకై నాడీరూపముగా గీసినరేఖలయందు జ్యోతిశ్శాస్త్రప్రకారముఏర్పఱచిననక్షత్రసముదాయము.

http://telugufthesis.com

నాడీచక్రము. సం. వి. అ. న. ౧. నాభిస్థానమందు నాడు లుండుచక్రవిశేషము. (దీనినుండి నాడులు వెలువడును.) ౨. (జ్యోతి.) నాడీకూటము లిఖించుటకై గీసినరేఖలు.

నాడీచము. సం. వి. అ. పుం. శాకవృక్షవిశేషము, ఒకదినుసుకూరాకు †.

నాడీచరణము. సం. వి. అ. పుం. - కాడవంటి కాళ్లు కలది - పక్షి. (త్రి. ని.)

నాడీజంఘము. సం. వి. అ. పుం. - కాడవంటి పిక్కలు కలది - కాకి. (వై. ని.)

నాడీజంఘుడు. సం. వి. అ. పుం. రాజధర్ముడను నామాంతరము కలయొకబకము. (చూ. భార. శాం. ౩. ౪౭౮.)

నాడీతరంగము. సం. వి. అ. పుం. కాకోలము. (మే. ని.)

నాడీతరంగుడు. సం. వి. అ. పుం. రతహిండకుడు, వ్యభిచరించువాడు. (కల్ప.)

నాడీతిక్తము. సం. వి. అ. పుం. నేపాళనింబము, నేపాళదేశపువేము †.

నాడీదేహుడు. సం. వి. అ. పుం - రక్తమాంసములు లేక నాడులు మాత్రము కలదేహము కలవాడు, శుష్కించినవాడు - భృంగి. (శివుని ద్వారపాలకులలో నొకడు.)

నాడీనక్షత్రము. సం. వి. అ. న. ౧. జన్మనక్షత్రము. ౨. జన్మనక్షత్రమునకు పది, పదియారు, పదునెనిమిది, యిరువదిమూడు, యిరువదియేడు అగునక్షత్రములలో నొకటి. ౩. (జ్యోతి.) నాడీరేఖలయందలి నక్షత్రము. (చూ. నాడీకూటము.)

నాడీపరీక్ష. సం. వి. ఆ. స్త్రీ. హస్తాదులందలి వాతాదినాడులను పరీక్షించుట.

నాడీయంత్రము. సం. వి. అ. న. (వైద్య.) శల్యమునుతీయుటకైనయంత్రవిశేషము. (ఇది ఇరువదివిధములు కలది.)

నాడీవలయము. సం. వి. అ. న. నాడులను -గడియలను- తెలుపువలయాకారము కలయంత్రవిశేషము, గడియారము. (వాచ.)

నాడీవిగ్రహుడు. సం=నాడీదేహుడు.

నాడీవ్రణము. సం. వి. అ. పుం. నారికురుపు, సెల వేయుకురుపు.

నాడీహింగువు. సం. వి. ఉ. పుం. ఒకవిధమైన ఇంగువు.

నాడు=నాటు. అ. క్రి. నాటు, గ్రుచ్చుకొను; ఖండితమగు.

గీ. కాడె గ్రుస్సెను దొలిచెను నాడె ననగ,
నాటె ననుమాట కర్థమౌ నాగభూష.
ఆం. భా. ౩. ౧౨౨.

చ. జనపతివేడితూపుల భుజంబులు వ్రచ్చి యు
రంబు లుచ్చి యా, వనములు వాడి చాప
ములు నాడి శతాంగము లాడి యుగ్రకే,
తనములు నూడినన్...కళా. ౨. ౧౦౦.

స. క్రి. బాధించు, పీడించు.

చ. అనలునిఁ గాడుచుం జమునినాడుచు
రాక్షసు నాడుచుం గప్పర్దినోసలు చూడు
చుం ధనదుప్రేవులు దోడుచు...కళా. ౫.
౧౨౩.

మ. తననీటుల్ మెఱయించు సేనతొడవుందా
రింటియందంపుఁగుం, దనపుందల్కులు గ్రు
మ్మరించుచిఱుపావాకత్తి చిమ్మున్...మీసం
బులు దిద్ది నాడికొను జగ్గుల్ మీఱ నాసీకు
లన్. కువల. ౫. ౪. (ఇట మెలిపెట్టు అని
భావము.)

[illegible] మూలకండె నుంచి వేసెడు

సాలెవానిసాధనము, తురి.

సీ. పరిపరి యచ్చులు చరిగుండ యూడిత చీడు దబ్బలు దండె నాడె క్రోవి. హంస. ౨. ౧౧.

నాడెకత్తె=నాణెకత్తె. విణ. (నాడెము+కత్తె.) నాడెము కలది. (శ.ర.)

నాడెకాఁడు=నాణెకాఁడు. విణ. (నాడెము+కాఁడు.) నాడెము కలవాఁడు. (శ. ర.)

వి. కోమటి, వైశ్యుఁడు.

గీ. మూఁడవకొలంబతఁడు నాడెకాఁడు...కోమటి నాఁదనర్చు. సాం. ని. మాస. ౨.

నాడెము=నాణెము.(ఇది సబిందుకము అని శ.ర.)

విణ. (మేలైనది, శ్రేష్ఠము.)

చ. నిగనిగలాడు కుందనపు నిద్దపుగోడల నాడెమైనము, త్రిగరతనంపు జిల్గుపనితిన్నియలున్ ...కడు నెఱయుఁ జెన్ను దలిర్పఁగఁ బ్రోల నెల్లెడన్. నీలా. ౧. ౩౦.

గీ. అఖిలవాంఛాప్రదంబు నైనట్టిపుణ్య,తీర్థ మెయ్యది నాడెంపుదేశ మెద్ది. రసిక. ౬.౧౪౧.

సీ. జడదారిరాయ యిజ్జగమున నాడెంపుగొనము వాఁడియుఁ గనికరమును. గీ. కలుగు మానిసి యెవ్వఁడు ... అచ్చ. రా. బాల. ౨౦. ప్రబంధ. ౩౩.

జః నాడెకత్తె, నాడెకాఁడు.

నాణకము. సం. వి. అ. న. రూపాయ లోనగు నాణెము.

నాణెకత్తె=నాడెకత్తె. విణ. (నాణెము+కత్తె.) నాణెముకలది. (శ. ర.)

నాణెకా(గా)ఁడు=నాడెకాఁడు. విణ.(నాణెము+కాఁడు.) నాణ్యము కలవాఁడు.

సీ. చేరెఁడుబియ్యాలయోరెముల్ దినువానిఁ గొణంగిసేవలనాణె గాని. ఘటికా. ౨. ౧౪౬.

నాణెము=నాడెము,నాణ్యము. వి. (సం. నాణకః. క. నాణ్య. త. నాణయం. మ. నాణియప్.)

౧. శుద్ధదీనారము. (ముద్రింపఁబడినరాగి వెండి బంగారములబిల్ల అని శ.ర.)

గీ. నాణె మనఁగను శుద్ధదీనార మొప్పు. ఆం. భా. ౨. ౨౪౩.

ఉ. ...నా,నానగరోద్భవంబు లగునాణెము లుండెడుసంచిఁ గొంచు బే,రానకు వచ్చు నన్నయధురంధరుఁ డంగడికిం గణింపఁగన్. శుక. ౧. ౪౨౧. కృష్ణ. ౩. ౬.

౨. శ్రేష్ఠత్వము; మంజులత, మనోహరత్వము.

చ. అడలుచుఁ దాళరానివిరహార్తి మెయిం దురపిల్లు దాని ... అంచరా,నడుపులు దానిమోవిరుచినాణెము దానిమెఱుంగు దానిను, స్వడఁగును...చూడమిన్. శుక. ౧. ౧౧౧.

౩. (వస్తువుల) మంచిచెడ్డలు.

క. ...నాణె మెఱుఁగ బచ్చు గాఁగ నరపతికిఁ దగున్. ఆము. ౪. ౨౬౯.

౪. ద్రవ్యము, ధనము.

చ. నడవడి గల్గువాఁడు కడునాణెము చేఁ గలవాఁడు...చెడుగుల బ్రహ్మదీనిని నిసీ మగవాలుఁగఁ జేసె నంచు లో,మిడుకుచు దానియింటికడ మీసలు దీడుచు నుండు రెప్పుడున్. హంస. ౫. ౨౧౬.

౫.ఇచ్చిపుచ్చుకొనుటయందలియోగ్యత.(శ.ర.)

౬. నాగరకత. (శ. ర.)

విణ. ౧. మంజులము, మనోహరము.

సీ ... నాణెము చొక. గీ. గొనబు తియ్యంబు జాను తిన్ననిది బాగు, చొక్కటంబన వెలయు మంజులసమాఖ్య. ఆం. భా. ౩. ౧౪.

౨. శ్రేష్ఠము.

గీ. కంచిలో వేడువాడలఁ గలిగినట్టి, నాణెపుం గోమటులతోడ నంబిసెట్టి, భాసురస్ఫూర్తిఁ జేఁగెఁ గైలాసమునకు. హార. ౨. ౧౪౧.

సీ. నాణె మైనచెడిపె నయ ఘంటింగి తిరుంగు.

వేమన. ౩. ౨౫౦.

జః నాణెకత్తె, నాణెకాఁడు.

నాణ్య(ణియ)ము=నాణెము. (చి.ని. బ్రౌ.వా.)

నాతము. వి. బత్తెము.

ఉ. ...కొల్చినపేదసాదలన్, దప్పనిజీతనాతము
లఁ దన్పుట భూషణ మయ్యెఁ బుత్రకా. రా. వి. ౨. ౩౪.

నాతి=నాతుక. వి. (క. నాతి. త. నాటి.) స్త్రీ, ఆఁడుది.

క. ఇమ్ముగఁ దద్ధూమాఘ్రాణమ్మున గర్భములు
దాల్చి నాతులు నవమాసమ్ములు నిండుడుఁ
గనిరి మ్ముదమ్మున జంతుప్రముఖసుతప్రకర
మ్ముల్. భార. అర. ౩. ౨౧౬.

క. జ్ఞాతుఁబోరితమును గోవ్రాతము నాక్రమము
విప్రవర్గముచనవున్, నాతులకారించుటయు
ను, ప్రీతిం జననిచ్చునతనిపెం పొప్పు నృ
పా. భార. ఉద్యో. ౨. ౭౬.

శ్లో. బ్రాహ్మణేషు చ యే శూరా స్త్రీషు జ్ఞాతి
షు గోషు చ, వృంతాదివ ఫలం పక్వం
ధృతరాష్ట్రి పతంతి తే. సం.భార.ఉద్యో.
౩౬. ౬౧.

క. ఆతనువుల లేరు గదా, నాతులు మతికాక
కలిగినన్ వగఁ దిర్యగ్జాతికి నీజాతికిఁ గల,
యాతీవ్రత గలదె యెఱుఁగ కిట్లే లంటిన్.
ఆము. ౫. ౪౨.

జః నాతుక.

నాతికఠినము. సం. విణ. (అ. ఆ. అ.) అనతికఠినము, మిక్కిలి గట్టిది కానిది.

నాతిచిరము. సం. విణ. (అ.ఆ. అ.) ౧. అనతిచిరము, అతిచిరము కానిది. ౨. దీర్ఘకాలపుది కానిది, స్వల్పకాలపుది.

నాతిదూరము. సం.విణ. (అ. ఆ. అ.) మిక్కిలిదూరము కానిది, ఇంచుకదూర మైనది. వి. అ. న. అనతిదూరము, కొంచెముదూరము.

నాతివాదము. సం. విణ. (అ. ఆ. అ.) పరుషభాషణము లేనిది. వి. అ. పుం. పరుషభాషణము లేమి.

నాతుక=నాతి. వి. (నాతి+ఉక. స్వార్థమున.)

ఉ. జాతరపేరు చెప్పి రథసంబుఁ దల్లియుఁ
దానుగూడి యా, నాతుక త్రోవ చూపఁగ వ
నంబునకుం జని...అవశీకృతమానసమై వడం
కుచున్. భోజరా. ౫. ౨౭౭. ౨. ౯౩.

క. వినరే నిట్టివి మానుఁడు, నను మన్ననఁజేసి
యనుచు నాతుక మ్రొక్కెన్. కళా. ౧. ౬౧.

సీ. నవలా మగువ నాతి నాతుక యాఁడుది
లేమ గోల యువిద చామ చాన. అం.భా.
౨. ౧౦౪.

నాథము. సం. వి. అ. పుం. (ఎద్దు మొదలగువాని) ముకుఁద్రాడు.

నాథవంతుఁడు. సం. విణ. (త్. వతీ. త్.) ౧. నాథుఁడు కలవాఁడు. ౨. పరాధీనుఁడు.

నాథహారి. సం. వి. ఇ. పుం. ముకుఁద్రాడు పోపిన పశువు; పశువు.

నాథాతము. సం.వి.అ.పుం. ఆహారము. (కే.ని.)

నాథాతుఁడు సం.వి.అ.పుం. ప్రజాపతి, బ్రహ్మ. (కే. ని.)

నాథుఁడు. సం. వి. అ. పుం. ౧. స్వామి, యజమానుఁడు. ౨. పెనిమిటి, భర్త. ౩. ఏలిక, ప్రభువు. ౪. ఇంద్రుఁడు. (కే. ని.)

నాదనామక్రియ. సం. వి. ఆ. స్త్రీ. (సంగీ.) ఒకానొకరాగము.

సీ. ...శంకరాభరణము మేఘరంజి తోడి వరా
ళి నాదనామక్రియ నాట ..హంస. ౫.
౧౨౪.

http://telugüthesis.com

నాదము. సం. వి. అ. పుం. ౧. ధ్వని, మ్రోఁత. ౨. (యోగ) అనుస్వారమువలె నుచ్చరింపఁదగు ‘ఁ’ వర్ణభేదము. ౩. ప్రాణవాయువు నాడులయందు సంచరించుటవలన కలిగినధ్వని, ప్రణవనాదము.

క. ప్రతనుప్రాణమనోగ్ర, స్థితబుద్ధియె బిందు
వందుఁ జెలఁగెడియాత్మ, ప్రతిబింబమె కళ
పవనోన్నతఘోషమె సుమ్ము ప్రణవనాదము
వత్సా.

క. ఆనాదబిందుకళలన్, గానంబడు చుండువా
ని...సీతారా. ౧. ౧౬౪, ౧౬౫.

౪. (వ్యాక.) వర్ణోచ్చారణమందలిబాహ్యప్రయత్నభేదము.

నాదారు. విశ. (హిం. నాదార్.) బీద, దరిద్రుఁడు; చిక్కినవాఁడు, కృశించినవాఁడు.

(వ్యవ.) ఇప్పుడు నాదారురయితులు మిక్కిలి చిక్కుపడుచున్నారు.

,, ఆపిల్లవాఁడు చాల నాదారుగా నున్నాఁడు.

నాదాలాబువు. సం. వి. ఊ. స్త్రీ. గోరఖతుంబి, కుండానుగు🌳.

నాదించు. సం. అ. క్రి. నాదముచేయు, మ్రోఁగు.

గీ. ఘంట నాదించినవితాన గండుఁదేఁటి, మొ
ఱయుచందాన జలధర ముఱుమురీతి, యురు
మగిలినభాతి నై యుత్పలాప్త, నారి రణమున
మ్రోసె నా దాఱ కపుడు. శశాం. ౫. ౫౩.

నాదు. వి. (సం. నాదః.) ౧. ధ్వని, చప్పుడు.

మ...చట్టి చుం, యనునా దాఱికూరగుంపు
...చిఱుపాలవెల్లువగ నాహారఁ బిడుకన్ సీ
తుసన్. ఆము. ౧. ౭౨.

గీ. నాదుమొలనూలిగంటలనాదు వినక, చంట
నీయర మూసక చంట దగునె. సారంగ.
౨. ౯౭.

ఉ...నూతుఁడుం బదనుచేసినరథ్యము లాఱె
గంబుగాఁ, జేసి బళీ యనం దరటుచేసిననా
దును బర్వ... కళా. ౫. ౧౩౦.

౨. (గానరూపమగు, ధ్వని.

ఆ. శ్రోత్రభావ మొంది సోలయక శబ్దంబు, నా
లకించి యంతకంత కుబ్బి, వేఁటకానినాదు
విన నాసచేసి లోఁబడినమృగమువోలెఁ జె
డకు మనస. వా. రా. ౪. ౧౪౪.

జ: నాదుకొను, నాదుకొల్పు.

నాదుకొను. అ. క్రి. (√నాదు.) ధ్వనిచేయు. (చూ. నాదుకొల్పు.)

నాదుకొల్పు. స. క్రి. (√నాదుకొను.) ౧. (పిరంగులు మొదలగువానిని.) ప్రేలించు, ధ్వనింపఁజేయు.

మ. జిగిసీ దీర్చి ఫిరంగుదారులు సముత్తిష్ఠాం
శుకస్తోములై, యనలజ్వాలలు కోలల న్గమిచి
హాహారావ ముప్పొంగఁ దఢ్ఢ నవప్రోరుకవాట
పాటనకళాగాఢోద్యము ల్లక్ష్యదృష్టిని యొ
క్కుమ్మడి నాదుకొల్పిరి దిశాశ్రేణుల్ కదుం
బెగ్గిలన్. రంగా. ౩. ౫౩.

నాదేయము. సం. విశ. (అ. ఈ. అ.) ౧. నదీసంబంధమైనది. ౨. నదీభవము. (నదియందు పుట్టినది - నదియం దున్నది.) ౩. గ్రహింపఁదగనిది. ౪. అదేయము కానిది, ఇయ్యఁదగినది. వి. అ. పుం. ౧. కాశము, రెల్లు🌳. ౨. వానీరము, ప్రబ్బ🌳. ౩. కైవడిముస్తె🌳. న. ౧. సైంధవలవణము. ౨. సౌవీరాంజనము.

నాదేయి. సం. వి. ఈ. స్త్రీ. ౧. జలవేతసము, నీరుప్రబ్బ🌳. ౨. భూమిజంబుక, నేలనేరెడు🌳. ౩. వైజయంతిక, తక్కిలి🌳. ౪. నాగరంగము, నారింజ🌳. ౫. జప, దాసనము🌳. ౬. [illegible] కాకినేరెడు🌳.

http://telugutthesis.com

నాథము. సం.వి.అ. పుం. ముకుఁద్రాడు. (శ.ర.)

నాథవంతుఁడు. సం=నాథవంతుఁడు.

నాథుఁడు. సం=నాథుఁడు.

నాన. వి. (సం. జ్ఞానం. ప్రా. జాణం, ణాణం. క. త. నాణ్.) ౧. సిగ్గు, లజ్జ.

ఉ...నలినానన గోలతనాన నేల లో, నానఁ జలంబు నీకు మఱునాన సుమీ విను నాన యిం కిటుక్. విజ. వి. ౨. ౨౮.

క. నాన యిటు లేమిటికి నళి,నానన కెమ్మోవి పంట నానఁగ నిడి న,న్నానన విల్తుని చెయువుల, నానందింపఁగ నొనర్చి యలరింపఁగదే. రసిక. ౫. ౧౬౯.

గీ. నాన యింతయు మదిలోన నానఁబోక. నీలా. ౨. ౯౪.

గీ. నాన యనఁ బుచ్చడీ కనఁగాను లజ్జ. ఆం. భా. ౧. ౧౩౨.

౨. (తగనిపనిచేసినవారికి పరులను జూచునపుడుగాని పరులతో మాటాడునపుడుగాని మనస్సున కలిగెడి) సంకోచము; సంకోచము, వెనుదీయుట.

క. మాయయ్యకుఁ బాయక పని,సేయుచు దీవించి ప్రియము సేయుచు నుండుక్, మాయయ్య వెండిమహిమలు, నాయొద్దన పలుక నీకు నానయు లేదే. భార. ఆది. ౩. ౧౩౮.

ఉ. వలలుఁ డనన్ విరాటుకడ వంటలవాఁడయి భీముఁడుక్ బృహన్నల యన నాఁడు పేడి వయి నాన యొకింతయు లేక నీవు న,గ్గల మగుదైన్య మొంది కడుఁ గాసియ నొందితిరి... భార. ఉద్యో. ౪. ౨౦౦.

మత్తకోకిల. నాతనూభవుఁ డీతఁ డంచును నాన యించుక లేక యోమాత నీ విది యేమి సేఁ డిటు మాతృభావము మాని సం,ప్రీతిఁ గామినిభంగిఁ జేసెదు...

ఉ. సైనికు లెల్ల నంత కనుసన్న హసించి పెనంచి పోఁడిఁకన్, నానము నచ్చలంబు మది నాఁటుకొనంగ...ఇంద్రుఁ డుపేంద్రునిఁ దాఁకె నుదస్థితిన్. పారి. ౫. ౧౭.

౩. అవమానము.

చ. హితుఁ డని చెప్పఁగాఁ దగునె యాతనిఁ గా,ర్యపుమాట లిట్టివే, పతిదెస నాస్తికి వాపుటఁ గుఁ బట్టుఁగ నెక్కొన తప్ప కంచు ను,న్నతు లగు మేదినీశులకు నానగఁ బల్కుట గాక... భార. ఉద్యో. ౪. ౨౪౦.

ఆ. పట్టువడ్డ మృగపగిదిఁ బాంచాలభూ,నాయకుండు దనకు నాఁ జేటు, గాక కుమతించి యేకాంతమునఁ బల్కి, యొక్క తెరువు గొల్వ నూరకుండె. భార. ఉద్యో. ౪. ౩౪౨.

జ: నానగండ.

నానఁబ్రాలు¹. వి. (√నాను¹.) ౧. నానబియ్యము.

గీ...ఆర్ద్రితండుల మ్మమరు నానఁబ్రాలు నాఁగ ...ఆం. భా. ౨. ౨౫౩.

౨. భక్ష్యవిశేషము.

వ...గంధతోయంబులు నుండ్రాలు నానఁబ్రాలు ననుములు మినుములు...కాశీ. ౮. ౧౭౫.

చ...కొబ్బరపప్పు నానఁబ్రా, లమృతులు దేశపండు లొడియంబులు పానక మూరఁగాయ లప్పడములు ... నీ కొసంగెదన్. చెన్న. ౩. ౮౩.

నానఁబ్రాలు². వి. పచ్చిబియ్యము అను చెట్టు. (చి. ని.)

నానగండ. విణ. (నాన+గండ¹.) సిగ్గుమాలినవాఁడు, సంకోచము లేనివాఁడు.

ఉ. మచ్చుటులాప్రమున్నటిన మనంబున నెంచక నానగండఁ డై యొచ్చినవాఁడు చూచితివె

వాసవునిం గనుమాయతేక్షణా. పారి. ౫. ౨౦.

చ. చిలుకలు గమ్మఁదెమ్మెరలు శీతమయూఖుఁ
డు దేఁటు లాదిగాఁ గలసమస్తసాధననికా
యము వేలముపట్టు లంగన్యాకుల మటుగాన
దాని విడఁగొట్టక త్రొట్టెకఁదొట్టు వీతరాగుల
మని విఱ్ఱవీఁగెదరు కొందఱు బోడలు నాన
గండ్లై. పాండు. ౫. ౧౭౨.

నానవైచు=నానుచు. స. క్రి. (√నాను¹.) నీళ్లతో చిరకాలము తడియఁబెట్టు. నానఁబెట్టు.

సీ. హిమజలంబులకంటె హిమజలంబుల నాన
వైచినబిసపల్లవములకంటె. పి. శకుం. ౪. ౧౪౬.

నానా. సం. అవ్య. (తెలుఁగున సిద్ధసమాసపూర్వపదముగానే యుండును.) ౧. అనేకము.

క. నానావిధపాకములు గ, నానాలుగఁ జేసి
నాలుగై దట్టికలన్, బోనాముదొంతిఁ
జేర్చిరి, నూనాస్త్రసమానుఁ డైనసుతు సిరి
యాలున్. హర. ౨. ౧౨౨.

౨. వివిధము, పెక్కువిధములు కలది. ౩. వినార్థకము. (పే. ని. ఈయర్థమున తెనుఁగున ప్రయోగము లేదు.) వి. ఆ. స్త్రీ. ౧. సరస్వతి. ౨. జనని, తల్లి. ౩. కూఁతురు. (కే. వి.)

నానాంద్రము. సం. విశే. (అ. ఈ. అ.) ననాందృసంబంధమైనది, ఆఁడుబిడ్డకు సంబంధించినది.

నానాంద్రుఁడు. సం. వి. అ. పుం. ననాందకొడుకు, ఆఁడుబిడ్డకొడుకు.

నాను¹. అ. క్రి. (త. ననై.) ౧. తడియు, ఆర్ద్రమగు.

క. నాని శిఖి వంటచెఱకుల, చే నఱ నవి వెండి
వంటచెఱకులె యగుటం, బోనంబు ప్రజకు
జక్కుల, బోనంబులె యయ్యెఁ బొయ్యి నాన
యమి వృష్టిన్. ఆము. ౪. ౧౨౬.

ఆ. తడిసె నానె ననఁగఁ దనరు నార్ద్రం బయ్యె,
ననుట కాఖ్య...ఆం. భా. ౩. ౯౧.

౨. చిరకాలము తడియు, చాలసేపు తడియు.

శా. దానత్యాగపతత్రమై తొలుపతత్రం బంబు
ధారన్ సదా, నానం దత్సితకీర్తిహంసి
చను మింటన్...ఆము. ౨. ౪౨.

క. ఏ నిపుడు రాజ్యహీనుఁడ, నై నా ప్రియపత్నిఁ
బాసి యశ్రులు దొరఁగన్, నానుచు ను
న్నాఁడఁ గడున్, దీనత లోఁ గొన్నవాహినీ
తీరగతిన్. భా. రా. కిష్కిం. ౩౯౩.
చెన్న. ౫. ౯౨.

౩. ఇంకు, ఇగురు.

సీ. చిట్టాముదమ్మున శిర సంటి నునుమేన నాన
నూనియ నించి నలుఁగు పెట్టి. ఇందు. ౨. ౧౫.

నాలుక నువుగింజ నానదు=నోట రహస్యము దాఁగదు.

ద్వి. కడఁగి చెప్పినఁ గాని కడుపుబ్బు దిగదు,
నాలుక నువుగింజ నానదు నాకు. ద్వి. హరి
శ్చ. ఉ. ౧౦౩౪ పం.

ఇట్లే: నోటిలో నువ్వుగింజ నానదు.

(వ్యవ.) ఆఁడువారినోటిలో నువ్వుగింజ నానదు.

జః ననుఁబ్రాయి, ననుఁబ్రాయివడు, నానఁబ్రాలు¹, నానవైచు, నానుచు, నానుడి, నానుడు వాన, నానుప్రఁగొండ, నానోడి, నాన్పు.

నాను². వి. స్త్రీకంఠాభరణవిశేషము.

సీ...కంఠభూషావిశేష. గీ. మాను గుతికంటు
మెడమాలు నాను తీఁగె, కంటుసరి కంటె
యం చనఁ గాను...ఆం. భా. ౨. ౧౪౮.

జః నానుకోళ్లు, నానుక్రోవి, నానుచుట్టు.

నానుకోళ్లు. వి. బ. (√నాను².) స్త్రీకంఠాభరణవిశేషము.

(వ్యవ.) ఈదినములలో నానుకోళ్లు ధరించుటే మోటయినది.

నానుక్రోవి=నానుచుట్టు. వి. (√నాను².) కంఠాభరణవిశేషము. (శ.ర.)

నానుచు(న్చు)=నాన్చు, నానవైచు. స. క్రి. (√నాను¹.) ౧. నానఁజేయు, ఆర్ద్రముచేయు, తడుపు.

ఉ. జ్ఞానము దెల్పి విష్ణుపదసారసవారికణాలి సంగముల్, నానిచి పాతకౌఘము లణంచి వికుంఠపురీపదంబు కై, కానుకఁ జేసి కాచితివి... శేష. ౪. ౫౩.

౨. చాలకాలము కడచునట్లు చేయు.

(వ్యవ.)వాఁడావ్యవహారమునాన్చుచున్నాఁడు.

౩. ఎక్కువగా తడుపు.

చ. గొడుగుల గాలిఁ దూల్చి మఱి క్రోలలతో డస పాఱ నాన్చె చేడ్పడ జడి మేఘుఁడు ...అను. ౪. ౧౨౯.

నానుచుట్టు=నానుక్రోవి. (√నాను².)

సీ...సన్నకాటుకరేకలు సాభినామంబులు నానుచుట్లు. శుక. ౨. ౩౩౨.

నానుడి=నానోడి. వి. (నాను¹+నుడి.) -అందఱినోటను నానెడివాక్యము-౧.జనశ్రుతి,కింవదంతి.

సీ. నానోడి నాఁగను నానుడి నాఁగను బుబ్బ నాఁగను జనశ్రుతి దనర్చు. ఆం. భా. ౧. ౧౧౨.

౨. లోకోక్తి, సామెత.

క. వినుతయశా తగవునకుం, జని సోడినసరుఁడు ముదిసి చచ్చిన వగవం, బనిలేదు బుద్ధిమంతుల, కనునానుడి వినమె యింత యనసేమిటికిన్. భోజరా. ౮. ౬౩.

చ...వింటి లేదె యుం,టి గెలిచి రచ్చ గెల్వమనునానుడి నానుడి నానుఁడీ చెవిన్. సారంగ. ౨. ౨౫౯.

నానుడు. విశే. (√నాను¹.) తడిసినది.

ఉదా:-నానుడునేల. (శ. ర.)

నానుడుపాన. వి. (√నానుడు.) పిండువరి కురియు పొడిపొడిచినుకులవర్షము. (శ. ర.)

నానుపుఁగొండ. వి. (√నాను¹.) హిమవత్పర్వతము.

వ...నానుపుఁగొండరాచూలి వాలికచూపునివాలికలు దనరె...కాళ. ౪. ౧౨౪.

నానుపుడు. వి. (√నాను¹.) నాన్పుట.

(వ్యవ.) నీనానుపుడు మాని త్వరగా చెప్పుము.

విశే. తెమలకుండఁగ నుండునది.

(వ్యవ.) వానినానుపుడుపని చూడుము.

నానుబోర. వి.మాంసము కలకొమ్ము. (శ. ర.)

నానోడి=నానుడి. (√నాను¹.)

ఆం. భా. ౧. ౧౧౨.

నాత్నె. వి. జంతికలు ఒత్తుచున్నపుడు జాఱెడు పిండికాఁడ. (భక్ష్యవిశేషము అని శ. ర.)

మ. పొలఁతీ చూచితె తేఁటిఱెక్కరవగాడ్పుం బోదలేఁదాఁకుజో, కలచే జాఱుమెఱుంగుఁ బుష్పాడులరేకల్ మీఱె గుత్తంబులై, యులరుంబెజ్జపుమ్రానిజంతికలఁ జెన్నారన్ వనీదేవతాకలకంఠీమణు లొత్తునాత్నెలగతిన్ గన్పించు గావింపుచున్. చంద్రా. ౪. ౨౦౯.

నా(నుపు)న్చు=నానుచే. స. క్రి. (√నాను¹.)

౧. నానఁజేయు, తడుపు.

క. వినుఁ బాసి నిముసమైనను, విను జీవము పట్టఁజాల విప్రోత్తమ నే, నన్నృతంబు పలుక నిజమిది, నను ప్రీతి వరింపు కరుణ నాన్పుమ నంబున్. మార్క. ౪. ౨౪౭.

గీ...మోవిఁ జెఱుం గిడి యూఁగుచున్న్వ,కంటి నిగుడ విడు జ్ఞానముక్కరణిఁ జల్లు,పదసరోజ లంటి బాణాల మరునకోల్వు. అను. ౨.౨౧.

౨. క్రొత్తబట్టలు చలువచేయు. (బ్రౌ.)
(వ్యవ.) నానుపుటకు వేసినబట్టలు చాఁకలి యింకను తీసికొని రాలేదు.

నాప=నాగప,నాగప్ప. వి. నాగవల్లి.(చూ. నాపసాని.)
జః నాపసాని.

నాపసాని=నాగపసాని. వి. (√నాప.) నాగవల్లి నడపెడుముత్తైదువ.(వృద్ధసువాసిని అని చి.ని.)
సీ. వెలయ పియ్యా లంది వీడుకోళ్లు గుడిచి నరఁ
బువుల్ ముడిచిననాపసాని. కళా.౪.౭౩.
ఉ. అప్పుడు నాపసాని చతురశ్రికమండలి
హేమకుంభికల్, ముప్పదిమూఁటిఁ జుట్టు
నిడి ముత్తియముల్ ఘటియించి తంతు లం,
దొప్పుగఁ జుట్టి దేవతతి నుత్కటభక్తిని
బాడుకొంచుఁ దాఁ, జెప్పినరీతి దంపతులఁ
జేయఁగఁ జేసెఁ దదర్హకృత్యముల్. భల్లా.
౪. ఆ. (చి.ని,శ.ర.)

నాపితశాల. సం. వి. ఆ. స్త్రీ. క్షౌరగృహము, మంగలవానియిల్లు.

నాపితాయని. సం. వి. ఇ. పుం. మంగలవాని కొడుకు.

నాపితుఁడు. సం. వి. అ. పుం. మంగలవాఁడు.

నాపిత్యము. సం. వి. అ. న. మంగలవృత్తి.

నాపిత్యుఁడు. సం.వి.అ.పుం.మంగలవానికొడుకు.

నాభకము. సం. వి. అ. పుం. పాఠ,చిఱుబొద్దిక.

నాభజావళి. వి. గీతవిశేషము.
క. క్రమ మొంద నాభజావళి, గమకముగా
శుద్ధసాళగములను సంకీర్ణము లొగిఁ బుంఖిం
పఁగ మంద్రము మధ్యము తార మత్యుదా
రత మీఱన్. సమీర. ౬. ౨౦౫.

నాభి. సం. వి. ఇ. పుం; ఇ, ఈ. స్త్రీ. బొడ్డు.
ఇ. స్త్రీ. మృగనాభి, కస్తూరి. (దీనికి సమాసాంతమున కొన్నిచోట్ల 'అచ్' ప్రత్యయమువచ్చును. ఉదా: అరవిందనాభుఁడు, పద్మనాభుఁడు, కురంగనాభము మొ.)
ఇ. పుం. ౧. రథచక్రమధ్యరంధ్రము, బండికంటినడిమితూము. ౨. -వత్సములనుహింసించునది- వత్సనాభము, ఒకానొకవృక్షవిషము. ౩. తిలకము, బొట్టు.
ఉ. ఆనవలా యలంతిపసుపాడి దుకూలముఁ
దాల్చి గుబ్బచన్,గోసలఁ జావు లుప్పతిలఁ
గుంకుమతేటలనిగ్గు దేఱఁగ, ప్రాసన నాభిఁ
దీర్చి...ఆము. ౫. ౩౯.
౪. మధ్యభాగము, నడిమిచోటు. ౫. క్షత్రియుఁడు. ౬. శ్రేష్ఠుఁ డగురాజు, చక్రవర్తి. విణ.ముఖ్యుఁడు,శ్రేష్ఠుఁడు.సం.రఘు.౧౭.౨౦.

నాభిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. కటభి, మానేరు. ౨. బొడ్డువలె నుండురంధ్రము.

నాభికంటకము. సం. వి. అ. పుం. స్ఫీతనాభి, ఉబ్బుబొడ్డు, ఎత్తైనబొడ్డు.

నాభిగుడకము. సం=నాభికంటకము. (త్రి.ని.)

నాభిగోళకము. సం=నాభికంటకము.

నాభిజుఁడు. సం. వి. అ. పుం - విష్ణునాభియందు పుట్టినవాఁడు - బ్రహ్మ.

నాభినాడి. సం. వి. ఈ. స్త్రీ=నాభినాళము.

నాభినాళము. సం. వి. అ. న. పుట్టినశిశువునకు త్రాడువలె బొడ్డునంటియుండుసిర.

నాభిమూలము. సం. వి. అ. న. నాభిక్రిందిభాగము, పొత్తికడుపు.

నాభిలుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) పెద్దబొడ్డు కలవాఁడు, ఉబ్బుబొడ్డువాఁడు.

నాభివర్ధనము. సం. వి. అ. న. ౧. బొడ్డు పెరుఁగుట. ౨. శిశువులకు బొడ్డునాడిని ఛేదించుట. ౩. నాభికంటకము, ఉబ్బుబొడ్డు.

నాభీదము. సం.వి.అ.న.భారతవర్షము. (వై.ని.)

నాభీలము. సం. వి. అ. న. ౧. కష్టము. ౨. నాభికంటకము, ఊఱుకుబొడ్డు. ౩. వారస్త్రీవంక్షణము, వెలయాలిగజ్జ. ౪. కస్తూరీపరిమళము. (వై. ని.)

నామకరణము. సం. వి. అ. న. ౧. పేరు పెట్టుట. ౨. బిడ్డలకు పేరు పెట్టుటకు చేయు నొకసంస్కారవిశేషము.

నామకర్మము. సం. వి. న్. న =నామకరణము.

నామకుఁడు. సం. విణ. (అ. మికా. అ.) ౧. వంగువాఁడు. ౨. వంచువాఁడు. ౩. నమస్కరించువాఁడు.

నామగుంట. వి. (నామము+గుంట.) గళగర్తము. (శ.ర.)

నామధాతువు. సం. వి. ఉ. పుం. (వ్యాక.) నామవాచకములనుండి పుట్టినధాతువు. (ఉదా: పుత్త్రకామ్య, పల్లవించు, కరుణించు మొ.)

నామధారకుఁడు. సం. విణ. (అ. రికా. అ.) ౧. పేరు ధరించువాఁడు. ౨. పేరుమాత్రము కలవాఁడు, సార్థకత లేనివాఁడు.

నామధారి. సం. విణ. (న్. ణీ. న్.)=నామధారకుఁడు.

నామధేయము. సం. వి. అ. న. నామము, పేరు.

నామనిర్దేశము. సం. వి. అ. పుం. ౧. పేరుపెట్టుట. ౨. పేరితో చెప్పుట.

నామనీయుఁడు. సం=నమ్యుఁడు.

నామమడఁచు. మి. స. క్రి. పేరుమాపు, చంపు; నశింపఁజేయు.

ఆ... వేఱ యొక్క దొడ్డవిల్లు రయము, మెఱయఁ
గొని యతండు । మెఱుఁగులు గిఱికొను, నా
రసమున వాని నామమడఁచె. భార.

౪. ౧౨౪. సౌప్తి. ౨. ౩౨.

గీ. ఏడునూఱురథంబుల నేపుమాపె, నకులుఁ
డప్పుడు మున్నూటి నామమడఁచె, నతనియ
నుజుండు... భార. విరా. ౩. ౨౧౩.

నామమణ(డ)ఁగు. మి. అ. క్రి. చచ్చు, మరణించు.

గీ. నీసహోదరి నని చెప్ప నీనుతోడ, మఱిక
న న్నాకఁ డిమ్మెయిఁ బఱచి నామ,మణఁగ
కున్నాఁడు నేఁడు... భా. రా. అర. ౧.
౨౮౩.

నామమాత్రము. సం. విణ. (అ. ఆ. అ.) సంజ్ఞామాత్రధారి, పేరుమాత్రము కలది.

శ్లో. యథా కాకయవాః ప్రోక్తాః యథారణ్య
భవాస్తిలాః, నామమాత్రా న సిద్ధ్యై హి ధన
హీనాస్తథా నరాః. సం. పంచ. ౨. ౯౩.

వి. అ. న. వట్టిపేరు, పేరుమాత్రము.

నామమాల. సం. వి. ఆ. స్త్రీ. పేర్లపట్టిక, పదములపట్టిక.

నామము. వి. (క.నామ.త. నామం.) తిలకము, లలాటమున పెట్టుకొనుబొట్టు.

గీ. బవిరలును గొప్పవలయును బడఁతి రొత్త,
దిద్దెఁ గస్తురినామంబు దీర్చె నొర్తు. యయా.
౪. ౯౦.

గీ. మంచికపురంపుగీఱునామములు దీర్చి, యల
ఘుతర మైనమణిభూష లలవరించి. చంద్రా.
౪. ౨౮౨. శుక. ౧. ౧౩.

సీ. నిటలభాగమునందు నిడుపోఁగతీరుగా మల్లె
పూమొగ్గనామంబు దీర్చి. వైజ. ౨. ౪౮.

జ: నామగుంట, నామాలకేతఁడు.

నామము. సం. వి. న్. న. -వస్తువును తెలుపునది- ౧. నామధేయము, పెట్టినపేరు. (రామకృష్ణాది.) ౨. వాచకము, ఒకవస్తువునకు జనులు

http://telugutthesis.com

నాడుకొను పేరు. ౩. (వ్యాక.) ప్రాతిపదికము.

: ౪. జలము, నీరు. (కే. ని.)

నామముద్ర. సం. వి. ఆ. స్త్రీ. పేరుచెక్కిన యుంగరము, ముద్దుటుంగరము.

నామయత్. సం=నమయత్.

నామరులు. వి. (నాము^{2} + మరులు.) పాచికలు.

చ. బలితపుఁబద్మజాండ మనుపాళి ఘటిం చటు
మీఁదఁ బడ్డజీవు లనెడుసారె లుంచి రహి
పుట్టఁగ సమ్మిహిరేందునామముల్, కలిగిన
నామరు ల్గాని యలౌకికచిత్రదురోదరంబు
గా, నల రమతోడ నాడుకమలాక్షుఁడు మై
కొనెఁ గంటె జూదముక్. చమ. ౧.౯౭.

నామవాచకము. సం. విణ. (అ. చికా. అ.) (వ్యాక.) నామమును చెప్పునది. (శబ్దము.) వి.అ.న. సంజ్ఞావాచకము, ఒకదాని పేరుచెప్పు శబ్దము.

నామశేషము. సం. విణ. (అ. ఆ. అ.) - పేరు మాత్రము మిగిలినది - మృతము, చచ్చినది.

నామసంగ్రహము. సం. వి. అ. పుం. పేర్ల పట్టిక, పదములపట్టిక; పదసమూహము.

నామాంకము. సం. విణ. (అ. ఆ. అ.) నామము గుఱుతుగా కలది, గుఱుతుగా పేరు వేయఁబడినది. (పాత్రాది.)

ఇట్లే: నామాంకితము.

నామాపరాధము. సం. వి. అ. పుం. భగవదాదులనామములను దూషించుట అనునపరాధము.

నామానుశాసనము. సం. వి. అ. న - శబ్దములను నిర్ణయించునది - నిఘంటువు.

నామాలకేతఁడు. వి. (√నామము.) పక్షివిశేషము.

సీ. నామాలకేతఁడు నల్లాసకప్పెట కాకి యంబ
టిజోరిగాఁడు మూఁగ.

పక్షు లతఁడు దీర్చు. హంస. ౩. ౧౨.

నామిత. సం=నమిత.

నామితము. సం=నమితము.

నాము^{1}. వి. (దీనికి వ్యుత్పత్తియందు 'నాఁప' అనురూప మేర్పడును. - త. నాంబు.) ౧. జొన్నలోనగు వానికొయ్యగాలున చిగురించిన మొలక. (దీనిని పశువులు మేసినచో మృతి నొందును అని శ.ర. లేఁతగా నుండుజొన్నపైరు. దీనిని మేసిన పశువులకు ఉంగిడిరోగము తగులును అని బ్రౌ.)

ద్వి. కుమతులై కర్మశాస్త్రముల వెంబడిని, బ్ర
మసియో యిలఁ గుక్కపాలు ద్రాగుటనో,
మఱి నాము మేసియో మతిమాలినట్టియ
అవపాఱులమాట లవనీశ వినరు. బస. పు.
౫. ౭౫౫ పం.

క. సన్నపుఁదలయేపున మయి, యన్న కొనుచు
నాము దిన్నయట్లై రాఁగా, ఖిన్నుఁడనై పురి
కేఁగితిఁ, దిన్నఁదనం బుడిగి కొన్నిదివియలు
వెలుఁగక్. మనుచ. ౫. ౨౨. (నాముదిన్న
యట్లై - అనగా నాము మేసినపసరమువలెనై
అని భావము.)

౨. గింజ లేనివరిమొ. వానిఎన్ను. (బ్రౌ.)

జ: నాఁపచేను.

నాము^{2}. వి. వడ్రంగి కత్తికాసుతో కఱ్ఱపై సూటిగా తీర్చురేఖ. (చూ. నాములుతీయు.)

జ: నాఁపఱాయి, నామరులు, నాములుతీయు.

నాములుతీయు. స. క్రి. (నాము^{2} + తీయు.) వడ్రంగి బల్లమొ. వానిపై గీఁత లేర్పఱచు. (జవకట్టు అని బ్రౌ.)

(వ్యావ.) నాములు తీసినకమ్ము లందముగా నుండును.

నామ్యమానము. సం=నమ్యమానము.

[illegible] విణ. (అ. ఆ. అ.) ౧. వంపఁ

దగినది. ౨. నమస్కరింపఁ జేయఁదగినది.

నాయంకరము. వి. ౧. దానవిక్రయాద్యధికారములతోడియనుభవము.

వ...కృష్ణరాయదేవమహారాయలు పృథివి రాజ్యం సేస్తుండి [మాకునా] యంకరానకు పాలి[ం]చిన గుత్తిసీమలోని...లపాడు ఇ[గు]డూరిపొలమే[ర]ను... ద. శా. ౪.౨౦౦.

వ ... శ్రీమన్మహారాజాధిరాజరాజపరమేశ్వర శ్రీవీరప్రతాప శ్రీ అచ్యుతదేవరాయమహారాయలు మాకు నాయంకరానకు పాలిస్తేను చెల్లివచ్చె...ద. శా. ౪.౨౦౧.

౨. ఆధిపత్యము.

గీ. నీవు తలమాని వీడనినిసువువయును, నాఁడె
జేజేలదళవాయినాయఁకరపుఁ, బట్టమున నిల్చె
తారకుఁ గిట్టి ప్రౌఢ, తరరణక్రీడ యొనరించుతటి మహాత్మ. పాండు. ౨. ౧౪౫.

నాయఁకవా(డి)డీ. వి. (√నాయఁకుఁడు.) సేనాధ్యక్షుఁడు.

వ...రాహుత్తులును రాహుత్తులకుం దోడు తుపాకివేట్లకు నిలుపోపక గుభులుగుభుల్లునంబరిఖాక్రోడంబునం బడి...ఒడ్డునకుం దేలిన మెండొడ్డునాయఁకవాడీలును...రా. వి.౫.౩౨.

నాయఁకవాళి=నాయఁకవాడీ. (శ. ర.)

నాయఁకుఁడు. వి. (సం. నాయకః, ప్రా. ణాఅఓ, ణాఅక్కో. క. నాయక.) ౧. ఉద్యోగి, మణియగాఁడు.

వ...ద్వారవతినామకం బగుపురం బతిమనోహరంబుగా నిర్మించి పురవాస్తవ్యులు బంధుమిత్రులు సేనాపతులు నాయంకులుం దగునెలవుల నిలువం దాను సభిసవం బగురాజమందిరంబున వసియించె...హరి. ఉ. ౨. ౧౦౮.

౨. అధిపతి.

గీ. అలఁతి గఱ్ఱపు రెడ్డికనాయఁకుఁ డొకఁ
డు, పాదగతిఁ వచ్చెఁ గొలఁకన్న ప్రథమ
చేసి. చంద్రా. ౨. ౩౫.

గీ...మత్తియస్త్రఁ జేసుఁ, గలిగె నెఱుకనాయఁ
కుఁ డొక్కరుఁడు వచ్చె. ప్రథమనాశేల్చునా
యనికపను నిల్చె. చంద్రా. ౨. ౪౦. ప్రబంధ. ౧౬౨.

౩. స్వల్పసేనకు అధిపతి. (పన్నిద్దఱభటుల కధిపతి అని శ. ర.)

చ. వికలరథప్రయత్నుఁ బృథివీపతిఁ గ్రన్ని
ద్రోణపుత్రకన్వకృపులుఁ దమ్ము నుగ్గళుకు
నాయఁకులుఁ గయమునఁ వచ్చి...భార. కర్ణ. ౧. ౧౭౫.

ద్వి...అనిపిలువఁ, బుచ్చె నాయఁకులఁ ప్పుడు పద
వాళ్ల.రం.రా. యు. ౨౯౧ పా. ౨౨ పం.

జః నాయఁకురాలు, నాయఁకవాడీ.

నాయఁకురాలు. వి. (నాయఁకుఁడు + ఆలు.) శ్రేష్ఠురాలు.

ద్వి. నాతల్లి నాయక్క నాయంకురాల, యేతపం
బొనరించి యీపుత్త్రుఁ గంటి. ద్వి. పం. భాగ. ౧. ౯ పా.

నాయఁడు=నాయుఁడు. వి. (సం. నాయకః. ౧. ప్రభువు.

వ... పులఁగుసాహేబు బాబా రాయఁడు మొ
సలివా మొఁటులనాయఁడు... ప్రబంధ. ౨౧౬.

గీ. వినుము నాయఁడ నామాట వీను లలర. నీలా. ౧. ౯౩.

౨. శూద్రులలో కొందఱ నామాంతమున నుండు బిరుదు. (బలిజెలు లోనగువారిపట్టపుఁ బేరు అని శ. ర.)

ఉదా: వెంకయ్యనాయఁడు మొ.

విణ. శ్రేష్ఠుఁడు, గొప్పవాఁడు.

క. నీపాదముఁ దల మోఁచిన, నాపే రిల నుంచు
చెంచునాయఁ డటంచున్, నాపల్లె మ్రొగని
దాసం, బాపక్కణ మేలరఁ గొండయడవుల
దండన్. రా. వి. ౩. ౩౪.

ఉ. గొల్లలనాయఁడై పరఁగుకుంభకుమంద న
దేమి వింతయో, కల్లరిగిబ్బ లేడు పాడగట్టి
పజంగడు నాసిఁబెట్టుచున్. నీలా. ౨. ౫౪.

నాయకము. సం. వి. అ. పుం. హారమునడిమి రత్నము, పతకము.

నాయకుఁడు. సం. విణ. (అ. యికా. అ.) ౧. ప్రాపకుఁడు, పొందించువాఁడు. ౨. నడపువాఁడు. ౩. ప్రధానుఁడు, ముఖ్యుఁడు. ౪. శ్రేష్ఠుఁడు. వి. అ. పుం. ౧. భర్త, ప్రియుఁడు. ౨. ప్రభువు, అధిపతి. ౩. (అలం.) సాధారణనాయకుఁడు. (వీరు నలువురు. ధీరోదాత్తుఁడు, ధీరోద్ధతుఁడు, ధీరలలితుఁడు, ధీరశాంతుఁడు.) ౪. శృంగారరసాలంబనపురుషుఁడు. (వీరు మువ్వురు. పతి, ఉపపతి, వైశికుఁడు. అందు పతి అనుకూలుఁడు, దక్షిణుఁడు, ధృష్టుఁడు, శఠుఁడు అని నలుతెఱఁగులవాఁడు.) ౫. సేనాధిపతి.

నాయన. వి. (నా¹ + అన¹.) ౧. జనకుఁడు, తండ్రి.

సీ. అబ్బ నాయన యయ్య యనఁ దండ్రి యన
నప్ప యన జనకాఖ్య లౌ నగనివేళ. ఆం. సం.
మాన. ౩.

౨. ఇది వాత్సల్యసంబోధనమునందును సంబో
ధ్యశబ్దమునకు మాఱుగాను ప్రయోగింపఁ
బడును. (శ. ర.)

నాయము. విణ. (సం. న్యాయః. ప్రా. నాఓ. క. నాయ.) న్యాయయుక్తమైనది; యుక్తము.

(వ్యవ.) వానిమాట నాయము కాదు.

వి. ధర్మము, పాడి.

గీ. మాకు నాయంబె నీతోడ మాటలాడ. నైష.
౪. ౫౯.

గీ. అమరపతి నేఁడు నీదుసెయ్యంబుఁ గోరి,
నన్నుఁ బంపిన వచ్చితి నాయ మగుట, నన్ను
దమ్ములకేల వృథావాదంబు. దశా. ౨. ౧౦౪.
రసిక. ౬. ౧౦౯.

నాయము. సం. వి. అ. పుం. ౧. నడపుట. ౨. పొందించుట. ౩. నయము, నీతి. ౪. ఉపాయము.

నాయి. వి. (క. నాయి. త. నాయ్.) కుక్క.

గీ... దొంతులు సేరి నాయి, దోర్ప నేర్చుఁగా
కది యేమి సేర్ప నేర్చు. కు. సం. ౧.
౨౯. (ప్రయోగాంతరము కానరాలేదు.)

నాయి. సం. వి. ఈ. స్త్రీ. దిక్కు. (కే. ని.)

నాయి(యు)ండు=నాయఁడు.

(శూద్రులనామాంతమున నుండుబిరుదు.)

వ... ఎఱ్ఱంగొంమి నాయిండును వారిమఱంది
సూరపనాయిండును... ద. శా. ౪. ౯౩౩.

వ... భాస్కరదేవని ప్రధాని(పె)న్నమనాయిం
డు... ద. శా. ౪. ౯౪౭.

వ... గజసాహిణిభాస్కరదేవని ప్రధానిపేరు
(మా)ండినాయుండు... ద. శా. ౪. ౯౪౯.

నాయిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. భార్య. ౨. రాణి, ప్రభ్వి. ౩. శృంగారరసాలంబనస్త్రీ. (ఈమె స్వీయ, పరకీయ, సామాన్య అని ముత్తెఱఁగులది. అష్టవిధనాయికలు: స్వాధీనపతిక, వాసకసజ్జిక, విరహోత్కంఠిత, విప్రలబ్ధ, ఖండిత, కలహాంతరిత, ప్రోషితభర్తృక, అభిసారిక.) ౪. ఒక దినుసుకస్తూరి.

నార. వి. (క. నారు. త. నార్. తు. నారు.) ౧. (జనుము మొ. వాని) తడప.

క. ఆరయఁ బువ్వులకతమున, నారలు తల
కెక్కినట్లు నానావిధసం, సారులు శివభక్తి
మెయిన్, వారక యెప్పుడుఁ ద్రిలోకవంద్యు
[illegible] శివ. సా. ౧౯౩.

సీ. నేలయు నింగియుఁ దాలము ల్వాయింప...
రా నారఁ గొని...కు. సం. ౯. ౧౩౫.

క...పసికిఁ దలుగు లమరించుటకై, నారలు
గావలె నని...శుక. ౨. ౩౩౯.

౨. చెట్ల పైచర్మము.

క. వీవుద్ధ్రిమిథునమేళన,కై రతిపతి యేయు
దుస్సిహరితద్యుతిఁ బై,నా రెగయఁ బొటము
రించిన,నారసముల మొన లనంగ నిన లవి
మించెన్. ఆము. ౪. ౧౧౫.

క. నారలె చీరలు తులసీ,హారంబులె భూషణ
ములు ననవరతసదా,చారమె జప ముర్వీ
బృం,దారకులకుఁ గాక రిత్తదంభము లేలా.
కుచేల. ౨. ౪౩.

౩. వల్కలము, చెట్ల తడపలతో నేయఁబడిన వస్త్రము.

ఆ. పరఁగు నార యనిన వల్కలసంజ్ఞ యై...
ఆం. భా. ౧. ౩౧.

ఉ. నారలు గట్టి కూర లశనంబుగ నుగ్రవనం
బులోఁ దపో, భారమునం గృశుం డయిన
బ్రాహ్మణుఁడు...భార. అర. ౨.౩౨౬.

ఉ. నారలు పట్టు లాకులు జనంబులు తాపసు
లట్లు కట్టుదుర్. హరి. ఉ. ౮. ౬౪.

జనుపనార=జనుమునుండి తీసినతడపలు.

మ. మొగ మెల్లన్ వళిపూర్ణ మైనయపుడున్
మూర్ధంబునన్ జన్నపా,రగతిం బాండిమ
యల్లుకొన్నపుడు...మల్లభూ. వై. ౯.

జ: నారచీర, నారజెల్ల, నారదబ్బ, నారపాచు, నారమడి.

నారంగక్షీరిణి. సం. వి. ఈ. స్త్రీ. క్షీరికా భేదము. (నారింజతొనలు వ్రాఁగిన నేతిలోఁ వేఁచి దానిలో పటికపంచదార వేసి పక్వమయినతరువాత దింపి సగముకాఁగినపాలు కొంచెము పోసి సుగంధద్రవ్యములతో పరిమళింపఁజేయఁబడినది ఇది వాతపిత్తహరము, పుష్టించనకరము. వాచ.)

నారంగము. సం. వి. అ. పుం. నారింజ. న. ౧. గర్జరము, ముల్లంగి. ౨. పిప్పలీరసము. ౩. నారింజపండు.

నారంగుఁడు. సం. వి. అ. పుం. ౧. విటుఁడు. ౨. కవలపిల్లలలో నొకఁడు.

నారకము. సం. విణ. (అ. ఈ. అ.) నరకసంబంధ మైనది. వి. అ. పుం. నరకము.

నారకి. సం. విణ. (న్. ఈ. న్.)=నారకికుఁడు.

నారకికుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) నరకము నం దుండువాఁడు, నరక మనుభవించువాఁడు.

నారకీటుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) మొదట ఆశ కలిగించి తుదకు ఆశాభంగము చేయువాఁడు, మోసగాఁడు.

నారకీయము. సం. విణ. (అ. ఆ. అ.) నరక సంబంధి.

నారకుఁడు. సం. వి. అ. పుం. నరకవాసి.

నారచీర. వి. (నార + చీర.) నారతో నేసినబట్ట.

సీ. రంగారుబంగారుచెంగావులు ధరించుళ్ళం
గారపతి నారచీర లూనె. ఉ. రా. ౬. ౩౨౦.

నారజీవనము. సం. వి. అ. న. - మనుష్యులకు జీవనాధారము- బంగారు. (విల్యమ్స్.)

నారజెల్ల. వి. (√నార.) మత్స్యభేదము.

ఆ. చీరచింపు జెల్ల నారజెల్ల...బంటువారి కెల్లఁ
బంచి యిచ్చె. ద్వా. ౧. ౨౪౦.

నారట్టము. సం. వి. అ. పుం. చీటికవేల. (శ.ర.)

నారణపక్షి. వి. (సం. నారాయణపక్షి.) పక్షి విశేషము. (శ. ర.)

నారదబ్బ. వి. (√నార) నారంగము. (ఏక [illegible] అని శ.ర.)

సీ... నారద బ్బనఁగ నారంగాభిధాన మై ప్రబలుచుండు. ఆం. భా. ౨. ౪౬.

నారదము. సం. వి. అ. పుం. ౧. నారంగము, నారింజ [illegible].

రగడ. తనుమధ్య దగ నారదమున నీరఖనములు, ఘనకురంటకకంటకములు చాన ఖరములు. ఉ. రా. ౬. ౬౧.

ద్వి... మొల్లలు నారదంబులు గొజ్జఁగులును. ద్వి. పరమ. ౪. ౨౬౫.

ద్వి. నల్లనియరఁటులు నారికేళములు, నారద పాటలినాగతింత్రిణులు. ద్వి. నల. ౧. ౧౭.

౨. సైంధవహిమాలయములనడిమికొండ.

వ. ఇవ్విధంబున వసుదేవనందనుండు నేమును... నారదంబు పరిభ్రమించి... హిమాచలం బెక్కి హేమకూటంబు ద్రొక్కి నిషధం బతిక్రమించి నిమిషంబున. ఉ. హరి. ౨. ౩౭.

నారదీయము. సం. వి. అ. న. అష్టాదశపురాణములలో నొకటి, నారదునకు సనకాదు లుపదేశించినట్లు వ్యాసుఁడు రచించిన మహాపురాణము.

నారదుఁడు. సం. వి. అ. పుం. -జ్ఞానము నిచ్చువాఁడు- ఒకానొక దేవర్షి.

నారపాచు. అ. క్రి. (√నార.) -భయాదులచే- కట్టుబట్ట తొలఁగు.

పంచచామరము. అలంతులయ్య కూర్తమస్త్రకాదు లైనజోదు లబ్బలారి వెన్నుచూపి నారపాచినాఁడ కాని నేఁడలంఘ్యబాహుశక్తిఁ దావకాజిలోన నంచుఁ బ్రచ్చలించి తెల్పెఁ దక్కుథల్ వచఃప్రయోగచాతురిన్. కకు. ౨. ౧౨౬.

నారమడి. వి. (√నార.) నారతో నేసినబట్ట. (శ. ర.)

ఇట్లే: నారగుడ్డ, నారబట్ట మొ.

నారము. సం. విశే. (అ. ఈ. న.) నరసంబంధమైనది. వి. అ. పుం. ౧. జలము. ౨. అప్పుడు పుట్టినదూడ, తర్ణకము. (మే. ని.) న. ౧. నరులసమూహము. ౨. జ్ఞానము.

నారళ్లు. వి. బ. ధాన్యభేదము.

వ... వెన్నముద్దలు దాళువాలు నారళ్లు రామబాణాలు... ప్రబంధ. ౧౧౨.

నారసము. వి. (సం. నారాచః. ప్రా. నారాచో.) ౧. బాణము, శరము.

సీ. రారాజు నైదునారసముల నొప్పించె... భార. భీష్మ. ౨. ౩౭.

గీ. పాశము ల్వెట్టి క్రొంకులు బ్రద్దపరులుఁ, గత్తి గొంతంబు లాడిసెల్లుఁ గత్తళములు, నారసములును వింటులు నగరిలోనఁ, బెట్టి... ఉ. హరి. ౨. ౯౨.

క. మండెడుబలుఁ నారసమున, గుండియ వగులంగ నేసి గూల్చితి దీనిన్. హర. ౭. ౫౩.

౨. బాణవిశేషము. (అచ్చయినుపబాణము అని శ. ర.)

వ... శరంబుల శిరంబులు ద్రుంచియు... నారసంబుల నీరసంబులు సేసియు... విక్ర. ౪. ౯౦.

చ... అయ్యామరవిరోధియాతనిహాయంబులనూతుని నాలు గేనుబాణములఁ గలంచి వేయిబలునారసముల్ మెయి నాఁట నేసి... ఉ. రా. ౩. ౩౫౪.

సీ... నారాచ మొప్పును నారస మన. ఆం. భా. ౨. ౨౧౩.

౩. ఇనుపయూఁచ.

(వ్యవ.) ఈకిటికీకి పది నారసము లున్నవి.

౪. చోరసాధనవిశేషము.

చ... క్రొంకి నారసము నాదిగఁ గల్గినసాధనంబు లన్నియు సుకుమారుఁ జేసికొని నేర్పున నేఁ [illegible] ప్రద్యుమ్నన్. దశకు. ౯. ౭౨.

నారసింహము. సం. విణ. (అ. ఈ. అ.) నరసింహసంబంధమైనది. వి. అ. పుం. నరసింహావతారమును గుఱించినపురాణము.

నారసింహుఁడు. సం. వి. అ. పుం. నరసింహావతారము ధరించినవిష్ణువు.

నారాచము. సం. వి. అ. పుం- నరసమూహమును ఆచమించునది- ౧. బాణము. ౨. ఇనుపబాణము. ౩. -తాటియాకులమీఁద వ్రాయుటకు సాధనమయి బాణమువలె నుండునది-గంటము. ౪. నీటియేనుఁగు. ౫. దుర్దినము.

నారాచి. సం. వి. ఈ. స్త్రీ. ఏషణి, అగసాలెవానియినుపత్రాసు.

నారాజి=నరాజి. వి. (సం. నారాచః.) ఖడ్గము, కత్తి.

శా. ఘోరాజిం దనతేజిఁ దోలి విమతక్షోణీత
లాధీశులన్, నారాజిం దెగటార్చి వీరభటు
సన్నాహంబుతోఁ జేరు...బహు. ౧.౫౧.

గీ. తళుకుఁబైతాణిసింగిణుల్ తరకసములు, రక
పుఁజికిలిసిరాజినారాజిఁ బన్ని, పతియెదుట
నిల్పె సాహిణి...చంద్రా. ౨. ౭౯.

శా...నేజాలు న్యారాజుల్ గైకొని కోటలోఁ
గొలుచునారాజుల్ తదంగంబు లుగ్రాజిం
జెక్కులు సేయుచో మరలె గంధానేకపం
బార్భటిన్. రా. వి. ౫. ౨౧.

నారాటకావుళంబు. వి. (క. నారాట.)సంగీతమందలిధ్వనివిశేషము.

ద్వి. ఘనతర నారాటకావుళం బనెడు,ధ్వని గూ
డ...బస. పు. ౩. ౯౩౦.

నారాయణగౌళ. సం. వి. ఆ. స్త్రీ. ముప్పదిరెండువపుంసకరాగములలో నొకటి.

సీ. గౌళ నారాయణగౌళ వసంతవరాళి పున్నా
గవరాళి శంకరాభరణమును ... ప్రబంధ.
౯౩. హంస. ౫. ౧౨౪.

నారాయణశక్తి. సం. వి. ఇ. పుం. పక్షివిశేషము.

నారాయణప్రియము. సం. వి. అ. న. హరిచందనము, పచ్చచందనము.

నారాయణబలి. సం. వి. ఇ. పుం. దుర్మరణము నొందినవానికి ఉత్తరక్రియలకు యోగ్యులుగా చేయుటకై నారాయణాదిపంచదేవతల నుద్దేశించి యిచ్చుబలిభేదము.

నారాయణము. సం. వి. అ. న. ౧. ఒకానొకతైలము. ౨. తైత్తిరీయోపనిషత్తులైదింటిలో కడపటిది.

నారాయణి. సం. వి. ఈ. స్త్రీ. ౧. లక్ష్మి. ౨. దుర్గ. ౩. శక్తి. ౪. ఋశ్యప్రోక్త, చల్లగడ్డ. ౫. ఒకానొకస్త్రీరాగము.

గీ. కన్నడయు జాయయును గౌళ కను వపూ
ర్వ,మైనభల్లాతకియును నారాయణియును,
క్రమత నిరువదినాల్గుస్త్రీరాగములును. ప్ర
బంధ. ౯౫. హంస. ౫. ౧౨౩.

నారాయణీయము. సం. విణ. (అ. ఈ. అ.) నారాయణసంబంధమైనది.

నారాయణుఁడు. సం. వి. అ. పుం. -నారములు -జలములు- అయనముగా కలవాఁడు; నార -జ్ఞానమునకు- అయనము-౧. విష్ణువు.

క. నారము లనఁగా జలముల,వే రయనం బనఁ
గ నెలవు ప్రీతిగ నాకున్, నారము లయ
నం బగుటను, నారాయణుఁ డండ్రు జనులు
నన్నుఁ గిరీటీ. భార. శాం. ఉ. ౪౨౧.

౨. నారాయణఋషి.(నరనారాయణులలో నొకఁడు.)

నారాశంసము. సం. వి. అ. పుం. ౧. పితృదేవతలసోమపానార్థమగుచమసపాత్రము. ౨. మనుష్యులను స్తుతించునది- మంత్రభేదము. ౩. [illegible](శే. వి.)

నారాశంసులు. సం. వి. అ. పుం. బ. పితృదేవతలు.

నారి. వి. (సం. నాడీ. ప్రా. నాళీ, నాడీ. క. త. నారి.) ౧. వింటియల్లెత్రాడు, మౌర్వి.

గీ. వింట్రికిని నారి యై పెక్కువిధములందు,
భూతభర్త భజించు నీభుజగవిభుఁడు. నైష.
౫. ౨౭.

గీ. అపుడు వి ల్లెక్కుపెట్టి వాలారుదూపు, నా
రిఁ గూర్చి నిశాచరనారిఁ గూర్చి, కాఁడ
నేసె తదీయవక్షస్థలంబు, రాఘవుఁ డమోఘ
తరశరలాఘవుండు. రామా. ౪. ౩౩.

గీ. కడలిదొన పాఁపనారియుఁ బుడమి తేరు...
పూని కడిమి, మెఱయఁ దిగప్రోల్లు గూల్చిన
మేటివేల్పు. నీలా. ౨. ౧౨౦.

గీ. అల్లె యరి నారి గొనయ మం చనఁగ వెల
యు, మౌర్వి... ఆం. భా. ౨. ౨౧౧.

౨. నరము. (చూ. నారికుఱుపు.)

జ: నారికాయ, నారికుఱుపు, నారిపుండు.

నారి. సం. వి. ఈ. స్త్రీ. ౧. మనుష్యస్త్రీ, మానుషి, ఆఁడుది. ౨. భార్య.

సీ. తా నారి యై యుండఁగా నజుం డాత్మజఁ
గవిసె భారతి నేర్పుకలిమి యెంత. కు.సం.
౮. ౭౫౪.

నారింజే(జో.) వి. (సం. నారంగః. ప్రా. ణారింగ.) ౧. నారంగము. (శ. ర.) ౨. కిచ్చలి, ఒకనాటి నారింజే. (చి. ని.)

నారికడము=నారికెడము, నాల్కడము. వి. (సం. నారికేళ.) కొబ్బరచెట్టు; కొబ్బరకాయ.

ద్వి. కడు నొప్పుమర్వాయకఫలము ల్నారి, కడ
పుఁగాయలు మున్నుగాఁ గలయట్టి. ప్రభు
లిం. (చి. ని.)

రగడ. నారి నారికడంపుఁబోఁ లెలు నాకు నాకు
లవృత్తి నొసఁగవు. వసు. ౩. ౧౪౪.

సీ. కాంస్యపాత్రను నారికడపునీరును గాజు
రాగులయందుఁ దక్రంబు భగ్న, పూగఫలం
బులు... భల్లా. ౩ ఆ. (చి. ని.)

నారికాయ. వి. (నారి + కాయ.) అల్లెత్రాటితాఁకుడువలన చేతులయందు కలిగెడుకాయ, కిణము. (శ. ర.)

నారికుఱుపు. వి. (√నారి.) నాడీవ్రణము, నరముమీఁద వేసెడికుఱుపు. (శ. ర, చి. ని.)

నారికెడము=నారికడము.

(కొబ్బరచెట్టు.)

చ...అరుణంపుబొండ్లములనారికెడంబులు వజ్ర
కుట్టిమం, బగుపథముం జెలంగు భవనాహృత
శేషితరత్నరక్ష క, భ్రగతరుసంతతిం బ్రథ
మభార్యఁ బురిం గిర వుంచె వార్ధి నాఁ.
ఆము. ౧. ౫౪.

సీ. కలిగొట్లు పొన్నలు కడుములు వెలఁగలు
గోరంట లుసిరిక ల్నారికెడము, లు...అచ్చ.
రా. సుం. ౨౫.

రగడ. నారికెడంబులు నారి కెడంబులు... ప్రబం
ధ. ౨౫౩.

నారికేళక్షీరి. సం. వి. ఈ. స్త్రీ. ఒకవిధ మగుక్షీరిక. (ఆవుపాలలో నూరినకొబ్బర పంచదార ఆవునెయ్యి వేసి మందాగ్నితో పక్వము చేసి భుజించినచో పుష్టిని ఇంద్రియవృద్ధిని కలిగించును. రక్తపిత్తవాతములను హరించును. కొంచెము గురుత్వము చేయును-వాచ.)

నారికేళము. సం. వి. అ. పుం. కొబ్బరచెట్టు.

నారిపుండు. వి. దే. (నారి + పుండు.) నారికుఱుపు.

గీ...నారిపుంట్కిపయుని బదిదినములు కట్టవడిఁ
దొలంగు. (చి. కి. చి. ని.)

నారీతరంగకుఁడు. సం. వి. అ. పుం. జారుఁడు.

http://telugulesis.com

నారీదూషణము. సం. వి. అ. న. ౧. స్త్రీలను దూషించుట. ౨. స్త్రీలకుదోషహేతువు.

(శ్లో. పానం దుర్జనసంసర్గః పత్యాచ విరహోఽటనమ్, స్వప్నోఽ న్యగృహవాసశ్చ నారీణాం దూషణాని షట్. మను.)

నారీష్ట. సం. వి. ఆ. స్త్రీ. మల్లిక, మల్లె.

నారు. స. క్రి. (√అను. అనుధాతువుయొక్క వ్యతిరేక ప్రథమమధ్యమపురుష బహువచనరూపము.) అనరు.

క. విదురుం డొక్కఁడు దక్కఁగ, సదస్యు లెవ్వరును ధర్మసంస్థయ మిది గ్యాడదు నార యతనిశీలము, కుదు రీలోకమున కింత కొఱ దలఁపంగన్. భార.ఉద్యో.౩.౧౯౦.

వసంతతిలక. ఈబాలు నెత్తికొని యింటికిఁ జన్న నన్నున్, నాబంధు లందఱు మనంబున నేమి నా రెట్లు...భార. ఆది. ౫. ౨౯.

నారుచె(ర్చు). స. క్రి. నాడఁజేయు.(శ.ర.)

గీ...మరుఁడు, వెడవెడన నార్వ నొగిలి సజ్జడిని గృహులు. ఆము. ౪. ౧౨౪. (శ. ర. పా. 'వెడవెడనె యార్వ' అని వావిళ్ల ప్రతి.పా. 'వెడవెడనె యార్చ' అని వేదం. పా.)

నారువ. వి. వృక్షవిశేషము.

సీ. నారువ సురపొన్న వారిజమును బొన్న నెల్లి మూలుగుబిల్లు నెమిలియడుగు. హంస. ౪. ౧౧.

నాఱు. వి. (త. నాఱు.) ౧. (మొక్కలు మొలచుటకు చల్లు) విత్తులు.

(వ్యవ.) వంగనాఱు చల్లిరి, బంతినాఱు పోసిరి.

౨. (నాఁటుటకై విత్తనములు ప్రత్యేకస్థలమున ఒత్తుగా చల్లి మొలపించు) మొలకలు.

సీ. అళికులంబులకప్పు గలయంతయును బుచ్చి నాఱు వోసినభంగి నవక మెక్క. భార. విరా. ౨. ౫౭.

ఉ...తత్తన్వూవల్లికతోన మైఁ బులకవర్గము కామునుఁడు నాఱు వోయఁగన్. నిర్వ. ౪. ౩౧.

సీ. నా అటుంచననఁగను మీఱు నాప్యాంయురావలి...ఆం. భా. ౨. ౩౫.

సా: నాఱుపోసినవాఁడు నీరుపోయకమానఁడు. (పుట్టించినదేవుఁడుఁ పోషింపక మానఁడు.)

నార్పత్యము. సం. విణ. (అ. ఆ. అ.) నృపతిసంబంధమైనది. వి. అ. న. నృపతిధర్మము, రాజత్వము.

నార్యంగము. సం. వి. అ. పుం. నారంగము, నారింజ.

నాలంబి. సం. వి. ఈ. స్త్రీ. శివునివీణ.(వాచ.)

నాలవకొలము. వి. (√నాలుగు.) చతుర్థకులము, శూద్రజాతి.

సీ. కోయిల నాలవకొలముదాయాదుల కేలుకోఁ జిగురాకు వేల యొసఁగు. కువల. ౩. ౯౬.

నాలవకొలమువాఁడు=శూద్రుఁడు.

సీ. శూద్రనామంబులు శోభిలు నాలవకొలమువార లని గాఁపు లని పల్క. ఆం.భా. ౨. ౨౭౨.

ఇట్లే: నాలవజాతివాఁడు.

శా. దేవా నాలవజాతివాఁడ నిను వర్థిం గొల్వఁగా వచ్చితిన్. భార. విరా. ౧. ౨౧౪.

నాలవతొలిపలుకు. వి. (√నాలుగు.) అథర్వణవేదము.

సీ.ఆవాలు పాలు పే లగు తాడిప్రదుకలు నెలమి నాలవతొలిపలుకునుదువ్వ, లోలిమై గొడుగుచు ... వేలుచుటయు నందుఁ గల్లరిసత్తియొకర్తు వొకమి. అచ్చ. రా. యు. ౩.౨౩.

నాలవవాఁడు. విశే. (√నాలుగు.) ౧. నాల్గవవాఁడు, చతుర్థుఁడు.

క. శాలీనసత్యధర్మ మగు బ్రహ్మకులంబునఁ

బుట్టినట్టినన్, నాలవవానిఁ జేయఁ దగునా యనఁబోకు దిగీశ్వరాళిలో, నాలవవాఁడవై బహుధనస్థుఁడవై మను మంచు మన్ననన్, లాలన చేసి ధాత యొకనవ్యవిమాన మొసంగి కెండియున్. ఉ. రా. ౧. ౨౨౭.

౨. నాలుగవతరమువాఁడు.

ద్వి. బ్రహ్మనాలవవాఁడు పరమసాహసుఁడు, బ్రహ్మచే వరములు వడసినవాఁడు. రం. రా. బాల. ౨౩ పా. ౪ పం. (బ్రహ్మకొడుకు పులస్త్యుఁడు. పులస్త్యునికొడుకు విశ్రవసుఁడు. విశ్రవసునికొడుకు రావణుఁడు.)

౩. శూద్రుఁడు.

సీ...కాఁపువాండ్రు నా నాలవవాండ్రు నా బలిజెవాండ్రనఁ జనుశూద్రసమాహ్వయములు. ఆం. సం. మాన. ౨.

నాలి¹. వి. ౧. అల్పకృత్యము; నీచకృత్యము.

ఆ. కూలి నాలిఁ జేసి గుల్లాపుఁబని చేసి, తెచ్చి పెట్టు నాలు మెచ్చ నేర్చు, లేమిఁ జిక్కువిభుని వేమాఱు దిట్టును...వేమన. ౧. ౬౩.

ఉ...కాఁకలం, దూలెదులేఁత మేను నయి తొట్రిలు నమ్మగనాలినాలిచా, గాలఘువర్తనుం డరసి యంగజబాధితగాఁ దలంచుమన్. పాండు. ౩. ౬౫.

౨. కపటము.

రగడ. ననలు వేడిన మొఱఁగి తప్పడు నాలి నాలికుచంబు మట్టుకు. పారి. ౪. ౧౬.

౩. (=ఆలి.) పరిహాసము, వేళాకోళము.

సీ. సతిమోమునకుఁ దమ్మి సరి యంటిమా భువనంబులో మిగులంగనాలియయ్యె. చమ. ౨. ౪౯.

విణ. ౧. కుత్సితము; అల్పము.

క. నాలుకలు రెండు నిన్నుం, గ్రోలెన కల్పించె నలువ ఘోరాహికి నన్నాలిగ్రహ మపుడుఁ దెగఁదినఁ, జాలద మృదుపవన విరహిజనదురితమునన్. మనుచ. ౩. [illegible]

శా. చెప్పం జిత్రముగాఁ జలంబు గొని వచ్చెన్నాలిపెన్నావన యే, సెప్పాటం దరియింతు...విప్ర. ౩. ౬౪.

క. ఆలాగునఁ గొనిపోయి నృపాలప్రియపాన్పుక్రిందఁ బాదుక లిడి యా, లూలామాలపునాలిగ, యాళి తనుం గానిదానియటువలె నుండెన్. సారంగ. ౩. ౧౩౬.

క...కడు నవ్వించుచుఁ జెఱఁగులు, ముడివెట్టన్ బేరఁటాండ్రు ముదితకనుబొమల్, ముడివెట్టె నాలిసిగ్గున...మనుచ. ౫. ౯౪.

౨. అసత్యమైనది, కల్లయైనది.

గీ. నాలిమాటలు నీపట్టెనామములును, శపథములుఁ జూచి నిక్కంబు సాధు వనుచు, నమ్మితినిగాక యిట్లనాఁడె నీదు, గుణ మెఱింగిన వెడలంగఁ గొట్టి విడుతు. విప్ర. ౫. ౫౫.

వ...రొద లేని నాలియేడ్పు లేడ్చు ప్రియల ననునయింప... చెక్కుటద్దంబులు నొక్కి... మనుచ. ౩. ౨౭.

క్రి. విణ. తేలికగా.

సీ. బ్రహ్మాండ మనుచిప్పఁ బ్రాణికందుకముల నాలి యాడుఁదు నొంటివ్రేలఁ బట్టి. ప్రబోధ. ౩. ౩౭.

జః నాలితనము, నాలిబూతము, నాలిముచ్చు.

నాలి²=నారి. వి. నరము. (చూ. నాలికుఱుపు.)

జః నాలికుఱుపు.

నాలిక=నాలుక. వి. జిహ్వ.

ద్వి. లే దంచు నేడ్వ నాలిక చూపు మన్న, నాదరంబున వక్త్ర మల్లనఁ దెఱవ. ద్వి. భాగ. (చి. ని.)

వ...నాలికలు వేలికలవిధంబునం దూలందూలుట గనుంగొని...జై. భా. ౮. ౧౦౦.

గీ. [illegible]డు శివద్రోహి యనుచుఁ గెరలి

యతనికంకణశేషాహి యావలించి, నాలికలు
గ్రోయుపగిది వనాలిచలిత, లాలితైలాలతా గ్ర
పల్లవము లమరె. రాజ. చ. ౨. ౧౪౫.

జః నాలికచేలు.

నాలికచేలు. వి.(√నాలిక.) ౧. తృణవిశేషము. (శ. ర.) ౨. (పశువుల)జిహ్వారోగవిశేషము.

ద్వి. నరుదకన్నును నీరు నాలికచేళ్లు...అడిగా
చెన్నఁ, గలపసరాలరోగమునకు...నవ. ౧. ౩౦
పా. ౧౯ పం.

నాలికుఱుపు=నారికుఱుపు. వి.(√నాలి^{2}.చి.ని.)

నాలిగాలి. వి.(√నాలి^{1}.)అల్పమైనగాలి, మందమారుతము.

క. అని వనిత నాలిగాలిం, గనలుచుఁ బోనాడి
తుహినకరకిరణఝరిక్, మునుగఁ జనఁ జెలు
లు గని వో, యని వనరుచు...వసు. ౪. ౫౧.

ఇట్లే: నాలిగాడ్పు, నాలితెమ్మెర.

సీ. వలినాలిగాడ్పుబోదలహెచ్చరికలకుఁ జలివె
ల్గునుదుటువెన్నెలలసెగకు. నీలా. ౩. ౧౫.

చ. పొలుపుగ నందుఁ బెండ్లినడుపుల్ నటుపుక్
వలినాలితెమ్మెరల్. విజ. వి. ౧. ౧౩.

నాలితనము. వి. (√నాలి^{1}.) ౧. అల్పత్వము, నైచ్యము.

ఆ. ఇదియ నాకు నాకు నితరేతరద్వేష, హేతు
వనుచుఁ దోఁచె నేకత న్వి, భూతి నెరపు
నేను బుంవ్యక్తులకు నాలి, తనముతో సమా
ఖ్య మనుచు బెట్టు. రాఘవ. ౨. ౯౩.

౨. కపటము; వంచకకృత్యము, కుత్సితపుపని.

(చల్లగాలి.)ఉ. నాలితనంబు నేర్చుకొని నక్కు
చు నక్కుచు వాడవాడ వ్రేలాలవలీలతావలి
కెలంకులనుం డిటు వచ్చి వచ్చి దం, భోళి
యుఁబోలె మీఁదఁబడిపోయెడు...రామా.
౮. ౪౮.

(నారదుఁడు.)ద్వి. తననాలిత[illegible]

జేసి, నరసి[illegible]ఁడు నిప్పుఁ జంప నిలింప,
వరుతోడ యాదవాన్వయమునఁ బుట్టె...అ
నుచు [illegible]...[illegible].౧.౧౭పా.౧౫౦.

గీ. నాలితనములు మానవే నాతి యేల, యేల
వాడుదు చూడు మా మేలుకీల. రాజ. చ.
౨. ౧౪౩.

నాలిబూతము. విణ. (√నాలి^{1}.) కుత్సితుఁడు; కుత్సితురాలు.

గీ...కుచ్చితుఁడు దోసకారి చోఁటి, పాలసుఁడు
నాలిబూతంబు పలువ తులువ, కూళ గను
సన వత్రిల్లుఁ గుజను పేళ్లు. ఆం. నం. మాన.
౧౧.

నాలిముచ్చు. విణ. (√నాలి^{1}.) కుత్సితము; మందము.

ఆ. తగినమాట యొకటి పొంగ పెట్టనేయక,
యంచలార యాలకించి వినఁడు, తెలివి
గలుగువారికెలన నుండెడుమీఁదు, నాలిము
చ్చునడక నడక గాదు. చంద్రా. ౪. ౫౯.
(ఉభయార్థములకు నిదే యుదాహరణము.)

నాలుక=నాలిక, నాల్క. వి. (క. నాలిగె. త. నాక్కు.) ౧. జిహ్వ.

సీ. భానుబింబము నంటఁబట్టి మంకించుపోల్పన
హిధ్వజము నాలుకలు గ్రోయ. భా. రా.
యు. ౩౪౨.

మత్తకోకిల. నావుమక్ మఱుమాట లాడఁగ నా
లు కాడక యుండి...భార. స్త్రీ. ౧. ౧౩౫.

ద్వి. ఆలోనఁ బవనజుఁ డసమానవిజయు, లోలుఁ
డై వానినాలుక పీకి చంపె. రం. రా. సుం.
౨౬౨ పా.

౨. అగ్నిజ్వాల, మంట.

సీ. అజగవాదులకును బ్రజ లైనధనువులుఁ బోది
నాలుకలు గ్రోయు ప్రదరములును. కకు. ౨.

http://telugthesis.com

ఉ. వైరివినాశనక్రియకు వాసవుఁ డిచ్చిన డాఁచియున్న యా,ఘోరపుశక్తి నాలుఁకలు గ్రోయ మెఱుంగులు ప్రజ్వరిల్ల...తగఁ గేల నమర్చి పేర్చి...భార. ద్రో. ౫. ౨౨౯.

(కృష్ణుఁడు కుంతితో నన్నమాట.) గీ. నాలుకలు గ్రోయుయజ్ఞానలము దనిపి, యురగనావం గని సంతృప్తి యొసక మెసఁగు. భార. ఉద్యో. ౪. ౧౨.

(బ.) సర్పజిహ్వకలు.

గీ. అప్రమత్తుండ వగుచుఁ బద్ధాక్ష నీవు, మ్రింగుడువుచాల నాఁకట వ్రేఁగుచుండి, నాలుకలు గ్రోయుభూరిపన్నగమువాతఁ, బడినయెలుకను భక్షించుపగిది ననఘ. భాగ. ౪. ౭౨౯.

ఉ. నాలుక లోలిఁ గ్రోయుచు ఘనస్ఫుటనిశ్వసితానిలంబులం, దూలిచె దేవయానములఁ దోరము లైనభుజంగసంఘముల్. భా. రా. యు. ౧౩౬౪.

నాలుకపయి నువుగింజ నానదు=నాలుక నువుగింజనానదు.

ఉ. ఎక్కడివాఁడవోయి యొకయింత యెఱుంగవు బుద్ధికౌశలం,బెక్కడ కేఁగె నాలుకపయి న్నువుగింజయు నానదట్టిబల్,తక్కరి నారదుం డతఁడు దైవతమార్గమునందు నేఁగఁగా, నక్కట నన్నుఁ జేర్కొనితి వాఁతఁడు విన్న ననర్థ మొందదే. నిరం. ౪. ౧౯.

నాలుకబెల్లము=వాఙ్మాధుర్యము, మాటలతీపి.

క. వికచముఖుఁ డగుచు శాత్రవు,లకు హితులగునట్టివారలం గని భూపా,లకుఁ డెడ్డకత్తెరయు న్నాలుకబెల్లము నై మనఁబులుం గనవలయున్. భార. శాం. ౩. ౨౬౭.

నాలుకముల్లు విఱుగు=మాటలాడలేకపోవు; అవమానము కలుగు.

గీ. అకట మాఱుమాట లేక తా రంత చేపి, బ్రదికి పోయిరి పులి పేదపడినఁ బసుల [illegible] యొక్కాఁడి రనుకత వచ్చె నాకు, మునుల లోపల నాలుకముల్లు విఱిగె. ఉ. హరి. ౪. ౧౦౨.

గీ. ప్రాంతభూరుహముల గల్లుపండ్లు దఱిచి, త్రుళ్లుచిలుకలనాల్కల ముల్లు విఱుతు. కవిక. ౩. ౧౧౦.

నాలుగు=నాలువు, నాల్గు. స. ఔ. బ. (క. త. నాల్కు, నాల్.) మూఁడునొకటి. (దీనికి వృత్తియందు 'నాలు, నాల్, నలు, నల్' అనురూపము లగును.)

చ...పది మేనియందుఁ గ్రిక్కిఱియఁగఁ జేసి నాలుగిటు సేసి దురంగములన్...భార. విరా. ౩. ౨౧౫.

చ...పెట్టుఁ గలమాన్నము నొల్చినపప్పు నాలుగే, న్వాగపినకూరలున్...ఆము. ౧. ౭౦.

సీ. గర్వించి నట్లుండు ఘుస్రంబు నాల్జాలు నెదిరిఁ దన్నునఁగాంచు నెఱుక లేమి. కాశీ. ౬. ౧౯.

చ. అని తనకూఁతుఁ దోడ్కొనుచు నల్లుని యింటికి నేఁగ మామఁ జూ,చనలములోన నె య్యొలికినట్టుల మండుచు నిల్లువెళ్లి వాల్దినములం నేఁడు నాకడకుఁ దెచ్చితి వే నల రాఘవుండ నే, దనుజగృహీత సీతఁ దవదా,రని క్రమ్మఱఁ దెచ్చి యేలఁగన్. జై. భా. ౬. ౨౯.

విశే. కొంచెము, అల్పము.

గీ. ఎఱిఁగినవి నాల్గు నొడువ నెల్లెని లెస్స. ఆము. ౪. ౬౭.

నాలుగవలగ్నము=కర్కాటలగ్నము.

సీ...నలుదునాలు, గవలగ్నంబుననన్ని గాములును మేల్పాడ్కులఁ దనరార వేడ్కఁ బొడమి, మొదలి వెలంది రామునిఁ గాంచె... అచ్చ. రా. బాల. ౭౪.

వాడుకలోని ప్రయోగవిశేషములు:

అమ్మ పెట్టవలసినవి నాలుగును పెట్టినఁ గాని అబ్బాయి ఊరకుండఁడు.

http://telugúthesis.com

వాఁడు నన్ను అనవలసినవి నాలుగును అన్నాఁడు. వాఁడు చదివినవి నాలుగుముక్క లైనను గర్వముమాత్రము ఎక్కువగా నున్నది.

జ: నలుకాలు, నలుగంబాలాట, నలుగడ, నలుగుఱు, నలుగేలు, నలుజాలు, నలుతుము, నలుదిక్కులు, నలుదెసలు, నలుపలము, నలుమడి, నలుమడించు, నలుమూలు, నలుమొగంబులప్రోడ, నలుమొగంబులయన్న, నలుమొగంబులవేల్పుచెలువ, నలుమోమయ్య, నలువ, నలువంక, నలువండ్రు, నలువది, నలువదుగురు, నలువురు, నలుసాల, నల్గడ, నల్దెస, నల్వ, నల్వగ్రుడ్డు, నల్వది, నాలవకోలము. నాలవతొలిపలుకు, నాలవవాఁడు, నాలుగుమూలలాట, నాల్నాఁడు.

నాలుగుమూలలాట. వి. (√నాలుగు.) బాలికాక్రీడావిశేషము.

సీ. అచ్చనగండ్లు దోయాలును దాఁగిలిమూఁతలు నాలుగుమూలలాట. దశా. ౮. ౮౧.

నాలువు=నాలుగు, నాల్గు.

క. ధ్రువమండల మాదలగా, రవిమండల మడుగుగాఁగ రాజిలుపదునా,లువులక్షల యోజనముల,భువనము త్రిదివ మిది భోగభూమి నృపాలా. కకు. ౩. ౬.

ఉ. ఆదిననంతసంఖ్యఁ దనరారుచు నేరికగమ్యమైనయా,వేదము లెల్లవిప్రులుఁ బ్రవీణతతోఁ బఠియించునట్లుగా, శ్రీ దనరార నాలువుగఁ జేసినపుణ్యుఁ బరాశరాత్మజున్, మోదముతో నుతింతు... విక్ర. ౧. ౧౦.

నాల్క=నాలుక, నాలిక. వి. జిహ్వ.

గీ. నాసికాగ్రంబు వంగుట నాల్క నల్లనగుట వదనంబు గడు నెఱ్ఱనగుట యుప్పి,రాసభముల బూనినరథము నెక్కి, యమునిదెసఁ జనఁ గలఁ గంట యాయు వడఁచు. మార్క. ౩. ౩౫౩.

చ. ఫణఫలకంబు విచ్చి...మణిమయపీఠమధ్యమునఁ నాల్కలు గ్రోయుచు నున్నవాసుకిన్, ఫణికులసార్వభౌముఁ గని...శైవ. ౫. ౨౯.

గీ. వేఁవేలుమస్తకములు వేఁవేలు, కన్నులును వేఁవేలునాల్కలును గలుగు,మూర్తి పై ... హరి. పూ. ౭. ౧౦౧. ఆం. శా. ౨. ౧౮౩.

నాల్క(ర్క)డము=నాలికడము.

(కొబ్బెరకాయ.)

ఉ. అల్లనఁ జేర వచ్చి ధవళాన్నముఁ గమ్మనియాలనేతితోఁ, బెల్లముతోడ నాల్కడపుఁ బెసముతోడను నిమ్మపండ్లతోఁ, వల్లభుకూర్మి నెచ్చెలికి వారణవైరికి మంచుకొండరా,యల్లునికిం బినాకికిఁ బ్రియంబున మార్వశి వెట్టె భిక్షమున్. హర. ౫. ౪౬.

నాల్గు=నాలుగు, నాలువు.

క. నారాయణపరములు నిజ,మారయ బ్రహ్మంబుఁ బరము సంచితసత్త్వా, దారతపంబులు గావున, నారాయణపరత వీనినాల్గిటి నిచ్చున్. భార. శాం. ౨. ౫౨.

శా. నాల్గుం జెల్లెడి బ్రహ్మచారిగృహివానప్రస్థయత్యాశ్రమం, బు లైవల్యవివకు లుత్తమపదంబుం జేరువా రిట్టివి, రద్గోపించిన సంతతుండుఁ జెడు మీరా యోర్చువా రిమ్మెయిన్. ఉ. హరి. ౪. ౫౩.

నాల్గుకన్నులవేల్పు=అగ్ని దేవుఁడు.

సీ. నాల్గుకన్నులవేల్పునకు శ్రేష్ఠు తెన్నైనఁ జేసి మే లేమియుఁ జెందకున్న. అష్ట. రా. బాల. ౫౪.

జః నాల్గుగంబములయాట.

నాల్గుగంబములయాట=నలుగంబాలాట.

గీ. దోయముల్ సరిబేసలు దొరయునాల్గుగంబములయాట లచ్చనగండ్లు మొదలగాఁగ [illegible] శృంగార మలర, బాలల

తోడ నాఁడు భూపాలపుత్రి. ఇం. కు. ౨. ౧౪౩.

నాల్నాఁడు. వి. (నాలుగు + నాఁడు.) ౧. చతుర్థదివసకృత్యము, నాల్గవదినమున చేసెడిపని. (ఋతుస్నానము.)

ఆ. కలితకీర్తిశాలి కశ్యపుఁ డొకనాఁడు, మానవతియఁ జెఱఁగుమాసి యనల, నామతీర్థవారి
నాల్నాఁడు చేసిన, యతివఁ గాంచి ప్రముదితాత్ముఁ డగుచు. హ. వరాహ. ౪. ౬౧.

౨. చతుర్థదివసము, నాలుగవదినము.

గీ. సవిత్రుఁ డుదయింప నాల్నాళ్ల జలకమాడి,
జూడ వెవ్వారిఁ బురుషునిఁ జూచికాని.
కాశీ. ౨. ౭౨.

నాళము. వి. లాడము. (శ. ర.)

(వ్యవ.) ఎద్దునకు నాళములు వేసినారు.

నాళము. సం. విణ. (అ. ఈ. అ.) నడతృణసంబంధమైనది. వి. అ. పుం. న. ౧. గడ్డిలోనగువానికాఁడ; పద్మాదిదండము, తామర లోనగువానికాఁడ. అ. న. ౧. క్రోవి, గొట్టము. ౨. బోలువరము; రక్తనాళము. ౩. కత్తిపిడి. ౪. రంధ్రము. ౫. మగుటి. (కే.ని.) అ. పుం. ౧. జలనిర్గమము, నీరుపోవుటకై యేర్పఱచినగొట్టము. (తూముకాలువ లోనగునది.) ౨. నడము, కిక్కిసకసవు♣.

నాళవంశము. సం. వి. అ. పుం. ౧. బొంగువెదురు. ౨. -వెదురువంటికాఁడ కలది- నడము, కిక్కిసకసవు♣.

నాళి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. ౧. నాడి, తామరలోనగువానికాఁడ. ౨. దేహమందలిబోలునరము. ౩. వాతాదినాడి. ౪. నాడీశాకము♣. ఈ. స్త్రీ. ౧. శాకకలంబము, గోఁగు మొ. వానినార. ౨. గడియకాలము, ఇరువదినాలుగునిమిషములు. ౩. గజకర్ణవేధని, ఏనుఁగుచెవి కుట్టుసాధనము. ౪. తామర♣. ౫. తామరకాఁడ, ౬. ప్రణాళి, నీళ్లు పోవుతూములోనగునది. ౭. కాలమును తెలుపుటకై చేతితో కొట్టుఘటీయంత్రము.

నాళిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. నాళము, తామరలోనగువానికాఁడ. ౨. నాలితాశాకము, పెద్దతూఁటికూర♣. ౩. చర్మకష, సంబరేను♣. ౪. హస్తికర్ణవేధని, ఏనుఁగుచెవి కుట్టుసాధనము. ౫. శ్వేతకలంబి, తెల్లతీఁగబచ్చలి♣. ౬. క్రోవి, గొట్టము; వెదురుగొట్టము. ౭. ఘుల్లీరంధ్రము, ప్రొయ్యిసందు. ౮. గడియకాలము. ౯. రంధ్రము. (కే. ని.) ౧౦. ఒకజాతివెదురుగంప. (కే. ని.)

నాళికము. సం. వి. అ. పుం. ౧. తామర♣. ౨. దున్న, మహిషము. న. ౧. తామరపూవు. ౨. వేణువు, పిల్లనఁగ్రోవి. ౩. సంబరేను♣.

నాళీకము. సం. వి. అ. పుం. ౧. ఇనుపనాళముకలఆయుధము. (తుపాకి మొ.) ౨. బాణము; బాణపుములికి. ౩. కొబ్బరచిప్పతో చేసినకమండలువు, నారికేళకమండలువు. న. ౧. తామరపువ్వు. ౨. తామరతంపర, పద్మసమూహము.

నాళీకాసనుఁడు. సం. వి. అ. పుం -పద్మాసనుఁడు - బ్రహ్మ.

నాళీకిని. సం. వి. ఈ. స్త్రీ. ౧. తామరతంపర, పద్మసమూహము. ౨. తామరకొలను.

నావ. (సం. నౌః. ప్రా. నావా. క. నావె. త. నావాయ్.) ఓడ, కలము.

సీ. ఓడ నావ యనంగ నొప్పుచుండుఁ దరణి...
ఆం. భా. ౧. ౧౫౭.

మ. ఘనసౌధాళి వియద్ధునీజలధి వీఁక న్నావలై
నీడ దోఁప...ఆము. ౨. ౧౨.

ఉ. నావెఁడుమద్ధనంబుఁ గొని నా కిడవొల్లక
కార్యబుద్ధియై. కేయూర. ౩. ౧౯౪.

http://sanskritcentral.org/

http://telugutthesis.com

నావ. సం. వి. ఔ. స్త్రీ. తరణి, ఓడ.

నావకుఁడు. సం. విణ. (అ. ఇకా. అ.) నుతించువాఁడు.

నావనీతము. సం. విణ. (అ. ఈ. అ.) నవనీత సంబంధమైనది.

నావారోహుఁడు. సం. వి. అ. పుం. ౧. నావ మీఁద ప్రయాణము చేయువాఁడు. ౨ - పడవ మీఁద ఎక్కించుకొనువాఁడు - నావికుఁడు, ఓడవాఁడు.

నావి. వి. సస్యరోగవిశేషము. (శ. ర.)

నావికుఁడు. సం. వి. అ. పుం. ౧. కర్ణధారుఁడు, ఓడ నడపువాఁడు. ౨. నౌకాయాత్ర చేయువాఁడు, ఓడమీఁద పోవువాఁడు.

నావుడు=అనవుడు. అవ్య. ద్రు. (√అను.) అనిన పిమ్మట.

ఉ. నావుడు నవ్వులాట కనినం బవనాత్మజ యింత యేటికిన్. భార. ఉద్యో. ౩. ౬౧.

మ. ...పద్మాక్షుఁ డుద్ధురతిం దోడ్కొని పొమ్ము ...పురంధరపుత్రా మనవీటిలోనఁ గలయోధవ్రాతముల్ నావుడున్. ఉ.హరి. ౨. ౨౨.

క. ఉడురాజ నీవు పొడిచిన, జడనిధి యుడుకెక్కి వెక్కసంబునఁ బొంగున్, బడబాగ్ని మీఱి నావుడుఁ, బడఁతుక నీవేఁడిఁ జిమిడి పడ కెట్లుండున్. ద్వా. ౫. ౧౪౨. (ఇట 'అనఁగా, కాఁగా' అని భావము.)

నావురు=నాఁగురు. వి. నాగిని, ఒకజాతివృక్షము.

గీ...నాగిని నావురు నాఁగు రనఁగఁ, గేరు... ఆం. భా. ౨. ౬౨.

వ...కమ్మతావులు కలనావురుశాఖలు వఱచి... మనుచ. ౪. ౬౦.

నావ్యము. సం. విణ. (అ. ఆ. అ.) నావచే దాఁటఁదగినది (దేశము,- నది మొ.) వి. అ. న. నవత్వము, నూతనత్వము, [illegible]

నాశకుఁడు. సం. విణ. (అ. ఇకా. అ.) ౧. నాశము చేయువాఁడు, నశింపఁజేయువాఁడు. ౨. నశించువాఁడు.

నాశనము. సం. విణ. (అ. ఆ. అ.) నాశము చేయునది. (అ. ఈ. అ.) నశింపఁజేయు సాధనమైనది. వి. అ. న. ౧. నశింపఁజేయుట. ౨. కనఁబడకుండ చేయుట.

నాశము. సం. వి. అ. పుం. ౧. చేటు. ౨. మరణము, చావు. ౩. అదర్శనము, కనఁబడమి. ౪. పలాయనము, పాఱిపోవుట. ౫. అనుపలంభము, గోచరముకాకపోవుట.

నాశయిత. సం. విణ. (ఋ. త్రి. ఋ.) నశింపఁజేయువాఁడు.

నాశితము. సం. విణ. (అ. ఆ. అ.) నాశము చేయఁబడినది, నశింపఁజేయఁబడినది.

నాశ్యము. సం. విణ. (అ. ఆ. అ.) నాశము చేయఁదగినది, నశింపఁజేయఁదగినది.

నాష్టికుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) నష్టద్రవ్యమునకు స్వామి, పోయినసొమ్మునకు అధికారి.

నాస. సం. వి. ఆ. స్త్రీ. ౧. ఘ్రాణేంద్రియము, ముక్కు. ౨. ఏనుఁగుతొండముయొక్క అగ్రము, పుష్కరము. ౩. ద్వారముపై నుండు అడ్డకమ్మి. ౪. శబ్దము, ధ్వని. ౫. వాసకము, అడ్డసరము.

నాసత్యులు. సం. వి. అ. పుం. ద్వి - అసత్యము లేనివారు- అశ్వినీకుమారులు, దేవవైద్యులు.

నాసరజెంగు. వి. గలిజేరువంటియొక నేలచెట్టు. (చి. ని.)

నాసానాహము. సం. వి. అ. పుం. శ్వాసనిరోధము కలిగించు నాసికారోగవిశేషము.

నాసాపుటము. సం. వి. అ. పుం. న. ముక్కు- [illegible]

http://telugudthesis.com

నాసామణి. సం. వి. ఇ. పుం. ముక్కఱ.(శ.ర.)

నాసారంధ్రము. సం. వి. అ. న. ముక్కురంధ్రము, ముక్కుఁగ్రోళ్లలో నొకటి. (ఇట్లే: నాసావివరము, నాసాచ్ఛిద్రము.)

నాసాలువు. సం. వి. ఉ. పుం. కట్ఫలము, పిన గుమ్ముడు ?.

నాసావంశము. సం. వి. అ. పుం - ముక్కునడుమ వెదురువలె నుండునది - ముకుదూలము.

నాసాస్రావము. సం. వి. అ. పుం. జలుబుచేత ముక్కునందు చీమిడి కాఱుట, పడిసెము.

నాసి. వి.పిల్లి,మార్జాలము.(శ.ర.) విణ.నికృష్టము. (వ్యవ.) ఇది నాసిరకపుగుడ్డ.

నాసిక. సం॰౧. నాస. ౨. ఒకానొకపట్టనము.

నాసికంధముఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ముక్కుతో ఊఁదువాఁడు. ౨. ముక్కుతో ధ్వని చేయువాఁడు.

నాసికంధయుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) ముక్కుతో త్రాగువాఁడు, ముక్కుతో ఎగఁబీల్చువాఁడు.

నాసిక్యము. సం. విణ. (అ.ఆ.అ.) ౧. నాసికయందు పుట్టినది. ౨. నాసికయం దున్నది. వి. అ. పుం. ౧. అనునాసికధ్వని. న. నాసిక, ముక్కు.

నాసిక్యులు. సం. వి. అ. పుం. ద్వి. అశ్వినీకుమారులు. (వై. ని.)

నాసిరిల్లు. అ. క్రి. ౧. నశించు. (శ.ర.) ౨. కృశించు. (చి. ని.)

నాసిల్లు. అ. క్రి. నవయు,కృశించు,క్షీణించు.

క. ఈసరణిఁ గామతంత్రా, భ్యాసపరిశ్రాంతి మిగులఁ బరవశ మైనన్, నాసిలి ధాతుక్షయమై, మాసములోపలన వాఁడు మరణము నొందున్. వై. భా. ౫. ౧౦౭.

సీ. శీతాంశు నొకఁడు నాసిలుచుండఁ గోపించె భానుని నొకఁ డుర్విఁ బడ నదల్చె. పి. శకుం. ౨. ౩౮.

ద్వి. వాసి వన్నెయుఁ దప్పి వర్తించురాజు, నాసిల్లి సమయు నెన్నఁగ సభలందు. ద్వి. శి. సా. ౧. ౪౩ పా. ౬ పం.

నాసీరము. సం. విణ. (అ. ఆ. అ.) అగ్రేసరము, ముందు పోవునది. వి. అ. పుం. ౧. ముందు పోవుసేన. ౨. సేనాముఖము,అనిమొన.

నాసీరుఁడు. సం. వి. అ. పుం. సేనకు ముందు నడచుయోధుఁడు.

నాస్తికత. సం. వి. అ. స్త్రీ. దేవుఁడు లేఁ డనియు పరలోకము లే దనియు నమ్ముట.

నాస్తికుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) ౧. పరలోకము లేదు అనునమ్మకము కలవాఁడు. ౨. దేవుఁడు లేఁ డనునమ్మకము కలవాఁడు; వేదములయందు నమ్మకము లేనివాఁడు.

నాస్తిక్యము. సం. వి. అ. న. = నాస్తికత.

నాస్తిదము. సం. వి. అ. పుం. మామిడిచెట్టు. (వాచ, కల్ప.)

నాస్యము. సం. వి. అ. న. (ఎద్దుమున్నగువాని) ముకుఁద్రాడు.

నాహము. సం. వి. అ. పుం. ౧. బంధము,కట్టు. ౨. బోను, కూటము.

నాహారిగడలు. వి. బ. వాద్యవిశేషములు.

(నలకూబరుఁడు.) ఉ. ముందఱ నాహారిగడలు మ్రోయ భటావళి వెంట నంటి రా, వందిజనంబు గ్రమ్మి కయివారముఁ జేయఁగఁ గుందనంపుమే,లందల మెక్కి వేడ్కఁ దను నచ్చరలందఱు మెచ్చి చూడ సంక్రందనుకొల్వు కేఁగు౯. ఉ. హారిశ్చ. ౪. ౧౧౩.

నాహలుఁడు. సం. వి. అ. పుం. ఒకజాతిమ్లేచ్ఛుఁడు.

నాహుషి. సం. వి. ఇ. పుం- నహుషునికొడుకు - యయాతి.

ని

ని^{1}. అప. ౧. ద్వితీయావిభక్తిప్రత్యయము. (చూ. ఇ^1. ఉదా:-కృష్ణుని గంటిని.) ౨. భూతార్థకోత్తమపురుషైకవచనప్రత్యయము. (చూ. ఇ^1. ఉదా:-చూచితిని గృష్ణుని.)

ని^{2}. అప. వ్యతిరేకత్వవర్ణకార్థమునవచ్చుప్రత్యయము
ఉదా:-చేయనికృష్ణుఁడు, పెట్టనికాముఁడు మొ.

ని^{3}. అప. ౧. కొన్నిశబ్దములకు ద్వితీయాదివిభక్తులు పరమగునపుడు వచ్చుఆగమము.
ఉదా:-రామునిచేత, రామునికి మొ.
౨. గుణవాచకములకు కర్మధారయసమాసమందు వచ్చెడియాగమము.
ఉదా:-నల్లనిగుఱ్ఱము, తెల్లనిగోడ మొ.

ని. సం. అవ్య. ౧. నితాంతము, అధికము, అతిశయము.
ఉదా:-నికామము, నిపీతము మొ.
౨. అభావము.
ఉదా:-నివృత్తి, నిధనుఁడు, నిమూలము, నికర్షణము మొ.

నిఃక్షత్త్రము. సం. విణ. (అ. ఆ. అ.) క్షత్త్రియశూన్యము. (దేశాది.)
ఇట్లే : నిఃక్షత్త్రియము.

నింకెఱ. అవ్య. క్రి. విణ. శీఘ్రముగా. (చి. ని, శ. ర, బ్రౌ.)

నింగి. వి. ౧. ఆకాశము, అంతరిక్షము.
ఆ. అలిగి యాఁడుగఱచి యాఁకటిపెలుచన, నిలువలేక యసుర నింగి దాఁకఁ, బెరిఁగి...భార. ఆది. ౫. ౪౯౧.
గీ. నింగి నేలయుఁ దాటింప నంగలించు, పగిది నేతెంచెఁ గ్రోధంబు గగనవీథి. నైష. ౭. ౪౮.
క. పొంగుచు నరదముపైఁ బొలఁతిం గూరిమి ననిచి నేల్పుతెరువునఁ బఱచెం, బంగరుపిచ్చిక గొంచుఁ, నింగికి సాళువపుఁబులుఁగు నెగయుతెఱఁగునన్. అచ్చ. రా. ఆర. ౩౨. భార. విరా. ౧. ౧౩౨. ఆం. భా. ౧. ౩౯.
౨. స్వర్గము. (చూ. నింగిమ్రాను.)
జ: నింగిచూలి, నింగిముట్టు, నింగిమ్రాను, నింగివడు, నింగివీగ.

నింగిచూలి. వి. (√నింగి.) నభస్వంతుఁడు, వాయువు, గాలి.
గీ...నింగి, చూలి మబ్బులపగదాయ గాలి... అన మారుతాఖ్య లగు...సాం.ని. దే. ౧౩౭.

నింగిప(వ)డు. అ. క్రి. (నింగి + పడు.) సూర్యుఁడు మొ. అస్తమించు.
ఆ. సీత నట్లు వేఁడ నేని మిన్నక యున్కి, నఖిలభూతములకు నధిపుఁడల్కఁ, బట్టపగలు నింగిపడిరో నా పేనార, బోంధకార మడర నపుడు కపులు. భా. రా. యు. ౨౪.
క. ఏ శేమి కాచెదరు తా, నేరూపున బ్రతుకు వీర లేల మరలు జం, భారియుఁ గాచినఁ దన్నను, వారిసమరిగాక నింగివడనిచ్చెద మే. భార. ద్రో. ౩. ౧౩౨. (నింగిఁబడు అని అపముద్రి.)
శా. అద్వైతేయతనూజ నింగివడఁగా హర్మ్యంబుపై నొక్కనాఁ, డేదిక్కుం జెలివిందు మెండుకొనఁగా శ్రీకాంతనిద్రారతిన్, మోదింపన్...ఉ. హరి. ౫. ౭౪.

నింగిమిరి. వి. మువర్చ్వల కీ. (శ. ర, బ్రౌ.)

నింగిముట్టు. అ. క్రి. (√నింగి.) ఆకాశమునంటు, ఉన్నతమగు; మిక్కిలి యధిక మగు.

వ...మెకములజాడ లరసి...వలలు హత్తించి మాటులు పెట్టించి తెరవులు గట్టించి పోటుకోలలు నించి...ఇందు. ౨. ౬౦.

౧౫. ఆవరించు, ముంచు.

మ...తాదాత్వికమోదఖేదగుణశీతాశీతనేత్రాంబు ల్యా,సనము న్నింప గుహుండు రాఘవునకు న్వందారుం డై యి ట్లనున్. చం.రా. ౪. ౬౪.

నింట=నిట్ట. వి.(√నిండు.)౧.జలపూరము,వెల్లువ.

క. కంటిమి కన్నులపండువు, మంటి మనుచుఁ దద్గుణౌఘమధువాహినిపెన్నింటం దేలుచు సమ్మద,కంటకితాంగు లయి యేఁగి కాంచిరి వరుసన్. హరి. ఉ. ౬. ౨౭.

౨. పొంగు; అతిశయము.

(చంద్రోదయవర్ణనము.)ద్వి. విరహులబలుమంట విబుధులపంటు,సురతంబులకు నింట సొబగులవెంట. నవ. ౨. ౮౧ పా. ౨౭ పం.(ఉద్దీపనహేతువు అని భావము.)

నిండఁబడు=నిండు. అ.క్రి. (నిండు+పడు. స్వార్థమున.)

(వ్యాపించు.)

ఆ. ఎన్నఁ బెక్కు లగుచు నెక్కడఁ జూచిన, నడచువారు నడువఁ గడఁగువారు, విడియువారు మఱియు వీడెత్తువారు నై, నేల యీనినట్లు నిండఁబడిరి. భా. రా. యు. ౨౮౪.

నిండారు=నిండు. అ.క్రి. (నిండు+ఆరు^{1}.స్వార్థమున.)

(పూర్ణమగు.)

సీ.నిండారుచందురునిసుపారునునుఁగాంతిఁ జెలువగా మరుఁడు సృజించినట్లు. మార్క. ౩. ౯౧.

క. నిండార జలము ద్రావియు, వెండియు వెండియును గడుపు వెలితిగఁ బై [illegible] గ్రోలి జలరుహా,షండంబులతోడఁ గ్రీడసల్పుచు సుండన్. వాల్మీ. ౧. ౯౬.

సీ. నిండార విరసినపుండరీకశ్రేణి యామినీరమణరేఖాళిఁగాఁగ. నైష. ౧. ౯౬.

(కడచు, అతిక్రమించు.)

క.లలిఁ జూలింతతనంబులఁ, దలరెడునమ్ముద్దునేలదాలుపునవలా,తలమానికముల కటుల,న్నెలతేర్పడఁ దొమ్మిదియును నిండారుటయున్. అచ్చ. రా. బాల. ౮౩.

(అతిశయించు, అధికమగు.)

క. అనిన విని సింహబలమ్మ,ర్దను నవలోకించి ద్రుపదరాజతనయ యి, ట్లనుఁ దనమనమున నిండా,రినసమ్మోదంబు వెలివిరిసి బెరయంగన్. భార. విరా. ౨. ౩౫౯.

క...మోదము ధృతరా,ష్ట్రుని నెమ్మనమున నిండా,రె నఖిలజనచిత్తములను బ్రియము దలిర్చెన్.భార.ఆశ్ర.౨.౧౦. విక్ర. ౨.౫౪.

(నిండు, వ్యాపించు.)

వ...ఏకదండి త్రిదండిబ్రహ్మచారులయున్నమితదండంబుల నిండారుకషాయకద్రువస్త్రకాపీనపరంపరలం గ్రమ్మి...ఆము. ౪. ౫౩.

వ...వ్రేలునంసంబులు దూలుమాంసంబులు జీరు ప్రేవులు జాఱుమోవులు తోరంబు లై పుడమికి భారంబు లై వడి నిండారుచుండ... చంద్రా. ౬. ౯౧.

(లోఁతు కలదగు, గంభీరమగు.)

సీ...నిండారునీటిలో బాలునితో నన్ను బట్టి త్రోచె. దశమ. ౨. ౧౧౦.

మహాస్రగ్ధర. అనినన్ వడ్డింపఁజొచ్చెన్ హరిణనయన నిండారుడెందంబుతో...పాండు. ౪. ౧౨౮.

నిండించు. స. క్రి. (√నిండు.) ౧. నెఱవేర్చు, సిద్ధింపఁజేయు.

http://telugutthesis.com

క. కుండలములుఁ గవచము పుట్టుండఁగ నిమ్మ
నఘ వేఁడు మొండుధనంబుల్, నిండించు
నీమనోరథ,మొం డేమియు ననకు మింక
నూర్జితచరితా. భార. ఆర. ౭. ౩౬౧.

౨. వ్యాపింపఁజేయు.

శా. ఆకాశంబు వెలుంగఁ నోఁచె... రాకాచం
ద్రదివాకరానలశిఖారత్నప్రభాజాలరే,ఖా
కాంతిం బురుషుం డొకం డపటు లోకం
బెల్ల నిండించినన్, మాకన్నుంగవ లిట్టిరూప
మని సమ్మంజాలవయ్యెన్ నృపా. ఉ. హరి.
౨. ౫౦.

నిండిక. సం. వి. ఆ. స్త్రీ. కలాయభేదము, ఒక దినుసుగుండ్రనిసెనగలు, బటానీ. (కల్ప.)

నిండు=నిండఁబడు, నిండారు, నిండుకొను. అ. క్రి.

౧. (క) జలాదులచే పూర్ణమగు.

గీ. తనువున హిమానితాశ్లేషజనితపులక, రాజకై
తవమున రాగరసము నిండి, ధైర్య మనుకట్ట
నగలింపఁ దాళలేక, వల్లభునిపొందుఁ గోర
నవ్వారిజాక్షి. దశా. ౩. ౧౫.

శా...కప్పారుపూఁదేనె యన్, నీకెల్లప్పుడు నిం
డి యుండు...విక్ర. ౧. ౮౦.

(చ) నెఱవేఱు, సిద్ధించు, సఫలమగు.

క. భరితతపస్కులు కాశ్యపవరముని యాను
నదితియును ధృవంబుగ నే ని,య్యిరువుర
కోర్కియు నిండఁగ,హరిహయసోదరసుఖం
బు నందెదఁ బ్రీతిన్. హరి. ఉ. ౧౦. ౧౨౦.

గీ. ఆరగించెఁ జతుర్విధాహారములను, మనసు
కోరిక నిండంగ మునిగణంబు. కాశీ. ౭.
౧౮౭.

ద్వి. నినుఁ జూడఁ గంటిమి నిండె మాతపము,
అనఘాత్మ ధన్యుల మైతి మే మనిన. రం.
రా. ఉ. ౫ పా. ౨౩ పం.

(ట) సర్వాంగసంపూర్ణమగు.

గీ. వలపు [illegible] నిండుజవ్వనిని [illegible]
కంటెను సౌఖ్యంబు గలదె వేఱె. శశా.
౩. ౨౪.

క. కాని తెఱఁ గైన నింతటి,మానిని నేల చే
యు మనుజేంద్రుఁడు [illegible]
టలు, నీనోటన్ వెడలఁ బలుక నిండినసభ
లోన్. భార. ఉద్యో. ౨. ౧౫౯.

శా. మాహాత్మ్యంబులు తేజముల్ [illegible]
పత్తుల్ విమర్శింపఁగా,నోహో భేదము లేదు
నిండు సభలో నొక్కింతమాత్రంబు ...
వరాహ. ౧౦. ౮.

౨. పూర్ణమగు, సమాప్తమగు.

మ. నవమాసంబులు నిండఁగా గురుఁడు కేంద్ర
స్థాయియై యుండఁగా,శివలగ్నంబునఁ బ్రభ
వించె సుతుఁ [illegible] సంశంబునన్...
కాశీ. ౪. ౯. కవిరా. ౧. ౯౧.

౩. సంతోషించు. (చూ. నిండుకొను.)

౪. అతిశయించు, అధికమగు.

క. కొండవడ దాఁకి వాఁడి యొ,కండును దెస
లేక యెప్పుకోమలతను వ్యాఖండలసమాపుని
శిశువు, నిండినకృపఁ గోరి చేరి వెలినంబు
దముల్.

వ. ఆత్రియతోయకణంబుల నొయ్యన సంతర్పి
తుం జేయు నెడ...హరి. ఉ. ౯. ౧౦, ౧౧.

క. నిండినమూర్ఛల ధృతకో,దండనమత్కోటి
భూషితశిరోధులతో, నుండునెడ బభ్రువా
హుఁడు, గాండీవగుణరావబోధకరమతిఁ దె
లిసెన్. జై. భా. ౫. ౨౦౧.

గీ. శారదాదేవి మామకస్వాంతవీథి, నిండువేడు
క విహరించు చుండుఁగాత. నైష. ౧. ౫.

౫. వ్యాపించు, ప్రసరించు.

ఉ... దిక్కులం, దెచ్చటఁ దూలతండములు సిం
హారవంబులు నిండెనొక్కటన్. పారి. ౫. ౩.

శా. ...ఘూర్ణితో, ద్వృత్తి రాంబుధి జంతుఘోషములు మెండై నిండె బ్రహ్మాండమునన్. దశా. ౨. ౨౦౩.

సీ. నిండదే పండువెన్నెలతేట చల్లఁగా నీ వింత నవ్విన నీలవేణి. కవిశా. ౨. ౧౬౧.

౭. (ఆయువు మొ.) ముగియు.

సీ. తగ ధనుర్గుణ మీవు తెగ నిండఁ దీసిన దివిజారివరుల కాయువులు నిండు. ఉ.రా.౧. ౩౨౪.

సీ. మనుపఁడే యాయుః ప్రమాణంబు నిండినఁ గారుణ్యబుద్ధి మృకండుతనయు. గీ. ఇందుమౌళికి నినుఁ గాంచు టెంతభరము. కాశీ. ౪. ౪౦.

౮. పూర్ణత.

(వ్యవ.) పిల్లలు లేనిచో ఇంటికి నిండుండదు.

,, ఆతనిరాకవలన సభకు నిండు వచ్చినది.

విణ. పూర్ణమయినది. (శ. ర.)

క్రి. విణ. ద్రు. అధికముగా, పూర్ణముగా.

మ. ధరణీనాథ యతండు శాతశర ముద్యద్వృత్తి సంధించి యుద్ధురభంగిన్ దెగ నిండగాఁ దిగిచి...భార. మా. ౭౩.

సీ. తగ ధనుర్గుణ మీవు తెగ నిండఁ దీసిన దివిజారివరుల కాయువులునిండు. ఉ. రా. ౧. ౩౨౫.

సీ...నెల మూఁడువానలు నిండఁ గురిసె. ఆము. ౧. ౩౪.

కడుపునిండు=ఆఁకలితీఱు.

గీ. నీవు మఱి యింటిలోన గుండ్రించుచున్నఁ, గడుపునిండునె దొరఁ జేరి గాస మడుగు, పొమ్ము... శుక. ౨. ౩౬౧.

నిండుమనము=నెమ్మనము.

ఉ. నిండుమనంబు నవ్యనవనీతసమానము పల్కుదారుణా, ఖండలశస్త్రతుల్యము జగన్నుత విప్రులయందు...భార. ఆది. ౧. ౧౯౯.

గీ. పొగరుచూపులు చపలంబు లగును నైన, నిండుమనములు మిక్కిలి నిశ్చలములు. పాండు. ౫. ౧౭౦.

ఉ. నిండుమనంబుతోడ ధరణీధరకన్యయుఁ దాను గాశిఁ గాఁపుండి... కాశీ. ౫. ౧౪.

మనంబునిండన్=హృదయపూర్వకముగా.

ఉ. నాకు మనంబునిండ నొకనమ్మిక సేయుము ...శివరాత్రి. ౩. ౬౯.

సా: నిండుకుండ తొణఁకదు.

,, కడుపునిండినబేరము.

,, కడుపునిండనా కాలునిండనా.

జ: నించు, నింటు, నిండఁబడు, నిండారు, నిండించు, నిండుకొను, నిండువెన్నెలు, నింపాది, నింపారు, నింపు, నిక్కాఁక, నిట్టు, నిట్టగ్రమ్ము, నిట్టదొట్టి, నిట్టద్రోఁచు, నిట్టపొడుచు, నిట్టుఱద్రోయు, నివ్వెర, నివ్వెరఁగు, నివ్వెరపడు, నివ్వెఱ, నివ్వెఱఁగు, నివ్వెఱపడు, నివ్వెఱపఱచు, నివ్వెఱపాటు.

నిండుకొను=నిండు. అ. క్రి. (నిండు+కొను. స్వార్థమున.)

(అతిశయించు.)

క. గుండియ జల్లన మదిలో, నిండుకొనినభీతి నావినిర్మలచిత్తుం, డుండక నలుగడలకు న, య్యండ విడిచి పఱవఁ దలఁచు నాసమయమునన్. శేష. ౨. (శ. ర.)

(వ్యాపించు.)

(వ్యాసుఁడు.) వ...లేదు నడువుండు పొం డను నిషేధవాక్యంబులు చెవులు నిండుకొన విప్రవాటంబులఁ బ్రతిగేహంబును బరిభ్రమించి ...భీమ. ౨. ౧౦౧.

సీ. ప్రేతవనాయాతవాతశీతవిభూతినికరంబు నెమ్మేన నిండుకొనఁగ. గీ. రుద్రుఁ డీవేళ నె[illegible] రౌద్రముగను. దశా. ౩. ౫౨.

http://telugutthesis.com

(అయిపోవు, వ్యయమగు.)

(వ్యవ.) ఇంటిలో బియ్యము నిండుకొన్నవి.

(ఇట వ్యతిరేకలక్షణముచే 'అయిపోయినవి' అని భావము.)

(సంతోషించు.)

క...నిన్నుఁ గనుఁగొంటిం బండు వయ్యెఁ గన్నులకును నా,మన మిపుడు నిండుకొనియెఁ... కళా. ౨. ౫౦.

వ...భుజగాండకాండంబు లని నిండుకొను గృహమయూరికల...ఉ. రా. ౧. ౧౬౫.

నిండువన్నెలు. వి. బ. (√నిండు.) వస్త్రవిశేషములు.

సీ.నిండువన్నెలు మంచినిగమగోచరులు సామంతవీథులు ప్రతిమలును బొగడ, పచ్చలు... ప్రబంధ. ౨౩౨.

నింద. సం. వి. ఆ. స్త్రీ. ౧. నిందించుట, గర్హణము. ౨. అపవాదము.

నిందకుఁడు. సం. విశే. (అ. దికా. అ.) నిందించువాఁడు.

నిందత్. సం. (శతృ.) నిందించుచున్న.

నిందనము. సం.వి.అ.న. దూఱుట, నిందించుట.

నిందనీయము. సం=నింద్యము.

నిందాస్తుతి. సం. వి. ఇ. స్త్రీ. ౧. నిందారూపమగుస్తుతి, పైకి నిందవలె కనఁబడునది. ౨. (అలం.) వ్యాజస్తుత్యలంకారభేదము.

నిందించు. సం. స. క్రి. దూషించు, దూఱు.

మ. నిను నిందించినదక్షుచేఁ దెగవో వాణీనాథు శాసింపవో. కాళ. ౪. ౧౦౯.

మ...సిరులక్ నిందించి నిశ్శాత్మ నిష్క్రియతక్ గానఁగరాదు పండితులకక్ శ్రీకాళహస్తీశ్వరా. కాళ. ౪. ౩౨.

సీ. నిందించిరను గద్దించిరను వేయుఁ గొంచించిరను...సీ. పండుఁ దగులక నిందగా గంముకొనను. పీఠా. ౨. ౧౫౦.

నిందితా. సం. విశే. (పు. స్త్రీ. పు.)=నిందకుఁడు.

నిందితము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. గర్హితము, నిందింపఁబడినది. ౨. దూషింపఁబడినది. ౩. అధమము, నీచము. ౪. ధిక్కృతము, తిరస్కరింపఁబడినది.

నిందితవ్యము. సం=నింద్యము.

నిందువు. సం. వి. ఉ. స్త్రీ. మృతప్రజాత, చచ్చినబిడ్డను కన్నస్త్రీ. (విశ్వము.)

నింద్యమానము. సం. విశే. (అ. ఆ. అ.) నిందింపఁబడుచున్నది.

నింద్యము. సం. విశే. (అ. ఆ. అ.) నిందింపఁదగినది, దూఱఁదగినది, గర్హ్యము.

నింపాది. విశే. (నింపు+ఆది.) ౧. సమృద్ధము.

ఉదా :- కొలనిలో నీళ్లు నింపాదిగా నున్నవి. (శ. ర.)

౨. సుఖితము.

(వ్యవ.) మనవారందఱు నింపాదిగానున్నారు.

„ నేను నింపాదిగా నున్నాను.

నింపారు= నిండారు. (శ.ర.√నిండు.)

నింపిరి. వి. మలము.

సీ. మలవాచకం బగు మపటు నింపిరి మష్టు... ఆం. భా. ౨. ౧౩౪.

నింపు=నించు, నిండించు. స. క్రి. (√నిండు.) ౧. నిండఁజేయు.

(క) పూరించు, పూర్ణముచేయు.

ఆ. అంబకశము ద్రావి యది మొదలు లాపంది, రొంపటి కరుగఁబోక రొంపకునికు, గంటి కడుపుచేతఁ గడుపు నింపుచుఁ గొంత్రాల

ముండె జాతిగతుల సంత. చెన్న. ౨. ౨౮.

క. అనినఁ దలంపున నింపిన, యనుకంప నిలింప చంపకామోదసుతుం, డనునయ మొప్పఁగ నోడకు, మని నిజవృత్తాంత మడుగ నది యిట్లనియెన్. మనుచ. ౪. ౮౨.

(చ) -మామిడికాయ మొ. వానిలో కారము మొ - కూరు.

ఉ. వీండె ఖలుండు దక్షుఁ డనుపీఁటిడిపాలుఁడు...శివదూషకు నాలుక కోసి యుప్పు నిం,పుండు...కు. సం. ౨. ౨౧౮.

౨. వ్యాపింపఁజేయు, ప్రసరింపఁజేయు.

చ...స్వల్గడలఁ బ్రసూనకోరకనికాయము నింపిన సొంపు పెంపునన్. వసు. ౧. ౧౪౮.

౩. సిద్ధింపఁజేయు, నెఱవేర్చు.

శా...ముగ్ధాకుచద్వంద్వసం,సక్తిం దాదృశభూతి తావకకృపాసంసిద్ధి లేకబ్బునే,ముక్తాహారత నున్నయంతనె తలంపు ల్నింపు నాకింపుగాన్. వసు. ౪. ౧౦౫.

౪. కలిగించు.

మ...చిల్కారాపల్కుసొం,పులు నెంతే విపరీతభావమున నింపుల్ నింపమిం బొక్కుచున్. చంద్రా. ౨. ౧౪౮.

వ... పాడవు కెంపుసొంపు నింపువిడి కెంపురవ చెక్కడంపుఁబసఁడిగద్దియ నధివసించి ... దశ. ౧. ౧౪.

వి. బలుపు. (సమృద్ధము అని శ.ర.)

(ప్రగల్భ.) పీ. పయ్యెదకొంగులోపలఁ బిక్కటిల్లెడునెవ్వఁగుఁజన్నులనింపుసొంపు. గీ. కలిగి...కావ్యా. ౩. ౪౧.

విణ. ౧. సమృద్ధము, పూర్ణము; అధికము.

ద్వి. కెంపులై సొంపులై కెందమ్మిచాయ,నింపులై యింపులై నిగుడుహస్తములు. ద్వి. పరమ. ౩. ౧౬౩ పా. ౪

ఉ. నిద్దపుఁజెక్కుటద్దముల నింపులు గాఁ బులకల్ జనింప నమ్ముద్దియ బోటిమూఁపుపయి మోమరదోఁపఁగ నిల్పి యత్తటిం,దద్దయుఁ బ్రేమఁ జూచె నిజనాథు...కళా. ౬. ౨౩౮.

౨. మనోహరము.

మ. కలయం గిన్నరగీతిఁ గూడ మృదురేఖం బాడుమత్తాళిసం,కులము ల్గింపుసొంగ నాతతి యెలుంగు ల్వించు భావించుమా,తెలుఁగు ల్నింపుగనిచ్చకో వెలలు...కు.సం. ౩. ౨౬౦.

నింబతరువు. సం. వి. ఉ. పుం. ౧. వేము 🌳.

౨. మందారము🌳.

నింబబీజము. సం. వి. అ. పుం - వేఁపగింజలు వంటి గింజలు కలది - రాజాదనము, పాలచెట్టు. న. వేఁపగింజ.

నింబము. సం. వి. అ. పుం. వేము 🌳.

నింబువు. సం. వి. ఊ. స్త్రీ. జంబీరభేదము, ఒకజాతినిమ్మ 🌳. (వాచ.)

నింసనము. సం. వి. అ. న. చుంబనము. (వై.ని.)

నికటము. వి. (క. నికటము.) నిర్బంధము.(శ.ర.)

విణ. అవిచ్ఛిన్నము, ఎడలేనిది.

గీ. పానలేపనములు నిమ్మపండ్లనైన, నామలకసారములనైన నహరహంబు, కట్టడగఁ జేయ సాయాహ్నకాలమునను, నికటముగ నీళ్లు పోయంగ నీఁగు వెత్తి. (చికి. చి. ని.)

చ. త్రికటుకము ల్లవంగములు దెచ్చి సమంబుగఁ జల్లతోడుతన్, నికటము గాఁగ నూఱి ...(చికి. చి. ని.)

నికటము. సం. విణ. (అ. ఆ. అ.) దేశకాలములచే సన్నిహితమైనది, ఆసన్నము. వి. అ. పుం. న. సామీప్యము.

నికము=నిక్కము. క్రి. విణ. యథార్థముగా,

ద్వి. సకలంబు నడుపుచు సకలంబునందు, నికము దా నడువనినిర్గుణి యతఁడు. బస. పు. ౧౪౫ పా. ౩౯౯ పం. (నిజవరి అనిప్రాఁతప్రతిపా.)

గీ క్షీణసంకల్పజాలుఁ డౌజీవుఁ డొందు, నికము బ్రహ్మత్వమును...అధ్యా. ఉ. ౨౪౭ పా. ౧౨ పం.

నికరము= నిగరము. విణ. శ్రేష్ఠము, సారభూతము.

సీ. పతిఁ గూడి యామినీసతి మజ్జనం బాడు నికరంపుఁబన్నీరు నెఱసె ననఁగ. గీ...పండువెన్నెల సెలంగె. రా. వి. ౩. ౧౧.

సీ. నికరంపుఁబాపోసులకు మ్రొక్కు- మనుచు దేవేంద్రనందనుఁ బట్టి యీడ్చి రనుచు. కువల. ౧. ౪౧.

సీ... మేల్బంతి నికరము మేటి మేలు, తరమాణి యం చనఁ దనరు శ్రేష్ఠము... ఆం. భా. ౩. ౧౫.

నికరము. సం. వి. అ. పుం. ౧. ప్రోగు, రాశి; సమూహము, మొత్తము. ౨. సారము. ౩. న్యాయదత్తధనము, న్యాయముగా ఇచ్చినధనము. ౪. నిధి.

నికర్తనము. సం.వి.అ.న.కత్తిరించుట,త్రుంచుట.

నికర్షణము. సం.వి. అ. న ౧. (నిర్గతకర్షణము= దున్నుటలేనిది) దున్నని నేల. ౨. నివేశనస్థలము, ఇల్లు మొదలగునవి యావరించి యున్నప్రదేశము. ౩. సన్నివేశము, పట్టనము పల్లె లోనగువానికి బయటనుండువిహారభూమి. (పురోపకంఠము, గ్రామకంఠము.)

నికష. సం. వి. ఆ. స్త్రీ. రాక్షసమాత యగు నొకానొకస్త్రీ.

నికషము. సం. వి. అ. పుం. ౧. కషణము, ఒరయిక, రాపు. ౨. ఒరగల్లు, గీటుఱాయి. ౩. ఒరగంటివంటిపరీక్షాసాధనము.

శ్లో. నన్వేవ దర్పనికష స్తవ చంద్రకేతుః.ఉ. రా. చ. ౫. ౧౦.

౪. శాణము, కత్తులు మొదలగునవి సానఁబట్టు సాధనము. ౫. ఒరగంటిమీఁద రాచినబంగారు మున్నగువానిగీఁత.

శ్లో. అయమపి పటు ర్ధారాసారో న బాణపరంపరా కనకనికషస్నిగ్ధా విద్యుత్ ప్రియా న మమోర్వశీ. విక్రమో. ౪. ౨.

౬. పరీక్షార్థము ఒరగంటిపై గీచుబంగారులోనగునది.

శ్లో. యదా నిర్గుణ మాప్నోతి ధ్యానం మనసి పూర్వజం, తదా ప్రజ్ఞాయతే బ్రహ్మ నికషం నికషే యథా. సం.భార.శాం.౨౦౩. ౧౨.

నికషాత్మజుఁడు. సం.వి. అ. పుం. నైరృతుఁడను రాక్షసుఁడు.

నికషోపలము. సం. వి. అ. పుం. ఒరగల్లు, గీటుఱాయి.

నికామనము. సం. వి. అ. న. కోరుట; మిగులఁ గోరుట, తీవ్రేచ్ఛ.

నికామము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. అధికమైనది. ౨. అధిక మగుకోరిక కలది. వి. అ. పుం. న. మిక్కిలి కోరిక, తీవ్రేచ్ఛ. క్రి. విణ. ౧. యథేచ్ఛము, ఇష్టముచొప్పున. ౨. పర్యాప్తము, చాలినంత. ౩. మిక్కిలి, అధికముగా.

నికాయము. సం. వి. అ. పుం. ౧. సజాతీయప్రాణులసంఘము; వర్గము, తెగ. ౨. సమూహము, ప్రోగు. ౩. నివాసము. ౪. లక్ష్యము, గుఱి. ౫. పరమాత్మ.

నికాయ్యము. సం. వి. అ. పుం. గృహము, ఇల్లు.

నికారణము. సం.వి.అ.న. మారణము, చంపుట.

నికారము. సం. విణ. (అ.ఆ.అ.) శఠము,దుష్టము.

http://telugutthesis.com

ఉ. కోయిల నోరుపోఁకనిచిగుళ్లు నికారపుఁ
జిల్కభిన్నముల్, సేయనిపండ్లు కాలుఁవడి
లేవడితెమ్మెరకూన రాశిగా, వేయనికమ్మ
పుప్పొడి...వేం. పంచ. ౪. ౧౨౮.

వి. అ. పుం. ౧. పరిభవము, అవమానము. ౨. మారణము, చంపుట. ౩. భర్త్సనము, బెదరింపు. ౪. ఖలీకారము, అపనిందచే దోషిఁగా చేయుట. ౫. అపకారము, కీడుచేయుట. ౬. (ధాన్యాదులను)తూర్పెత్తుట,ఎగురఁబోయుట. ౭. ధాన్యము ప్రోగుచేయుటకై ఎగఁద్రోయుట. ౮. కోపముచే పండ్లుకొఱుకుట మొదలగు ముఖవికారము.

నికార్యము. సం=నికాయ్యము. (వై. ని.)

నికాశము. సం. విశే. (అ. ఆ. అ.) నీకాశము, తుల్యము. (దీనికి తఱుచు వ్యస్తప్రయోగము లేదు.)

శ్లో. విద్యుత్పుంజనికాశ కేశనయనభ్రూశ్మశ్రుజా
లైర్నభః. మాలతీ. ౪. ౧౩.

వి. అ. పుం. ౧. ప్రకాశము. ౨. సమీపము.

నికాషము. సం. వి. అ. పుం. కషణము, ఒరపిడి.

నికుంచకము. సం. వి. అ. పుం. ౧. సోల. ౨. జలవేతసము, నీటిప్రబ్బలి.

నికుంజము. సం. వి. అ. పుం. న. ౧. పొదరిల్లు. ౨. గుహ, గవి. ౩. గుహవలె నుండునది మొ.

శ్లో. దధాన స్సాన్ద్రాణా మలఘుషు నికుంజేషు
ఘనతా, మసౌ సంధ్యాశంఖధ్వని రనిభృతః
ఖే విచరతి. మాలతీ. ౨. ౧౨.

నికుంభము. సం. వి. అ. పుం. దంతి, నేపాలములి.

నికుంభితము. సం. వి. అ. న. నృత్యవిశేషము.

నికుంభిల. సం. వి. ఆ. స్త్రీ. ౧. లంకపశ్చిమద్వారమందలియొకగుహ. ౨. అందలిదేవి, భద్రకాళి.

నికుంభుఁడు. సం. వి. అ. పుం. ౧. శివానుచరులలో నొకఁడు. ౨. కుంభకర్ణునికొడుకు. ౩. ప్రహ్లాదునికొడుకు. ౪. సుందోపసుందులతండ్రి.

నికురంబము. సం. వి. అ. న. సమూహము.

నికురుంబము. సం=నికురంబము.

నికృంతనము. సం. విశే. (అ. ఈ. అ.) త్రుంచునది; కత్తిరించునది. (కత్తెర మొ.) వి. అ. న. ఛేదనము, త్రుంచుట; కత్తిరించుట.

నికృతము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. పరాభూతము, భంగపఱుపఁబడినది, అవమానింపఁబడినది. ౨. దూరీకృతము, త్రోసివేయఁబడినది. ౩. దూఱఁబడినది, నిందింపఁబడినది. ౪. వంచింపఁబడినది. ౫. శఠము, కపటహృదయము కలది. ౬. పతితము, పాపి. ౭. నీచము. వి. అ. న. నికృతి, వంచన.

నికృతి. సం. వి. ఇ. స్త్రీ. ౧. భర్త్సనము, బెదరింపు. ౨. క్షేపము, నిరసించుట, త్రోసివేయుట. ౩. శాఠ్యము, వంచన. ౪. దీనత. ౫. భూమి. ౬. నిందనము, నిందించుట. పుం. అష్టవసువులలో ఎనిమిదవవాఁడు. (ధర్మునికి సాధ్యయందు పుట్టినవాఁడు.)

నికృత్తము. సం. విశే. (అ.ఆ.అ.) నఱకఁబడినది.

నికృష్టము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. అధమము. ౨. జాతివృత్తిహీనము, జాత్యాచారాదులచే నిందితమైనది.

నికేచాయము. సం. వి. అ. పుం. (గోమయాదులను) మాటిమాటికి ప్రోగుసేయుట.

నికేతనము. సం. వి. అ. పుం. -రోగము పోఁగొట్టునది- పలాండువు, నీరుల్లి. న. -జనులు దీనియందు వసింతురు- గృహము, ఇల్లు.(వాచ.)

నికేతము. సం. వి. అ. పుం. గృహము.

http://telugthesis.com

నికేసరము. సం. వి. అ. పుం. సుబ్జకము, గొజ్జఁగిచెట్టు.

నికోచకము. సం. వి. అ. పుం. అంకోలము, ఊడుగుచెట్టు.

నికోచనము. సం. వి. అ. న. ముకుళిత మగుట, ముడుఁగుట.

నిక్కచ్చి. వి. ౧. నిర్బంధము.

(వ్యవ.) వాఁ డా యప్పునకై నన్ను నిక్కచ్చి చేయుచున్నాఁడు. (శ. ర.)

౨. నిగ్గు, సారము.

ఆ. పాఱుఁ డొక్కఁ డొకఁడు పడుచువాఁ డిట వచ్చి, పోయి యొకఁడ చిక్కఁ బోటుబంటు, కలను వోడువ నుప్పుఁగలువోలె నిక్కచ్చి, తేరువాని కోడువారె మీరు. కకు. ౨. ౧౧౨.

నిక్కపుజగము. వి. (నిక్కము + జగము.) సత్యలోకము.

గీ. పుడమి వీరికిఁ జొరరానియెడలు లేవు, మీఁది నిక్కపుజగమైనఁ దూఱి వాలుఁ, గంటిచందంబు దెలిపి రాఁగలరు మీరు, నెలవొసంగిన నంచుఁ జెచ్చెర నతండు. అచ్చ. రా. కిష్కిం. ౩౬.

నిక్కపుటాలు. వి. (నిక్కము + ఆలు.) ధర్మపత్ని, పాణిగృహీతి.

క. ఎక్కువకులం బతనికిని, నిక్కపుటాలైనదాని నీచకులుం డు, క్కెక్కఁగ బలిమిం గలిసినఁ, దక్కోని చంపుటయె రాజధర్మం బెందున్. విజ్ఞా. ప్రా. ౧౦౩.

నిక్కము. వి. (క. నిక్కువ.) ౧. యాథార్థ్యము, వాస్తవము.

ఉ. నిక్కము దాఁపనేల ధరణీసురనందన నాకు నీపయిం, జిక్కెమనంబు... మనుచ. ౨. ౫౧.

చ. సమరము వెంపు చెప్పెదవు సంజయ... ఘనుఁడం బురికొంతు [illegible] మా తనూజభుజగర్వపరిహాసత నొంచె జిత్తమున్. భార. కర్ణ. ౧. ౧౫౨.

క. మేనుల కెల్లను జీవుఁడు, తానే గోవిందుఁ డొకఁడు తండ్రి యున్నాఁ, డా నిక్కముతన కబ్బెను... నృసిం. ౪. ౧౫౩. సైవ. ౩. ౧౪.

౨. సత్యము.

(క) త్రికాలాబాధ్యత, శాశ్వతత్వము.

క. అమృతమయా ఋగ్యజుస్సామముల యుపనిషద్వచస్సమాజములకు వాచ్య మయిన పురుషోత్తము నిక్కమురూపగువాని భక్తి గమ్యుఁ దలంతున్. భార. శాం. ౨. ౨.

(చ) సత్యవాక్యము.

మ. నిజదారైకపరత్వమున్ గరుణయున్ నిక్కంబునున్ దాల్మియున్ ... పం, కజగర్భుండు గృహస్థధర్మములుగాఁ గల్పించె నుర్వీశ్వరా. భార. శాం. ౨. ౨౩౧.

సీ... అహింస నిక్కము దాల్మి మత్సరవర్జమిని వనవాసజనుల, కాగమవిహితంబులు ...భార. శాం. ౧. ౪౫.

గీ. మంచినిక్కము గలవానిమాట నమ్మి. దశకు. ౬. ౧౧౪. ఆం. భా. ౧. ౧౧౯.

విణ. యథార్థము.

(క) సత్యమైనది.

సీ. అవ్యయుం డైన వేదవ్యాసువచనంబు నిక్కంబు గా వింఘునొక్క వేల్పు, లార...భార. ఆది. ౩. ౨౦౩.

చ. కృపణు మునిప్రియున్ మనుజకీశకు నాశ్రయు రామచంద్రు నిక్కపుదొరగాఁగఁ బల్కెదవు...అధ్యా. యు. ౧౭౧ పొ. ౨ పం.

క...ఓహో యిది నిక్కము నృప నారాయణుఁడె పరంబు...ఆము. ౪. ౭౪. (వి అని శ. ర.) ప్రభా. ౧. ౧౨౬.

(చ) అసందిగ్ధము.

గీ. చావు నిక్కంబు బ్రదుకుట సంశయంబు, కాశీ. ౨. ౧౨౪.

చ...ముం,దఱ నీక నాకు భర్తఁ డని వందను
బాధలఁ బెట్టినప్పు డే, నతిముతి దైత్యవల్ల
భుని సంతతుఁ జేర్చెద నిక్కము...దశా.
౪. ౧౨౫.

(టు) అన్వర్థము, సార్థకము.

వ...అతనికిఁ బరజి త్తనునిక్కంపుఁబేరివాఁడు
పుట్టె...హరి. పూ. ౩. ౧౨౩.

క్రి. విణ. నిజముగా, నిశ్చయముగా.

మ. నిను సుద్దామకుతూహలోత్తరునిగా నిక్కం
బెదం గాంచి చ,య్యనఁ బుత్తెంచెఁ బురం
దరుండు...హరి. ఉ. ౨. ౧౫౪.

జః నిక్కపుజగము, నిక్కపుటాలు, నిక్కము
చేయు, నిక్కల.

నిక్కముచేయు. స. క్రి. (నిక్కము + చేయు.) నిశ్చయముచేయు, దృఢపఱుచు.

క. జక్కవలకు రవి యిఁకఁ బ్రాగ్దిక్కుధరం
బెక్క ననుచుఁ దెలియఁ ద్రివాచకఁ,నిక్క
ము చేసి తెలుఁగున, గొక్కొక్కొరుతులఁ
గోడి కూయఁదొడంగెన్. వరాహ. ౪.
౧౬౪.

నిక్కల. వి. (నిక్కము + కల.) సత్యస్వప్నము, నిజమగుకల.

క. నాకల నిక్కల యయ్యెడు,శోకింపకు మమ్ము
నీవు సుందరి పుణ్యశ్లోకు జితశోకు నతు
లవి,వేకుం బ్రియుఁ బొందఁ గలుగు వేగమ
నీకున్. భార. అర. ౬. ౪౦౧. ('నిక్కల
యయ్యెడున్' అనఁగా యథాదృష్టఫలక
మగునని భావము.)

క. నాకల యెన్నఁడు నిక్కల,గాకుండఁగ నిటు
పరాకు గాఁ బని గలదే. విప్ర. ౩. ౪౫.

సీ...నిక్కల యన నిశ్చయస్వప్నంబు నివ్వ
టిల్లు. ఆం. భా. ౧. ౧౪౨. నిరం. ౧.౭౦.

నిక్కవ్రుడు. వి. (సం. నిష్కపటః.) నిష్కాపట్యము.

సీ...నిష్కపటాభిధ నిక్కవు డంచన నెగడు
చుండు. ఆం. భా. ౧. ౧౩౭.

నిక్కవొడుచు. అ. క్రి. (నిక్కు + అ^3 + పొడుచు.) నిక్కన నిల్చు.

(వ్యవ.) మేన వెండ్రుకలు నిక్కవొడిచెను. (శ. ర.)

నిక్కాఁక. వి. (నిండు + కాఁక.) మిక్కిలి కాఁక.

(వ్యవ.) అతఁడు నిక్కాఁకచే చిక్కిపోయి నాఁడు.

విణ. నిండు కాఁక కలది. (శ. ర.)

(వ్యవ.) ఆతనిది నిక్కాఁకశరీరము.

నిక్కించు. స. క్రి. (√నిక్కు.) నిగుడఁజేయు, పైకి లేవఁజేయు.

వ...గవ్వారిఁ గాలు ద్రవ్వుచు లాంగూలచలనం
బుతోఁ జెవులు నిక్కించి మోర యెత్తి యా
వులించి...రా. వి. ౪. ౬౫.

క. పిక్కలతొడలనడుములం, దొక్కటఁ బద
తలము నిడి సమున్నతి నొడలిన్, నిక్కించిన
నీయాసన, మక్కజముగ స్వస్తికాహ్వయం
బగు జగతిన్. సీతారా. ౧. ౯౭.

నిక్కిచూచు. అ. క్రి. (√నిక్కు.) తేఱిచూచు, చక్కఁగా చూచు.

సీ. నిక్కిచూడఁగఁ జాలెనే యంబరీషుని దు
ర్వాసుఁ డొనరించుదుర్నయములు. విప్ర.
౪. ౪౯.

నిక్కు=నిగుడు, నివుడు. అ. క్రి. ౧. నిగుడు; పైకి లేచు.

సీ. నిక్కి పెళ్లని కొమ్మ లుక్కన విఱుఁగంగఁ
దిగిచి ధారుణిఁ ద్రోచి పగులఁద్రొక్కి. హరి.
పూ. ౬. ౭౩.

మ. సకలాంగంబులు నిక్కి దీపకలికాస్తంభం
బులై యుండ్రు పా,యక మూడామణు
లొప్ప, [illegible] సునిబద్ధాంతంబులన్ శేష

వాసుకికర్కోటకతక్షకప్రముఖచక్షుశ్శ్రోత్ర
బృందారకుల్. హర. ౩. ౫.

సీ. తొండము ల్సాఁచి యందుగుంజీగుళ్లను
నిక్కు కరులదంతచ్ఛాయ గడలుకొనఁగ. మ
నుచ. ౨. ౭.

చ. అన విని మానినీతిలక మప్పుడు మే యఱ
దోఁప నిక్కి... పారి. ౧. ౧౨౪.

సీ. ఒకయిక్క నిది వితర్దిక నిక్క మని పదా
గ్రము నిక్క రహి నెక్కఁగాఁ దలంతు.
వసు. ౪. ౭౩. చంద్ర. ౬. ౨. ౧౩౮.

౨. ఉన్నతమగు, ఎత్తగు.

సీ. నిక్కి వీనులతోడ నెక్కసక్కెము లాడు
కరణి నున్నవి వీనిఘనభుజములు. మనుచ.
౨. ౩౬.

౩. వర్ధిల్లు, హెచ్చు.

ఆ. మించి వృశ్చికాదిపంచమాసముల నొక్కొ
క్కగడియ రాత్రి నిక్కి నడచు, దివములం
దు నెల్ల దిగజాఱు నొక్కొక్కగడియ
నెలకుఁ దత్ప్రకారమునను. భాగ. ౫. ౨. ౭౮.

౪. ఉబుకు, ఉబ్బు.

సీ. ఘనకుచంబులు నిక్క గంధర్వకామినుల్
ధవళాతపత్రముల్ దాల్చి నడువ. భా. రా.
సుం. ౧౭౪.

గీ... వెంటలో మనునిబటువు, బిల్లక్రియఁ బ
టుకంచెలఁ బిగువుఁజన్ను, నిక్క... ఆము.
౧. ౫౯. విక్ర. ౭. ౧౪.

౫. అతిశయించు, అధికమగు.

వ. అనుటయుం గనుంగవం గినుక నిక్క నక్కు
మారయుగళంబు... ఉ. హరి. ౪. ౨౦౪.

చ. అని యిటు లామునిప్రభువు లందఱు మోద
ము నిక్క నొక్కతీరున... వినుతి యొనర్ప
... వాల్మి. ౧. ౮.

దండకము... ప్రాజ్యసామ్రాజ్యసంపత్తిచే నిక్క
నే కీర్తిఁ జెంపెక్కనే పెక్కునే లేదు లం
చుకా... దశా. ౭. ౨౩౨.

౬. సొంపు, పెంపగు.

సీ. నిసిమి నిక్కిన జాఱునిక గ్రన్ననసాన వెలది
కంఠసితిఁగనియలఁ జాప్ర. ఉ. రా. ౬. ౫౫.

సీ. కమినూకినసూర్ష్నకలఘాతముచుబోలెఁ జ
క్కంగ నిక్కి మై సొక్కి మూనె. భీమ.
౪. ౧౩౦.

౭. వ్యాపించు.

సీ. శ్రీగంధవాసనల్ చిక్కంగ నిక్కంగ సా
రంగధరుఁ డని చేరఁబోవు. సారంగ. ౩.
౨౩౯.

సీ. నిఖిలలోకంబుల నిక్కుచీకటిమిత్తి విలసి
ల్లుషోడశకళలకుత్తి. గీ. లోకహితకారి యీ
చక్రవాకవైరి. చిత్రభా. ౪. ౧౧౦.

౮. కలుగు, పుట్టు; ఉదయించు.

చ... ధరణీజసంతతికిఁ గోరకదంతము లించు
కంత నిక్కిన యది యాదిగా గఁ జెలఁగెన్
వనలక్ష్మి... ఆము. ౫. ౧౧౬.

సీ. పోలిరెడ్డికి మగపోఁడిమి లేదుగా గాది కేలా
గునఁ గడుపు నిక్కె. శుక. ౨. ౪౨౨.

ఉ. కాంచినఁ బొంగి వా రొసఁగుకానుక లర్థిఁ
బరిగ్రహించి మన్నించి పురప్రయాణరతి
నిక్క నరేంద్రుఁడు... మనుచ. ౫. ౪౨.

గీ. కున్నపుంగుండ యన నిక్కెఁజుక్క తేఁడు.
రా. ౬. ౩. ౯.

౯. సంతోషించు.

గీ. ధూళిధూసరుఁబరికించి యేల నిక్కెదు భావన
స్నానవిధిమృదాభవ్యుఁ డాతఁడు... నైష.
౭. ౧౨౫.

శ్లో. శ్రుత్వా జనం రజోజుష్టం తుష్టిం ప్రాప్నో
ఝటిత్యసౌ. సం. నైష. ౧౭. ౧౯౯.

సీ. అందతీండ్లకు నాస యై యుండు నిరఁ దని
నిక్కుబందుగు లెంత పొక్కవలయు. నిరం.
౨. ౧౨౫. భీమ. ౨. ౪౬.

http://telugthesis.com

౧౦. గర్వించు.

శా. నాసామర్థ్యము నీ వెఱుంగ వనిలో నక్తంచరశ్రేణి నుల్లాసం బొందఁగఁ గూల్చి నిక్కెదవు వేల్లచ్చాపనిప్రాక్కెంతబా,ణాసారంబున నీప్రతాపదహనవ్యాసంబు నే నార్చెదన్. భా. రా. యు. ౧౯౯౬.

ఆ. తోలుదాల్పువనుఁగు తొమ్మిదిపాఁతలల్, రొక్క మున్న దనుచు నిక్కఁ గాని, లెక్క కెక్కఁ డైఁరొక్కంబుఁ దఱుఁగని, కొలుచుఁ గలదు ప్రోలికోమటులకు. నీలా. ౧. ౩౭.

ఉ. చక్కనిదాన నంచు నెలజవ్వని నంచు జగంబులోనఁ బే,రెక్కినదాన నంచుఁ బతి యెంతయు నా కనురక్తుఁ డంచుఁ దా, నిక్కుచు విఱ్ఱవీఁగుచు గణింపదు కాంతల సత్య ... పారి. ౧. ౬౬.

వి. ౧. ఉన్నతి, ఔన్నత్యము.

చ... అందు నేనుఁగుల్, దనరుచు నుండు నాకసము దాఁకెడునిక్కున...యయా. ౧. ౭౩.

(మర్కటంబులు.) వ... పిల్లల నక్కునందు నెక్కొన నిల్పి నిక్కగలకొమ్మల నెక్కి... ప్రబంధ. ౧౭౬.

౨. పొటకరింపు.

సీ. కెంగేలఁ బైఁటచెఱంగు బిగించుచో నిద్దంపుఁ జనుదోయినిక్కు దోఁప. కువల. ౨. ౩౦.

౩. బింకము, పటుత్వము.

ఉ. చన్నులు నిక్కు దప్పెఁ గచసంతతి వైన రవాపెఁ జెక్కులం, జెన్ను దొలంగె... జాహ్నవీ. ౪. ౫౫.

౪. అందము, ఒప్పు; విలాసము.

సీ. అసురీముఖోజ్జ్వలహాసంబు కైవడి నిండారు వెన్నెలనిక్కు దక్క. భా. రా. యు. ౧౪౩౧.

గీ. ఒక్కరక్కసి వెక్క సై సొక్కుదాని, ముక్కుచెవులతోఁ గలనిక్కు చక్కుచేసి. సీతావి. ౧. ౧౦.

సీ...నిక్కు మిటారింపు నీటు...అనఁగ విలాస మొప్పుచుండు. ఆం. భా. ౧. ౧౩౯.

ఉ. నిక్కఁగఁ జూడు చిత్ర మిది నెమ్మది వేడుకనోలలాడున,మ్మక్కలగుట్టు బట్టబయ లైగనుపింపఁగ శౌరి పొన్నపై, నెక్కి రమించుచున్కి...సారంగ. ౨. ౭౦.

నిక్కుచెవి(వుల)నీలఁడు=ఉచ్చైశ్శ్రవము.

ఉ... నెఱసాహసపుంగొమరుండు మ్రొక్కఁగా, నక్కునఁ జేరి మే నివిరి యాదల మూర్కొని చొక్కుచుండె లో, నెక్కొను వేడ్క నిక్కుచెవినీలని నెక్కువజీరుఁ డయ్యెడన్. విజ. వి. ౩. ౯౯.

సీ. వింటితెర్వరిమేటి వెల్లగొరను నిక్కుచెవులనీలని నెక్కి చెలఁగు నెల్ల. ఉ. రా. ౫. ౨౦౭.

ఇశ్లే: నిక్కువీనులజక్కి.

గీ. దేవతాశ్వంబు వెలయును దెల్లతేజి, నిక్కువీనులజక్కి నా నీలకంఠ. ఆం. భా. ౧. ౫౬.

ద్వి. తలఁపుమిన్నయుఁ గామితము లిచ్చుపొదవు, వెలిగొరు నల నిక్కువీనులజక్కి. విష్ణు. ౪. (శ. ర.)

జః నిక్కవోడుచు, నిక్కించు, నిక్కిచూచు, నిక్కఁబోతు, నిక్కుడు, నిక్కులించు.

నిక్కఁబోతు. విణ. (నిక్కు + పోతు.) గర్వస్వభావము కలవాఁడు. (శ. ర.)

నిక్కుడు=నిక్కు. వి. (√నిక్కు.) ఉన్నతి. (శ. ర.)

నిక్కులించు స. క్రి. (√నిక్కు.) నిగుడఁజేసికొను.

క. వలసినమేపులు గొని కా,ళ్లు లావులును నిక్కులించి..., పులుగులు చట్టుప లార్చుచుఁ, గొలకొల మని కూఁత లిడుచు గూడులు సేరెన్. ప్రబంధ. ౬౧.

నిక్కు-వము= నిక్కము. వి. సత్యవాక్యము.

ఉ...ఎట్టిచోఁ, బాయనినిక్కువంబులకుఁ బట్టు ధరిత్రిఁ జళుక్యవిశ్వభూ,నాయకుఁడు ... కావ్యా. ౩. ౬.

విణ. యథార్థము.

(క) సత్యమైనది.

గీ. నిక్కువం బింత నమ్ముము నీరజాక్షి. భార. విరా. ౨. ౫౬.

సీ. అపరాధశంక యావంతయైనను లేదు నీచిత్తమున కెక్కు నిక్కువంబు. హర. ౧. ౨౪.

ఉ. అత్తనుమధ్యరూపగుణసంపదముగాఁ గుసుమాయుధుండు నా,చిత్తమునందు రేఖగొని చిత్రము వ్రాసెనొ... మదనుమాయయొ నిక్కువమో తలంపఁగ౯. కు. సం. ౬. ౯౨౫. ఆం. భా. ౧. ౧౧౯.

(చ) అసందిగ్ధము, స్పష్టము.

ఆ. అనఘ సన్మునీంద్రుఁ డైనవేదవ్యాసు,వలన దీని నిక్కువముఁ వింటి. భార. ఆది. ౬. ౨౯౩.

(అన్నము.) ఆ... పెట్టునతనిఁ జే యొడ్డెడు, వానిఁ దలఁప నందు వరుఁడు పెట్టు,వాఁడ యగుట నిక్కువంబు ... భార. శాం. ౧. ౧౩౩. విక్ర. ౫. ౧౪౦.

క్రి. విణ. నిజముగా.

చ. జననుత సర్వధర్మములు సర్వజగత్పరివర్తనక్రమం,బును మఱి సర్వవంశములుఁ బుట్టిన మార్గము నీవ నిక్కువం, బనఘ యెఱుంగుదు...భార. ఆది. ౪. ౨౧౯.

గీ. నీవు మామగఁటిమి గని నిక్కువముగ, మెచ్చుతఱియును వచ్చెడు మీఁద నింక,నిప్పు డూరక వాగ్వాద మించుకయును,సెలవు లేదు విచ్ఛేయుము సిద్ధవర్య. హరి. ఉ. ౬. ౧౧౯.

ఉ. నిక్కువ మీవు సూర్యశశిని రలశంకజు లెన రాజులఁ, గొక్కుమహానుభావతనయుఁడవు గావలయుఁగ౯ నరోత్తమా. భార. విరా. ౧. ౧౯౧.

నిక్తము. సం. విణ. (అ. ఆ. అ.) కడుఁగఁబడినది, శుద్ధము చేయఁబడినది.

నిక్వణము. సం. వి. అ. పుం. ౧. ధ్వని, శబ్దము. ౨. వీణాధ్వని.

నిక్వాణము. సం=నిక్వణము.

నిక్షా. సం. వి. ఆ. స్త్రీ. లీక్ష, ఈను. (వాచ.)

నిక్షణము. సం. వి. అ. న. చుంబనము, ముద్దిడుట.

నిక్షిప్తము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. త్యక్తము, విడువఁబడినది. ౨. ఇల్లడ పెట్టఁబడినది, తాకట్టుగా ఉంపఁబడినది. (భూమ్యాది.) ౩. ఉంపఁబడినది. ౪. పాఁతఁబడినది, పూడ్వఁబడినది.

నిక్షుభ. సం. వి. ఆ. స్త్రీ. ౧. సూర్యుని భార్య. ౨. బ్రాహ్మణస్త్రీ. (వాచ.)

నిక్షేపకుఁడు. సం. విణ. (అ. పి. అ.) నిక్షేపించువాఁడు.

నిక్షేపణము. సం. వి. అ. న. ౧. అడుగులు మొదలగువానిని ఉంచుట. ౨. అట్టివానిని ఉంచుటకు సాధనమైనది.

నిక్షేపణీయము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ఉంపఁదగినది. ౨. విడువఁదగినది. ౩. పాఁతఁదగినది.

నిక్షేపము. సం. వి. అ. పుం. ౧. చెప్పి చూపి ఉంచినయిల్లడ; గణనాపూర్వకోపనిధి, లెక్క పెట్టి దాఁప నిచ్చినసొమ్ము. ౨. తాకట్టు,కుదువ. ౩. నిధి, నిధానము, పాఁతిపెట్టినసొమ్ము. ౪. వైచుట. (కటాక్షనిక్షేపము మొ.) ౫. ఉంచుట, పెట్టుట. ౬. త్యజించుట, విడుచుట.

నిక్షేపించు. సం. స. క్రి. ౧. పాఁతు, పూడ్చు.

http://telugufthesis.com

క. వినిపించిన వాతఁడు న్యాకనురక్తునిపగిది నని
యె ననఘా యేతద్ధన మూరియొద్ద నేఁటికి,
నిను వేఁడెద వలయు నిచట నిక్షేపింపన్.
వేం. పంచ. ౧. ౮౦౧.

వ...తద్దోషపరిహారార్థం బస్థిచయంబు గంధ
మాదనంబున రామనాథక్షేత్రంబున నిక్షే
పించి యచట...సేతు. ౨. ౧౪౧ పొ.

౨. ఉంచు, పెట్టు.

శా. చాపంబుం బటుబాణతూణయుగముల్ శా
తాసియున్ వర్మముల్, భూపాలుండు విమా
నరత్నముపయిం బూజాసమేతంబు ని, క్షేపిం
పం దగువారిఁ బుచ్చి...నిర్వ. ౧౦. ౨౨.

౩. దాఁచు. మఱుఁగుపఱుచు.

వ. మఱియు విరాటనగరంబునకుఁ జనుచుండి
తత్సమీపశమీవృక్షంబునఁ బాండవులు తమ
యాయుధంబులు నిక్షేపించి తమెవ్వరు నె
ఱుంగకుండ విరాటుం గొలిచి యునికియు
...భార. ఆది. ౧. ౪౦.

నిక్షేపితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ఇల్లడ పెట్టింపఁబడినది. ౨. వ్రాయింపఁబడినది, చెక్కింపఁబడినది. (అక్షరములు మొ.)

నిక్షేప్త. సం. విణ. (ఋ. స్త్రీ. ఋ.) నిక్షేపించువాఁడు.

నిక్షేప్తవ్యము. సం=నిక్షేపణీయము.

నిఖనకుఁడు. సం. విణ. (అ. నికా. అ.) ౧. త్రవ్వువాఁడు. ౨. పాఁతిపెట్టువాఁడు.

నిఖననము. సం. వి. అ. న. ౧. త్రవ్వుట. ౨. పాఁతిపెట్టుట.

నిఖర్వము. సం. వి. అ. పుం. న. సంఖ్యావిశేషము, అయుతకోటిసంఖ్య, పదివేలకోట్లు.

నిఖర్వుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) అతివామనుఁడు, మిక్కిలి పొట్టివాఁడు.

నిఖాతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. త్రవ్వఁబడినది. ౨. పాఁతఁబడినది, నాటఁబడినది. (శల్యము మొ.)

నిఖిలము. సం. విణ. (అ. ఆ. అ.) సర్వము, అంతయు.

గీ. యోగధర్మంబునకు నెక్కుడొక్కటియును,
నిఖిలమందును లే దిది నిశ్చయంబు. హరి.
పూ. ౨. ౧౫౫.

నిగణము. సం. వి. అ. పుం. హోమధూమము. (త్రి. ని, వై. ని.)

నిగదనము. సం. వి. అ. న. నిగదము, స్పష్టముగా చెప్పుట; చెప్పుట.

నిగదము. సం. వి. అ. పుం. ౧. స్పష్టముగా చెప్పుట, తెలియఁ బల్కుట. ౨. చెప్పుట.
౩. అర్థము తెలియకయే మంత్రాదులు చదువుట.
౪. శబ్దము.

నిగదించు. సం. స. క్రి. స్పష్టముగా చెప్పు.

క. మానుషజన్మము నొందిన, మానవులకు లభ్య-
మానమరణులకు మహాజ్ఞానులకుఁ జేయవల
యువిధానము నిగదింపఁబడియె ధరణీ
నాథా. భాగ. ౨. ౩౫.

నిగదితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. చెప్పఁబడినది. ౨. స్పష్టముగా చెప్పఁబడినది. వి. అ. న. భాషణము, చెప్పుట.

నిగనిగ. వి. (క. నిగనిగ.) ౧. కాంతివిశేషము.

వ...తారకల నీరికలెత్తుపొంగ రన నిగనిగ లీను
మడి నిడుద...మనుచ. ౩. ౯.

క. అల చుక్కలనిగనిగ ల్యాపొలఁతి నీకాలి
గోరఁ బోలదు సుమ్మీ. సారంగ. ౨. ౨౨౨.

౨. వెలుఁగుట మెఱయుట మొదలగువానియందగుఅనుకరణము.

[illegible]లు వెనువెంటి మింటిదాఁక జరిగి

ధగద్ధగ నిగనిగ వెలుఁగుటంజేసి ...భీష్మ. ౫. ౮.

క. ధగధగ యనుపదకంబున, నిగనిగ యనుక్రొ
మ్మెఱుంగుసేత్రపటమునకున్, భుగభుగ యను
మేపూఁతకున్, ధగధగ యనిపించె నతఁడు
సాహృదయంబునకున్. కళా. ౨. ౭౮.

విశే. నిగనిగ యనుకాంతి కలది, నిగనిగలాడునది.

సీ. నిగనిగంగాఁ దోమి నిండుబోనముదొంతి భోజ
నశాలలోఁ బొసఁగఁ జేర్చి. హర. ౨.౧౨౨.

గీ. నిగనిగనిసంజకెంజాయపొఁగడు దెగడు, మో
విమానిక మాని సంపూర్ణరుచిస,మగ్రత శ
హింతు నే నింతి మామకాభి,రామవమునా
మ ముచితగౌరవము దాల్ప. వసు. ౬.౭౫.

నిగనిగలాడు=నిగనిగ యని ప్రకాశించు.

చ. పగడపుఁగంబముల్ నిలిపి పన్నినముత్యపుఁ
జప్పరంబులకున్, నిగనిగలాడుచుందనపునిద్దపు
గోడలు... నీలా. ౧. ౩౦.

నిగనిగన్నిగ=నిగనిగ, నిగన్నిగ.
(కాంతివిశేషము.)

సీ. కొదమగుబ్బలదానిఁ గ్రొమ్మించుఁ గ్రమ్మించు
నెమ్మేనినిగనిగన్నిగలదాని. దశా. ౨. ౧౦.

సీ. జిగి దొట్టి మిట్టలై బిగువులై బుగడలై
మొగడలై నిగనిగన్నిగల నెగడి. నరస.
౫. ౧౧౩.

నిగన్నిగ=నిగనిగ, నిగనిగన్నిగ.
(కాంతివిశేషము.)

ఉ... అత్తఱి బిత్తరి చూచె మోముక్రొన్ని
గ్గునిగన్నిగల్ తళుకునిద్దపుటద్దపుసొంపునిం
పఁగన్. కవిరా. ౫. ౮౮.

నిగమగోచరులు. సం.వి. బ. వస్త్రవిశేషములు:

సీ. నిండువన్నెలు మంచినిగమగోచరులు సా
మంతవీథులు ప్రతిమలును బొగడ,పచ్చలు
...గీ.మొదలుగా వల్వలు ధరించి ముదిత
లవుడు. ప్రబంధ. ౨౩౨.

నిగమనము. సం. వి. అ. న. ౧. (న్యాయ.) ప్రతిజ్ఞాహేతూదాహరణోపనయనిగమనము లను పంచావయవములలో కడపటియవయవము. ౨. వేదమునుండి పదము నెత్తి చెప్పుట; అట్లెత్తి చెప్పినపదము. ౩. లోనికి చొచ్చుట.

నిగమము. సం. వి. అ. పుం. ౧. వేదము. ౨. వేదమునుండి ఉద్ధృత మగు(ఎత్తి చెప్పఁబడు) వాక్యపదాది. ౩. పర్యాయకథనముచే వేదార్థమును బోధించువ్యాఖ్యాగ్రంథభేదము. ౪. తంత్రభేదము. ౫. దేవఋష్యాదిప్రోక్తశాస్త్రము. ౬. (న్యాయ.)నిగమనము. ౭. న్యాయశాస్త్రము, తర్కశాస్త్రము. ౮. నిశ్చయము. ౯. పట్టనము. ౧౦. హట్టము, బజారు. ౧౧. వాణిజ్యము, వర్తకము. ౧౨. సార్థము, వర్తకులసంఘము. ౧౩. మార్గము, దారి.

నిగమి. సం. విశే. (న్. సీ. న్.) వేదము నెఱిఁగినవాఁడు.

నిగముఁడు. సం. వి. అ. పుం. వణిజుఁడు, బేహారి.

నిగరణము. సం. వి. అ. పుం. ౧. కంఠము. ౨. హోమధూమము. న. ౧. కబళించుట, మ్రింగుట. ౨. పూర్ణముగా లోఁగొనుట. ౩. తినుట, భక్షణము. ౪. (అలం.)శబ్దానుపాత్తత్వము, శబ్దముచే చెప్పకుండుట; అధఃకరణము, అసత్యత్వప్రతిపాదనము. (ఉదా:- విషయనిగరణము, విషయినిగరణము.)

నిగరణీయము. సం. విశే.(అ. ఆ. అ.) ౧. తినఁదగినది. ౨. మ్రింగఁదగినది.

నిగరము=నిగారము. వి. ౧. కాంతివిశేషము.

వ... నిగరాలమగరాలనిగరాలఁ గనునిశాంత,
కాంతదంతంబులును... ప్రబంధ. ౪౦.

౨. పెల్లిక, బిల్ల.

గీ. వలచుఁ గస్తూరినిగరాలతలుపుఁ దెఱవ, గాజు
గోవరిలోధూపగంధలహరి. హైమ. ౪.౧౫౪.

వ. కస్తూరిమెకంబులమదభరంబులం దొరఁగు నాభీరక్తంబు లిగిరి గనిగట్టిననిగరములు గలిచికొని... వసు. ౨. ౧౧.

విణ=నికరము. ౧. శ్రేష్ఠము, సారభూతము.

సీ. నిగరంపుమోవితేనియలతోన దొరల్చి చెలువ లిచ్చిన సంతసించుఁ గొన్ని. వేం. పంచ. ౪. ౨౪౧.

చ. పగడపుఁగ్రొత్తడంబుజిగి పాకవిరోధిశరాసనంబుగా, నిగరపుఁగెంపుగొమ్మనునిగ్గుమెఱుంగు మెఱుంగుచాలుగాఁ, దగు... చంద్రా. ౧. ౯. ప్రబంధ. ౪౦.

౨. పెద్దది, గొప్పది.

సీ. నిగరంపుఁజనుకట్టు నగరంబురవికమేల్ సరిగకుట్టులమెట్టుసడలనిక్క. రా. వి. ౩. ౧౨౪.

౩. నీచము, అల్పము.

క. నిగరా లగుమగటాలను, నిగరాలుగఁ జేయు నారసెలఁతరదనముల్, పగడంబులజగడంబుల జగడంబు, లిడున్ మిటారిచవిమోవిరుచుల్. ప్రబంధ. ౪౦౩.

నిగరము. సం. వి. అ. పుం. ౧. కబళనము, మ్రింగుట. ౨. భక్షణము, తినుట.

నిగరి(రీ)త. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) ౧. తినువాఁడు. ౨. మ్రింగువాఁడు.

నిగరితవ్యము. సం= నిగరణీయము.

నిగళ(డ)నము. సం. వి. అ. న. సంకెలలువేయుట.

నిగళ(డ)ము. సం. వి. అ. పుం. న. ౧. ఏనుఁగుకాలిసంకెల; సంకెల. ౨. కబళనము, మ్రింగుట.

నిగళి(డి)తము. సం. విణ. (అ. ఆ. అ.) సంకెల వేయఁబడినది.

నిగాదము. సం= నిగదము.

నిగారకము. సం. విణ. (అ. రికా. అ.) ౧. మ్రింగునది. ౨. భక్షించునది.

నిగారకుఁడు సం. విణ. (అ. రికా. అ.) ౧. తినువాఁడు. ౨. మ్రింగువాఁడు.

నిగారము=నిగరము.

(మెఱుఁగు, కాంతివిశేషము.)

ఉ. చన్నులు పోఁకకాయలకుఁ జక్కఁదనంబు లొసంగుఁ గల్కివాల్గన్నులు గండుమీలకు నిగారము లిచ్చు నొయారి దీని కేల్యన్నలు సాటి రాఁగలరె... వ్య. వి. ౨. ౬౦.

విణ. (శ్రేష్ఠము.)

ఉ. కుందన మొందునన్ దొరయు కొమ్మనిగారపుమేనిచాయకున్. నీలా. ౧. ౫౪.

క. ఇట్టినిగారపుగోనముల, తిట్టులఁ గనికరము మాని తెం పొదవంగాఁ, గటుడవులకుం బనుపఁగఁ, గట్టా యమ్ముదుకఁ డెంతకట్టిఁడి చెపుమా. అచ్చ. రా. అయో. ౭౩.

నిగారము. సం= నిగరము.

నిగారి. సం. విణ. (న్. ణీ. న్.) ౧. తినువాఁడు. ౨. మ్రింగువాఁడు.

నిగార్యము. సం=నిగరణీయము.

నిగాళము. సం. వి. అ. పుం. అశ్వగళోద్దేశము, గుఱ్ఱపుమెడసమీపపుచోటు.

నిగాళవంతము. సం. వి. త్. పుం. అశ్వము, గుఱ్ఱము. (వాచ.)

నిగి(గు)డించు= నిగుడుచు. స. క్రి. (√నిగుడు.) ౧. నిగుడఁజేయు, వ్యాపింపజేయు.

వ... ఏను నిదిధ్యాసనిశ్వాసనిరోధంబు సేసినం దాఁ దద్ధ్యానదశ వెలికి నిగుడించుచు... ఆము. ౫. ౧౫౪.

౨. సాఁగఁజేయు, చాఁచు.

క. మొగిచినచేతులు ముందల, నిగిడించి నితాంతవినయనిధలిన్ జారుల్, దగ విన్నవించి

రిట్లని, జగతీశ్వరునకు నిజప్రచారం బెల్లన్. భార. విరా. ౩. ౮౯.

సీ. తెలివివెన్నెల వెండితీఁగెలు నిగిడించుచద లుకమ్మచ్చుబెజ్జము లనంగ. పారి. ౨. ౩౬.

౩. వెలువఱుచు.

వ... హెచ్చు కుం దాడనేరక నిట్టూర్పు నిగిడించితి ... కాశీ. ౧. ౧౦౫.

వ...ఏఁటికిం బల్లవపాటులం బైనయధరంబు బీఁటు లెగయ వేఁడినిట్టూర్పు గాడ్పు నిగిడించెదు ...నైష. ౪. ౯౧.

౪. (బాణాదులు) పఱచు, ప్రయోగించు.

గీ. వైచుటయు నొక్కతెఁగఁ గత్తివాతియమ్ము,
లతఁడు పదునాల్గు నిగిడించి యద్భుతముగఁ,
దునిమెఁ బదునాల్గుశూలమ్ములను మహోగ్ర,
లగుచు వా రంతఁ బోక పై నడరుటయును.
భా. రా. అర. ౧౬౫.

సీ. సాత్యకి డిభకుపై సాయకదశకంబు నిగుడింప నని వానిమొగమునందుఁ, జనుమొన మీఁద వక్షంబుపై నాఁటిన ... ఉ. హరి. ౪. ౨౫౦.

౫. కలిగించు.

మ. ... వజ్రకుంభలసచ్ఛాయ సితాంశుదీప్తి నిగిడింపన్...చంద్రి. ౬. ౬.

నిగిడికొను. స. క్రి. (√నిగుడు.) తడవుకొను, నిమురుకొను.

వ ... గండంబులు గడచితి మని గుండియలు నిగిడికొనుచుం జనిరి. హర. ౨. ౨౮.

నిగితము. వి. (సంగీతములోని) ఒకస్వరస్థాయి, ఠాయములలో నొకటి.

ద్వి. నిగితి మధాయిన న్నిగితంబు ... ఆదిగా సాగయుఠాయములు బస. పు. ౩. ౯౩౯ పం.

నిగితి. వి. (సంగీతములోని) ఒకస్వరస్థాయి. బస. పు. ౩. ౯౩౯ పం.

నిగిరత్. సం. (శత్రు.) ౧. తినుచున్న. ౨. మ్రింగుచున్న.

నిగీర్ణము. సం. విణ. (అ.ఆ.అ.) ౧. కబళితము, మ్రింగఁబడినది. ౨. భక్షింపఁబడినది. ౩. అంతర్భావితము, లోపల ఇమిడింపఁ బడినది.

నిగీర్ణి. సం. వి. ఇ. స్త్రీ. ౧. తినుట. ౨. మ్రింగుట.

నిగీర్యమాణము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. తినఁబడుచున్నది. ౨. మ్రింగఁబడుచున్నది.

నిగుడఁజేయు=నిగిడించు. స. క్రి. (√నిగుడు.)

౧. వ్యాపింపఁజేయు, ప్రసరింపఁజేయు; ఏయు.

సీ. విరివిగా నొకవేళఁ బెరిఁగి వీటికి నెల్ల నిజ శీతలచ్ఛాయ నిగుడఁజేయ. పారి. ౫. ౫౨.

గీ. రక్తధారలు వెడలంగ రశ్మి వెలుఁగఁ, బోలు
చుబాలార్కుచాడ్పునఁ జెలువు మిగిలి, ఫల్గు
నుండు ప్రతాపసంభరితమూర్తి, యగుచు
శరకిరణంబులు నిగుడఁజేసె. భార. విరా. ౫. ౧౯౦.

౨. వర్ధిల్లఁజేయు.

క. నావుడు సంజయుఁ డిట్లను, దేవా పాండ
వులయలుక ధృష్టద్యుమ్నుం, డేవెరవుమాట
నైనను, నేవోసినయగ్నిభంగి నిగుడం జే
యున్. భార. ఉద్యో. ౨. ౨౪౩.

నిగుడము. వి. అశ్వశిక్షాభేదము.

సీ. వరసంబు నొందించి పల్లంబు కల్పించి నిగుడంబు సమకొల్పి నెఱసు నెఱపి. పి. శకుం. ౧. ౧౧౨.

నిగుడారు. అ. క్రి. (నిగుడు+ఆరు¹. స్వార్థమున.) వ్యాపించు.

ఉ. నవ్వక నవ్వునెమ్మొగమున న్నిగుడారెడువిం
తకాంతియున్, జివ్వలు చేసి చేసి యిటు చి
క్కని వెన్నెలవెల్లివేఁడికిన్. ఉ. హరి. ౫.
౯౧. (నిగిడారెడు అని శ. ర. పా.)

నిగుడు=నివుడు. అ. క్రి. ౧. వ్యాపించు, ప్రసరించు; పడు.

ఆ. అంపపాదుల నిగుడునంశువితానంబు, దీప్రమరకతములదీధితులుఁగ. భార. భీష్మ. ౧. ౧౦౬.

గీ. వారిముఖమండలములతో వారిజములు, వెంగిడె శోకతమంబుతో నిగిడెఁ దిమిర, పటలి... భార. సౌ. ౧. ౧౩.

గీ. అనఘ యింద్రియముల విషయములమీఁద, నిగుడనీక మనంబుతో మగుడఁ దిగిచి. భార. శాం. ౫. ౬౭.

శా... కా,మామోఘాస్త్రపరంపరల్ నిగిడి చిత్తాంభోజముల్ దూఱ... దశా. ౨. ౨౯౯.

౨. నిక్కు, (పైకి) లేచు.

వ...తో లూడ్చు మహానాగంబునుం బోలెఁ గరవాలంబుఁ దాన యొఱవెలికి నిగుడుచున్నయది గావున మా కవశ్యంబును సంగరంబు సంభవించు... భార. ఉద్యో. ౨. ౧౪౬.

ద్వి. ఎగసి మిన్నులఁ బాఱు నిప్పులనయిన, నిగిడి కూడఁగఁ బట్టి నేలకు వైతు. ద్వి. హరిశ్చ. పూ. ౫౭౫ పం.

౩. బయలుదేఱు.

వ. అనుచు సభార్యుం డయి వింధ్యాహార్యస్తంభయితసంభృతానురాగంబున నిగిడిచని...పాండు. ౧. ౧౩౭.

౪. (యుద్ధాదులందు) కవియు, మార్కొను.

గీ...కౌరవయోధులయుబ్బు మెఱసె, నృపులనేకులు నామీఁద నిగిడి రేను, జిక్కువఱచెదఁ జూడుమీ యొక్క మడఁచి. భార. భీష్మ. ౩. ౧౧.

క...భీముఁడు, నీవును నరుతోడఁ గూడి నిగుడుఁడు పెలుచన్. భార. భీష్మ. ౩. ౩౬౯.

౫. ఉద్గతమగు, వెలువడు.

క. చని మదనాగ్నిజ్వాలలు, [illegible] గాడ్పు దండడి నిగుడన్. భార. విరా. ౨. ౬౦. ఆము. ౨. ౨౧.

గీ. వేఁడియశ్రులు నిగుడంగ వెక్కివెక్కి, యేడ్వఁ దొడఁగె లతాంగి పృథ్వీశుమ్రోల. శైవ. ౪. ౮౭.

౬. (బాణాదులు) పఱఁగు, మీఁదికి వచ్చు.

చ. ఘనరభసమ్మునన్ నిగుడు కైదువులన్ నుఱుమాడి...భా. రా. అర. ౧. ౨౦౧.

గీ. జలరుహోదరసవ్యాపసవ్యముక్త, నిష్ఠురాస్త్రంబు లొండొండ నిగుడునపుడు. పారి. ౫. ౧౨.

౭. (యుద్ధాదులందు) విజృంభించు.

సీ. నెత్తుటఁ దోఁగియు నిగిడి పోరెడివీరు లలరినపడమోదుగుల విధంబు. గీ...వింత లగుటను సంగరాంగణంబు రమణీయమును భీషణంబు నయ్యె. భార. శల్య. ౧. ౧౨౯.

ఉ. గరుడుని డిగ్గి పీడ్కొలిపి కంసవిరోధి... నిష్ఠురరవపాంచజన్యుఁ డగుచున్ నిగుడంగని పౌండ్రుఁ డత్తటిన్. ఉ. హరి. ౩. ౯౧. (త్వరపడు, వేగిరపడు అని శ. ర.)

ద్వి. అప్పుడు కౌశికుఁ డంతరంగమునఁ, గప్పిన చలమునఁ గరుణఁ బో విడిచి, నిగిడి ప్రేరేచిననీలమేఘములు, గగనమండల మెల్లఁ గప్పి యొప్పార. ద్వి. హరిశ్చ. పూ. ౨౧౨౯పం.

౮. కలుగు, పుట్టు.

ఉ. మైలవలిన్ వనల్ నిగుడు మైఁ బులకల్ పొడమన్ శ్లథాంగి యై. ఆము. ౫. ౭౬.

చ...ఊరుపుల్ దళముగా నిగుడన్ వడఁ గుంది యారెలుం, గునఁ దమవానిఁ బిల్చుచు శకుంతము లయ్యెడనిల్చె మ్రాఁకులన్. పారి. ౪. ౨౧.

౯. యత్నించు.

క. భీముని నర్జును విడిచియు, నీమది నకులు బ్రదికింప నిగుడుట పుత్త్రా, సామనమునఁ

ఖాయదు నిన్నే చనవచ్చు నఖిలంబు నింద్రుఁ డెఱుంగున్. భార. మహా. ౬౪.

౧౦. చక్కఁబడు.

క. బెడిదముగఁ గత్తి గొడ్డటుఁ, బొడువఁ దెగిన
మ్రానఁ జిగురు వొడముఁ బలుకులఁ, జెడఁ
దునిసిన కార్యంబు నిగుడ నేరదు పిదప
నెట్టుఁ గురువంశనిధీ. భార. ఉద్యో. ౨. ౬౧.

౧౧. ఒప్పు.

సీ. బొమలనెన్నడిమిపద్మముదళంబులరేఖ రహిఁ
జూపునూర్ధ్వపుండ్రంబు నిగుడ. విప్ర. ౨. ౬౭.

౧౨. అంతమునొందు, చచ్చు.

క. ఈరీతిఁ బొదల మెదలుచు, నారీతిలకంబు
మేనిసచ్చిక యిచ్చుం, గోరక నవసహకారక,
కోరక మూరుకొని వడి నిగుడ గమకించెన్.
వసు. ౩. ౧౧౯.

౧౩. అతిశయించు.

వ...ఒడళ్లు జడియు జడిమ నిగుడ బడలి యున్నవారలం గనుంగొని. దశ. ౨. ౧౬౨.

క. పరలోకావాససుఖ్యాదరపరతం జనితల్లి
దండ్రుల కొసఁగెన్, గురుభక్తి నిగుడఁకొ
డు కతికరుణామతి గంగ నస్థి గయఁ బిం
డంబున్. పాండు. ౨. ౨౬.

౧౪. ప్రవహించు.

క. తరణిజయు భైమియును బర, స్పర మచ్చటఁ
గూడి నిగుడఁ బావన మగుత, త్సరిదంబువు
నం దాడిన, వరునకు నవ్వారి చరణనఖమున
బెడలున్. పాండు. ౫. ౨౬.

౧౫. స్వస్థత నొందు.

క. కావున నేతద్దానము, నీవును గావింపు మన
సు నిగుడుదు వన... వరాహ. ౧౨. ౬౯.

౧౬. పఱుగెత్తు.

క. మాయాహరిణము మిగులుచు, వాయువు దెగఁ
బఱతు ధరణీవలయము

దాఁటుదు నను క్రియఁ, గాయద్యుతు లడర
నొక్కఁగతిఁ దెగి నిగిడెన్. భారా. అర.
౨. ౫౮.

క. నిగిడి కడు నలని యట యొక, మృగయూ
థముఁ జొరఁగఁ బోవు పొయిఁ దోడనె వెం,
దగిలి యగపాటు గని యొఱ, పగు వెఱవున
నిల్చి రాముఁ డయ్యేణంబున్. భా. రా.
అర. ౨. ౫౭.

గీ. కినుకతో వచ్చి యచ్చట జనులఁ జూచి,
నిగుడఁ జాలక గుంపుగా నిలుచుఁ గొన్ని.
చిత్రభా. ౩. ౧౩౯.

౧౭. చాఁగు, దీర్ఘమగు.

సీ. నిగిడి పూఁతెసుబాగుగఁ గత్తిరించిన గడ్డం
బుకొన రొమ్ముఁ గమ్మింప. నైష. ౮. ౯౧.

జ: నిగిడించు, నిగిడికొను, నిగుడఁజేయు, నిగుడారు, నిగుడుచు, నిగుడుదెంచు.

నిగుడుచు(డ్చు)= నిగిడించు. స.క్రి. (√నిగుడు.) ౧. నిగుడఁజేయు, వ్యాపింపఁజేయు.

ఉ. ... జంభారి నిగుడ్చు భ్రాంతి నుదయావ
సరంబుల నొద్ద నుండి రోషారుణ మైనలో
చనసహస్రము బాలసహస్రభాను పై. నైష.
౪. ౨౨.

క. అనుటయు నతఁ డమ్మునిదెసఁ, దనదృష్టి
నిగిడ్చి నగుచు... కళా. ౩. ౪౩.

౨. వెలువఱచు.

గీ. పోవలయుఁ జూడ ననుచు నూర్పులు నిగు
డ్చు. మనుచ. ౧. ౫౮.

౩. (బాణాదులు) పడఁజేయు, ప్రయోగించు.

చ. పలపలఁ దొల్తతొల్త నొకపాటిగ మాటికి
నేటువాలుగా, జలకణముల్ నిగుడ్చుచు వె
సన్ జడిపై జడి సందడింపఁగా. ఇందు. ౩.
౧౦౮.

సీ. ...కవలి యుర్వీరుఁడు ... గొడుగును దున

మాడఁగా భవత్పుత్త్రిఁ దేవు, గుండెఁగ శక్తి
నిగుడ్పఁగఁ ద్రుంచె నేఁడెఱిఁగ గృపాణము
గొననుఱుముసేసె. భార. కర్ణ. ౨. ౨౬౭.

౪. కలిగించు.

ఆ. అతఁడు తనయువరజయాకర్ణనాసాస్త్రములు
నిజాతుల నఘువిలసనమ్ము,గడు నిగుడ్చ నడిగి
యడిగి తత్కథితస, భార్యరామవృత్తకా
ర్యుఁడగుచు. రాఘవ. ౩. ౮౨.

౫. తూర్చు, పెట్టు.

చ. పొగడలు బొండుమల్లియలు పొన్నలు పా
వడ చాల్లియంబునన్,నిగిడిచి వీరభద్రుఁడు
సనెన్ శశిమాళిసమీపభూమికిన్. భీమ.
౫. ౧౧౦.

గీ...గనపరాకులు నిగిడ్చి,చెప్పుటట్టులు శోధిం
చి సిగలు విప్పి. ఆము. ౬. ౯౮.

నిగుడుదెంచు=నిగుడు. అ. క్రి. (నిగుడు+
తెంచు. స్వార్థమున.) పుట్టు, కలుగు.

గీ. పెక్కుడలఁ జూచి యొఱుగుదు నిక్క
మనిన, నగవుమొలక మొగంబున నిగుడు
దేర,మాతలికిఁ బ్రత్యయకరంబు నాతనికి
దు,రత్యయతరంబుగాఁ గార్తకారవంబు.
రామా. ౮. ౨౦౯.

నిగుఱు=నివుఱు, నీఱు. వి. భస్మము, బూడిద.

గీ. నిగుఱులో నిప్పులీఱున నీచరిత్ర,మెఱుఁగఁ
బడదు...ఉ. రా. ౫. ౫౮.

గీ...అత్యుగ్రదృష్టి,నిగుడుచో నెల్ల నిగుఱు
లై యొగయు...దశా. ౩. ౧౯౧.

సీ...నిగుఱు,నీఱు బూడిద యన నెగడును
భస్మాఖ్య...ఆం. భా. ౨. ౨౪౨.

నిగుఱుగప్పిననిప్పు = డాంబికము లేనిధీరుఁడు;
ఉన్నశక్తిని ప్రకటింపనివాఁడు.

(వ్యవ.) ఆపండితుఁడు నిగుఱుగప్పిననిప్పు.

నిగుః. సం. విణ. (ఉ) మనోజ్ఞము. వి. ఉ. పుం.
౧. మనస్సు. ౨. మలము. ౩. మూలము,
వేరు. ౪. చిత్రకర్మము, చిత్తరువు వ్రాయుట.

నిగూఢము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. గుప్తము, దాఁపఁబడినది; రహస్యమైనది. ౨. దురవగాహము, తెలియనిది. వి. అ. పుం. వనముద్గము, అడవిపెసర.

నిగూహనము. సం. వి. అ. న. దాఁచుట.

నిగూహించు. సం. స. క్రి. దాఁచు, మఱుఁగుపుచ్చు.

మ. మనువంశాగ్రణి జాగ్రదగ్రసుతసామ్రాజ్యా
గమప్రాజ్యమ, జ్జనసంమర్దజధూరజఃపరిజిహీ
ర్షాచుంచుఃరోమాంచకా, యనికాయప్రకృతి
వ్రజద్విగుణజాతానందముల్ డెందమం,ద
నిగూహించుచుఁ బల్కె నాప్తసచివోత్తం
సాళితో సత్త్రిన్. చం. రా. ౪. ౧౧.

నిగృహీతి. సం. వి. ఇ. స్త్రీ. ౧. అఁక, నిరోధము. ౨. నిగ్రహము, అడఁచుట.

నిగృహీతుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. పట్టుకొనఁబడినవాఁడు. ౨. అడ్డగింపఁబడినవాఁడు, నిరోధింపఁబడినవాఁడు. ౩. ఎదిరింపఁబడినవాఁడు. ౪. (వాదాదులందు) ఓడింపఁబడినవాఁడు.

నిగృహ్యమాణము. సం. విణ. (అ. ఆ. అ.) నిగ్రహింపఁబడుచున్నది.

నిగ్గఁడి. విణ. (క. నిగ్గడి. త. నిక్కలమ్.) ౧. కఠినము.

సీ...ఇట్టికొడుకును మనుమండు బుడమి నిట్లు,
పడియుండఁ జూచెడుపాపజాతికి నిప్పు డవి
యక నిగ్గఁడి యైనయినుప. గీ. గుండియకుఁ
జేటుపాటింకఁ బుండరీక,నయన యొన్నఁడు
లేమి నిర్ణయము గాదె. భార. స్త్రీ. ౨.
౪౯. ('నిగ్గడి' ముద్రి. పా. 'ఈ గట్టియైన'
తాళపత్రిపా.)

౨. మూర్ఖుఁడు.

ద్వి. పెన్నిధి యుండంగ మన్న గడ్డుదురె, నిన్నొండు వేఁడెడి నిగ్గండి గలఁడె. బస. పు. ౧. ౨ ౩౪ పం. (చి. ని. పా. 'నిగ్గణి' ముద్రి. పా.)

నిగ్గారు. అ. క్రి. (√నిగ్గు.) ౧. ఉత్కృష్టకాంతితో నిండు.

ద్వి. నిగ్గారుపంచవన్నియలతోఁ గూర్చి, ముగ్గులు వెట్టి...పండితా. దీక్షా. ౫౬ పా.

౨. సువాసన కలుగు.

ద్వి. ముగ్గు చాలదో పద్మములు వెదఁకవో, నిగ్గారుగందంబు నెరసు దోఁచినదో. పండితా. పురా. ౧౫౪ పా.

నిగ్గించు. స. క్రి. (√నిగ్గు.) నెఱవేర్చు, నిర్వహించు.

మ...ధాత్రీకాంత నీ వొప్ప మా,నికులశ్రేష్ఠులతో నిరీతి మఘముల్ నిగ్గించుచున్ మేము వేడుక వర్తిల్లుదు మాశ్రమాళి సురకోటుల్ నిచ్చ హర్షింపఁగన్. చంద్రి. ౧. ౧౩౩.

నిగ్గు. వి. ౧. కాంతి.

సీ. పసుపునిగ్గులు దేఱుపాఁపజన్నిద మొప్పఁ బ్రమథాధిపతి యింటిపట్టెఱింగ. మనుచ. ౨. ౧౧.

చ. నెరసినసోఁగపెన్నెఱులనిగ్గున నొక్కాడ భానుకన్యయై...నభశ్చరనది యొప్పె దివ్యజలజాతముఖుల్ జలకేళి సల్పఁగన్. పారి. ౪. ౩౮.

ఉ. పలుకులఁ దేనె లూరు మెయి బంగరునిగ్గులు దేఱుఁ జూపులం, దళుకులు మీఱుఁ జెక్కులను దద్దయు ముద్దులు గాఱు...నీలా. ౨. ౧౯.

౨. జిడ్డు.

ఉ...సోఁగనెఱుల్ సంపఁగినూనెనిగు పడలంగాఁ బైపయిన్ దువ్వి నేర్పున గంధామలకంబు వెట్టె నొకయంభోజాక్షి భూజానికిన్. వసు. ౫. ౮౯.

౩. కిరణము.

సీ. మినుకు తళుకు నిగ్గు మించు కళు కనంగఁ గిరణనామంబులై కెరలుచుండు. ఆం. భా. ౧. ౭౨.

౪. పరిమళాతిశయము.

ఉ. మజ్జన మాడె రాజు కృశమధ్యమ లింపున వంప గుంపులై, గొజ్జఁగనీటివెల్లువలు గోవజవాజులనిగ్గుఁ జూప...మనుచ. ౫. ౫౬.

౫. సారము.

(వ్యవ.) ఉపనిషత్తులలోనినిగ్గెల్ల భగవద్గీత యందును పురాణములలోనినిగ్గెల్ల భారత మందును కలదు.

విణ. త్రోపుడు పోఁగా మిగిలినది. (శ. ర.)

అ. క్రి. నిర్వహిల్లు.

ఉదా:-నాతో వాఁడు సరిగా నిగ్గలేఁడు.(శ.ర.)

జః నిగ్గారు, నిగ్గించు, నిగ్గులాఁడి.

నిగ్గులాఁడి. వి. (నిగ్గులు+ఆఁడి.) నిగ్గు కలఆఁడుది, కాంతి కలస్త్రీ; ఆఁడుది.

ఉ. చెక్కుల నిగ్గులాఁడి యని చిల్కలు వల్కనృసింహ పూర్వపున్,మక్కువ నీవిరోధినృపమందిరచిత్రవధూపరంపరన్. నరస. ౫. ౧౮౬.

నిగ్రంథనము. సం. వి. అ. న. మారణము, చంపుట.

నిగ్రహణము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. అడ్డగించునది, ఆఁకపెట్టునది. ౨. అడఁచునది.

వి. అ. న. ౧. అడ్డగించుట, నిరోధించుట. ౨. అడఁచుట. ౩. బంధించుట, చెఱఁబెట్టుట. ౪. దండించుట, శిక్షించుట. ౫. ఓడించుట.

నిగ్రహపడు. మి. అ. క్రి. ఇబ్బందిపడు.

క. వెలి వెడలనిజను లిటు దమ, నెలవు లుడిగి
వచ్చి యిచట నిగ్రహపడఁగాఁ, దలఁపునకు
మున్న యిండులు, దలకొనఁగా వలదె యను
చుఁ దలపోసి తగన్. హరి.ఉ. ౨. ౧౫౧.

నిగ్రహము. సం. వి. అ. పుం. ౧. అడ్డగించుట, ఆఁకపెట్టుట. ౨. అడఁచుట. ౩. ఓడించుట. ౪. పట్టుకొనుట; బాధించుట. ౫. చెఱ. ౬. భర్త్సనము, బెదరింపు. ౭. దండనము, శిక్ష. (వ్యతి. అనుగ్రహము.) ౮. నింద, దూఱు. ౯. పిడి. ౧౦. సీమ, మేర. ౧౧. చికిత్స. ౧౨. నిరసనము, తెగడిక. ౧౩. మారణము, చంపుట. (వాచ.)

నిగ్రహస్థానము. సం. వి. అ. న. జల్పకథయందలిపరాజయహేతుశబ్దప్రయోగము. (ఇవి ఇరువదిరెండు.)

నిగ్రహించు. సం. స. క్రి. ౧. నిరసించు, తిరస్కరించు.

క...తన్ను నెదిరిని, మది నెఱుఁగక నిగ్రహించి
మద మెత్తుట యొప్ప దహంకారం బొనరిం,
పదె పౌరుషహానిఁ దొల్లి పక్షీంద్రునకున్.
భార. ఉద్యో. ౩. ౨౯౯.

౨. అడఁచు, నిరోధించు.

వ...నిఖిలేంద్రియంబుల నిగ్రహించి ... మార్క. ౮. ౩౬.

౩. త్రోపాడు. (శ. ర.)

నిగ్రాహము. సం. వి. అ. పుం. ౧. దండనము, శిక్ష. ౨. శాపము; తిట్టు.

నిఘంటువు. సం. వి. ఉ. పుం. పదములను వానియర్థములను తెలియఁజేయుగ్రంథము.

నిఘము. సం. విణ. (అ. ఆ. అ.) నిడుపు వెడల్పు ఎత్తు సమానముగా కలది. (వేదికాది.)

నిఘర్షణము. సం. వి. అ. న. = నిఘర్షము.

నిఘర్షము. సం. వి. అ. పుం. ౧. రుద్దుట, తోముట. ౨. రాచుట, రాపిడి. ౩. నూఱుట. ౪. (పిండి మున్నగునవి) విసరుట.

నిఘసము. సం. వి. అ. పుం. భోజనము, కుడుపు.

నిఘాతకుఁడు. సం. విణ. (అ. తికా. అ.) ౧. కొట్టువాఁడు. ౨. హింసించువాఁడు.

నిఘాతము. సం. వి. అ. పుం. ౧. ఆహననము, కొట్టుట. ౨. దెబ్బ. ౩. అనుదాత్తస్వరము.

నిఘాతి. సం. వి. ఇ. స్త్రీ. లోహఘాతిని, ఇనుపసుత్తె.

నిఘానక. సం. వి. అ. స్త్రీ. కమ్మరి యినుపపని చేయుదాయి. (వై. ని.)

నిఘుష్టము. సం. వి. అ. న. ధ్వని, శబ్దము.

నిఘృష్ట. సం. వి. ఆ. స్త్రీ. అంగవైకల్యము కల స్త్రీ. (వై. ని.)

నిఘృష్టము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. రాపిడిపెట్టఁబడినది, చిత్రిక మున్నగుసాధనములతో రాయఁబడినది. ౨. రుద్దఁబడినది. ౩. నూఱఁబడినది. ౪. అఱుగఁదీయఁబడినది. (గంధపుచెక్క మొ.)

నిఘృష్యము. సం. విణ. (అ. ఆ. అ.) ఘర్షింపఁదగినది, ఒరపెట్టఁదగినది.

నిఘృష్వము. సం. వి. అ. పుం. ౧. ఖురము, డెక్క. ౨. వాయువు. ౩. గాడిద. ౪. మార్గము. ౫. వరాహము, పంది. (కల్ప.)

నిఘ్నము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. లోనైనది, అధీనము. (భృత్యాది.) ౨. (గణిత.) పూరితము, ఆహతము, గుణింపఁబడినది. (సంఖ్య.)

నిచయము. సం. వి. అ. పుం. ౧. సమూహము; రాశి. ౨. నిశ్చయము. (వాచ.)

నిచాయము. సం. వి. అ. పుం. ధాన్యాదులరాశి.

నిచి. సం. వి. ఇ. పుం. గోవుయొక్క కర్ణశిరోదేశము, ఆవుచెవికొన. (వాచ.)

నిచికి. సం. వి. ఈ. స్త్రీ. నైచికి, ఉత్తమగోవు, మంచియావు.

నిచితము. సం. విణ. (అ.ఆ.అ.) ౧. వ్యాప్తము, వ్యాపించినది.

శ్లో. సకుంకుమైః రవిరశి మంబుబిందుభిః...
బభౌ చిరం నిచిత ఇవాసృజాం లవైః. శిశు. ౧౭. ౧౮.

౨. పూరితము, నింపఁబడినది. ౩. సంకీర్ణము, ఒకటితోనొకటి కలిసినది. ౪. నిర్మితము. ౫. ప్రోగు చేయఁబడినది.

నిచులకము. సం. వి. అ. న. ౧. నిచోళకము; పొట్టిచొక్కావంటియోధాదులకవచము. ౨. గవుసెన. ౩. మత్స్యవిశేషము.

నిచులము. సం. వి. అ. పుం. ౧. హిజ్జలము, ఎఱ్ఱగన్నేరు. ౨. వేతసము, ప్రబ్బ. ౩. గవుసెన.

నిచోటము. సం. వి. అ. పుం. నలువది నాలుగంగుళములబాణము. (వై. ని.)

నిచోళకము. సం. వి. అ. పుం. ౧. అరచొక్కావంటియోధులకవచము. ౨. అవిక.

నిచోళము. సం. వి. అ. పుం. ౧. (డోలి, పల్లకి లోనగువాని) గవుసెన, బురకా. ౨. ప్రచ్ఛదపటము, (పఱపులోనగువానిపై పఱచు) దుప్పటి, కప్పుడుదుప్పటి. ౩. అవగుంఠనము, స్త్రీల మేలుముసుఁగు.

నిచ్చ(లు). అవ్య. (సం. నిత్యం. ప్రా. నిచ్చం. క. నిచ్చ. దీనియామ్రేడితరూపము నిచ్చనిచ్చ, నిచ్చనిచ్చలు.) ౧. సదా, ఎల్లప్పుడు.

మ... ప్రాజ్ఞుల్ నిచ్చ లోచూపులన్, గనుసానందము నీవె కావె విను [illegible]టన్. ఉ. రా. ౩. ౧౩౫.

క. నెలకొని వేసవిఁ జలువయు, జలివేళల నువ్వగుణము సముచితభంగిన్, గలిగించునీలతాంతము, కొలఁదులు చెప్పంగ నిచ్చ క్రొత్తలు సుమ్మీ. పారి. ౧. ౨౩.

ఉ. అప్పలు వాల్ప కప్పుడమి కెనిమనోహరమూర్తి నిచ్చలున్, దప్పక చూచి చూచి విబుధప్రమదల్... వైవ. ౧. ౨౫.

చ. సురపతిదాడి నంబునిధిఁ జొచ్చినయద్రులు నిచ్చ లప్పురిం, దిరుగఁగ... విక్ర. ౧. ౪౩.

౨. ప్రత్యహము, ప్రతిదినము.

సీ. నిచ్చ యొక్కమృగంబు నీకుఁ గట్టడ గాఁగఁ బ్రీతి నాహారంబుఁ బెట్టఁ గలము. నా. పంచ. ౧. ౨౪౫.

ద్వి. నిచ్చ కుంచెఁడుపాలు నిన్నుఁ ద్రావింప, మెచ్చి యాగోడగూచి మ్రింగినయట్లు. పండితా. మహిమ. ౩౦౨ పా.

గీ. ఇంక నొకవింత యాదానవేంద్రు కడిఁది, మేనఁ బుట్టినపుట్టఁ గ్రొమ్మెఱుఁగుగోళ్ల, గ్రుచ్చి తేనియఁ గైకొను నిచ్చనిచ్చ, నచ్ఛభల్లంబు లచ్చట నచ్చుపడఁగ. దశా. ౪. ౨౯.

ఆ. నిచ్చనిచ్చవడ్డి చెలచెలవడ్డోడఁ, బాటువడ్డ వడ్డిపైని వడ్డి, యనఁగ నాల్గు తెఱఁగు లయ్యె... విజ్ఞా. వ్యవ. ౨౨.

ఉ... గోకుల మిల్లిలు దప్పకుండ ల, క్ష్మీపతి గ్రుమ్మరుం గడియనేపున రేపున నిచ్చనిచ్చలున్. హరి. పూ. ౫. ౨౦౦.

క్రి. విణ. నిశ్చయముగా.

సీ... నీకు. గీ. చేయలంతిగా నిచ్చలు చెలియ యిత్తు. హరి. ఉ. ౮. ౧౩౨.

నిచ్చచావు=నిత్యమరణము.

క. విను దుర్యోధనదుఃఖా, సనులఁ బలికి పలికి నిచ్చచావుగ నవ్వా, వని యలఁచు... భార. [illegible] ౩౨.

http://telugutheses.com

జ: నిచ్చమల్లె.

నిచ్చమల్లె=నిత్తెమల్లె. వి. (√నిచ్చ. సం. నిత్య మల్లికా. ప్రా. నిచ్చమల్లిఆ.) ఒకజాతిపూల మొక్క.

గీ...నిచ్చ, మల్లెనా నిత్యమల్లి యనా...ఆం. భా. ౨. ౫౧. (ప్రాంతప్రాంతప్రతులపా.)

నిచ్చయము. వి. (సం. నిశ్చయః. ప్రా. నిచ్చఓ.) నిశ్చయము.

క. మెచ్చగునె సాహసానకు, వచ్చినతఱి సంధి మనలవారలకొలఁదుల్, నిచ్చయము చేసి యిటువలెఁ, జొచ్చితి మన కింక నొండుచొప్పులు గలవే. భా. రా. యు. ౪౩౮.

నిచ్చలము¹. విణ. (సం. నిశ్ఛలః. ప్రా. నిచ్చలో. క. నిచ్చళవు.) ౧. నిష్కపటము.

క. వచ్చినఁగని నీ వెచటికి, విచ్చేసెద వెవ్వరిపుడు వెడలినపురుషుల్, నిచ్చలపుఁగరుణ నామది, ముచ్చట దీఱంగఁ జెప్పు ముదమున నన్నున్. వరాహ. ౧౦. ౮౩.

క. వచ్చినఁ గుబేరసూనుఁడు, నచ్చెలువలు నెదుర గాఁగ నరిగి యతనికిన్, నిచ్చల మగు తాత్పర్యం, బచ్చుపడఁగ మ్రొక్కి రతఁడు నల్లన నగుచున్. కళా. ౩. ౧౯౮.

మ...నీయచ్చపుం,దనుఁగుంగబ్బము నిమ్మునిచ్చలపుబత్తిన్ ముత్తియున్ బుత్తియున్, నెనరొప్పన్... నీలా. ౧. ౧౬.

౨. నిశ్చితము, యథార్థము.

చ...నృపఋషులచంద మారయఁ బ్రభావతికిం బతి గాఁగలాఁడు ని,చ్చలముగ రుక్మిణీసుతుఁడు చంపు నవశ్యము వజ్రనాభునిన్. ప్రభా. ౨. ౨౫.

ఉ...ఖరాంశుమూర్తిపై, వెచ్చనివేళఁ బ్రత్యహము విచ్చి తనర్చుటగాని మోడ్పమిన్, నిచ్చల మష్టహోమహుతనేత్రము లబ్జములౌట వాసవా. కవిక. ౬. ౩౪. (ప్రాంత ప్రతిపా. 'నిచ్చయ.' ముద్రి. పా.)

౩. నిర్మలము, నిర్దోషము.

ఉ. నీలపుటాలమేడలకు నిచ్చలపుంబటికంపుమెట్టులం, బోలుమెఱుంగుగోపురపుమొత్తపువాకిటికీలుజాళువా, మేలిపసిండిబొమ్మచనుమిట్టలకుం దెలిచల్వవైరిణీ, చేలచెఱంగులైయచటఁ జెల్వగు వేలుపుటేటిపెందెరల్. ఉ. రా. ౧. ౫౮.

ఉ. నిచ్చలమైనకెంపులును నీలమణుల్ వరమౌక్తికంబులున్. శశాం. ౨. ౧౮. రా.వి. ౫. ౬౬.

నిచ్చలము². విణ. (సం. నిశ్చలం. ప్రా. నిచ్చలో.) ౧. స్థిరమైనది, చలింపనిది.

క. వచ్చినయక్కౌశికునకు, మెచ్చుగఁ బూజలిడి బత్తి మీఱఁగ మగడాల్, గ్రుచ్చినసింగపుఁబీఁటన్, నిచ్చలముగ నిల్పి పల్కె నేర్పు దలిర్పన్. అచ్చ. రా. బాల. ౮౯.

క. ఇచ్చటఁ దప మొనరించిన, నచ్చపునియమమున వాంఛితార్థము నొందన్, వచ్చును సంశయ మే లని, నిచ్చలపున్ మనసుచేత నిర్ణయయుతుఁడై. సీమం. ౧. ౨౬.

౨. నిరంతరము, ఎడతెగనిది.

సీ. నిచ్చలం బైనతేనియవానజడిసొంపు లాలితదానధారాళి గాఁగ. రాఘవ. ౨. ౫.

మ. తళుకున్నిద్దపుఁబైఁడిబొమ్మవలె సీతాకాంత పెంజిచ్చుని,చ్చలపుంగాఁకల వన్నె వాసిగని మించం గాంచి...దశా. ౪. ౧౬౨.

౩. ధైర్యము; స్థైర్యము.

గీ. జిగిని మాటలలోఁతున మగతనమున, నిచ్చలంబునఁ గడలఁ దా నెచ్చు గాంచి. నీలా. ౧. ౪౨.

సీ. కలిమియు బలిమియుఁ గడిఁదినిచ్చలమును

గొలమును దిటమును వలఁతితనము. అచ్చ. రా. బాల. ౨౮.

నిచ్చెన. వి. (సం. నిశ్రేణిః. ప్రా. నిస్సేణి. క. నిచ్చణిగె.) ఆటుకమె. ఎక్కుటకు ఉపయుక్తమగు మెట్లు కలసాధనవిశేషము, నిశ్రేణి.

చ. ...శాంతభావనరతి నుండువారిఁ గని వార
లచెప్పెడుధర్మవృత్తి ని,చ్చెనయుఁగ నూఁది
సత్పదముఁ జెందుట కెక్కుము ...భార.
శాం. ౬. ౨౨౪.

క. సత్యశమాదమంబులు, నిత్యపదంబునకు నె
క్కునిచ్చెన... భార. శాం. ౫. ౫౫౬.

సీ. ...నిశ్శ్రేణికాఖ్యయా నిచ్చెన యన. ఆం.
భా. ౨. ౨౨.

జః నిచ్చెనదివ్వెపంజులు, నిచ్చెనపంజులు.

నిచ్చెనదివ్వెపంజేలు=నిచ్చెనపంజేలు. వి. బ. (√నిచ్చెన.) నిచ్చెనవంటి దీపములపంక్తులు.

ఉ. అచ్చపుఁబ్రేమ మీఱ ధవళాంశుఁడు యా
మవతి స్వరింపఁగా, వచ్చు నటంచు మున్ను
నలువంకలఁ దత్సమయాధికారి దా,నెచ్చె
లికిం బహుప్రభల నింపులు గుల్కఁగఁ దీర్చి
నట్టియా, నిచ్చెనదివ్వెపంజులన నిండె దవా
నలశిఖ లద్రులన్. భాను. ౩. ౯. (శ. ర.
పా. 'నిచ్చెనదివ్వెపాఁజులు' అని ముద్రి.)

నిచ్చెనపంజేలు=నిచ్చెనదివ్వెపంజేలు. వి. బ. (√నిచ్చెన.) నిచ్చెనవలె నుండు దీపములపంక్తులు. (దివటీలకమ్ము లమర్చిననిచ్చెనవంటిసాధనము అని శ. ర.)

సీ. నిజవాహఫణిఫణానిర్యన్మణిద్యుతు లనఁగ
నిచ్చెనపంజు లతిశయిల్ల. ప్రబంధ. ౪౮.

మ. ...నిచ్చెనపంజు లారతులు నగ్నిజ్యోతులున్
వెల్గఁగన్. హంస. ౩. ౨౮.

నిచ్ఛివి. సం. వి. ఇ. పుం. వ్రాత్యక్షత్రియునకు సవర్ణస్త్రీయందు పుట్టినవాఁడు.

నిజ. సం. వి. ఆ. స్త్రీ. మిత్త్రురాలు, నెచ్చెలి. (వై. ని.)

నిజెపట్టు. స. క్రి. (నిజము+పట్టు. క. నిజవెరు.) నిజముగా తలఁచు.

చ. అలికులవేణి నవ్వులకు నాడినమాటల కింత
నీమదిం,గలఁగఁగ నేల...భవదీయచిత్తముం,
దెలియఁగఁ గోరి యేఁ బలికితిన్ మదిలో నిజ
పట్టనేటికిన్. భాగ. ౧౦ఉ. ౨౬౩. (చి. ని. పా.)

నిజెమరి. విశే. (నిజము+అరి³.) సత్యవంతుఁడు.

క. తా నొకనిజమరిపోలెం,బూని పలికెఁ బెక్కు
శపథములు...భోజరా. ౬. ౫౬.

క. మున్న నొకనిఁ ద్రోలితి వాఁ,డిన్నగ మె
ల్లెక్కె వాని నిది గరుణాసం,పన్ననిక్రియఁ
దో నిడుకొని,నిన్న విఱిచి చంపె మంచినిజ
మరివోలెన్. ద్వా. ౧. ౨౮౩.

క. పలికినపలుకులువలుకఁడు,కలయన్ నవకాంతఁ
జూచి కడు సంచలుఁడై, నిలిచినచోటన్
నిలువఁడు,నిలువెల్లను గల్ల కాము నిజమరి
గలఁడే. భాగ. ౯. ౫౪౧.

నిజెమరితనము. వి. (నిజమరి+తనము.) ౧. సత్యశీలత.

క. దయ్యము మెఱుంగును వారల,నెయ్యంబులు
మక్కువలును నిజమరితనముల్, వియ్యములు
ను నెడసందిని, బయ్యెదకొం గడ్డమైనఁ
బ్రాణము వెడలున్. భాగ. ౯. ౪౦౧.

౨. పాతివ్రత్యము.

వ. వారలాపతివ్రతనిజమరితనంబునకు మెచ్చి
వయోరూపసంపన్నుం డైనచ్యవనుం జూపి.
భాగ. ౯. ౬౧.

శ్లో. ...పాతివ్రత్యేన తోషితా. సం. భాగ.
౯. ౩. ౧౪.

నిజెము=నిక్కము. వి. (క. నిజ.) ౧. యాథార్థ్యము, సత్యము.

http://telugthesis.com

గీ. నీకు నేనాఁటితల్లిని నిజము సెప్పుమ, యమరలోకంబువేశ్యల మైనమాకు, నిట్టితగవులు నడవవు...భార. అర. ౧. ౩౬౨.

గీ. పాండుపుత్త్రులయద్దెసదండిమగల,కలనిజం బేను జెప్పినఁ గర్ణమనను, నొచ్చు ... భార. ఉద్యో. ౪. ౨౫౨.

గీ. నిజము చెప్పిన నీకు నెగులు లేదు. కాశీ. ౪. ౨౨౮.

౨. సూనృతము, సత్యవచనము.

క. నిజము పలికె హాలధరుఁ డితఁ, డజితుఁడు వైదర్భమాట యాహాతము...హరి. ఉ. ౩. ౨౩౯.

క. ఆపాలకూటునే నిజ,మే పాటియుఁ దప్పదు ...ఆము. ౪. ౨౨౪.

౩. రీతి, విధము.

క. ఇలఁ బుట్టదు పుట్టియుఁ దా,నిలువదు నిలిచియును నొక్క నిజమునఁ దిర మై,కలదాఁక నెయిద నేరదు,వెలయాండ్రరకలుపు మగల విడుపును సతులక్. కు. సం. ౭. ౧౬౫.

వ...కొందఱు తిరునాళ్లప్రజనిజమున నోవెంకటేశా శరణు శరణు కావు కావు మని గోవింద లిడువారును...ప్రబంధ. ౮౭౭.

విశ. ౧. యథార్థము, సత్యమైనది.

జలధరవృత్తము. చేసినబాసకై పెదవిఁ జేర్చితిదు, శ్శాసనుశోణితం బది నిజం బరయక్. భార. స్త్రీ. ౧. ౧౬౪.

ఉ. గౌరవలాఘవంబులకుఁ గారణ మిందఱుకుం దపస్సమా,చారముతారతమ్యము నిజం బిది జన్మగురుత్వహీనతల్, గోరి గణింపరు ...హరి. పూ. ౧. ౬౯.

గీ. పరునికొకనికి నిన్నియు...నిజములై పెంపు సొంపారి నెగడు నెట్టు. దశకు. ౧. ౯౩.

౨. స్పష్టము, అసందిగ్ధము.

ఉ. కావున వీరికిక్ జయము గల్గుట నిక్కము మెల్లభంగులం, జావు నిజంబు వారికి ... భార. ఉద్యో. ౪. ౧౮౧.

చ...ఆమెఱుఁగుఁబోఁడియ కావలయుక్ నిజంబుగక్. కళా. ౧. ౬౪.

క్రి. విశ. యథార్థముగా, సత్యముగా.

మ...భీష్ముండు పోరినయన్నాళ్లును బఱపాతమున వారిం బట్టిపాలార్చెఁ గాక నిజం బల్లనతండు ధీరు లగు టింకం జెల్లునే వారికిక్. భార. ద్రో. ౧. ౧౩౦.

క. అజగరచరితము దనకును, నిజముగ నలవఱుప నేర్చునిర్గలమతికిక్, వృజినభయ మస్య శోకము, లజేయములు గావు మోక్ష మాయత్త మగుక్. భార. శాం. ౪. ౬౬.

క. పురుహూతముఖ్యదిక్పా,లురు సేవింపంగ సకలలోకేశ్వరుఁ డం,బురుహాసనుఁడు గని నమ,స్కరించి వినుతించె నిజము గైవారము గాక్. ఉ. హరి. ౪. ౧౪౬.

నిజముచేయు = ప్రమాణముచేయు, ఒట్టుపెట్టుకొను.

క. విను నంపినవారికి నీ,కును హితమె యొనర్తుఁ బ్రాతికూల్యం బొకప,ట్టునఁ జేయ ననుచు నిది నా,కు నిజము చేసినది మీరు కొంకకుఁడు మదిక్. ప్రభా. ౪. ౩౦.

జ: నిజమరి, నిజమరితనము.

నిజము. సం. విశ. (అ. ఆ. అ.) - ఎప్పుడును కలుగునది - ౧. సహజము, స్వభావముచే కలిగినది, స్వాభావికము. ౨. స్వకీయము, తనది. ౩. నిత్యము, శాశ్వతము.

నిజవణి. వి. సంగీతములోనిఒకస్వరస్థాయి.

ద్వి. నిజవణి నివళంబు నీచవైధసము ... అదిగా సొగయుతాయములు. బస. పు. ౩.
~~పా. ౧౦ పం.~~ 3. 938 పం.

నిజాము. వి. ఒకానొకమహమ్మదీయప్రభువు.

గీ. అనుచు శిరములఁ దాల్తు రెవ్వనిసమగ్రసైన్య
ఘుతధూళిఁ జకితులై చనుసపాదకుతపశా
హినిజామాదికుతలపతులు. వసు. ౧. ౪౬.

(ఇది మొదట సంజ్ఞాచక మయ్యును క్రమముగా హైదరాబాదుమహమ్మదీయప్రభుసామాన్యవాచక మైనది.)

నిజోవళి. వి. సంగీతములోని స్వరస్థాయిభేదము.

ద్వి. వరుస లేర్పడ నిజావళి భజావళియు, నరసి
సాళగము తాయము లేర్పటించి. అ. మ.క.
౨. ౧౦౯ పా. ౧౦ పం.

నిజుఁడు. సం. వి. అ. పుం. స్నేహితుఁడు, చెలికాఁడు. (వై. ని.)

నిజ్యమానము. సం. విణ. (అ. ఆ. అ.) శుద్ధి చేయఁబడుచున్నది, ఉదుకఁబడుచున్నది.

నిటక్కనిలుచు=నిట్ట(క)నిలుచు.

వ...బాసటకాసటలు సముత్కటనిటలతటం
బున నిటక్కనిలిచి యంపకట్టెలనటన ఘటి
యింప...రా. వి. ౩. ౬౫.

నిటనిటనగు. అ. క్రి. (మదాదులచే) కన్నులు తేలగిలు.

చ. కిటకిటనయ్యె నెన్నడుము కేసరిమధ్యకు
నాఁడునాఁటికిన్, నిటనిటనయ్యె ఫాలము
జనించి విశాలవిలోచనంబులున్. పి. శకుం.
౪. ౫౪.

నిటలము. సం. వి. అ. న. ఫాలము, నుదురు.

నిటలాక్షుఁడు. సం. వి. అ. పుం- నుదుట కన్ను కలవాఁడు- త్రినేత్రుఁడు, శివుఁడు.

నిటాలము. సం=నిటలము.

క. కోలం గొట్టినబెబ్బులి,పోలిక నతఁ డతనిఁ
దునిమి పాఱఁబోరి రోష,జ్వాలాభీషణ
దృష్టిని,టాలస్థలవిస్ఫురద్భ్రుకుటియై.
చంద్రా. ౬. ౭౩.

క. ఈలాగు వానితో నవ్వు,టాలకుఁ బన్నిద
మిడి సాగటా లాడఁగ నో,టా లగు నీ
కర్ధేందుని,టాలా యని దక్కఁగొనుఁ గటా
లలితాంగి. ప్రబంధ. ౬౩౬.

నిట్ట=నిఁట. వి. (√నిండు.) ౧. జలపూరము, ప్రవాహము.

సీ. మనము మసంబునఁ బెనఁచి కేళికిఁ జొచ్చి
సతిఁ దేల్తు సౌఖ్యరసంపునిట్ట. భార.విరా.
౨. ౧౩౦.

ఆ. అవనిపాలుఁ గొల్వ నవసరంబైనచోఁ,జాలు
నింతవడి విచార మేల, యైదుమానికంబు
లందు నా కిచ్చిన, నిట్టయవలిదరిని బెట్టు
వాఁడ. ద్వా. ౩.౧౦౮.

౨. పొంగుట, పోటు.

ద్వి. నెఱయ దైవమె నీరు నిట్టపాటులను, వఱ
లునె యణఁగునే యరచేతియందు. బస.పు.
౬. ౭౦౯ పం.

౩. స్తంభము.

ఉ. ఈరపుమోకమావిగమియిక్కువ గొజ్జఁగ
లందు జాఱుప,న్నీరులయేటనయ్యనఁటినిట్టల
పైఁ బొర లూడి రాలుక,ర్పూరపుదీవిఁ జెం
గలువపువ్వులు గప్పినచప్పరంబులో, సార
పుఁదమ్మిపుప్పొడులశయ్యకుఁ గన్నియఁ దె
చ్చి నెచ్చెలుల్. కవిక. ౩. ౧౧౬. (అనఁటి
నిట్ట అనఁగా రంభాస్తంభము, అరఁటిబోదె
అని భావము.)

౪. నిక్క, నిగుడుట.

గీ. భక్తిసంయుక్తి యనుపోఁతపాల నొయ్యఁ,
బెట్టుకట్టుచు మునిశాఖి నిట్ట చూప, నిజమ
నోమార్గసంవసన్నీలవర్ణ,కైతవంబున లోఁ జే
గ గలయ నూఁకె. పాండు. ౩. ౧౩౯.

౫. స్థానము.

సీ...బెంకి నిట్ట యనఁగ. గీ. స్థాన మగు...
ఆం. భా. ౨. ౧౩.

ద్వి. మూఁడుమూర్తులనిట్ట ప్రొక్కులగుట్ట, వేఁడివేలుపు ప్రభవించెఁ దూర్పునను. ద్వి. హరిశ్చ. పూ. ౨౨౦౩ పం.

విణ. (త. నెట్టం, నీట్టం.) ౧. నిడుపైనది, పొడుపు కలది, ఉన్నతమైనది.

గీ. కరులు గాచినమద్దులుగా హయంబు, లొదరు నేదులకదుపుగా నగ్రభటులు, నిట్టవెదుళ్లకదుపుగా నిట్టమేసె, సమరబలము సమోఘబాణములు నాఁటి. కు.సం. ౧౨.౯౦౨.

చ...ముసలిని బెదనిట్టతాడువం, టటివ రమించెఁ దా ముసలియయ్యు... ఆము. ౫.౫౩.

గీ. నిట్టతాడనఁ బొడువుచే నిక్కినాఁడు. మను. చ. ౪. ౮౩.

౨. నిక్కినది; నూటిగా పైకి లేచినది.

ఆ. నిట్టరోమములకుఁ బట్టగు చానంద, బాష్పనేత్రుఁడగుచుఁ బ్రణుతి సేసె. భాగ. ౬. ౪౬౭.

వ...నిట్టసిగ మిట్టిపడ లలాటపట్టికలఁ బెట్టినపట్టవర్ధనంబులు... శుక. ౨. ౧౦.

౩. స్థిరము, చలింపనిది.

(పుండరీకుఁడు.) చ ... ప్రజ్ఞలజమానసనౌరభషట్పదంబు సర్వజ్ఞవరథభూషణంబు వెలిఁజూడనినిద్దపునిట్ట చూపునన్, మునుకొనిచొక్కి...పాండు. ౨. ౯.

నిట్టకనిలుచు=నిటక్కనిలుచు. అ. క్రి. (నిట్ట + నిలుచు.) స్తంభమువలె నిలుచు, పొడువుగా నిలుచు.

క. ఇలు కాలి కూల నిట్టక, నిలిచిననిట్రాడువోలె నిజరథ మటులన్, బొలియ న్నిలఁ బడి రాక్షసులఁ జోఁడుండుటకు నగుచుఁ జూచిరి వేల్పుల్. రామా. ౯. ౧౩౨.

నిట్టకనిలువు(ల్వు). వి. (√నిట్ట.) సరినిలువు.

ఉ. నిట్టకనిల్వునం గలఁగి నేత్రయుగంబుల బాష్పపూరముల్, దొట్టఁగ ఘర్మతోయములతోఁ బులకాంకురజాల మెల్లెడం, బుట్టఁగఁ దొల్లి యిల్లలుకఁ బూని యొనర్చినమంటిముద్ద దాఁ, బెట్టెఁ దదీయపాత్ర నది భిక్షయకాఁ గొనిపోయె సిద్ధుఁడున్. భోజరా. ౩. ౬౬. (శ.ర. పా. 'నిట్టకనిట్ట'. చి. ని. పా. నిట్టకనిల్వునన్ అనఁగా నిలుచున్నది నిలుచున్నట్లుగానే అని భావము.)

తరళము. పుడమి నిట్టకనిల్వునం బడిపొక్కుచుం గడు దీనయై, యడఁకు నేమియు లేనివాక్కుల నావు రంభ విలాపముం, బెడరు దోఁప భృశాతురోన్నతి నేడ్చునన్ విని భీతితో. భాగ. ౬. ౪౪౯.

నిట్టగమ్ము. అ. క్రి. (నిట్ట + క్రమ్ము. త. నట్టణల్.) నిట్టవొడచు; ఉప్పొంగు, పైకుబుకు.

సీ. చామలనగుమోముఁజందురుపొడుపున రాగాంబుధులు నిట్టగ్రమ్ము ననుట. నృసిం. ౨. ౫౦.

సీ. వదనేందుదీప్తుల వరులమనోగతస్నేహారసాబ్ధులు నిట్టగ్రమ్మ. కు. సం. ౧౧.౫౯౮.

నిట్టదొట్టు. అ. క్రి. (నిట్ట + తొట్టు.) వెల్లివిరియు, ఉప్పొంగు.

చ. పిడుగులు బిట్టు ప్రేలి పడఁ బిమ్మటఁ బొందిసమస్తజీవులున్, వడఁకఁగ నంత్యకాలమున వారిధు లన్నియు నిట్టదొట్టిన, ట్లుడుగక రేఁడురాత్రులు మహోద్ధతి వానలు గుర్య ... పద్మ. ౯. ౨౩౧.

నిట్టలుద్రోచు, నిట్టద్రోచు=నిట్టలుద్రోయు. అ. క్రి. (నిట్టలు + త్రోచు.) ఉప్పొంగు, పైకుబుకు; ఉద్ధతమగు, పర్వు, వ్యాపించు.

సీ. నిట్టలుద్రోచుచు నెలవులకలమేర లెల్లను బిగిదొక్కియేర్పడంగ. గీ...చన్నులు...భార. విరా. ౧. ౨౪౫. భార. శాం. ౧. ౨౪౯.

సీ. దుగ్ధాంబునిధి నిట్టద్రోచెనో యని శేషుఁ బాన్పుగా హరి నీటఁ బవ్వడింప. కు. సం. ౮. ౧౧౮.

సీ. హ్రస్వోన్నతసమాయతాంగవిస్ఫూర్తిపై నిబిడలావణ్యంబు నిట్టద్రోవ. కావ్యా. ౩. ౩౯.

నిట్ట(క)నిలుచు=నిటక్కనిలుచు. అ. క్రి. (నిట్ట+నిలుచు.) -స్తంభమువలె- నిలువుగనిలుచు, పొడువుగా నిలుచు.

గీ. మేదినీధర మిబ్భంగి మిన్నుముట్టి, నిట్టనిలుచుండి చూచె నిర్నిమిషదృష్టి. కాశీ. ౧. ౧౧౯.

గీ. భవనఘటనకు మొదలికంబమునుబోలె, భువనముల కెల్ల నీ వాదిభూతుఁ డగుట, నిట్టనిలుచున్కిచేఁ గాదె నెట్టుకొనియె, గంటుఁ గుంటును లేక లక్ష్మీకళత్ర. పాండు. ౨. ౫౫.

క. ఇలు కాలి కూల నిట్టక, నిలిచిననిట్రాడువోలె నిజరథ మటులం, బొలియ న్నిలఁబడి రాక్షసుల తోఁ డుండుటకు నగుచుఁ జూచిరి వేల్పుల్. రామా. ౮. ౧౩౨.

నిట్ట(లు)పొ(వొ)డుచు. అ. క్రి. (√నిట్ట.) ౧. పైకుబుకు, ఉప్పొంగు; వెల్లివిరియు, ప్రవహించు.

క. జలనిధులు నిట్టవొడువం, బ్రళయాంతమునఁ డవనిజనులపై నేచినయ, ట్లలఘుప్రకటచతుర్విధ, బలయుతుఁడై మానసారుపై వడి నడిచెన్. దశకు. ౨. ౮.

వ. తన్ను విస్మయంబునం గొనియాడు వైమానికులకోలాహలంబు లాలకించువడువున నిట్టలు పొడుచుచు నేనదులుఁ దనకు సరిరా వని నవ్వునురువున నురువులు చూపుచు... వరాహా. ౧౦. ౬౨.

సీ. యమునామహానది యన్నిచోటుల ముంచి యుడుమార్గమున నిట్టవొడిచె నొక్క. భోజరా. ౨. ౧౧౧.

క. అయ్యువిదలనెమ్మనముల, నెయ్యంపురసంబు లుబ్బి నిట్టలువొడువం, జెయ్యాడ కతనిఁ డగ్గఱి, రొయ్యనఁ గనుఁగొనలఁ గలికియులు కులు చిలుకన్. పద్మ. ౩. ౧౬౮.

౨. రోమాంచిత మగు. (శ. ర.)

౩. విజృంభించు; వ్యాపించు.

గీ. జనము లానందమునఁ దేల జగము లెల్లఁ, దొట్టి నిండారు వెన్నెల నిట్టపొడిచె. నిర్వ. ౬. ౫౫.

గీ. భూనభోంతరదిక్పరిపూర్ణ మైన, నిఖిలరూపులుఁ దెల్ల నై నివ్వటిల్ల, నిండి తండోపతండమై నిట్టవొడిచెఁ, బండువెన్నెల కన్నుల పండు వగుచు. భాను. ౩. ౧౮.

నిట్టరాడు=నిట్రాడు. (నిట్ట+రాడు.)

సీ... ఆలయాధారదీర్ఘస్తంభసంజ్ఞ నిట్రాడు నిట్టరా డనఁ దగు... ఆం. భా. ౨. ౨౦.

ద్వి. నిట్టరాడును బోలె నిలుచున్నవాని, బేతాళు నొక్కనిఁ బిలిచి... ద్వి. హరిశ్చ. ఉ. ౧౬౪౫.

నిట్టలము. విణ. (=ఇట్టలము. త. నీట్టల్.) అధికము.

చ... బలఘుస్వరు నమ్ముల నోడుసేసి నిట్టల మగు డప్పి సోలుటయు డాసి దశాననందనుండు విచ్చలవిడిఁ బట్టి కట్టి జయశంఖము బట్టఁగఁ బంచి యార్చినన్. నిర్వ. ౬. ౧౮౮.

శా. నింగికి నేలకుం బొడవు నిట్టల మై శిఖలందుఁ బర్వన్, తుంగతరాగ్నిజాలములఁ దొట్రిలుచున్... భాగ. ౬. ౩౧౯. (శ. ర. పా. 'నిచ్చలమై' అని ముద్రి.)

౪. నిలుకడ.

సీ... నిలుకడ తనరును నిట్టల మన. ఆం. భా. ౩. ౨౯.

నిట్టలుద్రోయు=నిట్టలుద్రోచు. అ. క్రి. (నిట్టలు+త్రోయు.) అతిశయించు.

ఉ. ఆరమణీలలామ హృదయంబున నాదట లంతకంతకుం, జేరఁగ నింపు సంతసముఁ బెంపు వహింపఁగ నొప్ప వెట్టఁగా, నేరుపు లేక వేడుకలు నిట్టలుద్రోసెడువాలుఁగన్నులన్,వారణ లేక క్రోలె జనవల్లభసుందరు మేనిచెల్వముల్. కేయూర. ౪. ౫.

నిట్టు=నిట్రు. వి. ౧. ఉపవాసము, పస్తు.

సీ. వంటగుడారుక్రిం దంటిపెల్లువనీరు ప్రాయి వీఁగఁ దొట్టినప్పూఁటు నిట్టు. రా. వి. ౨. ౬౯. (చి.ని,శ.ర.పా. 'నిట్రు' అని ముద్రి.)

౨. క్షామము.

క. దున్నక వెదపెట్టక యుత్పన్నము లైనట్టి విపులబహుసస్యంబుల్, సన్నసనఁ బండుఁ బ్రాణులకు న్నిట్టనుమాట లేదు గోరం తైనన్. మార్క. ౪. ౪౧. (శ. ర. పా.)

విశ. శుష్కము. (చూ. నిట్టుపాసము.)

జః నిట్టుపాసము.

నిట్టుక్కి. వి. బాలికాక్రీడావిశేషము.

సీ. బొమ్మలపెండ్లిండ్లు బువ్వంపుబంతులు పుణికిళ్లు నిట్టుక్కి బొమ్మరిండ్లు. హంస. ౫. ౧౫౫.

నిట్టుపవాసము. మి. వి. శుష్కోపవాసము.

ద్వి. నిట్టుపవాస మేన్దినము లుండఁగ, నెట్టకేలకు బియ్య మిరుస గల్గినను. బస. పు. ౪. ౯౦౦ పం.

నిట్టుపాసము=నిట్రుపాసము. వి. (నిట్టు+ఉపాసము.) శుష్కోపవాసము.

ఉ. నిన్నటినుండి యేము నిఱునీఁగియు నుంటిమి నిట్టుపాసముల్. కాశీ. ౭. ౧౭౯.

గీ. ఛాత్రులును నేను నిట్టుపాసంబు వడితి, మి ...భీమ. ౨. ౧౦౦. (చి. ని. పా.)

నిట్టూఱుచు(ఱ్చు). అ. క్రి. (నిడు+ఊఱుచు.) నిట్టూర్పువిడుచు. (చి. ని, శ. ర.)

నిట్టూరుపు(ర్పు). వి. (√నిట్టూరుచు. క. నిట్టి సు. త. నెట్టియుర్పు.) దీర్ఘనిశ్వాసము; నిశ్వాసము.

గీ. ద్రుపదనందనపరిభవదుఃఖమునకు, నుల్లమునదురపిల్లుచు నున్నసరసి,వేఁడినిట్టూరుపో యన వెడలెఁ గ్రొత్త,తావి మూతులు విచ్చునెత్తమ్మివిరుల. భార. విరా. ౨. ౨౩౬.

గీ...నలువపట్టి, యొండు నాక యొక్కంతసే పూరకుండి, యుస్సు రనుచును వేఁడినిట్టూర్పువుచ్చె. కాశీ. ౧. ౧౦౧.

గీ. నీదునిట్టూర్పుగాడ్పులు నిగమపంక్తి. హర. ౩. ౧౧.

మ...మై బడలఁగా గాటంపునిట్టూరుపుల్, పొలయన్ నిద్రితుఁ డైనపద్మభవు నాలోకించి యాలోపలన్. దశా. ౧. ౨౬౯.

నిట్టూర్పులిచ్చు అ. క్రి. (నిట్టూర్పులు+ఇచ్చు.) నిశ్వసించు, నిశ్వాసము విడుచు.

గీ. అలసి నిట్టూర్పులిచ్చునొయ్యారము...కలుగుమోహిని దలఁప మైఁ బులక లొదవె. దశా. ౨. ౩౬౦.

నిట్టెము. వి. (నిడుద+ఎమ్ము. క. నిట్టెల్వు, నెట్టెలువు.) వెన్నెముక, పొడు గైనయెముక.

ద్వి. అట్టిత్రివిక్రమునిట్టెముగాఁడ,పట్టె ఖట్వాంగముభాతి శంకరుఁడు. బస. పు. ౫. ౭౭౭పం.

ద్వి. అట్టిత్రివిక్రమునిట్టెమ్ము విఱిచి, పట్టె నీశ్వరుఁ డని ప్రతిభ నెప్పండు. బస. పు. ౭. ౩౩౧ పం. ('నెట్టెమ్ము' అని ముద్రి.)

నిట్ర(ము). వి. నిలువు.

ఉదా:-కలము అంతనిట్రముగా పట్టుకొనకుము. (శ. ర.)

విశ.నూటిగా మీఁదికుండునది.(చూ.నిట్రాడు.)

జః నిట్రపాటు, నిట్రపొడుచు, నిట్రాడు, నిట్రాయి, నిట్రించు, నిట్రిల్లు.

నిట్రపాటు. వి.(√నిట్రు.) నిలుచుట, నిక్కుట.

http://telugudthesis.com

వ...నిడుదరోమంబులు బహిర్నిర్గతంబు లైన యాంతరకోపానలజ్వాలలమాడ్కి నిట్రపాటునం దనర...చంద్రా. ౨. ౭౪.

నిట్రపొడుచు. అ. క్రి. (√నిట్ర.) పొడువగు, నిక్కు.

వ...తటాలున వేదుఁబందులచాడ్పున నెఱికలు నిట్రపొడువ నొడళ్లు జాడించుచు...ప్రబంధ. ౪౭౭.

నిట్రాడు= నిట్టురాడు. వి. దే. (నిట్ర + రాడు.) దూలము లేకయే కట్టెడుగృహమునకు పాఁతు స్తంభము.

క. ఇలు కాలి కూల నిట్టక, నిలిచిననిట్రాడువోలె... రామా. ౭. ౧౩౨.

వ. అని రోషపరుషవచనంబులం గినియుచు గృహంబునకుం గొనిపోయి యయ్యవదగాకి అంకుటాలిం గాలం గేలం బొడిచి పెడమఱలం దిగిచి నిట్రాట నేఁతపగ్గంబున బంధించి కాలికుండు నిద్రించె ... వేం. పంచ. ౧. ౨౫౪.

క. ఆ నేఁతకాని చెలిగృహా, మానిననిట్రాటు వంటి యటునిటు త్రాటఁగ, దా నిఱుచేతు లమర్చి య, థానియతిం గూయకుండె... వేం. పంచ. ౧. ౨౬౪. (చి. ని. పా. 'నిట్రాతఁగ' అని శ. ర, ముద్రి.)

సీ...ఆలయాధారదీర్ఘస్తంభసంజ్ఞ నిట్రాడు నిట్టురా డనఁ దగు... ఆం. భా. ౨. ౨౦.

నిట్రాయి. వి. (నిట్ర + ఱాయి.) పొడువుఱాయి. (శ. ర, బ్రౌ.)

నిట్రించు. అ. క్రి. (√నిట్ర.) -అవయవములు- నిక్కపెట్టు, నిక్కించు.

ద్వి. అం దుండి యూఁకించి యవనికి నుఱికి, నిలిచి నిట్రించి ఘణిల్ ఘణిల్లనఁగ. బస. పు. ౫. ౪౪౪ పం.

ద్వి. వలపటికి నెపంబు వ్రాలి కుంభకము, నెల కొల్పి భుజములు నిట్రించి కంఠ, మోరగించి ...పండితా. మహిమ. ౨౫౦ పా.

నిట్రిల్లు. అ. క్రి. (√నిట్రు.) ఉపవాస ముండు. (చి. ని, శ. ర.)

నిట్రు=నిట్టు.

(ఉపవాసము.)

సీ. దశమి నాఁ డేకభుక్తము చేసి యవలినాఁ డోర్చి జాగరముతో నుండు నిట్రు. ఆము. ౪. ౫౦.

క. పొలు పొంద రాజసూయంబులు నూఱును వాజిమేధములు నూ ఱైనం, దులగా నొక యేకాదశి, వలరుచు నిట్రున్నఁ గలుగునా ఫలమునకుఁ. జాహ్నవీ. ౩. ౯౨.

సీ. పస్తిల్లి నుంకు నిష్పస్తు నిట్రనఁగను నుపవాసనంజ్ఞయై యొప్పుచుండు. ఆం. భా. ౨. ౧౪౫.

విణ. శుష్కము. (చూ. నిట్రుపాసము.)

జ : నిట్రిల్లు, నిట్రుపాసము.

నిట్రుపాసము=నిట్టుపాసము. (√నిట్రు.)

(శుష్కోపవాసము.)

సీ. సతతంబు నిట్రుపాసములతో నత్యుగ్రతపము గావించుచుఁ దాన మాడ. వరాహ. ౪. ౪౩.

గీ. తెల్లవాఱిన గుండెఁగికోళ్లలీల, వీళ్ల మునుఁగుచు నొడ లెల్లఁ దల్లఁబాఱి, నిట్రుపాసంబులను గూడి నెవ్వఁ బొదరు, వెడఁగువాఁ పనతగులునఁ బడితి వేల. వా. త్రి. ౨. ౧౩౦.

నిడి. విణ. (నిడివిశబ్దమునకు వృత్తియందు అంత్యవర్ణలోపము.) దీర్ఘము.

క. జడిగొన్నవాన నేనుం, దడిసితి నాలో నొకింత తడవుగ నా నెవ్వడి సడలె పడఁగా నఱుముల్, నిడిమించులు ఘూరి వెలుఁగు నిలిచెన్ వెలిచెఁ. వేం. పంచ. ౩. ౧౦౬.

http://telugthesis.com

నిడివి. విణ. (క. నిడువు.) దీర్ఘము.

గీ. ఇట్టికేసరిజటఁ బగ లిట్టి నిడివి, యైన నయి
రించునే దివిజారి యనుచు, వెఱచి తోఁక
గడుతెఱఁగున పేఁడివెలుఁగు, వరుణుఁ డేతె
డిదెస నొక్కవలన నొదిగె. హరి. పూ.
౪. ౧౬.

క. తొల్లియుఁగసంధి నొకతఱి, నెల్లెడఁ బొడవం
గఁ దాప మెక్కుడుగా సం,ధిల్లె నొకవఱపు
ప్రాణులు, తల్లడిలఁగ నిడివి యగుచు ధరణి
తలంకన్. కేయూర. ౩. ౧౨.

ఆ. అధికభక్తితోడ నమృతేశ్వరీదేవి, సిద్ధలక్ష్మి
సంభజించి నరుఁడు, నిడివి గాఁగ బ్రతుకు
విడువంగ ముడువంగ, శ్రేఁకనైనకలిమి వృద్ధిఁ
బొందు. కాశీ. ౬. ౧౯౯.

వి. ౧. పొడువు, దైర్ఘ్యము.

క. ఆమడనర వెడలుపు మూఁ, డామడ నిడివి
యును గలిగి యతిరమ్యంబై,...నిద్రామందిర
మలరు మృదులతల్పతతులతోన్. ఉ.రా.౨.
౨౯౩.

గీ. ఇందులో నిట్టపెద్ది మీయిందుముఖికి, నడు
గుఁ డెడమాటలకుఁ బ్రొద్దునిడివి లేదు. పి.శ.
కుం. ౩. ౪౩.

౨. గుఱ్ఱపుపఱుగు, అశ్వగతిభేదము.

సీ.నిజకీర్తిచంద్రికల్ సిగిడియంబుధులెల్లఁ గడచె
నన్నవిధాన నిడివిఁ దోలి. ప్రబంధ. ౧౭౫.

నిడీనము. సం. వి. అ. న. పక్షులఅధఃపతనము, పక్షులు పైనుండి క్రిందికి దిగుట.

నిడు. విణ. (నిడుద శబ్దమునకు లుప్తశేషరూపము. ఇది సమాసపూర్వావయవముగానే కన్పట్టుచున్నది.) దీర్ఘము, పొడువైనది.

సీ. కొంగమెడయు నిడుగూనివీపు నొఱగు పో
యిన రొండియు బొక్కిరొమ్ము. హరిశ్చ.౪.
౧౬౭.

సీ. మును మించి నిడుమోర ముంచి దూఁటిన మ
హాజడధిపూరము దలకెడవు గాఁగ. హరి.
పూ. ౪. ౧౬.

సీ. తోలుమొగుల్ నిడుచిన్కు లెలమిఁ గ్రోల్వ
నర్కో,యిల బలుమంచుసోనలకుఁ జనువె.
నీలా. ౨. ౮౬.

నిడుజడి=విడువక కురియువాన.

చ. నిడుజడి దాఁకి యొఁదుఁ జననేరక యాఁక
టఁ గ్రుస్సి చెట్టుపల్, సడలఁ గులాయ
మధ్యముల శాఖలసందుల నిల్వలేక...వారి.
పూ. ౭. ౧౬౯.

నిడువాలిక=మిక్కిలిదీర్ఘము.

(సత్య.) ఉ. వాసెనకట్టు గట్టి నిడువాలికకస్తురి
పట్టు వెట్టి ... పొరలె గాఢమనోజశిపాద
వేదనన్. పారి. ౧. ౯౯.

నిడుఁగేలు. వి. (నిడు+కేలు.) దీర్ఘహస్తము, పొడుగైనచేయి.

క. నిడుఁగేలున్ బలుతొడలున్, వెడఁదయుర
ము నైరణావనిం గరుణ్ణొడల్, పడి యున్న
...భార. కర్ణ. ౩. ౩౬౭.

నిడుఁద్రాడు. వి. జా. (నిడు+త్రాడు.) పొడుగుత్రాడు.

ఆ. కుడువనిచ్చుతఱియుఁ గురువరక్రక్కించు,
నవసరంబు నెఱిఁగి యరిన్నృపాలు,నీవు ధీర
వృత్తి నిడుఁద్రాటఁ బోనిమ్ము...భార.ఆశ్ర.
౧. ౮౨.

నిడుచేను. అ. క్రి. (నిడు+చను.) చాఁగు.

క. వడి నాడు గఱచి వలకేల్,నిడుచన గనయ
మునఁ బెనఁచి నీల్గి బలం బేర్పడ...భార.
ఆది. ౮. ౧౮౫.

నిడుద. విణ. (త. నెడిదు.) నిడుపు, దీర్ఘము.

క. వడముడిఁ దలమిగిలి రయం,బడరఁగ సహ
దేవుఁ డత్యుదగ్రత మెఱయం,దొడరి భవ
త్సుతు మార్కొని,నిడుదవెడఁదతూపు లేని
[illegible]లించెన్. భార. శల్య.౧.౩౭౬.

చ...ఊర్పు లొక్కటై, నిడుఁదలు గాఁగఁ బ్రాణములు నిల్వక తల్లడిలంగ సంగరం, బుడిగి కృతాంతుఁ డేఁగె...హరి. ఉ. ౪. ౨౪.

సీ. నిడుదపెన్నెఱిగుంపు జడగట్ట సగరుమ్ము నుమందు తపము గైకొనినచోటు. మనుచ. ౨. ౯. ఆం. భా. ౩. ౧౯.

వి. దీర్ఘము, ద్విమాత్రస్వరమునకు సంజ్ఞ.

క. గురువులు నిడుదలు...కవిజనా. ౧. ౧౩.

సీ...నిడు దన దీర్ఘంబు నెగడుచుండు. ఆం. భా. ౨. ౧౪౪.

జః నిట్టూర్చు, నిట్టూర్పు, నిట్టూర్పులిచ్చు, నిక్కెము, నిడుఁగేలు, నిడుఁద్రాడు, నిడుచను, నిడుదగనుపు, నిడుదనిదుర, నిడుదపయనము, నిడుపడు, నిడుబాట, నిడుముసుఁగు, నిడుముస్తె, నిడువెండ్రుక, నిడువెండ్రుకపెట్టు, నిడువేంద్రము, నిడూర్పు.

నిడుదగనుపు. వి. (నిడుద + కనుపు.) అందలపు బొంగుయొక్క దోషవిశేషము. (కనుపు లెడముగా నుండుట.)

వ...నిడుదగనుపు లేఁతయు ముదురు సన్నము గమకము నీలధవళరక్తహరిద్వర్ణంబులు మొదలుగాఁ గలదుర్గుణంబులు ... ప్రబంధ. ౬౦౫.

నిడుదనిదుర. వి. (నిడుద + నిదుర.) దీర్ఘనిద్ర, మరణము.

క...కాకంబులు నఱవఁగ నిడుదనిదుర నొలసి తెలుపదిక్కుమాలి యున్నాఁడు గదే. భార. ఆశ్ర. ౨. ౧౬౨.

నిడుదపయనము వి. (నిడుద + పయనము.) దీర్ఘప్రయాణము.

క. వడి గలవా రని భటులను, బడలింపకు మనఘు నిడుదపయనంబుల మం, డెడువేసవినిన్ విడిసిన, యెడలన్ బ్రజదప్పినొప్పు లెఱుఁగుము కరుణన్. ఉ. రా

నిడుపకమ్ములు. వి. బ. (నిడపు + కమ్ములు.) కడపకిరుప్రక్కల నుండు నిలువులు. (శ. ర.)

నిడుపఁడు. వి. (త. నెడువన్ - నిడుపు + అఁడు అని శ. ర.) - దైర్ఘ్యముకలిగిన - పాము. (చంద్రికావర్ణనము.) సీ. శశిమౌళి తిరుపుచే జడఁ జుట్టు నిడుపఁడు ద్రావినపాలెరఁ గ్రాచె వనఁగ. రా. వి. ౩. ౧౧.

నిడుపు. వి. ౧. ఆయామము, దైర్ఘ్యము, నిడివి. (ఇంద్రసభావర్ణనము.) వ...అదియును నూఱుయోజనంబుల వెడల్పును నూటయేఁబదియోజనంబుల నిడుపును నేనుయోజనంబుల తనర్పును గలిగి ...భార. సభా. ౧. ౬౨.

సీ. నిడుపునఁ దూర్పును బడమరనై రెండుఁగడలు నంభోనిధిఁ గదిసి యుండు. భార. భీష్మ. ౧. ౨౧.

గీ. యమునని డుపెల్ల విడిదలయై తలిర్ప, బలము విడియించి మగధభూపాలకుండు. హరి. ఉ. ౨. ౧౩. ఆం. భా. ౨. ౧౭౨.

౨. నిలువు.

గీ. అడ్డ మేర్పడ వళియు రోమాళి నిడుపుఁ, బడఁగ రేఖయుఁగలి హంసపాది వ్రాసె, లేనినడుమున కొకశంక గా నజుండు, జనము లెందున్నదో యని సంశయింప. ముకుంద. ౨. ౧౦౧.

విణ. పొడువైనది, దీర్ఘము.

క. అచ్చటనచ్చట నిడుపుగ, విచ్చినఁ గుసుమాస్త్రశాస్త్రవేదులమనముల్, మెచ్చించుఁ దెరలమంజిడి, పచ్చడములు చతురశీతిబంధంబులతోన్. నైష. ౮. ౧౫౫.

క్రి. విణ. నిలువుగా.

సీ. అడ్డంబు నిడుపు నాపడ్డలగతి మనుబిల్లు డొంకలనుండి క్రేళ్లుదాఁటు. మనుచ. ౨. ౮.

జః నిడుపకమ్ములు.

http://telugucthesis.com

నిడుబాట. వి. (నిడు+బాట.) పెద్దత్రోవ.

ఆ. నూఱుగతుల నీవు వాఱుదే నన్నియు, నె
ఱుఁగఁ బులుఁగు తెల్ల నెట్లు వాఱు, నడరి
యాకసముననిడుబాట నట్లు పాఱుదము
రమ్ము జలధిఁ జదల ననిన. భార.కర్ణ.౨.౬౩.

నిడుముసుఁగు. వి. (√నిడు.) నిండుముసుఁగు.

సీ. కాళ్లు తుప్పవడంగఁ గదలఁ జాలక యట్టె
నిడుముసుం గిడి శయనించు చెలువ. దశా.
౪. ౪౫.

నిడుముస్తె. వి.(నిడు+ముస్తె.)తుంగ. (శ. ర.)

నిడువెండ్రుక. వి. (√నిడు.) నిక్కవొడిచినవెండ్రుక. (చూ. నిడువెండ్రుకవెట్టు.)
జః నిడువెండ్రుకవెట్టు.

నిడువెండ్రుకవెట్టు. అ. క్రి. (నిడువెండ్రుక+పెట్టు.)-భయాదులచే - ఒడలు రోమాంచితమగు.

చ. సరసిజనాభ బంధుజనసంతతిఁ గయ్యపు
నేలఁ జూడఁగా,విరవిర వోయి మేను నిడు
వెండ్రుకవెట్టుచుఁ గంప మొందె...భార.
భీష్మ. ౧. ౧౭౧.

శ్లో. వేపథుశ్చ శరీరే మే రోమహర్షశ్చజాయ
తే. సం. భార. భీష్మ. ౨౫. ౨౯.

చ ... ఆ, సరసిజనాభనందనువిశాలభుజాంతర
ముం బగిల్చినన్, విరవిరవోయి మేను నిడు
వెండ్రుకవెట్టఁగ...భాగ. ౧౦. ఉ. ౭౮౨.

చ. వివశత నొంది మేను నిడువెండ్రుకవెట్టఁ
గ...పొరిఁ గంపము నొందుచు నిశ్వసించు
చున్. హరి. ఉ. ౭. ౧౧౦.

నిడువేండ్రము. వి. (నిడు+వేండ్రము.) అత్యుష్ణత, మిక్కిలివేఁడిమి.

క. జడనుం దాపము నిద్రయు, నిడువేండ్రము
తోడ నెగయునిట్టూర్పులు సంపదడిగొని
వడిగొని మదిలోఁ, జిడిముడిపడి [illegible]
యుఁ జిడిముడివడఁగాన్. ఉ.హరి.౬.౮౭.
(వ్రాతప్రతి. పా.)

నిడుసు. వి. (క. నిడుసూళు.)- చదువుటలో దీర్ఘములతో కూడిన- పెద్దధ్వని.

సీ. నిడుసునఁ బెట్టక నిప్పోటమునఁ బోక తరు
వాయి తప్పక తడవికొనక. సకల.స.౩౦౮.

నిడూర్పు= నిట్టూర్పు. వి. (నిడు+ఊర్పు.)

ఉ. ఆవచనంబు వేడ్క విని యాదలయూఁచి
నిడూర్పు పుచ్చి హేమావతి పల్కె ...
హంస. ౪. ౧౬౫.

చ... తేఁతకా, స్ఫలిసె మెఱుంగుటారు గను
పట్టె నిడూర్పులు పుట్టె నోకిలింతలు పొడ
సూపె వెల్లిడి దినన్ మన సయ్యెఁ బయోజ
గంధికిన్. పె. శకుం. ౩. ౫౮.

నితంబము. సం. వి. అ. పుం. - కాముకులచే ఏకాంతమున కాంక్షింపఁబడునది - సురతమర్దనముచే బడల్పునది- ౧.పిఱుఁదు. ౨.కటి,మొల. ౩. స్కంధము, మూఁపు. ౪. కూలము, ఒడ్డు. ౫. అద్రికటకము, కొండనడుము.

నితంబవతి. సం. వి. ఈ. స్త్రీ. ౧. గొప్పపిఱుఁదులు కలస్త్రీ. ౨. నితంబిని,స్త్రీ.

నితంబిని. సం. వి. ఈ. స్త్రీ. ౧. ప్రశస్తమైన పిఱుదులు కలస్త్రీ, గొప్పపిఱుఁదులు కలయాఁడుది. ౨. స్త్రీ, ఆఁడుది.

నితమామ్. సం. అవ్య. అత్యంతము, మిక్కిలి. (దీనికి తెనుఁగున ప్రయోగములు కానరావు.)

నితరామ్. సం. అవ్య. అత్యంతము, మిక్కిలి. (దీనికి తెనుఁగున ప్రయోగములు కానరావు.)

నితలము. సం.వి.అ.న. అథోలోకములలో మూఁడవది. (వాచ.)

నితాంతము. సం. విణ. (అ.ఆ.అ.) అధికము, [illegible] అత్యంతము.

నిత్తెమల్లె. వి. (√నిత్తెము. సం. నిత్యమల్లికా.) మల్లికావిశేషము.
సీ. నీలాంబరంబులు నిత్తెమల్లెలు కొండగోంగు
లు మల్లెలు గోరంటలును. భల్లా ౩. ఆ. (శ.ర.)

నిత్తెము. విశే. (సం. నిత్యమ్.) శాశ్వతము.
క. సత్తైనదెల్ల క్షణికము, నిత్తెము గాదంచు
వాహానివహము వలెనే. దశా. ౧౦. ౫౫.
జః నిత్తెమల్లె.

నిత్యక. సం. వి. ఆ. స్త్రీ. విషముష్టి, ముసిండి.

నిత్యకర్మము. సం. వి. న్. న. ౧. చేయనియెడల ప్రత్యవాయజనక మగుశాస్త్రవిహితకర్మము. (స్నానసంధ్యాది.) ౨. ఎప్పుడును చేయవలసినపని.

నిత్యకల్యాణము. సం. వి. అ. పుం. ఎడతెగని శుభము, ఎల్లప్పుడును కలుగుశుభము.
ఉ. ఆణిమెఱుంగుముత్తెపుటొయారపుముగ్గులు
రత్నదీపికా, శ్రేణులు ధూపవాసనలు హృ
ద్యనిరంతరవాద్యఘోషము, శాణం బొసం
గం బ్రోలు మిగులం గనువిం దొనరించు నిత్య
కల్యాణముం బచ్చతోరణము నై జను లం
దఱు నుల్లసిల్లంగన్. విజ. వి. ౧. ౭౩.
ఉ. పాణితవాణి పంకరుహపాణి రమాఘనవేణి
నిత్యకల్యాణము పచ్చతోరణములం దగి తా
మరతంప రై కవి, ప్రాణపదంబు నామగద
లాన్వయకృష్ణసుధీంద్రచంద్రకల్యాణమణీ
గృహంబున నిరంతరమున్ వసియించుంగావు
తన్. దశా. ౧. ౨.

నిత్యగతి. సం. వి. ఇ. పుం. - నిత్యగమనము కలది - సదాగతి, వాయువు.

నిత్యనియమము. సం. వి. అ. పుం. ఎప్పటికిని ఏకరూపముగా నుండునియమము, మాఱనినియమము.

నిత్యపడి. మి.వి. దివసపడి, నిత్యము నియమముగా చేయవలసినది.
ద్వి. మ్రొక్కక కరములు మోడ్ప కంపంప,
చిక్కక స్రుక్కక చక్కన వచ్చి, గుడిసా
చ్చి తననిత్యపడి వేఁడుకొనంగ, మిడ మిడ
మిడుకుచు మిఱుమిండఁ డనిమె. బస. పు.
౪. ౧౨౭ పా. ౬౨౭ పం.
వ... బెరసినబోలవసమునం బెట్టినఎడ్లు ౫౦ నిత్యపడి వోయంగల... ద.శా. ౪. ౧౦౦౬.
వ... మెంపి- యబోయు నెఱియమవసమునం బెట్టిన ఎడ్లు ౫౦ నిత్యపడి ఓయంగల... ద.శా. ౪. ౧౦౦౯.
ఇట్లే: నిత్యనిబద్ధము. (చూ. దశా. ౪. ౧౦౪౭.

నిత్యప్రళయము. సం. వి. అ. పుం. దైనందిన ప్రళయము, సుషుప్తినిద్ర.

నిత్యము. సం. విశే. (అ.ఆ.అ.) - నియతముగా నుండునది, ఏర్పాటుగా కలుగునది- ౧. ఎడతెగనిది, సతతము. ౨. చేయనియెడల ప్రత్యవాయజనక మగుచు విధివాక్యముచేత బోధింపఁబడునది. (కర్మము, మొ. వ్యతి : కామ్యము.) ౩. ఉత్పత్తివినాశములు లేనిది, శాశ్వతము, కాలత్రయమునందు నుండునది. ౪. ఆవశ్యకమైనది. వి. అ. పుం. సముద్రము. క్రి. విశే. ౧. ప్రతిదినము. ౨. ఎల్లప్పుడు, శాశ్వతముగా.
(దీనికి కొన్నియెడల మువర్ణలోపము.)
ద్వి. కడు నర్థితోడ నఖండదీపంబు, లెడపక ని
త్య వెయ్యేసి ముట్టింప. బస. పు. ౪. ౭౬౬ పం.
ద్వి. వెన్నుండు దా నిత్య వేయుపువ్వులు.
బస. పు. ౩. ౯౨౯ పం.

నిత్యముక్తుఁడు. సం. వి. అ. పుం. - కాలత్రయమునందును బంధశూన్యుఁడు - పరమాత్మ.

నిత్యయౌవన. సం. వి. ఆ. స్త్రీ. శాశ్వత మైన యౌవనము కలస్త్రీ. (ద్రౌపది మొ.)

నిత్యశంకి. సం.వి.న్. పుం. -ఎల్లప్పుడు బెదరునది- లేడి. (వై. ని.)

నిత్యశంకితుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ఎప్పుడును జంకుగలిగి యుండువాఁడు. ౨. ఎల్లప్పుడును సందేహము కలిగి యుండువాఁడు.

నిత్యసమాసము. సం. వి. అ. పుం. లౌకికవిగ్రహములేనిది కాని, స్వపదముతో కాక అన్యపదముతో లౌకికవిగ్రహము కలది యగుసమాసము. (కుంభకారుఁడు, వ్యాఘ్రము మొ.)

నిదద్రువు. సం. విణ. (ఉ) దద్దురులు లేనివాఁడు. వి. ఉ. పుం. మనుష్యుఁడు.

నిదము. సం. వి. అ. న. విషము. (వాచ.)

నిదర్శకుఁడు. సం. విణ. (అ. ర్శికా. అ.) ౧. చూచువాఁడు. ౨. కనుఁగొనువాఁడు, కనుపెట్టువాఁడు. ౩. చూపువాఁడు, తెలుపువాఁడు; నిరూపించువాఁడు.

నిదర్శన. సం. వి. ఆ. స్త్రీ. ఒకానొకయర్థాలంకారము.

ధర నన్వయంబు గూడక, గరిమన్ సామ్యం
బు నెచట గమ్యముఁ జేయం,బరఁగు నది
నిదర్శన యన, నిరవొందును గృతులయందు
నిది యెట్లన్నన్.

క. బలవదరిరాజసేనా,జలధిన్ జీవనము గ్రోలి
జలధరశోభా,విలసనము దాల్చె నీయసి,య
లఘురణోత్సవానరస యౌబళవరసా. వర
స. ౫. ౧౫౮, ౧౫౭.

నిదర్శనము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. చూపునది. ౨. తెలుపునది, వెల్లడించునది. ౩. బోధించునది, కలుపునది. వి. అ. న. ౧. చూపు, దృష్టి. ౨. చూపుట, నిరూపించుట. ౩. ఉదాహరణము, దృష్టాంతము. ౪. ప్రమాణము, నిరూపణము.

నిదర్శించు. సం. స. క్రి. చక్కఁగ ఆలోచించు.
వ...కార్యంబు నిదర్శించి బృహస్పతి యింద్రాదిదేవతల కిట్లనియె. కాశీ. ౫. ౨౯౫.

నిదాఘకరము. సం. వి. అ. పుం. జిల్లేడు.

నిదాఘకరుఁడు. సం. వి. అ. పుం. - వేఁడివెలుఁగువాఁడు - సూర్యుఁడు.

నిదాఘము. సం. వి. అ. పుం. - మిగుల తపింపఁజేయునది. - ౧. ఉష్ణము, వేఁడిమి. ౨. గ్రీష్మము, వేసఁగి. ౩. ఘర్మజలము, చెమట.

నిదానము. వి. (సం. నిర్ధారణమ్. క.నిదానవు.)
౧. ఆత్రపడక విచారించుట. (శ. ర.)
(వ్యవ.) వానియోగ్యత నిదానముమీఁద తెలియును.
౨. చక్కఁగా విచారించుట.
(వ్యవ.) వానినిదానమే వానిని కాపాడుచున్నది.
జ : నిదానించు.

నిదానము. సం. వి. అ. న. ౧. ఆదికారణము, మూలకారణము; కారణము. ౨. వత్సదామము, దూడనుకట్టుపలుపు. ౩. శుద్ధి. ౪. రోగనిర్ణయము. ౫. రోగహేతువు.

నిదానించు. అ. క్రి. (√నిదానము. క. నిదానిసు.) చక్కఁగా విచారించు. (ఆత్రపడక విచారించు అని శ. ర.)
(వ్యవ.) నిదానించనిదే వాని గుణాగుణములు తెలియవు.
ద్వి. చీకు దర్పణము వీక్షించినయట్లు, నాకల
రూపు మిన్నక నిదానించి, తేటగా నెవ్వ
రుఁ దెలియలే రనిన. నవనాథ. ౫. ౧౭[illegible]
[illegible]౦.

నిదిగ్ధ. సం. వి. ఆ. స్త్రీ. చిట్టేలకి.

నిదిగ్ధము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ఉపచితము, వృద్ధి నొందింపఁబడినది. ౨. దిగ్ధము, పూయఁబడినది.

నిదిగ్ధిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. జలూక, జలగ. ౨. కంటకారిక, వాఁకుడుకి.

నిదిధ్యాసకుఁడు. సం. విణ. (అ. సికా. అ.) తిరిగితిరిగి స్మరణచేయువాఁడు, నిరంతరధ్యానము చేయువాఁడు.

నిదిధ్యాసనము. సం. వి. అ. న.=నిదిధ్యాసము.

నిదిధ్యాసము. సం. వి. అ. పుం. శ్రవణమననములచే తెలియఁబడినవిషయమును ఏకాగ్రమగు మనస్సుతో నిరంతరము చింతనము చేయుట, పునఃపునః స్మరణము.

నిదిధ్యాసితము. సం. విణ. (అ. ఆ. అ.) మరల మరల స్మరింపఁబడినది, నిరంతరధ్యానము చేయఁబడినది.

నిదిశత్. సం. (శత్రు.) ౧. చూపుచున్న. ౨. ఆజ్ఞాపించుచున్న. ౩. విధించుచున్న.

నిదిశ్యమానము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ఆజ్ఞాపింపఁబడుచున్నది. ౨. విధింపఁబడుచున్నది. ౩. చూపఁబడుచున్నది.

నిదిష్టము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. దర్శితము, చూపఁబడినది. ౨. ఆజ్ఞాపింపఁబడినది. ౩. విధింపఁబడినది, శాసింపఁబడినది.

నిదుర=నిద్దుర. వి. (సం. నిద్రా.) నిద్ర.

క. పురరక్షణము దృఢంబుగ, నరవర చేయంగ
వలయు నమ్మఁ గలుగుసత్పురుషుల నిడఁ
దగుఁ గుడుపు న్నిదుర మొదలగు లోనిపను
లతోడరువు లరయక. భార. ఆశ్ర. ౧. ౫౭.

(వర్షర్తువర్ణనము.) గీ. మంటినిద్దురవారికి [illegible]
పనులకు, నెలఁత వాసినవారికి నిదుర చెడి
యె. ఆము. ౪. ౧౨౩. వసు. ౪. ౮౫.

నిదురకుఁబడు=నిద్రించుటకు మొదలుపెట్టు.

సీ. నిదురకుఁబడఁ జొచ్చె నెత్తమ్ము లాకరెండు
తెఱఁ గిది యెట్లొకో మెఱుఁగుఁబోఁడి.
గీ...అనుచు...వేఁకువన నెచ్చరింతు రన్నె
లంత సగఁగ. కళా. ౪. ౩౦.

నిదురతెలియు=మేలుకాంచు.

ఆ. సాంధ్యరాగలహరి సామిరంజితము లై, తిరి
గె మింట నిదుర తెలిసినట్టి, యిందిరాధిపతికి
నెత్తుకర్పూరనీ, రాజనంబు లన శరద్ఘనములు.
ఆము. ౪. ౧౩౯.

నిదురపుట్టు=నిదురవచ్చు.

చ. పొలుపుగ నత్తకు న్నిదురపుట్టఁగఁ జేయు
ను గూండ్లవీపముల్, మలఁపును బారువంబు
లకు మక్కువముద్దులు చూపురీతులన్, బలు
కుచు సంజ్ఞ సేయు నిరుపార్శ్వముఁ గన్గొనుఁ
గేళికయ్యపై, నెలఁతుక పట్టి చూచుఁ గర
నీరరుహంబుల సారెసారెకున్. గంధ. ౧.
౧౩౦.

జః నిదురపుచ్చు, నిదురపోతు, నిదురించు.

నిదురపుచ్చు=నిద్దురపుచ్చు. స. క్రి. (√నిదురపోవు.) నిద్రింపఁజేయు.

సీ. అత్తమామలు సుఖాయత్తులై పవళింప మృ
దుపదంబుల నొత్తి నిదురపుచ్చి. శుక. ౧.
౬౫.

నిదురపోతు=నిద్దురపోతు. విణ. (√నిదుర.) నిద్రాళువు, ఎల్లపుడును నిదురపోవు స్వభావము కలవాఁడు.

క. వినియు వినవు రణభీరువు, మనుజాధము
నిదురపోతు మందుని నకటా, నినుఁ జక్ర
వర్తిఁ జేసిన, తనజాగను కొంటె వెఱ్ఱివాఁడను
[illegible] భాగ. ౯. ౪౦౯.

నిదుర(పో)వోవు=నిద్దురవోవు అ. క్రి. (నిదుర + పోవు.) నిద్రించు.

ఆ...నాదుతొడలపై నెమ్మది,నిదురవోదు రమ్ము నృపకుమార. విక్ర. ౩. ౭౭.

చ. ద్రవిడకుటుంబినుల్ పనుపు రాచినరత్న పుఁదాపక్రింద నం,బువు తెరవాఱఁగా నిదురవోయి గరుత్తతి పచ్చవాజినన్, భవనసరోమరాళములు భ్రమయచ్ఛదగుచ్ఛవిస్ఫుర,ద్ధివిజధునీమరాళవితతిభ్రమఁ బూన్చఁబురి న్భ్రమించుచున్.ఆము. ౧. ౬౪.

ఆ. బడలి పగలు నాక పవళించి నిమి యంతి,పురమునందు నిదురవోవు చున్కి, నెఱుఁగఁ డవ్వసిష్ఠుఁ డేతెంచి కాచుట...ఉ.రా.౬.౩౮౫ భార. శల్య. ౨. ౩౯౩.

నిదు(ది)రించు. అ. క్రి. (√నిదుర.) నిద్రచెందు.

క. నిదురించినశిశు వాఁడొని, కిదుకుచుఁ జనుఁగోరి కెరలి కిసలయవిలస,న్మృదుచక్రచాపరేఖా,స్పదపదమునఁ దన్నె నొక్కబండిన్ దండిన్. భాగ. ౧౦ పూ. ౨౫౦.

(కృష్ణుఁడు.) సీ. మగలతో నిదురించుమగువల మఱపించి మగచెయ్వు లానరింప మదిఁ దలంచు. నీలా. ౧. ౮౬.

ద్వి. నిదిరించునందుమానిని సెజ్జఁ బెట్టి, పదిలుఁడై దట్టి యాపడఁతుకపట్టిఁ,జేకొని...అ. మ.క. ౧. ౨౨ పా. ౧౫ పం.

నిదేగ్ధ. సం.విణ. (బు. గ్రీ. బు.)పూయువాఁడు.

నిదేగ్ధవ్యము. సం=దేగ్ధవ్యము, పూయఁదగినది.

నిదేశకుఁడు. సం.విణ. (అ. శకా. అ.) ౧. చూపువాఁడు. ౨. ఆజ్ఞాపించువాఁడు. ౩. విధించువాఁడు.

నిదేశనీయము. సం=నిదేష్టవ్యము.

నిదేశము సం. వి. అ. పుం. ౧. శాసనము, విధించుట. ౨. ఆజ్ఞ, పనుపు. ౩. కథనము, చెప్పుట. ౪. నికటము, దాఁపు.

నిదేశి. సం.విణ. (న్.నీ.న్.) ౧. చూపువాఁడు. ౨. ఆజ్ఞాపించువాఁడు. ౩. విధించువాఁడు.

నిదేశించు. సం. స. క్రి. ఆజ్ఞాపించు, పనుచు.

మ. జనిసాహస్రతపఃఫలం బితనిసాక్షాత్కారమీస్వామి కైక నిదేశింప వనిం జరింప జనుటాకర్ణింప శక్యంబె...చం. రా. ౪. ౬౪.

నిదేశిని. సం. వి. ఈ. స్త్రీ. దిక్కు.

నిదేశ్యము. సం=నిదేష్టవ్యము.

నిదేష్ట. సం. విణ. (బు. స్త్రీ. బు.) ౧. ఆజ్ఞాపించువాఁడు. ౨. విధించువాఁడు. ౩. చూపువాఁడు.

నిదేష్టవ్యము. సం. విణ. (అ.ఆ.అ.) నిదేశింపఁదగినది, ఆజ్ఞాపింపఁదగినది.

నిద్దము=నిద్దా. విణ. (సం. స్నిగ్ధం. ప్రా. ణిద్ధో.) ౧. స్నిగ్ధము, నున్ననిది.

గీ. ఉవిదనిద్దంపుజంఘులసవతుఁ గోరి, కలమగర్భంబు లడఁచు లోఁ గంటకములు. ఆము. ౫. ౩౩.

చ...తన్మృదులపాణిసరోరుహదత్తభూతి న్నిద్దపునుదుటన్ ధరించి ప్రమదామణి యిట్లని యెంబ్రియంబునన్. కాళ. ౧. ౩౪.

౨. సాంద్రము, దట్టము.

సీ.నిద్ద మైనమడుంగునీరాకవిదోవతి కనకమేఖలతోడఁ గటి ఘటించి. కాశీ. ౧. ౩౯.

చ...నివిడిన బొజ్జపై మిగులు నిద్దపుదోవతిదట్టి డొల్లిరాఁ, దివిచి పెనంగ వల్లువముఁ ద్రెంచి ...ఆము. ౬. ౭౧.

సీ. నిద్దంపుఁగిర్తులఁ దద్దయు విలసిల్లునట్టి పెద్దయ హోబలాధిపతిని. కళా. ౬౯. ౪౪.

౩. మనోజ్ఞము, మనోహరము.

ఉ...అమ్ముద్దియ విశ్వనాథుపయి ముచ్చట చేసి
నయంతనుండి యిక్కొద్ది నెఱింగి చందురునిఁ
గానఁగనీరు పికంబు గూయ నన్నిద్దపు
మ్రోఁత మాన్పుదురు నెచ్చెలు లిచ్చ యె
ఱింగి నిచ్చలున్. కావ్యా. ౧. ౬౪.

సీ. ఎండచే వాడినయొలదీఁగెయును బోలె
నిద్దంపుఁదనువల్లినిగ్గు సడల. విక్ర. ౮. ౧౦. ౨.

వ...చంచలాక్షులనిద్దంపుఁదనూలతలం బుట్టి...
మనుచ. ౩. ౨౪.

౪. ప్రేమగలది, స్నేహయుక్తము.

సీ. బ్రహ్మాండకోటులపాఱుపత్తెము లెల్లఁ గని
యున్కి నిద్దంపుమనసుతోడ. పాండు.
౧. ౮.

౫. అధికము.

సీ. తల్లిదండ్రులకు నిద్దపుభక్తి రవణిల్ల శుశ్రూష
చేసినశుద్ధమతులు. కాశీ. ౨. ౧౧. (స్నేహ
ముగలది అని శ. ర.)

ఉ. నిద్దపువేడ్క నందఱను నిర్వైరపాటున
ముంచె నత్తఱిన్. దశా. ౬. ౪౪.

నిద్దా=నిద్దము. విణ.
(స్నేహయుక్తము, ప్రేమగలది.)

క. ముద్దుల నిడి పడకిండ్లన్, ముద్దియ లాత్మీయ
లెనసి మురియుచు నిద్దా, సుద్దుల నెత్తుచు
నం దొగి, విద్దెము విద్దె మని కాళివిద్దెం బను
చున్. రా. వి. ౨. ౨౦.

(అధికము.)

ఉ. రాతిరియుం బవల్ మఱపు రానిహొయల్
చెలియారజంపునిద్దాతరితీపులంబలెను దా
రసిల న్వలె లోఁ దలంచినన్. (పెద్దన
చాటువు.)

(ప్రశస్తము, శ్రేష్ఠము.)

సీ. మెఱసి నిల్కడ చూపు మెఱపులోయి
ఱపు బిత్తరములోతరము నిద్దాపసిండిపసి.
మిలోమినిమి...గి ... గూర్చి ... సుదతిఁ
జేసె. ఘటికా. ౨. ౪౮.

సీ. జిలుఁగుచీనాపట్టుచెంగావిచెఱఁగులనిద్దా జ
రినిశానీలకరులు. రంగా. ౧. ౧౫౬.

మ. తళుకున్ప్రొద్దువెలుంగుక్రొంబసిఁడినిద్దాచో
పుడుం గట్టియన్, గోలఁదున్నామర మొగ్గ కట్టు
వలు చిక్క ల్వాపి వే తేపి మ్మొల్వలపుం
బిట్టల వేఁటలాడుఁ గడుశేవం దత్పురారామ
శ్రేఖల తేఁగాడుపుబోయ తేఁటిబలుదేగ
న్బట్టి తా వేసువన్. చంద్రా. ౧. ౪౦.
(సునుపుగలది అని శ. ర.)

(సాంద్రము, దట్టము.)

మ. తళుకుంజాయకడాని మైపాడలు నిద్దామీస
లున్...గల్గు నిన్ను భజియింతున్ దంభ
మీనాధిపా. దశా. ౧. ౨౧౧.

నిద్దుర=నిదుర. వి. (సం. నిద్రా. ప్రా. నిద్దా. క.
నిద్దె.) నిద్ర.

ఉ. నిద్దుర మేలుకొమ్ము రజనీకరవంశవతంస...
నైష. ౪. ౧౮.

చ...మననాయకుఁ డేమి చెప్ప నిద్దుర ముసు
మున్నగాఁ దెలిపి తోడుగ నిన్నెటులై
నఁ దేక యిట్లరిక్కృతభీష్మహాని నవయంబును
దుర్బలుఁ డయ్యె నక్కటా. రాఘవ. ౪.
౧౯౨.

చ. కటకట కాశికాపురి నొకానొకనిద్దురఁ గన్ను
మోడ్చి యప్పుటఁ గనువిచ్చునప్డు కుడిభా
గముఁ గన్గొని చోద్య మందు... కాశీ. ౩.
౯౯. (ఒకానొక నిద్దుర=అసామాన్యపునిద్దుర,
పెద్దనిద్దుర.)

నిద్దురలేనిప్రోడలు=దేవతలు.

సీ...మింటిత్రోవరులు నిద్దురలేనిప్రోడలు నరలు
గనని, పెద్ద లనఁగ సురాభిఖ్య లౌ...సాం.
ని. దేవ. ౧౪.

జ: నిద్దురగొను, నిద్దురపుచ్చు, నిద్దురపోతు, నిద్దురవోవు.

నిద్దురగొను. అ. క్రి. (√నిద్దుర.) నిద్రించు, కూర్కుడు.

సీ...నిద్దురగొనియె గుఱక,గొనియె నిద్దురవోయె గూర్కెడె నన నిద్రితుల కొప్పు...
సాం. ని. మాన. ౨౩.

నిద్దురపుచ్చు. స. క్రి. (√నిద్దుర.) నిద్దుర పోవఁ జేయు, నిద్రింపఁజేయు.

చ. వది నెలపోరు మాన్ప నిజవల్లభు నిద్దురపుచ్చ
మామనో, రదుమఁగ వత్తగారికి భయంబొన
రింప...తోడికోడలి కోకానోకనింద ఘటిం
ప వచ్చుఁబో,కదసిన సేర్పుచేత బెళుకన్వె
రవొందిన జారకాంతకున్. శుక. ౨. ౯౪.

నిద్దురపోతు. విశే. (√నిద్దుర.) నిద్దురపోవుస్వభావము గలవాఁడు, నిద్రాళువు.

సీ. అతిధనాపేక్షచే నలరక నిద్దురపోతును గా
క వెంపుడును గాక. భల్లా. ౪. ఆ. (శ.ర.)

౨. అలసుఁడు, సోమరి.

(వ్యవ.) వాఁడు పట్టినిద్దురపోతు.

నిద్దుర(పో)వోవు=నిదురవోవు, అ. క్రి. (√నిద్దుర.) నిద్రించు, నిద్రపోవు.

ఉ. నావుడు శాంబరీశఖరనాయకుఁ డిట్లను పా
నులార వాణీవిభుఁ డిప్డు మై మఱచి నిద్దుర
వోవఁగ జూచి యాహయగ్రీవుఁడు చోర
వృత్తిని హరించి తమం గొనిపోవుచుండఁ
గాఁ, గావఁగ దిక్కులేమిఁ గడఁక న్మొఱపె
ట్టఁ దొడంగె వేదముల్. దశా. ౧. ౨౪౫.

నిద్ర. సం. వి. ఆ. స్త్రీ. ౧. నిదుర, కూర్కు.

గీ. పల్ల మామూల వలిపిరి చల్లు నిచట; నుతి
యు నీచాయ నిద్రమై నుందు నచట,
మహితరామానుజోదీర్య [illegible]
బహుగ్రంథసామీప్యమునకుఁ జనకు. విప్ర.
౩. ౮౮.

క. పటహధమాధమికావళి,పటురవములు నిద్ర
లేపి పయనము తెలుపన్. కువల. ౨. ౫౧.

౨. తూఁగు, కునికిపాటు. ౩. తత్త్వాప్రతిబోధము, కలరూపు తెలియమి. ౪. తమోగుణాలంబన మగువృత్తి. ౫. ముకుళనము, ముగుడుట.

నిద్రతెలియు. మి. అ. క్రి. (నిద్ర+తెలియు.) మేల్కొను, నిద్రలేచు.

గీ. నీరజేక్షణుఁ డవ్వేళ నిద్ర తెలిసి. ఆము.
౪. ౧౪౪.

నిద్రపుచ్చు=నిదురపుచ్చు, నిద్దురపుచ్చు. మి. స. క్రి. ౧. నిద్రపోవునట్లుచేయు, నిద్రింపఁజేయు.

ఉ. పాపని నిద్రపుచ్చి తగుపాన్పునఁ దచ్ఛక
టంబు క్రిందఁ దాఁ,దీ సెసలార నుంచి సుద
తీతిలకంబు యశోద...హరి. పూ. ౫. ౧౬౪.

౨. లయముపొందఁజేయు, లయముపొందించు.

గీ. సకలమును నిద్రపుచ్చుకేశవుని నిద్రపుచ్చు
ఘనునకు నిట్టి దద్భుతమె తలఁప. ఆము.
౪. ౧౦౯. (ఇది మొదటియర్థమునకుఁగూడ
నుదాహరణము.)

నిద్ర(పో)వోవు=నిదురవోవు, నిద్దురపోవు. మి. అ. క్రి. నిద్రించు.

క...అమ్మునఁ జే యిడి నిద్రవోయె ముదితా
త్ముండై. భార. ఆది. ౭. ౭౨.

గీ. కన్నొకటి నిద్రవోఁ బెఱకంటు జాగరంబు
గావించు భూరుహాగ్రంబుమీఁది,యచ్ఛభ
ల్లంబుగతి... ఆము. ౪. ౨౪౧.

నిద్రసే(చే)యు. మి. అ. క్రి. నిద్రించు.

మ...విష్ణుండు తద్బాహుభీ,కరదండాహతి దీ
ర్ఘనిద్ర సనియెం గాకింతకాలంబు సాగర
మధ్యంబున నిద్రసేయునె...కు. సం. ౪,

గీ... చారుతల్పంబుమీఁద నిద్రసేయు నాచంద మగుటయుఁ జిత్త మలరి. దశకు. ౯. ౪౨.

నిద్రాణము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నిదురించునది. ౨. ముకుళించునది.

శా... దిశాస్తోమంబు శోభాదరిద్రాణం బయ్యె సరోజషండములు నిద్రాణంబు లయ్యెం గడున్. మనుచ. ౩. ౧౨.

నిద్రాళువు. సం. విణ. (ఉ) నిద్రాశీలుఁడు, నిదురపోతు.

నిద్రాసంజననము. సం. వి. అ. న. - నిద్రను గలిగించునది - కఫము, శ్లేష్మధాతువు.

నిద్రించు. సం. అ. క్రి. నిదురపోవు, నిదురించు.

క. తరుణులకుచములపై రతిపరవశులై యొఱగు పతులపగిది సమరసంభరితశ్రమమున నిద్రించిరి కరికుంభములఁ జెంది చెన్నగు జోదుల్. భార. ద్రో. ౫. ౨౭౩.

మ... అజుఁడు... నిద్రించుచున్, గుఱువెట్టం దొడఁగెన్ గలల్ గనుచు నిర్ఘోషంబుతో భూవరా. భాగ. ౮. ౭౧౩, మార్క. ౧. ౨౩౮.

నిద్రితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నిద్రించినది. ౨. ముకుళించినది, మొగిడినది. (మొగ్గ, పువ్వు మొ.)

నిద్రిలు(ల్లు). సం. అ. క్రి. నిద్రించు.

ఉ. మట్టిన బిట్టు మిట్టిపడి మాని సమూర్తితుఁ డయ్యె మేనిపైఁ బెట్టినపుట్ట నెట్టవిసి బీఁటలువాఱ శ్రవశ్శకుంతముల్ చట్టుపలెత్తి ముందటికి సాఁగఁ దలంప జటాచ్ఛటాచ్ఛదిన్, ద్రుట్టెలుగట్టి నిద్రిలుమరుద్భగధీశకులంబు మేల్కనన్. పాండు. ౫. ౨౪౯.

నిధనము. సం. వి. అ. పుం. చావు. ౨. నాశము, చేటు. ౩. ముగియుట, సమాప్తి. ౪. పంచావయవముగాని సప్తావయవముగాని యగుసామముయొక్క కడపటియవయవము. ౫. (సంగీ.) ముక్తాయింపు. ౬. (జ్యోతి.) లగ్నమునకు అష్టమస్థానము. ౭. నైధనతార, జన్మనక్షత్రము మొదలు ఏడవదియు పదియాఱవదియు ఇరువదియైదవదియు నగు నక్షత్రము. ౮. కులము. (కే. ని.)

నిధనుఁడు. సం. విణ. (అ. ఆ. అ.)-నివృత్తధనుఁడు-నిర్ధనుఁడు, బీద.

శ్లో... అహో నిధనతా సర్వాపదా మాస్పదమ్. మృచ్ఛ. ౧. ౧౪.

నిధానము. సం. వి. అ. న. ౧. స్థాపనము, ఉంచుట. ౨. పదిలపఱుచుట. ౩. ఆధారము, ఆశ్రయము. ౪. పాఁతిపెట్టినసొమ్ము, నిధి.

నిధి. సం. వి. ఇ. పుం. ౧. ఆధారము, ఆశ్రయము, (ఉదా: గుణనిధి, జలనిధి మొ.) ౨. పాఁతఱ, శేవధి. ౩. తొమ్మిది యనుసంఖ్య. ౪. కోశాగారము, బొక్కసము. ౫. నలికయనుగంధద్రవ్యము †.

నిధినాథుఁడు. సం. వి. అ. పుం. కుబేరుఁడు.

(ఇట్లే నిధీశుఁడు, మొ.)

నిధువనము. సం. వి. అ. న. - హస్తపాదాదిచాలనము గలది- ౧. మైథునము, స్త్రీపురుషులకలయిక. ౨. కేళి, క్రీడ. ౩. అత్యధికకంపము, మిక్కిలివడఁకు.

నిధ్యాతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ధ్యానింపఁబడినది. ౨. చూడఁబడినది.

నిధ్యానము. సం. వి. అ. న. నిర్వర్ణనము, దర్శనము, చూపు.

నిధ్యానించు. సం. స. క్రి. చూచు.

వ. ఫలితసహాకారంబు నిధ్వానించురాజకీరంబు వడువునఁ బ్రియానందనసందర్శనానందకందళతుందిలహృదయారవిందుం డై...నిరం. ౧. ౮౮.

నిధ్వానము. సం. వి. అ. పుం. ధ్వానము, శబ్దము.

నినంక్షువు. సం. విణ. (ఉ) ౧. నశింపఁగోరువాఁడు. ౨. కనఁబడకుండ నుండఁగోరువాఁడు. (వాచ.)

నినదము. సం. వి. అ. పుం. ధ్వని, మ్రోఁత, శబ్దము.

నినదించు. సం. అ. క్రి. శబ్దించు, ధ్వనిచేయు.

క. అనిఁ ద్రుణము గఱచి జేయని, నినదించుచుఁ బోరలువిమతనికరముఁ గరుణన్, గనుఁగొని కాచుట నైజము, గొనకొని యరిరాయగండగోపాలునకున్. కావ్యా. ౫. ౬౨.

నినయనము. సం. వి. అ. న. ౧. పొందించుట. ౨. నిష్పాదనము, సిద్ధింపఁజేయుట. ౩. చేయుట. ౪. కుమ్మరించుట. ౫. (కాలము) కడపుట.

నినర్తిష. సం. వి. ఆ. స్త్రీ. నృత్యముచేయునిచ్ఛ.

నినర్తిషువు. సం. విణ. (ఉ) నృత్యముచేయ నిచ్ఛగించువాఁడు.

నినాదము. సం=నినదము.

నినాది. సం. విణ. (న్. నీ. న్.) ౧. శబ్దించునది, మ్రోఁగునది; ధ్వనికలది. ౨. మొరయించునది, వాయించునది.

నినాదితము. సం. విణ. (అ. ఆ. అ.) శబ్దితము, మ్రోఁగింపఁబడినది, మొరయింపఁబడినది. వి. అ. న. ధ్వని.

నినాహ్యము. సం. వి. అ. పుం. ౧. భూమియందు పాఁతియుంచఁ దగినపాత్రము. ౨. మహాఘటము, పెద్దకుండ.

నినిందిషువు. సం. విణ. (ఉ) నిందింప నిచ్ఛగలవాఁడు.

నినీష. సం. వి. ఆ. స్త్రీ. పొందింప నిచ్ఛ.

నినీషువు. సం. విణ. (ఉ) పొందింప నిచ్ఛగించువాఁడు.

నినుచు=నించు. స. క్రి. ౧. వ్యాపింపఁజేయు, ప్రసరింపఁజేయు.

క. మనిచెద నామానాంగము, నినిచెద భువనములఁ గీర్తి నిష్ఠురగతితోఁ, జనిచెద నిను జము ప్రోలికి...భా. రా. యు. ౧౨౩౯.

౨. కలిగించు, కలుగఁజేయు.

చ. కనుఁగవఁ దన్నుఁ గెల్వఁగ మృగం బలనూడున కిందు రేఁతు రే, నని రుచి దక్కుఁ దత్పరిమళాఢ్యత లేమి నతండు గొంకఁ డా, నినుపఁ జనన్...ఆము. ౫. ౧౨.

౩. ఉంచు, పెట్టు.

క. నును పగుమృగమదపంకం, బునఁ దీనియ దిద్ది కప్రపుంబొడి మ్రుగ్గుల్, నినిచి లవలిదళములఁ బై, మనసిజరతిసతుల వ్రాసి మఱి యద్దరులన్. రసిక. ౪. ౮౪.

క. అనుటయు రసలింగము నిడు, తనపట్టువస్త్రేపసజ్జదంతపుబరణిన్, నినిచిన యొకపసరిది యది, యని చెప్పెకె పూసెఁ దత్పదాంబుజయుగళిన్. మను చ. ౧. ౯౭.

౪. చిప్పిలఁజేయు.

మ. అని చింతించు మనోభవజ్వరముచే నక్రాంతముగ్ వేఁగుచు, మ్మని నిట్టూర్పు నిగుడ్చుఁ గన్నుఁగవ బాష్పాంభఃకణంబుల్ గడన్, నినుచు న్నాలిని లోనుగాఁ గలుగు నాసెయ్యంపుఁబూఁబోండ్లు దన్, గని భీతిల్లఁగ...భోజరా. ౪. ౯.

౫. ఏయు, ప్రయోగించు; నాఁటు.

గీ. అంత నీలునిపైఁ బదియర్లజోదు, తేరు వోనిచ్చి బలువాలునారసములు, నినుప నవి యొడ్డుకొని వానినెత్తితొడవు, మానికము లూడ నవ్వాఁడిమగఁడు దాఁచె. అప్ప. రా. యు. ౨౧౮.

చ. కినుక మనంబునం గదిరి క్రీడి పితామహు విల్లు వ్రేల్మిడిం, దునిమి నితాంత గాఢరయ దోర్విభవంబుగ నొండువిల్లు గైకొనియెడు సందునన్ నినిచెఁ గ్రూరశరంబు లురంబు సందు...భార. విరా. ౫. ౧౪౬.

చ. నినిచెఁ దురంగదేహముల నీరజనాభుని మేనఁ బాండునం,దనునొడలం బ్రదీప్తఘనదారుణ మార్గణపుంజముల్ వడిన్. భార. భీష్మ. ౨. ౧౮౦.

౩. నిండించు,నించు.

క. అని పలికి సముద్ధతిఁ బట్టు,ధనువు రయం బెసఁగఁ గొని శితప్రదరంబుల్, నినిచిన నిషంగయుగ్మం,బనువుగ ధరియించి కవచితాంగం బమరన్. హరి. ఉ. ౧. ౧౦.

మ. వనితారత్నము వీరసేనతనయున్ వర్ణింపఁగా నున్నత, స్తనభారంబు కెలంకుల న్నినుచుఁ జంచల్లీల రోమాంచముల్. నైష. ౧. ౭౨.

చ. అని ప్రణమిల్లినన్ ఫణికులాధిపుఁ డయ్యమృతంబు కుండలో, నినిచి ప్రియంబుతో నొసఁగి...ద్వా. ౯. ౧౨౪.

౪. వీక్షించు.

క. నిను నెఱుఁగక నృపనందనుఁ,డని యుద్ధతిఁ బెక్కుమాట లాడితి నవి నీ, మనమునఁ దలఁపక ననుఁ గృప, నినుపుము నీచరిత లెఱుఁగ నేర్తునె శార్ఙ్గ. పద్మ. ౮.౯౫. (చి.ని.పా.)

అ. క్రి. అతిశయించు.

సీ. దైత్యారివశమైనతనచిత్తమంతయు నినుచు గారవమున నివ్వటించి. పాండు. ౧. ౯.

చ. జను లట దండ నాఘనుఁడు చాపలతం దరియుంగఁ జూచి లో, నినిచినకూర్మినీడలను నెమ్మి రహిం బురి విప్ప నయ్యెడం,గనుఁగొనువారికిన్ గలిగెఁ గన్నులపండువ లంచు నెచ్చెలుల్,ననువులు పల్కఁ గన్గొనలనవ్వు ధరాసుత మమ్ముఁ బ్రోవుతన్. వైజ. ౧.౨.

జ: నినుపాఱు,నినుపు.

నినుపాఱు=నింపాఱు. అ. క్రి. (నినుపు + ఆఱు^{1}).

౧. పూర్ణమగు,నిండు.

ద్వి. సరసిజరిపుఁడైనచంద్రుఁడు వొడిచె,నినుపారి కలశాంబునిధి వెల్లివిరిసె,ననఁగ వెన్నెల పర్వె...రం.రా.యు.౩౧౩పా. ౧౫పం.

మ. అని వానిన్ మగిడించి తాన చని యిన్నాదీవి నెత్రొంటికిన్, గనకం బెత్తులు రెంటి లెక్కఁ దెగినం గైకొంచు నాల్గోడలన్, నినుపారంగ సువర్ణమెత్తికొని పూర్ణీభూతసానందసం,జనితోద్గర్వమనస్కుఁడై మరలి యాసాముద్రమధ్యంబునన్. కేయూర. ౩. ౧౪౧.

౨. అధికమగు, అతిశయించు.

సీ. నిడువాలుకనుదోయినినుపారుకాంతికిఁ గలికి క్రేఁగన్నుల నలుపు విడువ. నిర్వ. ౧. ౫౫.

సీ. నిండారుచందురునినుపారునును గాంతిఁ జెలువగా మరుఁడు సృజించినట్లు. మార్క. ౩.౯౩.

ద్వి. వనములఁ దమవెంట వచ్చువా రనుచు,నినుపారుదప్పితో నిద్రింపఁ జూచి. రం. రా. అయో. ౧౧౪ పా. ౧ పం.

౩. వ్యాపించు.

ఉ. చిల్లులచిల్కులం జిలికి చిల్కలకొల్కులు చల్లులాడ సం,పల్లవితాంగి చూచి కడుఁ బైకొను వేడుక వారిపూరముల్,చల్లెఁ దదంగనాంగలతలన్ నినుపార ననంగ నప్పుడు, త్ఫుల్లపయోరుహాంతరమధూళిఁ జివుక్కనఁ జిమ్మెఁ దమ్మెరల్. రాజ. చ. ౨. ౧౫౫.

౪. చిప్పిలు, పైకుబుకు.

చ...పాల్కడలి మద్దులపట్టి...కరుణారసంబు
నినుపారెడు చూపులం జూచుం గావుతన్.
పారి. పీఠి. ౬.

నినుపు=నింపు. వి. (√నినుచు.) ౧. జలపూరము, వెల్లువ.

చ. కనుఁగొని మేన నెల్లఁ బులకంబులు జాదు
కొనంగఁ గన్నులన్,నినుపులు గాఁగ బాష్ప
ములు నివ్వటిలంగ బహుప్రయాణముల్,
గొనకొని చేసి భక్తిరసగుంఫన మొప్పఁ బ్ర
హృష్టగద్గద,స్వనమున వంజరుం డిపుడు సం
స్తుతిసేయఁ దొడంగె శంభునిన్. భోజరా.
౮. ౧౦.

ద్వి. అనుచు డెందముల నంతంతకుఁ బ్రేమ,నిను
పులై దైవాఱి నీరధుల్ గాఁగ. అ.మ.క.
౨. ౭౨ పా. ౯ పం.

విణ. ౧. మనోహరము.

ద్వి. నినుపు గా స్ఫాటికనిర్మలలింగ, మనఁగ
నాస్ఫాటికాయతలింగమూర్తి, వరుణుండు
ధరియించి...పండితా. దీక్షా. ౧౭ పా.

౨. సమృద్ధము.

చ. నినుపు లొకర్తుచేతఁ గమనీయలతాంతము
లున్న నొక్కెడన్,గనుఁగొని ముగ్ధ యొక్క
తె వికాసినియై నవకంపుఁదీఁగెఁ బ్రా,సినయె
లగొమ్మగుత్తిసవి చేరి నయంబునఁ బట్టి కో
యఁ జూ,చిన నది యల్ల నవ్వ నది సిగ్గుపడం
గని యార్చి రందఱున్. నిర్వ. ౪. ౩౬.

నిన్న. వి. ఔ. (క.నిన్న. త. నిణ్ణల్.) ౧. కడచిన దినము, గతదినము.

సీ. జననుత దానివత్సంబు నిన్నటఁగోలె నుడు
గక యఱచుచు నున్నయదియు. భార.
ఆది. ౪. ౧౧౪.

ఉ. నిన్నటిమాపు మాపురమణీరమణీయసభావి
భాగభా,గున్నతరత్నపీఠి [illegible]
రాంగన లాడ...వసు. ౫. ౫౪.

ఉ. ఎన్నఁడుఁ జూడముగా వినము సిట్టి మహా
ద్భుతమేమి చెప్పుదున్,గిన్నరకంఠి...నిజం
బుగ విన్నవించెదన్, నిన్నటినుండి యేము
నిఱునీఁగియు నుంటిమినిట్రుపాసముల్. కాశీ.
౮. ౧౮౯.

౨. అచిరభూతకాలము, కొలఁదికాలమునకు ముందు.

మ. పని యే మేనియుఁ గల్గెనేని సుమనఃపాలుం
డు దా వచ్చి యొ,య్యన నాముందట నిల్చి
విన్నపము సేయం బోయి కంపించుని,న్న నిలిం
పాధిపుఁ డింతవేళకు సమానస్కంధుఁడున్
బోలెనై, తనకార్యస్థితి సెప్పి నాఁడను
దూతం బూన్పి పుత్తెంచెనే. కు. సం. ౧౦.
౫౦౧.

ఉ. నిన్నటిబాల వింతె తరుణీమణి యెన్నఁడు
నేర్చినావె యీ,చిన్నెలు వన్నెలాఁడి...
ఇందు. ౩. ౫.

ఉ...వనిం దెరువాటులు గొట్టి కొట్టి మే,న్వెం
చి విరక్తి దాసరివి నిన్నఁ గదా యయినాఁ
డవు...ఆము. ౬. ౪౦.

నిపఠనము. సం. వి. అ. న.=నిపఠము.

నిపఠము. సం. వి. అ. పుం. పాఠము చదువుట.

నిపఠితము. సం. విణ. (అ. ఆ. అ.) పఠింపఁబడినది. వి. అ. న. పాఠము చదువుట.

నిపఠితి. సం. విణ. (న్. నీ. న్.) కృతపాఠుఁడు, పఠించినవాఁడు. వి. ఇ. స్త్రీ.=నిపఠము.

నిపతనము. సం. వి. అ. న. క్రిందఁబడుట. ౨. క్రిందికి వచ్చుట, దిగుట; (పక్ష్యాదులు) క్రిందికి వ్రాలుట.

నిపతించు. సం. స. క్రి. ౧. పడఁద్రోయు, పడఁగొట్టు. ([illegible]) నిపాతముచేయు.

నిపత్యా. సం. వి. ఆ. స్త్రీ. ౧. పిచ్ఛలభూమి, జాఱునేల. ౨. యుద్ధభూమి.

నిపము. సం. వి. అ. పుం. న. నీరుత్రాగుసాధనము – కలశము. పుం. నీపము, కడిమి[illegible].

నిపాకము. సం. వి. అ. పుం. అతిశయపాకము, మిక్కిలి పక్వమగుట.

నిపాఠము. సం=నిపఠము.

నిపాతకము. సం. విణ. (అ. తికా. అ.) పడవేయునది, క్రిందికి త్రోయునది. వి. అ. పుం. న. పాతకము, పాపము.

నిపాతన. సం. వి. ఆ. స్త్రీ=నిపాతము.
(పతనము.)

ఉ... ఉగ్రగదం గైకొని వైచినం దన్నిపాత
నన్, సూతతురంగకేతువులు చూర్ణములై
యెడలెన్...హరి. ఉ. ౧౦. ౮౧.

నిపాతనము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. పడఁద్రోయునది, పడఁగొట్టునది, క్రిందికి త్రోయునది. ౨. చంపునది. వి. అ. న. ౧. పడఁద్రోయుట, పడఁగొట్టుట. ౨. క్రిందికి త్రోయుట. ౩. మారణము, చంపుట. ౪. (వ్యాక.) సూత్రమునకు వ్యతిరేకముగా శబ్దరూపమును విధించుట. ౫. నిపతనము, క్రిందఁబడుట; పక్షులు మొదలగునవి క్రిందికి వ్రాలుట.

నిపాతము. సం. వి. అ. పుం. ౧. పతనము, పడుట; బాణాదులు పడుట.

శ్లో. క్వ చ నిశితనిపాతా స్సారపుంఖాశ్శరాస్తే.
శాకుం. ౧. ౧౦.

౨. అధఃపతనము, క్రిందఁబడుట; క్రిందికి వ్రాలుట.
౩. పైని పడుట, మీఁదికి దూఁకుట.

శ్లో. ఉత్పశ్యత స్సింహనిపాత ముగ్రమ్. సం.
రఘు. ౨. ౬౦.

౪. బాణాదులు విసరి వైచుట, ఏయుట. ౫. మృతి, చావు. ౬. యుద్ధ[illegible]

౮. (వ్యాక.) సూత్రములకు వ్యతిరేకముగా విధించినశబ్దము. ౯. అవ్యయము.

నిపాతి. సం. విణ. (న్. నీ. న్.) ౧. పడునది. ౨. క్రిందికి పడఁద్రోయునది. ౩. క్రిందికి వ్రాలునది. ౪. నశించునది. ౫. నాశము చేయునది. ౬. నిపాతము కలది.

నిపాతించు. సం. స. క్రి. ౧. పడఁగొట్టు; పడఁద్రోయు.

క. ఆత్తోయధి నీచేతం, బీతం బగుడుం గడంగి
భీమాసురసం, ఘాతంబుఁ దత్క్షణంబ ని,పా
తించుము దివ్యశస్త్రపటుఘాతములన్. భార.
ఆర. ౩. ౩౬.

౨. (వ్యాక.) నిపాతముచేయు.

నిపాతితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. పడఁద్రోయఁబడినది, కూల్పఁబడినది. ౨. చంపఁబడినది. ౩. (వ్యాక.) సూత్రమునకు వ్యతిరేకముగా నిరూపింపఁబడినది, నిపాతముగా చేయఁబడినది.

నిపానము. సం. వి. అ. న. ౧. నిశ్శేషముగా త్రాగుట. ౨. ఆహావము, పశువులు నీళ్లుత్రావుటకై నూయి మొదలగువాని చెంత తాయి మొదలగువానితో కట్టినతొట్టి. ౩. జలాశయము, నూయిలోనగునీటిపట్టు. ౪. పాలు పితుకుకుండ. (త్రి.ని.)

నిపీడన. సం. వి. ఆ. స్త్రీ=నిపీడనము.

నిపీడనము. సం. వి. అ. న. ౧. గట్టిగా పిడుచుట, పిండుట. ౨. నలఁచుట; గట్టిగా అదుముట. ౩. మిక్కిలి బాధించుట, నొప్పించుట.

నిపీడితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. పిండఁబడినది. ౨. నలపఁబడినది, గట్టిగా అదుమఁబడినది. ౩. బాధింపఁబడినది, నొప్పింపఁబడినది.

నిపీతము. సం. విణ. (అ. ఆ. అ.) త్రాగఁబడినది, పానముచేయఁబడినది.

నిపీతి. సం. వి. ఇ. స్త్రీ. పానము, త్రాగుట.

నిపుణుఁడు. సం. విణ.(అ. ఆ. అ.) ప్రవీణుఁడు, నేర్పరి.

నిప్పచ్చె=నిప్పచ్చెరము. విణ. (నిఱు + పచ్చ.) మిక్కిలి పసిమి కలది.

(ఇది వ్యతిరేకలక్షణచే శూన్యము, రిక్తము మొ. అర్థముల నిచ్చును.)

(వ్యవ.) వాఁ డెక్కడకు వెళ్లినను నిప్పచ్చరయే.

వి. నాశము. (చి. ని, శ. ర.)

నిప్పచ్చెరము=నిప్పచ్చె. వి.(నిఱు + పచ్చరము.) రిక్తత, దారిద్ర్యము.

గీ. పరఁగుఁ జేదఱికంబు నిప్పచ్చరమ్ము, నెవ్వ యొద్దడి లేమి నా నివ్వటిల్లు, రిక్తతకు నామ ధేయము ల్భక్తవరద. ఆం. భా. ౨.౨౧౦.

గీ. మెలఁతుకలమిన్న నిద్దంపుమేల్పసిండి, గలుగఱుండిన మదిలోన గాటమగుచు, నిచ్చలును హెచ్చుకలఁకనిప్పచ్చరంబు, విడుచుటెటు లింకఁ బరికింపఁ బుడమివేల్పు. నీలా.౨. ౩౬.

క. అలజడి గలారు కలుషము, గలారు నిప్పచ్చరంబు గలవారు రుజల్, గలవా రనభిజ్ఞత్వము, గలారు పురి నెందు లేరు...కవిజ. ౧. ౨౬.

విణ. శూన్యము, రిక్తము.

గీ. బోధ మల్పంబు గర్వ మభ్యున్నతంబు, శాంతి నిప్పచ్చరంబు మచ్చరము ఘనము, కూప మండూకములు పోలెఁ గొంచె మెఱిఁగి, పండితంమన్యు లైన వైతండికులకు.భీమ.౧.౧౩.

గీ. ఏమి సేయుదు నెక్కడి కేఁగువాఁడ, ధనము నిప్పచ్చరంబు విద్యయు హుళిక్కి.కాశీ. ౪. ౧౧౧. ౫. ౩౦౨.

గీ. వాఁడకునిచందమున నీఱతాఱచూపు, పాండవేయునిపైఁ జార్చి ప్రాణముండు, పలికె నిప్పచ్చరం బైనభాషణముల. హర. ౮. ౧౪. (సారహీనమైన అని భావము.)

నిప్పటి=నిప్పట్టు. వి. (√నిప్పు.) ఆకులు కప్పి నిప్పులో వేసి కాల్చెడిఱట్టు, భక్ష్యవిశేషము.

ఉ. ఎండలఁ జుట్టుముట్టుకొని యేర్చుచు భూరిభుజాసిదీధితుల్, మండఁగ భానుమండలము మాఁడిననిప్పటిపోలె నుండ నుద్దండహాలాహాలార్చులుగదా జగదాహుతి కప్పళించునట్లొండొరు మీఱుచుఙ్ వెలిఁగి రుగ్రపలాశిపదాతు లెల్లెడన్. రామా. ౭. ౬౩.

గీ. రొట్టె నీరొట్టు నిప్పటి యట్టు దోసె, యిడ్డెన యనంగ నిటు కొన్ని యొసఁగుచుండు, భక్ష్యభేదాహ్వయంబులు పార్వతీశ. ఆం. భా. ౨. ౨౫౬.

నిప్పట్టు=నిప్పటి. (√నిప్పు.)

వ...ఉండ్రంబులు కుడుములు దోసెలు నిప్పట్లు రొట్టెలు వడ లతిరసంబులు సప్పంబులు వెన్నప్పంబులు...ప్రబంధ. ౧౧౨.

నిప్పస్తు. వి. (నిఱు + పస్తు.) పూర్ణ మగు ఉపవాసము; ఉపవాసము.

క. తినఁగఁ గలదిక్కు లన్నియుఁ, దిరిగితి మిఁక నేమి యలసితిమి మాపల్కు, త్తరు వాహా యాహారము, దొరకదు నిప్పస్తు లుండుదుమె నిమ్రోలన్. వేం. పంచ. ౧.౪౯౫.

సీ. పస్తిల్లి నుంకు నిప్పస్తు నిట్రనఁగను నుపవాససఁజ్ఞయై యొప్పుచుండు. ఆం. భా. ౨. ౧౮౫.

నిప్పు=నిప్పుక. వి. (క. నిప్, నిప్పురి. త. నెఱుప్పు.) అగ్ని; అంగారము.

క. అనవుడు జనపతి యుడుగం, బనిచిన నేమాయె దోసమా నిప్పునినం, తనె నోరు పొక్కుదుగదా, యనిపి యటుం దెలిసి చూత మని [illegible]. సారంగ. ౨. ౨౬౧.

సీ. నిప్పింగలము మల్లె నిప్పుక వైరాలు వైరవు లనఁగ నంగార మొప్పు. ఆం. భా. ౨. ౨౪౨.

క. అప్పుడు వేగవుఁజారులు, సెప్పిన నంతయు నెఱింగి సింధువిభుఁడు దన్, గప్పెడు నెవ్వగ నెల్లున, నిప్పులఁ బడినట్లు కాలు నిలువఁగ లేమిన్. భార. ద్రో. ౨. ౨౭౬.

బ. అగ్నికణములు, స్ఫులింగములు.

క. అప్పుడు క్రోధము గన్నుల, నిప్పులు రాల్పంగ ...భార. భీష్మ. ౩. ౩౫౦.

మ. అనినం గన్నుల నిప్పు లుప్పతిల...భా. రా. ఆర. ౧. ౨౪౮. కాశీ. ౬. ౨౨౮.

నిప్పు(న)ఁ జెదలంటు = మంచిదానికి చెడుగుణములు కలుగు.

క. దెప్పర మప్పురుషాగ్రణి, కెప్పాటను గలుగనేర దెందును నోహో, నిప్పుఁ జెద లంటునేర్చునె, తప్పుఁ దలఁచి తీవి తేల దలఁకెద వకటా. భా. రా. ఆర. ౨. ౮౧.

క. అది యట్లు కాదె నిప్పునఁ, జెదలంటునె దేవదేవు శ్రీరమణీశున్, మది నునిచినను త్తమమునిఁ, బొదవునె యాపదలు సూర్యుఁ బొందునె తమముల్. నృసిం. ౪. ౩౨.

నిప్పాడిఁగట్టుట = స్వయముగా కీడు తెచ్చికొనుట.

ఉ. అప్పులపోతుఁ జిచ్చయినయట్టిగృహంబున నున్నవాఁడు దాఁ, జెప్పఁగ దుర్విషాన్నము భుజించునతండును గాంచుపాట్లఁ గన్, దప్పవు నువ్వె నీవు నహితంబిటు లెవ్వరు చెప్పి రేమొకో, నిప్పాడిఁగట్టితే విడువనేరవె యింతటు నైన నావుడున్. రామా. ౬. ౨౩౬.

నివుఱుగవిసిననిప్పు = నిగురుకప్పిననిప్పు.

గీ. వికృతవేషావృతంబులై వెలయ కితఁడు, నివుఱు గవిసిన మెఱయనినిప్పుఁ బోలె. భార. విరా. ౪. ౭౫.

సా: నిప్పుద్రొక్కుకోఁతిచందము.

గీ. లీలఁ బవళించు దిగ్గన లేచి పోవు, నిలుచు చోటును నిలువక నిప్పుద్రొక్కు, కోఁతిచందానఁ జతురాఖ్యుఁడందు దిరుగు, వెలఁది పైమోహ మెద హత్తు వెట్టి యెత్తి. హంస. ౩. ౧౫౫.

జ: నిప్పటి, నిప్పట్టు, నిప్పుఁదిండి, నిప్పుక, నిప్పువన్నెగుత్తులకానుగు.

నిప్పుఁదిండి. వి. (నిప్పు + తిండి.) చకోరము. (చి. ని. పక్షివిశేషము అని శ. ర.)

నిప్పుక = నిప్పు. వి. (నిప్పు + ఉక.) అగ్ని; అంగారము.

ద్వి. ఎఱుఁగ రా దీతని నెసఁగు తేజంబు, మఱుపడ్డనిప్పుకమాడ్కి నున్నాఁడు. ద్వి. హరిశ్చ. ఉ. ౧౩౮ పా. ౩౩౪ పం.

క. అకటా బెడిదపువలపుల, నెకలం బడి వ్రేఁగుదానిఁ జేపట్టఁగ నొల్లక యిటువలె నెంతురె నిప్పుకలపయి న్నేయి చల్లుపోలిక మీఱన్. నీలా. ౨. ౧౧౨.

సీ. నిప్పింగలము మల్లె నిప్పుక వైరాలు వైరవు లనఁగ నంగార మొప్పు. ఆం. భా. ౨. ౨౪౨.

చ. ...ఎవ్వఁడో మకుటము దన్ని నాశిరముమానికముం గొనిపోయె నంచు నిప్పుకలఁ బొరల్చినట్లు మది పొక్కెడు నెక్కుడుభంగపాటునన్. ఉ. హరి. ౫. ౨౭౮. నీలా. ౨. ౧౧౨.

బ. అగ్నికణములు, స్ఫులింగములు.

గీ. గగనరంగస్థలంబున మిగులఁ బ్రౌఢి, మమునఁ గాలిక నీలికోలము నటింపఁ, బోరి మొగంబున రాలునిప్పుక లనంగ, గుంపులై రాలె మహి నింద్రగోపతతులు. ఆము. ౪. ౯౭.

నిప్పువన్నెగుత్తులకానుగు. వి. (√నిప్పు.) అంగారవల్లరి, ఒకజాతికానుగు. (శ. ర.)

[illegible] వి. (చదువుటలో) అతిత్వర.

http://sanskritdocuments.org/

సీ. నిడుసునఁ జెట్టక నిష్ఫోటమునఁ బోక తరు
వాయి తప్పక తడవికొనక. సకల. స. ౩౫
పా. ౩౦౭.

నిఫలం. సం. వి. ఆ. స్త్రీ - ఫలములు లేనిది- జ్యోతిష్మతి, మానేరు†.

నిబంధ. సం. విణ. (ఋ. త్రీ. ఋ.)- నిబంధించువాఁడు - ౧. గ్రంథము రచించువాఁడు, గ్రంథకర్త. ౨. కట్టువాఁడు, బంధించువాఁడు.

నిబంధకుఁడు. సం. విణ.(అ.ధి.కా.అ.)=నిబంధ.

నిబంధనము. సం. విణ. (అ. ఈ. అ.) బంధించుటకు సాధన మైనది. వి. అ. న - ౧. బంధించుట,కట్టుట; గృహకూపాదులు నిర్మించుట. ౨. కట్టు. ౩. అడ్డగించుట, ప్రతిబంధించుట. ౪. సంకెల. ౫. ఊఁత, ప్రాపు. ౬. స్థానము.

శ్లో...సహజవిలాసనిబంధనమ్ శరీరమ్. మాల
తీ. ౨. ౬.

౭. ఏర్పాటు. ౮. హేతువు. ౯. గ్రంథము. ౧౦. రచన, కూర్పు. ౧౧. సంబంధము.

శ్లో. న వినా పార్థివో భృత్యైః న భృత్యాః
పార్థివం వినా, తేషాం చ వ్యవహారోఽయం
పరస్పరనిబంధనః. సం. పంచ. ౧. ౮౭.

౧౨. వర్షాశనము, శాశ్వతపారితోషికము.(మాన్యము లోనగునది.) ౧౩. ఉపనాహము, వీణాదులతంతులు చుట్టెడుబిరడ. ౧౪. వ్యాఖ్యానము, వివరణగ్రంథము.

నిబంధని. సం. వి. ఈ. స్త్రీ. సంకెల; గొలుసు లోనగుబంధించుసాధనము.

నిబంధము. సం. వి. అ. పుం. ౧. కట్టు. ౨.బంధించుట,కట్టుట; గృహకూపాదులు నిర్మించుట. ౩. (గ్రంథమును) రచించుట. ౪. కృతి, గ్రంథము. ౫. మూత్రబంధము, నీరుకట్టు. ౬. అడ్డగించుట, ప్రతిబంధము. ౭. సంకెల. ౮. ఏర్పాటు, నిర్ణయము. ౯. ఆధారము, ఆశ్రయము. ౧౦. హేతువు, కారణము. ౧౧. మలబంధనకరము, నింబము, వేము†.

నిబంధి. సం. విణ. (న్. నీ. న్.) ౧. బంధించునది, కట్టునది. ౨. సంబంధించునది. ౩. మూలమైనది, కలిగించునది. ౪. నిబంధము కలది.

నిబంధించు. సం. స. క్రి. ౧. బంధించు. ౨. అడ్డగించు. (శ. ర.)

నిబద్ది=నిబ్బద్ది. విణ. (క. త. నిబద్ధి.) సత్యము, నిజము.

గీ. కామసఖుఁ డైనధర్ముండు గలయ మాట్లాడె
వైరాగ్యముఖ్యులతోడ నిది నిబద్ది తప్పదు
దేవరపాద మాన. ప్రబోధ. ౨. ౫౩.

ఉ. పోరుడుపంగ నేఁ బలుకుబూటక మెల్ల
నిబద్దిఁ జేసి యేదారిని బోయెనో... చెన్న.
౩. ౧౭౦. (నిబద్ధి అని ముద్రి.)

ఉ. వేయనుఁ దమ్ముఁడా యను గృహంబున కేఁ
టికి రా వయో సనున్, బాయఁగఁ బాడి
యే యను నిబద్దిగ నమ్మితి నీదుప్రాపు నే, నే
యెడ కేఁగుదాన...అనున్. సానందో. ౫.
౮౮పా. భా. ౪. ౬౪.

జ : నిబద్దించు, నిబద్దిలించు.

నిబద్దించు=నిబద్దిలించు. స. క్రి. (√నిబద్ది.) నిజపఱచు.

క. ముద్దిచ్చును గోపాలుఁడు, వద్దను నడయా
డుచున్నవార్తను విన్నన్, గద్దించును లే
దన్న నిబద్దించును జూడకున్నఁ బరితాపిం
చున్. రాధామాధవసంవాదము. ౧. ౨౫.
(శ.ర. పా. 'లేదన్నను బద్దించును' ముద్రి.)

నిబద్దిలించు=నిబద్దించు. (√నిబద్ది.) (నిజపఱచు.)

మ. నగరం బెల్ల నెఱింగి గొల్లు మనఁగా నా
నాఁటికిన్ సాటివార్యు గణింపం దలవంపు
లై స్వజను లేప్రొద్దుం గృశింపంగఁ బొం,
[illegible] నిబద్దిలించు జవభద్రుం డాగ్ర

http://telugutthesis.com

పాం బందుచోన్. ఉ. హరిశ్చ. ౪. ౫౧.
(శ.ర.పా. 'సుద్ది నిబుద్దిలించు' ముద్రి.పా.)

నిబద్ధము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. బంధింపఁబడినది, కట్టఁబడినది. ౨. అడ్డగింపఁబడినది. ౩. రచింపఁబడినది, కూర్పఁబడినది. (గ్రంథము.) ౪. ఖచితము, చెక్కఁబడినది; తాపఁబడినది. ౫. సంబంధించినది.

నిబర్హణము. సం. విణ. (అ. ఆ. అ.) చంపునది.
వి. అ. న. వధము, చంపుట.

నిబర్హితము. సం. విణ. (అ. ఆ. అ.) చంపఁబడినది.

నిబిడము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. సాంద్రము, దట్టము. ౨. దృఢము, గట్టిది.

నిబిడీకరించు. సం. అ. క్రి. దట్టముగా చేయు, దృఢముగా చేయు. (శ. ర.)

నిబిడీకృతము. సం. విణ. (అ. ఆ. అ.) నిబిడముగా చేయఁబడినది.

నిబిరీసము. సం. విణ=నిబిడము.

నిబోధకుఁడు. సం. విణ. (అ. ధి కా. అ.) ౧. గ్రహించువాఁడు. ౨. బోధించువాఁడు.

నిబోధనము. సం. వి. అ. న. ౧. గ్రహించుట, తెలియుట. ౨. తెలుపుట, బోధించుట.

నిబోధము. సం. వి. అ. పుం=నిబోధనము.

నిబ్బడుగు. వి. పాలకీబెస్తలు మిట్ట పల్లము మొ. తెలుపుట కుపయోగించు హెచ్చరికపదము.
వ...బెస్తలు సీస్తుగా మోచి నిబ్బడుగు...నిబ్బరము...అన విని... ప్రబంధ. ౬౦౫.

నిబ్బద్ది=నిబద్ది.
సీ...సత్యంబు దనరు నిజము నిబ్బద్ది నిక్కము
నిక్కువ మన. వేంక. మాన. ౬౪.
సీ...నిబ్బద్ది నిక్కము నిలువరంబు, నిజము ని
క్కువ మన నెగడు సత [illegible]
ని. మాన. ౫౧.

నిబ్బరము=నిబ్బరికము. విణ. (సం. నిర్భరమ్. ప్రా. నిబ్బరం. క. నిబ్బర.)
౧. అధికము, గాటము.
ఉ. అంటినఁ గందు మేనుఁ బస నారెకుజవ్వన
ముక్ రసంబు పెన్నిటులఁ గూర్చు కామ
ముసు నిబ్బర మైనమదంబు నై మనం, బొం
టికిఁ బోక భర్తృరతి కువ్విళులూర...
హరి. ఉ. ౮. ౭౧.
వ. శంకాలతావితానం బనేకనలావలంబి యగు
చుం బ్రబ్బినం గడు నిబ్బరం బగు విభ్రమంబు
న నావిదర్భసుతా సుభ్రూలలామంబు నెమ్మ
నంబున నిట్లని వితర్కించు. నైష. ౫. ౧౮౮.
౨. దృఢము; నిశితము.
గీ. నిబ్బరఁపుఁగబ్బిగుబ్బలయుబ్బుకతన, నోర
గాఁ బాణికంజంబు లూఁది మ్రొక్కెఁ వను.
౨. ౭౫.
క. హరి చూచి వెఱఁగువడ నప్పురువప్రహార
ణము వచ్చి పక్షీంద్రుని నిబ్బరముగఁ దాఁ
కిన వడఁకెం, బొరి నాతఁడు వజ్రనిపాతభూ
ధరము క్రియన్. హరి. పూ. ౪. ౧౮౦.
గీ...అయ్యవనిపతియు, డెబ్బదేను దొమ్మిదియు
ను నిబ్బరంపుతుమ్ము లతనిపైఁ బరఁగించె
నలుక మిగుల. హరి. ఉ. ౨. ౩౩.
౩. దిట్టరి, సాహసి.
క. నిబ్బరపుబాలహంతయు, గొబ్బునఁ దేజంబు
మణియుఁ గోల్పడి నతుఁడై, ప్రబ్బిసవగచే
విప్రుఁడు, సిబ్బితితో నొడలిగబ్బు సెడి వ
డిఁ జనియెన్. భాగ. ౧. ౧౮౩.
౪. సాంద్రము, దట్టము.
వ...మబ్బుకొను కయసు కుబ్బల నిబ్బరంబుగ ని
వుడుతివుటలం బెచ్చు పెరుఁగు మచ్చరంబుల
నొక రొకరి మెచ్చక పచ్చవిలుతుండు వి
[illegible] దనకైదువులు ముప్పదిరెంటం

https://sanskritcentral.com/

http://telugutheses.com

డోడునూపె నన... యువతీయువజనంబులును... పారి. ౨. ౫౨.

౫. యథార్థము,నిశ్చయము.

క. ఈకన్నియకుం దగునొక,రాకొమరుని నరసి నిబ్బరంబుగ నిపుడే, మా కెఱిఁగింపుము... నీలా. ౧. ౯౦.

ద్వి. గొబ్బూరిలోపల నిబ్బరంబుగను, బిబ్బబాచయగారిపృథుమహత్త్వంబు, వర్ణింప శివునకు వశము గాదనిన. బస. పు. ౭. ౨౧౩ పా. ౧౪౧ పం.

వి. ౧. అశ్వగతివిశేషము.

చ. పతి యలతేజి నెక్కి నరపాలురు గొల్వ హయాధిరోహపాం,డితి సరిదాఁట్లు జోడనలు నిబ్బరముల్ రవగాలు వేడెముల్, జతురతఁ జూపి... చంద్రా. ౨. ౭౦.

క. జోడనలు నిబ్బరంబులు, వేడెంబులు మెఱయ రాజు వేడుకతోడన్, గోడా దుమికింపఁగ జత,గూడిరి దొర లెల్ల భటులగుమి గొనుకొనియెన్. ఉ. రా. ౭. ౩౯౯. దశా. ౨. ౬౦.

౨. అతిశయము, ఆధిక్యము.

గీ. ... మిక్కిలి మిక్కుటం బగ్గలంబు, బెట్టు నిబ్బరము దిటము బిట్టు గాటు, మనఁగఁ నతిశయ మగును... ఆం. భా. ౧. ౬౬.

చ. కురులసిరుల్ మెఱుంగుఁజనుగుబ్బలనిబ్బరముల్ మొగంబువి,స్ఫురణము లింద్రనీలమణిభూధరశృంగకురంగలాంఛనా, దరవశదృష్టిఁ జూచెదవు తాపసవంశవతంస తజ్జ్ఞరా,భరమున వచ్చు తెల్వుఁ బడుపాటు వశీవలనంబు నుండఁగన్. పాండు. ౫. ౨౨౬. (ఇట ఔన్నత్యము అని భావము.)

౩. బెత్తలు సవారి పోయునపుడు మిట్ట పల్లము మొ. సూచించు హెచ్చరికపదము.

వ... బెత్తలు సిస్తుగా మోచి నిబ్బ[illegible] రము...అన విని... ప్రబంధ. ౬౦౫.

౪. ఋజుత, సూటి.

ఉ. బిట్టుగఁ గేక వేసి వినఁ బిల్చిన వెండి గరంగి ముద్దయై,నట్టిఱెక్కలున్ ముడిచి యబ్బురపుంబలునిబ్బరంబుగన్. గీ...పారావతంబు, రాఁదొడఁగె...సారంగ. ౧. ౧౨౬, ౧౨౭.

౫. దిట్టతనము, ధైర్యము.

క. ఆమాట విని తలారు లి,దే మని గద్దింప నామృగేక్షణ రాదగా,నామగఁ డితఁ డని యయ్యభి,రాముని వెసఁ జూపి నిబ్బరంబునఁ బలికెన్. శుక. ౩. ౫౮౫.

౬. తదేకాగ్రత.

క. అబ్బావికిఁ జేయేతం,బుబ్బుచుఁ దంబలి యొనర్చి యుత్సాహంబుల్, గుబ్బతిలఁ గొన్నిచెట్లకు, నిబ్బరమున జలము లెత్తి నిస్త్రాణుండై. హంస. ౧. ౧౮౬.

౭. పారవశ్యము.

చ. ఒకమతి విష్ణుభక్తి గలయుత్తములం గొనియాడు మెచ్చు వే,ఱొకమతి విష్ణునిం గొలువ నొల్లనిమూఢులఁ జూచి నవ్వు నొం,డొకమతి విష్ణుభక్తి మది నుబ్బిన నిబ్బరమందుచుండు నా,ప్రకటగుణాభిరాముఁ డగుభాగవతోత్తముఁ డాత్మఁ జొక్కుచున్. వి. పు. ౨. ౩౦౦.

జః నిబ్బరించు, నిబ్బరిక, నిబ్బరికించు.

నిబ్బరించు. అ. క్రి. (√నిబ్బరము.) ౧. అతిశయించు.

ఉ. గుప్పున నప్పు డప్పడఁతిగుబ్బలు మించె గగుర్పకూర్పునన్, గుప్పెలతోడిజక్కవల కుం బ్రతియై నరిగంచుకూరుపుం, గుప్పన పుంగులాయపుఁ దగుల్ విడనాడి ముఖాంబుజంబునన్, గప్పున వ్రాలఁగాఁ దివురు కై

http://telugutthesis.com

వడి నుబ్బున నిబ్బరింపుచున్. చంద్రా. ౬. ౧౪౨.

౨. నిదానించు. (శ. ర.)

నిబ్బరికము=నిబ్బరము. వి. ౧. ఋజుత్వము; సూటి.

క... నిబ్బరిక నుబ్బి గొబ్బుఁ గుబ్బటిల్లు గబ్బిగు
బ్బల...నిరం. ౩. ౬౧. (చి. ని. పా.)

గీ. నిబ్బరిక మేది యను మేదినీవరేణ్య, నీ వర
ణ్యమునకు వేఁటపోవఁ బ్రొద్దు, గడపలే కెందుఁ
జేతఁ జిల్కఁ గొని దాని,చేత గొంతయు
బుసుపోయి చెలఁగునంత. సారంగ. ౨. ౨౧౬.

౨. కారుణ్యము, దయ.

సీ. ... అక్కటికం బన నక్కస మన, నిబ్బరి
క మనఁ గనికరం బనంగను గారుణ్యసంజ్ఞ
యై మీఱుచుండు. ఆం. భా. ౧. ౧౩౧.

నిబ్బరికించు. అ. క్రి. (√నిబ్బరము.) ౧. కరుణించు. (శ.ర.) ౨. ఆలోచించు, నిదానించు.

ఉ. వెన్నలు పాలు దొంగిలవొ వ్రేఁతలచీరలు
మ్రుచ్చిలింపవో, నిన్నునె నమ్మి యున్నయెడ
నిబ్బరికింపక చోరవృత్తి న్నాకన్నియుఁ దె
చ్చు టింతయును గాని విధం బని కాక దూ
ఱుటల్. పరమ. ౪. ౧౧౧.

౩. ఉప్పొంగు.

వ... అగ్గుబ్బలిసోయగంపుటుబ్బునకు మై నిబ్బ
రికింప నబ్బురపడి యబ్బలియుండు తనలోన.
యయా. ౨. ౪౦.

నిభము. సం. విణ. (అ. ఆ. అ. ఇది తఱుచు సమాసాంతములందే కానవచ్చుచున్నది.) ౧. సదృశము; సమానము. ౨. మిక్కిలి భాసిల్లునది. వి. అ. పుం. న. ౧. ప్రకాశము. ౨. నెపము, వ్యాజము. (శ. ర.)

నిభాలనము. సం. వి. అ. న. చూచుట, దర్శనము; చూపు.

నిభూతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. (భయముచే) కొయ్యవాఱినది, మ్రాన్పడినది. ౨. అతీతము, కడచినది.

నిభృతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నిశ్చలము, కదలనిది, స్థిరము. ౨. పూర్ణము. (ఉదా: చింతానిభృతుఁడు.) ౩. గుప్తము, కనఁబడనిది. ౪. గూఢము, స్పష్టము కానిది. ౫. రహస్యమైనది, ఏకాంతమైనది. ౬. వినీతము, అడఁకువ కలది. వి. అ. న. వినయము, అడఁకువ.

నిభృతాత్ముఁడు. సం. విణ. (న్. ఆ. న్. న్.) స్థిరచిత్తుఁడు, దృఢచిత్తుఁడు.

నిమంత్రకుఁడు. సం. విణ. (అ. త్రికా. అ.) నిమంత్రించువాఁడు, నిమంత్రణము చేయువాఁడు.

నిమంత్రణము. సం. వి. అ. న. ౧. యజ్ఞాదులకు పిలుచుట. ౨. ఆవశ్యకమైన శ్రాద్ధభోజనాదులకు దౌహిత్రాదులను పిలుచుట. ౩. వ్యవహారనిర్ణయార్థము రాజు వాదిప్రతివాదిసాక్షులనుపిలుచుట. (దేనిని చేయనియెడల ప్రత్యవాయము గలుగునో అది నిమంత్రణము. అట్లు ప్రత్యవాయము కలుగనిది ఆమంత్రణము.)

నిమంత్రణీయుఁడు. సం= నిమంత్ర్యుఁడు.

నిమంత్రయత్. సం. (శత్రు.) నిమంత్రించుచున్న.

నిమంత్రయమాణము. సం. విణ. (అ. ఆ. అ.) నిమంత్రించుచున్నది.

నిమంత్రయితవ్యుఁడు. సం= నిమంత్ర్యుఁడు.

నిమంత్రించు. సం. స. క్రి. ౧. ఆవశ్యకమైన శ్రాద్ధభోజనాదులందు తగువారిని పిలుచు. ౨. రాజు వ్యవహారనిర్ణయార్థము పిలుచు. ౩. (యజ్ఞాదులకు) పిలుచు, ఆహ్వానముచేయు.

నిమంత్రిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) నిమంత్రించువాఁడు.

నిమంత్రితుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) నిమంత్రింపఁబడినవాఁడు.

నిమంత్ర్యమాణము. సం. విణ. (అ. ఆ. అ.) నిమంత్రింపఁబడుచున్నది.

నిమంత్ర్యుఁడు. సం. విణ.(అ.ఆ.అ.) నిమంత్రింపఁదగినవాఁడు,నిమంత్రణముచేయఁదగినవాఁడు.

నిమగ్నుఁడు. సం. విణ. (అ.ఆ.అ.) ౧.(జలాదులందును చింతాదులందును) మునిఁగినవాఁడు. ౨. లీనుఁడు, అణఁగినవాఁడు.

నిమజ్జకుఁడు. సం. విణ. (అ. జ్జికా.అ.)మునుఁగువాఁడు.(నిమజ్జనీయము మొ. మజ్జనీయము మొ. వానివలె గ్రహించునది.)

నిమజ్జథువు. సం. వి. ఉ. పుం. ౧. నిమజ్జనము, మునుఁగుట, మునుక. ౨.శయనించుట,శయనము.

శ్లో. తల్పే కాంతాంతరైస్సార్థం మన్యేహం ధి
జ్ఙ్నిమజ్జథుం. భట్టి. ౫. ౨౦.

నిమజ్జనము. సం. వి. అ. న. ౧. (జలాదులందు దుఃఖాదులందు) మునుఁగుట. ౨. లీనమగుట, అణఁగుట.

నిమటాయి. వి. ఒకానొకతీఁగ. (శ. ర.)

నిమయము. సం. వి. అ. పుం. వినిమయము, ఒక ద్రవ్యమునిచ్చి దానికిబదులు మఱియొకద్రవ్యము పుచ్చుకొనుట.

నిమవఁడు. వి. అశ్వవిశేషము.

క. ఒనరించిననీలని నడ,గని బొల్లనిఁ గత్తలానిఁ
గైరని సారం,గని జారని జన్నని నిమ,వని
మొదలుగఁ దెచ్చి నిలిపె వాహుఁ డెదు
రన్. ద్వా. ౩. ౧౪౧.

నిమానము. సం. వి. అ. న. ౧.మానము,కొలత. ౨. వెల, మూల్యము.

నిమి. సం. వి. ఇ. పుం. ఇక్ష్వాకువంశపురాజులలో నొకఁడు. (వసిష్ఠశాపమున దేహశూన్యుఁడగునితఁడు దేవతలవలన సర్వదేహులనేత్రములయందు వాయురూపమున సంచరింప వరము పొంది నిమేషరూపమున నుండె ననియు దాననే ఱెప్పపాటునకు నిమేష మను పేరు వచ్చె ననియు పురాణప్రసిద్ధి.

శ్లో. నిత్యోత్సవం నతతృపుః దృశిభిః పిబం
త్యో,నార్యో నరాశ్చ ముదితాః కుపితా ని
మేశ్చ. సం. భాగ. ౯. ౨౪. ౬౪.)

నిమితకాఁడు. విణ. (√నిమితము.) నియమితుఁడు, ఉద్యోగి, సేవకుఁడు.

(క) బాణశాలవలన జీవించువాఁడు.

గీ. మందుపట్టడపేరు చెన్నొందు బాణ,శాల
యనఁగను దజ్జీవిజనము వెలయు, నిమితకాండ్ర
నఁగా సుగంధికబరీశ. ఆం.భా. ౨. ౨౫.

(చ) యోధుఁడు.

మ. అనినన్ మంత్రులు నాప్తులున్ దొరలు దే
వా ప్రోఁకుఁడన్ రాలఁ దే,గనె యెంతే నల
వద్దయానిమితకాండ్రన్ భానుపుత్రాదులన్,
వినుమీ చంపక పట్టి తెచ్చి దినమున్ నీ
యింటికామాటుప్రం,బనిక్షన్ జొచ్చెద మన్న
దాఁక నిదె చేసన్ వ్రేతు మత్యుద్ధతిన్.
రామా. ౭. ౧౭౫.

(ట) మోఁతకాఁడు.

క...ప్రాయందలమున్, స్థానికుఁ డొసంగి పను
పం,గా నానతిఁ బడిననిమితకాండ్రు గహిం
పన్. అము. ౨. ౯౫.

నిమితము. వి. (సం. నియమితః. ప్రా. నిఅమిత.) నియమనము. (శ. ర.)

జః నిమితకాఁడు.

నిమితము. సం. విణ. (అ.ఆ. అ.) సమదీర్ఘవిస్తారపరిమాణము కలది, చదరమైనది, నిఘము.

నిమిత్తకారణము. సం.వి.అ.న.కారణవిశేషము. (సమవాయి, అసమవాయి, నిమిత్తము అని కారణము త్రివిధము - ఘటాదులకు ఘటస్వరూపముగా మాఱుమృత్తికాదికము సమవాయికారణము. ఇదే ఉపాదానకారణము. కపాలద్వయసంయోగాదికము అసమవాయికారణము. కులాలచక్రదండసలిలసూత్రాదికము నిమిత్తకారణము)

నిమిత్తకృత్తు. సం. వి. త్. పుం. - శకునమును (ధ్వనిచే) సూచించునది-కాకి.

నిమిత్తము. సం. వి. అ. న. ౧. కారణము, హేతువు. ౨. కారణభేదము. (చూ. నిమిత్తకారణము.) ౩. నామమాత్రకారణము, పేరునకు మాత్రము కారణము.

శ్లో. మయైవైతే నిహతాః పూర్వమేవ, నిమిత్త
మాత్రం భవ సవ్యసాచిన్. గీత. ౧౧. ౩౪.

౪. చిహ్నము, గుఱుతు. ౫. గుఱి, లక్ష్యము, శరవ్యము.

శ్లో. నిమిత్తాదపరాద్ధేషోర్ధానుష్కస్యేవ వల్గి
తమ్. శిశు. ౨. ౨౭.

౬. (శుభాశుభసూచకము) శకునము. ౭. ఉద్దేశము. ౮. చెవులయందు చేయుచుంబనము.

సీ. చెవుల నిమిత్తంబు చెక్కుల స్ఫుటితంబు
నధరోష్ఠమున భ్రాంతము...హంస. ౫. ౧౪౮.

నిమిత్తవిదుఁడు. సం. విణ. (ద్) ౧. కారణము తెలిసినవాఁడు. ౨. శుభాశుభశకునముల నెఱిఁగినవాఁడు. వి. ద్. అ. పుం. జోస్యుఁడు.

నిమిత్తి. సం. విణ. (న్. నీ. న్.) నిమిత్తము కలది.

నిమిషము. సం. వి. అ. పుం. ౧. ఱెప్పవేయుట, ఱెప్పపాటు. ౨. ఱెప్పవేయునంతకాలము. ౩. (పువ్వులు) ముకుళించుట, ముకుళనము. ౪. రోగభేదము.

నిమిషాంతరము. సం. వి. అ. న. నిమిషమంత వ్యవధానము, ఱెప్పపాటంతకాలవ్యవధి.

నిమీల. సం. వి. ఆ. స్త్రీ. ౧. కనుమూయుట. ౨. కనుగీటుట. ౩. నిద్ర; కునికిపాటు, ౪. కపటము, వ్యాజము. (వాచ.)

నిమీలకము. సం. విణ. (అ. లికా. అ.) ౧. మూయునది. ౨. ముకుళించునది.

నిమీలత్. సం. శత్రు. ౧. మూయుచున్న. ౨. ముకుళించుచున్న, ముడుఁగుచున్న.

నిమీలనము. సం. వి. అ. న. ౧. కనుమూయుట; ఱెప్పవేయుట. ౨. మరణము. ౩. (జ్యోతి.) పూర్ణగ్రహణము. ౪. (పుష్పాదులు) ముకుళించుట, మొగుడుట. ౫. మఱుఁగుపడుట.

నిమీలనీయము. సం=నిమీలితవ్యము.

నిమీలిక. సం=నిమీల.

నిమీలిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ.)=నిమీలకము.

నిమీలితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. మూయఁబడినది. (కన్ను.) ౨. ఆవృతము, కప్పఁబడినది.

శ్లో. అపథే పద మర్పయంతి హి శ్రుతవంతోఽపి
రజోనిమీలితాః. సం. రఘు. ౯. ౭౪.

౩. ముకుళితము, ముకుళించినది, మొగిడినది. (పుష్పాది.) ౪. మఱుఁగుపడినది; అస్తమించినది.

నిమీలితవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) మూసికొనఁదగినది. (కన్ను.) ౨. ఆవరింపఁదగినది.

నిమీల్యమానము. సం. విణ. (అ. ఆ. అ.) మూయఁబడుచున్నది. (కన్ను.) ౨. ఆవరింపఁబడుచున్నది.

నిమీల్యము. సం=నిమీలితవ్యము.

నిముకళ్లా. వి. (నిమురు+కళము.) ౧. కైలు చేసిన కళ్లమునందలి యడుగుధాన్యము. (శ. ర.) ౨. కొఱఁత. (శ. ర. చి. ని.)

నిముకు. స. క్రి. కుడుచు, పానముచేయు.

ద్వి. అంతంత డగ్గఱి యాపారసతులు, గమి
గూడి చూచి యక్కటు దాచి చన్ను నిముక

కేరని చిన్ని నెత్తురుఁ గందు. ద్వి.పారిశ్చ.ఉ. ౨౬౪౪.

నిమురు=నివురు. స. క్రి. ౧. వాత్సల్యముచే చేతితో రాచు; సవరించుకొను; స్పృశించు, తాఁకు.

చ. ...అతి ప్రమదరసైకమగ్నమతిఁ బాణితలంబున నక్కుమారునై, నిమిరి శిరంబు మూర్కొని మునిప్రభుఁ డక్కునఁ జేర్చి యిట్లనున్. రామా. ౪. ౫౧.

వ. ...భక్తవత్సలుం డైనహరి దనకరంబున నతని మేను నిమిరి మేఘగంభీరభాషణంబుల ని ట్లనియె. భాగ. ౧౦. ఉ. ౬౯.

క. దనుజేంద్రుఁ డాతలోదరిఁ, గనుఁగొని చోళ్లెంబు నిమురు...ఉ. హరి. ౧. ౫౯.

చ. కనఁ దిలకంబుఁ గేసరము గల్లమియన్ రహిఁ బాడఁ ద్రెంకనంబు నిముర మావి నవ్వ సురపొన్న...పారి. ౪. ౯.

౨. ఆవరించు, అలము. (చూ. నిమురుకొను.)

జః నిముకిశా, నిమురుకొను.

నిమురుకొను. స. క్రి. (√నిమురు) సవరించుకొను, తడవుకొను; ఆవరించు, అలముకొను.

గీ. కుతిక మోవఁగ నెత్తురుల్ గ్రోలి కడుపు, నిమిరికొంచు నగస్త్యమంత్రములు నొడివి. దశా. ౨. ౪౩౫. ఆం. భా. ౩. ౧౩౩.

క. కని గుండె నిమిరికొనుచును, ననురాగముతోడ నంతనంతఁ దనకుటుంబిని నిది యేమి కకట మిట్లనయంబును విషమవృత్తమైనది యిచటన్. హరి. పూ. ౫. ౧౯౨. (దిట్టపఱచుకొను. అని భావము.)

గీ. హిమముచే నంబరం బెల్ల నిమురుకొనఁగ, నుష్ణకరుఁడును గరము లొయ్యొయ్య పాఁచి, తాను ననలాంశ ధరియింపఁ బూనె ననఁగ, తెంతయును వచ్చె నిక హేమంతఋతువు. శ్రీరం. ౨. ౨౪౧. (హిమముచే వ్యాప్తము కాఁగా అని భావము.)

నిముసము. వి. (సం. నిమిషః. ప్రా. నిమిస, నిముస.) ౧. ఱెప్పపాటు. (ఱెప్పవేయుట. శ. ర.) ౨. ఱెప్పపాటుకాలము; అల్పకాలము, కొంచెము సేపు.

సీ. నను నిముసంబు గానక యున్న నా కెల్ల నరయుచు మజ్జనకుఁ డెం తడలు నొక్కొ. వసుచ. ౨. ౧౩.

ఉ. ...నీ, చక్కఁదనంబుఁ గన్న నిముసం బయినన్నిలు పోప శక్యమే, యక్కునఁ జేర్పకంచు...విజ. వి. ౧. ౧౦౪.

నిమేయము. సం. విణ. (అ. ఆ. అ.) మార్చుకొనఁదగినది, పరివర్తనీయము. (పదార్థాది.) వి. అ. పుం. వినిమయము, వస్తువులమాఱుపు.

నిమేషకృత్తు. సం. విణ. (త్) ఱెప్పపాటు కలిగించునది, వి. త్. స్త్రీ. విద్యుత్తు, మెఱపు.

నిమేషము. సం=నిమిషము. (చూ. నిమి.)

నిమేషరుక్కు. సం. వి. చ్. పుం. - నిమిషకాలము కాంతి గలది- మిణుఁగుఱుఁబుర్వు.

నిమేషిణి. సం. వి. ఈ. స్త్రీ. ఱెప్పవేయుటకు సాధనమైనయొకానొకనరము.

నిమ్నగ. సం. వి. ఆ. స్త్రీ-పల్లమునకు పాఱునది-నది, ఏఱు.

నిమ్నము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. గభీరము, లోఁతు. ౨. తక్కువది, నీచము. వి. అ. న. పల్లము.

నిమ్మ. వి. (సం. నింబః, క. నింబె.) జంబీరము. జంభలము.

గగడ. అలివేణి చెంగటనె యలరి కాచెను నిమ్మ,
యలమెల్ల లమిఁగ నియ్యది కాని కానిమ్మ.
...౫౧.

http://telugothesis.com

గీ. నిమ్మ యం చనఁగా జంభలమ్ము దోఁచు. ఆం. భా. ౨. ౪౨.

ద్వి. ఇమ్ముల గిరు లంది యిరుచేతులందు, నిమ్మపండులమాడ్కి నెగుర వైచుచును. రం. రా. యు. ౩౧౨ పా. ౨౮ పం.

రాజులచేతినిమ్మపండు=గొప్పవారి యాదరణ కలవాఁడు.

సీ. చుట్టాలసురభి రాజులచేతినిమ్మపండే రాజు వీఁడె బంగార మయ్యె. బహు. ౫. ౧౨౦.

సా. నిమ్మకు నీరు పోసిన ట్లుండు=సుఖదుఃఖముల చేఁ గలఁతనొందక గంభీరుఁడుగా నుండు.

(వ్యవ) వాఁ డెన్ని చిక్కులు వచ్చినను నిమ్మకు నీరు పోసిన ట్లుండును.

నిమ్మ కెరువు వేసినచందము=నిమ్మచెట్టున కేమాత్రము ఎరువు వేసినను విరివిగా కాచును.

వ...అయత్న శిశిరకృత్యంబులు ఘటియించుచుండ నిమ్మ కెరువు వేసిన చందంబున నందు నంత కంతకుఁ బరితాపం బగ్గలం బై...సారంగ ౨. ౧౬౫.

నిమ్మటాయి. వి. గడ్డగల తృణవిశేషము. (ఇది నిమ్మకాయంత యొంటిగడ్డ గలిగి నేల నంటి బెత్తెఁడు గంట (స్తంబము) గలిగి యుండును.చి. ని.)

నిమ్మళము. విణ. (సం. నిర్మలమ్. ప్రా. నిమ్మల. క. నిమ్మళవు.)

౧. స్వస్థము; తగ్గినది, ఉపశాంతము.

(వ్యవ) మీశరీరము నిమ్మళముగా నున్నదా ?

,, నీజబ్బు నిమ్మళముగా నున్నదా ?

౨. మందము.

(వ్యవ) గబగబ చదువకుము, నిమ్మళముగా చదువుము.

౩. అల్పధ్వని కలది.

(వ్యవ) గట్టిగా మాటాడకుము. నిమ్మళముగా మాటాడుము.

వి. ౧. నిష్కళంకత.

సీ. నిమ్మళం బనఁగను నిష్కళంకత యొప్పు... ఆం. భా. ౨. ౧౯౧.

౨. స్వాస్థ్యము.

(వ్యవ) నామనస్సునకు నిమ్మళము లేదు.

నిమ్మళమగు=~~అతిశయించు, హెచ్చు~~. స్వస్థమగు, స్వస్థచిత్తత నొందు.

ఉ. సూనృతవాది రా జనెడుసుద్దులు నిమ్మళమాయెఁ గైకసంస్థాన మటంచుఁ దిట్లు రుదితంబులు కానకు రాఘవుండు పోఁ, గా నిపుడింత పుట్టె...చం. రా. ౪. ౪౫.

గద్య. అథ దశరథప్రశంసామాంసలైః కైకేయీనిందాకందలితైః...పరిదేవనారవైః...సం. చం. రా. అయో. ౬౦. (మాంసలైః=ప్రచురైః. తద్భూయిష్ఠైరిత్యర్థః. వ్యాఖ్య.)

జః నిమ్మళించు.

నిమ్మళించు. అ. క్రి. (√నిమ్మళము) స్వస్థుఁ డగు.

గీ. మరలుచును బొర్లుచును మేను మఱచి మిగులఁ, జెమ్మటలఁ దొప్పఁదోఁగుచు నిమ్మళించి నిబిడతామససముఖ మిచ్చునిద్రఁ గలిసి, కాలము గ్రమించె నక్కుంభకర్ణుఁ డధిప. ఉ. రా. ౨. ౯౫. (వ్రాఁత ప్రతిపా.)

నిమ్ము. వి. కొమ్ము మొదలగువానిధ్వనివిశేషము.

వ...గుమ్మెటలచటులరవమును గొమ్ములనిమ్మును జెలంగె నయ్యవసరంబున. కాశీ. ౩. ౩౬.

నిమ్లుక్తి. సం.వి.ఇ.స్త్రీ. అస్తమయము, క్రుంకుట.

నిమ్లోచము. సం. వి. అ. పుం. అస్తమయము, క్రుంకుట.

నియంత సం. విణ. (బు. త్రీ. బు.)-నియమించువాఁడు- ౧. శాసించువాఁడు, విధించువాఁడు; ఏర్పఱుచువాఁడు. ౨. దండించువాఁడు, శిక్షించువాఁడు. ౩. రక్షకుఁడు. వి. బు. పుం. ౧. అశ్వములను నియమించువాఁడు, సారథి. ౨. [illegible]కుఁడు, పరమేశ్వరుఁడు.

నియంతవ్యము. సం=నియమ్యము.

నియంత్రణ. సం. వి. ఆ. స్త్రీ. ౧. అడ్డగింత. ౨. నియమించుట. ౩. నిర్వచించుట, అర్థము నిరూపించుట.

నియంత్రణము. సం. వి. అ. న=నియంత్రణ.

నియంత్రితము. సం. విణ. (అ. ఆ. అ) ౧. అడ్డగింపఁబడినది, వారింపఁబడినది. ౨. నియమింపఁబడినది.

నియచ్ఛత్. సం. శతృ. ౧. నియమించుచున్న. ౨. ఇచ్చుచున్న.

నియతము. సం. విణ. (అ. ఆ. అ) ౧. సంయతము, కట్టఁబడినది. ౨. నియమయుతము, నియమము గలది. ౩. నియమము చేయునది, నియమకారి. ౪. నియమింపఁబడినది, ఏర్పఱుపఁబడినది, కట్టుపాటు చేయఁబడినది. ౫. నిగ్రహింపఁబడినది (ఉదా. నియతేంద్రియుఁడు మొ.) ౬. నిత్యమైనది, ఎప్పుడు నుండునది. ౭. స్థిరమైనది. ౮. అనివార్యము, ఆవశ్యకము.

నియతి. సం. వి. ఇ. స్త్రీ. ౧. నియమము. ౨. భాగ్యము, పూర్వజన్మార్జితమైన సుకృతదుష్కృతరూపకర్మము. ౩. ఇంద్రియనిగ్రహము. ౪. స్త్రీ. దుర్గాదేవి.

నియమనము. సం. వి. అ. న. ౧. నియమము. ౨. నియమించుట, ఏర్పఱుచుట. ౩. బంధించుట. ౪. నిగ్రహించుట, అడఁచుట. ౫. శిక్షించుట, శాసించుట.

నియమనీయము. సం=నియమ్యము.

నియమపత్త్రము. సం. వి. అ. న. ఒడంబడికపత్త్రము.

నియమము. సం. వి. అ. పుం. ౧. ఏర్పాటు, వ్యవస్థ, కట్టుపాటు. ౨. కట్టు, బంధము. ౩. అడఁచుట, నిగ్రహము. ౪. ఆజ్ఞ, పనుపు. ౫. ప్రతిజ్ఞ. ౬. నియంత్రణ, నిర్దేశించుట. ౭. నిశ్చయము, నిర్ణయము. ౮. వ్రతనిష్ఠ; వ్రతము, ఉపవాససంధ్యోపాసనాది. ౯. విధిభేదము. (చూ. నియమవిధి) ౧౦. అష్టాంగయోగములలో రెండవది. (ఇది బాహ్యాభ్యంతరశౌచము, సంతోషము, తపస్సు, స్వాధ్యాయము, ఈశ్వరప్రణిధానము అని పంచవిధము. వాచ.కల్ప.)

నియమవిధి. సం. వి. ఇ.పుం. ౧. పాక్షికముగా ప్రాప్తించెడియర్థమును నియమముగా విధించు విధి. ("వ్రీహీ నవహంతి=వడ్లను దంచుచున్నాఁడు" అనుచో లోకమున వడ్లపొట్టును పోఁగొట్టుటకు దంపుటయే కాక గోళ్లును సాధన మగును. కాన దంపుట పాక్షికసాధన మగుచున్నది. గోళ్లచేతఁ గాక దంపుటచేతనే పొట్టు పోఁగొట్టవలయు నని యీవిధి నియమించును.) ౨. నిత్యకర్మానుష్ఠానము (శ్లో. నియమవిధిజలానాం బర్హిషాం చోపనేత్రీ. సం. కు. సం. ౧. ౬౦)

నియమస్థితి. సం. వి. ఇ. స్త్రీ. ౧. శాస్త్రోక్తవిధులందు తప్పక ప్రవర్తించుట; వానిని తప్పక యనుష్ఠించుట. ౨. తపస్య; వ్రతము.

నియమస్థుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) తపోవ్రతాదినియమమం దుండువాఁడు, తపోవ్రతాదు లాచరించువాఁడు.

నియమించు. సం. స. క్రి. ౧. ఆజ్ఞాపించు.

వ...ధనమునందు నాలు మూఁడు పాళ్లునుం
బెట్టి నీవు రెం డంశంబులు గొని బ్రతుకు
మని నియమించి పంచిన...మార్క. ౧.
౨౩౪.

౨. అడ్డపెట్టు, నిరోధించు.

వ...నేను దైవాధీనతకతంబున బిడ్డల నొత్తి
చెప్పను నియమింపనుం జాలను... భార.
ఉద్యో. ౨. ౧౯౯.

౩. ఏర్పఱుచు, నిర్ణయించు.

ఉ. ఉత్తమమధ్యమాధమనియోగ్యత బుద్ధి నె
ఱింగి వారి న్వయ్యుత్తమమధ్యమాధమ
నియోగములన్ నియమించితే నరేంద్రోత్త
మ...భార. సభా. ౧. ౩౬.

చ. వనిత మనోహరంబు లగువస్తువు లెల్లను
వేడ్కఁ నేటి నీకని నియమించి తెచ్చితిఁ
బ్రియంబునఁ గైకొనుము...భార. విరా.
౨. ౩౩౪.

నియమితము. సం. విణ. (అ. ఆ. అ.) - నియమింపఁబడినది - ౧. ఏర్పాటుచేయఁ బడినది, నిర్ణయింపఁబడినది. ౨. కట్టఁబడినది. ౩. నిగ్రహింపఁబడినది. (ఇంద్రియాది.) ౪. విధింపఁబడినది, విహితము. ౫. శిక్షింపఁబడినది. ౬. అడ్డగింపఁబడినది.

నియమ్యమానము. సం. విణ. (అ. ఆ. అ.) నియమింపఁబడుచున్నది.

నియమ్యము. సం. విణ. (అ.ఆ.అ.) నియమింపఁదగినది.

నియాతనము. సం. వి. అ. న. నిపాతనము, క్రిందికిఁ ద్రోయుట.

నియామకుఁడు. సం. విణ. (అ. మి కా. అ.)- నియమించువాఁడు- ౧. ఆజ్ఞాపించువాఁడు. ౨. శిక్షించువాఁడు. ౩. నిరోధించువాఁడు, అడ్డగించువాఁడు. ౪. నిగ్రహించువాఁడు. ౫. నిర్ణయించువాఁడు. ౬. నిర్దేశించువాఁడు. వి. అ. పుం. ౧. ప్రభువు, పాలకుఁడు. ౨. అశ్వనియంత, సారథి. ౩. నౌకానియంత, తండేలు.

నియామము. సం=నియమము.

నియామి. సం. విణ. (న్. నీ.న్.) నియమించువాఁడు.

నియుంజత్. సం. శత్ర. ని[illegible]

నియుంజానము. సం. విణ. (అ. ఆ. అ.) నియోగించుచున్నది.

నియుక్తి. సం.వి.ఇ.స్త్రీ. ౧. పనియందు నియోగించుట, అధికారమునందు పెట్టుట. ౨. ఆజ్ఞ, పనుపు.

నియుక్తుఁడు. సం.విణ. (అ. ఆ. అ.)-నియోగింపఁబడినవాఁడు- ౧.ఆజ్ఞప్తుఁడు,పనుపఁబడినవాఁడు. ౨. అధికృతుఁడు, .రాజాదులచే అధికారమున నియమింపఁ బడినవాఁడు. ౩. ప్రేరితుఁడు, ప్రేరింపఁబడినవాఁడు, ౪. సంబద్ధుఁడు, సంబంధించినవాఁడు. ౫.(సంతతిలేని వితంతువునకు దేవరన్యాయమున సంతతి గలిగింప) నియోగింపఁబడినవాఁడు.

నియుజ్యమానము. సం. విణ.(అ.ఆ.అ.)నియోగింపఁ బడుచున్నది.

నియుతము. సం.విణ. (అ. ఆ. అ) ౧.లక్షత్వసంఖ్యావిశిష్టము, లక్ష. శ్లో. శతం సహస్ర మయుతంనియుతం ప్రయుతం మతం, త్రీ కోటి రర్బుదమితి క్రమా ద్దశగుణో త్తరమ్. (రత్నకోశము.) ౨. దశలక్షత్వసంఖ్యావిశిష్టము, పదిలక్షలు.

శ్లో. ఏకం దశ శతం చైవ సహస్ర మయుతం
తథా,లక్షం చ నియుతం చైవ కోటి రర్బుద
ఏవ చ,బృందః ఖర్వో నిఖర్వశ్చ శంఖపద్మా
చ సాగరః,అంత్యం మధ్యం పరార్ధం చ దశ
వృద్ధ్యా యథో త్తరమ్. (వాచ.)

వి. ౧. లక్షత్వసంఖ్య. ౨. దశలక్షత్వసంఖ్య.

నియుద్ధము. సం.వి.అ.న. శస్త్రాదులు పట్టఁగూడదను నియమము గలయుద్ధము, బాహుయుద్ధము, జెట్టిపట్లు పట్టుట.

నియోక్త. సం. విణ. (ఋ. క్త్రీ. ఋ.) నియోగించువాఁడు.

నియోక్తవ్యుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) నియోగింపఁ దగినవాఁడు.

నియోగజనుఁడు. సం. వి. అ. పుం. భృత్యుఁడు.

సీ. ...అవని, సురలను వైశ్యుల శూద్రుల నాత్మీయ బంధుసుహృద్వీరభటనియోగ, జనులను పేదల సాదుల నిత్యంబుఁ దాన పరీక్షించి... భార. సభా. ౨. ౧౧౬.

నియోగము. సం. వి. అ. పుం. ౧. పనికై యేర్పఱుచుట, అధికారమునఁ బెట్టుట. ౨. ప్రేరణము, ప్రేరించుట. ౩. ఆజ్ఞ, పనుపు. ౪. ఏర్పఱిచినపని; పని. ౫. (పుత్రులు లేనివిధవను దేవరుని వలననో సపిండునివలననో పుత్త్రుని పడయుటకై) నియోగించుట. ౬. కూర్చుట, తగుల్చుట. ౭. అవధారణము, నిశ్చయము. ౮. పరివారము, పరిజనము. (ఈయర్థము తెనుఁగువనే కనఁబడుచున్నది.)

ద్వి. వినయపూర్వకముగా వినుతిసేయుచును, నుండంగ నఖిలనియోగంబు గొలువ. బస. పు. ౫. ౧౧౫ పం.

ద్వి. కావున నీదు సకలనియోగంబు, మావారలై యుండ మన్మనోరమణ. బస. పు. ౨. ౫౦౨ పం.

ద్వి. బసవన్నఁ దోడ్తేరఁ బంచి సంప్రీతి, నసమ సకలనియోగాధ్యక్షుఁ జేయ. పండితా. దీక్షా. ౭౨ పా.

నియోగి. సం. విణ. (న్. నీ. న్.) - నియోగము గలవాఁడు - ౧. అధికారము గలవాఁడు, అధికృతుఁడు. ౨. రాజాదులచే నొకపనియందు నియుక్తుఁ డైనవాఁడు. ౩. ఒక తెగ బ్రాహ్మణుఁడు. (వ్యవ.) వీరు వైదికులు, వారు నియోగులు. (వీరిలో భేదములు, ఆఱువేలనియోగులు, తెలంగాణపునియోగులు, నందవరీకనియోగులు మొ

నియోగించు. సం. స. క్రి. ౧. ఏర్పఱుచు.

వ. ...సాతపంబునకు విఘ్నం బొనరించునక్తంచరు సమయించుటకై కుమారుని నియోగించి ధర్మరక్షణం బాచరింపు మనవుడు సన్నరేంద్రుం డమ్మునివచనం బాచరించి... మార్క. ౨. ౨౯౪.

౨. ఆజ్ఞాపించు, పనుచు.

వ. ...గీతవాద్యనృత్తంబులును నాదిగాఁ గలవివిధశుభాచారంబులం బ్రవర్తింప నియోగింపవలయు. భార. విరా. ౩. ౨౩౬.

ద్వి. పరమార్థ మగుపరాత్పరుఁ డని నన్ను, నరయంగఁ జేయుండా యని నియోగింప. ద్వి. పరమ. ౧. ౨౬ పా.

ద్వి. ...శాలాకూపమునసలిలములు, ముదమున నర్చనంబున కొకబిందెఁ, డొదవఁ దెమ్మనుచు నియోగించుటయును. ద్వి. పరమ. ౪. ౫౯౪ పా.

నియోగ్యుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) నియోగించుటకు అర్హుఁడు, ప్రభువు.

నియోజకుఁడు. సం. విణ. (అ. జికా. అ.) నియోగించువాఁడు.

నియోజనము. సం. వి. అ. న. ౧. ఆజ్ఞాపించుట. ౨. ప్రేరించుట; ప్రవర్తింపఁజేయుట. ౩. పనియందు నియమించుట. ౪. (ఒకదానితో) కూర్చుట. విణ. (అ. ఆ. అ.) నియోజనము చేయునది. (అ. ఈ. అ.) నియోజనము చేయుటకు సాధనమైనది.

నియోజనీయుఁడు. సం.=నియోక్తవ్యుఁడు.

నియోజించు. సం. స. క్రి. లగ్నము చేయు, కూర్చు.

సీ. ...సమహితధ్యానమునఁ బరంజ్యోతియందు,

మనముఁ జాల నియోజించి మహిమఁ దనరు. భాగ. ౩. ౯౪౨.

నియోజితుఁడు. సం.విణ. (అ.ఆ.అ.) ౧. ఆజ్ఞాపింపఁ బడినవాఁడు. ౨. ప్రేరింపఁ బడినవాఁడు, ప్రవర్తింపఁ జేయఁ బడినవాఁడు. ౩. పనియందు నియమింపఁ బడినవాఁడు. ౪. కూర్పఁ బడినవాఁడు, అనుసంధానము చేయఁబడినవాఁడు.

నియోజ్యుఁడు. సం. విణ. (అ. ఆ.అ.) ౧. ప్రేరింప శక్యమైనవాఁడు, ప్రవర్తింపఁజేయ శక్యమైనవాఁడు. ౨.నియోగింప శక్యమైనవాఁడు. (భృత్యుఁడు.)

శ్లో. సిధ్యంతి కర్మసు మహత్స్వపి యన్నియో
జ్యాః, సంభావనాగుణ మవేహి త మీశ్వ
రాణామ్. శాకుం. ౭. ౪.

నియోధకుఁడు. సం. వి. అ. పుం. బాహుయుద్ధము చేయువాఁడు, మల్లుఁడు.

నియోద్ధ. సం. విణ. (ఋ.ద్ధ్రీ.ఋ.) బాహుయుద్ధము చేయువాఁడు, జెట్టిపట్లు పట్టువాఁడు. వి. ఋ. పుం. కుక్కుటము, కోడి.

నియ్యోగి. వి. (సం.నియోగీ.) ౧. ఒక తెలుఁగు భృత్యుఁడు ?

గీ. కటికవారును దగునూడిగములవార,లవసరం
బున నియ్యోగు లాడనాడఁ,బొడఁగని య
థోచితాకృతుల్ వొరసి కొలువ. ఉ.రా.
౬. ౧౯౦.

౨. మంత్రి. ౩.ఒక తెగబ్రాహ్మణుఁడు. (శ. ర.)

నిర్. సం.అవ్య.ఇది సమాసపూర్వపదముగా నుండి తఱచుగా నీ క్రింది యర్థములనిచ్చును.

౧. నిష్క్రాంతము, బయలువెడలినది. (ఉదా: నిష్కౌశాంబి = కౌశాంబీపురమునుండి బయలువెడలినది.) ౨. అతిక్రాంతము, మీఱినది, దాఁటినది. (ఉదా: నిస్త్రిం [illegible] శములు దాఁటినది. నిర్నాభి=నాభి దాఁటినది, నాభిక్రిందికి వచ్చునది.) ౩. నిర్గతము, పోయినది. (ఉదా: నిర్ధనుఁడు మొ.) ౪. అభావము. (ఉదా: నిర్మక్షికము=మక్షికాభావము. నిరామయము = ఆమయాభావము.) ౫. అతిశయము. (ఉదా: నిర్మృష్టము, నిర్ణిక్తము, నిర్ఘోషము మొ.)

నిరంకుశము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. అంకుశములేనిది. ౨. అడ్డులేనిది, నిరర్గళము. ౩. వారింపరానిది, అనివార్యము. (వాచ.)

నిరంగము. సం. విణ. (అ. ఈ, ఆ.అ.) ౧. అవయవములు లేనిది. ౨. శరీరము లేనిది. ౩. ఉపాయము లేనిది.

నిరంగుళము. సం. విణ. (అ. ఆ. అ.) అంగుళులనుండి నిర్గతము, వ్రేళ్లనుండి జాఱినది.

నిరంగుళి. సం. విణ. (ఇ) అంగుళులు లేనివాఁడు, వ్రేళ్లులేనివాఁడు.

నిరంజనము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కాటుక లేనిది. (కన్ను.) ౨. నిర్మలము, డాగు లేనిది. (వస్త్రాది.) ౩. (కాపట్యాది) దోషము లేనిది, శుద్ధము. వి. అ. పుం. చిత్రవర్ణమై యజ్ఞార్హ మగుహరిణము.

నిరంజనుఁడు. సం. వి. అ. పుం. ౧. పరమాత్మ. ౨. శివుఁడు.

నిరంతరము. సం. విణ. (అ. ఆ. అ.)-అంతరము లేనిది- ౧. కాలమునందు ఎడతెంపు లేనిది,సంతతము; దేశమునందు ఎడము లేనిది,మిక్కిలి దగ్గఱగా నున్నది,వ్యవధానము లేనిది. ౨. సందులు లేనిది, సాంద్రము, దట్టమైనది. ౩. మఱుఁగు లేనిది. ౪. భేదము లేనిది, అభిన్నము.

శ్లో. సుహృది నిరంతరచిత్తే, గుణవతి భృత్యేఽ
నువర్తిని కళత్రే, స్వామిని శక్తిసమేతే,నివే
ద్య దుఃఖం సుఖీ భవతి.సం.పంచ.౧.౩౬౨.

http://sanskritdocuments.org/ http://sanskritcentral.com/

నిరంబరుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) వస్త్రము లేనివాఁడు, దిసమొలవాఁడు.

నిరంశము. సం. విణ. (అ. ఆ. అ.)- అంశము లేనిది- ౧. భాగము లేనిది, పాలు లేనిది. ౨. దాయభాగము లేనిది. ౩. అఖండము, పూర్ణమైనది.

నిరక్షదేశము. సం. వి. అ. పుం. అక్షాంశములు లేనిదేశము, దక్షిణధ్రువోత్తరధ్రువములు క్షితిజవృత్తమునఁ గలిసినదేశము.

నిరతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧ మిక్కిలి యాసక్తి గలది. ౨. స్థిరము, చంచలము కానిది.

చ. సరసిజనాభ బంధుజనసంతతిఁ గయ్యపునేలఁ
జూడఁగా, విరవిరవోయి మేను నిడువెం
డ్రుక వెట్టుచుఁ గంప మొందెఁ జే,నిరతము
గాదు గాండివము నిల్వఁగ నోర్వవు గాళ్లు
నేను నిష్ఠురతఁ జాల నొల్ల నొకఁడున్
మహి యేలుట యేటిసౌఖ్యముల్. భార.
భీష్మ. ౧. ౧౮౧.

౩. అవిచ్ఛిన్నము.

కం. నిరతముగఁ దీర్ఘసేవా,పరులకు శాంతాత్ముల
కుఁ దపస్వులకును దు,ష్కర మెద్దియు లే
దని చె,ప్పెర ధర్మజుఁ దీర్ఘసేవ సేయింపు
మొగిన్. భార. అర. ౨. ౨౯౫.

(వ్యవ) ఆతఁడు నిరతాన్నప్రదాత.

క్రి. విశే. ఎల్లపుడు, అనవరతము. (ఈయర్థము సంస్కృతగ్రంథములందుఁ గనఁబడలేదు.)

కం. కిరణములభంగిఁ జతురపుఁ, బరిజనముల
నెందుఁ బోనిపి పరకృత్యంబుల్, నిరతంబు
ను గనుఁగొనుచును, దరణికరణి వెలుఁగు
నొప్పు ధరణీశునకున్. భార. శాం. ౩.
౧౦౭.

నిరతి. సం. వి. ఇ. స్త్రీ. అత్యంతరతి, మిక్కిలి యాసక్తి.

నిరతిశయము. సం. విణ. (అ. ఆ. అ.) దేనికంటె ఆతిశయించినది లేదో అది, అత్యధికము.

నిరత్యయము సం. విణ. (అ. ఆ. అ.)- అత్యయము లేనిది- ౧. అపాయము లేనిది, నాశము లేనిది. ౨. నిర్బాధము, బాధ లేనిది. ౩. దోషము లేనిది.

నిరనుక్రోశుఁడు. సం. విణ. (అ. ఆ. అ.)-అనుక్రోశరహితుఁడు - జాలి లేనివాఁడు, కఠినహృదయుఁడు.

నిరనుగుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) అనుచరులు లేనివాఁడు.

నిరనునాసికము. సం. విణ. (అ. ఆ. అ.) అననునాసికము, అనునాసికము కానిది. (వర్ణము.)

నిరనురోధుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) అనువర్తనము లేనివాఁడు, అనుకూలుఁడు గానివాఁడు, ప్రతికూలుఁడు.

నిరన్వయము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. వంశము లేనిది, సంతతి లేనిది. ౨. సంబంధము లేనిది, పొసఁగనిది; ప్రకరణమునకు సంబంధింపనిది. (వాక్యమందలి పదము.)

నిరపత్రపుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నిర్లజ్జుఁడు, సిగ్గు లేనివాఁడు. ౨. దిట్టఁడు, జంకుగొంకులు లేనివాఁడు. (ధృష్టుఁడు.)

నిరపరాధుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) అపరాధము లేనివాఁడు, నేరము లేనివాఁడు.

నిరపాయము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. అపాయము లేనిది. ౨. నాశము లేనిది.

నిరపేక్ష. సం. వి. ఆ. స్త్రీ. అనపేక్ష, కోరిక లేమి.

నిరపేక్షము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. అపేక్ష లేనిది, ఆశ లేనిది, కోరిక లేనిది. ౨. అర్థ

బోధనాదులం దన్యాపేక్ష లేనిది, స్వతంత్రమైనది. (వేదాది.) ౩. ప్రయోజనము లేనిది; ఉద్దేశము లేనిది.

నిరపేక్షి. సం. విణ. (న్. జీ. న్.) అపేక్షింపనివాఁడు, కోరనివాఁడు.

నిరప్పణ. విణ. (సం. నిరర్పణమ్.) నిరభ్యంతరము, అనర్గళము.

వ. అని నిరప్పణగాఁ గప్పలఱేఁడు సెలవిచ్చిన ... వేం. పంచ. ౨. ౩౮౦.(అడ్డులేక అని భావము.)

నిరభిభవము. సం. విణ. (అ. ఆ. అ.) అవమానము లేనిది, తిరస్కారము లేనిది.

నిరభిమానము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. గర్వము లేనిది, అహంభావము లేనిది. ౨. ఆత్మగౌరవము లేనిది.

నిరభిలాషుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) అభిలాష లేనివాఁడు, కోరిక లేనివాఁడు.

నిరయము. సం. వి. అ. పుం. నరకము.

నిరర్గళము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. గడియ లేనిది. ౨. అడ్డము లేనిది. క్రి. విణ. యథేచ్ఛముగా, విచ్చలవిడిగా.

నిరర్థకము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. అర్థము లేనిది. (పదాది.) ౨. ప్రయోజనము లేనిది, నిష్ఫలము. వి. అ. న. ఒకానొక పదదోషము.

శ్లో. పాదపూరణమాత్రం యత్తన్నిరర్థక ముచ్యతే. (ప్రతాపరుద్రీయము. దోష.)

నిరర్థము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ధనము లేనిది, బీద. ౨. అర్థము లేనిది. (పదము, వాక్యము.) ౩. ప్రయోజనము లేనిది, వ్యర్థము, నిష్ఫలము.

నిరవకాశము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ఎడము లేనిది. ౨. తెఱపి లేనిది, తీఱుబడి లేనిది.

నిరవగ్రహము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. అడ్డు లేనిది. ౨. స్వచ్ఛందము, స్వతంత్రము, ఒకరియిచ్ఛకు లోఁబడక ప్రవర్తించునది. ౩. వఱపు లేనిది, అనావృష్టి లేనిది.

నిరవద్యుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ఉత్కృష్టుఁడు, దోషము లేనివాఁడు. ౨. నింద లేనివాఁడు.

నిరవధి. సం. విణ. (ఇ.) ౧. అవధి లేనిది, మేర లేనిది. ౨. ఎడతెగనిది.

నిరవధికము. సం. విణ. (అ. ఆ. అ.) అవధి లేనిది, మేర లేనిది.

నిరవము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నివృత్తరవము, ధ్వని లేనిది.

నిరవయవము. సం. విణ. (అ. ఆ. అ.)-అవయవములు=భాగములు - లేనిది. (పరమాణువు, ఆకాశము, బ్రహ్మము మొ.)

నిరవలంబము. సం. విణ. (అ. ఆ. అ.) - అవలంబము లేనిది- ౧. ఆశ్రయము లేనిది, ప్రాపు లేనిది, నిరాధారము. ౨. ఆశ్రయించుట లేనిది, స్వతంత్రము. ౩. వ్రేలాడుట లేనిది.

నిరవశేషము. సం. విణ. (అ. ఆ. అ.) నిశ్శేషము, సమగ్రము.

నిరవసితుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) పాత్రము నుండి బహిష్కృతుఁడు, ఎవఁడు తిన్నపాత్రము భస్మాదిసంస్కారముచేత శుద్ధము కానేరదో అట్టివాఁడు. (చండాలాది.)

నిరవహానిక. సం=నిరవహాలిక.

నిరవహాలిక. సం. వి. ఆ. స్త్రీ. ప్రాచీనము, వెలుగు, కంచె.

నిరశనము. సం. విణ. (అ. ఆ. అ.) అశనము లేనిది, భోజనము చేయనిది. వి. అ. న. ఉపవాసము, [illegible]

నిరసనము, సం. విణ. (అ. ఆ. అ.) ౧. తొలఁగించునది. ౨. తఱుమునది, వెడలఁగొట్టునది, ౩. ఉమియునది. వి.అ.న. ౧. త్రోసివేయుట. ౨. వెడలఁగొట్టుట. ౩. ప్రత్యాఖ్యానము, (వాదాదులను) నిరాకరించుట, ఖండించుట. ౪. తిరస్కారము. ౫. వధము. ౬. నిష్ఠీవనము, ఉమియుట.

నిరసనీయము. సం. విణ. (అ.ఆ.అ.) నిరసింపఁదగినది.

నిరసము. సం. విణ. (అ.ఆ.అ.)- నివృత్తరసము- ౧. శృంగారాదిరసశూన్యము. (పద్యము మొ.) ౨. చప్పిడి. ౩. సారహీనము, ఎండినది. (పండు మొ.)

నిరసించు. సం. స. క్రి. ౧. తొలఁగించు, పోఁగొట్టు.

వ...మదీయమనఃక్లేశంబు నిరసింప నీవ యర్హుం
డ వనుటయు... భార. శాం. ౬. ౫౯౪.

౨. తిరస్కరించు.

శా...నీలాంబుదో, న్మేషంబుల్ నిరసింపఁ జాలు
తనుకాంతిశ్రీలు దిగ్భాగములన్, భూషింపం
గ...వరాహ. ౧. ౧౪౧.

౩. విడుచు, పరిహరించు. (శ. ర.)

నిరసిత. సం. విణ. (ఋ. త్రి. ఋ.) నిరసించువాఁడు.

నిరసితవ్యము. సం=నిరసనీయము.

నిరస్తము. సం. విణ. (అ.ఆ.అ.) ౧ తొలఁగింపఁబడినది, త్రోసివేయఁ బడినది. ౨. వెడలఁగొట్టఁబడినది. ౩. ఏయఁ బడినది, ప్రయోగింపఁబడినది. (అమ్ము.) ౪. త్యక్తము, విడువఁబడినది. (రాగాది.)

శ్లో. త్వం పుండరీకముఖ బంధుతయా నిరస్త
నేకో నివాపసలిలం పిబసీ త్యయుక్తం.
మాలతీ ౯. ౪౦.

౫. ప్రత్యాఖ్యాతము, నిరాకరింపఁబడినది, ఖండింపఁబడినది. (వాదము మొ.) ౬. తిరస్కరింపఁబడినది. ౭. నిష్ఠ్యూతము, ఉమియఁబడినది. ౮. త్వరితముగా ఉచ్చరింపఁబడినది. (మాట.) ౯. ప్రతిహతము, భంగమునొందినది. (వ్రతము, ఒడంబడిక మొ.) ౧౦. (గుఱ్ఱము లోనగువానిమీఁదనుండి) పడఁద్రోయఁబడినది. వి.అ.న. ౧. తొలఁగించుట, త్రోసివేయుట. ౨. నిష్ఠీవనము, ఉమియుట. ౩. చిమ్ముట, విసరుట; ఏయుట. ౪. త్వరితముగా ఉచ్చరించినమాట.

నిరస్థి. సం. విణ. (ఇ.) ఎముకలేనిది.

నిరస్యత్. సం. శత్రు. నిరసించుచున్న.

నిరస్యమానము. సం.విణ. (అ.ఆ.అ.) నిరసింపఁబడుచున్నది.

నిరస్యము. సం=నిరసనీయము.

నిరహంకారుఁడు. సం. విణ. (అ.ఆ.అ.) ౧. దేహేంద్రియాదులందు నేను అనెడి అభిమానము లేనివాఁడు. ౨. ధనవిద్యాదులవలని గర్వము లేనివాఁడు. ౩. క్రోధము లేనివాఁడు.

నిరహంకృతి. సం. విణ. (ఇ.)=నిరహంకారుఁడు.

నిరహంకృతుఁడు. సం=నిరహంకారుఁడు.

నిరాకరణము. సం. వి. అ. న. ౧. తొలఁగించుట, త్రోసివేయుట. ౨. తిరస్కరించుట. ౩. అనాదరముచేయుట, నిర్లక్ష్యముచేయుట. ౪. ప్రత్యాఖ్యానము, (వాదాదికమును) ఖండించుట.

నిరాకరణీయము. సం. విణ. (అ.ఆ.అ.) నిరాకరింపఁ దగినది.

నిరాకరించు. సం. స. క్రి. ౧. అనాదరము చేయు, నిర్లక్ష్యముచేయు.

శా. ఆవాక్యంబు నిరాకరించి దిశ లల్లాడం
గ ఘోరంబుగా, నవ్వుల్...వరాహ. ౨. ౧౯.

http://telugulthesis.com

నిరాకరిష్ణువు. సం. విణ. (ఉ.) నిరాకరించుస్వభావము కలవాఁడు.

నిరాకరిష్యమాణము. సం. విణ. (అ. ఆ. అ.) నిరాకరింపఁబడనున్నది, నిరాకరింపఁబడఁబోవునది.

నిరాకర్త. సం. విణ. (ఋ. ర్త్రీ. ఋ.) నిరాకరించువాఁడు.

నిరాకర్తవ్యము. సం=నిరాకరణీయము.

నిరాకాంక్షము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ఇచ్ఛాశూన్యము, కోరిక లేనిది. ౨. (వ్యాక.) ఆకాంక్ష (=పదాంతరాపేక్ష) లేనిది. (పదము.)

నిరాకారకుఁడు. సం. విణ. (అ. రికా. అ.) నిరాకరించువాఁడు.

నిరాకారము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. రూపము లేనిది. (ఆకాశము, బ్రహ్మము మొ.) ౨. వికృతరూపము గలది. ౩. ఆహ్వానము లేనిది, పిలుపు లేనిది. వి. అ. పుం. నిరాకరణము, తిరస్కారము.

నిరాకారి. సం. విణ. (న్. ణీ. న్.) నిరాకరించువాఁడు.

నిరాకార్యము. సం=నిరాకరణీయము.

నిరాకుర్వత్. సం. శత్రు. నిరాకరించుచున్న.

నిరాకుర్వాణుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) నిరాకరించుచున్నవాఁడు.

నిరాకులము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. పర్యాకులము, మిక్కిలి కలఁత నొందినది. ౨. మిగుల వ్యాప్తమైనది.

"అళికులసంకులకుసుమసమూహనిరాకులవకుల కలాపే." గీతగో. ౧. ౩.

౩. స్వస్థము, నిర్వ్యాకులము.

శ్లో. సుపాత్రనిక్షేపనిరాకులాత్మనా. శిశు. ౧. ౨౮.

నిరాకృతము. సం. విణ. (అ. [illegible] బడినది. వి. అ. న.=నిరాకరణము.

నిరాకృతి. సం. విణ. (ఇ.) ౧. ఆకారము లేనిది. ౨. వికృతరూపము కలది. వి. ఇ. స్త్రీ. =నిరాకరణము. ఇ. పుం. ౧. అధ్యయనము చక్కఁగా చేయనివాఁడు. ౨. పంచయజ్ఞములను త్యజించినవాఁడు.

నిరాక్రియ. సం. వి. ఆ. స్త్రీ.=నిరాకరణము.

నిరాక్రియమాణము. సం. విణ. (అ. ఆ. అ.) నిరాకరింపఁబడుచున్నది.

నిరాగమము. సం. విణ. (అ. ఆ. అ.) ఆగమప్రమాణము లేనిది. ౨. ఆగమము - రాక - లేనిది.

నిరాగు(గసు)ఁడు. సం. విణ. (స్.) ౧. పాపము లేనివాఁడు. ౨. అపరాధము లేనివాఁడు, అనపరాధుఁడు.

నిరాఘాటము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. మేర లేనిది, హద్దు లేనిది.

గీ. ఏఁటిధృతి యోఁటివితరణ మేఁటిశౌర్య, మేఁటి
గాంభీర్య మని నిరాఘాటధైర్య, దానశక్తి
గభీరతానూనుఁ డగుచు... కృ. శకుం. పీఠి.
౮౩.

౨. అప్రతిహతము.

గీ. ప్రతిదినంబును బ్రాతరారంభవేళ, నిర్నిబం
ధననిరుపాధినిరవగాధ, నిర్నిరోధనిరాఘాట
నిరుపమాన, భక్తి సంభజియింతు రిపద్మబంధు.
కాశీ. ౩. ౧౪౮.

నిరాచారుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ఆచారము లేనివాఁడు.

నిరాడంబరము. సం. విణ. (అ. ఆ. అ.) ఆడంబరము లేనిది.

నిరాణ. విణ. (క. నిరాళ.) స్వచ్ఛము; మాలి [illegible]

క. హర నీభక్తినిషేధక, చరితలు పో విడిచి నిన్నే చనఁ గొలిచి నిరంతరభక్తుఁడై శివైక్యుఁడు, నిరాణ యగుపసిఁడివోలె నిలువఁగ వలయుఁజా. శివ. సా. ౧౪౫.

నిరాతంకము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. జంకు లేనిది, భయము లేనిది. ౨. రోగము లేనిది. ౩. నొప్పింపనిది, అబాధకము. ౪. నిష్ప్రతిరోధము, ఆటంకము లేనిది, అడ్డు లేనిది.

శ్లో. నిరాతంకః పంకేష్వివ పిశితఖండేషు నిపత, న్నసి ర్గాత్రం గాత్రం సపది లవశ స్తైవికిరతు. మాలతీ. ౫. ౩౪.

నిరాతప. సం. వి. ఆ. స్త్రీ. రాత్రి.

నిరాతపము. సం. విణ. (అ. ఆ. అ.) ఎండ లేనిది.

నిరాదిష్టము. సం. విణ. (అ. ఆ. అ.) చెల్లింపఁబడినది, తీర్పఁబడినది. (అప్పు మొ.)

నిరాదేశము. సం. వి. అ. పుం. ఋణమును పూర్తిగా తీర్చుట.

నిరాధారము. సం. విణ. (అ. ఆ. అ.) ఆధారము లేనిది, ప్రాపు లేనిది.

నిరాధి. సం. విణ. (ఇ.) మనోవ్యాధి లేనిది.

నిరానందము. సం. విణ. (అ. ఆ. అ.) ఆనందము లేనిది.

నిరాపనింద. సం. వి. ఆ. స్త్రీ. (మి. గ్రా. వి. అని శ. ర.) లేనిపోనినింద, నిరాధారమైననింద, అపదూఱు.

క. పినతల్లివి పెనుపఁగ నో, పినతల్లివి గాన వచ్చి పిలిచిన నరయ్యో, కనికరము లేక వానిం, గనికరము నిరాపనింద గట్టం దగునే. సారంగ. ౩. ౫౧.

నిరాబాధము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నొప్పి లేనిది, నొవ్వు లేనిది. ౨. వ్యథ లేనిది. ౩. ప్రతిబంధము లేనిది, అడ్డు లేనిది.

నిరాహారి. వి. (సం. నిరాహారీ.) ముని.

క. తలఁచునిరాహారులచి,త్తములు దొలఁగఁగఁ జేసి మనుచుగొనములగనికిఁజా. నీలా. ౧. ౨౦.

సీ. గాలి యోగిరము గాఁగను నీటిలోనఁ దబము లొనర్చెడునిరాహారిగములు. యయా. ౨. ౪౩.

పోరోగిరపునిరాహారి=కలహాశనముని, నారదుఁడు. (సరస్వతీవర్ణనము.) సీ. పోరోగిరపునిరాహారి కూరిమిపట్టి మామమామ యనుంగుమామగారు. అచ్చ. రా. బాల. ౬.

నిరామయము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. రోగము లేనిది. ౨. నిర్దోషము. ౩. కపటము లేనిది, అమాయకము. వి. అ. పుం. న. రోగము లేమి, ఆరోగ్యము. పుం. ౧. అడవిమేఁక. ౨. పంది.

నిరామాలువు. సం. వి. ఉ. పుం. కపిత్థము, వెలఁగ చె.

నిరాయతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. మిక్కిలిచాఁగినది, విరివియైనది. ౨. ముడిఁగినది, సంకుచితము.

నిరాయము. సం. విణ. (అ. ఆ. అ.) ఆదాయము లేనిది, రాబడి లేనిది.

నిరాయాసము. సం. విణ. (అ. ఆ. అ.) ఆయాసము లేనిది; సుకరము, సులువైనది.

నిరాయుధుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ఆయుధము లేనివాఁడు.

నిరాలంబ. సం. వి. ఆ. స్త్రీ. ఆకాశమాంసి, చిన్నజటామాంసి చె.

నిరాలంబము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. అవ

లంబము లేనిది, ఆధారము లేనిది. ౨. స్వతంత్రము, పరతంత్రము కానిది.

నిరాలకము. సం. వి. అ. పుం. ఒకజాతిచేప. (విల్యమ్సు.)

నిరాలోకము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. చూడనిది. ౨. దృష్టిపోయినది, గ్రుడ్డిది. ౩. వెలుతురు లేనిది, చీకటి కలది; కనఁబడనిది.

నిరాశంకుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ఆశంక -జంకు- లేనివాఁడు.

నిరాశుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ఆశ లేనివాఁడు, ఆశ ఉడిగినవాఁడు.

నిరాశ్రయుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ఆశ్రయము లేనివాఁడు, ఆధారము లేనివాఁడు; అలంబనరహితుఁడు, ఊఁత లేనివాఁడు.

నిరాసకము. సం. విణ. (అ. సి కా. అ.) నిరసించునది.

నిరాసము. సం=నిరసనము.

నిరాసీలు. వి. బ. వస్త్రవిశేషము.

రగడ. బురతకాసీలు మహముదులు నిరాసీలు, సరి సేయరానిహంసావళులు లాకీలు. హంస. ౫. ౩౫౬.

నిరాస్వాదము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ఆస్వాదము లేనిది, అనుభవము లేనిది. ౨. రుచ్యము కానిది, చవి లేనిది.

నిరాహారము. సం. విణ. (అ. ఆ. అ.) ఆహారము లేనిది. వి. అ. పుం. అనశనము, ఉపవాసము.

నిరింగిని. సం. వి. ఈ. స్త్రీ. తెఱ; ముసుఁగు. (విల్యమ్సు.)

నిరింద్రియుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నేత్రాదీంద్రియములు లేనివాఁడు. ౨. రేతస్సు లేనివాఁడు.

నిరిచ్ఛుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ఇచ్ఛ లేనివాఁడు.

నిరీక్ష. సం. వి. ఆ. స్త్రీ.=నిరీక్షణము.

నిరీక్షకుఁడు. సం. విణ. (అ. క్షి కా. అ.) వీక్షించువాఁడు.

నిరీక్షణము. సం. వి. అ. న. ౧. దృష్టి, చూపు. ౨. చూచుట, కనుఁగొనుట. ౩. ఎదురుచూచుట. ౪. భావించుట, తలఁచుట.

నిరీక్షించు. సం. స. క్రి. ౧. చూచు.

వ... ప్రసాదసుముఖి యై శాంభవి నిలింపుల నిరీక్షించి మీ కభిమతం బైనవరం బడుగుఁడిచ్చెద... మార్క. ౬. ౧౨౪.

౨. ప్రతీక్షించు, ఎదురుచూచు.

వ. ఇ ట్లేకతంబ యేకవస్త్ర యై యోడ వెక్కవచ్చువారి నిరీక్షించు చున్న సత్యవతిం జూచి యామునివరుండు. భార. ఆది. ౩.౩౮.

౩. భావించు, ఎంచు.

ఉ. చంచలనేత్ర సీత విడఁజాలుదునే శుకయేమి గా నిరీక్షించితి నన్ను సృష్టి యిటఁ జీకటి చేసెదఁ జూడు మంచు రాత్రించరపుంగవుం డలుక దిక్కులు మ్రోయఁ బ్రయాణభేరి వేయించె సమస్తరాక్షసుల కింపొదవన్ బవరంపుఁదెంపునన్. రామా. ౮.౧౮౩.

నిరీక్షితము. సం. విణ. (అ. ఆ. అ.) నిరీక్షింపఁబడినది. వి. అ. న.=నిరీక్షణము.

నిరీతి. సం. విణ. (ఇ.) ఈతిబాధలు లేనిది.

నిరీశము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ప్రభువు లేనిది. ౨. దేవుఁడు లేనిది.

నిరీశ్వరుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) దేవుఁడు లేఁడనువాఁడు.

నిరీషము. సం. విణ. (అ. ఆ. అ.) లాంగలదండము లేనిది, ఏఁడికోల లేనిది. (నాఁగలి.) వి. అ. న. [illegible] నాఁగటికఱ్ఱు.

నిరీహ. సం. వి. ఆ. స్త్రీ. ౧. చేష్టాశూన్యత్వము, పని చేయకుండుట. ౨. ఇచ్ఛాశూన్యత, ఇచ్ఛ లేమి. ౩. ప్రయత్నము లేమి.

నిరీహుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. చేష్టాశూన్యుఁడు. ౨. ఇచ్ఛాశూన్యుఁడు. ౩. ప్రయత్నశూన్యుఁడు.

నిరు. అవ్య. గతార్థకము. (నిరుడు, నిన్న, నిప్పచ్చెము.) (శ. ర.)
జః నిన్న, నిరుడు.

నిరుంధత్. సం. శత్రు. నిరోధించుచున్న.

నిరుంధానము. సం. విణ. (అ. ఆ. అ.) నిరోధించుచున్నది.

నిరుకడము. వి. ఒకానొకచెట్టు. (శ. ర.)

నిరుకు. వి. (క. నిరఖు.) ౧. నిర్ణయము. ౨. నిర్ణయించినవెల. (శ. ర.)

నిరుకుళము. విణ. (సం. నిరర్గళమ్.) ~~నిరంకుశము.~~ ~~(వి. ని.)~~ అనర్గళము, అడ్డులేనిది.

గీ. నిగమనూపురములు మ్రోయ నిరుకుళముగ,
సిగ్గు వానిసకటి ప్రకాశింప నురము, కెంపు
లేరొండ గ్రక్కఁ జెక్కిళ్ల నగవు, మొలవ
న తీర్థమున నిల్చి పొల్చెఁ జక్రి. పాండు. ౨.
౨౭౯. (నిరుకళము. శ. ర. పా.)

నిరుక్తకారుఁడు. సం. వి. అ. పుం. నిరుక్తమును చేసినవాఁడు, యాస్కుఁడు.

నిరుక్తజుఁడు. సం. వి. అ. పుం. నియుక్తజుఁడు, భర్తచే నియుక్తుఁడగువానివలన పుట్టినవాఁడు, క్షేత్రజుఁడు.

నిరుక్తము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. అర్థవివరణము చేసి చెప్పఁబడినది, నిర్వచింపఁబడినది. ౨. నియుక్తము, నియోగింపఁబడినది. వి. అ. న. ౧. నిర్వచనము, పదముల అవయవార్థములను వివరించుటు. ౨. వేదాంగములలో నొకటి, వేదపదములకు అవయవార్థమును వివరించుచు యాస్కుఁడు రచించిన గ్రంథవిశేషము.

నిరుక్తి. సం. వి. ఇ. స్త్రీ. ౧. నిర్వచనము, ఒక పదముయొక్క ప్రకృతిప్రత్యయాద్యవయవముల యర్థమును చెప్పి దానిసాముదాయికార్థమును దెలుపుట. ౨. (అలం.) ఒక అర్థాలంకారము.

శ్లో. నిరుక్తిర్యోగతో నామ్నా మన్యార్థత్వప్ర
కల్పనమ్, ఈదృశైశ్చరితైర్జానే సత్యం
దోషాకరో భవాన్. ౨౦ కువలయా.

౩. యాస్కుఁడు రచించిన నిరుక్తము.

నిరుచ్ఛ్వాసము. సం. విణ. (అ. ఆ. అ.) ఊపిరి లేనిది.

నిరుడు. వి. దే. (నిరు + ఏఁడు) గతవత్సరము, కడచిన సంవత్సరము.

గీ. నిరుడు నాఁగఁ బరుత్సంజ్ఞ పరగు చుండు.
ఆం. భా. ౧. ౯౬.

ఆ. కన్నులందు మదము గప్పి కానరు గాని,
నిరుడు ముందటేఁడు నిన్న మొన్న, దగ్ధు
లైనవారు దమకంటెఁ దక్కువా... వేమన.
౧. ౧౬౯.

చ. దొరసెమునందుఁ జుట్టుకొని తోరణకట్టె
నురోవిభాగముల్, నిరుడు పయోజకోశరమ
ణీయతఁ దాల్చెను వర్తమానవత్సరమున
నొప్పె హేమకలశంబులబాగున ముందటేఁ
టికిం, గరినిభయానచన్నుఁగవ కౌఁగిలిపట్టు
లు గాక యుండునే. క్రీడా. ౨౦౪.

నిరుతి. వి. (సం. నిరృతిః. క. నిరుతి.) నైరృతుఁడు, నిరృతి.

క... ఆర్చుచున్, సురబలము లసురపుత్రులు, నిరు
తికి వెన్నిచ్చి కదిరి నిల్వక భీతిన్. కు. సం.
౧౨. ౭౨.

న [illegible] నారిమాయల కనిన్ బ్రతిమాయ

లొనర్చి పేర్చుసం,గర మొనరింప...కు.సం. ౧౨. ౮౨౨. ('నిరుబుతి' అపముద్రి.)

నిరుత్తరుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ప్రతివచనము లేనివాఁడు, జవాబు చెప్పనివాఁడు; జవాబు పొందనివాఁడు. ౨. ఎవనికంటె శ్రేష్ఠుఁడు లేఁడో . వాఁడు, అనుత్తరుఁడు, మిక్కిలి శ్రేష్ఠుఁడు.

నిరుత్సవము. సం. విణ. (అ. ఆ. అ.) ఉత్సవములు లేనిది.

నిరుత్సాహము. సం. విణ. (అ. ఆ. అ.) ఉత్సాహము లేనిది.

నిరుత్సుకుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. మిక్కిలి ఉత్సుకుఁడు, ఇష్టార్థమునకై మిగుల తహతహపడువాఁడు. ౨. అనుత్సుకుఁడు, తహతహ లేనివాఁడు.

నిరుదకము. సం. విణ. (అ. ఆ. అ.) నిర్జలము, ఉదకము లేనిది.

నిరుద్ధము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. అడ్డగింపఁబడినది. ౨. చెఱఁ బెట్టఁబడినది; రాకపోకలు లేకుండునట్లు ఆఁక పెట్టఁబడినది.

నిరుద్యముఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ప్రయత్నము లేనివాఁడు, సోమరి.

నిరుద్యోగుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ఉద్యోగము లేనివాఁడు, ప్రయత్నము లేనివాఁడు; వ్యాపారము లేనివాఁడు.

నిరుద్వేగము. సం. విణ. (అ. ఆ. అ.) ఉద్వేగము లేనిది, శాంతము.

నిరుధ్యమానము. సం. విణ. (అ. ఆ. అ.) నిరోధింపఁబడుచున్నది.

నిరుపద్రవము. సం. విణ. (అ.ఆ.అ.) ౧. విపత్తు లేనిది, ఉపప్లవము లేనిది. ౨. బాధ లేనిది.

నిరుపధి. సం. విణ. (ఇ.) కపటము లేనిది, మోసము లేనిది.

నిరుపపత్తి. సం. విణ. (ఇ.) ఉపపత్తి లేనిది.

నిరుపప్లవము. సం=నిరుపద్రవము.

నిరుపమము. సం. విణ.(అ.ఆ.అ.) అనుపమము, అసమానము, సాటి లేనిది.

నిరుపహతము. సం.విణ.(అ.ఆ.అ.)౧.కొట్టుపడనిది. ౨. ఉపద్రవము లేనిది. ౩. నాశము లేనిది.

నిరుపహతి. సం. విణ. (ఇ.)=నిరుపహతము.

నిరుపాఖ్యము. సం. విణ. (అ.ఆ.అ.) అసత్పదార్థము. (వంధ్యాపుత్త్రాది.) వి. అ. న. - వర్ణింప శక్యము కానిది - బ్రహ్మము.

నిరుపాధి. సం. విణ. (ఇ.) ఉపాధి లేనివాఁడు.

నిరుపాధికుఁడు. సం. విణ. (అ. ఆ. అ.)=నిరుపాధి.

నిరుపాయము. సం. విణ. (అ.ఆ. అ.) ఉపాయము లేనిది.

నిరుపేక్షము. సం. విణ. (అ. ఆ. అ.) ఉపేక్ష లేనిది.

నిరుహ్యమానము. సం. విణ. (అ. ఆ. అ.) నిర్వహింపఁబడుచున్నది.

నిరూఢము. సం. విణ. (అ.ఆ.అ.) ౧. మిక్కిలి రూఢమైనది, ప్రసిద్ధి కెక్కినది. ౨. రూఢము, సంకేతసిద్ధము, జనవ్యవహారసిద్ధము. (అర్థము. వ్యతి. యౌగికము.) ౩. నిరూఢలక్షణచే అర్థమును బోధించునది.(శబ్దము.) ౪. నిర్వహింపఁబడినది. ౫. ఊఢము కానిది, పెండ్లియాడఁబడనిది.

నిరూఢలక్షణ. సం. వి. ఆ. స్త్రీ. వ్యాకరణకోశాదులయందు ప్రసిద్ధమగునర్థమును దెలుపు లక్షణ. (ఉదా:—లావణ్యము, అనుకూలము, ప్రతికూలము.)

నిరూఢి. సం. వి. ఇ. స్త్రీ. ౧. మిక్కిలి ప్రసిద్ధి

౨. (విద్యాదులయందు) ప్రవీణత, కౌశల్యము. ౩. నిరూఢలక్షణ. ౪. నిర్ధారణ, నిశ్చయము.

నిరూపకుఁడు. సం. విణ. (అ.పికా.అ.) నిరూపించువాఁడు, నిరూపణ చేయువాఁడు.

నిరూపణ. సం. వి. ఆ. స్త్రీ.=నిరూపణము.

నిరూపణము. సం. వి. అ. న. ౧. నిర్ధారణ చేయుట, నిర్ణయించుట. ౨. విచారణము, అరయిక. ౩. తార్కాణ, నిదర్శనము. ౪. చూపు; చూచుట. ౫. యథార్థస్థితి తెలియునట్లు నిర్వచించుట.

నిరూపణీయము. సం. విణ. (అ. ఆ. అ.) నిరూపింపఁదగినది, నిరూపణ చేయఁదగినది.

నిరూపయత్. సం. శత్రు. నిరూపించుచున్న.

నిరూపయమాణము. సం. విణ. (అ. ఆ. అ.) నిరూపించుచున్నది.

నిరూపయితృ. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) నిరూపించువాఁడు, నిరూపణ చేయువాఁడు.

నిరూపయితవ్యము. సం=నిరూపణీయము.

నిరూపించు. సం. స. క్రి. ౧. నిర్ణయించు.

గీ. వినుము విప్రకామార్థభోజనము లోను, గాఁ
గఁ గలుగు వేదోక్తప్రకారభోజనములు వ్ర
తహాని సేయవు నరవరేణ్య, యని నిరూపిం
చి పలికి యిట్లనిరొ మఱియు. భార. శాం. ౪. ౩౬౬.

వ. ...మరణభయంబున కిది నిమిత్తం బని నిరూపింప రాదు. మార్క. ౧. ౫౬.

౨. ఏర్పాటుచేయు.

వ. ...కురుక్షేత్రంబు దఱియం జొచ్చి యందొక్క రమణీయప్రదేశంబు విడిదల గా నిరూపించి నిలిచి... భార. ఉద్యో. ౪. ౧౬౪.

౩. గ్రహించు, తెలిసికొను.

గీ. ఇట్లు దమ్ము నిరూపింప నితరజనము, లకు నశ
క్యంబు గాఁగ సల్లాపరసము, ననుభవించు
చు నల్లనల్లన లతాంగి, యరిగె నర్తనమండ
పోపాంతమునకు. భార. విరా. ౩. ౪౨.

శ్లో. తయో స్తద్వచనం శ్రుత్వా జజ్ఞిరే నేతరే
జనాః. సం. భార. విరా. ౨౭. ౨౫.

౪. నిర్వచించు, స్వరూపమును నిర్ధారణచేయు.

౫. (నాట్య.) అభినయించు.

నిరూపితము. సం. విణ. (అ. ఆ. అ.) నిరూపింపఁబడినది, నిరూపణ చేయఁబడినది.

నిరూప్యమాణము. సం. విణ. (అ. ఆ. అ.) నిరూపింపఁబడుచున్నది, నిరూపణ చేయఁబడుచున్నది.

నిరూప్యము. సం=నిరూపణీయము.

నిరూహణము. సం. వి. అ. న.=నిరూహము.

నిరూహము. సం. విణ. (అ. ఆ. అ.) ఊహలేనిది. వి. అ. పుం. (వైద్య.) గుదద్వారమున దోషమును వెడలించుటకై చేయువస్తి భేదము. (ఇందు క్షీరకషాయాదు లుపయోగింపఁబడును. తైల ముపయోగించువస్తి అనువాసన మనఁబడును.)

నిర్ఋతి. సం. విణ. (ఇ.) ఉపద్రవము లేనిది. వి. ఇ. పుం. దక్షిణపశ్చిమదిక్పాలకుఁడు. స్త్రీ. ౧. అలక్ష్మి. ౨. అధర్మునిభార్య. ౩. అధర్ముని కూఁతురు. ౪. మృత్యువుభార్య. ౫. మూల నక్షత్రము.

నిరోధకుఁడు. సం. విణ. (అ. ధికా. అ.) నిరోధించువాఁడు.

నిరోధనము. సం. వి. అ. న.=నిరోధము.

నిరోధనీయము. సం=నిరోద్ధవ్యము.

నిరోధము. సం. వి. అ. పుం. ౧. బంధించుట, [illegible]

శ్లో. వైశ్య స్సర్వస్వదండ స్స్యా త్సంవత్సరనిరోధతః. మను. ౪. ౩౮౫.

౨. రాకపోకలు లేకుండునట్లు అడ్డుపెట్టుట. ౩. అడ్డగింత. ౪. నాశము. ౫. వశపఱుచుకొనుట. ('యోగశ్చిత్తవృత్తి నిరోధః.' పాతంజలయోగసూత్రము.)

నిరోధి. సం. విణ. (న్. నీ. న్.) నిరోధించువాఁడు.

నిరోధించు. సం. స. క్రి. నిరోధము చేయు; అడ్డగించు.

(యమభటులు.) మ...భీకరులై యొక్కటఁ జుట్టుముట్టుకొని మార్గంబున్ నిరోధించినన్. ఉ. రా. ౩. ౩౩౧.

నిరోద్ధ. సం. విణ. (ఋ. ద్ధ్రీ. ఋ.) నిరోధించువాఁడు.

నిరోద్ధవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) నిరోధింపఁదగినది.

నిరోధ్యము. సం=నిరోద్ధవ్యము.

నిర్గంధనము. సం. విణ. (అ. ఆ. అ.) గంధనము లేనిది. వి. అ. న. మిగుల హింసించుట; చంపుట, మారణము.

నిర్గంధపుష్పి. సం. వి. ఈ. స్త్రీ. శాల్మలి, బూరుగు †.

నిర్గంధము. సం. విణ. (అ. ఆ. అ.) గంధము లేనిది.

నిర్గచ్ఛత్. సం. శత్రు. నిర్గమించుచున్న.

నిర్గతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నిష్క్రాంతము, వెడలినది. ౨. నశించినది. ౩. పైకి వచ్చినది. (రసము, రక్తము మొ.) ౪. ఉద్గతము, బయలుదేఱినది. (మొగ్గ, మొక్క మొ.)

నిర్గతి. సం. వి. ఇ. స్త్రీ. ౧. వెలువడుట. ౨. నిష్క్రమణము, వెడలిపోవుట.

నిర్గమనము. సం. వి. అ. న. ౧=నిర్గతి. ౨. ద్వారము.

నిర్గమనుఁడు. సం. వి. అ. పుం. ప్రతీహారి, ద్వారపాలకుఁడు.

నిర్గమము. సం. వి. అ. పుం=నిర్గమనము.

నిర్గమించు. సం. అ. క్రి. వెడలు, బయలుదేఱు; ఉద్భవించు.

గీ. అనినఁ దేజస్విఁ జేసి చంద్రార్థమౌళి, శిశ్నమున నిర్గమించుటఁ జేసి యితఁడు, శుక్రుఁ డను పేర వర్తించు సుదతి నీకుఁ, బ్రియ మొనర్చితి ననియె సంప్రీతితోడ. భార. శాం. ౫. ౪౮౫.

వ. అవ్విరోచననందనుశరీరంబుననుండి సురూపయు సుగౌరయు నగునొక్కమగువ నిర్గమించినం గని కౌశికుండు...భార. శాం. ౪. ౪౦౦.

వ...ఇట్లు రోషసంఘూర్ణితుం డగువిష్ణువక్త్రంబున మహాతేజం బుద్భవించె బ్రహ్మశంకరశక్రాదిసకలదేవశరీరములయందుఁ దీవ్రతేజంబులు నిర్గమించె...మార్క. ౬. ౮౪.

నిర్గమము. సం. వి. అ. పుం. దేశము, విలాతి.

నిర్గర్వము. సం. విణ. (అ. ఆ. అ.) గర్వము లేనిది.

నిర్గళనము. సం. వి. అ. న. వెలికి జాఱుట.

నిర్గుండి. సం. వి. ఈ. స్త్రీ. ౧. సిందువారము, వావిలి †. ౨. నల్లవావిలి †. ౩. కరహాటము, మంగ †.

నిర్గుణుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) గుణములు లేనివాఁడు.

నిర్గూఢము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. సంవృతము, కప్పఁబడినది. ౨. మిక్కిలిగూఢమైనది. వి. అ. పుం. వృక్షకోటరము, చెట్టుతొఱ్ఱ.

నిర్గౌరవుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) గౌరవము లేనివాఁడు, మరియాద లేనివాఁడు.

నిర్గ్రంథకుఁడు. సం. విణ. (అ. థికా. అ.) ౧. నిస్సహాయుఁడు, ఒంటరి. ౨. వస్త్రరహితుఁడు. ౩. హృదయగ్రంథి వీడినవాఁడు, జ్ఞాని. ౪. ఫలశూన్యుఁడు, వ్యర్థుఁడు. వి. అ. పుం. ౧. క్షపణకుఁడు. ౨. దిగంబరసన్న్యాసి. ౩. జూదరి.

నిర్గ్రంథనము. సం. వి. అ. న. మారణము, చంపుట.

నిర్గ్రంథుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నిర్ధనుఁడు, బీదవాఁడు. ౨. నిస్సహాయుఁడు, ఒంటరి. ౩. హృదయగ్రంథి వీడినవాఁడు, జ్ఞాని. ౪. మూర్ఖుఁడు. ౫. జూదరి. వి. అ. పుం. ౧. క్షపణకుఁడు. ౨. దిగంబరసన్న్యాసి. ౩. ముని.

నిర్గ్రాహ్యము. సం. విణ. (అ. ఆ. అ.) తప్పక గ్రహింపఁదగినది.

నిర్ఘటము. సం. వి. అ. న. బహుజనసమ్మర్దము కల యంగడి. విణ. (అ. ఆ. అ.) ఘటము లేనిది. (కల్ప.)

నిర్ఘర్షణకము. సం. విణ. (అ. ణికా. అ.) రాచునది. వి. అ. న. దంతచూర్ణము, పండ్లతోముపొడి.

నిర్ఘర్షణము. సం. విణ. (అ. ఈ. అ.) రాచుటకు సాధనమైనది. వి.అ.న. రాచుట, రాపు, ఒఱపిడి.

నిర్ఘాతనము. సం.వి.అ. న. (వైద్య.) యంత్రాదులచే అదిమి రసి మున్నగువానిని వెలికి తీయుట.

నిర్ఘాతము. సం. వి. అ. పుం. ౧. ఘాతము, చేటు. ౨. దెబ్బ, కొట్టు. ౩. సుడిగాలి, బోరుగాలి. ౪. వజ్రాయుధము.

నిర్ఘృణుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. దయ లేనివాఁడు, క్రూరుఁడు. ౨. జుగుప్స లేనివాఁడు, రోయనివాఁడు.

నిర్ఘోషము. సం. విణ. (అ. ఆ. అ.) ఘోషము లేనిది, ధ్వని లేనిది. వి. అ. పుం. ౧. శబ్దము, మ్రోఁత. ౨. మహాధ్వని.

నిర్ఘోషించు. సం. అ. క్రి. ధ్వనిచేయు.
మ... వెంబడి బ్రహ్మహత్యయును నిర్ఘోషించు
చున్ భీమరూ, పనిరుద్ధాభ్రధరాతికంపన మెల
ర్పన్ వచ్చె వేగంబునన్. సేతు. ౩.౧౩౭. పా.

నిర్జనము. సం. విణ. (అ. ఆ. అ.) జనము లేనిది. వి. అ. న. ఏకాంతము, జనము లేనిచోటు.

నిర్జయము. సం. వి. అ. పుం. పూర్ణవిజయము, నిండుగెలుపు.

నిర్జర. సం. వి. ఆ. స్త్రీ. ౧. గుడూచి, తిప్పతీఁగ. ౨. తాలపర్ణి, ముర అనుగంధద్రవ్యము.

నిర్జరము. సం. వి. అ. న. అమృతము.

నిర్జరసర్షపము. సం. వి. అ. పుం. దేవసర్షపము, తెల్లావ.

నిర్జరాయువు. సం. విణ. (ఉ.) జరాయువు-మావి-నుండి వచ్చునది. (మృగాది.)

నిర్జరుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ముదిమి లేనివాఁడు. వి. అ. పుం. దేవత, వేలుపు.

నిర్జలము. సం. విణ. (అ. ఆ. అ.) జలము లేనిది.

నిర్జలైకాదశి. సం. వి. ఈ. స్త్రీ. (ఆచమనసమయమునఁ దప్ప నితరసమయమున నీరైనను త్రాగక ఉపవాసము చేయఁ దగినయేకాదశి.) జ్యేష్ఠశుక్ల ఏకాదశి.

నిర్జాతము. సం. విణ. (అ. ఆ. అ.) ఉద్భూతము, పుట్టినది; బయలుదేఱినది.

నిర్జించు. సం. స. క్రి. జయించు, వశపఱచుకొను.
సీ. దుర్జయవీరుల నిర్జించితివి నీవు శాత్రవయోధుల సమయఁజేయ. భార. అశ్వ. ౩. ౬.
గీ...ఇంద్రి, యముల నిర్జించి సత్త్వాదు లవులఁద్రోచి, యేను శాంతిసుఖంబున కెలయు టనఘ. భార. శాం. ౫. ౩౯౫.

నిర్జితి. సం. వి. ఇ. స్త్రీ. నిర్జయము, నిండుగెలుపు.

నిర్జితుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) పరాజితుఁడు, జయింపఁబడినవాఁడు; వశీకృతుఁడు, లోఁబఱచుకొనఁబడినవాఁడు.

నిర్జిహ్వము. సం. విణ. (అ. ఆ. అ.) నోటినుండి వెలికి వచ్చిననాలుక కలది. వి. అ. పుం. భేకము, కప్ప.

నిర్జీవము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. జీవము లేనిది, జీవాత్మ లేనిది; ప్రాణము లేనిది, చనిపోయినది. ౨. ప్రాణులు లేనిది.

నిర్ఝరము. సం. వి. అ. పుం. న. ఝరము, సెలయేఱు. పుం. ౧. తుషానలము, ఊఁకనిప్పు. ౨. ఏనుఁగు. ౩. సూర్యాశ్వము.

నిర్ఝరి. సం. వి. ఈ. స్త్రీ. నది, సెలయేఱు. వి. పుం. -సెలయేళ్లు కలది- పర్వతము.

నిర్ఝరిణి. సం. వి. ఈ. స్త్రీ. నది, సెలయేఱు.

నిర్ణయత్. సం. శత్రు. నిర్ణయించుచున్న.

నిర్ణయనము. సం. వి. అ. న. నిర్ణయించుట.

నిర్ణయనీయము. సం=నిర్ణేయము.

నిర్ణయపాదము. సం. వి. అ. పుం. చతుష్పాదాత్మక మగు వ్యవహారముయొక్క నిర్ణయాత్మక మగు సిద్ధిపాదము, తీర్పు.

నిర్ణయమానము. సం. విణ. [illegible] నిర్ణయించుచున్నది.

నిర్ణయము. సం. వి. అ. పుం. ౧. నిశ్చయము, నిర్ధారణ. ౨. (మీమాంస.) అధికరణపంచావయవములలో నయిదవది; సిద్ధాంతము, నిష్కర్షము. ౩. (న్యాయ.) పక్షప్రతిపక్షములను విమర్శించి విషయము నిర్ధారణచేయుట. ౪. (వ్యవహార.) తీర్పు. (చూ. నిర్ణయపాదము.)

నిర్ణయించు. సం. స. క్రి. స్థిరపఱచు, నిశ్చయించు.
సీ. జిహ్వాగ్రమునఁ బరీక్షింపంగ లవణాబ్ధికలశార్ణవంబులు దెలియవచ్చు, దలపున భేదంబు గలుగంగ మృగనాభి హిమవాలుకల నిర్ణయింపవచ్చుఁ. గీ.గాని లేకున్న నేకప్రకారమై స, మస్తమును సంతతభ్రాంతి నావహించు, ననఁగ నీశ్వరనారసింహాక్షమాధిపతియశశ్చంద్రకాకదంబములు నిగిడె. వరాహ. ౧. ౪౧.

నిర్ణాయకుఁడు. సం. విణ. (అ. యికా. అ.) ౧. నిర్ణయించువాఁడు. ౨. నిర్ణయింపఁజేయువాఁడు.

నిర్ణాయనము. సం. వి. అ. న. ౧. నిర్ణయింపఁజేయుట; నిర్ణయము చేయుట. ౨. మరణము. ౩. ఏనుఁగుయొక్క అపాంగప్రదేశము.

నిర్ణిక్తము. సం. విణ. (అ. ఆ. అ.) - శోధితము- ౧. కడుగఁబడినది, శుద్ధము చేయఁబడినది. ౨. పవిత్రము చేయఁబడినది.

నిర్ణిక్తి. సం. వి. ఇ. స్త్రీ. ౧. శుద్ధి. కడుగుట. ౨. పాపము పోఁగొట్టుట.

నిర్ణిద్రము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నిద్రలేనిది, జాగరూకమైనది, జాగ్రత్త కలది. ౨. ముకుళితము కానిది, వికసించినది. (పుష్పాది.)

నిర్ణీతము. సం. విణ. (అ. ఆ. అ.) నిర్ణయింపఁబడినది, నిర్ణయము చేయఁబడినది.

నిర్ణీతి. సం. వి. ఇ. స్త్రీ. నిశ్చయము.

క. కాలాపాణిగ్రహశుభ, వేళానిర్ణీతి కిపుడ విచ్చేయుము...వసు. ౩. ఆ.

నిర్ణీయమానము. సం. విణ. (అ. ఆ. అ.) నిర్ణయింపఁబడుచున్నది.

నిర్ణుదత్. సం. శత్రు. తొలఁగించుచున్న.

నిర్ణుదమానుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) తొలఁగించుచున్నవాఁడు.

నిర్ణుద్యమానము. సం. విణ. (అ. ఆ. అ.) తొలఁగింపఁబడుచున్నది.

నిర్ణేకము. సం. వి. అ. పుం. ౧. మిక్కిలిశుద్ధి. ౨. పాదప్రక్షాళనాదికము. ౩. పాపపరిహారము. ౪. ప్రాయశ్చిత్తము.

నిర్ణేజకుఁడు. సం. విణ. (అ. జికా. అ.) శుద్ధిచేయువాఁడు. వి. అ. పుం. చాకలి.

నిర్ణేజనము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. పాపము పోఁగొట్టుసాధనమైనది. ౨. కడుగుటకు సాధనమైనది. ౩. ఉదుకుటకు సాధనమైనది. వి. అ. న. ౧. కడుగుట. ౨. పాపము పోఁగొట్టుట. ౩. ప్రాయశ్చిత్తము.

నిర్ణేత. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) ౧. నిర్ణయించువాఁడు. ౨. న్యాయాధ్యక్షుఁడు, వివాదనిర్ణయము చేయువాఁడు, తీర్పుచెప్పువాఁడు. ౩. నేత, నాయకుఁడు.

నిర్ణేతవ్యము. సం= నిర్ణేయము.

నిర్ణేయము. సం. విణ. (అ. ఆ. అ.) నిర్ణయింపఁదగినది, నిర్ణయము చేయఁదగినది.

నిర్ణోదకుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) తొలఁగించువాఁడు.

నిర్ణోదనీయము. సం. విణ. (అ. ఆ. అ.) తొలఁగింపఁదగినది.

నిర్ణోదము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. తొలఁగించునది, పోఁగొట్టునది. ౨. నిరసించునది. వి. అ. పుం. ౧. తొలఁగించుట. ౨. త్రోసివేయుట, నిరసించుట.

నిర్ణోది. సం. విణ. (న్. నీ. న్.) తొలఁగించువాఁడు.

నిర్ణోద్యము. సం= నిర్ణోదనీయము.

నిర్దగ్ధము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. చక్కఁగా కాలినది. ౨. కాలనిది.

నిర్దటుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. దయలేనివాఁడు. ౨. పరాపవాదరతుఁడు, పరులపై అపవాదములు వేయుటయందాసక్తి కలవాఁడు. ౩. వ్యర్థుఁడు, పనికిమాలినవాఁడు. ౪. మత్తిల్లినవాఁడు.

నిర్దడుఁడు. సం=నిర్దటుఁడు. (అ. ని.)

నిర్దయము. సం. విణ. (అ. ఆ. అ.) దయలేనిది, క్రూరము. క్రి. విణ. క్రూరముగా, దయ లేకుండఁగా.

నిర్దరము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కఠినము. ౨. సిగ్గు లేనిది. ౩. నిర్భయము, భయము లేనిది. ౪. నిర్ఝరము, సెలయేఱు. వి. అ. న. సారము.

నిర్దళనము. సం. వి. అ. న. పూర్తిగా చీల్చుట; ఛేదించుట.

నిర్దళితము. సం. విణ. (అ. ఆ. అ.) పూర్తిగా ఛేదింపఁబడినది; పూర్తిగా చీల్పఁబడినది.

నిర్దశనము. సం. విణ. (అ. ఆ. అ.) పండ్లు లేనిది, దంతములు లేనిది.

నిర్దశము. సం. విణ. (అ. ఆ. అ.) పదిదినములు కడచినది, పదిదినములు దాఁటినది.

నిర్దహనము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. పూర్తిగా కాల్చునది. ౨. అగ్ని లేనిది. ౩. కాలుట లేనిది; వేఁడిమిలేనిది. వి. అ. న. మిగులకాల్చుట.

నిర్దహించు. సం. స. క్రి. బాగుగా కాలుచు, పూర్తిగా కాలుచు.

ఆ. అమ్మహాత్ముఁ డశుచు లైనవారల నవి, నిర్దహించుఁ గాన నీవు పరమ, శుచివి గమ్ము నీకుఁ జొప్పడు నఖిలమ,హోత్రవీర్య మనియె సాదరమున. భార. కర్ణ. ౧. ౨౯౫.

వ ... ఇందిరావరుఁడు వరప్రదుం డఖిలవంద్యుఁడు గర్భమునంద యుండి య,చ్చెరువుగ నిర్దహించె నవిజేయనురాహితశక్త్రు లన్నియుఁజ. హరి. ఉ. ౧౦. ౨౧౫.

నిర్దాత. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) ౧. మిక్కిలి ఛేదించువాఁడు; మిగుల చీల్చువాఁడు. ౨. గొప్పదాత, మిక్కిలి యిచ్చువాఁడు. ౩. శోధకుఁడు, శుద్ధిచేయువాఁడు. ౪. (పైరుమున్నగునవి) కోయువాఁడు.

నిర్దారణము. సం. వి.అ.న. చక్కఁగా చీల్చుట.

నిర్దారితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. పూర్తిగా ఛేదింపఁబడినది; పూర్తిగా చీల్పఁబడినది. ౨. విప్పఁబడినది, తెఱవఁబడినది. (నేత్రాది.)

శ్లో. నాగః ... క్రోధాక్రాంతః క్రూర నిర్దారితాక్షః ప్రేక్షాంచక్రే నైవ కించి న్మదాంధః. శిశు. ౧౮. ౨౮.

నిర్దిగ్ధుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. అనులిప్తుఁడు, పూయఁబడినవాఁడు. ౨. మాంసలుఁడు, కండబలుపు కలవాఁడు.

నిర్దిశత్. సం. శత్ర. నిర్దేశించుచున్న.

నిర్దిశ్యమానము. సం. విణ. (అ. ఆ. అ.) నిర్దేశింపఁబడుచున్నది.

నిర్దిష్టము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. చూపఁబడినది. ౨. ఏర్పాటు చేయఁబడినది. ("నిర్దిష్టాం కులపతినా స పర్ణశాలా మధ్యాస్య." సం. రఘు. ౧. ౯౫.) ౩. ఆజ్ఞాపింపఁబడినది. ౪. ఉపదేశింపఁబడినది. ౫. కథితము, నిర్ణయపూర్వకముగా చెప్పఁబడినది, నిరూపింపఁబడినది.

నిర్దిష్టి. సం. వి. ఇ. స్త్రీ. నిర్దేశించుట.

నిర్దేశకుఁడు. సం. విణ. (అ. శికా. అ.) నిర్దేశించువాఁడు.

నిర్దేశనము. సం. వి. అ. న. నిర్దేశించుట.

నిర్దేశనీయము. సం= నిర్దేష్టవ్యము.

నిర్దేశము. సం. వి. అ. పుం. ౧. చూపుట ౨. ఆజ్ఞ, పనుపు. ౩. ఉపదేశము. ౪. కథనము, నిర్ణయపూర్వకముగా చెప్పుట. ౫. ఏర్పాటు. ౬. నిశ్చయము. ౭. ప్రతిపాదకశబ్దము. ౮. ఉపాంతము, దాపు. ౯. వేతనము, జీతము. ("కాలమేవం ప్రతీక్షేత నిర్దేశం భృతకోయథా." వాచ.)

నిర్దేశి. సం. విణ. (న్. నీ. న్.) నిర్దేశించువాఁడు.

నిర్దేశించు. సం. స. క్రి. ౧. నిరూపించు, నిర్ణయపూర్వకముగా చెప్పు.

క. విను మజుఁడు శ్రద్ధ యతిపా,తని యది గలవాఁడు గౌరవశ్రేష్ఠుం డా,తనియన్నము భోజ్యతరం,బని నిర్దేశించె నెల్లయమరులు వినఁగన్. భార. శాం. ౫. ౨౪౮.

వ. అని నిర్దేశించి నీవు నిజేచ్ఛం బ్రవర్తింపుమని పలికి... భార. శాం. ౬. ౫౩౦.

వ. అయ్యముండును నద్దురాత్ముల నుపలక్షించి గతి నిర్దేశించిన... మార్క. ౨. ౪౮.

౨. చూపు. ౩. ఆజ్ఞాపించు.

నిర్దేశ్యము. సం=నిర్దేష్టవ్యము.

నిర్దేష్ట. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) నిర్దేశించువాఁడు.

నిర్దేష్టవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) నిర్దేశింపఁదగినది.

నిర్దైన్యము. సం. విణ. (అ. ఆ. అ.) దైన్యము లేనిది.

నిర్దోషము. సం. విణ. (అ. ఆ. అ.) దోషము లేనిది.

నిర్ద్రోహుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ద్రోహము లేనివాఁడు.

నిర్ద్వంద్వుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ద్వంద్వములు లేనివాఁడు. (చూ. ద్వంద్వము.) ౨. శీతోష్ణములు సుఖదుఃఖములు మున్నగు ద్వంద్వములు లేనివాఁడు.

నిర్ధనుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ధనములేనివాఁడు, దరిద్రుఁడు.

నిర్ధరించు. సం. స. క్రి. ౧. నిర్ధారణచేయు, నిశ్చయించు. కాశీ. ౫. ఆ. (శ. ర.)

నిర్ధర్మము. సం. విణ. (అ. ఆ. అ.) ధర్మము లేనిది.

నిర్ధారకుఁడు. సం. విణ. (అ. రికా. అ.) నిర్ధారణ చేయువాఁడు.

నిర్ధారణ. సం. వి. ఆ. స్త్రీ=నిర్ధారణము.

నిర్ధారణము. సం. వి. అ. న. ౧. నిశ్చయము. ౨. నిర్ణయించుట, నిష్కర్షించుట, తీర్చుట. ౩. (జాతిగుణక్రియాసంజ్ఞల ననుసరించి) సముదాయమునుండి ఒకదానిని వేఱుచేయుట.

నిర్ధారణీయము. సం=నిర్ధార్యము.

నిర్ధారము. సం. వి. అ. పుం=నిర్ధారణము.

నిర్ధారయత్. సం. శతృ. నిర్ధారణ చేయుచున్న.

నిర్ధారయమాణము. సం. విణ. (అ. ఆ. అ.) నిర్ధారణ చేయుచున్నది.

నిర్ధారయితృ. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) నిర్ధారణ చేయువాఁడు.

నిర్ధారయితవ్యము. సం=నిర్ధార్యము.

నిర్ధారి. సం. విణ. (న్. ణీ. న్.) నిర్ధారణ చేయువాఁడు.

నిర్ధారించు. సం. స. క్రి. నిశ్చయించు.

శా. ఈరీతిన్ వెనువెంట దేవళుని రా నిచ్ఛాగతిం
బోయి నీ,హారక్షోణిధరంబుచేరువల జే
యన్ గోగణంబున్ సుప,ర్వారాతుల్ గని
చెప్ప భార్గవుఁడు కార్యం బాత్మ నూహించి
ని,ర్ధారించెన్ బలమర్దనాధ్వరపశుగ్రాహం బ
వశ్యంబు గాన్. వరాహ. ౫. ౭౪.

నిర్ధారితము. సం. విణ. (అ. ఆ. అ.) నిర్ధారణ చేయఁబడినది, నిర్ధారింపఁబడినది.

నిర్ధార్యమాణము. సం. విణ. (అ. ఆ. అ.) నిర్ధారణ చేయఁబడుచున్నది.

నిర్ధార్యము. సం. విణ. (అ. ఆ. అ.) నిర్ధారింపఁదగినది, నిర్ధారణ చేయఁదగినది, నిశ్చయింపఁదగినది.

నిర్ధూతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నిరస్తము, విదుల్పఁబడినది. ౨. త్రోసివేయఁబడినది. ౩. తొలఁగింపఁబడినది. ౪. త్యక్తము, విడువఁబడినది. ౫. ఖండింపఁబడినది, నిరాకరింపఁబడినది. (వాదము మొ.)

నిర్ధూమము. సం. విణ. (అ. ఆ. అ.) ధూమము లేనిది.

నిర్ధౌతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. బాగుగా కడుగఁబడినది. ౨. శుభ్రముగా చేయఁబడినది.

నిర్నాభి. సం. విణ. (ఇ) ౧. బొడ్డు లేనిది. ౨. నాభిని అతిక్రమించినది, బొడ్డుక్రిందికి దిగినది.

శ్లో. నిర్నాభి కౌశేయ ముపాత్తబాణ మభ్యంగ
నేపథ్య మలంచకార. సం. కు. సం. ౭. ౭.

నిర్నిమిత్తము. సం. విణ. (అ. ఆ. అ.) నిమిత్తము లేనిది, అకారణము.

నిర్నిమేషము. సం. విణ. (అ. ఆ. అ.) నిమేషము, ఱెప్పపాటు లేనిది.

నిర్బంధ. సం. విణ. (ఋ. ధ్రీ. ఋ.) నిర్బంధించువాఁడు.

నిర్బంధకుఁడు. సం. విణ. (అ.ధికా.అ.) నిర్బంధించువాఁడు.

నిర్బంధనీయము. సం. విణ. (అ.ఆ.అ.) నిర్బంధింపఁదగినది.

నిర్బంధము. సం. వి. అ. పుం. ౧. బలాత్కారము. ౨. ఆగ్రహము, పట్టుదల. ౩. గట్టిగా బంధించుట.

నిర్బంధి. సం. విణ. (న్. నీ. న్.) నిర్బంధించువాఁడు.

నిర్బంధించు. సం. స. క్రి. ౧. గట్టిగా బంధించు, మెదలకుండఁగా చేయు.

శా. భూలోకంబున దుష్టశాత్రవచయంబుం జంపి ధరష్ఠులన్, బాలింపంగ జనించినాఁడవు మహీభారావతీర్ణక్రియాశీలత్వంబు వహించి నీ విపుడు లక్ష్మీనాథ యీపాముతో, బాలక్రీడలు సల్ప నేమిటికి నిర్బంధించి మర్దింపవే. వి.పు.౮. ౧౮౪.

౨. బలాత్కరించు.

నిర్బంధ్యము. సం= నిర్బంధనీయము.

నిర్బద్ధము. సం. విణ. (అ.ఆ.అ.) ౧. నిర్బంధింపఁబడినది. ౨. బలాత్కరింపఁబడినది.

నిర్బధ్నత్. సం. శత్ర. నిర్బంధించుచున్న.

నిర్బధ్యమానము. సం. విణ. (అ.ఆ.అ.) నిర్బంధింపఁబడుచున్నది.

నిర్బర్హణము. సం. వి. అ. న. నిబర్హణము, చంపుట.

నిర్బలము. సం. విణ. (అ.ఆ.అ.) బలము లేనిది.

నిర్బాధము. సం. విణ. (అ.ఆ.అ.)-బాధ లేనిది- ౧. అప్రతిబంధము, అడ్డు లేనిది. ౨. ఉపద్రవము లేనిది, పోవడి లేనిది. ౩. వివిక్తము, జనసమ్మర్దము లేనిది.

నిర్బీజ. సం. వి. ఆ. స్త్రీ. లఘుద్రాక్ష, కిసిమిసి.

నిర్బీజము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. విత్తనము లేనిది. ౨. కారణము లేనిది. వి.అ.పుం.సమాధిభేదము.

నిర్భక్తము. సం. విణ. (అ.ఆ.అ.) ౧. అన్నము లేనిది. ౨. ఆహారము లేకుండ పుచ్చుకొనఁబడినది. (మందు.)

నిర్భగ్నము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. విఱువఁబడినది, తునియలు చేయఁబడినది. ౨. వంపఁబడినది.

నిర్భటము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. దృఢము, గట్టిది. ౨. భటులు లేనిది.

నిర్భయము. సం. విణ. (అ.ఆ.అ.) ౧. భయమునుండి తొలఁగినది, జంకు లేనిది. ౨. అపాయమునుండి తొలఁగినది, అపాయము లేనిది, సేమము కలది. వి. అ. న. భయాభావము, భయము లేమి.

ఉ. ఇందుల కిమ్మెయిన్ మనుజు లెన్నఁడు వత్తురె వచ్చిరేని యానందముఁ బొంది నిర్భయమునన్ శయనింతురె... భార. ఆది. ౬. ౧౭౬.

ద్వి. నావుడు విని సీత నరనాథుఁ జూచి, నీ వుండఁగా నాకు నిర్భయం బధిప. రం.రా. అయో. ౧౦౪ పా. ౨౩ పం.

నిర్భరము. సం. విణ. (అ. ఆ. అ.) - మిక్కిలి భారము కలది- ౧. అతిమాత్రమైనది, అధికము. ౨. తీవ్రమైనది. (ఆతపాది.) ౩. గాఢమైనది. (నిద్ర, ఆలింగనము మొ.) ౪. (సమాసాంతమునందు) పూర్ణమైనది, నిండినది. (ఆనందనిర్భరుఁడు మొ.) ౫. భారము లేనిది.

ఉ. నీవలనన్ మహాత్మ విను నిర్భరచిత్తుఁడనై
తి...భార. అశ్వ. ౧. ౧౪౬.

వి. అ. న. ౧. అతిశయము, ఆధిక్యము. ౨. భారము లేమి.

క్రి. విణ. ౧. మిక్కుటముగా, అధికముగా. (శ. ర.) ౨. గాఢముగా.

నిర్భరుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) వేతనము లేని వాఁడు. (భృత్యుఁడు మొ.)

నిర్భర్త్సకుఁడు. సం. విణ. (అ. త్సికా. అ.) నిర్భర్త్సించువాఁడు.

నిర్భర్త్సన. సం. వి. ఆ. స్త్రీ.=నిర్భర్త్సనము.

నిర్భర్త్సనము. సం. వి. అ.న. ౧. బెదరించుట, బెదరింపు. ౨. అభిభవము, తిరస్కారము. ౩. అలక్తము, లత్తుక. (కే. ని.)

నిర్భర్త్సనీయము. సం. విణ. (అ.ఆ.అ.) నిర్భర్త్సింపఁదగినది.

నిర్భర్త్స్యమానుఁడు. సం. విణ. (అ.ఆ.అ.) నిర్భర్త్సించుచున్నవాఁడు.

నిర్భర్త్సయిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) నిర్భర్త్సించువాఁడు.

నిర్భర్త్సయితవ్యము. సం=నిర్భర్త్సనీయము.

నిర్భర్త్సి. సం. విణ. (న్. నీ. న్.) నిర్భర్త్సించువాఁడు.

నిర్భర్త్సించు. సం. స. క్రి. ౧. అభిభవించు, తిరస్కరించు. ౨. అదలించు, బెదరించు.

వ...అసూయాకుటిలం బగు కటాక్షవీక్షణంబు
నం దర్జించె నిట్లు నిర్భర్త్సింపఁబడి వైదర్భిం
జూచి ... శుద్ధాంతచారిణి మహీకాంతుని
తో నిట్లనిరొ. నైష. ౮. ౪౨.

నిర్భర్త్సితుఁడు. సం.విణ. (అ.ఆ.అ.) ౧. నిర్భర్త్సింపఁబడినవాఁడు, బెదరింపఁ బడినవాఁడు. ౨. అభిభూతుఁడు, తిరస్కరింపఁబడినవాఁడు.

నిర్భర్త్స్యమానము. సం. విణ. (అ. ఆ. అ.) నిర్భర్త్సింపఁబడుచున్నది.

నిర్భర్త్స్యము. సం=నిర్భర్త్సనీయము.

నిర్భాగ్యుఁడు. సం. విణ. (అ.ఆ.అ.) భాగ్యము లేనివాఁడు, అదృష్టహీనుఁడు.

నిర్భిన్నము. సం. విణ. (అ. ఆ. అ.)- మిక్కిలి భేదింపఁబడినది-౧. పగులఁగొట్టఁబడినది; చీల్పఁబడినది. ౨. నాటఁబడినది. (ఆ. ని.)

నిర్భుగ్నము. సం. విణ. (అ.ఆ. అ.) ౧. వంకరైనది; వికృతాకారము కలది. ౨. వంకరకానిది, సరళము, తిన్ననిది. ౩. ఒకటితో నొకటి రాచుకొనునది.

శ్లో. ఏకీకృతత్వచి నిషిక్త ఇవావపీడ్య నిర్భుగ్న
పీనకుచకుట్మలయా ఽనయా మే. మాలతీ. ౬.
౧౨.

నిర్భృతి. సం.విణ. (ఇ) భృతి లేనివాఁడు, కూలి లేనివాఁడు.

నిర్భేదకుఁడు. సం. విణ. (అ. దికా. అ.) నిర్భేదించువాఁడు. (నిర్భేదనీయము మొ. భేదనీయము మొ. వానివలె గ్రహించునది.)

నిర్భేదము. సం. వి. అ. పుం. ౧. భేదించుట, చీల్చుట. ౨. చీలిక. ౩. (అభిప్రాయము, రహస్యము మొ.) బయలుపఱుచుట, వెలువరించుట; ఉద్ఘాటించుట.

నిర్భేదించు. సం.స. క్రి. బద్దలుచేయు, చీల్చు.

వ. ఈక్షణంబున నిన్ను నిర్భేదించి నీగర్భంబు
న నున్నయతలవితలాదిసప్తపాతాళలోకం
బులు చీకాకుగావించి...ఉ.రా.౫.౧౧౨.

నిర్భేద్యము. సం. విణ. (అ. ఆ. అ.) భేదింపరానిది, చీల్ప రానిది.

నిర్మంథకుఁడు. సం. విణ. (అ. థికా. అ.) మథించువాఁడు.

నిర్మంథనము. సం. వి. అ. న. ౧. మథించుట, త్రచ్చుట. ౨. అరణి, త్రచ్చి నిప్పుపుట్టించు కఱ్ఱ. ౩. హింసనము, ధ్వంసము.

నిర్మంథనీయము. సం. విణ. (అ.ఆ.అ.) మథింపఁదగినది.

నిర్మంథము. సం=నిర్మంథనము.

నిర్మంథ్యము. సం. విణ. (అ. ఆ. అ.) మథింపఁదగినది, త్రచ్చఁదగినది. వి. అ. న. అరణి, మథించి నిప్పు పుట్టించుకఱ్ఱ.

నిర్మక్షికము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. మక్షికలు లేనిది, ఈఁగలు లేనిది. ౨. నిర్జనము. (చోటు.) అవ్య. అ. న. మక్షికాభావము, ఈఁగలులేమి; జనములేమి.

వ. కృతం భవతేదానీం నిర్మక్షికమ్... శాకుం. ౨.

నిర్మత్సరము. సం. విణ. (అ. ఆ. అ.) మత్సరము లేనిది.

నిర్మథనము. సం=నిర్మంథనము.

నిర్మథము. సం. వి. అ. పుం=నిర్మంథనము.

నిర్మదము. సం. విణ. (అ. ఆ. అ.) మదము లేనిది. అవ్య. అ. న. మదాభావము, మదములేమి.

నిర్మనుష్యము. సం. విణ. (అ. ఆ. అ.) నిర్జనము, మనుష్యులులేనిది. (ఇట్లే: నిర్మనుజము మొ.)

నిర్మముఁడు. సం. విణ. (అ. ఆ. అ.) మమకారము లేనివాఁడు, నాది అనెడిఅభిమానము లేనివాఁడు.

నిర్మర్యాదము. సం. విణ. (అ. ఆ. అ.) మర్యాద లేనిది. అవ్య. అ. న. మర్యాదలేమి.

నిర్మలము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ముఱికి లేనిది, శుద్ధము, శుభ్రము. ౨. తెల్లనిది. ౩. పాపము లేనిది. వి. అ. న. ౧. అభ్రకము. ౨. నిర్మాల్యము.

నిర్మలోపలము. సం. వి. అ. పుం. ౧. తెల్లని ఱాయి. ౨. స్ఫటికమణి.

నిర్మాంసము. సం. విణ. (అ. ఆ. అ.) మాంసము లేనిది; కండ లేనిది.

నిర్మాణము. సం. వి. అ. న. ౧. సృజించుట, సృష్టి. ౨. చేయుట. ౩. (గ్రంథాదుల) రచన. ౪. నిర్మించుటకు సాధనము. ౫. పన్నిక, కూర్పు. ౬. రూపము, ఆకృతి. ౭. గ్రంథము, కృతి. ౮. సారము. ౯. యోగ్యత, ఔచితి.

నిర్మాత. సం. విణ. (ఋ. త్రి. ఋ.) నిర్మించువాఁడు.

నిర్మాతవ్యము. సం. విణ. (అ.ఆ.అ.) నిర్మింపఁదగినది.

నిర్మానుషము. సం. విణ. (అ. ఆ. అ.) నిర్జనము, మనుష్యులు లేనిది. అవ్య. అ. న. మనుష్యాభావము, మనుష్యులులేమి.

నిర్మాయకుఁడు. సం. విణ. (అ.ఇకా.అ.) ౧. నిర్మించువాఁడు. ౨. మాయ లేనివాఁడు.

నిర్మాయి. సం. విణ. (న్.నీ.న్.) నిర్మించువాఁడు.

నిర్మార్జనము. సం. విణ. (అ. ఆ. ఆ.) మార్జనము లేనిది. వి. అ. న. క్షాళనము, కడుగుట; శుద్ధి చేయుట.

నిర్మాల్య. సం. వి. ఆ. స్త్రీ. పృక్క.

నిర్మాల్యము. సం. వి. అ. న. దేవతలను పూజించి పిమ్మట తీసివేసినపుష్పాదికము; ధరించి తీసివేసినపుష్పాదికము.

నిర్మించు. సం. స. క్రి. ౧. సృజించు.

(నారాయణుఁడు.) వ... చరాచరంబులఁ బురాతనసర్గంబులచందంబున నిర్మించి... వి. పు. ౧. ౯౧.

౨. చేయు. ౩. (గ్రంథాదులను) రచించు.

మ... ప్రబంధంబూని నిర్మించుటే, సరసత్వం [illegible] జ్ఞులార నిరసించం బోకుఁడీ...

ఉ. రా. పీఠి. ౧౪.

౪. (గృహాదులను) కట్టు.

వ...ఇటు ధృతరాష్ట్రుండు దననిర్మింపం బంచిన సభ దుర్యోధనునకుం జూపి ... భార. సభా. ౨. ౧౩౪. భార. సభా. ౧. ౪.

నిర్మితము. సం. విణ. (అ. ఆ. అ.) నిర్మింపఁబడినది.

నిర్మితి. సం. వి. ఇ. స్త్రీ. నిర్మించుట.

నిర్మిత్స. సం. వి. ఆ. స్త్రీ. నిర్మింప నిచ్ఛ.

నిర్మిత్సితము. సం. విణ. (అ. ఆ. అ.) నిర్మింప నిచ్ఛగింపఁబడినది.

నిర్మిత్సువు. సం. విణ. (ఉ) నిర్మింప నిచ్ఛగించువాఁడు.

నిర్మిమీష. సం. వి. ఆ. స్త్రీ. నిర్మింప నిచ్ఛ.

నిర్ముక్తము. సం. వి. అ. పుం. కుబుసము విడిచిన పాము.

నిర్ముక్తి. సం. వి. ఇ. స్త్రీ. ముక్తి, బంధమునుండి విడివడుట.

నిర్ముక్తుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. విడువఁబడినవాఁడు, విడిచిపెట్టఁబడినవాఁడు. ౨. సంసారాదిబంధవిముక్తి నొందినవాఁడు. వి. అ. పుం. సంగము విడిచినసన్న్యాసి.

నిర్మూలకుఁడు. సం. విణ. (అ. లికా. అ.) నిర్మూలించువాఁడు.

నిర్మూలనము. సం. వి. అ. న. ౧. ఉత్పాటనము, పెల్లగించుట. ౨. నాశముచేయుట.

నిర్మూలనీయము. సం. విణ. (అ. ఆ. అ.) నిర్మూలింపఁదగినది.

నిర్మూలపఱచు. మి. స. క్రి. నాశముచేయు.

గీ. పూల నేసినవాని నిర్మూలపఱచి, ఱాల నేసి
నవాని హేరాళ మైన్యలీలఁ గరుణించితివి
దయాశీల నీవుఁ, జాల నపరాధి నంచు నా
కేల కాఁచవ. నిరం. ౩. ౪

నిర్మూలము. సం. విణ. (అ. ఆ. అ.) - మూలము లేనిది- ౧. వేరు లేనిది. (చెట్టు.) ౨. ఆధారము లేనిది. (వచనము, నేరము మొ.) ౩. మూలము లేనిది, పూర్తిగా నశించినది. ౪. నిర్మూలము చేయునది, పూర్తిగా నశింపఁజేయునది.

నిర్మూలయత్. సం. శత్రు. నిర్మూలించుచున్న.

నిర్మూలయమానము. సం. విణ. (అ. ఆ. అ.) నిర్మూలించుచున్నది.

నిర్మూలయిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) నిర్మూలించువాఁడు.

నిర్మూలయితవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) నిర్మూలింపఁదగినది.

నిర్మూలించు. సం. స. క్రి. -నిర్మూలముచేయు.- ౧. పెకలించు. ౨. ఊడఁబెఱుకు, ఊడఁదీయు.

క. ఏలింతు దివము సురలను, జాలింతు మహేం
ద్రయువతిభాగ్యశ్రీలం, దూలింతు దానవుల
ని, ర్మూలింతు రిపుప్రియాంగనులభూషణ
ముల్. భాగ. ౭. ౪౮౯.

౩. నాశనముచేయు.

వ...నీయందుఁ గలనిఖిలజంతువుల నిర్మూలించి ...ఈయేడులోకంబుల నీఱు గావించెద... ఉ. రా. ౭. ౧౧౨.

నిర్మూలితము సం. విణ. (అ. ఆ. అ.) నిర్మూలింపఁబడినది.

నిర్మూల్యమానము. సం. విణ. (అ. ఆ. అ.) నిర్మూలింపఁబడుచున్నది.

నిర్మూల్యము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నిర్మూలింపఁదగినది. ౨. విలువ లేనిది.

నిర్మృష్టము. సం. విణ. (అ. ఆ. అ.) శుద్ధి చేయఁబడినది.

నిర్మేయము. సం.=నిర్మాతవ్యము.

నిర్మోకము. సం. వి. అ. పుం. ౧. మోచనము, విడిచిపెట్టుట. ౨. పాముకూసము, కుబుసము. ౩. కవచము, ఉరశ్ఛదము. ౪. ఆకాశము. (మే. ని.)

నిర్మోక్షము. సం. వి. అ. పుం. నిశ్శేష మగు మోక్షము, సంపూర్ణవిముక్తి.

నిర్మోచనము. సం. వి. అ. న. ౧. నిశ్శేషముగా విడిచిపెట్టుట, పూర్ణవిముక్తి. ౨. పూర్తిగా విడిపించుట.

నిర్మోహుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) మోహము లేనివాఁడు.

నిర్యంత్రణము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. యంత్రణ లేనిది; బాధ లేనిది. ౨. నిరర్గళము, అడ్డు లేనిది. ౩. ఉచ్ఛృంఖలము, బంధము లేనిది. వి. అ. న. నిష్పీడనము, పిడుచుట; నలఁచుట. అవ్య. అ. న. ౧. అడ్డులేమి. ౨. బంధములేమి, ఉచ్ఛృంఖలత. ౩. బాధలేమి.

నిర్యంత్రితము. సం. విణ. (అ. ఆ. అ.) అడ్డము లేనిదిగా చేయఁబడినది.

నిర్యత్నుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) యత్నము లేనివాఁడు, సోమరి.

నిర్యాణము. సం. వి. అ. న. ౧. నిస్సరణము, వెడలుట. ౨. ప్రాణవాయువు దేహమునుండి వెడలుట, మరణము. ౩. ముక్తి, మోక్షము. ౪. అధ్వనిర్గమము, పయనమగుట. ౫. గజాపాంగదేశము, ఏనుఁగుకడగన్ను. ౬. దామము, పశువులకాలికి కట్టుత్రాడు. (ఆ. ని.)

నిర్యాతకుఁడు. సం. విణ. (అ. తికా. అ.) ప్రేతవాహకుఁడు, పీనుఁగును మోచికొని పోవువాఁడు.

నిర్యాతనము. సం. వి. అ. న. ౧. ప్రతిదానము, మరల ఇచ్చుట; ఇచ్చినదానికి ప్రతిగా నిచ్చుట. ౨. ఈవి, దానము. ౩. ప్రతీకారము, చేసినదానికి ప్రతిచేయుట. ౪. వైరశుద్ధి, పగతీర్చుకొనుట. ౫. మారణము, చంపుట. ౬. ఋణాదిశోధనము, అప్పు లోనగువానిని తీర్చుట. ౭. న్యాససమర్పణము, దాఁచఁబెట్టినసొమ్మును తిరిగి అప్పగించుట.

నిర్యాతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. వెడలినది. ౨. గతించినది, చచ్చినది. వి. అ. న. ౧. వెడలుట. ౨. మరణము.

నిర్యాతి. సం. వి. ఇ. స్త్రీ. ౧. నిస్సరణము, వెడలుట. ౨. ప్రయాణము. ౩. ప్రాణోత్క్రమణము, మరణము.

నిర్యాత్యము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. శోధనీయము, తీర్పఁదగినది. (ఋణాది.) ౨. ప్రతిదేయము, తిరుగ ఈయఁదగినది. (న్యాసాది.)

నిర్యాపణము. సం. వి. అ. న. తఱుమఁగొట్టుట; వెడలఁగొట్టుట.

నిర్యాముఁడు. సం. వి. అ. పుం. పోతవాహుఁడు, ఓడ నడపువాఁడు. (ఆ. ని.)

నిర్యాసము. సం. వి. అ. పుం. న. ౧. వృక్షాదిక్షీరము, మ్రానిబంక. ౨. కాఁచి దింపిన ద్రవము, కషాయము. ౩. ద్రవద్రవ్యము. (జలాది.)

నిర్యుక్తి. సం. విణ. (ఇ)=నిర్యుక్తికము. అవ్య. ఇ. న. ౧. కూడికలేమి. ౨. సంబంధములేమి. ౩. అర్హతలేమి, ఉచితముకామి.

నిర్యుక్తికము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. యుక్తి లేనిది, కూడిక లేనిది. ౨. పొసఁగనిది, న్యాయము లేనిది. ౩. తగనిది, అర్హము కానిది.

నిర్యూథము. సం. విణ. (అ. ఆ. అ.) గుంపునుండి వీడినది, కదుపును పాసినది.

నిర్యూషము. సం. వి. అ. పుం. నిర్యాసము, బంక.

http://telugudesis.com

నిర్యూహము. సం. వి. అ. పుం. ౧. వెలుపలి ద్వారములు లోనగువానిమీఁద మదగజాకారముగా కట్టినశిఖరము. ౨. గోడనుండి వెలికి యేనుఁగుదంతమువలె నుండుమ్రానిచీల; చిలుకకొయ్య. ౩. గోడపైని కఱ్ఱతో కట్టినగువ్వగూఁడు. ౪. ఆపీడము, సిగబంతి. ౫. ద్వారము, వాకిలి. ౬. కషాయము, క్వాథము. ౭. నిర్యాసము, చెట్టుబంక.

నిర్లక్షణము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. శుభలక్షణములు లేనిది. ౨. ఏర్పడనిది, (లక్షణములచే) వేఱుపఱుపఁబడనిది. ౩. అముఖ్యము, ప్రధానము కానిది. ౪. కళ లేనిది; డాగు పడనిది. ౫. పాండురపృష్ఠము, తెల్లనివీపు కలది.(వాచ.)

నిర్లజుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) సిగ్గు లేనివాఁడు.

మ.అని నీచేతఁ బరాజితుండ నయి నాయంగార
పర్ణత్వ మింకను దాల్పక మది నంత నిర్ల
జుఁడనే... భార. ఆది. ౭. ౪౯.

నిర్లజ్జుఁడు. సం=నిర్లజుఁడు.

నిర్లింగము. సం. విణ. (అ. ఆ. అ.) గుఱుతు లేనిది, ఆనవాలు లేనిది.

నిర్లిప్తము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. లేపనరహితము, పూఁత లేనిది. ౨. నిస్సంగము, తగులు లేనిది.

నిర్లుంచనము. సం. వి. అ. న. ౧. ఒలుచుట, పొట్టు లోనగునవి తీయుట. ౨. త్రుంచుట.

నిర్లుంఠనము. సం. వి. అ. న. అపహరణము, మ్రుచ్చిలించుట.

నిర్లూత. వి. జలజంతువిశేషము.

గీ. వెలంక నిర్లూత కోచు తాఁబేలు పిడుక, మొ
సలిశింశుమారము పెద్దమొసలి సీఱు,పాప...
హంస. ౪. ౧౯౬.

నిర్లేఖనము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. గోఁకుటకు సాధనమైనది. ౨. వ్రాయుటకు సాధనమైనది. (కలము మొ.) వి. అ. న. ౧. (మురికి లోనగువానిని) గోఁకుట. ౨. వ్రాయుట.

నిర్లేపము. సం=నిర్లిప్తము.

నిర్లోభుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) లోభము లేనివాఁడు, ఆశ లేనివాఁడు.

నిర్లోమము. సం. విణ. (న్. మ్నా, అ, న్. న్.) రోమములు లేనిది, బొచ్చు లేనిది.

నిర్ల్వయని. సం. వి. ఈ. స్త్రీ. -సర్పము దీనియందు లీనమై యుండును.- ౧.పాముకూసము. ౨. పుట్ట. (కల్ప.)

నిర్వక్తవ్యము. సం=నిర్వచనీయము.

నిర్వచనము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. మాటాడనిది, మిన్నకుండునది. ౨. వచనము లేనిది, గద్యశూన్యము. (కావ్యము.) వి. అ. న. ౧. ఉచ్చరించుట. ౨. అవయవార్థమును చెప్పుట, అర్థవివరణముచేసి చెప్పుట. ౩. సామెత. ౪. ప్రసిద్ధి.

నిర్వచనీయము. సం. విణ. (అ. ఆ. అ.) నిర్వచింపఁదగినది.

నిర్వచించు. సం. స. క్రి. నిర్వచనము చేసి చెప్పు, స్పష్టముగా చెప్పు.

గీ...భ్రూమధ్యమాస్థలంబు,వరణ సంసారదోష
నివారణంబు, నాశి యింద్రియదోషవినా
శనంబుఁ, జేయుచుండుట యిది నిర్వచింపఁ
బడియె. కాశీ. ౨. ౧౧౯.

నిర్వణము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. వనము నుండి వెలికి వచ్చినది; వనమునకు వెలుపల నున్నది. ౨. వనములు లేనిది; బయలైనది.

నిర్వపణము. సం. వి. అ. న. ౧. పితృతర్పణము

విడఁచుట. ౨. దానము, ఈవి. ౩. యజ్ఞాదులందు దేవతలకు అన్నాదులను పంచుట. ౪. విత్తనములు చల్లుట.

నిర్వయని. సం. వి. ఈ. స్త్రీ. పాముకూసము. (ఆ. ని.)

నిర్వర్ణనము. సం. వి. అ. న. చూపు, ఆలోకనము; సూక్ష్మముగా పరికించుట.

నిర్వర్ణించు. సం. స. క్రి. ఆలోకించు, చూచు.

వ... పూర్ణచంద్రు దర్శించుకలశాంబుధి తెఱంగున సరోవరంబు నిర్వర్ణించుతర్షితునిమాడ్కి... నిరం. ౧. ౭౯.

నిర్వర్తకుఁడు. సం. విణ. (అ. ర్తికా. అ.) నిర్వర్తించువాఁడు, నెఱవేర్చువాఁడు.

నిర్వర్తనము. సం. వి. అ. న. నిష్పాదనము, నెఱవేర్చుట, సిద్ధింపఁజేయుట.

నిర్వర్తనీయము. సం=నిర్వర్తితవ్యము.

నిర్వర్తమానము. సం. విణ. (అ. ఆ. అ.) నిర్వర్తించుచున్నది.

నిర్వర్తి. సం. విణ. (న్. నీ. న్.) నెఱవేర్చునది, నిర్వర్తించునది.

నిర్వర్తించు. సం. స. క్రి. ౧. నెఱవేర్చు; చేయు.

సీ... దేవపిత్రతిథిజ్ఞాతిమిత్రకార్యములు నిర్వర్తించుసువినయవంతులైన తనయులఁ గన్నాఁడు... భార. శాం. ౬. ౫౪౭.

వ... దుర్యోధనుసందర్శనంబును నిర్వర్తించి... భార. ఉద్యో. ౧. ౨౩౦.

వ... నిఖిలకర్మకలాపంబు నిర్వర్తించి... మార్క. ౮. ౨౪. నిరం. ౧. ౭౬.

౨. సిద్ధముచేయు, ఒడఁగూర్చు.

వ. అని నిశ్చయించి యతనికి నాహారసంఛాదనంబులు సమీచీనంబులుగా నిర్వర్తింప దగువారి నియోగించి... భార. శాం. ౩. ౪౯౩.

నిర్వర్తిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) నిర్వర్తించువాఁడు.

నిర్వర్తితము. సం. విణ. (అ. ఆ. అ.) నిర్వర్తింపఁబడినది, నెఱవేర్పఁబడినది.

నిర్వర్తితవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) నిర్వర్తింపఁదగినది.

నిర్వర్తిల్లు. సం. స. క్రి. నెఱవేఱు. (శ. ర.)

నిర్వర్త్యమానము. సం. విణ. (అ. ఆ. అ.) నిర్వర్తింపఁబడుచున్నది.

నిర్వర్త్యము. సం. విణ. (అ. ఆ. అ.) నిర్వర్తింపఁదగినది, ఒడఁగూర్పఁదగినది, నెఱవేర్పఁదగినది.

నిర్వహణము. సం. వి. అ. న. -నిర్వహించుట- ౧. నెఱవేర్చుట, ౨. జరుపుట, కొనసాగించుట. ౩. (నాటక.) ప్రస్తుతకథాసమాప్తిరూప మయిన నాటకసంధి. (ఈయర్థమున ఆకారాంతస్త్రీలింగ మగు నని కొందఱు.)

నిర్వహణీయము. సం=నిర్వోఢవ్యము.

నిర్వహత్. సం. శత్రు. నిర్వహించుచున్న.

నిర్వహించు. సం. స. క్రి. ౧. నెఱవేఱుచు, పూర్తిచేయు.

వ... ధర్మదేవత... యాగవిశేషవిధానంబు వరప్రదానంబున నిర్వహించె... భార. శాం. ౫. ౩౬౨.

౨. అన్నాదు లిడి పోషించు, భరించు.

చ. ఆదరఁగ ధర్మనందనుఁ డహర్పతిచేత వరంబు పేర్మితోఁ, బడసి మహీసురోత్తముల భవ్యులఁ బల్వుర నిర్వహించె నృపుఁడు ద్రుపదాధిరాజసుత పొల్పుగ వండినశాకమూలముల్, గడుసుచి నిష్టభోజనసుఖంబున

http://telugthesis.com

దృష్టియుఁ జేయుచుండఁగన్. భార. అర. ౧. ౪౪.

౩. నెఱపు, జరపు.

ఆ. వార్తయందు జగము వర్తిల్లుచున్నది, యదియు లేనినాఁడ యఖిలజనులు, నంధకారమగ్ను లగుదురు గావున, వార్త నిర్వహింపవలయుఁ బతికి. భాగ. సభా. ౧. ౫౦.

౪. చేయు.

సీ. ప్రాణినకులు సూత్రపఱచి లోకహితంబుగా నిర్వహించె నెవ్వానిబుద్ధి. వరాహ. ౧. ౯.

అ. క్రి. జీవించు, బ్రదుకు.

క. నిన్నుం జూసి నిమిషంబయిన నిర్వహింప నేర మని ధర్తరాష్ట్రకేనియు గరుడగమను గమనంబున గొండంబడియె నంత. భార. సభా. ౨. ౮౩.

గీ. కాన నిశ్రీకమైననాకంబునందు, నిర్వహింపఁగలే నైతి నీరజాక్ష, కలిమి చాలనివారికి బలము గలదె. దశా. ౨. ౮౨.

ఉ. మ్రాఁకున నిద్రవోవ నరిమర్దనుపంపున వచ్చి ఘూకముల్, కాకముల న్వధించె నిది కక్కసపుంబని నిర్వహించుటె, ట్లీకడ నీతికార్యపరు లిందఱుఁ బోలినభంగిఁ జెప్పుఁడా, నాకిపుడంచు రా జడిగినన్... వేం. పంచ. ౩. ౧౧.

నిర్వహిల్లు. సం. అ. క్రి. ౧. జరుగు. ౨. నెఱవేఱు. (శ. ర.)

నిర్వాచ్యము. సం=నిర్వచనీయము.

నిర్వాణము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. శాంతము, ఆఱిపోయినది. (గర్వము, దీపము మొ.) ౨. శూన్యము, లేనిది. ౩. మృతము, చచ్చినది. ౪. నిశ్చలము, చలనము లేనిది. ౫. నీళ్ల మునిఁగినది. (ఏనుఁగు.) ౬. అస్తమించినది. (సూర్యాది.) వి. అ. న. ౧. అస్తమించుట. ౨. వినాశము, మరణము. ౩. శూన్యత్వము. ౪. అపవర్గము, మోక్షము. ౫. నిర్వృతి, ఆనందము. ౬. విశ్రాంతి, ఊరడుపు. ౭. సంగమము, కూడిక. ౮. గజమజ్జనము, ఏనుఁగు నీళ్లలో మునుఁగుట. ౯. విద్యోపదేశగ్రంథభేదము. (నిర్వాణతంత్రాది.) ౧౦. (నాభిదేశమందు జపింపఁదగిన) ప్రణవపుటితమాతృకాపుటిత మగు స్వాభీష్టమంత్రము.

నిర్వాణి. సం. విణ. (న్. ఈ. న్.) -నిర్వాణము కలవాఁడు- ౧. శాంతుఁడు.

ద్వి. బాపురే నిర్వాణి బాపురే తపసి. బస. పు. ౩. ౧౧౨౯ పం.

౨. ముక్తి నొందినవాఁడు.

నిర్వాణుఁడు. సం. వి. అ. పుం. ౧. పనివాఁడు, సేవకుఁడు. ౨. బరువు మోసెడివాఁడు. ౩. చరమాశ్రమమం దున్నవాఁడు, సన్న్యాసి. ౪. ముక్తి నొందినవాఁడు.

నిర్వాతము. సం. విణ. (అ. ఆ. అ.) వాతము లేనిది, వాయువు లేనిది. (స్థలాది.) అవ్య. అ. స. వాతాభావము, గాలిలేమి.

నిర్వాదము. సం. విణ. (అ. ఆ. అ.) వాదము లేనిది. వి. అ. పుం. ౧. -నికృష్టవాదము- జనవాదము, నింద. ౨. -నిష్కృష్టవాదము- నిశ్చితవాదము. అవ్య. అ. స. వాదములేమి.

నిర్వాపకుఁడు. సం. విణ. (అ. ఇకా. అ.) నిర్వాపము చేయువాఁడు.

నిర్వాపణము. సం. వి. అ. న. ౧. దానము, ఈవి. ౨. తర్పణ మిచ్చుట. ౩. (దీపాదులను) ఆర్పుట. ౪. (విత్తనములను) చల్లుట, విత్తుట. ౫. ఉపశమింపఁ జేయుట, అడఁచుట. ౬. నాశము చేయుట. ౭. మారణము, చంపుట. ౮. చల్లఁ జేయుట.

వ...తస్యాః శరీరనిర్వాపణాయ. శాకుం. ౩. ౪. శిశిరోపచారద్రవ్యము, చలువచేయుమందు లోనగునది.

నిర్వాపము. సం. వి. అ. పుం. ౧. దానము. ౨. తర్పణము ఇచ్చుట. ౩. (అగ్ని లోనగువానిని) ఆర్చుట, చల్లార్చుట.

నిర్వాపయిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) ౧. ఆర్చునది, చల్లార్చునది. ౨. పోఁగొట్టునది.

నిర్వార్యుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నిర్ధార్యుఁడు, సత్త్వసంపత్తితో - సంపదాపదలందు వికారము నొందనిచిత్తముతో - పని చేయువాఁడు. ౨. అనివార్యుఁడు, అడ్డగింపరానివాఁడు.

నిర్వాసనము. సం. విణ. (అ. ఆ. అ.) వాసన లేనిది. వి. అ. న. ౧. నిస్సారణము, (ఊరు లోనగువానినుండి) వెళ్లఁగొట్టుట. ౨. మారణము, చంపుట. ౩. విసర్జనము, విడుచుట.

నిర్వాసము. సం. వి. అ. పుం. ప్రవాసము, ఇల్లు వెడలిపోవుట; పరదేశమున వసించుట. ౨. వెళ్లఁగొట్టుట. ౩. చంపుట.

నిర్వాసితము. సం. విణ. (అ. ఆ. అ.) వెళ్లఁగొట్టఁబడినది.

నిర్వాహకుఁడు. సం. విణ. (అ. హికా. అ.) నిర్వహించువాఁడు.

నిర్వాహము. సం. వి. అ. పుం. నిష్పాదనము, నెఱవేర్చుట, ఒనగూర్చుట.

నిర్వాహి. సం. విణ. (న్. నీ. న్.) ౧. నిర్వహించునది, నెఱవేర్చునది. ౨. వెలికిఁబుచ్చునది, వెలువరించునది. (చీము లోనగువానిని వెలికిఁ బుచ్చువ్రణము లోనగునది.)

నిర్వాహ్యము. సం.=నిర్వోఢవ్యము.

నిర్వింధ్యా. సం. వి. ఆ. స్త్రీ. వింధ్యపర్వతమునుండి ప్రవహించు నొకానొకనది.

శ్లో. నిర్వింధ్యాయాః పథి భవ రసాభ్యంతర స్సన్నిపత్య...మేఘ. ౧. ౨౯.

నిర్వికల్పము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. వికల్పము లేనిది, పక్షాంతరము లేనిది. ౨. సంశయము లేనిది, నిస్సందేహము. ౩. (వేదాంత.) జ్ఞాతృజ్ఞేయాదివిభాగములు కాని విశేష్యవిశేషణతా సంబంధము కాని లేక అఖండమై యుండునది. (బ్రహ్మాత్మైకతాజ్ఞానము, సమాధి.) ౪. (న్యాయ.) ప్రకారతావిశేష్యతాశూన్యమై సంబంధావగాహి కాని అతీంద్రియజ్ఞానము. క్రి. విణ. నిస్సందేహముగా.

నిర్వికారము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. వికారము లేనిది, మార్పు నొందనిది. ౨. కలఁగనిది, భయాదులచే కలఁతనొందనిది. (మనస్సు.) వి. అ. న. -పుట్టుట పెరుఁగుట లోనగుఆఱువికారములు లేనిది- బ్రహ్మము.

నిర్వికాసము సం. విణ. (అ. ఆ. అ.) -వికాసము లేనిది-౧. వికసింపనిది, విరియనిది. (పూవు.) ౨. కాంతి లేనిది. (దీపము మొ.) ౩. సంతోషము లేనిది. (ముఖము మొ.)

నిర్విఘ్నము, సం. విణ. (అ. ఆ. అ.) విఘ్నము లేనిది, అడ్డు లేనిది. క్రి. విణ. విఘ్నము లేకుండఁగా, అడ్డు లేకుండఁగా.

నిర్విచారము. సం. విణ. (అ. ఆ. అ.) విచారము లేనిది, ఆలోచనము లేనిది. క్రి. విణ. విచారము లేకుండ, ముందువెనుకలు చూడకుండ.

నిర్విచికిత్సము. సం. విణ. (అ. ఆ. అ.) నిస్సందేహము, సందేహము లేనిది.

నిర్విచేష్టము. సం. విణ. (అ. ఆ. అ.) చేష్ట లుడిగినది, వ్యాపారము లేకుండునది. (శరీరము మొ.)

http://telugathesis.com

నిర్విణ్ణుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) -నిర్వేదము పొందినవాఁడు- ౧. పూనినకార్యము నిష్ఫలమైనదని తెలిసికొని యనుతాపపడువాఁడు. ౨. ఖిన్నుఁడు; దుఃఖముచే కృశించినవాఁడు. ౩. తన్ను తాను తత్త్వజ్ఞానదుఃఖాదులచే హేయునిగా తలఁచుకొనువాఁడు. ౪. మిక్కిలి విరక్తుఁడు, మిక్కిలి వైరాగ్యము కలవాఁడు.

నిర్వితర్కము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. వితర్కము లేనిది, ఆలోచనము లేనిది. ౨. (యోగ.) సమాధిభేదము.

నిర్వినోదము. సం. విణ. (అ. ఆ. అ.) వినోదము లేనిది, కాలయాపనోపాయమైన క్రీడాదులు లేనిది.

నిర్విమర్శము. సం. విణ. (అ.ఆ.అ.) విమర్శము లేనిది, మంచిచెడ్డలు వివేచించుట లేనిది.

నిర్వివరము. సం, విణ. (అ. ఆ. అ.) -వివరము లేనిది- ౧. రంధ్రములు లేనిది. ౨. ఎడములేనిది, దట్టమైనది.

నిర్వివాదము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. వాదము లేనిది; తగవు లేనిది. ౨. ఆక్షేపము లేనిది, సర్వసమ్మతమైనది.

నిర్వివేకుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) వివేకము లేనివాఁడు, గుణదోషము లరయుశక్తి లేనివాఁడు, మూఢుఁడు.

నిర్విశంకుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) శంక లేనివాఁడు, జంకనివాఁడు, వెనుదీయనివాఁడు; సందేహము లేనివాఁడు.

నిర్విశేషము. సం. విణ. (అ. ఆ. అ.)-విశేషము-భేదము-లేనిది- ౧. భేదము చూపనిది. ౨. వేఱు కానిది, సమానమైనది.

శ్లో. "ప్రవాతనీలోత్పలనిర్విశేషమ్" సం. కు. సం. ౧. ౪౬.

౩. విశేషము లేనిది, ఆధిక్యము లేనిది. ౪. అవయవములు లేనిది. అవ్య. అ.న. విశేషములేమి, భేదములేమి.

నిర్విష. సం. వి. ఆ. స్త్రీ. అతివస.

నిర్విషము. సం. విణ. (అ.ఆ.అ.) విషము లేనిది. (పాము మొ.) అవ్య. అ. న. విషములేమి.

చ. అలయక యేన దేవయజనాధ్యయనవ్రత
పుణ్యకర్మముల్, సలుపుదునేని ... ఈ ప్ర
మద్వరకు నిర్విషమయ్యెడు నేఁడు మీద
యక్. భార. ఆది. ౧. ౧౪౫.

నిర్విషయము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. విషయము కానిది, గోచరము కానిది. ౨. విషయము-దేశము-లేనిది; దేశమునుండి తఱుమఁగొట్టఁబడినది. ౩. శబ్దాదివిషయసంగము లేనిది. (ఆత్మ.)

నిర్విష్టము. సం. విణ. (అ. ఆ. అ.) అనుభుక్తము, అనుభవింపఁబడినది. ౨. ప్రాప్తము, పొందఁబడినది. (కూలి మొ.) ౩. చొరఁబడినది, ప్రవేశించినది. (శ. ర.)

నిర్విష్టుఁడు. సం. వి. అ. పుం. కృతాగ్నిహోత్రుఁడు, అగ్నిహోత్రము చేసినవాఁడు.

నిర్వీర. సం. వి. ఆ. స్త్రీ. మగఁడును సంతానమును గతించినయాఁడుది.

నిర్వీరము. సం. విణ. (అ. ఆ. అ.) వీరులు లేనిది. (దేశము మొ.)

నిర్వీరుఁడు. సం. విణ. (అ.ఆ.అ.) వీరుఁడు కానివాఁడు, పిఱికివాఁడు.

నిర్వీర్యము. సం. విణ. (అ. ఆ. అ.) -వీర్యము లేనిది- ౧. పుంస్త్వము లేనిది. ౨. పౌరుషము లేనిది.

నిర్వృతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. స్వస్థము, సుఖముగా నుండునది, ౨. వశించినది.

నిర్వృతి. సం.వి.ఇ.స్త్రీ. ౧. స్వాస్థ్యము, సుఖముగా నుండుట. ౨. సుఖము. ౩. నాశము, మృత్యువు. ౪. మోక్షము.

శ్లో. ద్వారం నిర్వృతిసద్మనో విజయతే కృష్ణేతి వర్ణద్వయం. భామినీ. ౪. ౧౪.

నిర్వృత్తము. సం. విణ. (అ. ఆ. అ.) నెఱవేఱినది, సిద్ధించినది.

నిర్వృత్తి. సం. విణ. (ఇ) వృత్తి లేనివాఁడు, జీవికలేనివాఁడు. వి. ఇ. స్త్రీ. ౧. నెఱవేఱుట, సిద్ధి. ౨. మోక్షానందము. అవ్య. ఇ. న. వృత్తిలేమి, జీవికలేమి.

నిర్వేతనము. సం. విణ. (అ. ఆ. అ.) వేతనము లేనిది, జీతము లేనిది; గౌరవార్థమయినది. (ఉద్యోగము మొ.)

నిర్వేదము. సం.వి.అ.పుం. ౧. రోఁత. ౨. స్వావమానన, తన్నుతాను నిందించుకొనుట. (ఇది ఒకానొకవ్యభిచారిభావము. తత్త్వజ్ఞానదుఃఖేర్ష్యాదులచే కలుగును.) ౩. పరమవైరాగ్యము. 4. దుఃఖము.

నిర్వేదించు. సం. అ. క్రి. ౧. దుఃఖించు.

వ. కాశిరాజునరాజర్షికిం బుట్టి పెరుఁగుచుం గన్యాత్వమునఁ బెద్దకాలం బుండి తనదౌర్భాగ్యమునకు నిర్వేదించి పతిం గోరి పశుపతి నుద్దేశించి...భార. ఆది. ౩. ౨౫౩.

వ. ఇవ్విధంబునఁ దల్లియుఁ దండ్రియుఁ దనకు హితోపదేశంబు చేసి తనసౌమనస్యసౌముఖ్యంబులతోఁ దగినప్రత్యుత్తరం బీయమి నిర్వేదించుట యెఱిఁగి. శివరా. ౨.౧౦౪.

౨. విసుగు,రోఁతపడు; విరక్తినొందు.

వ. తపోమహత్త్వంబున మారు వాయువు గడుం బెద్దయైన నిర్వేదించి మనుష్యలోకంబున నుండ నొల్లక... అక్షత్రియులతో వైరం బమర్చికొని తన్నిమిత్తంబున దేహంబులు విడిచితిమి...భార. ఆ[illegible]

వ. పుత్త్రుఁడు లేనివిభవంబు లన్నియు నేల యని నిర్వేదించి పత్నీద్వయసమేతుండై వనంబున కరిగి. భార. సభా. ౧. ౧౩౬.

నిర్వేదుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. వేదాధికారము లేనివాఁడు. ౨. వేదప్రామాణ్యము లేనివాఁడు, నాస్తికుఁడు.

నిర్వేశము. సం. వి. అ. పుం. ౧. భోగము. ౨. (సుఖదుఃఖాదులను) అనుభవించుట. ౩. భృతి, కూలి; జీతము, వేతనము. ౪. మూర్ఛపోవుట, సొమ్మసిలుట. ౫. పెండ్లి. (కల్పా.)

నిర్వేష్టనము. సం. విణ. (అ. ఆ. అ.) వేష్టనము లేనిది. వి. అ. న. ౧. సూత్రవేష్టననళిక, నూలుచుట్టెడిచిన్నకండె.

నిర్వైరము. సం. విణ. (అ. ఆ. అ.) వైరము లేనిది. అవ్య. అ. న. వైరములేమి.

నిర్వోఢ. సం. విణ. (ఋ. స్త్రీ. ఋ.) నిర్వహించువాఁడు.

నిర్వోఢవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) నిర్వహింపఁదగినది.

నిర్వ్యథనము. సం. వి. అ. న. ౧. అత్యంతవ్యథ, మిక్కిలినొప్పి. ౨. మిక్కిలిబాధించుట. ౩. ఛిద్రము, బెజ్జము. అవ్య. అ. న. వ్యథలేమి, బాధలేమి.

నిర్వ్యథము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. వ్యథ లేనిది, బాధ లేనిది. ౨. చలనము లేనిది; శాంతమైనది. వి. అ. న. అత్యంతబాధ, మిక్కిలినొప్పి. అవ్య. అ. న. వ్యథలేమి, బాధలేమి.

నిర్వ్యపేక్షము. సం. విణ. (అ.ఆ.అ.) అపేక్ష లేనిది, కోరిక లేనిది.

నిర్వ్యళీకము. సం. విణ. (అ. ఆ. అ.) బాధ లేనిది, ~~బాధింపనిది.~~ ౨. అప్రియము కానిది. ౩. [illegible] లేనిది, మాయ లేనిది.

http://telugothesis.com

నిర్వ్యాజము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. సహజము, స్వాభావికము. ౨. నిష్కపటము, మోసము లేనిది; శుద్ధము, నిర్దుష్టమైనది.

నిర్వ్యాపారము. సం. విణ. (అ. ఆ. అ.) వ్యాపారము లేనిది, పని లేనిది.

నిర్వ్యూఢము. సం. విణ. (అ.అ.అ.) ౧. నెఱవేర్పఁబడినది, నిర్వహింపఁబడినది, ౨. సంపన్నము, సమృద్ధము. ౩. అప్రతిబంధము, అడ్డు లేనిది. ౪. త్యక్తము, విడువఁబడినది. (కల్పి.) ౫. యథేష్టవినియోగార్హము. (స్త్రీలకు పతిపుత్రధనములందు స్వత్వము నిర్వ్యూఢము కాదు; పురుషులకు నిర్వ్యూఢము.)

నిర్వ్యూఢి. సం. వి. ఇ. స్త్రీ. నివృత్తి; నెఱవేఱుట, సిద్ధి.

నిర్హరణము. సం. వి. అ. న. ౧. శవాదులను తీసికొనిపోవుట. (శవనిర్హరణము.) ౨. నిస్సారణము, వెడలఁగొట్టుట. ౩. తొలఁగించుట, నివారించుట. ౪. రసాదులు పైకి తీయుట; శల్యాదులు పైకి లాగుట. ౫. నిశ్శేషముగా సంహరించుట, పూర్తిగా నాశముచేయుట.

నిర్హాదము. సం. వి. అ. పుం. విష్ఠ విడుచుట, మలవిసర్జనము.

నిర్హారకుఁడు. సం. విణ. (అ. రికా. అ.) నిర్హరణము చేయువాఁడు.

నిర్హారము. సం. వి. అ. పుం. ౧=నిర్హరణము. ౨. రహస్యముగా ధనాదులు కూడఁబెట్టుట. ౩. మలమూత్రాదులు విసర్జించుట.

నిర్హారి. సం. విణ. (న్. ణీ. న్.) ౧. నిర్హరణము చేయువాఁడు. ౨. దూరముగా వ్యాపించునట్టిది. (పరిమళాది.) ౩. మిక్కిలి మనోహరమైనది.

నిర్హృతము. సం. విణ. (అ. ఆ. అ.) నిర్హరణము చేయఁబడినది.

నిర్హృతి. సం. వి. ఇ. స్త్రీ=నిర్హరణము.

నిర్హ్రాదము. సం. వి. అ. పుం. ధ్వని.

నిర్హ్రీకుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) సిగ్గు లేనివాఁడు; ధృష్టుఁడు, జంకనివాఁడు.

నిఱనిఱ. వి. సీల్గుటయం దగుధ్వని కనుకరణము.

ద్వి. నిఱనిఱ సీల్గుచు నిక్కుచు వీపు, విఱిచి
కొను... పండితా. పురా. ౧౦౧ పా.

నిఱు. విణ. (క. నిఱు.) మిక్కిలి. (చూ. నిఱుపేద మొ.)

జ: నిప్పచ్చ, నిప్పచ్చరము, నిప్పస్తు, నిఱునీఁగు, నిఱుపేద, నిఱుప్రేమ.

నిఱునీఁగు. స. క్రి. (నిఱు+నీఁగు.) సంపూర్ణముగా పరిత్యజించు.

ఉ. నిన్నటినుండి యేము నిఱునీఁగియు నుంటిమి
నిట్టుపాసముల్. కాశీ. ౧. ౧౪౯. ('నిరునీఁగియు' ముద్రి. పా. 'నిరునింగియు' చి. ని. పా.)

నిఱుపే(ర్పే)ద. విణ. (నిఱు+పేద.) అతిదరిద్రుఁడు, కడుబీద.

క. నిఱుపేదయింటి కేఁటికిఁ, బఱతెంచు నిధాన
ము... నైష. ౪. ౩౩.

మ...దయాబుద్ధిం బరాధీనవృత్తుల ని[illegible]
మమ్ముఁ గావఁదగు నీద్రోహంబు [illegible] కవి.
గ౯. నైష. ౮. ౭౯.

సీ. అప్రాడు ప్రాయి రాజనట్టినిర్పేదయు భోగిం
చునైశ్వర్యము లెనిమిదియు. పాండు. ౧. ౧౦౧.

[illegible] అతికృశము, మిక్కిలి సన్ననిది.

సీ. ఘన మైనరారాపుచనుదోయిరాయిడి నిఱు
పేదనడిమికి తెఱపు చూప. కాశీ. ౧.౯౦.

గీ. అందియలు మ్రోయు మేనిసోయగపుఁదావి,
కళులు పెల్లుగ మూఁగి ఝుమ్మని చెలంగ,
గురుపయోధరధమ్మిల్లభరముకతన, నడచువేళ
ల నిఱుపేదనడుము వడఁక. చిత్రభా. ౨.
౮౪.

గీ. నాకజలజాక్షి నిఱుపేదనడుము బలిసి, యల్ల
నల్లన వళిసీమ నాక్రమించె. మనుచ. ౩.
౧౧౩.

నిఱుప్రేమ. మి.వి. (నిఱు + ప్రేమ.) పూర్ణమగు ప్రేమ.

చ. కెలఁకుల నిట్లు వ్రాల వలకేలను మెల్లనఁ
బట్టి దువ్వి యా,నలినదళాక్షి పక్షి యను
నామము దీనికె చెల్లుఁ బిల్చియుం,బిలువక
మున్నె వచ్చె నిఱుప్రేమ దొలంకఁగ నింక
దీనిచేఁ, గలుగు నిజంబుగాఁ దనకుఁ గాంక్ష
లు దీఱ సుఖంబు చెందఁగన్. సారంగ.
౧. ౧౩౦.

నిఱ్ఱ(న)నీల్గు. అ. క్రి. (నిఱ్ఱు + నీల్గు.) గాత్రవినామముచేయు, ఒడలు విఱిచికొను. (నీల్గు + నీల్గు-నిఱ్ఱునీల్గు=గర్వించు అని శ.ర.)

గీ. నీదుగాలికిఁ బసివట్టి నిఱ్ఱునీల్గి, పట్టెడల బిగఁ
బట్టిన మట్టువడక,నిలువ కేతెంచి వేఁట
కుక్కలు కుమార,చుట్టుక గునిసియాడంగఁ
జూడవేమి. కాశీ. ౩. ౮౫.

సీ. కను తెప్ప లెత్తి నిఱ్ఱననీల్గి యూరుపు లా
విర్భవింపఁగా నావులించి. చెన్న. ౪. ౪౧౦.

[illegible]. వి. నీల్గుట కనుకరణము. (చూ. నిఱ్ఱునీల్గు.)

నిలఁబడు=నిలుచఁబడు. (√నిలుచు.)

క. ఇలు కాలి కూల నిట్టుక,నిలిచిననిట్రాడు
కోల నిజరథ మటులం, [illegible]

రాకా, సుల కేఁడుండుటకు నగుచుఁ జూచి
రి వేల్పుల్. రామా. ౭. ౧౩౨.

నిలక. వి. (√నిలుచు.) నిలువు. (చి.ని,శ.ర,బ్రా.)

నిలయనము. సం. వి. అ. న. ౧. నెలకొనుట, గూండ్లు లోనగువానిలో ఉండుట. ౨. (పక్షులుమున్నగునవి) వ్రాలుట. ౩. కనుమూసిగంతలు అనుక్రీడావిశేషము. ౪. నిలయము, ఉనికిపట్టు. ౫. లీనమగుట, అంతర్ధానమగుట.

నిలయము. సం. వి. అ. పుం. ౧. ఉనికిపట్టు, వాసస్థానము. (మృగాదులగుహ, పక్ష్యాదుల గూఁడు మొ.) ౨. గృహము, ఇల్లు. ౩. నిశ్శేషమగులయము, పూర్ణముగా నశించుట. ౪. దాఁగుకొనుట, లీనమగుట. ౫. కనుమూసిగంతలు అనుక్రీడావిశేషము.

నిలింప. సం. వి. అ. స్త్రీ. ఆవు. (త్రి. ని.)

నిలింపుఁడు. సం. వి. అ. పుం. వేల్పు, దేవత.

నిలీనము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నిశ్శేషముగా లీనమైనది, ౨. కరఁగినది. (బంగారు మొ.) ౩. నశించినది. ౪. దాఁగియున్నది.

నిలుక(ల్క)డ. వి.(√నిలుచు.) ౧. స్థితి, ఉనికి; వాసస్థానము.

సీ. ఆకారములుఁ జాయ లంబరాభరణాదు లొ
ప్పులు నిలుకడ లొకఁడు దప్ప. గీ. కుండ
సప్తరాత్రంబున నొనర వ్రాసి,తెచ్చి నెచ్చె
లిముందట విచ్చి చూపి. హరి. ఉ. ౮.
౧౧౪.

మ. నుడువుంజిల్కలకొల్కి ...నిల్కడ గా
వించె భవద్రసజ్ఞపయి నింకన్... కబ్బంబు
గావింపుమా. చం. రా. ౧. ౭౩.

వ. కావున నలుక నలఁకువలకు నిలుకడ యగుట
[illegible] నిధుకలయు...యయా. ౩. ౭.

http://telugutthesis.com

౨. ఉత్థానము, నిలువcబడుట.

వ. పురారి...యొయ్యారంపునిలుకడ నిలిచి...
హార. ౭. ౪౯.

గీ. మొలకసిగ్గులు వట్టికొంకులును వలపుచాటు
నిలుకడ లలcతి వేసటలుc జూపు...కొమ్మ...
శుక. ౨. ౪౩౩.

మ...అప్పరమాస్త్రంబు...శిరంబు లెల్లc దుని
మెకన్ ప్రౌఢి తదీయాంగ మచ్చెరు వారం
దనతొంటినిల్కడన నిల్చెం గొంతసే పద్ది
విజ. హరి. పూ. ౪. ౧౭౫.

౩. స్థిరత్వము, నిశ్చలత్వము.

క. మెలుపును గెంపును సుస్థితి, దలిరులయందేని
లేదు తమ కమవలనన్, నిలుకడ యగు నని
తత్పద,తలముల నెలకొ ననc బాదతలములు
వొల్చెన్. శు. సం. ౩. ౨౮౫.

చ. గుఱుతుగ స్త్రీలకు న్నగలకున్ మది నిల్కడ
లెందు లేవు నీ,వెఱుcగనినీతియుం గలదె...
సారంగ. ౨. ౧౪. భార. అర. ౧. ౩౫౮.

౪. ధైర్యము.

గీ. దానవాధిపునిలుకడ దప్పినట్లు, పదసరోజ
యుగము దొట్రుపడుచు నుండ. భా. రా.
యు. ౧౮౬౪.

క...బలునిలుకడ,తఱికొండ యమీనుఖాన తలc
పులనెలనా. యయా. ౪. ౧.

ద్వి...వారలc గోరి రావించి, వారిరూపంబులు
వారినిల్కడలు.రం.రా.బాల.౯షా. ౪ పం.

౫. సమాప్తి, ముగింపు.

సీ. అందంద కదిరెడుకొందలపాటుచేc దలc
కుచు నునికికి నిలుకడయును. గీ. లేమి ...
భార. విరా. ౨. ౩౧౫.

౬. అభినివేశము,పట్టుదల.

క. అలజడియ కాక నీ కీ,నిలుకడ నొకమేలు
గలదె...హరి. పూ. ౪. ౧౦౬.

గ. [illegible] మచ్చc జొచ్చుతఱి నాదట నూ
రక చూచునాcటినిల్కడయును గానc ద్రో
చి చిరకాలము దాలినబెట్టిదంబు నా,యెడc
గని...ఉ. రా. ౮. ౯౯.

౭. నాట్యస్థితివిశేషము.

చ. నిలిచిననిల్క డెల్ల గణనీయము చూపిన
చూపు లన్నియుం, దొలకరిమించులు...
బహు. ౫. ౭౭.

మ. బళిరే మైసిరితీరు నిల్కడలు సేబాసు...
చంద్రి. ౨. ౯౭.

విణ. స్థిరమైనది.

మ...సహజభ్రాజిష్ణుశౌర్యంబు ని,ల్కడభావం
బున నుండcగయ్యమునకున్ గాల్ద్రివ్వc
డేపట్టున్. ఉ. రా. ౨. ౯.

నిలుగు=నీలుగు.

(ఒడలువిఱుచుకొను.)

క. బలదేవుమేను సోcకిన,వెలిమిడిచే వేcకి సఱ
చి విటతాటము గా, నిలుగుటతో ములుగు
టతో,నలమటతో నావులింత లంతంతకుc
గాన్. ఉ. హరి. ౬. ౭౭,

సీ. సవ్యాపసవ్యముల్ శరము లేయుట మాని
నెఱcకులు విఱుగంగ నిలుగువారు.వరాహ.
౧౧. ౧౨౬.

చ. నిలుగుచు నావులించుచు వనీవిహగోత్కర
మెట్లు వల్కె నప్పలుకులె యట్టు లెత్తి
విని పల్కెడు వింటివె కీరశారికల్. మనుచ.
౩. ౫౮.

(చచ్చు.)

చ...రోగముల మ్రంది గృహంబులయందు బం
ధు లేడ్వ నిలుగుకష్టులు న్నరులె వారల
తల్లులు తల్లులే మహిన్. మార్క. ౩. ౩౨.

క. నావృత్తాంత మెఱింగిన, యావిహగాగ్రణి
జటాయువటవి నిలిగె న్నే,మొ విన్నవాcడు
[illegible] గావున నాయునికి నిచటc

౨. ఉత్థానము, నిలువఁబడుట.

వ. పురారి...యొయ్యారంపునిలుకడ నిలిచి...
హర. ౭. ౪౯.

గీ. మొలకసిగ్గులు వట్టికొంకులును వలపు,చాటు
నిలుకడ లలఁతి వేసటలుఁ జూపు...కొమ్మ...
శుక. ౨. ౪౩౩.

మ...అప్పరమాస్త్రంబు...శిరంబు లెల్లఁ దుని
మెఁ బ్రౌఢి తదీయాంగ మ,చ్చెరువారం
దనతొంటినిల్కడన నిల్చెం గొంతసే పద్ది
విజ. హరి. పూ. ౪. ౧౭౫.

౩. స్థిరత్వము, నిశ్చలత్వము.

క. మెలుపును గెంపును సుస్థితి, దలిరులయం దేని
లేదు తమ కమువలనన్, నిలుకడ యగు నని
తత్పద,తలముల నెలసె ననఁ బాదతలములు
వొల్చెన్. కు. సం. ౩. ౨౮౫.

చ. గుఱుతుగ స్త్రీలకు న్మగలకున్ మది నిల్కడ
లెందు లేవు నీ,వెఱుఁగనినీతియుం గలదె...
సారంగ. ౨. ౧౪. భార. అర. ౧. ౩౫౮.

౪. ధైర్యము.

గీ. దానవాధిపునిలుకడ దప్పినట్లు, పదసరోజ
యుగము దొట్రుపడుచు నుండ. భా. రా.
యు. ౧౮౬౪.

క...బలునిలుకడ,తటికొండ యమీనుఖాన తలఁ
పులనెలవా. యయా. ౪. ౧.

ద్వి...వారలఁ గోరి రావించి, వారిరూపంబులు
వారినిల్కడలు.రం.రా.బాల.౯పా. ౪ పం.

౫. సమాప్తి, ముగింపు.

సీ. అందంద కదిరెడుకొందలపాటుచేఁ దలఁ
కుచు నునికికి నిలుకడయును. గీ. లేమి ...
భార. విరా. ౨. ౩౧౫.

౬. అభినివేశము,పట్టుదల.

క. అలజడియ కాక నీ కీ,నిలుకడ సోకమేలు
గలదె...హరి. పూ. ౪. ౧౦౬.

చ. అడరెడుచిచ్చుఁ జొచ్చుతఱి నాదట నూ
రక చూచునాఁటినిల్కడయును గానఁ ద్రో
చి చిరకాలము దాలినబెట్టిదంబు నా,యెడఁ
గని...ఉ. రా. ౨. ౯౯.

౭. నాట్యస్థితివిశేషము.

చ. నిలిచిననిల్క డెల్ల గణనీయము చూపిన
చూపు లన్నియుం, దొలకరిమించులు...
బహు. ౫. ౭౭.

మ. బళిరే మైసిరితీరు నిల్కడలు సేబాసు...
చంద్రి. ౨. ౯౭.

విశే. స్థిరమైనది.

మ...సహజభ్రాజిష్ణుశౌర్యంబు ని,ల్కడభావం
బున నుండుఁ గయ్యమునకున్ గాల్ద్రివ్వఁ
డేపట్టునన్. ఉ. రా. ౨. ౯.

నిలుగు=నీలుగు.

(ఒడలువిఱుచుకొను.)

క. బలదేవుమేను సోఁకిన,వెలిమిడిచే వేఁకి సఱ
చి విటతాటముగా, నిలుగుటతో ములుగు
టతో,నలయుటతో నావులింత లంతంతకుఁ
గాన్. ఉ. హరి. ౬. ౭౭.

సీ. సవ్యాపసవ్యముల్ శరము లేయుట మాని
నెఱఁకులు విఱుగంగ నిలుగువారు.వరాహ.
౧౧. ౧౨౬.

చ. నిలుగుచు నావులించుచు వనీవిహగోత్కర
మెట్లు వల్కు న,ప్పలుకులె యఱ్ఱు లెత్తి
విని పల్కుడు వింటివె కీరశారికల్. మనుచ.
౩. ౫౮.

(చచ్చు.)

చ...రోగముల మ్రందిగృహంబులయందు బం
ధు లేడ్వ నిలుగుకష్టులు న్నరులె వారల
తల్లులు తల్లులే మహిన్. మార్క. ౩. ౩౨.

క. నావృత్తాంత మెఱింగిన, యావిహగాగ్రణి
జటాయు వటవి నిలిగెన్,మా విన్నవాఁడు
[illegible] గావున నాయునికి నిచటఁ

http://telugutesis.com

గాకుత్స్థుండుఁ. చం. రా. ౭. ౪౬.

శ్లో...జటాయుషి గతాయుషి సం. చం. రా. సుం. ౨౨.

(గర్వించు.)

చ. జలరుహనేత్ర నన్నిపుడు సారెకు దూఱుచుఁ గేరి నిక్కుచున్, నిలుగుచు విఱ్ఱవీఁగుచును నిక్కము గాఁగను నాతఁ డేమియున్, దెలియఁడు సాదుబిడ్డఁ డని నేరుపుమాటలఁ దేలనాడి గా,దిలినుతు చేఁతఁ జక్కటులు దిద్దద కెంతటిసంగనాచివే. సారంగ. ౩. ౫౫.

నిలుచు(ల్చు).=నిలుచుండు. అ. క్రి. ౧. ఉత్థితుఁడగు, నిలువఁబడు.

చ. కని యతిభక్తిపూర్వకముగా ధరఁ జాఁగి నమస్కరించి లేచి నిలిచి ఫాలభాగమునఁ జేతులు సేరిచి... విక్ర. ౨. ౨౨౧.

ఉ...పాండవమధ్యముఁ డొప్పి బద్ధతూ,ణీరుఁడు రంగమధ్యమున నిల్చె జనంబులు దన్నుఁ జూడఁగన్. భార. ఆది. ౬. ౧౬.

క. మును లచ్చెరు వంది కన్గొ,గొన శంభుఁడు నిల్చి వరముఁ గోరు మనుఁడు ...: భార. ఉద్యో. ౪. ౩౬౬.

౨. ప్రతిష్ఠిత మగు. (శ. ర.) ౩. వర్తించు.

ఆ...అతనిపాల నందఱుఁ దగ,వైనపనుల నిలుచు టభిమతంబు. భార. విరా. ౧. ౬౪.

గీ...ధర్మంబు శూద్రులతలన నిలుచు,శాక్తబౌద్ధాదిదుర్మతశ్లాఘ లెసఁగు. హరి. ఉ. ౯. ౩౯. హార. ౬. ౬౯.

౪. నివసించు, కాఁపుర ముండు.

గీ. కాంచి యేలెడుజయసేనుఁ గాంచి యతఁడు, నన్ను మన్నింప నందుఁ గొన్నాళ్లు నిలిచి. విక్ర. ౫. ౧౬౯.

గీ. ఇప్పురంబునఁ గాఁపుర [illegible]

మునం దేల నిల్చె నిర్జరవిభుఁడు. హార. ౭. ౧౭౭.

౫. కూర్చుండు.

ఉ...కాల్యసమంచితక్రియల్,వీటిచి పాండుపుత్రవసుదేవసుతుల్ ప్రమదంబు మోములం,దేఱఁగ వేడ్కతో నరుగుదెంచి సభాస్థలి నిల్చి రంతటన్. జై. భా. ౧. ౧౩౭.

ఉ. అందొకదివ్యరత్నశిఖరాగ్రతలంబున రాగమంజరీ,నందనుఁ డబ్జినీతటమునన్ సురభూజమునీడ నిల్చి లీ,లం దనవెమ్మనంబునఁ దలంచినమాత్రనె పాత్రయందు నా,నందకరంబుగాఁ బొడమె నవ్యసుధామధురాన్నపానముల్. విక్ర. ౨. ౧౬.

౬. శేషించు, మిగులు.

గీ. ఇంట దొర్లెడుకుండలు నినుపకట్ల,మానిముంతలు నిలిచె నమ్మల్లపతికి,వార్థికన్యాకటాక్షమవ్వలికిఁ జనిన. శుక. ౨. ౩౫౦.

ఉ...మహీసురు లపారసుదక్షిణ లంది తెప్పలం, దేలి యథేచ్ఛఁ గొంచరుగ నిల్చిన విత్తము వెక్కసంబుగా, మూలుగుచున్నదిప్పుడు... జై. భా. ౧. ౬౬. ఈ. హరి. ౧. ౧౧.

౭. ఆఁగు.

(క) మాను, ప్రకృతక్రియనుండి విరమించు; వచ్చుట మాను.

క. వీర లతిలలితమృదులా,కారలు గిరివిషమగహనగహ్వరముల రా,నేరరు గావున నిటు చను,దేరక నిలువుండ యివియు దేవపథంబుల్. భార. ఆది. ౫. ౬౯.

చ. అనిశముఁ జెప్పఁ జెప్ప విని యాతఁ డెదన్ భయ మంది తాన న్నిల్చినఁ గడు మేలు... దశకు. ౩. ౭౧.

క...సురగాలి విసరె నిలుచక వెలుచన్. ఉ. [illegible] ౨౪.

౨. ఉత్థానము, నిలువఁబడుట.

వ. పురారి...యొయ్యారంపునిలుకడ నిలిచి... హర. ౭. ౪౯.

గీ. మొలకనిగ్గులుం బట్టికొంకులును వలపు,చాటు నిలుకడ లలఁతివేసటలుఁ జూపు...కొమ్మ... శుక. ౨. ౪౩౩.

మ...అప్పరమాస్త్రంబు...శిరంబు లెల్లఁ దుని మెఱ బ్రోడై తదీయాంగ మ్రుచ్చెరు వారం దనతొంటినిల్కడన నిల్చెం గొంతసే పద్ది ఎఱ. హరి. పూ. ౪. ౧౭౫.

౩. స్థిరత్వము, నిశ్చలత్వము.

క. మెలుపును గెంపును సుస్థితి, దలిరులయందేని లేదు తమ కుమవలనఁ, నిలుకడ యగు నని తత్పద,తలముల నెలకొ నవఁ బాదతలములు వొల్చెఁ. కు. సం. ౩. ౨౯౫.

చ. గుణితుగ స్త్రీలకు న్నగలకుఁ మది నిల్కడ లెందు లేవు న్నీ,వెఱుఁగని నీతియుం గలదె... సారంగ. ౨. ౧౪. భార. అర. ౧. ౩౫౮.

౪. ధైర్యము.

గీ. దానవాధిపునిలుకడ దప్పినట్లు, పదసరోజ యుగము దొట్రుపడుచు నుండ. భా. రా. యు. ౧౮౬౪.

క...బలునిలుకడ,తతికొండ యమీనుఖాన తలఁ పుల నెలనా. యయా. ౪. ౧.

ద్వి...వారలఁ గోరి రావించి, వారిరూపంబులు వారినిల్కడలు. రం. రా. బాల. ౯పా. ౪ పం.

౫. సమాప్తి, ముగింపు.

సీ. అందంద కదిరెడుకొండలపాటు చేఁ దలఁ కుచు నునికికి నిలుకడయును. గీ. లేమి ... భార. విరా. ౨. ౩౧౫.

౬. అభినివేశము,పట్టుదల.

క. అలజడియ కాక నీ కీ,నిలుకడ సౌకమేలు గలదె...హరి. పూ. ౪. ౧౧౬.

చ. అడరెడుచిమ్ముఁ జొచ్చుతఱి నాదట నూరక చూచునాఁటినిల్కడయును గానఁ ద్రోచి చిరకాలము దాళినబెట్టిదంబు న్నా,యెడఁ గని...ఉ. రా. ౮. ౯౯.

౭. నాట్యస్థితివిశేషము.

చ. నిలిచిననిల్కడెల్ల గణనీయము చూపిన చూపు లన్నియుం, దొలకరిమించులు... బహు. ౫. ౭౭.

మ. బళిరే మైసిరితీరు నిల్కడలు సేబాసు... చంద్రి. ౨. ౯౭.

విణ. స్థిరమైనది.

మ...సహజభ్రాజిష్ణుశౌర్యంబు ని,ల్కడభావంబున నుండుఁ గయ్యమునకుఁ గాల్ద్రివ్వఁ దేపట్టునఁ. ఉ. రా. ౨. ౯.

నిలుగు=నీలుగు.

(ఒడలువిఱుచుకొను.)

క. బలదేవుమేను సోఁకిన, బలిమిడిచె వేఁకి సఱచి విటతాటముగా, నిలుగుటతో ములుగుటతో,వలమటతో సావులింత లంతంతకుఁ గాఁ. ఉ. హరి. ౬. ౭౭.

సీ. సవ్యాపసవ్యముల్ శరము లేయుట మాని నెఱఁకులు విఱుగంగ నిలుగువారు. వరాహ. ౧౧. ౧౨౬.

చ. నిలుగుచు సావులించుచు వనీవిహగోత్కర మెట్లు వల్క న్నప్పలుకులె యట్టు లెత్తి విని పల్కుఁ వింటివె కీరశారికల్. మనుచ. ౩. ౫౮.

(చచ్చు.)

చ...రోగముల మ్రంది గృహంబులయందు బంధు లేద్వ నిలుగుకష్టులు న్నరులె వారల తల్లులు తల్లులే మహిఁ. మార్క. ౩. ౩౨.

క. సావృత్తాంత మెఱింగిన, యావిహగాగ్రణి జటాయు వటవి నిలిగె సే,మా విన్నవాఁడు [illegible], గావున నాయునికి నిచటఁ

గాకుత్స్థుండున్. చం. రా. ౭. ౪౬.
శ్లో...జటాయుషి గతాయుషి సం. చం. రా. సుం. ౨౨.

(గర్వించు.)

చ. జలరుహనేత్ర నన్నిపుడు సారెకు దూఱు
చుఁ గేరి నిక్కుచున్, నిలుగుచు విఱ్ఱవీఁగు
చును నిక్కము గాఁగను నాతఁ డేమియున్,
దెలియఁడు సాదుబిడ్డఁ డని నేరుపుమాటలఁ
దేలనాడి గా, దిలినుతు చేఁతఁ జక్కటులు
దిద్దెద వెంతటినంగనాచివే. సారంగ. ౩. ౫౫.

నిలుచు (ల్చు).=నిలుచుండు. అ. క్రి. ౧. ఉత్థితుఁడగు, నిలువఁబడు.

చ. కని యతిభక్తిపూర్వకముగా ధరఁ జాఁగి
నమస్కరించి లేచి నిలిచి ఫాలభాగమునఁ
జేతులు సేరిచి... విక్ర. ౨. ౨౨౧.

ఉ...పాండవమధ్యముఁ డొప్పి బద్ధతూ, ణీరుఁ
డు రంగమధ్యమున నిల్చె జనంబులు దన్నుఁ
జూడఁగన్. భార. ఆది. ౬. ౧౬.

క. మును లచ్చెరు వంది కన్న, గొన శంభుఁడు
నిల్చి వరముఁ గోరు మనుడు ... భార.
ఉద్యో. ౪. ౩౬౬.

౨. ప్రతిష్ఠిత మగు. (శ. ర.) ౩, వర్తించు.

ఆ...అతనిపాల నందఱుఁ దగ, వైనపనుల నిలు
చు టభిమతంబు. భార. విరా. ౧. ౬౪.

గీ...ధర్మంబు శూద్రులతలన నిలుచు, శాక్తబా
ధాదిదుర్మతశ్లాఘ లెసఁగు. హరి. ఉ. ౯. ౩౯.
హర. ౬. ౬౯.

౪. నివసించు, కాఁపుర ముండు.

గీ. కాంచి యేలెడుజయసేనుఁ గాంచి యతఁ
డు, నన్ను మన్నింప నందుఁ గొన్నాళ్లు
నిలిచి. విక్ర. ౫. ౧౬౮.

గీ. ఇప్పురంబునఁ గాఁపుర[illegible]

మునం దేల నిల్చె నిర్జరవిభుఁడు. హర. ౭. ౧౭౭.

౫. కూర్చుండు.

ఉ...కాల్యసముంచితక్రియల్, దీఱిచి పాండు
పుత్త్రవసుదేవసుతుల్ ప్రమదంబు మోము
లం, దేఱఁగ వేడ్కతో నరుగుదెంచి సభా
స్థలి నిల్చి రంతటన్. జై. భా. ౧. ౧౩౭.

ఉ. అం దొకదివ్యరత్నశిఖరాగ్రతలంబున రాగ
మంజరీ, నందనుఁ డబ్జినీతటమునన్ సురభూ
జమునీడ నిల్చి లీ, లం దన నెమ్మనంబునఁ దలం
చినమాత్రనె పాత్రయందు నా, నందకరంబు
గాఁ బొడమె నవ్యసుధామధురాన్నపాన
ముల్. విక్ర. ౨. ౧౬.

౬. శేషించు, మిగులు.

గీ. ఇంట దొల్లెను కుండలు నినుపకట్ల, మానిముం
తలు నిలిచె నమ్మల్లపతికి, వారికన్యాకటాక్ష
మవ్వలికిఁ జనిన. శుక. ౨. ౩౫౦.

ఉ...మహీసురు లపారసుదక్షిణ లంది తెప్ప
లం, దేలి యథేచ్ఛఁ గొంచరుగ నిల్చిన
విత్తము వెక్కసంబుగా, మూలుగుచున్న
దిప్పుడు... జై. భా. ౧. ౬౬. ఉ. హరి. ౧. ౧౧.

౭. ఆఁగు.

(క) మాను, ప్రకృతక్రియనుండి విరమించు; వచ్చుట మాను.

క. వీర లతిలలితమృదుల, కారలు గిరివిషమ
గహనగహ్వరముల రా, నేరరు గావున నిట
చను, దేరక నిలువుండ యినియు దేవపథం
బుల్. భార. ఆది. ౫. ౬౯.

చ. అనిశముఁ జెప్పఁ జెప్ప విని యాతఁ డెదన్
భయ మంది తాన నిల్చినఁ గడు మేలు...
దశకు. ౩. ౭౧.

క...మరగాలి విసరె నిలుకక మెలుచన్. ఉ.
[illegible] ౨౪.

వ. వారలదెస మఱలి చూచి మీ రింక నిలువుం డని పలికిన... భార. ఉద్యో. ౪. ౨.

(చ) వెడలుట మాను.

గీ. ఏఁగువెడ దుర్నిమిత్తంబు లెన్నియేనిఁ, గని యు వినియు నిశ్శంకతఁ జనక మనుచు, దొరలు నిల్పిన నిల్వక... విక్ర. ౩. ౬౩.

(ట) ఉండు.

గీ. అంధకారంబు నిలుచునే యర్కుఁ డెదుట. వి. పు. ౪. ౧౨౨.

వ...తత్ప్రదేశంబున నిలిచి వారలదెస మఱలి చూచి...భార. ఉద్యో. ౪. ౨.

(ఠ) అపలాయితుఁ డగు, పాఱిపోవక యుండు.

సీ. నిలునిలురా యింద్ర నేఁ డెందుఁ బోయెదు... దశ. ౨. ౪౨౬.

ఉ. వచ్చితి మింక నెందుఁ జనవచ్చు నొహో నిలు పారిజాతపాటచ్చర... పారి. ౫. ౩.

౮. తాళు, ఓర్చు.

ఆ. అలిగి యాడుగఱచి యాఁకటి వెలుచన, నిలువలేక యసుర నింగిదాఁకఁ, బెరిఁగి...భార. ఆది. ౭. ౨౯౧.

ఆ. రాచకూఁతుమీఁద రాగంబు పుట్టుట, నాకుఁ జెప్పవైతి నీవు శాప, మిత్తు నమ్మృగాక్షి నీవు వరింపక, నిలువ లేవు మరుఁడు బలియుఁ డగుట. భార. శాం. ౧. ౨౫౨. వి. పు. ౨. ౧౭.

౯. కలుగు, పుట్టు.

క. లోకేశ యిష్టణీంద్రము, నీకృప నామీఁదఁ జాల నిలిచినకతనన్, జేకొని దాఁపఁగఁ జెలిసిరి, నాకుఁ గలిగె నిట్టు కానిపాఁ డోపుదునే. వి. పు. ౭. ౩౩౭.

గీ...డప్పికి నానీరు ద్రాగుటయును.

ఉ. గర్భము నిల్చి కుక్షియధికంబుగఁ గానఁగ వచ్చి...కవిక. ౧. ౪౫, ౪౭.

౧౦. పాదుకొను, స్థిరముగానుండు.

క. కులరూపగుణద్రవ్యం,బులు విక్రమవంతు నందు భూవిదితము లై, నిలుచు నవిక్రమునకు నవి, గలిగియు లేనిక్రియ నప్రకాశంబు లగుఁ. భార. సభా. ౧. ౧౨౮.

ఆ. దివము కాని యింక భువనంబునం దిట్టు, రాత్రి లేనియట్టు గాఁగఁ, జేసెనొక్కొ విధి విశేషించి నాకకా, నేఁడ దివము సాఁగి నిలిచెనొక్కొ. భార. విరా. ౨. ౩౧౩.

గీ. నిశ్చయంబుగ మనసులో నిల్చెనేని, చాలదా మర్త్యు రక్షింప శంభుభక్తి. భీమ. ౫. ౧౪౩.

౧౧. తీఱు, పోవు.

గీ. నీరు గ్రోలిన దాహంబు నిలుకదేని, వాఁడు వేంచేయు నీరై దువాసరముల. జై. భా. ౮. ౧౦౧.

గీ. ఇన్ని నీళ్లైన వంటుకం బించు కైనఁ, దొల్లి దానంబు చేయనిదుష్కృతమున, నిర్భరక్షుత్పిపాసలు నిలువ వనిన. వరాహ. ౧౨. ౬౬. నీలా. ౨. ౧౦౮.

౧౨. జీవించు, బ్రతుకు.

ఆ. నిద్ర లేక తిమక నిలుచునుపాయంబు, లొండు దక్కఁ బెనఁకుచున్నవారు. భార. ఆది. ౭. ౨౬౮.

ఉ...యుగసంధుల నిల్చియుఁ గాలుచేతిబల్, త్రొక్కుల సమ్మసప్రభృతులుం దుద రూపఱకుండ నేర్చిరే. అను. ౨. ౬౮.

ద్వి. అరగాల మున్ను గన్న తపాదునకు, నెరయ నిచ్చినకర్త నిలిచెనే నేఁడు. పండితా. మహిమ. ౨౫౩ పా. వి. పు. ౬. ౧౨౯.

౧౩. (యుద్ధాదులయందు) నిలువఁబడు, వెనుదీయక యుండు.

ఉ. ఈవసుధాధినాథులజయించినయట్టివ కాదు

http://telugüthesis.com

చక్కనై, పోవక నిల్వ నా కెదిరి ... భార. ఆది. ౪. ౨౦౪.

ద్వి. కల్ల లాడించినఁ గలదె పన్నిదము, నిక్కమింతయుఁ జాలి నిలిచెద నేను. ద్వి. పారిశ్చ. పూ. ౩౪౭ పం. నీలా. ౧. ౪౧.

౧౪. జీవముతోనుండు.

క. అన్నంబు నాయధీనం,బన్నము లేకున్న నిలుచునయ్యా యొడళ్లు...హరి. పూ. ౧.౧౨౪.

మ. నిల దీఱుంగము రంగనాథ వర మే నిన్వేఁడెదన్...వైజ. ౩. ౧౩౦.

౧౫. పొడుచు, ఉదయించు.

ద్వి. తఱుచు మెఱుంగులు తళతళ మనఁగ, నెతేఁ దూర్పుఁగొండపై నిలిచె నాదిత్యుఁ, డు...ద్వి. పారిశ్చ. పూ. ౫౫౪ పం.

౧౬. స్థితినొందు, వృద్ధినొందు.

సీ. స్థావరజంగమాత్మక మగుభౌతికం బెవ్వనిచేఁ బుట్టు నెవ్వనికృప. గీ.నిలుచు నెవ్వనికినుకచే విలయ మొందు. పాండు. ౨. ౨౧౩.

౧౭. లగ్న మగు, సక్తమయి యుండు.

సీ. భూషామణివ్యాజమున నంగకంబుల జనుల చూపులు వినిశ్చలత నిలువ. నైష. ౫. ౭.

ఉ...ఈ,నెట్టికసీలపై మనసు నిల్చుట కేమన వచ్చు...ఆము. ౬. ౧౧౧.

౧౮. చెడకుండు, నశింపకుండు.

క. బలవంతులబలములు న,గ్గల మగుబల మెదురఁ గలుగఁగాఁ గీడ్వడు నే, కొలఁదులవారికి గర్వము,నిలుచునె నయమార్గవృత్తి నిలిచిన భంగిన్. భార. ఉద్యో. ౩. ౩౦౩.

గీ. మృద్గృహము నిల్చు నెట్లుఱ్ఱ మృజ్జలాది, నట్లు భౌతికభోగాళనాది భౌతి, కాంగములు నిల్చు భోగ మిం దాత్త కద్ది.ఆము.౩.౬౯.

౧౯. సమాహిత చిత్తుఁడగు; మాఱుచింత లేక యుండు.

క. అని యిష్టదేవతాప్రార్థనము నాదిసుకవివినుతమునుం గావించి నిలిచి పెల్లగునుల్లం,బునందు నే నొకపురాణముం జెప్పంగన్. జై. భా. ౧. ౭.

సీ. మనసు నిల్వమి నెమ్మిమావుపై వయ్యాళి మన్నీఁడు తనుఁ జూచి మరలిపోవ. శుక. ౩. ౪౪౩.

౨౦. విశ్రమించు.

సీ. నిలనీనివంటువార్పుల నత్తమామలపోరును లేనికాఁపురము గలిగె. శుక. ౩. ౬౦౪.

సా: నిల్వ నీడ పట్టఁ గొమ్మ లేదు.

గీ. అధ్వగులు కోడిగములకై యాకు లెల్లఁ, ద్రెంచి శాఖావితానము ల్దుంచివైవ, మోడుపడి యుండె నది నిల్వ నీడ పట్టఁ, గొమ్మయును లేమి తనయందుఁ గుదురుకొనఁగ. శుక. ౩. ౪౩౯.

జ: నిలఁబడు, నిలక, నిలుకడ, నిలుచుండఁబెట్టు,నిలుచుండు, నిలుచుకొను, నిలుచూఱు, నిలుపు, నిలుపుకొను, నిలువు, నిల్చుండు, నిల్పు.

నిలుచుండఁబెట్టు స. క్రి. (√నిలుచు.) నిలువఁబెట్టు, ఉత్థితునిచేయు.

సీ. నిలుచుండఁబెట్టి యంగుళియూఁత నూపఁగాఁ బ్రీతిఁ దప్పడుగులు పెట్టిపెట్టి. హరి. పూ. ౫. ౧౯౦.

నిలుచు(ల్చు)ండు=నిలుచు. అ. క్రి. (నిలుచు + ఉండు. స్వార్థమున.) ఉత్థితుఁడగు, నిలువఁబడు.

గీ. అతఁడు పవడింప మును కౌరవాధినాథుఁ, డరిగితలయంపిదెస నున్నతాసనమున,నుండెఁ బదపడి కాల్కడయొద్ద కల్లఁ, జని వినమ్రుఁడై నిలుచుండె సవ్యసాచి. భార. ఉద్యో. ౨. ౫౫.

http://telugutthesis.com

క. ఈరీతిఁ దోఁచె నంతట, నైరావణదంతి నెక్కి యమరులతో జం,భారి చనుదేర యాదవ,వీరులు నిలుచుండిరధికవిస్మయమతులై. ఉ. హరి. ౧. ౧౨౪. భీమ. ౨. ౫౨.

సీ...సాత్యకి కృతవర్మని వదనంబు గనుఁగొని మదమెలర్ప, నొద్ద నిల్చున్నప్రద్యుమ్నుచే సఱచుచు నవమాన మేర్పడనట్టిభంగిఁ, బెలుచ నవ్వి...భార. మౌ. ౪౨.

నిలుచుకొను=నిలుచు. (నిలుచు+కొను. స్వార్థమున. శ. ర.)

నిలుచూఱ. వి. (నిలువు+చూఱ.)నిలువుదోఁపు, భయముచే గాని భక్తిచే గాని దేహమందు ధరించువస్తువు లన్నియు దేవతాదుల కిచ్చుట.

ద్వి. నెమ్మదిఁ దనయేలు నేలకుఁ దోడు, సొమ్ములన్నియు నిలుచూఱగా నిచ్చి. ద్వి. హరిశ్చ. ఉ. ౪౧౧ పం.

నిలుపు(ల్పు). స.క్రి. (√నిలుచు.) ౧. నిలువఁబెట్టు.

క...కన్నియఁ,దెచ్చి యతం డెదుట నిలిపి దీనికి నెనయై, మెచ్చు కనుపెండ్లికొడుకును, నిచ్చలముగఁ దెల్పుము...నీలా. ౨. ౬.

౨. ప్రతిష్ఠించు, స్థాపించు.

క. రావించి తగవుమై సం,భావింపక కాక నాఁడె పాండవు లలుకం,బో విడువరె మిగులఁదురే,నీవచనంబులకుఁ బిలిచి నిలుపుము వారిన్. భార. ఉద్యో. ౨. ౨౦౬.

సీ. నిధులు నల్లిండ్లను నిలిపెఁ దోఁటలు సత్రములు చలివేందరల్ వెలయఁబెట్టె. హరి. పూ. ౧. ౧౭.

శా...కుబేరుండు లేఁడో సుత్రాముఁడు లేఁడో పద్మజుఁడు లేఁడో ధర్మపుంబ్రాపు లేదో సత్యంబును నిల్ప నెంతన కడుం దుర్బలంగ నీ కేఁటికిన్. కళా. ౩. ౨౧

౩. ఉంచు.

(క) పెట్టు.

గీ. కటకములు హస్తసరము లంగదము లంగుళీయకములును బాహుపల్లికల వ్రేళ్ల,నిలిపి... ఆము. ౬. ౧౨౯.

క. ఇలువరుసఁ జంద్రశేఖరు,నిలయంబున దీపకలిక నిలుపనివారిన్, దలఁ ద్రెవ్వఁగ వ్రేయుం డని, తలవరులం బంచె రాజు తనదేశమునన్. కాశీ. ౪. ౧౩౬.

గీ. అళికులంబులపేర నామాక్షరములు, వరుసతో నిల్పె ననఁ బొల్చు వానియందు. హర. ౩. ౫౮,(ఇట లిఖించె. నని భావము.)హర. ౩. ౬౫.

(చ) వసింపఁజేయు.

సీ. హరు లేడు నేడు కక్ష్యాంతరంబులు గాఁగ నియమంబుమై నాజ్ఞ నిలుపువాఁడు. కాశీ. ౩. ౨౩౪.

క. అని చెప్పినఁ గలదు కలదు, నిను నట్లు వచించి యందు నిలిపితినని...కళా. ౨. ౧౬౮.

(ట) ధరించు, పెట్టుకొను.

(అన్నపూర్ణ.) సీ...కటిమీఁద వజ్రాలకమరు నిల్పి. కాశీ. ౮. ౧౪౮.

౪. ఆఁపు.

(క) మానుపు, ప్రకృతక్రియనుండి విరమింపఁజేయు.

సీ. క్రందుగా రేఁగినం గలఁగ కందఱిఁ దీర్చి నిలిపి యమ్మొదలివానికిని మగిడి. ఆము. ౩. ౬.

సీ. తనుఁ గల్పలతికఁ గాఁ దలఁచి ప్రాలెడుశాఖిఁ గరము రత్నఫలాళి నెరపి నిలిపె. వసు. ౬. ౧౬.

గీ. ఏఁగునెడ దుర్నిమిత్తంబు లెన్నియేనిఁ, గనియు వినియు నిశ్శంకతఁ జనకు మనుచు, దొరలు నిల్పిన నిల్వక దుర్నిమిత్తఫలము ముం[illegible]కోవలయు ననుచు. వి క . ౩. ౨౨.

చ...శ్రేషము రెయి మల్లికాళిరుతి చక్కఁగఁ
జేయక యుండ నిల్పి నా,యను మఱునాఁ
టికిం గలుగ నాంతగళచ్ఛ్రితిగుంఫితాశ్రు
పుల్. ఆము. ౫. ౧౫౦.

(చ) ఉంచు, పోకుండఁ జేయు.

క. అని యూరడిలఁగఁ బలుకుచు, మునినందను
నిల్పి మంత్రిముఖ్యులఁ బిలువం,బనిచి తదా
గమనస్థితి, వినిపించుచుఁ గార్యసరణి వెల
యుట కనియెన్. ఇందు. ౧. ౧౮౩.

శ్లో. ఏతావదుక్త్వా ప్రతియాతుకామం శిష్యం
మహర్షే ర్నృపతి ర్నిషిధ్య. సం. రఘు.
౫. ౧౮.

చ. పడమర వెట్ట నయ్యుడుకుఁబ్రాకన మొల్లక
కూటిపేద లై, బడలిక నూడునచ్చిలువ ప్రగ్గ
ములన్ రవియాజ్ఞ మాటికిన్, ముడియిడఁ
బిచ్చుకుంటు రథము న్నిలుప న్బయనంబు
సాఁగమిన్, జడను వహించె నాఁగ దివసం
బులు దీర్ఘము లయ్యె నత్తఱిన్. ఆము.
౨. ౪౯.

(ట) నిరోధించు, అడ్డగించు.

గీ. అడ్డగించెఁ దటాయించె నానె నాఁగె, నిలి
పె నరికట్టె ననఁగను వెలయుచుండు, వార
ణముఁ జేసె ననుటకు...ఆం.భా.౩.౧౨౦.

క. కలఁగిన సేనలఁ గాచెద, నిలిపెద నర్జునునిక
డఁక...భార. ద్రో. ౧. ౩౩.

క. అది యెఱిఁగి బాలికల నిల్పుద మని పఱ
తెంచి నెచ్చెలులు రత్నవతీ,కదలికలు విన్న
వించిరి, మృదులోక్తుల మురులుగొన్న మెలఁ
తలతోడన్. వరాహ. ౩. ౧౨౯.

ఉ. ఆరమణీలలామ మది నంటినశోకభరంబు
నిల్పఁగా, నేరక...పారి. ౧. ౧౩౪.

౫. స్థిరముగఁజేయు, స్థిరపఱచు.

గీ. అలరువిలుధాల్పుతండ్రిపై వలపు నిలిః.
నీలా. ౨. ౮౫.

శా. ఆరామామణిమీఁది ప్రేమమున ని ట్లారా
మసీమాసరో,వారంబు ల్దిలకించి యందు
నతిదుర్వారంబులై మీఱుభృం,గారావం
బులచే ననంగరుజ వొంగారం గురంగాక్షి
శృం,గారాగారముఁ జేరి తా ల్మి నిలుపంగా
రాక గారామునన్. వసు. ౩. ౮౩.

చ. పనివడి నాదుపంపునఁ బ్రభావతి భామిను
లర్థిఁ గొల్వఁ గుం,దనపు మెఱుంగుఁబ్లోర
మునన్ ఘనసారజదీపికావళుల్,గొని మును
భీముఁ గాంచి యనిలోఁ దనమంగళసూత్ర
మూడఁగా, ననువున నిల్పె నేసదయుఁ దాత
నికిన్ జయమంగళం బనెన్.జై.భా.౨.౯౮.

౬. కలిగించు, పుట్టించు.

సీ. కాంచీపురోపాంతకంపాతరంగిణీ నాళీకవన
రాజి మేలుకనిపి, ద్రవిడసీమంతినీ స్తనమం
డలంబుల నవకంపుఁ జెమరుబిందువుల నిలిపి.
కాశీ. ౧. ౧౩౦.

మ... కంసఘ్నస్తరుఁ డత్యుద్ధతిఁ బారిజాత
ధరణీజాతంబు గోవర్ధనో,ద్ధరణప్రస్తుత మైన
హస్తమున నుత్పాటించి లీలాగతిన్, గరుడ
స్కంధముమీఁద నిల్పి నిలిపెం గౌతూహ
లం బింతికిన్. పారి. ౪. ౫౩.

చ...తృత్నతులకుఁ దొల్లి ధర్మవిధి సంతతి నిల్ప
రె భూసురోత్తముల్. భార.ఆది.౪.౨౫.

౭. లగ్నముచేయు, తగుల్కొనఁజేయు.

చ. అనుపమధర్మవేదివి మహాపురుషుండవు నీవు
వేదవా,క్యనియతి పాటిగా నిలిపి తాత్మ
భవస్మతిచొ ప్పెఱుంగఁ గోరి నిరుపమంపుఁ
గేలుఁ బ్రసరించితి...హరి. పూ. ౨. ౮౬.

వ...భీమనందన యానరేంద్రబృందారకుని యం
దు డెందంబు నిలుపుటయును ... నైష.
౧. ౬౯.

౮. స్వస్థపఱచు.

క. తదనంతరంబ మగుడం ద్రిదశాధిపకార్య

http://telugthesis.com

మునకు ధృతి పాదుకొనన్, మది నిలిపి
చెలులు దానున్, ముదిత మెలఁగెఁ దత్స
మీపమున వనకేళిన్. కళా. ౩. ౧౪.

ఉ. పాడయినట్టిచిత్త మొకపాటున నిల్పఁగ
మాటిమాటి కత్తఱాడుచు నుండు ...హర.
౨. ౬౩. దశకు. ౫. ౩౬.

౯. నిశ్చలముగా చేసికొను, ఏకాగ్రముచేసికొను.

గీ. తండ్రి వినిపింతు వినుము చిత్తంబు నిలిపి.
దశా. ౪. ౧౫౪.

౧౦. నియమించు, నియోగించు.

వ... నలువు గలపుళిందులఁ గొందఱ నిలిపి ...
మనుచ. ౪. ౩౮.

గీ. ఋత్విజులు గాఁగ ధౌమ్యాదిఋషుల నిలిపి.
పారి. ౫. ౮౦.

శా. తా బ్రహ్మాదుల మేర నిల్పియుఁ బ్రభు
త్వం బూఁదియున్ ద్రోతుర్వేయా బ్రక్కన్
ద్విజుఁ బాడరక్ష్య ... అము. ౬. ౧౦౯.

౧౧. నెలకొల్పు, పాదుకొల్పు; పాఁతించు.

గీ. ఒక్కవాసుదేవుఁడ కాక యుర్విమీఁద,
నెంద తిప్పుడు నిను వధియించి కాదు, పేరు
సుస్థిరగతి నొందుఁ బెంపు నొంద, నిలుపఁ
గలవాఁడ నొక్కఁడంత నిలువు మిచట. హరి.
ఉ. ౧. ౧౬౧.

సీ. కట్టింప లేనైతిఁ గమలకాసారంబు నిలుపంగ
లేనైతిఁ దులసివనము. కాశీ. ౩. ౭౧.

ఉ. నావుడు సత్యభామ నిజనాథున కిట్లను
నేల తామసం, బీనిబుధాధినాయకమహీరు
హముం బెకలించి లోకసంభావిత మైననీ
పలుకుఁబంతము సెల్ల మదీయగేహకేళీవన
వాటి వేనుక దలిర్పఁగ నిల్పుము జీవితేశ్వ
రా. పారి. ౪. ౧౧.

౧౨. నిర్మించు, కట్టించు; కట్టు.

సీ. ఆద్యంబులైనదేవాలయంబులు ప్రాల నవని
నిరాశ మహాళి నిలుపు. అము. ౪. [illegible]

ఉ. అంబుజగర్భవంశమణి యై దయం బట్టుపు
మెట్ట యగ్రహారంబుగ నిచ్చి యంద యు
డురాజశిఖామణికి స్మయన్నివ్యాసం బెసగం
గ నిల్పి... నా. శా. ౧౦౬౧.

చ. గురుసవిధప్రదేశమునఁ గోమలకల్పకపుష్ప
ధూళిచే, ధరసుత బొమ్మరిల్నిలిపి...వసు.
౩. ౩౦.

౧౩. కూర్చుండఁబెట్టు.

మ... మోదం బంది యానందనం, దను వీవిం
చుచుఁ జెంగటన్నిలిపెఁ జింతారత్నపీఠం
బునన్. పారి. ౩. ౨౫.

క... మరున్నాయకుఁడు నిల్పె సుమనస్సా
యకు సరిగద్దెమీఁద సౌహార్దమునన్. హర.
౩. ౪౦. కువల. ౫. ౯౧.

౧౪. కాపాడు.

క. నన్ను మును పీవు గాచితి, నిన్నుం జెఱ లేను
బాపి నిలిపితి నాకై, మున్ను గలకరుణ మ
ఱక, మన్నింపుము...కేయూర. ౪. ౧౧౮.

సీ. నిలుపంగవలయును నెఱసు వాటిలకుండ
నాత్మధర్మస్వవర్ణాశ్రమముల. కాశీ. ౮.
౧౧౪.

౧౫. ఏర్పఱచు.

ఉ. దేవరవంటిపుణ్యునిఁ గృతిప్రభుఁగా నిలుపం
గఁ గల్గుటం, బావనమై ప్రసిద్ధిఁ గను మాకవి
తావిభవంబు దిక్కులన్. వరాహ. ౧. ౧౫.

సీ. అని ధర్మ్యమైనమర్యాద మానవులకుఁ ద
ద్దయు హితముగా ధర్మమూర్తి. ఆ. యజ్ఞభ
వసమానుఁ డగుశ్వేతకేతుండు, నిలిపె ...
భార. ఆది. ౫. ౭౫.

౧౬. చక్కఁబఱచు, మంచిస్థితియందుంచు

మ. నిలుపన్వచ్చు స్వభావమూర్ఖుఁ డగువానిం
గొల్చి యత్యంతమున్, నిలుప న్వచ్చు విశేష
వేది యగువాని న్గొల్చి యొండేని జ్ఞానల
[illegible] దుష్టుఁ డైనమనుజున్ రంజింప

http://telugutthesis.com

శక్యంబు గా, దల భాషాపతికేనియుఁ...
మల్ల. నీతి. ౩.

౧౭. చెడకుండఁజేయు.

సీ. బలువెల్లి కిల యొల్ల నిలిపినఘను నెంతనుడి
వెట్టె సతిదృగస్రుస్రవంతి. వసు. ౩. ౯౯.

౧౮. ప్రసరింపఁజేయు.

మ... గౌరిముఖాంభోజమునందు నిల్పె సరస
ప్రేమంబునం జూడ్కులన్. హర. ౩.౮౦.

వ...సహస్రాక్షుండు నిజచక్షుస్సహస్రంబుతన
ముఖంబున నిల్పి యూరకున్న నారదుఁ
డు...ఇట్లనియె. సైవ. ౩. ౧౫.

౧౯. (చాఁపము.) పఱచు.

ఉ. రాలినపండుటాకులు ధరం గనుపట్టెను దట్ట
మై మధు, శ్రీ లలనాధినాథునకుఁ జిత్రము
గా వనదేవతల్ హరిద్రాలసమానవర్ణముల
రంజిలుపట్టుపటంబు జంబుఖానా లటు ని
ల్పిరో యన దినంబును సర్వవనాంతరంబు
లన్. ఇందు. ౨. ౩౬.

౨౦. నెఱవేర్చు, చెల్లించు.

క...అను వగుమగవాఁ, డీమాటను నోడఁబడఁ
డ,కాకామినియెడ మాట నిల్పఁగాలే నైతిన్.
శుక. ౪. ౧౦.

విణ. ఆఁపు, ప్రతిబంధకము;క్షశింపఁజేయునది.

చ. కుముదవనాళికిన్ బలుపు శోకములాటను
నిల్పె...ఇందుకాంతములకు ద్రావకం బగు
చు దర్పకశాస్త్రనిరూపితౌషధక్రమములఁ
బండువెన్నెలలు గాసె ధరాస్థలి మోహనం
బుగన్. కాశీ. ౨. ౧౩౫. (ఇట అపకర్ష
ణౌషధ మనియును భావము.)

వి. ౧. ఉత్థానము, నిలువఁబడుట.

గీ. ఒకఁడు కుంతానఁ బగవానియురము గ్రుమ్మ,
వెంటనే యాతఁ డీఁటెచే వ్రేల్లఁబొడువ,వాల
నె నిద్దరు నిల్చిననిలుపు కదన,కాళికై నాట
డించినకాను కనఁగ. కువల.

చ...ఉష్ట్రిలక్ష్యూనినయరదంబుపైఁ దవదు
నిల్పి యుంగక్షయహేతుకేతువో,యనఁ జని
యెన్ సరత్నమకుటాంశులు ప్రజ్వలితాగ్ని
చాడ్పునన్. హరి. ఉ. ౧౦. ౨౨.

మ...మందయానము లొయ్యారమునిల్పి నంగ
నలకున్ సర్వాంగశృంగారమై, యమరున్
శౌర్యము నై తగున్...మల్ల. శృం. ౩.

౨. స్థైర్యము, నిలుకడ.

గీ. బలము లిది యేమి నలుగడఁ బాఱఁజొచ్చెఁ,
గర్ణకృపముఖ్య శ్రేటికిఁ గలఁగి లేటు,మొగ
మువడి లేల నీవును మున్నువోలె, నిలువరిం
పఁగఁ దగియొడునిలుపు లేవ. భార. ద్రో.
౫. ౩౨౨.

చ. హరునకు నెద్ది పేర్మి దనుజారికి నెద్ది రమా
విభూతి భాస్కరునకు నెద్ది తేజము దిశా
పతిసంహతి కెద్ది నిల్కి చంద్రురునకు నెద్ది
కాంతియుఁ జతుర్దశలోకవిభుత్వ మెద్ది నీ,కి
రవుగ నాకుమారుఁ డిల నింకొకయించుకనే
పు నిల్పినన్. కు. సం. ౧౦. ౪౨౫. సైవ.
౨. ౮౬.

౩. బ్రతుకు, జీవనము.

క. ఇలఁ జిత్రము తారకుకర, తలసంగత మైన
ఘోరతరవారి సారన్, నిలు పగుఁ దనుఁ జో
ర కడరినఁ, దలముసుక యగున్ విరోధితతి
కబ్జభవా. కు. సం. ౪. ౩౭౦.

౪. రక్షణము. (స్థైర్యము అని శ. ర.)

చ...క్రీడికి సారథిత్వముం,దలకొని నీ వనూన
శుభదం బగువర్తన మాచరింప నీ,నిలుపును
బార్థుచాలుటయు నేఁడు గదా భువనం బె
ఱింగెడున్. భార. ద్రో. ౨. ౩౫౫.

క. అనుచితశతము లొనర్చియుఁ, దనువులు ర
క్షించుకొనరె దమశమతేజో,ధను లగుగా
ధిసుతాదులు, తనప్రాణమునిలుపుకన్న ధ
ర్మము గలదే. పాండు. ౪. ౧౬౧.

౫. ప్రాపు, ఆశ్రయము. (విణ. నిలుపునది అని శ.ర.)

క...నీరతుణ వీని కెల్ల నిలుపై యుండున్. భార. భీష్మ. ౨. ౨౬౬.

౬. స్థానము, చోటు.

గీ. కుజముకొనగొమ్మ డిగి క్రిందికొమ్మమీఁది, నిలుపు గైకొనుపులుఁగులరొలుఁగు లెచ్చె. విక్ర. ౪. ౨౮.

నిలుపుమందు=వీర్యస్తంభనము చేయుమందు.

వ... మచ్చువీడెంబులును నిలుపుమందులకరాటంబులును... ప్రబంధ. ౮౭.

నిలుపు సేయు=ఆఁపు.

ద్వి. పయనమై యాత్రోవఁ బయనంబు నిలుపు, సేయక నలుని కాచెలిఁ గూర్చి తలఁపుఁ, ద్రోయక...ద్వి. నల. ౧. ౫౫౩.

నిలుపుకొను. స. క్రి. (√నిలుపు.) ౧. ఏర్పఱుచుకొను, నియమించుకొను.

వ...ఇట్లన్నియుం దమకు మహావేగుం డను నొకచక్కనిమండూకంబు రాజు గా నిలుపుకొని సుఖం బుండునంత... కేయూర. ౩. ౧౬.

ప్రార్థనం బొనర్చి ప్రథమాగమాదుల, ధర్మవి[illegible]ఁ బురోహితత్వమునకు, నిలుపుకొనియె... శా. ౬. ౧౮౦.

౨. నెలకొల్పుకొను, పాదుకొల్పుకొను.

క. తలఁగినధైర్యముఁ గ్రమ్మఱ,నిలుపుకొని దశాననుండు నిర్భయుఁ డగుచున్, బలిఁ దొడరఁగ వచ్చితి నని, పలికిన నప్పురుషవరుఁడు పకపక నగుచున్. ఉ. రా. ౪. ౧౩.

[illegible]లుపో(ల్పో)పు=నిలువోపు. అ. క్రి. (నిలుపు+ఓపు.) సహించు; తాళు. (దీనికి వ్యతిరేకార్థమందును తుమున్నర్థమందును మాత్రమే ప్రయోగములు కనఁబడుచున్నవి.)

వ. ఇట్లు పాంచాలుబాణవృష్టికి నిలుపోపక కురుకుమారులు...భార. ఆది. ౭. ౮౫.

క. మే లాఁడి వెట్టంగా, మేలా నిలుపోప లేఁ జుమీ చల మేలా, మేలావరసుత తామస, మేలా రమియింపు మనుచు మీఁదం బడినన్. సారంగ. ౨. ౯౪.

మ...ననుం బాటించి యొక్కింత నీ,నిడువాలుం గడగంటఁ జూడు మనుచున్ నిల్పోపమిం బైచెఱం, గొడియుం జేవిరదమ్మి వేయుట కుసై యుంకించి జంకించినన్. పారి. ౧. ౧౧౭. దశకు. ౫. ౨౩.

నిలువ(ల్వ.) వి. (√నిలువు.) ౧. నిలిచినవస్తువు, శేషము.

ఆ. వానివివర మెల్ల వగ్గువు గాఁ గూర్చి, నెఱయఁ దెల్పు లెక్క లెఱిఁగికొనుచు, వ్యయము పుచ్చి నిలువ వ్రాయించి కైకొంట, ప్రభువు కిదియ నీతివిభవ మండ్రు. ద్వా. ౧౧. ౯౫.

౨. ఋణము, అప్పు.

ద్వి. కొలిచినవారికిఁ గోరి జీతములు, నిలువ గాకుండ నిచ్చలు నొసంగుదువె. రం. రా. అయో. ౧౩౭ పు. ౨ పం.

ఉ. రాజధనంబునిల్వలు కరం బధికంబుగ మీఁద నుండఁ ద,ద్రాజనిదేశవర్తుల వృథా దురహంకృతి నీడిపించు టొ,హో జగతీస్థలిన్ మిగుల హాస్యము గాదె...పరమ. ౪. ౧౪౭.

నిలువంగి. వి. (నిలువు+అంగి.) పొడువైనచొక్కా.

క. నిలువంగి యొరమెలికల, తలపాగ... హంస. ౩. ౯౯.

నిలువ(ల్వ)ఁబట్టు. స. క్రి. (నిలువన్+పట్టు.) దాఁచు, రహస్యముగా నుంచు; ఉంచు.

ఉ. దివ్యఖగేంద్ర నమ్మవు మది న్నను నీయొడ నాకు విప్రలం,భవ్యవహారము న్నిలువఁబట్టఁ [illegible]ంబు... శైవ. ౨. ౮౨.

గీ. పతిని దనయాజ్ఞలో నిల్వఁబట్టు కాంత, దనరు స్వాధీనపతిక నా... గంధ. ౧. ౧౩౩.

నిలువ(ల్వ)ఁబడు. అ. క్రి. (నిలువన్ + పడు. స్వార్థమున.) ౧. ఉత్థితుఁడగు, నిలుచుండు.

గీ. సత్యవతికొడుకు కొడుకువిశాలమహిమ, దెలిసి యప్పర్వతముమీఁద నిలువఁబడియె. భార. శాం. ౬. ౩౩౫.

శా... మూర్ఛావశుం, డై నిల్వంబడి లోచనంబులర మూయం దోనచి త్రాంగదా, నూనుం డేనశరంబు లేయ నవియుం జూర్ణంబుగాఁ జేయుచున్. జై. భా. ౪. ౧౪౩.

సీ. నడుముఁ బట్టుక నిల్వఁబడియుఁ గూర్చుండియుఁ దొంగి దోఁగియుఁ గొన్నిజంగ లరిగి. కాళ. ౩. ౧౯౩. సీతారా. ౩. ౧౭౫.

౨. నిలిచిపోవు, ఆఁగిపోవు; నశించు.

చ. వలవదు పొం డనంగ నిలువంబడ కేపున నూర్యవర్మ యు,బ్బలియునిమీఁదఁ గ్రూరశరపంక్తి నిగిడ్చెఁ ద్రుంచె... భార. అశ్వ. ౪. ౭.

(భీముఁడు కర్ణునితో నన్నమాటలు.) క. ఏమిర పసు లని యావ్వవు, నీమాటలు నిలువఁబడియె నే పసరమ... భార. కర్ణ. ౩. ౨౨౧.

క. బహుకాలము నీతోడను, విహరించితి నిలువఁబడియె విషయసుఖైక, స్పృహ యిప్పుడు గడు ముదిసితి, నిహభోగము లింక నుడుగు టెంతయు నొప్పున్. మార్క. ౫. ౯౭.

గీ... అకటపితృపిండవిధులు, నిలువఁబడనోపు నిదిగడు నెగులు పుట్టె, నిట్లు గాకుండఁ బ్రోరింపవే కుమార, వరుని భార్యాపరిగ్రహాపరుని గాను. మార్క. ౭. ౧౪౭.

౩. నిక్కు, నిక్కఁబొడుచు.

చ. వడఁకుచు రోమకోటి నిలువంబడి మేనులు దూలఁ గన్నులం, దుడుగక బాష్పముల్ వడియుచుండ... హరి. పూ. [illegible]

నిలువనాడు. స. క్రి. (నిలుకన్ + ఆడు.) స్థిరముగా పల్కు, దృఢముగా పలుకు.

గీ. ఇతఁడు చోరుఁడు గాఁ డని యెంత కైన, నిలువనాడంగ వచ్చు నీనీలవేణి, గోల యగుటయు నిక్కంబ యేల యిట్లు, వచ్చె వీరికి నీ యపవాద మిపుడు. విప్ర. ౫. ౩౯.

నిలువ(ల్వ)రము. విశ. (√నిలువు.) స్థిరము, యథార్థము.

క. నిలువర మయ్యెను మును నా, తలఁచినయది మది విరాళిఁ దహతహపడి తా, నెలమిన్ బైకొన వచ్చెను, గలకంఠుల నమ్మ రాదుగా కలనైనన్. శకుం. ౩. ౫౬.

౨. మాంద్యము.

క. వరమా కరతల మింఁడీ, వరమా కనుదోయి హంసవరమా నడని, ల్వరమా చెలిఁ గన మరుదే, వరమాయఁగఁ దనరె లోకవరమా యనఁగన్. ఆహ. ౨. ౨౨.

నిలువ(ల్వ)రించు. స. క్రి. (√నిలువరము.) ౧. నిరోధించు, ఆఁపు, అడ్డగించు.

గీ. ఇంద్రియంబుల నాటింటి నిట్లు విషయములకు నోలయక యుండంగ నిలువరించి, తలఁపు లుడిగి... భార. శాం. ౫. ౧౭౧.

సీ. సుమరస మెల్లను జూఱలాడెడు తేఁట్ల లలి బిత్తరపుఁజూడ్కి నిలువరించు. కృ. శకుం. ౨. ౩౧. (ఇట ఔపమ్యద్యోతకము.)

౨. మానుపు, ఉడిగించు.

వ. ఇట్లంతకంతకుఁ బెరుఁగువిరహపరితాపంబు నిలువరింపం గోలంది గాక... కవిక. ౩. ౯౧.

చ... దివం, బును దిశలుం బగుల్ప దృఢముష్టిహతిం బటుహుంకృతిన్ హుతా, శనపవనార్క శీతకరసంచరణంబులు నిల్వరింతు... హరి. పూ. ౫. ౯౦.

౩. [illegible]

(క) పెట్టు.

సీ. త్రిపదీగత త్రిషేదీధర్మకలిత మష్టాక్షరమం
త్రంబు హరిపరంబు. గీ. పిలిచి యాదల
వలకేలు నిలుపరించి, చదివె నాతనిదక్షిణశ్ర
వణవీథి,నపుడు తచ్చిత్త మానంద మనుభ
వించె. కవు. ౧. ౧౫౮.

(చ) సంధించు, కూర్చు.

చ... ఉగ్రదైత్యులు దలపడ్డ వారిసమరోద్ధతి
మత్సవ మంది శార్ఙ్గమం, దలవున నిల్వరించె
నిశితాస్త్రము లూఁతయి వ్రాలునట్లుగన్.
నిర్వ. ౩. ౧౦.

(ట) వహించు, నిలుపు.

సీ. ఉపవాసముల డస్సి యున్నయాకొఁదీఁగ
నిలువరించెడులావు కలితిపడఁగ. భా. రా.
యు. ౨౩౩౨.

అ. క్రి. తాళు, సహించు.

గీ. పలవరించుచు నాచంద్రభానుఁ డపుడు,నిలు
వరింపఁగలేక కన్నియఁ దలఁచి. చంద్ర.
౪. ౧౦౯.

నిలువ(ల్వ)సలుఁవ(ల్వ)లు. వి. బ. (√నిలువు.) నిల్చియున్న సొమ్మును దానిపై పెచ్చును.

వ... ఋణశుద్ధి కావలసినవాఁడుంబోలె మన
నిలువసలువలు మనకుం బ్రవేశించినట్లయ్యె
యుండెడు...పరమ. ౪. ౧౪౫.

ద్వి. చనుదెంచి మననిల్వసల్వలు మనకు, వాలా
య మొప్పించువాఁడునుంబోలె, జాలి నీగతి
నింద్రజాలంబు సేసె. ద్వి. పరమ. ౬.
౪౭౨ పా.

నిలువు. వి. (√నిలుచు.) ౧. ఉత్థానము, నిలువఁబడుట.

క. ఎఱమంట లెగయ నాతని, సెఱచూపటు
నిలువునఁద నీఱుగఁ దరువుం, జుఱవుచ్చు
పిడుగు క్రియఁ గను, గిజిపి
గిల్చిషుఁ బగతుర్. హరి. ఉ. ౨. ౧౩౯.
కవిక. ౨. ౧౯౪.

౨. చేయి పైకెత్తుకొని నిలుచున్న పురుషునిపరిమాణము; ప్రమాణము, కొలఁది.

(వ్యవ.) మానూతిలో రెండునిలువులనీరు ఉన్నది.

చ. తలనిలు వర్ర మిచ్చినను దాము కులస్థులు కాని
హీనులన్, విలువ మటన్న సేమములు భేవ
జముల్ వెలయాండ్రు పిల్తు రేకులజాల సైవ
...వైజ. ౨. ౬౧.

౩. అంతస్తు. (మీఁదియంతస్తు అని శ. ర.)

క. ముద మొందవ రమ్యహర్మ్యము,తుదినిలువునఁ
బ్రణయసఖులతోడ విహారా, స్పదమగు నె
లవున మెలఁగెడు, సుదేష్ణ తజ్జాలకములఁ
జూచెం బ్రీతిన్. భార. విరా. ౧. ౩౦౧.

క. మదిఁ దలఁచినంతమాత్రన, యుదయించు
సహస్రరశ్మి కుపమానంబై, మదనక్రీడా
సౌధము, తుదనిలువున నిలిచె రథము తోయ
దవీథిన్. సైవ. ౬. ౨౫.

చ. చిలుకలకొల్కి కల్కి యొకచేడియ నాట
కసాలమేడపై, నిలువున నాడుచుండి...మ
నుచ. ౫. ౬౩.

౪. శరీరము.

చ. నిలువు దయామయంబు మహనీయము లాన
డకల్ తలంపఁగా. రామా. ౧. ౯౫.

క...ఖలునకు నిలువెల్ల విషము గదరా సుమతీ.
సు. శ. ౫౪.

౫. స్థైర్యము, నిలుకడ.

చ. వదనము వ్రాసి తోఁ గరువఁబుఁ జుంబన
కేళి సల్పుచున్, హృదయము వ్రాసి తోన
నిలువేదికవుంగిటఁ జిక్కఁజేర్చుచున్, బద
ములు వ్రాసి తోన కరపద్మములం బ్రియమార
నొత్తుచున్, సుదతి పతిన్ లిఖించు మతి
చూడ నెఱుంగదు కోర్కె పెంపునన్. కవిక.

౬. పొడుగు, దైర్ఘ్యము; ఎత్తు, ఉన్నతి.
(వ్యవ.) గోడనిలు వెంత యున్నదో కొలువుము.
౭. చేనిలో కొంత కోసినతరువాత కోయఁగల భాగము. (శ. ర.)
౮. ద్వారపుగుజ్జుపుపీఁటలకు వెనుకటిభాగమున ఊఁతగా నుంచెడుకమ్ములు. (శ. ర.)

విణ. ఊర్ధ్వముగా నుండునది, మీఁది కుండునది.

సీ. కిఱ్ఱుచెప్పులు గొప్పగిఱునామంబులు మొలఁ
జెక్కుకత్తులు నిలువుసిగలు. గీ. కలిగి గాటం
బుగా నెల్లకడల నుండి. ... కన్నెఁ జేకొ
నెద మంచు, మొల్లముగఁ జేరి రచ్చకెక్కి గొల్ల
లెల్ల. నీలా. ౩. ౪౯.

నిలువునఁ గ్రాఁగు=నిలిచినది నిలిచినట్టుగనే పరితాపమొందు.

సీ. నావివేకమున కానందింపఁ గనిన యంగన
యెట్లు నిలువునఁ గ్రాఁగకుండు. భార. విరా.
౨. ౩౩౫.

నిలువుచూపులు=నిమేషరహితమగు చూపులు.

సీ. నెఱిబొమ్మ లెగయించి నిలువుచూపులఁ జూచి
కోపించి యలు లంచుఁ గురుల జడియు.
కవిక. ౪. ౧౬౩.

నిలువున నీరుగఁ గరఁగించు=పూర్ణముగా ఆనంద పరవశము గావించు.

క. ఈరేయి నన్ను నిలువున, నీరుగఁ గరఁగింప
వలయు నేఁ డున్నవి నీ, నేరుపు లన్నియు
నని నయ, గారపువగలాఁడి యనుపఁగా నతఁ
డరిగెన్. శుక. ౨. ౧౪౬.

నిలువునీరునఁ బండినట్లు=సమృద్ధమైననీరు నిలిచినచేనిలో పండినపైరురీతిగా.

గీ. అడుగులబెడంగు నంచల నాసగొల్పఁ, జెలఁ
గి యమ్మక్క యొక్క యొచ్చెమ్ము లేక, నిలు
వునీరునఁ బండిన ట్లలరినాఁడు, వేయుఁగ
న్నులు వలయుఁబో వీనిఁ జూడ. సారంగ.
౨. ౪౨.

నిలువునీఱగు=రూప మెల్ల ఫస్తమగు, పూర్ణముగా నశించు.

వ. ..కుటిలాత్మ నా కని కాచినావవే, నినుఁ
గయికొందు నే నిలువునీఱయి కూలుదుఁగాక
దుర్మతీ. భా. రా. అర. ౨. ౭౬.

ఉ. అందము లైనసీతొడలయాకృతిశోభ వ
హింపలేనియా, నందకుఁ జాలమిన్ నిలువునీ
ఱగు నెంత యనంటికంబముల్. కవిక. ౬.
౧౯౯. (శరీర మంతయు నీఱు కల దగు
చున్నది అని అర్థాంతరము.)

నిలువులపల్లిక=అంతస్తులుగా ఏర్పఱచి తీఁగలు మున్నగువానిచే అల్లినతట్ట.

ద్వి. ..అల, వట్టముల్ నిలువులపల్లికల్ ...పండి
తా. పర్వ. ౩౪౬ పు. (క్రొత్తప్రతిపా.)

నిలువు(ల్వు)కొల్వు. వి. (√నిలువు.) నిలుచుండి చేయుసేవ.

సీ. అలవాటు చేసికొ మ్మఖిలమరుత్పాలకులఁ
గూడుకొనినిల్వుకొల్వనకును. కువల. ౪. ౬౯.

నిలువుగాళ్లు. వి. బ. (నిలువు + కాళ్లు.) తావళ్లకు వెనుక మాను మొదలగువాని కాధారముగ నాఁటిన స్తంభములు. (శ. ర.)

నిలువుజీతము. వి. (√నిలువు.) నిలుచుండి సేవ చేయుటకిచ్చెడిజీతము. (శ. ర.)

నిలువు(ల్వు)టద్దము. వి. (నిలువు + అద్దము.) నిలువు ప్రమాణము కలఅద్దము.

సీ. నిలువుటద్దములతోఁ దళదళల్ వెలిగ్రమ్ము
ముమ్మాలటామెంత్తముల నెసంగు. ఉ. రా.
౬. ౧౨౭.

ద్వి. విలసితశృంగారవిభవంబుఁ జూడ, నిలువు
టద్దంబులునిలిపెడువారు. ప్రభు. ౧. (చి. ని.)

సీ. అలసభావముతోడ నలవోక ప్రల్లాచ ని
ల్వుటద్దంబులలో నీడ చూచె. సార. ౭. ౧౩౭.

నిలువుటీ(లువీ)ఁత. వి. (నిలువు + ఈఁత.) నిలుచుండి ఈఁదెడియీఁత.

తరళ. నిలువుటీఁతల వచ్చుకొమ్మలనెమ్మొగమ్ము
లు పొల్పగున్. యయా. ౩. ౬౯.

గీ. ఒకతె నిలువీఁత లీఁదఁ జెన్నొందెఁ గురులు,
తమ్మిఁ గ్రమ్ముక విడనిభృంగమ్ము లనఁగ. ఘటికా. ౨. ౧౩౦.

నిలువులుప(వ)డు. అ. క్రి. (√నిలువు.) ౧. నిశ్చేష్టమగు.

చ. నిలువులుపడ్డయట్లు తననేత్రము లేమియుఁ
గానలేమి నగ్గలముగ బెగ్గలించుబలఘుస్తరు
నమ్ముల నోడు సేసి నిట్టల మగుడప్పి సోలు
టయు...నిర్వ. ౬. ౧౪౪.

౨. నిమేషరహితమగు, ఱెప్పపాటు లేకుండు.

ద్వి. నిలువులువడి శివునేత్రత్రయంబు, పోలు
పుగా ఱెప్పలఁ బొంద కున్నయది. బస.
పు. ౩. ౫౬౮. పం.

నిలువోపు=నిలుఁపోపు. అ. క్రి. (నిలువు + ఓపు.) ఓర్చు, సహించు. (శ. ర.)

నివచనము. సం. వి. అ. న. నిరంతరవచనము.

నివపనము. సం. వి. అ. న. ౧. (నీళ్లులోనగువానిని) చల్లుట, పోయుట. ౨. పిత్రాదుల నుద్దేశించి నువ్వులు నీళ్లు విడుచుటలోనఁగాఁ గలకర్మము, తిలతర్పణాదికము. ౩. విత్తనములు చల్లుట.

నివర. సం. వి. ఆ. స్త్రీ. కన్య, అవివాహిత యగుస్త్రీ.

నివరి=నివ్వరి, నీవరి. వి. సస్యవిశేషము. (శ. ర.)

నివర్తకము. సం. విణ. (అ. ర్తికా. అ.) ౧. నివర్తిల్లునది. ౨. నివర్తించునది.

నివర్తనము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. మరల్చునది. ౨. మరలునది. ౩. ఉడుగునది. వి. అ. న. ౧. మరలుట. ౨. ఉడుగుట, విరమించుట. ౩. ప్రవృత్తిలేమి, పనిలేమి. (శ[illegible]ము.) ౪. మరల్చుట. ౫. తొలఁగించుట, నివారణము. ౬. (క్షేత్రగ.) క్షేత్రమానవిశేషము, ఇరువదిదండముల పరిమాణము, ఇన్నూరుహస్తముల పరిమితి.

నివర్తనీయము. సం. విణ. (అ. ఆ. అ.) నివర్తింపఁదగినది, మరలింపఁదగినది.

నివర్తమానము. సం. విణ. (అ. ఆ. అ.) నివర్తిల్లుచున్నది, మరలుచున్నది.

నివర్తయమానము. సం. విణ. (అ. ఆ. అ.) నివర్తిల్లఁజేయుచున్నది.

నివర్తయిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) నివర్తిల్లఁజేయునది, మరలించునది.

నివర్తయితవ్యము. సం=నివర్తనీయము.

నివర్తి. సం. విణ. (న్. నీ. న్.) ౧. నివర్తిల్లునది. ౨. నివర్తించునది, నివర్తిల్లఁజేయునది.

నివర్తించు. సం. స. క్రి. ౧. నివర్తిల్లఁజేయు, మరలించు. ౨. తొలఁగించు, పోఁగొట్టు.

వ...బ్రహ్మహత్యాపాతకంబు నివర్తింప విచా
రించి...వరాహ. ౨. ౫౮.

నివర్తింపించు. సం. స. క్రి. నివర్తింపఁజేయు, మరలింపఁజేయు.

వ. భీష్ముండు దనరథంబు నివర్తింపించి సంవర్త
సమయసమవర్తియుం బోలె నతిరౌద్రాకా
రుం డై నిలిచిన. భార. ఆది. ౪. ౨౦౫.

నివర్తిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) మరలునది.

నివర్తితము. సం. విణ. (అ. ఆ. అ.) మరలింపఁబడినది.

నివర్తిల్లు. సం. అ. క్రి. ౧. మరలు. ౨. ఉడుగు.

వ...అప్పుడుసత్యవతీనందనునకు వాగ్భుజాస్త్రం
బులు నివర్తిల్లె...కాశీ. ౮. ౧౦౯.

నివర్త్యమానము. సం. విణ. (అ. ఆ. అ.) నివర్తింపఁబడుచున్నది, మరలింపఁబడుచున్నది.

నివర్త్యము. సం=నివర్తనీయము.

నివళము. వి. ఒకానొకస్వరస్థాయి.

ద్వి. నిజవణి నివళంబు నీచవైధసము...ఆదిగా
సాగయుతాయములు. బస. పు. ౩. ౯౩౭పం.

నివసత్. సం. శత్రు. నివసించుచున్న.

నివస్థతి. సం. వి. ఇ. స్త్రీ. ౧. గృహము, ఇల్లు. ౨. నివసించుట.

నివసథము. సం. వి. అ. పుం. గ్రామము, ఊరు.

నివసనము. సం. వి. అ. న. ౧. గృహము, ఇల్లు. ౨. నివసించుట. ౩. వస్త్రము.

నివసించు. సం. అ. క్రి. వసించు, ఉండు.

క. ఎం దెల్లఖుందులును గల,వెందుఁ గృషీవలు
లు ధనికు లెందు ధరణి చెన్నొందు బహు
సస్యదాయిని,యందుఁ నివసింపఁదగు సుఖా
ర్థులు పుత్రా. మార్క. ౩. ౨౫౧.

నివహము. సం. వి. అ. పుం. ౧. సముదాయము, సమూహము; రాశి. ౨. సప్తవాయువులలో నొకటి. ౩. అగ్నిహోత్రునిసప్తజిహ్వలలో నొకటి. (ఆ. ని.)

నివాకువు. సం. విణ. (ఉ.) మాటాడనిది, మిన్నకుండునది.

నివాతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నివృత్తవాతము, గాలి లేనిది. ౨. సురక్షితము. ౩. శస్త్రములకు భేదింపరానిది. వి. అ. పుం. ౧. ఆశ్రయము, నివాసము. ౨. శస్త్రాదులకు భేదింపరాని కవచము. న. ౧. గాలి లేనిచోటు, గాలి తగులనిచోటు, నిర్వాతప్రదేశము. ౨. సురక్షితమైనచోటు. అవ్య. అ. న. గాలిలేమి.

నివాన్య. సం=నివాన్యవత్స.

నివాన్యవత్స. సం. వి. ఆ. స్త్రీ. తనదూడ చచ్చుటచే మఱియొకయావుదూడను కుడిపింపఁగా పాలిచ్చునట్టియావు.

నివాపకుఁడు. సం. విణ. (అ. పికా. అ.) విత్తనములు చల్లువాఁడు.

నివాపము. సం. వి. అ. పుం. ౧. విత్తనములు చల్లుట. ౨. పితరుల నుద్దేశించి నువ్వులు నీళ్లు విడుచుట. (తిలతర్పణము మొ.) ౩. మృతులను ఉద్దేశించి యిచ్చెడుదానము.

నివారణ. సం. వి. ఆ. స్త్రీ=నివారణము.

నివారణము సం. వి. అ. న. ౧. అడ్డగించుట. ౨. తొలఁగించుట.

నివారణీయము. సం. విణ. (అ. ఆ. అ.) అడ్డగింపఁదగినది.

నివారము. సం. వి. అ. పుం. ౧. నీవారము, నివ్వరిధాన్యము. ౨. నివారించుట.

నివారించు. సం. స. క్రి. ౧. తొలఁగించు, పోఁగొట్టు. ౨. అడ్డగించు, నివారణచేయు.

మ. కని తత్తీరవనాంతరంబునఁ గురంగశ్రేణి
వెంటన్ గృతాంతునిరీతిం బఱతెంచువిష్ట
రకుధానుష్కుం గుణారోపితాస్త్రునిరక్తా
క్షుని ఝంఝురుండలకిరాతున్ ముందరం జూ
చి చేఁత నివారించుచుఁ బల్కెఁ బెద్దరొద
నత్యంతానుకంపాత్తుఁడై. వరాహ. ౨. ౧౬.

నివారితము. సం. విణ. (అ. ఆ. అ.) అడ్డగింపఁబడినది.

నివా(వ్వా)ళి=నివాళిక. వి. (క. నివాళి.) ౧. నీరాజనము, ఆరతి.

సీ. నీరాజనాభిధ నెగడు నివాళి యారతి
నాఁగ.., ఆం. భా. ౨. ౧౨౫.

గీ. కర్ణజునికీర్తి లోకవిఖ్యాత మగుచుఁ, బ్రబలుఁగా కని దీవించి పరమసాధ్వి, వారికత్యంతభక్తి నివాళు లొసఁగి. జై. భా. ౨. ౯౯.

క. తల లెత్తి సూర్యకాంతస్థలములపై గంధవాహసహచరకీలంబులు జలజవనీహితునకు, నీలావిలాసిని నివాళి యిచ్చె ననంగన్. వరాహ. ౮. ౧౪౧. ఉ. రా. ౮. ౩౦౭.

సీ. నిర్జరకాంతలు నివ్వాళు లిడఁ గల్పవృక్షంబు లొగిఁ బుష్పవృష్టిఁ గురియ. ద్వా. ౫. ౧౯౩. (కొత్తప్రతి పా.)

౨. దీపము.

సీ. కలధౌతపాత్రలఁ గాలాగురుచ్ఛేదబహుళధూపంబులఁ బరిఢవించు. గీ. వేనవేలునివాళుల విస్తరించు, నమృతదివ్యాన్నములు నుపహార మిచ్చు. కాశీ. ౧. ౮౭.

క. కల్యాణపాత్రికల స్వాకల్యముగ నివాళులునిచి గతితలు గౌరీకల్యాణంబులు పాడిరి...రసిక. ౬. ౨౦౦.

జ: నివాళించు, నివాళిక, నివాళిపళ్లెము, నివాళిసేయు.

నివాళించు. అ. క్రి. (√నివాళి.) నీరాజన మొసఁగు, ఆరతియిచ్చు.

గీ. కలికికన్నులవారకాంతలు పసిండి,పళ్ళెరంబుల రత్నదీపములు నించి, నిండువేడ్క నివాళింప నిజపురంబు, మంచిశుభలగ్నమునఁ బ్రవేశించె నృపతి. హరిశ్చ. ౫. ౨౩౪.

గీ. బంధురామోదకలితధూపంబు లొసఁగి, మించుమణిదీపముల నివాళించి...భాగ. ౧౦ ఉ. ౯౭౩. హరి. పూ. ౪. ౧౫౧.

స. క్రి. ౧. నీరాజితముచేయు, నివాళి కలదానిని గా చేయు.

గీ. తూర్పుదిక్కునఁ బాండిమ దోఁచె నంత, లోనఁ దోడ్తోడ సమయాభిధానమాని, విష్ణుపదము నివాళింప వే[illegible] దివ్వె యన సుధాకరుఁడు పొడమె. ఉ. రా. ౮. ౧౬౦.

సీ. అమరంగ నింద్రాణి యాఖండలుని నివాళించెడుపసిఁడిపళ్ళెర మనంగ. ద్వా. ౮. ౧౦౪.

సీ. శివుని నివాళించు శేషాహి నడురేయి బహుఫణారత్నదీపములచేత. కాశీ. ౪. ౧౫౧.

౨. దిగఁదుడుచు.

గీ. ఒకఁడు తొలుతను జిక్కిన మేకముఁ దెచ్చి, నెత్తి నీటను గడిగి చేకత్తిచేత, ముంచి కనుగ్రుడ్లు పెఱికి తన్నెంచి చెంచు, లంచఁ దమ్మికంటికి నివాళించి చెలఁగె. ప్రబంధ. ౧౯౯. (తాళపత్రప్రతి పా.)

క. వనస్పతి మాధవునిఁ బొడఁగనుచు నివాళించ వైచుగమకపుజాళ్వా, పని చేయుం దగుతబుకుల,యనువున నెల్లెడలఁ బండుటాకులు డుల్లెన్. ల. వి. ౩. ౧౦౬.

నివాళిక= నివాళి. వి. (నివాళి + ఇక. స్వార్థమున.) (నీరాజనము, ఆరతి.)

ద్వి. వనజలోచనలు నివాళిక లొసఁగ. రం. రా. బాల. ౪౫ పా. (శ. ర. పా. 'నివాళులొసంగ.' ముద్రి. పా.)

నివాళితము. సం. విణ. (అ. ఆ. ఆ.) చుట్టఁబడినది. (శ. ర.)

వ... ప్రతిగృహాంగణప్రదేశనివాళితనీరాజనంబులు గైకొనుచు...బ్రహ్మో. ౪. ౧౩౯ పా.

నివా(వ్వా)ళిపళ్ళెము. వి. (√నివాళి.) నీరాజనపాత్రము.

చ... మనోహరంబు లైతనరు నివాళిపళ్లెములు తామరసాక్షు లొసంగ... భాను. ౪. ౬౧.

సీ. నివ్వాళిపళ్లెంబు నృపునకుఁ బట్టినకాంత యొప్పారె నిషేకంబునకును. రామలిం. ౯౬.

నివాళిసేయు. అ. క్రి. (√నివాళి.) ౧. ఆరతి [illegible] నీరాజన మొసఁగు.

చ. తిరముగ జైత్రయాత్ర చనుదెంచినని౯ గని యీకుభృత్తు నిర్ఝరములఁ బాద్యమిచ్చి రవిసంజ్వలితార్క్యమణీవిభాపరంపరల నివాళిసేసి వనభవ్యశుకాదివిహంగమౌక్తిపై, ఖరి నుతి సల్పెడి౯ రజతకాంతుల పెల్లఁవనంబుఁ జూపుచు౯. ఉ. రా. ౩. ౬౮.

క. ధవళాంశుమండలము విధి, నివాళిసేయును లతాంగి నెమ్మొగమునకు౯. నైష. ౨.౧౮.

౨. ప్రసరించు, వ్యాపించు.

సీ. చెక్కులందు నివాళిసేయులేనగవులు తాటంకరుచి కొల్ల కోటుసేయ. విక్ర. ౮. ౧౦౧.

నివాసకుఁడు. సం. విణ. (అ. సికా. అ.) ౧. నివసించువాఁడు. ౨. నివసింపఁజేయువాఁడు.

నివాసనము. సం. వి. అ. న. నివసింపఁజేయుట.

నివాసము. సం. వి.అ.పుం. ౧. గృహము,ఇల్లు. ౨. వాసము, కాఁపురము. ౩. వస్త్రము, బట్ట.

నివాసి. సం. విణ. (న్. నీ. న్.) ౧. నివసించువాఁడు. ౨. (వస్త్రము) ధరించువాఁడు.

శ్లో. నవంనవక్షౌమనివాసినీ సా, భూయో బభౌ దర్పణమాదధానా. సం. కు. సం. ౭.౨౬.

నివిడించు= నిగిడించు. స. క్రి. (√నివుడు.) వెలికిఁ జాచు.

క. అవయవము లెట్లు కూర్మము, నివిడించును లోని కడఁచు నెటి నట్టుల భూతవితతి భూతాత్ముండును, బ్రవర్తననివర్తనములఁబొల్పడఁజేయు౯. భార. శాం. ౫. ౧౬౨.

నివిష్టుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కూర్చున్నవాఁడు. ౨. దండు విడిసినవాఁడు.

శ్లో. నివిష్టముదధేః కూలే తం ప్రపేదే విభీషణః. సం. రఘు. ౧౨. ౬౮.

౩. పట్టుదల కలవాఁడు. ౪. ఏకాగ్రత కలవాఁడు. ౫. ప్రవిష్టుఁడు, చొచ్చినవాఁడు.

నివీతము. సం.విణ. (అ.ఆ.అ.) ప్రావృతము,కప్పుకొనఁబడినది. వి. అ. న. ౧. జన్నిదమును మెడలో పేరుగా వేసికొనుట. ౨. పేరుగా వేసికొనినజన్నిదము.

నివీతి. సం. విణ. (న్. నీ. న్.) నివీతము కలవాఁడు,జన్నిదము మెడలో పేరుగా వేసికొన్నవాఁడు.

నివుడు=నిగుడు. అ. క్రి.

(చిప్పిలు, స్రవించు.)

ఆ. అని దురంతశోకమును బొంది సెజ్జపై,మేను వైచి కన్నుఁగోనలందు, నివుడునశ్రువారి చెవులకొలంకుల,నిండ నిట్టులను విభుండు మఱియు. నిర్వ. ౯. ౯౦.

(కలుగు; పుట్టు.)

మ. అవనీనాథుఁడు బిట్టు మేలుకొని కోపాటోపముల్ చూడ్కులక౯, నివుడ౯ దారుణవృత్తిఁ గాలయవను౯ వీక్షించిన౯...వి. పు. ౮. ౨౧.

(సాఁగు,దీర్ఘమగు.)

క. శివుసంగయష్టి నిఱియఁగ, నవిరళముగఁ బట్టి ప్రాఁక నని కడునెమ్మి౯, నివుడునవకల్పలతికల,పవిదిని మృదుబాహులతలు పార్వతి కొప్పు౯. కు. సం. ౩. ౨౯౯.

(ఒప్పు, తగు.)

క. ప్రవితతవక్త్రీఁశత్త, త్త్వవితానంబులకు నద్భుతస్థానంబై, నివుడురజోగుణసంగతి, భవుఁ డను నామంబు నీకుఁ బరఁగు మహేశా. శివ. సా. ౮౧.

(పైకిలేచు, పైకుబుకు.)

చ. కవవటు డించి యే గుసుకఁగా నూరెఁగొంకులఁ దార్చి కూలుడు౯, నివిడినబొజ్జపై మిగులునిద్దపుదోవతిదట్టి డొల్లిరాఁ,దివిచి... ఆము. ౬. ౮౧.

(అతిశయించు, అధికమగు.)

ద్వి. లీల సారణయుఁ దలిర్ప సంప్రీతి, నివుడంగ ... బస. పు. ౩. ౯౨౭ పం.

ద్వి. ప్రవితతయోగానుభవదివ్యసుఖము, నివుడంగ శివయోగి నిద్రవోవుడును. పండితా. దీక్షా. ౭౫ పా.

(ప్రసరించు, వ్యాపించు.)

క. దివి ముట్టి ధరణియంతటు, నివిడి మెఱయుచుండు నెవ్వనియశోరమ యట్టివిశిష్టచరిత్రుఁడు యతివరా పురుషుండు నాఁ బ్రకాశత నొందుఁ. భార. ఆర. ౭. ౪౫౩.

మ. శ్రవణశ్రీలు విశాలలోచనయుగచ్ఛద్మాత్మపాణిద్వయిఁ, నివుడుం జొక్కపుటల్లిపట్టుమర నెంతే గంజికాల్వట్టఁ దత్ప్రవృత్తభ్రూలతికాకరుండు విశృతఘ్రాణైకపాదుండునై, నవకేళిం గనుబాలచంద్రుఁ డనఁ గన్పట్టె న్నొసల్ కాంతకుఁ. చంద్రా. ౪. ౧౧౨.

జ: నివిడించు, నివుడుచు.

నివుడుచు(డ్చు)= నిగుడుచు. (శ. ర.)

నివురు= నిమురు. స. క్రి. ౧. (ప్రేమచే) తడవు; (చేతితో) రాచు.

క. కర మనురక్తిని మోము నివిరి తద్వృత్తాంత మెల్ల వెలఁదులు నంతః పురవాసులు చెప్పిన విని... భాగ. ౪. ౨౨౫. ఆం. భా. ౩. ౧౩౩.

గీ... అవ్విభుండు, నివిరెఁ జలికేల నానృప నవయవములు. భార. ఆశ్ర. ౧. ౪౨, ౪౩.

క. పెఱికితి నలుఁగులు మేనుల్, నెఱఁబడ నెల్లెడలఁ గలయ నివిరితి... భార. ద్రో. ౩. ౧౬౦.

వ. ఇవ్విధంబున మందస్మితవదనారవిందుండై కరారవిందంబునం బతంగపుంగవునంగంబు నివురుచు మృదుభాషణంబుల నిట్లనియె. నైష. ౨. ౨౭.

౨. స్పృశించు, తాఁకు.

క. హరి నిజటీకి రప్పించుటు, కరయఁగ నేఁ బూఁటకాఁపు నైతి నటంచుఁ, సరసిజగర్భుఁడు శేషుని, శిరములపై నివిరి సమ్మఁ జెప్పెను గరుణఁ. వేం. మా. ౪. ౬౬.

౩. సవరించు, దువ్వు.

శా... సాంద్రామోదంబునఁ బతిముల్ నివురు హస్తాంభోజయుగ్మంబునఁ. నైష. ౨. ౧౦౫.

సీ. నెఱిగొప్పు కొనగోర నివిరి చూచెద నన్నఁ జెలి నీ వది ఘనంబు చేసికొనెదు. సారంగ. ౨. ౨౨౫.

౪. తుడుచు.

ద్వి. నవఘుర్మకణముల నఖరాంకురముల, నివురుచు ... ద్వి. హరిశ్చ. పూ. ౯౩౩ పం.

౫. మర్దించు, పిసుకు.

ద్వి. పెనువ్రేలిసంధులఁ బెనువ్రేలిసంధు, లెనయించి కేలిమై నింపుమై బిగిసి, నివురుచు సొగసుగా నెటికలు విఱిచి. ద్వి. పరమ. ౨౦౪ పా.

అ. క్రి. అతిశయించు.

ద్వి. ఆరాధ్యు లాదిగా నలరుజంగములు, దవిలి పండితవిభుఁ దర్శించువేడ్కఁ, నివురంగ సద్భక్తనికరంబుతోడ. పండితా. దీక్షా. ౫౬ పా.

నివురుకొను. స. క్రి. (√నివురు.) తడవుకొను, రాచికొను.

వ...అనంతరంబు బొడ్డు నివురుకొనుచుం బ్రాణాపానసమానోదానవ్యానంబులు తృప్తిం బొంది నాకు నానందం బొసంగుం గాత యని యాశీర్వదించుకొనునది...కాశీ. ౫. ౨౨౪.

నివుఱు=నిగుఱు, నీఱు. వి. భస్మము, బూఁడిద.

గీ. ఆఁడుచందంబుఁ బురుషసమాకృతియును, గలిగి యున్నవి యొప్పు నూష్మలతసాంపు,-
[illegible]వృతంబులై వెలయు నిఱుఁడు,

http://telugythesis.com

నివుఱుంగవిసిన మెఱయనినిప్పవోలె. భార. విరా. ౪. ౮౫.

గీ. నివుఱు బొగ్గులుప్రోవులు నిఖిలదిశల, నధికదుస్సహ మయ్యె నయ్యెడవియఁదు. కేయూర. ౩. ౧౪.

నివృతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ఆవృతము, ఆవరింపఁబడినది. ౨. పైని కప్పుకొనఁబడినది, ధరింపఁబడినది. (వస్త్రము.) వి. అ. న. ఉత్తరీయము, పైబట్ట.

నివృతి. సం. వి. ఇ. స్త్రీ. ఆవృతి, ఆవరించుట.

నివృత్తము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. మరలినది. ౨. పోయినది, తొలఁగినది. ౩. ఉపరతము, ఉడిగినది. ౪. విషయములనుండి మరలినది. వి. అ. న. ౧. మరలుట. ౨. నివృత్తి, చిత్తము విషయములనుండి మరలుట. ౩. అభావము, లేమి.

నివృత్తాత్ముఁడు. సం. విణ. (న్.) విషయములనుండి మరలినచిత్తము కలవాఁడు (ముని మొ.) ఇట్లే: నివృత్తహృదయుఁడు మొ.

నివృత్తి. సం. వి. ఇ. స్త్రీ. ౧. మరలుట. ౨. ఉడుగుట, విరమించుట. ౩. పోవుట, నశించుట. (దుఃఖనివృత్తి.) ౪. అప్రవృత్తి, ఐహికకర్మములందు ప్రవర్తింపకుండుట. ౫. ముక్తి. ౬. (వ్యాక.) పదముకాని సూత్రముకాని ముందు సూత్రములోనికి రాకుండుట. (వ్యతి. అనువృత్తి.) అవ్య. ఇ. న. పనిలేమి, వ్యాపారములేమి. (వ్యతి. ప్రవృత్తి.)

నివేదకము. సం. విణ. (అ. దికా. అ.) ౧. తెలుపునది. ౨. విన్నవించునది. ౩. సమర్పించునది, ఇచ్చునది. ౪. అప్పగించునది.

నివేదనము. సం. వి. అ. న. ౧. తెలుపుట, ఎఱిఁగించుట; విన్నవించుట. ౨. సమర్పణము, దేవతాదులకు పూజాద్రవ్యాదు లొసఁగుట. ౩. అప్పగించుట.

నివేదనీయము. సం. విణ. (అ. ఆ. అ.) నివేదింపఁదగినది.

నివేదయత్. సం. శత్ర. నివేదించుచున్న.

నివేదయమానము. సం. విణ. (అ. ఆ. అ.) నివేదించుచున్నది.

నివేదించు. సం. స. క్రి. ౧. ఎఱిఁగించు, తెలుపు; విన్నవించు.

వ. ...జానకీజాని పవనతనయు నవలోకించి...భరతుం గాంచి మద్వృత్తాంతంబు నివేదించి రమ్ము పొమ్మనిన... భా. రా. యు. ౨౫౩౯.

౨. సమర్పించు.

క. పరమాన్నభైక్షభిక్షా, పరిపూర్ణతరంబు లైన పాత్రము లయ్యె,వురు నిత్యంబు నివేదిం, తురు తల్లికిఁ గరము భక్తితో వినయమునన్. భార. ఆది. ౭. ౨౩౮.

(శ్రీరాముఁడు.) వ. ...గోలోకప్రచారులు నివేదించుకానుక లంగీకరింపుచు... ఉ. రా. ౧. ౨౯౪.

౩. అప్పగించు, స్వాధీనము చేయు.

వ. ...ద్రోణుండు...ఏకలవ్యుకడ కేఁగిన నెఱిఁగి వాఁడు...ద్రోణునకు మ్రొక్కి తనశరీరంబు సర్వస్వంబును నివేదించి...కరంబులు మొగిచి యున్నం జూచి...భార. ఆది. ౫. ౨౪౧.

నివేదిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) నివేదించువాఁడు.

నివేదితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. జ్ఞాపితము, ఎఱిఁగింపఁబడినది; విజ్ఞాపితము, విన్నవింపఁబడినది. ౨. సమర్పింపఁబడినది, ఈయఁబడినది. ౩. అప్పగింపఁబడినది.

నివేదితవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) నివేదింపఁదగినది.

నివేది. సం. విణ. (న్. నీ. న్.) నివేదించువాఁడు.

నివేద్యమానము. సం. విణ. (అ. ఆ. అ.) నివే

దింపఁబడుచున్నది.

నివేద్యమిచ్చు. మి.స.క్రి.(నివేద్యము+ఇచ్చు.) నైవేద్యముగా ఇచ్చు, సమర్పించు.

చ. ఉదధికి నంచితాతతమహోత్తరగంధవిశిష్ట
పుష్పసంపదలు బహుప్రకారములఁ బ్రస్తు
తి కెక్కఁగఁ బూజ సేసి పెంపొదవ నివే
ద్యమిచ్చిరి సముజ్జ్వలహృద్యపదార్థకోటు
లన్. భార. మౌ. ౩౮.

నివేద్యము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ఎఱిఁగింపఁదగినది; విన్నవింపఁదగినది. ౨. సమర్పింపఁదగినది, ఈయఁదగినది. ౩. అప్పగింపఁదగినది. వి.అ.న. నైవేద్యము, దేవతలకు సమర్పింపఁదగినభోజనపదార్థము.

(నహుషుఁడు.) సీ. పుష్పంబులను ధూపముల
దీపముల నివేద్యంబుల నమరుల కర్చ లిచ్చు.
భార. అను. ౪. ౩౪.

నివేశనము. సం. వి. అ. న. ౧. ప్రవేశము, చొచ్చుట. ౨. ప్రవేశపెట్టుట, చొప్పించుట. ౩. దండువిడియుట. ౪. గృహము, ఇల్లు. ౫. ఉనికిపట్టు. ౬. దండువిడియుపాళెము, స్కంధావారము, శిబిరము. ౭. నగరము, వీడు. ౮. ఉనికి, స్థితి. ౯. విన్యాసము, ఉంచుట. ౧౦. ఉపవేశనము, కూర్చుండుట; కూర్చుండఁబెట్టుట.

నివేశము. సం. వి. అ. పుం. ౧. ప్రవేశము, చొచ్చుట. ౨. దండువిడియుట; విడియుట. ౩. దండువిడియుపాళెము, స్కంధావారము, శిబిరము. ౪. ఉపవేశము, కూర్చుండుట. ౫. స్థానము.

శ్లో. "మహానివేశౌ పరిణఃపయోధరా." సం.
కిరా. ౮. ౭.

౬. పెండ్లి. ౭. విన్యాసము, ఉంచుట.

శ్లో. "సాగారసిద్ధార్థనివేశవద్భిర్దూర్వాప్రవాళైః
ప్రతిభిన్నశోభమ్." సం. కు

౮. గృహము.

శ్లో. "భృశం దదర్శాశ్రమమండపోపమాః స
పుష్పహాసాః స నివేశవీరుధః." సం. కిరా.
౪. ౧౯.

నివేశిని. సం. వి. ఈ. స్త్రీ. భూమి.

నివేష్టనము. సం. వి. అ. న. చుట్టుకొనుట.

నివేష్టము. సం. వి. అ. పుం. ౧. కప్పుట. ౨. కప్పుగుడ్డ మొ. ౩. చుట్టుకొనుట.

నివ్వగిలు. అ. క్రి. వెలువడు, బహిర్గత మగు.

(పుష్పాపచయవర్ణనము.) సీ. కేలు సాఁచిన నివ్వ
గిలుకక్షకాంతులు జిగిచన్నుఁగ్రేవల జీరువా
ఱ. శ్రీరం. ౨. ౭౨. (దీనికి ప్రయోగాం
తరము కానరాదు.)

నివ్వటించు. స. క్రి. నివ్వటిలఁజేయు, ఒప్పునట్లు చేయు.

సీ. దైత్యారివశ మైనతనచిత్త మంతయు నినుచు
గారవమున నివ్వటించి. పాండు. ౧. ౯.

జ: నివ్వటిల్లు.

నివ్వటిల్లు(లు). అ. క్రి. (√నివ్వటించు. సం. నిర్వహించు. ప్రా. నివ్వత్తఓ.) ౧. నెఱవేఱు, సిద్ధించు.

సీ. నినుఁ జేరి నిషధనాధునియింద్రియములకు
నిజదేవభూయంబు నివ్వటిల్లు. నైష. ౨.
౭౬.

శ్లో. ...బహిరింద్రియాణాం... స్వదేవభూయం
చరితార్థమస్తు. సం. నైష. ౩. ౧౦౧.

ద్వి. అనఘ నీచేతఁ గార్యము నివ్వటిల్లు. రం.
రా. యు. (శ. ర.)

౨. అతిశయించు, అధికమగు.

చ. అన వినుచుం గలంగుహృదయంబునఁ దాప
ము నివ్వటిల్ల నిట్లను... భార. విరా. ౫.

చ... మో,హానగుణశక్తి నివ్వటిలునవ్వలరాయ
ని నేర్పు పెంపునన్. వసు. ౩. ౫౧.

౩. కలుగు, పుట్టు.

గీ. ఉదయపర్వతకటకగండోపలములఁ, బఱు
మూలచ్ఛిదావ్రణప్రభవ మైన, నెత్తు రని
యెడువిచికిత్స నివ్వటిల్ల, భానుకిరణంబు
లొకకొన్ని ప్రాఁకె నభము. కాశీ. ౧. ౧౨౨.

క... ఇవ్విధమున నుత్పాతము, నివ్వటిలం దొడఁ
గుటయును... ఉ. హరి. ౬. ౧౪౮.

౪. వ్యాపించు, ప్రసరించు; పసు.

మ. మును సౌరభ్యము నివ్వటిల్లఁగ మనోమో
దంబునం దేఁటు లల్లన నోలిన్ వెడలంగ
రేకులు సముల్లాసంబునన్ బింక మెక్క...
పొల్పొం దెందెనంభోజముల్. భార. ఉద్యో.
౨. ౧౧౦.

గీ. కమలకింజల్కరేణుసంకాశ మగుచు, నింగి
నెఱసంజకెంజాయనివ్వటిల్లె. నైష. ౮. ౧౫౬.

క. త్రివ్వినఁ బ్రభ లెల్లదెసల, నివ్వటిలఁగ వెలుఁ
గుచుండె నిధి... భార. అశ్వ. ౩. ౧౫౪.

క... పాండుపుత్రకులబాణంబుల్, నివ్వటిలనీక
నలువుర, నవ్వీరుఁడు నొవ్వనేసె నద్భుత
భంగిన్. భార. శల్య. ౧. ౨౨౮.

౫. విజృంభించు; పెరుఁగు, వర్ధిల్లు.

క. అవ్వీరుం డవ్విప్రుని, క్రొవ్వును నా సైన్య
సమితిక్రూరోద్ధతియున్, నివ్వటిలనీక ఖచ
రులు, నివ్వెఱపడ సమరకేళినిపుణత మెఱ
సెన్. భార. కర్ణ. ౨. ౩౦౫.

ఉ... ఎప్పుడు యజ్ఞవిఘ్నముల్, గ్రొవ్వునఁ
జేయు రక్కసులు గ్రుమ్మరుచుందురు రద్దురా
త్ములన్, నివ్వటిలంగనీక శితనిష్ఠురబాణముల
న్వధించెదన్. భా. రా. బాల. ౨. ౬౬.

క. నివ్వటిలు జగము లన్నియు, నెవ్వనిచే నమ్ము
కుందు నెప్పుడుఁ గొలుతున్. భా. రా.
౪. ౨౧౮.

గీ. చెడ్డయింటిచెదార మై శివునికరుణ, నివ్వటి
లు నిర్వదేనేండ్లనిన్నుఁ దలఁచి, పదియునా
ర్వత్సరంబులభార్యఁ దలఁచి, గోరతనములు
మానరా కొడుకుఁగుఱ్ఱ. కాశీ. ౪. ౭౧.

౬. ఒప్పు, ప్రకాశించు.

చ. సలలితగండమండలము సన్మదధారల నివ్వ
టిల్లఁగా, నలఘువినూత్నరత్నకనకాంచిత
భూషణదీప్తు లొప్పఁగా, వెలువడె నున్మద
ద్విరదబృందము... విక్ర. ౪. ౭౧.

ఉ. ఎవ్వని కెంతబుద్ధి పరమేశుఁడు దాఁగృపఁ
జేసె నట్టిదై, నివ్వటిలున్ గవిత్వరుచి...
కవిరా. ౧. ౧౦. రా. వి. ౩. ౯౫.

౭. నిండారు.

సీ. నివ్వటిల్లె ననంగ నిండారె ననఁ బూరటిల్లె
నా సమము లై యుల్లసిల్లు. ఆం. భా. ౩. ౧౦౧.

నివ్వరిప్రాలు. వి. బ. (√నివ్వరులు.) నీవారతం
డులములు, నివ్వరిబియ్యము.

సీ. నివ్వరిప్రాలు తేనియపాలపండులు కాజెను
ములపెరు చాఱపప్పు. శుక. ౧. ౧౫౯.

ఇట్లే: నివ్వరిబియ్యము.

ద్వి. నివ్వరిబియ్యంబు నెఱినెఱిఁ దెచ్చి, యవ్వి
యన్నియుఁ బాకయత్నంబు చేసి. రం. రా.
బాల. ౬౧ పే. ౨౯ పం.

నివ్వరిముల్లు. వి. డొ. (√నివ్వరులు.) నివ్వరిధా
న్యపుగింజచివర నుండుముల్లు, నీవారశూకము.

గీ. తలఁప నివ్వరిముంటిచందమున మిగులఁ,
గొంచె మై కప్పు మొగులులో మించుదీవ,
పోల్కి మెఱయుచుఁ బచ్చ నై పొలుచు
తేజు, నీవ కద నిక్కముగ మేటినేల తోఁడ.
అచ్చ. రా. యు. ౧౬౦.

నివ్వరులు. వి. బ. తృణధాన్యవిశేషము, నీవార
ధాన్యము.

సీ. నివ్వరు ద్దెబ్బస ల్మీరుకావులు గాజుకప్పెర
లుక్కురువడా లుక్కంటసరులు... గీ...ఆది
యగుపేరు గల్గువ ల్లత్సయింట, నుండు...
హంస. ౪. ౧౨౪.

వ...పసపుగన్నెర్లు గుత్తిబలుగుత్తులు రావిపూ
రాజనాలు పొన్నశ్రీరాజనాలు నివ్వరులు
నీరుకావులు... ప్రబంధ. ౧౧౨.

సీ. నివ్వరిధాన్యముల్ సెమకంగఁ గేదారపరి
సరంబులయందుఁ దిరుగునపుడు. దశా. ౬.
౧౬౧.

జ: నివ్వరిప్రాలు, నివ్వరిముల్లు.

నివ్వెఱ=నివ్వెఱఁగు. వి. (నిండు + వెఱ.) ౧. నిర్భరాశ్చర్యము, మిక్కిలి ఆశ్చర్యము.

చ. కని యిది మీను కాదు... అంచు మది
సందియ మందుచు... ధూమకేతుసదృశం
బగువాలము చూచి నివ్వెఱన్. దశా. ౧.
౨౯౨.

సీ... పొలుపారుచుండును నిర్భరాశ్చర్యంబు
నివ్వెఱ నఁగ. ఆం. భా. ౧. ౧౩౨.

౨. (ఆశ్చర్యమోహాదులవలని) పారవశ్యము.

ఉ. నిక్కము యట్లు లేమిఁ గడునివ్వెఱ నివ్వర
మేల వేఁడితిన్. విక్ర. ౩. ౧౦.

చ. పరవశదైన్య మాదుకొనుప్రౌఢలఁ గానదు
ఘర్మవారిచేఁ, గరఁగి స్రవించుచిత్రకము
గానద వాద్భుతిపీటిపాటలాధరమున నున్న
మంటినవిధంబును గానదు నవ్వుటాలకాభ
రణము గొన్నఁ గాన దొకబాల నృపాలుని
జూచి నివ్వెఱన్. మనుచ. ౫. ౭౫.

౩. మిక్కిలిభయము.

చ. ఎఱుఁగక యొందుఁ బోవు మతి యీభువ
నంబుల నెందు డాఁగినన్, వెఱచఱవంగఁ
దెచ్చి తెగవ్రేయక పోదె హిరణ్యుఁ డం
చుఁ జెచ్చెర నలుమూలలం దుపరిశీలను
మంచము క్రిందఁ జూచి నివ్వెఱ వెలి
వెళ్లెనో యనుచు వెల్వడె నిందును నందుఁ
జూడఁగాన్. దశా. ౪. ౧౦౪.

చ. చెలువ మెసంగినట్టి యలచిత్తభవార్పిత
సూనపాళికల్, బలుమఱు నారసా లనుచుఁ
బాయనినివ్వెఱ యాత్మ మించఁగన్. చంద్రి.
౪. ౯౯.

౪. (భయాదులవలని) నిశ్చేష్టత.

ఉ. మాలి గదాహతిన్ బిలుకుమాలి విహంగమ
మౌళి ధైర్యమున్, దూలి పయోధి మున్
దిరుగుతోరపుగట్టువలెన్ జలించి యవ్వేళఁ
బరాఙ్ముఖుం డయినవెన్నుఁడు నివ్వెఱ నొందె
నందునన్, మే లని యార్చి రాసురులు
మింట సుపర్వులు పిచ్చలింపఁగన్. ఉ. రా.
౨. ౬౭.

౫. భ్రాంతి. (శ. ర.)

నివ్వెఱఁగు=నివ్వెఱ. వి. (నిండు + వెఱఁగు.) ౧. అత్యాశ్చర్యము, మిక్కిలి ఆశ్చర్యము.

మ. అనినన్ నివ్వెఱఁ గంది భూవిభుఁడు నాహా
యిట్టిమీనంబులం, గనినామో వినినామొ
యెం దయిన... అటంచు నించుక మదిన్
సందేహముం జెందుచున్. దశా. ౧. ౧౫౫.

గీ...ఒక్కకోనలోనఁ, బుష్పకవిమాన మటు
సాఁగి పోక నిలిచె.

చ. నిలిచినఁ బంక్తికంధరుఁడు నివ్వెఱఁ గంది
యి దేల యిచ్చటన్, నిలిచెను శత్రుఁడే
యొకఁడు నిల్పఁగ దీనికి దుర్గమస్థలంబులు
గలవోటు చూడుఁ డటఁ బొం డని మం
త్రులఁ బంప... ఉ. రా. ౩. ౭౭, ౭౬.

౨. మిక్కిలి భయము.

చ. పులిఁ బొడఁగన్న లేళ్లగమివోలె సుయోధను
నగ్రసైనికుల్, దఁకి కలంగి నివ్వెఱఁగుఁ
[illegible] చేష్టలు దక్కి చిత్రరూపుల

క్రియ నుండిరి... భార. భీష్మ. ౨. ౧౫౬.

(దక్షాధ్వరధ్వంసము.) ఉ. కొందఱు సృష్టిసంహారమొకో యని నివ్వెఱ గంది రార్తులై. వీర. ౪. ౯౦.

౩. (భయదుఃఖాదులచే కలిగెడి) నిశ్చేష్టత.

క. వెఱచఱచి వెగడువడి ని,వ్వెఱఁ గందుచుఁ గురుబలంబువీరు లతని డగ్గఱ కంతనంతఁ జూడఁగ, నుఱక నదీసుతుఁడు దాఁకె నుద్భటభంగిన్. భార. భీష్మ. ౨. ౨౨౩.

ఉ. ఆసమయంబునన్ గనకహంసము... అచ్చటి కేఁగుదెంచెఁ జిం,తాసముపేతులై వికతధైర్యత నివ్వెఱఁ గంది యున్నయా,రాసుతు రాజకన్య నను రాగ మెలర్పఁగ నుద్ధరింపఁగన్. నైష. ౪. ౧౦౫.

ఉ...దురంతవిషాదవేదనా,ధీనత యీమహాత్ము నఘుఁ దీర్పక యేగతి నుండఁగాఁ దగున్, దీనికి నెద్ది కార్య మని నివ్వెఱఁ గంద నతండు క్రమ్మఱన్. రాజ. చ. ౨. ౩౮.

౪. భ్రాంతి.

ద్వి. నిలుకడ దప్పిన నివ్వెఱఁ గందె. విష్ణు.పూ. ౩. (శ. ర.)

నివ్వెఱపడు. అ. క్రి. (నివ్వెఱ+పడు.) ౧. మిక్కిలి ఆశ్చర్యపడు.

క. అవ్వీరుం డవ్విప్రుని,క్రొవ్వును నాసైన్యసమితిక్రూరోద్ధతియున్, నివ్వటిలనీక ఖచరులు, నివ్వెఱపడ సమరకేళినిపుణత మెఱసెన్. భార. కర్ణ. ౨. ౩౦౫.

చ. తెఱవరు కాంత... నీవు ని,వ్వెఱపడఁ బత్రివల్లభుని విష్ణునిఁ దెచ్చి యపత్య మిప్పుడే, నెఱయఁగఁ దెచ్చి యిచ్చెద ననింద్యచరిత్ర విచార మేఁటికిన్. నా. పంచ. ౧. ౪౩౩.

౨. మిక్కిలి భయపడు.

సీ. ఏవేదనయు నొండ కింపారఁ బుత్త్రిఁ గని యింక నెట్లొకో కర్జ మనుచు, నివ్వెఱపడియున్ననిజపత్ని కవ్విధం బల్లన నెఱిఁగించి... హరి. పూ. ౫. ౧౨౧.

౩. (భయాదులచే) నిశ్చేష్టతనొందు, చేష్టలు దక్కు.

వ...కౌరవసైనికులు గలంగినమనంబులతోడ నివ్వెఱపడి యుండ...భార. విరా. ౪.౭౫.

గీ. నీవు మమ్ము బోధింపఁగా నేర్తుగాక, యిమ్మహానలస్ఫురణంబు నిట్టి దనఁగ, నేము నేర్తుమె యేమియో యెఱుఁగ కునికిఁ,గాదె నివ్వెఱపడితిమి కమలనాభ. భార. అను. ౪. ౪౦౩.

౪. భ్రాంతిపడు. (శ. ర.)

నివ్వెఱపఱచు. స. క్రి. (నివ్వెఱ+పఱచు.) భయపడఁజేయు.

క. సకియఁ గను మెఱఁగి మధుకర,చికుర నిజారామవాటిఁ జేరి ప్రసూనాం,బకధాటీశుక ఘోటీ, నికరాటీకనము మనము నివ్వెఱపఱుపన్. వసు. ౩. ౧౧౬.

నివ్వెఱపాటు. వి. (√నివ్వెఱపడు.) ౧. మిక్కిలి ఆశ్చర్యము.

వ...పొత్తులలో నున్న యొక్క చక్కనిబాలికనుం జూచి యొక్కింతతడవు నివ్వెఱపాటున నిశ్చలుం డగుచు...కళా. ౫. ౨.

ఉ. నిద్దురపోయి లేచుగతి నీరజలోచన లేచి నవ్వ్రతే, ముద్దుమొగంబుతోఁ బతికి మ్రొక్కి పదానతులైనపుత్త్రులన్, దద్దయుఁ గౌఁగిలించి మునిదారలతోఁ దగుసుద్దు లాడుచున్, నిద్దపువేడ్క నందఱను నివ్వెఱపాటున ముంచె నత్తఱిన్. దశా. ౬. ౭౭.

౨. మిక్కిలి భయము.

(భీష్ముఁడు.) గీ...అక్కజంపుఁ గడిమి కచ్చెరు వడి యొక్కకడకు వచ్చి, పాండుసూనులు

నివ్వెఱపాటు నొంద. భార. భీష్మ. ౧. ౨౯౮.
౩. (భయదుఃఖాదులవలన) నిశ్చేష్టత.
సీ. చిత్రరూపంబునచెలువున నేలాకో పతిమూ
ర్తి నివ్వెఱపాటు నొందె. నిర్వ. ౭. ౧౧౧.
సీ. అనుచితకృత్యంబు లాచరించువిధాతృబలి
మికి నివ్వెఱపాటు దోఁప. భార. విరా. ౨. ౩౩.
౪. భ్రాంతి.
సీ. తొట్రిలుభయమునఁ ద్రోవఁ గానఁగ లేక
నివ్వెఱపాటుతో నిలుచునెలఁత. దశా. ౪. ౪౫.
చ. నిలిచిన భీతియు న్వడఁకు నివ్వెఱపాటును
భూరిలజ్జయుఙ్, గళవళముఙ్ జనింప నధి
కం బగుశోకముఁ బొంది...ఉన్నయా, నలి
నదళాక్షిఁ జూచి...వారిళ్ళ. ౫. ౬౨.

నిశ. సం. వి. ఆ. స్త్రీ. ౧ - వ్యాపారమును మిగుల క్షీణింపఁ జేయునది - రాత్రి. ౨. పసుపు. ౩. (జ్యోతి.) మేషాదిరాశిషట్కము. ౪. స్వప్నము, కల. (విల్యమ్సు.)

నిశమనము. సం. వి. అ. న. ౧. శ్రవణము, వినుట. ౨. దర్శనము, చూచుట. ౩. దృష్టి, చూపు.

నిశరణము. సం. వి. అ. న. మారణము, చంపుట.

నిశాంకుశ. సం. వి. ఆ. స్త్రీ. జిబిలిక, ఒకదినుసు పిట్ట.

నిశాంతనారి. సం. వి. ఈ. స్త్రీ. గృహిణి, గేస్తురాలు. (ఆ. ని.)

నిశాంతము. సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి శాంత మైనది. వి. అ. పుం. ఉషఃకాలము, ప్రభాతము. న. గృహము.

నిశాంధ. సం. వి. ఆ. స్త్రీ. జతుక యనుతీఁగ, కొరిందట్ట.

నిశాంధము. సం. విణ. (అ. ఆ. అ.) రాత్రియందు గ్రుడ్డిది, రేచీఁకటిరోగము కలది.

నిశాకరము. సం. వి. అ. పుం. ౧. కర్పూరము. ౨. కుక్కుటము, కోడి. (ఆ. ని.)

నిశాకరుఁడు. సం. వి. అ. పుం - రాత్రిని కలిగించువాఁడు - చంద్రుఁడు.

నిశాకేతుఁడు. సం. వి. ఉ. పుం - రాత్రియందు కాంతి కలవాఁడు - చంద్రుఁడు. (వై. ని.)

నిశాఖ్య. సం. వి. ఆ. స్త్రీ. పసుపు. (ఇట్లే: నిశాహ్వ, నిశాహ్వయ.)

నిశాగృహము. సం. వి. అ. న. రాత్రి పండుకొను గృహము, పడుకటిల్లు.

నిశాచరము. సం. వి. అ. పుం. ౧. నక్క. ౨. గ్రుడ్లగూబ. ౩. పాము. ౪. చక్రవాకము.

నిశాచరి. సం. వి. ఈ. స్త్రీ. ౧. రాక్షస స్త్రీ. ౨. కులట, అంకుటాలు. ౩. కేశిని అనుగంధద్రవ్యము. ౪. పైఁడికంటి అనుపక్షి. ౫. శంఖిని, కట్లతీఁగె. ౬. ఆఁడుగ్రుడ్లగూబ. ౭. ఆఁడునక్క.

నిశాచరుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) రాత్రులందు తిరుగువాఁడు. వి. అ. పుం. ౧. రాక్షసుఁడు. ౨. దొంగ.

నిశాచర్మము. సం. వి. న్. న. చీకటి, అంధకారము.

నిశాజలము. సం. వి. అ. న. మంచునీరు, హిమజలము.

నిశాటకము. సం. విణ. (అ. టీకా. అ.) రాత్రియందు సంచరించునది. వి. అ. పుం. గుగ్గిలము.

నిశాటనము. సం. వి. అ. పుం. గ్రుడ్లగూబ. న. రాత్రియందు తిరుగుట, రాత్రిసంచారము.

నిశాటనుఁడు. సం=నిశాటుఁడు.

నిశాటము. సం. వి. అ. పుం. గ్రుడ్లగూబ.

నిశాటి. సం. వి. ఈ. స్త్రీ. ౧. రాక్షసస్త్రీ.

౨. అంకటాలు. ౩. ఆఁడుగ్రుడ్లగూబ.

నిశాటుఁడు. సం. విణ. (అ. టికా. అ.) రాత్రియందు తిరుగువాఁడు వి.అ. పుం.రాక్షసుఁడు.

నిశాతము. సం. విణ. (అ. ఆ.అ.) మిక్కిలి వాఁడిచేయఁ బడినది, పదను పెట్టఁబడినది.

నిశాత్యయము. సం. వి. అ. పుం. వేకువ, ఉషఃకాలము.

నిశాదర్శి. సం. వి. న్. పుం. -రాత్రులయందే చూచునది- గ్రుడ్లగూబ.

నిశాది. సం. విణ. (న్. నీ. న్.) రాత్రియందే భుజించువాఁడు. వి. ఇ. పుం. (నిశా + ఆది.) రజనీముఖము, సాయంసంధ్య.

నిశాదుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) రాత్రియే భుజించువాఁడు. వి. అ. పుం. నిషాదుఁడు, బోయవాఁడు.

నిశానము. సం. వి. అ. న. వాఁడిచేయుట, పదనుపెట్టుట; తేజనము, మెఱుఁగుపెట్టుట.

నిశానాథము. సం. వి. అ. పుం. కర్పూరము.

నిశానాథుఁడు. సం.వి.అ. పుం-రాత్రికి దొర-చంద్రుఁడు.

ఇట్లే: నిశాకాంతుఁడు, నిశాధీశుఁడు, నిశేశుఁడు; మొ.

నిశానిశము. సం. అవ్య. ప్రతిరాత్రము.

నిశానీ(ని). వి. (హిం. నిశానీ.) ౧. చిహ్నము. (నిశాన్ అని మి. బ్రౌ, శ. ర.)

సీ. జిలుఁగుచీనాపట్టుచెంగావిచెఱఁగుల నిద్దా
జరీనిశానీలకరులు. రంగా. ౧. ౧౫౪.

౨. ధ్వజము, జెండా.

క. ఆరాచవారి ముమ్మటఁ, బారసకుం డీర్ష్య
యొక్క పసిమినిశానీ, వా[illegible]
ఘోరావమార్చి దానిఁ గొంటిమయేనిశా.
రంగా. ౨. ౨౨౨.

చ. తొలుతటిదిక్కుదీవు లటఁ బోడను భూధ
వునాజ్ఞ చేకొనన్, మలయక నిల్చుతద్ధవళి
మం బను తెల్లనిశానిచేరునన్, వెలిఁగెడుపద్మ
రాగయుతవిశ్రుతకాంచనకుంభమో యనన్,
జలరుహబాంధవుం డుదయశైలముపైఁ గను
పట్టె నయ్యెడన్. ఉ. హరిశ్చ. ౧.౫౩.

౩. వ్రేలిముద్ర.

(వ్యవ.) వాఁడు చేవ్రాలు చేయలేఁడు కాన నిశానీ పెట్టింపుము.

జః నిశానీదారు.

నిశానీదారు. వి. (√నిశానీ. హిం.నిశానీదార్.) రాజచిహ్నము ధరించి డప్పులు మొదలగువాని వాయించువాఁడు.

సీ. సెమ్మెఁ గోవెలనిశానీదారుగములు కర్ణాచీ
డమారము ల్మ్రాదు సేయ. అని. ౨. ౧౯.

౩. వ్రాలు చేయలేనివాఁడు, చేతివ్రేలిముద్ర వేయువాఁడు.

(వ్యవ.) వాఁడు నిశానీదారైనను లక్షలు గడించినాఁడు.

నిశాపతి. సం. వి. ఇ. పుం- రేరాజు-చంద్రుఁడు.

నిశాపుష్పము. సం. వి. అ. న. ౧. కలువ. ౨. హిమము, మంచు. (విల్యమ్సు.)

నిశాభంగ. సం. వి. ఆ. స్త్రీ. -పసుపుమొక్క-చిగుళ్లవంటిచిగుళ్లు కలది. - దుగ్ధపుచ్ఛీ.

నిశామణి. సం. వి. ఇ. పుం. ౧. చంద్రుఁడు. ౨. ఖద్యోతము, మిణుఁగుఱుఁబురువు. ౩. కర్పూరము. (శాచ.)

నిశామనము. సం. వి. అ. న. ౧. దర్శనము, చూచుట. ౨. చూపు, దృష్టి. ౩. వినుట, ఆక[illegible] ఆలోచనము.

నిశామనము. సం. వి. అ. పుం. ౧. వినుట. ౨. చూచుట, కనుఁగొనుట.

నిశాముఖము. సం. వి. అ. న. ప్రదోషము, సాయంసంధ్య.

నిశారణము. సం. వి. అ. న. మారణము, చంపుట. పుం. రాత్రియుద్ధము.

నిశారత్నము. సం. వి. అ. న. ౧. చంద్రుఁడు. ౨. కర్పూరము.

నిశారము. సం=నీశారము.

నిశారుకము. సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి హింసించునది. వి.అ. పుం. (సంగీత.) సప్తవిధ రూపకతాళములలో నొకటి.

నిశావనము. సం.వి. అ. పుం. శణము, జనుము†.

నిశావసానము. సం. వి. అ. న. వేకువ.

నిశావిహారుఁడు. సం. వి. అ. పుం -రాత్రించరుఁడు - రాక్షసుఁడు.

నిశావేది. సం. వి. న్. పుం - రాత్రిపరిమాణ మెఱుఁగునది- కోడి.

నిశాహాసము. సం. వి. అ. పుం-రాత్రులందు నవ్వునది-వికసించునది-కుముదము, కలువ.

నిశితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. వాఁడి చేయఁబడినది. ౨. శాణితము, సానఁబట్టఁబడినది. ౩. తేజితము, మెఱుఁగు పెట్టఁబడినది. వి.అ.న. ఇనుము.

నిశితి. సం. వి. ఇ. స్త్రీ. ౧. వాఁడిచేయుట, సానఁబట్టుట. ౨. తేజనము, మెఱుఁగు పెట్టుట.

నిశిపాలకుఁడు. సం. వి. అ. పుం. యామికుఁడు, రాత్రులందు కావలి కాచువాఁడు.

నిశిపుష్ప. సం. వి. ఆ. స్త్రీ. శేఫాలిక, వావిలి†.

నిశిపుష్పి. సం.వి.ఈ. స్త్రీ. శేఫాలిక, వావిలి†.

నిశీథము. సం.వి.అ. పుం.—జను[illegible] ౧. నడురేయి, అర్ధరాత్రము. ౨. రాత్రి.

నిశీథిని. సం. వి. ఈ. స్త్రీ. రేయి, రాత్రి.

నిశీథ్య. సం. వి. ఆ. స్త్రీ. రేయి, రాత్రి.

నిశుంభనము. సం. వి. అ. న. వధము, చంపుట.

నిశుంభము. సం. వి. అ. పుం. ౧. వధము, చంపుట. ౨. హింసించుట. ౩. మర్దించుట. ౪. (విల్లు మొ.) వంచుట.

నిశుంభి. సం. విణ. (న్. నీ. న్.) చంపువాఁడు నాశకుఁడు.

నిశుంభుఁడు. సం. వి. అ. పుం. (దుర్గచే హతుఁడైన) ఒకానొక రాక్షసుఁడు.

నిశైతము. సం. వి. అ. పుం. బకము, కొంగ. (వాచ.)

నిశోత్సర్గము. సం. వి. అ. పుం. -రాత్రి విడుచు వేళ- ప్రభాతము, వేకువ.

నిశ్చత్వారింశము. సం. విణ. (అ. ఆ. అ.) నలువదిని మించినది, నలువదికంటె పయిది.

నిశ్చయనీయము. సం. విణ. (అ. ఆ. అ.) నిశ్చయింపఁదగినది.

నిశ్చయము. సం. వి. అ. పుం. ౧. నిర్ణయము, నిర్ధారణ. ౨. సిద్ధాంతము. ౩. దృఢమైన యుద్దేశము, గట్టితలఁపు.

శ్లో. తస్యాభిషేకసంభారం కల్పితం క్రూరని
శ్చయా, దూషయామాస కైకేయీ... సం.
రఘు. ౧౨. ౪.

౪. తప్పక కలుగుట, కలుగుట తప్పమి. ౫. అప్రకృతమును (ఉపమానమును) నిషేధించి ప్రకృతమును (ఉపమేయమును) స్థాపించునొక యర్థాలంకారము. (వాచ.)

నిశ్చయించు. సం. స. క్రి. నిర్ణయించు, స్థిరప[illegible]

ఆ. అనఘ నిన్ను శిష్యుఁడును ధార్మికుండు స,
త్యవ్రతుండు నని మహాదరమున, నడిగ నీవు
ధర్మహానికి నోర్చిన, గురుఁడు నిశ్చయించెఁ
గొడుకుచావు. భార. ద్రో. ౫. ౩౫౧.

వ. నీ వెట్టివాఁడ వైతేమి నీకుం బ్రతిశ్రుతంబు చేసినయశనం బవశ్యంబునుం బెట్టెద నని నిశ్చయించి. మార్క. ౧. ౪౧.

నిశ్చల. సం. వి. ఆ. స్త్రీ. ౧. భూమి. ౨. సాలపర్ణి, ముయ్యాకుపొన్న !.

నిశ్చలము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. స్థిరమైనది, కదలనిది. ౨. ఏకరూపమైనది, మాఱనిది.

నిశ్చలాంగము. సం. విణ. (అ, ఆ, ఈ. అ.)-కదలనిశరీరము కలది - స్థిరమైనది, కదలనిది. (కొండ మొ.) వి. అ. పుం. బకము, కొంగ.

నిశ్చాయకుఁడు. సం. విణ. (అ. యికా. అ.) నిశ్చయించువాఁడు, నిర్ణేత.

నిశ్చాయి. సం. విణ. (న్. నీ. న్.) నిశ్చయించువాఁడు.

నిశ్చారకము. సం. విణ. (అ. రికా. అ.) ౧. స్వచ్ఛందము, స్వేచ్ఛ ననుసరించునది. ౨. చారులు లేనిది. వి. అ. న. మలవిసర్జనము చేయించువాయువు.

నిశ్చింతము. సం. విణ. (అ. ఆ. అ.) చింత లేనిది. అవ్య. అ. న. నిర్విచారము, చింత లేమి.

క. ఎంతకుఁ గృతకార్యుం డగు, నంతకుఁ డీరం
తకును భయం బందక ని,శ్చింతమున నుండుఁ
డాతం, డంతము నొందించుఁ దొంటిపుట్టు
ల నరులకా. భార. ఆది. ౪. ౨౪౪.

నిశ్చింతుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) - చింత లేనివాఁడు - ౧. ఆలోచన లేనివాఁడు. ౨. తలంపు లేనివాఁడు. ౩. దుఃఖము లేనివాఁడు.

నిశ్చితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. అవధారితము, నిశ్చయింపఁబడినది. ౨. కృతనిశ్చయము, నిశ్చయించినది.

(పౌలస్త్యః.) శ్లో. అరావణ మరామం వా జగ
దద్యేతి నిశ్చితః. సం. రఘు. ౧౨. ౮౩.

వి. అ. న. నిశ్చయము, నిర్ణయము. క్రి. విణ. ౧. తప్పక. ౨. గట్టిగా, రూఢిగా.

నిశ్చితి. సం. వి. ఇ. స్త్రీ. ౧. నిశ్చయము, నిర్ణయము. ౨. దృఢసంకల్పము.

నిశ్చిన్వత్. సం. శత్రు. నిశ్చయించుచున్న.

నిశ్చిన్వానము. సం. విణ. (అ. ఆ. అ.) నిశ్చయించుచున్నది.

నిశ్చీయమానము. సం. విణ. (అ. ఆ. అ.) నిశ్చయింపఁబడుచున్నది.

నిశ్చుక్కణము. సం. వి. అ. న. దంతశాణము, ఒకదినుసుపల్లుపొడి.

నిశ్చేత. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) నిశ్చయించువాఁడు.

నిశ్చేతనుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) విసంజ్ఞుఁడు, తెలివి తప్పినవాఁడు, చైతన్యము తొలఁగినవాఁడు.

నిశ్చేతవ్యము. సం= నిశ్చయనీయము.

నిశ్చేయము. సం= నిశ్చయనీయము.

నిశ్చేష్టము. సం. విణ. (అ. ఆ. అ.) చేష్టలు లేనిది, కాయికవ్యాపారములు లేనిది, కదలనిది.

నిశ్చేష్టాకరణము. సం. విణ. (అ. ఈ. అ.) చేష్టలు లేనిదిగా చేయునది, కాయికవ్యాపారము లుడిగించునది. వి. అ. న. ౧. మన్మథబాణములలో నొకటి. (నీలోత్పలము.) ౨. మణిసిలతోఁ జేయునొకఔషధము.

నిశ్చేష్టితుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) చేష్టలు తక్కినవాఁడు.

నిశ్ఛందసుఁడు. సం. విణ. (స.) ఛందస్సును- వేదమును- చదువనివాఁడు.

నిశ్ఛందుఁడు. సం=నిశ్ఛందసుఁడు.

నిశ్ఛిద్రము. సం. విణ. (అ. ఆ. అ.) - ఛిద్రములు లేనిది- ౧. రంధ్రములు లేనిది. ౨. లోపములు లేనిది. ౩. ఎడము లేనిది, దట్టమైనది.

నిశ్రమము. సం. వి. అ. పుం. అధికపరిశ్రమము.

నిశ్రయణి. సం. వి. ఈ. స్త్రీ. నిచ్చెన.

నిశ్రేణి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. ౧. నిచ్చెన. ౨. ఖర్జూరవృక్షము, పేరీఁతచెట్టు.

నిశ్రేయసము. సం. విణ. (అ. ఆ. అ.) శ్రేష్ఠము, మేలైనది. వి. అ. న. ౧. ముక్తి, మోక్షము. ౨. మేలు, మంగళము.

ఇట్లే: నిశ్శ్రేయసము.

నిశ్వసనము. సం. వి. అ. న. నిట్టూర్చుట.

నిశ్వసించు. సం. అ. క్రి. ౧. నిట్టూర్పు విడుచు, నిట్టూర్చు. ౨. ఊర్పు లోపలికిఁ గొను. ౩. ఊపిరి వెలుపలికి విడుచు. (విల్యమ్సు.)

సీ. పద్మిని నిశ్వసింపఁగఁ బూచె వావిలి కమలా
క్షి గనఁ దిలకంబు పూచె. వరాహ. ౩.౭౦.

నిశ్వసితము. సం. విణ. (అ. ఆ. అ.) నిశ్వసించినది, నిట్టూర్పు పుచ్చినది. వి. అ. న. నిశ్వాసము.

నిశ్వాసము. సం. వి. అ. పుం. ౧. నిట్టూర్పు. ౨. ఊపిరి వెలికి విడుచుట. ౩. ఊపిరిని లోనికిఁ గొనుట. (విల్యమ్సు).

నిశ్వాసించు. సం. అ. క్రి=నిశ్వసించు. (ఊపిరి వెలికివిడుచు.)

మ. వనితల్ నవ్వఁగఁ గౌఁగిలింపఁ గన నిశ్వా
సింప గానం బొనర్ప నదల్పన్ బలుకన్
ముఖాసవము గూర్పన్ దన్న నంటన్ న
సల్, మొనపున్ బొన్న
కంబున్ సిందువారంబు ప్రేంకనమున్ సం
పెఁగ గోఁగునున్ వకుళమున్ గంకేళియున్
మావియున్. రామా. ౧. ౧౯౦.

నిశ్శంకుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) - శంక లేనివాఁడు- ౧. జంకు లేనివాఁడు; భయము లేనివాఁడు. ౨. సందేహము లేనివాఁడు.

నిశ్శబ్దము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. శబ్దము లేనిది, సద్దు లేనిది. ౨. మాటలు లేనిది, మిన్నకుండునది. వి. అ. పుం. (సంగీత.) తాలమాన లఘుచతుష్టయకాలము. అవ్య. అ.న. సద్దులేమి.

నిశ్శమము. సం. విణ. (అ.ఆ.అ.) శమము లేనిది, శాంతి లేనిది. అవ్య. అ.న. శమములేమి, శాంతి లేమి.

నిశ్శరణము. సం. విణ. (అ. ఆ. అ.) - శరణము లేనిది - ౧. రక్షకము లేనిది. ౨. ఇల్లు లేనిది.

నిశ్శలాకము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. శలాక లేనిది. ౨. నిర్జనము, ఏకాంతమైనది. (ప్రదేశము.) వి. అ. న. ఏకాంతస్థలము.

నిశ్శల్యము. సం. విణ. (అ. ఆ. అ.) శల్యము లేనిది.

నిశ్శేషపఱచు. మి. స. క్రి. శేషము లేకుండఁ జేయు, మిగులు లేకుండఁజేయు.

గీ. చిక్కు బాకీలు పిదప నిశ్శేషపఱిచెఁ, బ్రతిది
నము దానిసంసారబాధలెల్ల, నెత్తు కెత్తుగ
నడపె దుర్వృత్తి నతఁడు. నిరం. ౨. ౧౧౬.

నిశ్శేషము. సం. విణ. (అ. ఆ. అ.) మిగులు లేనిది. క్రి. విణ. సర్వము, అంతయు.

శ్లో. నిశ్శేషవిశ్రాణితకోశజాతమ్. సం. రఘు.
౫. ౧.

నిశ్శోధ్యము. సం. విణ. (అ. ఆ. అ.) శుద్ధిచేయఁ

బడినది. (వై. ని.)

నిశ్శ్రీకుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) -శ్రీ లేనివాఁడు - ౧. సంపద లేనివాఁడు. ౨. కాంతి లేనివాఁడు.

నిషంగధి. సం. వి. ఇ. పుం. ౧. ఆలింగనము కౌఁగిలింత. ౨. ధన్వి, విలుకాఁడు. ౩. సారథి. ౪. రథము. ౫. తృణము, గడ్డి. ౬. స్కంధము, మూఁపు.

నిషంగము సం. వి. అ. పుం. ౧. అధికసంగము, మిక్కిలికూడిక; విషయానురాగము. ౨. తూణీరము, అమ్ములపొది. ౩. కత్తి.

నిషంగి. సం. విణ. (న్. ణీ. న్.) ౧. నితాంతసక్తుఁడు, మిక్కిలి సంగము కలవాఁడు. ౨. అమ్ములపొది కలవాఁడు, విలుకాఁడు. ౩. ఖడ్గధారి, కత్తి కలవాఁడు.

నిషణ్ణకము. సం. విణ. (అ. ణ్ణికా. అ.) కూర్చున్నవాఁడు.

నిషణ్ణుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ఉపవిష్టుఁడు, కూర్చున్నవాఁడు. ౨. స్థితుఁడు, ఉన్నవాఁడు.

నిషదము. సం. వి. అ. పుం. (సంగీత.) నిషాదస్వరము, 'ని' అనుస్వరము.

నిషద్య. సం. వి. ఆ. స్త్రీ. ౧. క్షుద్రపర్యంకము, చిన్నమంచము. ౨. ఆపణము, అంగడి. ౩. హట్టము, అంగడివీథి. ౪. కూర్చుండుట.

నిషద్వర. సం. వి. ఆ. స్త్రీ. రేయి, రాత్రి. (వాచ.)

నిషద్వరము. సం. వి. అ. పుం. కర్దమము, బురద.

నిషద్వరి. సం. వి. ఈ. స్త్రీ. రాత్రి.

నిషద్వరుఁడు. సం. వి. అ. పుం. మన్మథుఁడు. (వై. ని.)

నిషధము. సం. విణ. (అ. ఆ. అ.) కఠినము. వి. అ. పుం. ౧. ఒకదేశము. ౨. ఒకపర్వతము. ౩. (సంగీత.) నిషాదస్వరము, 'ని' అనుస్వరము.

నిషాదనము. సం. వి. అ. న. కూర్చుండఁబెట్టుట.

నిషాదము. స. వి. అ. పుం. ౧. (సంగీత) సప్తస్వరములలో కడపటిస్వరము. ౨. దేశభేదము.

నిషాది. సం. విణ. (న్. నీ. న్.) ౧. కూర్చుండువాఁడు. ౨. ఉండువాఁడు. వి. న్. పుం. మావటీఁడు. ఈ. స్త్రీ. ౧. నిషాదస్త్రీ, బోయత. ౨. చండాలస్త్రీ, మాలెత. ౩. బ్రాహ్మణునకు శూద్రస్త్రీయందు పుట్టినది.

నిషాదితము. సం. విణ. (అ. ఆ. అ.) ఉపవేశితము, కూర్చుండఁబెట్టఁబడినది. వి. అ. న. నిషాదనము, కూర్చుండఁబెట్టుట.

నిషాదుఁడు. సం. వి. అ. పుం. ౧. బోయవాఁడు. ౨. చండాలుఁడు, మాలవాఁడు. ౩. బ్రాహ్మణునకు శూద్రస్త్రీయందు పుట్టినవాఁడు.

నిషిక్తము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నితాంతసిక్తము, మిక్కిలి తడుపఁబడినది; మిక్కిలి చల్లఁబడినది. ౨. గర్భాదులందు ఉంచఁబడినది. (శుక్రము మొ.) ౩. శుక్రాదులవలనఁ బుట్టినది. (గర్భము మొ.) ౪. గర్భాధానము చేయఁబడినది. (స్త్రీ.) (నిషేచనము నిషిచ్యమానము మొ. సేచనము సిచ్యమానము మొ. వానివలె గ్రహించునది.)

నిషిద్ధము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నిషేధింపఁబడినది. ౨. కొట్టివేయఁ బడినది.

శ్లో. నిషిద్ధైరప్యేభి ర్లలితమకరందో మధుకరైః.
వేణీ. ౧. ౧.

నిషిధ్యత్. సం. శతృ. నిషేధించుచున్న.

నిషిధ్యమానము. సం. విణ. (అ. ఆ. అ.) నిషేధింపఁబడుచున్నది.

నిషీదత్. సం. శతృ. కూరుచున్న.

నిషూదనము. సం. విణ. (అ. ఆ. అ.) చంపునది. వి. అ. న. వధము, చంపుట.

నిషేకము. సం. వి. అ. పుం. ౧. మిక్కిలి తడుపుట; చల్లుట. ౨. స్రవించుట, కాఱుట. శ్లో... తైలనిషేకబిందునా. సం. రఘు. ౮. ౩౮. ౩. శుక్రస్రావము, రేతోవిసర్జనము; గర్భాధానము.

నిషేచనము. సం. వి. అ. న=నిషేకము.

నిషేద్ధ. సం. విణ. (ఋ. ద్ధ్రీ. ఋ.) నిషేధించువాఁడు.

నిషేద్ధవ్యము. సం=నిషేధనీయము.

నిషేధకము. సం. విణ. (అ. ధికా. అ.) నిషేధించునది.

నిషేధత్. సం. శతృ. నిషేధించుచున్న.

నిషేధనీయము. సం. విణ. (అ. ఆ. అ.) నిషేధింపఁదగినది.

నిషేధము. సం. వి. అ. పుం. ౧. నివారణము. ౨. నివర్తనము, మరలించుట. ౩. నిరాకరణము. ౪. ఈపని అనిష్టాపాదకము కనుక చేయఁగూడదని తెలుపు వేదాదివాక్యము. (వ్యతి. విధి.)

నిషేధించు. సం. స. క్రి. కూడదని నిరాకరించు, త్రోసిపుచ్చు.

వ. అన్నారీనివహంబు...హంసగమన హంసాభిముఖి రైనయాత్రఁ బెద్దలు నిషేధింతురనుమీ యనుచు మందగతిం బిఱుందన యేతెంచె ... నైష. ౨. ౪౭.

నిషేధిత. సం=నిషేద్ధ.

నిషేధితము. సం. విణ. (అ. ఆ. అ.) నిషేధింపఁబడినది.

నిషేధితవ్యము. సం=నిషేధనీయము.

నిషేధ్యము. సం=నిషేధనీయము.

నిషేవ. సం. వి. ఆ. స్త్రీ=నిషేవణము.

నిషేవకుఁడు. సం. విణ. (అ. వికా. అ.) ౧. చక్కఁగా సేవించువాఁడు, చక్కఁగా భజించువాఁడు. (భృత్యుఁడు, భక్తుఁడు మొ.) ౨. (ఆహారౌషధాదులను) చక్కఁగా ననుభవించువాఁడు. ౩. (వ్రతతీర్థయాత్రాదులను) చేయువాఁడు, అనుష్ఠించువాఁడు.

నిషేవణము. సం. వి.అ. న. ౧. కొలువు, సేవ. ౨. (వ్రతాదులను) చేయుట. ౩. (ఆహారాదులను) అనుభవించుట. (నిషేవకుఁడు, నిషేవ్యమాణము మొ. సేవకుఁడు, సేవ్యమానము మొ. వానివలె గ్రహించునది.)

నిషేవితము. సం. విణ. (అ. ఆ. అ.)-౧. కొలువఁబడినది, భజింపఁబడినది. ౨. అనుభవింపఁబడినది. ౩. అనుష్ఠింపఁబడినది, ఆచరింపఁబడినది. (వ్రతాది.)

నిషేవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. సేవింపఁదగినది, భజింపఁదగినది. ౨. అనుభవింపఁదగినది. ౩. ఆచరింపఁదగినది.

నిష్కంటకము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ముండ్లు లేనిది. ౨. నిర్బాధకము, బాధకము లేనిది. (రాజ్యము మొ.)

నిష్కము. సం. వి. అ. పుం. న. ౧. పదునాఱుమాషములతూనిక కలబంగారునాణెము, మాడ. ౨. టంకము. ౩. దీనారము. ౪. పదునాఱు ద్రమ్మములయెత్తు. (౨౦వరాటంకములు=ఒక కాకిణి; ౪ కాకిణులు=ఒక పణము; ౧౬ పణములు=ఒక ద్రమ్మము; ౧౬ ద్రమ్మములు=ఒకనిష్కము.) నూటయెనిమిది మాడలయెత్తు గలబంగారము. (౧౫౦ మాడలయెత్తు కలబంగారమని కొందఱు.) ౫. వక్షోభూషణము, పతకము.

౬. బంగారు. ౭. బంగారుపాత్రము. ౮. పలము. (నాలుగుకర్షములయెత్తు.)

నిష్కర్తనము. సం. వి. అ. న. కత్తిరించుట, ఛేదించుట.

నిష్కర్షణము. సం. వి. అ. న. ౧. నిస్సారణము, వెలికి లాగుట; వెడలఁబుచ్చుట. ౨. నిశ్చయించుట.

నిష్కర్షము. సం. వి. అ. పుం. ౧. నిస్సారణము, ఊడఁబెఱుకుట. ౨. సారాంశము. ౩. నిశ్చయము. ౪. ఇది యిట్టిది యింత యని స్వరూపనిర్ధారణము చేయుట.

నిష్కర్షించు. సం. స. క్రి. ౧. నిశ్చయించు. ౨. లాగు, బలవంతముగా కైకొను. (శ. ర.)

నిష్కల్మషము. సం. విణ. (అ. ఆ. అ.) కల్మషము లేనిది.

నిష్కళ. సం. వి. ఆ. స్త్రీ. ముట్టుడిగినయాఁడుది.

నిష్కళము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కళాశూన్యము, కళలు లేనిది. (చంద్రబింబము మొ.) ౨. నిరవయవము, భాగములు లేనిది, సంపూర్ణము. (బ్రహ్మము.) ౩. వీర్యము లేనిది. ౪. నృత్తగీతాదికలాశూన్యము.

నిష్కషాయము. సం. విణ. (అ. ఆ. అ.) కషాయము -రాగద్వేషాదిదోషము- లేనిది. (మనస్సు మొ.)

నిష్కామము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కామము లేనిది, కోరిక లేనిది. ౨. కామము -కోరిక- తో చేయఁబడనిది. (కర్మము.)

నిష్కారణము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నిర్హేతుకము, కారణము లేనిది. ౨. ఒక కారణముచేత కలుగనిది, సహజము.

నిష్కాలకుఁడు. సం. విణ. ([illegible]) [illegible]

ములు రోమములు గొఱిగించుకొన్నవాఁడు. ౨. నిర్గతసమయుఁడు, సమయము నతిక్రమించినవాఁడు.

నిష్కాలనము. సం. వి. అ. న. ౧. చాలనము, కదల్చుట; పసులు లోనగువానిని తోలుట. ౨. చంపుట.

నిష్కాలికుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. జీవితకాలము తీఱినవాఁడు. ౨. అజయ్యుఁడు, జయింప శక్యముకానివాఁడు.

నిష్కాసకుఁడు. సం. విణ. (అ. సి కా. అ.) వెళ్లువాఁడు; వెడలఁగొట్టువాఁడు.

నిష్కాసము. సం. వి. అ. పుం. ౧. నిస్సారణము, వెడలించుట; వెడలుట, వెడలఁబాటు. ౨. ప్రాసాదాద్యుపరితలబహిర్భాగము, మేడ మొదలగు వానిమీఁదిబహిః ప్రదేశము.

నిష్కాసి. సం. విణ. (న్. నీ. న్.) వెళ్లువాఁడు; వెళ్లఁగొట్టువాఁడు.

నిష్కాసితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. తఱుమఁబడినది, వెడలఁగొట్టఁబడినది. ౨. ఆహితము, ఉంచఁబడినది. ౩. అధికృతము, అధికారమునందుంచఁబడినది.

నిష్కాసిని. సం. వి. ఈ. స్త్రీ. నిర్బంధము లేని దాసి. (అ. ని.)

నిష్కించనుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ఏమియు లేనివాఁడు, అకించనుఁడు, దరిద్రుఁడు. ౨. ఆప్తకాముఁడు, పొందఁదగిన దేదియు లేనివాఁడు.

నిష్కుటము. సం. వి. అ. పుం. ౧. అంతఃపురము, అంతిపురము. ౨. గృహారామము, ఇంటితోఁట. ౩. కవాటము, తలుపు. ౪. కేదారము, [illegible] (శ. ని.)

http://telugutesis.com

నిష్కుటి. సం. వి. ఇ. ఈ. స్త్రీ. ఏలకి.

నిష్కులము. సం. విణ. (అ.ఆ.అ.) ౧. కులము లేనిది. ౨. - నిర్గత మగుఅవయవసమూహము కలది-పొట్టు తీసినది.(ధాన్యాదికము.);తొక్క తీసినది. (ఫలాదికము.)

ఉదా : నిష్కులీకృతదాడిమము.

నిష్కులీనుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) అకులీనుఁడు, నీచవంశమువాఁడు.

నిష్కులుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) కులము లేనివాఁడు; బంధువులు లేనివాఁడు.

నిష్కుషితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ఒలువఁబడినది (ఫలాదికము.);పొట్టుదీయఁబడినది. (ధాన్యాదికము.) ౨. తీసివేయఁబడినది. (ప్రాణాదికము.) ౩. చీల్పఁబడినది; ఖండితము, ముక్కలుచేయఁబడినది; పురుగులు మొదలగువానిచే కొఱుకఁబడినది.

నిష్కుహము. సం.వి అ.పుం.కోటరము, తొఱ్ఱ.

నిష్కూజము. సం.విణ. (అ. ఆ. అ.) కూజనము లేనిది,కూఁత లేనిది. (పక్షి మొ.)

నిష్కూటము. సం. విణ. (అ. ఆ. అ.) కూటములేనిది, కపటములేనిది.

నిష్కృతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ప్రాయశ్చిత్తము నొందినది. ౨. కృతము, చేయబడినది. ౩. (ఋణము పాపము మొదలగువానినుండి) విముక్తినొందినది, శుద్ధము. ౪. (రోగాదులనుండి) తొలఁగింపఁబడినది. వి. అ. న. ౧. ప్రాయశ్చిత్తము. ౨. సంకేతస్థలము.

నిష్కృతి. సం. విణ. (ఇ.) కృతి లేనివాఁడు.వి. ఇ. స్త్రీ. ౧. (ఋణము పాపము మొదలగువానినుండి) విముక్తి, శుద్ధి. ౨. ప్రాయశ్చిత్తము. ౩. (రోగాదులు) తొలఁగుట.

నిష్కృపుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) కృపలేనివాఁడు, దయ లేనివాఁడు.

నిష్కృష్టము. సం. విణ. (అ.ఆ.అ.) ౧. నిస్సారితము, వెలికిలాఁగఁబడినది. (శల్యాది.) ౨. (పరరాజులు మొదలగువారినుండి) పుచ్చుకొనఁబడినది, ఆహృతము.(ధనాదికము.) ౩.సారముగాఁదీయఁబడినది. ౪. నిశ్చయింపఁబడినది. (ఉదా: నిష్కృష్టార్థము.)

నిష్కైవల్యము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నిశ్చితమైనకేవలత్వము -ఒంటికతనము- కలది, కేవలము.

శ్లో. నిష్కైవల్యేన పాపేన తిర్యగ్యోనిమవా
ప్నుయాత్,పుణ్యపాపేన మానుష్యం పుణ్యే
నైకేన దేవతామ్.సం.భార. శాం. (వాచ.)

౨. మోక్షహీనము.

నిష్కోటితము. సం. వి. అ. పుం. న. ఎడమచేతివ్రేళ్లతో వీణాతీఁగెలను మీఁటుట. (వై. ని.)

నిష్కోషణకము. సం.విణ. (అ.ఇకా.అ.) దంతమలమును వెలికి తీయునది. (పలుకుట్టుపుల్ల.)

శ్లో. దంతస్య నిష్కోషణకేన నిత్యం, కర్ణస్య
కండూయనకేన వాపి, తృణేన కార్యం భవ
తీశ్వరాణాం, కిమంగ వాగ్ఘస్తవతా నరేణ.
సం. పంచ. మిత్రభేద. ౮౮.

నిష్కోషణము, సం. వి. అ. న. ౧. (పండ్లు ధాన్యము మొ. వాని) తోలు ఒలుచుట, పొట్టుతీయుట. ౨. అంతర్గతము లైనవాని బహిర్నిస్సారణము, లోపల నున్నవానిని పైకి తీయుట.

నిష్కోషము. సం. వి. అ. పుం=నిష్కోషణము

నిష్క్రమణము. సం. వి. అ. న. ౧. గృహమునుండి వెలికి పోవుట,వెడలఁబాటు. ౨. శిశువును నాల్గవమాసమునగాని మూఁడవమాసమునగాని మొదటిసారి యింటినుండి వెలికి తీసికొని

వచ్చి సూర్యచంద్రాగ్నుల దర్శనము చేయించుట. (ఇది షోడశసంస్కారములలో నొకటి.)

నిష్క్రమణిక. సం. వి. ఆ. స్త్రీ. శిశువులకు చేయఁదగిననిష్క్రమణ మనుసంస్కారము.

నిష్క్రమత్. సం. శతృ. నిష్క్రమించుచున్న.

నిష్క్రమము. సం. వి. అ. పుం. ౧. వెడలఁబాటు, గృహాదులనుండి వెలుపలికి పోవుట. ౨. శిశువును నాల్గవమాసమునఁగాని మూఁడవ మాసమునఁగాని మొదటిసారి యింటినుండి వెలికి తీసికొనివచ్చి సూర్యచంద్రాగ్నుల దర్శనము చేయించుట. (ఇది షోడశసంస్కారములలో నొకటి.) ౩. జాత్యాదులనుండి భ్రంశము. (చెడుకులము అని శ.ర.) ౪. ధీశక్తి. (శుశ్రూష, శ్రవణము, గ్రహణము, ధారణము, ఊహా, అపోహము, అర్థవిజ్ఞానము, తత్త్వవిజ్ఞానము అనునెనిమిదిగుణములు కలది.)

నిష్క్రమించు. సం. అ. క్రి. వెడలు, వెడలిపోవు.

నిష్క్రమిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) నిష్క్రమించువాఁడు.

నిష్క్రయణము. సం. వి. అ. న. ౧. సమానమైనవిలువ కలఒకవస్తువు నిచ్చి మఱియొకవస్తువును తీసికొనుట, వినిమయము. ౨. తాకట్టు వస్తువు మున్నగు దానిని విడిపించుట.

నిష్క్రయము. సం. వి. అ. పుం. ౧. భృతి, కూలి; వేతనము, జీతము. ౨. వినిమయద్రవ్యము, సమానమైనవిలువ కలఒకద్రవ్యము నిచ్చి పుచ్చుకొన్నమఱియొకద్రవ్యము. ౩. వినిమయము, వస్తువులమాఱుపు. ౪. మూల్యము, వెల.

శ్లో. అభ్యుత్సహే సంప్రతి నోపరోద్ధుమల్పేతరత్వాచ్ఛ్రుతనిష్క్రయస్య. సం. రఘు. ౫. ౨౨.

౫. క్రయము, వెలకుఁగొనుట. ౬. విక్రయము, అమ్ముట. ౭. పరాధీన మగుదానిని ధనాదులిచ్చి విడిపించుట. ౮. పరాధీన మగుదానిని విడిపించుట కిచ్చుమూల్యము, విమోచనమూల్యము.

శ్లో. కుంభయోని రలంకారం తస్మై దివ్యపరిగ్రహం దదౌ దత్తం సముద్రేణ పీతేనే వాత్మనిష్క్రయమ్. సం. రఘు. ౧౫. ౫౫.

శ్లో. ఔదాసీన్యం న యుక్తం ప్రియసుహృది గతే మత్కృతే చాతిఘోరాం, వ్యాపత్తిం జ్ఞాతమస్య స్వతనుమహమిమాం నిష్క్రయం కల్పయామి. ముద్రా. ౬. ౨౧.

౯. బుద్ధియోగము, బ్రహ్మానుసంధానము. ౧౦. సామర్థ్యము. ౧౧. నిర్గమనము, బయలు వెడలుట. ౧౨. ప్రత్యుపకారము.

నిష్క్రాంతము. సం. విణ. (అ. ఆ. అ.) నిష్క్రమించినది, బయలువెడలినది.

నిష్క్రాంతి. సం. వి. ఇ. స్త్రీ. నిష్క్రమించుట, బయలువెడలుట.

నిష్క్రామకుఁడు. సం. విణ. (అ. మిశా. అ.) నిష్క్రమించువాఁడు, బయలువెడలువాఁడు.

నిష్క్రామితము. సం. విణ. (అ. ఆ. అ.) వెడలింపఁబడినది, నిష్క్రమింపఁజేయఁబడినది.

నిష్క్రామ్యత్. సం=నిష్క్రమత్.

నిష్క్రియుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. వ్యాపారశూన్యుఁడు, పని లేనివాఁడు. ౨. విహితకర్మము లాచరింపనివాఁడు.

నిష్క్వాథము. సం. వి. అ. పుం. ౧. మాంసాదిక్వాథము, మాంసాదులు వైచి కాఁచిన కషాయము; క్వాథము, కషాయము.

నిష్టంకము. సం. వి. అ. న. మధుపర్కము. (అతిథులకు తేనె పెరుఁగు పండ్లు మొదలగునవి యొసంగుట. వై. ని.)

నిష్టంకించు. సం. అ. క్రి. తాఁకు, మార్కొను.

శా. నిష్టంకించి శశాంకశేఖరుఁడు గాండీవా
యుధుండుఁ భుజా, వష్టంభంబులు సిద్ధచా
రణులు గైవారంబుఁ గావింపఁగా, దిష్టాం
తాంతకఘోరమూర్తు లయి సాదృశ్యం బ
దృశ్యంబుగా, ముష్టీముష్టి రణంబు చేసిరి
యసన్మోహప్రకారంబులన్. హర. ౪. ౭౬.

వ... కాలు మెట్టుటయుం గేలు దట్టుటయుం జీర
చించుటయుం గెరడించుటయున్ నిష్టంకించి
ముష్టీముష్టిఁ గచాకచిం గలహించువారల
వహించుకొని చేపట్లయుం బూనుజానపదులు
ను... పాంచా. ౨. ౬.

నిష్టపనము. సం. వి. అ. న. ౧. ఎక్కువగా కాలుట. ౨. మిక్కిలి కాల్చుట.

నిష్టప్తము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. మెఱుఁగుపెట్టఁబడినది, చికిలిచేయఁబడినది. ౨. చక్కఁగా వండఁబడినది, బాగుగా పక్వము చేయఁబడినది. ౩. బాగుగా కాలినది. ౪. బాగుగా కాల్పఁబడినది.

నిష్టానకము. సం. వి. అ. పుం. ఆర్తధ్వని, మొఱ.

నిష్టాపము. సం.వి.అ.పుం. ౧. కాల్చుట, వెచ్చచేయుట. ౨. పరితాపము, దుఃఖము.

క. దుష్టమనస్కుం డగునా, ధృష్టద్యుమ్నుండు
దక్క దేవా సుజనో,త్కృష్టుఁ డగుగురుని
తెగుటయు, నిష్టాపముఁ బొందె భూతనికరము
లెల్లన్. భార. ద్రో. ౧. ౪౭.

నిష్ఠ. సం. వి. ఆ. స్త్రీ. ౧. స్థితి, ఉనికి. ౨. ఆధారము. ౩. నిలుకడ, కుదురు.

శ్లో. మనో నిష్ఠాశూన్యం భ్రమతి చ కిమప్యా
లిఖతి చ. మాలతీ. ౧. ౩౧.

౪. ఆస్థ, ఆసక్తి. ౫. పూనిక, అభినివేశము. ౬. ధర్మాదులయందలి శ్రద్ధ, నమ్మిక. (శాస్త్రనిష్ఠ, కర్మనిష్ఠ.) ౭. అంతము, సమాప్తి. ౮. (నాటక.) ప్రస్తుతకథాసమాప్తిరూప మయినసంధివిశేషము. ౯. నాశము. ౧౦. నిష్పత్తి, నెఱవేఱుట. ౧౧. యాచన, వేఁడికోలు. ౧౨. (వ్యాక.) క్త క్తవతు ప్రత్యయములు. ౧౩. అవధారణము, నిశ్చయము.

గీ... సంశయితసంవేదనంబు, మనసుకృత్యంబ
యిక్కార్యమునను నొండ్లు, సారవు నిష్ఠ
బుద్ధిన యగుఁ జొరఁగ నేర, వితెఱంగున కప
రంబు లెఱిఁగికొనుము. భార. ఆశ్వ. ౨. ౨౯.

నిష్ఠము. సం. విణ. (అ. ఆ. అ.) ఉన్నది. (ఉదా: తటాకనిష్ఠజలము.)

వ... నివృత్తిధర్మంబునందు నిష్ఠుండును విద్యా
సహాయుండును నై... భార. శాం. ౬. ౪౧౩.

నిష్ఠానము. సం.వి.అ.న. ౧. తేమనము, తిమ్మనము, పాలు పిండి బెల్లముకలిపి వండెడుపదార్థము. ౨. గంధపుగిన్నె. (వై. ని.)

నిష్ఠించు. సం. అ. క్రి. నిష్ఠ కలిగియుండు, శ్రద్ధవహించు.

ద్వి. నెలకొని మముఁ బ్రోవ నిష్ఠించి కావఁ,
దలఁచి... పండితా. పురా. ౧౩౪ పు.

ద్వి. కరతలాంగుళములఁ గనుఱెప్ప లెత్తి,సర
మున్నఁ గని పాఱ నిష్ఠించి యుండు. బస.
పు. ౩. ౪౪౩ పం.

స. క్రి. నిశ్చయించు, నిర్ణయించు.

సీ... ఉదంకుండు ఘనుడెంచి విభు నభిజ్ఞాన
మడిగె,నాతఁ డీగతి సేమ మగు నని నిష్ఠిం
ప రా దిది వలి గాఁగ లేద వేఱ, గతియు
ను. ఆ... అనిన... భార. అశ్వ. ౩. ౯౫.

క. అని నిష్ఠించి పలుక నవ్వినుతచరిత్రుండు...
తపమునన మే లొందెన్. భార. అశ్వ.
౨. ౭౨.

సీ. నిష్ఠించి యిబ్భంగి నీ కేమ సెప్పినవాక్యంబు

తెల్లను వఱదఁ గలసి,పోయెనే...భార. అశ్వ. ౧. ౧౨.

నిష్ఠితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. చక్కఁగా నెలకొనియున్నది; ఉన్నది. ౨. నిష్ఠ గలది, శ్రద్ధ గలది. ౩. స్థిరము, నిలుకడకలది. ౪. నిశ్చితము, నిశ్చయింపఁబడినది.

నిష్ఠీవనము. సం. వి. అ. న=నిష్ఠీవము.

నిష్ఠీవము. సం. వి. అ. పుం. న. ఉమియుట.

నిష్ఠీవితము. సం. వి. అ. న=నిష్ఠీవము.

నిష్ఠురము. సం.విణ. (అ.ఆ.అ.) ౧. కఠినమైనది, గట్టిది. (వస్తువు వెం.) ౨. పరుషము, పరుసనిది. (మాట.) ౩. అశ్లీలమైనది, అమంగళకరమైనది. (మాట.) వి.అ.న. ౧. పరుషవచనము. ౨. అశ్లీలవచనము, అమంగళకర మగుమాట.

నిష్ఠేవనము. సం=నిష్ఠీవము.

నిష్ఠేవము. సం=నిష్ఠీవము.

నిష్ఠ్యూతము. సం. విణ. (అ. ఆ. అ.) ఉమియఁబడినది. (ఉమ్మి వెం.) వి. అ. న. ఉమియుట.

నిష్ఠ్యూతి. సం. వి. ఇ. స్త్రీ. ఉమియుట.

నిష్ణాతుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నేర్పరి, ప్రవీణుఁడు. ౨. పారంగతుఁడు, పూర్తిగా నేర్చినవాఁడు.

నిష్ణుఁడు. సం=నిష్ణాతుఁడు.

నిష్పంకము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. బురద లేనిది. ౨. కల్మషము లేనిది, పాపము లేనిది.

నిష్పక్వము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. మిక్కిలి పక్వమైనది (కూర వెం.) ౨. క్వథితము, కషాయముగా కాఁపఁబడినది.

నిష్పతనము. సం. వి. అ. న. వెలుపలికి పరుగిడి వచ్చుట, వేగముగా నిర్గమించుట.

నిష్పతిష్ణువు. సం. విణ. (ఉ.) నితాంతపతనశీలుఁడు, మిక్కిలి పడెడుస్వభావము కలవాఁడు.

నిష్పత్తి. సం. వి. ఇ. స్త్రీ. ౧. ఉత్పత్తి, పుట్టుక. ౨. పరువము, పండుట. ౩. సిద్ధి, నెఱవేఱుట. ౪. (గణిత.) సంబంధము, రెండు సంఖ్యలలో చిన్నసంఖ్యవలన పెద్దసంఖ్య ఎన్నిపర్యాయములకు నిశ్శేషముగా పోవుచున్నదో ఆపర్యాయసంఖ్య. (ఉదా: ౧౫, ౩ సంఖ్యలలో ౩ వలన ౧౫ సంఖ్య ౫ పర్యాయములకు నిశ్శేష మగునట్లు తీసివేయఁబడుచున్నది కావున ౫ సంఖ్య ౧౫, ౩ లకు నిష్పత్తి యగును.)

నిష్పత్త్రము. సం. విణ. (అ. ఆ. అ.) పత్త్రములు లేనిది.

నిష్పత్త్రాకరణము. సం. వి. అ. న.=నిష్పత్త్రాకృతి.

నిష్పత్త్రాకృతము. సం. విణ. (అ. ఆ. అ.) సపుంఖముగా ఆవలిప్రక్కకు దూసికొనిపోవునట్లు బాణముచే కొట్టఁబడినది, గఱులు దూసికొనియావలిప్రక్కకు వచ్చునట్లు బాణముచే కొట్టఁబడినది; మిక్కిలి బాధపెట్టఁబడినది. (మృగాదికము.)

నిష్పత్త్రాకృతి. సం. వి. ఇ. స్త్రీ. అతివ్యథనము, మిక్కిలి బాధపెట్టుట.

నిష్పదము. సం. విణ. (అ. ఆ. అ.) పాదహీనము, అడుగులులేనిది. వి. అ. న. చక్రములు లేనియానము. (నావ వెం.)

నిష్పద్యమానము. సం. విణ. (అ. ఆ. అ.) కలుగుచున్నది.

నిష్పన్నము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ఉత్పన్నము, కలిగినది. ౨. సిద్ధించినది, నెఱవేఱినది.

నిష్ప్రకారకము. సం. విణ. (అ. రకా. అ.) ౧. ప్రకారములు -భిన్నవిధములు- లేనిది, ఒక రీతిగనే యుండునది ౨. నిర్వికల్పము.

నిష్ప్రకాశము సం. విణ. (అ. ఆ. అ.) ౧. వెలుఁగు లేనిది. ౨. స్పష్టము కానిది.

నిష్ప్రచారము. సం. విణ. (అ.ఆ.అ.) ౧. సంచరింపనిది, ఒకచోటనే యుండునది. ౨. ఏకాగ్రము, ఒకదానియందే లగ్నమయినది.

నిష్ప్రతిఘము. సం. విణ. (అ.ఆ.అ.) ప్రతిఘాతము లేనిది, అడ్డు లేనిది.

నిష్ప్రతిద్వంద్వుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. అసమానుఁడు, సాటి లేనివాఁడు. ౨. ఎదిరి లేనివాఁడు, శత్రువు లేనివాఁడు.

నిష్ప్రతిభుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కాంతి లేనివాఁడు. ౨. ప్రజ్ఞాశూన్యుఁడు, జడుఁడు.

నిష్ప్రతీకారము. సం. విణ. (అ. ఆ. అ.) ప్రతీకారము లేనిది. వి. అవ్య.అ.న. ప్రతిక్రియలేమి. ఇట్లే: నిష్ప్రతికారము, నిష్ప్రతిక్రియము.

నిష్ప్రత్యూహము. సం. విణ. (అ. ఆ. అ.) నిర్విఘ్నము, విఘ్నము లేనిది. వి.అవ్య. అ. న. విఘ్నములు లేమి.

నిష్ప్రపంచము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ప్రపంచము లేనిది. ౨. విస్తీర్ణత లేనిది, సంకుచిత మైనది. ౩. మోసము లేనిది.

నిష్ప్రభము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కాంతి లేనిది, దీప్తి లేనిది. ౨. తేజస్సు లేనిది, ప్రతాపము లేనిది.

నిష్ప్రయోజనము. సం. విణ. (అ. ఆ. అ.) ప్రయోజనము లేనిది. వి. అవ్య. అ. న. ప్రయోజనములేమి.

నిష్ప్రవాణము. సం. వి. అ. న. చలువచేయని క్రొత్తవస్త్రము, అనాహతము.

నిష్ప్రవాణి. సం. విణ. (ఇ) క్రొత్తది (వస్త్రము.)

నిష్ఫల. సం. వి. ఆ. స్త్రీ. ముట్టుడిగినయాఁడుది.

నిష్ఫలము. సం. విణ. (అ.ఆ.అ.) ౧. ఫలము లేనిది, ప్రయోజనము లేనిది, వ్యర్థ మైనది. (యత్నము. మొ.) ౨. పండ్లు లేనిది. (చెట్టు మొ.) ౩. పండనిది (వరిమొక్క మొ.) ౪. గొడ్డుది, వీర్యము లేనిది.

నిష్యందము. సం. విణ. (అ. ఆ. అ.) స్రవించునది, కాఱునది. వి. అ. పుం. ౧. క్షరణము, స్రవించుట, కాఱుట. ౨. వృక్షాదులపట్టునుండి కాఱుద్రవము, రసము. ౩. ప్రవాహము, సెలయేఱు. (ఇట్లే: నిస్యందము.)

నిష్యంది. సం. విణ. (న్. నీ. న్.) ౧. స్రవించునది, కాఱునది. ౨. నిష్యందము కలది, రసము కలది. ౩. స్రవింపఁజేయునది, ఒలికించునది.

నిష్షమము. సం=దుష్షమము.

నిష్పందము. సం. విణ. (అ.ఆ.అ.) స్పందము లేనిది, కొంచెమైనను కదలిక లేనిది.

నిసంపాతము. సం. విణ. (అ.ఆ.అ.) సంచారశూన్యము, రాకపోకలు లేనిది (త్రోవ మొ.) వి. అ. పుం. (నివృత్తసంచారము) నిశీథము, నడిరేయి.

నిసర్గజము. సం. విణ. (అ.ఆ.అ.) స్వభావముచేఁ బుట్టునది, సహజము, స్వాభావికము.

నిసర్గము. సం. వి. అ. పుం. ౧. స్వభావము. ౨. స్వరూపము. ౩. సృష్టి, సృజించుట. ౪. విసరము, విడుచుట. ౫. ఇచ్చుట, అప్పగింత.

http://telugunthesis.com

నిష్పరిగ్రహుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. భార్యాదులు లేనివాఁడు. ౨. ప్రతిగ్రహము లేనివాఁడు, ఒకరినుండి ఏమియు పుచ్చుకొనని వాఁడు. ౩. పరిజనము లేనివాఁడు, పరివారము లేనివాఁడు. ౪. భోగ్యవస్తువులసంబంధము లేని వాఁడు.

నిష్పరిచ్ఛదుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) పరిచ్ఛదము లేనివాఁడు.

నిష్పవనము. సం.విణ. (అ. ఆ.అ.) గాలి లేనిది. (స్థలము మొ.) వి. అ. న. చేట లోనగువానిచే చెరుగుట.

నిష్పాదకము. సం. విణ. (అ. దికా. అ.) నిష్పాదించునది, కలిగించునది.

నిష్పాదన. సం. వి. ఆ. స్త్రీ.=నిష్పాదనము.

నిష్పాదనము. సం. వి. అ. న. ౧. ఉత్పత్తిఁ జేయుట, కలిగించుట. ౨. సిద్ధింపఁజేయుట, నెఱవేర్చుట.

నిష్పాదనీయము. సం.=నిష్పాద్యము.

నిష్పాదయత్. సం. శత్రి. నిష్పాదించుచున్న.

నిష్పాదయమానము. సం. విణ. (అ. ఆ. అ.) నిష్పాదించుచున్నది.

నిష్పాదయిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) నిష్పాదించువాఁడు.

నిష్పాదయితవ్యము. సం.=నిష్పాద్యము.

నిష్పాదించు. సం. స. క్రి. ౧. కలిగించు. ౨. సిద్ధింపఁజేయు, నెఱవేర్చు.

నిష్పాదితము. సం. విణ. (అ.ఆ.అ.) ౧. కలిగింపఁబడినది. ౨. సిద్ధింపఁజేయఁబడినది, నెఱవేర్పఁబడినది.

నిష్పాద్యమానము. సం. విణ. (అ.ఆ.అ.) నిష్పాదింపఁబడుచున్నది, నెఱవేర్పఁబడుచున్నది.

నిష్పాద్యము. సం. విణ. (అ.ఆ.అ.) నిష్పాదింపఁదగినది, నెఱవేర్పఁదగినది.

నిష్పావము. సం. విణ. (అ.ఆ.అ.) వికల్పము లేనిది, నిశ్చితము. వి. అ. పుం. ౧. (ధాన్యాదులు) ఎగురఁబోయుట, తూర్పెత్తుట. ౨. వితుషీకరణము, చెరుగుట. ౩. చేట లోనగువాని గాలి; గాలి. ౪. పెసలు లోనగువానిపొట్టు. ౫. కడంగరము, మాషముద్గాదికాష్ఠము. ౬. శ్వేతశింబీధాన్యము, అనుములు†. ౭. రాజమాషము, పెద్దబొబ్బరలు†.

నిష్పావలము. సం. విణ. (అ.ఆ.అ.) ౧. చెరుగఁబడినది. ౨. తూర్పెత్తఁబడినది. (ధాన్యాదికము.)

నిష్పిష్టము. సం. విణ. (అ.ఆ.అ.) ౧. చక్కఁగా నూఱఁబడినది. ౨. మిక్కిలి నలఁగఁగొట్టబడినది.

నిష్పీడనము. సం. వి. అ. న. ౧. పిసుకుట. ౨. పిండుట. ౩. మర్దించుట. ౪. పీడించుట, బాధించుట. (నిష్పీడనీయము, నిష్పీడితము మొ. పీడనీయము, పీడితము మొ. వానివలె గ్రహించునది.)

నిష్పురుషము. సం. విణ. (అ.ఆ.అ.) ౧. నిర్జనము, జనము లేనిది. ౨. మగవాఁడు లేనిది. (వంశాదికము.)

నిష్పులాకము. సం. విణ. (అ.ఆ.అ.) ౧. పొల్లు లేనిది, గట్టిది. (ధాన్యము మొ.) ౨. మెతుకు లేనిది.

నిష్పేషణము. సం. వి. అ. న.=నిష్పేషము.

నిష్పేషము. సం. వి.అ.పుం. ౧. నిఘర్షణము, చక్కఁగా నూఱుట. ౨. నిష్పీడనము. ౩. చూర్ణము, పొడిచేయుట.

నిష్ప్రకారకము. సం. విణ. (అ. రకా. అ.) ౧. ప్రకారములు -భిన్నవిధములు- లేనిది, ఒక రీతిగనే యుండునది ౨. నిర్వికల్పము.

నిష్ప్రకాశము సం. విణ. (అ. ఆ. అ.) ౧. వెలుఁగు లేనిది. ౨. స్పష్టము కానిది.

నిష్ప్రచారము, సం. విణ. (అ.ఆ.అ.) ౧. సంచరింపనిది, ఒకచోటనే యుండునది. ౨. ఏకాగ్రము, ఒకదానియందే లగ్నమయినది.

నిష్ప్రతిఘము. సం. విణ. (అ.ఆ.అ.) ప్రతిఘాతము లేనిది, అడ్డు లేనిది.

నిష్ప్రతిద్వంద్వుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. అసమానుఁడు, సాటి లేనివాఁడు. ౨. ఎదిరి లేనివాఁడు, శత్రువు లేనివాఁడు.

నిష్ప్రతిభుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కాంతి లేనివాఁడు. ౨. ప్రజ్ఞాశూన్యుఁడు, జడుఁడు.

నిష్ప్రతీకారము, సం. విణ. (అ. ఆ. అ.) ప్రతికారము లేనిది. వి. అవ్య.అ.న. ప్రతిక్రియలేమి. ఇట్లే: నిష్ప్రతికారము, నిష్ప్రతిక్రియము.

నిష్ప్రత్యూహము. సం. విణ. (అ. ఆ. అ.) నిర్విఘ్నము, విఘ్నము లేనిది. వి.అవ్య. అ. న. విఘ్నములు లేమి.

నిష్ప్రపంచము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ప్రపంచము లేనిది. ౨. విస్తీర్ణత లేనిది, సంకుచితమైనది. ౩. మోసము లేనిది.

నిష్ప్రభము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కాంతి లేనిది, దీప్తి లేనిది. ౨. తేజస్సు లేనిది, ప్రతాపము లేనిది.

నిష్ప్రయోజనము. సం. విణ. (అ. ఆ. అ.) ప్రయోజనము లేనిది. వి. అవ్య. అ. న. ప్రయోజనములేమి.

నిష్ప్రవాణము. సం. వి. అ. న. చలువచేయని క్రొత్తవస్త్రము, అనాహతము.

నిష్ప్రవాణి. సం. విణ. (ఇ) క్రొత్తది (వస్త్రము.)

నిష్ఫల. సం. వి. ఆ. స్త్రీ. ముట్టుడిగినయాఁడుది.

నిష్ఫలము. సం. విణ. (అ.ఆ.అ.) ౧. ఫలము లేనిది, ప్రయోజనము లేనిది, వ్యర్థమైనది. (యత్నము. మొ.) ౨. పండ్లు లేనిది. (చెట్టు మొ.) ౩. పండనిది (వరిమొక్క మొ.) ౪. గొడ్డుది, వీర్యము లేనిది.

నిష్యందము. సం. విణ. (అ. ఆ. అ.) స్రవించునది, కాఱునది. వి. అ. పుం. ౧. క్షరణము, స్రవించుట, కాఱుట. ౨. వృక్షాదులపట్టునుండి కాఱు ద్రవము, రసము. ౩. ప్రవాహము, సెలయేఱు. (ఇట్లే: నిస్యందము.)

నిష్యంది. సం. విణ. (న్. నీ. న్.) ౧. స్రవించునది, కాఱునది. ౨. నిష్యందము కలది, రసము కలది. ౩. స్రవింపఁజేయునది, ఒలికించునది.

నిష్షమము. సం=దుష్షమము.

నిష్పందము. సం. విణ. (అ.ఆ.అ.) స్పందము లేనిది, కొంచెమైనను కదలిక లేనిది.

నిసంపాతము. సం. విణ. (అ.ఆ.అ.) సంచారశూన్యము, రాకపోకలు లేనిది (త్రోవ మొ.) వి. అ. పుం. (నివృత్తసంచారము) నిశీథము, నడిరేయి.

నిసర్గజము. సం. విణ. (అ.ఆ.అ.) స్వభావముచేఁ బుట్టునది, సహజము, స్వాభావికము.

నిసర్గము. సం. వి. అ. పుం. ౧. స్వభావము. ౨. స్వరూపము. ౩. సృష్టి, సృజించుట. ౪. విసర్గము, విడుచుట. ౫. ఇచ్చుట, అప్పగింత.

నిసర్గసిద్ధము. సం. విణ. (అ. ఆ. అ.) స్వభావముచేతనే కలిగినది, సహజము.

నిసారు. వి. మల్లవిద్యావిశేషము.

వ...పెనఁగులాటవితంబులును నిసారు...మొదలగుచొరవనేర్పులును...మల్లుపు. ౩. ౭౯.

నిసి. వి. (సం. నిశా. ప్రా. నిసా. క. నిసి.) ౧. రాత్రి.

చ...పతిదివ్యభవ్యమణిపాదుక లంఘ్రుల సంఘటించి యక్కనకపురంబు చొచ్చి తమకంబున నన్నిసి పుచ్చి చేరుకన్. విక్ర. ౨. ౧౦౫.

౨. అర్ధరాత్రము. (శ. ర.)

జః నిసివెలుఁగు.

నిసింధువు. సం. వి. ఉ. పుం. సిందువారము, వావిలి.

నిసివెలుఁగు. వి. (√నిసి.) చంద్రుఁడు. (శ.ర.)

నిసుఁగు(వు). వి. (సం. శిశుః. త. నిసువు.) పక్షి మొ. వానిపిల్ల; శిశువు, బిడ్డ; అంకురము.

గీ. నిసు వనంగను బిల్లనా నిసుఁగనంగఁ, గూన యనఁ గందు నాఁగను గొదమ యనఁగఁ, దిర్యగర్భకములుగాను దెలియవలయు. అం. భా. ౨. ౯౯.

క. ముచ్చొకపురూపులు పూన్వెచ్చనిజేజేయనుంగునిసుఁగుం గని లోలోఁ జొక్కియింతయు నొదవన్మచ్చిక నవ్వాసిరాచమానిసి పలికెన్. అచ్చ. రా. కిష్కిం. ౨౩.

వ...గాధిపుత్రునిమీఁదిమైత్రియుఁ దల్లితో ఆంగునిసుంగుమీఁదికారుణ్యంబును బెనఁగొన... పి. శకుం. ౨. ౧౪౯.

గీ. అందులకుఁ జాల సందియం బంది యేఁడు, వీనిఁ దెగటార్చి రండని వేఁగ గజుఁడు, వృషభుఁ డంగదుఁ డీఁదయ ర్రిలినిసుంగు, నలుఁడు మొదలుగ బలియురఁ బిలిచి పనిచె. అచ్చ. రా. యు. ౧౪౨.

సీ. నిసువుపై పసుపునూనియయిడ్డు లంటినచిటిక మిక్కిలుమాపుచీరతోడ. శుక. ౪. ౩౭.

గీ. కటకటా యెట్లు తనబుద్ధి కాటఁ గలియ, నిసువుఁ జంపంగఁ దలఁచెనో నీమగండు. హర. ౨. ౯౯.

సీ. మొక్క మోక నిసువు మొలక మో. సనఁగ నంకురమునకుఁ బేళ్లు...ఆం. సం. స్థా. ౩.

క్రొన్నిసువు=పసిబిడ్డ.

క. అసురుల మారోపాయులఁ, గసిమసఁగఁగ నఁటు మఖంబుఁ గావఁగ నఁటు తాపసుఁ డొకఁ డఁటు సిసువులఁ గ్రొన్నిసువుల నడిగెనఁట మునులు నిర్హోవాలుగా. రామా. ౪. ౭.

పసినిసువు=క్రొన్నిసువు.

క. అకటా పసినిసువులఁ గొంకక కా అడవులకుఁ బంపఁగా వలె నని కోరికతోఁ బలికెద వెద నింపుకయుకన్ గనికరము నీకుఁ జొప్పడదు గదా. అచ్చ. రా. బాల. ౧౦౧.

నిస్సృత. సం. వి. ఆ. స్త్రీ. త్రివృత, తెగడ.

నిస్సృతము. సం. విణ. (అ. ఆ. అ.) నితాంతగతము, మిక్కిలిపోయినది.

నిస్సృష్టము. సం. విణ. (అ.ఆ.అ.) ౧. విసృష్టము, విడువఁబడినది. ౨. ఇయ్యఁబడినది, అప్పగింపఁబడినది. ౩. సృజింపఁబడినది. ౪. న్యస్తము, ఉంచఁబడినది. (కార్యభారాదికము.) ౫. దాఁచఁబడినది. (తాకట్టువస్తువు మొ.) ౬. మధ్యస్థము, ఒకపక్షమున అభిమానము లేక సమానముగా నుండునది.

నిస్సృష్టార్థదూతి. సం. వి. ఈ. స్త్రీ. నాయికానాయకులభావమును గ్రహించి తనబుద్ధిచే కార్యము సాధించుదూతిక.

నిస్సృష్టార్థుఁడు. సం. విణ. (అ.ఆ.అ.) న్యస్తకార్యభరుఁడు, అప్పగింపఁబడినకార్యము కలవాఁడు

వి. అ.పుం. ౧. స్వామిచే ధనాయవ్యయపాలనమందును కుసీద -వడ్డి- కృషివాణిజ్యములందును నియుక్తుఁ డైనవాఁడు. ౨. ఉభయుల భావమును గ్రహించి తానే యుత్తరము చెప్పి కార్యమును నెఱవేర్చుదూత. (నిసృష్టార్థుఁడు, మితార్థుఁడు, సందేశహారకుఁడు అని దూతలు మువ్వురు.)

నిసోఢము. సం.విణ. (అ.ఆ.అ.) మిక్కిలి సహింపఁబడినది.

నిస్తంతువు. సం. విణ. (ఉ) ౧. దారము లేనిది, సూత్రము లేనిది. ౨. సంతానము లేనిది.

నిస్తంద్రము. సం. విణ. (అ. ఆ. అ.) తంద్ర లేనిది, కునికిపాట్లు లేనిది. ౨. అలసత లేనిది, మాంద్యము లేనిది.

నిస్తంద్రి. సం. విణ. (ఇ) = నిస్తంద్రము.

నిస్తత్త్వము. సం.విణ. (అ. ఆ. అ.) అసత్తయినది, వాస్తవము కానిది.

నిస్తబ్ధము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. మ్రాన్పడినది, నిశ్చేష్టము. ౨. నిలిచినది, ఆఁగినది.

నిస్తమస్కము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. చీకటి లేనిది. ౨. తమోగుణము లేనిది.

నిస్తరణము. సం. వి. అ. న. ౧. నిర్గమము, వెలువడుట. ౨. తరణము, (సముద్రము మున్నగునవి) కడచుట, దాఁటుట. ౩. నిస్తారము, (ఆపదాదులనుండి) తప్పించుకొనుట. ౪. సంపూర్ణముగా తెలిసికొనుట. ౫. ఉపాయము.

నిస్తరించు. సం. స. క్రి. ౧. (నద్యాదులను, కష్టాదులను) దాఁటు, కడచు.

క. ...ధృత్యాలంబనంబునం గదా యయాతి
యాపద నిస్తరించె. భార. శాం. [illegible]. ౩౩.

గీ. వారు సైరణ సేసి దుర్వారమైన, నిరతిశయ
దుఃఖభారంబు నిస్తరించి [illegible]
... భార. విరా. ౨. ౨౩౪.

౨. తరింపఁజేయు, దాఁటించు.

ఆ. ...మతి మదీయపిండోదక,నిధిఁ దనూజుఁ గు
లము నిస్తరించు,వానిఁ బితృగణంబువలని ఋ
ణంబుఁ బా,చినమహోపకారిఁ జిఱుతవాని.

ఆ. ఎట్టు నూచి చూచి యిది పాపమనక యు,
య్యాసురవాతఁ ద్రోతు సదయవృత్తి. భార.
ఆది. ౬. ౨౪౭,౨౪౮.

శ్లో. తమహం జ్యేష్ఠపుత్రం మే కులనిస్తారకం
విభుం. సం. భార. ఆది. ౧౮౧. ౫౯.(వావిళ్ల ప్రతి పా.)

(నిస్తరిత, నిస్తరత్ మొ. తరిత, తరత్ మొ. వానివలె గ్రహించునది.)

నిస్తర్క్యము. సం. విణ. (అ. ఆ. అ.) అతర్క్యము, తర్కింప శక్యము కానిది.

నిస్తర్హణము. సం.వి.అ.న. మారణము,చంపుట.

నిస్తలము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. తలశూన్యము, అడుగు లేనిది. ౨. వర్తులము, గుండ్రనిది. ౩. చంచలము, నిలుకడ లేనిది. వి. అవ్య. అ. న. తలాభావము, తలములేమి.

నిస్తలి. సం. వి. ఈ. స్త్రీ. వటిక, మాత్ర.

నిస్తారకము. సం.విణ. (అ. రికా. అ.) నిస్తరింపఁ జేయునది,దాఁటించునది.

నిస్తారణము. సం. వి. అ. న. ౧. దాఁటించుట. ౨. (కష్టాదులనుండి)దాఁటించుట, ఉద్ధరించుట. ౩. పారగమనము, (విద్యాదులయందు) అవ్వలి దరి చేరుట.

నిస్తారము. సం. వి. అ. పుం. ౧. తరణము, దాఁటుట. ౨. (అపాయాదులనుండి) ఉద్ధారము, తప్పించుకొనుట. ౩. (ఋణాదులను) పూర్తిగా చెల్లించుట. ౪. పారగమనము, (విద్యాదులయందు) అవ్వలిదరిచేరుట. ౫. ఉపాయము.

౬. మోక్షము.

నిస్తితీర్ష. సం. వి. ఆ. స్త్రీ. నిస్తరింప నిచ్ఛ, దాఁటవలయు ననుతలంపు.

నిస్తితీర్షువు. సం. వి. ఉ. పుం. నిస్తరింప నిచ్ఛ కలవాఁడు, దాఁటఁ దలంపు కలవాఁడు.

నిస్తీర్ణము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. దాఁటఁబడినది, కడవఁబడినది (నది,పాపము మొ.) ౨. (కష్టాదులనుండి) ఉద్ధరింపఁబడినది, తప్పింపఁబడినది.

నిస్తుషక్షీరము. సం. వి. అ. పుం. గోదుమ.

నిస్తుషము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. వితుషీకృతము, పొట్టుతీసినది. (తండులాది.) ౨. నిర్మలము, మురికి లేనిది. ౩. లఘువైనది, తేలికయైనది.

నిస్తుషరత్నము. సం. వి. అ. న. -నిర్మలమణి- స్ఫటికము.

నిస్తుషితము. సం. విణ. (అ.ఆ.అ.) ౧. పొట్టు లేనిదిగా చేయఁబడినది. (తండులాది.) ౨. లఘూకృతము, చులుకనిదిగా చేయఁబడినది. ౩. త్యక్తము, విడువఁబడినది.

నిస్తేజము. సం. విణ. (స్) ప్రతాపము లేనిది వీర్యము లేనిది. వి. అవ్య. స్.న.౧. తేజోభావము, తేజములేమి. ౨. పౌరుషము లేమి, ప్రతాపము లేకపోవుట.

మ.మగపంతంబున మానసారుఁ డనిలో మాకల్గి
పైనెత్తినన్, బగ వాటింపక వాని నొంపక
జగత్ప్రఖ్యాతిగా నోటమైఁ, దగ వూహింపక దుర్గభూములకు నిందాపాత్రమై శోక
బుద్ధిగఁ జెప్పందగునే నృపప్రకృతి నిస్తేజం
బు సైరించునే. దశకు. ౨. ౩౧.

నిస్తోదనము. సం. వి. అ. న= నిస్తోదము.

నిస్తోదము. సం. వి. అ.పుం. మిక్కిలిపొడుచుట, మిక్కిలిగ్రుచ్చుట; మిక్కిలిబాధించుట.

నిస్త్రపుఁడు. సం.విణ. (అ. ఆ. అ.) త్రప లేనివాఁడు, సిగ్గు లేనివాఁడు.

నిస్త్రాణము. సం. విణ. (అ. ఆ. అ.) త్రాణ లేనిది, సత్తువ లేనిది.

మ. అన బాభ్రవ్యుఁడు నిట్లు తప్ప దన నాహా
కూటిమాత్రంబునకున్, మన మేమద్ధుసు పో
తిహా యితనికిం బాపంబు గా దంచు దు,
ర్జనవృత్తిం జనువారలై మునులు నిస్త్రాణం
పుగోవున్ స్పృజించి నియోగించిరి గౌత
మోత్తకలమత్క్షేత్రంబు భక్షింపఁగన్.వరా
హ. ౧౦. ౩౪.

క. అబ్బాపికిఁ జేయేతం, బుబ్బుచుఁ దంబళి యొ
నర్చి యుత్సాహంబున్,గుబ్బతిలఁ గొన్ని
చెట్లను, నిబ్బరమున జలము లెత్తి నిస్త్రాణుం
డై. హంస. ౧. ౧౮౭.

నిస్త్రింశపత్త్రికము. సం.వి. అ. పుం. -నిస్త్రింశము -ఖడ్గము- వంటిఆకులు కలది- సింహుండము, బొమ్మచెముడు.

నిస్త్రింశపత్త్రిక. సం. వి. ఆ. స్త్రీ=నిస్త్రింశపత్త్రకము.

నిస్త్రింశము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ముప్పదికి ఎక్కుడైనది. (వయస్సు మొ.) ౨. క్రూరము, కనికరము లేనిది. వి.అ. పుం. ఖడ్గము.

నిస్త్రైగుణ్యుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. సత్వరజస్తమోగుణములు లేనివాఁడు. ౨. సంసారము లేనివాఁడు.

నిస్త్రైణపుష్పి. సం. వి. ఈ. స్త్రీ-(స్త్రైణమును- స్త్రీవాంఛాదికమును-పోగొట్టుపువ్వులు కలది-) రాజధుత్తూరము, ఒకజాతిఉమ్మెత్త.

నిస్త్వచ. సం.వి.ఆ.స్త్రీ.పరూషి, ఖర్జూరము.

నిస్పందము. సం=నిస్స్పందము.

నిస్పృహా. సం. వి. ఆ. స్త్రీ. అగ్నిశిఖావృక్షము, తరిగొఱ్ఱి.

నిస్పృహము. సం. విణ. (అ.ఆ.అ.) ఆశ లేనిది.

నిస్యందము. సం. వి. అ. పుం. కాఱుట.

నిస్రవము. సం=నిస్రావము.

నిస్రావము. సం. వి. అ. పుం. ౧. భక్తమండము, గంజి; గంజిమీఁగడ. ౨. క్షరణము, స్రవించుట. ౩. వెల్లువ, ప్రవాహము.

నిస్వనము. సం. విణ. (అ. ఆ. అ.) ధ్వని లేనిది. వి. అ. పుం. ధ్వని, మ్రోఁత.

నిస్వానము. సం=నిస్వనము.

నిస్సంగుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. సంగము లేనివాఁడు, విషయాసక్తి లేనివాఁడు. ౨. (జనాదులతో) కూడిక లేనివాఁడు.

నిస్సంజ్ఞము. సం.విణ. (అ. ఆ. అ.) ౧. తెలివి లేనిది, మూర్ఛిల్లినది. ౨. సైగలు లేనిది. ౩. పేరు లేనిది.

నిస్సంతు. విణ. (సం. నిస్సంతతిః.) సంతానశూన్యము. (శ. ర, బ్రా.)
(వ్యవ.) అతనిసంతు నిస్సంతై పోయినది.

నిస్సందేహము. సం. విణ. (అ.ఆ.అ.) సందియములేనిది. వి. అవ్య. అ. న. సందియములేమి.

నిస్సందిగ్ధము. సం=నిస్సందేహము.

నిస్సంధి. సం. విణ. (ఇ) సంధులు లేనిది, అతుకులు లేనిది; గుత్తమైనది, దృఢము.

నిస్సంపాతము. సం=నిసంపాతము.

నిస్సంబాధము. సం. విణ. (అ.ఆ.అ.) పరస్పరసంఘర్షము లేనిది, ఇఱుకటము కానిది. (చోటు.)

నిస్సంశయము. సం. విణ. (అ. ఆ. అ.) సందేహము లేనిది; నిశ్చితమైనది. వి. అవ్య. అ. న. సంశయములేమి.

నిస్స్పందము. సం. విణ. (అ. ఆ. అ.) స్పందము లేనిది, కొంచెమైనను కదలనిది. వి. అ. పుం. అధికచలనము, మిక్కిలి కదలుట. వి. అవ్య. అ. న. కదలికలేమి.

నిస్సత్తువ. వి. (సం. నిస్సత్వం. ప్రా. నిస్సత్త.) శక్తిలేమి, అశక్తి. (శ.ర, బ్రా. నిస్సత్తువు. చి.ని.)

నిస్సత్త్వము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. సత్తువ లేనిది, బలము లేనిది. ౨. యోగ్యత లేనిది, నీచము. ౩. ఉనికి లేనిది, పారమార్థికసత్యత్వము లేనిది. ౪. జంతువులు లేనిది. వి. అవ్య. అ. న. ౧. అశక్తి, సత్తువలేమి. ౨. అభావము, ఉనికిలేమి.

నిస్సపత్నుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) సపత్నులు లేనివాఁడు, శత్రువులు లేనివాఁడు.

నిస్సరణము. సం. వి. అ. న. ౧. నిర్గమము, వెడలఁబాటు. ౨. గృహాదిముఖము, ఇల్లు లోనగువానిముందరిభాగము. ౩. మరణము. ౪. నిర్వాణము, ముక్తి. ౫. ఉపాయము, వెరవు.

నిస్సహాణము. సం. వి. అ. పుం. చర్మవాద్యవిశేషము.

ఉ. వారును నవ్వసుంధర నవారణఁ జాటఁ
దొణంగి రోలి నూఱూరను బల్లెపల్లె నగ
రోత్కరవీథులఁ బట్టణంబులన్, భేరులు
తమ్మటంబులును నిస్సహాణంబులు శంఖకాహ
ళుల్, బోరు కలంగ మ్రోయ నృపపుంగ
వునాజ్ఞ వినంగఁ జెప్పుచున్. రుక్మాం. ౧.
[illegible]

చ. ఉరవడి శంఖకాహళము లూఁదుచు దిక్కులు వ్రయ్య నార్చుచున్, బెరసి మృదంగ నిస్సవాణభేరులు ఘోషిల వ్రేయుచున్... భా. రా. సుం. ౪౬౧.

నిస్సహము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ఓర్పు లేనిది, సహింపనిది. ౨. బలము లేనిది, పటుత్వము లేనిది.

నిస్సాణము. సం. వి. అ. పుం. చర్మవాద్యవిశేషము.

ఉ. బాణుని గారవించి పురభంజను వీడ్కొని శంఖనాదని,స్సాణధణంధణల్ చెలఁగ... అని. ౫. ౪౭.

నిస్సానము. వి. (సం.నిస్సాణః.క.నిస్సాళువు.) చర్మవాద్యవిశేషము.

మ. అని దీవించుచు శుక్రుఁ డంతటను సైన్యం బొప్పఁగాఁ గ్రమ్మెన్, జనియెన్ రాజును భేరులున్ గడిఁదినిస్సానంబులున్ లోను గాఁ,గను బెక్కుల్ బలువాయిదంబులు చెలంగన్ వీడు చేరంగ నం,తను దానం గల వార లెల్లఁగడకల్ దైవాఱ నొక్కుమ్మడిన్. యయా. ౪. ౧౫౧.

నిస్సార. సం. వి. ఆ. స్త్రీ. -చేవ లేనిది- కదళి, అరఁటి†.

నిస్సారణము. సం. వి. అ. న. బహిష్కరణము, వెడలఁగొట్టుట. ౨. గృహాదిముఖము, ఇల్లు లో నగువానిముందరిభాగము.

నిస్సారము. సం. విణ. (అ. ఆ. అ.) సారము లేనిది. వి. అ. పుం. ౧. నిర్గమము, పైకి పోవుట. ౨. శాఖోటకము†. ౩. శ్యోనాకభేదము, ఒకజాతిదుండిగము†.

నిస్సారితము. సం. విణ. (అ.ఆ.అ.) బహిష్కృతము, వెడలఁగొట్టఁబడినది.

నిస్సీమము. సం.విణ.(న్. న్, మా, మ్నా. న్.) ౧. సీమ లేనిది, ఎల్ల లేనిది. ౨. మేర లేనిది.

నిస్స్నేహా. సం. వి. ఆ. స్త్రీ. అతసి, నల్లయగిసె†.

నిస్స్నేహఫల. సం. వి. ఆ. స్త్రీ. -చమురులేని పండ్లు కలది- శ్వేతకంటకారి, తెల్లవాఁకుడు†.

నిస్స్నేహము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ప్రేమ లేనిది, చెలిమి లేనిది. ౨. చమురు లేనిది, జిడ్డు లేనిది. వి. అవ్య. అ. న. స్నేహాభావము, చెలిమిలేమి.

నిస్స్రవము. సం=నిస్స్రావము.

నిస్స్రావము. సం. వి. అ. పుం. ౧. వ్యయము, వెచ్చము. ౨. భక్తరసము, గంజి. ౩. వడిగల వెల్లువ, వేకవంత మగు ప్రవాహము.

నిస్స్వుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ధనములేనివాఁడు, దరిద్రుఁడు. ౨. జ్ఞాతులు లేనివాఁడు, బంధువులు లేనివాఁడు.

నిహంత. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) చంపువాఁడు, నాశము చేయువాఁడు. (నిహంతవ్యుఁడు, నిహననీయుఁడు మొ. హంతవ్యుఁడు, హననీయుఁడు మొ. వానివలె గ్రహింపవలయును.)

నిహతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కొట్టఁబడినది. ౨. చంపఁబడినది. ౩.(గణిత.) గుణింపఁబడినది. వి. అ.పుం. అనుదాత్తస్వరము. న. (గణిత.) గుణకారము.

నిహతి. సం. వి. ఇ. స్త్రీ. ౧. మరణము, చావు. ౨. కొట్టు, దెబ్బ.

నిహననము. సం. వి. అ. న. ౧. వధము, చంపుట. ౨. కొట్టుట.

నిహాక. సం. వి. ఆ. స్త్రీ. ఉడుము; నీటిఉడుము.

నిహారము. సం. వి. అ. పుం. నీహారము, మంచు.

నిహింసనము. సం. వి. అ. న. వధము, చంపుట.

నిహితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ఆహితము, ఉంచఁబడినది. ౨. స్థాపితము, నెలకొల్పఁబడినది. ౩. నిక్షిప్తము, నిధిగా నుంచఁబడినది. (ధనాది.)

నిహీనుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి హీనుఁడు, నీచుఁడు.

నిహ్నవనము. సం. వి. అ. న. ౧. అపలాపము, (సత్యాదులను) మఱుఁగుపఱిచి చెప్పుట. ౨. మిష, నెపము.

నిహ్నవము. సం. వి. అ. పుం. ౧. అపలాపము, కలరూపును కప్పిపుచ్చి చెప్పుట. ౨. గోపనము, రహస్యము. ౩. శాఠ్యము, కపటము. ౪. అపనమ్మిక, అవిశ్వాసము. ౫. నిరాకరణము, తిరస్కారము. ౬. మిష, నెపము.

నిహ్నవవాది. సం. విణ. (న్. నీ. న్.) సత్యము కప్పిపుచ్చి మాయగా మాటలాడువాఁడు, కపటవాది. (సాక్షి, ప్రతివాది మొ.)

నిహ్నవించు. సం. స. క్రి. మఱుఁగుపఱుచు.

సీ. రాజకార్యపరంపరాక్షేపమిషమున నిట్టూ
ర్పుగాడ్పుల నిహ్నవించు. నైష. ౧. ౭౪.

నిహ్నవోత్తరము. సం. వి. అ. న. యథార్థస్థితిని కప్పిపుచ్చి చెప్పెడుఉత్తరము, కపటముగా చెప్పు ప్రతివచనము.

నిహ్నుతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. మఱుఁగుపఱుపఁబడినది. ౨. నిరాకరింపఁబడినది.

నిహ్నుతి. సం. వి. ఇ. స్త్రీ.=నిహ్నవము.

నిహ్రాదము. సం=నిర్హ్రాదము.

నీ

నీ. స. (క. త. నీ.) యుష్మదర్థకము. (దీనికి ప్రథమాదివిభక్త్యేకవచనములయందు నీవు, ఈవు, నిన్ను, నిను, నిన్, నీచేత, నీకు, ఈకు మొదలగు రూపములును బహువచనముల మీరు, ఈరు, మీరలు, ఈరలు, మిమ్ము, మిము, మీచేత, మీకు, ఈకు మొదలగురూపములును అగును.) చూ. ఈవు.

గీ. నీవు మాచుట్టమవ పోలె నెమ్మితోడ. భార.
ఆది. ౨. ౧౪౪.

చ ... నీ వితనితోడ రణం బొనరించెదేని వి,
స్తరముగ నీదువంశమును దల్లిని దండ్రిని
జెప్పు ... భార. ఆది. ౬. ౪౪.

గీ. విదురుఁ డేతెంచి యొరులకు వినియు నెఱుఁ
గఁ, గానియట్లుండెఁ బలికి నిక్కఁగఱపె బుద్ధి.
భార. ఆది. ౬. ౧౪౪.

చ. అనవుడు నల్ల నవ్వి మనుజాధిపుఁ డిట్లను
మీర లర్థసా, ధనపరతంత్రకోవిదులు ...
ఆము. ౩. ౫౭.

సీ...కనుఁగొందు నేను మి మ్మిరువుర...నైష.
౨. ౭౬.

క. ఇది యట్టిద నీ చెప్పిన, సదభిమతోదారఫణి
తి సర్వము వింటిన్, మదిలోనఁ గంటి దీనికి,
నొదవంగ నుపాయ మొకటి యూహించి
తగన్. హరి. ఉ. ౧. ౨౩.

మ. నిను నేఁబాసి చనంగ నోపనిచటన్ నీతో
డిదే లోక మై, మనువాఁడన్...కాళ. ౩.
౮౨.

నీఁగు=ఈఁగు^{1}. స. క్రి. (క. నీగు. త. నీంగు.)
౧. నివర్తిల్లఁజేయు; పోఁగొట్టుకొను.

గీ...అనుమతి లేక కోయంగఁ దగునె, మ్రుచ్చిమి
య కాదె యిది పాప మచ్చుపడియె, నృప
తిచే దండితుండవై నీఁగికొనుము. భార.
[illegible] ౧౬౦.

చ. నినుఁ గని యీపరాభవము నీఁగఁగ నీశర
ణంబుఁ జొచ్చితిన్. భార. ఉద్యో. ౪. ౨౯౪.

ఉ. ఇక్కథ భక్తితో వినిన నెప్పుడుఁ గీర్తన
సేసినన్ జనుల్, నిక్కము సర్వదోష ముల
నీఁగి భజింతురు భవ్యభద్రముల్. భార.
ఆర. ౫. ౨౪౯.

౨. (ఋణము మొ.) తీర్చు.

మ. వసు ముఖ్యాములఁ బెట్టువాలి వనిలోనన్
లీలఁ దున్మాడి నా, కనుమోదంబుగ సర్వ
సంపదలఁ బ్రాజ్యం బైనరాజ్యంబు ని, చ్చె
నృపాలాగ్రణి తత్ప్రసాదమున నీశ్రీలొంది
యున్నాఁడఁ బెం, పెనయన్ నామది నామ
హాత్మునిఋణం బే నేమిట నీఁగెదన్. భా.
రా. కిష్కిం. ౪౯౮.

గీ. దోసమును నపకీర్తియుఁ దొలఁగఁ బెట్టి, వాఁడు
గురుఁ గాచుకొంటివి నేఁడు నన్ను, సుతుని
గాచితి త్రిస్థానశుద్ధిగాను, నీఋణం బింక
నేమిట నీఁగువాఁడ. విక్ర. ౩. ౧౨౯.

నీఁడు. వి. కమ్మవారిబిరుదుపేరు. (శ. ర, బ్రౌ.) (వ్యవ.) అఁకినీఁడు, అబ్బినీఁడు, బాపినీఁడు, సామినీఁడు. (నాయఁడునకు మాఱురూపమని శ. ర.)

నీక. సం. వి. అ. పుం. ఒకానొకవృక్షము. (వాచ.)

నీకారము. సం. వి. అ. పుం. న్యక్కారము, తిరస్కారము; అవమానించుట.

నీకాశము. సం=నికాశము.

నీగ. వి. బాలక్రీడావిశేషము. (బ్రౌ.)

సీ. గోటదార్లుడుకాయ గొబ్బిళ్ళు మోపిళ్ళు
నీగ పోగిస బంతి దూగిలాట. హంస. ౩.
౧౪౬.

నీచక. సం. వి. ఆ. స్త్రీ. ఉత్త [illegible]

నీచకి. సం. విణ. (న. నీ. న.) ౧. ఉచ్చము. ౨. ఉత్తమగోవు కలవాఁడు.

నీచగ. సం. వి. ఆ. స్త్రీ. ౧. నిమ్నగ, నది. ౨. హీనజాతివానిని పొందుస్త్రీ.

నీచగము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. పల్లమునకు పోవునది. (నీరు మొ.) ౨. నీచముగా వర్తించునది. ౩. నీచుని పొందునది. వి. అ. న. జలము, నీరు.

నీచభోజ్యము. సం. విణ. (అ.ఆ.అ.) నీచునిచే భుజింపఁదగినది. వి. అ. పుం. ౧. పలాండువు, నీరుల్లి. ౨. నీచ మగునాహారపదార్థము.

నీచము. సం. విణ. (అ.ఆ.అ.) ౧. జాతిగుణక్రియాదులచే మిక్కిలి తక్కువైనది, అధమము. ౨. వామనము, పొట్టిది. ౩. నిమ్నము, పల్లమైనది, క్రిందయినది. (చోటు.) ౪. హీనము, బిగ్గ కానిది. (స్వరము మొ.) వి. అ. పుం. చోర మనుగంధద్రవ్యము. న. సూర్యాదిగ్రహములనీచస్థితి.

నీచయోని. సం. విణ. (ఇ) హీన మగుజన్మస్థానము కలవాఁడు, నీచజాతివాఁడు. వి. ఇ. పుం. స్త్రీ. హీన మగుయోని.

నీచవజ్రము. సం. వి. అ. పుం. న. వైక్రాంతమణి.

నీచస్థానము. సం. వి. అ. న. ౧. నీచునిస్థానము. ౨. నీచ మైనస్థానము. ౩. (జ్యోతి.) రవి మొదలగుగ్రహములనీచక్షేత్రము. (రవికి తుల, చంద్రునకు వృషభము, కుజునికి కర్కాటకము, బుధునికి మీనము, గురువునకు మకరము, శుక్రునకు కన్య, శనికి మేషము.)

నీచిక. సం=నీచక.

నీచికి. సం. వి. ఈ. స్త్రీ. ఉత్తమగోవు.

[illegible] (సం. నీచః.) ౧. ధూర్తుఁడు.

సీ. చెఱుఁగు గావరి నీచు చెరికి కేడ ములుచ బేరజ మన ధూర్తు పేరు వెలయు. ఆం.భా. ౩. ౮.

౨. మత్స్యవిశేషము.

ఉ... పెన్,జెల్లయు పక్కె పారయును నీచు ను ముచ్చుగి బొమ్మడాయముల్... పరకాది గఁ జేపలఁ బట్టి బెట్టుఁగన్. ప్రబంధ. ౧౯౫.

౩. మత్స్యమాంసాదికము.

(వ్యవ.) శూద్రులలో కొందఱు నీచు తినరు.

జః నీచుకంపు.

నీచు. సం=నీచుఁడు.(చూ.బాలవ్యాకరణతత్సమ పరిచ్ఛేదసూత్రము. ౫౬.)

క. అనునప్పలుకుల కయ్యం,గన కోపము గదిరి నీచు గావున జంకిం,చినఁగాని మెత్తఁబడి పోఁ, డని మనమునఁ దలఁచి యిట్టు లని యొన్ బెలుచన్. భార. విరా. ౨. ౫౪.

గీ. మేలురా నీకు నేయింద్రజాలికుండు, నేర్పె నీమాయ లన నోరి నీచు కాన, యైంద్రజాలికుఁ డంటివె వారుని నను చు. ప్రబోధ. ౩. ౩౨. భార. వా. ౧. ౪౮.

నీచుఁడు. సం. విణ. (అ.ఆ.ఆ.) ౧. మూర్ఖుఁడు, పామరుఁడు. ౨. అధముఁడు. (చూ. నీచము.)

నీచుకంపు. వి. (√నీచు.) నీచుకంపువంటికంపు, దుర్వాసన.

శా. ప్రువ్వుల్ గారుచు నీచుకంపుతఱచున్ రోఁతై తటిన్ కాసి పెన్,దువ్వన్ బ్రుంగినగర్ధభాస్థిఁదినుచున్... మల్లభూ. నీతి. ౯.

ఇట్లే: నీచువాసన మొ.

నీచైస్. సం. విణ. అవ్య. పల్లమైనది, నిమ్నము వి. ఒకానొకపర్వతము. సం. మేఘ. ౧. ౨౫.

నీచైర్గతి. సం. విణ. (ఇ)నీచ మగుగతి కలవాఁడు. వి. ఇ. స్త్రీ. ౧. మందగమనము. ౨. నిమ్నగమనము, పల్లమువైపుగా పోవుట. ౩. నీచదశ, నీచావస్థ.

నీచైర్ముఖుఁడు. సం. విణ. (అ.ఆ.,ఈ.ఆ.) అవాఙ్ముఖుఁడు, మొగము వంచినవాఁడు.

నీచోక్తి. సం. వి. ఇ. స్త్రీ. నీచ మగుమాట. (బూతు మొ.)

నీట(ళ్ల)ఁగల(లి)యు. అ. క్రి. (√నీరు.) నశించు, పోవు.

సీ. తనపార్శ్వభాగసంఘర్షణంబున ద్వీపకోటులు నుగ్గులై నీటఁగలియు. దశా. ౧. ౧౬౩.

సీ. కోపించి దక్షుండు శాపం బొసంగుచో నీశక్తి యప్పు డేనీటఁగలసె. తపతీ. ౩.౯౦.

సీ. మగఁడు నాపైఁ జాల మమత నించినవాఁడు నీమార్గణము లేడ నీళ్లఁగలిసె. కలు.శ. ౮౩.

నీటరి. విణ. (నీటు+అరి.) -నీటు కలవాఁడు- విలాసి.

మ. చెలువంబే వినువీటినీటరులకున్ జేజేలకున్ లెస్సయే. చం. రా. ౨. ౨౦. (వినువీటినీటరులు=అప్సరసలు.)

సీ. జాళువా నెత్తమ్మిసరి దాల్చునీటరి మలచెంచురాచూలివలపువాని. చం. రా. ౩. ౪.

నీటారు. అ. క్రి. (√నీటు.) ఒప్పు కలుగు.

గీ. భానుదీప్తుల నీటారి ప్రన్షైన, పృథుల మందాకినీపద్మబీజమాల. హార. ౩. ౮౪. (కాంతి కలుగు అని భావము.)

నీటికాఁగు. వి. (నీరు+కాఁగు.) నీళ్ళు కాఁచెడుపాత్రము.

సీ. నెఱయొయ్యారము తోడ నీటికాఁగుల నీడ చూచి కుంకుమబొట్టు సొంపుదీర్చు. హంస. ౨. ౧౪౬.

నీటికానుపు. వి.(√నీరు.)-కృపీటయోని-అగ్ని.

గీ. ఖారకై నీటికానుపుపాపయప్ప, పుడుటఁగ [illegible] పాడమినట్టి మెట్టవాల్పిట్టరామేని

దిట్టవేల్పు. అచ్చ. రా. బాల. ౭.
ఇట్లే: నీటిచూలి.

నీటితాత. వి. (నీరు + తాత.) వాయువు. (శ.ర.)

నీటిదయ్యము. వి. (√నీరు.) నెగడు, నీటి నాశ్రయించి యుండుభూతము.
గీ. నీటిదయ్యంబు నెగడు నా నిక్కటిల్లి. ఆం. భా. ౧. ౨౪.

నీటిదారి. వి. (√నీరు.) - జలధరము - మేఘము.
సీ. అలదచ్చిదెసలకొండలను నిల్కడ గల్గె నింగి నంటుకయున్న నీటిదారి, కి ... ప్రబంధ. ౧౪౬.

నీటిపుట్టుగు = నీరుపుట్టువు. వి. (నీరు + పుట్టుగు.) అబ్జము, తామరపువ్వు. (చూ. నీటిపుట్టుగుపట్టి.)

నీటిపుట్టుగుపట్టి. వి. (నీరు + పుట్టుగు + పట్టి.) పద్మజుఁడు, బ్రహ్మ.
మత్తకోకిల. నీటిపుట్టుగుపట్టి యెన్నఁడు నెమ్మిఁ
గానఁగలేనియ, మ్మేటి వేలుపురాయఁ డామ
రమేపుకందొరమామ గా, నేటినీటుతపం
బు చేసెనొ యీవడంకుమ లంచుఁ దా,
మాటికిన్ గొనియాడుచుం జని మన్నెఁ
డట ముందటన్. యయా. ౨. ౪౧.

నీటిమానికము. వి. (నీరు + మానికము.) కౌస్తుభమణి.
సీ. అనుబింబమునఁ బద్మ కన్యకన్యాయుక్తిఁ బ్రకటించు నీటిమానికము మించు. దశా. ౪. ౧౮౦.

నీటియిక్క. వి. (నీరు + ఇక్క.) కౌస్తుభము, విష్ణువక్షస్స్థలమునందలిమణి.
సీ. తొలుకడకడలిలోఁ దులకించుసిరిగేస్తునక్కఁ దగునీటియిక్క యనఁగ. యయా. ౨. ౧౦౫. (ముద్రి. పా. 'తిలకించు'. అని శ.ర.)

నీటియొకిమీఁడు = నీటిరాయఁడు. వి. (√నీరు.) ౧. అప్పతి, వరుణుఁడు. ౨. సముద్రుఁడు.
గీ. నీటియొకిమీని మొలనూలుబోటిమిన్న, యొంటిపంటను గలకిటి యొకటిదక్క, కలను నెమకిన మెకములపొలపు గాన, మేము జేజేలఁ గాచినసామి సంద. ప్రబంధ. ౧౬౩.

నీటియొడయఁడు = నీటిరాయఁడు. (వరుణుఁడు.)
సీ. పడమటిదొర నీటియొడయఁడు జడిసామి... సాం. ని. దేవ. ౧౩.

నీటి(ళ్ల)రాయఁడు = నీటియొకిమీఁడు. (వరుణుఁడు.)
సీ. మాటమాఱై యల్గి మఱుఁగుమై డాఁగిననీటిరాయనికూర్మి నెలఁత యనఁగ. యయా. ౩. ౪౧.
క. దేవర నీ విపు డలుగఁగ, నీవెలఁదుక చేసికంటియొకిమీఁడొ జముండొ వేల్పుఱేఁడొ నెత్తురుద్రావుడుగమికాఁడొ నీళ్లరాయఁడొ చెపుమా. అచ్చ. రా. సుం. ౫౯.

నీటిరిక్క. వి. (నీరు + రిక్క.) పూర్వాషాఢానక్షత్రము. (శ.ర.)

నీటిఱేఁడు. వి. (నీరు + ఱేఁడు.) ౧. అపాంపతి, సముద్రుఁడు. (శ. ర.) ౨. వరుణుఁడు, అప్పతి.
సీ. కొలముపాఁగమున నప్పులనుదిండెని నల్పి తెగి నీటిఱేనిపెం పిగురఁ జేసి. యయా. ౨. ౧౦౮.

నీటిఱేనిరిక్క. వి. (నీటిఱేఁడు + రిక్క.) శతభిషఙ్నక్షత్రము. (శ.ర.)

నీటు. వి. (క. నీటు. త. నీటమ్.) ౧. మురిపెము, శృంగారగర్వము. (శ. ర.) ౨. విలాసము, హొయలు.
సీ. నిక్కుమిటారింపు నీటు మిటారము...హొయ లనఁగ విలాస మొప్పుచుండు. ఆం. భా.

http://telugu777thesis.com

సీ. సాక్షాత్కరించినజలదేవత యనంగ నీరాటరేవున నీటు చూపు. శుక. ౨. ౪౧౦.

3. లావణ్యము, నైగనిగ్యము.

సీ. చెలువుని మైచాయఁ దిలకించుఁ దిలకించి నీలోత్పలంబులనీటుఁ జూచు. ఉ. రా. ౬. ౯౩.

ఉ... నీ,జవ్వనము న్విలాసమును జక్కఁదనంబును నీటుఁ జూచినన్, బువ్విలుకానికైన భ్రమ పుట్టుఁ గదే భువనైకమోహినీ, ఉ. రా. ౪. ౧౯౬.

౪. అందము, సొగసు.

సీ. కురులు నున్నఁగ దువ్వి కొప్పు పెట్టిననీటు గనుఁగొన్న మోహాంధకార మొదవు. ఉ. రా. ౪. ౧౯౮.

౫. విధము, రీతి.

వ... అంబుదంబు చందంబునఁ దిమురుచు మున్నిటినీటునఁ గసరుచు మత్తేభంబువడువునఁ బుష్కరవాలంబు విసరుచు ... యుగంధరుండు...విజృంభించి...చంద్రా. ౬. ౯౩.

వ...అమ్మాయావిమానంబు...ఒక్కమాఱు గాలిపటంబునీటున నసియాడుచు నొక్కయెడఁ జుక్క తెగిపడ్డవిధంబున డిగ్గుచు...పోయి ...కువల. ౪. ౯౨.

౬. పోఁడిమి, సంపద.

క. పాటించి విడువ ముదువన్,నీ టబ్బకయున్నఁ బోవనీ కయ్యమునన్, బోటరిమగలకు ఘోటికిఁ, గూటికి సోదరమె రాచకొలు వేమిటికిన్. వేం. పంచ. ౧. ౫౧౭.

౭. అలంకారము, నగ.

ఉ. సానులకూటముల్ కలుగుజాణలు నీటులు పెట్టుకుందురే. దశా. ౨. ౧౫౫.

విణ. ఒప్పయినది, అందమైనది.

ఉ. తుమ్మెదకొమ్మ లెమ్మలను దూఁకొని నీటుగఁ దాటఁ దాడఁగా. నీలా. ౧. ౪.

సీ. కస్తూరికాచర్చ నిస్తుగా [illegible]

వికుంకుమగంద మలఁది. ఉ. రా. ౪. ౧౬౬.

జః నీటరి, నీటారు, నీటుకత్తె, నీటుకాఁడు, నీటుకోల, నీటుచేయు, నీటుపడు, నీటుపఱచు, నీటుపెట్టు.

నీటుకత్తె (త్తియ) వి. (√నీటు.) విలాసము కలయాఁడుది; ఆఁడుది.

వ... మగలఁ గికురింపఁ గంకణంబులు గట్టిన రీతి నత్తమిల్లుపుత్తడికంకణంబులు గలచాతని జాతినీటుకత్తెలు... ప్రబంధ. ౪౭.

క. అలుగునఁగ చూపువేళ్ళం, దలతల మను నింత సోఁకిన న్నగవానిం, గళదాకఁ జెనఁగు నొకెము,క్కలపుదొరకరాసినీటుకత్తియయగుటన్. కువల. ౨. ౧౩౯. (నీటుకత్తియ= నీటుగుఖడ్గము అని రెండవయర్థము.)

సీ. దొరలు గద్దింపఁ గల్లరివార్త నిజముగా నిర్వహింపని దేటినీటుకత్తె. శుక. ౧. ౫౫.

విణ. విలాసము కలది. (శ. ర.)

నీటుకా(గా)ఁడు=నీటరి. విణ. (నీటు+కాఁడు.)

౧. అందగాఁడు.

ద్వి. చెలియా యనంగ మించినవాఁడు నలుఁడు, కలికి మారుఁడు నీటుకాఁడను టెంతె. ద్వి. నల. ౧. ౬౫౧.

సీ... సొగసు, కాఁడనంగను వన్నెకాఁడనంగను నీటుకాఁడనఁగా నలంకారి యొప్పు. ఆం. భా. ౩. ౧౦. శుక. ౧. ౪౪౫.

౨. విలాసవంతుఁడు, శృంగారి.

సీ. నీటుకాఁడనఁగ రాణించు శృంగారికి... సాం. ని. మాన. ౭.

గీ. నిక్కి నిక్కి నిరీక్షించునీటుగాని, నందములకెల్ల నెల్ల యానందగాని. చంద్రా. ౨. ౧౩౬.

నీటుకోల. వి. (నీటు+కోల.) విలాసార్థము చేతఁ బట్టుకొనుకఱ్ఱ.

క. [illegible]దాడు జెరివీరులఁ, జెండాడుట యేమి

దొడ్డు చెం డాడుఁగతిన్, గొండపయిఁ గొండ గూలఁగఁ, గొండికపాయమున నీటుకోలన్మీటుచున్. సుద. ౨. ౧౨౮.

నీటుపడు. అ. క్రి. (నీటు+పడు.) నీటుకలది యగు. (చూ. నీటుపఱచు.)

నీటుపఱచు. స. క్రి. (√నీటుపడు.) నీటు కలదానినిగా చేయు, అందముగా నుంచు.

సీ. పాపటఁ దేటుసుపాణిముత్తెపుబొట్టు పాటలాధర యొత్తు నీటుపఱచె. ఇందు. ౫. ౮౯.

నీటువెట్టు. అ. క్రి. (√నీటు.) విలాసము కలిగించుకొను.

సీ. తనవిలాసము గనుంగొని నీటువెట్టెడునూనాస్త్రిరతియును చుక్కారనఁగ. దశా. ౧. ౫౮.

నీటుసేయు. అ. క్రి. (√నీటు.) విలాసము చూపు.

సీ. నీటుసేయుదు వొక్కచోటఁ గేళిని మనోహరుఁ డేడ వలచునో యని చలింప. ఉ. రా. ౧. ౧౮౦.

నీడ. వి. (క. నెళల్.) ౧. ప్రతిబింబము.

గీ. నిద్రమేల్కాంచి సెలయేటి నీడఁ గాంచి. ఆము. ౧. ౩౯.

క. చెలువలు సరసీజలముల,నిలిచిన లోఁగన్నుఁగవలనీడలు దోఁచెం, దెలిచెక్కుఁజందురులకై, తలఁకుచు వడు గంటునచటితమ్ముల రీతిన్. చంద్ర. ౪. ౩౨.

వ...గంగాధరుండు సమాసన్నగణోపనీతం బయి వఖడ్గంబున నీడఁ జూచి...పార. ౪. ౯౯.

౨. ఛాయ, అనాతపము.

ఉ. నేమ మొనర్పఁగా గొడుగునీడ వహించు వసుంధరాస్థలీ,సీమనె యొక్క యాడెను విచిత్రగతిం దురగోత్తమంబు నా,భూమివిభుండు... నైష. ౧. ౭౭.

ఉ... రాగమంజరీ,నందనుఁ దక్షిణతటమునన్ సురభూజమునీడ నిల్చి...

సీ. వనిఁ జీమ చిటుకన్న వడి లేచి చెవులు తిక్కించి తానట్టె యాలించి వినుచుఁ, బై నీడ వాఱిన బెఱచి నిప్పులు రాలఁ జూఱుకుఁ గొమ్మున నోరచూడ్కిఁ గనుచు. గీ. భీకరంబగునొక దొడ్డ సూకరంబు. చంద్రా. ౨. ౯౨.

౩. కాంతి, తళుకు.

ఉ... చెక్కులతళ్కు లద్దపున్,నీడల నేలు గుబ్బగవనిగ్గు లనంగునిగుండుబంగరున్, మేడలఁ బోలు ... ముకుంద ౨. ౧౧౧.

౪. చాటు, మఱుఁగు.

క. తెచ్చుటయుఁ గేళిభవనముఁ, జొచ్చెనొ చోరదో యనంగ సుదతులనీడన్, జొచ్చి పయిఁ గొప్పు దోఁపఁగ, నచ్చేడియ తలుపుదండ నల్లన నిలిచెన్. మనుచ. ౬. ౬.

౫. ఆశ్రయము, ప్రాపు.

(వ్యవ.) వానినీడను వీఁడు బ్రతుకుచున్నాఁడు.

నిలువనీడ=విశ్రాంతిస్థానము.

సీ. సంసారసస్యబీజముల కూషరభూమి నిర్వాణలక్ష్మికి నిలువనీడ. కాశీ. ౫. ౧౩౫.

సీ. కొలిచినవారికిఁ గొలనితంగేటిజున్ను నలసినవారికి నిలువనీడ. చం. రా. ౧. ౪౧.

నీడకన్ను నెండకన్ను నెఱుఁగు=సుఖదుఃఖములను గణించు.

గీ. ఎఱుఁగునే నీడకన్నును నెండకన్నుఁ, జెలఁగి ప్రూఁచు సెకర్త మంచిన లతాంగి, యొట్టి క్లేశంబులకు నైన నీడఁబోదు, తనమునంబున నిగ్రుచుసంతానకాంతి. శివ. రా. ౨. ౩౯.

౬ : నీడదోఁచు.

నీడకము. సం. వి. అ. పుం ౧. గూఁడు. ౨. -గూఁటియందు ప్రకాశించునది- పక్షి.(వాచ.

నీడజము. సం. విణ. (అ. అ. అ.) నీడమునందు పుట్టినది. వి. అ. పుం. పక్షి.

నీడదోఁచు. అ. క్రి. (√నీడ.) ప్రతిబింబించు.

గీ. నిర్మలంబైనవనధిలో నీడదోఁచు, నిందుబింబంబులను బోలి ఋషిగణంబు. హర. ౪. ౫౨.

నీడము. సం. వి. అ. పుం. న. ౧. కులాయము, పక్షిగూఁడు. ౨. ఆశ్రయము, ఉనికిపట్టు.

నీడోద్భవము. సం=నీడజము.

నీతకము=నీతము. వి. నియమము. (శ. ర.)

నీతము=నీతకము. వి. (సం. నియతమ్. ప్రా. నిఅత.) నియమము.

క. జాతులు నాతుల కెందున్,నీతము లేకున్కిఁ గామినీలోకానాం,జాతిః ప్రకల్పితా యను, నీతి పురాతనమె కాక నేఁటిదె యరయన్. విక్ర. ౩. ౨౭.

నీతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కొనిపోఁబడినది. ౨. ప్రాపితము, పొందింపఁబడినది. ౩. నడపింపఁబడినది. ౪. యాపితము, జరుపఁబడినది. (కాలము.) ౫. వినీతము, గురువుచే శిక్షింపఁబడినది.వి. అ. న. ౧. ధనము. ౨. ధాన్యము. ౩. నీతి; నీతివాక్యము.

శా. కానీరా యిటువంటినీతము లనేకంబుల్ నినుంబోలివి,న్నానేనున్...శకాం. ౩. ౬౭.

నీతి. సం. వి. ఇ. స్త్రీ. ౧. కొనిపోవుట. ౨. ప్రాపణము, పొందించుట. ౩. పాడి, న్యాయము.౪. ఉపాయము. ౫. రాజాదులు ప్రవర్తింపవలసిన రీతిని తెలుపుశుక్రచాణక్యవిదురాదులచే రచింపఁబడినశాస్త్రము, రాజనీతి. ౬. (అశ్వాదులను గూర్చి తెలుపు) శాస్త్రము.

క. ఈతండు శాలిహోత్రుఁడొ, మాతలియో నలుఁడొ యొరులు మానవులు జవో,పేతముగ నిట్లు రథహాయ,నీతి యెఱుంగుదురె ధారుణీవలయమునన్. భార. ఆర. ౨. ౧౪౧.

౭.సత్ప్రవర్తనము, ధర్మానుకూలముగ నడచుట. ౮. విధము, రీతి. (ఈ యర్థము తెలుఁగునందే కలదు.)

సీ...భరతు,నీతి సుహోత్రునిభాతి భార్గవుబల రాముపోలిక భగీరథునిపోలుపు. గీ. ధాత్రిఁ బాలించు సవిభుండు దద్విభుండు. హంస. ౧. ౪౨.

శా. పౌనఃపున్యముచేతఁ గాని రిపులన్ భంజింపలేఁడయ్యె భూ,దానం బొక్కటి గాని షోడశమహాదానంబులుం జేయలేఁ,డేనీతిన్ జమదగ్నిరాముఁడు సముం డిద్ధప్రసిద్ధోన్నమ,ద్దానక్షాత్త్రగుణంబులం బురవరాంతఃక్షత్త్రియశ్రేణికిన్. కవిక. ౧. ౧౦.

క. ఈనీతి సమాకర్షస్థానము లేర్పాటు గాఁగ దైవాసుర సం,తానంబు లైకమత్యము,గా నమృతాబ్ధిన్ మథింపఁ గడఁగిరి కడిమిన్. దశా. ౨. ౧౯౩.

నీతిఘోషము. సం. వి. అ. పుం. బృహస్పతి రథము. (త్రి. ని.)

నీతిజ్ఞుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) నీతినెఱిఁగినవాఁడు.

నీతిబీజము. సం. వి. అ. న. రాజకార్యతంత్రమునకుమూలము.

నీతిమంతుఁడు. సం. విణ. (త్.మతీ.త్.) నీతికలవాఁడు.

నీతివిదుఁడు. సం.విణ. (ద్) నీతినెఱింగినవాఁడు.

నీతివిద్య. సం.వి.ఆ.స్త్రీ. ౧. రాజనీతిశాస్త్రము. ౨. నయవిద్య, సత్ప్రవర్తనము తెల్పువిద్య.

నీతివ్యతిక్రమము. సం. వి. అ. పుం. ౧. నీతిశాస్త్రవిధుల నుల్లంఘించుట. ౨. తప్పునడవడి.

నీతిశాస్త్రము. సం. వి. అ. న. నీతివిద్య.

నీతిసంధి. సం. వి. ఇ. పుం. ౧. నీతిపద్ధతులసారము. (విల్సను.) ౨. కార్యతంత్రముయొక్క పద్ధతి.

శ్లో. సుకృత్యం విష్ణుగుప్తస్య మిత్రాప్తి ర్భార్గవస్యచ,బృహస్పతేరవిశ్వాసో నీతిసంధిస్త్రిధామతః. సం. పంచ. ౨. ౪౭.

నీధ్రము. సం. వి. అ. న. ౧. నీవ్రము, ఇంటిచూరు. ౨. వనము, అడవి. ౩. నేమి, చక్రముచుట్టుకమ్మి. ౪. రేవతీనక్షత్రము.

నీధ్రుఁడు. సం. వి. అ. పుం. చంద్రుఁడు.

నీపము. సం. వి. అ. పుం. ౧. కొండయడుగు భాగము. ౨. కదంబము, కడిమి🌳. ౩. బంధూకము, మంకెన🌳. ౪. ధారాకదంబము, నీరుకడిమి🌳. ౫. నీలాశోకము🌳. ౬. నల్లయిరుగుడు🌳. ౭. దేశభేదము. న. కడిమిపువ్వు.

నీయమానము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కొనిపోవఁబడుచున్నది. ౨. నడిపింపఁబడుచున్నది. ౩. పొందింపఁబడుచున్నది.

నీరంధ్రము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. రంధ్రములు లేనిది, సందులు లేనిది; సాంద్రము, దట్టము.

నీరక్తము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. రంగు లేనిది, వన్నె మాసినది. ౨. నెత్తురు లేనిది.

నీరగు. అ. క్రి. (√నీరు.) ౧. ద్రవించు.

చ. చెవు లవిసెఁ దిశ ల్దిరిగెఁ జిత్తము నీరయి పోయె నాకు నీరవమున...భార. విరా. ౪. ౧౭౭.

౨. చెడు, నశించు.

చ. జరఠ యొకర్తు కుంజగృహచంద్రశిలం గనుకూర్కుచుండఁ గ్రొవ్విరికలు ద్రావ లేవదటవే ముదిచిల్కలకొల్కి యంచుఁ జెచ్చెర నాకకల్కి పోయి పొద చించినఁ గొన్నఁ గరంచె వెన్నెలల్, చొరఁబడి నిద్ర నీరగుట చోద్యమె దానికి నట్టిపట్టునన్. రామా. ౨. ౬౭.

నీరజము. సం. విణ. (అ. ఆ. అ.) జలమున పుట్టినది. (స్) రజోగుణము లేనిది. ౨. దుమ్ము లేనిది. ౩. పుప్పొడి లేనిది. (పుప్పొది) ౪. ఆర్తవము లేనిది, ముట్టుడిగినది. వి. అ. పుం. ౧. ఉద్రము, నీరుపిల్లి. ౨. ఉశీరము, వట్టివేరు🌳. న. ౧. పద్మము, తామరపువ్వు. ౨. చెంగల్వకోష్టు🌳. ౩. ముత్యము.

నీరజాతము. సం. విణ. (అ. ఆ. అ.) నీటఁ బుట్టినది. వి. అ. న. పద్మము, తామరపువ్వు.

నీరతము. సం. విణ. (అ. ఆ. అ.) రతము లేనిది, ఆసక్తి లేనిది.

నీరదము. సం. విణ. (అ. ఆ, ఈ. అ.) దంతములు లేనిది. వి. అ. పుం. -నీటిని ఇచ్చునది- మేఘము, మబ్బు.

నీరధరము. సం. వి. అ. పుం. ౧ - నీటిని ధరించునది- మేఘము, మబ్బు. ౨. తుంగ🌳.

నీరధి. సం. వి. ఇ. పుం -నీటికి ఉనికిపట్టు- జలధి, సముద్రము.

నీరనిధి. సం=నీరధి.

నీరప్రియము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నీరు ఇష్టముగా కలది. ౨. నీటికి ఇష్టమైనది. వి. అ. పుం. జలవేతసము, నీరుప్రబ్బలి🌳.

నీరము. సం. వి. అ. న. ౧. జలము, నీరు. ౨. ద్రవపదార్థము, రసము.

నీరరుహము. సం. వి. అ. న -నీట మొలచునది- పద్మము, తామరపువ్వు.

నీరవము. సం. విణ. (అ. ఆ. అ.) రవము లేనిది, ధ్వని లేనిది.

నీరసనము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నాలుక లేనిది. ౨. రశన లేనిది, మొలనూలు లేనిది.

నీరసము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. రసము లేనిది, రుచి లేనిది. ౨. శృంగారాదిరసము లేనిది,

సరసము కానిది. (పద్యాది.) ౩. ద్రవము లేనిది, సారము లేనిది, ఎండినది. (ఫలాది.) వి. అ. పుం. దానిమ్మ!. వి. అవ్య. అ.న. రసాభావము, బలములేమి.

నీరసనస్యక. సం. వి. ఆ. స్త్రీ. కార్పాసము, ప్రత్తి!.

నీరసించు. సం. స. క్రి. నీరసపెట్టు, బలహీనము కావించు; కృశింపఁజేయు.

సీ. రేల వెన్నెలలు పండ్రెండుసూర్యులు చూపు బీరెండలై కాసి నీరసింప. కవిక. ౪. ౧౩.

ఉ. నా విని మాయ యిట్లనియె నావళ మైతివ టంచు మిక్కిలిన్, భావములోన నమ్మితి నెపంబుల నెంతయు నీరసించి న, న్నీవిధి వీడనాడఁ దగవే...బ. ప్రభు. ౨. ౧౦౦.

అ. క్రి. నీరసపడు, బలహీన మగు. (బ్రా.) (వ్యవ.) మీ వాఁడు నీరసించుచున్నాఁడు.

నీరసుఁడు. సం. విణ. (అ.ఆ.అ.) రసగ్రహణము లేనివాఁడు, అరసికుఁడు.

క...పెక్కుపరిహాసంబుల్, రూఢిగఁ బలికితి మెట్లుం, జూడఁడు మావలను నీరసుం డన నుండెన్. భార. ఆది. ౮. ౧౫౬.

నీరాకు. వి. (నీరు+ఆకు.) పాఁచి, వారిపర్ణి!.

సీ. పాఁచి నీరాకు నా వారిపర్ణి చెలంగు... ఆం. భా. ౧. ౧౬౫.

నీరాజన. సం. వి. ఆ. స్త్రీ=నీరాజనము.

నీరాజనము. సం. వి. అ. న. ౧. దీపాదులచే దేవతాప్రతిమాదులకు ఇచ్చుహారతి, ఆరాత్రికము. ౨. రాజులు యుద్ధమునకు బయలుదేఱుటకు పూర్వము చేయునొకానొక శాంతికర్మము.

నీరాట(ము). వి. (నీరు+ఆట.) ౧. స్నానము.

సీ. నీరాట నెపముగా నిర్ఝరంబుల కేఁగి సవిధవానీరకుంజముల నొందు. శివరా. ౩. [illegible]

క. ఈరీతిఁ గవిని చెలు లిం,పారఁగఁ గయిసేసి నృపవరాత్మజ కేఁతో, నీరాట మొనర్చియు శృం,గారించిరి వేడ్క పాదమ గ్రక్కున నంతన్. బిల్హ. ౩. ౨౧౪.

౨. జలక్రీడ.

గీ. చల్లులాడంగ నప్పుడు చదల నెగసి, మగుడు తెలినీటితుంపరల్ దగియెఁ జూడ, వారి నీరాటకును మెచ్చి వలపురాయఁ, డాని కురియించుపువ్వులవాన లనఁగ. యయా. ౩. ౬౩.

నీరాటము. సం. విణ. (అ. ఆ. అ.) నీటిలో సంచరించునది. (మొసలి మొ.)

క. నీరాటవనాటములకుఁ, బోరాటం బెట్లు గలిగెఁ బురుషోత్తముచే, నారాట మెట్లు మానెను...భాగ. ౮. ౧౯.

నీరాటరేవు. వి. (నీరాట+రేవు.) స్నానము చేయురేవు, స్నానఘట్టము.

సీ. సాక్షాత్కరించినజలదేవత యనంగ నీరాటరేవున నీటుచూపు. శుక. ౨. ౪౧౦. (నీలాటిరేవు అని అపముద్రి.)

సీ. ఆరాటమునఁ బొంగినీరాటరేవునఁ గాచి కన్నెల బల్మిఁ గవయఁ జూచు. నీలా. ౧. ౪౬.

నీరాడు=నీళ్లాడు. అ. క్రి. (నీరు+ఆడు.) జలకమాడు, స్నానముచేయు.

గీ...దిగంబరత శయనింప నీరాడఁ గాదు. మార్క. ౩. ౨౩౦.

శా. చూడం జూడ నృసింహకీర్తిచయ మీక్షోణినభోమధ్యమం, దేడం జూచినఁ దాన యై నెగడఁగా నీక్షించి మిన్నేట నీ,రాడం బోయెడి బేసితాపసులు మేలౌ ప్రోల సిద్ధించెఁగా, యాడం బోయిన తీర్థ మంచు మదిలో హర్షింతు రశ్రాంతమున్. నరస. ౫. ౫౪.

౨. అలంజరము, కాఁగు.

http://telugathesis.com

గీ. నెగడు నీరా డనంగను నీళ్లచివది, యన నలం
జరనామధేయమ్ము...ఆం. భా. ౨. ౨౪౫.

౨. పులియఁబెట్టినకడుఁగులో పోసెడివేన్నీళ్ళు, కూరాటిలో పోసెడివేన్నీళ్లు. (శ. ర.)

కూరాడునీరాడు = పెండ్లిలో నాగవల్లిసమయమున జలపూర్ణకలశములందలి వెండిబంగారు వస్తువులను వధూవరులచే వెదకించుచున్నవిశేషము?

ద్వి. మామ యల్లున కిచ్చె మణికిరీటాది, సామ
గ్రి వస్తువుల్ చదివించి రప్పు, డామని గాఁ
గ బ్రహ్మాదులు నంతఁ, గూరాడునీరాడు
గొబ్బునఁ దొణఁగి, యారూఢిఁ బాన్పెక్కి
యాసతీపురుషులు...మృ.వి. ౩. ౬౧.

నీరాదులు. వి. వస్త్రవిశేషము.

వ... పీతాంబరములు నీరాదులు బురుసాలు వన్నెమణుంగులు చందురుకావులు ...ప్రబంధ. ౬౦౫.

నీరామని. వి. (నీరు + ఆమని.) వర్షఋతువు.

క. ధారణిఁ గలమే తెల్లన, ధారాళకరాళవ
ర్ష ధారలచేతన్, నీరామని కాఁ గల దని,
భూ రాల్చినభంగి ముసురు పొరిఁబొరిఁ దొ
రఁగెన్. విక్ర. ౪. ౩౦.

నీరా(ళ్లా)ర్చు. స. క్రి. (√నీరాడు.) స్నానము చేయించు.

గీ. కాంచి యవగాహనము చేసి కనకపంజ,రాం
తకీరంబుఁ దివిచి నీరార్చి తెచ్చి,చాల దన్ని
తిగా పథశ్రాంతి ననుచు, నృపతి కరమున
నెమ్మేను నిమిరి నిమిరి.రా.జ.చ. ౨.౧౨౨.

సీ. పాపకదంబజంబాలంబుఁ గడిగెడుపగిది నీ
ళ్లార్చిరి పాపనికిని. కాశీ. ౩. ౨౮.శుక.
౩. ౪౦౪. ఆము. ౧. ౫౩.

నీరాఱు. అ. క్రి. (√నీరు.) తడియాఱు, ఎండు.

గీ. చికురసంతతి నీరార్చి చెలువ తురిమె, నేస
కొప్పు...శివరా. ౩. ౪౫.

నీరాళము. వి. ఒకవిధ మగురంగు. (స్వచ్ఛము అని బ్రా.)

మ. నెలతాతీఁయసంతసంపుమగటానీరాళపుం
గొప్పటా,కులనిద్దంపుపసిఁడినుజ్జవికనిగ్గుల్
దొట్టుకట్టాణిపూ, సలమేల్ బొబ్బమెకంబు
చెక్కడపుఁగీల్ జాగాజగాగద్దియన్, జెలు
వెచ్చం గొలఁవుండె నెల్లరును జేజే యంచుఁ
దన్గొల్వఁగన్. ప్రబంధ. ౧౨౬.

నీరాళ్లగొంది. వి. ఈశాన్యదిక్కు.

సీ. నీరాళ్లగొంది శంపారుచుల్ గనిపించె
నభ్ర మభ్రము నిండ నాక్రమించె. కవిరా.
౪. ౨౬.

సీ. ధళుధళుక్కున నింగిఁ దాటించెఁ బలుమా
ఱు నీరాళ్లగొందిఁ గన్నియమెఱుంగు. పాం
డు. ౪. ౨౧.

ద్వి. అరవిందనయనలయందంబు దోఁప, నెఱయ
మించులతోడ నీరాళ్లగొంది, మెఱచెఁ దళు
క్కున మేఘంబు చెంత. ద్వి. పరమ. ౪.
౨౯౦ పా.

నీరింకుమబ్బు. వి. (నీరు + ఇంకు + మబ్బు.) శరత్కాలమేఘము.

గీ. బొబ్బమెకమును నీరింకుమబ్బునుబ్బ, గ
బ్బు సంతతవిజయజేగీయమాన, మగుచుఁ జా
ళుక్యనారాయణాంకుఁ డైన,బుక్కరాజేం
ద్రుగామభూభుజునియశము. రామ. ౨౧౩.

నీరిజె. వి. ఒకానొకయడవిచెట్టు. (శ.ర,బ్రా.)

నీరిప్పు. వి. (నీరు + ఇప్పు.) మధూలకము.

గీ...నీరిప్పు యన మధూల,క మగు...ఆం.భా.
౨. ౪౩.

నీరిఁగ. వి. (√నీరు.) జలజంతువిశేషము, నీటిలో [illegible]

సీ. నీరుకుమ్మరపుఱువ్వ నీరిఁగ తలకప్ప...హంస. ౪. ౧౮౬.

నీరు. వి. ఔ. అనా. (సం. నీరం. ప్రా. నీరం.క.త. నీరు. బ. నీళులు, నీళ్లు, నీళ్లులు) ౧. ఉదకము.

ఆ.నీరిలోనఁ దోఁచుతారకప్రతిబింబ,మొక్కొ యనఁగ...భార. ఆది. ౫. ౨౦౯.

క. ఒకవైష్ణవుఁ డర్ధనిశా, ధికవర్షముచేత నొదివి తీరనిచలిచే, నొకచోటఁ జెంగఁగాఁ గ్రా,నక వాకిటఁ బంచనీరునఁ వణఁకుతతిక్. శ్రీరం. మా. ౫. ౫౦.

సీ...జాలు నీటిపైఁ దేలించు నేర్పు సాక్షి. ఉ. రా. ౧. ౧౫౧.

చ. ఘనతరశోకవేగమునఁ గన్నుల నీళుల నించి ... భార. భీష్మ. ౩. ౧౫౬.

క. తాన తననీడ నీళ్లల,లో నేర్పడఁ జూచునట్లు లోకస్తుత త,త్సూనుఁ జనకుండు నూచి మ,హానందముఁ బొందు నతిశయప్రీతి మెయిన్. భార. ఆది. ౪. ౮౯.

౨. రసము.

సీ.ఇంచునీటిని గేకరించుచల్లనిమాట జాబిల్లితోఁ బొందుఁ జలుపుమోము. గంధ. ౧. ౧౯౯.

౩. (లోహాదుల) ద్రవము.

సీ... అమర నేనికదోయి నీరార్చునపరంజినీటి వ్రాఁత. ఆము. ౧. ౫౩.

౪. మూత్రము. (శ. ర.) ౫. శుక్రము. (చూ. జలము ౬. వ్యర్థము, నీరుపోయు.) ౭. క్రొవ్వు. (చూ. నీరుపోయు) ౮. కన్నీరు, బాష్పము.

మ... శూద్రకులముల్ శాసింతు రంచున్ నిరం,తరశోకంబున నీరు గన్నుల నిడెన్ ధరజ్ఞ వీక్షించితే. భాగ. ౧. ౪౩౦.

౯. పశురోగవిశేషము.

ద్వి. నరుదకన్నును నీరు నాలుకచేర్లు. నవ. ౧. ౩౦ పా.

విణ=ఈరు². అల్పము. (చూ. నీరుకావి,నీరెండము.)

నీటవ్రాసినవ్రాలు= ౧. (నీటియందు వ్రాసినయక్షరములు) నిష్ప్రయోజనము, వ్యర్థము.

గీ. మాటిమాటికిఁ జేసినమందు లెల్లఁ, జెల్లెఁబోవెల్లిఁ గలిపినచింతపండు, నీటవ్రాసినవ్రాలు నైనెఱయ వఱదఁ,బోవుఁ గాకేమి నెత్తురు పుట్టునేల. కాశీ. ౩. ౧౧౧.

౨. అశాశ్వతము, అస్థిరము.

(వ్యవ.) సజ్జనులమాటలు శిలాక్షరములు దుర్జనులమాటలు నీటవ్రాసినవ్రాలు.

నీటిరాపట్టపయ్య=వరుణుఁడు, అప్పతి.

ఉత్సాహ...క్రుంకుమెట్టనెత్తపుం,జట్టుమీఁదఁ బ్రొద్దుచేరె సంజతోడ నీటిరా, పట్టపయ్యకెంపుగోడపట్టుపైఁడిసాననాన్. యయా. ౩. ౧౨౩.

నీటిపైవ్రాఁత= నీటవ్రాసినవ్రాలు.

సీ.నీటిపై వ్రాఁతలా నీరజాసనువ్రాఁత లెటెఁగెనా తత్త్వంబు లింతలోన. నీతి. ౪౦.

నీళ్లనాడు=నీళ్లాడు, స్నానముచేయు.

ఉత్సాహ. మలుసమర్త నంటకుండి మాలదాననగుట నేఁ, గలయ నీళ్లనాడి కడవఁ గ్రంతయంటుకొనుటకై,కొలనఁ గ్రుంకి... శివరా. ౩. ౮౪.

నీళ్ల(ళుల)ముంచినను పాలముంచినను= పాడుచేసినను బాగుచేసినను.

మ. వినుమా యీయనుమాన మేల బెళుకు ల్వేఱేల నీయాన జ,వ్వని నీచేతిది నాదుదేహమును జీవంబు న్వృథా మాటలే,లనె నీచిత్తము నాదుభాగ్య మిఁక నీళ్లన్ముంచిన న్బాలముం,చిన నీవే మతి యొండెఱుంగ నిదియే సిద్ధంబు ముమ్మాటికిన్. దశా. ౨. ౩౪౦.

చ...ఆసతో,నిలుతు మురారి నన్నుచట నీళుల ముంచినఁ బాల ముంచినన్. ఉ. హరి. ౨. ౯౧.

http://telugudthesis.com

ఇట్లే: నీర న్ముంపుము పాల ముంపుము.

శా. నీరన్ముఁపుము పాల ముంపు మిఁక నిన్నే నమ్మినాఁడం జుమీ. కాళ. ౬. ౧౯.

నీళ్లుద్రాగినట్లగు= సులభమగు, వశమగు.

ఆ. వీరభద్ర మన్న వీరభద్రమె తెచ్చు,శరభ
మన్న నదియె సంగ్రహించు, మనుజనాథ
కడమమంత్రంబు లాబ్రహ్మ, రాక్షసునకు
నీళ్లుద్రాగినట్లు నిరం. ౮. ౬౨.

నీళ్లునమలు=సందేహించు, సంశయించు.

ద్వి. అని యిట్లు దేవేంద్రుఁ డాడినమాట,విని
యును వినసట్లు విస్మయం బంది,చ్యవనుఁ
డూరకయుండె భార్గవుండు,నవుడుకొట్టెను
నీళ్లునములెఁ గశ్యపుఁడు. ద్వి. హరిశ్చ. పూ. ౨౧౬.

క. నీ వాపుఁకిని మొదలం, బోవం బని యేమి
చెప్పుము యథార్థముగా,నాపుడను నీళ్లు
నమలుచు, నావివాగము చెప్పఁ గొంక నం
చయుఁ డానిక్. ప్రభా. ౮. ౫.

క. ధనవంతు నట్లు యడుగఁగ, దన కది తెలియ
మికి నీళ్లు దాన మలిన నా,తని పెదల నడచి
ప్రమదం,బున నాదంపతులఁ గూర్చి పొ
మ్మన్న యనిచెక్. శుక. ౨. ౫౨.

పాఱెడునీళ్లకుఁ గట్టవేయుట = అసాధ్యమగు పనిచేయఁబూనుట.

ఉ. భూపతి మందరాద్రిఁ బుఫుఁబోఁడి వరించి
టు తేకమున్న యే,రూపునఁ బల్కినం దగు
వరుండు బ్రియాంగనఁ బెండ్లియాడి కా,మో
పనవీనభోగములఁ బొందెడువో సతులార
మీర లీ,పాపపుమాట లాడుదురె పాఱెడు
నీళ్లకుఁ గట్టవేతురే. రుక్మా. ౮. ౨౮.

జః నీటఁగలయు,నీటికానుపు, నీటిచూలి, నీటితాత, నీటిదయ్యము, నీటిదారి, నీటిపుట్టుగు,నీటిపుట్టుగుపట్టి,నీటిమానికము, నీటియుక్కు, నీటి యుకిమీఁడు, నీటిరాయఁడు, నీటిరిక్క, నీరుకడిమి, నీరుకాకి, నీరుకాయ మెం.

నీరుకందువ. వి. (√నీరు.) జలాశయము.

ద్వి. నీరుకందువ నుండునీ కుమారకుఁడు, నీరు
ముంపఁగఁ గుంభనివద మాలించి. రం. రా. అయో. ౧౨౯ పొ. ౧౫ పం.

నీరుకట్టు. వి. (నీరు + కట్టు.) మూత్రబంధరోగము, మూత్రకృచ్ఛ్రము.

గీ ... అడరు నీరు,కట్టునఁగ మూత్రకృచ్ఛ్రం
బు ... ఆం. భా. ౨. ౧౨౪.

నీరుకట్టె. వి. (√నీరు.) నీరుపాము, అలగర్దము.

క. పరుజుబడి రొంపిఁ ద్రొక్కం,జరణంబులఁ
బెనఁగి పసిఁడిచాయకడుపులం, బొరి నీరుక
ట్టె లమరెను, బిరుదులు పాలికులు దున్నఁ బె
ట్టిరో యనఁగఁ జా. అము. ౮. ౧౨౯.

సీ. నీరుపా మనఁగను నీరుకట్టె యనంగ జలభు
జంగముపేరు చెలఁగు...ఆం.భా.౧.౧౮౪.

నీరుకడిమి. వి. (నీరు+కడిమి.)ధారాకదంబము. (శ.ర.)

నీరుకాకి. వి.(√నీరు-క. నీరుకాగి.)జలకాకము.

సీ... నీరుకాకి నా జలకాకనామమై చెలఁగు
చుండు. ఆం. భా. ౨. ౯౩.

సీ. కొఁజు బెగ్గురు నీరుకాకి కంకణమును గొంగ
డాబయు గువ్వ వంగపండు. యయా. ౨. ౨౮. హంస. ౩. ౧౨.

నీరుకాకిసెపము= లేనినేరము.

శా...ఆస్తోకప్రౌఢిని నీరుకాకిసెపము ల్గోడించి
పల్తా అయో, పాకీము ల్దమ రిట్లు పల్కుటకు
నర్హంబే...రంగా. ౨. ౨౧౫.

నీరుకాయ. వి. (√నీరు.) బుద్బుదము,నీటిబుగ్గ. (శ. ర, బ్రా.)

నీరుకాయవాఁడు. వి. (√నీరు.) నీటిమనుష్యుఁడు. (శ. ర, బ్రా.)

నీరుకారు. వి. (√నీరు.) లేఁతయెఱుపు. (చి.ని.)

నీరుకాఱు. వి.(√నీరు.) కమసాలెవాని యొకవిధమగుకొఱముట్టు.

చ. కమటము కట్లసంచి యొరగల్లును గత్తెర
సుత్తె చీర్ణముల్, ధమనియు శ్రావణంబు మొ
లత్రాసును బట్టెడ నీరుకాఱు శా, ణము ప
టుకాఱు మూస బలునాణెపరీక్షలకుచ్చు
లాదిగా, నమరఁగ భద్రకారకసమాహ్వ
యుఁ డొండొకఁ డుండు నప్పురిన్. హంస.
౨. ౧౮౧.

నీరుకాళ్లు. వి. బ. (√నీరు.) ౧. శోణహారితవర్ణములై సంధ్యాకాలములందు కానవచ్చు సూర్యకిరణములు.

సీ. ఈఁగ మిక్కుట మయ్యె నెఱ నింగిఁ గడు
మించె నిడుద లై తిలకించె నీరుకాళ్లు. హరి.
పూ. ౪. ౧౬౦.

౨. వర్షధారలు. (చి. ని.)

నీరుకా(ఱ)వి. వి. (నీరు + కావి.) కొంచెమెఱుపు, లేఁతకావి.

ఆ. పరఁగ జలకమాడి పట్టెనామము దీర్చి, నీరు
కావిపంచె నెరయఁ గట్టి. వేమన. ౩. ౨౬౨.

సీ. కటిమధ్యమున నీరుకావిదోవతిపంచె భ్రూ
మధ్యమున నూర్ధ్వపుండ్రకంబు. జై. భా.
౪. ౧౯౪. (చి. ని. పా. 'కటిఁ బ్రాఁతముదు
కనీర్కావిదోవతి'. ముద్రి. పా.)

సీ. గన్నేరుపూఁజాయ కర మొప్పు నీర్కావిమ
డుఁగుదోవతి పింజె విడిచి కట్టి. క్రీడా. ౪౩.

సీ. నిద్దమైనమడుంగునీర్కావిదోవతి కనకమే
ఖలతోడఁ గటి ఘటించి. కాశీ. ౧. ౩౯.

నీరుకావులు. వి. బ. (√నీరు.) ధాన్యవిశేషము.

సీ. నివ్వరు లెబ్బస ల్నీరుకావులు గాజుకప్పెర
లుక్కురువడాల్కంటుసరులు. హంస. ౪. ౧౨౮.

సీ... పసుపుగన్నేరు గుత్తిబలుగులు రాజి
పూరాజనాలు పొన్నశ్రీరాజనాలు నివ్వరు
లు నీరుకావులు... ప్రబంధ. ౧౧౨.

నీరుకాసు. వి. (నీరు + కాసు.) స్నానముచేయునప్పుడు నీటియొడ్డునమంత్రముచెప్పిన బ్రాహ్మణులకిచ్చెడుడబ్బు.

సీ. తిలలు దర్భలు పూని తీర్థసన్నిధి మంత్ర
ములు సెప్పి నీరుకాసులు గడించి. హంస.
౨. ౧౫౨.

నీరుకుక్క. వి.(√నీరు.)జలశునకము. (శ.ర.)

నీరు(టి)కుప్ప. వి.(√నీరు.) జలరాశి, సముద్రము.

ఆ. ఓరి కోఁతిమూళ యొక్కింతయును మదిఁ,
గొంకు లేక నీరుకుప్ప దాఁటి, గడుసుపాల
సుదిండిగము లుండునిద్దీవి, కెట్లు చేరినాఁడ
వెఱుక మాలి. అచ్చ. రా. సుం. ౧౩౪.

సీ. తనకుందనపుఁజాయ పెనునీటికుప్పకప్పిన
సినపసఁ బస రెక్క సనఁగ. వసు. ౫. ౩౬.

గీ... ఏనుఁగులు... నీటికుప్పనుండునడగొండలకు
సాటి నొంది డిగ్గ. అచ్చ. భా. ౩. ౩౮౭.

నీరుకుమ్మరపుర్వు. వి. (√నీరు.) నీటిలోనుండెడుకుమ్మరపురువు.

సీ. నీరుకుమ్మరపుర్వు నీరిఁగ తలకప్ప... హంస.
౪. ౧౮౬.

నీరుకోఁతి. వి. (నీరు + కోఁతి.) జలమర్కటము, శింశుమారము. (శ. ర.)

నీరుకోడి. వి.(√నీరు.) పరిప్లవము, జలకుక్కుటము.

చ. అలరుఁ బురంబునం దొగల నంతరదామరఁ
బ్రాఁచిఁ గప్రపుల్, వలపులు మీఱ లోఁ బలుఁ
దవాలుగ మొత్తమువోర నీరుకో,ళ్కొక్కెలకొల
మంచుఁ గ్రుంకు మెడగుంపులవంపులు దోఁప
మావితోఁ, పులవిరుల న్బయిన్నడువఁ బొల్చుఁ
బురాతనతీర్థకుండముల్. ఆము. ౧. ౪౧.

గీ. సలిలకుక్కుటనామంబు వెలయు నీర్కోడి
యన... ఆం. భా. ౨. ౯౨.

[illegible]. సం. విణ. ౧=నీరుచము. (ఛ్) కాంతి

http://telugucthesis.com

లేనిది. ౨.=నీరుజము. (జ్)రోగము లేనిది.

నీరుగండి. వి. (నీరు + గండి.) తూముకాలువ, వాహాసము. (శ.ర.)

నీరుగన్నేరు. వి. (√నీరు.) హిజ్జలము†. (శ.ర.)

నీరు(ళ్లు)గారు. అ.క్రి. (√నీరు.) ఉత్సాహము లేకుండు.

సీ. ఇంతికన్నులతోడ నీ డన వచ్చునే గండు
మీలవి నీరుగారుచుండు. తపతీ. ౨.౧౮.

(వ్యవ.) వానిపని నీళ్లుగారుచున్నది.

నీరుగుట్టు. వి. (√నీరు.) జలజంతువిశేషము.

సీ. గులకరింతయు నీరుగుట్టు శంఖనఖంబు పులు
కానినసిమిరి బుంగపురువు. హంస. ౪.౧౭౫.

నీరుగొ(ర్గొ)బ్బి. వి. (√నీరు.) నీరుగొలిమిడి†.

ఆ. నీరుగొబ్బివేళ్లు నీరుల్లిగడ్డలు, నేకనూతి యై
నయెనుపవన్న, నేకముగ నొనర్చి యేనహం
బులు గొన్న, నిష్ఠురంపుమేహానివహ మడఁగు.
(చికి. చి. ని.)

గీ. వెలఁగ వాఁకుడు పల్లేరు ములక వేము, నగిర
నీర్గొబ్బి మొదలుగా జగతిఁ గల్గు, కంప లన్ని
యు వేవేఁగడచి కడచి. హంస. ౪. ౫.

నీరుచము. సం. విణ. (అ.ఆ. అ.) కాంతి లేనిది.

నీరుచల్ల. వి. (నీరు + చల్ల.) మజ్జిగతేట, నీటివలె తేలినమజ్జిగ.

చ... ఫలంబులును సుగంధిశీతజలము ల్వడపిం
డెలు నీరుచల్లయుఁ, వెలయఁగఁ బెట్టు
భోజనము వేసవిఁ జందనచర్చ మున్నగన్.
ఆము. ౧. ౭౧.

గీ... నీరుచల్ల నీరు, మజ్జిగయు జలతక్రనామము
లు... సాం. ని. స్థా. ౫౭.

ఇట్లే: నీరుమజ్జిగ.
సాం. ని. స్థా. ౫౭.

నీరుచించలము. వి. (√నీరు.) ఒకజాతి ఔషధి†. (జలచుక్రిక†. అని చి. ని.)

సీ. విషకంటకాలామ్లవేతసంబును నీరుచించలం
బును బులిచించలంబు. హంస. ౨. ౨౨౭.

నీరుచి(ర్చి)చ్చు. వి. (నీరు + చిచ్చు.) ౧. బడబాగ్ని, ఔర్వము.

గీ... నీరుచిచ్చనంగఁ బొలుచు బడబాగ్ని...
ఆం. భా. ౧. ౪౭.

౨. నీరు ఎక్కువగుటచే వృక్షములకుఁ గలుగు రోగవిశేషము.

వ... సుధాకరుండు చెంగలువకేదారంబులకుఁ
దీర్చినతేటపన్నీటి కాలువలచాలువలె ధళధ
ళనివెలివెలుంగుచలువల జలజలనఁ దొలఁగు
సలిలములు దొట్టి నీరుచిచ్చుఁ గొని యం
చుల సంచరించురాయంచబోదలు వాడు
గా మఱుక్కువం బక్కువక్కునఁ బొడువ
నొక్కించుక విచ్చుమెట్టనె తమ్మిమొగడల
వెడలుకట్టావి వెట్టగిలి... చంద్రా. ౬. ౫౩.

(జలరూపమగునగ్ని. ఈయగ్ని యడవులయందు నేలలో వ్యాపించుటవలన నడవిచెట్లెల్ల మడియును అని చి. ని.)

నీరుచిట్టి. వి.(నీరు + చిట్టి.) అప్పండులీయము†.

సీ. అగు నీరుచిట్టినా నప్పండులీయంబు... ఆం.
భా. ౨. ౫౮.

నీరుచుఱుకు. వి. (√నీరు.) మూత్రము విడుచునపుడు మంట కలిగెడురోగవిశేషము. (శ. ర.)

నీరుచెంచలి. వి.(√నీరు.) వితున్నము†. (శ.ర.)

నీరుజము. సం. విణ. (అ. ఆ. అ.) రోగము లేనిది. వి. అ. న. చెంగల్వకోష్టు.

నీరుటెంకి. వి. (నీరు + టెంకి.) జలాశయము.

సీ. నీరుటెంకి యనంగ మీఱు జలాశయంబు...
ఆం.భా. ౧. ౧౫౨.

నీరుడి[1]. వి.(√నీరు.)౧. మూత్రము.(చి. ని. ప్రా.)

౨. అతిమాత్రము.

శా. పంచద్రవ్యతమాలతాళిసములన్ బానీయయుగ్మంబులన్, మించ నొక్కొక్కపలంబు కల్కముగ సమ్మేళించి తైలంబు రాణించన్ రీతి యెఱింగి వండి యది దా నిత్యంబు సేవింపఁగాఁ, గంచిన్ వేగఁగఁ బాఱిపోవు బహుళోగ్రాకారమౌ నీరుడుల్. (చికి. చి. ని.)

నీరుడి². వి. ఒకానొకచెట్టు. (చి. ని.)

నీరుడుము. వి. (√నీరు.) నీటియుడుము, జలగోధిక. (శ. ర.)

నీరుతిట్ట. వి. (√నీరు.) జలరాశి, సముద్రము.

సీ. అత్తఱిఁ గైక క్రచ్చఱ నీరుతిట్టబత్తళికవజీరుబల్విలుదునిమిన, వెరవరినొసలబంగరుకేకు గట్టుతెఱంగు మంథర యనుటాఁగపోలఁతి, వలన నెఱింగి...అచ్చ. రా. అయో. ౨౧.

(నీరుతిట్టబత్తళికవజీరు అనఁగా జలధితూణీరుఁడు, శివుఁడు.)

నీరుతిత్తి. వి. (√నీరు.) నీటితిత్తి.

వ...పన్నీరు నించినయన్నీరుతిత్తు లొత్తి వియత్తలంబునం బాఱి కయివ్రాలుధారల వాద్యంబులు దడిసిన...ఆము. ౪. ౩౫.

నీరుతుట్ర. వి. (నీరు+తుట్ర.) నీరుకట్టె, అలగర్దము. (శ. ర.)

నీరు(రి)దాలుపు(ల్పు). వి. (√నీరు.) జలధర [illegible] మేఘము.

శా. ఏఁడీ రక్కసినీరుదాలుపులగా డ్వేఁడీ జగంబేలుతేఁ,డు...అచ్చ. రా. అయో. ౭౭.

క. సిరి రాచకేల్పు కడు నీ,వరితనమున నీటిదాల్పు కలమురిసుడివాల్దారవంటియొప్పు గలదే,వర ...యయా. ౫. ౧.

నీరుదొత్త. వి. (√నీరు.) నీరుకట్టె, అలగర్దము.

గీ. నిక్క మొకయాఁడుదియ[illegible] యొక్కగాడిద యొకకోడె యొక్కగుఱ్ఱమని తలంచకు నను విలుప్తారిగంధుఁ,డగు జరాసంధుఁడుగ నింక నరసికొనుము. హరి. ఉ. ౧. ౧౦.

నీరుదోమ. వి. (√నీరు.) జలమశకము. (శ.ర.)

నీరుద్రిమ్మరి. వి. (నీరు+త్రిమ్మరి.) జలచరము, జలజంతువు.

గీ. నీరుద్రిమ్మరిపదువులు నెఱయ బెరయఁ, బొనరుమన్నీరు సేరి యబ్బురము మీఱ. అచ్చ. రా. యు. ౩.

నీరునే(ర్నే)ల. వి. (నీరు+నేల.) నీరు పాఱెడు నేల, ఊడుపునేల.

వ. కల్యాణకేశవ దేవర అర్చ (న. అ) మదుపడులకు ఖ ౩ ఎఱ్ఱంజెఱువువెనక నీరునేలను అంతురుల ౪...ద. శా. ౪. ౮౦౪.

వ...బోంపిచెఱ్ల శ్రీ అనంత గోపినాథదేవరకు అమావాస్యకోలుపులకు బోంపిచెఱ్ల అంనద చెఱువు వెనకను నీర్నేలమత్తరు ౧. గు. జి. బోంపిచెఱ్లశాసనము. ౧౨౪౨. దుర్గిశాసనము. ౧౧౮౩.

నీరుపంది. వి. (నీరు+పంది.) జలసూకరము. (శ.ర.)

నీరుపట్టు. అ. క్రి. (√నీరు.) ఉబ్బు.

(వ్యవ.) వానిఒడలు నీరుపట్టినది.

నీరుపదను. వి. (√నీరు.) కొంచెపుఁబదను.

సీ. ఘుమఘుమాధికరుతాకుంఠితాంభోరాశి నిజసాయకమునకు నీరుపదను. చంద్రా. ౧.౭౧.

నీరుపాఁపర. వి. (√నీరు.) మత్స్యవిశేషము, ఒకవిధమైనచేఁప.

సీ. పక్కె చిత్తర నీరుపాఁపర మలుఁగుమీనరుజు నిల్లెపుఁజేఁప యాకుజెల్ల. హంస. ౪. ౧౭౮. నీరుపావెర. ముద్రి.

నీరు[illegible]. వి. ఒకానొకచెట్టు. (శ. ర.)

http://telugutesis.com

నీరు(టి)పాప. వి. (√నీరు.) ౧. కృపీటయోని, నిప్పు.

ఆ. నీరుపాప గాలినెచ్చెలి యన్నఁటి, తిండి
తాఁడు...అగ్గి యనఁగ నొప్పు ననలుఁ డీశ.
ఆం. సం. దేవ. ౧౨.

౨. జలజంతువిశేషము.

గీ...నీరు, పాప నీశన్గ నీర్పిల్లి ప్రాఁచిపురు
వు, లాదిగొఱగానిజంతువు లన్ని విడిచి.
హంస. ౪. ౧౨౬.

౩. జలమనుష్యుఁడు; జలమనుష్యాంగన.

శా. మారీచక్షణదాచరుం డపుడు రామస్వా
మితోఁ బోరికై, యారంభించి తదీయమారు
తశరవ్యాపారతూలీకృతా, కారుండై ధృతి
దప్పి యుప్పుకడలిం గాఁ బయ్యె వార్ధిశ
తాం; తారత్నంబులు నీటిపాప యనుచుం ద
న్పట్టి యాడింపఁగన్. చం. రా. ౨. ౯౧.

శ్లో. ఏవం పుపోవ జలమానుషనిర్విశేషం. సం.
చం. రా. బాల. ౫౦.

(దివిజభామలవర్ణనము.) సీ. కొలఁకులలోపలనుండి
కెలఁకుల విహరింప బయటు నిల్చిననీరుపాప
లొక్కొ. తపతీ. ౪. ౭౪.

నీరుపాము=నీరుకట్టె. వి. (√నీరు.) జలసర్పము.

సీ. నీరుపా మనఁగను నీరుకట్టె యనంగ జల
భుజంగము పేరు చెలఁగును...ఆం. భా. ౧.
౧౪౮. సాం. ని. తిర్య. ౮౧.

నీరుపాయము. వి. (నీరు + పాయము.) నీటివలె చంచల మగుప్రాయము, యౌవనము. (శ. ర.)

నీరుపిప్పలి. వి. (√నీరు.) పిప్పలివిశేషము, తోయపిప్పలి.

సీ. నీరుపిప్పలి యం చనిన బొక్కెన యనంగఁ
దోయపిప్పలిసంజ్ఞ తోఁచుచుండు. ఆం. భా.
౨. ౫౮.

నీరు(ర్పి)పిల్లి. వి. (నీరు + పిల్లి.) జలమార్జాలము, ఉద్రము. (శ. ర.)

గీ...నీరు, పాప నీశన్గ నీర్పిల్లి ప్రాఁచిపురువు,
లాదిగొఱగానిజంతువు లన్ని విడిచి. హంస.
౪. ౧౨౬. ('నీర్బలి' ముద్రి.)

నీరు(టి)పుట్టువు(వ)= నీటిపుట్టుగు. (నీరు + పుట్టువు.). ౧. శంఖము.

సీ. నీరుపుట్టువయైన నీరుపుట్టువయైన బూర
యుఁ దొడవునై పొలుపు నెఱప. అచ్చ.
రా. బాల. ౩.

౨. కౌస్తుభము. అచ్చ. రా. బాల. ౩.

౩. తామరపువ్వు.

ద్వి. తెలినీటిపుట్టువు తేటనై కరుణ, లాలుచు
చుండెడు నేత్రయుగళంబువాని. అ. మ. ౪.
౧. ౧౩పా. ౨౩ పం.

(ఇట్లే ఈ పదమునకు చంద్రుఁడు అగ్నిమొద లగునర్థములును గలవు.)

నీరుపోఁత. వి. (నీరు + పోఁత.) జలక్రీడ.

ఆ. ప్రణయభావ మెసఁగఁ బారు లుత్సవమునఁ,
గూడి నీరుపోఁత లాడి రొప్ప. కు. సం. ౮.
౨౫౦.

నీరుపోయు. అ. క్రి. (√నీరు.) ~~నీరుపట్టు,~~ క్రొవ్వెక్కు, మదించు.

గీ. ఇవ్విధంబున మెలఁగునయ్యంతి రొయింటి,
తిండికతమున నినుమడికండ పట్టి, నీరుపోసిన
మేనితో నిలుపరాని, మదముచే బారభోఁగ
మేమఱక తిరుగు. శుక. ౩. ౩౫౧.

నీరుప్పి. వి. (√నీరు.) వృక్షవిశేషము.

సీ. తెల్లకాంచనము తుండిల మెట్టకాంచన ము
ప్పి తెల్లుప్పి నీరుప్పి యిప్ప. హంస. ౪. ౧౧.

నీరుప్రబ్బలి. వి. (నీరు + ప్రబ్బ.) జలవేతసము, విదులము. (శ. ర.)

నీరుబచ్చలి. వి. (√నీరు.) ఒకవిధ మగుకూరాకు మొక్క.

సీ. నెమటాయి గొలిమిడి నీరుబచ్చలి ప్రబ్బ...
హంస. ౪. ౧౦.

నీరు(టి)బిడ్డఁడు. వి. (√నీరు.) అగ్ని, వహ్ని.

సీ. నీటిబిడ్డఁడు కిత్తు నిప్పు ముట్టఁగరాఁబలియుఁడు...అనఁ జెలఁగు వహ్ని. సాం. ని. దేవ. ౧౨.

నీరుబొడ్డి. వి. (నీరు+బొడ్డి.) వృద్ధదారకవిశేషము!. (శ. ర.)

నీరుమట్టము. వి. (√నీరు.) జలవ్యాప్తి కలభూభాగము. (శ. ర.)

నీరుమానిసి. వి. (√నీరు. సం. నీరమానుషః.) నీటిమనుష్యుఁడు.

క. ఏనుంగులాగు పందికి, మానిసిచందంబు నీరుమానిసికి నగుం, గాని గుణంబులు గలుగవు ...ఉ. హరి. ౩. ౧౬.

నీరుముంపు. విణ. (√నీరు.) జలప్రాయము, అనూపము, క్రీనీరునేల.

గీ. నీరుముంపనఁ గ్రీనీరునేల యనఁగ, ఖ్యాతిగాంచు ననూపంబు...ఆం. భా. ౨. ౮.

నీరుము(ర్మ)ట్టు. అ. క్రి. (√నీరు.) ౧. మలమూత్రోత్సర్జనముచేయు. (జలస్పర్శమునకు నిమిత్తమగుటచే దీనికీపేరు వచ్చినది.)

గీ. రచ్చఁ దెరువున గృహవాటి మచ్చుమీఁద, నీటిచేరువఁ గొఱగాదు నీరుముట్ట, వసుధమీఁదనుదళముగాఁ గసవుఁ బఱపి, వేగ మూత్రపురీషము ల్విడువవలయు. వి. పు. ౪. ౧౮౨.

౨. జలస్పర్శనముచేయు, ఆచమనముచేయు.

గీ. తనదునీడఁబురీషమూత్రములుతాను, గనుఁగొనఁగఁబోక నీర్ముట్టఁగావలయును. శివధ. ౮. ౩.

నీరు(టి)మోపరి. వి. (√నీరు.) ౧. కలశము.

సీ. ముదితగుబ్బలు నీరుమోపరుల గణింప వప్పుఁబుట్టువుఁ గాచు నతివకేలు. హ. న. ౪. ౪౩.

౨. మేఘము.

సీ...జేజేరేనియందలము నీటిమోపరి మబ్బు మొయి లనఁ బరఁగు ఘన[illegible]

విణ. నీరు మోచునది. (శ. ర.)

నీరుమోయు. అ. క్రి. (√నీరు.) ౧. నీరుపట్టు.

౨. గర్భిణియగు.

క. ఆపన్నసత్త్వ యాపగ, యాపగిది న్నీరు మోసి యధిగతసేవా,వ్యాపారద్విజమహిళ, ల్గాపాడఁగ నొక్క పుణ్యులగ్నమునందుక్. వసు. ౩. ౨౧. (రెండర్థములకు నిదియే యుదాహరణము.)

నీరుల్లి. వి. (నీరు+ఉల్లి.) ఎఱ్ఱగడ్డ, పలాండువు.

సీ...ఎఱ్ఱయుల్లి యనం జనఁగ నీరుల్లి నాఁగఁ బలాండు వొప్పు...ఆం. భా. ౨. ౬౯.

ఆ...నీరుల్లిపాయచాయ...చంద్ర. వి. ౨. ౫౪.

నీరువంగ=నీరెత్తువంగ. వి. (√నీరు.) వార్తాకవిశేషము, వృంతాకము!

సీ...నీరెత్తువంగ నా నీరువంగ, యనఁగను వృంతాక మలరు...ఆం. భా. ౨. ౫౯.

నీరువట్టివేరు. వి. (√నీరు.) ఉశీరవిశేషము, లామజ్జకము!. (శ. ర.)

నీరువ(ర్వ)ట్టు. అ. క్రి. నీరు+పట్టు.) దప్పిగొను.

ఆ. రాత్రి జాగరణభరశ్రాంతులై వారు, నిద్రఁ బొందియుండ నీరువట్టి, ధారుణీశ్వరుండు తన్నంత్రకలశోద, కంబు లెల్లఁ ద్రావెఁ గడుపు నిండ. భార. అర. ౩. ౨౦౨.

వ...పెచ్చు పెరుఁగుఖరకరకరనిపాతంబుల నాతప్తంబు లగు నెలవులం దొరఁగి పరఁగు వెలఁది వెన్నెల నీర్వట్టు వెన్నెలపిట్టలు పొట్టలు నిండ నాస్వాదించె. పాండు. ౪. ౧౬.

వి. ౧. దప్పి, పిపాస.

వ...ఆఁకొఁకలని నీళ్ళు ద్రావినవారికి నెన్నండును నాఁకలియును నీరువట్టును లేవు. భార. ఆది. ౬. ౨౧౯.

సీ. ఆఁకలి నీరువట్టులఁత జరారోగములు కాల[illegible] మొదలుగాఁగ, దోషంబు లెవ్వి

యయుఁ దోయజభవులోకమునఁ బ్రభవింపవు ...హరి. పూ. ౨. ౧౪.

క. భూకాంత నీరువట్టుకుఁ, గాక వదన మిలుకరింపఁ గాన్పించినపం, డ్లోకా కన వెలిపుచ్చలు, లోకములోఁ గాచె నిట్లు లోబఁడె జనముల్. వరాహ. ౧౦. ౩౦.

క. భువనావరణోదకమున, భవు నభిషేకంబు సేయఁ బూనెను లయతాం, డవకేళీసమయసము, ద్భవ మగునీర్వట్టు కపటపాశుపతునకున్. కాశీ. ౫. ౧౪౦.

౨. నీటిచాతక.

మ...ని, ర్మలతోయస్నపనం బొనర్చి వశరీరం బేటికి న్నీరువ, ట్టులు గట్టెం భవదాత్మశుద్ధి కిది గూడుం గా మహోపాయముల్. కాశీ. ౩. ౯౭.

నీరువత్తిగలు. వి. (√నీరు.) భక్ష్యవిశేషము.

వ...మణుఁగుఁబువ్వులుం బేణీలు నీరువత్తిగలు మడతలుఁబప్పుబూరెలు...హంస. ౧. ౧౦౫ (శ. ర. పా. 'నీరువత్తిగెలు' ముద్రి. పా.)

నీరువరి. వి. (√నీరు.) నీవారతృణము. (శ. ర.)

నీరువె(పె)ట్టు. అ. క్రి. (నీరు + పెట్టు.) పొలములోనగువానికి నీరు ప్రవహింపఁజేయు.

చ...అనురఘు స్మరవైరిభుజాంతరాళజాం, గలమహీ జాలఁబట్టి పయిఁ గ్రమ్మెడు నెత్తురు నీరుపెట్టి యం, దలుకవె కీర్తిపూర్తికలమాంకురమింద్రరమాఫలార్థివై. పాండు. ౨. ౫౯.

నీరూపము. సం. విణ. (అ. ఆ. అ.) రూపము లేనిది. (కాలము మొ.) వి. అ. పుం. గాలి. న. ఆకాశము.

నీరెండ=ఈరెండ. వి. (నీరు + ఎండ.) కొంచెపాటియెండ, లేఁతయెండ.

గీ...నీరెండ యీరెండ యనఁగఁ గించి, దాతపం బగు...ఆం. భా. ౧. ౮౨.

గీ. ఎగసె నుదయాద్రియవు

నైష. ౮. ౧౧.

నీరెత్తువంగ=నీరువ౯. వి. (√నీరు.) ఆం. భా. ౨. ౫౯.

నీరేనుఁగు(గ్గు). వి. (నీరు + ఏనుఁగు.) నీటిగజము.

గీ...నీరు, పాప నీరేన్గు నీర్పిల్లి ప్రాఁచిపురుగు, లాదికొఱగానిజంతువు లన్ని విడిచి. హంస. ౪. ౧౮౭.

నీరొట్టు. వి. (√నీరు.) భక్ష్యవిశేషము.

గీ. రొట్టె నీరొట్టు నిప్పటి యట్టు దోసె, యిడ్డెన యనంగ నిటు కొన్ని యెసఁగుచుండు, భక్ష్యభేదాహ్వయంబులు...ఆం. భా. ౨. ౨౫౭.

నీరోగము. సం. విణ. (అ. ఆ. అ.) రోగము లేనిది. వి. అవ్య. అ. న. రోగాభావము, రోగములేమి.

నీర్చిచ్చుకాఁడు. వి. (√నీరు.) ఒకవిధపైఁసల కుముకిపిట్ట, టిట్టిభభేదము.

సీ...టిట్టి, భము లకుముకి యనఁ బరగుఁ దద్భేదంబునీర్చిచ్చుకాఁ డన నెగడుచుండు. ఆం. భా. ౨. ౯౪.

నీర్వా(టివా)మి. వి. (నీరు + వామి.) జలరాశి, సముద్రము.

గీ. మ్రుచ్చుఁదనమున రాకొమ్మఁ దెచ్చినట్టి, యసురకౄసుఁ డిదె డాఁగి యున్నవాఁడు, రం డనుచుఁ దమ్ము నెలమిఁ జేరంగఁ బిలుచు, కరణిఁ గదు మ్రోయునీర్వామి గాంచి రదుటు. అచ్చ. రా. కిష్కిం. ౯౦.

చ... పఱచెఁ దెల్లగ నేఱులు నీటివామికిన్. అచ్చ. రా. కిష్కిం. ౭౪.

నీఱు. వి. (క. త. నీఱు.) భస్మము, బూది.

ఆ. మాఱుకొన్నవారి నీఱు సేయుచు ప్రజ, నరసి మనుపు ధరణిసురులఁ బ్రోవు. భాగ. శాం. ౧. ౩౪౦.

ద్వి. ఆనీలకంధరుం డనిరెు నవ్వుచును, సొదల యాచ్చుగఁ దోలు గప్పి, పొదివి

నిచ్చలు బహుఘాతముల్ గొలువ. ద్వి. హరిశ్చ. ఉ. ౨౬౨౯ పం.

గీ. ఇట్లు చనుదెంచి మాసైన్య మెల్లఁ గూల్చె,
బెక్కురూపములై విష్ణుఁ డొక్కరుండ,
వట్టిమ్రాఁకుల నొకదవజ్వాల దగిలి, వివిధ
ముఖముల నీఱు గావించునట్లు. వరాహ. ౪. ౫౬.

నీఱుగవిసిననిప్పు=బూడిదచేఁ గప్పఁబడిననిప్పు. (మఱుఁగు పడినమహిమ కలవాఁడు అని తాత్పర్యము. ఇది ఇతరపదవ్యవధానముతోఁ గూడఁ గన్పట్టుచున్నది.)

చ. సవినయవృత్తిఁ గొల్వ మిట చన్నదినంబులు మీరు నీఱుపైఁ,గవిసిననిప్పులట్ల యధికం బగు తేజము దోఁపకున్కి ... భార. విరా. ౫. ౩౫౧.

ఆ. మంచు మఱుఁగువడినమార్తాండుఁ డనుబోలె, నీఱు గవిసియున్ననిప్పుఁబోలె, వేషధారియైనవిష్ణుండుఁబోలె నవ్విరటుకొలువు సేరనరుఁడు వచ్చె. భార. విరా. ౧. ౨౨౯.

క...కడిఁదిమూర్ఛ మెయి నిట్టున్నా, రాజని తేజంబులతో,నీఱు పయిం గవిసియున్ననిప్పులుఁబోలెన్. భా. రా. యు. ౫౯౧.

ఇట్లే: నీర్గప్పిననిప్పు.

ఉ. అప్పుడు విప్రసూనుఁడు రయంబునఁ బానువు డిగ్గి వేడ్కతోఁ, జెప్పకు మింక నొక్కదరిఁ జేరెద నంచుఁ దలంచువేళ లా, గొప్పఁగ ధౌతచేలము సమున్నతలీల మునుంగు వెట్టి నీ,ర్గప్పిననిప్పు చందమున రాజనిభానన నిద్రవోవఁగన్. నిరం. ౨. ౧౦౫.

నీల. సం. వి. ఆ. స్త్రీ. ౧. నీలిచెట్టు. ౨. నల్లగలిజేరు⚘.

నీలంగువు. సం. వి. ఉ. పుం. ౧. కృమి, పురుగు; కఱ్ఱలలో నుండుపురుగు. ౨. ఇంద్రనీలమణి. ౩. నక్క. స్త్రీ. ౧. తుమ్మెదలపంక్తి. ౨. ఈఁగ.

నీలఁడు. వి. అశ్వవిశేషము.

క. ఒనరించిననీలని నడ్,గని బొల్లనిఁ గత్తలాని
గైరని సారం,గని జారని జన్నని నిమ్,మని
మొదలుగఁ దెచ్చి నిలిపె వాహకుఁ డెదురన్. ద్వా. ౩. ౧౪౧.

నీలకంఠము. సం. విశే. (అ. ఆ, ఈ. అ.) నల్లని కంఠము కలది. వి. అ. పుం. ౧. నెమిలి. ౨. గ్రామచటకము, ఊరఁబిచ్చుక. ౩. ఖంజనము, కాటుకపిట్ట. ౪. దాత్యూహము, కూకుడుగుండఁగి. ౫. బంగారుపిచ్చుక, పీతముండము. ౬. పాము. ౭. తుమ్మెద. ౮. పీతసారము, హరిచందనము. ౯. ముల్లంగి, మూలకము⚘.

నీలకంఠుఁడు. సం. వి. అ. పుం. ౧. కఱకంఠుఁడు, శివుఁడు. ౨. సంస్కృతభారతవ్యాఖ్యాతలలో నొకఁడు.

నీలకందము. సం. వి.అ. పుం. విషకందము, ఒక విధ మగుకంద⚘.

నీలకమలము. సం. వి. అ. పుం. ౧. నల్లకలువ⚘. ౨. నల్లతామర⚘. ౩. నల్లనీరు.

నీలకము. సం. విశే. (అ. లికా. అ.) నల్లనిది. వి. అ. న. ౧. కాచలవణము, గాజుప్పు, నల్లయుప్పు. ౨. వర్తలోహము, నల్లయుక్కు. ౩. మయూరతుత్థము, మైలుతుత్తము. ౪. అసనము, వేఁగిస⚘. పుం. ౧. నల్లగుఱ్ఱము. ౨. తుమ్మెద. ౩. నల్లకోఁతి. ౪. మహాజ్వాల. (వై. ని.)

నీలకురంటకము. సం. వి. అ. పుం. నల్లగోరంట⚘.

నీలకుసుమ. సం. వి. ఆ. స్త్రీ. నీలఝుంటి,నల్లగోరంట⚘.

నీలకేశి. సం. వి. ఈ. స్త్రీ. ౧. నీలిచెట్టు.

నల్లవెండ్రుకలు కలస్త్రీ.

నీలక్రాంత. సం. వి. ఆ. స్త్రీ. కృష్ణాపరాజిత, నల్లవిష్ణుక్రాంత†.

నీలగంధి. సం. వి. ఇ. పుం. రత్నవిశేషము.

ఆ. నలుపు నెఱ్ఱఁదనము మిళిత మై నెగడెడు,
డాలు గలిగినదియు నీలగంధి. రత్నపరీక్ష.
౧౨. ప.

నీలగ్రీవుఁడు. సం. వి. అ. పుం. నీలకంఠుఁడు, శివుఁడు.

నీలచర్మము. సం. వి. న్. పుం. ౧. నల్లతోలు; నల్లతొక్క. ౨. పరూషకము, ఖర్జూరము†.

నీలచ్ఛదము. సం. విణ. (అ. ఆ. అ.) నల్లని ఛదములు-ఆకులు-కలది. వి. అ. పుం. పేరీఁత, ఖర్జూరము†.

నీలజము. సం. వి. అ. న-నీలపర్వతమునందు పుట్టినది-వర్తలోహము, నల్లయుక్కు.

నీలఝింటి. సం. వి. ఈ. స్త్రీ. నల్లగోరంట†.

నీలతరువు. సం.వి.ఉ.పుం.కొబ్బరచెట్టు.(వాచ.)

నీలతాలము. సం. వి. అ. పుం. ౧. తమాలము, చీకటిమ్రాను†. ౨. హింతాలము, గిఱకతాడు†.

నీలదూర్వ. సం.వి.ఆ.స్త్రీ. ౧. నల్లగొలిమిడి†. ౨. నల్లగఱిక†.

నీలద్రుమము. సం. వి. అ. పుం. అసనము, నల్లవేఁగిస†.

నీలధ్వజము. సం. వి. అ. పుం. ౧. తమాలము, చీకటిచెట్టు. ౨. -నల్లనిజండావలె నుండునది-తాటిచెట్టు.

నీలనిర్యాసకము. సం. విణ. (అ. ఇకా. అ.) నల్లనిబంక కలది. వి. అ. పుం. ౧. నీలాసనము, నల్లవేఁగిస†. ౨. నల్లనిబంక.

నీలపంకము. సం. వి. అ. పుం. న. ౧. చీకటి. ౨. నల్లబురద.

నీలపటలము. సం. వి. అ. న. ౧. నేత్రరోగవిశేషము, కంటిలో బయలుదేఱునల్లనిపొర. ౨. నల్లనియింటికప్పు.

నీలపత్త్రము. సం. విణ. (అ. ఆ. అ.) నల్లని పత్త్రములు కలది. వి. అ. పుం. ౧. దానిమ్మ†. ౨. గుండ మనుతృణము†. ౩. అశ్మంతకము†. ౪. నీలాసనము, నల్లవేఁగిస†. ౫. నీలపద్మము, నల్లతామర†. న. ౧. ఇందీవరము, నల్లకలువ†. ౨. నల్లనిఆకు.

నీలపద్మము. సం. వి. అ. న. నల్లతామర†.

నీలపుచ్ఛము. సం. వి. అ. పుం. -నల్లనితోఁక కలది- డేగ.

నీలపునర్నవ. సం. వి. ఆ. స్త్రీ. నల్లగలిజేరు†.

నీలపుష్ప. సం. వి. ఆ. స్త్రీ. ౧. నీలాపరాజిత, నల్లవిష్ణుక్రాంత†. ౨. అతసి, అగిసె†.

నీలపుష్పము. సం.విణ. (అ.ఆ.అ.) నల్లనిపువ్వులు కలది. వి.అ.పుం. నీలభృంగరాజము, నల్లగుంటగలగర†. న. ౧. గ్రంథిపర్ణము, గండిపనము, మాచిపత్త్రి†. ౨. నల్లనిపువ్వు.

నీలపుష్పి. సం. వి. ఈ. స్త్రీ. నల్లదింటెన†.

నీలపుష్పిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. నీలి†. ౨. అతసి, అగిసె†. ౩. నల్లదింటెన†.

నీలపృష్ఠము. సం. వి. అ. పుం. రోహిత మను మత్స్యము, ఎఱ్ఱచేఁప.

నీలపోరము. సం. వి. అ. పుం. ఇక్షుభేదము, ఒకజాతి చెఱకు†.

నీలఫల. సం. వి. ఆ. స్త్రీ. జంబువు, నేరేడు†.

నీలబీజము. సం. విణ. (అ. ఆ. అ.) నల్లనివిత్తులు కలది. వి. అ. పుం. నీలాసనము, నల్లవేఁగిస†.

నీలభము. సం. విణ. (అ. ఆ. అ.) నల్లనికాంతి కలది. వి. అ. పుం. ౧. తుమ్మెద. ౨. మబ్బు.

నీలభృంగరాజము. సం. వి. అ. పుం. నల్లగుంటకలగఁగ†.

నీలమణి. సం. వి. ఇ. పుం. ౧. ఇంద్రనీలమణి. ౨. -నీలమణివంటివాఁడు- కృష్ణుఁడు. (వాచ.)

నీలమల్లిక. సం. వి. ఆ. స్త్రీ. మారేడు, బిల్వము†.

నీలమాషము. సం. వి. అ. పుం. రాజమాషము, బొబ్బర†.

నీలమీలికము. సం. వి. అ. పుం. -ముకుఁచుకొనినపుడు నల్లగా నుండునది- మిణుఁగుఱుఁబురువు.

నీలము. సం. విణ. (అ. ఆ. అ. ప్రాణివాచక మగునపుడు స్త్రీలింగమున ఈకారాంత మగును.) కృష్ణము, నల్లనిది. వి. అ. పుం. ౧. కృష్ణవర్ణము, నలుపు. ౨. నీలమణి, నీలపుఱాయి. ౩. వటము, మఱ్ఱి†. ౪. ఒకానొకకొండ. ౫. కుబేరునినవనిధులలో నొకటి. ౬. కళంకము, మచ్చ. ౭. నల్లనియెద్దు. ౮. పాండురవర్ణము కలముఖపుచ్ఛములును శ్వేతవర్ణము కలడెక్కలు కొమ్ములును కలఎఱ్ఱియెద్దు.

శ్లో. లోహితో యస్తు వర్ణేన ముఖే పుచ్ఛే చ
పాండురః, శ్వేతః ఖురవిషాణాభ్యాం స
వృషో నీల ఉచ్యతే. (కల్ప.)

న. ౧. కాచలవణము, గాజుప్పు. ౨. తాళీశపత్త్రిము, తాళిసపత్తిరి†. ౩. విషము. ౪. సౌవీరాంజనము. ౫. మైలుతుత్తము. ౬. నీలిమందు. ౭. చీకటి.

శ్లో. నిశాశ్శశాంకక్షతనీలరాజయః. ఋతుసంహారము. ౧. ౨.

నీలమృత్తిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. నల్లమన్ను. ౨. పుష్పకాసీసము, కొంచెము పసుపువన్నె కలఅన్నభేది.

నీలమేహము. సం. వి. అ. పుం. మేహరోగవిశేషము. (ఇది శుక్రమును నలుపువర్ణముగా చేసి స్రవింపఁజేయును.)

నీలలోహము. సం. వి. అ. న. వర్తలోహము.

నీలలోహిత. సం. వి. ఆ. స్త్రీ. ౧. భూమిజంబువు, నేలనేరేడు†. ౨. పార్వతి. (కల్ప.)

నీలలోహితము. సం. విణ. (అ. ఆ. అ.) నలుపును ఎఱుపును కలది. వి. అ. పుం. నలుపు కలసినయెఱుపు.

నీలలోహితుఁడు. సం. వి. అ. పుం. -కంఠమందు నలుపును కేశములందు ఎఱుపును కలవాఁడు- శివుఁడు.

నీలవర్షాభువు. సం. వి. ఊ. పుం. నల్లకప్ప. స్త్రీ. ౧. నీలపునర్నవ, నల్లగలిజేరు†. ౨. నల్లచాఁగ†.

నీలవల్లి. సం. వి. ఈ. స్త్రీ. వంద, బదనిక†.

నీలవసనుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) నల్లనివస్త్రము కలవాఁడు. వి. అ. పుం. ౧. బలరాముఁడు, నీలాంబరుఁడు. ౨. శని. ౩. నిర్ఋతి.

నీలపుష్పా. సం. వి. ఆ. స్త్రీ. అజాంత్రి, నల్లసముద్రపాల†. (గాడిదగడపర†. అని కొందఱు.)

నీలవృంతము. సం. వి. అ. న. -నల్లనితొడిమ కలది- తూలము, ప్రత్తి†.

నీలవృష. సం. వి. ఆ. స్త్రీ. వార్తాకీభేదము, పువ్వులును కాయలును ఆకులును నల్లగానుండు వంగచెట్టు.

నీలశీర్షము. సం. వి. అ. పుం. నల్లనిముఖము కల క్రోఁతి, కొండముచ్చు.

నీలసంధ్య. సం. వి. ఆ. స్త్రీ. కృష్ణాపరాజిత, విష్ణుక్రాంత†.

నీలసారము. సం. విణ. (అ. ఆ. అ.) నల్లనిచేవ కలది. వి. అ. పుం. ౧. తిందుకము, తుమికి†. ౨. నల్లమద్ది†. ౩. నల్లవేఁగిస†.

నీలసుగంధ. సం. వి. ఆ. స్త్రీ. గోకర్ణి, చాఁగ†.

నీలాంగము. సం. విణ. (అ. ఆ, ఈ. అ.) నల్లని శరీరము కలది; నల్లనిఅవయవములు కలది. వి. అ. పుం. సారసపక్షి.

నీలాంజన. సం. వి. ఆ. స్త్రీ. విద్యుత్తు, మెఱుపుఁదీఁగ.

నీలాంజనము. సం. వి. అ. న. సౌవీరాంజనము' ఒకవిధమైనకాటుక.

నీలాంజని. సం. వి. ఈ. స్త్రీ. కాలాంజనీక్షుపము†.

నీలాంజస. సం. వి. ఆ. స్త్రీ - నల్లమేఘమును అంటియుండునది- ౧. మెఱుపుఁదీఁగ. ౨. ఒకానొకనది. ౩. ఒకానొకఅప్సరస్త్రీ.

నీలాంబరము. సం. వి. అ. పుం. ౧. తాళిసపత్రి†. ౨. నల్లనిబట్ట.

నీలాంబరి. సం. వి. ఈ. స్త్రీ. ముప్పదిరెండునపుంసకరాగములలో నొకటి.

గీ. చెంచుమలహరి...నీలాంబరియు ననఁగ. గీ. పొసఁగు ముప్పదిరెండునపుంసకములు. హంస. ౫. ౧౨౪, ౧౨౫.

గీ. రీతిగౌళయు నీలాంబరియును ఘనము,దనరు హంవీర నాటయు నని నపుంస,కములు ముప్పదిరెండురాగములు మఱియు, దేవమలహారి సాహారి రేవగుప్తి. ప్రబంధ. ౯౪.

నీలాంబరుఁడు. సం= నీలవసనుఁడు.

నీలాక్షము. సం. విణ. (అ.ఈ.అ.) నల్లనికన్నులు కలది. వి. అ. పుం. బాతు.

నీలామ్ల. సం. వి. ఆ. స్త్రీ. నీలఝింటి, నల్లగోరంట†.

నీలాలి. వి. ద్విముఖదీపిక.

సీ. ద్విముఖదీపిక గడిదేఱు నీలాలి నా... ఆం. భా. ౨. ౧౩౫.

నీలాలువు. సం. వి. ఉ. పుం. నల్లనికంద, ఒకదినుసుదుంప†.

నీలాశ్మము. సం. వి. న్. పుం. ఇంద్రనీలమణి, నీలపుఱాయి.

నీలి¹. వి. మల్లవిద్యాసాధనవిశేషము.

సీ. మనును జెట్టి యనంగ మల్లాభిధానంబు తద్విద్యసామునఁ దనరు మండుఁ, దత్సాధనంబులై తగుఁ గంబము కోణశకటి కన లోడి సంగడము బాల. గీ. సంగడము నీలి గోతా మనంగఁ గొన్ని. ఆం. భా. ౨. ౨౦౪.

నీలి². వి. (సం. నీలం. ప్రా. నీలీ.) ౧. నీలవస్త్రము.

సీ... నీలవస్త్రం బగు నీలి యనఁగ. ఆం. భా. ౨. ౧౫౪.

౨. నలుపు, నీలిమ.

గీ...సకలజగద్భవనజాయమాన, నీలవర్ణ్ణయులను నొక్కనీలి మ్రింగె, ననుట నిజమై యశేష వర్ణాంతరములఁ, గప్పుకొని యొప్పుచిమ్మచీకటులు నెఱయు. శుక. ౧. ౧౭౪.

గీ. చీరి సేతితోఁ గాటుక చిక్క మెదిచి, నాఁటియ బ్రహ్మాండకుహరంబు తెఱపిఁ గదియ, వరుసతో ముద్దరువడి పైది కలయ, నీలిఁ గుడిపిన క్రియఁ జీకువాలు గదిసె. శు. సం. ౮. ౯౯. (నీలిఁగుడిపినక్రియన్=నైల్యమును వ్యాపింపఁజేసినరీతిని.)

౩. నల్లనూలు. (శ. ర.) ౪. ఇంద్రనీలము. (చూ. నీలితిన్న.)

విణ. ౧. నల్లనిది. (ఒకానొకచో దీని యిత్వమునకులోపము కన్పట్టుచున్నది.)

గీ. కొస దిగఁగ నీలిపుట్టంబు ముసుఁగువెట్టి, గాజు టెంగఁద్రోసి చప్పుడుగాక యుండ,వచ్చె నూర్వశి యర్జునావాసమునకు. హార. ౩. ౧౨౯. [illegible]చ. ౪. ౩౩.

సీ. నిండుఁగాటపునీలిదిండు గా దని కటిఁ బలు
చనినారచీరలు ధరించె. వా శ్రీ. ౨. ౧౧౮.

మ.తలచుట్టు న్జడచొల్లియంబులును నీల్దట్టీలు...
హరిశ్చ. ౨. ౭.

౨. (త. నీలి.) దుష్టురాలు, ధూర్తురాలు.

ఉ. అద్దమరేయిదాఁక పొల మారసి మారశిలీ
ముఖాహతి,న్నిద్దురఁ గాచి యున్నమగనిన్
జగనీలిపిసాళిజంత య,మ్ముద్దియ సేవచేయదు
...పాండు. ౩. ౪౧.

ఉ. ఏసడిసన్నమానిసివొ యేమి యెఱుంగవు
పాఱుపట్టితే, వేసర కెన్ని నేరిచితివే మటు
మాయలనీలికాన యొ,య్యూసినముత్తె మై మె
లఁగుముద్దుఁగుమారునిమీఁద పెట్టుగాఁ,జే
సితి వింతమచ్చరము చెల్లునఁటే మఱి యాఁ
డుదానికిన్. సారంగ. ౩. ౫౩.

సా: నీలినీళ్లకు పోయిన బావి లోఁతునకు పో
యినది. (గ్రా.)

జః: నీలిచీర, నీలితనము, నీలితిన్నె, నీలిదట్టి,
నీలిమందు, నీలిమబ్బు.

నీలి. సం. వి. ఈ. స్త్రీ. ౧. నీలిచెట్టు. ౨. నల్ల
గలిజేరు‡. ౩. నల్లగోరంట‡. ౪. నల్లయీఁగ.
౫. రోగభేదము, చర్మముమీఁద బయలుదేఱు
నల్లమచ్చ.

నీలిక. సం. వి. అ. స్త్రీ. ౧. నీలసిందువారము,
నల్లవావిలి‡. ౨. నీలిచెట్టు. ౩. నేత్రరోగభేదము, కంటిలో బయలుదేఱునల్లపొర. ౪. ముఖముమీఁదను దేహముమీఁదను బయలుదేఱునల్లమచ్చలు కలక్షుద్రరోగభేదము. ౫. జలమును చెఱుపుదోషవిశేషము. (భూమికి ఊషరము, వృక్షమునకు కోటరము, జలమునకు నీలికయును దోషములు.)

నీలిచీర. వి. (√నీలి².) నల్లనివస్త్రము; చోరసాధనవిశేషము.

ఉ. కత్తియు నీలిచీరయును గంకటి రజ్జువు సా
రసంబు...క. మొద లగుసాధనములు గొని
...చెన్న. ౩. ౨౯౪, ౨౯౫.

నీలితనము. వి. (√నీలి².) ౧. దుష్టత్వము.

గీ...నరపాలవరాళి దా నృసత్యభయశీలి గావున
జాలిఁ గొలుపు, నాలినీలితనాన కొనసఁగఁ
జాలి, సోలి సుతుమాలిమికి నాఁగయాలిఁ
జూచి. చం. రా. ౪. ౨౨.

౨. మాయయేడ్పు. (గ్రా.)

నీలితిన్నె. వి. (నీలి² + తిన్నె) ఇంద్రనీలవేదిక.

సీ. అచటెల్లఁ దమచాయ నంటి నట్లుగ నుండఁ
దిరుగులాడెడి నీలితిన్నెలనఁగ. యయా.
౨. ౧౨.

నీలిదట్టి. వి. (√నీలి².) నల్లనికాసెకోక; చోరసాధనవిశేషము.

క. బలపముఁ గన్నపుకత్తియుఁ, దలముళ్లును జో
క్కు నీలిదట్టి యినుముఁ జీ,మలకోలు గ్రద్ద
గోరును, ములుబంతియుఁ గత్తెరయును మొ
దలగువానిన్. పరమ. ౪. ౧౦౪.

నీలిని. సం. వి. ఈ. స్త్రీ. ౧. నీలి‡. ౨. శ్యామత్రిపుట, నల్లతెగడ‡.

నీలిమ(ము). సం. వి. న. పుం. నలుపు.

నీలిమందు. వి. (√నీలి².) నీలియాకుల నుండి తీసినరంజకద్రవ్యము.

(వ్యవ.) ఆబట్టలకు నీలిమందు పెట్టినారు.

నీలిమబ్బు. వి.(√నీలి².) వేఁటసాధనవిశేషము.

ద్వి. జిగురుకోలలు మేటిచిక్కము లురులు, తెగ
నీలిమబ్బులు ద్రిప్పుడుత్రాళ్లు,పిగిలిచెండ్లమ
రిన పెద్దయీఁటెలును.ద్వి.నల. ౩. ౨౩౪ పం.

నీలీరాగము. సం. వి. అ. పుం. ౧. నీలిమందురంగు. ౨. నీలిమందురంగువలె వీడనిసాయి
నాయకులయనురాగము, (చూ. కుసుంభరాగము.)

నీలుఁడు. సం. వి. అ. పుం. ఒకానొకవానరుఁడు, సుగ్రీవసేనాధిపతి.

నీలుగు(ల్గు)= ఈలుగు. అ. క్రి. ౧. చచ్చు.

గీ. అట్టు లొక్కొక్కపోటున నాలపోతు,
లన్నియును వాత ముక్కునఁ గన్నుఁగవల,
నెత్తురులు గాఱ నీలిగి నేలఁ బడిన, నెల్ల
వారలు వెఱఁగంది రుల్లములను. నీలా. ౩. ౫౬.

క. మన కేమికారణం బీపనులు విచారింపఁ
దగనిపనికిం జనినన్, మనుజుండు నొచ్చు
ము నొక్కవనచర మొకతఁగనిపని నెపంబున
నీల్గెన్. బా. పంచ. ౧. ౭౫.

సీ. సమయుట యీల్గుట... నీల్గుట...నా మీ
ఱుట మరణము...ఆం. భా. ౨. ౨౨౫.

౨. గాత్రవినామముచేయు,ఒడలువిఱుచుకొను; వెనుకకు ఒడలు విఱుచుకొను.

క. అనిలసుతుం డంతన మేల్కని నీల్గుడు నత
నివజ్రఘనకాయముఁ బొందినలతికాజాలము
లెల్లను ద్రెస్సె మృణాలబాలలతికల
పోలెన్. భార. ఆది. ౫. ౧౮౨.

సీ. లేచి నీల్గుచు బార సాఁచె నేనియుఁ జక్ర
వాళాచలేంద్ర మవ్వలికి వీఁగు. ఉ. రా.
౨. ౧౭౯.

ఉ. వెచ్చనియూర్పు నించుచును వేదనఁ బొం
దుచుఁ గన్నుమోడ్చుచున్, వెచ్చుచు నెజ్జ
పైఁ దనువు వెమ్మఁగ వేఁచుచు నీల్గి లేచు
చున్. కేయూర. ౩. ౩౪౩.

క. వడి నొడుగఱచి వలకేల్,నిడుచన గనయు
మునఁ బెనఁచి నీల్గి బలం బేర్పడ విల్లు వం
ప నోపక, యుడిగిరి నృపసుతులు గొంద
ఱొయ్యన లజ్జన్. భార. ఆది. ౮. ౧౮౫.

మ. నెటి నెల్లప్పుడు నిల్చి ప్రాణిచయమున్
నిర్మించి నిర్మించి వీపిటియు నీల్గుచు [illegible]

పులించుచు నఱుం డేసృష్టియు న్మాని ...
భాగ. ౭. ౮౧౩.

౩. ఒడలు నిగుడించు, ఒడలు సాఁచు.

గీ. అవయవంబులు గదలించి యావులించి,నిదురఁ
దెప్పిటి మేల్కాంచి నీల్గి మలఁగి,యొడలు
విఱుచుచుఁ గనుఁగవ లుసుముకొనుచు,ధాత
గూర్చుండె సృష్టిసంధాత యగుచు. భాగ.
౭. ౮౩౪.

వ...కట్టెదుటివాజిశాలలం గట్టినపొట్టేళ్ళకై
యాదిగొని నీల్గి కాలుద్రవ్వి...మనుచ. ౪.
౨౭.

౪. సాఁగు. ౫. గర్వించు.

చ. అతివరుచంబులు న్మొఱఁగుటారును వేసలి
యున్ ధరాధిపోన్నతియు నహీనభూతిక
లనంబు ఘనాభ్యుదయంబు నిప్పు డొందితి
మని మాటిమాటికిని నిక్కెడు నీల్గెడు విఱ్ఱ
వీఁగెడున్, క్షితి నటుగాన యొక్కొకరికి
న్నడుమంత్రపుఁగల్మి గల్గినన్. విజ. ౨.౧.
౩౪. (పై రెండర్థముల కిదియే యుదాహర
ణము.)

౬. దేహ ముబ్బించు, ఒడలు పెంచు.

క. బలితపుటురిగ్రామంబున,నిలుచుట యారజ్జు
త్రెవ్వ నీలిగి సుమతుల్, వెలువడి చని సు
ఖు లగుదురు...భార. శాం. ౬. ౨౩౨.

శా. అతం డమ్మెయి నాత్మతత్త్వవిదుఁడై యప్పాఁ
పచుట్టు ల్వీని,ర్ధూతిం బొందఁగ నీల్గి బిట్టు
నెగసెం దోయాఘుమధ్యంబునన్. హరి.
పూ. ౮. ౪౯.

సీ. జమిలిమద్దులతోడ సంరంభమునఁ దగిలించి
తాఁ దగులక లీల రంటి. గీ. వడుము గడచి
నీల్గుటయును బుడమిపగులఁ, బెల్లగిలి కూలెఁ
దరువులు...హరి. పూ. ౫. ౨౪౩.

నీలోత్పలము. సం. వి. అ. న. నల్లకలువ. (ఇది
[illegible]బాణములలో నొకటి.)

http://sanskritcentre.com/

ఇట్లే: నీలాబ్జము, నీలాంబుజము మొ.

నీలోత్పలము. సం.వి. అ. పుం. ఇంద్రనీలమణి, నీలపుఱాయి.

నీళ్లచివది. వి.(నీళ్లు + చివది.)అలంజరము, కాఁగు.

గీ. సెగడు నీరా డనంగను నీళ్లచివది, యన నలం
జరనామధేయమ్ము...ఆం. భా. ౨. ౨౪౫.

నీళ్లదొర=నీటియొకిమీఁడు.

(వరుణుఁడు.)

చ...నీళ్లదొర గాడుపు జక్కులఱేఁడు చిల్వ
స్వాములయొకిమీఁడు నాల్గుబుజముల్ గలవే
లుపు దమ్మిచూలియుఁ, గొలువఁగ వెండి
కొండపయిఁ గూర్చిఁ జెలంగుఁగడిఁదిదయ్య
మా. అచ్చ. రా. అర. ౧౨౬.

ఇట్లే: నీళ్లరాయఁడు, నీళ్లఱేఁడు.

ఆ. మేటినీరుచూలి మెయితాలుపులసామి, వల్లె
త్రాడుదాల్పు నీళ్లరాయఁడు...అనంగ నొ
ప్పు వరుణుఁ డీశ. ఆం. సం. దేవ. ౨౧.

సీ. వలఁగొని నీళ్లక్రేవల నుండు నీళ్లఱేఁ డరయ
బయల్వట్టి తిరుగు గాడ్పు. అచ్చ. రా. బాల.
౬౪.

నీళ్లవరుగు. వి.(√నీరు.)ఉష్ణ్య,లక్షణము. (శ.ర.)

నీళ్లా(ళులా)డు=నీరాడు.అ.క్రి.(నీళ్లు + ఆడు.)

౧. స్నానముచేయు.

సీ. అతఁడు సరస్వతి నవగాహనము సేయుచుం
డి యాచేరువ నొర్తు తడుపు,గట్టక నీళ్లాడఁ
గాఁ జూడఁ దనకుఁ గ్రమము నిర్గమించిన...
భార. శల్య. ౨. ౧౬౦.

క. కుడిచిన నీళ్లాడిన మఱి,కుడిలోపల నలుఁగు
పెట్టుకొన్న నభీష్టం, బడుగఁగ నవ్వీన దుర్గ
తిఁ,బడుదురు బాధలను నధికపాపాత్ములనా.
శివ. సా. ౨౯౨.

ఉ...యశోద వేడుకఁ, గోపసతీసమేతముగఁ
గోరి సమీపగయై తన[illegible]
లాడుటకునై చనియెం ద్వరమాణచిత్తయై.
హరి. పూ. ౫. ౧౩౯.

౨. ప్రసవించు.

సీ. తెలిసి చక్కన వచ్చి దేవకి నీళ్లాడె రమ్మ
ర మ్మని భోజరాజుతోడఁ,జెప్పిన...భాగ.
౧౦. పూ. ౧౪౯.

గీ...వేల్పుపెద్ద, పాలఁతి కంతటు నీళ్లాడుప్రొద్దు
లయ్యె. భాగ. ౯. ౫౦.

నీవరి=నివరి. (శ. ర.)

నీవరుఁడు. సం. వి. అ. పుం. ౧. పరివ్రాట్టు, సన్న్యాసి. ౨. వణిజుఁడు, బేహారి. ౩. వాస్తవ్యుఁడు, నివసించువాఁడు.

నీవాకము. సం. వి. అ. పుం. ౧. అర్ఘోత్కర్షమువలన కలుగుజనాదరము, వెల మిక్కిలి హెచ్చినదానియందు జనుల కుండుమక్కువ. ౨. ధాన్యాదులు నిలువచేయుట.

నీవారము. సం. వి. అ. పుం. సస్యవిశేషము, నివ్వరి.

నీవి. సం. వి. ఈ. స్త్రీ. ౧. ఉచ్ఛ్రయము, స్త్రీల పోఁకముడి. ౨. మూలధనము, సంచిమొదలు. ౩. పరిపణము, పందెపుసొమ్ము. ౪. బంధనాలయము, చెఱసాల.

నీవు=ఈవు. స. యుష్మదర్థకము. (చూ. నీ.) భార. ఆది. ౨. ౧౪౪.

నీవృతము. సం=నీవృత్తు.

నీవృత్తు. సం. వి. త్. పుం. ౧. దేశము, గ్రామసమూహము. ౨. గ్రామము.

నీవ్రము. సం=నీధ్రము.

నీశారము. సం. వి. అ. పుం. (మంచును గాలిని వారించుటకైన) కప్పుకదుప్పటి(గొంగడి మొ.); సర్వాంగప్రావరణము, ఒడలెల్లఁ గప్పుదుప్పటి; తెరకాండపటము.

నీహారము. సం. వి. అ. పుం. ౧. పేరినమంచు, గడ్డమంచు; మంచు. ౨. త్రయోవింశతిరగణాత్మక మగుదండకభేదము.

ను

ను^{1}=న్^{1}, ప్ర. (కొన్నియెడల దీనియుత్వమునకు లోపము కలుగును. చూ. ద్రుతము.) ౧. నాశబ్దమునకును తనశబ్దమునకును వచ్చు ప్రథమైకవచనము. (ఉదా: నేను, తాను.)

చ. ...సర్వమునను నేన నిల్తు సుఖవాసతన్ దగఁ జెంది నిల్చు స, ర్వము... భార, అశ్వ. ౩. ౩౪.

గీ. ఏను నీయింతియును గాని యెఱుఁగ రన్యులు... భార. ఆది. ౪. ౧౦౬.

మ. ఇది భోజాత్మజ కిచ్చినం గినుకతో నే మంచు నూహించునో, మది సాత్రాజితి దానికే నిపుడు ప్రేమం బంపినం దీని నెల్లిదముం జేసినజాడ దోఁచునొకో యీ తెమ్మిందు నే నన్కిఁ జెల్లదువో యేరికిఁ బంపఁగా ననుచు... పారి. ౧. ౫౪.

ఉ. శ్రీకమనీయహారమణిఁ జెన్నుగఁ దానును గౌస్తుభంబునం, దాకమలావధూటియు నుదారతఁ దోఁప... ఆము. ౧. ౧.

గీ. తాను దెగు నేని బాంధవదారపుత్ర, మిత్రులను సజ్జనంబు లేమిటికి విగత, చింతుఁడై గుహఁ జొచ్చి యశ్రాంతబుద్ధిఁ, దడవి కానంగ వలవదె తన్నుఁ దాన. భార. శాం. ౬. ౨౩౩.

౨. ద్వితీయైకవచనము. (పట్టి అను పదము ప్రయుక్తమగునపుడు హేత్వర్థమును దెలుపును. చూ. పట్టి^{3}.)

క. విషనిధికుక్షి నసంఖ్యము, నిషాదగణ ముండి ధారుణీప్రజకుఁ గడున్, విషమము జేయు దాని ని, మిషమున భక్షించి చనుము మిత్త్రవిఘాతీ. భార. ఆది.

గీ. సత్కవిశ్రేష్ఠుఁ దిక్కయజ్వను భజించి. కాశీ. ౧. ౧౯.

చ. ...ఈ, చలిమలకల్ల నుల్లసిలుచల్లఁదనంబును నూనకుండినన్. మనుచ. ౨. ౧౦.

౩. తద్ధర్మాద్యర్థక ప్రథమపురుషైకవచనము.

క. విను గార్హపత్య మను న, య్యనలము విహరింపఁబడి తదాహవనీయం, బనఁ వెలుఁగు నట్లు వెలుఁగును, జనకుఁడు దాఁ బుత్త్రుఁడై నిజద్యుతితోడన్. భార. ఆది. ౪. ౪౬.

మ. ...పాంచజన్య మొసఁగున్ గల్యాణసాకల్యమున్. ఆము. ౧. ౫.

౪. ఉత్తమపురుషైకవచనము.

ఉదా: వండుచున్నాను, వండఁగలను.

ఉ. ...వేంకటభర్తఁ గొల్చెదన్. ఆము. ౧. ౧.

౫. తుమర్థభావలక్షణాద్యర్థములయందు వచ్చును. (చూ. అ^{1}.)

ఉదా: వండనుబోయెను. వాఁడు వండ నతిథి వచ్చెను. చూడ వలయు, చూడఁగా వలయు.

ను^{2}=న్^{2}. అప. (కొన్నియెడల దీనియుత్వమునకు లోపము కలుగును. చూ. ద్రుతము.) ౧. ప్రథమాంతము లగునట్టి విశేషణములకు ప్రాయికముగా నగునంతాగమము. ఈయాగమము పరమగునపుడు ఉత్వమున కత్వ మగు. (చూ. అ^{1}.) ఇ ఈ ఐ లన్తై దీనికి 'ని' వచ్చును. (చూ. ఇ^{1}.)

ఉదా: నేను ధన్యుఁడను. నేను చిన్నదానను. నేను సుకృతిని. నేను స్త్రీని.

౨. కొన్ని ప్రత్యయములకును కొన్ని అవ్యయములకును అంతాగమముగా వచ్చునది.

ఉదా: రామునిచేతను. వనమందును. వలెను. పోలెను మొ. (౧, ౨ అర్థములలో దీని ఉత్వము వికల్పముగా లోపించును.)

౩. వృత్తియందు కొన్నియెడల ఆగమమై వచ్చునది. (ఇందలి ఉత్వము నిత్యముగా లోపించును.)

ఉదా : తళుకుంజెక్కులు, తెల్లందనము మొ.

౪. కల అనుబంధము పరమగునప్పుడును పను అనుబంధము పరమగునప్పుడును ధాతువునకు వచ్చు ఆగమము. (చూ. అ^{1}.)

ఉదా:- చేయఁగలఁడు. కొట్టఁబడెను.

నుంకు. వి. పస్తు, ఉపవాసము.

సీ. పస్తిల్లి నుంకు నిప్పస్తు నిట్రనఁగను నుపవాససంజ్ఞ యై యొప్పుచుండు. ఆం. భా. ౨. ౧౮౫.

నుంజే. వి. సాగటాలపలక.

సీ. పనిగిండి చిటికెనపావురాల్ సాగటాలు నుంజెలు గోరవంకపంజరంబు. ప్రబంధ. ౯.౨౩.

నుంపారు=నునుపారు. అ. క్రి. (√నుంపు) నున్ననగు, మృదువగు, మెత్తనగు.

ద్వి. నుంపారి సొంపారి కంపు నింపారి, పెంపారి చాల నొప్పెడిబిల్వపత్త్రి. బస. పు. ౩. ౬౯౬ పం. (చి. ని. ప్రాఁత ప్రతిపా. 'ఇంపారి నునుపారి' క్రొత్త ప్రతిపా.)

నుంపు=నునుపు. (క. నుప్పు. చూ. నుంపారు.)

జః నుంపారు.

నుక్కటు. వి. ౧. అసియాడుట, జవ్వాడుట. (చలనము అని శ. ర.)

ద్వి. చెక్కుల సన్నంపుఁజెమ రెక్క నడుము, నుక్కటు నొక్కింత నూఁగారు దోఁప, నలరు పయ్యెద జాఱ నలకలు చెదర...ద్వి. హరిశ్చ. ఉ. ౯౧౦ పం.

౨. బాధ.

ఉ. ఘోరతరాననస్ఫురితకోపులునై యమదూతలానరుం, జేరినఁ గాంచి మై వడకఁ జేష్టలు వైకృత మందఁ బల్లటిల్లు, నోరును గన్నులుం దెఱచు నుక్కటనై వెగ డగ్గలింపఁగన్. మార్క. ౨.౩౪.

నుగ్గడుచు=నుగ్గాడు. స. క్రి. (నుగు+అడచు.) నుగ్గుసట్లు కొట్టు, నలఁగఁగొట్టు.

సీ. ఎక్కుడు వల నైనయెడ లడ్డగించినచఱుల నుగ్గడుపుఁడు సక్కఁ బ్రాఁక, రానితిప్పలు చొరఁద్రవ్వఁ డీఱము లైనమ్రాఁకులఁ బొదలును మ్రగ్గఁ బొడుపుఁడు...హరి. ఉ. ౧. ౪౩.

నుగ్గాడు=నుగ్గడుచు, నుగ్గుచేయు, నుగ్గాడు. స. క్రి. (నుగ్గు+ఆడు.) ౧. గుండచేయు, పొడిచేయు.

మ. భటులన్ గీటడఁగించి ఘోటకములన్ భంజించి భద్రేభరాడ్ఘటలం జెక్కులు సేసి సైనికశతాంగశ్రేణి నుగ్గాడి...రా. వి. ౫. ౧౪.

౨. పాడుచేయు, ధ్వంసముచేయు.

సీ. వనలులాయము లిక్షువనము నుగ్గాడినపగిదిఁ గాల్వుర నేలపాలుచేసి. హ. సం. ౧౧. ౮౦౮.

మ. పెసరుంగాయకు మెత్తనన్నులకునై పేటాడుచున్ గొఱ్ఱెలన్, నుసలం జూచుచు దోసచేల్ చెఱుచుచున్ నుగ్గాడుచున్ సజ్జఁ గోయ సుమాళింపుచు... రా. వి. ౨. ౬౫.

౩. వధించు.

సీ. నుగ్గాడెఁ బరిమార్చె నులివెను దెగటార్చెఁ జదిపెఁ జంపెను పదమద మొనర్చె. గీ. అడఁచెఁ జెండె ననంగఁ బొందగు వధించె, ననుటకు సమాఖ్య లై... ఆం. భా. ౩. ౧౨౩.

మ. వరుసన్ యక్షపిశాచరాక్షసచమూవర్గంబు నుగ్గాడెదం, బోరి గంధర్వుల సంహరించెద ... భా. రా. అర. ౨. ౩౩౩.

౪. ఖండించు.

ద్వి. నీతల ల్నుగ్గాడి నిను సంహరించి, సీతఁ దోడ్కొనిపోవు సిద్ధ మీపలుకు. రం. రా. సుం. ౨౬౯ పా. ౮ పం.

అ. క్రి. నుగ్గగు. (చూ. నుగ్గాడు. అ. క్రి.)

నుగ్గించు. స. క్రి. తిట్టు, శపించు.

మ. తనసింగారపుఁజెక్కుటద్దములమీఁదం జాఱు కన్నీరు క్రేలినఖాగ్రంబులఁ బాఱమీఁటుచును దల్లి న్నాల్గ నుగ్గించి పో, మునకుం దైన్యము గొంత తెచ్చికొని డంబుల్ నూపి యవ్విప్రు నొయ్యన డాయం జని యిట్లు వల్కెను రహస్యాలాపరూపంబునన్. విప్ర. ౪. ౬౭.

నుగ్గు=నుర్గు. అ. క్రి. (క. నుగ్గు.) నలఁగు.

చ...మా, కఱచినకాట్లకన్ శిశువుకాయము తోలును నుగ్గ దేమియున్. నృసిం. ౪. ౪౩. (శ. ర. పా. 'స్రుగ్గదయ్యె'. ముద్రి పా.)

వి. ౧. చూర్ణము, పొడి. (ఇది 'అగు, ఆడు, చేయు, పాఱు' ధాతువులతో కలసియే తఱచుగా ప్రయోగములఁ గానవచ్చుచున్నది.)

ఉ. ఆయతపక్షతుండహతి నక్కులశైలము లెల్ల నుగ్గుగాఁ, జేయుమహాబలంబును బ్రసిద్ధియునుం గలవాఁడ నీపనిం, బాయక యొమ్మునం దవడఁబాముల మోవను వారికిం బనుల్, సేయను నేమికారణము సెప్పుము దీనిఁ బరోరుహాననా. భార. ఆది. ౨. ౪౪.

గీ. నురుము నుగ్గు పొడుము పొడి నురుము నున్ని, చూ రనంగను విలసిల్లుఁ జూర్ణ మభవ. ఆం. భా. ౨. ౨౨౦.

౨. ముక్క, ఖండము.

చ...తేరపై, నొగ నొగ దాఁకఁగాఁ బఱపి నుగ్గుగఁ గౌరవనూతు నేసి... భార. భీష్మ. ౨. ౩౩౧.

క. నగ్గువడి విరియఁబాఱిరి, బగ్గనఁ బొరివుచ్చు వీరభద్రునిధాటిన్, నుగ్గు లయి యవురుసవు రయి, గగ్గులకాడై వికావిక లయి యమర్త్యుల్. కాశీ. ౬. ౯౬.

సీ. తనపార్శ్వభాగసంఘర్షణంబున ద్వీపకోటులు నుగ్గులై నీటఁగలియ. దశా. ౧. ౧౯౭.

౩. సమూహము, గుంపు.

ఆ. ఉగ్రభానుసుతుఁడు నగ్రభాగంబున, బలిముఖాధిపతులు పన్ని నడువ, వెనుకఁ దాను గదలె వెన్నుబలం బయి, నూఱుకోట్లకపులనుగ్గులలమ. రామా. ౬. ౨౬౫.

(దీనియామ్రేడితరూపము నుగ్గునుగ్గు.)

చ. ఖురపదఘట్టనం ధరణి గ్రుంగ ఫణీంద్రుఁడు నుగ్గునుగ్గుగాఁ, బరువడి...మహే, శ్వరువృషభంబు సాక్షణమ వచ్చె...కు. సం. ౨. ౧౯౭.

బ. పిసుకలు (శ. ర. బ్రౌ.)

సా: ఉగ్గుతో నేర్చినగుణము నుగ్గులతోఁ గాని పోదు.

జ: నుగ్గడుచు, నుగ్గాడు, నుగ్గించు, నుగ్గుచేయు, నుగ్గులువాఱు.

నుగ్గు(లు)చే(సే)యు. స. క్రి. (నుగ్గు+చేయు.)

౧. ముక్కలుచేయు; పొడిచేయు.

గీ. యోధసారథియుగ్యసంయుతము గాఁగ, నూఱురథములు వ్రేల్మిడి నుగ్గుచేసె. భార. విరా. ౩. ౧౬౨.

సీ. దళనళంబముల దుర్ధరమహీధరకూటకోటి నుగులుసేయు కుంజరములు. వసు. ౨. ౧౫౨. భార. ద్రో. ౧. ౨౯౧.

౨. వధించు, చంపు.

చ...తేరికి సారథి గమ్ము నాకుఁ జొచ్చుఱపిడుగొట్టు ల ట్టడరి కూరులకొంత్తము నుగ్గుసేసెదన్. భార. విరా. ౫. ౯౩.

శా. ఈరీతిం జగదేకవల్లభుఁడు భూయిష్ఠప్రతాపంబునంజే, గ్రూరాదిత్యవిరోధివర్గముల నుగ్గుల్ సేయు...దశా. ౨. ౪౦౭.

నుగ్గులువాఱు. అ. క్రి. (నుగ్గులు+పాఱు.) పొడియగు.

ద్వి. కలయఁ బర్వెడుభవద్గరళకాలాగ్నిఁ, గులగిరు లైన నుగ్గులువాఱఁ గాలు. ద్వి. పారిజా. ౨. ౧౬౭౭. పం. ఇటు 'బూది యగు' నని [illegible]

నుచ్చిలి. వి. నురుఁగు, ఫేనము.

శా. నీర న్నుచ్చిలి గ్రమ్మ మై వడఁకఁ గన్నుల్తారకాబింబసం,చారవ్యాప్తిఁ ధఃకరింప హృదయస్థానంబు గంపింప...హర. ౨. ౭౩.

సీ. శ్లేష్మము ద్రేకించి సెలవి రంధ్రము వాయ మెరసి నుచ్చిళ్లు గ్రమ్మింపకుండ. శివరా. ౪. ౪౭.

నుచ్చు¹. స. క్రి. నుచ్చుపాఁతలు చుట్టు. (శ.ర.)

వి. గొఱ్ఱెలయొక్కయు మేఁకలయొక్కయు పెంటిక. (మేఁకపెండ్రుక అని వ్రా.)

వ...నెల్లికొయ్యలు ద్రచ్చి నుచ్చు లంటించిసంబెచ్చుపెరుఁగుచిచ్చు లాత్రంపులందవిలించి ...మనుచ. ౪. ౬౦.

ద్వి. పచ్చవంటకమును బడియించి మేఁకనుచ్చు కరీషంబు నొసల నంటించి. ద్వి. భా. ౧౦. (చి. ని.)

జ: నుచ్చుకోక, నుచ్చుప్రాఁత.

నుచ్చు². వి. ఫేనము, నురుఁగు.

(వ్యవ.) వాని నోటినుండి నుచ్చులు వచ్చుచున్నవి.

,, కుంకుడుకాయ నుచ్చు వచ్చుటలేదు.

నుచ్చుకోక=నుచ్చుప్రాఁత. వి. (నుచ్చు¹+కోక.) గొఱ్ఱెలయు మేఁకలయు చన్నులకు చుట్టెడుగుడ్డ.

ద్వి. ములుగత్తి నుచ్చుకోకలుఁ జాఁడుఁగోడుపు, మొలతిత్తి నిడి దొడ్డమొలకచ్చ గట్టి. బస. పు. ౩. ౧౧౧౪ పం.

నుచ్చుప్రాఁత=నుచ్చుకోక. వి. (నుచ్చు¹+ప్రాఁత) గొఱ్ఱెలయు మేఁకలయు చన్నులకు చుట్టెడు గుడ్డ.

సీ. ఒడిసెల పాలకావడి నుచ్చుప్రాఁతలగుది మూఁపుపై వ్రేలుగోర్వడంబు. వేం. పంచ. ౧. ౫౯౪.

నుజ్జు=నజ్జు. (శ. ర.) విశే. క్షతి నొందినది, చిక్కిలి నలఁగినది.

ఉ. అఁటినఁ గందునో యనక యంగము నిర్ణయవృత్తి మీఱఁ గౌఁగిఁటికిఁ దార్చి నుజ్జగునో కెంజిగురట్టిడి నాక మోవిఁ బల్గంటు లొనర్చి...వ్యాల్గంటి రమించె నాథుఁడు స్వకార్యపరుల్ మగవార లెంచఁగన్. ఉ. రా. ౮. ౪౮౮.

నుడి=నుడుగు, నొడుగు. వి. (క. నుడి.) మాట, పలుకు; వాక్యము.

చ...వింటి లేదె యింట గెలిచి రచ్చ గెల్వ మనువానుడి నానుడి నానుఁడీ చెవిన్. సారంగ. ౨. ౨౫౯.

సీ. గుడుసు కైదువు జోదు నుడివాన గురియక కడు విరాలపుటగ్గి యడఁగఁ గలదె. నీలా. ౧. ౧౦౩.

క...వల్లకీతతు లాకై, వ్రాసినగతి నెలుఁగడరన్, భూసతికడనుండి యొక్కనుడి వినఁబడియెన్. ఉ. రా. ౭. ౧౨౬.

జ: నుడికారము, నుడివిల్లు.

నుడికారము. వి. (క. నుడికాఱ- నుడి+కారము²- స్వార్థమున.) ౧. పలుకు, మాట; (మాట మొంద లగువానియందలి) చమత్కారము, సరసత.

సీ. నుడుగు నుడువు నుడి నుడికారము నొడువు నొడి నొడికారము నొడుగు నాఁగఁ బద ముప్పు...ఆం. భా. ౧. ౧౧౧.

ఉ. ఎట్టు పురాణము ల్పదియు నెన్నిదిఁ జెప్పితి వెట్టు వేదముల్, గట్టితి వేర్పఱించి నుడికారముసొం పెసలార భారతం, బెట్టు రచించితీవు ఋషి వెట్టయి తొక్కదినంబుమాత్రలోఁ, బొట్టకు లేక తిట్టెదవు పుణ్యగుణంబులరాశిఁ గాశికన్. కాశీ. ౮. ౧౯౨.

గీ. పాఁతఁ బరికింప సంస్కృతభాష యంత్రు,

http://telugutthesis.com

పలుకునుడికారమున నాంధ్రభాష యందు, శర్వ రేమన్న నంధ్రగా కేల కొఱఁత, నా కవిత్వంబు నిజము కర్ణాటభాష. భీమ. ౧. ౧౫.

౨. పలుకుబడి.

గీ. ఆపురాణంబు గనఁ దెనుఁ గయ్యె నేని, జెప్ప నేర్చినకవియుఁ బ్రసిద్ధుఁ డేని, దెనుఁగునుడికారమున మించు గనియె నేని, గుందనము కమ్మ వలచినచంద మగును. జై. భా. ౧. ౧౮.

విణ. సరసమైనది.

చ... ఆ,తనిమదికి న్భవద్బలవితానము చీమల చాలుఁబోలె నైకనఁబడు నీవు పల్కునుడికారపుమాటల కెల్ల నాతఁ డా,డును విరసంపుఁబల్కులు గడు న్నతి మోసము వచ్చునత్తఱిన్. శుక. ౩. ౩౯౦.

నుడివిల్లు. వి. (నుడి+విల్లు.) - మాటవరుసకు విల్లు, వింటితోఁ బోల్పఁబడునది - కనుబొమ.

సీ. నుదుట గ్రక్కడరిన నుడివిల్లు గదియించు సుడిసి ముత్తరఁగలు గడలుకొనఁగ. కు.సం. ౫. ౫౨౦. 'నుసువిల్లు' ముద్రి.

నుడుగు(వు)=నొడుగు. స.క్రి. (క. నుడిసు.) ౧. వచించు, చెప్పు.

క. నుడిగి రహస్యోక్తులు దా, నుడిగి దృగంచల నిబద్ధయువమణిమంజు,ర్యుడు రాణ్ముఖిగుణ వైఖరి, నుడధిపశేఖరునితోఁ బ్రవీణతఁబలికెన్. బహు. ౫. ౯౯.

గీ. వానిసౌశీల్యగతి నుడువంగ నౌనె, కవుల కైనను మానిపుంగవుల కైన. ఇందు. ౪. ౧౩.

ద్వి. చేరి నీ కొకమాటఁ జెప్ప వచ్చితిని, నోరుగా చెవ నన్ను నుడువుదు నీవు. ద్వి.పారిజ. ఉ. ౧౦౩౨ పం. నీలా.

౨. సంభాషించు, మాటలాడు.

చ... మూరొక్కన వావిలి దన్ను వఁజుళిం,బు నుడువ గోఁగు నై తరుణి పూచు నురద్రుమ మన్నిపూవులన్. పారి. ౪. ౧౦.

సీ. చెలి కానిధర్మంబుఁ జెలుపఁ గాంకత్తుఁ దేగతిఁ బూనె నని దైవగణము నుడువ. ఉ. రా. ౧. ౮౮.

౩. జపించు, జపముచేయు.

సీ. మదనాహితునినామమంత్రంబు నుడుగువాఁ డొడికంపుఁబాములఁ దొడుగువాఁడు. భల్లా. ౨. (శి. ర.)

౪. చెప్పు, బోధించు.

గీ. కూలిఁ గొనునొజ్జ కాఁబోలు కొదమచిలుక, తపసిబుడుతలగిమికి వేదంబు నుడువు. కువల. ౨. ౭౩.

౫. చదువు, పఠించు.

క. మేలుగ సాయంప్రాతః,కాలంబుల హోమ విధులఁ గావింపుచు నే,వేళన్ వేదము నుడువున,లోలాత్ముఁ డుండు బ్రహ్మలోకము నందున్. [illegible]వి. ౩. ౭౦.

వి.=నుడి. ౧. మాట, పలుకు.

క. ఉడుపతిముకుటుండు చెవుల నొసరని నుడుగుల్, నొడివిన... భీమ. ౨. ౧౫౪.

వ... ఒక్కొక్కకడం గడవరానితముచేడియల బెడంగునుడుగుల నడుగు లామడలు గా వచ్చి... వసు. ౪. ౨౩.

మధ్యాక్కర. నుడువులు వేయు నింకేల ఇప్పాటినోములు తొల్లి, కడఁగి నోఁచితిని గాకేమి యనుచును గండె డెందమున. భార. ఆది. ౪. ౧౦౨.

౨. లోకోక్తి, నానుడి.

క... కాముకస్య కుతో లజ్జా యనునుడువు [illegible] నిజ మయ్యెన్. రసిక. ౩. ౧౧౩.

జ: నుడుగుఱేఁడు, నుడుగులచెలి, నుడుగువాలు, నుడుపరి, నుడుపరితనము, నుడువులసనఁబోఁడి, నుడువులపడఁతుక, నుడువులఱేఁడు.

నుడుగుఱేఁడు=నుడువులఱేఁడు. వి. (√నుడుగు.) బృహస్పతి, గీర్పతి.

సీ. అరయ వేల్పులకెల్ల నయగారనం దగునుడుగుఱేనికిఁ గూర్తికొడుకుఁగుఱ్ఱ. యయా. ౩. ౩౧.

నుడుగులచెలి. వి. (√నుడుగు.) సరస్వతి.

సీ. జగముల మాఁటిపై జంగఁ జాచినదాఁగ నుడుగులచెలిమామయడుగుఁ జెమరు. యయా. ౨. ౪౪.

నుడుగువాలు. వి. (√నుడుగు.) -గీర్వాణుఁడు- దేవత.

సీ. నుడుగువాల్గమిమైల గడుగువారిమెఱుంగు లుడుగువాఱనిప్రేలిమడుఁగువాఁడ. ప్రబంధ. ౨౧౩.

నుడుపరి. విణ. (నుడువు+అరి౩.) మాటలమారి, వాచాలుఁడు. (చూ. నుడుపరితనము.)

నుడుపరితనము. వి. (నుడుపరి+తనము.) వాచాలత.

ద్వి. వడుగు చేసిన భక్తి వట్టిపాటుగునె, నుడుపరితనమునఁ గడవ నాడెదవు. బస. పు. ౧. ౪౫౪ పం. (శ. ర. పా. "నొడువరితనము" ముద్రి. పా.)

నుడువులసనఁబోఁడి. వి. (√నుడువు.) సరస్వతి, వాగ్దేవి.

సీ. నుడువులసనఁబోఁడి జడియకు మని వెన్ను సఱచుప్రాణేశు తిచ్చవడి చూచె. దశా. ౨. ౫౫.

నుడువులపడఁతుక. వి. (√నుడువు.) వాగ్దేవి, సరస్వతి.

క. పడియెడుతలలుం జేతులు, నడరించులకోరిగములు నన్నన్న నెటెన్, నుడువులపడఁతుక కైనన్, దడవ్రులనిడఁపనిక్కైనఁ దరమే యెన్నన్. అచ్చ. రా. యు. ౫౫౦.

నుడువులఱేఁడు=నుడుగుఱేఁడు.

గీ. వాని చెలువంబు నుడువులఱేనికైనఁ, బూనిదిటముగ వాక్రువ్వఁబోల దెందు. నీలా. ౨. ౭౨.

నుతము. సం. విణ. (అ.ఆ.అ.) నుతింపఁబడినది, పొగడఁబడినది.

నుతి. సం. వి. ఇ. స్త్రీ. స్తోత్రము, పొగడిక.

నుతి(యి)ంచు. సం. స. క్రి. పొగడు, కొనియాడు.

సీ. పరమేష్ఠియంచ యీగిరికోలంకులయంచపిండులోఁ దప్పినపిల్ల యొక్కొ. గీ. యని నుతించుచు...మార్క. ౧. ౯౩.

ద్వి. ఆ దంపతులు సొంపు లాత్మ రెట్టింప, మోదించి కరములు మోడ్చి నుతించి. ద్వి. పరమ. ౩. ౧౬౨ పా.

సీ. రతినైపుణము చూచి నుతియించువిధమున మణిమయకాంచికింకిణులు మొరయ. వరాహ. ౪. ౧౬౨.

నుతిక(కె). వి. ౧. తెగ, మొత్తము. (శ.ర.) ౨. దళము, దండు. (బ్రౌ.)

ద్వి. నూటేసిగుఱ్ఱాలనుతికెల రెండు, పాఁజులుగాఁ జేసి పదిలంబు చేసి. పల్నాటివీరచరిత్ర. ౬౦. (బ్రౌ.)

నుత్తము. సం=నున్నము.

నుత్యము. సం. విణ. (అ.ఆ.అ.) నుతింపఁదగినది.

నుదత్. సం. శత్రు. ౧. ప్రేరించుచున్న. ౨. తోలఁగించుచున్న.

[illegible] సం. విణ. (అ.ఆ.అ.) ౧. ప్రే

రించుచున్నది. ౨. తొలఁగించుచున్నది.

నుదము, సం. విణ. (అ. ఆ.అ.- సమాసాంతము సందే-ఉదా:-తమోనుదము మొ.) ౧. తొలఁగించునది, పోఁగొట్టునది. ౨. ప్రేరించునది.

నుదుటికన్ను. వి. (√నుదురు.) ఫాలాక్షము, శివునిలలాటనేత్రము.

ఆ. నుదుటికంటిమంట చద లంటి పర్వుచుఁ,గల
సితరతరంబ కప్పికొనఁగ.కు.సం.౧౦.౩౪౧.

నుదురు. వి. దే. నొసలు, ఫాలము.

ద్వి. రాఘవుబంటు శౌర్యం బింత చెడక, గదఁ
బుచ్చుకొని మహాకాయుని వ్రేసె, నుదురు
భగ్నము గాఁగ...రం.రా.యు. ౩౪౪పు.
౨[illegible] పం.

సీ. వదనంబుకొమరు భావనఁజేసి వేఱుగా ను
దుటిపెం పలకలఁ బొదువఁబడఁగ. భార.
విరా. ౧. ౨౭.

క. చదురునకు బ్రహ్మ వ్రాసిన,నుదుటిలిపులు దు
డువఁ గలవె నూల్కొను వెరపుల్.హరి.ఉ.
౯. ౨౯. (బ్రహ్మవ్రాసిననుదుటిలిపి=కర్మఫల
ము.)

చ. హరిదవధిక్షమారమణు లాతురగాళినుదుళ్ల
పట్టముల్, తరువులరాయసంబులవిధంబు
నఁ గన్గొని శ్వేతమానవేశ్వరునకుఁ దెచ్చి
యిచ్చిన సువస్తుపరంపరలెక్కఁ గూడునె,
స్వైరసులరీతిఁ దత్సవనవీతిఖురాంకము లుం
డు నుర్వరన్. వరాహ. ౧౨. ౬౦.

నుదుట వ్రాసినవ్రాఁత=కర్మఫలము.

(వ్యవ.)నుదుట వ్రాసినవ్రాఁత నూరేళ్లు చింతించినను తప్పదు.

నుదురంటు=నమస్కరించు.

ఉ. తప్పు లెఱుంగలేక దురితంబులు సేసితి నం
టి నీవు మా,యప్పవు గావు మంటి నిఁక
నన్యులకున్ నుదురంట నంటి... కాశీ. ౫.

జః నుదుటికన్ను.

నుద్యమానము. సం. విణ. (అ.ఆ.అ.) ౧. ప్రేరింపఁబడుచున్నది. ౨. తొలఁగింపఁబడుచున్నది.

నును. విణ. (త. నుణి- నునుపుశబ్దము కడవర్ణము లోపింపఁగా మిగిలినరూపము. వృత్తియందు హల్లు పరమగునపుడు దీనికడపటియచ్చు వికల్పముగ లోపించును.)

౧. నున్ననిది, స్నిగ్ధము.

ఉ...నీరజనాభుఁడు నిండుఁగౌఁగిటం, జేరిచి
బుజ్జగించి నునుఁజెక్కుల జాలుకొనంగ
జాఱుక,న్నీరు కరంబునం దుడిచి... పారి.
౧. ౧౩౮.

క. నునుగఱులు తళుకువ్రాసలు, మిను మిను కను
కన్నుదోయి మిహిరుండనపుం, దనువుం గల
దొక మీనము,తనయంబలిఁ దవుల నృపుఁ డు
దకము న్విడిచెన్. దశ. ౧. ౧౩౧.

ఉ...ఫుల్లకేసరమునందువసింపఁగ చెక్కునూలి
నున్, ప్రగ్గమునం దసారతమరందసరస్వర
విందగోష్ఠికిన్, వెగ్గలమాడుతేంట్లు మరు
వింటికిఁ బూని గుణద్వయత్వమున్. ఆము.
౫. ౧౨౨.

౨. మెత్తనిది, మృదులము.

చ...కెంపు మీఁ,జిననునుఁబట్టుఁజేలఁ గటి తీం
గులువాఱఁగఁ గట్టి...హర. ౩. [illegible].

వ... రంభాదిమదద్రంభోరువుల కలికినునుపోఁ
గపలుకులకలకలంబునఁ గొలకొలమనుకాంతు
కాగారంబు సొత్తెంచి. మనుచ. ౫. ౪౫.
హర. ౮. ౧౨.

౩. లేఁత.

సీ. నునుఁదీవె నురపొన్నఁ జెనఁగొన్నఁ గనుఁ
గొని ప్రాణేశుఁ గౌఁగిలింపఁగఁ దలంచు.
[illegible] ౩. ౧౪.

సీ. తనుఁ గొండె యని వచ్చు నునుజింకఁ గుచ ముగా రుడశిలాసరదూర్వ లిడి మరల్చె. వసు. ౬. ౧౬. (నునుజింక = బాలకురంగము.)

చ. నునుఁజిగురాకు మేయుతఱి నోరికెలంకులఁ జేటి గుట్టినన్. మనుచ. ౩. ౭౨.

౪. అల్పమైనది.

సీ. నునునవ్వు నవ్వ నోపనిమృదుస్వన లిటుల లై నట్టహాసముల్ సలుపు టెట్లు. వరాహ. ౧౧. ౯౬.

క. తలిరుల తుదఁ జినుకులు జల, జల వడి జాఱఁగఁ దడిసి మెలఁగుచలికరువలి సు,న్నొలపమున విరియుపరువపుఁ, దొలుమొగడలవలపు దెలుపు తోఁటలలోనన్. పారి. ౫. ౧౦౩.

౬. స్నిగ్ధము, గాటము.

ఉ. ఎక్కడనుండి వచ్చెఁ దరళేక్షణకున్ నును సిగ్గుదొంతరల్. విజ. వి. ౧. ౧౦౪.

౫. మనోహరమైనది, చక్కనిది.

ఉ. గోపికవ్రజంబు నునుఁగూఁతకుఁ దుమ్మెద పిండుమ్రోఁతకున్. దశకు. ౬. ౩౩.

గీ. అలకతిమిరంబు తనుఁ గప్పు నను భయమున, ముఖసుధాసూతి నునువెల్గుములికిఁ గూర్చి, సవదరించినసింగిణిచాయ నొసలి, వంక చూపునఁ దగఁ గటివంకబొమలు. పాండు. ౨. ౪౫.

చ... చంద్రురు నును సోఁగవెన్నెలలతోఁ దులదూఁగెడు తద్గుణంబులన్. సైవ. ౧. ౪౭.

నునుఁదల=నున్ననితల, వెండ్రుకలూడిపోయినతల.

సీ. తులసీదళాంకితతుచ్ఛశిఖాపుచ్ఛ మలవడ నునుఁదలనంటమొంద. భా. రా. అర. ౨. ౭౨.

నునుమీనుమనుమఁడు=వ్యాసుడు.

సీ. నునుమీనుమనుమనినుడిపంట వ్రాయుమేల్ దంటఁగన్నతుపానిబంటువాఁడె. ప్రబంధ. ౨౧౪. ప్రబంధ. ౪.

నును వాఁడి=మెత్తనిపదను.

సీ. బలితోఁపుగుబ్బలఁ బట్టి చూడనెకాని నును వాఁడిగోరున నొక్కరాదు. దశా. ౨. ౩౧౧.

నునుపరి. విణ. (నునుపు + అరి³.) నునుపు కలది. (శ. ర. బ్రౌ.)

నునుపారు=నుంపారు. (√నునుపు.) (చూ. నుంపారు.)

నునుపు(న్పు)=నుంపు. విణ. (క. నుణుపు, నుణ్పు. త. నునుణ్పు.) ౧. నున్ననిది, స్నిగ్ధమైనది.

చ. నును పగుపచ్చపట్టునఁ గనుంగొన నొప్పుగ దిండు గట్టి ... హరి. పూ. ౬. ౧౪౯.

చ. నునుపుగఁ జందనం బలఁది... ఒకకోమలి వచ్చి గిరీశుఁ గన్గొనన్. కు. సం. ౭. ౫౯.

ఉ. వాలికలంబుజాక్షములు వంకలు భ్రూలత లంద చెందముల్, చాలఁగ నున్పు లంద... పాంచాలునకైనఁ గాంతల నిజం బిది యిట్టిది నాఁగఁ జాలునే. కు. సం. ౭. ౧౬౯. ఆం. భా. ౨. ౨౫౨.

౨. మనోహరము.

క. నును పగునలి గానము విని, వనదేవత గరము మెచ్చి... కు. సం. ౪. ౪౫౨.

వి. ౧. నున్నన, స్నిగ్ధత్వము.

వ... నారికేళపూగావళీకోమలపలాశద్రోణికల నునుపుగలపొరలరౌరల శరధితరఁగలమీఁదనుం బోలె గిఱికొని ... మనుచ. ౩. ౨౭.

౨. సొగసు, మనోహరత.

క. యత్నమునఁ దెలియ నన్నియు, రత్నాకరుభాతి దుస్తరంబగు విద్యా, రత్నము గవితాతత్త్వము, నూత్నముగా నందుఁ గలుగు నును జాతిఁగితివే. ద్వా. ౪. ౧౭౫.

గీ. నునుపు దళుకొత్తఁ బలుకులు నుడువవేమి. నీలా. ౨. ౭౭.

చూ. నునుపరి, నునుపారు.

http://telugithesis.com

నునుపు. వి. కుమ్మరి కుండలపై వ్రాసెడిచిత్రవిశేషము.

గీ. తీర్చిపూదెలు కులుకులు త్రేటగట్లు,బొద్దుటీనలు నునుపులుమొదలు గాఁగఁ,బనులు నిర్మించుఁగుండలపైనతండు. హంస. ౫. ౧౩. (ప్రాఁత తాళపత్రప్రతుల పా. 'నునుపులు'. క్రొత్త ప్రతి, బ్రౌ. పా.)

నున్న= నున్నన. విణ. (త. నుణ్ణై. దీనికి కర్మధారయంబున నిగాగమము బహుళము.) ౧. నునుపైనది,స్నిగ్ధము; ఎచ్చుతగ్గులు లేనిది.

సీ. కురులు నున్నగఁ దువ్వి కొప్పుఁ బెట్టిననీటు గనుఁగొన్న మోహాంధకార మొదవు. ఉ. రా. ౪. ౧౯౩. దశా. ౪. ౫౮.

చ ... చెందిరకావికోఁటిలుం, దుమికిఫలంబు చందమున నున్ననియౌదలమీఁదిపచ్చిగం, దము ... హర. ౧. ౧౫. (వెండ్రుకలు లేనిది అని భావము.)

గీ. రాలి యున్నపువ్వుప్రకరము విదిర్చి,చెన్నుగా నున్న సేసినసెజ్జ యనఁగ, వేగుటయుఁ జుక్కలన్నియు విరిసి విశద,భాతిఁ జెలువొందెఁ జూడ నంబరతలంబు. భార.విరా. ౨. ౨౩౯.

౨. మృదువైనది,మెత్తనిది.

రగడ. పడఁతి వెనుకకొమ్మ చించెఁ బట్టుపట్టు నున్నచేల,మడఁతి పొగడ పొన్నతో సమానమా వగంగ నేల. వరాహా, ౩.౯౨.

గీ. కిఱ్ఱుఁజెప్పులు దొడి నున్నగఱ్ఱతడుపు,లెల మిటోఁ గట్టి ... హరి. పూ. ౫. ౨౫౨.

వ ... అమ్మదాంధగంధసింధురంబు ... తుండం బెత్తి నున్ననియప్పువ్వుదండ గ్రమ్మనఁ గ్రమ్మరించి విసరి ... హర. ౬. ౧౬.

౩. సన్నము.

సీ. కమలపుఁడము నున్నగాఁ జేసి యిరుసుగాఁ గావించి...నీగ. ౨. ౯౪.

౪. అల్పము. (చూ. నున్నగాలి.)

౫. చక్కనిది, మనోహరమైనది.

సీ. మలదాయఁడౌనున్నములపుఁగీల్పులు దిండిపెఱ రంపతిమకాలిపెండె సుమర. చంద్రా. ౨. ౩౬.

౬. సుఖకరమైనది.

ఉ. లాలితనీలనీలకచ ంగాలి యగుటంచు సువర్ణడోలికాం,దోళనకేళసంబులను నున్ననినిద్దుర సోలగింప నా,బాలికఁ బాడఁచుండుఁదుర పాటలగంధులు జోలపాటలన్. విప్ర. ౨. ౩౮.

వి. ౧. నున్ననిఊముక. (శ. ర.) ౨. నున్నఁదనము, స్నిగ్ధత.

సీ... తేట నున్నన నున్న తెలివి నునుపు.గీ.నిద్దమన స్నిగ్ధత కసంగు... సాం.ని.స్థా.౬౦.

జః నున్నఁదనము,నున్నగాలి,నున్నన.

నున్నఁదనము. వి. (√నున్న.) మెత్తన.

ఉ. నున్నఁదనంబుగా సలుఁగు నూఁజియుఁ జందన మట్లు రాచియుం,బన్నగఁ గ్రొత్తలైన కలపంబులు గూర్చియు ... భార. విరా. ౨. ౨౨౧.

నున్నగాలి. వి.(నున్న + గాలి.) మందమారుతము.

చ...నున్నగా,లికి నెలవైనపువ్వుఁబొదలే పొద లే పులకింప నేల మి,న్నక రయలనాగ నాగర ప్రియుఁ డమ్యుదువిశ్వనాథుఁ,డ్యాకుఁ జనవచ్చు వచ్చుమరునమ్ములు వమ్ములు చేసె దంతటన్. కావ్యా. ౨. ౬౩.

నున్నన=నున్న. విణ. నున్ననిది, స్నిగ్ధము.

గీ. నునుపు నున్నన నిద్దము నున్నని దన,స్నిగ్ధనామంబు తెలుఁగును జిగ్స్వరూప. ఆం. ౨౫౨.

మ. ఉడుమార్గం బఖిలంబు నున్ననయి శాణో
త్తేజనం బొంది పు, ల్కాడుగంబడ్డ నిశాతఖడ్గ
ము క్రియం గన్పట్టె నప్పట్టునన్. హర. ౨.
౨౫.

మ...ఉద్భటా, చలకూటోపలకోటి రూపు చెడ
నిచ్చల్ రాయఁగా నైన మొ,క్కలు భూ
కాంతకు నున్ననయ్యె...మనుచ. ౧. ౩౫.
ఉ. రా. ౫. ౨౮౮.

వి. నున్నఁదనము, స్నిగ్ధత.

సీ...తేట నున్నన నున్న తెలివి సనుపు. గీ.నిద్ద
మన స్నిగ్ధత కెసంగు...సాం.ని. స్థా.౬౦.

నున్నము. సం. విణ. (అ.ఆ. అ.) ౧. త్రోయఁ
బడినది, తోలఁగింపఁబడినది. ౨. ప్రేరింపఁబడి
నది, ప్రేరితము.

నుయ్యి(యి)= నూయి. వి. కూపము, బావి.(దీనికి
ప్రథమైకవచన మందే ప్రయోగము.)

ఆ. ఒకనిపాలములోన నొకఁడు ధర్మార్థంబు, కొ
లను బావి నుయ్యి గ్రొచ్చుచోట, నడిగి చే
యవలయు నొడయుండుఁ జేనికి హాని దేక
యున్న నాఁగఁ దగదు.విజ్ఞా. వ్యవ. ౧౫౧.

శా. అంతర్వాణికుశేశయద్యుమణిఁ బద్ధాతున్
మది న్నిల్పి దు,ర్దాంతానంతభవాంధకూప
తరణప్రౌఢిన్ దృఢస్థేముఁ బ్రా,టించు శ్రద్దలు
తద్ద నమ్మి నుయి దాఁటేవానికిన్ జింతయూ,
కంఠైనం గడ మేనియుం గడమ కాదా
యంచు నూహించుచున్. పాండు. ౮.
౨౩౫.

సా:- ముందట నుయ్యి వెనుక గొయ్యి. (ఎటు
చూచినను ఆపదయే అనిభావము.)

చ...అతఁ డప్పుడు ముందట నుయ్యి వెన్క
లోఁ,తగుగోయి యున్నలాగయినఁ దల్లడ
మందె వణంకు మేనితోన్. విక్ర. ౩.౮౧.

నురనుర. వి. నురుఁగుల ధ్వని కనుకరణము.

సీ. నురుఁగులు నురనుర పొరఁగి బోరున జాలి
గుడికొంపుఁ గిఱ్ఱన నడయసుతులు. ఉ.
హరిశ్చం. ౨. ౧౨౬.

నురుఁగు= నురువు. వి. (త. నురై. దీనిని చి. ని.
నిరనుస్వారముగా గ్రహించెను. నిర్ధారక ప్ర
యోగములు గానరావు. ఇంకను విచార్యము.)
ఫేనము.

సీ. కలకంఠిలోచనంబులు గండుమీలు కుసు
మగంధివిమలహాసము నురుంగు. రా.జ.వి.
౧. ౮౮. (శ.ర. పా. 'హాసములునురుఁగు,
లు'... అని ముద్రి.పా.)

సీ...పరఁగు ఫేనము నుర్వు నురుఁగనఁగ.ఆం.
భా. ౧. ౧౫౮.

సీ.కొడుకు రాఁగలఁ డంచుఁ గడుఁ బొంగువా
హినీవరుని యూర్ముల మించునురుఁ గనంగ.
ఉ. రా. ౮. ౧౬౦.

జః నురుఁగుకొను, నురుఁగుదబ్బ.

నురుఁగుకొను. అ. క్రి. (√నురుఁగు.) నురుఁగు
కట్టు.

వ...లాలావినిర్యాసంబులు పెలవుల నురుఁగు
కొన...కవిక. ౫. ౧౧౦.

నురుఁగుదబ్బ. వి. (√నురుఁగు.) కడుపులో కు
డిప్రక్క నుండు మాంసఖండవిశేషము, కారి
జము, కాలఖండము. (శ. ర.)

నురువు(ర్వు)=నురుఁగు. వి. సముద్రాదులఫేన
ము, డిండీరము.

క. నురువున నొనరించినపంజరంబులో నున్న
పుఱుఁగుచాడ్పున మేనం, బురువవర జీవ
ముండుట, పరికింపక యేమఱంగఁ బాడియె
నీకున్. భార. శాం. ౬. ౨౨౩.

ఆ. పెక్కు లయ్యు నీటిభీషికల్ నురువులు,
విరియునట్టు లిందు విరియుఁ జాలె. భార.

ఆది. ౭. ౪౩.

శ్లో. బిభీషికా వై గంధర్వా నాస్త్రేష్వప్రయుజ్యతే, అస్త్రేషు ప్రయుక్తేషు ఫేనవత్ప్రవిలీయతే. సం. భార. ఆది. ౧౯౬. ౨౩.

౨. పశ్వాదులనోటినుండి వెడలు ఫేనము.

వ... మొదవులనోరినురువులుం బెన్యాఖరేణం బులును... హరి. పూ. ౫. ౧౪౨.

౩. కొన్ని ఫలములనుండి వచ్చు ఫేనసదృశ మగు ద్రవము.

గీ... కుంకుడుపండ్లనురు వనంగ, బలపబనిపాండురాంబుదపంక్తు లమరె. ఆము. ౪. ౧౫౭.

క. అనురువుఁ జూచి కృష్ణుం, డానఁగ రానట్టి కినుక నత్తిద్వయి కెంపునన మడఁచఁజలిపోపలి, కేనపమున వచ్చెనిట్టియెంగిలి దలఁపన్. చిత్రభా. ౫. ౧౯. కేయూర. ౪. ౨౫.

సీ. కొమరొందు తెలినురువ్వ లుమియుకళ్లెలు గాఁగ నెఱయసల్ జీరాడునెఱులు గాఁగ. అచ్చ. రా. కిష్కిం. ౬౬.

నుర్గాడు=నుగ్గాడు. అ. క్రి. (నుగ్గ+ఆడు.) నుగ్గగు.

శా. భర్గుం డంతకవాహినుల్ శరహతిన్ భంజించున ట్లెమ్మెయిన్, దర్గంగా రథపత్రముల్ విఱుగ వేదండాంకురానీకముల్, నుర్గాడన్ భటకోరకంబు లడరన్ నూత్నాశ్వపుష్పౌఘముల్, మర్గింతున్ బరసైన్యపద్మవనముం మద్బాణవర్షంబునన్. కు. సం. ౧౧. ౬౦౪.

స. క్రి. నుగ్గుచేయు. (చూ. నుగ్గాడు.)

నుర్గు(ఱుగు)=నుగ్గు. (క. నుర్గు. త. నుఱుంగు.) (చూర్ణము, పొడి.)

క. నుర్గై విశ్వేశ్వరుదోర్దర్గళహతిఁ జన్నరిపుల నగు వినుతింపన్, స్వర్ణ[illegible] నిర్గళదంబువులచేత నిగ్గలు లగుటన్. కావ్యా. ౩. ౩౯.

రూ: నుగ్గాడు.

నుఱిచియాడు=నుఱుచు. స. క్రి. (√నుఱుచు.) సంహరించు.

సీ. ఆమేటి తనదుసైన్యమును బద్మవ్యూహభంగిఁ జూపట్టంగఁ బన్ని హేతిక, గప్రహారప్రవర్తనలచేఁ బీకాడువఁలుచుచుఁ గడుఁ జొచ్చి నుఱిచి నిగ్గాడు, మీరకుంజరు [illegible]గద్విసుతవిక్రము... రాఘవ. ౪. ౧౪౨.

నుఱిపిడి=నూఱిపిడి, నూర్పు, నూర్పిడి, నూఱుపుడు. వి. (√నూఱుపు.) ధాన్యము మొ. వానిని కాళ్లు మొదలగువానితోఁ ద్రొక్కి నలుపుట.

వ... నుఱిపిడిగిం జొచ్చిన ప్రబలహాలికునిలీల నేలం బెట్టి కాలం జమరి చంపి పొంపిరివోవు పుడఁటిమిం జేర్చి యార్చిన... భార. ద్రో. ౩. ౨౬౫.

నుఱుచు=నూఱుపు, నూఱుచు. స. క్రి. (త. నూఱు, నెరుక్కు.) ౧. (ధాన్యాదికమును కాళ్లు మొ. వానితో) త్రొక్కి నలుపు, నలఁగఁగొట్టు.

గీ. తాఁచి యొక్కనిఁ జేరితో వైచి యొకని, గ్రుద్ది యొక్కని పోఁటేతఁ గ్రుమ్మి యొకని, నుఱిచి యొక్కని మెడ నొక్కి విఱిచి యొకని, నాత్మఁ ణంబునఁ దెగటార్చె నాఱుగురను. రామా. ౬. ౨౧౨.

గీ... లోభి యైనసుకల, సుకృతవిక్రయము నుఱిచె దయాను మధిప. మార్క. ౨. ౧౦౦.

(తారకాసురుఁడు.) సీ. గరుడోరగామరతనుజుల నందఱఁ జేకొని తనవిలాసినులఁ జేసె. ఆ. వేదవిహితవృత్తి విప్రుల నుఱిచె ... కు. సం. ౪. ౩౬౨.

౨. నశింపఁజేయు.

సీ. కరిసింహశార్దూలశరభాదిమృగముల నుగ్గు
నూచంబుగా నుఱుచునవియు. కళా. ౬. ౮.

సీ. పఱప కే లున్నవి పరభృతశ్రేణులు శ్రుతు
లలోఁ దమపల్కునూదు లెల్ల, నుఱుప కే
లున్నవి నెఱియ ధైర్యంబును గందంపుమల
కోడెగాడ్పుగములు. ప్రభా. ౫. ౧౪౮.

జ: నుఱిచియాడు, నుఱిపిడి, నుఱుపు.

నుఱుపు=నుఱుచు. (√నుఱుచు.) ౧. (ధాన్యాదికమును కాళ్లు మొ. వానితోఁ ద్రొక్కి) నలుపు, నలఁగఁజేయు.

గీ. నుఱిపి తూర్పెత్తి కడలకు బిఱుసు దిగిచి,
గండ్రలుగఁ జేసి రాశి పొంకముగ నిలిపి.
శివధ. ౫. ౯.

౨. ధ్వంసముచేయు.

సీ. శస్త్రభూషణసముచ్చయములు నుఱుపంగఁ
గడలొత్తువలుఁద క్రేంకారములును. హరి. ఉ.
౪. ౨౦౯.

వ...గజంబులఁ బఱిపియు గాత్రంబు నుఱిపి
యు ... భాగ. ౬. ౩౪౦.

౩. ఖండించు, నఱకు.

లయవిభాతి. తఱిమి వెస రక్కసుల వెఱచఱ
వఁ బట్టుకొని, పఱిపఱిగ వ్రేతలలు నుఱిపి యు
వలీలన్. భా. రా. యు. ౧౪౩౪.

౪. చంపు, వధించు.

సీ. నీళ్లుల కేటిలోనికి డిగ్గఁగాఁ బెద్దతఱిపి పె
య్యలఁ బట్టి నుఱిపె నేఁడు. హరి. పూ. ౬. ౯.

నుఱుమాడు=నఱుమాడు. స. క్రి. (నుఱుము+ఆడు.) ౧. పొడిచేయు; త్రవ్వు.

ఉ. కొన్నిటి నప్పళించుకొని కోలెముకల్ ను
ఱుమాడు నిట్టు ల,య్యన్నిటి నయ్యులూకము
రయం బెసఁగన్ వధియించె భూవరా.
భార. సౌ. ౧. ౧౮.

సీ. దేవపూజావితర్దికలకై లంఘించి గొరిజల
నుఱుమాడఁ గొంతవడవు. పరాహ. ౧౧.
౪౬. (ధ్వంసముచేయు అని భావము.)

౨. సంహరించు, చంపు.

ఉ. వారనియల్కతోఁ గినిసి వారిజనాభుఁడు
వారిసైన్యముల్, మారిమసంగినట్లు నుఱు
మాడినఁ బీనుఁగుఁబెంటలై వెసం,దేరులు
వ్రాలె నశ్వములు ద్రెళ్లె... భాగ. ౧౦ ఉ.
౫౧౯.

సీ. చక్కాడె నుఱుమాడెఁ జాఁగలాడెను
...గీ. అడఁచెఁ జెండె ననంగఁ బొందగు వ
ధించె, ననుటకు సమాఖ్యలై ... ఆం. భా.
౩. ౧౨౩.

౩. ఖండించు, ముక్కలుచేయు.

సీ. వెస అంపమున నిద్దవసిగఁ గొన్నటి నిను
ముంతలుగా నుఱుమాడి యాడి. భార. విరా.
౫. ౩౫.

చ...న,న్ననుపుఁడు వానిఁ బట్టి నుఱుమాడెద
నొద్దికఁ జెల్లఁజేసెదన్. కుపల. ౨. ౮౧.

చ...కొ,మ్మలు నుఱుమాడి కుంజము లమందగ
తిన్ వెసఁ ద్రెంచి పాదపం,బుల వెస వ్రేళ్ల
తోఁ బెఱికి ... భా. రా. సుం. ౩౩౩.

నుఱుము=నఱుము. స. క్రి. ౧. పొడిచేయు.

మ. కడికండంబులు చేసెదన్ నుఱిమెదన్ ఖం
డించెదన్ మించెదన్. వీర. ౪. ౬౫.

౨. బాధించు.

కళిక. పఱిమి తఱిమి చఱిమి నుఱుముఁనక్ర గ
ల్చినవితకరికి. అప్ప. ౪. ౩౨౪.

౩. చంపు.

సీ. దక్షుఁడు దూషింపఁ దత్క్షణంబునఁ గొట్టి
నుఱుముటు దలఁచిన వెఱపు రాదొ. పార్వ.
౪. ౧౦౯.

ని. పొడినలి.

చ...తన్నికటద్రుమవల్లు లెల్ల జర్జరితము లయ్యె నిష్ఠురవిశాలశిలల్ నుఱు మయ్యె నయ్యెడన్. భార. ఆది. ౬. ౨౯౭.

గీ. నుఱుము నుగ్గు పొడుము పొడి సురుము సున్నిచూ రనంగను విలసిల్లుఁ జూర్ణ మభవ. ఆం. భా. ౨. ౨౨౦.

క. అతిముఱి నంగము లెల్లను, నుఱుముగ నిట్లడరునర్జునునియమ్ములకున్, వెఱచఱచి సూతపుత్త్రుఁడు, పఱచె...భార. విరా. ౫. ౧౦౮. అచ్చ. రా. యు. ౧౩౧.

జ: నుఱుమాడు, నుఱుముచేయు.

నుఱుముచే(సే)యు—నఱుముచేయు. స. క్రి. (నుఱుము + చేయు.) ౧. సంహరించు, చంపు.

సీ...నుఱుముచేసె. గీ. నడఁచెఁ జెండె ననంగఁ బొందగు వధించె ననుటకు సమాఖ్యలై... ఆం. భా. ౩. ౧౨౩.

ఉ. వాతసుతుండు ముట్టికొని వారి బడల్పడ వ్రేసి యందఱం, జేతులతీఁట వో నుఱుము సేసె విశృంఖలవిక్రమంబునన్. భార. విరా. ౩. ౨౮.

గీ. మఱియుఁ జే రగుతులుగల నుఱుము సేసి. నీలా. ౧. ౩.

౨. పొడిచేయు, పిండిచేయు.

క. మును గైదువులం బొరిగొని, చని జోళ్లను నుఱుము సేసి సర్వాంగములం, గొని వ్రచ్చ రాముశరము ... భా. రా. అర. ౧. ౨౦౩.

సీ. ఉర్వీధరంబు లొండొంటితోఁ దాఁకించి నుఱుము సేతు నమామనో వసంత. చెన్న. ౫. ౧౮౦.

నులక(లుక—). వి. (√నులుచు-క. నులికె.) త్వక్సూత్రము, నారతో పేనినదారము.

సీ...చెలఁగుఁ ద్వక్సూత్రంబు నులక యనఁగ. ఆం. భా. ౨. ౨౯౫.

ద్వి. ప్రకటింప వేయునులకత్రాళ్లు గూడి, యొకమ్రాకు సరె సభ్యుఁ డొకఁ డైన వలదె. పండితా. వాద. ౧౪౬ పు.

సీ. పరఁగ నుల్కలు నూఁగు బండిమో కిలఁ గాదు ... నీతి. ౭౦.

ఉ...భద్రగజేంద్రము నుల్కత్రాళ్లచే, నోముని నాథ కట్టువడి యుండును... భోజరా. ౪. ౨౦౩.

జ: నులకమంచము.

నులక(లుక—)మంచము. వి. (√నులక. క. నులిమంచ.) నులకతో నేసిన మంచము.

ఆ. మలిన మైన నేఁత పలుచ నైనను నల్లు, లున్న నుల్కమంచ మొప్ప దగ్రు. గ. పు. ౪. ౨౧౫.

నులకశయ్య. మి. వి. నులకమంచము.

మ. అహావ బ్రహ్మము వారయే నులకశయ్యం బ్రాక్షి నిద్రించుగో. శివరా. ౩. ౯.

నులి. వి. (√నులియు-క. నులి.) చిక్కు, మెలిక.

గీ. నెరులు గలయునీలంపుటురులసిరుల, నరులు గొనఁ జాలి నరులను మరులు గొలిపి, యిరులు గెలిచిన తుమ్మెదగములఁ దెగడు, కురుల నులి దీర్చి విరులిడి కొప్పు వెట్టె. భాగ. ౧౦. ఉ. ౨౪౨.

సీ. కౌస్తుభోజ్జ్వలపదకంబునఁ బెనఁగొన్న హారమునులి చక్కఁజేసి. పారి. పూ. ౫. ౯.

శా. తారాప్రోష్ఠులఁ గాలనాథుఁడు వియద్వారాశి వేఁటాడి ప్రాగ్స్నారంభం బనుబుట్టఁ బెట్టి నులి వాయం గుంజి యీఁ దాఱఁ జె, న్నారఁగ వైచినజాలమో యనఁగ శోభాశించనత్వంబునన్, దారానాయకమండలం బమరు నస్తగ్రావకూటంబునన్. కాశీ. ౪. ౧౬. ప్రభా. ౨. ౯౨.

విణ—నులి². ౧. అల్పము, చిన్నది.

సీ. బలుగోడలఁ బొసంగు నులిపచ్చపగడంపుబా
రుదూలంబులవార మాను, ఫలుదిండితాకం
బనఁలగరిమంబు ... ఉ. రా. ౬. ౧౨౮.

౨. మెలి పడినది, మెలికలు కలది.

ద్వి. పులిగోరు నేవళంబులు నంద మైన, నులి
కడియంబులు నూపురంబులును. నవ. ౪.
౧౭౬ పొ. ౩౨ పం.

నులించు= నలుచు, నలుపు. స. క్రి. (√నులియు. శ. ర. చి. ని.) నులియఁజేయు, నలుపు.

ఉ. తానును దైత్యులావునరుఁ దద్దయు నొచ్చు
చుఁ జేర్చి దేవకీనూనుఁడు కొమ్ము లూఁది
మెడ స్రుక్కఁగ నెత్తి నులించి త్రిప్పి వే,వే
నెఱఁ దప్పఁ ద్రోచుటయు...హరి. పూ.
౭. ౫౦.

నులికొ(గొ)మ్ము(ల)మెకము. వి. (√నులి.) ఇఱ్ఱి, మగజింక.

సీ. నులికొమ్ముమెక మన వెలయుఁ గృష్ణమృ
గంబు... సాం. ని. తిర్య. ౮౪.

క. నులిగొమ్ములమెక మిఱ్ఱిన నిలమృగమున కొ
ప్పుఁ బేళ్లు...ఆం. సం. తిర్య. ౬.

నులిగాయ. వి. (నులి+కాయ.) దృష్టిదోషము గాలిసోఁకు మొదలగునవి కలుగకుండుటకు చంటిపిల్లలకును పురుటాండ్రకును గట్టెడికాయ, దిష్టిపూస.

గీ. త్రాటు నులిగాయఁ గూర్చి పాదములఁ గట్టు,
నుప్పు వేఁపాకు పైఁ జల్లు నిప్పు లతివ, ద్రిప్పి
యిడు దృష్టిదోషంబు దీఱ వీథిఁ, బ్రేమ మీ
ఱంగ బిడ్డలఁ బెంచునపుడు. కాశీ. ౪. ౧౧.

ద్వి. పసిఁడి జేకుర్బెత్తుపగిది వీడెమునఁ, బొసఁగి
నిగ్గులు దేఱుపుక్కిటితోడ, నులిగాయ లెడ
ను గాసుఁగ గింజమోవి, నులిచినపేరు చన్ను
లనుమీఁద బెళఁక. అ. మ. క. ౧. ౨౬ పొ.
౨౦ పం.

నులిగొను. అ. క్రి. (నులి+కొను.) ౧. చిక్కుపడు, మెలికపడు.

సీ. నులిగొన్న చెలఁదిపుర్వ్యులనూలివఱ్ఱు నా నమ
రెడుముడుతకన్బొమలవలన. గీ. భావజుఁడు
వెల్లిపోయినపాడుమేడ, పగిదిఁ గాన్పించు మ
దుసలిపడఁతి యొకతె. కళా. ౩. ౭౩.

సీ. దట్టమై నులిగొన్న యట్టిపందిరి బ్రాఁకుతీఁగ లిం
దెవ్వరో త్రెంచినారు. శుక. ౧. ౨౭౮.

౨. వలయితమగు, చుట్టుకొనఁబడినదగు.

క. పెనగొనె గిఱికొనియెను...నులిగొనె నన
నాఖ్య లగును వలయితమయ్యె ననుట
కును...ఆం. శే. ౬౮.

నులిగొల్పు. స. క్రి. (√నులిగొను.) మెలివెట్టు.

ద్వి. ముదురుజుంజుఱుమీసముల నులిగొల్పి. ద్వి.
హరిశ్చ. పూ. ౨౦౬౨ పం.

సీ. నులిగొల్పి పావడఁ దలజుట్టె నొకయింతి
నెమ్మేనితడి యొత్తె నొకతె. చంద్రా.
౬. ౭.

నులిజెముడు. వి. (√నులి.) వృక్షవిశేషము, చిన్నజెముడు.

సీ...నల్లేరు నులిజెము డాకుజెముడు. హంస. ౪.
౧౦.

నులితడ. వి. మహాబల.

గీ...గూబతడ నులితడ, యన మహాబల దనరు
వృషాధిరూఢ. ఆం. భా. ౨. ౫౬.

నులిపచ్చి. విశే. (√నులి.) కొంచెముతడిసినది.

ద్వి. పసుపడ నులిపచ్చిపయ్యెదకొంగు, పొంనల
నానినకుచముల నొప్పుడాని. ద్వి. పరమ.
౪. ౨౫౨ పొ.

నులిప(వ)డు. అ. క్రి. (√నులి.) ౧. దోఁపుడువడు.

ఆ. దోఁపువోయె ననుట దోఁచు నులిపడె న,
నంగ...ఆం. భా. ౩. ౧౧౬.

౨. మెలివడు.

రగడ. మగుచ సఱుచ బుల దిగిచి చూచుట మానుమా కళికడిరియె దండలు. పారి. ౪. ౧౬.
గీ. సాలపున్నెదస్పులఁ గానులు నులివడంగ,...జత్తురు వెజాతికొమిరె లెపుడు. ప్రబంధ. ౧౫. కళా. ౫. ౧౭౦.

నులిపురుగు. వి. (నులి+పురుగు.) కడుపులో పుట్టుచిన్నపురుగు. (బ్రౌ.)
(వ్యవ.) వాయువిడంగముఁ లరసము త్రాగినచో కడుపులోని నులిపురుగులు పోవును.

నులిబిల్ల. వి. (√నులి.) చిన్న దయినయొకజాతి నీటిపురుగు, జలచరవిశేషము.
సీ. నులిబిల్ల యొఱబిల్లపురుగు గోఁదురుకప్ప... రెండ్రకాయ జలగ. హంస. ౪. ౧౭౬. ('నులిగుల్ల' ప్రాఁత ప్రతిపా.)

నులియచెంకె. వి. వృక్షవిశేషము.
సీ... తలపిడు చబ్బెంద నులియచంకె. హంస. ౪. ౧౦. (ప్రాఁత ప్రతిపా.)

నులియు= నలియు. అ. క్రి. ౧. పొడియగు.
వ... మిడియుప్రేగులను నలియుకన్నులును నులియు వెన్నులును జడియుచెక్కులును ... చంద్రా. ౬. ౯౩.
౨. (అలయికె మొ. వానిచే) చలించు, అల్లలాడు; వడఁకు.
క. అంగంబులు నులియంగను,నుంగే సుగె యుటంచు నొకనిమిషము నోరం గాయ వేయ కేడ్చుచు, నంగీకృతబాల్యచేష్ట నతఁడట్లుండఁ. పరమ. ౧. ౧౨౫.
చ. కులుకు తెసంగ నబ్బురపుగుబ్బలు గుబ్బతిలంగ మేనిచాయలు చిలుకంగఁ గాను నులియంగ వెంగమునఁ గ్రమ్మి చెమ్మటల్,జిలిబిలి పొంగఁ బొందకుమఁజేలమెఱుం గడరంగఁ గంకణావళి గలుగల్లనంగఁ బఱవం గమకించె లతాంగి సిగ్గునన్. క[illegible]. ౩. ౨౫.

జ: నుఁక, నులి, నులించు, నులిగాయ, నులిగొను, నులిగొల్పు, నులిచెమడ, నలిచిచ్చు, నులిపడ, నులిపురుగు, నులిబిల్ల, నులివంక, నులివాడు, నులివు, నులివెచ్చ, నులివెట్టు, నులివేఁడి, నులుపు, నులుము, నులుసు.

నులివంక. వి. (నులి+వంక.) ౧. కొంచెమువంకర.
సీ. కళలయిక్కువ లఁటిగళముల సందిళ్లఁ గ్రొవ్వాడినులివంకగోరు లుంచి. ఘటికా. ౨. ౧౧౬.
౨. పల్లకిబొంగుయొక్క దోషవిశేషము.
వ... నులివంక యగ్గిసోఁకుడు ... నీలధవళరక్తహారిద్వర్ణంబులు మొదలుగాఁ గలదుర్గుణంబులు లేక ... ప్రబంధ. ౬౦౫.

నులివాడు=ఉలివాడు[1]. అ. క్రి. (నులి+వాడు.) కొంచెముగా వాడు.
సీ. నులివాడునాఁచువల్లుల గొంతొగర్చి లేఁబొలవల్పుగాలి చే పోక యొదిగి. ఆము. ౨. ౫౩.
నులివాళ్లువాడు=కొంచెమువాడు.
క. నులివాళ్లువాడుచున్నవి, లలిత మహీతరుణదేహలతికలు మనరుజ,జలకేళి యనుచిత మనవుడు, సెలఁతుక కీల్లనిరి చెలులు నిపుణత మెఱయన్. విక్ర. ౫. ౩౭.

నులివు[1]. వి. (√నులియు.) ౧. నులియుట. (శ. ర.) ౨. ఆభరణవిశేషము.
ద్వి...చంద్రాస్య రొూర్తు, తనకేలినులిమధ్యమునఁ బొంకించి, యరుదెంచి... ద్వి. పరమ. ౫. ౪౪౧ పా.

నులివు[2]. వి. విధము, రీతి.
ద్వి ... వాఁడు నారీతి నొండు, నుడువఁజేరక మూఁగనులివున నున్న. ద్వి. పరమ. ౨. ౧౨౩ పా.

నులివెచ్చ. విశే. (√నులి.) కదుష్ణము, కొంచెము వెచ్చనిది.

http://telugithesis.com

చ. తెలినులివెచ్చయోగిరముఁ దియ్యనిచారులఁ
దిమ్మనంబులున్. ఆము. ౧. ౮౧.

సీ. విరహులకై సోఁకి వేఁడి యౌవెన్నెలఁ బ
చ్చివెన్నెల నులివెచ్చఁ జేసి. పారి. ౨. ౪౮.

ఆ... కదుష్ణనామ, మలఁయు గోరువెచ్చ నులి
వెచ్చ తనివెచ్చ, యన...ఆం. భా. ౧. ౮౩.
చంద్రా. ౨. ౩.

నులివెట్టు. స. క్రి. (√నులి.) ౧. మెలివెట్టు.

చ. అన విని నవ్వి యవ్విరసితాంబుజలోచన
వైఁటకొంగు క్రేలున నులివెట్టుచుం దళుకళు
క్కునఁ జూపులఁ జూచి...శుక. ౨. ౪౭౯.

సీ. తోఁక నూరక మేను సోఁకఁగ నులివెట్టు వె
డవెడ నాలుక వెడలఁ బెట్టు. భాగ. ౧౦.
ఉ. ౫౪౪.

౨. గ్రుచ్చు.

మ. ధర గంపింప మహాసభాభవనరత్నస్తంభ
సంభూతుఁడై, కరజంబుల్ నులివెట్టి రక్త
కణము ల్గాఱంగ వీక్షించి సాంద్రరసద్రోణిక
లో యటంచు విబుధవ్రాతంబు వర్ణింప శ్రీ,
హరి రక్షోభుజమధ్యమండలము చెండాడెన్
నృసింహాకృతిన్. వరాహ. ౮. ౨౯.

నులివేఁడి. విణ. (√నులి.) కొంచెము వెచ్చనిది.

ద్వి. గుడిగుడి కన్నీరు గ్రుక్కుచు నొండు,
నుడువ నాలుక రాక నులివేఁడియూర్పు,లం
దంద నిగుడ...ద్వి. హరిశ్చ. ఉ. ౧౬౮పం.

చ...ఓరి మనుజాధమ నిచ్చలుఁ దెచ్చువంటకం,
బును నులివేఁడికూరలు నపూపములున్ గొని
రా కహంకృతిన్. విక్ర. ౫. ౨౧౯.

నులివేఁడియెండన్=సంధ్యాసమయమున.

సీ. ఎచ్చోట నులివేఁడియెండఁ బంధులు రాలి
పూపార్కవదనంబు బోసివడియె. భీమ.
౩. ౩౬.

నులుచు(ల్చు)=నులించు,నులుపు. (√నులియు.)
స. క్రి. నులియఁజేయు.

౧. నలుపు, పిసుకు.

సీ. ధవసంగక నటించుఁ దలదువ్వి ముడిచిన ము
రువ్వలా యని ముడ్డి మూతి నులుచు. శుక.
౨. ౧౧౫.

సీ. ఉపదర్భ పెడ నుల్చి యూపంబుతోఁ గట్టి
...కు. సం. ౨. ౨౦౦.

౨. సంహరించు, నశింపఁజేయు.

సీ. గగ్గులకాడులుకావించె ముగియించె నులి
చెను...గీ. వధించె, ననుటకు సమాఖ్యలు
...ఆం. భా. ౩. ౧౨౩.

గీ. వామనుఁడవై బలీంద్రుగర్వంబు చెఱిచి,
భార్గవుఁడవై సమస్తభూపతుల నులిచి,రా
ఘవుఁడవై దశాస్యవక్త్రములు డులిచి,ని
లిచినాఁడవు నీమాయఁ దెలియ వశమె.
వరాహ. ౧. ౫౨.

౩. మెలివేయు, మెలివెట్టు.

క. వైరమున నులిచి త్రెంపక,కారాకులు డుల్లినట్లు
కర్జము తెల్లం,దార పెడఁబాయవలయుట,
సారకృపం దెలియఁ జెప్పె శౌరి యతని
కిన్. భార. భీష్మ. ౧. ౨౦౪.

చ...మేరువు న్విఱుగఁ ద్రోచెద శేషుని బట్టి
నుల్చెదన్,వనజభవాండముల్ వగులవైచెద
దాఁటెద సేఁడుదీవులన్. భా. రా. కిష్కిం.
౮౧౯.

సీ. మొలకచ్చకట్టుపై మలఁగినపచ్చనినున
కొంగు దిండుగా నులిచి చుట్టి. హరి. పూ.
౬. ౧౩. దశకు. ౨. ౪౩.

నులుపు(ల్పు)=నులించు, నులుచు. స. క్రి.
(√నులుచు.) నలుపు, నలఁగఁగొట్టు.

వ...అక్కుండలికయనుండు...రాక్షసుల గుం
డెలన్ బగిలించుచు...శిరంబుల విదలిం
చుచు భూషణంబుల నులుపుచు దూషణం
బుల సలుపుచు...ఉ. రా. ౨. ౭౧.

౨. పన్నాగము, పన్నగడ.

http://telugutthesis.com

శా... నేర్పుల్ పచరించి పొంకిన నెలుఁగన్ రాదె యీనులుప్ప వీఁడే నిక్కముం బగు కన్న గాఁడని ధరిత్రీశాగ్రగణ్యుం డనన్. విప్ర. ౫. ౬౨.

నులుము. స. క్రి. (√నులుచు.) ౧. మెలిపెట్టు, కండను రెండువ్రేళ్లతోఁ బట్టి యిటునటు త్రిప్పు.

వ... ఉరవడిఁ గొమ్ముల మొదల నులిమియుఁ దోడలు విఱిచియు... నీలా. ౩. ౮౪.

సీ. ధూర్జటి నే మని దూషించితి వటంచుఁ బువ్వుఁబోణి యొకర్తు బుగ్గ నులిమె. పార్వ. ౪. ౧౨౧. కళా. ౪. ౪౧.

౨. నలుపుకొను.

సీ. కాటుక నెఱయంగఁ గన్నులు నులుముచు వెడలుకన్నీటితో వెగచువాని. భాగ. ౧౦. పూ. ౩౮౨.

౩. గట్టిగా నొక్కు, పిసుకు.

(వ్యవ.) దొంగలు దారిలో వానిని గొంతు నులిమి చంపినారు.

౪. (ఇతరులనుండి) బలవంతముగ లాగు, ఒడిసిపుచ్చుకొను.

క. అని మరుబాములఁ బడలే, నని కైదువు దుప్పి దాఁటునాయితము బలెన్, వెనఁగునలయుతి యచే సుర్వియ నులిమి బలిమి విడిపించి యను నసురక్తిన్. సారంగ. ౨. ౨౩౫.

వ... ప్రమథగణంబులచేత నచ్చక్రంబు నులిమి తెప్పించి తదనంతరంబ... వీర. ౪. ౧౪౬.

౫. ఉన్మూలించు, పెల్లగించు; నాశముచేయు.

సీ. బలిమి వాసవుచెట్టు నులిమి వాకిటఁ బెట్టుకలిమివాలుగకంటిచెలిమివాని. చంద్రా. ౧. ౭౪

సీ. బంధనంబులఁ బటాపంచలు గావించు నోల యాపదలను నులిమి వైచు. సీతారా. ౧. ౬౩.

౬. విడుచు.

సీ. ఆన నప్పు డెన్నిక నమరేశ్వ [illegible]

భీష్ముఁ డనుశంక నులిమి వైచి, పలుకుఁబంతము మీఱి... రాఘవ. ౪. ౫౩.

౭. వధించు, చంపు.

సీ... నుగ్గాడె, బరిమార్చె నులిమెనొను బెట్టగూల్చె జదిపెఁ బొలిసెను సదనుద మొనర్చె... గీ. అడఁచెఁ జెండె ననంగఁ బొందగు వధించె, ననుటకు సమాఖ్య లై... అం. భా. ౩. ౧౨౩.

నులుసు. వి. (√నులియు.) లేశము, మిగులు. (న్యూనత అని శ. ర. నిష్ఫలము అని బ్రౌ.)

తరలము. నలినలోచన... నుష్టు గాన్రుసు భీతులన్, నులుసు లేక ఫలించె నోచిననోము లెల్లను నీక య్యె. భాగ. ౧౧. పూ. ౧౩౦.

నుల్లింద. వి. ఒకానొకచెట్టు.

వ... మఱియునుం జెదపిచ్చి దినపిచ్చి నల్లిండనుల్లింద యిప్ప కప్పురమద్ది... పి. శకుం. ౨. ౧౪.

నువత్. సం. శత్రం. నుతించుచున్న.

నువ్వు(వు)=నూవు. వి. సస్యవిశేషము, తిలసస్యము (దీని భేదములు అడవినువ్వు, పొట్టినువ్వు. అని శ. ర.)

ఆ. నువ్వుఁబువ్వు నవ్వు జవ్వనినాసిక... విజ. ౨. ౧. ౭౪.

వ... నువ్వుమవ్వంబును... భీమ. ౩. ౫౮.

సీ. ఎడ లేదు నువుగింజ యిడఁగ సప్తద్వీపములయందు యూపముల్ పొదలుకతన. నీలా. ౨. ౧౬.

౨. ధాన్యవిశేషము.

ఆ. నూనె లేనిదివ్వె నువ్వుల మందునా, విశ్వదాభిరామ... వేమన. ౧. ౩౭౦.

ఆ. ఘటము గాఁగఁ జేసి కరణ మొద్దుగఁ జేసి, తలిలి కర్తములను నువులఁ జేసి, తెలిసి గానుగాఁడు తిలకారుఁడాత్తయు, విశ్వ... వేమన. ౨. ౨౮౫.

సా: నాల్కపై నువ్వుగింజ నానదు. (మాట [illegible]ని భావము.)

గీ. నాల్కపై నువ్వు గింజైన నానన ట్టి,యారివే
రంపుఁజెపని కయ్యంపుఁగడుపుఁ, గూడుగాఁ
జేసి మెలఁగెడుకోడిగీఁడు, మఁదుర చదువుల
బాపనముద్దుపట్టి. చిత్ర. భా. ౫. ౪౫.

జః నువ్వుచేను.

నువ్వుచేను. వి. (నువ్వు + చేను.) తిల్యము, నువ్వులుపండుచేను.

గీ...నువ్వుచే ననఁగఁ దిల్య,మలరు...ఆం. భా.
౨. ౨౨౯.

నుసము. వి. కనరు.

ద్వి. బలవంత మగుకీధి ప్రాణేశుఁ బాప,వలవం
తఁ జెందినవరవధూమణికి...పూఁబొదరిండ్ల,
క్రంకెలు వంతలు కమనీ కుసరసి, బిసములు
నుసములు పృథుమకరంద,రసములు విసము
లు...ద్వి. హరిశ్చ. పూ. ౨౫౨౩ పం.

నుసలు. అ. క్రి. ౧. కదలు, మెదలు.

ద్వి. చాల నీతని కుల్కి సత్యంబుకోలుదు, నూ
లిపోఁగునఁ జిక్కి నుసల కున్నాఁడ. ద్వి.
హరిశ్చ. ఉ. ౧౫౨౬ పం.

౨. ఏమఱు, ప్రమాదమొందు.

ద్వి. నుడితప్పు వాతప్పు నుసలక సత్య,మెడ
లింపఁ గనిపట్టు నెపుడుఁ గౌశికుఁడు. ద్వి.
హరిశ్చ. ఉ. ౧౯౪ పం.

ద్వి. విసిగినఁ గసిగిన వెడ నిద్ర నొంది,నుసలిన
మసలిన నొప్పిఁ జెప్పినను. ద్వి. హరిశ్చ. ఉ.
౧౫౪౨ పం.

౩. పూను, యత్నించు.

క. మగువలు మగలని రెఱుఁగఁడు,మృగముల
కోరసిలఁ జేమి మిడిమేల మితం, డగపడు
నని తలఁచితి మే,నుఁగుఁ గంబంబునకుఁ దివి
య నుసలితిమి సుమీ. రామా. ౨. ౧౧౩.
(శ. ర. చి. ని. పా. 'నుసిలితిమి' ముద్రి.)

౪. ఆడితప్పు.

ఉ. నోడివినంతవట్టు నుసలక [illegible]
కట్టు విష్ణుఁ డేఁటిమాట. భాగ. ౮. ౫౯౪.

స. క్రి. పట్టుకొను, గ్రహించు.

మ. పెసరుంగాయకు మెత్తకన్నులకునై పేటా
డుమ మన్గోళ్లన్,నుసలం జూచుచు దోస
చేల్ చెఱకుచాల్ నుగ్గాడుచున్ ... రా.
వి. ౨. ౬౫.

నుసి. వి. (త. నొని.) ౧. పురుగులు తొలువఁగా రాలుమ్రానిపొడి.

చ...అప్పుడఁతుకభ్రూలతాధనువు పట్టి మనోభ
వుఁ డింతనుండియుండన్, విడుచునకాని మానఁ
డిది నిక్కము వట్పదకీటజుష్టమై,యుడుగక
కమ్మధూళినుసి యొల్కుచున్న పురాణచా
పమున్. నైష. ౫. ౧౨.

క. ఘుణగణవివరణఁ జివికిన,మణిధనువునఁ దొ
రఁగునుసిసమానమునై ద,ర్పణ నిభ నభము
నఁ బరిణతి,శణకణహారిణములు పాండుజలద
ము లొలసెన్. ఆము. ౪. ౧౪౧.

౨. నిగుఱు, కట్టెలు మొదలగునవి కాల్చుటచే కలిగినబూడిద.

(వ్యవ.) కఱ్ఱలు కాలి నుసి అయిపోయినవి.

విణ. నుసి పట్టినది, ప్రాఁతది.

ఉ. చూచి రఘూద్వహుండు నెఱజోదులు వేల
కొలంది యెత్తలే, రేచి బలాఢ్యు లయ్యు
నిపు డీనుసివి ల్లాకపెద్దకొండగాఁ, జూచెద
రెల్లవారు నది కూలికిఁ గాకిట నాకు లక్ష్య
మే. రామా. ౪. ౭౭.

నుసిపురుగు. వి. (√నుసిక. క. నుసిహుఱ. మ. నుచ్చుపుఱు.) ఘుణము, మ్రాను తొలిచి నుసి రాల్చెడిపురుగు. (శ. ర, బ్రౌ.)

నుసుఁగు. అ. క్రి. తొలఁగు, అపసరిల్లు.

గీ. అనృశంసుఁడు నుసుఁగు వైఖానసులకు,నా
దురాత్ముండు శ్రోత్రియు నపహసించు, నాథ
ఉఁడు సోమయాజి నిరాకరించు, నక్కిరా

తుఁడనుప్రాత ధిక్కరించు. శైవ. ౭. ౧౩౦.

ఉ. పంది నుసింగిపోయిన నృపాలకుమారుఁడు సిన్నవోయి ... విక్ర. ౩. ౭౭. (చి. ని. పా. 'మొఱంగిపోయిన'. ముద్రి. పా.)

నుసుమ. వి. ఎండకాలమున కన్నులందు ముసరెడు చిన్నదోమ. (శ. ర, బ్రౌ.)

నుసుము. స. క్రి. ఆకర్షించు, లాగు.

వ...చరణాంగుళిదంశికలం బట్టి నుసిమిన మిట్టిపడి యిట్టట్టు గదలనేరక...వసు. ౪. ౨౩.

నుసులు. అ. క్రి. (త. నొసివు.) ౧. కదలు, చలించు.

గీ. మధుఁడు సారంగధరుఁడు మన్మధుఁడు విధుఁడు, వసులపాలర లై వీరు నుసులనీయ, రెటుల నిటు తాళఁగల దని యెఱుఁగ వైతి. సారంగ. ౨. ౧౨౬.

ద్వి. రసికుండవేనియు వస దక్కి యాత్మనుసిలిన మతి మీఁద నొరెత్తఁగలవె. పండితా. పురా. ౧౧౪ పా.

౨. (ఒడలు) విఱుచుకొను.

చ...నిద్రచేఁ గసరినయట్లు మత్కారము గబ్బిచనుంగవకైకిఁ దార్చి పై, నుసులుచు నీవిజార్చినమనోహరలీలల సెన్న శక్యమే. కళా. ౪. ౬౨.

౩. ఒదుఁగు, ముడిఁగియుండు.

చ. వెరవున నంగముల్ నుసుల వ్రేటులు తమ్ముఁగఁ దాఁకినప్డు దిక్కరిరదనప్రహారములఁ గంపము నొందక యుండు మేదినీధరములఁ బోల్పఁ బట్టగునుదగ్రపుమూర్తుల...భార. శల్య. ౧. ౧౭౬.

మ. గద లన్యోన్యసమాహతిన్ మిడుఁగుఱుల్ గ్రక్కంగ నారించుచుం, గదియం దాయఁగ వ్రేటు దప్ప నుసులంగా నేర్పు లంగంబులం, దొదవన్ ఘోరపరస్పరప్రహతు లత్యుగ్రంబుగా నెత్తురుల్, సెదలింపం బదశబ్దబాంధవతులు దిక్కిమంబులం [illegible] భార. ద్రో. ౧. ౧౮౫.

స. క్రి. నుఱుము, నలుపు.

గీ. చంద్రరేఖయు ముఖకాంతి సడలి కనులు, నుసులుకొంచును మేల్కాంచి నుసలఁ జొచ్చె. చంద్ర. వి. ౩. ౧౩౫.

వి. ౧. చలించుట, వెనుదీయుట. (లాఘవము. అని శ. ర.)

వ...నుసులు లేక మానంబు ధనంబునకు ధనంబుగా వనంబునం గార్చిచ్చునం గమిరిన యట్లు రూపు సెడి సీనుంగు సెంట లగుచోట్ల శరంబులు రాలినను శిరంబులు వంపక...ఉ. హరి. ౩. ౮౧.

౨. (త. నుసుళ్.) ఒదుఁగుట, ముడుచుకొనుట.

వ...అవ్వడముడి పుడమి పీని వెడఁదయురంబు పలక్షించి లాఘవస్ఫారంబుగ గదాదండంబుఁ ద్రిప్పి వైవ నాతం డది తొలిని నుసులునం దప్పింప నది యిల చలింపంబడిన నన్నుసులు తెలిపిన యుక్తికి యద్భుతవేగుండగు నవ్వాయుపుత్త్రుండు గద పుచ్చుకొని తిరుగునందున దుర్యోధనుండు...భార. శల్య. ౨. ౨౬౭.

జః నుసులుకొను.

నుసులుకొ(ల్కొ)ను. అ. క్రి. (నుసులు + కొను. స్వార్థమున.) మెదలు, దొరలు.

సీ. తుహినాకిటీకి లక్ష్మీకుచకుంభములమీఁదికుంకుమంబున నుసుల్కొనఁగఁ గూడె. భీమ. ౧. ౩౪.

నూ

నూ. వృత్తియందు నూవుశబ్దముయొక్క లుప్తశేషము. (చూ. నూఁబువ్వు, నూఁబప్పు.)

నూఁక. వి. త. నూక్కం. వృక్షవిశేషము. (శ.ర.)

నూఁకు=ఊఁకు. వి. పూనిక, యత్నము.

సీ. చిలుంతినూఁకుల నింగి జీర్వాలు గేహాప్రములనిచ్చెన లేక ప్రాఁకప్రాఁకి. కళా. ౧. ౧౨౦.

నూఁగా(గుటా)రు. వి. (√నూఁగు.)రోమావళి.

ఉ. ఆరమణీలలామ నవయౌవనసంపద నివ్వటిల్ల శృం,గారరసంపుబొమ్మ యనఁగా వలిచన్నులఁ జిన్నిమోము నూఁ,గారుఁ గృశోదరంబు నలకావలియుం బొలుపొందఁగా దర,స్మేర కటాక్షము ల్వ్యాలయఁ జెచ్చెర వచ్చె నిజేశుపాలికిన్. వా. రా. ౫. ౧౨౭.

సీ...నూఁగారు నా నలరు రోమ, రాజి ... ఆం. భా. ౨. ౧౪౯.

సీ. కరికుంభమధ్యసంఘటితనీలాంకుశం బనఁ గుచంబుల నూఁగుటారు మెఱయ. బలిర కతివేల్పుశతకము. (చి. ని.)

సీ. కమలోద్భవస్ఫూర్తి సుముఖంబు భరియింప వారిలీల నూఁగుటా రతిశయింప. ఇందు. ౨. ౧౯౧.

నూఁగు=నూఁగుడు. వి. ౧. ఆకులు కాయలు తీఁగలు వడ్లు మొదలగువానిమీఁద బయలుదేఱు చిన్నచిన్న ముండ్లవలె నుండు సూక్ష్మావయవసమూహము. (దీనియామ్రేడితరూపము నూనూఁగు,నూఁగునూఁగు.)

ఉదా: దూలగొండినూఁగు, దోసనూఁగు, ధాన్యపునూఁగు, బెండనూఁగు మొ.

సీ. తూఁగరాయంచలు నూఁగారఁ బెరిఁగినబిసములు తమపాలఁ బెట్టికొనఁగ. కవు. ౨. ౭౦.

ఉ. సమ్మదవారి గన్నడల జాలుగ మైగరుపాఱ నిందుబిం,బమ్మున దృష్టి నిల్పి పయిఁ బ్రాఁకు మరీచుల నూఁగునూఁగులేఁ,గొమ్మలు వట్టఁ జంచుపుటకోటిఁ గదల్చి తెమల్చికొంచు సౌ,ఖ్యమ్మ విహంగమ మ్మయినయాకృతి నొందెఁ జకోరముక్కుఁడన్. నిర్వ. ౬. ౫౧.

౨. అప్పుడే క్రొత్తగా బయలుదేఱురోమము, రోమాంకురము.

సీ. వెడవెడ నూఁగారివింతరై యేర్పడుదేరనివళుళులో నారునిగుడ. భార. విరా. ౧. ౨౪౫.

విణ. లేఁతది.

సీ. నూనూఁగుమీసాలనూత్నయౌవనమున శాలివాహనసప్తశతి నొడివితి. కాశీ. ౧. ౭.

సీ. కలికిసింగారంపుమొలకలోఁ బూన ముఖాబ్జమున నూనూఁగుమీసములు తనర. దశా. ౪. ౧౨.

నూఁగునూఁగుఁబ్రాయము=నూత్నయౌవనము.

క. తొడరియుఁ దొడరనిసిగ్గునఁ, బొడమియుఁ బొడమనియురోజములఁ జాపలమున్, విడిచియు విడువనినడపులఁ,బడఁతుకపై నూఁగునూఁగుఁబ్రాయం బయ్యెన్. కవిక. ౩. ౧౦.

జ: నూఁగారు,నూఁగుసు,నూఁగుదోస,నూదోస.

నూఁగుసు=నూఁగు. వి. (√నూఁగు.)

(ఆకులు, కాయలు వడ్లు మున్నగువానికి అంటియుండు సూక్ష్మావయవసమూహము.)

క. బ్రదికెడునంతకుఁ బురుషుఁడు, బ్రిదులక నిలువెల్ల వగలఁ బెనఁగొని యుండున్,గుదురుకొని దూదినూఁగుసు,పొదివిన కార్పాసబీజమునకుం బ్రతియై.కవిక.౫.౧౧౪. (శ.ర. పా. 'దూదిమాఁగుసు' అని ముద్రి. పా.)

నూఁగుదోస=నూదోస. వి. (√నూఁగు.) కూఁతురుబుడమ.

ఆ. తెల్లిపప్పు పొట్లు చిల్ల మూలము నూఁగు, దోస ముద్గయుగమధూకజాతి, జీరకములు గాఁచి నీరంబు లియ్యఁగా,నెట్టి పైత్యములును మట్టుపడును. (చికి. చి. ని.)

నూఁబిండి. వి. (నూవు+పిండి.) నువ్వులపొడి.

సీ. ఉండ్రాళ్ళు నూఁబిండి పుండ్రేక్షుఖండం దేనె యనఁటిపండ్లు...హార. ౬. ౫౫.

నూఁబూవు. వి. (నూవు+పూవు.) తిలపుష్పము, నువ్వుఁబువ్వు.

క...నూఁబూవువంటినాసికయు ... హార. ౩. ౨౩.

నూకలు. వి. (తె. నుక్కు.) తండులకణములు.

సీ. ధాన్యశకలములు దనరు నూక లనంగ ...
ఆం. భా. ౨. ౨౩౯. ద్వా. ౨. ౧౬౩.
(వ్యవహారమందు ఏకవచనము కాననగుచున్నది.
ఉదా:-గోధుమనూక మొ.)

నూకించు. స. క్రి. (√నూకు. క. నూకిసు.) త్రోయించు.

గీ. అట్టిబల్లిని సోఁకురాయండు నీప,డంతఁ జెలి
గొని యునిచె నే నెంతమంచి,బుద్ధిఁ జెప్పిన
వినక యుబ్బురపుఁగినుకఁ, గరలి వడిఁ దన్ని
వెడల నూకించె నిందు. అచ్చ. రా. యు. ౬౨.

నూకు. స. క్రి. (క. నూకు.) ౧. త్రోలు.

మ. హరిణం బొక్కటి పుక్కటెండముఁ బులిం
దానీకముల్ ద్రోచి యు,ర్వరఁ గా లూఁదక
దాఁటు నేటులవికిల్ వాహంబు నడ్డంబు నూ,
కి రసావల్లభుఁ డేసె భల్లమున...మనుచ. ౪. ౪౪.

గీ. అప్పు డతికాయుఁ డారార యద్రిచరులు,
జమిలిచంపులు చంపి రిచ్చట నటంచుఁ,
దచ్చమూమధ్యమునకు రథంబు దూఱి,నూకి
పాపటు పుచ్చి...రామా. ౮. ౧౭౫.

౨. త్రోయు, గెంటు.

[illegible]ట్టుఁగాలను దొంటిశివుమీఁదిపూజ, పో
తెచ్చినపుక్కిటినీట,మూను గా శివునకు
[illegible]జ్జనం బార్చి. బస. పు. ౩. ౬౦౧ పం.

చ. చెలియవయోనులబ్ధ యగుసిబ్బెపుగుబ్బల
కల్మి తొంటితే,ముల డిగ నూకఁగా నవి సము
త్కటభీతినిఁ బాఱుచో...కవిజ. ౧./౫౪.

వ... ఈబ్రహ్మచారి శంకరునిగుఱించి యిం
కను వంకరకొంకరమాట లాడ నుంకించుచు
న్నవాఁడు ఇతని మెడ పట్టి నూకుం డని
పలికి కోపావేశంబున. హార. ౪. ౩౩.

౩. పడఁద్రోయు, పడఁగొట్టు.

మ. పురముల్ గూలఁగఁ ద్రోచి గోపురవరం
బుల్ నూకి ప్రాకారముల్,ధరణిం గూల్చి
...భాగ. ౧౦ ఉ. ౩౯౮.

సీ. నుగ్గునూచంబు గా నూకుదు నే మేరుధరణీ
ధరంబు దోర్దండశక్తి. సుద. ౫. ౮౦. ద్వి.
పరమ. ౫. ౪౨౨ పం.

విణ. త్రోయునది.

వ... చిగురాకుతోఁగయుజిగివగపొగరు నూకుట
డుగులజోడించినపాల వెండిపాఁగడమ్ములు...
ప్రబంధ. ౭౮. (ఇట ఔపమ్యద్యోతకము.)

జ: నూకించు, నూకుడు.

నూకుడు వి. (√నూకు.) నూకుట, త్రోపుడు.

చ. లకుముకులట్లు నగ్గసులలాగునఁ గుక్కుట
జాతిచాతుర్యం, బికములలీలఁ బావురపుఁబి
ట్టలతీరున లొట్టిపిట్టఁ ఫ,ణుతముల వైఖరిం గపు
లనూకుడుభంగిని [illegible]వాళ్వయు,గ్నకముల
రీతి సింహములగ్గలికఁ బోర రనూనచాతు
రిన్. హంస. ౩. ౨౩౨.

సీ. కడు మోగతోఁ పునూకుడుఁ జేసి కోరాడి
కొమ్ముల నెగదట్టుఁ జిమ్ముచిమ్ము. రామ. ౬౮౬.

త్రోపునూకుడు=బలత్క్యము.

ద్వి. గోపాలకునిఁ దనగురునివాక్యమును, ద్రోపు
నూకుడు చేసి తొల్లిమత్స్యేంద్రుఁ, దరిగిన
త్రోవ...నవనాథ. ౨. ౧౦౦ పా. ౨ పం.

నూఁగు=నూవు. (శ. ర. 'నూఁగులు' ధాన్య విశేష
ము అని బ్రౌ.)

నూచె(ము). వి. పొడి, చూర్ణము; ముక్క, శక
లము. (ఇది నుగ్గుపదముతో కలసియే ప్రయోగ
ములందు కానవచ్చుచున్నది.)

ఉ. కొన్నిటి హస్తముల్ సదియఁ గొన్నిటిఁ గొ
మ్ములు దుమ్ముదూళిగాఁ, గొన్నిటిఁ గుంభ
ముల్ పగులఁ గొన్నిటిఁ గాళులు నుగ్గునూ
చగా... అన్నిటి భీముఁ డుద్భటగదాహతి
నేలకేటులాడఁగన్. భార. భీష్మ. ౨. ౨౧౧.

(నుగ్గు నూచగా= పొడిపొడిగా, మిక్కిలి పొడిగా అనిభావము.)

స్రగ్ధర. కూలుం గుఱ్ఱంబు లేనుంగులు ధరఁ గడయుక్ గుప్పలై నుగ్గునూచై, వ్రాలుక్ దేరుల్ ... భాగ. ౧౦ ఉ. ౮౮౦.

మ. సమయాంభోనిధిఁ జొచ్చి చండతరచంచద్వాల మల్లార్చుచుక్, సమరోజ్జృంభితజంభశాసనభుజాస్తంభాగ్రదంభోళిదుర్దమశృంగంబున వేదచోరపురవప్రశ్రేణికల్ నుగ్గునూచము గాఁ డాఁకె సుధాశనాసహనరోషాగర్భనిర్భేదియై. దశ. ౧. ౨౪౪.

(భీముఁడు.) చ... ఒక్కచే నొగల్, వెరవునఁ బట్టి తేరు ప్రజవిస్తయ మందఁగ వీచి వైచినక్. ఆ. నుగ్గునూచ మైన నగురుఁ డొండొక,యరద మెక్కి యల్లనరిగె సేన, మొగమునకు...భార. ద్రో. ౮. ౧౫౮, ౧౫౫.

క. అబ్బిత్తరికిం గన్నుల,పబ్బమ్ముగఁ జూచునపుడు ప్రమదంబునఁ బె,ల్లుబ్బెడుగబ్బిమెఱుఁగుచ,న్గుబ్బలచే రవికె నుగ్గునూచములయ్యెక్. రా. వి. ౩. ౧౩౦. (నుగ్గునూచములగు=ముక్కముక్కలగు నని భావము.)

నూటయెనిమిది. స. (నూఱు² + ఎనిమిది.) నూఱును ఎనిమిదియు, అష్టోత్తరశతము.

గీ. దివ్యములు నూటయెనిమిదితిరుపతులకుఁ,బరమపద మైనశ్రీసర్వపురమునందు. భీమ. ౨. ౬౬.

నూటిడి. వి. (√నూవు.) నూవులతోఁ జేసినభక్ష్యవిశేషము.

మ. ఉడువీథీహరినీలరత్నమయపాత్రోత్సంగభాగంబునం, గడుగారామున శే ఝుషాంకునకు నంకచ్ఛాయ యక్షకమ్మనూ,టిడితోఁ గూడ సుధాంశుబింబ మను నేయిం బాయసాహారము౦,గుడుపం బెట్టెనొ బంతికూళ్లకును జాకోరంబు లేపారఁగక్. [illegible]

నూతనము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నవీనము, క్రొత్తది. ౨. వింత యైనది.

నూతము. సం=నుతము.

నూత్నము. సం= నూతనము.

నూదము. సం. వి. అ. పుం. తూదము, బ్రహ్మదారువు, గంగరావి‡.

నూదోస=నూఁగుదోస. ౧. నూఁగుదోస‡. (శ. ర.) ౨. రేణుకలు‡.

సీ... తెలియంగఁ దగును నూదోస రేణుకలు ... ఆం. భా. ౨. ౬౧.

క. నూదోసన రేణుక లగు...ఆం.పద.అచర. ౪౩.

నూనె(నియ). వి. (నూవు + నెయ్యి. త. నూవునె.) ౧. నువ్వులచమురు, తైలము.

సీ. తైలాభిధానంబు దనరు నూనె యనంగ... ఆం. భా. ౨. ౨౫౮.

వ... ఆకులమోపున ౫౦ ఆకులు నూనెపె(ఱుక) వీసాలు ౨...ద. కా. ౪. ౯౩౫.

ఉ. సంపెఁగనూనె యంటె నొకచంద్రనిభానన కంసవైరికిక్. పారి. ౨. ౮.

సీ. కమనీయగతిఁ దిలోత్తమ నేర్చుఁగాక నూనియ యంటు నెవ్వారు నేర్తు రనుచు. వసు. ౫. ౪౮.

సీ. అతఁడు తైలాభ్యంగ మడిగినఁ బతి గప్పనూనియ దెప్పించి మేను శిరము, నభ్యక్తములు సేయ...భార. అను. ౨. ౩౦౯.

౨. చమురుకలుగఁ జేసెడువిత్తులు కలచెట్టునకు పిదపవచ్చినపుడుచమురు అనునర్థ మిచ్చును.

ఉదా: కొబ్బరినూనె,ఆవనూనె,వేఁపనూనెమొ.

నూనెముంత. వి. (√నూనె.) గుచ్ఛబల‡.

గీ. నూనెముంత యనంగను నొప్పు గుచ్ఛ, బలయు. ఆం. భా. ౨. ౫౮.

http://telugutheses.com

నూనెముడి. వి. (√నూనె.) కీలుగంటు, జాఱుముడి.

సీ. నిడదవేనలినూనెముడి వీడఁ జిగురాకుఁబోదఁ దూఱుఁ గార్చిచ్చుఁ గదియుకరణి. మను చ. ౩. ౩౧.

సీ. బెడఁగుఁ జూపెడునూనెముడి లోనుగా నంటఁగట్టినవాసెనకట్టుతోడ. శుక. ౪. ౩౮.

గీ. కేశబంధవిశేషాఖ్య కేరుఁ గ్రొమ్ముడి యన వెద యన నూనెముడి యన... ఆం. భా. ౨. ౧౪౫.

నూనెయగిసె. వి. (√నూనె.) నల్లగిసె, అతసి. (శ. ర.)

నూపురము. సం. వి. అ. పుం, న. మంజీరము, అందె.

నూయమానము. సం. విణ. (అ. ఆ. అ.) నుతింపఁబడుచున్నది.

నూయి=నుయ్యి, నుయి. వి. ఔ. చేఁదుడుబావి, కూపము. (బ. నూతులు.)

క. అనఘ యధర్మము ధర్మం, బనుమతిఁ బుట్టించుఁ దృణసమావృతమై ప్రచ్ఛన్నితలముచందమునఁ ద్రోచిననూయింబోలె సూక్ష్మచిత్తతలేమిన్. భార. అను. ౫. ౪౦౯.

చ. నుతజలపూరితంబు లగునూతులు నూఱిటికంటె సూనృతవ్రత యొకబావి మేలు... భార. ఆది. ౪. ౯౩.

నూతఁబడెదో పాఁతఱఁబడెదో=కష్టపడుదువా సుఖపడుదువా.

క. జడ లల్లుచుఁ జిన్నప్పుడె, పడఁతులు తను నూతఁబడెదొ పాఁతఱఁబడెదో, నుడువు మనుమాట నిజమై, పడె నూతనె యార నూఱుబార లనంగన్. సారంగ. ౩. ౨౨౨.

నూతికప్ప=కూపస్థమండూకము.

క. విను నూతికప్పవిధమున, నిను నీవ యొఱుంగు దెఱుఁగనేరవు గర్వం, బున నావలికొలఁది రణం, బున నొకఘటి నిలువఁబడక పోనేర

దవే. భార. ఉద్యో. ౪. ౧౯౬.

నూర్చినూతఁబోయు=నశింపఁజేయు.

ఆ. జ్ఞాతికులము నూర్చినూతఁబోయక సాదు, దండ మించుకైన డిందుపడదు. ప్రబోధ. ౨. ౭౮.

నూర్గోనలపట్టెము. వి. (√నూఱు².) నూఱంచులకైదువు, వజ్రాయుధము.

వ... నూర్గోనలపట్టెంబు పట్టుకోల్పుఁజలుపలన్ గట్టినగోపురంబు చూసి... ఉ. రా. ౩. ౨౨.

నూర్వ(ఱువ)రు=నూఱుగురు. స. (√నూఱు¹.) (నూఱునకుమహన్మహత్యర్థకరూపము.) శతసంఖ్య కలవారు.

సీ. అతనికి నూర్వురు సుతులు బుచీకాదు లుదయించి రఖిలభూవిదితతేజు,లు... భార. ఆది. ౩. ౮౦.

ఉ. నూఱుక త్రావు నీఁతడు కనుం గొనునంతటిలో మనుష్యులన్, నూఱువురైనఁ గాని తిన నోటికి నాఁటు దటంచుఁ గూర్పఁగా, నూఱువురైరి కోఁటికి మనుష్యులు నీవునుఁ గూడ నింతటన్, నూఱును నిండె నిందఱ కనుగ్రహ మీశ్వరుఁడేమి సేయునో. శాళ. ౩. ౨౦౫.

నూర్వే(ఱువే)లు. స. (√నూఱు.) లక్ష.

క. పాడఁగన్నంతనె వేయును, నుడివినఁ బదివేలు నగిన నూర్వేలు మనం, బోడఁబడి మెచ్చినఁ గోటియు, నడిగెడువారలకు నిచ్చు పాటకచయముల్. ద్వా. ౨. ౫౩.

నూఱుంజులకైదువు. వి. (√నూఱు².) శతకోటి, వజ్రాయుధము.

ఉ. మించినపేర్మి సేయిదల మిన్నులుముట్టఁగ లుంగునట్టినన్, అంచులకైదువుఁ దృణకణాకృతిరై పడబాయఁ బేర్చి దర్పించినధీరచిత్తములు పెల్లుగ నాఁటి కలంప సాక

మీఁ,యంచితచారుచంచలకటాక్షము నమ్మిన యస్త్ర మిమ్మెయిన్. నృసిం. ౨. ౯౭.

ఇట్లే: నూఱంచులవాలు. ఆం. సం. దేవ. ౧౮.

నూఱాఱు(లు, ర్లు). స. (నూఱు² + ఆఱు².) అనేకము.

సీ. సంతలోఁ బ్రతి బిచ్చము లెత్తి నూఱాఱు వగలజన్నిదములు వడికి వడికి. శుక. ౪. ౧౦౯.

క. హెచ్చినరాముని శరముల, నొచ్చినతరువాత గిరులు నూఱార్లు వడఁగన్, వచ్చినె జలధరములపై, వచ్చుం బైపైన చెడ్డవారికిఁ జేటుల్. రామా. ౮. ౧౨౯.

నూఱిపి(ర్పి)డి=నఱిపిడి. (శ. ర. √నూఱుచు.)

నూఱిపోయు. స. క్రి. (నూఱు¹ + పోయు.) పాఠము మొ. నాఁటునట్లు చెప్పు, బాగుగా బోధించు.

క. తనయులకును మనుమలకును, దన నేరుపు నూఱిపోసి తాల్చినసర్గం, బుజభరము వారిఁ బూనిచి, పని దీఱె విధాత యాసభం గొలువుండున్. కవి. ౩. ౧౨.

నూఱు¹. స. క్రి. ౧. సన్నెకంటిపై మర్దించు.

ఉ. నూఱక త్రావు నీకఁడు కనుంగొను నంతటిలో మనుష్యులన్. కాశీ. ౩. ౨౦౫. ౪. ౧౩౮.

ఉ. ఇప్పుడు విశ్వభారమును నేలని నేల నిజాప్తకోటితో, నొప్పన సేసె దన్యునకు నూరక నూఱక త్రావువానికే. హ. స. ౩. ౧౪.

౨. రాచు, నలఁచు.

ఉ. నున్నఁదనంబుగా నలుఁగు నూఱియుఁ జందన మట్లు రాచియున్. భార. విరా. ౨. ౨౨౧.

౩. ఆయుధము మొ. వాడి యగుటకు ఱాతి మీఁద ఒరపెట్టు.

గీ. పదనుఁ డమ్ముల నూఱెను హిమంబు పేరె. మనుచ. ౩. ౨౩.

చ...వేఁటకున్, దురుసుగ మారుఁ డస్త్రముల నూఱెఁ దమంబును పేరె దిక్కులన్. ఉ. రా. ౫. ౨౩౯.

సీ. జలమి గీపెట్టించు మలుకఁ గోఱలు నూఱి పైవచ్చుభూదారపతులనైన. హ. స. ౨. ౧౯.

జః నూఱిపోయు.

నూఱు². స. ఔ. (క. నూఱు.) శతము, వంద.

చ. నతజలపూరితంబు లగు నూతులు నూఱిటికంటె సూనృత,వ్రత యొకబావి మేలు... భార. ఆది. ౪. ౯౩.

సీ. మనకులం బాదిగా వనగోచరంబుల వేఁట చాటున నొక్కనూటిఁ జంపె. ద్వా. ౧. ౨౫౪.

ఉ...బాహువుల్, నూఱును జాఁచి పైకెనిచి నూఱుశిరంబులు నూర్ధ్వదిక్తటుల్, దూఱఁగఁ గాలనేమి రణదోహలియై కడఁగెన్ సముద్ధతిన్. హరి. పూ. ౪. ౧౪౪.

నూఱును నిండు=ఆయువు చెల్లు.

ఉ. నూఱును నిండె నిండఱ కనుగ్రహ మీశ్వరుఁ డేమి సేయునో. కాశీ. ౩. ౨౦౫.

జః నూటయేనిమిది, నూర్గొనలపట్టెము, నూర్వురు, నూర్వేలు, నూఱంచులకైదువు, నూఱాఱు, నూఱుగురు.

నూఱుగు(ర్గు)రు. స. (√నూఱు².) నూఱుమంది, వందమంది.

వ...గంధర్వదేవమానవకన్యకలం బదాఱువేలు న్నూఱుగురు నప్సరోగణంబు లేడింటం జెఱలుపట్టి...ఉ. హరి. ౧. ౬౪.

వ...పదుండ్రు నూర్గురు వేవురు లక్షకోటిసంఖ్యాకులం గూడుకొని...దశా. ౨. ౧౬౨.

నూఱుచు(ర్చు)=నుఱుచు.

(వ్యవ.) ఈవేళ మాపొలములో కుప్ప నూఱుచున్నాము.

(నలుఁగఁగొట్టు.)
ప్రబోధ. ౨. ౬౪.
ఇ: నూఱుపు, నూఱిపిడి.

నూఱుపు(ర్పు)=నుఱిపిడి. (శ.ర. √నూఱుచు.)

నూలిగరసు. వి. ఇంద్రలుప్తకము, బట్టతల.
సీ...ఇంద్రలుప్తకం బగు నూలిగరసం చనఁ
గను ... ఆం. భా. ౨. ౧౨౯.

నూలు. వి. దే. అనా. (క. నూలు. త. నూల్.)
౧. తంతువు, ప్రత్తివడికినపోఁగు, దారము.
ఆ. ఆజ్ఞ వలయు నృపతి కాభీరభిల్లాది,కంపకోల
నూల సాజ్ఞ చెల్లు, నంటు సార్వభౌముఁడైన
భూపతియాజ్ఞ, కెల్లవారుఁ దల్లడిల్లవలదె.
ఆము. ౪. ౨౦౭.
చ. సరసులమర్త్త్యమింపుల నొసంగఁ గదంబపు
దండఁ గట్టుచోఁ, గరఁగుటఁ దెల్పుదృక్కర
శకాంతులు మత్తర మిచ్చునంతరాం, తర
ములనవ్వులు న్గలుపతండము మొల్లలు నంచు
మిన్నుగ్రుచ్చి రహించి రిత్తనూ లొసఁగి సిగ్గు
రహింతురు పువ్వులావికల్. ఆము. ౨.౨౦.
సీ. తనరు సూత్రము నూలు దార మనఁగ. ఆం.
భా. ౨. ౨౯౫.
౨. (తామర మొ. వానిలోని) దారము.
చ. గొనయము తమ్మినూల్ చెఱకుకోల ధను
ర్లత... క్రీడా. ౨.
గీ. శౌరి తామరనూలునఁ గొండ లెల్లఁ, గట్టువడి
నట్లు విశ్వేఁబు గట్టువడిరొ. వా. రా. ౨.
౨౪౮.
౩. మొలనూలు.
సీ. వజ్రాలనూలు నొగ్గ్వనికటీతటి యొట్లు తాశె
వో పటుదర్భదామకాంచి. పాండు. ౪.౩.
సీ. చాలలరించెంబు సన్నంపుగించెంబు భాను
పందులచాలు పసిఁడినూలు.వరాహ.౯.౫౭.
ఇ: నూలుకొను, నూలుకొలుపు, నూలుకోలు,
నూలుపట్టు.

నూలుకొ(ల్కొ)ను. అ. క్రి. (√నూలు.)
౧. పురికొను.
గీ. చీఱువోయి రథ్యంబులు మాఱుమొగము,
వడినఁ దానొచ్చి యుండియుఁ దడవి శౌరి,
నూలుకొనఁ జేసి తఱిమిన వ్రాలి తీవ్రభల్ల
మునఁ గ్రీడి భీష్మునివిల్లు దునిమె. భార.
భీష్మ. ౩. ౨౫౮, ౧. ౨౩౨.
గీ. వెడలి తమతమచతురంగవితతు లెల్ల, నుచిత
గతి నూల్కొనంగఁ జేయుచుఁ గడంగి,సం
గరోత్సవసంభృతోత్సాహు లగుచు.భార.
భీష్మ. ౧. ౯౮.
౨. చక్కఁబడు.
చ. కనుఁగొని ఫల్గునుండు దురగంబుల వాగెలు
పట్టి యొత్తి తత్తనువులం నూల్కొనఁ
నివిరి...భార. విరా. ౪. ౧౮౪.
౩. పూనుకొను.
వ...యజ్ఞాదికృత్యంబులు ధనసామగ్రి లేక నడ
పరాదు ధనంబు గలిగెనేనియు లోభంబున
సంసారులు తత్కృత్యంబులకు నూలుకొన
రు గావున నల్పప్రయాసంబున సకలవర్ణము
లకు మోక్షంబు గల్గుమార్గం బానతిమ్ము...
వరాహ. ౮. ౨.
౪. ఒప్పుకొను.
క. అనుష్టుపము నాతఁడు తగ నూల్కొనిపం
దా నుదితనినదకోదండుం డై,యనితరసుల
భోద్యమమున, ధనంజయుం డిట్టు లను నతని
తో మతియుక్. భార. విరా. ౫. ౧౧౫.
చ...నాకతం,బునఁ బటురోగదుఃఖములఁ బొం
దుచు నెచ్చెలు లిట్టు లుండఁగా,మనసిజభో
గలీలలకు మానస మెత్తెయి స్వాతునూల్కొ
నుక్. మార్క. ౫. ౫౦.
౫. సమ్మతమగు.
చ...ఏను కామధేనువ నిను మెచ్చితిక్ మది
కి[illegible]ల్కొనునిష్టము వేఁడు నాపుడుక్.

ద్వా. ౧౦. ౫౭.
౫. సిరపడు.
క. మనసు సరస్వతిఁ గనుఁగొని, జననీ నాయన
ను శోకసంతాపమునన్, బొనుఁగుపడి వివే
కమునను, గొనఁ గొఱయై చాల నూలుకొన
దని పలుకన్. ప్రబోధ. ౫. ౧౭.
చ...నీమది కార్యవృత్తి నూల్కొనియె ను
ద్యోధనుం గని యకుంఠిత నిశ్చయమై...
భార. ఉద్యో. ౨. ౯౬.
౬. వ్యాపించు.
ద్వి. ఓరువరాక బిట్టోకిలిం తొడవ, నోర మ
ద్యపుఁగంపు నూల్కొనఁబలికె.ద్వి.హరిశ్చ.
ఉ. ౧౪౦౨ పం.
౭. కలుగు.
ద్వి. ఇల తులఁగా లేనియీరామలక్ష్మణులచేత
నేకీను నూల్కొను నింక. రం. రా. యు.
౩౨౮ పా. ౨౧ పం.
స. క్రి. ౧. సమ్మతించు.
మ. ధన ముద్యన్నిధనంబు దేహము విపత్సం
తానగేహంబు భ్రామ నితాంతంబు ననర్థసీమ
విషయాస్వాదంబు ఖేదంబు గన్గొన లోకం
బున శోక మిట్లెఱిఁగి నూల్కొ లేరు ప్రాణు
ల్ కటా, యనవద్యాత్మసమేధ మానసుఖప
ద్యావ్యాద్యసంచారముల్. ప్రబోధ. ౫. ౩౬
౨. సిరపడుచు.
చ. పలికిన నేమి యన్నియును బల్కనగున్
మనరాజునొద్ద మార్పలికెడువారు లేరు విను
పాండవమధ్యము గాండివంబుదీ, ప్తుల మిఱు
మిట్లు గొన్న కనుదోయి గుణధ్వని వ్రయ్య
లైనవీనులు నయినన్ బలే పలుకు నూల్క
నకుండుదు నూతనందనా. భార. ఉద్యో.
౪. ౪౧౭.

నూలుకొ(ల్కొ)లుపు(ల్పు.) స. క్రి. (√నూ
లుకొను.) ౧. చక్కఁబఱచు, సరిచేయు.
వ...అలికదేశంబునం గలయఁబడినయలకంబులు
నూలుకొలిపి...ఉ. హరి. ౫. ౧౪౦.
చ. ఎదురుగఁ బోవనిమ్ము రథ మీతని తేరికి
సన్న నాతఁడున్,బదిలముతోడ రథ్యముల
పగ్గము లేడ్చి నూలుకొల్పి యున్నదగతి
నట్ల చేసిన...భార. విరా. ౫. ౧౨౧.
మ. లలనారత్నము నొయ్యనొయ్య మొనత్రే
లన్ నేల వ్రాయించి నిశ్చలవృత్తిన్ వరవర్ణ
పూర్ణఫలకాసంగంబు నొందించి మిన్కులు
వేమాఱుఁ దదర్థచింతనలతో నూల్కొల్పి
నెయ్యంపుటాజ్ఞలు పైపై నెనయింపసాఁగెఁ
బటుశాస్త్రశ్రేణికాభ్యాసముల్. వసు. ౩.
౧౯౦. (ఇట 'పొందుపఱచు' అని భా
వము.)
౨. పురికొల్పు, ప్రేరించు.
ఉ...ఈనృపుఁడు దమ్ములు నేనును బుట్టితిఁ జ
న్మామండలి నూలుకొల్పికొని మాత్తర నో
ర్చునఁగాక యొప్పునే. భార. భీష్మ. ౨. ౧౫.
క.కొనిపొందు పనుల నోడక, యని తా నెలుఁ
గించి వీటికై నూల్కొలిపెన్. భార.విరా.
౪. ౨౮౭.
౩. ప్రసరింపఁజేయు, వ్యాపింపఁజేయు.
సీ. హరిణాక్షిలసదపాంగాలోకనము నూలుకొ
లుపుకు న మ్మరిఁ గొలిపె మరుఁడు. శు.సం
౫. ౫౧౫.
సీ. బంధత్రయంబునఁ బవనంబు మధ్యమనాళి
మార్గమునకు నూలుకొలిపి.వరాహ.౧౦.౫౪.
(ఇట 'పూరించు' అని భావము.)
సీ. భ్రమరకంబులఁ బుట్టు ప్రస్వేదకణములు
నొసలికస్తురిబొట్టు నూలుకొలుప. హర. ౫.
౨౯. (ఇట 'అలముకొనఁజేయు' అని భావము.)
౪. కుదురుపఱచు, నెలకొలుపు.
చ. మనసుల నూలుకొల్పి యనుమానము లెల్లను
బాచి... భార. విరా. ౪. ౧౭౪.

ఉ... సత్క్రియయాదఱుత నాకు నూల్కొలి
పి...దశకు. ౩. ౨౦.

గీ. చెంత నందఱి నిడుకొని చేరఁ దీసి, కన్నులను
గ్రమ్ముకన్నీరు కరతలమున, నప్పళించుచు
గాద్గద్య మడఁచి చెప్ప, దెలుఁగు నూల్కొ
ల్పి వారల కిట్టు లనియె. ఉ.రా. ౬. ౨౦౪.

౫. కలిగించు.

గీ. ఎట్టకేలకు ధైర్యంబు హృదయమునకు, నూ
లుకొలుపుచు నారాయణుండు రాముఁ డనఁ
గ నున్నాఁడు చిత్రకూటాద్రి మీఁద, రామ
సంజ్ఞను వినుతింతు నామహాత్ము. వరాహ.
౫. ౪౪.

నూలుకోలు. వి. (√నూలుకొను.) నూలుకొనుట. (శ. ర.)

నూలుపట్టు. అ. క్రి. (√నూలు.) దారము వేసి సూటిగా నుండునట్లు చేయు.

గీ. కర్ణికారాంబికామహాకాళిగుడికి, నందముగ
నూలుపట్టినయట్టిచాయ, సూర్యవీథికిఁ జనిరి
సంశుద్ధమతులఁ, బశ్చిమద్వారమునకు నై
పరమమునులు. భీమ. ౩. ౫౯.

నూవు=నువ్వు, నూగు. వి. సస్యవిశేషము, తిలసస్యము.

క. నూవుంబువ్వును సంపెఁగ, పూవు గెలిచి బి
రుదము త్రైపుంజల్లి తగఁగ, దా వైచె ననఁగ
ముంగర, తో వనరుహనేత్ర నాస తుల శే
కొప్పఁగ. శశిబిందుచరిత్రము. (శ. ర.)

సీ...తిలసంజ్ఞ నూ వనఁ దేజరిల్లు. ఆం. భా. ౨.
౨౩౬.

ఈ: నూఁబిండి, నూఁబూవు, నూటిడి, నూనె, నూనెముంత, నూనెమడి, నూనెయగిసె.

నృ

నృ. సం. వి. ఋ. పుం. నరుఁడు, మనుష్యుఁడు.

(దీనికి తెలుఁగున వ్యస్తప్రయోగము లేదు. నృహరి, నృసింహము మొ.)

నృకేసరి. సం. వి. న. పుం. నరసింహామూర్తియగు విష్ణువు.

నృగుఁడు. సం. వి. అ. పుం. ఒకరాజు. (వైవస్వతమనుపుత్రుఁడు కారణాంతరమున ఊసరవెల్లియై శ్రీకృష్ణునిచే నుద్ధరింపఁబడినవాఁడు.)

నృజలము. సం. వి. అ. న. ౧. మనుష్యునిమూత్రము. ౨. మనుష్యునినేత్రజలము, మనుష్యునికన్నీరు. (వాచ.)

నృతి. సం. వి. ఇ. స్త్రీ. నర్తనము, నాట్యము.

నృత్తప్రియము. సం=నృత్యప్రియము.

నృత్తప్రియుఁడు. సం=నృత్యప్రియుఁడు.

నృత్తము. సం. వి. అ. న. తాళముతోను లయతోడను కూడినయాట, అంగప్రత్యంగములచే భావమును తెలుపుచు ఆడెడిఆట. (నృత్తనాట్యలాస్యతాండవ శబ్దములకు భరతశాస్త్రప్రకారము ఈషద్భేద మున్నను అవి కావ్యములయందు పర్యాయములుగానే ప్రయోగింపఁబడినవి. పదార్థాభినయము నృత్యము, వాక్యార్థాభినయము నాట్యము, అంగవిక్షేపమాత్రము నృత్తము అని సిద్ధాంతకౌముది.)

నృత్తశాల. సం=నృత్యశాల.

నృత్తస్థానము. సం=నృత్యస్థానము.

నృత్యప్రియము. సం. వి. అ. పుం. నెమలి.

నృత్యప్రియుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) తాండవమునందు ఇష్టము కలవాఁడు. వి. అ. పుం. శివుఁడు.

నృత్యము. సం= నృత్తము.

నృత్యశాల. సం. వి. ఆ. స్త్రీ. నాట్యగృహము.

నృత్యస్థానము. సం. వి. అ. న. నాట్యరంగము, నర్తనము చేయుచోటు.

నృదేవుఁడు. సం. వి. అ. పుం. రాజు.

నృధర్ముఁడు. సం. వి. న్. పుం. -మనుష్యధర్ముఁడు- కుబేరుఁడు.

నృపకందము. సం. వి. అ. పుం- కందరాజము- రాజపలాండువు, పెద్దనీరుల్లి.

నృపతి. సం. వి. ఇ. పుం. ౧. రాజు, ప్రభువు. ౨. క్షత్రియుఁడు. ౩. కుబేరుఁడు.

నృపతిపథము. సం. వి. అ. పుం. - రాజు పోవు త్రోవ - రాజవీథి.

నృపతివల్లభము. సం. విశే. (అ. ఆ. అ.) రాజున కిష్టమైనది. వి. అ. పుం. గగననాథునిచే కనుపెట్టఁబడినసర్వరోగనివారకమగు ఔషధభేదము.

నృపత్ని. సం. వి. ఈ. స్త్రీ. ౧. పశులను పాలించుస్త్రీ, రాణి. ౨. మనుష్యునిభార్య.

నృపద్రుమము. సం. వి. అ. పుం. ౧. రాజాదనము, పాలచెట్టు. ౨. ఆరగ్వధము, రేలచెట్టు.

నృపప్రియ. సం. వి. ఆ. స్త్రీ. ౧. కేతకి, మొగలి. ౨. రాజఖర్జూరి.

నృపప్రియఫల. సం. వి. ఆ. స్త్రీ. వార్తాకి, వంగచెట్టు.

నృపప్రియము. సం. విశే. (అ. ఆ. అ.) రాజుల కిష్టమగునది. వి. అ. పుం. ౧. రాజామ్రము, రాచమామిడి. ౨-కోటచుట్టును ఆవరించి దుర్గమును కాపాడుటచే రాజున కిష్టమయినది- ఒకజాతివెదురు. ౩. రాజపలాండువు, పెద్దనీరుల్లి. ౪. శాలిసస్యము, వరి. న. ఆతుల్యము, నేలతంగేడు.

నృపబదరము. సం. వి. అ. పుం. రాజబదరము, గంగరేఁగు.

నృపమానము. సం= నృపాభీరము.

నృపలక్ష్మము. సం. వి న్. న. రాజులకు పట్టెడు తెల్లగొడుగు.

నృపవల్లభ. సం. వి. ఆ. స్త్రీ. ౧. రాజపత్ని, రాజ్ఞి. ౨. ఒకజాతిమొగలి. (రా.ని.)

నృపవల్లభము. సం. విశే. (అ.ఆ.అ.) రాజుల కిష్టమగునది. వి. అ. పుం. రాజామ్రము, రాచమామిడి. న. (వైద్య.) ౧. తైలభేదము. ౨. ఘృతభేదము.

నృపసభము. సం.వి. అ. న. ౧. రాజులగుంపు. ౨. రాజసభ, రాజుకొలువుకూటము.

నృపసుత. సం. వి. ఆ. స్త్రీ. ౧. గంధమూషిక, చుంచెలుక. ౨. రాజుకూఁతురు.

నృపాంశుఁడు. సం.వి. అ. పుం. రాజపుత్త్రుఁడు, రాజుకొడుకు.

నృపాత్మజ. సం. వి. ఆ. స్త్రీ. ౧. కటుతుంబి, చేఁదానుగు. ౨. రాజుకూఁతురు.

నృపాధ్వరము. సం.వి. అ. పుం. -రాజు చేయఁదగినయాగము- రాజసూయయాగము.

నృపాన్నము. సం. వి. అ. న. ౧. రాజుయొక్క అన్నము. ౨. రాజనములు, ధాన్యవిశేషము.

నృపాభీరము. సం. వి. అ. న. ౧. భక్తతూర్యము, రాజుయొక్క భోజనకాలమును తెలుపువాద్యభేదము. (వాచ.)

నృపామయము. సం.వి.అ.పుం.౧.రోగరాజము, క్షయ. ౨. రాజుయొక్క రోగము.

నృపాలుఁడు. సం. వి. అ. పుం=నృపతి.

నృపాహ్వయము. సం. వి. అ. పుం. ౧.-గంధముచేత రాజును ఆహ్వానించునది- రాజపలాండువు, పెద్దనీరుల్లి. ౨. రాజుయొక్క పేరు.

నృపుఁడు. సం. వి. అ. పుం. ౧.-మనుష్యులను పాలించువాఁడు- రాజు, ప్రభువు. ౨. నాలుగు ఆమడలపరిమితి కలదేశమునకు అధికారి.

నృపోచితము. సం. విణ. (అ. ఆ. అ.) రాజునకుఁ దగినది. వి. అ. పుం. రాజమాషము, బొబ్బర్లు.

నృమేధము. సం. వి. అ. పుం. మనుష్యుని పశువుగా ఏర్పఱిచి చేయుయాగము, నరమేధయాగము.

నృయజ్ఞము. సం. వి. అ. పుం. మనుష్యయజ్ఞము, అతిథిసత్కారము. (ఇది పంచయజ్ఞములలో నొకటి.)

నృలోకము. సం. వి. అ. పుం. నరలోకము, భూలోకము.

నృవరాహుఁడు. సం. వి. అ. పుం. నరాంశమును వరాహాంశమును కలవాఁడు, వరాహమూర్తి యగు విష్ణువు.

నృవాహనుఁడు. సం=నరవాహనుఁడు.

నృశంసుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) మనుష్యులను హింసించువాఁడు, ఘాతుకుఁడు.

నృసింహజయంతి. సం. వి. ఈ. స్త్రీ. నృసింహమూర్తిజన్మోత్సవదినము. (ఇది వైశాఖశుద్ధ చతుర్దశినాఁడు వచ్చును.)

నృసింహము. సం. వి. అ. న. ౧. రతిబంధవిశేషము. ౨. ముప్పదిరెండువిజ్ఞానములలో నొకటి.

వ...గళకర్తరయుఁ గానిల్కడయు నృసింహంబును నాది యగుముప్పదిరెండువిజ్ఞానముల నాణెంబు పరీక్షించి...హంస. ౧. ౧౦౫.

వ...గళకర్తరయు నృసింహంబును గానితంకడయు నను ముప్పదిరెండువిజ్ఞానంబులను...ప్రబంధ. ౪౭.

నృసేనము. సం. వి. అ. న. మనుష్యసేన, పదాతి.

నృహరి. సం. వి. ఇ. పుం. నృసింహమూర్తి.

మ. నృహరీ వాదము లేల లేరె యితరుల్ నీరీ లరుణ్ఁ బాత్రముల్. ఆము. ౨. ౭౧.

నె

నె¹. విణ. నెఱి నెటిశబ్దములకు కొన్నిహల్లులు పరమగునపుడు వృత్తియం దంత్యవర్ణము లోపింపఁగా మిగిలినరూపము. (దీనికి కొన్నియెడల నుగాగమమును, కొన్నియెడల దీనిమీఁదిహల్లునకు ద్విత్వమును వచ్చును. ఉదా: నెఱిశబ్దమునకు నెందోలు, నెచ్చెలి, నెత్తమ్మి, నెమ్మని, నెవ్వగ మొ. నెటిశబ్దమునకు నెన్నడ, నెన్నడుము, నెమ్మేను నెమ్మొగము మొ.)

నె². వి. నెలవుశబ్దమునకు లుప్తశేషము. దీనిమీఁదిహల్లునకు ద్విత్వము వచ్చును. (చూ. నెక్కొను, నెక్కొల్పు మొ.)

నెంజిలి. వి. (త. నెఁజిటిట్టల్.) మనోవ్యథ, ఆధి; ఖేదము.

సీ. నెంజిలి యనఁగ మనికితం బనఁగఁ జుందుడు కనం దగు మనోవ్యథకు సమాఖ్య. ఆం. భా. ౧. ౧౩౪.

ఉ. మంజులపీఠమధ్యమున మన్మణిభూషణపంక్తిఁ బెట్టి యభ్యంజనతత్పరుండ నగునప్పుడు దాని హరించె నెవ్వఁడో, కుంజగుహాంతరంబుల నిగూఢము చేయునొ వానిఁ దెచ్చియీ, నెంజిలి బాయఁ జేయుటకు నేర్పరులారయ మీరలే కదా. కులశేఖరమహీపాలచరిత్రము. ౭ ఆ. (చి. ని.)

క. నూనుఁ డని చాల నెంజిల్కి యాపదగాఁ దల్లి దోసమున కిటు బలిమిన్, బోనీక పట్టి పెనఁగిన, వానిన్ మతి యేమి సేయ వలయుం జెప్పుమా. సారంగ. ౩. ౨౯. పాండు. ౭. ౧౬౬.

క. అలజడి నెఁజిలి పిమ్మట, పిలుగు తల్లపాటు
వంత నేగి నెగుల్ గొందల మలమ టడరు
గోడు, మ్మలిక వసటు కుఁదు నా నమరు దుః
ఖాఖ్యల్. ఆం. శే. ౧౦.

నెండ్రు. వి. గిరిజతృణభేదము. (బోదవంటిగంటు కలిగి బోదకన్న సన్నమయినపరకలు కలది. పశువులు మేయునది. అని చి. ని.)

నెందోలు. వి. (నెఱ + తోలు.) పెద్దతోలు.

ద్వి. కాయ గాచినయఱచేయి నెందోళ్లఁగోయఁ
బాఁకినయసిగోఁతడాచేయి. పండితా. దీక్షా.
౪౦ పా. (క్రొత్తప్రతి పా.)

నెకబిక. వి. పట్టుదల.

క. ఒకని నొకించుకయును సోఁకక యుండెఁ
గటారిమొనలు కడు బెట్టు వడిన్, నెకబిక
లు గఁ బోట్లాడుచు, నిక నీల్లెడు నాకడిందివీరు
లయుండున్. కళా. ౮. ౧౦౨.

నెక్కర. వి. ఒకానొకచెట్టు. (శ. ర, బ్రౌ.)

నెక్కొను = నెలకొను, నెలవుకొను. అ. క్రి. (నెలవు + కొను.) ౧. వసించు; ఉండు.

క. విను మవ్యక్తం బనఁగాఁ, జను మూలప్రకృతి
పురుషచైతన్యము నెక్కొనినం జేతన య
గుచు భువనతంత్రం బెల్ల నడపు వైభవ మొ
సఁగన్. భార. అను. ౧. ౩౩౩.

(ఏవం చేతనశ్చ భగవాన్ పంచవింశశ్చుచి
స్తే నాధిష్ఠితా ప్రకృతి శ్చేతయతి నిత్యం
సహాధర్మా చ... సం. భార. అను. ౩౯. ౩౭.)

సీ. నీకొలంకులఁ జేరి నెక్కొన్నకోకంబు కోక
వాఁజుమ్ము చకోరనయన. రసిక. ౩. ౯౨.

క. ఒక్కటె భయశోకంబుల, వెక్కుచు మెయిఁ
గలవిలాసవిభ్రమలక్ష్మల్, దక్కుటయును
నొకరొయిఱ పై, నెక్కొన ధరణీశు నెదుర
నిలిచి వినీతిన్. మనుచ. ౪. ౭౯.

౨. పొదుకొను, స్థిరపడు.

ఉ. అక్కజ మైనచెల్వమున నాత్మకు ప్రేఁ
గయి పొల్చుపొల్తిపై, నెక్కొనుచూడ్కిఁ
గ్రమ్మఱుపనేరక యూరక నిల్చె... భార.
విరా. ౨. ౨౩.

ఉ. నీదెస నాదుచిత్తమున నెక్కొని యుండెడు
భక్తి భద్రసంపాదిని గావుటచ్చెరువె...
భార. శల్య. ౧. ౨౮౫. మార్క. ౨. ౩౦౯.

౩. తగులు, నాటు.

మ. ఇనుఁ దశారాముఁడు ప్రేమ సారసవనం బీడే
ర్పఁగాఁ జొచ్చి మించినసంధ్యారుచి రక్త
ధారలు ప్రవర్షింపంగ వింటం గరం, బను
వొంద స్నిగ్ధించుచో సమయవాయవ్యా
స్త్ర ముద్వృత్తి నెక్కొన మారీచనిశాచ
రుం డనమ్మృగాంకుం డంబురాశిం బడెన్.
సారంగ. ౨. ౧౯౭.

౪. ప్రసరించు, వ్యాపించు.

చ. ...వాఁడుము వడి వైచె నార్చుచుఁ గడున్
బెనుమంటలు మింట నెక్కొనం, గనదురు
విస్ఫులింగములు గ్రక్కుమహోల్కనిఁ బోలు
శూలమున్. భా. రా. అర. ౧. ౨౪.

౫. పుట్టు, కలుగు.

వ. ...అఖిలజనంబులకుఁ బ్రీతి నెక్కొన నతఁ
డమ్మహారంబు దీర్చె నెడ... భార. భీష్మ.
౨. ౩౪౪.

ఉ. ...కనుగవబాష్పపూరముల్, నెక్కొని క్ర
మ్ముదేర... భోజరా. ౩. ౧౪౨.

గీ. వేఁడివెలుఁగెండఁ గ్రాఁగినవిన్నుమీన, నెక్కొ
నుచెమటబొట్లునాఁ జుక్క లమరె. పారి.
౨. ౩౯.

౬. ఫలించు, సిద్ధించు.

ఉ. ...ఎవ్విధంబులన్, నెక్కొనకున్న మర్త్యు
లకు నిక్కము ప్రాక్తనభోగ్యకర్మముల్.
పారి. ఉ. ౪. ౭౭.

౭. అతిశయించు, అధికమగు; ఉబ్బు.

ఉ. చచ్చె ఘటోత్కచుండు మనసైన్యము
ల్లెల్లఁ గలంగి సల్లడ, న్విచ్చుటఁ జూచి యేము
వగ నెక్కొన వంతెదము...భార. ద్రో. ౫.
౨౩౮.

ద్వి. చేరి యాదేవుని శ్రీలింగమూర్తిఁ, గోరి
సద్భక్తి నెక్కొనఁగ దర్శించి. ద్వి. హరిశ్చ.
ఉ. ౧౦౮ పం.

ద్వి. నెక్కొన్న చన్నులు నిరుపేదనడుము, పిక్క
టిల్లెడువల్దపిఱుఁదు...రం. రా. ఉ. ౧౦౦ పు.
౧ పం.

(ఈయర్థమున నిది కొన్నిపట్ల వాక్యాలంకారము
గా నుపయోగింపఁబడుచున్నది.)

క. ముక్కంటివరమునను మన, కెక్కుడుభయ
మావహింప హేతు వవధ్యుం, డక్కజుఁడు
పగతుఁ డద్దెస, నెక్కొని సిద్ధింప జెట్టినతికర్జ
ములున్. హరి. ఉ. ౨. ౨౨౧.

క. లెక్కఁ గొనక నరుఁ గృష్ణుని, నుక్కణఁగ
బిగించి మూర్ఛనొందించి ధరన్, గ్రక్క
దల వైచి పాయము, నెక్కొనఁ గొనిపో
యి జనకునిం గవి మ్రొక్కెన్. జై. భా. ౫.
౧౬౦.

స. క్రి. పొందు, పడయు.

క. అక్కట సద్ద్విజజన్మము, నెక్కొనియును
జేసికొనిన నేరమి నిన్నుం, ద్రెక్కొనఁ గష్టపు
బాములఁ, బొక్కుచు నిన్నేండ్లు లెట్లు పొర
లితి తండ్రీ. పద్మ. ౩. ౯౨.

జః నెక్కొల్పు, నెక్కోలు.

నెక్కొలుపు(ల్పు). స. క్రి. (√నెక్కొను.)
౧. పెట్టు, ఉంచు; పాదుకొల్పు.

వ...పాండవాగ్రజానీమనంబున నెక్కొలుపు
మిక్కుటయభిప్రాయంబు. భార. అను. ౧. ౮౩.

సీ. వనమాలికలు పాఱవైచి రుద్రాక్షపూసలపే
రు లణుంత నెక్కొలుప వచ్చు. శుక. ౩.
౯౯. ('ధరించు' అని

చ. పొలుపగుమావిలేఁజిగురుపొందికపోఁతపిరం
గిలోన నెక్కొలిపినపుష్పగుచ్ఛ మనుగుం
డు పరాగపుమందు నించి...హంస. ౧.
౨౩౦.

మ. విను నీరూపము చూచి మాన్పతి యువ్వి
ళ్లూరు నే నెమ్మియిం, బనిగొందుం దగ నిం
తులం దగిలి నీపైఁ జూడ్కి నెక్కొల్పి
నెమ్మనముల్ విస్మయ మందఁ జూచెదరు
భామా పల్కు లింకేటికిన్. భార. విరా.
౧. ౩౨౧.

౨. సంఘటించు, కూర్చు.

క. అక్కట దైవము రాజ్యము, ద్రెక్కొని యా
లిం దనూజుఁ దెగ నమ్మంగా, నెక్కొలిపి హ
రిశ్చంద్రుని, నిక్కడఁ గాడ్పఱిచె నింక నేగ
తిఁ బోదుమ్. మార్క. ౧. ౨౪౮.

నెక్కోలు. వి. (√నెక్కొను.) నెక్కొనుట.
(శ. ర.)

నెగడి. వి. (త. నెగిటి.) ౧. దుష్టమృగములు
రాకుండ కాపాడుకొనుటకును చలికాఁచుకొ
నుటకును వేసెడుమంట.

గీ...నెగడికిఁ బాచనమున, కింధనము లిచ్చి ధన
ముల నెసకమెసఁగు. భార. అను. ౨.
౩౮౭.

సీ. శీతంబునకు నరశ్రేణు లొనర్చిననెగడులు
తఱుచుగా నెగడి మెఱసె. చిత్ర. భా. ౨.
౩౪.

౨. అగ్నికుండము.

గీ. ఎపుడు నీవు వనం బాసి యేఁగి తపుడె,
నీరసైనను నురిసైన నెగడిసైన, విడుతుఁ బ్రా
ణంబు...శివరా. ౩. ౧౩౦.

౩. కొఱవిదయ్యము, పిశాచము.

సీ...గాలి గాను నెగడి. గీ. కొఱవిరాలుపు
బూచి సోఁకుడు పిశాచి, దయ్య మనఁగఁ
ధానము లగు. సాం. ని. దేవ. ౧౯.

నెగడించు. స. క్రి. (√ నెగడు¹.) నెగడఁజేయు, ప్రవర్తింపఁజేయు.

ఆ. నింగి ముట్టియున్న జంగమమల్లుర్, గరము నందుఁ గనినవస్తుకవిత, దగిలి వారియంద నెగడింతు రవికి దీపమున నర్చ లిచ్చుపగిది. వా. తె. కు. సం. ౧. ౪౯.

౨. వర్ధిల్లఁజేయు.

ద్వి. మగువఁ బుంసవనసీమంతోత్సవమున, నెగడింపఁ దొమ్మిదినెలలు నిండుటయు. ద్వి. భాగ. ౪. ౭౪ పా.

నెగడు¹ = నెవడు. అ. క్రి. (త. నికళ్. క. నెగళ్.) ౧. బయలుపడు, ప్రకటితమగు.

ఆ. అనిన ధౌమ్యుఁ డిట్టు లనియె నీవత్సర, మొంకఁడు నెట్టులయిన నడిగి మడఁగి, సంకటముల కోర్చి చరియించి యాపద, నిస్తరించి పిదప నెగడ వలయు. భార. విరా. ౧. ౧౪౩.

క. గగనంబున కట్టెగసిన, ఖగపతి నంగదుఁడు చూచి కపుల మనుప నీ, ఖగపతి కీ తావృత్తము, నెగడఁగ వినిపించి చనియె నిజగృహమునకున్. భా. రా. కిష్కిం. ౭౫౯.

౨. ప్రసిద్ధికెక్కు, ఖ్యాతమగు.

చ. తగినసుపుత్రులన్ బడసి...పొందుగతుల్ ...దక్షిణ లిమ్ముగ నిచ్చి యజ్ఞముల్, నెగడఁగఁ జేసియుం బడయనేర రపుత్రకు లైన దుర్గతుల్. భార. ఆది. ౨. ౧౪౯.

క. ఏను బకాసురునను జుఁడఁ, గీనాశుఁడ మానవులకుఁ గిమ్మీరుఁ డనం, గా నెగడుదు నీ కాన్యక, కాననమున సర్వసత్త్వఖాదనబుద్ధిన్. భార. ఆర. ౧. ౧౧౨.

ఆ. తనరు ఖ్యాత మయ్యె ననుటకుఁ బేరుగా, నెగడె ననఁగ... ఆం. భా. ౩. ౯౦.

౩. ఒప్పు, తగు.

(శారదుఁడు.) చ...వీణ మీఁటుచును నేఁడు పడంతులరొద్ధనుం గడున్ నెగడెదవిందు గల్గె నని నెమ్మది మెచ్చుచు వచ్చెఁ జెచ్చెరన్. కళా. ౩. ౧౬౭.

౪. వర్ధిల్లు, వృద్ధిపొందు.

చ ...నీ, మనమున ధర్మమున్ హితము మంచిగఁ జూచి విధించినట్లు చేసి నెగడువారు గాక నినుఁ జేరిన నాపద లొందనేర్చునే. భార. ఉద్యో. ౩. ౨౦౭.

రంగ. నీకను దెఱచిన నెగడును జగములు, నీకను మూసిన నిలువవు జగములు. ఉ. రా. ౪. ౯౨.

గీ. పెంపుచెందెను దామరతంపరయ్యెఁ, బ్రబలె నెగడెను...అనఁగఁ బేళ్లయ్యె వృద్ధిఁ బొందె ననుటకు...ఆం. శే. ౫.

౫. అతిశయించు, మిక్కుటమగు.

సీ. చెలువంబు నెగడఁ దీర్చినక్రొత్తకస్తూరిపట్టెలమేల్తావి మట్టుమీఱ. చంద్రి. ౧. ౧౦౭.

సీ. శీతంబునకు నరశ్రేణు లోనర్చిన నెగడులు తఱచుగా నెగడి మెఱసె. చిత్రభా. ౨. ౩౪.

౬. గర్వించు, గర్వపడు.

క. తనయింటి దివియ యుండఁగ, నను డాయు మనండు నెగడి నాతోఁ గొఱమాలినమాటల నిసుమంతయుఁ, గొనకుండఁగ నాడె నిటిపటిలఁడు కలఁడే. కేయూర. ౩. ౨౭౯.

౭. యత్నించు, పూను.

సీ. పొందమిత్తూండ్లతోఁ బొందు లీనెడుకాను డిగుచబావి హసింప నెగడునాభి. గంధ. ౧౯౯.

౮. నడచు, ప్రవర్తించు.

ఆ. విదురుమతము పాండవేయహితార్థంబు, వానిబుద్ధి నెగడ వలవ దన్య, పక్షపాతబుద్ధిఁ బరఁగుచు నుండెడు, నట్టివాని నాప్తుఁ డనఁగ నగునె. భార. సభా. ౨. ౧౫౦.

ఆ. ఉనుచు వరుఁ డిట్టు లను దేవ తమతమ, నేర్చుపనులవెంట నెగడి బ్రదుక, వలయుఁ గాక నగరఁ దలము దప్పిన మెలం, కువల

http://telugutthesis.com

కలుపు లియ్యకొనుట దగునె. భార. విరా. ౧. ౨౫౫.

౯. కలుగు, సంభవించు; ఉంకా, ప్రవర్తిల్లు.

గీ. బహువిధంబులఁ బగతుర బరవసమున, నిత్తె
ఱంగునఁ గలుగుక్రం దెల్ల నోర్చి, నిల్చి గో
ల్చిన సత్కీర్తి నెగడుఁగాక, దవ్వుదవ్వుల
ని ట్లైన నవ్వ రెట్లు. భార. విరా. ౪. ౫౨.

చ... హ్రాచ్చినఘృతపాయసాన్నముభుజించెడి
వారలకుఁ దనోజయంబు నెగడునేని విం
ధ్యము సముద్రజలంబులఁ దేలియాడదే.
భర్తృ. ౧. ౭౦.

గీ. అల్పులకు మ్రింగఁ జేఁ దైనహాలహలము,
భంగిఁ బొంగెడుకోపంబు మ్రింగికొనఁగ, నీ
లగళు నెన్ని ని న్నెన్నఁ బోలు నట్టి, నీవు
పాలినఁ గా కేల నెగడఁ జేరు. భార.
ఉద్యో. ౧. ౩౩౩.

గీ... మహేంద్ర నాయటీహితుఁడు, నీకుఁ గ
లుగ నసాధ్యంబు నెగడు నెందు. హరి.
౩. ౪౪.

౧౦. వ్యాప్తమగు, వ్యాపించు.

గీ. నిండె నెగడె వెలసెఁ బర్వె నిగిడె ననఁగ
వ్యాప్త మయ్యె ననెడి చెల్లె కలఁదు సాంబ.
సాం. ని. మాన. ౫౦.

ఊ: నెగడించు, నెగడ్త.

నెగడు². వి. క్రూరజలజంతువిశేషము, తంతునాగము.

గీ. ఊఁతయలజల్లఁ జెఱువుల నుండ రాక, కా
ర్తాసల్లు నెగళ్లును గవులు విడిచి, తగలి చెం
తల నూతిగుంతల వసించె. కేం. పంచ. ౧.
౨౬౪.

గీ. మీలు గప్పలు దాఁబేళ్ళు గాలిదిండ్లు, మొ
సలు లెండ్రలు నెగడులు మొదలు గలుగు,
నీరుద్రిమ్మరిపదువుల నెఱయ బెఱయఁ, బొ
నరుమున్నీరు సేరి యబ్బురము [illegible]
రా. యు. ౩.

నెగడ్త. వి. (√నెగడు¹.) ప్రసిద్ధి, ఖ్యాతి.

క. బాలార్కద్యుతికకళ్యప్రకులభామినుల తై నెగ
డ్తయుం జని బహుప్రస్తులఁ బడసి పేరుకొను
గోరా, తులఁ జూడఁగ సరిగె నతికుతూహల
బాగ్ధిజా. కు. సం. ౧. ౧౧౧.

క. త్రిరంధ్రగపగతత్వా, లోకనతత్వగుఁడు ని
త్యాలం దళినుస్థీ, లోకాసందితకళ్యా, నో
కహాలఁ దగుమల్లి గుసుమంఁడు నెగడ్తకా. కు.
సం. ౩. ౨౪౪.

నెగపు= ఎగపు. వి. (√నెగయు. క. నెగపు.)

౧. ఎగురుట, ఉద్గమము.

సీ. నిఖిలాండములు నొక్క నెగపున దాఁటంగఁ
గలయదృష్టోగ్రవేగంబువాని. హరి. పూ.
౪. ౭౫. (చి. ని. తాళపత్ర ప్రతిపా. 'నె
గవు'. ముద్రి. శ. ర. పా.)

౨. ఎగసిపాటు, గర్వము. (శ. ర.) ౩. మండిపడుట. (శ. ర.)

నెగయు= ఎగయు. అ. క్రి. ౧. (పక్ష్యాదులు) ఎగురు; పైకి లేచు.

ఉ... తార్క్ష్యుఁడు తల్లికిఁ బనిః, ప్రీతి యొనర్చు
చుఁ నెగసె భీమజవంబున నభ్రవీథికిన్.
భార. ఆది. ౨. ౩౯.

ఆ ... శాశ్వతంపు, నెలవు గలిగి రండు నెగ
యుండు పుణ్యలోకముల కని సమాదరము
నఁ బలికె. భార. అను. ౩. ౨౪౫.

సీ. నెగసి కొన లేచి నింగి యంతంతకు నవుల
ద్రోఁగఁ దనరారుదాని. భార. విరా. ౧.
౧౬౨.

చ. పొగయుక రాఁజ కొక్కెఁ మొగి భోరన మం
టలు విస్ఫులింగముల్, నెగసి ... పురాగ్ని
నేత్రశిఖి మర్చె మహాశనిపాతభీమ దై.
శే. సం. ౫. ౫౭.

౨. ఉద్గమించు, బయలువెడలు.

క. వగచినచిత్తము నలఁదురి, మొగిచినకనుఁగవయుం నుదుట మోపినకేలున్, నెగిచినకంఠము నుడుగక, నెగసిననిశ్వాసతతియు నీరజముఖికిన్. కు. సం. ౫. ౫౪౯.

ఉ. నావుడు నవ్వు నెమ్మొగమున న్నెగయంగ జనార్దనుండు...ఉ. హరి. ౩. ౬౯. సైస. ౪. ౧౩౨.

౩. (జలాదులనుండి) పైకిలేచు, తేలు.

గీ. నీర ముంచినసొఱకాయ నెగసినట్లు, పేరుకొని పైచుతెల్లంటిచీరవోలె, నుంకుచెందు విధంబున నుత్తరించు,తములపాకు నిక్కుడుక్రియ దాఁటె నిట్టె. ఉ. హరి. ౪. ౨౯.

గీ. కాద్రవేయులు భూమియుఁ గైకొనంగ,నురగలోకంబు వెడలి తత్పరిఖనీట,నెగసి తోడనె క్రుంకుడు ర్నిలువ లేక,తత్తటాబద్ధగారుత్తతిముల తలికి. ఆము. ౨. ౯.

జః నెగవు, నెగయుదెంచు, నెగవు.

నెగయుదెంచు. అ. క్రి. (నెగయు+తెంచు. స్వార్థమున.) -జలాదులనుండి- పైకిలేచు, తేలు.

ఆ. బంధనంబు లెల్లఁ బాయుడు భీముండు,నీరిలోననుండి నెగయుదెంచె. భార. ఆది. ౫. ౧౯౩.

నెగలము. వి. దండము.

వ... అఖండవర్తిన్ నెగలమున దివియ... ద. శా. ౪. ౧౨౪౩.

నెగవు=ఎగవు. వి. (√ నెగయు.) ఉత్పతనము, ఉడ్డీనము. (శ. ర.)

నెగుచు=ఎగుచు. స. క్రి. తఱుము, వెన్నాడి పరుగెత్తించు.

ఆ. వనగజంబు నెగుచువనచారిఁ బోఁడఁగని, వనగజంబ కాన వజ్రిగజము, వెల్ల నైనురేంద్రు వైచి సుధాంధుల [illegible] బయలు వ్రాఁకె. భాగ. ౪. ౬౬.

నెగులు=నొగులు. వి. బాధ, కష్టము.

ఆ...నరులు జుంటి,చవియ కాని నెగులుఁ జతిరయంబున నెక్కి, తారు విఱుగఁ బడుటఁ దలఁపలేరు. భార. శాం. ౬. ౮౩.

గీ. నిజము చెప్పిన నీకు నేనెగులు లేదు. కాశీ. ౪. ౨౨౮.

క. ఇన్నెగులు మాన్ప వలదా, కన్నారం గనిన బంటు గలఫల మనుచున్. కాశీ. ౩. ౪౫. వసు. ౩. ౪౮.

౨. దుఃఖము, విచారము.

ఉ...అ,వ్వనితం దోడ్కొని వచ్చి యందతీనెగు ల్వారించి తంచున్ బ్రియం,బున నాచారణు వీడుకొల్పి తనగేముం జేరె...శుక. ౩. ౧౫౩.

సీ. తనవాగమృతధార ధరణిజప్రాణముల్ నిలిపి నామదిలోని నెగులు దీర్చె. ఉ. రా. ౫. ౮౯. సారంగ. ౩. ౯౪.

౩. కీడు, హాని; ఇడుమ, ఆపత్తు.

క...ధృతరాష్ట్రసుతు లసద్వృత్తులు ని,ష్కారణవైరులువీరల,కారణమున నెగులు పుట్టుఁ గౌరవ్యులకున్. భార. ఆది. ౫. ౧౬౦.

ద్వి. నెగు లొందినప్పుడు నెటఁ దూలపోక. ద్వి. హరిశ్చ. పూ. ౧౨౬౫.

ద్వి. నెగు లింతయును నేమినెపమున వచ్చె, మగువ నీపే రేమి మగనిపే రేమి. ద్వి. హరిశ్చ. ఉ. ౨౧౦౪.

౪. కోపము; విరోధము, పగ.

చ. మనమునయందు నీనెగులు మానుము పర్వతపుత్రి... కాశీ. ౪. ౧౫౪.

ఉ. ఓనృప నాకుఁ జూడ నలధుగ్గలి నీసుతు నిన్ మహోహారా,మానవిలాఘుఁ జూచి నిలుపోపక పట్టిన లోను,గాము నెం,తే నెగు

లూని వానిఁ బొలియింపఁగ మాయలు పన్ని నిల్లు...సారంగ. ౨. ౪౬.

జ: నెగులుకొను, నెగులువెట్టు.

నెగులుకొను. అ. క్రి. (√నెగులు.) బాధపడు.

గీ...పాణిపంకజమున శోకకుహ్వ, కంఠనా
ళాంతరమున గద్గదిక నెగులుకొనుచెలం
గును సీత యాజనకతనయ. భా. రా. యు.
౫౪౯. (ఇట 'కంపించు' అని భావము.)

నెగులువెట్టు. స. క్రి. (నెగులు + పెట్టు.) బాధపెట్టు.

సీ. చారుమధ్యముఁ గని శరభముల్ మనసీవు
నెమ్మోముఁ గని యళుల్ నెగులఁబెట్టు. భా
రా. అర. ౨. ౩౦౩.

నెగ్గడము. వి. (సం. నికటమ్. ప్రా. నిఘట్టమ్. త. నెరుక్కం.) క్రొక్కటము, సమ్మర్దము. (శ.ర.) విణ. సాంద్రము, దట్టము.

గీ...అలరు సాంద్రంబు నెగ్గడ మనఁగ...అం
భా. ౩. ౧౫.

నెగ్గించు. స. క్రి. (√నెగ్గు¹.) ౧. నెఱవేర్చు, సిద్ధింపఁజేయు.

(వ్యవ.) ఏలాగుననో వాఁ డీకార్యము నెగ్గించినాఁడు.

౨. జయము నొందించు, గెలిపించు.

(వ్యవ.) శ్రీకృష్ణుఁడు భారతయుద్ధములో పాండవులను నెగ్గించినాఁడు.

నెగ్గు¹. అ. క్రి. ౧. నెఱవేఱు, సిద్ధించు.

గీ. మీఁదు కార్యంబు నెగ్గదు మీర లరిగి, వేగ
సుగ్రీవుచిత్తి గావింపుఁ డటన, కచ్చికారము
...రం. రా. కిష్కిం. ౫.

౨. మను, బ్రతుకు.

క...చంద్రికా, మగ్గము పెట్టిన మొదలే, నెగ్గవరా
సింగభూప నృపసుమచాపా. చంద్ర. వి.
౩. ౪౩.

౩. కార్యసిద్ధి నొందు, జయము నొందు.

(వ్యవ.) వానితో కక్షగట్టి యున్నఁటికి నీవు నెగ్గలేవు.

జ: నెగ్గించు.

నెగ్గు². అ. క్రి. (త. నెగ్గు.) బెండువడు, నిస్సత్త్వమగు.

వ...వారి చతురంగబలంబున ఘోరకరులు దారుణ
శైలశిల నెగ్గి వేఁటకాండ్రు చోపుడువెట్టఁ
బొదలు వెల్వడి బిట్టు తగిరిపోవుచాడ్పున.
ప్రబంధ. ౪౭౭.

సీ. అతిరబాహువులతోఁ బ్రతి గాక పిగ్గున నెగ్గి
మృణాళముల్ నీటఁ బడిరి. సానందో.
౧. ౪. ౬.

నెగ్గు³. వి. గుండె యదరుటయందలి యనుకరణము. (దీనికి అనుధాత్వను ప్రయోగమున నెగ్గురను రూప మగును.)

ఉ. ఆరసి కాగ్రగణ్యుఁ డపు డయ్యవరోధవిచి
త్రకేళికా, గారము సొచ్చి చొక్కటపుఁ
గంకటిపై నొకమోహనాంగశృం, గారునితో
డ దీపకళికల్ వెలుఁగ న్నిదురించుచున్నయ,
న్నీరజగంధిఁ జూచి యెద నెగ్గురనం గడు
విస్మితాత్ముఁ డై. శుక. ౧. ౧౧౫.

నెచ్చు. వి. మెత్తనివియ్యపు పిండి. (ప్రా. నిక్కులి సన్నమైన నూకలసమూహము అని శ.ర.)

నెచ్చూలి. వి. (నెఱ + చూలి.) ప్రియపుత్రి, గాదిలిబిడ్డ.

ద్వి. వలపలికడఁ బలుకులఁతి నెచ్చూలి, వల
నొప్పఁ దమ్ముఁ దవ్వుల నొప్ప ... ద్వి. పర
మ. ౩. [illegible] పా.

http://telugu888thesis.com

నెచ్చెలి. వి. (నెఱ+చెలి.) ౧. ప్రాణస్నేహితురాలు; ప్రాణస్నేహితుఁడు.

ఆ. వచ్చి కొలువు సొచ్చి నెచ్చెలిఁబిలుచు నం, తంత నిలువఁ బనిచి యల్లనల్లఁ, గదిసి ప్రౌఢ వనితకైవడి ముద్దియ, ముద్దు పుట్టఁ దనకు మ్రొక్కుటయును. భార. విరా. ౧. ౨౪౬.

సీ. తెలిగన్నుఁగవకు నెచ్చెలి యైనకేతన వ్రాలయంగ సరసంపుఁబలుకు వలికి. భార. విరా. ౨. ౬౪. (ఇట ఔపమ్యద్యోతకము.) భార. ఆర. ౮. ౧౮౪.

ఉ. కాంచిరి నిర్జరేశ్వరులు...ధీరతం, గాంచన భూధరంబునకు గాదిలినెచ్చెలి యైనవాని నిర్వంచితదానశక్తి సురరత్నముఁ బోలెడు వాని నైషధున్. నైష. ౩. ౪౦.

౨. స్త్రీ, ఆఁడుది.

ద్వి...వేల్పునెచ్చెలులపాలిండ్లఁ, గలకలనవ్వు బంగారు కుండలను. ద్వి. పరమ. ౩. ౧౪౭ పా.

సిరితోడునీడనెచ్చెలి=భూదేవి.

ద్వి. సిరితోడునీడనెచ్చెలి తనయింటి, కరుదెంచినప్పుడే యఖిలసంపదలు. ద్వి. పరమ. ౫. ౩౭౫ పా.

నెచ్చెలికత్తె. వి. (నెచ్చెలి+కత్తె- స్వార్థమున.) ప్రాణస్నేహితురాలు.

ఉ. మ్రుచ్చిలి గంధవారణసమూహముకుంభవిలాసనంపదల్, మ్రుచ్చిలి మించుపయ్యెదలలోపల డాఁగుచు నుండు నెప్డు మీ, నెచ్చెలికత్తెచన్నుఁగవ నీవు విచారము సేయుమా మదిన్, మ్రుచ్చులఁ గిట్టి పట్టుదురు నొంపుదురే మనవచ్చు రాజులన్. నైష. ౪. ౬౯.

ఉ. ఆడెడునమ్మఁ గన్గొనకు మమ్మ...తలిర్చుమావి క్రీనీడకుఁ బోకు మమ్మ యని నెచ్చెలికత్తెకుఁ జెప్పె నమ్మతిన్. కు. సం. ౫. ౬౧౦. ధీమ. ౧. ౪.

నెచ్చెలికాఁడు. వి. (నెచ్చెలి+కాఁడు- స్వార్థమున.) ప్రాణస్నేహితుఁడు.

సీ. మంగొంగుపసిఁడి సప్తాంగరక్షకుఁడు చేదోడు నెచ్చెలికాఁడు తోడునీడ. పి. శకుం. ౪. ౧౭౪.

చ. అని వర మిచ్చి శూలి రజతాద్రికి నెచ్చెలి కాని వెంటఁ దోడ్కొని చనుదెంచె... ఉ. రా. ౨. ౩౧౮. ఘటికా. ౧. ౮౩.

నెచ్చెలువ. వి. (నెఱ+చెలువ.) మిక్కిలి మనోహరురాలైనయాఁడుది.

సీ. తనజాతికొమ్మ నెండినమరుద్గతి బంధుజీవంబు వడఁకె నెచ్చెలువ చూడు. ఉ. రా. ౧. ౧౮౧.

నెటిక(కె)= నెట్టిక. వి. (క. నెటికె. త. నెట్టి.) అంగుళిపర్వము, వ్రేలిగనుపు.

చ. నెటికలు దీసి యిమ్మకము నేర్చి ప్రసంగము దీసి...విటులఁ గలంచి తీయఁ దగు విత్తము లుత్తమవారకాంతకున్. విప్ర. ౪. ౨౩.

చ. నెటికలు దీసి చే విసికి సిక్కు ఱొమ్ముకించుక యావులించినం, జటికలు వేసి...వాసి గను పొత్తులతొత్తుల కేమ సత్తెముల్. బహు. ౫. ౧౬౬. ద్వి. పరమ. ౩. ౨౦౪ పా.

నెటికలు విఱుచు=౧. వ్రేళ్లసంధులను విఱుచు.

ద్వి. ఆసలార నాయుష్య హస్తతలంబు, నటు సాఁగఁ దిగుచుచు నప్పటివ్రేళ్ల, నెటికలు విఱుచుచు నెమ్మి నొత్తుచును. పండితా. పురా. ౧౦౪ పా.

౨. ఏవగించుకొను.

సీ. తనకు లేమిని నొడ్లఘనము నెంపుమ జూచి విధిమీఁద నెటికలువిఱిచి విఱిచి. పద్మ. ౨. ౨౩౯.

ఇశ్లీ: నెటిక విఱుచు.

సీ. మమతతో నాథుండు మాటాడి యుంచుక

యటు మొగం బైనచో నెటికెవిఱుచు
శకుం. ౪. ౩౨.

నెటికెతట్లు. వి. బ. బాలక్రీడావిశేషము, పిల్లల యాటలలో నొకటి.

సీ. తిరుగుడుబిళ్లల త్రిప్పుళ్లు జరుగుళ్లు చిటితా
ళమీళలు నెటికెతట్లు. హంస. ౩. ౧౪౬.

నెటుకురు. వి. వీపు మొదలగువానికీళ్ళకదలికవలన కలుగుధ్వని కనుకరణము.

సీ. అష్టోత్తరశతవ్రణాఢ్యుఁ డగురాజపిటుకు
నతను వీపు నెటుకు రనియె. వై.భా.౮.౧౩.

నెటుకుటు. వి. (ఎముకలు మున్నగునవి) ఖండించుటయం దగుధ్వని కనుకరణము.

దండకము...వజ్రసారాస్థిపాళిన్ నెటుక్కుం
చు ఖండించుచున్... దశా. ౪. ౨౩౨.

నెట్ట. క్రి.విణ. (త. నెట్టై.)మిక్కిలి, అధికముగా.

గీ. విరహకాలంబు మరుబాణవితతిఁ గొన్న,గం
టు లన్నియుఁ బ్రియుఁ గూడి కైపు మిగిలి,
పెనఁగునెడ నెట్ట విరిసె నా వనితమేనఁ,
గలయ నవనఖదంతవిక్షతము లడర. కు.సం.
౮. ౧౩౮.

సుగంధి. చాలుఁ జాలు నెంతకైనఁ జాలు నున్న
గన్నెరుల్, శేలపూల కేల గోల చేయ నిం
దులోనఁ బో,నేల తాళు మన్న నన్ను నెట్ట
దిట్టె నక్కటా,మేలు మేలు ముద్దరాల మె
చ్చు వచ్చె నామదిన్.యయా. ౪. ౨౦.

నెట్టన. క్రి. విణ. (క. నెట్టన. త. నెట్టం.) ౧. మిక్కిలి, అధికముగా; నిండుగా, సమృద్ధముగా.

సీ...నెట్టన యెంతేని నెఱి గరంబు...అత్యంత
ముగ ననుట శాఖ్య లయ్యె. అం. శే. ౫౩.

ఉ. నెట్టన ధర్మనందనుఁడు నిన్నబలంబము సేసి
యోడతోఁ, గట్టినయోడవోలె గతగౌరవుఁ
డై కడుఁ దూలె... భార. సభా. ౨. ౪౦.

క. ఇట్టివిధంబులు నిఖిలము, నెట్టన ప్రత్యక్షము
గను నీవలనను జూ,పట్టఁగ శిబికాభారం, బె
ట్టో లే దంచుఁ బలికితి విప్పుడు నాతోన్.
వి. పు. ౩. ౨౫౯.

మ...నేతులున్, వరుగుల్ చేపలు పప్పు లప్ప
డములున్ దాలింపులుం బూపముల్,పరమా
న్నంబులుఁ బెట్టు నెట్టన భుజింపన్ దల్లికిన్
దండ్రికిన్. పాండు. ౨. ౨౪.

౨. అవశ్యము, తప్పక.

క...మున్,గట్టినకర్మఫలంబులు,నెట్టన భోగింప
కుండ నేర్తురె మనుజుల్. భార. ఆది.
౫. ౫౮.

క. పెట్టితి చిచ్చు గృహమునఁ, బట్టితిరి తదీయ
భార్యఁ బాడడవులకుం, గొట్టితిరి వారు మ
నుపఁగ, నెట్టన భరియింపవలసె నీ ప్రాణం
బుల్. భాగ. ౧. ౩౧౨.

ద్వి. వినుము హరిశ్చంద్రవిభుఁడు వసిష్ఠ,ముని
మాట చెల్లింప మోరత్రోపునను,నెట్టన సత్యం
బు నెఱపెద ననుచు. ద్వి. హరిశ్చ. ఉ.
౧౩౫౯. పం.

౩. న్యాయముగా,పాడితప్పక.

సీ. కవచధారణ మనుఘనవిద్య గవ్వడి కే నె
ఱింగించితి నతఁడు దాని,నేర్చుట నీతని నె
ట్టన నొప్పింప శక్యంబు గాదు...భార.ద్రో.
౨. ౧౦౫.

౪. నిజముగా, యథార్థముగా.

ఉ. నెట్టన యాపగాసుతుఁడు నేలకువ్రాలె
ననంగ విన్న నా,కట్టెఁడివీను లేమి వినుకాతి
య నోర్వవు...భార. భీష్మ. ౧. ౨౫.

ఉ...ఏ, పట్టున నెల్లవారు గనుపట్టక హీనదశం
జరించుచో,నెట్టన సర్వశూన్యుఁ డని నింది
తుఁ డయ్యు దరిద్రుఁ డెంతయున్. నా.
[illegible] ౧౧౧.

౫. చక్కఁగా, ఒప్పుగా.

ఉ. నెట్టన యల్ల లచ్చియును నీళయు భూసతి యుండ నీకు నీ, నెట్టిక పీలపై మనసు నిల్చుట కే మన వచ్చు... ఆము. ౬. ౧౧౧.

౬. తెగించి,సాహసించి.

క. నెట్టన సభలో నేవురు,కట్టెదుర నరాతితన ముగా కాంతయు వా,రెట్టితులువలో ద్రౌపది, నట్టులు పజీచెడిదె జూద మాదరి యెం దున్. భార. ఉద్యో. ౧. ౩౪౪.

క. ఎట్టిట్లు పలికి తీ విధి, యెట్టొనరింపంగ వచ్చు నీపని దేహం, బెట్టొకని దేహమున కై,నెట్టన యీవచ్చుఁ దండ్రి నిక్కము చెపుమా. మార్క. ౧. ౩౬.

౭. అనాలోచితముగా, తొందరపడి.

ఉ. నీతి దొలంగి కార్యముల నెట్టన యాగ్రహవృత్తిఁ జేసినన్,బ్రీతిగ సిద్ధిఁ బొందినను భీతియుఁ గుత్సయుఁ బుట్టు... భార. సౌ. ౧. ౩౫.

చ...ఉదకంబుల నీ విటు కుండ ముంచ నా, నినదము హస్తినాద మని నెట్టన యేసితిఁ దప్పు సేసితిన్. భా. రా. అయో. ౧౮౬.

౮. చెచ్చెర, శీఘ్రముగా.

(కీచకుఁడు.) చ ... పైకొనుతలఁ బోరగించు మదిఁ గోర్కులు పేర్చిన నప్పళించు నె,ట్టన తెగ నగ్గలించు నచటన్ జనులం బరికించు ...భార. విరా. ౨. ౩౧.

క. అట్టియెడ సకలసురలును, నెట్టన కొలువంగ వచ్చి నీరజభవుఁ డా,జెట్టిని భూలోకమునకుఁ, బట్టము తగఁ గట్టి సార్వభౌమునిఁ జేసెన్. వి. పు. ౨. ౧౮౩.

ద్వి. పట్టి వధించుటే పౌరుషం బనుచు, నెట్టన మొల నున్న నెతికత్తిఁ దివిచి. ద్వి. హాళ్ళ. పూ. ౨౦౩౬ పం.

౯. కొంచెమైనను, అల్పమైనను.

చ. అనవుడుఁ బిన్ననవ్వు నగి యన్నరుఁ డన్నమొగంబుఁ జూచి నె,ట్టన బలుమాట లాడఁగఁ గడంగఁగ నొల్లక యత్యుదాత్తతన్. భార. భీష్మ. ౧. ౧౨౫.

నెట్టన(ణ)ము. వి. (త. నెట్టంకమ్.) ౧. అతిశయము, పెంపు.

గీ. అనిన నాపువ్వుఁబోఁడి నెయ్యమునఁ బలికెఁ, జిలుక కైవడి గండుఁగోయిలవిధమున,వీణె బాగునఁ జెవులకు విందు గాఁగ, నెట్టనంబునఁ దేనియ లుట్టిపడఁగ. చిత్రభా. ౫. ౩౪.

విణ. ౧. అనివార్యము, కాకతప్పనిది.

గీ. పాత్ర మెఱుఁగనిచెనఁటిభూపతులయిండ్ల, కట్టనియతాత్మకుల నైన నేఁగఁ జేయు, ద్వారనిలయులు వారింప వారి నచట, నిలువఁబెట్టును గామంబు నెట్టనముగ. శివయోగసారము. ౨. ౨౧.

౨. పూర్ణము, సమగ్రము.

గీ. దరిసెనం బిచ్చెఁ దాతలతరమునాఁటి,కట్టుబండి యొకర్తెకు నెట్టనముగఁ, బరువుతోఁ గూడ నుయ్యెలపట్టెమంచ, మర్పణముఁ జేసె నొక్కశీతాంశుముఖికి. రుక్మాం. ౪. ౧౦౪.

౩. యథార్థము, నిక్కము.

సీ. ఎట్టివాఁడు గురుండు నెట్టణంబుగ శిష్యు లెవ్వరు సోదరు లెట్టివారు. శివయోగసారము. ౨. ౧౯౦.

నెట్టపంట. క్రి. విణ. నిష్కారణముగా.

సీ. నెట్టపంట యనంగ నిష్కారణం బంట... ఆం. శే. ౫౬.

నెట్టము=నెట్టెము. వి. ౧. శిరస్త్రాణము, గుండ్రపాగ.

వ. ఇట్లు సురాసురయూథంబులు హరిసనాథంబులై కవచంబులు నెట్టంబులుఁ బెట్టుకొని ...(ముద్రితప్రతులపా. 'నెట్టనంబులు' చి. ని. పా. 'నెట్టెంబులు' తాళపత్త్రప్రతిపా.)

౨. నెమలియీఁకలతోఁ జేసినదారములపాగ.

గీ. నెమలియీఁకలఁ జేసు దారములపాగ, నెట్టమని పల్కఁగాఁ దగు.. ఆం. భా. ౩. ౩౪.
(క్రొత్తప్రతి, తాటాకుప్రతి వ్రా. పా. చి. ని. 'నెట్టెము' ప్రాఁతప్రతి పా.)

నెట్టించు. స. క్రి. (నెట్టు + ఇంచు. స్వార్థమున.)
౧. జయించు, గెలుచు.

శా. నీలున్ శౌర్యగుణాలవాలు ననిలో నెట్టించువా రే రిలన్. సీతావి. ౧. ౧౦౫.

౨. అతిశయింపఁజేయు, పెంపొందించు.

క. గట్టిగ రాలను మంటను, గట్టినదేవాలయమును గలిగినవారల్, నెట్టించి రాలచేతను, గట్టించినయిల్లు నొక్కఁగతి పుణ్య మగున్. శేష. ౨. ౯౨.

నెట్టిక = నెటిక. వి. (త. నెట్టై.) అంగుళిపర్వము, వ్రేలిగనుపు. (చూ. నెట్టికసీల.)
జః నెటిక సీల.

నెట్టికసీల¹. వి. (√నెట్టిక.) వ్రేలిగనుపులోనిసీల.

గీ...గోరఁగ వడఁచు, నాడుచున్నది చూడు మారాభినయము, తాను నెట్టికసీలంత గాని లేదు. క్రీడా. ౧౪౩. ('చాలచిన్నది' అనిభావము.)

నెట్టికసీల². విణ. (సం. నైష్ఠికశీలః. ప్రా. నెట్ఠి అసీల.) ౧. బ్రహ్మచారి; బ్రహ్మచారిణి.

వ...ఆపాటి నెట్టికసీలదిట్టపడుచు కడుపు నిండమి రొత్తింగి తరంగితాంతరంగ లై యాకురంగనయన యిట్లని వితర్కించు. పాండు. ౪. ౧౪౯.

క. పట్టినచలమున నీగతి, మట్టముగా నేనఁ బిలువుమార్చి గదలిరా, నెట్టికసీలలు మదిలోఁ, బుట్టినహర్షముచఁ దమతపోవనమునకున్. జై. భా. ౫. ౧౯౦. ('నటికసీలలు'. చి.ని.పా.)

ఉ. నెట్టన యల్ల లచ్చి యల నీళయు భూసతియుండ నీకు నీ, నెట్టికసీలవై మనను నిల్పుటకే మనకచ్చు... ఆము. ౫. ౧౧౧.

నెట్టు. స. క్రి. (త. తెట్టు.) ౧. గెంటు, త్రోయు; పడఁద్రోయు.

క. వీని మెడఁ బట్టి నెట్టుఁడు, పోనీకుం డనిన... ఉ. హరిశ్చ. ౪. ౧౫౭.

ఉ. వారక నైపథ్యం బోగలిగుచ్చుచు మాపిరహాంబురాశి నే, నేఁగహింఁ నీఁదుచాఁ దుది నెన్నుఁడు గ్రుంకుఁడు మారుఁ డేనియుం, బీరము మీఱి నేఁడుఁ దోఁక పెట్టున నెట్టినఁ బోవ వట్టియూ, వీతేఁడి జీర మేఁటి కని వేమఱు వేమరు లేఁచుచుండఁగన్. కృ. శత. ౨. ౨౧౧. ద్వి. నల. ౪. ౩౧౦.

క. నెట్టిరి విపన్ను మంతుం, గట్టిరి ఘనపాశములను గంగానదిలో, నెట్టిరి రాజ్యము వెడలం, గొట్టిరి ధర్మంబు విడిచి కుటిలాత్మకు లై. భాగ. ౩. ౧౩.

౨. నిరాకరించు, నిరసించు.

ఉ...వేఁడుచో, నప్పన నెట్టి పోఁ డడిగినన్నివరాలిడుఁ గొండమీఁది తిమ్మప్పనివంటి కావ్యపతి యబ్బుట యబ్బుర మిబ్బుధాళికిన్. రా. వి. ౧. ౨౮.

౩. అ. క్రి. ౧. అతిశయించు, మిక్కుటమగు.

క. అనుటయు భగభగ మండెడు, కనుఁగవతో నొడల వడఁకంపముతో నె ట్టినసిట్టూర్పులతోఁ బొంగ, మునఁ దనికిన కెంపుతోడ మునిపతి యుండెన్. ఉ. హరి. ౪. ౭౯.

వి. ౧. గెంటు, త్రోపు.

గీ. కులుచ నెట్టున నందియల్ చలిచి మొరయ. కవిక. ౩. ౧౫౧.

ద్వి. నిదు పొగ్గిలఁగ నెట్లు నెట్లు వడంగ, మెడ పట్టి ద్రొబ్బి గామిడితొండ యనుచు. ద్వి. పరశు. ౪. ౩౦౨ పూ.

౨. ఉపహతి, నాశము.

గీ. ఉపహతియుఁ దాపు నె ట్టన నొప్పుచుండు.

ఆం. భా. ౩. ౫౦.

౩. విషయము, పట్టు.

క. విన నెన్నె నటువలెఁ గా, నీననుకోరాదు గాక యెల్లసుగుణముల్, నే నీయక లేదు సుమీ, యీనెట్టున నీవె మీఁద నెఱిఁగద వింకక్. దశా. ౨. ౩౩౯.

౪. తావు, ఉనికిపట్టు,

ఉ. అక్కుటిలాత్మకుం డసువారసి తెమ్మని కూఁతు చేతికిం, జెక్కుడుఁబాఱ యీయు నడి నెట్టది కల్వడి చేనిమంచెపై, నెక్కినజారుఁ గూడి రమియించి దినాంతమునందు వచ్చి బల్లొత్తుకులునా మొగంబున విదుర్చును గొన్నితృణాగ్రఖండముల్. శుక. ౩. ౪౧౦.

ఉ. మట్టిన బిట్టు మిట్టిపడి మానిసముత్తితుఁ డయ్యో మేనిపైఁ, బెట్టినపుట్ట నెట్టువిని బీఁటలు వాఱ...పాండు. ౫. ౨౪౯.

గీ. ఉపహతియుఁ దావు నెట్టన నొప్పచుండు. ఆం. భా. ౩. ౫౦.

౫. (బ) బాలక్రీడానివేశము.

సీ. చీకటి మొటికిళ్ళు చిమ్ముబిల్లలు నెట్లు బొట్టన గ్రోలలు బొమ్మరాలు. గీ. ఆదిగా శైశవక్రీడ లాడి రచట, రామకృష్ణులు గోపదారకులఁ గూడి. వి.పు. ౭. ౨౦౨.

౬. పూనిక.

గీ. అంబక యశేమసుమనోవనాగ్రదేశ, ముఖర భూరిద్విజావళి ప్రోల నెట్టు, గా నిలువ నేర్తు నాత్మరోగంబుఁ దొఱఁగి, సనుదుగా కని తాల్చె రూఢప్రతిజ్ఞ. హ.వ. ౧. ౨౯.

జ: నెట్టించు, నెట్టుకొను, నెట్టుకొల్పు, నెట్టుడుగాయ, నెట్టుపడు, నెట్టోడు.

నెట్టుకొను= నట్టుకొను. అ. క్రి. (నెట్టు + కొను.)

౧. నెలకొను, నివసించు; కుదురుకొను, స్థిరపడు.

క. నెట్టుకొని యుండు నావర, పట్టణమున సకల దితిజపతులమకుటసం, ఘట్టితపదపీఠుఁ డగు, నట్టిజగన్నాయకుండు వా [illegible]

పరమ. ౬. ౧౭౦.

ఉ...భక్తిరసంబు గడలఁ దనంబులఁ, నెట్టుకొనంగ రంగశిభుఁ భజియించె...పరమ. ౫. ౩౬౯.

వ...గానలోభంబున వచ్చు టింతియ కాని మతి వీరు వారనుం బలెఁ బట్టనంబుల నెట్టుకొని యిట్టునట్టు వహిమ లుపచరించువారము గాము...కళా. ౩. ౪౦.

౨. కలుగు, సంభవించు.

గీ. గురుని వెంబడిఁ గా నొకకొంతదూర, మరిగి యాతనియనుమతి నంబుజాక్షిక్రమ్మఱఁగ వచ్చునాలోనఁ గంబుకంఠి, పట్టుఁ గూడనితమకంబు నెట్టుకొనఁగ. కళా. ౩. ౪.

౩. అతిశయించు; చెలరేఁగు, విజృంభించు.

వ. ఇట్లిందు నెదురు లేక యతండు లెక్కకు మిక్కిలి యగురక్కసిమూఁకల ప్రేఁకంబుల తో జగంబులు వగలం బొగల నెట్టుకొని మతిలపెట్టుచు నొక్కనాఁడు. యయా. ౬. ౮౪.

గీ...పట్టపగలె, నెట్టుకొని యెల్లవేతలనట్టులం దుగుట్టు లగయుచు మెలఁగునప్పటి మతియు. నీలా. ౧. ౭౫.

వ...నాకు నిగ్గిరికి నిప్పుడు గొన్నివాసరంబుల నుండి యీరసంబు వెరుగం గఱకతి నెట్టుకొని సాఁగుచున్నది...కాశీ. ౧. ౧౦౦.

౪. కడఁగు, పూను; పూనుకొను.

సీ. కుదియించునది నెట్టుకొని యింద్రియవ్యాప్తి మనసు చాంచల్యంబు మాన్చునదియు. కాశీ. ౭. ౧౧౯.

వ. కావున నీమనంబున ఘనం బైనవంత యావంతయుం బెట్టుకొనక నెట్టుకొని యమ్మహాధ్వరంబు సాఁగింప నుద్యోగింపుము...జై.భా. ౧. ౭౪.

క. నెట్టుకొని కొలుతు నన్నయ, భట్టోపాధ్యా [illegible] మునిఁ గవితాపట్టాభిషిక్తు భా

రత,ఘట్టోల్లంఘనపటిష్ఠగాఢప్రతిభుఁడు. భీమ. ౧. ౭.

౫. పట్టుపట్టు, అభినివేశము కలిగియుండు.

ఆ. నృపకులాబ్ధిచంద్ర నీ వింత నెట్టుకొ,నంగఁ
ద్రోచి పోవ నాకుఁ దగదు. భోజరా. ౩.
౨౩౬.

గీ. భరతశత్రుఘ్ను లిరువురు పాదయుగము,
పట్టుకొని రాక విడ మంచు నెట్టుకొనఁగ,
దొరయునగవునఁ దనదుపాదుక లొసంగి, ప
నిచె రఘుభర్త పురికి శుభరతుభరతు. దశా.
౭. ౨. ౨౫.

క. ఏమిటికి నెట్టుకొనియెదు, నీమాటల నాకుఁ
గడుపు నిండునె పుత్రవ్యామోహా మేల
విడువవు, నాముందటఁ బ్రిదులవచ్చునె నీ
కింకను. భోజరా. ౬. ౫.

౬. స. క్రి. త్రోసికొను, గెంటుకొను.

క. నెట్టుకొని వరుని గనుచోఁ, బట్టనమునఁ గల
సమస్తభామల కహహా, యెట్టివిచిత్రమొ
మనసునఁ, బుట్టినవాఁ డపుడు మనసుఁ బు
ట్టించెఁ జుమీ. విజ. వి. ౧. ౧౫౪.

నెట్టుకొలుపు(ల్పు). స. క్రి. (√ నెట్టుకొను.)
కావించు, కలిగించు.

వ... తమలపాకుఁదీఁగెయల్లికలమీఁద మించి
పెల్లితలచుట్టుకట్టడలు నెట్టుకొలుపుతోలు
బట్టలపాదుగుళ్లమైఁగ్రమ్మడుఁగు నెతిబిలును
చుంగులనిక్కి పెక్కను... కళా. ౬. ౨౨౮.

మ. అమితం గన్నులు త్రిప్పఁ జేయుఁ గడు
వింతౌ గాత్రభంగంబు విభ్రమవాక్యంబు
లు నెట్టుకొల్పు మదనాపస్మారము... మల్ల
భూ. శృం. ౫౪.

౨. ఉండఁజేయు, ఉంచు.

వ ... అజ్జలజభవుఁడు తద్విరహదశావికలితధై
ర్యుం డయ్యు నుల్లంబునం గల్లగుట్టు నెట్టు
కొలిపి యిట్టటు దెల్పుటకు [illegible]
కళా. ౫. ౧౪.

నెట్టుడుగాయ. వి. (√ నెట్టు.) బాలక్రీడావిశే
షము.

సీ... ఒడ్డు,విడుపు నెట్టుడుగాయ పిండ్లములాట
లుపులిజూదములు... ఆడుకొంటిఁ, జదువునై
సంధ్యనై నాస చాల లేక. హంస. ౩. ౧౮౬.

నెట్టుపడు. అ. క్రి. (నెట్టు+పడు) గెంటఁబడు,
త్రోయఁబడు.

సీ. తోలుఁదోల్తు గుప్పెఁ గోలలు కొన్ని పైనేసి
యవి నెట్టుపడి పోవ నాడుగఁజచి. వాల్మీ.
౨. ౯౫.

నెట్టె. వి. (క. నెణ్ణె.) ఉద్ది, జత.

ద్వి. నిండారుప్రేమతో నెట్టెలు గట్టి,చెండును
దండంబుఁ జెలువొప్పఁ బట్టి. రం. రా.
బాల. ౨౧ పొ. ౯ పం.

నెట్టె(ట్టియ)ము¹ = నెట్టము. వి. ౧. [illegible].

సీ. తనయుడుగుందమ్ములను రాచనెట్టెంపుఁబులు
దిండిఆతుమ్మెదలు మెలంగ. యయా. ౧.
౫౪.

౨. చుట్టకుదురు. (శ. ర, శ్రా.)

౩. శిరస్త్రాణము గుండ్రపాగ.

చ. నును పగుపచ్చపట్టునఁ గనుంగొన నొప్పగ
దిండుగట్టి నూ,తన మగుబర్హిబర్హకృతదామ
ము నెట్టెము గట్టి కప్రకా, నవతరుగ్ణపుష్ప
మాలిక దనర్చ నురస్థ్సలి నుద్వహించియుం,
పొసరఁగ వేణునాదరసోత్సుకుఁడై హరి
యొప్పె హరి. పు. ౬. ౧౪౯.

సీ. విసుమానములు గాఁగ వసతోడఁ జెనకట్టి
నెట్టెంబు గాఁ ద్రేపు చుట్టినాఁడు. మనుచ.
౪. ౭౩. ఉ. హరి. ౨. ౧౨౪.

వ... కెంజడముడి బిగియించి నెట్టియంబు చుట్టిన
జగజెట్టిపాఁప తొనియాదలమాణిక్యంబులతు
ఱంగలిమొఱుంగులు వెనువెంట మింట దాఁ
[illegible] భీమ. ౫. ౯.

నెట్టెము². వి. ధ్వని, అఱపు.

క. అని తలఁచి నిలిచి కీచిం, బనివడి చిరజీవి
యొరుపడ నొక నెట్టెం, బొనరించినఁ గ్రమ్మతి
పరి, మునుమై యత్తోలులఁ జుట్టుముట్టె న్న
ట్టెన్. వేం. పంచ. ౩. ౧౫౪.

('మందం మందం శబ్ద మకరోత్'. అని మూలము. ౧౫౫ పా. 'ఆకాకము కావు కావు రని రొలిఁగింపన్' నా. పంచ. ౩. ౧౭౯.)

నెట్టోడు. అ. క్రి. (నెట్టు+ఓడు.) చేష్టలుదక్కు.

ద్వి. బిట్టుల్కి మూర్ఛిలి బిమ్మిటిఁ బొంది, నె
ట్టోడి లింగసన్నిహితులు దక్కి. బస. పు. ౫. ౧౩౦ పం.

నెడిమె. వి. ద్వీపము. (శ. ర, బ్రా.)

నెత్తి. వి. మత్స్యవిశేషము. (బ్రా.)

నెత్తకమ్ము. వి. (నెత్తము¹+కమ్ము.) పాచికల పందెము.

సీ. నిలు మహా బొంకకు నెత్తకమ్ము యటంచుఁ
బకు లుల్కెడు నొయ్యఁ బల్కు మనుచు.
కళా. ౬. ౧౨౦.

నెత్తటిల్లు. అ. క్రి. (√నెత్తము².) శ్రమదీర్చుకొను.

గీ. వేడుకలు మీఱ సురతాంతవేళయందు, నెఱ
యఁగాఁ బూవుఁబాన్పున నిద్రఁ జెంది, నెత్త
టిల్లిరి మలయాద్రినిలయపవన, గతుల నూర్పు
లు విలసిల్లఁ బతియుసతియు. భాను. ౪. ౯౪.

నెత్తపలక=నెత్తపుఁబలక. వి. (నెత్తము¹+పలక. క. క. నెత్తవలగె, నెత్తదపలిగె.) జూదపుబల్ల, శారిఫలకము.

సీ. భావజన్మునినెత్తపలకలఁ బురుడించు పాలు
పారువెన్నెలం బోఱడు లయ్యె. పద్మ. ౩.
౧౯౯.

ఉ...క్రొత్తనెత్తపలకల్ తెరలుంబు[illegible]

వ్యాపిట్టల గూండ్లఁ గ్రొమ్మెఱుఁగు బిందెలుఁ
గొందఱు తెచ్చి రయ్యెడన్. వాల్మీ. కి. ౧౭౪.

నెత్తపుఁబలక=నెత్తపలక.

సీ. అష్టాపదాభిన లగుఁ జదరంగపుఁబలక నా
నెత్తపుఁబలక నాఁగ. ఆం. భా. ౨. ౩౦౫.

నెత్తము¹. వి. (క. నెత్త=నేత్రశబ్దభవము. కన్నులవంటిగుఱుతులుకలది. దీనికి వృత్తియందు కొన్నిపట్ల వైకల్పికము గా ముకర్ణలోపము. చూ. నెత్తపల.) ౧. పాచికలాట, జూదము; ద్యూతవిశేషము.

గీ. అన్నదమ్ములు నెత్తము లాడి సతుల, తలలు
వట్టి సభాస్థలంబులకు నీడ్చి, చీర లొలిపిం
తు రే...భార. ఉద్యో. ౩. ౩౬౭.

ఉ. నెత్తముమీఁదఁ గౌతుకము నిర్భరమై జని
యించె నిప్డు మా, చిత్తములందు నీవు గడుఁ
జిత్రపుజూదరివి...హరి. ఉ. ౩. ౨౨౪.

శా. సోళాదొప్పియు నెత్తముల్ మొదలుగా
జూదంబు లీవాడున, ద్వేళన్...జై. భా. ౩.
౪౨. ఆం. భా. ౩. ౬౨.

౨. పందెము.

సీ. తనకు లావైన నెత్తంబు లైకొని పన్ని పాచి
కల్ తాళించి పాఱెతింగి. ఉ. హరి. ౩.
౧౨౦.

జః నెత్తకమ్ము, నెత్తపలక, నెత్తపుఁబలక.

నెత్తము². వి. ౧. (కొండమీఁది) విశాలసమప్రదేశము, సానువు; (మేడమీఁది) చదునుప్రదేశము.

సీ. ఉదయతరపూర్వభూధరము నెత్తమునఁ బొలు
చు గైరికగండశిల యనంగ. దశకు. ౫.
౧౨౮. ఆం. భా. ౩. ౬౨.

గీ. కదలి పోదము రం డని కలువకదళి, కాసు
[illegible] కరికిఁ గైలాసగిరికిఁ, దత్తఱంబున

నేఁగి నెత్తమున నిలిచి, చఱులఁ బ్రతిశబ్దములు పుట్ట మొఱలు వెట్టె. వరాహ. ౫. ౧౦౪.

సీ. నెత్తము లేకొండ నెత్తములం దాడు విద్యా
ధరకోటి విటులతోడ. మనుచ. ౬. ౪౬.

ఉ. మేడలమీఁది నెత్తముల మే లగుచంద్రకి
సాంద్రపింఛముల్, జోడుగ విప్పువారఁ గొని
సొంపుగ నాడెడి నెమ్మిపిండువుం, జూడఁగ
వచ్చి యందుఁ బురసుందరుల న్వెసఁ జూచి
యచ్చరల్, వ్రీడ ఘటింప మోము లరవె
ట్టుదు రీకులకున్ మఱుంగునన్. కులశేఖర
మహీపాలచరిత్రము. ఆ. ౧. (చి. ని.)

౨. ఊరివారందఱును పశువులను మేపుకొనుటకై విడిచిపెట్టినగయాళుభూమి, బీడు.

క... కాల్గటి విడువ నెత్తంబున మెత్తనిగఱిక
మేసి... ఆము. ౬. ౩౬.

నెత్తమ్మి. వి. (నెఱ + తమ్మి.) ఫుల్లాబ్జము, విరిసిన తామర; తామర.

సీ. నెత్తమ్మిరేకుల మెత్తఁదనము దెచ్చి యచ్చునఁ
బెట్టినట్లుండ వంది. భార. విరా. ౨. ౫౨.

గీ. తప్పు లేకుండ నేల నెత్తమ్మిమొగడ, విపరి
వక్షఃప్రదేశంబు వ్రేటుగొంటి. హర. ౧. ౨౪.

సీ... తమ్ములు వెలయు నెత్తమ్ము లనఁగ. ఆం. భా.
౪. ౫౨.

నెత్తమ్మివిరివిందు = సూర్యుఁడు.

గీ. తోఁచె నెత్తమ్మివిరివిందు తూర్పునందు.
రాజ. చ. ౩. ౨౯.

నెత్తఱి. వి. (నెఱ + తఱి.) ౧. చక్కనివళి; కడుపుమీఁదిముడుత.

సీ. నాళీకముఖికి నెన్నడుము కానఁగనయ్యెఁ
దనరు నెత్తఱులచిత్తరము దరలె. వసు. ౪.
౨౦.

సీ. తఱులు నెత్తఱులు నాఁ దగును వళిసంఘ
... ఆం. భా. ౨. ౧౩౪.

౨. పెద్దయుల్కిత్తోలము.

చ. చిఱునునుఁజెందొవల్ చిగిలిచె ద్రిక్కైపఱ
పుల్పరాగముల్, పఱచిన నెడిప్రాఁతవలిపం
బులు పాయనిజంటజక్కవల్, పఱుచతలాఁ
డబిల్లలుగఁ గోమలి యిచ్చుటఁ గానవయ్యె
నె, త్తఱులలరాజహంసగతి తాతతి దూఁగడు
డోలలో యనన్. చంద్ర. ౪. ౨౫.

౩. ముడుతలచే స్ఫుటముగా నేర్పడినరేఖలు, నొక్కులు. కాశీ. ౫. ౨౬౪.

నెత్తావి. వి. (నెఱ + తావి.) నిండుపరిమళము, సువాసన.

సీ. అరవిరినెత్తావి నడరించుచున్న ద్రవిటవీటి
సౌరభవితతి వొసఁగ. భార. ఉద్యో. ౨.
౧౧౨.

సీ. కోమలిపట్టాఱు గ్రొవ్వేఁడినెత్తావి మొలకరి
తేఁట్లను మూఁతిముట్ట వెఱచె. నైష. ౨.
౧౧౩. హంస. ౨. ౨౧. విక్ర. ౧. ౯౫.

నెత్తి. వి. (క. నెత్తి.) ౧. తల, శిరము.

గీ. నెత్తిపక్కెర ధూమంబు నెగయునపుడ,
మరణదశ యావహిల్లెడు మానవునకు. భార.
శాం. ౫. ౧౨౯.

చ... కొప్పు లగడ్తలోఁ బడం, జలవముమీఁఱ నె
త్తి కడు సంతస మొప్పఁగ నెత్తిఁ బన్నఁగ,
ప్రతతులు దాల్చుఁగాక మఱి పాముల కే
డివి జాతిగర్వముల్. దశ. ౧. ౭౫.

౨. శిరోజములు, వెండ్రుకలు.

ఉ. ముంగల నిల్చి యోపొరుగుముద్దియ నాప
తినెత్తి మానె నే, సంగడి కేఁగ లే నిపుడవా
రుఖ మాతఁడెఁ దెచ్చి యిచ్చెదం, జెంగటిగో
డఁజేరి యొకచిట్టెఁడునూనె యొసంగవే
... శుక. ౨. ౪౬౧.

౩. దూషణవిశేషము, ఒకానొకతిట్టు.

(వ్యవ.) అక్కడ నేమున్నది? నీనెత్తి. ఇటు

http://telugthesis.com

నెత్తిఁ గట్టుకొనిపోవు=(చచ్చునపుడు) విడువక కూడ తీసికొనిపోవు.

క. ఇలు నెత్తిఁ గట్టుకొనిపోఁ, గలుగుదురే దివికిఁ
దాము గడపటఁ బోరుగూ,రులవెంటఁ జనరె
యప్పుడీ,యలమట వాటిల్లదే దయాస్థితి వల
దే. శుక. ౩. ౧౭౩.

నెత్తిఁ జేతులువెట్టుట=ప్రమాణముచేయుట.

ద్వి. రిత్తమొక్కులు మ్రొక్కి ప్రియములు వలి
కి, నెత్తిఁ జేతులువెట్టి నిక్కముల్ నొడివి.
ద్వి. హరిశ్చ. ఉ. ౭౧౪ పం.

నెత్తివ్రాఁత=లలాటలిఖితము, నుదుటివ్రాఁత.

గీ. అరసికుం డైననరపతి నాశ్రయించి,కృతు లొ
నర్చెడికవి నెత్తివ్రాఁత రోఁత. వేణు. ౧౭.

శ్లో. అరసికాయ కవిత్వనివేదనం శిరసి మాలిఖ
మాలిఖ మాలిఖ. (చాటుప.)

నెత్తిపిడుగు=హానిచేయువాఁడు,వినాశకారి.

చ. విశదచరిత్ర కన్గొనుము వీరసమానబలుల్
సమున్నిరంకుశులు దశాస్యునెత్తిపిడుగుల్
దనుజాటవి కాదవానలుల్. రామా. ౬. ౫౨.

జః నెత్తికాయ.

నెత్తికాయ. వి. (నెత్తి+కాయ.) తలకాయ, శిరము. (శ. ర, బ్రౌ.)

నెత్తురు(త్రు). వి.దే. (క. నెత్తరు. త. నెత్తోర్.)రక్తము.

క. అత్తఱిఁ బాషాణంబులు,నెత్తురు నెమ్ములును
గురిసె నిష్ఠురనినదా,యుత్తమయి నభము
పిడుగుల,మొత్తంబులు వడియె ...భార.
ఉద్యో. ౪. ౧౬౦.

ఉ. ...దుర్నీతి వధించి యేఁ బడయునెత్తుటఁ
దోఁగినరాజ్యభోగముల్, ప్రీతి యొనర్చునే
...భార. భీష్మ. ౧. ౧౭౩.

సీ. నిండి భోరనఁ బాఱునెత్తురుటేఱులఁ గరఁగి
పారినమాంసకర్దమమున. శు.సం.౧౧.౩౬.

గీ. రథములను సామజములఁ దురంగమముల,
నుఱక నెత్తుటేఱుల నీఁదఁ [illegible] నడచి,
పోరి రేటును వ్రేటును బోటు వొక్క,యు
లవిఁ జెలఁగంగ నుభయసైన్యములు వారు. భార.
భీష్మ. ౩. ౨౨౫.

చ. తలలు సరోజముల్ మెదడుఁ దంపము క్రొ
న్నరు వంత్రజాలముల్, జలఫణులసిఖండ
ములు శంఖములై తగు నెత్తురేర్లలోఁ, గల
భకపాలనావములు గ్రక్కున నెక్కి చరిం
చు సంగరస్థలుల నృపింపనిర్దళితశత్రువసా
రసమత్తభూతముల్. వరస. ౩. ౨౦.

జః నెత్తురుఁగందు, నెత్తురుఁగళ, నెత్తురుఁద్రావుడు, నెత్తురుఁబొత్తు, నెత్తురుఁబ్రొద్దు, నెత్తురుగడ్డ, నెత్తురుబంక.

నెత్తురు(త్రు)ఁగందు. వి. (√నెత్తురు.) ఒంటిపై రక్తము తేలుచున్నలేఁతబిడ్డ, జొత్తుపాప.

గీ. ఇట్లు శైశవక్రీడల నెసఁగుచున్న,కొడుకు
దెసఁ జూచి కన్నీరు గ్రుక్కుకొనుచుఁ,
గటకటా యిట్టి నెత్తురుఁగందు నిచట, వైచి
పోవంగ వలసెనె నీచగతిని. భోజరా. ౬.
౨౫.

క. అత్తటిని శమంతంబులు, తత్తనువున కొండె
గాలి దాఁకక యుండన్, మెత్తనియాకులఁ
బొదువుచు, నెత్తురుఁగందుపను నిల్పె నె
య్యపుఁగ్ర[illegible]. ప. శివం. ౨. ౧౪౩.

గీ. మంచలకీలయులపుట్టువుచ్చవాఁడు, నేత్ర
ములు విప్పనట్టియా నెత్తుఁగందు, వటల నె
తెంచె నెవ్వారవాఁడొ యనుచు, విలయ
వారిఁ దెచ్చి పనుతు రవ్విటిసతులు. పాం
డు. ౩. ౧౫౬.

నెత్తురుఁగళ. వి. (నెత్తురు+కళ.) నెత్తురు చూచుటవలన కలుగుమూర్ఛ.

http://telugutthesis.com

వ...త్రెట్టువలు గట్టి యున్నక్రొన్నెత్తురులు గనుంగొని నెత్తురుఁగళ్ళ వట్టి తమకు దావ వ్రాలువారును... కువల. ౨. ౧౮౭.

నెత్తురుఁద్రావుడు. వి. (నెత్తురు + త్రావుడు.) రక్తపాయి, రాక్షసుఁడు.

క. అత్తఱి నీల్గక చిక్కిన, నెత్తురుఁద్రావుడుల
వలన నెవ్వడిఁ జాల్పెన్, గుత్తుకలరక్క
సుఁడు విని, మెత్తంబా టూని లోన మిగు
ల నడలుచున్. అచ్చ. రా. యు. ౧౯౫.

క. కావున మీ రా నెత్తురుఁద్రావుడువంగడపుఁ
గడలితామరదాయ, న్వేవేగ తెండు నేఁడ,
ద్దీవికి దొరఁ జేసి యునుతుఁ దిర మొప్పా
రన్. అచ్చ. రా. యు. ౫౦.

నెత్తురుఁబోడ. వి. (నెత్తురు + పోడ.) ఎఱ్ఱపోడలు కలఒక జాతిపాము, ఱెమ్మె తలోనిముఱ్ఱుపాము, మాతులాహి. (శ. ర, బ్రౌ.)

నెత్తురుఁబొత్తు. విణ. (నెత్తురు + పొత్తు.) ప్రాణస్నేహితుఁడు.

క. ఇత్తెఱఁగునఁ దొయ్యలికిన్, నెత్తురుఁబొత్త
గుచు నతఁడు నిచ్చలు మదిలో, హత్తినప్రే
ముడిఁ జదివెన్న త్తఱి నొకనాఁడు లేప
టుంతఁ గడంకన్. యయా. ౩. ౧౧౬.

నెత్తురుఁబ్రొద్దు. వి. (నెత్తురు + ప్రొద్దు.) మధ్యాహ్నము.

వ...అత్తఱిఁ గడొంది నెత్తురుఁబ్రొద్దగుట ... మనుచ. ౮. ౫౦. (సంధ్యాకాలము అని శ.ర.)

నెత్తురుగడ్డ. వి. (నెత్తురు + గడ్డ.) ఒకవిధమైన కురుపు, సెగగడ్డ. (బ్రౌ, వా.)

నెత్తురుబంక. వి. (నెత్తురు + బంక.) మలముతో నెత్తురును జిగురును పడువ్యాధివిశేషము. (శ. ర, బ్రౌ.)

నెనడు. వి. (శ. సెణ.) ఎముకలలోనిక్రొవ్వు, మజ్జ.

చ...నెత్తురున్, నెనడును గ్రోలి భూతములు నిక్కుచు నీల్గుచుఁ జొక్కుచుండఁగన్. భార. ద్రో. ౨. ౩౧౨.

ఆ. నెనడు మెదడు మలము నెత్తురు శుక్రంబు,
మూత్ర మనెడు నివియు ముసలుగాఁగ,
గుబిలి చెమట పుసులు గసు శ్లేష్మం బశ్రు,
జలము లివి శరీరమలము లయ్యె. విజ్ఞా. ఆచా. ౮౨.

సీ...నెత్తురు నెనడును నెమ్ములు నెఱచియుఁ
గండలు నెనసి సమర. గీ. తలము ఘోరం
బు గా...భార. ఉద్యో. ౨. ౧౮౮.

నెనయు=ఎనయు. అ. క్రి. ఒప్పు.

ద్వి. జనకనందనతోడ సకలరాజ్యంబు, నెనయు
రామున కిష్టు నీదిష్టు తెలిసి. రం. రా. యు.
౬౧౪ పు. ౧౧ పం. (చి. ని. సా.)

నెనరు. వి. ౧. ప్రేమము, స్నేహము.

(కద్రువ.) క...అధంగిన్, జననితనూజులఁ బేర్కొ
ని, నెనరు విడిచి యానెలఁత నిష్ఠురమతి
యై. భార. అను. ౧. ౧౯౫.

చ. నెనరునఁ జెయ్యి వట్టి తరుణీ ధరణీసరణీపు
రందరుం, డనుపక పోవు టెట్లు ... వసు.
౩. ౪౮. దశా. ౧. ౧౮౧.

౨. (స్త్రీపురుషుల) వలపు, మోహము.

క. ననుఁ జూడ రాఁ డదేమో, యని నిను దూతి
కొనుచుండు ననయము నాపై, నెనరు గలం
దుకు గుఱు తిదె, కనిపించెను మనము వేస
కలు గనఁ గల్గెన్. సారంగ. ౨. ౫౧.

గీ. నిన్నుఁ జూచునవాల్యకు నెనరు లేదె, హృ
దయ మియ్యాడు పతిభీతి నింతె కాక. దశా.
౪. ౧౦౭.

ఆ. హిమకరసైకసైకతమునందు విహరించు, కైర
వేషు వేషు ఘునని భాంగు, నెనరు దవుల దవుల
నే చూచి క్రీడిగా, నెఱిఁగి యోర యోర
గొందుకతన. విజ. వి. ౧. ౬౯.

[illegible] వనపు.

క. అని కనకకశిపుననుమతమున బాలునిఁ దోడు
కొనుచుఁ బోయిరి గేహంబునకున్ శుక్ర
కుమారులు, నెనరునఁ దద్దేహాత్మునను నెలకొని
యతఁడున్. దశా. ౪. ౧౯౧.

ఉ...తానును, దానును నేఁటిదాఁక మమతం
దగ నగ్మిగిఁ గూడి యున్నవా, రానెనరైన
నుం దలఁపఁడయ్యెను దీని గణించియేని
యున్. విప్ర. ౪. ౬౨.

౪. దయ, కనికరము.

గీ. ఆకుబేరుఁడు నవ్వి బళా మఱేమి, దశము
ఖుఁడు మంచిపని సేయఁ దలఁచె హితవు,
దలఁచినన్ మఱి ముక్కుకోఁత లనుమాట,
నేఁడు నిజమయ్యె నిఁక నేల నెనరు దలఁప.
ఉ. రా. ౩. ౮.

విణ. ౧. ప్రియము, ప్రేమాస్పదము.

గీ. వనిత నాకన్న నెనరైనవారు నీకుఁ, గలుగ
నేర్తురె... భాగ. ౧౦ ఉ. ౩౪౦.

సీ. వెనుక ముందఱ లేరు నెనరైనచుట్టాలు...
నైష. ౧. ౧౦౬. అం. శే. ౮.

౨. కృతజ్ఞుఁడు, విశ్వాసముకలవాఁడు.

సీ. దీవెనల్ వినయవిధేయతతోడఁ జేకొనుచు
ను వెండియు నెనరుదొరలు. ఆ. గౌరవము
లొనర్పఁ గైకొంచుఁ గ్రమమున...రాఘవ.
౨. ౧౮.

నెనవు. వి. (క. నెనవు.) సంస్మృతి.

క. వనజనిభాకారుండై, వననిధిలోఁ దేలుచు
న్నవటపత్త్రముపైఁ, దనుఁదాన చూచి
చొక్కుచు, నెనవుగ సానందయోగనిద్రం
జెందున్. వేం. మా. ౮. ౨౪౮.

నెన్నడ(పు). వి. (నెఱి + నడ.) చక్కనినడక, సువిలాసగమనము.

సీ. నెఱనీటు గులుకులే నెన్నడల్ పరికించి క
డుమందగతి గాంచె గంధ[illegible]
౩౦౨.

ఉ. హెచ్చుపిఱుఁదుభారము సహింపక నెన్నడ
లింత కొంచఁగా. ఉ. రా. ౪. ౧౯౨.

సీ. పూఁదీఁగఁబోఁడిచూపులు చంచలము లని
మెలపు నెన్నడపున మేళవించె. విక్ర. ౪.
౧౬.

నెన్నడుము. వి. ఔ. ౧. (నెఱి + నడుము.) నట్టనడిమిప్రదేశము, సరియైనమధ్యభాగము.

గీ. తరుణి యొఱఁగవె వీటికాదానవేళ, గురు
జనప్రాంతమునయందు గూఢవృత్తి, నాగవల్లీద
ళంబు నెన్నడుమఁ జీఱి, మడిచి యందిచ్చి
నపుడు గోరిడుదుఁ గేల. నైష. ౭. ౭౪.

సీ. చెరువంగ నేర్చిరి శిఖల నెన్నడుమఁ గమ్మ
నిక్రొత్తచెంగలువవిరులు. కాశీ. ౧. ౩౬.

సీ. పుణ్యాత్మ యేదేశములను నెన్నడుముగాఁ
బ్రవహించుఁ బుణ్యతరంగ గంగ. జాహ్నవీ.
౧. ౧౫.

౨. (నెఱి + నడుము.) చక్కనికౌను, సుందరావలగ్నము.

సీ. తూలుతీఁగెలవెంటఁ దూఁగు తేఁటులువోలె
నసదు నెన్నడుముల నారు లొలయ. ఉ.
హరి. ౫. ౨౬౮.

సీ. గాటంపునిడుదకీల్గంటు పెక్రేఁగున నసదు
నెన్నడుము జవ్వాడి వడఁక. రసిక. ౩. ౪౬.

సీ...పిడికిట నడఁగు నెన్నడుముదాని. గీ. సొగ
సునడదాని నక్కన్నెఁ జూచె నతఁడు. ఉ.
రా. ౨. ౧౨౭.

నెన్నుదురు=నెన్నొసలు. వి. ఔ. ౧. (నెఱి + నుదురు.) విశాలఫాలము; ఫాలము.

క...ఈతటినిం, గనుఁగొనుపుణ్యుఁడు మిక్కిలి,
కనుఁ గొను నెన్నుదుట నెన్నఁగాఁ దర
మగునే. దశా. ౧. ౧౨౩.

మ. ...ద్యూత కేళీయి నెన్నుదుటన్ జేరిచి ఁ కెల్కుఁ గ్రిమ్ముఁ ఖ దాఁగుం దాదశగ్రీవు తోన్. ఉ. రా. ౨. ౩౧౧.

౨. (నెఱి + నుదురు.) చక్కని నుదురు, సుందర ఫాలము.

మ. పరియౌవ్వనెన్నపసిండిపట్టు మవనీపాలావతం సంబు నెన్నుదుటం గట్టె లతాంగి యొర్తు ...నైష. ౬. ౫౩.

నెన్నెఱులు. వి. బ. (నెఱి + నెఱులు.) నిడుద కెంద్రులు, దీర్ఘకేశములు.

సీ. ...నగారి కైతవంబునఁ బరిచర్య సల్పుచు వినీతుఁడై యుండి యొక్కనాఁ డంఘ్రి నెన్నెఱు లంటఁ గఱచి యై కూర్కునయ్యె దితికుక్షి. గీ. దూతి... చం. రా. ౩. ౨౪.

నెన్నొసలు=నెన్నుదురు. వి. ఔ. ౧. (నెఱి + నొసలు.) విశాలఫాలము; ఫాలము.

చ. వనజభవుండు నెన్నొసట వ్రాసినసొమ్ము ఘనంబో కొంచెమో, విను మరుభూమి కేఁ గిన లభించును మేరువుఁ జేరఁ బోయినన్, ధన మధికంబు రాదు... భర్తృ. ౧. ౪౧.

౨. (నెఱి + నొసలు.) చక్కనినుదురు, సుందర ఫాలము.

మ. అసదుంగొను జలింప గుబ్బలపయిన్ హా రాళి గుల్కంగ నెన్నొసటన్ ముంగురు లాడ... నే, ర్పెసఁగన్ నూనియ యంటె నొక్కచెలి యయ్యుత్సవరాణ్మౌళికిన్. ఇందు ౬. ౧౭.

సీ. చిన్నిక్రొన్నెల నెన్నునెన్నొసళ్ల నొయారి యలఁతికస్తురిరేక లనువు మీఱ. అచ్చ. రా. బాల. ౪౭.

నెపపడు అ. క్రి. (నెపము + పడు.) నెపమునొందు, దోషియగు.

క. కృప గట్టిపెట్టి మీపా, పపుబుద్ధుల బట్టిపట్టి పని పుట్టి విని, వక్కాణింపఁ గథకుని బోరి గొని, నెపపడి పడియుండఁ వాఁడని నేనకటా. వేం. పంచ. ౧. ౫౧౪.

నెపపెట్టు స. క్రి. (నెపము + పెట్టు.) దోషియను. (వ్యంగ్య.) నీ విప్పుడే చెప్పుచున్నావు, తర్వాత నన్ను నెపపెట్టఁగలవు.

నెపము=నెవము. వి. (సం. నిభః, ప్రా. ణిహో. క. నెప, నెవను. త. నిపమ్.) వ్యాజము, మిష; మిథ్యాహేతువు.

క. గంధర్వ లను నెపంబున, సంధతముసగూఢ వృత్తి ననిలసుతుఁడు గర్వాంధమతి యైన సూతు సబాంధవముగఁ జంపెఁ గాక పరు లకు వశమే. భాగ. విరా. ౩. ౧౧౯.

క. ద్రుపదతనూజం బణముగఁ, గపటద్యూత మునఁ జేయఁగాఁ దగునె జనాధిప యిది దుష్టద్యూతము, నెపమునఁ బరిభూత యయ్యె నిష్కరుణులచేన్. భార. సభా. ౨. ౨౨౨.

ఉ. నాసఁ దొలంగి చుంబన మొనర్చుచు గా దోకఁ డొక్క చంద్రబింబాసన మోముఁ జంద్రుఁ జమత్కాంతర బింబితునిన్ పునః పునః, పానకపానకర్మము నెపంబునఁ జేసి త దోష్ఠపల్లవం, బానుచు నావగించెను సమం చితసీత్కృతచూత్కృతంబులన్. నైష. ౬. ౧౩౪. భార. అను. ౪. ౧౬౬.

ఉ... ఏకాంతమునందు నున్న జవరాండ్రు నె పం బిడి బల్కరించులా, గింతియు కాక నీ వెఱుఁగవే మును వచ్చినత్రోవచొప్పు... మనుచ. ౨. ౪౧.

౨. కారణము, కతము.

క. విపరీతమతిని సుందుఁడు, నుపసుందుఁడుఁ బోఁకి పోడిచి రొండొరులతోడన్, కుపితా త్ములయి తిలోత్తమ, నెపమున దృఢముష్టి

http://telugutthesis.com

ఘాతనిర్ఘాతములన్. భార. ఆది. ౮. ౧౧౨.

ద్వి. భక్తవత్సలుఁ డైనపంకజోదరుని, భక్తి
భావంబున భర్తగాఁ గోరి తపముఁ గైకొంటి
నాతపమున కిదియె, నెప మీతపశ్శక్తి నిఖి
లంబు గాఁచు. రం. రా. ఉ. ౩౪ పా.
౧౧ పం. ఉ. రా. ౩. ౧౨౪.

౩. తప్పు, దోషము.

చ. కువలయనేత్ర నీమనసు గూడినవారికి నెన
నెప్పుఁ జెప్పఁగరాదు దాన నొండొక నెపంబు
ఘటింతు రెఱింగిరేని నీసవతులు... భార.
ఆర. ౫. ౩౧౮.

క. నెప మొకటి గలదె నాపై, నుపవాసము
తోడ బడలి యుండఁగ నీ కే, యపరాధము
చేయంగదె, కృపతోఁ గఱుకట్టు లారగిం
పంగదవే. కాశీ. ౩. ౯౦.

౪. విధము, రీతి.

క. ఆనెపమున ద్రోహమునకు, వానిని కాదర
సి యతనివంశం బెల్లన్, గానుపునఁ బెట్టి
యార్చిన, నేనియుఁ జాల దిది పెద్దయే దక్షు
నకున్. కు. సం. ౨. ౨౪౯.

గీ. ఎంతకాలంబునకు నాకు నీనెపమున, శాప
మోక్షంబు గల్గెను సజ్జనాగ్రగణ్య...
చిత్రభా. ౩. ౯౪.

క. మానిసిపై తోల్ గప్పిన, యీనెపమున నున్న
రుద్రు లీశ్వరభక్తుల్, మానుషులె వారు...
శివ. సా. ౧౪౯.

జ: నెపపడు, నెపపెట్టు.

నెప్పర(ళ)ము. వి. వేగము, త్వర.

వ. అత్తఱిం దత్తఱంబునం దత్తడులం బల్లింపక
య నెప్పరంబున నెక్కం బోవువారును...
పారి. ౪. ౬౬.

క. అప్పుడు నారదసంయమి, చెప్పిన విని కళవ
ళంబు చిత్తాబ్జములో, నుప్పతిల హంసతేజీ
నెప్పళమున నెక్కి నలువ నిలువక వచ్చెన్.
వరాహ. ౪. ౩౩.

వ... దురంతదంతకుంతంబుల నింతింతలు తునియ
లయి నెప్పళంబునం బునుకచిప్పలు గుదుళ్లు
దప్పి రక్తంబులు గ్రమ్ముడేర ... భాగ. ౮.
౫౫.

నెప్పరి. విణ. (నెప్పు + అరి³.) నేర్పుకలది; నేర్పు
కలవాఁడు.

క. అప్పురి గలయుప్పరిగల, నెప్పరు లగుమగువ
లెక్కి నిక్కి తమనెఱిం, గొప్పుల కలకల్పక
ముల, గొప్పసుమము లేరి కోరి కోయుదు
రచటన్. ముకుంద. ౧. ౨౬ పా. ౫ పం.

నెప్పరించు. స. క్రి. (నెప్పరి + ఇంచు.) పాద
లించు, నిరూపించు. (శ. ర, బ్రా.)

నెప్పలు. అ. క్రి. (నెప్పు + అలు¹.) స్థానభ్రంశ
ము నొందు, నిలుకడ తప్పు.

ఉ. అప్పుడు దానవాధముభయంకరరూపముఁ
జూచి సాధ్వసం, బుప్పతిలన్ మహీతన
య యుర్వర వ్రాలె హరిత్కరీంద్రముల్,
నెప్పలి కూలి తూలె రజనీచరభాస్కర
బింబముల్ రుచుల్, దప్పె సమస్తతారక
వితానము రాలె నరాళిభంగులన్. రామా.
౫. ౧౮౪.

ఉ. అప్పుడ యప్పయోనిధిశయానుఁడు మేల్కొ
నె గర్భయుక్తమై, యొప్పుజగత్త్రయంబు త
నయొప్పమి గానఁ బరస్పరవ్యథన్, నెప్పలి
పద్మపత్త్రయుతనీరగతిం జలనంబు నొంద
నా, చప్పుడు లోన నెచ్చరిక సల్పఁ బ్రబోధ
ము నొందెనో యనన్. రామా. ౩. ౩౧.

నెప్పు. స. క్రి. త్రోయు, గెంటు.

మ. భువనస్తుత్యగుణానురూప మగుజంబూద్వీ
పమం దాత్మక, గవితానంబు గుణంబు గాఁ
[illegible] ప్రాప్తుఁ డై జీవుఁ డు, ద్భవకాలం

బున ఘాతిమారుతము నెప్పక రోనిమార్గంబునఁ, భువికిఁ జెల్వడి మహాపాతకనిరంబుల్ దన్ను బంధించినన్. హ.పరాహ. ౩. ౫౦.

వి. ౧. స్థానము, నెలవు.

సీ. ఇరవు పట్టీము చోటిక్కువ నెల విక్కు నెప్పు కంగవ టెంకి నిట్టు యనఁగ. గీ. స్థానముగు...ఆం. భా. ౨. ౧౩.

సీ. ఎఱుకుల తోఁడ నీ వీనెప్పు నూఁడుము ... ప్రబంధ. ౧౯౩.

వ...ప్రొద్దు గానిప్రొద్దున నీయూరిం జేరి నెప్పెఱుంగమిం జేసి యున్నవిక్రయణపరాయణాయతనంబులుం గానక యాఁకటఁ గటకటం బడి...శుక. ౩. ౧౪౮.

౨. నేర్పు, ఉపాయము. (చూ. నెప్పరి.)

జ: నెప్పరి, నెప్పరించు, నెప్పఱు, నెప్పుకొను.

నెప్పుకొను. అ. క్రి. (నెప్పు+కొను.) నెలకొను, పాదుకొను.

క. చెప్పెడి దే మిఁక వాకచోఁ, దెప్పర మగు నుక్కుఁజీను దిగవైచిన వే, నెప్పుకొని కదలకుండెడు, కప్పలితీరునను దేరఁ గదలక నిలిచెన్. శుక. ౨. ౧౧. (ముద్రి. పా. "...చెన్, నెప్పునఁ గదలకయుండెడి...శ. ర. పా.)

సీ. నెల నెప్పుకొని రొప్పపులినైనఁ బీడించి పడవైతుఁ జొచ్చి నీపాద మాన. మనుచ. ౪. ౩౪.

నెమకు. స. క్రి. వెదకు. అన్వేషించు.

క. నెమకుపరివార మష్టాంగము గనుఁగొనఁగను ఘటింప శార్దూలముచిత్తము నక్కవలన విరసత్వము నొందిన నెఱిఁగి భృత్యతతి యి ట్లనియెన్. భార. శాం. ౩. ౨౪.

ద్వి. ఈరీతి వచ్చుట కేమి కా[illegible] నావల్ల నెమకిన లేదు. రం. రా. కిష్కిం. [illegible]

సీ. మునుకొని మాయలఁ [illegible] నీళ్లలో జొచ్చిన నెమకినదము. గసిబ. ౪. ౭౪.

జ: నెమకులా.

నెమకుడు. వి. (√ నెమకు.) [illegible]

సీ. [illegible] నెమకిన [illegible] ఆం. భా. ౨. ౧౪౩.

నెమటూయి. వి. ఒకానొక చిన్న పక్షి.

సీ. నెమటూయి గొరవంకి [illegible] ప్ర[illegible] బీఱు... గీ... నెమిలియు, గొరవంక [illegible] ల నెట్టుఁ గాంచి యుంతి. శుక. ౪. ౧౦. (గ్రంథ వ్రాఁతప్రతి. ప్రా. పా.)

నెమరు. వి. (క. నెగరు.) ౧. రోమంథము, పశువులు మ్రింగిన యాహారమును మరల నోటికిఁ దెచ్చికొని చక్కఁగా నములుట.

గీ. నెమరు నాఁగను రోమంథ మమరు...ఆం. భా. ౨. ౨౭౩.

౨. స్మృతి, జ్ఞప్తి.

(వ్యవ.) అమరము నెమరునకు వచ్చుచో నేఁటి మేల కాల్పనా!

,, నాఁటిమాట కొంచెము నెమరునకుఁ దెచ్చుకొనుము.

జ: నెమరుపెట్టు, నెమరువేయు, నెమరుచ్చు.

నెమరువెట్టు=నెమరువేయు. అ. క్రి. (√ నెమరు.) పశువులు మ్రింగినయాహారమును మరల నోటికిఁ దెచ్చికొని చక్కఁగా నములు, రోమంథము చేయు.

సీ. కసపార మేసి మ్రాఁగను జేసి నీడల నెమరు వెట్టుచు నుండనీ మృగముల. పి. శకుం. ౩. ౪.

ఉ...నెమరువెట్టుచు నందనిలయట్ల నాడుచున్, [illegible] యున్నయది భామిని వేలు

పుటావుఁ జూచితే. పారి. ౨. ౯౫.

నెమరువేయు=నెమరుపెట్టు. అ. క్రి. (√నెమరు.) పశువులు మ్రింగినయాహారమును మరల నోటికిఁ దెచ్చికొని చక్కఁగా నములు, రోమంథము చేయు.

(వ్యవ.) ఆయావు పడుకొని నెమరువేయుచున్నది.

నెమర్చు(రుచు) అ. క్రి. (√నెమరు.) నెమరు వేయు.

చ. ప్రమదము లుల్లసిల్లఁ దనుపారఁగ నిద్రలు వోయి పల్లవుల్, గములు నెమర్చ మేప లుంగఁగాఁ బోరఁ బెండలు పెట్టి లేచి వృక్షములఁ దలంచి పంచితులి ...సారి. పూ. ౮. ౧౬౫.

నెమలి¹=నమిలి, నెమిలి. వి. (త. మయిలి. క. నవిలు.) మయూరము.

సీ. నెమలిపింఛంబులఁ గేరు నెరికురుల్ గలవారిఁ గలహంసములఁ గెల్చుగతులవారు. భాను. ౪. ౭౫.

క. మూఁగిలి మూఁగిలి వృక్షము, పూఁగొమ్మన నుండి వడ్డము ప్రకాశింపఁగ, లేఁగొదమ నెమలి పల్కును, గేఁ గో యని వైశ్యమునకు గెలు పగుఁ జుమ్మీ. క్రీడా. ౫౧.

నెమలి²=నెమిలియడుగు. వి. పూతికరంజము.

సీ. నెమలియడుగుమ్రాను నెమలియంచనఁ గను బూతికరంజంబు బోల్చు... ఆం. భా. ౨. ౪౭.

నెమిలి=నమిలి, నెమలి¹.

గీ. పక్షములు గప్పి పసిపాపపాములకును, మేపు లొసఁగి రక్షించు నెమిళ్లు... జై. భా. ౪. ౭౯.

సీ. నెమిలిపించెము వాఁడు నెఱిమించు సరిమించు చు కర మించు కాంచనాంబరము వాఁడు. కళా. ౮. ౩౦౮.

నెమిలిపించెపుఁబుట్టము=నెమలియీఁకలతో నేర్పఱిచినవస్త్రము.

సీ. గురువిందపేరులు గుబ్బచన్నులఁ దాల్చి నెమిలిపించెంపుఁబుట్టములు గట్టి. పార. ౫. ౩౭.

జ: నెమిలియడుగు.

నెమిలియడుగు=నెమలి². (√నెమిలి.) ౧. నెమిలివృక్షము, పూతికరంజము.

సీ. నాయక సురపొన్న వారిజమును బొన్న నెల్లి మూఁగబిల్లు నెమిలియడుగు. హంస. ౪. ౧౧. ఆం. భా. ౨. ౪౮.

౨. కుచనఖక్షతములు. (శ. ర.)

నెముక=ఎముక. వి. అస్థి, శల్యము.

ద్వి. కత్తులంబులు చించి కండరముల్ నఱికి, నెత్తురు లపహరించి నెముకలు విఱిచి. సిం. భాగ. ౨. ౬౨౭.

నెమ్మది=నెమ్మనము. వి. (నెఱ + మది.) ౧. నిండు మనస్సు; మనస్సు.

ఉ. ...ఒకయప్పుడు జన్మము లేక యుంటకై, యారయ శ్రీనగంబుశిఖరాగ్రము చూచినఁజాలు నెమ్మదిన్. విక్ర. ౧. ౨౦౦.

ఉ. నమ్మిక మీఱ నెత్తు వదన మ్మిఁక నెమ్మదిలో రిక్క నెమ్మితో, నిమ్ము...వసు. ౩. ౧౩౦.

౨. నిశ్చింతత, శాంతి.

క. మమ్ము నరయుభరమున నీ, విమ్మెయిఁ దలపోసి తింక నిచ్చట నేలా, నెమ్మది నిద్రింపంగా, బొమ్ము ప్రభాతమున రథముఁ బూన్పఁగవలయున్. భార. ద్రో. ౨. ౩౧౪.

క. వామాక్షి నీకుఁ గుశలమె, నీమన సెవ్వారి యందు నిత్యప్రేమం, బై మెఱయు నట్టిసౌభగులు, నీమగ లేవురకు నిపుడు నెమ్మదియె యగునే. భార. అర. ౫. ౧౫౦.

మ. విదితం బైనతపంబు సేయునెడ నేవిఘ్నం
బులున్ లేక నెమ్మది వర్తింతురె యెల్లధర్మ
ములు సంపన్నంబులై నిచ్చలున్. పద్మ.ర.
౧.౨౭.

౩. సుహృదయము, విశాలహృదయము.

క. బావలు మఱఁదులు ననుచును, నీవు కృపాతి
శయ మెసఁగ నెమ్మది మమ్మున్, గావను బ్రోవను
దలఁచి రమావర కలిపికొని తిరిగి మన్నిం
చుటకున్. భార. శాం. ౧. ౩౪౭.

ఆ...సుహృదయము నెమ్మది యనఁ దగు మ
హేశ. ఆం. భా. ౧. ౧౦౦.

మ్మనము=నెమ్మది. వి. (నెఱ + మనము.) నిండు
మనస్సు; మనస్సు.

క.కమ్ములఁ దవిలెడు నేనిక, కొమ్ములు నెమ్ములును
సుభటకోటులయమ్ముల్, నెమ్మనమునూఱఁ జె
ఱుపఁగ...హ. హరి. ౧. ౧౪౬.

సీ.యుష్మత్కృపాసముభ్యుదితసంతోషంబునిం
డి డైవాఱె నానెమ్మనమున. పాం. ౪.౨౭.

క,నానెమ్మన మిసుమూ నీ,మానవిమానమున మన
సు మన్నన నన్నో,మానిని నీమనమున నను,
మానము మానమును మాని మను మను నె
- కళా. ౮. ౨౨౦.

• (చూ. నెమ్మలిపరుఁజు.)
పరుఁజు.

పరుఁజో. వి. (√నెమ్మలి.) ఖడ్గాది ముష్టి
గ్రాహ్యతలము, కత్తిపిడి.

ఖడ్గాదిముష్టిసంగ్రాహ్యతలము. గీ. పరుఁజ
నఁ బరుం జనంగను బరఁగు నదియె, చనును
నెమ్మలిపరుఁజు గాజాపరుఁ జన. ఆం.భా.౨.
౧౫౬. (శ్రా.చి. ని. పా, "నెమ్మిలిపరుఁజు"
.ర.)

సీ. ఈదరిత్రీదరు నిధిరాజగామిని నెమ్మికి సా
టులు నేస్పుమంగదే. రసిక. ౩. ౧౧౪.

మ. తలిరుంబోఁడి నిగంబునింబులసతమిలబం
ధంబుతో, కలశీస్తనులయ్యలు పోరి పూరిగఁగ
చుక్ బాష్పోధరప్రీతి నాళ్ళుబాబు
గుమ్మ నైసద్గ్వసరిమయిన్ నెమ్ములకున్ జేరు
నెమ్ములపెంట్లములు ఖాణా సంఘీతము సుంబుల్
బల్గుహాట్ సూతాళక. కృ. శకుం. ౨.
౧౧.

సీ. కన్ను లీఁకెల చంద్రకములుగా నుసిపేళ నె
మ్మిగా బలుపెగ నెమ్మి గోసఁగ. ఉ.రా.౩.
౧౫౨. ఆం. సం. తిక్క. ౧.౨.

జః నెమ్మిబొట్టు, నెమ్మిగాఁడు, నెమ్మిఱేఁడు.

నెమ్మి². వి. (సం. నేమిః.) తినాసము, వంటుల
ముక్క.

వ...నెమ్ముల నెమ్ముల నేరేళ్ల మాదీళ్ల కలువుల
బహుఫులఁ గొడిసెల నాడిసెల...పి. శకుం.
౨. ౧౪.

సీ. పాలపంటలు నెమ్మిపంటలు బరివంతిపంటలు
జిటీముటిపఁడ్లు...కాశీ. ౩. ౫౯.

సీ...నెమ్మి,యన నేమిసంజ్ఞ యగా...ఆం. భా.
౨. ౪౩. ఆం. సం.నానా. ౯.

నెమ్మి³=నెమ్మిక. వి. ౧. ప్రేమము, అనురాగము.

గీ...కరము,నెమ్మిఁ జేసితి దీనిఁ బాణిగ్రహణ
ము. భార. ఆది. ౪. ౧౦౫.

క. నెమ్మి గలవాని నాచి,త్త మ్మాఁ బెఁగడువాని
విదురు ధర్మప్రియుఁ నా,తమ్ము గటు చేగఁ
దోడ్కొని, ర మ్మరుగుము కామ్య కాఖ్యర
మ్యాటవికిన్. భార. అర. ౧.౫౩.

క.నెమ్మి గలవారి నొల్లరు, తమ్మొల్లనివారి వెనుకఁ
దగులుదు రధిక, త్వ మ్మెఱిఁగి యెఱిఁగితో
డరుదు, రిమ్మలుఁగనియట్టిహాగ లిభపుర
ర. ఉద్యో. ౨. ౩౪.

౨. స్నేహము, మిత్త్రిభావము.

క. మిత్త్రినరపతుల శాత్త్రవ, ధాత్త్రీశుల నెమ్మిఁ బరుసఁదనమున వశతాఁ, బాత్త్రములుగఁ జేయుఁడె సుచరిత్త్ర యుదాసీననృపపరీక్ష నడచునే. భార. ఆశ్ర. ౨. ౪౮.

సీ... చెలిమి చుట్టఱికంబు చెల్మి నెమ్మి, నెయ్యము నేస్తము నెయ్యమి సంగడి...గీ... అనఁ, బరఁగుచుండును మిత్త్రభావంబు ... ఆం. భా. ౨. ౧౮౬.

ఉ. ఇమ్మెయి నర్ధ మెల్లను వ్యయింపఁ బురిం గల వైశ్యు లందఱున్, నెమ్మిఁ బురందరున్ గదిసి...విక్ర. ౨. ౧౬౬.

౩. ఆసక్తి, తత్పరత.

ఉ. నెట్టన నశ్వమేధములు నెమ్మి ననేకము చేసి వైరులం, గిట్టి వధించి లోకములఁ గీర్తి దళంబుగ నించె మించఁగా. వి. పు. ౫. ౭౫.

గీ. మఱియు స్వర్గమూలము లైనమహితపుణ్య, కర్మములు నెమ్మి నొనరించు ధర్మనిరతి. విక్ర. ౨. ౧౬౫.

౪. ప్రసాదము, అనుగ్రహము.

ఆ... పెక్కేండ్లు నిష్ఠ, గురుని గురుతనూజుఁ గొలిచి యయ్యిరువుర, నెమ్మి వడసెఁ దనదు నేర్పుపేర్మి. భార. ఆది. ౩. ౧౧౨.

౫. సుఖము; సుఖస్థితి.

క. అనఘా నీ ప్రస్తవమున, నని నీల్గినవీరభటుల యనుపోష్యులనెల్లను బ్రోతె భోజనాచ్ఛా, దనముల వారలకు నెమ్మి దఱుఁగక యుండన్. భార. సభా. ౧. ౩౯.

శా... ఈవసుమతీచక్రేశపుష్పాయుధుండు... వై, మీ దాఁపత్యమునం జిరాయువయి నెమ్మిం బొందుఁగా కెంతయున్. సైవ. ౬ ౭౬.

క. మమ్మెఱుఁగు దెదిరి నెఱుఁగుదు, నెమ్మి యెఱుఁగుదు ధర్మసిద్ధినీతి [illegible] శాస్త్రములపద్ధతి నెఱుఁగుదు, పామెవ్వఁడ నేను నీకు బుద్ధులు సెప్పన్. భార. ఉద్యో. ౩. ౩౪.

౬. క్షేమము, కుశలవార్త.

గీ. అన్న గాదిలిచుట్టము వగుచు ఊని, నెమ్మి యొఱఁగించి యుసురులు నిలిపినట్టి నిన్నెకింతయు నగ్గింప నేరను ... అచ్చ. రా. సుం. ౮౬.

౭. సంతోషము, ప్రీతి.

ఆ... ఇమ్మహీభారంబు, నీవ తాల్ప వలయు నెమ్మి తోడ. భార. ఆది. ౨. ౧౨౫.

క. నెమ్మిని నీదక్షిణహ, స్తమ్మున పెనుప్రేలు దునిమి దక్షిణ యిమ్మిష్ట మ్మిది...భార. ఆది. ౫. ౨౪౩.

క. అమ్మేటిగేస్తునకుఁ గడు, నెమ్మి యొనర్చుచును ...నీలా. ౧. ౫౧.

౮. నిర్భయత్వము, నెమ్మది.

క. ఇమ్మణిమతీపురంబునఁ, దమ్ముండును దాను నతిముదంబున నుండెన్, నెమ్మిని నిల్వలుఁ డనువాఁ, డిమ్మహిఁ ధనవంతుఁ డతఁడ యెవ్వరి కంటెన్. భార. అర. ౨. ౩౩౮.

చ. అనవుడు బ్రహ్మదత్తుఁ డది యట్టిద నీదెసఁ గీడు లేదు నీ, చనుటకు నామనం బతివిషాదముఁ బొందెడుఁ దొంటియట్ల నెమ్మిన నిలుమన్న...భార. శాం. ౩. ౨౫౨.

గీ. నిమ్మళం బన నెమ్మి నా నెమ్మది యనఁ, దనరు పేళ్లు నిరాతంకమునకు నీశ. ఆం. సం. మాన. ౬౯.

జః నెమ్మిక, నెమ్మిసేయు.

నెమ్మి^{4}. వి. (సం. నేమిః.) నేమి, బండిచక్రమునకు చుట్టునుండుకమ్మి.

గీ. నేమి దనరారుచుండును నెమ్ము నెమ్మి, కమ్మి యనఁగను...ఆం. భా. ౨. ౨౦౨.

ఆ... అంచు లెడు నెమ్ము లాఱు శాఖలు మూఁడు,

http://telugudthesis.com

మ. విదితం బైనతపంబుఁ జేయుచునెడ నేవిఘ్నంబులుఁ లేక నెమ్మది వర్తింతురె యెల్లధర్మములు సంపన్నంబులే నిచ్చలుఁ. పద్మ.౪. ౧.౨౫.

౩. సుహృదయము, విశాలహృదయము.

క. బావలు మఱఁదులు ననుచును, నీవు కృపాతిశయ మెసఁగ నెమ్మది మమ్మం, గావను బ్రోవను దలఁచి రమావర కలిపికొని తిరిగి మన్నించుటకున్. భార. శాం. ౧. ౩౪౪.

ఆ...సుహృదయము నెమ్మది యనఁ దగు మహేశ. ఆం. భా. ౧. ౧౦౦.

నెమ్మనము=నెమ్మది. వి. (నెఱ + మనము.) నిండు మనస్సు; మనస్సు.

క.కమ్ములఁ దవిలెడు నేఁక్రొమ్ములు నెమ్ములును సుభటకోటులయమ్ముల్, నెమ్మనమునూఱఁ చెఱుపఁగ...హ. హరి. ౧. ౧౪౬.

సీ.యుష్మత్కృపాసమభ్యుదితసంతోషంబునిండి దైవాఱె నానెమ్మనమున. పాం. ౪.౫౮.

క.నానెమ్మన మినుమూ న్నీ,మానసనివాసమున మనసు మన్నవ నన్నో, మానిని నీమనమున నను, మానము మానమును మాని మను మను నెమ్మిన్. కళా. ౮. ౨౨౦.

నెమ్మలి=నెమిలి. (చూ. నెమ్మలిపరుఁజు.)

జ: నెమ్మలిపరుఁజు.

నెమ్మలిపరుఁజు. వి. (√నెమ్మలి.) ఖడ్గాది ముష్టిసంగ్రాహ్యతలము, కత్తిపిడి.

ఆ...ఖడ్గాదిముష్టిసంగ్రాహ్యతలము. గీ. పరుఁజనఁ బరుం జనంగను బరఁగు నదిరొ, చనును నెమ్మలిపరుఁజు గాఁ జాపరుఁ జన.ఆం.భా.౨. ౨౧౫. (బ్రా.చి. ని. పా, "నెమ్మిలిపరుఁజు" శ. ర.)

నెమ్మి¹=నెమిలి.

సీ. [illegible] సింధురాజగామిని నెమ్మికి నాటలు నేర్పుమాంగదె. హంస. ౩. ౧౧౩.

మ. తలిరుంబోఁడి [illegible] బంధంబుతో, [illegible] పూరింగఁ [illegible] [illegible] గుము [illegible] నెమ్ములుగాఁ జేరు నెమ్ములపింఛములు [illegible] బల్గుసాలె [illegible]. ప్రి. శకుం. ౨. ౧౧.

సీ. కన్ను దోఁకలచంద్రకములుగా ఘనవేళ నెమ్మిగా బలుపొల నమ్మి గోసఁగ. ఉ.రా.౩. ౧౫౨. ఆం. సం. తో్వ. ౧౨.

జ: నెమ్మిబోఁటి, నెమ్మిగొడుగు, నెమ్మితేరుఁడు.

నెమ్మి². వి. (సం. నేమిః.) [illegible], కంబాల ముక్క.

వ...నెమ్ములు గుమ్ములు నిడెళ్లు ముంజెళ్లు కలువుల బలుపులఁ గొడిసాల నాడిసాల...పి. శకుం. ౨. ౧౪.

సీ. పాలసంగాలు నెమ్మిపంగాలు బరివంతు పందులు జిలిసుటిపగ్గు...కాళ. ౩. ౫౯.

సీ...నెమ్మి,యన నేమిసంజ్ఞ యగు...ఆం. భా. ౨. ౪౩. ఆం. సం. నా. ౯.

నెమ్మి³=నెమ్మిక. వి. ౧. ప్రేమము, అనురాగము.

గీ...కరము,నెమ్మిఁ జేసితి దీనిఁ బాణిగ్రహణము. భార. ఆది. ౪. ౧౦౫.

క. నెమ్మి గలవాని నాచి,త్తమ్మునఁ గడువాని విదురు ధర్మప్రియుం డా,త్మమ్మున నెటు సేగఁ దోడ్కొని, ర మ్మరుగుము కామ్యకాఖ్యరమ్యాటవికిన్. భార. అర. ౧.౫౩.

క.నెమ్మి గలవారి నొల్లరు, తమ్మొల్లనివారి వెనుకఁ దగులుదు రకట, త్వ న్నెమ్మిఁ దగిలితోఁ డరుదు, రిమ్ముల గనియట్టిహార లిభపుర బాధా. భార. ఉద్యో. ౨. ౩౪.

౨. స్నేహము, మిత్త్రభావము.

క. మిత్త్రనరపతుల శాత్రవ, ధాత్త్రీశుల నెమ్మిఁ బరుసఁదనమున వశతా, పాత్త్రములుగఁ జేయుఁడె సుచరిత్త్ర యుదాసీననృపపరీక్ష నడచునే. భార. ఆశ్ర. ౨. ౪౮.

సీ... చెలిమి చుట్టఱికంబు చెల్మి నెమ్మి, నెయ్యము నేస్తము నెయ్యమి సంగడి...గీ... అనఁ, బరఁగుచుండును మిత్త్రభావంబు ... అం. భా. ౨. ౧౮౬.

ఉ. ఇమ్మెయి నర్థ మెల్లను వ్యయింపఁ బురిం గల వైశ్య లందఱున్, నెమ్మిఁ బురందరున్ గదిసి...విక్ర. ౨. ౧౬౬.

౩. ఆసక్తి, తత్పరత.

ఉ. నెట్టన నశ్వమేధములు నెమ్మి ననేకము చేసి వైరులం, గిట్టి వధించి లోకములఁ గీర్తి దళంబుగ నించె మించఁగా. వి. పు. ౫. ౪౫.

గీ. మఱియు నగ్ధమూలము లైనమహితపుణ్య, కర్మములు నెమ్మి నొనరించు ధర్మనిరతి. విక్ర. ౨. ౧౬౫.

౪. ప్రసాదము, అనుగ్రహము.

ఆ... పెక్కు లేండ్లు నిమ్మ, గురుని గురుతనూజుఁ గొలిచి యయ్యిరువుర, నెమ్మి వడసెఁ దనదు నేర్పు పేర్మి. భార. ఆది. ౩. ౧౧౦.

౫. సుఖము; సుఖస్థితి.

క. అనఘా నీప్రస్తవమున, నని నీల్గినవీరభటుల యనుపోష్యులనెల్లను బ్రోతె భోజనాచ్ఛాదనముల వారలకు నెమ్మి దఱుఁగక యుండన్. భార. సభా. ౧. ౩౯.

శా... ఈవసుమతీచక్రేశపుష్పాయుధుండు... ఖ్యై, మీదాంపత్యమునం జిరాయు వయి నెమ్మిం బొందుఁగా కెంతయున్. సైవ. ౬ ౭౬.

క. మమ్మెఱుఁగు దెదిరి నెఱుఁగుదు, నెమ్మి దొ[illegible] ధర్మసిద్ధికొఱ [illegible] నాశ్రములపద్ధతి నెఱుఁగుదు, పామ్మెవ్వఁడ నేను నీకు బుద్ధులు సెప్పన్. భార. ఉద్యో. ౩. ౩౪.

౬. క్షేమము, కుశలవార్త.

గీ. అన్న గాదిలిచుట్టమ వగుచు నేని, నెమ్మి యెఱిఁగించి యసురులు నిలిపినట్టి నిన్నొ కింతయు నగ్గింప నేరను ... అచ్చ. రా. సుం. ౮౬.

౭. సంతోషము, ప్రీతి.

ఆ... ఇమ్మహీభారంబు, నీవ తాల్ప వలయు నెమ్మి తోడ. భార. ఆది. ౨. ౧౨౫.

క. నెమ్మిని నీదక్షిణహ, స్తమ్మున పెనువ్రేలు దునిమి దక్షిణ యిమ్మిప్డ మ్మిది...భార. ఆది. ౫. ౨౪౩.

క. అమ్మేటిగేస్తునకుఁ గడు, నెమ్మి యొనర్చుచును ...నీలా. ౧. ౫౧.

౮. నిర్భయత్వము, నెమ్మది.

క. ఇమ్మణిమతీపురంబునఁ, దమ్ముండును దాను నతిముదంబున నుండన్, నెమ్మిని నిల్వలుఁ డనువాఁ, డిమ్మహి ధనవంతుఁ డతఁడ యెవ్వరి కంటెన్. భార. అర. ౨. ౩౩౮.

చ. అనవుడు బ్రహ్మదత్తుఁ డది యట్టిద నీదెసఁ గీడు లేదు నీ, చనుటకు సాధనం బతివిషాదముఁ బొందెదుఁ దాఁటియట్లు నెమ్మిన నిలుమన్న...భార. శాం. ౩. ౨౫౨.

గీ. నిమ్మళంబన నెమ్మి నా నెమ్మది యనఁ, దనరు పేళ్లు నిరాతంకమునకు నీళ. ఆం. సం. సూన. ౬౯.

జః నెమ్మిక, నెమ్మిసేయు.

నెమ్మి^{4}. వి. (సం. నేమిః.) నేమి, బండిచక్రమునకు చుట్టునుండుకమ్మి.

గీ. నేమి దనరారుచుండును నెమ్ము నెమ్మి, కమ్మి యనఁగను...అం. భా. ౨. ౨౦౨.

[illegible] నెమ్ము లాఱు నాభులు మూఁడున్

http://telugutthesis.com

గలిగి నూత్నగమనకలిత మగుచు, సంయమీంద్ర వినుము సంవత్సరాకృతిఁ, గాలచక్ర మందుఁ గ్రాలుచుండు. వి. పు. ౩. ౧౫౪.

నెమ్మించు. స. క్రి. (నెఱ + మించు.) అతిశయించు.

వ...లేఁతవెన్నెలల నెమ్మించుక్రొమ్మించులుం గల మేడలును...పి. శకుం. ౧. ౪౬.

నెమ్మిక=నెమ్మి³. వి. (నెమ్మి³ + ఇక-స్వార్థము స.) ప్రేమము, అనురాగము.

ఉ. నేయము లజ్జయుం గరుణ నెమ్మిక శోపథ
యైకలేశ మే, నేయెడఁ జూచినన్ మదికి
నించుక యించుక...రస. ౩. గుచ్ఛము.
(శ. ర. పా.)

నెమ్మిజోట్టు. వి. (√నెమ్మి¹.) బర్హిచూడము. (శ. ర.)

నెమ్మిరవుతు. వి. (నెమ్మి¹ + రవుతు.) మయూరవాహనుఁడు, కుమారస్వామి. (శ. ర.)

నెమ్మిఱేఁడు. వి. (నెమ్మి¹ + ఱేఁడు.) మయూరవాహనుఁడు, కుమారస్వామి. (శ. ర.)

నెమ్మిలి=నెమిలి. (శ.ర.)

నెమ్మిసేయు. అ. క్రి. (నెమ్మి³ + చేయు.) సంతోషపడు, ప్రీతినందు.

గీ. ఊరుసంవాహనమునకు నుత్సహించు, ఘన
నితంబంబుపై నుండ మనసువెట్టు, నిమ్న
నాభికి డగ్గంగ నెమ్మిసేయుఁ, బద్మలోచన
మరగి భూపాలుశరము. నైష. ౮. ౧౮౨.

నెమ్ము¹. వి. తడి, తేమ. (శ. ర. గ్రా.)

జః నెమ్ముకొను.

నెమ్ము². వి. (త. నెమ్బు - 'బ' అని శ. ర.) ౧. రెండువైపులను మొన గలిగి బల్లలు మొదలగువానిని అంటఁగూర్చుటకు నుపయోగించు మేకు.

ద్వి. తలుపు నెమ్ములు గ్రక్కదలఁ దన్నుఁ దను
చు. పండితా. దీక్షా. ౮౩ పా.

౨. బండిచక్రమునకు చుట్టు నుంచునెమ్ము, నేమి. ఆం. భా. ౨. ౨౧౨.

౩. (ఎమ్ము.) ఎముక, అస్థి.

సీ. అస్థిమయమూరాశ్య లలను నెమ్ము లనంగ...
ఆం. భా. ౩. ౮౩.

క. పెల్లుగ మఱియును పెండము, డిగ్గులు వో
నేని సతఁను చిదురుపనెమ్ములొ, మెల్లని
దైన్యరమాసతి, ఒల్లింపఁగఁ బట్టుపెద్దజల్లెడ
యనఁగన్. చంద్రా. ౫. ౪౫.

నెమ్ముకొను. అ. క్రి. (నెమ్ము¹ + కొను.) చెమ్మగిల్లు.

(వ్యవ.) అగ్గిపుల్లలు నెమ్ముకొన్నవి.

నెమ్మేను. వి. (నెఱి + మేను.) చక్కని శరీరము; శరీరము.

గీ. అతులమాణిక్యదీపము లాన్వహామిఁ, దనదు
నెమ్మేనిచాయ న త్తఱి శయించి, యున్నయు
డిగంపుఁ బూఁబోఁడ్ల...దశా. ౧. ౨౮౦.

క...ననుఁ, గనుఁగొని నెమ్మేను మిగుల గడగడ
వడఁకన్. కళా. ౩. ౧౪౫.

గీ. మేను నెమ్మేను మైమయి మే మెయి
యొడ, లన శరీరంబు దనరు... ఆం. భా.
౨. ౧౩౪. ఉ. రా. ౫. ౨౮౫.

నెమ్మొగము=నెమ్మోము. వి.

(నిండుమొగము; మొగము.)

చ. నగరిసమీపమైన వరసౌధునిసన్నిధి కోహ
టించినా, మొగము వివర్ణతం బొరయఁ ఱోఁగ
...లక్ష్మణకుమారకుఁ డాన్పుడుఁ దున్న చోటి
కిన్. నిర్వ. ౯. ౫౯.

సీ...అదర్శంబు నెమ్మొగం బగుట పొందియును
గలదె... ఆము. ౨. ౩౦.

(చక్కనిముఖము.)

...ంబు నాకమునిభూమితమఁ జేర

నఱయేని నల్లన, నెవ్వఁడునభిమన్యునెమ్మొగము షేయఁగుపాలును బోలనేర్చునే. భార. ద్రో. ౨. ౧౪౫.

నెమ్మోము. వి. ౧. (నెఱి + మోము.) నిండుమొగము; మొగము.

సీ. చెలువంపునెమ్మోము నెఱమిసొంపినుమడి
గా నల్ల నవ్వినఁ గాదె యింతి. భార. విరా. ౨. ౪౫.

౨. (నెఱి + మోము.) చక్కనిముఖము.

సీ. దౌహృదశ్రీ నిల్చుధవళాంబుజముపోల్కిఁ
దెలిగఁటినెమ్మోము దెల్లఁబయ్యె. ఉ. రా. ౨. ౧౩౬.

నెయి = నెయ్యి. వి. ఆజ్యము. (దీనికి ప్రథమైకవచనమునందే ప్రయోగములు గానవచ్చుచున్నవి.)

చ. మగలవనోనివాసముల మానిని దృష్టద
నాస్త్రపావకుఁ, దగులంగొనఁ రగిల్చి చిర
నవ్యమగంధపుఁగొండగాడ్పుచేఁ, బొగలెగ
యించి పల్కునెయి వోయుచు మందఁగ
మాయకట్టెచే, నెగసనఁ ద్రోచి యార్పఁ దగు
నించుకయించుక కూర్తిఁనుంపరఁ. కాశీ. ౪. ౩౪.

గీ. బూదిలో వేల్చునెయి వోలె పాల్లువోవు. శేష. ౫. ౨౫౧.

వ... నిత్యమానెండునెయి... దశ. ౪. ౭౮౮.

నెయ్యపుఱేఁడు. వి. (నెయ్యము + ఱేఁడు.) వలరాజు, మన్మథుఁడు.

ఉ. తొయ్యలి ముద్దురాలు కుచదుర్గము లాత్మ
యొకవంచనఁ, నెయ్యపుఱేఁ పాల్పడిచి
నీవియుఁ గోల్పడఁగాఁ దలంచెఁగా, కయ్యె
డ సేలతో యునిచె నాత్మకయ్యేతయుఁబు
ముల్లో, నయ్యెపరాగమై నృపకగార్ప
కింకఁ బెనంగ నేర్చునే...

నెయ్యమాడు. అ. క్రి. (నెయ్యము + ఆడు.) చెలిమిచేయు, స్నేహించు.

సీ... నూఁగారుసౌరు కంబర వైరినిడువాలువాలు
తో నెయ్యమాడ. వి. పు. ౨. ౨౦౯. (ఇది ఔపమ్యద్యోతకము.)

నెయ్యమి = నెయ్యము. వి. ౧. స్నేహము, మైత్రి.

సీ. నెయ్యము నేస్తము నెయ్యమి సంగడి...
గీ... పొందిక యనఁ, బరఁగుచుండును మిత్ర
భావంబు... ఆం. భా. ౨. ౧౭౬.

౨. ప్రేమ, అనురాగము.

సీ. నెయ్యము నెయ్యమి నెమ్మి నేస్తము నెన
రలమి మే ల్కూరిమి చెలిమి యరితి. గీ...
మక్కువ యనఁ, బ్రేమ దోఁచును... ఆం. భా. ౧. ౧౩౬.

౩. ప్రీతి, సంతోషము.

క. ఆయ్యా కల దోకయుపవన, మియ్యుపవన
సీమ నిప్పు డే నేర్చఁగలిఁ, నెయ్యమి నొక
పూఁజప్పర, మొయ్యన రచియించితిని సమ
జ్జ్వలభంగిఁ. చమ. ౧. ౯౦.

నెయ్యము = నెయ్యమి. వి. (సం. స్నేహః. క. నెయ్. త. నేయం.) ౧. స్నేహము, మైత్రి.

ఉ. నెయ్యము దప్ప నొండొకటి నీయెడఁ
దోఁచెనె నాదుపల్కులం, దెయ్యెడ సంజ
యా... భార. ఉద్యో. ౧. ౩౦౪.

క. కయ్యము గాని తెఱంగున, నెయ్యం బగున
ట్లుగాఁగ నెఱిఁ బలికితి... భార. ఉద్యో. ౪. ౩౫. ఆం. భా. ౨. ౧౭౬.

౨. ప్రేమ, అనురాగము; వలపు.

ఉ. నీవు సుభద్రకంటెఁ గడునెయ్యము గార
వముం దలిర్ప సంభావనసేయు దిట్టనుఁ
బంకజనాభ... సభకు నీడ్చెఁ గులాంగన ని
ట్లోవరుకే భార. ఉద్యో. ౩. ౧౧౦.

ఉ. నెయ్యము లేనిసంగతియు నిక్కము లేని
...విలాసముల్..., కయ్యము లేనిశూర

తియ్యఁ గైకొని యూరక మెచ్చ వచ్చునే.
ఉ. హరి. ౫. ౩౨. నైష. ౨. ౮౮.

ఆ...వనాంతరమున కేతస్స్యంద, మరయ్య నర
నిపతికి నెయ్య మొనర. భార. ఆది. ౩. ౨౮.

చ...నెయ్యము హృదయేశు దూఱ వల దంచు
నిరోధ మొనర్చెనో యనఁగ. నరస. ౩. ౪౨.

౩. ప్రీతి, సంతోషము.

వ...కలన నెక్కటికయ్యంపు నెయ్యంబునం బె
నంగువారును...విక్ర. ౪. ౯౮.

గీ. అట్టిగోలోకమునయందు నధివసింతు, రభవు
చేఁ బ్రొద్దుప్రొద్దు నెయ్యంబుఁ గనుచు. కాశీ.
౨. ౨౯.

౪. తమి, ఆసక్తి.

సీ. అమ్మహోత్సవము నెయ్యమ్మున జూడంగఁ
దివిరి...భార. ఆది. ౬. ౧౯౨. (ఇంపు అని
శ.ర.)

౫. ఒప్పిదము, మనోహరత.

సీ. నాఁటినాఁటికిఁ బ్రోదినవకంపుఁదీవలనుబో
దనెయ్యంబు నూలుకొలిపి. భాగ. ౯. ౨౬౬.

౬. బాంధవ్యము, చుట్టఱికము.

గీ. అగవుతగవు లటంచు నెయ్యంబు లనుచు,
సంపకము లంచు మఱి యెన్నియైనఁ గలవు,
కాంక్షలు...శుక. ౩. ౬౫.

విశే. ప్రియము, ఇష్టము; అనుకూలము.

సీ. నీకుఁ బ్రెగ్గడయును నెయ్యంపుఁజెలియు నై
కయ్యంబునకు నెప్డు కాలుద్రవ్వ. భార.
ఉద్యో. ౪. ౨౩౪.

సీ. పేమణిహనుమంత బిరుదాంకు లగురాచవా
రికి నెయ్యంపురసుతుండు. నైష. ౧. ౩౨.

క. ఈనయమునఁ గడునెయ్యము, గా నడువఁగఁ
విశ్వసించె ఖచరాధీశుఁ, దానవనాథుఁడు
...దశా. ౨. ౧౩౦.

నెయ్యపుఁగలను=సురతము.

మ. తళుకుంజప్పరకోళ్ళమంచమున [illegible]
పూసెజ్జపైఁ, బలుకుంజిల్కలకొల్కులాడిలు
కబాబాసాహిబూనెయ్యపు, గలనఁ బో
క్ష్యము గాంచి మై బడలఁగా గాటంపు
నిట్టూర్పు, లొల్యాలయుఁ నిద్రిగుఁ జైనపద్మ
భవు నాలోకించి గోలాగడలన్. దశా. ౧.
౨౬౮.

నెయ్యపుఁగినుక=ప్రణయకోపము.

చ. నను భగవదీయదాసుని మనంబున నెయ్యపుఁ
గినుకఁ బూని తోఁచినయది పాసి మన్న
నయ...పారి. ౧. ౧౨౩.

నెయ్యపుటలుక=ప్రణయకలహము.

క. పొలయలుక యనఁగ నెయ్యపుటలుక యనఁగ
బ్రణయకలహ మలరారు...ఆం. శ. ౬౨.

జః నెయ్యపుకోఁడు, నెయ్యమాడు, నెయ్యరి,
నెయ్యుఁడు, నెయ్యురాలు.

నెయ్యరి. విశే. (నెయ్యము+అరి.) స్నేహితు
రాలు; స్నేహితుఁడు.

సీ. నేర్పులేక చెడంగ నెండవేగురు నుండి యన
నోడువారు నెయ్యరులు గారు. రామా. ౮.
౮౪. (చి. ని. శ. ర. పా.)

నెయ్యి=నెయి, నేయి. (దీనికి ప్రథమైకవచనమం
దే ప్రయోగములు గానవచ్చుచున్నవి.) ౧. ఆ
జ్యము.

క. నేయి నెయి నెయ్యి నే యనఁ, బాయక శబ్ద
ముల నిలుచుఁ బర్వతనిలయా. సుగ్వ. శా.
౧౧౪.

సీ. ప్రక్షాళితం బైనపసిఁడిచట్టువమున నన్నంబు
నునిచి నెయ్యభిఘరించి. కాశీ. ౬. ౧౪౧.

గీ. అనిన నెయ్యి వోసినయగ్గియట్ల మండి. విక్ర.
౩. ౬౪.

౨. చమురు, క్రొవ్వు.

క. చెడుగత్తిల గ్రుచ్చినసం, జూడు మంటలఁ దగి
లి నెయ్యి బొటబొట నడియుఁ. మను చ.

పా: పాయసముపై నెయ్యలికినట్లు. (తలవని తలంపుగ శుభ మొనగూడుట.)

ద్వి. నెరయఁ బాయసముపై నెయ్యొల్కినట్లి, యొగవు నా కయ్యె నాయొడయ సోమేశ. పండితా. పురా. ౧౩౧ పా.

నెయ్యుఁడు. విణ. (బ. నెయ్యురు, నెయ్యురులు.) ౧. మిత్త్రుఁడు, స్నేహితుఁడు.

ఉ. వానికి నెయ్యుఁ డై యమరవంద్యపదాంబుజుఁ డంబికావృషా,త్పనపయోధరాగ్రపరిపీడితవక్షుఁడు...భార. సభా. ౧. ౪౪.

క. భవదీయస్నేహమునా, కవిరళతేజోనిధాయియగు నెయ్యుఁడ వై,తవరవలేక మనీషి,ప్రవరా వర్తింపు మన హిరణ్యకుఁ డనియెన్. వేం. పంచ. ౨. ౮౧.

క. పురపురఁ బొక్కుచు బకపతి, కరంకమునుం దేరఁ బనిచి గారవమున నెయ్యురఁ దాను నగ్ని యిచ్చి య,సురపతి యున్నంత వచ్చె సురపతి నెమ్మిన్. భార. శాం. ౩. ౫౧౨.

ద్వి...చెలియును నెయ్యుర లైనయట్టి,కన్నియల్ గొలువ...ద్వి. పరమ. ౭. ౮౧౧. నిర్వ. ౩. ౧౧.

౨. ప్రేమాస్పదుఁడు, ఇష్టుఁడు.

చ. అనుమతి నెయ్యుఁడున్ హితుఁడు నైనవయస్యుఁడు సేయుకృత్యము, ల్వానరఁగఁ జేసి తీవు...భా. రా. కిష్కిం. ౪౮.

ఆ. నెయ్యుఁ డట్టిపనికి నియతుఁడ తగుఁ గాక, గృహితకంటె వేఱె కీడు గలదె, గురుహితంబు నూఁది యురిఁ బడ నే నోప, ననుచు బ్రహ్మచర్య మయుతుఁ డొంది. పాండు. ౫. ౧౭౫.

క. హనుమంతుఁ డనెడిపేరం, దనరారెడువాఁడఁ దొలదాయయనుఁగుబిడ్డనికిం గడు నెయ్యుఁడ నీ, వెనిమిటికిం గూర్చునట్టి బిరుదుముగం డన్. అచ్చ. రా. సుం.

నెయ్యురాలు. విణ. ౧. స్నేహితురాలు, నేస్తకత్తె. (శ. ర.) ౨. ప్రియురాలు, ఇష్టురాలు.

గీ. చొచ్చి తన నెయ్యురాలికిఁ జూపి దాని,తల్లి పాత్రరలాడ సామ్మెల్ల నొసఁగె. ప్రబంధ. ౯౨౮.

నెర=నెఱ, నెఱా, నేఱా. విణ. (√ నెరయు.)

౧. పూర్ణము, గొప్పది.

మ. నెఱవిల్కాఁడవు నీవె రామ...రామా. ౪. ౬. (శ. ౯.)

౨. నేర్పరి, ఉపాయశాలి.

గీ. మత్తకరివండ నెర యైనమావటీఁడు, బుద్ధియెఱుఁగనికొమరునిపొంత దాది, యతులగర్వాంధుఁ డగురాజునండ నాప్తమంత్రి యొకవేళ నైన నేమఱఁ దరంబె. శుక. ౧. ౨౮౪.

క్రి. విణ. (ద్రు.) మిక్కిలి, అధికముగా; పూర్ణముగా.

మ. పురియభ్రంకషసౌధపంక్తిఁ గని వేల్పుందంతి శైలాళి యం,చు రహిం గొమ్ములఁ ద్రవ్వి యాడుటకు నచ్చోఁ జేరి యందు గ్రవై,ఖరిఁ గన్పట్టెడుకృత్రిమేభరిపుసంఘంబుల్ నిరీక్షింప వే, నెరఁ బాఱన్ వెలవెల్లనై యనిమిషుల్ నిర్విణ్ణులై చూడఁగన్. ఘటికా. ౨. ౨౦౦.

క. ఖగశునకభోగ్యమును నిహ,పరదూరము నైన తను వుపాదేయముగా, నెర నమ్మి వస్త్రమాల్యా,భరణంబు లలంకరించు పామరజనులున్. భాగ. ౩. ౮౫౭. (చి. ని. పా. 'తనువుఁ బాథేయముగా నెఱి నమ్మి' అని ముద్రి. పా.)

నెరడు. విణ. విషమము, ఎచ్చుతగ్గులు కలది.

సీ. వాక్త్రికం బొప్పును ముత్తియ మన...గీ. అదియ నెర డైన గొగ్గి యంచనఁగ వెలయు. [illegible] ౨. ౨౪౫.

నెరపు=నెఱపు. స. క్రి. (√నెరయు.) ౧. నిం
చు; అతిశయింపఁజేయు. (శ. ర.) ౨. వెల
యించు, ప్రకటించు; చూపు.

గీ. బ్రాహ్మణులయందు గురులందు బంధులందు,
భక్తివిశ్వాససౌహార్దపరత నెరపు. నైష. ౭. ౯.

సీ. బంధురమురజాంఘ్రి ధింధిమిధ్వానంబు బహుళ
గర్జావిజృంభణము నెరప. దశా. ౧. ౩౬౫.

గీ...పౌరు, నెఱపు నెఱవేల్పు నాపది నిలుచుఁ
గాత. అచ్చ. రా. బా. ౭.

౩. ప్రసరింపఁజేయు, వ్యాపింపఁజేయు.

సీ. సురభిళశ్వసనంబు నెరపె సీధుకవల్లి గ్రు
చ్చెఁ దావులు సోఁకఁ గ్రొంపరిమళ. వసు.
౧. ౧౫౮.

౪. చిమ్ము, వెదఁజల్లు.

చ. పరిగొని వచ్చి వేదికలపై రుధిరంబులు సల్లి
మాంసముల్, నెరపుచు యజ్ఞవిఘ్నము మవలీల
నొనర్తురు...భా. రా. బా. ౧౭౩.

సీ. తనుఁ గల్పలతికాగాఁ దలఁచి ప్రాతదు శాఖఁ
గరము రత్నఫలాళి నెఁపి నిలిపె. వసు.
౬. ౧౬.

౫. పఱచు, విరివిచేయు.

చ...విక్రమార్గమై, నెరపినమౌక్తికంబు లన...
భల్లాణ. ౫ ఆ. (శ. ర.)

సీ. ఒడికంబుగా వ్రేసి యొక్కింత నేలపై నిరు
సువట్టునుబోసి యొఁడ నెఁపి. దశకు. ౧౦.
౧౦౫.

౬. నెఱవేర్చు, జరపు.

వ...అట్టివసంతసమయమునం బురందరాదేశం
బు నెరపం బూని చనుదెంచినవనజలోచ
నలు...నృసిం. ౨. ౭౬.

౭. కావించు, చేయు.

గీ. తరళశైవదూర్వ్యవఁభికల్ తెరలు నెరప. వసు.
౨. ౨౩.

గీ. నెరప నొప్పదు జూదంబు నృపకుమార.
పి. శకుం. ౪. ౧౬౪.

భావము.)

విణ. గంభీరము, వ్యాప్తము.

గీ. నెరపఘనామోదంబు [illegible] ...పా రి
పు. ౧. ౬౩.

మ. నెరి పుష్ప [illegible] ముగుస స్ని
[illegible] దనువల్లి
[illegible]. రు.
పా రి. ౫. ౧౦౧.

సీ. నెరపు గా [illegible] నెఁ దినయట్టి
యరి [illegible]. విపుల.
౫. ౩౭.

నెరయించు. స. క్రి. (√నెరయు.) వ్యాపింపఁ
జేయు, ప్రసరింపఁజేయు.

మ...ఘూర్ణితాలముల్ నేల వ్రస్సి [illegible] నెర
యించి పేర్చిరి గణవ్యాస [illegible].
భా. రా. యు. ౧౪౬౯.

సీ నెరయించు నెక్కుడు [illegible]
సకలప్రపంచంబు సంతతముగ. శివ. ౫. ౯౦.

నెరయిక. వి. (√నెరయు.) నెరయుట. (శ.ర.)

నెరయు=నెఱయు. అ. క్రి. (క. నెరవు.) (దీని
తుమున్నంతరూపము "పూర్ణముగా, అధికము
గా" అను నర్థమును వ్యతిరేకక్రియలతోఁ గూడి
కొన్నచో "ఎంతమాత్రము, బొత్తిగ" అను
నర్థము నిచ్చును.) ౧. నిండు, వ్యాప్తమగు; అతి
శయించు.

క. తరళనయనాబ్జదళములు, తొరఁగుచుఁ బ్రేమ
మ్న చల్లి నృపసుతుఁ బూజించిరి...భార.
ఆది. ౩. ౧౫౭.

మ. కరిదంతంబులు మోఁపులందు మెఱుగుల్
ఘుర్ఘ్రాంబువుల్ మోములన్, నెరయన్ గో
పకు లంతనంత మలయన్...భాగ. ౧౦
పూ. ౧౩౨౧.

[illegible] భేదాదుల నొప్పు, నిత్యకృత్యం

బుల నెరసినవాఁడా. రం. రా. బాల. ౩
పా. ౨౭ షం.

సీ. భూనాయకుండును...కైసేయంగ భూష
ణంబులతలంపునను బారి,యవి మున్నె దాఁ
బెట్టినట్టిచో టరయించి ...గీ. నెగయు తే
కున్కి విని యేకార నేఁడు వింత,చందములు
పుట్టె...పరశు. ౩. ౫౮.

ఆ. ధనము నెరయ లేదు తల మున్నె గొఱిగిం
చు,కొన్నవాఁడు గాన నున్నతలఁపు,లుడిగి
సీమ వెడల నడచునేని శాస్త్రోక్త,శిక్ష యితని
కట్ల సేయుఁ డనుచు. వైజ. ౪. ౧౧౩.

౨. వ్యాపించు,ప్రసరించు.

మాలిని...ఇంద్రు,ండరిగె దివిజ దివ్యానంతర
త్నాంశుజాల,స్ఫురితసురవిమానంబుల్ నభో
భాగ మెల్లన్, నెగసి వెలుఁగుచుండన్
నిర్జరశ్రేణితోడన్. భార. ఆది. ౮.౧౯౮.

సీ. ఇందుబింబముమీఁదికెందు చందంబునఁ గురు
లు నెమ్మొగమున నెరసి యుండ. భార.
విరా. ౨. ౧౩౪.

మ. ధరణీమండలి నెందునుం బరగి పాతాళం
బునం బర్వె నిర్జరనాథప్రముఖామరాఖిల
నివాసశ్రేణులం దోలి మై,నెరసెన్ బంకజ
సంభవాలయమున్ నిండారె నవ్వేళ శ్రీ,
కరదైతేయతనూభవోద్భవకథాకల్యాణము
ద్ఘోష. మై. నృసిం. ౩. ౧౪౧.

౩. చెదరు; చెదరిపడు; పడు.

ద్వి. అదటుఁ గనుఁగొనునప్పు డయ్యింతి,నెరసి
నకురులును నెఱి భూళిఁ దూలి, విరిసినసీమం
తవీథియు...ద్వి. హరిశ్చ. ఉ. ౨౦౭౫.

గీ. భూమిసుతశిరంబున నున్నపువ్వుమాల,నేలఁ
బడి యున్నయది దీనిఁ బోలఁ జూచు, మ
నుజ విరులిచె నెరసిన వవనివృత్తి,యుండ
నొప్పు నీఘన మగుకొండమీఁద. భా. రా.
అర. ౨. ౩౧౨.

చ...కేలుదోయి నొం,డొరువుఁ సమ్మదంబు
లిగుర్కొత్తఁగ మాటికిఁ జల్లుసేసఁబ్రా,ల్నెరసె
ననంగ వ్రాలెఁ గుహాళివిగళన్నవకోరకావ
ళుల్. పారి. ౩. ౫౩. ద్వి. హరిశ్చ. ఉ.
౨౪౧౯.

౪. నెఱవేఱు, సిద్ధించు. (శ. ర, బ్రా.)

౫. విడివడు,తప్పించుకొను.

రగడ. నెరసి పోఁ జూచెదవు నిలు నిలువుమా
కనము,గురియు తేనెలజిబుకొన్న దంతట వ
నము. మనుచ. ౩. ౮౪.

జః నెర,నెరపు, నెరయించు, నెరయిక, నెరవ
చ్చు, నెరవరి, నెరపు^{1}.

నెరవంజి=నెరవెంద. వి. తీక్ష్ణగంధము, మునగ†.
(శ. ర, బ్రా. నెలవంజి. అని చి. ని.)

నెరవచ్చు. అ. క్రి. (నెర+వచ్చు.) అధికమ
గు, ఎక్కువయగు.

సీ. కాంతిసంపద నిశాకరుతోడ నొరసిన మె
చ్చు మీఱఁగ నెరవచ్చువాఁడు. ఆ...మం
త్రిభాస్కరుఁడు. దశకు. ౧. ౭౫.

నెరవరి. విణ. (నెరపు+అరి^{3}.) నేర్పరి,కుశలుఁడు.

చ...అట్టిదున్నయపుటూరడి కొంతయు నియ్య
కొల్పుటల్, నెరవరి గాఁడు రా జనుచు
నిష్ఠురవాక్యము లుగ్గడించుచున్. రంగా.
౨. ౧౦౯.

నెరవిడి. వి. (క. నెఱవణిగె.) అతిశయము, అధి
క్యము.

సీ. రథ్యాప్రతీకోత్థరవముచే గిరికోటి పిడుగుల
నెరవిడిఁ బిఱుఁదుకొనఁగ,ఉ. పారి. ౩. ౨౪.
(శ.ర.పా,చి.ని.పా. నెఱవిడి. ముద్రి.పా.)

క్రి. విణ. నిండుగా,పూర్ణముగా.

క. మెఱుఁగు లగువాఁడిచూడ్కులు, నెఱఁదు
లుగాఁడఁగొన నగజ నెరవిడిఁ జూడన్,వె
[illegible]తనఁ గా కొటు,బెఱనాఁ దమ్ముదు

http://telugutheesis.com

శరంబు భేదించు వారున్. ఈ.సం.౫.౫౧౯.

నెరవు.¹= నెఱవు. వి. (√ నెరయు.) ౧. పూర్తి, సమృద్ధి. (శ. ర.) ౨. వ్యాపనము. (శ.గ.) ౩. మార్గము.

ద్వి. ఆనెరవున మీఱి హంసము లరుగు, నా
పైని గారుడం బైనమార్గంబు. రం. రా. కిష్కిం. (శ.ర.)

౪. (=నెలవు.) స్థానము, పట్టు; చుట్టుపట్టు.

క...పగ లెఱుంగకయే, మృగములఁ బరిపాలించుచు, నెగడెడు సింగములగముల నెర వగు దానిన్. ఘటికా. ౨.౨౨౪.

వ...ఇట్లు వెల్లయినప్రోఁతను దరంగితంబు లైననెరవులవెంపునఁ బురంబు చంద్రోదయఘూర్ణమానం బైనమహార్ణవంబు ననుకరించె ...భార. శాం. ౧. ౩౬౦.

సీ. నిట్టలు ద్రోచుచు నెరవులకలమేర లెల్లను బిగి యెక్కి యేర్పడంగ. ఆ...చన్నులు... నివ్వటిల్లు, చూనికిఁ దెలుపుచుండ నుత్తర సను డెంచె...భార.విరా.౧.౨౪౫.

౫. పరివారము, అనుచరవర్గము.

సీ. అగపతి విల్లు పన్నగపతి గొనయంబు హరి గోల గతి గరు డనల మమ్ము, పవనుండు వేగంబు దివిజగణంబులు నెరవు లై యాశుండు పురము లేయఁ. గీ. దలఁచినంతన...ఈ. సం. ౨. ౧౬౦. (వ్రాఁతప్రతి పా.)

చ...దివా, కరసుతు తెంపు రాఘవులగర్వము నొక్కకవానిఁ గొల్చు పె, న్నెరవులసంఖ్య లం గలయ నేర్పన నేర్పడఁ జూచి రం డొగిన్. భా. రా. యు. ౩౦౫.

క. తరు వొకటి పెఱికి లాంగల, ధరుఁ డుద్ధతిఁ బూంచి హయరథద్విపసుభటో, త్కరముల మ్రగ్గింపఁగ న, న్నెరవులు విచ్చుటయు మేదినీధరుఁ డలరెన్. హరి. ఉ. ౩. ౯౩. భార. విరా. ౩. ౨౬.

విణ. ౧. పూర్ణము, సమృద్ధము; అధికము.

చ. భిదురధరుండుఁ జక్రియును బెట్టుగ దీర్ఘవిచార మింత సేఁ, యుదుగు గడు దైత్యుఁ డెంతబలియుండొ" కదా యని కొంచవాఱికి, ట్లుదుటున వానిఁ గ్రుంగ ననునొక్కనిఁ బంపిన నంటి చాలదే, యిది నెర వైనబంటు తన మిట్టిది నీక తగుం గుమారకా. ప్రభా. ౨. ౫౯.

గీ. తీర్థములు పోవువారికి దివసదివసమును విశేషించి కాశికి నరుగునట్టి, పుణ్యులకుఁ జేయు సత్కారములు నెరవుగఁ, బింగళాక్షుండు శబరరాట్పుంగవుండు. కాశీ. ౪. ౬౧.

క. తలఁపులు సమకూరిం గద, వలి లేమియు లేక యింక వేంచేయఁ దగున్, జెలితెలవాడె నటించును, నెలకుక లెఱుఁగింప లేచి నెర వగువేడ్కన్. యయా. ౫. ౧౪౯.

౨. (క. నెరవు.) బాసట, సాహాయ్యము.

చ. ధరణిపుఁ డెందు నేఁ దగదు తాఁ జన నూఱట కొక్కనిం దగుం, దొర నొనరించి పంప నరి దుర్గముఁ జేఁ జెడఁ దాఁకఁ దగ్గ భూ, కరితురగర్థ లేక యొంటిగాఁ డేటు నేయు ద్విజాన్యుఁ డల్కకా, నెర వతఁ డుండఁడు నేవలయు నిండినదుర్గబలర్ద్ధి యీఁ దగున్. ఆము. ౪. ౨౫౫. (శ. ర. పా.)

౩. వ్యాప్తము, వ్యాపించినది.

(యశోవర్ణనము.) మహాస్రగ్ధర. మురజిన్నాభీప్రణాళీముఖమున ధవళాంభోజ మజాపేరుగాఁ దా, నెర వై తదూర్ధ్వాగ్ర మంతర్నిబిడ మయి...హైమ. ౫. ౧౬౧.

౪. విశాలము. (శ.ర.బ్రా.) ౫. యుక్తము. (శ. ర. బ్రా.) ౬. శక్యము, సాధ్యము.

వ...ఎదిరిమతం బెఱుంగక యుట్టి కార్యంబు నిశ్చయింప నెర వగునే... భార. ఉద్యో. [illegible]

http://telugutthesis.com

నెరవు². అ. క్రి. (క. నెఱవు.) గుమిగూడు.

ద్వి. అంత విద్వజ్జను లంతంత నెరవి, చింతమైఁ జేతులు నెక్కిళ్ల నూఁచి. పండితా. మహిమ. ౨౪౪ పా.

ద్వి. పొరిఁబొరి నీక్రియఁ బురుషులు దారు, నెరవి పుణ్యాంగనానికర మేతేర. పండితా. పర్వ. ౩౪౩ పా.

నెరవు³. వి. ఒకానొకచెట్టు.

ద్వి. కొగవులు నెరవులు గురువిందపొదలు, నరుదుగాఁ బొదలినయంబాళములును. రం. రా. ఉ. ౧౧౯ పా. ౧౫ పం.

నెరవెంద=నెరవంజి. వి. తీక్ష్ణగంధము, మునగ. (శ. ర.)

నెరసు. వి. ౧. సికతావిశేషము, ఒకవిధమైన యిసుక.

సీ... సికతాఖ్య యిసుమ నిసుక నా నెసఁగుచుండుఁ. గీ. దద్విశేషంబు నెరసు నాఁ దనరు...ఆం. భా. ౧. ౧౫౫.

౨. నలుసు, రేణువు.

ద్వి. కరతలాంగుళములఁ గనుఱెప్పలెత్తి, నెరసున్న దని పొలి నిక్షించి యూఁదు. బస. పు. ౩. ౭౨౩ పం.

గీ. అనిమిషులగుండెలో గాల మఖిలలోక, నేత్రమున నాఁటి వేధించు నెరసు గాలి, కాలిముల్లు శుభ్రత్వాలిపాలిపిశాగు, రావణుఁడు డిందె భువనముల్ రక్తిఁ జెందె. ఉ. రా. ౧. ౧౪౯.

రగడ. నింతు నింతులకంటెఁ బుష్పాడి, నెరసు నెరసులు పల్కె నింతయు. వసు. ౩. ౧౪౬.

సీ. అతివచూపులకును బ్రతి యనవచ్చునే మరునిబాణములకు నెరసు దలంచు. తపతీ. ౧. ౧౬. ('దోషము.' అని ధ్వన్యర్థము.)

౩. గవుండ్లవాఁడు కత్తులునూఱెడుపాడి. (శ. ర.)

౪. చిన్నతప్పు; లోపము; [illegible]

గీ. నెరసు పొడగానలేఁ డయ్యె నెమకి నెమకి, సాంబుఁడైఁ బాంచజన్యరథాంగపాణి. కాశీ. ౬. ౭.

ద్వి. నెరసులుఁ దప్పులు నెమకుచు నొక్క, వెరవు చిత్తంబున వెదకి...ద్వి. హరిశ్చ. ఉ. ౧౫౯౩.

ఆ. కరభములకుఁ బుష్పితరసాలవాటికఁ, దిరుగఁ గంటకంబు దొరకనట్లు, కుకవికీటములకు సుకవికావ్యములోన, నెమక వీసమంత నెరసు లేదు. ప్రబోధ. ౧. ౩౦.

మ...అద్దేవుని నాశ్రయింప నలని న్వీక్షించి యాచూడ్కి యే, నెరసుం బొందక యుండ వచ్చి మముఁ బ్రా నెమ్మిక మహాభాగ్యసుం, దరుఁ డప్రారుఁడు చూచుఁగాత...హరి. పూ. ౮. ౯౫.

౫. కళంకము, మఱక.

సీ. నిండారు చందురు నెరసు తక్కువపడఁ దిలకించు ముద్దుమోముల బెడంగు. హరి. ఉ. ౨, ౪౭.

౬. అసత్యవచనము, కల్లమాట.

రగడ...నింతు నింతులకంటెఁ బుష్పాడి, నెరసు నెరసులు పల్కె నింతయు. వసు. ౩. ౧౪౮.

విణ. నలుసు, చిన్నది.

సీ. నెరసుఁజూపులతోడ నెయ్యంబు కూర్మికి నెర వైపరీత్యంబు నిగుడుచుండ. విక్ర. ౪. ౨౦౩. (క్రేఁగంటిచూపులు అని భావము.)

నెరసుదెగడు=తప్పులెన్ను, నిందించు.

సీ. కనుఱెప్ప వెట్టనితన చెయికన్నులు నెతివిరిదమ్ముల నెరసు దెగడ. భా. రా. అర. ౧. ౪౩. (ఇట ఔపమ్యద్యోతకము.)

నెరసువెట్టు=దోషినిఁజేయు.

సీ. నెరసువెట్టితి పరాశరులంతవాని నట్టెటుఁ బామరకన్యగాఁడు మరపి. పి. శకుం. ౩. [illegible]

నెరి=నెఱి. వి. వక్రత, కౌటిల్యము.

సీ. నెరిఁ జుట్టుసిగ నాఁటిపారగుడ్డ పనివడిఁ దీర్చుకో వెలకుంటుతిరుమణులును. రా. వి. ౨. ౫౪.

సీ. మొలకచీకటి జలజల రాల్పఁగా రాదె నెరులు మించినవీరిశిరులయందు. పాండు.౧. ౧౧౪. (శ. ర. పా. 'నెఱులు' ముద్రి.)

విణ. వంకరయైనది, కుటిలమైనది.

సీ. నెరికురు ల్చెదరి క్రొవ్విరిసరుల్ వసివాడ నొప్పూదప్పినగొప్పకొప్పుఁ జూచి. శుక. ౧. ౨౨౭.

నెరుకు. విణ. (త. నెరుక్కు.) ముదుకరమైన,దట్టమైన.

ద్వి. పిరిగొన్నపూసలపేరు లాక్కొంత, నెరుకుఁ గాసియలపై నిగనిగ మనఁగ. అ. మ. క. ౧. ౫౦ పా. ౧౮ పం.

నెరుము. స. క్రి. రాచు; గ్రుచ్చు, పొడుచు.

ద్వి. నెరిమి డాకాలఁ బెండేరంబుఁ బెట్టి. ద్వి. సారంగ. ౨. భా. (శ.ర.)

చ. గురుకుచవానితో మ్మఁ జనుగుబ్బమెన నెన్నురమంగ వాఁడు న య్యరవిరిబోఁడిమోవిచిగు రానఁగ నెంచిసుమంత కొఁకిసన్. శశాం. ౩. ౯౦.

నెఱ= నెర, నెఱా, నేఱా. విణ. (త. నిఱై.)

౧. నిండు, పూర్ణము.

సీ. నెఱచందురుని సిగ్గువఱుపంగఁ జాలునీనెమ్మోము తాలిమి వమ్ము సేసె. భార. అను. ౧. ౫౧.

చ...క్రవ్వడి నెఱిగిన్క కొట్టమగవారను నొత్తరి యుజ్జగంబులన్. భార.ఉద్యో.౧.౨౪౩.

సీ. ఫణివిమవహ్నిఁ జేద్పడియున్న శశిరేఖ నెఱ విడుపునఁ గాంతి వఱలినట్లు. కు. సం. ౪. ౯౯౪. దశా. ౨. ౨౪౧.

౨. పెద్దది, గొప్పది.

క. నెఱగొంపెలు గుప్పలుగా, [illegible] యీముం టిచిబ్బ [illegible], [illegible] నానాఁ టికిఁ బ్రస్తుతఁ [illegible] చెట్టిమా యగెను [illegible]. ౩. ౪౯.

సీ. కలహాంబు కుంభగా [illegible] గ్యాళి నిస్తార్ణ్యము [illegible]. ౩.౧౮.

చ... మత్కు[illegible] బోయి [illegible] నిల్చఁ బ్రఫుల్ల[illegible]. వసు. ౪. ౯౫.

౩. ఉత్కృష్టము, ప్రశస్తము.

ద్వి. నెఱరంగునీలాల [illegible], గిలికొన గాజు నిగిడ్చి [illegible]. ద్వి. [illegible]. పూ. ౨౧౩౭.

ఉ. ప్రాఁ[illegible] లంబునఁ బుట్టి... [illegible]. ౩. ౩. [illegible]. ౫.౧౫.౨.

౪. వాఁడి, నిశితము.

వ...ధనంబు [illegible] నెఱకి పద్మము [illegible]... పారి. పూ. ౫. ౪౯.

క. ఒక్కొక నెఱనారసమున, [illegible] వారియుగము నేసి నిలుపుమన్. భా. రా. యు. ౧౧౨౫.

ఉ. కమ్మనివింటిసోదు [illegible] తెన్ను శీతమ్ముల [illegible]... వసు. ౫. ౧౦౧.

౫. సమర్థుఁడు, కుశలుఁడు.

కల

గీ. పరఁగు నమ్మేటి నెఱ రాచప్రోషితశిశన. ప్రభా. ౨. ౩౩.

సీ. గోడ దొల్చెడుతాఁగ గుణ్ణంపు నెఱజోదు గాటంపుటుక్కిటికములపాదు. అప్ప. రా. బాల. ౪. రామా. ౪. ౯౮.

నెఱఁకులాడు. అ. క్రి. (నెఱఁకులు+ఆడు.) అరుంతుదముగ గ్రుచ్చుకొను.

ఆ. ఎఱుఁగు నన్ను నఱక యేసినశరములు, నెఱఁ
కులాడి నాకు నిశితదివ్య, విశిఖతతులయట్లు
వేదన గావించు, టిది యపూర్వ మీతఁ డె
వ్వఁ డొకొ. భార. అర. ౧. ౩౧౪.

క. ఇనుఁ డస్తమించెఁ జీకటి, యును మొంగులును
నడ్డగించె నగ్గలి నాకుం, జన శక్తి లేదు దర్ప
కు, నసగ్రశాస్త్రములు నెఱఁకులాడెడుఁ దో
ర్తోఁక. మార్క. ౨. ౧౬౩.

గీ... విశల్యకరణిచలన, నెఱఁకులాడినయలుఁగులు
పెఱికి పోయి. భా. రా. యు. ౧౧౨౦.

నెఱఁకులేయు. స. క్రి. (నెఱఁకులు + ఏయు.)
మర్మభేదనము చేయు.

గీ. తరుణి నతనాభికుండలోదంచనాభి, రామ
రోమావళీజ్యావిరాజమాన, నీదుతను వుండ
విలు సేసి నెఱఁకులేయు, రతివరుఁడు హారగు
ళికల రాజహంసు. సైవ. ౨. ౯౭.

ఇట్లే: నెఱఁకులుమీటు.

చ. కఱతలు పెద్ద వీని కిటు కాటియఁ బెట్టెడు
మాన మేమిటన్, నెఱఁకులుమీటుచుండుఁ
దననీచపుమాటలు... నృసిం. ౪. ౧౩౫.

నెఱిక. వి. (త. నెరిపుళిం.) పెండ్రుక, కేశము.

సీ. మత్స్యాదరతఁ దయు మావుపెన్నెఱికఁ గుట్టిన
రాటిలిపిరిదండెయును మెఱయ. ఆము.
౬. ౬.

ద్వి. తుఱఁగలింపఁగ భక్తి నెఱిక లుప్పొంగ.
పండితా. పురా. ౯౦. పా.

సీ... పెండ్రుక నెత్తి నెఱిక నాఁగఁ దనరుఁ గే
శము... ఆం. భా. ౨. ౧౪౫.

గీ. నెఱులు కురులు పెండ్రుకలు నా నెఱికలు...
ఆం. సం. మాన. ౧౯.

నెఱకాఁడు. విణ. (నెఱవు + కాఁడు. త. నిఱైయ
న్.) ౧. పూర్ణుఁడు. (శ. ర. బ్రా.) ౨. ప్రియుఁ
డు, ఇష్టుఁడు.

వ... బెడంగుతరఁగలతో దొరయు నెఱకాని నె
నరుఁబలుకుల వెనుదవిలి యలరించుజక్కవ
పెంటులును... అచ్చ. భా. ౨. ౧౬. పా.
(సహచరం=ప్రియమ్ అని. సం. కిరాత. ౬.
౭ శ్లో. వ్యాఖ్య.)

నెఱతనకాఁడు. విణ. (నెఱతనము + కాఁడు.)
పూర్ణుఁడు, నెఱతనముకలవాఁడు.

(స్వారోచి.) చ. నెఱతనకాఁడునై మెఱపు నిర్మ
లకాంతి విలాసరేఖలన్. మనుచ. ౪. ౭.

నెఱతనము. వి. (నెఱ + తనము.) ౧. నైర్మల్యము,
పూర్ణత.

సీ... నెఱతన మన నాభోగసంజ్ఞయై యడ
రును... ఆం. భా. ౨. ౧౬౩.

౨. కుశలత, జాణతనము.

సీ. వినయవిధేయవివేకశీలతలచే ననుకూలతయు
నెఱతనము నేర్చి. వి. పు. ౪. ౨౨౦.

క. ఆవింటితోన యాతని, లావును నెఱతనము
తేజు లాగుకొని... అచ్చ. రా. బాల. ౨౦౭

సీ. తారుణ్యమునె చాలుఁ దలఁపులు గరఁగింప
నెఱతనం బేలొకో నేర్చి రిట్టు. కవిక. ౧.
౨౦.

౩. శక్తి, సామర్థ్యము.

సీ. వాతాపి జఠరాగ్ని వైచి పొక్కటిక్రిందు
నిమ్మరజీగించిన నెఱతనంబు. తారకబ్రహ్మ
రాజము. ౧. ఆ.

౪. ధర్మము, న్యాయము.

ఆ. పాలసుదిండికోలపుతలకట్టువై పెఱ, తెఱవఁ
గొనుట నీకు నెఱతనంబె. అచ్చ. రా. యు.
౩౦.

నెఱను. వి. బొ. (దీనినువర్ణమునకు ఏకవచనమున వికల్పముగాను బహువచనమునందు నిత్యముగాను బిందుపూర్వక మగు 'కు'వర్ణ మాదేశముగా వచ్చును. ఉదా: నెఱఁకుఁ, నెఱఁకులు పెం.)

http://telugutheis.com

౧. మర్మస్థానము, ఆయువుపట్టు.

గీ. తొడఁగు నెత్తుట నొడలెల్ల దోఁగ నట్లు, నెఱను నోఁగొన్నయట్టి కోలఁ బెఱికి వైచి. భా. రా. యు. ౧౦౪౮.

క... వైరివీరుల, నెఱఁకులు దూఱంగ నేయు నృపపుంగవు సం, షణ కోర్వక... భార. ఆది. ౪. ౨౦౨.

ఉ. నూతు నెఱంపు లంటి నృపసూనుశరీరము గాఁడె... దశకు. ౨. ౩౬.

చ. పఱపెదఁ దత్పిశాచముల భగ్నము సేసెద దేరు సారథిన్, నెఱఁకులు నొంచెదన్... భార. విరా. ౪. ౨౦౧.

౨. కీలు, అవయవసంధి.

సీ. సవ్యాపసవ్యముల్ శరము లేయుట మాని నెఱఁకులు విఱుగంగ నిలుగువారు. వరాహ. ౧౧. ౧౨౬.

౩. మర్మము, గుట్టు.

క. మఱచితిగాక లతాంగీ, కఱకంఠునితోడ నాడుకాత్యాయని నీ, నెఱ నెఱిఁగి నాఁడు చెప్పిన, తెఱఁగిదె సమకూరె... ఉ. హరి. ౫. ౯౮. (శ.ర, వీరేశ. పా.)

ఆ. తరుణి వలరసంబు దఱిమి పైఁ బడనున్న, నెఱ నెఱింగి కూడ నేర కేల, జేల నైతి ననుచు బాలేందుధరుఁ డాత్మ, చింత విడిచి విరహ చింతఁ దగిలె. కు. సం. ౬. ౯౧౯.

జః నెఱఁకులాడు, నెఱఁకులేయు.

నెఱపు=నెరపు. స. క్రి. (√నెఱయు. త. నిరైప్పు.) ౧. అతిశయింపఁజేయు, పెంపొందించు.

సీ. మంచిపున్నమచందమామవెన్నెలచందమొందుకప్పురగంధ మెఱపు నెఱప. ఉ. రా ౬. ౨౫౪.

సీ. నీరుపుట్టువయును నీరుపుట్టువయును బూరయుఁ దొడవు నై పొలుపు నెఱప. అచ్చ. రా. బాల. ౩.

౨. ప్రకటించు, వెలయించు; కనఁబఱచు, చూపు.

గీ. నీవు నేఁడు నా ప్రియము నెఱపి తీవు, తల్లి దండ్రు[illegible]... భార. ఉద్యో. ౩. ౨౩౬.

సీ. తనువు పైఁ [illegible] సరి లేనిగతి విలాసములు నెఱప. వరాహ. ౧౧. ౮.

సీ. పోయుఁ [illegible] తా నొక [illegible] విద్య నెఱపు నట్లు. కళా. ౨. ౯౬.

గీ. దేవదేవుఁడు పలుకు నట్టి నృపులు నెగడి, దఱిమి నీ శక్తి యెంత యెంతయును జేఁదు, నెఱపుమీ యని గర్వంబు నింగి ముట్ట. ఉ. హరి. ౬. ౯౫.

౩. వ్యాపింపఁజేయు, ప్రసరింపఁజేయు.

సీ. వదలు కొంగ్రొత్త[illegible]లాదులఁ బఱపి పేనుఁగు లుర్వి నెఱపి నెఱపి. హరి. ఉ. ౫. ౧౬.

సీ... శశిజవ్యాజ[illegible] పడిసూటీలగాలి గాడ్పులు పోఁక పలుకకున్నరతంతి [illegible] కులుక. శశాం. ౩. ౧౦౩.

౫. నెఱవేర్చు, నిర్వహించు.

సీ. నిత్యవ్రతంబుగా సత్వంబు పాలించు నిష్ఠ యాస్థితగా నెఱపె నితఁడు. భార. శాం. ౧. ౩౫౭.

గీ. తల్లి వ్రతము చెల్లింపఁగఁ దలఁపు పుట్టి, యేమి యడిగిన నిచ్చెద నేన టంటి, యిచ్చు నా కొండు వందు లే దిందుఁ గాని, వ్రతిన నెఱపు మవశ్యంబుఁ బాత్రు నొసఁగి. మార్క. ౩. ౧౫౩.

క... అత్తఱిఁ జిత్తం, బూనినకపటము నెఱపం, బూనిన దై యోగయోగి బూమెలు నెఱయన్. సారం. ౨. ౨౧౪.

౬. [illegible]ంచు.

క. కోరినవంటకములు నా, నేరిమిఁ దగ నెఱపి కొలుతు నిశ్చలభక్తిన్. భార. విరా. ౧. ౨౧౯.

చ. పలికినచందముల్ నెఱపి పైతృకమై చను రాజ్యభాగ మిమ్ములఁ బడయం దలంచి బలము౦ జలము న్నెఱపం గడంగువీ,రలు నోరు వేఁడఁ బోదురె...భార. ఉద్యో. ౧. ౨౬. కాశీ. ౨. ౧౧.

వి. వ్యాపనము. (శ. ర, బ్రా.) విణ. అధికము. (శ. ర.)

నెఱమీటుమొన. వి. (√నెఱ.) మల్లబంధవిశేషము, పండ్రెండు మొనలలో నొకటి.

వ...లోమొన...నెఱమీటుమొన సరితాళంపుమొన యాదిగాఁ గలపదిరెండుమొనల నారితేఱి...హంస. ౧. ౨౦౬.

వ...నెఱమీటుమొన సరితాళంపుమొన లాదిగాఁ గలపదిరెండుమొనలు...ప్రబంధ. ౭౯.

నెఱయించు=నెఱపు.

(వెలయించు.)

గీ. సిరుల నలరించె సిద్ధంపుజిగి ఘటించె,నోయ్య నెఱయించె నొకయింతయొఱపు నించె, ...చేదిమేదినీనాయకుండు. వసు. ౬. ౯౧.

నెఱయు=నెరయు. అ. క్రి. (దీనితుమున్నంత రూపము. 'పూర్ణముగా' అను నర్థమును శ్యతిరేకక్రియలతోఁగూడి కొన్నిపట్ల 'ఎంత మాత్రము, బొత్తిగా' అను నర్థము నిచ్చును.)

౧. నిండు, పూర్ణమగు; అతిశయించు.

సీ. సింధురారోహణశిక్షల దక్షుఁడై నీతిప్రయోగముల్ నెఱయ నేర్చు. భార. ఆది. ౫. ౧౫.

చ. ఎఱిఁగితి నీతెఱంగు విను మిందుముఖీ యొకనాఁడు ముగ్ధలం,దఱమును గూడియాడఁగ సుధాకరశేఖరుకాంత [illegible] నెఱసిన కోర్కి దీర్ప నొకనేర్పరి కీకల వచ్చు నంటకుం, దఱి యిది...ఉ. హరి. ౫. ౯౭.

వ... శాలీనుచిత్తంబు జానపదత్వముగ్ధత్వదోషంబునం జేసి మున్నత్యంతాపూర్వనవ్యభూషణాద్యాడంబరంబునం దలంకి తదలంకృతపత్నీరూపంబునకు నెఱయఁ గొలుపకుండుటయు...కళా. ౪. ౧౩౯.

ద్వి. నెఱసినకడిమిమై నిన్నుఁ బూజించి,మఱి పోవువాఁడనై మది నిశ్చయించి. రం. రా. ఆర. ౧౪౯ పా. ౯పం.

౨. వ్యాపించు, ప్రసరించు.

సీ. కౌరవాధీశ్వరుకన్యకారత్నంబుఁ గామించి సాంబుండు గజపురంబు, సొచ్చి మ్రుచ్చిమి సేయఁ జూచిన నెఱిఁగి యప్పారాజు కారాగృహంబునందు, నిగృహీతునిం జేయ నెఱసె నవ్వార్త వేగమ...ఉ. హరి. ౧. ౯.

గీ. నెఱసె నొకయెడఁ దామ్రపర్ణీజలార్ద్ర,చందనాచలపవమానకందళములు. పారి. ౩. ౪౬. ద్వి. పగు. ౩. ౧౯౩.

౩. చెదరు; చెదరిపడు.

సీ. శ్రవణావతంసవాసనఁ గ్రోలునెలదేఁటిగఱులతెమ్మెరల ముంగురులు నెఱయ. దశా. ౨. ౨౯౬.

గీ. కేసరంబులరజము పుష్పాసవంబు, నెఱసెనిదె చూడు కన్నుల నీరు గ్రమ్మె. హర. ౧. ౨౭.

౪. నెఱవేఱు, సిద్ధించు; చక్కఁగా జరుగు.

గీ. కలుగు నొకో నాకు నొకనాఁడు కన్నులార, శివునిఁ జూచుపుణ్యం బనుచింత నెఱయ, మొదలివేలుపుఁ బొడఁగంటి మ్రొక్కఁ గంటి. ఉ. హరి. ౨. ౧౮౩.

క. నీ వదితిసుతుఁడ వగుటయు, దేవత లందఱును దేవదేవ ధ్రువముగా, దేవాహ్వయం [illegible]రు, నీవాత్సల్యంబు గోర్కి నెఱ

యుఁగఁ బడెదే. హరి. ఉ. ౧౦. ౨౦౮.

క. రథ మవితథ మైనను సా,రథిపని నెఱసిన మహాస్త్రరాజి విధికృతిఁ, బృథ గాతు స్నను గర్జునిఁ, బ్రధనంబున గెల్వ దేవపతికిఁ దరమే. భార. కర్ణ. ౧. ౪౩.

౫. తెలయు, ప్రకటితమగు; ప్రకాశించు.

సీ...పదఘట్టనంబులఁ జదిసి బోలు. ఆ. నుఱుము గాఁగ నిట్లు నెఱయంగ సత్వంబు, మెఱసి రాతి కల్ల నుఱుక పవన,తనయుఁ డరిగె... భార. ఆది. ౭. ౧౭౦.

గీ. అనిన విని వార లందఱు నగ్గలికలు, నెఱయుమాటలఁ దనతన తెఱఁగు మెఱయ, బహువిధంబుల నతనికి బాస యిచ్చి, యేచి నిజసైన్యములలోని కేఁగి రధిప. భార. భీష్మ. ౧. ౧౦౦. భోజరా. ౭. ౩౧౯.

మ. కఱయుఁడు మాఁగుడు లేక పుట్టినశుభాంగం బద్భుతాపాది యై, నెఱయం గన్నులు విచ్చి చూచుతనయుఁ డీక్షించి మోదంబు నఁడు. హరి. పూ. ౫. ౧౧౯.

జః నె,నెఁదోలు, నెఱచ్చూలి, నెఱచ్చెలి, నెఱచ్చెలికత్తె, నెఱచ్చెలికాఁడు, నెఱచ్చెలువ, నెఱచ్చెలువము, మొ.

నెఱవణి(డి). వి. (√నెఱ-క. నెఱవణిగె.) ౧. పరిపూర్ణత.

ద్వి. మఱి యట్లు కాక యచ్చిఱుతొండఁ డరయ, నెఱవణి కలభక్తినిరతుఁ డేనియును. బస. పు. ౪. ౧౨౪ పా.

౨. యుక్తి, చమత్కారము.

(వ్యవ.) వాఁడు నెఱవడిగా వ్రాసినాఁడు. (గ్రా.)

నెఱవాది. విణ. (నెఱ + వాది-శ. నికైవాది. 'నెఱవు + ఆది' అని శ. ర.)

జేరి నీ వీఁడలుగఁ, నెఱవుగఁ జేపట్టిన నది, కొఱతనఁ బంపి "దవిషట్లు చిఁ గీర్తినర్గ్యాని. క్రి. ౭. ౨౧.

సీ. నెఱవాది నని వచ్చి నిడఁ గట్టు నిచ్చె యే చెలి నీకు వాయింప నేర్పె. విప్ర. ౪ ౧౧.

౨. జాణ, నేర్పరి.

క. ఈ ఱుకరి నాలుగుకద్వలు, నఱుకరి నాలుగుదినంబులంతన వారలే, నెఱవాదు లైనంతమున, నెఱి నౌకార్యకపాటవనికి నేర్చి రితేజా. భాగ. ౧౦ పూ. ౧౪౧౦.

సీ. బాలుఁడ నే నిష్ణు బాలోచితక్రీడ లనుభవించెద మఱి యౌవనమున, నెఱవాది నైధర్మ మెఱిఁగి చేసెదఁ గాక యని పోవు... నృసిం. ౪. ౬౭.

క. ఎఱుఁగనివారికొడుగ బల్మైపతిముఖ మెఱమెచ్చుమాటలాడఁగ నేలా, నెఱవాది వగుదు నీవా, గెఱఁగమె మునిముచ్చ్యఁదనము లేమిటికింకఁ. భోజరా. ౪. ౩౧౪.

౩. వాచాలుఁడు, అధికముగా మాటలాడువాఁడు.

క. జూదరివి కుమాళివి నెఱవాదివి తమకరివి గొలువవచ్చునఁటే డా, మోదగ నిను మాకు ...ఉ. హరి. ౩. ౧౧౩.

౪. సమర్థుఁడు, శక్తిమంతుఁడు.

చ. మొకములఁ బట్టి కట్టుకల మీఁటి చనం జననీక యాఁగి తెం,కిఁ జనఁ జేయ బోనునటుఁ గిల్కొలుపం బయి రచ్చ నేడఁ దృప్పక పాడువంగ నేర్పు ఘనబాహుబలంబును గల్గి మీఁటిపేఁ,టుకు నెఱవాదు లైనసుభటప్రకరంబులు ప్రాల నేఁగఁగఁ. పి. శకుం. ౨. ౩. బస. పు. ౫. ౧౪౯ పా.

చ. తొలితొలి యక్కలీరమణితో నెఱవాదివి

http://telugutthesis.com

నెఱవాదితనము. వి. (నెఱవాది + తనము.) జాణతనము, నేర్పరితనము.

చ. అతిముఱి లోకజాలము భయంబునఁ జెంద
వారిం గుఱించి ని,ష్ఠురతప మాచరించెను
వసుంధరఁ దుల్యుఁడనంగ సన్మునీ,శ్వరుఁ డొ
కఁ డాతపంబు నెఱవాదితనంబున మాన్పఁ దం
చు స్వ,ర్గరమణుఁ డంపె నన్ను... చిత్ర
భా. ౫. ౩౭.

ఉ. లేరె ధనుర్ధరుల్ పుడమి లెక్కకు మిక్కిలి
యొండు రెండుగా,వా రడరింతు రేటినెఱ
వాదితనం బది రెండు నొండుగా, నారసి
చేయు నేరవలదా మఱి నీవలె నెంత వింత
...మస్త్యభా. వేం. పంచ. ౩. ౧౯౩.

నెఱవిద్దె. వి. (నెఱ + విద్దె.) హస్తలాఘవము కల జాలవిద్య. (శ. ర, బ్రా.)

నెఱవు = నెరవు¹. వి. (√ నెఱయు.) ౧. పూర్తి, నిండుతనము.

ద్వి. ...అది రుద్రుని తెఱంగునను, మెఱసెఁ బో
ష్మనుమాట మిక్కిలిగాఁగ, నెఱ వార నం
దఱ నిర్జించెఁ గాన. రం. రా. యు. ౪౦౯.
పా. ౩౧ పం.

సీ. పుణ్యపంచక్రోశభూతీర్థమహిమంబు నెఱవు
గా సర్వంబు నెఱిఁగనేని. కాశీ. ౭. ౧౧౦.
('నెరవు.' అప ముద్రి.)

౨. వ్యాపనము. (శ. ర.) ౩. మార్గము. (శ.ర.)

విశే. ౧. పూర్ణము, సమృద్ధము.

ద్వి. కఱ కైనయాతుంభకర్ణునియందు, నెఱ వైన
కడిమికి నిలువక కపులు. రం. రా. యు.
౪౦౯ పా. ౧ పం.

క. నెఱ వగుసంపద గలిగిన, నెఱి దానం బుడు
వఁ గట్ట నేరనియమనుజుఁ, డఱిముఱిఁ జేనికిఁ గ
ట్టిన, నెఱబొమ్మరము గాఁడె మొన్నివిధములఁ
జూడఁగా. విక్ర. ౨. ౧౬౯.

౨. వ్యాప్తము. (శ.ర.) ౩. వ్యాపకము. (శ.ర.)
౪. విశాలము.

క. ముఱిముఱిచీకటితో నం, దఱు రాజులు స
మర ముడిగి తగ నెల్లిటికిం,గొఱ గలకల నగు
నపుడు, నెఱవగు గోవర్ధనాద్రి నేలను నను
చుక్. ఉ. హరి. ౪. ౨౭౨. (వీరేశ.పా.)

౫. అధికుఁడు, ఎక్కువవాఁడు.

ఆ. పుడమి ఱేనితోడఁ దొడర నీలావేమి, ఖ
రునికంటె నల్లగట్లు నూడు, కొడుకుకంటె గం
డ్రగొడ్డలి తాలుపు, నేలవేల్పుకంటె నెఱ
చెవుడు. అచ్చ. రా. యు. ౩౩. (శ.ర.పా.
'నెఱయొ.' ముద్రి.)

౬. యుక్తము, తగినది.

వ. ...అందు నందును వేఁటకు నెఱ వైనవాండ్ర
నేర్పఱించి తెచ్చుటకు ననుచరుల నీవు నీ
వని నియమించి ... మను చ. ౪. ౨౭. (శ.
ర. పా.)

౭. చతురుఁడు, నిపుణుఁడు.

ద్వి. నెఱ వైనపెద్దలు నేరనియట్టి, కఱపులు గఱ
చె నీకత కారిబిడ్డ. అ. మ. క. ౧. ౩౪ పా.
౨౨ పం.

నెఱవేఱు. అ. క్రి. (నెఱవు + ఏఱు¹. త. నిర్వేరు.) ౧. సిద్ధించు, ఈడేఱు.

గీ. దివ్యకోటీర మాహారతిప్రశక్తి, యుద్ధసహా
యత నాకీశుఁ డొసఁగె నీవ,యుండు మద్బం
ధుకై రమారూఢి నిర్వ,హించె నెఱవేఱెఁ
జెప్పెడిదేమి...రాఘవ. ౩. ౧౪. ('నెఱ
వేరు'. అపముద్రి.)

సీ. ఈడుమీఱె ననంగ నీడేఱె ననఁగను వయ
ను వచ్చె ననుట వర్తిలు నంచు, నంత్యంబు
నెఱవేఱె ననుటయుఁ దోఁచును...ఆం.భా.
౩. ౯౪.

౨. ముగియు, పరిసమాప్తమగు.

http://telugūthesis.com

(వ్యవ.) దైవకృపవలన నేఁటితో నే తలఁచిన కార్యము నెఱవేఱినది.

నెఱవేఱుచు(ర్చు). స. క్రి. (√నెఱవేఱు) ౧. ఈడేర్చు, సిద్ధింపఁజేయు.

ఆ... ఆజవంజవసుఖా,సక్తియుక్తి నోలిసాహసమున, నీమనోరథంబు నెఱవేర్తు నేనియు, నవుల నెల్లు నైతు రార్యజనులు. కృ.శకుం. ౩. ౪౩.

క. కృతయుగమున వేదవతీ,సతి యై తప మొంది త్రేత జనకజ యై తా, మతిఁ దలఁచినటుల పట్టిన, ప్రతినయు నెఱవేర్చెఁ దత్ప్రభావం బనదే. ఉ. రా. ౩. ౧౩౩.

౨. ముగియఁజేయు, పూర్తినొందించు.

చ. జనకున కాహితాగ్న్యుచితసంస్క్రియల న్నెఱవేర్చె నన్నిటన్. చం. రా. ౪. ౯౮.

ఉ. ఆచెలి యిచ్చ మెచ్చుకొని యాతని ప్రా ల... వేచినయంత హోమవిధి విప్రవుఁడున్ నెఱవేర్చి యుండటన్. ఉ. రా. ౨. ౧౨౪.

నెఱసరి. వి. (నెఱ+సరి. త. నిఱైసరి.) — ౧. శౌర్యమునకు పూర్ణోపమాన మైనది-సింహము.

క. నెఱసరియు దాని పైఁ బడి, కఱవక లాఘవము లేమిఁ గాల్గిన్పుచు నద్వీఱుపం గదిసిన నత్తెఱఁ, గతేఁగి ఖరం బదరి తిరిగి యేఁగుచు నుండెన్. వేం. పంచ. ౪. ౫౬౦. (చి.ని. పా. 'నెఱసరిగ' ముద్రి. పా.)

గీ. నెఱసరిని మించు మించుకే లాఱు పాదము, నెఱసరిని బెంపుఁ జంపుఁగా నెలఁతనడుము. ప్రబంధ. ౬౫౭.

ద్వి. నెఱసరి కరిఁ జూచి నిగిడి కోపించు, తెఱఁగునఁ గనలి గద్దియ డిగ్గ నుఱికి. ద్వి. పరమ. ౨. ౧౧౦. పా. ఆం. భా. ౩. ౫౩.

౨. నిండుసామ్యము, పూర్ణోపమానము.

గీ. సింహ పూర్ణోపమానముల్ నెలఁగును నెఱ, సరి యటం చని పలు కాధ... ఆం. భా. ౩. ౫౩.

విశే. శౌర్యయుతము.

క. వతినుండి తొలఁగ నుఱికెను, నెఱసరిసింగంబుఁ బోలె నిబ్బరముగఁ గ్రేఁగ్లంటికిం దొలఁగక బకతుని, యఱికటనుండి భువి మీఁది కబ్బలిపుఁండఁగన్. హరి. పూ. ౭. ౧౦౫. (శ.ర.పా. 'నెఱసింగపుఁ గొదమఁ బోలె.' ముద్రి.)

నెఱసు. వి. అశ్వశిక్షా భేదము.

సీ. పరసంబు నొందించి పల్లంబు కల్పించి నిగుడంబు సవకొల్పి నెఱసు నెఱపి. పి.శకుం. ౧. ౧౧౨.

నెఱా=నెఱ. విశే. (త. నిఱై.) నిండు,అధికము.

చ. కలనువనానసారపరికల్పితమంచములం దువ, ర్తిలుచెఱుపల్ నెఱాపసరు జేరెను పైరుల మీఁలుకీరపం, క్తులమురుచాయలం దెలిసి తోలినఁ దశ్క్షణిశాలిశాలిచం, చులఁ గను చొప్పు దిక్సతులచొక్కపుపచ్చల హొమ్ములో యనన్. అచలా. ౨. ౧౫. ('నెరా.' అప ముద్రి.)

క. రతనాలదొంతి వింతగు, రతినాయకుదంతి కడునెఱాకుందనపుం, బ్రతిమే కద కాంతి బళీ, యతివల మేల్ బంతి యింతి యభివర్ణింపన్. ముకుంద. ౧. ౨౩౦.

ఉ. కొమ్ములు వీరణాలు జిగిఁ గుల్కుసువ్రాఁతల కృష్ణలీలలం, గ్రమ్ము కడాన్లు వీకుఁ డగు కాటమరాజుకథానులాపముల్, బమ్మినపుస్తకాలు ముఖపట్టిక కట్టురుమాలులు నెఱా,సొమ్ములు నాయకుల్ కెలయుసుద్దులగొల్లలు వచ్చిరంతయున్. హంస. ౨. ౯౭.

నెఱి. వి. (త. నెఱి.) ౧. అందము, ఒప్పిదము.

క. నెఱి గలుగు నాఁడునాఁటికి, గుఱి గడవఁగఁ బెరుఁగు జఘనకుచకచభరముల్. కు. సం. ౯. ౬.

http://telugudthesis.com

౨. పాడి, ధర్మము.

క. ఈనెఱిదప్పినమాటలు, నీనోటన్ వెడలఁ దగునె నిండినసభలోన్. భార. ఉద్యో. ౨. ౧౫౯.

ఆ. నీవు సనకమున్న నెఱితోడ మనకార్యము నకుఁ దగినయత్నములు ఘటించియుండెనేని వాని నొండు సేమింపఁ జేయఁ,గలదు తోడితె మ్మవార్యశౌర్య. భార. అర. ౭. ౪.

౩. సౌశీల్యము, సుస్వభావము.

క. ఎఱుఁగవె యజాతశత్రుని,నెఱి నాతని ధర్మంబు సత్యనిష్ఠయు... భార. ఉద్యో. ౩. ౬౭౭.

గీ. ఇట్లు తమతమవర్తించు నెడల సకలజనుల హృదయానురంజన మొనర్చి, తొల్లి పుయిలోట యడఁగువ తఁవు మెలపు, నెఱితెఱంగున పాటింప నేర్పు గలిగి. భార. విరా. ౨. ౩.

౪. క్రమము; ఉచితస్థితి.

క. మ మ్మెఱుఁగు దెదిరి నెఱుఁగుదు,నెమ్మి యెఱుఁగు దర్షసిద్ధి నెఱి యెఱుఁగుదు వాక్యమ్ము లపద్ధతి నెఱుఁగుదు... భార. ఉద్యో. ౩. ౩౪.

చ. అని తనమాట కియ్యకొనునన్నుపపల్కుల కిచ్చ మెచ్చి యజ్ఞపతి భీమునిం గవలఁ జయ్యనఁ బిల్వఁగఁ బంచి యతెఱంగు నెఱి నెఱుంగఁ జెప్ప... భార. మహా. ౧. ౭.

క. అఱవఱ లైనరథంబులు, నెఱి దప్పఁగఁ బడి నయశ్వనికరంబులు... భార. భీష్మ. ౨. ౧౩౬.

క... నెఱి చెడి సురగాలి విసర నిలువక పెలుచన్. ఉ. హరి. ౨. ౨౪.

౫. సదాచారము.

క. నెఱి గలవిప్రుం డయినను,గుఱుకొని యజ్ఞోపవీతగురుసేవతఁ దా, నెఱిఁగి ధరియించుచుచితం, బెఱుఁగక ధరియించెనేని నిలఁ దగ నెంచన్. విజ్ఞా. ఆచా. ౩౦.

క. ఈనెఱిఁ గని కొని హూత్రుం, డైనను గ్రమవృత్తి నర్వ్యయముం బకుపదముం,గానంబడ యుటు గల్గును... భార. అను. ౩. ౩౦౨.

౬. ఉత్సాహము, కుతూహలము.

క. అని పల్కనతని తాల్మికి, మనమున నెఱి ఱిగి చాల మెచ్చియును గలిఁ బో,సిననెనుక నట్లుకడఁ జూ,చినగతి నను నతివ యూన చెడ్డది గాదే. సారంగ. ౨. ౧౨౨.

౭. స్థైర్యము, నిశ్చలత్వము.

క. ప్రాయపువాఁ డంటు సప్పక, శ్రీయుక్తిఁ దలిర్చ్చుబిత్తరి నిల్వనె నంటు యా, హా యాతని యాత్మ యినుమొ, వాయరా కులిశంబొ నెఱి దొఱంగక యుండన్. ప్రభా. ౪. ౪౭.

౮. పరాక్రమము, పౌరుషము.

క. నెఱి నుఱు వైరివీరుల,నెఱయుట దూఱంగ నేయున్నపవుంగవుఁ,పటు కోర్వక... భార. ఆది. ౪. ౨౦౨.

గీ. అంత శౌర్యాశ్రయుండైన యుట్టిమేటి, వీను నాకావస్ప్రహోన్నతధామ, కాంతిఁ జూచి పోయద నని పెట్టి నిట్టి,నాఁడ నెఱి నూఘ్రమ మనుకుణ క్రమమున. రాఘవ. ౨. ౯౪.

క... నెఱి దప్పక పోరె యామినీచరులు యెల్. భా. రా. యు. ౨౦౯౪.

౯. సాహసము, తెగువ.

గీ. ఇవ్విధంబునఁ దనపోటు తెఱుఁగనీక, మగని జోకొట్టి నెఱి నచ్చి సాను జెప్పి, వాసలోఁ గూడు జూయల... కుక. ౩. ౧౬౩.

ఆ. వాణినాథ విభుఁడు మానధనాఢ్యుండు, నిన్న నన్నుఁ గన్న నెఱి వధించు.సురా.౭౪.

http://telugutesis.com

౧౦. విధము, రీతి.

క. అకట భవచ్చిత్తము నిర్వికార మై భరితధృతివివేకవినయశాంతిక మగుచు వెలింగెడు దీనికిఁ గారణ మైననిష్ఠ నెఱి యెట్టిదియో. భార. శాం. ౪. ౪౩౯.

క. ఏ నిచ్చట నిద్రితనై, యీ నెఱి నుండంగఁ బురుషుఁ డెవ్వఁడొ యుపగూహానుభవంబున విశ్రుతంగా నొనరించె నది కలయొ కాదో యెఱుఁగన్. హరి. ఉ. ౮. ౯౦, ౬. ౫౧.

౧౧. (=నెరి.) వక్రత, వంకర.

గీ. ఇంతికచములు నెఱి గలయింద్రశిలలు. చంద్రా. ౬. ౧౨౯.

క. నెఱి మిగులఁ గలిగి నలుపై తేఁటిచై మదనప్రతాపదావాగ్నిశిఖల్, మెఱయునవవధూమమనఁగాఁ, దెఱవకుఁ గచభరము వచ్చె దేవుని కరుణన్. కాళ. ౧. ౫౩. ద్వి. హరిశ్చ. పూ. ౧౨౨౬ పం.

౧౨. (పక్షియీఁకలు మొ. వాని) చిక్కు, మెలి.

సీ. అలఁతిఁ జీరినయీఁకలనెఱిఁ దీర్చు జక్కవలు చెందొవల కేఁకటు లొనర్ప. భార. ఉద్యో. ౨. ౧౧౨. (కరాళప్రతి. పా.)

ద్వి. నీలాలకంబుల నెఱులు దీర్చుచును. ద్వి. హరిశ్చ. పూ. ౧౦౫౪ పం.

౧౩. పక్షము, వైపు.

ఉ. ...నేను నా, సేనయు దాడివెట్టెద శృంఖలతం బ్రతిపక్షు వెంట మీ, రీ నెఱికిన్ సహాయపడు టొప్పిన మేలు గదంచుఁ జుక్కనన్. హరి. ఉ. ౩. ౯౯.

క. తా నిది గెలిచితి ననియెడు, నేను గెలిచి యుండ నీతఁ డిది యేఁటికి మీ, రే నెఱికి నిజము సెప్పుఁడా, నా నొకరును బలుక రైరి నమితానను లై. హరి. ఉ. ౩. ౨౩౬.

౧౪. ఱెక్క, పక్షము.

క. ఎఱకలు విచ్చుచుఁ దుండము [illegible]

గడరి సాఁగని త్రెళ్లి వివశుఁడై, యూఱు విన నోడకు మని హరి, నెఱి పక్కఁగాఁ ద్రోచి యెత్తెన గయుఁగఁ గృపన్. భార. ఉద్యో. ౩. ౩౦౧.

గీ. ఇ అకుటుంబుల నెఱించి గజ్జె గదలఁ గతికి నెఱి నెఱికోలెమ్ముకొయును పిలుగ, విఱిచె వడిఁ గైజు నొక పెద్దవేసడంబు. మనుచ. ౪. ౫౯.

౧౫. నిగ్గు, కాంతి.

గీ. నిగ్గు చిరుగడ్డ కుటిలంబు నెఱి యనందగు. ఆం. భా. ౩. ౬౧.

౧౬. వస్త్రపుకుచ్చు, పింజె.

సీ. ...కచ్ఛభేదాభిధాన మెసంగుఁ గానె కుచ్చెల కుచ్చు కచ్చె పింజె, నుంగు రింగు నెఱిఁ జింగు నెఱి యనంగ... ఆం. భా. ౨. ౧౫౩.

సీ. నెఱి వెట్టి కట్టినసింధుచెంగావిపైఁ గాంచికాఘంటికల్ కళవళింప. పాంచా. ౨. ౧౪.

సీ. మెఱుఁగుదట్టియుఁ గొంతకొంతఱు వగా నెఱి వట్టి సురఁటిలాగున గాలి సోఁక విసరి. వై. భా. ౨. ౪౯.

౧౭. చిరుగడ్డ. ఆం. భా. ౩. ౬౧.

౧౮. వెండ్రుక, కేశము; మెలివెండ్రుకలు; అలకలు, ముంగురులు. (ఈయర్థమున తఱచుగా బహువచనమునందే ప్రయోగములు కన్పట్టుచున్నవి.)

సీ. వికటపాటలజటామకుటికాభారంబు కఱకైనజుంజురునెఱులు గాఁగ. పార. ౮. ౪౧.

మ. చిగురుంజిమ్మనతావిలో నొక తె రాజీవాసవంబుంచి పై, నిగిడింపన్ గమకింప నొక్కనవలా సమ్మోము వేఁ ద్రిప్పినన్, జగజంపై నెఱి గుంపుగప్పుకొనియెన్... వసు. ౮. ౧౫౯.

సీ. ...వెండ్రుక నెఱి నెఱక సాఁగఁ దనరుఁ గేశము... ఆం. భా. ౨. ౧౪౫.

సీ. నెఱులనున్ననికప్పు దుఱఁగలిగొనఁ గూడి

పొదలు వెండ్రుకలు కొప్పునకు నెఱయక. హరి. పూ. ౬. ౧౮౭.

సీ. నెఱివేణిఁ గూడని నెఱులు నెన్నుదుటిపైఁ గమ్మకస్తురితిలకమున నెఱయ. దశా. ౬. ౧౫.

౧౯. శక్తి, సామర్థ్యము.

సీ... నెఱి గల్గి పలుకక యుండఁగఁ దగుట యూహించు టుత్తమవిధంబు. భార. ఆశ్ర. ౧. ౮౩.

చ... వినవె నను నంగదు సర్వగర్వమున్, నెఱి చెడ వాల్గువారిధుల నిన్నటు ముంచినవాలి పుత్త్రుఁడన్. భా. రా. యు. ౫౦౪.

చ... ద్వారపాలురన్, నెఱి చెడ మట్టికొంచుఁ జొరం... ప్రభా. ౧. ౪౧.

విశే. ౧. (=నెరి.) కుటిలము, వంకరయైనది.

చ. నెఱికురులన్ విలోలసితనేత్రయుగంబును నొప్ప... భార. ఆది. ౮. ౮౩.

మ. నెఱులై యొప్పు నీలకేశములు నున్నిద్రావనాబ్జంబు నే, త్రెఱు నూత్నాంబుదతుల్యకాంతి యను నై... హరి. పూ. ౫. ౧౧౯.

౨. చక్కనిది, సుందరము.

వ... నెఱితుఱుమునం జెంగలువలు తుఱిమె... వైజ. ౬. ౪౪.

చ... భోజనందనయు... అశ్వారిం, దన నెఱిగొప్పునం జెరివినన్... పారి. ౧. ౫౫.

౩. న్యాయ్యము, యుక్తము.

ద్వి. నీకు నిచ్చినయట్టి నృగుఁడు దా నుండ, నీకు వాకును నేల నెఱి గానివాదు. రం. రా. ఉ. ౧౨౮ పు. ౯ పం.

౪. శౌర్యము కలది.

క. ముక్కంటివరమునను మన, కెక్కుడు భయ మావహింప హేతు కవధ్యుం, డొక్కఁడు వగతుఁ డద్దెస, నెక్కొని సిద్ధింప వెట్టి నెఱికరజములన్. హరి. ఉ. ౨. ౧౮౧.

౫. వాఁడియైనది, తీక్ష్ణము.

చ... మొగంబున లేఁజెమ రంకురింప జం, కెన నెఱిచూపు చూచి పలికెం జలితాధరపల్లవాగ్ర యై. పారి. ౧. ౧౨౪.

ద్వి. నెట్టన మొలనున్న నెఱికత్తిఁ దివిచి. ద్వి. హరిశ్చ. పూ. ౨౦౫౬ పం.

క్రి. విశే. ద్రు. ౧. పూర్ణముగా, నిండుగా.

క... గూఢమతి నుండుద మిఁక, దఱియఁ జరో చనుకృతకము, నెఱి నేర్పు నంతకును వినీతాత్ముల మై. భార. ఆది. ౬. ౧౫౪.

క. కలకంఠా క్షమియింపుము, నెఱి నెవ్వరికేనిఁ గగునె నీచరితంబుల్. భార. ఆర. ౧. ౩౨౮.

చ.. పురుషోత్తముఁ డింత యొప్పఁ బల్కఁగ నె మఱుమాట లాడ నయకోవిదుఁ డెవ్వఁడు ధీరుఁ డెవ్వఁ డిం, దనువరి యెవ్వఁ డంచు నచలాకృతు లై నెఱి నూరకుండఁగన్. భార. ఉద్యో. ౩. ౨౯౫. అను. ౫. ౧౯.

౨. గట్టిగా, దృఢముగా.

వ... నెఱిఁ జఱచియు నేలపా లొనర్చియు... వీర. ౪. ౧౦౮.

౩. మిక్కిలి, అత్యంతము.

సీ... నెట్టన యెంతేని నెఱిఁ, గరంబు, లలివారకేడ్తెఱ... అత్యంతముగ ననుట కాఖ్య లయ్యె ఆం. శే. ౫౮.

సీ. నెఱి జీవనము లేక నింగిపై భ్రమియించు మత్స్యంబు దునుము టేమాటవాని. నరస. ౫. ౧౮౨. (ఇట 'ఎంతమాత్రము' అని భావము.)

౪. చక్కఁగా, లెస్సఁగా.

ఉ... నీవు కంటికిన్, ఱెప్పయుఁబోలె మాటయు నెఱిం జను లారసి యొజ్జవాడ్పునం, జెప్పుచు... భార. ఉద్యో. ౪. ౧౧౪.

క. అవయవము లెట్లు కూర్మము, నివిడించును లోని కడఁచు నెఱి నట్టుల భూ, తవితతి భూతాత్ముఁడును, బ్రవర్తననివర్తనముల పొల్పు [illegible]. భార. శాం. ౫. ౧౨౨.

౫. నిజముగా, వాస్తవముగా.

సీ. నెఱి నట్టిదని యింతి నీ కెఱుఁగం జెన్నిభం
గుల నరసినఁ బట్టువడదు. భార. విరా. ౨. ౪౭.

నెఱిఁబడు. అ. క్రి. (నెఱిన్ + పడు.) ౧. యథాస్థితికి వచ్చు, కుదురుపడు.

చ. నెఱిఁబడి యాజి నీ వెనుకలు నేరవు గూడి
తగం జరింప నింద్రతనయున సాక్షికై చన
క తప్పఁగదా... భార. ఉద్యో. ౪. ౧౪౩.

క. వెలికిరి నలుఁగురు మేనలు, నెఱిఁబడ నెల్లె
డలఁ గలయ నిపిరితి పొరలి, తత్తిసిళులు
ద్రావక తెప్పిఱవు... భార. ద్రో. ౩. ౧౬౦.

౨. సిద్ధించు, నెఱవేఱు.

క. కానియటు లుండి నెఱిఁబడ, నైన తెఱఁగుఁ
దోఁచి మాయ మగు నిజ్జంగిన్, మానసమున
నుబ్బ వగయుఁ, దే నోపుం బనులు బుధుఁడు
దేలఁడు కొంటన్. భార. శాం. ౩. ౨౯.

నెఱి(రి)క. వి. (త. నెరి. క. నెఱి.) ౧. వస్త్రపు కుచ్చెల, పింజె.

సీ. బంగారుసరిగలపట్టంచువలిపంపునెఱిక మీఁ
గాళ్లపై నెఱసి యాడ. సురా. ౩౪.

సీ. నెఱికఁగాఁ జట్టి దండెముమీఁద వైచిన
యాంగదట్టము వైచినట్లు యుండె. కుచల.
౫. ౩౭.

క. బురుసాకాసెరువారపు, నెరికలు కొనగోరఁ
దీర్చి నీలాంబుదభా, సురచంచల యనఁ దన
రుచుఁ, దెరలోనన్ నర్తవాధిదేవతలీలన్.
ప్రబంధ. ౧౦౩. ఆం. భా. ౨. ౧౫౩.

౨. పైఁటపావడ; గాగ్రా, తాబందు.

సీ. అచ్చవెన్నెలచాయ నవఘళింపఁగఁ జాలు
నిద్దంపువలిపట్టునెఱిక గట్టి. సైవ. ౬. ౨౨.

సీ. నిండుచందురుకావి నెఱికచే రంగారుకడద
న్నబంగారుకాసె యొసఁగ. వాల్మీ. ౬. ౧౩.

గీ. విలువ యిడరానిచెంగావిచెలువు నెఱిక, నాభి
విభవంబు పొన్నక్రొన్ననలు నిగుప. రా. వి.
౩. ౧౭౪.

౩. చల్లడము, స్త్రీలు తొడఁగుకొను తొడలాగు.

చ. కటికొనుగాలి కల్వ దొరఁగింపఁగఁ జెలువు
టింతిలోఁ దొడల్, నెఱికను బోలెఁ గెంపు
గమి నిద్దపుఁ గ్రొమ్ములనూఁ డాల్గ నెన్. అచ్చ.
భా. ౩. ౧౦.

శ్లో. యుతక మివాంతరీయ మూర్వ్యాః. సం.
కిరా. ౭. ౧౪.

జః నెఱికగట్టు, నెఱికపట్టు.

నెఱికగట్టు. స. క్రి. (నెఱిక + కట్టు.) ౧. కుచ్చెళ్లు పోసి కట్టు.

సీ. అంచపన్నియతోఁడ నందమై మొనకుఁడుంగుని
ద్దంపుఁబుట్టంబు నెఱికగట్టి. కాశీ. ౩. ౨౧౨.

సీ. గొనబుగా నెఱికగట్టినక్రొత్తచెంగావిచేలప
య్యెదకొంగు తూలి యాడ. రాజ. చ. ౨.
౧౬౯.

సీ. అభిషేకవిధియోగ్య మగుమడుఁగొల్లియ ని
ర్ణాభిబింబముగా నెఱికగట్టి. పార. ౪. ౭౯.

నెఱికపట్టు. అ. క్రి. (నెఱిక + పట్టు.) కుచ్చెళ్లు పోయు, కుచ్చెళ్లు పెట్టు.

సీ. నెఱికపట్టి పసిండిసీటిప్రాఁతచెఱంగువలిపట్టు
దహిఁ గట్టి తలఁచి యొత్తు. ఆము. ౬. ౧౨౯.

నెఱికొలుపు(ల్పు). స. క్రి. (నెఱి + కొలుపు.) చక్కఁగాఁ దాల్చు, ధరించు.

(దేవదేవి.) ఉ. ...విభూషణసముత్కరమున్
ధరియించి హారముల్, గొప్పచనుంగవందు
నెఱికొల్పి తనర్చి విలాసవైఖరిన్. విప్ర.
౩. ౭౯.

నెఱిడె. వి. పశురోగవిశేషము.

... నెఱిడెలు బుట్టినపసరము, నెఱి విఱిగియు

పోఁత రయుడిగి...అరయఁగ లేకున్న యురము నడ్డము బెరుఁగఁగన్. (చికి. ౫. ౭)

నెఱిపట్టు. వి. పట్టువస్త్రవిశేషము.

ద్వి. నెఱిపట్టు వలిపట్టు నేత్రంబుపట్టు. బస. పు. ౩. ౯౬ పం.

నెఱియ(ఱె)=నెఱ్ఱె. వి. ౧. (భూమ్యాదుల బీఁట, పగులు; వివరము. కన్నము.

క. మండెడుమార్తాండద్యుతి, నెండుచు నొం
డొండ నెఱియ లేర్పడఁగా భూమండల
ము పూర్వమున నవఖండము లయ్యెనను ననే
కఖండము లయ్యెన్. ద్వా. ౯. ౯.

ద్వి. ధరఁ దాఁకి పడిన నెత్తఁగ రాక ప్రాలు,
నెఱియలపాలైన బుగ్గహార నీకుఁ గర[illegible]రి
నర్పింపఁగా నేఁగుదెంచి. బస. పు. ౪. ౯౦౭
పం. ('నెరియలు' అని ముద్రి.)

చ. సవిత్రుమయూఖముల్ నెఱెలసందులందూ
టుట రొప్పె...చంద్ర. ౧. ౧౫౪.

౨. చీలిక, పాయ.

మ. స్వనిదానోగ్రకదాఘుశైఖిన యూపమ్మన్మ
ల్లికల్ కామినీ,కనదానీలకచాగ్రపంక్తి నె
ఱియల్ గాఁ జూపఁగా...ఆము. ౨. ౬౪.

జ : నెఱియలువాఱు, నెఱెవిట్టు.

నెఱియలు(ఱె)వాఱు అ. క్రి. (నెఱియలు+వాఱు.) బీఁటలువాఱు, పగులు.

వ...ఏఁదుపెనుమండ్ల బండ్లఁ గిరిగోలు నెఱియ
లువాఱి ..మనుచ. ౪. ౬౦.

శా...మందరాద్రి నెఱెవాఱన్ వీఁకమై నెత్తి
య,య్యంభోజాతముఁను పట్టి వైచె...పీర.
౩. ౨౦౬.

నెఱెవెట్టు. అ. క్రి. (నెఱె+పెట్టు.) తొలుచు, రంధ్రముచేయు.

సీ. నెలవుల వనదంశములు మూఁగి నెఱెవెట్ట
...మనుచ. ౨. ౪.

నెఱ్ఱె=నెఱియ. వి. వివరము, కన్నము.

వ...కింధరుఁ గర్ణంబు చూచి క్షితిపతులై...
నెఱ్ఱెలు చొచ్చి దాఁగుటావరుకు...శుక. ౪.
౧౬౨.

నెల¹. వి. (త. నిలా.) ౧. చంద్రుఁడు.

క. నెల లెన్నఁడు గిరికిఁ గన్నెలంతకు జని
యించె నిరుడు నెల పున్నమకన్, నెలకొని
యుదయించెఁ ద నెఱి గొలుచు నకలకు
వంశోచ్చ్యాకరుఁడై. హరి. పూ. ౫. ౧౨౭.

సీ. వృషనెద్దుఁ గొని గాడ్పువ్యాగము బండఁగఁ
జేసి యెలయించి నెలలోఁ గుత్తి సేయ.
శు. సం. ౪. ౩౭౯.

క. నెల వొడిచెం జెలులకలు, నలి విడిచెన్
...రంగా. ౩. ౧౯౪. వార. ౨. ౧౬.

౨. వెన్నెల. (చూ. నెలత్రావడము.)

౩. మాసము, చంద్రగతివలన నేర్పడు కాలమానము. (దీని బహువచనరూపము 'నెల్లు' అనికూడ కాన్పించుచున్నది.)

సీ. కండ్రి కథించి యొంకరయు పల్కుమై వీని
నెం కిటు నెల సరియించువాఁడ. భార.
ఉద్యో. ౩. ౨౯౧.

క. నెలనెల తప్పక యుండఁగ, నెల భాస్కరుఁ
జొచ్చు పెల్ల నియమముతోడన్, గలహంస
పేఁడివెన్నెల, సొలయక నాయంగకములు
మూఁడు లకఁ జామి. నైష. ౨. ౩౩.

సీ. ఏఁటేఁట నొసరింపు మితరదేశవిహార మాఱు
నెలలు రాజ్య మాఱునెలలు. విక్ర. ౪. ౪౪.

క. రెన్నెల్లలోన నాకుం, కెన్నెండ నధీవ గాఁగఁ
జేయుఁడు...భా. రా. సుం. ౨౦౪.

చ. నడలు దడఁబడం దొణఁగె నాతికిఁ దొమ్మిది
నెల్లు నిండఁగన్. యయా. ౫. ౩౭. ఆం.
భా. ౩. ౫౫.

౪. పూర్ణిమ, పున్నమ.

సీ. నెలచందురునికాంతి నెమ్మోము సృజియించి యకలంకవిలసనం బలవరించి. షోడ. ౬. ౩౦.

౫. కర్పూరము. (సంస్కృతమున చంద్రవాచకశబ్దము లన్నిటికిని కర్పూరము అను నర్థము కలదు. చూ. నెలవత్తి.)

౬. స్త్రీశిరోభూషావిశేషము. (శ. ర.)

౭. ఋతుకాలము, గర్భధారణమునకు యోగ్యమగుకాలము.

చ. ...మగఁడు గల్గియు లేనివిధంబు చేసి తా, నెలఁ గల నైన నన్నుఁ గరుణింపఁడు భోగమువారిపొందునన్. శుక. ౨. ౧౧౨.

జః నెలకట్టియ, నెలకూన, నెలచట్టు, నెలతాలుపు, నెలత్రావడము, నెలదారి, నెలదిండి, నెలపట్టి, నెలపాలు, నెలపురుడు, నెలపులుఁగు మొ.

నెల² = నెలవు. (క. నెలె. √నెలయు.) స్థానము, ఉనికిపట్టు.

క. అని పలుకుకలశభవముఖ, మునిజనముల ప్రశ్నవాక్యములు విని పురభి, త్తనయుఁడు తత్ప్రతివిధము నొ,క్క నెలం గుమిగూడి యునికిఁ గనఁజాలమికిన్. పాండు. ౧. ౧౫౩.

నెలఁత = నెలఁతుక. వి. ౧. స్త్రీ, ఆఁడుది.

క. ఈనెలఁతఁ గన్న మన్మథుఁడైనఁ జిగురుగొడుగుఁ బువ్వుటమ్ముఁ బొదులున్, లోనుగ సెజ్జలు సేయం, దా నియమింపఁడె రహాతాపము పేర్మిన్. భార. విరా. ౨. ౨౯.

ఉ. ...అరయఁ గశ్యపునాండ్రు దైత్యులున్. కన్న నెలంత వేలుపులఁ గన్న నెలంతయుఁ దత్పుత్రవ్రజం, బున్న తెఱంగు వారలసహోదరపైత్రజం బెఱుంగదే. ఉ. రా. ౨. ౨౨౯.

ద్వి. నెలఁత నీ వెవ్వరు నీ వేల యింత, పలుఁగాడ విక్కాననములోన నిలిచి. రం. రా. అర. ౧౭౭ పు. ౧౯ పం.

౨. ప్రియురాలు, భార్య.

గీ. పఁటిమిద్దెలవారికి పరుసనులకై, నెలఁత వాసినవారికి నెదుర చెడియె. ఆము. ౪. ౧౨౩.

మ. తమప్రాణేశులు గారవింపఁగ నెలంతల్ నిండుకౌఁగిళ్ల నందముగా నుండియు నప్పురూరవునిసౌందర్యంబు భావించుచు ...కవిరా. ౧. ౯౬.

జః నెలఁతుక.

నెలఁతుక = నెలఁత. వి. (నెలఁత + ఉక - స్వార్థము న.) ౧. స్త్రీ, ఆఁడుది.

సీ. గంధర్వు లేవురు గల రని చెప్పె నన్నెలఁతుకమాటలు నిక్క మెక్క. భార. విరా. ౨. ౨౯౫.

గీ. కన్నుఁగవ నశ్రుధారలు గ్రమ్ముకొనఁగ, నన్నెలఁతుక దీనయై యడలుచున్న. ఉ. రా. ౬. ౨౯౩.

౨. ప్రియురాలు, భార్య.

క. ఈమాడ్కిఁ జూడ నను న,క్కామినిఁ గడుఁ దిరిగి తిరిగి కనుఁగొనెదు నీ, వేమి యిది నాకుఁ జెపుమా, నీమది యని యతని సతి నెలఁతుక పలికెన్. కళా. ౩. ౧౭౪.

నెలకట్టియ(ట్టె). వి. (నెల¹ + కట్టియ.) అర్థచంద్రాకారముగ నున్నబాణము.

(యాతుగాతుసదానవగణములు.) వ. ...బల్లెములు బల్లెముల నొఱువ నమర్చియుఁ జెమర్చియు నెలకట్టియలు నెలకట్టియలపై నిలిపియుఁ దెలిపియు...నారాయణుం డాఁక...ఉ. హరి. ౬. ౫౦.

నెలకట్టు. వి. ((క. నెలెగట్టు) నెల² + కట్టు.) శిలారత్నాదినిబద్ధభూమి, కుట్టిమము.

సీ. ...దాగులనునుఁగాంతి నయ్యెడ పద్మరాగంబుల నెలకట్టుకరణి నొప్పు. భార. విరా. ౪.

ద్వి. నెలకట్టు కట్టించి నిమిషమాత్రమున,వరర
త్నఖచితసువర్ణాలయంబు,విరచించి...బస.
పు. ౬. ౬౪౮ పం.

గీ. క్రేగ్ల దాఁటెడుచూపులు క్రింద నిండఁ,
గ్రమ్మి నీలాలనెలకట్టుకరణి మెఱయ. రాజ.
చ. ౩. ౧౪౧.

నెలకువ. వి. (త. నిలై.) √నెలకొను) స్థానము, ప్రదేశము.

క. ఐనను రావణుఁ డఁట రిపుఁ, డా నెలకువఁ
జొచ్చి పాదవితఁట పోరను నీ, చే నెత్తురు
గాకుండఁగ, వానిం జంపితఁట తగదె వర్ణన
సేయఁగన్. నిర్వ. ౨. ౧౧.

నెలకూన. వి. (నెల¹ + కూన.) ౧. బాలచంద్రుఁడు.

సీ. చెలువైనకళ లీనఁగలచిన్నినెలకూన పృథు
లవజ్రపుసరిఫేషగాఁగ. వ్య. వి. ౩. ౨౦.

గీ. ఏది మినుజాలు కనువాలు సిత్రకేలు,నేది
తోల్చిర మెడచార యొయికతోర, యేది
నెలకూన సామేన నిడివచాన, యితఁడు జేజే
లదొర యని యెటుల నందు.చెన్న.౩.౫౨.

౨. అర్ధచంద్రాకృతిగ నుండునది- నఖక్షతము, నెలవంక.

సీ. నెలఁతగుత్తపుగుబ్బనెత్తమ్మిమొగ్గల నెల
కూనసోఁకులు నిగుడకుండ. వసు. ౬.౯౧.

గీ. తళుకునెలకూన లునుపక తనివితీఱఁ, గౌఁగి
లింపక...చంద్ర. ౫. ౯౫.

నెలకొను=నెలవుకొను,నెక్కొను.అ. క్రి. (త. నెలెగూళ్. నెల² + కొను.) ౧. పాదుకొను, కుదురుపడు.

క.కలగొన రాజసతామసము లయినభావములు
వికృతిఁ బొందింపఁగ మర్త్యుల కేకాంతిక
వృత్తిని,నెలకొనఁగా నెట్లు వచ్చు నిర్గలధి
షణా. భార. శాం. ౬. ౫౦౪.

ద్వి. నెలకొని యిటమీఁదనీవునీసుతుఁడు, నిల
యెల్లఁ గైకొని యిప్రకు భోగింపుఁడు...
రం. రా. అయో. ౧౨౩ పు. ౨౪ పం.

క. నెలకొన్నభక్తి సద్గురు,కులచూడారత్నమగు
నఘోరశివాచార్యుల దివ్యపాదపద్మంబుల
కు నమస్కృతి ఘటించి పూతాత్ముల మై.
వరాహ. ౧. ౧౯. విక్ర. ౫. ౧౭౨.

౨. నిలుచుండు; ఉండు.

గీ. నేయపున నిట్టు లద్దులు నేయపడ్చి,రామకృ
ష్ణము లొకట శ్రీరామముఖ్యు లొకట నెల
కొని తమతమయూరుబలంబు,వెలయ లంఘిం
చుచుండిరి వేడ్కమీఱ. దశ. ౯. ౧౧.

సీ. వింగడాం బైటిముంగిట నెలకొన్నబృందా
వనికి ముగ్గు పెట్టుఁ డాన. ఆము. ౪. ౫౦.

క.ఫలములుగోరక కర్మం,బులు నడపుచు వాని వి
మలబోధాగ్నిహుతిం,బొలియించుచు నిర్ద్వం
ద్వత,నెలకొను నేకాంతిజనులు వినుఁ గంద్ర
హరి. భార. శాం. ౪. ౨౩౯. ఉ. రా.
౫. ౨౪౮.

౩. కలుగు, సంభవించు.

ఆ. తలఁపునకుఁ బ్రియంబు దనబుద్ధి నెలకొన,
నాక్షణంబ పంకజాక్షుపాలి, కరుగుదెంచి
వినయ మలరార నిట్లని, దివిజశిల్పి పలికెఁ
దియ్య మెసఁగ. హరి. ఉ. ౨. ౧౫౪.

క. చెలఁగరు కలఁగరు సాధులు,మిళితము లయి
పరులవలన మేలుం గీడున్,నెలకొనిన నైన
నాత్మకు, నొలయువు సుఖదుఃఖచయము యా
గ్రము లగుచున్. భాగ. ౧.౪౯౪.పాండు.
౨. ౩౪.

౩. కడఁగు, యత్నించు. (ఈ యర్థమున నిది కొన్నిపట్ల పాదపూరకముగా కానవచ్చుచున్నది.)

క. ఆరీతి మహోపాయము,నేరిచినన్ జారఁ
గవయ నెలకొను మన స్సౌ,రార జగజంత

యుని తెలవాఱుటఁ గని భామ కేళీవసతికిఁ
జనియెన్. హంస. ౩. ౨౮౩.

చ. నెలకొని కృష్ణరాయధరణీభుజుఁ డత్తఱిఁ
భూమిపాలుతోఁ, గలవ నెనెర్చి...పారి
పీఠి. ౨౨.

ద్వి. నెలకొని తొమ్మిదినిధులును ధనదు, నలఁగు
లై నందనవనములోపలికిఁ, గ్రమ్మఁగొనిపో
వ...రం. రా. ఉ. ౩౮ పా. ౧౩ ప.

నెలకొలుపు(ల్పు)=నెక్కొల్పు. నెలవుకొలుపు. స. క్రి. (√నెలకొను.)

(పాదుకొల్పు, నిలుపు.)

వ...భావంబున భూతనాథు నెలకొలిపి యక్కుం
భభవసంభవుండు...భార. సౌ. ౧. ౧౧౦.

(పెట్టు, ఉంచు.)

చ...చుక్కలదొర యెండదాడి విని గ్రక్కు
నఁ దానును గాంతి వీఁకలోఁ, బల నెలకొల్పె
నాఁబలుకఁ బాటె నిశాంతనిశాంతదీపికల్.
పారి ౨. ౧౬.

నెలగ. వి. ధనము.

క. కలిమికిని దగినకొలఁదిని, నెలగల వెలి విడు
వకున్న నిలు పెక్కుడి దొఁగలయఁగ నిండి
నచెలువున, కలుఁగించుక విడువకున్న నాఁ
గనిభంగిన్. ద్వా. ౨. ౧౫౩.

నెలచట్టు. వి. (నెల¹ + చట్టు.) చంద్రకాంతమణి.

రగడ. నెలచట్టుగెంపరయ్యె నీపాదములఁ గ్రక్కఁ.
ఉ. రా. ౬. ౬౧.

సీ. చిలుకునీరు దొలంకఁ దెలివొందు నెలచట్టు
పల్లెరంబుల మ్రోల జంతిసాఁగి. చంద్రి. ౪.
౯౯.

ద్వి. నెలచట్టుకోటల నిద్దంపుఁ జుణుల, నలరెడు
నగరంబునందుఁ జూపట్టు. ద్వి. పరమ. ౩.
౧౪౬ పా.

నెలతాలుపు(ల్పు). వి. (నెల¹ + తాలుపు.) చంద్రశేఖరుఁడు, శివుఁడు.

క. అయ్యానసద్యశుణావని, యయ్యానమంత్రిమణి
నరసమాంబ వివాహాం, బయ్యె సపార్యకుమా
రిని, నెయ్యంబునఁ బెండ్లియైన నెలతాల్పు
రహిన్. ఉ. రా. ౧. ౩౩.

సీ. నెలతాల్పుదేవర యలిగినఁ బలి గాదు వెం
డిగుబ్బలి దేక యొండదనింపు. యయా. ౩.
౩౮, ౪. ౫౪.

నెలత్రావడము. వి. (నెల¹ + త్రావడము) చకోరపక్షి, వెన్నెలపులుఁగు.

సీ. తరుణిమాపులు నెలత్రావడంబులఁ బ్రోచు
నివురుచాయల వెన్న యింతిమోవి. హం. స.
౪. ౪౩.

నెలదారి. వి. (నెల¹ + దారి.) చంద్రశేఖరుఁడు, ఈశ్వరుఁడు.

క. బంగారుబిందె లిడి యయ్యు, ప్పొంగుచు ము
క్కంటిపీటఁ బోలుచు రతనం, పుంగడవలు
గడువేడ్క నొ, సంగిన నెలదారిచెంతఁ జ
క్కఁగ నిలుచుచున్. రామే. ౨. ౫౧.

సీ. అసురేంద్ర నీ వంప ననుకంప జనియింపఁ
బొలదిండి నెలదారిపురముఁ జేరి. దశా. ౨.
౯౯. (ఇట శ్లేషవాచకము.)

నెలదిండి. వి. (నెల¹ + తిండి.) విధుంతుదుఁడు, రాహువు.

క. అగినెవరుల్ కరకరిచే, నెగయందోఁ జేటి
చాల్పు లేఁగున్ దలంచె, తోఁ గరాచపసుపు
లన్ వెస, నగుబంచు నెలదిండిపిండుదాక్క
నుపగిదిన్. యయా. ౪. ౧౧.

గీ. తొలంక మిగ్రిగినకొఱనెల తెన్నెలపులందుఁ,
గడఁగి వెదల్గించు నెలదిండిగాము లనఁగఁ,
గొమ్ముఁబందులు వెడలె ఘుర్ఘురము లడరఁ,
బొదలలో నుండి...యయా. ౨. ౫.

http://telugutthesis.com

నెలపట్టి. వి. (నెల¹ + పట్టి.) సౌమ్యుఁడు, బుధుఁడు.

క. నెలపట్టి యిటుల నలరఁగ, నిలయై యొకనెలయు మరల నిలుఁ డై నెలయున్, మెలఁగుచుఁ గ్రమమునఁ దొమ్మిది, నెలలు సనఁ బురూరవుఁ గనియె నది యంతన్. శా. రా. ౨. ౪౯౨.

ఇట్లే: నెలచూలి మొ.

నెలపాలు = నెలవీసము. వి. (నెల¹ + పాలు.) చంద్రకళ. (శ. ర.)

నెలపురుడు. వి. (√ నెల¹.) మగశిశువు పుట్టినది మొద లొక నెలవఱకును స్త్రీశిశువు పుట్టినది మొదలు నలువదిదివసములవఱకును తల్లికి ఉండు జాతాశౌచము.

(వ్యవ.) ఆమె యింకను నెలపురిటిలోనే యున్నది.

నెలపులుఁగు (గ్గు) వి. (నెల¹ + పులుఁగు.) చకోరపక్షి.

సీ. చనుజక్కవలను మెప్పున కిడ్డబిసఖండముల లీల హారముల్ ముద్దు గులుకఁ, గనుఁదోయి నెలపుల్గుగవ తుంచుతళుకువెన్నెలవీఁకఁ గప్పురంపుఁదిలక మమర. చంద్రా. ౩. ౯౨.

నెలపొడుపు. వి. (నెల¹ + పొడుపు.) చంద్రోదయము.

చ. లలితము లైనయాపరిఖలం దగుమేడల వారభామినుల్, నెలపొడుపు ల్గనుంగొనుచు నిల్చునాయారము చూచి... కళా. ౧. ౧౧.

నెలబాల. వి. (నెల¹ + బాల.) ఋతుమతి. (చి. ని.)

నెలమసలు. అ. క్రి. (నెల¹ + మసలు.) నెల దప్పు, గర్భోత్పత్తియగు; గర్భవతియగు.

క. పారివనమాలికయంతము, ధరణీపల నతిశయింపఁ దలఁచిన దైయ్యు, [illegible] కాంతయు, దరమఁ బ్రవేశింప నతికిఁ దగ నెలమసలెన్. విప్ర. ౧. ౨౧.

క... భవత్ప్రయాణకాలంబున నీ, కులకాంతాతిలకం బీ, యలికచ నెలమసలియుండు టది యెఱుంగ వొకో. శుక. ౧. ౧౪౦.

నెలమేపరి. వి. (√ నెల¹.) రాహువు, విధుంతుదుఁడు. (శ. ర.)

నెలమొలక (లక). వి. (నెల¹ + మొలక.) బాలచంద్రుఁడు, నెలకూన.

సీ. తనతలనెలమొల్క తళతళ జిగి గుల్కఁ జెలయుచు త్రిపురారి యెపుడు గాఁగ. ఇందు. ౧. ౨.

నెలయల్లుఁడు. వి. (నెల¹ + అల్లుఁడు.) మన్మథుఁడు.

గీ... నెలయల్లుఁడు వెడవిలుతుఁడు, నాఁగ మరునాఖ్య లగు... ఆం. భా. ౧. ౪౫.

నెలయు. అ. క్రి. (క. నెలసు.) ఉండు.

సీ. పరితాపవేదనాపరవశంబునఁ దూలి నెలవిన చిత్తంబు నెలవుకొనఁగ. కు. సం. ౫. ౬౩౪.

చూ: నెక్కొను, నెక్కొల్పు, నెక్కొలు, నెల², నెలకట్టు, నెలకువ, నెలకొను, నెలకొలుపు, నెలవరి, నెలవీడు, నెలవు, నెలవుకొను, నెలవుకొలుపు, నెలవుపడు, నెలవుపఱచు, నెలవొందు.

నెలయూటి. వి. (నెల¹ + ఊటి.) అడవిలో నుండెడిఒకజాతిఫలవృక్షము, ఒకజాతిఊటిచెట్టు.

సీ. నేరేడుపండులు నెలయూటిపండులుఁ గొండమామిడిపండ్లు దొండపండ్లు. కాశీ. ౩. ౫౯.

నెలరేక. వి. (నెల¹ + రేక.) చంద్రరేఖ.

సీ. నెలరేకనుదుటిపై నీలైనకమ్మకస్తూరిగీర్వామంబు సౌరు మీఱ. ఇందు. ౧. ౨౦.

నెలఱాయి. వి. ప్రా. (నెల¹ + ఱాయి.) చంద్రకాంతశిల, చలువఱాయి.

సీ. నెలజాతిచాలునిగ్గులలోననిమిసిన్నిటి రాయం
చగముల నార్భటులజవేన. రామా. [illegible]

ద్వి. తళతళ మను వెంజిశలుపులు మించు, నెల
జాలతిన్నెలు నీడలు దోఁచు, నీలాలకంబా
లు...ద్వి. హరిశ్చం. పూ. ౧౭౨ పం.

మ. నెలజాచొక్కపు మేడలోన మగజాసిద్దం
పుఁగీల్దూఁగుటు, య్యెలతో బాలను నుంచి...
అలరుంబోఁడులు జోలఁ బాడుదు రమందా
నందసంధాన తై. చంద్రా. ౨. ౪.

నెలవంక. వి. (నెల¹ + వంక.) ౧. నెలపూస, బాలచంద్రుఁడు.

సీ...పసమించు నెలవంకనొసలి దాని... గీ. సా
గసునడదాని నక్కన్నెఁ జూచె నతఁడు.
ఉ. రా. ౨. ౧౭౮.

సీ. నెలవంకనామంబు సలలితంబుగ నుంచి తిరు
చూర్ణ మామీఁదఁ దీర్పఁ జేసి. వీథి. ౧౪.
(నెలవంకనామము = బాలచంద్రాకార మగు బొట్టు.)

౨. నఖక్షతము.

సీ. బింకంపుసానులవంక రాపడి నెలవంక సైఁ
బూనినవాని మాని. వసు. ౧. ౪౬.

చ...నెలవంక లుంచి చక్కనిపలిఁగుబ్బ చన్నుఁ
గవఁ గౌఁగిటఁ జేర్చ నిఁ కెప్డు గల్గునో. దశా.
౨. ౩౦౯. నరస. ౪. ౯౭.

నెలవంకకత్తి వి. (√ నెల¹.) అర్ధచంద్రాకారము గలకత్తి.

సీ. నీలిసాలుపమీఁదఁ గీలుకొల్పినయట్టి నెలవం
కకత్తులతళుప లొసఁగ. చిత్రభా. ౩. ౧౭౫.

నెలవంకకోలు. వి. (√ నెల¹.) అర్ధచంద్ర బాణము.

సీ. కనుఁగొని యాతండు గరుడతుండాహతిఁ
బడగలు దెగిపడ్డపన్నగముల, గతిఁ గానఁబడ
నవి ఖండంబులు గఁ నెలవంకకోలల ద్రుంచి
వైచి మఱియు. భా. రా. యు. [illegible]

ఇట్లు: నెలవంకతూపు.

ద్వి...తిలిరఁప [illegible] నెలవంకతూపు
సంధించి, [illegible] నిండ మరు [illegible] రంటు
చేసి. ద్వి. ప [illegible] ౩. [illegible] పా.

నెలవత్తి(తి). వి. (నెల¹ + వత్తి.) ౧. పూగఖండము, పోఁకపలుకు.

సీ. పూగఖండములు పోలుచు బాగాలన నెల
వత్తి యమరఁగను ... ఆం. భా. ౨. ౧౬౪.

క. ఎవ్వరు దెచ్చిరో కస్తురి, నువ్వుటమీఁది
కె నెలవత్తులు [illegible] యన్న
[illegible] బహు. ౫. ౧౪౯.

౨. వచ్చకప్పురపుఁబలుకు.

సీ. మంచివాసనల వాసించిన నెలవత్తిబాగాలు
రాసులు పడఁగఁ బోసి. శశా. ౪. ౬౦.
(నెలవత్తిబాగాలు = కప్పురబాగాలు.)

నెలవరి. విశే. (నెలవు + అరి.) ౧. కాపురముండువాఁడు.

క. ముజ్జగములనెలవరి నిజ, మజ్జనసంశీలబుద్ధిమ
జ్జనసుఖభా, [illegible] జీవన యగు, నజ్జాహ్న
విఁ జేరి...రామా. ౫. ౨౦.

వ...జడదారిఁడెందంబు నెలవరి పదినూఱుపేరులఁ
దిరుగుజేజే... ప్రబంధ. ౨౧౬.

౨= నెళవరి. పరిచితుఁడు, పరిచయము కల వాఁడు.

సీ. తేనెగుంపుల లికలిపలాడు లేఁగొనవంటిచో
టికి నెలవరి యటంచు. కువల. ౧. ౨౦.

౩. సజ్జుఁడు, సలపరిచయము కలవాఁడు.

క. తలవరులుఁగ నెలవరులుఁగ, బోలపరులుఁగ
వచ్చి యంతఁ భూపాలునితో, మలలందుఁగ
నెలలందుఁగ, శిలలందును నెల్ల నారసితి
మే మందుఁగ. సారంగ. ౩. ౨౩౯.

ద్వి. తలవరుల్ నెలవరుల్ తామె ర్మై యచ

టుఁ, జెలఁగుచుండిరి రాజశేఖర యతీ. అ. ముఁ. క. ౧. ౮౯ పా. ౧౧ పం. శుక. ౧. ౧౬౮.

నెలవీడు. వి. (నెల² + వీడు.) ఉనికిపట్టగుపురము.

చ. తలఁపులతిట్ట భాసురలతాంత మాసలపట్టి
నిల్లు గోర్కులనెలవీడు వల్లవాలకాంతము
...ఉ. సం. ౫. ౫౯౪.

నెలపీసము=నెలపాలు. వి. (నెల¹ + పీసము.) చంద్రకళ. (శ. ర.)

నెలవు. వి. (√నెలయు. సం. నిలయః. ప్రా. నిలఓ. త. నిలై. క. నెలె. మ. నిలా.) ౧. ఉనికి, స్థితి.

క. కొలువున నెలవు వహించిన, చలువను సాష్టాం
గ మెఱఁగి...విక్ర. ౨. ౨౦.

సీ. అను నాసీరునహంకారగరిమకు నిషధాచల
ముమీఁదినెలవు సాక్షి. హర. ౭. ౨౨.

౨. వాసస్థానము, ఉనికిపట్టు.

గీ. చలువనెల వైనమత్త్యాలచవికలోన. హర.
౪. ౭౮.

క. ఎయ్యది కుల మెయ్యదినెల, వెయ్యది నీనా
మధేయ మిచ్చోటికి రా, నెయ్యది ప్రస్తుత
మనినం, దొయ్యలి యాబ్రహ్మచారితో నిట్లని
యెన్. వైజ. ౨. ౫౯.

౩. స్థానము, చోటు.

క. జీవుఁడు శుక్రచ్ఛాయా, భావితుఁ డైనపుడు
విష్ణు భావించుటకుం, దా వేఁకరి యగుఁ
జిద్గత, భావ మొసఁగు గుణము తేజిపండగు
నెలవున్. భార. శాం. ౫. ౪౨౧.

క. ఎయ్యది నీ వుండెడునెలవు ..విక్ర. ౨.
౨౪౪.

గీ. నాభికందంబు క్రిందట నలినగంధి, కుండలీశక్తి
దేవత యుండునెలవు. కాశీ. ౨. ౨౨౫.
ఆం. భా. ౨. ౧౩.

౪. భాగము, ప్రదేశము.

గీ. నేమి విడిసినకతన నన్నేలునెలవు, నేమిశం
బరఁగ నదియు తా నైమిశంబు. కాశీ.
౧. ౭౩.

౫=నెళవు. పరిచయము, స్నేహము.

చ. నెలవున రాగసంపద వసించు చాయపికాంగ
వంబునన్, దెలిసి నవాంకురాక సుమనోనికరు
పూర్ణిక్కఁ దాన మూర్ఛ్ని...నంద్రి. ౪. ౯౨.

౬. పట్టు, ఊఁత.

ఆ. నీకుఁ జూడ ముష్టినెలవు నాకిప్పుడు, గాఢత
యును బాణతిమఁ దొంటి, యట్ల యొం
డు భంగి యై తోఁచెనో నాకు, నన్నురూపు
సెప్పవన్న పుత్ర. భార. ద్రో. ౩. ౧౯౦.

శ్లో. కచ్చిద్గాండీవజః ప్రాణస్తథైవ భరతర్షభ,
ముష్టిశ్చ తే యథాపూర్వం భుజయోశ్చ బ
లం తవ, న వా కచ్చిదయం కాలః...సం.
భార. ద్రో. ౧౦౩. ౭.

౭. నెలవు, వ్యాపనము.

సీ. అవని యెల్లను దాన యైనది యనఁ దనసీడ
నొప్పారెను నెలవు గలిగి. గీ. తనయనొక్క
మహావటతరువుఁ గాంచి. హరి. ఉ. ౧. ౩౩.

విశే. (త. నిలవు.) ౧. నలువు, సుందరము.

గీ. ఫాలమునఁ గుంతలంబు తేర్పఱచినపుడు,
నెలవుగాఁ దోఁచె గిరికన్యనెమ్మొగంబు.
హర. ౪. ౯౨.

౨. పరిచితము, ఆలవాలైనది.

చ. నెల వగువాయువేగి బలుసేర్పరి గద్దరి
యుక్కుగుండు ... తుపాకి సాఁగఁజే,
ర్లలొడిసార మేయముల నత్తఱిఁ దెచ్చిరి
కొంత ఉద్ధతిన్. ఇందు. ౨. ౫౯.

నెలవేదు=స్థానభ్రష్టమగు.

మ. కలగుండై నెలవేది యట్లు వరటాకారంద
వాదిద్విజా, వళిఘోషించుటకన్నమున్న...
వసు. ౨. ౧౪౨.కవిక. ౬. ౭.

నెలవుకొను. అ. క్రి. (√నెలవు.) ౧. పాదుకొను, స్థిరపడు.

క. ...వలఱినియందు... అక్కురంగలోచనచూపు నెలవుకొనిరి... శైవ. ౫. ౧౮౩.

సీ. పరితాపఖేదనాపరవశంబునఁ దూలి నెలసిన చిత్తంబు నెలవుకొనఁగ. కు. సం. ౫. ౬౩౪.

౨. వర్తిల్లు, ఉండు.

గీ. బంధులకు నెల్లఁ గన్నులపండు వగుచు, నీవుఁ దమ్ములు సుఖవృత్తి నెలవుకొనుఁడు. భార. శల్య. ౨. ౧౨౮.

౩. కలుగు, జనించు.

సీ. దైవయోగంబునఁ దగినయుద్యోగంబు నీమానసంబున నెలవుకొనియె. భార. సౌ. ౧. ౬౦.

సీ. అనిన నాయింతి నాయందు నద్రియందు నీకుఁ బ్రియం బేల నెలవుకొనదు. మార్క. ౪. ౨౪౪.

గీ. నిర్భరశ్రాంతి నడకల నెలవుకొనియె, నక్కురంగేక్షణకుఁ జీరచిక్కుటయును. వేం. పంచ. ౫. ౬.

౪. వ్యాపించు, ప్రసరించు.

గీ. జననమరణాదులైనసంసారదురితములకు నగపడకుండఁగఁ దొలఁగు తెరువు, కనువెలుంగు నీ కిచ్చితి ననిన లేచి, నిలిచి సంతోష మెద నిండ నెలవుకొనఁగ. భార. విరా. ౧. ౨౩.

నెలవుకొలుపు(ల్పు)=నెక్కొల్పు, నెలకొల్పు. స. క్రి. (√నెలవుకొను.) ౧. పాదుకొలుపు, నిలుపు.

క. శివుని నివ్వాక్యంబులు, భావంబున నెలవుకొలిపి పరమసమాధి, శ్రీ వాటింపుము... భార. అశ్వ. ౨. ౨౧౯.

క. కావున భూమియుఁ గనకము, గోవును దానార్హవస్తుకోటికి నెల్లం, దీవినుతా యెక్కుడగుట, నీవిమలోదాత్తబుద్ధి నెలవుకొలుపుమీ. భార. అను. ౩. ౧౧౧.

౨. ఉంచు.

సీ. చరణపీఠంబుల గరుడాంకమణిఖండతులసీదళంబులు నెలవుకొలిపి. శైవ. ౯. ౧౧౨.

౩. అమర్చు.

సీ. మెఱుఁగులఁ గ్రిక్కొనుకొఱనెఁ గేతకిదళములతో వేణి నెలవుకొలుప. కు. సం. ౩. ౨౬౯.

నెలవుపడు. అ. క్రి. (నెలవు+పడు.) నెలకొను, నిలుచు. (చూ. నెలవుపఱుచు).

నెలవుపఱుచు. స. క్రి. (√నెలవు.) నెలకొల్పు, నిల్పు.

సీ. భానుతనూభవప్రముఖుల నెల్లను నిజనిజపదముల నెలవుపఱిచి. చం. రా. ౪. ౧౬౮.

నెలవెలుఁగు. వి. (నెల¹+వెలుఁగు.) చంద్రకాంతి, వెన్నెల.

క. నెలఁతుకకన్నులనంగాఁ, బొలుపగు నెలవెలుఁగుమేపుఁబులుఁగులు దమిచేఁ, గొలఁదిరొఱుంగక తిని వెన్నెలఁ గ్రక్కెడు ననఁగ నెసఁగు నెలకొనునగవుల్. యయా. ౪. ౩౫.

(నెలవెలుఁగుమేపుఁబులుఁగు=చకోరము.)

నెలవొందు. అ. క్రి. (నెలవు+ఒందు.) నెలకొను, వ్యాపించు.

సీ. లేనవ్వువెన్నెలల్ నెఱవొందెఁ దెఱఁగంటి తెలిగంటిగమిమోవితలిరులందు. సమీర. ౧. ౬౪.

నెలి(ల్లి). వి. అగ్నిమంథము, ఒకవిధ మైనకూరాకుచెట్టు.

చ. గురుగొఱబొద్ది చెంచలియుఁ గుప్పలి చిత్తెగిర్స తుమ్మి దుసరి బలుగూటిబొద్ది నెలిచక్రిడి పల్లెరు... హంస. ౪. ౧౩౨.

[illegible] నెల్లికొయ్యలు ద్రచ్చి... మనుచ. ౪. ౬౦.

సీ. శారద పురపౌన్న వారిజముకు బొన్న వె
ల్లి మూలుగ గిల్లు నెమిలియడుగు. హంస. ౪. ౧౧.

నెళనెళ=నెళినెళి. వి. విఱుగుట మున్నగువాని యొండలిధ్వని కనుకరణము.

సీ. నెళనెళధ్వనులతో ఫెళఫెళ మనుగర్జి
తములు కర్ణక్షోభిఘాటి మొఱయ. హంస. ౪. ౨౨౧.

నెళవరి. విణ. (నెళవు+అరి³.) ౧. పరిచితుఁడు.

క. అళుకుచు మూర్ఛిలి తెలుసుక, కళవళపడి
లేచి మనను గాసిల్లంగా, భళిరా యని వెలు
వడి తన, నెళవరులను చూచికొనుచు నిలు
చున్నంతన్. హంస. ౧. ౨౩౧.

౨. మర్మజ్ఞుఁడు, గుట్టు తెలిసినవాఁడు. (శ. ర.)

నెళవు. వి. రహస్యము, గుట్టు.

చ...ఆమ్మదవతీమణి గర్భభరంబుఁ దాల్చె ని,
న్నెళవు గృహంబులోపలను నిక్కముగా
వివరింపఁగాఁ దగున్. అని. ౩. ౧౦౫.

ఆ. నీవు గలుగుచోటు నెళవు దెలియువాఁడు,
వసుధయందుఁ ద్రోవ వదలఁ డెందు. వేమ. ౩. ౭౭. వేం. పంచ. ౧. ౨౪౯.

౨. మర్మస్థానము, ఆయువుపట్టు.

సీ. మఱపించి యొల్లనిమర్మంబు లంటుచోఁ బు
ణికిళ్ల నెళవులు పుణికివైచి. కవిక. ౩. ౨౨౨.

౩. అభ్యాసము, అలవాటు.

సీ. కాలములం దప్పక త్రిసంధ్యలందు సుమా
ధీశుఁ బూజించునట్టి నెళవు. చెన్న. పీఠి. ౯౭.

౪. (=నెలవు.) పరిచయము. (చూ. నెళవరి.)

విణ. యుక్తము, సమంజసము.

సీ. నెళవుగ మాటాడ నేర్చునో నేరదో పురు
షుల పను లౌను పాలఁతిచేత. వేం. మా ౫. ౪.

జ: నెళవరి.

నెళినెళి=నెళనెళ.

క. అట్టిమెడఁ బుండ్రనఁదను, దట్టించి యుద్దా
ద్వహంబు దళముష్టిహతిన్, బిట్టుపవ న
యిదుముష్టుల, నెట్టు వోడిచె నతఁడు నొడ
లు నెళినెళి యనఁగన్. ఉ. హరి. ౩. ౪౨.

నెవడు=నెగడు. అ. క్రి. వెలయు, ప్రసిద్ధికెక్కు.

గీ. కువలయప్రీతి కాముఁడై నెవడురాజు, గాఢ
రూఢప్రసన్నతఁ గాంచి తిరుగ, సాధుబు
ద్ధిగా వైతళంబరారి. వేం. పంచ. ౪. ౧౫౦.

నెవము=నెపము. వి. (సం. నిభః. త. నిపం.)

౧. మిష, వ్యాజము.

క...ఆతఁడును దత్నే,వనతాత్పర్యంబు తగ
నెవం బిడి యేప్రొద్దును వెదమను గగుమని
తో, ననువర్తింపంగఁ గించిదవశిష్టము గాన్.
హరి. పూ. ౧. ౭౩.

గీ. చివుకఁగొమ్మొవిచెఱఁ గాటు నెవము గాఁగ,
తామరసనేత్ర కోపింపఁ దగదు సుమ్ము.
నైష. ౭. ౪౪. అచ్చ. రా. బాల. ౧౧౦.

౨. తప్పు, నేరము.

ఉ...మహీ,వల్లభ తత్కథయు నెవంబున సర్వ
ము నెల్ల సగ్నిలోఁ, ద్రెళ్ళఁగ ... భార.
ఆది. ౧. ౧౨౫.

నెవయఁబడు. అ. క్రి. (నెవయన్+పడు - స్వార్థమున.) ఎగయు, ఎగురు.

క. దివిజులు తొలుదాఁకునఁ దమ్మెచ్చిన దను
జులను మనఃకులేశ్వరశరముల్, పావయని
మంటలు మింటికి, నెవయుంబడి కడప వెం
వనె నిలిచిరి వారున్. కవి. ౫. ౩౪.

నెవయు=నెగయు. అ. క్రి.

(ఎగయు, ఎగురు.)

క. పవనసఖుఁ డుగ్రకణములు, నెవయఁగఁ దన

http://telugutthesis.com

పాడవునూ పెనిన ధుని ప్రోలన్. భార. సభా. ౧. ౨౫౪.

జః నెవయఁబడు.

నెవులు= ~~[illegible]~~ అ. క్రి. బాధ నొందు. ~~(బాధనొందు.)~~

సీ. క్రొవ్విరు లెసఁగి పూగొలలమో పోపక నవ కంపురేఁడీఁగ నెవులునట్లు కు. సం. ౪ ౫.

వి. = నెగులు (నొగులు, బాధ.)

క. కనుఁగొని కృష్ణుఁడు బలదేవుని కిట్లను వా యములకు నెవులు గడు పెనమైఁ, జననిచ్చు టగావున నీ, వనమూ కొనిరమ్ము రథము నల్లన పనుకన్. హరి. పూ. ౩. ౨౨౦. (చి. ని. పా. 'తెవులు' ముద్రి. పా.)

నెవ్వ. వి. ౧. అభావము, లేమి; దారిద్ర్యము.

శా...వర్షంపునెవ్వన్ రుజన్, హావల్లిం దిగునన్య భూప్రజల రా జాయాయిజాత్యోచితిన్, ప్రోకంగాఁ దగు...ఆము. ౪. ౨౪౭.

గీ. నెవ్వ యెడ్డడి లేమి నా నివ్వటిల్లు, రిక్తతయు నామధేయముల్...అం. భా. ౨. ౨౧౦.

ఉ. చేరి యొకండు నెవ్వఁబడి చిక్కుచుఁ జేరెఁ డఃశాలిధాన్యమే, కోరు నతండు పిమ్మట న కుంఠధనోన్నతుఁడై వసుంధరం, బూరికి సాటి గాఁ దలఁచు...భర్తృ. ౧. ౩౬.

గీ. చుట్టువాలును నెవ్వ పోఁగొట్టునాలు, బిట్టు గ్రాలుపసిండిక్రొంబట్టునేలు, మెట్టు జాలు పెం గిల్పస మెట్టఁజాలు, నట్టడాలును గలజగ జెట్టిఁ దలఁతు. అచ్చ. రా. బాల. ౩.

౨. శ్రమ, ఆయాసము.

గీ. తెల్లవారినగుఁడఁగికోళ్లలీల, నీళ్లమునుఁగుచు నోడ లెల్లఁ దెల్లఁబాఱి, నిట్రుపాసఁబులను గూడినెవ్వఁదొడరు, వెడఁగుబాఁపనతగులనఁ బడితి వేల. వాల్మీ. ౨. ౧౩౦.

గీ. నెవ్వఁ దెరువరి ఛల్లనీడమాఁకు, రోగి కౌజు నుబోలు మరుద్గణంబు, కోరి తాపత్రయవి దూరకారి శౌరి, నాద్య భవరోగవైద్య డాయంగఁ జనిరి. దాసు. ౩. ౩.

౩. దుఃఖము, వ్యథ.

గీ. నీమనంబునఁ దగిలిననెవ్వ యెల్లఁ, బలుకు నాతోడ నాతోడు పద్మనేత్ర, నావ నేఁటికి...చిత్ర భా. ౭. ౧౨౧.

శా. అన్నా లెల్లలు దంష్ట్రలన్ భగినులు న్నల్లుండ్రు మద్భాగ్యముల్, నిన్నుం బొమ్మను వేళ నేమనిరి మానెవ్వ ల్విచారింతురే. భాగ. ౧౦ పూ. ౧౭౨౧. (అపవ. అని ౪. ర.)

క. ఇవ్విధమున దివిజాధిపుఁ, డవ్వేలఁదుకఁబొందఁగాన కాఅటుపడఁగా, నెవ్వలు దొలంగిపోయిన, యావ్వడువున నినుఁడు పశ్చిమాంబుధిఁ గ్రుంకెన్. పద్మ. ౩. ౨౨. (చి. ని. పా.)

నెవ్వగ. వి. (నెఱ+వగ.) ౧. అధికదుఃఖము, మిక్కిలిచింత.

ఉ. నెవ్వగ యింత యేల విను నీ కెపు డెవ్వరు నీదుతమ్ములం, దెవ్వరు నూచినన్ జగము లిన్నియు గెల్వఁగలారు...భార. భీష్మ. ౨. ౧౧.

ఉ...ఇపు డెవ్వరు నెవ్వగఁ దీర్చువారలు... నీలా. ౨. ౮౨.

౨. సాంతఃచారణ, పూర్వాలోచన.

క. ఇవ్వైవహాయసలక్ష్యం, బివ్విలు మాపెట్టి నాటునేసినవీరుం, డిక్కవనితకు వరుఁ డగు నని, నెవ్వగమీరాజు మొలంకనియమము సేసెన్. భార. ఆది. ౮. ౨౩౦.

సీ. అతివిచారణసంజ్ఞయులరు నెవ్వగ యున... [illegible]. ౧. ౧౦౩.

నెవ్వడ. వి. (నెఱ + వడ.) మిక్కిలివేఁడిమి. అధికతాపము.

సీ. పొలయుచుఁ బూర్వుల... వెడ బీఁటువాఱి నెవ్వడ వడమోవితో ముడిఁగి వాడిన యెల్లవడఁతుమాప. కు. సం. ౫. ౫౪౯.

సీ. వానలు లేక నెవ్వడఁ బైరు లన్నియు వాడఁగఁ దొడఁగిన నోడి ప్రజలు. అచ్చ. రా. బాల. ౫౪. ('నెప్పడి.' ఉపముద్రి.)

నెవ్వడి. వి. (నెఱ + వడి.) నిండువడి, అధికవేగము.

క. వడముడి యారక్కసు న,య్యెడ కష్టధను, ప్రమాణ మెడ గలుగఁగ నె,వ్వడి నీడ్చి... భార. ఆది. ౬. ౨౦౬.

క. కడఁగి ద్రుపదానుజుఁడు నె,వ్వడిఁ గవ్వడి నేసె నూఱువాఁడిశరంబులం, గడు నలిగి వాని నన్నియు, నడుమన తునియంగ నేసె నరుఁ డస్త్రములన్. భార. ఆది. ౫. ౧౧.

క. అత్తఱి నీల్గక చిక్కిన, నెత్తురుఁ బ్రావుకుల వలన నెవ్వడిఁ జాల్పన్, గుత్తుకలక్కసుఁడు విని, మెత్తంబా టూని లోన మిగుల వడలుచున్. అచ్చ. రా. యు. ౧౯౬.

నెవ్వలి. విశే. (నెఱ + వలి.) మిక్కిలి వట్రువైనది; మిక్కిలి పెద్దది.

క. నెవ్వలిచన్నుల ప్రేఁగునఁ, జివ్వంకలు వంగఁగాను ... లే, మవ్వంపుఁ బోఁడులనూమిడి, క్రొవ్విరులం దొక్కుకొను ముకోమలకోనన్. కు. సం. ౯. ౩౧౨, ౯. ౧౨.

నెవ్వీఁగు. విశే. (నెఱ + వీఁగు.) మిక్కిలి నిక్కినది, ఉన్నతము.

క. వలపలిదిక్కున కించుక, మలఁగంగాఁ దుఱుమిడి కుఱుమాపుఁబుట్టం, బలపడఁ గట్టి జరకవ,ల్లెలమున నెవ్వీఁగు జన్నిఁగవఁ గప్పి తగన్. భార. విరా. [illegible]

తరువోజ. కెలకుల బూఁపు వెస నుచ్చలించు వెలుపునఁ గలుగు నెక్కొనుచందోయి. కు. సం. ౫. ౫౧౧.

సీ. పయ్యెదకొంగులోపలఁ బిక్కటిల్లెడు నెక్కొఁగుఁజన్నులనింపుఁ బసపు. కావ్యా. ౩. ౪౧.

నెసుళ్లు. వి. బ. ఒకజాతికీటకములు, ఈసుళ్లు.

చ. ఉరికినవిల్లుఁ ద్రుంచుటయుఁ జేసియు నొంచుటయున్ నెసుళ్లు వ్రుక్కిన చలమారఁ జంపుటయుఁ గోఁతిని జింకను గిట్టడంచుటల్. అచ్చ. రా. యు. ౧౧౯. (ఇట 'మగ్గలులు' అని భావము.)

నే

నే=నెయ్యి, నేయి. (ఇది ప్రథమైకవచనమందు సమాసమునందును గాన్పించుచున్నది.)

~~సం.~~ (ఘృతము.)

క. నావుడు సంజయుఁ డిట్లను దేవా పాండవులయలుక దృష్టద్యుమ్నుం, డేవెరవుమాట లైనను, నే వోసినయగ్నిభంగి నిగుడం జేయున్. భార. ఉద్యో. ౨. ౨౪౩.

సీ. నేయును నూనియయును వాయుధమ్ములునౌషధములు... భార. శాం. ౨. ౨౮౪.

ఉ. గుప్పెఁడు పంచదారయును గ్రొత్తఁగఁ గాఁచిన యాలనే పెసర్పప్పును ... క్రీడా. ౧౩౬. సాం. ని. మాన. ౪౩.

నేదొప్ప=నేతిదొప్ప, నేయిపోసిన పత్త్రచషకము.

శా. ఓరం బెట్టినయప్పళాలు కడలం దొప్పారు నేదొప్పలున్. పాంచాలీ. ౪. ౫౭.

(నేను + చెల్లు) సంతాపార్థక

నేఁజెల్ల=ఏఁజెల్ల. అవ్య. ~~(నేను + చెల్లన్ = నేను చెల్లునట్లుగా నేఁ జచ్చిపోను. (నేను + చెల్ల. సంతాపమును దెల్పును. అని శ. ర.)~~

తే. అక్కట నేఁజెల్ల నేఁజెల్ల పోకుమార, పోక

http://telugudthesis.com

నూభవ హేవత్స యనుచు నా త్రి. హరి. పూ. ౫. ౧౫౪.

నేఁడు. వి. ఔ. ౧. ఈదినము, జరగుచున్న దినము.

క. నేఁ డీబ్రాహ్మణుచేతం, బోఁడిమి సెడి యేను జిక్కి పోవకయుండన్, వేఁడిమి మెఱయు శరంబుల, వాఁడిమి సొం పెల్లఁ జూపవలయుం జుమ్మీ. భార. ద్రో. ౧. ౨౩౨.

క. అచ్చట నంతర్హితుఁ డై, యిచ్చఁ జనియెఁ దోఁచు నేఁటి యెల్లిటిలోనన్. భార. విరా. ౫. ౩౦౭.

౨. ఇప్పుడు, వర్తమానకాలము.

క. నేఁ డింక నెఱిఁగి యొరువుల, వాఁడఁగఁ దా యనుచు నేను వారిఁ దొఱఁగినం, బోఁడిమి సెడదే... భార. ఉద్యో. ౪. ౩౫.

సీ. చక్రవర్తిమహాప్రశస్తి నాఁడును నేఁడుఁ జెలఁగి ధర్మక్రమస్థితి ఘటించె. పారి. పీఠి. ౧౭.

నేఁత. వి. (√ నేయు.) ౧. బట్టలు నేయుట.

సీ. సరి లేని మంచిగుజ్జరి నేఁత పట్టుయుఁ బఱపైనరాయంచగఱులపఱుపు. ఉ. రా. ౬. ౧౬౦.

చ. పగడపుఁగోళ్లు కుందనపుఁబట్టెలు కళ్కుల నేఁతపట్టయం, చగఱులపాన్పు ముత్తెపుజాలి... కడు సొంపు వహింపఁగ నింపు పెంపు సం, పఁగివిరితావిదోమతెరమంచముపై హరి నిండుపేడుకన్. ల. వి. ౫. ౧౦౮. ('నేతిపట్టి' అపముద్రి.)

౨. ఇండ్లు నేయుట.

సీ. కఱవు గేస్తులయిండ్ల కప్పు నేఁతలయందు నుడివడి కలఁగుటల్ వడఁగులందు. అచ్చ. రా. బాల. ౫౯.

౩. సన్నబారచాఁపులు. కవిక. ౩౬. (శ. ర.)

నేఁతకాఁడు. వి. (నేఁత + కాఁడు.) తంతువాయుఁడు, బట్టలు నేయువాఁడు.

సీ. తంతువాయాభిధుఁ దనరు మగ్గరి యన నేఁతకాఁ డనఁగను నేఁతరి యనఁ, దోఁచుఁ దద్భేదములే... ఆం. భా. ౨. ౨౭౩.

ఉ... తొల్లిచే, నేతఁ బరిగ్రహించి యతిశిష్యునిచే నొక నేఁతకానిచే, దూతిక నొచ్చె నాత్మకృత్యదోషమువం గద... వేం. పంచ. ౧. ౨౧౪.

నేఁతపలక. వి. (√ నేఁత.) నేఁతకాఁడు నేయు నపుడు పడగుపేకలను ఉగ్గించునట్టిపలక, వాయదండము.

పీ... వాయదండము నేఁతపల కనఁ దగు. ఆం. భా. ౨. ౨౯౬.

నేఁతపురు(గు)వు. వి. (√ నేఁత.) స్త్రీ, సాలెపురుఁగు.

క. నేసి మఱి తాన క్రమ్మఱ, గ్రాసము గొను నేఁతపురువుగతి నీకలుగం, జేసిన యీవిశ్వమును ర, మాసఖ మ్రింగుదువు నీవ మరలన్ లీలన్. కవిక. ౬. ౧౮౨.

నేఁతపూఁబోఁడి. వి. (√ నేఁత.) సాలెపడుచు.

ఉ. ఆడుబుడక్కువానికి రయంబున భిక్ష యొసంగ నేఁతపూఁ, బోఁడి ప్రకోష్ఠకస్థలికిఁ బోయి... హంస. ౨. ౨౭.

నేఁతయంత్రము. మి. వి. మగ్గము.

సీ... నేఁతయంత్రము మగ్గ మనఁగను దనరుచుండు. ఆం. భా. ౧. ౨౭౬.

నేఁతరి. వి. (నేఁత + అరి³.) నేఁతకాఁడు.

సీ. తంతువాయాభిధుఁ దనరు మగ్గరి యన నేఁతకాఁ డనఁగను నేఁతరి యనఁ, దోఁచుఁ దద్భేదములే... ఆం. భా. ౨. ౨౭౩.

నేతృ సం. విణ. (బు. స్త్రీ. బు.)= నేజకుఁడు.

నేతవ్యము. సం= నేజనీయము.

నేజ(ము)= నేజా. వి. చిల్లకోల, తోమరము.

ఉ. ఆజవరాలిఁ జూచి యసురాళి సురాళి
విరాళి గొన్నచో...కల్వపూ,నేజను వైచె
నద్దనుజనేతలచిత్తము లుచ్చి పాఱఁగన్.
దశా. ౨. ౩౦౦.

సీ...నేజ బరిచి యీఁటె యనంగఁ బరఁగుఁ
గుంత,ము...ఆం. భా. ౨. ౨౧౩.

మ...ఆకంతుండు కేలువోయిఁ గొని నేర్పు
ల్మీఱఁ బూన్మొగ్గనే,జను దద్వక్షము గుప్ప
నం బాడిచె నోజన్ జైత్రుఁ డౌనా ననన్.
చంద్రి. ౨. ౪౩.

క. నేజముఁ గొని యిప్పోటున,నే జమునిం జేర్తు
ననుచు నిశిచరవీరుల్,జేజే లిడ సాహసము
న,జేజేలగజంబుకుంభసీమం గ్రుమ్మెన్.శశాం.
౫. ౨౫.

చ. నిగనిగ మించుచెంగలువనేజముతో వడిఁ
జిల్కతేజిపై, మగఁటిమి నెక్కి శూరుఁ
డయి మారుఁడు...సరస. ౩. ౩౩.

నేజకుఁడు. సం. విశే. (అ. జిశా. అ.) ౧. శుద్ధిచేయువాఁడు. ౨. బట్టలు ఉదుకువాఁడు. వి. అ. పుం. రజకుఁడు, చాకలి.

నేజనము. సం. వి. అ. న. ౧. శుద్ధిచేయుట. ౨. చాకిపని, బట్టలు ఉదుకుట. ౩. నేజనస్థానము, చాకిరేవు. ౪. బట్టలు ఉదుకుపలక.

నేజనీయము. సం. విశే. (అ. ఆ. అ.) శుద్ధి చేయఁదగినది,ఉదుకఁదగినది.

నేజా=నేజ.

ఉ...కల్వమొగ్గనే, జా నటు చిమ్మి...మానినిఁ
జీరిచీరి...భాను. ౩. ౨౩.

సీ. కడవన్నెజిగిపట్టునడికట్టుపడుదలఁ బట్టెంబు
నేజాయు బాగుమీఱ. దశా. ౧౦.౧౧౨.
సరస. ౫. ౪౦.

తమ్మినేజావజీరుదురము=మదనకదనము, సురతము.

గీ...పొదలోని కరిగి యమ్మించుఁబోఁడి, జారు
తోఁ గూడి తమ్మినేజాఁజీరు, దురమునను
దస్త్రయాకస్థతో రమించె. శుక. ౨.౫౬౪.

నేజి. సం. విశే. (న్. నీ. న్.) ౧. శుద్ధిచేయువాఁడు. ౨. ఉదుకువాఁడు.

నేజ్యము. సం=నేజనీయము.

నేటించు. స. క్రి. (√నేటు.) సత్యముచెప్పు.

క. కూటము లెఱుఁగవు మాతో, సాటికిఁ బద్య
ములు చెప్పి చదివెద విది బల్,చేటు సుమీ
యని పెద్దలు, నేటించినఁ గుకవి కదుఁ గినిసి
జగడించున్. అప్ప. ౨. ౩౫౧.

అ. క్రి. చాఁగిలఁబడు.

అ. నిన్నుసన్నుతించి నేటించి మ్రొక్కుదు,హరి
మురారి శౌరి యవధరింపు. భద్రరాజపుత్ర
చరిత్రము. ౩.ఆ.(శ.ర.దృఢపడు అని శ.ర.)

నేటు. వి. (క. నేటు.) ౧. సత్యము, నిజము.

గీ. నిజ మనఁగ నిక్కువం బన నిక్క మనఁగ,
నేటు నాఁగను సత్యంబు నెగడుచుండు.
ఆం. భా. ౧. ౧౧౪.

౨. నిశ్చయము, నిర్ధారణము.

ద్వి. నేటు గా నీకల్లనిజములు రెండుఁ,దేటగా
నిప్పుడు తెలుపకయున్న. ద్వి. సారంగ.
౨. భా. (శ. ర.)

దండకము...నీబూటకం బెవ్వరు న్నేటుగా
నారయ న్నేరగా...నీలా. ౨. ౮౧.

౩. లెక్క,గణన.

ఉ. ఆటలఁ బాటలన్ మరఁగి యమ్మునిమానులఁ
గూడి యుండుటల్,నేటుకు వచ్చునే సభల
...శుక చ. ౨. ౧౮౩.

విశే. ౧. దృఢము, గట్టిది.

ఆ. కలఁగి తేటవోదు గడి దప్పనెఱచును,నీటి
కుప్పనీరు నేటుమసు.ఆచ్చ. భా. ౮. ౨౧.

గీ... మహోదరుతోడ నేటుగ సుషేణుఁ,డును విరూపాక్షుతోడ రాముని యనుంగు, తోడఁ బుట్టువు నేడెఱఁ దొడర మఱియు. అచ్చ. రా. యు. ౧౨౯.

౨. తిన్ననిది, ఋజువైనది.

సీ. నీటిపై నుఱుకుచు నేటుగా నీఁదుచుఁ గ్రమ్మఱ నడవక దొమ్మిఁ జనుచు. అచ్చ. రా. యు. ౭౦.

క... తెలివి నొగి నన్నింటన్, బాటిలి తొలినుడి మిగులుచు, నే టగుచదువులకు నెల్ల నిక్కమిది యనన్. అచ్చ. భా. ౪. ౧౩.

౩. నర్మగర్భము, మేలముతోఁ గూడినది.

చ... వాలుఁజూపులన్, గిలకిలనవ్వులు న్నిగుల నేటుగుగాటపునూటిమాటలన్, గలిగివిటావళిం దిరముగా వలపింతురు వేశ్యలత్తఱిన్. రాజ. వి. ౧.౧౩౫.

జః నేటించు, నేటుకొను, నేటుచేయు.

నేటుకొను. అ. క్రి. (√ నేటు.) అతిశయించు, విజృంభించు.

క. నేటుకొని పండ్లు గొఱుకుచుఁ, జీటికిమాటికిని గసరు చిలుకం జెలుకా, బోటుల నలయించెదు నీ, గోటాపన యెన్నఁ డింక గూఁటం బడునో. నీలా. ౩. ౨౬.

నేటుచే(సే)యు. (√ నేటు.) స. క్రి. ౧. నిశ్చయించు, దృఢపఱచు; (నిజరూపమున) నిర్ణయించు.

ఆ. పొన్నపువ్వుదీటు పోల్చులోకులమాట, నోటుచేసి వేఱ్వబోఁటినాభి, విస్తరిల్లె నపుడు వెదఁదఱి యిని బోల్చె, నేర్పుకాండ్రమాట నేటుచేసి. రసిక. ౬. ౧౦౦.

ద్వి. పాటి దప్పితివయ్య పాపపుణ్యములు, నేటు సేయఁగ లేక నిష్కారణముగ. ద్వి. ౮. పా. ౩. ౧౦౦ పా. ౧౬ పం.

౨. పాటిచేయు, గణించు.

ఆ. మసలివానిమాట ముద్దియమాటయు, నేటుచేసి యేలు నేల వదలి కటకటా కడింది కార్తకంబులు గలప్రాలము సొరఁగఁ దగునె పొలఁతిఁ గూడి. అచ్చ. రా. అర. ౧౦౯.

నేత. సం. విణ. (ఋ. త్రి. ఋ.) ౧. ప్రాపకుఁడు, పొందించువాఁడు. ౨. తీసికొనిపోవువాఁడు. ౩. ప్రవర్తకుఁడు, జరపువాఁడు. ౪. నాయకుఁడు, నడపువాఁడు. ౫. నిర్వాహకుఁడు, నెఱవేర్చువాఁడు. ౬. ఒడయఁడు, అధిపతి. ౭. కథానాయకుఁడు. ౮. (దండనాయులను) విధించువాఁడు. వి. ఋ. పుం. ౧. రాజు. ౨. విష్ణువు. ౩. నింబము, వేము.

నేతవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. పొందింపఁదగినది. ౨. కొనిపోవఁదగినది. ౩. నడపఁదగినది. ౪. నెఱవేర్పఁదగినది. ౫. జరపఁదగినది.

నేతిబీఱ. వి. (√ నేయి.) ౧. ఘృతకోశాతకి.

ఆ... గుమ్మడి, కాయ నేతిబీఱకాయ పుచ్చ, కాయ నక్కదోసకాయ పట్రవసాఱ, కాయ గాదు శ్రాద్ధకర్మములకు. వి. పు. ౪. ౨౭౪.

సీ. బీకర బీఱ నా బెలయుఁ గోశాతకి నేతిబీఱ యనంగ నెగడుచుండుఁ, దద్భేదనామంబు... ఆం. భా. ౨. ౬౦.

నేతిబీఱకాయ=అన్వర్థము కానిది. (సార్థకనామము కానిదాని కుదాహరణముగా దీనిని వాడుదురు.)

గీ. నిగమశర్మాభిధానంబు నేతిబీఱ, కాయయును బోలె నయథార్థగాథఁ దాల్చి, వైదికాచార దూరప్రవర్తనముల, వీటు విహరించుచుండు నవ్వీటిప్రోగు. పాండు. ౩. ౧౩.

నేతిబీఱపస=నేతిబీఱకాయయొక్క పసవంటిపస గలది.

శా... తోడంబుట్టువునింటిపైఁ దెగవో నిన్

దోషాకరుం డంట క్రీ, జాడల్ సాకులు నే
తిబీఱపస వో చంద్రాదిసామార్గముల్. కవిరా.
౩. ౧౩౧.

నేతివసంతము. వి. (√ నేయి.) నేతితో ఆడువసంతము.

క. ఓతల్లి మాకుఁ గృష్ణుఁడు, చేతోవిభుఁ డైన
వాఁడు చెలువల మెల్లన్, నేతివసంతము
లాడుచు, జాతర సేసెను భక్తిచాతురితో
డన్. భాగ. ౧౦ పూ. ౮౦౯.

నేత్రచ్ఛదము. సం. వి. అ. పుం. కనురెప్ప.

నేత్రజలము. సం. వి. అ. న. బాష్పము, కన్నీరు.

నేత్ర(ము)పట్టు. వి. పట్టువస్త్రభేదము.

వ... ఉదయరాగపట్టులును నేత్రపట్టులును వజ్ర
పట్టులును ననుపేళ్లుగలపట్టుంబులు... ద్వా.
౩. ౧౮౮.

ద్వి. నెఱిపట్టు వెలిపట్టు నేత్రంపుఁబట్టు. బస.
పు. ౩. ౫౭ పాపం.

నేత్రపర్యంతము. సం. విణ. (అ. ఆ. అ) కంటి కడకును ఉండునది, నేత్రావధికము. వి. అ. పుం. అపాంగము, కడకన్ను.

నేత్రపర్వము. సం. వి. న్. న. కనుపండువు; కనుపండువుచేయువస్తువు.

ఆ... సిరి వరింప నభినవోజ్జ్వ, లత్వ మొంది
దివిజులకు నేత్రపర్వమై, పొలిచి యింద్రుఁ
డాత్మపురికి నరిగె. భార. శాం. ౫. ౧౫.

నేత్రపాకము. సం. వి. అ. పుం. నేత్రరోగవిశేషము.

నేత్రపిండము. సం. వి. అ. పుం. ౧. నేత్రగోళకము, కనుగ్రుడ్డు. ౨. పిల్లి, బిడాలము. (వాచ.)

నేత్రపుష్కర. సం. వి. ఆ. స్త్రీ. - కంటినుండి దుష్టజలమును స్రవింపఁజేయునది - రుద్రజటి.

నేత్రబంధము. సం. వి. అ. [illegible]

విశేషము, దాఁగిలిమూఁతలు. (వాచ.)

నేత్రమలము. సం. వి. అ. న. దూషిక, కంటిపుసి.

నేత్రము. సం. వి. అ. న. ౧. నయనము, కన్ను. ౨. తరిత్రాఁడు, కవ్వపుత్రాఁడు. ౩. వస్త్రము; వలిపము, వస్త్రవిశేషము.

గీ. గరుడపచ్చలు నేత్రముల్ తురగవల్లు,
హంసవల్లును పద్మాలు పరిణవల్లు, పొంద
లుగా వల్వలు ధరించి ముదిత లపుడు.
ప్రబంధ. ౨౭౨.

౪. వృక్షమూలము, వేరు. ౫. వస్తిశలాక, వస్తి చేయుటకుసాధన మగుకడ్డీ. ౬. రథము, తేరు. ౭. ఏఱు, నది. ౮. జట, జడ. ౯. నాడి. ౧౦. (గణిత.) రెండు అనుసంఖ్య.

నేత్రముషము. సం. విణ. ౧. చూపు నాకర్షించునది. ౨. నేత్రములు మిఱుమిట్లు గొనఁజేయునది, దృష్టి చెదరఁగొట్టునది.

నేత్రయోని. సం. వి. ఇ. పుం. ౧. -యోనుల వంటికన్నులు కలవాఁడు- ఇంద్రుఁడు, వేగన్నుల వేలుపు. ౨. -అత్రినేత్రము జన్మస్థానముగా కలవాఁడు- చంద్రుఁడు.

నేత్రరంజనము. సం. వి. అ. న-కన్నులను రంజిల్లఁజేయునది-కాటుక.

నేత్రరోగహాము. సం. విణ. (న్.) నేత్రరోగములను పోఁగొట్టునది. వి. న్. పుం. వృశ్చికాలి, తేలుకొండి.

నేత్రరోమము. సం. వి. న్. న. పక్ష్మము, కనురెప్పవెండ్రుక.

నేత్రవస్త్రము. సం. వి. అ. న. నేత్రచ్ఛదము, కనురెప్ప.

నేత్రవిట్టు. సం. వి. ష్. స్త్రీ. నేత్రమలము, కంటిపుసి.

నేత్రాంతము. సం. వి. అ. పుం. అపాంగము, కడకన్ను.

నేత్రాంబువు. సం. వి. ఉ. న. బాష్పము, కన్నీరు.

నేత్రాభిష్యందము. సం. వి. అ. పుం. కంటు నీరు కాఱుట, నేత్రరోగభేదము.

నేత్రారి. సం. వి. ఇ. పుం. -కంటికి శత్రువు- సింహుండము, జెముడు†.

నేత్రి. సం. వి. ఈ. స్త్రీ. ౧. నాయకురాలు. ౨. నది. ౩. లక్ష్మి. ౪. నాడి.

నేత్రోత్సవము. సం. వి. అ. పుం, కన్నులపండువు; కన్నులకు పండువుచేయుపదార్థము.

నేత్రోపమఫలము. సం. వి. అ. పుం- కన్నులవలె నుండుఫలము కలది- బాదము†. (వాచ.)

నేత్రౌషధము. సం. వి. అ. న. ౧. పుష్పకాశీసము, అన్నభేది. ౨. కంటిమందు.

నేత్రౌషధి. సం. వి. ఈ. స్త్రీ. అజశృంగి, జుట్టుపు†.

నేదిష్ఠము. సం. విణ. (అ. ఆ. అ.) అంతికతమము, మిక్కిలిసమీపమం దున్నది. ౨. నిపుణము, నేర్పుకలది. వి. అ. పుం. అంకోలము, ఊడుగు†.

నేదీయము. సం. విణ. (స్. యసీ. స్.) అంతికతరము, ఎక్కువసమీపమం దున్నది.

నేని= ఏని.

(అప్యర్థకము.)

మత్తకోకిల... మదీయభాషిత మెన్నఁడు,న్నేని మోఘము కాదు దిగ్ధరణీరవీందు లెఱుంగఁగాఁ. భార. ఆది. ౭. ౧౪౧.

ఉ. నీవును జూచి తట్టిసభ నేని వినంబడ దేయుగంబులన్. భార. సభా. ౨. ౯౫.

చ. సలలితసాంద్రకుంకుమము చన్నులపై మెయిఁ బ్రీతి నీవునా, కలఁదినచందనంబు తడియారదు నేఁయు సంగజన్న నీ, విలసితచారురూపతనువిభ్రమసంపద లీక్షణంబులోఁ, బోలుపఱఁ గాలి యూఁ జె...కు. సం. ౫. ౫౫౧.

సీ. ఆరిగళ్ళశ్వరి వఁటిసఁ గండదు సెలకన్నెఱుంగవు నేని... కు. సం. ౬. ౬౭౦.

క. మెట్టఁడు నారకమార్గం, బెట్టిమహాక్రూరకర్ముఁడేనియుఁ దుద నిట్టట్టనక నెమ్మనంబున, నెట్టన హరితలఁపు గలిగెనేని మహాత్మా. అప్ప. ౩. ౨౧౪. (ఈపద్యమును అప్పకవి ఉభయవళులలోనినిత్యయతికి ఉదాహరణముగా నిచ్చినాఁడు. కాని పైప్రయోగములఁ బట్టి చూడఁగా దాని కాధారము చింత్యము.)

నేనిజత్. సం. శత్రు. ౧. శుద్ధిచేయుచున్న, ఉదుకుచున్న. ౨. మిక్కిలి శుద్ధిచేయుచున్న.

నేనిజమానము. సం. విణ. (అ. ఆ. అ.)= నేనిజత్.

నేను= ఏను. స. (క. నాను. త. నాన్.) నాశబ్దప్రథమైకవచనము. (దీనిబహువచనరూపము నేము. చూ. నా.)

జః నేఁ జెల్ల.

నేపథ్యము. సం. వి. అ. న. ౧. భూషణము, అలంకారము. ౨. వేషము; నాటకపాత్రములవేషము. ౩. (నాటక.) వేషస్థానము, తెరకు లోపలిభాగము.

నేపము. సం. వి. అ. న. జలము. (వాచ.)

నేపాలమూలకము. సం. వి. అ. న. హస్తికందమువంటిమూలభేదము, ఒకదినుసుముల్లంగిదుంప.

నేపాళకము. సం. వి. అ. న. తామ్రము, రాగి.

నేపాళజ. సం. వి. ఆ. స్త్రీ. మనశ్శిల, మణిశిల. ఇట్లే: నేపాళజాత.

నేపాళము. సం. వి. అ. పుం. ౧. ఒకదేశము. ౨. ఒకదినుసుచెఱకు. ౩. ఒకజాతిమొక్క, వృక్షభేదము. న. తామ్రము, రాగి.

నేపాళి. సం. వి. ఈ. స్త్రీ. మనశ్శిల, మణిసిల.

నేపాళిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. నేపాళపుచెట్టు. ౨. మనశ్శిల, మణిసిల.

నేపుఁడు. సం. వి. అ. పుం. పురోహితుఁడు. (వాచ.)

నేబీఱ=నేతిబీఱ. వి. (√నే.) ఘృతకోశాతకీ.

ఆ. ఉల్లి తెలికపిండి ముల్లంగి నేబీఱ, పుచ్చ
దొండకాయ పుట్టకొక్కు, లూపఁబిండి
మునఁగ మారేడుగాయ లట్లనుభవించువారి
ననఁగి పెనఁగు. పద్మ. ౬. ౧౧౮.

నేబు. వి. పండ్రెండుకాసులనాణెము.

చ. పలువలు చెంతఁ జేరి యొకపాతికి నేబులు
చేతి కిచ్చినన్. చంద్ర. వి. ౨. ౩౪.

నేమకము. వి. నేమము, నియమము. (శ. ర.)

నేమగాఁడు. విణ. (నేమము+కాఁడు.) నియమవంతుఁడు.

(వేంకటేశ్వరవర్ణనము.) సీ. తల నిల్లు గట్టు
వ్రతంబులరాయని తోమనిపళ్యాల నేమగా
ని. ఘటికా. ౨. ౧౭౬. (తోమనిపళ్యాలనేమగాని=స్రుక్స్రువములతో హోమములు చేయునియమవంతుని)

నేమము. వి. (సం. నియమః. క. నేమవు.) వ్రతము, విధిగాఁ జేయవలసినపని; నియమము, కట్టుపాటు.

ఉ...గట్టిగ నిశ్చయించె నా,భామల జట్టి
యిచ్చి తనపట్టినయట్టి కడింది నేమముం, దా
మదిఁ గొన్నినాళ్లు విహితంబుగ నిల్పికొనన్
మనంబులోన్. కళా. ౬. ౯౬.

శా. ఏమీ కొంకక పెట్టు జంగములకున్ హేరా
ళమృష్టాన్నముల్, నేమం బొప్పఁగ రేలు
నం బగలును న్విశ్వాసపూర్వంబుగన్.
హర. ౨. ౨౮.

ఉ. నేమ మెలర్పఁగా గొడుగునీడ వహించు
వసుంధరాస్థలీ, క్షేమనె యెక్కి యాడెడు
విచిత్రగతిం మకరగోత్రమంబు నా,భూమి
విభుండు...సైన. ౧. ౮౮. ఆం. భా. ౨. ౧౭౪.

జః నేమగాఁడు, నేమించు.

నేమము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. తుల్యము, సదృశము. ౨. సమీపము, నికటము. వి. అ. పుం. ౧. ఖండము, భాగము. ౨. కాలము. ౩. పేర. ౪. ప్రాకారము; కంచె. ౫. వ్యాజము, మిష. ౬. అర్ధము, సగము. ౭. సాయంకాలము. ౮. మూలము, వేరు. ౯. ఊర్ధ్వభాగము, మీఁదిభాగము. ౧౦. అన్నము. ౧౧. గర్తము, గోయి. ౧౨. వజ్రము. ౧౩. పురోహితుఁడు. (వాచ. కే. ని.)

నేమి. సం. వి. ఇ, న్. పుం. నెమ్మి, తినాసము. ఇ. పుం. ౧. వజ్రాయుధము. ౨. గాడిద. పుం. స్త్రీ. ౧. ఘటీయంత్రము, నూతిగిరక. ఇ. ఈ. స్త్రీ. బండిచక్రము చుట్టుకమ్మి, ప్రధి.

నేమించు. స. క్రి. (√నేమము.) నియమించు.

గీ. మత్రియుఁ గముఁ బేసు గలిగినములల నరసి,
యున్న తావులఁ గదలింప కునిచి రండు,
మీర లంచును బిలిచి నేమించి పనుప.
యయా. ౩. ౩౪.

మ...చుట్టును ధానుష్కులు కుంతధారు లగు
బంటుల్ నిల్వ నేమించి శంఖనినాదంబులు
దుందుభిధ్వనులు ఢక్కానాదముల్ మిం
చఁగన్. ఉ. రా. ౭. ౪౦౭.

నేము. స. క్రి. (ధాన్యము మొ.) చేటలో పోసి యిటునటు త్రిప్పు. (శ. ర.)

నేముఁడు. సం=నేపుఁడు. (వై. ని.)

నేయము=నెయ్యము. వి. (సం. స్నేహః.) ౧. స్నేహము, మైత్రి.

ఉ. నేయము లజ్జయుం గరుణ నెమ్మి కోపభ
యైకలేశ మే, నేయెడఁ జూచిన నదికి నిం
చుక యించక...రస. ౩. (శ. ర.)

ద్వి. నేయంబు తోడ నాన్నపుఁ దప్పు దతని,
చేయూఁదికొని వార్ధిఁ జేరంగ వచ్చి. రం.
రా.యు. ౩౦౨ పా. ౨౦ పం. (చి.ని.పా.)

నేయము. సం. =నేతవ్యము.

నేయార్థము. సం. విణ. (అ. ఆ. అ.) పొందింపఁదగినఅర్థము కలది. వి. అ. న. (కావ్యదోషములలో నొకటి, స్వసంకేతిత మగుఅర్థము గల పదము.

క. ఇలఁ దనసంకేతంబున, నిలిపినపద మెంచి
చూడ నేయార్థంబౌ,బలుతే నెదిండిగ మినగు,
వలసాగర కర్ణయానయలక లవంగన్.నరస.
౪. ౭. (సాగరకర్ణ= సాగర మనుమదము
చెవులయందుకలది, ఏనుఁగు.) ౨. న్యాయ
ము. (శ. ర.)

శ్లో. విహాయ చ గృహాంస్తాన్వ్యత్యస్తనవవృ
త్తయః,కదా భవిష్యతే వాసః కటకేషు
మహీభృతాం." ప్రతాపరుద్రీయము.దోష
ప్రకరణము. (ఇట వ్యత్యస్తనవవృత్తులు=
వనవృత్తులు అని యర్థము.)

నేయి=నెయి, నెయ్యి, నే. (సం. స్నేహః. క. త. నెయ్.) వి. ఔ, అనా. ౧. ఘృతము, ఆజ్యము.

క. కామములు భోగములఁ దెగు,నే మెఁతుక
నేఁత నాఱు నే చిచ్చు...భార. అను. ౫.
౨౩౩.

సీ. కమ్మఁగాఁ గాఁచినకతియాలనేతితోఁ గమ
నీయపంచభక్ష్యములతోడ. భీమ. ౧.౫౦.

క. ఈయర్థము నిశ్చయముగఁ, జేయక వే ఱొ
క్కమతము నేయుట [illegible]

బూది వేల్చిన, నేయినిఁ బోలియును మీఁద
నిష్ఫల మందురు. వా. రా. ౪. ౬౬.

ద్వి. ధరణిఁ బంతియ సముద్రంబుల నేతి సరు
ణు దీపముఁ జేసి...నీరజాక్షున కిచ్చె నీ
రాజనంబు. ద్వి. పరమ. ౧. ౪౫ పా.

సా:– రొట్టె నేతిలో పడినట్లు (కార్యము సఫల
మైన దని భావము.)

౨. తైలము, చమురు.

క. నేయి పొలుపఱిన దీపియ,మాయుకరణిఁ
గన్నసిద్ధి మటిగిన హీన,త్వాయత్తం బై
తేనును, మాయును దైవానుకూల్యమహిమ
మహీశా. భార. అను. ౧. ౧౩౭.

శ్లో. యథా తైలక్షయాద్దీపః ప్రమ్లాని ముపగ
చ్ఛతి, తథా కర్మక్షయాద్దైవం ప్రమ్లాని ము
పగచ్ఛతి. సం. భార. అను. ౬. ౪౬.

౩. క్రొవ్వు, మజ్జ.

గీ...కేరజములు, గువ్వలును మొదలుగ లెక్క
కొలఁది మీఱఁ, గలవు పులుఁగులు నేతులు
గ్రక్కఁ గ్రొవ్వి. చిత్ర.భా. ౩. ౧౨౨.

నేయిపూసినకత్తి=పయికి ఆకర్షకముగా నుండి ద్రోహముచేయునది.(ఇది తేనెపూసినకత్తివంటిది.)

వ...కొండొకకాలంబు నమ్మఁ దిరిగిన నాకు
నెఱుంగక నేయిపూసినకత్తి యగుట దెలి
యక గోముఖవ్యాఘ్రం బగుట వివరింప నే
రక యత్తులువం బరిగ్రహించి...వేం.పంచ.
౧. ౨౨౯.

జా: నేతిబీఱ, నేతివసంతము.

నేయు. స. క్రి. (క. నేయ్.) నేఁతచేయు, నయనముచేయు.

చ...తద్భటకోటి చాతురీతురి...యశోం, బర
ములు నేయుచుండు బహుభంగులఁ బున్న
[illegible]నిందుచం, దురునునసోగవెన్నల

లతోఁ దులఁదూఁగెడు తద్గుణంబులకున్. నైష. ౧. ౪౭.

జః నేఁత, నేఁతకాఁడు, నేఁతపలక, నేఁతపురువు నేఁతపూఁబోఁడి, నేఁతరి.

నేరఁబోతు. విశ. (నేరమి + పోతు.) తెలియని వాఁడు, అనభిజ్ఞుఁడు. (చి. ని. శ. ర.)

నేరపెట్టు. స. క్రి. (నేరము + పెట్టు.) నెపపెట్టు, దోషియని చెప్పు.

క. కలితనమునఁ జని యలనా, పలుకుం బంతంబుఁ జెల్లుబడి గా రెడ్డిన్, గలసి యొకముదుపు గైకొని, పిలిచిన నీ కిత్తు నేరపెట్టుదు మగనిన్. వేం. పంచ. ౪. ౪౯౪.

నేరమి. వి. (నేరుచు.) ౧. తెలియమి, అజ్ఞానము.

క. ఏ నెఱుఁగమి నిట్లడిగితి, నా నేరమి సైఁప వలయు... భార. ఆర. ౫. ౩౧౧.

ద్వి. ఘోర ప్రతిజ్ఞఁ గైకొని బేల నైతి, నేరమిఁ జెడిపోయె నేఁడు నాతపము. ద్వి. హరిశ్చ. పూ. ౨౧౭౦ పం.

క. ధనరాజ్యరమామదమునఁ, గనుఁ గానని నిన్ను శిష్యుఁ గాఁ గైకొనుకం, టెను నేరమి కలదే ...మనుచ. ౫. ౧౧.

౨. దోషము, తప్పు.

సీ. తగిలి సుహృద్ద్యూతధర్మయుద్ధములకుఁ బరు లచేఁ బిలువంగఁబడి విభుండు, గడఁగక విముఖుండు గాఁ జన దని శుభశాస్త్ర ధర్మంబు లోకంబులందు, నిలిచెఁ దా నిది పతి నేరమియే దైవవైపరీత్యం బైన వనరఁ దగునె. భార. సభా. ౨. ౨౨౪.

సీ. నేరమి లేకయు నెప మిడి యర్థంబు గొను రాజుఁ బ్రజరతు వినికిగలిగి. గీ. యాచరింప నివిభుఁడును...అధోగతి కరుగువారు. భార. అను. ౨. [illegible]

ఉ. నావుడు దానవేశ్వరుఁడు నవ్వుచు నూర్వశితోడ నిట్లనున్, నీ విటు మాఱు నేర్తు నని నేరమి వెట్టితి గాక...ఉ. హరి. ౧. ౬౭. ఆం. భా. ౨. ౧౯౧.

నేరము. వి. (త. నేరం.) తప్పు, అపరాధము.

క. రేయును బగలును విదురుఁడు, నీయొద్దన యునికిఁ జేసి నేరము పలుకన్, మాయిష్టం బెఱిఁగింపఁగ, ధీయుత యొక గంటి మిన్న దివసంబులకున్. భార. ఆది. ౭. ౧౭.

గీ. అర్థి నార్జింప వర్జింప నలవి గాని, ధర్మము నధర్మమునుఁ జెప్పఁదగిలి మనువు, నేరములు వెట్టి దండువు నిశ్చయించి, ధరణిఁ గలవోట నర్థ మెత్తంగఁ దలఁచి. నైష. ౮. ౮౭.

ఉ...తోఁటికాళిదాసాదిమహాకవీశ్వరుల కైన ను నేరము లేక యుండునే. వి. పు. ౧. ౧౪. ఆం. భా. ౨. ౧౯౧.

జః నేరపెట్టు, నేరముకొను.

నేరముకొను. అ. క్రి. (నేరము + కొను.) తప్పుపట్టు.

క. ఓరి దురాత్మక విని పల్కుమా యిటు రావలదు పెచ్చి మతి వచ్చితివా, నేరముకొందు గ్రహించుక, యూరక యాపని ఘటింపు మెప్పుడు మాకున్. బిల్హ. ౩. ౧౫౭.

నేరాజే. విశ. సరిగతో నేసినది, జరతాజా. (వస్త్రము మొ. శ. ర.)

నేఁరిమి(ర్మి.) వి. (నేరుచు + ఇమి.) సామర్థ్యము, శక్తి; ప్రావీణ్యము, చతురత.

ఉ... అంబకజాలవీచికాస్ఫారము నైనభీష్మఁ డను సాగరముం గడవంగ నీఁదఁగా, నేరిమి యొట్లొకో కలుగ నేర్చె శిఖండికి నేమి సేయుదున్. భార. భీష్మ. ౧. ౫౪.

క. ఈటీవికి నీశక్తికి, మేటితనంబునకుఁ జాల మెచ్చితిగానం జే, నాఁటుకొనియున్న నీతఁడు

నే పెన్నఁడు లేనినీరుఁ జెన్నారుఁగదా. అచ్చ. రా. సుం. ౧౩.

ఉ. నిక్కముపోలె నప్పు డొకనేరిమిమై నసుఁ ద్రోచిపుచ్చఁగా, నక్కమలాక్షి పొందుఁ దగ నాడి ... ఇక్కకు రాక తక్కునే. భార. విరా. ౨. ౨౯౬.

క. వీరు దమపాలు వడయక, నేరిమి మాటలన తేఱ నేర్తురె చెప్పుమా. భార. ఉద్యో. ౧. ౩౪౦. (నేరిమిమాటలన=చతురవచనముల చేతనే.)

క. సారెయుఁ బలకయుఁ గైకొని, నేరిమి మై నాడి ధనము నెరయఁగఁ గొని దు,ర్వారుం డగు నాజూదరి...దశకు. ౫. ౬౯.

నేరుచు(ర్చు) స. క్రి. (దీనికి 'నేచును, నేరుచును, నేరఁడు, నేరువఁడు, నేతున్, నేరన్' మొ. రూపము లగును. త. నేర్.) ౧. అభ్యసించు, కఱచు.

క. అఱువదినాలుగువిద్యలు, నఱువదినాలుగు దినంబు లంతనవారల్, వెఱవాదులైనకతము న,నెఱె నొక్కొకనాఁటివినికి నేర్చిరిలేశా. భాగ. ౧౦ పూ. ౧౪౧౦.

సీ. పద్యంబు గీతికార్భటి నొగిఁ జదువంగ నెల్ల విద్యలసంచు లెఱుఁగ నేర్తు. విక్ర. ౧. ౨౦, ౧. ౪౯.

౨. తెలియు, ఎఱుఁగు.

మ...సాధుల్ నేరము ల్సేయఁ బేరలుకం జెందినయట్టికాంత లుచితవ్యాపారము ల్నేర్తురే. పారి. ౧. ౧౨౧.

వ...ఇంక నైన నుపేక్షింపక యీదుష్టద్యూతంబు వారింపు మనిన పుత్రస్నేహంబున నెద్దియుఁ జేయునది నేరక ధృతరాష్ట్రుండు మిన్నకుండె. భార. సభా. ౨. ౧౭౪.

ఉ. నేరక చేర నొక్కిన నీఱుఁగ జేయఁ గృశానుఁడు...భార. శాం. ౧. ౧౩.

ఉ... పరమార్థము మంత్రవిభేదమైనఁ గార్యములు నిర్వహింపఁగ బృహస్పతి కైనను నేరఁ బోలునే. భార. ఆది. ౭. ౧౧౦.

ఉ ... వంకమాటు లే, నేరఁ గురుప్రవీరసభ నిశ్చయ మిట్టిది కాఁగఁ జెప్పుమీ. భార. ఉద్యో. ౩. ౯౬.

క. నీచేఁ దా రాద్యంతము, నేచుకొనం గలరు వరుస నఖిలపురాణ,ప్రాచుర్యకరణలీలా,వాచాలుఁడు వ్యాసుఁ డెఱుఁగు వారల లవనన్. వరాహ. ౧౨. ౩౪.

క...నా, నేచినగతి నచట నచట నిలిపితి... భార. శా. ౧. ౩౧౫.

ఉ. నేచియు నేరకుండియును ... దశకు. ౩. ౧౪౦.

క. ద్యూతక్రీడకుఁ గొండొక, నేతుం...భార. విరా. ౧. ౧౪౬.

క. నేతును మంత్రము లందఱ, నేతును దద్రిపుల ప్రేవు లీరణమునకున్. ప్రబంధ. ౪౪౮.

అ. క్రి. ౧. సమర్థమగు, శక్తమగు.

ఆ. నీవు నీసుతుండు నేర్తురు గా కొరు, లేమి సేయ నేర్తు రిందుకులుఁడ. భార. సభా. ౨. ౩౧౨.

క. కీచకుఁడు వ్రేటుపడి తన, నీచపుదెస యొరు లెఱుంగ నేరకయుండన్, లేచి...భార. విరా. ౨. ౧౩౦.

సీ. అతఁడు పాణిగ్రహణార్థుండు విను నీకు సతినిఁ గూర్పఁగ నేర్తు నతివ యేను. నైష. ౨. ౬౬.

౨. ఇష్టపడు, సమ్మతించు.

క. తిరిగినపందల నేటికిఁ,బిరికొల్పఁగ నున్న వారు వోదురు గా కేఁ,గురుపతిజయంబు గాని యుద్ధర యేలం జూడ నేర్చెదరె విను నమ్మన్. భార. భీష్మ. ౨. ౧౫౨.

చ...వల్లభులు ప్రాణవిభుం బెడవాయ నేర్తురే. పారి. ౪. ౫౪.

౩. సంభవించు.

ఉ...భీష్ముఁ డనుసాగరముం గడవంగ నీఁదఁ గా, నేరమి యెట్లొకో కలుగ నేర్చె శిఖండికి నేమి సేయుదున్. భార. భీష్మ. ౧. ౫౪.

వ...యుష్మత్సంఘటితంబు లైనసంబంధములకు వికారం బెన్నండును బుట్ట నేరదు...పార. ౪. ౪౯. మనుచ. ౧. ౭౨.

జః నేరమి, నేరిమి, నేరుపరి, నేరుపు, నేరుపులాఁడు, నేర్పుకాఁడు.

నేరుప(ర్ప)రి. (నేరుపు + అరి³.) నేర్పు కలవాఁడు, చతురుఁడు.

క. నేరుపరి పోవాళించిన,హారము వెల రొక్కలీల...ప్రబోధ. ౧. ౨౬.

క. అరిడివిలుకానియుజ్జ్వల,శర మొక్కని నొంచుఁ దప్పి చనినం జను నే,ర్పరియైనవానినీతి, స్ఫురణము పగరాజు నతిసభూమిం జెఱుచున్. భార. ఉద్యో. ౨. ౩౬.

నేరుపు(ర్పు) స. క్రి. (√నేరుచు.) అభ్యసింపఁజేయు.

మ. మురిపం బొప్పఁగ మందమందగమనంబుల్ నేర్పుదు మేదినీ,శ్వరశుద్ధాంతనితంబినీజనులకున్ సంపూర్ణచంద్రాననా. నైష. ౨. ౫౬.

చ. పలుకులు నేర్పువేళఁ గలభాషిణి నీ విటులుండ...మనుచ. ౩. ౫౭.

వి. ౧. (క. త. నేర్పు.) ప్రావీణ్యము, చతురత; సామర్థ్యము, శక్తి.

ఉ. ఇంచినభక్తి నొక్కతరళేక్షణ నైషధభూమిభర్త మ్మ,న్నించు వరూధినీపతికి నేరుపు మీఱఁగ బట్టి వేళ్లఁ గా,వించినతాళవృంతముల వీచుచు నుండె...నైష. ౬. ౧౧౬, ౧. ౬౪.

క. చిత్తం బూరక కలఁచెదు, నెత్తము నాతోడ నాడ నేరుపు గలదే. ఉ. హరి. ౩. ౧౧౬.

మ. విని సంశప్తకు లేము దక్క నొరు లావివ్వచ్చు భంగించి కృ, ష్ణునికిం జూపి యలంప నేర్పు గలరే...భార. ద్రో. ౧. ౩౯౩.

౨. రీతి, విధము.

చ. ఘనుఁ డతఁ డేఁగుదెంచి పరిగద్దియ నుండ నగారిశైలఖం,డనకథ చారణాళి వొగడన్ నిజసన్నుతి కోసరించు నే,ర్పునఁ దల వంచి పీఠతటరూఢమణిన్ బొటవ్రేలమీఁటున, య్యనఘుఁడు కొండ మీఁటినమహాద్భుతకృత్యము దెల్పుకై వడిన్. వసు. ౧. ౧౨౨.

గీ...నీయిష్ట మీడేరు నేర్పు, తెలియఁ జెప్పెద వినుమని తెలివ కపుడు. హంస. ౫. ౩౦౪.

నేరుపులాఁడు. విణ. (నేరుపులు + వాఁడు.) నేరుపుకాఁడు.

సీ. వెనుబొజ్జ నిడ్డెనల్ వినుచు నేరుపులాఁడు ...గీ...సౌరు, నెరపు నెఱవేల్పు నామది నిలుచుఁ గాక. అచ్చ. రా. బాల. ౭.

(శ.ర.పా. 'తి నెఱు నేరుపువాఁడు' మాద్రి.)

నేరెడల్లులు. వి. బ. (√నేరేడు.) అల్లో నేరేళ్లు, నమస్కారములు.

సీ...టెంకణాలు నేరేడల్లుల్ సలా మన నమరు దండము పేళ్లు...సాం. ని. మాన. ౨౫.

నేరె(రే)డు. వి. ఔ. జంబూవృక్షము.

ఉ... ఆ, న్నేరడుమ్రానిమూలమున నెక్కొని యుండు జగత్ప్రశస్తమై. మార్క. ౪. ౧౪౪.

క. విను మేకాదశశతయోజనదీర్ఘము లేతదీయశైలాగ్రములం, దవరుచుఁ బడఁగలక్రియఁ గడ్పవనగము నేరేడు రావి వటమును వెలయున్. మార్క. ౪. ౧౪౩.

సీ. కేళి దవనగము నేరేడవంగను జంబూసమా

ఖ్యతై చనును...ఆం. భా. ౨. ౪౬.

నేరేటేఱు=జంబూనది.

గీ. నేరేటేటియిసుకల్ దెచ్చి నీరజాక్షు, సానఁ
బట్టినరాపాడి చల్లి మెఱిపి,పదను సుధ
నిడ చేసెనో పద్మభవుఁడు, వీనిఁ గాకున్నఁ
గలదె యీమేనికాంతి. మనుచ. ౨. ౩౬.

నేరేటిదీవి=జంబూద్వీపము.

ఉ. నేరేటిదీవి యేలుధరణీవరముఖ్యులు వీరె
కంటె...నైష. ౫. ౮౬.

గీ. దీవులం దెల్ల నేరెడుదీవి లెస్స. హర.
౨. ౩.

నేర్పు(రుపు)కాఁడు. విణ.(√నేర్పు.) నేర్పరి, నేర్పుకలవాఁడు.

క. నీవ కడు నేర్పుకాఁడవు, గా వలవదు వీనిఁ
గొన్ని గఱచితి మేమున్. భార. ఆది.
౬. ౩౨.

గీ. పూని యాప్రోలిమేలికడానికోట,వాసియు
నగడ్తపొందును వలనుమీఱఁ, జూడఁ జెప్పఁ
గా నరిది యోఁజుమ్ము వేయు, కన్నులును
నోళ్లుఁ గలనేర్పుకాండ్రకైన. అచ్చ. రా.
బాల. ౩౬.

నేఱా=నెఱా.

మ. రవిఁ దీవ్రద్యుతి యంద్రు పావకుని నేఱా
మంటమా రంద్రు వా,రివిఘంబుల్ పెనుపం
జాక్రిందిదివియల్ రేరాజ ని న్నెన్నుచో.
చంద్రా. ౫. ౮౩. (శ. ర. పా. 'ఔరా'
ముద్రి. పా.)

నేల. వి. ౧. భూమి.

సీ. నేలయు నింగియుఁ దాళముల్ గాఁ జేసి
యేపున శేఁగి వాయించి యాడ. భార.
విరా. ౨. ౧౩౪.

క. చుఱుకు గలయొక్కకోలను, గుఱిగాఁ దిగ
ద్రోణు నేలఁ గూలిచి కడిమిన్ [illegible]

చు జేజేఁగములకుఁ, దఱుఁగని మే లిడినగిబ్బ
తత్తడికొరసన్. నీలా. ౧. ౧౯. భార.
విరా. ౨. ౧౩౪.

౨. భూలోకము.

శా. పాతాళంబును నేలయుం ద్రిదివముం బా
లించుసిద్ధుండవో, నాతండ్రీ యను నేల
వచ్చినజగన్నాథుండవో చెప్పవే. ఉ.హరి.
౨. ౧౮౩.

౩. ప్రదేశము, తావు.

క...ధర్మనందనుపిఱుఁద నొక్కింత నేల యరిగి
...భార. ఆది. ౬. ౧౪౩.

వ...పటికంపురాచట్టునేలల నెట్టుకొని...మ
నుచ. ౩. ౨౪.

సీ...ఈప్రోలికి నాఁడు నేల నల్ల, యమునానదీ
గహ్వరమున బకుం డను రక్కసుం డుండు
...భార. ఆది. ౬. ౨౬౪.

౪. దేశము.

ఆ. నేల ప్రొద్దెఱింగి చాలుమానిసి రణోద్య
మ మొనర్చుకాక...భార. విరా. ౪. ౨౨౧.

శ్లో. దేశకాలౌ తు సంప్రేక్ష్య యోద్ధవ్య మితి
మే మతిః. సం. భార. విరా. ౫౧. ౩.

౫. మన్ను. (చూ. నేలఁగలయు.)

నేలకుఁదెచ్చు=చంపు, పడఁగొట్టు.

మ...అవ్వీరు నెవ్వ రొకో నేలకుఁదెచ్చి శా
క్కరునిచే వాఁ టేల చిక్కెన్...భార.
ద్రో. ౨. ౨౩౬.

నేలపాలుగఁజేయు=నశింపఁజేయు.

సీ. పాడి దొఱంగి యపాపకర్తుఁడు పైచెఁ
గాక చక్కటి తోడికయ్యమైన, లీల మిమ్మం
దఱ నేలపాలుగఁ జేయనే...భార. శల్య.
౨. ౩౨౫.

నెలలో వెడలు=ఇల్లువిడిచి బయటకు వెళ్లు.

చ. పడఁ బడఁ బాఱుచున్ వడఁకు బట్టినతల్లిని
[illegible] నేలలో, వెడలనితమ్ముఁగుఱ్ఱల నవి

నకులాంగన నోరు తేనియా,తొడుకుల బంటుఁ బైడ విడఁ ద్రోవక ప్రోఁగ నెందు నీకప్పాల్పడినది కర్ణునాదల నె భారతసంహిత నిల్చుచాడ్పునన్. పాండు. ౩. ౩౭.

నేలవాపు=ప్రదేశము నుండి తొలఁగఁ జేయు, దూరముచేయు.

చ. నరవర మున్న చెప్పితి రణంబున నర్జునుఁ డొద్ద నున్న నెవ్వరికిని ధర్మసూనుఁ బొదువంగ నశక్య మొకండు పార్థు నుద్ధురుఁ డయి నేలవాపి కొని దోర్బల మొప్పఁగఁ బోవఁ జాలినన్,వెరవునఁ బట్టెదన్ బరులు వేవురు మార్కొనినం గలంచెదన్. భార. ద్రో. ౧. ౨౧౫.

జః నేలఁగలయు, నేలఁగలుపు, నేలఁబెట్టు, నేలకడిమి, నేలకన్నము, నేలకలిగొట్టు, నేలకాన్పు, నేలగాపరి, నేలగుమ్మడి, నేలగుమ్ముడు మొ.

నేలఁగలయు. అ. క్రి. (నేలన్ + కలయు.) -మంటిపాలగు- నశించు.

(చంద్రోపాలంభము.) సీ. మానక గుప్పించుమదనకోదండంబు నిష్ఠురతను దన్ను నేలఁగలయ. వరాహ. ౪. ౨౧.

ఆ. ఘోరశిలలవృష్టి గురియించె నొడలు వీఁగించి యతఁడు వికటగిరులు గాఁడ, గురుతరద్రుమముల గుదిగ్రుచ్చునట్లుగ,నిఖిలజంతుతతులు నేలఁగలయ. కళా. ౬.౬౪.

నేలఁగల(లు)పు. స. క్రి. (√నేలఁగలయు.) నేలపాలుచేయు, ధ్వంసముచేయు.

సీ. అయ్యస్త్రమాశక్తి నద్భుతంబుగ నేలఁగలపి యుధిష్ఠిరువలను నిగుడ. భార. ద్రో. ౩. ౨౪౩.

సీ. బలసమేధితపలాశులఁ గాని నెఱిపలాశులఁ గొమ్ముచే నేలఁగలపఁ [illegible] వరాహమూర్తి. దశా. ౩.౨౦౭.౮౦. శే.౫౭.

గీ. నిద్రవోయెడుసుఖ మెల్ల నేలఁగలిపి, ప్రతిదినంబును దాఁ జేయురత్నపూజ,శివుని పై నుండకుండినఁ జింత నొంది, రాత్రి శివరాత్రిగా జాగరమ్ముఁ జేసె. కాశీ. ౩.౧౧౭. ('పోఁగొట్టుకొను' అని భావము.)

నేలఁబెట్టు. స. క్రి. (నేలన్ + పెట్టు.) ౧. నేలనుంచు. ౨. నశింపఁజేయు.

సీ. చలికటి సైకతములు వెన్కఁ బడ నొత్తె నెత్తమ్మి నడుగులు నేలఁబెట్టె. బిల్హ. ౨. ౧౨౦. (రెండర్థములకు నిదియే ఉదాహరణము.)

నేలఁబెట్టి కాలరాచు=మిక్కిలిపీడించు.

గీ. కెఱయు సారసములు దమ్ము నేలఁబెట్టి,కాలరాచుచు నున్నాఁడు కలువలచెలి, తెరలఁ బడఁజాల మిది రాహువేణి యనుచు, నతివపదములఁ బడె నన నడుగు లమరు. బిల్హ. ౨. ౧౧౪.

నేలకడప=నేలకడిమి.

ఆ. ఉప్పు చింతపండు నొప్పుమీఱిన నేల,కడప వేళ్ళ నూరి యుండకట్టి, చమర...తలపుండ్లు, మానిపోవు...(చికి. చి. ని.)

గీ. నేలకడపయుఁ బెన్నేరు నిలను జెలువు, వెలయుపల్లేరువేళ్ళను వేఱు వేఱు, మేకపాలను గొన ... స్త్రీపురుషమేహములు దీఱు సిద్ధముగను. (చికి. చి. ని.)

నేలకడిమి. వి. (√నేల.) భూకదంబము!. (శ.ర.)

నేలకలిగొట్టు. వి. (√నేల.) భూపాటలి!. (శ.ర.)

నేలకాన్పు. వి. (నేల + కాన్పు.) భూపుత్త్రి, సీతాదేవి.

గీ. పొగడపూరెమ్మ నలపుకప్పురపుఁదిమ్మ, కానవేలమ్మ యీ నేలకాన్పుగొమ్మ. అచ్చ. రా. అర. ౯౭.

ఇట్లే: నేలచూలి.

ఆ. నేల యేలుకొనెడు జోలి య దేటికి, నేల
చూలి మీఁద నేల యాస. అచ్చ. రా. యు.
౩౯౪.

ఆ. నేలచూలి వెదక గాలిబిడ్డఁడు లోను, గాను
గలిగినట్టికడిఁది కొమ్మ, మెకపుగములననుప...
యయా. ౩. ౨౨.

నేలగాపరి. వి. (నేల+కాపరి.) రాజు.

సీ. ఆలగాపరి పూఁపు లచ్చుటఁ దిగఁ ద్రోచి
నేలగాపరులఁ దా నేలఁ గల్గె. అచ్చ. భా.
౧. ౫.

నేలగుమ్మడి. వి. (√నేల.) భూమికర్కారువు†.

సీ. నెగడు విదార్యాఖ్య నేలగుమ్మడి యన...
ఆం. భా. ౨. ౭౪.

నేలగుమ్ముడు. వి. (√నేల.) విదారి†. (ఇది నల్ల నేలగుమ్ముడు, తెల్లనేలగుమ్ముడు అని ద్వివిధము. శ. ర.)

నేలగొలిమిడి. వి. (√నేల.) గోలోమి†. (శ. ర.)

నేలజమ్మి. వి. (√నేల.) పిన్నజమ్మి, శమీరము†. (చి. ని, శ. ర.)

నేలజేజే. వి. (√నేల.) భూదేవుఁడు, బ్రాహ్మణుఁడు.

సీ. ఇటు నేలజేజేల కెలు కైనచెంగావిమడ
సంజఁ దగుకొండఁ జూచినాఁడ. నరస. ౭.
౨౨.

సీ. సీటూర నెదిరిన నేలజేజేదంటతే జెల్ల నడఁ
చినగిట్టలెంక. అచ్చ. రా. అయో. ౯౩.

నేలతంగేడు. వి. (నేల.) చిన్నతంగేడు, అవల్యము†.

సీ. ములువెంపలి ములుస్తెగలేజేరు గుంటగజ్జే
రును దంతిబందారు నేల, తంగేడు...హంస.
౪. ౧౦.

నేలతాడి. వి. (√నేల.) తా[illegible]†

(సానుస్వారమని చి. ని.)

సీ...బీఱ వెంగలింగకోఁదాడు నీఁదాడు ఖర్జూ
ర మీఁత నేల, తాడి...హంస. ౪. ౧౧.

సీ...నేలతాడి యనంగ నెసఁగు ముసలి. ఆం.
భా. ౨. ౫౧.

నేలతామర. వి. (√నేల.) మెట్టతామర, స్థలపద్మిః†.

సీ. స్థలపద్మ మగు మెట్టతామర యన...నేల
తామర యన...ఆం. భా. ౨. ౫౯.

సీ. దధియుక్తముగ నేలతామరఁ గొన...(చికి.
చి. ని.)

నేలతాలుపు. వి. (√నేల.) ౧. పర్వతము, భూధరము.

సీ. నేలతాలుపు రాచచూలిగాదిలికందు దొసఁ
గుచీకటిచాల్పుతోఁ గల విందు. అచ్చ. రా.
పీఠి. ౪.

౨. రాజు, భూధరుఁడు.

క. కలికపుమానిసి యని నీ, తలఁపున నిపు డల్లనే
లతాలుపుమిన్నం, జులుకఁగఁ జూచెద వత
నికా, గెలువఁగ నీవంటివారికిం దర మగునే.
అచ్చ. రా. యు. ౨౧.

నేలతీఁటకసింద. వి. (√నేల.) కసిందలో శాకభేదము, వృక్షవిశేషము.

గీ. నేలతీఁటకసిందయుఁ గోల జెముడు, బొం
తజెము డుల్లియును సదాముస్తె పెందలు,
గాఁగలుగునట్టి చిఱుచెట్లఁ గాంచి యంత.
హంస. ౪. ౧౦.

నేలతొళసి. వి. (√నేల.) భూతులసి†. (శ. ర.)

నేలన(న)మ(మి)లి. వి. (√నేల.) పక్షివిశేషము.

సీ. కొక్కొరల్ కక్కురల్ గువ్వలు వెలిసెలు
నేలనెమళ్లును బోలుగలును. రసిక. ౧. ౫౪
౧. ౧౧౭.

వ...మఱియుఁ గైదు కక్కెర కారుకోడి లావు
క వెలిచ నేలనమలి డాబ గొంగడిగాఁడు
పెందలగుపక్షులు పొదలుకొని యుండు
పిట్టపట్లును...చంద్రా. ౨. ౯౪.

ఆ. పికిలి నేలనెమిలి పెనుగువ్వ బకదారి,పావు
రాయి...ఆది యైనపక్షు లతఁడు దీర్చు.
హంస. ౩. ౧౩.

నేలనేరేడు. వి. (√నేల.) కాకినేరేడు, భూమిజంబుకీ.

సీ...నేలనేరే డనఁగ...భూజంబునామంబు
పొల్చు...ఆం. భా. ౨. ౪౭.

నేలపట్టి. వి. (నేల+పట్టి.) ౧. అంగారకుఁడు, భౌముఁడు. (శ. ర.) ౨. నరకాసురుఁడు. ౩. భూపుత్త్రి, సీత. (శ. ర.)

నేలపల్లటి(టీ). వి.(√నేల.)పారావతవిశేషము.

సీ. పారావతం బగుఁ బావురాయి యనఁగ...
తద్భేదములుగాను దనరుచుండ ను నేలపల్లటి...అనఁగ...ఆం. భా. ౨. ౯౮.

సీ. పావురములు నేలపల్లటీల్ కూకీలు...సుఁటీ
లనంగఁ బొల్చును గలరవములు...సాం.
ని. తిర్య. ౭౯.

నేలపొన్న. వి. (√నేల.) కోలపొన్న, అంఘ్రిపర్ణికీ.

సీ. క్రోష్టుపుచ్ఛికయా నేలపొన్న,నా...ఆం.
భా. ౨. ౫౫.

నేలమట్టము. విణ. (√నేల.) నేలతో సమానమైనది; నాశితము.

మ. దిననాథుం డుదయాద్రిశృంగమున కేతే
నెల్లి...కూల్తు లంకాపురీ,ఘనసాలాదుల నేల
మట్టము గ నాఁకపింప నక్తంచరుల్. భా.
రా. యు. ౩౧౫.

సీ. ఊర్ధ్వాండకర్పరం బొరయు వింధ్యాద్రికూ
టంబులు నేలమట్టంబు [illegible]

గీ. దేవ యొకవానరంబు లీలావనంబు, నేలమ
ట్టంబు చేసి యాఖేలవాల, మూఁచి యాడె
డుతనుఁ జూచి కోఁచవాఱు, రక్కసుల
నొక్కి తోరణం బెక్కి నగుచు. రామా.
ఉ. ౨౦౩.

నేలమామెన. వి. (√నేల.) వృక్షవిశేషము.

సీ. మామెనయును నేలమామెన యటికమా
మిడి దూలగోవెల మేఁకమేయు. గీ. నాకు
నల్లేరు...హంస. ౪. ౧౦.

నేలమాలె. వి. (√నేల.) భూగృహము, భూమిలోపలియిల్లు.

గీ. పాయమునఁ బెద్దవాఁ డొకబ్రాహ్మణుండు,
లక్షణజ్ఞుండు సంగతలక్షణాంగి, నొక్క
కన్నియఁ బెండ్లియై యొరులగోష్ఠి, మరఁగ
కుండఁగ నఖి నేలమాలెఁ బెట్టి. కేయూర.
౩. ౨౧౩.

గీ. నేలమాలె నా భూమ్యంతరాలయమ్ము...
ఆం. భా. ౨. ౧౭.

నేలమాలెలంద్రవ్య=లోలోపల కట్టుబడసొమ్ము.

క. పెనిమిటియు నత్త వడిసెలు, కనుఁగలిగి
మెలంగ పెడఁగా నెడ లేమిం,దినదినముఁ
దత్తలోదరి, మనమున నే యిట్టినేలమాలెలు
ద్రవ్యా. శుక. ౨. ౫౦౭.

నేలములక. వి. (√నేల.) వాఁకుడు, వార్తాకీ.

సీ...నేలములక యనఁగ. గీ...సర్పాక్షి ప్ర
బలు. ఆం. భా. ౨. ౫౯.

నేలమొలత్రాఁడు. వి. (నేల+మొలత్రాఁడు.) సముద్రము.

గీ. వచ్చి :యవ్వేఁడివేలుపువంగడంపు, నేలమొ
లత్రాటినిండుకుందేటితాల్పు, మ్రోల నిల్చి క
రంబు ప్రేమఁడి దలిర్ప,పెరవుతోఁ బల్కెఁ
గేలుఁదామరలు మొగిచి. అచ్చ. రా. యు.
౧౫౫.

http://telugutheses.com

నేలయడుగు. వి. (√నేల.) పాతాళము.

సీ. పాతాళ నామంబు... నేలయడుగు గనంగ
నెగడుచుండు. ఆం. భా. ౧. ౧౪౫.

నేలయుసిరిక. వి. (√నేల.) భూధాత్రీ.

గీ... నేలయుసిరిక యన,నలరు భూధాత్రి...
ఆం. భా. ౨. ౪౭.

నేలయెకిమీఁడు. వి. (నేల+ఎకిమీఁడు.) భూపతి,రాజు.

గీ ... ఓ నేఁలయెకిమీలకొలముసామి, చేతఁగు
త్తుక కలపెద్దచెంచువాని,యింటిచెంచెత చెలి
మించుగుంటికెలని, పాలముంగోఁపలఁ జెలఁగు
చెంచులము మేము. ఉ. రా. ౮. ౩౭౯.

నేలయేలుదంటు. వి. (√నేల.) క్షత్రియుఁడు, రాజు.

సీ... నేలయేలుదంటులు... గీ... రెండవ వంగ
డంపుఁ, బలువు లన క్షత్రియాఖ్యలౌ...
సాం. ని. మాన. ౨.

నేలరేను. వి. (√నేల.) భూబదరీ. (శ. ర.)

నేలఱేఁడు. వి. (నేల+ఱేఁడు.) రాజు.

గీ. అట్టిప్రోలికి నేలిక యగుచు నెల్ల, నేలఱేఁ
డులు దను మేలు మే లటంచుఁ, బొగడ
మనుడనికలుముల నెగడి ప్రజలఁ, దద్దయును
సాఁకుకొనుచుండు దశరథుండు. అచ్చ. రా.
బాల. ౪౪.

చ. కనుఁగొనె నేలఱేఁడు మతికాంచనభూష
ణభూషితుఁ మృగా,జినయుతు... చెన్న.
౫. ౩౦౪.

నేలవెలఁగ. వి. (√నేల.) భూవెలఁగ.

సీ... నేల వెలఁగాకు నొనరంగఁ గఱకుఁగాఁజేసి
పోసినమాను...(చికి. చి. ని.)

నేలవేము. వి. (√నేల.) భూనింబము.

సీ. శ్రీ తులసియు సంబరేను [illegible]
నేలవే మూటి చల్లగడ్డ. హంస. ౪. ౧౦.

సీ... నేలవే మనంగ భూనింబ మొప్పు. ఆం.
భా. ౨. ౫౦.

నేలవేలుపు(ల్పు) వి. (నేల+వేలుపు.) భూదేవుఁడు, బ్రాహ్మణుఁడు.

గీ. అప్పు డెకిమీఁడు తతిచెయ్యి లమరఁ దీర్చి,
పేదలకు నేలవేలుపుఁ బెద్దలకును, బొసఁగ
రొక్కంబుఁ దొడవులుఁ బట్టములును,
దొడుకులు నొసంగి మది రేలు గడపి యంత.
అచ్చ. రా. బాల. ౭౪.

గీ. నేలవేలుపు మొదలిటి నేమములకు, నెలవు
చెలువపుగమికాఁడు పిలుకుమారి, రక్కసు
లచేతఁ బోయినయుక్కుచునకు, వగవ కెట్లొ
త్తు మై యెల్ల నొగుఁడఁ దండ్రి. యయా.
౩. ౧౩౧.

ఆ. పుడమిఱేనితోడఁ బోదర నీలా వేమి,
ఖరునికంటె నల్లగట్టునాఁడు, కొడుకుకంటె
గండ్రగొడ్డలితాలుపు,నేలవేల్పుకంటె నెఱ
యె చెప్పుమ. అచ్చ. రా. యు. ౩౩.

నేలసంపెఁగ. వి. (√నేల.) భూమిచంపకము. (శ. ర.)

నేలాఁపు. వి. (నేల+ఆఁపు.) శ్యేనవిశేషము, ఒకవిధమగుడేగ.

సీ. నేలనెమళ్లు నేలాఁపుడేగల విడిచి యేపు
నఁ దీఁచ మడపఁజేసి. రసిక. ౧. ౧౧౫.

నేలుసిరిక. వి. (నేల+ఉసిరిక.) భూమ్యామలకి.

సీ. శ్రీతులసియు సఁబరేను నేలుసిరి కీశ్వరి నే
లవే మూటి చల్లగడ్డ. హంస. ౪. ౧౦.

నేలొద్ది. వి. (√నేల.) వృక్షవిశేషము.

సీ. కలజువ్వి వావిలి గండువావిలి యేటిమద్ది
మద్దియును నేలొద్ది యుద్ది. హంస. ౪.

నేవడము=నేవళము. (శ. ర.)

నేవము=నెవము. (శ. ర.)

నేవళము=నేవడము, నేహారము. వి. లలంతికా విశేషము, మణులుగ్రుచ్చినహారము.

క. తనయయుంత నేవళం బొకఁ డనుకూలతఁ గే
లఁ బుచ్చి యాసతియుఁ బెక్, వనరుహలో
చనుఁ డిడె లోఁ, జనపారణ సేసెఁ దత్ప్ర
సాదనదృష్టిన్. హరి. ఉ. ౪. ౧౩౦.

గీ. పసుపునుమఁజాయ మైకాంతిఁ బసలుసేయ,
నేవళంబులు చనుదోయి నిగ్గుఁ జెనక, ద్రవిడ
బాలవిలాసినీతతులు మెఱయ, సిరికిఁ బట్టై
నకాంచికాపురమునందు. విక్ర. ౫. ౧౧౬.

సీ. పదకము తాళి నేవళము...అన లలంతి,
కావిశేషం బగు...ఆం. భా. ౭. ౧౪౯.

నేష్ట. సం. వి. ఋ. పుం. సోమయాగమందలి ఋత్విజులలో నొకఁడు.

నేష్టువు. సం. వి. ఉ. పుం. లోష్టము, మట్టిపెల్ల. (వాచ.)

నేస్తకత్తె. విణ. (నేస్తము+కత్తె.) స్నేహితురాలు. (శ. ర.)

నేస్తకాఁడు. విణ. (నేస్తము+కాఁడు.) మిత్రుఁడు.

సీ...నేస్తకాఁడుసంగడికాఁడు నాఁగను మిత్రు
నినామము లగు. ఆం. భా. ౭. ౧౨౬.

గీ. కటికిచీకటినెఱి నేస్తకాఁడు దాను, ధృతి
యొసంగఁగ దానిమందిరముఁ జేర. శుక.
౭. ౧౨౯.

ఉ...జంటనేస్తకాండ్రచేతితిపిరి కిన్నెరలటింగు
టింగురులును...ప్రబంధ. ౫౨.

నేస్తము. వి. చెలిమి, మైత్రి.

చ. నిలకడ సున్న వావి నహి నేస్తము సాక్షి
...కాంత లదాంత లింకరులన్. శ్రీకాం.
౪. ౧౫.

శా. ఆనీలాలక బాణకన్యక కుబాహ్యప్రాణమై
నాఁగ నెం, తే నేస్తం బొనరించి యున్న
దగుటం దీనాననాంభోజ యై, గ్లానిం బొం
దుచునున్నయారమణియాకారంబు వీక్షించి
...అని. ౭. ౨౩.

సీ. నెయ్యము నేస్తము ... గీ...అనఁ బరఁగు
చుండును మిత్రభావంబు...ఆం. భా. ౭.
౧౨౬.

విణ. మిత్రుఁడు.

ఉ. ఎవ యెఱింగి యుండుదువు నేనును జంద్రుఁ
డు నేస్త మౌటయున్. శ్రీకాం. ౪. ౪౧.

జః నేస్తకత్తె, నేస్తకాఁడు, నేస్తి, నేస్తుఁడు.

నేస్తి. విణ. నేస్తురాలు. (√నేస్తము.) నేస్తకాఁడు.

సీ. నేస్తి గాదిలి చెలి నేస్తకాఁడు సఖుఁడు, సం
గాతి చెలికాఁడు సంగడీఁడు, నాఁగఁ బేరులు
మిత్రున కగు...వేంక. మాన. ౭౬.

సీ. సురఁటివీచులఁబుట్టుదోర మెఱుఁగారు నేస్తి
జంగిలియొఱఁపు మాసంగడీఁడు. ప్రబంధ.
౧౩౦. సాం. ని. మాని. ౫.

నేస్తుఁడు. విణ. (√నేస్తము.) మిత్రుఁడు, స్నేహితుఁడు.

శా. ఈలా గూరక నన్ను నొత్తెదు నతం డేలా
గు నేస్తుం డగున్. అచ్చ. భా. ౪. ౨౧.

నేస్తురాలు. వి. (√నేస్తము.) స్నేహితురాలు. (శ. ర.)

నేహారము=నేవళము. వి. మణులు గ్రుచ్చినహారము.

ద్వి. లోహాచితంబు లై లోలత మించు, నేహా
రంబులు గొన్ని పీలాల నమర, గుత్తంబుగా
రాత్రిఁ గొనిపోయి దీప, దీప్తిఁ గ్రొమ్మెఱుంగు
లు దీపింపఁ బెట్టి. ద్వి. హరిశ్చ. ఉ. [illegible]

నై

నైకచరము. సం. విణ. (అ. ఆ. అ.) ఒంటిగా సంచరింపనిది, గుంపుగూడి తిరుగునది. (మేఁక, పంది మొ.)

నైకటికుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) సమీపమున నున్నవాఁడు. వి. అ. పుం. -భిక్షాదులకై గ్రామాదుల దాపున వసించువాఁడు- భిక్షువు, యతి.

నైకట్యము. సం. వి. అ. న. సామీప్యము, దాపు.

నైకభేదము. సం. విణ. (అ. ఆ. అ.) అనేక భేదములు కలది. (చిత్తరువు మొ.)

నైకమాయుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) అనేకమాయలు కలవాఁడు. వి. అ. పుం. పరమేశ్వరుఁడు.

నైకము. సం. విణ. (అ. ఆ. అ.)- ఏకము కానిది- అనేకము, పెక్కు.

నైకరూపుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) నానారూపములు కలవాఁడు. వి. అ. పుం. పరమేశ్వరుఁడు.

నైకాత్మ(ము.) సం. విణ. (న్). ౧. అనేకస్వరూపములు కలది. ౨. పెక్కులాత్మలు కలది. వి. న్. పుం. పరమాత్ముఁడు. (రూ. నైకాత్ముఁడు.)

నైకృతికుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) శాఠ్యముతో జీవించువాఁడు, వంచకుఁడు.

నైగనిగ్యము. సం. వి. అ. న. నిగనిగలాడుట.

నైగమము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. వేదసంబంధమైనది. ౨. పట్టనసంబంధమైనది. ౩. వణిక్సంబంధమైనది. వి. అ. న. ౧. ఉపనిషద్రూపమగు వేదభాగము, వేదాంతము. ౨. నయము, నీతి.

నైగమికము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. నిగమమున ఉన్నది. ౨. నిగమమువలన కలిగినది. ౩. నిగమమునకు వ్యాఖ్యానమైనది.

నైగముఁడు. సం. వి. అ. పుం. ౧. నిగమవిదుఁడు, వేదార్థము తెలిసినవాఁడు. ౨. నాగరుఁడు, పౌరుఁడు. ౩. వణిజుఁడు, వర్తకుఁడు.

నైఘంటుకము. సం. విణ. (అ. ఈ. అ.) నిఘంటువును గురించి రచింపఁబడినది. (గ్రంథము.) వి. అ. న. వేదనిఘంటుగ్రంథ ప్రథమకాండము.

నైచికము. సం. వి. అ. న. గోశిరః ప్రదేశము, ఆవుతలభాగము.

నైచికి. సం. వి. ఈ. స్త్రీ. ఉత్తమమైనయావు.

నైచ్యము. సం. వి. అ. న. ౧. నీచత్వము. ౨. (భక్త్యాదులచే కలుగు) నమ్రత్వము.

నైజము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. స్వకీయము, తనది. ౨. స్వాభావికము, సహజము.

నైతలము. సం. వి. అ. న. నరకము.

నైతలసద్ముఁడు. సం. వి. న్. పుం. యముఁడు.

నైత్యకము. సం. విణ. (అ. ఈ. అ.)=నైత్యికము.

నైత్యము. సం. విణ. (అ. ఈ. అ.) నిత్యము చేయఁదగినది. (దానకర్మాది.) వి. అ. న. నిత్యత్వము, శాశ్వతత్వము.

నైత్యశబ్దికుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) శబ్దము నిత్యమని వాదించువాఁడు. (పూర్వమీమాంసకుఁడు.)

నైత్యికము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. నిత్యమును కలుగునది, ఎప్పుడును సంభవించుచుండునది. ౨. నిత్యమును చేయవలసినది. (కర్మము.)

నైదాఘము. సం. విణ. (అ. ఈ. అ.) నిదాఘసంబంధమైనది, గ్రీష్మసంబంధమైనది. వి. [illegible] నిదాఘము, వేసఁగి.

http://telugythesis.com

నైదానికుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) ౧. (రో°గ) నిదానము నెఱిఁగినవాఁడు. ౨. (రో°గ) నిదాన ప్రతిపాదక మగు గ్రంథమును చదువువాఁడు.

నైదానుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) రో°గ మూలకారణము నెఱిఁగినవాఁడు.

నైదేశికుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) -నిదేశమును చేయువాఁడు-కింకరుఁడు, సేవకుఁడు.

నైధనము. సం. విణ. (అ. ఈ. అ.) మరణసంబంధమైనది. వి. అ. న. ౧. నిధనము, మరణము. ౨. (జ్యోతి.) లగ్నమునకు అష్టమస్థానము. ౩. జన్మనక్షత్రమునకు ఏడవదియు, పదునాఱవదియు, ఇరువది యైదవదియు నగు నక్షత్రము.

నైధానము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. నిధానసంబంధమైనది, నిధిసంబంధమైనది. ౨. నిధాన సాధ్యమైనది. (వాచ.)

నైపథ్యము సం=నేపథ్యము.

నైపము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. నీపసంబంధమైనది. ౨. నీపవికారమైనది.

నైపాతికము సం. విణ. (అ. ఈ. అ.) ప్రస్తావశమున చెప్పఁబడినది. (అ. ని.)

నైపాళము. సం. విణ. (అ. ఈ. అ) ౧. నేపాళదేశసంబంధమైనది. ౨. నేపాళదేశమునఁ బుట్టినది. వి. అ. పుం. నేపాళనింబము, నేపాళపువేము†.

నైపాళి. సం. వి. ఈ. స్త్రీ. ౧. నవమల్లిక, విరజాజి† ౨. మనశ్శిల, మణిసిల. ౩. శేఫాలిక, నల్లవావిలి†. ౪. నీలి†.

నైపాళికము. సం. విణ. (అ. ఈ. అ.) నేపాళదేశమునఁ బుట్టినది. వి. అ. న. రాగి.

నైపుణము. సం. వి. అ.న. నిపుణత్వము, కౌశలము.

నైపుణి. సం. వి. ఈ. స్త్రీ. నిపుణత్వము,కౌశలము.

నైపుణ్యము, సం=నైపుణము.

నైబిడ్యము. సం. వి. అ. న. నిబిడత్వము, దట్టముగానుండుట. ౨. (సంగీ.) కంఠాక్షఫూత్కారగుణభేదము, నిబిడముగా ఎడతెగనిధ్వనివచ్చునట్లు పిల్లనగ్రోవి మొదలగునవి ఊదుట.

శ్లో. నైబిడ్యం ప్రౌఢతా చాపి సుస్వరత్వంచ
శీఘ్రతా,మాధుర్య మితిషం చామీఫూత్కా-
రేషు గుణాః స్మృతాః॥

నైభృత్యము. సం. వి. అ. న. -నిభృతభావము- ౧. అచాంచల్యము, నిశ్చలముగానుండుట. ౨. అడఁకువ, వినయము ౩. రహస్యము.

నైమంత్రణకము. సం. వి. అ. న. ఆతిథ్యము, అతిథిసత్కారము.

నైమయుఁడు సం. వి. అ. పుం. -నిమయము- (సరకుల వినిమయము) వలన జీవించువాఁడు- వర్తకుఁడు, బేహారి.

నైమిత్తము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. నిమిత్తసంబంధమైనది. ౨. నిమిత్తమువలనఁగలిగినది. వి. అ. న. శకునగ్రంథముయొక్క వ్యాఖ్యానము.

నైమిత్తికము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. నిమిత్తమువలనఁగలుగునది. ౨. నిమిత్తమును ఆశ్రయించి చేయఁదగినది, నిమిత్తమునుబట్టి చేయఁబడినది. (అబ్దికాది.) వి. అ. న. -నిమిత్తమును (కారణమును) అనుసరించి వచ్చినది- కార్యము, ఫలము.

శ్లో. ఉదేతి పూర్వం కుసుమం తతఃఫలం, ఘ
నోదయః ప్రాక్తదనంతరం పయః, నిమిత్త
నైమిత్తికయో రయంక్రమః, తవప్రసా
దస్య పురస్తు సంపదః. శాకుం. ౭. ౩౦.

౨. ఒకానొకనిమిత్తమును బట్టి ఆయాకాలమునఁ జేయఁబడు కర్మము. (కర్మము- నిత్యము, నైమిత్తికము, కామ్యము అని మూఁడువిధములు.)

నైమిత్తికుఁడు. సం. వి. అ. పుం. నిమిత్తములను చక్కఁగాఁ దెలిసినవాఁడు; శకునశాస్త్రము తెలిసినవాఁడు (జోస్యుఁడు, వెం.)

నైమిశము. సం. వి. అ. న (బ్రహ్మ సృజించి విడిచినమనోమయచక్రముయొక్క నేమి ఏస్థలమున ఊడిపడిపోయినదో ఆట్టిపుణ్యారణ్యము నైమిశము.)

సూతుఁడు శౌనకాదిమహర్షులకు పురాణాదులు వినిపించినపుణ్యారణ్యము.

శ్లో. ఏతన్మనోమయం చక్రం మయా సృష్టం
విసృజ్యతే, యత్రాస్య శీర్యతే నేమి స్స
దేశ స్తపస శ్శుభః ... ప్రయయు స్తస్య
చక్రస్య యత్ర నేమి ర్వ్యశీర్యత, తద్వ
నం తేన విఖ్యాతం నైమిశం మునిపూజితం.
(వాయుపు. వాచ.)

నైమిషము. సం. విశే. (అ.ఈ.అ.) ౧. నిమిష సంబంధమైనది. ౨. నిమిషమాత్ర ముండునది. వి. అ. న.- సూతుఁడు శౌనకాదిమహర్షులకు పురాణాదులు వినిపించిన పుణ్యారణ్యము (ఇందు నిమిషమాత్రముచే దానవబలము హతమైనది.)

శ్లో. ఏవం కృత్వా తతో దేవో మునిం గౌరముఖం
తదా, ఉవాచ నిమిషే ణేదం నిహతం దాన
వం బలమ్, అరణ్యే౽స్మిం స్తత స్త్వేత న్నైమి
షారణ్యసంజ్ఞితం, భవిష్యతి యథార్థం వై
బ్రాహ్మణానాం విశేషకం. (వరా. వాచ.)

నైమేయము. సం. వి. అ. పుం. వినిమయము సరకులమాఱుపు.

నైయంకవము. సం. విశే. (అ.ఈ.అ.) న్యంకు సంబంధమైనది, ఇఱ్ఱికి సంబంధించినది. [illegible]

నైయగ్రోధము. సం. విశే. (అ.ఈ.అ.) న్యగ్రోధవృక్షసంబంధమైనది. (దండాది.) వి. అ. న. న్యగ్రోధఫలము, మఱ్ఱిపండు.

నైయత్యము. సం. వి. అ. న. ౧. నియతముగా నుండుట, ౨. ఆత్మనిగ్రహము.

నైయమికము సం. విశే. (అ. ఈ. అ.) నియమప్రాప్తము, నియమముచే సంభవించునది. (ఋతుకాలమున భార్యను గలియుట వెం.)

నైయాయము. సం. విశే. (అ.ఈ.అ.) ౧. న్యాయసంబంధమైనది. ౨. న్యాయశాస్త్రమునకు వ్యాఖ్యానమైనది.

నైయాయికుఁడు. సం. విశే. (అ.ఈ.అ.) న్యాయశాస్త్రము నెఱిఁగినవాఁడు, న్యాయశాస్త్రమును జదివినవాఁడు, తార్కికుఁడు.

నైయాసికుఁడు సం. విశే. (అ. ఈ. అ) అంగన్యాసకరన్యాసమాతృకాన్యాసాదులు తెలిసినవాఁడు.

నైరంతర్యము సం. వి. అ. న. -నిరంతరత్వము- ౧. ఎడతెగకుండుట, విచ్ఛేదములేమి. ౨. ఎడము లేకుండుట, మిక్కిలి క్రిక్కిఱిసి యుండుట.

నైరపేక్ష్యము. సం.వి.అ.న. -నిరపేక్షత్వము- అపేక్ష లేకుండుట, కోరిక లేకుండుట.

నైరర్థ్యము సం. వి. అ. న. -నిరర్థకత్వము- ౧. ప్రయోజనము లేకుండుట. ౨. అర్థము లేకుండుట.

నైరాశ్యము. సం. వి. అ. న. -నిరాశత్వము- ౧. ఆశలేనితనము. ౨. ఆశ లుడుగుట, ఆశ వదలుకొనుట.

నైరుక్తికుఁడు. సం. వి. అ. పుం. నిరుక్తమును -వేదాంగభేదమును- దెలిసినవాఁడు.

నైరుక్తుఁడు. సం. = నైరుక్తికుఁడు.

నైరుజ్యము. సం. విణ. (అ. ఈ. అ.) రోగములులేకుండుట, ఆరోగ్యము.

నైరూహికము. సం. విణ. (అ. ఈ. అ.) ఊహము లేక చేయఁబడినది, విమర్శము (తత్త్వనిర్ణయము) చేయకయే ఆచరింపఁబడినది. వి.అ. పుం. వస్తికర్మభేదము.

నైరృతము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. నిరృతికి సంబంధించినది. ౨. నిరృతిదేవతాకము. (పశువు మొ.) వి. అ. న. మూలనక్షత్రము.

నైరృతి. సం. వి. ఈ. స్త్రీ. దక్షిణపశ్చిమముల నడిమిదిక్కు.

నైరృతుఁడు. సం. వి. అ. పుం. ౧. -అధర్ముని భార్య యగునిరృతియొక్క సంతతివాఁడు -రాక్షసుఁడు. ౨. నిరృతి, దక్షిణపశ్చిమ దిక్పాలకుఁడు.

నైర్గుణ్యము. సం. వి. అ. న- నిర్గుణభావము- ౧. గుణములులేమి. ౨. సద్గుణములు లేకుండుట. ౩. సత్త్వాదిగుణములు లేమి.

నైర్ఘృణ్యము. సం. వి. అ. న- నిర్ఘృణత్వము- ఘృణలేమి, కనికరములేకుండుట.

నైర్దేశికుఁడు. సం. వి. అ. పుం. -నిర్దేశమును (ఆజ్ఞను) చేయువాఁడు- భృత్యుఁడు, సేవకుఁడు.

నైర్మల్యము. సం. వి. అ. న. ౧. నిర్మలత్వము, పరిశుద్ధత. ౨. భోగ్యవస్తువులందలివైరాగ్యము.

నైర్వాహికుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) ౧. నిర్వాహకుఁడు, నిర్వహించువాఁడు. ౨. (జలాదులను) వొంచికొని పోవువాఁడు.

నైల్యము. సం. వి. అ. న. నీలత్వము,నల్లఁదనము.

నైవాసికము. సం. విణ. (అ. ఈ. అ.) నివాసమునకుఁ దగినది. (ఇల్లు మొ.)

నైవేద్యము. సం. వి. అ. న. నివేద్యము, దేవతలకు నివేదింపఁదగిన వస్తువు.

నైవేశము సం. విణ. (అ. ఈ. అ.) ౧. వివాహమూలమున లబ్ధమైనది. ౨. వివాహసంబంధమైనది. ౩. గృహసంబంధమైనది.

నైవేశికము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. వివాహార్థ మీయఁబడునది (నగలు మొ.) ౨. గృహోపకరణము.

నైశము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. నిశాసంబంధమైనది, రాత్రిది. ౨. రాత్రియందు పుట్టినది. ౩. రాత్రియందుండునది.

నైశికము. సం=నైశము.

నైశ్చల్యము. సం.వి.అ. న. నిశ్చలత్వము, చలింపమి.

నైశ్చిత్యము. సం. వి. అ. న. నిశ్చితత్వము, నిశ్చయము.

నైశ్శ్రేయసము. ~~నిశ్శ్రేయసము~~ సం. విణ. (అ.ఈ.అ.)-నిశ్శ్రేయసమునకు (ముక్తికి) హితము- ౧. ముక్తి గలిగించునది. ౨. ముక్తిసంబంధమైనది. ౩. శుభము కలిగించునది, శుభమునకు సాధన మగునది. ౪. శుభసంబంధమైనది.

నైశ్శ్రేయసికము. సం=నైశ్శ్రేయసము.

నైషధీయము. సం. విణ. (అ. ఈ. అ.) నైషధునకు (నలునకు) సంబంధించినది.

నైషధుఁడు. సం. వి. అ. పుం. ౧. నిషధదేశపురాజు. ౨. నలుఁడు. ౩. నిషధదేశపువాఁడు.

నైషాదకము. సం. విణ. (అ. దికా. అ.) నిషాదుఁడు సిద్ధము చేసినది. (ధాన్యము మొ.)

నైషాదము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. నిషాదసంబంధమైనది. ౨. నిషాదునిసంతతి.

నైషాదికుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) నిషా

దుసిసంతతివాఁడు.

నైష్కర్మ్యము. సం. వి. అ. న. ౧. శాస్త్రప్రకారము విహితకర్మములను విడుచుట, కర్మత్యాగము; కర్మఫలత్యాగము. ౨. పని చేయకుండుట, నిర్వ్యాపారత్వము, సోమరితనము.

నైష్కశతికము సం. విణ. (అ. ఈ. అ.) నూఱు నిష్కములపరిమాణము కలది. ౨. నూఱు నిష్కములకు కొనఁబడినది.

నైష్కించన్యము. సం. వి. అ. న. -నిష్కించనత్వము- కొంచెమైనను లేమి, మిక్కిలి పేదఱికము.

నైష్కికము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. నిష్కమునకు కొనఁబడినది. ౨. నిష్కవికారమైనది, నిష్కముతో చేయఁబడినది.

నైష్కికుఁడు. సం. వి. అ. పుం. కోశాధ్యక్షుఁడు, టంకసాలయధికారి.

నైష్క్రమణము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. నిష్క్రమణమున - శిశువును గృహము నుండి తొలుసారి బయటికి తీసికొనివెళ్లునప్పుడు- ఈయఁబడునది. ౨. నిష్క్రమణకాలమున చేయఁదగినది. (సంస్కారము, పదార్థము మొ.)

నైష్ఠికము. సం. విణ. (అ. ఈ. అ) ౧. నిష్ఠకలది, ఆసక్తము. ౨. నిశ్చితము, నిష్కృష్టము. ౩. అంత్యకాలమున చేయఁదగినది, మరణకాలమున చేయవలసినది. (కర్మము మొ.)

శ్లో. శ్రుతదేహవిసర్జనః పితుః చిర మశ్రూణి వి
ముచ్య రాఘవః, విదధే. విధి మస్య నైష్ఠి
కం, యతిభి స్సార్థ మనగ్ని మగ్నిచిత్. సం.
రఘు. ౮. ౨౫.

౪. స్థిరమైనది, నిలుకడ గలది.

నైష్ఠికుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) ఆసక్తుఁడు, నిష్ఠ కలవాఁడు. వి. మరణపర్యంతము బ్రహ్మచర్యమును పూని గురుకులమున వసించు బ్రహ్మచారి. (వ్యతి. ఉపకుర్వాణుఁడు.)

నైష్ఠుర్యము. సం. వి. అ. న. -నిష్ఠురత్వము- ౧. కాఠిన్యము ౨. పారుష్యము, పరుసఁదనము

నైసర్గికము సం. విణ. (అ. ఈ. అ.)-నిసర్గాగతము- స్వభావమువలన వచ్చినది, స్వాభావికము.

నైస్త్రింశికుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) నిస్త్రింశము (కత్తి) ఆయుధముగాఁగలవాఁడు, కత్తిని చేఁబూని పోరువాఁడు.

నైస్పృహ్యము. సం. వి. అ. న. నిస్పృహత్వము, ఇచ్ఛలేమి.

నైస్స్వము. సం. విణ. (అ. ఈ. అ.) నిస్స్వని సంబంధమైనది. వి. అ. న. నిస్స్వత్వము, దారిద్ర్యము.

నైస్స్వ్యము. సం. వి. అ. న. నిస్స్వత్వము, దారిద్ర్యము.

నో

నోంచు. స. క్రి. (√నొచ్చు.) ౧. (శరీరమును గాని, మనస్సును గాని) నొచ్చునట్లు చేయు, నొప్పించు, బాధించు.

ఉ. నొంచినఁ గెంపుసొంపునఁ గనుంగవ యొ
ప్పఁగ నూతఁ ద్రుంచి విల్, ద్రుంచి తురం
గరక్షకులఁ దూపులు నించి యలంచి మేను
నొప్పించిన... భార. ద్రో. ౨. ౩౪.

గీ. చంపె నత్తెఱఁగుల్లంబు నొంపకున్న. భార
స్త్రీ. ౧. ౧౪౮.

చ. కరితురగాదిఘట్టనయు గాలియు నొంప
డె యొంటి యున్న యత్తఱవున... భార.
ఉద్యో. ౨. ౭౭. (ఇటు వడఁ జేయు అని
భావము.)

౨. సంహరించు, చంపు.

ఉ. ...తల్లి విన వమ్ము యాజకము లెల్ల సృజింప
భరింప నోఁపఁ జాల్దేవత లెట్లు వర్తిలిన లె
స్సవుగా కివి యెల్ల వేఁకికిన్. సారంగ. ౨.
౧౨౦.

గీ. హరియు భృగుపత్ని నోఁపఁడే యజుఁడు
కూఁతుఁ, గలయఁడే శశి గురుకాంతఁ గలసి
కొనఁడె. దశా. ౧. ౨౫౩.

నొంచువాఁడు. విశే. (√నొంచు) ఘాతుకుఁడు, హింసించువాఁడు.

గీ. ఘాతుకుఁడు నొంచువాఁ డనఁగాఁ జెలంగు.
ఆం. భా. ౩. ౯.

నొక్కము. వి. పెద్దసదాప, శతావ్యయము. (బ్రా, శ. ర.)

నొక్కిలు(ల్లు) అ. క్రి. (√నొక్కు) నొక్కుడుపడు.

ఆ. చేతఁ దోడికి క్రిందిపెలవి నొక్కిలఁ బట్టి,
యనమలీల ముష్టి విసరి పొడువ, నులికని
హాతిఁ గూలుకొండకైవడి నిలఁ, గూలి కాళ్లు
గుదుచుకొనుచుఁ జచ్చె. పద్మ. ౯. ౧౯౩.
(చి. ని. పా. కేలను బట్టి అపముద్రి.)

నొక్కు. స. క్రి. (త. నొక్కు.) ౧. నలియఁజేయు, నలుపు.

శా. ...వాఁ, డక్షోణంబున మందరస్థి యగుదీ
పాంకూరముల్ మీఁదికై, యొక్కం ద్రోచి
ఘృతంబు నించినిజవస్త్రాంతముం జించి
చే, నొక్కన్ వత్తిగ నేకఁ దోఁచెను శిఖన్
రోజించె వైశ్వానరున్. కాశీ. ౪. ౧౨౩.

౨. (గోరు, పల్లు మొ. వానితో) అదుము.

సీ. బలితంపుగుబ్బలఁ బట్టి చూడవె గాని నను
వాఁడిగోరుల నొక్కరాదు. దశా. ౨.
౩౧౧.

చ. పడఁతుక ప్రేమ మీఱ మొనపంటఁ జాలు
తక్కువ మోవి నొక్కినన్. దశా. ౩. ౪౯.

౩. వంపుతీయు.

క. చిక్కక చక్కనినున్నని, ముక్కని తోలూ
డ్వఁబడని ఘల్లి సెగలకే, నొక్కఁబడనిదం
డంబులు. తక్కక యుపనయనవేళఁ దాల్పఁ
గవలయున్. విజ్ఞా. ఆచా. ౨౨.

వి. అదుముటవలనఁ గలిగినపల్లము; ముడుత.

సీ. నునుఁగెంపుఁబంటినొక్కు లెసఁగి రంజిలుచు
న్న రాజకీరము సుధారసము లాన. భాను.
౪. ౯౫.

సీ. ప్రిఁజలి కైరవపళ్ళశ్రేణినొక్కులు దీర...
మనుచ. ౩. ౨౩. కై. భా. ౪. ౫౫.

గీ. పొలఁతికుచయుగళీఁబుతోఁ బోరుటకును,
గాడె చక్కనిసౌవర్ణకలశతతులు, నొక్కు
లై చిక్కుపడి చాలఁ దుక్కుపట్టి, మత్తె
పెట్టుడు లోనయ్యెఁ జోద్యముగను. కీశా. వి.
౨. ౧౨౩.

నోరునొక్కు = మాటాడకుండఁగఁ జేయు.

(వ్యవ) నేను ఆర్థ్యనవాకములో వానిని నోరు నొక్కినాను.

నొక్కుపూస = నొక్కులపూస, స్త్రీలు ఆభరణములలో నలంకారార్థము ధరించుపూసలలోని భేదము.

సీ. తిరునాళ్లకై పోయి తిరుపతిలోఁ గొన్న
నొక్కుపూసల పేరు బెక్కు నూరు. శుక.
౨. ౪౧౧.

జ: నొక్కుడు.

నొక్కుడు = నొక్కు. వి. (√నొక్కు)

సీ. తలిరుమైఁ గెంపుఁబ్రుంగు దాఁచినచందాన మని
పడ్డనొక్కుళ్ల మోము బలర. యయా.
౫. ౨౨. (శ. ర. పా. నొక్కుల మోవు బలర
...ప్రొ.)

నొగ. వి. (క. నొగ. త. నుగమ్.) యుగంధరము, బండికాఁడి కట్టుకఱ్ఱ. (కొన్ని బండ్లకు చట్టము ప్రక్కపట్టెల క్రిందనుండి పొడుపైన రెండు వెదురుబొంగులు కట్టి, వానిని మోకులతో దగ్గఱగా లాగి గట్టిగా బిగింతురు. ఆబొంగులచివర కాఁడి కట్టుదురు. అవి రెండగుటచే నొగలు అనియు వాడుక.)

చ. వగపున గోపముం గదుర వైరిబలంబు దలంకఁ జేరుపై, నొగ నొగ దాఁకఁగాఁ బఱపి నుగ్గుగఁ గౌరవనాథు సేన...భార. భీష్మ. ౨. ౩౩౧.

క. గగనమున కెగసి యరదము, నొగ తెగి పడ వ్రేసి ఖడ్గమాతనగతు లొప్పఁగఁ దిరిగి తురగములఁ దన,మగతన మమరంగ యదుకుమారుఁడు వ్రేసెన్. ఉ. హరి. ౫. ౨౫౮.

క. ఒగి విల్లు నూతుతలయుం, దెగి పడ నొకటొకట హయలు ద్రెళ్లి నిరుగవన్, మిగి రెంట మూఁట నిరుకులు, నొగలు విఱుగ నొకటి వాని నొనేయుటయున్. భా. రా. అర. ౧. ౨౩౫.

సీ. నొగలపై సున్నకృష్ణుని మేనినునుఁజాయ హరినీలకాంతివిస్ఫురణ గాఁగ. గీ...విజయ రోహణాద్రి వెడలి వెలిఁగె. భార. భీష్మ. ౧. ౧౦౬. పారి. ౨. ౭౧.

సీ. నొగ యనఁగా నెంచఁ దగు యుగంధర సంజ్ఞ...ఆం.భా. ౨. ౨౦౩.

నొగిలించు=నొగుల్చు స. క్రి. (√నొగులు) (బాధించు, నొగులఁజేయు.)

క. శరాజుకాంతిఁ గ్రోలుచ,కోరికలన్ మేఘ పటలి కుతిలపడఁచిన, ట్లారాజుఁ జూడఁగా మమ్ము, నైరావతి వచ్చి కటకటా నొగిలించెన్. శరాహ. ౮. ౧౩.

సీ. చిగురుఁ గేరడు మోవి [illegible] పు లలరఁజేయుచుఁ దేన లానియాని. ఉ. రా. ౮. ౨౧౪.

(పగులుచు, ముక్కలుచేయు)

వ...శిరంబులు నొగిలించియు...ఉ. హరి. ౧. ౧౮౯.

నొగులు అ. క్రి. (త. నో.) ౧. నొచ్చు, నొప్పిచెందు, బాధనొందు.

ఆ. ఇన్ని సంకటముల నిబ్భంగి సెంతయు, నొగులుచిత్తవృత్తినొవ్వ దీర్ప, వజ్జవీవ కావె వే యేల యొకతి, నడపఁ దలఁచి తది య నాకుఁ బ్రియము. భార. ఉద్యో. ౩. ౨౬.

గీ...నాంధ్రోగ్రహిణి రామిఁ బడుక మరుఁడు, వెడవెడ నా యార్చ నొగిలి రజ్జడిని గృహులు. ఆము. ౮. ౧౨౪.

సీ. శ్యామంబు బలసినఁ గడచనున్నంబు భుజియింప దొరకమిఁ బ్రజలు నొగిలి, యడవులఁ బడి యాకు నలము మెక్కుచు... దశ. ౧౦. ౯౭.

౨. వాడు; నలఁగు.

సీ. పగలింటికెండ నొగిలినకుముదిని సిశిరోచిఁ గని వికసిల్లునట్లు. శు. సం. ౨. ౭౯౪.

చ. శివుదృఢముష్టిచే నొగిలి శ్రీహరికోపగసాధిమగ్నతం, జివికివప్రాఁకవి ల్లొకటి సద్మమునం దిడుకొన్నమావిదే, హావిభుఁడు... దం. రా. ౩. ౧౮౬.

వ...కుండలికూర్మవిభులశిరంబులు వీఁపును నొగుల దిగులు పుట్టి నిఖిలభువనవాసులు భువనంబులకు భద్రంబు గావుత మని...హరి. ఉ. ౨. ౬౧.

ద్వి. నొగిలె నెమ్ములు చాల నొచ్చె మస్తకము. ద్వి. హరిశ్చ. పూ. ౧౪౧౯ పం.

౩. వికలమగు.

క. [illegible] రవి నొగిలెన్, దివి పిగిలెన్

http://telugthesis.com

దిగ్గజములధృతిసన్నగిలెక్...భూరిభేరీభాం
కారమునక్. గా. వి. ౨. ౪౨.

గీ. ఘనజరాభూతహుంకృతి నొనయ దగ్గు, నొ
ఱల సద్వృత్తి కర్ణవిస్మరణ నొగులు. దశా.
౨. ౧౩౯.

వి. ౧. వికలమగుట. (శ. ర.) ౨. నొప్పి,
బాధ, వ్యథ.

క. తనువు నొగిలించుకంటెను, మనము నొగుల్చు
టరయ హింస మదిఁ బరికింపక్, దనువు నొగు
లవుడ తీఱును, మనము నొగులు మనినదనుక
మానదు సుమ్మీ. (శ. ర.)

సీ. బారి నొగులు నొప్పి బాద సెగులు నొవ్వి
వందురు దురపిల్లు కొందలంబు, సలుపు నొవి
యనంగఁ జను వ్యథ...ఆం. భా. ౧. ౧౫౦

జః నొగిలించు, నొగుల్చు.

నొగుల్చు(లుచు)=నొగిలించు, స. క్రి. (√నొ
గులు)

(ముక్కలుచేయు, పొడిచేయు.)

గీ...తదారవంబున నతఁడు మూర్ఛఁ, దెలిసి
యొకకోలఁ దెగనిండఁ దిగిచి యేసె, వాని
వక్షంబు వగుల జీవంబు లేదు, కల దనఁగఁ
దేరు పదిబాణముల నొగిల్చె. ఉ. హరి. ౩.
౫౩.

చ...అంకిలిగొన కెమ్ములమ్ములఁ బగిల్చి నొగి
ల్చితకేతరుల్ తలల్, నలియఁగ మొత్తి...
భాగ. ౧౦. ఉ. ౭౪౯.

నొచ్చిలు. అ. క్రి. (√నొచ్చు) రాలు, పడు.

మ. కలికీ యత్తిలు నీవు పోవ్రుబెట్టుఁగుం గాఁ
బోలు నిప్పాటి నిక్కలరంభాతరువుల్
నుడింబడి వడంకంపించె జ్యోత్స్నలతల్,
తలవాంచెక్ సతి చూతజాతములు చింతం
బల్లవశ్రేణి నొచ్చిలు నీహారము పేర నశ్రువు
లు రాల్చెం గంటివే కోమలీ. కృ. శతం.
౩. ౧౭౩.

నొచ్చిళ్లు. వి. బ. లాల, చొంగ. (శ. ర, చి.
ని, బ్రౌ.)

నొచ్చు. (దీనికి తుమున్నాద్యర్థకరూపములు
నొవ్వక్, నొవక్, నోక్, ఇం. వ్యతిరేకా
ర్థమున-నొవ్వక, నొవక, నొక, నొవ్వకుము,
నొవకుము, నొకుము, మొదలగు రూపము
లును అగును.) అ. క్రి. (క. నొచ్చు.)

౧. (మనస్సునఁగాని శరీరమునఁగాని) బాధ
పడు.

గీ. నొవ్వఁ బలుకుదు సభలోనఁ జివ్వకొల్ల కేమ
గురుపతిఁ జూచి సహించి పోదు. భార.
ఉద్యో. ౪. ౨౩౭.

క. సేవకుల కైనదానికి, నొవకుఁడీ మీఱు లఘు
మనోవృత్తుల కై. భార. ఉద్యో. ౧. ౨౦౭

ఉ...సత్పురుషచిత్తము నొచ్చిన రిత్తవో
వునే. ప్రభా. ౧. ౯౫.

౨. శ్రమపడు, కష్టమొందు.

క. నొచ్చినవారికి నాపద వచ్చిన నది పరిహ
రించువాని ప్రభుత్వం, బె చ్చౌను...దశా.
౨. ౨౧౩.

క. ఓరిమి రాత్రక కొమా, రారామలతోడ నీ
వటిచుపల్లటివుల్, సైరించితి మింక నూరక,
నో రత్తితి వేని మిగుల నొత్తువు సుమ్మీ.
వరాహా. ౧౧. ౯౧.

ఉ. ఉన్నటు లుండఁగానె పిరు లూరక చావక
నోవ కల్గునే. ఆము. ౩. ౫౩.

౩. మృతినొందు; నశించు.

ఉ. ఈనలినాక్షి యొవ్వతె మహేశ్వర నారద
మీఁ దెఱుంగరే, దానవసార్వభౌమునవి తా
మణి యాతని సంగరంబులో, నాని జయిం
చితే నతఁడు నాశఁడు ఘోరతపంబుచేత
న్మజ్ఞానిని నొత్తురే తపము సల్పిన వారలె
ఱుంగ [illegible]. దశా. ౪. ౫౬.

సీ. ఉపవాసములచేత నుడివోనికలుషముల్
పరిహితంబులఁ బోసి పాతకములు, వ్రతము
లచేత నొవ్వనిదుష్కర్మంబులు క్రతువుల,
బొలియనికల్మషములు. వి. పు. ౩. ౧౩౫.

నోఁగొను=నోఁనాటు.

గీ. బాణహతి నించుకయు డిల్లపాటు గలిగి,
తోన తిరమైనధైర్యంబుతోడఁ బొలిచి,
తొరఁగునెత్తుట నొడలెల్లఁ దోఁగ నట్లు
నెఱను నోఁగొన్నయకొల్వులఁ బెటికి వైచి,
భా. రా. యు. ౧౦౪౮.

నోఁబడు=బాధను అనుభవించు.

ఉ. ఆయుబలాలలామ భవనాస్యము వేడుక
తోడఁ జూచి పుష్పాయుధుచేత నోఁబడి
రొం నంతయు రాజునకేన చెప్పి నిక్క,రోయఁ
గవత్తు...దశకు. ౧౦. ౪౨.

నోఁబలుకు=నొవ్వఁబలుకు.

ఉ. ఈరస మొత్తి నోఁబలికితేనియుఁ జెప్పదు
నూతనందనా. భార. కర్ణ. ౨. ౫౨.

ఉ. గంధగజాసురారిఁ బురకాయజకాలబల
ప్రహారి...ఉగ్రస్తంభవిదారి నోఁబలుక బ్రా
హ్మణ నీ వధికారివే మహిన్. హ. సం. ౪.
౨౫౯.

నోఁనాడు= ౧. నోఁనాఁటు, నొవ్వనాఁటు.

క. తోడన హయసూతుల నోఁ,నాడఁగ నేయు
టయు నతఁడు వలిగి కడఁక విల్, గ్రీడయ
పోలెం గొని మెయి, నాడఁగ నిగిడించెఁ
ద్రిదశనారాచంబుల్. భార. కర్ణ. ౨. ౨౪౫.
(శ. ర. కరాలప్రతి. పా.)

గీ. వారల నొప్పించి సూతు నోఁనాడ జేసి,
యంగముల బాణములు నించి యతనిఁ బఱ
పె. భార. విరా. ౫. ౨౮౨.

౨. నొవ్వఁబలుకు.

ఉ. వేడుక నీకకాని మతి జేటొకయింతికినైన
తెడత్రో, పొడెడ తేల ముసృక్ నొక్కు

డు మానకపోయి తీవు పెం, బ్రోడవు గాన
నిన్ను కనుఁబో యతఁ డెవ్వరిఁ జూడఁ
డంచునో, నాడెఁ సపత్ని నొక్కటె మురారి
కనుంగొనువేళ నీసునన్. పారి. ౩. ౧౫.

నోఁనేయు=నొవ్వనేయు.

సీ. అర్జునుపైఁ గూర్రి నతని నోఁనేయఁడు...
భార. ఉద్యో. ౪. ౨౨౯.

క. మొగి రెంట మూఁట నిరుసులు,నొగలు
విఱుగ నొక్కట వాని నోఁనేయుటయున్.
భా. రా. అర. ౧. ౨౩౭.

జ: నొంచు, నొంచువాఁడు, నొచ్చిలు, నొచ్చు
కొను, నొచ్చుకోలు, నొప్పి, నొప్పించు, నొప్పి
గుంటు, నొప్పివడు, నొవ్వి, నొవ్వు, నోవరి,
నోవి, నోవిక, నోవు.

నొచ్చుకొను. అ. క్రి. (నొచ్చు+కొను. స్వార్థమున) పశ్చాత్తాపపడు.

(వ్యవ) వాఁడు తొందరపడి అన్నగారిని తిట్టెను కాని తరువాత చాల నొచ్చుకొన్నాఁడు.

స. క్రి. నిందించు.

క. విపరీతకాల మింతే,యిపు డెవ్వరి నొచ్చుకొ
నఁగ నేఁటికి నీచే,నపవాద మగుట నిజమని,
తపియించి సుమిత్రపట్టి తరలఁగ నంతన్.
చం. రా. ౫. ౭౮.

నొచ్చుకోలు. వి. (నొచ్చుకొను.) పశ్చాత్తాపపడుట. (చి. ని. శ. ర.)

నొడలదొంతి. వి. సంశయము. బ్రా. చిని. (అ. ప్ర. అని శ. ర.)

నొడి=నుడి, నొడువు. వి. (త. నొడి.) మాట, పలుకు, పదము.

సీ. నుడుగు నుడువు నుడి నుడికారము నొడువు
నొడి నొడికారము నొడుగు నాఁగఁ, బవ
ముప్ప...ఆం. భా. ౧. ౧౧౧.

నొడివాఁడు,నొడికారము,నొడికాఁడు.

నొడికాఁడు. విణ. (నొడి+కాఁడు.) మాటకారి.

ఉ. నందనుచావు నిక్క మయినం జను టప్పుడ
కల్గు దేవకీ, నందన యెల్లభంగి నరనందను
పాలికి నాజి కేచి పోవం దనతోడితెంపు
నకు వారక యిచ్చినబాసతప్పె నింకం దనుఁ
గన్న దెప్పనొడికాఁ డని కొంకదఁ గాని
యచ్యుతా. భార. ఆశ్వ. ౩. ౧౮౧.

నొడికారము=నుడికారము. వి. (నొడి+కార
ము1. స్వార్థమున.) పలుకు, మాట; మాటల యం
దలిచమత్కారము, సరసత.

సీ...నొడి నొడికారము నుడుగు నాఁగఁ బద
మొప్పు...ఆం. భా. ౧. ౧౧౧.

వ...కళావతీ నీవు నొడికారపుమాట లాడుం
బ్రోడ వని విందుము...నైష. ౭. ౫౫.

నొడికారి. విణ. (నొడికారము+ఇ3.) మాటచమ
త్కారము కలవాఁడు.

ఉ. అప్పన మెంత గావలె నహంకరణంబుఁ దొ
ఱంగి యిచ్చినం, గప్పముపేర నేఁడు నొడి
కారితనంబున మోసపుచ్చఁగా, నుప్పులు
దెత్తురె సమరయోగ్యతలంబున వైరికోటి
తోఁ, నుప్పనఁబట్టె లాడునెడ నుప్పులు దెత్తు
రుగాక యాదవుల్. ఉ. హరి. ౪. ౧౫౫.

ఉ. కాఁగిటి కాన చేసి నొడికారితనంబున
నిన్నుఁ దేల్చి రా, రాఁ గొఱగానివాఁడ నయి
రామలలోనఁగుఁబాటు డేను నీ కేఁ గలుగంగ
సంపదల కేల విచారము పద్మగంధి నీ, లోఁగి
టఁ జేర్చినే యుభయలోకసుఖంబులునన్నుఁ
బొందినన్. ఉ. హరి. ౧. ౬౪.

నొడుగు=నొడువు.

(నొడి, మాట.)

సీ. నుడుగు నుడువు నుడి నుడికారము నొడువు
నొడి నొడికారము నొడుగు నాఁగఁ, బద
మొప్పు...ఆం. భా. ౧. ౧౧౧.

నొడుచు. స. క్రి. తప్పుబుపట్టు. (శ. ర, చి. ని.)
జ: నొడుపు.

నొడుపు. వి. (√నొడుచు.) తప్పుబుపట్టుట.
(శ. ర, చి. ని.)

నొడువరి. విణ. (నొడువు+అరి3.) వాచాలుఁడు.

ద్వి. కడు యంత్రతంత్రముల్ నొడువరితనము,
లు...పండితా. పురా. ౧౧౭ పా. బస. పు.
౧౯ పా. ౪౫౫. పం.

నొడువు=నొడుగు, నుడువు, నుడుగు. స. క్రి.
౧. వచించు, చెప్పు.

క...ఎగ్గుల్, నొడివెడువివేకశూన్యుల, కడ నుం
డెడునంతకంటెఁ గష్టము గలదే. భార.
ఆది. ౨. ౧౪౮.

సీ. కూఁతు లిద్దఱు నీకుఁ గొడుకు లిద్దఱు నీకు నని
మోము చూచి సత్యంబు నొడువు. కాశీ. ౬. ౬౦.

౨. (గ్రంథము, కవిత్వము.) రచించు, చెప్పు.

వ. నూనూఁగుమీసాలనూత్నయౌవనమున శా
లివాహనసప్తశతి నొడివితి. కాశీ. ౧. ౭.

౩. పఠించు, ఉచ్చరించు.

గీ. కుతిక మోయఁగ నెత్తురుల్ గ్రోలి కడుపు,
నిమిరికొంచు నగ్న్యస్త్రమంత్రములు నొడివి.
దశా. ౨. ౪౩౫.

క...న్నె, నొడివిననొడువులు నొడువఁడు, దుష్టు
కనిఁ జదివింప మాకు దుర్లభ మధిపా. భాగ.
౭. ౨౫౩.

సీ. పద్మాసనస్థులై ప్రణవంబు నొడువుచు ము
క్కుఁ బట్టఁగఁ జూచె మునివరులకు. ఉ.
రా. ౧. ౩౧౧.

౪. స్తుతించు, కొనియాడు.

సీ. నలినసంతతి చెంత నాగంబు స్తుతిచేయు సరగ
వల్లభుపొంత గరుడు నొడువు. కళా. ౧. ౨౫.

గీ. వెత్తిమాడ్కిని లీలతో విశ్వమయుని, నొడు
వుచును లోకబాహ్యత నొందవలయు. భాగ.
౧. ౪౪.

౨. పలుకు, మాట.

చ. పడఁతుక దేహవల్లికయుఁ బ్రాయపుసంపద కా
వ్యవచ్చినన్, నొడువుల రాజకీరములనున్న
నిపల్కులఁ జూలఁ దోఁతె ..విక్ర. ౬.౭౧.
భాగ. ౭. ౨౧౩. ఆం. భా. ౧. ౧౧౧.

జః నొడువరి, నొడువుజవ్వని.

నొడువుజవ్వని. వి. (√నొడువు.) సరస్వతి.

సీ. నొడువుజవ్వనిపోఁకముడి కాసపడుపెద్దసరి
గద్దె నుండుపెద్దతేక మెల్ల. చం.రా. ౨.౩౦.

నొప్పి. వి. (√నొచ్చు.) ౧. బాధ.

సీ. రాహుదంష్ట్రాంకురక్రకచఘాతంబుల నొ
క్కొక్కపరి నొప్పి నొందకున్న. నైష.
౩. ౧౯౨.

ఉ. కంటకముల్ పదాగ్రములఁ గాఁడఁగ దూ
సిన నొప్పిఁ గూయిడక్. ఆము. ౩. ౩౩.

క. అప్పాండవమధ్యమునకు, నొప్పమి పుట్టంగ
వలయు నుల్లము కలఁగెన్, దప్పదు నాకల
నీసఖు, నొప్పి పరిహరించి దయఁ గనుంగొను
మనినన్. జై. భా. ౭. ౧౧౭.

౨. ప్రసవవేదన.

సీ. నొప్పులు దఱచయ్యె నిప్పుడె చని వేగ
పెద్ద లౌముదుపళ్లఁ బిలిచి రారె. ఇందు.
౨. ౫.

నొప్పించు=నొంచు. స. క్రి. (√నొచ్చు.) నొ
వ్వఁజేయు.

ఉ...విల్ త్రుంచి తురంగరక్తములఁ దూపులు
నించి యలంచి మేను న్నొప్పించినఁ దేరితో
డ నడపినఁగు నీడ్చికొంచుఁ బాఱె...
భార. ద్రో. ౨ ౭౮. (ఇట 'మూర్ఛనొందించు'
అని భావము.)

ద్వి. ఏనిరూఁ గోసినఁ బేరిరిఁ గపుల, నొప్పింప
నెంచియు నొచ్చి భీతిల్లి, యప్పుడు కరుగిరు
లవనిపైపడి. రం. రా. యు. ౭౭౩ పా.
౨౫ పం.

నొప్పిఁబ(వ)డు. అ. క్రి. (నొప్పి+పడు.)
బాధపడు.

క. కోణపవదు లప్పింటను, బాణపరంపరల నొప్పిఁ
బడశైరి సల, త్త్రోటి నరములు కుంభద్రోణా
సారముఁ గలఁగి తొలఁగనిథంగన్. కాశీ.
౨. ౫౦.

క. ఇప్పగిది నాఁడునాఁటికి, నప్పాపములు సం
హారింప హతశేషజనుల్, నొప్పివడి పోయి
నలువకుఁ, జెప్పిన నతఁ డాగ్రహంబు చిప్పి
లుచుదితోన్. వరాహ. ౬. ౭౨.

నొప్పిగుంటె. విశే. (నొప్పి+కుంటె.) వ్యాధిగ్ర
స్తుఁడు. (శ. ర, చి. ని.)

నొల్లు¹. స. క్రి. (బిడ్డలు నోట వ్రే లిడుకొని)
చప్పరించు.

సీ. వ్రేళ్లులు గఱవంగ నెర వ్యాపించిరో నోరఁ
జేతులు గ్రుక్కి నొల్లువాఁడ. నిర్వ. ౧. ౭౦.

నొల్లు². స. క్రి. ప్రోగు చేయు.

(వ్యవ.) ఆగడ్డి నొల్లి ఆవుముందట వేయుము.

నొల్లుకొను. స. క్రి. (√నొల్లు².) అత్యాశతో
ప్రోగు చేసికొను.

(వ్యవ.) అది యంతయు వాఁడే నొల్లుకొన్నాఁడు.

నొవులు=నొగులు.

(బాధపడు.)

సీ. ప్రచురముక్తాచ్ఛత్రరుచి కొంతపడి నేఁగి
యవి గూలఁ దడఁబడి నొవులుకరులు.
చెన్న. ౫. ౫౫.

నొవ్వి=నొవ్వు. వి. (√నొచ్చు.) ౧. వేదన, బాధ.

ఉ. త్రెవ్వఁ గంటులం గురువు దేరను నెత్తుర
రాకమున్న యో, నొవ్వియు నేదికారము మ
నోగతిఁ జెందకమున్న...ఉర్వన నుప్పతిల్లె
ననురోద్వహమార్గచయంబు గ్రక్కునన్.
భా. రా. యు. ౨౧౭౫. విజ్ఞా. ప్రా. ౫౦.

చ. శరణుఁడు వైచెఁ బాశమున వైచిన నబ్బలి తంపుఁగైదువుం, గరమునఁ బట్టి దానవుఁడు క్రమ్మఱ వైచెఁ బదద్రుమంబుధీశ్వరునకు నొవ్వి సేయుచు...ఉ. హరి. ౧. ౩౦.

౨. వ్యాధి, రోగము.

క...నామెయిఁ, గ్రొవ్విసమాంసంబు గలదు కొను మాఁకలియుఁజన్, నొవ్వియును దీఱు నఁటట్ల,నక్కల నారోగ్య మగు మృగాధిప నీకున్. నా. పంచ. ౧. ౩౯౯.

నొవ్వు=నొవ్వి, నోవు. (√నొచ్చు.) వేదన, బాధ.

క. ఇవ్విధమున నిత్యంబును, నవ్వసుధాధిపుఁడు ప్రజల కనురాగలతల్, నివ్వటిలఁ జేయుఁ దనమది నొవ్వులుఁగకయుండ బహువినోదపరుం డై. నిర్వ. ౯. ౭౮.

ఆ. తనతలంపువెంటఁ దమకించి ప్రజలు నొవ్వు గఁ జరించుటయును దగదుపతికి. భార. శాం. ౨. ౧౪౭.

గీ. వాయు వంగంబునందు దుర్వ్యాప్తిఁ గదిరి, నొవ్వుఁ దెవులును బుట్టించుఁ గ్రొవ్వుఁ జెఱుచు. భార. అశ్వ. ౧. ౧౭౮. భార. భీష్మ. ౨. ౧౪౧.

౨. వ్యాధి, తెవులు.

ఆ. ఇన్ని సంకటముల నిబ్భంగి నెంతయు, నొగులుచిత్తవృత్తినొవ్వు దీర్ప, వెజ్జ వీవ కావె వేరొల యోగతి,నడపఁ దలఁచి తదియ నాకుఁ బ్రియము. భార. ఉద్యో. ౩. ౨౬.

నొవ్వారు=బాధనొందు.

ఉ. శారదకోటి నేఁ బొడిచి క్రిందుగఁ గయ్యము సేయుఁ గర్ణుఁడా,భూరమణుల్ వడిం గదిసి భూరిశరంబులు మేననింప, నొవ్వారుటయున్ దొలంగె నతఁ డావహరంగము నందు లేఁడు...భార. కర్ణ. ౩. ౨౧.

నొసలిచూపువేల్పు. వి. (√నొసలు.) ఫాలాక్షుఁడు, శివుఁడు.

క. అనిన నయ్యాశ్వలాయనుఁ డప్పతియెడం జిత్తం బొప్పించ కున్కి దెలిసి యాచార్యు నొక్క నృపతిం జూచి నొసలిచూపువేల్పు జవరా లాచిపురాధిపు కోడి కిట్లనియె. చంద్రి. ౫. ౧౦౫.

నొసలు. వి. దే. (క. నొసలు, నొసల్.) నుదురు, లలాటము. (బ. నొసళ్లు, నొసలులు.)

గీ. భసితరేఖాత్రిపుండ్రంబు నొసటఁ దీర్చి. హర. ౨. ౧౦౪.

ద్వి. పసుపులు పంకించి పచ్చనిసేస, నొసలారఁ బెట్టి సన్నుతులు గావించి. ద్వి. భాగ. ౧౦. (చి. సి.)

ఉ. కట్టిననీలికెంపు లెలకట్టియవిఁడ్లను విండ్ల గాసెనల్, చుట్టి నొసళ్లపై నిడిననాఁజాఱుఁ బల్లసికల్...మనుచ. ౪. ౩౩.

సీ. తిగరేక లేర్పడ దిద్దిననొసలినున్నెలిబూది బొట్టురంగులు నెలంగ. నీలా. ౧. ౭౭. ఆం. భా. ౨. ౧౪౩.

జ: నొసలిచూపువేల్పు.

నో

నోఁచు=నోము. స. క్రి. (వ్రతము, యజ్ఞము మొ.) ఆచరించు.

మధ్యాక్కర. నుడువులు వేయు నిం కేల యిప్పాటినోములు దొల్లి, కడఁగి నోఁచితిని గాకేమి యనుచును గంటె డెందమున. భార. ఆది. ౪. ౧౦౨.

ఉ. నోఁచినవారిసొమ్ము లవి నోమనివారికి వచ్చునే ధరన్. ఉ. హరి. ౧. ౧౬౭.

ఉ...ఇంతఁగా, నోఁచితి నింక నెట్టివి కనుంగొన నిక్కెయి సున్నదానవో. పారి. ౧. ౯౦.

చ. వనరుహగంధిపిపలుకుపద్ధతి చాలదు వాఁడు దివ్యులన్, మునులను దిర్చి నోము నెనయూ రకనోఁచిననోముఁగాక...వీర. ౧. ౧౧౪.

జః నోఁత.

నోఁత. వి. (√నోఁచు. త. నోన్రు.) నోఁచుట, (వ్రతము) ఆచరించుట.

చ. వెలిచనిఁ గోరుచుండఁగఁ బువేడుకకత్తెలనోము
నోఁత...చీకటి పర్వ సర్వరీ. కవిక.
౪. ౭౩. ('వ్రతఫల' మని భావము.)

నోఁటిగయ్యాళి. వి. (నోరు+గయ్యాళి.) నోటి దురుసుఁదనము కలది.

సీ. మాటనూ టెఱుఁగదో నోటిగయ్యాళియో
యాచారహీనయో యలసురాలొ. చెన్న.
౪. ౩౯.

నోఁటిబీగము=నోరితాళము. వి. (నోరు+బీగము.) దేవతలకు మ్రొక్కుబడిగా మౌనవ్రత మవలంబించుటకై దవుడలయందు కట్టుకొను లోహపుకడ్డి.

వ...కొందఱు నోటిబీగముల దాసర్లవెల్లువ
నోరులఁ బూరులు గఱచువారును...ప్రబం
ధ. ౮౭౭.

సీ. అనశనవ్రతముచే నతులకార్శ్యంబుచేఁ గను
పట్టు నోటిబీగములవారు. చంద్ర. ౫. ౪౧.
(చి. ని. పా.)

నోటుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) నటుఁడు.

నోతవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) నుతింపఁ దగినది, నవనీయము.

నోత్తృ. సం. విణ. (ఋ. త్రీ. ఋ.)=నోదకుఁడు.

నోత్తవ్యము. సం=నోదనీయము.

నోదకుఁడు. సం. విణ. (అ. దికా. అ.) ౧. ప్రేరకుఁడు. ౨. తొలఁగించువాఁడు.

నోదన. సం. వి. ఆ. స్త్రీ=నోదనము.

నోదనము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ప్రేరించునది. ౨. తొలఁగించునది. (అ. ఈ. అ.) నోదన సాధనమైనది. వి. అ. న. ౧. చోదనము, ప్రేరణము. ౨. తొలఁగించుట, తఱిమివేయుట. ౩. (తర్క.) శబ్దాజనకసంయోగము, ధ్వనిని కలిగింపనిసంయోగము.

నోదనీయము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ప్రేరింపఁ దగినది. ౨. తొలఁగింపఁదగినది.

నోదయితృ. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) ౧. తొలఁగింపఁజేయువాఁడు. ౨. ప్రేరకుఁడు.

నోది. సం. విణ. (న్. నీ. న్.)=నోదకుఁడు.

నోద్యము. సం=నోదనీయము.

నోపస్థాత. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) దగ్గఱలేనివాఁడు, దూరమందున్నవాఁడు. (వాచ.)

నోము=నోఁచు; స. క్రి. (త. నోము.) ౧. (నోము) నోఁచు, (వ్రతము, యజ్ఞము) ఆచరించు.

గీ. పటిమ నాదిమరాజులు శత్రువైరి,రాజి
ఘోరాజిసీమఁ బరాజితంబు, చేసి నిష్కం
టకంబుగా నాసముద్రభూమి యేలిరి యీ
నోము నోమి కాదె. వరాహ. ౯. ౨౫.

గీ. వ్రతము నోమించుదినవాసరములు దెలుపు.
కాశీ. ౨. ౨౦.

వ...క్రీడదళిధూపధూమంబులుం బరిఢవిల్ల నో
మినసుధాధౌతనూతనపూర్ణకలశంబుల సొం
పు సంపాదించునమందమకరందపూరితోదర
దరవికస్వరపుండరీకఖండంబుల నెండునకు
నిండువేడుక నెరపుచు...వసు. ౩. ౧౫౪.

౨. పూజించు, అర్చించు.

క. అంగన లపుడు చతుర్విధ,శృంగారము లలవ
రించి చెఱకువిలుతు నో,మంగ్ వినయతత్ప
రవై,ప్రాంగణనిద్రితునిఁ జంద్రహాసునిఁగాం
చెన్. జై. భా. ౭. ౮౫.

క. అన్నులఁట విన్నునన్నత,సన్నుతమణిచంద్ర
శాలికలలోన౯, గ్రొన్ననవిలుతుని నో

ముచు, వెన్నెల నెచ్చెలులఁ దాను విహరించుతఱిన్. విక్ర. ౧. ౧౨౦.

౩. పోఁగొట్టు. (చి. ని, శ. ర.)

వి. ౧. వ్రతము.

శా. నానోముల్ ఫలియించె నావయసు ధన్యం బయ్యె విప్రోత్తమా. మనుచ. ౩. ౧౦౮.

ద్వి. మానసంబను రంగమందిరం జేరి, యానోము తానోమి యానోముకరణి. ద్వి. పరమ. ౫. ౪౦౯ పు.

౨. యజ్ఞము.

ఉ. పొచ్చెము లేదు కన్యలకుఁ బుట్టినయిండ్లకుఁ బోవ లోకముల్, మెచ్చును బొమ్ము నోము వలె మీతలిదండ్రులఁ జూడఁ బైదలీ. వీర. ౧. ౧౧౫.

చ. ...వాఁడు దివ్యులన్, మునులను బిల్చి నోము పెనుమూఢత నోఁచిన నోముఁ గాక... వీర. ౧. ౧౧౪.

౩. వ్రతఫలము.

వ. ...వీరపనేనికూంతుఱు అక్కసాన్కి నోముగా అర్జ్జునదేవండు ధారాపూర్వ్వ(కము) చేసి ఆచంద్రార్క్కం ముగం బెట్టిన మడువా డ[ను] యూరు ఒక్కండు... దా. శా. ౪. ౧౩౮౩.

నోయు. అ. క్రి. (క. నో. నోయ్. నోయు, త. నో.) నొచ్చు, బాధపడు; కష్టమనుభవించు.

వ. వినత రోటువడి కద్రువకు దాసియై నోసి పనులు సేయుచున్నంత... భార. ఆది. ౨. ౩౮.

క. నాయాఁకలి కోర్వ నెపుడు, నే దైనను నేఁ గొనంగ వెండి యనుభవిం, తాయాసపడుటఁ గనుఁగొని, నోయుదు ననుఁ బాసి యిటు సనుట తగ వగునే. భార. శాం. ౩. ౩౩౦.

సీ. క్రొవ్విరితోపకంబై గోపలం బగుపోము రేయెండ మట్టిననోయుఁ దద్ద. శు. సం. ౨. ౨౮౦.

సీ. వేసవి వడగాలి నోసిన లేఁడీఁగ క్రొవ్వారు గని మవ్వ మెక్కునట్లు. శు. సం. ౭. ౪౯౮.

నోరఁబట్టు. స. క్రి. (నోరన్ + పట్టు.) ప్రక్కటఁ బట్టు, త్రాఁగు.

ఉ. ...అగస్త్యమూర్తియై, యాశ్రవకేతనుండరి మహోశబలాంబుధి నోరఁబట్టెడున్. జై. భా. ౧. ౧౦౦.

నోరితాళము=నోటిబీగము.

గీ. లలన యొక్కర్తు నోరితాళంబు లిచ్చె, శక్తి జాకర సద్భక్తి శక్తి తెనఁగ. పాండు. ౩. ౮౮.

నోరిసని. వి. (√నోరు.) నోటికసి, తినుటకు రోగము లేకపోవుట, అనుభవించుటకు అదృష్టము లేకపోవుట.

క. నోరిసని సుండ కే నో,రోరి యకట మాప మీపపూరనె మనియుం, దూరము వోయి తివె ప, ప్పేరితిని నీకు దక్కునే కానీరా. ఆము. ౫. ౭౨.

నోరు. వి. దే. (బ. నోరులు, నోళులు, నోళ్లు.)

౧. వాయి, ఆస్యము.

క. కాని తెఱఁగైన నింతటి, మానిసిఁ గా నేల చేయు మనుజేంద్రుఁడు న, న్నీ పెతి దప్పిన మాటలు, నీనోరన్ వెడలఁదగునె వింధిన సభలోన్. భార. ఉద్యో. ౨. ౧౫౯.

చ. వెడలఁపుగల్గు నోరు లొకవేయి ధరించి వియన్నదీజలం, బడరఁగఁ బుక్కిలించి రయమారఁగఁ దెచ్చి మహానిలంబునై, నెడపడకుండఁ జల్ల... హరి. ఉ. ౭. ౨౨.

క. వకులుఁడు ప్రమోదపుండుసు, ప్రకటభుజాస్ఫారణమున నరాతిబలము న్వేలకుఁ గోలకు

దెత్తురు నోరికి వచ్చినయట్టు లాడిరే యి
బ్భంగిన్. భార. కర్ణ. ౩. ౭౭.

౨. పశువులముక్కు; పశ్వాదులముట్టె.

సీ. చేదోయిమొత్తుఁ జేసి కొత్తురు సైఁనయవ
యవంబులు నోర నవరఁ జేయు. నైమ. ౨. ౫.

౩. మాటలాడుశక్తి.

క. అన నయ్యంగన నాకేమన నోరున్నయది
మీర లనినంతయుఁ జెల్లున మీ కాఁగా
ములు దెల్ప నుపాయం బొకటి గానఁబడ
నంచాఁకన్. కళా. ౩. ౧౭౦.

నోటఁ(ర)గాయవేయు=ఊరకుండు.

ఆ. రక్తముఖులు కావరపుఁజాతులు కజా, తా
శ్రయములు మీర లగుటఁ జపల,వృత్తి నో
టఁగాయవేయక కదరుచుఁ, గలఁచెదరు
లతాంగిఁ జిలుకలార. కవిరా. ౩. ౧౪౫.

క. అంగంబులు నులియంగను, నుంగేయుంగే య
టంచు నొకనిమిషము నో,రంగాయవేయ
కేడ్చుచు, నంగీకృతబాల్యచేష్ట నతఁడట్లుం
డన్. పరమ. ౧. ౧౨౫.

నోటనాలుకకలుగు=మాటాడనేర్చు.

సీ. నరునకుఁ దననోట నాలుక గలిగిన వింతదే
శంబు లెవ్వియును లేవు. రామలిం. ౮౨.

నోటిమాట నోటనెయుండ=నోటిలోమాట నోటి
లో నుండఁగానే, అత్యవధానముగా.

గీ. తన్ను ధరణికిఁ బొమ్మన్న ధాతనోటి,మాట
నోటనెయుండ భూమండలంబుఁ, జేరఁజను
దెంచె సింగంపుఁదేరిజోదు,వింధ్యగిరి నున్న
రాక్షసవితతిమీఁద. కాశీ. ౨. ౩౬.

నోరడఁచు=నోరునొక్కు, మాటలాడనీయకుండు.

గీ. అత్తమామల కృపాకర్త లగుచు మెలఁగు,
నట్టిభూభర్తల నెల్ల నోరదిమి గదిమి, పొంచి
యుపనాథుతోడఁ గ్రీడించి... శుక. ౧.
౫౫.

నోరాడు=నోరు మెదలు, మాట వెలువడు.

క. బవరము గీడని యెఱుఁగుదు, నవినీతుం
డైనకొడుకు నగలించి యుడుపం, దివిరియు
నోరాడమి నై, కపటం బప్పనికి వసను వగ
పింకేలా. భార. ఉద్యో. ౪. ౧౭౩.

ద్వి. మీమఁబోఁడు మన నెట్లు మీకు నోరాడె.
ద్వి. హరిశ్చం. పూ. ౧౦౩౬.

గీ. చెప్ప నోరాడ దేమని చెప్పువాఁడ, నెట్టిఁ
గినరంబు చెప్పకె యొట్టుడఁటు. కాశీ. ౪.
౩౫.

నోరార్చు=నోరాడించు, బూకరించు, బొంకు.

ద్వి. దంటమాటలు గొన్ని తడవాటి వన్ని, గం
టక నోరార్చి గెల్వఁ జూచెదవు. ద్వి.
హరిశ్చం. పూ. ౩౦౦.

నోరికిఁబోవు=నోరికింపగు, ఇష్టమగు.

ఉ. తుప్పులు పట్టె నేర బలుతూపులు నీగురి
గింజదండకున్, దప్పితి నేమి నావుడు నతం
డాను దిగ్గన లేచి దేవరా,యిప్పటి కమ్మ
లింత చెడిరెం గడి నోరికిఁ బోదు దూప
కుం,జిప్పలనీరె మాగురులతీయనిపాలు ర
చింప క్షమియున్. కవు. ౪. ౫౧.

నోరికివచ్చినట్లుపలుకు=ముందు వెనుక లరయక
మాటలాడు.

ఉ. పాండవపక్షపాతమునఁ బల్కెడు నోరికి
వచ్చినట్లు ని,న్నొండె డునరామిఁజేసి యిది
యొప్పెనె... భార. విరా. ౪. ౬౭.

నోరిమాట నోరన వసియించు=నోటిమాట నోట
నె యుండు.

చ. మనుజవిభుండు పద్మజకుమారుఁ గనుంగొని
నోరిమాట నో,రన వసియింప వచ్చె రథ
రాజసమాజము... కవు. ౨. ౯౫.

నోరిమాట నోరనే యుండఁగ=చెప్పియుఁ జెప్పక
ముందే, అత్యవధానముగా.

గీ. అదికనుంగొని నిదియుమాయాబలంబు, వి
[illegible]ండు శ్రీవిష్ణుఁ డనుచు,ధారుణి

భర్త పలికిన నోరిమాట, నోరసేయుఁడ దత్న భాగారమునను. వరాహ. ౧. ౧౮౫.

నోరఁగొలఁది=దుర్భాషణము. కు. సం. ౧. ౩౭.

నోరు కాయు=నోటి కిష్టమైన దెల్లఁ దినకుండు పథ్యము చేయు.

(వ్యవ.) మాపిల్లవాఁడు జ్వరపడి నోరుకాయ లేఁడు.

నోరు కాయలు గాచు=పలుమాఱు పిలుచుటచే నోరునొప్పిచెందు.

(వ్యవ.) నిన్ను పిలిచి పిలిచి నోరుకాయలు గాచినది.

నోరుచేయు=మాటలాడు. (ఇది ఇతరపదవ్యవధానముగాను గన్పట్టుచున్నది.)

సీ. కూడనిత్తునె మాఱుకొని మోఱ యెత్తినఁ
గదిమెద నోరింతకంటెఁ జేయ. బహు.
౨. ౫౧.

నోరుమాలినది=౧. నోరు లేనిది, మాట లాడ లేనిది. (తిర్యగ్జంతువు.)

గీ. శర్వ యీ నోరుమాలినజంతువునకు, నెందల
వర మిమ్ము వర మిమ్ము పిదప నాకు. కాశీ. ౫.
౩౩౫.

౨. నోరు లేనివాఁడు, గడుసుఁదనముతో మాటలాడ నేరనివాఁడు.

(వ్యవ.) ఆనోరుమాలిన వాని నెగతాళి చేయకుము.

నోరుమెదపు=మాటాడు.

(వ్యవ.) వాఁడీమధ్య కొంచెము నోరుమెదపుచున్నాఁడు.

నోరుమెదల్చు=నోరెత్తి మాటాడు, చెప్పు.

ఉ. ఎన్నఁగ నింత రత్నచయ మింత గభీరిమ
యింత దానసంపన్నత యింత శుద్ధి యని
బ్రహ్మయు నోరుమెదల్ప లేనియ, ట్యున్నతిఁ
గన్న పెన్నడలి నుత్థిత మై వెలిదీవి చెన్న
గున్. పాండు. ౩. ౧౫[illegible]

నోరు లేనివాఁడు = పొందికగా మాటలాడలేని వాఁడు.

(వ్యవ.) వాఁడు బొత్తిగ నోరులేనివాఁడు.

నోరు వాయెత్తు=నోరెత్తు.

గీ. తపసిజనములు నుతిమంత్రజపము లుడిగి,
వచ్చియుండక పికశిఖావళులు లాడి, గా
వనంబునఁ గలవిహంగమకులంబు, తత్తరము
నొంది నోరు వాయెత్త వెఱచు. పి. శకుం.
౨. ౪౫.

నోరువాయిలేనిది= అధికముగా మాటలాడనే అనిది.

(వ్యవ.) ఆమెనోరు వాయి లేనిది.

నోరువ్విళ్లూరు=నోరూరు, తినవలెనను నాస కలుగు.

క. గువ్వలుఁ గౌఁజులు కూఁకటి, మువ్వలు లావు
కలు కోళ్లుఁ పూరేళ్లు మొదల్, క్రొవ్విన పులుఁ
గులఁ గమి నోళ్లువ్విళ్లూరంగ నప్పు డుర్వీశ
వ్రాలెన్. ఇందు. ౨. ౪౦.

నోరూరు=౧. ఆపేక్ష కలుగు.
See on page 912.

గీ. గబ్బిగుబ్బలఁ బతియెదఁ గ్రమ్మి క్రమ్మియు
న్న సకియలఁ జూచి నోరూరసాగె. కళా.
౪. ౨౨.

౨. పులుపుగాని కారముగాని గలవస్తువులను చూచినపుడును తలఁచినపుడును నోట ద్రవము పుట్టు.

క. శ్రీరాముని దయచేతను, నారూఢిగ సకలజ
నులు నౌరా యనఁగా, ధారాళమైననీతులు,
నోరూరఁగఁ జవులు పుట్టు నుడివెద సుమతీ.
సు. శ. ౨. (రెండర్థములకు నిది యుదాహ
రణము.)

నోరోన్నరన్=నోటిలోనుండి నోటిలోనికి.

సీ. హంస [illegible] నిచ్చె హంసికి నోరోన్నర
[illegible]... కు. సం. ౪. ౪౫.

దెత్తురు నోరికి వచ్చినయట్టు లాడిరే యిబ్భంగిన్. భార. కర్ణ. ౩. ౧౮.

౨. పశువులముక్కు; పశ్వాదులముట్టె.

సీ. చేదోయియొత్తునఁజేసి నెత్తురు లైనయవయవంబులు నోర సవరఁ జేయు. నైష. ౨. ౫.

౩. మాటలాడుశక్తి.

క. అన నయ్యంగన నాకే, మన నోరున్నయది మీర లనినంతయుఁ జెల్లున మీ కొఁగాములు దెల్ప నుపాయం బొకటి గానఁబడు నంచాఁకన్. కళా. ౩. ౧౮౦.

నోట(ర)ఁగాయవేయు=ఊరకుండు.

ఆ. రక్తముఖులు కావరపుజాతులు కజా, తాశ్రయములు మీర లగుటఁ జపల, వృత్తి నోటఁగాయవేయక వదరుచుఁ, గలఁచెదరు లతాంగిఁ జిలుకలార. కవిరా. ౩. ౧౪౫.

క. అంగంబులు నులియంగను, నుంగేయుచు గే యటంచు లోకనిమిషము నో, రంగాయవేయ కేడ్చుచు, నంగీకృతబాల్యచేష్ట నతఁడె ట్లుండన్. పరమ. ౧. ౧౨౫.

నోటనాలుక కలఁగు=మాటాడనేర్చు.

సీ. నరునకుఁ దననోట నాలుక గలిగిన వింతదేశంబు లెవ్వియును లేవు. రామలిం. ౭౨.

నోటిమాట నోటనెయుండ=నోటిలోమాట నోటిలో నుండఁగానే, అవ్యవధానముగా.

గీ. తన్ను ధరణికిఁ బొమ్మన్న ధాతనోటి, మాట నోటనెయుండ భూమండలంబుఁ, జేరఁజనుదెంచె పింగంపుఁదేఱిజోదు, వింధ్యగిరి నున్న రాక్షసవితతిమీఁద. కాళ. ౨. ౩౭.

నోరదుము=నోరునొక్కు, మాటలాడనీయకుండు.

గీ. అత్తమామల గృహాకర్తలగుచు మెలఁగు, నట్టిభూర్తుల నెల్ల నోరదిమి గదిమి, పొంచి యుపనాథుతోడఁ గ్రీడించి... శుక. ౧. ౫౫.

నోరాడు=నోరుమెదలు, [illegible]

క. బవరము గీడని యెఱుఁగుదు, నవనీతుం డైనకొడుకు నదలించి యుడుమవఁ, దివిరియు నోరాడమి దై, వవశం బప్పనికి వసను వగపిం కేలా. భార. ఉద్యో. ౪. ౧౮౩.

ద్వి. మిముఁబోఁదు మన నెట్లు మీకునోరాడె. ద్వి. పారిజా. పూ. ౧౦౩౭.

గీ. చెప్ప నోరాడ దేమని చెప్పువాఁడ, నెఱిఁగినరంబు చెప్పక యుట్టుడంటు. కాశీ. ౪. ౩౫.

నోరార్చు=నోరాడించు, బూకరించు, బొంకు.

ద్వి. దంటమాటలు గొన్ని తడవాటి పన్ని, గంటుక నోరార్చి గెల్వఁ జూచెదవు. ద్వి. పారిజా. పూ. ౩౦౦.

నోరికిఁబోవు=నోరికింపగు, ఇష్టమగు.

ఉ. తుప్పులు ప్రప్పె నెరబలుతూపులు నీగురిగింజదండకున్, దప్పితివేమి నావుడు నతండను దిగ్గన లేచి దేవరా, యిప్పటి కమ్మలింత చెడినెంగడి నోరికిఁ బోదు దూపకుం, జిప్పలనీరె మాగురులతీయనిపాలు రుచింప క్షేమియున్. కళ. ౪. ౫౧.

నోరికివచ్చినట్లుపలుకు=ముందు వెనుక లరయక మాటలాడు.

ఉ. పాండవపక్షపాతమునఁ బల్కెఁడు నోరికి వచ్చినట్లు నిన్నొం దనరామిఁజేసి యిది యొప్పునె...భార. విరా. ౪. ౬౧.

నోరిమాట నోరన వసియించు=నోటిమాట నోటనె యుండు.

చ. మనుజవిభుండు పద్మజనిమారుఁ గనుంగొని నోరిమాట నోరన వసియింప వచ్చె రథరాజసమాజము...శుక. ౨. ౯౫.

నోరిమాట నోరనే యుండఁగన్=చెప్పియుఁ జెప్పక ముందే, అవ్యవధానముగా.

గీ. అది కనుంగొని యదియును మాయాబలంబు, వి[illegible]ధరుండు శ్రీవిష్ణుఁ డనుచు, ధారుణీ

http://telugthesis.com

భర్త పలికిన నోరిమాట,నోరనేయుండ దత్న
భాగారమునను. వరాహ. ౧. ౨౮౬.

నోరఁగొలఁది=దుర్భాషణము. కు. సం. ౧. ౩౯.

నోరు కాయు=నోటి కిష్టమైన దెల్లఁ దినకుండ పథ్యము చేయు.

(వ్యవ.) మాపిల్లవాఁడు జ్వరపడి నోరుకాయ లేఁడు.

నోరు కాయలుగాచు=పలుమాఱు పిలుచుటచే నోరునొప్పిచెందు.

(వ్యవ.) నిన్ను పిలిచి పిలిచి నోరుకాయలు గాచినది.

నోరుచేయు=మాటలాడు. (ఇది ఇతరపదవ్యవధానముగాను గన్పట్టుచున్నది.)

సీ. కూడనిత్తునె మాఱుకొని మోఱ యెత్తినఁ
గడిమెద నో రింతకంటెఁ జేయు. బహు.
౨. ౫౧.

నోరుమాలినది=౧. నోరు లేనిది, మాట లాడ లేనిది. (తిర్యగ్జంతువు.)

గీ. శర్వ యీనోరుమాలినజంతువునకు, మొదల
వర మిమ్ము వర మిమ్ము పిదప నాకు. కాశీ. ౫.
౩౩౫.

౨. నోరు లేనివాఁడు, గడుసుఁదనముతో మాట లాడ నేరనివాఁడు.

(వ్యవ.) ఆనోరుమాలిన వాని నెగతాళి చేయకుము.

నోరు మెదపు=మాటాడు.

(వ్యవ.) వాఁడీమధ్య కొంచెము నోరుమెదపుచున్నాఁడు.

నోరుమెదల్చు=నోరెత్తి మాటాడు, చెప్పు.

ఉ. ఎన్నఁగ నింత రత్నచయ మింక గభీరిమ
యింత దానసంపన్నత యింత శుద్ధి యని
బ్రహ్మయు నోరుమెదల్ప లేనియత్యున్నతిఁ
గన్నపెన్నడలి నుతిత మై వెలిదీవి చెన్న
గున్. పాండు. ౩. ౧౫౧.

నోరు లేనివాడు = పొంకికగా మాటలాడలేని వాఁడు.

(వ్యవ.) వాఁడు బొత్తిగ నోరులేనివాఁడు.

నోరు వాయెత్తు=నోరెత్తు.

గీ. తపసిజనములు నుతిమంత్రజపము లుడిగి,
వచ్చియుండక పికశిఖావళము లాది,గా
వనంబునఁ గలవిహంగమకులంబు, తత్తరము
నొంది నోరు వాయెత్త వెఱచు. పా. శకుం.
౨. ౪౫.

నోరువాయిలేనిది= అధికముగా మాటలాడ నేరనిది.

(వ్యవ.) ఆమెనోరు వాయి లేనిది.

నోరువ్విళ్లూరు=నోరూరు, తినవలె నను నాస కలుగు.

క. గువ్వలు కౌఁజులు కూఁకటి,మువ్వలు లావు
కలు కోళ్లుపూరేళ్లు మొదల్,క్రొవ్వినపులుఁ
గులగమి నోళ్లువ్విళ్లూరంగ నప్పు డుర్వీశ
వ్రాలెన్. ఇందు. ౨. ౪౦.

నోరూరు=౧. ఆపేక్ష కలుగు. See on page 912.

గీ. గబ్బిగుబ్బలఁ బతియెదఁ గ్రమ్మి క్రమ్మి,యు
న్న సకియలఁ జూచి నోరూరసాగె. కల
౪. ౨౨.

౨. పులుపుగాని కారముగాని గలవస్తువులఁ జూచినపుడును తలఁచినపుడును నోట ద్రవము పుట్టు.

క. శ్రీరామునిదయచేతను, నారూఢిగ సక
నులు నౌరా యనఁగా,ధారాళ మైననీతు
నోరూరఁగఁ జవులు పుట్టనుడివెద సుమ
సు. శ. ౨. (రెండర్థములకు నిది యుదా
రణము.)

నోరోన్నరన్=నోటిలోనుండి నోటిలోనికి.

సీ. హంస పెన్కులు నిచ్చె హంసికి నోరో్న
[illegible]...కు. సం. ౪. ౪౫.

సీ. సంపెంగపాదరింటిచక్కి గోరంటఁ గాంచి
యును రంచు మగిడి నోరూరునవియు.ఆ.
అగుచుఁ దేటికదుపు లామనిఁ దలసూపె.
పారి. ౩. ౫౨.

నోళ్లఁబడు=పదుగురు చెప్పుకొను, నిందాపాత్రమగు.

సీ. నీమాట వినలేక నిర్మోహపాశులై ప్రాణికో
టులనోళ్లఁబడిరి వసినె. కలు. ౪. ౨౮.

సా:-నోరున్న తల గాచును.(మాటలనేర్పున్నచో మరణదండనము నైనతప్పించుకొనవచ్చు.)

సా: నోరుమంచిదైన నూరు మంచిదగును.(మంచిమాటలాడిన నందఱు ప్రేమింతురు.)

జ: నోటిగయ్యాళి,నోటిబీఁగము,నోరఁబట్టు, నోరితాళము,నోరిసని,నోరుగొట్టు, నోరుదెఱచు, నోరునొక్కు, నోరుమూయు, నోరుమెంగ, నోరెత్తు.

నోరుగొట్టు. స. క్రి. (నోరు+కొట్టు.) అనుభవింపకుండఁ జేయు, తినకుండఁ జేయు.

సీ. కొలుచువారల నోరుగొట్టి లెక్కలు వ్రాసి
హరువుమీఱఁగ మణియములుచేసి. శుక.
౩. ౩౪౫, ౩౫౩.

నోరుదెఱచు. అ. క్రి. (నోరు+తెఱచు.) ౧. మాటలాడు.

ఆ. శిఖలు చూపకుండ శిక్షించి పాతికైన, నోరు
దెఱవకుండ మేరవెట్టి, వేఁడి యొల్ల నుడిపి
విబుధారికినుకపై, భీతిపాత్రుఁ జేసె వీతి
హోత్రు. నృసిం. ౨. ౧౧౭.

౨. ఆత్యాశపడు, ఆశపెట్టుకొను.

క. గతమునకును వగవక నా,గతమునకును నోరు
దెఱచి కడుఁ గోరక తీ,వ్రతఁ బొందక దైవం
బే,గతిఁ దెచ్చిన దానఁ బోదుఁగా కవల
యుణ్. భార. శాం. ౩. ౩౦.

౩. బదులుచెప్పకుండు, నిరుత్తరుఁ డగు.

(వ్యవ.) నేనట్లడుగఁగా సమాధానము చెప్పలేక వాఁడు నోరుదెఱచెను.

నోరునొక్కు. స. క్రి. (నోరు+నొక్కు.) మాటాడకుండఁ జేయు.

గీ. ఎవ్వఁ డిది యని పల్కిన నవ్విభూతి, నోరు
నొక్కుచుఁ గౌఁగిటఁ జేరఁ దిగిచి,మగువ
చెవిలోన నలుకకు మాను మేను,వాసవుఁడ
నిన్నుఁ గని కూర్మి వచ్చినాఁడ. జాహ్నవీ.
౪. ౭౨.

నోరుమూయు. అ. క్రి. (నోరు+మూయు.) మాటాడకుండు.

ఆ. అనిన నాతఁగఱచి యసురద్వేషుం డోరి,
పడుచ నాకుఁ బుట్టి చెడుగ వైతి,పేర్చి
నోరుమూయు పెదతల వాపోయి, దిట్టవదర
గలఁడె యెచటనైన. నృసిం. ౪. ౩౪.

నోరుమెంగ. విశే. (√నోరు.) మూఁగ.

క. తన్నట్లు పలికి ద్రొబ్బఁగ, మిన్నక చన నం
తనోరుమెంగయె యది యా, మున్నాడిన
మాటలబిరు, కన్నఁగ నిది గనియె యతఁ
డుపేక్ష యొనర్చెన్. కళా. ౩. ౨౩౯.

నోరెత్తు. అ. క్రి. (√నోరు.) మాటాడు.

ఉ. అత్తఱి భీష్ముముఖ్యు లగు నచ్చటివృద్ధజనం
బు లెల్ల నో,రెత్తక యూరకుండిరి మహీ
శ్వరుచిత్తమెఱుంగకున్కి... భార. ఉద్యో.
౧. ౩౪౯.

ఉ. అత్తఱి నేను మార్పలుక మాయుమచిత్తము
లోనివార లెవ్వత్తుము పెద్దవారు గలవారికి
నన్నియుఁ జెల్లుఁ గాక నేఁ, డిత్తఱి మమ్ముఁ
బుచ్చి పని యెవ్వరు గొందురు మిమ్ముఁ జూ
చి నో,రెత్తఁగ నోడి యోపలుకు లెన్నఁడుఁ
జెప్ప మెఱింగి యుండియుణ్. భోజరా.

నోవరి విశే. (నోవు + అరి².) వ్యాధి కలవాఁడు. (శ. ర.)

నోవి=నొవ్వి. వి. (√నొచ్చు.) బాధ, నొప్పి. (శ. ర, చి. ని.)

నోవిక. వి. ఉసులు, అనుకూల్యము.

సీ. జీరాల జంటించి సికశాలి నెప్పెన వైచుక
నోవికల్ చూచువారు. మల్లుపు. ౨. ౪.

నోవు=నొవ్వు. (క. త. నోవు.)

(వ్యాధి.)

ఉ...జింకలు నక్కలు గొంకనక్కలు, న్దోమలు
ప్రాఁకులుం బొదలుఁ నోవులఁ బీడలఁ బొందు
వారముఁ, తామసభాగు లట్లు మఱి తద్విధ
జంతువు లెన్ని యన్నియుఁ. భార. అశ్వ.
౨. ౧౧౬.

(బాధ.)

క. చావును నోవును మనయో, ధావలికిఁ గెలు
పు నుబ్బు నావలికిని నీ,చే వినియెదఁ దుది
నెట్టులు, శ్రీవిభవము పాండవులకుఁ జేపడున
కదే. భార. భీష్మ. ౨. ౧౯౯.

జః నోవరి.

నౌ.

నౌ=నవు, నవ్వు. (శ. ర.)

నౌక. సం. వి. ఆ. స్త్రీ. ౧. నావ, ఓడ. ౨. చిన్నపడవ.

నౌకర్ణధారుఁడు. సం. వి. అ. పుం. మాలిమి కాఁడు, ఓడ నడపువాఁడు.

నౌకర్మము. సం. వి. న. న. నావికవృత్తి, పడవ నడపువ్యాపారము.

నౌకాదండము. సం. వి. అ. పుం. క్షేపణి, నావను నడపుతెడ్డు; ఓడ నడపుగడ.

నౌకు=నవుకు.

ద్వి. పల్లములుఁ గ్రింద నా[illegible]

నిచాల్పుచక్క తెగి పడ్డరీతిఁ, గనిపించె...
ద్వి. శ. సా. ౧. ౨౩౬, ౩౭ పం. ('నాకు.' ముద్రి.)

నౌచరుఁడు. సం. విశే. (అ. ఈ. అ.) -పడవతో తిరుగువాఁడు- నావికుఁడు, పడవవాఁడు.

నౌజీవికుఁడు. సం. వి. అ. పుం. ఓడ నడపు వృత్తిచే జీవించువాఁడు.

నౌజే. వి. భక్ష్యవిశేషము.

(వ్యవ.) కొబ్బెరనౌజు పిల్లలకు ఇష్టము.

నౌడుకొట్టు=నవుడుకొట్టు. (శ. ర.)

నౌతార్యము. సం. విశే. (అ. ఆ. అ.) నావ్యము, ఓడచే దాఁటఁదగినది. (నది మొ.)

నౌదండము. సం=నౌకాదండము.

నౌబత్తు=నవుబత్తు. వి. (హిం. నౌబత్.) చర్మవాద్యవిశేషము.

సీ. నత్తంఢిశంబును నాదు పాదుకొనంగ సాహేబు నౌబత్తు చఱవఁ బనిచి. రంగా. ౨. ౧౯౭.

నౌయానము. సం. వి. అ. న. నౌకాయాత్ర, ఓడలో పయనము చేయుట.

నౌయాయి. సం. విశే. (న. నీ. న.) ఓడలో పోవువాఁడు, నావలో ప్రయాణము చేయువాఁడు.

నౌరు=నవురు. విశే. మృదువు. (శ. ర.)

నౌవాహుఁడు. సం. వి. అ. పుం. ఓడనడపువాఁడు.

న్యం.

న్యంకుభూరుహము. సం. వి. అ. పుం. -ఇఱ్ఱి కొమ్ములవంటి చిక్కు శాఖలు కలది- శ్యోణాకము నిండిగను[illegible]

న్యంకువు. సం. వి. ఉ. పుం. ౧. ఇఱ్ఱి. ౨. ఒకానొకముని.

న్యంచనము. సం. వి. అ. న. ౧. న్యగ్భావము, తక్కువపాటు. ౨. వంపు, వంకర. ౩. పల్లము.

న్యంచితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. అధఃక్షిప్తము, క్రిందికి త్రోయఁబడినది. ౨. వంపఁబడినది.

న్యంతము. సం. వి. అ. పుం. చరమభాగము, చిట్టచివరభాగము.

న్యక్కరణము. సం. వి. అ. న. తిరస్కారము, అవమానము.

న్యక్కారము. సం. వి. అ. పుం=న్యక్కరణము.

న్యక్. సం. విణ. (చ్. నీచీ. చ్.) ౧. క్రిందికి పోవునది; క్రిందికి వంగునది. ౨. నిమ్నము, పల్లము. ౩. నీచము.

న్యక్కృతము. సం. విణ. (అ. ఆ. అ.) తిరస్కృతము, అవమానింపఁబడినది.

న్యక్కృతి. సం. వి. ఇ. స్త్రీ=న్యక్కరణము.

న్యక్తము. సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి చఱివఁబడినది, మిక్కిలి పూయఁబడినది.

న్యక్షము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నీచము, తక్కువైనది. ౨. అంతయు, సమస్తము. వి. అ. పుం. మహిషము, దున్నపోతు. న. ౧. సాకల్యము, పూర్ణత. ౨. మహిషతృణము†.

న్యక్షుఁడు. సం. వి. అ. పుం. పరశురాముఁడు. (వాచ.)

న్యగ్భావము. సం. వి. అ. పుం. ౧. నీచత్వము, తక్కువపాటు; అవమానము, తిరస్కారము. ౨. నీచముగా చేయుట, క్రిందుపఱుచుట.

న్యగ్భావితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నీచముగా చేయఁబడినది, క్రిందుపఱుపఁబడినది. ౨. గుణీకృతము, అప్రధానముగా చేయఁబడినది.

న్యగ్భూతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నీచమైనది ౨. అవమానము నొందినది, తిరస్కారము నొందినది.

న్యగ్రోధపరిమండల. సం. వి. ఆ. స్త్రీ. కఠినస్తనములును విశాలనితంబమును సూక్ష్మమధ్యమును కలస్త్రీ.

శ్లో. స్తనౌ సుకఠినౌ యస్యా నితంబే చ విశాల
తా, మధ్యే క్షీణా భవేద్యా సా న్యగ్రోధ
పరిమండలా. (వాచ.)

న్యగ్రోధపరిమండలుఁడు. సం. వి. అ. పుం. వ్యామపరిమితమైనయుచ్ఛ్రాయమును పరిణాహమును కలపురుషుఁడు, బారెఁడు ఒడ్డును పొడవును కలవాఁడు, బారమట్టుగొలత కలదేహము కలవాఁడు.

శ్లో. న్యగ్రోధౌ తు స్మృతౌ బాహూ వ్యామో
న్యగ్రోధ ఉచ్యతే, వ్యామేన ఉచ్ఛ్రయో
యస్య అధ ఊర్ధ్వం చ దేహినః, సమోచ్ఛ్ర
యపరీణాహో న్యగ్రోధపరిమండలః. మత్స్య
పురాణము. (వాచ.)

న్యగ్రోధము. సం. వి. అ. పుం. ౧. మఱ్ఱి†. ౨. శమి, జమ్మి†. ౩. వ్యామము, బార.

న్యగ్రోధి. సం. వి. ఈ. స్త్రీ. మూషికపర్ణి, ఎలుకచెవి†.

న్యచ్ఛము. సం. వి. అ. న. దేహముమీఁది పుట్టుమచ్చ.

న్యయము. సం. వి. అ. పుం. ౧. నాశము. ౨. అపచయము, తఱుగుట.

న్యర్బుదము. సం. విణ. (అ. ఆ. అ.) పదియర్బుదములయందుండుసంఖ్య కలది. వి. అ. న. పదియర్బుదములు.

న్యసనము. సం. వి. అ. న. ౧. ఉంచుట. ౨. అప్పగించుట. ౩. ఇల్లడపెట్టుట. ౪. విడిచిపెట్టుట.

న్యసనీయము. సం. విణ. (అ. ఆ. అ.) న్యసింపఁదగినది, ఉంచఁదగినది.

న్యసించు. సం. స. క్రి. ౧. ఉంచు. ౨. ఇల్లడపెట్టు. ౩. జపాదిసమయమున దేహావయవములయందు మంత్రబీజాక్షరము లుంచు, న్యాసము చేయు. ౪. స్పృశించు, తాఁకు.

వ. ... కేశవాదినామంబులతోడ గోకర్ణహస్తంబున మాషమజ్జనపరిమితశుద్ధోదకంబుల ముమ్మాఱు లోనికింగొని యిరుమాఱు పరిమార్జనంబు చేసి దక్షిణపూర్వకంబుగా నేత్రనాసాశ్రోత్రద్వయశిరోబాహుద్వయనాభిహృదయంబుల న్యసించి యాచమనంబు చేసి... వి. పు. ౪. ౧౯౭.

న్యసిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) న్యాసకుఁడు.

న్యసితవ్యము. సం=న్యసనీయము.

న్యస్తదేహుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) దేహమును విడిచినవాఁడు, మృతుఁడు.

న్యస్తము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నిహితము, ఉంచఁబడినది. ౨. క్షిప్తము, త్రోయఁబడినది. ౩. త్యక్తము, విడువఁబడినది. ౪. అప్పగింపఁబడినది. ౫. ఇల్లడపెట్టఁబడినది. ౬. మంత్రోచ్చారణముతో అంటఁబడినది. (నేత్రాది.)

న్యస్తశస్త్రుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) సన్న్యస్తశస్త్రుఁడు, శస్త్రములను విడిచినవాఁడు, అస్త్రసన్న్యాసము చేసినవాఁడు.

న్యస్యత్. సం. శత్రు. న్యసించుచున్న.

న్యస్యమానము. సం. విణ. (అ. ఆ. అ.) న్యసింపఁబడుచున్నది.

న్యస్యము. సం. = న్యసనీయము.

న్యా.

న్యాక్యము. సం. వి. అ. న. భృష్టతండులము, వేఁపుడుబియ్యము. (వాచ.)

న్యాదము. సం. వి. అ. పుం. ౧. భోజనము తినుట. ౨. ఆహారము.

న్యాయపథము. సం. వి. అ. పుం. ౧. ధర్మమార్గము; నీతిమార్గము. ౨. మీమాంసాశాస్త్రము.

న్యాయము. సం. వి. అ. పుం. -దీని ననుసరించి ప్రవర్తింతురు.- ౧. పద్ధతి. ౨. పాడి, ధర్మము. ౩. వ్యవహారము, తగవు; దాయభాగాదివ్యవహారము. ౪. వేదార్థనిర్ణయసాధన మగు అధికరణము. ౫. గౌతమముని ప్రణీత మగు తర్క-న్యాయ-శాస్త్రము. ౬. (న్యాయ.) ప్రతిజ్ఞాహేతూదాహరణోపనయనిగమము లను పంచావయవములు కలవాక్యసముదాయము. ౭. లోకమందును శాస్త్రమందును ప్రసిద్ధమగు దృష్టాంతవిశేషము. ఉదా:-

అండకుక్కుటీన్యాయము:- గ్రుడ్డు ముందా? కోడి ముందా? (చూ. బీజాంకురన్యాయము.)

అంధకూపపతనన్యాయము:- ౧. నాలుగురు అంధులు కలసి పోవుచుండఁగా వారిలో మొదటియంధుఁడు ఒక నూతిలోఁ బడెను. వాఁడట్లు నూతిలోఁ బడినట్లు ఎఱుఁగని మిగిలినయంధు లందఱు నొకరివెంట నొకరు నూతిలోఁ బడిరి. ఒక అజ్ఞుని అనుసరించి పోవుమిగిలినఅజ్ఞులుకూడ మొదటివానివలెనే హానిఁ బొందుదురు.

౨. మార్గదర్శి చెప్పినత్రోవ వదలి గ్రుడ్డివాఁడు నూతిలోఁ గూలినట్లు వేదాదిసదుపదేశములను వదలి అజ్ఞుఁడు నరకమునఁ బడును. ([illegible])

న్యంకువు. సం. వి. ఉ. పుం. ౧. ఇఱ్ఱి. ౨. ఒకానొకముని.

న్యంచనము. సం. వి. అ. న. ౧. న్యగ్భావము, తక్కువపాటు. ౨. వంపు, వంకర. ౩. పల్లము.

న్యంచితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. అధఃక్షిప్తము, క్రిందికి త్రోయఁబడినది. ౨. వంపఁబడినది.

న్యంతము. సం. వి. అ. పుం. చరమభాగము, చిట్టచివరభాగము.

న్యక్కరణము. సం. వి. అ. న. తిరస్కారము, అవమానము.

న్యక్కారము. సం. వి. అ. పుం=న్యక్కరణము.

న్యక్కు. సం. విణ. (చ్. నీచీ. చ్.) ౧. క్రిందికి పోవునది; క్రిందికి వంగునది. ౨. నిమ్నము, పల్లము. ౩. నీచము.

న్యక్కృతము. సం. విణ. (అ. ఆ. అ.) తిరస్కృతము, అవమానింపఁబడినది.

న్యక్కృతి. సం. వి. ఇ. స్త్రీ=న్యక్కరణము.

న్యక్తము. సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి చఱపఁబడినది, మిక్కిలి పూయఁబడినది.

న్యక్షము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నీచము, తక్కువైనది. ౨. అంతయు, సమస్తము. వి. అ. పుం. మహిషము, దున్నపోతు. న. ౧. సాకల్యము, పూర్ణత. ౨. మహిషతృణము!.

న్యక్షుఁడు. సం. వి. అ. పుం. పరశురాముఁడు. (వాచ.)

న్యగ్భావము. సం. వి. అ. పుం. ౧. నీచత్వము, తక్కువపాటు; అవమానము, తిరస్కారము. ౨. నీచముగా చేయుట, క్రిందుపఱుచుట.

న్యగ్భావితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నీచముగా చేయఁబడినది, క్రిందుపఱుపఁబడినది. ౨. గుణీకృతము, అప్రధానముగా చేయఁబడినది.

న్యగ్భూతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నీచమైనది. ౨. అవమానము నొందినది, తిరస్కారము నొందినది.

న్యగ్రోధపరిమండల. సం. వి. ఆ. స్త్రీ. కఠినస్తనములును విశాలనితంబమును సూక్ష్మమధ్యమును కల స్త్రీ.

శ్లో. స్తనౌ సుకఠినౌ యస్యా నితంబే చ విశాలతా, మధ్యే క్షీణా భవేద్యా సా న్యగ్రోధపరిమండలా. (వాచ.)

న్యగ్రోధపరిమండలుఁడు. సం. వి. అ. పుం. వ్యామపరిమితమైనయౌచ్ఛ్రాయమును పరిణాహమును కలపురుషుఁడు, బారెఁడు ఒడ్డును పొడవును కలవాఁడు, బారచుట్టుకొలత కలదేహము కలవాఁడు.

శ్లో. న్యగ్రోధౌ తు స్మృతౌ బాహూ వ్యామో న్యగ్రోధ ఉచ్యతే, వ్యామేన ఉచ్ఛ్రయో యస్య అధ ఊర్ధ్వం చ దేహినః, సమోచ్ఛ్రయపరీణాహో న్యగ్రోధపరిమండలః. మత్స్యపురాణము. (వాచ.)

న్యగ్రోధము. సం. వి. అ. పుం. ౧. మఱ్ఱి!. ౨. శమి, జమ్మి!. ౩. వ్యామము, బార.

న్యగ్రోధి. సం. వి. ఈ. స్త్రీ. మూషికపర్ణి, ఎలుకచెవి!.

న్యచ్ఛము. సం. వి. అ. న. దేహముమీఁది పుట్టుమచ్చ.

న్యయము. సం. వి. అ. పుం. ౧. నాశము. ౨. అపచయము, తఱుగుట.

న్యర్బుదము. సం. విణ. (అ. ఆ. అ.) పదియర్బుదములయందుండు సంఖ్య కలది. వి. అ. న. పది [illegible]

http://telugutthesis.com

న్యసనము. సం. వి. అ. న. ౧. ఉంచుట. ౨. అప్పగించుట. ౩. ఇల్లడపెట్టుట. ౪. విడిచిపెట్టుట.

న్యసనీయము. సం. విణ. (అ. ఆ. అ.) న్యసింపఁదగినది, ఉంచఁదగినది.

న్యసించు. సం. స. క్రి. ౧. ఉంచు. ౨. ఇల్లడపెట్టు. ౩. జపాదిసమయమున దేహావయవములయందు మంత్రబీజాక్షరము లుంచు, న్యాసము చేయు. ౪. స్పృశించు, తాఁకు.

వ. ...కేశవాదినామంబులతోడ గోకర్ణహస్తంబున మాషమజ్జనపరిమితశుద్ధోదకంబుల ముమ్మాఱు లోనికింగొని యినుమాఱు పరిమార్జనంబు చేసి దక్షిణపూర్వకంబుగా నేత్రనాసాశ్రోత్రద్వయశిరోబాహుద్వయనాభి హృదయంబుల న్యసించి యాచమనంబు చేసి... వి. పు. ౪. ౧౯౩.

న్యసిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) న్యాసకుఁడు.

న్యసితవ్యము. సం=న్యసనీయము.

న్యస్తదేహుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) దేహమును విడిచినవాఁడు, మృతుఁడు.

న్యస్తము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నిహితము, ఉంచఁబడినది. ౨. క్షిప్తము, త్రోయఁబడినది. ౩. త్యక్తము, విడువఁబడినది. ౪. అప్పగింపఁబడినది. ౫. ఇల్లడపెట్టఁబడినది. ౬. మంత్రోచ్చారణముతో అంటఁబడినది. (నేత్రాది.)

న్యస్తశస్త్రుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) సన్న్యస్తశస్త్రుఁడు, శస్త్రములను విడిచినవాఁడు, అస్త్రసన్న్యాసము చేసినవాఁడు.

న్యస్యత్. సం. శత్రు. న్యసించుచున్న.

న్యస్యమానము. సం. విణ. (అ. ఆ. అ.) న్యసింపఁబడుచున్నది.

న్యస్యము. సం. = న్యసనీయము.

న్యా.

న్యాక్యము. సం. వి. అ. న. భృష్టతండులము, వేఁపుడుబియ్యము. (వాచ.)

న్యాదము. సం. వి. అ. పుం. ౧. భోజనము తినుట. ౨. ఆహారము.

న్యాయపథము. సం. వి. అ. పుం. ౧. ధర్మమార్గము; నీతిమార్గము. ౨. మీమాంసాశాస్త్రము.

న్యాయము. సం. వి. అ. పుం. -దీని ననుసరించి ప్రవర్తింతురు.- ౧. పద్ధతి. ౨. పాడి, ధర్మము. ౩. వ్యవహారము, తగవు; దాయభాగాదివ్యవహారము. ౪. వేదార్థనిర్ణయసాధన మగు అధికరణము. ౫. గౌతమముని ప్రణీత మగు తర్క-న్యాయ-శాస్త్రము. ౬. (న్యాయ.) ప్రతిజ్ఞాహేతూదాహరణోపనయననిగమము లనుపంచావయవములు కలవాక్యసముదాయము. ౭. లోకమందును శాస్త్రమందును ప్రసిద్ధమగుదృష్టాంతవిశేషము. ఉదా:-

ఆఁడకుక్కుటీన్యాయము:- గ్రుడ్డు ముందా? కోడి ముందా? (చూ. బీజాంకురన్యాయము.)

అంధకూపపతనన్యాయము:- ౧. నూఱుగురు అంధులు కలసి పోవుచుండఁగా వారిలో మొదటియంధుఁడు ఒక నూతిలోఁ బడెను. వాఁ డట్లు నూతిలోఁ బడినట్లు ఎఱుఁగని మిగిలినయంధు లందఱు నొకరివెంట నొకరు నూతిలోఁ బడిరి. ఒక అజ్ఞుని అనుసరించి పోవుమిగిలినఅజ్ఞులుకూడ మొదటివానివలెనే హానిఁ బొందుదురు.

౨. మార్గదర్శి చెప్పినత్రోవ వదలి గ్రుడ్డివాఁడు నూతిలోఁ గూలినట్లు వేదాదిసదుపదేశములను వదలి అజ్ఞుఁడు నరకమునఁ బడును. (వాచ.)

అంధగజన్యాయము:-అంధులు ఏనుఁగును స్పృశించి వారివారిబుద్ధ్యనుభవములనుబట్టి దాని రూపమును నిర్ణయించుకొనునట్లు అజ్ఞానులు వారివారిబుద్ధ్యనుభవముల ననుసరించి భగవద్రూపములను గల్పించుకొందురు.

అంధగోక్షేత్రన్యాయము:—(గ్రుడ్డియెద్దు చేనిలోఁ బడ్డట్లు. చేనిలోఁ బడ్డగ్రుడ్డియెద్దు గడ్డి గాదము ఎన్నులు అనువిభాగము తెలియక నోటి కందిన దెల్ల తినునట్లు వివేచనము లేనివాఁడు సారాసారములు ఎఱుఁగక తోఁచినట్లు పని చేయును.

అంధగోలాంగూలన్యాయము:-ఒక గ్రుడ్డివాఁడు దారితప్పి యొకయడవిని బడెను. "ఈగిత్త తోఁక పట్టుకొని నీవు పోవునెడల నిన్నది దారికిఁ దీసికొనివచ్చు" నని వానితో నొకకొంటెవాఁడు చెప్పెను. అట్లుచేయఁగా నతఁడు తిన్ననిత్రోవను బడకపోవుటయే కాక దానిచేఁ దన్నులు తినుచు కంటకమార్గములఁ బడి యార్తిచెందెను. అట్లే చెడ్డమార్గముపదేశించినచో దాని నవలంబించి పోవు అజ్ఞునకు లాభములేకపోవుటే కాక కష్టములను సంభవించును.

అంధచటకన్యాయము:—దైవవశమున పిచ్చుక గ్రుడ్డివానిచేతఁ జిక్కఁగా అంధుఁడు దానిని పట్టుకొనె నని పామరు లెంచెదరు. అట్లే జనులు దైవికముగా జరిగినపనికి కారణము కానిదానియందుఁ గారణత్వము కల్పించెదరు. (చూ. ఘుణాక్షరన్యాయము.)

అంధదర్పణన్యాయము:—గ్రుడ్డివానికి అద్దము చూపుట నిష్ప్రయోజనమైనట్లు చెప్పినదానిని గ్రహింపనేరనివాని కుపదేశము చేయుట వ్యర్థము.

అంధదీపికాన్యాయము:—అంధునకు దీపము ఉన్నను లేకపోయినను ఫలము సమానమగునట్లు శక్తి లేనివానికి సాధనసామగ్రివలనఁ బ్రయోజనము వ్యర్థము.

అంధపంగున్యాయము:—నడవలేనికుంటివాఁడును త్రోవ కానలేనిగ్రుడ్డివాఁడును ప్రయాణము చేయవలసినపుడు కుంటివాఁడు గ్రుడ్డివానిభుజములపై నెక్కి త్రోవ చెప్పుచుండ గ్రుడ్డివాఁడును కుంటివాఁడును గూడ గమ్యస్థానమునకుఁ బోయిరి. అట్లే శక్తిలోపము కలవారు పరస్పరసాహాయ్యమువలన కార్యము నెఱవేర్చుకొనఁ గలరు.

అంధపరంపరాన్యాయము:-ఒకయంధునిచే నుపదిష్టమైనదానిని మిగిలినయంధులు పరంపరగా నమ్మి పాడగు నట్లొక యజ్ఞాని చెప్పినదానిని వివేచనములేనిఇతరులు నమ్మి భ్రష్టులగుదురు.

అంధాంజనన్యాయము:—గ్రుడ్డివాని కంటికి కాటుక పెట్టుట వ్యర్థమైనట్లు ప్రయోజనము మాలిన పనికై కృషిచేయుట వ్యర్థమగును.

అంధాంధన్యాయము:—ఒకగ్రుడ్డివాఁడు మఱియొకగ్రుడ్డివానికి త్రోవ చూపినట్లు ఒక మూర్ఖుఁడు మఱియొకమూర్ఖునకు ఉపదేశము చేయుట నిష్ఫలమగును.

అంధాక్షిమీలనన్యాయము:—గ్రుడ్డికన్ను మూసినను తెఱచినను ఒకటే. అట్లే అసమర్థుఁడు కార్యప్రయత్నము చేసినను చేయకున్నను ఫలము ఒక్కటే యగును.

అంధాశ్వపాళిన్యాయము:—గుఱ్ఱము గ్రుడ్డిదైనను గుగ్గిళ్లకు కొఱఁత లేదు. (గుఱ్ఱము గ్రుడ్డిదైనను దాణకు తక్కువ లేదు.) సోమరికి కార్యసామర్థ్యము లేకున్నను కడుపునిండ తిండి తప్పదు.

అత్యండభేకజన్యాయము :—కంటికి పెట్టఁదగినమందు అండములకుఁ బెట్టినట్లు ఒక దానికి చేయవలసినపనిని మఱొకదానికి

చేసినచో అది వికటించును. (కంటికి పెట్టుకాటుక తుంటికి పెట్టినట్లు.)

అగ్నివమ్రిన్యాయము:— నిప్పునకు చెదలు పట్టనట్లు ధర్మాత్మునకు పాప మంటదు.

అచలచలన్యాయము:— పడవ మున్నగువాని మీఁద ప్రయాణము చేయువారికి ఒడ్డున నున్న చెట్లు నడచుచున్నట్లు కనఁబడురీతిని అజ్ఞానికి భ్రాంతిచేత లేనిది ఉన్నట్లు తోఁచును.

అజగరన్యాయము:— కొండచిలువ ప్రయత్నింపక దగ్గఱకు వచ్చిన జంతువులనే తిని బ్రతుకు నట్లు ప్రయత్నములేక లభించిన దానితో తుష్టి నొంది యుండుట శ్రేయస్కరము.

అజాకృపాణీయన్యాయము:— మేఁక కండూతి పోగొట్టు కొనుటకై వచ్చుటయు కత్తిపడి దాని ప్రాణముపోవుటయు నొకసారి సంభవించినట్లు దురదృష్టవంతులకు ఆకస్మికానిష్టప్రాప్తి యగును. (చూ. కాకతాళీయన్యాయము.)

అజాగళస్తనన్యాయము:— మేఁక మెడ క్రింద వ్రేలాడుచున్నను పాలు స్రవింపక నిష్ప్రయోజనమగు నట్లే మిథ్యాపురుషుల వలనఁ బ్రయోజనము లేదు.

అజాతపుత్రనామోత్కీర్తనన్యాయము:— పుట్టనికొడుకునకు పేరు పెట్టునట్లు ఎప్పుడో రాబోవుదానిని గూర్చిన కన్నఁగడలతో కాలము గడపుట వ్యర్థము. ('అలులేదు చూలు లేదు కొడుకుపేరు సోమలింగము.')

అణుకులాచలన్యాయము:— సూక్ష్మాణువునకును కులపర్వతమునకును ఎంత తారతమ్యముండునో అంతయెక్కువ తారతమ్య ముండుటను తెలుపును. (ఇది హస్తిమశకాంతరము వంటిది.)

అతిపరిచయన్యాయము:— అతిపరిచయము అవజ్ఞాహేతు వగును.

అనిషిద్ధానుమతన్యాయము:— నిషేధింపఁబడనిది అనుమతింపఁ బడినదే యగును.

అపరాహ్ణచ్ఛాయాన్యాయము:— అపరాహ్ణకాలమందలినీడ మొదట పొట్టిగా నుండి క్రమముగా హెచ్చునట్లే సజ్జన స్నేహాదికము మొదట కొంచెముగా నుండి క్రమక్రమముగా హెచ్చును. (వ్యతి. పూర్వాహ్ణచ్ఛాయాన్యాయము.)

అభావవిరక్తిన్యాయము:— మానవుఁడు ఎంత యత్నించినను దొరకనిదానియందు వైరాగ్యము నొందును. ఇది "నక్క ద్రాక్షపండ్లు" అను సామెత వంటిది.

అయస్కాంతసూచీన్యాయము:— సూదంటురాయి సూదిని ఆకర్షించునట్లు పరస్పరాకర్షక మగుఒకవస్తువును మఱియొకటి ఆకర్షించును.

అరణ్యరుదితన్యాయము:— అరణ్యమందలిఏడ్పు వలె ఆదరించువారులేనిచోట మొఱపెట్టుట నిష్ప్రయోజనమగును.

అరుంధతీదర్శనన్యాయము:— సూక్ష్మమగునట్టి యరుంధతీనక్షత్రమును చూపఁదలఁచి దాని ప్రక్కనున్న స్థూలనక్షత్రమును చూపునట్లు సూక్ష్మవిషయమును దెలుపఁదలఁచి దానిని సులభముగా గ్రహింపఁజేయుటకై దానికి సంబంధించిన స్థూలవిషయమును ముందు బోధింతురు. (దీనికి స్థూలారుంధతీన్యాయమని యు వాడుక కలదు.)

అర్ధజరతీయన్యాయము:— సగము దేహమునఁ బడుచుఁదనమును సగము దేహమున ముసలితనమును కల స్త్రీ యుండనట్లు ఒకభాగమున ఒక ప్రయోజనమును మఱియొక భాగమున మఱియొక ప్రయోజనమును కలపదార్థము

సంభవింపదు.

అర్ధవైశసన్యాయము:— దేహమున సగముభాగము చంపఁబడినప్పుడు మిగిలినభాగమును చంపఁబడినట్లే యగును.

శ్లో. విధినాకృతమర్ధవైశసమ్. సం. కు. సం. ౪. ౩౧.

అలంకృతశిరశ్ఛేదన్యాయము:— శరీరము నలంకరించి తర్వాత తల తెగఁగొట్టుట యెట్టిదో ఒక విషయమును మిక్కిలి ప్రశంసించి తుదకు నిరాకరించుట యట్టిదగును.

అశోకవనికాన్యాయము:— ౧. ఛాయాసౌరభ్యములు కలఅశోకవనమున నున్నవారికి ఇతరస్థలమునకుఁ బోవ బుద్ధిపుట్టనట్లు ఎవరికిని ఇష్టస్థలమును వీడి పోవ బుద్ధి కలుగదు.

౨. అనేకము లైనచూతాదివనము లుండఁగా రావణుఁడు అశోకవనమునందే సీత నుంచుటకు కారణమును చెప్పలేనట్లు ఒకకార్యమును నిర్వహించుటకు సమానబలము కల పెక్కుసాధనము లుండఁగా వానిలో నొక సాధనమునవలంబించుటకుఁ గలగారణమును చెప్పుట కష్టము.

అశ్మలోష్టన్యాయము:— మంటిగడ్డ ఱాతితోఁ బోల్చినపుడు కఠినపదార్థ మగును. అట్లే గుణములు సాపేక్షములు గాని నిరపేక్షములు గావు. (పాషాణేష్టకన్యాయము ఇట్టిదే.)

అశ్వతరీగర్భన్యాయము :— మగగాడిదవలన ఆఁడుగుఱ్ఱమునందు పుట్టినయాఁడుపిల్ల అశ్వతరి. ఈగాడిద ఈనునపుడు దానిగర్భమును చీల్చుకొని పిల్లపుట్టునని ప్రసిద్ధి. ఆపిల్ల తనజననహేతు వగుతల్లియొక్క నాశమునకుఁ గారణ మగునట్లు దుష్టులు తమపుట్టుకవలన తమజనస్థానమును నశింపఁ జేయుదురు. "వృశ్చికీ గర్భన్యాయము, కర్కటీ గర్భన్యాయము" ఇట్టివే.

అసిధారామధులేహనన్యాయము:— కత్తివాదర మీఁది తేనె నాకునపుడు మధుమాధుర్యమువలన సుఖమును కత్తివాదర తగిలి నాలుక తెగుటవలన దుఃఖమును తటస్థించు నట్లు కొన్నిటియందు సుఖదుఃఖములు మిశ్రములై యుండును.

అస్నేహదీపన్యాయము:- చమురు లేనిచో దీప మాఱిపోవునట్లు కారణసామగ్రి క్షీణించినచో కార్యముకూడ క్షయము నొందును.

అహికుండలన్యాయము :— అహిశబ్దము సర్పమునంతను తెలుపును. కుండలశబ్దము చుట్టలు చుట్టుకొనుట అనెడి వికారరూపభేదమును తెలుపును. ఒకవస్తువే వికృతి చెందుటచే భిన్నముగా వ్యవహరింపఁబడును. అని శాంకరబ్రహ్మసూత్రభాష్యము. సర్పములకు చుట్టలు చుట్టుకొనుట స్వాభావిక మగు నట్లు ఒక్కొక దానికి ఒక్కొక స్వభావముండునని తెలుపును. (వాచ.)

అహిభుక్కైవర్తన్యాయము:— (అహి= అహిఫేనము, నల్లమందు) నల్లమందు తిని మత్తుగొన్నవాఁ డొకఁడు ఓడ నెక్కి తాను మాఱి పోకుండుటకై గుర్తుగా కాలి కొక త్రాడును కట్టుకొని నిద్రపోయెను. పడవవాఁడు పరిహాసార్థము ఆత్రాడు విప్పి తన కాలికి కట్టుకొనెను. ఓడ రేవునకు వచ్చినపుడు అహిభుక్కు (నల్లమందు తిన్నవాడు) పడవవాని కాలికి కట్టియున్న త్రాడును జూచి అదిగో! ఆత్రాడు కట్టుకొన్నవాఁడను నేను. నేను వాఁడు అని వాదింప సాఁగెను. అట్లే జీవుఁడు అవిద్యావశమున స్వస్వరూపమును మఱచుటచే తాను కానిదానియందు తా నను భ్రాంతి చెందును.

ఆకాశముష్టిహననన్యాయము:-ఆకాశమును పిడికిలితో పొడుచుటవలె అసాధ్యకార్యమునకై

చేయు ప్రయత్నము వ్యర్థము.

ఆమ్రవణన్యాయము:— మామిడితోఁటలో ఇతరవృక్షము లున్నను మామిడిచెట్లు అధికముగా నుండుటచే ఆమ్రవణ మని వ్యవహరించినట్లు వివిధధర్మము లున్నను ఎక్కువగా నున్నధర్మములను బట్టియే ఆపేరు వచ్చును.

ఆమ్రసేకపితృతర్పణన్యాయము:— పితృదేవతల నుద్దేశించి మామిడిచెట్టు మొదట జలతర్పణము చేసినచో పితృదేవతల తృప్తియు మామిడిచెట్టునకు నీళ్లుపోయుటయుఁ గూడ జరుగునట్లు ఒకపనిచే రెండు ప్రయోజనములు నెఱవేర్చుకొనుట యగును. ఇది "ఏకాక్రియాద్వ్యర్థకరీ" అనునట్టిది.

ఇషువేగన్యాయము:— ప్రయోగింపఁబడిన బాణము వేగము తగ్గినఁ గాని పడిపోనట్లు ప్రారబ్ధకర్మము అనుభవించినఁ గాని నశింపదు.

ఉభయతస్పాశరజ్జున్యాయము:— త్రాటియొక్క రెండుకొనలలో ఏకొనచేతనైనను బంధనము కలుగు నట్లు ఉభయదుష్టపక్షములలో ఏపక్షము ననుసరించినను బాధకలుగును.

(ఇది వెనుకగొయ్యి ముందునుయ్యివంటిది.)

ఉలూఖలమర్దళన్యాయము:— (ఱోలు మద్దెలతో మొఱపెట్టుకొన్నట్లు.) ఒకవైపునమాత్రమే దెబ్బలు తినుఱోలు రెండువైపులను దెబ్బలు తినుమద్దెలతో తనకష్టము చెప్పుకొను నట్లు సామాన్యబాధ నొందువాఁడు తనకంటె ఎక్కువబాధ చెందువానితో తనకష్టమును గుఱించి మొఱపెట్టుకొనును.

ఉష్ట్రకంటకభక్షణన్యాయము:— ౧. ఇతరబాధకము లగుముండ్లు ఒంటెకు ఇష్టాహారమగు నట్లు కొందఱకు దుఃఖహేతువు లగుపదార్థములు మఱికొందఱకు సుఖహేతువు లగును. సుఖదుఃఖములు పదార్థస్వభావములు కాక జాతికాలావస్థాదులను బట్టి యుండును. బ్రహ్మసూత్ర భాష్యము. ౨. ౨. ౧.

౨. ఒంటె ముండ్లుగలచెట్టుయొక్క ఆకులు తినునప్పుడు ముండ్లు గ్రుచ్చుకొనుటవలన బాధ కలుగుచున్నను ఆకులు తినుటవలనఁ గలుగు అల్పసుఖము అనుభవించునట్లు లోకులు విషయోపార్జనమునందు పెక్కుబాధలను సహించి యైనను కించిత్సుఖమును అనుభవింతురు. (వాచ.)

ఉష్ట్రలగుడన్యాయము:— ఒంటె మోసెడుకఱ్ఱతోనే ఒంటెను కొట్టినట్లు ఒకఁడు చెప్పినయుక్తులతోనే వానివాదమును ఖండింపవచ్చును.

ఊషరబీజన్యాయము:— చవిటి నేలను చల్లినవిత్తనములవలె అనర్హస్థలమున నుంచినమంచిపదార్థము వ్యర్థమగును.

ఊషరవృష్టిన్యాయము:— చవిటి నేలను కురిసిన వర్షమువలె అనర్హునికిఁ జేసిన మేలు వ్యర్థము.

ఏకదేశవికృతన్యాయము:— ఒకవస్తువు ఏకదేశమున -ఒకభాగమున- కొంతమార్పు చెందినను ఆవస్తువుగానే వ్యవహరింపఁబడును. (తోఁక తెగిన కుక్కకూడ కుక్కయనియే వ్యవహరింపఁబడును.)

ఏకనాళావలంబిఫలద్వయన్యాయము:— ఒక కాఁడను రెండుపండ్లు అంటిపట్టుకొని యుండునట్లు ఒకపదమునకు రెండర్థము లుండవచ్చును. (దీనినే ఏకవృంతగతఫలద్వయన్యాయము అని కొందఱు.)

కంఠచామీకరన్యాయము:— అజ్ఞుఁడు తన మెడలో బంగారునగ పెట్టుకొని మెడలోనున్నదని జ్ఞప్తి లేక దానికై వెదకుచుండగాఁ ఎదుటివాఁడు అదిగో! నీమెడలోనే యున్నదని చూపఁగా గ్రహించినట్లు అజ్ఞాని పరుఁడుపదేశించినఁ గాని స్వస్వరూపము గ్రహింప నేరఁడు.

కంబళనిర్ణేజనన్యాయము:-కంబళి ఉదుకుటవలన కంబళియు కాళ్లును గూడ శుభ్రపడు నట్లు ఒకపనివలన రెండులాభములు కలుగును.

కదంబకోరకన్యాయము:— కదంబవృక్షము -కడిమిచెట్టు- యొక్క మొగ్గలు అన్నియు ఏకకాలముననే వికసించునట్లు ఏకకాలముననే అంతట ఒకటి వ్యాపించును. దీనినే కదంబగోళకన్యాయమనియు, కదంబముకుళన్యాయ మనియు వాడుదురు. (వ్యతి: వీచీతరంగన్యాయము.)

కదళీఫలన్యాయము:—అరటిగెల పుట్టి అరటిచెట్టును చంపు నట్లు కొన్ని పుట్టి తమతల్లులనే నశింపజేయును. (చూ. అశ్వతరీగర్భన్యాయము.)

కపింజలన్యాయము:—బహుత్వము త్రిత్వమునందు బర్యవసించుటను దెలుపు న్యాయభేదము—క్రతువున కపింజలములను హింసింపవలయు ననువాక్యమున ఇన్ని యని సంఖ్యానియమము చెప్పనందున బహువచనమున ముందు త్రిత్వసంఖ్య స్ఫురించును గాన మూడుకపింజలము లని నిర్ణయింపబడినది—ఇట్లే ఇన్ని యని తెలుపక కేవల బహువచనముతో జెప్పినచోట మూడు అని గ్రహింపవలయును.

కఫోణిగుడన్యాయము:- ౧. నాలుకకు అందని మోచేతిమీది బెల్లమును నాకుటకు యత్నించినట్లు అలభ్యమగుపదార్థముకొఱకు యత్నించుట వ్యర్థము.

౨. మోచేతిమీద బెల్లము లేకున్నను ఉన్నదను భ్రాంతిచే దానిని నాకుటకు యత్నించునట్లు లేనిపదార్థమును ఆశచే సంపాదింపయత్నించుట నిష్ఫలము. (వాచ.)

కరకంకణన్యాయము :—కరకంకణ మనుచోట కంకణశబ్దము కరభూషణమును తెలుపుచున్నను కరశబ్దము భిన్నముగా బ్రయోగించుటవలన ఆకంకణము తత్కాలమున కరలగ్నమై యున్న దని సూచింపబడుచున్నది. ఇట్లే ఇతరస్థలముల గ్రాహ్యమని తెలియవలెను.

కరతలామలకన్యాయము:—అఱచేతిలోని యుసిరికకాయ స్పష్టముగా గనబడునట్లు ఒకవిషయమును ఇతరులు చెప్పనక్కఱలేకయే స్పష్టముగా కానవచ్చును.

కరదీపికాన్యాయము:—తన చేతిలోని దీపము తన కుపయోగింపక ఇతరుల కుపయోగించునట్లు తనవస్తువయ్యు తన కుపయోగింపక పరుల కుపయోగించును.

కరవిన్యస్తబిల్వన్యాయము:—(ఇది కరతలామలకన్యాయమువంటిది.)

కరికపిత్థన్యాయము:—ఏనుగు మ్రింగినవెలగపండు పైకి పండువలె కనబడినను లోపలి సార మంతయు నశించు నని ప్రసిద్ధి. అట్లే పైకి వస్తుస్వరూపము కనబడుచున్నను లోపల సారములేనిదానిని తెల్పును.

కాకతాళీయన్యాయము:- ౧. కాకి వ్రాలుటయు ఆకస్మికముగ తత్కాలముననే తాటిపండు పడుటయు కాకి ఆఫలమును తినుటయు ఎట్లు తటస్థించినవో అట్లే అవితర్కితముగా రెండింటిసమావేశమును దానివలన ఇష్టప్రాప్తియు కలుగును.

౨. కాకి వ్రాలుటయు ఆకస్మికముగా అప్పుడే తాటిపండు కాకితలపై బడుటయు దానివలన కాకి చచ్చుటయు తటస్థించినట్లు దైవికముగా రెండింటిసమావేశమును దానివలన అనిష్టప్రాప్తియును కలుగును. (ఇది అజాకృపాణీయన్యాయమువంటిది.)

కాకదంతగవేషణన్యాయము:—కాకికి దంతములు కలవా? లేవా? ఉన్నచో అవి తెల్లగా నుండునా? నల్లగా నుండునా? అవి యెన్ని యుండును? అని వానికై వెదకునట్లు అసంభవపదార్థముకొఱకు వ్యర్థముగా ప్రయాసపడుటను దెలుపును. కరటదంతగవేషణన్యాయము, కాకదంతపరీక్షాన్యాయము, వాయసదంతవిమర్శన్యాయము అనియు దీనికి వాడుక కలదు.

కాకదధిఘాతకన్యాయము:— కాకులు పెరుగు చెడఁగొట్టకుండఁగఁ జూచుచుండుమని చెప్పినపుడు కాకియే కాక ఇతరములగు జంతువులు కూడ పెరుగును చెఱుపకుండఁగ చూడుమనుట చెప్పువానియభిప్రాయమయినట్లు, ఒకదానిని వర్ణించినపుడు ఆసందర్భమున అట్టిగుణములు కలమఱియొక దానిని గూడ చెప్పుట చెప్పువానియుద్దేశమగును.

కాకాక్షిగోళకన్యాయము:—కాకికి ఒకవైపుననే దృష్టి యుండును. దాని నేత్రేంద్రియము ఏవైపునఁ జూడఁదలఁచిన ఆవైపున నున్న నేత్రగోళమున ప్రవేశించును. కాకి నేత్రేంద్రియము ఏవైపున కావలసిన ఆవైపున నున్న నేత్రగోళమున ప్రవేశించునట్లు ప్రయోజనము ననుసరించి ఉభయపక్షములలో కావలసినపక్షమున ప్రవర్తించును.

కాకోలూకనిశాన్యాయము:—కాకులకు రాత్రియగుకాలము గ్రుడ్లగూబలకు పగలగును. గ్రుడ్లగూబలకు రాత్రియగుకాలము కాకులకు పగలగును. అట్లే అజ్ఞానులకు అసత్యమగు బ్రహ్మము జ్ఞానులకు సత్యమును జ్ఞానులకు అసత్యమగు ప్రపంచము అజ్ఞానులకు సత్యమును అగును.

కారణగుణప్రక్రమన్యాయము:— ఎఱ్ఱనూలితో నేసినబట్ట ఎఱ్ఱగానుండునట్లు కార్యముయొక్క గుణములు ఉపాదానకారణగుణమును అనుసరించియుండును.

కాశకుశావలంబనన్యాయము:—ఏటిలో కొట్టుకొనిపోవువాఁడు రెల్లుపుల్లనో దర్భనో పట్టుకొనుట నిరర్థకమగునట్లు ప్రధానయుక్తులన్నియు వాదమున ఖండితములగుచుండఁగా దుర్బలయుక్తులు చెప్పుట నిరర్థకమగును. దీనిని కుశకాశావలంబనన్యాయము అనియు వాడుదురు.

కీటభృంగన్యాయము:—తుమ్మెదచే పట్టుకొనఁబడినపురుగు భయముచేత ఆతుమ్మెదనే నిరంతరము ధ్యానించుటవలన తానుకూడ తుమ్మెద అయినట్లు ఒకదానిని నిరంతరము ధ్యానము చేయువాఁడు తానుగూడ ధ్యానింపఁబడువస్తువుయొక్క స్వరూపమునొందును. దీనినే భ్రమరకీటన్యాయమందురు.

కుక్కుటధ్వనిన్యాయము:—కోడికూఁత మొదట హ్రస్వముగా నుండి క్రమముగా దీర్ఘమగునట్లు మొదట అల్పముగా నుండి క్రమముగా అధికమగుదానిని తెలుపును. (చూ. అపరాహ్ణచ్ఛాయాన్యాయము.)

కుక్షిస్థమక్షికాన్యాయము :— కడుపు లోనికిఁ బోయినఈఁగ తిన్నయన్నము నంతయును వెడలఁ గ్రక్కించునట్లు దోషమల్పమైనను పెక్కుసుగుణములను పోఁగొట్టును.

కులాలకీటన్యాయము :—కుమ్మరపురుగు కుట్టిలో తిరుగుచున్నను ఆమట్టి దానిశరీరమున నంటనట్లు సంసారాదికమునందు అనుబంధము లేకుండఁగ ప్రవర్తించువానికి తత్సంపర్కదోషములంటవు.

కూపకూర్మన్యాయము:— నూతిలోనున్న తాఁబేలు ఆనూయియే సమస్తప్రపంచమని యూ

హించునట్లు లోకానుభవశూన్యుఁడైనమూఢుఁడు తనకు తెలిసినది కొలఁదియే సమస్తమని యూహించుకొనును.

కూపఖానకన్యాయము:—నూయి త్రవ్వువాని దేహమున అంటుకొన్న అంపలిబురద ఆందలి జలముచేతనే పోవునట్లు ధర్మాచరణాదులందు ఏదేనిదోషము సంభవించునేని అది దాని వలనఁ గలుగుపుణ్యముచేతనే నశించును. (ఇట్లే: కూపఖననన్యాయము.)

కూపయంత్రఘటికాన్యాయము:—౧. పెక్కులు కుండలు గాని బొక్కెనలు గాని కట్టినయేతముతో నీరుతోడునపుడు కొన్ని నిండుటయు కొన్ని వట్టివగుటయు కొన్ని క్రిందికి వచ్చుటయు కొన్ని పైకెగయుటయు తటస్థించునట్లు లోకమున భిన్నజనులు భిన్నావస్థల పొందుచుందురు. సం. మృచ్ఛ. ౧౦. ౬౦.

౨. అగాధమగు నూతినుండి ఏతాము గిరక లోనగుసాధనములచేత సుకరముగా దానియందలిజలమును పైకి లాగునట్లు అగాధమగుశాస్త్రమునుండి ఉపదేశాదిరూపసాధనమున సారము నెత్తి గ్రహింపఁజేయుట పెద్దలగు విషయములను బోధించును.

కూపస్థమండూకన్యాయము:—నూతిలో నుండు కప్ప తాను నివసించునూయి తప్ప ఇతర ప్రపంచము నెఱుఁగనిదై సముద్రమండూకముతో నీసముద్రము ఈనూయి యంత యుండదని వాదించునట్లు పరసిద్ధాంతముల నెఱుఁగక వారిని దూషించువాఁడు పరిహాసపాత్రుఁడగును. (చూ. కూపమండూకన్యాయము.)

కూర్మాంగన్యాయము:— తాఁబేలు తనయవయవములను ఇష్టానుసారముగా ఒకప్పుడు లోపలికి ముడుచుకొని ఒకప్పుడు వెలికి చాచుకొనునట్లు జ్ఞాని ఇష్టానుసారముగా తనయింద్రియములను బాహ్యవిషయములందుఁ బ్రవర్తింపఁజేయుచు వానినుండి నివర్తింపఁజేయుచు నుండును.

కైముతికన్యాయము:- (చెప్పినదానికంటె అల్పమగువిషయమున—కిముత—ఏమి చెప్పవలసినది? అని చెప్పుట.) అధికాయాససాధ్యమగుపని చేయు సమర్థుఁడగువానికి అల్పాయాససాధ్యమగుపనియందు సామర్థ్యము కలదని చెప్పనక్కఱలేదు. (ఇట్లే: కైముత్యన్యాయము.)

కౌంతేయరాధేయన్యాయము:—కర్ణుఁడు కుంతికి కొడుకయ్యు తాను కుంతీపుత్రుఁడని తెలియక తనను పెంచినరాధకు కొడుకనియే తలఁచుచుండఁగా ఆప్తులు నీవు కుంతీపుత్రుఁడవని చెప్ప తాను కౌంతేయుఁడనని గ్రహించినట్లు తనయథార్థస్వరూపమెఱుఁగక తనను అన్యునిగా భావించుకొనువాఁడు ఆప్తులవాక్యములవలన స్వస్వరూపమెఱుఁగును.

క్షీరనింబన్యాయము:—వేపచెట్టునకు పాలుపోసి పెంచినను చేఁదు పోనట్లు ఎన్నివిధముల మార్పఁ దలఁచినను దుష్టునిస్వభావము మాఱదు.

క్షీరనీరన్యాయము:—కలసినపాలను నీటిని ఒకదానినుండి యొకదానిని విడఁదీయుట శక్యము కానియట్లు ఇది విడఁదీయరానికలయికను తెలుపును ఇట్లే: క్షీరోదకన్యాయము, నీరక్షీరన్యాయము (వ్యతి. తిలతండులన్యాయము.)

ఖలమైత్రీన్యాయము:—దుర్జనులమైత్రి మొదట హెచ్చుగా నుండి క్రమముగా క్షీణించును. అట్లే మొదట హెచ్చుగా నుండి క్రమముగా క్షీణించుదాని నిది తెలుపును. (చూ. పూర్వాపరాహ్ణచ్ఛాయాన్యాయము.)

ఖలేకపోతన్యాయము:-ఒకపావురము గింజలుఏఱికొనుటకు కళ్లమందు వ్రాలునపుడు దానితోఁగూడ నుండిన మిగిలినపావురములు కూడ వ్రాలునట్లు ఒకగుంపులో నొకఁడు ఒకకార్యమందు ప్రవర్తించునపుడు తోడివారందఱు దానియందే ప్రవర్తింతురు.

ఖల్వాటబిల్వీయన్యాయము:—నీడ నపేక్షించి బట్టతలవాఁడు మారేడుచెట్టు క్రిందికి పోఁగా మారేడుపండు పడి తల పగిలినట్లు అదృష్టహీనుఁడు కష్టములు తొలఁగించుకొని సుఖపడుటకు ఎక్కడికి పోయినను కష్టములే సంభవించును. (భర్తృహరినీతిశతకము ననుసరించి ఖల్వాటతాలీయ న్యాయమనియు ననవచ్చును.)

గగనకుసుమన్యాయము:-ఆకాశమున పూవుండుట అసంభవ మగునట్లు ఇది అసంభవమగు దానిని తెలుపును.

గజశర్ధన్యాయము:-ఏనుఁగు పెద్దదైనను అపానవాయుధ్వని అల్పమే అయినట్లు ఆడంబర మధికమయినను ఆచరణమల్పమని తెలుపును. (దీనినే గజపర్దన్యాయమని కూడ అందురు.)

గడ్డరికాప్రవాహన్యాయము:— గొఱ్ఱెలవరుసలో ఒకగొఱ్ఱె ప్రవాహములో దూఁకినపుడు మిగిలినవికూడ ఎంతమరలించినను మరలక ప్రవాహములో దూఁకును అని లోకప్రసిద్ధి. అట్లే తమసంఘములో అనిష్టమార్గమందు ప్రవర్తించునొకనిని జూచి మిగిలినవారును అప్పు డెంతవారించినను మానక అనిష్టమార్గమందే ప్రవర్తింతురు.

గతజలసేతుబంధన్యాయము:—నీరు పోయినతర్వాత గట్టువేసినట్లు కార్యము మించిపోయినతర్వాత చేయు నివారణప్రయత్నము వ్యర్థము.

గర్భవతిగోధామాంసవిభజనన్యాయము:— ఉడుము కన్నములో నుండఁగానే దానిమాంసమును పంచుకొనుట అశక్యమగునట్లు తెలియనివిషయమున ప్రవర్తించి ఫలితమందుట అసాధ్యము.

గర్దభచందనన్యాయము:—గాడిద తాను చందనకాష్ఠభారమును మోయుచున్నను చందనపరిమళము దానికి తెలియనట్లు అనుభవహీనునకు కలవిద్యాధనాదిసంపత్తియొక్క లాభము వానికి కలుగదు.

గుంజాగ్నిన్యాయము:—ఎఱ్ఱగురివెందగింజ పైన నిప్పువలె కనఁబడినను దానివలె దహింపనేరనట్లు ఆకృతిసామ్య మున్నంతమాత్రమున గుణసామ్య ముండదు.

గుడజిహ్వికాన్యాయము:—నాలుకకు బెల్లము రాచి పిల్లలచే చేఁదుమందు తినిపించునట్లు అప్రియము లగుహితోపదేశములను ప్రియవచనములతో చేయుటను తెలుపును.

గోముఖవ్యాఘ్రన్యాయము:-పైకి సాధువుగా నుండి అంతఃకరణమందు! క్రౌర్యము కలవాఁడు గోముఖము కలపులివంటివాఁడు. ఆవుముఖము కలపులినిజూచి ఆవనుకొని ఇతరజంతువులు దగ్గఱకు రాఁగా అది వానిని చంపి వేయునట్లు పైకిసాధువుగా నుండు క్రూరుఁడు దరిఁజేరువానిని మోసపుచ్చి బాధించును.

ఘటీయంత్రన్యాయము :—౧. ఘటీయంత్రము -గడియారము- విశ్రాంతిలేకుండ తిరుగుచుండునట్లు అజ్ఞానిసంసారాదులందు నిత్యమును పరిభ్రమించును.

౨. ఘటీయంత్రము -ఏతము-తో నీళ్లు తోఁడునపుడు వట్టిబొక్కెన నీళ్లతో నిండుటయు, నీటితో నిండినబొక్కెన వట్టిదగుటయు సంభవించునట్లు లోకమున రిక్తులు సంపన్నులగుటయు సంపన్నులు రిక్తు లగుటయు సంభవించును.

ఘట్టకుటీప్రభాతన్యాయము:— సుంకపు కొట్టు దగ్గఱ తెల్లవాఱుట — ఒక దొంగవర్తకుఁడు సుంక మియ్యవలసి వచ్చునని వెఱచి రాత్రి తప్పుదారిని బోవ తెల్లవాఱునప్పటికి వాఁడు సుంకపుకొట్టుకడకే వచ్చినట్లు ఒకచిక్కును తప్పించుకొనుటకై ఎన్ని పెడత్రోవలు త్రొక్కినను తుదకాచిక్కు తప్పకుండును.

ఘుణాక్షరన్యాయము:— నుసిపురుగునకు అక్షరాకారముగఁదొలువనుద్దేశము లేకున్నను అది తొలిచిన భాగము అక్షరరూపముగాఁ గనఁబడునట్లు చేసినయొకపనితలవనితలంపుగా మఱొకయనుద్దిష్టకార్యముగా పరిణమించును.

ఘృతకోశాతకీన్యాయము:— నేతిబీఱకాయలో నేయి లేనియట్లు సార్థకము గాని పేరు ఇది తెలుపును.

చందనన్యాయము:— శరీరైకదేశమున నుంచిన చందనతైలము దేహమంతటను గూడ శైత్యమును కలిగించునట్లు ఆత్మయు ఏకదేశమునం దుండి జ్ఞాన ప్రకాశముచే శరీర మంతయు వ్యాపించును.

చంద్రచంద్రికాన్యాయము:— చంద్రుని విడిచి చంద్రికయు చంద్రికను విడిచి చంద్రుఁడును ఉండనట్లు నిత్యసంబంధముకలవి ఎన్నఁడు విడి యుండవు. (అవినాభావ సంబంధము.)

చక్రభ్రమణన్యాయము:— కుమ్మరి కుండ చేయు నపుడు దండముతో చక్రము త్రిప్పి విడిచి నపిదప కొంతసేపు చక్రము తిరుగుచునే యున్నట్లు దేహి కొంతకర్మము నాచరించి జ్ఞానోదయోత్తరక్షణమున కర్మమును విడిచినను ప్రారబ్ధకర్మవేగమున కొంతకర్మఫలమును భవించుచునే యుండును.

చతుర్వేదవిన్న్యాయము:— చతుర్వేదవేత్తలకు మహాదానము చేసెద నని ఒకరాజు ప్రకటింపఁగా ఒక మూర్ఖుఁడు అది విని "వేదములు నాలుగు" అన్నమాట నాకు తెలియును. కనుక ఆదానము నాకిండని యడుగఁగా అతఁడు దానమును పొందలేక పోవుటయే కాక అందఱకు పరిహాసపాత్రుఁడయ్యెను. అట్లే "బ్రహ్మము సచ్చిదానందరూపము జీవాత్మపరమాత్మలకు భేదము లేదు" మున్నగు తత్త్వవాక్యములు చిలుకపలుకులవలెఁ బలుకుచు వానియర్థానుభవము లేనివాఁడు వాని లాభమును పొందక పోవుటయే కాక ఎల్లరకు పరిహాసపాత్రుఁ డగును.

చర్వితచర్వణన్యాయము:— నమలినదే నమలినట్లు చేసినదే మరల చేయుటను తెలుపును. (ఇట్లే: పిష్టపేషణన్యాయము.)

చిత్రాంగనాన్యాయము:— చిత్తరువులోని స్త్రీ చుంబనాలింగనాదులు చేయలేనట్లు జ్ఞాని చేయుకర్మములు కర్మములయ్యు వానినంటనేరవు. చిత్రామృతన్యాయమును చిత్రానలన్యాయమును ఇట్టివే.

ఛత్రిన్యాయము:- గొడుగులు వేసికొనినవారు పెక్కండ్రును గొడుగులు లేనివారు కొందఱును పోవుచుండఁగా ఛత్రులు(గొడుగులవారు) పోవుచున్నవారు అనునట్లు పెక్కండ్రు ఆచరించుదానిని వారితో నున్నయితరులుగూడ ఆచరించుచున్నా రని తలఁపఁబడును.

జతుకాష్ఠన్యాయము:— లక్కముక్క విఱుగునట్లు ఎక్కడకు కావలసిన నక్కడకు విఱిగిపోవుదానిని తెలుపును (శబ్దశ్లేషములందు పయుక్తము.)

జపాస్ఫటికన్యాయము:— దాసనపువ్వు తెల్లనిస్ఫటికముదగ్గఱ పెట్టిన స్ఫటిక మంతయు ఎఱ్ఱగాఁ గనఁబడునట్లు స్వచ్ఛవస్తువు దగ్గఱనున్న వానిగుణమును పొందును.

జలకతకరేణున్యాయము:—చిల్లగింజ అఱఁదీసి ఆగంధము నీటిలో కలిపినపుడు దానిలోనిబురదను విడఁదీసి దానితో తానును అడుగునకుఁ బోవునట్లు శాస్త్రజన్య జ్ఞానము అజ్ఞానమును నశింపఁజేసి తానును నశించును.

జలతుంబికాన్యాయము:—౧. మట్టి యంటుకొన్న ఆనుఁగుకాయ నీటిలో పడినపుడు మొదట మునిఁగి క్రమముగా దాని నంటుకొన్న మట్టి నీటిచే కరఁగిపోవుటవలన పైకి తేలునట్లు అవిద్యాసంపర్కముచేత సంసారసముద్రమున మునుఁగుచున్న జీవుఁడు అజ్ఞానము నశించుటచేత సంసారమునుండి విముక్తుఁడగును. ౨. ఆనుఁగుబుఱ్ఱను జలములో నెంత ప్రయత్నము చేసి లోని కణఁచెదరో అంత పైకెగయును. అట్లే మనస్సును ఒకేపర్యాయమున ఎంతగ నిరోధింపఁ బ్రయత్నించునో యంత చాంచల్యము కలది యగును.

జలతైలబిందున్యాయము:— నీటిమీఁద వేసిన నూనెచుక్క నీటిపైని అంతటను వ్యాపించునట్లు తాను కొంచెమయ్యును అంతటను వ్యాపించుదాని నిది తెలుపును.

జలమంథనన్యాయము:— పెరుఁగు తరచినట్లు నీరు తరచుటవలన ప్రయోజనము లేదు. ఇది ప్రయోజనము మాలినపనిని తెలుపును (కాకదంతగవేషణన్యాయమువంటిది.)

జలాగ్నిన్యాయము:—నీరును నిప్పును కలసినప్పుడు ఏది ఎక్కువగా నుండునో అది రెండవదానిని క్షీణింపఁజేయును. అట్లే బలాధికుఁ డగుశత్రువు బలహీనుని ఓడించును.

టిట్టిభన్యాయము:—టిట్టిభము తనరెండుకాళ్లను పైకి పెట్టి నాకాళ్లతో ఆకాశమును లోకములపైఁ బడకుండ నాఁపుచున్నా నని తలఁచును. అట్లే తనవలననే [illegible] పఁబడుచున్నవి. తాను లేకున్న నేమియు లే దని యనుకొనువానివిషయము దెలుపును.

డమరుకమణిన్యాయము:-డమరుకమునకునడుమ కట్టిన త్రాటిచివర నుండుపూస రెండువైపులను వాయించుటకు సాధనమగునట్లునడుమనున్న వస్తువు రెండువైపులకు నుపయోగించు నని తెలుపును.(ఇది దేహళీదీపన్యాయమువంటిది.)

తప్తతైలాంబున్యాయము :— క్రాఁగిననూనెపై నీరు చల్లిన బగ్గున మండునట్లు కోపాక్రాంతునితో శాంతింపు మని పలికిన కోపము మఱింత హెచ్చును.

తమోదీపన్యాయము:—దీపముండుచోట చీకటి ఉండనట్లు విరుద్ధధర్మములు కలరెండువస్తువు లొకచోట నుండవు.

తరంగప్రతిబింబన్యాయము:-తరంగములయందు ప్రతిబింబించు సూర్యుఁ డొక్కఁడైనను ప్రతిబింబములు అనేకముగా కనఁబడునట్లు ఆత్మ యొక్కఁడే అనేకోపాధులయందు ప్రతిబింబించి అనేకాత్మలుగా తోఁచుచున్నాఁడు.

తిలతండులన్యాయము:- కలసియున్నను నువ్వులును బియ్యమును విడఁదీయుటకు వీలగునట్లు ఇవి వేఱుపఱచుటకు వీలగుకలయికను తెలుపును. (వ్యతి. క్షీరనీరన్యాయము.)

తుషఖండనన్యాయము:—ఊఁకను ఎన్నిమార్లు దంపినను బియ్యము రానియట్లు ఎంత ప్రయాస పడినను నిష్ప్రయోజన మగు ప్రయత్నమును ఇది తెలుపును.

తుష్యతుదుర్జనన్యాయము:—దుర్జనుఁడు సంతోషించుఁగాక యని ప్రతివాదియొక్క వాదము యుక్తిసహము కాకున్నను దానిని వాది గ్రహించుటను తెలుపును.

తృణజలూకాన్యాయము:- పురుగు స్వశరీరపూర్వభాగముతో ముం దుండుతృణాదికమును

http://telugthesis.com

పట్టుకొనిన తర్వాత వెనుకటిభాగముతో పట్టుకొనినపట్టు విడుచునట్లు ముందుపట్టు దొరకినఁగాని వెనుకపట్టు విడువకుండుటను తెలుపును.

తృణరజ్జున్యాయము:— గడ్డిపోఁచలు కూడి త్రాడై యేనుఁగునైన బంధింపఁగలిగినట్లు దుర్బలులైనను ఏకీభావముకలవారు మహత్తర మగు కార్యము నిర్వహింపఁగలుగుదురు.

తేజస్తిమిరన్యాయము:— వెలుఁగుండుచోట చీకటి యుండనట్లు విరుద్ధధర్మము లొక చోట ఉండవు.

దండాపూపన్యాయము:— దండమును కొఱికిన యెలుక దానియందు గ్రుచ్చినయప్పమును గూడ కొఱుకుననుట చెప్ప నక్కఱలేనట్లు ఒకటి చెప్పఁగా దానిసాహచర్యము వలన సులభముగా సిద్ధించు మఱియొకవిషయము మరల చెప్పనక్కఱలేదు. దీనిని దండాపూపికాన్యాయమనియు అందురు.

[illegible]న్యాయము:— వేఁచినగిఁజలు మరల [illegible]లెత్తనట్లు జ్ఞానియొక్క కర్మములు జన్మాంతరమునకు హేతువులు కావు.

దగ్ధరజ్జున్యాయము:— కాలిపోయినత్రాడు పైకి త్రాడువలె అగపడినను స్పృశించిన భస్మమగును. అట్లే జగత్తు పైకి సత్యముగా కనఁబడినను యాథార్థ్యము విచారింప అసత్యమగును. (దగ్ధపటన్యాయము, దగ్ధపత్త్రి న్యాయమును ఇట్టివే.)

దగ్ధేంధనవహ్నిన్యాయము:— నిప్పు కట్టెలను కాల్చి తుదకు తానుగూడ నశించునట్లు తత్త్వజ్ఞానము అజ్ఞానమును నశింపఁజేసి చివర తానుగూడ నశించును.

దర్వీపాకరసన్యాయము:— గరిటె కూరమున్నగు వానిని కలియఁబెట్టుచున్నను అది వానిరుచి నెఱుఁగనట్లు అజ్ఞాని యెన్ని శాస్త్రములు చదివినను వానియనుభవము నెఱుఁగలేఁడు.

దూరస్థపర్వతన్యాయము:— దూరపు కొండలు నునుపు— కొండలు దూరమునుండి చూచిన నునుపుగా కనఁబడి దగ్గఱకుఁ బోయి చూడఁగా వ్యత్యస్తముగా నుండునట్లు కొందఱు దూరముగా నున్నపుడు మంచివారుగాఁ గనఁబడి దగ్గఱకు వచ్చినపుడు చెడ్డవారుగా నుందురు. (దీనినే దూరగిరిన్యాయమందురు.)

దేవదత్తహంతృహతన్యాయము:— దేవదత్తుని చంపినవాఁడు చంపఁబడినను దేవదత్తుఁడు మరల బ్రదుకనట్లు అజ్ఞానమును నశింపఁజేసిన జ్ఞానము పోయినను మరల అజ్ఞానముపుట్టదు.

దేహలీదీపన్యాయము:— గడపమీఁద నుంచినదీపము రెండువైపులకుఁ -లోనివారికిఁ బైవారికి-గూడ వెలుతురు నిచ్చునట్లు ఏకకార్యము ప్రయోజనద్వయమును నెఱవేర్చును.

ద్రావిడప్రాణాయామన్యాయము:— ద్రావిడదేశస్థులు ప్రాణాయామము చేయునపుడు సూటిగా ముక్కు పట్టుకొనక చేయి తలవెనుకనుండి త్రిప్పి దానితో ముక్కు పట్టుకొందురని ప్రసిద్ధి. అట్లే ఋజుమార్గమున కార్యము సిద్ధించుచుండఁగా దానిని వక్రమార్గమున నెఱవేర్పఁ జూచుటను ఇది తెలుపును.

ధాన్యపలాలన్యాయము:— ధాన్యములోనిపొల్లు పరిహరించి ధాన్యము స్వీకరించినట్లు సారవంతమగుపదార్థముతో నున్న నిస్సారపదార్థమును పరిత్యజించి సారవంతమగుదానినే గ్రహింపఁదగును. (మత్స్యకంటకన్యాయము నిట్టిదే.)

నష్టాశ్వదగ్ధరథన్యాయము.—రథికులిద్దఱు తమ రెండురథములతో గ్రామాంతరమునకుఁ బోవుచు నడుమ నొకగ్రామములో నాఁగిరి. ఆ రాత్రి ఆగ్రామము కాలిపోవునపుడు రథికులిద్దఱిలో నొకఁడు ముందు తనరథమును కాలకుండఁగ జాగ్రత్తపెట్టునంతలో వానిగుఱ్ఱములు కాలిపోయినవి. రెండవరథికుఁడు ముందు గుఱ్ఱములు కాలిపోకుండ జాగ్రత్తపెట్టునంతలో వానిరథము కాలిపోయినది. వారిద్దఱును గలసి మిగిలినగుఱ్ఱములను మిగిలినరథమునకుఁ గట్టి పైగ్రామమునకుఁ బ్రయాణముఁ జేసిరి అని గాథ కలదు. అట్లే పరస్పరసాహాయ్యమున ఒండొరులలోపములు పూర్తిచేసికొని కార్యము నెఱవేర్చుకొనవచ్చును.

నారికేళఫలాంబున్యాయము:—కొబ్బరకాయలోనికి నీ రెట్లు వచ్చునో తెలియనట్లు సచ్చిదానందస్వరూపమగు బ్రహ్మమునుండి అనృతజడదుఃఖాత్మకమగుజగత్తు ఎట్లు వచ్చునో తెలియరాదు.

ఇట్లే: నారికేళనీరన్యాయము.

పంకప్రక్షాళనన్యాయము:—"అడుసుత్రొక్కనేల? కాలుఁ గడుగ నేల?" —అడుసు త్రొక్కి కాలు కడుగుకొనుటకంటె అడుసు త్రొక్కకుండుటయే మంచిదగునట్లు అనర్థము తెచ్చికొని తర్వాత దానిని తొలఁగించుకొనుటకంటె అనర్థము తెచ్చికొనకుండుటయే మంచిది.

పద్మినీపత్రజలబిందున్యాయము:- తామరాకును నీటిబిందువు లంటుకొననట్లు జ్ఞానిని సంసారాదులు అంటుకొనవు.

పయోముఖవిషకుంభన్యాయము:—లోపల విషము పైన మూతియొద్ద పాలును గలకుండవలె తియ్యనిపైపైమాటలును హృదయమున దుష్టత్వమును గలవానిని తెలుపును.

పరిశేషన్యాయము:—ఉన్నవారిలో కొందఱి గుణములు తెలిపి యూరకున్న మిగిలినవారి గుణములు పైవానికి వ్యతిరేకముగా నుండును.

పాషాణేష్టకన్యాయము:—దూదికంటె ఇటుక కఠినమైనదైనను పాషాణముకన్న మృదువైనట్లు తనకంటె నెక్కువవానిం గాంచి బాధపడక తక్కువవానిని జూచి వానికన్న తానే మేలుఁగని తృప్తిపడుచుండవలెనను విషయమును దెలుపును.

పిష్టపేషణన్యాయము:- ఇది చర్వితచర్వణన్యాయమువంటిది. (నూఱినదే నూఱినట్లు.)

పూర్వాహ్ణచ్ఛాయాన్యాయము:—ప్రొద్దుటినీడ మొదట పొడుగుగా నుండి క్రమముగా తగ్గిపోవునట్లు మొదట హెచ్చుగా నుండి క్రమముగా క్షీణించుదాని నిది తెలుపును. (వ్యతి. అపరాహ్ణచ్ఛాయాన్యాయము.)

ప్రదీపన్యాయము:—౧. దీపమొకచోటనే వెలుఁగుచు గృహమంతను ప్రకాశింపఁజేయునట్లు ఒకస్థలమున నుండి అంతటను స్వకార్యము నెఱవేర్చుదాని నిది తెలుపును.

౨. చమురును వత్తియు విడివిడిగా నిప్పును కొంత చల్లార్చునవి యైనను మూఁడును గలసి దీపముగా వెలుఁగునట్లు పరస్పరవిరుద్ధవస్తువులు గూడి ఒకకార్యము కలిగించును.

ప్రధానమల్లనిబర్హణన్యాయము:—ప్రధానమల్లుఁడు జయింపఁబడినచో మిగిలినమల్లురు గూడ పరాజితులుగా గ్రహింపఁబడునట్లు ప్రధానవాదము ఖండింపఁబడినచో మిగిలినయప్రధానవాదములుగూడ ఖండింపఁబడినట్లు గ్రహింపఁబడును.

ప్రపానకరసన్యాయము:—పంచదార మిరియములు మొదలగువానిసమ్మేళనమువలన విల

క్షణ మగురుచి కలపానకము ఏర్పడునట్లు భిన్నపదార్థములసమ్మేళనమువలన చిత్రరూపపదార్థము పుట్టును.

ఫలవత్సహకారన్యాయము.— పండ్లతో నిండిన తియ్యమామిడిచెట్టు నీడకై వచ్చినవారికి పండ్లను పరిమళమును గూడ ఇచ్చునట్లు ఏదో యొకఫలమును గోరి వెళ్లినవారికి ఫలాంతరములుగూడ లభించును.

బకబంధనన్యాయము:— కొంగను పట్టుకొనఁబూనినవాఁడు కొంగదగ్గఱకుఁ బోయి అప్పుడే పట్టుకొనకుండ దానినెత్తిమీఁద వెన్నముద్ద పెట్టి ఎండచే కరఁగినవెన్న కన్నులలోఁ బడి కన్నులు కనఁబడకుండునపుడు దానిని పట్టుకొనఁబూనినట్లు అనాయాసముగా సాక్షాత్సిద్ధమగుకార్యము నుపేక్షించి అధికప్రయాసముతో ఆపనినే కొంతవిలంబముమీఁద నెఱవేర్పఁబూనుటను తెల్పును.

బధిరకర్ణజప (జాప) న్యాయము.— (చెవిటివాని చెవిలో సంకూఁదునట్లు.) చెవిటివానిచెవిలో రహస్యము చెప్పుటవలె నిష్ప్రయోజనమగుపని చేయుటను తెలుపును. (చూ. అరణ్యరుదితన్యాయము.)

బహుచ్ఛిద్రప్రదీపన్యాయము:— బహురంధ్రములుగలకుండలో నుంచినదీపము రంధ్రములలోనుండి పైకి వ్యాపించునట్లు జీవునకుపాధియైనబుద్ధి శరీరముయొక్క నవరంధ్రద్వారమున బాహ్యవిషయములయందు వ్యాపించును.

బీజాంకురన్యాయము:— (చెట్టు ముందా? విత్తు ముందా?) గింజనుండి మొక్కయు మొక్కనుండి గింజయు పుట్టునటు ఒకదాని కొకటి పరస్పరజన్మకారణములై అన్యోన్యాశ్రయము కలపదార్థములను తెలుపును. (అండకుక్కుటీన్యాయము ఇట్టిదే.)

బ్రాహ్మణగ్రామన్యాయము.— ఒకగ్రామమున బ్రాహ్మణేతరులుకూడ నున్నను బ్రాహ్మణులు పెక్కండ్రు ఉండుటచేత ఆగ్రామమును బ్రాహ్మణగ్రామ మనునట్లు అంశాధిక్యమునుబట్టి పేరు వచ్చును. (పల్లగ్రామన్యాయమును ఆమ్రవణన్యాయమును ఇట్టివే.)

భిక్షుపాదప్రసారణన్యాయము.— భిక్షుకుఁడొకఁడు ఒకధనవంతునియింట మృష్టాన్నభోజనసుఖనివాసములు పొందఁ గోరి మొదట వానియింట అడుగుపెట్టనిచ్చినఁ జాలునని ప్రవేశించి తుదకు సమస్తభోగములు సంపాదించినట్లు, ఘనకార్యము నెఱవేర్పఁగొనఁ దలఁచినవాఁడు మొదట అల్పఫలాపేక్షవలె నటించి ప్రవేశము సంపాదించి తుదకు తనఘనకార్యము నెఱవేర్చుకొనును. వేదమాత బ్రహ్మ పదార్థమును బోధింపఁదలఁచి శ్రోతృజనానుకూలముగ అన్నమయాదికోశములే బ్రహ్మమని మొదట బోధించి తుదకు బ్రహ్మముయొక్క యాథార్థ్యమును బోధించునని చెప్పుట యందు ఈ న్యాయము ప్రవర్తించును.

భూమిరథికన్యాయము.— (భూమిరథికుఁడు=నేలపై రథాకారములు గీయువాఁడు.) యుద్ధకౌశల్యము సంపాదింపఁదలఁచినవాఁడు నేలపై రథాకారములు గీచి యుద్ధవిషయములను నేర్చుకొనునట్లు, ఒకదానియందు నేర్పు సంపాదింపఁదలఁచువాఁడు కృత్రిమసాధనములతో దాని నభ్యసించును. (చూ. కుష్కృష్టిన్యాయము.)

భూలింగన్యాయము.— భూలింగ మనుపక్షి "మా సాహసం కురు=సాహసము చేయవలదు" అని ఎప్పుడును కూయుచుండి తాను సింహదంష్ట్రల నడుమ నున్నమాంసమును

లాగి తిను నని ప్రసిద్ధి. అట్లే తాను పరోపదేశపాండిత్యము చూపుచు దానికి వ్యతిరేకముగా సంచరించు దాంభికుని చర్యను తెలుపును. (దీనికి మాసాహసశకునిన్యాయ మనియు వాడుక కలదు.)

భ్రమరకీటన్యాయము=కీటభృంగన్యాయము.

భ్రమరన్యాయము:—భ్రమరము కంటకాదులను విడిచి పుష్పమందలి మకరందమునే గ్రహించు నట్లు గుణదోషములలో దోషమును విడిచి సుజనుఁడు గుణమును గ్రహించును. (చూ. శూర్పన్యాయము.)

మండూకతోలనన్యాయము:— (కప్పలతక్కెడ) తక్కెడచిప్పలో కప్పలను బెట్టి తూఁచునపుడు ఒకకప్పను వేయునప్పటికి అందున్న కప్పలు దూఁకి పోవునట్లు స్థిరచిత్తులు కాని వారితోఁ జేయుపని నెఱవేఱదు. (దీనినే మండూకతులాన్యాయమనియు వాడుదురు.)

మండూకప్లుతిన్యాయము:—(కప్పదాఁట్లు,) కప్ప దాఁటునట్లు ఒకవిషయమును చెప్పుచు దానిలో కొంతభాగము విడిచిపుచ్చి పైభాగమును చెప్పుట నిది తెలుపును.

మండూకమక్షికాన్యాయము:—సర్పముచే మ్రింగఁబడుచున్నకప్ప యీఁగలను తినుటకు యత్నించు నట్లు తాను మృత్యుముఖమునఁ బడుచున్నను మనుష్యుఁడు భోగములను అపేక్షించుచునే యుండును.

మక్షికాన్యాయము:—౧. ఈఁగ శరీరమందు మంచిభాగమును విడిచి పుండుమీఁద వ్రాలునట్లు దుష్టుఁడు సుగుణములను విడిచి దుర్గుణములనే గ్రహించును.

౨. మధుమక్షికలు -తేనెయీఁగలు- మధుకరరాజును అనుసరించి పోవునట్లు చిత్తము ననుసరించి యింద్రియములు ప్రవర్తించును.

మణిసూత్రన్యాయము:— పూసలలోనిదారము వలె అన్నిటిలోను కలసియుండుటను ఇది తెలుపును.

మత్స్యకంటకన్యాయము:-చేఁపలను తినువాఁడు ముండ్లతో నున్నచేఁపను దీసికొని వెల్లముండ్లు తీసి పాఱవైచి మిగిలినచేఁపను గ్రహించునట్లు కార్యవాది అభీష్టపదార్థముతో పాటు గ్రహించిన నిరుపయోగపదార్థమును పాఱవైచి తుదకు అభీష్ట పదార్థమును గ్రహించును.

మధుమక్షికాన్యాయము:— తేనెయీఁగలు ప్రోగుచేసినతేనె పరులపాలగునట్లు ఒకఁడు గడించినది మఱియొకఁ డనుభవించును.

మరుమరీచికాన్యాయము:— ఎండమావులను జూచి నీళ్లనుకొనునట్లు అజ్ఞాని అసత్యపదార్థము భ్రాంతిచేత సత్యపదార్థముగా గ్రహించును.

మర్కటకిశోరన్యాయము :—తీసికొని పోవునపుడు కోఁతిపిల్లలు తమతల్లిని అంటిపట్టుకొను నట్లు ఆశ్రితులు ఆశ్రయమును అంటిపట్టుకొని యుందురు. (వ్యతి. మార్జారకిశోరన్యాయము.)

మల్లగ్రామన్యాయము:—మల్లురు వెక్కుండ్రు ఉండుటచేత మల్లగ్రామ మని వ్యవహారము కలుగును. (చూ. బ్రాహ్మణగ్రామన్యాయము.)

మాత్స్యన్యాయము:— పెద్దచేఁపలు చిన్నచేఁపలను తినునట్లు అరాజకదేశమున బలవంతులు దుర్బలులను పీడింతురు.

మార్జారకిశోరన్యాయము:— పిల్లి తనపిల్లలను ఎటకేని తీసికొని పోవునపుడు పిల్లలను భద్రముగా కఱచి పట్టుకొను నట్లు భగవంతుఁడే భక్తులభారమును పూర్ణముగా వహించును. (వ్యతి. మర్కటకిశోరన్యాయము.)

మాషరాశిప్రవిష్టమషీన్యాయము:—మినుముల రాశిలోఁ బడ్డమసివలె సమానవర్ణముగల పెద్ద

రాశిలోఁ గలసినచిన్నవస్తువు కనఁబడదు.

ముంజేషీకోద్ధరణన్యాయము :— ముంజగడ్డిలోనుండి దాని మొవ్వను లాగినట్లు స్థూలసూక్ష్మకారణశరీరములనుండి తదంతస్స్థబ్రహ్మపదార్థమును విడఁదీసి గ్రహింపవలయును.

మూషాసిక్తతామ్రన్యాయము:— మూసలోఁ గరఁగినరాఁగి మూసతో సమానమగు ఆకారమును పొందునట్లు చిత్తము విషయములయందు వ్యాపించి తత్సమానాకారమును పొందును.

మూషికసర్పపేటికాన్యాయము:— (ఎలుక-పాములపెట్టె.) పాములపెట్టెలో ఒకపాము నలఁగి ఆఁకలిబాధచే ప్రాణావశిష్టమై యుండఁగా ఒక ఎలుక ఆపెట్టెను చూచి యందు భక్ష్యపదార్థము లుండు ననుకొని దానికి బిలము చేసి ఆపెట్టెలోఁ బ్రవేశింపఁగా పాము దానిని భక్షించి ఎలుక చేసినరంధ్రమునుండి స్వేచ్ఛగా పైకిఁ బోయెను. అట్లే సుఖపడ యత్నించువాఁడు దుఃఖము నొందును. దుఃఖములోనున్నవాఁడు అప్రయత్నముగ సుఖము నొందును. ప్రాణులహానివృద్ధులకు దైవమే కారణమగును. (దీనినే మూషికాహిమంజూషాన్యాయమనియు నందురు.)

యథాసంఖ్యన్యాయము:- ఇది క్రమాన్వయమును దెలుపును. ఉదా: నీవు శత్రువును మిత్రుని ఆపదను జయింపుము రంజింపుము భంజింపుము అనుచోట శత్రువును జయింపుము. మిత్రుని రంజింపుము, ఆపదను భంజింపుము అని అర్థము.

యావత్తైలంతావద్వ్యాఖ్యానమను న్యాయము:- ఒక వ్యాఖ్యాత వ్యాఖ్యానము వ్రాయుచు దీపములో చమురున్నంతవఱకు వ్యాఖ్యానము వ్రాసెదనని చెప్పినాఁడఁట. అట్లే సాధనసామగ్రి యుండునంతవఱకు కార్యము జరుపవలయును.

రజ్జుసర్పన్యాయము:— త్రాడు చూచి భ్రాంతిచే పామనుకొనునట్లు అజ్ఞుఁడు ఒకవస్తువును జూచి తత్సమానమగు మఱియొకవస్తువుగా భావించును.

రాజపుత్రవ్యాధన్యాయము:— రాజపుత్రుఁ డొకఁడు శైశవముననే తలిదండ్రులకు దూరమై యొకవ్యాధునింటఁ బెరుఁగుచు తన్ను వ్యాధపుత్రునిగా భావించి వ్యాధకులమునకుఁ దగినభావములతోను కర్మములతోను ప్రవర్తించుచుండఁగా పరమకారుణికుఁడగు నొకయాప్తుఁడు నీవు వ్యాధపుత్రుఁడవు కావు. రాజపుత్రుఁడవని ప్రబోధింప నతఁడు తన్ను రాజపుత్రునిగా భావించికొని క్రమముగా రాజపుత్రధర్మములను తదనుకూలభావములను పొంది తుదకు రాజ్యపదవి నొందెనఁట. అట్లే జీవుఁడు ఆత్మ స్వస్వరూపము మఱచి జీవభావముతో నుండఁగా సద్గురూపదేశము వలన జీవభావము విడిచి యథార్థమగు బ్రహ్మభావము నొందును.

రాసభరటితన్యాయము :— గాడిదకంఠధ్వని మొదట హెచ్చుగా నుండి క్రమముగా తుదకు తగ్గునట్లు మొదట హెచ్చుగా నుండి క్రమముగా క్షీణించుదాని నిది తెల్పును. (చూ. పూర్వాహ్ణచ్ఛాయా న్యాయము, ఖలమైత్రీన్యాయము.)

లూతాతంతున్యాయము.— ౧. సాలెపురుగు తన దేహమునుండి దారము నిర్మించి మరల తన దేహమునందే లయింపఁజేయునట్లు పరమేశ్వరుఁడు తననుండియే సర్వజగత్తును సృజించి మరల తనయందే లయముచేసికొనును.

౨. సాలెపురుగు తంతువుల నిర్మించుటకు నిమిత్తకారణమును ఆతంతువులు దాని దేహము నుండియే వచ్చుటచేత ఉపాదానకారణ[illegible]నట్లు పరమేశ్వరుఁడు జగత్సృష్టి

సృజించుటచేత నిమిత్తకారణమును జగత్తు తనశక్తి యగుమాయనుండి కలుగుటచేత ఉపాదానకారణమును అగుచున్నాఁడు.

లోహచుంబకన్యాయము:— సూదంటుఱాయి తాను చలింపకున్నను సన్నిధియందున్న లోహమునకు చలనము కలిగించునట్లు నిష్క్రియమగు బ్రహ్మము స్వసాన్నిధ్యమాత్రమున మాయచే సృష్ట్యాదికర్మములు చేయించును.

వంధ్యాపుత్రన్యాయము:— గొడ్రాలికి కొడుకు పుట్టుట ఎట్లసంభవమో అట్లే ఇదియు అసంభవమగు విషయమును తెలుపును.

(చూ. గగనకుసుమన్యాయము, శశవిషాణన్యాయము.)

వటబీజన్యాయము:— చిన్నమఱ్ఱిగింజలో పెద్దచెట్టగుమహాశక్తి ఇమిడియున్నట్లు ఒక్కొక చిన్నవస్తువులో మహాకార్యశక్తి లీనమైయుండును.

వనచంద్రికాన్యాయము:-అడవిని కాయు వెన్నెలవలె నిరుపయోగమగుదాని నిది తెల్పును.

వనవ్యాఘ్రన్యాయము:-వేటకాండ్రు చంపకుండ పులిని వనము రక్షించునట్లును చెట్లుకొట్టిపాడుచేయకుండ పులి వనమునురక్షించు నట్లును అన్యోన్యరక్షకము లగువానినిది తెలుపును.

(ఇట్లే: వనసింహన్యాయము, హ్రదనక్రన్యాయము.)

వలీముఖనారికేళన్యాయము:—(కోఁతికి కొబ్బరకాయ దొరకినట్లు.) కోఁతి కొబ్బరచెట్టునుండి కొబ్బరకాయ పడవేయుటయే కాని దానిని తినలేనట్లు అల్పుఁడు సంపాదించుకొన్నదానిని అనుభవింపలేఁడు.

వహ్నిధూమన్యాయము:- ధూమమువలన దానికి కారణమగువహ్ని యున్నదని యూహించునట్లు కార్యమునుచే కారణము

విషక్రిమిన్యాయము:— విషములోఁ బుట్టినపురుగునకు విషము బాధకము కానట్లు కష్టములలోఁ బుట్టి పెరిఁగినవారికి కష్టములు కష్టములుగాఁ గనఁబడవు.

విషవృక్షన్యాయము:— తాను పెట్టి పెంచినది విషవృక్ష మైనను ఛేదింపఁ గూడనియట్లు తాను పోషించినవాఁడు దుష్టుఁడైనను వానికి హాని చేయఁగూడదు.

విహంగమగతిన్యాయము:— పక్షి ఱెక్కలతో ఒక్కమాఱుగా ఉన్నతప్రదేశమునకు ఎగురునట్లు క్రమక్రమముగాఁగాక ఒక్కమాఱే ఉన్నతస్థితిని బొందుట నిది తెల్పును.

(వ్యతి. సోపానారోహణన్యాయము.)

వీచీతరంగన్యాయము :— సముద్రమధ్యమున మొదట నొకతరంగము పుట్టును. దానినుండి మఱియొకతరంగము పుట్టును. దానినుండి మఱియొకతరంగము పుట్టును. అట్లు ఒకమాఱు కలుగక ఒకదానినుండి మఱియొకటి క్రమముగాఁ గలుగుట నిది తెల్పును.

(వ్యతి. కదంబకోరకన్యాయము.)

వృద్ధకుమారీవరన్యాయము:— అవివాహిత యగు నొకవృద్ధస్త్రీ వరమిచ్చుటకై ప్రసన్నుఁడైనఇంద్రునిఁ జూచి నాకుమారులు కాంచనపాత్రలో పాలును అన్నమును తినుచుండ చూచునట్లు వర మిమ్మని కోరనట. ఆవరములో తనకువివాహము భర్తృసమాగమము సంతతికలుగుటయు వారైశ్వర్యవంతులై సుఖ మనుభవించుటయు ఇమిడి యున్నవి. అట్లే ప్రాజ్ఞునిఒక్కకోరికలో పెక్కుఫలము లిమిడియుండును. దీనినే వృద్ధకుమారీవాక్యన్యాయము అనియు అందురు.

(ఇట్లే. వృద్ధబ్రాహ్మణవరన్యాయము.)

వృద్ధబ్రాహ్మణవరన్యాయము:— అంధుఁ డగు నొకవృద్ధబ్రాహ్మణుఁడు తనపౌత్రుఁడు రాజ

సింహాసనమునధిష్ఠించియుండ తాను చూచునట్లు వర మడిగెను. వానివరములో తన పౌత్రునికి రాజసింహాసన ప్రాప్తియు తనకు కన్నులు వచ్చుటయు పౌత్రునికి రాజ్యము వచ్చువఱకుఁ దాను జీవించి యుండుటయు ఇమిడి యున్నవి. అట్లే ప్రాజ్ఞునిఒకవరములో పెక్కువరములు ఇమిడియుండును. (ఇది వృద్ధకుమారీవరన్యాయమువంటిది.)

వృశ్చికీగర్భన్యాయము:— ఇది అశ్వతరీగర్భన్యాయమువంటిది.

శతపత్రపత్రశతభేదన్యాయము:— నూఱుతామరఱేకులు గ్రుచ్చుటకు కొంతకాలవ్యవధానమున్ననునూఱు ఱేకులనుఒకమాఱే గ్రుచ్చెనని చెప్పుట భ్రాంతి యగు నట్లు అల్పవ్యవధానముతో జరుగుపనులుఏకకాలముననే జరిగిన వని చెప్పుట భ్రాంతియగును. (ఇట్లే:- ఉత్పలపత్రశతవ్యతిభేదన్యాయము, ఉత్పలదళశతవ్యతిభేదన్యాయము, శతపత్రశాతనన్యాయము, పలాశశతవ్యతిభేదన్యాయము.)

శవోద్వర్తనన్యాయము:— శవమునకు పరిమళద్రవ్యములతో నలుఁగుపెట్టుట ఎంతజ్ఞానహీనతయో అట్లే నిరర్థకమగుకార్యము నాచరించుటయు నంతటిదే. (చూ. అరణ్యరుదితన్యాయము.)

శశవిషాణన్యాయము:— ఇది వంధ్యాపుత్రన్యాయమువంటిది.

శాఖాచంక్రమణన్యాయము:— ఒకకొమ్మనుండి మఱియొకకొమ్మమీఁదికి దూఁకునట్లు అవివేకి కావలసినవిషయమును వదలి ఇతరవిషయములనుగూర్చి సంభాషించును.

శాఖాచంద్రన్యాయము:— చంద్రుఁడు శాఖమీఁద లేకపోయినను చూచువానికి సులభదృశ్యమగుటచే మొదట శాఖను జూపి పిదప దానిపై నుండుచంద్రు [illegible] చంద్రునిఁ జూపునట్లు గురువు పరబ్రహ్మమును బోధింపఁదలఁచి తద్భిన్నము లయినను శిష్యునికి సులభగ్రాహ్యము లగుఅన్నమయాదికోశములను తొలుత బోధించి పిదప తన్మూలమున బ్రహ్మమును బోధించును.

శుక్త్యంబుబిందున్యాయము:— ముత్తెపుఁజిప్పలోఁబడిననీటిబిందువు ముత్తెమైనట్లు మంచియాశ్రయము నొందినవాఁడు మిగుల శోభిల్లును.

శుష్కేష్టిన్యాయము:— (నిజ మగుహోమాదులు లేనికృత్రిమయాగమువంటిది) యాగప్రయోగమునందు నైపుణ్యము సంపాదింపఁదలఁచినశిష్యుఁడు నిజ మగుహోమాదులు లేకుండఁగ కృత్రిమసాధనములతో యాగప్రయోగము చేయునట్లు ఒకవిషయమున నేర్పు సంపాదింపఁ దలఁచినవాఁడు కృత్రిమసాధనములతో దానిని అభ్యాసము చేయును. (చూ. భూమిరథికన్యాయము.)

శూర్పన్యాయము:— చెరుగుట కుపయోగించుచేఁట రాలుమన్నగుపనికిమాలినపదార్థములను క్రిందికిఁ బడవైచి మంచిధాన్యాదులను తనయందు నిలుపుకొనునట్లు ప్రాజ్ఞుఁడు దోషములను విసర్జించి గుణములను గ్రహించును. (వ్యతి. చాలనీన్యాయము.)

శృంగగ్రాహికాన్యాయము:— ౧. ఇది ఈ యావని కొమ్ము పట్టి చూపునట్లు ఒకవస్తువును ఇది యని నిర్దేశించును. ౨. కొమ్ముపట్టుకొనిన యావు వశమగునట్లు ప్రధానాంశము గ్రహించినచో విషయమంతయులొంగిపోవును.

శ్వపుచ్ఛన్యాయము:— కుక్కతోఁక తిన్నఁగా జేయఁబూనుట యెంతనిరుపయోగమో వ్యర్థవిషయమున ప్రయత్నము చేయుట యంత నిరుపయోగము. (చూ. అరణ్యరుదితన్యాయము.)

శ్వశ్రూనిర్గచ్ఛోక్తిన్యాయము:— భిక్ష లేదు పొమ్మని యింటివారికోడలు చెప్పఁగా పోవుచున్న భిక్షుకుని యామె యత్తగారు రమ్మని పిలిచి భిక్ష పెట్టుటకైనను లేదు పొమ్మనుటకైనను అధికారము నాదికాని దాని కేమి యధికారమున్న దని చెప్పి 'భిక్ష లేదు' అని పొమ్మనె నఁట. అట్లే అజ్ఞుఁడు అహంకారముచేత ప్రతిపక్షివాదము ఖండింప బోయి తుదకుఁ దానుగూడ ప్రతిపక్షివాదమునే అనుసరించును. (దీనినే 'శ్వశ్రూభిక్షాన్యాయము' అనియు నందురు.)

సముద్రవృష్టిన్యాయము :— సముద్రములో కురిసినవర్షము నిరుపయోగమైనట్లు అనావశ్యకమగు చోటుల కలిగిన మంచియు వ్యర్థము. (చూ. ఊషవృష్టిన్యాయము.)

సాధుమైత్త్రీన్యాయము.— ఇది అపరాహ్ణచ్ఛాయాన్యాయము వంటిది.)

సింహావలోకనన్యాయము:— సింహము కొంత దూరము పోయి మరల వెనుకకుఁ దిరిగిచూచి మేలుపొందునట్లు ప్రాజ్ఞుఁడు కడచినవిషయ ందును. పరామర్శించి మేలుపొందును.

సికతాకూపన్యాయము:— ఇసుకలో నూయి త్రవ్విన నిలువక పలువైపులను పడిపోవునట్లు విమర్శించిన యుక్తిరహితమగువాదము నిలువఁ జాలదు.

సికతాతైలన్యాయము:— ఇసుకనుండి చమురు తీయుటకై ప్రయత్నించుట వ్యర్థమగునట్లు అసంభవమగు కార్యమునకై యత్నించుట వ్యర్థము. (ఇది 'శశవిషాణ న్యాయము' వంటిది.)

సుందోపసుందన్యాయము:— సోదరులగు సుందోపసుందు లను రాక్షసులు యుద్ధములో నెగ్గినవానిని పెండ్లాడెద నని ప్రతిజ్ఞ చేసిన తిలోత్తమకై పరస్పరము పోరాడి యిద్దరు కూడ చచ్చిపోయినట్లు ఒకదాని నాశించి పోరాడిన యిరువురు నశింతురు. ఇది అన్యోన్య నాశకములగువానిని దెలుపును.

సూచీకటాహన్యాయము:— మొదట పెనము చేయుట కొకనిచేతను తర్వాత సూది చేయుటకు మఱొకనిచేతను నియుక్తుఁడైన కమ్మరి పెనము చేయుట ముందేర్పఱచిన పని యైనను సులభముగా పని తేలు నని మొదట సూదిని చేయునట్లు సుకరదుష్కర కార్యములను చేయవలసివచ్చినప్పుడు పూర్వాపరభావ మెంచక సుకరకార్యమును మొదట చేయుట సహజము.

సూచీశతపత్త్రిన్యాయము :— ఇది శతపత్త్రపత్త్రశతభేదన్యాయమువంటిది.

సోపానారోహణన్యాయము.— మేడ మున్నగునవి ఎక్కఁదలఁచినవాఁడు ఒక్కొక్క మెట్టుచొప్పున ఎక్కి పైకిపోవునట్లు ప్రాజ్ఞుఁడు క్రమముగా ఉన్నతస్థితిని పొందును. (వ్యతి. విహంగమగతిన్యాయము.)

స్థాలీపులాకన్యాయము.— ఒక మెతుకు పట్టి చూచిన బిందెలోనియన్న మంతయును ఉడికినదియు ఉడుకనిదియుఁ దెలియునట్లు కొంచెము భాగము పరీక్షించిన యావద్విషయము బోధపడును.

స్థావరజంగమవిషన్యాయము:— వత్సనాభి మొదలగుస్థావరవిషమును సర్పవిషము మొదలగు జంగమవిషమును ఒండొంటికి విఱుగుళ్లయినట్లు రెండువిరుద్ధవిషములు అన్యోన్యబాధకము లగును.

స్థూణానిఖననన్యాయము:— గుంజ పాఁతునపుడు అది గట్టిగా నుండుటకై గోతిలో వైచి పలుమాఱు ఇటునటు కదల్చి పాఁతునట్లు సిద్ధాంతము దృఢపఱచుటకై యనేకయుక్తి నిదర్శనాదులు చూపుదురు.

http://telugithesis.com

స్థూలారుంధతీన్యాయము:-ఇది అరుంధతీదర్శన న్యాయము వంటిది.

స్ఫటికలౌహిత్యన్యాయము:— స్వభావముచే తెల్లనిది యగుస్ఫటికము ఎఱ్ఱనివస్తువు దగ్గఱ నుండుటచే ఎఱ్ఱఁబడి ఆవస్తువును దీసివేయఁగా స్వాభావిక మగుశుద్ధత్వమును బొందునట్లు ఆత్మ ఉపాధివశమున మలినమై అది తొలఁగఁగనే శుద్ధ మగును. (చూ. జపాస్ఫటికన్యాయము.)

హస్తామలకన్యాయము:— ఇది కరతలామలకన్యాయమువంటిది.

హస్తిమశకన్యాయము:— ఏనుఁగునకు దోమకును గలతారతమ్య మెంతయో జ్ఞానికి అజ్ఞానికిఁగలఁ భేదమట్టిది.

హ్రదనక్రన్యాయము:— మడుఁగు మొసలిని మొసలి మడుఁగును గాపాడునట్లు పరస్పరసహాయకమగు దాని నిది తెల్పును. (చూ. వనవ్యాఘ్రన్యాయము.)

న్యాయవర్తి. సం. విణ. (న్. నీ. న్) న్యాయప్రకారము వర్తించువాఁడు.

న్యాయవాది. సం. విణ. (న్.నీ.న్.) ౧. న్యాయమును చెప్పువాఁడు. ౨. న్యాయమునకై వాదించువాఁడు. ౩. న్యాయప్రకారము వాదించువాఁడు.

న్యాయశాస్త్రము. సం.వి.అ.న. ౧. గౌతమప్రణీతమైనషోడశపదార్థనిరూపక మగుశాస్త్రవిశేషము. ౨. తర్కశాస్త్రము.

న్యాయసూత్రము. సం.వి.అ.న. గౌతముఁడు రచించినన్యాయశాస్త్రసూత్రము.

న్యాయి. సం. విణ. (న్. నీ. న్) న్యాయవంతుఁడు, న్యాయము కలవాఁడు.

న్యాయ్యము. సం.విణ. (అ. ఆ. అ)- న్యాయానపేతము- న్యాయమునుండి తొలఁగనిది, న్యాయముతో కూడినది.

న్యాసకుఁడు. సం. విణ. (అ. సికా. అ.) న్యాసము చేయువాఁడు, న్యసించువాఁడు.

న్యాసధారి. సం. విణ. (న్. ణీ. న్) ఇల్లడపెట్టినసొమ్ము దాఁచిపెట్టినవాఁడు.

న్యాసము. సం. వి. అ. పుం. ౧. విన్యాసము, ఉంచుట. (౨. నఖదంతాదుల)నొక్కు. ౩. ఉపనిధి, ఒకనియొద్దదాఁచిన ద్రవ్యము. ౪. ఇల్లడపెట్టుట. ౫. అర్పణము,అప్పగింత. ౬. సన్న్యాసము, విడుపు. ౭. మంత్రజపాదికాలమున దేహావయవములందు మంత్రములు బీజాక్షరములు ఉంచుట. (ఉదా:- అంగన్యాసము, కరన్యాసము మొ.)

న్యాసి. సం. విణ. (న్. నీ. న్.) ౧. ఉంచువాఁడు. ౨. ఇల్లడపెట్టువాఁడు, సొమ్ము దాఁచుటకు ఇచ్చువాఁడు. ౩. త్యాగి, విడుచువాఁడు.

న్యాసికుఁడు. సం. విణ. (అ.ఈ.అ) న్యాసము చేయువాఁడు, న్యసించువాఁడు.

న్యు.

న్యుబ్జము సం.విణ.(అ.ఆ.అ.) ౧.అధోముఖము, బోరగిల నుంపఁబడినది.

శ్లో. ఊర్ధ్వార్పితం న్యుబ్జకటాహకల్పే,యద్వ్యోమ్ని దీపేన దినాధిపేన, స్యధాయి తద్భూమిలద్గురుత్వం, భూమౌ తమఃకజ్జల మస్ఖల త్తమ్. సం. నైష. ౨. ౨౩.

౨. వంకరైనది. ౩. కుబ్జము, గూను కలది. వి. అ. పుం. దర్భతో చేసినస్రుక్కు. న. కర్తరం [illegible]

న్యూ.

న్యూంఖము. సం. విణ. (అ.ఆ.అ.) మనోహరము, ప్రియము. (దీనిని న్యుంఖముగా కోశకర్తలు గ్రహించిరి.)

న్యూనము. సం. విణ. (అ.ఆ.అ.) -ని + ఊనము- ౧. ఊనము, తక్కువైనది. ౨. గర్హ్యము, నిందింపఁదగినది.

న్యూనాంగుఁడు. సం. విణ. (అ. ఆ, ఈ. అ) -హీనమైన అవయవములు కలవాఁడు- అంగవైకల్యము కలవాఁడు, వికలాంగుఁడు.

న్యూనాధికము. సం. విణ. (అ.ఆ.అ) విషమము, తగ్గుమొగ్గులు కలది.

నృ

నృస్థిమాలి. సం. వి. న్. పు. (నృ + అస్థిమాలి.) నరాస్థిమాలాధారి, శివుఁడు.

శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు
చతుర్థసంపుటము
సంపూర్ణము.

శ్రీ

సూర్యరాయాంధ్ర నిఘంటువు

అభివృద్ధ సంస్కరణము

ప — మ

పంచమసంపుటము

కాకినాడ

ఆంధ్ర సాహిత్య పరిషత్తు

వారిచేఁ బ్రకటింపఁబడినది

గార్డన్. శంకర్ ప్రింటర్స్ ముద్రాక్షరశాలలో ముద్రితము

మద్రాసు

1958

All Rights Reserved.

తెలుగు విశ్వవిద్యాలయ
గ్రంథాలయం
నమోదు సంఖ్య 11431
తేది 5-7-86

317

494.8273
S77S

తెలుగు భాష — నిఘంటువులు

మనవి.

శ్రీ సూర్యరాయాంధ్రనిఘంటు చతుర్థసంపుటము 1944 లోఁ బ్రకటితమయినది. మఱి పదునాల్గు సంవత్సరములకుఁ గాని మిగిలిన మూఁడు సంపుటములను బ్రకటితములు కాలేదు ఈ యాలస్యమునకుఁ గారణము లనేకములు. 1947 సరికి అయిదవ సంపుటమును 1949 సరికి ఆఱవ సంపుటమును ముద్రణమునకు సిద్ధములయినను గడపటి సంపుటము కూడ సిద్ధమయినఁ గాని యచ్చుపని ప్రారంభించుటకు సమ్మతింపమని శ్రీ పిఠాపురము మహారాజావారు తెలియఁజేసిరి తరువాత కొన్ని రాజకీయములచే 1949 గడవగానే నిఘంటు కార్యాలయము నెత్తివేసిరి పిమ్మట నా మూఁడు సంపుటముల గ్రంథమును మద్రాసునగరమునకుఁ దరలించి ముద్రణముపని డా॥ గిడుగు వేంకటసీతాపతిగారి కప్పగించిరి శ్రీ సీతాపతిగారు ముద్రణముపని 1952 లోఁ బ్రారంభించి 'ప' యను నక్షరము మొదలుకొని 'మ' యను నక్షరమువఱకును గల గ్రంథ మయిదవ సంపుటముగాను 'మ' యను నక్షరము మొదలుకొని 'ష' యను నక్షరమువఱకును గల గ్రంథ మాఱవ సంపుటముగాను, విభజించి ముద్రణము వేగముగాఁ గావలయునను సంకల్పముతో వేర్వేఱు ముద్రణాలయములలో ముద్రణము సాగించిరి అయిదవ సంపుటమును ముద్రించుచుండిన గార్డన్ ముద్రణాలయము కొంత గ్రంథము ముద్రించిన తర్వాత నెత్తివేయఁబడినది, మిగిలిన గ్రంథము మఱియొక ముద్రణాలయములో ముద్రింపవలసివచ్చినది ఆఱవ సంపుటము సక్రమముగా ముద్రితమగుచుండుటవలన 1954 లోఁ గడపటి సంపుటముకూడ మఱియొక ముద్రణాలయములో ముద్రింపించుట కీయఁబడినది కాని, కానొకటి దలఁచిన దైవ మింకొకటి దలఁచునన్నట్లయినది ప్రభుత్వమువారు జమీందారీ విధానమును రద్దుపఱచి యెస్టేటులను దీసికొనుటవలన శ్రీ మహారాజావారి కార్థికలోపము కలిగి 1954 పూర్తియగుసరికి ముద్రణముపని నిలిచిపోయినది అయిదవ సంపుటములో 185 ఫారములును ఆఱవ సంపుటములో 112 ఫారములును ఏడవ సంపుటములో 42 ఫారములును ముద్రితములయినవి మిగిలిన ముద్రణముపని యితరుల సాహాయ్యమర్థింపక తామే పూర్తిచేయుటకు శ్రీ మహారాజావా రుద్దేశించిరి కాని, యాపని సాగలేదు. అప్పుడు శ్రీ సీతాపతిగారు శ్రీమహారాజావారి యనుజ్ఞాపత్రముఁ బడసి ప్రభుత్వమువారి ధనసాహాయ్యమునకయి 1957 జూన్ మాసములోఁ బ్రయత్నము ప్రారంభించి యధికారుల తోడ్పాటుతోఁ గృతార్థులయినారు. ఆంధ్రప్రదేశప్రభుత్వమువారు రూ 5000 లును, ఇండియా

ప్రభుత్వమువారు రూ 8000 లను నొసంగిరి. ఈయార్థిక సాహాయ్యముతోను, ఆంధ్ర సాహిత్యపరిషత్తు తోడ్పాటుతోను శ్రీ సీతాపతిగారు ముద్రణముపని సాగించిరి.

భగవంతుని కృపవలన ఈ నాలుగవ సంపుటమును ఆఱవ సంపుటమును ప్రకటించి యాంధ్రుల కందఁ జేయఁగలిగిరి. 1958 జూన్ 13వ తేదీని ఆంధ్రసాహిత్య పరిషద్వార్షికమహాసభా సమావేశమునందు మన యుపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ పండితవరేణ్యులు పరిషత్తువారి యాహ్వానమును మన్నించి యీ రెండు సంపుటముల యావిష్కరణము గావించినందులకుఁ బరిషత్తు ధన్యతనందినది. దైవబలముచే ఐదవ సంపుటముకూడఁ గొలఁది కాలములోఁ బ్రకటితమగును.

5వ సంపుట నిర్మాణము కావించిన పండితవర్యులు

1 సాహిత్యవిశారద కాశీభట్ట సుబ్బయ్యశాస్త్రిగారు (సంపాదకులు)
2 బ్రహ్మశ్రీ దర్భా సర్వేశ్వరశాస్త్రి
3 ప్రయాగ వేంకటరామశాస్త్రి
4 ఆకుండి వేంకటశాస్త్రి
5 బాలుసు వెంకటేశ్వరులు
6 చిలుకూరి పాపయ్యశాస్త్రి
7 గుఱ్వారి సూర్యనారాయణశాస్త్రి
8 చిలుకూరి వీరభద్రశాస్త్రి
9 చెఱుకుపల్లి అప్పారాయశాస్త్రి
10 సామవేదం శ్రీరామమూర్తిశాస్త్రి
11 పన్నాల వెంకటాద్రిభట్టశర్మ
12 ఇంద్రగంటి సూర్యనారాయణశాస్త్రి

పీఠికాపురాధీశుల కోరిక ననుసరించి 1944-48 లో నిఘంటు నిర్మాణ పర్యవేక్షణము సాగించి గ్రంథముద్రణావేక్షము కావించినవారు డాక్టరు గిడుగు వేంకటసీతాపతిగారు.

దంటు భాస్కరరావు
ఆంధ్ర సాహిత్య పరిషత్కార్యదర్శి.

మహారాజా రావు వేంకట కుమార మహీపతి
సూర్యారావు బహాద్దరు C B E గారు

45వ ఆంధ్రసాహిత్యపరిషద్వార్షికసమావేశము
శ్రీ సూర్యరాయాంధ్రనిఘంటువు 5-6 సంపుటములఆవిష్కృతి

శ్రీ దంటు భాస్కరరావు - శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణపండితులు.

సంజ్ఞావివరణపట్టిక

సంకేతములు.	వివరణము.
.	అకారాంతము—ఇష్టే.-అ,ఇ,ఈ,ఎ, ఏ. పొందదగునవి తత్తదంతములుగా గ్రహించునది.
అ,ఈ.అ.	పుంలింగవిశేషణమయినపుడు అకారాంతము. స్త్రీలింగవిశేషణమయినపుడు అకారాంతము లేక ఈకారాంతము. నపుంసకలింగవిశేషణ మయినపుడు అకారాంతము. స్త్రీలింగములలో విశేషము లున్నపుడు అవి సూచింపఁబడినవి. చివరయచ్చులనుబట్టి యవి తత్తదంతములుగా గ్రహించునది ఉదా:- (1) అంకకుఁడు. విశే. (అ, కా. అ.) ఇట స్త్రీలింగరూపము ఆకారాంతముగ 'అంకికా'. (2) అంతర్ధాత విశే. (ఋ. త్రీ. ఋ) ఇట స్త్రీలింగరూపము ఈకారాంతముగ 'అంతర్ధాత్రీ' (3) అంకి విశే. (న్. నీ. న్) ఇట స్త్రీలింగ రూపము ఈకారాంతముగ 'అంకినీ'. (4) అపటువు. విశే. (ఉ, ఉ,ట్వీ,ఉ.) ఇట ఉకారాంతముగ 'అపటువు'ను, ఈకారాంతముగ 'అపట్వీ'యును స్త్రీలింగరూపములు. (5) అనామము విశే. (న్. న్, మ్నీ, అన్). ఇట నకారాంతముగ 'అనామ'యును, ఈకారాంతముగ 'అనామ్నీ'యును,ఆకారాంతముగ 'అనామా,యును స్త్రీలింగరూపములుగా తెలియఁగునది.
. క్రి.	అకర్మకక్రియ.
సా.	అసాపవిభక్తికము.
ప	అపదము. (అగము పొందదగునవి)
లం.	అలంకారశాస్త్రము.
వ్య	అవ్యయము.
్రే	ఆమ్రేడితము
దా.	ఉదాహరణము.
ప.	ఉపపదము (చూ అది- తెలుఁగు)
భ.	ఉభయము. (సంస్కృతమును, తెనుఁగును)
.	ఏకవచనాంతము.
ా.	ఔపవిభక్తికము
.	కన్నడము
రాలపా.	కరాలపాటి రంగయ్యగారి భారతపాఠము.
వ.	కయిఫావ.
.	క్రియ.
. విశే.	క్రియావిశేషణము.
్రగ.	క్షేత్రగణితము.
ణిత.	గణితశాస్త్రము.
ూ.	చూడుఁడు.
ంద.	ఛందశ్శాస్త్రము.
.	జన్యము.

సంజ్ఞావివరణపట్టిక

సంకేతములు.	వివరణము.
జ్యోతి.	జ్యోతిశ్శాస్త్రము.
త.	తమిళము
తంత్ర.	తంత్రశాస్త్రము.
తర్క.	తర్కశాస్త్రము.
తు.	తులుభాష
ద్రు.	ద్రుతాంతము.
ద్వి.	ద్వివచనాంతము (తెనుఁగున బహువచనాంతములో అంతర్భూతము)
ధర్మ.	ధర్మశాస్త్రము.
న.	నపుంసకలింగము.
నాటక.	నాటకపరిభాష.
నాట్య.	నాట్యశాస్త్రము.
పా.	పాళీభాష
పిం.	పింగళ.
పుం.	పుంలింగము.
పుం. న	పుంనపుంసకలింగము.
పుం. స్త్రీ.	పుంస్త్రీలింగము.
ప్ర.	ప్రత్యయము.
ప్రా.	ప్రాకృతము.
బ.	బహువచనాంతము.
బీజగ.	బీజగణితము.
భా.ల.వ్యా.	భారతములక్ష్మీపతిశాస్త్రిగారి ఆంధ్రభారత వ్యాఖ్య.
మంత్ర.	మంత్రశాస్త్రము.
మ.	మలయాళము
మహా.	మహారాష్ట్రము.
మి.	మిశ్రము—సంస్కృతపదము సంస్కృతేతర పదముతోఁగాని, తెలుఁగు కృత్ప్రత్యయముతోఁగాని, తెలుఁగు తద్ధితప్రత్యయముతోఁగాని కలిసిన పదము.
మొ.	మొదలైనవి
యోగ.	యోగశాస్త్రము.
రూ.	రూపాంతరము.
లా.	లాడుక.
వి.	విశేష్యము.
విశే.	విశేషణము.
వీరేశ. పా.	కందుకూరివీరేశలింగముగారి పాఠము.
వేదము. పా.	వేదము వేంకటరాయశాస్త్రిగారి పాఠము.
వేదాంత.	వేదాంతశాస్త్రము

సంజ్ఞావివరణపట్టిక

సంకేతములు.	వివరణము
వైద్య	వైద్యశాస్త్రము
వ్యతి	వ్యతిరేకార్థకపదము.
వ్యవ	వ్యవహారము
వ్యాక	వ్యాకరణశాస్త్రము.
శత్ర	శత్రంతము (దీనికి తెనుఁగున వ్యస్తప్రయోగము లేదు)
శ సం	శక సంవత్సరములు
శ్లో	శ్లోకము
స	సర్వనామము.
సం	సంస్కృతము
సంగీ	సంగీతశాస్త్రము
స క్రి.	సకర్మకక్రియ
సా	సామెత
స్త్రీ	స్త్రీలింగము
హిం.	హిందూస్థానీభాష.
√	(మూలచిహ్నము) ఇది జనకపదములకు ముందుపయోగింపఁబడును.
=	(సామ్యచిహ్నము) ఇది రూపమందుఁ గాని,యర్థమందుఁ గాని సామ్యము గల పదములవద్దను నుపయోగింపఁబడును
⚘	చెట్టు, లత మొదలగువానిగుర్తు
,	ఇది విభిన్నార్థమును దెలుపును.
,	సమానార్థమును దెలుపును

(తక్కినవి స్పష్టము)

సంఖ్య.	గ్రంథసంకేతములు.	గ్రంథనామములు.	గ్రంథములయందలి ఆశ్వాసాదుల సంఖ్య.	గ్రంథకర్తలనామములు.
				వేంకటాచార్యకవి.
1	అచలా.	అచలాత్మజాపరిణయము.	ఆ ౩	శ్రీరామకవి
2	అచ్చ. భా	అచ్చతెలుఁగుభారవి	ఆ ౫	కూచిమంచితిమ్మకవి
3	అచ్చ. రా.	అచ్చతెనుఁగురామాయణము బాల బాలకాండము అయో అయోధ్యాకాండము అర అరణ్యకాండము కిష్కిం కిష్కింధాకాండము సుం. సుందరకాండము. యు యుద్ధకాండము	కాం. ౬	
4	అధ్యా.	అధ్యాత్మరామాయణము (బాలకాండాదులుఆఱును ఉత్తరకాండమును కలసి ఏడుకాండములు) ఉ. ఉత్తరకాండము.	కాం ౭	కోటమరాజా నాగయామాత్యుఁడు.
5	అని.	అనిరుద్ధచరిత్రము	ఆ ౫.	కనుపర్తిఅబ్బయామాత్యుఁ
6	అప్ప.	అప్పకవీయము. (లక్షణగ్రంథము)	ఆ ౫.	కాకమూరిఅప్పకవి. [డు.
7	అ. మ క	అష్టమహిషీకల్యాణము. (ద్విపద)		తిరువేంగళనాథుఁడు.
8	అహ	అహల్యాసంక్రందనము.	ఆ. ౩	సముఖము వేంకటకృష్ణప్పనాయకుఁడు.
9	ఆం చం	ఆంధ్రచంద్రాలోకము		అడిదముసూరకవి
10	ఆం. భా	ఆంధ్రభాషార్ణవము (నిఘంటువు)	కాం ౩	నుదుగుపాటివేంకనార్యుఁడు
11	ఆం. కో	ఆంధ్రనామకోశము (నిఘంటువు)		అడిదము సూరకవి
12	ఆం సం.	ఆంధ్రనామసంగ్రహము. (నిఘంటువు) దేవ. దేవవర్గు మాన. మానవవర్గు. స్థా. స్థావరవర్గు. తి తిర్యగ్వర్గు. నా. నానార్థవర్గు	వర్గులు. ౫.	పైడిపాటి లక్ష్మణకవి.
13	ఆం. పద.	ఆంధ్రపదాకరము.		
14	ఆము.	ఆముక్తమాల్యద	ఆ ౬.	శ్రీకృష్ణదేవరాయలు.
15.	ఇందు.	ఇందుమతీపరిణయము.	ఆ. ౬.	కుమారధూర్జటి.
16	ఇందు. రా.	ఇందుమతీపరిణయము.	ఆ ౪.	తెనాలిరామభద్రకవి.

సంఖ్య.	గ్రంథసంకేతములు.	గ్రంథనామములు.	గ్రంథములయందలి ఆశ్వాసాదుల సంఖ్య.	గ్రంథకర్తలనామములు.
17	ఉ. రా.	ఉత్తరరామాయణము	ఆ ౮.	కంకంటిపాపరాజు.
18	ఉ. హరి	ఉత్తరహరివంశము	ఆ. ౬.	నాచన సోమనాథుఁడు.
19	ఉ. హరిశ్చ	ఉత్తరహరిశ్చంద్రోపాఖ్యానము.	ఆ. ౪	తక్కెళ్లపాటి లింగన.
20	కప	కపర్ద్యవిజయము.	ఆ ౬.	ముక్క అనంతభూపాలుఁడు.
21	కలు. శ.	కలువాయిశతకము		దబ్బీరు వరదు.
22	కవిక	కవికర్ణరసాయనము.	ఆ. ౫	సంకుసాల నృసింహకవి.
23	కవిచా. శ	కవిచాడప్పశతకము		కవిచాడప్ప.
24	కవిజ.	కవిజనరంజనము.	ఆ. ౩.	అడిదము సూరకవి.
25	కవిజనా.	కవిజనాశ్రయము. (లక్షణగ్రంథము) సంజ్ఞా. సంజ్ఞాధికారము. వృత్తా. వృత్తాధికారము జాతి, జాత్యధికారము. దోషా. దోషాధికారము.	అధికారములు. ౪	వేములవాడ భీమకవి.
26	కవిరా.	కవిరాజమనోరంజనము.	ఆ. ౬.	కనుపర్తి అబ్బయామాత్యుం[డు.
27	కవిస	కవిసర్పగారుడము. (లక్షణగ్రంథము	ఆ. ౨.	కాచన బసవన్న. పింగళి సూరన్న.
28	కళా.	కళాపూర్ణోదయము.	ఆ. ౮.	
29	కార్తిక.	కార్తికమాహాత్మ్యము.		కుందుర్తి వేంకటాచలపతి.
30	కావ్యా.	కావ్యాలంకారచూడామణి. (లక్షణగ్రంథము)	ఉల్లాసములు ౯	విన్నకోట పెద్దన్న.
31	కాశీ.	కాశీఖండము.	ఆ. ౭.	శ్రీనాథుఁడు.
32	కాళ.	కాళహస్తిమాహాత్మ్యము.	ఆ. ౮.	ధూర్జటి.
33	కాళ. శ.	కాళహస్తీశ్వరశతకము		ధూర్జటి.
34	కిరా.	కిరాతార్జునీయము.	ఆ. ౬.	గోపాలుని సింగయ.
35	కుచేల.	కుచేలోపాఖ్యానము.	ఆ. ౩	గట్టుప్రభువు.
36	కువల.	కువలయాశ్వచరిత్రము.	ఆ. ౬.	సవరము చిననారాయణ[కవి.
37	కు సం.	కుమారసంభవము	ఆ. ౧౨.	నన్నె చోడుఁడు.
38	కృ క.	కృష్ణకరామృతము.	ఆ. ౩.	వెలగపూఁడి వెంగన.
39	కృ శకుం.	శకుంతలాపరిణయము.	ఆ. ౩.	కృష్ణకవి.
40	కృష్ణ.	కృష్ణరాయవిజయము.	ఆ ౪.	కుమార ధూర్జటి.
41	కృష్ణ. శ.	కృష్ణశతకము		నృసింహకవి.
42	కృష్ణా	కృష్ణాభ్యుదయము.	ఆ. ౬.	గొంకేటి సూరన్న.
43	కేయూర.	కేయూరబాహుచరిత్రము.	ఆ. ౪.	మంచన.
44	క్రీడా	క్రీడాభిరామము.	ఆ. ౧.	వల్లభరాయకవి.

సంఖ్య.	గ్రంథసంకేతములు.	గ్రంథనామములు.	గ్రంథములయందలి ఆశ్వాసాదుల సంఖ్య	గ్రంథకర్తల నామములు.
45	గంధ.	గంధవహము.	ఆ ౧.	మంచర్ల వాసుదేవకవి
46	గాధే.	గాధేయోపాఖ్యానము		చక్రకవి అనంతాచార్యుఁ
47	గోపీ గా	గోపీనాథరామాయణము		గోపీనాథ వెంకటకవి [డు.
48	ఘటి కా.	ఘటికాచలమాహాత్మ్యము	ఆ ౩.	తెనాలి రామకృష్ణుఁడు
49	చంద్ర.	చంద్రభానుచరిత్రము	ఆ ౫.	తరిగొప్పుల మల్లన్న.
50	చంద్ర వి	చంద్రరేఖావిలాసము	ఆ ౩	కూచిమంచి జగ్గకవి
51	చంద్రా.	చంద్రాంగదచరిత్రము	ఆ. ౬.	పైడిమర్తి వేంకటపతి
52	చంద్రి.	చంద్రికాపరిణయము.	ఆ ౬.	శ్రీసురభిమాధవరాయ ప్రభువు. పతి
53	చం. రా.	చంపూరామాయణము.	ఆ ౭.	ఋగ్వేదికవి వేంకటాచల
54	చమ	చమత్కారమంజరి	ఆ ౩.	సింహాద్రి వేంకటాచార్యుఁ
55	చిత్రభా	చిత్రభారతము	ఆ ౭.	చరికొండ ధర్మన్న [డు.
56	చి ని	చిన్నయసూరినిఘంటువు (వ్రాఁతది)		పరవస్తు చిన్నయసూరి
57	చెన్న	చెన్నబసవపురాణము	ఆ ౫	అత్తమూరి పాపకవి
58	జాహ్నవీ.	జాహ్నవీమాహాత్మ్యము	ఆ. ౪.	ఏనుఁగు లక్ష్మణకవి
59	జై. భా.	జైమినిభారతము (అశ్వమేధపర్వము.)	ఆ ౭	పిల్లలమఱ్ఱిపినవీరభద్రుఁడు.
60	తపతి.	తపతీసంవరణోపాఖ్యానము.	ఆ. ౫.	అద్దంకి గంగాధరకవి.
61	దశకు.	దశకుమారచరిత్రము	ఆ ౧౨	కేతన
62	ద శా	దక్షిణహిందూస్థానశాసనము	సంపుటములు౬	
63	దశా.	దశావతారచరిత్రము	ఆ. ౧౦	ధరణిదేవుల రామయామాత్యుఁడు
64	దా శ	దాశరథిశతకము		కంచెర్ల గోపన్న [కవి
65	దిలీప.	దిలీపచరిత్రము	ఆ. ౪	కొటికలపూడి వేంకటకృష్ణ
66	ద్వా	(సింహాసన)ద్వాత్రింశిక	ఆ ౧౨	కొఱవి గోపరాజు
67	ద్వి కో భాగ	ద్విపదభాగవతము	స్కం. ౧౨	కోనేరునాథుఁడు
68	ద్వి తి సా	ద్విపదసారంగధరచరిత్రము	ఆ ౨	కూచిమంచి తిమ్మకవి
69	ద్వి. నల.	ద్విపదనలచరిత్రము,	భా ౫.	చక్రపురిరాఘవాచార్యులు.
70	ద్వి పరమ	ద్విపదపరమయోగివిలాసము	ఆ. ౭	తాళ్లపాక తిరువేంగళనాథుఁడు.
71	ద్వి. భార.	ద్విపదభారతము. (విరాటపర్వము-వ్రాఁతప్రతి.)	ఆ. ౫.	తిమ్మన.
72	ద్వి. శ సా	ద్విపదసారంగధరచరిత్రము	ఆ. ౩.	బాణాలశంభుదాసుఁడు.
73	ద్వి భాగ	ద్విపదభాగవతము (దశమస్కంధము.)	స్కం. ౧.	మడికిసింగన్న

ఖ్య.	గ్రంథసంకేతములు.	గ్రంథనామములు.	గ్రంథములయందలి అశ్వాసాదుల సంఖ్య.	గ్రంథకర్తల నామములు.
74	ద్వి. హరిశ్చ.	ద్విపదహరిశ్చంద్రచరిత్రము.	భా. ౨.	గౌరన.
75	ధనా.	ధనాభిరామము. (వ్రాతప్రతి)	ఆ. ౩.	సూరన. (ము.
76	ధర్మ.	ధర్మఖండము.	ఆ ౯.	ఈడుమపల్లి భవానీశంకరుఁ
77	ఆం. ధా.	ఆంధ్రధాతుమాల		పరవస్తు చిన్నయసూరి.
78	నరస.	నరసభూపాలీయము. (లక్షణగ్రంథము)	ఆ. ౫.	మూర్తికవి.
79	నవ (నాథ)	నవనాథచరిత్రము (ద్విపద-వ్రాతప్రతి)	భా. ౫.	గౌరన.
0	నా. పంచ.	పంచతంత్రము.	ఆ. ౫.	నారాయణకవి,
1	నార.	నారసింహపురాణము. (ఉత్తరభాగము.	ఆ. ౫.	హరిభట్టు.
2	నిరం.	నిరంకుశోపాఖ్యానము.	ఆ. ౪.	కందుకూరి రుద్రయ.
3	నిర్వ.	నిర్వచనోత్తరరామాయణము.	ఆ. ౧౦.	తిక్కన సోమయాజి.
4	నీతి	నీతిసీసపద్యశతకము		తాళ్లపాక తిమ్మయ.
5	నీలా.	నీలాసుందరీపరిణయము.	ఆ. ౩.	కూచిమంచి తిమ్మకవి.
6	నృసిం.	నృసింహపురాణము.	ఆ. ౫.	ఎఱ్ఱాప్రెగ్గడ.
7	నైష.	శృంగారనైషధము.	ఆ. ౮.	శ్రీనాథుఁడు.
8	పండితా.	పండితారాధ్యచరిత్రము (ద్విపద) దీక్షా. దీక్షాప్రకరణము పురా. పురాతనప్రకరణము. వాద. వాదప్రకరణము మహిమ. మహిమప్రకరణము. పర్వ. పర్వతప్రకరణము.	ప్రకరణములు ౫.	పాల్కురికి సోమనాథుఁడు.
	పద్మ.	పద్మపురాణము (ఉత్తరఖండము.)	ఆ. ౧౦.	మడికి సింగన్న.
	పరమ.	పరమయోగివిలాసము.	ఆ. ౫.	తిమ్మ నృపాలుఁడు.
	పాంచా.	పాంచాలీపరిణయము.	ఆ. ౫.	కాకమాని మూర్తికవి.
	పాండు.	పాండురంగమాహాత్మ్యము.	ఆ ౫.	తెనాలి రామకృష్ణుఁడు.
	పారి.	పారిజాతాపహరణము	ఆ. ౫.	నంది తిమ్మన.
	పార్వ.	పార్వతీపరిణయము.	ఆ. ౭.	కోటి శ్రీరాయరఘునాథ తొండమాన్మహీపాలుఁడు.
	పి. శకుం.	శకుంతలాపరిణయము.	ఆ. ౪.	పిల్లలమఱ్ఱి పినవీరభద్రయ.
	పె. శకుం.	శకుంతలాపరిణయము.	ఆ. ౩.	కొద్దాడ నాగరాజు.
	ప్రబంధ.	ప్రబంధరాజవేంకటేశ్వర విజయవిలాసము.	ఆ. ౧.	గణపవరపు వేంకటకవి.

సంఖ్య	గ్రంథసంకేతములు	గ్రంథనామములు	గ్రంథములయందలి ఆశ్వాసాదుల సంఖ్య	గ్రంథకర్తలనామములు
98	ప్రబోధ	ప్రబంధచంద్రోదయము	ఆ ౫	నందిమల్లయ ఘంటసింగయ్య
99	ప్రభా	ప్రభావతీప్రద్యుమ్నము	ఆ ౫	పింగళి సూరన
100	ప్రభు (లిం)	ప్రభులింగలీల (ద్విపద)	ఆ ౫ (ఒక్కొక్క ఆశ్వాసమునకుఅయిదైదుగతులు గలవు)	పిడుపర్తి సోమయ
101	ప్ర మణి	ప్రబంధమణిభూషణము		
102	బస పు	బసవపురాణము (ద్విపద)	ఆ ౭	పాలకురికిసోమన (కుఁడు
103	బహు	బహులాశ్వచరిత్రము	ఆ ౫	దామరల వేంకటరాయ
104	బిల్హ	బిల్హణీయము	ఆ ౩	పండిపెద్ది కృష్ణస్వామి
105	బ్రహ్మో	బ్రహ్మోత్తరఖండము	ఆ ౫	శ్రీధర మల్లె వేంకటరావు
106	బ్రౌ	బ్రౌణ్యనిఘంటువు		బ్రౌనుదొర [కవి
107	భర్తృ	భర్తృహరిసుభాషితము నీతి నీతిశతకము శృం శృంగారశతకము వై వైరాగ్యశతకము	శతకములు ౩	ఏనుఁగు లక్ష్మణకవి
108	భల్లా	భల్లాణచరిత్రము	ఆ ౫	వాలేశ్వరుఁడు
109	భాగ	భాగవతము	స్కం ౧౨	బమ్మెర పోతరాజు
110	భాను	భానుమతీపరిణయము	ఆ ౪	రెంటూరి రంగరాజు
111	భార	భారతము ఆది ఆదిపర్వము ఆ ౮ సభా సభాపర్వము ఆ ౨ అర అరణ్యపర్వము ఆ ౭ విరా విరాటపర్వము ఆ ౩ ఉద్యో ఉద్యోగపర్వము ఆ ౪ భీష్మ భీష్మపర్వము ఆ ౫ ద్రో ద్రోణపర్వము ఆ ౫ కర్ణ కర్ణపర్వము ఆ ౩ శల్య శల్యపర్వము ఆ ౨ సౌ సౌప్తికపర్వము ఆ ౨ స్త్రీ స్త్రీపర్వము ఆ ౨ శాం శాంతిపర్వము ఆ ౬	పర్వములు౧౮	కవిత్రయము (నన్నయ తి క్కన ఎఱ్ఱాప్రెగ్గడ)

ఖ్య.	గ్రంథసంకేతములు.	గ్రంథనామములు	గ్రంథములయందలి ఆశ్వాసాదుల సంఖ్య.	గ్రంథకర్తలనామములు.
		అను. అనుశాసనికపర్వము ఆ ౫. అశ్వ. అశ్వమేధికపర్వము. ఆ. ౪ ఆశ్ర ఆశ్రమవాసపర్వము ఆ, ౨ మౌ మౌసలపర్వము. ఆ ౧. మహా మహాప్రస్థానికపర్వము. ఆ. ౧. స్వ. స్వర్గారోహణపర్వము ఆ ౧.		
111	భా. రా	భాస్కరరామాయణము. (అచ్చతెనుఁగు రామాయణముకడనున్నట్టు దీనికిఁ గాండము లెఱుంగునది)	కాం. ౬.	భాస్కరుఁడులోనగువారు.
112	భా. శ.	భాస్కరశతకము,		మారదవెంకయ్య
113	భీమ.	భీమేశ్వరపురాణము	ఆ ౬.	శ్రీనాథుఁడు. [డు.
114	భేష.	భేషజకల్పము.	ఆ ౪.	బహుపాద వేంకటాచార్యు
115	భోజరా.	భోజరాజీయము	ఆ ౮.	అనంతామాత్యుఁడు.
116	భోజసుతా.	భోజసుతాపరిణయము	ఆ. ౫.	కోటీశ్వరకవి.
117	మనుచ	మనుచరిత్రము.	ఆ ౬.	అల్లసాని పెద్దన.
118	మల్ల.	మల్లభూపాలీయము (భర్తృహరికడనున్నట్లే దీనికి శతకము లెఱుంగునది)	శతకములు ౩.	ఎలకూచి బాలసరస్వతి.
119	మల్లుపు	మల్లుపురాణము (దేవమల్ల చరిత్రము-వ్రాఁతప్రతి)	ఆ ౪	మడురుపాటి వేంకనార్యుఁ [డు
120	మల్హణ	మల్హణచరిత్ర	ఆ ౩	ఎడపాటి ఎఱ్ఱన్న.
121	మార్క	మార్కండేయపురాణము	ఆ. ౮	మారన.
122	ముకుంద	ముకుందవిలాసము	ఆ ౩	కాణాచి పెద్దన.
123	మృ వి.	మృత్యుంజయవిలాసము.	ఆ ౩.	గోఁగులపాటి కూర్మ
124	మై	మైరావణచరిత్రము.	ఆ ౩	మాడయకవి. [దాసుఁడు.
125	మొ. రా.	మొల్లరామాయణము (అచ్చతెనుఁగురామాయణము కడనున్నట్లు దీనికి కాండము లెఱుంగునది.)	కాం. ౬.	మొల్ల [డు
126	యయా.	యయాతిచరిత్రము.	ఆ. ౫.	పొన్నిగంటి తెలగనార్యుఁ
127	రంగా.	రంగారాయచరిత్రము.	ఆ. ౩	దిట్టకవి నారాయణకవి.
128	రం. రా.	రంగనాథరామాయణము (ద్విపద) (అచ్చతెనుఁగురామాయణము కడనున్నట్లు దీనికి కాండము లెఱుంగునది.)	కాం. ౬.	రంగనాథుఁడు.

సంఖ్య.	గ్రంథసంకేతములు.	గ్రంథనామములు.	గ్రంథములయందలి ఆశ్వాసముల సంఖ్య.	గ్రంథకర్తల నామములు
129	రం. రా. ఉ.	రంగనాథరామాయణము. ఉత్తరకాండము (ద్విపద)	కాం. ౧.	రాచభూపతి, విట్ఠలరా
130	రఘు.	రఘువంశము.	ఆ. ౧౦.	అబ్రదూరి కిచ్చయ్య
131	రఘునా.	రఘునాథాభ్యుదయము. (ప్రాంత		విజయరాఘవకవి.
132	రత్న.	రత్నపరీక్ష (ప్రతి.)		కొరవకవి.
133	రస.	రసమంజరి (లక్షణగ్రంథము)	గుచ్ఛములు ౩.	సురతాని కోదండపతి.
134	రసా.	రసాభరణము (లక్షణగ్రంథము.	ఆ. ౪.	అనంతామాత్యుఁడు
135	రసిక.	రసికజనమనోభిరామము.	ఆ. ౩.	కూచిమంచితిమ్మకవి
136	రాఘవ	రాఘవపాండవీయము	ఆ. ౪.	పింగళి సూరన్న
137	రాజగో.	రాజగోపాలవిలాసము.	ఆ. ౫.	కాళయ
138	రాజ. చ.	రాజశేఖరచరిత్రము.	ఆ. ౩.	మాదయగారి మల్లన్న
139	రాజ వి.	రాజశేఖరవిలాసము.	ఆ. ౩.	కూచిమంచి తిమ్మకవి
140	రాధా.	రాధామాధవము.		చింతలపూడి ఎల్లనార్యు
141	రాధి కా.	రాధికాసాంత్వనము.	ఆ. ౪.	ముద్దుపళని
142	రామ.	రామనాటీయము	ఆ. ౧.	వెంకయ్య.
143	రామలిం.	రామలింగేశ్వరశతకము.		అడిదము సూరన్న.
144	రామా.	రామాభ్యుదయము.	ఆ. ౮.	అయ్యలరాజు రామభద్ర
145	రామే.	రామేశ్వరమాహాత్మ్యము.	ఆ ౫.	ఏనుఁగు లక్ష్మణకవి
146	రా. వి.	రాజవాహనవిజయము.	ఆ. ౫.	కాకమాని మూర్తికవి
147	రుక్మా.	రుక్మాంగదచరిత్రము	ఆ. ౫	ప్రౌఢకవి మల్లన్న
148	రుక్మి	రుక్మిణీపరిణయము	ఆ. ౫.	కూచిమంచి తిమ్మకవి
149	లక్షణ	లక్షణసారసంగ్రహము.		చిత్రకవి పెద్దన్న
150	ల వి	లక్ష్మీవిలాసము.	ఆ. ౫.	కాయసము వేంకటపతి
151	వన. వి	వనమాలివిలాసము		నారన సూరన. [సింగ
152	వరాహ.	వరాహపురాణము.	ఆ. ౧౨.	నందిమల్లయ్య ఘంట
153	వసు.	వసుచరిత్రము.	ఆ. ౬.	రామరాజభూషణుఁడు
154	వా రా.	వాసిష్ఠరామాయణము.	ఆ. ౫.	మడికి సింగన.
155	వాల్మీ.	వాల్మీకిచరిత్రము.	ఆ. ౩.	రఘునాథభూపాలుఁడు.
156	విక్ర.	విక్రమార్కచరిత్రము.	ఆ. ౮.	జక్కన.
157	విజ. వి.	విజయవిలాసము.	ఆ. ౩.	చేమకూర వేంకటకవి.
158	విఘ్నే.	విఘ్నేశ్వరీయము.	కాం. ౩.	కేతన.
159	వి. న.	విజయనందనవిలాసము.	ఆ. ౩.	మంగళగిరి ఆనందకవి.
160	వి. పు.	విష్ణుపురాణము.	ఆ. ౮.	వెన్నెలకంటి సూరన.
161	విష్ణుమా.	విష్ణుమాయానాటకము.		చింతలపూడి ఎల్లనార్యు
162	విప్ర.	విప్రనారాయణచరిత్రము.	ఆ. ౫.	చదలవాడ మల్లయ్య.

సంఖ్య.	గ్రంథసంకేతములు.	గ్రంథనామములు.	గ్రంథముల యందలి ఆశ్వాసాదుల సంఖ్య.	గ్రంథకర్తలనామములు.
163	వీథి	వీథినాటకము.		శ్రీనాథుఁడు ?
164	వీర	వీరభద్రవిజయము.	ఆ. ౪.	బమ్మెరపోతన్న.
165	వేంక.	వేంకటేశాంధ్రము (నిఘంటువు)	వర్గులు ౫.	గణపవరపు వేంకటకవి.
166	వేం పంచ	పంచతంత్రము	ఆ. ౫	వేంకటనాథుఁడు.
167	వేం. మా.	వేంకటాచలమాహాత్మ్యము.	ఆ. ౬.	తరిగొండ వెంకమ్మ.
168	వేణు	వేణుగోపాలశతకము.		
169	వేమన	వేమనశతకము	భాగ ౩.	వేమనయోగి
170	వైజ	వైజయంతీవిలాసము.	ఆ. ౪	సారంగు తమ్మయ్య
171	శ ర	శబ్దరత్నాకరము (నిఘంటువు)		బహుజనపల్లి సీతారామాచార్యులు.
172	శశాం	శశాంకవిజయము	ఆ ౫	శేషము వేంకటపతి.
173	శా ప మ.	శాసనపద్యమంజరి.		
174	శివధ	శివధర్మోత్తరము.	ఆ ౮.	మల్లా రెడ్డికవి.
175	శివర.	శివరహస్యఖండము	ఆ. ౧౦	కోడూరి వేంకటాచలపతి
176	శివరా	శివరాత్రిమాహాత్మ్యము	ఆ. ౪.	శ్రీనాథుఁడు. [ర్యుఁడు.
177	శివ సా	శివతత్త్వసారము.		మల్లికార్జునపండితారా
178	శుక.	శుకసప్తతి.	ఆ ౪.	కదిరీపతినాయకుఁడు
179	శుక. చ	శుకచరిత్రము.	ఆ. ౫.	పరశురామపంతుల రామమూర్తికవి
180	శృంగా	శృంగారరసమంజరి		సురశాని కోదండపతి.
181	శేష	శేషధర్మము	ఆ ౫.	తామరపల్లి తిమ్మయ్య.
182	శ్రీరం	శ్రీరంగమహత్త్వము	ఆ ౫.	భైరవకవి.
183	శ్రీరం మా.	శ్రీరంగమాహాత్మ్యము.	ఆ ౧౦.	కట్టా వరదరాజేంద్రుఁడు.
184	ష చ	షట్చక్రవర్తిచరిత్రము.	ఆ. ౮.	మల్లా రెడ్డికవి
185	షోడ	షోడశకుమారచరిత్రము.	ఆ. ౮.	వెన్నెలకంటి అన్నయ్య.
186	సకల. స	సకలనీతిసమ్మతము.		మడికి సింగన్న
187	సత్య సాం	సత్యభామాసాంత్వనము.		లింగమఖి,కామేశ్వరకవి.
188	సమీర.	సమీరకుమారవిజయము.	ఆ. ౯.	పుష్పగిరి తిమ్మన్న.
189	సర్వ. సా.	సర్వలక్షణసారసంగ్రహము.		కూచిమంచి తిమ్మకవి.
190	సస్యా.	సస్యానందము.		
191	సాం. ని.	సాంబనిఘంటువు.	వర్గులు. ౫.	కస్తూరి రంగకవి.
192	సాంబో	సాంబోపాఖ్యానము.	ఆ. ౫	రంగప్పరాజు.
193	సానందో.	సానందోపాఖ్యానము.	ఆ. ౫.	శివరామకవి.
194	సారంగ.	రంగధరచరిత్రము.	ఆ. ౩.	చేమకూర వేంకటకవి. [డు.
195	సిం నార.	సింహాద్రినారసింహశతకము.		గోఁగులపాటికూర్మనాథుఁ

సంఖ్య.	గ్రంథసంకేతములు.	గ్రంథనామములు.	గ్రంథముల యందలి ఆశ్వాసాదుల సంఖ్య.	గ్రంథకర్తలనామములు.
196	సీతారా	సీతారామాంజనేయసంవాదము	ఆ ౩	పరశురామపంతుల గురు లింగమూర్తి
197	సీతావి	సీతావిజయము. (శతకంఠరామాయణము)	ఆ ౪	మద్దనకవి.
198	సీమం	సీమంతినీకల్యాణము	ఆ ౫	పెనుమళ్ల సోమమంత్రి
199	సుద.	సుదక్షిణాపరిణయము	ఆ ౫	తెనాలి అన్నయ్య
200	సుదంతా	సుదంతాపరిణయము(వ్రాఁతప్రతి)	ఆ ౪	అకుఘురికవి.
201	సురా.	సురాభాండేశ్వరము.	ఆ ౧.	గట్టు ప్రభువు.
202	.సు శ.	సుమతిశతకము.		బద్దనకవి
203	సేతు.	సేతుఖండము	ఆ ౬.	వక్కలంక వీరభద్రకవి.
204	హంస.	హంసవింశతి	ఆ ౫	అయ్యలరాజు నారాయణామాత్యుఁడు
205	హ. చ.	హరిశ్చంద్రనలోపాఖ్యానము	ఆ ౫	రామరాజభూషణుఁడు
206	హర.	హరవిలాసము	ఆ ౭.	శ్రీనాథుఁడు.
207	హర. వి.	హరభక్తవిలాసము.		
208	హరి.	హరివంశము		ఎఱ్ఱాప్రగ్గడ.
		పూ = పూర్వభాగము.	ఆ. ౮	
		ఉ = ఉత్తరభాగము	ఆ. ౧౦.	
209	హరిశ్చ.	హరిశ్చంద్రోపాఖ్యానము.	ఆ ౫.	శంకరకవి
210	హ వరాహ.	వరాహపురాణము	ఆ ౫	హరిభట్టు

(కడపటి పృష్ఠము)

సంస్కృతగ్రంథసంకేతపట్టిక

సంఖ్య	గ్రంథసంకేతములు	గ్రంథనామములు	గ్రంథములయందలి సర్గాదుల సంఖ్య	గ్రంథకర్తలనామములు
1	అమర	అమరసుధ		భానుజి దీక్షితులు
2	అ ని	అప్తనిసంస్కృతాంగ్ల నిఘంటువు		వామనశివరామాప్తేఁడు
3	ఉ చ	ఉత్తరరామచరితము	అంకములు ౭	భవభూతి
4	కల్ప	శబ్దకల్పద్రుమము (నిఘంటువు)		సర్ రాజా రాధాకాం దేవ బహదరు
5	కాదం	కాదంబరీకావ్యము	భాగములు ౨	బాణకవియు తత్పుత్రుఁడ
6	కావ్యాద	కావ్యాదర్శము	పరిచ్ఛేదములు ౩	దండికవి
7	కే ని	నానార్థార్ణవసంక్షేపనిఘంటువు	కాండములు ౬	కేశవమిశ్రుఁడు
8	గీత	భగవద్గీత	అధ్యాయములు ౧౮	వ్యాసమహర్షి
9	గీతగో	గీతగోవిందము	సర్గములు ౧౨	జయదేవుఁడు
10	త్రిని	త్రికాండశేషము (నిఘంటువు)	కాండములు ౩	పురుషోత్తముఁడు
11	పరా	పరాశరస్మృతి	కాండములు ౨	పరాశరమహర్షి
12	భట్టి	భట్టికావ్యము	సర్గములు ౨౨	భట్టి
13	భామినీ	భామినీవిలాసము	ఉల్లాసములు ౪	జగన్నాథపండితరాయలు.
14	మను	మనుస్మృతి	అధ్యాయములు ౧౨	మనువు
15	మహా	మహావీరచరిత్రము	అంకములు ౭	భవభూతి
16	మాలతీ	మాలతీమాధవము	అంకములు ౧౦	భవభూతి
17	మాళవి	మాళవికాగ్నిమిత్రము	అంకములు ౫	కాళిదాసుఁడు
18	ముద్రా	ముద్రారాక్షసము	అంకములు ౭	విశాఖదత్తుఁడు
19	మురా	అనర్ఘ్యరాఘవము	అంకములు ౭	మురారి
20	మృచ్ఛ	మృచ్ఛకటికము	అంకములు ౧౦	శూద్రకుఁడు
21	మే ని	మేదినినిఘంటువు		మేదినికరుఁడు
22	మేఘ	మేఘదూతము	భాగములు ౨	కాళిదాసుఁడు
23	యాజ్ఞ	యాజ్ఞవల్క్యస్మృతి ఆచా ఆచారకాండము ప్రా ప్రాయశ్చిత్తకాండము వ్యవ వ్యవహారకాండము	కాండములు ౩	యాజ్ఞవల్క్యమహర్షి
24	రత్నా	రత్నావళి	అంకములు ౪	శ్రీహర్షదేవుఁడు
25	రస	రసగంగాధరము		జగన్నాథపండితరాయలు

సంస్కృతగ్రంథసంకేతపట్టిక

సంఖ్య.	గ్రంథసంకేతములు.	గ్రంథనామములు.	గ్రంథములయందలి సర్గాదుల సంఖ్య.	గ్రంథకర్తలనామములు.
26	రా. ని.	రాజనిఘంటువు	వర్గములు ౨౧	నరహరిపండితుఁడు
27	వాచ.	వాచస్పత్యనిఘంటువు.		తారానాథ తర్కవాచ
28	విక్ర మో.	విక్రమోర్వశీయము	అంకములు ౫.	కాళిదాసుఁడు. [స్పతి
29	వి. ని.	విశ్వనిఘంటువు.		మహేశ్వరసూరి.
30	విల్యమ్స.	విల్యమ్స సంస్కృతాంగ్ల నిఘంటువు		సర్. మోనియర్ విల్యమ్స
31	వేణీ.	వేణీసంహారము	అంకములు ౬	భట్టనారాయణుఁడు
32	వై. ని	వైజయంతీనిఘంటువు.	కాండములు ౩.	యాదవప్రకాశుఁడు
33	శాకుం.	అభిజ్ఞానశాకుంతలము	అంకములు ౭.	కాళిదాసుఁడు.
34	శా. ని.	శాశ్వతనిఘంటువు		శాశ్వతుఁడు.
35	శిశు.	శిశుపాలవధము.	సర్గములు ౨౦	మాఘకవి
36	సం. కిరా	కిరాతార్జునీయము.	సర్గములు ౧౮	భారవి
37	సం.కు సం.	కుమారసంభవము.	సర్గములు ౧౭.	కాళిదాసుఁడు
38	సం.చం రా.	చంపూరామాయణము.	కాండములు ౬	భోజరాజు, లక్ష్మణసూరి.
39	సం. దశకు.	దశకుమారచరితము.		దండికవి
40	సం. నైష.	నైషధీయచరితము.	సర్గములు ౨౨,	శ్రీహర్ష కవి.
41	సం. పంచ.	పంచతంత్రము.	తంత్రములు ౬	విష్ణుశర్మ.
42	సం. ప్రబోధ	ప్రబోధచంద్రోదయము.	అంకములు ౬	కృష్ణమిశ్రకవి.
43	సం భర్తృ	భర్తృహరిసుభాషితము	శతకములు ౩	భర్తృహరి
44	సం. భాగ	భాగవతము.	స్కంధములు ౧౨	వ్యాసమహర్షి.
45	సం. భార.	భారతము	పర్వములు ౧౮.	వ్యాసమహర్షి.
46	సం. రఘు.	రఘువంశము.	సర్గములు ౧౯	కాళిదాసుఁడు.
47	సం. రామా.	రామాయణము.	కాండములు ౬.	వాల్మీకిమహర్షి.
48	సా. ద.	సాహిత్యదర్పణము.	పరిచ్ఛేదములు ౧౦	విశ్వనాథకవిరాజు.
49	హలా. ని.	అభిధానరత్నమాలానిఘంటువు.	కాండములు౫	హలాయుధుఁడు.
50	హితో.	హితోపదేశము.	భాగములు ౪	నారాయణపండితుఁడు.
51	హేమ. ని.	అనేకార్థసంగ్రహము. (నిఘంటువు.)	కాండములు ౭.	హేమచంద్రుఁడు.

(కడమవి పృష్ఠము.)

శ్రీ

సూర్యరాయాంధ్ర నిఘంటువు

ప

ప. ఓష్ఠ ఒక యక్షరము.

ప. అప వృత్తియందు గురుపూర్వకమైన సామ్యాదుల ‘ము’ వర్ణకస్థానమున బిందుపూర్వకముగను లఘుపూర్వకమైన కనుమ్యాదుల ‘ము’ వర్ణకస్థానమున నిర్బిందుకముగను వచ్చునది.

ఉదా: సాంపచేను, వేంపచెట్టు, వేంపగంప, కనుపపూలు, ఇనుపముక్క, జనుపనార లోం.

ప. సం. విణ (అ. ఆ అ) సమాసాంతమునందే యుండును.

౧. త్రాగునది. (ద్వీపము లోం) ౨. రక్షించునది. (నృపుఁడు లోం.)

వి. అ. పుం. ౧. వాయువు. ౨. కారము. ౩. కౌస్తుభము ౪. రణము ౫. శుభల

పంకకర్వటము. సం. వి అ. పుం జలయుక్తపంకము. (త్రి. ని.)

పంకకీరము. సం. వి. అ. పుం. పక్షి విశేషము. (త్రి. ని.)

పంకక్రీడనకము. సం. = పంకక్రీడము.

పంకక్రీడము. సం. వి అ. పుం. (బురదయందు క్రీడించునది) పంది. (త్రి. ని.)

[illegible]. సం. వి. అ. పుం. [illegible] (త్రి. ని.)

పంకగతి. సం. వి అ. పుం = పంకగదకము

పంకగ్రాహము. సం. వి అ. పుం. మకరము, మొసలి. (వాచ.)

పంకజజన్ముఁడు. సం వి. న. పుం. తమ్మిచూలి, బ్రహ్మ.

పంకజనాభుఁడు. సం వి అ. పుం పద్మనాభుఁడు, విష్ణువు.

పంకజన్మము. సం. వి. న. న. తామర పూవు. పుం. సారస పక్షి.

పంకజము. సం వి. అ న. బురదయందు పుట్టునది (తామర పూవు) పుం. సారసము, బెగ్గురు పక్షి.

పంకజిని. సం. వి. ఈ. స్త్రీ. ౧. పద్మిని, తామరతీగ. ౨. తామర కొలను. (వాచ)

పంకమండూకము. సం వి. అ పుం. శంబూకభేదము, ఒకజాతి కప్పచిప్ప.

పంకము. సం. వి. అ. పుం. న. ౧. కర్దమము, బురద. ౨. అనుపైన ద్రవ్యము. (ఉదా: పాటీరపంకము, కృష్ణాగురుపంకము.) ౩. మిక్కిలి [illegible] ౪. పాపము. ౫. (గట్టిగా బురదపడినయందు) పాలు, ముఱ్ఱుపాలు.

సీ. [illegible] ... [illegible].

౨. పట్టుదల.

గీ. భంగమున డాఁగి పంకంబుపాల లోఁగి,
సరసులకుఁ గాక రొంపికలం పడల నెఱుఁగు,
లేఁబచు జడాశయంబుల నెప్పుడు మెలఁగు,
కుకవినికురంబముల కెక్కుఁ గొనఁగ నేల
... రసిక. ౧ ౧౪. (ఎఱుక అనుదానికి
జల పక్ష్యర్థమున నెక్కు అను నర్థము
చింత్యము.)

(వ్యవ.) వాఁ డీ విషయమున గట్టి పంకముతో
నున్నాఁడు

పంకరసము. సం వి. అ. పుం. చెఱకురసము వలనఁ దీయు మద్యము. (వై. ని.)

పంకరుహము. సం వి. అ న తామరపూవు (రూ. పంకరుట్టు.)

పంకవాసము. సం వి అ పుం ఎండ్రి, పీత,

పంకశు_క్తి. సం. వి ఇ స్త్రీ జలశు_క్తి భేదము ఒక విధమైన కప్పచిప్ప

పంక(శూ)సూరణము. సం వి అ పుం తాలూకము, తామర లోనగువాని దుంప (వాచ.)

పంకారము. సం వి అ పుం ౧ శైవాలము, నాచు. ౨. సేతువు, కట్ట ౩ సోపానము, మెట్టు ౪ జలకుబ్జకము, నీటి గొజ్జఁగి కీ. (మే. ని.)

పంకించు. (సం ?) స. క్రి. (√పంక్ ?) ౧ బురదవలె పట్టించు ; అంకిత మొనరించు

క. వేంకటశాస్త్రిలు మాకు నలంకార గ్రంథ
మొకటి లలి సురభామఁ, బంకించె నాంధ్ర
కావ్యం, బంకిత మొనరింపు మీశు నట్లానె
* మాతో చంద్ర. వి. ౧. ౧౩ (వై
రెం డర్థములకు నిదియ యుదాహరణము.)

౨. (మూనె మొ.) జొట్టునకు పట్టించు, రాచు.

సీ. కలదు శే దసుపాటిగార మూనె రొంకింత
పంకించి తలచిక్కుఁ బాపి ముడిచి ...
వై. భా. ౨. ౧౫౫

సీ. పొంకంబుగా నూనె పంకించి నవరంబు
కుప్పె గన్పడ గొప్పకొప్పు వెట్టు ...
శుక ౩ ౩౫౪ కాశ ౪. ౧౦.

౩ రుద్దు, చరుము

౪ బింకపు క్రొత్తలఁ బాలెఱ్ఱ, మంగాన ప్రాఁదేశ
తేఁప మానక మైపై, నింకిఁకి నింకిఁకిఁ
బల్కుఁ, బంకించుటఁ జోలె మెరిబచ్చిన
పొచ్చపా ..
పాండు ౨ ౪౧ (శ ర పా)

పంకించు. స క్రి (సం కంప్.) ౧ ఆడించు, ఊఁపు

ఉదా : వాఁడా మాట విని తల పంకించెను

ఉదా : అగ్ని యాతని యందముఁ జూచి యాశ్చర్యముచేఁ దల పంకించి ఔడు కఱచుకొనెను.

౨. సరిచేయు, హెచ్చుతగ్గులు కాకుండఁ జేయు

సీ నును పెండికడియముల్ మినుమిను క్కన
సారెకును దువ్వి పంకించి కొప్పు పెట్టు
ఘటికా. ౨ ౩౪

అ. క్రి. చలించు ; భయపడు

సీ. బాంధవ పితృమాతృభ_క్తిఁ జెందినవాఁడు
శిల్పవంబులకుఁ బంకించువాఁడు ...
వై భా. ౩. ౪౦. (శ. గ. పా “ శంకించు
వాఁడు ” ముద్రి.)

మ తులసీకానన మెవ్వనింట నలరుఁ దోషాంధ
కారార్కు మై, కలఁపక బొ ల్పుగు కర్గ్య
మౌంబు ధరఁ దీర్ఘం బందు రత్యంతలీల,
బలిమి న్గాలుని కింకర వ్రజము రాఁ బంకించు

సూచింపఁగా పద్మ. ౨. ౫౧.
(చి. ని. పా "పట్టించు" అపముద్రి.)

పంకిలము. సం విణ (అ. ఆ. అ.) బురదగలది.

పంకెన. వి. తడి, పదను. (శ. ర., గ్రా. దుక్కెన ?)

సీ. పాపట యి(ని ?)డి నూనె పంకెనతో
నున్నఁగా దువ్వి నెఱులు కీల్గంటు వైచు ...
హంస ౨ ౧౪౬.

పంకేజము. సం వి అ న తామరపూవు.

పంకేరుహము. సం వి అ. న. పద్మము. పుం సారసపక్షి (రూ. పంకేరుట్టు)

పంకేశయ. సం. వి అ. స్త్రీ ఒక జాతి జలగ.

పంకేశయము. సం విణ (అ. ఆ అ.) బురదయం దుండునది

పంక్తి. సం. వి. ఇ స్త్రీ. ౧. వరుస, శ్రేణి, బంతి. ౨ సజాతీయుల బువ్వపుబంతి (ఉదా: పంక్తిపావనుఁడు, పంక్తిబాహ్యుఁడు మొ.) ౩. సజాతీయ సంఘము. ౪ గౌరవము. ౫. పాకము ౬. భూమి ౭. పది అను సంఖ్య (ఉదా: పంక్తిరథుఁడు, పంక్తికంఠుఁడు.) ౮. పంచాక్షరపాదక మగు వృత్తభేదము ౯ దశమచ్ఛందము

పంక్తికంటకుఁడు. సం వి అ పుం. పంక్తిదూషకుఁడు, పంక్తిభోజనమునకుఁ దగనివాఁడు (వాచ.)

పంక్తిగ్రీవుఁడు. సం వి. అ. పుం దశకంఠుఁడు, రావణుఁడు.

పంక్తిచరము. సం. వి అ పుం. (బారులు కట్టి పోవునది.) పెన్నదపులుఁగు, కురరపక్షి

పంక్తిదూషకుఁడు. సం విణ. (అ. వి.శా. అ.) అపాంక్తేయుఁడు, పంక్తిభోజనమునకుఁ దగనివాఁడు.

పంక్తిదూషుఁడు. సం విణ. (అ. ఆ. అ.) = పంక్తిదూషకుఁడు.

పంక్తిపావనుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) భోజనార్థము కూర్చున్న వారిబంతిని పావనము సేయునట్టివాఁడు, విద్యాది సంపత్తిచే పూజ్యుఁడైనవాఁడు. (వ్యతి. పంక్తిదూషకుఁడు.)

పంక్తిరథుఁడు. సం వి. అ. పుం. దశరథుఁడు. (శ్రీరాముని తండ్రి.)

పంక్తులు సాఁగు. ని. అ క్రి పంక్తులు తీర్చి కూర్చుండు

క. ప్రాగగ్రకుశాస్తరణా, భోగంబులయందుఁ
దూర్పు మొగముగఁ బంక్తుల్, సాఁగిరి బలి
ముఖదానవు, లాగిరి భిన్నాఖ్యదితిజు లతులిత
భక్తిన్ ... దశా. ౨. ౩౪౯.

పంగ = ప్రంగ. ప్రగ్గ. వి. (క. పంగ) ఎడముగాఁ జీలినశాఖ. (కాళ్లు మొ.)

గీ. దండచే లావు గలగట్టు పండువెదురు, తండ
ములఁ గొమ్మపంగల మెండు బెట్టు, బెండు
విఱిచినకైవడిఁ జెనఁచి విఱుచుఁ, బోతరించిన
దుప్పు లప్పాలములోన .
చంద్రా. ౨. ౬౧.

గీ. ప్రగ్గ యనఁ బంగి యనఁగను పరగుచుండు,
స్కంధ శాఖాభిధ ... ఆం. భా ౨. ౩౬.
(ప్రాఁత ప్రతిపాఠము)

సీ. కొఱవికొసనంపుఁగూనిమూఁపులమీఁద మూఁడు
పంగల యీఁటె మోపినాఁడు ... కుకుద.
౪ ౭౩. (మూఁడుపంగల యీఁటె =
త్రిశూలము.)

జ: పంగటి, పంగటించు, పంగటికాళ్లవాఁడు, పంగనామము.

పంగటి. విణ. (√పంగ) ఎడము కలది (శ. ర.)

పంగటించు. స. క్రి. (√పంగ.) ఎడముగాఁ జాఁచు.

సీ. కియితిగాం ద్లంటగో కా ల్పంగటించుక
చిన్నచ్చరముపేరు చెప్పలేరు . .
వేము ౪ ౨౨.

(వ్యవ) వాఁడు కాళ్లు పంగటించుకొని నిలుచున్నాఁడు.

పంగటికాళ్లవాఁడు. వి (√పంగ) ప్రగతిజానువుఁడు, దొడ్డికాళ్లవాఁడు (శ ర)

పంగనామము. వి (√పంగ) నడుమ ఎడము గలుగఁ దీర్చిన తిరుమణి.

(వ్యవ.) వైష్ణవులు పంగనామము దిద్దుచున్నారు

(వ్యతి.) బుంగనామము = నడుమ ఎడము లేకుండఁ దీర్చిన తిరుమణి

పంగము. వి భాగధేయము, పన్ను (దేవబ్రాహ్మణ వృత్తులమీఁద దొరతనమువారు తీసెడి చతుర్థాంశరూప మైన పన్ను అని శ. ర)

సీ. అటు బడి యప్పన మప్పన పంగము పంజి ప
న్నాడికో ల్పగిది బెడిగ, కో రనఁగాఁ జిల
గును భాగధేయంబు
ఆం భా ౨. ౧౯౨

పంగించు. అ క్రి కోపగించు

మ. అని పంగించినవాని నప్పటికి నిష్ఠాలాపము
ల్పల్కి తా ర్పునఁ గోపం బడఁగించి . .
దశకు ౧౦. ౯౦

పంగిడి = పంగొడ. వి. (√పంగు.) ౧ ఏనుఁగులఁ బట్టునపు డవి పడుటకుఁ ద్రవ్విన గొయ్యి, ఓదము ; ఒక విధమగు ఓదము.

గీ. వారి పంగెన యనఁగను బంగిడి యన, నోడ
మున మూఁడు పేళ్లచే నుల్లసిల్లు
ఆం. భా. ౨. ౧౯౪

ఉ. పంగిడిఁ జిక్కి కొదములపజ్జలఁ ద్రొక్కుక
మూఁకఁ దోలరూ, తంగము కొక్కుఁ
డొంటి మెడఁ దట్టి పయిం బడి విల్చి ...
కకు. ౮ ౭౯.

పంగు¹. వి. (అ. పంగిం) భయము. (చి. ని ౪ ౧.)

ఇ: పంగిడి.

పంగు². వి (సం భగః) యోని

పంగులము. సం వి. అ పుం ౧ సితకాచాభ హయము, తెల్లగాజావన్నె గల గుఱ్ఱము, అశ్వవిశేషము. (వై ని.)

పంగువు. సం విశే. (ఉ. ఈ ఉ) కుంటివాఁడు (వి. ఉ పుం శని)

పంగెన¹ = పంగిడి.

గీ. వారి పంగెన యనఁగను బంగిడి యన, నోడ
మున మూఁడు పేళ్లచే నుల్లసిల్లు ...
ఆం భా ౨. ౧౯౪

పంగెన². వి ౧ పట్టుదల, బింకము

ఉ. రంగునఁ బంగెనల్ విడిచి రమ్ము ...
తాళ్లపాకవారి శృంగారశతకము ౭౬.

౨ సంకోచము

చ. పడఁతులు వారి జావలనిపంగెన రేఁటికి
నిండుమోహమె, యొయ్యెదలను లేదు నీకు
నది యేను నెఱుంగుదు వేంకటేశ్వరా ...
తాళ్లపాకవారి శృంగారశతకము. ౭౭.

(విశే.) ద్రోహి

ఉ. పంగడి జాకె యున్న దని సన్నలఁ జెప్పెద
పేను వచ్చినక్, పంగతిగాడు మానినులఁ
బోకలుసేతురె నీవు కాంతలుం, బంగెన
వాఁడవా యెఱుఁగి బత్తి యొనర్పఁగ
నిన్నుఁ జేరితిక్, గంగను దానిచిత్త మిది
కాగిన మై కడు వేంకటేశ్వరా ...
తాళ్లపాకవారి శృంగారశతకము. ౯౩.

పంచే¹ = పంచోడు¹ వి. (సం. పార్శ్వః, ప్రా పాస) ౧. పంచోడి, పసార.

సీ. ఎండకన్నెఱుంగని యింద్రుని యిల్లాలు పలు
పంచేలను జాలిఁబడిరొ నేఁడు . .
భాగ. ౭ ౪౮౧

ద్వి. ఊరూరిపడిపంచే నొదిఁగి నిద్రించి ...
ద్వి పారిశ్చ ఉ ౧౨౪౯ పం.

౨. మందిగ నికటము; అండ.

క. . . .పంచే యన న్మం, దిరనికట మొప్పు . .
ఆం భా. ౨. ౧౯.

క. పంచశరుబాణసంహతిఁ, బంచత్వము నొంద
లేక భామిని యిదె నీ, పంచేకు వచ్చితి ...
పద్మ ౩ ౩౩

ఆ. పరులపంచేఁ జేరి బ్రతికి పలాశవృత్తి
మ్మెలంగు కోకిలమ్మనకు
రసిక ౪. ౧౮౨

౩. (పర్వతాదుల) పార్శ్వ ప్రదేశము

క. ... పడమటి కొండపంచేలం బడవలకా
ఉ హరి. ౪ ౨౮౦

సీ. తాలుప్రసవత్నైన జాలంబుతో ఘూర్ణి పంచల
రొంపిఁ గలంచి యాడె
పాండు ౧. ౧౩౬.

జ: పంచేతిన్ను, పంచేపాక, పంచేపాళి, పంచేరుగు, పంచేలు పాటించు, పంచోడి¹

పంచే². విణ (సం. పంచః) అధికము, (చూ పంచేకరపాట్లు)

జ: పంచేకరపాట్లు

పంచకపాలము. సం విణ (అ. ఆ అ.) అయిదు కొప్పెరలందు సంస్కరింపఁ బడినది (పురోడాశాది)

పంచకము. సం విణ (అ ఆ అ) ౧ అయిదు కలది. ౨. అయిదు ఇచ్చి కొనఁ బడినద్ది, అయిదు వెల గలది; అయిదు జీతము కలది ౩ అయిదు వడ్డి గలది. (అప్పు మొ.)

వి అ. న ౧ అయిదింటి సమూహము (ఉదా: ఆమ్ల పంచకము.)

౨ జగడ మాడుచోటు, యుద్ధభూమి

పంచేకము¹. వి. అశ్వముయొక్క పశ్చాత్ప్రదేశము

సీ పంచేకం బన నశ్వపశ్చాత్ప్రదేశ మూ ...
ఆం భా. ౨ ౨౦౦.

గీ. పంచేకము తొమ్మ్ర విరివి రైయ పరిఢవిల్ల,
పాదరసంబువంటి, యుత్తమాశ్వంబు సాహిణి
యొకఁడు నిలుప ... సారంగ. ౧ ౭౧

పంచేకము². వి అయిదు తూములు (శ ర)

పంచేకరపాట్లు వి బ (పంచే² + కరము + పాట్లు) అత్యధిక కష్టములు.

వ .. హరివిరించులు వ ర్తించరులచేతఁ బంచే
కరపాట్లు పడి యంతఃకరణంబులఁ జింతించి.
భీమ ౪ ౧౦౭

గీ పంచేకరపాట్లు పడి తన్నుఁ బెంచి విసిగి .
కాశీ ౪ ౧౭

గీ. పెక్కుతెఱఁగుల నీరీతిఁ బెంచి విసివి, పంచే
కరపాట్లఁ బడ్డ నేపాటి రైనఁ, బణ్య
ధర్మంబు మదిలోనఁబట్టువడక, శైవధర్మంబె
ధర్మంబుగా విధించి కాశీ ౪. ౧౮

పంచకర్ణము. సం విణ (అ ఆ. అ) చెవియందు అయిదు అను సంఖ్య వాఁత వేయఁబడినది. (పశ్వాది)

పంచకోణము. సం విణ (అ ఆ అ) (గణిత) అయిదుమూలలు గలది (క్షేత్రాది.)

పంచకోలము. (సం వి అ. న) పిప్పల్యాది పంచకము. (పిప్పలి, పిప్పలీమూలము, చవ్యము, సొంటి, చిత్రమూలము.)

పంచకోశములు. (సం. వి. అ పుం. బ) ఆత్మను ఆవరించి యుండు అయిదుకోశములు (అన్నమయము, ప్రాణమయము మనోమయము, విజ్ఞానమయము, ఆనందమయము అని అయిదు.)

పంచక్రోశి. (సం. వి.) ఈ స్త్రీ ౧ అయిదు కోసులు. ౨. (అయిదుకోసులు పొడుపు అయిదు కోసులు వెడల్పు కలది) కాశి

పంచగవము. (సం. వి అ న) అయిదుగోవుల సమూహము.

పంచగవ్యము. (సం వి అ న) గోవువలనఁ గలుగు అయిదు పదార్థములు.

(పాలు, పెరుగు, నేయి, పంచితము, పేడ)

పంచగుణము. సం విణ (అ ఆ అ) అయిదింత లైనది, అయిదురెట్లు కలది

వి అ. న. అయిదుగుణములసమూహము.

పంచగుప్తము. (సం. వి అ పుం) ౧ గుప్తమగు అయిదు అవయవములు (నాలుగు కాళ్లును తలయును) గలది - తాఁబేలు

౨ చార్వాక దర్శనము, (హే ని)

పంచగువు. సం విణ (ఉ.) అయిదుగోవు లిచ్చి కొనఁ బడినది

పంచచత్వారింశత్తమము. సం = పంచచత్వారింశము

పంచచత్వారింశత్తు. సం విణ. (త్) స్త్రీ నలువదియైదింటియం దుండుసంఖ్య కలది, నలువదియైదు వి త్ స్త్రీ నలువదియైదింటియం దుండు సంఖ్య.

పంచచత్వారింశము. సం. విణ (అ ఈ అ) నలువదియయిదవది.

పంచచామరము. సం వి. అ పుం (ఛంద) ఒకానొక వృత్తము

పంచజనీనము. సం విణ (అ. ఆ అ) పంచజనులకు (= పురుషులకు) హితమైనది

పంచజనీనుఁడు. (సం వి అ. పుం.) భాండాగారికుఁడు, కోశాధ్యక్షుఁడు.

(వై. ని. హలా ని)

పంచజనుఁడు. (సం. అ పుం) పంచభూతముల నుండి పుట్టినవాఁడు. ౧ పురుషుఁడు ౨ ఒకానొక దైత్యుఁడు (శ్రీ కృష్ణుఁడు వీనిని జంపి వాని యెమ్ముకతో శంఖమును జేసికొనెను కావుననే దానికి పాంచజన్య మని పేరు వచ్చెను)

పంచత. సం వి అ స్త్రీ ౧ పంచభూతములలో లయమగుట; మృత్యువు, చావు ౨ అయిదింటి ధర్మము, పంచత్వ సంఖ్య

పంచతత్త్వము. (సం వి. అ న) ౧ అయిదు తత్త్వముల సమూహము. (పృథివి, అప్పు, తేజస్సు, వాయువు, ఆకాశము)

౨. తాంత్రికుల పంచమకారాది పదార్థములు (మద్యమాంస మత్స్యముద్రా మైథునములు) చూ. పంచమకారములు

పంచతపు(పసు)ఁడు. సం. వి. స్ పుం చుట్టు నాలుగు అగ్నులును పైని సూర్యుఁడును అను పంచాగ్నులనడుమ తపస్సు చేయువాఁడు

పంచతయము. సం విణ (అ ఈ అ) అయిదు అవయవములు గలది, పంచకము

పంచతిక్తములు. సం. వి. అ. న. బ. అయిదు చేఁదువస్తువులు

("నింబామృతావృషపటోలనిదిగ్ధికాశ్చ"— వేము, తిప్పతీఁగ, అడ్డసరము, చేఁతి పొట్ల, వాఁకుడు)

పంచేతిన్నా = పంచేరుఁగు. (√పంచే1.)

క. నిలిచి యతి కొంతదింతం, బలవించుచుఁ
బంచేలిక్న్నపైఁ బడి వలకేల్, దలక్రిందం
జేరిచికొని, పెలపెలపై నిద్ర లేక వేఁగుచు
నుండెఁ . కేం. పంచ. ౧ ౨౪౪.

సీ. అచ్చపైఁ వాకిట రచ్చబోయి మెఱుంగు
పంచేలిక్న్నలు గొప్ప పారిగోఁడ ..
శుక ౨ ౪౦౭.

పంచత్తు. సం వి త్ స్త్రీ అయిదింటి సమూహము.

పంచత్రింశత్తమము. సం — పంచత్రింˇము

పంచత్రింశత్తు. సం విణ (త్) స్త్రీ ముప్పదియైదింటియందుండు సంఖ్య కలిగి వి త్ స్త్రీ ముప్పదియైదింటియందుండు సంఖ్య

పంచత్రింశము. సం విణ (అ ఈ అ) ముప్పదియైదవది.

పంచత్వము. సం వి అ న = పంచతి

పంచదశ. సం విణ (న్) పదియేను (తెలుఁగున వృత్తియందు పూర్వావయవముగానే యుండును). ఉదా ' పంచదశ దినములు

పంచదశము. సం విణ. (అ ఈ అ) పదియేనవది.

పంచదశాహికము. సం విణ (అ ఆ అ.) పదియేను దినములు జరుగునది (వ్రతాది)

పంచదశి. సం వి ఈ స్త్రీ ౧ పదియేనవ తిథి; (పూర్ణిమ, అమావాస్య) ౨ పదియేను ప్రకరణములు గల గ్రంథము.

పంచేదార. వి (సం పంచసారః అని శ. ర.) చక్కెర.

గీ. పైత్యదోషోదయంబునఁ బరుస పైన, జిహ్వ
కకుఁ బంచేదారయుఁ జేదు గాదె ...
పైడి. ౨. ౭౨.

ఉ. అంగభూపకా, కాయకయంత్రకుత్సృష్టి
మిశ్ర దల్లనఁ ద్రళ్లఁగ జేసి యేలెన్,
తీయఁగఁ బంచేదార పెనుతీయఁగఁ బల్కె
నసుక్ ద్వితీయఁగన్
విజ. వి ౧ ౯౪.

సీ. శర్కరాహ్వయములు చేక్కెర యనఁగను
బంచేదార యనంగఁ బరఁగుచుండు ...
ఆం భా. ౨ ౨౫౧.

పంచదీర్ఘము. సం విణ (అ ఆ అ) దేహమందు దీర్ఘములుగా నుండు అయిదుభాగములు కలవాఁడు. (అవి 'చేతులు, కన్నులు, కడుపు, నాసాద్వయము, స్తనముల నడిమిభాగము' అని కొందఱు—'బాహువులు, నేత్రములు మోఁకాళ్లు, ముక్కు, చెక్కిలి మీఁదిభాగము' అని మఱికొందఱు. ఈ యైదును దీర్ఘములుగా నుండుట ప్రశస్తమని సాముద్రిక శాస్త్రము).

పంచదేవతలు. (సం. వి. ఆ. స్త్రీ బ.) అయిదుగురు దేవతలు (ఆదిత్యుఁడు, అంబిక, గణనాథుఁడు, శివుఁడు, విష్ణువు)

పంచధా. (సం అవ్య.) అయిదు విధములుగా, అయిదు భాగములుగా. (దీనికి తెనుఁగున వ్యస్త ప్రయోగము లేదు)

పంచనఖము. సం. విణ (అ. ఆ ఈ. అ.) అయిదుగోళ్లు కలది. (మృగము.) (వి. అ. పుం) ౧ అయిదుగోళ్లు గల మృగము (చెవులపిల్లి, ఏదుపంది, కాఁబేలు, ఖడ్గమృగము, ఉడుము. ఇవి భక్షింపఁదగిన పంచనఖ మృగములు అని స్మృతి.) ౨. ఏనుఁగు 3 కాఁబేలు. ౪. సింహము. ౫. పులి.

పంచనదము. సం. వి అ. న. అయిదునదుల సమాహారము, అయిదునదులు. (పుం.) ('శతద్రువు, విపాశ, ఇరావతి, చంద్రభాగ, వితస్తి' అను అయిదు నదులు గల ప్రదేశము.) పంజాబు.

పంచనవతము. సం. వి. (అ. ఈ. అ.) తొంబదియైదవది

పంచనవతి. సం. వి. ఇ. స్త్రీ. తొంబదియైదింటియందుండు సంఖ్య కలది, తొంబదియైదు వి. ఇ. స్త్రీ. తొంబదియైదింటియందుండు సంఖ్య

పంచనవతితమము. సం. = పంచనవతము

పంచని. సం. వి. ఈ. స్త్రీ. శారిశృంఖల, పిక విస మగు పాచిక

పంచనింబము. (సం. వి. అ. న.) వేపచెట్టు యొక్క బెరడు, పువ్వు, పండు, వేరు, ఆకు అను యైదుభాగములు

పంచపంచాశత్తమము. సం. =పంచపంచాశత్తు

పంచపంచాశత్తు. సం. వి. (త్) స్త్రీ. ఏబదియైదింటియందుండుసంఖ్య కలది, ఏబదియైదు (వి. స్త్రీ.) ఏబదియైదింటియందుండుసంఖ్య

పంచపంచాశము. సం. వి. (అ. ఈ. అ.) ఏబదియైదవది

పంచపక్షి. సం. వి. న్. పుం. అయిదు పక్షులను బట్టి భూతభవిష్యద్వర్తమానములు తెలిసికొన సాధన మగు శాస్త్రము (వాచ.)

పంచపత్రిము. సం. వి. అ. పుం. చండాల కందము, మాలకంద. ‡

పంచపది. సం. వి. ఈ. స్త్రీ. 1 అయిదు పదములు 2. ఋగ్భేదము 3 కుశద్వీపమందలి నదీ విశేషము.

పంచపర్ణిక. సం. వి. ఆ. స్త్రీ. గోక్షురము, పల్లేరు. ‡

పంచపర్వములు. సం. వి. వ. న. బ. అయిదు పర్వములు (అష్టమి, చతుర్దశి, పున్నమ, అమావాస్య, సూర్యసంక్రాంతి).

పంచపల్లవములు. (సం. వి. అ. న. బ.) 1. (గంధకర్మమునందు = వాసన కట్టుటయందు) మామిడి, నేరేడు, వెలగ, మాదీఫలము, బిల్వము.

2 (వైదికకర్మమున) కలశములమీద నుంచదగినవి. మామిడి, రావి, మఱ్ఱి, మేడి, జువ్వి

3 (తాంత్రిక కర్మమందు) పనస, మామిడి, రావి, మఱ్ఱి, పొగడ

పంచేపాశ = పంచే', పంచౌది (శ. ర.)

పంచపాత్తు. సం. వి. (ద్. పదీ. ద్) అయిదు పాదములు గలది

పంచపాత్ర(ము). సం. వి. అ. న. 1. అయిదు పాత్రల సమూహము

2 వెడల్పుమూతి గల లోహపాత్రము.

పంచపాది. సం. వి. (ద్. నీ. ద్) అయిదు పాదములు కలది వి. ఈ. స్త్రీ. అయిదు పాదములు.

పంచేపాళి = పంచే¹. (చి. ని. వా.)

పంచపితలు. సం. వి. ఋ. పుం. బ. అయిదు గురు తండ్రులు.

శ్లో. జనకశ్చోపనేతా చ యశ్చ కన్యాం ప్రయచ్ఛతి, అన్నదాతా భయత్రాతా పంచైతే పితరః స్మృతాః.

పంచపిత్తము. సం. వి. అ. న. అయిదు పిత్తములు. (వరాహచ్ఛాగమహిషమత్స్యమయూర పిత్తములు)

పంచపుష్పములు. సం. వి. అ. న. బ. అయిదు పుష్పములు.

(శ్లో. చంపకామ్ర శమీపద్మకరవీరం చ పంచకం).

పంచప్రదీపము. సం. విణ. (అ. ఆ అ) అయిదు దీపములు కలది. వి అ. న. నీరాజనమునకు అంగమగు అయిదువత్తుల దీపము

పంచప్రాణములు. సం వి. అ. పుం. ప్రాణము, అపానము, వ్యానము, ఉదానము, సమానము అను అయిదు ప్రాణవాయువులు

పంచప్రాసాదము. సం వి అ పుం నాలు గోపురములును వానికి నడుమ నున్నదై పై శిఖరమును గల దేవాలయము

పంచెబంగాళము. విణ (పంచయు + బంగాళము) చెల్లాచెదర గయినది; దృగ్గోచర మగు

గీ. తిరిగ్రాడు విడిచి బృందారకాసురకోటి పంచె బంగాళమై పాఱిపోరె
భీము ౪ ౬౧

గీ. వెలఁది యిచ్చటి సంపెంగవిరులు గహన, దేవతలయిండ్ల నిత్తిన దీపశిఖలు, గాక యుండినఁ బంచెబంగాళ మగుచుఁ, బోవు బత్తిమదకౌ పోటుపోమము .
వసుచ ౨ ౬౬.

సీ. నోగినల్ ద్రొక్కించు సిరిసేనాంగి బంగాళముల్ పంచెబంగాళముగను
దశా ౧౨ ౧౩ ప్రబంధ శిరా

గీ. అగపడకపోరె విచ్చుచెలుగ్గరుల్యో ననఁగఁ, గంటఁ బడదరెయోఁ బంచెబంగాళమరెయో, ననఁగ దృగగోచరంబరెయో ననుట చెల్లు
ఆం శే ౧౭

పంచబలలు. సం వి అ. స్త్రీ బ బల = ముత్తవపులగము, నాగబల = జిబిలిక, ఒక జాతిబీజ; మహాబల = పెద్దముత్తవపులగము, అతిబల = బిలును; రాజబల = గొంతెమగోరు అనునయిదు బలలు

పంచబాణుఁడు. సం వి. అ. పుం. ("శ్లో అరవిందమశోకం చ చూతం చ నవమల్లికా, నీలోత్పలం చ పంచైతే పంచబాణస్య సాయకాః") తామరపువ్వు, అశోకము, మామిడి, నవమల్లిక, నల్లకలువ అను అయిదు బాణములు కలవాఁడు మన్మథుఁడు

పంచభద్రము. సం విణ. (అ. ఆ. అ) ౧ అయిదు మంచిగుణములు గలది. ౨. అయిదు మంచివస్తువులు గలది ([illegible]) ౩ అయిదు శుభలక్షణములు గలది (గుఱ్ఱము [illegible]) వి అ పుం వీపు, రొమ్ము, ముఖము, ప్రక్కలు అను వీనియందు మంచిసుళ్లు గల గుఱ్ఱము. న (వైద్య) తిప్పతీఁగె, పాపట, తుంగముస్తె, నేలవేము, సొంటి ఈ యయిదు వస్తువులతోఁ జేసిన కషాయము

పంచభుజము. సం విణ (అ. ఆ అ.) (క్షేత్రగ) పంచకోణములు గలది (క్షేత్రము).

పంచభూతములు. సం వి అ. న బ పృథివి అప్పు, తేజస్సు, వాయువు, ఆకాశము అను అయిదు భూతములు

పంచమంగళము. సం వి అ పుం స్తనకుంభచూచికావక్త్రో మధ్యములయందు మంచిసుళ్లు గల గజము (శ [illegible])

పంచమకారములు. సం వి అ న బ (తాంత్రిక) మద్యము, మాంసము, మత్స్యము, ముద్ర, మైథునము అను మకారాదులైదు.

(పృథుకాస్తండులా భృష్టా గోధూమ చణకాదయః = అటుకులు, వేఁచిబియ్యము గోధుమలు సెనఁగలు మొదలగునవి ము యనఁబడును

పంచమము. సం. విణ (అ. ఈ అ) అయిదవది. వి అ. పుం. ౧ పంచమస్వరము ౨ రాగభేదము. 3. వర్గమందు అయిదవవర్ణము, అనునాసికవర్ణము. న. (తాంత్రిక పరిభాష. అయిదవ మకారము.) మైథునము.

2

పంచమహాపాతకములు. సం. వి. అ. న. బ. బ్రహ్మహత్య సురాపానము స్వర్ణస్తేయము గురుతల్పగమనము ఈ పై నాలుగు పాతకములు చేసినవారితోఁ గలిమి అను అయిదు గొప్ప పాపములు.

పంచమహాయజ్ఞములు. సం. వి. అ. పుం. బ. దేవ యజ్ఞము భూత యజ్ఞము పితృ యజ్ఞము బ్రహ్మ యజ్ఞము మనుష్య యజ్ఞము అను అయిదు మహాయజ్ఞములు (ఇవి గృహస్థునకు విహితనిత్యకృత్యములు.)

పంచమాస్యము. సం. విశే. (అ. ఆ. అ.) అయిదు మాసముల కాలమాటు కలుగునది (వి. అ. పుం.) (పంచమస్వరము ఆస్యమందుఁ గలది) కోయిల. (వాచ.)

పంచమి. సం. వి. ఈ. స్త్రీ. ౧. (జ్యోతి) పక్షమునందు అయిదవ తిథి. ౨. అయిదవ విభక్తి. 3. సత్తి మాడు పలక

పంచేము¹. విశే. ౧. చెదరిన. ౨. ధ్వస్తము (గ్రా. పంచేముపాడు.)
జ: పంచేబంగాళము, పంచేముపాడు

పంచేము². వి. ఇతరులను వశపఱచుకొనుటకు, బహిరంగముగా చేసెడి యుపకారాదికము ఇది లంచేము పదపూర్వకముగనే కానవచ్చుచున్నది

సీ. దొర కాప్తులై కార్యసరణి దప్పెడి కవీశ్వ
రులకు లంచేపంచేమ్ము లొసఁగి ...
శుక. ౪. ౯౧

ద్వి. ... ఆతనిచేత మీరు, లంచేపంచేంబులు
లాభుగా నంది, వంచనచేసి విశ్వాసంబు
దక్కి, అడఁచిన మీ యాట ఖండింతు ననిన
ద్వి. పరమ ౩. ౭౫౧

పంచము. సం. విశే. (అ. ఆ. అ.) విస్తృతము, విరివి యైనది (ఉదా: పంచాననము.)

పంచముఁడు. సం. వి. అ. పుం. చండాలుఁడు, బ్రాహ్మణ స్త్రీయందు శూద్రునకు జనించిన సంకీర్ణ జాతివాఁడు

పంచముఖము. సం. వి. అ. పుం. ౧. (అయిదు ముఖములు గలది) అయిదు మొనలు గల బాణము ౨. (విశాలముఖము గలది) సింహము.

పంచముద్రలు. సం. వి. ఆ. స్త్రీ. బ. దేవతార్చనమునందుఁ జేయఁదగు నయిదు ముద్రలు (ఆవాహని, స్థాపని, సన్నిధాపని, సంబోధని, సమ్ముఖీకరణి, ఇవి పంచముద్రలు.)

పంచేముపాడు = బగ్గముపాడు విశే. (పంచేము + పాడు)

౧ చెల్లాచెదరైనది, మిక్కిలి చెదరినది.

సీ. బంటుతనము డించి పంచేముపాలై గరు
డుల యత్నులు గగనచరులు ...
వరాహ. 3. ౫౯

౨ బగ్గముపాడు, మిక్కిలిపాడు, ధ్వస్తము

సీ. కుంచాణి విదళించి గొడుగుచింత జయించి
బాగూరు పంచేముపాగు చేసి ...
వరాహ. ౧. ౩౦.

పంచముష్టికము. సం. వి. అ. పుం. యవాది ముష్టిపంచకముతోఁ జేసిన కషాయభేదము. (యవ, కోల, కుళుత్థ, ముద్గ, మూలక, కుంతులు యవాదులు. వీనిని పిడికెఁడేసి వేసి కాఁచిన కషాయము.)

పంచమూత్రము. సం. వి. అ. న. ఆవు, ఆఁడు మేఁక, ఆఁడుగొఱ్ఱె, గేదె, ఆఁడుగాడిద. ఈ అయిదింటి మూత్రములు

పంచమూలములు. సం. వి. అ. న. బ. అయిదు వేళ్లు.
(శాలపర్ణి, పృశ్నిపర్ణి, వార్తాకి, కంటకారిక, గోక్షురము, అనువాని వేళ్లు « బిల్వము,

అగ్ని మంథము, శ్యోనాకము కాశ్మరి, పాటల అనువాని వేళ్లు" అని కొందఱు.)

పంచమూలి. సం. వి. ఈ. స్త్రీ. కాలపర్ణి, పృశ్నిపర్ణి, బృహతి, కంటకారిక, గోక్షురము అనువాని వేళ్ల సముదాయము

పంచయామము. సం. వి. అ. పుం. దివసము, పగలు (రాత్రి నాలుగు జాములలోను మొదటి అఱజామును కడపటి అఱజామును పగటిభాగములోఁ జేరును)

పంచరత్నములు. సం. వి. అ. న. బ. వ. నీలము, వజ్రము, పద్మరాగము, మౌక్తికము, ప్రవాళము. (సువర్ణము, బంగారు, రజతము, వెండి, ముత్యము, రాజావర్తము, ఒకజాతి నల్లమణి, ప్రవాళము, పగడము. అని కొందఱు) "బంగారు, వజ్రము, నీలము, పద్మరాగము, మౌక్తికము" అని కొందఱు) ౨. శ్రేష్ఠమగు అయిదు వస్తువులు (పద్యాది)

పంచరస. సం. వి. ఆ. స్త్రీ. (అధికరసము కలది) ఆమలకి ఉసిరిక

పంచరాత్రము. సం. వి. అ. న. ౧. అయిదు రాత్రుల సమాహారము ౨. నారదాదిప్రణీతమై జ్ఞానోపదేశకమగు గ్రంథభేదము

పంచరాశికము. సం. వి. అ. న. (గణిత) పంచరాశులను గూర్చిన గణితభేదము

పంచేరించు. = పంచారించు. (పెద్ద దగు)

సీ. కొన వెండ్రుకలు పట్టుకొని పంచేరించిన
పంచాననంబులఁ బట్టితెచ్చి ..
పి. శకుం ౪ ౭౩

పంచే(ట)రుఁగు. వి. (పంచే+అరుఁగు) పంచేతిన్నె.

ఉ. ... తన కాంతఁ బాయక, కొప్పుపూలోఁడి
పంచేరుఁగునందు వెతంబడి యున్నవాఁడు.
పరమ. ౩. ౨౧౩.

ఉ. మూఁడవ దినంబులందు మునకౌనలఁ బంచే
టరుఁగు మీఁదటన్ హర. ౨. ౪౦.

చ. మతిరయిక వాటి ప్రొద్దునను మానక పంచే
టరుఁగునైని దా, నిరవుగ నెచ్చెలిం గదిసి
యెంత ప్రియోక్తులు పల్కుచుండు .
విల్హ. ౩ ౧౩౩.

పంచలక్షణము. సం. విణ. (అ. ఆ. అ.) అయిదు లక్షణములు గలది వి. అ. న. అయిదు విషయములనుగూర్చి చెప్పునది పురాణము శ్లో. సర్గశ్చ ప్రతిసర్గశ్చ వంశో మన్వంతరాణి చ, వంశానుచరితం చైవ పురాణం పంచలక్షణమ్.

పంచలవణములు. సం. వి. అ. న. బ. అయిదు లవణములు

(కాచకము, గాజుప్పు, సైంధవము; ఇందుప్పు, సాముద్రము; సముద్రపుటుప్పు; బిడము, బిడ్లవణము; సౌవర్చలము.)

పంచలాంగలకము. సం. వి. అ. న. అయిదు నాఁగళ్లతో సేద్యము చేయఁదగినంత భూమిని దానము సేయుట, మహాదానము

పంచేలుపాటించు. స. క్రి. (√పంచే) శ్రమకలిగించు, బాధకలిగించు

క. పంచముఖ మధ్యమునకు నై, పంచసమంచ
త్కాశ్రప్రపంచమునకి నీ, పంచశరకేళి వంచన,
పంచేలు పాటించు టరుదె పంచజహా ...
రా. వి. ౪. ౧౧౦

పంచలోహములు. సం. వి. అ. న. అయిదు లోహములు (బంగారు, వెండి, రాగి, తగరము, సీసము.)

పంచవక్త్రము. సం. = పంచాస్యము.

పంచవక్త్రుఁడు. సం వి ణ. (అ ఆ అ) అయిదు ముఖములు గలవాఁడు వి. అ పుం. (సద్యోజాత వామదేవా ఘోరతత్పురుషేశానములను పంచ ముఖములు గలవాఁడు శివుఁడు (ఇట్లే : పంచాస్యుఁడు, పంచముఖుఁడు, పంచాననుఁడు లోం)

పంచవటము. సం వి అ పుం యజ్ఞోపవీతము, జంధెము

పంచవటి. సం వి ఈ స్త్రీ ౧. అశ్వత్థము, బిల్వము, వటము, ధాత్రి, అశోకము అను అయిదు వటముల సమాహారము

౨. దండకారణ్యమందలి యొక ప్రదేశము, (ఇందు శ్రీరాముఁ డరణ్యవాసకాలమున వసించియుండెను. ఇది యిప్పటి 'నాసిక' అనుచోటికి రెండు మైళ్ల దూరమున నున్నది)

పంచవన్నె(న్నియ) మి విణ అయిదు వర్ణములు కలది

చ. జిలిబిలికమ్మఁ దేనియలు చిల్కఁగఁ బల్కెడు
పంచవన్నెగా, చిలుకల పంజరాలగమిచే
నలరారెడు రంగమంటపం, బలసతసెక్క
చంద్రా ౫ ౯౨ శివరా ౨ ౨౬

వి అయిదువర్ణములు గల చిలుక (ఇది మన్మథుని వాహనము)

సీ. పంచవన్నియతోడఁ బ్రసవవారాముని సెజ్జ
చిచ్చులకంట జట్టినాఁడు భీమ ౧ ౧౧౦

౩. అయిదు రంగులు

సీ. పంచ వన్నెలరోఁగ పట్టె పొందుగఁబైచి
గ్రొద్దు నిద్దపుసేన బూదిఁబూసి ...
శారంగ. 3 ౧౬౧

పంచవర్గము. సం వి. అ పుం అయిదింటి సమాహారము, పంచత్తు (పంచ భూతములు, పంచేంద్రియములు, పంచమహాయజ్ఞములు లోం)

పంచవర్ణము. సం విణ (అ ఆ. అ) అయిదు వర్ణములు కలది వి అ. న అయిదు వన్నెల పిండిముగ్గు

పంచవల్కలములు. సం వి. అ న ౩ మఱ్ఱి, రావి, జువ్వి, మేడి, ప్రబ్బ యనెడి యైదింటి బరడులు

పంచవార్షికము. సం విణ (అ ఆ అ) అయిదేండ్ల కొకమాటు కలుగునది

పంచవింశకుఁడు. సం విణ. (అ శా అ) ఇరువదియైదవవాఁడు

పంచవింశతి. సం విణ ఇ స్త్రీ ఇరువదియైదింటియం దుండు సంఖ్య కలది, ఇరువదియైదు వి. ఇ స్త్రీ ఇరువదియైదింటియం దుండు సంఖ్య

పంచవింశతితమము. సం = పంచవింశము

పంచవింశము. సం విణ (అ ఈ అ) ఇరువగియైదవది

పంచవిధప్రకృతులు. సం వి ఇ స్త్రీ ౩. అయిదు రాజ్యాంగ ప్రకృతులు అమాత్యుఁడు, రాష్ట్రము, దుర్గము, అర్థము, దండము)

పంచవృత్తి. సం వి. ఇ స్త్రీ ౧ (ప్రమాణ విపర్యయ, వికల్ప, నిద్రా, స్మృతులు అను నైదు వృత్తులుగల) మనస్సు.

౨ (ప్రాణాపానవ్యానోదానసమాన వృత్తులు గల) దేహవాయువు

పంచశరుఁడు. సం = పంచబాణుఁడు.

పంచశాఖము. సం. విణ. (అ. ఆ. అ.) అయిదు శాఖలు గలది. వి అ. పుం. ౧ (అయిదు వ్రేళ్లు అను అవయవములు గలది) చేయి. ౨. (పెద్ద అవయవములు గలది.) ఏనుఁగు.

పంచశిఖము. సం. వి. అ. పుం. (పెద్ద జూలు కలది) సింహము

పంచషములు. సం. విణ. (అ. ఆ. అ.) బ. అయిదాఱు. (పంచషదినములు = అయిదాఱు దినములు)

పంచషష్టము. సం. విణ. (అ. ఈ. అ.) అఱువదియైదవది

పంచషష్టి. సం. విణ. ఇ. స్త్రీ. అఱువదియైదింటియం దుండు సంఖ్య గలది. అఱువదియైదు. వి. ఇ. స్త్రీ. అఱువదియైదింటియం దుండు సంఖ్య

పంచషష్టితమము. సం. = పంచషష్టము

పంచసప్తతము. సం. విణ. (అ. ఈ. అ.) డెబ్బదియైదవది.

పంచసప్తతి. సం. విణ. ఇ. స్త్రీ. డెబ్బదియైదింటియం దుండు సంఖ్య గలది, డెబ్బదియైదు. వి. ఇ. స్త్రీ. డెబ్బదియైదింటియం దుండు సంఖ్య

పంచసప్తతితమము. సం. = పంచసప్తతము

పంచసస్యములు. సం. వి. అ. న. బ. వడ్లు, పెసలు, తిలలు, మినుములు, యవలు అను నయిదు సస్యములు. (యవలు అనుచోట ఆవాలు అని కొందఱు)

పంచసుగంధకము. సం. వి. అ. న. కర్పూరము, కక్కోలము, లవంగ పుష్పము, పోఁక, జాజికాయ యనెడి యైదింటిని సమభాగములుగాఁ గూర్చిన పరిమళద్రవ్యము

పంచసూనలు. సం. వి. ఆ. స్త్రీ. బ. అయిదు ప్రాణివధ స్థానములు (కండని = కత్తిపీఁట మొ. పేషణి = సన్నెకల్లు, ఱోలు మొ. చుల్లి = ప్రొయ్యి, మార్జని = చీఁపురు, ఉదకుంభి = నీళ్లకడవ అను నైదును కీటకవధ స్థానములు ఈ దోషముల పరిహారమునకే పంచయజ్ఞములు గృహస్థులకు విధింపఁబడినవి)

పంచహాయనము. సం. విణ. (అ. ఈ. అ.) అయిదేండ్ల యీడు గలది (బాలాది) (అ. ఆ. అ.) అయిదేండ్ల యీడు గలది (గృహాది)

పంచాంగగుప్తము. సం. వి. అ. పుం. గుప్తమైన పంచాంగములు (నాలుగు కాళ్లను తలయు) గలది కచ్ఛపము, తాఁబేలు

పంచాంగిమయ్య. మి. వి. (పంచాంగము + అయ్య) పంచాంగము చదువు బ్రాహ్మణుఁడు

సీ. పంచాంగమయ్యకుఁ బాగ సమర్పించు
నట్టువకానికిఁ బెట్టు మురువు.

హంస. ౫. ౧౩౪

పంచాంగము. సం. విణ. (అ. ఆ. ఈ. అ.) అయిదు అంగములు గలది. వి. అ. పుం. ౧. కూర్మము, తాఁబేలు. ౨. పంచభద్ర మనెడి అశ్వవిశేషము. ౩. తిథివారనక్షత్రయోగకరణములను తెలుపు గ్రంథము

ద్వి. అఱువు దోపఁతియుఁ బంచాంగంబు ముట్టెఁ,
బగిగిన కిరతిత్తి పత్త్రిసంచి.

ద్వి. హరిశ్చ. ౪. ౫౦౩.

పంచాంగములు. (నీతి) ఉపాయము, సహాయము, దేశకాల విభాగము, ఆపదప్రతిక్రియ, కార్యసిద్ధి.

(జ్యోతి) తిథివారనక్షత్రయోగకరణములు

(ప్రణామ) బాహువులు, మోఁకాళ్లు, శిరస్సు, ఱొమ్ము, నేత్రములు

(వృక్ష) ఆకు, పువ్వు, పట్ట, ఫలము, వేరు

(అభినయ) మనస్సు, కన్నులు, కనుబొమలు, చేతులు, కాళ్లు.

పంచవక్త్రుఁడు. సం వి ణ (అ ఆ అ) అయిదు ముఖములు గలవాఁడు వి అ పుం (సద్యోజాత వామదేవా ఘోరతత్పురుషేశాన ములను పంచ ముఖములు గలవాఁడు శివుఁడు (ఇట్లే: పంచాస్యుఁడు, పంచముఖుఁడు, పంచాననుఁడు మొ)

పంచవటము. సం వి అ పుం యజ్ఞోపవీతము, జందెము

పంచవటి. సం వి ఈ స్త్రీ ౧ అశ్వత్థము, బిల్వము, వటము, ధాత్రి, అశోకము అను అయిదు వటముల సమాహారము.

౨. దండకారణ్యమందలి యొక ప్రదేశము, (ఇందు శ్రీరాముఁ డరణ్యవాసకాలమున వసించియుండెను ఇది యిప్పటి ‘నాసిక’ అనుచోటికి రెండుమైళ్ల దూరమున నున్నది)

పంచవన్నె(న్నియ). మి విశే అయిదు వన్నెలు కలది

చ. బిలబిలిక మ్మఁదేనియలు చిల్కఁగఁ బల్కెడు
పంచవన్నెగా, చిలుకల పంజరాలగమిచే
నలరారెడు రంగమండపం, బలసత శెక్కె
చంద్రా ౧ ౯౨ శివరా ౨ ౨౬

వి. అయిదువన్నెలు గల చిలుక (ఇది మన్మథుని వాహనము)

సీ పంచవన్నియతోడఁ బ్రసవబాణుని సెజ్జి
చిచ్చుఁగంట జొత్తినాఁడు భీమ ౧ ౧౧౦

బ. అయిదు రంగులు

పీ. పంచ వన్నెలరాగ పట్టె పొందుగఁ బైచి
ప్రొద్దు నిద్దపు మేన బూదిఁబూసి ..
పారంగ. 3. ౧౨౧

పంచవర్గము. సం వి. అ పుం అయిదింటి సమూహము, పంచత్తు (పంచ భూతములు, పంచేంద్రియములు, పంచమహాయజ్ఞములు మొ)

పంచవర్ణము. సం విశే. (అ ఆ అ.) అయిదు వర్ణములు కలది వి అ. న అయిదు వన్నెల పిండిముగ్గు

పంచవల్కలములు. సం వి అ న బ. మఱ్ఱి, రావి, జువ్వి, మేడి, ప్రబ్బ యనెడి యైదింటి బరడులు

పంచవార్షికము. సం విశే (అ ఆ అ) అయిదేండ్ల కొకమాటు కలుగునది

పంచవింశకుఁడు. సం విశే. (అ. ఆ అ.) ఇరువదియైదవవాఁడు

పంచవింశతి. సం విశే ఇ స్త్రీ ఇరువదియైదింటియం దుండు సంఖ్య కలది, ఇరువదియైదు వి. ఇ స్త్రీ ఇరువదియైదింటియం దుండు సంఖ్య

పంచవింశతితమము. సం = పంచవింశము

పంచవింశము. సం విశే (అ ఈ అ) ఇరువదియైదవది

పంచవిధప్రకృతులు. సం వి ఇ స్త్రీ బ అయిదు రాజ్యాంగ ప్రకృతులు అమాత్యుఁడు, రాష్ట్రము, దుర్గము, అర్థము, దండము)

పంచవృత్తి. సం వి. ఇ స్త్రీ ౧ (ప్రమాణ విపర్యయ, వికల్ప, నిద్రా, స్మృతులు అను నైదు వృత్తులుగల) మనస్సు

౨ (ప్రాణాపానవ్యానోదానసమాన వృత్తులు, గల) దేహవాయువు.

పంచశరుఁడు. సం = పంచబాణుఁడు.

పంచశాఖము. సం. విశే. (అ. ఆ. అ.) అయిదు శాఖలు గలది. వి. అ. పుం ౧. (అయిదు వ్రేళ్లు అను అవయవములు గలది.) చేయి. ౨. (పెద్ద అవయవములు గలది.) ఏనుఁగు.

పంచశిఖము. సం. వి అ పుం (పెద్ద జూలు కలది) సింహము

పంచషములు. సం విణ (అ ఆ అ) బ అయిదాఱు. (పంచషడ్దినములు = అయిదాఱు దినములు.)

పంచషష్టము. సం విణ (అ ఈ అ) అఱువదియైదవది

పంచషష్టి. సం విణ ఇ స్త్రీ. అఱువదియైదింటియం దుండు సంఖ్య గలది అఱువదియైదు. వి ఇ స్త్రీ అఱువదియైదింటియం దుండు సంఖ్య

పంచషష్టితమము. సం = పంచషష్టము

పంచసప్తతము. సం విణ (అ ఈ అ) డెబ్బదియైదవది.

పంచసప్తతి. సం విణ ఇ స్త్రీ డెబ్బదియైదింటియం దుండు సంఖ్య గలది, డెబ్బదియైదు వి. ఇ స్త్రీ. డెబ్బది యైదింటియం దుండు సంఖ్య

పంచసప్తతితమము. సం = పంచసప్తతము

పంచసస్యములు. సం వి అ న బ [illegible], పెసలు, తిలలు, మినుములు, యవలు అను నయిదు సస్యములు (యవలు అనుచోట ఆవాలు అని కొందఱు)

పంచసుగంధకము. సం. వి అ న కర్పూరము, కంకోలము, లవంగ పుష్పము, పోఁక, జాజికాయ యనెడి యైదింటిని సమభాగములుగాఁ గూర్చిన పరిమళద్రవ్యము

పంచసూనలు. సం. వి. ఆ స్త్రీ బ. అయిదు ప్రాణివధ స్థానములు. (కండని = కత్తిపీఁట మొ. పేషణి = సన్నికల్లు, ఱోలు మొ చుల్లి = ప్రొయ్యి, మార్జని = చీపురు, ఉదకుంభి = నీళ్లకడవ అను నైదును కీటకవధ స్థానములు ఈ దోషముల పరిహారముకొఱకే పంచయజ్ఞములు గృహస్థులకు విధింపఁబడినవి)

పంచహాయనము. సం విణ (అ. ఈ అ) అయిదేండ్ల యీడు గలది (బాలాది) (అ ఆ అ) అయిదేండ్ల యీడు గలది (గృహాది)

పంచాంగగుప్తము. సం వి అ పుం గుప్తమైన పంచాంగములు (నాలుగు కాళ్లను తలయు) గలది కచ్ఛపము, తాఁబేలు

పంచాంగమయ్య. మి వి (పంచాంగము + అయ్య) పంచాంగము చప్పు బ్రాహ్మణుఁడు

సీ పంచాంగమయ్యకుఁ బాగ సమర్పించు
నట్టువకానికిఁ బెట్టు మురువు . .

హంస ౫ ౧౩౮

పంచాంగము సం విణ (అ ఆ ఈ అ) అయిదు అంగములు గలది వి. అ పుం ౧ కూర్మము, తాఁబేలు ౨. పంచభద్ర మనెడి అశ్వవిశేషము ౩ తిథివారనక్షత్రయోగ కరణములను తెలుపు గ్రంథము

ద్వి అలవు దోపతియుఁ బంజాంగంబు ముష్టిఁ,
బిగిగిన కిరతిత్తి పత్త్రాలసంచి .

ద్వి హరిశ్చ ఉ. ౫౦౩

పంచాంగములు. (నీతి) ఉపాయము, సహాయము, దేశకాల విభజనము, ఆపదకు ప్రతిక్రియ, కార్యసిద్ధి.

(జ్యోతి) తిథివారనక్షత్రయోగ కరణములు

(ప్రణామ) బాహువులు, మోఁకాళ్లు, శిరస్సు, ఱొమ్ము, నేత్రములు

(వృక్ష) ఆకు, పువ్వు, పట్ట, ఫలము, వేరు

(అభినయ) మనస్సు, కన్నులు, కనుబొమలు, చేతులు, కాళ్లు.

(ఉపాసన) జపము, హోమము, తర్పణము, అభిషేకము, బ్రాహ్మణభోజనము

(పూజ) మానసిక ప్రార్థనము అర్ఘ్యము, అభిషేకము, నైవేద్యము, బ్రాహ్మణభోజనము

పంచాంగి. సం వి ఈ స్త్రీ ౧ అయిదంగముల సమాహారము. ౨. ఏనుఁగునకు నడుమునఁ గట్టెడి తోలు 3 ఖలీనము, కళ్లెము (శే ని)

పంచాంగుళము. సం విణ (అ ఆ అ) అయిదంగుళముల కొలఁది గలది వి అ పుం ౧ ఆముదపుఁ జెట్టు ౨ అయిదు వ్రేళ్లు గల వ్రానితోఁ జేసిన ధాన్యాది విక్షేపణకాష్ఠము

పంచాంగుళి. సం విణ (ఇ) అయిదంగుళములు (వ్రేళ్లు) గలది (హస్తము)

పంచాక్షరము. సం విణ (అ ఆ అ) అయిదక్షరములు గలది వి అ న ౧ పంచాక్షరీ మంత్రము ౨. (అకారోకారమకారనాదబిందువులు గల అక్షరము) ప్రణవము, ఓంకారము.

పంచాక్షరి. సం వి ఈ స్త్రీ ౧ అయిదక్షరముల సమాహారము ౨. అయిదక్షరములు గల మంత్రము.

పంచాగ్నులు. సం వి ఇ పుం బ ౧ దక్షిణాగ్ని గార్హపత్యము ఆహవనీయము, సభ్యము, ఆవసథ్యము అను నయిదు అగ్నులు ౨ నాలుగు దిక్కులందు నుండు అగ్నులును, మీఁదుండు సూర్యుఁడును అను నయిదు అగ్నులు

పంచోణము. వి శిల్పము (చి ని) మా పంచోణమువాఁడు

జ : పంచోణమువాఁడు.

పంచోణమువాఁడు. వి (√పంచోణము) శిల్పి.

క. కంచును రాగియు వెండియుఁ గాంచనమును
మౌక్తికాదికములగు మణులుం, బంచో
ణము వారిండ్లకుఁ, గొంచక కొనివత్తు రమ్మ
కొనుటకుఁ జోరుల్ ... హైజ ౮ ౪౮.

వ అచ్చటి పంచోణంబువారు వినునట్లుగా నప్పటప్పటికి నాగపట్టన ప్రసిద్ధ శైవాయతనంబు గన్నపోరాయ నని పలుకుచుండ నొక్క, నాఁడు తదీయ నిర్మాణకర్త యాకర్ణించి వెఱఁగంది . . పరమ ౫ ౧౫

పంచౌది¹ = పంచే¹ వి (పంచే + ఆది–ఇది 'ఏఁడాది' మున్నగువాని వంటిది ఇందలి 'ఆది' శబ్దము నిరర్థకము అని శ ర) పంచే, పంచేపాళ.

సీ పంచౌది యురుఁగుపైఁ బంచాస్త్రు బాణ
సమాకుల మానసుఁ డగుచు నుండె ...
పరమ 3. ౨౫౦

గీ చుట్టుపంచౌది వెట్టించి కట్టెనంటుఁ, జవుక
ముగ మూఁడుచేతుల చవికె యొకటి ...
హైజ ౧ ౮౪.

పంచౌది². వి ఒకానొక చెట్టు

ద్వి దేవదారువు కల్వె దేవకాంచనము, వావిరి
కేల ముప్పంచు . . పంచౌది ద్వి శ పా.
౨. ౪౯. పా. ౨౧ పం

పంచాననము. సం పంచాస్యము

పంచామృతములు. సం వి అ న బ. ౧ (దేవారాధనాదులం దుపయోగించు) ఆవుపాలు, నేయి, పెరుఁగు చక్కెర తేనె అనెడి యైదు మధుర పదార్థములు

౨ లేహ్యచూష్యపేయ స్వాద్యాస్వాద్యము లనెడి అయిదు పదార్థములు

శ్లో లేహ్యం పేయంచ చూష్యం చ స్వాద్య
మాస్వాద్య మిత్యపి, పంచామృతమిదం ...
వై. ని.

పంచామ్లములు. సం. వి. అ న బ. రేగు, దానిమ్మ, చింత, పుల్ల, ప్రబ్బలి (= అమ్లవేతసము), మాదీఫలము అనెడి అయిదుపుల్లని పదార్థములు.

పంచోరము¹. వి. ధనుస్సు.

సీ. లీలఁ గంగేలఁ గీలించి లేనగవుతో ధగణీశ
శాతలతిగము నాఁటి, పాఁతపంచోరంబు
పసలేదు కేటెత్తి నిగ్ వృథాస్థూల ఖిండేది
బలము ... దశా ౮౧ ౨౦౬. (ఈ యర్థమునఁ బ్రయోగాంతరము కనఁబడలేదు)

౨. తిరటు.

స్ర. చెలవింటికోల రేసినరీతిఁ గదలఁ, గ్రమ్మ
యామృగ తీవ్రగతితోడఁగూడి, సమ్మొట
నటన పంచోరమంటించి, యదరుట ధేయని
యార్వ్రావావాజి, పదరవోద్ధతరాజి బలు
వాజిఁదోలి ...
అ మ క ౫ ౨౨౩ పా. ౧౬౮ ప.

పంచోరము². వి. (సం ప్రచారః) విస్తృతి, అతిశయము. (చూ పంచారించు.)

(విశే) అధికము, అతిశయించినది

ఉ. పాగతి ఛాందసుండు బడిసాగడు చక్ర
యుగంబు ప్రాఁత పం, చోరపుగుబ్బముల్
రతియు కార్శ్యమునం దరమానిపాత్మవి,
స్తారము ఖండఖండములు తానఁటమాసఁ
యంచుఁ దత్పురిం దేరులు నవ్వ శంకరుని
కేరి నితీతన కింకిణీ ధ్వనిన్ ...
పాండు. ౧. ౧౧౫

పంచోరి. వి. వృత్త విశేషము.

వ. కలిగొట్లఁ గొట్లఁ బంచోరుల సారుల
ప్రేంకణంబులఁ గణంబుల ..
వి. కరుం ౨. ౧౮.

పంచోరి. సం వి. ఈ. స్త్రీ. శాస్త్రపలక

పంచోరించే. అ. క్రి (√పంచారము²). ౧. అతిశయించు.

గద పంచోరించిన కైవల్య శుభప్రచయంబుల
కును ఖని మణికర్ణిక ... కాశీ. ౬. ౧౭౫.

శా. కొంచెం బానద నిబ్బరంబు కదమాత్రుద్రంబె
ముల్లోకముల్, ముంచెన్ దీరుబలారి లాయ
మున నేమో కానమే రాణువం, బంచోరిం
చి యట్టివారునము చెప్పన్ వింటిమా
యంచుము, స్నించన్ రాజిలుతేజి గంధ
కరిగా నిచ్చెన్ మురాగాతికిన్ ..
బహు. ౮ ౧౯. (చి ని. పా)

౨ విస్తరిల్లు, పొటమరించు

శా పంచోరించిన నీ పయోధరము లాస్ఫాలిం
తునో ... క్రీడా. ౯౦

వ . . కమలకోరక కనకకలశ కరికుంభ ప్రము
ఖంబు లగు నుపమాద్రవ్యంబుల గ్రొవ్వడంచి
పంచోరించి పిక్కటిల్లి ... చూపట్టు
గోర్కుల కూలంకషంబులగు కుచ చిబుకం
బులును పాండు ౩. ౧౪౯. శ. ర. పా

పంచోరించు = వ్యాపించు (అని శ ర.)

౩ సంచరించు, తిరుగు

౪ వంచించి ప్రాణవల్లభ, గొంచక తాను త్రి
పురకుంభినీ బంచో, రించిన గోడిగరైరు ...
వరాహ. ౫ ౯౫

౫ సంసిద్ధమగు.

వ తద్దేవి ... నిఖిల దేవతావిధాన జయజయా
లాపంబు లాదరించి సంచారించి పంచో
రించిన పంచాననంబు నెక్కి ...
వరాహ. ౧౧. ౧౦౫.

పంచార్చి. సం వి స పుం బుధగ్రహము. (త్రి ని)

పంచాలము. సం వి. అ. పుం. పాంచాలదేశము, పంజాబు ప్రాంతమందలి దేశము.

పంచాలి సం వి ఈ స్త్రీ ౧ నొత్తిపలకి ౨ పంజళము గీత విశేషము (వాచ)

పంచాలుఁడు సం వి అ పుం ౧ పంచాల దేశపువాఁడు

౨ పంచాల దేశపురాజు

పంచాళి వి (సం పంచాళి = పదరుఁబో) పదరుఁగోలు, నాగాలుఁడు

గీ పంచాళి రాయంచఁ దఱపి యాగొను
రాజు కేళాకళఘ మునిఁ గన్నతండ్రి
శై శ్రీ ౦ ౨ ౪ ౧

పంచావయవము సం వి (అ అ) ౧ ఐదు అవయవములు గలిగి ౨ (న్యాయ) ప్రతిజ్ఞ, హేతువు, ఉదాహరణము, ఉపనయము నిగమనము అను అయిదవయవములు గలది (వాక్యము)

పంచావస్థము సం విణ (అ ఆ అ) అయిదవస్థలు గలది (వి అ పుం) పంచభూతాత్మకము పొందినది పంచభూతములలో లయమైనది శవము, పీనుఁగు

పంచాశత్తమము సం విణ (అ ఆ అ) పంచాశము, ఏఁబదియవది

పంచాశత్తు సం విణ త్ స్త్రీ ఏఁబదింటియం దుండు సంఖ్య కలది ఏఁబది (వి త్ స్త్రీ) ఏఁబదింటియం దుండు సంఖ్య

పంచాశము సం విణ (అ ఈ అ) ఏఁబదియవది

పంచాశిక సం వి ఆ స్త్రీ ఏఁబది పద్యములు గల పద్యదాయము (ఉదా చోరపంచాశిక, కొండలగువది)

పంచాశీతము సం విణ (అ ఈ అ) ఎనుబదియైదవది

పంచాశీతి సం విణ ఇ స్త్రీ ఎనుబదియైదింటియందుండు సంఖ్య కలది, ఎనుబదియైదు (వి ఇ స్త్రీ) ఎనుబదియైదింటియం దుండు సంఖ్య

పంచాశీతితమము సం విణ (అ ఆ అ) పంచాశీతము, ఎనుబదియైదవది

పంచాస్యము సం వి (అ అ) యిదు [illegible] గలది (వి అ పుం) [illegible] (సం) [illegible] అను [illegible] (చటీ [illegible] పంచవక్త్రి)

పంచాస్యుఁడు ౦ — పంచవక్త్రుఁడు

పంచాహము సం వి అ పుం అయిదు దినములు

పంచిక¹ సం వి ఆ స్త్రీ ఐదు అక్షములతోఁ గాని [illegible] గవ్వలతోఁ గాని ఆడు జూదము (ఇందు పంచికలు గాని [illegible] గాని అన్నియు వెల్లకిలగా గాని బోర్లగాఁ గాని పడ [illegible] పందెము వేసినవాఁడు జయించును అట్లు గాక [illegible] వేఱొక విధముగాఁ బడినచో పందెము వేసినవాఁ డోడును (కాశీకావ్యము ౨ ౧)

పంచిక² వి ఆభరణ విశేషము

సీ నగరాల పంచిక మొగముపై జవ్వాజి
తిలకము గాటి కెంపులు బు [illegible]
వేంక ౪ ౪౯

పంచితము వి పశుమూత్రము (గోమూత్రము అని శ ర)

వ [illegible] అడ్డోడు పంచితంబు మూర్కొని వనమై గాలి పీల్చినను గొడ్డును మైనం జాలు నిలుచు [illegible] భాగ విరా [illegible]

శ్లో. బుధభాగాపి జానామి రాజన్ పూజిత
లక్షణాన్, యేషాం మాత్రముపాదాయ
పంథానో అపి ప్రవనాయతే ...
సం భార. విరా ౧౩. ౨౨.

క. తోఁకల నీఁగలు విసరుచు దుమ్ము నోరుఁ,
గంచి రొమ్ముచు నిలిచి పల్లడంబు గొనుచుఁ
బండ్లు గాళ్లు విదల్చుచుఁ బంచితంబు,
నొయ్యనొయ్యన విసరుచు నున్నగనుచు.
హంస. ౪ ౧౭౧

జ : పంచితిలు

పంచితిలు (ల్లు). అ క్రి (√ పంచితము) (గోవు మొ.) మూత్రము విడుచు

చ. వ, త్రిసములఁ దెలంచి పంచితిలి చన్నులుఁ
జేఁపు పొదవంగఁ బెంపులోఁ, గోమరుగఁ
జారు పూజాకృతుల గోవులు చెన్ను వహించె
నుందలన్ ... హరి వూ ౭ ౧౬౫

సీ. లేడిపిల్లలకు బాలెంతచివ్వంగులు పంకంబు
లిచ్చుచుఁ బంచితిల్లు ... హై. బా ౪ ౭౯.

ఉ. గోవు లెల్ల నం, బే యని ... వ
చ్చుచుఁ జేరి మూర్కొని పంచితిల్లి ...
భాగ ౧౦ పూ ౫౧౯ మా ౪ ౧౩౪.

పంచివేత. వి (√ పంచివేయు) ౧ ఒక్కొక్కఁడు ఇంతింత యియ్యవలసిన దని భాగములు వేసికొనుట, చందా (శ. ర.) ౨. ఒక్కొక్కనికి ఇయ్యవలసిన దని విభజించుట

పంచివేయు = పంచే³

పంచీకరణము. సం. వి అ వ. ౧. అయిదుగాఁ జేయుట. ౨. ఆకాశాది భూతము లయిదింటిలో నొక్కొకదానిని రెండుసగములుగా విభజించి యందొక్కొక్కదాని మొదటి సగమును మరల నాలుగు సమభాగములుగా విభజించి యా నాలుగు భాగములలో నొక్కొక్కదానిని మిగిలిన నాలుగు భూతముల సగముభాగములతోఁ గలుపుట. (శ్లో. ద్విధా విధాయ చైకైకం చతుర్ధా ప్రథమం పునః, స్వస్వేతరద్వితీయాంశైర్యోజనాత్పంచ పంచతే. వేదాంతసారము)

పంచీకృతము. సం విశ. (అ. ఆ అ.) ౧. అయిదుగాఁ జేయఁబడినది ౨ పంచీకరణము చేయఁబడినది

పంచే¹ = పనిచే¹, స క్రి ౧. పోవఁజేయు, గమింపఁజేయు.

క. పాంచాల మహీవల్లభు, పంచిన భూదేవుఁ
డుచితభంగి నగరికే, గెంచి ధృతరాష్ట్రుఁ
బ్రీతిం, గాంచి కృపద్రోణవిదుర గాంగా
సుతులన్ ... భార. ఉద్యో ౧ ౨౭౯.

చ. నేఁ డిచటికిం దన దివ్యరథంబుతోడ
సా, రథిని నను బంపె నెంతపని గల్గెనో
గాక శచీవిభుండు ని, న్నతిరము దైనకార్య
ముల కిప్పుడుఁ బంచుట మున్న వింటిమే.
విక్ర ౨. ౧౫.

౨. (శక్తి మొ.) ప్రయోగించు.

మ. దనుజారాతియు వంతఁ బేరు మునన్ దళ్ళొక్క
ప్రత్యద్భోరసా, ధనమున్ గ్రమ్ముచుఁ బూని
శాత్రవునివిూఁదన్ దైవ శేసాలి పం, చిన
కీర్తిం లె మాల్యవంతుఁ డెదఁ జొచ్చెన్ ..
ఉ రా ౭. ౧౦౦

పంచే² = పనుచే² స. క్రి ౧. ఆజ్ఞాపించు, నియోగించు.

గీ ఒడలు సిరియును నాకు నీ వొసఁగినవియ,
కానఁ దగ సమర్పించెదఁ గరుణ నీవు,
సమ్మతించి యిమ్మత్స్యదేశంబుఁ గావు,
పంచి పనిగొని నన్ను రక్షించికొనుము ...
భార. విరా ౩. ౨౭౩

సీ. పని యేమి పంచినఁ బడపడి చేసెద ననక తన్
బంచిన యాజ్ఞ లెల్లఁ జేయుచు ...
భార. ఆది. ౩. ౧౧౨.

౨. ఇది కొన్నితుమున్నంతధాతువుల కనుప్రయుక్తమై ప్రేరణార్థ మిచ్చును

మ ఘనశైలైకస్తంభహర్మ్యంబుఁ ద, త్క్షణభీతిఁ | రచియింపఁ బంచి దృఢరత్నము దానిలో నుండె . భార. ఆది ౨ ౧౨౨

రగడ. భామ తోడివారిఁ బిలువఁ బంచి పంచి | పెట్టు తేనె, వానుకున్నదానుకంబు వాని వాని వైతి [illegible] పాతా ౨ ౯౨

గీ ... కన్నయసిద్ధమంత్రి, కొలువు [illegible] గను దేర్చ్కఁ బిలువఁ బంచి విక్ర ౧ ౧౪.

పంచే³. స క్రి ౧ విభాగించు, విభజించు

క. యమవరుణాదిత్రిదశులు, ద[illegible] తను కీర్తి ప్రభావదర్పంబులు భూ, గుణములకుఁ బంచి యిచ్చిరి . . భా ఉగ్రో ౧ ౧౪౪

ఉ కొంచెపు వేల్పులో [illegible] ధనార్థుల కెల్లఁ బంచి యీ, కుండుట దాధాగికిఁ [illegible] వ్యయింప లేమి వైష ౧ ౧౧

ఉ పంచినగీల రాగము ప్రసంచిత వై [illegible] విపంచి నా, యుంచి . నాక్షీ ౯.

౨. పంచియిచ్చు, విభాగించి యొసఁగ

మ. అవు బావా యమృతంబు ముందు మ దైత్య శ్రేణికం [illegible], [illegible] గు య్యాడకుండ [illegible] . . హా ౨ ౩ ౧౪

పంచి(చు)కొను = విభజించుకొను, విభజించి పుచ్చుకొను

ఉ ఏమును వారు బంచికొని యేలుచు గల్గదు పల్కకుండుము భా ఉగ్రో ౩ ౩౬౩

గీ. ఇంద్రదిక్కున్నట నిది యేము తెగినభంగిఁ, బంచుకొనవలె కిమ్మెయిఁ బ్రతిదినంబుఁ, బోరు చున్నార మిట ... విక్ర. ౨ ౧

(పంచిపెట్టు = విభాగించు; విభాగించి యిచ్చు)

గీ ... నీవు పాండు వారసంగఁ, బంచిపెట్టి రక్షింపుమీ పార్థివేంద్ర ... విక్ర. ౨. ౧.

క .. అమృతము ... ఈ, వనితామణి పంచి పెట్టవలయుం జుమ్మీ . . పార ౨. ౧౧౧.

గీ. కొరిఁ దుమురాడి తత్తను శకలకోటిఁ, బంచిపెట్టుదుఁ గాంధారసుత్రి కతిక ...
పారి ఉ ౩. ౧౦౨.

ం: పంచిపెట్టు, పంచిపేరు, పంపకము², పంపిణీ, పంపు³

పంచేదు. విణ దుష్టుఁడు

౧. ఆ, [illegible] సౌనికపాటుల [illegible] దశకు ౪ ౪౧

పంచె(చియ). వి (దే నా) ౧ అధోవస్త్రము, కట్టుబట్ట

గీ పొడిముండియు మోఁబట్టుపంచ పోము, కింకిణుంబులు సరుణముఖంబు దీర్ఘ, వాల మును గల్గు నొక మహావానరుండు, వచ్చి పొదగన్న గఘువంశవర్యుఁ డెలిసి ...
ఉ రా ౧ ౯౯

జీ. ఒగగట్టుపంచెలు బోసుఁ బచ్చడములు గారొప్పన్న లోవంక కలిగియుదల్లు ...
శీలా. ౩. ౪౯

౨ ఉత్తరీయవస్త్రము, కండువా, తలగుడ్డ

సీ ... ఒల్లె పంచ యనంగ నొప్పు నూర్ధ్వ, వస్త్రంబు ... అం భా ౨. ౧౫౪

సీ. సకలాభిఖల్లాయి యొకయింతి గాన్పింపఁ జుట్టి యుండినపంచె సొంపు దనర ...
పాంస ౧ ౧౫౪.

౩. అంగవస్త్రము (శ. ర.)

పంచేంద్రియములు. సం. వి. అ. న బ. అయిదు ఇంద్రియములు.

(వాక్పాణిపాద పాయూపస్థములు అను అయిదు కర్మేంద్రియములు. త్వక్చక్షుశ్శ్రోత్రజిహ్వా ఘ్రాణములు అను అయిదు జ్ఞానేంద్రియములు)

పంచేషువు. సం వి ఉ. పుం మన్మథుఁడు, మరుఁడు.

(మన్మథుని పంచబాణములు) అరవిందము, అశోకము, చూతము, నవమల్లిక, నీలోత్పలము. (వీని కార్యములు) సమ్మోహనము, ఉన్మాదనము, శోషణము, తాపనము, స్తంభనము)

పంచోపచారములు. సం వి అ పుం బ గంధపుష్పధూపదీపనైవేద్యములు అను అయిదు పూజోపచారములు

పంచోపవిషములు. సం వి అ న బ స్నుహీ = జెముడు; అర్కము = జిల్లేడు; కరవీరము = గన్నేరు; లాంగలి = తెరిగొల్లి; విషముష్టి = ముసిఁడి అను అయిదు ఉపవిషములు .

పంచోష్మములు. సం వి న్ పుం బ దేహములో నున్న యైదు జఠరాగ్నులు (భౌమము, ఆప్యము, ఆగ్నేయము, వాయవ్యము, నాభసము)

పంజేరము. వి (సం పంజరికా. త పంజరికా క. పంజర.)

౧. (పక్షులు మొ. వాని నుంచెడి) గూఁడు.

ఉ. ... పంజరంపుఁ జిలుకా యను ...
అచ్చ. రా అయో ౯౦

(పంజరంపుఁ జిలుక = పంజరములోని చిలుక వంటివాఁడు.)

౨. గవుసెన

వ. ... గుడి వెడలి శాంబరీకసంభవం బాల కిం బెట్టి గృహంబునకుం జని పంజరంబు
సడలించి యత్నంబులాత్మం గానక ...
ఆము. ౬. ౧౦౪.

పంజరము. సం వి అ పుం వ ౧ పక్షుల నుంచుగూఁడు ౨ కంకాళము, అస్థిపంజరము. ౩ కలియుగము. ౪ పశువులకుఁ జేయు నీరాజనవిధి

పంజేళము. వి (సం పంచాలీ. క పంజల) ౧. గీతవిశేషము, గానవిశేషము.

గీ పాడి మెప్పించె నొకయింతి పంజేళమున,
వాడి మెప్పించె లేమ లాస్యమున నొర్త ...
కాశీ. ౬. ౨౬.౫.

గీ పేర్కొ నృత్యంబు లాడిరి వీథులందుఁ, బాడి
రత్తరి వికచహల్లకపంచమమునఁ, బంజేళంబున
ధవళప్రబంధగీత, కముల నవ్వేళఁ గర్ణాట
కమలముఖులు . . శివరా. ౨. ౫౪

౨ రాయములలో నొకటి, సంగీతస్థాయులలో నొకటి

ద్వి సాలి పెల్లాపెల్లి పంజేళంబు ...
బస పు ౩. ౯౩౪ పం

పంజేళి. వి నృత్యము. (మా పంజేళ్లు ద్రొక్కు)

జ. పంజేళ్లు ద్రొక్కు.

పంజేళ్లుద్రొక్కు. అ క్రి (√ పంజేళి) నృత్యము చేయు, నాట్యముచేయు

ద్వి. ఆలోల కర్ణికభూషావళుల్, గండ, ఫాలికా
తటములఁ బంజేళ్లు ద్రొక్క ..
ద్వి పరమ. ౫. ౪౨౨ పా

పంజోయీ. వి దీపవిశేషము.

మ జగతీజ్యోతులు కాగడాలు బలుపంజో
యీలు హెూంబత్తులుఁ, ... అగ్నిజ్యోతు
లుఁ వెల్గఁగఁ .. హంస ౩. ౨౧.
(శ. ర. పా. (బంజోయీ. ముద్రి. పా.)

పంజి. వి. వి. కప్పుము, పఱ్ఱు.

సీ అరి బడి యప్పున మప్పున పంగము పంజి ప
న్నాడి కో ల్పగిగి వెడిగ, కో రవఁగాఁ
వెలఁగుమ భాగధేయంబు ...
ఆం భా ౨. ౧౯౨.

పంజి (క). సం వి. ఆ స్త్రీ ౧ పాణినీయ సూత్రవృత్తిభేదము ౨. తిథివారాదులను దెలుపు గ్రంథము, పంచాంగము. ౩. ప్రతిపదమును వివరించునట్టి వ్యాఖ్య. ౪. ఆయవ్యయముల లెక్కవ్రాయు పుస్తకము. ౫. యమపట్టిక, చిత్రగుప్తలిఖిత మగు మనుష్యకృత పుణ్యపాపముల లెక్క ౬. పింజ; ఏకు (విల్యమ్జు త్రి వి.)

పంజో. వి. (క తు పంజో) ౧ కరదీపము, కాగడా, దివిటీ.

సీ ధ్వజవాతహతి నాఱువైద్యుతాగ్నులఁ జాడి
పగలు దీవెలవారు పంజోలెత్తి ..
మనుచ. ౫ ౪౪

సీ సూరెల వెలుఁగుపంజోల కరీరవ్యస్త భూషా
మణి స్ఫూర్తి ప్రోదిసేయ ..
వేం పంచ. ౪ ౩౪౫

మ రవిఁ దీప్రద్యుతి యంద్రుపావకుని తేజా
మంటమారండ్రు వా, రవిభంబుల్ పెను
పంజో క్రిందిదివియల్ కేరాజ నిన్నెన్నుచో.
చంద్రా ౫ ౮౩. ఆం. భా ౨. ౧౬౫

౨. దీపభేదము. (ఒక రకము దివిటీ. అని. శ. ౪)

౩. గడ్డి మొదలగువాని దుబ్బు, స్తంభము.

సీ. ఇల్లు గప్పెడుచోట జల్లులుగసవు పంజోలు
సమానంబులు క్షోణిరమణ. రా. వి. ౩. ౪౦.

(పంజో = విడవలి మున్నగు వానికట్ట అని శ. ౬.)

సీ. పంజోవాదలనేఁగు పడవలాసినఁ గట్లఁ బంజో
వాదల నేఁగుపడవ యిచట ...
రామా. ౫ ౪౧.

పంజోలవాఁడు = కాగడా వేయువాఁడు.

సీ గుమిగూడియున్న యీ కొలువి దయ్యం
బులు పంజోలవారలె పార్థివేంద్ర ..
పారిజ్ఞ ౫ ౧౦౧

(వెంటిపంజో = గడ్డి వెంటికి ముట్టించిన దీపము.)

శా ... భా, స్వంతుం దిండుఁడు నింద్రగోప
రుచిఁ బూర్వాష్మాధరం బెక్కె వా, రెంతేఁ
జూడఁగ నొప్పి రప్పుడు విపక్షప్రతాప
ప్రభా, ప్రాంతం బందలి వెంటిపంజో వలెఁ
దద్రాకాదివాంతంబునఁ ...
ప్రబోధ. ౪. ౪౭

జ. పంజోకమ్మ, పంజోమంచము

పంజో(ల) కమ్మ = కమ్మపంజో వి (పంజో+కమ్మ) రత్నములు పొదిగిన కమ్మ, రత్నతాటంకము; కర్ణభూషావిశేషము.

గీ. ... పంజోలకమ్మ యనఁగ, రత్నతాటక
మెసఁగు ...　　ఆం భా. ౨. ౧౪౮

ఉ బంగరుఁ దళ్కుఁజెక్కులను బంజోకమ్మల
డాలు చిందు ద్రో, కర్ణంగి .
ఉ. రా. ౩. ౭౧.

వ .. పంజోలవలె వెలుంగు మానికపుఁబంజోల
కమ్మలు ...　　ప్రబంధ. ౧౫.

పంజోమంచేము. వి. (పంజో+మంచము) రత్నమంచిక, రత్నములు పొదిగిన మంచము.

సీ. మాటుగా వైచినమీఁజాపట్టెర రుత్తి పంజో
మంచము డిగ్గి మంజాఘోష. పార. ౨. ౧౩౨.

పంజె(జియు)^{1}. విశే. క. పంజె. త. పంజై.) ౧. నీచము.

ఉ. ఆనిక జేసి పక్కాడ రహిఁ గనుమాలను పంజె
లంజెలకా, గానకళావిశారద మెంగానఁ
గళావిధిఁ బోలుచాన యా, మేనకయుండ.
ఆహ. ౧. ౮౨.

(పంజ; అపముద్రి)

౨. పిఱికివాఁడు, భీరువు.

సీ. లంజెకు మాటలాట పంజెకు ధైర్య మెంగిలి
కాగ్గ మద్యపాయులకు సిగ్గు వేమ. ౯౫

౩. నిరర్థకము, ధనహీనము

గీ. పంజెమాటలఁ గూడు వాలంజెతీకము
ప్రబంధ. ౪౮౪. (పంజ అపముద్రి)

పంజె(జియ)². వి. బారంగి ‡ (శ ర)

పంట. వి. (√పండు) ౧ (సస్యాదులు) ఫలించుట, పండుట

వ ... ఇరుగారును బంట పొసంగు పంట
వలంతి కేదార క్షేత్రంబుల చేలను ...
భీమ ౧ ౧౦౯

చ. మితి నిపు దల్లతం బరిణమించిన తోయమె
చాలఁ బంటకు ... ఆము. ౪. ౯౪

౨ (పె. పణ్ణెయ తి పణ్ణై) కృషి. (శ ర)

౩ కృషి సన్నాహము.

సీ. పంట యనఁగ, నగుఁ గృషి సన్నా
హము ఆం భా ౨ ౨౩౨.

౪ ధాన్య సమృద్ధి.

గీ. పాఁడి పంటయు వైభవ ప్రాభవములు,
తగవు ధర్మంబు గలిగి యుత్తమ వణిజాలు
హర. ౧ ౧౩

శా ... ఒకప్పుడుం దఱుఁగి దింటం బాఁడి
యుం బంటయున్ మనుచ ౧ ౫౫

౫ (పుణ్యపాపముల కొ|| వాని) ఫలము, ఫలితము.

ఉ. . కా, అడవులలోపలం గఱిక లాడిన
జోనపుపంట యంతియున్, గుడిచితి నంచు
పామణఁడికట్టుకు నిక్క మెఱుంగిఁ ఉక్కు
మా . అచ్చ. రా సుం. ౯౦.

ఉ. పంటవలంతి నోముగుమి పంట వహిన్ రహి
మించుపాని వా, ల్గంటి వడిన్ హరించి తెఱ
గంటివజీరుల క్రుళ్లదంచెదన్
చం రా. ౫. ౫౭.

౬. ఒక శూద్రజాతి (చూ పంటకాఁపు, పంటది మొ

౭. ఫలోన్ముఖ సస్యము. (సస్యము అని చి. ని). చూ. పంటచేను. (చేరువ పంట = నికట స్థితిఫలము, సమీపమం దున్న ఫలము).

చ భుజంగి కోటికెన్, ఘటిత నిధానసీమ
యుపకాంతుల చేరువపంట జారన, త్రిపట
లికఁ బంచదార యనుదాని విలాస మయూర
యూరియన్ హంస ౧ ౨౧౫.

౮ భూమి.

గీ సరఁగఁదను జూచువారి కెవ్వరికైన, మల
బిడారును మలఁకల నలరుపేరుఁ, బంట
తేరును కెలిమికింటితీరు, నొసఁగు ప్రౌఢ
యుహై చాలనొనరు దాని .
యయా ౨. ౪౪

పంటకాఁపు. వి. (√పంట) ౧ పంటచే జీవించు కాఁపు, కృషీవలుఁడు (శ ర)

౨. శూద్రులలో నొక జాతివాఁడు .
హంస ౪. ౧౩౭.

పంటకారు. వి. (పంట + కారు¹) పంటకాలము శరద్రుతువు

సీ పంటకా ర్వాలి దమ్మిదంటు గొంటసమాడు
పెడఁదకన్నుల కాంతి కెల్లివొడుచ •
పాండు. ౪. ౭౪.

క. ... పంటకాయపగిదిం బ్రసన్నశరీరంబును
పాండు. ౩. ౧౫౦.

పంటకులము. పంటజాతి మి వి. (√పంట)
ఒకా నొక శూద్రజాతి.
సీ పంటకులస్వామి ప్రఖ్యాతుఁ డౌరి వేమయ
పితామహుఁ డనమాన్యతయును . .
హరి. పూ ౧ ౨౨.

పంటచెలి. పంటవలఁతి. వి (పంట + చెలి.)
ఉ. వేల్పుటాటదిఁ, మిన్నకొలంకు పంట
చెలినిద్దపుఁబయ్యెద పాలవెల్లికిఁ, మన్నన
యున్న నై తపసిమంతనపుందొర లైన
తొయ్యలిఁ . రామా. ౫ ౧౯.
క. తల్లీ విడిపింపరాఁగదవె పంటచెలీ
అచ్చ రా అర ౬౬

పంటజాతి. పంటకులము. మి వి (√పంట)
ఒకా నొక శూద్రజాతి
ఉ. పంటజాతివా, ల్గంటిని దంటవింటి
దొర కంటిని గంటి నటంచు నమ్ముల౯,
జంటబెదంగుచుంటివిఁగిసం దమరం జాఱు కంట
నేసిన౯ ఉ. హరశ్చ. ౪. ౭౧

పంటతొయ్యలి. పంటవలఁతి
సీ. సకియలు గొల్వఁ బచ్చలపల్లకీ నెక్కి పంట
తొయ్యలి పట్టిపెంట రాఁగ
ఉ. రా ౨. ౧౪౪.

పంటది. వి. (పంట + అది) పంటజాతి స్త్రీ
ఉ. కంటికి నించువానిఁ జెలిగన్నులవానిఁ బిసాళి
బాపనిం, బంటది గోరుఁ జారుకుచ పంజర
కీరము గారవింపఁగ౯. పాండు ౩ ౨౧

పంటనెలఁత. పంటవలఁతి.
క. అని యతనికి నెల విడి తలఁ, పునఁ బంట
నెలంతకానుపు న్నిలిపి
అచ్చ. రా కిష్కిం. ౫౫

పంటపూఁబోఁడి. పంటవలఁతి.
గీ. అంత నవ్వాన తరుణాతియువను డోఁచుఁ,
బంటపూఁబోఁడి తనముద్దుపట్టికొఁ జకుఁ, బలు
నగలఁ గుండ మే నెల్లఁ బచ్చవాఁడ, ననఁగిఁ
బదునెంపుఁ జైరులు గొనబు మీఱ ...
అచ్చ రా కిష్కిం. ౭౬

పంటపొలఁతి. పంటవలఁతి
క నెరయఁ బ్రసిద్ధము మధురా, పురము సమీ
పమునఁ బంటపొలఁతికి రత్నా, భరణం బై
విలసిల్లును, నరనాథ యువంతిపట్టణశ్రేష్ఠ
మిల౯ కుచేల ౧ ౨౨.

పంట (ల) ముగుద. పంటవలఁతి
గీ మొదలి పెన్నుఁడు పంటలముగుద గొడవ,
బుడుపుకొ౯ కీర్తిగొంగ వంగడమునందు,
రాముఁ డై పుట్టె అచ్చ రా యు ౧౯
ఆ మొదలిసిరియు పంటముగుద గాదిలిపట్టు,
యగుచుఁ బొడమె
అచ్చ రా. యు. ౪౭

పంటరాసామి. వి (√పంట) ఓషధీశుఁడు,
చంద్రుఁడు
సీ ఏభూమిభృత్కులాధీశుండు పంటరాసామి
దాలుపుకేమ జన్మసీమ
పె శకుం ౧ ౭౩౪

పంటవలఁతి. పంటచెలి, పంటతొయ్యలి, పంట
నెలఁతి, పంటపూఁబోఁడి, పంటపొలఁతి, పంట
ముగుద, పంటవాల్గంటి. వి. (√పంట) నేల,
భూమి, భూదేవి.
సీ నీరుచేలలు వానకారులు పరికించి పరిపాలం
ముల పంటవలఁతు లగిసి
పి. శకుం. ౪ ౧౩౬.
సీ పలుకోఁడులకు మూడు బలియించి పాలి
యించి లలిఁ గేరు పంటవలంతి సరిగు .
సిం. ౧ ౫౭.

సీ. తొడలపై నిడి యొత్తు నడుగుఁ బంటవలంతి
జఘనంబుఁ దాఁకించు సరసలీల ...
దశా. 3 ౧౪౧

సీ. కలిమిచేడియఁ బంటవలఁతి చేలినవాఁడు
పుడమిచేల్పులకుఁ జేపడనివాఁడు
రామా. 3 ౪౫

(విశ) సస్యాదులం సంగుట కినుగాల మైనది

ఈ ముత్యాలు, పంటవలంతి వింటికో
[illegible] తొంచు [illegible] గుబ్బ
[illegible] పైై.
శశాం 3 3

(ముత్యంపు పంటవలంతి వింటికో — ముత్య
ములు పండు [illegible] విల్లుగాఁ గల ప్రభువు,
మన్మథుఁడు)

(పంటవలఁతి పట్టి = భూజాత, సీతాదేవి)

గీ. అంత జనకానుమతిని స్వయంవరోత్స,
వమునకై వచ్చెలులు పంటవలఁతిపట్టిఁ,
జందనాలేప రత్నభూషా ప్రసూన, చీని
చీనాంబరములఁ గై సేసి రఘుడు .
దశా 8 ౧౦౯.

(పంటవలంతి యల్లుఁడు = శ్రీరాముఁడు)

ఉ. అంటితి చేమె పుష్పవతి యాలతికూన
నకైన నంటు [illegible], న్నంటకు మహాబాహు నని
యవ్వాలి కేఁగిన సీతి నవ్వుచుస్, పంటవా
పూఁబోదల్ దిరిగి చేసరి చెమ్మటఁ దోప్పఁ
గోఁగిస్, బంటవలంతి యల్లుఁడు కృపా
నిధి కాఁగిటఁ గ్రుచ్చె నంతటన్ ...
[illegible] రా [illegible] ౫౪.

పంటవాల్గంటి = పంటవలఁతి.

గీ. పంటవాల్గంటి గబ్బిగుబ్బలఁ జెలంగు, తిక్కు
ళగిచిల్క పద్మరాశాలిఁ బోలి
దశా. ౧. ౧౧౩.

పంటసాల. వి (√పంట). ౧. విద్యాళ్ళ శాల్లు.

(-చి. వి. 'ఉగ్రాణము' శ. ర.) [illegible]
- [illegible] గాదె. (శ. ర. చి. వి.)

పంటి = పనఁటి. వి. ౧ ఘటము, కుండ

క వింటికి పసి బొమ కానల, వింటికి పరి దొరక
వంత విఱవఁగిన [illegible], ప్పంటికి నలపంటికి
[illegible], [illegible] గుబ్బ పాలిండ్లసిరుల్.
[illegible] ౪౦.

[illegible] పంటియగ
[illegible] కించుముల్
శుక ౩. ౪౫౧

[illegible] నిబు మని గిన మొన్ని
పంటలు వట్టు విరాయింటి కినుచు .
బహు. ౫. [illegible]

౨ అతిజవ గ్రాహ్యజలానయనార్హ భాండము,
చప్పన నీళ్లుముంచి తెచ్చుకొనఁదగిన కుండ,
[illegible]

సీ . అతిజవ గ్రాహ్యజలా నయనార్హ భాం
డంబు పంటి.

గ పనఁటి యనఁ దగు ఆం భా. ౨. ౨౪౬.

పంటించు. [illegible] క్రి ౧ [illegible]గుచేయు, తడియు.

వ చయ్యన నయ్యవ్వ [illegible] నెత్తుకొని మరల
నింటికిఁ బంటింపక వచ్చి యచ్చిఱంతపోపుడు
దేవకిప్రక్కం జక్క నిడి
భాగ. ౧౦. పూ. ౧౪౫.

క గట్టిగ నీ వికి వానిం, బట్టింపుము గాక
యున్నఁ బంటింపక పెన్గట్టుదవికైన కెడలం,
గొట్టింపుము నీలా. ౨. ౬౦.

శా. . నీయుదయ మాకారాజముల్ పెప్పఁగాఁ,
బంటింపం డెడు లేఁగుదెంచు వడి నీపై కేఁడు
నన్నుఁడఁ [illegible] ... భా. ౧౦. పూ. [illegible]

౨. సంకోచపడు, సంకోచపడు.

ద్వి. ... సూరసానమ్మ, యింటికి ప్రొక్కెర
నింతియుఁ గాంచి, పంటింప కెదురుగాఁ
బఱతెంచి ప్రొక్కి పండితా .
దీక్షా ౪౧ పా.

౩ అంత వారాశిపూరం దలరుటన్ముల
విఱిగాలి వెదవింట ఘణఘణాయమాన
లయి ప్రోయు ఘంటలతోం గంటిచి తన
మనంబున భాగ. ౯ ౬౦౯.

గా కంశీ రాచు నిసంగా నాయుధములన్ గాఁగ
ప్రకాశంబు లై, మింటన్ వచ్చెను లీలఁ
గైకొని సూగల్ మెచ్చన్ నృపశ్రేణులన్,
బంటింపం బని లేదు చంపుము ధరాభాగంబు
వారింపు భాగ ౧౦ పూ ౧౫౩౪

౪ వ్యాపించు

శా. క్రొవ్వారుం జమునోయి ప్రేఁకుఁగసు నాగో
గంతకా ఁంతెయున్, జవ్వాడెంగి ఁలంతె
యూర్పులపుల్ సాలంగఁ బంటింపఁగాఁ,
బువ్వుల్ మీటుచు భాను. ౪ ౪౪
(తగఁబకఁగా అని శ ర)

౫. కాగించు, ఈంగు
గ్యా. ఇంటిలోన నగి యథేష్ట ప్రవృత్తిఁ, బంటింప
కూడ నా బ్రాహ్మణు లెఱిఁగి
పండితా మహి ౨౩ పా

.మ. నల్మ్రములం బలుకుం జేరి రూక్ర ర్తునల్
చదువులై పంటింపఁ గొల్వాండుని, చ్చల
పున్ చేలుపుపెద్ద ముజ్జగము మేల్చందంబు
నొందించుకన్ అచ్చ భా ౧ ౧. పు.

పంటె(టియ) = పంటెకత్తి, పరటె వి సాత
వాఁడు నూలుచుట్టెడి సాధన విశేషము.

గీ. తంతువేష్టన సాధనంబు, పగఁగుచు బరంటె
యనఁగను బంటె యనఁగఁ బంటె కోల
యనంగఁ జెవ్వొందిలింగ .
ఁ అం. భా. ౨. ౨౯౫. (ప్రాఁత ప్రతి పా)
జ: పంటెకత్తి, పంటెకోల.

పంటెకత్తి = పంటె. వి. (పంటె+కత్తి) నూలు
చుట్టుట కుపయుక్తమగు సాధన విశేషము

గీ. ఎన్నికలుపట్టి పుంజంపు లేర్పఱించి, పంటె
కత్తులు మఱి తోడు పనుగులాఁచు, కండె
లానరించి చాలించి కాఁపుటింతు, అన్న
యన్వేళ నదృశింబుట్టి పడఁగి
కుశి ౨. ౪.౨౩.

పంటెకోల = పంటె అం భా ౨ ౨౯౫

పంట్ర. వి. చిల్లులుగల యలుఁగులు మూఁడు
నాలుగు ల కత్తి (శ ర)
జ: పంట్రకోల, పంట్రించు

పంట్రకోల. వి (పంట్ర+కోల) చిల్లులుగల
యలుఁగులు మూఁడునాలుగు గలకత్తి

గీ కంప తోడుగీడ్చినట్టేదు గానఁజన్న, తెగు
లెఱుంగుచు నొకఁడేఁగి పదువుతోన, పడి
యనఁగి యుండఁగాఁ బటపటనముండ్లు,
గాలిఁ గదలుటఁగని పంట్రకోలఁ బొడిచె.
మనుచ. ౪. ౫౯.

గీ పంగపోటులు నఁటెలు బట్టెసములుఁ, బంట్ర
కోలలు నాగా బహువిధములు, సాధ
నమ్ములు నరయించి కటాసులు, వచ్చి
రాకేటకి క్రీగా వ్యసనాగములు ..
హరిశ్చ. ౨. ౬.

పండ. సం వి అ. స్త్రీ ౧ యాథార్థ్యము
గ్రహించు బుద్ధి. ౨ జ్ఞానము (వై ని)

పండఁబడు. అ. క్రి (పండు²+పడు, స్వార్థ
మున.) శయనించు, పండుకొను.

గీ ఊరులఁ గొమ్ములను ధరించు హరిణతతుల,
విడువ నవి పరమృగములవెంటఁ బఱచి,
కలసి పోరాడి వానికొమ్ములఁ దవిల్చి,
పండఁబడిరొంపు లబ్ధికప్రకృతి పొగడ ...
చిత్రభా. ౩. ౧౪౯.

LIBRARY
Hyderabad 500 027.

పండఁబారు. అ క్రి. (పండు¹ + పా... ము) ౧ ఫలోన్ముఖ మగు, పండుటకు సిద్ధమగు

సీ. పైఁ బరామరిక చొప్పడమిఁ బక్వము దప్పి
పండఁబారినపాల మెండఁబారి
మనుచ 3 ౧౭౯

గీ. పసరుటాండొంటి యూకతోఁ బండఁబారి
ఛేదభయమున వెగసివచే లవంగ
ఆను ౪ ౧౯౦

ఉ. ఆనలిమాయతాక్షి ...వా ... ౧౦
బండఁబారుచున్ . పాండు ౪ ౨౬౭

పండము. సం విణ (అ ఆ అ) నిష్ఫలము

పం...గా. వి జగన్నాథ ప్రాంతమం దుండు న పూజారిజాతి బ్రాహ్మణుఁడు (శ గ)

పండాపూర్వము. సం వి అ న శాస్త్ర వ్యతిరిక్తాచరణమునఁ గలుగు ప్రత్యవాయము నివారించుట తక్క వేఱు ఫలము కలిగింపని యదృష్టము

("అహరహస్సంధ్యాముపాసీత" అనువాక్య ప్రకారము ప్రతిదినము సంధ్యోపాసనము చేయవలయును అట్లు చేయకపోవుటవలనఁ బ్రత్యవాయము గలుగును సంధ్యోపా... వలనఁ గలుగు అపూర్వమునకు అప్రత్యవాయనివారణమే ఫలముగాని వేఱొండు ఇష్టప్రాప్తి రూపఫలము లేదు)

పండావంతుఁడు. సం విణ (త్ వతీ. త్) (పండగలవాఁడు) ప్రాజ్ఞుఁడు, పండితుఁడు

పండించు. స క్రి వంచించు, ఖండించు

సీ. వంచించె ...వస్తుటఁ ... పండించె నసఁగను గేరుమండు...
ఆం. భా. ౩. ౧౩౭.

...విద్యాలయము గ్రంథాలయము
114731

...ండు పల్క దరహాసితఁ జెక్కిలిఁ
గొట్టు లెస్స పం, డించితి వోయి దాసరి .
ఆము ౭. ౪౦.

పండితంమన్యుఁడు. సం విణ (అ ఆ అ) తన్ను పండితునిగాఁ దలఁచుకొనువాఁడు

పండితజాతీయుఁడు. సం విణ (అ ఆ అ) పండితప్రకారుఁడు, పండితరీతి గలవాఁడు (పూర్ణ పండితుఁడు కానివాఁడు)

పండితమాని. సం ... (న్ ... న్) ... మన్యుఁడు

పండితము. సం వి అ ఖం ౧ సిహ్లకము, చిలమష్టి, ధూపద్రవ్య విశేషము ౨ ... కృతి గల మృగభేదము (కే ని)

పండితవాది. సం విణ (న్ నీ. న్) పండితుఁడువలె పలుకువాఁడు

శ్లో సూచీముఖే దురాచారే ...ండా పండితవాదినీ నాశంకతే ప్రజల్పంతీ తత్కిమేనాం న హన్మ్యహమ్
సం పంచ మిత్రభే ౪౭౭

పండితమ(ము). సం వి న్ పుం పాండిత్యము

పండితుఁడు. సం విణ (అ ఆ అ) - (పండగలవాఁడు) జ్ఞానవంతుఁడు, బుద్ధిమంతుఁడు

పండు¹. అ క్రి (సం ఫల్ ... పణ్ణు త పండం) ౧ ఫలించు

(౪) సస్యాదులు ఫలవంతమగు

సీ నిమ్మలు మాదీఫలమ్ములు ...తి ...మ్మముగఁ
...ండి నేలపై మోచియుండు
కు సం ౭ ౯౪.

శా. ... ము, క్కారుం బండును రాజనంబుఁ
జెఱకుల్ ... నిర. ౧. ౬౦.

గ్రి ఎన్ను గాదన్న పండు నన్నయమ్ములు
ద్వి హరిశ్చ పూ ౫౦౭ మనుచ ౧ ౫౬

(చ) సిద్ధించు, ఫలించు

చ త్రిలోచనదేవి ప్రసాదసంపద, జగి దభివంద్యులయ్యె నరసంబుగఁ బండె మదీయ యత్నముల్ హరి ఉ ౪ ౧౬౦

చ దీని సెవ్వరై, నను వినినం బరించిన ... గ లెడ్డిలోగ ... లఁ ... ండును

(౬) తిపన్న, ... త్రఖుసగ ... ల మనుభవింపఁ దగిన ... తిని గొండు

గ్రి బా ... ందఁ ... ండి ... వ
ండితా దీక్షా ...

ఉ పావనమయ్యె నాకులము పండెఁ దపంబు
భాగ ౧౦ పూ ౧౫౫

ఉ క్రొన్నెలతాల్పు ముద్దియను గూర్చి రొ ర్చిననోము లిప్డు ... పన్నన ... ండుగో
... ౧ ౦౯

(వ్యవ) వాని సా ... ము పండినది, వాని పుణ్యము పండినది

(త) పండు ... పక్వమగు, ...

సీ ... నదగు ...
ఆం భా ౩ ౧౨౧

ఆ తనియఁ బం ... ము గోసికొనఁ జవి, చేటు కాదు ఎత్తుచేటు ...
భాగ ఉద్యో ౨ ౨౬, ఆశ్వ ౧ ౬౪

గీ పూర్వకర్మవిపాకావనభూమిఁ ... ండి, కాలకుక్షి కుండపూర్తిఁ బట్టు గదలి యప్ప, జలధిలోఁ బడు దాడిమీఫల మనంగ, నట్టి ... బాంధవుఁ ద ... మింతె ... ౩ ...

పే పరిణతమగు, ముదియు

(వ్యవ) వాని శరీరము పండినది

గీ ... సంతానవంత మగు (ఈ యర్థమున నిది 'కడుపు, గర్భము' మున్నగు పదములతోఁ గలసియే యుండును

(వ్యవ) ఆమె కడుపు పండినది

౨ కలుగు, లభించు

ఉ కొండొకసేపు నిన్ను మదిఁ గూర్చిన మాధవు నంతవానికిం, బంగారు వధూవధ ప్రబలపాతక ... మింక నీ, దుం ... గ ... చెప్పఁ ...
సు ౪ ౩౩

౩ ... (వ్య) ఆటలో ... డు పండి ...

౪ ముగియు, ... మగు

గ్రి గుంటా జల ... కలికంపు ... పైచి, పండెఁ ... దేవతి కొల్వు వచ్చె
ద్వి హరిశ్చ పూ ౪౧౨ పం

(సభ ముగిసె నని భావము)

ద్వి అజ్ఞలబ్ధిఁ, ... గి ... క్షించి యకార్యాల ... గుంటా భగా లనుకొలఁది ... పండె ... నుచు
ద్వి హరిశ్చ ఉ ౧౧౦౬ పం

(జీవితకాలము ముగిసెనని భావము)

సీ అనఘ ... చటి, ... గి యం దౌశ్రవాన నా ... ండిగ పండు గని వేద్యాపైఁ గోసి కొని తినంగ
భాగ శాం ౧ ౧౬౦

గి అరకు యుండనిపంటికి నట్టు సాచెఁ, జిత్త ... టమాఁద సే సేవి సేయ దాన
విక్ర ౧ ౧౭

సీ ఒక జంబూతరు వొప్పియుండు, దాని పండురు మహీస్థలి మహోపవనుగ వనికంబుఁ బడిగాలి
భాగ భీష్మ ౧ ౧౯

... ఈచిరతుంటి పరిగా, ... వల యమృతంబుఁ జెప్ప నొప్పెను
... ౧౫ ... ఆం భా ౨ ౩౯

(విశే.) ౧ పక్వమయినది, ముదిరినది

ఉ. రాలిన పండుటాకులు ధరన్ గనుపట్టెను
దట్టమై ఇందు ౨ 3౬

గీ. బండి తిరుశాఖికలనుండి పడిన పండు,
టాకుగుమి నిండుకొనియె వనాంతరముల
ఉ. రా ౬ ౫

చ. బల మిఁక లేమి నిప్పు విను పండుపెదు
ళ్లవలీల మోగ్రతో, పులఁ బడఁ జొప్ప
వంచుకొనుపోలిక వంచి
మనుచ ౪ ౧౭

౨ (పండువంటిది) ముసలిది, వార్ధకావస్థ నొందినది

శా. నరుఁడు పండై యున్నఁ గైకోరు పెం,
డ్లాము న్బిడ్డలు సైతిము
మల్లభా వైరా ౪3

(వ్యవ) దానికిఁ జాల వయస్సు గడచినది, ముసలిపండు

3 నిండు పూర్ణము, చూ పండువెన్నెల

సా అందనిమ్రాఁకులపండ్లు గోయఁ దలఁచుట = సాధ్యముగాని పనిని జేయఁబూనుట

క చనుఁ జన దని చూడక యం, దనిమ్రాఁకుల
పండ్లు గోయఁదలఁచుట హితమే
భార విరా ౧ ౫౭

(ముత్తాటిపండు దిను = తనచే నాఁటఁబడి-తాటివిత్తువలనఁ బరంపరగాఁ బుట్టిన మూఁడు తాటిచెట్ల పండ్లను దిను) చిరకాలము జీవించు.

గీ. అఖిలకల్యాణగుణశీల యామునీల, పెట్టె చే
మీఁదుగా పెల్లచుట్టములకు, భర్తతోఁ
గూడ ముత్తాటిపండు దినిరొ, సుత్తె ముమ్మ
న్మగుఱ్ఱల పెందలేని పాండు ౪ ౨౬౪

(ఆ పని కారొ పండో = ఆ కార్యము నెఱవేఱునదియో కాదో).

వ అవో దేవియొక్క తలంపుఁ జేసినావు.
ఒక్కకోరి కడిగినావు, ఒక దొడ్డకే లడిగి
నావు, అది కారొ పండో కల్లో నిజమో
మృ వి ౨ 3౪. పా

జ: పంట, పంటకాఁపు, పంటకారు, పంటకులము, పంటచెవి, పంటజాతి, పంటతొయ్యాలి, పంటది, పంటపెలఁతి, పంటపూఁబోఁడి, పంటపొలఁతి, పంటముగుద, పంటరాసామి, పంటవలఁతి, పంటవాల్గంటి, పంటసాల, పండఁబాఱు, పండించు, పండుచేఁప, పండువెన్నెల

పండు² = పండుకొను అ క్రి శయనించు

గీ పండెఁ బన్నుండెను బరుండెఁ బవ్వళించె,
నత్తమిల్లెఁ బఢుండె తినమణె ననఁగ, నలరి
యుండును శయనించె ననుట కాఖ్య .
ఆం భా 3 ౧3 (ప్రాఁతిమ్రాఁత ప్రతుల పా)

రగడ పండె నధ్యగుఁడు బహుబాహ్వాయు,
న్నిండెను నవి నవినీ, తతిజాయన్ .
బహు ౨. ౧3

గీ బండి పడఁ దన్నెఁ దొడలపైఁ బండి
దశా ౭ ౧౭3.

జ: పండఁబడు, పండుకొను.

పండుఁడు. సం వి అ పుం షండుఁడు, నపుంసకుఁడు

పండుకొను = పండు². అ క్రి (పండు² + కొను, స్వార్థమున) శయనించు. ఉదా: నేను రాత్రి పదిగంటలకుఁ బండుకొందును.

పండుగ(గు) = పండువ వి ౧. ఉత్సవము, ఆనందము

ద్వి పాలికోని జవ్వనంబునఁ గన్నుపండువు గలుగఁ
జేయు దాని చక్కఁదనంబు లెక్క ..
విష్ణుమా. పూ. 3. అ. (శ. ౮)

గీ పరఁగుఁ బల్బము పండుగ పండు వనఁగ,
నుత్సవమ ఆం భా ౧ ౧౮౩

సీ పాగఁ దుచ్చల గొఁబుపగిలు కిన్నులపండు
గిలుఁగ మాయపుఁ గొను గిలుగిఁజేయ
విజ ౭ ౧ ౪౬

౨ (సంక్రాంతి, సంవత్సరాది మొ) ఉత్సవ దినము

క పెసరుంబ ప్పెటకగి, క రు న్నెయి
గొనఁడు పండుగను గొయికి కే, కొ రుం
డుంచని చల్లయై, ము రుం గనఁ గతి
లోభమున కేమందుఁ వా ౫ ౮

పండువ (వు) = పండుగ ౧ ఉత్సవము

అల్లి నటు డ మెడ ట్టగ్రోయ
లెడం బోవు పల్లవులం బండువ తిలంటులకి
నింటికిం దెచ్చ క్యాంగనాభ్రాతిల పరివ్
చ్చెట్టలయంగి ఆమ ౭ ౧౭౯

వ పట్టి సంగ్రుకి౫, వలఁగడుపట్టి పండు
వుబు చేసె దిగఁ దిలదంద్రికింటికఁ
రా ౬ ౨ ౨౧

గి పుల కయ (ండువు సేయ బని
ఉ రా ౩ ౧౦౪ కాశీ ౪ ౧౯౦

౨ ఆనందకరము

శా పై జందుబుం డొ వ్వగా, గాసెఁ
వెన్నెల పండచల కి ంకఁ గల్పపూ ండ
పై యయా ౫ ౧౦౯

పండుచేఁప వి (√ ండు¹) మత్స్యవిశే ము

పండువా. వి పంకువా యను దేశము

సీ పండువాడుగతాణి పావకం బిచ్చిన భద్రేభ
ములు గిఁ బా ళ ముండ ౯ ౪౩

పండువెన్నెల వి (పండు¹ + వెన్నెల) పూగ
చంద్రిక, నిండువెన్నెల

మ రా ంతంబునుం ౯ండువె, న్నెలలం
గాంచెబు నాకు నమ్మన బలానీకింబులు
ప్రబోధ ౧ ౪౦

సీ పనకిన్నాప ముత్తపుఁదలాటము గాఁగఁ
బండువెన్నెల దృష్టిదండ గాఁగ
ప్రబంధ ౫౧ ఆము ౨ ౬౦

(ఇటే పండు రేయెండ)

గీ పండు రేయెం బ్రహ్మాండ భాండములను,
నిండుకొనియం డె కవిజ ౩ ౮౧

గీ చండిలం బగు పండురేయెండ గాసె
ప్రబంధ ౪౯

పండేరము వి ఫత్యవిశే ము

ఈ రి ౯ గ ప్రణముచేస వక్క
బ ప్రతుబ పం, డేరము లారగించుచు
సాగంగ ౧ ౧౩ (౫ గ సా)

పంద్రకుఁడు సం విణ (అ ద్రికా అ) వాల
రోగముచే కాళు పడపోయినవాఁడు

పంద్రెండు స కొ (వి + రెండ) దియును
రెండ, ద్వాదశా కము

క వనమునఁ బంద్రెండేఁడులు, మన ముత్కట
దుఃఖవార్ధిమగ్నుల మై
భాగి కిన్ని ౧ ౬౪

బంద్రం వ గ్వాం, బకిడుఁ మేలనఁగ కాంతి
గ్యము వెలయుఁ భార ఆది ౧ ౫౪

(ఈ క్రింది ప్రయోగమునఁ పంద్రెటఁ అను రూపము కానవచ్చుచున్నది)

హానినీవృత్తము కారకముల్ క్రియఁ గన్గొన
కేడు భకాగము లాక్కగ కాగముతో,
గాగవ పై చనఁగా యతి పంద్రెటఁ గల్గిన
మానిని కామనిభా
కవిజనా ౢ్రత్తాధి ౧౧౪

పంతంబుబంటు వి (పంతము+బంటు) సంశప్తకుఁడు, తిరుగ నని ఒట్టు పెట్టుకొని యుద్ధము చేయువాఁడు

ద్వి బడిపని జనులను బంతంబుబంట్ల, ద్వాఃపాలుర సువిధానుల
బస పు ౩ ౫౧౧ పం

పంతకాఁడు. విశ (పంతము + కాఁడు) ౧ ప్రతిజ్ఞ కలవాఁడు (శ ర)

౨ పౌరుషశాలి, పౌరుషము కలవాఁడు

సీ మిక్కిలి కనుమంట మింటఁ బాలుపురాలు భస్మంబు చేసిన పంతికాఁడు
వరాహ ౧౧ ౧౪

౩ పోటి చేయువాఁడు (శ ర)

పంతగించు. అ క్రి (√పంతము) ౧ చలము పట్టు, పట్టు పట్టు (చూ పంతగించుకొను)

౨ ప్రతిజ్ఞచేయు

ద్వి శూలాయుధుఁడ నీవు చూచితివేని, బాలిఁ జక్కుడు వని పంతగించితిని
విష్ణు ఉ ౪ ఆ (శ ర)

సీ మెఱసి మహాత్త్వాన మిన్నంది పెలయుచుఁ బంతగించిన రాచపోఁజు నణఁతు
ఉ హరిశ్చ ౨ ౮౧

౩ నియమము చేయు

క అని కలం ద్రావుట యెవ్వగ్గ, కిరి గా దని పతికి పంతగించుచు సంధీ, వరిచేతఁ గడు పులోఁ గచు, ననువుగఁ బ్రతికింపఁ దెలిసి యతఁ డిట్లనియెన్
యయా ౩ ౧౩౮

౪. స్పర్థచేయు, ద్వేషించు

వ ప్రతీచీకకు బంతిదీపం జీవ నయునా లలాట న్యస్తనిస్తుల ప్రశస్త హీరద లక్ష కాంతి సంతానంబునం బంతగింపుచు
సానందో. ౫ ౯౧. పా.

(ఇట ఔపమ్య వాచకము)

పంతగించుకొను. అ. క్రి (పంతగించు+కొను, స్వార్థమున) చలపట్టు, పట్టుపట్టు

వ ... తదీయ కోదండదండంబు ధరణీమండలంబునం దుండుట యెఱింగి ఖండించుటకుఁ బంతగించుకొని యేతెంచిన లతాంతశరవసంతులకిరణి ..
చం రా ౩ ౬౯

పంతము. వి (క పంతిపు. తి పందయం) ౧ ప్రతిజ్ఞ, శపథము

గీ పంతమనఁ గనుబద్దునాఁ బ్రతినయనఁగ, నలరును ప్రతిజ్ఞ ...
ఆం భా ౧ ౧౦౩

క పంతము చెల్లించితి నిదె, కాంతుం గైకొనుము శైలకన్యక కృప నీ, కంతయుఁ గల దేమియు మదిఁ, జింతిలవల గిమ్ము కేలుఁ జిగు రేతనికిన్
హరి ఉ ౮ ౧౮౯

మ పరితాపంబునఁ బొంద నప్పొలఁతికం బంతంబు నే నిచ్చితిం, దరుణీ తెచ్చెద నీ మనోరమణుఁ జింతాబాధమింతేల యంచు.
ఉ హరి ౫. ౧౮౮

(పంతంబు నిచ్చు = మాటయిచ్చు, అని భావము) వసు. ౩ ౪౪

౨ పౌరుషము

చ. ... వచ్చిపోరసే, పడుచులతోడఁ బొంద్రుఁ దది పంతమె . .
ఉ హరి ౩ ౪౮

సీ మదకుంభిపంక్తుల మస్తముల్ దగఁ జండదండనాయకుల పంతములు మాన్చి ...
పరమ ౪ ౧౫౯

౩ (బ) గర్వోక్తులు, పౌరుషవాక్యములు

శా అంతం గృష్ణుఁడు కేరి నవ్వుచును బావా యింక నీ కేలముగన్, పంతంబుల్ పలుకంగ వంగుమని దర్పంబొప్ప శ్రీరాముపై, సంతోషంబలరంగ పెక్క ...
దశా. ౬. ౧౨

గీ కేలిసలుంగొట్టుచును గేరికేరినగుచుఁ, బంత
ములు పల్కుచును జాల సంతసిలుచు ...
పరిమ ౪ ౧౦౩

గీ భ్రాత్రినిటమీఁద నీతియాదవము గాఁగఁ
గడఁగి చేయుదువని దురాగ్రహముతోడఁ,
బంతిములు వల్కుయటఁ ఒని భరులనిష్ఠఁ
దపము గావించెఁబూని ...
భాగ ౧౦ ఉ ౭౨౧

౪ పట్టుదల, చేలము

గీ నన్ను, నాతోడిసవతులు నగికమున్న యంత
మలరించి నిన్ను మెప్పింతుఁగాని . .
పారి ౧ ౧౩౧

శా చెల్లెంగంతుని పంతమట్టి పొగరెచ్చెన్ గిల్వ
రాటాలుం౦, జిల్లెన్ . . రా వి ౩ ౧౪

౫ రీతి, పద్ధతి, నియమము

శా కిట్టెన్ ముంగిళ యాత్రముక్ . పద్మి
చేయ హైమనుస్ఫురి, త్రిపట్టస్థాపిత పద్మరాగ
ముల పంతంబుల్ విడంబింపఁగాన్
మనుచ ౫ ౭౭

చ. కలిసిలిగానఁ జావునకుఁ దప్పితి నీకిది వేఁట
పంతిమా .. హం ౩ ౫౫

గీ అథవు కంకరులాగ మహాత్ముఁడగు, ఆగవు
ధర్మంబు పాడి పంతంబుఁ దెలియు, వీాక
నష్టంబు గలదె ముల్లోకములను
కాశీ ౪ ౧౭౩

వ పేఁటపంతింబు దప్పె మమ్ము నధిక్షే
పించితి హం ౩ ౭౧

౬. ఫలము (విధము అని శ ర)

ద్వి కేటుకునఁ దుమ్ము పంతెము చెప్పుము
ద్వి. హాశ్చ ఉ. ౧౦౦౭

౭. న్యాయము

ద్వి శరణుఁ జొచ్చినయట్టి శత్రువు నైనఁ,
బరికించి కావంగఁ బంత మొగ్గగల
ద్వి పారిశ్చ. పూ ౧౭౯౭.

క నాపేరును నాచిహ్నము, శేపున ధరియించి
తిరిగ దిది పంతమె యిం, శేపో మదిఁ బరి
కించిన, నేపంతె మెఱుంగు గొల్లఁ డేమిట
నైనన్ .. భాగ ౧౦. ఉ ౫౦౯.

౮ పోటీ, స్పర్ధ, (చూ పంతిములాడు)

(విశే) యుక్తము, తగినది

మ తిరుణేచిత్తము భూనుశోత్తముని మీఁదన్
శేర్చి లజ్జాతిఁ, స్వర్ణీగుప్తము గా నొసర్చి
యిటు శేకాంతంబు దుర్దాంతదు, న్నిర
చింతం బడఁ బంతిమమ్మ
విశ్రి. ౧ ౧౩౧

క షంతిను మిన్నక యుండుట, పంతము గ
దినుచు వీరవర్మనితోడన్, గాంతామణి సం
తాపముఁ, గంతు ప్రతాపంబు లుడియఁగాఁ
దెప్పటయున్ విశ్రి ౧ ౧౪౧

పంతెము (లా) -ాడు = పంతగించు, స్పర్ధించు,
ఆత్మాధిక్య సూచక గర్వోక్తులు పలుకు

ఉ అంతట వచ్చె నొక్కఁడు మహాకృతి
దాల్చిన పూరుషుండు క, న్గొంత విశాల
నేత్రము లహర్ముఖ నిర్మల నీరజాళితోఁ,
బంతిములాడ .. వరాహ ౧౦ ౭౭

వ ... వినూత్న సేవలతికాలతాంత కందుకని
తాంతకాంతిసంతతులతోఁ బంతములాడుచు
ఇందు ౪ ౩౭

ఉ ... బాణకృపాణపాణు లై, పంతములాడు
చుం బదర పైఁబడఁ జూచు బలంబులెల్లఁ
దా, మంతట నంతట న్నిలిపి ...
విజ. వి. ౩ ౧౪౭

మ తమిఁ బూఁదీఁగెల తూఁగు టుయ్యెలలఁ
బంతాలాడుచుం దూఁగునా, కొమరుం
బ్రాయపు గబ్బిగుబ్బెతలయంత్రముల్ ...
కళా ౧ ౪౭

బంటుపంతము = శౌర్యము

క. నిందకు రోయక లజ్జం, బొందక వంచనను
రణమునేసి జయంబుం, బొందెద నని తలం
చుచు నిటు, పందగతిం బొలు బంటుపంతమె
నీకున్ . . భాగ 3 ౬౪౭

ఉ బాలుర నింతులం బసులఁ బాఱఁగఁ
దోలుట బంటుపంతమే, చాలు వృషా
సురేంద్ర .. భాగ ౧౦ పూ ౧౧౩౯

మగపంతిము = పౌరుషము

ఉ నిందకు నోర్చి యోగ్యమొన నిల్వఁగ నోపక
ఓఁగి వ జుఱ్, [illegible] బద్ధ [illegible] పంతమె
[illegible] 3 ౬౫౩

పంతిమిచ్చు = ప్రతిజ్ఞచేయు

సీ రుక్మిణిఁ గొని రాక యాత్మీయపురముఁ,
జొరఁగ నని తింద్రియుఁ బట్టంబు విఁగఁ బంతి
మిచ్చి యున్నధుఁ దైర్యేపుని గల
హరి ఉ 3 ౧౩౬

జ పంతంబుబంటు, పంతగాఁడు, పంతగించు,
పంతగించుకొను

పంతియ(తె). వి ప్రమిద, మల్లకము

ద్వి అయ్యాదియోగి, నిచ్చలం బగు భక్తి
నిలిపి డెందమున, ధరణి పంతియ సముద్రం
బుల నెయ్యి, కరుణా దీపముఁ జేసి యరు
ణాంశు వెతుల ద్వి పరమ ౧ ౪౦౬ తా

ద్వి అంతి సంసారయోగి యతనిపైఁ బ్రేమ,
పంతియ మితిలేని భక్తియే చమురు, నానంద
భరిత హృదబ్జంబె వత్తి, గా నొనరించి
ద్వి పరమ ౧ ౪౧౬ తా

ఆ మూరివిల్లఁ జేసి యారఁగ తరువాతఁ, బంతె
నుంచి పైనఁ బ్రమిదమూసి, చీలమన్ను లిచ్చి
యూరియ నొకగిత్త, మడుగుపంతె మునుఁగు
నట్లు ద్రవ్వి (చి కి చి ని)

క పంతెడు చమురున క, త్యంత మనస్సిద్ధి దీప
మనుదిన మిడువాఁ, డంతమునఁ జేరులక్ష్మీ,
కాంతునిపురి ... కవిచౌ. ౬౪.

పంతు1. విణ ఒప్పు (మేలు అని శ ర)

సీ పొదరింటి పట్టులఁ జదరంపు నట్టులఁ
బంతుగా గోరంపు బంతులాడు
ఉ హరిశ్చ 3 ౧౫౬

ఉ అంత మనోజవేదనల యాగట పొర్వఁగ లేక
యుద్వేలుం, బంగుగఁ గూడి కొప్పటల వాటున
నిద్దుగ మబ్బు పొంచవన్ గస ౧ ౫౩

వి ౧ విలాసము (మేలిమి అని శ ర)

ద్వి అంతికం బ లంకాంతాయుధతేగి, పంతు
వహించి యుప్పిమ్ముఁ గొను
పిఖి పూ 3 ఆ (శ ౧)

౨ భీతి, భయము

క అంటట నొక పులియాఁకొని, గంతులిడుచుఁ
బైకి రాఁగఁ గనుగొని చింతా, క్రాంతుండై
నలుదిక్కులు, పంతునఁ గలయంగఁ జూచి
పరుగున రాఁగన్ శేష ౨ ౧౬.

పంతు2. వి (క పంతు) రాగవిశేషము

క తానసయని చంద్రోపమి, తానన యెలుఁగెత్తి
యేకతాన నవెడు పం, తానన విలుతుఁడు
మెచ్చఁడే, తానఁగా నొకతె యేకతాన
నయారే ప్రబంధ ౪౫౭

పంతులు. వి బ (క వహా పంతి) ౧ చదువు
లయ్యవారు (బి ని శ ర)

౨ లౌకికపుచదువు చదివినకొందఱు బ్రాహ్మ
ణులకు నామాంతమం దుండు బిరుదము

ఉదా రామయ్యపంతులు, వెంకన్నపంతులు
మొ

3 యజమానుఁడు, అధికారి

ఉదా : అయ్యా ! పంతులుగా రింట నున్నారా?

పంతువరాళి (క పంతువరాళి) ముప్పదిరెండు
నపుంసకరాగములలో నొకటి.

గీ శంక, రాభరణమును కోకిలరాళి మేఘ,
రంజి గుజ్జరి పంతువరాళి సాట ...
ప్రబంధ. ౯౭

సీ మాళవతియు ముఖారి మలహారి సామంతి పంతు
వరాళియు . .   హంస ౫ ౧౨౪

పంతువు = పంతు² వి మిశ్రరాగములలో
నొకటి

గీ గౌళని శ్రీయు నా కొండె బలహరియును
గేసమలహరి నా సైదు గుర్జర సంకీ
ర్ణాదిగాఁ గల మిశ్రంబు లన్నిమదికి, నవడి
గిన్పట్టు విరికి సేయంగఁ దలిసి ...
ప్రబంధ ౯౭

పంధకము. సం విణ (అ శికా అ) పథముగఁ
బుట్టినది

పంద. విణ (క పండె) ౧ వి పిఱికివాఁడు,
భీరువు.

ఉ. పందనుం గొఱితె వల్కుడుఁ గూరుగ
దాను వించియుక్ .
ఆము. ౨ ౪౦ వేదం సా

ఆ వానిఁ జూచి నగుచు వారలొక్కొక్క యుం,
కెందుఁ బోవవచ్చుఁ బంద నిలువు, మనుచు
డాయుటయును . బాగ ఆగ ౭. ౧౪౫

గీ ... పంద కోచ, పిఱికి గొంబులిగొట్ట
భీతుఁ గభవ ..   అ భా ౨ ౨౨౧

౨ దుష్టుఁడు, దుష్ట

సీ. ... పోవనాఁ గగినాల్లుపోగు దుర్మా
ర్గుండు బడిపేటును గాను పంద లండి
హంస ౫. ౧౧౩

ద్వి వయము కావగము నాపి పోనాడి, పయి
పోటు కెలుఁగిక పంద గా నిలిచి ...
ద్వి క. పా ౩ ౧౦౬ పా. ౧౭. పం

౩. పోటరి.

ద్వి ధనరాశి యిచ్చోటఁ దఱలక యిత్తు, వొక
విచారము మాకు నొదవె నీరాజా, సుకవాని
పనిపందచూపు గుఱ్ఱంబు .
ద్వి హరిశ్చ ఉ ౧౪౯౨

(పనిపంద = పని చేయలేనిపోటరి అని భావము)

౪ పేడి, షండుఁడు

సీ పంద యనంగ దూట యాంగఁ బేడి నా
మంపినామంబుగాఁ జనున.
ఆం భా ౨ ౧౧౪

౫. సందగొడ్డు, ఎపి రచు

పందగొడ్డు. వి (పంద+గొడ్డు) గొడ్డుఁబోతు
పశువు, వంధ్య

సీ పలుగాకులకు మేలు పందగొడ్డుకుఁ బాలు
లేవు .   వేము ౪ ౧౫.

పందతనము. వి (పంద + తనము) ౧ భీరు
త్వము, పిఱికితనము

ఆ పెక్కుమాట లేల నిక్కువం బగుపల్కు,
వినుము భుజబలంబు వెలయుచుండఁ, బగఱ
నొడుచు టొప్పుఁ బందతనంబున, విమల
మయినయశము వెలయఁగలదె
భా రా యు ౧౫౭౪

ద్వి దేవగంధర్వు లెత్తిన సైన సీత, నే విడుచు టె
యేల యీ సందతనము ...
రం రా యు ౩౨ పా ౧౩ పం

౨ పోటుతనము

క ఎందును గాలము నిజ మని, పందతనంబునను
బుద్ధి బాయక ఘను లై, యెందాఁకబుద్ధి
తొగడెడి, నందాఁకఁ జరింపవలయు నాత్మ
బలమునన్ .   భాగ ౧౧ స్క ౩౭.

(శ్లో మృత్యుర్బుద్ధ మతాఽపోహ్యో యావద్బుద్ధి
బలోదయమ్ ...
సం భాగ ౧౦ స్కం. ౧ ౪౭.)

పందల. వి. (క. పందలె) పుట్టి.

చ ఖుఱుఁ దా వ్రాచేయి విఱుగంగ వడిం బ
 పోఁది రత్తి గో, ర్బలమునఁ ద కి యడ్డ
 తలఎందల యొత్తిరి తదణాధిపుల్
 కి సం ౨ ౧౨

చ బలిఁ జెఱవట్టి గావాలుతిలఎందల యెత్తి
 నూగారసంబు లే, ఖ్వలకళగం గా గోన గి
 ౭ ౦ ౧ ౯౯౫

(దని కతగికిపు (యో మ ఖ క ొేమి)

ఎంది వి (కి ఎంగి త గ్గ క ౨ కు
 ఎంగి) నగాపూ ఱ గి క
 ౬ ౦ ౦గి

మ భ ఖకిం ౦౧లి
 ఎం డుఖ ౦ఖ ౨ డు ౨ ౧

ఈ ముంద దఫ లన్ ౨ ముదితి వ్యా
 గో ఖకొంప గా గి ఱుం బో
 కి ౭౯

సీ గాలు మెకిను

గీ ఎంగి ఖ గోకిల మ్మ బ గు ఘుప్టి
 ఆం భ ౨ ౦ ౨

సీ ఎంగిపెంటికి నైదు గియ గూ ల గిచ్చి
 గా గ నే ల యొ గి యు్య
 గిలా ౧ ౧ ౧

సీ ఎ గి గార్ధభ మైన ౦గి యై

గీ దత్తు చతుర్ద్యా సీమ బొందు
 గైవల్య కళ్యాణ భోగిలక్ష్మి
 భీమ ౬ ౯

గా ఎంగిని ౦గిని ౦గిగి గిగి చే టు

జ ఎంగిక్రైదువు, ఎంగికొగ్కు, ఎంగి ఎం
 గూడు ఎంగిగ గ ఎంగిపే ఎం
 గోటు, ఎంగిముక్కు, ఎంగిమూతి గి
 గాళ్లు, ఎంది కె

పందిక్రైదువు = పందిపోటు, ఎందీ టె వి (ఎంది + క్రైదువు) ఎందిని పొడుచు ఆయుధ విశేషము

సీ ఎంగి గ్రైట్టంగ బందిక్రైదువు కేల నదని
 బదనిక లాదపె కేని చంద్రా ౨ ౮౩

పందిక్రైర వి పక్షి విశేషము

సీ ప్రాను పాక్కటిగా డు మాలకాకి గానా
 పాపెర గొరవంక ఎందిక్రైర

ఆ ఆగి రైనపక్ష లత డు గిర్యు
 హం ౧౨

పందికొక్కు వి (ఎంగి + కొక్కు) ఎంగి ల
 నుండు వగాపిక కొక్కు

గీ ఎదుర మాటిగ ౦గి ౭ గాదియక్రింగి
 గికొ క్కు వా బ గి ప
 గా గి ౪౧

కి కొ కి వ గరి డికొక్కుగ గను బంది
 కొ క్కునంగ

గీ మూ కాభిధ లగు ఆం గా ౨ రాఇ

ఎందిగడ్డ వి (ఎంగి + గగ) క కృంగా
 టకము కి (క ర)

ఎందిగూఁడు వి (ఎంది + గూడు) పెంపుడు
 ఎందు ఉండుటకు చే ఎుచిన గూడు

సీ నట్టింట దేవళ్ళపెట్టె చి గొట్టించి
 పె ందిగూడు క కిగ ౦

పందిగోరు వి (+ ర) చే గాని
 సాధన విశేషు

క వదరోణును ముప్పగుని నడిపి ఖ వె ద
 వాతి యుఖ గుల గి దు ఖగ్ ది వింగు
 బంగిగోళ్లను, గర గ గ యు చి భటు ఖ
 కలఁకుల గొల్లన్
 ధ గా ఆ (క)

పందిటివల వి (ఎంది (టి) + వల) వే క
 యోగించు నొక వల

గీ దొడ్డి, వలలు బందిటివలలును బలుపు
 మకిల, వలలు మొదలుగఁ గలిగినవేలలు
 మతియు ఋ రా ౧ ౧౧౦

పందిపీట = ఎందిముక్కు, ఎందిమూతి వి (ఎంది + పీట) గాడీ మొదలగు ఎక్కుడు బం చివరను ఎందిమూతివలె ప్రూను లోనగు వానితో జ యమర్చిన ఎరక ఌకే ము (శ ౦)

ఎ దిపోటు = పంది కైదువు, వి (√ ంది)

గీ ఎందిపోట్లుఌ దసవిండ్లు బాఱవా , యమ్మ లును ఎిల్లకోశ ఌ నడిదములును వ యీా కెలు ధరియించి వచ్చిరి
శశ

గీ ఎరుకుకగాా డిగ పోట్లు ఘా ఔ జ పీఠములయందు బొందు ఱిచి
శేం ంచ ౯ ౯౭

ఉ అంతట శ చే చు డు నగలిశం జని ంగ పోట మ్మైం, ెంతకుం గోవ జా చుటయ ిందరకొమ్ముల సెత్తిం ంగి నిం, ింతలు చెక్కలై ^ ఒయింశ డి ౧ ం
యయా ౯ ౯

ఎందిముక్కు = ంగీ ట (√ ంగి) ( )

ఎందిమూతి = ం ట (√ఎంగి) (గ)

పందిరి — పందిలి వి ా అ (క ఆంగర్, ఎందర్, త ందర్) కాయు

ఎ ఆకువరికం, ంగిలు వెట్టించి ప్రిం గొమ్మ తెగయించి గుండుదూలము వసి కొయ్యం గూర్చి ఉ హరి ౯ ౯౨

సీ నందరం బగు చ్చఎంగిరియును గోగణం బు ౫ నయ్యో వ్యాం ము ౫
కు ఎం ౯ ౨౦౨

సీ వైశ్యపాండిములు దుసాగాంతమునం కెర నిక ౬ క్రొన్నొత్తు ఎం రుల విరుల
ఆము ౧ ౩౯ ఆం ౭ ౨ ౧

ఎఁదిరిగుండము = క్రొముక్కు గిర్చుటకుం బంగిరి క్రిందం ద్రవ్వించిన గుండము, (క్రొముక్కు దీప్చు వారు ఎందిక్రింద గుండము త్రవ్వించుట బరి హారణాదులు చేసి అందు ప్రవేశించి వెలువడి క్రొముక్కు సెంవేర్తురు)

శ స్మరప్రగరుద్యూతికిం బం, దిరిగుండము బొచ్చి క్రొముక్కు దీర్చినకరణిం, దరుణీ యారొల మావి చి, గురుజోంఎముం పొచ్చి వెడలెం గోయిల గంటే వరాహ ౨ ౧౧

జ పంచిటీవల, పంగిరిగొను, ఎంగిరి వెట్టు

ఎందిరిగొను అ క్రి (ఎంగిరి + కొను) ఎంగిరి గణ చే ప్పకు

గ ఘో ము ఎిం బంది గ వి డగింబు, నంగ ముగి కేయు ౨౨వురయంఎగములు
పారి ౫ ౯౩

ఎందిరిపెట్టు క్రి (ంగిరి + పెట్టు) అక్రి మించు, ఆవరించు, వశఎఱచుకొను

చ ౪టికలం దీసి యిచ్చకము పేర్చి ప్ర ంగము ౩సి యప్ప ట, ప్పటికి ౧తించి మాటలగ బంగిరపెట్టి సటక్ టించి వి ౪ ౯
ంగిత వినయ సౌహార్ద మార్దవ మగ రంబ లగు మాట లేటలం బందిరపెట్టి
పాండు ౩ ౭౪

పందిలి = ఎందిరి వి జొ అశె (క తె మ పందల్) కాయమానము

చ వెలువడి చక్కంజా ద కవివేకము గాంచితి కేమె యంచం ౯ ౦, గిలికయి పోయి యం దరసి నిక్కముగా గతెం డిందు వచ్చుట్కే, క ఌగ దేం ంచు శుక ౨ ౨౧౨

సీ చిమ్మచీఁకటి గిమ్మ క్రొమ్మావిగుమి ల్లిబిల్లి రుద్రాక్షు ఎంగిళె నదుకు
ఉ రా ౩ ౯౩

గి ఎంగి లనం బంగి గిగంగిన బరంగుం గాయ, మాగ సంస్థాలు
అం భ ౨ ౧౫ దశా ౫ ౪౧

౨ పందిలిగొను, పందిలిపెట్టించుచు

పందిలిగొను = పందిరిగొను (√ పందిరి)

చ. విటపసమృద్ధిఁ బత్త్రిముల క్రేవలఁ బందిలి
గొన్న కానుగుం, దుటుముఁ గట్టి యుండ
పొద దూలిక వేం ంచ ౧ ౪౩౪

పందిలిపట్టెమంచము వి (పందిలి + పట్టె + మంచము) పందిలి గల పట్టెమంచము

(వ్యవ) మామాఁ డొక పందిలిపట్టెమంచము చేయించినాఁడు

పందివాళ్లు వి బ (పంది + వాలు) మాం విశేషము

వ. మృగ మూ రి భగ మహి కుక్కుట
మయూరాదుల కళవట్లు మ వ గంగాలు
పందివాళ్లు నించిన కనకగంగాళ ఘటికల
కంబులు భా రా సుం ౧౮

సీ. జంబీరనీరసంసర్గ ఎత్తైలము తోడఁ బరిక్వ మై
పేర్చు పందివాళ్లు రుక్మా ౩ ౯౬

(చి ని పా మండివాళ్లు, అ ముద్రితము)

పందీఁటె = పందికైదువు, (√ పంది)

వ. శబరులు ఈఁటెలు పందీఁటెలు విండ్లు
గండగొడ్డండ్లుఁ జిల్లకోలలుఁ బంట్రకోలలు
మెఱయ మనుచ ౪ ౧౧౦

మ. చేకత్తులుం బల్లియం, బులు పందీఁటెలు
గామా ౨ ౨౯

పందుము వి (పది + తూములు) పదితూములు

గీ. పందు మంచు దశాఢకీ పలుకఁబడును
ఆం భ ౨ ౨౩౧

పందెకాఁడు = పన్నిదకాఁడు వి (పందెము + కాఁడు) ౧ జూదరి, ద్యూతకారుఁడు

సీ. ద్యూతకారాభిధ నొప్పుచుండును జూద
కాఁడు జూదరి పందెకాఁ డనంగ
ఆం భా ౨ ౨౦౪

౨ పందెము పెట్టి కోడి మొదలగువానిని జగడమునకు విడుచువాఁడు.

సీ. పందెకాండ్రకు నిచ్చి రవల కల కచ్చి కూడి
యాగాడు ధూర్తకోటి కచ్చి
విప్ర ౩ ౧౨౪ (శ ర పా)

(విశే) పెద్ద, శ్రేష్ఠుఁడు

గీ. బడుగు చలిగాలి మే తిల పందెకాఁడు, పటల
మగువేయుమోముల పాపఁడు, గట్టిగా
దీనిత త్రాడు కాఁగఁ డు, పోయి తెమ్మన్న
నుచ్చి యాదాయఁడు ల వి ౧ ౯౬

పందె(దిను)ము — పన్నిదము వి (సం పణితమ్, క పంతె, పద్య, మ పణయమ్)

౧ జూదము వాదము మొదలగువానిలో ఓడినవాఁడు గెలిచినవానికిచ్చునట్లు ఉంచిన ధనాదికము, పణము

చ. ఒకరుని జంపితేని సకలోర్వియు నైక్రొ
మంట నీవు మున్, శకునికి మాయజ దము
పందెముల ద్రవ్యోదితార్థభోగ, గృహకృ
సమర్చి యొడ్డినటు లైనని పందెము గయ్య
మయ్యెను, క్రుంకులము నె దుఃఖపడి
క్రుంచుట దాఁదుదిఁ పందె మాడినే
భాగ కల్యా ౨ ౧౯

సీ. ఏకసాయమై పందె మెక్కించి యోగాగ్నే
లధనం బెల్లను ఓడిపోవు
పి శకుం ౬ ౯౪

గీ. పందె మనఁ బన్నిదం బనఁ బణము వెలయు
ఆం భ ౨ ౩౦౪

౨ జగడము, కలహము

చ. చ రఁబడి కాంచి ప్రాఁగెలును చుట్టయుఁ
గత్తులుఁ ద్రవ్వి పందెము, బెరయఁగఁ బట్టి
చెక్కు గలిపించి గి కోరుపడ గీచి నిల్చి
కొ, క్కెరయఁగఁ జూచి పందియుల
చెక్కు వ దిద్దుచుఁ ఒక్క వేసి , ల్లిర

మతి వో యటంచును ఖళీపెలి బృందాలు
గన్నులాడఁగిక్ హం౦న 2 ౨౧౬

ఈ వా ణాంబ లౌఁ, గా దని ఎందమల్
నలుఎఁగా గిమకంతురు న్ధదంఎగుక్

నై ౨౧ ౭౯

ఎందమాంఊ — ద్యూశాదులందు ధవాదికి
మను ఒగు

చ శె, త్రుశిలముసెల్ల దుఃఖ డి త్రుం
మట దాఁ దుగిఁ ందెమాడచే

బారి శల్య ౨ ౧ ౧

౨ చల ట్టు, ఎంతగాను
గి ర జవదనలు వేణీభీమ గా గ, బల
శైవాలలతలతోఁ ఒందమాం

అని ౯ ౧౬

(ఇ౯ శాఎమ్యదోశ్య కము)
(జ్ఞచేయ
సి ఎంగగ ౬ ం ందుల గ ప్పిం
బూ టకాం(గనట్టి వే౯ కాంగ్ర
ద్వా ౦ ౯
(ంగవ కఁ౯ లగ న్ని ఋ ౯
శే ష)
మ ఆనిలో న్న సె చ బి హా ల శో న్య
న్యా__(ద గాం౬ గా కే రుం డ కి
గైన ంచెఋ ౯౯ శే డయ్య
భ గ ౮ ఉ

(౬ం ఎ మును ల ఆ వ)
జ ఎ దకాఁడు

ఎందెరము వి దేవు నా దా ము
లుంచుతావు (బి ౨రు ందే మ) ంచ
పెట్టుట (చి ని శ ర)

పంప ం ఆ త్రీ ౧ డం కాగ శ్య
కిందిలి యొకి న న్ను
౯ ఇ ౯ గా ఋ గ చందలి యొక గి

వంపకము¹. వి (√ంపు¹) పంపుట, అరుగఁ
జేయుట

ఈ అత్తిసి గాంబుకు గ్మగని కాత్మ నెమాభవ
న ఎగించి ను, కుల్యా తెముఁ డైన వేదనిధి
రూగ్యము లై లగుబుద్ధులెల్ల వా, ఫుత్తడి
వామ్మకుం దెలిపి బోటియఁ దానును బాలిచే
సెదక, హా త్తిగ దల్పి వారిఁ బ్రాయం
మనఁ ఒం క మాచరించినక

మాగభక్తి విలా ము ౧ ఆ (చి ని)

పంపక ము² వి (√ఎంచు³ క ఎం)
ఎంచుట, విభజించుట (శ ర)

ఎంపర వి ఎకునాగి విశే ము

గ్రి ఫుప్పఎంపర యూంఎొట్టు బొల్లూతె,
ఆదిగాసెన్నఁ, గిలఎ రాలనాగములు
వవాధ ౪౧ పా 3 ఎం

ఎంపర నం ఆ త్రీ వృషుల, ఎంఎగ
న కీ (శ)

ఎంపరిఎన మి ఎ (ం + ఎ న) ఎలవృత్తు
ఎ శ ము (చి ౭ ౯ ద్రా)

ఎంపించు ఎంపు, న క్రి (√ఎంపు స్వార్థ
మున ఇంచు) ఎంచు, అరుగఁజేయు (శ ౧)

ంపిడు క్రి (√ఎంపు) ఆజ్ఞాపించు

శా ఈ ఎ ిం, ద్దాహాక్రీడకు మిమ్ముఁ
బంపిడితినే త ఎయ్యె

కవిం ౨ ౨౪ర

ఎంపిణి వి (√ చు³) ఎంచిపెట్టుట (బ్రా
౭ ౧)

ఎంపు¹ — ఎనుచు క్రి ౧ ఎంఎంచు, పోవఁ
జేయు

మ ఇగి ఫోజాత్మజ కచ్చిం గినుకతో సే
మంచు నూహించునో, మది సాత్రాంతి

దాని కే నిపుడు ప్రేమం బంపినక దీని సె,
ల్లిదమును జేసిన జాడఁ గోచనా
పార ౧ ౫౮

చ అతనికి సాహసాం విభఁ నవపాద్యము
లాది యైనన, త్కృకు లానరించి డిచ
టకిం దన దివ్యరథంబుతోఁద సా, కతమునఁ
బంపె నెంత ని గి లెనా గాక శ గీవిభుండు
ని న్నితరము లైవకార్యముల కిమ్మె ుఁ
బంచుట మున్ను వింటిమే విక్ర ౨ ౩౧

౨ (కృత్య మెం) ప్రయోగించు

గీ దృష్టపటులు ైరలకఁ ంపుకృత్య ల వ,
శానుగతిఁ జేరు వెలి గర లగిలికల
ఆము ౨ ౨౮ (వాఁతప్రా పా)

శా సాహంకారిత కింకిరుం డలిగి నేత్రాగ్ని
కయిక బంపనక, స్వాహాకాముకుఁ డొట
ని న్నతఁడు గావంబోలు
ము౧చ ౩ ౪౮

(వి అభా ము, ప్రయోగము)

సీ పంపు నా సభాగారవాచకం బౌను.
ఆం నా

మ అలఘు ప్రాభవ గి ్వగాకి ెు శావా
మేయ సైన్యంబు ,, గిలిక ంపులచేత
గాల్చి బిరుదుల్ గైకొన్న శ్రీ ంగ ా, య
చిత్తం బిగురించ ల వి ౧ ౧౯

౨ (మాగణ కర్మమందు ప్రయోగించు) త్త,
కృత్య

ఉ గుంపులు గూడి ముద్దుఎగికొమ్ములు కిమ్మల
డాలు చెక్కులం, సొంపె గాఁ గైణకరు
చుల్ ఒలకేళి మదాళి పాళిపై, క
గాఁగ గుబ్బల ముపాణిరుచుల్ జలబి డు
గాజలోఁ, దుంపెనలారి నొండు రులు
గోయుము చఁ దొణంగి గయ్యదక
ఇందు ౩ ౫౩.

(ఇట ఔపమ్య వాచకము)

జ పంపకము¹, ంపించు పంపుగొట్ట ంపు
సేయు

పంపు² = పను ౨ ² ప్ర ఆజ్ఞా ంగ నియో
గించు

క చంపునాకో యక్కి ూ కా, రింపఁదలంచు
నాకొ లఘుచర్రి బ ం ఁ గిడంగు
న గో కం, కిం ం డకి ి నుర గీ డా
ంపక ని ౫ ౧౨

ఊ కి గివముఖ్య గర్మగి గ ని తెలుంగునఁ
గ్రీడి ం గా, మారు గూల్చ
భ గి కల్య ౨ ౩౧౯

(ఇ ' చేయ ' అని ్ వము)

క ం ం బ దగి దని ం, కింపకి నీ కట్టె
మయి ృయుల నియో, గింపుము నన్ను
నవమెా, నంపత్ప్రివణుల నము ్తజనుల
జనేశ
గారి న ౯౯ ౨౪ ౯ ౨ ౧౧

౩ వి చె, ఎ ఏలుచు

శా ప్రాయకి ్తుల ంపు డెందు కినినన్
ర్భవ్యశాండిస్పులు
వరాహ ౧౦ ౪౪

వి ౧ అ్, మొ ము

సీ కద్రువ కొగకుల క ిగి యేను మిమ్ము
దట వే డెద న న్నలా , ౧ పంపుసేయుండు
ఆది ౨ ౩౪

చ క్షౌల్, నగుసె యైన నీదయిన
ప పెఁ గైకొని చేయ వా
పరా ౨ ౯౨

సె యూ ం ఁ ది మా ంపఁగిఁ దంద్రి
పంపున రిగిన పెంపకలిమి ...
భా శాం ౧ ౨౩౩

౨ ఆజ్ఞాపింపఁబడిన పని

ఉ. అత్తలకొల్ల ఘూరవినయంబునఁ బంపుదగింగఁ
చేయుచుం బ్రీతిమెలగ్నబాధ పనిసేయుచు.
నిర్వ. ౭. ౭౨.

పంపుపడు = ఆజ్ఞగొను

వ. ఇవ్విధంబునఁ బంపుపడి వడిగలవారు వంటులం బూన్చిన కాంచన స్యందనంబు లెక్కి. వరాహ. ౫ ౨౯.

వ. . పొందనిన మహాప్రసాదంబని పంపుపడి చంపకాపురంబున కరుదెంచి ..
జై. భా. ౪ ౧౨౨.

చ. పంపుపెట్టు2, పంపుసేయు2.

పంపు3. వి. (√పంచు3) ౧. భాగము

సీ. పంపు పొలి వంటి నా భాగంబు విలసిల్లు.
ఆ. భా. ౨ ౨౬౯.

౨. భాగవిశేషము, క్షేత్రము, పొలము

సీ. పొలు పంపని యాకి యేలిమాటలన మమ్మ లంక దీర్చెదరు తొరు భారి. ఉద్యో. ౩ ౯

(పంపకము అని కొం)

(మూ. అప్రదానేన రాజ్యస్య శాంతిమస్మాను మార్గతి ...
సం. భా. ఉద్యో. ౭౧ ౧౬)

మ. ... త, త్కాలమాంసరప్ర బంపు మేయు
నెలయింకిన్సారె వావించువా, గలతోఁ
ముట్టవు ... పద్మముఖ నిర్యద్భ్రంగి
నాదస్ఫోటిక్ వసు ౧ ౧౦౦ వరి
మళ్లపరుస అని కొం)

౩. తుంగామానవిశేషము (శ ...), లీసెలో కాని మిదవ భాగము

పంపుపెట్టు1. స. క్రి. (పంపు1 + పెట్టు) ప్రయోగించు.

చ. ... గిట్టినవానిఁ బిసాళిఁ జేసి బాలలపయిఁ బంపుపెట్టెవతిలం ఒటుపందగునాసమీరణా.
చంద్రా. ౫ ౧౦౪

పంపుపెట్టు2. స. క్రి. (పంపు2 + పెట్టు) ఆజ్ఞాపించు.

గీ. అనుమ విశ్వాసి యగు ధర్మ నణఁగ 'నీవు, పట్టి బంధించు' మని కామఁ బంపుపెట్టి, క్రోధలోభులు మీరును గూడి శాంతిఁ, గొట్టిపై వుండు .. ప్రబోధ. ౨ ౫౬.

చ. ఓ, గొనముల ప్రోకిలార యదిగో పగ చేతికి వచ్చినప్పుడే, పని సవరింపఁ జెల్లఁ బెఱపల్కులిఁ కేటికిఁ బంపుపెట్టుఁ డ, వ్వనటులఁ బట్టి కికటఁచి వెచ్చెఱ వచ్చెద ముక్కుమీఱఁగన్ .
అచ్చ. రా. యు. ౫౬.

చ. శమనజుఁ డశ్వమేధసవనం బొనరించుచు యాగవాశ్వము, గ్గమున మఖాశ్వ మున్న దినఁగా నరి తెమ్మని పంపుపెట్టినన్ ..
జై. భా. ౨. ౨౬.

పంపు(సే)చేయు1. స. క్రి. (√పంపు1) ౧. ప్రయోగించు

గీ. పలుకు లేటికిఁ జక్రంబు పంపుసేయు, వెఱపెఱుంగక . విశా. ౨. ౩౩౭.

౨. కొట్టు, ప్రహరించు

గీ. మూలముల మోఁగి కెవాలముల దళించి, సాళువులఁ ద్రుంచి గదలచేఁ బంపుచేసి, మోఁగతిఁ చేర్చి యిరువాగుఁ బోరొనర్చె.
కవిక. ౨. ౧౫౪.

పంపుసేయు2. అ. క్రి. (పంపు2 + చేయు) ఆజ్ఞను నిర్వర్తించు

సీ. కాంక్షితక్రీడ కంగిము పంపుసేయుమి నొద్దుగా నిట్టూర్పు లాలయఁ బోగులు ...
మనుచ. ౩. ౧౨౩

(వశమగు అని భావము)

పంబ. వి. పణవము, చర్మవాద్య విశేషము.

(గొల్లవాండ్రు వాయించెడు చర్మవాద్య విశేషము అని బ్రౌ)

స్త్రీ . పంబ యం చనఁగిను బణవ మెసఁగు
ఆం భా. ౧ ౧౨౫

వ ... డోలు గొరు గుమ్మెత తమ్మెట వీణ
యురిమ రొంటికంటి యుగిమ పంబ జమిడిక
తెప్పెట . . హంస ౩ ౨౯

జ ° పంబకాఁడు

పంబకాఁడు. వి (పంబ + కాఁడు) పంబ వాయించువాఁడు

సీ. జంగాలపాలు దేవాంగుల విత్తంబు కఁబ
విత్తము పంబకానిపాలు . . రామలిం ౨౩

పంబు¹ = పమ్ము అ క్రి (త పంబు) ౧ అతియించు, హెచ్చు, ఉత్కృష్టమగు గొప్పదగుఁ

ఉ పంబిన శోకభాగమునఁ బ్రాణవిమోక్షముఁ
గోరి .. భా ఆ ౮ ౧ ౯

ఉ. పంబిన వేడ్కతో నతనిఁ బట్టము గట్టిన
నయ్యదగ్రతిన్ హరి పు ౩ ౮

క . . . పంబినతమకింబు తేట ౧డ నిట్లనిరొన్
దశకు. ఉ. ౧౮౯ సై. ౩ ౩

క పంబి యజనాధ్యయనదా, నంబులవర్తిల్లె
బ్రాహ్మణప్రియములు ధ, ర్మశ్యం బయి
క్షత్రియ వైశ్యకు, లంబు . .
భార. ఆది ౧ ౪౫

౨. విజృంభించు, చెలరేఁగు

ఉ. పంబిరణక్షితిన్ శరవిపాటితగాత్రవ వీఁగుఁ
డైనయా, సాంబుఁడు . .
భాగ. ౧౦ ఉ ౪౧౬

మ. తన సద్ధర్మము దప్పకున్నగిరిమూర్ధం బెక్కి
దేహంబుకు, త్తునియల్గా మహిఁబడ్డ మేలె
శిఖియందుం జొచ్చినన్ మేలె పం, బిన
కాలాహి మొగానఁ గేలొనఁగినన్ మేలే
మహిా ... మల్లభూ. నీతి. ౮౮.

ద్వి. పంబిన వివిధవాద్యంబులు దిమ్మ, టంబులు
నిస్సహాణంబులు చెలఁగి . .
బస ప్ర ౨ ౭౦

౩. వ్యాపించు.

ఉ. పంబినకెంపుఁ జాసెదివిఁ బ్రాఁకిదికల్ వలిఁ
గించి ... నిర్వ ఉ. ౪౩

క అంబుజముఖి బంగారు ఘఁ, దంబుగ పర్వెఁ
నపుగుఁ దిమ్మలు గడిగెం, బంబిన నిగ్గుల
నెక్కుల, డం బవిపెంబి మ పావడం దడి
కు సె ౯ ౨ ౪ ౯౩

౪ అచ్చమగు, నిజమగు

ద్వి శివుఁడు, పంబి యుంత్యజభావంబు
దాల్చి పండితా దీక్షా ౪౦ పా.

౫ ఒప్పు

భద్రశ వృత్తిము భంగ నెత్రియుంబుగము నొంది
నుయతి భద్రకంబు దనరున్, బంబినపిల్లఁ
గ్రోల కాయుగ్మ పాదములఁబట్టి యూగి
ఆప్ప ౪ ౨౩౩.

ద్వి హరుఁడు దా బడిపట్టునది తథ్యమేని,
పంబి నీ సుతుఁడును బ్రతికెడు గాక .
పండితా మహి ౯౧ పా.

ద్వి అంబరాభరణ మాల్యానులేపనలఁ, బంబికై
పేసి గోపాల భామినులు
ద్వి సిం భాగ. ౨. ౩౨.

౬. కలుగు.

ఉ. పంబిన కోపమున్ సమయభంగ భయంబును
గ్గలించి .. భాగ విగా. ౨. ౧౩౯.

ఉ. దమ్మునఁ గొంతిసేవునగి దుష్టము గత్తముచే
డంగద, గ్రమ్మునఁ గొంతిసేవ నగిపంబిన
కోలంతం గలంగఁ గ్రో, ధమ్మునఁ గొంత
సేవు క శా. ౧. ౭౬.

పంబు². వి. జేగాత్రకాడు.

గ్యా. దంబులు చెదరి కడాగముల్ చించి,
పంబులు దెగఁగోసి పడగలఁ గాల్చి
అ మ. ౩ ౧౪౧. పా ౨౭ పం.

పంబుతాడు = పంబు² (దేనిచేని ఈడ్చికట్టెడు త్రాడు శ ర.)

సీ. నింపును వ్యంచి గండఁభుమేగలు [illegible] గారు పాంటొట్టు [illegible]
నసిక ౨ ౧౪౧

పంబు³. వి. ఎద్ద మీఁద వేసెడు పెద్దసిద

[illegible] బ్రతాగ [illegible]
ల్నగలు హం. ౧ ౬౪

పకపక — పకాపక వి (దే పక, త పక్కు పక్కనల్) నవ్వుట యందగు ధ్వని కనుకరణము

క పకపక నవ్వుచు నొక వి, ప్రక్క లిఁగమాంస వెలఁ [illegible]చ్చి ఉ హరి ౨ ౧౪౧

క ఆ వాక్యంబులు విని కపట, పగావనిదారింబు దంష్ట్రి కాంతి విభ, భావస్యం బు [illegible]క్కల, న పెన్నె [illegible] దదంబచలఁ ఒకపకి నకొన్ వగా [illegible]

వ [illegible] వ[illegible]యఫచకపకన్ కపక [illegible]వ్వ వడ్రజిగ్నియుండు వెలుంగ
సుగచ ౪ ౧౧౧

(పకపకినవ్వు = తిరస్కరించు [illegible]పమ్య గ్యోతకము)

పకాపక = పకపకి

చ . . దదీయకూ, ఖరకి నగుస్ సుకీరతి పకాపకి నిస్వనమింకొరాయలన్
చం రా ౩ ౧౧౧

వ విన్న నగుముగుదకెన్నలం గని పకాపక నవ్వు ప్రౌఢజవ్వనుల చేరజవుటారిజవునవ్వుల పేర ... చంద్రా. ౫ ౬౩

పకాలి — పక్కాగి వి (హిం పఃగాల్, త పక్కలి) తిఱగిము, ఎద్దుమీఁద నీళ్లు తెచ్చెడు తోలుసంచి (శ ర)

పకీరు. వి (హిం ఫకీర్) ౧ మహమ్మదీయులలో వైరాగ్యము నందిన పురుషుఁడు, భిక్షుకుఁడు, బిచ్చగాఁడు

[illegible]. అర్మికీర్తినఁ జేయ హరిభక్తి శేఁటికి [illegible] వేయఁ ఒకీర్లు కలను . . సిం నారి. ౪౧

౨ దరిద్రుఁడు

(గ్రా.) వాఁ[illegible] మాడి[illegible]యినాఁడు

పకలు. వి (త పకీర్) [illegible]కుట మున్నగువానియందగు ధ్వని కనుకరణము

ఉ [illegible] గతిపువ్వుగోమలాం, గీ మణుండు తాళిక పకీలనన్ దలఁ ద్రెవ్వ చేసినన్ .
చంద్రా ౪. ౬౦

పక్క¹ = పడుక వి (√పడు క పక్క, తి పడుకైక) శయ్య

సీ మట్టెలుఁగ్రియాకుమడుపులందుట రొుద్దఁ బడ[illegible] పక్కఁ గివియగుంట .
దశా ౪ ౪౦

పక్క² = ప్రక్క, పక్కియు, పక్క వి (సం పక్షః, ప్రా పఖో, క పక్క)

౧ పార్శ్వము , పార్శ్వస్థలము.

ఉ కుక్కల నొంపఁ జూచి మతికొందఱు కొన్నిటిఁ గొంగివాలునన్, బక్కలు చించినన్ యయా ౨ ౧౦

సీ వణఁ[illegible] మును బెణఁకెదుగివనంబు భగ్న గింతావళి పక్కకింతి . చెన్న ౨ ౭౯

౨. దిక్కు, వైపు

(వ్యవ) తూర్పు మొంగముగ నిలుచున్న వాని కుడి పక్క దక్షిణము, ఎడమపక్క ఉత్తరము.

(వ్యవ) ఇల్లు నాలుగుపక్కలు ఒక్కసారి అంటు కొన్నది

జ · పక్కొమ్మ

పక్కణము. సం. వి అ. పుం శబరాలయము, బోయపల్లె

పక్కణి (ణీ). (చి ని శ ర) వి. బరణి

సీ జవ్వాదిపక్కణీ జాలవల్లిక పైఁడికొ
దువ్వెన పట్టెకోల్లనుగంటి గీతా ౩ ౯౦

పక్కము. వి (సం పక్షః ప్రా పఖ్ఖ, పఖ్ఖో.) ౧ మాసార్థము శ. ర

౨ తోడు, సహాయుఁడు (విణ అని శ ర)

గీ పతియ చుట్టంబుఁ బక్కంబుఁ బతియ
చెలియుఁ, బతియు తల్లియుఁ దండ్రియుఁ
బతియ గురువు . . భార అశ్వ ౪ ౨౩౦

గీ. పతియ చుట్టంబుఁ బక్కంబుఁ బతియు
చెలియు . నిర్వ ౯ ౨౯

ద్వి చుట్టాలఁ బక్కాల సుతులఁ బౌత్రులను
బస. పు ౭ ౭౦౪

౩ మిత్రుఁడు

సీ చుట్టము పక్కము చుట్ట నెచ్చెలి నాఁగను
మిత్త్రుని నామము లగు
ఆం. భా ౨ ౧౭౬

౪. పార్శ్వము

వ. ... నిషాదవనిత నాఁటిరాత్రి యుత్స
వంబునం గాలచోదిత లై తాననుం దన
యేవురు గొడుకులు నధిక మధుపాన మదం
బున మెయి యెఱుంగక లక్కయింటి
పక్కంబున నిద్రవోయిన .
భా ఆది ౬ ౧౪౯

పక్కర = పక్కెర. వి (సం. ప్రఖరః, ప్రా పఖర, పహర.) గుఱ్ఱము మొ. వానికి తొడిగెడు కవచము.

సీ. పసిఁడి యాయుగములు పన్ని యాయితముగా
గజవాజితతికిఁ బక్కరలు వెరయఁ, బెట్టి.
కు సం ౧౨. ౪౭౪

పక్కళము. విణ. అల్పము

వ పుండరీకాక్షుని కింకరులు సాహంకారు
లై శంకింపక కుడివంక పక్కళంబుగాని
మొక్కళంబుగా దాకె ప్రబంధ ౪౭౭.

పక్కాలి = ఎకాలి (?)

పక్కి. వి (ప్రా పక్షి శ సక్కి. హక్కి) పక్షి, పిట్ట

గీ కొక్కెరాయచు లకుముకి పక్కిరీతిఁ,
దెలుపుచు సాంగ ౧ ౧౨౨

ఉ. బల్, పక్కుల కాకలీ కలకలధ్వని
మీరెఁ జగోర గోరికల్, కొక్కెర బంగు
వెన్నెలలు నిండె యగోచితవృత్తి నెంత
యుఁకా చంద్ర ౨ ౧౩౨

ఉ చిక్కితి వెండుఁ బోయెదవు శ్రీహరి
యంచు మృగేంద్ర వాహముం, జక్కఁగఁ
బైకి నూఁ భసంబున గాలము పూని
జక్కి యా, పక్కిని ప్రక్కలింప .
దశా ౨ ౪౦౧ ఆం. భా. ౨ ౯౬

జ పక్కిడాలు వేలుపు, పక్కిదొర, పక్కి
యొదలి వాఁడు, పక్కిరా, పక్కిరాచేలి,
పక్కిగా జక్కిగొ, పక్కిగాయఁగు, పక్కి
తేఁగు, పక్కిసామి

పక్కిడాలువే(ల్వే)లుపు. వి (పక్కి + డాలు + వేలుపు) గరుడధ్వజుఁడు, విష్ణువు

సీ పక్కిడాల్వేలుపు పొక్కిలి పసిబిడ్డఁ దంచ
లేశ నెక్కి యాడు గాక
ఆం సం దేవ ౭

పక్కిదొర. వి (పక్కి + దొర) ఖగేశ్వరుఁడు, గరుత్మంతుఁడు

క. అటు పసిఁడి పరులయమ్మల దిటమగు
పక్కిదొర నల్లదేవర వేఁడెద ..
అచ్చ భా ౨. ౩౧

పక్కియ¹ = పక్క¹ వి పిచులము, పక్కచెట్టు. (శ. ర.)

పక్కియ² = పక్క, ప్రక్క. వి (సం పక్షకః. ప్రా పఖ్ఖఓ)

౧. ప్రక్క, పార్శ్వము, పార్శ్వస్థలము.

క. పొగుడగఁజను నమరగమునను, బరి నిరుపక్కి
యలు దాఁకి జవ మణి శిరసం, భరమునఁ
గిరిగి వరాహము, శరనిధి మథనమునఁ
దిరుగు శైలము పోలెన్
భార ఆది ౧ ౩౦౬

చ. పసిఁడి మెఱుంగు ఱెక్కలిరుఁ బక్కియలం
నరఁటుల్ వశిన్నము, ల్లసద పమానిలాంకు
గములం బోరియించుచు సేద దేవ్వ
రామా ౧ ౫

సీ. ఇరుపక్కియల నుండి నర సింధురంబులు
పరిపూర్ణ హేమకుంభములు దాల్చ
హరి ౬ ౪౪

వ. ... జిరిరవనితలు తమకు బ్రొక్కం దారు
బ్రొక్కి కొక్కించుక రోహర మెూ మిడి
వారి యిరుపక్కియల నొదిఁగి .
ఆము ౪ ౩౫.

౨. రెక, పక్షము

గీ. రణసముత్సాహలక్ష్మి వక్త్రిగుణ వింత,
చెన్ను వెలయింప నాప్తుబు సేరి రెండు,
పక్కియలయందుఁ బవరింపు పలుకు లీసఁగి.
భాగ కిన్ని ౧ ౬౦

పక్కియ³ = పక్క³.

పక్కియొడలివాఁడు. వి (√పక్కి) కిన్నరుఁడు. (శ. ర)

పక్కిరా. వి (√పక్కి) గరుత్మంతుఁడు.

సీ. పక్కిరాతేజిపై నెక్కి వయభ్యాసి చాణూరుఁ
ద్రుంచినసత్యరాశి ... నిరం ౮ ౨.

పక్కిరాచెలి. వి (√పక్కి) గరుడస్త్రీ, గరుడజాతిస్త్రీ

ఉ. వీనుల కంటిలోయ్యలియు వేల్పుచెలందియు
జక్కి మెూరలేఁ, జానదు పక్కిరా
చెలియు ... అచ్చ రా బాల ౧౪౪

పక్కిరాజక్కిదొర. వి (√పక్కి) గరుడవాహనుఁడు, విష్ణువు, కృష్ణుడు

గీ. పక్కిరాజక్కి రోగాల్మి జక్కఁ గోరి,
చొక్కమండెడు డెందమున్మక్కి యొక్కి,
తుంబవమానినితోడఁ బొందుగల నిచ్చ,
యుడఁగఁజూచెను తలఁప నెయ్యెదలపైన
నీలా ౨ ౧౬

పక్కిరాయఁడు. వి (√పక్కి) పక్షిరాజు, గరుత్మంతుఁడు. (శ ర)

పక్కిఱేఁడు. వి (√పక్కి) పక్షిరాజు; పక్షిశ్రేష్ఠుఁడు

రగడ ఖరుని పీచ మదంచి కల్లమెకంబు నొక్క
పెడందతూపున మఱియ లొనరిచి పక్కి
ఱేనికి ముక్తి పతముగ నొసఁగి యేపున
అచ్చ రా. యు ౬౪

(జటాయువు అని భావము)

పక్కిలి = పక్కియ² వి పార్శ్వము, ప్రక్క

ద్వి. కొలంకుల రెండు నంగుళముల నడుమఁ
గలయఁగఁ గప్పెల్లఁ గోలఁకు లై శాఖ,
నక్కన్నగొలంకులు నరచేత మూయఁ
బక్కిల్లఁ బింజించి పొంగఁ దొడఁగ ...
బస పు. ౩౪౯.

ద్వి. గంధంబుఁ దెక్క లాకాంక్షమై తెచ్చి,
బంధించి కావటిపక్కిళ్లఁ దొరిచి
పండితా. పురా. ౧౨౬ పా

పక్కిసామి. వి (√పక్కి) గరుత్మంతుఁడు

సీ తమ్మికోలను జొచ్చు కొమ్ముటేనుఁగు రివిఁ
బాములఁ దోల్పక్కి సామిజాడ ..
అచ్చ రా యు ౩౪౧

పక్కు¹. వి (అ పక్కు) నవ్వుట పడఁగొట్టుట ఏయుట త్రెంచుట పొడుచుట మున్నగు వానియం దగు ధ్వని కనుకరణము

ఉ పక్కున నవ్వు నింతిపయి బాళి నృపాలక
మాళి ఖిన్నతన్ . హంస ౧ ౬౨

ఆ భూమి నాది యన్న భూమి పక్కున నవ్వు,
దానహీనుఁజూచి ధనము నవ్వు, కదనభీతుఁ
జూచి కాలుండు నవ్వును ...
వేమన. ౨ ౭౩.

గీ బలులకందూతి కై రాయఁబడిన తరువు,
తునిసి పెల్లువ విఱుగ గిఱ్ఱునను మరలి,
పక్కునను రేఁడుతునియ లై పడఁగఁ గొట్టె,
భీకరం బగు నొక దొడ్డ మాకరంబు ...
చంద్రా ౨ ౯౨

చ. ... మాకు నాలుక్రోం, బదను లకోరులన్
పిడముఁ బక్కున నేసినఁ ద్రుంచి యన్ని
టన్, జదిపెఁ దదీయబాపహాయసారథి
కేతుల నాతఁ డుగ్రుఁ డై .
చంద్రా. ౬ ౮౦

సీ మను బూది పాలదిండిమనము పక్కునఁ
ద్రెంచి భవుని మెప్పించు నీ బంటుతనము
చంద్రా ౩. ౫౬.

(దీని యామ్రేడితరూపము "పక్కుపక్కు")

వ. ... అంచుల సంచరించు రాయంచబోఁదల
దాకుగా మక్కునఁ బక్కుపక్కునఁ బొడుచ
నొక్కించుక విచ్చుకొట్టు కొత్తమ్మి మొఁగ
డల ... చంద్రా. ౫. ౬౩.

ఉ పక్కునఁ దిట్టినం గసరి పల్కుదు ...
వి ప్ర. ౫. ౨౯.

సీ పక్కుపక్కున నంఘ్రిపాతముల్ విసఁ
ద్రుంచి . మనుచ. ౪ ౧౦౩

పక్కు². ఎండినవట్టు, వరుగు.

ఉ చిక్కులు పడ్డవెంద్రుకలు చిక్కి నలంగిన
కమ్మపూవులుం, జక్కగి మోవులుం గుసుమ
సాయకముద్రలు చిట్టు గందపుం, బక్కుల
తోడి దేహములు వి పు ౬. ౨౮.

౨ ఎండు మెదుకు

గీ ఎండుమెదుకులు పక్కునా పెసఁగు ...
ఆం భా. ౨. ౨౫౪.

౩ పరిపాకము.

వ ... ఇవ్విధంబున నయ్యూర్వశియు వసి
ష్టాలఁ జెనంగి యక్కిరీటి చక్కని మనంబు
పక్కు గానక .. హర ౪. ౧౩౪.

౪ (త పక్కు) పగులు, బీఁట (చూ. పక్కుగొను)

(విశే) వృద్ధుఁడు, ముసలివాఁడు (పక్కువంటి వాఁడు)

సీ .. డొక్కు ముదురు పక్కు పన్న, యర
గడం బనఁగను సలయు వృద్ధాభిధ .
ఆం భా. ౨. ౧౧౯.

౫ పక్కుగొను

పక్కుగొను. అ. క్రి (√పక్కు²) బీఁటలు వాఱు

వ. అంతం గంతుండు నిజవశ్యాధిదేవత ప్రస
న్నం బై నంతియ సంతోషించి యుద్దేశిం
గామాధికారంబుసేసి పరమేశ్వరున కతిం
గించి పక్కుగొన సేయుదు నని తలంచి
గౌరి హృదయంబు స్మరశాస్త్రంబున భేదిం
చిన నాక్షణంబ ... కు. సం. ౫ ౫౦౮

పక్కన. ద్ర క్రి విణ శీఘ్రముగా, ఆకస్మికముగా, తటాలున

ఉ. [illegible] జగాంద్ర చిత్తముల్, పక్కన వేసం జాదు
మనుచ ౩ ౭౯

ఉ. అక్కడ నున్నవారి లహాహో యని నవ్వి
పిసాళితొత్తనీ, వెక్కడ నింతిలేసిపను
లెక్కడ పోవుగ దంచు నందఱు, బక్కనఁ
గిట్టినం గసరి పల్కెను . విప్ర ౫ ౭౯

సీ. పక్కనఁ [illegible] బాజి పాలచేగంబు పట్టి
ఒలిమిమైఁ బగ్గెలఁ బడఁగఁ దిగుచు
చంద్ర ౭ ౩౬

ఉ. ఎక్కడనుండి వచ్చునో పక్కనవచ్చు
నమ్మ చలపాని మిడా [illegible] నవ్వులో [illegible]
కువల ౫ ౩౩

పక్కవ. వి పారావత విశేషము, ఒక జాతి పావురము

క. [illegible]
[illegible] సా ౧౪ [illegible]

పక్క¹ = పక్కము వి [illegible] వృక్షము

[illegible]
[illegible] మనుచ ౪ [illegible]

పక్క² [illegible]

పక్క³ = [illegible] విశేషము

ఉ .. [illegible] [illegible] పారియును
నీచుచు ప్రబంధ ౧౯౬

సీ. పక్క చిత్తర [illegible] విరి
నరజి . హంస ౪ ౧౨౭

(వీని భేదములు) [illegible] (అని శ. ర. ద్రా)

పక్కెర = పక్కర వి. (సం ప్రఖరః ప్రా. పఖర, పక్ఖర)
ఏనుఁగు గుఱ్ఱము మొ. వానికి తొడుగు కవచము

సీ. క్రీడి యేనుంగు పక్కెర చిఱుగగ్గ
సేయ . భార ద్రో ౧ ౩౫౩
(మూ: తతో నాగస్య తద్వర్మ వ్యధమ త్పాక
శాసనిః .. సం. భార ద్రో ౭౯ ౧)

సీ. పరువంపు జాజిపక్కెరలతోఁ జెలరేఁగు
చిలుక గుఱ్ఱపుఁ జొఁజా సిరులతోడ
విక్ర ౧ ౫౪

సీ. పన్నగాశికి నెదుర్పడ వెండి తెక్కెలు ధరి
యించె ననఁగఁ బక్కెర నెలంగి . .
పారి ౪ ౩౬

సీ. గంధోపహాస విజృంభణంబున గెల్వసిరిఁ
దెల్పుకించు పక్కెరల హరులు ..
హంస ౪ ౧౫౧

సీ. అశ్వతిన్త్రాణ మడరఁ బక్కెర యన ..
ఆం భా ౭ ౭౯౯.

పక్కొమ్మ. వి (పక్క² + కొమ్మ¹) ఉపశాఖ, రెమ్మ

ద్వి. పక్కొమ్మలిడి పాదుపడి చెట్టు గట్టి, యల
రుచు నొక్కటి సహస్రమై పెరిఁగి .
. ఇగురుఁ బక్కొమ్మ, గానరాకుండ నలద
విస్తరిఁగి . ద్వి పరమ ౪ ౭౬౬ పా

పక్త. సం విణ (జా క్తృ ఋ) ౧ వండువాఁడు, వచనము చేయువాఁడు ౨ అజీర్ణించునది, జీర్ణము సేయునది (వి బు పుం) ౧ అగ్ని ౨ జఠరాగ్ని

పక్తి. సం వి ఇ స్త్రీ. ౧ పాకము, వంట ౨ పరిణామము, అఱుగుట జీర్ణమగుట ౩ పండుట, పక్వమగుట ౪ గౌరవము (శే ని వై. ని)

పక్తిక. సం. వి. ఆ. స్త్రీ. గౌరసర్షము, గౌరవర్ణముగల ఆవ (వై. ని.)

పక్తిశూలము. సం. వి. అ. న. తిన్నపదార్థము జీర్ణమగునపుడు కలుగు శూలబాధ

పక్త్రిము. సం. వి. అ. న. ౧. గార్హపత్యాగ్ని ౨. గృహస్థధర్మము

పక్త్రిమము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. పండినది ౨. పక్వమైనది, పరువమునకు వచ్చినది ౩. పాకముచే నిష్పించినది, వండఁగా వచ్చినది

పక్వకృత్తు. సం. విణ. (న.) ౧. పక్వము చేయునది, పరిపాకము నొందింపునది, జీర్ణము చేయునది. ౨. వండునది
(వి. త్. పుం.) నింబము, వేము

పక్వకేశుఁడు. సం. విణ. (అ. ఆ. ఈ. అ.) నెరసిన వెండ్రుకలు గలవాఁడు

పక్వము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. పరిణతము, పరిపాకము పొందినది, పండినది ౨. పరువము నొందినది, పూర్ణముగా ఎదిగినది ౩. వినాశోన్ముఖము, పోవనున్నది (ఉదా. పక్వోమాన జ్వరిస్త్రీణామ్) ౪. వండఁబడినది (స్మృతి. ఆమము) ౫. జీర్ణించినది, అఱిగినది
వి. అ. న. ౧. పాకము ౨. కాఁచినపాలు [illegible] గలిగిన పెరుఁగు (శే. ని. వై. ని.)

పక్వరసము. సం. వి. అ. పుం. వండఁజేసిన అన్న గుడాదుల రసము, మద్యము (వాచ.)

పక్వవారి. సం. వి. ఇ. న. ౧. గంజి ౨. కాఁచిన నీరు

పక్వాధానము. సం. వి. అ. న. = పక్వాశయము.

పక్వాన్నము. సం. వి. అ. న. వండిన యన్నము, వండిన యాహారపదార్థము

పక్వాశయము. సం. వి. అ. పుం. దేహమందు అన్నము పక్వమగు కోశము

పక్వేష్టక. సం. వి. ఆ. స్త్రీ. కాల్చిన యిటిక, పండిటిక

పక్షకము. సం. వి. అ. పుం. ౧. పక్షద్వారము, దిడ్డివాకిలి ౨. పక్షము, ప్రక్క. ౩. పక్షశాల (వై. ని.)

పక్షచరము. సం. వి. అ. పుం. ౧. కదుపు వీడిన ఏనుఁగు, గుంపున వీడి విడిగాఁ దిరుగు ఏనుఁగు ౨. పక్షి ౩. ఒంటరిగాఁ దిరుగు జంతువు (వై. ని.)

పక్షచరుఁడు. సం. వి. అ. పుం. ౧. చంద్రుఁడు ౨. పార్శ్వచరుఁడు, ప్రక్కఁ దిరుగు సేవకుఁడు

పక్షతి. సం. వి. ఇ. స్త్రీ. ౧. పక్షమూలము, ఱెక్క మొదలు ౨. పక్షమందలి మొదటితిథి, పాడ్యమి

పక్షద్వారము. సం. వి. అ. న. ప్రక్కగా నుండు ద్వారము, దిడ్డివాకిలి

పక్షధరము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ఱెక్కలు దాల్చినది ౨. ఒక పక్షమును అవలంబించినది (వి. అ. పుం. పక్షి)

పక్షధరుఁడు. సం. వి. అ. పుం. ౧. చంద్రుఁడు ౨. పక్షపాతి ౩. పక్షస్థతిథిమానాదిధారణాశక్తి గలవాఁడు ప్రసన్నరాఘవనాటక చింతామణ్యాలోక కృతికర్తయగు జయదేవుని బిరుదనామము (వాచ.)

పక్షనాడి. సం. వి. ఈ. స్త్రీ. ఈఁకయొక్క గొట్టము

పక్షపాతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. పక్షమందు పాతము కలది, పక్షపాతము కలది ౨. పక్షముయొక్క పాతము కలది.

వి అ పుం ౧ ఒక ప్రక్క కొఱగుట, ఒక ప్రక్కకు వ్రాలుట)

౨. ఒక్కదానియందు అభిమానము; అన్యాయ్యమగు సాహాయ్యము ౩ పక్షములకు ఱెక్కలూడుట ౪ ఱెక్కలు వ్రాలుట

పక్షపాతి. సం విశ (న్ నీ న్) ౧ పక్షపాతము కలవాఁడు, ఒక పక్షమునం దభిమానము గలవాఁడు, సహాయుఁడు ౨. ఱెక్కల పాటు గలది

పక్షపాళి సం వి ఇ పుం పక్షద్వారము, ప్రక్కవాకిలి

పక్షబిందువు. సం. వి ఉ పుం (ఱెక్కలపై చుక్కలు గలది) కంకము రాపులుఁగు.

పక్షభాగము. సం వి అ. పుం ఏనుఁగు పార్శ్వభాగము (అమరకోశము)

పక్షము. సం. వి అ పుం ౧. పతత్రము, ఱెక్క, వాజము, అంపగఱి, బాణ పుంఖమునఁ గట్టుఱెక్క

౨. (పాడ్యమి మొదలు పూర్ణిమవఱకుఁ గాని అమావాస్యవఱకుఁ గాని) పదునేను దినముల కాలము

౩. పార్శ్వము, ప్రక్క

౪. దేహార్ధము, దేహముయొక్క చెరిసగము వైపు.

౫. తెగ, వర్గము

(ఉదా · ఉభయ పక్షముల సైనికులు, ఉభయ పక్షములవారు.)

౬. (కేశార్థక పదములకు పరమైనచో) సమూహము.

(ఉదా : కేశపక్షము, కచపక్షము, మొ)

౭. (తర్క) సందిగ్ధ సాధ్యవంతము

("పర్వతో వహ్నిమాన్ ధూమాత్" అను చోట ధూమహేతువుచేత సాధింపఁదగినది వహ్ని - అదిగల పర్వతము - పక్షము)

౮ వాదముయొక్క పూర్వోత్తరావయవములలో నొకటి, కోటి పూర్వపక్షము, ఉత్తరపక్షము.

౯ (జ్యోతి) రెండు అను సంఖ్య.

౧౦. దేహము

౧౧ నృపకుంజరము, రాజెక్కెడి ఏనుఁగు

౧౨. బలము, సేన

౧౩. విప్రతిపత్తి, విరోధము

౧౪. గోడ

౧౫ గృహము, ఇల్లు

౧౬ ప్రాయ్య రంధ్రము

౧౭ అంతికము, దాపు.

౧౮ కంకణము, వలయము.

౧౯. శుద్ధి

౨౦. సహాయుఁడు

౨౧. సఖుఁడు, చెలికాఁడు

౨౨. పిచ్ఛము, నెమిలిపురి

౨౩ పార్శ్వద్వారము, ప్రక్క గుమ్మము

౨౪. విరోధము (వై ని)

౨౫. వికల్పమునందలి కోటి.

క ఇదియొక పక్షంబున మం, చిది యగు నగుఁ
గాకయేమి చిరవిక్రమ సం, పదగలరాజున
కుచితమె, పదన త్యాగంబు మానుమచ్యుతి
గలదె ... కం పంచ. ౩. ౧౪.

పక్షమూలము. సం వి అ. న. ౧. (పక్షతి) ఱెక్కయొక్క మొదలు. ౨. పక్షమున మొదటి తిథి, పాడ్యమి.

పక్షవాదము. సం. వి. అ పుం. ఒకపక్షము వలంబించి వాదించుట

పక్షవాహనము. సం వి అ పుం. (రెక్కలచేఁ గొనిపోఁబడునది) పక్షి

పక్షశాల. సం వి ఆ స్త్రీ పక్షశిఖము, పార్శ్వ గృహము

పక్షసుందరము. సం. విశే. (అ ఈ అ) రెక్కలలో అందము కలది, అందమైన రెక్కలు కలది (వి అ పుం) లోధ్రము, లొద్దుగ చె

పక్షహతుఁడు. సం. విశే (అ ఆ అ) ౧ ఒక పార్శ్వము రోగముచేత పడిపోయినవాఁడు. ౨. రెక్కలపై కొట్టఁబడినవాఁడు ౩ రెక్కలతోఁ గొట్టఁబడినవాఁడు

పక్షాంగము. సం వి అ పుం. అహోరాత్రము, వాసరము (వై. ని)

పక్షాంతము. సం వి అ పుం ౧ పక్షము యొక్క అంతము, పక్షముయొక్క తుద ౨. పున్నమ ౩ అమావాస్య ౪ పక్షాగ్రము, రెక్కకొన.

పక్షాంతరము. సం వి అ న అన్యపక్షము, మఱియొక పక్షము

పక్షాఘాతము. సం వి అ పుం ౧ శరీరము యొక్క ఒక పార్శ్వము పడిపోవునట్లు చేయు రోగము. ౨. వాదమందలి యొక పక్షమును ఖండించుట

పక్షి. సం. విశే (న్ ణీ న్) ౧. రెక్కలుగలది ౨. ఒక పక్షమవలంబించినది.
(వి. న్ పుం ౧ పులుఁగు, పిట్ట. ౨. అమ్ము, బాణము.

పక్షికీటము. సం వి అ పుం అల్పపక్షి, నీచపక్షి.

పక్షిణి. సం. వి. ఈ. స్త్రీ. ౧. ఆడుపిట్ట. ౨. రెండుపగళ్లతోఁ గూడినరాత్రి, తొంబది గడియలకాలము. (పక్షిణ్యాకాశము మొ) ౪. పున్నమ

పక్షిపుంగవుఁడు. సం. వి అ పుం. పక్షిశ్రేష్ఠుఁడు, (జటాయువు, గరుడుఁడు, సంపాతి. మొ)

పక్షిబంధనము. సం. వి. అ. న. ౧. పంజరము ౨. పక్షులనుబట్టు వల (వై. ని)

పక్షిరాజు. సం వి. న్ పుం పక్షులకు రాజు (గరుడుఁడు, జటాయువు, సంపాతి మొ)

పక్షిశాల. సం వి ఆ స్త్రీ ౧ నీడము, గూడు ౨ పెంపుడు పక్షుల నివాసమునకై కట్టిన గృహము

పక్షీకరించు. సం స క్రి (తనపక్షముదిగాఁ జేసికొను) అభిమానముతోఁ గాని ప్రేమతోఁ గాని స్వీకరించు.

గీ. ధర్మజాని కార్య మఖిల బృందారకులకు,
సానవము నీవు నీకుఁ బ్రియంబు గాఁగఁ,
జేయఁబూని క్రతువుఁ బక్షీకరించి, కరుణ
దలుకొత్త రక్షించుకాక యనుచు ...
జై భా ౪ ౨౬.

వ. రతిబడలిక వాయఁ గరంబురఁబులఁ జల్లాడు
పువ్వుబోఁడుల కయక్షకశయ సమాక్షిప్త
ఘనసారక్షోదంబులం బక్షీకరించుచు ...
చంద్రి. ౪ ౧౦౮

పక్ష్మకోపము. సం. వి. అ పుం. నేత్రరోగ భేదము. (రెప్పవెండ్రుకలు కనుగ్రుడ్డు నంటుకొనఁగాఁ గలుగు కంటిమంట)

పక్ష్మము. సం. వి. అ. న. ౧. రెప్పవెండ్రుక. ౨. పక్షియీఁక. ౩. నూలిపోఁచ. ౪. కింజల్కము, పుష్పకేసరము ౫. పుష్పచ్ఛదము. ౬. తంతు తూలాదులయొక్క మిక్కిలి చిన్న భాగము. (శ. ని.)

పక్ష్మలము సం. విణ. (అ. ఆ. అ.) ౧. పక్ష్మములు కలది. ౨. అందమైన పక్ష్మములు కలది.

పక్ష్మలించు సం. అ. క్రి. అతిశయించు.

వ. [illegible] సరసీతీరంబున సారసంబు సాన్యంబు పక్ష్మలింప లక్ష్మణా కంఠంబు కంఠంబునఁ గంఠంబుఁ జేర్చి. కాశీ. ౧. ౮౮.

పక్ష్మ్యము సం. విణ. (అ. ఆ. అ.) పక్ష్మమం దున్నది, పక్ష్మమందలిది.

పగ = పవ. వి. (క. పగె, హగె, [illegible] పగై, పగఱు) ౧. విరోధి, శత్రువు.

క. చుట్టము పగ యను భేదం, బెట్టి జనులవల దగుల చెల్లరు [illegible], ఎట్టు [illegible]
శా. శాం. ౧.

చ. కొలగల మేలు రేలు వలినిద్ధ [illegible] య్యో బెల్లువె, ల్లులఁ గొమవేద [illegible] బగ లయ్యెన
కాశ్యా. ౧. ౭.

గీ. పగలు పగ లయ్యె శశివిభ్రాంతి మునకు
కాశీ. ౨. ౧౯౧.

క. కొలఁ గట్టిదియో నామది, నెఱ[illegible] మదా త్మోవహార మిచ్చెద నీకుం, గఱకంఠ వము నాకుఁ బ, గఱఁ బరిమార్పంగ శక్తిగలుగు టయ చుమీ
భార. సౌ. ౧. ౧౨౦.

ఆ. కొడుకు తండ్రిమాటఁ గొనక యీ[illegible]కున, నడచు నేని వాఁడు కడిఁది దాయ, గా[illegible] పగతుఁ జంపఁగాఁ దగుఁ బగవాని, పక్ష మైనవారు పగతె కారె
నృసిం. ౪. ౨౯.

క. పగ [illegible] మార్తగవఁగను, బగివాంఛ [illegible] బగితు రవఁగఁ బరివంధికిఁ జే, శ్లగు
ఆం. శే. ౯౭.

౨. విరోధము, వైరము

గీ. పాండవులు [illegible]గవ్రలతోడి [illegible] కు[illegible]ల్ల, [illegible]ళ్ల భూప్రజ శాశనముగుటఁ జేసి
భారి. ఉద్యో. ౧. ౨౩౮.

స్వ. ఎనరని [illegible]డ వైన యీమేనితోడ, పగ టువ నీపురిఁ బగలు సేచ్చినను, [illegible] తాను [illegible]త్తుపఠటులకు [illegible]
[illegible] రా. సుం. ౨౮౧. [illegible] ౯. ౦.

ఖ. [illegible]

పగగొను — పగపట్టు అ. క్రి. (√పగ) వైరము పూను, ద్వేషించు.

కు[illegible] విను [illegible], [illegible], [illegible] లతో [illegible] గొ[illegible], కిఁ గీడ [illegible]
[illegible] ఉత్యో. ౪. ౨౭౭.

క. [illegible] క్రోయించిన, భగతుం [illegible] చం [illegible]
కిష్కిం. ౧౮౯.

గ. నెమలిపింఛముతో [illegible]గమణివేణి, [illegible]లిమి [illegible]ముటఁ బగగొం[illegible] దలియ నరిది
వై. ౩. ౧౯. భ. ఫీత్మ. ౩. ౧౭.

పగగోలు వి. (√పగగొను క. పగగోళ్) పగగొనుట, వైగము పూనుట.

ఉ. ఇవ్వడీ, కొండికవాని వమ్మి పగగోలి [illegible] గార్యవె మీకు కార్యమే
కు. సం. ౧౦. ౫౭.

పగ(లు)చాటు క్రి. (పగ + చాటు) పగ ప్రకటించు.

గీ. అనుచుఁ బగచాటి పోయినాఁ డర్ధరాత్రి, సమయమున శత్రునిహతి మఱ్ఱనకుఁ జంపె
మనుచ. ౭. ౫౦.

సీ. పసిఁడి సలాకపైఁ బగలు చాటుట గాక ...
విక్ర. ౨. ౪౪.

౨. దూషించు.

క. కన కర్తి ముక్కుడుస్సిన పసరమువలె రేఁగి,
పరుషభాషల నన్నుక, వినువక పగఁ
చాటుచుఁ బో, మ్మసమున, నన దండపాలుఁ
డ ట్లొనరించె వేం పంచ .. ౧ ౬౦౦

పగటిఱేఁడు. వి (పగలు + ఱేఁడు) అహర్పతి, సూర్యుఁడు.

గీ కవులముంగొంగుపఁగొన్న లోకములకన్న,
పచ్చగుఱ్ఱపుఱేఁడు పగటిఱేఁడు
ఇందు ౪ ౮౧.

పగటివే (లుపు) ల్పు. వి (పగలు + వేల్పు) సూర్యుఁడు

ఆ చాలతపముఁ బూని సంయమూల్ వనముల,
నిన్నుఁ గాంచువేడ్క నున్నవారు, దగ్గనం
బొసంగఁ దగు రామ యని మేలు, కొల్పు
వనఁగఁ బగటివేల్పు బొడిచె ...
అధ్యా అయో. ౪౬ పా ౧౭ సం

పగటు. స క్రి ౧ ప్రకటించు, బయలుపఱచు

క. ధర సౌఖ్యారలు చేసిన, దురితంబులు నుచ్చ
రింప దోస మఁటమహా, పురుషుల కోకకొద
రొుకచోఁ, బొరసిన నది పగటు పాపము
వృథాసనుకొ . కళా ౨ ౧౮౮.

సీ. వారినీలసోపానసరణి గాఁబోలును బగటు
చున్నది నల్లపాఁపపేరు. ప్రభా ౧ ౬౩

సీ. పన్నీర పూరమిళన్నేత్ర యుగళంబు పద
నిచ్చు మదనునంబకముఁ బగటు
రా వి ౪. ౮౭.

౨. తిరస్కరించు.

సీ. పద్మరాగప్రభం బగటికర్ణంబులు కాంచన
దీధితి మించుతనువు. పారిశ్ర ... ౨. ౪౧.

సీ పవడంపు నునుగెంపుఁ బగటు కెంజెడగుంపు
జిగి యాకసపుఁ జెట్టుఁ జిగురుఁ గొలుప.
వాల్మీకి ౧. ౪౧.

(పై రెండు ప్రయోజనములందు ఔపమ్యద్యోతకము)

వి (సం ప్రకటమ్. ప్రా పయడం త పకట్టు) కాంతి, శోభ; చక్కఁదనము, సౌందర్యము.

సీ అవయవసరసపౌష్ఠవములఁ బంపొందుమృగ
విశాలేక్షణల్ పగటు చూప ...
హ న ౫ ౧౭.

గీ అభినవాలోకనోత్కంఠ నధిపుఁ దలగ, నల
రుఁబోఁడి సమగ్రలజ్జానుభావ, భావ రైౌ
తెరమాటునఁ బగటు చూపఁ, జూపఱకుఁ
గోఁచెఁ బరిణయనపూర్తి యనుడు ...
వసు. 3. ౮౦.

(ప్రకాశము. అని శ ర)

౨ విదము, రీతి.

కి మృగమదమున రుచి పుట్టిన, పగిదిన్ జౌఱకు
నను బండు పండినరీతిం, దగ సురభి పసిఁడి
నొవనిన, పగటున యౌవనము దనర బాఁగా
మణికిన్ ... బిల్హ. ౧ ౫౦.

3 వైరము

గీ మేర, మనఁగఁ బగ టన నొంటమి యనఁ
బగ యన, నొప్పమి యనంగఁ గంటూ నా
నొప్ప వైరము ... ఆం. భా. ౧. ౧౩౪.

౪. విప్రలాపము. విరోధోక్తి.

గీ. ... కచ్చ పగటు కంట, సమ్మ సాఁగను
విప్రలాపమ్ము చెలఁగు ..
ఆం. భా ౧. ౧౧౬.

౫. (సం. ప్రకటః, ప్రా పయడం.) ప్రకాశము, ప్రాకట్యము ,

గ్యా. ఎన లేనిపొడ వైన యీ మేనిపోడఁ, బగ
టున నీపురిఁ బగలు చొచ్చినను, బగ లొను

రాక్షసభటులకు నాకు
రం. రా. యుం. ౨౮౧ పా. ౫ పం

విశే. కాంతి గలది, మనోజ్ఞము.

గీ పగటిముత్యాలముగ్గులు పచ్చతోరణములు.
ల వి. ౫ ౨౨

సీ పగటుపావలు మెట్టు బట్లు కైవారముల్
జోడింప వారగాలనీడ కేగు .
కువల ౫ ౯.

సీ హిమవారి యధిక శైత్యమ గుణం బయ్యెను
పగటువాకోయిల పత్రి మయ్యె ...
ప్రబంధ ౫ ౨౦

చూ. పగటుందనము

పగటుందనము. వి (√పగటు) ౧ మనోజ్ఞము, ఒప్పిదము

సీ వరనువర్ణాస్పృశ్యవర్ణభావములు భజింపఁగఁ
బ్రౌఢిమను మనుపగటుందనము
హ న ౨ ౭౩ (నలపక్షము)

౨ ఉద్ధతి, ఉదుటు

సీ వరనువర్ణాస్పృశ్యవర్ణభావములు భజింపఁగఁ
బ్రౌఢిమను మను పగటుందనము . .
హ న ౨ ౭౩ (హరిశ్చంద్ర పక్షము)

పగడ. వి (సం వటికా క పగడె త పగడై)

౧ పాచికలమీఁది చుక్క (శ ర)

౨. (క పగడె = అక్షము) పాచిక. (చూ. పగడసాల.)

3 (స) పాచికల ఆటయం దుపయోగించు ఒకటియను సంఖ్య

గీ. పాచిక యనంగ గవర నాఁ బొలుకు కసుఁ,
బగఁగు నేకవచనమునఁ బగడ యనఁగ . .
ఆం భా. ౨. 30౫.

(పగడ పంటిదొర = ఏకదంతుఁడు, వినాయకుఁడు.)

సీ బొరియపాగా జక్కి చెరరాకు విల్లారి పగడ
పంటిదొర గొప్ప మెయిప్రోడ
వేంక. దేవ. ౬.

జ: పగడసాల.

పగడంపుజిట్ట. వి (పగడము+జిట్ట) ఒకజాతి పక్షి.

సీ ... పగడంపు, జిట్టగొబడి డాబుకేనువ
వద్రంగి గున్నంగి పోపిట్ట గూడబాతు
గీ అనఁగ నిట్లని పక్షిభేదాఖ్య లలరు
ఆం భా ౨ ౯౭

పగడపుఁ దీఁగెలు. వి ఒ (√పాదము) ధాన్య విశేషము

సీ మణిసరు ల్మసరులు ముంకెన ల్పగిడంపు
తీఁగెలు మడిప్రాలు దేవసరులు
హంస. ౮ ౧౨౭

పగడపురిక్క. వి (పగడము+రిక్క) ఆర్ద్రా నక్షత్రము (శ ౧)

పగడము = పవడము వి నవరత్నములలో నొకటి, విద్రుమము

క పగడపుఁ గొమ్మ విపయిక, నగ వుదయిం
చిన విధంబునం బ్రస్ఫుట మై .
హర ౮ ౧౯

ద్వి. పగడంపువాతెఱ పద నింకి వాడ, జిగి
దక్కి పాపట సీకాకు వడఁగ .
ద్వి కల ౮ ౧౮౫ పం.

చ పగడపుఁ జాయచెందిరముఁ బ్రామిన పొందు
వధూటుచంబుల, న్నగు నరుణాంపు బొండ్ల
ముల సారికెడంబులు .. ఆము. ౧. ౫౮

జ: పగడంపుజిట్ట, పగడపుఁ దీఁగెలు, పగడపు
రిక్క

పగడసాల. వి (పగడ+సాల). క. పగడైచ్చావై) ౧. ఇష్టజనద్యూతము, పెచ్చెలు లాడెడు జాగము.

సీ. ... ఇష్టజనద్యూత మొనఁగుచుండుఁ బగడ
సాల యవంగ ఆం. భా ౨. ౩౦౫

(ప్రాఁత ప్రతిపా. "అష్టజనద్యూత" మలరు చుండు. (క్రొత్త ప్రతి. పా)

౨. పాచికల యాట

గీ. పందెములు గోరి వైచుచు పగడసాలఁ,
దారతో నాడు హారణాంకుఁ జేరి ద్రొక్కి
శశాం ౪ ౧౬౬

గీ. మగిపోగికుఁ జూపె నాయింతి మరునిదంతి,
పగడసాలను గెల్చిన పంతమునను
శశాం ౪. ౬౬

౩. జూదపుఁ బలక

చ కురుఁజాలు సారె లచ్చుమణి కుట్టిమభాగము
లిండ్లు మధ్య గోపురము పణంబుగా నిడిన
భూరి సువర్ణముగాఁ జతుర్దిశా, సరసిజనేత్ర
లక్ష్మిఁ జవుసారెల నాడఁగ నుత్కటాత్మసం,
చరణము మీఱఁ బూ న్పగడసాల యనం
జవుచీథి చెల్వగుచ్ . చంద్ర. ౧ ౬౪

౪ (పగడ+సారె) పాచికలు సారెలు గల పొగటాల పలక (శ ర)

ద్వి పగడంపు పలకపై భవ్యరత్నముల, జగ
దంబు గులికెడు సారెలు వన్ని, కనకకేలిత
పాశకములతోఁ దెచ్చి, యునిచె వారల
చెంత నొక దివ్యకాంత, జగదీశుఁ దపుడు
శ్రీసతి మోముఁజూచి పగడసాలిడ తెచ్చెఁ
బడఁతి నీచెలియ, యాడెదవె యొకయాట
నాతోడ . విష్ణు. పు. ౨. ౮ (శ ర)

ద్వి. ... నలుండు కడఁక నిట్లనిరొ., బగడసా
లాడంగఁ బ్రమదంబు నొంది, జగదీశ యుచ
టికిఁ జనుదెంచినపుడు, నినుఁ జెన్ను పుచ్చుట
నీతిగా దింక ...
ద్వి. నల. ౩ ౧౩౯. పా. ౧౪ పం.

పగతుఁడు = పవతుఁడు. వి. (√పగ పగ + అతఁడు అని. శ. ర - వి. పగతురు) శత్రువు.

క. పగయగునెడ నగ్గమైనను, బిగియారుదుఁ
బిఱుఁదు సనినఁ బిడికిటఁ గొఱసం, బిగడు
బెడిదముగఁ బొడిచెం, బగతుఁడు గను
మిడిసి నేలఁ బడి తన్నుకొనన్
భార విరా ౨ ౩౫౧

క తెగనిండఁ దిగిచి యొకయా, శుగ మప్పాం
ద్రకునియురము సోనిపెఁ దొలుత నా, నగి
ధరు తమ్ముఁడు దానం, బగతుఁడు వడవడ
వణంకి భ్రమగొని తిరుగన్
హరి ఉ ౬. ౧౬౪

చ. పగతురు సెయ్యరు న్బిరదుపాటలలోఁ గెడ
గూడఁ .. కవు ౩. ౯౯.

క. పగవారియింటఁ గుడిచిన, పగుఁ దమ కను
మాన మమృతమైనను దారుం, బగతురకుఁ
గుడువఁ బెట్టఁగఁ, దగ దొడళుల కెప్పు
డెవ్విధము వాటిలునో .
భారం. ఉద్యో ౩. ౨౨౪.

పగతురాలు. వి (√పగ) శత్రురాలు (శ ర, చి ని)

పగతువాఁడు. విణ (√పగ) శత్రుసంబంధి, పగతురకు సంబంధించివాఁడు

చ ... ఎందునం, బరసతిఁ గోరువాఁ డధిక
పాతకుఁ డీ చెడుబుద్ధి నీకు నె, వ్వరు మది
కింపుగాఁ బగతువా రయి చెప్పిరి రాక్ష
సేశ్వరా ... భా రా ౬౯ ౨౫౧

పగదాయ. వి. (పగ + దాయ) పగతుఁడు, శత్రువు

చ. తగ దా పగదాయవెన్నెల, న్మొనఁగెడుపూల
కెత్తినయమ్ముం బ్రియమున్ దయ మున్నుగాఁ
గవన్ . వసు. ౪. ౪౫.

సీ. తోరంపుసాంబ్రాణి ధూపధూమము గట్టు
పగదాయి చాళాలచారు దీర్ప ...
దశా. ౧ ౨౬౫

పగదాయతనము. శత్రుత్వము.

చ ... మానఁదగదా పగదాయతనంబు లింత
టన్ ... హ న ౩ ౨౪

పగదారి. విణ (పగ + దారి) పగ ధరించువాఁడు;
శత్రువు. (చూ దారి.)

సీ. ఆవెనుగొఱుకు యాయావరవ్రతధారిఁ బగ
దారి యని దన్ని పండ్లు గొఱుకు ...
నైష. ౮ ౧౩౦.

పగదెంచే. స క్రి (√పగ) వధించు

సీ. ... పగదెంచె నుఱుముఁజేసె

గీ వణఁచెఁ జెండె ననంగఁ బొం దగు వధించె
ననుటకు సమాఖ్యలై అం. భా. ౩ ౧౨౩

పగప (వ) ట్టు = పగగొను అ క్రి. సం క్రి
(పగ + పట్టు) వైరమువూను, ద్వేషించు.

ఉ. ... తా, నే పవిదారిచారిఁ బడిరెయిం బగ
పట్టెను దత్తినూజుఁడున్ ... కకు. ౪ ౧౪౩.

(వ్యవ) పాము దానిని పగపట్టినది

(పంటఁ బగపట్టు = పామువలె తీక్ష్ణవైరము
వూను).

క మచ్చరమున నమ్మదనుఁడు, పచ్చనివిలుఁ
బూని పంటఁ బగవట్టె చెలీ.
శుక ౧. ౩౯౮.

ఉ. ఓర్వదు బంధుజాల మదకొత్తున నొత్తును
మామగా రిదే, పర్విసమాత్ర పంటఁ బగ
పట్టును చావ శశాం. ౩ ౬౮.

పగఱు. వి (√పగ ఈ పగర) శత్రువు.
(చి. వి. గ్రా)

సీ. ఆద కోకిలాలాప యనియాడు వదు మని
రేమంగుపగఱ లేఁగొనఁ జూచు ...
రామా. ౫. ౨౪౧.

వ. ... సౌత్త్రిమ్ములపగఱ ప్రుత్తెంచినయోదుంగర
లని ముంగిళ్ల రంగు మీఱు ముత్యాలయరుం
గుల చెఱంగులం దుఱంగలించు మెఱుంగులు
కరాంగుళుల విప్పి కప్పుకొనఁ బోరుచారు
నై . వసు ౪. ౨౩.

వ. ... పొగరు పఱెగి గాదు మఱుంగునం
బఱఁగు పగఱలం గావు మని కరతలంబుల
వ్రాలిన శాంతరసంబురీతి
చంద్రా ౫ ౧౨౪.

సీ . వైరి గీ మనుమ నొంటనివాఁ దన
మూర్తిఁ దనఁగఁ, బగతుఁ దనఁ బగ ఱనఁ
బగవాఁ దనంగ, గం టనఁగ గొంగ యన
నూడుకాఁ దనంగ
ఆం. భా. ౨. ౧౭౫

పగలు = పవలు. వి. జా. (క. పగలు, హగలు త. పకల్, పవాల్. బ. పగళులు, పగళ్లు) ౧ దివా భాగము.

క పది దినము లైదు ప్రొద్దులఁ బదపడి
రెవ్వాళ్లు నొక్క పగలున్ రేయున్
భార. ఆది. ౧. ౬౭

క. గురు నట్టినారు పదివే, వురు గాచిన వ్రాల్లి
సైంధవునిఁ బగలిటిలోఁ, బొరిగొనునట్లుగ
నరుదక, వర మిండీ కేల్వలార వారని
కరుణన్ ... భార. ద్రో ౨. ౩౪౬.

సీ. మర్త్యోదువాసరంబు లకాలవర్షంబు గురి
యుంపఁ బంపు మెుగుళ్లగిములఁ, బగళులు
రేలు కుంభద్రోణములు గాఁగ ...
హార. ౨ ౧౫

గీ. పగ అనంగను బవ లనఁ బరఁగు నహము
ఆం. శా. ౧. ౯౩.

ద్వి. ప్రేమతో నాపగల్ శేయుచు భామ,
జామున కర్చనల్ సల్పెడు వారు . .
పండితా. పర్వ ౧౨౯. పా. ౨౪. పం

౨. మధ్యాహ్నము.

క. పగలిటిభానుఁడు వోలెను, ధగధగ యను
మెుఁగము దివుర .. ఉ హరి. ౧. ౧౯౨.

పగలింటికడ. దినాంతము, సాయంకాలము.

సీ. పగలింటికడ నాడు తిగకింటిరోయికమీని గడి
తంపునిడువాలుజడ లనంగ ...
అచ్చరా అరూ ౧౩.

జ: పగటికోఁడు, పగటివేల్పు, పగలువత్తి, పట్ట
పగలు.

పగతువత్తి. వి (? హగలు బత్తి, త పగల్
వర్తి). ౧. పగలువలెఁ జేయువత్తి, ఒక విధమగు
బాణసంచు.

గీ. కోదనీ సరసీ జాలపాద పద్మ, కుముద
రూపము లై కుంచె కోలగములు, చెలఁగు
విరుసులు పగలువత్తులను నమరఁ, బరఁగు
బహుచిత్ర బాణవైభవము గనుచు ...
ప్రబంధ ౮౪

గీ. భూరికైరవవనరమా ముఖవివర్ణ, భావసంప
త్కరం బైన పగలువత్తి, కలట లెద
ప్రనుక్కఁ జోరులు గుట్ట లెక్క, వేగ జని
యించె జిగి నిక్క లేగుఁజొక్క
హంస. ౫ ౨౪౮

గీ. పగలువత్తులు దినకరప్రభల వెలుఁగఁ వచ్చెఁ
బెండ్లికుమారుండు . కృష్ణ. ౪ ౧౧౭

పగవాఁడు. వి. (√పగ - త పగైవన్)
శత్రువు, విరోధి.

క. పగవారియింటఁ గుడిచిన, నగుఁ దమ కను
మాన మమృత మైనను ...
భార. ఉద్యో 3. ౨౯౪.

మ. పగవాఁ డల్పుఁడు గాఁడు సంగరవిధిం
బలాప్రకలం బోయినాఁడు గణింప వెడిరిన్.
హరి. ఉ. ౪. ౨౨3.

మ. పగవా రై నగధారితోఁ దొడరి తద్బాహా
బలక్షీణులై, తెగి హేమాక్ష ముఖాసురా
గ్రణులు ముక్తిం జెందరే ..
ఉ. రా. ౫. ౧౪౨.

పగడి¹. వి (క పగడి. త పగుడి.) ౧. ఊపద,
కానుక

సీ చెంగావివలిపెంపు చిరంచుసరిగ దాల్పడ
కోణఘృణులకుఁ బగిడిఁ బెట్టె .
హంస. ౪. ౨౫.

౨. కప్పము, పన్ను

ద్వి. నానీమపగిడి యొంతియు నాఁడు నాఁడె,
చేసేత మనుపుగాఁ జెల్లించినాఁడ ..
ద్వి పరమ. ౨. ౪౨౧. పా

(చి. ని. పా. 'పసిఁడియంతయు' ముద్రి. పా)

పగిడి². వి వట్టువపండ్లు పండుదోసజాతి. †.
(చి. ని. కిరబుజము † కి ర.)

పగిది¹. వి (సం ప్రకృతి. ప్రా పకతి) ౧
రీతి, విధము, ప్రకారము

సీ. మదసముజ్జృంభితమండలాకారు లై భద్ర
ద్విపంబుల పగిదిఁ బొల్చి .
భార కల్యా. ౨. ౨౩3.

గీ. జలదరేఖాయుతం బైన చంద్రుపగిది ...
హర. ౪. ౯౨

శి. ఈపగిదిన్ పాత్రాటితి, కోపోద్యాగమున
పగిలఁ గుందుచు ... పారి. ౧. ౧౦౨.

పగిది². వి (క త పగది) కప్పము, పన్ను

ఆ. నందుఁ డాదిగాఁగఁ గొందఱు గొల్లలు,
పగిదిధనము దీర్పఁ బాలుఁజనుదు, నుఱుపఁ

గొంచు, గంటుఁడున్న చోటికిఁ బోవ వారిఁ
గాంచె ననతిదూరమునను. వి. పు ౮. ౮౩

సీ. అరి బడి యప్పన ముప్పన పంగంబు పంజి
గన్నాడి కో ల్పగిది బెడిగ కో రసఁగాఁ
జెలఁగురు భాగధేయంబు ...
ఆం. భా ౨. ౧౯౨.

పగిలించు = పగులుచు స క్రి (√పగులు).
ఛేదించు, బ్రద్దలుకొట్టు

సీ. బ్రహ్మాండభాండంబు పగిలించి భూతినిశ్చైచ్చ
తన్వ మెంపరించె శంఖరవము ...
భార. విరా ౪. ౧౭౦.

సీ. భాండసంభారంబు పగిలించి గోడలు గోరాడి
గరిసెలు కూలఁదాఁకి ...
హరి పూ ౬. ౧౩౭

క. నరుఁడు ధనుర్గుణరావ, స్ఫురణంబున దేవ
దత్తభూరిరవము నం, బరము పగిలింప
వాచా, శరముల గురుసైన్య సరభసత్త్వం
బుడిపెన్ . .
భార. భీష్మ ౩. ౧౫౩, ఉ రా ౨ ౬౧.

౨. చించు.

క. కనుఁగొనెదు యోగివల్లభు, ఘనతర మైనట్టి
ధైర్య కంచుకము దలం, ప నితర సాధన
ములచేఁ, జినుఁగునె యని మరుఁడు విరు
లచేఁ బగిలించెన్ ... చిత్రభా. ౩ ౪౫.

పగులఁగొట్టు. స క్రి. (పగులన్ + కొట్టు)
పగుల్చు, ఛేదించు.

సీ. ఒకయింత హోమశేషమున్నఁ గవ్యము దీసి
పక్కన భాండముల్ పగులఁగొట్టు ..
దశా. ౯ ౧౯౪.

సీ. పగులఁగొట్టించి తుద్భటనివాదప్రౌఢి గాఢ
డిండిమభట్టు కంచుఢక్క.
(శ్రీనాథుని చాటువు.)

పగులు. అ. క్రి. (క. పగు). ౧. బ్రద్దలగు, ఛేదిల్లు

క. కాటించి నిటలనయనుఁడు. హాటకగిరిచాప
వల్లి నహీశుఁజని జ్యా, స్ఫోటించెఁ దక్కుకో
రము, హాటంకృతిఁ గమలజాండ మట పగు
లఁగన్ భీమ. ౪. ౧౩౨.

సీ. కాగ కాగఁ దోఁ దాఁకి పగులంగ నరదంబుఁ
బిలిచి యాతేరిపై కుఱికువారు ...
భార. విరా. ౩. ౧౬౯.

క. భువి పగిలెన్ రవి నొగిలెన్, దివి పిగిలెన్
దిగ్గజముల ధృతి సన్నగిలెన్, గవిఁ దగిలెన్
హరుఁడున్ ధృతి, పవి మెగిలెన్ భూరి
భేరిభాంకారమునన్ ..
రా. వి. ౨. ౪౨ దశా. ౨. ౩౭.

౨. తెగు

వ. ...అప్పుడు దండ వాస్తోష్పతి పట్టిన హోమంగు
వలన . క్రుస్సియు నొగిలియుఁ బగి
లియుఁ దీనదశకు వచ్చినం గనుంగొని ..
హరి. ౬. ౧౬.

౩. చినుఁగు

క. మొగిలిరిని కలకు గూడక, పగులక చెదలం
పున నిడుపుఁ బసిమియుఁ గలశేఁ, జిగు
రరఁటాకులు పెట్టిరి, దిగదిగ నద్దేవియాజ్ఞ
దివ్యపురంధ్రుల్ .. భీమ ౨. ౧౨౭.

౪ భయపడు.

గీ. భయము గొందుము నిర్ఘాతపాతమునకుఁ,
దలఁకుదుము భీషణోల్కాప్రపాతమునకుఁ,
జంచలింతుము పటుదండ చండిమలకుఁ,
బగులుదుము పాశవల్లరీబంధములకు ...
శైవ. ౪. ౯౦.

౫ చెదరు.

గీ. వచ్చె నాకస్మికముగ దేవప్రవంతి, నవతి
జలరాశిరాణివాసంబు సహ్యా, తనయ
కావేరి శ్రీరంగధామ పవతి, దిగులుపడి
తీరవాసులు పగిలి పాఱ ...
శ్రీరం. మా. ౨. ౫౧.

చ. కొలంపున కేఁగి శేత్రధరకోటి నిజాయత
దృష్టి వాలుచో, బలసి కటాలుసం బగిలి
పోవ బరాబరిసేయ . .
సారంగ. ౩. ౧౫౪.

వి. ౧. చీలిక. (బ. పగుళ్లు, పగుళులు - చూ. పగుళ్లువాఱు కెం.)

౨. స్ఫోటము. బీఁట.

సీ. ... పగు లన బీఁ టన వంగు దనఁగ
గీ. స్ఫోటము దనర్చు . ఆం. భా. ౨ ౧౩౦

జ : పగిలించు, పగులఁగొట్టు, పగులుచు, పగుళ్లు వాఱు.

పగులుచే (ల్చే) = పగిలించే స క్రి (√పగులు)

౧ బ్రద్దలుచేయు, ఛేదించు

చ . పెస దగ్గఱి రేఁగ పాలముం, బగులు
కుశోగదా నిహతి ...
భార. కర్ణ. ౩ ౨౯౩.

మ. ధర దివ్యాస్త్రహతిం బగిల్చి కోల నుత్పా
దించి తే దానికి, న్నరజాలంబుల నిల్లుగట్ట
మనసైన్యంబుల్ కెలం బొందె ...
భార ద్రో ౩ ౧౬౨

గీ. తలుపులు పగిల్చి గుడిసెలు దళ్లు గూల్చి ...
సీలా ౩ ౫౫. దశా. ౨ ౧౬౧

౨. విఱుచు, ముక్కలుచేయు.

చ. తలకొని సైనికుల్ గవిసి తార్కొని పే
ర్కొని పావి డాసి యం, కిలిగొనకమ్ములఁ
బగిల్చి నొగిల్చి ... భాగ. ౧౦. ఉ. ౭౪౯.

పగుళ్లువాఱు. అ. క్రి. (√పగులు). చీలు, బ్రద్దలగు, విదారితమగు. (శ. ర)

పగ్గము = ప్రగ్గము. వి (సం. ప్రగ్రహః. ప్రా. పగ్గహో. క. హగ్గవు.)

౧. (గుఱ్ఱము లోనగువాని కళ్లెము మున్నగు వానికిం దగిల్చి లాగిపట్టెడు) పెద్దత్రాడు.

సీ. ధరణితలంబెల్ల నరదంబు చంద్రార్కబింబ
ముల్ చక్రముల్ పృథుబహాశ్వ, ములు
వేదములు పగ్గములు చతుర్స్వరములు . .
కా. సం. ౨. ౧౬౦.

క. అగ్గలిక నతఁడు హయముల, పగ్గంబులు
సడల విడిచి ... భార. విరా. ౩. ౧౭౦.

గీ. గ్రహవిభుని తేరి హయలపగ్గములు వదలె
ఉ. రా ౨ ౪౪

౨. రజ్జువు, త్రాడు.

సీ ఎఱుఁగనివానికి నే దేవుఁడు జగంబు గాఁడు
పగము పాము కానికగణి .
ప్రబోధ. ౧. ౩౨

సీ వలపగ్గములు ద్రెంచి కలఁబడఁ గొందఱు
బొజ్జలు ప్రయ్యంగఁ బొడిచి పొడిచి ...
సీలా. ౨. ౬౬.

౩. సాలెవాఁడు పడుగు నీడ్చి కట్టెడుత్రాడు

సీ కుంచె మగ్గపుగుంత గూటంబు పగ్గంబు పలిపె
త్రొక్కుడుపట్టె పలక దోనె ...
హంస. ౨. ౧౧.

౪ తరిత్రాడు, కవ్వపుఁద్రాడు.

ఉ. ... ఆదిమ, వ్యాళము దీనిపగ్గ మయినట్టి
యవస్థఁ దలంతు చెప్పదుఁగా ...
మనుచ. ౫. ౫౦.

పగ్గించే. అ. క్రి. (√పగ్గ) ప్రజ్ఞలుపలుకు, డంబములుకొట్టు.

వ. ... చూప బగ్గింపఁ బగ్గించియు నెగ్గించియు ...
ఉ. హరి. ౬. ౧౦౭. (శ. ర. పా.)

గీ. కటకటా రొట్టె వింత లాకాశవాణి, యాడఁ
బలికిన చెటుపోయె నీకఁ బలుక, రాదె
యిపు డని పగ్గించి రాజకీర, వాణి పలికిన
నాకాశవాణి పలికె. సారంగ. ౩. ౨౦౭.

పగ్గ (గ్గియ). వి (సం ప్రజ్ఞా ప్రా పణ్ణా) సామర్థ్యము, శక్తి

చ. ... అసమాస్త్రకేళిలోఁ, బలుసొంపు లాని
మాట్కగల పగ్గెలు తగ్గులు సేసి ప్రోలునన్,
గలసి చరింతు రవ్విలుపశిత్తెలు మారుని
కత్తులో యనన్ ... ప్రబంధ ౧౪.

సీ. నీపుణ్నె మిచ్చుట నీపగ్గె సాయించి బోరు
దీర్పకుఁ మంచుఁ గొందుపటిచి
కువల. ౫ ౫౯

౨. లేని సామర్థ్యమును ఉన్నట్లు ప్రకటించెడు మాట, దంభోక్తి

క. అప్పారాయనిసభలో, మె ప్పొంగితి సాటి
లేని మేళంబులలోఁ, జెప్పితిఁ బగ్గెగ నీమగి,
కిప్పుడు తోఁచును .
చంద్ర వి ౨ ౧౫.

గీ. పట్టి తల నొవ్వ నవ్వగాఁ బవలు రేలు,
పట్టి పగ్గెలు ప్రేలు నవ్వారిజరిగ .
కుకి ౩ ౨౨

గీ కోఁతు లెచ్చుట జా దంపుఁజేఁత లెచట, పగ్గె
లటు పెట్టి తిన్నంగఁ జాటి చనుఁడు ...
అచ్చ రా యు ౧౭౭

(సామర్థ్యము - అని శ ర)

జ: పగ్గించు.

పచ. సం. వి. ఆ స్త్రీ ౧ పాకము, వండుట ౨ పాకముచేయు స్త్రీ

పచంపచ. సం. వి ఆ స్త్రీ. ౧ ప్రూనిపసుపు †. ౨. చంపకము. † (శే ని)

పచత్. సం. శత్ర వండుచున్న

పచతభృజ్జత. సం వి. ఆ. స్త్రీ. ఎడతెగక • వండుఁడు. తెంపుడు అని ఎప్పుడును చెప్పుట.

పచత్రము. సం. వి. అ. న. వంటపాత్రము (శే. ని)

పచనము. సం విణ (అ ఆ అ) ౧. పాకము చేయునది, వండునది. ౨. పరిపాకముపొందించునది - (ఆ. ఈ. అ) పాకసాధనమైనది, (వి. అ పుం. అగ్ని - న పాకము వండుట.

పచని. సం వి ఈ స్త్రీ వనబీజపూరకము, అడవిమాదిఫలము.

పచము. సం వి॰ (అ. ఆ అ) ౧ వండునది ౨. జీర్ణింపఁ జేయునది.

పచేరణ. వి (సం ప్రచాణమ్ ౩ పసగణ) ౧ ఉపచారముకొఱకు పలికెడుమాట, ముఖప్రీతివచనము, ఇచ్చకము

క సుచరిత్రి సేఁడు నీచే, తి చలిగి భుజియింపఁ
జాలఁ దృప్తి యొదవెడిం, బచరణగా
గిమ్మల మును, రుచియింపదు కఖరివిందు
ద్రోపదివిందుల్ . పాండు ౪. ౧౭౯

౨ నటన. (శ ర)

ద్వి కట్టెందతాఁకునఁ గమలె దేహంబు, ...
గాడు గిచ్చి రక్షింపు కువలయాధీశ, యుచిత
సవాలక్ష లొం డొల్ల మేము, పచరణ
గాదు మీ పాదంబులాన.
ద్వి హరిశ్చ. పూ. ౧౦౦౦.

పచేరించు = పచారించు అ క్రి (సం ప్రసరః. ప్రా. పసర కి పసరిను) ౧. ప్రవర్తించు, మెలఁగు

చ. ... సత్యభామయుం, గులమును రూపము
న్మగనికూరిమియుం గలదాన నంచు నా,
వలఁ బచరింపఁగా ... పారి. ౧. ౭౨.

గీ సేలపై నిల్చి తమరేపు నిలుపలేక, బెడి
దనమునఁ బర్వుపిడుగుల కడిమి యొంత,
యనుచు గేలిగ రచ్చల నాడుకొనుచు, సేది
పదిరింతు రచ్చటి రాచవారు ...
యయా. ౧. ౭౪.

౨. విహరించు.

సీ. పొరలు గన బయల్ పచరింపఁ జనువేళ
నారామములఁ గేళి నలరువేళ ...
శుక. ౧. ౧౪౬.

(స క్రి ౧. ప్రసరింపఁ జేయు, వ్యాపింపఁ జేయు

ఆ. ఆకసంబునఁ నుండి విహంగరాజు, భక్తి నెఱి
కల నీడ నప్పద్మనాభు, మీఁదఁ బచరించె
బీరెండ మెఱయకుండ.
హరి పూ ౩. ౧౯౯

(రాముని మేని కాంతి) సీ. నిగిడి చేరువశల్ల
నీలోత్పల ద్యుతుల్ పచరించు హరినీల
రుచులకంటె . భా రా అర ౧ ౧౩౫

ఉ . ఆత్మలో, మండెడు కోపవహ్ని నరి
మండలిపైఁ బచరించు పోలికన్ ..
విక్ర. ౪. ౧౧౫. భార విరా. ౨. ౨౪౦

౨ (అమ్ముటకు అంగడియందు సరకులను) అమర్చు

చ. కొనుఁడు పరార్థ్యరత్నములు గోరినవానిన
యిత్తు మత్తెఱం, గునఁ బచరింతు గంగిడుల
గోమటు లప్పురి సిద్ధరత్నముల్ ...
భార ఆది. ౯. ౮౩.

గీ. అప్పురమున వణిగ్జను లాపణములఁ, గలయఁ
బచరించియున్న నిర్మలినరత్న, రాసు లొప్పెఁ
కు. సం. ౯. ౪౪, విక్ర. ౮. ౧౧౯.

౩. (వల. కొం.) పఱచు; పడునట్లుచేయు

సీ. పాయంతనం బను జాలరి జలధిలోఁ బచరింప
వల డిగఁ బాడినట్లు ...

గీ. భానుమండల మంతఁ జూపట్టదయ్యె ...
ఉ హరి. ౪. ౨౮౧.

సీ. పచరింప కేర్తరు పదియూటు వన్ని యపసిఁడి
పాదంబులఁ బట్టుచేల ...
కాశీ. ౩. ౧౦౯. వసుచ. ౪. ౬౦.

౪. ప్రయోగించు. (శ.) బాణము - ఏయు.

ఉ. అంబకపంచకంబుఁ గలయం బచరించుచు.
వసు. ౫. ౬౦.

(వ) ఉపాయము - సెఱవు

సీ. అదరి రెండవయుపాయం బైన భేదముఁ బచ
రించుఁ బుణ్యపాపములయందు ...
భోజరా. ౮. ౧౪౩.

(పలుకుట)

సీ. ఉసికొల్ప శబ్దంబు లాకకొన్ని పచరించి
క్రూరమార్గాన్వేషరూఢి గాంచి . .
చంద్రా ౧ ౧౬.

శా. శాపోక్తుల్ పచరింపకున్న నెదిరించం రాద
యంటేని నిం, దాపారంపరి మున్నుగా
మృతుఁడవే నా కిట్టి పీనుంగుపై, నేపుగా
జూపఁగ నర్హమా సె ఉ రా ౩. ౮౪

౫ చాఁచు చాఁపు

క కాఁగిలింపఁ జే, తులు పచరించు న ట్లు ..
కుం సం ౫ ౫౯౯

చ అలరుమొగంబుతోడఁ గడు నిర్మలి నా కెదు
రేల రావు చే, తులు పచరించుచుం దనువు
ధూళి మెయిం దొరయంగ నేల ...
మార్కం. ౧. ౨౫౧.

౬. సవరించు, సిద్ధపఱచు; విప్పు.

సీ. మందారతరుపుష్ప మంజరీమండితమస్తక రైపొ
రొప్పమహతివీణ, పచరించి త్రిస్థానబంధు
రశ్రుతిభేదములతోడ షడ్జంబు మొదలు
గాఁగ, సప్తస్వరంబులు ...
హరి పూ. ౫. ౫౨.

క. కనుకని తమతమకైదువు, లనువునఁ బచరించు
కొనుచు నభిముఖు లై ...
హరి. ఉ. ౬. ౨౩౦.

సీ. చెట్టుపల్ పచరించి చుట్టుఁ గ్రుమ్మతి మనో
రమ నియ్యకోలుపుమరాళవిభుని ...
భార. విరా. ౨. ౩౦౬.

౪ చేయు, కావించు.

చ అనవుడు వాతఁ డిట్లను మహాత్మ భవ
త్ప్రియ మెట్టు లట్ల రే, ననుపమశిల్పకల్పన
మనర్ఘ్యముగాఁ బచరింప నోపుదున్ ...
హరి. ఉ. ౨. ౧౫౮

సీ శుచివృత్తి నెన్నాళ్లు పచరించెనో తీర్థసం
వాస మిచటి హంసవ్రజంబు ...
వసు ౩. ౬౫

సీ పులకించె మే నేమి తలఁచుకొంటివె యంచు
మేలంబు పచరించె మిత్రవింద ...
విజ వి ౩ ౨౮

౪. ఘట్టించు, కలంగఁజేయు.

సీ మేలంపు మాటల మెచ్చులు పచరించి తోరంపు
సెగ్గను గొలఁగఁగోలి . విక్ర ౪ ౨౩

(క్రి) సీ. జగ్గాడాలు పచరించు జడదారిఁ
గౌదంతిఁ దలవాకిట నెపుడు మెలఁగు
పొలఁతి గెల్పు రామ ౨౧౩

౬ ప్రకటించు - (క) బయలుపఱచు

వ .. కొందఱు దుష్టమతులు లేమిఁ గుందు
వడినభర్త నదికకార్పణ్యంబు పచరించి సర్ప
ప్లవణతైలతండులాదులకై సిబ్బితిపఱుతురు
కాశీ. ౨. ౪౯.

గీ కంబ విజయము పచరించుఁ గాంతగళము
ప్రభా. ౨. ౪౮

(చ) చూపు, కనఁబఱచు.

వ అయ్యాదమీరు లిద్దఱు నమ్మహాసమరం
బుల నాత్మీయదేవతా రూపంబులుం దక్షిణ
యుప్పగు మారుసాకారంబులుం బచరించి
హరి. ఉ. ౨. ౭౯.

క. తలిరాకుగుత్తిఁ దమిఁ గో, యిల చంచుపుఁ
జించి క్రోశ నీరితి విరహా, గుల గుండియ
లవియింపుడు, బలువిడి నని మరునిరొదుటఁ
బచరించె నవుల ... పా. ౩. ౪౯.

సీ పయ్యెద గిగజార్చి పాలిండ్లు పచరించు
దిన్నువాఱంగ నవ్వుఁ దీఁగనవ్వు ...
క్రీడా. ౭౮.

(౮.) (లేనిదానిని ఉన్నట్లు పైకి) చూపు, అభినయించు.

సీ. వన్నెలు పచరించి కన్నుసన్నల చేసె నెఱ
మాటలను ప్రేమ గదలుకొలిపి
ప్రబోధ ౧ ౪౫

చ మనమున మాటలం గ్రియల మన్నన లీనొక
నాఁడు నెట్టికా, మినుకగు గౌరవంబు నెఱ
మెచ్చులకై పచరింతుఁ గాని
పారి ౧ ౧౯౦ మనుచ ౩ ౩౩

(౯) ౧. కుప్పు, ఒలుకు

క . . పిసు, ద్దాలాపంబులు పలుమఱు, సోఁ
పచరింప నిప్పుడు హేలానిమిషా
సైష ౪ ౧౦౯

చ తెరువరు లైనయట్టి పరదేశమహీసురు లర్థ
వాంఛఁ ద, త్పురమున కేఁగుదేర నెఱదోస్య
ములం బచరించి వారి ని, ర్భరగతి నోడఁ
గూయు ...
శుక ౨ ౪౩౮ సారంగ ౩ ౫౪.

జ : పచేరింపు.

పచేరింపు. వి (√పచేరించు) ప్రసరణము
(శ ౧)

చ. . గొనబుం బచరింపులనిగ్గుఁ బ్రేమయుం,
దెనఁగొని వాలుఁ గన్నుఁగవ చిత్తరిచూపుల
నాదరింప నెా, హాస మధురోక్తి నుత్తరము
లాడుచు నుండె భవాని కంఠుతోన్ ..
కవిరా. ౨. ౧౩౫.

పచోరము = పసారము. వి. (సం. ప్రసారః,
ప్రా. ప. ఆర. క. హిం. పసార.)
౧. అంగడి.

ద్వి. మెఱుఁగు ముత్తెపుఁజాలి మించు పచారము.
విష్ణుపూ. ఉ. ౪. ఆ. (శ ర)

౨. నడపు.

ఉ. ఆ అఁట చంటిపాఁపఁ డఁట యంగడి లేద పచారముల్ గృహం, బెల ప్రవాసి గాఁడె ... వేం పంచ ౪. ౪౫౦.

జ : పచోరించే.

పచోరించే = పచేరించే, స. క్రి (√పచో రము. సం. ప్రసారః).

౧. ప్రసరింపఁజేయు, వ్యాపింపఁజేయు

వ. పిపాళించు చంచలదృగంచల ప్రభలఁ బచారించి మనుచ ౫ ౧౦౧

శా. ఏలా చూఁచెద రుజ్జ్వలజ్జ్వలము లౌ దృష్టుల్ పచారించి యీ, లో లాఘుల్ చెదుజంతువుల్ . . మల్లభూ. శృం ౬౩.

౨. చేయు.

మ. వనితారత్నము సాదువర్తనము దా వాక్రువ్వఁగాఁ బ్రీతిచే, విశనో లేక వినండో కర్ణములకుఁ విందుల్ పచారింపఁగా నను జేపట్టెడివార్త .
ప్రద్యుమ్నచరిత్రము. ౩ ౪౫.

మ. నిజక్రీడల్ పచారింపుచో, దనుజాధీశుఁడు జెయుదీవియలతో ధర్మేతరక్రీడతో, వనితల్ వట్టిన పైఁడిపల్లకిపయిఁ వచ్చెఁ నిశిధం బునఁ రామా. ౬. ౧౪౪.

౩. పుట్టించు, కలిగించు.

మ. తలిరుం గేలికి నీలకంకణము లై తళుకుల్ పచారించు కు, ట్మలదంతావళి కప్పఁ గప్పయి ... చంద్రా. ౪. ౯౭.

౪. ప్రకటించు - (కి) చూపు.

శా. ... హే, లా చాతుర్యము, చాపలస్ఫెల వలఁ లా లై పచారింప ...
ఉ. హరి. ౬. ౬౫.

(చ.) పలుకు, చెప్పు.

మహాప్రద్ధర కవణింపం ముమ్మరింబై కవణి మల హారుల్ ఢాకీకాడంబరిమ్మూ, త్రి విజృంభింపంగ రంగోర్వి విరుదు పచారించి .. వైజ. ౧. ౧౭౦.

మ. అశ్యాసక్తి లేనట్టి మా, ట పచారించిన నవ్వ ధూటిఁ గవుఁగింటఁ జేర్చి లాలించెదఁ ...
బిల్హ ౩ ౧౩౪.

౫. (కి. పచారిసు = నిందించు) తిరస్కరించు.

ద్వి సైకతంబులను బచారించుఁ బిఱుఁదు, నా కరభంబుల నణఁగించు తొడలు
ప్రభులిం. ౨ ౬౪ పా, ౧ పం

౬. (పంతము) పట్టు.

ద్వి. నభమున కెగసి పంతము పచారించి, గుభులు గుభు ల్లనఁ గుప్పించి దుమికె
అ. మ క ౨ ౬౯. పా. ౧౦ పం

పచి. సం వి ఇ. పుం ౧ అగ్ని ౨ పాకము, వండుట.

(త్రి. బుభుక్షు, అఁకలి) (కే ని)

పచేరము. వి (సం. ప్రచారః ప్రా పయారో) విహారము. (శ. ర)

పచేలిమము. సం విణ (అ ఆ అ.) ౧ తన్నుఁ దానే పక్వము చేసికొనునది తినంతట పక్వమగునది. ౨. పక్వముచేయఁ దగినది
(వి అ పుం. గుజ్జము.) (కే ని.)

పచేలుకుఁడు. సం వి అ. పుం వంటవాఁడు పాకకర్త. (త్రి. ని)

పచేళిముఁడు. సం. వి. అ. పుం. ౧ అగ్ని. ౨. సూర్యుఁడు.

పచ్చె. వి. (క. పచ్చె త పచ్చె) ౧ ఆకుపచ్చని వర్ణము, హరితవర్ణము.

గీ. పంటవాల్గంటి గబ్బిగుబ్బలఁ జెలంగు, తళుక్కు
జిగిచిల్కు పచ్చరాతాళిఁ బోలి, పచ్చ గందని
పైరుల నిచ్చ మెచ్చు, దచ్చు హెచ్చుగ
ద్రావిడదేశ మధిప .. దశా. ౧ ౧౧౩.

౨. పసుపువన్నె, పసుపుపచ్చ వన్నె

సీ. పచ్చన పచ్చ పసిమి నాఁగఁ బీతవర్ణం
బగు ... ఆం. భా. ౧ ౧౦౭.

౩. మరకతమణి, గారుడమణి

ఉ. వింగడ మైన రిక్కవనవీథిఁ గనుఁగొనె
నీవ మున్నపుడ్, రంగుటరంగుపచ్చలయగం
గయిపో . ఆము. ౫ ౪.

ద్వి చనుకట్లమీఁదఁ బచ్చలబన్నసరము, లను
దారహారంబులును బొందుపఱచి
రం రా బాల ౮౫ పా ౩ పం

సీ మున్నీటిపెన్నీటి ముదురుచిల్వలయలజడిఁ
బచ్చలజోడు దొడిగె ననఁగ
వసు ౫ ౩౬ ఆం భా ౨ ౨౪౬.

౪. ధనము

ఆ. పచ్చఁ జూచువారు బచ్చ మెచ్చెడివారు,
బచ్చబడెడువారు పచ్చవారు, బచ్చ విడుచు
వానిఁ బ్రభువుగాఁ జూతురు, విశ్వ .
వేమన. ౩ ౧౪౨.

౫. వృక్షవిశేషము

(ఉద్యానవర్ణనము) - వ . రాలచ్చికి రచ్చ
యగుపచ్చయు విప్ర. ౨. ౨౫

౬ (పసరువన్నెగల) తృణాదికము

సీ పసి చేదు దర్పించుఁ బైరుపచ్చ ...
పాండు. ౩. ౪౬.

గీ పయిరుపచ్చలు మేసి యప్పాటఁ బోక,
పల్లియలఁ జొచ్చి. తోఁటలం బాడుచేసి,
కావరంబునఁ గడుపు లై గాసి చేసె ...
యయా. ౧. ౩౫.

*౭. కరచరణాదులయందు పొడుచుకొనుటచేత
చేర్పడు పసరువన్నెరేఖ (శ. ర.)

(విశే.) ౧. పసరు రంగు గలది, ఆకుపచ్చ రంగు
గలది.

ఉ. పచ్చనివృక్షవాటికల పండులభిక్షు భుజించి.
సైమ. ౩. ౧౮౮.

సీ పచ్చనివాలురుముంజ పనివాగె పక్కెర పారసి
పల్లంబుఁబట్టమయము ... మనుచ. ౪. ౨౭.

ఉ. పచ్చ మెఱుంగు టెక్కె జిగి పక్కెరచక్కని
రాతు తూపులన్ .
దశా. ౨. ౨౪౦. సైమ. ౬. ౭౨.

౨ పీతము, పసుపువన్నె కలది.

గీ. మిగుల నామనిఁ బచ్చచాంపేయకముల,
నమ్మి .. ఆము. ౪. ౯౪.

చ అలరెడు కూర్మి వాఁడు పడు చాసపడుంగడ
యంచుఁ బచ్చపోఁ, గులు గలచీర యంప
నొనఁగూడకపోయెనె యేమి చెప్పదును
శుక ౨ ౫౨౦

(పచ్చపైకము = తృణమాత్రపు ధనము)

గీ క్షితిశేశ్వర నన్ను నీచేతి పోతిఁ, బూని వధి
యించి మఱి కొనిపొమ్ము ధనముఁ, బచ్చ
పైకంబు నిందులో వెచ్చపఱుప .
హరిశ్చ. ౪ ౧౯౯.

ద్వి. అచ్చుగామాగురుఁ డవనీశనీకు, నిచ్చినమిత్తి
నేఁడు చెల్లియుఁజిక్కెఁ, బచ్చపైకముగూడఁ
బడినది లేదు ... ద్వి హరిశ్చ. ఉ. ౧౫౩.

గీ. ఇట్లు బాధించి శోధించి యెందు నొక్క,
పచ్చపైకంబుఁ గానక వాల్మీకి. ౨ ౯౬.

పచ్చతోరణము = ఎడతెగకుండు శుభములందు
వాడకుండకయే కట్టు తోరణము. (చూ.
నిత్యకల్యాణము).

ఉ. పాణితవాణి పంకరుహపాణి రమాఘన
వేణి నిత్యక, ల్యాణము పచ్చతోరణములం
దగి ... దశా. ౧. ౨.

జ: పచ్చఁద్రాలు, పచ్చకట్టె, పచ్చకన్నుల
మెకము, పచ్చకన్నులకేల్పుఁవాఁడు, పచ్చ

కప్పురము, పచ్చకర్పూరము, పచ్చగన్నేరు, పచ్చ గోరంట, పచ్చచేమంతి, పచ్చజనము మొ.

పచ్చేఁబ్రాలు. వి. బ (పచ్చ + ప్రాలు) - పచ్చని యక్షింతలు. - శోభనాక్షతలు, హరిద్రాక్షతలు.

ఉ. ఎల్లియ సోఁకుటాజ్ఞ యతిఁ డేపునఁ జేయును
గూఁతుపెండ్లి యం, చల్లనఁ బైఁడిపళ్లెరము
లందును గందముఁ బూలుఁ బచ్చఁబ్రాల్,
పెల్లుగ నించి యయా. ౪. ౭౪.

పచ్చేకట్టె. వి (పచ్చ+కట్టె) మృగయాసాధన విశేషము

సీ. పచ్చకట్టెలగుదుల్ లుతుపాశలు
శుక ౧ ౧౬౫

పచ్చేకన్నుల మెకము వి (√పచ్చే) హర్యక్షము, సింహము

(ఇది శ్లేషవాచకముగాఁ గూడ నుపయోగింపఁబడును.)

గీ. అట్టు లెదరులఁ గుండెదు వెట్టునట్టు మెకపు
బంటులఁ గని యడ ల్మ్రొఱ రాచ, పచ్చ
గిన్నుల మెకము రావణునితోడఁ, బుట్టువును
డాయఁ బిల్చి తా నిట్టు లనియె
అచ్చ. రా యు. ౧౪౨

పచ్చకన్నుల వేల్పుసూఁడు. వి (√పచ్చ) పంగా (గళా) క్షుఁడను పేరుగల రాక్షసుఁడు (ఒకానొక రాక్షసుఁడు. అని. శ ర)

గీ. శ్రేలిమిడిఁ బచ్చకన్నుల వేల్పుసూఁడుఁ,
జిదిమివైచిన మ్రగ్గక చిక్కియున్న, బిరుదు
లోకకొండ ఊరెంచి వరుసమెడల, నల్ల
ద్రావుడుదొరకు విన్నప మొనర్ప ...
అచ్చ. రా. మం. ౧౦౪.

పచ్చేకప్పురము = పచ్చకర్పూరము. వి. (√పచ్చే) చల్లఁదనమును పరిమళమును గల సుగంధ ద్రవ్య విశేషము.

చ. దల మగు పచ్చకప్పురపుఁదావులు పైపయి
పోడుముట్ట . . విక్ర. ౧. ౧౩౬.

వ. హాయలపనా పాణిపల్లవ విక్షిప్తంబు
లైన పచ్చకప్పురంబు పలుకుల వలనను ...
భీమ ౫ ౧౨౦ దశా. ౧ ౧౪.

(పచ్చకప్పుగ మగు = అలభ్యమగు)

సీ. అర్జునుండను నేనె యని తెల్పినంతనే మిట్టి
మీఁ పైఁ బడె మెఱఁకచూపు, గాంధర్వమునఁ
బెండ్లికమ్మన్న నంతనే పచ్చకప్పురమయ్యె
భామపలుకు ... విజ. వి. 3. ౧౨.

పచ్చేకప్పూ(ర్పూ)రము = పచ్చేకప్పురము. (√పచ్చే)

వ. అఖణ్డ వర్తి లోహదణ్డు దివియలు
రెట్టికి నాచంద్రార్కము నిత్యపడి ..
సార పచ్చకర్పూరపు ...
ద శా. ౪. ౧౦౬౯.

పచ్చేకర్పూరసరులు. మి. వి. ల. ధాన్య విశేషము

సీ. పచ్చసరుల్ రెడ్డిపాల శంకలు సుఖభోగులు
పచ్చకర్పూరసరులు ... హంస. ౪. ౧౨౭.

పచ్చేగన్ని(న్నే)రు. వి. (√పచ్చే) పుష్పవృక్ష విశేషము, పచ్చని పూలుంగల కరవీరము. శ.

(పుష్పతోఁట పరమున) - మ. సొరిదిం జేర్చిన
తీఁగమల్లియలు ఖర్జూరంబులం బున్నమం,
జరులు న్మామిడి గుత్తులు న్ననుమము ల్పొం
పెంగలు న్పచ్చగ, న్నేరులు ...
ఆము. ౧. ౬౬.

(చైత్రుని పక్షమున) - గీ. పచ్చగన్నేరు కస్తురి
పట్టియలును, గుత్తిమల్లెలు. భాను. ౧. ౯.

(ఖ.) ధాన్య విశేషము. (చేల పత్త్రమున) .
ఆము. ౧ ౬౬.

(వాలిక పత్త్రమున) ... భాను. ౧ ౯

సీ నన్నవాడులు పచ్చగన్నేర్లు గోదండరామము
శ్యామసర్లు రాయసర్లు హంస. ౪. ౧౭౮.

పచ్చగోరంట. వి (√పచ్చ) పసుపు వన్నె పువ్వులు గల గోరంట ॥ (కురంటకము ॥ అని. ౪ ర)

పచ్చచేమంతి. వి (√పచ్చ) పసుపు వన్నె పువ్వులు గల చేమంతిలతి ॥ (౪. ర)

పచ్చజనము. వి (√పచ్చ) ఒక జాతి జనుము. ॥ (శణపుష్పి ॥. ౪ ర)

పచ్చజువ్వి. వి (√పచ్చ) కొండజువ్వి, కలు జువ్వి. ॥ (౪. ర)

పచ్చడము. వి (సం ప్రచ్ఛదః ప్రా. పచ్ఛదం ౪ పచ్చడవు)

౧. వస్త్రము

ఉ. ఏనికతోలు పచ్చడము పెమ్ములు గుబ్బ
సరంబు . ఉ హరి ౨. ౧౪౭

గీ అమరవందిత శూలాయుధమునఁ జీరి, యొడలు
దిత్తొల్చి తోలుపచ్చడము చేసి, యుత్తరా
సంగముగఁ జేసి యుండవలయు, నోడిగిలి
రక్తబిందువు లంట్టిపడఁగ ...
కాశీ. ౬. ౧౭౪.

సీ. పాతకంబులు నీలిపట్టు జొందడములు పగ
లింటి నిద్రలు పచ్చడములు ...
శైవ. ౩. ౬౧.

క. కడకడలి కేఁడికెలుఁ గను, జడదార వడిక్
మునుంగఁ జని జేగురు ప, చ్చడ మాఱఁగట్టి
దరి నవఁ, ఖదమట కెంజసంజ నిండె బలు
వ్రుగ మతియుక్ . . యయా. ౨. ౨౯.

౨. (వస్త్ర విశేషము). (క.) అంతరీయము, కట్టు
బట్ట

సీ. గజచర్మ మెన్నఁడో కాని నిచ్చలు గట్టు
పసిఁడి కమ్ముల పట్టు పచ్చడంబు ...
భీమ ౧. ౧౧౫.

(చ) ఉత్తరీయము, పై బట్ట. (అంగవస్త్రము. అని. ౪. ర.)

సీ. కటిమండలమున నీర్కావిధోవతి మీఁద
తెలిపట్టు పచ్చడం బలవు మిగుల .
యక్ష్మం ౧ ౧౨.

సీ. గడితంపు మేలుపచ్చడము గప్పుట మాని
దుప్పట్లు సైకాలఁ గప్పఁ దొడఁగె
నిరం. ౨. ౧౬.

(ట) సాలువు

దరువు. పరకాళియంగిలు పట్టుపచ్చడములు, . .
బూని, గిరిమెంతో వచ్చిరి కవిబుధోత్తములు.
రఘు ౯. ౭.

సీ. .. జడకుచ్చుమీఁదఁ బచ్చడపుఁ గండ ...
హర. ౨. ౯౩.

(పచ్చడపుఁగండ = సాలువు ఖండము.)

(త.) - కప్పికొనుట, పఱచుకొనుట కుపయో
గించెడి, దుప్పటి.

ఉ. పెన్నెలతెల్ల పచ్చడము విచ్చిన యంబర
శయ్యమీఁద ... నృసిం. ౩. ౭౯.

గీ. ప్రచ్ఛదపటంబు తెలయును బచ్చడ మన ...
ఆం. భా. ౨. ౧౫౬.

పచ్చడి. వి (౪. త. పచ్చడి). ౧. ఉపదంశము, పప్పుదినుసులను గాని కూరగాయదినుసులను గాని ముద్దగా రుబ్బి చేసెడు వ్యంజన విశేషము.

సీ. ఉపదంశ సంజ్ఞ రైయొప్పు పచ్చడి యన.
ఆం. భా. ౨. ౨౪౭.

మ. . . మకుటము లై యొప్పు సాచం బెగు,
ర్కొట్టుపచ్చళ్లను ఆము. ౧. ౭౨

సీ మధురేక్షు గోక్షీర మధుపానములతోడ సర
సంబు లైన పచ్చళ్లతోడ ...
సా పంచ. ౧ ౩౧౩

౨. అల్పఖండము.

ఉ ... కౌశికరాసిభారచేఁ బచ్చడి చేయఁగా
జమునిశానసముంబురుడించు చోటికిన్
ఉ హరి ౪ ౧౯౭

సీ పెదఁద గొడ్డండ్లఁ బచ్చడిసేయఁ బడువారు
ప్రశమిఁ బాఁతిన నుక్కిపోవువారు
కవిక ౫ ౧౧౩

పచ్చత్తడులవజీరుఁడు. వి (√పచ్చే) (హరి
దశ్వుఁడు) సూర్యుఁడు.

క. హానుమంతుం డను పేరం, దనరాఁ రెడువాఁ డెఁ
బచ్చతిత్తడులవజీ, రుని కొమరున కంతయు
న, మ్మిన బంటఁ గడింది తేజి మాతిచ
వాఁడన్ అచ్చ రా కిష్కిం. ౧౭

(ఇట్లే పచ్చ గుఱ్ఱముల రౌతు)

గీ. ప్రాఁబలుకుకొంకి పచ్చగుఱ్ఱముల రౌతు,
కేవెలుం గిన సూర్యుఁ డౌ ...
ఆం. భా ౧. ౭౧

పచ్చేతలపిచ్చుక. వి (√పచ్చే) పక్షి విశే
షము (పీతముండము. శ, ర)

పచ్చేతామర. వి. (√పచ్చే) స్థలపద్మము, మెట్ట
తామర. శ

సీ. స్థలపద్మ మగు మెట్టతామర యనఁ బైఁడి
తామర యనఁ బచ్చతామర యన ...
ఆం. భా. ౨. ౭౯.

పచ్చేదినసరులు. వి. బ. (√పచ్చే) ధాన్య విశే
షము.

వ. .. దాళువాలు జారళ్లు రామబాణాలు
కటకసరులు రత్నసరులు జీనిసరులు రాయ
సరులు పచ్చదినసరులు గంధసరులు ..
ప్రబంధ ౧౧౨

పచ్చేన. వి (√పచ్చే.) ౧ పసరువన్నె. ౨.
పసుపువన్నె

సీ ... పచ్చన పచ్చ పసిమి నాఁగఁ బీతవర్ణం
బగు .. ఆం భా ౧ ౧౦౭

పచ్చేనిశోకవాఁడు. వి (√పచ్చే) పీతాం
బరుఁడు, విష్ణువు

వ తద్వ్యాగపాలకులు కుచేలు నచ్చట
నునిచి పచ్చశోకవాని కీ ముచ్చట తెలుపఁ
గించువా రై చని ... కుచేల. ౨. ౫౩

పచ్చేని వింటిజోదు. వి (√పచ్చే) మన్మ
థుఁడు

ఉ నెచ్చెలిఁ జూచి పల్కెఁ దరుణీ వినవమ్మ
మనోహరాకృతిం, బచ్చని వింటిజోదు
గెలువం గలయొక్క వరోహవిలాసగుణ .
చెన్న ౪ ౨౪౩

పచ్చేనీరుల్లి. వి (పచ్చ+నీరుల్లి) పలాండు
విశేషము. (దుద్దురిమము. శ ర)

పచ్చేపచేన. వి (పచ్చన + పచన) మిక్కిలి
పచ్చన

ఉ అంతటఁ బండి పచ్చపచ నైనదళంబులు
రాలఁ దద్వన, ప్రాంతములన్ ...
చమ. ౧. ౪౩.

పచ్చేపట్టు. వి (√పచ్చే) ౧. స్త్రీలు ధరించు
వస్త్ర విశేషము.

గీ. ... మేఘువన్నెలు పచ్చపట్టు, గరుడ
పచ్చలు ... మొదలుగా వల్వలు ధరించి
ముదిత లపుడు ... ప్రబంధ. ౨౪౨.

వ. ... తోఁపులు మేఘవర్ణంబులు పచ్చపట్టులు చీనీలు శాలువలు . . ప్రబంధ. ౬౦౫.

౨. పచ్చని పట్టుబట్ట, పీతాంబరము.

వ. ... శ్రీకాకొలని శ్రీవల్లభరాయనికి సమర్పించిన వస్తువులు ..

జప్పడి ౧ పట్లు పచ్చపట్లు ౨. శ్రీ ౯౪౫

పచ్చేపిట్ట. వి (√పచ్చే) ౧ పసరురంగు ఱెక్కలు గలపిట్ట, చిలుక.

సీ. పచ్చపిట్టలచేత పలుపి యాడెడు వాఁడు
పాంథజనంబుల పాలదొంగ
ధనాభి ౧ ౩౮

౨. (= పచ్చపులుఁగు) పసుపువన్నె ఱెక్కలు గలపక్షి విశేషము, హారీతము.

పచ్చేపులుఁగు = పచ్చేపిట్ట వి (√పచ్చే) పక్షివిశేషము, హారీతము (శ ర)

పచ్చేపూస. వి (√పచ్చే) పచ్చరంగు గలపూస (పచ్చపూసగు = పచ్చపూసవలె సదృశ్యమగు, ప్రయత్న దృశ్యమగు)

సీ పాలపుఁ బయ్యెదఁ దేఱిచూడు నన్నంతనే
పచ్చపూ సాయెఁబో పడఁతియారు ...
విజ. వి ౩. ౧౨.

పచ్చే పెసలు. వి బ (√పచ్చే) ముద్గధాన్య విశేషము. (ఖండేరము శ ర)

పచ్చేబొట్టు = పచ్చేకుబొట్టు వి (పచ్చ + బొట్టు) పచ్చాకు పసరుతో పొడిచెడు బొట్టు

సీ. ముంజేతులను ముఖాంబుజమున నొక వింత
పొలుపు దెల్పెడు పచ్చబొట్టు లెసఁగ .
కుశ. ౧. ౧౩

పచ్చేముపాడు. విణ. (పాడు + పాడు . తి. పంజైప్పాట్టు = దారిద్ర్యము, లేమి.) మిక్కిలి పా డైనది, బగ్గముపాడు.

ఉ. ... పదేనిబాణముల్, హెచ్చిన రోహ వీర
ధుల పయిక్ నిగిడించిన సేనలెల్లనుం, బచ్చ
ముపాడుగా విఱిగి పొలి ధనంజయుఁ దర్ద
గించుచున్ . జై. భా. ౮. ౨౦

పచ్చేయగు. అ క్రి (√పచ్చే) ధనవంతి మగు

ఉ అల్లన మందభాగ్యుఁ డగునాతఁడు పేదిధులం
గ్రహించియున్, వల్లము పచ్చగాక వసి
వాడిన మోముఁ జావృత్తుఁ డై
వేం. పంచ ౧ ౪౪౮

సా . పొరుబ పచ్చగా నుండిన ప్రాయ్యిలో నీళ్లు పోసికొనును

పచ్చేయరఁటి. వి (√పచ్చే) పసరువన్నె పండ్లు గల కదళీ విశేషము †
(మహాగంథ † శ ర)

పచ్చేయిరుగుడు. వి (√పచ్చే) పచ్చపువ్వులు గల యిరుగుడు † (పారిణి †. శ ర)

పచ్చేయొన్ను. వి (√పచ్చే) త్రీ వశీకర ణౌషధములలో నుపయోగించు, ఓషధి విశేషము †.

సీ జాజికాయయుఁ గురాసాని రోమము వస
చెంగల్వ మర్లుమాతంగి పచ్చ, యొన్నులు
ప్రబంధ ౬౮౦.

పచ్చేరెక్క. వి. (√పచ్చే) పక్షివిశేషము, ఒకానొక పిట్ట.

గీ పసిఁడి ముద్దయుఁ బాలయుఁ బచ్చరెక్క .
రసిక. ౧ ౧౧౫

పచ్చేరెక్కలపక్కి = పచ్చేపిట్ట వి (√పచ్చే), చిలుక.

వ. .. చక్కెర వింటి చక్కనిసామి యెక్కం
బలర నుక్కు మిగిలి పచ్చ రెక్కలపక్కి
నెక్కి .. ప్రద్యుమ్న చరిత్రము. ౩. ౪౫.

పచ్చేఱా(రా)యి = పచ్చే. వి (√పచ్చే). మరకతమణి

గీ పచ్చతామానికంబుల పల్లేరములఁ, బచ్చ గందనిభూర కేర్పడమిఁ జూచి, పెట్ట రని పెంపెద్దలు పెడము పెట్టఁ, బెట్టుటకు నంగనలకును బట్టెఁ దడవు   శైవ. ౬. ౧౨౨

గీ పచ్చరాచట్టుగమి రచ్చపట్టు మాకు   మనుచ ౨. ౪౩

సీ సొకవంకఁ బచ్చరాపిడిచంకి బొంకింపఁ జాలి కట్టిన నీలిచాయదట్టి ... దశా ౧ ౨౬౦

పచ్చేనలువదారి వి (√పచ్చే) (పీతాంబరధారి) విష్ణువు, (శ ర)

పచ్చేవార్వ(రువ)పుజోదు = పచ్చేవార్వపుజీరు. వి (√పచ్చే)

౧ హరిదశ్వుఁడు, సూర్యుఁడు

సీ పచ్చవార్వపుజోడు పచ్చవార్వపుజోదు చలకన్న కొడుకు నై వలపు బలుక   అచ్చ రా పీఠిక ౩

౨ చిలుకతత్తడి రౌతు, మన్మథుఁడు   అచ్చ రా పీఠిక ౩

పచ్చేవార్వ(రువ)పుజీరు = పచ్చే వార్వపుజోదు వి (√పచ్చే) హరిదశ్వుఁడు, సూర్యుఁడు.

గీ. అనినఁ దద్దయుఁ బొంగి యయ్యాదవిమన్కి, పట్టుబల్దిట్ట యక్కెమ్మెటి పచ్చవాతు, చపువజీరు కొలంపు కల్యాలయతుంగుఁ, గాంచి నును దియ్యపల్కులు గదురఁ బలికె .   అచ్చ రా బాల ౯౪.

పచ్చవా (పా, ఁబా)లు. అ క్రి (పచ్చ + పాలు) పసుపు వర్ణము కలదియగు

చ ద్రవిడకుటుంబినుల్ పసుపురాచిన రత్నపుఁ దాపత్రిందనం, బువు తెరవాలుఁగా నిదుర వోయి గరుత్మతి పచ్చవాటీనన్, భవన సరోవరాళములు ...   అము. ౧. ౭౪.

గీ అంత నవ్వాన తరువాతియదను దోఁపఁ, బంటపూఁబోఁడి తన ముద్దు పట్టికోలుకుఁ, బిలువగలఁ గుంద మేసెల్లఁ బచ్చవాలు, ననఁగఁ బరువంపుఁ బ్రైరులు గొనజమోలు   అచ్చ గా. కిష్కిం ౭౮

పచ్చేవింటిదొర = పచ్చే విలుతుఁడు వి. (√పచ్చే) చెఱకు వింటివాఁడు, మన్మథుఁడు

మ అల్లుటిం, తిగిమిం గూరుపఁ బచ్చవింటిదొర హత్తింపండు విల్లోలచే .   అచ్చ భా ౩ ౬౫

పచ్చే(ని)వింటివాఁడు = పచ్చేవిలుతుఁడు వి (√పచ్చే) మన్మథుఁడు.

ఆ పచ్చవింటివాఁడు పరఁగఁ బల్వపుటమ్ము, గలుగువాఁడు ప్రౌఢగతులవాఁడు ...   వీర ౨. ౯౧

ఉ పచ్చని వింటివాఁడు తెగఁబాలిక నిన్నిపుడింతదవ్వు రా, నిచ్చనె గాజశేఖర నరేశ్వర యంచు శుకంబు పల్కినన్   రాజ చ ౩ ౪౫.

పచ్చవిలుతు(ల్తు)ఁడు. వి (పచ్చ + విలుతుఁడు) ఇక్షుధన్వుఁడు, చెఱకు విలుకాఁడు, మన్మథుఁడు

గీ .. పరసతీసంగమున వచ్చు పాపమునకు, నోరుతును గాని పైరింపనోపఁ బచ్చ, విలుతు తూపులతాఁకున కలరుఁబోఁడి   భార విరా ౨. ౫౩.

వ పచ్చవిలుతుండు విచ్చలవిడిం దనకైదువులు ముప్పిరిగొంటం దోఁడుకూపె ...   పారి. ౨. ౫౨.

గీ పచ్చవిల్తుని నాయుధాభ్యాసశాల, యనఁగ నొప్పారు నెప్పుడు నప్పురంబు ..   విక్ర. ౧. ౧౦౦.

పచ్చే (ని) విల్కా (లుకా)ఁడు = పచ్చేవిలుకాఁడు వి. (√పచ్చే) మన్మథుఁడు.

ఎ పచ్చవిల్కాఁడు గురియించు విరివానలం
బోలెఁ గరువలిచేఁ దొరఁగు పరువంపు నన
లంపు గలిగి ... యయా ౪. ౧౩.

గీ దాని సౌందర్యమున కీ విధాతృసృష్టి, సరి
సమం బీడు నో డెన్న సతులుగలరె, పచ్చ
విల్కానితో నల్గి వచ్చి గంగ, భూపసతి
నున్నరతిదేవి దేవదేవి ...
వైజ ౧ ౧౦౨ మృ వి ౧ ౩౫

మ వనజ శ్రీధన పళ్యతో హరుఁడు శివం జీవ
జీవంబు ప, చ్చని విల్కానికి మామ చల్వ
గవి పశ్యాస్వాల జూటాగ్రమో, హా
ర్తెన్నం బు ఘాకిరుం దవ్వుగు ప్రాగ్గిష్ఠకీ
వీథి నో, య్యనఁ దోఁకెంచె
పారి ౪ ౪౮

మ ప, చ్చని విల్కాని జయాస్పదం ?గు
గా సంకోక తేజీ విధం, బున నవ్వేళ ప్రభా
వతీ సుదతి మాపుల్ వక్కెలం బ్యాఁగెన్
శుక ౨ ౨౬౫

పచ్చేవిల్తునయ్య. వి (√పచ్చే) మన్మథుని తండ్రి. విష్ణువు

గీ లచ్చి వాదమినచోటికిఁ బచ్చవిల్తు, నయ్య
నెయ్యంపువీటి కింపారువేల, గోటిమగవాని
కవు మొలక్రాటి కన్న, మేటి రైయె మించు
పాలమున్నీటి కరిగి ..
అచ్చ రా బాల ౭౦

పచ్చేసరులు వి బ (√పచ్చే) ధాన్యవిశేషము.

సీ పచ్చసరుల్ రెడ్డిపాలవంకలు సుఖభోగులు
పచ్చకర్పూరసరులు ... హంస ౪ ౧౭౫

పచ్చేయకు. వి. (పచ్చ+ఆకు). ౧ హరితపత్రికా పత్రము, పచ్చాకు చెట్టుయొక్క ఆకు.

ఉ. కుటు వై రొక్కటఁ గూడి గూడెపుఁ
గిరాతుల్ సేను వీక్షింపఁగా, వట కాలోన
హుంటాహుంటిం బించి పచ్చాకుల్ దృవ
త్పూనముల్, గిటిదంష్ట్రిల్ చేకానుకల్,
సేయుచున్ . కేం. పంచ. ౨. ౧౮౨.

సీ. గాళముల్ పచ్చాకు కచ్చూరములు చాల
నించినకొట్టడే ల్మించి యేఁగి ...

గీ చూచె నొక దివ్యరత్న నిస్తులగృహంబు
హంస ౧ ౨౧

గీ పవిఫలపులిచ్చు పచ్చాకుపసిఁడిపట్టు, బటువు
గోడును బటువు పైపుటము గుబుకఁ, బూని
రెండల మెంతియు బోయ లంత
నా వి ౨ ౪౩

౨ బాలక్రీడా విశేషము

(పచ్చని ఆకును ఇసుకలో కప్పి బాలురు నెమ్మదిగా నూఁదుచు ఎవరికి కనుపించునో వాఁడు గోష్ఠి రైయె న గ్లెన్నుచు నాడుకొనునట్టి ఆట)

పచ్చేకుబొట్టు = పచ్చేబొట్టు (√పచ్చే)

పచ్చేరె. వి (పచ్చ+ఆర) ఆరెచెట్టు భేదము

ద్వి బలుసుముల్ పొదుగు పచ్చారె యారె,
వలిచంద్రములుచంద్ర వాడగొన్నెరు ..
ద్వి. శ. పా ౨. ౨౦. పా. ౩ పం

పచ్చి. విశే. (క పాకి). ౧. ఆర్ద్రము, తడిగలగి; ఎండనిది

సీ. మంచి పల్కినది రోహా మగువ యారొల
నాగ మెడఁ బచ్చికస్తూరి మెలఁచి యులఁదు
యయా ౫. ౩౪.

వ. . చిలుపచిలుపని నెత్తురుల జొత్తిల్లిన
పచ్చి రేనికతోలు పచ్చడంబును ...
భీమ. ౪, ౧౨౩.

గీ అవిశ బిగియించు నదియును నవల వైచి,
కుంకుమపుఁ బూఁత చిమచిమ గొనెడుచిన్న,

పచ్చికొనగోటి కాఁకలు రచ్చసేయ, గుబ్బ
యర గాసరాఁ బైఁట కొంగు వైతు
కువల. ౪. ౧౮౮

చ రమణభుజానిపీడనఁ గరంగిన కాంతల విస్ఫు
రన్నితం, బయలఁ దలిర్చు సన్నవలిపంబులు
వీడియు జాఱవయ్యెఁ జె, న్నమరు వినూత
నక్షతనఖాంకము వింతసొలారఁ గ్రమ్మనుం,
జెమటలఁ జాలఁ బచ్చ లయి చిక్కఁగ
నంటికొనంగఁ జేసినన్ .. నృసిం ౩. ౭౧

సీ ఉత్సాహ మొదవ మై నుబ్బించుకొనియుఁ
బచ్చిగోడలజాడ విచ్చు దిశలు
ఉ. గా ౨ ౧౯౬

ద్వి పచ్చిచెక్కులఁ దలఁ బగులంగ నడిచి,
చచ్చినపీనుఁగుఁ జఱిజఱి నీడ్చి .
బస పు ౪ ౪౮౦ పం

ఉదా : పచ్చికసవు మొ

౨ ఉడుకనిది; క్రాఁగనిది

గీ బొరుసుమోముల బిట్టువోఁ బచ్చిపసపున
మేదించినూనెచే మెఱుఁగుపెట్టు
వైజ ౩ ౭౦

సీ బానలోపలఁ బచ్చిపా లుండ మించి
చేరిమి యిడ్డపా ల్వాయిమీఁదఁ బెట్టి
శుక. ౨ ౫౬౧

సీ విరహులపై సోఁకి వేఁడి యా వెన్నెలఁ
బచ్చివెన్నెల నులివెచ్చఁ జేసి
పారి ౨ ౪౮

౩. వేఁగనిది.

సీ పెరుఁగు వడియంబులను బచ్చివరుగు .
ఆము. ౨. ౯౭

౪ కాలనిది.

ఉదా : పచ్చిసుండ, పచ్చియిటుక మొ.

౫ ముదరనిది.

ఉదా : పచ్చికాయ మొ.

౬. నూతనము, క్రొత్తది.

గీ సొబగు కాటుకబొట్టుతోఁ జాద నొప్పు,
వింతచెలువునఁ బచ్చిబాలింత యపుడు ...
శివరా ౨ ౭౭.

గీ పదాఱువర్షముల వయసు, పచ్చిబా
లింతరాలు తాపసిపురంధ్రి
హర. ౨. ౯౩

౭ (రోగాదులనుండి) తేఱనిది

ఉదా : పచ్చిరొండలు మొ

౮ మఱుఁగు లేనిది రహస్యము వెలిబుచ్చునది.

ఉత్సాహము ఇంతెనుండి మిక్కిలిన్,
బచ్చి గాఁగ వలపు తేటపఱిచి వ్రాసి
నాఁడొ నీ, యిచ్చఁ జదువు కొనుము వెనుక
నిపుడు దాఁచి నావుడున్
ప్రభా ౩. ౧౪౧.

క అచ్చటి కయ్యెడ వచ్చిన, సొచ్చెలు లచ్చె
లువఁ దెచ్చి నృపుతోఁ జదురుల్, పచ్చిగ
నాడుచుఁ బాడుచు, మచ్చిక నొకరొకర
పనులమఱుఁగున జరుగన్ ...
రా వి ౫. ౮౭.

సీ జారకర్ణగ్లానిచేర నారిజనుగాఁ బలుకు
నొక్కొకసారి పచ్చిపలుకు ..
వేం పంచ. ౩. ౨౫౧.

౯ కలిసాత్ముఁడు

చ .. గోవధ మాచరించు పెం, పదర లతాంగి
పచ్చితురకాఁగద యమ్మదినంకు చూడఁ
గన్ ... విజ. వి. ౩. ౬౬.

క. జన్మమున శివుని ద్వేషుఁడు, మన్నింపమిఁ
జేసి పచ్చిమాలం డయ్యెన్
శివ. పా. ౪౭౨. బస. పు. ౭. ౪౧ పం

(వి. ౧. కల్లులు లోనగువాని యార్ద్రత్వము,
పచ్చితనము).

(వ్యవ.) ఆ కల్లులో పచ్చి పోసింపున మందుట
లేదు.

౨. శృంగారాదిరసస్ఫురణము, రసము పైకి స్ఫురించుట (చూ పచ్చితేరు)

(పచ్చిగిక్కనుఁడు = కఠిన రాక్షసుఁడు

ద్వి. భక్తుని మ్రింగిన పచ్చిగిక్కనుఁడు, భక్తుని జంపఁ జొల్పడుసూనగాఁడు
బస పు ౪ ౨౪౪ పం

ద్వి ఱంకెతల్ అంకెతిల్ పచ్చిగిక్కనులు, రొమ్ములకుంపట్లు కోఁతప్రామిండ్లు
పండితా పురా ౧౧౬ పా

జ: పచ్చిక పచ్చితేరు, పచ్చిబియ్యపుమావిడి, పచ్చిబియ్యము

పచ్చిక. వి (√పచ్చి (పచ్చి = పచ్చిగి) స్వార్థమందు ‘ఇక’ ప్రత్యయము) పచ్చికసవు. శాదము (పచ్చికలకి అని శ ర)

చ కెరఁగినవింటియప్పసరుకై వడిఁ బట్టెలు పెట్టు పచ్చికల్
ఆము ౪ ౧౦౦

సీ. పచ్చలగనులపైఁ బసివి పచ్చిక యంచు వడి మేయ వచ్చినవప్రదుకోఁటనులు
యయా ౨. ౩౫

(పచ్చికడాల్ మేనిసామి = దూర్వాశ్యామాంగుఁడు, విష్ణువు

క. ఇచ్చట నెన్నాళ్లకు నా, పచ్చికడాల్ మేని సామి ప్రత్యక్షం బౌ. టచ్చెరువు విసఁడు వే తొంకి, ముచ్చట నెఱిఁగింతు మీకు మోదం బొదవన్
ఘటికా ౨ ౧౫౪

పచ్చిదేరు(ఱు). అ క్రి (పచ్చి + తేరు) ౧ పచ్చియగు. (శ ర)

(వ్యవ) ఆపుండు పచ్చిదేరెను

పచ్చిపట్టె. వి (√పచ్చి) తడియారని విభూతిరేఖ.

సీ. కన్నప్ప విభునివక్త్రము మజ్జనపుబిందె పంచపాయకు మేను పచ్చిపట్టె
రుక్మాం ౫. ౨౮.

(పచ్చపట్టె. ముద్రి. వ్రాతప్రతుల పా. పంచపట్టె. శ ర పా పంచపట్టు. చి. ని. పా. ఇంకను విచార్యము)

పచ్చిబియ్యపుమామిడి. వి (పచ్చి + బియ్యము + మామిడి)
నార లేక కండ గల మామిడి (శ ర)

పచ్చిబియ్యము. వి (పచ్చి + బియ్యము) ౧ తడియారని బియ్యము
(నానఁబ్రాలు అని శ ర)
(వ్యావ) పచ్చిబియ్యముకూడు తినిన కడుపునొప్పి వచ్చును
౨ ఉప్పుడుచేయని బియ్యము (శ ర)

పచ్చియము = పచ్చెము వి (సం పశ్యతోహరణమ్) పశ్యతోహరణము, చూచుచుండఁగా దొంగిలించుట (శ. ర)
(మోసము చి ని)

పచ్చెకాఁడు. వి. (పచ్చెము + కాఁడు) పశ్యతోహరుఁడు, చూచుచుండఁగనే దొంగిలించువాఁడు. (శ ర)

పచ్చెము = పచ్చియము
ఒ: పచ్చెకాఁడు

పచ్యమానము. సం విశ (అ. ఆ అ,) వండఁబడుచున్నది.

పచ్ఛము. సం. వి అ. పుం శిల, రాయి. (శే. ని.)

పజే. వి. (సం ప్రజా ప్రా. పజా.) ప్రజలు, జనము.

సీ వానలు లేక నెవ్వడిఁ బైరు లన్నియు వాడఁదొడంగిన నోడి ప్రజలు ...
అచ్చ. రా. బాల. ౫౪.

గీ. ఒక గొడుగునీడ నీవు కీడుడుగ నడుపు,
గుడుసుకొండవు లోనైన పుడమిఁ గలుగు,
ప్రజలకెల్లను జీర మైనపగిదిఁ బోలను,
విందుఁ గావించెదను వేఁటవెదలు సామి
చంద్రా ౨ ౬౬.

పజ్జ. వి (సం పశ్చాత్ ప్రా పచ్ఛా క పజ్జె)

౧ వెనుక, పశ్చాద్భాగము

ఆ అప్పుడ, వ్వనితిపజ్జ నరిగె వాసవుండు
భార ఆది ౮ ౨౬౯

గీ సింహబలుఁ డత్యుదగ్రుఁ డై చిగురుఁబోఁడి,
పజ్జఁ గడువడిఁ దగిలి కోపంబు గదుర,
నొడిచి తల పట్టి తిగిచి
భార విరా ౨ ౧౨౭ కర్ణ ౨ ౨౭౩

సీ తన తల్లి కైకసీధవళాక్షి ముత్యాలపల్లకిపై
వారపజ్జ నరుగ ఉ రా ౨ ౨౫౭

౨. సమీపము, చేరువ

చ భ్రమదమహాస్వరూపమునఁ బజ్జయు
దవ్వు వెలుంగనని, భ్రమముల
కళ ౩ ౧౨

క .. ఆ, హా భాతిర్వాఁత యని కగ, బాధిం
గిలఁగిఁగిను వారి పజ్జకుఁ జనిరొయెన్

౩ ప్రాంతము, సమీప ప్రదేశము.

సీ రామాయణాది సద్గ్రంథముల్ వెలయఁగాఁ
బజ్జఁ బుస్తకరాజి పరిఢవిల్ల
బిల్హ ౧ ౫౬

క . పాదపద్మముల జిగిజాళ్వా, గజ్జెలు
మెఱయఁగఁ బజ్జల, హజ్జ లిడుం గుజ్జా
తల్లి యానందింపన్ దశా ౫ ౬౭

చ కలుకుచుఁ జేరి యాటలకుఁ గూరిమి నెచ్చెలు
లెచ్చరించినం, బలుక వదేమి యేమఱక
పజ్జల నిల్చిన యూడిగింపుటిం, తులఁగని...
నీలా. ౨. ౯౨.

౪. అనుసారము, వెంబడించుట.

గీ. ... అచ్చెలువచెలువుఁ, దగిలి తన యిచ్చఁ
బాఱుచిత్తంబుపజ్జ, నరిగి యిట్లను నక్కీచ
కాధముండు భార. విరా ౨. ౧౫.

ఉ సుందరి రాజనందనుని జూచిన చూపులపజ్జఁ
బోయి . దశకు. ౩ ౧౩౧

సీ కొంచెపుటశనంబు గొనుచు సంగంబులఁ
బాసి యింద్రియములపజ్జఁ జనమి ...
భార. శాం. ౬. ౩౭.

౫ ఒద్ద, కడ

చ సకల కలావిభూషితులు శబ్దనిదుల్ నయ
తత్త్వబోధకుల్, ప్రకట కవీంద్రు లేఋపతి
పజ్జను నిర్ఘను లై చరింతు రా, విశృతపు
జాడ్య మాదొరది భర్తృ ౧ ౧౨.

ఉ పైఁదలి ప్రాణవల్లభునిపజ్జఁ జరింపక పాయు
చేర్చు నే విక్ర. ౨. ౮౨.

ద్వి అరిగి యాచిత్రకూటాద్రి సెక్కుటయు,
భ తుండు రఘురామపజ్జ వచ్చుటయు
రం రా బాల ౮ పా. ౮. పం.

౬. చోటు, స్థలము

సీ పాళెంబు డిగి యొక్కపజ్జ నిల్వక మున్న
కూచి చేసిననాఁటి గుండెదిగులు
రా వి. ౨. ౬౯.

గీ చిడిముడి పడుచుఁ గాపు, పడుచు నగి
యుప్పు దప్పజ్జఁ గదిసి ...
శుక. ౧ ౨౭౮

ఉ పంగిడిఁ జిక్కి కోదములపజ్జలఁ ద్రొక్కక
యూఁకిఁ దోలుమా, తింగము వొక్కఁ
డొంటి మెడఁ దట్టి పయింబడి నిల్పి ...
కళా. ౪. ౭౯.

౭. త్రోవ, మార్గము.

గీ. ఐందువనుకూడి యోపరివ్రాట్టులార, వత్స
లత గల్గి మీ రేల వత్తు రయ్య, పరమ
నిర్భాగ్యుఁ డైన నాపజ్జ వట్టి, కటకటా

సౌఖ్యజలరాశి కాశిఁ గాసి .
కాశీ ౨. ౧౪౦

వ . విదర్భధాత్రీ పతిపుత్రి విధిపజ్జను నిషే
ధంబు త్రోవనుం బోవనితలంపున ...
నైష. ౫. ౧౪౦.

౨ కొన్నియెడల 'అందు, లో' యన్నగు నర్థ
ముల నిచ్చును

క. ఈరీతి నిలిచి యచ్చటఁ, గోరికె లలరం
బతంగకులమణి చరణాం, భోరాశి కినుఁడు
చేరెన్, భారద్వాజాశ్రమంబుపజ్జ న్నిలిచెన్.
రామా. ౫. ౫౦.

ఉ. బాలిక చిక్కుటద్దములపజ్జలఁ గోమలమంద
హాసరే, ఖాలవ మంకురింపదు ...
నైష. ౨. ౧౧౨.

కి. బాగాలు వేసికొని తన, బాగా లున్నట్టి
మేదపజ్జకు నేఁగన్ ...
సారంగ. ౨ ౧౯౪.

పజ్జుఁడు. సం విశే (అ ఆ. అ) పాదములనుండి
పుట్టినవాఁడు వి అ పుం శూద్రుఁడు

పటకము. సం వి. అ పుం ౧ శిబిరము, దండు
విడిసినపట్టు ౨ పటము, నాలిబట్ట ౩ గ్రామా
ర్థము. (విల్యమ్సు)

పటకర్మము. సం వి క్ న. బట్టలపని, నేఁత

పటకారుఁడు. సం వి అ పుం ౧. బట్టలు
నేయువాఁడు, సాలెవాఁడు. ౨ చిత్రకార
కుఁడు, చిత్తరువు వ్రాయువాఁడు.

పటకుటి. సం వి. ఈ స్త్రీ దూష్యము, గుడా
రము, డేరా.

పటచ్చరము. సం వి అ న జీర్ణవస్త్రము,
ప్రాఁతగుడ్డ.

పటచ్చరుఁడు. సం వి. అ పుం. పాటచ్చరుఁడు,
దొంగ. (వై. వి.)

పటచ్చోరుఁడు. సం. వి. అ. పుం. పటచ్చరుఁడు,
దొంగ (వై. వి)

పటత్కుఁడు. సం వి. అ పుం చోరుఁడు,
దొంగ (వాచ.)

పటపట = పటపటపట వి. (క పటపట త.
పడపడ)

౧ పగులుట బ్రద్దలగుట యందలి ధ్వని కను
కరణము.

క. ఖురనిహతి నొరలు దుష్కృతి, భరమునఁ
గికటుతిలలు పటపట పగులన్ ...
చంద్రా ౧ ౧౨.

వ అప్పుడు కకుప్పుటలంబులు పటపటం
బగుల వరాహ. ౬. ౬౨.

ద్వి అట జనప్రతిమరూ పప్వడ ప్రస్సి, పట
పట వ్రక్కలై పడఁగ మధ్యమున పండితా.
వారా ౨౦౧ పా వరాహ ౩ ౨౬.

౨ కొఱుకుట నములుట యందగుధ్వని కను
కరణము

గీ పటపటఁ గపాలపంక్తులఁ బగులఁ గొట్టి,
బలము నెల్లను గడియలోపలను గ్రుంగె .
మనుచ. ౪. ౧౧౩.

౩ ముండ్లు మొదలగునవి గాలి మొదలగు
వానిచేఁ గదలుట యందలి ధ్వని కను
కరణము.

గీ పడి యుడఁగి యుండఁగాఁ బటపటన ముండ్లు,
గాలిఁ గదలుటఁ గని పంట్రకోలఁ బొడిచె.
మనుచ. ౪. ౫౪.

౪. పండ్లు కొఱుకుట యందలి ధ్వని కను
కరణము.

క ఒండొరుఁ గదవం, బిఱుచుచుఁ బండులు
పటపటఁ, గొఱుకుచు స్వారుద్ర సైనికులు
ధార్త్యవహన్ ... వరాహ. ౫ ౧౧౪.

చ. ... అందఱిమీఁద నొక్కౌటగ్, బటపట పండ్లు గీటుచు ...
చెన్న. ౫ ౩౪ ఉ. రా. ౩. ౭౦

౫. దినుసులు వడగండ్లు మొ. పడుట యందగు ధ్వని కనుకరణము.

సీ పటపట యని మైనిఁ బడుచుండు వడగండ్లు వికసిత మల్లికా వృష్టిగాఁగ ...
పార్వ ౩ ౮౬

చ. చిటిపొటిమబ్బు లాకసపుసీమఁ గనంబడి గొప్పగొప్ప వై, పటపట బ్రోయుచున్నగిన పొంగవు బింబముఁ గప్పికొంచు చినుకుల్ .. శుక ౨. ౩౪౦

౬. కాలంట తేఁగుట యందగు ధ్వని కనుకిరణము

వ . కమలకు డుంగంబులపై వేఁడి వెన్నెలలు చిటచిటం గాఁచినఁ బలుపటం గమలి భుగభుగం బొగ వెగయుగతి
సానందో ౫ ౬౧ పా

జ: పటపట లాడించు

పటపటపట = పటపట వి పగులుటయం దగు ధ్వని కనుకరణము

క. పెటపెటపెటఁ గాసెన్ గవి, పటపటపట మనుచు గిరులు పగిలెన్ రగిలెన్, జిటచిట చిట మనుచున్ వవి, గిటగిటగిట మనుచు జనము కృశియించె సెగన్ ...
గా వి. ౫. ౬౮

క. మిటమిటని కటికిరొుండం, బటపటపటఁ బగిలి పాయవడిన పెదురులం, బుట పెంగ యుచు ముత్తియము, ల్చిటిలినగతి నాడె కాల్మలితూలంబుల్ చంద్ర ౧ ౧౫౨.

పటపటలాడించే. స క్రి (√పటపట) పటపట యనుధ్వని కలుగునట్లు నములు - (వ్యవ) వాఁడు సెనగలు పటపట లాడించుచున్నాఁడు.

పటపటాత్కారము. సం. వి అ పుం పటపట మనుధ్వని

పటభాసము. సం వి. అ. పుం జాలాంతరము కిటికి సందు, ప్రేక్షణికము (వై. ని.) సందశకు. ౨. ౨.

పటమయము. సం. విశే. (అ ఈ. అ) ౧. పటములతో - వస్త్రములతో నిండినది ౨ వస్త్ర వికార మైనది (వి అ న) ౧ గుడారము ౨. కాటి

పటము. వి (సం స్ఫటా కి పటవు త. పడం) పాఁపపడఁగ. (శ. ర)

పటము. సం. వి అ. పుం న. ౧ ఆవరించునది - వస్త్రము. ౨ చిత్తరువు వ్రాయువస్త్రాదికము ౩ తెర ౪. చిత్తరువు, ఆలేఖ్యము.

సీ బలుజాళువాగట్టు విలుకానికిఁ బటాంతరంబు లేనగరంబులు (పటాంతరము = మతిరొుక్క చిత్రము)

పుం. ప్రియాలము, మోరటు ॥ (న-ఛది, పటలము, ఇంటికప్పు (వాచ.)

పటరకము. సం వి అ పుం గుంద్రవృక్షము, కాకివెదురు. ॥.

పటరుఁడు. సం విశే (అ ఈ అ ౧ గతి శీలుఁడు, నడచు స్వభావముకలవాఁడు ౨. వస్త్రదాత, బట్ట లిచ్చువాఁడు

పటలము. సం వి. అ న. ౧ ఛది, ఇంటికప్పు ౨. నేత్రరోగవిశేషము, కన్నులకు పొర క్రమ్ము రోగము ౩ సమూహము. ౪ పిటకము, చిన్న గంప ౫. పరివారము. ౬ తిలకము, నొసటి బొట్టు ౭. వృక్షము. ౮ వృంతము, తొడిమ కాఁడ. (పుం. న.)

౧. గ్రంథభాగము. ౨. రత్నదోషము.

సీ. చిదురుప లైనయట్టి వొదలినపటలంబు ఘన
శోకవనధిలో మునుగఁజేయు
రత్నపరీక్ష. ౧౫.

పటలము. వి మల్లవిద్యావిశేషము లగుదండలలో నొకటి

వ ... వామపార్శ్వభృంగి దక్షిణపార్శ్వ
భృంగి పటలము . . మల్లపు ౩౬౯

పటలి. సం వి ఈ స్త్రీ ౧ ఛది, ఇంటికప్పు ౨ సమూహము

పటవణి. వి విజృంభణము

వ . కాలుబలంబులపైఁ బైకొనక రొక్కి
పటవణి విప్పలేక ... తిరుగవచ్చినంజొచ్చి
చిక్కడఁ చుటయుం జాఁపకట్టావడిఁ
ఘోటకంబులక్రింద మిలమిల మెలంగెడు
గావుతులును
ఉ హరి ౩ ౨౪

(వావిళ్ల. పా "పటవణింపలేక" శ్రేపా)

జ : పటవణించు

పటవణించు. అ క్రి. (√పటవణి) విజృంభించు ('వ్యాపించు' అని. శ ర)

గీ పటవణించినయరిగెల పాఁజామీఁదం .
కవిక. ౨. ౧౫౯

పటవాపము. సం వి అ పుం దూష్యము, గుడారము, డేరా

పటవాసము. సం వి. అ పుం ౧. గుడారము. ౨ వస్త్రములకు పరిమళము కలిగించు సుగంధద్రవ్యము, బుక్కాము.

పటహఘోషకుఁడు. సం. వి. అ. పుం తప్పెట గొట్టి చాటువాఁడు.

పటహభ్రమణము. సం. వి. అ న. జనులను ఒకచోటికి ప్రోగుచేయుటకై తప్పెట వాయించుచు తిరుగుట

పటహము. సం వి అ. పుం న. తప్పెట (పుం) ౧. హింసనము ౨. సమారంభము, ఉద్యమము

పటా = పట్టా వి ౧ ఆయుధ విశేషము, పట్టా కత్తి

గీ గడలు బాణా ల్పటాలు నగ్గలికఁ బూని,
పరువడుల్ ద్రొక్కుకొనుచు ...
గవిక. ౧ ౭౧

గీ పసిఁడి కమరుపటా యొక్క కిసలయోపి,
మొలను ధరియించి
గవిక ౧ ౪౫

(శ ర పా "పసిఁడి కమ్మరుపట" అని ముద్రితము)

౨. ఇనుము మొదలగు లోహములతోఁ జేసిన బద్దె

(చూ కమరుపటా)

పటాకి. సం వి ఆ స్త్రీ పతాక, జెండా (వాచ)

పటాకము. సం వి అ పుం పక్షి (వాచ)

పటాక్షేపము. సం వి అ పుం (నాట్యోక్తి) తెరను త్రోయుట

(ఇది పాత్రముయొక్క ప్రవేశ గమనమును సూచించును. (చూ. అపటీ క్షేపము)

(ఇట్లే : పటిక్షేపము, పటీక్షేపము

పటాణము. వి ధాన్య విశేషము

గీ . అలసంద లుబ్బడాల్ నల్లతెల్ల, యుల
వలు ఎటాణములు పుట్లకొలఁది గిలవు .
హంస. ర. ౧౨౪.

పటాణి = పటాణీ, పటాని. వి (క. పటాణి, త. పట్టాణి, హిం. పఠాన్).

౧ యవనదేశపు గుఱ్ఱము; వాహనము.

సీ. యవనాశ్వభేదంబు లలరఁ బటాణి సా
ఆం. భా ౩. ౫౮

గీ .. అయ్యభిమాన ధనుని, రెండవ సుపాణి
మరుని కూరిమిపటాణి, మంజువాణి
శుక ౩ ౫౮౪

చ అలయలి నీలవేణి విగహాశ్వ నైౖ తురు
గాఁటిరాత్రి ---, చిలుకపటాణి నెక్కుడి
పతిరుని బోలి యా నృపాలునిం, గలయఁ
దలంచి . శుక ౧ ౨౧౮

(గాడ్పు పటాణి = లేడి, హరిణము)

సీ గవగాలుచకు పాటిగాక గాడ్పుపటాణి
పొదలుసిగ్గునఁ బోయి పొదలఁ జొచ్చె
ఉ రా ౧ ౬౫

గిబ్బపటాణి బలురాతు = వృషభ వాహనుఁడు, శివుఁడు

సీ తెలుపుగిబ్బపటాణి బలురాతు కనుసన్న మణి
షీకి నుండు సమ్మానమెల్ల .
చం. రా ౨ ౩౦

(చిల్కపటాణి పాదుషా = మన్మథుఁడు)

ఉ. . పవడంపు వాతెరయొ యోగము చిల్క
పటాణి పాదుషా, తూపులకోపు నూపు
దశా ౪ ౨౧౩.

(చిలుకపటాణిరాతు = మన్మథుఁడు)

చ పలుకులు వేయు నేల నిను బాల కమంగొని
నంత నుండియుం, చిలుకపటాణిరాతు త్యాగ
సేసె . ఉ రా ౮. ౨౦౦

పటా(ణి)ణీ. వి. యవనుఁడు.

సీ. చేతి కై దేసికేల్ శివరాయలవరాల సెలకట్ట
దల పటాణీల్ గరీబు, లు .
రా. వి ౫ ౧౩.

పటాని = పటాణీ. వి. గుఱ్ఱము, వాహము

ఉ . దా, పానిపటానిఁ దెచ్చె మహిజాగీరి
రాతెలగంటికోనిసీవ్ రా వి. ౨. ౮౬.

చ . పొదుగుచుగ్గనిగ్గ చొక్కటంపు
ముక్కు మిటారంపుపటాని నెక్కువానిఁ
గన్నతండ్రి ప్రబంధ ౨౧౬.

(చిలుకపటాని తేరిరాగ = మన్మథుఁడు)

చ చిలుకపటానితేరిగా నెన్నఁ దగిన నంతిపుర్గంబు
నెల్వకన్ శుచల ౨ ౬.

పటాపంచే(ము). వి. క (పాపంచ్, త పటా
పంజణమ్)

౧ మిక్కిలి చెదరినది, చెల్లాచెదరు.

సీ కిన్నరి గతి గాఁగఁ గిన్నరు లరిగెరి పన్న
గేంద్రులు పటాపంచ లైరి
పారి ౫ ౩౪

ద్వి భంగింబు లై పటాపంచ లై పాతి,
ముంగల మగవారి మోచి మొదించి ..
ద్వి భాగ విగా ౮. ౫౯. పా

గీ అప్పు డతికాయుఁ దలుకతోఁ దిప్పఁగిమ్మ,
రులఁ బటాపంచలుగఁ దోలి ...
అచ్చ రా యు. ౨౬౩

౨ అగోచరము; నశించినది

శా .. జగంబులందును జమం బేర్కొన్న
మాత్రం బటా, పంచం బై దురితంబులెల్లఁ
జనఁగా ... విజ వి. ౨. ౬౫

సీ తెలిసి మాద్రాసనంబుల కేనిఁ బనిగొని పాప
పూరుషుఁ పటాపంచ చేసి
పాండు. ౨ ౮

గీ కపటరాజన్య మంత్రిదుర్గర్వభాగ, తిమిర
పటలంబు కేముకీతిప్రభాను, భానుపాలి
కచేఁ బటాపంచ చేసి, పెలసినాఁ డన
నప్పన వినుతిఁ గాంచె ...
రాజ చ. ౧ ౩౧.

౩. చినిఁగినది, కునిసినది, తెగినది.

ఉ. ... ఉ్వబ్బించను శే నటం చనిన చిత్తరి
యంతను మబ్బఁగాఁ బటా, పం చయి పిడె
కంచుకము . దశా ౪ ౧. ౩౧౫

సీ. బంధనంబులఁ బటాపంచలు గావించు
నొలయు నాపదలను నులిమివైచు . .
సీతారా ౧ ౬౩

పటాలము. వి. (సం. పటలమ్ క పటాలం త. పట్టాళం) దండు. (శ ర)

పటాలు. వి కొట్టుటయం దగుధ్వని కనుకరణము. (దీని ఆమ్రేడితరూపము ‘పటాలుపటాలు.’)

వ మిటారంపుటారులం బటాలు పటా
లనఁ దటారం బదర నడిచి
అచ్చ రా యు ౩౬౪.

పటాలుక. సం. వి ఆ (స్త్రీ.) జలగ (త్రి వి)

పటి. సం వి ఇ ఈ (స్త్రీ) ౧ నాట్యరంగపు తెర. ౨. గుడారము చుట్టునుండు కట్టుతెర ౩ వస్త్రము. ౪ కుంభిక, కలిగొట్టు ‡ ౫ వాగుజె, కారుగచ్చ ‡ ౬ న్యూతాంశుకయుగము, రెండువస్త్రము లొక్కటిగఁ గుట్టఁబడిన దుప్పటి

పటిక = పటికారము. వి (సం స్ఫటికః) ఒకరుగా కఠినముగా తెల్లగా నుండు నొక పదార్థము

గీ కటుక రోహిణి పటిక జంగాలపచ్చ, కర్పు
రియుఁ గాగవీయు రేణుగ మతివసయుఁ,
దాళకము మాంసనఖము శైలాశ్మమును
హం ౧ ౧౨౭

సీ. బంగరుగిండ్లపైఁ బటిక పూసినరీతి గబ్బి
గుబ్బల మంచిగంద మలఁగి
సిక ౪ ౧౫౪

సీ. అంగణామణి కూహానాంక హేమకలాశ
పటిక వార్చినరీతి బాగు మీరె
దశా. ౯. ౧౦౦.

జ: పటిక బెల్లము, పటికారము.

పటికబెల్లము. వి. (పటిక + బెల్లము) పటికము వలె తెల్లగ నుండుబెల్లము, కండచక్కెర. (శ ర)

పటికము. వి (సం. స్ఫటికః, ప్రా. ఫలహో, క. పటికవు)
మణి విశేషము, ఒకరకపుఁ దెల్లరాయి

చ కటకట తద్వియోగమునఁ గాగి నశింపఁడే
నిమ్మగాత్రుఁ డై పటికమెుకో విధుండు
నకుపట్టా కలంకము ల్గ యో
వైస ౨ ౧౬.

చ తామరసింటి యొక్కస్తు తేటవె, స్నెల
పటికంపు బింగియల నించిన గొజ్జఁగిపూవు
నీటిచేఁ, దలగడిగెన్ యయాతికి
యయా ౫ ౯౬

సీ పటికమంచనఁ ను స్ఫటికింబు విలసిల్లు .
ఆం భా ౨ ౨౮౭. పారి ౨ ౩౬.

(పటికంబులగోడ = పటికంపుగోడ

మదురగతి గడ నవరత్నంబుల నయ మగు
మేడలు, కవ గూడిన పటికంబులగోడలు
కుచేల ౧ ౨౩

పటికారము = పటిక (పటిక + కారము) క (పటికారవు ప్రా శ ర)

పటికిరింత. వి చలము, పట్టుదల

ద్వి మశావహాయుఁగాడు కంబళి చిమ్మాయు, పటికి
రింతెలపిల్లి పట్టినగొమ్మ
ద్వి హరిశ్చ ౬ ౪౭౪. పం

పటితళించే. క్రి (క పడితళిసు) ౧ (చేయి పట్టుకొని) అఁపు

సీ ఊగ కత్తిని దాయ మగ్గడించినఁగాని పట్టి
వేయను మని పటితళించి
ఉ. హరి. ౩. ౧౨౨.

౨. తలుచు, కొట్టు.

గీ బాహు వెత్తి చటిల్లనఁ బటికిలించి, దేవ
దేవుఁడు పలుకు నత్తైవులు తెలి ..
ఉ. హ. ఒ. ౧౫. (శ ర టీక. పా)

పటిమ(ము) సం. వి. క. పుం. పటుత్వము.

పటిల్లు. వి బ్రద్ధలగుట యందగుధ్వని కను
కరణము

మ. ... దదీ, యుకిరోటిప్రపతుల్ పటిల్లు మని
ప్రయ్యన్ బుట్టిఘోషం బజాండకటాహ
స్ఫుటనా ప్రచండతఁ మై నానాదిశల్
నిండఁగన్ ఉ రా ౨ ౧౬౨

వ పుష్పిమి బిట్టవిసి పటిల్లునన్ ఁగిలిన
యప్పట్టున మహిభిలం బగునొక్క మహా
బిలంబు కనుపట్టె .. ఉ రా ౭ ౯౪.

పటిష్ఠము. సం విణ (అ ఆ. అ) పటుతమము,
మిక్కిలి పటువైనది

పటీరజన్మము. సం వి న్ పుం చందనము క

("వహతివిపధరాణ పటీరజన్మా" భా
వి. ౧ ౪౪)

పటీరము. సం విణ (అ ఆ అ) ఉచ్చము
పొడుగైనది

వి అ పుం ౧ చందనము ౨. ఖదిరము
చంద్ర క

న. ౧ చాలని, జల్లెడ ౨ ఉదరము. 3.
కేదారము, వరిమడి

౪ మూలకము, ముల్లంగి క. ౫. వంశసారము.
౬. ఖదిరసారము, కాఁచు. ౭. చందనము
౮. మేఘము.

పటీరుఁడు. సం. వి అ. పుం. మన్మథుఁడు.

పటీలు = పటిల్లు.

(పగులుటయం దగు ధ్వని; [illegible]

మ. హనుమద్దేవుని దివ్యబాహుకము బ్రహ్మాం
డంబున న్నిండినం, తగ తద్వ్యాప్తిఁ బటీ
లునం బగిలి కానవచ్చుఛిద్రంబొకో, యని
తెక్కగ్గ్వఁ మధ్యరేఖ గని ...
సమీర ౨. ౨౨౧.

పటుంచిక. సం వి ఆ స్త్రీ ఒక విధ మగు
ఖరాకు క

పటుకము. సం వి అ పుం (పటోలము) చేఁది
పొట్ల. క.

పటుకల్పము. సం విణ (అ ఆ అ) ఇంచు
మించుగా పటువైనది, కొంచెము తక్కువ
పటువైనది

పటుకాఱు = పట్టుకాఱు వి (√పట్టు) ని ప్పనఁ
గాఁచినలోహముల నెత్తెడు నొకయినుపకోల
ముట్టు, సందంశము

ఆ పాప మెంచి మీఁదఁ బటుకాఁ ఒట్టించు,
దండధరునిబాధ తాళఁగలనె
పారిం౧ ౨. ౧౧౧

చ ధమనియు స్రావణంబు మొలత్రానును
బట్టెడ నీరుకావు కా, ణము పటుకాఱు
హంస ౨ ౧౨౧

సీ నిమిషంబు పొరుగింట నిలిచి యుండఁగ
రాదు పటుకాఁ బట్టును ఎదినెగారు
అహ 3 ౪౪

పటుకు(క్కు). వి (త పదక్కనచె) ౧.
(గుండె) అదరుటయం దగుధ్వని కనుకరణము.
దీని యామ్రేడితము ('పటుక్కు పటుక్కు')

౯. గుండె పటుక్కున వచ్చె వి, ఘుం డఁక నె
ట్లనుచు మల్లపుంగవుఁ బఠికం, దుండెడు
నట్టుకపై వా, రొండొరులం గాన కుండ
నునిచి వినీతిన్ ... శుక ౨ ౫౧౨

౨. తెగుటయం దగు ధ్వని కనుకరణము.

ఉ. గుత్తిపుఁ దావికాబలికకుట్టు పటుక్కున
విచ్చె రింభకున్
కృ. శతకం పీఠి ౧. ౫౦

క. అని పలికిన యాడె నఖములఁ, జెవి పటుకునఁ
ద్రెంచివైచి బెబ్బులి పఱచున్
శుక ౨. ౩౨౩

౩. పాత్రాదులను భూమిపైఁ బడవైచుట కొట్టుట మున్నగు వానియందలి ధ్వని కనుకరణము

క. అటు పౌగవీథి చక్కటి, పటుకునఁ బడవైచి
క్రోధ పరపాటి మెయిన్
భీమ ౨. ౧౦౫

చ. ని, షృంగతి మేగిరిస్థలిఁ బటుక్కు
పటుక్కునఁ గొట్టె నప్పుడున్
వరాహ ౧. ౨. ౮

పటుచ్ఛదము. సం. వి. అ. పుం. అంగారకి †

పటుజాతీయుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) పటుప్రకారుఁడు, సమర్థునిరీతి కలవాఁడు, పూర్ణ సమర్థుఁడు కానివాఁడు

పటుతాళించే. స. క్రి. ... బెళుకఁగఁ జూచు.

క. పటుతాళించె నసంగిను, నట నిటు బెళు
కంగఁ జూచి సమిటఁ దోఁచున్
ఆం. భా. ౩. ౧౩౭

(ఆ. ముద్రి. వ్రాఁతప్రతుల పా.)

మ. ... కర్ణాటి ద్రాక్షన్నులన్, బటుతాళిం
పుచు నవ్వె నీలకబరీభారంబు కంపింపఁ
గన్ క్రీడా. ౫౦

పటువృణాకము. సం. వి. అ. న. ఉప్పునిమ్మ ముక్క. †

పటుదేశీయము. సం. = పటుకల్పము

పటుపర్ణి. సం. వి. ఈ. స్త్రీ. రెడ్డివారి నానఁ ద్రబాలం †. (శ. ర. "కంఠోష్ఠ" అని గురుబాలప్రబోధిక)

పటుపత్రిక. సం. వి. ఆ. స్త్రీ. క్షుద్రచంచువు, చిట్టియాముదపుఁ జెట్టు

పటురూపుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) పటిష్ఠుఁడు, మిక్కిలి సమర్థుఁడు

పటువ. వి. (తు. పసవు) భిక్షాపాత్రము

గీ. భవతి భిక్షాం ప్రదేహి యన్పలుకు పలికి,
పటువ సాఁచినఁ గాశికాపదమునందు, నాఁ
కొనినవారి కిడు సుధాభోగభిక్ష, గౌరి కంక
ణములు ఘల్లుఘల్లు మనఁగ
కాశీ ౬. ౧౨౨ (చి. ని. పా.)

(పటువుసాఁచిన అపముద్రితము)

పటు(ట్టు)వలి. వి. (పట్టు² + వలిపము) పట్టుతోఁ జేసిన సన్నని వస్త్రము

ద్వి. అలరుచుఁ గైకొని యక్షులంబు సెలుఁగ,
బంటువుగా నొక పటువలి చించి యొక్క,
దిక్కునతోడ సంధించి చేతొక్క, దిక్కు
శస్త్రంబుతోఁ దిగిచి బంధించి
బస. పు. ౪. ౭౯౦ పం.

(పటవలిపుట్టము = పట్టుతో చేసిన సన్నని పుట్టము)

ద్వి. అట్టి దివ్యాంబరం బఖిలలోకములఁ, బుట్టదు
బసవయ్య పట్టంపుదేవి, కట్టినపటువలి
పుట్టంబు నూది, సెట్టన వచ్చితి నీ కతేఁ
గింప ... బస. పు. ౩. ౩౪౬. పం.

(పటవలి, అపముద్రితము)

పటువు. సం. విణ. (ఉ. ఉ. ట్వి. ఉ.) ౧. శక్తుఁడు, సమర్థుఁడు. ౨. చతురుఁడు, నేర్పరి. ౩. ధూర్తుఁడు, జిత్తులమారి. ౪. నీరోగుఁడు,

తెవులులేనివాఁడు. ౫. నిష్ఠురము, కఠినము (మాట మొ.) ౬. తీక్ష్ణము, వాఁడియైనది (బుద్ధి మొ.) ౭ కటువైనది ౮ స్ఫుటము, స్పష్టమైనది; పెద్దది. (ధ్వని మొ) ౯ ఉప్పనిది (వై ని.) ౧౦ ఉ పుం న ఛత్రాకము, కుక్కగొడుగు ‡ పుం ౧ పటోలము చేఁతిపొట్ల. ‡ ౨ చోరకము, కచోరము ‡ ౩ కారవెల్లము, కాఁకర ‡ ౪ కొండీరలత ‡. ౫. ఉప్పుఁదనము (వై ని) న ౧ ఉప్పు ౨ ఇందుప్పు, సైంధవలవణము

పటుసాలె = పట్టుసాల (√పట్టు?)

వ ... అర్వీటి మేటిసాల యగసాల పటుసాల వాసె వైజాతి సాఁతులేతుల కొమిరెలు .
ఆము ౪ ౩౫

పటేలు. వి (మహా, హిం పటేల్) గ్రామాధికారి. (శ ర ప్రౌ)

పటోటజము. సం వి అ న ౧ (బూలమునుండి బట్టవలె బయలుదేఱునది) పుట్టగొడుగు, కుక్కగొడుగు ‡ ౨ (పట + ఉటజము) వస్త్రగృహము, గుడారము

పటోలకము. సం వి అ పుం ౧ పటోలము, పొట్ల ‡. ౨ (పొట్లకాయవలె గుల్లగా నుండునది.) శుక్తి, ముత్తెపుఁజిప్ప (వాచ)

పటోలము. సం వి అ పుం. ౧ చేఁతిపొట్ల ‡ ౨. పొట్ల. ‡.
(న. వస్త్రభేదము, ఘూర్జరదేశపు చిత్రవస్త్రము.)

పటోలి. సం వి. ఈ. స్త్రీ పటోలిక, పొట్ల ‡

పటోలిక. సం వి ఆ. స్త్రీ పొట్ల ‡

పట్ట. వి. (క పట్టె. త పట్టై) ౧. చెట్టు. మొ వానిచర్మము, తొక్క, నార.

సీ . . తొడు పట్ట తోలుక తోలు చెక్క.
ఆ. తొంట చెక్క తడప యంట త్వగాఖ్యయా ... ఆం. భా. ౨. ౩౭.

ఉ గట్టిగ పట్ట లెత్తి పలిగాడ్పుతరంట్లను గొట్టి సారకున్, బొట్టలు చీల్చి జీవనముపొందెడ సేయక పోవనిచ్చునే
ఉ హరిశ్చ. ౩. ౫౯.

౨. గోఁగు మొ. వానినారతో నేసినగుడ్డ మొ
ఉదా : గోనెపట్ట, కమ్మరిపట్ట మొ. (శ. ర.)
౩. ఇనుము మొ వానిబద్ద
ఉదా : ఇనుపపట్ట.
(ఈ యర్థమందు పట్ట = పట్టా అని వా)
౪ పట్టెడ, నవారు

సీ సరి లేనిమంచిగుజ్జరి నేతపట్టయుఁ బిఱ పైన రాయంచ గిఱులపటువు ...
ఉ రా ౬ ౧౬౦

ల. వి. ౫ ౧౦౭ (కేలిపెట్టి అపముద్రితము)
జ. పట్టసారాయి

పట్టకము. సం వి అ పుం. ౧ రాజు దానశాసనాదులు వ్రాయు రాగి లోనగు వాని రేకు. ౨ వ్రణాదులకుఁ గట్టుకట్టు ౩ తమ్మపడిగము.

శ్లో అథ మాతిరుపీరవాసితం, నిజతాంబూలగసేన గంజితమ్, తపనీయమయే హి పట్టకే, ముఖగండూషజలం విధీయతామ్

(దేవీమానసికపూజ)

పుం. న (వ్యవ.) పత్త్రము.

పట్టజము. సం. వి. అ. న (పట్టువలనఁ గలిగినది) పట్టువస్త్రము.

పట్టడ. ని కుమ్మరి వడ్రంగి మొదలగు శిల్పులు పనులుచేయుచోటు; ఆవేశనము. (వి ని. శ ర)

పట్టణము. వి (సం. పత్తనమ్ ప్రా. పట్టణం) నగరము.

క. ఇట్టిది యగుఁ గార్యం బని, గట్టిన నింతిఁ
గానిపోయి కతిపయతిథులం, బట్టణము
సొరంగఁ గోమటిపెట్టియు ..
భోజరా ౪ ౪౬.

క. ఇట్టట్టన పేటికి నత్తిపట్టణమున నున్న యట్టి
ప్రజలు .. కళా ౧. ౨౨.

పట్టనము. సం వి. అ న ౧ కోటచేతను అగడ్తచేతను దుర్గమమైన ప్రధాననగరము పత్తనము ౨ క్షుద్రగ్రామము ౩ బండ్లు గుఱ్ఱములు ఓడలు అనువానిచేఁ బొందఁదగిన పురము (కే ని)

పట్టపగ(వ)లు. వి (పగలు+పగలు) మధ్యాహ్నము

గీ. పట్టపగలింటి సూర్యునిపగిది నెఱఁదు, గోచె
భార ఆను ౧ ౩౫౯

గీ అని తలంచుచు నున్నరు మనుచుఁ బట్ట,
పగలుగా వెన్నెలలుగాయఁ దొగలచేని,
నట్టె చూచుచు విరహార్తిఁ దగుచు మద్ద,
గుమ్మరయొక్కతె రాఁ గోరుకొనుచు నుండె
ఉ. రా ౪, ౧౪౩

గీ. పట్టపగ లన మధ్యాహ్నవాచకము
ఆం. భా. ౧ ౯౩

గీ పఱచె బలువింటఁ గర్ణుండు పటుశరములఁ,
బట్టపవలింటి సూర్యునిప్రభలు వోలయ
భార. ద్రో ౪ ౨౩౧.

పట్టపయ్యా. వి. (పట్టము+అయ్య) రాజు, అధికారి. (చూ నీరు)

పట్టపే(పు టే)నుఁగు. వి. (√. పట్టము) భద్రగజము.

సీ పట్టపేనుఁగుఁ బైఁడిపల్లకీతేజీని దగవాయి
తియుచేసి దండఁ బెట్ట . కళా. ౧. ౩౦.

గీ పట్టపేనుంగుమీఁదటఁ బెట్టి యతినిఁ, బురము
గలయ నూఁగింపఁగ . పరమ ౪ ౩౫.

ద్వి భరతుఁ డప్పుడు రామపాదుకంబులకు,
సరి ప్రదక్షిణ నమస్కారముల్ చేసి,
పట్టంపు టేనుంగుపై నొప్పఁ దెచ్చి, పెట్టె
లోకములెల్లఁ బ్రీతిఁ గీర్తింప ..
రం రా అయో ౧౪౨ పా ౨౪ పం.

పట్టపుదంతి. వి (పటము+దంతి) భద్రగజము, పట్టపుటేనుఁగు.

సీ కంతుపట్టపుదంతి కాదేని యీయింతి ఘన
మనస్సరసులఁ గలఁచు టెట్లు ...
దశా ౨ ౩౦౬.

పట్టపుదేవి. మి వి మహిషి, కృతాభిషేక యగు రాజపత్ని

వ ... శంకరుండు ... యన్యజన్మంబునం
గాశిరాజు పట్టపుదేవికిం గూఁతురై పుట్టు
నట్లుగా వరంబొసంగె ...
కాశీ ౫ ౩౩౬.

ఉ ని, న్పట్టపుదేవిఁ గాఁ బడసె భాను
కులోత్తముఁ డంబుజాననా ..
హరిశ్చ ౩ ౧౫౧.

(ఇట్లే : పట్టపురాణి)

సీ బ్రహ్మకుఁ బట్టంపురాణివాసం బయ్యు
రాజసక్రీడాభిరతులఁ బోక .
కాశీ ౨ ౪.

పట్టభంగము. సం. వి అ పుం. ౧. సోపానము, మెట్టు.

చ. లోనిక మణిపట్టభంగసంజీక ధరణీసురుఁ
డేఁగి చెంగటన్ ... మనుచ. ౨. ౨౧.

౨. సింహాసన భ్రంశము, రాజ్యము పోవుట.

పట్టమహిషి. సం = పట్టపుదేవి

పట్టము. వి (క. పట్ట. త. పట్టం) ౧ బిరుదు. (పట్టపుపేరు అని శ. ర.)

౨. (సం. పట్టనం) రాజ్యము

శా. ... రావణుఁ దనంగా మీఱి రాకాసి పెన్, బట్టం బేలి సతండు తమ్ముఁగవ యొప్పట్లన్ దమం గొల్వఁగన్ . .
యయా ౨ ౬౩

చ. . నీకు సురేంద్ర పట్టమున్, నిలిపినధాత దూఱవలె నిన్నుఁ జేటికి గోత్రభేదనా .
దశా ౨ ౩౧ భా ౪ ౨౯

౩ అగ్రపత్యము, అధికారము

సీ. . . తేకేల దళవాయి నాయఁడై ప్రుఁ, బట్టమున నిల్చి తాగకుఁగిట్టి
పాండు ౧ ౧౪౫

౪. పట్టపయ్య, పట్టపేరుఁగు, పట్టపుదంతి, పట్టపుదేవి, పట్టముగిట్టు

పట్టము. సం వి అ పుం న ౧ ఫలకము, వ్రాయుట లోనగువాని కుపయోగించు పలక (శిలాపట్టము, ఫాలపట్టము)

౨. సింహాసనము, పీఁగము, పీఁట

౩ భూమ్యాదికరగ్రహణ లేఖ్యపత్రము, రాజు రైతుల కిచ్చెడు పట్టా

౪. రాజ్యాభిషేక కాలమున నొసటఁ గట్టెడు పట్టె

౫ పట్టునూలు

౬ కౌశేయము, పట్టుబట్ట

౭. ఉత్తరీయము, చైరవాసము.

౮. తలపాగా; పాగా

౯. చెట్టుమీఁది పట్ట, ఆ పట్టవలె నుండు వస్తువు. (నిర్మోకపట్టము)

౧౦. ఫలకము, డాలు.

౧౧ పేషణపాషాణము, సన్నికల్లు

౧౨ (వ్రణము లోనగువానికిఁ గట్టెడు) కట్టు

౧౩ పట్టణము, నగరము

౧౪ చతుష్పథము, చదుకము, నాలుత్రోవలు కలియుచోటు

౧౫ క్షేత్రము, కయ్య. (వై ని)

పట్టముగిట్టు. స క్రి (√పట్టు) గొప్పగాఁ జేయు; అధికారిగాఁ జేయు

క. పరమభక్తి నక్షౌహిణీ పతులఁ జూచి, వీరికిని సైన్యములకును వీఁ డొడయఁడు, అనుచుఁ బట్టంబుగట్టె నంతెనుతనూజు
భాగ ఉద్యో ౪ ౧౫౯

ఉ . . అ, య్యంబుజనాభి రూపధుల నప్పుల విప్రుల సేలువానిఁగాఁ, బంచిన పెద్ద్యతో నతనిఁ బట్టముగట్టిన ధర్మ్యదగ్రతిన్
హరి పూ ౩. ౭

గీ సాయకంబులు మూఁటి ముజ్జగము గెలువఁ, జాలు పెట్టి శిక్షించిన బాణయుగళి, మదనుఁ డెత్తిద్ద్యగం భోజపదమునందు, గౌరవం బొప్పఁ బట్టంబుగట్టెఁబోలు
వైష. ౩ ౧౨౨.

(కొన్నిప్రయోగములందు పదాంతరవ్యవధానమును కొన్నిట పదవ్యత్యయమును గాను వచ్చుచున్నది)

క. ... వాలిం దునిమి న్య, పాగ్రణి కిష్కింధఁ బట్ట మగ్రజుఁ గట్టెన్ ...
భా రా. సుం. ౨౬౭.

గీ. వివిధరణకోవిదుఁడు వయోవృద్ధుఁ డధిక, బలుఁడు శూరుండు గట్టుము పట్ట మతని
భార. ద్రో. ౧. ౬౨.

పట్టవస్త్రీఁడు. సం. విశ. (అ. అ. అ.) పట్టుబట్ట గలవాఁడు.

పట్టవాసుఁడు సం. వి. (అ. ఆ. అ.) పట్టణమున నివసించువాఁడు

(ఇట్లే పట్టవాసి కెం.)

౨ పట్టవస్త్రుఁడు, పట్టుఁబట్టకలవాఁడు

పట్టశాకము సం. వి. అ. పుం. నాడీశాకము

పట్టసారాయి వి. (పట్ట+సారాయి. క. పట్ట సారాయి. త. పట్టైచ్చారాయం) చెట్టుచర్మము నుండి తీసెడిసారాయి (మద్యవిశేషము. అం. శ. ర.)

పట్టసూత్రకారుఁడు సం. వి. అ. పుం. పట్టు పనివాఁడు

పట్టా వి. (క. పట్టా) ౧ గా తుల కిచ్చెడి కవులు (శ. ర.)

౨ (= పట్టాకత్తి) రెండువైపులను వాదగల పెద్దకత్తి

వ. చాయలన్ గ్రక్కుచుక్కలని పెంపెక్కునకేబులపైబు పట్టా పట్టటు ఝళిపించుచు దంపు సొంపు దీపింప రయంబున
మల్లా. ౨. ౪౭

౩ (= పట్టు) గోఁగు మొ. వానినారతో చేసిన గుడ్డ (శ. ర.)

పట్టాభిషేకము సం. వి. అ. పుం. రాజులకు మొదట పట్టము గట్టి చేయు అభిషేకసంస్కారము

పట్టార్హ సం. వి. ఆ. స్త్రీ. (పట్టమునకు అర్హురాలు) పట్టపుదేవి

పట్టి వి. (క. పట్టి) ౧ (శ.) అపత్యము, సంతతి

సీ. పట్టి బిడ్డనఁగ నపత్యంబు పేరు
ఆం. భా. ౨. ౧౧౧

క. పట్టపుమలి పుట్టెఁ దాఁ గను, పట్టికి నిట నీడుచు ధర్మపథమున నిటులన్, బుట్టెను నరుఁడి యటంచును, గిట్టుగొనఁగ ముచికుందుఁ బాల్పై కడిమి న్ఛదిత్రిన్
ధరా. ౧. ౧౦౭

(౨) కుమారుఁడు, కొడుకు

గీ. ప్రాలుఁగలపట్టి పుట్టఁబట్టి
హరి. పూ. ౫. ౨౧౯

క. అట్టేల జను లన్నియుఁ, బుట్టింపం
బెం ద్రు ఁ రఘుఁ మగు రై,
పట్టి సేయం నా పటిరూపం బగుగా
నడిమి ని మూ యన్
ఉ. హరి. ౧. ౧౭౮

క. ఈ విధమున సద్భావం, బై కేలుఁ బ్రవేలఁగి
పట్టి యంచితమతి న, భావుంబోడుల
మూఁపు, తో విధవిహారసంగతులఁ దర్ప
రు రై మను చ ౬. ౬౧

(౩) కూఁతురు

సీ. ఆతనిగాదిలిపట్టి యభినవతారుణ్యమహనీయ
తాన్వరమదనరేఖ విక్ర. ౧. ౧౧౬

క. తనప్రాలం, గనుపట్టు ననుంగుఁబట్టిఁ
గను గొల్పుటయున్ నీలా. ౧. ౮౭

(ఆఁడుపట్టి — ఆఁడుబిడ్డ, కూఁతురు)

వ. అంబురుహానన యాఁడుపట్టిం బట్టి
కొనిన పట్టును హర. ౫. ౩౯

(గంధవతిపట్టి = వ్యాసుఁడు)

గీ. దొడ్డవయసున శీతాంశుఁ దొడ్డగిల్లెఁ, దలఁచి
చంద్రాతపము చేల చలిఁదీ కాయ, నంత
దురపిల్లి కన్నెల వగచి వగచి, గంధవతి
పట్టి యొకధంగిఁ గన్ను మూడ్చె
ధీను. ౨. ౪౬

(గాధిపట్టి = విశ్వామిత్రుఁడు)

సీ. కులములో వన్నెకెక్కిన యయోధ్యకు గాధి
పట్టికి సేనకుట్టితీకము
[illegible] ౨. ౪౫

(గుబ్బలిపట్టి = పార్వతి)

ఉ. గుబ్బలిపట్టి గబ్బితనిగుబ్బల జొబ్బిలి తావి కుంకుమంబు ... దశా. ౨. ౬౯.

(పట్టిపట్టి = మునుమునుచేయు, మునుమునురాలు. (శ. ర.)

(పాల్కడలి ముద్దులపట్టి = లక్ష్మీదేవి.)

చ. ... పాల్కడలి ముద్దులపట్టి కృపింపకున్న నా, యాఁటఁ గరుణారసంబు నిను పొందెడి చూపులఁ జూడఁ గావరేన్ ...
పారి. ౪౦. ౬.

(వలిగట్టుదొరపట్టి = పార్వతి.)

సీ. ఏసామి సాకేత శ్రీఁబ్రొద్దు వలిగట్టుదొర పట్టి పర్మలితోడఁ బూని
నీలా ౧. ౧౨.

(వలిగుబ్బలి ముద్దుపట్టి = పార్వతి)

చ. ... అవ్విధిం, దనమెతిగొప్పదనం బెరిగి నవ్వలిగుబ్బలి ముద్దుపట్టి తాఁ, దనేల ధరించిన ట్లమరెఁ దద్దయు మోహనకాంతి సంపదన్.
పారి. ౧. ౭౫.

(సిరిపట్టి = మన్మథుఁడు.)

సీ. దీనిచూపుడు పెక్కుఁ గాకెకా సిరిపట్టికిని తోర విరుదుదెక్కెంబు గలిగ ...
అము. ౬. ౧౦౫.

జ: పట్టికాఁడు.

పట్టి². వి. (క. పట్టి) భూ పరిమాణ విశేషము.

(ఇది 'పుట్టి, సందుము' వంటిది.)

వ. ... యూర అప్పనంగారికి చేను రెండుపట్టి. ౨. మల్లి మలింగారికి చేను రెండుపట్టి. ౨. అజాంబార పెద్దికి చేనుపట్టి. ౧. కామయ లేక భట్లకు చేనుపట్టి. ౧. ... ౧౧౩౩. పెల్లూరి శాసనము. ౩. ౧౨౬౫, ౧౨౬౬.

పట్టి³. అవ్య. ౧. ఇది పంచమ్యర్థక ద్వితీయా సప్తమ్యంతములతో అను ప్రయుక్త మగును. (చూ. బట్టి.)

క. మతి సంభ్రమమున మాటలఁ, బతిఁ బట్టిగొనుచుఁ బట్టెను పెల్లుం, దుత్తి మతి యొత్తుగ రాఁ గల, యతి రైతు యతిదయను కాని కతఁ జొదఁబడిరొకో ...
భార. ద్రో. ౫. ౩౧౨.

గీ. ... పెల్లఁ, బోయితిని ప్రోలు గలపట్టి పుట్టఁబట్టి ... పారి. పూ. ౫. ౨౧౯.

వ. ... నీకోఁటి పుణ్యతతులు గలుగంబట్టిగదా వసుంధర దీరం బై యున్నయది ...
కాశీ. ౨. ౯౩.

౨. తృతీయా సప్తమ్యంతము లగు కాలవాచకములతో సమప్రయుక్త మై 'ప్రారంభించి' అను నర్థమును దెలుపును.

చ. కడపులఁబట్టి రేయి సతతంబును బొదుము వాని పీటికిన్, గడు మతి చాలమిం గడుపుఁ గక్కెతిరిన్ ... ప్రభా. ౧. ౧౧౮.

వ. ... నిర్మనుష్యం బైన యీశక్తిస్థానంబున జిరకాలంబునం బట్టి యెట్టు సేవించుచున్న దానవు కళా. ౩. ౧౧౫.

వ. . . పెద్దకాలమునంబట్టి మనమున్న వారము.
కాశీ. ౩. ౧౪౦.

గీ. ఇట్లు వాదింప భూవరుఁ డింతిఁ జూచి, యీతనికి నీకు సంబంధ మెన్ని నాళ్ళ, బట్టి వర్తిల్లుచున్నది పడఁతి చెపుమ, యనుచు నాకారకాంత యి ట్లనుచుఁ జెప్పె.
వరాహ. ౩. ౨౬౩.

పట్టి⁴. సం. వి. ఈ. స్త్రీ. ౧. పటీ. (అలాటపట్టి.) ౨. రాజ్యాభిషేక కాలమందు కొసటఁ గట్టెడు పట్టము, లలాటభూషణము. ౩. గుజ్జువటంగువాలు. ౪. ఎఱ్ఱలొద్దుగు. వృ.
౫. పుం. ఎఱ్ఱలొద్దుగు. వృ.

పట్టించు. స. క్రి. (√పట్టు¹. పట్టు కొనఁ జేయు.

౧. గ్రహింపఁజేయు, చేకొనఁజేయు.

ఉ. పాప మొంచి మీఁదఁ బటుకార్ష్ణఁ బట్టించు, దండధరుని బాధ తొలఁగలేరు ...
సారంగ. ౨. ౧౧౧.

సీ. మలకఁ బట్టినవాఁడె రూపప్రభావ, భావమ్మునఁ గామినీపంక్తిచేతఁ, బలకఁ బట్టించె సజ్జనమండలవిహారి, రాధికమురారి ...
ఘటికా. ౧. ౪౫.

౨. లాగించు.

సీ. చూడవచ్చినవారిఁ బీడించి పెనుబాఁకుఁ బట్టింప నింకైనఁ బాల దర్యా . .
శు. క. ౨. ౧౨.

౩. (శంఖాదులను) ఊఁదించు, ఒత్తించు.

వ. . . మనోభవుండు కోదండము చెక్కడించి సంగ్రామ విరామసూచకంబుగాఁ గుక్కుటకంఠకాహళంబులు బట్టించె ...
వై. ష. ౭. ౧౯౮.

సీ. అప్పుడు కోఁతుల కోఁడు శివ పెంటయంగ బూరి పట్టించి తరలి . .
అచ్చ. రా. కిష్కి. ౭౧.

౪. ప్రారంభము చేయించు.

(వ్యవ.) ఉపాధ్యాయుఁడు మా పిల్లవానికి పుస్తకము పట్టించెను.

౫. అనుసరింపఁజేయు.

క. సరసీరుహ సంభవుచే, నరకుం డేవరము వడసి సమ్మ్రన వాఁడో, పురములు నైకొని కొలఁదుల, తెరువులఁ బట్టించె నన్ను దిక్పాలకులన్ ...
ఉ. హరి. ౧. ౧౨౯.

(కొలఁదుల తెరువులఁ బట్టించెను = పారిపోవఁ జేసెను. భావము.)

౬. పూనఁజేయు, యత్నింపఁజేయు.

క. పులరాజు రతియుఁ దమశిష్య, బలముల నరికలమములకుఁ బట్టించిరో నాఁ, గలయఁ గయిసేయు గటువిరోలు నిలిచిన పురము పీఠికల నభినవ మై ...
కు. సం. ౯. ౧౨౦.

౭. అంటించు, పూయు.

క. కల విన్యాసంబ్లు పొందలుగఁ, బాలుకులు పట్టించి పుష్పములు సంజనముల్, చెలువొప్పఁ బూని కడు వి, ర్మల హృదయము తోడ నుదక మర్యంబునకున్ ...
వి. పు. ౭. ౧౯౩.

(రుద్దు. అని భావము.)

౮. సత్తముచేయు, తగులొనఁజేయు.

దండకము. . ఈ మానవాధీశుపై మానసం బేల పట్టించెదే ముద్దుపట్టీ ..
భోగినీ దండకము.

ప్రయోగ విశేషములు:

(i) రేకు నీతాకము పట్టించెదను.

(ii) వాఁడు దానిపని పట్టింపక మానఁడు.

(iii) ఆపిల్లలు నన్ను ఎగతాళి పట్టించిరి.

పట్టించుకొను. స. క్రి. (√పట్టించు.) ఆరాయించుకొను.

వ. ... నిష్పరిపన్ను గునుకు లాద లాదిగాఁ గలుగు వస్త్రధాన్యంబులు మడియలం గావళ్లం బెట్టించి పట్టించుకొని ...
పి. శకుం. ౩. ౧౨.

వ. ... చిలువ రాచకొడుకులచేత కొకరత్న సింహాసనముఁ బట్టించుకొని భూదేవి ...
ఉ. రా. ౮. ౯౪.

పట్టింపు = పట్టుట. వి. (√పట్టు¹). ౧. విద్యార్థులకు నూతన పఠనము ప్రారంభింపఁజేయుట. (శ. ర.)

౨. పట్టుదల, పంతము.

సీ. తని పట్టింపు పెళ్లని పూని చాన, శేష తొందు రైనఁ గాని యొంరైనఁ బాడె, తల్పునకుఁ

గప్పివచ్చిన వర్షరాత్రి, గొడుగు తెప్పిస్తున్న
కరగాను కోమలాంగి ...
రాధికా. ౩ ౧౭.

(వ్యవ.) మాకెట్టి పట్టింపులు లేవు, వారిలో
వారికే మాట పట్టింపులు కలిగినవి.

పట్టిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. పలక. (ఫాల పట్టిక.
౨. (వ్యవ.) పత్త్రము.
౩. వస్త్రము లోనగువాని ఖండము.
౪. వ్రణాదులకట్టు
౫. ఒకజాతిలొద్దుగు. ౬. ఎఱ్ఱలొద్దుగు. శ.
౭. మంచము లోనగువాని చట్రము.
౮. కమ్మరవాని దాగలి.

పట్టికాఁడు. వి. (పట్టి¹ + కాఁడు³) స్వార్థమున. చిన్నవాఁడు, కుఱ్ఱవాఁడు.

సీ. దేవాదులకడెంబు దిగిచి కమ్మరగాని పట్టి
కానికి మొలకట్టు చేసె .. శుక. ౩. ౫౦.

పట్టికామంచము. సం. వి. అ. పుం. పట్టె మంచము. (శ. ర.)

పట్టికావాయకుఁడు. సం. వి. అ. పుం. పట్టు సాలెవాఁడు.

పట్టిచ్చు. అ. క్రి. (√పట్టు¹.) ౧ చిక్కు, దొరకు.

చ. ... విశ్వామిత్రుండు వసిష్ఠహోమధేనువుం
బట్టికొనఁ బంచిన నది పట్టిక .
భార. ఆది ౬. ౧౦౪.

ద్వి. కవియఁ బోవుటయు నక్కపటప్రకరంబు,
బెదరి పట్టిక వుచ్చి విక్కగని ...
ద్వి. హరిశ్చ పూ. ౭౯౭.

ద్వి. ధత్తూరచేఁ బట్టువడెఁ గాక విభుఁడు, భక్తి
హీనుల చేఁ పట్టిచ్చు విభుఁడు ...
బస. పు. ౭. ౭౫౭. పం.

౨. ఫలించు, ఉపయోగపడు.

ద్వి. అట్టిద కాక యహంకరించినఁ, బట్టిచ్చునే
భక్తి బసవకుమార ...
బస. పు. ౪. ౫౭౧. పం.

(వ్యవ.) ఆ మందు నాకు పట్టిచ్చినది.

పట్టిముట్టాడు. స. క్రి. (√పట్టు.) సంక్రమించు, పైఁబడు.

ద్వి. కలిగినవారి కేగతి యాశో గాని, పలికినఁ
బాపంబు పట్టిముట్టాడు ...
ద్వి. శ. పా ౪౪. పా. ౯. పం.

పట్టె(ట్టె)యు. వి. (సం పట్టికా ప్రా. పట్టిఆ) ౧. పలక, కేడెము. (శ. ర.)
౨. మంచము లోనగువాని పట్టె.

సీ. కడవన్నె బొమ్మ చెక్కడపుఁ జొక్కపుఁ
గోళ్లు పగడంపు నికరంపుఁ బట్టియలును...
ఉ. రా. ౭. ౧౭౦.

శా. చేరితిస్, దీరం జేసినకపట్టె తెప్పగాని .
దశకు ౨. ౭౯.

(పట్టెతెప్ప = పట్టెలతోఁ జేసిన తెప్ప.)

సీ. పచ్చనూర్యపుటంబు పన్నాగమును చెలి
పట్టె చట్టంబు కెంబట్టు పటము .
దశా. ౬. ౧. ౨౯.

౩ రాజ్యాభిషేక కాలమునందు నొసటఁ
గట్టెడు పట్టము.

సీ. . ఒఱ్ఱు యగుచు, శిష్యుండు క్రొంగడలు
చెలఁగి పసిండి పట్టియ చెన్నొసలఁ గట్టి కేలి
కెంఁయ ... అచ్చ. రా. యు. ౫౭౭.

౪. (శ పట్టిల్) మిద్దెటిండ్లపై మీఁద నడ్డముగాఁ
బఱచు దూలము లోనగునవి.

చ. ... విటశాటపసంబు అగు హేమకంధంబు
లును బగుల నడిచినపట్టెలం జైవడం బడిచిన
పెట్టెలు ... ఉ. హరి. ౧. ౫౬.

౫. పక్క. (శ. ర.)

ఉదా: ఆరవ పట్టెలు తీర్చినదా? - (శ. ర.)

౬. పట్టెవలెఁ దీర్చిన రేఖ.

గీ. ద్వారవతి గంగపుట్టి హస్తమునఁ గరఁచి,
ఫాలమున నూర్ధ్వ పుండ్రంబు పట్టెఁ దీర్చి.
కాశీ. ౪. ౨౩౩.

మ. ... కస్తూరిప, ట్టెలు కర్పూరపు నామ
ముల్ ... దశా. ౪. ౩౩.

గీ. ఎదను గస్తూరిపట్టెలు నుదుటిబొట్టు, మకర
కుండలములు దశరథుఁడు... దశా. ౪. ౨౨౪.

ఉ. ... ఇంతులాట పట్టెకస్, సాగర మారు
నమ్మ మృగనాభిపట్టె లకాంగి యఱ్ఱు
ఫుల్, సాగర మారువమ్మ యని జాలిఁ
గలంగదరమ్మ నీసఖుల్ . .
రా. వి. ౪. ౬౯.

౭. (త. పట్టై). కంచె. (శ. ర.)

౮. (బ) పట్టె తీర్చిన సున్నపు పూఁత లోనగు నది.

ఉదా: మాణిక్యపు పట్టెలు, సున్నపుఁ బట్టెలు.
కొ. (శ. ర)

౯. నవారు.

చ. పగడపుఁగోళ్లు కుందనపుఁ బట్టెలు గుజ్జరి
కోటపట్టె ... దశా. ౪. ౩౧౦.

సీ. ... పట్టెకంకటి నల్లి పట్టినట్లు . .
హైమ. ౩. ౧౨౫.

చ ... చిలిచి చెంద్రిక పన్నియపట్టు పట్టెతో,
...ముత్తియపుఁ జప్పరమంచముపై మనో
న్నతిన్ . . శుక. ౪. ౪౮.

౧౦. మాత్రము, నూలు, త్రాడు. (చూ. కోగ పట్టెయు.)

౧౧. అయఁడపాదు చేతులతోఁ బెట్టుకొనెడు భూషణ విశేషము.

(వ్యవ.) ఆతని పట్టెలు చాల కానున్నవి.

జ: పట్టె తియుమణి.

పట్టె(ట్టె)యము. వి. గి. పెద్దకత్తి.

మ. కదయిండ్లు నమ్ముల పొమల్ చేకత్తులుం
బట్టెయుం, బులు పండీఁటెలు దరకేఁట
కాంద్రము గొలుకంగా వచ్చి రా జన్నతిన్ ...
రామా. ౨. ౨౨. (శ. ర. పా.)

౨. ఖడ్గము, కృపాణము.

వ. ... విచిత్ర వేగంబునఁ గలభాషిణి కొప్పుఁ
బట్టి పట్టెంబు ఝళిపించి త్రేయ పెత్త
టయు . కళా. ౩. ౧౨౦.

మ అకటా యూరిమనోజ నీజనకుఁ డాపాఁ బుట్ట
నిర్భిన్న రేణుకై యై పట్టెకృపాణి నీకొసఁగె
నిన్నున్ సంప్రదాయంబు ద, వృక
యుండవ్ నడిపింపఁ దద్విధముఁ జెల్పన్
బోలుఁ గాకున్నని, ట్టెకృపాహీనత చిత్ర
మట్టెబలంపట్టెంబంది ఖండింతువే ...
చంద్రా. ౫. ౯౬.

౩. ఆయుధము, ఆయుధవిశేషము. (చూ. గూర్కొనలపట్టెము.)

౪. కోల. (చూ. చెఱకుఁబట్టెము.)

చెఱకుఁబట్టెము = చెఱకుఁగోల.

సీ. కట్టఁగాలుచు కదాకల్లోలినీభర్త చెఱకుఁ
బట్టెముగదా శివునివిల్లు . .
వాల్మీ. ౩. ౧౫౫.

పట్టెపుదాట్లు = కత్తివంటివాట్లు.

ఉ. పట్టెపుదాట్లు నిక్కపెండెబాగునఁ జవ్విన
యూరుపొంకమున్ . . శుభ. ౪. ౨౦౪.

పట్టెలము. సం. వి. అ. పుం. పూతీకరంజము, ఒకజాతి కానుగ. కై.

పట్టెలి. వి. పాటలివిశేషము, కమికి. (ఎడముగా పంపబడిన త్రేష్టుగలచేర. అవి. శ. ర.)

సీ. పాణిరోకణంబు భరఁగుటగను ౧౦ కప్పు
అప్పుపట్టిలియున . . అం. భా. ౨. ౧౪౧.

క. కడువు చెరుఁగుజలికి బ, ట్టైడు వదనీకం
బు గాంచుకిరిని .. దశా. ౪. ౧౫౫.

చ. ... మొద్దుగారు ప, ల్కు—లఁ జెలికమ్మ చేఁ
దలుకలుక్కు—ను జెక్కు—లఁపట్టెదేసిగుబ్బలఁ
గను చూపుమేరకు గుభాలనుతావులు దీనికె
కగుణ్ ... కువల. ౩. ౩౨.

గీ. బ్రతికినవాన్నల్ల నన్నంబుపట్టెఁడిడక . .
కుచేల. ౧. ౫౭.

పట్టిలోధ్రము. సం. వి. అ. పుం. ఎఱ్ఱబొద్దుగకు. (ఇట్లే, పట్టిలోధ్రకము, పట్టికాలోధ్రము, పట్టికాఖ్యము.)

పట్టిన. వి. (సం. పట్టిస.) ఆయుధ విశేషము. (చూ. మువ్వంకపట్టిస.)

పట్టి(ట్టె)సము. వి. ౧. మల్లబంధ విశేషము.

గీ. కళకళరావముఁ బొచ్చి డొక్కరముహాత్తి,
చడికి పై బెడగొని పట్టిసమువఁ దొడరి ...
ఉ. హరి. ౩. ౭౯.

(పట్టసము, అపముద్రి.)

సీ. చడికి పట్టిసమును సన్నపురివిన్నాణములు దొర
కొన్నను మట్టెఁగొనఁడు ...
భార. విరా. ౨. ౧౫.

౨. ఆయుధవిశేషము.

సీ. ... బలువిండ్లునమ్ములు బల్లెములును.

గీ. బందిపోటులు నీఁటెలఁ బట్టసములు,యంత్ర
కోలలుఁజాదిగా బహువిధముల, సాధనమ్ములు
ధరియించి శబరపతులు... హరి॥. ౨. ౭.

పట్టిస(శ)ము. సం. వి. అ. పుం. ఆయుధ విశేషము. (పై. వి.)

సీ. చడికి పట్టిస మనుసన్నపు విన్నాణములు
దొరకొన్నను మట్టఁగొనఁడు ...
భార. విరా, ౨. ౧౫.

౨. ఆయుధ విశేషము.

గీ. బందిపోటులు నీఁటెలు బట్టిసములు, యంత్ర
కోలలు జాదిగా బహువిధముల, సాధన
మ్ములు ధరియించి ... హరి॥. ౨. ౭.

(పట్టసము. అపముద్రి.)

పట్టీ. వి. ౧. వస్తువుల నామములను వరుసగా వ్రాసిన కాగితము లోనగునది. (శ. ర.), మనుష్యులు వస్తువులు మొదలగువాని పేరులను వరుసగా వ్రాసిన కాగితము.

౨. తమలపాకుల చుట్ట.

సీ. కప్పురగంధంబు పైరవ కప్పట్టీలు తట్టుపు
నుంగుసు బొట్టుపూవులు ... ప్రబంధ. ౫౩.

౩. పెదబుర్రగా గీచినగీత.

వ. .. పై కృగు జెక్కుల జవ్వాది మేలు
మేలు పట్టీలును ... ప్రబంధ. ౩౮.

౪. కురుపులకు వేసెడి మందుగుడ్డ ముక్క.

(వ్యవ) వైద్యుఁడు వాని వ్రణమునకైని పట్టీ
వేసినాఁడు.

౫. ఇనుము మొదలగువాని బద్దె, రేకు

(ఈ యర్థమందు పట్టీ = పట్టా. ఆని. శ. ర.)

౬. శ్రావణపట్టీ.

పట్టు¹ = బట్టుకొను. స. క్రి. (క. పట్టు. త. పట్రు. మ. పట్టుక.) ౧. గ్రహించు, చేకొను, పైకొను.

సీ. తపసిపైయుండి తగుకోరి ధనువుపట్టు ...
హర. ౩. ౫౩.

ఉ. అంతట భీమసేనుఁడు రయంబెసఁగన్ దగ
నెద్దియు పట్టె . .
భార. ద్రో. ౧. ౧౯౧. సారంగ. ౨ ౨౦౪.

౨. ఆక్రమించు, స్వాధీనము చేసికొను.

ఉ. బయటి కోటలుగోట పట్టినపెల్లున, వీటి
ప్రజలను కొక్కుమాట యారలఁ ...
విద్య. ౪. ౩౭.

ఆ ద్రుపదు వీటిలోన దౌమ్మ్యకయ్యము లేచెఁ,
ఒకులఁబట్టి విరటు పట్టణమున
జై భా ౧ ౯౨

సీ క్రొల్వులిచ్చిన నుక్కునఁబట్టి మీసాల
నుద్యోగ లాఁగెడు సొంపకలును
విక్ర ౧ ౮౮

౩ ఆవలంబించు ఊఁతగాఁగొను ఆశ్రయించు నివాసముగాఁ జేసికొను

ఉ ఎమారతనికి ఓర్వ పితామహులకు మా
పట్టిన యుప్పురు గంట నెల్లెంగాలుచు
మాంసిక వ్యాజంబునం దరతరంబ కోతికిన
భార ఆది ౨ ౧౪౩

ఉ బాలకుఁబట్టి రేఁ గురలు బల్విడి సాపయి
కొత్తిరి కు సం ౧౦ ౫౧౪

ఉ ఎన్నఁగ తల్ప నిచ్చెనఁ దీఁగి పట్టిన సాపద గల్గ
చేర్చు నే భాగ ౭ ౬౮౦

ఉ కొండియు నుపేంద్రు పదాంబు
రుహాంబు పట్టెదన్ ఆము ౫ ౭౦

ఉ బంధులఁ దిట్టి యజ్ఞముల బాధలఁ బెట్టి
తీరములుఁబట్టి పదంబులఁ గొట్టి
భాగ ౬ ౧౦౮

౪ (శంఖాదులం) ఒత్తు ఊఁదు పూరించు

మ ఇటు గాక విను జనంబుల పటిమను కొక్కు
డుంగ విద్య వచరించుట యక్కట విఫలము
గాదే రయు చ్చుటఁ జెవిటికిఁ బట్టినట్టి సంకుసు
బోలెక్ క శా ౨ ౯౦

సీ పాపవా చెవిటికిఁ బట్టినసం కసువాపుడి
బధిరు నిసంగఁ జేసి శా వి ౧ ౩౬

౫ పిసుకు మర్దించు

సీ రంభాప్రభాసాప్సరః పృథూరోజకుంభంబు
లెచ్చుటఁ గన్నఁ బట్టి పట్టి
ఆము ౧ ౪౧

సీ నడుము పట్టిన నందు నాథుని చిబుకోడ
లప్పుడికిన ఫీ యుని పౌరలు నవుల
హంస ౩ ౨౦౧

౬. (కెట్టు కీ లెతేఁగి కరచరణాద్యవయవము అను ఇటు నటు కదలకుండ) అదుము (కర)

౭ ధారణము చేయు జ్ఞప్తియందుంచుకొను

చ అ, పురహితోపదేశములు పాటుగఁ
బట్టి వసుంధరాధురా ధరిణ కొంనర్పుము
భార శాం ౧ ౧౮౩

౮ ఎంచు తలంచు ఆలోచించు

చ ఓ ఎడఁతుక దాని నీవ యనుగ్రహింతిఁ
గరం బిటు లాదరించి రయు ర్పడినఁ బరిక్ష్య
జించితిని ఒట్టఁగ రా దిది తప్పుగా మదిన్
క శా ౩ ౨౪౨

చ కన్యల నిచ్చెద మందు కొందరే బడిఁ
బడి చె ఎ పంప వది పాటిగఁ బట్టక
క శా ౨ ౪౪

ఉ కొట్టిన నన్ను సత్కరుణ నీరధి శేష్టిత రైన
ధాత్రిం బట్టము గట్టు దేని నొకబాస
పితామహ యూత్మ సెగ్గుగాఁ బట్టక
విష్ణు శాం ౫ ౨౮౧

౯ నిలుపు ఆఁపు నిగ్రహించు

ఉ భూ వల్లభ నీవు కానననివాసము
గోరి చనంగ కొట్టు రే, నల్లము పట్టి హస్తి
పురి నుండఁగ చేర్తు
భార అశ్ర ౧ ౩౨

చ ఆత్మజాం డిలిగిన కోకవేగమున గాంత
యుఁ గోపము పట్టలేక
గా రా యు ౧ ౪౦౭ విజ వి ౧౪౨

గీ పంచుమహాయుధముల సారథి పట్టుకేమిఁ దత్త
రించుచు నున్నది తరణిరథము
దశా ౧ ౧౪౮

క. ... మనము పట్టం, జాలక పరపురుషభోగ
సంగతి గోరక . . శుక. ౨. ౫౫౩.

౧౦. గుజ్జము కొను. దానిని వదవు, తోలు.

సీ. కాను రక్షించియుయ్యెఁ దగ దన దాత్మ
జాతుఁ డోకవరు క్రింద వారలఁ బట్టు..
వసు. ౧. ౬౫.

సీ. సంగరంబున ధనంజయరథస్థాయి యై ధవ
ళాశ్వములఁ బట్టు దంటతనము
శశా. ౧. ౯౪. విప్ర. ౨. ౯.

౧౧. (ప్రతిజ్ఞాదులు) పూను.

ఆ. పార్థుఁ డిట్లు ప్రతినపట్టిన నదినిర్వ, హించు
పనికిఁ గృష్ణుఁ డివ్వ్యథమునఁ, బూని .
భార. ద్రో. ౩ ౩.

క. ... ఏవేళ నే పదార్థంబు వేఁడిన లే దన
కిచ్చుట వ్రతంబు గాఁబట్టి .
హర ౧. ౧౪.

శా. ... నా, తోడఁ జైరము వట్టి నిట్టిజనక
ద్రోహిఁ మహిం గంటిరే .
భాగ. ౯. ౧౮౫.

౧౨. ప్రారంభించు, మొదలుపెట్టు.

ఉ. పట్టిన కార్యముల్ విడువఁ జాడిరొ పాడి
రొయుంగ వోటు. . చంద్రా. ౩. ౬౨.

సీ. దుడుకు సేయఁగ రాదు దూరంబుచూడఁగాఁ
బట్టినపని కడముట్ట వలయు . .
రామలిం. ౪౮.

౧౩. పోలు, ఆవేశించు.

ఆ. బ్రహ్మహత్య దన్నుఁ బట్టిన నమరేంద్రుఁ,
డూని కడకు నేఁగి ..
భార. శాం. ౫. ౪౩౧.

మ. వినుఁడీ కాదు ప్రతిజ్ఞ చెల్పులం జగద్వి
ఖ్యాత చారిత్రుఁ డా తని చేఁబట్టిన సొగ్గరోని
కాయక రంధ్రం బచ్చెఁగుంజాళ ... .
నైష. ౯. ౧౧౮.

క. ఇ ట్లట్టు చూచి యూచలిఁ, బట్టినవల రాచ
గబ్బిబలు భూతంబులన్, పెట్టుకొని వీడఁ
జేయఁగ .. సారంగ. ౨. ౧౩౧.

౧౪. అనుసరించు, అనుసరించిపోవు.

క. మనదేశమునకుఁ బోదము, మన మల్లన తెరువు
పట్టి . భార. విరా. ౫. ౨౨౦.

ఉ. పక్కన నేసరం జన దుపాయములన్ దగు
నిచ్చకంబులన్, జిక్కఁగఁ జేసి డాసి సతి
చిత్తముఁ బట్టి సుఖింపఁగాఁ దగున్
మనుచ. ౩. ౬౯.

గీ. గోదావరీ సింధుతటము పట్టి, దండ
కారణ్య వీథిమధ్యంబు దరిసి ...
కాశీ. ౧. ౮౫.

౧౫. చేరు, కూడు

క. నినుఁ బట్ట పాండుపుత్రులఁ, దనచేసల్లురఁ
దోఁయంగ ధరణీశ్వర . .
భార. కల్య. ౧. ౯౯.

చ. గొనకొని చేరఁడయ్యె నినుఁ గూడ మరియా
ధనుఁబట్ట యట్టిక, ర్జునకయి నీకు చేటికి
మనోవ్యథఁ బొందఁగ నిట్లు పుత్రకా .
భార. శాం. ౧. ౩౯.

౧౬. పశువుల వృషణములు కొట్టు, వట్టలు కొట్టి
చేయు.

సీ. పొలఁతి నపుంసకుల్ పూర్వభవంబున సెద్దుఁ
బట్టినవారు భార. అను. ౫. ౧౦౫.

(మూ. పశు పుంస్త్వోప ఘాతేన కీబంతిచ రమం
తిచ . . సం. భార. అను. ౨౨౧. ౩౧.)

౧౭. రమించు, రమింప నుద్యమించు.

క. మనుజాంగనలం బట్టుచు, దనుజాళకుం బిల్లఁ
గాక దనుజాంగనలన్, మనుజాలు పట్టుచు
కుడుచు దౌరచు, కొనిక ...
ఉ. హరి. ౫. ౨౦౯.

సీ. మునివర్య యన కరాబ్జము పట్టఁడే నీదు
పరిపారి యగు పాకశాసనుండు ...
కళాం. ౩. ౮౧.

ఉ. నీ విత్తు డెన్నరంధరత నీదశెఁ బుత్రులఁ
బల్మిఁ బట్టితే ... సారంగ. ౨. ౧౨౦.

౧౮. (రాహు కేతువులు సూర్య చంద్రుల)
గ్రసించు, కఱచు.

క. అమృతరస మింత సోఁకఁగఁ, నమృతం బై
రాహుశీర్ష మతి భయదముగా, నమృతకరా
ర్కులఁ బట్టెడి ... దశా. ౨. ౩౭౪.

సీ. కర్కటి మర్కటి గాద పట్టినచోటఁ
గప్పులు గొప్పులు గలవు గ్రింగ .
దశా. ౧. ౧౩౭.

౧౯. (భృత్యాదులు ప్రభువులు మొ. వారికి
ఛత్రచామరాదులను) చేయు.

సీ. ధవళాతపత్రముల్ దఱచుగా నెలకొ
పట్టరు ముక్తికప్రభల నెలుఁగ ..
భార. విరా. ౧ ౧౮౬.

సీ అమృతబిందువులు పైనందందఁ జిలుకంగఁ
బద్మాతపత్త్రంబుఁ బట్టఁ గములు ...
హర. ౪. ౯౨.

చ. నలువకుఁ గుంచె పట్టు నెలనాఁగ ..
నైష. ౬. ౧౧౧.

౨౦. చాఁచు.

క. ఓయి నెలజాణ తలకొనఁ, జేయుము విరు
లిడ జవాదిచెయి పట్టుము ...
సారంగ. ౨. ౮౩.

సీ. ఒకతె కప్రపుకళాచిక దెంట్లు సందడింపఁగ
మిట్టిపడి కేలు బయలుపట్టు ...
వసు. ౪. ౭౫.

౨౧. (ఆయుధములు ములుకులు మొ. వానికి
వాఁడి పెట్టుటకును పొలుఁగు పెట్టుటకును)
రాయు, ఒరపెట్టు, ఘర్షణము చేయు.

ఉ. ... కేల్పుఁడో, యల్లరి మునుపానఁ బట్టిన
యనంగుని మోహనబాణమో యనన్ ...
మనుచ. ౬. ౨౪.

సీ. కారుణ్య మమకారాధారఁ బట్టిన మనోజ్ఞని
తూపు లనఁగ లోచనము లమర ...
జాహ్నవి. ౧. ౯౯.

చ. ... అతండు గీర్వాణభర్తాయమానుం డగు
మార్తాండుని తేజంబు గరపానం బట్టి తెచ్చిన
నశ్వరుడు వంది ... మార్కం. ౫. ౩౫౩.

౨౨. (నీరు లోనగునవి పాత్రాదులలో)
గ్రహించు.

గీ. కుంకుమాగురు మృగనాభిపంకములను, గంధ
కర్పూర నీహార కర్దమముల, నలఁది రమరాసు
రులు భక్తి యతిశయిల్ల, నభవుపట్టికిఁ బసిఁడి
కుంభములఁ బట్ట .. హర. ౬. ౫౪.

సీ. కనకుంభపుగాచేతిపుమకకప్పెర నిండ ప్రాణి
కోటుల నల్లఁ బట్టవాఁడు ..
మనుచ. ౪. ౭౩.

సీ. కవఁ బుట్టినవానిఁ గడుమతింతు ర దేవు
పాథోధిఁ బుక్కిటఁ బట్టు టరుదె ...
శుక. ౩. ౨౩.

౨౩. (కానుక, మొ. నవి) ఇచ్చు, అందిచ్చు,
అందించు.

మ. తలుపాల్ పట్టినయిండ్ల మజ్జనన్మహా
దార భుక్తిక్రియా, జ్జ్వాలు లై ....
అము. ౪. ౩౬.

చ. ... ప్రమదంబునఁ గృష్ణుఁడు పట్టితెల్ల చ,
ప్పరముల నీదనే యరిగఁ బట్టినకానుక
లెల్లఁ జూచుచున్ .. విజ. వి. ౨. ౯౫.

౨౪. పొందు.

గీ. పేద అయ్యును గడు బిజ్జిగిని యంత్రము,
పట్టి యభిమానములను గర్వములఁ బట్టి,
యబ్బురాలకెల్ల నిలుపురంబు, చెన్నతోఁ
[illegible] యంత విసుతపొ. కాశీ. ౩. ౫౦.

౨౫. అంటు, తాఁకు, స్పృశించు

చ. .. ముఖపారవశ్యతం, దలఁపుల కుందగింపఁ
బ్రమదంబునఁ బట్టినచోటుకెల్లనుం, గర
లకు నిక్కలై మెఱయఁగా [illegible]
తేఁకు దంపతుల్ విర్క ... ౪ ౨౨౪

సీ. తత్పుణ్యపూతుంబు స్వర్గము కళాపూర్ణుఁ జేరి
యాతఁడు దాల్చి [illegible]
ముసఁ దాను పట్టి [illegible]
నానందమగ్న లయి . కళా ౫)

ఉ. . పట్టినఁ, గందువవ్వ [illegible]
యలశంబరారికిన్ కవికె ౬. ౫౬

౨౬. సహించు, ఓర్చు

(వ్యవ) నాచేతులు వేఁడి పట్టవు

(వ్యవ) వాని నాలుక కారము పట్టదు

౨౭. (వ్రతము. మొ) ఆచరించు, చేయు.

గీ. అనిన విని యేవ్రతం బైనఁదనుఁ గుఱించి,
పరమ విశ్వాసమునఁ బట్టె భక్తులకుఁ బ్ర,
సన్నుఁ డగుఁ గాన .. వరాహ ౩ ౯-

క పట్టె ననేకవ్రతములు, పెట్టె మహీదేవులకు
నభీష్టాన్నంబుల్ ... వరాహ ౨ ౧౬౬

౨౮. తెలిసికొను, కనుఁగొను

క. స్రోతోమార్గంబులఁ జూ, చే తమ కర్హంబు
లైన విషయంబులఁ బ్ర, వీతమతిం జూచు-
చో, పేతము లై యింద్రియమ్ము లేమను
బట్టున్ ... భార అశ్వ ౧. ౧౬౪

క. అలివల మాయలు పెక్కులు, పతుల
మొఱఁగఁ దలఁచితేని పట్టఁగవశమే
భోజరా. ౪. ౨౨౬

ఉ. సత్యము పల్కెదన్ శ్రుతులు శాస్త్రము
లాగమముల్ పురాణముల్, ప్రత్యయ
మర్త్యులకే నిజముఁ బట్టెదరు ...
కాశీ. ౬. ౨౦౯.

౨౯ ప్రమాణముగాఁ గైకొను, నమ్ము

క నీకపటోక్తుల పట్టి మ, హీకాంతుం దలిగ
జేరి యాధారుణి యు, య్యాకాశవాణి
యెఱుఁగకె, నీకాకాల తోడుతోడనే సిద్ధిం
చున్ ... సారంగ. ౨ ౧౪౩.

30 (ఊపిరి, గాలి, మొ) బిగఁబట్టు.

క మునిశ్రేష్ఠు లారయ్యెయ్య మోపి చప్పుడు
గా [illegible] ...
కాశీ ౪ ౧౨౧

౩౧ (స్రగ్విశేషములను) గ్రుచ్చు, కూర్చు

సీ. పువ్వులు బహువిధంబులఁ గట్టి ముడికొక్క-
భంగిగా జొత్తులు పట్టి యుత్తు
గా విగా ౧ ౧౦౪

౩౨ అంగీకరించు.

ఉ బంధులు మంత్రులున్ భరతుఁ బట్టరు
[illegible] ముఁడు పెద్దవాఁడు [illegible] ద్బంధురదో,
[illegible] ... భా [illegible] అయో ౧౪

౩౩ [illegible] కత్తికొను

మ . దీని చతుర్వేదిం జేకియం దాల్తునో,
తెఱని పట్టం దివమధ్య దూ[illegible]రుచి [illegible]
స్త్రంజరు లోవనివా, డిన పాలిండ్లను బెండు
బొమ్మగతి నుండె న్సందితం జాల్కనై ...
ఆము ౫ ౬౩.

౩౪ పాటించు, ఆదరించు

చ అన విని భీష్ముఁ డి ట్లనియె నా ధృతరాష్ట్రు
తనూజుతోడ నీ, జనకునిమాట పట్టుము ...
భార ఉద్యో. ౩ ౩౪౪

౩౫ చేయు, కావించు.

గీ ఎన్నికలు పట్టి పుంజంబు లేర్పఱిచి, పంటె
కట్టలు మఱి తోడుపడగ లూఁచ, కండె
లానరించి చాలించి కాఁపుటింతులు ..
శుక. ౨. ౪౨౩.

౩౬. లాగు; బిగలాగు.

సీ. మొగము పాన్ప్వయులకు మగుడింపకుండ
వాకట్టు మూలికవాగఁ బట్టి పట్టి ...
శశా. ౩. ౪౯.

౩౪. వహించు, పూను.

క. దుర్యోధనుఁడుల, గర్వము పెట్టఁగ ధవ
ళచ్ఛ, త్రము పట్టఁగ దుర్యోధనుండు గథ
పెకన్_లితేన్ ... వరాహ. ౨ ౨౪

(స. క్రి. అ. క్రి. చొచ్చు, ప్రవేశించు ; (లోపల) ప్రవేశించు

ఉ. [illegible] బంధుపాలబడిన తెప్పింపను ప్రదిదిప్తి
[illegible] శాకము పట్టుము [illegible]
తావ గ్రుచ్చిఁ బటి యోపుస, పాలు
[illegible] ఆము. ౨ ౯౩

(వ్యవ.) [illegible] చెంబులో నాచయ్యి
పట్టదు

(అ. క్రి. ౧. (కాలము) చెల్లు, కడచు)

క. అది యతివిస్తారము పె, క్కునివంబులం
చెప్పఁ బట్టుఁ గొంత దగం జై, ప్పెద నేఁ
బ్రథాన పురుషస, ముదయ సమాద్విధము
లెరతెలౌక్తులఁ దెలియన్
భార. ఆశ్వ ౩ ౧౨౧

ఉ. ... ఈ, యయ్యల పేఱు పేఁగ గాని
యోడఁగఁ బట్టు సహస్ర వర్షముల్ ...
శైవ. ౫. ౨౧.

ఉ. సుందరి రాచిబో సెదురు చూచుచు నుండకు
పట్టె వచ్చెచో, నిందునిభాస్య చక్కఁదన
మేఁగని చొక్కుచు నుండఁ బట్టె నీ,
సందడిచేతఁ జే యరుగఁజాఁగెరు ప్రొద్దు ...
విజ. వి. ౨. ౧౦౪. ఆము ౫ ౬౨.

౨ అగు, వ్యయమగు.

(వ్యవ.) ఇల్లు కట్టుటకు మూఁడువేలరూపాయలు పట్టును.

౩. కదలు, పూను ; పంతముపట్టు, చలపట్టు.

గీ. మందరాద్రిని మోయించి మాధవుండు, పట్టి తెప్పించె నిర్జరప్రతతిచేత. హర. ౬. ౪౯.

సీ. పారిజాతము నాసపడి పట్టి తెచ్చుట నాదా
ర్యమున దాని నడుగుపటుప ...
పారి. పీఠి ౧౪.

వ. ... మావంటి దీప్తాయుః ప్రాణులం బట్టము
పట్టుకొఁల కింత పట్టి పెనంగి యింతదుని
వస్తం బొలక మగలము
శ్రీ భా. ౪. ౨౧౧.

గీ. ఒకతె మనికి నాపెంచు గొప్ప దనిన,
నొకతె మగనికి నాసించు గొప్ప దనుచుఁ,
బట్టి యాడె నాంథన్ ప్రథమగంథ,
ప్రియుఁడు నిలు గ్న నిలువక పెద
రొదగ . శశా. ౩ ౧౯౬

క. ధగ నాదిశబరుఁ డొకకేకి, శరనిహతిం
గూల్చె ననుచు శబరులకెల్లన్, బరిమూర్పఁ
బట్టెనో యుగ, సురకోలము చెంచుకోలము
నాడుచు మహా . విక్ర. ౨. ౧౨౪.

౪ స్వస్థమగు, కుదురుపడు (ఇంచు. అని. ౪ ౯)

ఉ. . పేసినుం, సట్టును మాలి యిప్పు
డిటు బ్రుంగుడుపాటును బొందఁ జూచి
నా, కెట్టు మనంబుపట్టు .
భార. విరా. ౨. ౧౯౨.

౫. విజృంభించు, చెలరేఁగు.

ఉ. పట్టకమున్న, హై కుటిలీ పాణితలంబునఁ
బూర్ని కంగధము, సిట్లవితంగ బ్రేసి ...
[illegible] యు ౬౭౪.

శా. [illegible] దాంబిక యొంతపట్టెనవు గర్వో
ద్రేకి వై ... ప్రబోధ. ౨ ౬౨.

౬. పుట్టు, కలుగు ; విడువకుండు.

౯. కష్టం బిగతిఁ బట్టఁగ, రిష్టముతో వ్యథల
నాధర్శితరమణి, ప్రేష్ఠం దచ్చుట నిలిచి న,

కిష్టుండు చనుకేర క్రొంక్కి చేతులు
కొందెప్పి ... వరాహ. ౯. ౮౦.

ఉ. ... ఇల నే నోకరుండన వాసుదేవుఁడన్,
దక్కినవాఁడు నందక సుదర్శన శార్ఙ్గగదాది
హేతులన్, ద్రుక్కకి పట్టినన్ దెసలఁ
జాట్టిన నిర్మలకీర్తి పట్టునే ..
ఉ హరి. ౩. ౪.

సీ. పాథోధిజలయుక్తిఁ బ్రాఁచిపట్టినదికాకరులు
నాఁ దగుమరకతపుఁగరులు ...
ఆము. ౧ ౫౩.

క కుంభీనసములు ప్రేలిః, గుంభనమున గుంభి
హస్త గుసిఁటిధారా, గంధమునఁ రేయఁ
బగలుఁ, గుంభద్రోణములు పట్టి కురిసె
న్వావల్ ... కలిక. ౬. ౨౩

౭ కలదియగు

గీ. అఖిల తృణలతాతరునిచయంబు డీడ, పట్టె
నిట్టలంబుగ జడిపట్టుపాంసె
హరి పూ ౭ ౧౬౦.

(ఇట్లే చెదపట్టు, చీడపట్టు, చీమలుపట్టు మొ)

(వ్యవ) ఆపుస్తకములు చెదలుపట్టినవి

(బెల్లము చీమలు పట్టినది)

౮. అంటు.

(వ్యవ.) గుడ్డకు చాయ పట్టలేదు

౯. నాటు, సక్తమగు.

క మది నయ్యిరువురిమాటయుఁ, బదిలంబుగఁ
బట్టికొనుటఁ బట్టియు నెట్లుం, దుది నరి
యట్టులకాఁగల, యది య్యై యుండుటను
దాని కతఁ డోడఁబడియె
భార. ద్రో. ౫ ౩౧౨.

సీ. నరునిప్రతిజ్ఞ భూవర మున్నెఱుంగని యింతి
యతా చేసు నితఁడు నిప్పు, డాడినమాటలు
నంతరంగంబునఁ బట్టవు ..
భార. కర్ణ. ౩. ౧౦౧ విజ. వి. ౧. ౭౬.

౧౦. ఇముడు.

గీ. అమర నద్బాహ్యకరాంబుజస్తిమితదృష్టి, రమ్యపు
ఖ్రానవము గ్రోలురాజామదిని, యతిమదము
పట్ట దయ్యెఁ జంద్రావలోక, నంబునఁ
బయోధిఁ బొంగుపూరంబుపగిది
రఘు ౨ ౭౫

౧౧ పడు

ఉ. కొంచెపుమంచు పట్టుగతి గుబ్బల
మేనులఁ జెక్కులం గదంబించుచు ఘర్మ
బిందువులు పిచ్చిల వరాహ ౩ ౯౩.

౧౨ నిరుద్ధమగు, స్తంభితమగు

శా పట్టెన్ గంఠబిలంబు చెయ్యి దివియన్
రాదయ్యె వారాణసీ, హట్టస్థానమునందు
వ్యాఘునకు కిన్యక్రోణి భీతిల్లఁగన్

క భుజవాక్సం స్తంభంబునఁ, బ్రజనిలభయుఁ
డగుచు కాశీ ౭ ౧౦౭, ౧౦౮

౧౩ తగు, అర్హమగు

క ప్రట్టిగ నోలెఁ బురిశ్రీ, లెట్టవొ యున్నఁడును
జా చి యెఱుఁగనిమా కీ, పట్టు నించుక పడి
యుం, పట్టణమున వెఁగి చూపఁబట్టద
యనఘా హరి పూ ౮ ౨౦౩

౧౪ (కాటుక, మసి మొ) పాలు

సీ ఘనపదాయుసపట్టికఁ దమోంజనము పట్టనప
రాళ యుడివదీపార్చ యనఁగ వసు ౪ ౭

౧౫ అతికుఁకలుగు

ఉ. నానుపుఁగోకలుం బ్రతిదినంబును లేఁకె
యింతచక్కనా, పానుపు లేకపోయెనఁకె
పట్టిన సొమ్ములు లేకపోయెనే
[illegible]ంధ ౬౯.

౧౬. వ్యాపించు.

వ. పాదుపుగట్టుమిట్టలపట్టులం బట్టినశాలాతప
దట్టంబు చుట్టంబు లై చూపట్ట
వరాహ. ౧౧. ౨౯.

వి. ౧ గ్రహణము (క ˆ)

౨. (కి ˙తి ఎట్టు) పట్టుదల, కార్యదీక్ష; చలము

ద్వి అట్టివా రెనమంత్రుడు సకలకార్యములఁ,
బట్టిన గిద్దఁ దీర్పఁక జాలి కొలంవ
ుం రా బాల ౧౦ పా ౩ పం

ఉ మన్మరి మైనపట్టు గలమూఁకల ధైర్యము
గ్రుంగిపట్టులా, కున్మిడిఁ గ్రుంగి .
ల. వి ౧ ౨౪

౩ దళిమగుపూఁత, పూఁత

ఉ మాసినచీర గట్టుకొని మాసముతోడ నిరస్త
భూషయై, వాసెనకట్టు గట్టి నిసువాలిక
గుత్తిపట్టు వెట్టిలో గాసిలి
పారి ౧ ౯౯

క తెలపట్టు పెట్టి కోపవు, టిలు చొచ్చెర
గైక దశా ౨ ౫

సీ గొంతెలత్రొమ్మల గడితెంపుగోడలఁ బట్టును
బట్టును ఒసఁ బొసంగ ...
అచ్చ ౨ బాల ౩౩

౪ వాసస్థానము, ఉనికిపట్టు

క విను సంసృతి మృత్యువుప, ట్టనమా నిస్సంగ
వృత్తి యమరగృహము . .
భార శాం ౪ ౨౫

క కని వానిపట్టుఁ జేరుచు, దనపోటులచేతఁ
జెలిసి తిర తీక్షణ వా ౨ ౨ ౧౭౨.

గీ సీకఁ ఒప్పైనకాంచికాపుర మునందు
వి(క ౮ ౧౧౬.

౫ చోటు, స్థానము, స్థలము

సీ. అప్పునియుదయంబు నస్తమయము,
వరుసట్ట పోలిమో రైన మహాక్షేత్ర మంతయు
నొక్కండ యనుభవించి
భా౨ ద్రో ౨. ౨౦౪, హైవ. ౫ ౨౨.

ఉ. ... కాశ్యాద్రి వివిధానవావాకచాటిక వద
పింపెడు కేళి యొక్క ప్పు, ధ్వజకుఁ డున్న
పట్టునకు బేడుక యుల్లమునం దలిర్పఁగన్.
హైవ. ౫. ౮౧.

౬. స్థితి, ఉనికి

సీ హరిచందనాస్పదం బగు చనుగవమీఁదఁ
బట్టుఁ జేకొనుఁగాక భసితధూళి . .
హర ౪ ౨౭.

౭ చుట్టుపట్టు, చుట్టున నున్నస్థలము.

వ బంగారు గట్టుపట్టుకాలువి నిర్గమించు
సౌవర్గవాహిని జలావగాహంబునకు వచ్చు
నుచ్చైశ్శ్రవో వనస్తంబో మకరదంబకంబు
దంబు చం రా ౨ ౨౩

౮ అవకాశము

౼ అతనిచేత గంగమడువున విడువంబడి
కాలక్రమంబున నచ్చోటఁ దిరుగం బట్టు
గాలకున్న .. భార ఆ ౪ ౨౨౨.

౯ వైశాల్యము, వెడల్పు

వ పట్టు గిలపటి కెంపురా చట్టుచేలల
నెట్టుకొని - మనుచ ౩ ౨౭

౧౦ ధైర్యము.

క ముట్టఁబడి దీర్ఘసూత్రుం, డిట్టి ట్టరుగఁగ
నుపాయ మేది యొకనిచేఁ, బట్టువడెఁ దనదు
డెందముపట్టు ఎసలి చకితవిశల భావం
బ్రయిఁ హైడె భార శాం ౩ ౧౯౨

౧ సంగతి, మాట

ఆ బ్రదుకవచ్చు నొదలఁ బ్రాణంబు లుండిన,
బ్రదుకఁ గలిగెనేని భార్య గలదు, బ్రదికి
తీవు భార్యపట్టు దయ్య మెఱుంగు, వగవ
వలదు వైద్య వలదు వలదు ...
. భాగ. ౧౦. పూ. ౧౮౫౨.

౧౨. విషయము, ఎడల.

క. ... రా, కారూప యంత్రకళాప్తి, కారా
దులపట్లఁ బ్రజకు కవియింప నగుక్ ...
ఆము. ౪. ౨౪

గీ. భావజ్ఞరు ప్రధానం బెట్టిపట్ల నరయ .
కళా. ౫ ౯౩.

చ. చట్టుఁదనంబునఁ గడు మా, పట్టున గని
కిరముఁ జూర్మి బయలుపడంగా, బెట్టుకొని
కేల్పుటొజ్జల, పట్టి కచుం డోరిమతోడఁ
బను లావరింపక్ ... యయా ౩. ౧౧౩

౧౩. సందర్భము.

వ. ఇప్పట్టునం బట్టువడిన నన్ను విడిచిపెట్టి
ప్రాణంబు రక్షించిన యుపకారకిం బ్రియంబు
సేయుదు ననసేర్తుకే వైష ౨ ౮

౧౪. సమయము, కాలము.

ఆ. ప్రాణహాని వచ్చుపట్టున సర్వధ, నాపహారి
వేళయందు నదవు, సత్య మనృతమం బ్రస
త్యంబు సూనృతమని పరిగ్రహింతు రార్య
జనులు భార. కర్ణ ౩ ౭౭

శా. పుట్టినలోకిఁ బురిశ్రీ, కట్టినో రెయున్నఁ
డును జూచిరియుంగనిమా క్కీ, పట్టున నించు
కవడి యూ, పట్టణమున మెలఁగి చూడఁ
బట్టెద యనఘా .
హరి. పూ. ౮. ౨౧౩ శా. ౧ ౯౫.

౧౫. పరిమితి, కొలఁది.

వ. కన్నరదేవండు సోమేశ్వరమహాదేవరకు
గుడిసైరితి దిక్కున విషువుసంక్రాంతినిమి
త్తమునందు రేసుమళ్లపట్టు ధారవోసి దేవ
భోగముగా నిచ్చితిమి ...
౧౦౭౫. చెన్నపల్లిశాసనము.

౧౬. ప్రాప్తి పొందుట.

ఉ. . . . మిము నర్భకులం గొనివచ్చి కాంక్షతో,
నింతలఁజాలిగాఁ బెనిచె నిన్నుఁడు సౌఖ్యము
పట్టు గాన దీగొంతి యశోదుఃఖములఁ
గుండుచు నుండును భాగ్య మెట్టిదో
భాగ. ౧. ౨౦౯.

౧౭. రీతి, విధము

క. నీపట్టు గలుగువాఁ డై, చేపట్టుంగుంచ మైన
చెలువుని నొకనిం, జేపట్టి రతులఁ దేలక,
యే, పట్టున రాజు రిచ్ఛయించితి వబలా ...
శుక ౧. ౭౭

ఉ. అతనిఁ జెందనేర్చుచే, భావజదుర్వి
కార మొకపట్టున నేఁ డిది నావినోదముల్.
పరమ ౩ ౨౫౭.

(వ్యవ) వాఁ డొకపట్టున లొంగువాఁడు
కాఁడు

౧౮ అవలంబనము, ఊఁత

సీ. తెరువున నర్గళాదిక మేది చేతి కందినఁబట్టు
విడువక పెనఁగి పెనఁగి ప్రభా ౫. ౨౮.

శా పుట్టంధుండవు పెద్దవాఁడవు మహాభోగం
బులా లేవు నీ, పట్టెలం జెడిపోయె దుస్సహా
జరాభారంబు పైఁగొప్పె ...
భాగ ౧ ౩౧౧ వరాహ ౧౨ ౩౧

౧౯ కారణము, హేతువు

ఉ. బుద్ధులు సెప్పె జగంబు లేలఁగాఁ, బట్టము
కట్టి పెంచినకృపానిధి బ్రహ్మకళానిధిజ్ఞుఁ
డే, పట్టుక గుబ్బిజాతి సిరపట్టినఁ దొట్టిన
పొట్టకొవ్వునక్ . . భాగ ౬ ౭౮౦

(మూ: ఐశ్వర్యాన్వాథర్యాంధ గం శా
౬. ౯. ౨౯

సీ ... పుష్కరంబునఁ బుట్టె నప్డ పుష్క
రంబు బ్రహ్మకు నాదినాఁ బట్టయ్యె
బట్టొకో భార శాం ౪. ౮౪.

౨౦. కెట్టి కిలుటిలు కరచరణాద్యవయవములను
ఇటు నటు కదలకుండ నడుము. (శ.ర.)

౨౧. మందిరము, ఇల్లు

గీ. ఇరవు చెంకి యమునికి యిక్క యిల్లు గేము,
మనికి పట్టు బిడారు కొంప యులు నెలవు,
నట్టు శా వనమందిరనామము లగు .
సాం. ని ఘా. ౫౬.

౨౨. గోమయము, ముగ్గు, మొ. వానితో రచిం
చెడి యాకృతి విశేషము.

ఉదా : సంక్రాంతిపట్టు.

వ ... చండాలుండు సమ్మతించి మణికర్ణికా
ప్రాదంబు తీరంబున గోమయంబునం బట్టు
చేసి ... కాశీ ౮ ౨౪౬.

౨౩ బంధుత్వము (క ర)

౨౪. కథాభాగము, ఘట్టము

(వ్యవ.) ఇది మంచిపట్టు శ్రద్ధతో వినుము.

౨౫. గాఢ్లీనము, పూర్వము అవులుండుచోటు

సీ ... అశితము పట్టు పెంట నాఁ దనరు
చుండు . ఆం భా ౨. ౨౬౧

(ఇట అశితంగవీనము అని యుండవలెను)

విశే. (సం. పాత్రకః). అర్హము, తగినది

చ. అలిగి మగండు వచ్చిన కులాంగనయున్ శశి
గ్రుంకి నట్టిక, ద్వితీయును బోల్పఁ బట్టగుచు
వారిజబాంధుఁడు లేనిదీనతం, బొరసి కృపైక
భాజనతఁ బొందిన యప్పురి
భార. మాస. ౯౭

శా. పోరిఁ దగి మర్దింపం దలంచెని శం,
కింపం బట్టొకొ వారు బ్రాహ్మణులె యేకీ
భైన సైరింపఁగన్ ...
భార. ఉద్యో ౩ ౧౦౩.

ఆ. భూమిమీఁద నిట్లు బోరగిలంబడి, మద్ర
నాథుఁ డొప్పె మానవేంద్ర, లేమయురము
నందు లీలమై బ్రాలిన, బ్రాణనాథుఁ బోల్పఁ
బట్టు గాఁగ . భార. శల్య. ౧. ౨౭౬.

౨. దృఢము, గట్టిది.

చ. ... ప ట్టగుచుట్టు వాల్వట్టులం బొట్టులు
చట్టలు బిట్టు తగిల్చి యిట్టట్టు సేయుచు ..
అచ్చ రా యు. ౩౬౪.

౩. నిజము, యథార్థము

క. దిట్టతనంబుగ నీ విపు, డిట్టట్టు వచింపకుండ
నెద సన్నికలం, బట్టుగఁ జెప్పితె యొులు
కత, పట్టావలంబ లిత్తు నెలమి వలంతము
సరిమిన్ ... వేం మా. ౫. ౭.

క. అట్టి మహేశ్వరుఁ డితటికి, నెట్టిన రాఁ
గలఁడు చెలుప నీయజ్ఞము నీ, పుట్టిన
దేహముతోడను, పట్టుగ శివుఁ జేరరాదు
పరిమార్చి మిలన్ . వీర ౧ ౧౫౪.

౪. అధికము, అతిశయించినది.

౫. నిట్టూర్పులం దఱు చయ్యెను, గట్టులదొర
కలికి కలికి కన్నులయందున్, రెట్టించె ధవళ
కాంతులు, పట్టుగఁ గనుఱెప్ప లలసభావము
నొందెన్ జాహ్నవీ. ౧. ౯౧.

చ పట్టుగ నిక్కుచున్ మదముఁబట్టి మహాత్ములఁ
దూలనాడినం, బట్టిన కార్యముల్ చెడును
బ్రాణము పోవు ... భా. శ. ౨౨.

సీ ఒక్కండు పట్టుగా నూకొనఁ దబ్బిబ్బుపాటు
గొల్లసివాలు పాడుకొనుచు ...
కువల ౨. ౧౧౪.

(వచ్చిన త్రోవపట్టు = (పని జరుగనపుడు)
పోవు; పాతిపోవు.)

చ. యుత్త సువర్ణకల్, విరియఁగ ఖడ్గశాల
ములు వ్రేసిన వచ్చినత్రోవ పట్టిరి ...
ఉ. హరి. ౧. ౪౦.

(పట్టునఁబడు = అఁగు, నిలుచు.)

సీ. పర్వ నిట్టూర్పులు పట్టునఁబడ వొండెఁ బొం
దిమ్మగాఁ బాసి పోవదొరెడె ...
- - - ఉ.-సం. ౫. ౫౭౨.

(పట్టునఁ బడుచు = నిలుపు, ఆఁపు.)

గీ. ఆదరి కోర్కులు చిట్టుముట్టాడ వెదగు,
పడిన యుల్లంబు పట్టునఁ బఱపఁ దనకు,
వశముగా కున్న సెంతయు వంతఁ బొందు
భార విరా ౧ ౫౯౧

(జలముపట్టు = జలాశయము, నీటిపట్టు, బావి)

క ఈజలముపట్టె చూడు మ, వాఁగమునఁ గప్ప
బ్రువ్వులఁట యందుఁ బ్రజక్, పూజింప
వానికెల్లను, గానఁట రొంకకప్ప యట్టి
సావులు గలవే కేయూ ౩ ౧౫౯

(మందపట్టు = గోష్ఠము, గోవు లుండు చోటు)

గీ మంచి మురిభేను వుదయించు మందపట్టు,
ఆవి సౌభాగ్యరాశి యాయంబు రా
చిత్రభా ౫ ౫

విడిపట్టు = విడిచోటు

సీ. భామరావాసములు విడిపట్టు లౌనఁగ
రుక్మి ౩ ౧౪౫

వీడుపట్టు = విడియుచోటు

వ. అని వీడుపట్టుగాఁ దగియొడునట్టు
భాగ ఉద్యో ౩ ౧౫౫

(వేఁట —) మృగస్థానము, వేఁటాడు చోటు)

చ తలఁపఁగ పట్ట మనోభవు వేఁటపట్టు
మూర్ఖలసవావాస మన్విరమానంతతతాకము
నొందెఁ గార్యతిక కా సం ౫ ౫౭౪

(పట్టియిచ్చు = అప్పగించు, సరిమ చేయు)

ఆ ఇచ్చ వాక్యమునఁ జెప్పినయశరీరి, కంసు
నీకు భయము విడుగులఁ, గలిగాకేమి దీని
కన్నబిడ్డలెల్ల బుట్టినపుడె నీకుఁ బట్టి
యిత్తు. వి పు ౮ ౧౩

సీ వెఱవఁ గాటుకకంటి పాలపుఁజూపెడ
లౌనఁ బట్టియుండెదఁ ద్రోవఁ బట్టియాయ
విజ. వి. ౧ ౫౬

(పట్టిచూచు = గ్రహించు, విమర్శించు)

సీ బలితంపుగుబ్బలఁ బట్టిచూచెదగాని నను
వాఁడిగోరున నొక్కరాదు
దశా ౧ ౩౧౧

వ చేతికొలందిఁ గాఁగిటను జేర్చినఁ గన్నియ
చిన్నిపొన్నిమే, లర్మిలఁ జన్నుగోయిదరి
ముచ్చట గావలెఁ బట్టిచూచినన్

(పెద్దనాగావు = మహచాత్రాగు)

(పట్టుపెట్టు = స్థైర్యము కలిగించు)

ఆ అనుచు సంచలించు నడియాఁ ,
గాఁ దలఁచి ధృతికిఁ బట్టు పెట్టి
భాగ ౧ ౯౯౯

(పట్టువదలు = పటుత్వము)

సీ పుంబాము నెత్తుఁ బాల్యమి నా నా
భ్యాస నైపుణిశక్తి పట్టువదల
పా ౧ ౬౭

(పట్టువాయు = అవలంబము పోవు

మ కొడుకుం గూఁతురుఁ బట్టువాసినఁ బరిత్య
క్తాన్యవృత్తిస్థలై కాశీ ౧౦ ౧౭౪

(వ్యవహారములందలి ప్రయోగ విశేషములు)

పెద్ది పట్టినదీడు వానికి దయ్యము పట్టినది కిరూప్యాగము నోరు పట్టినది ఆ మురుగులు నా చేతికి పట్టవు ఆ సీసాకు ఈ బిరడ పట్టదు చిన్నపాత్రము చాల నీళ్లు పట్టవు కాళ్లు నొప్పులచేత వాఁడు పట్టిపట్టి నడచు చున్నాఁడు చిట్టకూఁతి పట్టినది ఆ దూడ ఇంకను కోఁత పట్టలేదు చొట్టు కాటుక పెట్టెదను పట్టుము జొన్న వెన్నువేసినది కాని ఇంకను గింజ పట్టలేదు పట్టుపట్టి వ్రాసినచో వ్రాఁత కుదురును ఇంత చిన్న పనికి అంతసేపు పట్టునా? ఈ యర్థము ఆ శ్లోకమునకు సరిగాఁ బట్టలేదు. సూర్య గ్రహణము రేపు పట్టును వాఁడు ఈ పెండ్లి

విషయములో గట్టిపట్టు పట్టినాఁడు అంత మాట ఆ పిల్లవానినోటఁ బట్టదు వాని కాళ్లు రసపట్లు పట్టినవి చీఁకటిలో నాకు ఎనిమిదిపట్లు వచ్చినవి నాకర్లు పనిలోనికి రానిదినములలో వారి జీతము పట్టివేయుదురు వాఁడు ప్రాణాయామము పట్టినాఁడు పాము వాని పగ పట్టినది ధాన్యము సంచులలోఁ బట్టినారు వాని [illegible] ద్రబట్టిన [illegible] వచ్చే [illegible] బ్రహ్మ[illegible] పట్టి వాని [illegible] తెరి [illegible]ట్టుదురు అన్నము పెట్టినము ఒడి పట్టుము పులుసు పోయుదుము గిన్నె పట్టుము మాత్ర వేసెదరు నోరు [illegible] పిల్లవానికి నీళ్లు పట్టుచున్నది [illegible]ట్టు పట్టవని పదిమంది పరుగెత్తినారు (ఇట్టి వాక్యములు కలుచు ఆమ్రేడిత రూపములలో నుండును)

వాఁడు పట్టువుగ సమయములైనను నడువలేఁడు ([illegible] ని [illegible] వాక్య[illegible] లందే [illegible])

మంచము [illegible]నికి పట్టును వాని కోఁగు నల్లమందు [illegible] పట్టియ్యలేదు ఔషధము చేత మందు పట్టియ్యలేదు వ్యాయామ[illegible] వాని వ్యాధ్యము పట్టలేదు

ఆ మందు రోగమును పట్టలేదు (గ్రా)

పాపెకు వానికి పట్టిన దిల్ల[illegible]గాయమును కుట్టిన దెల్ల ముత్యమును అన్నన్నది

(కాఁ బట్టి[illegible] దేటికి [illegible] అన్నది)

జ. పట్టుకాటు, పట్టించు, పట్టించుకొను, పట్టింపు, పట్టిచ్చు, పట్టిముట్టాడు, పట్టఁగొమ్మ, పట్టుఁగొమ్మ, పట్టకత్తి, పట్టకాటు, పట్టకోడు, పట్టుకోలు, పట్టుదల, పట్టు పట్టాంగము, పట్టుపడు, పట్టుపట్టుచు, పట్టుబడి, పట్టుసారువ

పట్టు². వి (సం. పట్టః) ౧ ఒకజాతిపురుగుల వలనఁ గలుగుదారము ౨ ఒకజాతి పురుగు వలనఁ గలుగు నారకపు నుండిదారముతో చేసినబట్ట చూ పట్టుచీర

సీ. అచ్చపుపెన్నెలవాయు [illegible] జాలు
[illegible] పట్టి
నైష. ౬. ౨౨

సీ. [illegible]
[illegible]
ఆము. ౯. ౧౯

మ. అంచులఁబడిన [illegible] దువాళించు
ప్రౌఢమ్మ[illegible]పట్టు మరకతావి
ర్భావితంబిచ్చె
వసు. ౫. ౯౭. ద్వా. ౧. ౩౯

(వి౯) ఒకజాతిపురుగుల వలనఁ గలుగు [illegible] మేలునూలుతో నేయబడిన

వ. [illegible]పట్టకంబట్టు[illegible]
[illegible]

సీ. [illegible]
[illegible]
ఆము. ౯. ౯

(పట్టుచాఁప = పట్టుతో చేసిన ఆస్తరణ విశేషము)

చ. [illegible] పట్టుచాఁపలు పగడాలగోళ్ల
మంచములు ప్రబంధ. ౯౦౫

ఉ. పద్దులకుఁ [illegible] బంజరుభూషణాలు,
[illegible] పట్టుచాఁపలు
హం. ౫. ౩౯౦

(పట్టుచీర = పట్టుతో చేసినచీర, పట్టాంశుకము)

సీ. [illegible] పట్టుచీర [illegible], పట్టాంశుకము
ఆం. భా. ౨. ౧౫౨

సీ. నీ పుట్టుగోఁచియు నీ కాలిచెప్పుల ల్వారి
కాంతలఁ బట్టుచీర కాదె ...
వైజ. ౩. ౧౦౩. ఉ. రా ౩. ౧౦౨.

పట్టుచుట్టు = పట్టుపంచెల మడుపులు.)

వ. ... మాలాకాదిచాపాంతర్ద్వీపపతు లంపిన
పట్టంపుఁ జీనుంగులు పట్టుచుట్టలు
దశా. ౧ ౧౪.

సీ. పట్టుచుట్ట లసోక పరిమళ పేటిక లకలంకరత్న
పల్యంకికలును ... ఉ రా. ౪ ౨౬.

(పట్టుజబ్బులు = పట్టుతోఁ జేసిన వస్త్రవిశేషము)

సీ. జెల్లలు పీరంచువలిపాలు బరులును పట్టు
జబ్బులు మంచిపగళ్ళసాలు ..
ధనాభి. ౩. ౩౭

(పట్టుజానము = పట్టుతోఁ జేసిన జీను.)

సీ. పచ్చనిపైరాణి పట్టుజానంబును దం తైవ
పసిఁడిపల్లంబు దనరె . . ఇందు. ౨ ౫౪.

(పట్టుదిండు = పట్టుతో జేసినదట్టి)

సీ. కెంపులఁబట్టుదిండుపైఁ జెలు వొందుగంటల
బంగారు కెంపులక్రొందు రంగు లీన ...
నీలా. ౧. ౬౫.

(పట్టునూలు = ఒకజాతి పురుగువలన గలిగెడు
ఒక దినుసు మేలైననూలు.)

వ. ... పట్టునూలి యల్లికచేత్రాళ్ల గమకంబు
లును ... ప్రబంధ. ౬౭.

(పట్టుపంచె = పట్టుతోఁ జేసిన వస్త్రము, పట్టు
బట్ట, కౌశేయము.)

గీ. బసిమి గనుపట్టు నునుఁబట్టుపంచెవాని .
ఉ. రా ౫. ౯౫.

(పట్టుపుట్టము = పట్టుతో జేసిన వస్త్రము.)

సీ. పైకాలవల్లికా జలధి యిచ్చిన పచ్చపట్టు
పుట్టము గట్టిఁ బరఁతి చెంగ లె ...
దశా. ౨. ౨౫౨.

(పట్టుబంతి = పట్టుతోఁ గట్టిన చెండు.)

సీ. లలితాంగనల చెక్కులతోఁ బట్టువచ్చికేల్
పట్టుబంతులగుట్టు బైట నుంచి ...
ఉ. రా. ౭. ౧౪.

(పట్నూలు = పట్టునూలు.)

ద్వి వాటంబుగా బంతివరె సిగవైచి, పాటింపఁ
దగు జాతిపట్నూలు గట్టి ...
ద్వి శ సా ౧ క గా ౧౭ పం

ప° పటుకలి, కటుసాలె, పట్టుసీనువు, పట్టు
పటంగము, పట్టుపురుగు.

పట్టుఁగొమ్మ = పట్టుఁగొమ్మ వి (పట్టు +
కొమ్మ) ఊఁతకోల, ఆధారము, ఆశ్రయము,
ఉనికిపట్టు, వాసస్థానము.

సీ కరుణారసంబు తెక్కలికాఁడు మదిచొక్క
పాతకంబుల పాలిపట్టుఁగొమ్మ
రాజ చ. ౨ ౨౧

ద్వి. నాకేలి చెలికాఁడు నాపట్టుఁగొమ్మ, నా
మెచ్చువలరాజా నన్నేలురాజా
ద్వి. పారిశ్చ. పూ. ౨౫౩౫. పం.

సీ. వీణఁ బలికించు చెలవాగ పదుసాల్గువిద్యల
పట్టుఁగొమ్మ ... భీమ. ౧. ౪.

ఉ. లౌకిక వైదికాచరణజాలమును వై పారిభక్తి
నుత్తమ, శ్లోకులం వీ రనం దగిరి కూన్వృత
లక్ష్మికిఁ బట్టుఁగొమ్మలై ..
పాండు ౪. ౨౭౫. విప్ర. ౧. ౭౪.

పట్టుఁగొమ్ము = పట్టుఁగొమ్మ. వి. (పట్టు¹+
కొమ్ము.)

చ. ఘనభుజ విక్రమోన్నతుఁడు కౌరవకోటికిఁ
బట్టుఁగొమ్ము మ, మ్మని మొనఁ దూలఁద్రుచ్చిన
మహోత్ముఁడు కర్ణుఁడు ...
. కార. కాం. ౧. ౬.

మ. దండకేసం గండదవ . . జయలక్ష్మి లీలకుం
బట్టాంగో, హృదయవిశాల్యుద్రిక్తి శాస్పదంబు.
రామా. ౧. ౯౭.

క. తిమ్మ ధరాస్థలపట్టుం, గొమ్మ వివేకాది
సకల గుణరత్ననిధా, నమ్మ్ముఁ ద్రిపురారి
యమగుణం, దమ్ము నబుధజనము సంతతమ్ము
నుతించున్ ...
హర. పీఠి. ౨౩ (క్రొత్త ప్రతిపా)

పట్టుకత్తి. వి (పట్టు¹+కత్తి) విం-సార్థమై చేతిలోఁ నుంచుకొనెడి కత్తి; అనుకత్తి, ఊఁతకోల

సీ. నై నల్లకమ్ముల పచ్చరమ్ముల దోలపావల
చేతిలోఁ బట్టుకత్తి శుక. ౨. ౪౧౨.

పట్టుకాలు = పటుకాలు. (√పట్టు¹.)

సీ. కమల కర్ణికరాయి కదునొప్ప కేతకీప్రసవ
దళంబులు పట్టుగాళ్లు ... ప్రబంధ ౪౪

చ. గరళపుసుద్ద లోహ మదగాఢ మహాశని
కోట్లు సమ్మెటల్, హరనయనాగ్ని కొల్మి
యుగాధిపు కోరలు పట్టుకాళ్లు ...
అప్ప. 3. ౩౭. ఆమ. ౪ ౧౭౩.

పట్టుకొను = పట్టు స క్రి (√పట్టు¹) ౧. గ్రహించు, చేకొను, కైకొను

మ. ఎనయం గల్గిన కూర్మిభృంగిరిటుఁ గానీ
తండుఁ గానీ నికుం, భుని గానీ కయుదండ
పట్టుకొని ... భీమేశుఁడు ... అరుగున్ . .
భీమ. ౧. ౧౧౧.

క కాంచనపక్షం బగుగా, యంచం గనుఁగొని
నృపాలుఁ డనురాగమతో, వంచించి పట్టు
కొనియెద, నంచుఁ దలఁచె వైషఘటన కను
మూలమున ... నైష. ౧. ౯౯.

ఉ. కన్నుఁ దివిరుఁబొలు కన్నప్పుత్రప్రతి, కన్న
ముమ్ము గాఁగ ఖండపురము, కామునఁ గంటుఁ
తోడ నంటంగఁ బట్టున్, నిలువు నిలువు
మనెడుమాలుగతోడ ..., కాశీ. 3. ౧౧౯.

౨. బంధించు, బలాత్కారముగ వశపఱచుకొను.

వ. ... లక్ష్మణుండు నగ్నశేమధరుం డై యక్కాం
దలంబులు గొని పాతిన సుదంతుండును
కానిపించుండన పాటి పట్టుకొనుడు ..
భార. ఆది. ౧ ౧౦౧.

వ. ... కట్టాయితం బై యుండఁగా జగదెట్టి
చేల్పుతోడిం బట్టుకొనువా డై చుట్టుముట్టిన.
హర. ౫. ౫౩

3 అనుసరించు, వెంబడించు

వ. ... సుకుమారుండు చెరువుకొమ్ము దాఁపలం
బట్టుకొని విపినఖండంబునడుముగాఁ బక్క
ణంబునకు దక్షిణంబుగా నొరసికొని పోయె.
శివరా. 3. ౧౦౭.

వ. ... దక్షిణముఖు డై రెండుపెద్దకొమ్మల
నడుమంగాను రెం డూళ్లనడుము దారి
పట్టుకొని చింతలకూరుపుడంగా దేవరపల్లి
ఊరిముందటి బయలికి వెళ్లి ...
ద. శా ౪. ౧౩౪౫.

వ ... నట్టనడితెరువుం బట్టుకొని ...
ఉ. రా. 3. ౨౭.

౪ రమించు.

వ అంబురుహాసనాది యోఁడుపట్టిం బట్టుకొనిన
పట్టునను ... హర. ౫. 3౯.

౫. అపహరించు, కొనిపోవు.

క ఎవ్వండు పట్టుకొనియెనో, యవ్వాఁడును
రొంటు నన్నుయుదిరొయు రొయుఁగో, వెవ్వని
దండింతును సతి, నెవ్విధమునఁ దెత్తుఁ జెప్పు
మీదక్ష చరిత్రా ... మార్కం. ౫. ౧౩౭.

(అ. క్రి. ౧. కలుగు, పుట్టు.)

వ. ... నీవందను వలనిం జనిన హృదయమునకు
లతోఁ దదీయ కార్త్య చింతాభరంబు పట్టు
కొనఁ దదను బంధ సంశోధనంబులు సేయు
చుండి రక్కడ ... భార. శల్య. ౨. ౪౭.

ఉ. ... వైదికకర్మచారి జనకత్వల సీమదిఁ బట్టుకొన్నయయ్యు, స్మార్తము హీనమానవు మనంబునఁ బుట్టిన పుత్త్రికోరస, స్వామ్యములఁ దీర్పఁ జొప్పడు. భార. శాం. ౧. ౧౦౧.

చ. పలికిన నుల్కుపాటు మదిఁ బట్టుకొనంగ వెలుంగుదిక్కుఁ జూ, డ్కులు మరలించి దశకు. ౨. ౪౭, నిర్వ. ౧౦. ౧౧౪

౨. (వాయురోగము, వెం. వానిచేత) బిగిసికొను.

ఉదా : మెడ పట్టుకొన్నది. (శ. ర.)

విశేష ప్రయోగములు

(i) ఎవ్వరును నాపరుగు పట్టుకొనలేరు.

(ii) నేను తెలియక యన్నమాటను వీరు తప్పు పట్టుకొనకూడదు.

పట్టుకొల్పు. స. క్రి (√పట్టుకొను). ౧. కలిగించుకొను, పుట్టించుకొను.

ఉ. దీని నిరోధము మాన్పఁగా, నేరఁ దకారణంబు మది నెవ్వగ లేటికిఁ బట్టుకొల్పఁగన్ భార. ఉద్యో. ౨. ౨౪౦.

౨. నిలుపు, నిలుచునట్లుచేయు.

సీ. భామిని పదాబ్జ విభ్రమ మెంతఁ గెలించుఁ బడఁతి చెయ్వులు మదిఁ బట్టుకొల్పు ... భార. విరా. ౨. ౨౯౨.

౩. కుదురుపఱచు.

మ. పరవాక్యంబిటు లెట్టకేలకు విలీనం బైన చిత్తంబు సుస్థిర భావంబునఁ బట్టుకొల్పి కొని ... నిర్వ. ౧౧. ౭౦.

గీ. పలుల సంప్రాప్తములరయఁ బాంథ! యవలి, ప్రాప్తములరయఁ సమతఁ బైఁ బట్టుకొల్పి, ప్రాణి సుఖదుఃఖములు మదిఁ గానఁబడవి, యోర్చియు సంతుష్టిఁ దనరుదు నఖిలములను. భా. శా. ౧. ౧౬౩.

౪. స్థిరపఱచు, నిరర్గళపూర్వకముగఁ బాటించు.

గీ. అట్టిజగమెట్టి గాడుపుపట్టి గట్టి, దిట్టతన మిట్టి దనుమాటఁ బట్టుకొలుపు, నెట్టివారికి వెట్టు. సమీర. ౩. ౨౭౨.

౫. అంటనిచ్చు, సోఁకనిచ్చు.

మత్తకోకిల. . . పితృపుత్ర బంధులపాశ స్వాభావికం బని కోవిదుల్ మదిఁ బట్టుకొల్పరు కోపమున్ ... ప్రబోధ ౫. ౩౯.

పట్టుజీనువు. వి. (పట్టు²+జీనువు) పక్షి విశేషము.

(పికిలిపిట్ట - అనికొందఱు. అని శ ర.)

చ. పగడపుఁ జెట్లలన్ మణిపట్టుగఁ గట్టినపట్టు జీనువుల్ ... వసు. ౧. ౧౧౪.

సీ. పట్టుజీనువు కొంగ పాపేరు పిచ్చుక పోలిక పిక్కిలి మీలముచ్చు ... హంస. ౩. ౧౨.

పట్టుదల. వి (√పట్టు¹) వదలనిపట్టు, అభినివేశము. (శ ర)

పట్టుపటంగముచీర. వి. (√పట్టు⁴) వస్త్ర విశేషము.

చ. ... పస పిరువ్రాఁతకెంపు మిరవ పట్టుపటంగముచీర గట్టి ... పాంచాలీ. ౧. ౬౭

పట్టుపటాంగము. వి. (√పట్టు¹) పట్టుదల.

(వ్యవ.) వానికిని మాకును పట్టుపటాంగము వచ్చినది.

పట్టుప(వ)డు. అ. క్రి. (పట్టు¹+పడు). ౧. గృహీతమగు, చిక్కు, లొంగు.

ఆ. చిక్కుపడియు దొరకెఁ జేపడె నగపడెఁ, దవిలెఁ బట్టువడియెఁ దగిలువడియె, వచ్చె నన గృహీతి మఱియు నమరఁదగు ... ఆం. భా. ౩. ౧౧౫.

క. మీ రెవ్వరయ్య ద్రుపదమహారాజుచే నిట్లు
కృపణు లయి పట్టువడక, మీకే వలసెనె
యహాహా ... భార. ఆది. ౭. ౨౯

ఆ. పట్టువడ్డ క్రముచ్చువగిదిఁ బాంచాల భూనాయ
కుండు దనకు నాసచేటు, రాక కుమ్మలించి.
భార ఉద్యో. ౪. ౩౨౧

౨. లభించు.

ఉ. ఎట్టుగఁ జాటుపడ్డ నొకయించుక ప్రాప్తము
లేక వస్తువుల్, పట్టువడంగ నేరవు ...
భా. ౪ ౧౯

శా. ఆవిధము శుక్లగతి గను, భావమునకుఁగాని
పట్టువడదు విషము శు, క్లావేశము సంక
ల్పజ, మావాసము శుక్లమునకు నఖిలాంగ
కముల్ ... భార శాం. ౪. ౩౦౫

ఆ తలఁపులోన మున్ను దలఁచిన రూపంబు,
పట్టువడుట జన్మఫలము గాదె ...
ఉ. హరి ౪. ౧౩౮.

౩. కలుగు, పుట్టు

గీ. అట్టి నీహార మఖిలదిగంతరములఁ, బర్వ నీ
రంధ్ర మై కఱపప్పులకావ, శోధయావత
యవనికారుచిర ధవళ, పటుపటుత్వంబు
దనయందుఁ బట్టుపడఁగఁ ...
కవిరా. ౪. ౧౪౨.

గీ ... ఇట్టుఁగట్టివాడఁడ లెట్టుగాఁ బట్టు
వడిరొ ... నీలా. ౩. ౨౯

౪ విదితమగు, తెలియవచ్చు

సీ. నాతి నిట్టి దని యింతి నీకమ్మనం జెన్ని
భంగుల నరసినఁ బట్టువడదు ...
భార. విరా. ౨. ౪౬.

పట్టువ(వ)ఱుచు. స. క్రి. (√పట్టుపడు) - పట్టుపడఁజేయు. ౧. (అనునయాదులచే) లొంగదీయు, వశపఱుచుకొను.

క పట్టభద్రుఁ జేసింగాఁ జే, పట్టుదు నిపుఁ దనయు
రాజ్యభారవహులంగాఁ, బట్టము గట్టుదు నని
వనిఁ బట్టువఱచుకొంటిసత్యవధ నెందల
కుమా ... కృ. శకుం. ౩. ౧౩౭.

గీ చెలువ దనచెలిమికత్తెలఁ బిలిచి నాకుఁ,
గూర్చుకున్న శివ కేవ రీతొమ్మలందు, వారు
నేకొని రక్షింపవలయు మీరి, ప్రాంతిగా నని
యందఱఁ బట్టువఱిచి ...
హ. వం. ౭. ౭౨౪.

వ .. అని యాజ్ఞశిశుపాలుం బట్టువఱచుచున్న
ధర్మరాజునకు భీష్ముం డిట్లనిరెను ...
భార సభా. ౨. ౨౧.

(మూ: తతో యుధిష్ఠిరో రాజా శిశుపాల ముపా
ద్రవత్, ఉవాచ చైనం మధురం సాంత్వ
పూర్వ మిదం వచః ...
సం భార. సభా. ౪౧. ౧.)

౫ తక్కువచేయు, న్యూనముచేయు.

సీ. ... గజంబు గండునఁ జాఁగిన తొండంబు
లయసమవర్తి దండములీలఁ బట్టువఱుప ...
భార ద్రో. ౧. ౩౧౬.

పట్టుపురుగు. వి. (√పట్టు²) ౧. పట్టువంటి వర్ణముగల ఒకదినుసు పురుగు, ఇంద్రగోపము.

(శ. ర.) ౨. పట్టునూలును కలిగించు పురుగు.

(వ్యవ.) పట్టుపురుగు కోశమునుండి వచ్చిన పట్టు బాగుచేసి పట్టుబట్టలు నేయుదురు.

పట్టుబడి. వి (√. పట్టు¹) ౧. ఏదే నొకదాని క్రింద వ్యయమైన ధనము. శ. ర.) (పెట్టుబడి. అని వాడుక). ౨. పట్టులు.

(వ్యవ.) ఆకళ్లములో మాయింటిలు బస్తాల ధాన్యము పట్టుబడి అయినది. ౩. ఉపాయము.

గీ. తపము చేసెద నని మదిఁ దలఁచినపుడె,
వెంగటము వచ్చి నిలిచె శ్రీరంగధాముఁడట్టి

కోరడుకో కోకపట్టుబడికి,నింద్రము సంతోషమే
పని రొంచవచ్చు శ్రీరంగ ౫. ౧౧౬

పట్టుసారువ. (వి పట్టు¹) మోటద్రొక్కువాఁడు పట్టుకొనుటకు గుంజలోఁజేర్చికట్టిన పంగల కొయ్య శ. ర.)

పట్టు(టు)సాలె(లియ) వి. (సం. పట్టశాలకం ప్రా. పట్టసాలయా) తంతువాయభేదము,పట్టుతో వస్త్రములు నేయు నొక జాతివాఁడు

సీ. తంతువాయాభిధదనరు ... తద్భేదముల్ ...
సాలెవాఁ డనఁ బట్టుసాలెవాఁ డనఁగను...
ఆం భా ౨. ౭౩.

వ. ... కేడుకం జూడవచ్చిన యవ్వేటి మేటి
సాలె యగసాలె పటుసాలె వాసె వైజాతి
సాఁకు లెకులకొమరులు ...
ఆము ౪ ౩౫.

పట్టెడ. వి. ౧. మంచము లోనగువాని కల్లెడు నవారు.

వ. పట్టియల నలవరించి యల్లిన పట్టుపట్టెడ
యును బట్టెడపయిం బఱచిన హంసతూలికా
తల్పంబును . అని. ౨. ౬౧.

(వ్యవ.) ఆ మంచముపట్టెడ మాసిపోయినది.

౨ ఎద్దు కక్కుగుఱ్ఱము మున్నగువానిని గట్టుట కుపయోగముగా నూలితో చేసినపట్టె

ఉ. రాజామది కెక్కుడునట్లుగ దీని మిత్తికం,
బుత్త మటంచుఁ బట్టెడలు బోరన డుయ్య
భయంకరార్భటిక ... మనుచ. ౪. ౪౦.

సీ. అవ నియ్యకొని పిద్దుఁ దరు దైనపులితోలు
బల్లెంబుతోడ నిబ్బరపుబిగి, బొట్టపట్టెడ
గాఁగఁ గట్టిన పెనుపాఁప దట్టంబుతోడ
కాదపుఁబసిండి, యంకపచ్చలతోడ సంకు
చేరులతోడ ... కళా. ౩. ౬౭.

౩. పట్టెవరా కోసినతోలు.

ఉ. బిగుపట్టెల్లమరించి కేటకు ఘటుల్ చేర్పాఱ
నంకించి మా, ద్దగఁ బిల్వక మరియున్
బయల్ పసిగొనున్ ... రామా. ౨. ౭౧

౪. పట్టెవరా చాఁగఁ గొట్టిన తగడు. (శ ర)

౫. పట్టెవరా నుండుస్త్రీల కంఠభూషణ విశేషము.

ద్వి బంగారుపట్టెడ బన్నసరములు, రంగుపచ్చల
యుంగరంబులు మెఱయ ...
ద్వి శి పా ౧ ౧౩ పా ౧౬ పం

౬ బంగారము పాఁగఁగొట్టు ఇనుపదిమ్మ, దాఁగలి

గీ సమయ వాడింధ మాగ్రణి పాఁధ్యరాగ
విమలశిఖి మింటిటాకి మటమునఁ గాఁచి,
నిశియలంకారమున కత్తు నిలపసిండి, పూద
దౌలుగటుపట్టెడమీఁద నిడిరొ ...
ా. వి ౪ ౪౭

చ. ... శ్రావణంబు మెలద్రొక్కును బట్టెడ
నీరుకాఱు హంస ౨ ౧౮౧.

౭. వృక్షవిశేషము (శ ర)

పట్టెడకావులు. వి బ (√పట్టెడ) వస్త్రవిశేషము.

వ .. అట్టి చందంబున నాచందనగంధులును
చందనకావులును బట్టెడకావులును జెంగా
వులును .. ద్వా ౩ ౨౦౬.

పట్టెడమ్రాను. వి (√పట్టెడ) సానదిండు ప్రక్క క్రొయ్యల క్రిందిచట్టము. (శ. ర)

పట్టెతిరుమ(ర్మ)ణి. వి (√పట్టె) పట్టెవర్ధనము, తిరునామము.

సీ. కెదఁద చెన్నుచుటిపై కెదురాకు కెంపుల్తో
దిద్దితీర్చిన పట్టె తిరుమణియును . . ,
వైజ ౩. ౧౩౬.

ఆ. పట్టుచీర గట్టి పట్టెతిర్మణి నిడి, పృష్టి వైష్ణ
వంబు కులుమించె, చిన్ని కన్ని చేసి
చేత వైష్ణవ మిట్లు, విశ్వ ...
వేమన. ౨. ౪౪౫.

పట్టెతిరుమన్ను. వి. (√. పట్టె) పట్టెవలెఁ దీర్చిన ద్రవద్రవ్యపురేఖ. (పట్టెనామము.)

గీ. పలుదవనమాలికంబెయు మలినతనువుఁ, బట్టె
తిరుమన్ను బెదరుఁగొం బుట్టుచూపుఁ, బను
పుఁబొడి తోలుపల్లంబు సెబకెసఁగ, వచ్చు
సేవింప నురియాకు వైష్ణవుండు ...
ఆము ౬. ౬.

పట్టెదాసరి. వి. (పట్టె+దాసరి.) వైష్ణవమతస్థుఁడగు శూద్రుఁడు.

సీ. బలిశిలవిత్తంబు పట్టెదాసరిపాలు గొల్ల
విత్తము పిచ్చుగుంటెపాలు
రామలిం ౨౩.

పట్టెనామము. (వి. పట్టె) పట్టెవర్ధనము

క. అమ్మగువ గనుంగొనిరొక, యమ్మరిమాగఁ
బట్టెనామములు వైలల్ల గ్రమ్మికొన
వైజ. ౨. ౫౬. శుక. ౨ ౫౪౮

పట్టెమంచేము. వి. (√. పట్టె) మృదులఖట్వ (సాధారణముగా నవారుతో నేయుదురు.)

సీ. పట్టెమంచంబునఁ బరఁగు మృదుల, ఖట్వ
రాజము ... ఆం. భా. ౨. ౧౬౪

ద్వి. పట్టెమంచంబున పరుపును వేసిఁ బెట్టించి.
పండితా. పురా. ౧౦౯. పా.

వ. ... కలు, గటఁ బడిగంబుఁ గంచుదిమ్మె
గంబము గల్గిన పట్టెమంచము ...
శుక. ౪. ౨౨.

పట్టెమార్పు. వి. (√. పట్టె.) చిత్రవర్ణవస్త్రవిశేషము.

గీ. పచ్చని బవంతి కరయుంచు పట్టెమార్పు,
మాదళంబులు దట్టి బొమ్మంచు బనుపుల,
చాలు వేసఁగడుగు లన విూలు నిట్లు, చిత్రి
వస్త్రవిశేషముల్చిత్స్యరూప ...
ఆం. భా. ౨. ౧౫౪

పట్టెవర్ధనము = పట్టెనామము. మి. వి (√. పట్టె.)

సీ. అలుక యక్షోపవీతాంత్రగుచ్ఛంబులు వఱలు
కస్తూరి పట్టె వర్ధనంబు
కై. భా. ౫. ౧౨౯.

గీ. శ్రీలంపిక దూల దర్భపవిత్ర మొప్పఁ, బట్టె
వర్ధనమును శ్రీల్మిబొట్టు దనర, నల్లనల్లన బలి
యున్న యాగశాలఁ, జేరఁ జనుదెంచెఁ గప
టపుఁ జిన్నివడుగు ... పద్మ. ౩ ౧౬౩

వ. ... నిట్టనిగలు మిట్టిపడ లలాటపట్టికలం
బెట్టినపట్టె వర్ధనంబులు ... శుక. ౨. ౧౦.

పట్టోపాధ్యాయుఁడు. సం. వి. అ. పుం. పట్టాలను వ్రాయ నియమింపఁబడిన యధికారి.

పట్టోలిక. సం. వి. ఆ. స్త్రీ. కొంతపన్ను కట్టి రాజు ఇచ్చిన భూమిపట్టా, భూమికరగ్రహణ వ్యవస్థాపక మగు పత్త్రము.

పట్నము. వి. (సం. పత్తనం, ప్రా. పట్టణం. క. పట్నశ. త. పట్టినం) నగరము, పట్టనము.

ఉ. డెబ్బదిరెండు పాళెములు కీడిఁ దలిర్చ
సమస్త దుర్గముల్, దొబ్బులఁగల్మిఁ బట్న
ములఁ దొక్కుపుఁబేటలఁ జాళకంబు పో,
ద్రొబ్బుదురీలఁ జాత్తిరువతు ల్గనుగొంటిని.
హంస. ౧. ౫౨.

పట్రు. వి. (త. పట్టియన్). ౧. కిరాతులలో నొక జాతివాఁడు.

ఉదా: పట్రువాఁడు, పట్రుది మొ.

పఠత్. సం. శత్ర. పఠించుచున్న.

పఠనము. సం. వి. అ. న. ౧. పఠించుట, చదువుట. ౨. వల్లించుట. ౩. కథనము, చెప్పుట

సీ. ప్రతివార పంచాంగ పఠనసేయుట మాని
కాకోక్తశాస్త్రంబు గొనఁగఁ దివిరె ...
నిరం. ౨. ౧౬.

పఠనీయము. సం. పఠితవ్యము

పఠమంజరి. సం. వి. ఈ. స్త్రీ. (సంగీ.) శ్రీ రాగముయొక్క చతుర్థరాగిణి

పఠసమంజరి. సం వి. ఈ స్త్రీ. రాగిణీ భేదము

పఠి. సం విణ (ఇ) విద్వాంసుఁడు (వి పుం) వేదపాఠకుఁడు (స్త్రీ) ౧ యుద్ధము చేయువారి స్వల్పఫలకోశ, చిన్నడాలు. (శే వి) ౨. పఠనము.

పఠి(ఠియి)ంచు. సం. స. క్రి. ౧. చదువు. ౨. వల్లించు.

ఉ .. పుత్రపౌత్రోదయ మావహించు భగ
వోత్తమ కథ వినినన్ బఠించినన్ ...
భార. శాం ౫ ౫౭౦.

ఉ. శుక్రకుమారకుల్ పఠిం, పించిరి పాఠయో
గ్యములు పెక్కులు శాస్త్రము [illegible]కుమారుఁ
డాలించి పఠించె నన్నియు ...
భాగ ౭ ౧౩౪

శా. భ్రాంతుం డేమి పఠించెనో ...
భాగ. ౭. ౧౩౬.

గీ ఇగ్గి పుణ్యాకరం బని యొప్పదు జనులు, కష్ట
మెన్నక పఠియింపఁ గలుగు మూర్తి ...
నృసింహ శతకము. ౧౦౦.

క. ప్రఖ్యాత శబ్దశాస్త్రా, వ్యాఖ్యాన మిసో
దయముమఁ బఠియింప వినన్, ముఖ్యంబు
లైన యుపాసర, సౌఖ్యంబులు గలుగు పెట్టి
జనులకు నైనన్ ... వరాహ. ౯. ౫౧.

౨. వల్లించు.

పఠింపించు. సం. ప్రే. క్రి. పఠింపఁజేయు, చదివించు.

మ. చదివించెన్ ద్రయి వాక్యముల్ గఱపె
శాస్త్రంబుల్ పఠింపించె ...
నిరం. ౦. ౯౭.

శా. చోద్యం బయ్యెడి నింతకాల మరిగె
న్నోధించి యేమేమి సం, వేద్యాంశంబులు
చెప్పిరో గురువు లేకాంతంబు బఠింపించిరో.
భాగ ౭. ౧౬౩.

పఠిత. సం విణ (ఋ. త్రి ఋ.) పఠించువాఁడు

పఠితము. సం. విణ. (అ. ఆ. అ) ౧ చదువఁబడినది ౨. వల్లింపఁబడినది ౩. చెప్పఁబడినది

పఠితవ్యము. (సం. విణ. (అ. ఆ. అ.) పఠింపఁదగినది.)

పఠీ(లు). వి తెగుట, పగులుట మున్నగువాని యం దగుధ్వని కనుకరణము.

సీ. సంపంగి పూఁదావిఁ జల్లుచల్లనిగాలిఁ దేఁటి
సారి పఠీనఁ దెగినఁ జూచి ...
చంద్రా ౩ ౧౧౭.

చ. తలలు పఠీలునం బగుల దంష్ట్రుఁడు మాసల
పంక్తి కత్తి ... సానంగో. ౨. ౩౩. పా.

పఠ్యమానము. సం విణ. (అ. ఆ. అ.) పఠింపఁబడుచున్నది.

పడ్డ — దండు

పడఁకు = పణఁకు. వి. ౧. సందు, అవకాశము.

చ. జలధి మథింపఁ జిక్కు సుధసౌఖ్య మానుటఁ
జావు దక్కె గా, పడఁకుల నుండి దుర్గతిన
బొందిరు బొందులు నంద కుందరు ...
మనుచ. ౫. ౫౨.

సీ. జలధరంబునఁ గ్రుంగఁబడు సూర్యచంద్రుల
ఘలు లాది కార్యంబు పడఁకు మాలు ...
భా. రా. యు. ౬౫౦

(కూర్మంపు పడఁక = తాబేటి వీపు చిప్ప)

౨. గుహ

ఆ అపుడు పడఁకనుండి యరుదెంచు సింగపుఁ,
గొదనవోలెఁ జెలఁగి కొమ్మ మెఱపు, పొఁదు
నడుమ నుండి వెలువడించి లక్ష్మణుఁ దరుదు
మీఱఁ బోఁడుకొను దాఁక ..

అచ్చ రా యు ౩౭౩

సీ పతిచుంచుఁదలఁపును ఖండులు దబ్బర మిడి
సిన గ్రుడ్డులఁ బడఁకు చెవులు ...

కు సం ౨ ౨౯౪.

౩ చఱియ, ప్రపాతము.

సీ ... చఱిచఱియ పడఁకు పణఁకన, నెగడుఁ
ప్రపాతంబు . ఆం నా ౧ ౩౧

పడఁగాలువడు. అ క్రి నశించు

గీ. మహిమ పుంజంబులు మహీతలంబునఁ ద్రెళ్ళఁ
గొలఁజాలము పడఁగాలువడిరె ...

తపతీ. ౪. ౩౯.

పడఁత = పణఁత. వి హానువు, పణఁతి

సీ. భంగించిన ట్లుండుఁ బడఁత మాటికి మాటి
కూర్ధ్వ కంపంబు సేయుట కతమున

కాశీ. ౨. ౧౯

సీ ఉండుట గట్ట మే నొల్ల మే ననుచున్ల పలు
మాఱు విడువక పడఁతి వడఁక ...

కవిక ౪ ౧౧౨

పడఁతి = పడఁతుక. పణఁతి, మడఁతి వి. (క. పడతి) స్త్రీ, ఆఁడుది.

ఆ. పసులదయ్య మెఱుఁగుఁ బడఁగుల సంతోష
మేల కాక ననికిఁ జాల దేను ...

భార. విరా ౪. ౫౯.

క. అంతయును విన్న, మాయ ప, డంతి యది
[illegible] తరంగము పడఁతి ...

హరి. పూ. ౫. ౨౦౪.

ఉ. ముద్మర శైవలవల్లికల మెట్టిచు నూటెడు
దాని చుట్టునుం, గ్రమ్మి పతంగులార కొ
గాములు చేయలు సెంచ పొఁగినారు ...

నీలా. ౨. ౧౦౦

పడఁతుక = పడఁతి. వి (పడఁతి + ఉక) ఆఁడుది, స్త్రీ.

ఉ రక్కసమాట లేల నగరా తిరువారలు లోను
నొవ్వడే, దక్కనె యొద్దసామ్ములు పడం
తుక యింతయులంత నొందినన్ ...

రాజ చ. ౩ ౪౯.

ఆ . ప్రేమ, పల్లెఁ బాగడి కల్లపడఁతుకలును

హంస. పూ ౫ ౧౭౫.

పడఁదిన్ను. స క్రి (పడన్ + తిన్ను) పడునట్లు
తన్ను, పోఁగొట్టు.

చ అంతిరాయ మంత్రులఁ బడఁదన్ను వాని
మదిఁ గొల్చెద మాత్రవతీ మనోహరున్ .

గంధ ౧. ౫

పడఁదిట్టు. స క్రి (పడన్ + తిట్టు) మిక్కిలి
తిట్టు.

చ ... కొంచల, వ్వనచరుఁ డేమి సేమిఁటికి
వాఁడటు చేసిన సేయఁగాక నేఁ గనలెదఁ
బూని వానిఁ గొఱగాని గతిం బడఁ దిట్ట
నేఁటికిన్ .. చం రా ౧. ౭౦.

పడఁద్రొక్కు. స. క్రి. (పడన్ + త్రొక్కు)
అడఁచు, చంపు.

సీ గండ్రగొడ్డటన వత్తింబుఁ జించి గజంబుఁ
బడఁద్రొక్కు కన్న నీబంటుఁ గాను

హం. పంచ. ౨. ౧౭౧.

పడఁబొలుచు = పడు. అ క్రి. (పడన్ + పొలుచు,
స్వార్థమున.)
(లొట్టుపడు.)

క దేవురించుచు ఖాజదేకొఱకు ముగిముసు బడఁ
బాఱుమండెడు బడుగు టో లం
హరిశ్చ ౪ ౧౦౩

క రమణీనితంబచక్రి, భ్రమణ బనఁ జిట్టిదిరిగి,
పడఁ ౹రాతియి భూ, మణునిమాలు
నై ౩ ౧౫౧

"విభ్రమ్య తెర్బారు నితంబచక్రే దూతీ శ్రీ
ద్ఘ క్తే శ్రీ ఖుం ఖలంతీ"
సం నైష ౭ ౭

౨ టు క్రి (ఎగా + పెట్టు) ఎడఁ
ను
౹జంఖల బఁగొట్టుచు
ఉ రా ౨ ౬౧

పడఁబొడుసు క్రి (డా + సం) చంపు

క ఆవుల డుచుఁ యు ౘ, స్త్రీ
లాన ంచుటయు ను ఃసువులహత్య , గావిం
చుటయు నైజము, లై లయును జగిమ
ౘంపె నతి జనులకుఁ
వి ష్ణ ౯ ౩౯౯

పడ(డు)క ౹ (౨ ఎడుక్క) ౧ పాను్తు,
మెత్త, శయ్య, మంచము

గీ ఆరఁబనిక, ఎచనాంథో గృహిణి రాౕఁ
ఃడుక మమఁడు, వెడవెడా ౹ార్య ౹గిలి
జడిలి గృహాలు అమ ౪ ౧౭౭

క ఒకనా టి ఎడుఎడు, కకుఁ జెప్పక యిల్లు
వెఁలి పాండు ౩ ౪౯

౨ పండుకొనుట

సీ తెలిగింటి కమ్మోవి తేనె్రదావుడు చొక్క
ఎడకలు చిగురాకుఁ బాన్పుఁ
వి ౧ ౧౨౨

౩. సంభోగము, సమావేశము

గీ కొమ్మ నిను నిచ్చునాఁడు కుబ్రుండు నాకు,
న ఎగింపుచు నొక్కటి యానతిచ్చెఁ, బడక
వెలి గాఁగ దీనిని నడుపు మనుచు
యయా ౫ ౬౭.

సీ తెడవుగాఁ బగ కిచ్చి బదలితివో యంచు
నయము గాఁ గైగొని బయల లాఁగు
శశాం ౪ ౫౭

గి అందఱకు నన్నిరూపంబు లంది పొంద,
ఖుఁ ఒయ్యను నొక విశోదంబు గాఁగ,
వినవుగకు చువ్వ మఱి సేవుఁకునఁ, బఁక
యిమ్చుచుఁ బన్న గొ గోపాలుఁ ౖడు
దశా ౯ ౫౨

౭ డికయ, ఎగుకిటల్లు, డుకల్లు

౨(యి)లు(ల్లు) = ఎడుకిటిల్లు, డుకిఁ.
౨ (౨ క+ఇల్లు) యన గృహము

ను ం వి్మ ం, దశి పురోతును ద్రవ సి
టి కింటన్ ఎంమ పూఁబ న్పనఁ
ఉ రా ౪ ౭౯

క యస్థ విడి ఎ కిం ఁ, మగ్గియ ్త్రయు
లెనఁ మఁరియ న న్ద్రా, నుద్దిల నెత్తుచు
ం దొగి, విద్దము ఎద్దె మని కాళి విద్దం
బుచుఁ గా వి ౨ ౨౦

గి అభుకు హేమావ క శ్రీ హం నుడవు,
తెగా విను కి నే ఎ మా, ఎడక
బుం క కవెకఎడుచు నిమి, చుక్క
యేఁడుగిఁ త్నెనొ ఁగడపె
హంస ౧ ౧ ౯

ఉ వే గరిం, బిచ్చి విటాగ్రణిఁ ఃక
యింటికిఁ దోడ్కొపోయి పాన్పు ఁ
ఉ హరిశ్చ ౪ ౦౩౦

పడగ^1 = ఎడిగ వి (సం ఫటా ప్రా ఫడం)
౧ భోగము, ఫణము

సీ. పడగ నా టెక్కెము ఫణము దనరు
ఆం భా ౩ ౪౮

గీ ఎంత దాఁకక యుండంగ నెత్తిపట్టుఁ, బగలు
ముంగిక భుజగంబు పడగిగొడుగు .
కాశీ ౨ ౪౩

సీ. వేయి మానికపు దివ్వెలతోడఁ ఁపడిగలు
ద్రాల్చు శేదేవుని మలఁక పాన్పు .
ఉ హరి ౨ ౧౪౪

౨ (పాముపడగవలె నుండునది) కర్ణభూషా విశే
షము (స్త్రీ కర్ణభూషా విశేషము అని
శ ర)

గీ పాగడము పూఁ నాన్ మెట్టిఁ విఁ పఁగ,
చుక్కవా ట్టనఁ జటిపోట సొమ్ము గలిగి
వేం పంచ ౪ ౪౧౭

(౭ ౧ పా ఎడిగె మద్రి)

౩ (నిడియాడునపుడు కూర్చుంగుటకై యేర్ప
ఱచిన) గంప మెం

సీ సమకాంతిఁ జదలఁ దోఁచని నీవిగిపునిన
సిడిద్రాఁకుతుద నిష్ఠపఁగి విగుఁడు
కళా ౯ ౨౪

పడగదారి = ఫణి, పాము

సీ పుడమిదాలుపు లయ్యెఁ బడగదా ప్లెన్నియు
మేటిపింగిము లయ్యె మెకముఁలెల్ల .
అచ్చ రా అయో ౬ ౧

పడగిదాలుపు = ఫణి, పాము

సీ పడగిదాలు ప ంగిఁ ౯ ౨ప . సప్ప
షాఖ్య లలరు ఆం భా ౨ ౧౪౭

పడగపానుపు = శేషశయ్య

సీ వేల్పులవేలుపు వెన్నుఁ డే మున్నిటఁ బడగ
పానుపుమీఁదఁ బవ్వళించె ..
రామా ౫. ౧౨౧

పడగ². వి (సం. పటాఁకా) కా. ప్రా. పడా
యా). ౧ ధ్వజము, టెక్కెము.

ఉ . తురం, గావళి నొంచియుం బడగ
లన్నియుఁ ద్రుంచియు నంపవానలం, జేవ
చెకంగ ముంచియును ...
భార. భీష్మ ౨ ౪౦౪.

గీ పడగతోడన దుమమాడి పటుహయములఁ,
జంపె .
హరి ఉ. ౬ ౧౫౬ నైష. ౭. ౪౪

సీ ... పడిగ నా టెక్కెము ఫణము దనరు
ఆం భా. ౩ ౪౮.

పడగి³. ౯ (తె ౯ాహై) నదీ ప్రాంతము

గీ పడగి మడి యనఁగా నదప్రాంతి మభవ ..
ఆం బా ౨ ౬ (పడిగ ద్రా)

పడగొబ్బు ౯ క్రి (పడన్ + గప్పు) విఱుగునట్లు
చేయు, శిథిలముచెయు

సీ ప్రక్కలయుం దబ్బరంబుగాఁ బెల్లుబ్బుఁ
దాఁగలఁ ౯డగప్పు గిరుల ద్రొబ్బు .
దశా ౧ ౨౦౯.

పడతి. వి ౯ ంగిల పృష్ఠము, నాఁగేటి గొడగి.

సీ నాఁగేలు నాఁ, గలి యనఁగాను లాం
గిల సమాఖ్య, పరగుఁ దత్పృష్ఠంబు పడగ
యనంగను . ఆం భా ౨. ౨౩.౨.

పడనడఁచు. ౯ క్రి (పడన్ + అడఁచు) చంపు,
వధించు

క .. భూసురవరులన్, గడపుచు గోగణ
ములఁ బడి, నడఁచుచుఁ జరియించి రంతి
కాకృతు లగుచున్ దశా ౪ ౬.

పడపు. వి. (√పడయు. క. పడపు. త పడైప్పు)

౧. ఆర్జనము, సంపాదనము (శ. ర.)

౨ వ్యభిచారముచే చేయు ఆర్జనము.

క ... కూతుఁబడపు మరపఁగవలయున్ ...
దశకు. ౫. ౧౬.

వ. ... గంధచర్చా వీటీచర్వణ భూషణాంబర ధారణం బెల్ల నన్యుని కొఱకుఁ గాని యాత్మార్థంబు గాదు, పడపుగుడుపుగాఁ బరగుపడంతుల కిది మర్యాద ...
జాహ్నవీ. ౪ ౫౪

3. ఆర్జిత విత్తము, పడసిన ధనము

క తనపడసినసొమ్మయినను, దనవలసినయట్లు
ంపఁ దగుఁ బుత్రులకున్, దనతండ్రి ంెపు
నుగులకు, జనకుఁడు పంచంగవలయు ...
పాగుబంగ ... [illegible]

పడబాదు. [illegible] క్రి (పడన్ + బాదు) [illegible]
గొట్టు

సీ వడిగలవారినిఁ బడబాది [illegible] విల్లు [illegible]
బోవఁగనీక నడపుదాత ... [illegible]

పడమటికడలి. వి (√పడమర) పశ్చిమ సముద్రము

గీ [illegible] మిన్నను కమ్మ సంజకొలిగ, బెట్టుగాఁ
గాల్చి బంగారుచుట్టువాలు, [illegible] బెట్టఁగఁ
గొనిపోయి పట్టలేక, విడి [illegible] ననఁ బ్రొద్దు
పడమటికడలి మునిఁగె ..
యయా ౨ ౯౭

పడమటికొండ. వి (√పడమర) పశ్చిమ పర్వతము, చరమగిరి, అస్తమయ పర్వతము

సీ సర్వపర్వతకుల సార్వభౌముం [illegible] గొమ
రొందు పడమటి కొండదండ ..
విక్ర ౨ ౧౦౨

సీ ... అస్తాద్రి పడమటికొండ గ్రుంకుఁగొండ
యన నగుచు ఆం భా ౨ ౭౮

పడమటిగాడుపు(డ్పు). వి (√పడమర) - పడమటి దిక్కునుండి వచ్చుగాలి - వేఁడిగాలి

చ పడమటి గాడుపుల్ విసరెఁ బాటలము
ల్వికసించె ... జాహ్నవీ. ౨ ౧౨౩.

పడమటిజాము. వి (పడమర) - సూర్యుఁడు పడమరకుఁ దిరిగెడుజాము - దినమున నుండు పదేను కాలములలో నాలవకాలము, విజయకాలము

వ. .. అట్టియెడ నొక్కనాఁ డయ్యందఱును రేపు గొడంగి పడమటి జామునకు వెదకి తెచ్చిన పూరికొలుచు ...
భార అశ్వ ౪ ౨౨౧

[illegible] అనపస్తే [illegible] తే కాలే ..
[illegible] అశ్వ ౯౨ ౧౧

పడమటిసామి వి (√ పడమ) పడమటి దిక్కు కధిపతి, వరుణుఁడు

గీ జముఁడు తొలివేల్ప పడమటిసామి గాలి,
చాగకాఁడు [illegible] వెలతాల్పు మూఁగికొలువ
అచ్చ రా యు ౫౮౧.

పడ(డు)మర వి జె (క పడువల్ త పడు
వాన్) పశ్చిమదిక్కు

క అది [illegible] గ్రుంకఁగాఁ గొని, పద మెసకం
[illegible] మనసైన్యంబుల్, వొదలెఁ
దలయ [illegible], పదమతి సింధుపతి
యు [illegible] .
[illegible] గ్రో ౪ ౩౧౬.

క [illegible] నిగిడ వెలుచఁ బఱచిన ..
భార కర్ణ ౨ ౯౭

ద్వి కడు నుగ్రరాక్షసుల్ కాచియుండుదురు,
పడుమటివాకటఁ బదివేల సంఖ్య .
గం రా యు ౨౮౧ పా ౨౫ పం
ఆం భా ౧ ౪౧.

వ పడుమటన వృద్ధగౌతమి ...
దా కా ౪ ౧౨౬౬

జ పడమటి కడలి, పడమటి కొండ, పడమటి గాడ్పు, పడమటి జాము, పడమటి సామి

పడము. వి (సం పటః, ప్రా పడో) ౧. పటము, వస్త్రము.

గీ. పటము దనరుఁ, బడమ

అం భా ౨ ౧౪౩

౨ అందలము కదఁ బఱచెడి రత్నకంబళము

(శ)

సీ. అ ఎట్టుపడాల యంచులగతిఁ గ్రి దివత్న

మ లికలు మా ట్టుచూడ

శ్లా ౬ ౪

౩ చను ౧ వి వా

(పా ఎను మ పా)

౧ బసువన్న సు కు ఖ

ఘు ండి ము న తో

రాజ గిన్నా పై యు క ము

సీ. గిగుబ శే మాపచిగుదు గా

చంద్రా ౩ ౬ (పా)

సీ. ఎవ్వ గ్యా బ న్నా చును మేలి

ఎట్టిచట్టి ట్టి ము

దా ౭

జ ప

డమో దు (+ గా ప

గొ

చ వను వ చి క క వ ము

స్తూ ౧

పడయు ఉ క లుగు, ఓవు

(ఈ యు మున నిగి సు గ్యంతి పది ఖల క

పగు క్తి మగుచు)

క. ఒకనా డను గా , లకి కను

గాంచి ప పలం జ్బలఁ నె టుకొని సుఖ

ముం బ యదు, మొకో

భాగ వి ౪౬

గీ. ధన్యు వాయ్యు దశరథు దల ఁ గంటిఁ,

బరమపుణ్యుల మిముఁ జూ ఁ ౧ పయఁ

గంటి భా రం అగ ౧౦౭

ఆ. నేను రాజరాజ పీనుంగుఁ గన్నారి , గానఁ

బడయమైతిపేని కృష్ణ

నార ఉద్యో ౩ ౧౧౩

స క్రి (కి ఎడౌ తి ఎడై) గొందు

(క) ప్రాపించు

ఆ. రిను మంత్ర విద ల బసుపు ను యూ ంబు,

లందుఁ గట్ట బడి ముపోకుచిత్తు, విభవ

బంచు హితి గిక చ నె గిచి

చప్పయిభము వ

ఆ ౧ ౭

నాకు ౩ నిత్య ముక్తి యు గలరు

వ భా ౧౦ ౭ భా ౭

( ) ంచు, గింవ కలిగి చుకొ

ఆ. వ్యాకర్మముక్, ర బెక్కు నె

ప య బడిన, యట్టియెఱు జనుల కొక్షణ

మాత్ర చెఱుచు మద్యసేవ యు నగుచు

గాగ అ ౧౨

క. కావున నియుగాత్మ జగ ప న ధర్మ

గూడ బ్రావ్మాఖ య గ సు

నా గావి ఖ చి కి

త్రక భా అగి ౪ ౧౩౭

శ్లో. బ్రాహ్మ ణో గుణా ర చ్ఛిన్న ఎని

మంత్ర్యాతామ్

సం గాగ ౨ ౧౧౪ ౨

క. అ వ చెఱు విశ, ప చువి యడె

భా ౨ ౭ ౪౦

శ్లో. క ర్ ప్రతి ఐర్ర్ గవా

౦ అ ౬ ౧౬

క. బ ఖనికి ముగి , బడయ సు దానాది

పై ౧ పాధర్మములకా

భార శాం ౩ ౩౭౦

(౬) (వరాదులు) గ్రహించు, స్వీకరించు

చ అదరిఁగ ధర్మనందనుఁ డహర్నిశచేతి వరంబు
పేర్మితోఁ, బడసి మహీసురోత్తముల
భవ్యులఁ బల్వుర నిర్వహించె
భార ఆది ౧ ౪౪

సీ భార్గవుం డెవ్వనిఁ బరమశిష్యుఁడు గాఁగఁ
బడసి గురుత్వ మెక్కుడుగ నెగడె
భాగ స్కం ౨ ౧౨ పూ ౪ ౦

(౪) సుఖదుఃఖాదులను, అనుభవించు

గీ అనుభవశాల మెఱిఁగి, ఎఱయ [illegible]
సౌఖ్యంబు [illegible]

ఆ [illegible]
పడసి యొక్క [illegible]
భార ఆని ౬ ౨౪

౨ కను

క తేజము, దిక్కుల వెలిగింపు ౦తితయు
బడయు మెంగిక
భార ఆది ౪ ౨౨౦

సీ గొంతి కన్నియగా [illegible]
[illegible] దనకు, ప్రత్యక్షముగఁ జే
యుట [illegible] గుణింపుగ సుతు [illegible]
దరయ్యె భాగ స్కం ౧ ౧౯

గీ [illegible] హాలము [illegible] గూడఁ
[illegible] చంద్ర [illegible] పడలలేదు,
[illegible] వానికిగా నిన్నుఁ [illegible], జడధి
యయ్యెను భంగిముల్ [illegible] గాంచి
ఇందు ౪ ౪౨

జ పడవు

ఎడలు వి (౩ ఎడై) రాసులు (౬ ౭)
(చూ [illegible])

విశేష ప్రయోగము

చిత్తము ఎడయు = దయ సంపాదించు
క్రమము ఎడయు = పద్ధతి ననుసరించు

జ పడలుపడు

పడలుపడు అ క్రి (√ఎడలు) రాసులగు,
ప్రోగుపడు

చ పదాతి వర్మములతోఁ గడిఖండము లై
పడల్పడక కు సం ౧౧ ౭౧౨

క [illegible] గాలి [illegible], బడు [illegible]
తాటిపండుల క్రియఁ గ్రొవ్వ [illegible]
[illegible] శిరములఁ, [illegible] కపుల
[illegible]
[illegible] యు ౧ ౯౧౭

గీ [illegible] డియె,
[illegible]
నింగి [illegible] నిలయ [illegible]
[illegible] భయది [illegible]
పద్మ ౭ ౨౯

పడవ[1] వి యుద్ధము

క ఎడపకయి వచ్చి యిసుమలఁ, [illegible]
[illegible] వగచే, జడిసె [illegible]
[illegible] గోరకి, [illegible] ఇంద్రునికి [illegible]
నేమందు నయో
[illegible] ౩ [illegible]

[illegible]
దకుంకు [illegible] వచ్చె
శ్రీ సాం ౪ ౧౩౬ [illegible]

గీ తోడి యక్షకుల రులతోడఁ గూడి, [illegible]
[illegible]వలఁ బడి యగి [illegible]
కువల ౪ ౨౦౬

౨ (సం ప్రళయ [illegible]) ప్రళయము
(౭)

జ [illegible] పలు, పడవా [illegible]

పడవ[2] వి ([illegible] హాసగు [illegible])
చిన్నకోస

సీ పడవయం [illegible] నల్పతరణి దగు
అం భా ౧ ౧౫౪

పడవంజరము. (సం వి అ పుం) రాగవిశేషము

వ ... భైరవి భూపాల శ్రీరాగ పడవంజర
ములును మత్స్యపురాణము ౫ ౫౪

పడవలము. వి (పడవ + వలము) (పడాలు + వలము) సేనాముఖము, నాసీరము (శ ర)

పడవలు = పడవాలు. (√పడవ)

వ శ్రీ కులోత్తుంగ రాజేంద్ర చోడయ
రాజులపడవలు ౪ ము (7) ప్ప నాయ
౧ ఖ శ్రీ పరమేశ్వర మహాదేవునకు
దా శా ౧౦౫ ౧

పడవాలు = పడాలు. వి (√పడవ¹ సం ... వాలః, ప్రా భడవాలో ౩ దైగూళ్) సేనాధిపతి

సీ . దళపతి నామముల్ దగుఁ బడాలు
దళవాయి పడవాలు దణియనంగ
ఆం భా ౨ ౧౫౪

గీ కనుపపులు వేల్పుల వాలుఁ ... చోటు
సునుచ ౨ ౯.

ద్వి ఇలమీఁదఁ గడసేన ... పొగ్వఁ,
వాలు నీలుని బంచి
రం రా కిష్కిం ౨౨౮ పం ౨౫ ౦

వ తారును మేరుశైలంబునకు దాడి
వెడలం దలంచి పడవాలు విరూపాక్షు
వీక్షించి ఫౌజు తాయితంబుచేయు మనిన
వరాహ ౧౧ ౫౪

పడవాళ్లు. వి ఐ నారుఁడు

సీ చానపమాఖ్య వేగులవా గిరి వేరు
లన బహువచనంబునఁ బడవాళ్లనంగిను
ఆం భా ౨ ౧౫౪

వ అమ్మహీపతి పడవాళ్ళం బిలిచి బలు
మానుసులను బలంబులను బవరంబునకు
వెడల నియోగించిన
భార భీష్మ ౧ ౭౨

క అటమున్న భట్టియనుమతిఁ, బటుగతిఁ బడ
వాళ్లు సైన్యప్రతతులకెల్లన్, జటులతరస
మరలీలా, ఘటనకు వెడలుఁ డని యొటుఁ
గఁగాఁ జెప్పుటయున్ . . విక్ర ౪ ౬౬

చ న, ల్వాలఁకులఁ బాటి దాటి పడవా
కులు సిద్ధులలోనఁ జాటుచే, రలివు .
గ సం ౧౧ ౭౩౫ సాం ని మాన ౭

పడవేయు. స క్రి (పడక్ + వేయు) పడఁ
గొట్టు

న పింగిగిఁ గిండిఁ ... బడ
వేసి ... గా వి ౫ ౨౫

పడవైచు. స క్రి (పడక్ + వైచు) ౧ క్రేల
వేయు

ఉ అలందుకుంకుమపుసోఁకుల బంగరుతీఁగె
రంగు ని, ట్ట ట్టునవీనిజండెము భుజాగ్ర
మునం బడవైచి కువల ౪ ౨౦౧

౨ విసరివైచు, విడిచివైచు

సీ. పైఁడిబాసముఁ గొట్టఁ బడవైచి దుగ్ధు పెట్టుకుఁ
బాలుచుసె యొలెల్ వైనునా రు
ఆము ౬ ౬౬

క జడరాశిం బడవైచిన, మిడుకుచు
దశా ౧ ౧౫౧ కళా. ౩ ౧౨౦

పడసాల. వి (పడము + సాల) = పడము పటి
చెడిసాల - కూటము, చావడి

సీ పట్టిమంచము తోడి పడుకయిల్లు, పడ
సాలముంగలిపందిరి పనిగాఁడి కాయ
ధాన్యము లున్నకణజములును ...
శుక ౩ ౪౭౧

సీ పాఁగోదలు గొప్పపడసాల మేల్మచ్చుగారి
ముంగిలి వింతగానిపొరుగు
శుక ౨ ౧౪౫

పడాలు = పడవాలు. వి సేనాధిపతి, దళ
వాయి.

గీ. శిఖరి పొత్తఁ బడాల్లకుఁ జెప్పఁ బనిచె ...
సైప. ౪ ౩

వ .. మణ్డలికకాటమనాయకునిపడాలు బోడి నాయకుండు శ్రీమద్దాక్షారామమున భీమేశ్వర మహాదేవరకు మున్నూరు పలములు లోహముసం జేయించి పెట్టిన అఖణ్డ కర్పూరవర్తిగి ణ్టికి .
ద శా ౪ ౧౨౩౭ ఆం భా ౨ ౧౧౪

పడి. వి (సం పణః క ౧ పడి) ౧ సెవ్వ, మానికలో సగము, రెండుసోలలకొలఁది

సీ పడెఁడుబియ్యము వండఁ జా వైనం పల
యుంచినచిన్నియసిమి ద స్సేను వెలయ
గి . చనియె గడిదేతె యా బ్రహ్మచారి
మీఁది .. హంస ౧ ౧౫౪

సీ ఎదురుపెట్టునుగాని యెఱుఁగ మీఁతివంకఁ
బడెఁడుబియ్యము స్వయంపాకమునకు ...
వైజ ౪ ౯౯

సీ. మాన నా ముంత నా మానిక యనఁగను
ద్రవ్య నాఁ బడి నాఁ దదర్థ మెసఁగు
ఆం భా ౨ ౨౪౧

౨ ప్రమాణము, కొలఁది, నియమితద్రవ్యము

ఉ తాలికివచ్చి యీడ వరిగోయుచు గూమకు
చెందవచ్చెనే, మాలుగుఁబోతు వీనికి నుమా
నము లేగిఁకఁ గేనిపెద్దచె, తోలుడి యీ
దినంబు మనతో రగాఁబడి ముట్టఁబోదు నే,
యేలవినుండు వీనిపనికెవ్వరుఁ బిల్వరు నేఁటి
నుండియున్ ... చెన్న ౩ ౪౧౪

ద్వి. పదవులు గిదవులు, పళ్లును గిళ్లు, మదనారి
సద్భక్తమండలి కరుడ ...
బస. పు ౫ ౨౦౦. పం. పండితా. వాద
౨౩౯ పొ

3 ఆజ్ఞ, శాసనము.

(చూ. పడిసేయు)

జ: పడికట్టు, పడెకట్టురాయి, పడిగాపు, పడితరము, పడిగె, పడియచ్చు, పడవాగ, పడిపెట్టు, పడిసేయు, పడివాశి

పడికట్టు. స క్రి, (పడి+కట్టు) తైలాదులు తూఁచెడుపాత్రమునకు సరియెత్తుగా లు మొ వేసి తూఁచు

(వ్యావ) ముం దాగిన్నెను పడికట్టి పిదప కూర రాయి వేయుము

(వి ౧) తైలాదుల తూఁచు పాత్రమునకు సరియెత్తురాలు మొ వేసి తూఁచుట

(వ్యావ) ఆ పడికట్టు సరిగా లేదు.

౨ తూనికకట్టె (శ ర)

3. మర్యాద (శ ర) పద్ధతి, ఏర్పాటు

సీ బత్తెంబునకుఁ దొంటిపడికట్టు దప్పెను బుధ
జనంబుల రాకపోక లుడిగె
రామలిం ౮౯

౪ (క పడిగట్టు) సోపానము (శ ర)

పడికట్టురాయి. వి (√పడి) ౧ తూనికకు పడికట్టుటకుమాత్రము ఉపయోగించెడు రాయి

౨ పడికట్టు రాయివంటిది, కవిత్వములో అర్థ విశేషమునకుఁగాక పాద పూరణమునకు మాత్రము ఉపయోగించెడు పదము

(వ్యావ) ప్రాచీనుల కవిత్వములో పడికట్టురాళ్లు ఎక్కువగా నుండెను

పడికొను = పడు అ క్రి (√పడు కొను స్వార్థమున)

చ. గుమిగొని పైలపైలఁ బడికొంచు భటావళి
చూడఁ బోవ ... కుక్త ౨. ౪౦.

౨. = పడిగము. (శ. ర.)

పడిగము. వి (సం ప్రతిగ్రహః ప్రా. పడిగ్గహ. క పడిగ త మ. పటిక్కమ్)

౧ ఎత్తగ్గిహాము, మ్మ యుమి ని కు సా(ము,
కలాచి

౨ ఏకునుని వ ా గుబురుకో గనపుకి ్టికి
గాని పీడియ , ఖమియ మొగం ఖ వంచి
ఎుబలో ్తము ఎడిగం ఖ రెంగిటక
సారంగ ౩ ౧౭

సీ ఎగుఁ శాచ ఎడిగ యు ఁగఁ,
గాశాంబ యు ఆం భా ౨ ౧౬౫

క ఆ ఎము ఖ ను ంగదు, డి ఋ చే బఁ
౪ంఎ భ ను ఖ కు వఁ, ౖకం ౭
్టటు, ల ం ా ఖ ంద తవ ఖ
వీవఁ ణ హ ళ్ళ ౧

౯ ఎకేము

సీ ఎ మదికొ్ ాగ ం ఎ ఋంచి
వారి ౯ ౧

వ ంగ ఖ కెట్టెంచి పొద ంగ
వే ్ఁ బ కిమ ఖ వి చి
బ ళ్ళ ౯

ఖ హ ా ం ఖ గిన్నియక్ ంగఋక
హస్తావళ ము్
వరాహా ౪ ౧౯

పడిగాపు వి (ఎడి + కాపు ంక ్ వ)
ఎంచను కాచి యు డెను వగి కు (శ)
(౨౩) వేచియు గ వాఁడు

సీ తిలఁబనా రిపు దనహజా ంబున ఒ
గాపు పై ె ౧ యు
కు ల ౧ ౯

ఉ నృపా కు లంటుకా ౖడు ్, కంకణ
ముౖదికాళి కయికానుకి లిచ్చి వసింతు
రింట నా, యంకభూమిఁ బల్లకులు ఎంద
లముక్ ఎడిగాపు లుండఁగఁ
వైజ ౨ ౪౧

ఎడగాపులుంఎడియుండు = వేచియుండు

క ఫు మివిథు రెంద తెందటో, ాడగాన్పు ఖ
శేక ద్వారభూములయందుఁ, బడిగాపులు
ఎడియుంంఁగ, బడుగుల కే లబ్బుఁగంన
భంజనుసేవక్ కుచేల ౧ ౨౧౪

పడిగె వి (క పెడిగ) ఎడగ

సీ ఎడిగె నాఁ బడగ వా ఘట దనరాదు
ఆం భా ౧ ౧౪౫

ఎడితరము = ఎడి వి (√ఎడి) ఎఁటేఁట వచ్చు
మొత్తము (శ ర) నియతముగా జరుగు
౧ ఎటు, కట్టడి

గి ాని కేలిక మై భోగిత ముబిచ్చి, ౯తిరము
గాన పెచ్చు కట్ట ఖ చేసె
బహు ౯ ౪౯

సీ కవాలయుగిధవోత్సవములకుఁ ంత ం
ము కును ౖ త్యహంము
ఉ హరిశ్చ ౧ ౯౫

ఎడిదము = ఎడిదము ఎంగియము

వ చప్పకు గా గ నాస్వాదించి ఒట్టు,
ట్టుఁ డిదంబు ఒట్టుచు గట్టు గట్టునఁ
ద్రేన్పుమ ఎండితా దీక్షా ౪౨ ౯

ఉ ట్టును యటును గ్రోచి మట్టు గాఁబడిదము
ట్టుఁ దం చనుపువా ల చ్చెకు గేమి
ె వ్వదుఁ
పార్వ ౨ ౯౯ ఆ రా ా ౨౧౨

పడిదియ వి (√ ఉ) కదుగ, తా ట్టు

క ఖడివా లాడియునిగ్రస్త్రము, తడఁ బజచిన
నమ్మిశ్రోనినఁ దా కో యుడినఁ, బడిదియ
పెట్టినఁ గట్టిన, నడరఁ బణ్ౖఅయము దండు
వరుఁగ వలయుఁ విజ్ఞా ప్రా ౭౧

పడిదియము = పడిదము (శ ర)

పడిదెము = పడిదము వి ద్రవరూప మగువ్యంజన విశేషము, ఊర్పు (శర) ద్రవరూప మగు భక్ష్యము

వి కి లయముల వసుగుఁ జిరుగడ
ములు ండదములు కాశీ ౩ ౧౭౪

సీ ఎ ద లానవాల్ రి క్క్యాలయులు నురి
ము ౫ మొద లైన చూవ్యములను
కి ా ౫ ౧ ౩

ప²సోవు — పడు అ క్రి (√పడు) వశమగు

గ ౯ యుంచిన పక్ష్యంబు గ్రుగిపోవు గ వ
భ ఁ బడిపోవుఁ గాతిరుంగు
సా ఎంచ ౧౧ ౪౪

పడియ వి నీరు గల చిన్నగొయ్యి, పల్వలము

ద్వి క్షీరాబ్ధిలోపలఁ గ్రీడించుహంస, కోరుకే
పడియలకు ద్రావంగ
బస ప ౨ ౧౭ ౦

సీ ఎఱుకులు పడెయనీ రివురు గువ్వలఁ బట్ట
ఆము ౨ ౪౬

వ చెఱువుల దొరవుల పడియల మడుఁగుల
సెలవుల చలువల పజ్జల నట్టెలు సేయుచు
ప్రబంధ ౧౭౭

సీ పెలయును మెచ్చు నాఁ బడియ యం చనఁ
గను ఆం భా ౧ ౧౬౩

సీ నీరదాగమమేఘ నిర్ముక్తపయః పానచాతకం
బేగుసే చవుటిపడెకు
భాగ ౧౦ ఉ ౨౧౪

చాటిపడియ = చాటిసెలలో నున్న పల్వలము

సీ నీరదాగమమేఘ నిర్ముక్తపయః పానచాతకం
బేగుసే చాటిపడెకు
భాగ ౧౦ ఉ ౨౧౪

ద్వి కొలఁకులఁ గొలఁకులఁ గొమరారుగాను,
అలములఁ జలువలు తలకొల్ప పడెల,
గడలఁ జప్పరముల గలిసున్నమడల
సవ ౧ ౧౩ పా

గీ అబ్ధి లంఘింప నోపనయులఘు బాహు, బలుని
కి ఉద్ముక్క రమె చాటిపడియ దాఁట
హరిశ్చ ౨ ౬౭

పడియచ్చు వి (పడ + అచ్చు) ఒత్తి రూపు మేర్పఱచుటకై తొలిచినయచ్చు

చ కిరుగునఁ బోయుమాడ్కి నెరికింబుగ తాత
మలంచుకై డిస్, వారుఁ గఁగొన్న పేల్పుఁ
బడెయచ్చున నొత్తి లీల చంద్రా ౨ ౧౨

౯ తెవసెమ్మొగంబు చంద్రసరోజమణిదర్పణా
వళులకుఁ బడియచ్చుగాఁగ
చిత్రభా ౨ ౬౭

సీ క్షీర శోభాసావిశే నిర్మితికిఁ బాల్పడు
పడియచ్చులట్లడుగులందగ
పాండు ౧ ౧౬౧ ద్వా ౧ ౬౪

పడియుండు = పడు అ క్రి

౧ నిద్రించు

సీ వినుతభద్ర గీ గానకిరిబృంహితముల
మేల్కాంచునట్టి, వారు కందమూలంబు
లాహారములుగఁ, బొదలఁ బుట్టలఁ బడి
యుండి ఫులుఁగుమెకము, లతివ మేల్కను
చుండెర యుక్కటకట
భార ఉద్యో ౨ ౩

౨ జీవించియుండు

క ఉడు ముండెడి నూరేండ్లున, బడియుం డ
పేర్మిఁ బ ఋ పదినూరేండ్లుకా
మ ౪ ౧౩౦

(ఇట నిష్ప్రయోజనముగా నుండునని భావము)

౩ కాచుకొనియుండు

౪ అడిగినపతితో నిట్లను, దద వారెను తుంకరీడు లిమతెక్కలకై పడియున్నాఁ డిద కను మని, పడఁతి యతినిఁ జూపఁ జూచి భయ ముప్పొంగగ ... హంస ౪ ౧౧౫

పడివాగె. వి (√పడి ౪ పడివాయ్ = కళ్లెము)

౧ ఎక్కుట కాయత్తపఱుచునప్పుడు సవరించెడు గుఱ్ఱపుసవరణ. (శ ర బ్రౌ) గుఱ్ఱము మొ. ఎక్కినపుడు వేసెడు జీను మొ సామగ్రి

సీ తగ వేల చూడఁ గ్రొత్తగ వేలసంఖ్యలై
పడివాగెఁ బఱతెంచు ప్రౌఢహయులు
హ న. ౫ ౫౯

ద్వి. ఓజతోఁ బడివాగె నొప్పు సాంబ్రాణి,
తేజీలు నీవెంటఁ గిగిచి రాఁజేల
ద్వి హరిశ్చ ఉ. ౨౨౮. పం.

౨. పూజ్యాశ్వము.

సీ. ... పూజ్యాశ్వసంజ్ఞ నొప్పుఁ బడివాగె
ఆం భా ౨ ౧౯౬

౩ వీరుఁడు గిత్తాదులపై వెళ్లునప్పుడు వెంట వచ్చెడు గుఱ్ఱము.

సీ కాళికంగేలి చిల్కలరాజుఁ గొనితెచ్చి నా
వెంటఁ బడివాగె నడవఁ బనుపు ..
పాండు ౫ ౧౨౫

ద్వి పంచవన్నెలతేజి పడివాగె నడువఁ, బంచ
బాణుఁడు విజృంభణవృత్తి మెఱసి .
ద్వి ప మ ౩ ౨౪౯

స్ర జదరాః ప్రౌఢహేషా సభిముఖర మహోత్కం
బులం బొల్చి వంటం, బడివాగెం దేరు
రాఁగాఁ ...
కళ ౫ ౮౦. ఉ. హరిశ్చ ౩ ౧౧౦.

౪. కళ్లెము.

సీ. పడివాగె హురుమంజులఁ బట్టి కీరపరాణి
చొక్కి ముంగల నేఁగెఁ జక్కనయ్య ...
చంద్ర. ౫. ౧౨౮.

సీ ఇనుఁ దప్పు దజాఁ దాట మనుమన్న పడి
వాగెఁ గొని వచ్చురాయంచ కొదమ
యనఁగ ... మను చ ౩ ౫౪.

పడివెట్టు. అ క్రి (పడి + పెట్టు) నియమిత ద్రవ్యము నిచ్చు

ద్వి ఈతఁ డానంబి మన్నితని కాశివుఁడు,
ప్రీతితో బడివెట్టుఁ బెద్దమే లయ్యె . .
బసవ ౪ ౮౪౫ పం

ద్వి హరుఁడుఁ గుంపెన వోవునవె వేయిమాడ,
లరుదుగాఁ బడివెట్టునటె నంబి కట్టు
పండితా మహిమ ౧౬౮ పా

పడిసె. (విశే) దుష్టుఁడు, చెడ్డవాఁడు.

సీ బడిమిశూళ్లకు మిత్తి పడిసె యెంగిలికాయ
పడుపుఁగూ డెసగొట్టు పాడెగట్టు
హంస ౫ ౧౧౩

పడిసెము వి (శైత్యరోగ విశేషము) ప్రతిశ్యాయము, పీనసరోగము; రొంప

సీ పడిసెము పట్టినా పట్టుకురమ్మని వరుణుని
వాయించుఁ దరటుచేత . .
సార్వ ౨ ౯౯

సీ పరిగుఁ బ్రతిశ్యాయ పడిసెమం చనఁగను
ఆం భా ౨. ౧౨౬

పడిసేయు. స క్రి (√పడి) ఆజ్ఞ సేయు, శాసనము చేయు

చ . ఎల్లి దం, డని పురిఁ జాటఁ బంచి దొర
లందఱకు న్పడిసేయుఁ డెత్తెరగ ...
భార ఉద్యో ౪ ౧౩౫.

శ్లో తత స్తే పార్థివాస్సర్వే తచ్ఛ్రుత్వా రాజ
శాసనమ్ ...
సం. భార. ఉద్యో. ౧౫౩. ౧౭.

వ. ... ఇట్లు చుమదించి చతుర్దశ భువనాధీశ్వ
రుండు భువనంబులవారికిం బడిసేసి తూర్పు
కొనుచు ... కు. సం. ౧౦. ౪౭౩.

పడిహారి = పణిహారి. వి (√పడి సం ప్రతీహారీ శ పడిహారి త పణిక్కారన్)

౧. ద్వారపాలకుఁడు, వేత్రధరుఁడు

వ పడిహారికిఖ ౨. (వృత్తి) ...
చే శా ౧౧౩౯ E. G Vol. ౫ ౧౮

౨ సేవకుఁడు, భటుఁడు

ద్వి మదపుశేఖయు నంది పడగయుఁ గొనుచుఁ,
బడిహారిక్రియఁ బట్టపగల యేతెంచి ..
బస పు ౬ ౯౪౬, ౬౯౧ పం

వ సనుమతి పీఠ ప్రతుండు పడిహారి వృత్తిన
ద శా ౪ ౯౪౫

పడు అ క్రి (సం పత్ కి త పడు) ౧. పతితమగు

(క) జాఱు

గీ జారని చేఁదప్పిపడ్డసా మ్మరియునట్లు
హార ౨. ౪౪

చ తొంటమల రాతితో నొరయు తూరుపుఁ
దొయ్యలి ముత్తియంపు గుం, డలమున మాని
కంబు పడిన్ పారి ౨ ౪౫

(చ) కూలు

క కదఁగి వృకోదరుఁ డనుచుం, బదఁగన్ వడి
వైచి భార ఆది ౬ ౨౯౯

క పెనుపున యగ్గలికఁ బొగడు, గనిన పరా
గాళిఁ బడ్డగడ్డయుఁ బోలెన్ .
భార అను ౨ ౪౦ కిశా ౪ ౫౬

(ట) రాలు

క కడునలుకయుఁ గూర్మియు నే, గ్పడ నెఱిఁ
గించునది వానిఫలకాలము నై, న్పిడుగును
గాడ్పును జనులకుఁ, బడుటయు వీచుటయు
నెఱుక పడియెడుభంగిన్ ...
భార. ఆది. ౬ ౧౧౩.

క ఎఱసంజ దాసనంబుల, తెఱఁ గర్యొన
గూబశల్ల డెసలఁ జెలంగెన్ పఱదు లఱచె
నుల్కలు పడె, నెఱి చెడి సురగాలి విసరె
నిలువక పెలుచన్ .. ఉ. హరి ౨ ౨౪

క చిటిపొటిచినుకులు మిగులన్, బొట బొట
బొట యనుచుఁ బసఁగఁ బొదరిల్లు గడుం,
జొట జొట సురియఁగ వి ప్ర ౩ ౫౧౫

(త) కాఱు, స్రవించు

క ఊడుకొనఁ బడుమధూళిక, రూడికలకుఁ
గ్రింపఁ గ్రమ్మ ఁయుంగెడుతేంట్లన్
ఆము ౫ ౧౩౮

(ప) వాలు, ఒఱఁగు

సీ వైమానికుల నొప్పపడనికన్నులు తనతనులీలఁ
జూచి సాఫ్కము నొంద కవిరా ౫ ౧౫

(గ) ఊడు

సీ పండ్లు రాఁ జూచి డింభకుని వేఱువు మన్నఁ
ఒడి పంక్తి రాము నభావ్యుఁ డనిరొఁ, బడి
పండ్లు వొడమిసఁ గొడుకు కేలువు మన్నఁ
బోరుల కొదవక పోల దనిరొ . .
భాగ ౯ ౧౯౬

శ్లో జాతాదంతాయజస్యేతి స ప్రత్యాహాథ స్తో
ప్రబహీత్, అమదా పతంత్యస్యదంతాహ్యాథ
మేధ్యోథవేదితి సం భాగ ౯ ౭ ౧౨

౨ శ్రమపడు, కష్టపడు

ఆ ఇట్లు వడిలి ననుచు నెద నీవు వగవకు,
గారవమున నీచునోగథమ్మ, ఫలము వొందు
నెల్లభంగుల దేవత, లయినఁ బడుదు రొక్క
యవసరమున్ భార, ఉద్యో ౧ ౧౧౫

గీ విరహిజను లింతి పడుదురే వీనిచేత, నక్క
టా దైవ మటు సేయదయ్యెఁ గాక ...
హైమ ౨ ౧౨౩ దశా ౩ ౩౪

౩ భంగపడు, అవమానపడు

క నాయట్లుపడినయంగన, లెయెదలం గలరె.
భార. శాం. ౧. ౧౦౩.

౪. శయనించు, పండుకొను.

గీ. పాము గఱచిన మూర్ఛిల్లి పడినయట్లు, పడిరి పాశ్చాత్యదేశంబు పంచజనులు
కాశీ ౧ ౧౩౯

క. ఒకనాఁటిరాత్రిపడుపడు, కటుఁగెప్పకయిల్లు వెలి . . పాండు ౩ ౪౯

(పడుపడుకకుఁగెప్పక = పండుకొనకు [illegible] కుగు ఎక హాస్యముగా అని [illegible])

౬ పండుకొక్కలేదు నేలన్, [illegible] [illegible] రొండుబాసె [illegible] ౧౧౧

౫ మృతినొందు, చచ్చు

చ. క్రోవఁగ బోయి మహాహవంబునన్, బ[illegible]ని [illegible] త్రిసుత్రింసుజాలంబుల శోకసేదనం, గడుకొని యిట్లు యేఁగుమను [illegible] మిను [illegible]న్వివరంబునన్ భా [illegible] ౨ ౨౦౪

ఉ. ఈక్కతి నూఁగమీసపస, క్రొమె[illegible], నృప కర్మ [illegible] [illegible]తలఁ పెనన్, [illegible] [illegible] నిట[illegible], [illegible] [illegible] బెంచ [illegible]యనగుట నుచెం[illegible]
[illegible] ఉ శ్రీ [illegible])

చ [illegible]భం, డ నునఁ [illegible]సేనగు [illegible]కించి
జై భార ౩౩

(పూఁడు అని శ ౯)

క. జగతీశుఁగు పడినసనం, బగపడినను బ్రాహ్మణునకు న్యాము వెట్టం, దగునట విప్రోత్తముచే, నగపడిన నతండు కుడువ నర్హుం డెందున్ . విజ్ఞా వ్యవ ౧౪

౬. క్రుంకు; అస్తమించు

క. అవనీశ యీహయంబులు, [illegible]వనగతిం బఱచుఁ బ్రొద్దు పడకుండ నేఁ, డవిద ర్భకు . భార అర ౧ ౧౬౪

సీ. మిత్త్రుండు వడి నంత మెఱసి ధామంబు మందగ నాక్రమించిన గ్రోహి [illegible]వు .
సారంగ ౨. ౧౪౬.

౭. మూర్ఛిల్లు, సొమ్మసిల్లు

క. జో నా పెచ్చెలి నామది, కేసుకొనుదురాళ కతనఁ బే రొకపై నా, వీనుల సోఁకె నమంగళ, దీనికి నాతల్లి నరకు దిటచెడి పడితిన్
ప్రబోధ ౩ ౧౭

ఉ. . తదీయపత్నిఁ బెలుచంబున నీడిచి పెంచు.
పారి ౨ ౨౯

౮ మునుఁగు, నిమగ్నమగు

[illegible] [illegible]వ్యా[illegible]కొలంగులం బడి కలంకులం దేలి పారి ౨ ౭౪

ఉ. .. భక్తులన్, దేపయుఁ బో[illegible]లె దుఃఖజలధిం బడకుండఁగాఁ దేల్చి ప్రోవ లక్ష్మీపతి యున్నవాఁడు మ[illegible] [illegible]ంతఁ గొలంగుము పాకశాసనా వి పు ౧౫౭

౧౦ పూను, ప్రయత్నించు

క. విను పిచ్చుకకుం టతిరయ, మునఁ బోకకుఁ బడుటు పేదముదుకిఁడు వేళ్యా, జనమం గోరుట దుర్యోధనుఁ డింక జయంబుఁ [illegible] యాయన్
భా కర్ణ ౧ ౨౨

ఉ. స్నానమా [illegible]తేఁదు కురుకులంబ తోడి, పొందు నక పడిఁ[illegible] జగము మెచ్చఁ దొ[illegible]గి పెక్కు భంగులన్ . భార స్త్రీ ౧ ౭౫

శ్లో. ఏవమార్తే మహాబాహో పూర్వమేవ మయా శ్రుతః, యతితం ధర్మపుత్రేణ మయా గుహ్యే నివేదితే ..
సం భార స్త్రీ ౭ ౪౨.

౧౧. లొంగు, వశమగు

క. నను నీవు పదస్థునిఁగా, ననఘా చేయంగఁ దలఁచినప్పుడ నీభృ, త్యనికాయము కఱపులఁ ఒ , కనికియు నాబుగ్గివినుటయును మఱవమికిన్ ... భార శాం ౩ ౪౬.

క. ప్రీతిఁ ఒతి సాపుడుఁ బాయని, సీతకు దైవ గతి ఖలునిచేఁ బడవలసెన్ . .
భా. రా. అర. ౨ ౨౦౬.

౧౨. అగు

గీ విశ్వమున నీవు లేకున్న వెలితి వడియె
హరి ౩ ౭౬

గీ. ఏను ముద్దాడ నీయెద కింపొనర్ప, దేని
ముద్దాడ వేల నీ వేల నాకు . .
మార్క ౫ ౩౦౩

౧౩ నిలుచు, నిలువఁబడు

చ భీష్ముఁడా, దిగఁగురుసేనలోన
తింపఁగఁ చేర్చినయోధకోటి నా, మొ
మునఁబడ్డ నై ట్లడరి ముట్టెదలో యటు
చూచుచుండునీ భా భీష్మ ౧ ౧౮

క విగఁ దన్ను లెవ్వరును నా, మనమునఁ
బడి గ్రాదుక రాలమున ..
భార. భీష్మ ౧ ౧౯

క పురజనులు తమ్ముఁ గనుఁగొని, యిరవురి
యాకార మొకటి యేర్పఱుపఁగ నై, వ్వరి
వశ మనుచుం జూడఁగ, దొరముందఱఁ
బడిరి వాదుతోడ న్వారల్
శుక ౨ ౭౭

౧౪ తిటస్థించు, కలుగు

గీ నేను మీదాన నగుట మీగానకథలు, వడిన
నవ్వేళఁ గొదవలు దడవదేమొ . .
కళా ౨ ౪౩

వ ... తద్విమానంబు మత్సమీపంబున కేతేర
మీఁదోలికాప్రసంగంబులు వడియె ...
కళా ౧ ౧౦౦

౧౫. ప్రసరించు, వ్యాపించు

క. నరు లారులు దృశ్యములపైఁ, బరగింపఁగఁ
జూడ్కు లెట్లు వడుఁ దప్పక .
భార విరా. ౫ ౪౩

వ. ... (వెన్నెలలు) అగవిరిచెందొగ మొగడలం
బడి నుడియుమ పారి ౨. ౫౨

క నీ వదిలినుతుఁడ నగుటయు, దేవత లంద
ఱును దేవదేవ ధ్రువముగా, దేవాస్వ
యంబు దాల్తురు, నీవాత్సల్యంబుగోర్కి
నెఱయఁగబడదే .
హరి ఉ. ౧౦. ౨౦౭

౧౬. అధిరోహించు, ఎక్కు

ఉ ... మరుందును జిల్కతత్తళా మీఁదఁ
జివుక్కునం బడి తమి న్మగిఱుమ్మెదనారి
సింగిణిం, బాదుకొనంగఁజేసి యొకపారియు
మీఁకెను బువ్వుఁదూపులన్
గంధ ౧౪౫

౧౭ తగులుకొను, చిక్కుకొను

చ ఎనయఁగ నొక్కపల్లెవాని యింటను ఒండుగు
నాఁకు కాంతలె, ల్లను సమకూడి చేయు
పనులం బడియుండెడు వేళ ..
మధు. ౧ ౧౪౬

౧౮ తగులు, సోఁకు

సీ తలఁబడ్డ గుదియదెబ్బలఁ బాఁతమసి యిడి
యంబలిగం జెంగ్గ నడుగువారు
ఆము ౬. ౭౫

౧౯ దోపుడునందు

వ ... దారిదం దనులుబ్ధకుండు తీర్థ
యాత్రాపరు లైన కార్పటికుల దోచికొనిరు
నప్పు డప్పరుసవారు గలఁగంబాఱి మొఱ
యును గూఁతయునుం బెట్టిరి ఇట్లు వడి
పెట్టు . నిర్ఘోషం బాకర్ణించి
కాశీ ౪ ౬౪

౨౦ చొచ్చు, ప్రవేశించు

చ . . అప్పుడంతి దృషద్వతీ సరిదుపాంత
దురంత వనాంతరంబులన్, బడి ములు దీవ
లం దవిలి . వేం పంచ ౪. ౨౬౦

స గ్రి (ఇది పరమగుచో కర్మార్థక "ము"
వర్ణకమునకు లోపబిందువులు వైకల్పిక
ములు) ౧ పొందు

క విని కుంతియుఁ బాండవులును, మనమున
విస్మయము పడి సమంజస భావంబున
భార. ఆది. ౬. ౨౨౦.

క నిపుణులఁ గావఁ బెట్టుము, భూపాలక నన్ను
జేసి బూని యరసినన్, గోపంక్తులు రుజ
పడ వారలచే, పడ వెన్నఁడును దప్పిఁ జేడ్పడ
వెచటన్ భార విరా ౧ ౨౮౭

క పగనిండ పడని ధనికుఁడు ..
వా రా ౧ ౭౮

గీ పాపవశమున శాపంబు పడి విహీన, జనుల
సంగతి కష్టమై పోవఁగఁ గన్నయమర సతు
లలో కు సం ౬ ౮౦౦

క నానావిధ మార్గణముల, నానామార్గముల
నేసెఁ గురువీరుల్, వానిం జూచి భయం
పడి, నానాతనుఁగా మనంబు న్వగచి
నెడిన్ .. భార ఆది ౬ ౮౪

గీ వీటిసామగ్రిఁ గనుఁగొని వేగపడక
ఆము ౨ ౩౭ హర. ౧ ౩

౨ అనుభవించు

క .. విపినంబులలోఁ, గష్టకొని మాయ
ట్లీశుమలఁ, బడిసరులు గిరిరి రొయులు
పరమ మునీంద్రా భా అర ౨ ౨

చ పడితివి కుక్కలుం బనికాటుబు దుఃఖ
మైనవృత్తి వే, న్పడితివి గర్భయాచు లభఁగి
దాద్రిత నెట్టుకొంచు లోఁ, బడితిమి
హ ౩ ౧౫

చ .. లో, ధనిరతిఁ బెద్ద కాసపడి పాడి
గొలంగినఁ బ్రాణగొడ్డపుం, బలు లగు నన్వి
ధంబు మనపడ్డదిగాఁడె జగం బెఱుంగఁగన్
భార అను ౪ ౧౩౪

౩ అనుసరించు

సీ మతి వండి పెట్టుకొమ్మలు వేరె మాపెంటఁ
బడుచుదు లెంచుచు బాయఁజలిక
శుక ౪ ౮

గీ విప్రుపెంబడిఁ బడి నీవు వేశ్యఁ జనిన, తెలఁ
గాడెంగియుఁ బోయిన దిక్కు తెరువు, తెలియ
కెఱుఁగవె .. దశకు. ౩. ౩౬.

ఉ. తెల్పరియ్యెను నీరు పీల్చఁ బడి యంబుధి
కేఁగె నదీ ముఖంబునన్
హాగ ౨. ౨౪ కళా ౮ ౨౦౦.

౪ కర్మార్థమున వచ్చు ననుబంధము

క. పురుషులచే ధర్మస్థితిఁ, బరిగ్రహింపంగఁ
బడిన భాగ్యలకు భాగ ఆది ౫ ౭౮.

క వివిధాస్త్రంబుల నంబర, మవిరళముగఁ
గాదుఁగొనుట నద్భుతభంగిన్ ...
భాగ విరా ౫ ౫౮

ఉ [illegible] శగం బయ్యెద మీఁగ
నగవ కుంతుఁడు, భార్యయందుఁ గొలయం
బడునవస్థాంబు నాయందు మున్న పడసి
తివి భార ఆది ౨ ౨౬౨

(దీనికిఁ బెనుఁగొన్ని తుమున్నంతక్రియలు
అధ్యాహృతము లగును)

ఆ పడిన యామిషంబు పక్షు లపేక్షించు, నట్లు
పురుషహీనయయినయువతిఁ, జూచి యెల్ల
వారుఁ జాలంగ నపేక్షింతు, రిదియుఁ బాప
వనకి హీనమతులు
భా ఆది. ౬ ౨౧౪

(ఇట విడుచన్ - అనునది అధ్యాహార్యము)

శ్లో ఉత్సృష్టమామిషం భూమౌ ప్రార్థయంతి
యథా ఖగాః, ప్రార్థయంతి జనాస్సర్వే
పతిహీనాం తథా స్త్రియమ్
సం భార ఆది ౧౮౨ ౧౨

గీ మృదునిచే నిట్లు కోపానఁ బడి కలంగి, గంగ
దరి యుండి నిజశిష్యగణముతోడ, నద్దురు
స్స్వామి సకలధర్మజ్ఞుఁ డుడు, పృథివిగల
తీర్థముల కక్కవెట్టి చూచి ...
భీమ ౨ ౩ (చూ ౧ ౧౧౯)

(ఇట "అధిక్షేపింపన్" అనునది అధ్యా
హార్యము) ... కువల ౨. ౩౭.

(దీనిమీఁది విశేష ప్రయోగములు)

(వ్యవ) ధర్మము చెడిపోయె ననుమాట చెవిని బడినవెంటనే సజ్జనుని హృదయము తల్లడిల్లును

చేను నయనికంటఁ బడరాదు, నరుఁడు నాకంటఁ బడరాదని పాము అనుకొనును

"వానికిని నాకును పడదు"

"మాలో నొకరికొకరికిఁ బడుట లేదు"

"పైత్యతత్వములో నువ్వుఁబిండి పడదు"

"పడక" ఇది పడు ధాతువునకు తుమున్నంతము కాని "చాలక" మొ. వానివలె అవ్యయమై "మిక్కిలి" యను నర్థము నిచ్చు పడఁజడిచెను, పడఁదిగెను మొ. (దీని కామ్రేడితము "బడఁబడక")

సీ. పడఁబడ నెత్తెఁ బాల్పడియుక్కు సాసనా
భ్యాస నైపుణశక్తి పట్టువడఁగ
పాండు. ౫ ౨౩౮

ఇది స్వార్థమున సహాయక్రియగా నుపయోగింపఁబడును

ఉదా. చాఁగిలఁబడు, కూలఁబడు

పడుపాటులుపడు = నమస్కరించు

రగడ. మహితస్థలమున మసలక పొదలెడు
పద్మాక్షునకును బడుపాటులుపడి .
హంస ౪ ౨౧౩

జః పక్క, పడఁదన్ను, పడఁగిట్టు, పడఁగ్రొక్కు, పడఁబాఱు, పడఁబెట్టు, పడఁబొడుచు, పడఁగెబ్బు, పడనెచు, పడబాదు, మొ.

పడుకటిల్లు = పడకిల్లు. (√పడుక శ ర)

పడుకి(కయి)ల్లు = పడకిల్లు. వి (పడుక + ఇల్లు) శయన గృహము.

సీ. దడదడమన గుండె తాళిబొట్టదర గుబ్బలి
పట్టి పడుకయి ల్వెదలదయ్యె .
కువల. ౨. ౧౧౫

ఉ. అంతటఁ దెల్లవాఱిన లతాంగి నమం బడు
కింటి మిద్దెపై, దంతపు మేలుమంచము సుధా
కర కాంతి గృహాంతరంబులో, నెంతయుఁ
జింత లేక పనియింపఁగఁ జేసెను సాహసం
బునన్ శుక ౪. ౨౮

గీ. సంభ్రమగ్రుస్సెను జాఱుచు గునిసి గునిసి,
బయలు నవ్వు మఁ బడుకిల్లు వాచికొనుచు
దశకు. ౬ ౧౫౪.

పడుకు. వి ఱాయి, శిల

క. కడు నలిగి యూఁకిలోపలి, పడుచుల గావించి
యీ యబద్ధపుఁ గ్రోతిన్, బడుకుల వైచుచు
నిప్పుడ, వెడల నడచి రెండు నిలువ విడు
వకుఁ డిచటన్ . భోజరా ౫ ౨౫౨.

క. కడునరుదుగఁ దెరవున నొక, పడు కానా
డెంపు గాచపాపని యదుగుం, గిడ రొక్కిం
చుక సోఁకిన, నడరెడు తలిరాకుఁ బోడి రై
తిగ నిలిచెన్ . .

అచ్చ రా బాల ౧౪౨ ఉ రా. ౧. ౧౫౦

పడుగాయ. వి (పడు + కాయ) రాలినకాయ (శ ర)

పడుగింజ. వి (పడు + గింజ) చల్లకయే రాలిన విత్తు

సీ. ఎచట నెవ్వరు గోరి పచటనే వర్షించుఁ
బడుగింజలనె [illegible] ..
దశా ౪ ౧౨౧

పడుగు(పు). వి వస్త్రపునేతి యందలి నిగుపు నూలు

వ ... వెన్నెల క్రొన్నురువుల బోరనన్నగు నర
పడుగు జెలుగు కంచుకంబున ...
మనుచ ౫. ౪౧.

ఆ పడుగు వేయువేళ పటము లల్లెడువేళఁ,
గూడు దిసెడువేళఁ గూర్కువేళ, మగని

కన్నెఱింగి మార్మ్ర గిలుకుగూడు, నింటి
పొరుగు సఖుల యిండ్లలోన
హంస ౨ ౭౪.

పడుగుఁబేక = అడ్డము, నిడుపు.

క సారెసారె యెడపోటుకొనక, ద్వారపై పేఁగులు
పడుగుఁబేకయుఁ బడియెఁ . .
కుసు ౧౧ ౬౯౪ (ప్రేక అపముద్రి)

గీ పడుగుఁబేకయునైన దంపతులఁజూచి, యెుక
నవ్వునవ్వి మరుఁడు విల్లెక్కుడించె .
కవిక ౪ ౧౭౦

పడుగొమ్మ. వి (పడు+కొమ్మ) శిఖ, క్రిందికి పడుచున్నకొమ్మ (శ ర)

పడుచేఁడు = పడుచువాఁడు. (√పడుచు)

గీ చిన్న పనికాదులల్ల జెక్కమన్న వినుము,
ప్రజలు మీరొక్కపైన్నె మాపయికి వచ్చుఁ,
పడుచేఁడవు నీవు [illegible]బిడ్డ పసరుమొగ్గ,
ప్రొక్కుదము రా॰ విది మొదలుచేసి .
నిరం ౨ ౧౭౯

పడుచు. అ క్రి వ్యభిచరించు, జారత్వముచేయు (గ్రా)

చ. పురమిసమస్తవర్ణముల పొల్తులునీలువు దప్ప
లంజెవై, పడిచిన డింపురిగ్గములు . .
వరాహ ౯ ౧౭౯

గి గుట్టూనానయు విడనాడిశొంగుపులిచి, యగడు
వడిపడిచి పసెసిశయట్టిపసిఁడి, కటకటా
యేమిటికివెళ్ళ గిడనుంక విప్ర ౩ ౧౪

వి కన్యక; బాలిక, పిల్ల

గీ. పడుచుఁదనమునఁ బ్రక్కఁ బడుమనన్న,
పడుచునొక్కతె పేదాకి పడుచుగాంచి
దశా ౬. ౬

చ. జడనిధివీచిహీనగుణ సంగ మెఱుంగవు హేమ
చేలికా, బడుచు నొసంగిభర్తనకిచ్చితి వంచు
నవ్విదాఁ, ఇడుచునొసంగిభర్తనకు భాసుర

కీర్తి హిమంబు పేరిటన్, బడిగొననొప్పునత్తు
హినశైలము మీఁదకుఁబోయి యద్భుటన్.
దశా. ౫ ౩౪ (కూతురు అని భావము)

ద్వి పడుచులతో నాడెఁబంతులమ్మ . . .
ఖస. పు ౩ ౪౦౭ పం

క నందునిపడతుక, కదఁగొడుకునువిచి పడఁ
తుకఁ జిచ్చెన్ .. దశా ౭ ౧౩౬.

౩ బాలకుఁడు.

గీ అష్టాపజాతి, పడుచు పంపుగొనియుటు దీని
మిడుకమిడుక భార శాం ౩ ౨౪౬.

కసెవంగఁజదినవాఁడే, పడుచనుమం బురటి
యిల్లి పడతుకౌఁదోళక ..
మార్క. ౫ ౩౦౪.

విశ యువతి, యౌవనముగలస్త్రీ (చూ పడుచుఁదనము.)

పడుచుమాటలు = చిన్నతనముచేఁగాని పడుచుఁదనముచేఁగాని కార్యభార మెఱుంగని మాటలు

ఆ ఇట్టిపడుచుమాటలెడఁదఁ గైకొనక నీ, వాత్మ
రక్షకొఱకు నాశ్రయింపు రాజనందనుల
మహోజిచణుల రాఘవ ౪. ౬౦

చ నీప్రతిజ్ఞమా, నునలినకేత్రయంచుఁ దిన
నోటికివచ్చినరీతి నాడఁగా, మనముగలంగనీ
పడుచునాకల రుచింపకేమియున్
చిత్రభా ౬ ౧౪౨

జ పడుచఁడు, పడుచుఁజేఁత, పడుచుఁదనము,
పడుచుఁబులి, పడచుడి, పడుచురాశి, పడు
చులతిండి, పడుచువాఁడు, పడుపుఁగూడు,
పడుపుఁగొమ్మ, పడుపుఁగోమలి, పడుపుడి

పడుచేఁజేఁత. వి (√పడుచే) జారత్వము.

ద్వి. పడుచుఁ జేఁతలుమాని పార్వతీశ్వరుఁడు.
ద్వి భల్లాణ (శ ర.)

పడుచేఁదనము. వి. (√పడుచే) ౧. బాల్యము.

గీ. ఆటలన్నియుఁ జోడితోయ్యాలలఁ గూడి
పడుచుందనమున వేడుక పడుచువాడు, వృద్ధ
రాంధ్రజనవల్లాదరుముద్దుగాను. దశా. ౯ ౧౧

గీ పడుచుందనమునఁ బైఁబ్రక్కఁ బడుచునున్న,
పడుచువొక్కతె వేడుక పడుచుగాంచి ...
దశా. ౨. ౨.

౨. యౌవనము

చ. పడుచుందనాన వచ్చి నినుఁ బట్టి పెనంగ
నటంచు లేవి యూ, గడెములు గొన్ని యుంగ
మునఁ గానఁబడక పవరించి ...
సారంగ. 3 ౪౭

పడుచుందనములపెద్ద = మన్మథుఁడు

వ. ... లేమపరితాపాతిశయం బవలోకించి కించి
న్మధ్యలం జేనట పడుచు నప్పడుచుందనం
బులపెద్ద నుద్దేశించి యి ట్లనిరి ..
కవిరా 3. ౧౧౨.

పడుచేఁబని. వి (పడుచు+పని) చిన్నతనముచేఁ గాని పడుచుందనముచేఁ గాని చేసెడి యవివేకపుఁబని.

గీ కృష్ణ నీపుణ్యమంతయుఁ గ్రీడి కొసఁగి, పిదప
నిట్లు మృధన్యుఁ జంపింపఁదగునె, పడుచుఁ
బని చేసితివి లేఁగుబండ్లకొఱకు, ముత్తియం
బులు వెలవోయుములంచ గలఁడె ...
జై. భా. ౫ ౫౯

ఉ. ... తపోధన ... నీతిఁ దొలంగి సభాంత
రంబునన్, జోరుఁ డటంచుఁ బల్కి
పడుచుంబని సేయుట నీకు ధర్మమే . .
విప్ర. ౫ ౩౨.

పడుచేది. విశే. (పడుచు+అది) యౌవనము గలది. (శ. ర.)

పడుచేరాసి. వి. (పడుచు+రాసి) కన్యారాశి. (శ. ర.)

పడుచేలతిండి. విశే. (√పడుచే) శిశుఘాతిని.

గీ. కటకటా చిన్నిపెత్తురుగండు రాచ, పట్టిఁ
జక్కఁదిసాపనిఁ బట్టి చంప, నేటివృత్యు
స్వరూప రైయెంచట నుండి, వచ్చె నీపడు
చులతిండి యిచ్చటికిని హరిశ్చ. ౫. ౧౩౦

పడుచేవాఁడు = పడుచేఁడు. విశే. (√పడుచే) యౌవనముగలవాఁడు.

సీ పడుచువాఁడవు విన్నుఁ బొడగన్న వామది
గడితంపుటక్కటికంబు వొడమె ...
అచ్చ. రా యు. ౧౨౩.

పడుతెంచే = పడు. అ. క్రి. (పడు+తెంచు౨ స్వార్థమున)

సీ ... విప్వతికే శాంబరుం డయి సాంఖకంబు
వలనఁ, బడుతెంచు వసుదేవుఁ బాపనిశాచర
బలపీడ్యమాను డవ్వలన కాంచి ..
భార అర. ౧ ౧౯౧.

పడుదల¹. వి. ౧ భుజావలంబికృత్తి; డాలు.

గీ ... భుజావలంబి, కృత్తి పడుదల డా బనఁ
గేరు నభవ ఆం. భా ౨.౨౦౪.

సీ పడుదలలోన డాబాకత్తి వదలుపాపోసులు
గోరంటఁ బొలుచుగోళ్లు శుక. ౨. ౪౨౭.

సీ ... జిగిపట్టు నడిగట్టు పడుదల పట్టంబు
నేజాయు బాగుదేర దశా. ౧౦. ౧౧౩.

పడుదల². వి, పక్షివిశేషము, డాలు (శ. ర.)

పడుపు. వి. (√పడుచే) వ్యభిచారము; వ్యభిచారముచేఁ జేయుసంపాదనము

ఉ ఆకలి యుడుగనికడుపును, జేఁకటి యుగా
లంకెపడుపు విడువనిబ్రతుకును, (కొంకోన్న
నూతియుదకము, జేఁకలపాడియును రోఁత
పేదినికుమతీ . సుమ. శ. ౧౦.

సీ. ప్రాయ మింకినవాలుపాలిండ్ల వెలయాండ్రు
పడుపు ఘట్టక మూలపడి కృశింప ...
హం. పంచ. ౪. ౨౪౦.

పడుపుఁగూడు. వి. (√పడుచే) వ్యభిచారవృత్తిచేఁ గల్గిన ద్రవ్యము.

ఉ. . కావ్యకన్యకను, గూళల కిచ్చి యప్పడుపుఁగూడు భుజించుటకంటె సత్కవుల్ హాలికు లైన నేమి . కేయూర, ౧. ౧౩

ఉ. గుట్టు దొఱంగుచుం బడుపుఁగూటికి నోఁచిన వారిజాక్షినిం, బట్టి . విప్ర. ౩. ౧౩.

గీ అనఘ వేశ్యావిడంబవర్తనము లెన్న, నిజుక పాఁతెఱ యిూనోలి యేల త్రవ్వ, నిప్పడుపుఁ గూటిపై వసహ్యత జనించి, నామనను రోసెనట్టి చందంబు వినుము ...

వైజ ౨ ౯౪

(విశే) పడుపు కూటివారి వంటివాడు, దుష్టుఁడు

సీ రొంగిలికాయ బడుపుఁగూ డెసగొట్టు పాడెగట్టు హంస ౫ ౧౧౩

పడుపుఁగొమ్మ = పడుపుఁగోమలి. వి (పడుపు+కొమ్మ) వారాంగన

క త్రొమ్మించుగిన్నె పడుపుం, గొమ్మగ నిప్పించి మానిఘుంజాసుఁ గొల్చెన్

విప్ర ౪ ౭౦

వేలుపుఁ బడుపుఁగొమ్మ = అప్సరస

గీ తపసి డెందంపుటీలు చేరుచితి ఘటించు, కలితపుణ్యాళి మంత్రము ల్గాఁగఁ జేరి, జరుపుమదిఁ గ్రమ్మ వేలుపుఁ బడుపుఁగొమ్మ.

చంద్రా ౩ ౯౯

పడుపుఁగోమలి = పడుపుఁగొమ్మ. వి (√పడుచే) వ్యభిచారవృత్తిచే జీవించువాఁడు డి, వేశ్య.

క. తామరలు ముడిఁగె జక్కన్, చామలకుచ తెరలు పర్వెఁ జక్కఁగఁ బడుపుం, గోమలులకు బోఁగులకును, నేఁడుం బోఁడగూడె నపుడు చెప్పఁగ నరు దై .. నీలా. ౩. ౪

పడుపుది. వి (పడుపు+అది) వేశ్య, బోగముది.

సీ లంజియ లంజ తెల్లాటకత్తె పడుపుది వెలయాలు భోగముది యన వేశ్య

అం భా. ౨ ౧౦౦.

పడువ. (విశే.) మిక్కిలి పల్లమైనది (నేల)

(శ. ర)

పడువరి. వి. (పడు+వరి) కోఁత కోయునప్పుడు గింజలుగాలి నొలచిన వరిపైరు

(శ ర. ప్రా)

పడువాఁడు. (విశే) (√పడు) పతయాళువు, పతనశీలుఁడు

సీ పతయాళు వగుఁ బడువాఁ డనంగ

అం భా ౩ ౯.

పడుసర. వి పట్టనము

క అడిగినవారిం గ్రమ్మఱ, నడుగం జనుఁ జనిన కడకు నతఁ డార్తుండై, గుడి గుండ మనక పల్లియ, పడుసగ నా కరయుఁ జెలిచి పఱచిన శిష్యుక . కేం పంచ ౧. ౨౪౦

పడ్డ. వి ౧ సాంబోగేండ్లవయస్సు గిలయావు

సీ చనుఁ జతుర్హాయనసంజ్ఞ పడ్డ యనంగ ...

అం భా ౨ ౨౬౩.

౨. ఆవు (తొలిచూలిఆవు లేక గేద అని శ ర)

ద్వి పసదనంబుగ నూఱుపడ్డలు నిచ్చి, పసిఁడి టంకంబులఁ బాటించి యిచ్చె .

ద్వి. భాగ. ౧౦ ౧౭౦. (చి. వి)

ఆ ఫలము గాని గొడ్డుపడ్డకు పిండదా, పరిరసంబు పచ్చిపాలతోడఁ, బెట్ట నదియుఁ బొల్లఁ బెద్ద పొదలసెయ్యి. పెట్ట నిల్లఁ జాలు పెట్టిపనికి ...

(చి. శి. చి వి.)

౩. క్రొత్త దూడ.

సీ ... శ్రీవు పడ్డయు ద్వాద శేంగ కెయ్య,
యన వత్సనామంబు లలరును ...
పాం. ని తిర్య ౭౩

పడ్డీశము. సం వి. అ. పుం. ఏనుఁగు వెనుకకాలిన గట్టికంతువు (వై ని.) = పట్టి (ట్టీ) శ (స) ము

పణఁకు = పడఁకు

(చఱియు, ప్రపాతము)

సీ ... చఱి చఱియ పడఁకు పణఁకవ, కొకడు
ప్రపాతంబు .. ఆం. భా. ౨. ౩౦.

(పెద్దఱాయి, చాఁపఱాయి.)

సీ పటికంపుఁ బణఁకులపజ్జ గొజ్జఁగి నీటిరేటి
ద్రేవలఁ జలి యినుకఁ బెట్టు వసు ౨ ౨౧

పణఁత = పడఁత. వి హనువు, చెక్కిలి మీఁది భాగము.

సీ. కోరచూపుల రొజ్జుచేరు ప్రద్దులవాఁడు బైసె
మూలిన ప్రమాని పణఁతవాఁడు .
వరాహ ౨ ౪౫.

పణఁతి = పడఁతి.

గీ. పణఁతి యీలతహన పుష్పిణి యటన్నఁ,
గేల నిపు డంటఁ దగునె ..
ఇందు ౩ ౩౪.

ద్వి పణఁతిని గొనిపోయి పంక్తికంధరుఁడు,
రణమునఁ జావఁడే రఘురాముచేత ...
ద్వి శ పా. ౨. ౫౮. పా ౧౪ పం.

గీ. శంబరారాతి విజయశాసన సువర్ణ పట్టికయుఁ
బోలె నొప్పు నిప్పణఁతి నీవు ...
సైవ. ౩. ౧౯౫

పణగ్రంధి. సం. వి. ఇ. పుం హట్టము, అంగడి వీథి; సంత.

పణత = పడత. వి. సాఁగేటి గొరగ. (శ. ర.)

పణనము. సం. వి. అ. న. ౧. వ్యవహారము (అమ్మట, కొనుట.) ౨. పందెము ఒడ్డుట.

పణఫరము. సం. వి. అవ. (జ్యోతి) కేంద్రమునకు తర్వాతిరాశి, లగ్నమునకు రెండవదియు ఐదవదియు ఎనిమిదవదియు పదునొకండవదియు నగు స్థానము.

పణబంధము. సం. వి అ. పుం (నీ విది చేసిన యెడల నేను నీ కిది యిచ్చెద నని) సమయము చేసికొనుట, ఏర్పాటు చేసికొనుట, సంధి

పణము. వి ముప్పదిరెండు విజ్ఞానములలో నొకటి, మల్ల విద్యావిశేషము

సీ. వింటాళము పణమ్ము పెట్లాగు పొఱమ్ము
డొక్కర ముత్తర డొక్కరమ్ము ...
ఆం భా. ౨ ౨౦౯. ప్రబంధ ౭౨

పణము. సం. వి. అ. పుం ౧ జూదము, పందె మొడ్డియాడుట ౨. పందెము, పందెపు సొమ్ము. ౩. స్తుతి, పొగడిక. ౪. ఒదంబడిక; నియమము, ఏర్పాటు ౫ భృతి, కూలి. ౬. ధనము, సొమ్ము. ౭. మూల్యము, వెల ౮. కర్ష యెత్తు రాగినాణెము. ౯ కార్షాపణము, కర్ష మెత్తు వెండినాణెము. ౧౦ ఎనుబది వరాటకముల (గవ్వల) వెలగల నాణెము. ౧౧ వ్యవహారము ౧౨. అంగడి, దుకాణము ౧౩ గృహము ౧౪. అమ్మఁదగినకూర లోనగువాని పిడికెడుకట్ట

పణవము. సం. వి. అ పుం. ౧ చర్మవాద్యవిశేషము ౨ గజస్కంధము (వై ని)

పణసము. సం. వి అ పుం. అమ్మఁదగిన సరకు, క్రయవస్తువు.

పణాంగన. సం వి. ఆ. స్త్రీ. సానికలఁది, వేశ్య

పణాయు. సం. వి. ఆ. స్త్రీ. ౧. క్రయ విక్రయ వ్యవహారము, బేహారము. ౨. స్తుతి. ౩. జూదము.

పణాయితము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. స్తుతము, పొగడఁబడినది ౨. క్రీతము, కొనఁబడినది. ౩. విక్రీతము, అమ్మఁబడినది.

పణి. సం విణ (క. సి. క.) ౧. క్రయ విక్రయాది వ్యవహారము గలవాఁడు, బేహారి. ౨. స్తుతిగలవాఁడు (ఇ) బేహారి. (శే ని.) (వి క పుం) ఒకానొక ఋషి.

(వ్యాకరణకర్త యగుపాణిని వీని వంశస్థుఁడు)

(ఇ. స్త్రీ) విపణి, అంగడివీధి పుం ౧ స్తుతి. ౨. క్రయవిక్రయ వ్యవహారము (శే. ని.)

పణి = పడి. (చూ. పణిహారి.)

పణికము. సం విణ (అ. ఆ అ) పణప్రమాణము కలది. వి. అ పుం కోమటియిల్లు. (వై. ని)

పణిత. సం. విణ. (ఋ త్రి. ఋ) ౧. బేహారి, క్రయవిక్రయాది వ్యవహారము చేయువాఁడు ౨ స్తుతించువాఁడు.

పణితము. సం. విణ (అ. ఆ అ.) ౧. వ్యవహృతము (అమ్మఁబడినది, కొనఁబడినది.) ౨. పందె మిడఁబడినది, పందెముగాఁ జేయఁబడినది ౩. స్తుతింపఁబడినది (వి అ న) ౧ పందెము ౨. వ్యవహారము ౩. స్తుతి.

పణితవ్యము. సం విణ (అ ఆ. అ.) ౧ వ్యవహరింపఁదగినది (అమ్మఁదగినది, కొనఁదగినది) ౨. పందె మిడఁదగినది ౩ స్తుతింపఁ దగినది.

పణిదియ = పడిదియ. (శ ర)

పణిహారి = పడిహారి. (ద్వారపాలకుఁడు.)

చ అని యట పోవఁ బోవఁ బణిహారి యొకం
డరుదెంచి విక్రమా, ర్కునిఁ బొడగాంచి
మిమ్ముఁ దొడుకొంచు వెసం జనుదేర దైత్యు
ని, క్కనిఁ గిటిమూర్తిఁ గైకొని తగం జను
మన్నను వచ్చి ... విక్ర. ౨ ౧౪౦.

(సేవకుఁడు)

వ. ఏనును దక్షిణద్వారంబు పణిహారులవలన మున్న యెఱింగినవాఁడ నగుటం జేసి గంచుకంబును శిరోవేష్టంబును ధరియించి విచిత్ర వేషుండనై పోవునపుడు

భార. ఉద్యో. ౨ ౧౨౧.

పణుఁడు. సం విణ. (అ ఆ. అ.) ౧ క్రయ విక్రయాదులు చేయువాఁడు ౨. స్తుతించువాఁడు (వి. అ. పుం) కొండికుఁడు, కల్లమ్ము వాఁడు.

పణ్ణ(ణ్ణె)రము = పణ్యారము. వి. భక్ష్యము

ఉ అద్దములోనఁ దోఁచు ముడు పందనిప్రాని
ఫలంబు కోపపుం, గ్రద్దరి చిల్వచేఁ బడిన
గంధపుదీవె మహావిషంబులో, నద్దిన పణ్ణె
రంబు మగనా లది కొంచెమునన్ లభించునే

అహల్యా ౩ ౪౩

పణ్య. సం వి ఆ స్త్రీ జ్యోతిష్మతి; మాశేరు. కై.

పణ్యపతి. సం వి ఇ. పుం. గొప్ప వర్తకుఁడు.

పణ్యభూమి. సం. వి ఇ. స్త్రీ. సరకులకొట్టు.

పణ్యము. సం విణ. (అ. ఆ అ.) వ్యవహార్యము, వ్యవహరింపఁ దగినది (అమ్మఁదగినది, కొనఁదగినది. వ్యవహార్య భిన్నార్థమున పాణ్యమని రూపము చూ. పాణ్యము.) (వి. అ. పుం.) ౧. అమ్మఁదగిన సరకు ౨. బేహారము, వ్యవహారము. ౩. మూల్యము, వెల

పణ్యవీథి. సం వి ఈ స్త్రీ అంగడివీథి, బజారు

పణ్యశాల. సం. వి ఆ. స్త్రీ. కొట్టు, దుకాణము

పణ్యాంగన. సం. వి. ఆ. స్త్రీ. కోవెలఁది, వేశ్య, వెలయాలు.

పణ్యాజిరము. సం. వి. అ. న. అంగడివీథి, పేట్టము, బజారు.

పణ్యాజీవకము. సం. వి. అ. న. సంత; బజారు.

పణ్యాజీవుఁడు. సం. వి. అ. పుం. బేహారి, వర్తకుఁడు. (ఇట్లే పణ్యాజీవకుఁడు)

పణ్యారము = పందేరము, పణ్ణారము. వి. (సం. పణ్యాహారః, ప్రా. పణ్ణార క పణ్ణారవు. త. పణియారం) భక్ష్యవిశేషము. (పానఁబప్పు అని. శ. ర.)

మ. శనివారోత్సవ మాచరించె ముని శిష్య
వ్రాతముం దానుఁ గ, మ్మని పణ్యారము
తోడ బూరెగమితో మండెంగ తిండంబుతో
భీమ. ౨. ౬౪

మ. పాలయుం గాఁపు లుదబ్మహాలయవ దంభో
జాక్షవక్షస్థల, స్యలఘుప్రసభ్మకరండ బిందు
వులఁ బణ్యారంపుఁ బుణ్యాంపుఁగం, పులఁ
దాపత్రయి మీఁటి ఆము. ౧. ౬౩

పతంగన. సం. వి. అ. స్త్రీ. పెద్దకంది. (వై. ని.)

పతంగమము. సం. వి. అ. పుం. ఎగురుచుఁ బోవునది. పక్షి.

పతంగము. సం. వి. అ. పుం. (ఎగురుచుఁ బోవునది.) ౧. పక్షి. ౨. శలభము, మిడుత. ౩. శాలిభేదము, ఒకదినుసు వడ్లు ౪. మధూకము, ఇప్ప ౫ బాణము. ౬. పిల్లి ౭ ౧. పాదరసము. ౮. చందనవిశేషము. ౯ గుఱ్ఱము, అశ్వము. (శ. ని.)

పతంగి. వి. వృక్షవిశేషము.

పతంగిక. సం. వి. అ. స్త్రీ. ౧ తేనెటీఁగ, పుత్తిక. ౨. చిన్న యాఁడుపిట్ట

పతంగుఁడు. సం. వి. అ. పుం. సూర్యుఁడు.

పతంచిక. సం. వి. అ. స్త్రీ. నారి, వింటియల్లెత్రాడు

పతంజలి. సం. వి. ఇ. పుం. (అందఱును నమస్కరింపఁ దగినవాఁ డగుటచే పడుచున్న అంజలులు కలవాఁడు సంధ్యావందన సమయమున ఒక బ్రాహ్మణుని యంజలినుండి సర్పరూపమునఁ బడిన శేషాహియొక్క యవతార మని గాథ కలదు దీని ననుసరించి అంజలి నుండి పడినవాఁడు అనియు వ్యుత్పత్తి) యోగసూత్ర కర్తయును పాణిని సూత్రమహాభాష్యకారుఁడును అగు ఒకానొక ఋషి, ఒకానొక శేషావతారము.

శ్లో. ఆ బాహుపురుషాకారం శంఖ చక్రాసి
ధారిణం, సహస్రశిరసం శ్వేతం పతంజలి
ముపాస్మహే.

పతకము[1]. వి. (సం. పదకః ప్రా. పతక క పదక త. పతక్కం) కంఠాభరణవిశేషము, హారమునడుమ నుండెడు రత్నాదులు పొదిగిన బిళ్ల.

సీ. ఎదల నుస్సులిగోళ్లు, బొదలినపతకము త్రెళ్లి
ముత్తియంపుఁ జేరులు సెలంగ
అచ్చ. రా. బాల. ౯౪

సీ. వినుఁగెంపుఁ బతకంబు గనిపింప సురదీర్ఘికా
చేల యై మించె గగనలక్ష్మి
ఉ. రా. ౧. ౧౩౬.

పతకము[2]. వి. (సం. పథకః) మార్గము; పన్నాగము, పన్నిక

(వ్యవ) బుద్ధిమంతుఁడు చేసినపతకము నెవ్వరును
త్రిప్పలేరు.

పతగము. సం. వి. అ. పుం. పక్షి

పతత్. సం. (శత్రు) పడుచున్నది.

పతత్త్రి. సం. వి. ఇ. పుం. (ఎగురుచున్నది) పక్షి.

పతత్త్రము. సం. వి. అ. న. పడుచున్నదానిని రక్షించునది. ౧. పత్త్రము, ఱెక్క, ఈఁక. ౨. వాహనము. ౩. ఆకాశము. (శ. ని.)

పతత్త్రి. సం. విణ. (న్ ఈ న్) రెక్కలు గలది (వి. న్ పుం.) ౧. పక్షి ౨. బాణము ౩ గుఱ్ఱము (ఇ పుం పక్షి)

పతత్త్రికేతనుఁడు. సం. వి. అ. పుం. పక్కి-పడగకాలుఁడు, విష్ణువు

పతద్గ్రహము. సం. వి. అ. పుం. ౧ తిమ్మపడిగము. ౨. మూలబలము, సేనయొక్క నిలువ దండు (విల్సను)

పతద్గ్రాహము. సం. వి. అ. పుం. పతద్గ్రహము, తమ్మపడిగము (వాచ)

పతద్భీరువు. సం. వి. ఉ. పుం. పక్షులకు భియకారణమైనది డేగ

పతనధర్మి. సం. విణ. (న్ ఈ న్) పడుధర్మము కలది - నశ్వరము, నశించునది (దేహాది)

పతనము. సం. వి. అ. న. ౧ పడుట, పాటు; వ్రాలుట ౨ అధోగతిని బడుట; క్షయము, నాశము (వ్యతి. ఉపచయము, ఉచ్ఛ్రయము) ౩. (స్తనాదులు బిగసడలి) వ్రేలుట, వ్రేలాడుట ౪ గర్భపాతము, గర్భము దిగఁబడుట ౫. స్వధర్మాది భ్రంశము, పతితత్వము ౬. అఘ, పలాశము (జై ని)

పతనీయము. సం. విణ. (అ ఆ అ) పతననిమిత్తమైనది, పడఁద్రోయు సాధనమైనది, భ్రంశము కలిగించునది

శ్లో. నీచాభిగమనం గర్భపాతనం భర్తృహింసన
మ్, విశేషపతనీయాని స్త్రీణాం ...
యాజ్ఞ. ౩ ౨౯౮

వి. అ. న. పాతము.

పతమము. సం. వి. అ. పుం. ౧. పక్షి ౨. మిడుత.

పతముఁడు. సం. వి. అ. పుం. చంద్రుఁడు

పతయాళువు. సం. విణ. (ఉ) పడెడుస్వభావము కలవాఁడు

పతయిష్ణువు. సం. = పతయాళువు.

పతాక. సం. వి. ఆ. స్త్రీ. ౧ జెండా, ధ్వజము ౨. సౌభాగ్యము, మంచియదృష్టము. ౩ చిహ్నము, లాంఛనము ౪ నాటకాంగభేదము (నాటకమున ప్రధానకథకు అంగమగుకథ, ప్రాసంగికకథ రామాయణమున సుగ్రీవాది చరిత్రము)

పతాకము. సం. వి. అ. పుం. అభినయహస్తవిశేషము (బొటనవ్రేలిని వంచి చూపుడువ్రేలి మొదటఁ గూర్చి వ్రేళ్లన్ని చక్కఁగాఁ జాఁచి పట్టునది)

పతాకాంశుకము. సం. వి. అ. న. జెండాగుడ్డ

పతాకాస్థానకము. సం. వి. అ. న. (నాటక) నాటకాంగభేదము ఏదియో యొకయంశమును గుఱించి యాలోచించునపుడు అట్టి విషయముతో సమానమగు చిహ్నములు గల మఱియొక విషయమునకు శ్లేషాదులచే ఆగంతుకముగా ప్రసంగము కలిగించుట యను నాటకాంగభేదము. (ఇది నాలుగువిధములు కలది నాటక సంధులయందు మంగళార్థముగాని అమంగళార్థముగాని కవి యిష్టానుసారముగా రసపోషణమునకై యుపయోగింపఁ దగినది.)

పతాకి. సం. విణ. (న్ నీ. న్.) ౧ పతాకగలవాఁడు; జెండాగలవాఁడు; చేతిలో జెండా గలవాఁడు ౨. (జ్యోతి) శుభాశుభసూచకచక్రభేదము.

పతాకిని. సం. వి. ఈ. స్త్రీ. ధ్వజిని, సేన.

పతాపతము. సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి పడునది; మాటిమాటికి పడునది.

పతి. సం. విశే. (ఇ) ఏలిక అధిపతి సమానోత్తరపదమగు "పతి" శబ్దమునకు స్త్రీలింగమున "పత్ని" యనురూపము వికల్పముగా నగును గృహపతి, గృహపత్ని బహుపతి, బహుపత్ని) వి. ఇ. పుం. (పాలించువాఁడు) ౧. యజమానుఁడు (గృహపతి), స్వామి, సొంతకాఁడు (క్షేత్రపతి, భూపతి); ఏలిక, పాలకుఁడు, రాజు (ఓషధీపతి, కులపతి) ౨. భర్త, మగఁడు (పతివ్రత మొ.) ౩. వేరు, మూలము ౪. గతి, గమనము ఇ. స్త్రీ. స్వామిని, ఒడయురాలు, రాజ్ఞి.

పతింవర. సం. వి. ఆ. స్త్రీ. తనంత మగని వరించునట్టి స్త్రీ. స్వయంవర

పతిఘాతిని. సం. వి. ఈ. స్త్రీ. పతిని జంపునట్టి స్త్రీ.

పతిఘ్నము. సం. విశే. (అ ఈ అ) భర్తృమరణము సూచించునది హస్తరేఖావిశేషము మొ.)

పతితము. సం. వి. అ. న. పతనము

పతితుఁడు. సం. విశే. (అ ఆ అ) ౧. పడినవాఁడు ౨. పొందినవాఁడు; చేరినవాఁడు (వంశపతితుఁడు. మధ్యపతితము. మొ.) ౩. భ్రష్టుఁడైనవాఁడు ధర్మభ్రష్టుఁడు, పాపి

పతిదేవత. సం. వి. ఆ. స్త్రీ. పతిని దేవతగా భావించు స్త్రీ. పతివ్రత

పతిప్రాణ. సం. వి. ఆ. స్త్రీ. పతివ్రత

పతిమ. వి. (సం. ప్రతిమా. ప్రా. పడిమా. క. పతిమె.) ప్రతిమ, ప్రతికృతి, బొమ్మ

సీ. మలదాయటానున్న మలపుకేల్పులు దిండె
పెలఁటాపతిమ కాలిపెండె మమర ...
చంద్రా. ౨. ౩౬.

క. కని మది గలిగినతీరున, నిను మగనిఁ బ్రాసి
కొన్న నిలువుఁబతిమలఁ, గనుఁగొని రొలుఁ
గక పలికిన, ననఁబోఁడికి గినియఁ దగునె
నవలా నీకున్ ... యయా. ౫. ౫

సీ. అంతట నొక్కనాఁడాగాధినృపపత్ని
పసిఁడికోలాటంపుఁ బతిమబోళ్ళఁ, దీటైన
మంజిష్ఠ తెరతోడిపచ్చలపల్లకి నెక్కి ...
దశా. ౬. ౩౪

పతివత్ని. సం. వి. ఈ. స్త్రీ. జీవద్భర్తృక, మగనాలు, ఐదువ (ప్రభుపర్యాయ మగు పతి శబ్దమునకు మతుప్ప్రత్యయము చేర్చిన స్త్రీలింగ రూపము "పతిమతి" యని అగును)

పతివ్రత. సం. వి. ఆ. స్త్రీ. భర్తయే వ్రతముగ నియతముగా ఉపాసింపఁదగినవాఁడుగాఁ గలది. పతిభక్తిగల యిల్లాలు, క్రొత్తడి

పతీయంతి. సం. వి. ఈ. స్త్రీ. పతిని గోరునట్టి స్త్రీ.

పతేరము. సం. విశే. (అ ఆ అ) ౧. పోవునది ౨. ఎగురునది; ప్రాలునది ౩. పడునది వి. అ. పుం. ౧. పక్షి ౨. గర్తము, పల్లము ౩. పరిమాణవిశేషము, అధకము ౪. పవనము, గాలి (శే. ని.)

పత్కాషి. సం. విశే. (న్ ఈ న్) ౧. కాళ్లను రాచునది, పాదములను ఒరయునది ౨. కాలి నడకను పోవువాఁడు (పదాతి, యాత్రికుడు మొ.)

పత్త. (వి. క. పత్తె.) భగము, ఆఁడుగుఱి

సీ. పాపలఁ గనుతావు పత్త బుయ్యా, మరునిల్లు
దుబ్బన మదనమందిర మొప్పు ...
పాం. ని. మాన. ౧౯ చంద్ర ని. ౨. ౬౪

పత్తనము. సం. వి. అ. న. ౧. పట్టనము, పురము. (వ్యతిగ్రామము.) ౨. మృదంగము,

మద్దెల. ౩ క్షుద్రగ్రామము. ౪ క్రయవిక్రయ భూమి. ౫. ఓడలచేత పొందశక్యమైనపురము (శ ని.)

పత్తి = ప్రత్తి. వి. (క. పత్తి హత్తి త. పరుత్తి) విత్తులతో నుండెడుదూది, కార్పాసము (శ ర)

జ : పత్తికట్టు

పత్తి. సం. వి. ఇ న్ పుం ౧ పాదచారి, కాలి నడకను బోవువాడు ౨ పదాతి, కాలి బంటు ౩ శూరుడు ౪ స్త్రీ ౧ ఒక రథము ఒక ఏనుగు మూఁడుగుఱ్ఱములు ఏవురు కాల్బలము గలసేనావిశేషము ౨ గమనము, పోవుట ౩ ఏఁబదియైదుగురు గలసేన

శ్లో. నరాణాం పంచపంచాశదేషా పత్తిర్వి
యతే ... సంభార ఉద్యో ౧౫౫ ౭౦

పత్తికట్టు. వి (√పత్తి) లోహపాత్రాదులకు వేసెడి అతుకు

(వ్యవ.) ఆచెంబునకు పత్తికట్టు వేసినందులకు అణా పుచ్చుకొన్నాడు

పత్తికాయ. వి బాలక్రీడా విశేషము

సీ ... బందారు బసవన్న పత్తికాయ ...
హంస ౩ ౧౪౬

పత్తిగణకుడు. సం వి అ పుం పదాతులను లెక్కించు అధికారి

పత్తిచ్ఛేదము. సం వి అ. పుం స్థాపకరాశి, పరిమళించు మైపూఁతలపంక్తి (వై ని)

పత్తిరిబొట్టు. వి పత్తిరి+బొట్టు) ఒక విధమగు బొట్టు, తిలక విశేషము

సీ. తిలక మెసంగు గీ. బొట్టనఁగ జా
క్కనఁగఁ జుక్కబొట్టనఁగఁ బొలుచుఁ
జాతిక పత్తిరిబొట్టనంగఁ, దద్విశేషాఖ్య
ఆం. భా. ౨. ౧౩౦

పత్తిరి. వి. (సం. పత్త్రం. ప్రా పత్తం) ౧. పర్ణము, ఆకు.

గీ. పత్తిరాకనఁ బర్ణ మూఁ బార్వతీశ ...
ఆం. భా. ౨. ౩౭.

౨. పత్రి. దేవపూజ కుపయోగించెడి దళముల సమూహము.

ఉ. తత్తరపాటు లేక నదిఁ దాన మొనర్చి పినా
కపాణికే, వోత్తము విశ్వనాథుఁ గరుణా
దధిఁ గమ్మనిపూవుగుత్తులం, బత్తిరిఁ బూజ
సేసి .. కాశీ ౨ ౪౯.

గీ నీలకంఠునిశిరముపై నీళ్లు చల్లి, పత్తి రిడు
మంత మెచ్చుఁడు పాఱవైచుఁ, గామధేనువు
వానింటిగాడిపసగ, మల్లమరశాఖి వానింటి
మల్లెచెట్లు ... రాజ. చ. ౧ ౭౫.

ఆ మత్తగిల్లు సత్తుగిత్తక త్తడి చెక్కు, మిత్తి
మొత్తి నత్తి నత్తి బత్తిఁ బత్తి రిడిన ముత్తి
బుత్తులు రెండును, కొత్తి గుత్త గట్టుచుండు
కొఁడె .. నీలా. ౧. ౧౧౭

సా : కొండంతదేవునకు కొండంత పత్తిరికట్టువా రుందురా

క ... కొండం, తటిదేవరకును గొండం, తటి
పత్తిరి కట్టువారు ధరణిం గలరే ..
సారంగ ౧ ౧౫.

జ . పత్తిరిబొట్టు

పత్తిరేకు. వి లోహము నదుకునప్పుడు రెండింటి సంధిని వేయు సజాతీయ మైనరేకు.

క. తనుమధ్యవలీభంగము, లనుగూర్పఁగవలయుఁ
దక్కులములెయగుటఁగం, తుని యుడినపత్తి
రేకనఁ, జనుకొద్దాణమున నడుముచాటుక
నమరుచ్ ... ఆము. ౫. ౨౬.

పత్తూరము. సం. వి. అ. పుం. పొన్నగంటికూర.

పత్తైచ్ఛము. విణ. (సం. ప్రత్యక్షం ప్రా పచ్చక్ఖో) ౧. కనఁబడునది, గోచరము ౨. యథాస్థితము, ఉన్నది ఉన్నట్లు
వ. ... ఆమె నీకుఁ బత్తైచ్ఛంబుగా నన్నియుఁ దెల్పు నని రాణుక్కచెలిం బిలిచి శీఘ్రంబా రాజకులసానిం దోడ్కొనిగ మ్మని పనిచిన నది యతిత్వరితగతిం జని యేమను చున్నది .. మృ వి ౨ ౩౭

పత్త్రకము. సం. వి. అ. పుం. కాలించశాకము ‡ న ౧ ఆకు, పత్త్రము ౨. పత్త్రభంగము, స్త్రీల చెక్కిలిలో నగువానియందు వ్రాయఁబడు మకరికాపత్త్రము. 3. తేజపత్త్రము, ఆకుపత్త్రము ‡ ౪. ఆకువలె నుండుకత్తి, పత్త్రాత్రము.

పత్త్రకూటము. సం. వి అ పుం. న రెక్కలుగల యినుపబాణము. (వై. ని.)

పత్త్రఘన. సం వి ఆ. స్త్రీ. సాతల, సంబరేను ‡

పత్త్రణా. సం వి. ఆ స్త్రీ. ౧. పత్త్రభంగము, స్త్రీల చెక్కిలిలో నగువానియం దలంకారార్థము వ్రాయు మకరికాపత్త్రము ౨ బాణమునకు రెక్కలు కట్టుట (వై. ని.)

పత్త్రతండులి. సం. వి. ఈ. స్త్రీ. యవతిక్త, నాగదొండ.

పత్త్రతరువు. సం. వి. ఉ. పుం. దుష్ఖదిరము, ఒక జాతిచంద్ర ‡.

పత్త్రదారకము. సం. వి. అ పుం. (ఆకుల వలె పలుచగా నుండుబిల్లలు కోయునది; ఆకువలె పలుచగా నుండి కోయునది) క్రకచము, అంపము.

పత్త్రనాడిక. సం. వి. ఆ. స్త్రీ. పత్త్రశిర, ఆకులయీనె, ఆకులనరము.

పత్త్రపరశువు. సం. వి. ఉ. పుం. (లోహపు రేకులకు గండగొడ్డలి వంటిది) ఆకుటాయి.

పత్త్రపాలము. సం వి. అ. పుం ఛురిక, చూరకత్తి

పత్త్రపాలి. సం. వి ఈ స్త్రీ ౧ బాణమునకు రెక్కలు కట్టినభాగము ౨ కత్తరి, కత్తెర

పత్త్రపాశ్య. సం. వి. ఆ. స్త్రీ పాపటబొట్టు, స్వర్ణాది రచిత లలాటాభరణము, చేరుచుక్క.

పత్త్రపిశాచిక. సం. వి అ స్త్రీ ఆకులతో పిశాచివలె చేయఁబడినది. జమ్ముగూడ; తాటియాకుల గొడుగు వెం

పత్త్రపుటము. సం వి అ న. ౧ ఆకుదొన్నె, ఆకుదొప్ప. ౨ ఆకులతో అల్లినబుట్ట, పుటిక.

పత్త్రపుష్పకము. సం. వి అ. పుం. భూర్జపత్త్రము, బుజపత్త్రి ‡

పత్త్రపుష్పము. సం. వి అ పుం (పూలవంటి ఆకులుగలది) ఎఱ్ఱతులసి ‡

పత్త్రపుష్పి. సం వి ఈ స్త్రీ తులసి ‡

పత్త్రఫల. సం వి అ స్త్రీ పెద్దకత్తి (వై ని)

పత్త్రబంధము. సం. వి. అ. పుం. పుష్పరచనావిశేషము, పత్త్రాకారముగా పూవులతో చేయు అలంకారము.

పత్త్రభంగము. సం వి. అ. పుం. స్త్రీలయొక్క చెక్కిలి లోనగువానియందు అలంకారార్థము కస్తూరి కాదులతో వ్రాయఁబడు మకరికాపత్త్రము

పత్త్రభంగి. సం వి ఈ స్త్రీ. = పత్త్రభంగము.

పత్త్రము. సం. వి. అ. న. ౧. పర్ణము; ఆకు; పుష్పదళము, పూవురేకు. ౨. వ్రాయుట

కాధారమైన కాటియాకు, కాగితము మొ; జాబు. ౩ వ్యవహారమున పరస్పరము వ్రాసికొను దస్తావేజు (ఋణపత్త్రము, దానపత్త్రము మొ) ౪ బంగారు లోనగువాని ఆకువంటి రేకు. ౫ పక్షిఱెక్క. ౬ బాణమునకుఁ గట్టిన ఱెక్క, అంపగఱి ౭ వాహనము ౮ స్త్రీల చెక్కిలి లోనగువానియందు వ్రాయఁబడు మకరికాపత్త్రము ౯. వరాంగకము, లవంగపుపట్ట ౧౦. తేజపత్త్రము, ఆకుపత్త్రి ‡ ౧౧ కత్తి లోనగువాని వాదర ౧౨. ఛురిక, చూరకత్తి. (వై ని)

పత్త్రమూలము. సం. వి. అ. పుం. మూలికవలె నుంగు ఆకులు గలది వేతసము, ప్రబ్బ ‡

పత్త్రరంజనము. సం. వి. అ. న. గంధపత్త్రము మీఁద రంగులు వేయుట; పుస్తకపత్త్రము మీఁద చిత్తరువు వేయుట

పత్త్రరథము. సం. వి. అ. పుం. ఱెక్కలు రథముగాఁ గలది పక్షి

పత్త్రరేఖ. సం. వి. ఆ. స్త్రీ. = పత్త్రభంగము

పత్త్రల. సం. వి. ఆ. స్త్రీ. ౧ పెద్దయేలకి ‡ ౨. శ్రీతాళము ‡

పత్త్రలత. సం. వి. ఆ. స్త్రీ. ౧ పత్త్రభంగము. ౨. ఆకులు ప్రధానముగాఁ గలతీఁగ ౩. ఆకువలె దడదడలాడు నిడుపుచురియ, పెదకత్తి

పత్త్రలము. సం. వి. అ. న. ద్రప్సము, అఘనదధి, పలుచని పెరుఁగు.

పత్త్రలేఖ. సం. = పత్త్రరేఖ.

పత్త్రవల్లరి. సం. వి. ఈ. స్త్రీ. ౧ పత్త్రభంగము. ౨. పత్త్రప్రధానమగు లత

పత్త్రవల్లి. సం. = పత్త్రవల్లరి.

పత్త్రవాహము. సం. వి. అ. పుం. ఱెక్కలచే తీసికొనిపోఁబడునది. ౧. పక్షి. ౨. బాణము.

పత్త్రవాహుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) జాబులను గొనిపోవువాఁడు.

పత్త్రవిశేషకము. సం. = పత్త్రభంగము.

పత్త్రవృశ్చికము. సం. వి. అ. పుం. ఆకుతేలు, పత్త్రాకారమగు నొకజాతి వృశ్చికము

పత్త్రవేష్టము. సం. వి. అ. పుం. తాటంకము, చెవికమ్మ

పత్త్రశాకము. సం. వి. అ. పుం. షడ్విధశాకములలోని పత్త్రరూపమగు శాకము, ఆకుకూర ‡ (పత్త్రము, పుష్పము, ఫలము, నాళము, కందము, సంస్వేదజము (కుక్కగొడుగు) అని శాకము లాఱు)

పత్త్రశృంగి. సం. వి. ఈ. స్త్రీ. ద్రవంతి, ఎలుకజీడికూర ‡

పత్త్రశ్రేణి. సం. వి. ఈ. స్త్రీ. = ద్రవంతి, ఎలుకజీడికూర

పత్త్రశ్రేణి. సం. = పత్త్రశృంగి

పత్త్రశ్రేష్ఠము. సం. విణ. (అ. ఆ. అ.) ఆకులలో శ్రేష్ఠమైనది వి. అ. పుం. బిల్వము ‡

పత్త్రసిర. సం. వి. ఆ. స్త్రీ. ౧ పత్త్రభంగము ౨ పత్త్రనాడి, ఆకులయీనె

పత్త్రసూచి. సం. వి. ఈ. స్త్రీ. కంటకము, ముల్లు ‡

పత్త్రస్నుహాము. సం. వి. హ. స్త్రీ. ఆకుజెముడు ‡ (రూ. పత్త్రస్నుక్కు.)

పత్త్రస్నుహి. సం. వి. ఈ. స్త్రీ. ఆకుజెముడు ‡

పత్త్రహిమము. సం. వి. అ. న. (ఆకులయందు మంచు నిలుచుటవలన) హిమదుర్దినము, మంచు పడెడిదినము

పత్త్రాంగము. సం. వి. అ. న. ౧ రక్తచందనము ౨ భూర్జపత్రము ‡. ౩. పద్మకము ‡

పత్త్రాంగుళి. సం. వి. ఇ. పుం. = పత్రభంగము

పత్త్రాంజనము. సం. వి. అ. న. వ్రాతపత్త్రములపై వ్రాయుమసి, సిరా.

పత్త్రాంజలి. సం. వి. ఇ. పుం. భూస్తృణము, చిప్పగడ్డి ‡

పత్త్రాఢ్యము. సం. వి. అ. న. ౧ పిప్పలివేరు ‡ ౨ పర్వతతృణము ‡ ౩ తాళకము

పత్త్రామ్ల. సం. వి. ఆ. స్త్రీ. పులిచింత ‡

పత్త్రాలువు. సం. వి. ఉ. పుం. ౧ కాసాలువు, ఒకజాతి గెనుసుగడ్డ ‡ ౨. ఇక్షుదర్భ ‡

పత్త్రావళి. సం. వి. ఇ. ఈ. స్త్రీ. ౧ పత్త్రములవరుస ౨. గైరికధాతువు ౩ పత్త్రభంగము ౪. కేసరియు యవచూర్ణమును కలిపిన లేతరావియాకుల సముదాయము

పత్త్రి. సం. విశే. (త్రి. లి. త్రి.) (పత్త్రములు గలది (౧ ఱెక్కలుగలది ౨. ఆకులు గలది. ౩ తాటియాకులు కాగితములు మొ. కలది. (గ్రంథము, పుస్తకము.) ౪. వాహనము గలవాఁడు. వి. పుం. ౧. బాణము. ౨. పక్షి. ౩. డేగ. ౪. వృక్షము. ౫. రథికుఁడు. ౬. తాటిచెట్టు ౭. శ్వేతకిణిహి ‡. ౮. పారచిలుబొద్ది ‡. వి. ఈ. స్త్రీ. ౧. ఆకు. ౨. పత్త్రము, పత్త్రిక, వ్రాతకాధార మగు తాటియాకు, కాగితము. మొ. ౩. పత్త్రాస్త్రము, ఆకువలెనుండుకత్తి.

పత్త్రిక. సం. వి. ఆ. స్త్రీ. ౧ పత్త్రము, పత్త్రి, వ్రాతకాధార మగుతాటియాకు కాగితము మొ. ౨. వ్యవహారమున పరస్పరము వ్రాసికొనెడు పత్త్రము (క్రయపత్త్రము మొ.) ౩ కర్పూరభేదము.

పత్త్రిణి. సం. వి. ఈ. స్త్రీ. భార్యయొక్క కనిష్ఠస్వస. (శే. ని.)

పత్త్రోపస్కరము. సం. వి. అ. పుం. కాసమర్దము, కసింద ‡.

పత్త్రోర్ణము. సం. వి. అ. న. (ఆకులమీఁద నుండు పురుగులవలనఁ బుట్టు పట్టుదారములతో చేయఁబడినది) ౧ ధౌతకౌశేయము, తెల్లపట్టుబట్ట. ౨ పట్టుబట్ట పుం. దుండిగము, శ్యోనాకము ‡

పత్ని. సం. వి. ఈ. స్త్రీ. అగ్నిసాక్షిగాఁ బెండ్లాడిన పెండ్లాము

పత్నిసన్నహనము. సం. వి. అ. న. యజ్ఞదీక్షార్థము యజమానుని పత్నికిఁ గట్టునడికట్టు, అట్టి నడికట్టు కట్టుట.

పత్న్యాటము. సం. వి. అ. పుం. పత్నిగృహము, అంతఃపురము

పత్రి = పత్త్రి.

గీ. పెట్టు మాఁకుదులో మొగలీఱపత్రి, మట్టి
దూపార్తి దీపముఁ బెట్టువమురుఁ, బొందుపఱచుక
హంస ౧. ౧౭౨

బిల్వపత్రి = మారేడుదళము

ద్వి. సొంపారి, పెంపారి చాలనొప్పెడు బిల్వ
పత్రి, వలిదీటు కొనఁగోసి
బస. పు ౩ [illegible]

పత్సలము. సం. వి. అ. పుం. ౧. ప్రహారము. ౨. ప్రహాసము (శే. ని.) ౩. మార్గము. (వాచ.)

పథకుఁడు. సం. విణ. (అ. థి. శా. అ) మార్గకుశలుఁడు, త్రోవ చక్కఁగా తెలిసినవాఁడు.

పథము. సం. వి అ. న్. పుం మార్గము, త్రోవ

శ్లో. .. పంథాస్తు ఖుల్లమావహాః, వాటః
పథశ్చ మాథశ్చ .. (త్రి. వి.) (పథిన్ శబ్దమునకు తెనుఁగున ప్రథమైకవచన రూపము పథ మని యగు నని యహోబల పండితీయము.)

పథాతిథి. సం. విణ. (ఇ) యాత్రికుఁడు.

పథి. సం వి న్. పుం. (తెనుఁగున సమాసపూర్వపదముగానే యుండును. పథిక్రమము. మొ సమాసోత్తరపద మగునపుడు అకారాంత మగును దుష్పథము, దృక్పథము, రాజపథము. మొ. చూ. పథము) పథము, పద్ధతి, మార్గము (ఈ క్రింది ప్రయోగమునమాత్రము ఒకకవి వ్యస్తముగా వాడినాఁడు

గీ మలవి చూపట్టెఁ బథి నొక్కమఱ్ఱిచెట్టు
హంస ౨ ౧౧౬

పథిక. సం వి ఆ. స్త్రీ. కపిలద్రాక్ష †

పథికుఁడు. సం విణ. (అ. ఆ. అ.) దారి నడచువాఁడు, బాటసారి, తెరువరి

పథిజ్ఞుఁడు. సం. విణ (అ. ఆ అ) మార్గములు ఎఱుఁగువాఁడు.

పథిద్రుమము. సం. వి అ పుం. శ్వేతఖదిరము, తెలిచండ్ర †.

పథిప్రజ్ఞుఁడు. సం. విణ. (అ ఆ అ) మార్గములు చక్కఁగా ఎఱుఁగువాఁడు.

పథిలుఁడు. సం. = పథికుఁడు

పథివాహకుఁడు. సం. విణ. (అ. హ్రా. అ.) ౧. క్రూరుఁడు, నిష్ఠురుఁడు. ౨. శాకునికుఁడు, పిట్టల వేఁటకాఁడు. ౩. మార్గవాహకుఁడు. దారిని బరువు మోయువాఁడు.

పథ్య. సం. వి. ఆ. స్త్రీ. ౧. మృగైర్వారువు, బుడమ †. ౨. చిర్భట, నక్కదోస †. ౩. వంధ్యాకర్కటి, గొడ్డు ఆఁగాకర † ౪ మాత్రా వృత్తిభేదము ౫ హరీతకి, కరక †

పథ్యము. సం. విణ. (అ. ఆ. అ) ౧. దారికి మంచిదైనది. ౨. హితమైనది. ౩. మేలు చేయునది వి. అ న. ౧ హితకరమైనభోజ్యద్రవ్యము. ౨. మేలు, శ్రేయము, క్షేమము. పుం. హరీతకి, కరక † (వాచ)

పథ్యశాకము. సం. వి అ పుం. తండులీయశాకము, చిఱ్ఱికూర †.

పద్. సం వి ద్. పుం (ఇది సమాసపూర్వపదముగానే యుండును ఇది పాదశబ్దమునకు ఆదేశముగా వచ్చురూప మనికొందఱు. స్వతంత్ర శబ్దమని కొందఱు) ౧. పాదము (పద్గుఁడు, పన్నద్ధము మొ.) ౨. పాతిక. (పన్నిష్కము)

పదంపడు. మి. అ. క్రి. పదపడు (పదము + పడు ?) (పూను, యత్నించు.)

చ. నే, దపుగని తెల్పు చెప్పవఁ బదంపడి
నిన్ను దలంపఁ జొప్పడెన్
ఉ. హరి. ౨. ౧౯౪.

పదంపడి = పదపడి. అవ్య. ౧. పిమ్మట, తిరువాత, వెనుక. (పదము + పడి ?)

చ. .. ఈ, తనిపలు కాదరింపమిఁ బదంపడి
పాటిలు పెల్లచేటులన్ ...
భార. ఉద్యో. ౩. ౩౪౯.

ఉ. ఘోరరణంబులోనఁ బడి కూలినవానరుశల్ల
రూగని, ద్రోరతిఁ జొంది పెమ్మదిఁ బదం
పడి మేల్కనుభంగిఁ బ్రొత్తను, స్ఫారబలం
బులం దనరి ... భా. రా. యు. ౨౪౪౩.

ఉ. . విక్రమా, ధ్ధాముఁడు వీరభద్రుఁడు
పదంపడి యుండఁగాఁ గాచె దేవతా, గ్రామ
ణులకా కాశీ. ౩ ౯౨.

౨. మఱియు. (శ. ౪)

క చంపినవానిని సరిగాఁ, జంపుట తగు విప్రుఁ
డైనఁ జంపక పతిత, త్సంపదఁగొని తల
గొఱిగి ప, దంపడి కుక్కచ్చ్రవాసి దండిం
పఁదగున్ విజ్ఞా. ప్రా. ౭౪

వ వెండియుఁ గొందఱు హోమాగ్ను లార్చిరి
పదంపడి కొందఱు హోమ కుండంబులందు
మాత్రంబు విడిచిరి ... భాగ ౪ ౧౧౭

పదకము. వి (సం. పదకమ్) ౧. లలంతిక, కంఠ భూషావిశేషము.

సీ. పదకము తాళికేవడములంబెస సరిపెన సర
పణి గొలుసన లలంతికా విశేషంబగు
ఆం భా ౨. ౧౪౯

సీ. పచ్చలకడియముల్ బంగారుగాఁజులు పదక
ముల్ సవరించె ముదితయూర్తు ...
యయా. ౪ ౭౯

౨. పద్ధతి

క. ఇది సాకానతియిచ్చిన. పదకము గలరూపు
విన్నపము చేసితి నీ, హృదయంబునఁ గైకొను
మెయిం, దుదలంపులు దక్కమనవుడుం గుపి
తుండై ..
నిర్వ ౪. ౩౧ (విషయమని భావము)

ద్వి. ఇది శ్రుతిస్మృతి మూలమేకాని యొండు,
పదకవాదములని భావింపవలదు .
బస. పు. ౧. ౫౦౫. (సమాసము చింత్యము)

పదకము. సం. వి. అ. న. పదము, పదవి, అధికారము. పుం. నిష్కమను వక్షోలంకారము, పతకము, రత్నములు దాపిన పతకపుబిల్ల.

పదకుఁడు. సం. వి. అ. పుం. వేద పదపాఠము ఎఱిగినవాఁడు.

పదఖండనము. సం వి. అ. న. ఒక విధమైన గాయమానము, మల్లబంధ విశేషము.

వ. ఊరిత్రాడును పద ఖండనంబులునోలి
విత్తరి వెలిబిత్తరి . మల్లపు 3 ౭౯.

పదగళాప్తి. సం వి ఇ. న మల్లబంధ విశేషము.

వ. చాంగణయుఁ . . పదగళాప్తియు గళ
కర్తరియు ... ప్రబంధ ౩౭.

పదగుఁడు. సం విశే (అ అ అ.) పాదచారి, కాలినడకను బోవువాఁడు.

వి అ. పుం పదాతి, కాలిబంటు.

పదచౌళి. వి. (శ పదచారి) నాట్యభేదము.

సీ. అభినయంబులు కొప్పు లరుదైన తీరుపుల్
వెలయఁగాఁ బదచౌళి విధమొకర్తు
ఉ రా. ౭. ౧౩౯.

సీ అభినయించుచును బదార్థము ల్దెలుపుచో
రతి ముద్దురా చిల్కరపోవపోంప

గీ. చెలఁగి పదచౌళి వినిపించెఁ జెలువ యొకతె.
దశా. ౩. ౨౧౭.

ద్వి. పదచౌళిగొనియె రూపవతీ వధూటి, కొంద
లేక పేరణిగొనె చంద్రరేఖ
రఘునా. ౧. పా.

పదటఁగల(లి)యు. అ క్రి (పదటన్ + కలయు) బూడిదపాలగు; వ్యర్థ మగు

సీ. పరకళత్రంబుల వెంబడఁ దలంచినవాఁడె
ప్రజ్ఞావిలాసంబు పదటఁ గలసె ..
శివరా. 3. ౭౨.

ఆ. పడయరాని యాయు వొదలిఁ గలిగినఁ,
బాపకృతుల దానిఁ బదటఁ గలుప నగునె.
భార. శాం. ౫. ౪౧౦.

సీ. చదువులు భక్షించి సర్వాన్నరాశులు వెడ
చల్లి సోమంబు పదటఁగలిపి ...
హరి. ఉ. ౪. ౫౩.

పదటము = పదటిమి, పదటు². వి. ౧ ఆత్రము, తత్తఱపాటు, తొందర.

శా. ధానుష్కున్నతి చెప్పఁ దీయఁగ మునీంద్రా
మేరువో మందరం, బో నీచాపము దాని
బైసియు నీశక్తి కాఁపెట్టఁగాఁ గాన నా,
నే నింతే మది కింతలోఁ బదటమా యీపట్టి
యాద్ధర్మ్యమే, లా ..
చం రా ౩ ౧౪౯

క. ఇది మంచిబుద్ధి యింతకా, బదటముచే నించు
కేని భాషింపకు కుశ. ౩ ౩౩౨.

ద్వి పట్టి నుంకించిన పదటము . .
విష్ణు ఉ ౪ ఆ. (౪ ౯)

౨. తొందరమాట, తొందరపని

గీ. పండ్లుఁ బనుపున వశ్యాకుఁ బళ్లెరమునఁ,
బెట్టుకొని వచ్చి బిడ్డఁ గన్నట్టివారి, నడిగి
వా రయ్యఁ గైకొను టదియు పాడి, యేల
పదరెదుపదటాల నేమిసేరు ...
పార్వ ౪ ౧౪౬

పదటిపాలగు. అ క్రి (పదటు¹ + పాలు + అగు) వ్యర్థమగు

గీ. ... దురాచారులార కాన, కితనకృత్యంబు
లిట్లు చేసితిరి మీరు, బ్రహ్మవిజ్ఞానగర్వంబు
పదటిపాలు, గావలయు నంచు ఘోరంబుగా
శపించె వరాహ ౫. ౫౨.

పదటి పాలుచేయు. స క్రి (పదటు¹ + పాలు + చేయు) భ్రష్టముచేయు, పాడుచేయు

ద్వి బల్ల వాలకటకంబు పదటిపాల్ సేసి
బస. పు ౭ ౯౧౬. పం.

పదటిమి = పదటము. వి. (√పదటు² స్వార్థమున ఇమి ప్రత్యయము.) భయాదులచేఁ గలిగెడు తొందర, ఆత్రము.

చ. కదిసి శశాంకుఁ డీసతిముఖం బయి కేళి
తమంబుమీఁదుగా, నెదుగఁగ వచ్చు హీన
బల మెంచి తనంతనె కన్నుదామరల్, పద
టిమి గొప్పుటెప్పలను బైచెయి చేకొన
సాము జిక్కినకా, నుదు రరచందురుం దన
జను ల్మతి లేఁతనె అంచు వాఁ దగెన్ ...
ఉ హరిశ్చ. ౩ ౭౨

చ పొదిఁగిటఁ గాంచుఁ గాంచి తమిఁ బూని
గిగుర్కొన మబ్బు మబ్బుచోఁ, బదటిమి వచ్చు
ఉ హరిశ్చ. ౪ ౧౭

పదటి¹ = పదడు. వి. ఔ ధూళి బుగ్గి

గీ దుమ్ము దువ్వ దుమారము త్రుమ్ము తుమురు,
దవ పదటు బుగ్గి వాఁగను దనరు ధూళి . .
ఆం. భా ౨ ౨౨౦.

జ. పదటఁగలయు, పదటిపాలగు, పదటిపాలు చేయు, పదటుచేయు

పదటు² = పదటము.

(ఆత్రము, తొందర.)

ద్వి. పదటునలేచి విష్ణు ..
పూ ౧ ఆ (౯. ౪)

జ: పదటిమి

పదటుచేయు. స క్రి (పదటు¹ + చేయు) బూడిదగాఁ జేయు; తృణీకరించు.

గీ. వార్త విని సర్వజిత్తు దుర్వారుఁ డగుచుఁ,
బాలవంటినా కీర్తింబుఁ బదటుచేసి, కట
కటా రాజు జడదారిగాండ్లముచ్చు, మాయ
మాటలు విని చెడిపోయె ననుచు ...
ఉ. హరిశ్చ. ౪ ౯౫

పరడు = పదటు. వి ౧. బూడిద, భస్మము.

అ పరడు పసిఁడి గాఁగ భాండసంపద గల్గుఁ,
గ్రొత్తవర్తకులను గుర్మురులను, జొప్ప
దప్ప కనికి చెప్పుడు కొప్పల, కప్పు
యనఁగఁ బరగు నవ్వారంబు ...
ద్వా. ౧. ౫౫

ద్వి పవడు చేపట్టుచుఁ బసిఁడి రైు వెలుఁగు
బస. పు ౫ ౨౮౭ పం.

వ .. పదడునం బొదవినమెదడునుం బ్రదరం
బులం బడిసి కదిసినమాంసంబును .
శాశ. ౭. ౬౭ పండితా పురా ౧3౮ పా.

౨. గుండ, చూర్ణము, పొడి

గీ పులుసులో గంజి మిక్కిలి కలయఁ బోసి,
భక్ష్యములలోన మిరియంపుఁబదడు గలిపి
చంద్ర వి ౧. ౬౫.

పదతి. వి. పారావతవిశేషము, ఒకజాతిపావురము

క. మే లైనలకోరీ లా, డ్డీలుం బదతీలు .
సారంగ ౧ ౧౦౪

పదనిచ్చు. అ క్రి (పదను^{2}+ఇచ్చు) తడుపు

మ. క్షితిబాధత్వము లేదు గావునఁ బరక్షేత్రం
బులం దున్ని లో, హితధారం బద నిచ్చి
రాజమకుటీహారావళీ దీజసం, తతులం,
జల్లితి దశా ౯ ౫౯.

సీ. జవ్వాదిఁ బదనిచ్చి సారణుల్ సారించి సర
సత బిరుదలు చక్కనొత్తి
వాల్మీకి 3 ౧33.

సీ కలికిచేష్టలు భావగర్భంబు లైనను బ్రియు
మీఁదఁగూరిమి బయలుపఱుప, పిదపిద నై
లజ్జ మదిఁబదనిచ్చినఁ జెలిమేనఁ బులకలు
నొక్కలొత్త ... భాగ. ౧౦. ఉ. 33౧.

పదను = అదను, పాదను వి. దే. అనా (క
పాదను.) ౧ అనుకూల్యము, అనుకూలస్థితి.

క ఇది పోరొందఁ గౌరవ్యులఁ, బదరికి రాఁ
బలికి సంధి పాటించెద ..
భార ఉద్యో 3 ౬౯.

(= పాకము. చి. ని పరిపాకము. శ. ర)

౨. యుక్తసమయము, తఱి ; సమయము.

క. అది విదురుచెప్పినట్టిద, కుదిఁ గృష్ణుఁడు
పాండుసుతులతో నే అగునే, పదనె యీ
గికనిచ్చిన, బెదరి రవార యొచ్చు మైనఁ
బిమ్మట నగరే భార. ఉద్యో 3. ౧౬3

సీ. అంట్లొత్తుపదనున నంట్లొత్తు నెలమిఁ గాన్పిం
చు లేఁగొమ్ములు వంచి వంచి ...
కళా ౪ ౩౭

ద్వి పెదపద స్స్రదకుండ విత్తులు సేన, పెదపెట్టుఁ
గాకేమి ... బస పు ౪ ౪౯3 పం

క పెడతలఁపు లుడిగి సంధికి, నొడఁబడు మిది
తెప్ప దీని కొడఁబడవి గడుం, జెడుతెరు
విప్పటిపదనుల్, గడవఁబడుట బ్రాటఁ
దప్పకరణియచుమ్మీ
భార కర్ణ 3 ౨౪3

3. విధము, రీతి

క వారలగుణానుగుణముగ, వారక కను గలిగి
నడచువారల కెలమిక, శ్రీ రంజిలు జయ
మొదవు ను, దారత నీపద నెఱిఁగి యల
వడు మఱలా శుక. ౧ ౪౯

గీ అంతిపుర మేఁగి మజ్జనం బాడి వేటఁ,
బోవుతమి డేగపదనగ భోజనంబు, సేసి.
సారంగ ౧ ౪౭

(విశ) పరిపక్వము

క కదళి శాకేతక్రమకఫంగిములఁ, బద నైన
గోస్తనీఫలగుళుచ్ఛముల ...
రం రా సుం ౨౮౫ పా. ౧౭ పం

పదను^{2}. వి దే అనా ఆర్ద్రిత, తడి

క కలదొకరవాస్యగోపన, మలఘుమతీ వినయ
పురము నమ్యుం గనినం, బోఁకులకు సేమి
సెప్పదుఁ, గలుగుఁ బదనుతో డికళలు కామ
గృహమునకు . భాగ అను. ౨. ౧౪౫.

గీ. పదను సుధ నిడి చేసెనో పద్మభవుఁడు,
పీని .. మనుచ. ౨. 3౬.

గీ. మురుకుటూర్పులు గొబ్బాడిపదను దివియఁ,
తెరుటచిత్తడి చెక్కులఁ జిప్పిలంగ, నున్న
తన్వంగి భయమేద నుపచరించి, యింపు
రెట్టింపఁ దొరవరు లిట్టు లనిరి ..
విక్ర. ౪. ౧౦౨

ఉ. పంటవలంతికిం బోడమి భాసిలుసీతవు గానఁ
బేలతో, నంటినఘుర్మ వారిఁ బద నై పులకోద
యసస్యసంపదన్, గెంటక యున్కి నీకతగు
రామా ౮ ౧౪౨

(విణ) ౧ ఆర్ద్రము, తడిసినది

ఉ. పైఁ, జొట్టిననెయ్యపుం బదనుచూపులచే సతి
వెంట నంటి పారి ౮ ౭౨

(నెయ్యపుంబదను చూపులు = ప్రేమార్ద్ర వీక్ష
ణములు)

౨. బురదకలది

వ .. పేల్పుగాణీలపాణీరిత మాణిక్య వీణా
మధురరాగామృతంబులఁ గరఁగి జాగుకరు
విందకందళంబుల జలంబులఁ బద నైనగైరిక
తలంబులన్ వసు ౨ ౧౧

గీ తత్తనువు మున్ను నెత్తుటఁ దడిసి పద న,
యినధరణిఁ ద్రవ్వి పూడ్చెంచె నినకులుండు
చం. రా ౫ ౯

3. (త్రాగుటకు జాట్టుటకు అనుకూలముగా) ఎక్కువపలుచన మిక్కిలి గట్టి కాకుండఁ జేసినది.

సీ. ముకవిజిహ్వాచకోరికలకుఁ దనకీర్తి పద నైన
చంద్రాతపంబు గాఁగ ...
దశకు. ౧. ౧౬౦.

సీ చంద్రకాంతపుసీట జాతైనచెన్నెల ముదుర
చెన్నెల జాఱుపదనుచేసి ..
పారి ౨ ౮౯

జ : పదనిచ్చు.

పదను³. వి. దే. అసా. (క. పాదను.) తీక్ష్ణత, వాఁడిమి ; క్రూరత్వము.

క. పదనికిరాఁ బులు గడిగిన, మదనాస్త్రముఁరేఖ
గలిగి మానినిమెయి చె, న్నొదవఁ గఱచేసి
రప్పుడు, ముదితాజనములు ప్రమోదమున
లలితముగన్. భార .. విరా ౫ ౩౫౪.

క ఎవ్వరు చూచినఁ జూపులఁ, జివ్వకుఁ బద
నడఁగి నడుచుసిగ్గున నొంటపై, రవ్వకు పొంద
లగుపాతక్రు, జవ్వన మెందిరించె జిగి రొమ్ముపఁగ
నామేనన్ మనుచ ౬. ౪౨

వ. ... ప్రతిపదంబును మదనుపద నెఱింగి తిత్వ
దానుస్మరణం బొనర్చుచు ఇందు ౪ ౩౪.

(విణ.) తీక్ష్ణము, వాఁడిదైనది

ఉదా : ఆ కత్తి పదనుగా నున్నది

చ . ఆఱుఁ గ్రొం, బదనులకోరులన్ బిడముఁ
బక్కన నేసినఁ ద్రుంచి యన్నిటన్, జదిపెఁ
దదీయచాపమాయ సారథికేతుల నాశఁ
దుర్గుఁడై చంద్రా. ౬. ౯౦.

కంచుపదనువంటిది = హెచ్చుతగ్గులకోర్వనిది

క చంచలము మానయుతమును, గంచుపదను
వంటి దరయఁ గాంతల హృదయంబు ...
ప్రబోధ ౧ ౯౦

జ . పదనుగొను, పదనుతప్పు, పదనుపెట్టు.

పదనుగొ(కొ)ను. అ. క్రి (పదను³+కొను) వాఁడి యగు

(క) అధికమగు, అతిశయించు.

క కదనమునఁ గినియుశూరుల, వదనంబులం
బదనుగొనుచు వడి నాకసమున్, బొదివె
నొకా సపురకోటిక, మదములరుచు లనఁగఁ
బర్వెపాంథ్య మరీచుల్ ...
కవిక. ౨. ౨౦౩.

(చ.) మెఱయు, ప్రకాశించు.

సీ. అర చంద్రులోని చిహ్నాంకంబుమంబోలె
నుదుటఁ గస్తురిబొట్టు పదనుకొనఁగ
పాండు. ౪ ౩౩.

(౬) మనోజ్ఞమగు.

సీ. సరసవైదగ్ధ్య రసాయనోదయమునఁ బలుకు
లారొయ్యయ్యబఁ బదనుకొనిరొ
కవిక ౩ ౧౪

పదనుతప్పు. అ. క్రి. (పదను³+తప్పు) తీక్ష్ణతను విడుచు, తగ్గు

సీ. హృదయంబులోఁ జేగ పదను దప్పకమున్న
గాత్రంబు శిథిలంబు గాక మున్న
కాశీ ౩ ౨౪

పదనుపెట్టు. స. క్రి. (పదను³+పెట్టు) నిశితము చేయు, వాఁడి గలదిగాఁ జేయు

గీ. సరగ మి న్నసుకమ్మరి సంజకోలిమి, బెట్టు
గాఁ గాల్చి బంగారు చుట్టువాలు, పదను
పెట్టఁగఁ గొనిపోయి పట్టలేక, విడిచె ననఁ
బ్రొద్దు పడమటికడలి మునిఁగె.
యయా ౨ ౬౯

పదన్యాసము. సం. వి. అ. పుం. ౧ అడుగు పెట్టుట ౨. పదచిహ్నము ౩ గోక్షురము, పల్లేరు

పదపడి = పదంపడి. అవ్య. ౧ వెనుకను, పిమ్మట, తరువాత.

సీ. . పదపడి పిదప తర్వాత పిమ్మట,
గీ టనఁగఁ బశ్చాత్సమర్థ మై యలరుచుండు
ఆం భా ౩ ౪౩

క. పదు మూఁడేండ్లుం బోయినఁ, బదపడి
పార్థుండు [illegible] తనృపతుల దు, ర్మదుల
వధియించి [illegible] స్పుత [illegible] రగుడు
ధర్మపరిరక్షకు [illegible].
[illegible]ర. అశ. ౧. ౩౯౪.

సీ. .. నవ్వుఁ గని మదంబునఁ బుచ్చికొని
పోరొఁ బదపడి యాతండు దర్ప సారాభి
ధాను, మహిత తపోవీర్య మహనీయు మీ
బావఁ జేరి యాతనితోఁడఁ జెలిమిచేసె .
దశకు. ౪ ౧౦౨. వైమ. ౮. ౯౭.

౨ మఱియు (శ ర)

క పదిదినములైదుప్రొద్దులంఁ, బదపడి రవ్వాళ్ల
నొక్క్రపగలున్ రేయున్, మదమున రణ
మొనరించిరి భాగ ఆది ౧ ౬౯

క పదపడి ధర్మాచరణము, వొదలుం దత్ప్రాప్తి
విధము బుధజనులకడం, గదలక నిలిచి
యెఱిఁగికొన, విదితం బగు వారి శీలవృత్త
ములఁ గడున్
భార. అశ్వ ౧ ౧౯౩. హర ౪. ౧౯౦.

౩ అప్పుడు, ఆ సమయమున

క పదపడి దుర్యోధనుఁ డు, న్మదుఁ డై తలఁ
మంగ ధర్మనందనుఁడు జయా, స్పదముగఁ
బురికొల్పఁగ బె, ట్టిదముగ నొండొంటిఁ దల
పడిరొ సైన్యంబుల్
భార. భీష్మ. ౧ ౨౪౧.

౪ వెంటనే. (అత్యంతము అని అర్థ మగుచున్నది అని శ ర)

క. మదమున హరియును నజుఁడును, చదువులు
మును లాగిగాఁగ సకల జనంబుల్, మద
నారిఁ గొలువ వచ్చిరి, పదపడి సంభ్రమము
భయము భక్తియు గదురఁగ.
వీర ౧ ౪౩.

పదపడు. అ. క్రి ౧ స్థాన మగు, గతి యగు

క పదరిన గార్యము పెడు సం, పద పెదరు
మహాపదలకుఁ బదపడు సహసా, విదధీత న
క్రియా మను, చదు వార్యులు చదువ వినొవె
కళింకమణీ. రా. వి. ౨. ౩౪.

౨. పూను, యత్నించు.

ఉ. ... జన్మ మాదిగాఁ, బదపడి యొగ్గొనర్చు శిశుపాలుఁడు యోగిజనంబు లిట్టి ద, ట్టి దనియెడునంగ నోపని కడింది పదంబును గాంచెనే కదా   భాగ. 3. ౯౩

క అదిగాక నీదు శరణము, పదపడి యేఁ జొత్తు

భాగ. ౧౦ ఉ ౫౨౨. అచ్చ. గా యు 33౫

పదభ్రంశము. సం వి అ. పుం ౧ పదవినుండి తొలఁగుట, అధికారమునుండి తొలఁగుట. ౨. స్థానమునుండి తొలఁగుట. 3 అడుగు జారుట ౪ పదము పోవుట

పదమాల. సం వి ఆ స్త్రీ ౧ పదముల వరుస. ౨. కారాహాన విద్య

పదము. సం. వి అ న. ౧. పాదము, అడుగు ౨. పద్యపాదము, పద్యచరణము. 3 అడుగు పెట్టిన గుఱుతు, ఇసుక లోనగుచోట్లఁ గనఁబడెడు పాదచిహ్నము ౪ చిహ్నము, గుఱుతు ౫ స్థానము, ఆశ్రయము; అధికారాది స్థానము ౬. వాక్యము ౭ శబ్దము (సుబంతము, తిఙంతము ద్వారా అర్థబోధక శక్తి విశిష్టము) ౮. వేదమంత్రముల పదవిభాగము ౯ వ్యాజము, కపటము. ౧౦ త్రాణము, రక్షణము ౧౧. ప్రయత్నము ౧౨ వస్తువు ౧౩ సెత్తి పలకయందలిగడి పండితా

దీక్షా ౫౫ పా కువల ౨. ౧౨౫.

౧౪ పాట, గీతిభేదము పుం కరణము

పదరము. వి తమలపాకులను పదిలపఱచు పాత్రము, అడపము

గీ ... తమలపాకులను బదిల, పఱచునట్టి
పదర మనఁగఁ బరగు నభిధ ...
ఆం. భా. ౨. ౧౬౬.

చ. రత మగుపైఁడిదూఱు పదరంబున నుంచిన
పండుటాకుల ...   చంద్ర. ౧. ౯౨.

పదరికము = పదరము. వి. పెట్టె.

ఆ మాఁడువగలపగిది మడుపులు తెప్పించి, కల
యతనొక్క బదరికమునునుంచి ...
కై భా ౮. ౫౬

పదరికొను. స క్రి (√పదరు) తొందరపెట్టు

వ   అంత నొక్కించుక యుల్లంబు సల్ల నై గిరిజ కన్నులు మూసినం గనిసకు లాండోరువులం బదరికొని కలంకుల కోసరించి రయ్యవసరంబున .   గు సం ౫ ౬౯

పదరు = పదురు, వదరు. అ క్రి (క త పదలు న ఠ లలో శకటరేఫము అప్పకవి శకటరేఫముగా గ్రహించెను శ గ లో సాధురేఫముతో నున్నది నిర్ధారక ప్రయోగములు లేవు) ౧ త్వరపడు, తొందరపడు, తహతహపడు

క. అదియును జెప్పఁగ వచ్చిన, యది దైన
నొకింతవడి ప్రయాణత్వరయున్, గుది
యింప వచ్చునే నీ, బదరక నిమిషంబు
నిలిచి భాషింపఁ దగున్
ప్రభా ౨ ౪౯

వ   గాంధారి గర్భంబు దాల్చి యొక్క సంవత్సరంబు నిండినఁ బ్రసూతి గాకున్నఁ బదరుచుఁ బుత్త్రలాభలాలస యై యున్న యది ...   భార ఆది ౫ ౯౭

గీ పదరి కధిపతి తెలియంగఁ బాడి యగునె,
గాక .   విప్ర ౫ ౪౦

ఆ పాదిపేటఁ జూడఁ బదరెడు గోలని,
మది రెట్టింగి తడవు మనిన పెలిచె, కాఁజ
కాలుకోడి కక్కుర పూఁటీఁడు, చింద
లున్నగూళ్లు చేరఁ దెచ్చి.
యయా. ౨. ౨౧.

౨. కినియు, కోపించు.

సీ. సంధ్యలం దొనరించు సద్విధు ల్గడచిన ధర్మ
లోపం బగుఁ దదయు కేల, బోధింపకై తని
భూసురప్రవరుండు పదరుచో ...
భార ఆది ౨ ౧౫౮

సీ అలంకమానుము పారికై సముద్యతమైన
భాగంబు వారిగొన్నఁ బదరొకేల
భార శాం ౬ ౩౬౫

ఆ. అతఁడు సైదుసైదు సాఱు సెన్మిదియును,
శరము లేసియేసి కెరలిపదరి, పలుక
ఉ హరి ౩ ౫౭

౩ క్షోభించు, కోప భయాదులచే కలఁతనొందు

ఉ అర్ధసంజయుండు దన యూష్మలత్వం
బున నవ్వాక్యంబులు దుస్సహంబు లైనం
బదరి దరస్మితంబునఁ
భాగ శాం ౧ ౪౭

గీ అతని యాకారమును జూచి యదరి బెదరి,
చెదరి పదములు దడఁబడ నుదరిపాటు,
గదురఁ బదరుచు నెదఁ ధాల్మి గుదురు
పఱుపఁ జాలక నురులు పఱచి రిక్ష్వాకు
తిలక. ఉ. రా ౩ ౩౪౭.

చ. . అంతటను మిక్కుటమై కపు లేఁగు
దెంచినం, బదరుచు ప్రముష్పివంబు లటు
పాఱఁగఁజైచి భా రా యు. ౧౩౬౪

౪ చలించు.

చ. వదలుదురమ్మ యాత్మకులవర్తన మీలువు
దూలి పొరకరూ, బదరు దురమ్మ లేఁదలిరుఁ
బ్రాయపుమేని నలంతురమ్మ .
చంద్ర. ౪. ౧౦౧.

క. అది గని మధురానగరం, బిదిగో దదవులకుఁ
గంటె మీకృతమాలా, నదిఁ గ్రుంకి సోమ
కుందరుఁ, బదరక సేవింపవలయుఁ బద
పదఁ దనుచుఁ. వాల్మీకి. ౨. ౧౭.

(దృఢచిత్తతకలిగి. అని భావము.)

౫. చలపట్టు, మచ్చరించు.

గీ బెబ్బులికి నీకు నింకైన భేద మేది, పదరి
కన్నులయుందఱఁ బడ్డవానిఁ, గాని చెనకని
గుణ ముండు దానియందు ...
బహు. ౩. ౭౬.

౬. పలుకు, మాటలాడు.

క అది యట్టు లుండె నీతోఁ, బదరం బనిలేదు
వాకుఁ ... భార. శాం. ౪. ౪౦౯.

౭. ప్రేలు, అసందర్భపు మాటలాడు.

క. చంపినఁ జచ్చెద ననుచును, గంపింపక యూరి
పలువ కఠినోక్తుల నట, గుంపించెదు చావు
నకుం, దెంపరి వై పదరువాని తెలఁగునఁ
గుమతీ భాగ ౭. ౨౭౦.

గీ ఏల పదరెదు నీకును హెచ్చు కుందు, మాట
లకు కొంత . విప్ర ౫ ౫౭.

౮. దంభములు పలుకు, డాబులు కొట్టు.

సీ పదరి పందెము వైచి బాద దాఁట తెగ
యుచో తేటీచుట్టిఁ గొమ్మ ప్రేల వ్రాకె.
బహు. ౨. ౨౯.

౯. కూయు, అఱచు

సీ బమ్మరాకాములభంగిని జె క్కెక్కి పదరుచు
నున్నట్టి బర్హిణములు . రసిక. ౩. ౧౭౪.

ద్వి. ... మీకు, వచ్చినలాగున వలవ దున్నట్టి,
రవళి సేయక పదరక యొక్క రొకరు, వివ
రంబుగా మాకు వివరింపుఁ డనిన ...
ద్వి. పరమ. ౪. ౩౩౫. పా. రా. పం.

స. క్రి. ఆక్షేపించు; పరిహసించు; దూషించు.

వ ... అనిన విని ద్రోణుండు ధర్మజుం బదరి
నీదృష్టి చెదరె నీవు దీని సేయనోపవు ...
భార. ఆది. ౫. ౨౫౧.

మహాస్రగ్ధర. ... పకులఁ బదరి వైఁ క్రోధి
కాటించి నిట్టూ, ర్పుకదొట్టం దన్ని వీరా
యిత మతి ... ఆము. ౫. ౩.

గీ శైవపరిషత్తుఁ గూడి వైష్ణవుల నవ్వుఁబదరు
శైవుల వైష్ణవప్రతతి గూడి ..
కాశీ. ౫ ౨౩౧.

క పట్టపుదేవిఁ హిమగిరి, పట్టిఁ మాయమ్మఁ
జూచి పదరిరి కఠినత, నెట్టనిచెనో నేమం
దుల, మ ట్టెఱుఁగనో కింటికిం బ్రమాదం
బొదవెఁ కాశీ. 3. ౧౧౨.

క పలికిన మని కేమీ విబు, ధులసభలోపలన
కేనదుదుండగి మెల్లం, దెలిపి తగుశిక్ష
సేయుద, మలిగి యిపుడు పదర నేలయని
యతఁ డాడెఁ. కళా 3 ౨౭౪

వి ౧ త్వరితోక్తి.

సీ త్వరితోక్తి వెలయును బద రనంగ ..
ఆం భా ౧ ౧౧౭

౨. పలుకు, మాట.

క. విను మధిప యిట్లు గొనిపో, యి నయంబున
నొక్కనావ యెక్కించెదుదం, దన కొక్క
డ సెదకేతుం, దను మునుపటిపదరుఁ గట్ట
దఁగలంబిరిగెఁ కళా ౬ ౧౦౦

ద్వి విడువు మీదేశాలివిద్ద లాజ్జలకు, బడిరపా
రము దొంగపదరు లన్నియును
ద్వి హరిశ్చ ఉ ౭౩౭

3. అలుపు, కేక

గీ చట్టితోఁ బట్టి పగులంగఁగొట్టి తనదు, ఎద
రులకు నింటిబలుకుక్క లదరి కూయ
శుక ౨ ౨౩౮

౪. ధ్వని

గీ కేకిమజ్జంబె తక్కఁ గోకిలపుఁబించ, మం
బఱుటఁ దోయిపదరులు మదిఁ బొసఁగమి
ఆము. ౪ ౧౦౨.

౫. క్షోభము, కలఁత.

క. మాదిరివేరయిండలచే, నెద వడ దాఁకంగఁ
గొమ్మరెుద వడఁ జొచ్చెఁ, జదురుస్మా
టలఁ బెట్టెదు, పద రేఁటికిఁ గొలుచు నింకఁ
బదరేయనుచుఁ. కకు. 3. ౧౦౫

౬. కొఱ్ఱు. (చి ని)

ద్వి ముదలింప ముదలింప ముల్లిచ్చి పెద్ద, పద
రిచ్చిన ట్లరయ్యో నది సెప్పనేల ...
బస పు ౫. ౧౦౪. పం.

జ : పదరికోను

పదవి. సం. వి ఇ ఈ స్త్రీ. ౧ మార్గము, త్రోవ. ౨. అధికారము, అధికారస్థానము

పదవి. వి (సం. పదవీ) సంపద

గీ కలిమి సిరి పదవి యనఁగఁ జెలఁగు భూతి
ఆం భా ౧ ౬౫

రగడ మెచ్చిన నిత్తువు మేలగుపదవులు
ఉ. రా 3. ౯౨.

ఉన్నతస్థితి (శ ర)

పదాంకము. సం = పదచిహ్నము.

పదాంగి. సం. వి ఈ. స్త్రీ (హంసపాదమువంటి స్వరూపము కలది.) హంసపది ¶.

పదాజి. సం వి. ఇ పుం ౧ కాలినడకను బోవువాఁడు, కాలిబంటు ౨. యుద్ధము. 3. మార్గము. (వై. ని)

పదాతి. సం విణ (త్రి. నీ క్ష) ౧. పదాతులు గలది (సేన.) ౨. కాలినడకను బోవునది వి. ఆ పుం కాలిబంటు. ఇ పుం ౧ పాదచారి, కాలినడకను బోవువాఁడు ౨. కాలిబంటు.

పదాతికుఁడు. సం. వి అ. పుం. కాలిబంటు.

పదాతుఁడు. సం. వి. అ పుం = పదాతి.

పదాదివిదుఁడు. సం. వి. ద. పుం. (పద్యముల తొలిపాదములమాత్ర మెఱిఁగినవాఁడు.)

పదాద్యవిదుఁడు. సం. = పదాదివిదుఁడు.

పదానుగుఁడు. సం విణ (అ అ అ) అడుగుల ననుసరించి పోవువాఁడు, వెంబడించివచ్చువాఁడు వి అ పుం అనుచరుఁడు

పదానుశాసనము సం వి అ న శబ్దశాస్త్రము వ్యాకరణము

పదాయత. సం వి అ స్త్రీ (అడుగుయొక్క పరిమాణము కలది) ముచ్చె, చెప్పు

పదారము సం వి. అ పుం ౧ పాదధూళి, కాలిదుమ్ము ౨ చరణోపరిభాగము, మీఁగాలు

పదార్థము సం వి అ పుం ౧ పదముయొక్క అభిధేయము, శబ్దార్థము ౨ వస్తువు ౩ ద్రవ్యాది (పదార్థములు వైశేషికులకు ద్రవ్య, గుణ, కర్మ, సామాన్య, విశేష, సమవాయ, అభావములు, ఏడు నైయాయికులకు ప్రమాణాదులు ౧౬ సాంఖ్యులకు ప్రకృత్యాదులు ౨౫ పాతంజలులకు ఈశ్వరునితోఁగూడ ప్రకృత్యాదులు ౨౬ వేదాంతులకు చిత్తు ౧)

పదార్వురు = పదునార్వురు. స (పది + ఆర్వురు) పదునాఱువురు మహాన్మహాత్మ్యార్థక రూపము

వ. ముని యనుదానికి భీమసేనోగ్రసేనాదు లయిన గంధర్వులు పదార్వురు పుట్టిరి
భార ఆది ౩ ౬౫

ఉ. ఆర్వురు చక్రవర్తులు పదార్వురురాజులు విశ్వధారుణీ, నిర్వహణప్రభావమున నేర్పరు లైనవారు వీనిసాటిరే విక్ర ౨ ౩౪

పదాఱు = పదియాఱు, పదునాఱు స జ్ఞా (పది + ఆఱు) ౧ పదియును ఆఱును, షోడశార్థకము

క. బలవంతు లైనభీష్మాదుల నర్జునుఁ డోర్చి నూర్జితుం డై మఱి పో, రులఁ గర్ణుండు పదాఱవ, కళకు సమానుండు గాఁడు కవ్వడి తోడన్
భార ఆర ౨ ౨౬౩

వ. వెండియు గంధర్వదేవమానుష కన్యకలం బదాఱువేలు నూర్వురుగుర నప్సరోగణంబు (లేడింటిం) జెలులం బట్టి దెచ్చి
ఉ హరి ౧ ౨౪

ఉ. కిన్నరకంఠి యొకర్తు పటీరపంకమున్, విన్నను వొప్పఁగా నలఁదె నిద్దపుఁ జాయ మెఱుంగునం బదా, ర్వన్నెపసిండితోడ నోరవచ్చు నృపాలునియంగకంబులన్
వైజ ౬ ౫౦

సీ. నీచకారకుమేను చూచి పదాఱింటివన్నియ గూర్చిత
వహు ౩ ౩౨

౨ పదునాఱవది

గీ. గుంపు వంపును లేకుండ గుండుపోఁగు, గాఁ బదాఱింటితరమును గాఁగ నూలు, వడుకఁ జేయంచు
శుక ౨ ౪౧౭

(పదాఱింటితరము = ప్రశస్తము)

సా. ఒకటికి పదాఱు చెల్లించు = ఆధిక్యమును చూపు

ఉ. ఇంతియు నేల మీకు నెదు రెక్కటి నొక్కటికిం బదాఱు చెల్లింతు
ఉ హరి ౩ ౧౧౮

పదాసనము సం వి అ న పాదపీఠము, కాలుంచుకొనుపీఁట

పదాహతము. సం విణ (అ అ అ) కాలిచేతఁ గొట్టఁబడినది, తన్నఁబడినది

పది. స జ్ఞా (సం పఙ్క్తిః ప్రా పంతీ క త పత్తు) ౧ దశార్థకము, తొమ్మిదియునొకటి, దశకము (దీనికి వృత్తియందు సంఖ్యావాచకము పర మగునపుడు తఱుచుగాఁ ఉన్, అంతాదేశ మగును

ఉదా. పదునొకటి

క. తురగముల వాలుఁగిట ను, త్తరు వాతిట
నెనిమిదిట రథముఁ బదిటనువా, నరు నఱు
పది శరములన, న్నరునంగంబులను బెలుచ
నాఁటఁగ జేసెన్.
భార విరా ౫ ౧౦౩

క. .. విరటుఁడు, మదమునఁ దురగముల
జేసి మఱియుఁ బదింటన్ ...
భార. విరా ౩ ౧౭౭

చ. మదనుఁడు రెండు చేతులను మార్పడ
జేయఁగఁ దూపు లైదును౩, బది యయి
వేయువేలుఁ బరిపాటి నవస్థలు సంఘటింపఁగా
సైవ. ౨ ౯౦

గీ వింట నొంకొక గొనయంబు వేగఁ జేర్చి,
కేశవాగ్రజుఁ డొక కేలఁ గేతుదండ, ముర్విఁ
గూల్చి కార్ముకము వేతొకట నఱకి, పదిటఁ
బదిట సారథి [illegible] బలిమి నొంచె
హరి ఉ. ౬ ౧౬౧

సీ ఇంద్రియంబులు పదియుంటిని గుదియించు
కొక్కఁడు వెరవు ..
భార. అశ్వ ౨. ౧౫౩

క. ప్రదరంబులు పదియింటం, బదియింటం బదిట
రెంటఁ బరువడి నేసెన్ .
ఉ హరి. ౩ ౪౮

వ. పదులు పదులు నూఱులు నూర్లు వేలు వేలు
గములు గట్టి మనుచ ౮ ౩౪

పదిమంది = అందఱు, చాలమంది

(వ్యవ) నే నన్నమాట పదిమంది ఆదరించినచో
తప్పక నెఱవేఱును

పదింట నైదింటన్ = గుంపులు గుంపులుగా

క. పెదనగరిగరిడి కందఱుఁ, బదింట నైదింట
వచ్చి పని విను వేళన్, బొదువఁబడి చూతు
రల్లరుఁ, గొదమపులులవంటి రాచకొడుకుల
పీటన్. శ.ప. ౧.౨౪.

పదిలక్షలు = అధికధన మిచ్చినట్లుగా సంతో
షింతు ననుట

క నీకిష్టం బది గాని, నా కాపాపాత్ముఁ
జెప్పినం బదిలక్షల్, లేకున్న విడుతుఁ
బ్రాణము, నీపై కూ డుగ్గఁబట్టి నీలగ్రీవా
కాళ ౩ ౧౦౧.

పదిం (ఁ) బదిగన్ = ౧ పలుమాఱు, పెక్కు
సార్లు; పరిపరి విధములుగా

క. మొదలను రొమ్ముదలకానిం, జెదరంగా వాడ
కాత్మఁ జింతింపు పగిం, బదిగ నృపవరుని
మఱివిడు, ము ఆము ౮ ౨౨౦

కవిరాజవిరాజితము నీకిరుణకుఁ బాత్రుఁడు
గాఁడు పదింబదిగాఁ గని వచ్చినవాఁడఁ
దుదిన్ రాఘవ ౮ ౧౧౪

౨. లెస్సగా, చక్కఁగా.

క పరికించి పదింబదిగా, నరియుఁడు
ఆము. ౩ ౭౫.

ఉ దేవరచర్య లన్నియుఁ బదింపదిగాఁ బరికించి
చూడఁ బ, ద్మావనితామనోహరుని మాఱట
మూర్తిని పరమ ౩ ౩౧

క ఆమఱిరోజుఁ బదిఁబదిగా, సాముద్రకటంబు
నీరఁ జని యుండి .
కేయూర ౩ ౬.౨. శుక ౨. ౧౭౫.

పదియుఁ బదియు = పదియుఁ బదియునుగా,
పదింబదిగా

గీ అక్కటా కాననైతి నీవాంతిలాఁడి, వగలు
నమ్మితిఁగద పతివ్రత యటంచు ..

క. అని మఱియుఁ బదియుఁ బదియును, గినుఁ
గొని కదళికకు సాక్ష కల్పించె ...
శుక. ౩. ౬౩౪.

పదియుఁ బదియునుగా = పదింబదిగా.

గీ. అనుడు నతఁ డట్ల యవు నని యప్పుడు నగుచు,
నింక దీనికిఁ గర్తవ్య మెద్ది మనకుఁ, బదియుఁ

బదియుతుగా నీతిపదవి నరపీ, తెలియఁ దగు
వని యి ట్లని పలికె మఱియు
కళా ౪ ౨౪౪

జ పండ్రెండు, పందుము, పదార్వురు, పదాఱు, పదిగ, పదితేరులదొర, పదిదోయి, పదినూఱులు, పదినూఱుల చేతులజోదు, మొ

పదికము ౦ విశే (అ ఈ అ) పాదచారి, కాలినడకను బోవువాఁడు (వి అ ఘం) పదాతి, కాలిబంటు

పదిగ క్రి విశే (పగి + కన్) అధికముగా, ఎక్కువగా

ఉ చాల వివాదము ల్పదిగ కంటుకొనిపోలిచి
యిట్టిఎల్కఁగ్రి, వాలముసేసి ఎక్కివి
హ ౮ ౩౨

పదితేరులదొర వి దశరథుఁడు

క ఇమ్ముగఁ బదితేరులదొర, కొమ్మల కే నర్థి
లఁగులఁ గూర్మిఁ బొదమెదఁక
అచ్చ రా బాల ౪౨

(ఇట్టే పదియరదముల దొర)

క ఎదఁ గుదు రగుపేడుకఁ బొగ, డుదుఁ బగి
యరదముల దొరకొడుకు కత కడు నిం,
పొదవఁ గదియించి యసమునఁ, బొదలిన
బల్లిదునిఁ బుట్టఁ బట్టువు తపపిక
అచ్చ గా బాల ౯

పదిదోయి స (పగి + దోయి) ఇరువది

చ అర్మిలిక, దన పదిదోయిచేతుల నతిం
డితీలాఁగిటఁ జేర్చ నందనుక
నిర్వ ౫ ౧౩౨

పదినూఱు. స (పది + నూఱు) వేయి, సహస్రము

ద్వి మదిరాక్షి యిందుల మహిమ వర్ణింపఁ, బది
నూఱు ముఖముల ఫణియును జాలఁ, డు
ద్వి హరిశ్చ ఉ ౫౪

ఉ ఇంక నొప్పుని మృగాక్షుల ఒల్మిని బట్టె
సేని స, పెమ్మదము దీఱ వం౦ శిరముల్
పదియుం బగిమూఱ్ఱవక్కలై, మేదిని గూలుఁ
గావుత నిమేషములో భువనంబు మెచ్చఁ
గన్ ఉ — ౪ ౧ ౧

పదినూఱుల చేతులజోదు వి (√పది) సహస్రకరుఁడు ౧ హస్రాంశుఁడు, సూర్యుఁడు

ఉ పదినూఱుల చేతులజోదు పచ్చబా,
బాపెంపనమాపు తేరిదొర భానుఁడు తూర్పునఁ
దోఁచె నత్తఱిన్ కృ శకుం ౩ ౫౮

౨ కార్తవీర్యార్జునుఁడు

పదినెనిమి(న్మి)ది = పదునెన్మిది స (పది + ఉన్ + ఎనిమిది = పదిన్ + ఎనిమిది) అష్టాదశాధికము, పదియు ఎనిమిదియు

వ శ్రీనరసింహదేవుని వసంత పున్నమతిరు
నాళ్ల మహోత్సవం అఖిల దేశాల పదినెన్మిది
మంది శ్రీవైష్ణవులున్న
౧౩౬౫ శా శా ౩ ౧౧౨౧

పదిపాట వి (√పది) పదిపాటల సమాహారము, పదిపాటలు

ద్వి అలపరాంతకుని, పటుతరదివ్యప్రబం
ధంబులోనఁ, బదిపాట వినిపింపఁ బదివేల
గకుల, మూద మంది
ద్వి పరమ ౭ ౫౬౫ పొ

పదియర్లజోదు వి (పది + అఱ్ఱులు + జోదు) దశకంఠుఁడు, రావణుఁడు

గీ అంత నీలునిపైఁ బదియర్లజోదు, తేరు
వోనిచ్చి బలువాలు నారసములు, నినుప
అచ్చ రా యు ౨౧౪

పదియార్థము. వి (పది + అఱు + కూముఱు)= పదాఱుకూముఱు, (శ ర)

పదియాఱు. సం (పది + అఱు ౬ తి పది నారు) ౧ పదాఱు

వ పాలకుంచ్చములు పదియాఱు శర్కర ఇరుపలము శ్రీభీమేశ్వర మహాదేవర కిలి మున . ద శా ౪ ౧౨౯౧

గీ తొగలచెలికాఁడు పదియాఱుకునియ లయ్యె నీలా ౨ ౨౧

౨ పదియాఱవది

మ ఈ, పదియాఱ్వన్నె పసిండిచాయ మతి యేపద్మాక్షికిం గల్గొనే ఈ గా ౪ ౧౯౦

పదియొన్మిది = పదునెనిమిది. (√పది

వ చే రొక్కనికిం బదియొన్మిది రైన డంగుంబ్రాలకుంచ్చము ల ద శా ౪ ౦౨౫౭ ౧౨౯౧

పదియేడు = పదునేడు. స (√పది ౬ పది నేఱు) పదియు ఏడును, సప్తదశార్థకము

వ వ్యతియిపాతనిమిత్తంబునం గదలునాంటి సిల రట్టడికము పదియేడు రాజరాజమాడలు వెట్టి వలయుచుట్టు అంతయుం . ద శా ౪ ౧౨౯౧

ద్వి ఈరీతి ముని పదియేడువారములు, సారెకుఁ దిరిగి కేసారక మదిని, జింతింపుచుండంగ ... ద్వి పగమ ౭ ౬౧౪. బొ

పదియేను = పదునేను. స (పది + ఏను) పదియు నైదు, పంచదశ.

క పదియేను దినంబులకుం, బదియేన్గళ శశ్కి కేము పరిపూర్ణము గాఁ, బదియాఱవకళ యుతవిది, మదిరాక్షి వృషధ్వజాండు మాళి ధరించెఁ. హైమ. ౭. ౨౦౦.

సీ. త్రిశిరునిఁ బదియేను తీవ్రాస్త్రముల నొంచి దుర్ముఖు నైదింటఁ దూలఁజేసి . . ఈ. గా ౪ ౬౬

పదియొకరు = పదునొకండ్రు. (పది + ఒకఁడు.)

శ ఏవ్వానిానవు జనకుం, డెవ్వఁడు నే రేమి భ్రాతృ లీ గిరియొక రెం, డెవ్వాని పతు లెవ్వారు మఱి, యివ్వనమున నుండఁ గార్య మెగ్గి మృగాక్షి భాగ. ౪ ౮౪౯

పదిలపడు అ క్రి (పదిలము + పడు) ౧ వృథపడు

గీ అంతట విభూతి యలఁదంగి నాస పుట్టు, నంతమీఁదటఁ గిల్గు రుద్రాక్షశిలన, పాశుపత మటమీఁదను బదిలపడును, ముక్తిలతికకు పదిగదా మూలదుంప భీమ ౫ ౧౫౮

౨ కుదురుపడు, స్థిరపడు

గీ పరగ దేవరసొమ్ము దేవరకుఁ జేర, దొంగి రొటువోరొ నేమి యనంగఁ జెల్ల, దరపి శిక్షింప కుండిన నాత్మ పదిల, పడదు గావున ద్రుంచ్చు జేగ్వెఱుపవలయు హైజ ౪ ౧౦౩

గీ ఆజ్ఞ వెట్టినఁగాని రాజ్యంబు సేయ, బహుముఖం బైనరాజ్యంబు పదిలపడదు కాశీ ౫ ౨౮౮.

౩ నిశ్చితమగు, అసంశయమగు

వ ... అనిపలికినం దదీయవచనంబులు విని యెండియుం బదిలపడ నడిగి వారు దానిం దోడ్కొని వారియధికారి సన్నిధానంబునం బెట్టి విప్ర ౫. ౩౧

పదిలపఱుచే = పదిలించే. స. క్రి (√పదిలపడు.) ౧. ఉంచు; స్థిరముగా నుంచు; స్థిరపఱుచు.

వ. . ఒక రోలకాఁగ వక్షోజ భాగంబునం
బద్మరాగ పతాకంబుఁ బదిలపఱిచి .
నైష. ౨. ౪౪

సీ. నిజవిరుదాంక రాన్విత హేమపట్టిక ఫాల
భాగంబునఁ బదిలపఱిచి
హై భా ౩ ౨౬౦

గీ అలరుఁబోఁడి, పురుషు సెవ్వనిఁ
జిత్తంబు చొరఁగనీక, బ్రహ్మచర్య వ్రతస్థితిఁ
బదిలపఱిచి, యుత్తరార్యానికడఁ జేసె నుగ్ర
తపము .. కాశీ ౫ ౩౩౧

౨. సవరించు, చక్కఁబఱచు

సీ తలఁపు డెందముతోడఁ దాలిమి గీలించి
పయ్యెదఁ జనుదోయిఁ బదిలపఱిచి .
విక్ర ౧ ౧౫౭

౩. ఏర్పఱచు.

క పదిచుట్లు నాఱురేకులు, పదిలపఱిచి సుకవి
పేరు పతిపేరును లోఁ, బొదలఁగ నేవం
విధగుణ, విదితం బగుచక్ర బంధవిధ మెట్ల
న్నన్ నగస ౪ ౬౪

పదిలము. వి (సం భద్రమ్ ప్రా భద్దం) ౧
స్థైర్యము, నిలుకడ

మ. . శాహసం, పద సొంపారఁగ నన్న
దమ్ముల మిమ్ముం బ్రాణంబులం బాపుదుం,
బదిలం బేది తొలంగిపోని దివియం బాతాళ
మున్ లోనుగాఁ, దుది నీచొచ్చినచోటఁ
జొచ్చి ... హరి ఉ. ౧. ౧౧.

క. కదలె గభసమున ధర గ్ర, క్కదలఁగ
శేషుండు శిగము లల్లన వంపం, బదిలంబు
లేక కూర్మము, చదికిలఁబడ దిగ్గజములు సరి
గ్రుంగ్గతిలన్ భా. రా యు. ౧౩౧౦.

మ. . నాలుకకుదిన్ బంచాక్షరీ మంత్రముం,
బదిలం బొప్పఁ జదింపు మన్న ... .
హర. ౨. [illegible]

౨ జాగరూకత, అవధానము, అప్రమత్తత

గీ ఎచ్చరిక యొచ్చరిం పేవ యేద పదిలము
హవణిక పోఁడిమి యన నొప్పు నవధానము
ఆం భా. ౧. ౧౩౭

చ ఎదురుగఁ బోవనిమ్ము రథ మీతని కేలికి
నన్ను సాకెదుం, బదిలముతోడ రథ్యముల
పగ్గము లొత్తి యూలుకొల్పి ...
భా విరా. ౫. ౧౨౧.

చ పదిలముతోడ నా హంతులు పాదములో
హరవైరి సూటతో, మ్మిది దగ పేల్చి ...
భా రా. యు. ౧౩౨౪

(విణ) ౧ స్థిరము, అచంచలము

క తనయునికి పదిలముగ నా, తనయునికిం
గలుగ దిలని తనయులకైనన్, వనజోదర
యాదరమునఁ, గనుఁగొని ప్రాగ్జ్యోతిషంబు
గరుణింపఁ దగున్
ఉ హరి. ౧ ౧౭౩.

గీ. కొదలు దలియంగవలె ననుకోర్కెఁ పేర్చి,
యొదలఁ బొదలిన పదిలంపుటీ సమర్చి
హై. భా ౨. ౭౩

క ఇది యేమికంక నీవు, న్మదవృత్తిని కంక
దక్కి నాగద్దియపైఁ, బదిలంబుగఁ గూర్చుం
డితివి భార విరా ౫ ౩౧౭

చ పదిలపుఁ బ్రేమ యారతులభంగులు చాల
విరాళి గొల్పఁగన్ . . కళా. ౪. ౧౨౧

౨. దృఢము

(క) అసందిగ్ధము.

ఉ వేసట లేక భీమపృథివీ పతినందన యాన
బాంబుతో, గ్లానవిరక్తిముద్ర పదిలంబుగఁ
గట్టొని ... నైష. ౫. ౧౭౩.

చ. ... అనతి విప్రునియింటి కేఁగి య, ల్లన
వతఁ డొంటియున్కిఁ బదిలంబుగఁ జూచి
సమీపమందు ని, ల్చిన ..
భోజరా. ౪. ౩౦౯

(వ్య.) గట్టిది.

క. మది నయ్యిరువుర మాటలఁ, బదిలంబుగఁ బట్టికొనుటఁ బట్టియు నెట్టుం, దగ నది యట్టుల కాఁగల, యది రై యుండుటను దానికతఁ జొడఁబడిరొకో.
భార. ద్రో. ౫. ౩౧౨

ఉ. ధీవరులార గాలముతుదిం బదిలంబుగ నెఱ గ్రుచ్చి మీ, రీవగ వైచి
దశా. ౧. ౨౮౦

చ జడలు మలంచి చొళ్లెముగ సన్నపుఁ గొన నడుఁగఁ జుట్టి చ, ల్లడములు పూని మీఁదఁ బదిలంబుగఁ గట్టినపట్టి కాసెలన్, బిడియము లంట దోఁపి ... మనుచ ౪ ౩౦

౩. సురక్షితము

క. మొదలఁ గలిగించి జగములఁ, బదిలంబుగ నునిచి వానిఁ బదపడి తనయం, దొదఁగించి మఱియు నెమ్మెయి, నుదాగతి నడప చిన్మయునిఁ గొలుతు మహేశున్.
భార శాం ౬ ౪౧౪

చ భవత్తనయున్ గృహంబునకు, బదిలము చేసి వచ్చి ... ఆము ౬ ౧౧౩

చ. అదితి కొంబంగి కుండలము లానరకుండు హరించె వాని నేఁ, గదనములోనఁ ద్రుంచి యవి గైకొని దాఁచితి నాఁటనుండియుం, బదిలముగాఁగ ...
పారి. ౨. ౨౮ విప్ర ౫. ౧౬.

౪. లోఁబడినది, అధీన మైనది

సీ. కళ్యాలఁ బదిలంబు గాని గుఱ్ఱంబులఁ గ్రొత్తమట్టున నియ్యకొలుపు వెరవు ...
భార. విరా. ౧. ౮౫.

౫. జాగరూకము.

ఉ. ... గో, ల్లని విలపించి నీవు పదిలంబుగఁ గోడలఁ బట్టుకున్న ... నీలా. ౨. ౫౯.

చూ: పదిలపడు, పదిలపఱచు, పదిలించు, పదిలుఁడు

పదిలించే = పదిలపఱుచే. స. క్రి (√పదిలము.) ౧. స్థిరపఱచు, కుదురుపఱుచు (దృఢపఱుచు శ ర)

క ఎన్నిమాఱులు ధైర్యం, బొదవఁగఁ దను బోధించిన, హృదయము పదిలింపలేక రొదపని చింతన్
భా రా అర. ౨ ౨౪౦.

ఉ సత్రవితర్దికాస్థలి విశంకి దృఢాసనుఁ డై మునుందులో, కత్రయవంగిలున్ హృదయకంజమునం బదిలించి
జై భా ౩. ౨౨౧

ద్వి ఇగి రేల భూపుత్రి యింత శోకింప, హృదయంబుఁ బదిలింపు హితబుద్ధి వినుము
రం. రా ఉ. ౧౨౩ పా. ౫ పం

౨ నెలకొలుపు, స్థిరముగా నుంచు

క జననీ రఘుపతిఁ గొల్వం, బనివినిరొద నీవు దాల్మి పదిలించి మనం, బున దీనికి శోకింపకు, మనవుడు మూర్ఛిల్లి తెలిసి యాసగి సుతుతోన్.
భా రా యు ౧౭౯

ద్వి తినలోన వెఱఁ గంది దశరథాత్మజుఁడు, తాలిమి పదిలించి తగుమాట లాడు, నాలోన నినబాహుఁ దస్త్రాది కరిగ ...
రం రా ఉ ౧౨౫ పా ౧౪ పం

పదిలుఁడు. విశే (√పదిలము - సం భద్రః)

౧. (యుద్ధాదులందు) స్థిరుఁడు, అచంచలుఁడు

క ఇదె యేను గూడవచ్చితిఁ, బదిలుఁడ వై పోరు మింక బకమర్దన యీ, కదిసినవీరుల నెల్లం, గుదియించెద ననుచుఁ గవిసె గురు వితతిపయిన్.
భార భీష్మ. ౨. ౩౪౧

క. పదిగద లద్రువఁగ నార్చుచుఁ, బరిఘాదుల జోడు గలనఁ బదిలుం డగుచున్, బదిని

తులం గైగొని యప్పుడి తెరలఁబోని కొండంత
పదలఁగ జేసె

అచ్చ. రా. యు ౫.౨౨. కృ శతం. ౧ ౪౦

క పదిరువ్వంబులు భక్తిం, పదిలం బై వినఁగ
వలయు భారతము ...

హరి ఉ ౧౦. ౨౭౩.

౨. అక్షుబ్ధుఁడు, చిత్తక్షోభము నొందనివాఁడు.

క ఆచేప లిపుడు మీరలు, పైచినమల లెల్ల
మ్రింగివైచెఁ జూమీ యూ, రాచల్వ నుండ
పదిలుఁడ, వై చెచ్చెర నతవఁ గట్ట సంభుము
నలునిక . . అచ్చ. రా యు. ౬౪

మ. . . తా విసము సాహ్వానించుచో డాయు
చోఁ పదిలం బై కడి సేయుచోఁ ~ను
చుచో భక్షించుచో మ్రింగుచో . .

భాగ ౯ ౨౪౪.

క. ఇది యేమిచంద మేఁటికి, మది యిట్టిది
యయ్యె ననుచు మఱి యొయ్యన నేఁ, ౧
లుఁడ వై నలుదిక్కులు, వదలక పరికించు
నపుడు వల నొప్పంగన్

హరి. ఉ. ౬. ౬౨

౩. నిపుణుఁడు, జాగరూకుఁడు

క అది తెన్నగ విడిచి ప్రకృతి, కుదకవిభాకలన
మున ఝుంపోపమ దనరం, పదిలుఁ డయి
చూడ నేర్చిన, విదితం బగు దానితోడి
తేరా టనఘా

భార. శాం ౬ ౧౫౫.

౪. విదితయశుఁ డైన పురుషుఁడు, పదిలం బై
కూడి నడుచఁ బరయుకె సోమం, బోదవఁగ
రాయుట యేఁటికి, నెదిరిం దనయట్లు కాఁద
యే కార్యములకా.

హరి. ఉ. ౯ ౪౪. నిర్వ. ౪. ౯౨.

పదివేలు. స. బ. (పది + వేలు.) ౧. అయుతము,
దశ సహస్రము.

సీ. పటుజవస్ఫురణ మై పదివేల హయములు
పూనంగ నేతేరు పాలుపు మిగిల ...

విక్ర. ౨. ౯౦.

౨. అనేకము.

గీ కీర్తి యిటు వెల్గ నంద్రు దాక్షిణ్య మొకరు,
దాఱ గల్గినఁ బదివేలు దమకుఁ గలవు ...

నైష. ౪. ౯౧.

గీ. సత్య్య లనిలజఁ బదివేల చందములను, ప్రస్తు
తింపఁగ శ్రీరామభద్రుఁ డలరి ...

ఉ. రా. ౫ ౧౪౩.

౩. మిక్కిలి గొప్ప లాభము.

వ నాకు మంగళసూత్రం బీపాటి శుభస్థితి
నుండుటయు పదివేలు . కళా ౪. ౪౩.

క మీ కరుణఁజేసి వంధ్యత, తేక మదీయో
దరము ఫలించినఁ జాలుఁక్, నా కంతియ
పదివేలు ని, రాకులమతి నైతి ననియు నని
చెప్పుటయుఁక్ భోజరా ౨. ౨౧౯.

క ఘనులతపంబులు చెఱుపం, బనిచిన నిఁకఁ
జనఁగవలదు పదివే లైనక్ .

వాల్మీకి ౩. ౧౩౫.

ద్వి. ఇంపార సైరంధ్రి నిట నుండనీక, పంపుద
మిఁకఁ జాలు పదివేలు వచ్చె ..

ద్వి. విరాటపర్వము. ౧. ౪. పా.

(ఇట వ్యతిరేక లక్షణచే 'గొప్ప నష్టము' అని
అర్థము)

పదివేవురు. స. (√పది) పదివేలనెడు మహన్మహ
త్త్వర్థక రూపము.

క. నీ వొకరు వేల యిలఁ బది, వేవుర నే పలచి
పట్టు నెదటిన వద్దం, బై వచ్చి వలదు నా
నిం, దేవాఁడు మగండు దీని నెఱుఁగవ
కంటే. భార. విరా. ౨. ౨౫౬.

ఉ. వేయి విధంబులందుఁ బదివేవురు పెద్దలు.

విక్ర. ౧. ౧౨.

పదుండ్రు = పదుగుండ్రు, పదుగురు. స (√పది) పదికి మహన్మహత్త్వార్థక రూపము

క. పదలక పెనఁగి పదుండ్రం, బదిరేవుర
నొక్కపెట్ట . భార. ఆది ౫ ౧౬౫

వ. ... శ్రీ భీమేశ్వర మహాదేవరకుం దిరువీశం
బనియు తపస్సులు పదుణ్డ్రికి నిరువూట ..
ద. శా. ౪ ౧౦౪౭

సీ. జీవితేశ్వరునకు జీవితైశ్వర్యల నాఁ బదుం
డ్రను బరిణయముసేసె ...
కు. సం. ౧ ౮౪ ఉ హరి. ౧ ౭౬.

పదుగు. వి ౧ వంశము.

సీ. సంతు కొలము వంగసము వంగడము పదు
గన వంశసంజ్ఞ రై యలరుచుండు . .
ఆం భా ౨ ౧౮౦

౨. = పదువు. (సజాతీయప్రాణి సముదాయము శ ర)

పదుగుండ్రు = పదుగురు. (√పది) - (శ ర)

పదుగు(గ్గు)రు = పదుండ్రు, పదుగుండ్రు, పదురు, పదువురు. స (పది) పదికి మహన్మహత్త్వార్థక రూపము

గీ. పావురంబులఁ బట్టెడువారిఁ జేర్చి, యుద్ధవిడి
రమ్మనిన భృత్యు లొకవిఁ బట్టి, పదుగు
రత్తఱి బడి బడిఁ బాఱుతెంచి
సారంగ. ౧ ౧౧౫.

సీ. . అతనిపుత్రులు పద్గు రధికబలులు
భాగ. ౯. ౧౯.

పదునల్లుము. వి. (పది + నాలుగు + తూము) పదునాల్గు తూములు. (శ. ర)

పదునాలుగు(ల్గు) = పద్నాల్గు. స. ఔ (పది + నాలుగు) పదియు నాలుగును, చతుర్దశార్థకము.

చ. ... గాఢమతి న్నిగమాదు లైనవి, ద్వయిం
పదునాలుగింటికి నరం డొనరించెఁ జతుర్దశ
త్వముల్ సైవ. ౧. ౪౫

క పదునాలుగు లోకంబులు, సుదరస్థములుగఁ
జరించుచుండెడు లక్ష్మి, హృదయేశుఁడు
నిను వేఁడఁగ, బ్రదికితి నీబ్రదుకు బ్రదుకు
బలిభూపాలా విక్ర. ౨. ౧౫౦.

ఉ. ఉండుదుఁ జోళభూమి నొకయూరఁ గళ
ల్పదునాల్గు నేర్చి ... ఆము ౬. ౬౮.

క. పదునాల్గు మహాయుగములు, ముదు కగు
భీమేశ్వరునకు పెంగవాలై యుం, దదు
పానిపెండ్లి యొప్పదు, నది దక్షారామ
మహిమ మగనో కాదో
భీమ ౧ ౧౧౨

పదునిద్దఱు = పన్నిద్దఱు, పన్నిరుగురు. స. (పది + ఇద్దఱు)

సీ. రూఢి నేకాదశరుద్రులతోఁ బదునిద్దఱు
సాధ్యు లద్వ్యత్తి నడువ ..
ఉ. రా. ౪. ౨౭౯.

పదును. వి (పది + ఊను) పది యంగుళముల పఱకు నేలయందు తడి చొచ్చునంతటి వర్ష ప్రమాణము. (శ. ర)

పదునెనమండ్రు. స. (పది + ఎనమండ్రు) పదుగురును ఎనమండ్రును, పదునెనిమిదికి మహన్మహత్త్వార్థక రూపము

క. తునియలు తొమ్మిది యఁట పదు, నెనమం
డ్రఁట పొచుకారు ... ఆము. ౧. ౩౫.

పదునెనముందుము. (పది + ఎనిమిది + తూము) స. పదునెనిమిది తూములు. (శ ర.)

పదునె(ద్దె)నిమిది. స. (పది + ఎనిమిది) పదియు నెనిమిది, అష్టాదశార్థకము.

గీ. పృథివిఁ బదునెనిమిది యోగపీఠశక్తి, గణ
ములో నెంచ సర్వశృంగార యగుచు, భీమ
నాథుని సన్నిధిఁ బ్రేమ వెలయు, మాణిక్యా
దేవి సకల కల్యాణమూర్తి.
భీమ. ౧. ౧౦౨

సీ. బంధురబలుం డరాసంధుఁ బదునెనిమిది
మాఱులు రణభూమిఁ బాఱఁ దోలె
చిత్రభా. ౭ ౭౪.

పదునేడ్దుము. వి (పది+ఏడు+తూము) పదునేడు తూములు. (శ ర)

పదునొకఁడు = పదునొకొండు, పదొకండ్రు, పదొకొండు. స ఔ. (పది+ఒకఁడు) పదియును ఒకటియు, ఏకాదశార్థకము, పదునొకటికి మహన్మహత్యర్థక రూపము

క. విదితం బై యుద్యోగము, పొందలుగఁ బదు
నొకఁడు పర్వముల నెంతయు నొ, ప్పిద
మై రోహవపర్వం, బిది నా నుద్యోగపర్వ
మి మ్మగుసభలన్ భార ఆది. ౧ ౪౩

క త్రీ, పర్వంబు పదునొకం డగు,
పర్వము నా వెలయు .
భార ఆది. ౧ ౫౯

పదునొకొండు = పదునొకఁడు. స ఔ

చ ... మా, కౌరవ సైన్యమున్ పదునొకం
టిఁ బ్రాభవ మాచరింపఁ దొ, చ్చిన సక
లంబు నొప్ప నభిషేకము సైకొనుఁ డుత్స
వంబుగన్ భార. ఉద్యో ౪. ౧౪౦

(‘పదనొకఁడు’ అని అకార ఘటితముగ నీ క్రింది ప్రయోగమునఁ గనఁబడుచున్నది.)

క. ఎనిమిది తొమ్మిది పదియుఁ బ, దనొం
డ్రుఁ బండ్రెండు గాఁగఁదగ నేర్పడుచున్ . .
ప్రబంధ. ౧౭౭.

(ప్రయోగాంతరము లేదు.)

పదునొకొల్తుము. (పది+ఒకఁడు+తూము) వి పదునొకండు తూములు

గీ పొదలు నేకాదశాఢకి పదునొకొల్తు, మనఁగ
ఆం భా. ౨. ౨౪౧

పదునొక్కఁడు = పదునొకఁడు.

గీ. అస్తమించినయప్పు డీ యమృతకరుని, కళలు
పదునొక్కఁ డొక్క రుద్రులశిరంబు
సైవ. ౮ ౧౮౮

పదుపు = పదువు. వి ౧ సజాతీయ ప్రాణి సముదాయము

గీ శితగిరిమీఁద మదకరుల్ సీత్కరించు,
చెలఁగు నవఘు నారవమని రొప్పఁగి యాడు,
నమ్మి పదుపులు గిడు నొప్పు . .
శు సం ౩. ౨౫౦

(పదవు వ్రాఁతప్రతి పా)

గీ అల్లనల్లన పతి వదయాడెనేఁ, గిలికిపలుకుల
వాల్గంటి పలికెనేని, యంచ లంచల వచ్చు
రాయంచకదుపు, కూరకోతెంచుఁ గేరంపుఁ
గోదమపదుపు రాజ చ ౨. ౧౪౪.

చ. . మిందతు, మ్మెదపదుపు ల్మదోదయము
మిక్కిలి పేదుకయు న్మనంబులన్, బొద
లఁగఁ గ్రొత్తయామనికిఁ బొచ్చెము లే కదు
రేఁగుచాడ్పునన్ . సైవ. ౪. ౧౪.

౨. పంక్తి, వరుస

సీ. ... బారు బంతి, పదుపు చాల్ చాలుపు
పొఁజా సొరది చాలు సాఁగిన బంక్తికి
నామ మగును ఆం. భా. ౨. ౩౪.

(పదువు. వ్రాఁతప్రతి. పా.)

పదుముగ్గురు = పదుమువ్వురు. స ఔ. (√పది) పదుగురును ముగ్గురును, పదుమూఁడునకు మహన్మహత్యర్థకరూపము.

సీ. ద్వాదశద్వాదశాత్మలతోడఁ బడిఁ బదు
ముగ్గురు విశ్వులు ముందు నడువ ...
ఉ. దా. ౪. ౭౯

పదుముత్తుము. (పది+మూఁడు+తూము) వి
పదుమూఁడు తూములు (శ. ర)

పదుముప్వురు = పదుముగ్గురు. (√పది)

చ. ... అనర్ఘశతవత్సరంబులై, మురరిపుసన్ని
ధుండు పదుముప్వురగం దడఁగంగఁ బెట్టెఁ
డా, విరుదు వెలుంగ విజ్జిఁ దరిధీకరధూరి
భుజావిలంబునన్ నిర్వ. ౧. ౭౭

క. దితి పొంద లగుపదుముప్వురు, సతు లదితికిఁ
గలరు . . దశా. ౩ ౫

పదుమూఁడు. స. జో (పది+మూఁడు) పది
యుమూఁడును.

మ తుది రాజ్యమ్ము సగమ్ము గో ర్మదవి
యందుం జేరు వంచించియుం, బదుమూఁ
డేఁడులు నీవునుం దిరిగిరా పా లీకపో
వచ్చునే ... భార ఉద్యో ౩ ౬౪.

ఉ. ముందటియట్ల యింకఁ బదుమూఁడుదినం
బులమాత్రకున్ భవ, న్మందిరవాస మియ్య
కొనినం గడకేఁగు మదీయవాంఛ ...
భార. విరా ౩. ౬౨.

క వాఁ దతినియమంబునఁ బదు, మూఁడేఁడులఁ
దాఁక ధ్యానమున నుండంగన్
ద్వా. ౧౦ ౧౧౪.

వ శ్రీకాకొలని శ్రీవల్లభునికి అరదీపానకం
పెట్టినవాదలు పదుమూఁడు . .
ద. శా. ౪. ౯౨౪.

పదురు¹ = పదరు, వదరు. అ. క్రి. ౧. అసం
దర్భపుమాటలాడు, ప్రేలు.

క. ఇది యత్నిత మోహంబునఁ, బదిలుఁడఁ గా
కేను మున్న పదిరితతనన్, హృదయము
గలఁగిన వాకె, యత్యాదియును దోఁపమి
వికారి పైతి మహాత్మా .
భార. కర్ణ. ౩. ౧౦౫.

౨ అదరు, అతిశయించు. చూ పద్రుచు.)

(స క్రి (= పదరు, వదరు) అలుకు; కూయు.)

గీ. వన్యజంతుచయంబుల వానివాని, పదురు
పదురుచు వంచించి పట్టఁబోదు, రు ..
భాగ. ౧౦. పూ. ౪౩౦.

(వి. ౧ అలుపు, ఘోష)

గీ వన్యజంతుచయంబుల వానివాని, పదురు
పదురుచు వంచించి పట్టఁబోదు, రు ...
భాగ ౧౦ పూ. ౪౩౦

మ కమనీయం బగువేటకానిపదు రాకర్ణించి
నిశ్చంబుగాఁ, దమచిత్తంబులఁ జూచి చేరి
హరిణుల్ తద్బాణనిర్భిన్నలై .
భాగ ౧౦ పూ. ౧౪౬

(చి ని పా 'పలుకాకర్ణించి' ముద్రి. పా)

(మూ: వయమృతమివ జిహ్మవ్యాహృతం
శ్రద్దధానాః కులికరుతమివాజ్ఞాః కృష్ణ
వధ్వోహరిణ్యః ...
సం భాగ ౧౦. ౪౭ ౧౯

౨. విధము.

క. తుద పొంద లెఱుఁగక చదువుల, పదు
రెఱుఁగక తమ్ము నొందు బదురెఱుఁగని దు,
ర్మరకవులఁ గుదియఁ బద్యపు, గుదియలఁ
బదుపంగ వలదె గుటగుట లడఁగన్
కవిప. ౧. ఆ. (శ. ర.)

(బ) త్వరితపుమాటలు.

క. ఇంక నిటమీఁద మాతో, వంకలపదురులును
వాఁడు వాడవ యుగు మీ, జంకెల పనిలే
దిదె నిజు, గొంకరవో నదుచుపృథ్వఁ గొల్ప
దము కొనన్ ... నృసిం. ౪. ౧౦౯.

జ: పదురుచు, పద్రుచు.

పదురు² = పదుగురు. (√పది.) (పదిమంది.)

గీ. పదుర గొడుకులు పుట్టిరి భవ్యయశులు ...
భాగ. ౩. ౩౬౭

క అక్కమలజా కర్ణంబులఁ, జక్కనికన్యకలు పదురు జనియించిరి ... వరాహ. ౬. ౩

౨. అనేకులు.

చ. ఎదురుగ వచ్చె హేమరథ మెక్కి కృతాంతుఁడు సౌమ్యమూర్తి యై, పదురు నిజాప్తకింకరులు పార్శ్వముగంబున భక్తి గొల్చిగా   కాశీ ౩. ౧౪౨

పదురుచే = పద్రుచే. స క్రి (√పదురు¹) పదురఁజేయు (శ. ర.)

పదువు = పదుపు. వి సజాతీయప్రాణిసముదాయము; సముదాయము, గుంపు

క వెడగోతల కొత్తు రాలుకఁ, బడఁద్రోచిన వచ్చి కుక్కపదువు వెనుకకున్, జడిసెఁ గలిగింప నొల్లక ... భార. శాం ౩ ౫౦౭

చ   చుట్టపుం, బదువును దక్కనుంగలుగు పార్థివకోటిని బిల్వఁ బంచి ...
హరి. ఉ. ౩ ౧౫౭.

క నెచ్చెలులు దాను ధరణికి, వచ్చెలువ కృతప్రయాణ యయ్యె నపుడ యా, యచ్చర పదువు వెడంగు వి, యచ్చర పదవికి మెఱుంగులై కనుపట్టెన్.   కాశీ. ౨. ౧౬౫.

ఇ. ఆయంపపదువు పొగివినఁ, జేయార్వఁగఁ జేక
హరి. ఉ ౪ ౩౧

సీ. బలుసంజదంబు కెంబట్టు పల్లముగాఁగ
కెందటిపలుకులు మువ్వపదువు గాఁగ
ప్రబంధ ౫౧ యయా. ౪. ౧౧

పదువురు = పదుగురు. (√పది). (శ ర)

పదేను. స. (పది + ఏను) పదునేను, పదియు ఐదును.

ఉ పంచమవేద మై పరగు భారతసంహిత సంగ్రహభావఁ గా, వించెఁ బదేనుపర్వములు ...   భీమ. ౧ ౯.

పద్గుఁడు. సం. వి అ పు కాలిబంటు.

పద్దియ(ద్దె)ము = పద్దెము. వి (సం. పద్యం ప్రా పద్దం) పద్యము, ఛందోబద్ధమగు పదసముదాయము

సీ చిలుకబోదల మచ్చికలుచేసి ముద్దులుం
జిలుకఁ బద్దియములు చెప్పరాద .
నీలా. ౨. ౯౧

ఉ. అచ్చతెనుంగు పద్దెమొకటైనను గబ్బములోన నుండినన్ ...   యయా. ౧ ౧౨.

పద్దు¹. వి. (సం. స్పర్ధా ప్రా పద్ధీ) ౧ పంతము, ప్రతిజ్ఞ

క ముద్దులకొమరుని ప్రేతల, రద్దులకై తల్లితోల రజ్జులఁగట్టం, బద్దులకు మిన్నుముట్టిన, మద్దుల వడిఁగూల్చె జనసమాజము పొగడన్ .
భాగ ౨ ౧౬౬

శా అరికిన్ జయలక్ష్మిఁ గైకొని మహాహ్లాదంబుతో నవ్విభుం, డారూఢిం దనపద్దు చెల్లెనిట రాజ్యం బాగజాధీశ్వరుం, డే రంజిల్లుచు నేలఁగాక ...   కృష్ణ ౪ ౩

౨. తిరస్కారము.

ద్వి. పుట్టుగొడ్రాలిని పురవీధి నడుచుఁ, బట్టియీడ్చుచు రద్దుపద్దు చేయఁగను
ద్వి శ పా ౩ ౧౦౭ పా ౧౭. పం.

౩. లెక్క, గణన.

(క) అంకెలు అడ్డముగా వ్రాయుట (అంకెల కత్తెము అని శ ర)

క పద్దునుమీ యిదికూడదని, పద్దునుమీ నాదు మాట పాలించితివా, ముద్దునుమీ యూసానిది, కొద్దునుమీ దానిమీఁద మోహం బేలా,   చంద్ర. వి. ౩. ౪౨.

(కూడనిపద్దు = అనారోగ్యకాలం.)
౪(ఇ.) ఎన్నిక, ప్రసిద్ధి.

చ తనకిదికెకె పద్మమయి తేద్దయుఁ బద్దు
వహించి . హంస ౧. ౨

క జగతి బయకారిపద్దున, నెగడెదు మీకింత
చింత నిజతాళంబుల్, దిగవిడిచిపోవు టుచి
తం, బగుకేయన యాంజనేయుఁ డాడిన
వారున్
సమీర ౬. ౨౨౦ ఇందు ౧. ౪౧.

పద్దు². వి (క పద్దు, పద్దు = గృధ్రము) గ్రద్ద. (చూ పద్దువాడేగ)

పద్దువాడేగ. వి గృధ్రముఖము గలడేగ, శ్యేన విశేషము

సీ పద్దువాడేగలు పావురాయలు నెమ్మి పిం
చెంపుఁ గుంచెలు పికిలిచెండ్లు
రసిక. ౧ ౬౪

పద్ధతి. సం వి ఇ ఈ (స్త్రీ). ౧ మార్గము, త్రోవ ౨ వరుస, పంక్తి, శ్రేణి ౩. విధము, రీతి

ద్వి వలినాప్తకుల నాథ నా తోడనీవు, పలికిన
మాటల పద్ధతిదప్పి
ద్వి హరిశ్చ ౬ ౧౪౪౨

పద్ధిమము. సం వి అ న. పాదశీత స్పర్శము, కాళ్లు చల్లఁబడుట

పద్నాల్గు(లుగు) = పదినాల్గు, పదునాల్గు. స (√పది) పదియు నాలుగును

మ .. భవత్కుమారి పదికేల్ వర్షాలు జీవించు
గాం, టక పద్నాల్గవ యేఁటఁ జెందుఁబతి
గండంబంచు వాచించిరన్ ...
చంద్రా ౩. ౧౪

మ ... రాఘవునిఁ బద్నాల్గేండ్లు కాంతార
మం, దును వర్తిల్లఁగఁ బంపఁ ..
కొల్ల. రా. అయో. ౫. వాల్మీకి. ౧. ౨.

పద్నొకఁడు = పదునొకఁడు.

గీ మాసములు పద్నొకండి క్రమమున నడచి.
వరాహ. ౯, ౭౪.

పద్మ. సం వి. ఆ స్త్రీ ౧ లక్ష్మి. ౨ లవంగము † ౩ భండిక, గంటుబారంగి †. ౪. మెట్టదామర †

పద్మకందము. సం వి అ పుం. తామర దుంప. †

పద్మకము. సం వి అ న ౧ ఏనుఁగునిబ్బెము, ఏనుఁగుమొగమున యౌవనకాలమునందు బయలు దేఱు మచ్చలు ౨ పద్మకాష్ఠము, ఔషధవిశేషము † ౩ చెంగల్వకోష్టు † ౪ పద్మము, తామర †. ౫ పద్మవ్యూహము ౬ పద్మాసనము

పద్మకర. సం వి ఆ స్త్రీ లక్ష్మి. (ఇట్లే: పద్మహస్త మొ)

పద్మకర్కటి. సం వి ఈ స్త్రీ తామరగింజ (వై ని)

పద్మకర్ణిక. సం వి ఆ స్త్రీ ౧ తామరదుద్దు ౨. పద్మమువలె పన్నిన సేనావ్యూహముయొక్క నడిమిభాగము

పద్మకళిక. సం. వి ఆ. స్త్రీ తామరమొగ్గ.

పద్మకాష్ఠము. సం వి అ న. పద్మకమను ఓషధీవిశేషము †

పద్మకి. సం వి న్ పుం ౧. (పద్మకములు గలది) ఏనుఁగు ౨. భూర్జము, బూజపత్త్రి †.

పద్మకేస(శ)రము. సం వి. అ పుం. న. పద్మకింజల్కము, తామరయకరము.

పద్మకోశము. సం వి. అ. పుం. ౧. తామర మొగ్గ. ౨. అభినయ హస్తవిశేషము. (అభినయ

(బ్రోల్లను కొనలు కూడ కందునట్లు విల్లువలె వంచి రొమ్మును గిలవానిగాఁ బట్టునది)

పద్మగంధి. సం విశే (ఇ) తామరవంటి వాసన గలది వి. ఇ న పద్మకాష్ఠ మను ఓషధి ‡

పద్మగర్భుఁడు. సం వి అ పుం ౧ పద్మము జన్మస్థానముగాఁ గలవాఁడు బ్రహ్మ, తమ్మిచూలి ౨. పద్మము గర్భమునఁ గలవాఁడు విష్ణువు, అంబుజోదరుఁడు

పద్మగుణా. సం = పద్మగృహా

పద్మగృహా. సం వి ఆ స్త్రీ ౧ లక్ష్మి ౨ లవంగము. ‡

పద్మచారిణి. సం వి ఈ స్త్రీ కాశ్మీరదేశమునఁ బుట్టుమెట్టదామర ‡

పద్మజుఁడు. సం వి అ పుం పద్మమునఁ బుట్టినవాఁడు. బ్రహ్మ

(ఇట్లే: పద్మజాతుఁడు, పద్మభవుఁడు, పద్మసంభవుఁడు. మొ)

పద్మతంతువు. సం వి ఉ పుం ౧ మృణాలము, తామరతూఁడు, ౨ తామరకాఁడలోని నార.

పద్మతడుకులు. వి వి అర్థగణవిశేషము

వ. ... శ్రీకాకొలని శ్రీ వల్లభరాయనికి సమర్పించిన సువస్తువులు ... సన్నంపుపూసపేటలు ౧. ఘంటలు ౩ తోసుపిన్నవి ౧. ఒత్తులు ౨ పద్మతడుకులు ౨. ముత్యాల తిరుణామం. ౧ దశా. ౪. ౯౩౯

పద్మనాభుఁడు. సం. వి. అ పుం. పద్మము నాభియందుఁ గలవాఁడు. తమ్మిపొక్కిలివాఁడు, విష్ణువు

పద్మనాయకులు. సం వి అ. పుం బ. వెలమలను ఒక జాతివారు.

పద్మనాళము. సం. వి. అ. న. తామరకాఁడ.

పద్మపత్త్రము. సం. వి. అ. న. ౧. తామరాకు. ౨ తామరరేకు. ౩. పుష్కరమూలము. ‡.

పద్మపుఁదీఁగ. వి. (పద్మము + తీఁగ) చోరపుష్పి, కట్లతీఁగ ‡ (శ ర.)

పద్మపుష్పము. సం వి. అ పుం. ౧. తామరపువ్వు. ౨ కర్ణికారము, కొండగోఁగు ‡. ౩. పికారంగ మనెడు పక్షి.

పద్మబంధువు. సం. వి ఉ. పుం. ౧. సూర్యుఁడు. ౨. అర్కము, జిల్లేడు ‡ ౩. తుమ్మెద ౪. దినము, పగలు (వై. ని)

పద్మబాంధవము. సం వి. అ పుం. ౧. అర్కము, జిల్లేడు ‡ ౨. తుమ్మెద

పద్మబాంధవుఁడు. సం వి అ పుం పద్మబంధువు, సూర్యుఁడు

పద్మబీజము. సం వి అ. న పద్మాక్షము, తామరగింజ, తామరపూస.

పద్మము. సం విశే (అ ఆ అ) పసుపు నలుపు తెలుపు కలిసినరంగు గలది (శే ని) వి. అ న. ౧. తామరపువ్వు ౨ పుష్కరమూలము ‡. ౩ ఏనుఁగునకు యౌవనకాలమున మొగమునందుఁ బుట్టు మచ్చలు ౪. పద్మాకారముగాఁ బన్నిన సేనావ్యూహము ౫ పదియర్బుదములు ౬. సీసము. ౭. (తంత్రి) శరీరమందలి నాడీచక్రము. ౮. పద్మకాష్ఠమనెడి యోషధి ‡. ౯. శరీరమందుఁ బుట్టు ఒకజాతిమచ్చ, పొడ. ౧౦. ఒకరకము వస్త్రము.

గీ. పాంసవళ్లును పద్మాలు హారిణమ్ముల్, మొండె
లుగా వల్వాలు ధరించి ముదితలపుడు ..

ప్రబంధ. ౭౬.౨.

౧౧. ఇంద్రియము ౧౨ అష్టకాశ్రార్థము.
(శే. వి) పుం ౧ కుబేరుని నవనిధులలో నొకటి. ౨ రతిబంధవిశేషము.

శ్లో॥ హస్తాభ్యాం చ సమాలింగ్య నారీ పద్మాసనోపరి, రమేద్గాఢం సమాకృష్య బంధో అయం పద్మసంజ్ఞకః (వాచ)

౩. తామరపూవు. ౪ పసుపు నలుపు తెలుపు కలిసినరంగు

పద్మముఖి. సం వి ఆ స్త్రీ = పద్మముఖి.

పద్మముఖి. సం. వి ఈ స్త్రీ ౧ తామరవంటి ముఖము గలస్త్రీ; స్త్రీ ౨. దూర్వాలత †.

పద్మయోని. సం వి. ఇ పుం. (పద్మము జన్మస్థానముగాఁ గలవాఁడు) బ్రహ్మ, తిమ్మిచూలి

పద్మరవి. సం వి ఇ పుం ఉంగరములలో భేదము.

ద్వి రాజితం బగు పద్మరవియుంగరములు,
తేజంబు పిడికిట దీటుకొనంగ
నవ ౫ ౨౩౨ పా ౯ సం

పద్మరాగము సం వి అ పుం న మాణిక్యవిశేషము, తామరకెంపు (ఇది సింహళమునఁ బుట్టునదిఁ రక్తవర్ణము కలిగి ఉత్తమజాతి రత్నము

పద్మరేఖ. సం వి అ స్త్రీ చేతియందలి పద్మాకార మగు రేఖ
(ఇది ధనలాభసూచకము)

పద్మలాంఛన. సం వి అ స్త్రీ ౧ లక్ష్మి ౨ సరస్వతి

పద్మలాంఛనుఁడు. సం. వి అ పుం ౧ బ్రహ్మ. ౨. కుబేరుఁడు ౩ సూర్యుఁడు. ౪. రాజు.

పద్మవర్ణకము. సం వి అ పుం పుష్కరమూలము.

పద్మవాస. సం. వి ఆ. స్త్రీ లక్ష్మి.

పద్మవృక్షము. సం. వి. అ పుం. పద్మకాష్ఠము, పద్మక మగు ఓషధి †

పద్మవెలములు. వి వి పద్మనాయకులు (శ ')

పద్మషండము. సం. వి అ పుం న పద్మసమూహము, తామరతంపర

పద్మాకరము. సం వి అ. పుం. పద్మములకు స్థానము
౧. తామరకొలను ౨ కొలను, జలాశయము; తటాకము, చెఱువు ౩. తామరతంపర, పద్మసమూహము.

శ్లో॥ "పద్మాకరం దినకరో వికచీకరోతి"
సం. భర్తృ నీతి. 83.

(అకరః = సమూహము అని వ్యాఖ్య)

పద్మాక్షము. సం వి అ న, పద్మబీజము, తామరపూస, తామరగింజ

పద్మాక్షుఁడు. సం విణ (అ ఈ అ.) తామరవంటి కన్నులు గలవాఁడు
(వి అ పుం విష్ణువు)

పద్మాటము. సం వి అ పుం. చక్రమర్దము, తగిరస †

పద్మాలయ. సం వి. ఆ స్త్రీ. ౧. లక్ష్మి, తమ్మియింటిగరిత ౨ లవంగము †.

పద్మాలయుఁడు. సం వి. అ. పుం. పద్మము నివాసముగాఁ గలవాఁడు బ్రహ్మ.

పద్మావతి. సం. వి ఈ. స్త్రీ. ౧. పద్మచారిణి, కాశ్మీరదేశపు మెట్టదామర. †. ౨. మనసాదేవి. ౩. ఒకానొకనది.

పద్మాసనము. సం వి. అ న ౧. పద్మమనెడు ఆసనము, తమ్మిగద్దియ. ౨. (పద్మమువంటి ఆస

నము) ఆసనభేదము కుడికాలిని ఎడమతొడ మొదటను ఎడమకాలిని కుడితొడ మొదటను వైచి కూర్చుండుట) ౩ దేవనిమిత్తము పద్మాకారముగా చేయించిన పీఠము.

పద్మాసనుఁడు. సం వి. అ. పుం ౧ బ్రహ్మ ౨ సూర్యుఁడు.

పద్మాహ్వా. సం వి. అ స్త్రీ పద్మచారిణీలత, కాశ్మీరదేశపు మెట్టదామర †

పద్మాహ్వము. సం వి అ న లవంగము †

పద్మి సం విణ (న్ నీ న్) ౧ పద్మములు గలది, తామరలు గలది. ౨ మొగమువీఁద బొట్లు గలది (ఏనుఁగు) వి న్ పుం
౧ ఏనుఁగు ౨ విష్ణువు

పద్మిని. సం వి ఈ స్త్రీ. ౧ తామరతీఁగె † ౨ పద్మాకరము, తామరకొలను ౩ పద్మసమూహము, తామరతంపర ౪ తామరతూఁడు ౫ తామరపూవు. ౬. స్త్రీజాతివిశేషము
(స్త్రీజాతులు నాలుగు: పద్మిని, శంఖిని, హస్తిని, చిత్రిణి పద్మినీజాతి స్త్రీలక్షణము

శ్లో. భవతి కమలనేత్రా నాసికాక్షుద్రరంధ్రా,
అవిరళకుచయుగ్మా చారుకేశీ కృశాంగీ,
మృదువచనసుశీలా గీతవాద్యానురక్తా, సకలతనుసువేషా పద్మినీ పద్మగంధా (రతిమంజరి)

౭ ఆఁడుఏనుఁగు. ౮ లక్ష్మి.

పద్మినీకంటకము. సం. వి. అ పుం. (వైద్య) క్షుద్రరోగ భేదము

పద్మినీకాంతుఁడు. సం. వి. అ. పుం. సూర్యుఁడు.

(ఇట్లే : పద్మినీశుఁడు, పద్మినీవల్లభుఁడు. మొ)

పద్మేశయుఁడు. సం వి. అ. పుం. (పద్మమునఁ బరుండువాఁడు) విష్ణువు

పద్మోత్తరము. సం. వి. అ. పుం (రంగులో పద్మముకంటె సుత్కృష్టమైనది) కుసుంభము, కుసుమ †.

పద్మోద్భవ సం వి అ స్త్రీ మనసాదేవి

పద్మోద్భవుఁడు. సం వి. అ పుం బ్రహ్మ

పద్యా. సం వి అ స్త్రీ ౧ పథము, త్రోవ ౨ (పాదములను హింసించునది) శర్కరి, మొరపరాయి ౩ స్తుతి

పద్యము. సం. విణ (అ. ఆ. అ.) ౧ పదమునకు హితమైనది. ౨ పదమునఁ బుట్టినది
(వి అ న.) ౧ గణపాదబద్ధమగు కవికృతి, పద్దెము; శ్లోకము. ౨. మిక్కిలి రొండని అడుసు.

పద్యుఁడు. సం వి అ పుం. (విష్ణువుయొక్క పాదమునఁ బుట్టినవాఁడు) శూద్రుఁడు.

పద్రథుఁడు. సం వి అ పుం (పదములే రథముగాఁ గలవాఁడు)
౧ పాదచారి ౨ పదాతి.

పద్రము. సం విణ (అ ఆ అ) శూన్యము, వట్టిగి (కే ని)
(వి. అ పుం) గ్రామము

పద్రుచే = పదురుచే. (ఇందలి 'అ' కారము లఘువు.) స క్రి. (√పదురు^{1}) ఆదరించు, అతిశయింపఁజేయు

చ. ఎద్రిచిన కాలపాశమున నీగతి నీమదిఁ
గ్రోధవల్లికం, బద్రిచినవారు మన్నిశితబాణ
పరంపర పై మిణుంగుఱుల్, విద్రుపఁగఁ

దళ్ఫలంబులచదిం జరితార్థులుగా శరీరఫుం,
జిత్రుపలు చేరఁ దత్సరులచేతులఁ గాశ
కులంబు వాకులన్
ఉ హరి. ౪ ౧౦౯

పద్యము. సం వి. న్ పుం. మార్గము, పథము
(అ. పుం) ౧ భూలోకము. ౨. రథము

పన. వి కోసి చేలలో వేసిన ఓదలప్రోగు.

గీ. ... ఓద యుఁగ దీర్ణయావపాళి, కాదులు
చెలంగఁ బన యన వలరుచుండుఁ, దాదృశ
వ్రీహి సస్యాఖ్య ధనదమిత్త్రి
ఆం భా ౨ ౨౩౪

పనఁటి = పంటె, ఎరఁటి వి ౧ ఘటము,
కుండ

చ ... ఎసరు పెట్టిన పెద్ద పనంటివోలె
ఆము ౧. ౯

చ పనఁటులవారి యూరి యిడి పాలును
సేతులఁ బుక్కిలించి యొం, దు నుమియు
హరి భూ ౫. ౨౦౨ (చి. ని పా)

గీ. పగడ మిగురాకు నిల చట్టు పనఁటులు కరి,
కుంభములు ... వసు. ౨. ౩౩

౨ అతిజవగ్రాహ్య జలానయనార్హ భాండము,
చప్పున నీళ్లు ముంచి తెచ్చుకొనఁ దగినకుండ,
కడవ

సీ . . అతిజవగ్రాహ్య జలానయనార్హ భాం
డంబు పంటి

గీ. పనఁటి యనఁ దగు .
ఆం భా. ౨ ౨౪౬.

(గాజుపనఁటి = గాజుకుండ.)

రగడ. గమ్మ రని పన్నీరు తోలఁకెడుఁ గంటికె
యిడి గాజు పనఁటులు, చిమ్మ లేఁగెడు
కప్పురపుగవఁ జెందు నీరోడా కుటవఁటులు.
కుక. ౧. ౧౩౩.

(నలువగ్రుడ్డు పనఁటి = బ్రహ్మాండ భాండము)

గీ నలువగ్రుడ్డు పనఁటులు వగులఁగ జార్చ
అచ్చ. రా. యు ౩౫౧

(ఇక్లీ:) పసిఁడి పెన్బ్రోజ్జగా గ్రుడ్డు పనఁటి
కెం

గీ. కినిసి తిట్టినఁ బతియు రై చనక యున్నె,
పసిఁడి పెన్బ్రజ్జ రాగ్రుడ్డు పనఁటిగములు
అచ్చ. రా బాల ౧౦౯.

గీ లెక్క లిడరాని గాయ్యంచ జక్కనోదు,
గ్రుడ్డుబనఁటులు నిండారు గొప్ప గొజ్జఁ,
బూను పెనుదంట నీలా ౧ ౪౪

జ : పనఁటిచూలి

పనఁటిచూలి. వి (పనఁటి + చూలి) ౧ కుంభ
సంభవుఁడు, అగస్త్యుఁడు

సీ ముక్కంటి పెన్నిటిచెన్ను బిన్నమున కేళల
కాలి కరకేలి పనఁటిచూలి .
చం రా ౧ ౪౧

౨ ద్రోణుఁడు

పనఁత = పణఁత.

ద్వి పనఁ తంత యూజాల బలగంబుపాలు, వెనుక
చట్టలు చతుర్వేదుల పాలు
బస. పు ౪ ౩౫ సం

పన(ను)వు. స క్రి ౧. తలఁచు, స్మరించు,
కోరు, వాంఛించు

(ఈ పదము అన్మధ్య మని శ. ర ఉన్మధ్య
మనిచి ని నిర్ధారితములు కానరావు)

ఆ అవరు పెలుచ కేడ్చ వాఁడిఁ బోయిన,
ప్రజలఁ జేరు గ్రుచ్చి పనవి పనవి
భార. మా. ౧౦౪.

శ్లో రుణో దాధ స్మరన్ కారిం విలలాప మువి
హ్వలః, భ్రాతృణా పుత్త్రాంశ్చ పౌత్త్రాంశ్చ
దౌహిత్రాన్స సఖీనపి ...
సం. భార. మా. ౪. ౪.

ఆ. శిశువు శవముఁ జుట్టుఁ జేరి పెల్లేడ్చిరి, పనవి పనవి యంత నిసుఁడుఁ గ్రుంకె
భార. శాం. ౩. ౩౪౪

గీ. అరయ ది క్కెవ్వరును లేనియగ్గలంపుఁ గుత్సితంపుఁ దెఱంగునఁ గూలువాఁడ, విట్లు మీవధూజనములు పేడ్చువారు, పతుల సఖులను బంధులఁ బనవి పనవి
భాగ. శ్రీ. ౨. ౧౯౦

గీ. ఇకహిడింబుఁడు హతుఁ డైనఁ బ వి యఱచి శోకించుఁ గానక
భార. ఆర. ౧. ౧౨౦

క. డిగి రాజు సొరఁగఁ దానుం, దగినం తై నగరు సొచ్చెఁ దద్దివ్యరథం, బగు నగు రన రంభాదుల మగరాయనిఁ గొలువఁ బని మదుళగ మరిగెన్ కళ. ౩. ౧౮౧

౨. ఘోషించు, చాటు

సెస రైవదాని కీటువలెఁ, గనదైనను పీడఁ జూచెఁ గడు మాలిమిచేఁ, దనరంగ స్మృతులు సెర్వ్యోడఁ, బనవవె యతిఎరిచయాద వ్యా యనుచున్ కళా. ౪. ౧౯౬

౩. శోకించి యేడ్చు

చ. మగలు నింద్రుఁడు శోకభరార్తులై సగుం, ఇనపుమఁ జాటి రొండొరుల ట్టులం గానక ధీవిశారు లై
కా. సం. ౫. ౫౩౨

ఉ. పెచ్చునికన్నుఁ దోఁగి వీడినచేవలితోడఁ బెల్చ వా, పుచ్చి తనూజులం బనవఁ బొంచి, కనుంగొని పోరు విప్రుఁ డై
పార. అను. ౧. ౨౯౯

౪. క్రి. ఏడ్చు, రోదనముచేయు

గీ. బంధుమరణశోకార్తులై పనవుజనుల, వివిధ భంగుల రొదలుఁగులు వినఁగఁ జాల.
భార. ద్రో. ౨. ౧౨౮

క. అని దుఃఖించుచుఁ దత్పద, వనరుహముల మీఁద బొప్పవారి దొరఁగఁగాఁ, బనవుచు నున్న కిరాతునిఁ, గనుఁగొని కృష్ణుండు కరుణ కనుఁగవ నొలయన్
పద్మ. ౧౦. ఉత్త. ఈ. ౬. ౩౮౮

పనస¹ వి. (సం. పన ః క పన మ పిలాపు) కంటకిఫలము, ననము †

సీ. పనస యనంగఁ బనస వూ
ఆం. భా. ౨. ౫౦

సీ. ఎండ్లు గన్పట్టంగఁ బనసఁ జూపుచు ముష్టిఁ గైకొను కులధరాగ్రణుఁ జెగడి
కువల. ౧. ౫౫

రగడ. పనసలపైఁ బూఁబనసల్ గనుఁగొను పనుపడ్డవి మరుపనులకు నవియును
యయా. ౪. ౨౬

పనస². వి. (సం. పంచాశత్. ప్రా. పణ్ణాసా) వేదప్రశ్నాంశము, ఏఁబది పదములు గల వేద భాగము.

ఉ. ఈ, యస్మృగులోన యాపనస యన్న వసిష్ఠులుమీరు క్రోతమం, దస్థిర యంచుఁ ఇంచుకొని గందఱు పేల్చుచు ద్రవ్యదక్షిణల్
పాం. శి. ౪. ౨౫

క. తల మహీరుహచ్ఛా, యాతల కల్పితవితర్ది కాసీనవటుపు, వ్రాతము గుణియింపఁగ శుక, పోతంబులు పనసవలుకఁ బోయినఁ జెప్పున్
వరాహ. ౪. ౯౨

గీ. పన్న మనఁ బ్రశ్న మై తగుఁ బనస యనఁగఁ బొల్చును దదంశ మై
ఆం. భా. ౧. ౧౧౧

పనసము. సం. వి. అ. పుం. ౧. పనస † ౧. కంటకిఫలము, పనసపండు. ౨. ముల్లు. ౩. శ్రీ చర్మరోగవిశేషము.

పనసవాండ్రు. వి. కమసాలివారిని యాచించి బ్రతుకువారు. (శ. ర. బ్రా)
(వారి కిచ్చుకూలి పనసవర్తన యందురు బ్రా)

పనసిక. సం వి అ స్త్రీ పనసా రోగము

పనాయితము. సం విణ (అ ఆ అ.) ప్రణుతము, పొగడఁబడినది

పని. వి ౧ వ్యాపారము, చేష్ట

క. అని నిశ్చయించి యపుడ, మ్మౌని యాసనము వీడి చిత్తమును బలవంతం, బున నిల్పి యింద్రియంబుల, పనుల నణఁచి చిరసమాధి పదమున నుండెన్
వా రా ౪ ౨౪౧

౨. కార్యము, కృత్యము

క. . నరుఁడు విలుఁ గొని, యనిగొను ప్రముచ్చుల పిరుంద నవ్విప్రు పనికై ...
భార ఆది ౭ ౧౧౯

క . నాపనిచినపనిఁ, బ్రాకటముగఁ జేయు మహితభంజన శక్తిన్ . .
భార ఆర ౪. ౫౪

క మనరాజు విదూషకుఁ గొని మనమేఖల కొనసపుచ్చె మన మిత్రు డాహా, పనిమాలు సేఁత యిది యొక, పనియే దల్పెట్ట వలదె పార్థివ తిలకున్
కేయూర ౧ ౧౬౫

౩. శిల్పము.

(ప్రయాణ సన్నాహము)

సీ. కలివాడఁ బనిక్రొత్త మలకడా ల్గొని మూఁగ యిడి తంగెడాకు గట్టెడు తమాతమ
ఆము ౬ ౮౧

చ. నిగనిగలాడు కుందనపు నిద్దపుఁగోడల సాఁడె మైనము, త్రిగగతనంపు జల్లుఁబని తిన్నయాలున్ ... నీలా, ౧. ౩౦.

చ. మినుకుఁ గడాని కాయెతు సమేళపుఁ గ్రొవ్విరి దిండుదండదా, ల్పనివలె వాటు చల్వవలి పంపురుమాలుపు గట్టి .
కువల. ౨. ౫౪.

౪ కారణము.

క కనుచాటు తిండి నడపిన, పనులన్ ...
కుక. ౨. ౨౦౮.

చ . నిర్నిమిత్తి మీ, క్రమమున శేఁతనవ్వు చిఱుకం బని యయ్యాది యేవధూటిపైఁ, దమిఁ గనువేసితో .. వి పు. ౪. ౩౮

క సాకల యొన్నఁడు నిక్కాల, గాకుండఁగ నిటు పరాకుగాఁ బని గలదే
వి పు ౩ ౪౫

౫ ప్రయోజనము

క సంబంధులఁ బని లే దీక, తలపెట్టక పోరు వారుదగ్రత నేనుం, జలము మొఱయఁ బాంచాలురఁ, బోలియింపక కర్తకంబ పుచ్చ నరేంద్రా. భార ద్రో ౫ ౩౮

క. మునులాగ నన్ను విధియే, మని మును పుట్టించె నట్టు లయ్యెడుఁ గాక, విన చవిగాని పలుకులకుఁ, బని గలదే యుడుగుఁ డింక బహుభాషణముల్ భార ఉద్యో. ౩ ౩౨౫

౬ అవసరము, అక్కఱ

క గాలఁతి యోగం, బున నింతె చోటి, యెమ్మెయిఁ, బనుపడియెం జెపుమ దాఁనఁ బని లే దింకన్ . భార శాం ౬ ౧౮౮

గ్వ వినుమ కౌశిక యింత విపరీతతపము, పని లేదు చాలింపు బ్రహ్మర్షివైతి
రం. రా. బాల. ౬౪. పా. ౨ పం

క ఓరోరి నీవుచేసిన, గోరపుఁబాపములు నీపుఁ గొడుకులు నాలిం, జేరఁబడి పంచుకొం దురొ, వారిఁ బనిలేక నీక వచ్చునొ చెపుమా వాల్మీ. ౨ ౧౦౦.

౭. బ్రదుకు, జీవితము.

చ. ... పోయి వచ్చి నీ, పని మఱి చక్కఁ
జేసెద నెపంబు సహింపుము వేగ మేటికిన్
భా రా. సుం. ౮౩.

క అతనిపనిఁ దీర్ప రాజ్య, ద్వితయము నిసుఁ
జేరు ... ఆము. ౩ ౩౫

శా గంగానందను గూర్చి ద్రోణుపని సక్కం
జేసి కౌరవ్యలీ, రాంగమ్ముల్ నఱుమాడి
భార భీష్మ. ౨. ౧౫౩

౮ అవకాశము, వీలు

ఉ దేహమనిత్యమూటసం, పన్నతనిత్య
మంచుఁ దలఁపం బనిలేదు దశా. ౨. ౧౩౩

౯ సంబంధము

వ. . . ఎవ్వరితో నేమియు నెవ్విధంబునుం
జెప్పిన నీకువాకునుం బనిలేదని
శుక ౩ ౨౬౧

౧౦ నియోగము, ఆజ్ఞ

గీ ... విప్ర, వరుల కతిథి జనులకు సవారత
ముగఁ, దండ్రిపని నిష్టమృష్టాన్న దానమొన
ర్చఁజేయుచు ... భార ఆది ౫ ౧౮

క. మున్నుగల గోపవర్గము, నిన్నుంగని కొలిచి
భక్తి నీ పని సేయన్, మన్ననమానిసివై నీ
వున్నంగడు మేలకాక యొప్పమిగలదే
భార విరా ౧. ౨౭౭

౧౧ సేవ, కొలువు

ఉ పాయక తొమ్మనందెపుడుఁ బాములమో
వను వారికింబనుల్, సేయను నేమి కార
ణము .. భార ఆది ౨. ౪౭.

సీ అపరంజి మెఱుఁగు నిద్దపుఁగీలు బొమ్మలు పరి
చారికలరీతిఁ బనులు సేయ .
కవిరా ౫. ౧౯౦

క. ... నీగుణగణముల్, వినినయవి చెవులు
నీకుం, బనిచేసినయవియె పాణిపద్మము
లనఘా. ద్వా ౮ ౧౦౯

౧౨. ప్రసాధనము, అలంకరణము

సీ అనులోమమునలెస్స పనిఁజేసికొంటిప్డు భగవ
దారాధన ప్రాప్తినిధివి శైవ. ౬. ౧౧౦

౧౩ చెంద్రుకిలమాపు

సీ తెలిచెక్కుటరచందురులఁ గోఁచుఁజిగి కొప్పు
గొనబువాఁ జిరుచెంపపని దనర్చ
చంద్రా ౨ ౧౧

సీ గీఱునామము చిన్నిగోమీసలు చెంపపని
మట్టు పికబొండు పట్టుమాలు, వెనుకకట్టురు
మాలు ... శుక ౨. ౨౪౧

౧౪ క్షారము

సీ అనులోమమున లెస్సపనిఁ జేసికొంటిప్డు
భగవదారాధన ప్రాప్తనిధివి
(శ్లేష) శైవ ౬ ౧౧౦

క నక్షత్రవారదినముల, లక్షణ మారయక వీఁ
డలంకారకళా, పేక్షక నాపితుఁ దబ్బిన,
నాక్షణ మాపనులు సేయు మను నసఘాత్మా
సానందో ౨ ౩౨ పా

౧౫ విజృంభణము

ఉ. ఉ, దృట మై యూసెడు బాణసంతి
తులచందంబుం దం జూడు మం, తటిలో
నీపని సక్కనయ్యెడు సపేతప్రాణుఁ గా
వింతు హరి ఉ ౬. ౧౪౩

పనిలేదు = ౧. తగదు, కూడదు

శా మాగధు సెదస్ సామంబు దానంబు
సం, ఛేదింపం బనిలేదు ...
భాగ ౧౦ పూ ౧౦౫౩

మ చనుచోఁ గొండలఁ గానలన్ వెదకుచున్ ...
కేసరిన్, బనిలే దంచుఁ \ పుల్
రామా. ౬. ౬౩.

౨. వలదు, అక్కఱలేదు.

ఉ పట్టపుదేవి వై గఱువబాగున నుందక
పాఱువారితో, గట్టివనంబులో నవయఁగాఁ
బనిలే దిటఁ దల్లి పోఁగదే
భాగ. ౯. ౬౨౨.

సీ. రాజ్యంబు పనిలేదు రాజధనంబుపై నాస
యుం జోరదు ... హరి పూ. ౫ ౧౪౭

సా: పని చేయనివాఁ డింటిదొంగ, పన్నీయని
వాఁడు గివాణముదొంగి పని తక్కువ
ప్రాకులాట యెక్కువ ఎనిలేని మంగలి
పిల్లితల గొరిగె నట్లు

పనికివచ్చు = ఉపయోగించు

గీ. గాలములు పైచువా రిది గా దటంచుఁ
బెనువలలు చేయువా రవి పనికిరా వ
టంచు దశా ౧ ౨౬౯

పనిసేయు = నివేదించు

ఉ. లోకనుతుండు పాండుఁడు వాని భక్తిఁ
బనిసేయుచు సర్వజగజ్జిగీషుఁడై
భార ఆది ౬ ౧౨౪

శ్లో. జ్యేష్ఠోఽయమితి రాజ్యే చ స్థాపితో విజి
తోఽపి సన్, నిర్జిత్య పరరాష్ట్రాణి పాండు
ర్మహ్యాం న్యవేదయత్
సం భార ఆది ౧౩౭. ౬

జ: పనిగొను, పనిగొలుపు, పనిచెలుపులదొర, పనిచెలుపువాఁడు, పనిపంచు, పనిబడి గూడారు, పనిముట్టు, పనిలేనిపని, పనివంజ, పనివడు, పనివాఁడు, పనివిను, పనులు గొను

పనిగొను = పనులుగొను అ. క్రి. (పని + కొను) ౧ యత్నించు, పూను.

చ. . పీరలఁ దోడ్కొని వత్తు నంచు నేఁ,
బనిగొని వచ్చి రా మనిన బందువు లెల్లను
గలిసేయఁగాఁ, జను టుచితంబె ..
చెన్న. ౩. ౧౬౫

చ. పనిగొని కాలమాంత్రికుఁడు పాంథవిదారణ
రాత్రి కర్తకై ప్రువసృజయింపఁగా ...
చెన్న. ౨. ౨౫౭

౨. అతిశయించు, విజృంభించు.

ద్వి. మునికి మారిక చూడఁ జూడ నెల్లెడలఁ,
బనిగొని బహు మహోత్పాతంబు లొదవె.
ద్వి. హరిశ్చ పూ ౧౧౨౫.

(మన్మథుఁడు.)

క. తనతేజము తనబలమును, దనగర్వము తన
మదంబు దన సంపదయున్, ఘనతరముగ
నచ్చెరువుగఁ, బనిగొనఁ బరమేశుమీఁదఁ
బైనం బరిచ్యెన్ వీర. ౨. ౫౨.

3 సేవచేయు

రగడ లోకాగ్రస్థలిఁ దుంగ శయానస్వామికి
నిత్యోత్సవములఁ బనిగొని
హంస ౪ ౨౧౨

స క్రి ౧ ఆజ్ఞాపించు, నియోగించు

క పనిగొనుము నన్నుఁ గైకొని, యనుచప్పలుకు
లకు మానవాధీశుఁడు సం, జనితబహు
మానుఁడై యి, ట్లనియెం బుష్పకవిమాన
మానందింపక్ నిర్వ ౮ ౫

గీ కొడుకు తండ్రి నాజ్ఞాపించుఁ గోడ లత్త,
నాదరింపక పనిగొను
హరి ఉ. ౫ ౪౮

౨ ఏర్పఱుచు, ఏర్పఱుచుకొను

చ అనవరతంబు నెచ్చెలి దిగంబరుఁడై భిక్షరంబు లెత్తిఁ దా, ధనదుఁడు నంచు నెక్కొకొలట్టువ రైయునను లేక మానిసి, బని
గొనఁ గల్మికల్మి కిది మార్గము కాదని
ఘటికా ౨ ౨౦౪

౪ అది మొదలుగ సంజీవకు, వదలక మృగ
నాథుఁ డధిక వాత్సల్యం బిం, పొదవఁగఁ
దనయొద్ద సచివ, పదవిఁ దగువిభవ మిచ్చి
పనిగొనునంతన్.
నా పంచ. ౧. ౧౫౭.

3. సేవింపఁ జేసికొను, కొలువఁజేసికొను; సేవ
సేర్పఱుచుకొను.

గీ. ఒడలు సిరియును నాకు నీ యొసఁగినవియు,
గాన నీకుఁ దగ సమర్పించెదఁ గరుణ నీవు,
సమ్మతించి యిమ్మర్త్యదేశంబుఁ గావు,
పంచి పనిగొని నన్ను రక్షించి కొనుము
భార విరా ౩. ౨౨౩.

క మునుపు వరించినభ్రష్టుఁ, దనతనయుని యట్ల
యున్నతని దానునిగాఁ, జనపతి యొలిపిం
గైకొని, పనిగొనఁదగు వాని ప్రాణపర్యం
తంబుఁ. విజ్ఞా ప్రా ౩౩

సీ ప్రాయంపుఁ బడుచులఁ బనిగొంటివే దూది
యొసఁగెడు పాటలఁ దేసెచినను
పన శుక ౨. ౪౨౧

క చనుదెంచి కాంచి నాకుఁ, ర్పిన తెఱఁగున
విన్నపంబు సేసితి నన్నుం, బనిగొనఁ దలఁ
చిన కేలెడి, దనుమానము గలిగనేని యరి
గెద నధిపా భార విరా ౧ ౨౪౦

మ. . . శే సెమ్మెయిఁ, బనిగొందుఁ దగ
నింతులుం దగిలి నీపైఁ జూడ్కి సొక్కులిప్పె
మ్మనముల్ విస్మయ మందఁ జూచెదరు
భామా పల్కు లింకేఁటికిఁ
భార విరా ౧ ౩౨౧

గీ వెదలి సాంజలి యై వనూర్చిశత్రి, నన్నుఁ
బనిగొమ్ము నావుడు నిన్నుఁ బనిగొ, నంగ
నేటికి నాకు నీనాము సేమి, యేకతానకు
వచ్చితిరా కిరాత వరాహ ౨. ౪౬

౪. వశపఱుచుకొను, స్వాధీనము చేసికొను.

చ. నినుఁ గొలువంగ నిర్జరులు నీ కరిఁ బెట్టుదు
గన్యరాజాలం, బనిగొను కొంత ..
భాగ. ౧౦ పూ. ౧౩౯౫

చ ... కామధేనువుం, బనిగొనినట్లు కట్టుదు
నపారము లైనయభీప్సితార్థముల్ ...
కాశీ. ౭. ౧౯౨.

సీ తెలిసి ముద్రాసనంబుల మేనిఁ బనిగొని
పాపపూరుషుఁ బటాపంచ చేసి . .
పాండు. ౨. ౯.

౫ సేవించు.

ఆ మనము నింద్రియములఁ బనిగొని పుర
షుండు, ప్రచురశక్తి లేని రథ్యసమితి, నడ
పురథికుమాడ్కి నడవడి నలి యాడ్చి, గట్టు
లైన నకుళ మావహిల్లు
భార. శాం ౫ ౧౫౩.

౬. నడపు, ప్రవర్తిల్లఁజేయు.

మ అని దేవర్షి బహుప్రకారమదుర వ్యాహార
సందర్భముం, బనిగొం చుండఁగ . .
హరి. ౪. ౬౬.

౭. పూనుకొను (చూ. పనిగొల్పు)

పనిచేయు = ఉపయోగించు, కార్యకారి
యగు

క. అక్కాళ దివ్యబాణము, లెవ్వియుఁ బనిసేయ
కున్న నెదవడి మదిలోఁ, గవ్వడి దూలఁగఁ
గని యలుల, నవ్వుచుఁ జిత్రాంగదాఖ్యనయుఁ
డిట్లనియెఁ జై. భా ౭. ౪౨.

పనిముచ్చు = పనిచేయుటలో దొంగ.

క. ఇది యేమి సెట్టి యెఱుఁగఁడె, కదపెంచిన
చనువుబలిమిఁ గడఁబనిము చ్చై, యోహ
గాగుచున్నవాఁడని, మది నెంచుచు .
శుక ౨. ౨౦౯.

పనిఁకిమాలు = ప్రయోజనశూన్యమగు.

క కైదువచేతం, గొని యుండియు నపరాధము,
పనిమాలినరజ్జు లాడఁ కారకమగునే.
కవిక. ౨. ౨౧౫.

క. మదనారిరాజు సాక్షి యుఱఁకం, బదిలేలను
నేల పనికిమాలిన మాటల్ ..
సారంగ. ౨. ౨౪౫.

పనిపాటలు = సేవ, శుశ్రూష.

ఉ. అద విధాతకుం బనవులమ్మ సదా పనిపాట
సేయఁ జే, దోడుగఁ గెంచెర బ్బాలుకోడుగ
రాజకుటీరదంబముల్, గూడి చరింపఁగా .
కాశీ. ౨ ౪౧.

మ నస్యారిదళ్రశ్రేణిచేఁ, బనిపాటల్
గొనఁజాలుకొవో మఱికొవో ప్రఖ్యాతకాయ
క్రియల్ వసు ౪. ౪౨.

పనిదీఱు = తీరికయగు

క తనయులకును మనుమలకును, దనసేరుపు
నూరిపోసి తాల్చిన ర్గం, బున భరము వారిఁ
బూనిచి, పని దీఱి విధాత యీ సభం గొలు
వుండున్ కళా. 3. ౧౨

పనిగొలుపు(ల్పు). క్రి (√పనిగొను) పూనుకొనఁజేయు.

క. తాఖున వింతం గ'ంకక, యీపెదగుంగొమ్మ
మెకము నిపు దద లాదవక, దావిమల
చక్రాయని, తాను కనుపుఁ దని బంట్లఁ
దగఁ బనిగొలిపెక
అచ్చ రా సుం ౧౬౯

వ. . ప్రోడ లగుపైదుపరాంద్రం బనిగొల్పి
వారు నర్యోద .. నీలా 3 ౭౯

పనిచెలుపులదొర. వి (పని+చెలుపులు+దొర) విఘ్నేశ్వరుఁడు.

సీ. ఇద్దరు తల్లులముద్దుబిడ్డడు పనిచెలుపులదొర
చేటచెవులవేల్పు ఆం సం దేవ ౧౨

పనిచెలుపువాఁడు. వి (పని+చెలుపువాఁడు) విఘ్నేశ్వరుఁడు.

గీ. బొజ్జదేవర యేనుఁగుమొగముసామి, పని
చెలుపువాఁడు వెనకయ్య యన వినాయ,
కుఁడుఁ జేల్లొప్పును ఆం. భా ౧ ౪౩

గీ. జమిలితల్లులబిడ్డ పెద్దపొట్టప్రోడ, చేట
చెవులవేల్ప పని చెలుపువాఁడు, ... అనఁ
దగు గణపతిపెల్లు ... పాం. వి. దేవ. ౨.

పనితము. సం విణ. (అ. ఆ. అ) ప్రణుతము, పొగడఁబడినది

పనిప(వ)ంచు = పనిగొను. స. క్రి (పని+పంచు) నియోగించు, ఆజ్ఞాపించు

గీ వివిధవర్ణరత్నప్రభావితతి మెఱయుఁ, దమ్ముఁ
బనిపంచు మనిస మాధవుఁగు భూధ, రములఁ
గృపఁ జూచి ... ఉ హా ౨ ౪౭

గీ తెలిప చిడిముడిపాటు మదేష్ట రమోఁగి,
వేడ్కఁ బనివంచు ...ఁడిగి ... గాకుము
నాక్కొ భార విరా ౨ ౨౯౫.

పనిబడిగూడారు. వి (√పని) గొల్లెన, ఒకవిధమైన గుడారము.

సీ. పనిబడి గూడారు పరగుగొల్లెనయన ...
ఆం భా ౨. ౧౫౯

పనిముట్టు. వి. (పని+ముట్టు) కొలిముట్టు, ఉపకరణము (శ. ర)

పనిలేనిపని. క్రి. విణ. ప్రయో (√పని) అనవసరముగా, నిష్ప్రయోజనముగా.

క. పనిలేనిపని ముఖాంబుజ, మునకుం జెన్నగ్గ
లింప ముసిముసి నగినన్, వనరుహాగేహిని
విభునిం, గనుగొని యిట్లనియె వర్మగర్భము
గాఁగన్ విప్ర ౪. ౩౬.

సీ పనిలేనిపనిఁ బట్టి పాలార్చి పన్నిదం బనిఁ
దొల్లిటి సేరమునకుఁ దోడు ...
విప్ర 3 ౫౬

ద్వి. ఎదిమిదియు పట్టిరయె కాళ వీనిఁ, బనిలేని
పనిఁ జంపఁ బని యేమి యనుచు ...
ఆ మ క ౧ ౧౪ పా. ౧౨. పం.

పనివంజే. విణ (పని+వంజ) = పనికి వంధ్యము, చేతఁగానిది.

సీ. పనిజంజాటా యింటి బానిసబిడ్డరా బెట్టి
వైశికులదో చిట్టిగొట్టో .
చెన్న. ౪. ౩౯

పనివడు. అ క్రి. (పని + పడు) ౧ పూను, యత్నించు

సీ. పనివడి తోలఁ గొట్టినలీలఁ గొన్నింటిఁ
జెఱకునుగ్గుగాఁ బొడి సేసి చేసి ...
భార విరా. ౫. ౩౫

క పనివడి యహింస వ్రతముగఁ, గొని వనమున
నున్న మునులకుం దొదరరాద హిం, సనము ..
భార ఆర ౫ ౫౯

క కనికరముతోడ నిటువలెఁ, బనివడి సెప్పొ
ము సంచి పంచినఁ గానీ, కనరాని కటిఁ
చీకటి, యనకి సనుం గానవచ్చునా యొరుఁ
డైనఁ. విప్రప ౪ ౭౫ విక్రి. ౨ ౧౨

౨. కోరు

సీ పనివడి త్రవ్వి కూపమునందు నుదకంబు
పానంబు సేయనివాని భంగి
భార. శాం ౧. ౬౪

క పనిపూని కాశికిం జని, వనరుహాలోచనుఁడు
వెడఁదవాలిక కన్నుల్, తనకుఁ గలఘలము
గనియెం, బనివడి తద్విభవలక్ష్మిఁ బరికించు
నెడన్ కాశీ ౬ ౮౦

క మును పరమహంస వేసనఁ, బనివడి సామీ
ప్యపదవిఁ బంకేరుహాక్షుఁ, గనిరొనో
యనఁగా వరప, ద్మిని పాదయుగంబు పద్మ
రేఖం బొలంచుచున్ రాజ. చ. ౩ ౮౧

౩. కొన్నియెడల నిది వాక్యాలంకారముగా నుపయోగింపఁబడును.

చ. పనివడి నారికేళ ఫలపాకమువలె బని రైన
ఘట్టమా, ధ్వని కవితాను గుంభముల సోమరి
పోతులు కొండ ఆయ్యె లా, నని కొనియాడ
నేరరు వైకు. ౧. ౧౮.

చ. పనివడి సాధుపంథునఁ బ్రభావతి భామిను
లర్థిఁ గొల్వ . కై. భా. ౨. ౯౭.

పనివాఁడు. వి. (√పని) భృత్యుఁడు, సేవకుఁడు; కర్మకారుఁడు.

సీ పనివాఁడు గాఁబోలుఁ బటుఘోటపోతంబు
బలుకొరా నివ్వరికలుపుఁ దీయు .
కువల. ౨. ౬౩.

గీ. ఏమిపనివార మనుచుఁ దద్భావిపాలు,
కదకు మన సేఁగువార సేకరణి నతని,
యుల్లమున కెదయక ప్రవర్తిల్ల సేర్తు, మను
విచారంబుచే సాకులాత్ము లగుచు.
రాఘవ ౩ ౧౩౧.

సీ. ... పనివాఁ డనంగఁ, గర్మకారుం డొప్పు.
ఆం భా. ౩ ౬.

విశ. పనిచేయువాఁడు

గీ ఏమిపనివార మనుచుఁ దద్భావిపాలు,
కదకు మన సేఁగువారము ..
రాఘవ ౩ ౧౩౧.

పనివిను. అ క్రి. (√పని) ౧ ఆజ్ఞావశవర్తి యగు ; వశవర్తి యగు.

క. ఏ వేలుపు మిమ్ము రమ్మన, దేవర సెంచేవి
లేని తిరువడిఘునఁ సే, సేవింపఁగఁ బనివిని
యొద భావింపఁగ నింతకంటె భాగ్యము
కలదే వైజ. ౩ ౬౦.

క అనవుడు నాదయని కి ట్లను, వనజానన నీదు
మనకు వచ్చినరీతిం, బనివినియెడ మాటల
కిఁకఁ, బని లేదీతలఁపు సాదుభాగ్యము
కాదే. కాశ. ౧ ౩౭. పీర. ౪. ౯౪.

క. మునివర మీ, రిచ్చోటికి బదలికయై,
విచ్చేయుట యేమి తెలుపకే పనివింతుఁ.
రామా. ౪. ౪.

౨. కొలవు పుచ్చుకొని కట్లు; కట్లు, అరుగు.

చ. అనయము నొచ్చుచున్నయది యంగము తెల్లను వేగ వచ్చుటన్, మనము వశంబు గాదు జననాయక ప్రొద్దును బోరు నిప్పు డేఁ, బనివిని . భార. ఉద్యో. ౨ ౧౫

చ. అని పరమేష్ఠి పంప నతలాదిపదంబులకున్ భుజంగముల్, పనివిన వరాహ ౬. ౮౮

క అని దశకంఠుఁడు పంచినఁ, బనివినిరొంద నసుచు లేచి ప్రణమిల్లి ...
బా రా యు ౧.౨౮

చ చని విభుఁ గాంచి పల్కు బలశాసనసన్నిభ నీదుపంపునం, బనివిని తీవెగుం పనక పాండు రసైకత నిర్ఝరీతటం, బనక దరీపుటం బనక యన్నియు వారసి ... వసు ౨ ౨౭

3. వచ్చు.

వ. . మీమాంస లైన హేతిప్రహేతులు ప్రవర్తించినం బనివింటిమి మమ్ముం జూడు మని వరాహ ౫. ౨౫

క విని భయము ప్రియము మనమున, నెనయఁగ నవ్విభుఁడు వినయ మెసక మెసంగన్, నను నీపాలికిఁ జను మని, పనిచినఁ బనివింటిఁ గార్యభంగి ఘటింపన్ విక్ర ౧ ౧౪౧

క తెడపం బోయిన దైత్యులు, పొదగని యూర్వశి తొలంగి పోయేల నిచుం, దోడితె మ్మని మారా జద, ఒడిబడి వచ్చెదరు వేగి పనివిను మనిరా ఉ హరి ౧ ౫౫

౪. చచ్చు, మృతినొందు

చ కినుఁగొనఁ జాల వే ఱొకతెకౌఁగిట నీవు సుఖింప నిప్పుడే, పనివిని వాసనావశతి భావిభవంబునసైనఁ జెందెదన్, నిను ...
శుక ౨ ౮౪.

౫. అంగీకరించు.

సీ. అని గారవించి సెయ్యము మీఱఁ బలికినఁ బనివిని యా మహాబ్రహ్మచారి ...
విప్ర. ౪. ౭౧

పనుకు. అ క్రి కోపించు, అగ్రహించు.

క అనుచుఁ గదలి పోవచ్చిన, ననుజూనము మాని హొంపుఁ దమ్మునిఁ జేపు, ట్టినచంద మేమిచెప్పుదుఁ, బనికినకాలోరగంబుఁ బట్టు ట దోఁచెన్ ఉ హరి. ౪ ౬౩

పనుగొను. అ. క్రి (పన్ను^{4}+కొను) ౧. ఒప్పు, కలుగు

తరలము కనిరొ ముందటు నమ్మహీపతి గాంగి సైకతభూములం, బనుగొనన్ ధను వభ్య సించుచు భార ఆది ౪ ౧౬౪

(తెప్పగా అని భావము)

ద్వి పనుగొన విభ్భంగిఁ బాడుచు బొగడు, చును నాల్క కసివోవ కూలిఁ గీర్తింప ...
పండితా. దీక్షా ౬౨. సా

౨. జాగరూకతకలుగు

మధ్యా .. అన్నదియుఁ, దనదివ్యశక్తి నప్పా శముల విడిచి తిమ్మనిసాధుఁ, బనుగొనఁ దీగంబు సేరఁబెట్టి విపాశనాఁ బరగ ..
భార ఆది. ౮. ౧౨౨.

ద్వి పనుగొన మృగము దప్పక చూచి చూచి, కను మాయ కునికి విక్రమపుజాగరముగ ...
పండితా పర్వ ౩౬౮

3 కలుగు, ప్రాప్తించు, లభించు.

క. ధనమునకై ధర్మముదెస, ననాదరము సేసి చేని నానృపతికి న, ద్ధనమును జెడు దుర్యశముం, బనుగొనుఁ దుది దుర్గతియును బాటిలు ననఘా భార. శాం. ౨ ౪౦౯

ద్వి. పనుగొన్నసామ్రాజ్యభారంబు మాని, పొను పడని క్లేల పోదు రవ్వారు ...
రం. రా. అయో. ౧౧౫.
పా. ౪ పం. (చి. ని. పా.)

౪. జనించు, పుట్టు

క. విను నృప హర్షంబు ప్రియుం, బనయానసుఖయుక్తి నిర్భరానందము శాం, తినిరూఢి యొనఁగి మనమునఁ, బనుగొను నది సాత్త్వికాఖ్యభావంబు లగున్

భార. శాం. ౪. ౩౫౦

క. విను నృష్టశోణితంబునఁ, బనుగొను శుక్లంబువలనఁ బ్రాణుఁడు దగ వ, ర్తన మొందుఁ బ్రాణశుక్లము, లనూనహేతువులుగా నహానుఁడు నడచున్ భార. ఆశ్వ. ౨. ౪౬.

పనుచే(న్చే)¹ = అంచే¹, అంపు, అనుచే¹, అనుపు. స. క్రి. (√పోవు) పంపు, అరుగఁజేయు

క. ... హైడింబుం, డని గర్ణుని నోర్చుఁ బనుచె మతని నతనికిన్ ...

భార. ద్రో. ౫. ౧౯౭

క. అని విని సత్యవతికిఁ జె, ప్పిన నాయమ వనుప నంబఁ బెంపుగ వృద్ధాం, గనలం దోడుగ నప్పుడ, పనిచి యనిచితిని జనంబు ప్రస్తుతిసేయన్ భార. ఉద్యో. ౪. ౨౮౭.

భార. ఉద్యో. ౪. ౧౫౭

గీ. జనులసంకెళ్లు విడిపించి పనిచినారు, వరుణ లోకంబునం దున్నవారి లనఘు ..

కాశీ. ౪. ౭౮

చ. పనిచినఁ దద్దయుం బొదలి పాఱడు వేడ్క లెల్లఁ జెల్లఁగా, మునుఁగుచు తేలుచుం దలముందరిపల్లియ చేఁగ . .

నీలా. ౧. ౧౦౦

పనుచే(న్చే)² = అంచే², పంచే². స. క్రి.

౧. ఆజ్ఞాపించు, నియోగించు.

క. తనయుండు తల్లిదండ్రులు, పనిచినపని సేయఁడేని ... భార. ఆది. ౩. ౧౯౯.

క. నను మఱవక పనుపందగు, పనులెల్లను బనుపు శిష్యభావ శుభము నా, కనఘా కలిగెను నీదస ... భార. శాం. ౭. ౭౧౨.

వ. ... అధర్మం బైన నూరుభంగంబు సేయుమని కృష్ణానుమతి జిష్ణుండు పనిచె

భార. శల్య. ౨. ౨౮౩.

(సంజ్ఞచేయు - అని భావము)

౨. (ఇది 'వచ్చు, పిలుచు' మున్నగు కొన్ని ధాతువులతుమున్నంతములకు అనుప్రయుక్తమై ప్రేరణార్థము నిచ్చును)

క. గురుగుణయుతు లగుకొడుకులఁ, గురుకులము వెలుంగ నయినకోడలిఁ గృష్ణం, బరమపతివ్రతఁ గొంతిని, గరుణను రాఁబనిచె రాజగజపురమునకున్ భార. ఆది. ౮. ౫౪

క. రాఁబనుపుఁడు పార్థివులఁ, దేఁబనుపుఁడు తెలుఁగు పఱచి తేరిట సణుపం, గాఁబనుపుఁడు జయభేరిన్, వేఁబనుపుఁడు కర్మకరుల వేగిరపఱుపన్

కృ శకుం ౧ ౪౯ పారి ౨ ౩౫

జ. పనుపరి, పనుపు.

పనుప(న్ప)డు. అ. క్రి. ౧. కలుగు, ఉండు

చ. తనువు దొఱంగ కిట్లు సుకృతంబుల పెంపున వచ్చి తిప్పదం, బునకు మహాత్మ యిచ్చటను బోవదు నీమదిఁ జూని మర్త్యతం, బనుపడి యున్న నెయ్యము ... భార. మహా. ౮౨

క. ... నన నీపైఁ, బనుపడుప్రీతిం జెప్పితి, నని తరసుల భాతిగుహ్య మగునిప్పదమున్

భార. అశ్వ. ౨. ౨౨౨.

క. మా రాజుల యనిఁ బోరుము, పోరుమ వొంక కొంత యైనఁ బనుపడి యున్నన్ .

శశాం. ౫. ౧౦౧.

౨. పొడము, సంభవించు.

క. కనుఁగొని యుంచుక సేపున, దనువడు వని పలికెఁ బిదపఁ దనువడుటయునుం, బను

పడిరొ నప్పు డద్దే, మునివరవాల్మీకుని
నాచెవుల కింపారఁగన్.

భా॰ రా॰ ౬. ౧౩౫

3. తగు, అర్హమగు.

క ఘనసారకరండమునకు, ఘనసారస్ఫారము నిచ్చి
కథ చెప్పింపం, బనుపడిన నేర్పు గలిగియు,
జనవర యిటు తప్పఁ జెప్పఁ జనునే నీకున్

విక్ర ౭. ౧౭౩

ఉ తనహృదయంబు వెంబడిన తప్పక ఘోటక
మంత నంతనే, పనుపడ నిల్చి ముందటికిఁ
బాఱె . . ప్రభా ౨ ౩౦.

ఉ . అంబుజసంభవుండుఁ జే, తోభవవైర
యున్ గ్రమముతో భవదీయకృపాసమర్పిత,
ప్రాభవులై సదా కనిరి పన్పడ సర్గలయాధి
కారముల్ కళా ౮ ౨౩౭

౪ ప్రకటమగు

క అని యొకపద్యము హృద్యం, బును నిం
పద్యమును జోద్యమును గా రచియిం,
చిన మించిన కారుణ్యము, పనుపడఁగా
నతని యగ్రభాగము నందున్

పరమ ౨ ౧౩౮

౫ వశమగు, లొంగు

క గోష్ఠికిఁ, బనుపడి యేపారి యచటఁ
బ్రభుఁ డున్నతితోన్ ... హరి ఉ ౫ ౯

క గాంధారగ్రామశ్రుతి, బంధురగతిఁ బూనవు
లకుఁ బనుపడని మహా, గాంధర్వవిద్య
దైవత, గంధద్విపయాన నేర్పెఁ గౌశల
మొసఁగన్ పరమ ౫ ౧౩౦

౬. సిద్ధపడు.

చ. ... మోదమునం, దనుకఁగ నంచితాధర
సుధారస మిచ్చి మనోజకేళికిం, బనుపడఁ
జేసి కుంజా మృదుభాషలఁ దేలిచి

భాగ. ౧౦. ఉ ౩౮౩

చ. మెచ్చుతమిఁ శశిప్రభా, వనరుహ
పత్త్రనేత్రయును వాఁడును వేడుక మీఱఁ
గేళికిం, బనుపడి సౌఖ్య మొందిరి ప్రభా
వతి వింటె యశోద నైపుణిన్.

శుక. ౨. ౫౧

౭ అలవడు

క విను మంతర్నాడిం జనఁ, బనుపడి పవనంబు
బ్రహ్మపద మొందఁగ శాం, తినిరూఢ
మైనచిత్తము, గను నానందంబునంద కల
యున్ బిదపన్ భా॰ శాం. ౪ ౧౨౮

సీ వనవాస మింపెకగయును నాకు దుఃఖంబు
సేయదు దేహంబుఁ జిత్తమును ది, ంక్రియ
లకుఁ బనుపడి యున్నయవి

భా॰ ఆశ్ర ౨ ౮౦

౮ ఒప్పు

చ అనువగునుఖ్ల నొప్పునులయా నిలవాహము
నెక్కి తేంట్ల న, ల్లిన నిడువాగెఁ బూని
లవలీనవపల్లిక లెమ్మె సొమ్ములై, పను
పడఁ మనుచ ౬. ౨౬.

క వనిత యనియెడు సరస్సున, మనసుం గన్ను
లను బ్రాశి వన సది బరు పై, యనువు
కొని మునిఁగెఁ గన్నులు, పనుపడ నెల్లెడల
నిలిచి పైపైఁ దేలెన్ గంధ ౨౧౭

చ పనుపడఁబూని సారె తెలిపావడపై నెరి
పట్టు కుంచెఁగ, ట్టినయపరంజి పువ్వులు
ఘటించెడు చందురు కావిఁగట్టి

రా వి ౩ ౧౨౩ కళా ౬. ౨౧౨

౯. కదఁగు, పూను

క. నిను నీనుతిచే నెవ్వఁడు, పనుపడి నుతి
యించు రాత్రిఁ బగలును ...

వి పు. ౧ ౨౦౯.

౧౦ ఆడఁగు. నిగూఢ మగు.

చ .. ము, న్పను పడియున్న తాపశిఖ
ప్రజ్వలభావము నొందె వింత రై
అని. ౨ ౧౩౧.

క. ఘనజఘన స్తనయుగములు, వెనుకను దను
క్రొవ్వాల నుద్దవిడి నొత్తంగాఁ, జవరాలి యూరు
మరుగులు, బనుపడ దాఁగె నను గాను
భామకుఁ దనరున్ హంస ౪ ౬౫

౧౧ దృఢమగు

క జను లాగరించిన పాపము, పనుపడె జన
నాథుఁ బొందఁ
భా రా కిష్కిం ౨౫౯

ద్వి పనుపడ మొగిలిలోపలినీళ్లు నమ్మి, కొననీళ్లు
చల్లువేఁడుటు లెందుఁ గలరె ..
ద్వి హరిశ్చ ౮ ౪౨౦

౧౨ అగు, పరిణమించు

సీ నడుమఁ బ్రమాదంపునడకఁ జేకుఱినశాపము
రాజ్యఫలముగాఁ బనుపడుటయు . .
కళా ౫ ౧౯౪

స క్రి పొందు

క. విను నాకీర్తి జగంబులఁ, బొనుఁగుపడియె
నీవు భువనపూజితవృత్తిం, బనుపడితి గానఁ
దగు నీ, యనలపదవి నీక నాకు నలవడ
దింకన్ భార ఆర ౫ ౧౫౨

చ. .. వర్ణధ, ర్మనిరతి చిత్తపాకము గ్రమం
బునఁ దెచ్చుఁ గపాయపక్వతం, బనుపడ
కర్షుఁ డేలగు నృపాలకుమారుఁడు సన్న్యసిం
పఁగన్ భార శాం ౫. ౩౯౭

క. విను ప్రణవాదికరూప, శ్వనిరూఢిం బుట్టు
వాక్కు దానివెను చనున్, మనము పుర
పార్థబుద్ధిం, బనుపడి యని చెప్పె సతికి
బ్రాహ్మణుఁ డనఘా
భార అశ్వ ౨ ౧౪

జ : పనుపఱుచు.

పనుప(న్ప)రి. విశే. (పనుపు+అరి³) ౧. ఆజ్ఞకు లోఁబడినవాఁడు, పరతంత్రుఁడు

గీ. ... పనుపరి యనఁగను భాసిలుఁ బర, తంత్రి
నామంబు ఆం భా. ౩ ౫

౨. నియామకుఁడు, ప్రభువు.

ఉ. .. పల్కులచేడెరాయఁడున్, గిబ్బరయూ
రిదిట్ట తమిఁ గ్రేవ మెలంగఁగ నేలుపన్పరీ
అచ్చ భాగవి. ౪ ౬౦

(వాఁతప్రతి. పా)

పనుపఱు(అ)చే. స క్రి (పనుపడు) పనుపడఁ జేయు (పొడమఁజేయు)

చ. .. అట్టి సమంచితచిత్తధర్మము, బనుపఱు
పంగఁ జాలు కలభావణాపంక్తి నను గ్ర
హింపవే. భార శాం ౫. ౩౪౨

(ప్రకటించు)

వ .. పెనురోదలు పొదల మెదలు కొదవ
తుమ్మెదలపమువు లినుపసరిపెణలపెనుపును
బనుపఱుచుచు కళా ౭ ౨౨౪

(బద్ధము చేయు, బంధించు)

క అని పలికి కురులు బిగియఁ, బనుపఱిచి
వెలుంగుఁ జొక్కపుముత్యాల వోడిగా, నొనరిచి
యొండొరు మీఱన్, వనజాక్షులు కుసుమ
హారణవాంఛాపరలై. చంద్ర ౪ ౦౯

(వాడుకపఱచు, అలవడఁజేయు)

క అని సుకవీంద్రులగుణములు, గొనియాడుచుఁ
గుకవి సరకుఁ గొనక మహిఁ బురా, తనసుక
వులసాహిత్యము పనుపఱిచిన యట్టిసరస
భాషాపాణిన్ ప్రబోధ ౧ ౩౧

క దినముఁ గవుడు చేయఁగ, మునిగృహ
ముల వన్యభోజ్యములఁ దృప్తుం డై, మను
తనయుం డంత నయం, బునకుం బనుపఱిచి
దేహమున్ దైవమతిన్. కకు ౧ ౧౭౦

(కుదురుపఱుచు, స్థిరపఱచు)

క. నిను సుఖదుఃఖంబులకును, మనసే కార
ణము దానికూటికి నెటకుగ్, జనకీయక
పోరియందును, బహుపలుపుము కాతుకంబుఁ
బాటిలఁ జేయక్ శేష. ౧ ౫౦

పనుపు(న్పు). వి (√పనుచే²) నియోగము, ఆజ్ఞ; ఆజ్ఞాపించినపని

ఆ ... తండ్రి, పనుపుఁజేసి ముదిమి గాని
జవ్వనం బిచ్చె . భాగ ఆది. ౩. ౧౫౯.

గీ .. దివిజపిత్రు విధివిశిష్ట, మైనరూపంచిఁ గీ
డోలయదు యజ్ఞములకుఁ, బహువిధాంబు
వేదంబు పనుపు గాన .
భార అను ౪ ౨౦౪

క మీపనుపుగ రాజ్యముసే, యీ పాండుతనూ
భవులకు నీకున్న భుజా, టోపభయంకరుఁ
దర్జునుఁ, కోపానల మగరి ముట్టుకొంచే
వారిన్ భాగ ఉద్యో ౧ ౪౭

సీ మానుపాడుఁ,

ఆ పనుపఁ జూచి కష్టమనుజాలఁ గూడి నా,
పనుపు సేయకుండఁ జనునె నీకు ..
భార ఆది ౭ ౨౦౧

సీ అంబికాతనయుఁ జూపి, తండ్రియు
గురువును దైవంబు నీతఁడ మాకు మీకెల్ల
నీమనుజవిభుని, పనుపు సేయుటయు నీతనికిఁ
బ్రియంబు గావించుటయును మమ్ము చేన
చేల

గీ విధులఁ బ్రీతులఁ జేత .
భారం శాం. ౧ ౩౪౭.

ఉ. . . మీకు మాఱొసఁగన్, విగ్రహమేల,
నెయ్యమున విద్యుఁడు కౌరవరాజుఁ బార్థివ,
ప్రాగ్రసరుండు ధర్మసుతు ప న్పిదిమీకు
నలంఘ్య మిత్రతన్. భార. అర. ౫. ౪౧౭.

పనులుగొ(ల్గొ)ను = పనిగొను. స క్రి. (పనులు+కొను) సేవింపఁ జేసికొను, కొలువఁ జేసికొను.

వ ... కద్రువ గర్వంబున సుతుల గరుడుని
వినతను బనులు గొనుచున్నంత ..
భార ఆది ౨ ౪౪

గీ కపటవటసాపరుం డైన కంసవైరిఁ, బరమ
ముని నవ్వుటాలకుఁ బనులుగొనిరొ . .
పారి ౫. ౧౭

గీ శాల్మలీవృక్షగతుఁ డైన సంచరింపుఁ, శ్రీల
ఘుపతనుం డను పేరు వాఁడు, గాకు లెల్లను
నా భృత్యగణము గాఁగఁ, బనులుగొందును
సామ్రాజ్యపదవి నొంది
నా పంచ ౨ ౩౦

సు నిగమాంత ప్రతిపాద్య . పరమ నిశ్శం
కం బనుల్గొంచు మా, నిగరుత్మండు కృతార్థుఁ
డయ్యె ... పారి ౧ ౪

పన్న వి (సం పతితః కా పన్న) దాసుఁడు,
భృత్యుఁడు

ద్వి యిట్టిల చూడవా యీపన్నకాళ్లు ..
పండితా పురా ౯౪ పా

ద్వి మన్నించి యిప్పు డీపన్నఁ గైకొన్న, నున్న
పన్నలు వత్తు రిన్నియు చేల ...
పండితా పురా ౯౫ పా

(విశ ౧ నీచుఁడు; మూర్ఖుఁడు)

ఉ పెన్నిధిఁ గన్నవాఁడు మతి పెంపునఁ
బ్రాణ సమానమిత్తుఁడై, యున్న మహా
త్మునిం గదిసి యెయ్యవఁ జెప్పినఁ జెప్పఁ
గాక యే, పన్నల కైనఁ జెప్పిన విపద్దశ
నొందఁడె . శివ ఉ. ౧ (శ. ర.)

రగడ పతిచె మరుఁ డురుల ముదిపన్నలను బిన్న
లను . రాఘవ. ౨. ౩.

ద్వి. ఎలుంతుఁబన్నులుం గన్న కేతుర నీపున్నఁ,
గలకంఠ చూపల్లెఁ గలదెల్ల యుభము
బస పు ౩ ౨౫౯ పం

ద్వి ము స్నెందుఁ జటిక్రేల ముద్రికయగుచు,
సుహన్నఁడె యహిపుఁ డీ పన్నలకెల్ల
పండితా పురా ౯౫ పా

౩. దీనుఁడు

క. ఇరువురఁ గట్టియుఁ గొట్టియుఁ, బరిభవములుం
బెట్టఁ జేదపన్నల మనుచుం, గరుణముగఁ
బలుకఁగాఁ గృప, దొరఁగిన చిత్తముల
వార లాండొరులోదన్.
కేయూర ౩ ౩౨౩

౪. వృద్ధుఁడు, ముదుసలి

సీ. ముదివాఁడు ముదుసలి ముసలి పెద్ద ముదుక
థొక్క డొక్కు ముదురు పక్కు పన్న,
వలరు వృద్ధాభిధ
ఆం. భా ౨ ౧౧౯

పన్నకము. వి. (√పన్ను^{1}) పన్నుగడ, పన్నిక, రచన (శ. ర)

పన్నగము. సం. వి అ పుం ౧ సర్పము, పాము ౨ పద్మకాష్ఠము ౩ (వ సీసము)

పన్నగారి. సం వి. ఇ. పుం. గరుడుఁడు

పన్నగాశనుఁడు. సం. వి. అ. పుం గరుడుఁడు

పన్నద్ధ. సం. వి. ఆ. స్త్రీ. = పన్నద్ధ్రీ.

పన్నద్ధ్రీ. సం. వి ఈ. స్త్రీ. (కాలికి కట్టఁబడి నది, కాలికి తొడుగుకొనునది) పాదరక్ష, చెప్పు

పన్నము. సం విణ (అ ఆ అ) ౧ చ్యుతము, జారి పడినది ౨ గతము, పోయినది. (వి. అ న. ౧. నేలను ప్రాఁకులాడుట. ౨. క్రిందుగాఁ బోవుట, నీచగమనము; దిగుట, ప్రాఁకుట. ౩. జిహ్వ, నాలుక. (శే. ని.)

పన్నము. వి. (సం ప్రశ్న। ప్రా పణ్హో.) వేదమునందలి అష్టములలోని భాగము.

గీ. చెలఁగి తొలువాఁడు తరవాయిఁ జెప్పి
నట్టి, యొల్లపన్నంబు తెకరు విడి పదంబుఁ,
గ్రమము గుణియించు నైష్ఠిక బ్రహ్మచారి,
నికరములు గొల్వ వచ్చె శాండిల్యమౌని
రా వి. ౨ ౯౫.

పన్నరు = పన్నారు.

చ. తరుణులు చిల్కబొమ్మలును దంతపు
బొమ్మలు పేలిగాజుప, న్నరులును ప్రాని
చొప్పికలు నల్లద నోలిన పేర్చి ...
కు సం. ౩ ౨౮౯.

పన్నస. వి (క పణ్ణియ త పణ్ణై = వరిపండు పొలము) పొలము, క్షేత్రము.

వ. అస్య క్షేత్రద్వయ స్యావధయః.
ఉత్తరతః కేల్పుకేను. కూర్పున పన్నస
పూర్వ్వతః దామపియపన్నస
(Ep Ind. 5. No. 16.)

వ .. అస్య క్షేత్రస్యావధయః, పూర్వ్వతః
స్థాపిత శిలాగుణ్డసీమా దక్షితః పన్దిపెద్దేది
పన్నస సీమైరసీమా ...
నమూరుశా. Ep. Ind. 12.

వ కాశ్యప గోత్రమున చక్రగొట్టమున
మల్లరాణి పెంగినాటిలోన గుద్దవాదిలోని
క్రిందూటి పన్నసబల్లహుణ్డు నాకిచ్చినదాని
శ్రీ భీమేశ్వర మహాదేవరకిచ్చిన భూమి
భ ౧౪ ఈ పన్నసకు నైరుతిమూల ..
చా. శా. ౪. ౧౧౦౧.

పన్నా. వి (క. మహా. పన్న త. పన్నా.) వస్త్రము మున్నగువాని వెడల్పు.

(వ్యవ.) ఆచాఁపుపన్నా మూఁడు మూరలు.

పన్నాగము. వి (√పన్ను¹ - క పన్నంగ, క. పన్నాగు, మహా పన్నగ.)

౧. అందలము మొదలగువానికిఁ మీఁదకట్టు కప్పు.

(మన్మథుని యందలము వర్ణనము)

సీ. పొన్నాకు మేల్పచ్చ వన్నియ పన్నాగ
మనఁటి క్రొవ్విరిగుత్తి గొనబుకుచ్చు
చంద్రా 3 ౬౯

సీ రేఖలై మీఁదటి కెప్పులరొప్పు పన్నా
గంబు కదపల్లెబాగు సొంపు, ... వెలయింపఁ
బన్నాగములకుఁ బై నిడిన యబ్బురపు
దండెలుపోలె బొమలు దనర ..
కళా. ౪. ౧౪౪

సీ పచ్చ మార్వపటంపుఁ బన్నాగమును మేలి
పట్టె చట్టంబు కంబట్టు పడము, ...

గీ ... చొప్పడు కౌమారి, పందలం బెక్కె
శ్రీరఘు నందనుండు
పరా ౭ ౧ ౭౯

౨ ఆందోళి కావ్యవయవము, చట్రము

సీ పన్నాగ మనఁగను భాసిలుచుండును సాం
దోళి కాద్యవయవ సమాఖ్య ...
ఆం. భా. ౨. ౨౦౨

3 పన్నిక, ఎత్తుగడ.

(వ్యవ.) వాఁడు ఈ వ్యవహారమందు మంచి పన్నాగము పన్నినాఁడు

పన్నారు = పన్నరు. వి (బాగిక లాడుకొను) గుఱిగి, చిన్నపిడుక, పాత్రవిశేషము

సీ పాఁపకొంపరి పచ్చ పన్నారులొవుల గుజ్జైన
గూళ్లను గుడుచు టుడిగి
యయా 3 ౧౪౯

క. కన్నార మీకుచంబులు, కన్నారతి మరని
లోదఁ గెరవకపడు బా, పన్నారుదొంతు
లివి గై, కొన్నారో యీ పసిండి కుండల
టంచున్ రామా. ౨. ౨౪.

ద్వి పిన్నపన్నారులు చిన్నిబొమ్మలును
బస. పు. 3 ౪౩౬. పం

ద్వి ఇతికెళ్లఁ గుమ్మలరొదలకు దలుపు, మఱుఁ
గునఁ బన్నార్లమాటున వడ్డ, గోదలపల్లెను
పండితా దీక్షా ౪౪. పా.

పన్ని. వి (సం పంక్తిః. క పన్ని) పంక్తి, వరుస

ద్వి ఎఱ్ఱదామరల, రొబ్బుపు వెల్లిదమాడు
మన్న పాదములు పన్నికాళియల సంపద
ముట్టుకొలు, గొన్న నిగ్గులసోనఁ గురియు
కేఁదొడలు ... ద్వి. పరమ ౧. ౧౫.

పన్నించే. స క్రి (√పన్ను¹) ౧. రథవాహనాదులను ఎక్కుటకు సిద్ధపఱచించు.

మ ఏ, పరివారంబును జేగిఁ దర్భగపతిం
బన్నింపఁడు ..
బాగ ౭ ౯౨ (సల్లించు చి ని పా.)

౨ ధరింపఁజేయు

ద్వి పసిఁడి పల్లంబులఁ బన్నించి పసిఁడి,
పక్కెరి వేసిన ..
పల్నాటి వీరచరిత్రము. ౫౨.

(బ్రౌ 'కట్టు' అని భావము.)

3 నిర్మింపఁజేయు.

సీ కోట సింగారించి కొత్తళంబులపెల్ల నట్టళ్ల
పన్నించి యాళుగొలిచె, బంగిళ్లు వెట్టించి
శు. హరి ౨. ౯౨

పన్నిక = పన్నుగడ, పన్నుట. వి. (√పన్ను¹).

౧. రచన.

సీ. ... పన్నిక యనఁగను బన్నుట దగు ...
ఆం. భా. 3. ౩౨.

౨. ఒప్పు, అందము.

ఉ. శైవయి గర్భగేహమునఁ బన్నిక మీఱి
వెలుంగుమాలికా, దీపశిఖా ప్రతానములు
దేరఁగఁ జూచి యనుస్మరించె లో, నా
పృథివీమయుండు ... శివరా. ౩ ౧౦౯

పన్ని(న్ను)కొను. స. క్రి. (పన్ను¹ + కొను.)
౧. పెట్టుకొను, సిద్ధము చేసికొను.

ఆ. వారి లట్లు సేసి వరుసగాఁ గూర్చుండి,
పసిడిపళ్లెరములు పన్నికొనఁగ ..
హర. ౬. ౧౧౬.

౨. చేసికొను.

సీ. ఆ బాల ననుఁ గూడ సాసించుచున్నచో
మిన్నక తప మేల పన్నికొంటి .
శు సం. ౬ ౮౧౯

౩. ధరించు, చేసికొను

ఉ. శేమ రయుక్త వేడుక నళికవళీకరణంబు
జాతిగా, బూమియు దాను బన్నుకొని
పోకలఁ బోవుచు నుండఁగా ..
శైవ. ౩ ౯౭.

పన్నిదకాఁడు = పందెకాఁడు. (పన్నిదము + కాఁడు)
(జూదరి.)

ఉ. ... నే, నోడినయంతె కాక మఱియున్న
పదార్థము లీయ నేర్తునో, పాడిరొ నీకు
నేఁడ సరిపన్నిదకాండ్రు హసింప నిర్యో
దక ... . నిరం ౩. ౪౫.

పన్నిదము = పందెము. వి. (√పన్ను¹) ౧.
పణము.

గీ. అమ్మహాశ్వంబు ధవళదేహంబునందు, నల్ల
గలిగిన నీ విష్ణు సాకు దాసి, వగుము మఱి
యుండు నల్ల లే దయ్యెనేని, నీకు నే దాసి
వగుదుఁ బన్నిదము పఱుము
భార. ఆది. ౨. ౩౨. ఆను. ౧. ౧౭౭.

సీ. ఇత్తన్వి కన కేమి కాదిరి పన్నిదము భాషా
విభుతో సైనఁ జలవరాద ...
భార. విరా. ౨. ౨౭.

గీ కైతవప్రౌఢి బెడిదంబు గాఁగఁ బన్ని,
దములతోడ నించుకయుఁ గించుదనము
బూన, క ... హ. వ. ౩. ౧౦.

౨. ద్యూతాదులందు ధనాదికమును ఒడ్డుట.

సీ ఎత్తినపువ్వులు ముడుచుచుఁ, బొత్తిచ్చిన
పన్నిదములు వోడుచుచు నత్యు, ద్యూత్తి
గతి వీథిలో నుభ, టోత్తము లంగళ్ల
మెఱయుచుండుదు కలమిక్.
శు. సం. ౪. ౯౫౬.

౩. చలము, పట్టుదల

సీ. మెయికొన్నపలపుఁ దెమ్మెరకాఱుచిచ్చులో
నాపన్నిదము దీఱ నడచుదాన ...
కృ. శతం. ౨. ౨౨౭.

(పన్నిదమూడు = పందెమూడు)

గీ. పన్నిదంబాడి గెలిచినభావ మొప్పు ..
హర. ౨. ౧౧౯.

(ఇట్లే = పన్నిదమిడు. మొ)

క. ఈలాగు వానితో నవు, టాలకుఁ బన్నిద
మిడి సాగటా లాడఁగ నో, టా లగు నీ
కర్థిందు ని, టాలా యని దక్కఁగొను కటా
లలితాంగీ. ప్రబంధ. ౬౩౬.

సీ. తన వైభవము చూచి తనవార లింద్రుఁడం
చొరులతోఁ బన్నిదం బూనికొనఁగ ...
దశా. ౧. ౫౭.

వ. ... వన్నె గల వెన్నెలబయట నెన్నరాని
వేడుక పన్నిదంబులు పన్ని నువ్వొన్నికరం
బులతోఁ బెన్నేర్పున జూదంబు లాడు
చున్న కతంబునఁ గొంతతడ వగుట ...
చంద్రి. ౪. ౧౦౭.

పన్నిద్దఱు = పన్నిరువురు. స (పది + ఇద్దఱు)
పండ్రెండునకు మహత్త్వార్థక రూపము.

శా. నీ కేశాదశరుద్రులుం .., నీ రయ్యిద్దఱుం
నశ్వినుల్ దినకరుల్ నీ రెన్నఁ బన్నిద్దఱున్,
ధీరుల్ ... కా. సం. ౧౧ ౭౫౫.

సీ. రవులు లోలార్కకేశవ ఖఖోల్కాదులు
పన్నిద్దఱు ప్రమోదభాజు లైరి ...
కాశీ. ౭. ౯౪

చ. అలపన్నిద్దఱు సూరులందును
ఆము. ౧. ౧౦.

పన్నిద్దుము. వి (పది + ఇరు + తూము) పండ్రెండు తూములు.

గీ ... పన్నిద్దు మన ద్వాదశాఢకి తగు ...
ఆం. భా ౭. ౭౫౧

పన్నిరువు(గు)రు = పన్నిద్దఱు. స (√పది) పండ్రెండు మంది.

చ. పరుష పరాక్రముం డగుచుఁ బల్లవుఁ డీట
నుదగ్రు లైనప న్నిరువుర నాతనిం గలయ
జొన్ని . నిర్వ. ౧. ౭౭

క. పన్నిరువురు భాస్కరులుం, బన్నిన తనదైన
చెలువుఁ బాయని దని ధర్మఖ ౧. ౫౦

పన్నిర్లము. స (పది + ఇరు + పలము) పండ్రెండు పలములు

గీ. వఱలుఁ బన్నిర్ల మనఁగను ద్వాదశపలి . .
ఆం భా ౭. ౭౬౯
(పన్నిల్లము అని క ర)

పన్నిష్కము. సం. వి. అ పుం నిష్కమునందు పాతిక భాగము.

పన్నీరము. సం వి. అ న. పన్నీరు.

క పన్నీటఁ గడిగి పదములు, బొన్నల బొన్న
వల కోరిఁ బూజించుచుఁ ద, త్పన్నీరము
నిజశిరముప, యి న్నృపతి వహించి గృహా
మహిష్ రహిఁ జెలికన్
బహు. 3. ౭౪

శ్లో : కర్పూరరేణు సికతా కదళీయ గర్భే
పన్నీర శీతల శిలాతలపుష్పతల్పే, కేళీ
మణీరదళ కల్పితకాయమానే, ధారాగృహే
రఘుపతిర్విదధే నిదాఘే

సాహిత్య రత్నాకరమున రసతరంగము.

వ .. కుంకుమ పంకసంకరా లంకారగ పన్నీగ
నీర నిర్వర్తితోర్వీ సేచన విధానంబునకు ...
కళా ౭ ౭౯ (వ్రాఁతప్రతి పా)

పన్నీరు. వి. జా (క పన్నీర్ త పణ్ణీర్ తు. పనీర్)
పన్నీరము, హిమాంబువు, ఒక విధమగు పరిమళోదకము.

సీ పద్మిని కన్నీరు పన్నీటఁ దుడువుము ...
హైమ. ౭ ౧౪౧

గీ .. సఖులు వంచు, చున్న పన్నీటి వల్లి లోఁ
గొన్నకతన ... ఆము ౧ ౧౫౧.

గీ మీఱును హిమాంబుసంజ్ఞ పన్నీ రనంగ ...
ఆం భా ౧ ౧౫3.

పన్ను¹. అ క్రి (క త పణ్ణు) ౧ యుద్ధమునకు సిద్ధపడు ; సిద్ధపడు

సీ పన్నిన పగఱపై సన్నాహ మంతయు నెడ
లించి నడచుట రొట్టులాక్క ...
భార భీష్మ. ౧ ౧౫౪.

సీ అక్కడ స ప్తసంఖ్యాక్షౌహిణీక మనీక
మిమ్మాడ్కిఁ బన్నిన బలద్వ, యంబును
ఖేచరు లచ్చెరువడఁ జూర ..
భార. అశ్వ. 3. ౧౭౭.

ఉ. పన్నినవాఁడ వింకఁ జెడి పాఱకుమీ యని
మూదలించి .. ఉ. హరి. 3. ౫౭.

ఉ. ... బంటుతనంబుఁ జూపుటకుఁ బన్నిన
వాఁడఁట వాఁడు వాఁడిమిన్ ...
కువల. ౭. ౧౦౧.

క. ... మన బలముఁ బాండవ, సేనయు నిటు
పన్ని యేమి సేసెం జెపుమా ...
భార. భీష్మ ౧. ౧౬౧

౨ కవియు, తలపడు

చ .. మీ, రుచిత విధానసత్వరత నుద్ధతయోధ
సమగ్రవాహినీ, ప్రచలిత భూమిభాగముగఁ
బన్నఁగఁ బంపుఁడు దండనాథులన్ .
భార విరా ౩ ౧౪౦

క ఏను జయింతును, ఫాలాక్షుఁడుఁ
బ్రమథవరులుఁ బన్నిరయేనిన్
హరి, ఉ ౬ ౧౯౨

౩ పూను, ఉద్యమించు

సీ మిన్ను ప్రాలినపైనఁ బన్ని యానగఁజాలు
సముదగ్ర జవమణి స్యందనములు
చంద్రా ౭ ౬౨

క ఇన్నీచునకై దేవర, పన్ని పెనఁగ నేల యేన
పరిమార్తు జై భా ౬ ౧౭౩

౪ అతిశయించు

క అన్నలి నాథులవాలుం, గన్నుల కెదిరింప
లేని కతమునఁ గాదే, పన్నిన భయమున
వేడిస, తెన్నఁడు జలదుర్గభూము లేమఱ
వెఱచున్ .. హరిశ్చ. ౨ ౯౦

౫ వ్యాపించు, ప్రసరించు

క కనక స్తంభ స్తంభన, జనకము లై హస్తి
హస్తపారహారము లై, యనఁటుల మీఁ జెడి
యూరుల, మినుకులు మిన్నెల్లఁ బన్ని
మిన్నల నీనన్ ఘటికా ౨ ౬౫

(స క్రి. ౧. (వ్యూహమును) ఏర్పఱచు,
(సైన్యాదులను) యుద్ధమునకు సిద్ధపఱచు

క. మనమెంచఁ గని ధృష్టద్యు, మ్నున కిట్లనుఁ
బన్నఁ బంపు మోహరము .
భార. భీష్మ. ౨ ౯౬.

మ కడఁకం బన్నఁగ నాజతిచ్చెఁ జతురంగం
బుల్ రణక్రీడకు, స్వాదలన్ .
ఉ. హరి. ౪. ౨౧౨

సీ పగవాఁడు బలములఁ బన్ని క్రోధినఁ
దాను సబలుఁ డై కొంటియై సంగరంబు,
గోరిన భార శాం ౨ ౪౨౦

శ్లో. సచేత్సన్నద్ధ అగచ్ఛేత్సన్నద్ధవ్యం తతో
భవేత్, సచేత్ససైన్య అగచ్ఛేత్ససైన్య స్తమ
థావ్రాయేత్ .
సం భార. శాం. ౯౫. ౭.

౨ (రథాదుల, నెక్కుటకు) సిద్ధముచేయు, సిద్ధ
పఱచు

గీ సమున్నత మగుళతాంగంబు పన్ని,
ప్రాంగణంబున నిల్పె శిలాదసుతుఁడు ...
కాశీ ౭. ౧౪౬.

౩ కావించు, చేయు

ఉ నిన్నటికేయి నారొదుట నిల్చెఁజామీ కల
లోన మాకు మేల్, పన్నెదు పేరఁటా
ల్నిలిచి బాపఁడ కడ్డికిఁ దల్పరాద ...
కుక ౨ ౪౪౫ ఉ రా. ౧ ౭౬.

సీ ఇంద్రజాలపువిద్య నెచ్చోటనైనను బయలు
పట్టనముగాఁ బన్నవచ్చు ..
విక్ర ౪ ౧౧౩

శా అన్నన్నా నలకూబరుండె ప్రబలుం దం
చుత్ సుధాంధుల్ నుతుల్, లన్నన్ శాగిరి
కారలం బడిన బాలల్ పొంది రానంద
మున్ ... ఉ. రా. ౪. ౨౩౯

౪. నిర్మింపఁజేయు.

సీ. బలభిదారామ సంభవలతాంతక్రీడఁ బన్ను
ము నా కొక్క చిన్నితేర ...
పాండు ౫ ౧౨౫.

౫ సృజించు, పుట్టించు.

సీ ఎవ్వనిపొక్కిట నీరేరు జగములు పన్నిన
విధిఁ గన్నపద్మ మలరు
భా రా యు. ౨౧౭

౨. కల్పించు.

చ మన మరియుం దలంచి యుక్తి మార్గము
పన్నితో పారి ౧ ౧౧౨

ఉ ... కొంటిపెద్ద తే, సూత్రముఁ బన్ని
వారొ బలనూదను వీటికిఁ గొండవీటికిన్
ఆము ౧. ౩౪

౩ రచించు, నిర్మించు, చిత్రించు

సీ పన్నిరి మేరువుల్ బహుసంఖ్యల కొలంది
చంద్రసూర్యా కల్పకలితముతోడ ..
వసు ౫. ౬౮

౪ .. భా, శ్రీపరుఁ దుండె కాంబరి ధరించియ
భీమసుతా వినోదనం, భావనకై సఖీజనులు
పన్నిన యాత్మమనోజ్ఞ పుంస్త్వరూ, పావ
కిలో నిజాకృతి బయల్పడకుండఁగ రత్న
వేదికన్ .. నైష. ౩ ౧౧౭

శ్లో: శైమీ వినోదాయ ముదా సఖీభిస్తదా
కృతీనాం భువి కల్పితాసాన్ ...
సం నైష. ౬ ౪౮

౫. వేయు

(౬) తాల్చు, ధరించు.

క. నామనను వచ్చుకైవడి, చే మెలఁగినఁ
బాదలేక యెవ్వతెవే యీ, బూమెలు
పన్నఁగ వల దిఁక, యీతెర ల్నిలుపకున్న
నిట్టటుఁ జేతున్ ... శుక ౮. ౩౬

సీ తమతమ చిహ్నముల్ దనరి యెఱుక.

ఆ. పడఁగె వేలువేల పన్ని భూతలము గ్రి,
క్కదల ... భార ఆది. ౪ ౧౬౫.

వ . పులుఁగులభంగి నఱచుచు బహురూపం
బులు పన్నుచు కెగిరి తన్నుచు ..
భాగ ౧౦ పూ ౪౨౧

(౭.) వల మొదలగునవి ఒగ్గు.

వ . . గాలి పరికించి దిసువదన దొడ్డివల పన్ని
మనుచ ౮ ౩౪

క. . ఉరులు వన్ని కదుస్ దొ, డ్డుల నాఁగి
నీలా ౨. ౬౫

(౮) గుడారము మొదలగునవి నిర్మించు

సీ . కిటిని బయళులను గొల్లెనలు పన్ని
నీలా ౩ ౮౭

చ పగడపుఁ గంబముల్ నిలిపి పన్నిన ముత్య
పుఁ జప్పరంబులన్, నిగనిగలాడు కుందనపు
నిద్దపుగోడల నీలా. ౧. ౩౦

౯ ధరింపఁజేయు, తాల్పఁజేయు

గీ పీలికుంచె తెలాటంబు పేరజంబు, మణుల
పొంగమట్టు పన్ని సాహిణి యొకండు, కత్తి
యొదుటికి గొనివచ్చె గంధవాహు, బాంధ
వం బగునొక మహా సైంధవంబు ...
మనుచ ౮. ౨౭

౧౦ అధిష్ఠించు, ఎక్కు

వ ఎదుర నొక్క మహోక్షంబు నెక్కి
చనుదెంచువాని నొక్క దివ్యపురుషుం గని
వాని పన్నిన వృషభగోమయ భక్షణంబు
సేసి భాగ ఆది ౧ ౯౩

౧౧ ఒడ్డు, పందెమిడు

సీ తనకు లా గయిన సొత్తింబు గైకొని పన్ని
పాసిక దాళించి పా టెఱింగి
ఉ హరి ౩ ౧౨౦

వి (= పన్నిక, పన్నుట) ఎక్కుటకు సిద్ధము
చేయునప్పటి రథాశ్వాదుల సవరణ

సీ వాహనంబులు డిగ్గివారునుఁ బన్నులు విడుచు
వారును దమవీఁకు లెఱుఁగఁ దమతమ చిహ్న
ముల్ దనరఁగఁ బట్టించువారును ..
హ సం. ౧౧. ౨౦౦.

జ: పన్నకము, పన్నాగము, పన్నించు, పన్నిక,
పన్నికొను, పన్నిదకాఁడు, పన్నిదము,
పన్నుగడ

పన్ను². వి. కరము, అరి.

సీ. . గురువేరఁ బత్త్రికఁ గొంచు వచ్చి,
పన్ను దెమ్మను నొక్క భటుఁ జూచి యా
మునఁ దెక్కడి పన్నువాఁ డీతఁ డనుచు
పరమ ౫ ౧౬౨.

వ. ... రెండ్ల చెలికకాంపులు రెండుపాళ్లున్న
నగరికి పాలున్న ఆయం అడుగొ్కు (ళ్లు)
పన్ను పరాయాలు తొలిరోజు మాన్యం
రెండోరోజు ౧౫ పంగ రు ౧౯
ఉన్న ద ౧ శా ౪ ౦౧౦

ద్వి. ... భూనిక పెట్టియుఁ బోరి పెన్నుఁబన్ను,
నరువ సేమియుఁ దన్ను నలజడిపెట్ట
బస. పు ౪ ౯౭

జ: పన్నువాఁడు.

పన్ను³. వి. ౧ దంతము, రదము

క వెన్నకుఁ బన్నులు వచ్చెన, పెన్నల ధవళ
కిరణ రదనమ్ముల మీసె, ల్ల న్నమలెనఁటే
యని య, క్కన్నియ నొక సకియఁజేరి
గారవ మలరగ చంద్రా ౫ ౭౫

౨. అంపము, దువ్వెన మొ వాని అవయవ
విశేషము.

(వ్యవ.) ఒకపన్ను పోయినను అంపము దువ్వె
నయు పెట్లో వాడుకొనవచ్చును

పన్ను⁴. వి ౧. విధము, రీతి

ఉ శా, పన్నొదఁగూడినం జెలులపా టొదఁజా
టటు గాక రెట్లు నే, పెన్నెల నిల్తు గల్తు
నవనిల్తు నదల్తుఁ బికాది సేనలగా .
కావ్యా. ౨. ౬౬

౨. ఒప్పు.

ఉ. .. విశాహాము నీవ నాశ మున్, భావజ
శ క్తి నైన యది పన్నుగ నన్నుఁ బరిగ్ర
హింపు ... భార. ఆది. ౩. ౧౨౯.

ఉ. మీ, పాదపరాజదర్శనము పన్నుగఁ
జేయుటఁజేసి పూర్వసం, పాదిత సర్వపాప
ములఁ బాసె కృతంబుగ నాకు జన్మకా.
భార ఆది. ౭ ౧౬౯.

క. దున్నక పెదపెట్టక యు, త్పన్నము లైనట్టి
విపుల బహుసస్యములగా, బన్నుగఁ గైకొని
మార్కం. ౪ ౪౧.

ద్వి. శ సా ౨ ౫౦ బా ౪ పం.

జ. పసుగొను

పన్నుండు. అ క్రి (√పడు) శయనించు,
పరుండు (చి ని శ. ర)

పన్నుగడ = పన్నిక. వి. (√పన్ను¹) రచన,
ఏర్పాటు, యుక్తితోఁ జేసిన ఏర్పాటు.

లయగ్రాహి. మిన్నగలరాయ రుచిఁ జెన్నగు
విమానముల పన్నుగడ పన్నుగి ...
మనుచ ౫ 30 కళా ౫ ౨౦౪

గీ ప్రాణసఖి యిట్లు పన్నిన పన్నుగడలు,
తెలియమింజేసి ... ప్రభా ౫ ౧౪౬.

పన్నువాఁడు. విణ (√పన్ను²) కరము గైకొను
వాఁడు

గీ. . గురువేరఁ బత్త్రిక గొంచు వచ్చి,
పన్ను దెమ్మను నొక్క భటుఁ జూచి యా
మునఁ దెక్కడి పన్నువాఁ డీతఁ డనుచు
పరిమ ౫ ౧౬౨.

పన్ని(న్నియ). వి ౧ మగ్గమునందు పడుగు
నూలు పేటుపేటు చొప్పించుటకై పడుచు
దువ్వెన పండ్లవలె నిలువుగా నేర్పడియుండు
నట్లు వెదురుబద్దలతో నడ్డముగాఁ గట్టఁబడిన
సాలెవాని సాధన విశేషము. (శ ర.)

౨. అంకవన్నె వెనుకటి యుపమల్లి

గీ. మ స్తకము దువ్వి పలుమాఱుఁ గు స్తరించి,
సమరసముఁ జూచి కొల్లన సమతుపఱచి,

బాగ బిగియించి తమ్మికూల్ బాగ సడలి,
పన్నె సోఁకిన ముందఱఁ బఱవదయ్యె .
చంద్రా ౩ ౬౬

సీ. బలిమిఁ గరుడని నురువడిమై నెక్కి పడ
పడమని పార పన్నె సోఁకి ...
వాల్మీకి ౧ ౧౦౬.

పవి. సం విణ. (ఇ) ౧ త్రాగవాఁడు ౨ రక్షించువాఁడు - వి ఇ పుం చంద్రుఁడు - ఈ పుం. ౧ సూర్యుఁగు ౨ రశ్మి ౩ ఏనుఁగు. (శే ని)

పవుప్రు. సం విణ (ఉ) పోషించునది, రక్షించునది వి ఉ స్త్రీ పెంచుతల్లి, దాది

పప్పు. వి భక్ష్యము (చి ని., శ. ర)

(వ్యవ) మాయింట నేఁడు పప్పులు వండినారు

పప్పర. వి కింశుకము ? (దీని భేదము నీరు పప్పర) (శ ర)

పప్పరము. వి పార

ఆ. చెలిమిఁడాకునాఁటి కలిమీఁది పప్పర, ముదధి
లవణసహిత మొదలఁబూసి .
గోచికిత్స ౧౩౬ (చి ని)

(కలిమీఁది తెప్పలు - అని ముద్రి)

పప్పళి. వి (శ పప్పళి). ౧ వర్ణ విశేషము

(పెద్ద రుబ్బుతెల్ల యిండ్లచీర. చి. ని; వస్త్రముల చిత్రవర్ణ విశేషము అని శ. ర)

సీ. అలఘు = భారత = కళాకలితుఁ దాసత్పతిఁ
చిలుకపప్పళి పన్నె చేలవాని ...
చంద్ర. ౩. ౨౧.

సీ. పులితోలు చిలుకపప్పళి పచ్చడముతోడ
మెఱవుపుక్కడా కాలిముప్పతోడ ...
పాంచాలీ ౩. ౪౭.

౨. గడి, ఇల్లు; చిత్రవర్ణముగల వస్త్రము. (చిత్రవర్ణ విశేషము - శ. ర.)

సీ చిలుకపప్పళి నోని సరిగంచు పసరుపచ్చళి
కుచ్చుల మెఱుంగుమలుప గట్టి . .
కుశ ౧ ౧౮౭. (పొప్పళి. ముద్రిత. పా.)

గీ పప్పళి బవంతి కరకంచు పట్టెమార్పు, మాద
కంబులు దట్టి బొమ్మంచు లుడుల, చాలు
పేసుఁగడుగు లన మీఱు నిట్లు, చిత్రవస్త్ర
విశేషము ల్చిత్స్వరూప ..
అం భా ౨. ౧౫౮

పప్పు. వి (శ పప్పు త పరుప్పు) ౧ పొట్టు పోయి బ్రద్ద లయిన కాయధాన్యము

వ శ్రీచోడ(గ)ంగ్గ దేవరిచ్చి క్షత్రమునం
గుడ్వంగ్గల బ్రాహ్మ లిరువణ్డ్రికి దిన ౧కిం
జేర ముమ్మడి భీమకుంచ్చమున నిరుపుస
నడ్డుబుగా సెనవెంబ్రలకుం . డంగ్గుం
బ్రాలకుంచ్చ ౮౦ది పప్పుకుంచ్చా ౩ నేతికి
౧ ... ద శా. ౪ ౧౦౧౫.

సీ పప్పు బెల్లములకై బ్రతిమాలి యేడ్చుచుఁ
గొంగుఁ బట్టీడ్చినఁ గుస్తరించు ...
కుచేల. ౧ ౩౯.

౨ సూపము

సీ పలుచఁగా వండిన వలిపెంపుఁ జాఁపట్లు
పెసరపప్పులతోడఁ బెనఁచి పెనఁచి .
శైవ. ౬. ౧౨౦.

పపంచుసేయు. స క్రి ప్రపంచముసేయు, ప్రకటించు

ఉ తాలిమిఁ గప్పిపుచ్చినను దద్గుణ కెంకొ్క
కచో ఫలించు నా, కేశ, పపంచుసేయ కోశ
పీనము గల్గదు హింస తప్పదుసా
ప్రభా. ౩ ౧౮౪.

(చోయపప్పు = ఒలుపుఁ బప్పు.)

(వ్యవ) పెసరపప్పు చాయపప్పు చేసితివా ?

జ : పప్పుచేయు.

పప్పుచేయు. స. క్రి. (√పప్పు) నుఱుముచేయు, సంహరించు

గీ పరశువులఁ ద్రుంచి గదలచేఁ బప్పు చేసి,
ఘోరగతిఁ జేర్చి యిరువాగుఁ బోరొనర్చ
కవిక ౨. ౧౫౪

(శ. ర. పా. 'పంపుచేసి' - ముద్రితపా)

పబువు. వి (సం ప్రభుః) ప్రభువు, రాజు (వికృ అని శ. ర)

పబ్బటు. వి. (హిం పపడ్) పైపార, పైకప్పు

(పబ్బటుచీటి = పై పారగలచీటి) సంధిలో నుంచిన యుత్తరము

ఉ. పబ్బటుచీట్లు వ్రాసి నిజభర్తల పాలికిఁ
బంచి రంతలో, నబ్బలి బంధనుండును భవాబ్జ
భవాదులఁ బిల్వఁ బంచిరన్
ల వి ౫ ౫

పబ్బము. వి (సం. పర్వ ప్రా పబ్బ, క హబ్బ తు పబ్బ)

౧. పండుగు; ఉత్సవము

సీ శాకినీ ప్రముఖ పిశాచజంబుక కింకవారంబు
లకుఁ దనివారఁ బెద్ద, పబ్బంబుగా వీరభట
సామజాశ్వాళిఁ బొరిఁగొని హరులను గరులఁ
బట్టి .. రామ ౪.౨౯.

చ. చెలియలిపెండ్లి చేసితిరి చిల్లరపబ్బము లెన్ని
రైన నో, భిక్షనను పెన్నఁడైనఁ బిలిపించి
తిరే ... శుక ౨. ౫౨౦.

దండకము. ... వివాహంబులున్ బండుగుల్
పబ్బముల్ మున్న మాయిండులన్ జేయుట
ల్లేదా ... చెన్న. ౫ ౨౯౮

క. అబ్బి త్తరిం గన్నుల, పబ్బమ్ముగఁ జూచు
నపుడు ప్రమదంబునఁ బె, ల్లొబ్బెడు గబ్బి
మెఱుఁగుచన్, గుబ్బలచే రవిక సుగ్గు
నూచము లయ్యెన్. రా. వి ౩. ౧౩౦.

గీ పరఁగుఁ బబ్బము పండుగ పండు వనఁగ,
నుత్సవము ... ఆం. భా ౧. ౧౪౩

౨. భోజనము (ఆతిథ్యము అని శ ర)

ఆ. నీవు గాక యింక నెఱయంగ నిరువురు,
దొడుకవచ్చితేని నొడిక మైన, భంగి ముప్వ్రి
రికును బబ్బంబు పెట్టెదఁ, గూర్చి తెమ్ము
మ్రొక్కు దీర్చికొనఁగ
నా పంచ ౫ ౫౨

జ పబ్బము పెట్టు

పబ్బముపెట్టు. అ క్రి (పబ్బము+పెట్టు) భోజనము పెట్టు

క. గబ్బున నెదిరించిన నొక, దెబ్బ గొనుచు ..
నెదురఁ ద్రిజగముల నొరుల్, తబ్బిబ్బుగ
జంగములకుఁ, బబ్బంబులుపెట్టు ముష్టి పరి
ఘట్టనలన్ శివరా ౪ ౭౧.

(ఇట వ్యతిరేకలక్షణచే 'బాధించు' అని భావము)

పమర. సం వి అ స్త్రీ) గంధద్రవ్య విశేషము, నల్లకి, అందుగు †

పముజో = వంజో. (శ. ర.)

పమ్మకము. వి అంచులు మడిచి కుట్టెడు కుట్టు. (శ ర)

పమ్ము = పంబు^{1}. అ క్రి. ౧. అతిశయించు. (క) అధికమగు

ఉ. . ఉగ్రతం, బమ్మిన యట్టికోప పరు
పాలికి భామలు వోవ నోడశే ...
భార. ఆది. ౪. ౩౭.

సీ. పమ్మిన కృష్ణచీరమ్ములు వొగడుచు నున్న
నీసాలుక రొయ్యుఁడయ్యె ...

ఆ. ప్రయత్నములయు మాటుప్రయత్నములు గాఁగను.
భార. సభా. ౨. ౪౧.

ఉ కమ్మని కేసరియుల్ దఱుచు కాలువలై ప్రవ
హింప మీఁద జాం, రఘు మ్మని ద్రిసారయు
తుమ్మెదల కొంపము మల్లెల నీళ్లు గట్టు
చోఁ, బమ్మినపేర్కుఁ బాడు వనపాలక
బాలకదంబ కంబుచం, దమ్మున నొప్పు
నప్పురము నాలుగువంకలఁ బువ్వుతోఁట
లన్ వరాహ ౯ ౧౪౯

(౧) విజృంభించు, మేలుపెంచు

క. అమ్ముని ఘట్టనటయు మృగీ, త్వమ్ము విడిచి
నీవు సనుము వనితా శుభతో, కమ్మల
కాలోలుండును, బమ్మిన తేజంబు దెసలఁ
బరఁగఁగ నంతన్ మార్కం. ౫ ౨౪౫

వ. క్రొచ్చి కోరాడి క్రమ్మి పమ్మి
కొమ్ముకొన సొగసిమ్ముకత్తెఁ బైఁ గ్రమ్ము
కొను సొంపుమ్మునం బరగునిడుద కోవం
బులు .. చంద్రా ౨ ౯౪

౨. కలుగు, సంభవించు

క ఇమ్మంత్ర పఠనశక్తిఁ ద, పమ్ములు యజ్ఞ
ములు మొదలు బహువిధ విధులన్, బమ్మిన
కోఁతలు పరిపూ, ర్ణమ్మగునది నీదు
వాక్కునకుఁ దేవుగదా ...
భోజరా ౬. ౧౩౯.

స. క్రి. ౧ నిర్మించు

సీ జతఁ గూర్చి కొరవ్రజాలఁ బమ్మినకమ్మఁ
గ్రమ్మిన మణి రథాంగములగములు ...
వసు ౧ ౧౪౪

౨. (కత్తి మొ.) విసరు - కృష్ణ 3 ౨౯

3. (క. పమ్ము) అంచులు మడిచి కుట్టు
(శ. ర)

జ : పమ్ముకొను.

పమ్ముకొను. అ క్రి. (√పమ్ము) వ్యాపు, విజృంభించు

వ ... కర్పూరంబు లోక్కొలందిగాఁ గొలిచి
నిమ్మపండ్లఁ దొడసి రొమ్ముఁ గలుగ బంట్లచేతి
కిచ్చినన్ బమ్ముకొని యవ్వీరులు ...
ద్వా. ౭. ౨౪.

పయఃకంద. సం. వి అ స్త్రీ క్షీరవిదారి, పాల కేలగుమ్ముడు

పయఃపూరము. సం వి అ పుం ౧ జలసమూహము ౨ కొలను, చెఱువు

పయఃఫేని. సం వి ఈ స్త్రీ దుగ్ధఫేని, ఒకానొకచెట్టు

పయఁ(యం)ట = పైఁట. వి (√పయి) పయ్యెద

సీ దట్టంబు నీకట్టినట్టి చెంగావికి బాగుగా దని
కేలఁ బయఁట నిమిర .. మనుచ. ౬ ౯

చ పయఁటచెఱంగు కాళ్ల యనుపాటఁ జెర
లుచ్చుచు నోలతాంగి కళా. ౧ ౩౯

చ జెఱఁగుఁ బయంట నూడ్చి నునుఁజన్నుటొ
య్యారపుఁ జన్నుదోయిపైఁ, గలప మలంది.
నీలా. 3. ౧౦౯

క. కలకంఠ కమ్ర గాత్రలు, గలవంటకుఁ
జవులు దెలుపఁగలఁ కంఠమునన్ బెళు
కంటఁ జెలఁగెఁ జెలిబం, కులవెంటఁ బయఁట
చెఱఁగు దునికలఁ బడిరొయ్ .
బహు. ౪ ౩౨.

పయనమగు = పైనమగు. అ క్రి (√పయనము) బయలుదేఱు

క. భవుని భవానిని పీడ్కొని, దివికేంద్రుని
దివిజగణము దివిజత్వంబున్, సవినయముగ
వీడుకొలిపి, పవనాశనదమను సొక్కి పంచ
నం బరొప్పెన్ హరి ౯. ౧. ౨౪౪.

సీ. పయనంబు గావమ్మ భర్గజటాటవీతట
జటాఘాటికాఘోరకంబు ...
భీమ ౪. ౧౭౫, నీలా. ౩ ౫౦.

పయనము = పయినము, పైనము. వి. (సం. ప్రయాణమ్ ప్రా పయాణమ్. క ఈ పయణ. త పయణం.) ౧. ప్రస్థానము, బయలుదేఱుట, గమనము.

క. మన ప్రజలోఁ గరిపురికిన్, జనుదేఁ గవలయు
వారి సవరణతో రం, డని యేర్పడ నియ
మింపు ము, యన పై యేతెమ్ము నీవు నని
తగ మఱియున్.
భార. ఉద్యో ౩ ౧౩౧

సీ. పాళెంబు డించుచోఁ బయనంబు సేయుచో
నెందులఁ గ్రందు గానీని తేర్పు .
ఉ గా ౪ ౧౪౬.

క ... పటుతురగగతి, స్ఫురణాను మోదలీలా,
భరితుఁ డగుచు శిబిరంపుఁ బయనములఁ
దగన్ .. భార ఉద్యో ౧ ౬౩

చ. ... రథము న్నిలుప న్పయనంబు పోఁగ
మిన్ ...
ఆము. ౨. ౪౯. ఉ. రా ౭. ౬౮

౨. మార్గనివాసము, విడిద. (రెండు బసలకు మధ్యమున నడచెడు స్థలము)

వ. ... స్వామిమలకుఁ జనువాఁ డై కొన్ని పయ
నంబు లరిగి ... కాశీ ౩ ౫౧.

వ. ... సర్వసన్నాహ సమేతుం డై వెడలి
భట్టియుం జనుదేర విదర్భానగరంబు నిర్గ
మించి పయనంబున యోగదండ ప్రకాండ
కల్పితానల్ప పురని రూపణంబుల .
విక్ర. ౪. ౨౦౧.

గీ. కదలి జనవరు లెల్లెడఁ గాన్క లొసఁగఁ,
గైకొనుచు శుభకౌతుకముల్ గనుచుఁ గొన్ని,
పయనముల్ చని ... ఇందు. ౫. ౫౫.

జ : పయనమగు, పయనించు.

పయనించే. అ. క్రి. (√పయనము) పయనమగు. (శ. ర, బ్రౌ.)

పయర = పయ్యర. వి. ౧. గాలి, మారుతము. (ఛి ని., శ. ర)

౨. దక్షిణపుగాలి. (శ. ర.)

౩ (త పయఱు) దక్షిణపు గాలిచే పండెడి పెసలు లోనగు కాయధాన్యము. (శ. ర, బ్రౌ.)

పయస్యా. సం. వి. ఆ స్త్రీ. ౧ ఆమిక్ష, పాల విఱుగుడు ౨. దుగ్ధిక, పాల. ‡ ౩ క్షీరకాకోలి, పిన్నపాల. ‡ ౪. స్వర్ణక్షీరిక, కొడ్డివారి నాఁబ్రాలు ‡ (శ. ర. కంటోష్ట అని కొందఱు) ౫. అర్కపుష్పిక ‡. ౬. కుటుంబిని, కోలపాల ‡.

పయస్యము. సం విశ. (అ ఆ. అ) ౧ క్షీరవికార మైనది (పేయి పెం) ౨. జలవికార మైనది. ౩. పాలకు అనుకూల మైనది ౪. నీటి కనుకూల మైనది. ౫ పాలయం దైనది ౬. నీటియం దైనది

వి. అ. పుం. పిల్లి.

పయస్వలము. సం. విశ. (అ ఆ. అ) ౧ మిక్కిలి పాలుగలది. ౨ జలముతోఁ గూడినది

వి అ పుం. భాగము, మేఁక

పయస్వి. సం విశ. (న్. నీ న్) పయస్సు గలది

పయస్విని. సం వి ఈ స్త్రీ. ౧. మేఁకటి యావు, ధేనువు. ౨ నది. ౩ రాత్రి. ౪. భాగి, ఆఁడుమేఁక. ౫ కాకోలి, కాయకొల్లి ‡. ౬. క్షీరకాకోలి, పిన్నపాల. ‡ ౭ దుగ్ధఫేని, ఒకానొక చెట్టు. ౮. క్షీరవిదారి, పాలకేల

గుమ్మడు ‡. ౯. పాల గొలిమిడి. ‡. ౧౦ జీవంతి. ‡

పయస్సు. సం వి స్. న ౧ రాత్రి (శే ని) ౨ అన్నము. ౩ రేతస్సు ౪ నీరు ౫ పాలు

(దీనికి సలోపము రాదు కాని యీ క్రింది ప్రయోగమునమాత్ర మొక కవి 'పయము' అని ప్రయోగించినాఁడు.)

గీ. పూరులఁ గాంచినతేమి గుహ పూరులఁ
గాంచెఁ, బయము లానినరుచి సరఃపయము
లానెఁ, గలన నుంచినరొద పయఃకలన
నుంచెఁ, గౌశికుఁ దఘాచలోద్భేదకౌశి
కుండు.

గాధేయోపాఖ్యానము ౩. ౬౦ పా

పయి = పై. వి. ౧. సప్తమ్యర్థకము

(క) మీఁదు, ఉపరిభాగము

చ ... మానితోఁ, పులవిరులకొబయి న్నడువఁ
బోలు పురాతన తీర్థకుండముల్ . .
ఆము ౧ ౮౧

ఉ ... కాం, బూలము మోవి మోవిపయి
మోపుచు రాధకు నిచ్చు ధూర్త = గో,
పాలుఁడు ... భీమ. ౧. ౩

(చ.) విషయము, ఎడ.

శా ఏలా నాపయి దక్షిణానిలము పక్షి సేయు
దాక్షిణ్యమున్ ... నైష. ౨. ౩౨

క. జంభాహితుఁ డూర్వశిపై, రంభ పయిం
గరుణ కలిమి ...
విక్ర. ౨. ౮౮. పారి. ౧. ౪౮

౨. వెనుక, వెంట, మీఁద.

క. కలువపయిఁ గలువ వొరయుచు, వెలువ
పయిఁ వెలువ దోఁప ...
భార. శాం. ౪. ౮౨.

క చాలం బుత్రులఁ గన్గిన, యాలిపయిం బెండ్లి
యాడునప్పుడు దాఁకెఁ, ద్దాలికిని ధనము
మూఁడవ, పా లిచ్చుట ధర్మ మండ్రు
ధర్తల కెల్లన్ విష్ణు. ఆచా. ౧౧౮.

క. సంతతి లేకున్నను మ, త్కాంతపయిన్
వేఱొకతెఁ గామింపక రేఁ, గొంతయు
ధృతి నుండితి నిది, యింతయు విధిఘటన
దీని నేను వరింతున్
హరి పూ. ౩. ౧౩౦.

బయిపయి = పై పై, వెనువెంట, ఒకదాని వెనుక నొకటి

సీ. పయిపయి నెంత లాపదలు వచ్చినపైన
నుత్సాహ మెడలక యుద్ధపరులు, సేద్పుడు
నట్లుగాఁ జేసెడి బంధులు ..
భార. శల్య. ౨ ౪౦౭.

జ ° పయఁట, పయింట, పయికొను, పయిచీర, పయిపడు, పయిపాటు పయివెచ్చు, పయ్యంట, పయ్యద, పయ్యెద.

పయింట = పైఁట. వి (√పయి - సం పైరా ప్రా పఇధా.) పయ్యెద

ఉ బాలిక నాఁటిరేయి పతిపజ్జకుఁ బోయి
పయింటకొంగు కెం, గేల బిగించుచున్ ...
దశా ౬. ౪౩

చ. ముడిచి పయింటలో రవికముళ్లు ఘటింపుచు
పోఁకముళ్లు త్రొ, మ్ముడులు బిగింపుచున్.
ఆం. శే ౧౫ మృ వి. ౨. ౬౯.

పయిఁడి = పసిఁడి, పహిండి, పహిణి, పైఁడి.

వి. బంగారము.

మ. ... పెకచాళిని, చ్చిన కెంక్కెల్ పయిఁ
దంష్ట్రాపోఁతలు దగన్ జిత్రాంగి రత్నాంగి
నం, దనుఁ గారింపఁగ వచ్చినట్టి విధియోనా
వచ్చి ప్రాకెన్ దమిన్ ...
శారంగ. ౧. ౧౨౯.

(పయిఁడి కుండలు = దేవాలయ శిఖరముపై నుంచెడి బంగరు కలశములు.)

వ ... నున్న పనులు సేయించి పయిఁడి కుండలు ఎత్తించి ... ద శా ౪ ౩౦౨.

జ: పయిఁడికంటి, పయిఁడి ప్రత్తి, పయిఁడి ముడుచే

పయిఁడికంటె = పైఁడికంటె¹, పసిఁడికంటి. (√పయిఁడి) వి పక్షి విశేషము

పయిఁడిప్రత్తి = పైఁడిప్రత్తి. వి (√పయిఁడి) కార్పాసభేదము (శ. ర)

పయిఁడిముడుచే = పైఁడిముడుచు. అ క్రి (√పయిఁడి శ ర)

పయికము = పైకము. (శ. ర)

పయికొను = పైకొను. అ క్రి (పయి + కొను¹) ౧. చలపట్టు

చ పయికొని నన్ను నిట్లు మరువారికి లోనుగఁ జేయఁబూనిరో, నియతిరయి వట్టి సంది యము నీ కొనరింపఁగఁబోలు ... కళా ౮. ౨౨౬.

౨ పేచు, కని పెట్టుకొను (యత్నించు అని శ. ర)

క. ప్రాణముల కెక్కుడగునా, ప్రాణేశ్వరి దోఁచికొనిరొఁ ఒట్టి మదాప్త, ప్రాణుల బంధించెను మ, త్ప్రాణంబులు కొనఁగ నెపుడుఁ బయికొని యుండుక్ ... భా. రా. కిష్కి. ౧౦౪

౩. పడు, మీఁదఁబడు.

చ. ... మీఁదిరో, ధనికరమేయు సాయకవితానము భీమణ వృష్టిగారయం, బునఁ బయికొన్న దొమఁగుల పోరునఁ జేరులు జేశె నెత్తుటన్. భార. కల్యా. ౧. ౧౨౧.

సీ. పంకుల జముదాళ్ల వాల్పల్లెములఁ గ్రుమ్మి పయికొని పెద్ద యీఁటియలఁ బొడిచి అచ్చ. రా. యు ౧౭౦.

పయిచీర = పైచీర. వి. (పయి + చీర) ఉత్తరీయము, పైబట్ట

చ విను పయిచీర లేక నరవిప్రుల నర్చనసేయఁ దెల్ప భో, జన మొనరింపఁగాదు మార్క౦. ౩. ౨౩౧.

పయితాణి = పైతాణి. (జరీబట్ట)

చ కళుకుఁ బసిండి కట్టుపుజిగా పయితాణి మెఱుంగుఁ గండెపూ, పులకిమ కాబుజంటి హారువుల్ బడఁగొట్టు పెడంద పావడన్. మల్లపు. ౪ ౧౭.

పయిడీణి = పైడీణి. వి. వస్త్ర విశేషము.

పయిద = పైద (శ ర)

జ: పయిదలి.

పయిదలి. వి (√పయిద) ఆఁడుది, స్త్రీ

పయినము = పయనము. (చి. ని)

(ప్రయాణము, యాత్ర, ప్రస్థానము)

ద్వి. పయినంబు దినమునఁ బార్థివేశ్వరుఁడు, ప్రియమార వీడ్కోల్పఁ జెంపొంద వెడలి రం రా ఉ ౧౫౦ పా ౧౧. పం

(మార్గము, త్రోవ.)

ద్వి. పయినంబు విడు పైనప్రజ నొవ్వనీక, రయ మొప్పఁ జని మత్స్యరాజ్యంబుఁ గదిసి ... ద్వి. భార. విరా. ౧. ౧౫. పా.

పయిపడు = పైపడు. (√పయి.) చూ. పయిపాటు.

పయిపాటు = పైపాటు. వి. (√పయిపడు.) ౧. అనుషంగికత్వము.

(పయిపడుట, కవియుట అని శ. ర)

ఉ. బాల సమీరణంబు పయిపాటున నించుక
సోఁకినం గడుం, దూలుచు నుండుఁ
గాను . . విజ. వి. ౩ ౩౨.

సీ. పయిపాటుగా డిగ్గ పవమానకిరణంబులు బడ
లికి యూర్పులవోగు పోవ . .
కళ ౩. ౨౨.

౨ ఆలింగనము

ఉ. ... వేసం బయిపాటు మున్నుగాఁ, దేనియు
లుట్టఁ దేఱు జగతీపతి కుగ్మలి రాముఁ
డింతికిన్ నిర్వ ౮. ౪౫

('తీఱు జగతీపతికి' తాళపత్ర ప్రతుల పా.)

పయిపెచ్చే = పై పెచ్చే. విణ (పయి + పెచ్చు) (ఒక దానికంటె) అధికము

చ. బిడికెఁడు కానుఁ గొప్పఁ గని ప్రేమఁ
ద్రివక్ర సమాంగిఁ జేసితేఁ, బిడికెఁడు కానుఁ
గొప్పఁ బయిపెచ్చు గుణంబును గంటి
వంచు నెచ్చరదఁగ నిజత్రివక్రతయుఁ బాపఁగ
ద్రెంచ్కొడు నా సుమాలిపైఁ, జడిగొన
నమ్మ లీను మారిశార్ఙ్గ ధనుర్లత గాచుఁ గావు
తన్. ఆము ౧. ౭

ఉ. కాఁగిటఁ జేర్చునప్పటి సుఖంబె లతాంగికిఁ
బారవశ్యముల్, మూఁగిఁగఁ జేసె మోవి
పలునొక్కులు రోజనఖాంకముల్ మొదల్,
గాఁగల కంతుకేళి సుఖలక్షణముల్ పయి
పెచ్చు లయ్యె . విజ. వి. ౧. ౧౦౭.

పయి(పై)ర = పయ్యెర. (శ ౧)

పయిరము = పైరము.

పయిరు = పైరు. వి ౧. సస్యము, చేను.

వ. ... తలకొనుపులక మొలక పయిరునకుం
బాఱుడుర్వార వారిపూరం బన .
మనుచ. ౩. ౯.

గీ. చేలఁ బోళ్లను బీళ్లను జేర దొబ్బి పయిరు
పచ్చలు మేసి యప్పాటఁ బోక, పల్లియలఁ
జొచ్చి తోఁటలు పాడుచేసి, కావరం
బునఁ గదుపులై గాసి చేయు
యయా. ౧. ౧౦౪

సీ. పైరవంగను బయిరు నా పసి యనఁ
గాను సస్యము చెలంగు ...
ఆం. భా ౨ ౩౯

౨. ఓషధి (చూ పయిరుల ఎకిమీఁడు)

జ: పయిరుచేయు, పయిరుల యెకిమీఁడు

పయిరుచేయు. స క్రి (పయిరు + చేయు) సేద్యము చేయు, సాగు చేయు

సీ ఒక శూద్రమతుఁడె చాలఁ గుతలంబెల్లను
బహుళసస్యమయముగాఁ బయిరు చేయు
దశా. ౧ ౭౯

పయిరులయెకిమీఁడు. వి (√పయిరు) ఓషధీశుఁడు, చంద్రుఁడు

సీ . అదల్చు, టయు వార లకోఁకతి పయి
రుల యెకిమీనిఁ బొదవి పద్దెఁగులఁ బోర
వారఁ, డు అచ్చ. రా యు ౧౨౫.

పయిసర = పైసర.

పయోండము. సం వి అ పుం. పనస. ! (పై ని)

పయోగళము. సం విణ (అ. అ అ) పాలు కంఠమందుఁ గలది.

వి. అ. పుం. దీనినుండి నీరు ప్రవించును

౧. కరక, వడగల్లు. ౨. ద్వీపము, దీవి.

పయోఘనము. సం. వి. అ. న. కరక, వడగల్లు.

పయోజన్మము. సం. వి. న. పుం. నీరు దీని వలనఁ బుట్టును - ౧. మేఘము, మబ్బు.

౨ (నీటియందు జన్మము గలది) పద్మము
౩ తుంగముస్తె ‡.

పయోజము. సం. వి అ. న తామరపూవు, పద్మము

పయోదము. సం విణ (అ ఆ అ) ౧. పాల నిచ్చునది. ౨. నీ రిచ్చునది వి. అ. పుం
౧ మేఘము, మబ్బు ౨ తుంగముస్తె ‡

పయోదసుహృదము. సం. వి ద్ పుం మేఘ మిత్రము, నెమిలి

పయోధరము సం విణ (అ ఆ అ) ౧ పాలను ధరించునది ౨ నీటిని ధరించునది వి అ పుం
౧ మబ్బు ౨. స్తనము ౩. (ఆవు లోనగు వాని) పొదుగు ౪ టెంకాయ ‡ ౫. ముస్తె. ‡. ౬. కశేరుకము, గొట్టిగడ్డ, నమ్మదుంప. ‡

పయోధస్సు. సం వి. స్. పుం ౧ సముద్రము
౨. జలాధారము, జలాశయము. (చెఱువు మొ) ౩ వానమబ్బు.

పయోధి. సం. = పయోనిధి.

పయోధికము. సం విణ. (అ ఆ అ) పయస్సుచే అధిక మైనది.
వి అ. న సముద్రముపై ప్రకాశించునది సముద్రపు నురుగు

పయోనిధి. సం. వి. ఇ. పుం - దీనియందు నీరుండును - జలధి, సముద్రము

పయోముచము. సం. వి చ్. పుం - నీటిని విడుచునది - ౧ మబ్బు ౨ తుంగముస్తె ‡

పయోరము. సం వి. అ పుం. ఖదిరము, చండ్ర. ‡

పయోరాశి. సం. వి. ఇ. పుం. సముద్రము.

పయోలత. సం వి ఆ స్త్రీ) క్షీరవిదారి, పాల తెలగుమ్మడు ‡.

పయోవహ. సం వి ఆ స్త్రీ) ప్రణాళి, కాలువ (వై ని)

పయోవాహము. సం వి. అ పుం - నీటిని దాల్చునది -
౧ వారివాహము, మబ్బు ౨ తుంగముస్తె ‡

పయోవ్రతము. సం వి అ వ పాలే ఆహారముగాఁ జేసికొనియుండు వ్రతవిశేషము

పయోష్ణి. సం వి ఈ స్త్రీ) వింధ్యపర్వతజాతమగు ఒక నది
(ఇది ఇప్పటి తపతియొక్క ఉపనది యగు పూర్ణానది)

పయ్య వి పాటలవర్ణము
గీ .. హరిద్రాభ పాటలాఖ్యలు చెలంగుఁ,
బల్ల యనఁ బస్సె యనఁగను బయ్య యనఁగ
ఆం భా ౧ ౧౦౭

పయ్యంట = పయ్యఁట, పైఁట. వి (√పయి) పయ్యెద
సీ .. కాంతోత్తరీయంబు పయ్యెద పయ్యంట
పైఁట పయిఁట
గీ పైకొంగు పయంట నాఁగను బర గుచుండు
ఆం భా ౨ ౧౫౫

ఉ గింటెపు గబ్బిగుబ్బలజిగిన్ వెలిఁ జిమ్మ
నొయారి, చెల్లొప్ప, పయ్యంటచెంగుం గొంకి
తనయంగముపై నటు సోఁకినంతటన్ .
విజ వి ౨. ౧౩౪

ఉ ఇంటికిఁ దోడితెచ్చి మణిహేమ మయో
జ్జ్వల పీఠి నుంచి ప, య్యంట చలింపఁగా
నురటి వల్లన వీచుచు
కాం. ౪. ౬. దశా. ౩. ౫౫.

పయ్యెద = పయ్యోద. (√పయి)

ఉ. ... ప, య్యెద దడియంగఁ గానఁబడి యం
చిత నిర్మల రత్నభూషలం, దదుచిత దృశ్య
మాన మణిధామ సముజ్జ్వలభాతి దోఁపఁ
గన్ .. భా. రా. యు. ౬౩౮౭.

గీ. అర్థి కొంలనూళ్లు మెఱయఁ బయ్యెదలుజేర.
భాగ. ౧౦ ఉ ౨౦౩

చ వదలిన కట్టుఁగొంగు సవరించి మిటారపుఁ
జన్నుదోయిఁ బ, య్యెద ఘటియించి ముత్తి
యపు టంచులకమ్మలు చెక్కఁబెట్టి ...
దశా. ౩ ౨౯

పయ్యెర = పయర, పయిర, పయ్యోర, పైర.
వి (త పైరు.) ౧. గాలి, మారుతము

సీ. కూళ తోఁ శ్వేలంపు కూటువగాటంపు టద
వుల మేటిపయ్యెర యనుంగ .
అచ్చ రా బాల. ౬౩

౨. దక్షిణపు గాలి

రగడ గురువెంద నద గిలుబుకొనియోఁ బయ్యెర
దొంగ, విరులఁ గరికుంభకుచ వెలఁజా పై
యరగ్రుంగ .. మనుచ. ౩. ౨౪ (ళ ర)

౩ దక్షిణపు గాలిచే పండెడు కాయధాన్యము.

పయ్యెరదూది = (గాలిలో దూదివంటిది) అతి
శీఘ్రముగాఁ బోవునది

ఉ. వావుడు దామలోచనకు వారదుఁ డి ట్లనుఁ
గయ్య మన్న సం, భావన గన్నచందమునఁ
బాఱెదఁ బయ్యెరదూది పై
ఉ హరి. ౫ ౧౨౧.

జ : పయ్యెర కుఱ్ఱఁడు, పయ్యెరమే పరి, పయ్యెర
యనుంగు.

పయ్యెర కుఱ్ఱఁడు. వి. (పయ్యెర + కుఱ్ఱఁడు)
పవనసుతుఁడు.

౧. హనుమంతుఁడు.

క రమ్మా పయ్యెరకుఱ్ఱఁడ, పొమ్మా వెసఁ
దూముపేరఁ బోలు పగుమలకున్ ..
అచ్చ రా. యు. ౪౦౫

౨ భీముఁడు

పయ్యెరమేపరి. వి (పయ్యెర + మేపు + అరి)
పవనాశనము, సర్పము, పాము.

సీ పయ్యెరమేపరి నెయ్యంపు బోనంపు తెలి
మెకం బెకిరింత గలుగుసామి
ప్రబంధ. ౧౫౩

పయ్యెర యనుంగు. వి (పయ్యెర + అనుంగు)
వాయు సఖుఁడు అగ్ని

సీ కూళతోఁ శ్వేలుపు కూటువ గాటంపు టడవుల
మేటి పయ్యెరయనుంగ .
అచ్చ రా. బాల. ౬౩.

పయ్యోద = పయ్యెద. వి (√పయి) పైట.

సీ. ఎదకేని నెత్తావి నుడియంగఁ బయ్యోద
సగము దూలించి పైముగుడఁ దిగిచి
భార. విరా. ౨. ౬౪ సాం ని మాన. ౧౯

సీ ఎదలపైఁ బొదలు పయ్యోదలు జాఱఁగఁ
బాఱు బిబ్బీలకు ముసుంగు లబ్బఁజేసి
వసు ౧. ౪౬

సీ ఉ వెలందు కలపయ్యోద లభినూతి భూమి
తలాధీశుల కేతనములై . .
పారిజా. ౨ ౧౩౨.

సీ. ఎదవీన జిలుఁగు పయ్యోదతోడ ముడివీడికేల
జీరాడు పెన్నెఱులతోడ .
అచ్చ. గా. సుం. ౧౬

పయ్యోర = పయ్యెర. వి ౧ గాలి, మారుతము.

వ ... పయ్యోర విసర . కాశీ. ౩. ౭౩.

౨. మందమారుతము.

గీ. ఎసఁగుఁ దెప్పెర యనఁగఁ బరొప్పెరయనంగ,
మందమారుత సంక్షలి మాతృభూత ...
ఆం. భా. ౧. ౫౯

పర = పొర. వి. ౧ కంటిపొర.

సీ. పరపొరయనఁగను బటలంబు విలసిల్లు . .
ఆం. భా. ౨ ౧౪౪

చ. ... కనుంగవ గొంతరోనియుం, బరలంద
యించె దంతముల బల్మి వశావశ లయ్యె.
శేష. ౧ ఆ (శ ర)

ద్వి గొరిబాల్గొ గన్నుల నిజదీప్తిపంత, పరగప్పి
నట్లుండె ఫాలలోచనము ...
బస. పు 3 ౫౪. పా. ౬. పం

౨ అరఁటి లోనగువాని పొర (చూ పర
శత్తు)

పరశత్తు = పొరశత్తు (చూ ఎత్తు)

సీ. అలరు రేఁకులగుఱుఁ గొమ్మల నండఁగొని
యుండెఁ బగవొత్తె నరఁటికంబముల చాలు
భాను ౪. ౧౭.

పర. సం వి ఆ. స్త్రీ.
వాగ్భేదము (వాక్కు, “పర, పశ్యంతి,
మధ్యమ, వైఖరి” అని చతుర్విధము.)

పరంగి (గీ). వి (శ పరంగి త. పరంగి =
మూలికా విశేషము) ౧. దేశ విశేషము

ఉ. పానమెఱుంగు రంగులఁ బొసంగు పిరంగి
పరంగి కోడెము ... రా వి. ౨ ౪౬.

సీ. మెలి పెట్టి చుట్టిన తెలిపరంగిము డాను .
శుక. ౨. ౪౨౬.

చ. చలువ లొసంగి కేడుక పొసంగి మెఱుంగు
పరంగిపీఁట న, స్నాలఁతలు రాచకేమగని
నిల్చి ... కువల ౫. ౯౧.

౨. శ్వేత ముఖుఁడు.

గీ అందలి విచిత్ర వేషభాషాభిరాము, లగు
పరంగులతోఁడి నెయ్యమునఁ జిక్కి ...
శుక. ౧. ౧౦౬.

చ .. కంతుఁ దవేటి పరంగి భామగు, బ్బల
నెడు దుర్గము ల్పగిలిపొర గుళుల్లిన లేచి
యార్చినన్
హంస. ౧ ౨౩౦ ప్రబంధ ౪ ౬.

3 మూలికా విశేషము (శ ర)

పరంగి(గీ)లాగి. వి కెంపు జాతిదినుసు

చ కలపమలందుచోఁ గొలుకు కస్తురి చిందుల
చేత ఘుమ్మనన్, వలపు మెఱుంగు బంగరు
తివాసిపయిం దగు నొక్కరంగుళే, బ్బొలువు
పరంగిలాగి జిగిచొక్కపు గద్దిగమీఁద నిద్ద
ఱుం, దలగడఁ జేతు లూఁది చిఱునవ్వులతో
వసియించి యున్నదన్. కువల. ౪ ౧౬౨.

వ .. దుష్టశిష్ట జనశిక్షణ రక్షణంబులు సెఱ
పుటకు విన్నపంబునకు దగ్గఱి రౌద్రకరుణా
రసంబుల తెఱంగు పరంగిలాగి కెంపుల
పోఁగుల చెడంగుఁ జూప ...
చంద్రా ౫. ౧౨౪.

వ ... మెఱుంగుపరంగి లాగికెంపు రాపరంగి
పీఁట నధివసించియున్న సమయంబున ...
చంద్రా 3 ౫౨. చంద్రా ౨ 3౬.

పరంజే. వి ఇల్లు కట్టునపుడు పనివారలకొఱకు
కొయ్యలతోఁ గట్టిన కట్టడము, సారువ (శ. ర)
(వ్యవ.) ఆ గోడ కట్టుటకు పరంజ కట్టినారు.

పరంజము. సం వి. అ పుం ౧. గానుఁగ.
౨ ఛురికా ఫలము, చురకత్తి యలుఁగు.
3 నురుఁగు.

పరంజయుఁడు. సం విశే. (అ. ఆ. అ.) శత్రు
వులను జయించువాఁడు.
వి అ పుం. - పశ్చిమదిక్కును జయించిన
వాఁడు - వరుణుఁడు.

పరంజ్యోతి. సం వి. స్ న. అద్వితీయజ్యోతి, సర్వోత్కృష్ట మగు తేజస్సు ; పరబ్రహ్మము.

గీ ఆ పరంజ్యోతిపేళ్లు లర్యముఁడు వరుణుఁ,
డనిలుఁ డగ్నిసోముఁడు విష్ణుఁ డజుఁడు
శివుఁ డ, నంగఁ బొగు శబ్దములు సన్మతులు
దానిఁ, బ్రయతు లయి భజియింతురు నియ
తులార.

భార. అశ్వ. ౨ ౧౫౬. (చూ పరము అవ్య.)

పరంటె = పంటె. వి నూలు మట్టెడి సాధన విశేషము.

గీ ... తంతువేష్టనసాధనంబు, పరగుచు బొంటె
యనఁగను బంటె యనఁగఁ, బంట్రకోల
యనంగ ఆం భా ౨ ౨౯౫.

సీ కుంచె మగ్గవుగుంతి గూటంబు పగ్గంబు
పరఁటె ద్రొక్కుడుపట్టె పలకగోల ...
హంస ౨ ౧౧.

పరంతపుఁడు. సం విశే (అ అ అ) శత్రువు లను దపింపఁజేయువాఁడు (శూరుఁడు మొ)

పరంధామము. సం వి న్ న ౧ అద్వితీయ తేజస్సు, పరబ్రహ్మము ౨ అద్వితీయస్థానము (వైకుంఠము మొ)

పరంధాముఁడు. సం వి న్. పుం. అద్వితీయ తేజస్సు కలవాఁడు - పరమాత్ముఁడు

పరంపదము. సం వి అ న ౧ కైవల్యము, మోక్షము ౨ వైకుంఠము

పరంపర. సం. వి. అ స్త్రీ ౧ ఎడతెగనివరుస ౨ వరుస, పంక్తి ౩ వంశము ౪ వధము హింస.

పరంపరము. సం. వి. అ. పుం మృగభేదము

పరంపరాకము. సం. వి. అ. న. యజ్ఞముకొఱకు చేయు పశుహింస.

పరంపరీణము. సం విశే (అ. ఆ. అ) ౧ పరంపరచేఁ గలిగినది, ఎడతెగని వరుసగా వచ్చినది. ౨. సంప్రదాయసిద్ధ మైనది.

పరంపరుఁడు. సం వి అ పుం ప్రపౌత్ర సుతుఁడు, మునిమనుమని కొడుకు.

పరఁట. వి ఏలుఁబడక, కరీమము

సీ వెలయఁ గరీమ మేర్పడక పరంట గా ...
ఆం భా ౨ ౫౯౭

పరఁటి = పనఁటి, పంటి వి (క పరకె, మహా పరండేం) ౧ కుండ

ఉ పాలుల పేరు చెప్పుకొని బానఁడు పప్పునుఁ
బాయసంబు నై, దాలుపరంట్ల వంటకము
నాజ్యముఁ గమ్మనికూరగాయలుం, జాలు
దించు ... భోజరా. ౬ ౧౩౩.

చ. పరఁటుల పేరి పెన్బడియపట్టుల నీరము లుంచి
యచ్చటిం, దరుణుల పేరిదీమణులు దార్చి
చంద్ర ౧ ౧౬౨

౨ తూము

క పరఁటెండురిసంబు గలుగం, గరయంత్రం
బాడ కెన్నిఘటలు వలయు న, న్నిరసాల
కాండకంబుల్, సిరియాలుని తండ్రి రొత్తె
శేకున్నదొడక ... హర ౨. ౧౦.

పరఁటిపుట్టువు = కుంభసంభవుఁడు.

సీ ఎలుఁగఁడు మత్తిల్లి పగఁటిపుట్టువు గ్రుక్క
గొనినయప్పుడు గలకులిలపాటు .
యయా ౧ ౯౫.

పరక¹ = పొరక వి (క పరకె) ౧. రెండు వీసములు.

సీ. ... పణషోడశాంశంబు పరఁగు వీస,
మనఁగఁ దద్ద్వితయంబు దనరుఁ బరక యనఁ.
ఆం. భా. ౨ ౨౬౨.

౨. ఎనిమిదవవంతు, సంగీతములో ఎనిమిదవ పాలు

సీ. ... వైశ కన్నుఁ, బ్రాయంబుచేఁ బెద్దపల్లి నుదారింపఁ బాడి గా దంచును బరకపాలు, మాత్రం బోసంగి సుమిత్రకు ..
దశా. ౮ ౧౩.

౩. (= పారక) శ. ర - (వ్యవ) దూడకు గుప్పెఁడు గడ్డిపరకలు వేయుము

విశే. విలువ తక్కువ దైనది

గీ. పరక తలగుడ్డ రూకపాటిపచ్చడంబు, ముదుక నీర్కావిదోవతి ... హంస ౪ ౨౬

సా పరక లెత్తుకొనుమన్న పాతిక లెత్తుకొనుట, చెప్పినదానికంటె నధికముగఁ జేయుట

గీ మంచి తగిన గృహస్థుఁడ పెంచఁ బోకి, లెత్తుకొమ్మన్నఁ బాతిక లెత్తుకొంటి, వని,ఁ జగురుండు వణఁకంగ నప్పళించి, జడియకు మటంచుఁ గౌఁగిటఁ జక్కఁజేర్చి ...
హంస ౩ ౧౫౭

పరక². వి. మత్స్యవిశేషము

ఉ. ... చిత్తడికాను మల్గుమీ, నల్లియు గండె రొయ్య పరి కాదిగఁ జేపలఁ బట్టు బెట్టుగన్. ప్రబంధ ౧౯౫

పరకతము. వి. వస్త్రభేదము

సీ. కిల్లాలు పీదంచువలిపాలు బురుఁలను పట్టు జబ్బులు మంచి పరకతాలు ...
ధనాభి. ౩ ౩౭

పరకాళి. వి (పరకాళా. అని కర గ్రా.)

౧. దేశవిశేషము. (గా.)

౨. ఒక విధమైన బట్ట, పరకాళిదేశపుబట్ట.

సీ. పరకాళియంగీలు పట్టుపచ్చడములు ...
రఘు. ౯. పా. ౨౫. పం.

వ ... తొడగినపట్టి పరిగోలగుల పూతపుపని కప్పురు పరకాళి రొంటిపార బిగువు నిడుద కోకల ... ప్రబంధ. ౪౭.

పరకీయ. సం వి ఆ. స్త్రీ) అన్యుని భార్య; (అలం.) స్వీయ, పరకీయ సామాన్య అను నాయికలలో నొకతె.
(పరోఢ, కన్యక అని పరకీయ రెండువిధములు.)

పరకీయము. సం. విశే (అ. ఆ అ.) పరునిది, ఇతరునిది.

పరకులము. సం. వి అ పుం. ఉద్రము, నీటిపిల్లి. (వై. వి.)

పరగడుపు = పఱగడుపు. వి. (పరము² + కడుపు - అని శ ర)
(వ్యవ.) ఆ మందు పరగడుపున పుచ్చుకొనవలెను

పరగి. సం వి. ఇ. పుం నదియందు పుట్టెడు పెద్ద శరీరము గల ఒక జాతిచేఁప.

శ్లో. పరగిశ్చ మహాకాయాః శల్కజాసరితు ద్భవాః కేశవ కృతకల్పద్రుమకోశము ...
౩౫౫ పా ౧౦౪. శ్లో

పరగించే. స క్రి (√పరగు) ౧ బాణాదులు ప్రయోగించు

ఉ ... రాచను లేదుపో లోక పరంపర గాఁ బరగించి ఉ హరి. ౪. ౨౪౪

శా భల్లంబుల్ పరగించి యుగ్రముగ భూపాలోత్తమాంగంబులన్, డొల్లంజేయుచు ...
భార. శాం. ౧. ౩౧

సీ. ... బలిశఘోర, భల్లపరంపరల్ పరగించి ధనురాదిసాధన ప్రకరంబు చక్కఁజేసి ...
భా రా. యు. ౪౨.

౨. కలుగఁజేయు.

క. అరుణ సుధాకరరుచిభా, స్వరసంగతిఁ గను
కరీనకా వనితామధురా, ధర మెట్టుఁ గనుఁ
గొననియ్యక, పరగించున్ వెంహాతమను
బహుళస్ఫూర్తిన్ చంద్రా. ౪ ౧౨౧

౪ సిరులఁ బరగించి బత్తుల, నిరవగు కనికరము
తోడ నేలుచు నెప్పుడున్ ...
అచ్చ రా సం ౧

౩ ప్రసరింపఁజేయు ; వ్యాపింపఁజేయు

క. నరు లారులు దృశ్యములపైఁ, బరగింపఁగఁ
జూడ్కు శిట్లు వడుఁ దప్పక యు, ప్పరు
మున నరుఁ డేయుకిరిత, శరములు లక్ష్య
ములు దప్పి చన వించుకయున్ ...
భార విరా ౫ ౪౩

సీ పద్మపరాగంబుఁ బరగించు వరుణోదయంబు
కాంతిఁ జెలువంబు మిగుల . .
భార ఉద్యో ౨. ౧౧౨.

(ఎగురఁజేయు అని భావము)

ఆ తీవ్రబాణజాలదీప్తులు పరగించి, పాండు
తనయసైన్య బహుళతమము, లీలఁ బది
దినంబు లోలిమై విరియించి, యధిప భీష్మ
భానుఁ డస్తమించె ...
భార. భీష్మ. ౧. ౪౭.

(కరాలప్రతి.) పా విక్ర ౨ ౧

పరగికొను=పరగు. అ క్రి (పరగు + కొను¹)
అతిశయించు, అధికమగు

క. ఇవ్విధమున నీధర్మము, నెవ్వలఁ బొడ లేక
పోవ నీ మనిచెప్పం, బ్రువ్వలఁ గాములు
పొందలుగఁ, గ్రొవ్వెసఁగఁగ నొందఁ బరగి
కొని కాతించున్ . హరి. ఉ. ౯. ౫౨.

పరగు. అ క్రి (దీనిని చి. ని. శ. ర లు పాను
ప్వారముగా గ్రహించిరి. కాని నిర్ధారకప్రయో
గములు లేవు. (ఇంకను విచార్యము)

౧ పడు, ప్రసరించు, (ప్రయుక్తమగు. శ. ర.)

వ ... ఆకొట్టివుగలమార్గమ్ము లమ్మనుజ
పతిపైఁ బరగుటయు ..
భార కర్ణ. ౨. ౩౪౭

౨. ప్రవర్తిల్లు, ఉండు

క ఎక్కడ వడచును సత్యం, బెక్కడ ధర్మంబు
పరగు ... భార. ఉద్యో. ౨. ౩౧౭

గీ తెలిసియుండుదు నిమ్మహీతలమునందుఁ,
బరగు మృగపక్షిజాతుల భావశిల్ల ...
మనుచ. ౬ ౧౭

౩. ఒప్పు

సీ. వెలవెఁ దనరెఁ దగెఁ జెలఁగెఁ జెలంగెను
బరగెను ... వనంగ నొప్పె నన్మాటగాఁ
జెప్పఁబడును .. ఆం భా. ౩ ౭౩.

సీ. జిష్ణు వైభవరేఖఁ జెలువొందుటయుఁగాక
పావక విస్ఫూర్తిఁ బరగు టెట్లు ...
కాశీ ౧. ౫౪

గీ. ధీరతాసముద్భటు లైన వీరభటులు, పరగు
చుండుదు రప్పుర వరమునందు ...
విక్ర. ౧. ౭౭

౪. ప్రసిద్ధమగు. భార. ఆది. ౪. ౧౦౯.

క. ... లాకో, త్తరుఁడు జరత్కారుఁడు నాఁ,
బరగినముని . . భార. ఆది. ౨. ౧౩౯.

లయవిభాతి ... శరగురుఁడుఁ గర్ణుఁడును గురు
సుతుఁడు మద్రేశ, శ్వరుఁడుఁ గృపుఁడుం
బరవఁ బరగి దివిజాల్ పొగడ ధరఁ బడి
ముకుంద మనవరతనయుఁ డొప్పెన్.
భార. ద్రో. ౨. ౭౨.

క. ఉత్తమ మగువంశంబున, నుత్తమ కాలమున
నీతఁ డుత్తమతనుఁ డై, యుత్తమ నృపతిఁ
బుట్టుట, నుత్తముఁ డనుపేరఁ బరగు నుర్వి
నని మునుల్. మార్కం. ౫. ౨౨౦

౫. ప్రసరించు, వ్యాపించు.

సీ. దివ్యకిరీటంబు దీప్తులం భూనభోంతరమెల్లఁ
గలయంగఁ బరగుచుండ ...
భార. ఉద్యో. ౪. ౧౨౫

సీ. పదతలంబులకెంపు పరగినతలము కుంకుమ
లిప్త మైనచందము వహింప .
భార. విరా. ౧. ౩౦౪

ఉ. తిరిగితిమి గాలికైనం, జొరఁ గూడనిచోటు
లెల్ల నుర్వి వెదకితిమ్, పరగని కెలవులం
చూచుట, యనుడే యనిరుద్ధుఁ జూడ నల
వడ దయ్యెన్ ఉ. హరి. ౫ ౩౦౩

౭ ప్రవహించు

మ. రథ్యసూతరథిక శ్రేణీవపుఃఖండముల్,
తోరఁగా దుత్తము రయ్యెఁ గాల్బలము
లస్త్రౌఘ ప్రవాహంబులై, పరగెఁ రక్త
నదుల్ పిశాచకుల మంథః కేళిలోలంబు
గన్ ... భార. ద్రో. ౧ ౧౯౫

౮. అతిశయించు, అధికమగు

క. నరపతి ధర్మోపేక్షా, పరుఁ డగుఁ గలి
యుగమునందుఁ బాయును ధర్మం, బ్బ్స్ఫురణ
మధర్మం బెందును, బరగును వర్ణాశ్రమముల
పథములు దప్పన్ ...
భార. శాం. ౨ ౨౯౨. రాఘవ. ౨ ౩౪.

చ. పరగినవాఁడు కేఁడు ధరఁ జాంద్రుఁడు
రాజులయం దళంగుఁడై ...
ఉ. హరి ౨. ౪౮

౯ కోరు, ఉత్సహించు

గీ. పట్టెఁ గాఁగిటఁ జేర్పంగఁ బరగుచుని, కెరలి
మెచ్చియు సోఁకంగ నేవ మఱయ్యె ...
కవిక. ౧ ౩౭.

క. ధరణీశ్వర యాలస్యము, జరపం బని లేదు
పుణ్యచయ మొనరింపఁగా, బరగినచో ధర్మ
స్థ, త్వరితాగతి యనెడిమాట తథ్యము
గాదే ధర్మాం. ౫. ౧౩౮.

ఈ ఇది కొన్నిపట్ల వాక్యాలంకారముగా నుప
యుక్తమగును

ఆ. పరగ నన్ను సాల్వపతి వరియించిన, దండ్రి
చేతఁ బూర్వదత్తనైతి
భార. ఆం. ౪ ౨౧౨.

గీ. . బహు విచారములతోఁ బరగఁ బొల్చు,
భూతబేతాళ గణములు భూపవర్య
భార. స్త్రీ. ౧. ౧౩. భాగ. ౧ ౧౭౦.

౧౦. విహరించు. (శ. ర.)

వ . ఏము నిన్నఁ గన్యకాంతః పురంబున
నొక్క సరోవరంబునం బరగుతఱి సామ్రా
జ్య లక్ష్మీ సాక్షాత్కారాను కారిణియైన
యొక్క కన్యకామణి తన చెలికత్తియ
తోడన్ . ప్రభా ౧ ౧౨౧.

చూ. పరిగించు, పరగికొను, పరపారు, పరవు,
పరపుకరము.

పరగ్రంథి. సం. వి ఇ పుం అంగుళిపర్వము, వ్రేలికణుపు. (వాచ)

పరచి. వి. యాచితకము, కొన్నిదినములు వాడుకొని మరల నిచ్చుటకై తెచ్చుకొనిన వస్తువు మొ, ఎరవు

గీ. పరచి యన యాచితక మొప్పు ...
ఆం. భా. ౨ ౨౨౪

పరచ్ఛందము. సం విణ. (అ ఆ అ) పరాధీనము. వి. అ. పుం పరునియిచ్ఛ, పరుని యభిప్రాయము.

పరచ్ఛిద్రము. సం. వి. అ. న పరుని లోపము; పరునిదోషము

పరజే. వి. పక్షివిశేషము

గీ. పసుపుముద్దయుఁ జాలయుఁ బచ్చకొక్క,
పసిఁడికెంబోయుఁ బరజయు ...
రసిక. ౧. ౧౧౫.

సీ. ... పాలలు పరజలు పావురాలు .
రసిక. ౧. ౭౮

పరజనుఁడు. సం. వి అ పుం అన్యుఁడు, లాఁతివాఁడు (వ్యతి స్వజనుఁడు)

పరజా. వి ఒకానొక జాతివాఁడు.

సీ. పరజాలపా ల్భిష్టు శగణాలసొమ్ము ఘూర్జ
రుల విత్తంబు తస్కరులపాలు
రామ. ౪. ౨౩

పరజాతుఁడు. సం విశే. (అ ఆ. అ) పరునికిఁ బుట్టువాఁడు వి అ పుం - పరులచేఁ బెంపఁబడి వారిపుత్రుఁడుగా భావింపఁబడినవాడు - భృత్యుఁడు

పరజితము. సం. వి అ. పుం. పరభృతము, కోయిల.

పరజితుఁడు. సం. విశే (అ ఆ. అ.) పరునిచేత జయింపఁబడినవాఁడు

పరతంత్రుఁడు. సం. విశే. (అ. ఆ. అ) పరునకు లోనయినవాఁడు, పరాధీనుఁడు

పరతెంచు - తె సం. 7 [illegible]

పరత్ర. సం. అవ్య. (పరమందు.) ౧ పరలోకమందు. ౨. ఉత్తరకాలమందు.

(దీనికి తెనుఁగున వ్యస్తప్రయోగము కనఁబడదు.)

పరదా. వి. (హిం. పరదా త. పడుదా.) ప్రావరణము, దుప్పటము. (తెర. అని శ. ర.)

సీ. .... ప్రావరణ మూఁ బరదా యనంగను
వాడు నాఁగ ఆం. భా. ౨. ౧౫౯.

పరదారి. సం. వి. న. పుం. పరదారకలవాఁడు, పరునిభార్యను బొందువాఁడు.

పరదేవత. సం. వి. అ. స్త్రీ. ౧. పరమేశ్వరుఁడు. ౨. పరమేశ్వరి.

పరదేశము. సం. వి అ. పుం. అన్యదేశము, స్వదేశము కాని దేశము.

పరదేశి. సం. వి. న. పుం విదేశపువాఁడు, అన్యదేశమువాఁడు.

పరధేసి. విశే. (సం. పరదేశి) వైదేశికుఁడు.

వ. . డాకరేమి శ్రీభీమేశ్వర మహాదేవర
పడుమటిసత్రము పరదేశి తపస్వులకు గుద్ద
వాదిలోపలి ... ద. శా. ౪. ౧౧౦౪

సీ. ఒకదేశ మని గుఱు తున్నదే మాకును సకల
దేశంబులుం సంచరింపఁ, ఒర దేసులము విద్య
బలిమికల్మిని జాల నరుదైనబిరుదు భయంబు
లేక ... ఐ ప్రభు. ౧. ౯౩

పరద్రోహి. సం. విశే. (న. ణీ. న.) పరులకు హాని చేయఁదలఁచువాఁడు

పరద్వేషి. సం. విశే (న. ణీ న) పరులను ద్వేషించువాఁడు.

పరధర్మము. సం. వి. అ. పుం. ౧. ఉత్కృష్టధర్మము. ౨. పరునియొక్క ధర్మము.

(వ్యతి. స్వధర్మము.)

పరధ్యానము. సం. వి. అ. న. ౧. మఱియొక దానియందు మనస్సు ఉంచుట, మఱియొకదానినాలోచించుట. ౨. పరమాత్మధ్యానము.

పరపక్షము. సం. వి. అ. పుం. శత్రుపక్షము

పరపతి=పరపత్తెము. వి. (సం. పరభృతి.) ౧. ఇతరునియొద్ద చేబదులుగా ద్రవ్యము పుచ్చుకొనుట. (శ. ర)

(వ్యవ.) వానికి ఎక్కడను పరపతి పుట్టదు.

౨. అ ప్పియ్యవచ్చు ననెడి విశ్వాసము, నమ్మకము.

(వ్యవ.) పరపతి పోయినంబిదప బ్రదుకుట కష్టము.

క. అప్పులు పుట్టక పరపతి, దప్పి చరింపంగ
వారతగళ్లాతులు మా, న్నప్పిచ్చినవారలు
మా, యప్పులు పెట్టుమని చాల నలజడి
పెట్టన్ రుక్మాం. ౪. ౧౧౦.

పరపత్తెము — పరపతి. వి. ఇతరులయొద్ద చేబదులుగా ద్రవ్యము పుచ్చుకొనుట. (శ. ర.)

(వ్యవ) వానికి ఎక్కడను పరపత్తెము పుట్టలేదు

నేను పరపత్తెము చేసి ఆ వ్యాపారము చేసితిని

పరపదము. సం. వి. అ. న. ౧ ఉత్కృష్టమైన పదవి ౨. పరమపదము, మోక్షస్థానము, ౩ తిరువాతిపదము

(వ్యతి పూర్వపదము)

పరపర. వి. ఖండించుట కోయుట మున్నగువానియం దగుధ్వని కనుకరణము

మా. పరపరచేయు, పరపరయగు

జ. పరపరచేయు, పరపరయగు

పరపరచేయు. స. క్రి. (√పరపర) ఖండితము చేయు; ఉల్లంఘించు, అతిక్రమించు.

ద్వి. ధర బ్రాహ్మణోనవమంతవ్య యనంగఁ,
బరగువాచేదోక్తిఁ బరపరచేసి ...
బస. పు. ౬. ౧౦౯ పం.

పరపరయగు. అ. క్రి. (√పరపర) ఖండితమగు; పోవు, నశించు; తగ్గు

ద్వి. ఈ పాదపద్మంబు వీక్షించుమాత్ర, పా
పంబు లన్నియుఁ బరపరగావె ...
పండితా. పురా. ౯౧. పా.

ద్వి. భక్తులసద్గోష్ఠిఁ బాసి యుండినను, భక్తి
యు భయమును బరపరగావె ...
బస. పు. ౪౩౩౮. పం

ద్వి. పరమార్తి మీమహత్త్వము తలంచినను, పర
సమయములెల్ల పరపరగావె
పండితా. వాద ౧౪౩ పా

ద్వి. పరగు శాస్త్రంబుల పరపరగాక మున్న ..
పండితా. పురా. ౭౭ పా

పరపరాయణము. సం. వి. అ. న. పరంపర + అయనము. (మిక్కిలి గొప్పది యగు స్థానము) అత్యుత్తమ మయిన ఆశ్రయము

సీ. పరమతేజంబును బరగుపదంబును బరమైన
బ్రహ్మంబుఁ బరపరాయ, ణముఁ బవిత్రం
బులు నాఁదగువానికెల్ల పవిత్రంబు ...
భార. అను ౫ ౩౨౨

పరపాకనివృత్తుఁడు. సం. వి. అ. పుం. ౧. (పరులకొరకు అతిథి దేవతాదులకొఱకు) వండుట మానినవాఁడు.) పంచయజ్ఞములను చేయనివాఁడు ౨. ఇతరులు వండినదానిని తినుట మానినవాఁడు, స్వయంపాక నియమము గలవాఁడు

పరపాకరతుఁడు. సం. వి. అ. పు. పంచయజ్ఞ చేయుచు పరాన్నమందు రుచిగలవాఁడు (వీఁడు నింద్యుఁడు)

పరపాడు. అ. క్రి. (పరపు + అరు.) ఒప్పు, ఏసగు.

క. స్వరజలు శర్గజ వితరే, తరవర్గజ లనఁగ
నేతరజ లనంగాఁ, బరపారువర్ణ నాలుగు
వరుసఁ దెలుఁగునకు వాని వలయుం దెలియన్.
కావ్యా. ౩. 30.

పరపు — పఱచే. స. క్రి. (√పరగు) ౧. బాణాదులు ప్రయోగించు.

క. పూరులఁ బరిమార్చి సారథిఁ బొరిగొని కేత
నము నఱకి భూరి శరంబుల్, పఱపి పరిపంధి
దేహం, బఱబ్రేకొఁడు తెఱపి లేనియట్లుగ
జేసెన్ హరి. ఉ. ౧౦ ౭౪

మ. ఊర మేఘమ్ముల జేసి లక్ష్మణుఁడు పై
నొంకొండ నారాచముల్, పఱపన్
భా రా యు. ౯౩౮

క ఈ శరజాతములకు నెన, యే శరజాతములు
గాన మివి బవరములో, నాశరజాతము పఱ
పెడు, నా శరజాతముల నడఁచు నభినవ
మహిమన్ వసు ౫ ౯౯

౨ ప్రవహింపఁజేయు

చ దేవతగంగినేఁ దెచ్చి యుర్విపైఁ, బఱపి నిజ
ప్రసూతి యను ప్రస్తుతి నొందఁగఁ జేసె
సల్లెదన్ .. హరి పూ. ౨ ౮౦

వి ౧ పాతము, పడుట

వ పెనంగ నబ్బలంబు లతని బాణపరం
పరల బలితంపుఁ బఱపునం జేసి
భార ద్రో ౧ ౨౨౨

౨ (బండి. వెం) మీఁది కప్పు

సీ. ఎడలించి మీఁదట నెసఁగెడుపఱ పెల్లఁ
బడఁద్రోచి యడఁకునో ...
హరి. పూ. ౫ ౧౮౨.

సీ. పందిటిపఱపు చాపలపాదల్ విగళితహార
ముక్తాశంక వంటియాటి ..
రా. వి. ౩. ౧౩.

౩. విశాలత, వైశాల్యము

చ. . పదివేల యోజనంబుల పఱపున నున్న
యున్నతంబగు పట్టణంబు దశా ౫ ౧౧౫.

౪ వెడలుపు

ద్వి. ఘన మైనసేతువు గట్టె నీవలుఁడు, అని
శతయోజనం బైపట్టి నిడుపు, పదియోజనం
బుల పఱపును గలిగి ...
రం. రా. యు. ౩౧౨. పా. ౧౮. పం.

(మూ : దశయోజన విస్తీర్ణం శతయోజన మాయ
తమ్ సం రామా. యు ౨౨ ౮౨.)

సీ. పఱపు లోఁతును గల పరిఖతోఁ జొరవును
ఘనమును వగుకోట గలిగి ...
భార శాం ౨ ౩౭౩

౫ పొడవు

సీ ముప్పదియోజనంబుల వెడలుపును వేఁబది
యోజనంబుల పఱపు గలిగి, శాలివనము
మించు వరాహ. ౧౦ ౨౨౭.

౬ శయ్య

క. పఱమేకుఁడు దసయూరులు, పఱపుగ నొన
రించి వానిపైఁ దచ్చిరముల్, పసుపలిగ శత
సుదర్శన, ఖగధారానిహతిఁజేసి గ్రక్కునఁ
దునిమెన్ నాగ. అగ. ౪. ౪౦౦.

పగడపుఁగోళ్ల పట్టెమంచములు పఱపు గల
కుంకుమ పూఁబరపులు. దశా ౧ ౧౪.

సీ. విరిశయ్యనా నంచగిరుల తెమ్మెరఁగ్రోలు పఱ
పైన చిల్వరాపఱపు పైని. దశా. ౪. ౧౦౩.

౧ విధము, రీతి.

క. అరదములు నవరణతతోఁ బఱ పై రొంకొ్క
క్క యూరిపఱపున నరిగెన్ .
భాగ భీష్మ. ౧. ౯౪.

(విశే.) ౧, విరివిగలది, విశాలమైనది.

ద్వి చెన్నారు, మురుగులతోఁ బ్రాఁకి
చుట్టురాఁ బ్రబలి పఱ పైన గురివెంద పందిటి
క్రింద ... ద్వి. హరిశ్చ. పూ. ౮౮౨.

సీ. ... పఱ పైనచిల్వరాపఱపుపైని
దశా. ౪. ౧౦౩. భాగ భీష్మ. ౧. ౭౪.

౨ అధికము, గొప్పది; గాఢము.

సీ. ఖురపుటధ్వనులతోఁ బఱ పైన హేషితఘో
షముల్ భూధర గుహాలనిండ . .
భా. రా. యు. ౧౪౨౪.

మ పర పరుష్యం బరిభోగవాంఛ దడవం బాలస్యనిద్రాదరతుల్ ... ఉ హరి ౫ ౧౦౦

క. గురుతరతిమిరము గవిసెం, బర పగు నడురేయి వేళఁ బరువడి తోడన్
భా రా. యు ౧౫.౨౪

3 బహుళసంఖ్యాకము; అసంఖ్యాకము

ఆ అర్కుఁ బొంగి క్రొంకి యతఁ డాలమందలు, పగపు లైన రొమ్ముల కరిగి యరిగి
భార అను ౧. ౨౫౪

క మగతిర్యఙ్మనుజస్థా, వరరూపము లగుచుఁ గర్మవాసన చేతం, బర లైన మిశ్రయోనులఁ, దిరముగ జనియించి సంసృతిం గైకొని తాన్. భాగ 3 ౯౦౫

౪ చదును, సమము, ఎచ్చుతగ్గు లేనిది

ఉ అత్తితి బాటసాగ్గపగ లైన భువిం బనువారి నత్తిక . శుక ౨ ౧౪

గీ. పయనములం బోవు పథికుల పాదములకుఁ, బరపు గనిపింపఁ బఱవగు పఱపు లగుచు
ఉ గా ౬ ౫

పరపిండము. సం. వి అ పుం ఒకరింటికూడు, ఇతరులు పెట్టు అన్నము

పరపిండరతుఁడు. సం విణ (అ ఆ అ.) పరాన్నభోజి, ఒకరింటికూడు తినువాఁడు

పరపిండాదుఁడు. సం విణ (అ ఈ అ) పరాన్నభోజి, ఒకరింటికూడు కుడుచువాఁడు - వి అ పుం. భృత్యుఁడు.

పరపుకరము. వి (పరపు + కరము) నమస్కార విశేషము

గగడ రసికత వీక్షాగణ్యాశయావపు వరరాఘవు లకు పరపుకరం బని హంస. ౪ ౨౧౩.

పరపురంజయుఁడు. సం. వి. అ. పుం. — శత్రు పట్టణములను జయించువాఁడు — శూరుఁడు, వీరుఁడు.

పరపురుషుఁడు. సం వి అ పుం ౧ లాఁతివాఁడు, పెఱవాఁడు, అన్యుఁడు. ౨. పురుషోత్తముఁడు, విష్ణువు. 3. తనభర్తకంటె పరుఁడైన పురుషుఁడు

పరపుష్ట. సం వి ఆ. స్త్రీ. ౧. ఆఁడుకోయిల. ౨. వేశ్య 3 బదనిక † (ఆ. ని.)

పరపుష్టమహోత్సవము. సం. వి. అ పుం — కోకిలకు మహోత్సవము గావించునది—మామిడిచెట్టు (వాచ)

పరపుష్టము. సం. విణ. (అ. ఆ అ.) అన్యముచేఁ బోషింపఁబడినది—వి అ. పుం. కోయిల.

పరపూర్వా. సం వి ఆ స్త్రీ ౧. పరుఁడు - ఇరు డున్న భర్తకంటె నితరుఁడు - పూర్వభర్తగాఁ గలది ౨ అపకృష్టుఁడగు తనమగనిని విడిచి యుత్కృష్టుఁ డగు మఱియొకనిని బొందిన యాఁడుది.

శ్లో పతిం హిత్వాపకృష్టం స్వ ముత్కృష్టం యా
నిషేవతే, నింద్యైవసా భవే ల్లోకే పరపూ
ర్వేతి చోచ్యతే — (వాచ)

పరప్రపౌత్రుఁడు. సం వి. అ పుం వృద్ధప్రపౌత్రుఁడు, ప్రపౌత్రుని కొడుకు.

పరప్రతినప్త. సం వి ఋ పుం వృద్ధప్రపౌత్రుఁడు, ముమ్మనుమని కొడుకు

పరప్రేష్యుఁడు. సం వి అ. పుం దాసుఁడు, బానిసవాఁడు

పరబ్రహ్మము. సం. వి న న ౧ పరమాత్మ ౨ పరబ్రహ్మప్రతిపాదకమగు ఉపనిషద్భేదము

పరభాగము. సం వి. అ పుం ౧ అన్యునియంశము, పరునిపాలు. ౨ పశ్చాద్భాగము వెనుకటిభాగము. 3 శేషభాగము. ౪ గుణోత్కర్షము ౫ సుసంపత్తి మంచిసంపద. ౬. అతిశయము, ఆధిక్యము.

పరభాగిల్లు. సం. అ. క్రి. అతిశయిల్లు.

వ. ...ఈ హూహూ హాహాశ్వరుల పురోభాగమునం బరభాగిల్లుచు నఖిలామరపరివృతుండై పేరోలగం బుండి మహాసురాగంబున . ఈ సం. ౧౦ ౪౪౪.

పరభావ. సం. వి. ఆ. స్త్రీ. అన్యభావ.

పరభుక్తము. సం. విశే. (అ. ఆ. అ.) అన్యునిచే ననుభవింపఁబడినది.

పరభృత. సం. వి. ఆ. స్త్రీ. ఆఁడుకోయిల

పరభృతము. సం. విశే. (అ. ఆ. అ.) మఱియొకదానిచేఁ బెంపఁబడినది. - వి. అ. పుం. కోకిలము (కోకిల తన గ్రుడ్లను పొదుగఁ జాలక కాకి గ్రుడ్లను దొలఁగఁ బుచ్చి దాని చోటఁ దన గ్రుడ్లు నిడు ననియు కాకి దానిని దన గ్రుడ్లని పొదిగి పిల్లను జేయు ననియుఁ బ్రసిద్ధి)

పరభృత్తు. సం. విశే. (త్) ఇతరులను పోషించునది. వి. త్. పుం. - కోయిలపిల్లను పోషించునది - వాయసము, కాకి.

పరమగతి. సం. వి. ఇ. స్త్రీ. (ఉత్కృష్టమైనగతి) ౧ మోక్షము ౨ ఉత్కృష్టమయిన ప్రాపు, గొప్ప ఆశ్రయము.

పరమతము. సం. వి. అ. న. ౧. పరుని మతము ౨. ఇతరమైన మతము

పరమపదము. సం. వి. అ. న. ౧ ఉత్తమమైన పదవి, ఉత్తమస్థానము ౨ వైకుంఠము ౩. మోక్షము.

పరమపురుషుఁడు. సం. వి. అ. పుం. ౧ ఉత్తమపురుషుఁడు. ౨, పరమాత్మ ౩ పురుషోత్తముఁడు, విష్ణువు.

శ్లో. పయఃపారావారం పరమపురుషోఽయం మృగయతే . . భోజచరిత్రము.

పరమపూరుషుఁడు. సం. = పరమపురుషుఁడు.

పరమప్రఖ్యుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) మిక్కి ప్రసిద్ధుఁడు.

పరమబ్రహ్మము. సం. = పరబ్రహ్మము

పరమము. సం. విశే. (అ. ఆ. అ.) ౧ ఆద్యము ౨. ఉత్కృష్టము ౩. ప్రధానము, ముఖ్యము ౪. అత్యంతము, మిక్కిలి యైనది

పరమరసము. సం. విశే. (అ. ఆ. అ.) ఎక్కువ రసము గలది - వి. అ. పుం. - పలుచని మజ్జిగ (శ. ని.)

రమర్మజ్ఞుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) పరుల మర్మములు తెలిసినవాఁడు

పరమర్షి (ఋషి). సం. వి. ఇ. పుం. గొప్ప ఋషి

పరమహంసుఁడు. సం. వి. అ. పుం. ౧ ఉత్తమపదము నొందిన సన్న్యాసి

(సన్న్యాసులు: — కుటీచకుఁడు, బహూదకుఁడు, హంసుఁడు, పరమహంసుఁడు - అని నాలుగు తెగలవారు - అందు "పరమహంస స్త్రీదండం చ గజ్జాం గోవాల నిర్మితామ్, శిఖాం యజ్ఞోపవీతం చ నిత్యం కర్మ పరిత్యజేత్" అని పరమహంస లక్షణము.)

౨ పరమాత్ముఁడు (పక్షివాచకమగునపుడు 'పరమహంసము, పరమహంస' అని రూపములు)

పరమాణువు. సం. వి. ఉ. పుం. సూక్ష్మముల కంటె సూక్ష్మమైన అణువు (కిటికీలలోఁ జొచ్చు సూర్యకిరణమందలి సూక్ష్మమగు రేణువునందలి అంశభాగము (ముప్పదియవ భాగము - అని కొందఱు)

పరమాత్మ (ము). సం. వి. న్. పుం. పరబ్రహ్మము.

పరమాత్ముఁడు. సం. = పరమాత్మ.

పరవానా (సా). వి. (హిం. ఫరమానా) అధికారి లంపు ఆజ్ఞా పత్రము; ఆజ్ఞ

గీ. ప్రాణనాయక యిటు చూడు పరులఁగూడి,
పాయకుఁ దటంచు పరులకుఁ బల్కు తేజి,
పాదుషాహి శికా చేసి పంపుకాగి, కంపు
పరమాన కోశి సుధాకరుండు.

దశా ౩ ౪౫

పరమానందము. సం. విణ. (అ. ఆ. అ.) ఉత్కృష్టమగు ఆనందము కలది. - వి. అ. పుం. ౧. ఉత్కృష్టమగు ఆనందము. ౨. (ఉత్కృష్టమైన యానందమే స్వరూపముగాఁ గల) పరబ్రహ్మము.

పరమానందుఁడు. సం. వి. అ. పుం. పరమాత్ముఁడు, దేవుఁడు (ఉత్కృష్టానందమే స్వరూపముగాఁ గలవాఁడు అని కొందఱు, ఉత్కృష్టానందము కలవాఁడు అని కొందఱు)

పరమాన్నము. సం. వి. అ. న. ౧. శ్రేష్ఠమగు అన్నము. ౨. పాలు పోసి వండిన యన్నము, పాయసము, క్షీరాన్నము.

పరమాపత్తు. సం. వి. ద. స్త్రీ. గొప్ప ఆపద.

పరమాయువు(స్సు). సం. వి. స. న. శాస్త్రోక్త పరిపూర్ణజీవితకాలము

(మనుష్యులకు, గజములకు ౧౨౦ సం. ౫ రాత్రులును. గుఱ్ఱములకు ౩౨ సం. కుక్కలకు ౧౨ సం. గాడిదలకు ౨౫ సం. వృషభములకు, మహిషములకు ౨౪ సం. పరమాయువని శాస్త్రము.)

పరమాయుషము. సం. వి. అ. పుం. అసనము, వేఁగిస. [illegible].

పరమార్థము. సం. వి. అ. పుం. ౧. యథార్థము, సత్యము, తత్త్వము.

ఉ. ఇమ్ముగ నాత్మరక్ష విధియించు విధంబున
మంత్రరక్షయు, తన్మహిమఁ దేజఁగా
వలయుఁ దత్పరిరక్షణశక్తిఁ జెల్లగా, రక్షములం
సిద్ధిఁ బొందుఁ బరమార్థము...

భార. ఆది. ౬. ౧౧౦.

౨. పరమ ప్రయోజనము. ముఖ్య ప్రయోజనము ౩. ఉత్తమధనము. ౪. (శబ్దాదుల) ప్రధానమగు అర్థము.

పరము¹. వి. ౧. కూబరము

గీ... తిగుఁ గూబరమ్ము పరము నాఁగ ..

ఆం. భా. ౨. ౨౦౨

౨. కట్టెబండిమీఁది పఱుపుమ్రాను, చట్రము నిలుపుకమ్మి. (శ. ర. చా.)

క. శకటము మారిపన్నిన దివిఁ, బ్రకటం
బైరయగసి యొసఁగఁ బరమున గండ్లన్,
వికటంబుగ నేలం బడె,...

భాగ. ౧౦. పూ. ౨౫౧.

సీ. ఎదలించి మీఁదట తెనఁ గడిపరమెల్లఁ
బడఁద్రోచియదరఁడునో పారి. పూ. ౫. ౧౪౨. వరాహ. ౫. ౧౦౭.

౩ బండిమైఁ బిఱచెడిగూడు.

సీ. కరుతారినించి సింగములు గట్టిన కపురంపుట
వంకిపరంపు బండ్లు చంద్రా. ౨ ౪౧.

పరము². వి. అనశనవ్రతము, ప్రాణాచారము. (శ. ర.) దీనికి వ్యుత్పత్తియందుఁ 'ము' వర్ణలోపము - చూ. పరగడుపు జ: పరగడుపు

పరము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. అన్యము, వేఱైనది; భిన్నము. ౨. దూరము, దవ్వైనది. ౩. ఉత్తరము, మీఁదిది. ౪. సమనంతరము, వెంబడి వచ్చునది, తర్వాత వచ్చునది. ౫. మేలైనది, శ్రేష్ఠము. ౬. ఎక్కువైనది, అధికమైనది. (ఇది శతపత్రాది సంఖ్యావాచకములకుఁ బూర్వపదముగానుండి సమసించినపుడు ముఖ్యా

గమము వచ్చిఁ పరన్, అని రూపమగును. పరోరజస్సు మున్నగుచోట్ల సంఖ్యావాచకేతర పదములతో సమసించినపుడు గూడ ఈకార్యము కానఁబడుచున్నది.)

౭. (ప్రతికూలము, విరుద్ధము వ (శరీరాదుల) వెనుకటిది. (వ్యతి. పూర్వము)—శ్లో: దంతివాసనీసమానగుణశ్రీః సమ్ముఖో ౽పి పరభాగమవాప. శిశు ౧౦ ౭౭.

(సమ్ముఖోపిసన్ పరభాగం = గుణోత్కర్షం తథా పశ్చాద్భాగం చా వాప ఇతి...సమ్ముఖ పరాఙ్ముఖత్వ యోశ్చవిరోధః —అని వ్యాఖ్య)

—వి. అ న ౧. బ్రహ్మము ౨ మోక్షము ౩ పరలోక సౌఖ్యము

గీ . భూవిభుఁడు ప్రజలను రక్షణము సేయ
నిహముఁ బరంబుఁ గల్గు...
భార శాం ౫ ౨౯౭.

క చంపఁగ నోడఁబడు దు, ర్మతి కిహముం
బరముఁ గలదె మదిఁ బరికింపన్.
భార ఆది ౬ ౨౪౧

౪ పరలోకము

ఆ అట్లు కాశికయని ప్రియంబుమై వీడ్కొని,
జాజలియును జనిరె రాజవర్య, యిహము
పరముల నెసక మెసఁగ సౌఖ్యము తులా,
ధారుఁడును సమున్నతత్త్వ మొంది
భార శాం ౫ ౨౫౪

గీ ఏల చింతింపనిహమునం దెల్ల సుఖము,
లనుభవించితి మధురా మహాపురమునఁ,
బరమునందు విముక్తి సంపదయుఁ గలిగె ...
కాశి ౩ ౧౨౭

౫. బ్రహ్మయొక్క ఆయువు. ౬. శత్రుకులము.

క్రి. (ప్రై. వి.)—అవ్య ౧ కేవలము, అద్వితీయము. ౨. అతిశయము.

(౧. శ్లో. పరస్స్వాదుత్తమాంశ్యార్థ వైరి దూరేషు కేవలే, పరమవ్యయ మిచ్ఛంతి. విశ్వ నిఘంటువు.

౨. శ్లో. శ్రేష్ఠాన్యదూర శ్రేష్ఠేషు పరశ్చాన్యద్వాచ్య లింగకః, పరోరిః పరమాత్మా చ కేవలేపర మవ్యయమ్ నానార్థరత్నమాల.

౩ పరం అతిశయే అవ్యయమ్. అని పరంపరాక శబ్దము క్రింద భానోజి దీక్షిత కృతామర వ్యాఖ్య, దీనినిబట్టి మాంతావ్యయ ముండుటచేత 'పరంజ్యోతి, పరంధాముఁడు' మున్నగునవి సాధువులగును)

పరమృత్యువు. సం వి ఉ పుం.—ఇతరుల వలన మృత్యువు కలది; ఇతరులు చంపకున్న చిరకాలము జీవించునది—వాయసము, కాకి.

పరమేశుఁడు. సం = పరమేశ్వరుఁడు.

పరమేశ్వరుఁడు. సం వి అ. పుం ౧ పరమాత్మ, పరబ్రహ్మము ౨. విష్ణువు ౩. శివుఁడు. ౪. ఇంద్రుఁడు ౫ చక్రవర్తి

పరమేష్ఠి. సం వి న్ పుం ౧. (సత్యలోకవాసి) చతుర్ముఖబ్రహ్మ ౨ శివుఁడు. ౩ విష్ణువు ౪. సాలగ్రామ మూర్తిభేదము. ౫ జినుఁడు

పరమేష్ఠిని. సం. వి ఈ స్త్రీ బ్రాహ్మి, సరస్వతి

పరమేష్ఠుఁడు. సం వి అ పుం ౧ (సత్యలోకమందుండువాఁడు) చతుర్ముఖబ్రహ్మ ౨. పరమాత్మ, బ్రహ్మము

పరమైశ్వర్యము. సం. వి. అ న. ఉత్కృష్టమైన ఐశ్వర్యము.

పరరూపము. సం. వి. అ. న. (వ్యాకరణ) సంధి చేయునపుడు పూర్వపరస్థానముల కాదేశముగా వచ్చు పరవర్ణము.

పరలోకగమనము. సం. వి. అ. పుం. (పరలోకమును బొందించునది) మరణము, చావు.

పరలోకము. సం. వి. అ. పుం. ఇతరలోకము. (స్వర్గాది)

పరలోక విధి. సం వి ఇ పుం. మృతునకు ఉత్తమలోకప్రాప్తికై చేయు కర్మము, ఉత్తర క్రియ

పరవంజో. స. క్రి క్రమ్ముకొను, ఆవరించు.(శ ర) —చూ పరవంజాకొను జ: పరవంజాకొను

పరవంజోకొను = పరవంజో. (పరవంజా+కొను —స్వార్థమున)

వ .. చేరువం బోవ దూరంబుగాఁ బరవంజా
కొని యున్నతిచ్ఛాయం గాల్యానం గోరి
తదగ్రంబున నిల్చి యుండె . శేం పంచ
౧ ౪౬౯. (చి. ని పా)

ద్వి. తన సేయు సేద్యమంతయుఁ బరవంజా, కొని
తానె సేయుకొన్నఁ గూర్మితోడ. ద్వి
పరమ. ౪. ౨౭౯ పా. (చి ని పా)

పరవంతుఁడు. సం. విణ. (త్. వతి. త్) పరాధీనుఁడు, అస్వతంత్రుఁడు

పరవశము. సం. విణ (అ ఆ అ) పరాధీనము

పరవశుఁడు. సం విణ. (అ. ఆ అ.) పరాధీనుఁడు, ఇతరులకు లోనైనవాఁడు

పరవశ్యుఁడు. సం. = పరవశుఁడు

పరవాణి. సం వి. ఇ పుం. ౧. ధర్మాధ్యక్షుఁడు, న్యాయవిచారణకర్త. ౨. సంవత్సరము. ౩. కుమారస్వామి వాహన మగు నెమిలి.

పరవాదము. సం వి. అ పుం. ౧ పరులు చెప్పుకొనెడి మాట. ౨. ఉత్తరవాదము.

పరవాది. సం. విణ. (న్. నీ. న్.) ప్రతిపక్షి. ఆక్షేపకుఁడు, ఉత్తరవాది.

పరవాది. విణ. అక్రకొట్టు. (శ. ర. చి. ని.)

రగడ. మితిలేని కేను సామెతచేసి విరవాది,
యితరలతికల మరఁగి రోఁగు నది పరవాగి.
మనుచ. ౩ ౧౪.

సీ. తరియింతు నెటువలెఁ బరవాది విరవాది
నెఱవాది కావుల మెఱయు గాడ్పు ...
చంద్ర ౪ ౧౧౪.

[illegible]

పరవాళులు. వి ధారాగృహములో యంత్రముఖమున జాఱు జలధారలు, తరువోజ బలువిడిగొని జాఱు బాష్పోదకముల బాలకన్గవ కేఁదిపరవాళు లొప్ప ను సం ౫ ౫౧౧.

పరవ్రతుఁడు. సం. వి అ పుం ధృతరాష్ట్రుఁడు

పరశము. సం. వి. అ. పుం స్పర్శమణి, పరుసవేది (దీని స్పర్శముచేఁ దక్కినలోహములు బంగా రగు నందురు.)

పరశు(వు). సం వి ఉ పుం (శత్రువును బంపునది) ౧ పరశ్వధము, గండగొడ్డలి ౨. అస్త్రము, ఆయుధము

సీ తునియునో పరశుచేఁ దునియుదో వృక్షంబు
తునియు నీ వృక్షంబు తునిమె పరశు, వు...
ఉ హరి ౨ ౧౪౬.

౩. వెలిగారము, టంకణము (వై. ని) ౪. వజ్రము (శే ని)

పరశుధరుఁడు. సం విణ (అ ఆ అ) గండగొడ్డలి ధరించినవాఁడు . వి అ పుం ౧ పరశురాముఁడు ౨. వినాయకుఁడు

పరశురాముఁడు. సం వి అ. పుం ఒకానొక భగవదవతారమూర్తి. (జమదగ్ని ఋషికి రేణుకాదేవియందుఁ బుట్టినవాఁడు.)

పరశ్వధము. సం. వి అ. పుం పరశువు, గండగొడ్డలి

పరశ్వస్. సం. అవ్య. న్ ఎల్లుండి. (సద్యస్—సద్యము అయినట్లు పరశ్వము అని అగును అని తోఁచెడిని. లేదా సమాన పూర్వపదముగా నుపయోగింపవచ్చును.)

పరశ్శతము. సం. విణ. (అ. ఆ. అ.) నూటికంటె అధిక పరిమితిగలది. (సంఖ్య, సంఖ్యేయము)

పరష్షష్టి. సం. విణ. (ఇ.) అఱువదికంటె యెక్కువగు (సంఖ్య, సంఖ్యేయము).

పరస=పరుస. వి. ౧. తీర్థమునకు వచ్చు జనసమూహము. (శ. ర.) ద్వి. బసవలిఙ్గం జేరు పరసయనంగఁ, బసిగొని యిలఁ గ్రిక్కిరిసి వచ్చువారు. బస. పు. ౨. ౧౪౫ పం.

౨. ఒకజాతి బిచ్చగాఁడు

వ... పరసలుం పడిగెవారు కంచికావళ్ళవారు పరంగు లింగిబీనులుం పరానులుం...

హంస. ౩. ౭౯

పరసాత్కృతము. సం. విణ. (అ. ఆ. అ.) పరుని యధీనముగాఁ జేయఁబడినది

పరసు=పరుసు. వి. విధము.

క. నరకాతురుఁ డగు కిల్బిషు, పరసున నరకుండు దలఁకె.

హరి. ఉ. ౪. ౧౫౭

క. క ప్పెసఁగుచున్న సున్నని, చిప్పలలో స్వాతి వానచినుకులు ముత్యై, చొప్పునఁ బడు నప్పరసున, నొప్పాదవును మూర్తికంబు లొక్కొక భంగిన్

రత్న. ౪౫.

పరసేవ. సం. వి. ఆ. స్త్రీ. ఇతరుని సేవించుట.

పరస్త్రీ. సం. వి. ఈ. స్త్రీ. పరకీయ, పరుని భార్య

పరస్పరజ్ఞులు. సం. వి. అ. పుం. బ.—అన్యోన్య మెఱిఁగినవారు - స్నేహితులు

పరస్పరము. సం. విణ.—అన్యోన్యము

పరస్మైపదము. సం. వి. అ. న. క్రియాఫల మన్యుని చెందునని తెలుపు క్రియాపదభేదము— (వ్యతి.- ఆత్మనేపదము)

పరస్వంతము. సం. వి. త. పుం. అరణ్యమహిషము. (వై. ని.)

పరస్వథము. సం.=పరశ్వథము.

పరస్వము. సం. వి. అ. పుం. న. పరుని ధనము

పరస్సహస్రము. సం. విణ. (అ. ఆ. అ.) సహస్రముకంటె యెక్కువ పరిమితి గలది. (సంఖ్య, సంఖ్యేయము)

పరహాఁడు. సం. విణ. (క. ఘ్నీ. క.) పరులను జంపువాఁడు.

పరా. సం. అవ్య. ౧. వెనుక (పరావృత్తము= వెనుకకు మరలినది)

౨. ప్రాతికూల్యము, వ్యతిరేకము. (పరాజయము)

౩. పోవుట (పరాసువు=పోయిన ప్రాణములు కలది.)

౪. అత్యంతము (పరాహతము=మిగుల కొట్టఁబడినది)

పరాంగము. సం. వి. అ. పుం. దేహముయొక్క వెనుకటి భాగము

పరాకము. సం. విణ. (అ. ఆ. అ.) వరాకము, అల్పము, కుత్సితము. - వి. అ. పుం. ౧. కత్తి ౨. ప్రాయశ్చిత్తరూపమగు వ్రతభేదము ౩. రోగ విశేషము

పరాకరణము. సం. వి. అ. న. నిరాకరణము, త్రోసివుచ్చుట

పరాకు. వి. (హి. పరాహ్) ౧. ఏకాగ్రత, సావధానత.

గీ. తమ్ములము సేయుచో నొక్క తలిరుఁబోఁడి గాఁకమూరునిఁ జూచు పరాకుకతన,..

శైవ. ౬. ౬౩

(శ్లో: విలోకయ శైశాగ్ర విలోచనోత్పలా-

సం. శైవ. ౧౫. ౪౪)

శా. పూజాదంభమున న్పరాకువెంబడిం దుఁ దూఁ బోఁడి నీరుద్రాదిచేఁ, దోఁజాతావళి మూర్ఖ శాస్త్రసరణిన్ దూలి స్వైర ప్రాప్తి...

ఆము. ౫. ౧౪౯.

గీ. రమణిరమణీయాకారములపైఁ బరాకుచేతఁ, జవి యెఱుంగఁడు వర్ణించు నవి యెఱుంగఁడు,...
విజ. వి ౨. ౧౫౪, కళా 3, ౧౫౪

౨. తత్పరతను దెల్పుమాట, హెచ్చరికను దెల్పు మాట

గీ అంతకంతకు నతివేగ మగ్గలింప, రాగ వాగ యెచ్చరిక పరాకు జెయ్య, యనుజనులు తిచ్చవడి తమ పని మఱవఁగఁ, బరగు నమ్మేటి పెంపరాకు ప్రౌఢికతన
ప్రభా ౨ 33

గీ. రాజవర్య పరాకజారమున దొరలు, గాచినా గని హెగ్గడికత్తె దెలుప. కువల ౨ 3
ఉ రా ౧ ౧౪౦

3 అనవధానత, ఏమఱిపాటు.

సీ. ఏమఱిపా టన నేమఱిక యనఁ బొరపా టనఁ బరా కనఁ జనుఁ బ్రమాదము
ఆం భా ౧ ౧౩౯

క. వనిత నృసింహేంద్రుఁ బరాకునఁ జేర్కొని శిరము వంచుకొనుట... నరస 3. ౨౩.

ఉ. అయ్య పరాకు మాని దెలియన్ విను ..
సారంగ. ౧. ౬౬.

సా అడిగిన చిరాకు అడుగకున్న పరాకు

౪. ఉపేక్షాభావము, ఉదాసీనత

వ...అని వర్ణించుచుండ దమయంతి...పరాకు వహించియుండె నవ్విధం బా కాశీరాజనకుం గ్లేశావహ మయ్యె... సైవ. ౫ ౧౦౬

సీ నుడిసిన పెంగ మెత్తి చూడకుండు పరాకు కునుకుబాఱుని పైనఁ గునిటుఁ జేయు.
ఆము. ౧౫౯, విజ. వి. ౧. ౬౫

౫ పైమఱపు, వివశత్వము.

ఉ...అచ్చపురాకఁజోండ్ల పెఱయందమునందె మనంబు నిల్పి పై, యచ్చర దానవప్రవరు లచ్చెరువాటు పరాకఁ జెందుచున్.
దశ. ౨. ౨౪౧.

(వ్యవ) వానికి సంధి యొత్తినగ పరాకుమాటలు ప్రారంభించినది.

౬. అసత్యము

క. ఈకల నిజహో కాక ప, రాకో చోద్యముగు ...లుగలకే, నాకల యొన్నఁడు నిక్కల, గాకుండఁగ నిటు పరాకుగాఁ బనిగలదే
విప్ర 3 ౪౫

పరాకుదెల్పు= పరాకు పరాకను

సీ సాగను నిద్దపుఁ గమ్మమగటాల ధళధళక్ ప్రబలాక్షిరుచిఁ బరాకు దెల్ప. శుక. ౧ ౨౦౦ (సేవచేయు అని భావము)

జ : పరాకుచేసికొను, పరాకుపడు, పరాకుచేయు

పరాకుచేసికొను. అ క్రి (√ పరాకుచేయు) ఉపేక్షాభావము వహించిన ట్లుండు, వినిపించుకొన నట్లు నటించు.

వ అని యనేకప్రకారంబులఁ దనమనోను రాగంబు తేటపడం బలికినఁ జెలుల నరయు నెపంబునం బరాకుచేసికొని ..
విజ. వి ౨. ౨౦౦

పరాకుపడు. అ క్రి (√పరాకు) ప్రమాదపడు (శ.ర)— స. క్రి. మఱచు. (వ్యవ) ఈ తొందరలో ఆ విషయము పరాకుపడితిని

పరాకు(చే)సేయు. స. క్రి. (పరాకు+చేయు)

౧. ఉపేక్షచేయు.

చ చెనకి నుపక్రమించుఁ బతిచెంతఁ దొలంగఁగఁ జూచు నాతి యవ్వనితఁ బరాకు చేయు జనవల్లభుఁడు .. కకు. ౪ ౧౨

క. నీవార్తఁ దెలిపినప్పుడె, భావమునఁ గృపావివేకపద్ధతి మెఱయం,గా విసెఁ బరాకు సేయక, శ్రీవల్లభుఁ డానతమునఁ జేఱంవ వొయ్యాలయన్. శుచేళ. ౨. ౬౦

క...కెంజిగు, రాకుఁ గని పరాకుసేయు నార పదంబుల్ విజ. వి. ౧. ౬౫. (ఇట కొంచెము ద్యోతకము)

౨ ప్రకృతవిషయమునుండి మరల్చు, మఱపు కలిగించు

౪. మనసిజుఁ డదయుఁడు శరమేసిన నేమగునో పరాకుసేయుద మనుచున్.

కువల. ౩ ౧౧౫

౩. (సేవకులు ప్రభువులను) హెచ్చరించు

గీ చూడకె మొగంబు ద్రిప్పి మాటాడ విభుడు, చేదిగిచి పట్టుక పరాకుచేసినపుడె, యేవి పుట్టునో కైలాట మింకమీఁద, మగువ దయ లేక విడవాకఁ దగునె నీకు

విజ వి ౨ ౧౬౭

పరాక్కు. సం విణ (చ్ చీ చ్) ౧. ప్రతిలోమగామి. పెడమొగమైనది, వెనుకకు తిరిగినది, పరాఙ్ముఖము ౨ ప్రతికూలము, వ్యతిరిక్తము ౩ మీఁదనున్నది (ఎగాగ్లోకము) ౪ పరగామి, మఱొకటిని బొందునది ౫ బాహ్యపదార్థములను దెలుపునదై ప్రత్యగాత్మకు భిన్నమయినది. (శ్రోత్రాదీంద్రియములు) వి. చ్ పు ప్రత్యక్షగమ్యముగానిది (పరుని ఆత్మాది)

పరాక్పుష్పి. సం వి ఈ స్త్రీ ఉత్తరేను, అపామార్గము

పరాక్రమము. సం వి అ పుం ౧. వీర్యము, శౌర్యము ౨. దేహబలము దేహసామర్థ్యము ౩ ప్రయత్నము, పూనిక

పరాక్రమి. సం విణ (న్ నీ న్) పరాక్రమము కలవాఁడు.

పరాక్రమించు. సం అ క్రి విక్రమము చూపు, శౌర్యముచూపు, బలముచూపు.

చ. తన భుజశక్తి లేక యెుఱదర్పము యీఁది పరాక్రమింపవచ్చిన నది యెల్లనే...

భార. ఉద్యో. ౪. ౨౦౪.

ఉ. మాల్యవంతుఁ డే, కిటి ముకుందు నొంచి యగకె నిలు వంచు ఖగేంద్రుపైనము నిర్ఘాతముఁ బోలు ముష్టిహతి ఘట్టన చేసి పరాక్రమించినన్ ఉ. రా. ౨. ౧౦౩.

పరాక్రాంతి. సం వి ఇ. స్త్రీ పరాక్రమము

పరాక్రాంతుఁడు. సం విణ (అ ఆ. అ) ౧ పరాక్రమించినవాఁడు. ౨. పరునిచే ఆక్రమింపఁబడినవాఁడు. ౩ ప్రతి నివృత్తుఁడు, వెనుకకు మరలిన వాఁడు

పరాగతము. సం విణ (అ ఆ అ) ౧. వెనుకకుఁ బోయినది ౨ మృతము, మరణించినది ౩ వ్యాప్తము; క్రమ్మఁబడినది ౪ (పర + ఆగతము) వెనుకకు వచ్చినది, తిరిగి వచ్చినది

పరాగమము. సం వి అ పుం ౧ వెనుకకుఁ బోవుట ౨. చావు ౩ (పరా + అగమము) వెనుకకు వచ్చుట, మరలి వచ్చుట ౪ శత్రువుల రాక, పగవారు దండెత్తి వచ్చుట

పరాగము. సం వి అ. పుం ౧. పుష్పరజస్సు, పుప్పొడి. ౨. పొడి, ధూళి, దుమ్ము ౩. స్నానీయ ద్రవ్యము, నలుఁగుఁబిండి. ౪ ఉపరాగము, గ్రహణము ౫. చందనము ౬. స్వచ్ఛందగతి, విచ్చలవిడిగాఁ దిరుగుట ౮ ప్రసిద్ధి, ఖ్యాతి

పరాఙ్ముఖుఁడు. సం విణ (అ. ఈ. అ) ౧. విముఖుఁడు, పెడమొగము పెట్టినవాఁడు (వ్యతి - అభిముఖుఁడు). ౨. క్రియాదులందుఁ బ్రతికూలముగా ఆచరించువాఁడు ౩ పనిసేయకుండువాఁడు. ౪. ఒల్లనివాఁడు

పరాచేకము=పరియాచేకము. వి. పరిహాసము ఎకసక్కెము. (గ్రా. వి అని శ. ర.)

గీ. అని పరాచికమాడుచు వరుల పీటఁ,బుత్త

శుకచరిత్రము. ౧. ౮

పరాచితుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) పరపుష్టుఁడు, ఇతరులచేతఁ బెంపఁబడినవాఁడు. - వి. అ. పుం. బానిస వాఁడు.

పరాచీనము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. పరాఙ్ముఖము, పెడమొగము పెట్టినది. ౨. ఉత్తరకాలభవము, భావికాలమునఁ గలుగునది

పరాజయము. సం. వి. అ. పుం. ౧. పరాభవము, అపజయము, ఓడుట ౨. ఓడించుట ౩. దయ్యుట, అలయుట (అధ్యయన పరాజయము—చదువువలన దయ్యుట)

పరాజితుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) పరాజయము నొందినవాఁడు

పరాజిష్ణువు. సం. విణ. (ఉ.) ౧. ఓడించువాఁడు, జయశీలుఁడు ౨. ఓడువాఁడు

పరాణస. సం. వి. ఆ. స్త్రీ. (పరా + అన్ + అస—మిక్కిలి బ్రతికించుటకు సాధనమైనది), వైద్య-చికిత్స (వాచ.)

పరాత్పరుఁడు. సం. వి. అ. పుం.—ఉత్కృష్టుల కంటె ఉత్కృష్టుఁడు-పరమేశ్వరుఁడు

పరాత్ముఁడు. సం. వి. న్. పుం. ౧. పరమాత్ముఁడు ౨. పరునిజీవుఁడు.

పరాదనము. సం. వి. అ. న. (పరము=ఎక్కువగా—తినునది) పారసీకదేశపు గుఱ్ఱము (అరేబియాదేశపు గుఱ్ఱము, అని కొందఱు)

పరాధి. సం. వి. ఇ. పుం. ౧. (పరబాధాకరము) వేఁట. ౨. అధిక మగు మానసిక వ్యథ.

పరాధీనుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) అస్వతంత్రుఁడు, ఇతరులకు లోఁబడినవాఁడు,

పరాన్నభోజి. సం. విణ. (న్. నీ. న్.) పరుల అన్నమును భుజించువాఁడు.

పరాన్నము. సం. వి. అ. న. ఇతరుల యన్నము.

పరాన్నుఁడు. సం. విణ. (అ. ఆ. అ.)=పరాన్నభోజి.

పరాపరము. సం. స. (అ. ఆ. అ.)—పరాపరములు—౧. వెనుకటిదియు ముందటిదియు, ౨. గొప్పదియు తక్కువదియు. వి. అ. న. పరూషకము, పేరీఁడు, ఖర్జూరము [illegible].

పరాభవ. సం. వి. అ. పుం. ఒకానొక సంవత్సరము

పరాభవము. సం. వి. అ. పుం. ౧. తిరస్కారము, అవమానము ౨. నాశము ౩. ఓడుట.

పరాభవించు. స. సం. క్రి. ౧. అవమానించు,

ఉ. శారదకోటి దర్పమునఁ గానక నిన్నుఁ బరా
భవించి దుర్వారభవత్ప్రకోపశిఖఁ గ్రాఁగె
మదిన్ వగ పేల దీనికిన్
భాగ. కాం. ౧ ౯౩.

౨. ఓడించు

వ...ఇట్లు నివాతకవచులఁ బరాభవించి భవ్య
తేజో దుర్నిరీక్షుండై పాండవేయుండు
మరలి వచ్చువాఁడు... భార. ౪ ౧౭౦

పరాభూతి. సం. వి. ఇ. స్త్రీ. పరాభవము.

పరాభూతుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. అవమానింపఁబడినవాఁడు. ౨. ఓడింపఁబడినవాఁడు.

పరామరిక=పరామరిస. వి. (సం. పరామర్శః)

౧ వివేచనము, మంచిచెడ్డలను చక్కఁగా విచారించుట.

గి. మహిత చారిత్రుఁ గురుఁ బరామరిక సేసి,
చంపుమని పంపఁదగునయ్య సదయహృదయ
విక్ర. ౩ ౬౩

౨. విచారణ, పరిశీలనము.

సీ. పైఁ బరామరిక చొప్పడమిఁ బాకము దప్పి
పండఁబాఱిన పాల పెండెఁబోలె.
మనుచ. ౩. ౧[illegible].

పరామరిస=పరామరిక. (సం పరామర్శః)

క. అని పలికిన వాఁడు తన, మనము దిరిగి మగుడఁ దెచ్చి మఱఁదిఁ దెలియఁబలికె, దనవీటఁ దుష్టిఁ గావలి, సునిచి పరామరిక చేయుచుండె మహేంద్రా. వి పు. ౭. ౧౬.

(పరామరిక - క్రొత్తపతి పా)

పరామరిసించే. స. క్రి. ౧ (క) విచారించు, ఆలోచించు

ఉ ...రావణముఖ్య నిశాటులెల్ల సం, గ్రామమునందుఁ గూలుట పరామరిసింపుము మర్త్యవేషుఁడై, భూమినిఁ బుట్టెఁ గాని రఘుపుంగవుఁ డాదివిష్ణుఁడే సుమీ

సీతా. ౯ ౧ ౬౬.

చ ...నిజచారుగుణాన్వయలీల కానుకూ,ల్యము గలకన్యఁ గైకొనఁ దలంచి పరామరిసించుచున్నదన్. సమీర ౧ ౧౪౯

(వ.) న్యాయాన్యాయములు - విచారించు.

గీ పొమ్మనినఁ బోయి యొకచిన్నబమ్మచారి, చేత గిన్నియఁ బుత్తెంచె వాఁ డితని, శిష్యుఁ డనిరొఁ బరామరిసించుఁ డనిన, విప్రనారాయణుఁడు సభావితతి కనిరి

వై జ ౪ ౭౯.

చ ... నేఁ డొక భిక్షుకుండు నన్, గువిత మతిన్ శిరం ? వియఁగొట్టెఁ బరామరిసింపవే యనన్. ఉ గా ౭ ౧౭

౨. పరికించు, చక్కఁగఁ జూచు

సీ. నాపదాపీపకుశీతిఁ బరామరిసింప నొగ్గి యున్నట్టియుపిక్కఁ దలఁచి ప్రబంధ ౪౮౩

౩. వెదకు

సీ. మటపల్లిచక్కఁ దా నటు పరామరిసించి యుండు లందుల సందుగొందు లరసి .

విప్ర. ౫. ౬.

౪. (నలుదిక్కులు) పరీక్షించు.

గీ. చిటుకుమన్నఁ బరామరిసించుకొనుచు.

కువల ౨. ౧౧౪.

పరామర్శనము. సం. వి అ. న ౧ స్మరణము, తలఁపునకుఁ దెచ్చికొనుట ౨ వివేచనము, చక్కఁగా విచారించుట ఆలోచించుట.

పరామర్శము. సం వి అ పుం ౧ పట్టి యీడ్చుట. (కేశపరామర్శము)

౨ (విల్లు మొదలగువానిని) లాగి వంచుట

౩ ఆటంకము, నిరోధము (శ్లో. తపః పరామర్శ వివృద్ధమన్యోః .)

సం కు సం. ౩ ౭౧

౪ అవమానించుట, భంగపఱచుట (ద్రౌపదీ పరామర్శము)

౫ తలఁచుకొనుట, మనమునకుఁ దెచ్చుకొనుట.

౬. యుక్తి.

౭ వివేచనము, చక్కఁగా విచారించుట

౮ (న్యాయ) అనుమితికారణ మగుజ్ఞానవిశేషము, వ్యాప్తివిశిష్ట పక్షధర్మతాజ్ఞానము (ఈ పర్వతము వహ్నివ్యాప్యమగు ధూమము గలది అనుజ్ఞానము)

పరామర్శించే. సం స క్రి చక్కఁగా విచారించు

మ...ద్రే, మ దలిగ్రవస్ శుభశీలురన్ మిమ్ముఁ బరామర్శింప నన్ బంపినాఁ, డదిగా కింకొక వార్త్తి దెల్పు మనినాఁ డావింపు మూర్వీశ్వరా ఉ. రా ౫ ౧౫౬

పరామృతము. సం. వి. అ. న వర్షించుట; వాన.

పరామృతుఁడు. సం. విశే. (అ. ఆ. అ) మృతిని గడచినవాఁడు.

పరామృశించు. సం. స. క్రి. చక్కఁగా విచారించు, వివేచించు.

చ. ...కర మరుడార కేపురము కాముడు సాపరుసారి కోటులన్, దరియఁగనీయ దన్నలువ సాల్గొ మొంగాల పరామృశింపఁగన్.
అహ. ౧ ౧౧౯.

పరామృష్టము. సం. విణ. (అ. ఆ. అ.) పరామర్శింపఁబడినది పరామర్శము చేయఁబడినది

పరాయణము. సం విణ. (అ. ఆ. అ) ౧. అత్యంతాసక్తము, మిక్కిలి తగులు గలది, తత్పరము. (ధనపరాయణుఁడు) ౨. అభీష్టము, ప్రియమయినది.—వి అ న. ౧ తత్పరత, అత్యంతాసక్తి, మిక్కిలి తగులు

౨. ఉత్తమమైన ఆశ్రయము, మేలైన ప్రాపు

గీ. తెనుఁగెలుంగు వేదవ్యాస మునివరుండు, నధిప
కృష్ణుండు నకుఁ బరాయణంబు. .
భార అను ౫ ౪౩౭.

౩. ఉత్తమ స్థానము

౪. ఒరు లేమిమి యొనర్చిన, నరవర యప్రియము
దనమనంబున గగుఁ డా, నొరులకు నవి సేయ
కునికి, పరాయణము పరమ ధర్మపదముల
కెల్లన్. భార. శాం. ౫ ౨౨౦

౫. నాలుగుమాసము లుపవసించు వ్రతము (వై ని.)

పరాయత్తము. సం. విణ. (అ. ఆ. అ.) పరాధీనము, పరునకు లోనైనది

పరాయి. విణ (హి. పరాయి) ఇతరము, ఇతరుఁడు. (వీఁడు పరాయివాఁడు ఇది వాడుకలో నిది. శ. ర)

పరారి. విణ. ఎత్తుపడి ఊరు విడిచి పాఱిపోయిన వాఁడు. (శ. ర.)

పరారి. సం వి. ఇ. పుం. గొప్పశత్రువు, కోటి విరోధి.—అవ్య. గడచిన సంవత్సరమునకు పూర్వపు సంవత్సరము, ముందుమేఁడు (దీనికిఁ దెనుఁగున వ్యస్తప్రయోగము లేదు.)

పరారిక. సం వి. ఆ. స్త్రీ. పదివిధములగు ఉల్లిపాయలలోని ఒకానొకజాతి. (వై. ని.)

పరారిత్నము. సం విణ (అ. ఆ అ.) పూర్వతరవత్సరమునది, మునుపటి యేఁటిది.

పరారుకము. సం. వి అ పుం ప్రస్తరము, ఱాయి

పరారువు. సం వి. ఉ పుం. కారకల్లము, కాఁకర చె

పరార్థము. సం విణ (అ ఆ. అ.) ౧. మఱియొక ప్రయోజనము గలది ౨. మఱియొకనికొఱకైనది, పరునిమిత్తకము.—వి అ పుం. ౧ ఉత్తమమైన యర్థము, ఉత్తమ ప్రయోజనము ౨ మఱియొకని యర్థము (వ్యతి స్వార్థము)

పరార్థ్యము. సం. విణ (అ ఆ. అ.) శ్రేష్ఠము.

పరార్ధము. సం వి అ న ౧ వెనుకటిసగము, రెండవ యర్ధము (వ్యతి - పూర్వార్ధము) ౨ సంఖ్యావిశేషము, తుది సంఖ్య - (100,000, 000,000,000,000 - ఏకత్వాది పరార్ధాంతా సంఖ్యా - తర్క. సం.), బ్రహ్మయువునందు రెండవ సగము

పరావతము. సం వి అ పుం పరూషకము. పేరీఁదు, ఖర్జూరము చె.

పరావరదృక్కు. సం విశే. (శ) భూతభవిష్యద్విషయములు ఎఱిఁగిన వాఁడు, ముందువెనుకలెఱిఁగినవాఁడు

పరావరము. సం విణ (అ ఆ అ) ౧. దూరపుదియును దగ్గఱిదియును.

౨. (దేశకాలములందు) ముందటిదియును వెనుకటిదియును.

౩. ఎక్కువదియును తక్కువదియును. ౪. శ్రేష్ఠతమము.

పరావర్తము. సం. వి. అ పుం. ౧ ప్రత్యావృత్తి, మరలుట, వెనుకకు మరలుట ౨. వినిమయము, మాఱుపు ౩ మరల ఇచ్చుట, పరివర్తము. ౪. (వ్యవ) తీర్పుమార్పుట

పరావహము. సం వి అ పుం సప్తవాయువులలో పరివహవాయువునకు మీఁదిది

పరావిద్ధము. సం. వి అ పుం అంతఃపురము (వై. ని.)

పరావిద్ధుఁడు. సం. వి అ పుం. ౧. కుబేరుఁడు ౨ ఒకానొక సంకీర్ణజాతివాఁడు

పరావృత్తము. సం విణ (అ ఆ అ) ౧ మరలినది; వెనుకకు మరలినది. ౨ వినిమయము నొందినది ౩ (వ్యవ) వేఱువిధముగా మాఱినది (తీర్పు)

పరావృత్తి. సం వి ఇ స్త్రీ=పరావర్తము

పరావేది. సం వి ఈ స్త్రీ ౧ బృహతి, వాఁకుడు ‡ ౨. ములక ‡.

పరాశరుఁడు. సం వి అ పుం ౧ ఒక ముని, వేదవ్యాసుని తండ్రి ౨ దేవేంద్రుఁడు (శే ని)

పరాశ్రయ. సం వి. ఆ స్త్రీ—మఱియొక చెట్టు మీఁద మొలచు లతాది—బదనిక, వంద ‡.

పరాశ్రయము. సం వి అ పుం పరునాశ్రయించుట, పరుని యాశ్రయము

పరాశ్రయుఁడు. సం విణ (అ ఆ అ) పరుని ఆశ్రయము కలవాఁడు పరుని ఆశ్రయించినవాఁడు

పరాసంగము. సం. వి. అ. పుం ౧ పరునాశ్రయించుట. ౨ పరులకూడిక.

పరాసనము. సం. వి. అ న. మారణము, చంపుట

పరాసము. సం. వి. అ. న. తగరము, వంగము (వై ని.)

పరాసుఁడు, వి. క్రొంచివాఁడు.

శా...కళింగంబు రాజ్యల్లీలన్ ఘనుఁ డాప
రాసునకు మూసాబూసియన్వాని కర్నూల్లా
సంబున సాధిపత్య మొసఁగన్ రోజించి
రావింపుచున్.
రంగా ౧ ౧౩౭, ౧౪౦ రంగా ౩ ౧౧౭

పరాసువు. సం విణ (ఉ.)—పోయిన ప్రాణములు కలవాఁడు—మృతుఁడు, చచ్చినవాఁడు.

పరాస్కంది సం వి. న్ పుం దోఁపుడుదొంగ, బందిపోటు దొంగ

పరాస్తము. సం విణ (అ ఆ అ) ౧ త్రోయఁబడినది, త్రోసివేయఁబడినది ౨ తఱుమఁగొట్టఁబడినది ౩ నిరాకరింపఁబడినది, ఖండింపఁబడినది (వాదాది) ౪ ఓడింపఁబడినది

పరాహతము. సం విణ (అ ఆ అ) ౧ కొట్టఁబడినది ౨. వెనుకకుఁ గొట్టఁబడినది ౩ వెనుకకుఁ దఱుమఁబడినది - వి అ న. దెబ్బ, కొట్టు

పరాహము. సం వి. అ పుం మఱునాటి దినము, మఱునాఁడు.

పరాహ్ణము సం వి అ పుం దినమునందు మధ్యాహ్నమునకు పిమ్మటి కాలము

పరి వి ౧ సైన్యము, దండు

చ. పరి సనుదెంచి గోగణముఁ బట్టు రిపున్
విని .. భార విరా. ౪ ౪౭

గీ ...ఈతఁడు పరి చాఁపకట్టు వడఁగఁ, గొట్టి
చతురంగబలముల చెట్టు గలఁప...చంద్రా.
ఉ ౧౫, భార విరా. ౨. ౩౪

౨. మూఁక, గుంపు, సమూహము

గీ అంతపరియమునల బై ప్రజ కలిసి పాఱి, పోవ
వాఁడును వెదపోట్లు పొడిచి చనిరి...
ఆము. ౬. ౧౩.

చ. పరిమెయిఁ బాణి వానిఁ గనిపట్టి నడిం
బెదకేలం గట్టి తె, చ్చిరి ...
భార. శాం ౩. ౫౦౫.

(కొట్టనము-అని శ ర)

౩. (= పఱి) కొల్ల

గీ. డామరం బగుఁ బాఱి కొల్ల పఱి యనఁగ,
ఆం. భా ౨ ౨౨౩

౪. పర్యాయము, మాఱు, సారి (ఈ యర్థమునఁ దఱచుగ 'ఒక' శబ్దపూర్వకముగఁ గాన వచ్చును.

క కేకయ పాల్పులం దోడుగ, నా కీచకుఁ
డాజి నన్ను నపటికుఁ జేసెం, జాకుండ
మున్న రెండొకపరి, నా కొఱనితోఁద భండనము
సేదర్యెన్ భార విరా ౩ ౧౧౯

క ఆ పలుకు లా విదల్చిన, తాపసి పలు కనుచు
లంజ తల్లి యఁ గోపో, ద్దీపిత యై యుఁక
నాచే, నీపరి పెట్లఁ బడ కరుగుచే వీఁ
డనుచున్ విప్ర. ౪. ౫౯

మ కదియం గర్లోని మత్స్య మొక్కపరి శృంగం
బట్టిటుం ద్రిప్పఁగా, నుదరంబుల్ శిరముల్
డగం బడిరి దైత్యుల్ కేసరి లొక్కటన్
దశా ౧. ౨౯౩

మ .. వారి యేతెంచుట లెస్సగా నెఱిఁగి
తీవ్రాటోపయుక్తంబుగాఁ, బరిపై వత్తిమ
గాక యున్నఁ గడిమిం బ్రత్యర్థి నా
హాశిపే, ని రణక్రీడఁ జలంబు నూపు
దము... హరి ఉ ఉ. ౧౮౮

(ఇట 'పరిపై' మఱియొక పర్యాయము-భావము)

వ ... నాలవపరి ధర్మభార్యాసర్గంబునందు నర
నారాయణాభిధానం బై దుశ్చరం బైన
తపంబు సేసె భాగ. ౧. ౬౩.

౫. తలఁకు పట్టుదల.

చ. పరిమెయి మెట్టి తొల్త బహుళక్రంగులఁ
గ్రాలెడు మిత్రుఁ జైత్రునిం, బొరిగొన వచ్చు
గ్రీష్మ మనుచొచ్చెపుఁ జేరఁ బరాతిశూలభా,
సురపటువహ్ని యంచు వెలఁ జొచ్చిన
మన్మథుఁ గాచె నర్తతిన్, సరసశిరీషకేసరల
సన్మహితా మృదులాలకాగ్రముల్.
నృసిం. ౩ ౬౨.

౬. (క పరి.) ప్రవాహము, ఒక విధమగు జలాశయము.

క...బుగ్గ వాగు దొన తల,పరి గుండము కాల్వ
డిగ్గి బావి దొరువులన్. హంస ౪ ౨౧౦.

ఆలపరి=ఆవులమంద

మ కలఁచెన్ కాలివనప్రదేశములు వీఁక న్మార్గ
ముల్ గాచి పాంథులఁ గూల్చెం బొలి
యించె నాలపరిఁ దోడ్తో నూళ్ళలోఁ
జొచ్చి పె కథం ౧ ౧౦౧

గూఁబపరి=గ్రుడ్లగూఁబల గుంపు

చ. . ఇరు శ్నబకోక విరోధి భీ,కరగతి నంతి
గూఁబపరి గాఢమహీధరభూజ దుర్గకో,టర
ములం దిర్గమించె వికటప్రకటాననముల్
ముదుంచుచున్ కేం పంచ ౩ ౧౫౩

చీమపరి=చీమలగుంపు

వ...అక్కొటబిలంబు... రయానముద్ధూతధూళి
ధూసరితధారాధర పథం బగుచు నొక్క
పరియ చీమపరి యనఁగ గవిసె నందు
మనుచ. ౪. ౧౧౦.

మిడుతపరి=మిడుతలదండు

వ శిలీముఖంబులు నిగుడ మిడుతపరి గవియున
ట్లంబరంబు నాచ్ఛాదించుచు. .
భా. రా. యు. ౬౯౫.

క...మిడుతపరి చిచ్చుపాతం, బడిపడిఁ బొడి
రైనయట్లు పంకజనయనా.
పద్మ. ౮. ౨౬౪ హరి. ఉ. ఉ. ౯౬౫.

౬. (క) క్కపరిన్ = ఒక్కుమ్మడిగా, యీ పద్యమున.

గీ శరభజాంబవదాదులు శైలతరులు, నొక్కపరి మీఁద నడరింప నురుశరముల

భా రా యు. ౧౨౮౦.

సీ కరికరంబులు బాలకదళముల్ మార్తీక పాలికల్ నవ్యప్రవాళములును గీ గ గన జలనిధిలోనుండి కలసిరొక్క, పరయ తోరఁ గాఁగ యనఁగఁ జూపటుఁ దోఁచె,

వాల్మీ ౩ ౯౩

జ: పరకాఁడు, పరిగొను, పరిగోలుపు, పరిచిచ్చు పరిమార్చు, పరిమార్పించు, పరిమార్పు, పరమాలు, పరిమొగము, పరిరొత్తు, పరివెదలు, పరివోవు

పరి. సం అవ్య (దీనికి తెనుఁగున వ్యస్తప్రయోగము లేదు) ౧ అంతట (పరిభ్రమణము) ౨. వ్యాప్తి (పరిణతము) ౩ దోషకథనము. (పరివాదము) ౪ పూజన (పరిచర్య) ౫ అలంకారము (పరిష్కారము) ౬. మేర, కొలఁది (పరిచ్ఛేదము) ౭ కొన్నిచోట్ల నిరర్థకముగానే యుండును. (పరికల్పితము = కల్పితము) ౮ మిక్కిలి (పరికృతము, పరికృష్టము) ౯ వర్జనము (పరివ్రాట్టు) పరికాంక్షితుఁడు)

పరిఁజించు=పరుఁజించు. స క్రి పరుఁజూనఁ బట్టుకొను, కత్తిపిడియందుఁ బట్టుకొను

క. అని కైదువు పరిఁజించుచు, ననువరిగదఁ గన్న కుంభియని నీతిజ్ఞుల్ విని మెచ్చవలదె పదకముఁ గొనిరొ నతఁడు జాలు దీనిఁ గొనుట నుచితమే భోజరా. ౫ ౪౫,

చ. చెదరక బంటుమీఁదఁ బరిఁజించుచు దగ్గరు కూరుకై పడిన్. ద్వా. ౧౦ ౫౪

పరికి. వి. ౧. పక్షి విశేషము, ఒక జాతిపిట్ట.

సీ గిజిగాడుఁ బూరేడు కోర్జంబు పొన్నంగి పెన్నకాయి పరికి ...

గీ. యనఁగ నిట్లని పక్షిభేదాఖ్య లలరు.

ఆం. భా ౨. ౯౭

౨ (ముగ్గు క ర) రంగవల్లి విశేషము, ఒక విధ మగు ముగ్గు.

వ... విగళిత ప్రసవపరాగపరంపర యనుపరికె ముగ్గులదగ్గర . కుపల ౩ ౧౩౧

చ . పరికలు దృష్టిదీపములఁ బన్నినగద్దెలు పెట్టి యేమిటన్, గర మగు పుత్రవాంఛ కడగానఁగ లేక విచారఖిన్నులై హంస ౨ ౭౫

౩ తృణ విశేషము

గీ పరికి ముల్లూచి మొదయము బైటికుంగ, మొదలుగాఁ బూది రవళింపఁ బొదలు వెదలు ప్రబంధ ౨౦౧

౪ మత్స్యవిశేషము (చి ని.)

౫ పరక మొట్ట రెయ్య పరిగ యింగిలికము, చీరజింపుజెల్ల నారజెల్ల, ద్వా ౧. ౨౨౧

(వ్రాఁతప్రతి పా)

పరికంపము. సం వి అ పుం ౧ భయము. ౨ అంతటను గలకంపము, కంపము, వణఁకు

పరికథ. సం వి ఆ. స్త్రీ వాఙ్మయభేదము

శ్లో అథ వాఙ్మయభేదాస్స్యుః చంపూః ఖండకథా కథా, ఆఖ్యాయికా పరికథా కలాపక విశేషకాః (త్రి. ని.)

పరికరము సం వి. అ పుం. ౧ పరివారము ౨ ఉపకరణము, పనిముట్టు ౩ సమూహము. ౪. సమారంభము, ఉపక్రమము ౫ పర్యంకము, మంచము ౬ నడికట్టు ౭ యోగపట్టె ౮ వివేకము ౯. ఒక యర్థాలంకారము

క. సాభిప్రాయవిశేషణ, మై భాసిల్లినను బరికరాలంకృతి నా, శోభిల్లు సూర్యకవిచంద్రాలోకము. ౫౫.

౧౦. (నాట్య) బీజమును విపులముగాఁ జేయుట.

పరికరించే. సం అ. క్రి పరికరయత్తేఁ దగు, నడుము కట్టు; సిద్ధపడు.

గీ. పంకనిర్మగ్న యగుగోవుఁ బరికరించి, యుకర
మగ నుద్ధరించు గోపకునిమాడ్కి, ముదము
దైవార నుద్ధరింపుదువు గాక, పంకనిర్మగ్ను
నన్ను గోపాలతిలక జై. భా ౧ ౧౩౦

పరికర్త. సం. వి ఋ పుం పరివేత్తగు=అన్నకు మునుపు పెండ్లాడువానికి పెండ్లిచేయించు పురోహితుడు

పరికర్తనము. సం వి అ న. ౧ చుట్టును కత్తిరించుట ౨ ఛేదించుట, నఱకుట

పరికర్మము. సం వి న్ ౧ కుంకుమపూతలోఁ గువానిచే దేహము నలంకరించుకొనుట ౨ (యోగ) చిత్తశుద్ధిసాధనము (మైత్రి మొ) ౩ (గణిత) కార్యవిశేషము (ఇవి యోగ= సంకలన, వియోగ=వ్యవకలన, గుణ, భాగ, వర్గ, వర్గమూల, ఘన, ఘనమూలములు, లని యెనిమిది విధములు)

పరికర్మి. సం వి న్ పుం సేవకుఁడు (వై ని)

పరికర్ముఁడు. సం వి న్ పుం (పనివాఁడు) సేవకుఁడు, పరిచారకుఁడు

పరికర్షణము. సం. వి అ న ౧ లాగుట, ఈడ్చుట ౨. ఊడఁబెఱుకుట, బాధించుట

పరికర్షము. సం వి అ పుం=పరికర్షణము

పరికల్కనము. సం వి. అ న కల్కనము, మోసపుచ్చుట, వంచించుట.

పరికల్పన. సం వి ఆ. స్త్రీ=పరికల్పనము

పరికల్పనము. సం వి అ న ౧ నిర్ణయము, ఏర్పాటుచేయుట. ౨. చేయుట, కల్పించుట.

పరికల్పించే. సం. స. క్రి ౧ కలిగించు. ౨. ఏర్పాటు చేయు, ఏర్పఱచు.

క సురలు మునులు భయమునఁ బిలు, చిరి నలు
గడ బ్రహ్మ వచ్చి శిశ్వుఁ గని వినరో,
త్తరముగ బ్రెంక్కుచు నమరులు, పరికల్పిం
చెదరు నీకు భాగము భక్తిన్.
భాగ కాం ౧౧ ౪౪౦.

పరికల్పితము సం విణ (అ.ఆ.అ) ౧ ఏర్పాటు చేయఁబడినది, నిర్ణయింపఁబడినది ౨ చేయఁబడినది, కల్పింపఁబడినది

పరికాంక్షితుఁడు. సం వి అ పుం - పరిత్యక్తకాంక్షితుఁడు—తపస్వి, సన్న్యాసి

పరికాఁడు. వి (√ పర) తెగకు ముఖ్యమైనవాఁడు, యూథపము

చ అమ్మదనాగి మెదిర్చి క్రమ్మరిం, చినపరి
కాఁడు పోవ భాగ అది ౪ ౨౦౬.

శ్లో వాగణం జఘనే ఛిందన్ దంశాభ్యాము
పరోయథా ౦ భా ఆది ౧౦౯ ౩౪

చ దంతిము, ట్టిసపరికాఁడు మొత్తిము వడిం
బఱతెంచినమాడ్కి నాపగా, తనయుఁడు
తోనుగా రథికదంబము వి ట్టదరెన్ సముద్ధ
తిన్ భార. భీష్మ ౧. ౨౨౬

(చి ని క ర కరాళప్రతుల పా)

పరికి. వి ౧ కిరాతభేదము (శ ర) ౨ తృణవిశేషము కీ.

గీ పరికి సాళ్వము సొంపొ కుందురు గలిమిడి
హంస. ౫ ౪౫

పరికించే. స క్రి (కి. పరికిను) ౧ పరిశీలించు

వ ఒందూమాటలు దక్కి పనులం బరికింప
నియోగింపుము. భా ౯ విరా ౧ ౨౭౬.

సీ నీరుకేలలు వానకారులు పరికించి వరిపొలం
బుల పంటవలఁతు లరసి. వి.కకుం. ౪.౧౭౬.

ఉ దేవరచర్య లన్నియుఁ బదింబదిగాఁ బరి
కించి చూడఁ బ, ద్మావనితామనోహరుని
మూరటమూర్తిని సందియంబు లేదో వసు
ధేశ... పరమ. ౩.౩౧.

౨. పరీక్షించిచూచు.

ఉ. ...కల్పరికించిన దేవతావలం, బనరతిభావ
మై పరఁగు భావవిలాసము లీ విశారముల్.
కాశీ. ౪. ౧౫౪.

ఉ...మంత్రులఁ బంప వారల, కొల్లలకుల సంచ
రించి పరికించియు హేతువుగానకయ్యెడన్
ఉ. రా. ౩. ౭౪

౩ విచారించు, ఆలోచించు.

చ...తన దివ్యమతిం బరికించి కాంచి తా, నసు
సమయంబు దప్పఁగఁ గడుం గుటిలాత్మక
వైతి వారిదన్ భార శాం ౧ ౨౫౧

(పరీక్షించు అని శ ర)

క ప్రమదంబాగఁగఁ దరింపఁ బరికించి తగన్
వైజ. ౫ ౪౩ సీతారా ౩ ౯౪

౪. వెదకు, అన్వేషించు.

సీ...వెదకి వారసి రోసి వెలచె నెమకెఁ, బరి
కించెను దరసె నరసె నంగ నన్వేషించె
ననుటకు వెలయుచుండు ఆం భా ౩ ౧౨౨

క పాతాళలోక మంతయు, బాఁతిగ శోధించి
హయముఁ బరికించి యతి, ప్రీతిగ సాగర
గముఁ గొనిఁ రమ్మెం దని స్వస్తివాద
మిచ్చుచుఁ బనుపన్. భా.రా. బాల. ౪౦౪

సీ. అని గర్భగృహము నెల్ల నల్లనఁ బరికించి
తెన్నగా నంతరాళింద మరసి.
విప్ర. ౫ ౭. శశా ౩ ౪౯.

౫. చూచు, దర్శించు

సీ. ప్రాకారభావణముల రొదచేయు శాతనిఁ బరి
కించి కుశలోక్తిఁ బలుకవలయు
ప్రబోధ. ౪ ౨౪.

క. ఉదయకాలము గొని రెండవ, హాయనివరకును
దీప్తగ్రహము మిఁడగ వా, నరముఖ
మొందిననందిని, బరికించి దశాననుండు పఠ
పఠ పలికెన్. ఉ. రా. ౩. ౩౧.

గీ. ధూళిధూసరుఁ బరికించి రేల నిక్క, పావన
స్నానవిధి వృథాశక్తిఁ దలఁడు.
వైజ. ౩. ౧౨౫.

౬. ఎఱుఁగు, తెలియు.

క. పరికింపరు తమలాషలు, తరుణుల తేగులములు
నమ్ముఁ దగ దంద్రము మదిన్, పారి. ౧ ౯౩.

వ ..వందిబృందపఠ్యమాన బిరుదావళీ ప్రబంధ
మంథర శబ్దార్థచమత్కారంబులు పరికించుచు
నొడ్డోలగం బై కూర్చుండి
శశా ౧ ౧౧

మ పరికింపం దగు నామనోగతము మీ భవ్య
ప్రభావంబునన్ ఉ రా ౨ ౧౩౧

౭ పాటించు, లెక్కసేయు.

క ..దీనిం, బరికింపక యీ పలుకులు, తరుణీ గురు
భ్రాత్రి నీకుఁ దగునే పలుకన్
భాగ ఆది. ౩ ౧౩౧

క. పరుల కొకనింద గల్గినఁ, బరికింపవు గుణమె
కాని... ౩. ౭౩.

పరికిణి (ణీ) వి స్త్రీలు కట్టుకొనెడు పావడ,
గాగర

ద్వి పసిడిపువ్వులరంగు పరికిణి మెఱయ.
మృ వి. ౧. ౯

పరికీర్ణము. సం విణ (అ ఆ. అ) ౧ అంత
టను చల్లఁబడినది. ౨ అంతటను బర్వినది,
అంతటను వ్యాపించినది

పరికీర్తనము. సం వి. అ న. ౧ చెప్పుట;
పేర్కొనుట. ౨. అంతటను చెప్పుట, చాటుట.
౩. పొగడుట.

పరికీర్తించు. సం. స. క్రి. ౧ కీర్తించు, (భగవ
న్నామాదులు) ఉచ్చరించు; పేర్కొను.

౪ గిరివనదుర్గములందును, సరిదుత్తరణంబు
నప్పుడు శ్రాద్ధవిధి సమాచరణ సమయమున
పేరిం,బరికీర్తించినయతండు వడయు శుభం
బుల్ భార. అను. ౩. ౧౯౩.

౨. పొగడు, స్తుతించు

మ. వగరత్నాకరమేఖలాకలన నీ వామాక్షి
యత్యంతవి, స్ఫురణాలంబనితంబబింబమున
కుఁ ధూచక్రముకుఁ పాటిగాఁ, బరికీర్తిం
పుచు... గాధేయోపాఖ్యానము. ౫. ౯౩

పరికీర్తితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧ చెప్పఁబడినది; పేర్కొనఁబడినది ౨ చాటఁబడినది ౩. పొగడఁబడినది

పరికూటము. సం. వి. అ. న. హస్తినఖము, దుర్గద్వారమునొద్ద నుండెడు మట్టిదిబ్బ (వా. చ.)

పరికృశము. సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి చిక్కినది

పరికె. వి. ౧ ఒక రకము గడ్డ, త్రిశృంగము (శ. ర.) ౨ (సం. పరిఖ. తె. పరికై) కందకము, అగర్త

క. పరిఖజలంబులు పెందలను సురనది నీరాడు
పరికె చుట్టున నుండఁగ, వి. శకుం. ౧. ౫౯.

పరికోపము. సం. వి. అ. పుం. మిక్కిలి కోపము

పరిక్రమణము. సం. వి. అ. న. = పరిక్రమము

పరిక్రమము. సం. వి. అ. పుం. ౧ నలుగడలఁ దిరుగుట ౨ ప్రదక్షిణముసేయుట, వలఁగొనుట. ౩ విహారము, క్రీడార్థము నడచుట. ౪. క్రమము, వరుస; ఒకటి వెనుక నొకటిగా వచ్చుట.

పరిక్రమసహము. సం. వి. అ. పుం.—పరిక్రమణమును సహించునది—ఛాగము, మేఁక. (త్రి.వి.)

పరిక్రమించు. సం. అ. క్రి. ౧. బయలుదేఱు, నిర్గమించు

వ. అని పరిక్రమించి వెలిపాళెంబుకట్టుకడపటి
గుటకారుకుటీరవాటికిఁ బ్రవేశించి
క్రీడా. ౨౭.

(పరిక్రామ్యత్, పరిక్రామకుఁడు. వెం. అతిక్రామ్యత్, అతిక్రామకుఁడు. వెం. వాని వలె గ్రహించునది)

౨. సంచరించు.

వ. అని బహుప్రకారంబుల బహుమానతత్పరుం
డగుచు నటఁ బరిక్రమించి ..
హరి. ఉ. ౭. ౧౪. (క్రొత్తప్రతి. పా)

పరిక్రయణము. సం. వి. అ. న. = పరిక్రయము.

పరిక్రయము. సం. వి. అ. పుం. ౧. వినిమయము. సరకులమార్పు, వస్తు విచ్చి వస్తువు పుచ్చుకొనుట ౨. కూలి, వేతనము. ౩ జీత మిచ్చి పనిచేయించుకొనుట ౪ ధన మిచ్చి చేసికొన్న సంధి

శ్లో॥ కోశాంశేనార్ధకోశేన సర్వకోశేన వా
పునః, శిష్టస్య ప్రతిరక్షార్థం పరిక్రియ ఉదా
హృతః॥ హితో. ౧. ౧౨౨.

౫ క్రయము, కొనుట.

పరిక్రాంతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ప్రదక్షిణము చేయఁబడినది. ౨. సంచరించినది. (ప్రదేశము. వెం.) వి. అ. న. = పరిక్రాంతి.

పరిక్రాంతి. సం. వి. ఇ. స్త్రీ. పరిభ్రమణము చుట్టును తిరుగుట

పరిక్రియ. సం. వి. ఆ. స్త్రీ. ౧. (అగర్త, వెలుఁగు మొ.) చుట్టువారుట; చుట్టుకొనుట, వేష్టనము. ౨. (నాట్యోక్తి) బీజమును విపులముగా చేయుట.

పరిక్రీడించు. సం. అ. క్రి. క్రీడించు, విహరించు.

వ... అప్రతిమప్రభావ బీజంబులు వెదవెట్టునవి
యును నై పరిక్రీడించు వనక్రోడంబులును...
హ. వ. ౩. ౨౩.

పరిక్రీతము సం. విణ. (అ. ఆ. అ.) క్రీతము, కొనఁబడినది.

పరిక్లాంతము సం. విణ. (అ. ఆ. అ.) బడలినది, డస్సినది.

పరిక్లిష్టము సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి క్లేశము పొందినది. వి. అ. న. మిక్కిలి క్లేశము.

పరిక్లేదము సం. వి. అ. పుం. తడి, చెమ్మ.

పరిక్లేశము సం. వి. అ. పుం. మిక్కిలి బాధ, మిక్కిలి క్లేశము.

పరిక్వాణకము సం. విణ. (అ. ఆ. అ.) బిగ్గర మ్రోఁగునది. వి. అ. న. పెద్దధ్వని.

పరిక్షతి చూ. క్షతి.

పరిక్షయము సం. వి. అ. పుం. 1. తఱుఁగుట, క్షీణించుట. 2. నాశము, చేటు. 3. నాశము చెందుట.

పరిక్షామము సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి చిక్కినది, బక్కచాఁతినది.

పరిక్షాళనము సం. వి. అ. న. కడుగుట.

పరిక్షితుఁడు సం. వి. అ. పుం. అభిమన్యుని పుత్రుఁడు.

ఉ. ఉత్తర పుణ్యగర్భమునయందు భవజ్జనకుండు
పూరువంశోత్తరుఁ డాదిరాజగుణరాజి యొగిం
బరిక్షితుఁ డుద్భవించెం.
భా. స్క. 3. ౯౬.

పరిక్షిత్తు సం. వి. త్. పుం. చంద్రవంశపు రాజులలో నొకఁడు (అభిమన్యుని కొడుకు, జనమేజయుని తండ్రి).

గీ. ఆత్మకులము పరిక్షీణ మైన జనన, మొందెఁ
గాన నయ్యభిమన్యునందనునకు, నర్థి మగుఁ
బరిక్షిన్నామ మనిరొండు గ్రష్టుఁ, దక్షులజు
ములు విని బొరబాధిబాధ భార. అశ్వ.

పరిక్షిప్తము సం. విణ. (అ. ఆ. అ.) 1. చుట్టు విసరఁబడినది, నలుగడలఁ జిమ్మఁబడినది. 2. నలుప్రక్కల చుట్టఁబడినది. 3. త్యక్తము, విడువఁబడినది.

పరిక్షీణుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. అణఁగినవాఁడు, చిక్కినవాఁడు, కృశించినవాఁడు. 2. నశించినవాఁడు. 3. నిర్ధనుఁడు, పేదపడినవాఁడు.

పరిక్షీబుఁడు సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి మత్తుగొన్నవాఁడు.

పరిక్షేపము సం. వి. అ. పుం. 1. చిమ్ముట, చుట్టునుపఱుచుట. 2. విత్తుట. 3. చుట్టుగాఁ దిరుఁగు, అగడ్త మొ. 4. త్యజించుట, విడుము. 5. శ్రోత్రాదీంద్రియము. 6. హస్తిపాదపార్శ్వము, ఏనుఁగుకాలిప్రక్క. (వై. ని.)

పరిఖ సం. వి. ఆ. స్త్రీ.—చుట్టును త్రవ్వఁబడినది—1. అగడ్త, ఖేయము. 2. అంబుధి, సంద్రము. 3. భూభృత్తు, పర్వతము. (వై. ని.)

పరిఖాతము సం. వి. అ. న. 1. పరిఖ, అగడ్త. 2. (నాఁగేలు, బండిచక్రము మొదలైనవాని) చాలు, గాఁడి. 3. చుట్టును త్రవ్వుట.

పరిఖిన్నుఁడు సం. విణ. (అ. ఆ. అ.) దుఃఖితుఁడు, మిక్కిలి ఖేదము పొందినవాఁడు.

పరిఖేదము సం. వి. అ. పుం. 1. బడలిక, అలసట. 2. ఖేదము, దుఃఖము.

పరిఖ్యాతము సం. విణ. (అ. ఆ. అ.) 1. చెప్పఁబడినది. 2. ప్రసిద్ధి పొందినది.

పరిఖ్యాతి సం. వి. ఇ. స్త్రీ. 1. ప్రఖ్యాతి, ప్రసిద్ధి. 2. చెప్పుట.

పరిగ వి. మత్స్యవిశేషము.

ఆ. పరిగ వెంట్ర గొఱ్ఱ పరిగ యొంగిలికి ము
ద్వా. ౧. ౩౫౧.

పరిగణన. సం. వి. ఆ. స్త్రీ. ౧. ఎన్నుట. లెక్కించుట; అంతయు లెక్కించుట. ౨. తలఁచుట, ఎంచుట.

పరిగణనము. సం. వి. అ. న=పరిగణన.

పరిగణించు. సం. స. క్రి. ౧ ఎన్ను, లెక్కించు,

గీ. తపములును యజ్ఞములు నీవు ధర్మములుగఁ,
బలుకవైతివి యథార్థ్యసంభావనీయ, పదము
లగు కర్మములలోనఁ బరిగణింపఁ, బడవొకో
వేదశాస్త్ర తత్పరులచేత.
భార. శాం. ౫. ౨౩౧.

౨. తలఁచు, విచారణచేయు.

క ధరణిని గృతప్రతిజ్ఞా, పరిపాలనదక్షుఁ
డెందుఁ బరమోత్కృష్టుం, డరయంగ నిదియ
ధర్మువు, పురుషునకుం బరిగణింప భూరి
ప్రాభవ భా. రా. యు. ౧౮౧౮.

పరిగణితము. సం విణ. (అ. ఆ. అ.) పరిగణింపఁబడినది

పరిగతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. చేష్టితము, చుట్టఁబడినది. ౨. పరివ్యాప్తము, అంతటను వ్యాపించినది. ౩ గతము. కదలిపోయినది. ౪. జ్ఞాతము, తెలియఁబడినది.

శ్లో. ప్రథమపరిగతార్థస్తం రఘుస్సన్నివృత్తిం
సం. రఘు. ౭ ౭౧.

౫ చేష్టితము, చేయఁబడినది ౬. స్మృతము, తలఁచుకొనఁబడినది. ౭. విస్మృతము, మఱవఁబడినది ౮. ప్రాప్తము, పొందఁబడినది. ౯. చుట్టును ద్రిమ్మరునది, అంతటను దిరుగునది.

పరిగదితము. సం. విణ. (అ. ఆ. అ.) పూర్తిగాఁ జెప్పఁబడినది. వి. అ. న. పరికథనము, పూర్తిగాఁ జెప్పుట.

పరిగమనము. సం. వి. అ న. ౧. చుట్టుకొనుట. ౨. పర్వుట, వ్యాపించుట. ౩. పొందుట. ౪. తెలియుట.

పరిగమము. సం. వి. అ. పుం. = పరిగమనము.

పరిగర్హణము. సం వి. అ న మిక్కిలి నిందించుట.

పరిగళితము. సం. విణ (అ ఆ అ.) మిక్కిలి గళిత మైనది

పరిగహనము. సం విణ. (అ ఆ అ.) మిక్కిలి గహన మైనది

పరిగాఢము. సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి గాఢ మైనది.

పరిగృహీతము. సం విణ. (అ. ఆ. అ.) ౧. స్వీకృతము, కైకొనఁబడినది. ౨. పట్టుకొనఁబడినది. ౩ ఒప్పుకొనఁబడినది, అంగీకరింపఁబడినది. ౪ పెండ్లాడఁబడినది.

పరిగృహ్యా. సం. వి ఆ. స్త్రీ. పాణిగృహీతి, పెండ్లాడఁబడిన స్త్రీ

పరిగె(గియ). వి. వృక్షవిశేషము.

సీ. చక్కెర గుడితరాళ్ళుదిక్కునఁ బరిగచె
ట్టున్నది దానికి నుత్తరమున, ద్వా. ౫ ౧౬౪.

వ ...పరిగ పక్కి పలుకురు రేఁగు రేను పులు
గుడు గురివెంద యీఁదు గేదంగి... మొద
లగు పాదపంబులు... మనుచ. ౪. ౩౭.

౨. క్షుద్రమత్స్యము, మత్స్యవిశేషము

గీ. అల్లిదము సుప్పచేఁపయు గొల్లదొందు, పరిగ
రొయ్యాదియగు మీలఁబట్టు నతఁడు
హంస. ౪. ౧౮౭.

౩. కోసిన చేనిలో దిగఁబడిన వెన్ను.

ఆ. ఇంటిరాలు విడిచి యిల జారకాంతల
వెంటఁ దిరుగువాఁడు వెఱ్ఱివాఁడు, పంట
చేను విడిచి పరిగ యేరినయట్లు...
వేమన. ౧. ౭౪.

క్రి. విణ. శీఘ్రము. (చి. ని. శ. ర.)

పరిగొ(గో)ను. అ. క్రి. (√ పరి) కాలుతీయు, కాలుకట్టు

ఉ. పరిణత దివ్యగంధఫలభార నమత్కుతలీపరం
పరా, పరివృతకాయమానములఁ బర్వు ఫలా
వళిఁ జూచి పైపయిన్, బరిగొనివచ్చు రాజ
శుకపంక్తుల చొప్పున నొప్పు...భూరి హరి
న్మణితోరణావళుల్   వసు ౫. ౬. ౫.

(శాంద్ర భూపాలుం సేన) చ పరిగొని వచ్చి
యాదవులపట్టణ మెుక్కటఁ జుట్టుముట్టి...
ఉ. హరి. ౩ ౨౫

వ ... ఉటజప్రఘాణంబుల వేదీడింభంబులు
సంభ్రమంబున నక్కడక్కడ జాతి పరి కొను
కామధేనుధన్యధారా సారంబులు చవి
గొని...   వాల్మీ ౨ ౭౪.

౨. పరివేష్టించు, వలయాకారముగ చుట్టునిలుచు.

చ. కరముల హూఁపు లాఁదుకొని కన్నులు
చన్నులజంటి కొండొరుల్, పరిగొని విల్వ
వసు ౩ ౧౫౬. అం. భా ౩. ౧౧౪

౩. చలపట్టు

చ. కురుబల కేఁగుదెంచె నవె గోవుల బిట్టలఁ
బట్టె దానిపై బరిగొని శౌర్యసంపదయు
బాహుబలంబునుఁ జూపఁబూని యే, నరిగె
ద నట్టె
భార. విరా. ౪ ౨౦

చ. ఇరువురు రక్కసుల్ సవన మెప్పుడు సే
వారఁగొంటి నంతలోఁ, బరిగొని వచ్చి వేది
కలపై రుధిరంబులు సల్లి...
భా. రా. బాల ౧౪౨.

క...ఒక యినుపద్రుద్దునఁ, బరిగొని యచ్చోన
కెంపులట్లఁ బడుముచున్.
అచ్చ. రా యు. ౨౪౪.

౪. కవియు, పడు.

వ...ప్రజాపతినికరంబు...కాందిశీకులై కసు
కనింబని సకలభువనాధీశ్వరుపైఁ బరిగొని
కు. సం. ౨. ౨౦౯.

౫. దండువెడలు

క అరవాలు గొనుచు జెట్టుగఁ, బరిగొని యక్క
డీఁది మగలపై నడరుట. .
భార. శా ౧ ౨౩

వ ఇట్లఖిలగుణ పరిపూర్ణుండై గణాధీశ్వరుం
డతిరయంబున దక్షప్రజాపతిపైఁ బరిగొని
దక్షాధ్వరావాసంబు గని...
కు సం ౨ ౧౯౯ ౬ ౪౭౦

౫. అతిశయించు, అధికమగు

ద్వి. హరిభక్తనికర దయామృతవృష్టి, పరిగొని
కురియఁ దొప్పునఁ దోఁగితోఁగి
బస. పు. ౨. ౧౬౭

౬ ఉత్సాహయుక్తుఁడగు.

ద్వి. విరిదమ్మివాసన విహరించుకేఁటి, పరిగొని
కుడియుచే బబ్బిలివిరుల
బస పు ౩ ౨౧. పం

ద్వి. పరిగొనివచ్చుచోఁ బురవీథిజవులు
బస పు. ౪ ౧౬. పం.

స క్రి చుట్టుముట్టు

సీ తిరిగినఁ జోనీక పరగొని యన్నింట నద
గంటఁ బొదిలోన జాఁగి యాఁగి
హరి పూ. ౬. ౧౬౫.

చ...చొచ్చె విపాంతర మాతఁ డందునుం, బరి
గొని యుగ్రవృత్తి నది పట్టెఁ జలంబున నమ్మ
హాత్మునిన్   భార. శాం. ౫. ౧౩౦

ఉ గురుతరవిక్రమస్ఫురణఁ గోటుల సంఖ్య
మహోగ్రకింకరుల్, పరిగొని పాపకర్ములను
బట్టి కరంబులు గూడఁ గట్టి...
రుక్మా. ౧. ౧౬౬.

పరిగొలుపు. స. క్రి. (√ పరిగొను) హెచ్చు చేయు, అధికముచేయు.

క. ధర దుష్టసఖులగుణములు, వెరవున కేఁటిని
కేయు కేచుట తప్పు, బ్బరిగొలుపుట
మర్మాంతర పరితాపము సేయుటయనీ పంకజ
వదనా.   కేయూరా. ౩. ౨౯౪.

పరిగ్రహణము. సం. వి. అ. న. పరిగ్రహించుట

పరిగ్రహము. సం. వి. అ. పుం. ౧. పట్టుకొనుట; ౨ స్వీకారము, కైకొనుట; పుచ్చుకొనుట ౩. (పరిగ్రహార్హమైనపదార్థము) ధనము, అలంకారము, కానుక మొ

శ్లో. కుంభయోనిరలంకారం తస్మై దివ్యపరిగ్రహమ్ దదౌ ..సం. రఘు. ౧౫ ౫౧. (పరిగృహ్యత ఇతివ్యుత్పత్త్యా దివ్యపరిగ్రహః=దివ్యానాంపరిగ్రాహ్య ఇత్యర్థః అని. మల్లి. వ్యాఖ్య)

౪. పెండ్లాము, భార్య. ౫ పరిజనము, పరివారము ౬. ఉపకరణము, సాధనము ౭. గ్రహించుట, తెలిసికొనుట ౮ శాపము. ౯ సంధిమొదలు, మూలము ౧౦. గ్రహణము, ఉపరాగము. ౧౧. శపథము, ఒట్టు ౧౨ సేన వెనుకటిభాగము

పరిగ్రహించే. సం. స క్రి ౧. పుచ్చుకొను, ప్రేమతో పుచ్చుకొను

వ .సకలమహీరాజ్యవిభవం బంతయు సమర్పించినం బరిగ్రహించి యయ్యగ్రతజుం డారాజుఁ జూచి. మార్క. ౧. ౧౬౩

౨. స్వీకరించు, కైకొను

చ...భవదీయపాదవందన మొనరించి మీవలఁ దారుణపాపము వాచికొందు నేననుమది వచ్చినాఁడ సదయుం బగుచూడ్కిఁ బరిగ్రహింపవే. భార. శాం. ౩. ౩౪౯

౩. పట్టుకొను

చ...మీ, సతియవివాహవేళఁ బురశాసనుపాణిఁ బరిగ్రహించుచో, మొకమున బున్నమంచు నహిప్రమోఁగిన నెట్లు భయంబుచెందునో హర. ౪. ౨౭.

పరిగ్రహీత. సం. విణ. (ఋ. స్త్రీ. ఋ.) పరిగ్రహించువాఁడు, వి. ఋ. పుం. ౧. పెనిమిటి, భర్త. ౨. పెంచుకొను తండ్రి.

పరిగ్లానము. సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి బడలినది, మిగుల డస్సినది.

పరిగ్లాని. సం. విణ. ఇ. స్త్రీ. మిక్కిలి బడలిక, మిక్కిలి డయ్యుట

పరిఘ. సం వి ఆ స్త్రీ=పరిఘము

ద్వి. పరిఘల పరిఘలఁ బట్టిసంబులను. రం రా యు. ౪౭౬. బా. ౯. పం.

పరిఘటించే. సం స. క్రి. కలిగించు, చేయు.

సీ చిటచిటార్భటి నేత్రశిఖి నిప్పు లొప్పారఁ బద నఖాంకురహతుల్ పరిఘటించి సమీర ౬. ౧౬౦.

పరిఘట్టన. సం వి అ. స్త్రీ=పరిఘట్టనము

పరిఘట్టనము. సం వి అ న ౧. చుట్టును గదల్చుట ౨. చుట్టును ఒత్తుట. ,౩ మిక్కిలి కొట్టుట, గట్టిగా మోదుట.

పరిఘట్టించు. సం. స. క్రి ౧ గట్టనచేయు, గిట్టించు. ౨ మోదు, కొట్టు

వ...పరిఘంబులఁ బరిఘట్టించియు ముసలంబుల మోదియుఁ గుంతంబులఁ బొడిచియు భా. రా. యు ౧౭౪౬

పరిఘము. సం. వి అ పుం. ౧ లోహబద్ధలగుదము, ఇనుపకట్లగుదియ ౨ ఇనుపగుదియ, లోహమయ లగుడము. ముద్గరము. ౩. కూలాయుధము ౪ అర్గళము, తలుపుగడియ; ప్రతిబంధము, అడ్డు

శ్లో ప్రత్యపద్యత తథేతి రాఘవః ప్రాఙ్ముఖశ్చ విససర్జ సాయకమ్, భార్గవస్య సుకృతోపి సోభవత్ స్వర్గమార్గ పరిఘోదురత్యయః. సం. రఘు. ౧౧. ౯౯. (పరిఘః = ప్రతిబంధః అని మల్లివ్యాఖ్య)

౫. అస్త్రము. ౬. (జ్యోతి) పందొమ్మిదవ యోగము. ౭. ప్రాకారము. ౮. కోట [illegible]

లోహపు బాని గదను ౯ గృహము ౧౦ కుంభము, కలశ ౧౧ కాచఘటము, గాజుకుండ ౧౨ చంపుట, కొట్టుట, దెబ్బ ౧౩ మూఢ గర్భము (వై ని)

పరిఘూర్ణించు సం అ క్రి ఎదురాడు

ద్వి గగనంబుతోఁ బరిఘూర్ణించు నదుము
ద్వి హరిశ్చ ఉ ౩౫౨ పం
క మగలనము లెంపఁబూనియుఁ, బగ లేమియ
లేని చోటఁ బరిఘూర్ణింపం, దగ దలనికి
ద్వా ౮ ౩౬

పరిఘాతనము సం విణ (అ ఆ అ) అంతటను కొట్టునది వి. అ న అంతటను కొట్టుట పుం పరిఘము, ఇనుపకట్ల గుదియ

పరిఘాతము సం వి అ పుం ౧ హననము, కొట్టుట, చంపుట ౨ పరిఘము, ఇనుపగుదియ

పరిఘోషము సం వి అ పుం ౧ ధ్వని, పెద్ద ధ్వని ౨ ఉఱుము ౩ అవాచ్యము, వచింపఁదగని మాట, నిందావచనము, సైగచేఁ దెలిపెడుమాట (శ ర)

పరిచయనీయము సం విణ (అ ఆ అ) ౧ ఎఱుఁగఁదగినది, తెలియఁదగినది ౨ అభ్యసింపఁదగినది ౩ ప్రోగుచేయఁదగినది

పరిచయము సం వి అ పుం ౧ పోగుచేయుట ౨ స్నేహము, మచ్చిక, ప్రణయము ౩ అభ్యాసము అవృత్తిచేయుట ౪ ఎఱుక

పరిచయించు సం అ క్రి స్నేహముచేయు, మరగు, అలవాటుపడు

సీ కాపాలికులకు సత్కారంబుఁ గావించుఁ
బరిచయించును దిగంబరుల తోడ
హైమ. ౪ ౧౭౮

ఉ ఎంతయు పెద్దతోఁ బరిచయించిన విద్యల
యట్లు పెడశే, దాంతరహాస్యమార్గములు నమ్మ
హితాత్ముని కార్ష్ణిఁ దోఁచె విక్ర ౧ ౧౯౨

పరిచరణము సం వి అ న ౧ కొలువు, సేవ ౨ చుట్టును తిరుగుట, అంతటను తిరుగుట

పరిచరము సం విణ (అ ఈ అ) చుట్టును తిరుగునది, అంతటను తిరుగునది వి అ పుం సేవ, కొలువు

పరిచరించు సం అ క్రి ౧ శుశ్రూష చేయు, సేవచేయు

వ పార్థుం దోడ్కొని చని వానికి నన్నపానాది
విధులం బరిచరింప సుభద్రం బంచి కన్యాపురంబు
నందు నివాసంబు సేసిన
భా ఆది ౭ ౧౪౦

క వాలు ఎయి నడచున ట్ల, శ్యాలిక నడునడ
నడుంగి భయమున నియమా, భీలుఁదగు ఎత్తిఁ బవ
శుల్, కేలును సేమలుకి పరిచరించుచు నుండెన్,
భార ఆది ౨ ౧౧౪

౨ ఉపాసించు, మరల పఠించు

సీ పంచాక్షరీ మంత్ర పారాయణంబును బ్రణవ
మంత్రింబును బరిచరించి కాశీ ౪ ౭౨

పరిచిత సం విణ (బు స్త్రీ బు) పరిచరించు వాఁడు, సేవించు వాఁడు

పరిచరుఁడు సం వి అ పుం ౧ భృత్యుఁడు భటుడు కావలిబంటు, చుట్టును కావలి కాచు భటుఁడు

పరిచర్య సం వి అ స్త్రీ ౧ కొలువు, సేవ ౨ పూజనము, ఆరాధనము

పరిచాయకుఁడు సం విణ (అ యికా అ) పరిచయము చేయువాఁడు

పరిచాయి. సం విణ (ఇ నీ ఇ) పరిచయము చేయువాఁడు

పరిచాయ్యము సం వి అ పుం యాగీయ స్థండిల విశేషము

పరిచారకుఁడు. సం. విణ. (అ. రికా. అ.) పరిచర్య సేయువాఁడు, ఊడిగము చేయు వాఁడు, సేవకుఁడు.

పరిచారము. సం. వి. అ. పుం. ౧. కొలువు, సేవ. ౨. సంచరించుట కైన స్థలము

పరిచారి. సం. విణ. (న్. ణీ. న్.) పరిచారకుఁడు, సేవ చేయువాఁడు

పరిచారిక. సం. వి. ఆ. స్త్రీ. ఊడిగపుది, సేవకురాలు

పరిచారికుఁడు. సం=పరిచారకుఁడు

పరిచారుఁడు. సం. విణ. (అ ఆ అ) భృత్యుఁడు, సేవకుఁడు

పరిచార్యుఁడు. సం. విణ. (అ ఆ అ) పరిచర్యకుఁ దగిన వాఁడు, సేవింపఁ దగిన వాఁడు

పరిచౌళిక. వి. మల్లబంధ విశేషము (శ. ర.)

వ...అర్ధభ్రమణంబున గదిసియుం బరిచౌళిక
చేసిన. ఉ. హరి. ౩ ౨౪

పరిచింతనము. సం. వి. అ. న. ౧. పర్యాలోచనము, బాగుగా ఆలోచించుట ౨. తలఁచుకొనుట, స్మరించుట (పరిచింతనీయము మొ. చింతనీయము మొ. వానివలె గ్రహించునది.)

పరిచిచ్చు. వి. (√ పరి) గ్రామాదినిరోధార్థమై పెట్టిన నిప్పు

క. పురిటి పొందవు లాఁచోకులు, సూతిముఖ
విడిచి తోఁగు చొచ్చిన యువిదయుం, బరి
చిచ్చున బెదరినయవి, పరిమేసిన బంద
గొనుట చన దధిపతికిన్. విజ్ఞా. ప్రా ౧౩.

పరిచితము. సం. విణ. (అ ఆ అ) ౧. ప్రోగు సేయఁబడినది. ౨. పరిచయము గలది. ౩. అభ్యసింపఁబడినది. ౪. తెలియఁబడినది. ఎఱుఁగఁబడినది.

పరిచితి. సం. వి. ఇ. స్త్రీ=పరిచయము.

పరిచిన్వత్. సం. శత్ర. పరిచయము చేయుచున్న.

పరిచిన్వానము. సం. విణ (అ. ఆ. అ.) పరిచయము చేయుచున్నది.

పరిచీయమానము. సం. విణ (అ ఆ. అ.) ౧. అభ్యసింపఁబడుచున్నది ౨. తెలియఁబడుచున్నది, ఎఱుఁగఁబడుచున్నది ౩ ప్రోగు చేయఁబడుచున్నది.

పరిచుంబనము. సం. వి. అ. న. అంతటను ముద్దిడుట

(పరిచుంబనీయము మొ. చుంబనీయము మొ. వానివలె గ్రహించునది.)

పరిచేత. సం. విణ (ఋ. త్రీ. ఋ.)=పరిచాయకుఁడు

పరిచేతవ్యము. సం=పరిచయనీయము

పరిచేయము. సం=పరిచయనీయము

పరిచ్యుతము. సం=చ్యుతము.

(పరిచ్యోతత్ మొ. చ్యోతత్ మొ. వానివలె గ్రహించునది)

పరిచ్యుతి. సం=చ్యుతి

పరిచ్ఛత్తు. సం. వి ద్. స్త్రీ=పరిచ్ఛదము.

పరిచ్ఛదము. సం. వి. అ. పుం. ౧. ఆచ్ఛాదనము, కప్పు. ౨. బట్ట, వస్త్రము ౩. పరిజనము, పరివారము ౪. ఉపకరణము, సాధనసామగ్రి (ఛత్త్రచామరాది, రథ గజ తురగ పదాతాది.)

పరిచ్ఛన్నము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కప్పఁబడినది. ౨. దాఁచఁబడినది. ౩. సంవృతము, చుట్టుకొనఁబడినది

పరిచ్ఛిత్తి. సం. వి ఇ. స్త్రీ. ౧. భేదించుట. ౨. వేఱుపఱచుట. ౩ (గుణదోషములను) వివేచించుట. ౪ అవధారణము, నిశ్చయము. ౫. అవధి, హద్దు. ౬. కొలత, పరిమాణము.

పరిచ్ఛిన్నము. సం. విణ. (అ ఆ. అ.) ౧. భేదింపఁబడినది. ౨. అవధారితము, నిశ్చయింపఁబడినది, నిర్వచింపఁబడినది. ౩. మేర యిడఁబడినది, కొలఁది పెట్టఁబడినది

పరిచ్ఛేదకము. సం. విణ. (అ దికా అ) పరిచ్ఛేదము చేయునది. వి అ పుం. పరిచ్ఛేదము

పరిచ్ఛేదనము. సం. వి అ న. ౧. భేదించుట ౨. విభజించుట. ౩ వివేచించుట. ౪ నిశ్చయించుట ౫ గ్రంథభాగము

పరిచ్ఛేదము. సం వి అ పుం. ౧. భేదించుట ౨. వేఱుపఱుచుట. ౩ (గుణదోషముల) వివేచించుట ౪ అవధారణము, నిశ్చయము, నిర్ధారణము. ౫. గ్రంథభాగము (సంధిపరిచ్ఛేదము, కావ్యపరిచ్ఛేదము మొ) ౬. అవధి, సీమ, మేర ౭ పరిమాణము, కొలఁది

పరిచ్ఛేదించు. సం స క్రి భాగించు

వ మన్వంతరకల్ప మహాకల్పాదిభేదభిన్నం బైన పదార్థంబులం బరిచ్ఛేదించుకాలంబు
కాశీ ౨. ౯౭

వ .కోపరసాభరితాకుంచిత భ్రూలతార క్తనయనాస్ఫురితాధర యగుచు గిరినందన పరిచ్ఛేదించి.
కు సం ౬. ౬౫౫.

పరిచ్ఛేద్యము. సం. విణ (అ ఆ అ) ౧ అంతటను భేదింపఁదగినది ౨ అవధార్యము, నిశ్చయింపఁదగినది. ౩. పరిమేయము, కొలఁది పెట్టఁదగినది (పరిచ్ఛేదనీయము, పరిచ్ఛేత్త మొ భేదనీయము, భేత్త మొ వానివలె గ్రహించునది.)

పరిజనము. సం వి. అ పుం ౧ పరివారము, బలఁగము; చెలికత్తెలు లోనగు జనము. ౨. భృత్యుఁడు, సేవకుఁడు.

పరిజయ్యము. సం. విణ. (అ. ఆ. అ) అంతటను జయించుటకు శక్యమైనది (దేశాది)

పరిజల్పితము సం. వి. అ. న. ప్రభువుయొక్క నిర్దయత్వశాఠ్యాదుల నుపపాదించు మూలమునఁ దన నేర్పరితనమును వ్యక్తీకరించుట. ఇది దశాంగములు గల చిత్రజల్పములలో రెండవ జల్పనము

శ్లో ప్రభానిర్దయతా శాఠ్యచాపలా ద్యుపపాదనాత్
స్వవిచక్షణతా వ్యక్తిర్భంగ్యా స్యాత్పరిజల్పితమ్. ఉజ్వలమణి

పరిజేయము. సం. విణ. (అ. ఆ అ) జయింపఁదగినది (ఇంద్రియాది)

పరిజ్ఞ. సం వి. అ స్త్రీ = పరిజ్ఞానము

పరిజ్ఞప్తి. సం. వి ఇ స్త్రీ. ౧ పూర్ణజ్ఞానము. ౨ పూర్ణస్మృతి

పరిజ్ఞానము. సం. వి. అ న పూర్ణజ్ఞానము, నిండుతెలివి

పరిజ్ఞేయము. సం విణ. (అ. ఆ అ.) చక్కఁగా గ్రహింపఁదగినది, తెలిసికొనఁదగినది.

పరిజ్మఁడు. సం వి. న్. పుం ౧ చంద్రుఁడు ౨. అగ్ని ౩ వాయువు. (శ ని)

పరిడీనము. సం. వి అ న వలయాకారముగా తిరుగుచు ఎగురుట. (ఇక్లే. పరిడీనకము)

పరిఢవము. వి (సం ప్రథిమా క పరిటవ, పరుటవ = విస్తృతి) అతిశయము, విశేషము (శ ర.)

ఆధిక్యము, గొప్పతనము.

(వ్యవ) స్వాములవారు పరిఢవముతో వేంచేసియున్నారు.

క. దొర కట్టున మారు కట్టిదొ, యరు దాపా
విడుదలున్న హావణికలు లుపా, పరిఢవము
నింద్రభోగము దొరకెను దమ కనవిశారు
దుది మేకొరక్. విజ. వి. ౩. ౧౬౯.

పరిభవించు. స. క్రి. (క. పరిభవించు. [illegible] విము = వ్యాపింపఁజేయు; తిరస్కరించు (చెప్పు)

౧. అతిశయించు, మించు.

సీ. తనరెండు కింకిణీ టంకార రవములు భట
కింకరానాదంబుఁ బరిభవింప.
భాగ. ౬. ౩౬౯.

౨. ధరించు, వహించు, పూను.

గీ. పసిఁడి గిలకల చేకోలఁ బరిభవించి ..
వారువంబులఁ బలుచె దుర్వార లీల,...
కాశీ. ౩. ౧౨.

సీ. రాణించు జాతివజ్రాల పేదలదాలు పండు
వెన్నెలచెన్నుఁ బరిభవింప...
దశ. ౧. ౨౬౨.

౩ ఒనర్చు, చేయు, కావించు. (నదపు. శ ర.)

ఉ. వేదవిభాగమునుం బరిభవించిన పుణ్యుఁడు
పెద్దకుఁ బూన్చి బిల్వదళపూజనంబు...
భీమ. ౨. ౬౩

గీ...దిగ్భాగములయందు పీనికీర్తి పద్మలోచన
నృత్యంబు పరిభవించు. ౫ ౧౪౧.

౪. వచించు, పలుకు.

సీ. పరిభవింతు ప్రబంధపరమేశ్వరుని రేవ మూర్తి
వైచిత్రి కొక్కొక్కమాటు.
కాశీ ౧. ౧౩

౫. అతిశయింపఁ జేయు, వ్యాపింపఁ జేయు.

సీ. పండువెన్నెలకేటఁ బరిభవింపఁగరాద నగవు
పల్కెడుపేరి పొంగములందు.
పాండు. ౧. ౧౧౬.

సీ. కలధౌతపాత్రలఁ గాలాగురుచ్ఛేద బహుల
ధూపంబులఁ బరిభవించు కాశీ. ౧. ౪౬.

అ. క్రి. వర్తించు, ఉండు.

గీ. అట్లు ధర్మసభల నింతులతోఁ గూడి పరిభ
వింపఁ బేఁడు భ్రాంతి నొంది
భాగ. ౬. ౪౯౧.

పరిభవిల్లు. అ. క్రి. ప్రవర్తిల్లు, వదలు. (శ. ర.,

సీ. పరమకాంతమూర్తిఁ బరిభవిల్లిన మీరు భువ
నత్రాణంబుఁ గైకొనక యున్న.
చంద్రా ౪. ౫౧.

౨. అతిశయించు, హెచ్చగు

గీ. భావజవికారములు పెదుఁ బరిభవిల్ల. భాగ.
౬. ౯౦. (శ. ర.)

౩ ఒప్పు, శోభిల్లు.

సీ తపనీల్లఁ గొలచి పదరేఖ బరిభవిల్ల గ్రావము
వలెఁ దురంగలించె .. నవంగ, తొల్లి
నవ్వాటగాఁ జెప్పఁబడును.
ఆం భా. ౩. ౭౩.

సీ. తనకీర్తి వర్తిల ఘనతరబ్రహ్మాండ భవన
భూములఁ గొండ్లిఁ బరిభవిల్ల వైష. ౧. ౯.

౪ వ్యాపించు

సీ పొలనవి తార్క్ష్యుని యురు మూఁపుపై నిడిపట్టి
పదముల కాంతులు పరిభవిల్ల.
భాగ. ౬. ౨౧౮.

పరిణతము. సం. విణ. (అ ఆ అ.) ౧. (అంతటను) వంగినది. ౨. ముదిసినది (వయస్సు) ౩. పరిపాకము పొందినది, పక్వమైనది, పండినది. (జ్ఞానము, పండు, వెన్నెల, మనస్సు. పెం) ౪. అఱిగినది, జీర్ణించినది (ఆహారము) ౫. పరిణామము నొందినది, మాఱి రూపాంతరము నొందినది. ౬ ముగిసినది. సమాప్తము. వి. అ. పుం. కొమ్ములతో అడ్డముగా పొడుచు ఏనుఁగు

పరిణతి. సం. వి ఇ. స్త్రీ. ౧. పరిణామము, పరిణమించుట. ౨. శేషము. ౩. అవసానము. ౪. పరిపాకము. (వాచ.)

పరిణద్ధము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. (చుట్టి) కట్టఁబడినది. ౨ విశాలము, విరివి యైనది.

శ్లో. కవాటవక్షాః పరిణద్ధకంధరః
సం. రఘు. ౩. ౩౪.

పరిణమనము. సం. వి. అ. న పరిణామము, పరిణమించుట

పరిణమించు. సం అ. క్రి ౧. మాఱు, వికారముఁబొందు.

సీ మంజుల మంజరీ మహిత సౌభాగ్యంబు పరి
వృత్తికచవృత్తిఁ బరిణమింప
మనుచ. ౨. ౯౨.

వ పురుషునిం జెంది పురుషునియందు రేతో
రూపంబునం బరిణమించి యోషిత్కుక్షిం
బడి యందు గర్భం బై పాదలి క్రమ్మఱ
జీవత్వంబునం జన్మించు .
కవిక. ౫ ౧౦౦.

౨. లయించు, లీనమగు.

వ...ఉత్క్రాంతిరూపం బైన మరణ దశయందు
.ప్రాణంబులు దనయందుఁ దాను భూత
తన్మాత్రలయందుఁ దన్మాత్రంబులు పర
మాత్మయందును బరిణమింప. .
కవిక ౫ ౧౦౦

౩ క్రి స క్రి సంతోషించు

వ అనిన సచ్చారిత్రకుం బరిణమించి ధరణీ
సుతుం డారీతి రత్నమాలిక యతని యఱుత
నిడి ద్వా ౪ ౨౨౨

సీ పరిణమించిరి ధరామరపురంధ్రీ హస్త ఘటి
తచేలాంచల గ్రంథికులన మనుచ. ౫ ౯౫

అ. కపటముఖుల కెంత కాలంబునకు నైన, సంత
సింప నేమ జలజగర్భు, చిరతపస్సమాధిఁ
జెంది విసర్గేచ్ఛ, మెలఁగునిన్నుఁ బరిణ
మింతుఁగాని. భాగ. ౨. ౨౪౨.

స. క్రి. సంతోషపెట్టు, అలరించు

ఉ...అవంతికాయతు, న్నిక్కలియింపున న్పరిణ
మించి యమృక్కృత నొందె...ద్వా. ౯ ౩౭
పరిణమత్, పరిణామ్యము, మొ. నమత్,
శాబ్య.

పరిణయనము. సం. వి. అ న. వివాహము, పెండ్లి

పరిణయము. సం వి అ పుం. వివాహము, పెండ్లి.

పరిణయించు. సం స. క్రి. వివాహమగు, పెండ్లాడు

వ నీ సహోదరికిం బుట్టిన నీలమేఘుండు నీసుతం
బరిణయించి యిప్పాతాళ లంకారాజ్యంబు
నకుఁ బట్టభద్రుం డై మెగడం గలవాఁడు
మై ౨. ౧౩౯

సీ ఖచర వల్లభుఁ డొక కనకవతీసంజ్ఞఁ బరగెడు
కన్యకఁ బరిణయించి, ప్రీతి సంధిల్ల జీమూత
వాహుం దనఁదగునట్టు పుత్రరత్నంబుఁ
బడసె ద్వా. ౫ ౯౧.

పరిణాహనము. సం వి అ. న చుట్టును కట్టుట

పరిణామకము సం విణ (అ మి కా అ) మార్పు కలిగించునది, పరిణామమును కలిగించునది

పరిణామదర్శి. సం. విణ (న్ నీ న్) ఏకార్యము చేయఁగా నెట్టి ఫలము గలుగునో కనుఁగొనువాఁడు, దూరదర్శి, కార్యపర్యవసానము ఎఱుఁగువాఁడు

పరిణామదృష్టి. సం వి ఇ స్త్రీ పర్యవసానమెఱుఁగుట

పరిణామపథ్యము. సం విణ (అ. ఆ. అ) పర్యవసానమందు హితముగా నుండునది చివఱకు మేలు చేయునది

పరిణామము. సం. వి. అ. పుం. ౧. మాఱుపాటు, మాఱురూపు, వికారము. ౨. జీర్ణమగుట, అఱుగుట. ౩. ఫలితము, పర్యవసానము. ౪. పరిపాకము, పరువు. ౫ కుది, ముగియుక ౬. ముదిమి, వార్ధకము. ౭. ఒకయర్థాలంకారము.

౪. ధరిలో నుపమేయమునను, నరుడుగ సారో
పమాన మగునుపమానం, బరయఁ బ్రకృతో
పయోగా, కరముగఁ బరిణామ మయ్యెఁ
గను మెట్లన్నన్.

౪ సైలింప సతుల కౌఁగిటఁ, దేలుట కై బిబ్బో
కేఁగు దృప్తారులకున్, నీలాలనిచ్చె వారమును,
నీలాలికపేరి రూబ నృప నరసింహా
నరస ౫ ౫౦ ౫౧

౫. అడ్డముగా విసరఁబడిన యేనుఁగు కొమ్ము దెబ్బ. (శ. ర)

పరిణామముఖము. సం. విణ. (అ ఆ అ.) ఫలోన్ముఖము, ఫలింప సిద్ధముగా నున్నది.

పరిణామశూల. సం వి అ న ఆహారము జీర్ణించునప్పుడు కలుగు మిక్కుటమైన నొప్పి, శూలరోగభేదము

పరిణామశూలము. సం = పరిణామశూల

పరిణామి. సం విణ, (న్ నీ న్) పరిణామము గలది, వికారము నొందునది

పరిణామించే. సం స క్రి పరిపక్వము చేయు, విరక్తము చేయు

ద్వి. సేమించి మదిఁ బరిణామించుకొనినఁ,
గామించునే యుదల్ దా మించుఁగాక.
పండితా. పురా. ౧౩౦ పొ.

పరిణాయకుఁడు. సం విణ (అ. యికా అ) ౧. నడపువాఁడు, నాయకుఁడు ౨. పెండ్లాడువాఁడు వి. అ. పుం. భర్త, పెనిమిటి

పరిణాయము. సం. వి. అ. పుం. సారెలయొక్క సవ్యాపసవ్యప్రసారణము, సొగటాలుకవ్వుట.

పరిణాహము. సం. వి. అ. పు. వైశాల్యము

పరిణాహి. సం. విణ. (న్. నీ. న్.) విశాలమైనది, పెద్దది.

పరిణింస. సం వి ఆ స్త్రీ. ౧ ముద్దిడుట. ౨. చవిచూచుట.

పరిణింసకము. సం. విణ. (అ. సికా. అ.) ౧. ముద్దిడునది, చుంబించునది. ౨ చవిచూచునది.

పరిణిష్ఠ. సం వి ఆ. స్త్రీ. ౧. పూర్ణకౌశల్యము, నిండు నేర్పు ౨. నిష్ఠ, స్థితి. ౩. పర్యవసానము, అంతము. ౪ పూర్ణమైన ఆసక్తి ౫ పూర్ణసిద్ధి, పూర్తిగా నెఱవేఱుట.

పరిణిష్ఠతము. సం. విణ. (అ.ఆ.అ.) ౧. సిద్ధము, పూర్తిగా నెఱవేఱినది. ౨ నేర్పుకలది, సమర్థము. ౩ అత్యంతాసక్తి కలది. ౪. నిశ్చయింపఁబడినది.

పరిణిష్ఠుఁడు. సం విణ. (అ ఆ అ.) ౧ నేర్పరి, కుశలుఁడు; సమర్థుఁడు ౨ అత్యంతాసక్తి కలవాఁడు, ఆస్థ కలవాఁడు ౩ నిష్ఠుఁడు, ఉన్నవాఁడు.

పరిణీతుఁడు. సం విణ (అ. ఆ అ) పెండ్లాడినవాఁడు

పరిణేత. సం. విణ. (ఋ. త్రీ. ఋ) వి. ఋ. పుం = పరిణాయకుఁడు.

పరిణేయుఁడు. సం విణ (అ ఆ.అ.) ౧. నడపఁదగినవాఁడు. ౨ పెండ్లాడఁ దగినవాఁడు.

పరితపించే. సం. స. క్రి. ౧. సంతాపము నొందు, క్రాఁగు. ౨. దుఃఖించు, బాధపడు.

గీ. పలికితో పెట్టి యుంక నేల పరితపింప, గిరి
జతోఁ గూడి శివుఁ డీఁడఁ గ్రీడసేయ,
వచ్చినాఁ డింతలో నిందుఁ జొచ్చుభయముఁ,
డింతి యాఁగాక యని శాప మిచ్చినాఁడు.
ఉ. రా. ౩. ౪౨౩. (పరితాపకుఁడు. పెం. తాపకుఁడు. పెం. వానివలె గ్రహింపఁదగినది.

పరితప్తము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కాల్పఁబడినది; కాఁగింపఁబడినది, వేఁడిమి కలిగింపఁబడినది. ౨. బాధింపఁబడినది, తపింపఁజేయఁబడినది.

పరితప్తి. సం. వి. ఇ. స్త్రీ. పరితాపము

పరితము. వి. (సం. పరభృతము) కోయిల, పికము.

సీ. వినఁ గూడ మదనదేవుపైఁ బాటలువాడు
లేఁబ్రాయంపుఁ బరితములును
యయా. ౪. ౧౧

పరితర్కణము. సం. వి. అ. న. బాగుగా ఆలోచించుట, బాగుగా ఊహించుట

పరితర్పణము. సం. వి. అ. న. ౧. తృప్తిపడుట ౨. తృప్తిపఱచుట. (పరితర్పకుఁడు పుం. తర్పకుఁడు పుం. వానివలె గ్రహించునది)

పరితర్కించు. అ. క్రి. విచారించు, ఆలోచించు.

సీ. పంచాంగశుద్ధిగాఁ బరితర్కించెను భృంగివతి
వాఁడు వెండేనిఁ బ్రతిదినంబు భీమ. ౩. ౧౩౭ (చి. ని. పా. పరిధవించు మద్రి. పా.)

పరి (రీ) తాపము. సం. వి. అ. పుం. ౧. అత్యుష్ణత, మిక్కిలి వేఁడిమి ౨. బాధ; దుఃఖము, శోకము ౩. భయము ౪. కంపము, వడఁకు. ౫. నరకము

పరితాపించు. అ. క్రి. ౧. దుఃఖించు; బాధనొందు. ౨. సంతాపము నొందు, క్రాఁగు

వ. ఇవ్విధంబున మహావ్యథం బరితాపించుచున్న
నన్ను రూక్షేక్షణంబుల నిరీక్షించు..
జై. భా. ౪. ౨౧౧

పరితుష్టి. సం. వి. ఇ. స్త్రీ. ౧. మిక్కిలి తృప్తి, తనివి. ౨. మిక్కిలి సంతోషము.

పరితుష్టుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. మిక్కిలి తుష్టినొందినవాఁడు, మిక్కిలి తృప్తుఁడు. ౨. మిక్కిలి సంతోషించినవాఁడు.

పరితృప్తి. సం. వి. ఇ. స్త్రీ. మిక్కిలి తృప్తి

పరితృప్తుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) మిగుల తృప్తి నొందినవాఁడు

పరితోషణము. సం. విణ. (అ. ఆ. అ.) తృప్తి పఱచునది, సంతోషపెట్టునది. వి. అ. న. ౧. తృప్తి ౨. సంతోషము

పరితోషము. సం. వి. అ. పుం. ౧. మిక్కిలి తృప్తి, తనివి ౨. మిక్కిలి సంతోషము.

పరితోషి. సం. విణ. (న్. నీ. న్.) ౧. తృప్తి పొందువాఁడు. ౨. సంతోషించువాఁడు.

పరితోషించు. సం. అ. క్రి. సంతసించు, మిక్కిలి సంతోష మొందు.

గీ... పూజార్హ వస్తువు లప్పుడు దెచ్చి, వంతులకుఁ
గొండపాడువుగా వైచుటయును.

వ. పరితోషించి శివార్చనాకుతుకసంబద్ధాత్ముఁ
డై లేచి.. ఉ. గా. ౩. ౨౦౨.

పరిత్యజి (జియి)ంచు. సం. స. క్రి. విడుచు

వ. మంకి యివ్విధంబునం గోరెలు నచ్చినం
బుట్టిన నిర్వేదంబున సకల కామంబులం బరి
త్యజించి దేవపముం డై యుండె.
భార. శాం. ౪. ౫౪

మ. అజవత్సుం డిది పోలఁ బోల దని కార్యా
కార్య నివృత్తికిన్, నిజ మూహింప నశక్తుఁడై
యప్పుడు వానిం బంప నొంపం బరి, త్యజి
యింపన్ మది నోడి ... భోజ రా. ౫. ౧౪౦.
(పరిత్యజన్, పరిత్యాజకుఁడు పుం. త్యజన్,
త్యాజకుఁడు పుం. వానివలె గ్రహించునది).

పరిత్రస్తము. సం. విణ (అ ఆ అ) మిక్కిలి భయపడినది, మిక్కిలి వెఱచినది.
(పరిత్రాసకుఁడు పుం. త్రాసకుఁడు పుం. వాని వలె గ్రహించునది)

పరిత్రాణము. సం. విణ (అ ఆ అ) ౧. రక్షించునది ౨ పరిత్రాతము, రక్షింపఁబడినది (పరిత్రాత, పరిత్రాయమాణము. పుం త్రాత, త్రాయమాణము. పుం వానివలె గ్రహించునది) వి అ. న. రక్షించుట

పరిత్రాణి. సం. వి ఈ. స్త్రీ త్రాయంతి,-కెలుగానుఁగుకీ.

పరిదరము. సం. వి అ పుం పంటియిగుళ్లలో పుట్టురోగము (దీనివలన ఇగుళ్ళనుండి నెత్తురు కాఱును.)

పరిదహనము. సం వి అ న పూర్తిగా కాల్చుట, అంతటను కాల్చుట.

పరిదానము. సం. వి. అ. న ౧ వినిమయము, ప్రతిదానము, ఒకవస్తువు ఇచ్చి మఱియొకవస్తువు పుచ్చుకొనుట. ౨ దానము, ఇచ్చుట

పరిదాయి. సం. విణ (ఙ నీ ఙ.) ౧ ఇచ్చువాఁడు ౨ పెండ్లికాకున్న యన్నగలవానికి కూఁతు నిచ్చువాఁడు. ౩. వినిమయము చేయువాఁడు
(పరిదాత పుం. దాత పుం వాని వలె గ్రహించునది)

పరిదాహము. సం వి. అ. పుం ౧. కాల్చుట ౨. తాపము, బాధ

పరిది. వి (సం. పరిధిః) సూర్య చంద్రుల పరివేషము.

సీ. పరివేషయుతుండు భాసిల్లుచుండును గుడి
యనఁ బరిది నా గుడుసు నాఁగ.
ఆం. భా. ౧. ౭౨.

పరిదిష్టము. సం విణ. (అ. ఆ అ.) తెలియఁబడినది; చూపఁబడినది.

పరిదీప్తము. సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి దీప్తమైనది

పరిదృఢము. సం విణ. (అ ఆ. అ) మిక్కిలి దృఢమైనది

పరిదేవకుఁడు. సం విణ (అ విశా ఆ.) ౧ విలపించువాఁడు ౨. పశ్చాత్తాపపడువాఁడు

పరిదేవన. సం వి ఆ స్త్రీ=పరిదేవనము.

పరిదేవనము. సం వి. అ. న ౧. విలాపము, దుఃఖముతోఁ గూడినమాట ౨. అనుశోచనము, (చేసినపని తగనిదని తెలిసిపడు) అనుతాపము, పశ్చాత్తాపము

పరిదేవము. సం వి అ పుం విలాపము, ఏడుపుతోఁ గూడిన మాట.

పరిదేవి సం విణ (ఙ నీ. ఙ) ౧ విలపించువాఁడు, ౨ పశ్చాత్తాపపడు వాఁడు

పరిదేవితము. సం. విణ (అ ఆ అ) ౧ విలపించినది ౨ పశ్చాత్తాపపడినది వి అ. న.=పరిదేవనము

పరిదృష్ట. సం. విణ (ఋ స్త్రీ. ఋ.) అంతటను చూచువాఁడు; చూచువాఁడు.

పరిద్రోణి. సం. వి. ఈ. స్త్రీ. నారికడపు పాత్రి (శ ర.)

పరిధానము. సం వి అ. న. ౧. (వస్త్రములు) ధరించుట. ౨. దోవతి, అంతరీయము, కట్టుబట్ట.

పరిధానీయము. సం. విణ (అ. ఆ. అ.) ధరింపఁదగినది, కట్టుకొనఁదగినది. వి. అ. న. కట్టుబట్ట, దోవతి.

పరిధాయము. సం. వి. అ పుం ౧ పరిచ్ఛేదము, భాగము. ౨. మడుఁగు, జలస్థానము. ౩. నితంబ ప్రదేశము, పిఱుఁదు.

పరిధారణ. సం. వి అ. స్త్రీ.=పరిధారణము.

పరిధారణము. సం వి అ న. ౧ ధరించుట ౨. ధరించుట.

పరిధావనము. సం=ధావనము.

పరిధావి. సం విణ (న్ నీ. న్.) చుట్టును పరుగిడు వాఁడు

పరిధి. సం. వి. ఇ. పుం ౧ ఆవరణము, చుట్టునుండు గోడ, కంచె మొ ౨ పరిది, సూర్యాగ్ని పరివేషము, గుడి ౩ కాంతిమండలము, వలయాకారముగఁ జుట్టును క్రమ్మియున్న కాంతి ౪ చుట్టువాఱిన మేర, వృత్తక్షేత్రముయొక్క చుట్టురేఖ ౫. బండి కంటి కదకమ్మి ౬. యజ్ఞాగ్నికి చుట్టునువైచు మోదుగు మొ. వానికొమ్మ ౭. యజ్ఞమునందు పశుబంధనార్థము నాఁటిన పలాశాదిశాఖ

పరిధిస్థుఁడు. సం వి అ పుం ౧ పరిచారకుఁడు. ౨. యుద్ధాదులందు రథికి చుట్టును కాపుగా నుండు సైన్యాది; చుట్టుకొని కాచియుండు భటుఁడు; సేనచుట్టును కాచువాఁడు; చుట్టును వలయాకారముగ నిలుపఁబడిన కావలి బంటుల సమూహము

పరిధూపితము. సం. విణ (అ ఆ. అ) సుగంధ ద్రవ్యముతో పొగవైవఁబడినది

పరిధూమనము. సం వి అ న (వైద్యక) దప్పిగొన్నవానికిఁ గలుగు నొక విధ మగు త్రేఁపు

పరిధూయమానము. సం=పరిధూమనము.

పరిధూసరము. సం. విణ. (అ. ఆ అ) మిక్కిలి బూడిదవన్నె గలది.

పరిధృతము. సం=ధృతము.

పరిధేయము. సం విణ (అ. ఆ. అ.) ధరింపఁదగినది, కట్టఁదగినది. వి. అ న. దోవతి, కట్టుబట్ట.

పరిధ్వంసనము. సం=ధ్వంసనము. (పరిధ్వంసితము మొ. ధ్వంసితము మొ. వానివలె గ్రహించునది.)

పరినందనము. సం విణ. (అ ఆ అ) సంతోషపెట్టఁబడినది వి. అ. న. సంతోషపెట్టుట.

పరినిర్వపణము. సం వి. అ న పంచియిచ్చుట, వేఱువేఱుగా ఇచ్చుట

పరినిర్వాణము. సం. విణ (అ ఆ అ) పూర్తిగా ఆఱినది, పూర్తిగా నశించినది వి అ. న ౧ ఆత్యంతికనాశము, పూర్తిగా నశించుట ౨ నిర్వాణము, ముక్తి

పరినిర్విణ్ణుఁడు. సం=నిర్విణ్ణుఁడు

పరినిర్వృతి. సం వి ఇ స్త్రీ. పూర్ణసుఖము, మోక్షము.

పరినిర్వృత్తి. సం వి. ఇ స్త్రీ. మోక్షము.

పరినిషేవణము. సం=నిషేవణము

పరినిష్ఠ. సం=పరిణిష్ఠ.

పరినిష్ఠితము. సం=పరిణిష్ఠితము.

పరినిష్ఠుఁడు. సం=పరిణిష్ఠుఁడు.

పరిన్యాసము. సం=న్యాసము. (పరిన్యస్తము మొ. న్యస్తము మొ. వానివలె గ్రహించునది.)

పరిపంథకుఁడు. సం. వి. అ పుం. పరిపంథి, శత్రువు.

పరిపంథి. సం విణ (న్. నీ. న్.) అడ్డగించువాఁడు, నిరోధించువాఁడు. వి. న్. పుం. ౧. శత్రువు. ౨. తెరువాటుదొంగ, దారికొట్టుదొంగ.

పరివంథికుఁడు. సం॥పరిపంథకుఁడు.

పరివంథుఁడు. సం వి అ. పుం. (త్రోవ కాచియుండువాఁడు.-త్రోవను విడిచి ప్రక్కల నుండువాఁడు.) ౧. శత్రువు, పగవాఁడు ౨ దారికొట్టు దొంగ.

పరిపక్వము. సం. విశే. (అ. ఆ. అ) పరిపాకము నొందినది. (చూ పరిపాకము)

పరిపణనము. సం వి అ న ౧ ప్రతిజ్ఞసేయుట ౨. పందెము కొను ఒడ్డుట

పరిపణము. సం వి. అ. పుం న మూలధనము, సంచి మొదలు

పరిపణితము. సం విశే. (అ. ఆ అ) ౧. ప్రతిజ్ఞాతము, ప్రతిన చేయఁబడినది

శ్లో॥ సతతమనభిభాషణం మయా తే పరిపణితం
భవతీమనానయంత్యా, త్వయి తదితి విరోధ
నిశ్చితాయాం భవతి భవత్యనుమృజ్జనస్య
కామః॥ శకు ౩ ౯

౨. ఒడ్డఁబడినది (పందెము కొం.)

పరిపతనము. సం. వి. అ న. ౧ చుట్టును పడుట; అంతటను పడుట; పడుట ౨. చుట్టును తిరుగుట, చుట్టును సంచరించుట. (పరిపతితము కొం. పతితము కొ వానివలె గ్రహించునది

పరిపత్తు. సం వి క్ పుం. పంకము, బురద (వై. ని.)

పరివత్రము. సం. వి. అ. న. భోజనము, తినుట. (వై. ని.)

పరిపరి. విశే (√ పరియు. క పరిపరి) ౧ అనేకము; వివిధము.

చ వాతెఱఁగల్, పరిపరిలాగులం గుదియఁ బట్టుచు
రా వలనత్రయంబులను, దురగము లేఁగు
దెంచె... వై. భా. ౨. ౧౫.

ఉ. సురభిళ తులసీ పరిమళ, పరిమిళితముగా
నొనర్చి పరిపరిగతులం, గర సుదతులగా వతి
చతురతఁ, గరతళలత మెఱయ మాలికలు
గట్టు తగన్. విపు. ౨. 30

క ఖురనిహతి నొఱలు దుమ్ము క్రుత, భరముకఁ
గిరిటుల తలలు పటపట పగులన్, బరిపరి
గతులం దురగముఁ, బఱపెదు వెఱరాకు
నిన్ను భక్తిఁ దలంతున్ చంద్రా॥ ౧. ౩౬.

మ పరిపరి ధూపంబుల వర, వీరుల తెరల రత్న
దీపవితతుల మార్గా, స్తరణములఁ బొలుచు
రాత్రులఁ, బరమబుభుక్షులు నృపులు వరుస
బంతులు సొఁగన్ వై భా ౪ ౨౦౧

౨ మిగుల చెడినది; క్షుబ్ధము, కలత నొందినది. (చూ. పరిపరియగు)

౩ క్రి విశే. చిందఱవందఱ,ముక్కలు ముక్కలుగ

గీ పరిపరి యనంగఁ జిందఱవందఱ యన, నలరు
చుండును గణకోర్థి మగుచు...
ఆం. భా 3 ౬౪

జ పరిపరియగు

పరిపరియగు. అ క్రి (√ పరిపరి) క్షుబ్ధమగు, కలఁగు

క గిరిజాకరంబు సోఁకినఁ బరమేశ్వరుని చిత్తమెల్లఁ
బరిపరి యయ్యెన్ వీర ౨ ౧౦౦

పరిపవనము. సం వి అ పుం ౧. పవిత్రము చేయుట, శుద్ధము చేయుట. ౨. ధాన్యమును చెరుగుట 3 చెరుగు చేట

పరి(రీ)పాకము. సం వి. అ. పుం. ౧ పూర్ణపాకము, పూర్తిగా పక్వమగుట. ౨. పూర్తిగా జీర్ణమగుట, పూర్తిగా అఱుగుట, (భుక్తాన్న పరిపాకము కొం.) 3. పరిణామము, పర్యవసానము. ౪. బుద్ధి, మనస్సు. కొం. వాని పరిపూర్ణత; నైపుణ్యము. ౫. పరువము, ఫలోన్ముఖత్వము (పండుటకు సిద్ధముగా నుండుట; ఫలము నిచ్చుటకు సిద్ధముగా నుండుట.)

పరిపాణిని. సం. వి. ఈ. స్త్రీ. త్రివృత. తెగడ.

పరిపాటలము. సం. విణ. (అ. ఆ. అ) అంతటను పాటలవర్ణము కలిగి, మిక్కిలి పాటలవర్ణము కలది. (చూ పాటలము)

పరిపాటి. సం. వి. ఇ. ఈ. స్త్రీ. ౧. అనుక్రమము, అనుపూర్వి.

శా. ధూర్జటుండును ఇంద్రుండును, బరిపాటిగ దండనీతిఁ బలికిరి.
భార. శాం. ౧ ౧౦౬.

ద్వి. పనివడి రౌరుడును బరలోకవిధులు, తనయులాసన్నరు తల్లిదండ్రులకుఁ, బరిపాటి దప్పించి పరలోకవిధులు, జరలించి విధి నీకు మనుఁ జేయఁ బనిచె. రం. రా. అయో ౧౨౨. పా. ౨౨. పం

౨. పద్ధతి, విధము

గీ. వేదసారంబు సత్యంబు వినుఁడు సత్య, సారమూర్తి దమము దమసార మనఘు, లార పొందు మీ పరిపాటి గారవమున, నాదరించు ధర్మంబుల కందు మూర్తి.
భార. శాం. ౫ ౧౪౮.

సీ. మునిశ్రేష్ఠు లారోగ్యయుక్తు మాపి చప్పుడు గానీ పరిపాటిఁ బవనంబుల్ పట్టి నడచి.
కాశీ. ౪. ౧౨౧

3. సామాన్యము, సాధారణము.

సీ ...కూర్చుఁబో పసపాటి తోంపలోఁ గూల్పక యీదుర్గమునఁ ద్రోయ చేల యనుచు
శుక 3 ౫౭౮

ద్వి. జనమనోహరుఁ డైన సారంగధరుఁడు, మను కేళి! పరిపాటి మనుజుండు గాఁడు.
ద్వి. త. సా. ౪౫ పా.

(తెనుఁగునను ఈ యర్థము కనఁబడుచున్నది)

పరిపాఠము. సం. వి. అ. పుం. అంతయుఁ జెప్పుట, సవిస్తరముగాఁ జెప్పుట.

పరిపాలకుఁడు. సం. విణ. (అ. లిఙ్గ. అ.) చక్కఁగా కాపాడువాఁడు, చక్కఁగా పాలించువాఁడు (ప్రభువు వెం.)

పరిపాలన. సం. వి. ఆ. స్త్రీ = పరిపాలనము

పరిపాలనము. సం. వి. అ. న. ౧. చక్కఁగా రక్షించుట, చక్కఁగా కాపాడుట. ౨. పోషణము, పోషించుట.

పరిపాలించు. సం. స. క్రి. రక్షించు, ఏలు, కాపాడు, సత్యవ్రతాదులు రక్షించు, ప్రతిజ్ఞాదులు నిలఁబెట్టుకొను.

వ. తన సత్యవ్రతంబు పరిపాలింపం దలంచి...
మార్క. ౧ ౩౯

పరిపాలితము. సం. విణ. (అ. ఆ. అ) చక్కఁగా పాలింపఁబడినది.
(పరిపాలయ్యఁడు వెం. పాలయ్యఁడు వెం. వాని వలె గ్రహించునది)

పరిపిష్టకము. సం. వి. అ. న. సీసము

పరిపీడ. సం = పీడ

పరిపీడన. సం. వి. ఆ. స్త్రీ = పరిపీడనము

పరిపీడనము. సం. వి. అ. న. ౧. పిసుకుట ౨. పిండుట, పీడుచుట. 3 బాధించుట.
(పరిపీడితము వెం. పీడితము వెం. వానివలె గ్రహించునది.)

పరిపుటనము. సం. వి. అ. న. భేదనము, చీలఁ బఱచుట. ౨. (వాచ) సంపుటీకరణము, కూర్చుట, కలుపుట.

పరిపూజ. సం. వి. ఆ. స్త్రీ = మిక్కిలి పూజించుట, మిక్కిలి గౌరవించుట.

పరిపూజన. సం. వి. ఆ. స్త్రీ = పరిపూజనము.

పరిపూజనము. సం. వి. అ న. మిక్కిలి పూజించుట, మిక్కిలి గౌరవించుట. (పరిపూజితము ఇం. పూజితము ఇం. వాని వలె గ్రహించునది)

పరిపూతము. సం విశే. (అ. ఆ. అ.) ౧ అత్యంత శుద్ధము, మిక్కిలి పవిత్రమైనది ౨ చెరుగఁబడినది (ధాన్యాది)

పరిపూరణము. సం. వి అ న చక్కఁగా నిండించుట, పూర్ణమైనదిగాఁ జేయుట

పరిపూర్ణత. సం వి ఆ స్త్రీ ఆభోగము, సంవృద్ధి, నిండు.

పరిపూర్ణము. సం. విశే. (అ ఆ. అ) పూర్తిగా నిండినది, పూర్ణమైనది, సమృద్ధము, సమాప్తము (పరిపూరకము ఇం పూర్ణకము ఇం వాని వలె గ్రహించునది.)

పరిపూర్తి. సం వి ఇ స్త్రీ పూర్తిగా నిండుట ౨. సంపూర్తి సమృద్ధి; సమాప్తి

పరిపృచ్ఛ. సం. వి. ఆ స్త్రీ పరిప్రశ్నము, చక్కఁగా అడుగుట, చక్కఁగాఁ బ్రశ్నించుట

పరిపేలము. సం వి అ న. కైవర్తీముస్తకము, కైవడిముస్తె

పరిపేలవము. సం. విశే (అ. ఆ. అ) మిక్కిలి పేలవమైనది. (చూ. పేలవము.) వి అ. న. కైవర్తీముస్తకము, కైవడిముస్తె

పరిపోటనము. సం. వి అ న. ఛేదనము, ఛేదించుట

పరిపోటము. సం. వి. అ పుం. ఒకానొక కర్ణపాళిరోగము, చెవితమ్మిమీఁద బయలుదేఱు రోగవిశేషము.

పరిపోషించు. సం. స. క్రి. చక్కఁగా పోషించు, పూర్తిగా పోషించు.

పరిపోషితుఁడు. సం విశే (అ. ఆ అ) చక్కఁగా పోషింపఁబడినవాఁడు, పూర్తిగా పోషింపఁబడినవాఁడు. (పరిపోషణీయము ఇం. పోషణీయము ఇం. వానివలె గ్రహించునది)

పరిప్రశ్నము. సం. వి అ పుం. చక్కఁగా అడుగుట, బాగుగా ప్రశ్నించుట (పరిపృష్టము. ఇం. వానివలె గ్రహించునది.)

పరిప్రాప్తి. సం. వి స్త్రీ. చక్కఁగా పొందుట, పూర్తిగా పొందుట

పరిప్రేషణము. సం. వి అ. న పూర్తిగా పంపుట, పంపివేయుట.

పరిప్రేష్యుఁడు. సం. విశే (అ. ఆ అ.) పంపఁదగినవాఁడు వి అ. పుం భృత్యుఁడు, సేవకుఁడు

పరిప్లవము. సం విశే (అ ఆ అ) ౧. చంచలము, కదలునది—౨. తేలునది వి. అ పుం ౧. పొంగిపాఱుట ౨. విప్లవము. ౩. జలాదులమీఁదుగా దాఁటుట. ౪. పిరికోడి. (శ. ర)

పరిప్లవించు. సం. అ క్రి గంతులువైచు.

ఉ...ఇంక వారలన్, మిక్కిలి శక్తి మీఱ దిగ్భ్రమింగొద చంచుఁ బరిప్లవింపఁగన్.

దశా. ౨. ౩౬౨.

పరిప్లావి. సం. వి. న్ పుం హంసము, అంచ. (వై. ని.)

పరిప్లుతము. సం విశే (అ. ఆ అ.) ౧. పెల్లున పొంగి పాఱినది. ౨. (జలాదులచే) తడుపఁబడినది. వి అ న ౧. గంతు, దాఁటు

పరిప్లుత. సం వి. ఆ. స్త్రీ. ౧. మదిర, సారాయము ౨. మైథునవేదనాయుక్త మగు ఆఁడుగుఱ్ఱి.

పరిప్లుష్టము. సం. విణ. (అ. ఆ. అ.) దగ్ధము, కాల్పఁబడినది.

పరిబ(వ)ర్హణము. సం. వి. అ. న. ౧. పరిజనము ౨. వేషము, వస్త్రాద్యలంకరణము ౩. వృద్ధి, పెనుపు, ౪. పూజనము

పరిబర్హము. సం. వి. అ. పుం. ౧. శ్వేతచ్ఛత్రాది రాజయోగ్య వస్తువు ౨. పరివారము. ౩. ఉపకరణములు, సామగ్రి ౪. ధనము ౫. ఉడుపు (పిల్యావన్ను)

పరిబృ(వృ)ంహణము. సం. వి. అ. న. పెనుపు, అభివృద్ధి

పరిబృ(వృ)ంహితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. వర్ధితము, పెంపఁబడినది ౨. చేకొనఁబడినది, కూడఁబడినది

వి. అ. న. ఏనుఁగు గీఁక

పరిభంగము. సం. వి. అ. పుం. తునుకలుగా విఱుచుట, తుమురుసేయుట.

పరిభజించు. సం. స. క్రి. సేవించు

సీ. స్థిరతరం బగు తుర్య, సింహాసనం బొప్పఁ
బ్రజ్ఞాది మంత్రులు పరిభజింప
శుకచరిత్రము ౧. ౪౦

పరిభర్త్సనము. సం. వి. అ. న. బెదరించుట, అదలుపు

పరిభవపడు. మి. అ. క్రి. (పరిభవము + పడు) తిరస్కారము నొందు; అపజయము నొందు

క. సురవరులు పెక్కుమాఱులు, పరిభవపడిర. .
కు. సం. ౧౨. ౯౩౧.

పరిభవపదము. సం. వి. అ. న. పరిభవమునకు విషయభూతము, పరిభవమునకు అర్హమైనది ౩. పరిభవము కలిగించునట్టి స్థితి

పరిభవము. సం. వి. అ. పుం. ౧. అనాదరము, తిరస్కారము. ౨. ఓటమి, అపజయము

పరిభవి. సం. విణ. (స. నీ. స.) ౧. పరిభవించువాఁడు ౨. పరిభవము నొందువాఁడు

పరిభవించు. సం. స. క్రి. అవమానించు.

ఆ. విప్రు, రాజుఁ బరిభవింపఁగాదు విప్రుల
కొల్వు, కల్పవృక్షసేవ కరణి యధిప
భార. అను. ౨. ౧౫౫.

ఉ. కేమఱు శత్రునిం బరిభవించుట కీర్తికిఁ
గీర్తి వైరముం, దా మదిఁ బెట్టుకోలు సుఖ
తంత్రము గాదు. భార. శాం. ౩. ౨౨

పరిభాళించు. సం. అ. క్రి. (√ పరిభల్ల్) కలహించు, జగడమాడు

ద. ఏగా ముంచుట గానక, చేరము మై దెచ్చు
కొనుచు నీ మీసలు నా, చేరువ వడిఁ బెట్టెద
విటు,లోకి రయకాంగవీరుఁ డుంకెలుఁగవకో

ద. నావుడు పరిభాళించెద, నీ వుండుట రమ్ముతేఁగి
కాద యిటు చేటుగ నేఁ, గావించితిఁ
జేసికొఁ ద,గా వించుక గలిగనేని లటపట్టు
లేలా. ద్వా. ౪. ౨౯

క. మగతనము పెంపఁ బూనియుఁ, బగ
యేమియు లేనిచోటఁ బరిభాళింపం,
దగదు.. ద్వా ౪ ౩౬

(పగ గలిగింపక - పాఠాంతరము)

పరిభావనము. సం. వి. అ. న. చింతనము, ఆలోచనము

పరిభావము. సం. = పరిభవము

పరిభావి. సం. విణ. (స. నీ. స.) ౧. అవమానించునది ౨. నిరాకరించునది

పరిభావితము. సం. విణ. (అ. ఆ. అ.) లోపల ధరింపఁబడినది, లోపలఁ జేరి యున్నది. ౨. వ్యాప్తము ౩. ప్రకాశింపఁబడినది ౪. చక్కఁగా భావింపఁబడినది.

పరిభావృతము. సం. విణ. (అ. ఆ. అ.) పరిభవించునది.

పరిభాష. సం. వి. ఆ స్త్రీ ౧ ఆలాపము, మాటలాడుట. ౨. నిందావచనము దూఱుమాట ౩. వివరణము. ౪ శాస్త్రకారులు లాఘవముకొఱకు చేయునట్టి సంకేతవిశేషము

పరిభాషణము. సం. వి. అ. న ౧ సంభాషణము, మాటాడుట, ఆలాపము ౨. దూఱుమాట, నిందించుటకైన దుష్టవచనము, సదూషణాపవాసవచనము, ౩ నియమము.

పరిభాషించు. సం. అ. క్రి ప్రవచించు, చెప్పు

వ. అని పరిభాషించి.

భార. అను ౪ ౯౬

పరిభాసిల్లు. సం అ క్రి ప్రకాశించు

మ ఉద్ధతిం, బరిభాసిల్లఁ జటుక్యసాధుని
చమూ భద్రప్రయాణం బిలన్

కావ్యా ౩ ౧౨౬

పరిభిన్నము. సం. విశే. (అ ఆ అ) ౧ చక్కఁగా భేదిల్లినది, చక్కఁగా పెటిలినది, విరిసినది. ౨. వికృతమైనది

పరిభుక్తము. సం. విశే (అ. ఆ అ) ౧ చక్కఁగా భుజింపఁబడినది. ౨. చక్కఁగా అనుభవింపఁబడినది. ౩ పొందఁబడినది

పరిభుగ్నము. సం. విశే. (అ ఆ అ) మిక్కిలి వంకరైనది, చాల వంగినది.

పరిభూతము. సం. విశే (అ ఆ. అ) ౧ తిరస్కృతము. ౨. అనాదృతము, పాటింపఁబడనిది.

పరిభూతి. సం. వి. ఇ. స్త్రీ. పరిభవము.

పరిభూషణము. సం వి అ. పుం ఒక నేలయొక్క సిస్తు వంతయు కట్టుటచేత పొందఁబడిన సంధి.

పరిభోక్త. సం విశే (ఋ స్త్రీ ఋ) ౧ చక్కఁగా తినువాఁడు; చక్కఁగా అనుభవించువాఁడు ౨. పరిపాలించువాఁడు ౩. గురుస్వభృత్తు, గురుద్రవ్యము ననుభవించువాఁడు. (వై. ని.)

పరిభోగము. సం వి అ పుం ౧ అనుభవము. సంభోగము.

పరిభ్రంశనము. సం. వి అ న. ౧. భ్రంశము. ౨. నష్టము.

పరిభ్రంశము. సం వి అ పుం ౧ జాఱిపడుట ౨ తప్పించుకొనుట

పరిభ్రమణము. సం. వి. అ న ౧ అంతట తిరుగుట ౨ చుట్టు తిరుగుట ౩ పరిధి, కైవారము, వర్తులముయొక్క చుట్టుకొలఁత.

పరిభ్రమము. సం వి అ పుం ౧ అంతట తిరుగుట ౨. పొరపాటు, భ్రాంతి

పరిభ్రమి(యి)ంచు. సం అ క్రి. సంచరించు తిరుగు

సీ ..మహావిపినభూమిఁ, బత్నితోఁ దన పరి
భ్రమియించుటయు నష్ట దలఁచి శోకించి .

భాగ అర. ౨. ౭౬.

ఉ .అవ్విహంగాంగనయు . అమ్మహాయుద్ధ
మధ్యంబునం బరిభ్రమించుచున్నంత .

మార్క ౧౯ ౪౫.

పరిభ్రష్టము. సం విశే (అ ఆ అ) ౧ పరిభ్రంశము నొందినది, పొత్తిగా పడిపోయినది ౨. తప్పించుకొన్నది ౩ కెడపఁబడినది. ౪ లేనిది ౫ నష్టమైయునది. ౬. నశించునది ౭ పోఁగొట్టుకొనఁబడినది (విల్యమ్సు)

పరిమండలము. సం. విశే. (అ ఆ. అ) అంతట గుండ్రనిది, వర్తులాకారము. వి అ పుం న ౧ వృత్తము, వర్తులము ౨ బంతి, చెండు ౩ గోళము. ౪ (తర్క) పారిమాండల్యము, అణుపరిమాణము.

పరిమంథరము. సం. విణ. (అ.ఆ అ) ౧.మిక్కిలి మెల్లనిది.

పరిమందము. సం విణ (అ. ఆ. అ) ౧. మిక్కిలి మెల్లనిది. ౨. మిక్కిలి బలహీనము. ౩ మిక్కిలి చిన్నది

పరిమరము. సం వి అ పుం. యుద్ధము

శ్లో. చిరాత్ క్షత్రస్యాస్తు ప్రలయఇవ ఘోరః
పరిమరః   మహావీరచరిత్ర. ౩. ౪౧,

పరిమర్దనము. సం వి అ. న ౧ నూఱుట. ౨. నలియఁగొట్టుట. ౩ నాశనము. ౪ గాయము పఱుచుట ౫. బిగ్గనదుముట

పరిమర్దము. సం = పరిమర్దనము

పరిమళము. సం వి. అ పుం. ౧. మెదుపుట వలనను రాయిడివలనను బుట్టిన జనమనోహరమగు తావి. ౨. మిక్కిలి సంబంధము. ౩. పండిత సమూహము (వా చ)

పరిమళించే. సం. అ క్రి వాసించు, వ్యక్తమగు

గీ... బ్రాహ్మణుండు, పలికె నిప్పుచ్చరం బయిన
భాషణముల, పరమసాత్తికభావంబు పరిమ
ళింప   హార ౮ ౧౪.

పరిమళితము. సం. విణ. (అ. ఆ అ) పరిమళించునట్లు చేయఁబడినది

పరిమాణము. సం వి అ. న తూము లోనగు వానికొలత; ప్రస్థమానము, కొలఁది, ప్రమాణము.

పరిమాథి. సం. విణ. (న్ నీ న్.) మిక్కిలి మథించునది, త్రచ్చునది; మిక్కిలి కలంచునది, చాల బాధించునది.

పరిమార్గణము. సం. వి. అ. న. ౧. అంతటను వెదకుట. ౨. అంటుట, స్పర్శము. ౩ తుడుచుట, శుద్ధము సేయుట.

పరిమార్గము. సం = పరిమార్గణము.

పరిమార్చు. స. క్రి (√ పరి). ౧. ఖండించు నఱకు.

క. కరములు వాలుగు నీకృం, బరిమార్చితి
వీఁడు నీదు భక్తుల కగ్రేఁ, సరుఁ డై పొగ
డొంది జరా, మరణాదిభయంబు దక్కి మను
నిటమీఁదన్.   భాగ. ౧౦. ఉ. ౪౪౪.

౨ చంపు, వధించు

క ఒరుఁ డయ్యెనేని మామక, శరాసన క్షిప్త
దీప్తసాయకపంక్తిం, బరిమార్చెద...
భార విరా ౪ ౧౦౨

క. గురుభీష్మకర్ణసైంధవ, గురుతనయులతోడఁ
గూడఁ గురుపతిబలముం, బరిమార్చునట్టి
సత్వము, పురుహూతా యిమ్ము కరుణ
బొంపిరివోవన్
హార ౮ ౨౪; మనుచ. ౬. ౧౧౪.

పరిమార్జనము. సం వి అ న ౧. తుడుచుట ౨. జలగోమయాదులచే భూమ్యాదులను శుద్ధిచేయుట ౩ మధుమస్తక మనుభక్ష్య ద్రవ్యము (వాచ)

పరిమార్జము. సం వి. అ పుం శుద్ధిచేయుట.

పరిమార్పించే. స క్రి (√పరిమార్చు) చంపించు

క ఒడలు బడలఁ బడఁ గఱచినఁ, గడు నెవ్వడి
నదరి కేఁచి కంకటి వడి న, ల్గడలు వెదకించి
కానం, బడ నరపతి నిన్ను నన్నుఁ బరి
మార్పించున్.   హేం. పంచ. ౧. ౪౧౮.

పరిమార్పు. వి. (√పరిమార్చు) హింస, చంపుట.

గీ. త్రుంచుట చిదుముట తెగటార్చు పరి
మార్చు, పొరిగొనుట పిల్కుమార్చు
చంపుడు తునుముట, యమనిఁగఁ దగు హింస
ఆం. భా. ౨. ౨౨౪.

పరిమాఱు. అ. క్రి. (√పరి) ఖండితమగు; రూపుమాయు, చచ్చు మ. హరి మర్దింతు రెఱు , . ఇంద్రాద్యష్టదిశాపాలురన్, బరి మాఱ వ్యధియింతురో...కు. సం ౨ ౧౮౮

పరిమితకథుఁడు. సం. విణ (అ. ఆ అ) కొలఁదిగా మాటాడువాఁడు, మితభాషి.

శ్లో: తాంజానీథాః పరిమితకథాం జీవితం
మే ద్వితీయమ్ మేఘ ౨ ౨౦.

పరిమితము. సం. విణ (అ ఆ. అ.) ౧ మిక్కిలి మిత మైనది. ౨. కొలఁది యిడఁబడినది. ౩ మితి పెట్టఁబడినది. ౪ చేర్పఁబడినది. (శ ర.)

పరిమితి. సం వి ఇ. స్త్రీ. ౧. కొలత, కొలఁది ౨. మితి, మేర.

పరిమిళనము. సం. వి అ న ౧. అంటు, సంబంధము ౨. కూడిక, కలిసికొనుట

పరిమిళితము. సం విణ (అ ఆ అ.) ౧ చక్కఁగా కూర్పఁబడినది. ౨. నింపఁబడినది.

పరిముగ్ధము. సం విణ (అ ఆ. అ.) ౧ అవ్యాజ మనోహరము, స్వభావముచేత అందమైనది. ౨ బేల యైనది, మూఢము

పరిమూఢము. సం. విణ (అ ఆ. అ) మిక్కిలి మోహము నొందినది

పరిమృదితము. సం విణ (అ ఆ. అ) ౧. అడఁగఁ ద్రొక్కఁబడినది, నలఁపఁబడినది; పిట్టు పిసుకఁబడినది. ౨. కౌఁగిలింపఁబడినది ౩. నూఱఁబడినది.

పరిమృష్టము. సం.విణ. (అ. ఆ. అ.) ౧. కడుగఁబడినది, శుద్ధి సేయఁబడినది. ౨. తోమఁబడినది, రుద్దఁబడినది. ౩. తాఁకఁబడినది. ౪. కౌఁగిలింపఁబడినది. ౫. వ్యాప్తము, పర్వినది.

పరిమేయము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. మిత మైనది, కొలఁదిపాటిది. ౨. కొలఁది యిడఁదగినది ౩. కొలఁది గలది.

పరిమొంగము. వి. (పరి + మొంగము) ౧. సేనాముఖము.

వ...సురవరు లతిసంభ్రమంబునం బరిమొంగంబు దప్పం గనుకని జను నవసరంబున...
కు. సం. ౨. ౨౦౨.

౨. అభిముఖ్యము, సామ్ముఖ్యము

వ. తదవసరంబునం బ్రజాపతినికరంబు దక్ష ప్రజాపతిం బరిమొంగంబుఁ దప్పించుకొని
కు. సం. ౨. ౨౦౯

పరిమోక్షణము. సం. వి. అ న. విమోచనము, విడుదల

పరిమోక్షము. సం. వి. అ పుం ౧. సమ్యఙ్ముక్తి ౨ మోచనము, విడిచిపుచ్చుట, విడుదల. ౩. రిక్తగాఁ జేయుట, శూన్యము గావించుట. ౪. తప్పించుకొనుట ౫. తొలఁగఁ బుచ్చుట

పరిమోషము. సం వి. అ. పుం. ప్రముచ్చిమి, దొంగతనము, చౌర్యము.

పరిమోషి. సం. విణ (స. నీ. స.) దొంగిలించువాఁడు వి. స పుం. దొంగ, చోరుఁడు.

పరిమోహనము. సం. వి. అ. న ౧. మిక్కిలి మోహపెట్టుట, ఆకర్షించుట. వలలం బెట్టుట. ౨. వేఁదుఱు పుట్టించుట.

పరిమ్లానము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. మిక్కిలి వాడినది. ౨. సోలినది; మంద మైనది, దిట్టతనము లేనిది. ౩. తఱిఁగినది, క్షీణించినది. ౪. చెడినది, దూషితము.—వి. అ. న. ౧. భయశోకాదులవలని ముఖవికారము. ౨. మరక, కఱ.

పరియంకము. వి. (సం పర్యంకః, ప్రా, పరియంకో, క. పరియంకవు) శయ్య.

చ. తనపరియంకమందు వనితామణి రైన రమాలలామ పొం,దునను...
భాగ ౧౦ ఉ ౯౨౩.

(చి. ని వ్రాఁతప్రతి పా "తన మృదుతల్పమందు" ముద్రిత పా.)

పరియజ్ఞము. సం వి అ పుం గౌణమగు యజ్ఞము. (బృహస్పతిసవనాది)

పరియల. వి (క పరియళ, పరియణ, పర్యణ, హారివాణ, హరివాణ మొ) దేవాలయమునందలి పూజోపకరణవిశేషము, హరివాణము, ఒకవిధమగు పళ్లెరము

వ. చోడగంగదేవని తిమ్మణ్ణు పెమ్మాడి రాజు పెట్టినవెండిపరియల ౧ ట్టిగ
ద శా. ౪. ౧౧౯౦.

పరియలము. వి దేవస్థానము

వ శ్రీ భీమేశ్వర మహాదేవర పరియలమున సో(మా)ణ్ణి అయిన శ్రీ కరణమాణికము కొడుకు కుడియణ్ణునుం...
ద. శా ౪ ౧౩౭౨

పరియష్ట. సం. వి ఋ పుం అగ్రజుఁడు యజ్ఞము చేయకయుండఁగా తా యాగము చేసిన యనుజుఁడు. (వై ని)

పరియాచేకము వి (సం. పరిహాసః) పరిహాసము, ఎగతాళి

ద్వి. పరియాచకము లాడెఁ బద్మనాభుండు విష్ణు పు ౨ ఆ (శ ర)

—విణ పరిహాసయుక్తము (శ ర)

(వ్యవ) నామాట పరియాచక మనుకోకుము

క. నాపుడు సది భోగస్త్రీ, గావునఁ బరియాచకంబుగా గుబ్బలినుం, డావలికొండకు నుఱుకం, బోవుటఁ గాలు విఱుగఁ బొరఁ బడె నని నక్. ద్వ్యా. ౯. ౪౩. (చి. ని. పా.)

పరియాచకముచేయు. స క్రి. (పరియాచకము + చేయు) పరిహసించు.

సీ బ్రాహ్మణాచారంబు పరియాచకముసేయు నగ్నిహోత్రవిధాన మన్నఁ గవలు...
కాశీ ౪. ౨౧.

(శ ర పా, 'పరిహాసకముసేయు' ముద్రిత పా

పరియు. అ క్రి ౧. విఱుగు, తునియ లగు.

క పరిఘమున నురము శిరమును, పరియ నడిచి ధనదు మూర్ఛపాలుపఱిచి
హరి ఉ. ౪ ౧౫౩

(చి ని పా 'పరియునడచి' ముద్రిత పా.)

౨ తప్పు

గీ అన్నదానంబు చేసిన యమ్మహాత్ము, నకును బలము నారోగ్యంబుఁ బ్రకటశుభము, నైయరిష్టాత్మకము లైన యరులవలని, భయము నభిచారకృత్యముల్ పరిసిపోవు
వి. పు ౪. ౭ (శ. ర).

ద్వి. మురపినశస్త్రలు ముద్గరంబులునుఁ, బరిసిన పరిఘలుఁ బట్టిసంబులును
గం రా యు. ౩౫౬. పా. ౧౪ పం

౩. చెడు.

ఉ నీ, వీరసమాప్తి యీపనికి నేటికి వచ్చితివింద్ర నాకు నీ, భూరుహ మిచ్చినం దటిఁగి పోయెడికే భవదీయసంపదల్.
వి. పు. ౭. ౧౪౧. (శ. ర.)

౪ మీఁదిభాగము సారహీనమై చెక్కులు వాసి రాలు. (శ ర.)

చ. పరిసిన వృక్షమూలములఁ బట్టునమర్వ్యపుఁ బువ్వుఁ దీఁగెలన్,...
భాసు ౨ ౩౪ (శ ర. పా, 'పరినర' ముద్రితము)

జ. పరియు, పరిసిపాఱిపోవు, పరిసిపోవు.

పరియెత్తు. అ. క్రి (పరి+ఎత్తు) అతిశయించు, బహుగుణిత మగు.

చ. కెలఁకు నలంతికంపమును వీడని వ్రీడయు మాఱుసేయఁగాఁ, గెలఁగమి రూపురేమి పరిరొత్తెదు చొక్కులకోలు
కవిక 3 ౨౧

పరిరక్షణము సం. వి. అ. న. ౧ చక్కఁగా రక్షించుట ౨ పరిపాలనము, తప్పక నిర్వర్తించుట (ఉదా. సమయ పరిరక్షణము) 3 ఆపద నుండి విడిపించుట, ఉద్ధరణము ౪ హెచ్చరిక, జాగరూకత (పరిరక్షకుఁడు పుం. రక్షకుఁడు పుం. వానివలె గ్రహించునది)

పరిరంభణము సం. వి. అ. =పరిరంభము.

పరి (రీ) రంభము సం. వి. అ. పుం. కౌఁగిలింత, కౌఁగిలి, ఆలింగనము.

పరిరంభించే సం. క్రి. కౌఁగిలించు, ఆలింగనము చేయు

క. గరళము గినుటయుఁ బ్రేతముఁ బరిరంభించుటయు నగ్నభావుఁ డవుటయున్
భాగ. ౧౦ పూ. ౧౩౦౧

క. కచభారము విరియ పాఁగ, ప్రచయం బల్లాడఁ బొంచి పరిరంభించెన్, రుచిరగతి రూపవతి నిజ, కుచలికుచాగ్రములు నాఁటుకొనఁ బ్రాణేశున్
కేం. పంచ 3 ౨౦౧

పరిరక్షించే సం. స. క్రి. ప్రోచు

మ. పరమాత్ముం డజుఁ డీ జగంబుఁ బ్రతికల్పంబందుఁ గల్పించుఁ దాఁ, బరిరక్షించును ద్రుంచు
భాగ. ౨ ౧౧౦

పరిరథ్య సం. వి. ఆ. స్త్రీ. చతుష్పథము. వెం.

పరిరాటకము సం. విశే. (అ. టికా. అ.) అంతటను కూఁతపెట్టునది, బిట్టు అఱచునది

పరిరాటి. సం. విశే. (న్ నీ న్) అంతటను బిగ్గఱ కూఁతపెట్టునది, బిట్టు అఱచునది.

పరిలంఘించే సం. స. క్రి. దాఁటు, ఎగురు

మ. పరమర్షుల్ అంబరమధ్యంబున నావహాంబుజగత్పాత్రీప్రవాహాంబుపైఁ, బరిలంఘించిరి భీమమండలము పర్వంబు న్విలోకింపఁగన్
భీమ. 3 ౪౮,

పరిలఘువు సం. విశే. (ఉ.) ౧ మిక్కిలి తేలికయైనది (వస్త్రాది) ౨ మిక్కిలి సులభమైనది, సులువుగ జీర్ణించునది (ఆహారాది) 3 అతి స్వల్పము, మిక్కిలి చిన్నది

పరిలుప్తము సం. విశే. (అ. ఆ. అ.) ౧ మిక్కిలి లోపించినది, కొఱతపడినది ౨ మఱుఁగుపడినది

పరిలేఖనము సం. వి. అ. యజ్ఞస్థానాదులందు చుట్టు రేఖాదులు వ్రాయుట

పరిలేఖము సం. వి. అ. పుం. చుట్టురేఖ, సంక్షేపవర్ణనము ౨ చుట్టవ్రాయుటకగు ద్రవ్యము 3 చిత్రపటము.

పరిలోపము సం. వి. అ. పుం. ౧ హాని ౨ లోపించుట, మఱుఁగుపడుట, లేకపోవుట

పరివట్టము వి. (సం. పరివేష్టనం ప్రా. పరివట్ట, త. పరివట్టం) విష్ణుప్రసాదముగా గ్రహించి తలఁ జుట్టుకొనుపట్టు (శ. ర.)

పరివదనము సం. వి. అ. న. తిట్టుట, నిందించుట.

పరివపనము సం. వి. అ. న. =పరివాపము

పరివర్జనము సం. వి. అ. ౧ పూర్తిగా విడుచుట, దిగవిడుచుట, త్యాగము ౨ మారణము, చంపుట 3 మానుట, వదలుకొనుట

పరివర్జించే సం. స. క్రి. విడుచు

మ. శాంతిస్వాంతులై సంగముం, బరివర్జించి విశుద్ధచిత్తులగుచున్
భాగ. 3 ౧౦౧౩.

పరివర్జితము సం విశే (అ ఆ అ) బొత్తిగా విడువఁబడినది

పరివర్తకము సం విశే (అ ర్తికా అ) ౧ చుట్టు త్రిప్పునది ౨ వస్తువుల మార్చుకొనునది ౩ చుట్టి వచ్చునది, చుట్టి తిరుగునది

పరివర్తనము సం వి అ న ౧ (ఎడుక లోనగు వానిమీఁద, ఇటు అటు పొరలుట ౨ చుట్టివచ్చుట ౩ తిరుగుడు, భ్రమణము ౪ వినిమయము, వస్తువుల మాఱుపు

పరి (రీ) వర్తనము సం వి అ పుం ౧ చుట్టి వచ్చుట, రాశిచక్రమందు ఏ స్థానమునుండి గ్రహము చలించెనో మరల నా స్థానమునకు వచ్చుట ౨ యుగాంతకాలము ౩ వినిమయము, వస్తువుల మాఱుపు ౪ ఆవృత్తి, మరలి వచ్చుట ౫ సంవత్సరము (వై ౧) ౬ సంసారభ్రమణము ౭ గ్రంథవిచ్ఛేదము (అధ్యాయాది) ౮ కూర్మావతారమూర్తియగు విష్ణువు

పరివర్తి సం విశే (న్ నీ న్) ౧ చుట్టు తిరుగునది, మరలి వచ్చునది ౨ మాఱునది ౩ దగ్గఱ వర్తించునది ౪ మార్చుకొనునది

పరివర్తించు సం అ క్రి చుట్టి వచ్చు, తిరుగు

వ కాలచక్రంబు యుగమన్వంతర పరార్ధ రూపంబున పరివర్తించుచు సృష్టిస్థితిసంహారంబులకుఁ దా నొక్కరుండ హేతువై

హరి పూ ౪ ౭

పరివర్తింపించు సం స క్రి ప్రవర్తింపఁజేయు

వ ద్వాదశారచక్రంబుం బరివర్తింపించుచున్న వారి కార్ష్వరఁ గుమారుల

భార ఆది ౧ ౧౦౮

పరివర్తిక సం వి అ స్త్రీ మేఢ్రగత మగు రోగభేదము

పరివర్తితము సం విశే (అ ఆ అ) ౧ చుట్టు త్రిప్పఁబడినది త్రిప్పఁబడినది ౨ మార్చుకొనఁబడినది

పరివర్ధనము సం వి అ న ౧ చక్కఁగాఁ బెరుఁగుట, హెచ్చుట, అధికమగుట ౨ చక్కఁగా పెంచుట ౩ కోయుట, ఛేదించుట

పరివర్ధితము సం విశే (అ ఆ అ) ౧ చక్కఁగాఁ బెంపఁబడినది ౨ కోయఁబడినది, ఛేదింపఁబడినది

పరివర్ముఁడు సం విశే (న్ నీ న్) కవచము ధరించినవాఁడు

పరివసథము సం వి అ పుం గ్రామము

పరివహము సం వి అ పుం సప్తవాయువులలో ఆఱవవాయువు (ఇది సప్తర్షులను స్వర్గంగను వహించును) ౨ అగ్నిజిహ్వలలో నొకటి

పరివాదకుఁడు సం వి అ పుం ౧ (వ్యవ) వాది, వ్యాజ్యెగాఁడు ౨ వీణ వాయించువాఁడు ౩ నిందించువాఁడు

పరి (రీ) వాదము సం వి అ పుం ౧ నింద, ఎడి ౨ వీణ వాయించెడు కొడుపు

పరివాది సం విశే (న్ నీ న్) ౧ ఎడిగట్టువాఁడు, అపవాదము చేయువాఁడు ౨ బిగ్గర నఱచువాఁడు వి న్ పుం (వ్యవ) వాది, వ్యాజ్యెగాఁడు

పరివాదిని సం వి ఈ స్త్రీ ఏడు తంతులు గల వీణె

పరి (రీ) వాపము సం వి అ పుం ౧ ముండనము, గొఱుగుట, ఛేదించుట ౨ వపనము, పెడబెట్టుట, విత్తుట ౩ జలస్థానము, నీటిపట్టు

౪ పరిచ్ఛదము, పరివారము (దీనిచే పరిచ్ఛేదమని పఠించి 'కొలఁది' అని యర్థము శ ర) ౫ పాదు ౬ తనివి (శ ర) ౭ లాజలు, పేలాలు ౮ ఆరోహము (కే ని)

పరివాపితము సం విణ (అ ఆ అ) ముండితము, గొఱిగింపఁబడినది

పరివారకము సం వి అ పుం లాజలు, పేలాలు

పరివారణము సం వి అ న ౧ ముసుఁగు, గవుసెన ౨ పరిజనము ౩ చక్కఁగా వారించుట, బొత్తిగా తొలఁగఁబుచ్చుట

పరి(రీ)వారము సం వి అ పుం ౧ పరిజనము ౨ సేన ౩ గవుసెన, ముసుఁగు ౪ కత్తియొఱ ౫ పరివరణము, చుట్టుకొనుట

పరివారితము సం విణ (అ ఆ అ) పరివేష్టితము, చుట్టుకొనఁబడినది

పరివాసము సం వి అ పుం ౧ కాఁపు, వసించుట ౨ సుగంధము, మంచివాస

పరి(రీ)వాహము సం వి అ పుం ౧ పొంగి పొరలెడి వెల్లువ ౨ శ్వేతచ్ఛత్రాది రాజార్హవస్తువు (సుధ) ౩ చెఱువులోని నీరు అధికమైనది పోవుటకును కావలసినది నిలుచుటకును కట్టు ఱాతి కట్టడము

(శ్లో॥ "తనోతు క్షేమం నస్తవవదన సౌందర్యలహరీ, పరీవాహస్రోతస్సరణిరివ సీమంతసరణిః", సౌందర్యలహరి ౪౪)

పరివాహి సం విణ (న్ నీ న్) పొంగి ప్రవహించునది

పరివి సం వి ఈ స్త్రీ ద్యూతవిశేషము (వై ని)

పరివిత్తి సం వి ఇ పుం తమ్మునికిఁ బెండ్లి యై తనకుఁ గాకున్న యన్న

పరివిత్తుఁడు సం వి అ పుం=పరివిత్తి (వై ని)

పరివిద్ధుఁడు సం వి అ పుం కుబేరుఁడు

పరివిన్నుఁడు సం వి అ పుం=పరివిత్తి

పరివిహ్వలము సం విణ (అ ఆ అ) మిక్కిలి విహ్వల మైనది

పరివీతము సం విణ (అ ఆ అ) పరివేష్టితము, చుట్టఁబడినది ౨ పర్వినది, వ్యాప్తము వి అ న బ్రహ్మయొక్క విల్లు (విల్యమ్సు)

పరివృక్తి సం వి ఈ స్త్రీ గౌరవింపఁబడిన రాజభార్య (వై ని)

పరివృ(బృ)ఢము సం విణ (అ ఆ అ) ౧ దట్ట మైనది, నిబిడము, ౨ పెద్దది

పరివృఢుఁడు సం వి అ పుం అధిపతి, ఏలిక

పరివృతము సం విణ (అ ఆ అ) ౧ చుట్టఁబడినది ౨ ఆవరింపఁబడినది—వి అ న (వైద్య) యజ్ఞశాలయొక్క ఆవరణము

పరివృతి సం వి ఇ స్త్రీ చుట్టుకొనుట

పరివృత్తము సం విణ (అ ఆ అ) ౧ చుట్టు త్రిప్పఁబడినది ౨ వెనుదీసినది, వెనుకకుఁ దిరిగినది ౩ మార్చుకొనఁబడినది ౪ సమాప్తము, ముగిసినది

పరివృత్తి సం వి ఇ స్త్రీ ౧ పరివర్తము, చుట్టు తిరుగుట, వినిమయము ౨ ఒక యర్థాలంకారము (ఒకవస్తువు నిచ్చి తక్కువదానినో యెక్కువదానినో పుచ్చుకొనుట)

శ్లో॥ పరివృత్తిర్వినిమయో యోఽర్థానాం స్యా
త్సమాసమైః, దత్త్వా కటాక్ష మేణాక్షీ
జగ్రాహ హృదయం మమ, మయాతు
హృదయం దత్త్వా గృహీతో మదనజ్వరః॥

పరివెడలు. అ క్రి (పరి+వెడలు) దండువెడలు

గీ. పడఁతు వేపునఁ బద్మిని యుడమిరొల్లఁ,
జాలిగొని పేర్చి మనమునఁ దొక్క మిగిలి,
విటజనంబులపైఁ బరివెడలునట్లు, కొలను
వెలిబిరి జలకేళికలనఁ దనిసి.
హ సం ౯. ౨౯౦

పరివేత్త. సం. వి. ఋ పుం అన్నకన్న ముందు పెండ్లాడిన తమ్ముఁడు

పరివేదనము. సం వి అ న ౧ అన్నకన్న తమ్ముఁడు ముందు పెండ్లాడుట ౨. చక్కఁగా తెలుఁగుట ౩ పొందుట ౪ అగ్న్యాధానము

పరివేదిని. సం వి ఈ స్త్రీ =పరివేదనీయ.

పరివేదనీయ. సం వి ఆ స్త్రీ అన్నకు ముందు పెండ్లాడిన వాని భార్య (వాచ)

పరివేధించు. సం స క్రి బాధించు

మ సాయంబై భీతాత్ములన్, బరివేధించుట...
ఉ రా. ౩ ౩౦౫.

పరివేషకుఁడు. సం. వి అ పుం వడ్డించువాఁడు

పరివేషణము. సం వి అ న ౧ (అన్నాదులు) వడ్డించుట ౨ చుట్టుకొనుట, పరివేష్టించుట ౩ గాలిగుడి, పరివేషము, ౪ పరిధి

పరి(రీ)వేషము. సం. వి అ పుం ౧ వడ్డించుట ౨ పరిధి, వృత్తముయొక్క చుట్టుగీత ౩. పరివేష్టనము, చుట్టుకొనుట ౪ గాలిగుడి, ఉపసూర్యకమండలము ౫ రెండు గజ్జావుల పరిమాణము. (వై. ని)

పరివేషించు. సం అ క్రి. పరివేషము కట్టు.

క సరిదివసంబున భానుఁడు, లరయఁగ భువిఁ
బన్నె సేని యట సప్తములం, బరివేషించిన
శ్రావణిఁ, బరగిన గర్భంబువలన బహువృష్టి
యగున్. సస్యానందము ౩ ౧౧.

పరివేష్ట. సం విణ. (ఋ స్త్రీ) ఋ) వడ్డించువాఁడు

పరివేష్టనము. సం వి అ న ౧. చుట్టి వచ్చుట ౨ పరిధి, చుట్టుకొలత ౩ గవుసెన, ముసుఁగు ౪ పరివట్టము

వ పూజకులచేఁ బాదతీర్థ ప్రసాద పరివేష్టనంబు విప్పించి విడిది కనిచిన . ఆ. ము. ౨. ౧౦౪.

పరివేష్టించు. సం స క్రి చుట్టి వచ్చు, చుట్టువాఱు

వ .మకుద్వ సుగంధద్వి పీద్రాదులు పరివేష్టింప నింద్రుం డైరావతారూఢుం డై...
భార శాం ౪ ౪౨౨

వ. .అమ్మహీపాలుండు అమ్మునిపాలికి నూర్జన సమేతంబుగాఁ జని పరివేష్టించి యుండి కేలు మోడ్చి భార శాం ౨. ౨౪౧

వ.. సరససాహిత్య విద్యావిశారదు లైనకవివరులును బరివేష్టింప. . మార్కం పీఠి ౧. ౧౩

పరివోవు. అ క్రి (పరి+పోవు) కొల్లపోవు

క పొరిఁ బొరిఁ జోరులవలనన్, ధరణీపుఁ
వరులు సంపదలు సకలంబున్, బరివోయి గత్తి
భారలు, దొరఁగెడు దేహములతోడఁ దూలుచుఁ
బేలుచన్ వి పు ౨ ౧౨౪

పరివ్యాధము. సం వి అ. పుం ౧ కర్ణికారము, కొండగోఁగు. † ౨ నీరుప్రబ్బ, జలవేతసము †

పరివ్రజ్య. సం. వి ఆ స్త్రీ ౧ త్రిమ్మరుట, తిరుగుట ౨ సన్న్యాసము

పరివ్రాజకుఁడు. సం వి. అ పుం=పరివ్రాట్టు.

పరివ్రాజుఁడు. సం వి. అ పుం=పరివ్రాట్టు

పరివ్రాట్టు. సం. వి. జ్. పుం. పుత్రదారాదులను సర్వకర్మములను ద్యజించి యాశ్రమాంతరము నొందిన భిక్షువు, యతి.

పరిశంకి. సం. విణ. (ఈ. నీ. న.) మిక్కిలి శంకించు వాఁడు.

పరిశిష్టము. సం. విణ. (అ. ఆ అ.) ౧. కడపట శేషించినది. మిగిలినది —వి అ పుం అనుబంధము.

పరిశీలనము. సం వి అ. న ౧. సంబంధము ౨ ఎడతెగని సంబంధము, నిత్యసంబంధము ౩ శోధనము

పరిశీలించు. సం స క్రి శోధించు

వ...ఉదంచితం బగు కవిత్వ తత్త్వంబునం గల గరిమంబు పరిశీలించి... పాండు ౧ ౧౨.

పరిశుద్ధము. సం విణ (అ ఆ అ) ౧ మిక్కిలి శుద్ధిపొందినది, ౨ చెల్లింపఁబడినది (ఋణాది)

పరిశుద్ధి. సం వి ఇ స్త్రీ ౧. మిక్కిలి శుద్ధి ౨. నిర్దోషత్వము.

పరిశుష్కము. సం. విణ. (అ ఆ అ) ౧. మిక్కిలి యెండినది ౨ వాఁడినది, సురిఁగినది. (చెక్కలు. మొ)- వి అ న. పరిపక్వ మాంసభేదము

శ్లో: మాంసం బహుఘృతైర్భ్రష్టం సిక్తం
చేదంబునా ముహుః, జీరకాద్యైస్సమా
యుక్తం పరిశుష్కం తదుచ్యతే॥

పరిశూన్యము. సం. విణ (అ ఆ అ.) మిక్కిలి రిత్తది, బొత్తిగా లేనిది.

పరిశేషణము. సం. వి. అ న. అవశేషము

పరి (రీ) శేషము. సం వి. అ పుం మిగులు, అవశేషము.

పరిశోధనము. సం. వి. అ. న.—పరిశోధము.

పరిశోధము. సం. వి. అ. పుం. ౧. మిక్కిలి శోధించుట. ౨. శేషము పోఁగొట్టుట, తప్పులు దిద్దుట ౩. (ఋణాదులు) చెల్లించి పుచ్చుట.

పరిశోధించు. సం. స. క్రి. వెదకు

వ...పశ్చిమదిగ్భాగంబు పరిశోధించి ..
ఉ. రా ౪. ౨౦౪.

పరిశోభిల్లు. సం అ క్రి మిక్కిలి ప్రకాశించు.

మ పరికింపం గిటికోరదంతమయదీపస్తంభ మై
యొప్పెఁ బ్రై, పరిశోభిల్లెడుధాత్రి పాత్రి
వలెఁ జూపట్టెం దదగ్రాల్పపుష్కరముల్ ...
దశ ౩ ౨౦౫

పరిశోషము. సం వి అ పుం మిక్కిలి యెండుట

పరిశ్రమము. సం. వి అ పుం. ౧. వ్యాయామము, మిక్కిలి శ్రమము.

పరిశ్రాంతము. సం విణ (అ. ఆ అ.) ౧ మిక్కిలి ఆయాసము చెందినది ౨. మిక్కిలి అలఁట చెందినది

పరిశ్రాంతి. సం వి ఇ స్త్రీ. ౧. మిక్కిలి ఆయాసము ౨. మిక్కిలి ప్రయత్నము. ౩ మిక్కిలి అలఁట, విశ్రాంతి

పరిశ్రితము. సం విణ (అ. ఆ. అ) సమాశ్రితము —వి. అ న ఆశ్రయము

పరిశ్లేషము. సం వి అ పుం. కౌఁగిలి

పరిషత్తు. సం. వి. త్ స్త్రీ ౧. సభ; ధర్మ నిర్ణయార్థము విద్వద్బృందయుక్తమగు సభ. (వాచ)

పరిషదుఁడు. సం. వి అ పుం ౧ పరిషత్తులోనివాఁడు, సభ్యుఁడు ౨. అనుచరుఁడు (వాచ)

పరిషద్బలుఁడు. సం వి. అ పుం. సభ్యుఁడు, సభాసదుఁడు (విణ అని వాచ)

పరిషద్యుఁడు. సం వి అ పుం సభార్హుఁడు. (విణ. అని. వాచ)

పరిషీవణము. సం వి అ న చక్కఁగా కుట్టుట, ముడి వైచుట (వాచ)

పరిషేకము. సం వి అ. పుం=పరిషేచనము.

పరిషేచనము. సం. వి. అ న ౧ చల్లుట, తడుపుట. ౨ చెట్లకు నీరు కట్టుట

పరిష్క(స్క)ందత్. సం శత్ర ౧ అంతటను వెళ్లుచున్న ౨ అంతటను రొండుచున్న

పరిష్క(స్క)ందుఁడు. సం విశే (అ ఆ అ) పరపుష్టుఁడు, ఇతరులచేఁ బెంపఁబడినవాఁడు—వి అ పుం ౧ పెంపుడుకొడుకు ౨ బానిసవాఁడు ౩ రథగోపకుఁడు తేరిని గాచు బంటు

పరిష్కణ్ణు(న్ను)ఁడు. సం. విశే (అ ఆ అ) మఱియొకనిచేఁ బెంపఁబడినవాఁడు.—వి అ పుం పెంపుడు కొడుకు

పరిష్కారము. సం వి అ పుం అలంకారము, వైనేఁత. (వాచ)

పరిష్కరించు. సం స క్రి ౧ చక్కఁబెట్టు ౨ అలంకరించు ౩ శుద్ధిచేయు

పరిష్కారము. సం వి అ పుం ౧ చక్కఁబెట్టుట, సంస్కారము ౨ భూషణము, తొడవు ౩ శుద్ధి ౪ విద్యమాన (ఉన్న) వస్తువునకు గుణాంతరమును గలిగించుట మొ

పరిష్కృతము సం విశే (అ ఆ అ) ౧ అలంకరింపఁబడినది, భూషితము ౨ చేష్టితము ౩. మార్జనాది సంస్కారము చేయఁబడినది, కడుగుట లోనగువానిచేతఁ జక్కఁబెట్టఁబడినది, శేక, శుద్ధి చేయఁబడినది ౪. చక్కఁగా మెఱుఁగు పెట్టఁబడినది ౫ సిద్ధము చేయఁబడినది. ౬. పశుబంధనమునకు సంస్కారము చేయఁబడినది. (భూమి) ౭. లక్షణముచేత నిర్దుష్టముగా నిర్వచింపఁబడినది.

పరిష్కృతి. సం వి ఇ స్త్రీ=పరిష్కారము.

పరిష్క్రియ. సం వి. అ. స్త్రీ=పరిష్కారము.

పరిష్ఠలము. సం వి అ న. చుట్టు నున్న ప్రదేశము

పరిష్వంగము. సం. వి అ పుం ౧ కౌఁగిలింత ౨ కూడిక, సంబంధము, కలయిక.

పరిష్వ(స్వ)ంజనము. సం వి అ. న =పరిష్వంగము

పరిష్వక్తము. సం విశే (అ. ఆ అ) కౌఁగిలింపఁబడినది

పరిస. వి నదీగర్భమునఁ ద్రవ్విన నుయ్యి (గ్రా)

పరిసంఖ్య. సం వి అ స్త్రీ ౧ లెక్కించుట, గణించుట ౨ (మీమాంస) విధిభేదము.

శ్లో॥ విధిరత్యన్తమప్రాప్తౌ నియమః పాక్షి
కేసతి, తత్రచాన్యత్రచ ప్రాప్తౌ పరిసంఖ్యేతి
గీయతే

౩ అర్థాలంకార భేదము

గీ. ఒక్కచోట నిషేధించి యొకట వస్తు యంత్ర
ణము చేయఁ బరిసంఖ్య యనఁగఁ బరగు,
లేదు స్నేహక్షయంబు నాళీకముఖుల, డెంద
ములయందు దీపములందుఁ గాని

ఆంధ్ర చంద్రాలోకము. ౧౧౨.

పరిసంఖ్యాతము. సం. విశే. (అ ఆ అ) పరిగణితము, చక్కఁగా లెక్కింపఁబడినది

పరిసంఖ్యానము. సం. వి అ న ౧ పరిగణనము, లెక్కించుట. ౨ విశేషించి యెన్నుట, ప్రత్యేకగణనము

పరిసమాప్తము. సం. విశే. (అ. ఆ. అ.) ౧ చక్కఁగా ముగిసినది. ౨. గర్భితము, లోపలఁ జేర్చుకొనఁబడినది, అంతర్భావితము.

పరిసమాప్తి ం వి ఇ స్త్రీ ముగించుట, ముగియుట

పరిసమాప్తించే సం క్రి ముగించు, పూర్తి చేయు

వ అమ్మహాధ్వరంబు వేదోపదిష్టవిధి బరిసమాప్తించి ఋత్విక్కాయంబుల బహుదక్షిణలఁ దనిపి భాగ ౧౦ ఉ ౧౧౨౯

పరిసమూహనము సం వి అ న ౧ పోగు సేయుట, గుమిగూర్చుట ౨ అగ్నిహోత్రము చుట్టును జలము ప్రోక్షించుట, జలముచే మార్జనము సేయుట, యజ్ఞాదియం దగ్నిహోత్రము మీఁద నూరక సమిధలనుంచుట, అగ్నిహోత్రము చుట్టుఁబడిన తృణాదికమును ద్రుంచి యగ్ని నడుమ వైచుట (వాచ)

పరిసరణము సం వి అ న చుట్టుగాని అంతటఁగాని తిరుగాడుట

పరిసరము సం వి అ పుం (నదీనగర పర్వతాదుల) పర్యంతభూమి, సమీప ప్రదేశము, సమీపము ౨ మృత్యువు ౩ విధానము (విల్యమ్ము) ౪ వెడలుపు, విరివి, వైశాల్యము

పరిసర్పణము సం వి అ న ౧ అంతటఁ దిరుగాడుట, లేక, ప్రాఁకుట ౨ అంతటఁ బరుగిడుచుండుట, ఎల్లెడను దిరుగాడుచుండుట

పరిసర్పము సం వి అ పుం ౧ అంతటను దిరుగుట, చుట్టును ప్రాఁకుట ౨ అనుసరించుట, వెంబడించుట, వెదకుట ౩ జలాదివేష్టనము వి అ న సారస్వతయాగభేదము

పరిసర్పించే సం అ క్రి చుట్టి వచ్చు

మ కరిసంఘంబులు లేవు రావు తురగౌఘంబుల్ రథవ్రాతముల్, పరిసర్పింపవు రారు శూరులు. భాగ ౧౦ పూ ౧౨౧౪

పరి(రీ)సర్య సం వి అ స్త్రీ అంతట తిరుగుట

పరి(రీ)సారము ం వి అ పుం=పరిసర్య

పరిసిపాతిపోవు = పరిసిపోవు అ క్రి ౧ మాసిపోవు ౨ తగ్గిపోవు (వ్యవ) పథ్యము సరిగాఁ జేసిన రోగము పరిసిపాతిపోవును

పరిసిపోవు = పరిసిపాతిపోవు అ క్రి (√పరియు)

౧ తప్పిపోవు, తొలఁగిపోవు

గీ అన్నదానంబు చేసిన యమ్మహాత్ము, సకల బలము నారోగ్యంబు ప్రకటశుభము, వైయరిష్టాత్మకము లైన యరులవలని, భయము నభిచారకృత్యముల్ పరిసిపోవు వి పు ౪ ౨౦౯

౨ క్షీణించు, తఱుగు (చెడు అని శ ర)

ఉ ఇంద్ర నాకు నీ, భూరుహ మిచ్చినన్ బరిసిపోయెడినే భవదీయసంపదల్ వి పు ౭ ౧౪౧

(తిఱిగిపోయెడినే అని ముద్రిత పా)

చ సత్యశౌచముల్, పాద వదగుం గలిం బరిసిపోవు మహత్త్వము దేవకోటికిన్ వరాహ ౯ ౧౨౬

పరిసెనము వి ఎల్లటి, కొంగ్గ (గంతు శ ర)

వ వడి దప్పకట్లు త్రాళ్లం గట్టువడి పొట్టలదరంగ నిక్కి పరిసెనంబులు వేయునవియును మనుచ ౪ ౨౮

ద్వి తిరముగా దేవ భూదేవసన్నిధిఁ బరిసెనంబుగఁ దిబ్బఁ బట్టించి గాని, రెండు విచారంబు లూహింపఁ గాదు నవ ౨ ౬౫ పా ౧౩ పం

పరిస్తంభించే సం అ క్రి ఘనీభవించు, గడ్డకట్టు

వ జలంబులు శిలాసదృశంబులుగాఁ బరిస్తంభించె భార శల్య ౨ ౪౬

పరిస్తరణము. సం. వి. అ. న. ౧. చుట్టును బఱచుట. ౨. అగ్నిచుట్టుపఱచిన దర్భ.

పరిస్తరము. సం. వి. అ. పుం. ౧. చుట్టును పఱచుట. ౨. చుట్టును ప్రోవుచేయుట.

పరిస్తోమము. సం. వి. అ. పుం. ౧. ఏనుఁగు మీఁదఁ బఱచు కంబళి, కుథము.

పరిస్పందము. సం. వి. అ. పుం. ౧. పరివారము. ౨. పరిష్కారము, అలంకారము. ౩. మాల్యాది నిర్మాణము, పువ్వులు లోనగువానిచే దండలు లోనగునవి రచించుట, వెండ్రుకలను బువ్వులు లోనగువానిచే నలంకరించుట (ఆప్టే) ౪.

పరిస్ఫుటము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. మిక్కిలి స్ఫుటము, చక్కఁగా తేటపడినది, తేటతెల్లమైనది. ౨. చక్కఁగా ఎదిగినది, నిండారి వికసినది.

పరిస్ఫురణము. సం. వి. అ. న. అంతటను కదలుట, మిక్కిలి అల్లాడుట.

పరిస్ఫురించే. సం. అ. క్రి. తోఁచు.

ఉ. ఏలా వెఱపన్ సుధారసము నందు విషంబు
పరిస్ఫురించునే. నైష. ౫. ౭౧.

పరిస్ఫోటనము. సం. వి. అ. న. ౧. చీల్చుట, వికసింపఁజేయుట. ౨. ప్రకాశింపఁజేయుట, తేటతెల్లము గావించుట.

పరిస్ఫోటించే. సం. స. క్రి. చీల్చు.

మ. ప్రేమం బుబ్బి, ప్రగాఢాలింగన మాచ
రించుచుఁ బరిస్ఫోటింప [illegible]వియోగ నిమిత్త
జ్వరదాహముం దొలఁగి
జై. భా. ౬. ౨౫౦.

పరిస్య(ష్య)ందము. సం. వి. అ. పుం. (నేయి లోనగు అప్రాణులు) కాఱుట, క్షరణము (ఏనుఁగు లోనగు ప్రాణులు కర్తలైనపుడు 'పరిష్యందము' అనియే యగును.)

పరిస్రవము. సం. వి. అ. పుం. చుట్టు కాఱుట; పాఱుట, ప్రవహించుట.

పరిస్రావము. సం. వి. అ. పుం. ౧. చుట్టును గాఱుట, పరిక్షరణము. ౨. (వైద్య.) దేహాగత ధాతురసములు మిక్కిలి కాఱునట్టి యుపద్రవ భేదము.

పరిస్రావి. సం. వి. న్. పుం. భగందరరోగ విశేషము.

పరిస్రుత. సం. వి. ఆ. స్త్రీ. మదిర, కల్లు.

పరిస్రుతము. సం. విణ. (అ. ఆ. అ.) కాఱినది. (ద్రవాది)

పరిస్రుత్తు. సం. వి. త్. స్త్రీ. ౧. సుర, మద్యము. ౨. క్షరణము, కాఱుట.

పరిహారణము. సం. వి. అ. న. ౧. విడుచుట, నిగవిడుచుట, విడుపు. ౨. మానుట, వారించుట, తొలఁగఁబుచ్చుట. ౩. (వాదాదులను) ఖండించుట. ౪. పట్టుకొనుట, పట్టుకొని కొంపోవుట.

గీ. ఇపుడు నైష్కర్మ్యనిష్ఠ వహించి బుద్ధిఁ,
బరిహరించితి నేఁ ద్రయీసరణి తండ్రి.
మార్క. ౧. ౬౧.

క. పరితాప మింక నేటికి, హరిణాక్షి మదీయ
సంచితాయుర్వేద, స్ఫురణమునఁ బరిహ
రించెద, నరు దనఁగ భవత్సఖీజనామయ
భరముక్ మనుచ. ౬. ౧౧.

పరిహాసనము. సం. వి. అ. న. పరిహాసము.

పరిహాసించే. సం. స. క్రి. గేలిసేయు.

సీ. చెరవిన గొజ్జంగివిరులు కాళిందిలోపలి ఫేనల
వములఁ బరిహసింప, వరాహ. ౬. ౪౪.
(ఇట కౌపమ్యద్యోతకము)

ఆ చీర లపహరించి సిగ్గులం బెడిపించి, పరిహ
సించి రయ్యనఁ బరగ మనకు, ఘనుఁడు నోము
కొలఁది గాకుండ వ్రేక్కలించె, ననుచు హరి
నుతించి రబల లెల్ల.

భాగం ౧౦ పూ ౮౭౯

పరిహాణి. సం వి ఇ స్త్రీ ౧. తగ్గుట, కీడ్పాటు, ౨. క్షీణించుట, నాశము ౩ విడిచిపెట్టుట, అసడ్డచే వదలుట

పరి(రీ)హారము. సం వి అ పుం ౧ విడుచుట, విడుపు ౨ తొలఁగఁ బుచ్చుట, త్రోసిపుచ్చుట ౩ ఊరు పట్టనము లోనగు వాని చుట్టు గల సామాన్య ప్రదేశము ౪ పన్ను లోనగు నిర్బంధములు లేనిది (మాన్యము మొ) ౫ అవజ్ఞ, అనాదరము ౬ ఆక్షేపము ౭. పాపాదులకుఁ జేయు ప్రాయశ్చిత్తము ౮. చేయి (శ ర)

పరిహారి. సం విశే. (న్. నీ. న్) పరిహరించువాఁడు

పరిహార్యము. సం విశే (అ ఆ అ) పరిహరింపఁదగినది, విడువఁదగినది

—వి అ పుం హస్తవలయము

పరి(రీ)హాసము. సం వి అ పుం ౧ నవ్వులాట, వేడుక, నవ్వు ౨. గేలి, వెక్కిరింత, పరియాచకము

పరిహాసవేది. సం విశే (న్ నీ న్) హాస్యగాఁడు (విదూషకాది), వేడుకకాఁడు

పరిహీణము. సం విశే (అ ఆ. అ) ౧ తక్కినది, క్షీణించినది ౨ లేనిది, మాలినది ౩. తక్కువైనది, కొఱవడినది

పరిహృతము. సం విశే (అ ఆ అ) ౧ పరిహరింపఁబడినది, విడువఁబడినది మానఁబడినది. ౨ ఖండింపఁబడినది (ఆక్షేపాది) ౩. పట్టుకొనఁబడినది.

పరిహృతి. సం వి ఇ. స్త్రీ పరిహారము

పరీక్ష. సం వి ఆ. స్త్రీ ౧ పరీక్షించుట, వస్తుతత్త్వమును నిశ్చయించుట, పరిశీలనము ౨ (వ్యవహారమందు) దివ్యభేదములచే దుష్టత్వాదుష్టత్వములను విచారణ చేయుట

పరీక్షకుఁడు. సం విశే (అ ఆ అ) ౧ పరీక్షించువాఁడు, విచారణకర్త ౨ (వ్యవహారాదులందు) ఆయా దివ్యభేదములచేఁ బరీక్షించువాఁడు ౩ తర్కముచేతను ప్రమాణములచేతను నిర్ణయింపరాని దానిని నిర్ణయించుటకై శాస్త్రపరిశీలనము చేసి బుద్ధిప్రకర్షము నొందినవాఁడు

పరీక్షణము. సం వి అ న ౧ (రాజు అమాత్యాదులయొక్కయు చారాదులయొక్కయు) దుష్టాదుష్టత్వములను నిరూపించుట ౨ (తర్కముచేతను ప్రమాణములచేతను వస్తువుల) తత్త్వమును నిర్ణయించుట

పరీక్షించు. సం స. క్రి పరిశీలించు

క చతురాశ్రమములవృత్తి, స్థితులు పరీక్షించి
యందుఁ బాపఁ దలఁచినను, సద్గతి సూక్ష్మ
దృష్టిఁ గనుఁగొని, చిత్తంబుఁ బ్రీతిఁ జరిత
సౌమ్యుం దరుచున్, భాగ. కాం. ౫ ౪౫౦

సీ జిహ్వాగ్రమునఁ బరీక్షింపంగ లవణాబ్ధి కల
శార్ణవంబును దెలియవచ్చె వరాహ ౧౪౧

పరీక్షితుఁడు. సం విశే (అ ఆ అ) పరీక్షింపఁబడినవాఁడు

—వి అ. పు = పరిక్షిత్తు

క తక్షకుఁ డను పన్నగుఁడు ప, రీక్షితుఁ గఱచు
నట చేఁ బరిందము నతనిన్, రక్షింపఁగ
బోయెద ఘుత, దక్షిణు సామంత్రితంత్ర
దాక్షిణ్యమునన్ భార ఆ ౨ ౧౮౭

పరీక్షిత్తు. సం = పరిక్షిత్తు

క. తనతల్లికడుపులోపల, మును సూచినవిభుఁడు విశ్వమునవెల్లఁ గలం, డనుచుం బరీక్షింపఁగ జను, లనఘుఁ బరీక్షిన్నరేంద్రుఁ డంద్రు మునీంద్రా. భాగ ౧ ౨౯౭

పరీణామము. సం = పరిణామము

పరీణాయము. సం = పరిణాయము

పరీణాహము. సం = పరిణాహము.

పరీణాహుఁడు. సం. వి అ పుం శివుఁడు

పరీతము. సం విణ (అ ఆ అ.) ౧ చుట్టుకోఁబడినది, వేష్టితము, ౨ కడచినది, జరిగినది ౩ పోయినది ౪ ఆవరింపఁబడినది, ఆక్రమింపఁబడినది — వి అ న పగలు

శ్లో॥ పరీతంతు దివా ప్రోక్తం విపరీతంతు శర్వరీ. (రామాయణ వ్యాఖ్యానము.)

పరీదాహము. సం = పరిదాహము

పరీధావి. సం వి న్ పుం ఒక సంవత్సరము

పరీపాకము. సం = పరిపాకము

పరీప్స. సం వి ఆ స్త్రీ పొందుటకు నిచ్ఛ

పరీరణము. సం వి అ న ౧ కమఠము, తాఁబేలు ౨. దండము, కఱ్ఱ, కోల ౩ పట్టశాటకము. (మే ని)

పరీరము. సం వి అ న ౧. హలము, నాఁగలి ౨ హలముఖము, నాఁగటికఱ్ఱు (శే ని) ౩ ఫలము. (వాచ)

పరీష్టి. సం. వి ఇ స్త్రీ ౧ అన్వేషణము, (ఆమంత్రణార్థము) వెదకుట ౨ పరిచర్య ౩ ఇష్టపడుట ౪ ప్రాకామ్య మను ఒక ఐశ్వర్యము. ౫. పరీక్షించుట (శే ని)

పరుండు=పడు. అ క్రి. (√ పడు - శేషాదేశము - పడి + ఉండు. అవి. క ర) ౧. పతితుఁడగు, పడినవాఁడగు

చ...దుర్ధరశరమండలిం గెనపి ఖండనసీమఁ బరుండ నుంతు... దశా ౭. ౧౧౮.

౨. శయనించు

గీ ఒప్పు శయనించుటకును బన్నుండెఁ బండెఁ, బవ్వండించెఁ బరుండెను బవ్వళించె, నత్తమిల్లె ననన్ .. ఆం సం మాన. ౩౭.

గీ అలసతఁ బరున్నమనుజుండు కలియుగంబు, ద్వాపరం బెన్నఁ గూర్చున్నవాఁడు త్రేత, యుద్ధితుఁడు యాయి మఱి కృతయుగ మటన్న, నముచిదమనోక్తి ఋగ్బ్రాహ్మణమున వినవె ఆము ౩ ౪౮

గీ తోడిబ్రాహ్మణౌఘము, ముబునుపోకకుఁ జదువఁ బరున్నవేళ

ఆము ౨ ౬౪ ఆం భా. ౩. ౯౩

౩ నిద్రించు

గీ పసులలోనన రొముఁపుతిప్పలఁ బరుండి, మేలుకని యాలఁబిదుకఁగ మెలఁగుగోష్ఠపతులు

హరి పూ. ౬ ౧౭౭.

పరుఁజించు. పరుజించు స. క్రి (√ పరుఁజా).

కత్తిని-పరుఁజానం బట్టుకొను

సీ బరువు డించి కటారి పరుఁజించి నిల్పి యిం దెందు వచ్చెదరని రొదురువారు

ఆము ౭. ౮౮

మ రమణీరత్నము రంభఁ జూడ బురుసారుంగుక్ జెఱుంగుక్ చెడా, కొమరుందుప్పటి కాసెగా బిగిచి జగ్గుల్ మీఱు గ్రొంజైరుమాల్, జము దాడిం బరుఁజించి రేఁది మఱి రాజా తిమ్మ వాఁగ్ళొమ్మనస్, బొమ లల్కన్ ముడివెట్టి వీరరసవిస్ఫూర్తిన్ విజృంభించుచున్.

అహ ౧. ౯౯.

(పరుఁజంది - ముద్రిత పాఠము.)

ప్రబంధ. ౪౭౭.

పరుఁజు. వి. (క. పరజా, పరుజా) ఖడ్గాది ముష్టి సంగ్రాహ్యతలము, త్సరువు, పిడి

సీ. ..ఖడ్గాదిముష్టి సంగ్రాహ్యతలము.

గీ. పరుఁ జనఁ బరుం జనంగను బరగు...
ఆం. భా. ౨ ౨౧౫.

ద్వి. కర మభేద్యం బగు కవచంబు పసిఁడి, పరుఁ
జాలఁ జెక్కొందు పటుకృపాణములు
గం. గా. అరూ. ౧౦౩ పౌ ౧౫ పం

క. తరతరమవ్రాసనుండియుఁ, బరుఁజాలు దట్టాడి
మధ్యపద్ధతి ధారా, పరివృతి నుపదేశక్రమ,
పరిచితిఁ బతియింప ఖడ్గబంధంబరయ్యెన్.
కావ్యా ౩. ౪౦

జ: పరుఁజించు

పరుఁడు. సం విశే (అ ఆ అ) ౧. ఆసక్తుఁగు, తగులు గలవాఁడు (ధ్యానపరుఁడు, చింతాపరుఁడు మొ) ౨. భిన్నుఁగు, వెఱవాఁడు, లాఁతివాఁడు. వి అ. పుం పగవాఁడు, శత్రువు

సీ. పాశుపతాస్త్రోపదేశంబు సేసెదఁ బరులఁ
గెల్వుము ప్రతాపంబుమీఱ
కాశీ ౪ ౧౯౪.

— న - పరమాత్ముఁడు.

పరుగు = పరువు. వి ౧. ప్రధావనము. (చూ. పరుగెత్తు) ౨. కోసుదూరము. (చి ని శ. ర)
జ — పరుగెత్తు.

పరుగెత్తు. అ. క్రి (పరుగు+ఎత్తు) ప్రధావనము చేయు.

గీ ..మెకములం గూరలి బెదరి, గొంతెజదాటుగఁ
బరుగెత్తి తిరిగి చూచె. కవల. ౧. ౯౫

సీ. పందులఁ బొడిపింపఁ బరుగు లెత్తఁగ వచ్చుఁ
బులులను శిక్షింపఁ బోవరాదు.
రాజలిం. ౫.

పరుత్. సం అవ్య క. నిరుడు, పోయినయేఁడు (దీనికిఁ దెనుఁగున వ్యస్తప్రయోగము కన్పడదు)

పరుత్నము. సం విశే. (అ.ఆ.అ) నిరుటిది, పోయిన యేఁటిది.

పరుద్వారము. సం. వి. అ. పుం. అశ్వము. (వాచ.)

పరుమగు. అ క్రి (పరుము+అగు) చూర్ణమగు

క. పరిచూర్ణ మయ్యె ననుటకు, పరుసన్
ౙామంబు లగుచు వర్తిలుచుండున్, దూఱు
మయ్యెన్ బరు మయ్యెన్, నుఱుమయ్యెన్
బిండి యయ్యె నుగ్గయ్యె ననన్.
ఆం. కౌ ౫౯.

పరుము. వి. నుఱుము, నుగ్గునుసి, చూర్ణము (చూ. పరుముచేయు)
జ. పరుమగు, పరుముచేయు

పరుముచేయు. స క్రి (పరుము+చేయు) నుఱుముచేయు, చూర్ణముచేయు; పాడుచేయు

సీ. చేలకావలవారిఁ జెంచి చిందఱవేఁగి పండిన
సస్యముల్ పరుముచేసి...రుక్మాం. 3. ౧౦

పరుల. సం. వి ఆ స్త్రీ సర్వమంగల, పార్వతి; (శే. ని.)

పరులము. సం. వి అ పుం. గుఱ్ఱము, అశ్వము (వై ని. శే. ని)

పరువడి¹. వి. (పరువు¹+వడి) ౧. పర్యాయము క్రమము, వరుస; మరల.

క. నరబాధ సుఖము దుఃఖముఁ, బరువడి
మెయిఁ బొరయుఁగాక పన్నగ వరుని,
బొరయునె యం దొక్కటి,...
భార. శాం. ౪. ౧౨

సీ. .. పాండుసంతతుల వసుమతీరాజ్యార్హు లగు
చురు రాజ్యమునకుఁ, బరువడి మే మింతఁ
బాసిన మాపుత్ర పౌత్రవర్గంబును బాయ
నింక. భార. ఆది. ౭. ౧౨౬.

మ. శిశుతాకేళిఁ దొడంగి గర్వితులఁ గేళిం గంకుఁ
బాణాసనిన్, శిశుపాలున్ నరికాదులం
బరువడిం జెండాడి. ఉ. హరి. ౨. ౭౭.
ఆం భా ౨ ౧౪౪

చ. స్థిరవిభవుండు గుండనకు ధీగుణాన్విత భూమి
దేవికిన్, వరిమలకీర్తి మల్లనయు వందిత
బంధుఁడు కొమ్మఁడున్ దయా, కరుఁడగు
సిద్ధఁడుం గుసుమకార్ముకి సన్నిభమూర్తి
కేతఁడున్, బరువడి నుద్భవించిరి శుభగ్రహ
సంశ్రిత పుణ్యవేళలన్ దశ. ౧ ౪౫.

క మాకన్నియ కాంతుండు వరుండగుఁ బరువడి,
రండని కార్యోక్తి మై మరల్చిరి వానిన్.
భోజరా ౩ ౨౫౩ ఉ గా ౪. ౩౩౪

౨. విధము, రీతి.

క అరివరుల నొంచినను భూవర వారికి నొప్ప
గింపవల దనుచు విభా, కిరుఁడు డౌకారము
పొచ్చిన, పరువడిఁదగనౌకతె కెంపుపరక
మమర్చెన్. చంద్రా ౭ ౧౭.

సీ...వింజామగములు, త్రేలఁ గట్టినలీలఁ జా
లారఁబోసిన పరువడి శంఖముల్ పరవు జాడ.
ఘటికా. ౨. ౧౪౫.

౩. తైక్ష్ణ్యము, వేగము.

శి. శరనికరసహస్రంబుల, బరువడి నందఱను
గప్పె... భాగ. ఆది ౭. ౪౦.

ద్వి. పొరిఁ దెంచె పెసఁగు రాజులదేవుశల్లఁ, బరు
వడిఁ గమసన్నఁబసులుగావింప
ద్వి. హరిశ్చ. ఉ. ౨౭౭.

౪. అతిశయము, ఆధిక్యము.

క. ఇరువురు బాణములు దిగం, తరములఁ బుడ
మియును మిన్నుఁ దలముగఁ బొదువన్, గురు
తరతిమిరము గవిసెం, బర పుసు వడుకేయి
తోతఁ బరువడితోడన్.
భా. రా. యు. ౧౫౨౪

౫. ఇది కొన్నిపట్ల వాక్యాలంకారముగా నుప
యుక్తము.

చ పరుసముతోడ హేమపి ములభంబుగ లోహముఁ
గాంచనంబుగాఁ, బరువడిఁ జేసినట్లు...
హరిశ్చ ౫. ౨౧౪

చ పరువడి భాగ్యశాల్య గల పంచమవేదము
నాంధ్రభాష ను, స్థిరత రచించుచో ,
విక్ర. ౧ ౧౩

పరువడి. ² వి (పరువు ² + వడి) ౧. ఔచిత్యము,
అర్హతి

క. నీయడిగిన యర్థాభిప్రాయములకు సత్తి
రంబు పరువడిఁ జెప్పన్, ధీయుత బ్రాహ్మ
ణులకుఁ గా, కాయతమతులయ్యు నౌరుల
కవి విషయములే. భార. అర. ౪. ౧౨౫

౨. శ్రద్ధ.

క. పురుషుం డేయేకర్మము, పరువడిఁ గావించి
పుణ్యపరుఁ డై మను... భాగ. ౧౧. ౫౯.

ద్వి పరువడిమై నర్ఘ్య పాద్యాదివిధుల, గురు
భక్తిఁ బూజించి గోదాన మిచ్చి రం
రా ఉ. ౫ పా. ౧. పం.

౩ విలాసము

చ ..ముద్దుమోముగంబును గల్గఁ గాని యూ, సురు
చిరమైన మాటలును సూక్ష్మవిభ్రమణ భావ
ణంబులున్, బరువడితో విధుం గవయుభావము
పుట్టదు విప్రభామకున్. విధి. ౫౭
౪. తప్పుమి.

క. పరువడినిజకర్మములఁ ద, త్పరులం గావించు ధరణిపాలుఁడు దాన, న్నరుల సుకృతముల లోనం, బరువడిఁ గొనుచుండు షష్ఠభాగము పుత్రా మార్క. ౩. ౧౪౦.

పరువడి³. వి. మల్లవిద్యావిశేషము, మల్లుఁడు వేసెడు అడుగులభేదము; అశ్వగతిభేదము. (భేదములు)

గీ...తద్విద్య సాదన యనఁగ నెగడు, పరువు పరువడి గాయమానంబు విసరు, మొన లనం గను...వెలంగు... అం భా. ౨. ౨౦౫.

వ...చిట్టడుగుకత్తెర పావుపావులు జోగినపావు మొదలుగాఁ గల పదిరెండు పరువళ్లయగణ్య ప్రావీణ్యం బెఱింగి...హంస. ౨ ౨౦౬. ప్రబంధ. ౪౭

క ..మురిళి గొని యరవణమునఁ, బరువడి గోమూత్రికాది భంజకులఁ గడుఁ, గరలి... పాండు. ౧ ౧౬౪.

జ. పరువళ్లు దుముకు, పరువళ్లు ద్రొక్కు.

పరువము = పరువు². వి (సం. పర్వ ప్రా. పరువ) ౧ (సస్యము, పుష్పము మొదలగు వాని) పరిపాకము, పక్వస్థితి

గీ. అంత నచ్చాన తరువాతియుదను దోఁపఁ,
బంటపూఁబోఁడి తన ముద్దుపట్టిఁ గొలకుఁ,
బలుదగలఁ గుండ మేసెల్లఁ బచ్చవారె,
ననఁగఁ బరువంపుఁబైరులు గొనబు మీఱె.
అచ్చ. రా. కిష్కి. ౬౭.

సీ. పరువంబు దప్పినవిరుల రాలుచుఁ దరు
చయము చుక్కలు లేని చదలఁ జెనయు.
భార. ఉద్యో. ౨. ౧౧౨.

క. పరిమళము చెడదు వాడదు, పరువము దప్పదు... పారి. ౧. ౫౯

౨. ప్రాయము, వయసు.

సీ...ఇపుడు, దేవకీనామఁ జై యున్న దేవకీపుఁ,
డితఁడు పూతనాప్రాణహారియై దలిర్చఁ,
బరిటిపాపఁ డై యుప్పారు పరువమునను.
హరి. ఉ ౫ ౨౨౫.

గీ. జాను మీరిన చానయు మేనమామ, కూఁతు
రను లేఁత పరువంపు గుబ్బెతయును.
నీలా. ౨. ౧౩.

౩. యుక్తసమయము

వ...అని సప్తమం బైన యవస్థాంతరంబు దేట పదం బలికిన నులికిపడి పాలికయు నిబ్బాలిక మనః పరిపాకంబుఁ బరికించినం గార్యంబు పరువంబు దప్పినయది .. కవిక ౩, ౧౦౭.

గీ. కలికిచూపులఁ బరువంబుగా నొనర్చి, తిలక
మునఁ బూవు లాకవేల్పు తెలిన గొసె.
పి. శకుం ౨. ౧౩౭

సీ. పరువంబుగాక చొప్పదనిమామిడిలేఁత లాన
నాపాస నట్టాడునవియు పారి ౩. ౫౧.

గీ ప్రోదిసేయంగ నలయించుఁబోణి కెలయు,
మలయు పరువంపుజవ్వనం బలముకతన.
శుక. ౧ ౩౪౭.

౪ మనోజ్ఞము

సీ. పరువంపుఁబుట్టడి బాగుగాఁ దీర్చిన యల
కలపై బొలుపార నలికి
హరి. ఉ ౪ ౨౫౦.

సీ గుజ్జు లేమావిమ్రాఁకుల నంటఁ బ్రాఁకెనపరు
వంపుఁ దలిరాకు పందిరులును.
అచ్చ. రా. బాల ౧౧౪.

పరువళ్ళుదుముకు = పరువళ్లుద్రొక్కు.

ద్వి. పరువడి వెనుకకుఁ బరువళ్లుదుమికి,
ద్వి. క పా. ౨౫౯ పం

పరువ(డల్)ళ్ళుద్రొక్కు = పరువళ్లుదుముకు.
అ. క్రి (√ పరువడి.) మల్లవిద్యావిశేషము చూపు

ఉ...కళాధరుకాళాకారభంగ ప్రభృతి సాధ
నంబుల సాధనమెుఱపడిసురవడిం బరువల్లు
ద్రొక్కుచు...   కవిరా. ౩. ౨౫.

గీ. కదలం బావా ల్పటాలం బగ్గలికం బూని,
పరువడుల్ ద్రొక్కఁ గొనుచు నిబ్బరపు బీర,
ములం గవంబడ సామరుల్ బ్రామాలఁ
జెలఁగి,సాదన లానర్ప జెట్లు పెచ్చరికఁ
బెనఁగ   రసిక. ౧ ౭౧

పరువీఁడి. విశే. (పరువు² + ఈఁడి) గౌరవ హీనుఁడు

సీ. పరమేష్ఠి నీకంటెఁ బరువీఁడిరయో కిర మెుప్పించి
నిత్యుఁ డై యున్నవాఁడు.
   శు. సం ౨. ౧౬౪

పరువిడు. అ. క్రి. (పరువు¹ + ఇడు) పరుగెత్తు.

క. అంబరమణి సాంబరుఁ డయ్యెం బరువిడుఁ
జరమగిరికి   ఉ. రా. ౫. ౨౭౦

గీ తరణి మెఱుఁగారు గారుడధ్వజముఁ గాంచి,
కలఁగి పరువిడు చిలువపగ్గములు సడలి
   దశా ౧. ౧౭౪

పరువు¹ = పరగు, పరవు, అ. క్రి. వ్యాపించు

రగడ. తరుణి తరుణికిఁ జేరు నెచ్చెలి దరము
దరమున మాత్సవీవలి, పరువఁ బరువముఁ
బొందె వావిలి బాలబాలచ్ఛదనుమావళి
   చంద్రి ౪ ౬౩

గ్వి పగంగ సాతు ల్పరిణిమదృష్టి, కరము
నైవేద్యంబు గరపినదృష్టి.
   పండితా. దీక్షా. ౬౧ పా.

౨. (=పర్వ) ధావనముచేయు, పరుగెత్తు.

వి. (=పరుగు—క పరి.) ౧ ధావనము, పరుగెత్తుట.

క. భగదత్తు చేసుఁ గదరిన, వెగడునఁ బాండవుల
మెునలు విఱుగుటయు మహా, నగ మేటిమేగ
మూఁగిన, పగిది ఘటోత్కచుఁడు దానిపరు
వుడిగించెన్.   భార. భీష్మ. ౩. ౩౫.

క తెరు వి ష్ణుని యటు లడుగుచు, సరభసగతి
నుదక విరహదనలఁ బాయఁ గదుం, బరువునఁ
బోవఁగ నద్యోదుఁ, దరుణి యచటు మఱి
కాలం తడి గాకుండన్   భోజరా. ౩. ౨౩.

౨. కోసుదూరము

సీ. తిరికంపుమూలను శ్రీనివాసునికిఁ దక్కవ
యయి నాల్గుపరువుల కేగ.
   శేష. ౪ ౧౯౧.

సీ. పరిగెఁడుదవ్వున బరిమెంక పడుమటి నెల
వునఁ దొమ్మిదినిధుల నిరాతి, దనుజేఁడు
దాఁచిన ధనము, పెక్కున్నది
   ద్వా ౫ ౩౨౨

౩. అశ్వగతిభేదము.

గీ ..బోదన సడ్డ కేడె, మురవవడ చుట్టు పేరెము
పరువు లనఁగఁ, బంచధారల పేర్లఁగుఁ బంక
జాక్ష. వెంక తిర్య ౯౧.

క పరువున మురు వై యుండును, మురపురమునఁ
గల్పతరులు చూపఱ కింపై, పరువున మురు
లై యుండును, దురగంబు లయోధ్యఁగల
ప్రతోళికలందున్   మెుం రా. బాల ౫.

జ. పరువడి¹, పరువల్లుదుముకు, పరువల్లు ద్రొక్కు, పరువిడుఁ పరువుగొను, పరువులు వాఱు, పరువులువెట్టు, పరువెత్తు.

పరువు²=పరువము. వి ౧ పరిపాకము

ఉ కొంత ముఖంబునం గలదు కోమలి నా
సీటఁ బర్ణశాలికా, ప్రాంతమునందు నీవు
పెనుపం బరు వొందిన మాలతీలతా, క్రాంత
మనోజ్ఞ మైన సహకారముఁ గన్గొనునప్పు
డెల్ల దుష్యంతుఁడు మాకకుంతలయు సంగడి
నుండుటగాఁ దలంపఁగన్.
   పి. శకుం, ౪. ౯౧.

౨. గౌరవము, మర్యాద.

గీ. తెలుపుఁ గొను పానిపల నైన పెఱుఁగాని,
చరపళు లటన్న నొక్కింత పరువుసేయఁ,దే
మని వరమ్ముఁ గాంచెనో యుట్టికలెల్లం, దొం
తన మ్మన బారిదే దొరతనమ్ము.
పార్వ. ౨ ౧౦౧

వ...పరువులు మురువులు గొఱయు మెఱయు
భీమ. ౪. ౬౦

౩. శక్తి, సామర్థ్యము

క. జ్వరవర యే మందఁగ నీ,కొరుఁ దొడరఁగఁ
దగునె రమ్ము యురణింపుము నీ,పరువెల్లఁ
జూపు సాచేఁ, బోరివో యెడు తెలుఁగు
నొయ్యఁ బొందెదు పిదపన్
హరి. ఉ. ౫. ౧౧౨

చూ: పరువడి 2, పరువిడి.

పరువు. సం. వి ఉ. పుం. ౧ గ్రంథి, కీలు; ముడి ౨. సముద్రము ౩. స్వర్గము. ౪ పర్వతము. (వాచ)

పరువుగొను=పరుగెత్తు. అ. క్రి. (పరువు+కొను-స్వార్థమున.) ప్రధావనముచేయు.

సీ. ఒండొరుఁ గదచుచు నఱవులు చూపుచుఁ
బొరలాడుచుఁ బరువుగొనుచు.
అచ్చ రా యు. ౯౦

పరువునేల. వి క్రోశము, కోసునేల

సీ కూఁతనేలయునంగఁ గ్రోశ మదియౌ, పరువు
నేలయటంచుఁ బలుకుదురు ..ఆం. భా. ౨. ౬.

సీ. పరువునేలనువచ్చెఁబాల..
పి శకుం. ౧. ౧౩౨.

పరు(గు)వు(లు)వాఱు. అ క్రి. (పరువు¹+పాఱు) ప్రధావించు, పరుగెత్తు.

క. ఊరక పుదకలు విఱుచుట, వైరంబున
నొరులతోడ వాదపడుట దు, ర్వారగతిఁ
బరువువాఱుట, గోరన్ గోరాలుచుటెల్లఁ
గొంగాతనమో. వి. పు. ౪. ౨౩౩.

గీ పొమ్ములల మాఁగి యింటికిఁ బరువువాఱి
ఆము. ౬. ౧౧౪ హంస. ౨. ౧౨౩.

వ...అక్కురంగలోచన మెఱుంగుదీవియకరణి
మణిస్తంభంబుల నఱుంగునకుఁ బరుగు
వాఱిన కృ. శకుం. ౩. ౩౬.

('పరుంగువాఱు' ముద్రితపాఠము)

గీ ఆగ్రహంబున నిచ్ఛావిహారమునకు, మనకు
పరువులువాఱ నేమాడ్కి నైన, సందు గానక
యినుపపంజరములోని, చిలుకపోలికఁ దలఁకు
నక్కులుకులాఁడి. శుక. ౨. ౧౬౩. (ఇట
'కుతూహలపడు' అని భావము

పరువు(లు)వెట్టు=పరువిడు. అ క్రి.(√పరువు)

౧. ధావనముచేయు, పరుగెత్తు

సీ...చందనగిరినుండి చనుదెంచి చల్లని బంట్లెల్ల
పసులకుఁ బరువువెట్ట హరి. ఉ. ౬. ౫౭.

సీ అంతంత నగపడినట్లు చేరఁగ నిచ్చుఁ జైకొన
జూచినఁ బరువువెట్టు విక్ర. ౨. ౧౩౫.

౨. వ్యాపించు

మ వరభూషాదుల రత్నదీధితులు దుర్వా
రంబులై దిక్కులం, బరువుల్ వెట్టఁగ .
వి పు ౭ ౩౩.

పరువె(వ్వులె)త్తు=పరువిడు. అ క్రి (√పరువు¹-ఎ. పాఱిడు) ధావనముచేయు.

ఉ. అన్నలు నేయురాయిడి భయాతురులై పరు
వెత్తుమానులన్. ఉ రా ౨. ౦౫౦.

క. అత్తోరణంబె కాని నడు,మెత్తి వగుల మార్య
భావునిన్ మొత్తినచోఁ, దుత్తము లై వాఁ
డిలఁ బడె,నత్తఱిఁ బరువెత్తె నచటి యత్న
గణంబుల్. ఉ. రా. ౩. ౨౬.

గీ. ప్రాంతసరసీరుహాకరాంతస్తరంగ, పవనముల
మీఁద హృదయము పరువు లెత్తె.
కవిరా. ౪. ౧౩.

(ఇటఁ తమకపడు, అనిభావము)

పరుషము సం. విణ. (అ. అ. అ.) ౧ కఠినము, గట్టి (వ్యతి. మృదువు) ౨ నిష్ఠురము (మాట) ౩ అప్రియము, ఇంపుగానిది (ధ్వని చెం.) ౪ బిరుసైనది, కఱకైనది (వెంట్రుకలు చెం.) ౫ తీవ్రమైనది (గాలి చెం.) ౬. స్థూలము. ౭ మురికి గలది, మలినము ౮. చిత్రవర్ణము గలది (శ. ర.)—వి. అ. న. ౧ నిష్ఠుర వాక్యము ౨ నీలిఝింటి † —స్త్రీ. పరూషము, ఖర్జూరము † (శ. ర.)

పరుషాక్షరుఁడు † సం. విణ. (అ. అ. అ.) నిష్ఠురవాక్యము లాడువాఁడు

పరుషించు సం. అ. క్రి. నిష్ఠురపడు

ద్వి. పరుల వాలమ్ములు పరుషించి తాఁకి సంగ
రాజసుతుని యాశుగవేగమునకు

ద్వి. భార. విరా. ౪. ౫౭. పం.

పరుషితము సం. విణ. (అ. అ. అ.) పరుషముగా వాడఁబడినది

పరుషేతరము సం. విణ. (అ. అ. అ.) పరుషము కానిది, మృదువు

పరుస వి. (సం. పరిషత్ ప్రా. పరిస) తైర్థికసభ, తైర్థిక సంఘము.

గీ. పరుస యనఁ దైర్థికాఖ్య పరగుచుండు

ఆం. భా. ౨. ౧౪౧

సీ. పరుస దోఁపఁగ నడ్డపడి దురాత్ముల విట్టు
తెరలించి వారిచేఁ దెగినవారు

రుక్మాం. ౨. ౧౦౧ (శ. ర. పా.)

వ. చారకుం డను లుబ్ధకుండు చెరువుగట్టి తీర్థయాత్రాపరులైన కార్పటికుల దోఁచి కొనిరా అప్పుడప్పరుసవారు గలంగంబాఱి చెఱయునుం గోఁతయునుం బెట్టిరి

కాశీ. ౪. ౭౪

క. తిరుణాళ్ల పరుసలోఁ బడి, తిరుగుచుఁ గ్రిక్కిఱిసి యున్న తెఱవలపాలిం, డొరయఁగఁ దొరఁబడి ముల్లెల, మరదొంగతనంబు గొన్న మాలఁడు వీఁడే

పాండు. ౨. ౩౭౮

పరుస² విణ. (సం. పరుషం. ప్రా. పరుస) కఠినము (దీనికి సందర్భానుసారముగా 'క్రూరము, తీక్ష్ణము' మున్నగు అర్థములు వచ్చును)

గీ. ఉవిద నీమాట విని కొల్ల మూరకుండు,
గాదనక వింటి నేమి కారణంబొ, రాజ
కీరంబు మము నిష్ఠురంబులాడుఁ, బ్రతిదినం
బును బరుసగాఁ బలుకఁగాని

హైమ. ౨. ౪౭

(దీనికి కర్మధారయసమాసమునందు నుగాగమం బగు)

క. పరుసనికులుకుల సాకృతి, పరుసని నకులారి వోలె ఘటతిల్లి చెలంగెన్

భార. భీష్మ. ౧. ౨౭౪

గీ. వీరవిదురులుఁ బరుసనివారు నమర, పరుల
నొప్పింతు రీ రాధపరులకెల్ల

భార. ఉద్యో. ౪. ౨౨౦

క. పరుసనిగాడ్పున రాలెడు, పరుసని ధరఁ
దొరఁగి కాటిపండులక్రియ నేఁకల్

హరి. పూ. ౭. ౧౨౨

క. అరయఁ గలసాక్షిఁ గోరక, తెఱవవరక
యందమని మదిఁ జెమ్మి మహిం, బరుసని
పాటులఁ బఱచితిఁ, బరుసని యిది రొక్కక
లేక పదరితి నయరూ

సారంగ. ౩. ౨౩౯

చ. పరుసనికుల్కులం బరులఁ బల్కుట ధర్మము
గాఁట నాడుటల్, పరులకు నెగ్గుచేత

మార్క. ౨. ౧౨౦

జ. పరుసఁదనము, పరుసన

పరుసఁదనము వి. (పరుస² + తనము) కఠినత్వము

(దీనికి సందర్భానుసారముగా 'క్రూరత్వము, తైక్ష్ణ్యము. వేఁడి' మున్నగు నర్థములు వచ్చును)

క. శరముల వేగంబున గద, పరుసఁదనంబునను
గలఁగఁబడి చేష్టద ప్పా, శరులం దోలెను
భీముఁడు,... భార. భీష్మ. ౨. ౨౧౫.

సీ అత్యంతచిరకాల మదవులఁ గొండల
బాధలఁ బెట్టిన పరుసఁదనము.
భార. ఉద్యో ౧ ౩౪౨.

క పరుసఁదనము మెయి నరిగొనఁ, జొరఁ దగ
దగి పొడుఁగు గోయుచొప్పగు విను...
భార శాం. ౨ ౨౯౯

సీ. సరి కాగ్ని శితముల పరుసఁదనం బంతయును
నొక్కచోఁ గూడి తనర నవఁగ.
హరి. పూ ౬. ౪౩.

గీ నయము కడ యూశ రొల్ల వెంటలను జెలఁచు,
మాట పరుసఁదనంబు కుమారచంద్ర
వి శకుం ౪ ౧౬౪.

రగడ. భోరను విరహిణుల కురుష్ఠలకములఁ దిలకములఁ, బరుసఁ దనము కపోల ఫలకముల నలకముల. రాఘవ ౨. ౬.

పరుసన=పరుసఁదనము. వి. (√ పరుస 2)
కాఠిన్యము.

సీ. తురగసముద్ధతి ఖురశాదనంబుల పరుసన
మహిరాజు శిరము లదర
భా రా యు ౨౧౦౪.

సీ పలుకు ప్రల్లదమునఁ జౌరవులును బరుసని
దండమున జరాసంధనృపతి
కేయూర. ౪. ౨౦౩.

సీ. వక్షంబు గుంతరై వర్ష్మంబు పరుస నై
తెలినొరఁ ద్రేవుడు తీఁగ సాఁగ.
కాశీ. ౬. ౪౧.

(విరుసుతనము. అని భావము)

గీ. పైత్యదోషోదయంబునఁ బరుస నైన, జిహ్వకుఁ బంచదారయుఁ జేఁదు గాదె.

హైవ. ౨ ౧౨. (దోషము అని భావము)

౨. (=పరుసము) నిష్ఠురోక్తి, కాఱులు.

సీ. కఱుకు కరుసు కాఱు కాఠోర్ద్యము పరుసము
పరుసన యనఁగ నిష్ఠురము వెలయు.
ఆం భా ౧ ౧౧౪

పరుసము¹= పరుసన. వి (సం పరుషం)

౧ కాఠిన్యము.

గీ వెల్లిని రామశరమున వెదలునట్టి చొక్కఁ
బోఁదట్టి రుణుకన్న వెక్కఁ బెట్టి, దడిఁ
గఱవఁ బోవు చేపిఁ చందమునఁ బట్టి పరుస
మెచ్చఁగ మామజప్రముఖుఁ బలికె.
కుశ. ౩ ౩౨.

౨ నిష్ఠురవాక్కు, నిష్ఠురోక్తి

వ...మీకు నగ్ని పరిగ్రహంబును బ్రాహ్మణ
సంగ్రహంబును లేమిం జేసి పరుసంబులు
పలికితి భార ఆది ౪. ౫౪.

క పురుషుండు రెండుదెఱఁగుల ధర నుత్తముఁ
డనఁగఁ బరగుఁ దా నెయ్యడలం, బరుసములు
వలుకి కునికిన్, దురితంబులు వొరయుపనులు
దొఱఁగుటకతనన్. భార. ఉద్యో. ౨.౪౧.

—విణ దుష్టము; కఠినము, క్రూరము.

కి...ఇప్పరుషునఁ బరుసపునడవడిఁ, గురువంశ
ప్రవర యిట్లు గూడునె చేయన్
భార ఉద్యో. ౪. ౩౫౦.

పరుసము²= పరుసవేది. వి. (సం. స్పర్శః, క. పరుస) స్పర్శమణి

ద్వి. తొడిఁబడఁ బరుసంబుతో నిన్ను సోఁకి,
కడువడి కుమ్మి బంగార మైనట్టు.
ద్వి. హరిశ్చ. ఉ. ౨౪౫౦.

గీ. పరుసమున సోఁకి లోహంబు పసిఁడి యైన,
పగిది నిరతాన్నదాన సౌభాగ్యమహిమఁ,
బాపములు వాసి పుణ్యసంపదఁ దనర్చు
రుక్మాం. ౨. ౫౯.

ద్వి. నేఁడు, కనుఁగొంటి నీపాద కమలయుగంబు,
సోఁకినఁ బరుసంబు సోఁకిన యినుము, వీఁక
శైలము హేమవిశాలాద్రి యయ్యె.
ద్వి. పరమ. ౨. ౯౯ పా

పరుసవేది=పరుసము². వి. (సం. స్పర్శవేధీ, ప్రా. పరిసవేది. క. పరుసవేది) స్పర్శవేధి, ఇనుమును బంగారుగా చేయు రసశిలావిశేషము

గీ. పురవరుఁడు పెట్టెలో నున్న పరుసవేది
వి. శకుం. ౪. ౪ (పరసువేది ముద్రిత పా)

గీ. విస్తరం బయ్యెను బరుసవేది వేగ, యయ్యెఁ
జింతామణులు వెలయంగ మీఁద, నౌషధ
నిధులు దీపము లయ్యె వనలఁ డొలసి వగ
హోమకుండ మై వెలుఁగుచుండె
కు సం ౯. ౨౦౩

ఉ. పేలంపుగిద్దియుం బరుసవేదియుఁ గల్గుక
బంబుఁదోఁదరా, భీమ. ౨. ౧౪౩.

పరుసు. ¹ వి. విధము

క. గిరిపైఁ బిడుగులు దొరఁగెడు, పరుసున దృఢదీప్తశాతభల్లము లేసెన్
భార. విరా. ౫. ౧౦౪.

క. గురుపెండవేము వదరిన, పరుసున వవ్వాకట
వర్మ పొల్పడి... దశకు. ౪ ౪౪

ద్వి. ఉరుధూమశిఖల బిట్టూదరలిడిన, పరుసునఁ
దొంటలఁబాములు మడియ
ద్వి. పారిశ్చ. పూ. ౨౨౩౮.

పరుసు ² = పరుసము ¹, పరుసన. వి. నిష్ఠురోక్తి.

సీ. కఱకు కరుసుకాలు కాలొద్దెను పరుసు
పరుసన యనఁగ నిష్ఠురము వెలయు,
ఆం. భా. ౧. ౧౧౫.

విశే. —బరుసు (సం. పరుషం.-ప్రా. పరుస) కఠినము, పెరాట యైనది

సీ. కాంత నీ విచ్చిపు గబ్బిగుబ్బలు కాని పరుసు
చేతుల నొత్తిపట్టఁదగునె శుక. ౧. ౪౩.

పరుస్సు. సం. వి. స్. న. పుం. ౧ గ్రంథి, కీలు. ౨ పర్వము, కనుపు, ౩. ధర్మము. (శే. వి.)

పరూషము. సం. వి. అ. న. ఖర్జూరఫలము. పుం. పేరీదు, ఖర్జూరము ‡

పరూషి. సం. వి. ఈ. స్త్రీ. చిట్టీఁదు, ఈఁత ‡

పరేతభూమి. సం. వి. ఇ. స్త్రీ. శ్మశానము

పరేతరాట్టు. సం. వి. జ్. పుం. యముఁడు

పరేతరుఁడు. సం. విశే. (అ. ఆ. అ.)⁴ ౧ పరుఁడు. (శత్రువు కాని వాఁడు, స్నేహితుఁడు.) ౨ స్వకీయుఁడు, తనవాఁడు

పరేతుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) ౧ చచ్చినవాఁడు, మృతుడు. ౨. నరకస్థితప్రాణి.

పరేశుఁడు. సం. వి. అ. పుం. ౧ బ్రహ్మ. ౨. విష్ణువు.

పరేష్టుక. సం. వి. ఆ. స్త్రీ. పెక్కీఁతలు ఈనిన యావు

పరేష్టువు. సం. వి. ఉ. స్త్రీ.=పరేష్టుక.

పరైధితము. సం. విశే. (అ. ఆ. అ.) పరునిచేఁ బెంపఁబడినది. —వి. అ. పుం. పరభృతము, కోయిల.

పరైధితుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) పరునిచే ఉదాసీనముగాఁ బెంపఁబడినవాఁడు.

పరోక్షభాగము. సం. వి అ పుం ఒకవస్తువును సొంతకాఁపు లేనప్పుడు అనుభవించుట.

పరోక్షము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ఇంద్రియగోచరము కానిది. ౨. సన్నిహితము కానిది, సమ్ముఖమందు లేనిది. ౩. మఱుఁగయినది, తెలియఁబడనిది.—అవ్య. అ. వ. మఱుఁగు అసన్నిధానము.

పరోక్షవృత్తి. సం విణ. (ఇ) కంటికిఁ గనఁబడకుండునది, ఇంద్రియగోచరము కానిది.— వి. ఇ. స్త్రీ. రహస్యవర్తనము.

పరోక్షార్థము. సం. విణ. (అ. ఆ. అ.) మఱుఁగయిన యర్థము గలది, గూఢార్థము గలది.

పరోక్షుఁడు. సం. వి అ పుం తపస్వి. (వాచ)

పరోఢ. సం వి ఆ స్త్రీ. పరకీయాభేదము, పరునిచేఁ బెండ్లాడఁబడినది. ఒకని పెండ్లాడినది.

*పరోత్కర్షము. సం వి. అ. పుం. పరునియొక్క పెంపు, అతిశయము.

పరోపకారము. సం. వి. అ. పుం. పరులకుఁ జేయు నుపకారము.

పరోపకారి. సం. విణ. (శ. ఈ. శ) పరుల కుపకారము చేయువాఁడు

పరోపజాపము. సం. వి అ పుం. శత్రువుల యందు పరస్పరభేదము పుట్టించుట.

పరోపదేశము. సం. వి అ. పుం. పరులకు హితాదుల నుపదేశించుట.

పరోపరుద్ధుఁడు. సం. విణ (అ ఆ అ.) శత్రువుచే ముట్టడింపఁబడినవాఁడు, అడ్డగింపఁబడినవాఁడు.

పరోవంటము. సం వి. అ. పుం. డాలు, కేడెము. (వై. వి.)

పరోష్ణి. సం. వి. ఈ. స్త్రీ తైలపాయిక, గబ్బిలము.

పర్కటము. సం. వి. అ. పుం. కంకము, రాపులుఁగు.-వ.-ఉద్వేగము, పోఁక బొండము.

పర్కటి. సం. వి. ఈ. స్త్రీ ౧. జువ్వి, ప్లక్షము. [illegible] ౨. పోఁకబ్రాఁకు లోనగు వాని క్రొత్త పండు ([illegible] వి.)

పర్ప్రాపణుచు. స. క్రి (√ పడు) శ్రమపెట్టు, కష్టపెట్టు.

ద్వి. పరదూషణంబు సేయఁగ నెన్నతప్పు,
పరగణంబులఁ బర్వ నందున్న తప్పు.
పండితా. మహి. ౨౬౧ పా.

పర్జని. సం వి. ఈ. స్త్రీ. మ్రానిపసుపు, దారుహరిద్ర.

పర్జన్య. సం. వి. ఆ. స్త్రీ. మ్రానిపసుపు

పర్జన్యము. సం. వి అ. పుం. ౧. ఉఱుము. ౨. ఉఱిమెడు మేఘము. ౩. మేఘము. ౪. వర్షము. ౫. అస్త్రయంత్రము. (శ. వి.)

పర్జన్యుఁడు. సం. వి. అ. పుం. ౧. ఇంద్రుఁడు. ౨. విష్ణువు. ౩. ఒకానొక వాసుదేవుఁడు. (శ. వి.)

పర్ణకారుఁడు సం. వి. అ. పుం. తమలపాకు లమ్మువాఁడు, తాంబూల జీవి, (ఒక జాతి భేదము)

పర్ణకుటిక. సం. వి ఆ. స్త్రీ. ఆకుటిల్లు, గుడిసె.

పర్ణకృచ్ఛ్రము. సం. వి. అ పుం. అయిదుదినములు జరుపవలసిన వ్రతవిశేషము. (మోదుగు మేడి తామర బిల్వము కుశలు అను వీని జలములు నొక్కొక్కదాని నొక్కొక్క దినముగా వరుసగా నయిదుదినములు త్రాగి జరుపు వ్రతము.)

శ్లో. పర్ణోదుమ్బర రాజీవ బిల్వపత్త్ర కుశోదకైః,
ప్రత్యేకం ప్రత్యహం పీతైః పర్ణకృచ్ఛ్ర
ఉదాహృతః.

పర్ణచీరపటుఁడు. సం. వి. అ. పుం. శివుఁడు

పర్ణచోరకము. సం. వి. అ. పుం. చోరకామ గంధ ద్రవ్యము. †.

పర్ణనరుఁడు. సం వి అ పుం. మృతునియస్థులు దొరకనిచో వానిని దహించుటకై పర్ణముల చేతఁ జేయఁబడిన నరాకారపు బొమ్మ, పుత్తలకము

పర్ణభేదిని. సం వి ఈ. స్త్రీ. ప్రియంగువు †

పర్ణభోజనము. సం వి. అ. పుం. మేఁక (త్రి ని)

పర్ణమాచాలము. సం. వి అ పుం కారకేల్లము, కాఁకర †

పర్ణము. సం వి. అ. పుం మోదుగు, పలాశము †.

—న ౧ ఆకు, పత్త్రము. ౨. పక్షము, ఱెక్క, అంపగఱి ౩ తాంబూలము

పర్ణముచము. సం వి చ్ పుం శిశిరఋతువు, ఆకురాలు కాలము

పర్ణమృగము. సం. వి. అ పుం చెట్ల కొమ్మలందు వసించు వన్యమృగము

పర్ణరుహము. సం వి అ హ్. పుం వసంతఋతువు.

పర్ణలత. సం. వి. ఆ. స్త్రీ తాంబూలి, తమలపాకు తీఁగ †

పర్ణలము. సం. విణ (అ ఆ అ) ఆకులతోఁ గూడినది.

పర్ణవల్లి. సం. వి. ఈ. స్త్రీ. పలాశిలత. †

పర్ణవీటిక. సం. వి. ఆ. స్త్రీ. తమలపాకు మడుపు, సంస్కృత తాంబూలము.

పర్ణశయ్య. సం వి. ఆ స్త్రీ. ఆకులతో రచించిన సెజ్జ.

పర్ణశాల. సం. వి. ఆ. స్త్రీ. ఆకుటిల్లు, ఉటజము.

పర్ణషండము. సం. వి అ. పుం. పుష్పములు లేని చెట్టు, పుష్పములు పూయని చెట్టు.-వి అ న. ఆకుల సమూహము

పర్ణసి. సం వి ఇ పుం జలమధ్యస్థ గృహము, నీటి నడిమి యిల్లు ౨ తామర †. ౩ శాకము ౪ అభరణ క్రియ, కైసేఁత (వాచ) ౫. ఉలూఖలము, ఱోలు —న. వారి, నీరు. (శే. ని)

పర్ణాద. సం వి ఆ. స్త్రీ ఆఁడుమేఁక

పర్ణాశనుఁడు. సం విణ (అ ఆ అ) ఆకులే యాహారముగాఁ గలిగియుండువాఁడు.

పర్ణాశనము. సం. వి. అ పుం ౧ ఆకులు తిను నది—మేఘము ౨. తుంగముస్తె †.

పర్ణాసము. సం వి. అ. పుం ౧. గగ్గెర, కరింజరము ౨ తులసి †.

పర్ణాసి. సం వి ఇ పుం=పర్ణాసము

పర్ణాహారుఁడు. సం. విణ. (అ ఆ అ.) ఆకులే యాహారముగాఁ గలవాఁడు.

పర్ణి. సం వి న్ పుం చెట్టు —ఈ స్త్రీ ౧ మాషపర్ణి, కారుమినుము ౨. ఒకానొక యప్సర స్త్రీ

పర్ణోటజము. సం వి అ పు పర్ణశాల, ఆకుటిల్లు. (వాచ)

పర్దనము. సం వి అ న. అపానవాయుశబ్దము.

పర్దము. సం వి అ. పుం ౧ కేశసమూహము. ౨. అపానవాయుశబ్దము.

పర్పట(ద్రు)మము. సం. వి. అ. పుం. కుంభీవృక్షము.

పర్పటము. సం. వి. అ. పుం. ౧. పాపటచెట్టు. ౨. విష్టకభేదము, అప్పడము. ౩ పర్పాటక మనుగడ్డి. ఒకానొక యౌషధము

పర్పటి. సం. వి. ఈ. స్త్రీ. ౧ సౌరాష్ట్రమృత్తిక. ౨. ప్రూనిపసుపు. ‡ (వై. ని.)

పర్పము. సం. వి. అ. న ౧. గృహము ౨. నవతృణము, లేఁతపచ్చిక ‡ ౩ కుంటివారిని సంచరించుటకు సాధనమైన పీఠము.

—పుం. ౧ శంఖము ౨. అంబుధి, సముద్రము. ౩ వస్త్రము. (కే. ని)

పర్పర. సం. వి. ఆ. స్త్రీ. ప్రూనిపసుపు ‡. (వై. ని.)

పర్పరి. సం. వి. ఈ. స్త్రీ. పలుచని కేశపాశము. (వై. ని.), జడ. (విల్యమ్సు)

పర్పరీకము. సం. వి. అ. పుం. ౧ జలాశయము ౨. అగ్ని ౩. భక్ష్యవిశేషము. (వై. ని.) ౪. కుక్కురము, కుక్క ౫. కురరము, పక్షివిశేషము. (కే. ని)

పర్పరీకుఁడు. సం. వి. అ. పుం సూర్యుఁడు.

పర్ప(ర్వ)రీణము సం. వి. అ. పుం. ౧. ఆకుయొక్క యీనె, పర్ణసిర. ౨. ద్యూతకంబళము. ౩. ఆకుతోడిమలరసము. (వి. ని) —న. కణుపు (కే. ని.)

పర్పాటకము. వి. (సం. పర్పటకః. క. పర్పాటక.) తృణవిశేషము. ‡ (శ. ర.)

పర్ఫరీకము. సం. వి. అ. న. కిసలయము, చిగురు.

పర్యంకపాదిక. సం. వి. ఆ. స్త్రీ. కోలకంటి. ‡.

పర్యంకబంధము. సం. వి. అ. పుం. అవసక్థిక, యోగపట్ట వస్త్రాదులచే పృష్ఠజానుజంఘలను గట్టుకొని కూర్చుండుట.

పర్యంకభోగి. సం. వి. న్. పుం. సర్పవిశేషము.

పర్య(ల్య)ంకము. సం. వి. అ. పుం. ౧. మంచము, ఖట్వ. ౨. పల్లకి. ౩ అవసక్థిక, నడుము మోఁకాళ్లు తొడలు వీని చుట్టు కట్టుకొని కూర్చున్నవస్త్రము ౩. యోగపట్టె, పర్యస్తిక. ౪. వీరాసనము

పర్యంతపర్వతము. సం. వి. అ. పుం. పొలిమేర నున్నకొండ, అంత పొంతల నున్న కొండ.

పర్యంతభూమి. సం. వి. ఇ. స్త్రీ. అంతపొంతల నున్నప్రదేశము, పరిసరము.

పర్యంతము. సం. వి. అ. పుం. ౧. చుట్టువాఱిన మేర ౨. చివర, ఎల్ల. ౩ సమాప్తి, ముగియుట. ౪. సమీపము.

క. సూర్యప్రభ యనునది క, త్పర్యంతమునందు
నుండి పాఱఁగ నతిగాంభీర్యంబు గలిగి
నడుకొని, మర్యాదను నీరు నిల్చి మడుగై
యుండున్. ద్వా. ౪ ౧౨౪.

పర్యంతిక. సం. వి. ఆ స్త్రీ గుణనాశము.

పర్యగ్నికృతము. సం. విణ. (అ ఆ అ) చుట్టునగ్నివేష్టనముచేత సంస్కారము చేయఁబడినది

పర్యటన. సం. వి. ఆ స్త్రీ. తిరుగుట.

మ.. తత్త్వజ్ఞుఁడు, కైటరాజన్యుల పంచలం
బడుచు నిస్త్రాణంపు సంసారప, ర్యటనన్
గీడ్పడఁ జొచ్చునే...

మల్లభూ. శృం. ౩౧

పర్యటనము. సం. వి. అ. న. తిరుగుట, త్రిమ్మరుట, పునఃపునర్భ్రమణము.

పర్యటించు. సం. అ. క్రి. పలుసారులు తిరుగు.

వ...నిజాభిలాషంబుఁ దేటపఱచుచుఁ బ
టింపందొడంగిన... హర. ౫. ౫

పర్యనుయోగము. సం. వి. అ. పుం. ౧. దూషార్థమగు జిజ్ఞాస. ౨. అడుగుట, విచారించుట ౩. నింద,దూఱు.

పర్యనుయోజ్యుడు. సం. విణ. (అ. ఆ. అ.) నిగ్రహస్థానోపపత్తిచే చోదనీయుఁడు, 'నిగ్రహస్థానమును బొందితివి' అని నిందింపఁ దగినవాఁడు.

పర్యయణము. సం వి అ. న ౧. ప్రదక్షిణము చేయుట, వలగొనుట. ౨. గుఱ్ఱపుజీను, పల్లము.

పర్యయము. సం వి. అ. పుం. ౧ శాస్త్రలోక వ్యవహారము నతిక్రమించిన యాచారము. ౨. క్రమముతప్పుట, వ్యతిక్రమము ౩. మాఱుపు, మాఱుపాటు. ౪ (కాలాదుల) నష్టి, క్షయము. ౫ విరోధము.

పర్యలము = పరియల వి. హరివాణము.

వ... పహిండి పర్యలము ..ద.శా ౪.౧౨౨౨.

పర్యవదాతము. సం. విణ (అ.ఆ అ.) మిక్కిలి అవదాతము.

(అవదాతము = శుభ్రము, శుద్ధము.)

పర్యవరోధము. సం. వి. అ. పుం. అడ్డపాటు.

పర్యవశేషము. సం. వి అ పుం సమాప్తి ముగియుక

పర్యవష్టంభనము. సం. వి. అ న. చుట్టుకొనుట.

పర్యవసానము. సం. వి. అ. న. ౧ నిష్కర్షము, (అయాయర్థములను) నిశ్చయించుట, అవధారణము. ౨. శేషావధి, కడపటిహద్దు; ముగియుక, తుద.

పర్యవసించు. సం అ. క్రి. ముగియు

సీ. ప్రాణముల్ శ్వాసమాత్రమునఁ బర్యవసింపఁ
దలచీర రొంటఁగని దళ ఘటిల్ల.

కాశీ. ౧. ౧౩౪.

పర్యవసితము. సం. విణ. (అ ఆ అ.) ౧ ముగిసినది, సమాప్తము, ౨. నశించినది, తీఱినది. ౩. పూర్వాపరముల నాలోచించి నిశ్చయింపఁబడినది; నిష్కృష్టమైనది.(అర్థము) ౪. లబ్ధము, పొందఁబడినది. (శే. వి.)

పర్యవస్థ. సం. వి. అ స్త్రీ. = పర్యవస్థానము.

పర్యవస్థాత. సం. విణ. (ఋ. త్రి ఋ.) ప్రతిపక్షి, శత్రువు.

పర్యవస్థానము. సం. వి. అ న. ౧. విరోధము, ౨ ప్రతిపక్షవాదము.

పర్యశ్రువు. సం. విణ. (ఉ.) కన్నీళ్లఁ దోఁగినది, కన్నీళ్లు నిండినది.

పర్యసనము. సం. వి. అ. న. ౧. త్రోయుట, విసరివైచుట, క్షేపణము. ౨. అపసారణము, తొలఁగఁబుచ్చుట. ౩ దూరీకరణము. ౪. విపర్యాసము, భ్రమణము

ఉ. అట్టిద లోకపర్యసన మా దురవస్థకు ప్రుక్క-
సేర్తు, కట్టుడఁ గర్ణికల్యలను కీటములం
గరతాడనంబులం, బెట్టుడు నేలఁ గారవుఁ
బీనుఁగుపెంటలుగాఁగ .

భార. కర్ణ. ౩. ౨౨౧.

(మూ: యది వైతత్కథంచి త్స్యాల్లోక పర్యసనం
ధ్రువమ్ సం భార. కర్ణ. ౯౩. ౧౪.)

పర్యస్తము. సం. విణ. (అ. ఆ అ.) ౧. అంతట త్రోయఁబడినది, విసరఁబడినది. ౨. చుట్టుకొఁబడినది. ౩. తలక్రిందు చేయఁబడినది, విపర్యస్తము. ౪. తొలఁగఁబుచ్చఁబడినది.

పర్యస్తి. సం. వి. ఇ. స్త్రీ ౧. పర్యంకబంధము, అవసక్థిక. ౨. దూరీకరణము, తొలఁగఁబుచ్చుట. ౩. రొంగపట్టి. (శ. ర.)

పర్యాకులత్వము. సం. వి. అ. న. కలఁత, కలగుండు.

పర్యాకులము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కలఁగినది: కలఁపఁబడినది. (నీళ్లు మొ.); కలఁత బొందినది, వెఱచినది. (మనస్సు మొ.) ౨. చెదరినది, కాఱుమాఱైనది, క్రమము తప్పినది. (పెంద్రుకలు మొ)

పర్యాగతుఁడు. సం. విణ. (అ. అ. అ.) విహిత యాత్రను ముగించినవాఁడు.

పర్యా(ల్యా)ణము. సం. వి. అ. న. గుఱ్ఱపు పల్లము, జీను.

వ. ఆగాంధారరాజు కొంగ్గొంబునఁ గత్తకంబులు గరజాలంబులు పల్యాణంబులు హారలు గంఠంబులు చరణంబులు గరంబులు శిరంబులు తునియలై తొరిఁగిన ధాత్రి చిత్రాకారంబై యుండె. భార. శల్య. ౧. ౩౭౦

మ... బ్రహ్మగర్భుఁడు వహత్పల్యాణ కళ్యాణమై, ఘనగర్జనస్ఫురించుతారువము కొక్కెం బోవుచోన్... పాండు. ౧. ౧౬౦.

పర్యాధాత. సం. వి. ఋ. పుం. అగ్రజుఁడు ఆధానము చేయక యుండఁగా ఆధానము చేసిన యనుజుఁడు. (వై. ని)

పర్యాప్తము. సం. విణ. (అ ఆ. అ.) ౧. ప్రాప్తము, పొందఁబడినది ౨. సమాప్తము, ముగిసినది. ౩. పూర్ణము, నిండినది ౪ సమర్థము, చాలినది.—వి. అ. న. ౧. యథేష్టము. ౨. తృప్తి. ౩. సామర్థ్యము. ౪. నివారణము. ౫. యోగ్యత.—క్రి. విణ. ౧. తృప్తితో. ౨. ఇచ్చవచ్చినట్లు. ౩. పూర్ణముగా, చాలునట్లు, సమర్థముగా.

పర్యాప్తి. సం. వి. ఇ. స్త్రీ. ౧. సమ్యగ్ప్రాప్తి, చక్కఁగా పొందుట. ౨. సమాప్తి, ముగియుట. ౩. చాలుట; తృప్తి. ౪. పరిత్రాణము, దెబ్బ లోనగునది తగులనీక కాపాడుట; చంపవచ్చిన వాని నడ్డగించుట. ౬. అర్హత, యోగ్యత. ౭. అయితపాటు, అభిముఖ్యము. ౮. (న్యాయ) స్వరూపసంబంధభేదము.

పర్యాప్లవము. సం వి అ. పుం. ౧. చుట్టి వచ్చుట, చుట్టుతిరుగుట. ౨. చుట్టుకొనుట.

పర్యాయము. సం. వి. అ. పుం. ౧. చుట్టి వచ్చుట, చుట్టుతిరుగుట, భ్రమణము. ౨. అనుక్రమము, సారిది, వంతు. ౩. ప్రకారము. ౪. సమానార్థబోధక మగు శబ్దము. ౫. అవసరము. ౬. నిర్మాణము. ౭. ఒక అర్థాలంకారము

గీ. తనరుఁ బర్యాయ మెంక వస్తువున కేక,
సంశ్రయతఖాతిచేతను సంభవింపఁ దమ్మి
విడిచి సుధాకరుఁ దవిలెఁ గాంతి, నీముఖ
ప్రథ యున్నట్లు నీలకంఠ.
ఆంధ్ర చంద్రాలోకము. ౯౯.

పర్యాయచ్యుతము. సం విణ. (అ. ఆ. అ.) వంతు చొప్పున విడువఁబడినది. వంతు చొప్పున మఱొకనిచే అధిష్ఠింపఁబడినది.

పర్యాయోక్తము. సం. వి. అ. న. ఒక అర్థాలంకారము.

గీ. అమర భంగ్యంతరమున గమ్యార్థసిద్ధి, యది
చెలంగుఁ బర్యాయోక్త మనఁగఁ గృతుల,
వందనము వానికంటె సెవ్వానిచే సుధా
కృతము లయ్యె రాహువధూ కుచములు.
ఆంధ్ర చంద్రాలోకము ౬౧.

పర్యాయోక్తి. సం. వి ఇ. స్త్రీ. ఒక అర్థాలంకారము, పర్యాయోక్తము.

పర్యాలీకృతము. సం. విణ. (అ. ఆ. అ.) హింసితము.

పర్యాలోచనము. సం. వి. అ. న. చక్కఁగా ఆలోచించుట, చక్కఁగా వివేచించుట.

పర్యావిలము. సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి కలఁగినది.

పర్యాసము. సం. వి. అ. పుం. ౧. ముగియుట, సమాప్తి. ౨. చుట్టు తిరుగుట, భ్రమణము. ౩. తలక్రిందగుట, క్రమము తప్పుట, విపర్యాసము. ౪. కొట్టుట, చంపుట. ౫. పడుట. (శాశ్వ.)

పర్యాహారము. సం. వి. అ. పుం. ౧. కావడి. ౨. పొందికొనిపోవుట ౩. బరువు. ౪. ధాన్యము నిలవచేయుట.

పర్యాహితుఁడు. సం. వి. అ. పుం.=పర్యాధాత.

పర్యుక్షణము. సం. వి. అ. న. జలాదులను చుట్టు చల్లుట

పర్యుత్థానము. సం. వి. అ. న. చక్కఁగా నిలుచుట.

పర్యుత్సుకము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. దుఃఖితము, దుఃఖించునది. ౨. ఆతురము, మిక్కిలి తమకము గలది, తమకించునది. ౩. కలంగినది, ఉద్రేకించినది.

పర్యుదంచనము. సం. వి. అ. న. ఋణము, అప్పు.

పర్యుదస్తము. స. విణ. (అ. ఆ. అ.) ౧. చుట్టును ఉత్క్షిప్తము, అంతటను ఎగఁజిమ్మఁబడినది. ౨. నివారితము, వారింపఁబడినది.

పర్యుదాసము. సం. వి. అ. పుం. (వ్యాక) నఞ్ఞునకు ఉత్తరపదముతో నన్వయము.
(శ్లో: ప్రసజ్యప్రతిషేధోయం క్రియయా సహ యత్ర నఞ్, పర్యుదాసస్సవిజ్ఞేయో యత్రోత్తరపదేన నఞ్)

పర్యుపస్థానము. సం. వి. అ. న. కొలిచి యుండుట, కొలువు, సేవ.

పర్యుపాసకుఁడు. సం. విణ. (అ. సి. కా. అ.) చక్కఁగా నుపాసించువాఁడు.

పర్యుపాసనము. సం. వి. అ. న. ౧. చక్కఁగా కొలుచుట, పరిచర్య; పూజనము, సేవ. ౨. చెలిమి, సౌహృద్యము. ౩. చుట్టుఁగూర్చుండుట

పర్యుపాసి. సం. విణ. (న్. నీ. న్.)=పర్యుపాసకుఁడు.

పర్యుపాసిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ)=పర్యుపాసకుఁడు.

పర్యుప్తి. సం. వి. ఇ. స్త్రీ. అంతట విత్తుట.

పర్యుషణము. సం. వి. అ. న. కొలువు, సేవ; పూజ, ఆరాధనము

పర్యుషితము. సం. విణ. (అ. ఆ. అ.) కాలాతిక్రాంతము, ఉపయోగింపవలసినకాలము గడచినది, (అన్నాది) ప్రాఁతవడ్డది, పాసినది.

పర్యేషణ. సం. వి. ఆ. స్త్రీ. ౧. తర్కాదులచే పదార్థపరీక్ష. ౨. అన్వేషణ, వెదకుట; అమంత్రణార్థము వెదకుట. ౩. కొలువు, సేవ.

పర్యేషణము. సం. వి. అ. న.=పర్యేషణ.

పర్యేష్టి. సం. వి. ఇ. స్త్రీ. అన్వేషణము, వెదకుట.

పర్వకము. సం. వి. అ. పుం. ఊరుసంధి, వంక్షణము

పర్వకాలము. సం. వి. అ. పుం. దశమ్యాగి, (దశమి, అష్టమి, అమావాస్య, పున్నమ, రవిసంక్రాంతి) ౨. అమావాస్య, పున్నమ.

పర్వగామి. సం. విణ. (న్. నీ. న్.) పర్వకాలమునందు, స్త్రీగమనము చేయువాఁడు

పర్వణము. సం. వి. అ. న. పూర్తిచేయుట. నిండించుట.

పర్వణి. సం. వి. ఈ. స్త్రీ. ౧. పున్నమ, పౌర్ణమాసి; అమావాస్య. ౨. పండుగ. ౩. సంధిగఁరోగభేదము. (వాచ.)

పర్వతకాకము. సం. వి. అ. పుం. ద్రోణకాకము, మాలకాకి.

పర్వతజ. సం. వి. ఆ. స్త్రీ. నది. ఏఱు.

పర్వతతృణము. సం. వి. అ. న. గిరితృణభేదము. శై.

పర్వతపతి. సం. వి ఇ. పుం. హిమవంతము, హిమాలయము.

పర్వతము. సం. వి. అ పుం. ౧. కొండ. ౨. దానార్థము కొండవలెఁ గల్పించు ధాన్యాది రాశి (ఇవి పది విధములు. ౩ ఒకజాతిచేఁప. ౪. చెట్టు. ౫ శాకభేదము. ‡ ౬. ఏడు అను సంఖ్య ౭ మేఘము (శే ని)

పర్వతమోచ. సం. వి ఆ స్త్రీ కదళీభేదము ‡ (కొండయరఁటి, గిరికదళి ‡)

పర్వతవాసి. సం విణ (న్ నీ న్) కొండయందు వసించువాఁడు

పర్వతవాసిని. సం వి ఈ స్త్రీ ఆకాశమాంసి. ‡

పర్వతాశయము. సం. వి అ పుం మేఘము (వా చ)

పర్వతాశ్రయము. సం వి అ. పుం శరభము

పర్వతాసనము. సం వి అ పుం. ఆసనభేదము

పర్వతీయము. సం విణ (అ. ఆ అ) ౧ పర్వతసంబంధి. ౨. పర్వతమునఁ బుట్టినది.-వి అ పుం జాతిభేదము.

పర్వతుఁడు. సం వి. అ. పుం ౧ ఒకానొక ఋషి. ౨. ఒకానొక గంధర్వుఁడు.

పర్వము. సం వి. న్. న ౧ గనుపు, గ్రంథి ౨ (దేహమందలి) కీలు, సంధిరొముక. ౩ భాగము, అంశము ౪ గ్రంథవిచ్ఛేదస్థానము ౫ అమావాస్యాది (అమావాస్య, పూర్ణిమ అష్టమి, దశమి, రవిసంక్రాంతి.-ఇవి పంచపర్వములు) ౬. చంద్రసూర్యగ్రహణము ౭ (చాతుర్మాస్యయాగ మందలి) వైశ్వదేవాది యాగము. (వైశ్వదేవ, వరుణప్రఘాస శాకమేధ సునాసీరీయములు) ౮. ఉత్సవము. ౯. ప్రస్తావము. అవసరము. ౧౦. లక్షణభేదము. ౧౧. క్షణము. (శే. ని.)

పర్వమూల. సం వి. ఆ. స్త్రీ. శ్వేతదూర్వ, తెల్లగఱిక. ‡.

పర్వమూలము. సం అ. న. చతుర్దశీ పంచదశుల సంధి.

పర్వరీణము. సం వి అ పుం ౧. పత్త్రివృంతిరసము ఆకుతొడిమలరసము; ఆకు నలిపిన పసరు, పత్త్రమార్గరసము ౨. గర్వము ౩ గాలి ౪. ఆకులఈనె, పత్త్రసిర ౫ జూదమాడు కంబళి, ద్యూతకంబళము.— న. పర్వము, గనుపు (వాచ)

పర్వరుట్టు. సం. వి హ్ పుం. దానిమ్మ ‡. (త్రి. ని)

పర్వవల్లి. సం వి ఈ. స్త్రీ. మాలాదూర్వ. ‡.

పర్వసంధి. సం వి ఇ పుం పంచదశీ ప్రతిపత్తుల అంతాది దండచతుష్టయకాలము, పంచదశ చివరకును పాడ్యమి మొదటికిని నడిమి నాలుగు దండముల కాలము.

పర్వాస్ఫోటము. సం వి అ. పుం. వ్రేలిగనుపుల చటపు

పర్వి. సం విణ (ఇ.) హింస్రము.—వి. ఇ పుం. కాకి.

పర్వితము. సం వి అ పుం పర్వతిమత్స్యము.

పర్వు=పరువు¹. అ. క్రి ౧. ధావనము చేయు, పరుగెత్తు.

వ...అప్పులోముండు...ఘోరమహారూపంబున నా సాధ్వి నతిసాధ్వసచిత్తవృత్తిఁగాని పర్వం బర్వం... భార. ఆది. ౧. ౧౩౦

సీ. తొలుదొల్త నర్వ్యోకతురగంబు మండలగతి
చారి యగుచు నిక్కంబు తోఁచు, నా వెను
కను నరూపాశ్వాలి వెదరక వక్రాకృతిని
బర్వసరణి తోఁచె. ప్రభా. ౨. ౩౩.

౨. పడు, ప్రసరించు; క్రమ్ము.

క. ఊర్వీరుహానివహముతోఁ, బర్వతములు
పెకలించుకొండు పర్వతముల పైఁ, బర్వఁగ
వైచుచు...
భార ఆది ౪ ౭

శా...హేమాక్షి, యూరానోర్వ్యస్య విభుష్టానోదిత
రజం బుద్వేలసాపస్నలో, జీరచ్ఛాయలుం
బర్వఁ బర్వతము గిట్టెం బొమ్మ హేమాద్రి
కిన్ దశా. ౨. ౨౦౨.

సీ. పెనుమంచుమీఁదఁ బర్విన వికాసము దప్పి
చెలువు గుందిన సరోజిని విధమున
భా॰ విరా ౧ ౨౯౪.

సీ. మేదినీ రేణువు మెయినిండఁగాఁ బర్విభసి
తాంగసంపద వహింప విక్ర ౨ ౧౨౩.

౩. వ్యాపించు.

శా పాతాళైకనికేతనాంతరమునం బర్వెండ
దర్వ్యాళుల, ప్రోద్యోద్ఘూర్ణ వినిర్గతోగ్రదహ
నార్చుల్... భార. ఆది. ౧. ౧౧౧

సీ. కేవలికప్పుపర్విన మీఁదునీల దుకూలంబు
మేల్కట్టు కొమరు వదయ
భార. విరా. ౧ ౩౦౭.

మహాస్రగ్ధర...కీర్తిద్యుతుల్ శోదపింబు, ర్వన
రాశులున్నమ్ములై పార్శ్వములఁగొలఁద...
ఆము. ౧. ౨౪.

౪. బయలుపడు.

ఉ. ఓర్వదుబంధంతాలనుక కొత్తన కొత్తను
మామగారిదే పర్వినమాత్ర పంటపగఁబట్టును
బావ... శశాం ౩. ౬౭.

౫. ప్రవహించు.

శా. గర్వోద్రిక్త తరంగ సంఘములదీఁకన్ బుష్క
రిణ్యాళ్యుకాగా, శాక్యేయుల్ దనయుత్తరంపు
దానఁబర్విరాగా... పాండు. ౫. ౩౧.

౬. కలుగు, పుట్టు.

సీ. శ్రుతిపుటంబులకు త్రిమరిగిపోవకయున్న వకు
లాననమునఁబర్వకయున్న.
కాశీ. ౩. ౧౪.

ద్వి. ఊర్వీశమండలి నోకమహోభయము, పర్వి
యూలోనసేపాయునోదకము.
గం రా బాల. ౭౭. పా. ౨౧. పం.

౭ ప్రసిద్ధ మగు, ఒప్పు.

ఆ...పొలంచునెంఅపెఁబర్వ, ననఁగనొలసెనసుట
యద్రిగేహ. అం భా. ౩. ౯౦.

వ. మదిఁ చౌమ్యపర్వమా, గఁ, బదునెనిమిది
పర్వములను బర్వి మనః ప్రీతిద మగుచు...
భార ఆది ౧. ౩౫.

క పర్వి సభాప్రభృతిగ నవ, పర్వములను
విస్తరిల్లి భార. ఆది ౧. ౩౭.

—వి పరుగు, ధావనము.

స్రగ్ధర .ఇద్దేవతోక యూహేశ్చపావగ్నినన్ నన్నుఁ
బ్రోవన్, భారం బంచున్ వెనం దత్పదములఁ
కెఱఁగెం బర్వనం బోయి గర్భా, గారంబుం
దొచ్చి. . కళా. ౬. ౫౩.

గీ. సీటువో మీటి గరువంబు మాటి యిటుకఁ,
బెద్దపర్వున వచ్చితి బెదరువుట్టి.
కవల. ౪. ౭౧.

సీ. మదమెత్తు పర్వుతో మంత్రాక్షతము లీయఁ
బాల్పడి భూసురభార్య లెదుర,
శుక. ౧. ౩౨౧.

పర్వేశుఁడు. సం వి. అ పుం. గ్రహాణ కాల
భేదముల అధిపతి భేదము

పర్శుక. సం. వి. ఆ స్త్రీ ప్రక్కటెముక

పర్శుపాణి. సం. వి. ఇ. పుం. ౧ గణేశుఁడు.
౨ పరశురాముఁడు.

పర్శువు. సం. వి. ఉ. పుం. ౧. పరశువు.
౨. ప్రక్కటెముక. ౩. ఆయుధతతి సంఘము.

పఱి¹=పెఱి. విణ. (సం. పర॰) ౧. పెఱ, ఇతరము. (శ. ర. లఘురేఫయుక్తముగా చి. ని.)

౨ కేవలము.

క ఘనసమర విజయభటు గర్వనిరూఢుని గాఁగ మున్ను వ్రాసినచో వెట్టిన విసుఁ బఱవెండెము గ, వ్వని వ్రాయఁగఁ జేతు లెట్టు లాడెనొ విధికిన్. భోజ రా. ౫. ౨౯౯.

౩ గొప్పది.

౪ దగాని నభోమణి పక్కాలు, రూపెం గల యంగ దెసలకుం బలుపాయల్, పేపెం బఱవెలుయలు లదరి...

భార. విరా. ౪ ౭౨.

(చూ : రూక్షవర్ణాశ్చ జలదాః

సం. భా. విరా. ౪౦. ౫.

సీ. అరదముల్ దఱలించునప్పుడు పఱవెంగుల్ విరియించు బలుగాడ్పు విధము మెఱయ

భార. శల్య. ౧ ౨౩౨.

క. ఎఱుఁగవు ప్రతమున పొత్తము, వెఱఁ గాంచెద నంచుఁ బుత్రునిం దునుమఁదురే, పఱవెంగులు నమ్మి నిండిన, చెఱువుదఱిమి వెళ్లఁ జల్లు చెనఁటియుఁ గలఁడే.

యక్షాం. ౫ ౧౪౫ (శ ర పా 'పఱవెంగులు' ముద్రిత పా. పరవెంగులు. చి. ని. పా.)

౫. సమూహము (చూ. అంపఱ)

పఱి²=పఱ్ఱి. వి. ౧. ఉప్పు పండెడి బయలు; బయలు.

ఉదా. ఉప్పు పఱ, ఇసుక పఱ. (శ. ర)

౨ మున్నగు లోనగువానిఁ గొలిచెడి మానవిశేషము. (శ. ర)

జ. పఱిగడుపు.

పఱిగడ. వి. దే. ౧. పరిసరము, గ్రామనగరాదుల సమీపప్రదేశము.

సీ... పఱిగడ యనఁ, బరిసరంబుగఁ దోఁచు ..

ఆం. భా. ౨. ౭

చ... గట్టురా పఱిగడ నిల్చియున్ నగము లోపలి నూఁకుచుం మంచుగట్టుపా, వెఱ యుకపీంద్రుఁ జూచి... దశా ౭ ౧౧౨.

౨. బయలు

క. పఱిగడిమేఁతలు చాలును, మఱచియుఁ దల పొలమునకు మసలెడిపనికిన్, వెఱతు నని పెఱికితనమున, వెఱవిఱుఁగుదు గాక పశ్యనిద్ర దలఁపుఁదే. భోజరా. ౪. ౨౧౦. (వి. ని పా. 'తఱకలచొప్పయ' ముద్రిత పాఠము)

సీ. విశిఖశ్రుతంబుల వెదలు పెన్నెత్తుటఁ దొప్పఁ దోఁగినమేను ధూళి క్రుంగి ఆ. తూలి విన్న బాటి యీలంకపఱిగడ, నున్నవాఁడు. .

భా. రా యు. ౫౯౪. రామా. ౩. ౨౩౯.

జ. పఱిగడపైచు

పఱిగడము=పఱిగడ. వి. పరస్థలము.

సీ పారికాఁపులతోడఁ బఱిగడంబులు వచ్చి యున్నవారలవెల్ల నోసరించి.

వి. పు. ౩. ౭౫. (శ. ర. పా.)

పఱిగడవైచు. స. క్రి. (పఱిగడన్+వైచు) ప్రాంతమునకుఁ ద్రోయు, పక్కకుఁ ద్రోయు; విడుచు.

చ...గృహస్థధర్మముం, బఱిగడవైచి గోఁచి గొని పాఱెడువాల్లకు ముక్తి గల్గనే...

ఉ. హరి. ౪ ౪౭.

పఱిగడుపు=పరగడపు. వి (పఱి²+కడుపు) పట్టపగలు తేమియు లేనికడుపు.

క. ఆపాపఁడు నీ తనుజాఁడో నీ, వెంప్రుడు విఠ్ఠఁడో యనిన నిట్లను దృఙ్లీ పఱిగడుపున బొంకఁగ, నోప, నతనిఁ దెచ్చుకొంటి నొక చందమునన్.

భోజరా. ౪. ౨౬౯,

పఱచే. అ. క్రి. (√ పడు—క. పఱె. త. పర)

౧. ధావనముచేయు, పరుగెత్తు, పాఱిపోవు.

గీ పఱచె వెన్నైన బఱువెత్తె జరిగె నుతికెఁ,
గదలె వనఁ బోలె నసుమాటగాఁ గెలంగు.
ఆం. భా. ౩. ౯౬.

గీ పఱవ నోపకయున్న మైమఱచి వెంటెఁ,
బెనఁగియున్న......మృగముల...ఏయరు..
ఎఱుకు లైన. భార. ఆది. ౫. ౫౩.

సీ...ఖడ్గాయుధతతి యీతెఱం గొనరింపకున్న
వ్రక్కలుగఁ జేయుదు నవంగ, వెఱచి
కోరూప రైయి పఱచె మేదిని యమ్మహా
రోగబలదుర్జయాత్ముఁ డలుక.
హరి. పూ. ౧ ౧౨౧ భాగ కాం. ౩ ౪౪౪

౨. ఎగురు

క. చఱచి రెక్కచేతఁ గూర్మముఁ, బెంచేత
గజంబుఁ బట్టి పెనఁచి ఖగేంద్రుం, డిటికిగాని
గగనవీథిం, బఱచె వియచ్చరవిమానపంక్తులు
దూలఁగ భార. ఆది. ౨ ౬౯

వ జక్కవపెంటికోటుకలపాటు గనుంగొని
బెఱచి పాలయాలుకలు మఱచి పఱచి మగల
నిటియుం గాఁగిలించుకొను ముగుద పూఁ
బోఁడులును. నీలా. ౩. ౧౦

క. ఆఱకడ నిడి ప్రాఙ్ముఖుఁ డై, పఱచి జలధి
లోనఁ జదలఁ బాఱెడుపెదఁ కౌ, యస్తతి
దప్పి నిలుపఁ జాలక, రెండుగిసగాలవుని
డించె నౌకగిరివిూఁదన్

భార ఉద్యో ౩ ౩౧౦

౩. నిర్గమించు, వెలుపలికి ప్రసరించు.

క. చుఱచుఱుకొను నెత్తురు వెలి, కుఱుకుచు
రొద పేయ నటితి యొందపినయార్పుల, పఱవ
మితిగ్రుడ్లు వదఁకఁగఁ, గ్రొంబ్రాణము
తోడఁ దన్నికొను వమ్మెదవుస్
ఆము. ౩. ౨౩.

౪. పాఱు, ప్రవహించు.

క. చెదురథముఁ దాఘవాదులును, బదుకకు
లును మడియుభటులుఁ బఱుచురుధిరముస్...
భాగ. ౧౦. పూ. ౧౫౫౬.

సీ కఱకుచంద్రుకలలోఁ బఱచుమందాకిని నుతు
మారదేహంబు గ్రుక్కఁబాఱ. హర. ౪. ౪౯.

క. మెఱయ ధనుర్దండము గుణ, మొఱయఁగ
విశిఖతతి కొఱుఁగ నొక్కటఁ దఱ చై,
పఱవ రుధిరంపుఁగాలువ, లతిమతి ఘన
భుజుఁడు ద్రోణుఁ డడరె నరేంద్రా
భార. ద్రో. ౧. ౨౯౪.

౫ వ్యాపించు, నిండు

క ఘనవాద్యనినాదంబులు, వినువీథిం బఱచె
గిశలు వీద్వడి క్రమ్మాయన్.
జై. భా. ౬. ౧౧౦.

౬. నడచు, వెడలు, పోవు, వ...ఎదురు నడవ
మరలం బఱవలెక చీకాకు పడియున్న
వాఁడు... కాశీ ౨. ౯౭

సీ బలురయంబున నీవు బాణముల్ పఱపిన
విమతసైనికుల ప్రాణములు పఱచు
ఉ రా ౧ ౩౨౫.

ద్వి పడుచులతో నాడఁ బఱపకు మమ్మ బస.
పు ౩. ౪౦౭. పం

క అని యొగుచు మగువలందఱు, పనివెపమున
నొక్కరొకరు పఱచిన లజ్జా, వనతాస్య
యగుచు నంగన, మనమున నునుసిగ్గు దేఱి
మాటాకెత్తక శం పంచ ౪. ౩౯౯

—స. క్రి ౧ పడఁజేయు

చ ఎఱుఁగక తప్పునేసితి సహింపఁగదే కదు
దుర్భరంబునం, బఱపకుమయ్య...
భార. అర. ౫ ౧౩౪. (శ. ర. పా.)

౨. సంగీతకళలఁ జెలఁగు కు, రంగాక్షి వెడంగులం
గఱుంగుట దప్పో, భంగించి యితరకాంత,
ద్రో, ఱుంగుటతప్పో తడంబఱచి పురుషులకున్.
కళా. ౬. ౨౨౪.

౨. (వల మున్నగువానిమీఁద బట్ట మొ. వానిని) వ్యాపింపఁజేయు.

వ...తద్వటవృక్షంబుక్రింద నధికపత్రక్రాంతులయి పంయుక్తట్టంబులు పఱచుకొని...

భార అర ౬. ౧౪౬.

గీ. క్షీరవారాశి కెరఁగినకారు మొగులు, శరణి
శశికాంతవేదిపై గారుతోలు, పఱచి విల
సిల్లు నందుండి పరమపదుఁడు, వొలిచె నొగి
మొంగుల్ పైఁ దటిత్పుంజమనఁగ.

కు. సం. ౩. ౩౩౫

సీ...పాలించి రత్నకంబళము పఱచి.

హర. ౨ ౧౨౨.

౩. ప్రసరింపఁజేయు, పఱఁజేయు.

మ...చూడ్కి యారఘువరాగారంబుపై వేడు
కం, బఱచెన్ గ్రమ్మెడు సమ్మదాశ్రువు
లతోఁ బల్మాఱుఁ ద్రోపాడుచున్.

నిర్వ. ౧౦. ౪౫.

౪ దుఃఖపెట్టు, బాధపెట్టు.

చ...విరాటుపేట లఘుసంచరణంబున దాఁగి
యున్న దుఃఖమును జగం బెఱింగెద
యకల్మషులం బఱపంగఁబాడిరే ..

భార. ఉద్యో ౧ ౨౪౪.

క...విని యతఁడే నింద్రుండ నా, కనిష్టముగ
క్రతువుఁజేసి తది పోతువుగా, నినుఁ బఱ
చితి నిత్తెఱఁగున,...భార అను. ౧. ౩౦౧.

గీ. సమయమ్మ గవ్యాతరవిరఘూత్తమునిసతిఁ బ్రి,
భామయిఁ దశాననిశాటుండు పఱపకుండ,
ననలధామంబులోఁ దాఁచి యమరు లిడిన,
వంచనా గౌరగాత్రికా పఱపె సంధ్య.

వసు. ౪. ౭.

౫. భంగపెట్టు, అవమానపఱచు.

క. వినుము సైంధవుఁడు మహారథుఁ,డని భోజ
పెనఁగుడు వతని నా ద్రౌపదిపై, పెనుపఁ
బఱచిరి కుంతీ, తనయులు...

భార. ఉద్యో. ౪. ౨౨౨.

గీ. నీసహోదరి నని చెప్పు నీమతోడ, నుఱక
న న్నొకఁ డిమ్మెయిఁ బఱచి సామ్యమణఁగ
కున్నాఁడు నేఁడు...

భా. రా అర. ౧. ౨౬౩

౬. విద్రావణముచేయు, (పశ్వాదుల) తోలు,
నడపించు.

సీ విద్రావణాభిఖ్య వెలయుచు నుండుఁదోలుట
యనంగను బఱచుట యనంగ

ఆం. భా ౨. ౨౨౦.

మ .శ్రీవరులు వర్ణింపన్ విజృంభించెదన్,
దనుజధ్వంసిరథంబు నే పఱపు మద్యద్వి
క్రమప్రక్రియన్. భార భీష్మ ౨ ౩౧

౭ చేయు.

క. నఱకుట యర్థముఁ గొనుటయుఁ,బెఱ నును
చుట కట్టి యడిచి చేడ్పా టొందం, బఱచుట
మొదలుగఁ గల పలు, దెఱఁగులఁ దగవు
మెయి నడచు ధీరవిచారా.

భార శాం. ౨. ౩౪౫ ౩౪౬.

సీ పిడికెఁడువూరికై బెడిదంపుసాహసం బెట్టు
చేసితి వని తిట్టువారు. గీ. సై దిసంతులు
కొట్టుచు సమ్మసింద్రు, గువ్వకరిగొని కడు
పెక కుడుపఁ బఱచి. వరాహ. ౧౦ ౪౧.

౮. పొందించు; పెట్టు

క క్షేత్ర మెఱిఁగి విత్తనమును, పాత్ర మెఱిఁగి
దానములను బఱపఁగవలయున్

కచేల. ౩. ౮౭.

క. మఱచిర కొలఁపున ద్రౌపదిఁ, బఱచిన
బన్నంబు ధర్మపథము దొఱంగన్.

భార. ఉద్యో. ౪. ౧౮.

క. పఱచిరి రథా వళన్ భువనమూర్ఛ గుణో
త్తర రథాజ్ఞ చేని నీ,పఱచినపాటుఁ గాండ
వులఁ బల్కుచపల్కులు నాఁటిక్రొవ్వు సే,
ద్దఱయును సెందుఁబోయె...
భార. ద్రో ౪ ౯౧.

—విని సొప్పుడు, సొప్పురాలు, పెద్దగి; వ్యభి
చారిణి, కులట

సీ. కుభవాణి యభిముఖస్ఫురణఁ జూపినఁగాని
పఱచుటంచులఁ గ్రిందుపఱుపరాదు.
వసు. ౩ ౯౪.

సీ. తఱిఁ ద్రొక్కియున్న యీ తల్లిదండ్రులఁ
జాలఁ బఱచ వై సంతోషపఱచ వైతి ..
పాండు ౩ ౩౬.

౬ అంబయు నట పాల్వనికడ, కుం బోయిన
నతఁడు భీష్మకోనిపోయినదా, నిం బఱచుం
గైకొని ధర్మంబే కన్యార్త్య మెదలె మగువా
నీకున్ భార ఉద్యో ౪ ౨౬౭.

(పరచు ముద్రితపా.)

సీ. మదచకోరపురాళమండలి చెలరేఁగఁ బఱచు
చేడియలను మెఱపు లదరఁగ పారి. ౩ ౪౯.
(పరచుచేడియ=కులట) క్రీడా ౨౧౫

పఱిత=పఱితి. పఱిద, పఱద. వి. ప్రవాహము
(శ. ర.) .

ఆ పఱవ పఱద పఱద పఱితి పఱితె వఱ్ఱు,
సాఁగనిటు ప్రవాహనామ మొప్పు
ఆం. భా ౧. ౧౫౬.

పఱితి=పఱిత. (శ. ర)—ఆం. భా. ౧. ౧౫౬.

పఱతెంచు. అ. క్రి. (పఱచు+తెంచు) ౧. పాఱి
వచ్చు, పరుగున వచ్చు; వచ్చు.

క. పఱతెంచి కరి మదముసే, ద్దెఱఁ దొండం
బెత్తి క్రేయ డప్పుతిశముసం, గొఱసంది
జాఁకి సేలకు, కొఱఁగిన సింగంపుఁ గొదమ
దొమ్ముచురంగన్. నిర్వ. ౧౦. ౨౯.

క. ఆచలనిభుఁ డగు నలంబుసుఁ, బ్రబలితభూ
భాగుఁ డగుచుఁ బఱతెంచి ఘటో, త్కచుఁడు
దలపడిన .. భార. భీష్మ. ౧. ౨౫౭.

తరలము తరళదీధితిపుంజ నిర్ఝర దారుణాయుధ
పాణు లై, తెరలఁ ద్రోచి దివౌకసుల్
పఱతెంచి యార్చుచుఁ దాఁకి...
భార అర. ౫. ౨౧౪.

ఉ...ఇట నేఁ గౌరవుల్, గొన్నిటిఁ బట్టఁ
గయ్యమునకుం బఱతెంతురు పాండు
నందనుల్. భార విరా. ౩. ౧౨౫.

ద్వి పతిఁ బాసి నాకెంటఁ బఱతెంతు వనుట,
మతిఁ దలంపఁగ ధర్మమా తల్లి నీకు.
రం. రా అయో. ౧౦౧. పా. ౨౪. పం.
ఆము ౪. ౯౬.

౨ కలుగు, సంభవించు

క ఎఱిఁగి యెఱిఁగి యెదురుపాలికిఁ, దెఱవ పనుచు
పనికి సమ్మతింపదు చిత్తం, బతిమతి నసత్య
దోషము, పఱతెంచుట సిద్ధ మెట్లు వనుపక
యున్నన్ భోజ రా. ౪. ౨౪౦.

౩ వెళ్లు, పోవు

గీ చెఱకుఁ గోలలు దేనియ ల్తుఱుదాగాను,
గొనుచుఁ బఱతెంచి రతిదాని కొలువునకును.
నీలా. ౨. ౪౬.

౪, వ్యాపించు, ప్రసరించు

సీ. ఫాలభాగంబుపైఁ బఱతెంచునప్పుడు కమ
నీయ చూర్ణాలకములఁ బోలెఁ...హోమ
ధూమంబు... శైవ. ౬. ౧౦౩.

పఱితి=పఱిత. (శ. ర.)

పఱిద=పఱిత. ఆం. భా. ౧. ౧౫౬.

పఱపఱ. వి ౧. ఖండించుట కోయుట లోను
గుట చించుట మున్నగువానియం దగు ధ్వని
కనుకరణము.

(వ్యతి) వంకాయలు పఱపఱ తఱిగెను.
బారుబారాముఁడు క్షత్రియుల తలలు గండ
గొడ్డలిచే పఱపఱ తఱిగెను.

పఱపించు — పఱచు. స. క్రి. (√పఱచు)
(ప్రసరింపఁజేయు, పఱఁజేయు.)

సీ. దైచేయు లేచి మద్దర గదాంకుశములు పఱ
పించి రదలించు ఖడ్గమున్. హర ౪. ౧౭౮.
(ప్రయోగించు అని భావము.)

గీ. అని మతులచేసి మరుభూమి నవానియోపు,
గంబు పఱపించి సేతుబంధంబునయట్లు, నలుని
నియమించి .. దశా. ౭. ౧౧౮.

(దుప్పటి మొ. వానిని నేల మొ. వానిపై
వ్యాపింపఁజేయు)

చ. నవభూరుహపల్లవరాజి మెత్తగా, ధన
దవనఖండము దేవవనితాతతిచేఁ బఱపించె
మందఱన్. కాశీ. ౧. ౯౯.

(—రథాదులు— తోలించు, నడిపించు)

ఉ. అప్పుడు కర్ణసైన్య మమరాధిపనందనుఁ బట్టు
ముట్టఁడే, రుప్పరవీథి పై పలయ పెంపు
పెనఁ బఱపించి క్రీడి... భార విరా ౪. ౯౭

క. చిందమ్మును ప్రేరేయించి యు, మందగమ
నమున రథంబు మధురిపుదనతుగా, గ్రందుగఁ
బఱపించి విశిఖ, సందోహము లఖిలదిశల
సంఛాదింపన్. హరి. ఉ. ౭. ౧౭౭,
శశా. ౭. ౪౯.

(చేయించు; వేయించు.)

ద్వి. పాలు పొంద పచ్చకర్పూరంపుఁదిన్నె, పఱ
పించి దానిపై పన్నీరు సల్లి.
ద్వి. నల. ౧. ౪౪౭.

పఱపు. స. క్రి. (√ పఱచు) ౧. పాఱఁదోలు,
పరుగెత్తించు.

చ... పఱపెడ సేన రాజాధృతిఁ బాపెడ గోవులఁ
గ్రమ్మఱించెదన్. భా. విరా. ౪. ౭౩.

ద్వి. నతికియుఁ బొడిచియు తాలుగుఱ్ఱనలకు, బఱ
పియు నీ కీర్తిఁ బరిమార్చి .
ద్వి. హరిశ్చ. పూ. ౧౯౭౮.

౨. (రథాశ్వాదులు) తోలు; నడుపు.

క. అతిమతి గుఱ్ఱపుదడదముల, కుతికి కపలు
రాద్రరిచ మహోగ్రాశ్వము శై, పఱచిన
నచ్చట రథములు, పఱపఁగరాదయ్యె సుభయ
బలయోధులకున్. భార. భీష్మ. 3. ౭౪.

సీ. మిట్టఁ బల్లంబు పై మెలఁగంగఁ ధవరథ
ప్రముఖ వాహనములఁ బఱప నవుపు
గాకున్న మేదినిఁ గడుసమస్థలిగాఁగ జెరవున
జేసరించి... భార. ద్రో. ౨, ౨౧౧.

గీ. కినకురథము, వారువంబులఁ బఱపె దుర్వార
లీల, బిరుసు తమాతమా విసువిథిఁ బిచ్చు
కుంటు. కాశీ. 3. ౧౨.

సీ. ఉయ్యాల లూఁగుచో దయ్యాలతాంగు
లీపగిది వాహనములఁ బఱపు బెట్లు.
వరాహ. ౧౧. ౯౭.

3 (బాణాదులు) ప్రయోగించు

ఉ...దివ్యశరంబులు ద్రోణుమీఁదపైఁ, బఱపు
కిరీటి మహాధరణిపాలకు జోదులచేతి విల్లుచే,
భార. ద్రో. ౧. ౭౯.

గీ. మాత్రుగణము సక్రోధ మైమఱియు వానిపైఁ
ద్రిశూలశక్త్యాదులఁ బఱపుటయును.
మార్క. ౭. ౧౭౧.

గీ. అర్ధచంద్రబాణంబున యాదవేంద్రు, జేసి
తోడన బలుతూపు లేదు పఱపియుబని
వేగంబు మాన్పి .. ఉ. హరి. 3. ౪౯.

౪. పూయు.

శా. సాంపారంగఁ బసిండి పైఁబఱపిన శోభిల్లు
విల్లం దమ్ముకంబావల్లిక నిల్చి పొల్పుగతి
భాస్వత్కాంతిఁ బెల్లొందు...
నిర్వ. ౭. ౧౨౯.

౫. (దృష్టి మొ.) ప్రసరింపఁజేయు, వ్యాపింపఁజేయు.

క. మెఱయు తెలిమావులును గడు, మెఱుఁగారెడు నరదములును మింటను మంటల్, పఱచెడు వాలమ్ములుఁ బ్రాపఱ నర్తిలు తాఁకు మెఱుఁగుపఱఁచెను నృపా.
భార. కర్ణ. ౩. ౨౭౮.

వ. గగనమార్గంబునకు దృష్టిపఱపి యాదూర్వాసుండు... హరి. ౧. ౩.

గీ. అమరపతిపంపునను వచ్చినట్టి రంభ, కిఅన సేమర్యోనో మణికంధరుని తి,తిం బిఫ్రుడు మారి లటు దృష్టి పఱపి చూడుఁ,డు...
కళా. ౩ ౩౯.

౬. జయించు, ఓడించు.

మ. గెలిచెం బూర్వనరేంద్రులం బఱచె నాగ్నేయూపనీచాదులన్. ఉ. హరి. ౫ ౧౬.

సీ. ఈ బాలయును నేను చెదరగాఁ బోయిన నలజడిఁ బెట్టుదు రని తలంచి, యుక్కుమ్మ నదలించుచెడ వీరిఁ బఱపుదు నమట మెఱుకమగు నని తలంచి. దశకు. ౫. ౯౧.

ఆ. మెఱపు నొఱపుఁ బఱపుఁ దెఱవమేను.
విజ వి. ౧. ౧౮ (ఇట ఔపమ్య ద్యోతకము)

౭. పోఁగొట్టు.

చ..కపిధ్వజము దవ్వుల ద్రెళ్ళెడిఁ ద్రుంచి వైచెదం, బఱచెదఁ దత్పిశాచముల భగ్నము సేసెదఁ జేయ... భార. విరా. ౮. ౨౦౧.

సీ. తగ దఘౌఘవనపాతవృత్తి యని కాని బలినద్మ తిమిరంబుఁ బఱప లేదు.
ల. వి. ౮ ౫౬.

౮. చోరఁజేయు.

సీ. మనుతకె యన్నది పరభృతశ్రేణులు శ్రుతులరోఁ దమపఱుక్కు మాడు ఉల్ల.
ప్రభా. ౫. ౧౭౮.

క...మీఁదుల, ఘోరప్రకారనముఁ బఱపుకొనిరు స్వరయనక్. కళా. ౩. ౧౦౫.

౯. చేయు.

గీ. బలము సెల్లను దెగటాఱఁ బఱపికాని, తక్కఁ దెట్టులు ననుచుఁ గొండఱు చలింప
భార విరా. ౫. ౬౩.

(తెగటాఱఁపఱపు = తెగటాఱఁజేయు.)

వ...తారాదేవిమీఁద తారకారాజు పఱప చీటంబు వాటంబుసేయు లలితకటాక్షవీక్షావిక్షేపమ్ములును హరి ౫ ౩౯.

—అడ్డముపఱపు = అడ్డము పెట్టు

గీ. భీష్ము నంపఱ కోలకుఁ జెల్లగిల్లి, కంథుతోడి రథావళి జలదపంక్తి, భూరిమారుతిహతిఁ దూలిపోవునట్లు, పఱచె గని క్రీడి యద్దంబుపఱపెఁ జేరు
భార. భీష్మ. ౧. ౨౭౭.

—వి. ౧. వైశాల్యము

క. పెనుఁబొదువుఁ బఱపు చొంపు, మ్ముసుగలయది... భార విరా. ౧ ౬౫.

వ...అమ్మడుపు నఱుత నొక్క పఱపుగల పాదయాజమిం దూఱి పొంచి యుండితి...
భార. శల్య ౨. ౮౬.

సీ. అర్థ మెల్లను దాన రైనది యన బహుపక్షి సంశ్రయ మైన పఱపు గలిగి
హరి. ఉ. ౧ ౩౩.

౨. ఉన్నతి, ఆధిక్యము; విస్తృతి

సీ...నీలశ్వేత శృంగపర్వతములు నింగిముట్టి అ యుండు రెండువేల యోజనంబుల దాఁక, బఱపు గలిగి పూర్వ పశ్చిమాయతంబు... భాగ. ౫ ౨. ౧౯.

(మూ: ద్విసహస్రం పృథవః—
సం. భాగ. ౫. ౧౬. ౭.)

వ...ఆ వీరకంఠీరవుండు శరాసన శరాబాళే
వంబున నీకు పెఱపుచుం దెఱపిగొని రథంబు
పఱపించి రౌఱపు పఱపున నడ్డగించు పగఱ
రొమ్ము గడ్డంటికి చించుకొని...
రాఘవ ౪. ౧౫౨.

అచ్చ రా. యు. ౩౭

సీ...పఱపు మీఁకొడునిండి విఱుగఁద్రొక్కి.
నీలా. ౧ ౩.

శా. ఆ యారమ్ములఁ బొల్చుకొమ్ముల బెడం
గాపల్లవశ్రేణిరం, గాయాతావుల నింపు
పూఁబఱపు లాహా రొన్నఁగా శక్యమే
వసు. ౧. ౧౪౦

గీ. గగనభాగంబెల్లఁ గప్పి క్రాలుచు బెగి
దదరించె నుగ్రంపుఁ బడగ పఱపు.
భార. విరా. ౪. ౧౭౦

౩ వెడలుపు.

ఆ వినుమహాత్మ రెండువేల యోజనముల,
పొడవు పఱపు గల్గి పూర్వపశ్చి, మాంబు
నిధులఁ గలసి యయ్యెరు మూఁడుకొం,
దలను రత్నరుచుల వెలుఁగుచుండు
మార్క. ౪. ౧౩౮.

౪. చదునుఁదనము, సమముగా నుండుట.

వ...పలపు గల కుంకుమ పూఁబఱపులు...
దశా. ౧ ౧౪.

౫. శయ్య

గీ...శయ్యాఖ్య చెల్లు సెజ్జ, పఱపు తలిపము
దడిబను పాన్పు మెత్తె యన ..
ఆం. భా. ౨ ౧౬౩.

ఆ. శఱుదర్భ పూరిపఱపులు భిక్షాన్న, మశన
మక్కీవారి నతిముదమున, నాదరించెఁ బ్రీతి
నాదిగర్భేశ్వరి. భార. ఆది. ౮. ౨౨౪.

వ...దట్టంబుగాఁ బఱచిన చిగురుపఱపుల గం
ధర్వ రాజనుజ్ దానును సుఖాసీనుం డై...
మనుచ. ౫. ౩౯.

విశే. ౧. విశాలము, విస్తృతము.

వ ..వలయము సమస్తవస్తువు లొదఁగూర్చి పెద
లినదండు పఱ పైన సముద్రంబు గాఁబ్రవోవు
చుందం బయ్యె...
భార. ఉద్యో. ౪. ౧౩౦. కువల ౨. ౭౫.

సీ. మేటి పల్గొమ్మల మెకపురాకుటుములు బలి
తంపుఁ బఱపు గుబ్బలులు గాఁగ
నీలా. ౧. ౨౮.

చ తఱచగు పూవుఁదోఁటలును దమ్మికొలంకులు
నేటికాల్వలుం, బఱ పగు నారికేళ వనపం
క్తులు మామిడితోఁపులుం గడున్, మెఱ
యుచు నాత్మకు న్ముదము మెచ్చును నచ్చెరు
వున్ ఘటించుచున్. కళా. ౨. ౧౩౪.

౨. చదును, సమమైనది.

సీ. హాయులు గుజ్జరి నేఁతపొంబట్టుఁ బట్టెడ
పఱపైన జాలీలపట్టుపఱపు
పారిం. ౩. ౧౪౭.

సీ. సరిలేని మంచి గుజ్జరినేఁతపట్టయుఁ బఱ పైన
రాయంచగఱులపఱపు.
ఉ. రా. ౬. ౧౬౦.

౩. సాంద్రము, దట్టము.

ద్వి పొలుపొందఁ బచ్చకర్పూరంబు దిన్ని,
పఱపించి దానిపై పన్నీరు సల్లి, పఱపుగాఁ
జిగురాకు పాన్పుఁ గావించి.
ద్వి. నల. ౧. ౮౮౮

ద్వి. పఱపుగ్రొక్కున పొందుపాదముల్ గుజ్జ, చిఱు
దొడలును దొప్పచెవులును బరగు.
బస. పు. ౩ ౧౧౧౪.

పఱపులుగొను=పఱచుటలుకొను.

క...సుపార్శ్వుఁడు శరములఁ, బదకొండు గృధ్రు
తలలు పఱపులుగొనఁగన్.
భా. రా. యు. ౧. ౫౧౦.

పఱివ=పఱిత.

ఆం. భా. ౧. ౧౫౬.

పఱి¹. వి (సం. త. పరిః-మార్గము విజ్ఞాన) విధము, రీతి.

ఆ. పనసపండ్లు దిగినపఱిగ స్వప్నముగన్న,
నాటి నొసఁగి .ఆము ౪. ౨౬౪. (పరి. ముద్రిత పా.)

జ: పఱిపఱి¹, ‘పఱిపఱియగు,¹

పఱి². వి. (త పరిః-బయపు. విజ్ఞాన) కాఁడి బరువు. (వ్యవ)పఱి వఱపలికట్టు వేయుము. (శ. ర.)

పఱి³=పరి. వి ౧ కొల్ల, దొడ్డి.—(చూ పఱిగొను, పఱిపోవు) ౨. బద్ద, ముక్క, ఖండము (చూ. పఱిగొను, పఱిపఱి)

విణ. చింపిరి. సీ. పఱిచుంచుఁదలలును బఱి
దుబ్బు కు సం. ౬ ౭౯౪.

జ: పఱిగొను, పఱిపఱి, పఱిపఱియగు, పఱియగు, పఱిపోవు

పఱిక. వి. ఒకజాతి టాయి. (శ. ర)

పఱికి¹. బరికె విణ విరు పైనవి; చింపిరిగా నుండునది. (చి. వి.)

సీ పఱిచుంచుఁదలలును బఱికిగడ్డంబులును...
ఆ. కలుగు చెలువు ముపిఁడిగ విరిసరులు.

కు సం. ౭. ౭౯౪.

ద్వి. పఱికిబంట్రుకలపైఁ బత్తిరి రాల్చి.
బస. వృ. ౩ ౪౦౨. పం.

పండితా. దీక్షా ౪౫ పా.

ద్వి. కలుపట్టెసంగంబు కంటిపాదంబు, పఱికి
మీసంబులు పల్లకంట్రుకలు.

బ్రహ్మలిం. ౪. ౧౪౪. పా. ౧౨. పం.

పఱికి². వి. వృక్షవిశేషము. (పఱిక. చి. వి.)

సీ. జమ్మి బలుసు గార చంద్ర పఱికి తెల్ల
యుప్పి... హంస. ౪. ౯.

పఱిగ. వి ౧ కోయునప్పుడు చేనియందు రాలిన యెన్ను.

చ. పఱిగల కేఱిసం గొలుచు పాఁతఱకుం
గలదే తలంపఁగన్ ఉ. హరి. ౪ ౪౮.

సీ ఆయవారముకంటె నధిక కల్యాణంబు పఱిగ
యెన్నుల భావ్యభిక్షణంబు.

భాగ. ౮ ౪౧౦.

౨. ద్వ్యర్థకము.

సీ ద్వ్యర్థకకాభిధ పఱిగ యం చనఁగను
నల్పసస్య క్షేత్ర మలరుచుండు.

ఆం. భా ౨. ౨౩౦

జ: పఱిగపిట్ట, పఱిగబ్రతుకు, పఱిగవాఁడు.

పఱిగపిట్ట. వి. (పఱిగ+పిట్ట) పఱిగ లేఱికొని తిను పక్షి విశేషము (శ. ర)

పఱిగబ్రతుకు. వి. (√ పఱిగ) గింజ లేఱుకొని తిని బ్రదికెడు బ్రతుకు, ఉంఛవృత్తి. (శ. ర.)

పఱిగవాఁడు. వి. (√ పఱిగ) పఱిగ లేఱుకొనువాఁడు. (శ ర.)

పఱిగొను. స. క్రి. (పఱి³+కొను) ౧. కొల్లగొట్టు.

క. నాఁటిమాలి బండపెట్టిన, సఱిమఱిఁ బంపినను
గజము నశ్వము ప్రముచ్చె, పఱిగొనిన యట్టి
వారలఁ, గోఱులఁ దిగిచి చంపు టొప్పుఁ
గువలయ పతికిన్. విజ్ఞా. ప్రా. ౯౩.

ఉ. కొట్టి కుబేరపుష్పకముఁ గొంటిఁ జెఱల్చితి
కొండకొండ నిట్టట్టనరాని దిక్పతుల నంద
నము బఱిగొంటి... శం. రా. ౩. ౭౧.
(ఇట ‘బంబంచు’ అని భావము.)

౨ బ్రద్దలు చేయు

క. వెఱ దప్పంబడి పెల్లుగ, నొఱలెడి నగవాని
కరులయాలి వధిమన్యుం, డఱిముఱిఁ బఱు
టకు వగ మదిఁ, బఱిగొన విల వెలుంచ
నలఘుభంగిఁ జెలంగెన్.

భార. ద్రో. ౨. ౧౩౨.

'పఱిపఱి. విణ (√ పఱి ³) ౧. చెల్లాచెద రైనది.
—(చూ. పఱిపఱి యగు¹, పఱిపఱి చేయు¹)

౨. పేడికము; ఖండితము.

క. వెఱ వేల వాఁడ వాఁడే, తెఱవం గనుఁ
గొనుచు వలపుఁద్రిప్పులఁ బడు టే, వెఱుఁ
గని యింతకుఁ గైకొని, పఱిపఱిగాఁ జేయ
కున్నె భావజుఁ డతనిన్

దశకు. ౩ ౧౩౬

లయవిభాతి .భటు లొఱఁగ గదముల్ వెదగ,
మఱువు లఱువు క్లగుచుఁ బఱిపఱిగ
పోఁదెన్ భా గా యు ౬.౬౧

సీ. క్రవ్యాదభర్తృ భీకర కత్తి నిగిడింపఁ బఱి
పఱిగాఁ జేగ ఖల్గనుండు

జై భా ౫ ౧౪౫

౩ కలఁగినది

క. వెఱపింప వచ్చి వెఱచిన, తెఱఁగున నను
గెలుకు వని మదిం బూని హరుం, డఱి
మఱిఁ గ్రోధము చేకన్, బఱిపఱి రైరి తపము
విడిచి పాఱఁడె మొదలన్

శ్రీరం. ౨. ౩౧౧

జ: పఱిపఱిచేయు

పఱిపఱిచేయు. స క్రి (√ పఱిపఱి) ౧. చెల్లా
చెదరు చేయు

చ. ఎఱుకలఁ గూడి భూములకు పేగుచు
నూళ్లను జొచ్చి క్రొల్మిడిం, బఱిపఱి సేయు
చున్ సకుల గాలిర వెంపునఁ బట్టి తెచ్చు
చున్, వెల విడి... దశకు. ౩. ౧౧.

చ .ఉదగ్రయోధులన్, బఱిపఱిచేసి వేలుపుల
పాలి సుధాధన మీవు తెచ్చి...

హరి. ఉ. ౧. ౪౪.

౨. నశింపఁజేయు, చంపు, సంహరించు

క ఎఱిఁగి విఱుగనిది పెనఁ బై,కఱకుఁడు పాకు
వము గాక కొడిసినభంగిన్, వెఱచఱవం
బోదువుదుఁ బఱి,పఱిసేయుదు నీదువ్వాక్కి
పాగం బెయిదన్ భార. విరా ౨. ౨౧౨.

పఱిపఱియగు¹. అ క్రి. (√ పఱి³)—నానా
విధము లగు—చెల్లాచెద రగు.

క. వెఱచఱచిరి కురువీరులు, పఱిపఱిరై మన
బలంబు భయముం బొందెన్

భార భీష్మ. ౨. ౩౯.

౧ ఖండితమగు, ముక్క లగు

చ పఱిపఱియయ్యె నోరు లధిపా నవియుంగఁ
కొణంగె నంగముల్ నృసిం ౪ ౪౩.

౨ నశించు

చ చెఱకు విల్లు పువ్వులకే చిక్కని చక్కని
యమ్ము లేయుచో, గుఱియు చిత్తముల్
హరుఁడు కోపమునం గనుఁగొన్న నంగముం,
బఱిపఱియయ్యెనట్టె .. దశకు ౩. ౧౨౯

క చెఱుపకుము కాపురం బని, పఱిపఱియగు
తాల్మి నట్లు ప్రార్థింపంగాఁ

వేం. పంచ. ౪. ౫౧౨.

చ ...మాధవున కప్రియ మి ట్లొనరించు
టింద్రుఁడుం, బఱిపఱిగాక పోఁగలఁడే...

హరి ఉ ౧ ౪

పఱియ¹. వి (√ పఱియు—త. పఱియల్)
ముక్క, బ్రద్ద, ఖండము.

సీ. పగిలి యగాతనితల నూఱుపఱియ లయ్యె.

భార. ద్రో. ౪ ౩౩౧.

క. ఉఱక నరుఁ డట్లు మైమఱచి, పఱువ్రుల్గఁ
జేసి లీల నంగము వెల్లం, బఱియలుగఁ
జేయ... భార. భీష్మ. ౨. ౩౦౬.

పఱియ². వి. నెయ్యి కొందలగునవి కొలిచెడు పాత్ర విశేషము

వ. ..శ్రీ భీమేశ్వర మహాదేవరకు ... అపటి
సంధ్యకుం జెల్లంబ్రాల కుంచ్చములు ఎన్మిది
పప్పు కుంచ్చెండు నెయి పఱియణ్డును..
దా శా ౪ ౧౩౨౩

పఱియగు. అ క్రి (√ పఱి³) ముక్కలగు, బ్రద్దలగు.

క. ఆఱువ్రుదుగాలి మునుంగును, విఱిగినదండంబుఁ
దునిసి శ్రీలదుగోచిం, బఱి యయినకమంశ
లమును, చుఱచుఱ రై కేడి కెఱఁగు
చూఫ్రులనోడన్ ఉ హరి ౪ ౪౯

పఱియలగు. అ. క్రి (√ పఱియ¹) విభాగమగు, బ్రద్దలగు

చ అడిదపు బ్రేటినం బఱియ లైన శరీరము
సందు నెత్తురుల్, సాదసాదఁ గ్రమ్మ నెమ్మ
నము సొమ్మలు పైకొన
హరి ఉ ౪ ౨౮

స్వ పఱియలై విష్ణుని ప్రతిమ నుగ్గగుడు
బస ప్ర ౪ ౩౩౨ పు

గీ కినిసి తిట్టినఁ బఱియలై చనక యున్నె,
పసిఁడి పెన్బొబ్బ జెర్రాగ్రుద్దపనఁటిగములు
అచ్చ రా. బాల, ౧౦౦

పఱియలుచేయు. స క్రి (పఱియ¹) సంహరించు

గీ. అంత వచ్చట వదవిలోన మెక్కెంబు, నొకలఁ
బఱియలుచేసి తిత్తొలిచి తెచ్చు, నెడలఁ
దోఁచట్టు తెదుకైన నదవి సామ్ము, దానిఁ
గనుఁగొని కినుక నిట్లనుచుఁ బలికె
అచ్చ. రా అ ౭౨

పఱియలువా(ల్వా)ఱు = పఱియలగు. అ క్రి (పఱియ¹ + పాఱు) పఱియవాయు, వీఁటలువాఱు.

మ... మేఘముల్, పఱియల్వాఱఁగఁ గింకిణు
ల్మ్రోయఁగాఁ బాఱెన్నభోవీథిన త్తఱి...
హైమ. ౪. ౨౯.

గీ. పుడమి పఱియలువాఱ నల్లడలు నద్రువఁ...
అచ్చ. రా యు. ౨౧౫.

పఱియవడు = పఱియలగు. అ క్రి (√ పఱియ¹) చీలు, బ్రద్దలగు

క కఱకుటిరిఖరిఁ ? ఱియవదన్ బొడిచి...
మను ౪. ౧౧౫.

పఱియవాపు. స క్రి (√ పఱియవాయు) చీలు, బ్రద్దలుచేయు

గీ పఱియవాపంగఁ దునియఁగా విఱువవలయు,
నెడలఁ గాల్లులఁ జేతులఁ దోదలఁబట్టి, కడఁగి
యమువుగఁ జేసి ప్రాయ్యెదుదుఁ గాని, కత్తి
గొడ్డలి యదుగ నేఁ గట్టియలకు
భాగ విరా ౧ ౪౭.

పఱియవాయు = పఱియలగు. (పఱియ¹ + పాయు) (చూ. పఱియవాపు)

పఱియు. అ క్రి చీలు బ్రద్దలగు (చూ పఱియ లగు)

జ పఱి³, పఱియ¹, పఱియ లగు, పఱియలు చేయు, పఱియలువాఱు, పఱియవడు, పఱియ వాపు, పఱియవాయు, పఱివోవు

పఱివోవు. అ క్రి (√ పఱి³) ౧ నశించు, పోవు.

క తెఱవ రొమ్ముఁ బాటుమాటం, బఱివోయిన
కొంకుతోడ బ్రాహ్మణుఁగొని క, న్నఱఁ
గగు నెదకు వరిగ . భాగ. అను ౧ ౪౪.

క. తెఱవయు విషాదమునఁ గడుఁ, బెఱఁ
గందుచు నల్లఁ జొచ్చి విహారణసరసిం,
గఱ చెఱఁ బోటు గడిగికొని, పఱివోయిన
పెంపు దలఁచి భావం బదలన్. దశకు.
౧౦ ౧౫౪. పి. పు. ౧. ౧౫౩.

౨. క్షీణించు, తగ్గు.

ఉ. పఱివోయెం దుహీనంబు పండె వరి యిప్పు
ల్వ్యాపె శివరా. ౪ ౨౯

గీ పూరియును నీరుఁ గడుఁ బఱివోయెఁ బసులు,
కందుచున్నవి మన కేల యిందు నుంద
వి పు ౮ ౧౪౫

గం రా ఉ ౯౯. పా ౨౬. పం

౩ వెనుకకుఁబోవు, మరలు, వెనుదీయు.

సీ. మిఱుమిట్లుగొని చూడ్కి పఱివోవ వెలిఁగి
పరిభ్రాంతి సేసెఁ గిరీటకాంతి
భాగ. విరా. ౪ ౧౭౦

క. ఆఱచేతులఁ బెడకేలం, జఱచియుఁ గూర్పర
కతోగజానునిహతులన్, బఱచియు వారు
సముద్ధతిఁ, బఱివోవక పోరి రలఘుపాటవ
దృఢతన్. హరి పూ ౯. ౧౨౧

పఱుచే=పఱచే. స. క్రి (√పదు) ౧ పడఁ
జేయు, పడజేయు

గగడ. పఱిచె మరుఁ డురుల ముదిపన్నలను
బిన్నలను. రాఘవ ౨ ౨

వ ..పాసికలు ద్రెంచియుఁ బదంబుల విఱి
చియుఁ బాహ్వంబులం జెఱచియు గజం
బులఁ బఱిపియు గాత్రంబుల నుఱిపియు. .
భాగ. ౬ ౩౮౦.

౨. వస్త్రము లోనగువానిని నేల పెండలగు
వానిమీఁద వ్యాపింపఁజేయు — (వ్యవ)
అరుఁగుమీఁదఁ జాఁప పఱిచినాఁడు

౩. శ్రమపెట్టు, బాధపెట్టు, దుఃఖపెట్టు.

క. నీవు గతంబుగ నాదగు, భావంబును భావ
భవుఁడు పఱుచుట యెఱయం,గా వలదే.
భార. అను. ౨. ౧౯౬.

శా...నన్ను నట్ల పఱుపన్ బని లే దిది చెప్ప
నేఁటికిన్. మను. ౬. ౭౦.

౪ భంగపెట్టు, అవమానపఱుచు.

క. పెట్టిన సభలో నేపుర, కట్టెదుర నరాతి
తనముగా నెంతయు వారెట్టి తులువలో
ద్రౌపది, నట్టులు పఱిచెదిరె జూదమాదర
యెందున్. భార. ఉద్యో. ౧. ౩౪౪

ఉ. ఎక్కడి పెద్ద భూతియును సొమ్ములు
సొమ్ములు భిక్షుకవనం, బొక్కటి కట్టఁ జీర
యును నుండఁగ నిల్లును లేదు విక్కువం,
బిక్కుఱుపన్నపస్వినుల జేసిన నయ్యాదు సేమి
యంచుఁ దా, నొక్కని తర్వాని పృఱుప
నొల్లఁడు దైత్యుఁ డనాదరంబునన్
నృసిం. ౨. ౧౨౪.

క ఈయపచారం బేమిటఁ, బాయునొ గురు
పత్ని నంత పఱచిన జాయం, బౌయుదు నా
పెనుకగదా, ప్రాయశ్చిత్తంబులెల్లఁ బరికింపఁ
గాన్. పరమ. ౫ ౨౮౨.

౫. చేయు

సీ. పఱచినవారికిఁ బగ మాఱుపఱుపంగ నుత్స
హించుట కడు నొప్పు గాదె.
భార. సౌ. ౧. ౬౦.

౬ దండించు, శిక్షించు.

గీ ఈ దురాత్మునిచేతియు యిది యని యప,
రాధిఁబఱుచుట యెందు నర్హంబుకాదె,
యని తలంచు నా తెలఁపుతో ననఁ దుప్ప,
తిల్లె రోచులఁ బటుఘాలదృఋఖమున.
హరి. ఉ. ౬. ౬౪.

—దాయపఱుచు=శత్రుత్వముచేయు, పగ
సాధించు.

క. మాయరవి రేల క్రుంకఁడో, కో యను ని
ట్టేల తడసెనో యనుఁ గ్రుంకం, బోయెడుఁ
జా యిప్పుడ యను, దాయపఱిచెనను
మనోజతాపము సేర్మిన్.
భార. విరా. ౨. ౩౧౨.

పఱుపు=పరపు, పఱపు. సం. క్రి. (√ పఱుచే) ౧. బాధించు, శ్రమపెట్టు.

ఉ...కుమారి యిం కిప్పుడ యక్షిభవజ్జనకుండు
వచ్చి న న్నెన్నిన్ని తెఱంగులం బఱుపఁ
డెంతయుఁ జూచి తనర్చు నల్కతోన్.

హరి. పూ. ౫. ౧౪౫.

౨. (రవ్వించుటకు) అవమానించు

క. లలి భ్రాతృసతిని బఱిపినఁ, గలుగును బక
జన్మ మట్టి కష్టాత్మునకున్.

మార్క. ౭. ౧౧౪. చూ. ౧౧౫.

(మూ: భ్రాతృభార్యాంతు దుష్బుద్ధిః యోధర్షయతి పాపకృత్ సం. మార్క. ౧౪

—వి. మెత్త, తల్పము, శయ్య

సీ. ఒఱు పైన పఱుపులు...

ఉ. రా. ౧. ౭౬౪.

సీ...రాయంచగిరులపఱుపు...

ఉ. రా. ౬. ౧౬౦.

ద్వి. సెజ్జ నల్గి యన్నిఁ బఱుపుపైఁ బడిన
తెఱఁగు నా కెఱ్యొ వో దేవ సోమేశ

పండితా. ప్రా. ౧౩౦. పా.

—నేలపఱుపు=నేలతో సమముగా

వ...యాతుధానుం డనుకొండ విఱచి నడుమ
నేల పఱుపుగా వాఁడుగరుడుండ నన్

మనుచ. ౪. ౧౧౫.

పఱ్ఱి¹=పఱి. వి. ౧. ఉప్పు పండెడిబయలు; బయలు. (శ. ర.) ౨. సున్నము మొదలగువానిఁ గొలిచెడి మానవిశేషము. (శ. ర. బ్రౌ)

పఱ్ఱి². వి. గుదము.

సీ...గాఁడు, గుద్ద పఱ్ఱి యనంగ గుదము దనరు.
పాం. వి. మాన. ౧౯ (పిఱ్ఱి-అపముద్రి.)

పఱ్ఱియ=పఱియ¹, పఱ్ఱి. (శ. ర.)

పఱ్ఱి=పఱియ¹, పఱ్ఱియ. (శ. ర.)

పలంకటము. సం. విశే. (అ. ఆ. అ) భీరువు, పిఱికి. (త్రి. ని)

పలంకరము. సం. వి. అ. పుం. పిత్తధాతువు. (త్రి. ని)

పలంకషుఁడు. సం. వి. అ. పుం. రాక్షసుఁడు. (హే. ని 'నైరృతి' అని శ. ర.)

పలంకషము. సం. వి. అ. పుం. ౧. గుగ్గిలపుచెట్టు. ౨. కిణగుగ్గులువు ౩. గోక్షురకము, ఏనుఁగు పల్లేరు † ౪ కింశుకము, మోదుగు † (వాచ) —ఆ. స్త్రీ. ౧ లాక్ష, లక్క. ౨. గోక్షురకము, ఏనుఁగుపల్లేరు † ౩ క్షుద్రగోక్షురకము, చిన్నపల్లేరు † ౪ మూలకము, ముల్లంగి † ౫ రాస్న † ౬. ముండీరి. † ౭ మక్షిక, ఈఁగ

పలంగు. వి (సం పర్యంకః, ప్రా పల్లంకో.) శయనము, మంచము. (చి. ని.)

పలఁకఁబాఱు. అ. క్రి (√పలఁకు) తెల్లఁబాఱు, వివర్ణమగు

గీ. పలఁకఁబాఱెఁ గనం దెల్లఁబాఱె ననుట,
కలరయుండును... ఆం. భా. ౩. ౧౦౭.

సీ. అన్యుల తెఱఁగఁ గిప్ప మని తెల్లఁబాఱిన
పసిడి కేఁడీగెలు పలఁకఁబాఱె.

కు. సం. ౧౦. ౪౦౩.

సీ. మందస్మితంబున మరగి రాఁ దమముద్దుఁ బలు
చనిచెక్కులు పలఁకఁబాఱె.

రాజ. చ. ౧. ౭౫.

ద్వి. కలికిచూపులఁ జంద్రికలు పర్వ నవఁగఁ,
బలఁకఁబాఱెను గండపాలికాయుగము.

ద్వి. పరమ. ౩. ౧౪౯.

పలఁకు = పలఁకఁబాఱు. అ. క్రి. ౧. పండు, పరిణత మగు.

ద్వి. జిగి దప్పి చెంగులు చిరుబీటలొత్తి, పగు
లంచు బిరు సైన పలఁకినపాటఁ, దొడిమలు
వడి వాడఁ... నవ. ౧. ౧౧. పా. ౧౦. పం

౨. వివర్ణ మగు, తెల్ల నగు.

సీ. పలఁకెడు గారాపు లలితాక్షి చయమ్ముగా సోలు
కొమ్మలు పలుకేలు గాఁగ,...
కు సం. ౪. ౪౫౮

చ పలఁకిన మోము నేత్రజల పంకిలమై జిగి
దూలిపోవ .. పద్మ. రా. ౧౯౨ (చి ని.పా.
—పలుచని మోము ముద్రితపాఠము)

జ: పలఁకఁబాఱు

పలక = పలుక². వి (సం ఫలకః, క పలగె)

౧. వ్రాయుట కుపయుక్త మగు చిన్నబల్ల; రాతి పలక.

సీ. అరికుంభికుంభముక్తాక్షరాంకిత మగు జయ
గమాకన్యక చదువుపలక పారి. పీఠి. ౨ ౪

సీ. తిన గొల్లపట్ల వ్రాఁతలకు మున్నిటి యువ్వల
నున్న నుడిగట్టు పలక గాఁగ.
యయా. ౧. ౯౨

గీ. పలకఁబట్టినవాఁడె రూపప్రభావ, భావ
నమ్మునఁ గామినీ పంక్తిచేతఁ బలకిఁబట్టించె...
ఘటికా. ౧. ౪౫. ఆం భా ౨. ౧౭౭.

౨. కేడెము, డాలు; ఆయుధ విశేషము.

చ. పలకలవార లగ్రమునఁ బన్నఁగ వెండుల
వారి ఘోటకం, బులఁ గరులన్ రథంబులను
భూవర కొల్వుకం గ్రమంబునన్...
భార. శాం. ౩. ౮

కు...ధను, ర్గురుఁ డర్వ్యరుఁడు వాలునుం బలక
యున్ ఘోరాకృతిం బుచ్చికొంచు...
భార భీష్మ. ౨. ౫౭.

క. విలు నమ్ము పుంఖిఁ జక్రముఁ, బలకయుఁ
గొడ్డెయతంబుఁ బాశము గదయుం, గల
రొనిమిదిచేతుల. . ఉ. హరి. ౭. ౨౫

ఆం. భా. ౨. ౨౧౭.

క. నిక్కము హరిదాసులకును, పెంక్కులనునఁ
గీడుచేయు మెంకసిన యుడిక్, ప్రుక్కడ
వాసవు పట్టిన, చొక్కపుఁ బల కైనఁ బెద్ద
కూలం బైనన్ నృసిం. ౪. ౧౧౭.

౩. తలుపులోనగువాని కుపయోగించుటకై కోయఁ
బడిన ప్రాని చెక్క, బల్ల.

సీ. కత్తెరగడ్డంబు కటుకజాంబాలు మీసములు
రోమశం బైన పలకతొమ్ము.
శంక. ౨. ౪౧౨.

౪. బాదమాడుబల్ల.

క. సారెలుఁ బలకయుఁ గైకొని, జిరిమి పై వాడి
ధనము సిరయుఁగఁ గొనిదు, ర్వ్యారుం దగుపా
జూదరి, నోరు మడిచి తద్ జ్ఞజన విమతి చెలఁ
గంగన్. దశకు ౫. ౭౯.

౫ ఫలకము, దూలముక్రింద నుంచెడిపలక,
దిమ్మ.

సీ. కులకించుపవడంపు దూలముల్ పయి నుంచి
పచ్చపూసపలకలు పాదుకొలిపి.
ఉ రా ౨. ౨౯౨

౬. చిత్రఫలకము, బొమ్మలువ్రాయుపలక.

చ చిత్రసాధనంబులుఁ గొని పలక ఘట్టించి
మెఱుంగిడి కు. సం. ౫. ౫౯౮.

వ...అక్కాంత యిక్కడ నొక్క చిగురుం
బోఁడరుటబొమ్మి విడిపడాన నని యాక్షణంబ
తెచ్చి సొచ్చెలియుం దాను వప్పలకకెవ్వఁ
బావడ యొదలించి... ప్రభా. ౧. ౧౩౮.

గీ ..రూపప్రభావ, భావనమ్మునఁ గామినీపంక్తి
చేతఁ, బలకఁ బట్టించె .
ఘటికా. ౧ ౪౫. ఇంకు. ౨. ౧౯౩.

౮. సాలెవాఁడు నేఁత నరికట్టెడి సాధనవిశేషము. (శ ర.)

సీ. కుంచె మగ్గపుగుంత గూటంబు పగ్గంబు పరిపె
ద్రొక్కుఁడుపట్టె పలక దోనె
హంస ౨ ౧౧

౯. పల్లేరము.

గీ మఱియు నొక్కొకచోట మరుల మొదవఁ,
బరిమళంబులబాగాలు పలక నుంచి, సేనొసంగఁగ...
కువల ౫ ౧౪

౧౦. అశ్రి. కోణము.

(వ్యవ.) నాలుగు పలకలు గలది = చతురశ్రము

జ. పలకగొడ్డలి, పలకసరి.

పలకగొడ్డలి. వి (√ పలక) ఆయుధవిశేషము

గీ చిత్తగింపుము మ మ్మని చెలఁగువిండ్లుఁ, బలక
గొడ్డండ్లుఁ గల బోయపౌఁజు గొలువ
చంద్ర ౨. ౨౫ (చి. ని పా పలుక
గొడ్డండ్లు. ముద్రి పా)

పలకము. వి (సం. పల్యంకః, ప్రా పల్లంకో) చిన్నమంచము (శ ర)

పలకసరి. వి (√పలక) కంఠాభరణ విశేషము. (పురుషకంఠాభరణ విశేషము అని శ ర)

పలతోరము. సం. వి అ పుం నెత్తురు (త్రి ని)

పలగండకుఁడు. సం. వి అ పుం. కిరణీయందు కిరాతునివలనఁ బుట్టిన సంకరజాతివాఁడు

పలగండుఁడు. సం. వి అ. పుం లేపకుఁడు, పూయువాఁడు.

పలచేము. వి. కప్పము, పన్ను.

సీ. చేదిమండలము గానిగఁ జేసి కాళవపతి
నియ్యకోలుపడెద పలచెమునకు.
నిర్వ. ౧. ౩౩.

సీ. ఒడ్డాది మత్స్యవంశోదయార్జునుచేతఁ బల్ల
నాధిపుచేతఁ బలచ మంది. భీమ ౧. ౨౭

పల(ల్ల)నా(ల్నా)డు. వి ఔ దేశవిశేషము

ఉ పలనాటను శాకనాటనుం, బింగళి గాద
యాదు లిటఁ జెంపు వహించిన యస్మ
దాదులు... ప్రభా ౧. ౧౨౩

గీ విప్రుఁ డీక్షించెఁ బలనాటివీరపురుష, పరమ
దైవత శివలింగభవనవాటి క్రీడా ౧౧౫

గీ. పడఁతి పల్నాటివీరులఁ బాడు నపుడు.
క్రీడా ౧౧౪

ఆ పల్లనాటిసీమ పల్లెటూళ్లు.
క్రీడా పీఠి ౫౯ పా

పలవ(ల్ప)ల=పలపలపల. వి ౧. వర్షము మున్నగునవి పడుట కనుకరణము

క తళతళ మెఱసెన్ మేఘము, పెళపెళ నుఱి
మెన్ నభంబు బీఁటలువాఱెన్ బలపల గురి
సెన్ వర్షము, జలజలనిల నింద్రగోపజాలము
రాలెన్ కృ శతం ౧. ౩౮.

చ పలపలఁ దొల్తఁ దొత్త నొకపాటిగ మాటికి
జేటవాలుగా, జలకణముల్ నిగుడ్చుచు
– ఇందు ౩ ౧౦౪

౨ కన్నీరు నించుట యందలియనుకరణము

క పలవించుఁ బల్లటించున్, బలపల కన్నీరు
నించుఁ బసివాఁ డంచున్, విలపించున్...
పాగంగ ౩ ౧౦౩

వ...తల్లిరెగనఱుమంచుఁ జెంచితికే యాచేతు
లంచుఁబలపల కన్నీరు నించి
దశా ౨. ౮౫

౩. తెల్లవాఱుట కనుకరణము.

చ...పలపల వేగ రేపకడఁ బంకజదీర్ఘికఁ
దీర్ఘమాడి స్వచ్ఛలులను దాసు నిండుముఖ
శేషవిభూమముఁ బూజసేయు
కాశీ. ౫. ౧౪౫.

చ. ..పలపల వేగ నిశ్చలుని వాఁడాలు దీర్చి
యుతండు వాతఁడున్... ఆము ౩. ౧౬.

ద్వి. వేగువాఁడును బోరి వేఁగుఁ జుక్క,
బాగుగాఁ బొడిచినఁ బలపల వేగ
ద్వి మారిశ్చ. పూ ౫౪౭.

౪. కాంతివిహీన మగుటయం దగుననుకరణము

క. తెలతెల నయ్యెను దిక్కులు, పలపల నుడు
గణము మాయఁగా కెను. .
హంస ౧ ౧౩౦

—విణ విరళము, పలచన (దీనికి వ్యుత్పత్తి యందు నిగాగిమము వికల్పముగా (నగును.)

సీ. బలభిదుపంగ్రాహికూర్మిం, బలపల గాఁ బొడువు
ముగిగపటలము పగిగిన్, లలితోత్తమాంగి
తలమున, గొలఁగుం దగు కొత్త చలిదిచిక్కము
దనెన్. పాండు ౨ ౪౬

క పలపలని మూఁకలోఁ గాల్, నిలుచకి
గుజ్జంబు డిగ్గి నీకొడుకు గదా, కలితభుజాం
డై యుక్కుఁడుఁ, దొలఁగి చనియె నేమి
చెప్పుదుం గురునాథా
భార శల్య. ౧. ౪౦౧

వ దుర్యోధనుండు దనతమ్ముల భీమసేనుండు
సంగ్రామంబునం దెగటార్చి యుండ భంగం
బున కోర్చి పలపలని మూఁక విడిచి...
భార. అశ్వ ౩. ౧౨౬

౨. సూక్ష్మము, అల్పము, సన్ననిది (కృశము. శ. ర.)

క కిలకిల నవ్వుచుఁ గన్నులు, తళతళ మెఱుఁ
గొంద మోముఁదామ సొబగై, పలపలని
నడుము దనరఁగఁ, గలకల నై వచ్చె లీల
కాంతునికడకున్ వా. రా ౨ ౧౦౪.

౩ నశించినది, పోయినది

క. బలపలని చెక్కుతోడుత, వెలవెల నై
బ్రాహ్మణుండు విస్మితుఁ డయ్యెన్
శా. పంచ. ౫. ౧౯.

—క్రి విణ. ఇంచుక, కొంచెముగా.

చ. కలకల నవ్వి పైఁట దొలఁగగన్ దమిఁ
జేకొనఁ జేరు నంతలోఁ, బలపల బీజపంక్తి
గనుపట్టె నొకించుక బ్రీలి ..
ఉ హరి. ౩ ౨౫.

జ: పలపలన, పలపలనగు, పలపలపల

పలపల(ల్ప)న. విణ. (√ పలపల) విగళము, పలచన

సీ నాతి కల్లన భూషణములు పల్పలనగా పరి
సతీభూషణపంక్తి లడర
భాగ ౧౧. పూ ౮౫

పలపలనగు. అ క్రి (పలపలన+అగు) కాంతి హీన మగు, చిన్నవోవు

క కలువలమురు వెడలఁగఁ జుక్కలు దివి
నంతంత నొక్కొకటి దోఁపఁగ నై, వెన్నెల
పడమటి దిక్కునకున్, బలపల నై యుండ్ర
గిలఁగఁ బలపల వేగెన్. వై. భా ౧.౧౩౬

చ వెలవెలఁబోకెఁ జంద్రుఁడును విన్ననఁ
దారకచక్రవాళముల్, పలపలనయ్యె దీర్ఘి
కలఁ బద్మవనంబుల షట్పదాంగనా, కల
కిలముల్ చెలంగె . భీమ ౨. ౪౭.

చ. కొలకొలమంచు నండు పికకోకనదప్రభవ
ప్రమూతి నా, కొలు విది తొంటినాఁ దతిథి
కోటులసందడి నిప్ప డెంతయుం, బలపల
నయ్యె. నైష. ౩. ౧౩.

౨. కృశించు, బలహీనమగు

వ...వాహినులు చిక్కువడి చిందఱవంద
లై ..పాఱికోక పలపలనై...
ఉ. హరి. ౧ ౧౪౭.

పలపలపల=పలపల. (వర్షము మొదలగునవి పడుటయం దగుననుకరణము.)

క. పలపలపల యని చిలికెం, వెళవెళవెళ
యనుచు [illegible]... విప్ర. ౩. ౫౮.

పలప్రియము. సం. వి. అ. పుం. కాకి (వాచ.)

పలభా. సం వి. ఆ. స్త్రీ విషువద్దినార్ధజ మగు శంకుచ్ఛాయ.

పలము¹. వి. (సం. ఫలమ్) ౧. ప్రయోజనము.

క. మాయాకుమ లానినయది, పాయక సంతోష మున్న పల మిలసావి కళా. ౬. ౧౬౧.

౨. పండు

రగడ మావి ముసు చేరితిమి మగుడ మావి పలంబు, కావలసుచేసి గొను కాన్క మాది పలంబు. ఉ గా. ౬. ౬౧.

పలము². వి (సం ఫలమ్ కి పలవు త. పలం). రెండుకర్షములు.

సీ కర్షద్వయాభిధ గనుపట్టుఁ బల మ..
ఆం. భా ౨ ౨౬౯.

ద్వి. పల మెఁడుమహిసాక్షి ప్రతిదివసంబు, మల హరునకుఁ ద్రిసంధ్యల సమర్పింప
పండితా పురా ౧౩౫ పా.

గ .. కేసర్ల పెద్దగణపతిరడ్డివారు తమ కు ధర్మార్థకామములగాం బెట్టినలోహపు దీప గంబ్బము ఒకట్టిపలములు ౧౭ంటిలో...
ద శా ౪. ౧౨౪౪ ౧౨౩౫.

పలము. సం. వి. అ పుం ౧ పొల్లు, తుచ్ఛధాన్యము, పలాలము ౨ విషువద్దినార్ధ మగు అక్షవతి.—న ౧ మాంసము ౨ కాలభేదము, విఘటిక (శ్లో: 'దశగుర్వక్షరోచ్చారకాలః ప్రాణః షడాత్మకైః, తైః పలం స్యాత్తు తత్ షష్ట్యాదణ్ణ ఇత్యభిధీయతే' అను ప్రాణములకాలము పలము. ౬౦. పలములు=దండము.) ౩. మానభేదము, నాలుగుకర్షముల యెత్తు.(వెండిపలము=ఇందువు, బంగారుపలము=కురుబిస్తము.) ౪. ద్రవముల మానభేదము.

పలలప్రియము, సం. వి. అ. పుం. కాకి.

పలలము. సం వి అ. న ౧. మాంసము ౨ బురద ౩. నూవుఁబిండి, తిలచూర్ణము ౪. పిష్టకభేదము, ఒకరకము పిండివంటకము.
—పుం—తిలకము. కీ. (వై. వి.)—పుం. న. లూనాత్తఫలక మగు వ్రీహిస్తంభము (శే.వి.)

పలలాశయము. సం వి. అ. పుం గండరోగము.

పలవ. వి (తి పిళవు.) రెండుకొమ్ములమొందలు. (శ ౧)

పలవము. స వి అ పుం ౧ పంజరాఖేటము, చేపలను బట్టు నొకగినును వల. (ఇది గంపవలె నుండును చేపల నడ్డగించి దీనిచేఁ బట్టుకొందురు)

పలవరము=పలవరింత. వి (సం ప్రలాపః ప్రా పలావో. క పళవిను) విలాపము, పరిదేవనము (ప్రలాపము శ. ర.)

౨ పలవరించు, పలవరింత, పలవరింపు

పలవ(ల్వ)రించు. అ క్రి (√ పలవరము) ౧ (భయశోకాదులచే) విలపించు, పరిదేవనము చేయు (ప్రలాపించు శ ర.)

సీ మురవైరిసేదన మూఁడులోకంబులు బ్రదుకంగ మన కేల పలవరింప.
ఉ. హరి. ౫ ౨౭౨.

సీ. పలుమాఱు మజీ దండపాణి పాపార్ధంబు భావించి భావించి పలవరించు.
కాశీ. ౨. ౧౪౯.

ద్వి వెలమఁడు పచ్చిన పేనవేల్పాధులఁ బలవరింపుచు నున్నవాల పాలించి పండితా. పురా. ౯౯. పా. భాగ. ౨. ౪౪.

౨. నిద్రలో మాటలాడు.

(వ్యవ) వాఁడు పలవరించుచున్నాఁడు. వానిని లేపుము.

౩ (మదరోగాదులచే) అసందర్భపుమాటలాడు, అర్థములేనిమాటలాడు.

సీ. చుక్క లన్నియుఁ జేరి మురరిపుత్త్రుఁగాని
పోరాము నంచు మారక పల్వరించె నొకతె.
రుక్మి ౩ ౯౬.

పలవరింత = పలవరము. వి (√పలవరము)

౧ విలాపము, పరిదేవనము (ప్రలాపము అని శ. ర) ౨. నిద్రలో మాటలాడుట (వ్యవ) రాత్రి పీడలలోఁ దిరిగి వచ్చి కాళ్లు కడిగికొన కుండఁ బరున్నయెడలఁ బలవరింతలు వచ్చును

పలవరింపు. వి (√పలవరించే) ప్రల్లదము, రజ్జు, ప్రలాపము

సీ. రోఁజుడు రొంజాగు రొగ్డుకు రొంగుఁ
రోల్లుకు రజ్జు ప్రేంఖడు పలుకు పులపరం
పైజా ప్రల్లదము వవగి వదాశి బజాగము
నాఁగిఁ కొలఁగ కొఁ ప్రలాపాభిద
ఆం భా ౧ ౯౯

పలవించే = పలవరించే. అ క్రి (√పలవు)

౧. విలపించు (ప్రలాపించు అని శ ర)

సీ. బాలుండు మృతుఁ డైన బందులు ప్రే
భూమికిఁ గూలిపోయి యున్నయట్లోకె, విక
లాత్ము లై పలవింపఁగా.
భాగ శాం ౩ ౩౯౬

ఉ. హాయని యేడ్చుచు న్వివశు లై పలవింపఁగ
దేవులమ్మహీ, నాయకుఁడున్ గుమారుని
గుణంబులు పేర్కొనుచున్...
మార్క. ౩. ౧౯

సీ. శుకశారికలు గూడి శోకస్వరంబులఁ బల
వింపఁదొడఁగెఁ దాపంబు గదిరి.
హంస ౩ ౨౯

౨. మొఱపెట్టు.

ఉ. ...గో,విందుఁడ కావు మంచుఁ బలవించుట
యాఁగఁగరాని యప్పుఁడో, శం దలపోయ
ప్రేఁగయి చలింపకయున్నది యెప్పుడున్
మదిన్. భార. ఉద్యో ౨ ౧౨౯.

౩. ప్రలాపించు, వాపోవు; దుఃఖించు.

క. పలవించుఁ బల్లటించున్, బలుపల కన్నీరు
నించుఁ బనివాఁడంచున్, విలపించున్...
సారంగ. ౩. ౧౦౩

సీ. అనదల మై చిక్కి మనము గుందెడులీల వీని
యాంధ్రుని బలవింపవలదె.
ఊ రా. ౪ ౯౪

క. అలజడిపడుచెలులం గని, పలవించుచుఁ
గాఁగిలించుపగిది ముఖములం, జిలచిల ర
ములు చిప్పిల, నలినాక్షుల బాహువుల
మృణాలము లందుకున్
వరాహ. ౪ ౨౪.

౪ అనులాపముచేయు, మాటిమాటికి అను

చ .నందనుఁడు కోరి నింతకమున్ సపేమిరా,
యని పలవించుచుండ విక్ర. ౩ ౧౦౯

పలవు = పనవు. అ క్రి దుఃఖించు.

చ నలగొని భక్తితో సెరఁగి వంచిః మోమునఁ
బాష్పపూరముల్, దలముగ రామునాజ్ఞకుఁ
గిలంగుచుఁ బోవ మహీజ లక్ష్మణుం,బల
వుచుఁ జూచుచుండె .
జై భా ౬ ౪౬

జ. పలవించే

పలశీనకము. సం వి. అ. పుం. కుంకుమ ప
మశము (వై ని)

పలాంగము. సం. వి అ. పుం. శిశుమారము, మొసలి. (వాచ.)

పలాండువు. సం. వి ఉ. పుం న నీరుల్లి.

పలాగ్ని. సం. వి. ఇ. పుం. పిత్తము. (వాచ)

పలాదనుఁడు. సం = పలాదుఁడు,

పలాదుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) మాంసభోజి.—వి. అ. పుం. రాక్షసుఁడు.

పలాన్నము. సం. వి. అ. న. (పోలావ్) అనెడి మాంసాది మిశ్రిత పక్వాన్నభేదము

పలాపము. సం. వి. అ. పుం. ౧. ఏనుఁగు చెక్కిలి, హస్తికపోలము. ౨. పలుపు, కంఠపాశము

పలాములు. వి. బ. నాశము (చూ. పలాములుచేయు)

ఉ. పలాములుచేయు

పలాములుచేయు. స. క్రి. (పలాములు + చేయు) పాడుచేయు. (శ. ర.) ఉదా. దేశమంతయు పలాములు చేసిరి (మిశ్రబ్రౌను.)

పలాయకము. సం. విణ. (అ. యికా. అ.) పరుగిడునది, పాఱిపోవునది

పలాయనము. సం. వి. అ. న. (భీతిచే) పాఱిపోవుట.

పలాయితుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) పాఱిపోయినవాఁడు

పలాలదోహదము. సం. వి. అ. పుం. మామిడిచెట్టు (వాచ.)

పలాలము. సం. వి. అ. పుం. న. గింజలేని వరిపోచ లోనగునది

పలాశనుఁడు. సం. వి. అ. పుం. బొలదిండి, రాక్షసుఁడు

పలాశపర్ణి. సం. వి. ఈ. స్త్రీ. అశ్వగంధ, పెన్నేరు. †. (వాచ.)

పలాశము. సం. విణ. (అ. ఆ. అ.) ఆకుపచ్చనిది.—వి. అ. పుం. ౧. ఆకుపచ్చ హరిద్వర్ణము. ౨. కింశుకము, మోదుగు †. ౩. కచ్చూరము, గంధకచోరము. †. ౪. మగధదేశము.
—న. ౧. దళము, ఆకు. ౨. మోదుగుపువ్వు

పలాశాంత. సం. వి. అ. స్త్రీ. గంధపత్త్రి †

పలాశాఖ్యము. సం. వి. అ. పుం. నాడీహింగువు.

పలాశి. సం. వి. న్. పుం. ౧. బొలదిండి, రాక్షసుఁడు. ౨. చెట్టు (వై. ని.) ౩. కోరింద †. ౪. జువ్వి †—ఈ. స్త్రీ. లాక్ష, లక్క.

పలిక(ల్క)ించు. స. క్రి. (√పలుకు¹) ౧. పలుకునట్లు చేయు, మాటాడించు

ఉ. అనుచుఁ దీక్ష్ణంబుగా నేమతిసియ [illegible],
నెలుఁగు వినువేడ్కఁ గోయిల నొగిడె [illegible],
విబుధరాజప్రసంగంబు విస్తరించి, మఱియుఁ
బలికింపఁ దలఁచి యమ్మనుజవిభుఁడు
హైమ. ౪. ౩౭

సీ. వెలయ నెంత యీ మల్లికల కని కోరిచి
గుత్తింప పోవి పల్లొత్తుఁ గాంచి
రా. వి. ౧. ౭౪

సీ. పలుక నేర్చిననాఁడె ప్రతిమ లౌపెల్లుల [illegible]
కించె సాత్త్వికభక్తిమహిమ
ఘటికా. ౧. ౭౫

౨. (వీణాదులు) వాయించు

సీ. క్రొవ్వాఁడిగోళ్లఁ దంత్రులు మీటి కిణియు
ల్పలికింప రేలా కోకిలము లిపుడు
పారి. ౧. ౧౨౬

ఉ. కిన్నెర మీటి వీణెఁ బలికించియుఁ దంబుఱఁ
బూని రక్తిగాఁ, దిన్ననిపాటఁ బాడి
యును చం. రా. ౨. ౯౭

శా. ... క్తియు రేఖయున్ సరళియున్ రాణింపఁ
దద్వైష్ణవీ, లీలాచిహ్నితగీతముల్ మహతిఁ
బల్కించెన్ విచిత్రంబుగన్
వరాహ. ౧౧. ౩౫.

౩. (మాట) ఉచ్చరించునట్లు చేయు, వచింపఁజేయు.

వ. ..అ బింబోష్ఠి మౌనవ్రతనిష్ఠాగరిష్ఠయై యుండ హృదయపుట భేదనంబు గావించి మూఁడు మాటలు పల్కించుట యత్యంత దుర్లభం బని తలంచెద... విక్ర ౨. ౩౧.

వ...జిహ్వాద్యష్ట స్థానంబులవలన శబ్దరూపంబుగాఁ బలికించుచు... సీతారా ౧ ౧౨౩.

౪. పాడించు.

గీ. ప్రౌఢిఁ బలికించు గీత ప్రబంధములకుఁ, గ్రమ
కరపంకరుహారత్నకటక ఝుణఝుణ ధ్వని
స్ఫూర్తి దాళమానములు గొలుప,
మనుచ ౨ ౨౭.

౫. పలుకరించు, పలుకఁజేయు

సీ. పలవినప్పుడు వచ్చి యలిగి యున్నట్టిచోఁ
బలికించుదాఁక దవ్వునను నిల్చు
కువల ౪ ౧౯౪

సీ. పలికించుఁ దలఁకించుఁ బొలఁతి విచారించుఁ
జేరి పువ్వులఁ బూజసేయు నబల
వీర ౧. ౨౦౭

పలిక్ని. సం. వి. ఈ. స్త్రీ. ఆఁడుమేఁక. (వై. ని.)

పలిక్నీ. సం. వి. ఈ. స్త్రీ. ౧ వెండ్రుకలు నరిసినయాఁడుది, ముదిసినయాఁడుది ౨. బాలగర్భిణి యగుగోవు. (వాలా. ని.)

పలిఘము. సం. వి. అ. పుం. ౧ కాచఘటము, గాజుపాత్ర. ౨. ప్రాకారము. ౩ పరిఘము, ఇనుపగుదియ. ౪. గోగృహము, పసులకొట్టము.

పలితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧ నరసినది ముదిసినది. ౨. బలము కలది. వి. అ. పుం. న. ౧. నర. ౨. నరవెండ్రుక. ౩ తాపము. ౪. శిలాజము, రాతిపువ్వు. ౫. బురద, కర్దమము (కే. ని.) ౬. మరీచము, మిరియము. (వై. ని.) ౭. అంకము. (శే. ని.)

పలు¹. విణ. అనేకము. (వృత్తియందు హల్లు పరమగుచో నుత్వలోపము వికల్పముగా నగును)

వ. పలుచోట్లంబడిన శస్త్రంబులును .
ఉ. హరి. ౧ ౫౩

తే. పలుదెఱఁగు ముళ్లమాటలు, కలహమె
కల్యాణ మని జగంబులవెంట, క్రమ్మఁగాఁడు
మానికి సహజము పారి ౧ ౭౧

క. పలుమాఱు బిట్టు నవ్వుట, పలుగొఱుకుట
యనుచితములు వి పు ౪. ౨౩౩

క. ధనువు మునిమి నవ్విన నీతనయుఁడు పటు
శక్తి వైచెఁ దలఁకక యది పల్తునియలుగఁ
జేసె సాత్యకి .. భార ద్రో ౪. ౧౦౭

ఉ. మైనపుటంటు పల్వగలమచ్చులచాలఁ
గల్లు కట్టెలంక్ శుక ౧ ౪౨౧.

—పలుమంది=అనేకజనులు

ఉ...లోకవిభుండు దాన రైపు, నాఁడు
దురాత్ము లైన దితినందనులన్ బలుమంది
గూడుకొ,న్నాఁడు...
ఉ రా. ౨. ౨౪౭.

మ. ఎలప్రాయంబును జెల్వమున్ జతురతల్
హేలావిశేషంబులున్, గలకిన్వామణు
శౌర్యరొక్కొ బలిమిన్ గాంక్షానుకూలం
బుగాఁ, బలుమందిన్ జెఱఁదెత్తు...
ఉ రా ౪ ౭౯.

—పలుగూడు=మధుకరాన్నము

ద్వి. తిరిసినపలుగూడు దెచ్చి నిచ్చలును,వరుస
నొక్కొకకడి వనరుచుఁ గుడిచి
ద్వి. హరిశ్చ. ఉ. ౧౨౫౦,

ద్వి. పలుగూడుగాక యే పట్టున నైనఁ,గలదె
పాయసము భిక్షాం దేహి యనిన.
ద్వి. హరిశ్చ. ఉ ౧౨౭౭

జ: పలుఁబోకలు, పలుమఱు, పలుమాటు, పలుమాఱు, పలువ, పలువిత్తు, పలువురు.

పలు²=పల్లు². (దీనికి వృత్తియందు పొల్లుపర మగుచో నుత్వలోపము వికల్పముగా నగును)

సీ. పలు రాల మును వచ్చి బాలు వేలుపు మన్నఁ
బండ్లు లేకుంట నాగావ్యఁ దనిరొ
బా॥ ౯ ౧౯౬

ఉ. ఆయజుఁ దప్ప దంగినముఖాబ్జము బల్మిని
వంచి మోవిపైఁ, జే యటు పాఁద్రొబ్బి పలు
చేర్చి నొకించుక నాఁటునట్లుగా
కళా ౫ ౧౬.

పలుకెంపు=దంతక్షతము.

సీ. చిగురుఁ గెంజాయమోవి నొగిలించె పలుగెంప
లదరఁ జేయుచుఁ దేజా లాని యాన
ఉ. రా ౪ ౨౧౮

పలుగ(గ్గ)ంటి=దంతక్షతము.

ఉ. అంటిఁ గందునో యనకి యంగము నిద్దయ
వృత్తి మీఱఁ గాఁ, గింటికిఁ దార్చి పు
జ్జగునొ కెంజిగు గట్టిది నాకి మోవిఁ ఒ,
ల్లంటు లొనర్చి చన్వ నలంగున నాకి
నఖాళిఁ గోర్చి వా, ల్గంటి రమించె
ఉ. రా ౮ ౪౮౮

పలుగిజనే(చే)యు=దంతధావనము చేయు.

సీ. పలుగిజిసేయుచు నసుప్రువు నలిపించుకొనకి
మొంగము స్నానము లేక...
ప. ౫ ౬౬

పలుగిట్టుఁబుడుకిలు=పల్లుకట్టుకొను పుడుకల వంటివి.

కి. కిలకూపు లేని వేయుము, పలుగిట్టుంబుడుకి
లివిరొ పార్థివ సాకం, బలుఁ క్రోఁతులం
దంష్ట్రాంతర, ములలోఁ జిక్కుకొని
యూడిపో విడ రెపుడున్
రామా ౭ ౧౫౭ (మిక్కిలి యల్పములు అని భావము)

పలుగుఱుపు=దంతవ్రణము.

కి. తెలనొప్పి కడుపుగుట్టుం, బలుగుఱుపుం
గాళ్లతీపు పాటించుచు కుక ౨. ౨౦౫

—పలుదాఁకు=దంతక్షతము

సీ. వాడు చూపినచేఁతవాతెరపలుదాఁకు జిలుఁ
గు కొండలఁ జిమచిమ యనంగ
విరం. ౨ ౨౧

—పలుదె (ద్దె) ర: రదనచ్ఛదము, వాతెర.

క. పలుకులు కర్పూరఁ గిరము, పలుదెర పం
డనుచు నొడిసిపట్టగ వెగయన్,
(శృంగా సాలవాలము ౧. అ (శ))

వ. మధురామృతంబులు వడియం బలుదెర
సొబగు లానుచు వసు ౨. ౧౪౦

చ. కిళ గిలమోము కెంపుసిరి గాంచిన పద్దెర
తేనెలొలుక్క పల్కులు
చంద్రి ౨ ౧. ౨౮.

...**పలునొ(న్నొ)క్కు**=దంతక్షతము.

సీ. దంతక్షతాభిధ తనరుచుండుఁ, బలుగంటు
పలునొక్కు పలుగెంపు లనఁగను
అం. భా ౨. ౧౭౦.

సీ. పలునొక్కులను జిక్కుపలుపకు మని క్రొంక్కు
కుసుమకోమలి గనివిసి రొనర్చి
మృ వి ౧ ౪౫

ఉ. చెక్కులచుంబనాంకములు చెందొగిచాయల
మోవిమీఁది పల్నొక్కులు...
కవిరా. ౫. ౨౩౦.

జః పలుకిప్ప, పలుకిలి, పలుగొజ్జు, పలు
వరుస, పల్లొమ్ముల మొకము.

పలుఁగు. వి (సం స్ఫటికః, ప్రా. ఫలిహో, క. పళిఙ్గు)

౧. స్ఫటికము

ఉ. ఏనికతోలు పచ్చడము పుఱ్ఱెలగుబ్బసరంబు సంపఁగాఁ, దేనియ తియ్య విల్లుఁ గొని త్రెంచినబొట్టు పలుంగు పెట్టెమున్... ఉ. హరి. ౨. ౧౬౨. (పలుంగుపెట్టెము 2 స్ఫటికపు కావళమన్నట్లు.)

ఆ పలుఁగురాలకుడ్యములరుచుల్ గప్పిన, జలములున్నయెడలు వెలయఁ జూచి, యవని నుపస్థలంబు లని జను లెఱుఁగ, రెందు నట్లుగా మయుండు సేసె
భార. సభా. ౧. ౧౨

క. ఒకచోటఁ బువ్వుఁబందిరి, యొకచోఁ జప్పరము దూఁగుటుయ్యెల యొకచో, సకినల గిలిగిలిమంచం, బొకచోఁ గప్పురపుఁబలుఁగుటోవరి యొకచోన్
హైమ. ౪. ౧౪౭, హర ౫. ౪౦.

౨. స్ఫటికభేదము.

సీ పటికమం చనఁగను స్ఫటికంబు విలసిల్లుఁ బరగుఁ దద్భేదంబు పలుఁ గనంగ
ఆం భా ౨. ౨౬౭

జః పలుఁగుఱాయి.

పలుఁగురా(ఱా)యి. వి. పాలరాయి, తెల్లరాయి

వ ... ఝల్లికంబుల యాక్రోశంబుల బెదరి గుములు గాని యుఱికి టంపుకనుమ తెఱవులం బఱచుతఱి బలుపలుఁగుఱా త్రొక్కుటంబుల గిట్టలం పగిలి వ్రాగిలి చాఁపకట్టుగాఁ బడు సారంగంబులకు .. చంద్రా ౨. ౭౪.

సీ. పలుఁగుఱా లొల్లక తొలఁగి వచ్చినఁ గంటె పలుఁగుఱా లివి గానఁబడియె నిందు.
రామా. ౫. ౪౧.

సీ. పలుఁగురా యనఁగను పాండుశిలాఖ్య యౌ... ఆం. భా. ౨. ౨౯.

పలుక¹. విణ (√పలుకు²) విదర్ణమైనది, పదలినది. (వి హైవర్ణ్యము అని శ ర) చ. పలుకనివెరాముఁ దొట్రుపడు పాదములున్ వగ గంపురుటూర్పులున్, వలవల పైన దంతములు వంగినమేను. విక్ర. ౨. ౧౫౫

పలుక²=పలక. వి ౧ డాలు, అడ్డనము

గీ విరథుఁడై చక్కురుండు దోర్వీర్యమెసఁగ, వాలుఁ బలుకయుఁ గొని శీఘ్రలీల గదిరి
మార్క. ౬. ౯౭

ఆ. పలుకు పగుల జేసి యలుగు కుత్తుకయును,గానొనర్చి హరి ఉ. ౩ ౧౫౧ రా వి ౫ ౨౦

౨. జూద మాడు బల్ల

వ సైరంధ్రిం గనుంగొని సారెలు చిమ్మని పనిచి పలుక ముందటికిఁ దిగిచికొనుచుఁ గమ్మనవుడు భాగ విరా ౫ ౨౪౪

3 (జూదము) ఆట.

వ .కింతి సాలోకించి సత్తిం బోకపలుక యాడుదమే . భాగ విరా ౫ ౨౪౪

క ఆపలుకయు రుక్మి సముద్దపతుఁడై గెలిచె పలుకు దీఱంపఁ జలంబెపార నిట్లు పలుములు, నోపక సాదుచును బలుఁద యోడుచు వచ్చెన్. హరి ఉ 3 ౨౩౨

పలుక³. వి వృత్తివిశేషము

సీ. పేరుపనస గుత్తి వెట్టి నారువ శెల పనస కరక కొమ్మి పలుక రేణి.
హంస ౪. ౧౧

పలుకఁబండు. అ. క్రి (పలుకన్+పండు) మిగులఁబండు

వ...పలుకంబండిన మాతేడుపండ్లగారాముఁ గొఱుచు గబ్బిగుబ్బల బెడంగులును
హర. 3. ౨3.

పలుకఁ(ల్క)బాఱు. అ. క్రి. (పలుకన్ + పాఱు) తెల్లనగు, వివర్ణమగు; వెలవెలవోవు, రంగుమాఱు.

సీ. నీరంధ్రమగు దీనిసీదాని పెరిఁగిరోరా మలయ
జద్రుమవాటి పలుకఁబాఱె
వరాహ. ౧౨. ౪౨.

గీ. తారమైఁదీఁగ విశాలోర్ధ్వప్రసూన, పాండు
చ్ఛాయ నెఱయ్యెయయ్యెఁ బలుకఁబాఱె
కాశీ. ౪. ౨౦౭.

ఉ. చెక్కుల పల్కఁబాఱెఁ గడుఁ జిట్టుము
లెయ్యె మొగంబు వాడెఁ జన్మక్కల
లెప్పుగూడె ద్వా. ౩. ౨౫. (ప్రాఁచి
ప్రతి పా.)

చ. పలుకఁబాఱె నిశాంతనిశాంత దీపముల్
పార. ౨. ౫౯.

ఉ. తెలయూఁచెం గలకంఠ యచ్చెరువునం
దాటంకిగత్నప్రభల్, పలుకంబాఱెన చెక్కు
టద్దములపైఁ బైపై విలంఘింపఁగాన్..
కాశీ. ౫. ౧౬౭.

సీ. తరుణాంగ్భాగర్భదళ తాళవృంతంబు పైగాలి
వెక్కున పలుకఁబాఱె.
నైష. ౨. ౧౧౯.

(మ్లానమగు, వదలిపోవు అని భావము)

పలుకి(ల్కి)న. వి. (పలుకు1) వైవర్ణ్యము, తెల్లన
(దీని యామ్రేడితరూపము 'పలుపల్కన')

సీ. పలుపల్కనై మ్రానుపడి పండ్లు చూపెడు
పుడుకఁజట్లను వేఁడఁ బోవనేల యయా
౧. ౨౯. (శ. ర. పా., 'పలపలనై'
ముద్రిత పా.)

పలుక(ల్క)ప్పు. వి. (√ పలు2) రదనచ్ఛదము, పెదవి. (శ. ర.)

గీ. పరగుఁ బల్కప్పు కెంపు వాతెగ పెదవియు,
వాఁగ వోష్ఠంబు... ఆం. భా. ౨. ౧౪౨.

పలుకమి. వి. (√ పలుకు1) మానము (పలుకు ధాతువుయొక్క వ్యతిరేక క్త్వార్థకరూపము.)

సీ... మానంబు పలుకమి నానెసంగు
ఆం. భా. ౨. ౧౬౪.

పలుక(ల్క)రించే. అ. క్రి. (√ పలుకు1) మాటాడు

సీ. పలుకరించినను జెంతలఁ జేరరాకుండ వాతుం
పురలుం చిత్తవానగురియ విప్ర. ౪. ౧౯.

మ. సొలయుచున్ జూచు నగున్ బయల్ బలుక
రించున్ బల్కు నూఁకొట్టు బి, ట్టలుగున్
బ్రొక్కుఁ బ్రియంబుఁ జెప్పు నధరం
బల్లార్చి కోకొమ్మనున్ చంద్రా. ౨. ౪

చ. కలయఁగఁ బల్కరించి రుపకారులు నై రని
నమ్మి యుండఁగా, వలవదు బుద్ధిమంతులు
నిపప్రియులైన ధరాధినాథులన్
భార. ఆది. ౪. ౬౯.

—స. క్రి. (=పలికించే) ౧. మాటలాడఁజేయు, మాటలాడించు

గీ. మొలకనగవులు మొగమునఁ గులుకరింపఁ,
దళుకుఁదేనియ నుడువులఁ దొలకరింపఁ,
గలికిచూపులు వీనులఁ బలుకరింప, సొలపు
నడపుల నందియల్ గిలుకరింప చంద్రా.
౩. ౯౨. (దగ్గఱఁ జేరి యోగక్షేమము
లడుగు భావము)

సీ. జపము హోమంబు ధ్యానంబు సలుపుతతిని,
భక్ష్యపానీయ చూష్యముల్ పాయసంబు
బుచ్చుకొనువేళ శూద్రులఁ బొసఁగఁ బలుక
రించువారలపాపంబు లెంచ నరిది
శివ. ౩. ౧౯.

ఉ. ఏ, కాంతమునందు నున్న జవరాంద్ర కెపం
బిడి పల్కరించులా, గింతయు కాక నీ వెటుఁ
గళ్ళముఁ వచ్చిన శ్రోవచొప్పు...
మనుచ. ౨. ౪౧.

సీ. ఒదవెడుగాఢదర్ప మదరిపాటునఁ బల్కరింపఁ బుట్టెడు కేకరింత దెలుప. ఆము. ౫. ౭౦

౨ అడుగు, ప్రశ్నించు.

గీ. కస్తూరా లోక్కపరి రతికేళిమీఁద, మనసు పాటినఁ గంకటి మైలచీరఁ, బఱచి విడె ముల్లరే యంచుఁ బలుకరింపఁ, గుక్క కూఁతుర వలదంచు వెక్కిరించు.
శుక. ౨ ౮౭౫.

౩ పొచ్చరించు. (శ గ.) ర. ఉచ్చరించు.

అన్నినామంబులఁ జతుర్థ్యంతంబులఁ జేసి నమః పదంబులఁ గూర్చి పలుకరింపుచు నావాహనంబుఁ జేసి . హల్లుపు. ౩ ౫౦

౪ పిలుచు

ఉ. ఒక్క పెనుదయ్యము న న్నగలించి సక్తి య్యాస్తేత వింతి చేసి వెఱపించి చన్నినఁ బల్కరింప వాగ్జాలత, చాల దయ్యో...
శుక ౧. ౨౩౮

౫ విలసించు.

చ అనుచును బల్కరించు వసుధామరవల్లభుఁ బిల్వఁబోవు నిమ్మును లతికోపను ల్వరమ మార్గులం తాళుకొనంగ నేర కేమని కవి యింతురో యని భయంపడు...
విప్ర ౩ ౪౧

పలుక(ల్క)రింత. వి (√పలుకు) వాచనము, మాటలాడించుట

(౧. మాటాడుట ౨. పొచ్చరించుట అని శ ర.)

సీ . పలుకరింత యనంగ వాచనసంజ్ఞ యై వఱలుచుండు. ఆం భా. ౧ ౧౧౧ (ప్రాఁత ప్రతి పా)

క. నియోగాగారపుఁదమిఁ గపట, ప్రియముల మెఱ మెచ్చుఁ బల్కరింతను మిథ్యావచయములను బై పచారపు నయమున మునిఁ గూడి కొన్ని నాళ్లు రమింపన్. విప్ర. ౮. ౧౩.

పలుకరింపు. వి (√పలుకు¹) పలుకరించుట

సీ. వీనుల నరసోఁకు వీద్యాంపుఁదావుల పలుకరింపుల మేను పులకరింప అని ౩. ౯౧

పలుక(గ)ఱ. వి. (√పలు²) దంతకాష్ఠము

ద్వి కరమున నఖకాంతి కలిత మై నిలుచు, ముదడించుపలుకఱఁ బూని తాంబూల, రసనిరంతరరాగరంజితం బగుచుఁ పవ. ౫ ౨౫౭ పా ౧౯. పం (క్రొత్త ప్రతి పా)

పలుకాడు. అ. క్రి. (పలుకు¹ + ఆడు) మాటాడు

సీ దెసల నొందినయట్టితీరు గానఁగవచ్చెఁ బలుకాదరేమి దిక్పాలులార దశా ౨ ౩౫

పలుకు(ల్కు)¹. స క్రి ౧ అను, వచించు

కొలఁది రెయెల్లను కట్టి పలుకుల్ పలుకందగుఁ గాదు నాక నన్, బలుగుఁదనంబునం బలుకఁ బాడియె నీకు నంచు...
భార అను. ౫ ౨౦౩.

క. ఆతఁడె నాకకాతరనే, ప్రాతిలకము కలికిఁ బలికెఁ బ్రాభాతిక శో, భాతిశయవక్త్ర శశియ, నూతన మధుమధురతామనోహా ఘణితిన్ వసు ౮ ౧౨౫

చ...మానిని యిట్టిజితాత్మ నన్ను ని, ట్లని పలుకంగ నీకగునె యన్యులఁ బల్కినయట్ల చేలవై భార ఆది ౮ ౧౩౫

క. కవితామధురిమ డెందముఁ, దవులం గొలువుండి సదయతన్ వసుఁ బల్కెన్
మనుచ. ౧ ౧౩ సైమ. ౩. ౧౮౮.

౨. నిందించు, దూషించు.

సీ...కృతవీర్యు ధన మెల్లఁ గ్లప్తి నేసి, కొని డాఁచి యున్నవా రని భార్గవుల నెల్లఁ బలికిన భార్గవుల్ భయముఁబొంది.
భా ఆది ౫. ౧౩౨.

గీ. అంతఁ దప్పించి సీరోడు తనికి రథము,
తోలఁగఁదప్పుటఁ గనుఁగొని యలిగి సూతుఁ,
బలికి పరభసముగ నడుకలని తేఁగి రొలుఁగు
పాపిన బలములునిలిచి పొదివె
భార. భీష్మ. ౨ ౧౧౬.

చ...అనివార్యుల బాహ్లీక సోమదత్తులం, బరు
లవలీలఁ జంపిరొకొ. పల్కుఁడు సే మని రోఁసు
దైవమున్. భార. శల్య. ౧ ౨౯

చ పురఘస్మరుఁ బల్కుఁట నీకు బుద్ధియే.
కు. సం ౭. ౮౬౦.

౩. ఆక్షేపించు.

గీ రూపవిహీనులు దారు రూపు,గలిగి తోలు
మేనఁ గొనటులఁ బలికినారు
భార అను ౫ ౯౩

౪ ఉచ్చరించు

సీ లలిఁ దొక్కుఁబల్కుఁలు పలుక నేర్చినవాఁడె
పరికించి సత్యంబు పలుక నేర్చు.
విక్ర. ౧. ౪౯

ఆ పలుకు లెవ్వి రైనఁ బలుకుచో హరిపేరు,
పలుకఁబడిరొ ననుచు బ్రమసి పలుకు.
భాగ. ౧౦ పూ. ౮౭.

౫ (కథ మొ.) చెప్పు

క మదిరాక్షి రోతత్కథ, కొదవ యగుట
తగదు కడమగూడఁ బలికెద,న్మదమున విని
పొమ్మని... శుక. ౧. ౨౩౮.

౬. (గ్రంథము) రచించు.

సీ. పలికె శుక్తిశోపమలజాతి పెంపెక్క
రసికు లౌనన మదాలసచరిత్ర.
ఆము. ౧. ౧౩

ఉ. ఏను పరాశరుండు రచియించిన విష్ణుపురాణ
మాంధ్రభాష,సా నిపుణోక్తులన్ బలుకఁ
జాలెద నంచుఁ దలంచినాఁడ...
వి పు. ౧. ౧౦.

౭. తెలియఁ బఱచు, బోధపరచు.

క స్వర్గ్యదరఁ గథాదుల నొకటం,బడి దోఁపం,
బలికి మైత్రి వాపుట యొప్పున్.
ఆము. ౪. ౧౯౧

౮ భర్త్సించు, బెదరించు.

క కాలఁకుకచిలుకపులు కొన్నెలలం గని
నవ్వ లేపునిద్దపుఁ గులుకుం, బలుకులు చిలు
కల నులుకఁగఁ, బలుకుం బలుకుదురు నోలఁ
బలుమగనాలన్ నీలా ౧. ౫౮ (ఇం
ఔపమ్యద్యోతకము)

౯. స్తుతించు, పొగడు

గీ తీర్థదైవతకోటిఁ బ్రార్థించి పలికి.
కాశీ ౩. ౮౯

ఉ పాండవపత్నిపాతిమునఁ బల్కుఁడు నోరికి
వచ్చినట్లు ని, న్నొం దనరామిఁ జేసి యిది
యొప్పునె భార విరా. ౪. ౯౮

—అ. క్రి ౧. ప్రతివచన మిచ్చు.

ఆ...వేమ, ధారి మిన్న కేని తెపమునేయు, చున్న
యట్టు పలుకకున్నవాఁ డని యొగ్గు, లాడి
యాఁకొలుల నయంబు లేక.
భార. ఆది. ౪. ౨౨౨.

వ. అని పలికి యతఁడు పలుకకుండం దనులోన.
ఉ. హరి ౪. ౪౫.

సీ. పొలయల్క నొకవేళఁ బలుకనిపార్వతి వెఱ
పించి కూర్తుపు విశ్వనాథు. దశా. ౨. ౧౭౯.

౨. (పక్షులు మొ.) కూయు.

క. కలకలకాకొంచివేళం, గలకలమని పలికెఁ
బక్షిగణ మొల్లెదలన్. భాగ.౧౦.ఉ ౧౦౦౨.

గీ ..సర్వోరువాములఁ, బక్షులు గలకలంబునఁ
బలుకఁదొడఁగె. భోజరా. ౨. ౧౧౪.

చ. చిలుకలు పల్కునో చెవులు చిల్లులువోవఁగ
నంచు నెన్నఁడున్, పలుకఁడు నందనోప
వనవీథులకై. వైకు. ౪. ౨౪.

౩. శబ్దించు, మ్రోగు; పాడు.

సీ. ఒకకాల కడియంబు లొయ్యనొయ్యన పలు
కంగ గంధాములకంబు కట్టె.
వరాహ. ౪ ౧౭౪.

లయ...బదములం బలుకుచుం బొదలుచుర్వుల్.
పాండు. ౫. ౫౬.

గీ. పావకులఁ గిట్టుకిట్టని పలుకుమెట్లు.
హంస ౩. ౯౨.

చ. ఎన మృదుగీతికాపరిణతధ్వనివైఖరిఁ బల్కు
మంచు మిం, చిన రహిఁ జేతిపిణియకుఁ
గెఱు, బ్బు గీఁటుచు. పారి. పీఠి. ౫.

—వి. ౧ భాషితము, మాట; పదము, నుడి.

గీ...కొలచ సాఁ బలుకు సాఁగఁ, బొల్చు
భాషిత మై... ఆం భా. ౧. ౧౧౦

ఆ. ఊన్నగూప పలుకువన్నరు లెక్కడఁ, గలరు
తోఁచినట్లు పలుకు పలుక, వైనచంద
మరయ్య నంతియ కా కంతి, పట్టి చూడఁ
గలరె యెట్టివారు. భాగ. విరా. ౧ ౧౯౧

చ. పలుకులు వేయు వేటి కలభర్తుని సేమము
పారి కొందుతన్ హరి. ౭ ౬౨

మ. వనితా యేను నీ కొక పల్కు పల్కెద...
భాగ. విరా. ౭. ౪౫.

శా. ఏ, ... గంతు ల్పలుపల్కు లంత్యజుల
యేలా చింత శేలా వగల్. ఆము. ౬. ౪౧.

క. నలి నొక్కొఁ బురుషుఁ డొగిఁ గడు, నల
వడిరొం బడఁతి యూర నసర్థక మర్త్యుల్,
నలి వనితొకునది యెుగి నన్,పలుకును బూర
ణము లాంధ్రభాషకు నగుటన్.
కావ్యా. ౬. ౪౯.

౭. ఆజ్ఞ, ఉత్తరువు.

క. తనయుండు తల్లిదండ్రులు,పనిచినపని సేయఁ
డేని పలుకెడలోఁ జే, కొనఁడేని వాఁడు
తనయుం,డనఁబడునే పితృధనమున కర్హుం
డగునే. భార. ఆది. ౩. ౧౯౯.

ఆ. చంద్రవదన యుంక సైరంధ్రి నీకొప్పటు,
సాపవలయు కేమి భంగి సైనఁ,గాన వాడు
పలుకకాఁ జెప్పు కెడలుట, కనుగుణముగ
నమ్ముగాత్రితోడ. భాగ. విరా. ౩. ౩౦

౩. శ్లాఘావాక్యము, ప్రశంసావచనము.

వ. పార్థుడనఁ బలుకు పుట్టినం గ్రోధంబున
నాళ్ళలు సందడింపఁ గర్జించు ధగ్ధ
దంష్ట్రిం బయి విషంబు లేని భుజంగంబునుం
బోల్పం దగి పరాజయంబు నొంది...
భార. కర్ణ. ౧. ౭౯౪

౪ సత్యవచనము, నిజ మయినమాట.

౫ ఇచ్చెలువ కడుపుకూఁతిరి, యిచ్చట నే నిలుచు
నట్టి యిది పలు కగునే.
భాగ విరా. ౧ ౭౯౯.

౫. ప్రశ్నము.

గీ పలుకుతోడనె వర్మగర్భంబు గాఁగ, నుత్తి
రము పల్లవశ్రేణి కొసఁగు చలువ.
ఆము. ౭ ౧౯.

౬. నింద.

క. పలుకువడితనిఁ బాపంబులు విడుచుం
బలికినతనిఁ బొందును పాపంబులు...
భార శాం ౫. ౫౫౩

౭ రుతము, కూఁత.

సీ. ఫలరసంబులఁ జొక్కి పలుక నై పల్కెడు
చిలుకలు పలుకుల కులికి యలికి
విక్ర. ౪. ౬౧.

౮ కోర్కి; వరము

మధ్యాహ్నకర భూపాల నీకు నిక్కముతియందుఁ
బుట్టినకుడుఁడు, నీ పక్షంబున రాజ
గావలె నిమ్మ ని ట్లేఁగ,నొంట్రిదే యనిన
శంతనుఁడు గాంగేయు యువరాజుఁ దలఁచి,
యీపల్కు దక్కఁగ నొందు టేమ
యిచ్చెద ననిన. భార. ఆది. ౪. ౧౪౬.

—కథనంబులుకు — మిక్కిలి నింపించు.

క. తొల్లి శివుఁ గడవఁ బలికిన, కల్లరిఁ దన తండ్రిఁ దునిమి కదుభక్తిమెయిన్, దల్లిమిగ ముక్తిఁ దగుల్చెను, గొల్లఁడు గాఁడయ్యె కాటకోటఁడు రుద్రా. శివతత్త్వ ర. ౨౧

జః పలికించు, పలుకమి, పలుకరించు, పలుకరింత, పలుకరింపు, పలుకాడు, పలుకుఁగలికి, పలుకుఁజిలుకలకొలికి, పలుకుఁజెలి, పలుకుఁదత్తడి, పలుకుఁదొయ్యలి, పలుకుఁదోడు కొం.

పలుకు². అ. క్రి ౧ తెల్ల నగు; వివర్ణ మగు.

సీ. పలికె కుంతియుఁ గ్రుయ్యఁబాఱిన మనఁ
జెక్కు లందంద తడిపెడు వక్రువారి
హరి. ఉ ౩ ౪౮.

౨. రంగుమాఱు (చూ. పలుకఁబండు.)

జః పలుక¹, పలుకఁబండు, పలుకఁబాఱు, పలుకన, పలుకెక్కు.

పలుకు³(ల్కు). ముక్క, శకలము.

గీ...కప్పురంపుఁ, బలుకు లెదఁ జెట్టి - కట్టిన
యలరుదండ. నైష ౩ ౧౨౩

సీ. కన్నీరు పన్నీటఁ గడిగి కర్పూరంపుఁ
బలుకులు చెవులలోఁ బాఱనూది.
భాగ. ౧౦. ఉ. ౨౪౧

ద్వి. పలుకుల చేతన ప్రాసంగుఁ బ్రాలు, నల
వడ మున్నూఁటయఱువదివ్రట్లు.
బస. పు. ౫ ౬౧౧. పం
(ఇట 'ముక్క' అని భావము)

చ. పలికె లతాంగి కేనగవుపల్కులఁ గప్రపుఁ
బల్కులొల్కఁగా...దశ. ౪. ౧౦౪
ఇందు. ౪ ౨౨.

ఉ...మంచికప్పురపుఁబల్కులు ముల్కులు
పచ్చ వెచ్చ. హరిశ్చ ౩. ౧౬౨.

జః పలుకుటిగి.

పలుకుఁ గలికి = పలుకుఁజెలి. వి (పలుకు¹ + కలికి.) సరస్వతి.

క లోకైకపాలకుండు దయాకరుఁ డెన్నంగ
రఘుమహారాజా జయ, శ్రీకాంతుఁ డతని
సుతు నజుఁ, గైకొని చెలఁగితివి పలుకుఁ గలి
కియుఁబోలెన్ ఇందు. ౬ ౨౧.

— ఇట్టే: పలుకుఁగొమ్మ, పలుకు(ల) చెలఁది

సీ పలుకుఁగొమ్మకు తోడఁ గలిగించలోలి పెద్ద
యీరేడుజగముల నేలుకోఁడు
ఉ రా ౧ ౨౦

చ పలుకులవెలందికిన్ మనికిపట్టగు చాలుపు
కొమ్ముదామరల్, గలిగియుఁ బ్రాఁత ప
ల్కులు చోకారముగా నుడువంగ నేర్కే,
తల తెగ వ్రేటులం బడిరు
ఆం. భా ౧ ౩౯

గీ పలుకులవెలంది తళుకుఁజెక్కుల విచిత్ర, పత్ర
ముల వ్రాయ నేర్చునపాణి సనిల,సుతుని
నెత్తుమ నిమిరిన కోప దీప్తి,వాడు కేఁబైరు
వానచేవతోఁ జెలంగె ఉ రా ౫ ౧౨౩

పలుకుఁజిలుకలకొలికి వి (√పలుకు¹) సరస్వతి

మ పలుకుంజిల్కులకొల్కి గాచిలుక బాబా
సాహిబా చెయ్యపుం, గలవన్ సౌఖ్యము
గాంచి మై బడలఁగా దశ ౧ ౨౬౯

పలుకు(ల్కు) జెలి = పలుకుఁగలికి. వి (√ పలుకు ¹) సరస్వతి.

క. పలుకుఁజెలి లచ్చికోడలు, కలని శివిచెల్లి
తూఁటిగాసపుఁదేజీ, గలబోటి యుసఁగి
భాషా, జలజాక్షికిఁ జేరుగా ..
ఆం భా ౧ ౬౨.

మ. సకలామోదక శారదవృత్తిగతులన్ సంగీత
సాహిత్యనామక విద్యాయుగళంబు పల్కుఁ
జెలికిం బాలిండ్లకో నై నిరుల్, ప్రక
టింపన్ వసు. ౧. ౩.

—ఇట్టే : పలుకుఁజేడియ.

సీ. పలుకుఁజేడియ సైరి పాలఁతుక లందఱుఁ
జెట్టు లన్నియుఁ జెట్టుచెట్టు లయ్యె
అచ్చ రా అయో. ౨౦

పలుకుఁదత్తడి. వి. (పలుకు¹ + తత్తడి) చిలుక.

మ. పలుకుందత్తడి నెక్కి దర్పకుఁడు దర్పం
బేర్పడ న్మానినిన్ చంద్రా 3 ౬౪
(శ. ర.)

పలుకుఁదొయ్యలి = పలుకుఁజెలి. వి (పలుకు¹ + తొయ్యలి) సరస్వతి

వ. అని పలికి పలుకుందొయ్యలి యూర
కుండె... నైష. ౫ ౭౨

క. వలరాయని దేవియుఁ గో, పలుకుందొయ్య
లియు గాక బలరిపుసతియో
రాజ చ ౨ ౧౭౪.

మ. పలయన్ గాదిలిపుత్రి చందమున జేవేభంగు
లన్ ద్రోచుచుం, బలుకుందొయ్యలి చేతి
రాచిలుక బెంపన్ బెర్గి...
విక్ర. ౪ ౫౦.

పలుకు(ల్కు)దోడు. విశ. (పలుకు¹ + తోడు) మాటాడుటకు సహాయము

సీ. శృంగారి వెనుమంబు చిన్నిచుక్కలరాజు
పసిఁడి కిన్నెరవీణ పలుకుఁదోడు
నైష. ౧ ౫

సీ. పలుకఁదోడై తాంధ్రభాషామహాకావ్య
నైషధగ్రంథ సందర్భమునకు శ్రీనాథుని
చాటువు

సీ. గంభీరరసగుంభసంభృతప్రౌఢిమతో సరస్వతి
పల్కుఁ దోడు గాఁగ. పను. ౨. ౧౦౭.

పలుకుఁబంతము. వి. (√ పలుకు¹) ప్రతిజ్ఞా వాక్యము.

ఉ. ..ఏల శాసనం, బీవిబుధాధినాయక మహీరు
హము బెకలించి తోకనం, భావిత మైన నీ
పలుకుఁబంతము సెల్ల మఱియగవాక, శీవన
వాటి వేడుక దలిర్పఁగ నిల్పుము జీవి
తేశ్వరా పారి. ౪. ౧౧.

పలుకుఁబూఁబోఁడి(ణి) = పలుకుఁగలికి. వి. (√ పలుకు¹) సరస్వతి.

గీ. తద్గుణంబులు వర్ణింప ధరణినాథ, యబ్జ
సూతికై నను శక్యంబు గాదు, పలుకుఁ
బూఁబోఁడికైనను నలవిగాదు. నైష. ౨. ౯.

సీ కొందమ్మిగద్దె యెక్కినవేలుపుల పెద్ద పలుకుఁ
బూఁబోణికిఁ బ్రాణపదము. దశా ౨ ౬౨.

పలుకుటీగి. వి. (పలుకు³ + తీగి) స్వల్పవస్త్ర దానము.

సీ. కలువకేకులకోకగద సప్తసాలముల్ పలుకు
టీగియొకదా తలఁప లంక.
వాల్మీకి. 3 ౧౫౫.

పలుకుటెలనాఁగ = పలుకుఁజెలి. వి. (√ పలుకు¹) సరస్వతి

గీ కప్పు గలవాఁడు గొప్పైనకొప్పు గాఁగ,
మేఁతి లిడి నంచ లిరువంక మూఁతిఁ గఱవ,
రాణఁ దులకించుపూఁదీఁగె వీణె గాఁగఁ,
బలుకు టెలనాఁగయునుబోలె నలరి మతియు.
యయా. ౨ ౪౨.

పలుకు(ల్కు)బడి = పలుకు¹. వి (పలుకు¹ + బడి) ౧ వాక్యము, మాట.

సీ. కలుషంబు విదళింపఁగల ధర్మశాస్త్రప్రపం
చంబు తెవ్వానిపలుకుబళ్లు. వరాహ. ౧. ౯.

సీ. తలఁపులెంబడి గానివలకారిచిన్నెలు కల
కూజితము గాని పలుకుబడులు
ప్రబంధ. ౭౬౨.

౨. మాటతీరు, ఉచ్చారణపద్ధతి.

గీ. పడఁతు లారాజసచివుని పలుకుబడియుఁ, జూను చాయయుఁ గని తొంటిమునియొు కాఁగ, వరసి... వసు. ౩ ౬౩

చ. సొగసులు గుల్కు పల్కుబడి సోయగ ముస్.. కళా. ౩ ౩౭

౩ ఒడంబడిక, అంగీకారము.

గీ .అప్పనంబు, పలుకుబడి దప్పి కానిరొుడు పతియు గోవు, ముక్కుఁ గుట్టెడువాఁడుఁ దమ్మ్రమ్మ ఘాతి,యగు వతిండు నథోగతి కరుగువారు. భార. అను ౨ ౬౨.

సీ గజపతిరాష్ట్రదుర్గవిశేషముల నుండి మెలఁపుగాఁ బలికినపలుకుబడుల,తీరు వ్రాసితిని...

కృష్ణ. ౩. ౧౦౭

౪ వాక్యము.

క అమరఁగ శబ్దార్థంబులు, క్రమతుల్యము లయ్యు భేదకథనముచే వ్యస్త్యము నతిరిక్తముఁ జేయుట,నమితవ్యతిరేక మనఁగ నగుఁ బలుకుబడిన్. కావ్యా. ౫. ౩౫.

౫. మాటచెల్లుబడి. (వ్యవ) అయనకు గ్రామమున మంచిపలుకుబడి యున్నది

పలుకుబోటి=పలుకుఁ జెలి. వి పలుకు¹+బోటి) సరస్వతి.

సీ. కించిద్దిగంబరీ కృతరదద్యుతిసొంపు పలుకుబోటికిసైన బ్రాతి గాఁగ.

శైవ. ౫ ౬.

పలుకుటాయి. వి. (పలుకు¹+టాయి) ప్రతిధ్వని యిచ్చు శిలావిశేషము. (శ. ర. బ్రా)

పలుకులముద్దరాలు = పలుకుఁ గలికి. వి. (పలుకు¹+ముద్దరాలు) సరస్వతి.

ఉ...పలుకుల ముద్దరాలి మిహిబంగరు టందెరవల్ చెలంగఁగన్. ఇందు. ౧. ౩౪.

పలుకువాలు. వి. (పలుకు¹ + వాలు) గీర్వాణుఁడు, వేలుపు.

సీ పలుకువాల్ మగలయాఁకలిఁ దీర్పచలుపఱె మగువలఁ గనిపించు మంత్రసాని.

చంద్రా. ౩. ౧౦౧

౨. (శాపాయుధుఁడు) ముని, ఋషి.

గీ పలుకు వార్దార నిర్వేల్పుపడఁతుశెల్ల విశ్రుతి సేయంగవిటుని గావింపకేని, నజరకులమునఁ బుట్టితి నంచు నిచ్చఁ, బలుకఁగా సిగ్గుగాదె యజ్ఞాతజన్మ చంద్రికా ౨ ౪౭

పలుకువైచు. అ. క్రి (పలుకు + వైచు) నిందమోపు.

సీ. చెక్కార నోరిపై (జిలువవ్వ చికిలించి యలరుచు నోరిపైఁ బలుకువైచి

కేయూర. ౨ ౫౭

పలుకె(ల్కె)క్కు. అ క్రి (√ పలుకు²) పండు

సీ...పల్కెక్కనఁ దగుఁ బండె నహహ

అం భా. ౩ ౧౨౧.

పలుగాఁడి. వి. ౧. పశువుల దొడ్డి లోనగువానికి పెట్టెడు తలుపు

ద్వి...దొడ్డిఁ, బలుగాఁడిలిడి ప్రతిభ్రష్టులదిక్కు, పలుకట చూచుట పాతికంబినుచు.

బస. పు. ౬. ౭౧౬. పం.

ద్వి. పలుగాండ్ల దెఱపింప నలరుచుఁ బనుల.

బసవు. ౬. ౭౨౬. సం. శైజ. ౩. ౬౪.

౨. కోట లోనగువాని ద్వారమునకు పెట్టెడు తలుపు.

సీ. ప్రాఁకలోపలఁజొచ్చి పలుగాఁడిఁ దెఱచిన... ఉ. హరి. ౩. ౩౪.

౩. శకటావయవ విశేషము. (బండిపరము అని శ. ర.)

సీ. . పలుగాఁకితోఁ గూడిన యంగముల కొఱకట,
సడలించి మీఁదట సెనఁగెడు పరశల్లఁ బసఁ
ద్రోచియఁడఁకునో .

హరి. పూ. ౫ ౧౮౨

సీ. అందఱునొక్కపెట్ట భద్రథము పొదివి, హూసు
లతోఁ గాడియు హరికేలు శోగలును బలు
గాఁడియును గండ్లంబట్టి పెలఁగ...

భార. కర్ణ ౨ ౨౨౯

సీ. కరవీరములు పలుగాఁడి బాదులు సమఁ
గొయ్య లశోకముల్ గోడిపిఁటు... గీ గా
వసంతుండు మూర్తుఁడై పూవుఁదేర,

ఉ. సం ౪. ౪౩౯

—విశే. పెక్కు గాఁడులు గలది (శ ర)

సీ. దంచనంబులును దద్దడములు పెత్తంచి బలు
గాఁడి తిలుపులు బలుపుచేసి

ఉ. హరి. ౨. ౯౨

చ... పనవంపుమావిక్రొ, వ్విరి బలుగాఁడి తూపు
లిడి వీరపుగర్వము పెమ్మనంబులోఁ, బిరి
గొని తోలితొప్పఁగలఁ బెట్టె వసంగుఁడు
పాంథలోకముస్. నృసిం ౨ ౮౪.

పలుగా(ల్గా)కి. విశే (ఎలుగు + కాకి)
౧. దుష్టుఁడు, తుంటరి.

గీ ఉద్ధతులు గొంట్లు పలుగాకు లందుబ
మిడుకు, లాకతాయులు శఠులు గయ్యాళు
లగుచు. హరి. ౫ ౧౦.

క. పలుగాకులు పెంచిన కో, కిల పంక్తిఁ గలికి
మీఁదఁ గృప రంజిలుసే. భాను. ౩. ౬౦

ద్వి. పలుగాకు లై బహుళంగుల నిట్టూర్పులు
గాకు లానరింప జోలదే మాన్ప ద్వి.
హరిశ్చ. పూ. ౧౨౧౮
అచ్చ. రా. బాల. ౪౮.

గీ. అకసుదర్శాంధకార మంతంతఁ గవియఁ,
గన్నుఁగానక సాధ్వి రాఘవుని బేడి, జనకకన్య
జగన్మాన్యఁ జెనక వచ్చి, కన్నుఁగానక
చనియెఁ బల్గాకి కాకి

రామా ౫ ౮౦ (శ ర పా)

౨. సంకరుఁడు

సీ... సంకరుఁడు రాజులను బల్గాకియునఁగ.

ఆం. భా. ౩ ౧౩.

పలుగు. వి ౧ ఫాలము, నాఁగటికఱ్ఱు

సీ... చతుఁ బలు గనఁగను ఫాలాభిధానంబు...

ఆం భా. ౨ ౨౩౩

క ఎలుఁగుల మలుగుల నలుగుల, గులగులలుగఁ
జేసె పట్టుకొని బిట్టంబకం, బలుగుల సలుగుల
ములుగులఁ, గలఁగంగాఁ గట్టిరట్టి గట్టి కిరా
తుల్ రా వి ౩. ౬౦

౨. గుంటకగుజ్జులకును పాపటపుగుజ్జులకును—
తగిలించెడు దళమైన యినుపతగుడు (శ. ర)

—విశే ధూర్తుఁడు, మోసగాఁడు

చ నన్, బలుగుఁదనంబునం బలుకఁ బాడిరొ
నీసఖి నంచు... భార ఆది ౫. ౨౦౩.

కి కల దాసన్యాశ్రయిక బహు, కలధౌత సుకర్ణ
పూర్ణకంథసదా యుప్పలుగుయతి మఱపు
మోసముఁ గలపేరియు లేక దానిఁగని రక్షిం
చుస్ హేం. పంచ. ౧. ౨౧౮.

జః పలుగాకి, పలుగుగుంటక, పలుగుడుఁబాము,
పలుగుపిట్ట, పలుగూఁతలు, పలువడి, పలోప్పక.

పలుగుంద్రు=పలుగురు. (శ. ర.)

పలుగుగుంటక. వి (√పలుగు) పలుగు అమర్చి గుంటక (శ. ర)

పలుగుడుఁబాము. వి (√ పలుగు) సర్పవిశేషము. (బ్ర. ని శ. ర. ట్రా.)

పలుగుపిట్ట. వి. (√ పలుగు) ఘూకము, గుడ్లగూబ. (శ. ర)

పలుగురు=పలువురు. (శ ర)

పలుగూఁతలు. వి. బ. (√పలుగు) దుర్భాషలు.

క. పలుగూఁత లాడువానిన్, గలు ద్రావెడు
వానిఁ జెవులు గఱచెడువానిన్, బోలఁ
తులఁ దెచ్చెడువానిన్, దొలఁగింపక సంత
రింపుదురు రాజమ్యుల్
హేం పంచ ౧. ౪౪౫.

పలుగొఱ్ఱు. వి. (పలు²+గొఱ్ఱు) పైరులోని గాదము పెల్లగించుటకై పండ్లవలె మేకు లమర్చినపలక (శ ర)

పలుచే(ల్చ). విశే. త పల్చై (దీనికి నిగాగమము వికల్పంబుగా నగును—)

౧. దళసరికానిది, సాంద్రము కానిది

గీ. ధరణి నెత్తుటఁ దోఁగి యాభరణకాయ,
శస్త్రఖండజాలములఁ జాలనొప్పెఁ, బలుచ
గాఁ దుండఁ గుంకుమ మలఁది పెక్కు, దెఱఁగు
తొడవులు దొడిగినతెఱవవోలె.
భార. భీష్మ ౩ ౧౬౨

గీ. తారకాధీశుకిరణకదంబకంబు, చిలికెఁ, బలు
చని వలిపంపు జిలుఁగుమంచు.
పారి. ౨ ౪౮

సీ. పలుచనిమాత్ర్న వల్కలము గట్టి .
జై భా. ౬. ౭౫

౨. స్థూలము కానిది.

సీ. జాంబూనదచ్ఛాయచందంబు వర్ణంబు గలి
గినపలుచని గజపటము. భార. ఆశ్ర. ౨.౪౦.

క. పలుచనిజాలెఱ మెఱుఁగువఁ, బలు మెఱుఁ
గుఱు సందడింపఁ జాపటపై వం, జలిఁ జేర్చి
జిగుకుఁ జాపులఁ, బులుకులఁ బులకండ
మెంటుకఁ బలికెడ గలఁగెన్.
మనుచ. ౪. ౬౦.

౩ అల్పము, తక్కువైనది.

ద్వి పరిమళమిళితమై పలుచనిగాలి, పొరిఁ బొరి
సతులలోనఁ బొలుపార నపుడు రం. రా ఉ
౧౬౭ పా ౨౦ పం. (పలుచనిగాలి=మంద
మారుతము)

౪. తేలికయైనవాఁడు, గౌరవశూన్యుఁడు.

క మతిమంతుఁ డగు సుమంతుఁడు, బతిమన్నన
సేయు నన్నుఁ బలుచగఁ జూచున్, సతతంబు
జాన గర్వాన్వితుఁడై యున్నాఁడు వాఁడ
నీగజశ్రేష్ఠా. సారంగ ౩ ౧౩౨

ద్వి పతి నన్ను నెప్పుడుఁ బలుచగాఁ జూచు
మతిమంతుఁ డనుచు సుమంతు మన్నించు.
నవ. ౨. ౧౦౭. పా ౬. పం.

౫ అనుకు, చిక్కన కానిది

సీ ఏడు సాగరములు నిక్క దక్కడఁ బెట్టి
పలుచనిరొంపి మై నలఁదికొనఁగ.
భార. విరా ౨. ౧౩౪

చ పలుచనియంబళుల్ చెఱకుపాలెడనీళ్లు...
ఆము ౧ ౭౧

జః పలుచఁజేయు, పలుచఁబడు, పలుచఁబాఱు, పలుచన, పలుచనగు, పలుచని చూఁ. (ప్ర) పల్చన, పల్చనగు

పలుచేఁజేయు. సం. క్రి (√పలుచే)

౧ తగ్గించు; పో గొట్టు

గీ, దృశ్యముల సంక్షయంబును దెలియఁజేసి,
పరఁగ రాగాదివిక్రుతులఁ బలుచఁజేసి,
చెలఁగి యుపరతి నుదయింపఁజేయు నెద్ది,
యదియు బ్రహ్మానుసంధాన మనఁగ బరఁగు.
వాసిష్ఠ. ౨. ౪౪.

౨. చులుకనఁజేయు, ఎల్లిదముచేయు.

గీ. ప్రాణవిభుఁడౌని యతిథిసపర్య ద్రోసి, బంధు
వుల నొసి పుత్రులఁ బలుచఁజేసి, యట్టు
డిగఁదీసి యిట్టి శా రదవి డాసి, గాసిఁ
జెందఁగ నిం కేమి గలిగెవాని

దశా. ౫ ౩౮

ఉ. పావనదృగ్విలాసములు బాహ్యగతిం బచ
రించి చంద్రికా, శ్రీవిభవంబులం బలుచసేయు
ముఖప్రభ లుల్లసిల్లఁగా, పాండు ౨ ౧౬

పలుచఁబడు. అ. క్రి. (√పలుచే) పలుచ నగు—
చూ. పలుచఁబాఱు (పలుచపడు శ. ర.)

పలుచఁబాఱు. అ. క్రి. (√ పలుచఁబడు)
పలుచఁబడు, కృశించు

సీ. ప్రత్యర్థి నరరాజభయములతోఁ గూడఁ
దలకులేఁజెక్కులు బలుచఁబాఱె

దశా ౪ ౧౨౬

పలుచన = పల్చన. విణ. (√పలుచే) లఘువు,
బరువు లేనిది; గౌరవశూన్యుఁడు

క. ఒలము చెడి నీళ్లకంటెను, బలుచన రైతి రిఁక
మిమ్ము బాధింపఁగ . ఉ. రా. ౩ ౪౦౨

సీ. ఁగువరుం డని తార తడవి కూర్పక మున్న
బంధుల కీ పేల పలుచ నైతి...

ఉ. హరి. ౫ ౧౧౪

చ. ..రాజకన్యకలధర్మము గా దిది యంచు
బంధువుల్, పలుచన గాఁగఁ జాతురొ
పాయపుఁగోరిక లేమి చేయుదున్

రాజ. చ. ౩. ౯౯.

—వి. ౧. లాఘవము, బరువులేమి, చులుకఁ
దనము

చ. జలజదళక్షతోయములు సందులక్రిందుగఁ
దోఁచుమింటి నీడలుఁ గనుపట్టె నత్తఱిఁ
దటాకముల న్ఘనంబు లెంటిలోఁ, దెలియఁ
దరంగఁ బై తగయు తేఁటులచేయుఁ దూన్పఁ
దోఁచుచు నల్పత్వముఁ జేరె విన్నదనగఁ
బట్టె గడుం దళ కూటకో యమక్.

ఆము. ౪. ౧౫౧

౨. సన్నదనము. ౩. పలితితనము. ౪. అవుక
దనము (శ. ర.)

పలుచనగు. అ. క్రి. (√పలుచే) అల్ప మగు,
తక్కువ వగు, ఎల్లిద మగు, చులక నగు.

ద్వి. చులుకనై తోఁచె నిచ్చో దౌత్యము,
పంచనయ్యెను వాని ప్రజ్ఞాలవంబు ద్వి. తి
షా ౨౨౫ పా ౧౮. పం

గీ. కవి తనయుం తెట్టె జాలె నీరజాక్షి, కార
యభిమానరక్షకు లైనవారు, దొలఁగు సమ
యంబునను దామె తొలఁగి పోక, పరులచేఁ
ద్రోపుఁ బడుదురె పలుచ నగుచు

దశా ౩. ౮౫

(పలచనగు - అపముద్రితము)

గీ. అతులాహార్యవందన యలసపవన, జాలములఁ
దూలగిలిఁ జాఁలఁ దూఁగ దొడఁగె, గరిమఁ
దా నెంతయుచకోర ద్రాకన్య లైనఁ, బలుచ
నగుఁగాదె ఘనవసు ప్రార్థనమున.

వసు ౩ ౧౦౩

సా. మంచి రొక్కమైన మజ్జిగ పలుచ నగును.

పలుపట్టడ. వి —సంకరజాతిజనము. (శ. ర. ప్రా.)

పలుపు. వి (సం. పలాపః) పసులు గుఱ్ఱములు
మొదలగువాని మెడఁ గట్టెడు త్రాడు, తలుగు.

పీ. దామెనలును వల్లెత్రాళ్లను బలుపులు గవ్వము
గ్గాదవలికత్తి. హరి. పూ ౭. ౨౧.

క. పలుపులుఁ గాండ్లుం బగ్గం, బులుఁ దన
యాత్రంబులవరి పాడి సేసిన వి, ఋపలుబిడఁ
బాఱెడు ఖడ్గం, బుల నొసఁడు దివిజరాజ
పుత్రుఁడు గృహతోన్. భార. విరా. ౫. ౫౩.

(మన్మథరథ వర్ణనము.)

శీ. పొగడలు పలుపులు పున్నాగములు పగ్గ
ములు పమాకారముల్ పూనుగాఁడి.
కు. సం. ౪. ౪౩౯.

పలుమ(ల్మ)ఱు=పలుమాఱు, పలుమాఱు. క్రి. విశే. (పలు¹ + మాఱులు) పలుసారులు, అనేక పర్యాయములు, మాటిమాటికి.

క విఱుగుట నొచ్చుట మానదు, దఱచుగ
నాడెదవు పాండుతనయుఁబలు మే, ద్రౌణి
దఱుఁగికఁ బెనఁగుట పల్మఱుఁ జెప్పెద
వకట... భా ర. భీష్మ. ౩ ౩౧.

క... పాపభూముల వృత్తాంతము దెలుఁగఁగఁ,
బలుమఱుఁ బుచ్చునది వివిధ పాపంద
తతిన్ భార. ఆది ౬. ౧౦౮ భార.
ఆర ౧ ౩౫౬

చ. కొలకొలమంచు నుండు సికతోకనద ప్రభవ
ప్రమాత శా,కొలు విది తొంటివాఁ దలిరి
కోటులసందడి నిప్పడెంపెయుం, పలపల
సరొయ్యఁ బందుగులు పల్మఱుఁ గైకొని రాక
యున్కి.. సైన. ౩ ౧౩

సీ చిఱుతపాయపు గొల్ల చెలువల వంపించి మఱి
వక పమలఁ బల్మఱుఁ గాచి
నీలా. ౧ ౩

పలుమా(ల్మా)టు=పలుమఱు (√ పలు¹) (అనేకపర్యాయములు.)

ఉ మాటలు పెక్కు లాడి యనుమానము లేక
సభం గడంగి పల్మాటుఁ బరాభవించితిఁ
బలంబునఁ బాండవకోటి కెప్పడుం, జేటు
దలంచిరే బలుపు పేసితి వైరము ..
భార భీష్మ. ౩ ౪౪౯.

క. మా టిడక యాతిఁ దడిగిన, మాటలలో
సకల శాస్త్రమర్మంబులు ప, ల్మాటును
నానావిధములఁ, దేటపడం దెలిపె భూప
తికిఁ బ్రియ మడరన్. ద్వా ౫. ౧౧.

పలుమా(ల్మా)ఱు=పలుమఱు. (√ పలు¹) (అనేక పర్యాయములు.)

మ గదతోడన్ గద మొట్టి రాఁ దిరుచుచున్
గం దొప్ప లంఘించి మా, ఱుదెసల్
గైకొనుచుం గదంగి పలుమాఱుం దాఁకుచుం
బాయుచుం . భార. శల్య. ౨. ౨౫౯.

మ పలుమాఱుం బలభేదిఁ దొట్టి సురలన్ బాధిం
చుటం జేసి వా, రలు నాకం దలచూప నోడు
దురు నాఁ డ్రేక్షు లస్యల్ జగం, బుల లే
రవ్వారు... హరి. ఉ ౪. ౧౬.

మాలిని మురజపటహ ధక్కా ముఖ్యవాద్యస్వ
నంబుల్, పగదితినుతసేనాపాళిఁ బల్మాఱు
మించెన్ ఉ. రా ౪. ౨౬౯.

పలుము. అ క్రి (క పలుంబు=పేర్చు తె
పులంపు) (ప్రలాపించు. శ. ర.)

వి ప్రలాపము

ద్వి తలఁప బిడ్డఁడెవ్వఁడు దయ్యంబుగాక, పలు
మారు నీకితిఁ బలుమకొనేల ద్వి. పరమ
౩ ౧౫౧ టా (ఇట కొను స్వార్థమున)

సీ కోజాడు రొంజాడు రొద్దుడు రొండుడు
రొల్లుడు రజ్జ్రపేలుడు పలుముపలవరింపు...
వాఁగఁ జెలఁగనాఁ బ్రలాపాభిధ .
ఆం. భా. ౧ ౧౧౬.

పలుమేరు. వి వృక్షవిశేషము.

వ పలుమేరు రేఁగు జేమపులుగుడు... మెండ
లగు పాదలన్ మనుచ. ౪. ౩౮.

పలువ. విశే. (పలు¹+వా—తె. పులంబల్)

౧ వాచాలుఁడు, ప్రేలరి.

క...పలువరుఱుంగవు పరాత్మ పరిమాణంబుల్.
భార. ఆది. ౬. ౩౫.

గీ. నాగవిద్యాధరావళి నాకవెలుచు, .సేల చెఱ
పపు పలువ నీకేది దిక్కు. భాగ. ౪. ౨౫౪.

సీ. ఫలరసంబులఁ జొక్కి పలువరై పక్కికు
చిలుకల పలుకుల మలికియలికి
విక్ర. ౪ ౭౦

౨. దుష్టుఁడు, దుర్మార్గుఁడు.

గీ. కిరటి యడిగొట్టు పలువ... మొండి, కట్టె
వాఁ గను కుజనాఖ్యగాఁ గౌలంగు
ఆం. గా ౩ ౪

క. కలఁకయు నలుకయు పెదలో, మొలవఁగ
న మ్మేటి సోకుమూఁకల కోఁ డో, వెలియల
నిన్నిటు చేసెన, పలువల తేఁ గల్గ జేయు
పలుపు మటన్నన్
అచ్చ రా అర ౧౬. కు సం ౮ ౬

పలువడి. వి (√పలువ) ధార్ష్ట్యము

సీ. పలువలై చిలుకల పలువకు లుడిగింతు నని
పల్కు నట్లు యింపాఁగఁ బల్కు
కు సం ౮. ౬

పలువరింత. వి పక్షివిశేషము హంస ౩ ౧౩.

పలువిత్తు. విణ (పలు¹ + విత్తు) పలువురకుఁ బుట్టినవాఁడు, సంకరుఁడు, దుష్టుఁడు

పలువ(ల్వ)రుస. వి (పలు² + వరుస) దంతపంక్తి

వ... పూసాగిత్యుని పలువరుస యుంతెంబున నుప్ప
తిల్లు క్రుళ్లు మెఱుంగులు.
భీమ ౫. ౮

సీ. వీడెంపుఁ బలుకెంపు విరిసి వెన్నెలగాయ
వరిగింజ నొక్కటఁ బల్వరుస దోమ
ఆము ౧ ౭౦ యయా ౪ ౩౮.

—ఇట్లే పలుచాలుపు మొ

పలువుం(డ్రు)=పలుగుం(డ్రు). (శ ర.)

పలువురు=పలుగురు. స బ (√ పలు ¹— పలు శబ్దమునకు మహన్మహత్కార్థక రూపము) అనేకులు.

క. అప్పురమునఁ బెరిగిన నృపు, లిప్పుడు భారత
రణోపహృతులై పలువుర్, గుప్పలు గొనఁ
బడి రనికిం, దప్పినవాఁ డొకఁ డొకండ
ధర నంతంతన్ భార. శాం. ౨. ౯౭.

క. పలువురు కొడుకులు విప్రుఁడుఁ, బలు
పాటులు వడుట తేటపడ విని కరుణం,
దలకొని తన చిత్తమునకు, నెలమిగ నా చేతి
రత్న మిచ్చితిఁ బ్రీతిన్ దశకు ౪ ౧౧

చ... అయ్యలఘుఁడు దాని నీ కొనికి నాగ్రహ
మూఁది మదీయభృత్యులన్, బలువురఁ
బుచ్చితిన్ ఱలమిఁ బట్ట సమర్థత గల్గు
వారలన్ పె శకుం ౨ ౧౨౨

పల్కు(లుకు)జవరాలు. వి (పలుకు¹ + జవరాలు) వాగ్దేవి, సరస్వతి

ఉ. అంచల తేఁకఁ బల్కుజవరాలును బొక్కటి
తమ్మిగచ్చ క్రొ, మ్మించుల నీనుమేను...తీ,
పంచమొగంబులం గలుగువాఁడు చెలంగును
వేల్పుఁబెద్దలై. విప్ర. ౧. ౨౩

పల్కు(లుకు)తేజి. వి (పలుకు¹ + తేజి) చిలుక, శుకము.

గీ. ప్రాణనాయక యిదె చూడు పతులఁ గూడి,
పాయకుఁ డటంచు సతులకుఁ బల్కుతేజి,
పాడుసాహి శికాచేసి పంపు కాగి, తంపు
పరమానువోలె సుధాకరుండు.
దశా. ౩. ౪౫.

పల్గొ(లుగొ)మ్ములమొకము=(√పలు - దంతముల కొమ్ములుగాఁ గల మొకము.) ఏనుఁగు, ద్విరదము.

సీ. మేటిపల్గొమ్ముల మొకపురాతుటుములు బలి
తంపు బఱపుగుబ్బలు గాఁగ
నీలా. ౧. ౨౪.

పల్చన=పలుచేన. (√పలుచే)
(చూ. పల్చనగు)

పల్చనగు=పలుచేనగు. (√పలుచే)
(చిక్కనిది కాని దగు)

శా. ఘూర్ణై తిన్మకరందమై కరఁగెఁబో
శీర్ణకుం బల్చనై   వైజ ౨. ౧౩౯.

(సాంద్రము కాని దగు, దట్టము కాని దగు, దళము కాని దగు)

సీ. అగరుగంధము చెక్కలందుఁ బల్చ గలంగి
రొద లింగపేటికఁ గుదురుకొల్పి
చెన్న ౧. ౨౩౩.

(చిక్కు, కృశించు)

చ మనమున కుత్సనం బొసఁగ మంత్రికిఁ బట్టపు
దేవి గర్భశో, ధనమునఁ బల్చనై వెలువ
పైకొను మస్తిలకెమ్మొగంబుతో
శివరా ౨ ౮౮

సీ పరమాన్నరుచి గ్రోలఁ బరపదార్థములందు
నరుచి పుట్టెనో పల్చనయ్యెఁ దనువు
దశా ౬ ౧౮

పల్పోక=పలుపోక వి (√పలుగు) చెడ్డతెనము, దుష్టత్వము

మ ఇది యేమిచ్చటి కేల వచ్చితివి నీ కింటం
బను ల్లేవె యెప్పుడు పోపో పతి యూర
కేనియుగ నీ పల్పోకశృంగారముల్, నుద
తుల్ సేయుదురే.   శశాం ౩ ౫౭

పల్యంకము. సం వి అ పుం ౧ పర్యంకము, మంచము ౨ బృసి, యత్యాదులయాసనము ౩. రొంగపట్టె ౪ మంచె (శ ర)

పల్యయనము. సం వి అ న ౧ గుఱ్ఱపు పల్లము. ౨. గుఱ్ఱపువాగె, రశ్మి (వాచ)

పల్యయనుఁడు. సం వి అ పుం కూటస్థుని నుండి యేఁడవపురుషుఁడు, ప్రపౌత్రుని మనుమఁడు. (వై ని)

పల్ల=పాల. విశే. (సం పాటలః) ౧. పాటల వర్ణము గలది, ఎఱుపు మించిన తెలుపురంగు కలది

క నానాతీర్థసతతను, స్నానంబులఁ బల్లలైన
జడలును భిక్ష, నూపవాసకృశ మగు
మేనులు నై వారతపము మిక్కిలి మెఱ
యున్   భా. అను ౫ ౨౫.

ద్వి పల్లమీసములు నేప్పుకు కాయికన్ను
బస. పు ౩. ౧౧౧౬. పం ఈ హా ౨ ౧౨౨

౨. ఎఱ్ఱనైనది

సీ పల్లచీమల వత్రిభతికియుంబోలె నెఱ్ఱ
దుప్పటి నొప్పుకత్తవాని. అము ౬ ౧౯

సీ పై నుండి క్రిందికిఁ బర్వ నీగరుటేలు గోడల
క్రేలెడుపల్లజలు గాఁగి యుగా ౨ ౩౬.

జః పల్లకిట్టు

పల్లకట్టు. విశే (√పల్ల) పలవన్నె మాపట్టు నగి (శ గ) పల్లవన్నె కలిగి కనఁబడునది

పల్లకి(కీ)=పాలకి, పాలకీ. వి (సం పల్యంకికా ప్రా పల్లంకో కి పలకి తె పల్లక్కు) మనుష్యులు మోసెడి యానవిశేషము

సీ పల్లకి పల్లకీ పాలకి పాల్కి నాఁ బల్యంకి
కాఖ్యలు పరగు...సాం ని స్థావ ౬౪.
అం భా ౨ ౨౦౧

చ శకునమనోజయంబుగఁ బ్రశస్తముహూర్తము
నందు వేడ్కఁ బ, ంకులు గదల్చి పెట్టెల
కెలంకుల పాల్యకిఁ బోసఁ బంచి...
వై. భా ౩ ౬౧.

ఉ. పల్లవపాణి యిందుమతి పల్లకిలోపల బంధు
కోటి రం, జిల్ల స్వయంవరస్థలికిఁ జేరెను
నందు ముదంబు భాసిలన్.
ఇందు. ౫. ౧౦౫.

క. అంచలవెస్త్తలవడిజం, కించుచు బంగారు
పల్లకియెక్కి ప్రయా, ణించుచెడంగాంతలక,
ప్రాంచలమున నొకమహో గ్రఘణి యుదురగు
చుక్ భై. భా. ౭. ౭౫

సీ. అల్లంతఁ గని నంత పల్లకీల్ డిగ్గి భూవల్లభుల్
ప్రొక్కి దీవెన లొసఁగుచు.
దశా. ౮. ౧౯౦.

పల్లగించే=పల్లించే. స. క్రి (√పల్లము²) పల్లముకిట్టు (శ ర.)

పల్లట=పల్లటము. వి (సం పర్యస్తం ప్రా. పల్లట్టో, పల్లత్థో క పల్లట) ౧. వ్యత్యాసము ౨. చలనము (శ ర.) ౩ కష్టము
(చూ. పల్లటపెట్టు)
జ. పల్లటపెట్టు, పల్లటించు, పల్లటిలు.

పల్లటపెట్టు. స క్రి (పల్లట+పెట్టు) బాధపెట్టు, కష్టపెట్టు.

చ. పరువగతి న్మహామునులఁ బల్లటపెట్టవె
యట్టు నీకు నో,కరువలి మేఘవేణికల గావి
యొనర్చుట ధాత్రిఁ జిత్రమే
వేం పంచ ౪ ౧౮౮.

పల్లటము=పల్లట. వి ౧ కష్టము

గీ. చోద పల్లట మల్లట చోడుమ బడ,ప
యిడు మగచాటు బా మనఁ బరగుఁ
గష్టము... ఆం భా ౧. ౧౫౦.

ఉ. నీ,పైరుగదమ్మ మల్లికలు పల్లట మందఁగనేల
వానికిన్ వేం. పంచ ౪ ౧౪౯

౨. చాంచల్యము

ద్వి. భూతింబు సోఁకనో బుద్ధిపల్లటమొ,
పైత్యంబు హెచ్చెనో భ్రమసెనో కాక,
చిత్తవైకల్యంబు చెందెనో ...
ప్రభులిం. ౨. ౬౯. పా. ౨. పం. ౩.
వ్యత్యాసము. (శ. ర.)

పల్లటి=పల్లటీ. వి. (క పల్లటు) ౧. మల్లవిద్యా విశేషము.

వ. మొగ్గివ్రాలుటలును మురటి పల్లటి మొదలగు లాగు వరుసలును. . మల్లపు ౩ ౬౯.

౨. నాట్యభేదము

సీ లాగు మైపిరియుఁ బల్లటియు శేత్రియు
బెళుకు విలవిల్లు ఒక్క శిబిధ ముక్తిగ్గు
ఉ రా ౬ ౧౩౯.

గీ లాగు మైసిరి బెళుకు పల్లటియు గులుక,
జక్కిణి నటించి... సమీగ ౩ ౨౧౮

౩ (పల్లటులు గొట్టునది) పావురము, పారావత విశేషము

ద్వి భావించి నీమదిఁ బల్లటిఁ దేగఁ, బోవల
దట్టి పావురములు లేవె
ద్వి శ పా ౧ ౧౯ పా. ౧౦ ౨౦

పల్లటించే=పల్లటిల్లు అ క్రి (√ పల్లటి) పరితపించు.

క పలవించు బల్లటించున్, గలపల కన్నీరు
నించుఁ ఒసివాఁ డంచున్, విలపించున్
బొలు పెంచున్, దలవరులకు నప్పగించుఁ
దిల యటు వంచున్ సారంగ ౩ ౧౦౩.

పల్లటిలు=పల్లటించే. అ క్రి (√ పల్లట) ౧ పరితపించు, దుఃఖించు

గీ వగచు దుగపిల్లి వందురెఁ బల్లటిల్లెఁ,
బొక్కె నన నంగలార్చె నాఁబొల్చె యుండు.
ఆం. భా ౩ ౧౦౨.

౨ చలించు, అదరు.

ఉ .సమగ్రబలంబుతోడ భూ, భాగము పల్లటిల్లు దశకు ౨. ౯.

ఉ తల్లి ధరిత్రిపై నొఱగి తల్లడపాటునఁ జెంది
చిత్తముం, బల్లటిలంగఁ బ్రాణములు వాసినఁ
జూచి కలంగక... భాగ. ౧. ౧౧౯.

చ. అనుచు మదంబునం బలికి యంతటఁ దాఁగొ
రయుటింగి పల్లటిల్లిన హృదయంబు నిల్పికొని
ద్వా ౧ ౧౬౯ భా రా. కిష్కిం ౫౫

౩. చెదరు, చెల్లాచెద రగు

క పల్లటిలం దొడఁగె నపుడు పాండవ బలముల్
భార భీష్మ ౧ ౨౪౦

మ. ఒకమా రెవ్వని పేరు కర్ణములలో నొయ్యా
రమై సోఁకినన్, సకలాఘంబులుఁ బల్లటిల్లి
తొలఁగున్ భాగ ౯ ౧౪౨

గీ ఉలుకు నారౌద్రకర్మని కిరము సోఁకఁ, బ్రేత
బేతాళ మోహినీ పిశితభోక్త్ర్య, కామినీ శాకినీ
ఢాకినీ మదాంధ, భయకర బ్రహ్మరాక్షను
ల్పల్లటిల్లి హంస ౩ ౨౩

౪ స్వస్థానమునుండి తొలఁగు

గీ జలధరంబులు గురిసె నాసారవృష్టి, బయటఁ
బద్మాసనస్థుఁ డై పల్లటిలని, యత్తపోధన
వర్యుపై వఱని కరియు, చిరతపోరాజ్య
పట్టాభిషేక మయ్యె కవిక ౬ ౨౫

ఉ .ఇదే మిదేమయా, యిప్పుడు దీనిచంద మని
యెం గలభాషిణి మే చెమర్పఁగాఁ, గొల్ప
విదంగఁ బాఱఁ జనుగుబ్బలఁబయ్యెద వాయ
నుస్థితిం, దప్పి పిఱుందు పల్లటిలఁ దా మఱ
గొ మ్మిరుగేలఁ బట్టుచున్. కళా. ౩. ౮౦

౫ చెడు. వ్యత్యస్తమగు (క ౧)

గీ అవనిఁ బడనీక శాఖఁ జంచువునఁ బట్టి,
పట్టి వారల నుస్థితుల్ పల్లటిలక, యుండ...
భార అను. ౧ ౨౩౮

౬. తగ్గు, క్షీణించు.

చ. కినుఁగొని యప్డు క్రొత్త యగు శాతుకవృత్తి
మునింగి పల్లటి, ల్లిన ధృతితోఁ గ్రిమం బరియ
లేనిమనంబు చలింప .
భా. విరా ౨. ౨౪౭.

గీ కారణం బేమి దీనికిఁ గలుగు మెట్లు, కాటి
కనో ధర్మ మేవంకఁ బల్లటిలెనో.
కాశీ ౬. ౬౪.

క ఆవిధము నించుకించుక, భావంబునఁ దోఁచ
నానృపాలుఁడు నిన్నక్, గేవలము మన
చెలిం గని, కేవ దొలఁగి మిగులఁ బల్లటిల్లిన
చెలువున్ పి. శకుం. ౩. ౬౮.

౭. ఎట్టఁబాఱు, ఎట్టాడు

వ .ఆశ్చేరున నున్నయున్న అవృత్తంబు నిరీ
క్షించి యాననంబు పల్లటిల్ల ధర్మతనయుం
గనుగొనిన .. భాగ విరా ౨. ౧౩౫.

౮ వివర్ణమగు, వెలవెలపోవు.

గీ ఆననము పల్లటిల్లంగ నజాఁడు గలఁగ
భార శాం ౬. ౪౪౪.

వ ..అట్లు ధర్మతనయుండును దమ్ములుఁ గొడు
కులును ద్రుపదధృతులును బోదువుకొని
యలుకపలుకులకుఁ జిత్తం బుత్తలపడ నాన
నంబు పల్లటిల్లఁ గిరంబులు విదిర్చి దురం
బొనర్చువారై . భాగ కల్య ౨ ౮౩

౯ వర్ధిల్లు, పెరుఁగు

ఉ .నావు డులస, తొక్కుతుకవల్లి పల్లటిలఁగా
నతఁ డాతనిఁ జూచి యిట్లనున్
వేం. పంచ. ౧ ౨౧౪.

పల్లటీ=పల్లటి. వి ౧ ఉడ్డీనము, పక్షులగతి
విశేషము; పావురములగతివిశేషము.

గీ బొల్లి సొమ్మ్రము దనరారు పుల్లో తోని, పల్లటీ
లను పెల్లుల్లసిల్లువాని, దాని వరదానిఁ గని
వేకొ తలఁపు మాని. ప్రబంధ ౮౦౨.

౨. పారావతవిశేషము

క. మేలైనలకోరి లొడ్డీలం బదటీలు పల్లటీల్
పక్కువలున్. సారంగి. ౧. ౧౦౭.

గీ. బలసి కూరీలు వొడ్డీలు పల్లటీలు,. .
హంస. ౫. ౧౮౩

౩. ప్లుతగతిభేదము, గంతు, దుముకు

గీ... ప్లుతగతిభేదంబు జంగ గంతు, దాఁటు పల్లటి
దుముకు నాఁ దనరు నభవ
రా ఆం భా ౨ ౧౯౭

జ. పల్లటీల్గొను, పల్లటీల్దాఁటు, పల్లటీల్ద్రొక్కు,
పల్లటీవైచు.

పల్లటీ(లుగొ)ల్గొను. అ క్రి (పల్లటీలు + కొను) ౧ ఎగురు, దుముకు.

గీ పల్లటీల్గొని కవ గూడి పావురంబులు ..
భాను ౪ ౭౭

ఉ అవ్వీరవరుల్ మిథోవితతవీరగసోగ్ర
కటాక్షభావగంభీరతఁ బల్లటీల్గొనుచుఁ
బేరెమువాఱుచు . కళా ౭ ౯౯

ద్వి వనజపంక్తులమీద వడిఁ బల్లటీలు,కొనుచుఁ
గుందములపైఁ గునిసియాడుచును,
ద్వి పరమ ౪ ౨౩౬

౨ కవియు, కూడు

గీ అంగుళీయకఖచితంబు లైనమణుల,డాలు
నఖరుచితోఁ బల్లటీలుగొనఁగ
విప్ర ౩ ౭౫

పల్లటీ(లు)ల్దాఁటు = పల్లటీల్గొను.
(√ పల్లటీ)
(దుముకు)

సీ తెగనిండఁ దిగిచి గ్రద్దెలకుఁ బొట్టికోలలు
చూపి పల్లటీల్దాఁటువారు. కళా. ౭. ౪౧.

పల్లటీల్ద్రొక్కు. అ క్రి (పల్లటీలు + త్రొక్కు) దుముకులాడు.

సీ. సారెసారెకు దంతచకచాల్ బయలెక్కి
కీలి గిక్కులఁ బల్లటీలుద్రొక్కు. చమ.
౩. ౯౦. (ఇట వ్యాపించు అని భావము.)

పల్లటీ(లువై)ల్వైచు. అ. క్రి. (పల్లటీలు + వైచు) పల్లటీలుగొను

ద్వి. తెల్లపావురమిది తెలివి గల్గినది, పల్లటీల్
వైచు ..ద్వి శ. సా (శ. ర. గ్రా. పా.)

పల్లణించు. అ క్రి (క పల్లణిక) జీనువేయు.

గీ త్రాళ్లు వైవక దంతులఁ దఱుమువారు,
సిడెము లెత్తక గథముల నడుపువారుఁ,
బల్లణింపక హయములఁ బఱపువారు
చంద్ర. ౫ ౧౨౯.

పల్లన(ము)=పల్లము. వి ౧ పల్యాణము, గుఱ్ఱపు జీను

ఉ. అంగన నాదరించి వసుధాధిపుఁ డాత్మజ
మాత్రలోఁ బురప్రాంగణభూమి సాహిణి
రియంబునఁ బల్లనకట్టఁ బట్టసా, రంగజవంబుఁ
గల్గినతురంగము నెక్కి కదల్చి కాళహా, స్తిం
గదియంగ వచ్చి డిగి చిద్వనధి న్మొగలేటఁ
గ్రుంకుచున్ కాళ ౪. ౨౦౧

గీ హయముఁ బల్లన కట్టు తెం దతిరయమున
పరమ. ౩. ౧౧౧

సీ. బంగారు మొఱవడి పల్లనంబులతోడఁ గెంబట్టు
కీలుపక్కెరలతోడ, పి. శకుం. ౧. ౧౧౧.

౨ పల్యాణము, అంబారి.

శా .కుముదస్తంబేరమం బగ్రతో, భూమిం
బల్లనఁ గట్టు రానసిరచిన్మూర్తి ల్విజృంభింప
సంగ్రామోచ్ఛం బలలాళి రేఁగ మనుజస్కం
ధాంతిరారూఢుఁడై. పారి. ౪. ౭౦.

ఉ. ఏనుఁగుపల్లనం బడిన కేడిశకన్ వశమే
వహింపఁగన్. విక్ర. ౫. ౧౩౨.

పల్లపుఁబంట. వి (పల్లము^{1} + పంట) నీరాన రాను పండెడిపంట (శ. ర. గ్రా) కాలువలు చెఱువులు మున్నగుజలాధారముల సహాయమునఁ బండెడుపంట.

పల్లము¹=పల్లు, పల్లుడు. వి (సం. పల్వలమ్. తె. పళ్లం) నిమ్నస్థలము, గుంట.

గీ అకట జాహ్నా(ప్రయాణాంతరానువృత్తి, నుదక
మున్నతి భూమిపై నుండకేక, పల్లమున
కోడిగిల్లినపగిది నతఁడు, కదలఁ దీర్ఘాంతిరము
నకుఁ గాశినుండి కాశీ. ౩ ౧౦౧.

వ...మిఱ్ఱుపల్లంబులుం సరిగా నంపజాలంబుపగిదిఁ
గురిసి .. హర ౨ ౨౩.

వ. ఇట్లు (క్రమంబునం దమంబు నిగిడి మిఱ్ఱు
పల్లంబు బయ లోలం బని యేర్పఱుపగా
కున్న సమయంబున వి(క్ర ౬ ౬౭

విణ నిమ్నము.

సీ...పల్లము వవుకుఁ బల్లనఁగ నిమ్నంబు దనరు
ఆం. భా. ౧ ౧౫౮

ఉదా: పల్లపునేల.

జ: పల్లపుఁబంట

పల్లము²=పల్లన, పల్లనము. (సం పల్యాణమ్ (ప్రా. పల్లాణం)

మ మదదంతావళదంతిముల్ నఱుకునమ్మావంతు
లుద్భ్రాంతితన్, బెదగం బల్లము గుజ్జమున్
గవుతునున్ వేటాడుకుండెంబు లై, చెద
రంగా . వి(క్ర. ౬ ౭౯

సీ అరిదిసింగపుఁబల్ల మమరించి కేరాజా కేలుఁ
దేజికిఁ బదివేలుసేయ విజ వి పీఠి. ౨౩

మ కెలంక వూపల్లంబు కుఱుపేరువాఱులును
తమ్మితూండ్ల(ప్రక్కల పల్లంబులును గల పచ్చ
కొక్కలహంసాయి సెక్క...
పానందో. ౫ ౯౧ పా

సీ ..పల్యాణ మొంప్పను బల్ల మనఁగ
ఆం. భా. ౨ ౧౯౯.

జ: పల్లగించు, పల్లించు

పెల్లము. సం. వి. అ. పుం పెద్దగాడె, ధాన్యము పోసెడి పెద్దగరిసె.

పల్లఱపులు. వి. బ. (పలు+అఱపులు) నీచపు మాటలు, దుర్భాషణములు.

క. అని యీగతిఁ బల్లఱపులు, గొనకొని యఱ
వంగ వి(ప్రకులజానితో నమ్మనుజేంద్రుఁ డధిక
ధైర్యంబున ని ట్లని పల్కె శంకఁ బొందక
తెలివిన్. హరిశ్చ ౪ ౧౦౯.

క ఓరి దురాత్మక కామా, రారామలతోడ
నీ వఱచు పల్లఱపుల్, సైరించితి మింక
నూరక, నో ర్త్తితివేని మిగుల నొత్తువు
సుమ్మీ వరాహ. ౧౧ ౯౧.

చ. .పతి(వ్రతాగుణం, బెఱుఁగుటఁజేసి నాకు
నుగలిచ్చిరి ముక్కటి చక్కఁజాగు పల్లఱ
పులు మాని... నా పంచ. ౧ ౧౯౪.

పల్లవకము. సం వి అ. పుం ౧. ఒక దినుసు చేప ౨ అశోకవృక్షము పుం న నవకి సలయము, క్రొంజిగురు

పల్లవద్రుమువు. సం వి ఉ పుం. అశోకవృక్షము.

పల్లవము. సం వి అ పుం న ౧ నవపత్త్రిము, చిగురు. ౨ చిగిరించినకొమ్మ, కొమ్మ, విటపము ౩ విస్తారము, విరివి ౪ అలక్తకరాగము, లత్తుకరంగు ౫ శృంగారము ౬ చాపలము. ౭ బలము ౮ ఆకు, పత్త్రిము ౯. ముంకేయి. (వై. ని) వి. అ. పుం. వెనుకటిచరణముల యందలియర్థము ననుసరించి సంగీతము మొదటఁ జెప్పెడువాక్యము, గీతావయవము

మ.. కే, ల్గదలింపన్ సుకుమారపల్లవనవైలా
లక్ష్మి వీక్షింప మ, ట్పదియుం బొల్చు...
గేయవా(క్ప్రాధిమన్ వసు. ౩. ౫౯.

పల్లవుఁడు. సం. వి అ పుం. జారుఁడు, విటుఁడు.

పల్లవాదము. సం వి అ పుం. లేడి, హరిణము.

పల్లవాధారము. సం. వి. అ. పుం. శాఖ, కొమ్మ. (వాచ.)

పల్లవాస్త్రుఁడు. సం వి. అ. పుం. మన్మథుఁడు, చిగురుఁగైదువువాఁడు.

పల్లవి. సం వి ఇ పుం—పల్లవములుగలది— వృక్షము, చెట్టు. పల్లవము

పల్లవించు. సం అ క్రి. ౧ చిగిరించు, విరివి యగు, అతిశయించు

క గిరులెల్ల జలము లర్ద్యోన్, దరులెల్లను పల్ల
వించె ధరణిగిగఃభూ, చరులెల్లను జొక్కిరి
హరి, మురళీరవామృతము సోఁక ముద్దియ
కంటే భాగ. ౧౦ పూ. ౪౯౫

సీ. పాటబాడుదు రొక్కచోట మోటులు పల
వించి కోయిలలకు విందుసేయు
ఉ రా ౧ ౧౪౦.

ఉ...మోదమున న్మగి పల్లవింపఁగా...
దశకు ౩ ౧.౯౫

చ. గిజఘుటలం గనుంగొని వికాసము మోమునఁ
బల్లవింపఁగా భారం భీష్మ ౨ ౨౦౪.

గీ బహుళకారుణ్యసంపద పల్లవింప
భాగ శాం ౫ ౩౧

౨. రాగిల్లు, రక్తిని పొందు

సీ ఒకకొంతప్రొద్దు ఖాండికిజనంబు లొనర్చు
పరిహాసగోష్ఠికిఁ బల్లవించు శివగా ౨ ౯౪

ఆ. లీల నంది నెక్కి లేవ్వ దొలంకాడఁ,
బణఁతి కభయ మీయఁ బల్లవించి, భక్తవాంఛ
వుండు భవుఁడు ప్రత్యక్షమై, శైలరాజ
పుత్రి ప్రోలనిలచె వీగ. ౨ ౨౯౪

పల్లవికుఁడు. సం వి అ పుం కాముకుఁడు, విటుఁడు. (వాచ)

పల్లవితము. సం విశే. (అ. ఆ అ) ౧. చిగిరించినది. ౨. విరివిగలది, విస్తారయుక్తము

౩. లాక్షారక్తము, లత్తుకచే సొబ్బబడినది. (శే. వి.)

పల్లవిలు=పల్లవించు.

క. జనపతి మునిపతిఁ బూజా, వినుతి నతి
క్రియలఁ బల్లవిలఁజేసి ప్రియంబున వీడు
కొలిపి తానుం,జనిరోఁ గొలువు విరిసి రత్న
సదనంబునకున్. శేం పంచ. ౪. ౧౦౯.

పల్లాండు. వి (త పల్లాంటి = ఆశీర్వచనము, కావ్యము) గీతము.

ద్వి మఃపిజజనకుండు మధురాపురమునఁ, దన
దేవితోడఁ బ్రత్యక్షమై మున్ను, చేడియ
కూర్మి నాచేతఁ బల్లాండ్లు, పాడించుకొన్న
శ్రీపతిసొంపు మీఱు.
ద్వి సాను ౫. ౩౯౩ పా

పల్లాడు=పాలాడు.

(చూ. పల్లార్చు)

జ ' పలార్చు.

పల్లాయనము. వి (సం పల్యాణమ్: క. పల్లణ త. పల్లాణం) జీను, పల్లము.

(చూ పల్లాయనంబువాఁడు)

జ. పల్లాయనంబువాఁడు.

పల్లాయనంబువాఁడు. వి (√ పల్లాయనము) రాతు; భృత్యుఁడు (అప్పుఁడు శ. ర.)

వ...౩న పల్లాయనంబు వారితోఁగలసి మఱు
నడి యున్న కారవేశ్యాగుం డమ్మాటలు విని .
భార ఉద్యో. ౧ ౯౪.

పల్లార్చు=పాలార్చు. స క్రి (√ పల్లాడు) ఇది పట్టుధాతుక్త్వార్థ కానరూపక క్రియాపూర్వకము గానే తెచుగాఁ బ్రయోగములందుఁ గానఁబడుచున్నది. ౧. పాడుచేయు, ధ్వంసముచేయు.

గీ. లేవు నీదయ నామీఁద లేమి నింత, కొరలఁ
బొల్పడవలెనె నీనిచేతఁ, గాక నీప్రాపు
గలిగిన గడఁగి నీనిఁబట్టి పల్లార్తుగాదె
నీపాదమాన. కవిరాజా. ౨. ౧౫౪.

సీ. పట్టిపల్లార్చిరి బహుదుర్గవర్గముల్ పరఖ
శౌర్యాఢ్య పాశ్చాత్యనిచయము.
సిం. సార. ౪. ౫.

౨. మిగుల బాధించు, పీడించు.

సీ. పట్టిపల్లార్చ కేపట్టున దయఁ జిల్క మనసు
గల్గినయట్టి మగఁడు గలిగె.
హంస. ౪ ౧౪౨.

౩ ఎక్కువగా విమర్శించు

వ్యవ. కేనాడినమాటకే పట్టి పల్లార్చు
మహాత్ముఁడు.

పల్లి. సం. వి. ఈ. స్త్రీ. ౧. పల్లె, క్షుద్ర
గ్రామము ౨. కుటి, వ్యాధమందిరము ౩. ఆశ్ర
మము. ౪. బల్లి, గృహగోధిక

పల్లించే=పల్లగించే. స. క్రి. (పల్లము² +
ఇంచు=పల్లము గలదానిఁగాఁ జేయు) ౧. (గుఱ్ఱము
మొ. వానిని) పల్లము కట్టు సిద్ధపఱచు

వ. అత్తఱిం దత్తురంగం బత్తఱంబునం బల్లింప
నేను చెప్పినంబున నెక్కం బోవువారును
పారి. ౪. ౨౨.

మ. అల్లన కిచ్చెను బచ్చల, పల్లకియును దమ్మి
కెంపు పదికపుజోడుకా, జల్లులసమక ట్లల
రఁగా, పల్లించినవాజివమును బంగరుగొడు
గున్ యయా. ౪. ౧౨౩

౨. (గుఱ్ఱము మొ. వానికి పల్లమును) కట్టు.

వ. మారకొక్కండును శేవకొక్కండును
గా...కట్టునడొల్లుటుల్లార లల్లనిల్లఁ బల్లిం
చినపల్లంబు పై. . ఆము. ౪. ౩౫.

పల్లిక¹=పల్లిక. వి. ప్రసేవవిశేషము, వెదురుబద్దలు
మున్నగువానితో అల్లిన వెడల్పయినగంప, దాగ
సీ. చిల్బి పల్లిక నాఁ బ్రసేవవిశేష మూ. .
ఆం. భా. ౨. ౨౪౦.

పల్లిక². వి. తామరగవలె బయలుదేరెడి చర్మరోగ
విశేషము.

ద్వి...వయను, గిరిపోయి పల్లికదే వేఱుపడుచున్న
వగ మాలి బ్రతికి రొయ్యరి నుద్ధరించు. ద్వి. ౪.
సా. ౨ ౬౯ పా. ౫ పం.

(వ్యవ.) వానికి ఒకటెల్ల పల్లికలు బయలుదేఱినవి

పల్లికతట్ట. వి. మత్స్యవిశేషము

ఉ. పల్లికతట్ట మారువము వాలుఁగ బేడస కొఱ్ఱ
మీను... ప్రబంధ ౧౯౫

(పల్లికతట్ట ముద్రి. పా.)

సీ. వాలుగు మొకుదొమ్మ పల్లికతట్ట పుత్తడికాను
ఫూమీను కడిసెలంబు . హంస. ౪. ౧౯౪.

(పల్లికతట్ట. ముద్రి. పా.)

పల్లియ=పల్లె². వి. (క. పల్లి. త. పల్లి) చిన్న
యూరు

క. ఎల్లుండి సమారాధన, చిల్లర వెచ్చములు
గొనఁగ శీఘ్రము మెయిది యీ, పల్లియసంతకుఁ
జని... శుక. ౨ ౧౯౩

మ. వినుఁ డోచూపున శైలపై నడువులున్ వీథ్లల
న్మల ల్సాంద్రము, లొప్పుచీవు ల్దగుపల్లియ
ల్వేదకి... యయా ౩ ౧౩౩.

ఉ. పల్లియచోటినుండి రొలపాసెము వట్కులు
చక్కిలంబులు, స్వల్లపుటచ్చులున్...
హాగ ౨ ౯౧. నీలా ౧ ౧౦౦.

పల్లివాహము. సం. వి. అ. పుం. తృణభేదము.
(రా. ని.)

పల్లు¹=పల్లము¹.

సీ. .పల్లము నవుకుఁ బల్లనఁగ నిమ్నంబు దనరు.
ఆం. భా. ౧ ౧౫౭

పల్లు²=పన్ను³, పలు². వి. ౭. (క. పల్లు,
మాల్లు. త. పల్లు.) ౧. దంతము, రదనము.
(యా. పల్లూత్తు)
(బ. పల్లులు, పండులు. పండ్లు.).

సీ. పండులు గొట్టుచుఁ బదరి పాల్ముని మిడి
గ్రుడ్డుల నిప్పులు గ్రుమ్మరిలఁగ.
హరి పూ. ౫ ౧౪౯.

మ. అనిశం బండులు గీటుకొంచు హృదయం
బల్లాడ శాకాహులుం,దనపూ నీపలు సేను
దాఁటుదుపో వీఁ దన్యాయకార్యంబుచే,నిన
సైరింపక యుంచి...
ఉ హరి ౫ ౨౪౦

గీ ముదురుఁదీవెల బిగువుగా మొప్పుగట్టి,వాఁడి
పండ్లు బిగించి చేవలఁతి రొగిరి,
హరి ౧ ౨౦

చ ..ఆపెవో పడగండ్లన రాలెఁ గానినాఁ,
డిలఁబడువానిఁ దిన్నయపుడే చలిఁ బండ్లు
పడంగొట్టితిన్. అము. ౪ ౧౧౬

౨ ఏనుఁగు దంతము, గొరకొమ్ము

చ. ఏనుఁగుఁబల్లు పట్టి చూతురా .
విక్ర ౪. ౧౪౪

పంటపగఁబట్టు=పాముపలె దీర్ఘ క్రోధ మూను, మిక్కిలి వైర మూను

ఉ. ఓర్వదు బంధుజాల మదకొత్తను మామగా
రిడే,పర్వినమాత్ర పంటపగఁబట్టును చావ...
శశాం 3 ౬౪

జః పల్లఊపులు, పల్లువాలు, పల్లొత్తు, పల్వాల్వ

పల్లుడు=పల్లము.¹
(నిమ్నము)
(చి. ని. శ. ర. శాస్త్రి.)

పల్లువాలు. వి. (పల్లు² + వాలు) కోఱలు ఆయుధములుగాఁ గలది,సర్పము, పాము
(చూ పల్లువాళ్ళెల్లురాగట్టు.)

పల్లువాళ్ళెల్లురాగట్టు = శేషాచలము, తిరుపతికొండ.

గీ. ఒకకృప నరుని గావఁ బె ల్లులపిల్లి,పల్లు
వాళ్ళెల్లురాగట్టుపట్టు దిట్ట.
ప్రబంధ. ౫౬౨

పల్లొత్తు=అల్పము.

క. చిత్తేశుఁ డన్యవనితా,యత్తుం డై యున్న
సప్రియంబులు దగఁ బల్లొత్తుం బల్కక
యొప్పటి, చిత్తములో భక్తి గలిగి చెలఁగివ
పదఁకుల్ సానందో. 3 ౫3. పా

(వ్యవ.) నిన్ను పల్లొత్తుమాటయైనను అంటినా?

పల్లె¹. వి జాతివిశేషము, ధీవరజాతి
ఉదా: పల్లెవాఁడు, పల్లెది. (శ ర)
జః పల్లెత.

పల్లె²=పల్లియ. వి (సం. పల్లీ. క. హళ్లి. త. పల్లి-దీనికి "పల్లి" అని రూపాంతరము ఒక శాసనమందుఁ గన్పట్టుచున్నది)

౧ గ్రామము; చిన్నయూరు, కుగ్రామము.

గీ పల్లెకొట్టిక కోటిక కుప్పమ్మ సాఁగ నూ
రనఁగ గ్రామనామంబు లొప్పుచుండు.
ఆ సం స్థా. ౪.

శా లంచం బిత్తరు దూతికాశతికి లీలన్ బెండ
పూఁదన్న నిన్,బంచాస్త్రోపమఁ దార తార
కవయన్ బ్రార్థించి లోలోపలన్, బంచా
రామములందుఁ బల్లెలఁ బురిం బాళ్యెండు
బింబాననల్ భీమ. ౧. ౪౪.

వ...చుట్టుపట్ల పల్లెపట్టులఁ గలప్రజలు జాన
పదులు... ఉ. రా ౧. ౨౭.

౨ గొల్లలు మొ వారు నివసించుచోటు.

శా...గోబృందముల్, మాంగల్యాకృతిఁ గ్రోల
సెంతయును సాపుగ్ర్యంబునం బండు లు,
ప్పొంగం బల్లె సముజ్జ్వలోత్సవములం
దొంగారె నాఁటికిన్.
హరి. పూ. ౬. ౨౬.

మ...చెంతం గొండపై పల్లెలన్, గృకవాటల్
మెఱసెన్ గృహోపరిఁ ద్రిభంగిన్ భుగ్న
కంకధ్వనిన్. మనుచ. ౫. ౫౬.

3. బడి.

ఉ. ఒజ్జలు గొట్టినన్ బడఁగ నోరువ కింటికిఁ
బాఱి తెంచినన్, దజ్జననీవరంపమును
దండ్రియు నిర్దయచిత్తులై మకుటన్, సజ్జగ
మౌడి పల్లెకుఁ జన స్వైదలించిన వాఁడు
కేడ్చినన్, బొజ్జ కలంగ నాఁకొనుచు భోజన
మేమియు లేక దీనుఁడై
సిద్ధేశ్వరధర్మము ౩. ఆ (చి ని)

జ • పల్లెకూటము, పల్లెటూరు, పల్లెమాటు

పల్లెకూటము=పల్లికూటము. వి (√ పల్లె 2)
చదువులబడి

చ తపమును లోఁగిట స్వైదకి తల్లి దిగుల్కొని
పల్లెకూటముం,దూఁ దిలకించి.
చెన్న ౩ ౧౬౮.

సీ. పంచాగములు మోపె బసెవాదనముచేసి పల్లె
కూటము చెప్పె పనులఁగాచి వేణు ౪౧

పల్లెటూరు=పల్లె ² వి (పల్లె ² + ఊరు)
(చిన్నయూరు, కుగ్రామము)

గీ చిన్నచిన్నరాళ్లు చిల్లరదేవుళ్లు, నాగులేటి
నీళ్లు నాఁపరాళ్లు, సజ్జజొన్నకూళ్లు సర్పం
బులును దేళ్లు, పల్లనాఁటిసీమ పల్లెటూళ్లు
(శ్రీనాథుని చాటువు)

పల్లెత. వి (పల్లె¹) ౧ పల్లెది, పల్లెజాతిది (శ.ర.)
౨. మాతంగి, మాతంగ జాతి స్త్రీ

గీ పల్లెత యనఁగ మాతంగి పరగుచుండు
ఆం భా ౨ ౧౦౭.

పల్లెమాట. వి గ్రామ్యవచనము (శ. ర)

ప(ల్లె)ల్లేరు. వి. పలంకష, శ్వదంష్ట్ర కి.

సీ...పల్లే గనశ్వదంష్ట్ర పరగుచుండు
ఆం భా ౨ ౫౫

జ: పల్లేరుఁ బుర్వులు, పల్లేరుఁ బూవులు.

పల్లేరుఁగాయ. వి. భూమణ విశేషము. (శ. ర.)

పల్లేరుఁబుర్వులు=పల్లేరుఁ బూవులు. వి. బ.
(√ పల్లేరు) స్త్రీ కర్ణ భూషావిశేషము.

క ముల్లు దలకొనని వవకపుఁ, బల్లవములతోడ
ముత్తెభావ చెవులకుం, బల్లేరుఁబుర్వు లగు
పువు, లల్లసిలువలర్కొళాకి పొందుగఁ
గొనుచున్ ఆము ౪ ౧౯౫

పల్లేరుఁ బూ(వు)లు = పల్లేరుఁ బుర్వులు.
వి బి (√ పల్లేరు) —పల్లేరుపువ్వు వంటిది.
స్త్రీ కర్ణభూషా విశేషము

ద్వి పౌజాల కిమ్మలు పల్లేరుఁబూలు, రాజిల్లు
గత్నాలరాకిడి పెట్టి

ద్వి శ్వ పా ౧ ౧౩ పా ౧౨ పం. (పల్లేరు
పూలు ముద్రి పా)

సీ దండి తీరైన చింతాకుఁ దీఁగెయు నాను
పల్లేరుఁ బూవులు బన్నసరము
హంస ౪ ౧౩౭

పల్లొత్తు. అ క్రి. (పల్లు²+ఒత్తు) పంటితో
కొఱుకు, దంతక్షతములు సేయ.

సీ పంకనిశ్వంకుఁ డై పారదారిక వృత్తి వదలక
పల్లొత్తువాని పెడసి వను ౧ ౮౬

సీ విటుఁడు పల్లొత్తినఁ గటకటపడు మోవి
యినుప కల్లెములకు కట్టు లోర్చు
చిత్ర భా ౩ ౯౫

వి. దంతక్షతము

సీ. కద లేని వీర్యంబుఁ గప్పుచుందురు కావి
మోవి పల్లొత్తుల మునుఁగుదన్న
పాండు. ౩ ౧౦

సీ పెలరొంత యీ మల్లికల కని పలికించి
గుత్తంపుమోవి పల్లొత్తుఁ గాంచి.
రా. వి. ౧. ౫౮.

పల్లలము. సం. వి. అ. న. నీళ్లు గల చిన్నపల్లము,
అల్పసరస్సు.

పల్వలావాసము. సం. వి. అ. పుం. తాఁబేలు.

పల్వ(లువ)ల్వ=పలువలువ. వి. (√పల్లు²) రదనవాసస్సు—వాతెఱ, పెదవి

క. కేదార కొంగమున కెన చివు, కే దార
పల్వల్వతోడ నిఱిగుబ్బలయా,డే దొరయుం
జక్కవకవఁ, బైదలినలు వెన్న నలువపడఁ
తెకఁ దరఁగెం. అచ్చ. రా. బాల. ౧౩౫.
(పల్వయన అపముద్రి.)

పల్వురు=పలువురు. (శ ర)

పళ పళ. వి ౧. చెట్టు, అప్పడములు మొ. విఱుగునప్పుడు కలిగెడుధ్వని కనుకరణము.

క. జలసేవన ఘులఘుల ల,ప్పలముల పళపళలుం
భోక్తృభళభళ లబలా, వళిపట బెళబెళ
లంగద, ఝుళఝుళ లేకిళిఁచె జనము
సుతింపన్. బహు ౪ ౨౪

౨. ప్రకాశించుటయం దగు ననుకరణము.
(శ ర.)

పళ్యము=పల్లెము. వి భోజనపాత్రము

ఉ. భోజనశాలలోనఁ బళ్యం బిడివారు
పంక్తి జదళాన్నంబు లెందవజాముగంట శ్రీ,
యంబడె సారగింప సమయం బని చెచ్చెర
విన్నవించినన్. కాశీ ౫. ౩౦౮.

పళ్ళిక=పల్లిక¹. వి. ఒకరకమగుతట్ట

సీ. ఎడమచేఁ బల్లిక నిడినబండా రవ్యపాణిఁ
బట్టినసాగపడిగకోల. శుక ౨. ౪౨౪.

పళ్ళియరము=పల్లెము. వి. భోజనపాత్రము.

చ. విశిష్టభూజతోఁ, బస నగు పచ్చడంబు నొక
పళ్లియరంబును గల్గఁ దప్పితిన్.
ద్వా. ౨. ౧౬౨.

పళ్ళు. వి. ౧. కుండ కుండలగునవి పగిలినప్పుడగు ధ్వని కనుకరణము.

క. పవిశాణము కొండఁ దాఁకి పళ్లున విఱిగెన్.
కళా. ౫ ౧౨౯.

౨. చెంపను కొట్టునప్పుడు కలుగు ధ్వని కనుకరణము

(వ్యవ) వాఁడు పళ్లున ఒకచెంపకాయ కొట్టినాఁడు.

పళ్లెము=పళ్ళియము, పళ్ళియరము, పళ్ళెరము, పళ్యము. వి ౧ భోజనపాత్రము.

సీ. కెంపిరాయిడ్డవలపై వెలిచి తెచ్చినపైఁడి
పళ్లెంబు లాయత్తపఱచువారు
వైజ. ౬. ౧౦౪

౨. తాంబూలము మున్నగునవి ఉంచుకొను పాత్రవిశేషము.

చ ఘనతర రత్నదీపకళికా శతమానమనోహ
గంబు లై,తనరునివాళి పళ్లెములు తామర
సాక్షు లొసంగ నెక్కుతో,
భార ౪ ౬౧

క ఇల్లలికి ముగ్గువెట్టి మ,హోల్లాసము పల్లవింప
నొక్కమెఱుంగుం, బళ్లెమునఁ గోసి పైచిన,
యల్లజటాఖండ మిడియె నలరులతోడన్
శుక ౨ ౨౩౦.

గీ. పళ్లెరము పళ్లె మనఁగను పాత్ర మొప్పు
ఆం. భా. ౨. ౨౪౪.

పళ్ళెరము=పళ్ళెము. వి. ౧. తాంబాళము, తాంబూలాదు లుంచుకొను పాత్రవిశేషము

వ... దాక్షారామ శ్రీ భీమేశ్వర మహాదేవరకు
నైవేద్యానకు విక్క్రయోలను రెండుపుట్ల
క్షేత్రముంను నైవేద్యము సమర్పణచేయం
బళ్లెరమును సమర్పణ నేస్తిమి...
ద శా. ౪. ౧౩౪౩.

దండకము...జాత్యనాయక్ ధయాం చేది చేది
క్షమావల్లభుం డెంతయుం ప్రహ్లాదం ప్రల్లదం

బాడిసం బళ్లెరం శెత్తి చిత్రంబుగాఁ
దచ్చిరఁ బర్తవర్ధాధి వర్తించి...
పారి ౩. ౩౭

గీ పసిమి పదియాఱువన్నెయపసిఁడిపళ్లెరమున
శివునిపదాబ్జంబు లమర నునిచి,కేలుఁదమ్ముల
రతనంపుగిండి వంచి,యనుఁగుటిల్లాలు నీరు
వోయఁగఁ గడిగి
జాహ్నవీ ౧ ౧౫౪ దశా ౪. ౧౪౮.

౨ భోజనపాత్రము

గీ పచ్చతామానికంబులపళ్లెరములఁ,బచ్చ గందని
కూర లేర్పడమిఁ జూచి
హైమ ౬ ౧౨౨

క. ఆనీలవేణి యాదవ,భూనాయకుఁ డారగింపఁ
బోయెడువేళన్,దా నయి పళ్లెర మిడియెడు,
దానఁగదా యనఁ దపసితగులున నుండెన్.
కాళ ౧ ౪౪

గీ మారువు మీఁదఁబసిఁడి పళ్లెరమునందు, రస
రసాన్నము లిడి యొకరాజవదన,
రసిక ౧. ౮౬

జ. పళ్లెరముపెట్టు.

పళ్లెరము పెట్టు. అ క్రి భోజనపాత్రములో పదార్థము లన్నియు సిద్ధముచేసియుంచు

చ అతివినయంబునన్ సరసిజాక్షులు కొందఱు
పళ్లెరంబుపెట్టితి మని పిల్వఁగాఁ...
వరాహ ౪. ౧౩౨

చ. అతనికి సత్యభామయు మురాసురవైరియు
నాతిశ్రేయస,త్కృతు లొనరించియుండఁగ
సతిమణు లిద్దఱు పళ్లెరంబుపెట్టితి మని విన్న
వింపఁగ... పారి. ౨. ౧౮.

పవ=పగ. వి. విరోధము.

క. పరమాన యుండు నీతలఁ,పవమానప్రదమ
యనద లంచుదు దయఁజా,పవ మానవచరితా
త్మై,పవమానప్రహ్వాతి గాదు పవ మాన
వజా. రా. వి. ౪. ౬౧.

పవడము=పగడము. వి. (సం. ప్రవాళః, ప్రా. పవాళో క. పవళవు, హవళవు. త. పవళం.) ప్రవాళము, విద్రుమము

సీ. పవడంపుజోత్తులఁ జెవుల రూ పడఁగంగఁ
జాపటఁ దలకట్టుభంగి గప్పు
భార. విరా. ౧. ౨౨౭.

సీ పవడంబుమీఁది కోపమునకో యీకాంతి
పాదంబు లత్యంతపాటలములు.
హైమ ౩. ౨౦౨. కువల. ౩ ౨౨

పవడపుఁదీఁగె(ఁగె)=విద్రుమలత

గీ తెలుపయధరంబు పవడంపుఁదీఁగెయరవు.
విక్ర. ౬. ౨౫

సీ తెలిదమ్మి విరియుంటి తెలిగంటి కెంపువా
తెలుసొంపె పవడంపుఁదీఁగెగుంపు.
దశా ౧ ౧౬౪.

పవ(వ్వ)డించే=పవళించే. అ క్రి (క పవడిసు) ౧ శయనించు, పరుండు.

క ఘనభుజగ శతఫణావృత,తనుఁడై బాలుఁడు
పయోధితరఁగలమీఁదన్, వెనుకాపవెళ్లఁ
బవడిం,చిన వెన్నునిపాటి యగుచుఁ జెన్నొన
లారన్. నృసిం ౪ ౧౮౫.

వ...అచ్చిత్రరేఖ యమ్మచ్చెకంటి పచ్చవిలుతు
రచ్చపట్టయిన పాన్పునం బవడించియున్న
నచ్చోటికిం బోయి తప్పక కనుంగొని,
ఉ హరి ౫. ౧౩౭

౨. నిద్రించు

గీ. అతఁడు పవడింప మును కౌరవాధినాథుఁ,
డరిగి తలయంపి దెస నున్నతాసనమున,
నుండె... భార. ఉద్యో. ౧. ౬౫.

శ్లో. సుప్తం దదృశతుః కృష్ణం...

శ్లో. ప్రతిబుద్ధస్సవార్ష్ణేయో దదర్శాగ్రే కిరీటి
నమ్. సం. భార. ఉద్యో. ౮. ౮౧౪.

సీ. దుగ్ధాంబునిధి నిట్టఁ దోఁచెనో యని శేషుఁ
డాన్పుగా హరి నీటఁ బవ్వడింప
కు. సం. ౭. ౧౧౭.

వ...శింశుమారాకారంబునం దారకావీథిఁ బవ్వడించిన వాంఛజన్యధరు నారసి...
కాశీ ౨ ౯౭.

పవతుఁడు=పగతుఁడు.

క. యువతికిఁ బ్రాణం బయ్యుం, బవతుగతిం
బ్రోఁది సేసె మలయక్షితిభృత్పవమానుఁడు
దూరితర్తై, పవమానుఁడు మోహదావ
పావక శిఖలన్ వేం. పంచ. ౪ ౧౬౧.

క మలద్రిమ్మరిరాయఁడ దిటు, మలరఁగ నీప
వతుపేఁచ మడఁచి పుడమి కి, మ్మల నొడ
యనిఁ జేసెద నినుఁ, దలఁపున మామాట
నమ్మఁ దలఁకకు మింకన్.
అచ్చ రా కిష్కిం ౨౪.

పవనతనయుఁడు. సం వి అ పుం ౧ హనుమంతుఁడు. ౨ భీముఁడు
(ఇట్లే, పవనసుతుఁడు మొ.)

పవనము. సం. విణ (అ. ఆ అ) శుద్ధము, నిర్మలము. వి. అ. పుం. ౧ గాలి. ౨. గార్హపత్యాగ్ని.
న ౧. ధాన్యాదులశోధనము (చెరుగుట కడుగుట మొ వానిచే శుద్ధము గావించుట) ౨. తూర్పెత్తుట. 3 నిష్పావము. ౪ జలము
పుం. న. కుమ్మరిఆవము

పవనవ్యాధి. సం. వి ఇ. పుం. ౧. ఉద్ధవుఁడు. (కృష్ణునిమంత్రి.) ౨ వాతరోగము.

పవనాలము. సం. వి. అ. పుం. ధాన్యవిశేషము.

పవనాశనము. సం. వి. అ. పుం. గాలితిండి, పాము.

పవనాశనాశుఁడు. సం. వి. అ. పుం—పాము దిండి—గరుడుఁడు (వాలా. ని.)

పవనేష్టము. సం వి. అ. పుం. మహానింబము, పెద్దవేము ?

పవనోంబుజము. సం. వి. అ పుం పరూష ఫలము, ఖర్జూరపుపండు.

పవమానుఁడు. సం వి. అ పుం. ౧. గాలి, వాయువు ౨ గార్హపత్యాగ్ని. 3. సోముఁడు. (వాచ)

పవము. సం వి అ పుం ౧. గాలి ౨. బియ్యము లోనగువానిని శోధించుట (శుద్ధముచేయుట) 3. తూర్పెత్తుట, నిష్పావము ౪. చిత్తడినేల, బురదనేల వి. ఆ. స్త్రీ. శోధనము, శుద్ధము సేయుట అ. న గోమయము, పేడ.

పవలు=పగలు. వి ఔ. (త పగల్.) వాది భాగము.

సీ లోనిజొంపము పవలును వెసచీకటి నొద
వించి పొందలంగ నొప్పుదాని
భార. విరా. ౧ ౧౬౨.

చ పవలును రేలు దుఃఖపడి బాలుని నొయ్యన
బుజ్జగించి దా, నవకులనాధ యేను జత
నంబునఁ జెప్పితి రాజనీతి...
నృసిం ౪. ౧౫౨.

గీ ఉష్ణశీతాన్నకబళంబు లొకఁడు దూఱఁ,
బవలొ రాత్రియొ గడగూడ నవసర మని,
దాని కుత్తర మొకలకాతన్వి యిచ్చె, నధర
బింబంబు విచిచి సంధ్యాగమ మని
హైమ. ౨. ౧3౨. భార కర్ణ. ౧. ౨౨.

పవలింటినిద్ర=దివాస్వాపము.

చ. దిటమున రెడ్డి పాటుపడి తెచ్చి యిడంగను
గూటిపొద్దు సంకటితతి మెన్నమజ్జిగలం గంట
టిపైఁ బవలింటినిద్రలున్, పెటుకు లుం
జెల్లిరా...జారసంగమసుఖంబునకే తమకింతు
రిద్దఱున్. శుక. ౨. 33౪.

జ: పవలుపంజాలు.

పవలుపంజేలు. వి మగబిడ్డవిజేలు.

చ అలవిరివింటివంటు ముదమారఁగ నీవెను
వెంటరా ధరాస్థలి వడిఁ జేరి రామునియు
దారతపఃక్రమమెల్ల మాన్పి యుజ్జ్వలగతి
వచ్చునీకుఁ జెలువా రామునగూర్తు వహింప
నీనురాబలలు శిరోనతిం బవలుపంజాలు
చెంద్రికి పావదప్రరహిన్.

చంద్రి. ౨ ౫౨

(ఇవి గౌరవమును సూచించును.)

పవ(వ్వ)ళించే=పవడించే. అ. క్రి ౧ శయి
నించు, పరుండు.

చ. శేషఫణిపైఁ బవళించిన యంబుజాక్షుభా
వమునఁ గరంబుఁ బొల్పమరువానిఁ గనుంగొనె
నింతి పార్థునిన్. పార ౪ ౧౨౦

సీ మునుఁగు పెట్టుచు నొక్కముద్దియ బవళించు
బిగ్గ శేదసునీకుఁ జెలువరయంతి.

కాశీ ౨ ౧౭

గీ పండెఁ బన్నుండెను బరుండెఁ బవ్వళించె,
నర్తమించెఁ బడుండెను నమజె ననఁగ, నలరి
యుండును శయనించె ననుట శౌఖ్య

ఆం. భా ౩ ౯౩.

సీ చన్నిచ్చుబాగున జనయిత్రితొడలపైఁ బసి
బిడ్డఁ బవ్వళింపంగఁ జేసె పార ౨. ౧౧౫
శు రా ౫ ౧౯౧

౨. నిద్రించు

క తురగమును నీరు జలజాకరమునఁ ద్రావించి
తా వికచపుష్పఫలోత్కరి భరవినమ్రచూ
తాంతరమరకతవేది నలవునం ఒవళింపన్
వై. భా. ౯. ౪౧. (చూ ౪౫)

ద్వి. ప్రవిమలమృదులతల్పంబుపై శేక్కఁ, బవ
ళించియున్నయప్పద్మాక్షుఁ జూచి
రం. రా. అయో. ౯౯. పా. ౩. పం.

వి. పాలమున్నీటిపైఁ బవ్వళించినయట్టి నీల
వర్ణుఁడు నిద్ర మేలుకొనియె.

విక్ర. ౪. ౫౦.

చ...బ్రహ్మరాజుదవళించిన నిద్దురమబ్బు శంథ
శర్లనిమెుగ మాని జాగ్రదవరోధ మొనర్చినఁ
బవ్వళింపఁగాఁ దన శోక యిల్లు గావలయు,
దానవనాయక యంచు నన్నతో, నమ
టయు... ఉ రా. ౨. ౨౯౦.

౩. ఉండు.

సీ పరమర్షి పావనపాణి పల్లవములు ఫాలభాగ
ములపైఁ బవ్వళింప పార ౪ ౧౪౦

జ. పవళింత, పవ్వళింపు.

పవళింత=పవ్వళింపు. వి (√ పవళించే) శయ
నము, పండుకొనుట.

సీ అపుడు వైచిన పచ్చియరుగుపైఁ బవళింతఁ
గలువకాఁడై మేను గాసిఁ బొదల.

రా వి. ౨. ౪౦

సీ పాఁపవూఁ బాన్పుపైఁ బవళింత గన్నవాఁ
డడియని ప్రోల్మాగం బైనవాఁడు.

పాంచాలీ ౧ ౨౯.

పవాక. సం వి అ శ్రీ సుడిగాలి, చక్ర
వాతము

పవాడము¹. వి. బిరుదు.

గీ .బిరుదము, బిరు దనఁ బవాద మనఁగను
బరగు నభవ ఆం భా. ౨. ౧౯౩.

వ. సాహితీనృత్యగీత ప్రసంగావధానంబులం
దనకు సాదురులేక యుండం జెరని రసికశా
విశేషంబులం గురుకరదయరూకమగధమాళవ
చోళ ప్రముఖ దేశాధి నాయకులచేత వాదం
బులం బవాదంబులు గొనుచు...

విప్ర. ౨. ౪౭

పవాడము?=పావాడము. వి. (క. పవాడవు. త. పావాదం) ఒక కార్యము నెఱవేఱినచో నని దేవునిఁ బ్రార్థించుకొని యాప్రార్థనము నెఱవేఱినయెడల దేవునియెదుటఁ జేయు జిహ్వాచ్ఛేదనాది సాహసకృత్యము. (శ. ర. బ్రా.)

పవి. సం. వి. ఇ. పుం. ౧. ఇంద్రుని వజ్రాయుధము, కులిశము ౨. గాలి ౩ ఆయుధముయొక్క తీక్ష్ణమైన అంచు. (వై. ని.)

పవితము. సం. విణ. (అ. ఆ. అ.) పవిత్రము, శుద్ధము చేయఁబడినది. వి. అ. న. మరిచము-మిరియాలు.

పవిత్రకము. సం. వి. అ. న. జనపనారతో వల్లిన వలత్రాడు. వి. అ. పుం. ౧. మేడి చె. ౨. రావి చె. ౩ దమనకము, దమనము చె. ౪ దర్భ, కుశ చె.

పవిత్రధాన్యము. సం. వి. అ. న. యవలు

పవిత్రము. సం. విణ. (అ. ఆ. అ.) ౧ పరిశుద్ధము; వ్రతశౌచాదులచే శుద్ధమైనది ౨. శుద్ధి గలిగించునది (పాపాదులను పోఁగొట్టునది) వి. అ. పుం. తిలవృక్షము, నువ్వుచెట్టు. ౨. పత్త్రిజీవము ౩. అగ్ని. ౪. కిరణము, ఘృణి. న. ౧. బంగారు. ౨. ధనము. తెల్ల తామరపువ్వు ౪ కలశము (వై. ని.) ౫. యాగములందు నెయ్యి చిలుకునట్టు రెండు దర్భపోచలు, ఆజ్యసంస్కారకమగు కుశద్వయము. ౬. కొన్ని కర్మవిశేషములయందుఁ అనామికయందు దాల్చు దర్భ యుంగరము. ౭. జందెము. ౮. జలము. ౯. రాగి, తామ్రము. ౧౦. వర్షణము, వానకురియుట. ౧౧. ఘర్షణము, రాచుట, తోముట. ౧౨. అర్ఘ్యమును నర్పించెడి యుపకరణము. ౧౩. నెయ్యి, ఆజ్యము. ౧౪. తేనె, మధువు. ౧౫. గోమయము, ఆవుపేడ. ౧౬. పుత్రము. ౧౭. దధి, పెరుగు. ౧౮. క్షీరము, పాలు. (వై. ని.) ఆ. స్త్రీ. ౧ తులసి ౨. నదీభేదము. ౩. పసుపు. ౪. అశ్వత్థవృక్షము, కండ్లరావి చె.

పవిత్రారోపణము. సం. వి. అ. న. (విష్ణుప్రభృతి దేవ సంప్రదానకమగు) యజ్ఞోపవీత దానము. (ఇదియొక యుత్సవము)

పవిత్రారోహణము. సం=పవిత్రారోపణము

పవిత్రి. సం. విణ. (పు. స్త్రీ. న.) ౧ శుద్ధము చేయునది. ౨ పవిత్రము చేయునది.

పవిత్రీకరించు. సం. స. క్రి. పవిత్రముచేయు.

సీ. ఏ దయాహృదయుల పైదోఁడు జగములఁ
ద్రిప్రోతరై పవిత్రీకరించు
కృ. శతకం ౧ ౯.

పవిది=పగిది. వి. (సం. ప్రకృతిః) విధము

క. శివునంగయష్టి నిరియఁగ, నవిరళముగఁ
బట్టి ప్రాఁక నని కడునెమ్మి, న్నివుడు నవ
కల్పలతికల, పవిదిని మృదుబాహులతలు
పార్వతి కొప్పున్. కు. సం. ౩. ౨౯౯.

ద్వి. భవుఁ బాద నానందబాష్పంబు తొలఁకు,
పవిది నీడుచుఁ గనుఁగవ వ్రకు లొలుకు.
బస. పు. ౧ ౪౧౩ పం.

పవీరము. సం. వి. అ. న. ౧. హలము, నాఁగలి ౨. రంగస్థానము (కే. ని.)

పవుఁజో=పౌఁజు. (క. పవుజా త. పవుంజా.) (శ. ర.)

పవుఁజోలుతీర్చు=పౌఁజులుతీర్చు. (శ. ర.)

పవుఁజోలునేయు=పౌఁజులునేయు. (శ. ర.)

పవులు=పౌలు, పగులు. అ. క్రి. ౧. బ్రద్దలగు, భేదిల్లు.

చ. కవిసి యుగాంతదండధరుకైవడిఁ గోలు
మసంగి కుంభమున్, పవులఁగఁ దుండముల్
దునియఁ బ్రక్కలు ప్రక్కలు గాఁగ...
భార. భీష్మ. ౨. ౩౨౦.

ఉ. భవజలరాశి దాఁటుటకు భావజబాణయుతమ్ము పిచినం దవ్వు, ప్రవహణముల్ సమున్నతము పవ్వ వధూపచపర్యతాహతిం, బవిలిన దీన తాపకలభావము నొందిన మానిబాలిక, ప్రవరుల భావచిత్రములు వ్రాసినవారు కపోతపాలికల్. వైజ. ౪ ౧౫౭

ఆ. దివియు భువియు దెసలుఁ బవిలినగతి బ్రోయు, నిహతశేషులైన నిర్జరారు, లరిగి. భా. రా. యు. ౧౭౪౫

౨. భిన్న మగు, తెగు.

మ...దైతేయచ, క్రవిదారక్రకచక్రమం బయిన చక్రం బెత్తి తద్దేహముం, బవులవ్రైచినఁ దుంగ ప్రచ్ఛిన్నగతింబోవం బ్రకాశంబుగన్. ఉ. హరి. ౩ ౧౦౪.

పవ్వా. వి. బాన, వెడఁదమూతిగల భాండవిశేషము.

సీ...తతముఖభాండాఖ్య తనరు బాన, పవ్వ గంగాళము బిందెడ మనఁగను... ఆం. భా. ౨ ౨౪౬.

పవ్వళింపు=పవళింత. వి. (√ పవ్వళించే) పడుక, శయనము, పండుకొనుట.

గీ. చనుఁ బడుక పవ్వళిం పనఁగను శయనము. ఆం. భా. ౧. ౧౪౧.

పశవ్యము. సం. విణ. (అ. ఆ. అ) పశువులకు హితమైనది.

పశుఘాతము. సం. వి. అ. పుం. యజ్ఞార్థము పశువులఁ జంపుట.

పశుపతి. సం. వి. ఇ. పుం. ౧. శివుఁడు. ౨. పశులకాపరి, పశులసొంతకాఁపు ౩. పాశుపతదర్శనకర్త. ౪. అగ్ని.

పశుపల్వలము. సం. వి. అ. న. కైవర్తీముస్తె కైవర్తముస్త. కీ.

పశుపాలకుఁడు. సం. వి. అ. పుం. పశులకాపరి.

పశుపాశకము. సం. వి. అ. పుం. రతిబంధవిశేషము.

పశుపుఁడు. సం. వి. అ. పుం. ౧ పశులకాపరి, పశులపడయఁడు ౨. ఈశ్వరుఁడు.

పశుమక్షిక. సం. వి. ఆ. స్త్రీ. జోరీఁగ.

పశుమోహనిక. సం. వి. ఆ. స్త్రీ. కట్వి, కటుకరోహిణి కీ.

పశురజ్జువు. సం. వి. ఉ. పుం. పలుపు

పశురాజము. సం. వి. అ. పుం. సింహము

పశువడు. మి. అ. క్రి. యజ్ఞాదులయందు విశసింపఁబడు పశువగు (చూ. పశువఱుచు)

పశువఱించే=పశువఱుచే. మి. స. క్రి. (యజ్ఞాదులందు చంపుటకొఱకు) పశువునుగాఁ జేయు.

సీ ..అవని నోరులు, వీయట్లు క్రూరులై నృపతులఁ జెఱఁబెట్టి పశువఱించుచుఁ బశుపతి నుమేశు, వరదుఁ బూజించినవారును గలరె .. భార. సభా. ౧. ౧౭౭

గీ. ధారుణీసురముఖ్యు లధ్వరములందుఁ, బశువఱింపరె పశువులఁ బరమపుణ్య, గతులు గలుగఁగ వారికి...భార. అర. ౫. ౫౫. (యజ్ఞపశువునుగాఁ జేయరె అని భావము.

ద్వి. నిశిత ఖడ్గాయుధాన్వితహస్తుఁ డగుచుఁ, బశువఱించుచుఁ గొర్ల పాలుసేయుచును. బస. పు. ౬. ౨౨౦. పం.

పశువఱుచే=పశువఱించే.

క. తనయుఁ బశువఱిచి తద్వపుఁ, గొని వేల్చినఁ జూచి యార్తకరరీనాదం, బున నేడ్చిరి కడు నడలుంగఁ, దమమధ్యలు మాద్యోయును బతిన్నేహముగన్. భార. అర. ౩. ౨౧౫.

పశువు. సం. వి. ఉ. పుం.—అన్నిటి నొక్కరీతిని జూచునది — ౧ సింహాదిగవాదిజంతువు. ౨. ప్రాణి, జంతువు. ౩, మృగము. ౪. యజ్ఞపశువు, యజ్ఞమున వధింపఁబడు జంతువు. ౫ ఛాగము, మేఁక ౬. యజ్ఞముభేదము ౭ యజ్ఞోదుంబరము. ౮ ప్రమథగణము

పశుహారీతకి. సం వి ఈ స్త్రీ ఆమ్రాతక ఫలము, అంబాళపు పండు

పశ్చాత్. సం అవ్య. (దీనికిఁ దెనుగున వ్యస్త ప్రయోగము లేదు) ౧ వెనుకనుండి ౨ వెనుకకు. (వ్యతి. పురః) ౩ పిమ్మట, అవ్వల; వెంట, పిఱుఁద. ౪. కడపట ౫ పడమటి నుండి. ౬. పడమరగా, పడమరవైపుగా.

పశ్చాత్తాపము. సం వి. అ పుం అనుతాపము, తానుచేసినది తప్పని యెఱిఁగి దానినిగూర్చి పిదప దుఃఖపడుట

పశ్చార్థము. సం. వి అ పుం ౧ (దేహాదుల) వెనుకటిభాగము. ౨. రెండవసగము. ౩ పడమటిప్రక్క.

పశ్చిమ. సం. వి ఆ. స్త్రీ. పడమరదిక్కు

పశ్చిమము. సం. విశే. (అ. ఆ అ) ౧ వెనుకటిది. ౨. (దేశకాలములందు.) ౩. కడపటిది

పశ్చిమరాత్రము. సం వి అ. పుం. రాత్రి వెనుకటిభాగము, రాత్రి శేషభాగము.

పశ్చిమాధ్వరము. సం. వి. అ. పుం. ఉత్తర క్రియ.

గీ. అధిప నీ వింత వన్నిప్పు డడుగనేల, కాని
కార్యంబు చెప్పెదఁ బూని నీవు, కంసునికిఁ
బశ్చిమాధ్వరకార్యసరణు, లకట నడపంగ
వలెం దంటినయ్య యేను.
హరి. పూ. ౮. ౧౪౬.

పశ్చిమార్ధము. సం. వి. అ పుం. ౧ వెనుకటి భాగము. ౨. రెండవసగము.

పశ్చిమోత్తర. సం వి. ఆ. స్త్రీ పశ్చిమోత్తరముల మధ్యదిక్కు.

పశ్చిమోత్తరము. సం విశే. (అ. ఆ అ) పడమరగాను ఉత్తరముగాను నున్నది.

పశ్యంతి. సం. వి. ఈ. స్త్రీ. వాగ్విశేషము.

పశ్యత్. సం. శత్రు, చూచుచున్న

పశ్యతోహరుఁడు. సం విశే (అ. ఆ. అ.)—చూచుచుండఁగానే దొంగిలించువాఁడు—పచ్చికాఁడు, కన్నులయెదుటనే ప్రముచ్చిలించి కొనిపోవువాఁడు

వి. కమసాలివాఁడు

పశ్యత్ఫాలుఁడు. సం వి అ పుం, శివుఁడు, ముక్కంటి

పశ్యల్లలాటుఁడు. సం వి. అ పుం నొసలికంటి దేవర, శివుఁడు.

పస. వి (క. పాస త పసై) ౧ సారము, చేవ.

సీ. పాతాళమున నున్న ఫణిరాజుకో లల పసయెల్ల
రూపమై యొసఁగ ననఁగ.
హరి పూ. ౬. ౪౭.

మ. పస సంసారమునందు లే దొకటియున్
భావించి చూడంగఁ బుణ్యాసముల్లాసము
నార్తిదంబు... మల్ల భూ. పై. ౧౧.

సీ...ధరణీశ తాతలతరమునాఁటి, పాతఁ పంచా
రంబు పస లేదు పెట్టె నిది వృథా
థ్థూల ఏం దేది బలము...
దశా. ౪. ౨౦౬.

చ. తెనుఁగున దేటగాఁ గథలు తెల్పినఁ
గావ్యము పొందు లేదు మెత్తిన పస చాల
దంద్రము విశదంబుగ సంస్కృతశబ్ద మూఁదఁ

జెప్పిన నవి దర్పముం దలఁచుచుం బెట్టరు
పీనుల .. ద్వా ౧ ౩౨.

౨...అతిశయము, సమృద్ధి, ఆధిక్యము.

చ అగజ యారపి యొవ్వని వ్రాసెనో సుధా,
పరపస నీకుటో దయినభవ్యుఁడు దుర్లభుఁ
డెల్ల సృష్టిలోన్ ప్రభా ౧ ౧౩౬

సీ. మునీంద్రమానసం బండ్లు పసమీఱఁ గల్గించి
యించున కేల పుట్టించదయ్యె.
శృం ౧ ౧౧౧

ఆ అని దశాశ్వమేధ మంత్రయంబు తీర్థంబు,
పంచనదము కాశిఁ బసగలయని. వానికంటెఁ
బెద్ద వాతాపితాపన, చక్రపుష్కరిణి యసం
శయంబు కాశీ. ౭ ౨౩ కళా. ౧ ౩౩

౩ చాతుర్యము, నేర్పు

రగడ పొలఁతి ప్రేంకణంబు చూడఁ బుచ్చుఁ
బుచ్చడీకి మసలు, నెలఁత చైత్రమాసమున
జనించు నించువిలుతు పసలు
వరాహ ౩ ౯౨

పంచచామరము ఇనీ యినీ కొంగంబు నూడ
కిల్లు వెల్వరించినన్, వెస న్విసింగిపోవు సిగ్గు
పీసమంత లేదు నీ, దెసం బసల్ ఘటించె
దేర త్రిమ్మరీ మ తిల్లు వచ్చి సారె సారె
నన్నుఁ గార్లఁ జేయరాక పొమ్మికన్
విప్ర ౪. ౫౯.

విశ. ౧. ౮౧,

౪. స్ఫురణము

గీ మధువుఁ గాంతల పుక్కిటి మధువుఁ జెల్ల,
యీర్ష్యఁ బస నూపఁ బొగడపై వెలయ
దాన, విరిసెఁ బ్రొల్లిటి దళములు విరులు
జడిసె, దీన నగ్గల్పునకు నుబ్బి తేఁటు లార్చె
ఆము ౫. ౧౩౦.

సీ ..పస యన స్ఫురణంబు పగగుచుండు
అం. భా. ౩ ౩౦.

౫ శక్తి, సామర్థ్యము.

క. అపురా ధర్మవిశేష, ప్రవరులపస గానఁ
బడియెఁ... భాగ ౬ ౧౧౧

సీ...పెదక నీ శివ్వరు కాదుర లేగ,పార్థ దర్ప
మున నీపస గాన కె ప్టైదిర్చినవారిదోషంబు
గనిరొ ఫలము. రాఘవ ౪ ౭౧.

సీ ఆదిత్యపస యాఁచి హాలహాలంబున లోఁచి
హుతవహు గర్వ ముజ్జీగిలాఁచి
కళా. ౧ ౭౬.

౬ వలపు, (స్త్రీపురుషులకు పరస్పరముకలుగు)
ప్రేమము

క చిక్కనిచక్కనిచన్నుల, మక్కువయిల్లాలి
విడిచి మాయలు గలయీ,వెక్కసపు,మద్య
పానపు,డొక్కపసం దగిలి దుర్వ్యటుఁడ నై
చెడితిన్. భాగ ౬. ౧౩౬

గీ వలచివచ్చినయిల్లాలిబలె భరించి,పసఁ జిక్కిం
చి విలసవపాంథ నిజభు,జాపతిరంభముఖ
ములచవులు చూపె,విశ్వధాత్రికిఁ దిమ్మయ
యీశ్వరుండు వరాహ ౧ ౩౨

గీ అటువలె నిశాధినాయకుఁ డన్యమృగదృ,
గానుకూల్యాగ్రచిత్తుఁ డై యహరహంబుఁ,
దిరుగఁ దనమీఁద పస లేనితెఱఁగుఁ జూచి,
వసుమతియుఁ గాంచె జారాంకవాహనంబు.
హంస ౨. ౨౪౨.

౭ పరిమళము, వాసన

సీ. పన్నీటితోఁ గదంబముఁ జేసి పూసిన మృగ
నాభిపస రాచనగరు దెలుప ఆము ౨ ౭౫

గీ...అవ్వనజగంధి, మేనిజవ్వాదిపస కదంబించు
నొడలు, గడిగికొని... మను. ౨. ౭౪.

వ...పునుంగుపసం బిసాళించుగొజ్జంగినీటి తొత్తా
వియును భీమ ౧. ౧౧౭.

౮. ఒప్పిదము; అందము; కాంతి

సీ తెలిమెఱుఁగుపస మెచ్చి తలయూఁచు టొకిఁగి
మానక వర్ణ్య నేర్పు డెందములఁ గరఁచు.
ఆము. ౨. ౫౮.

శ. కలికి యొక్కర్త రాఘుని జగత్రయపావన
దివ్యరూపమం, గళపటుచిత్రగహాంబుపసఁ
గాంచుటయిక్ గటిఁ బూని మేఘూలా, వల
యము గేలఁగొల్వ మఱువక్...
దామా. ౮. ౧౮౭.

సీ. పసపపంటికి మంచిపస యొదఁగూర్పక
మానిఁడిపండ్లకు దద్ద యొసఁగినట్లు
రవిక. ౩ ౮౦

వ...మిరియంబు పెరిమయు, బహుపుపసయు
శొంఠిసొబగు నావరే వయు...
కాశీ. ౪ ౧౭౫.

గీ. అసమసాయక జనకాభ నతిశయించి, పసిమి
పొద్చినపచ్చికపస నదంచి
ఉ రా. ౬ ౧౮

౯. విధము, పద్ధతి, రీతి

సీ తమవిహారముల నాదట రాలుపేటికాకుసుమ
ముల్ వడగండ్లపస వహింప
ఘటికా. ౨. ౧౦౨.

ఆ. చనుచు నుండి తనదుసంగీతచాతురి, గరిమ
పసకు మున్న సరసిజాక్షు, చెలువ లాత్మ
మెచ్చి సలిపిన యట్టిప్ర, శంసచందముల
ప్రసంగ మైన. కళా ౨ ౮౦ ప్ర. భా
౧. ౪౦.

౧౦ బండాలము, సామగ్రి గ్రా.

౧౧. (బ) చతురోక్తులు

ఉ ఈ నయగారిపుం బ్రియము లీపస లీనెంగ
మిచ్చుమాటలే,లా. పారి. ౧ ౧౨౫.

జ. పసగరగొను, పసచెడు, పసదనము¹, పస
దప్పు, పసపడు.

పసందు. వి. సొగసుఁ దనము, అందము. (శ. ర)
విశే. (హిం. పసంద్) చక్కనిది, మనోజ్ఞము.

గీ. పుత్తికలును నిండువన్నెలు బొదలు పద్మలును
పొదిలియల్లి హంసవల్లులును రంగవల్లి బొద
లును సామంతవళులు నసఁగఁ, దనరెడు
పసందుపటములు గొనిరొ పెలకు.
హంస ౫. ౩౫౫.

పసగరగొను. స. క్రి (పస + గర + కొను)
పీడించు, పాయఁజేయు

కి. పసులకు నొడ్డినవలయై, మసఁగిన యవ్వాన
పశుసమాజము వెల్లన్, బసగరగొని యంతటఁ
బోక సమస్త ప్రాణిబాధకంబై పేర్చెన్
హరి పూ. ౪ ౧౬౪

పసచెడు. స. క్రి (√ పస) రూపుమాయు,
నశించు

చ పసచెడ కేల యుండు హరిపాద పరిష్కృతి
సేయ నాపదల్... భాగ ౭. ౩౮౩

పసదనము¹. వి (సం ప్రసాదనం. క పసా
యన) ౧ పారితోషికము.

గీ యజ్ఞవాటంబుఁ దక్కుటి యాలయములు,
లలితభంగి గమ్యములు సలక్షణములుఁగా
నొనర్చినశిల్పిని కాయమునకుఁ, బసదనం
బిచ్చె సంతసం బెసక మెసఁగ
శాం అశ్వ. ౮ ౧౩౯.

గీ. ఇంతటన మెచ్చి వీరి సుర్వీశ్వరుండు, పస
దనం బిచ్చి మన్నుట పాడి యింక
హరి పూ. ౯. ౧౧౩.

ద్వి కరివరాహాజరూక్షకములఁ గస్తూరి పరగ
నిచ్చినఁ దనభామిని కిచ్చి, పరువడి వారికిఁ
బసదనం బొసఁగి
ద్వి. హరిశ్చ. పూ. ౬.౩౪.

౨. (సం. ప్రసాధనమ్ క. పసదన) అలం
కరించుట.

గీ ..పెలయును బసదనము నై సేత యనఁ బ్రసా
ధనము. ఆం. భా. ౨. ౧౮౬.

పసదనము²=పసాదము. వి. అన్నము.

సీ. బువ్వ మెతుకు కూడు బోన మారెము పసా
దము వంటకము పసదనము బాతు, సాద
మోగిర మన జరుగు నన్నము పేళ్లు ..
సాం వి. మాన. ౨౨.

పసదప్పు. అ. క్రి (పస + తప్పు) క్షీణ మగు, చెడు

సీ. పదఁతి నా వేదసంపద రేల పసదప్పె నింతి
నాశాస్త్రంబు లేల తూలె.
వరాహ. ౧ ౯౭

పసనారు. అ. క్రి (√పస) ౧ ఒప్పారు.

సీ. రమణీయశృంగారరసమునఁ బసనారుమురి
పెంపు వలపుల మొలకవోలె విక్ర ౬. ౪౪

ఉ. అంటినఁ గందు మేనుఁ బసచారెడు జవ్వన
ముస్ హరి ఉ ౮ ౭౧.

పసను. వి (శ పేసను-వృత్తియం దంత్య వర్ణమునకు ఇకారాదేశము) ౧ అందము, చక్కఁదనము.

సీ. నక్తంచరీలోచనంబులపోలికె నసితోత్పలం
బులపసను బొలియ
భా రా యు ౧౪౩౧

౨. ఎఱుపుమించిన పసుపువన్నె. (శ. ర)

క. కుసుమం బొద్దినవిధమునఁ, బసుపున వార్తించి
నట్లు బంగారమునం, బస నిచ్చినగతి సంధ్యా,
వసరంబున నింగి యరుణవర్ణం బయ్యెన్.
సైమ. ౭ ౧౫౮.

౩. వర్ణము, రంగు.

ఉ. అంతటఁ బండి పచ్చపస నైనదళంబులు
రాలె.. చమ. ౧. ౪౩

విశే. ౧. సుందరము, అంద మైనది, బాగైనది.

సీ. విశదవీరజపత్త్రిమకరందరసధాటిఁ బసని
పూవులఁ గృపాసము దొలఁక.
విక. ౨. ౫౮.

ద్వి. పసుపు నిమ్మల గిరిప్రజ పసు పేరఁ, బస
నుగా నిర్మించెఁ బట్టణం బొకటి.
రం. రా. బాల. ౩౩. పా. ౫ పం.

ద్వి. అసమానజయకరానల్పశిల్పములఁ, బసను
గాఁ దీర్చిన పసిఁడికంబముల.
రం. రా. ఉ ౩౪. పా. ౧౬ పం.

ద్వి ఇప్పుడే పంపువాఁ డీర్ఘకముల్నె, మసలక
తెప్పించి మందు పోయించి,పసనుగా నొన
రింపు ప్రాణదానంబు. ద్వి హరిశ్చ ఉ
౧౯౨౦ పద ౧ ౪౦. పా. ౧౨ పం.

౨. ఎఱుపుమించిన పసుపువర్ణము కలది

ద్వి పసని మొగంబులు పసిఁడియద్దములుగా
గురుకుచములు పూర్ణకుంభములుగ
కు. సం. ౧౨ ౯౭౫

గీ ప్రియము కోళ్లిల్లఁగా సమర్పించె గార్కి పసని
పరొక్కుద జాతి దోఃపల్లవమున, భాను
దీప్తుల నీరారి ప్రన్న నైన, పృథులమందా
కినీపద్మబీజమాల హర. ౩ ౮౭

౩ నిర్మలము, స్వచ్ఛము.

సీ. క్రొమ్మించుపస గ్రమ్మకొనఁ గెలంకులఁ
జిమ్మ పసనిరత్నపుసొమ్ము పరిధవించి.
రాజ చ. ౨. ౧౨౬.

సీ....పం పైన చిల్వరాపఱపుపైని గీ. పసని
కుబుసంబు చలువదుప్పటి వసించి
దశా. ౪. ౧౦౩.

౪. మృదువైనది, మెత్తనిది.

చ ఒసపరి జాణఁ డొక్కఁ డొకయుగ్మలిచేరువ
మాటుకట్టఁగాఁ, బసనికురంగికాపలలఫాలి
నిశాధరపల్లవంబు పైఁ, బసిగొని చేరఁబట్టి
మునిపండుల నొయ్యన నప్పళింపఁగా.
సైమ. ౬. ౧౩౩.

శ్లో. మృదువ్యంజనమాంసఫాలికాన్.
సం. సైమ. ౧౬. ౭౨.

సీ. బంగారుపస మించు పసనిపుప్పొడిరేఖఁ
జూపట్టుపూపట సొబగుతోడ.
కళా. ౩ ౨౦౪

౫. పరిపక్వ మైనది, చక్కఁగా పండినది

క. పస నగు సంతానవృక్షఫలము గరుణతో,
వసుమతికి వాసుదేవుం, డొసఁగెన్.
దశకు ౨ ౧౯

ద్వి. పసనిపం డుండఁగఁ గసుగాయ దెంచ
పండితా పురా. ౧౬౦ పె

జా: పసవారు

పసపడు. అ. క్రి (√ పస) అభిలాష పడు, వాంఛించు

ద్వి. కుసుమవాసనచెప్పఁ గూడునే కేఁటి, పస
పడి తిరిగెడుతాగు భావించి, రసికుఁ డై
శివభక్తిరసమగ్నుఁ డగుచు
ప్రభులిం ౪ ౧౧౧ పా. ౧౧. పం

పసపాడు=పసుపాడు. అ క్రి (పసపు+ఆడు) పసుపు పూసికొని స్నాన మాడు; పసపు పూసికొను

మ...పసపాడి పొగడపుఁబాదం బొప్ప జెం
బ్బడి, గ్గియనీ రచ్యుతమజ్జనార్థము కిటి
గీలించి... ఆము ౧.. ౫౬

ద్వి. కొమ్మలు పసపాడి కోరి నీరాడి, కట్టిరి
పుట్టముల్... ద్వి. పరమ ౫ ౪౩౮. పా

పసపార్చు. స. క్రి (√ పసపాడు) ౧. పసుపు పూసి స్నానమాడించు; పసుపుపూసికొను

క...గుత్తంబు లగు మిగుల మెత్తని జలపోఁతి
తోలు పట్టెదలు మెండల నెమరం బసపార్చి.
మనుచ. ౪. ౨౮

ద్వి. చెన్నుగాఁ బస పార్చి చేయుమజ్జనము.
బస. పు. ౩. ౩౪౦ పం

పసపు=పసుపు. వి (క. పచప్పు) హారిద్ర, పసుపు.

గీ. పసపు పసు పసంగ, పఱుపు హారిద్ర...
ఆం. భా. ౨. ౫౫.

క పసపు నలుఁ గిడి రైదువ, విసరుచూలాలిత
నలు పెండ్లిపెద్దల యాజ్ఞన్.
మను చ. ౫ ౫౬. ౫. ౧౦౨.

గీ. కలిమి ముద్దియనిద్దపుఁ గమ్మ తేని, పసపు నిగ్గు
లటంచు పేర్వఁబుపలేక, కటికటంబునఁ
గట్టువ కనకపటిక, వింతరుచి వచ్చె నని
కింద్రుడు శాంతినిధులు. దశా. ౩. ౧౫౦.

జా: పసపాడు, పసపార్చు, పసపుగన్నేర్లు, పసపుముద్ద.

పసపుగన్నేర్లు. వి (√పసపు) ధాన్యవిశేషము.

వ. పసపుగన్నేర్లు గుత్తిబలుగుత్తులు రావిపూ
రాజనాలు... ప్రబంధ. ౧౧౨.

పసపుముద్ద=పసిరిక. వి (√పసపు) పచ్చపిట్ట, పక్షి విశేషము

గీ. పసపుముద్దయుఁ బాలయు బచ్చకొక్క,
పసిఁడికం కెయుఁ బరజయుఁ బసులంపోలి,
గాఁడు నసువానిపై జలకట్టియలను, బంచి
క్రుంచియు... రవికి. ౧ ౧౧౫. ౧. ౬౪.

పసరము. వి (సం పశుః ప్రా. పసు.) పశువు, గొడ్డు, గోమహిష్యాది

సీ. గోమహిష్యాదుల సామముల్ పసి తొక్కి
తొడుకు పసరము గా నదరు.
ఆం. భా. ౨. ౨౬౧.

చ. పసరపుటెంపపోవులను బందులదొక్కలఁ
గుక్కగుట్టలన్... భార. శాం. ౩. ౨౭౪.

క. కదవఁగ కోళ్లు పసరము, నడిచిన కొక్క
కులఁ చెయ్యి నడుమ వలయునే.
భార. ఉద్యో. ౩. ౯౧.

క. పని యటఁ బసరపు రక్కసు,లను బయికొని
దోసకారులారా కడుఁగ్రొవ్వునఁ గలఁచితి
రిపాన్నిళ్లను, బనిపడి జగమెల్ల నింకఁ బఱ
పక తిలుఁడే. నీలా. ౩. ౪౨.

పసరించు. స. క్రి. ౧. చెప్పు, పలుకు, రచియించు.

ద్వి. బసవన్నమహిమ కుంభద్భక్తియుక్తిఁ, బస
రించితిని గద్యపద్యాదికృతుల.
పండితా. దీక్షా. ౪. పా

ద్వి. బంధురతన్మహాభక్తకమహిమఁ, బసరింపు
మసమనాశ్చాటవశక్తి
పండితా. దీక్షా. ౪. పా

క. వ్యసనంబులు విడువక యా, నసము విశా
రంబుశల్ల నశియింపక ము, న్నెస ఫల
రాగప్రమాటలు, కొసరక పసరింతు రేలకో
హీనమతుల్. శివయో. ౬. ౧ ౧౩౦.

౨. వ్యాపింపఁజేయు.

ద్వి. బసవచరిత్ర మివ్విధమతిలోనఁ, బసరింతుఁ
దత్కథాప్రౌఢి యెట్లనిన.
బస. పు ౧ ౧౫౦

అ. క్రి (క పసరిసు సం. ప్రసరించు)

౧. వ్యాపించు.

సీ. పాదశల్లఁ గార్కొని పారిఁ బోరిఁ బస
రించెఁ బ్రాసంగువరిచేలఁ బసలు మించె
అచ్చ రా. కిష్కిం ౬౯.

౨. పొంగు.

ద్వి. నీ యతులితదయాన్విత దృష్టి యిట్లు, నా
యందు, నాఁటికోనలు పసరింప
బస. పు. ౩ ౭౭౬. పం

౩. ముందరకుఁబోవు.

ద్వి. పసలి రొండొరులతో మాట లాడుచును,
పసరించి శిరగిరిఁ బ్రణుతిసేయుచును.
పండితా. పర్వ. ౩౫౬. పా.

౪. చలించు, చంచల మగు.

క. అసమానంబు నుకల్పిమా, రసగంధస్పర్శ
రూపరహితం బసటం, బసరించు నింద్రియము
లకు, తనంబు గా కొండఁ బరమతత్త్వము
బ్రహ్మ. భార. శాం. ౪ ౧౩౪.

౫. భావించు, విచారించు.

ద్వి. ముక్తికి రాజుఁ జూ ముద్దియ సేమ, భక్తికి
రాజను బసవఁ డీక్షింతఁ, బసరింపఁ బింగ
పట్టభద్రుండ, బసవండు సద్భక్తి పట్ట
బద్ధుండు. బస. పు. ౨. ౭౨౧ పం.

పసరిలు=పసరించు. అ. క్రి. ఆలోచించు,
భావించు

చ అనురు లవశ్యవధ్యు లని యాడినకాడ
మహీశ రేమ, ద, ద్వ్యసనము నిర్ఘ
యించితి భవత్కృప యేటికి నిట్లు పీరిప్పై,
సెనఁగెడుకృష్ణుతోఁ దగు నె పెనఁగంగ
నాకింత బుద్ధిలోఁ, బసరిలి చూడుమా
హరియు భర్గుఁడు నా నొకఁడో విభిన్నులో
హరి ౬. ౭. ౧౫౭ (క్రొత్తప్రతి పా.
పసరిచిచూడు చి ని పా పసరిడిచూడు.
శ ర ప్రాఁత ముద్రి. పా)

పసరు=అసరు. వి (క పసురు. త పచ్చు)

౧. ఆకురసము

గీ. తరుణశైవాలజలజపత్రములు వోడుమ,మరక
తచ్ఛాయ బోల్పఁ దత్పరిఖజలము కోట
బంగరు సేయుటకొ అను మున్ను బ్రహ్మ
పిడిచిన మందాకుపసర రసంగ అను. ౨. ౭.

క. అనుటయు రసలింగమువిడు, తనవక్త్రమున
బ్రేఁప సజ్జదంతపుబరణిన్, నినిచిన యేకపస
రిది యది,యని చెప్పక పూసెఁ దత్పదాంబుజ
యుగళిన్ మనుచ. ౧. ౪౭.

౨. ఆకుపచ్చనిరంగు.

క. పొంగులు విరిపొందకేఁడిమి,నిగుడ కుశ్రేణి
పసరు నింగి న్నిండన్, పొగడెఁ బ్రణ హరిత
వాజులు,గగనమణిస్యందనంబు నగదిపోవ
యామునదున్. అను. ౪. ౧౨౭.

౩ వీర్యము, రేతస్సు.

సీ...పర రస వీర్య పెంపున్నఅం. భా. ౨. ౧౩౧.

విణ. ౧. ఆకుపచ్చనిది.

గీ. గూండ్లకై కాలిమంజరు ల్గొనుచు మాఁగి,
యంబరంబునఁ బచ్చకరాశి వోలెచెఁ,
బసరుటాంటాంటియాకుతోఁ బండఁబాతి,
ఛేదళయమున వెగసిన చే లనంగ.
ఆము ౪. ౧౨౭.

సీ. పసరుపట్టుమీఁజారుమిసమిస లుఱుతెకాళ్ళ
లుంగుటంగికి వింతరొయిఱుపు నింప.
శుక. ౧. ౧౭౦

౨ పసరువాసన గలది.

(చూ. పసరుఁగాయ)

జః పసరుగాయ, పసరుకొను, పసరుపాఱు, పసరుమొగ్గ, పసరుతొక్కలపక్కి, పసిరిక, పసిరికపాము, పసిరికమొగ్గ.

పసరుఁగా(కా)య. వి (పసరు + కాయ) పసరువాసనగలకాయ, లేఁతికాయ

చ. క్రమమునఁ బిందెలం బసరుఁగాయలఁ
గాయలు దోరపండులున్.
హరి పూ ౭. ౬౨.

పసరుకొ(ర్కొ)ను. అ క్రి. (√పసరు) పసరు వాసన గలిగి యుండు

సీ మును వనలో దమిఁ బట్టి ముంగాళ్లమొక్క
జోదనలఁ బీలిచి పసర్కొనిన బిడిచి
ఆము. ౫ ౧౧౪

పసరు(వా)పాఱు. అ క్రి. (పసరు+పాఱు) పసరువర్ణము కలిగియుండు, ఆకుపచ్చపడు

వ...కొదమపసరు తొక్కల పక్కిడాలు
ముక్కలించి యమియంజాలుచాయ లేర్పడం
బసరుపాఱునదియు. . భీమ. ౨. ౫౫.

సీ. లేఁత లేర్పడఁగ వర్ధిలి పెద ల్పయి రెమ్మ
పసరువాఱుచు నిక్కఁ బసరు కప్పు.
మనుచ. ౬. ౨౪.

పసరుమొగ్గ. వి. (పసరు+మొగ్గ) లేఁతమొగ్గ.

సీ. కలిగొట్టు పసరుమొగ్గలఁ గోర్కిపాలిపోవు
మనుపటి మొల్లల మూఁగునదియు.
పారి. ౩. ౫౧.

సీ పసరుమొగ్గ యనంగఁ బసిమొగ్గ యనఁగను
ద్వారకసాము మై మీఱుచు...
ఆం. భా ౨. ౪౦.

పసరుతొక్కలపక్కి. వి (√ పసరు) చిలుక
భీమ ౨. ౫౫

పసలము=పసరము. (శ. ర.)

పసలారు. అ. క్రి. వృద్ధిజెందు, సమృద్ధ మగు.

ద్వి బసవని శరణన్నఁ బసలారు కీర్తి బసవని
శరణన్న ఫలియించుఁ గోర్కి.
బస. పు. ౧ ౧౦౦ పం.

పసలుకొను. అ క్రి అతిశయించు.
భాగ. ౧. ౩౬౭. ద్రా.

పసలుసేయు. స. క్రి (పసలు+చేయు) వృద్ధిపఱుచు

గీ పసుపుచుఁ జాయ మైకాంతిఁ బసలుసేయు,
సేవకంబులు చనుదోయి నిగ్గుఁజెనక, ద్రవిడ
బాల విలాసినీతతులు మెఱయ, నిరిఁ బట్టైన
కాంచికాపురమునందు విక్ర ౪ ౧౧౬.

పసాదము=పసదనము. (సం ప్రసాదః. ప్రా. పసాదో.) అన్నము, వంటకము

వ .చేరెఁడు బియ్యంపు పట్టిపసాదంబులు కల
మూన్నంబులు కలవంటకంబులు .
ప్రబంధ. ౧౧౨.

క ఇంతకు మీకోడం ద్రోన, రింతువు భోజనము
సాపుఁ బ్రియ మయ్యెడు మీబింతిఁ బసా
దముఁ గొనఁగా,సంతసపురమునకుఁ బోద మరు
దెం దనిరొంబ్. భోజరా. ౩. ౪.

పసాదముగొను = భోజనముచేయు.

జః పసాపడు, పసాపాటు.

పసాపడు. స. క్రి. (పసాదము + పాపడు-శ. ర., పసాదము + పడు) భుజించు, తిను.

క. కడయక తోఁ దది గొని తన, పడఁతుకలకుఁ
బంచి యిడిన బా గొప్పఁ బసా, పడి యమ్మె
లుఁగుంబోఁడులు, కడుపులతో నుండి
కెలమి గడలు కొనంగన్.

అచ్చ రా. బాల ౪౫.

సీ. ఏఁ బసాపడి తోఁట కేతెంచునందాఁక బని
సేయుఁ డాఁ బసాపడను బోదు

వైజ. ౨. ౧౨౭.

పసాపాటు. వి. (√పసాపడు) భోజనము,

గీ. కెలఁకి సుకుమార మైనది నీదు మేను, తోఁట
పని చేయఁజాలదుఁ బసాపాటు మాను, కరము
మాతోఁడిలంక నీ కరణి నుండ, నోపుదే
యన్న నతని క య్యబలి యనియె

వైజ. ౨. ౧౦౯.

పసారము¹ = పసారు, పచారము. వి. (సం. ప్రసారః, ప్రా. పఆర క పసార) అంగడి, దుకాణము.

క. అప్పురవీథిని జనుచోఁ గప్పురము జవాది
యగరుఁ గస్తూరియును బెస్, గుప్పలుగ
నుంచి యమ్మెడు, గొప్ప పసారములఁ
గాంచె గురుఁ డొకచోటన్.

రాజ. వి. ౨. ౯౦.

చ. సరకుల కేఁగి పేసరఁ బసారముఁ బెట్టిన
పెట్లఁ గూడి కే, సర

వేం. పంచ ౧ ౪౪3.

పసారము². వి. తళుకు, జిగి.

ఉ. బందరువారి పాపిడిని బైట పసారము కాని
యంతలో, బుం దటు...

శ్రీ. దా. పేరి. ౫3.

పసారు. వి. (హిం. బజార్.) అంగడి.

గీ. కేరులా కొమ్మ పేసురుకోరలాగ వ,
సారులా చొక్కటపురాశి జారుగా క,
టారులా తీరులా గొనబారు సార, ప్రోలి
దొయ్యార పేరికెఁ జాదగ నరిది.

అచ్చ రా. బాల. ౩౪.

పసి¹. వి (సం. పశుః త. పసు) ౧ ధేనువు

సీ. పసి యీన ధేనువు పవన మెసలగు

ఆం. భా. ౩: ౪౪

(ఈ యర్థమున, బ. వ. అని క ర)

గీ. అక్రూరుఁ డాడ్డి చేరి కుంభాండుఁ దధిప వరుణు,
పాల నున్నవి బాణుని పసులు...

హరి ఉ. ౯. ౨౪౫

ద్వి. ఎసఁగ యుద్ధములందు నిష్క్రియకులలు,
పసుల బ్రాహ్మణుల జంపఁ దలంప రెండు.

రం. రా. బాల. ౪౯ పా ౧౨ పం.

క. పసివిభు గలిగి పెలుఁగొందుచోఁ, బను
లన్నియును మంధలయందుఁ బ్రసరించె నృపా

భాగ ౧౦. పూ. ౧౪౪

౨ గోగణము, ఆలమంద.

క. ఉత్తరుఁడు సత్వరంబుగఁ, దత్తనువున
మణువు దొడిగి తానును బొల్పోఁ, దార్తం
బగుకంకట మిడి, చిత్తము పసి గ్రమ్మ
ఱింపఁ జిడిముడిపడఁగన్

భాగ. విరా. ౪. ౪౦.

క. వాణీవిభవమున నతి, ప్రేణన కొబరించి
యిట్లు బ్రిదులఁ దలఁచె దా, బాణుపసి
కొనఁగ కూరక, ప్రాణత్రాణంబు నీకు
బడయఁగ వశమే. హరి. ఉ. ౯. ౨౩౪.
వరాహ. ౫. ౬౫.

3. గ్రామ్యపశువులు. (గోమహిష్యాది.)

సీ. గోమహిష్యాదులజాడను ల్వసి తొల్లి
తోడుకు పసరము నా నదరు...

ఆం. భా. ౨. ౨౨౧.

క. పులిఁ బసులు వాఱినక్రియ, నలవుఁ జలము
పెగ్గ విడిచి యట్లొక్కనికిఁ, ద్రుల్ల కోర్వక
విఱిగినపు, క్రుల సే మని విందు సేన
లోయక యింకన్ భార ద్రోణ ౪. ౨౦

చ తెఱుఁగనిధాన్యముల్ పసుల దాటులు
దోటలఁ గట్టుపందులున్...తెఱచుగ నీను
గోడిగలఁ దత్పురిశూద్రుల కొప్పు సెప్పు
డున్. విక్ర ౧ ౮౬

క. మసమసక నదుర్యో దిక్కులు, పసి గ్రేపుఁ
దలంచి తిరుగఁబడెఁ గూండ్ల కకుం, తస
మాజము కలకలము లె, గసె పెదవెదకెన్న
మొగిచెఁ గమలవనంబుల్.
జై. భా. ౨ ౧౦౧

౪ సింహము; ఆవు మొద లగు చతుష్పాజ్జంతువు

సీ .సింగంబు మొదలుగా నావులు మొదలు
గాను పసు లనఁదగు
ఆం. భా. ౨. ౨౬.

జ: పసికోలపుగొరడాలు, పసిగాఁడి, పసిగాపు¹, పసిదిండి, పసిబిడ్డ², పసులకాపరి, పసులమారి, పసులవాఁడు

పసి². ౧. వాసన, తావి

చ కుసుమపుగుత్తి చూచి యొకకోమలి డగ్గఱి
కోయఁ బోయినన్, బసిబడి నందు నున్న
మధుకుంబులు వచ్చి ముఖంబుతావికిన్, ముస
రఁగఁ .. భోజరా. ౩. ౧౮౬.

౨. పశ్వాదులమీఁది గాలి

క. పసిబడి మాటికి మాటికి, వసుధాస్థలి మూరు
కొనుచు వదసాంచల మూ,కసమున కెత్తుచుఁ
జలిగొని,యినుమంతయుఁ జిక్కకుండ నింత
యుఁ గ్రోలెన్ వరాహ ౧౧ ౨౩.

సీ పసి యన ధేనువు పరఁగ నెసఁగు.
ఆం. భా. ౩. ౪౮.

జ: పసిగొను, పసివట్టు.

పసి³. వి. (క. హుసి. త. పచి.) తుత్తు, ఆఁకలి,
కా...,అ,చండాలేతరశిలఁ దుత్పులకై రై
చాండాలిక నిమ్ముఁటుచున్, గుండె న్నిరుగ
కొండ గాలి పసికాఁకుం జూడ కాగ్రాష్లా
ముష్. అము. ౬. ౮.

పసి⁴. విణ (క పసు, త పచుం) శైశవదశయం దున్నది, లేఁత
(చూ. పసిబిడ్డ, పసిమొగ్గ మొ.)

జ: పసికందు, పసిగాపు², పసినాఁడు, పసిపాప, పసిబిడ్డ¹, పసిమొగ్గ

పసి⁵. విణ (పసిమి శబ్దమునకు వృత్తియం దంత్యవర్ణము లోపింపఁగా మిగిలినది) పచ్చనిది.

సీ. భామ నీ పాలిండ్లు పసినిమ్మపండ్లంచు
నీటుగాఁ గొనగోట మీఁటు నొకట
కృ. శతం. ౩. ౪౨.

పసిండిసీటిబ్రాఁత. వి. (√పసిఁడి) ద్రవరూపమగు బంగారముతోఁ జేసిన చిత్తరువుపని.

సీ నెతిక వట్టి పసిండిసీటిబ్రాఁతచెఱుంగు వెలి
పట్టు రహిఁ గట్టె వెలఁది యొకర్తు అము.
౬ ౧౨౭ (బంగరుజలతారు అని భావము)

పసిండిబొజ్జదొర. వి. (√పసిఁడి) హిరణ్యగర్భుఁడు, బ్రహ్మదేవుఁడు

ఉ...పసిండిదొరబొజ్జకైన నిసుం గొనియాడఁ
బోలునే. అచ్చ. రా. బాల. ౧౫౪.

(ఇట్లే పసిఁడిబొజ్జవేల్పు మొ.)

పసిఁడి = పయిఁడి, పహిఁడి, పైఁడి. వి.—పచ్చదనము కలది—౧. బంగారము, స్వర్ణము.

సీ శృంగారకుసుమంబు చిన్నచుక్కలరాజు
పసిఁడికొన్నెరవిణ పలుకుఁదోడు.
శైవ ౧. ౫.

క. మండూకమకరకచ్ఛప, గండూపదధులికుళీర
కలహంసకా, రండవబకముల వెండిఁ
బసిండిని గావించి గంగఁ జదువుదురు
వ్రతుల్. కాశీ. ౫. ౫౩.

సీ. మెఱుఁగులగతిఁ జూపు మెఱుఁగుఁ గన్నుల
చూపు పసిఁడికమ్ములమీఁదఁ బరిఢవింప.
విక్ర. ౪. ౧౩౯. దశా. ౬. ౧౪.

౨. ధనము.

సీ. బహువస్త్ర స్త్రీజన కల్పవృం దాదితం బిడి
పసిఁడికై తా వానిబంతిఁ గుడిచి
ఆము ౬. ౬౯ ౨ ౨౨.

౩. ఒక విధమగు బంగారు నాణెము

ఉ. భావజవిభుఁ డెలిచుకవిక, సేవకతతి కెడరు
దీగ జీతము సేయం,గా జాలిఁ బోసెనపసిఁ
డుల, ప్రోవులు వాఁదమ్ము తెలమిఁ బూచె
టెంకం గై కు సం ౪ ౪౪౭

సీ. మానినీమణికికి నిదానంబు పతిభక్తి భాగ్యకుఁ
బతిదయ పసిఁడిమూట రుక్మాం ౪ ౭౨

౪. స్వర్ణాభరణము, బంగారు నగ

సీ. ఇందు గీసినకీలి నించుకించుక చేరి గిలుచాడు
దల్లిపైఁగల పసిండి పాండు ౩ ౧౬

ఉ. అంచితహారవల్లి వలయాభరణంబులుదక్కఁ
ద్రోయుఁ జిల్మంచుఁ బసిండి .
ఆము ౧ ౬౧

౫. బంగారు జలతారు, బంగారు సరిగ

గీ. పసిఁడికమ్ముల యందంపుఁబట్టుచేలఁ కొంగు
చాటున వత్తిల్లు కుచభరమున హం౫ ౪ ౧౧

సీ. కరిచర్మమటుపెట్టి కటిసీమఁ బసిడిఁకమ్ములఁ
బొల్పు చెలిపట్టు, వలగగట్టి
జాహ్నవీ ౧ ౧౩౧

పసిఁడిపప్పు=చాయపప్పు, ఒలుపుఁబప్పు.

చ. విశాల యజ్ఞస్రమం గుతపవేళ క్షుధార్తుల
కోటిఁ గూర్చి శ్వేత సెసరుపెట్టి వండుకల
ధాతిపుఁగూడు పసిండిపప్పు భోజన మిడి...
పాండు. ౨. ౭౬.

ముంగొంగుపసిండి = (ముందువైపున ముందుకొంగున ముడిచిన బంగారము) అతి సులభము.

ఉ. ...ముం, గొంగుపసిండి భక్తులకుఁ గోర్కులఁ
పంట జగంబులందుమా, మంగళ శైలవల్లభ
పమం బగు దైవము లేదు చూడఁగన్.
అని. ౧ ౪౨

పద్మారవన్నెపసిండి = ప్రశస్తమైన బంగారము, అపరంజి.

ఉ. ..పద్మా, గ్వన్నెపసిండితోఁడి నౌర వచ్చు
నృపాలుని యరిగెన్ బులన్ ..శైవ.౬.౫౦

ఉ. పున్నమరేలఁ దమ్ముగము పొంతనె పో శిఖ
రాళి దాఁకి వి, చ్ఛిన్నగతిన్ సుధారసము
చింది పయిం గిగవాలు నంతనం, డిన్నెఁ
పన్నగిల్లు నది నిక్కము గా దని లేని యా
పదా, గ్వన్నెపసిండి మేడలకు రాఁ బగి
రమ మిల సౌధనామముల్ విజ వి ౧. ౬

పసిఁడికంటి=పైఁడికంటి. వి (√ పసిడి) పక్షి విశేషము

గీ. పసుపుముద్దయుఁ జాలయుఁ బచ్చకొక్క
పసిఁడి కంటియుఁ రసిక ౧. ౧౧౫.

పసిఁడికాయ^{1}. వి. (√ పసిఁడి) - హేమదుగ్ధకము = బంగరువంటిపాలు కలిగిన చెట్టుకాయ, మేడికాయ, (పొత్తినూలికాయ అని శ. ర. ప్రా)

ఆ. కమల నాభుపదముఁ గననివాని బ్రదుకు,
పసిఁడికాయలోని ప్రాణి బ్రదుకు.
భాగ ౨ ౫౧

ఆ తా నవంగ నెవరు తనవా గవంగ నెవరు,
తెలిసి తెలియలేరు తిక్కనరులు, యరవి
పసిఁడికాయ పురుగు పద్ధతి గాఁగ...
వేమ. ౧. ౧౭౬

పసిఁడికాయ^{2}. వి (పసిఁడి) పుట్టుఁబుర్వ గూఁడు. (చి. వి.)

పసిఁడికుండ=పయిఁడికుండ. వి (√పసిఁడి) ౧. బంగరు కలశము. (శ. ర.) ౨. దేవాలయాదుల సంబంధి శిఖరములపై బంగరు కలశము.

పసిఁడికొండ. వి. (√పసిఁడి) కనకగిరి, మేరుపర్వతము.

ఉ. కొండ దని చేర్చుతోఁ బసిఁడికొండ ధరా
ధ్రుల కెల్లఁ బంచి యీ, కొండుట...
సైమ. ౧. ౫౧.

ఆ. కొండకోఁడు చూవ కొండమూఁకుర యాలు,
కొండ యిల్లు పసిఁడికొండ విల్లు, కొండ
వంటిదొరకుఁ గుంటెన వడుకురా...
వేమ ౨. ౨౨౨

పసిఁడిగట్టు. వి (√పసిఁడి) బంగారుకొండ, మేరుపర్వతము.

ఆ. ఇట్టిరాచపట్టి యొనసినప్రేమ నీ, చెట్టఁ బట్టఁ
బసిఁడిగట్టుగన్న, నేదపగిది మదిఁ బ్రమో
దంబు గాంచితి, నింతకంటె శుభ మ దెద్ది
నాకు. పె శకుం ౩ ౩౮

గీ పసిఁడిగట్టున కొకవింతపసిమి నించి, తెలిపెఁ
గడసావిముదుసలితెలపరొయింద
పారి ౪ ౪౩.

(ఇట్లే పసిఁడిగుబ్బలి కెం.)

పసిఁడిగద్దియ. వి (√పసిఁడి) బంగారుపీఠము

వ...కడవన్న పసిఁడిగద్దియ నధివసించి...
దశా ౧ ౧౪.

పసిఁడిగేదఁగి. వి. (√పసిఁడి) బంగారువన్నె పచ్చనిరేకులు గలమొగలి.

ద్వి. పసిఁడిగేదఁగిరేకులుపసమించుమేని, కుసుమ
కోమల నిత్తు కొనరయ్య మీరు.
ద్వి. పారిశ్చ ఉ. ౩౯౨. పం.

పసిఁడినీరు. వి. (√పసిఁడి) ద్రవరూప మైన బంగారము, బంగారునీరు.

గీ. పసిఁడినీట లిఖించినప్రతిమ లమర.
మనుచ. ౬. ౩.

పసిఁడిపురువు(గు). వి. (√పసిఁడి) పొత్తి పూలుకాయుపురుగు.

వ...పెరుగు ప్రుచ్చిలినవాఁడు క్రిమి యగు. . పొత్తిచీరగొని పసిఁడిపురు వగు పెలిపట్టు
గొని వశార్ణం బగు. . మార్క. ౨ ౧౧౮.

పసిఁడిపెన్బొజ్జరా. వి. (√పసిఁడి) బ్రహ్మదేవుఁడు

గీ కినిసి తిట్టినఁ బతియ లై చనకయున్న,
పసిఁడిపెన్బొజ్జరాగ్రుడ్డు పనఁటిగములు
అచ్చ రా బాల ౧౦౮.

పసిఁడియాకు. వి (√పసిఁడి) బంగారుకమ్మ, స్త్రీ కర్ణాభరణము

ద్వి. బసవన్న యప్పుడే భార్యకర్ణంపు, పసిఁ
డియాకిప్పించె భార్యను గినిసి.
పండితా దీక్షా ౮౩ పా

పసిఁడివత్తి. వి (√పసిఁడి) స్త్రీల ఆభరణవిశేషము

గీ పసిఁడివత్తులు పేశాల్ బన్నసరులు, చేరు
బొట్లును ధనాభి ౩ ౩౮.

పసిఁడివ్రాఁత. వి (√పసిఁడి) బంగారు చిత్తరువు పని

చ తొలఁకుపసిండి వ్రాఁతలెలతో నెలకావుల
మేలుకట్టుతోఁ, జలువలు చిందు ముత్తి
యపుఁ జప్పరమంచముపై మహోన్నతిన్.
వసు. ౪ ౮౭.

పసికందు=పసిబిడ్డ. వి. (పసి^{4} + కందు)

సీ. కలశాబ్ధికాయి పాక్కలి తిమ్మిపసికందు
తోయజాతాస్త్రుని తోడఁబుట్టు.
ఘటికా. ౧. ౨౨.

పసికొలపుదొరడాలు. వి. (√పసి^{1}) వృషభధ్వజము.

లయవిభాతి. గెలుపు గొనఁజాలు పసికొలపు
దొరడాలు చలికొలఁగు పెనవోలువగఁ
బోలుచు కెండాలున్
అచ్చ. రా. బాల. ౨౧౬.

పసిగ(క). వి ౧. సమృద్ధి.

ద్వి. బసవపురాణంబు పాటించి వినిన బసిగమై
ప్రాపించు భక్తతిలకకరుణ.
బస. పు ౪ ౧౦౭. పం.

ద్వి ఇప్పాటఁ బసిగమై నీళ్వారఁ బూన్పఁ,
గుప్పలుగొని తలల్గడి పిక్కటిల్ల
బస పు ౬. ౫౬ పం

౨. ఉత్సాహము.

ద్వి దర్పం బెలర్ప సమర్పణచేసి, పసిగమై
సారగింపఁగ నార్చి పేర్చి ,
బస పు. ౪. ౬౩౩ పం

ద్వి పసిగమై మించిన భట్టారకుండు, నసదృశ
మహిమ దొల్కాడ చేతేర
బస పు ౬. ౪౮౯ పం

౩. పౌరము, చేవ.

సీ ఖడ్గలం బై పేర్చు వీరంబుగూఁ గల పసిక
రొల్లను మేను వడసె ననఁగ
నృసిం ౨ ౩ (శ ర పా)

పసిగాఁడి. (పసి^{1} + గాఁడి) పశువులను గట్టెడి చోటు.

ఉ. . జే, డీపసిగాఁడిదండ వసియించి ప్రభా
తమునందుఁ బోయెదన్.
వెం. పంచ ౮ ౮౮౬.

సీ. పడసాలముంగిలి పందిరి పసిగాఁడి కొయ
ధాన్యము లున్న కణజములును
శుక. ౩ ౮౭౧

పసిగాపు^{1}. వి (పసి^{1} + కాపు^{1}) గొల్లజాతి

ఉ. గోపిక యోర్తు తొల్లి హరిఁగూర్చి తపం
బొనరింప దాన వి, ష్ణుపరతన్ మదిం గరఁగి
కార్గియఁ దోఁచినఁ జూచి పేర్కొతో,
నాపసిగాపు రూపవయసాక్రతిలోకవిమో
హనక్రియా, తోపవిరూపణం బగు సరోరుహ
లోచనురూపుఁ జూచుచున్
పాండు. ౨. ౧౨౯.

సీ. దయచేసి తత్ప్రతిష్ఠితము లైన వరముల
నొసఁగి యప్పసిగాపుటనరబుద్ధి·
పాండు. ౫. ౧౫౪.

పసిగాపు^{2}. వి. ($\sqrt{}$పసి^{4}) బాలిక.

ఆ బాల ముద్దరాలు పసిగాపు గనుగందు,
కూన ముద్దుగుమ్మ గోల యబల, యీబి
తాలిలాడ సెట్లు నో రాడెనో,రామ రామ
నిరపరాధనుమ్మ కృ. శతం ౩ ౨౮.

పసిగొను. అ క్రి (పసి^{2} + కొను) తావిని గ్రహించు, వాసనపట్టు (గాలిపట్టు శ. ర) ఆఘ్రాణించు, మూర్కొను.

సీ మొన లావులించి వాసన సల్లఁ బసిగొని లేఁ
దేఁటిగము లెంగిలింపకుండ గీ గిరిజ
పూజించెఁ బసిఁడితామరల వరదు.
కు. సం ౩ ౩౫౧.

క పసిగొనుచు మేయ వచ్చిన,పసిగొనుచుం
గోలుపులులు బలిసెన్ నృపసీ,యని యాడు
నేని యచ్చటనసియాడం దఱుచు వెఱచు
నఱచుం బఱచున్. రామా. ౨ ౧౩.

సీ లీలావతీ హస్తలీలాబ్జ కేసరంబులకును బసి
గొంచు మలసి మలసి. ప్రభా. ౨. ౧౦౬.

ద్వి .. ఆమట్టిఁ,బాయక వసయించు బహు
పిశాచములు, మానిసిగోలుఁ బల్మఱుఁ బసి
గొనుచు, నానాముఖంబుల నలి దిగఁబాతి
ద్వి. హరిశ్చ. పూ. ౨౦౯.

సీ. కుతుకాళి మూర్కొనఁజూచు ఘ్రాణం
బున కెవ్వియుఁ బసిగొన నేవ మర్యు.
కవిక. ౧. ౩౬.

పసిదిండి. (పసి^{1} + తిండి) వ్యాఘ్రము, పులి.

సీ జాతి హస్తసరోజసన్నిరుద్ధాంత మై తెర
లేళ్ళఁ బసిదిండివలెంప మొఱయ. నిరం. ౩. ౩౫.
(పసిదిండివలెన్=వ్యాఘ్రాజిన వస్త్రము.)

సీ. పసిదిండి మెకపు రెక్క బాలెంత లాఁకొన్న లంక
కావలకుఁ బాల్సెపి యొసఁగు.
అచ్చ. రా బాల. ౧౨౨.

సీ... పసిదిండి పులి... వ్యాఘ్రంబునకు సమా
ఖ్యలు చెలంగు...
ఆం. సం తిర్య ౩౯. వెంక. ౬౦

పసిదిండి మెకపురక్కసి=వ్యాఘ్రాసురుఁడు.
సీ పసిదిండి మెకపు రక్కసితోలు వెలుఁ
జొట్టు కేల ముమ్మొనవాలు గీలుకొలిపి
నీలా ౧ ౧౩.

పసినాఁడు. వి ($\sqrt{}$పసి^{4}) పసితనము, శైశవము
సీ పసినాఁడు గట్టిన పాలపూసలెకాని పెట్ట
సొమ్ములు లేవు బిడ్డలకును కుచేల ౧ ౩౬.
(ఇట్లే —పసిపాపనాడు)
ఆ పసులఁ బిల్చి చేర్చు పసిపాపనాఁటనుం,
డియును దనకు నైజ మయిన తెఱఁగు, గానఁ
బసులఁ బిలువఁగా నుత్సహించి వి, హంగ
గమనుఁ దదరి యద్ద మేఁగ
హరి. ఉ ౯. ౨౪౯

పసిపాప(ఁడు). వి. (పసి^{4}+పాపఁడు.) శిశువు
పసిబిడ్డఁడు
మ .మాయావటూ, క్రయకేళిం బసిపాపఁడై
యలరి శశ్వత్సంయమిధ్యానస, త్క్రియలం,
బొందదు దేవు బాహ్యకరణిన్ దృష్టింపఁగా
నొప్పడే. హరి ఉ ౫ ౧౯౪
క. పాండురుచి మించినది యీ, పండు హరింతు
నని తీవ్రపడి కడుఁబసిపా, పం డగుటఁ
దెలియ కేఁడు, చండాంశుని విడిచి యల
గజముపై కరికిన్. ఉ. రా. ౫. ౧౦౬.
ఉ...పంచశిలీముఖుండు పసిపాపఁడుకో నవ
సంగమంబునన్. శైవ. ౪. ౧౪౧.
(ఇట అప్రౌఢుఁడు అని భావము).
(ఇట్లే పసినిసువు కొం.)

క పసినిసు వగు మామగుడన్, విసికింపక మసుచు
కొంత సేఁడినఁ బై పై, మునరుచు మతి మతి
చెంర పెదు, భసలము నీ కింత రొయగ పెపా
టేమిటికిన్. రసిక. ౪. ౧౪౧.
క అకటా పసినిసువులఁ గొం, కక కాఱడవులకుఁ
బంపఁగావలెనని కోఁ, రికతోఁ బతి కెద పెద
నిం, చుకయుం గనికరము నీకుఁ దోప్పదదు
గదా అచ్చ రా బాల. ౧౦౧.

పసిపాపరొండ=లేరొండ, ఈరెండ.
క పసిపాపరొండ కొనలును, మసమసకని
యిరులు గలిసి మన మలరించెన్.
శైవ. ౮. ౧౨.
(మూ. కుమారకరైః భాసాంశ్రత్తుఃకరైః
సం. శైవ. ౧౯. ౩౯.)

పసిబిడ్డ(డు)^{1}. వి (పసి^{4}+బిడ్డ) చిన్నబిడ్డ
సీ. . స్తనపాయి పరగును జంటివాఁడు, పసిబిడ్డ
చంటిపాపఁడు పాలపాపఁ డనంగ
ఆం. భా. ౨. ౧౧౯.
మ...వాని పెంౘదొడ నిత్యం బసిబిడ్డచందంబున
రుద్రుం దర్కకోటిప్రభన్
వరాహ ౧. ౧౪౪.
క పసిబిడ్డవె వాయి దెఱచి పలికెదవు చెలీ.
యయా. ౩. ౪౬.

పసిబిడ్డ^{2}. వి (పసి^{1}+బిడ్డ) క్రేపు, గోవత్సము.
గీ వెలయు శిశువత్సములు పసిబిడ్డ యనఁగ
ఆం. భా. ౩. ౫౬.

పసిమి. వి (త. పచ్చమై) ౧. ఆకుపచ్చన.
గీ. పసిమి హెచ్చిన పచ్చికపస వడంచి, మస్పణ
హరిదశ్వహరికాంతిమహిమ కెంచి, పసరు
చాయల కమగాయ లెసక మెసఁగె.
ఉ. రా. ౬. ౧౪.
గీ. ప్రచురమాధవోద్యానంబు పసిమికెల్ల, సాటి
పట్టిది యని గరుడాశ్మరుచులు, మెచ్చి
చూచుచు నేమఱఁ బిచ్చలింతు, రమరకన్యక
లతుల హిమాచలమున. కుసుం. ౩. ౨౬౧.

సీ. పసిమి పో కెందిరకసవు బుట్టయెఁబోక
నరి కెంద్రుంకలు బర్వాకిరముపలను.
కళా ౩. ౭౩

౨ ఎఱుపు మించినపసుపువన్నె; పసుపువన్నె.

గీ మంజారుచిపుంజఁ గనుపొన్న ముంజివాని,
పసిమి గనుపట్టు మునఁబట్టుపంచెవాని, శాస
వధ్యజనిభవాల వల్లివాని, నక్కుమారునిఁ
గని తల్లి యాత్మ నలరె. ఉ రా. ౫ ౯౫

సీ. మెఱసి నిల్కడచూపు మెఱపులో యెఱపు
ట్లి త్తిరువులో తరము నిద్దాపసిండి, పసిమిలో
మిసిమి... ఘటికా. ౨ ౭౪

గీ. పసిమిపదియాఱువన్నియ పసఁడిపళ్లెరమున
శివునిపదాబ్జంబు లమర నునిచి, శేలుదమ్ముల
రతినంపుగిండి వంచి, యమఁగుటిల్లాలు నీరు
వోయంగఁ గడిగె. జాహ్నవీ ౧. ౧౫౪

వ పదియాఱువన్నె కడానికుందనంబు హెచ్చు
కుందాడుపసిమిఁ బచేళిమంబు లగునవియు
ప్రాసంగుచేలు . కాశీ ౪ ౨౬

౩. ఒప్పు, అందము, నవకము

గీ. ఎన్నిమన్వంతరంబులు చన్న నెపుడు,బసిమి
దప్పదు కాశికాపట్టణంబు. కాశీ. ౨. ౪౭.

జః పసిమిచెడు, పసిమిడి, పసిమిపడు

పసిమిచెడు. అ. క్రి. (పసిమి+చెడు) నవకము చెడు, ఎండు.

లయవిభాతి విసరెఁ బెనుగాడుపులు మసరె
జలదాగమము పసిమి చెడె సస్యములు కసవు
దినవేమిం, బసరములు వట్టె
వరాహ. ౧౦. ౨౭

పసిమిడి. విశే (√పసిమి) పసిమిరంగు కలది.

గీ. మదఁతపసిమిడిగింటెముల్ మంజెడిబిగి, దోమ
తెఱకుంచములు కానంతులు జవాది, యగరు
పిరులు చిన్నెలు గాఁగ ష్టరుఁడు గడపెఁ,
జలికాలలు తద్వ్యథూకచశరణుఁ దగుచు
కళా. ౬. ౧౭౧.

పసిమిపడు. అ క్రి (√పసిమి) పచ్చనగు. (సమృద్ధమగు).

క జడి గాక పెట్ట గాకయ్యుపడ గాకయుఁ
జలియుఁ గాక వలి పిది యని యేర్పడక
యిల పసిమి పడఁగా,బడుగులు ప్రియ
మంది రనఁగఁ బ్రభులకుఁ దగదే.
ద్వా. ౪. ౯౨. (ప్రాఁతప్రతి పా. పసిమి
పడంగ. ముద్రిత పా.)

పసిమొగ్గ. వి (√పసి4) క్షారకము, పసరుమొగ్గ.

సీ. పసరుమొగ్గ యనంగఁ బసిమొగ్గ యనఁగను
క్షారకనామ మై మీఱును .
ఆం భా ౨ ౪౦.

పసిరిక=పసపుముద్ద, పసరు. వి (పసరు+ఇక స్వార్థమున, సంధినివర్ణవికారము) ౧. పసరువన్నె, ఆకుపచ్చవన్నె (శ. ర) ౨. వృక్షవిశేషము.

సీ జువ్వి మామిడి జీడి మురుగుడు మొలుగు
పాపట చంద్ర పసిరిక పాల రేల
కేం పంచ. ౪. ౫౨౨.

౩. పచ్చపిట్ట, హారీతము.

గీ. పచ్చపిట్ట యనంగను బసిరిక యన,హారితకం
బొప్పు... ఆం. భా. ౨. ౯౬.

సీ. పసిరిక లకుముకి పావురాయి.
పార్వ. ౬. ౪౪

సీ బంతము కోకిల పసిరిక తంగేడు గొరవంక
జక్కవ చెఱువుకోడి హంస. ౩. ౧౨.

౪. కామల రోగము

సీ...పసిరిక యనఁగా మాల యనఁగను గామ
లాభిధ విరాజు. . ఆం. భా. ౨. ౧౨౪.

విశే. ఆకుపచ్చ వన్నె కలది. (శ. ర.)

పసిరికపాము. వి (౧ పసిరిక) పసరువన్నె గల పాము, సర్పవిశేషము.

చ పసిరికపామువంటి దని పల్కుడు కెయలికేల
కేల... కుక. ౧. ౫౩౪.

పసిరికకొంగ్గ. వి. (√పసిరిక) పసరుకొంగ్గ. (శ. ర)

పసివట్టు. అ. క్రి. (పసి² + పట్టు) పళ్ళ్యాదులపై గాలిని గ్రహించు, జాడ పట్టు

గీ మున్ను జాగిలములఁ గూడి చన్నయట్టి,
యుదుపతుక్కులు కుందేళ్ల సుందురువుల,
నుదుముల గ్రహింపఁ బుట్టలకడలఁ బొదలఁ
గిరులసతియలఁ బసివట్టి తిరుగుచోట
మనుచ ౪ ౫౧.

సీ. పసివట్టి నలుగడఁ బఱచిన మెకముల పచ్చి
తోళ్ళను బండ్లఁ గ్రుచ్చి పెఱుకఁ బలు
జాగిలంబులు... వాల్మీకి ౨ ౭౫

స. క్రి. ఆఘ్రాణించు, మూర్కొను.

వ . కొనసాఁగి పోగవై ముంగిసవారలం
బోనివారలు పొరపొరలు నెత్తి బయలు
పసివట్టుచు . మనుచ. ౪. ౨౮.

పసుపాడు = పసపాడు. అ. క్రి. (పసుపు + ఆడు) పసుపు పూసికొని స్నానముచేయు; పసుపు నలుచుకొను.

సీ. పద్మాకరమునకుఁ బసుపాడఁ దెచ్చినదైవంబు
చలము సాధ్యంబుగాఁగ. శివరా. ౩ ౧౩౦

సీ. ఒరసి ముత్తియమణుం గొండక మేన నిగ్గులు
దేఱఁ బసుపాడి జలకమాడి. అము. ౧ ౬౦

పసుపార్చు. స క్రి (√పసుపాడు) పసుపు పూసి జలకమాడించు.

తరళో. జ. అలరుపుప్పొడి పసపార్చి మృణాల
హారం బమర్చి కల్హారంబు కోకు, లలకల
నమర్చి... హరి. ఉ. ౮. ౮౫

పసుపు = పసపు. వి ౧. హారిద్ర.

(దీని భేదములు. కస్తూరి పసుపు, కూరపసుపు, మ్రానిపసుపు, చాయపసుపు, పిండిపసుపు.)

చ. ద్రవిడకుటుంబినుల్ పసుపు రాచిన రత్న
పుదాఁకక్రింద... అము. ౧. ౬౪.

గీ... తల్లి కంఠ పసుపుఁ దోఁటలు...
శీలా. ౨. ౫౪.

సీ. పసుపునిగ్గులు దేఱు పావడున్నిద పెంపు .
మనుచ. ౨. ౧౧.

౨ హారిద్రావర్ణము (శ. ర.)

విశే హారిద్రావర్ణము కలది, పసుపువన్నె కలది

సీ దానవమానినీ స్తనకుంభములతోడఁ బసుపు
పయ్యెదలకుఁ బాయుతెరువు.
ఉ హరి. ౩ ౧౪౮.

జ. పసుపాడు, పసుపార్చు, పసుపుఁబిట్ట, పసుపు గోఁచి, పసుపుముద్ద, పసుపుకొల్ల.

పసుపుఁబిట్ట = పసుపుముద్ద. వి పసిరికపిట్ట, హారీతము. (శ. ర)

పసుపుగోఁచి. వి (√పసుపు) ఉపనయనాదులందు మంగళార్థము పసుపుతోఁ దడిపిన కౌపీనము.

గీ అతఁడు మృగకృత్తి పెళపెళ యనఁగఁ
బసుపుఁగోఁచి గట్టిన పొడుగుకోల పెగయ.
అము ౪ ౬౬.

(ఇట్టే పసుపుబట్ట చెం)

పసుముముద్ద = పసపుముద్ద. వి (√పసుపు) పసిరికపిట్ట, హారీతము (శ. ర)

౨. వ ధాన్యవిశేషము.

వ సుఖభోగులు సన్నమూడులు గౌరవంకరాజ
నాలు కాటుకరేకులు ముంగురమెటికలు
పసుపుముద్దలు మంచివిరులు...
ప్రబంధ. ౧౧౨.

పసుపుకొల్ల. వి (√పసుపు) పచ్చపూవుల కొల్ల, హేమపుష్పిక.

పసురు. వి. ఆకు మొదలగు వానిరసము.

సీ... పసురు పస రసంగ స్వరస పెంపు.
అం. భా. ౨. ౪౦.

విశే. పసరువర్ణము కలది, ఆకుపచ్చరంగు కలది.

ద్వి. మనుదేవభయదగోవారణుఁ డగుచుఁ, బసురుమాపులలోని పగిది లేపుండు, వెడ దంబు లగు కోరబియదముల్ దాల్పుపదగల గతిఁ బొల్పుపదగలఁ బొదువ అ మ. క ౧. ౨౨ పా. ౭. పం.

పసులకాపరి. వి (√పసి¹) గోపాలకుఁడు, గొల్లఁడు.

ఉ. ఎఱుంగునే పసులకాపరి భావజమర్మ కర్మముల్ పారి. ౧. ౧౭౫.

సీ. ఏభామ కెఱుఁగక యేపారునేటికిఁ బసుల కాపరియింటఁ బాముగలిగె భాగ. ౧౦ పూ ౧౯౪

గీ. యశ్మి గోవిందు తోడివిరోధి గాన,వాఁ డడి గినఁ జెలియలి నతని కీఁడ,గొల్లపల్లెలోపల నందగోపునింటి,పసులకాపరియగు నె వాపాటి యనుచు. హరి ఉ ౩. ౧౦.

పసులపోలిగాఁడు. వి ఏట్రింత, భరద్వాజపక్షి

సీ. ..పరగు నేట్రింత వాఁ బసులపోలి, గాఁ డనినను వ్యాఘ్రఘాటాఖ్యయగుచు... ఆం భా ౨ ౯౧

గీ. పసిఁడికంటియుఁ బరజయుఁ బసులపోలి, గాఁడు ననువాని పై జలకట్టియలను, బంచి క్రుంచిరి... రసిక. ౧ ౧౧౫

పసులమారి. వి (√పసి¹)—పశువులకు మారి వంటిది—పులి, శార్దూలము.

క. కని దీని నార్తిఁ దోర్పడు, మసుజాని దలఁ పంగఁ బసులమారియె వచ్చెనమ్మను గండ మాలమీఁదను, బెనుకురుపుం బుట్టె నన్న పోసం బాయెన్. ద్వా ౧౦. ౫౩.

పసులవాఁడు. వి (√పసి¹)గొల్లవాఁడు, గోపాలుఁడు.

క. వలి భగదత్తుఁడు కదుపుల, బెలుచుపసుల వానియట్లు విలసద్గతిన, బ్బలము పెనుచ... భార. ద్రో. ౧. ౩౩౨.

గీ. అకట పోపోట లేక తా, రంత చేసి బ్రదికిపోయిరె పులిపేదవడినఁ బసుల,వాఁడె లెక్కాడె నసుకత వచ్చె నాతఁ, డసుల లోపల నాలుకముల్లు వితెగ. ఉ. హరి. ౪. ౧౦౨.

పసుపు. వి (సం పశుః) పసువు

ఉ...ఏ, విద్యలు నేరఁడేనిఁ బ్రథివిం బసు వారఁడెగాఁ గణింపఁగన్ ద్వా. ౪ ౧౪౧

పస్తు. వి ఉపవాసము, నిట్టు.

సీ. వస్త్రంబు గొండు దేవగ దాయి యిగి చన్నఁ బస్తని దయి పుట్టఁ బలుకువారు. ఆము. ౬. ౪౪

క. ఎన్నండ్లనుండిరో పస్తున్నాఁ డీ యడవి లోన నొంటి మహోకుండు... కాశి.౩. ౭౫

ఆ. తనువుఁ బొదలనీఁడు తాపంబుఁ బుట్టించుఁ, బస్తు పెట్టు మూలఁ బాఱవైచుఁ, గొలుచు సజ్జనులకుఁ గుత్సితవమువతి, వల్లభుండు లేకి వంటివాఁడు కేం. పంచ. ౧. ౪౩౦

పస్త్యము. సం వి అ న. గృహము, వస్త్యము.

పస్పశము. సం వి అ. పుం. (శాస్త్రారంభ సమర్థకమగు) ఉపోద్ఘాతము.

పస్సె. వి పాటలవర్ణము

గీ ..పాటలాఖ్యలు చెలంగుఁ,బల్ల యనఁ బస్సె యనఁగను బయ్య యనఁగ. ఆం. భా. ౧. ౧౦౭

విణ పాటలవర్ణము కలది ఆం భా. ౧ ౧౦౭.

పహీణి (హిండి)=పహిణ్డి.
(బంగారము)

వ ..శ్రీకాకొలని శ్రీవల్లభరాయనికి సమర్పించిన వస్తువులు (హైహి)...పహిండి కాయలతోడి బెంగారమలు ౨ పహీణికావు అలవటం ౧ బంగారకత్తులు ౪ బెండిదివ్వకోంబు ౨... శా. శా. ౪. ౬౦౫

పహిణ్డి=పసిఁడి.

(బంగారు)

వ...శ్రీ భీమేశ్వర మహాదేవరకు ..ప్రత్తించిన ...మాణిక్యములు రెణ్డుగట్టిన పహిణ్డిపాణి సంకృతులు ౨ నవరత్నములుంగ్గట్టిన పహిండి పానలురెణ్డు

ద శా. ౪ ౧౧౯౦ ౪ ౧౦౩౮.

వ...శ్రీ భీమేశ్వర మహాదేవరకుం బెట్టిన కనక వలయముగద్యా ౧౦ా పహిణ్డి...

ద శా ౪. ౧౨౨౨.

వ...పహిణ్డి నీరు వఱడినకో(ము)ల వెంజా మరలు ౨... ద శా ౪ ౧౧౯౦

(ధనము)

వ...యిభూమి కృషి చేసి యఱియిచ్చి నదపంగల వారు గాంబహిండియిచ్చి యిరువంణ్డ్రి బ్రాహ్మణులకు నా చంద్రార్క్కముగ కస్రత...నిల్పిరి. . ద శా ౪ ౧౨౮౧

పహ్లావులు. సం వి అ పుం. జన విశేషము

పహ్లికులు. సం=పహ్లావులు.

పా

పా. సం వి. ఆ స్త్రీ. ౧. అంబుధార్త. ౨ బుధ 3 సంమతి శా. వి. దీనికి తెనుఁగున వ్యస్త ప్రయోగము లేదు

పాంక్తేయుఁడు. సం విశే (అ ఆ. అ.) ౧ బంతి కుడువఁ గూర్చుండి తినఁ దగినవాఁడు ౨. పావాసమునకుఁ దగినవాఁడు. (విల్యమ్సు.)

పాంక్త్యుఁడు. సం=పాంక్తేయుఁడు (విల్యమ్సు)

పాంగుల్యము. సం. వి. అ. న. కుంటుట. (విల్యమ్సు)

పాంచజన్యము. సం. వి. అ. పుం. కృష్ణుని శంఖము; శంఖము.(శే. వి.)

పాంచజన్యుఁడు. సం. వి. అ. పుం. అగ్ని విశేషము.

పాంచదశ్యము. సం. వి. అ. న పదిరేనింటి సమాహారము. పుం పదిరేను సామిధేని మంత్రములచేత ప్రకాశింపఁజేయఁదగిన అలౌకికమగు అగ్ని

పాంచభౌతికము. సం విశే (అ ఈ అ) పంచభూతములచేఁ జేయఁబడినది (దేహాది)

పాంచాలము. సం. విశే (అ. ఈ అ) పంచాల దేశభవము. వి అ పుం. ౧. ఒక దేశము. ౨ శాస్త్రము

పాంచాలి. సం. వి. ఈ. స్త్రీ ౧. పాంచాల దేశస్త్రీ; పాంచాలదేశరాజకన్య ౨ ద్రౌపది. 3 (అలం) రీతిభేదము.

పాంచాలిక. సం. వి ఆ. స్త్రీ. వస్త్రదంత కాష్ఠాదులచేతఁ జేయఁబడిన నరమృగాదిరూపము, బొమ్మ

పాంచాలుఁడు. సం వి అ పుం ౧. పాంచాల దేశపురాజు. ౨ (కామశాస్త్ర) ఒక జాతి పురుషుఁడు. 3. శిల్పి (వడ్రంగి, సాలె, మంగలి, చాకలి, మాదిగ మొ)

పాంజేబులు. వి. బ (స్త్రీలు) కాలికి ధరించు కొను గొలుసు. (శ. ర)

పాండరము. సం విశే. (అ. ఆ. అ) తెల్లనిది. వి. అ పుం. తెలుపు, శ్వేతవర్ణము న. కుంద పుష్పము, మొల్లపువ్వు ౨. గైరికము. (వాచ)

పాండవబీడు. వి. చిరాప్రహతభూమి, చాల కాలమునుండి దున్నని బీటినేల.

సీ. పాండవబీడు నాఁ బరగుఁ జిరాప్రహతము...

ఆం. భా. ౨. కి.

పాండవుఁడు. సం. వి. అ. పుం.—పాండురాజు కొడుకు—(ధర్మజ భీమార్జునాది).

పాండవేయుఁడు సం వి అ పుం పాండవుఁడు

పాండితి సం వి ఈ స్త్రీ పాండిత్యము

పాండిత్యము సం వి అ న ౧ పండితభావము, చదువరితనము ౨ సామర్థ్యము, నేర్పు ౩ పండితకర్మము

పాండిమ సం వి న్ పుం తెలుపు

పాండిమము సం వి అ న తెలుపు

పాండియము సం=పాండ్యము (వై ౧)

పాండియుఁడు సం=పాండ్యుఁడు (వై ని)

పాండీఁడు వి (సం పాండ్య త పాండియన్) పాండ్యదేశపురాజు

ఉ ఏఁడు మహామతీ మధుర కేఁగు యబుఁ
గొచ్చి యందు బాంఁడు గివాణము
స్నెఱయ నించినఁ బ్రేలెడి దుర్మదాంధులన్
బోఁడిమి మాన్పి పాండ్యకుల్కామున్
ఆము ౨ రా

పాండుకంటకము సం వి అ పుం అపామార్గము, ఉత్తరేను †

పాండుకంబళము సం వి అ పుం ౧ తెల్లకంబళి ౨ పట్టపేనుఁగుపై వేయుకంబళి, తెలకుథ ౩ ఒకజాతిరాయి

పాండుకంబళి సం విణ (ఇ ఇ ఇ) ౧ తెలకంబళిచేత కప్పఁబడినది (రథము) ౨ తెల్లకంబళి గలది

పాండుకర్మము సం వి న్ న వ్రణమును తెల్లఁబారునట్లు చేయు చికిత్సాభేదము

పాండుకుఁడు సం వి అ పుం చండాలస్త్రీయందు శూద్రునివలన పుట్టిన సంకరజాతివాఁడు

పాండుతరువు సం వి ఉ పుం ధవవృక్షము

పాండునాగము సం వి అ పుం ౧ పున్నాగము, పొన్న † ౨ తెల్లయేనుఁగు ౩ తెల్లపాము

పాండుపత్త్రి సం వి ఈ స్త్రీ రేణుక అనెడి గంధద్రవ్యము †

పాండుఫల సం వి అ స్త్రీ చిర్భటి, దోస †

పాండుఫలము సం వి అ పుం పటోలము, పొట్ల †

పాండుపృష్ఠుఁడు విణ (అ ఆ అ) దుర్లక్షణుఁడు

పాండుభూమము సం విణ (అ ఆ అ) తెల్లనినేల గలది వి అ పుం తెల్లనిబలపుభూమి ఆ స్త్రీ ౧ శ్వేతమృత్తిక, తెలమన్ను ౨ ఖటిక, బలపము

పాండుమృత్తిక సం వి ఆ స్త్రీ ౧ ఖటిక బలపము ౨ తెల్లమన్ను

పాండురంగము సం వి అ పుం శాకవిశేషము, (పాటరాంగా)

పాండురద్రుమము సం వి అ పుం కుటజము, కొండమల్లె †

పాండురఫలి సం వి ఈ స్త్రీ ఒక దినుసు క్షుద్రక్షుపము (పొట్టియూడలుగల చెట్టు)

పాండురము సం విణ (అ ఆ అ) ౧ తెల్లనిది, ౨ తెలుపు మించిన పచ్చనిది వి అ పుం ౧ తెలుపు ౨ తెలుపు మించిన పచ్చన ౩ కామాల, కామిల న ౧ శ్విత్రరోగము, తెల్లపులుము ౨ మరువకము, మరువము † ఆ స్త్రీ మాషపర్ణి †

పాండురాగము సం వి అ పుం ౧ తెల్లఁదనము, తెలుకి ౨ దమనకవృక్షము

పాండురిమ సం వి న్ పుం తెల్లఁదనము, పాండిమ

పాండురేక్షువు. సం. వి. ఉ. పుం. శ్వేతేక్షువు, తెల్లచెఱుకు †.

పాండులోమ. సం. వి ఆ స్త్రీ. మాషపర్ణి †.

పాండులోమశ. సం = పాండులోమ.

పాండువు. సం. విణ (ఉ . ఉ. ద్వి. ఉ) ౧. తెల్లనిది ౨. తెలుపు మించిన పచ్చనిది వి. ఉ. పుం. ౧. తెలుపు ౨. తెలుపు మించిన పచ్చన ౩ ఒక రోగము. ౪ తెల్లయేనుఁగు ౫ ఒకరాజు (ధర్మరాజాదు లగు పాండవుల తండ్రి) ౬. పటోలము, పొట్ల. †. ౭ ఒకానొక దేశము. ౮ మాషపర్ణి, కారుమినుము † ౯. ఖర్జూరము †

పాండుశర్కర. సం వి ఆ స్త్రీ సితి యను ప్రమేహరోగము

పాండుసోపాకుఁడు. సం వి అ పుం సంకీర్ణ జాతిభేదము.

శ్లో॥ చండాలాత్పాండుసోపాక స్త్వక్సారవ్యవహారవాన్, అహిండికో నిషాదేన వైదేహ్యామేవ జాయతే మను. ౧౦. ౩౭

(చండాలునికి వైదేహియందుఁ బుట్టినవాఁడు)

పాండ్యము. సం. వి. అ పుం ఒక దేశము (శ ర.)

పాండ్యుఁడు. సం. వి. అ. పుం ౧. పాండ్యదేశపువాఁడు. ౨ పాండ్యదేశపురాజు, పాండీఁడు.

పాంథుఁడు. సం. వి అ. పుం ౧ పథికుఁడు తెరువరి, ౧. సూర్యుఁడు. (విల్సన్స్).

పాంశుకీలము. సం. వి. అ. న. నిధపపద మగు గానభేదము, ఎవరిపేరిట వ్రాయఁబడినదో వాఁడు తెలియఁబడని పత్రము. (త్రి ని)

పాంశు(సు)రాగిణి. సం. వి. ఈ. స్త్రీ. మహామేద. †.

పాంశు(సు)లము. సం విణ. (అ. ఆ అ ౧. పాంశువు (దుమ్ము) మిక్కిలి గలది. ౨. పాపము గలది, చెడినది ౩. చెఱుపువడి దూషించునది ౪. శివుని యాయుధవిశేషము

పాంస(శ)నము. సం. వి అ. న. తిరస్కారము. (త్రి. ని)

పాంస(శ)నుఁడు. సం. విణ (అ ఆ, ఈ అ) ౧ దూషకుఁడు, చెఱుపువాఁడు. ౨. అవమానము కలిగించువాఁడు. ౩. దుష్టుఁడు, నింద్యుఁడు ౪ దుష్కీర్తి గలవాఁడు (ఇది తఱచుగా సమాసాంతములం దుండును)

పాంస(శ)వము. సం విణ (అ ఆ అ) పాంసువులు గలగి వి అ పుం —పాంశువికారిమైనది —లవణభేదము

పాంసు(శు)కాసీసము. సం వి అ న కాసీసము, అన్నభేది

పాంసు(శు)క్షారము. సం. వి అ. న. క్షారలవణము

పాంసు(శు)చందనుఁడు సం. వి అ పుం. శివుఁడు (త్రి ని, వై ని)

పాంసు(శు)చత్వరము. సం వి అ పుం. ఘనోపలము, వడగల్లు.

పాంసు(శు)చామరము. సం. వి అ పుం. ౧. పటవాసము, గుడారము ౨. గఱిక మొలచిన భూమి ౩ వర్ణాపకుఁడు, నాడీవిభాగము చేయువాఁడు ౪. ప్రశంస ౫. పురోటి, తెక్కల ఝుంకారము ౬. ధూళిగుచ్ఛము, పటవాసము.

పాంసు(శు)జము. సం=పాంశుక్షారము.

పాంసుజాలికుఁడు. సం. వి. అ. పుం. విష్ణువు. (విల్సన్స్)

పాంసు(శు)పత్త్రము. సం. వి. అ. న. వాస్తూక శాకము, చక్రవర్తికూర. (వాచ.)

పాంసు(శు)మర్దనము. సం. వి. అ. పుం. కేదారము, వరిమడి

పాంసు(శు)రము. సం. వి. అ. పుం. ౧ దంశము, అడవియీఁగ. ౨. కుంటివాఁడు

పాంసు(శు)రాష్ట్రము. సం. వి. అ. న. దేశభేదము.

పాంసుల. సం. వి. ఆ. స్త్రీ. ౧ ముట్టుది, రజస్వల. ౨ పుంశ్చలి, ఱంకుటాలు. ౩ భూమి ౪. కేతకి, మొగలి

పాంసు(శు)లుఁడు. సం. వి. అ. పుం. కాముకుఁడు, మిండఁడు

పాంసు(శు)వు. సం. వి. ఉ. పుం. ౧. ధూళి, దుమ్ము ౨. ధూళినలుసు, రేణువు ౩ ఎరువు, పేడ. ౪. ఒకదినుసు కర్పూరము. ౫ పర్పటము. అ. న. ఒకదినుసు ఉప్పు

పాఁకు. వి. శైవలము, నీటిపైన బయలుదేలుతీఁగ.

గీ. కురులతోఁ గూడ విలవిల్లు గిరిజ మొంగము,
జడలు దాల్చినఁ గడుబెడం గడరి పొల్చె,
భృంగములు మూఁగి చెలువొందు బిసరుహంబు,
పాఁకు దాల్చియుఁ గర మొప్పుభంగి వోలె.
కు సం. ౭. ౮౪౨

శ్లో... సశైవలాసంగమపి ప్రకాశతే.
సం కు. సం. ౫. ౯.

సీ. కడిసన్నతమ్మిఁ బాఁ కడరెనో యన దీన
వదనంబుపై నెఱుల్ చెదరికూల.
కు. సం. ౨ ౨౨౧.

పాఁకుడు=ప్రాఁకుడు. వి. పండ్లపాఁచి లోనగునది. (శ. ర.)

పాఁగు=పాఁగెము. వి. (క. పాంగు) విధము, రీతి.

క. ఏఁగిన నాతిం దక్రుఁడు, దోఁగిన నయనములఁ
బాష్ప దోఁపక తనలో, గ్రాఁగుచు నుండఁగ
పేమా, పాఁ గతిఁగినభంగి నొయ్యఁ బలికెడి
మతనిక్ ద్వా. ౫ ౬౬

పాఁగెము=పాఁగు. వి. ౧ విధము, రీతి.

ద్వి. శివుని, నుతియించి పడసెఁ గన్నులు గాలి
దాసి, యనఁగ నందులలోన వతనిపాఁగెముఁ;
గనుగవల్ వడయుట కష్టంబుగాదె.
పండితా. మహిమ. ౨౮౩. పా

౨ సంబంధము.

ద్వి. ఏఁ గొనియెడి దేమి యొలమి నీతోడి,
పాఁగెము నాపాల పరమేశుఁ డుండ
పండితా. పర్వత ౩౯౦ పా

౩. సామ్యము.

సీ. కొలముపాఁగెముఁ నప్పాలనుదిండిని వల్పి,
తెగి నీటిచెనిపెం పిగురఁ జేసి,
యయా. ౨ ౧౦౮.

౪. మైత్రి, స్నేహము (చి ని)

పాఁచి=ప్రాఁచి. వి (సం పాచీ క త పాసి. మ పాయి. కు. పాచే.) ౧ శైవాలము, నాఁచుతీఁగ.

సీ. ముంచి చీకటులు కల్పించునీడలు పోవఁ
బద్మాకరంబులపాఁచి విఱుఁగ
కువల. ౩ ౧౦

సీ. నాఁచు పాఁచి యనఁగ గీ. శైవలంబగు
సాం ని. స్థా. ౬౫

౨. నీరు నిలువ యుండుటచే కలిగెడి పచ్చని మురికి.

సీ. నిర్ఝరప్రబలవేణిక లింక జట్రాలఁ జేరిన
పాఁచి పెన్పిట తెగయ. అము. ౨. ౪౬.

౩. పండ్లమలము.

సీ. బొక్కి రొమ్మును నూఁదబొడ్డును మిడిపండ్లు
తెల్లకోరను బాఁచి దేఱుమొగము.
భల్లాణ. ౪. (శ. ర.)

జః పాఁచిపడు, పాఁచిపని

పాఁచిలిఁగ. వి మజ్జిగ చిక్కన చేయు ఒకానొక తీఁగ (చి ని, శర.)

పాఁచిపడు. అ క్రి. (√పాఁచి) ఉ. పాసిపటు నిలవ యగు

క. దాఁచగ నేఁటికి నీమది, దోఁచిన యర్థంబు
లేదు దోడ్తో నేనుస్, పాఁచి పడకుండఁ బలి
కెదఁ, బూఁచినయది వెనుక దీయఁ బోలునె
పార్థా. శేష. ౨ ౯౯

(‘కాలయాపనము కాకుండ’ అని భావము)

పాఁచిపని=ప్రాఁచిపని. వి. (√. పాఁచి) గత దినమున నుపయోగించిన పాత్రలు శుద్ధిచేయుట మొ. పని

గీ దద్దతిలినట్లు నడురేయి ప్రొద్దు పొడిచె,
నసెడుమతిఁ బాఁచిపనులు చేయంగఁబూను,
వలపువెఱ్ఱికిఁ జిక్కి యవ్వనజగంధి.
శుక ౨. ౫౬౧

పాఁడి. వి ౧ క్షీరము, పాలు.

మ త్త. పాఁడిబుఱ్ఱల నీఁడె పీనికిఁ బాలు
ద్రావుచు నుండగాన్. భార. ఆది ౫ ౨౧౭

ఉ. పాఁడియుఁ బంటయుం గలిగి పంకవిహీన
మనోహరాంబువుల్, వేఁడిన నెల్లచోటఁ
బ్రభవింపఁగ పాండు. ౪ ౪౩

వ...పాఁడిమొదవులు ౧౦ ను ఈండులకీ
బ్రాహ్మలకు... దా శా. ౧౨౪౭.

౨ గోగణము, ఆలమంద

ఆ. పాఁడి సేఁపెఁ బుష్పఫలభరితంబు లై, తరు
వనంబు లొప్పె ధర్మకర్మ, నిరతిఁ జేసి ..
భార. ఆది. ౫. ౩

గీ. నేఁడు కా లాఁగి మామందపాఁడి చూచి,
గోరసముఁ గాయసంబులు సారగించి,
నిగ్రహం బయిన మము మన్నింపవలయు
పి. శకుం. ౧. ౧౨౩.

పాఁత=ప్రాఁత. వి. (సం. పురాతనమ్) ౧. గుడ్డ ముక్క, చినిఁగిన వస్త్రభాగము.

ఆ. కడుపుపెంట లాల గాఱంగ మాసిన, పాఁత
గట్టి . వి. పు. ౩. ౨౬౫.

౨. వస్త్రము

సీ నీరాడుతటి నాఁడువారు కట్టినపాఁత లెత్తుక
పోయి చెట్టెక్క ననుచు శుక. ౨. ౫౪౬.

గీ. బొమ్మలు మసిపాఁతఁ బొదిగినమాడ్కి
ద్వి. హరిశ్చ. ఉ. ౨౦౭౯.

సా: తడిపాఁత గొంతుకోయు (మెత్తని మాటలచే మహోపద్రవమును గొనితెచ్చు)

చ. వనజకృపాణ చల్లనయి వర్తిలఁగా దడిపాఁత
గొంతు గోసినగతిఁ దమ్మివాలు గొని
చిమ్మెదు పాంథులమీద కువల ౪. ౩౦.

ఇట్లే:—తడిపాఁతఁ గుత్తుకగోయు.

గీ దూఱఁ దగునిన్ను నొకటికిఁ దొంటియట్ల,
కల్లమారిమి నిరపువాక్యముల నన్ను, విప్పు
డును బయ లీఁదించె దిదియకాదొ, కుటిల
తడిపాఁతఁ గుత్తుక గోయు టనఁగ.
ప్రభా ౫. ౧౨౪.

సా: మసిపాఁత మాణిక్యము.

క తత్తనుసాం, గత్యము మసిపాఁతి మాణిక్యం
బై యొదుగున్. అను. ౬. ౫.

జః పాఁతగిలు.

పాఁతగలు. అ. క్రి. (పాఁతు+అగలు) పెల్లగిలు.

ఉ. దేవనగంబు పాఁతగలి ద్రెళ్లిన నం దొకచోఁదు
గల్గొనెన్, యావనజాక్షి నిట్లు పెడసాడిన
నక్కట నోరు ప్రవ్వదే. నిర్వ. ౭. ౧౧౪.

ఉ. భానుసుతుండు మండి గిరి పాఁతగలన్ వెస
దాఁటె... భా. రా. యు. ౪౮౧.

౨. చెడు.

క. పగ మట్టుకొనినఁ జిత్తము, తెగ డొందఁగ
జేయు గలయ నెమ్మఁగ ధృతి పాఁతగల
నాక తీవయుంటికిఁ, దగియుండెడు చంద్ర
కాంత శిల్పము నేరక.
భార. విరా. ౨. ౩౦౭.

పాఁతగల్పు. స. క్రి. (√పాఁతు) ౧. ఉన్మూలించు, పెల్లగించు.

గీ. పట్టెఁ గదలించి నవియార్చెఁ బాఁతగల్చి,
నెత్తి వక్షస్థలంబున నెఱియ నొత్తెఁ, దోయ
జాక్షుండు లోకైకదుర్ధరుండు, దాల్చె నవ
లీల నిట్లు మందరనగంబు హర ౬. ౪౪

పాఁతగిలు(ల్లు). అ క్రి (√పాఁతి) పాఁతది యగు. (శ ర)

పాఁతర(ఱ). వి (√పాఁతు) ౧. ధాన్యము మొ ఉంచుటకు నేల త్రవ్విన గొయ్యి

సీ. నగము దుమ్మునఁ బూడి చిగిరింత వా
మాయఁ జెరిఁగిన మాతిపాఁతర బోరియల.
ఆము ౬. ౧౩.

చ. పతిగల సేతివం గొలంచుపాఁతఱటున్
గలచే తలంపఁగన్. ఉ హరి ౪ ౪౯.

ద్వి. ఉప్పపాఁతఱలోన నుంచి యామీఁదఁ,
గప్పిరి పై మన్ను గానరాకుండ ద్వి శ.
పా. ౩ ౧౦౭. పా. ౧౧ పం మార్క
౩. ౩౫౪

౨. పాఁతునిధి

గీ. తనకుఁ దొమ్మిదిపాఁతర ల్ధనము గల ద,టంచు
జక్కవల కోఁడు గర్వించుఁగాని,
రవిశ. ౧ ౪౪

ఆ. తోటదాల్పునకుఁగు తొమ్మిది పాఁతరల్
రొక్క మున్నదనుచు నిక్కుఁగాని.
నీలా. ౧. ౩౮.

ఇసుక పాఁతఱ—ఇసుక నేలయందు త్రవ్వఁబడిన గొయ్యి, క్రమముగా పై ఫలిత మీఁదుని పని.

గీ. అనఘ కార్యానిదంబవ ర్తనము కన్న,నిసుక
పాఁతఱ యాలోని రేలఁ ద్రవ్వ.
వైజ. ౨. ౭౮.

పాఁతిగొను. స. క్రి (√పాఁతు) ౧. నిధిగాఁ జేసికొను, పూడ్చుకొను.

గీ. ఎవ్వరికి నీక కమతమయిండ్లఁ బాఁతి,కొని
సుఖంబుండి రధము లై కొంద అందు.
భార. ఆది. ౮ ౧౩౨.

శ్లో భూమౌ తు నిదధుః కేచిత్ భృగవో ధన
మక్షయం సం భార ఆది. ౧౮౪ ౧౫.

పాఁతిపెట్టు. స క్రి. (√పాఁతు.) పాఁతు, పూడ్చు

ఆ. దానములను జేయఁ దనచేతు లాడక,బహు
ధనంబు గూర్చి పాఁతిపెట్టి, కుదప దండుగ
నిడి పొందలు చెడునరుండు,
వేమన. ౧. ౧౭౪.

పాఁతు—ప్రాఁతు. స. క్రి పాతిపెట్టు, పూడ్చు

చ ఒం,దనిన సపుత్రమి త్రిముగ నద్దిన నందఱ
గ్రొచ్చి పాఁతుదున్
భార. ఉద్యో. ౩. ౧౪౨.

ఉ. ...ని,ష్కారణతీవ్రబాధ ననికంబును ముప్పది
మూఁడుకోట్ల బృం,దారకులన్ మహర్షులఁ
బ్రకాపగుణంబున నేఁచి పాఁతుచున్.
హర. ౩. ౩.

గీ. పాఁతినవాడికోట్టు, యూపసత్క్రియ కర్వ
మై యున్న చెప్పుమ. హర. ౪. ౩౦.

వి. భూమి మొ. వానిలో దిగినపర్వతము మొ. వానిమూలము (పొందలు.)

వ. ఇట్లు పదునొకండువేల యోజనంబుల కనర్పును నంతియ పాఁకుడుం గల మంథర నగంబు.. భార. ఆది. ౨. ౧౧.

క. తొమ్మన విఱిగిన యేనుఁగుఁ, గొమ్ములు వడి పెలఁగు పందికొమ్ముల పాఁకుల్, వమ్మై పెకలక యుండిన, యుమ్మెలకును వీఁడు తివియనీయఁడు సామీ చంద్రా. ౨ ౫౨
భార భీష్మ. ౧ ౨౨

సీ విదిత మై పదియాఱువేల యోజనములు నంతియ పాఁకు నై యతిశయిల్లు
భాగ. ౫ ౨ ౧౯.

వ షోడశ సహస్రయోజన వితతస్తావతాం తరూర్భమ్యాం ప్రవిష్టః సం. భాగ ౫. ౨

జః పాఁతిగలు, పాఁతగల్పు, పాఁతర, పాఁతి పెట్టు

పాఁపదేగము. వి (పాము+జగము) నాగలోకము

సీ. పాతాళనామంబు పాఁపజగ మనంగ నేల యడు గనంగ నెగడుచుండు.
అం. భా. ౧. ౧౮౫

పాఁపజేన్నిగట్టు. వి (పాము+జన్నిగట్టు) వినాయకుఁడు (శ. ర.)

పాఁపజన్నిదము. వి. (పాము + జన్నిదనము) సర్పయజ్ఞోపవీతము

సీ పసపునిగ్గులు దేఱు పాఁపజన్నిద మొప్ప...
మనుచ. ౨. ౧౧

పాఁపతూఁపు. వి.(పాము+తూఁపు.) నాగాస్త్రము

మ...అప్పాఁపతూఁ, హృదయం బుగ్రము గాఁగ చిట్టదవి... భార. కర్ణ. 3. 3౨౧.

ఇట్లే పాఁపకులికి. గీ...పాఁపకులికి, పరివి... ఆడఁగల చిత్రపత్త్రమునకు, ప్రబంధ. ౧౭౧.

పాఁపది. వి. (√పాము)ఆహేయము, గరళము.

సీ ..ఆహేయము మాఁ, కామదియనఁగను బాఁపది యన. అం. భా. ౧ ౧౮౭.

పాఁపమీను. వి. (పాము+మీను) ఒకజాతి ఆఁడుచేప, శృంగి (శ ర)

పాఁపమేపరి. వి. (√పాము) గరుత్మంతుఁడు. (చూ పాఁపమేపరిపచ్చ)

పాఁపమేపరిపచ్చే. వి (√పాము) గరుడపచ్చ

సీ పాఁపమేపరి పచ్చపలకలఁ జెంగల్వదొరజాలఁ దీర్చిన దూలములును. యయా ౧ ౯౪.

సీ. జిగి వెల్లి వెలయించుమగరాల తలుపులు పాఁపమేపరి పచ్చపలకగడపలుంపు నింపు...
ధర్మ 3. ౧౪౨.

పాఁపమేపుడు. వి. (పాము+మేపుడు) గరుత్మంతుఁడు (చూ. పాఁపమేపుడు పులుగుకల్లు.)

పాపఁర^{1}. వి ౧ గోకుంబి, పిన్నపాఁపర. ౨ (శ. ర) (నిరనుస్వార మని చి ని)

ఆ. పాలు పంచదార పాఁపరపండ్లలో, జాలఁ బోసి వండఁ జవికి రావు, కుటిలమానవులకు గుణ మేల కలుగురా... వేమన. ౨. ౪౮

ద్వి మద్ది పాలకొడిసె మారేడు వెలఁగ,బొద్ది పాఁపర జమ్మి పులుగుడు మేడి.
ద్వి ళ సా ౨ ౪౯ పా. ౧౧. పం

పాఁపర^{2}. వి. మత్స్య విశేషము.

సీ కొరదయుఁ గడిసి పాఁపర మల్గ మొచ్చంగి కొంటెముక్కులాండిఁ గ్రుచ్చుకొనిరి.
హం. పంచ. ౧. ౨౯౮.

సీ. పాఁపరలను చిన్నపదవాళ్లకును నిచ్చె మారు పులను జన్యవారి కిచ్చె. ద్వా ౧. ౨౨౧.

పాఁపరమ్ము. వి (పాము+అమ్ము) నాగాస్త్రము.

చ...పాఁపరమ్ము వ్రాఁత కెగయు ఘోరరూప
భయదప్రభమైన విషాగ్ని జిహ్వకల్, దని
కిఁ బెల్చ మండుచు నిలాస్థలి డొల్లె...
భార. కర్ణ. ౩. ౩౨౫

పాపరాసెజ్జ=శేషశయ్య.

సీ బహుతర బ్రహ్మాండ భాండపూరిత మైన
బొజ్జతోఁ బాఁపరాసెజ్జతోడ
మృ వి. ౩ ౩౮

పాఁఫరాకన్నియ=నాగకన్య.

క అకన్నియసోయగ మ్మారాకానులవాడ
పాఁపరాకన్నియలం,దేకడ నరసిన లేదు .
నీలా. ౨. ౧౪

పాపరాయిక్క. వి (√ పాము) పాతాళ
లోకము, నాగలోకము

దండకము...మన్నంతయుం గొంచుం బల్పాఁ
పరాయిక్కకుం బ్రాఁకు బంగారపుంగంటి
కేద్రిమ్మరిక జన్నపుంబంది పై చెండి వైకుంఠ
వాగ్గొమ్మువం గ్రుమ్మవా...
అచ్చ రా యు ౧౨౧.

పాక. వి దూలము లుంచక కట్టినయిల్లు,శాల.
(క. ౪)
ఉదా :—పసులపాక

పాకకృష్ణఫలము. సం=పాకకృష్ణము.

పాఁకకృష్ణము. సం వి అ. పుం. ఓఁక చెట్టు.

పాకజము. సం. విణ (అ ఆ. అ) ఉష్ణము
(తాపము) చే గలిగినది.
వి అ న ౧. కాచలవణము, గాజుప్పు.
౨ పరిణామశూలరోగము.

పాకద్విట్టు. సం వి ష్. పుం. ఇంద్రుఁడు

పాకనాఁడు. వి. (క. పాకనాడు) దేశవిశేషము.

క. వెలనాఁడు వేఁగినాఁడును, బులుగుల
నాడ్పాకనాఁడు పొత్తపినాఁడున్ అల
మురికినాఁడు రేనాఁ, డలయక గనుగొంటి
నటవి యఖిలముఁ గంటిన్. హంస. ౧. ౫౩.

పాకపాత్రము. సం.వి.అ న. వంటపాత్రము, స్థాలి

పాకపుటి. సం. వి. ఇ ఈ స్త్రీ. కుమ్మరిఆవము

పాకఫలము. సం వి అ. పుం. ౧ ఫలపాకము,
నీటి ఉసిరిక ౨ ఓఁకచెట్టు, కరమర్దము.

పాకఫలకృష్ణము. సం. పాకకృష్ణము.

పాకమండలము. సం. వి అ. న. = పాకపుటి
(వై. ని)

పాకమత్స్యము. సం వి అ పుం ౧ చేఁపల
కూర. ౨ ఒకదినుసు కీటకము. ౩. సముద్రపు
చేఁప

పాకము. సం. విణ (అ. ఆ అ) ౧. అల్పము
౨ ప్రశస్యము, పొగడఁదగినది. ౩ పరిపక్వ
మైనది.
వి అ పుం ౧. పచ, వంట ౨. (ఇటికలు
లోనగు వానిని) కాల్చి పక్వముచేయుట.
౩. (అన్నాదుల) జీర్ణము. ౪. పరిపాకము,
పండుట ౫ నిండుగా ఎదుగుట, చక్కని
వృద్ధి. ౬. పరిణామము,ఫలము ౭ ధాన్యము.
౮. నర, నరయుట, పలితము. ౯. గుడ్ల
గూబ. ౧౦ ముదిమి ౧౧. రాష్ట్రభంగము
౧౨. భయము, దేశోపద్రవము కలిగించునట్టి
భయము. ౧౩. వ్రణము. ౧౪. వంటపాత్ర
౧౫. ఓఁకచెట్టు. (వై. ని)

పాకముదప్పు=ఉచితస్థితితప్పు; చెడు.

క. నీకడుపునఁ బుట్టినయణు,మే కరణింబాలు
శాక్కు రొనవిపడితిన్, గైకొనకేనాఁపలుకే,
పాకముదప్పెడును భయము వాటిల్లుఁగావి.
నృసిం. ౫. ౮౨.

చ. వారలఁ బంపుసేయకేఁ, జతురుఁడఁగాను
ప్రాభవము చాలదు నా దెసఁ దప్పు లేమి
యీ, మతిఁదలపోసి యీ పలుకుమాధవుఁడు
పాకము దప్పెఁ గార్యముల్,
భార. భీష్మ ౧ ౧౩.

పాకయజ్ఞము. సం వి. అ పుం. చరుపాకముచేఁ జేయఁదగు యజ్ఞము

పాకరంజనము. సం. వి అ న. తేజపత్రము, ఆకుపత్రి. †.

పాకలము. సం వి అ పుం. ౧ అగ్ని. ౨ వాయువు ౩ ఏనుఁగులకుఁ గలుగు పిత్తజ్వరము, కూటపాకలము ౪. గుల్మము. (వై ని) ౫. చెంగల్వకోష్టు

పాకలి. సం వి ఇ. ఈ స్త్రీ. ౧ కర్కటి, దోస. †. ౨. రోహిణి. అను వృక్షము.

పాకశాసని. సం వి ఇ పుం ౧ జయంతుఁడు ౨. వాలి. ౩ అర్జునుఁడు

పాకశాసనుఁడు. సం వి. అ. పుం ఇంద్రుఁడు

పాకశుక్ల. సం వి. అ. స్త్రీ మహాశ్వేత, బలపము (వై. ని)

పాకాతిసారము. సం వి. అ. పుం చాల దినములుగా ముదిరిన అతిసారరోగము, జీర్ణాతిసారము.

పాకాన్నము. సం వి. అ న. పాకెన, వడుగు పెండ్లిండ్లలో తృతీయదినము. (శ ర)
పాంచాలీ. ౪. ౩౦.

పాకారి. సం. వి. ఇ పుం ౧ పాకాసురారి, ఇంద్రుఁడు ౨. శ్వేతకాంచనము. †.

పాకి. వి. మఱుఁగుపెరటికసవు ఎత్తెడువాఁడు, పాకీవాఁడు. (శ. ర.)

పాకి. సం. విణ. (క. సీ వ) సమాసాంతము లందే, ౧. పండునది, పక్వ మగునది. ౨. పాకము చేయునది, జీర్ణింపఁజేయునది.

పాకిమము. సం. విణ (అ. ఆ అ) ౧ వండఁబడినది ౨. (స్వభావముచేతఁగాని ఇతర సాధనములచేతఁగాని) పండినది, కాఁచుటచేఁ గలిగినది (ఉప్పు లోం)

పాకీ=పాకి. (చి ని, శ. ర.)

పాకుఁడు. సం. వి. అ పుం ౧. చన్ను కుడుచు శిశువు. ౨. ఒక రాక్షసుఁడు ౩ సూర్యుఁడు

పాకుకుఁడు. సం విణ (అ. ఆ. అ) వంటవాఁడు, పాచకుఁడు

పాక్తృ. సం వి ఋ పుం. వంటవాఁడు, పాచకుఁడు.

పాకెన=పాకెన్న. (చి. ని, ప్రా, శ ర)

పాకెన్న=పాకెన, ప్రాకెన, ప్రాకెన్న. వి. (సం పాకాన్నమ్ ప్రా. పాకన్న) వడుగు పెండిండ్లలో తృతీయదినము. ("పెండ్లియందు మూఁడవనాటి బువ్వము" అని శ. ర.)

సీ. గ్రంథత్రయీవిదుల్ ఘనసువర్ణ క్రమా
భ్యున్నతిఁ గనిరి పాకెన్ననాఁడు.
రా. వి. ౫. ౭౦.

సీ. వడుగు పెండిండ్లలోపలఁ దృతీయదినంబు
పాకెన్న యనఁగను బరగుచుండు
ఆం. భా. ౨. ౧౪౭.

పాక్యము. సం. విణ (అ. ఆ. అ) పాకము చేయఁదగినది. వి. అ. పుం. యవక్షారమున. ౧. అట్టుప్పు, బిడలవణము. ౨. పాంశులవణము, చవుటియుప్పు.

పాక్షికము. సం విణ (అ. ఈ అ) ౧. పక్షకాలమునఁ గలిగినది ౨. పక్షాంతరమునఁ గలిగినది. ౩ సంశయమం దొకకోటియందుఁ గలిగినది, వైకల్పికము ౪ పక్షికి సంబంధించినది వి. అ పుం వికల్పము.

పాక్షికుఁడు. సం వి. అ పుం పిట్టల వేఁటకాఁడు (విల్యమ్సు.)

పాగ=పాగా. వి (క పాగు ౩ పాగై) శిరోవేష్టనము

సీ కఱుకు రై పెరిగిన కుఱువెంట్రుకలతోడ బట్ట
యాదలఁ గావిపాగ యమర హైమ. ౮. ౯౩

సీ గొబ్బుగొబ్బునఁ దల కొత్తి కొందఱందుఁ,
జాఱఁ జాఱంగఁ బాగలు వీడి పడిన
శారంగ ౧ ౧౨౩.

సీ బాగైన తగటంచు పాగలోఁ జెక్కిన కమ్మ
పువ్వులబంతి రెమ్మె గులుక
చెన్న. ౧ ౧౩౬.

పాగడ=పడగ, పడిగ. వి (సం స్ఫటా)

మ...పాగడల్ విప్పి మ్రిం, గు వధించున్
నృపహస్తనిర్ఘృణఘణాకోటీచపేటంబులన్.
వరాహ. ౬. ౮౧

పాగడము¹=పాడగము. వి (సం. పాటక, ప్రా పాదక)

౧ స్త్రీపాదభూషావిశేషము, పాదాభరణవిశేషము

మ. శయపూజాంభుజముల్ ఘటిం దడఁబడన్
జడ్డోయి లేఁగొంపుపై, దయ దప్పున్ బస
పాడి పాగడపుఁబాదం బొప్పు
ఆము. ౧. ౫౬.

వ...మాకుటడుగుల జోడించిన పాలవెండిపాగ
డమ్ములు ప్రబంధ. ౮౪.

౨. పౌరుషసూచకముగా కాలిని ధరించు భూషణము.

గీ. కలుపుకలిపేడుదండయుఁ గిమ్మటిఁగ, పాగ
డము పూస సొమ్ములై బలికె పడిగ,
వేం. పంచ ౪ ౪౧౬.

పాగడము². (క పాగుడ, పావడ = ఉత్తరీయము) వస్త్రవేష్టనము

గీ. జడలఁబాగడ చొల్లెంబు సంతరించి
హర ౫. ౫

పాగలు=పాగాలు, పావలు. వి బ. (సం పాదుకా) పావకోళ్లు
(దారుమయపాదరక్షలు చి ని)

ద పాగలు దొడుకొని యొక్క రొుల, సాగయుఁ
దాను షోడ. ౨. ౩౫.

ద్వి పాదవగుసంభవుల్ బెదఁగగుపసిఁడి, గొడు
గులపాగలు గూడులోహంపు, పాగలు
దంతపుపాగలు రాగి, పాగలు పాదాలపాద
రక్షలును పండితా. పర్వ ౩౩౩. పా.

పాగలుఁడు. సం. విణ (అ ఆ అ) ఉన్మత్తుఁడు. (వా చ)

పాగాగ్ర. వి ౧ అశ్వాదిశాల, మందుర

క భండారముతో హయమద, కుండాల
ఘటాళి తనదుసొమ్మై పాగా, సుండిన...
ఆము ౪ ౩౨.

సీ యవసాధిపతి యుపాయనముగా నొసఁగిన
పాగాహయంబులు వాగెవచ్చు
భీమ ౧ ౩౮ కాశీ. ౧. ౩౪.

గీ పాగ, లాయమనఁనొప్పు వాజిశాలకును.
సోం. ని తీర్వ ౮౩.

౨. అశ్వసముదాయము, అశ్వములవరుస, అశ్వపంక్తి; వాహనము లగు జంతువుల సమూహము.

క. గ్రీష్మఁ దలంచి పసి కేయుచుఁ, జేవినపాల్
గలయు కెండచేఁ గాంథజనుల్ దూషింపమి
కిజఁ దంచిన, యాపాగా యనఁగ నదుల
నంచలు మెఱుకన్. అను ౪. ౧౬౮

సీ. పాగాయనఁగ నశ్వపం క్తిబిరాజిల్లు
ఆం భా ౨. ౧౯౬.

౩. తలపాగ (శ ర)

పాగాలు=పాగలు. వి. బ (సం. పాదుకా.) పావకోళ్లు, పాదరక్షలు

సీ. ప్రక్షాళితము లైన పదియాఱువన్నియ కిన
కంపు గొడుగుఁ బాగాలు దొడగి.
సైవ. ౮. ౧౦౩ హర ౭ ౧౩౭.

సీ. తమరాక ప్రియుల కెంతయు దాల వినరాఁ
బిసాళించు కెఱ్ఱుపాగాలు మెట్టి (గి) విటులు
విహారింతు రవ్విటి వేశ్యవాటి
సైజ ౨ ౪౫.

పాగు. వి (సం. పాకః) గుడపాకము (చక్కెర లోనగునవి కాఁచగా నగు ద్రవపదార్థము అని శ. ర)

సీ...పా గనఁగా గుడపాక మెసఁగు.
ఆం భా. ౨. ౨౫౧.

ఉ. బెల్లపుఁబాగునం దడిపి పెట్టిరి.
చంద్రా ౨. ౭౪

పాచకము. సం. విణ (అ. ఆ. అ) భుక్తాన్నమును జీర్ణింపఁజేయునది. (మందు లోు.) వి అ. పుం. అగ్ని అ. న పిత్తము

పాచకుఁడు. స. విణ (అ. చిశా. అ) పాకము చేయువాఁడు. వి. అ పుం. వంటలవాఁడు, సూపకారుఁడు.

పాచనకము. సం. వి అ పుం, టంకణము, వెలిగారము.

పాచనము. వి. (సం. పాచన) పాసనము, విరేచనము. (శ. ర.)

పాచనము. సం. విణ. (అ. ఆ. అ) ౧. పచనము చేయునది, వండునది ౨. పక్వము చేయునది, పరిపాకము నొందించునది. ౩. జీర్ణము చేయునది, అరగించునది ౪ (వ్రణాదులను) మెత్తగిలఁ జేయునది

వి. అ. పుం ౧ అగ్ని. ౨ అమ్లరసము, పులుసు. ౩ ఎఱ్ఱఆముదపుచెట్టు.

న ౧. వంట. ౨ పరిపాకము నొందుట, పరిపక్వ మగుట ౩ అన్నాదులను జీర్ణింపఁ జేయు మందు ౪ వ్రణమును పండించుట. ౫. ప్రాయశ్చిత్తము. ౬. పిత్తాదిదోషములను పక్వముచేయుద్రవ్యభేదము (క్వాథాదులు) ౭ కషాయము ౮ వ్రణమునుండి చీము మొదలగువానిని దీయుట. ౯ గాయములను మాన్పుటకును నెత్తురుకాఱుట నిలుపుటకును నుపయోగించు ద్రవ్యము. ౧౦. పుండునకు కట్టెడు ఉడుకఁ బెట్టినపిండి.

పాచని. సం వి. ఈ. స్త్రీ హరీతకి, కరక. †

పాచలము. సం విణ (అ ఆ అ) పాకము చేయునది వి అ న. ౧. పాచనము, వంట. ౨ రంధనద్రవ్యము, అగ్ని లేక పక్వము చేయఁబడినద్రవ్యము.

పాచలుఁడు. సం. వి. అ పుం. ౧ వంటవాఁడు. ౨. అగ్ని. ౩ వాయువు

పాచి. సం. వి. ఈ స్త్రీ. లతావిశేషము.

పాచిక. వి (సం పాశకః) ద్యూతక్రీడ నుపయోగించుసాధనము, అక్షము, జూద మాడెడి అడ్డసారె.

వ...సభామండపంబునఁ బసిండిపలకయు
సారెలుం బాచికలును సమర్చి.

క. ద్యూతమునకు బలభద్రుని, బ్రీతిసహితంబు
గాఁగ బిలుచుటయుం... హరి. ఉ. ౩. ౨౨౮.

సీ. చేవచ్చినట్టిపాచికలు గావున గెల్చె దని వద్ద
నుచు వేరొక యత్నములను, గ్రీడింప వారి
గెల్చు గెలుపు లన్నియు దక్కె తా దని
వాదింప .. దశా. ౮ ౧౩౮.

పాచితము = ప్రాచితము. వి (సం ప్రాయశ్చిత్తమ్) పాపమును పోఁగొట్టుటకై చేయు కర్మవిశేషము, ప్రాయశ్చిత్తము

సీ బహువద్ధద్విజాన కల్పవృఁబాచితం బిడి పసిఁడి
కైశావానిబంతిఁ గుడిచి అను ౬ ౬౯.

గీ ధారుణీవల్లభులకంటెఁ దక్కుచోట, నశ్వ
మేధంబు నిష్ఫలం బగువిధమున, నర్థ
వంతంబు గాదు సత్యాకళత్రు, సేవకులఁ
బూని సేయుపాచితము కతము
పాండు ౫ ౪౭

పాచిపుచ్చు. స క్రి. (√ పాయు. స్వార్థమున) పోఁగొట్టు

ద్వి. ఆచార్య గెలిచిన యాబీరమెల్లఁ, బాచి
పుచ్చెద నీవు బంట వై నిలువు
ద్వి విరా ౪ ౭౦. పా

పాచు. స క్రి (√ పాయు) ౧ పాయఁజేయు, తొలఁగించు

ఆ. పరమవిషమభూరి పాషాణభీషణ,గిరులు వచ్చి
నన్నుఁ దెరలఁ గప్ప, వజ్రబాణ మేసి వాని
నన్నింటిని, బాచి యున్న నన్నుఁ జూచి
యపుడు. భార అర. ౧. ౧౯౫.

క. ఆమూపు మరగి చిత్తం, బేచవికిం బోదు
పోయితేని మరలుపన్, గోచర మగువెలి
చవులం, బాచిన లోచవిన నిలిచి పరమార్థిఁ
గనుక్. భార.శాం. ౪. ౩౦౪. భార. ఆది.
౪. ౨౬౭.

౨. (త. పాయ్చు) చిక్కుదలంచు. విష్వ.

క. బలరిపుఁ డిచ్చిన కుండలములు సుస్థిరంబుఁ
జిత్తమున భక్తి మెయిం, దలఁప నవి వచ్చె
వెంద్రుక, లలవడఁగాఁ బాచి ముడిచె నమర
దృఢముగన్. భార. విరా. ౪ ౧౬౪.

ఆ. బలియుఁ డపుడు వెంద్రుకలు పాచి ముడిచి
గం,టెసఁగఁ దాల్చి నిలిచె...
భార. సభా. ౧ ౨౦౦.

౩. అప్పు తీర్చు.

ఆ .పితృగణంబువలని ఋణంబుఁ బా,చిన
మహోపకారిఁ జెలువవాని.
భార ఆది ౬. ౨౪౮.

౭ నీకడుపునఁ బుట్టినఋణ్ణి, పేకరణిం బాతు
నొక్కొ నృసిం ౫ ౮౭

౪ పోఁగొట్టు, నశింపఁజేయు.

గీ కీచకులచేసఁ బుట్టిన కిల్బిషంబు, పాచి నన్ను
రక్షించిన పరమధర్మ, రతిశ...ప్రణమిల్లి
బ్రతుకుదాన భార. విరా ౩ ౩౯

క అలసిపెద దస్సిపెద నాఁకలి తృష్ణయు పైన
రొదలఁ గడుకొని ధరణీ, కలనాధ పురుషు
నకు నిమ్ముల భార్యయ పాచుఁ జిత్తమున
దుఃఖంబుల్
భార అర. ౨. ౭౪
భార. అను. ౩. ౯౬

పాచు². వి. గుండె లదరుటయం దగు ననుకరణము.

(భార్గవుఁడు) గీ తోఁచుటయు గుండె కడుఁ
బాచుపాచు మనఁగ...దిగులుపడి పంక్తి
రథుఁడు చింతింపఁ దొడఁగె.
- రం. రా. ౩. ౧౪౦

('గుండెలు పీచుపీచుమనుచున్నవి' అని వాడుక.)

పాచ్యము. సం విణ (అ ఆ. అ) అవశ్యపచనీయము; తప్పక వండఁ దగినది.

పాజము. సం వి అ. పుం. అన్నము. (వై. ని. ని. వ. న. ౧. అన్నము. ౨. బలము. (వై. ని.

పాటు¹. వి. (క. పాటి) ౧ విధము, రీతి.

క. బలవంతుల బలమఱఁగా, మలవకమాస్త్రాని
పాట మాయాధనుల్, మ్ములఁ జేసినవా
పెట్టగ, కొలఁదిరె యనిడాయ రైరి కొందఱు
దానిన్. భార. ఆది ౪ ౧౪౬.

(ఇది ప్రాయికముగా త్రికపూర్వకముగను 'అట్టి, ఇట్టి, ఎట్టి, ఎల్ల, ఒండు' శబ్దపూర్వకముగను, భూతార్థక క్రియాజన్యవిశేషణపూర్వకముగను ప్రయోగములందు గానవచ్చుచున్నది)

సీ. ఇప్పాటఁ బాండువంశకుల వసుమతీరా
జ్యార్హు లగుదురు రాజ్యమునకు
భార ఆది ౬ ౧౨౪.

మ...ఈశ, కిస యెప్పాటఁ దొలంగు పెట్టు లగు
దుం గల్యాణ కల్యాత్ముఁడన్
పాండు ౫ ౮౧

క. పాపంబు బుద్ధిపూర్వ, వ్యాపారము గాక
తొదరినప్పుడు మనుజుం, డేపాట దాని
నంతయుఁ, బాపికొనం జాలు సుజనబాంధవ
చెపుమా భార శాం ౩ ౩౮౩.

క. చెప్పితిఁ దెలియఁగ నీమతి, యొప్పినక్రియ
నాచరింపు మొరులకుఁ గాఁ ద, ప్పొమ్మిప్పించు
వారు గలరే, యిప్పాట న్నిన్నుఁ గలప
నేలా నాకున్ సుద ౨ ౬౪

ద్వి. బసవఁడు తారు నప్పాట వర్తింప
బస పు ౪ ౯౦౩ పం

౨. స్థలము, ప్రదేశము.

గీ. అడుగవలసిన యర్థంబ యడిగి తీవు, క్రాఁగి
యుండెడు శివభక్తి కలియుగమునఁ, బాప
కర్ముఁడ గాని యెప్పాట లేఁడు, పుణ్య
కర్ముఁడు వికసితాంభోజనయన.
భీమ ౫. ౧౫౪.

క. దప్పిగొని నీరమరయుచు, నప్పుడు గాకుండ
ధరణిఁ జరణము విడుచుచు, దెప్పరముగ
శోషించెను, నప్పాట వసించుటీవు బలఁడి
పడఁగన్. బ్రహ్మాండ పురాణము. ౩. ౫౫

౩. సమయము.

గీ. పూర్వజన్మకృతం బైన పుణ్యరాశి, పాకదశ
నొందు నెప్పు డప్పాటఁ గాని, సకల
సంసార దురితనిస్తార మైన, శివకథాగోష్ఠి
చెవులకుఁ జెలువు గాదు. భీమ. ౩. ౪౨.

ఉ. ..నిన్ను నుపమింపఁ ద్రిలోకములందు రాజు
లెప్పాటను లేరు... విక్ర ౭. ౧౦౮.
భీమ. ౫. ౧౭౫.

అట్టిపాట :—

ఆ. అశ్వమేధముఖము లైనరాజార్హయజ్ఞములు
నెక్కు సేసి సకలజనులుఁ, బొగడునట్టి
పాట నెగడె మహోగ్రుఁడు
భార ద్రో. ౨. ౧౯౮.

ఇట్టిపాట :—

ఆ ఇట్టిపాట గాదుపట్టిచే దుశ్శాసనాదు లెల్ల
బాధితాత్ము లైరి. భార. ఆది. ౫. ౧౬౬.

ఎల్లపాట :—

క. మఱచినఁ దలఁపింపఁగ నగు, నెఱుఁగనివాఁ
డెల్లపాట నెఱిఁగింప నగున్, మఱి యెఱిఁగి
యెఱుఁగ నొల్లని, కఱటిం దెలుపంగఁ గమల
గర్భునివశమే భార ఆది ౮. ౪౧.

ఒండుపాట :—

ఉ. ..శోభిత మైనయీసభా, లాభము నొందు
పాట సఫలత్వముఁ బొందెఁ గౌరవేశ్వరా
భార. సభా ౧. ౧౨౪.

ఆ ఒండుపాటఁ బాండవోన్నతి వేల్పుల, కయిన
నపహరింప నలవి గాదు.
భార. సభా. ౨. ౧౮౪.

చెందినపాట :—

క. ఎం దుండి వచ్చి తిందుల, కిందుల కేఁగెదు
మహామునీశ్వర విద్య, ద్వందిత, నాపుణ్యం
బునఁ, గెందితి ని న్నిష్టఫలముఁ జెందిన
పాటన్. భార. ఆది. ౮. ౨౩౧.

పాటు². వి. (సం. పారా.) అగలుసొంటి. క్రి. (క.ర)

పాటు³. వి (తి. పాట్టు) ౧ గానము

సీ. తిరుణాంగుళీధూత తంత్రీస్వనంబుతో జిలిబిలి
పాట ముద్దులు నటింప   మనుచ ౨. ౨౮.

వ... మిక్కుటంబగు నక్కోలాహలంబున జేపా
టియుఁ బాట విన రాక.   ఆము. ౪. ౩౫
ఉ. రా. ౬. ౬౪.

౨. పల్లవితోను అనుపల్లవితోను చరణములతోను గూడియుండు గేయవిశేషము.

సీ. బొమ్మ పెండ్లిలిపాటఁ బ్రొద్దుపుచ్చు తెలుంగు
నీలకంఠస్తోత్ర నియతిఁ గూర్చి
హర ౪ ౧౧

సీ. ప్రాయంపుఁబడుచులఁ బనిగొంటివే దూది
యనెడి పాటలఁ దెసచిమట లీన
శుక ౨. ౪౨౨

౩. సంగీత ఫణితివిశేషము

గీ. ఛత్రతిత్రతీ ఘారణి ఝుంక సరళి, పాట
సైనిక... ।   ప్రబంధ ౧౦౦

పల్లవిపాట = గాయకులు తమ ప్రావీణ్యమును ప్రకటించుటకై తాళగతులతో స్వరప్రస్తారము చేసి పాడెడు పాట

సీ. ధర్మార్థకామశాస్త్ర ప్రపంచంబులు పల్లవి
పాటగాఁ బరిచయించె   విక్ర. ౧ ౧౯౦.

పాటకము. వి. (సం. స్ఫోటకమ్ ప్రా. ఫోటకం) స్ఫోటకము.

సీ. పోటక మంచవఁ బాటక మంచన స్ఫోటక
నామ మై పొలుపు గాంచు.
ఆం. భా ౨ ౧౩౦.

పాటకము. సం. విణ. (అ. టి కా. అ.) భేదకము, చీల్చునది. వి. అ. పుం. ౧. పాదగము, శ్రీపాదభూషావిశేషము ౨. మహోత్కృష్టుపు, పెద్దకేన, లేక మూర. ౩. వాద్యము. ౪ అక్షాదిచాలనము, పాచికలు పెందలగునవి వైచుట. ౫. మూలద్రవ్యావచయము, పెందటి సొమ్ము తరుగుట ౬. తీరము, దరి, గట్టు, ౭. గ్రామైకదేశము, ఊరియం దొకభాగము. ౮ నీళ్ల రేవున గట్టినమెట్లు. ౯. సేనానివేశము. ౧౦. పటాకత్తి (శ. ర) ౧౧. కటకాంతము, రాచనగరు వడిమిభాగము. (హే. వి)

పాటకుఁడు. వి. (సం. పాఠకః) పాటకాఁడు. గాయకుఁడు

సీ. తమకుఁ గల్గిన యట్టితమిఁ జూపి కిన్నరుల్
దండిపాటకులచందమునఁ గొల్వ.
యయా. ౫ ౧౫౫

పాటచ్చరుఁడు. సం వి. అ పుం దొంగ

పాటన. వి ౧ ఆదరణపాత్రము, ఆదరణము. (శ ర.)

౨ అలంకారము (శ. ర.)

౩. సంస్కారము (శ. ర), చక్కఁబఱుచుట.

ఉ. పాటన సేయమిం గురులు పైబడి.
మనుచ. ౩. ౫౩.

౪. సొంపు, సౌందర్యము

ద్వి. మీటినఁ బగులు నీమెలఁతచన్దోయి, పాటన
బయలయ్యెఁ బయ్యెద దొలఁగి.
ద్వి. హరిశ్చ. పూ. ౧౮౦౩

పాటనము. సం వి. అ న చీల్చుట, ప్రచ్చుట.

పాటపాట. విణ కొంచెముకొంచెము.

గీ... పాట, పాట యనఁ గొద్దిగొద్ది య స్మాట
తెలఁగు.   ఆం. భా. ౩. ౬౮.

క అట ముష్ణు పెంగలు బలియుచుఁ, జటిపాట
మని పాటపాట చిమటలు వడిఁ జో, చ్చుట
యూదిగాఁగఁ దపపెని, మింటి దశియుతో యని
మాగాత్రి మింగుల వలపులోన్
కళా. ౪. ౭౯.

ఉ. కేలి పాటపాట వరకెంద్రుకతోఁ దిల
కందులాన్వయు, శ్రీ నటియింప .
కాశీ. ౬. ౧౫౯.

పాటపాలము. వి చిలుకలకు పైరరయ్యెడుపాల. (శ. ర.)

పాటబండి. వి. (శ. పెట్టెవండి.) కంబళివాహ్యకము, ఎద్దులబండి.

సీ. కంబళివాహ్యకాఖ్యలను గొల్లారబండి, పాటబండి పరోయలబండి యనఁగ
ఆం. భా ౨ ౨౦౧

గీ తాను ప్రియసతియును, మేటి గుజ్జులఁ గట్టిన పాటబండి, రొక్క శిగ్రుంబ మదకి నేఁగ నెలమి. హరి పూ. ౫ ౧౪౧

సీ. ఆటతిప్పలు ద్రచ్చి పాటబండులు గూల్చి కట్టువ లన్నియు గాలు చేసి.
అచ్చ. రా. యుం ౯౫

పాటము. వి. కెంపులు సానెముచూచుటకుఁ దగిన వెలుఁగు గల వేళ.

సీ .ప్రభపేరు వెలయును పాట మనఁగ.
ఆం. భా ౨ ౨౪౪. (ప్రాఁతప్రతి పా)
(కెంపులు సానెము చూచుటకుఁ దగిన రొండ అని శ. ర.)

—విశ. తగినట్టి.

ఉదా:—ఇది కెంపులు సాడెము చూచుటకు పాట మైనవేళ కాదు. (వ్రా.)

పాటము. సం. వి. అ. పుం. ౧. విరివి, వెడలుపు. ౨. (క్షేత్రగ) లంబరేఖ (విల్యమ్సు.)

పాటల. సం. వి. అ స్త్రీ. ౧. కలిగొట్టు. శ. ౨. ఎఱ్ఱగోద్దుగ. శ. ౩. కలిగొట్టుపువ్వు. ౫. దుర్గ.

పాటలద్రుమము. సం. వి. అ. పుం. పున్నాగము, పొన్న. శ.

పాటలము. సం. విశ. (అ. ఆ. అ.) తెలుపు మించిన రొంఉపుగలది, శ్వేతరక్తము. వి. అ. పుం. ౧. తెలుపు మించిన రొంఉపు. ౨. ఎఱ్ఱవడ్లు.

పాటలాపుష్పసన్నిభము. సం వి. అ. న. పద్మకాష్ఠము, ఓషధివిశేషము. (రాజ. ని.)

పాటలావతి. సం. వి ఈ స్త్రీ. ౧ దుర్గ. ౨. ఒకానొకనది. (వాచ.)

పాటలి. సం వి ఇ. స్త్రీ. పుం కలిగొట్టు. శ ఈ. స్త్రీ. కటభి, మాచెటులఁగ. ఇ పుం ముష్కకము, తెుక్కపుఁజెట్టు

పాటలికుఁడు. సం. విశ. (అ ఈ. అ) ౧ పర ధర్మజ్ఞుఁడు ౨. దేశకాలజ్ఞుఁడు. వి అ పుం. శిష్యుఁడు, విద్యార్థి (విల్యమ్సు) - న - పాటలీపుత్రము (విల్యమ్సు.)

పాటలిపుత్రము. సం వి అ న. (పాట్నా) అను నగరము, కుసుమపురము

పాటలిమము. సం వి. న. పుం తెలుపుమించిన రొంఉపు, పాటలవర్ణము.

పాటవము. సం వి అ. న ౧. ఆరోగ్యము. ౨. దక్షత, నేర్పు. ౩ శక్తత, ఓపికకలిమి. ౪ తైక్ష్ణ్యము, వాడిమి, చుఱుకుఁదనము

పాటవికుఁడు. సం విశ. (అ. ఈ. అ) ౧ దక్షుఁడు, చౌరవకాఁడు ౨ ధూర్తుఁడు.

పాటహిక. సం వి ఆ స్త్రీ గుంజ, గురిజ.

పాటి. వి ౧ ప్రమాణము

(క) కొలత, పరిమాణము.

గీ. నీవు నాకు మూఁడడుగుల నేల యిచ్చి, తమల చారిత్ర సత్యచయం బెఱుంగ, నేను నా యడుగుల పాటి నీజగత్త్రయమ్ముఁ గొలిచి కైకొంటి నాసొమ్ముగాఁగ.
హరి. ఉ. ౧౦. ౨౫౫.

(చ) కొలఁది, మాత్రము.

సీ... ఇది యేమిమాటలు మనపాటి పరికింప నేరఁడే యురువిరోక. అ. కాలి యతఁడు...
రాఘవ. ౪. ౪౩.

(ట) (తూకము, ఎత్తు మొ. వాని) పరిమితి, పరిమాణము.

క. కోటయు మిన్నును దమలోఁ, బాటికి జగడింప నడ్డపడి నిల్చిన వా, చాటులరుచిఁ దారకములు, కూటువ లై కోటకుదలఁ గొమరారుఁ బురిన్, భాగ ౧౦ పూ ౧౫౯౪ ([1]సామ్యము ౪ గ.)

౨. (సం పాటీ=పరిపాటీ.) రీతి, విధము.

సీ. కాన వసంతంబు భూనునిచాడ్పునఁ దగిరోదు పాటితో ధరణి ప్రజల, సుచితవర్తనముల నొందించు నది యిది రాజధర్మములకు రాజాముమ్ము భార శాం. ౨ ౧౭౮

సీ కన్నగాం ద్రగుచు నగల్లు ప్రవేశించి యందు గొంతటివార లద్దమైనఁ ఆ జక్కఁడఁచుచుఁ జేమ గ్రుక్కినపాటిగా. ప్రభా ౧ ౧౦౮

౩. న్యాయము

ద్వి పాటి దప్పితి వయ్యు పాపపుణ్యములు, చేటుసేయఁగ లేక నిష్కారణముగ
ది ౪ పా ౩ ౧౦౦ పా. ౧౫ పం.

గీ. మాటిమాటికి వేఁడు నీమాటి యెదలఁ, బాటి దప్పినవార లేపాటివారు.
హంస. ౫ ఆ. ౭
పారిశ్చ ౪ ౨౨౧

౪ తగవు, జగడము.

క ఆ పడవాలుందును భటుఁ, గోపించుచుఁ గవులఁ బాతకుల కూరుల నా, లోపలఁ గూర్చుండఁగ నిడి, యాపాటి తగంగఁ దీర్పఁ దని నియమించెన్.
ద్వా. ౭. ౩౦. (ప్రాఁతప్రతి పా.)

౫. ఆచారము, వాడుక.

పీ. పాటిగా నెమ్మనఁ బసుపు పూయుచు కాని యొందఱూ కలపము లలఁదఁ బోదు
దశా. ౪. ౫౮.

౬. శక్తి సామర్థ్యము.

సీ. మాసరివాఁడవా మా పాపఁ గొనిపోవ నేపాటి గలవాఁడ వేదివంశ,ము
, భాగ, ౧౦ పూ. ౧౭౬.౪.

శా...మతి మద్వ్రతాన్వ యాచారముల్, నీవా పేర్కొను పాటివాఁడవు...
మనుచ ౬. ౪౯.

ఉ. వీని జయించుపాటి రణవీరులు గల్గుదు రమ్మహామునీ, కానునిభార్యవై యతని సాధుమతిన్ భజియించితేనియున్
ఉ రా. ౧౧౮

౭ పెంపు, ఔన్నత్యము

ద్వి. కొందల గోతులువోవ మురిసిపడ్డట్టి, పదటి కొండలపిండుపాటి డా కొంత
పండితా. పర్వ. ౩౧౧. పా.

—విశే. (క. పాటి) ౧ విధ మయినది.

(ఇది యీ యర్థమునందు ప్రాయికముగా 'ఆ, ఈ, ఏ' శబ్దపూర్వకముగానే ప్రయోగము లందుఁ గానవచ్చుచున్నది)

ఆ. పెదఁగ యిట్టిపాటి పెంపించుటలును మా, యలును నేమి సేయ నస్త్రవిదులఁ, బెక్కులయ్యు నీటిఫీషికల్ మణువులు, విరియునట్టులిందు విరియఁ జూచె భార ఆది ౭. ౪౩.

౨ కొలఁదిది, పరిమాణముగలది

క. అన విని యీ పాటిగ మీ, యనుగ్రహము గల్గి యుండ నక్కట యిఁక నేఁ, జనుదేకరేమి యని తన, కనుపుగ మారి, నతఁడు నిలుప నంగన రొక్కన్. శ్రీశా. ౩.౬౩.

గీ ..కళవలించి, పాపకర్ముఁడైన మీపాటి వేలుఁ, జాడఁజాలక నిస్తంద్ర సుఖవిహార, మునకు విఘ్నంబు గావించె ననుచు వగచి.
వరాహ. ౩. ౧౨౫.

(౩) తగుపాటిది, తగిన పరిమాణము గలది.

సీ. ఏటి నీటి కటంచుఁ బాటిపం జెత్తుక వలు
మాఱు దిరుగు నిబ్బరముతోడ.
హంస. ౧. ౨౧౮.

(చ) (కంచము నెం.) స్థిరపఱుపఁబడిన పరి
మాణము గలది.

ద్వి పాటి తూమునకును బాటి యాసేని,
బాటింప నోలయుఁ బాటియ కాద
బస పు. ౧ ౮౬.

గీ. పాటితూమున రసము దైవాఱఁ గొలిచి,
కొమరుజంగమునకు నిచ్చెఁ గోర్కి దీర.
హర. ౧. ౨౩ హర. ౧. ౧౭.

౩. ప్రమాణము.

వ . ఆ రెండు తెలుఁగులవారును జయాపజయం
బులకు నతనిమాట పాటిగా నొంది యడిగిన
వాఁడు... భార. శాం ౬. ౩౭౨.

శ్లో. ఉభయోర్ద్విజాతయో దేవా యేష చ్ఛేత్స్యతి
సంశయం,... ఏత న్న స్సంశయం ఛింది
ప్రమాణం నో భవా న్మతః
సం భార శాం ౩౪౫ ౧౦. ౧౩.

గీ. ముదియ మతిదప్పి నోరికి నొదవినట్లు, పలుకు
వెడఁగులమాటలు పాటి యగునె.
భార ఉద్యో. ౪. ౨౪౩.

చ. అనుపమధర్మవేదివి మహాపురుషుండవు నీవు
వేదవా, క్యనియతి పాటిగా నిలిపితి...
హరి. పూ ౨. ౮౬.

౪. గణింపఁదగినది, ఆదరింపఁదగినది

చ చదపడి భీమమాట లొక భంగి వెలుంగఁగఁ
జెప్పి వాఁడు దుర్మదుఁ డని పాటి గావు
కురుక్షాజ మహోత్తర వెట్టకుండు నీ, హృద
యమునందు వాని...
భార. ఆశ్ర. ౧. ౧౩౨.

వ. అనిన విని యమ్మాటలు పాటిగాఁ బట్టి విరా
టుండు భయభక్తి యుక్తంబుగా వేఁడి
కొనియె... భార. విరా. ౫. ౨౭౮.

(శ్యాణము అని శ. ర.)

౫ అనుకూలము.

ఉ. కోటులు కంకణక్వణన శోభితపాణులు
చేరి చామరల్, పాటిగ వీవ...
భా. రా. సుం. ౪ ౨౬.

ఉ చీటికి మాటి కెకపథసీమ వెలంగఁగఁ
బాటిగామి కృం, గాటక వీధి కేఁగ .
హైమ. ౩ ఆ౩ ఇందు. ౬. ౧౯

సీ. పాటఁ బాటిగఁ బాడి పరభృతమ్ముల రేఁచి
మాఁతలు సేయించెఁ గొమ్మ రొకతె.
చంద్రా. ౩ ఆ౭.

౬. సమానుఁడు; సమానము.

గీ తొలఁగు వోకుండ మొకములు గఱవకుండఁ,
బాఁడి దఱుఁగకయుండ నాపాటిగొల్ల, లిచ్చ
మెచ్చ నీదృష్టికి నెక్కఁ గడుభ్రుకుటయ
చేర్తు... భార. విరా. ౧ ౨౭౯.

క వాటకకలకంబులకును, బాటి యగు వధూటి
మెఱుఁగుఁబోలిండ్లు... హైమ. ౨. ౧౭.

క ఇతఁ డెక్కడ మద్రమహీపతి యెక్కడ
నితని కతఁడు పాటిరా యనుడుం, బ్రతివచ
నంబుల కల్యుని, యతిబలశౌర్యములు వారి
కాతఁడు చెప్పెన్.
భార. ఉద్యో. ౨. ౨౩౩.

౭. సామాన్యుఁడు; సామాన్యము.

ఉ. నావుడు నేమియుం బలుక నాలుక లాడక
పాటి రైన ధాత్రీవరకోటి యుండ నొక
దిక్కున మంత్రులుం గూడి యున్నెడ,
యాపను దేవమాయపరియా యితఁడు...
ఉ. హరి. ౩. ౮. (శ. ర. వీరేశ. పా.)

ద్వి ..ఒక్క విద్వాంసుఁ డీనగరద్వారమందుఁ,
బాటి రైన పురాణభట్టును బోలె,
బస. పు. ౭. ౩౨౭. పం.

౮. అల్పము, చిన్నది. (ఈయర్థమున అప్రకటిత
ముగాఁ గాన్పించుచున్నది.)

వ...గంధకలశాంబుధ ప్రత్యగ్రథవాదుల సాం
ద్యంబు లేకలరు నంద్రదేశీయులగు గంధ
కారులు పాటిపాటి పద్యంపు బ్రౌఢిక్కు
లతో బెట్టిపెట్టి కైవారంబులు గాయకర్త
దులపై వచ్చు రాచవారిపై సాఁడువారిపై
సాకువారిపైఁ జల్లగాఁజల్ల...
ఆము ౪ ౩౫

ఒకపాటి = ౧ సామాన్యుఁడు; సామాన్యము

గీ పుట్టె నుత్పాతములు పెక్కు భువిని దివిని,
విడిచిపోయిరి యొకపాటి విబుధమునులు
శాశి ౮ ౮౬.

క ఒకపాటి పేదసంసారికిఁ దగ దమ్ముద్దు
గుమ్మ .. శుక ౧ ౨౫.

౨. ఒకరీతిగనుండునది,వృద్ధిలేనిది

ఉ...వికటి మొకపాటిరొ చిల్కల కేమి
సేర్చినన్ కళా. ౫ ౪౮.

౩ సామాన్యముగా

క. పవడించె నందుపై మానవపతి మణికటక
ఝణఝణత్కారంబుల్, చెవికి నొకపాటి
వినఁబడఁ, బ్రవాళహస్తలు నిజాంఘ్రి
పద్మము లొత్తఁగ వరాహ. ౪ ౧౫౮
(కొంచెముగా అని తాత్పర్యము)

ఈపాటి = ఇంక, ఈపైని

ద్వి...తలవరులార, ప్రాణంబు లుండ నీపాటి
మీఱైన,చెఱెంచి తలద్రెంపుఁడే నొప్పికొర్వ
నవ ౨ ౮౬ పా ౨౮ పం

నిడుపాటి = నిడుపైన పరిమాణము గలది

గీ. పాశుపతదివ్యదీక్షఁ జేపట్ట గాఁ, చంచరీకాంగ
నాగరుచ్ఛాయ నేలు, కుటిలకోమలతర
దీర్ఘకుంతలములు, మడమ లంటఁగ నిడుపాటి
జడలు గట్టె. హర ౪. ౧౦

కొంచెపాటి = (కొంచెము + పాటి) ౧ అల్ప
ప్రమాణముకలది,

గీ. పఊశ్రుటంగడిమీఁదు తెరపులంచి కొంచెపాటి
నడగని సెక్కు యూపాశ మెల్ల,విడియా
నియమించి తిరిగ వేవేల దివ్యటీల మెలఁ
గున సంగీతమేల మమర. కవల ౨. ౬౫.

చ. చిటిపొటి మబ్బులు...కొంచెపాటి చిను
కుల్ దొరఁగించె ధరాతలంబునన్
శుక ౨ ౩౪౦

౨. లఘువు, తేలిక

సీ తోటివా రని కొంచెపాట్లగాఁ జూడక నవ
తులరొుద మైత్రి నలుపవమ్మ
ముకుంద. ౩. ౩౦౭.

(ఇట 'తోటివారు' అనునది తోడివారు అనుటకు
అపరూపము)

పాటిపెట్టు = లక్ష్యపెట్టు, లక్ష్యముచేయు;
ఆశించు

సీ అయుతంబు గల్గిన నాశించు లక్షకు లక్ష
గల్గినఁ బదిలక్షలకును, పాటిపెట్టుచు నుండుఁ,
బదిలక్ష లబ్బినఁ గోటి కావలె నని కోర్కి
సేయు రామలిం. ౨౦.

జ : పాటించు, పాటిగొను, పాటిసేయు.

పాటి. సం. వి. ఈ స్త్రీ ౧ అంకగణితము. (గణ
నాదుల స్పష్టక్రమము.)

౨. శాలావృక్షము ౩ పరిపాటి, అనుక్రమము.

పాటించే1. స క్రి. (√ పాటి) ౧ ప్రమాణ
ముగాఁ గొను, లక్ష్యముగాఁ గొను, ప్రధాన
ముగాఁ జేసికొను

సీ బాహ్యపదార్థముల్ పాటించి నిజవంశ
ధర్మముల్ వదలక తగఁ జరింపు.
భార. శాం. ౧. ౬౫

క. మగ లడఁకువ నుండక తమ, తగులము
పాటింతురు... భార. విరా. ౨. ౨౧.

౨. ఆదరించు.

క. అన్నలుఁ దమ్ములుఁ గలుగుట, యున్నతుఁ జేయు వృత్తి యెంతయుఁ జెల్లియునకు, మన్ననయు నీగియుసుసంపన్నంబులుగాఁగ వారిఁ బాటించు టురుతన్. భార. శాం. ౨. ౩౫౬. పారి. ౧. ౧౧౯.

శా. పాటించుం బతి నిన్ను నీ వడిగినం బ్రాణంబు వంచింపఁ డీ, వ్వీటం బట్టము గట్ట నీతనయునిన్ వే రాము నుగ్రాటవీ, వాటిం బోయి చతుర్దశాబ్దము లాగిన్ వర్తింప... భా. రా. అయో. ౧౩.

క. పుత్రులకలిమియె శుద్ధిక, శత్రుమునకు లక్షణంబు లక్షణవతులై, పుత్రవిహీనతఁ బోఁ సినఁ, జాత్రముకే సకులు పశులు పాటించుటకున్. ఉ. హరి ౨. ౭౧

౩. చూపు, కనఁబఱుచు; ప్రకటించు.

క. తగనిపని యని తలంపక, పగగొంటి వఱయ్య లైన పాండుసుతులతోఁ, దాని యింక నీవు రణమున, మగఁటిమి పాటింపు రిత్తమాటల నగునే. భార. భీష్మ. ౩. ౧౪౭

శా. ఎంచం జల్లనివాఁడి నై సరములం దిష్టంబు పాటించుచుం, బంచప్రాణము లై మెలంగుదుపు మా పద్మాక్షియం దిట్లు శా, ధించం బొచ్చితి విద్యుత... అని. ౩ ౩౩.

మ. .భారతీ, సతి యస్మద్రసనాగ్రరంగమున లాస్యప్రౌఢిఁ బాటించుతన్. దశా. ౧ ౪. భార. విరా. ౨. ౩.

౪. ధరించు.

మ... పాటింపకే కపటక్రీడనరూపమున్ భువనరక్షాజాగరూకేక్షణా. పారి. ౩. ౩౪.

ఆ. పతిప్రవాసవేళఁ బాటించుకొనవు శా, స్త్రోక్త గరగరికలు మెఱుఁగుఁబోఁడి. కళా. ౪. ౧౨౯

౫. పూను, అవలంబించు; పొందు.

మ. సకలారాతిభయంకరం బగుచు నుత్సాహంబు పాటించి శే, లక్ష ప్రేఁ గయ్యాడు భంగి వచ్చె. భార. ఉద్యో. ౧. ౨౧౭.

ద్వి. పాటించి మణిఫణాపంక్తులచేత, హాటకగిరిఁ గప్పె నపుడు శేషుండు. రం. రా. ఉ. ౧౦ పా. ౧౧. పం.

క. పరకాంతఁ బొందుఁ గోరక, పరధనముల మీఁద జూస పాటింపక యెవ్వరితోడఁ గల్ల లాడక, సరసుం డై యుండవలయు సజ్జనుఁ డధిపా. వి. పు. ౪. ౨౨౪.

మ. వికలత్వం బిఁక యేల దైవపనికిన్ విభ్రాంతి పాటింపఁగన్ ఉ. రా ౨. ౨౦౫.

శా. పీట న్మిటగు జోటు కేటివఱదన్ జేమాఱు గ్రీడింపఁ, దరాస్ఫటీరాంకనపంకశంఖగత ముక్తాశ్రేణి యవ్యాసనన్, పాటించున్ మృగనాభిపంకయుతభామాంకంబు కంఠాస్త్రీన్ వసు. ౧. ౧౧౧.

౬. పరిశీలించు.

సీ. కోట యెమఱి కొప్పుఁ బాటించి గడ్డియు భాణంబు గొల్చును గట్టియలును, భార. శాం. ౨. ౨౭౪.

౭. విచారించు, ఆలోచించు

క ..ఈ, సన్నపుఁ దలఁ పుడిగి సుసంపన్నమగు నుపాయ మొకటి పాటింపు తగన్. హరి. పూ. ౧. ౧౨౪.

క. శరణాగత పరిపాలన, పరమవ్రతపరుఁడ వనుచుఁ బాటించి భవచ్చరణములు గన్న శుభతర, చరితు విభీషణుని మఱువఁ జనునె నరేంద్రా. భా. రా. యు. ౧౭౧౯.

గీ. తగవు పాటించి యల్పంబు దండ్రి యిచ్చె. కాశీ. ౨. ౭౨.

౮. ప్రతీక్షించు, నిరీక్షించు.

గీ. అజ్జ పాటించి యదిచెటు యుక్తగించి, రయము
మెఱయ నశ్వాంచాల రాజసుతుఁడు గదిసి
రొంగసి కుంభస్థలి గదఁ బగుల్పఁగొంద
గాలిచె ట్లుక్కు–రి గూలె నధిప.
భార. శల్య ౧. ౩౨౦.

సీ పక్వంబు లగు దాఁకఁ బాటించి మల్లికా
కలికానికాయంబుఁ గాచుఁ గొన్ని
పాండు ౧ ౧౮౧.

౯ సవరించు, చక్కఁజేయు

వ...విజయోద్దామం బగు నశ్వత్థామ చల్లడము
దట్టి మొదలయిన పరికరంబులు పాటించి
భార. సౌప్తి ౧ ౧౪౭.

సీ. తప్పు లై తిప్పన తొప్పారు పెన్నెఱు
లింపుగా దువ్వి పాటింప కేమి
నీలా. ౨ ౯౯

౧౦ అనుకరించు, పోలు

సీ. కూఁతు బాల్యంబు పోఁ ద్రోచి ప్రాయంబు
పెట్టిన కవాటంబుఁ బాటించె నురము.
కవిక. ౧ ౫౯

(ఈ యర్థమునఁ బ్రయోగాంతరము కనఁబడ
లేదు)

౧౧. పొనఁగించు, కలిగించు

క. ఇది పోరుదుఁ గౌరవ్యులఁ, బదనికి రాఁ
బలికి సంధి పాటించెద నా,కది యొప్పదె
కాని మది,నుదు రింతకు నీవ కావె గుణ
రత్ననిధీ. భార ఉద్యో ౩ ౭౯.

గీ. సరససహకార కుసుమకేసరసమూహ, కురు
తిరామోదమయదిగంతరము మధుర, మధు
విధురమధుప సమధుమాససమయ, మెవ్వనికి
నెక్కు– పాటింప దిజ్జగమున.
శృ. ౨. ౯౭. శాకు. ౨. ౪౩.

౧౨. చేయు, కావించు

సీ. పరిచారికాకోటి పనిపాటు పాటింపఁ
జాట్టంపునందడి పెట్టుకొనఁగ
పాండు. ౫. ౨౧౭.

మ. కనియుం గానమిఁ జేసికొన్నను మెయింగ
న్నెర మా రంగనా,థుని సొమ్ములను దొల్లిగా
దినదినద్రోహంబు పాటించి కైకొనుటం
జాలక గిన్నె యుత్తిరోని బొంకల్ పల్కు–
చును మేము గా,మనినం బోవునె...
విప్ర. ౫. ౧౫

సీ మిథ్యావిశంక యేమిటికిఁ బాటింపు మీ
యవలంబనంబు సేయను విలంబ,ము
హైమ. ౨. ౪౪.

౧౩. ఉంచు.

క హితము మపదేశించితి నీ,వతినిర్మలబుద్ధి వగుట
నైనను నిది నా,మతి సారదు రహస్యము
ర,క్షితముగఁ బాటింపు మయ్య చిత్తము
లోనన్ భార ఉద్యో. ౪. ౪౨.

౧౪ లెక్కించు, గణనసేయు.

వ...లోమకోటి కపటంబున హాటకగర్భుండు
పాటించి లిఖించిన సుగుణ గణనారేఖ లవ
యంబులం బోలుపార హైమ. ౧ ౫౯.

శ్లో కి మస్య లోమ్నాం కపటేన కోటిభి ర్విధి
ర్న లేఖాభి రజీగణ ద్గుణాన్
సం. నైష. ౧. ౨౧.

పాటిగొను. స క్రి (పాటి+కొను) లక్ష్యము సేయు. (సరిచేయు అని క ర)

గీ సరకుసేయడు తిరుగండ్లఁ బాముపీఁటుఁడు,
జడతరులఁ బాటిగొన వన్నుతోడలు...
హా స ౪. ౪౩.

(ఇటఁ జౌపమ్యద్యోతకము)

పాటితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. విదారితము, చీల్పఁబడినది. ౨. పొడువఁబడినది, గ్రుచ్చఁబడినది.

పాటోరవు=పాట్రోవు. వి. ఎక్కువ లోఁతు లేక దిగి నడచి పోవుటకు వీలగు నదీభాగము.

వ...ఒక ధనికుని యింటం గల్గు ధనం బంతయు నపహరించి మిన్నేటి పాటిరేవులు సొచ్చి యాత్రముచ్చులు నడచుచున్నతఱి ..
పాండు. ౪. ౧౫౪.

పాటిలు(ల్లు). అ. క్రి ౧. కలుగు, జనించు; సంభవించు, తటస్థించు.

క ఈ యాతింటను సోలా, పాయంబులు మానవులకుఁ బాటిలు పీనిం, బాయంగ జడియబోవిన, ధీయుతునకు శుభము పద్ధతియు సమకూరుస్. భార శాం. ౩. ౪౨౨.

సీ. బాలురమరణంబు వాటిల్లకుండంగఁ జేసిన యత్యంతచిత్రమహిమ.
భార. ద్రో. ౨. ౨౦౧.

వ...మొదల విదురుం డేమని చాటి చెప్పె నది యంతయుం బాటిలె, జూదంబునాఁట నుండియుఁ గురుజాతికిం జేటు మూఁడుట దోఁచుచుండు...భార ఉద్యో. ౨. ౪౯౭.

క. ధరణిం గల రాజులకుం, బరివారమ్ములకుఁ జావు పాటిల్లుటకై పరువడి గైకొన్నయుధి, ష్ఠిరు దారుణదండకలితుఁ జేయం దగదే.
భార. స్త్రీ. ౧. ౧౬౪

గీ. కారణం బెద్ది దీనికిఁ గలుగ, మొట్లువాటిలెనో ధర్మ మేవంకఁ బల్లటిలెనో.
కాశీ. ౭. ౭౪.

ఉ. భావములోన సందియము పాటిలె నొక్కటి దీని నానతి,చ్చే వివరంబుగాఁ గరుణ జేగమ నీ కది విన్నవించెదన్ కాశీ. ౪. ౧౩౭.

౨. పెంపెక్కు, సిద్ధించు.

మ. పరకార్యంబు లొనర్పఁగాఁ దనవుల్ పాటిల్ల నోర్వన్ ఖలుల్, త్తరు లా మూర్ధ లపెం పణఁగ బరుచరిత్రల్ మెచ్చ నాత్మీయమహాచరితం బెన్నిక కెక్కు....
మల్లభూ. నీతి. ౭౦.

క. తలపోసి భార్యాది త్రయము, గలఁగక యుండంగ నాత్మకార్యస్థితి పా, టిలుటకు నుపాయ మరసి, తెలఁతం బుట్టించి కనిచె తెమ్మి తెలుపుమనా. పరమ ౫. ౨౬౪.

౩. ఉండు.

ఉ...ఇంతి కుచంబున పుష్పగేదఁగిం, బాటిలు పుప్పొడుల్ వడివళంగిని గన్నుల నించె బాష్పముల్. గంధ. ౧. ౧౭౭.

క. అవమభావముఁ జూన్యత్వ, భావం బద్వైత వృత్తిఁ బాటిలకున్నన్, భావించి తదీయ రహస్యాభ్యాసముగ నొక్క చిదితిహాసము చెప్పెన్. వి. పు ౩. ౩౪౦.

ఉ...గ్రహంబు లుచ్చగతం,బాటిల సైదు గోన లన్యపాలసుతామణి గర్భవారిధిం గోటిక కాంతితేజము చిగురొక్కన విష్ణుఁడు పుట్టె రాముఁడై.
దశా. ౬౫. భా. రా యు ౧౩౫౭.

౪. ఒప్పు.

చ. తెలుఁగున కెప్పుడెచ్చిన సుధీజను లెల్ల సెబాసు ధూర్జటీ, బళి యనఁ దక్కుగుక్కనఁగఁ బాటిలు తేటమెఱుంగుమాటలన్, మెఱుగువగాంచు బెక్కుజిగిమించు ప్రబంధకతల్ ఘటించు నా... ఇందు ౧. ౩౪.

శా ప్రాతర్వేళల నట్టి పెట్టు సాగసై పాటిల్లెఁ...
అము. ౨. ౫౫.

ఉ. బాలకురంగలోచనకుఁ బాటిలు నాహాన సాధిమందలా, వాలమునన్ జనించి...
రామా. ౩. ౯౨.

౫. ప్రకాశించు.

ఉ...బొబ్బసెకంబు లెల్పరా, జక్కియు నీడు వోలిన యనంబునఁ బాటిలు మేటిపయ్యెదా.
నీలా. ౩. ౧౧౪.

పాటి(చే)సేయు. స. క్రి. (పాటి+చేయు) ప్రమాణముగాఁగొను, లక్ష్యముచేయు.

ఆ. నృపకులాగ్రగణ్యా నీవు బాలుండ వైన
వాఁడు బాల వైన వాతరంబుఁ, బట్టివాఁడ
వదియుఁ బాటిసేయవు దీని, కగ్నిసాక్షి
యగుట యరయఁ దగదె
భా. రా. యు. ౨౩౫౦.

ఉ ఈక్షితి మున్న సత్కవు లనేకులు నాకవితా
లతాంగులన్, లక్షలా సంగి యొనర్చియు
దుజాతన కావ్యవధూటి వేంకటాధ్యక్షుఁడు
పాటిసేయఁడుగదా యన నెటికి...
రా వి ౧ ౨౫.

పాటీగణితము. సం వి అ న అంకగణితము. (శాబ.)

పాటీరము. సం. వి. అ. పుం ౧. చందనము ౨ వెదురుచేవ. ౩. జల్లెడ, తితఉవు ౪ పరిమడి. ౫. మబ్బు. ౬. తగరము. ౭. ముల్లంగి. ౮ పోవింత. (విశ్వ)

పాటీలు. వి. బ. (త పాట్టిల్.) స్త్రీహస్తభూషా విశేషము. (శ ర)

పాటు¹. వి. (√. పడు సం పాత. క, త. పాటు) ౧. పతనము, పడుట.

క. అక్కడ యీ సమరతలం, బెక్కడ నీ యంద
జంబు లెక్కడ నీ పా, టెక్కడ నీ ఘంటా
శ్రయ, మెక్కడ దైవంబు ఘటన రేం మన
వచ్చున్. మార్క ౧ ౫౧.

సీ. తనకు లాగయిన గాత్రంబు గైకొని పన్ని
పానీక దాళించి పాటెటింగి.
ఉ. హరి ౩. ౧౨౦.

సీ. తనయాభ్యుదయములఁ గని పోటు నెఱపుచుఁ
బాటు చూపినయట్టి ప్రబలకీర్తి.
రా. వి. ౫. ౮. ఉ. రా. ౩ ౨౪౪.

౨. కష్టము, బాధ; పరిశ్రమము.

ఉ. పాండురమూర్తులు పడినపాటులు బంధుల
కెల్లఁ దెల్పుచుం...
భార ఉద్యో. ౧. ౫౯

క కలిగ సోకజాంబవతి ప్రాప్నల వదఁబడె
దేల వలపు సీతల వేగన్, బులియతు నే ఘన
తులుగల, వాలఁతులకే పాటు వడకపోరా
దనిరయన్ ఉ. హరి ౩ ౧౧౫.

శా పాపాత్ముం డగు దైత్యుచేఁ బడినయీ పా
టంతయుం జెప్పఁగాఁ, గోపం బుత్కటమై
మనంబునకు సంక్షోభంబు ప్రాపించె. .
హరి. ఉ ౪ ౯౩.

ఉ పాటున కింతు లోర్తురె కృపారహితాత్మక
నీవు త్రోవ నిచ్చోట భవన్నఖాంకురము
సోఁకె .
మను. ౨. ౪౦. దశా. ౨. ౨౦౬.

చ. దిటమున రెడ్డి పాటుపడి తెచ్చియిదంగను. .
శుక. ౨. ౩౩౪.

ఉ .అతండొనర్చు నప్పాటునఁ జెన్నుమీఱతి
పరిపాటిగఁ గెంజిగురక్కడక్కడన్, పాటిత
శక్తి క్రొవ్విరులు మొగ్గలు వగ్గల మయ్యె
నయ్యెదన్. విప్ర. ౨. ౨౩.

౩. ఆపద, ఇడుమ.

సీ ..విభుండు దండకొంపర్పఁ బూనిమేలో
పాటునకులోఁబడఁ జేయమునకొనియది,
కలితకోపమునఁ దక్కకేయము గ్రహించి
యతిరథసమున మిన్నందిపలికె.
హ. వ. ౩. ౨౩.

వ...జక్కవకెంటి కూటివలపాటు గనుంగొని
తెలిచి పాలయలుకలు మఱచి పఱచి మగ
లనిటెయం గాఁగిలించుకొను మగుదవ్వుఁ
బోఁడులును. నీలా. ౩. ౧౦.

౪ సముద్ర జలోల్బణాకపనము, సముద్రము
పొంగు తీసిపోవుట.

మ...ఒక్కరొక్కఁడున బాహ్యాంబురుహరంబులుప్ప
తిరిఁ బోటుం బాటుగా నెంతయున్.
మనుచ. ౩ ౧౩౬.

(పోటుంబాటుగా = హెచ్చుటయు తగ్గుటయు
కలుగునట్లు)

ఉ...పోటును బాటునంచు జనముల్ గణియిం
చును వారిరాశికిన్ దశా. ౧ ౬౦.

సీ నిను గడుపారఁ గాంచిన వారిరాశికిఁ గడలేని
పాటులు గాంచవలసె. కువల. ౪ ౨౪
(ఇది. ౨ ౪. అర్థముల కుదాహరణము)

౫ చావు, మరణము.

క. మాటలు పెక్కాడితి వీపాటువగలు వినఁగ
నింకఁ బోవుట దగ దప్పాట నదిగాక
తమ్ముని, పాటును గన్నారఁ గంటి పాలకు
మింకన్. భార. విరా ౫. ౯

ద్వి. బ్రహ్మతేజంబునఁ బాటిలకల్గు, బ్రహ్మకు
మనుమఁడౌ పంక్తికంఠునకు, నకైన నీచేత
నగునట్టి మరణ, మెట్లును గీర్తి నాకెల్ల
లోకముల రం. రా ఉ ౯ పా ౨ పం.

ఉ. వారలపాటుఁ జూచి యనివారిత కోపక
షాయితాత్ముఁడై, వీరవతంసుఁడై నముచి.
దశా. ౨ ౪౩౨.

౬ దురవస్థ, దుస్థితి.

గీ సత్యపరులు దయాధుర్యులు నిత్యదానరతులు
బహుదక్షిణాంచిత క్రతువితాన,పాలితాత్మ
లనర్హంపుఁబాటు వడిరి
భార. స్వర్గ. ౨౪.

సీ. ఓ దండకాటవి నున్న తాపసులార నాపాటు
చెప్పఁడీ సాధుతోడ
భా. రా. అర. ౨. ౧౧౫.

సీ...అనయముఁ బ్రతి. అ. కోటి లేని నాడు
కొమరుల కేప్పాటు,వలెను నోట యిది

యవార్య మనుచు,వేఁగ జాని చావు విని
యంత జిష్ణుండు, ఖండితారిపంక్తికంధరుండు.
రాఘవ. ౪. ౧౪౩.

(ఇది 'దురవస్థ, చావు' అను రెండర్థములకు
నుదాహరణము)

౭ స్థితి, మంచిస్థితి

గీ తోన యారూఢపాతిత్యదోష మిందు,సంత
వించు భవద్బ్రహ్మచర్యమునకు, వైష్ణవో
త్తమనామ కీందువలనఁ జిక్కు,నెందటిపాటుకు
వచ్చినఁ గొదువలేదు వైజ. ౨ ౨౦

సీ. రాజ్యాంగములయందు రమణ సమర్థంబు
ప్రబలమై పాటునఁ బడఁగనీక,రెండంబు
నెవ్వగఁ గొందలపెట్టెడు నకట...
మార్క. ౬. ౨౨.

విశే. ౧ పీలు, శక్యము; అర్హము

గీ పరుల కటు తొంగి చూడను పాటుగాని,
దుర్గమస్థలి నుండెడి తోయజాక్షు, లివ్వ
నంబున కేకీతి నెమ్మి మెలఁగి,వచ్చినా రను
సందియం బిచ్చఁ బూని
హంస ౫ ౩౧౬.

గీ భయము దోడ్తోన ముక్కునకుంటి యరయ్యఁ,
గొరలు జరరాగ్నిఁ గుములుచుఁ గింకరోమి,
ఆగతోస్మి క్వయాస్వామి యని యడలితిఁ,
బలలహారణ కరుగంగఁ బాటు గామి
కేం. పంచ ౧ ౧౯౧.

ఉ పాటలగంధి చిత్తమునఁ బాటిలు కోప
భరంబు దీర్ప నెప్పాటను బాటు గామి...
పారి. ౧. ౧౨౦

౨. తుల్యము, సమానము.

సీ. పడఁతిచూడ్కులతోడఁ బా టనవచ్చునే లేఁ
జిగు రైన నీరేరుహములు, తపతీ, ౨. ౧౭.

జ: పాటుపడు. పాటుమానిసి, పాట్లమారి,

పాటు² వి (క పాటు) పరిమాణవిశేషము

ద్వి ఎంతశ్రమపడ ప్రచారంబు లవియు, పాటెంట
నొక్కొక భవనంబు గలదు
పండితా పర్వ ౩౭౪ పా

పాటునఁబడు అ క్రి కుదురుకొను, యథాస్థితికి వచ్చు

గీ వృద్ధు వచ్చు నపుడు విను బాలు ప్రాణంబు,
లెగయఁ జూచు నతని నెదురుజూచి, ప్రణతిఁ
జేసె నేనిఁ బాటునఁ బడి యవి, దొంటి యట్ల
నిలుచు దురితదూర
భార అను ౪ ౧౦౧

పాటుపడు అ క్రి (పాటు + పడు) శ్రమపడు

పాటుమానిసి వి (√పాటు) పాటుపడు మనుష్యుఁడు (శ ర)

పాటూరము సం వి అ పుం చతుర్దశి

పాటేరు వి పక్షివిశేషము

సీ పట్టుచీనువుకొంగ పాటేరు పిచ్చిక పోలంక
పిక్కిలి మాల ప్రముచ్చు, ఆదిరైన పక్షు
లెలఁడు దీర్చు హం స ౩ ౧౨ (శ ర
క్రొత్త ప్రతి పా పాపేరు ప్రాఁత ప్రతి పా)

పాట్యము సం విణ (అ ఆ అ) ఛేద్యము, చీల్పఁదగినది పట్టశాకము, ఒక దినుసుకూర †

పాట్లని విణ ఖలుఁడు, దుష్టుఁడు

సీ ఖలుండొప్ప పాట్లనియఁ జెట్లకొఱ
విశా ఆం భా ౩ ౧౩

పాట్లమారి విణ (పాటులు + మారి) మిక్కిలి శ్రమపడు స్వభావముగలవాఁడు (శ ర)

పాఠ సం వి ఆ స్త్రీ విద్ధకర్ణి, వినబొద్ది, చిరుబొద్ది †

పారశవ్రాతపుత్రకుఁడు వి ఒకానొక బిరుదము

మ సకలాధీశనతోత్తమాంగ్గమణిభూషారమ్య
పాదాంబుజుం డాతఁడు నారాయణు భాను
వంశనృపచూడారత్ను సిష్టిష్టబిం, ధుకవీంద్ర
ద్విజరత్నుం గాన్యపసగోత్రుం బారశవ్రాత
పుత్రకు మారయామిలి సిద్ధింజెప్పందగు నుద్య
ద్దండ గోపాలునిని శా ప మ ౫ ౭
౨౨ ప (౧౧౪౬ కొణిదెన శాసనము)

పాఠకుఁడు సం విణ (అ రికా అ) ౧ చదువువాఁడు (తద్విశేషములు—అజప్రుఁడు, శాఖాదండుఁడు శ ర) ౨ చదివించువాఁడు, అధ్యాపకుఁడు, ఉపాధ్యాయుఁడు ౩ పురాణాది వాచకుఁడు, జనులకుఁ బురాణములు చదివి వినిపించువాఁడు ౪ ఆచార్యుఁడు, ధర్మభాణకుఁడు

పాఠనము సం వి అ న అధ్యాపనము, చదివించుట

పాఠనుఁడు సం విణ (అ ఈ అ) పాఠకుఁడు, చదువువాఁడు

పాఠభువి సం వి ఈ స్త్రీ పాఠస్థానము (త్రి ని)

పాఠమంజరి సం వి ఈ స్త్రీ శారిక, గోరువంక

పాఠము సం వి అ పుం ౧ పఠనము, చదువుట, వల్లించుట ౨ అధ్యాపనము, చదివించుట

పాఠశాల సం వి ఆ స్త్రీ బాలురు చదువు చోటు

పాఠశాలము సం పాఠశాల

పాఠశాలి సం విణ (న నీ న) చదువువాఁడు, విద్యార్థి

పాఠశాలిని సం వి ఈ స్త్రీ = పాఠమంజరి

పాఠాంతరము. సం. వి. అ. న. పుస్తకమందలి యొక గ్రంథమునకు మాఱుగాఁ గల గ్రంథము, పాఠభేదము.

పాఠి. సం. విణ. (న్. సీ. న్) ౧ పఠించువాఁడు, పాఠకుఁడు. ౨ ఎఱిఁగినవాఁడు పరిచయముగలవాఁడు.

వి. న్. పుం. చిత్రమూలము ‡

పారితము. సం. విణ. (అ. ఆ. అ.) చదివింపఁబడినది, కఱపఁబడినది.

పాఠీకుటము. సం. వి. అ. పుం. చిత్రమూలము ‡. (రాజని)

పాఠీనము. సం. వి. అ. పుం. ౧ వేయికోఱల చేఁప, కొఱ్ఱ ౨. గుగ్గిలపుఁజెట్టు

పాఠీనుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) పురాణాది వాచకుఁడు, పాఠకుఁడు.

పాఠ్యము. సం. విణ. (అ. ఆ. అ.) పఠింపఁదగినది.

పాడగము. వి. (సం. పాటకః, ప్రా. పాడఅ) స్త్రీ పాదభూషా విశేషము, అందెలలో భేదము.

గీ. పాదాంగదం బొప్పు నందె యనఁగ, బెండె
మనఁ బెండియం బనఁ బెండెగ మన, గాను
పెండెర మనఁగఁ దద్గతవిశేష, మొనఁగుఁ
బాడగ మనఁగ బాలేందుమౌళి.

ఆం. భా. ౨. ౧౫౦

పాడఱు. విణ. (√ పాఱు) పాడువడినది.

సీ. వినయహీనతఁ గాపు విడ్చి పోనిచ్చిన నచి
రంబ పాఱిడ యగు ధరిత్రి, ధరణి పాడఱు
రైన నరి గోరు మొదలంగాఁ దనకు ఘటిల్లు
బాధాయనష్టి

హి. శకుం. ౪. ౧౬౭ (పారద ముద్రి)

పాడఱు. అ. క్రి. (పాడు² + అఱు) ౧ ఉచితస్థితిచెడు, పాడువడు.

చ. ..సఖా, ధృవనయన యుగ్మకంబులును
బాదఱు పోములై నకౌరవాం, గనల
యలంతఁ గాంచిన వగల్ మిగులం బగ
వారికేనియున్ భార. ఆశ్వ. ౩. ౧౭౬
భార. ఆశ్రమ. ౨. ౧౪

చ. మహిషాసురుండు దోర్గర్వమున నాకముం
గొనినఁ బాడఱి పోయి ధాత్రి నిష్టమర్త్యుల
క్రియ నున్నవారము సురోత్తములార ..

మార్క. ౬. ౪౨

చ. మా సవనశాలల మాత్రమరాత్రపుణ్యయ
వి, ట్పలలము లోలిమైఁ గురిసి పాడఱఁ
జేయును యజ్ఞవాటముల్.

భాగ. ౧౦. ఉ. ౬౩౪.

౨ నశించు.

చ. అలఁచివి, పత్త్రపరాగతె మహాత్ముల ధైర్య
మదంపఁ జూతురే, యలవియ ..అమ్మహో,
ప్రళయము వచ్చినందలఁటి పాడఱి గ్రాఁగఁగ
వారి ధైర్యము ద. సం. ౪. ౭౪౭
(ప్రాతప్రతి పా. గ్రాఁగఁగ రా. ని.
ముద్రి. పా.)

ఉ. ..మునీశ్వర నేఁడును నీదుధీరతల్, పాడఱి
పోయెనే భీమ. ౨. ౧౧౬

౩ శూన్యమగు (పాడువడు. శ. ర.)

గీ. ...రాడు, చిక్కె సేతాల పాడఱు నీమఁ
జనుచు ఆము. ౬. ౧౩

సీ. విలసితతారకవిభవంబు చెడి కడుఁ బాడఱి
యున్న నభంబు కరణి

మార్క. ౧. ౧౬౭.

పాడి. విణ. ౧. న్యాయము, న్యాయము తప్పనిది; ధర్మయుక్తము (శ. ర. 'విశేష్యముగా' గ్రహించినది)

చ. ...నన్ను నధోభువనప్రపాతసం, భ్రమ వివ
శాత్ముఁ జేసె నది పాడియె యొండును నల్ప
మయ్యె దర్పము బహుకాల సంచితతపః
ఫలహాని యొనర్చుకుండుటే.

భార. ఆది. ౩. ౨౧౪.

ఆ ఇట్టు లాడఁ దగునె యిది నీక పోలు నిట్టి |
మనంగ జేర్తు నిత్తెఱంగు,పాడి గాఁగఁ బూని
పలుకంగఁ జెవి యొడ్డి,యాదరించు వారి
నందు గాక. భార ఉద్యో ౧ ౨౩.

మ ప్రతివేళం దగ మర్త్యుఁ డేక్రియఁ జరింపం
బాడి యంగీకృత ప్రవృత్తుఁడై భీమ ౬ ౩౮
విప్ర ౫ ౧౫.

౨. సదృశము

గీ పాటి పాటువ తిరబడి సవతు తరము,దీటు
సరి పాటి పోటి యుద్ది యనఁ బాడి,యీ
డనఁగ సదృశాఖ్యలై యొసఁగుచుండు
ఆం భా ౨ ౩౦౨.

—వి (త పాడు) ౧ ధర్మశాస్త్రమందలి వ్యవహారము.

(క) అభియోగము, వివాదము

ఆ బుద్ధిహీన బాలవృద్ధ కన్యాదుల, కర్థిఁ
బూని పాడి యాడ వలయు, నన్నదమ్ముఁ
డొండె నాత్మసంభవుఁ డొండె, జనకు
డొండెఁ బ్రేష్యజనుఁడు నొండె
విజ్ఞా వ్యవ ౧౧ (సం విజ్ఞా ౧౧౮ పా)

(చ) తీర్పు

గీ పాడి నోడిన యాతండు పదిట నొకటి,పాడి
గెలిచినవాఁ డిరువదిట నొకటి,పాడి దీర్చిన
యట్టి భూపతికి దండు,వచ్చు టది ధర్మ మని
చెప్పి రాదిమునులు విజ్ఞా వ్యవ ౮౫.

గీ ఇవ్విధంబున సాక్షుల కెల్లఁ దెలిపి, ప్రాఙ్ము
ఖంబుగ నిల్పి యేర్పడఁగ నడిగి,మంచివారలు
చెప్పిన మాట యూని,పాడి చెప్పుట నీతి
సభాసదులకు. విజ్ఞా వ్యవ ౧౦౬

(ట) వివాదము

క ఓడి నతఁ డింత యిచ్చును,బాడిన యని
పల్కి కేనిఁ బలికిన ధనముం,బాడి ధనం
బును దామ్ము,నోడినతం డరువవలయు నుచిత
స్థితితోన్ విజ్ఞా. వ్యవ ౨౬. (సం. యాజ్ఞ
౧౨౭ పా ౧ శ్లో)

(త) తగవు

ఆ తండ్రితోడఁ గొడుకు ధరణీశుతో బంటు,
పురుషుతోడ భార్య గురునితోడ, శిష్యుఁ
డోట లేక చెనసి వైఁ బడి సభఁ, బాడి
యాడఁ జనుట పాడి గాదు
విజ్ఞా వ్యవ ౫౩

శా ఆకర్ణింపుము మత్సమాగమనకార్యం బష్ట
దిక్పాలకీ, లోకంబున్ విదళించి వచ్చితివి
గళ్లుం బాళ్లుఁ జక్కంగ నా,లోకంబుల్
మనుపోలె నుండ మది నాలోకించి మాకీ
వృథా,పోకార్పం బని లేదు నావుడు
దృంగంభోజంబుల న్నవ్వుచున్
వరాహ ౩ ౬౮

౨ న్యాయము

ఆ పాడి దప్పకుండఁ బడయు సొమ్ములన్ను
న,పాత్రములకు నీగి పాత్రములకుఁ, బెట్ట
కునికి యనఁగ నెట్టన రెండువి,ధములఁ గీడు
దొడరు ధరణినాధ
భార ఉద్యో. ౨ ౪౩

చ భరతకులంబు ధర్మమును బాడియు సత్యముఁ
బొత్తుఁ బెంపునుం, గురుణాయుఁ గల్గి యుండు
ననఁగా నుతి గన్నది...
భార. ఉద్యో ౩. ౨౫౯.

ఉ. దైవముచేత నొ ట్లగునొ దాని నెఱుంగ
సుయోధనుండు సం,భావనసేసి పాలొసఁగు
పాడియ కల్గిన బొల్య మాదిగా,నేవిధ
నైనను జెఱుప నింతలు పాపము లాచ
రించునే భార. ఉద్యో ౩ ౭౩.

౩. ధర్మము (క ర)

సీ...పార్థుచేసిన సన్న సైగాని గదా సంగరంబు,
పాడి దొఱంగి యి ప్పాపకర్ముఁడు వైచెఁ
గాక... భార శల్య. ౨. ౩౨౫.

శ్లో॥ కంసదాసస్య దాయాద న తే లజ్జా స్త్యనేన
వై, అధర్మేణ గదాయుద్ధే య దహం విని
పాతిత సం భార శల్య ౨౧ ౨౮ శ్లో

౪ ఆచారము, పద్ధతి

ఆ. కులముపాడి నడపఁ దలపఁడ పతి పెద, దలఁచె నేని కొడుకువలచినట్టి,వాఁడు గాన యతనివక్రత మాన్పలేఁ,డింతకంటెఁ గలదె యొదరు మాకు.
భార ఉద్యో. ౩. ౯.

౫. స్వభావము

చ. అతివ యపాయముం బొరయు నప్పుడు గావక తక్కఁజేని యా, పతి పతియే తలంప మగపాడియె లోకముపాడియే
భార ఉద్యో ౩ ౪౧

వ...లోకంబుపాడి విచారించి నాకుం దోడు గావలయు...
భార ఉద్యో ౧ ౮౧

పాడిమానిసి=న్యాయము గలవాఁడు

సీ. అస్త్రగురుండుఁ దత్తనయుండుఁ గృపుండు రాధానుతుండు

గీ. పాడిమానిసు లంద్రు నిన్నాలు నొకనిఁ, బొదివిరి
భార. స్త్రీ. ౮౨.

పాడివాఁడు=అర్హుఁడు, తగినవాఁడు

గీ. ఆజ్ఞ పెట్టిన గాని రాజ్యంబు సేయ, బహుముఖం బైన రాజ్యంబు పదిలపడదు, ఘనులు పాతాళమున నుండఁ బాడివారు, నిర్జరులు నాకమున యందు నిల్పువారు.
కాశీ. ౫. ౨౮౮.

పాడిని. సం. వి. ఈ. స్త్రీ. మట్టికుండ. ౨. కాఁగు. (విల్యమ్సు.)

పాడియు=పాడె. వి. శవవాహనము.

క. భానుఁ డుదయాస్తమయములఁ, దీనుఁగుఁ బాడియును రతులఁ బెనఁగెడు వారిన్, మానిసుల నగ్నరూపుల, భూనాయక చూడఁ జనదు పుణ్యాత్ములకున్. వి. పు. ౪. ౨౩౭.

పాడు1. అ. క్రి. (త. పాడు) గానముచేయు, సంగీతముపాడు

సీ. ఇందుబింబానన యెలుఁగెత్తి పాడిన దానవేంద్రులకు గద్గదిక పొడమె
దశా. ౨ ౩౦౧.

వ...మూలస్థాన కేశవదేవర నివేద్యము. ౫ ౭ వీరి మద్దలియమండె ఖ. ౪. వీరి మద్దలియకేతె ఖ ౪ పాడిదేమె ఖ. ౪. (తె)ండిపాఁడివా (జి) ఖ. ౩...
ద. శా. ౪. ౭౮౮.

స. క్రి ౧ (రాగమును) ఆలాపించు, గానము చేయు.

చ. అలరెఁ బ్రియాళు వోర్తు బ్రియ మాట వసంతముఁ బాడ నప్పుడ, వ్వెలఁది సపత్నిభక్తికిని వేల్పులు మెత్తురు గాన రాగమున్, ఛలమునఁ దన్నుఁ బాడఁగ వసంతుఁడు దా దయచేసెఁ గాక యా, యలి నిజశక్తి నాయుచు నీపసకుం గొదకట్టె నీమునన్.
ఆము. ౫ ౧౩౩.

సీ. పాట బాడుదు రొక్కచోట మోటులు పల్లవించి కోయిలలకు విందుసేయ.
ఉ రా. ౧. ౧౮౦.

లయగ్రాహి. పేడుదము శ్రీధరునిఁ గూడుదము సద్భటులఁ బాడుదము గీతముల...
భాగ. ౭. ౩౨౪.

౨ కీర్తించు, స్తుతించు.

ఉ. ఆడఁగఁ బోయినప్డు దనురాత్మజుఁ డంబుజనాభు నవ్యయుం, బాడుద మాదిదేవు పదపంకజపూజలు సేసి భక్తిమై,వాడుద మచ్యుతైక శరణాగతులం గని కర్మబంధముల్, వీడుదమంచుఁ బల్కుఁ గడు విస్మయ మందఁగఁ దోడిబాలకుల్
నృసిం. ౩. ౧౪౯.

క నరసఖ గంధర్వపతుల్, వరుసన్ హరిఁ
బాడి రపుడు వసుధాధీశా
భాగ ౧౦స్కా ౧౦౭౬
పాండు ౨ ౧౮౨

౩ (ధాన్యాదులు కొలుచు నపుడును వేలము
లోను బిగ్గఱగా సంఖ్యను) చెప్పు

ఉదా :- కొలగాఁడు ధాన్యము కొలుచునపుడు
ఒకటి రెండు మూఁడు అని పాడినాఁడు

వేలములో వాఁడు వస్తువులను మూఁడు రూపా
యలకు పాడినాఁడు

పాడు² విణ (క హాళు) ౧ శూన్యము, కాపు
రములేనిది.

సీ ఈలాగు మెల్లఁ బాడిల్లును బోలె నై
యున్నది నీవు లేకునికిఁ జేసి
భా ద్రో ౨ ౩౭౮.

చ .ఏమని వివరించు దాన జగమంతయుఁ
బాడయి తోఁచెఁ జూడ్కికిన్
ఉ రా. ౬ ౨౩౬

ద్వి భరత శత్రుఘ్నులు బలసి వచ్చెదరు,
పరికింప నీవు నీపాడూరి నుండు
రం రా అయో ౧౧౨ పా ౬ పం
మల్లభూ ౭ ౪౬

౨. హానికము, దుష్టము.

ఉ. పాడయినట్టి చిత్త మొకపాటును నిల్వఁగ
మాటిమాటి కత్తాడుచు నుండగా
హాగ ౨. ౬౩

క. పాడైన నియతి యత్నము, వీడం ద్రోయుంగ
వలెను వేధకు నైనన్.
సుద ౩. ౧౨౩

౩. నిష్ఫలము, పనికిమాలినది.

క. ఇక్కడ నిను నీఁ డెవ్వఁడో, యిక్కరణిన్
కోసపుచ్చి రేలంగొనంగా, నక్కట వల
వనికంకల, నక్కడ నే పాడుకాపు లాగతి
నుంటిన్. కళా. ౩ ౨౬౦.

సీ రసికులు విరా గానరస మాన వచ్చిరి పాదరే
శివభక్తి పాడుగాను కాళ ౪ ౩౫

పాడుబావి = ఉపయోగములేని నుయ్యి, గడ్డి
మొ మొలచిన నుయ్యి

మ త్తకోకిల పాడుబావులు నుప్పుకాల్వలు బండ
లావులు బందరాళ్ళాఁడు దయ్యము లాడి
సెత్తురు లాను వృశ్చిక మేఱులున్...
సానందో ౨ ౨౩ పా

(ఇట్లే పాడునుయ్యి, పాడుచెఱువు మొ)

పాడునొసలు = అలంకారములేని ఫాలభాగము
శుక ౨. ౪౨౬.

(ఇట్లే పాడుకొంగము)

—వి జా (త పాటు) బ. పాడులు, పాళులు,
పాళ్లు) ౧ గ్రామము నశించిన ప్రదేశము

చ చిగిరింత గింటగిమి రాతెలు గప్పిన పూడు
పాఁతలుల్, గల దొక యూరి పాడు పొద
గట్టినఁ జేరఁగఁ బోయి యక్కడన్,
కేం పంచ ౧ ౪౬౮

గీ పుట్టలను దిట్టలను జట్లఁ బోట్ల గట్ల, వంకి
లను డొంకలను బీళ్లఁ బాళ్ల దాళ్లఁ, గుప్ప
లను గిప్పలను మళ్ల గుళ్ల మూళ్లఁ, దిరిగి
యాహారమందక సొరిగి యరిగి
హంస ౧ ౧౭౯

౨ అప్రహత ప్రదేశము, దున్ననిభూమి

సీ పాడు వాఁగిను దసరు నప్ప, హాని వి
వము . ఆం. భా ౨ ౮

గీ గుడుసు పెనుచట్టు రాకొట్టుకోనలు దోనలు,
కోనలును కాసలును తళుకు గులుకు చిలుకు,
మొత్తిముల్ సెత్తిముల్ గొప్ప ముదురు
వెదురు, జోళ్లు పాళ్లను మే ముండు వీళ్లు
రాజ. చంద్రా. ౨. ౪౫.

ద్వి. పోవంగ రాముఁడు పుణ్యశీలుండు, లీల
నున్నది. యూరు లేనిది పాడు.
రం. రా అయో. ౧౧౨. పా. ౮. పం.

3. నివసించుట కేర్పఱచుకొనిన స్థలము. (చూ. పల్లెరుదుడిచిపాడెక్కు.)

పోడుకొట్టి పాడుకట్టివారు=తుప్పలతో నిండి యున్న చిట్టడవి నఱికి పల్లెను నిర్మించుకొని కాపురముండిరి, ఆదిమనివాసులయిరి

పాడూరిసంత=నిరుపయోగమైనది.

గీ. చేజిపుగట్టిజంత పాడూరిసంత, చలము
సాధించు దిట్ట కోసాలపుట్ట,లోకముల కెల్ల
నూచి యల్లింద్రబూచి,రొంచఁగల యచ్చ
మల్లి యయ్యింతి తల్లి శుక. ౩ ౧౭

జ. పాడఱు, పాడువడు, పాడువఱచు, పాడువాఱు, పాదట్టు, పాదట్టుపురుగు, పాదుట్రు, పాదొట్టుపురువు.

పాడుపాతరమాళ్ళు. వి బ. బాలక్రీడా విశేషము

సీ. పాడుపాతరమాళ్లు పాతరల్ బంతులు చిమ్మన
గ్రోవులు చిట్టిబుట్టిలు హంస ౩ ౧౪౬.

పాడువ(ప)డు. అ క్రి (పాడు^{2} + పడు) శూన్యమగు, పాడగు; నశించు

సీ. తెఱరు ప్రామినుకుఔదలబాట సరిమాయ
భాస్కరమధ్యంబు పాడువడఁగ
చంద్రా. ౧ ౧౭.

లయగ్రాహి వీఁడు సెడుత్రోవ దయతోడ
వెలిఁగించు ఘనుఁడోదక సురాలయము
పాడువడ దింకన్ భాగ ౬ ౩౨౪.

పాడువఱచు. స క్రి (√ పాడువడు) పాడు పడునట్లుచేయు

క. మృడమందిరోత్సవంబులు, నడకుండం బాడు
వఱచి నగచాపుని పెన్నుడిరాళ్ళు వెఱికి
యిండ్లం, గడపలఁ బొసఁగింపఁ దలఁచు
కష్టుఁడు వీఁడే. పానందో ౪. ౪౩.

పాడువాఱు. అ క్రి. (^{2}+వాఱు) పాడుపడు, శూన్యమగు.

ఆ. అవనితనయ లేని యాకాసమంతయుఁ,
బాడువాఱి యుండ పార్థివుండు
భా. రా అర. ౨ ౨౫౫

ద్వి. పాడువాఱినయట్టి పట్టణవీధి,నాడాడ నిలుచుచు...రం రా ఆరో ౧౩౦ పా ౯ పం (వ్రాతప్రతి పా) ఐప. పు ౯. ౩౭౬ పం

వ. కోలాహలమయంబులగు చోట్లను కెడి తూలి యడఁగి మడఁగి క్రుగ్గి మడిసి యులివు లడఁగి పాడువాఱు ప్రదేశంబులును..
హరి ౬. ౧౦ ౯౦

పాడె=పాడియ, పాడెగట్టు. వి శవ వాహనము

క. తలదిక్కగవలఁ బాదం, బులదెస ధృత
రాష్ట్రి పొందు భూపాగ్రతమా, జాలఁబట్టి
యధికవిభవో,జ్జ్వల మగు పాడెపయి నిడిరి
శవరత్నంబున్ భార అను. ౫ ౪౩౨

గీ. అడరు శవయానముగఁ బాడె బడయ
యనఁగ అం భా ౨ ౨౨౫
భార మాస ౧౪౬

పాడెగట్టు=పాడె వి. శవవాహనము

విశ. ఒకానొకతిట్టు (మూర్ఖుఁడు, అమాయకుఁడు. గ్రా.)

సీ. బడిమి కూళ్లకు మిత్తి పడిపె రొంగిలికాయ
బడుపుగూ డెసగొట్టు పాడెగట్టు.
హంస. ౫. ౧౧౩

పాడ్యమి. వి (సం. ప్రథమా. ప్రా. పాడివయా. పాడివ ఆ శ. పాడియ తత్సమమని యొక నిఘంటుకారుఁడఁగొనని శ ర) ప్రతిపత్తు, పక్షములో మొదటి తిథి.

సీ. పాడ్యమిఁ బిత్ర్యయక్షపరుఁ డైనఁ జారు
కాంతాపతి విదియఁ గాంతలకుఁ దంద్రి.
భార. అను. ౩. ౧౬౧.

గీ పంచపర్వంబులందును ఖాద్యములను, జన్మ దినముల వ్యతీపాతివష్ఠినవమి, శ్రాద్ధకాలంబులను వ్రతచర్యలందు, దంతకాష్ఠంబు కొఱుకుట తగవు గాదు విజ్ఞా అచా ౪౫
(౧౦౭౦. శ్రీ. ౪౪౦)

పాణము. సం. వి అ పుం ౧ వ్యవహారము, వాణిజ్యము ౨. పణనము, పందెము, పందెపు సొమ్ము ౩ జూదము ౪ సమయము, ఒడంబడిక ౫. స్తోత్రము ౬. పాణి, చేయి

పాణసి. వి (త పాణస్) మాలజాతి, మాలజాతిది

క పాణసివారము కమ్మని, ప్రాణముగొఱ
జాణ దేవరా దినవలదా
శివ రా ౩ ౫౭

ఉ క్షోణితలేశ నా యనుఁగుఁగూతుల వర్ణిన
సేయ నొప్పు న,ప్పాణసి పువ్వుఁబోఁడులను
బల్లవపాణులఁజా చారుసైకత, శ్రోణులఁ
గీరవాణుల మరున్మణివేణుల సర్వలోక
క,ల్యాణుల నీకు నిచ్చెదఁ బ్రియంబున వారిఁ
బరిగ్రహింపుమా పారిజా ౨ ౧౪౪

కవిరా. సరసిజలోచన యొక్క మహాముని
శాపవశంబునఁ బాణచిపై ధర జనియించిన
దానవు శివరా ౩ ౬౪ (పాణచి,ముద్రి)

పాణి. వి. (సం పానీయమ్ ప్ర. పాణి అ హిం పానీ. త పాణి=నీరు) — ముత్తెపు — నీరు (చూ. అణి)

గీ ..చందనమునఁ బరిణయాగార మలుకంగఁ
బాణి యాణి,గలుగు ముత్తియముల ముగ్గుగా
నొనర్పఁ, జతురపుణ్యాంగనా జనతతిఁ
బొనర్చె భార విరా. ౫ ౩౭౬

ఉ. ఇందునిభాస్య యూర్త్త గదియించెఁ గుమా
రుని పేరురంబునన్, గందకయాణి పాణి
యును గల్గిన తోరపుఁ దారహారముణ్
శైవ ౬. ౫౫.

పాణి. సం వి ఇ పుం ౧ మణికట్టు మొదలు కొని వ్రేళ్లతోఁ గూడిన చేయి ౨. తులిక వృక్షము (వాచ)—స్త్రీ ౧ అంగడివీధి, బజారు ౨ పదునారు మాషముల పరిమాణము (వై ని)

పాణింధమము. సం విశే. (అ ఆ అ) ౧ చేతులతో తాళము వైచునది ౨. చీఁకటి గలది వి అ పుం ౧. కొలిమితిత్తి ౨ చీఁకటి. ౩. వాద్యవిశేషము (శ ర)

పాణింధయము. సం=పాణింధమము.

పాణికచ్ఛపిక. సం వి అ స్త్రీ కూర్మముద్ర

పాణికము. సం. విశే. (అ ఈ అ) పెండ్లి యాడుటచే పొందఁబడినది వి అ పుం ఎనుబది గవ్వల పరిమాణము, పణము

పాణికర్ముఁడు. సం వి న్ పుం శివుఁడు —విశే (చేతులలో మద్దెలమొ) వాయించువాఁడు.

పాణికుఁడు. సం వి అ పుం వర్తకుఁడు

పాణిగృహీతి. సం వి. ఈ స్త్రీ అగ్నిసాక్షిగా పెండ్లాడిన పెండ్లాము, భార్య.

పాణిగ్ర(గ్రా)హము. సం వి. అ. పుం వివాహము, పెండ్లి.

పాణిగ్రహణము సం. వి అ న = పాణిగ్రహము

పాణిగ్రహీత. సం. వి. ఋ. పుం. పెండ్లికొడుకు, మగఁడు.

పాణిగ్రాహుఁడు. సం. వి అ పుం=పాణిగ్రహీత

పాణిఘాతము. సం వి అ పుం. చేతిపెట్టు, చపేటము. ౨. గ్రుద్దులాట, ముష్టియుద్ధము.

పాణిఘుఁడు. సం. వి. అ పుం ౧. చేతులతో తాళముచేయువాఁడు. ౨ చేతిపనులు చేయువాఁడు

పాణిజము. సం. వి. అ న. నఖము, గోరు

పాణితలము. సం. వి అ. న ౧. అఱచేయి ౨. తోలకము, అఱచేతియంత, పుడిసిలి

పాణిధర్మము. సం. వి అ పుం పాణిగ్రహణరూపధర్మము

పాణిని. సం వి. ఇ పుం సంస్కృత వ్యాకరణ సూత్రకర్త

పాణినీయము. సం విణ (అ. ఆ అ) ౧ పాణినిచేఁ బ్రోక్తమైనది ౨ పాణినిచే జ్ఞాతమైనది, పాణినిచే ఉపజ్ఞాతమైనది ౩ పాణినియందు భక్తిగలది వి అ పుం పాణిని వ్యాకరణము

పాణినుఁడు. సం. అ. పుం = పాణిని

పాణిపీడనము. సం వి అ న వివాహము, పెండ్లి.

పాణిబంధము. సం వి అ పుం పెండ్లి

పాణిభుక్కు. సం. వి. జ్ పుం ఉదుంబరము, మేడి విణ చేతులతోఁ దినువాఁడు

పాణిమర్దము. సం వి అ పుం కరమర్దము.

పాణిముఖులు. సం వి అ పుం బ పితృదేవతలు.

పాణిమూలము. సం వి అ న మణిబంధము, ముంజేయి.

పాణిరుట్టు. సం వి హ్. పుం = పాణిరుహము

పాణిరుహము. స వి అ పుం నఖము, గోరు

పాణివడము. వి అమ్ముల పొది

సీ. తరకసమ్ము పొది బత్తళిక పాణివడమ్ము
దొన యనఁ దూణీర మొనరియుండు
ఆం. భా. ౨ ౨౧౪

పాణివాదకుఁడు. సం విణ. (అ. దిశా. అ) = పాణివాదుఁడు.

పాణివాదుఁడు. సం. విణ. (అ ఆ. అ) చేతులతో తాళముచేయువాఁడు

పాణిసర్గ్య. సం వి ఆ స్త్రీ రజ్జువు, త్రాడు

పాణీకరణము. సం వి. అ వివాహము, పెండ్లి.

పాణీకృతి సం వి ఇ స్త్రీ = పాణీకరణము.

పాత్. ౧౦ (శత్రు) రక్షించుచున్న, కాచుచున్న

పాత సం వి ఋ పుం ౧ గంధపత్త్రము ౨ తృణభేదము విణ (ఋ త్రీ ఋ) ౧ రక్షించువాఁడు, కాచువాఁడు ౨ పాయు, త్రాగువాఁడు

పాతంగి. సం. వి ఇ పుం ౧ శని ౨ యముఁడు ౩ కర్ణుఁడు ౪ సుగ్రీవుఁడు. ౪. వైవస్వతముని

పాతంజలము. సం విణ (అ ఈ అ) పతంజలిరచితము, పతంజలిప్రోక్తము వి అ న ౧ (పాణిని సూత్రవార్తిక వ్యాఖ్యానరూపమగు) మహాభాష్యము ౨ యోగశాస్త్రము

పాతకము. సం వి అ పుం న — నరుని నరకమందు పడఁద్రోయునది — పాపము

పాతకి. సం విణ (న్ నీ. న్) పాతకముగలవాఁడు

పాతనము. సం విణ (అ ఈ అ) పడఁద్రోయునది, కూలద్రోయునది వి అ న ౧ పడఁద్రోయుట, కూల్చుట ౨ నిగిడించుట, విసరుట. ౩. కీడ్పఱచుట ౪ తొలఁగఁబుచ్చుట ౫ ఒకవిధమగు ధనుస్సు

పాతము. సం. విణ (అ ఆ అ.) ౧ త్రాతము, రక్షితము ౨ పతనకర్త, పడునది ౩ కుప్తము, (శే వి.) వి. అ పుం ౧ పతనము, పాటు (రవితప్పఁ దక్కిన గ్రహంబులను దక్షిణోత్తర

ముగా వక్రించునట్టియు కాలమూర్తి రూపమైనట్టియు భచక్రస్థితము నగు) తివభేదము. ౩ (దానికి అధిష్ఠాతృదేవతయగు) రాహువు. ౪ (సూర్యచంద్రుల క్రాంతి సామ్యముచేఁ గలిగినదై అశుభసూచకమై మహాపాతరూప మగు) వహ్నిభేదము (చూ సూర్య సిద్ధాంతము) ౫ (ప్రతిమండలవిమండలములయొక్క) సంపాతమును; మేళనమును (చూ సిద్ధాంతశిరోమణి) ౬. నాశము. ౭ పెట్టు దెబ్బ ౮ నిగిడించుట, ప్రసారము (దృష్టిపాతము) ౯ జరుగుట, సంభవించుట ౧౦ తలపడుట, పయిఁబెత్తుట ౧౧ స్ఖలనము, తప్పు ౧౨. దిగుట

పాతర=పాత్ర. వి (సం పాత్రమ్, ప్రా పాతర) ౧ ఆటకత్తె, నాట్యముచేయు స్త్రీ, నర్తకి

వ ..ఆమని రాకొలికడ నాడు తివపాతరల
ముందగ యయా ౮ ౧౩

గీ ఆటకత్తె యనంగను బాటరి యనఁ, బాతిర
యనంగ నర్తకి పరగుచుండు
ఆం భా ౧ ౧౨౯

౨ (బ పాతరలు) బాలక్రీడావిశేషము.

సీ పాడుపాతరమాల్లు పాతరల్ చిమ్మనగ్రోవులు
చిట్టిబుజ్జులు. . హంస ౩ ౧౪౬.

జ. పాతరకత్తె, పాతరలాడించు, పాతరలాడు

పాతరకత్తె. వి (పాతఁ + కత్తె—స్వార్థమున) నర్తకి, నటి

సీ తేల్పు పాతరకత్తె బిడ్డని చూరుచొక్క-
కుందపుట్టుగుజోగి గొన్న క్రుక్క-
కవిరాజ. ౪ ౬౩.

గీ బాల్య సంపూర్ణభావంబు పాయఁ బాయఁ,
దరుణ యౌవనలక్ష్మి వర్తనము సూపె,
నధికతర మైన తెర తీసివంతలోన, చిత్రమఁ
జూపు పాతరకత్తె కోల. నిరం. ౨. ౯.

పాతరలాడించే. సం క్రి (√పాతరలాడు)—ఆనందదాదులచే—గంతులు వేయించు;

క. ఈ తీరున వారపరమా, జాతముఖిన్ దర్శి
వార సంభోగకళా, చాతురి రాత్రిం దివ
ములు, బాతరఁగాడించి గర్భవతి నొన
రించెన్ నిరం ౨. ౧౧౪

పాతరలాడు=పాత్రలాడు. అ క్రి (పాతరలు + ఆడు) ౧ నాట్యముచేయు, నర్తించు

సీ రవళిఁ బాతరలాడు పువుఁబోండ్ల మేను దీవి
యలు మెఱుంగుదీవియలు గాఁగ
అచ్చ రా బాల ౧౬౪

క. చేతులఁ దాళము లొత్తుచుఁ జేతోమోదంబు
తోడ సిగముడి వీడం, బాతరలాడుచు
మింటం, గీతము నారదుఁడు వాడెఁ గృష్ణా
యనుచున్ భాగ ౧౦ పూ ౧౩౬౧

౨ (సంతోషాదులచే) గంతులువేయు

సీ ఒండొరుఁ గడుచుచు నుఱుపులు సూపుచుఁ
బాతరలాడుచుఁ బరువు గొనుచు
అచ్చ రా యు ౯౧

గీ. చొచ్చి తన కెయ్యురాలికిఁ జూపి దాని,
తల్లి పాతరలాడ సామ్మెల్ల నొసఁగెఁ
దలఁచుకొనెరఁ దర్యో మీఁగటి తెఱంగు,
నింక నిమ్మన్న కెరి సామ్మియఁ గలఁడొ,
ప్రబంధ ౪౨౪

పాతాళగంగ. సం వి ఆ స్త్రీ పాతాళమందు ప్రవహించుగంగ, భోగవతి

పాతాళగరుడి. సం వి ఈ స్త్రీ ఛిలిహిండమను లత, దూసరతీఁగ ‡. (వెంకటాద్రీయము)

పాతాళనివాసుఁడు. సం వి. అ పుం. ౧ అసుర్త. ౨. నాగుఁడు. (ఇట్లే పాతాళనిలయుఁడు కొ.)

పాతాళము సం వి అ న ౧ భూమికి క్రింది భాగము ౨ క్రిందిలోకము, భూమిక్రిందనుండు అతలాదు లేడింటిలోఁ గడపటిస్థానము, అతలాదులలో నొకటి (అతలాదులు అతల, వితల, సుతల, రసాతల, తలాతల, మహాతల, పాతాళములు)

పాతాళించు సం అ క్రి గాఢమగు, అధికమగు

క యాతనలం బొదలించుచుఁ, జేతులుబిగఁబట్టి కొట్టియని బాధల్, పాతాళింపఁగఁ జేయుచు, దూతలు శ్రీరం మా ౩ ౭౯
(చేయుని = ఎగరిఎఎయములోను ఎన్నఁడును చేయవి అని భావము)

౩ గర్తము, పల్లము ౪ బడబాగ్ని ౯ (జ్యోతి) వ్యయఁ డున్న యింటికి నాలుగవ స్థానము (గాళి) పుం ౧ (వైద్య) ఔషధపాకార్థ మగు యంత్రభేదము ౨ (జ్యోతి) ౩౬౧ వ ఎమిరిల సంవత్సర

పాతాళి సం వి ఈ స్త్రీ ౧ స్థాలి (శే ని) ౨ వల

పాతి సం విశే (పా నీ పా) ౧ పడునది ౨ దిగునది ౩ పడఁద్రోయునది, కూల్చునది ౪ వైచునది, నిగిడించునది, పఱపునది వి ఇ పుం ౧ ప్రభువు ౨ పెనిమిటి ౩ పక్షి

పాతిక వి (సం పాదకః, ప్రా పాదిఆ చి ని) ౧ ఒకటిలో నాలవ భాగము

వ... పాదంబుఁ బ్రాలి పాటం బాతిక పాలేని యీవే ఆము ౬ ౬౬

సీ తైకకుఁ బాతిక పాలిచ్చి పరక పాలు, మరలి యల సుమిత్రకు మమత నొసఁగె దశా ౪ ౧౩

౨ పణములో నాలవవంతు

సీ. పణచతుర్థాంశంబు పాతిక యన విరాజిలును ఆం భా ౨ ౨౪౨

పాతికము సం వి అ పుం శింశుమారము, జలజంతుభేదము

పాతికుఁడు సం వి అ పుం కాలిబంటి

పాతితము సం విశే (అ ఆ అ) పడఁ ద్రోయఁబడినది, కూల్పఁబడినది

పాతిత్యము వి అ న పతితుని భావము, వర్ణాచారాదిభ్రంశము

పాతిలి సం వి ఈ స్త్రీ ౧ వాగుర, వల ౨ ఒకదినుసు మట్టిపాత్ర ౩ ఒకతెగ స్త్రీ (శే ని)

పాతివ్రత్యము సం వి అ న పతివ్రతాత్వము

పాతుకుఁడు సం విశే (అ ఆ అ) ౧ పడునట్టి స్వభావము గలవాఁడు, పతనశీలుఁడు ౨ నిర్భయము నొందినవాఁడు, జాత్యాచారాదులు విడువాఁడు వి అ పుం ప్రపాతము, కొండచఱియ జలహస్తి, నీటియేనుఁగు (శే ని)

పాత్తు(డు) సం వి క్ స్త్రీ జర, ముదుసలితనము (వై ని)

పాత్మ్రము సం వి అ పుం గ్రీష్మఋతువు (వై ని)

పాత్యము సం విశే (అ ఆ అ) ౧ పతనీయము, పడఁదగినది ౨ పాతనీయము, పడఁ ద్రోయఁదగినది వి అ న పతిత్వము

పాత్ర=పాతర వి (సం పాత్రమ్, ప్రా పాతర) ౧ నర్తకి, నాట్యముచేయు స్త్రీ

మ కవిదృక్తో నాలిగా, ద్రుపలమోం గల నట్టువుల్ గఱఁగోపుల్ చూప శేఁదీఁపా, త్రల కయ్యామని పూవుముత్తెపుసరుల్ దాల్పంగ నిచ్చెఁ గడుఁ యయా ౪ ౧౨,

గీ. తెలఁగి యింపుగ నగఁ జూడఁ జెప్పఁ జదువ,
వలవ వలపింప నేర్చిన యలరుఁబోండ్లు,
విపులభరతకళాశాస్త్రనిపుణ లైన, విరుదు
పాత్రలు పలురు తిత్తువురమునందు.
విజ. వి. ౧. ౧౫

౨. నాట్యవిశేషము

ద్వి. కోలాటమును పాత్ర గొండ్లి పేరణియుఁ,
గోణిక గోణికయు లీల నటింప
బస. పు. ౧. ౫౭౯ పం.

జ. పాత్రకత్తెలు, పాత్రేగు

పాత్రక(త్తె)త్తియ = పాతరకత్తె (పాత్ర + కత్తియ)

ఉ. చిత్తరుచిత్తగల్ నెద భజించి గనన్ జిగి నీలికాసెద, కొత్తైడు పాత్రకత్తియల కొజ్జజలికింబు వహించి
చం. రా. ౩. ౬౮

పాత్రకేసులు. సం. వి. అ. న. పాత్రము, భాజనము

పాత్రటము. సం. విశే. (అ. ఆ. అ.) ౧ కృశము ౨ చిక్కినది. వి. ఆ. ఎ. ౧ గిన్నె, పాత్ర (విలియమ్సు) ౨ కిర్పటము, చినిఁగినగుడ్డ, గంత

పాత్రటీరము. సం. వి. అ. న. ౧ ఇనుపపాత్రము ౨ కుమపాత్రము ౩ వెండిపాత్రము ౪ అగ్ని ౫ కాకి ౬ రాపులుఁగు ౭ కంకము ౮ ఉసుంచిట్టెము, సింహాణము, ౯ పింగాశము, ఒక జాతి చేప

పాత్రవీరుఁడు. సం. వి. అ. పుం. ఉచిత వ్యాపారయుక్తుఁడగు మంత్రి

పాత్రపాలము. సం. వి. అ. పుం. ౧ తులాధటము, త్రాసుకొయ్య ౨ పెద్దతెడ్డు (విల్యమ్సు).

పాత్ర(ము). సం. విశే. (అ. ఆ. అ.) ౧ ఎండునది ౨. రక్షించునది. ౩ త్రాగునది. (శే. ని) యోగ్యము.

మ... శేర యితరుల్ నీ లీలకుం బాత్రముల్
ఆము. ౨. ౯౧.

వి. అ. న. ౧ భాజనము, అమత్రము

క. అరుదుగనపు డొక్కొక యెడ, మరకతమణి
పాత్రి గగనమండలమయ్యెన్, జిరుపదముల
పాసెము శశధరుఁ డయ్యెం జొక్కులయ్యె
ద్రాక్షఫలంబుల్ వై. ప. ౬. ౧౨౩

౨ నాటకమం దభినయింపఁ దగిన నాయకాది నాట్యనియుక్త పురుషాదికము

౩ నదియొక్క రెండు దరులనడిమి జలాధారస్థానము ౪ యోగ్యత ౫ పత్త్రిము, ఆకు ౬. ఆజ్ఞ, ఉత్తరువు ౭ ధనము (వై. ని) ౮ ప్రధానాంగము ౯ మగుణము (శే. ని)

పుం. మానభేదము, ఆఢకము

పాత్రలాడు = పాతరలాడు. అ. క్రి. (పాత్రలు + ఆడు) నర్తించు, నాట్యముచేయు, గంతులు వేయు

సీ. రాజ నాతో సాటి రాదు గంథ యుగంచు
వేసు తోఁ త్రిండాడె నాశన.
రుక్మి. ౩. ౯౬

క. హాసం, బానను వమొనసఁ బాత్రిలాడుచు
నున్నన్ వరాహ. ౯. ౪౮

ణి. పాత్రలాడించు.

పాత్రలాడించే = పాతరలాడించే. (√పాత్రలాడు) పిచ్చిగంతులువేయించు

పాత్రసంస్కారము. సం. వి. అ. పుం. ౧ పాత్రమును శుద్ధిచేయుట ౨ నదీప్రవాహము (విల్యమ్సు) ౩ పురోటి, అరల మస్మగధ్వని

పాత్రి. సం. వి. ఈ. స్త్రీ. ౧ పాత్రము (పళ్లెము, కంచము మొ.) ౨. చిన్నకొలిమి, కుండము ౩. రక్షాకర్త్రి, రక్షించు స్త్రీ ౪ పానకర్త్రి, త్రాగు స్త్రీ ౫. కౌశికపంచుపిండించునది ౬. దుర్గ విశే. (ప్ర. పి. ప్ర.) పాత్రముగలవాఁడు.

పాత్రికము సం విణ (అ ఆ అ) ౧ ఒక పాత్రతోఁగాని అడకముతోఁగాని కొలువఁబడినది ౨ యోగ్యము, తగినది ౩ (పాత్రమును) అపహరించునది, అవహరించునది వి అ న పాత్ర, భాజనము

పాత్రికి ం వి ఈ స్త్రీ క్షేత్రభక్తి

పాత్రియుఁడు సం విణ (అ ఆ అ) భోజనమునకు యోగ్యుఁడు, పాత్రార్హుఁడు

పాత్రీకృతము సం విణ (అ ఆ అ) పాత్రముగా చేయఁబడినది

పాత్రీణము ం విణ (అ ఆ అ) పాత్రతో కొలువఁబడినది, విత్తఁబడినది, వండఁబడినది

పాత్రీయము సం వి అ న పాత్రమునకు మంచిదగు యజ్ఞద్రవ్యము

పాత్రీవము సం వి అ పు యజ్ఞద్రవ్యము

పాత్రుఁడు సం వి అ న ౧ యోగ్యుఁడు

గీ ఇతండు పాత్రుఁడనియే భూపాలుఁడీవచ్చినన్ మనుచ ౧ ౫౫

౨ రాజమంత్రి, పండితుఁడు (శే ని)

పాత్రేబహుళుఁడు సం వి అ పుం ౧ భోజనకాలమందే పొందుకొనుచు నుండును గాని కార్యము నప్పుడోపనివాఁడు కార్యకాలమందు ఓపిక లేనివాఁడై భోజనకాలమందే వచ్చి కూరువాఁడు, తిండిపోతు ౨ వంచకుఁడు, మోసకాఁడు

పాత్రేసమితుఁడు సం = పాత్రేబహుళుఁడు

పాత్ర్యుఁడు సం పాత్రియుఁడు

పాథము సం వి అ పుం అగ్ని న ౧ జలము ౨ వెన్న, నవనీతము

పాథస్సు సం వి స్ న ౧ జలము ౨ అన్నము ౩ ఆకాశము ౪ స్థానము (శే ని)

పాథి సం వి ఇ పుం సూర్యుఁడు (వై ని)

పాథిస్సు సం వి స్ న ౧ సముద్రము ౨ కన్ను ౩ చంద్రుఁడు ౪ స్వర్గము ౫ సూర్యుఁడు (వై ని) ౬ పది ౭ జ్యోతిస్సు (శే ని)

పాథుఁడు సం వి అ పుం సూర్యుఁడు

పాథేయము సం వి అ న ౧ (అన్నము బియ్యములోనగు) దారిబత్తెము ౨ కన్యారాశి ౩ దేశభేదము

పాథోజము అ ౧ తామర ౨ శంఖము

పాథోదము సం వి అ పు ౧ మేఘము, మబ్బు ౨ తుంగముస్తె

పాథోధరము స = పాథోదము

పాథోధి సం వి ఇ పుం సముద్రము

పాథోనిధి సం = పాథోధి

పాదకటకము సం వి అ పుం ౧ నూపురము, అందియ ౨ శబ్దము లేనిదై హంసాకారముగనుండు పాదభూషణము

పాదకృచ్ఛ్రము సం వి అ పుం వ్రతభేదము.

శ్లో ఏకభుక్తేన నక్తేన తథైవాయాచితేన చ,
ఉపవాసేన చైకేన పాదకృచ్ఛ్రః ప్రకీర్తితః

ఒకనాఁటి రాత్రి భోజనము ఒకనాఁటి పగటిపూఁట భోజనము ఒక రాత్రి అయాచిత భోజనమును ఒక రాత్రి ఉపవాసముండుటయు పాదకృచ్ఛ్రము

పాదగండీ(డి)రము స వి అ పుం కాళ్లును అడుగులును వాఁచుపట్టి యొక రోగము, శ్లీపదము (త్రి ని)

పాదగళాస్త్రి. సం. వి. ఇ. స్త్రీ. మల్లబంధవిశేషము.

క...పాదకళాస్త్రయుగళ కత్తెరయు, నృసింహాంబుతు ప్రబంధ శిరా మల్లుపు 3.౬౯ హంస ౧ ౨౦౬

పాదగ్రంథి. సం. వి. ఇ. పుం. ౧ గుల్ఫము చీలమండ ౨ పాదసంధి

పాదగ్రహణము. సం. వి. అ. న. పాదములు పట్టుకొని చేయు ప్రణామము అభివాదనము

పాదచతురము. సం.=పాదచత్వరము (విశ్వ.ని.)

పాదచతురుఁడు. సం. = పాదచత్వరుఁడు. (విశ్వ. ని.)

పాదచత్వరము. సం. వి. అ. పుం. ౧ మేఁక ౨ సైకతము ౩ పిప్పలము, రావి † ౪ కరక, వడగల్లు (మే. ని.)

పాదచత్వరుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) పరదోషములనే చెప్పువాఁడు, కొండీఁడు (మే. ని.)

పాదచారము. సం. వి. అ. పుం. ౧ గ్రహముల దైనికస్థితి ౨ పాదములచే నడచుట

పాదచారి. సం. విశే. (న్. ణీ. న్.) ౧ నడచిపోవువాఁడు ౨ కాళ్లతో నడచువాఁడు వి. న్. పుం. కాలినడకను పోవువాఁడు ౩ కాల్బంటు

పాదచారుఁడు. సం. వి. అ. పుం. కాలినడకను పోవువాఁడు

పాదజాహము. సం. వి. అ. న. పాదమూలము

పాదజుఁడు. సం. వి. అ. పుం. శూద్రుఁడు, అడుగుబుట్టువు.

పాదట్టు=పాదొట్టు. వి. (పాదు+తట్టు) ఇండ్లలోపలి వాసములకు పట్టెలకు పట్టెడు బూసి (శ. ర.)

పాదట్టుపురుగు=పాదొట్టుపురుగు. వి. (√పాదు) సాలెపురుగు

సీ. తంతువాయ మగుఁ బాదట్టుపురుగు సన్నపిల్లి పాలేఁదన పాం. ని తిర్య ౪౪

పాదతలము. సం. వి. అ. న. అఱికాలు.

పాదత్ర. సం. వి. ఆ. స్త్రీ. పాదుక

పాదత్రము. సం. వి. అ. పుం. పాదుక, పావకోళ్లు

పాదత్రాణము. సం. వి. అ. న. ౧ పావకోళ్లు, పాదుక, సన్నద్ధి, పైజారు

పాదదారి సం. వి. ఈ. స్త్రీ. పాదములయందు పగుళ్లుకలిగించు రోగము (విల్యమ్సు)

పాదదాహము. సం. వి. అ. పుం. (వైద్య) కాళ్లయందు మంటకలిగించు నొక వాతవ్యాధి

పాదనాలిక. సం. వి. ఆ. స్త్రీ. అందియ (విల్యమ్సు)

పాదనివారణము సం. వి. అ. న. మల్లబంధవిశేషము

వ. తిణింగియుఁ బాద నివారణంబును బాదగళాస్త్రియు. హంస ౧ ౨౦౬ ప్రబంధ శిరా

పాదప. సం. వి. ఆ. స్త్రీ. పాదుక, పావకోడు (మే. ని. లే. ని.)

పాదపట్టము. సం. వి. అ. పుం. కాలియందె. (శ. ర.)

పాదపము. సం. వి. అ. పుం. ౧ వేరుచే త్రాగునది—చెట్టు, వృక్షము ౨ కాళ్లుంచుకొనెడి పీఁట (మే. ని. కే. ని.)

పాదపరుహ. సం. వి. ఆ. స్త్రీ. వంద, బదనిక †.

పాదపాలిక. సం. వి. ఆ. స్త్రీ. అందియ. (విల్యమ్సు.)

పాదపీఠము. సం వి అ పుం. న కాళ్లుంచు కొనుపీట

పాదపీఠి సం వి ఈ స్త్రీ పాదపీఠము

శ్లో ప్రణత్యా కాకతిభూభర్తుః క్షోణీపాణి
గ్రహోత్సవమ్ అంగుష్ఠే నాలిఖ న్మూర్ధ్నా
పాదపీఠం నతానవాః ప్రతాప ౨ ౧౩

పాదపీఠిక. సం వి ఆ స్త్రీ మంగలి లోనగు వాని శిల్పము

పాదపుటి. సం వి ఈ స్త్రీ అంకవన్నియ, రికాబు (వై ని)

పాదపూరణము సం వి అ న ౧ పద్యచరణము పూరించుట ౨. పాదమును పూరించుటకైన నిరర్థకపదము (తు హి చ ఇత్యాదులు)

పాదప్రధారణము సం వి అ న పాదుక పావకోడు

పాదఫలి సం వి ఈ స్త్రీ రికాబు, పాదపుటి (వై ని)

పాదబంధనము సం వి అ న ఆవు, గేదె లోనగునది (శ ర)

పాదము. సం వి అ పుం ౧ అడుగు, చరణము ౨ కిరణము ౩ మంచము లోనగువాని కాలు, ౪ (చెట్టు) వేరు ౫ ప్రత్యంతపర్వతము, కొండ తిటి తిప్ప ౬ పాతిక, చతుర్థ భాగము ౭ పద్యమునందలి యొకచరణము ౮ అధ్యాయమందలి చతుర్థభాగము ౯ భాగము, అంశము ౧౦ అవయవమాత్రము ౧౧ ఇది ఆచార్యాది శబ్దముల కనుప్రయుక్తమై పూజ్యతను దెలుపును ఉదా: ఆచార్యపాదాః, తాతపాదాః

శ్లో జీవత్సు తాతపాదేషు ఉ చ ౧ ౧౯

శ్లో ఉత్తమానాం స్వరూపం తు పాదశబ్దేన
భణ్యతే. (ఉ చ. ౧ ౧౯ వీరరాఘవ
వ్యాఖ్య)

పాదరక్షణము. సం వి అ. న—పాదములను రక్షించునది—చెప్పు, ఉపానత్తు

పాదరక్షము. సం వి అ పుం చెప్పు, పాదుక.

పాదరక్షుఁడు. సం వి అ పుం రథచక్రరక్షకుఁడు (వా చ)

పాదరసము. వి (సం పాదరసః, ప్రా పాదర, క పాదరసవు—పాదరసః, అను దానికి వర్ణవ్యత్యయవర్ణలోపములు) ౧ వైద్యోపయుక్తమగు ఖనిజపదార్థము, రసము

పాదరోహణము సం వి అ పుం వటము, మఱ్ఱి

పాదలి. విణ (క పాదరి=వ్యభిచారిణి) హీనుఁడు, తుచ్ఛుఁడు (చూ పాదలి2)

క వేదములు ప్రమాణములుఁగ,సాగిన యొడఁ
బడియు వానినతకఁడెంచి భవ,త్పాదనుతి
విడిచి చెడియెను,పాదలి దక్షుండు వీర
భద్రునిచేతన్ శివత త్త్వ ౩౦౧

పాదలి 1 వి పాక, పంచను దూలములు లేక గోడపై నుండి ప్రక్కకు దించి రాడుల యాధారమునఁ గట్టినశాల

సీ దోరపాకనఁగను నోరపాకనఁగను బాదలి
యంచనఁ ఒరగుచుండు, భిత్త్యాధఃకృతిగృహా
భిధ ఆం భా ౨ ౧౬.

పాదలి2. విణ అధముఁడు (శ ర బ్రౌ)

ద్వి పాపపువిప్రుని పనికిఁగా మున్ను,తాపికాఁ
డైన పాదరి మందడీఁడు
నవ ౩ ౧౪౩ ఘా ౧౦. పం.

పాదవట్టియ. వి (సం పాదపట్టికా) మంచము కోళ్లకు క్రిందిభాగమున అందముగ చేయఁబడు నకిషీ పని.

చ పగడపుఁ జాదపట్టియలు బన్నుమెఱుంగు కికిటిపచ్చలా,బాదగడాని క్రొంబసిమి శృత్తడి వట్రువకోళ్ళసంతనం,దగు మగు డాలిపట్టియలు... చంద్రా ౬. ౧౩౨.

పాదవల్మీకము. సం. వి. అ. పుం. శ్లీపదము, ఏనుఁగు కాలు

పాదవికుఁడు. సం. వి. అ. పుం. పథికుఁడు, తెరువరి

పాదవిరజస్సు. సం. వి. స్. స్త్రీ. పాదుక

పాదశాఖ. సం. వి. ఆ. స్త్రీ. కాలివ్రేలు

పాదశైలము. సం. వి. అ. పుం. ప్రత్యంతపర్వతము, కొండచెంతతిప్ప

పాదశోథము. సం. వి. అ. పుం. పాదములయందుఁ బుట్టినశోథ, కాలిసోఁబ

పాదసరము. సం. వి. అ. పుం. గజ్జెగొలుసు (శ. ర.)

పాదస్ఫోటము. సం. వి. అ. పుం. కాళ్లు పగళ్లు పాఱెడు కుష్ఠవిశేషము, విపాదిక

పాదహర్షము. సం. వి. అ. పుం. పాదముల తిమ్మిరి. (ఒక వాతరోగము)

పాదాంగదము. సం. వి. అ. న. అందియ

పాదాగ్రము. సం. వి. అ. న. ప్రపదము, మీఁగాలు

పాదాతము. సం. వి. అ. న. పదాతి సముదాయము, కాల్బలము

పాదాతికుఁడు. సం. వి. అ. పుం. కాలిబంటు

పాదాతుఁడు. సం. వి. అ. పుం. కాలిబంటు.

పాదాత్తు. సం. వి. త్. పుం. పదాతి, కాలిబంటు. విణ. (త్) కాలినడకను బోవువాఁడు.

పాదావర్తము. సం. వి. అ. పుం. ఏతము.

పాదాష్ఠీలము. సం. వి. అ. పుం. గుల్ఫము, చీలమండ (విల్యమ్సు)

పాది¹. వి. వృక్షవిశేషము

వ. ..క్రొవ్వణంగఁ గొంతదూరంబు నిర్భరంబుగాఁ బఱువులువారించియుఁ జాదిమండ్ల పొదరిండ్ల దూఱిన వల్లెత్రాళ్ల నూఁతఁ గీలించి తెలియంగక్కురంపంబులఁ దెంపువఁ గొంకుమొండ్లు దగలఁ గాఁడి కొన్ని కండలు కండలుగా రాల నీడ్చియు. .సానందో ౨. ౨౩

పాది². వి. పాదిపేఁట (శ. ర.)

జ పాదిగువ్వ, పాగిపేఁట

పాది³. ఏఱు దాఁటెడి యొకానొక సాధనము (శ. ర.)

పాది⁴. వి. (సం. పాదః) పాదు

సీ. .ఆలవాల మలరుఁ బాది, యనఁగ ..
ఆం. భా. ౧. ౧౬౩

పాదిక. సం. వి. ఆ. స్త్రీ. పెద్దకంబమువలె సహాయముగా జోడించిన చిన్నకంబము (వై. ని.)

పాదికము. సం. విణ. (అ. ఈ. అ) ౧ చతుర్థాంశముచే జీవించువది ౨ పాదపరిమాణము గలది, పాతికకాలఁదిగలది వి. అ. పుం. ఎనుబది గవ్వలఎత్తు పరిమాణముగల రాగివాణెము

పాదిగువ్వ. వి. (√పాది²) పాదిపేఁట కుప్పయుక్తమైన పెంపుడుపిట్ట.

సీ. పాదిగువ్వలు మోటుపలకలు పోటుగుంటలు
చిక్కములు నురుల్జాగిలములు
శుక. ౧. ౧౬౫.

పాదిపోది. వి. స్తనము లుదయించు తావు. చనుకుదురు.

ఉ. సిగ్గుల యొగ్గు లాడ్చి గుతిచించుక వంచుక
వచ్చు చూపుల, న్నిగ్గులె కాని పాది పొది
నిక్కుచుఁ గ్రిక్కిఱియంగ లేచి చన్మొగ్గలు
రావు లిచ్చు టని నూలునఁ బట్టినపాటి
ముత్తెముల్, తగఁక రొమ్మెప్పెఁ గోమలికిఁ
దత్సమయోచిత యౌవనంబునన్
సుద ౪ ౭౦

పాదిరి. (లి) వి (సం పాటలిః) కలిగొట్టు.

రగడ చాలుచాలు నీ సంపెఁగ మొల్లము వాల
కంటికే పాదిరి పొలుపు కువల ౩ ౧౭౪

గీ పాటలి పొసంగుఁ గలిగొట్టు పాదిరియన
ఆం భా ౨ ౪౬

పాదివేఁట. వి (√పాది2) కక్కెర కాఁజా పూరేడు లోనగు పెంపుడుపిట్టలను పైవిడచి పిట్టలను బట్టెడు ఒకానొక వేఁట

ఆ. పాదివేఁటఁ జూడఁ బదరెడు రాజౌని,
మది నెఱింగి తడవు మనిన వెలిచె,కాఁజా
కాఱుకోడి కక్కెర పూరేడు,చింద లున్న
గూళ్లు చేరఁదెచ్చి
యయా ౨ ౧౦ పొ ౨౧ పం

వ...కాఱుకోడి కేరడంబు కాఁజా కక్కెర
చింద లాదిగాఁగల పాదివేఁటకుం బ్రో
చేసిన పతంగంబులును శాళ ౩. ౪౬

పాదు. వి. ౧ చెట్టు మొ వానికి మొదట నీరు నిలుచుటకు గుండ్రముగాఁ జేయు కుదురు, ఆలవాలము.

సీ. నీ కత్తుకెళల నీ కత్తుఁ బాదుపాదునకుఁ
గాలువలు పొందుగ సమర్చి
కళా ౪ ౩౦

గీ. హృదయ మను పాదులోపల నుదయమగు
తల్లిదండ్రులమీఁద సోదరులమీఁదఁ, దనయ
బంధుకళత్రమిత్రతతులమీఁద, మారిపోవంగఁ
బ్రాఁకిన మోహలతను. పి. కళం. ౪. ౭౬.

వ పాదులు పూరించియు నరులు తరులకొంత
పాళి కొలిపియు హ. వ. ౨ ౨౧

౨ కుదురుగానుండఁదగినచోటు, ఆశ్రయము

ఆ వృద్ధు వచ్చునపుడు విను బాలుప్రాణంబు,
తెగయుఁ జూచు నతని కెదురు లేచి, ప్రణతిఁ
జేసి చేసిఁ బాదునఁ బడియుని, దొంటి
యట్ల నిలుచు దరికదూర
భార అను ౪ ౧౦౧

సీ గోడదొల్చెదుడాఁగ గుట్టింపు నెఱిఁ గోదు
గాటంపు టిక్కటికముల పాదు
అచ్చ రా బాల ౪

౩ స్థైర్యము, నిలకడ

చ కలపనగంప యీ తపసి కాలును నోగును
పాదు గాన కే, వ్యాలనఁ ఒంభ్రమించుచు
నుపాయప్రచ్ఛేలరిమాట లాడి,, దలమది
కైన నూరిక విరోధ మొనర్చుచునుండు..
హరి. పూ ౫ ౯౮

హ్వా పాదు చాలక వేగబడి పనిఁ దీర్చు, నా
దుగాత్ము... దు నాపవ న్న
నవ ౨ ౯౩ పొ ౧౭ పం

విణ స్థగిము, కదల ఖండ గి

౪ ఆ దేవళంబులోన మహాదేవుని నొక్కగిర్వ్య
ముగుశుభకళం, దగఁ బ్రతిష్ఠచేసిరి
హంస ౧ ౧౭౧

చ మిటిలెత్తి రాహు జేప్చ తనకోలలఁ బాదుగ
నొక్క మిక్కిలిన్, జోటచోటగా సుధా
సము జొబ్బిలుచున్నశశాంకుకీలి .
బిల్హ ౩ ౫౧

దండకము . నీవు గాకున్న దెచ్చోటులన్
పేదుగా పాదుగా బమ్మగుడ్డంగముల్
నీ మెయిన్ మేడిపండ్లుంబలెం బ్రోవులై
యుండుఁబో అచ్చ రా యు ౧౬౧

జ పాదుకొను, పాదుకొలుపు, పాదునిలుచు,
పాదుపడు, పాదుపఱుచు.

పాదుక(ము) సం వి అ స్త్రీ ముచ్చె

చ మేదినీ, భరము భరింప నీతొడుగుపాదుక
లాఁగతి యిమ్ము నావుడున్
భా రా అయో ౨౬౯

ద్వి చెమ్మదినుండెడు నీపాదుకమ్ము విమ్మన్న
రం రా అయో ౧౪౭ గ. ౧౩
౨౬ పం

పాదుకొను అ క్రి (పాదు+కొను) ౧ కదలక, చలింపకుండు

క ఆదీవికిఁ బ్రాగుత్తర, మేదిని హిమహేమ
కూట మేరుశిఖరముల్, పాదుకొని పూర్వ
చరమము, హోదదులం దటిసి మెఱయు
నుర్వీధరముల్, వరాహ ౧౦ ౧౦౯

గీ ఏమి సేయుదు వానికి శ్యామనోజ్ఞ, వదన
పూర్ణేందుచంద్రికావ్యాప్తిఁ జంద్రకాంత
రత్నంబులై పడిఁ గరఁగియున్న, బౌగమున
ధైర్య మింతైనఁ బాదుకొనదు
అని ౨ ౧౩౯ చె౨ ౧ ౩౦

౨ ధ్రువపడు, నిశ్చితమగు

సీ ప్రకృతార్థభావంబు పాదుకొనదుకుమ ను
పత్తియొందు నత్యూర్జితముగ (భా ౨ ౩

౩ చొచ్చు, ప్రవేశించు

గీ కోఁతలకు కోఁత ముదిమియుఁ బాదు
కొనియె సుద ౨ ౩౭.

గీ వనజనాభునియభిషేకము నకె గాని, కనక
గర్భాదులకుఁ బాదుకొనఁగరాని, శీఘ్ర
కుండాంబునికరంబు తెలుపపింగు, గబ్బిచను
జక్కవలచేతఁ గప్పబడియె
పాండు ౯ ౨౯౨

౪ అంకురించు, పుట్టు

గీ. కడఁగి మత్పుణ్యలో మార్గంబు లేయు,
మంఘ్రియుగ్మంబు మన్నిపు మనమకార్య,
యనిన నట్లన చేపె దయాంకురంబు, డెంద
మునఁ బాదుకొన రఘునందనుండు
రామా ౪ ౧౪౬

చ జడిగొని సమ్మదాశ్రుకణజాలము లొల్కఁగ
రోమహర్షముల్, బడిబడి పొనఁ బాదు
కొన భక్తినివేశతరంగితాత్ముఁడై
పా ౩ ౫

౫ తగులుకొను, సక్తమగు

ఉ మరుండును జిల్కతత్తళా,మీఁదఁ జివు
క్కనం డికవి మ్రగకుమ్మెదసారి సంగిణిం,
బాదుకొనంగిఁ సి రొయికపారియ మీఁదెపు
బువ్వుఁదూపులన్ గంధ ౧౪౫

౬ మేళవించు

గీ తాఁ బాడుచున్న వళి, హాః లగొఖుంకృతి
శ్రుతిఁ బాదుకొల్పఁగ, ... య చూచు
చు ఖతో నుడియుటయును
మనుచ ౬ ౩౨

పాదుకొలుపు(ల్పు) క్రి (√ పాదుకొను)
పాదుకొనఁజేయు — ౧ నిలుపు, ఉంచు, స్థా
పించు

సీ స్నేహ గొబ్బిను పచ్చకప్పుఁదేనె మీఁదఁ
బసొప్పడిగిన పాదుకొలిపి
యయా ౫ ౯౭

ఎగనాఁకఁ గవళిఁ దడఁబడకుం ౦గ గుఱు
తులు నుగిఁ బాదుకొలిపి కొలిపి
శశా ౪ ౪౧ పం ౩౪

౨ కలిగించు

సీ స్వాపజాగ్రద్వ్యధూచావ్షుపంబుల కు దీపముల
కోణద్యుతి పాదుకొల్పి కవిరా ౫ ౨౧౭

సీ అలుకల నలయించి కలయిక వలపించి
బాల నడియా పాదుకొల్పి
ప్రబోధ ౧ ౬౫

౩ అంటునట్లుచేయు, సక్తమగునట్లుచేయు

క కొన్నిటికి నాగు నాఁటుచుఁ, గొన్నింటికి
నంట్లు పాదుకొలుపుచు మఱియుం, గొన్నిం
టికి విత్తనములు గ, గ్రస్నాఁటుచుఁ దోఁట
సేయఁ గడఁగినయంతన్ విప్ర. ౨ ౨౧

పాదుట్రు = పాదట్టు (√ పాదు)

౧ ద్వి పాయక శిఖమీఁదఁ బాదుట్రు వెట్టి
బోరాయిడి నిగి రేఁటిపురువుకోయనుచు
బస పు ౩ ౩౨౨ పం (చి ని పా 'పాదొట్రు' క్రొత్తప్రతిపా 'పాదొట్రు' పాఁతప్రతిపా)

౨ సీ భావజావిడిచినపాడింటిపై బాలిపాదుట్రుగనె
మేనఁ జలిత మొదవ కవిక ౪ ౧౭౧
(ముద్రి పా 'పాదొట్టు' శ ర పా)

పాదునిలుచు అ క్రి (√ పాదు) పాదుకొను

వ నీవు నిలుపక పాదునిలిచి యేలికకుం
బ్రియంబు గావించుటయు నిది ధర్మంబు కా
యనిన హరి ఉ ౬ ౧౪౪

పాదుపడు అ క్రి (√ పాదు) నెలకొను, ధర
పడు

ద్వి ఒక్కకై గడి లాక లొత్తి తలిర్చి, యెక్కమ్మ
లిడి పాదుపడి చెట్టుగట్టి, యలరుచు నొకటి
సహస్రమై పెరిగి ద్వి పరమ
౪ ౨౬౬ పా

పాదుపఱచు స క్రి (√ పాదుపడు) నెల
కొలుపు, పన్ను, ఉంచు

క ఫలుగుడికిఁ బన్ని వల కా, ద్వ్యలధరణిం
బాదుపఱిచి ప్రవన్నిన కన్నుల్, గలపులుగు
దీమ మిడి యగిలపుందమిఁ గాచి యుండఁగాఁ
దైవగతిక కేం పంచ ౨ ౧౦

ద్వి నిగనిగమనెడువన్నియలగిన్నియలఁ, దగఁ
గ్రమం బెఱిఁగి చెంతలఁ బాదుపఱచి
అ మ ౪ ౫ ౨౪౪ పా ౧౦ పం

పాదువు సం వి ఉ స్త్రీ పావకోడు, చెప్పు

పాదుషహా పాదుషహా, పాదుషాహీ, పాదు
షా. వి (హిం బాదశాహ్) రాజు, ప్రభువు

చ బాణిఖరిసిం గొని చిల్కువూలుమాయి చెక్కి
పెం, దగువను గంతుపాదుషహా దే యని
యూర్చెద తొమ్ము గ్రుమ్మినన్
హంస ౪ ౨౬

శా ఢిల్లీపాదుశహా నియోగమున రూఢిన్ రాజ
రాజానిజా, మల్లీ పేరిటి మేటి సాహెబు
రంగా ౧ ౧౩౭

ఉ అబ్బురమైన వవ్వునఁ బురాణురులం దగ
టార్చుపాదుషా గిబ్బఁటాణిరావుతుఁడు గ
ల్పాసఁగుం గృతిచేత కెప్పుడున్
చం రా ౧ ౧

ఉ వాతెఱ రొయ్యారము చిల్కుపటాణిపాదు
షా, తూపులకొ ప్రనూపు దశా ౩ ౨౧౩

శా ఎన్నిటం జలకంబులాడి తొగబాబా
పాదుసాకాయపుం, జిక్నెల్ వ్రావిన చీర
గట్టి శుక ౪ ౧౦౬

పౌర్యర్యభోగికైఁ వళించు సుఖవాహి
ఎరుమఎడం బేలు పాదుపాహి ని ౦ ౧ ౨

మ చల మొప్పన్ మరపాదుపాహి జగముల్
సాధింప దండెత్తి మ, త్తిలి
భాను ౪ ౫౪

పాదూకృత్తు సం వి శ్ పుం మాదిగవాఁడు

పాదూవాహుఁడు ౦ వి అ పుం పావ
కోళ్లు చెప్పులును తెచ్చువాఁడు

పాదొట్టు వి (పాదు + తోట్టు) ౧ చెలఁది,
సాలెపురుగు

సీ జాలకాఁడు చెలఁది న్నవిల్లి, పాదొ
ట్టనఁగ లూత పగగు అం గా ౨ ౭౩

౨ పాదట్టు

పాద్యము సం విణ (అ ఆ అ) పాదముల
కొఱకు అర్హమైనది (పాదప్రక్షాళనార్థ మగు
జలము)

పానకము. వి పండ్లరసము. (చి ని)

సీ నలిమావిపండ్లపానకముల దగమాన్చి నా
డెంపుదుంపభోనములు వెట్టి
అచ్చ రా అయో. ౧౦౪

పానకము. సం వి అ పు బెల్లము లోనగు వానిఁ గలిపి యేలకులు మొ సంబారులు చేర్చి చేసెడు పానీయము (వా చ)

పానగోష్ఠిక సం వి అ స్త్రీ ౧ అనేకులు చేరి మద్యపానము చేసెడిచోటు ౨ మద్యార్థి పాత్రాద్యము కూడిన మనుష్యులసూటువ ౩ కల్లంగడి ౪ (తంత్ర) భైరవీచక్రము (వా చ)

పానము. వి పానవట్టము (శ గ)

ద్వి పసఁడిపానలు, గిరిగిటల్ గాఁ బట్టి కేళి
కల్ సేయు (శ గ గిరగిటలు క్రింద భద్రా
౨. ఆ)

జ పానవట్టము

పానము సం వి అ న ౧ త్రాగుట ౨ త్రాగుకుగిన్నె, పానభాజనము ౩ రక్షణము, కాపు ౪ మద్యపానము, కల్లుత్రాగుట ౫ పానీయము ౬ పదునుపెట్టుట, కీడుట, తీక్ష్ణీకరణము ౭ కాలువ పుం నిశ్వాసము

పానరతుఁడు. సం విణ (అ ఆ అ) మద్యపానమందుఁ దగులు గలవాఁడు

పానలు వి ? మాటలు, పలుకులు (సందేహము అని శ ర)

క ఏన పరమేశ్వరుఁడ స్వజ్ఞానంబున నిన్ను
నెఱుఁగఁజాలన యన విజ్ఞాన విహీనాత్ముల
చెడు,పానలు వోవిడిచి నిన్నె భజియింతు
శివా శివ సా ౪౬

ద్వి ఆమాస యటుగాన మాసుఁ దన్న నీవ,
బసవం డనఁగ నీవ పానయుం డేల
పండితా మహిమ ౩౦౬ బా బస పు ౮
౨౧౩ బా ౧౪౦ పం.

౨. (కపాన, బూరా) పాత్రము

వ ..శ్రీదేవర ౧ కిరీటర (ప)సుంగు (నా)రా
యణ్డు ౧ మా(ణి)క్యములు రెణ్డుగట్టిన
పహిణ్డిపాణి సంక్కులు ౨ నవరత్నములుం
గట్టిన పహిణ్డి పానలు రెణ్డు
ద శా ౪. ౧౧౯౦.

పానవట్టము. వి (పానము + వట్టము-సం పానీయ వృత్తమ్ ? పాణిబట్టాక్) లింగపీఠము, లింగముపై నభిషేకము చేయఁబడిననీరు పడుటకై దాని యడుగుభాగమం దమర్చిన వర్తులాకారమగు ఱాయి

గీ పసిఁడిదుత్తూరపుష్పంబు ఫాలనయను, పాన
వట్టంబుపైఁ బెట్టెఁ బార్థివుండు
నైష ౭ ౧౦౫

ఆ అవనిసురుఁడు లింగ మయ్యె నాసురఘటి,
పానవట్ట మయ్యెఁ. సురాభాం ౧౨౩

పానవణిక్కుఁడు. సం వి ద్ పుం—మద్యము నమ్ము వర్తకుఁడు—కబ్బిలి కొంకిఁడు

పానవిభ్రమము సం వి అ పుం మత్తు, కైపు

పానశౌండుఁడు. సం విణ (అ ఆ అ) త్రాగుబోతు, సురాదిపానదక్షుఁడు

పానసము సం వి అ న పనసపంటితోఁ జేయు మద్యవిశేషము విణ (అ ఈ అ) పనసచెట్టు సంబంధమైనది

పానాగారము సం వి అ పుం, న కల్లంగడి, మద్యవిపణి

పానాత్యయము. సం వి అ పుం (మిక్కుటమైన త్రాగుడువలనఁ గలుగు) రోగవిశేషము, మదాత్యయరోగము

పానారము. వి పండుపోఁక, పోఁకము. (శ ర.)

పానిలము. సం వి అ న త్రాగుడుగిన్నె, పానపాత్రము.

పానీయకాకికము. సం. వి. అ. పుం. నీరుకాకి, మద్గువు.

పానీయనకులము. సం. వి. అ. పుం. ఉద్రము, నీరుపిల్లి.

పానీయపృష్ఠజము. సం. వి. అ. పుం. కుంభి, నీటికూటికూర ‡

పానీయఫలము. సం. వి. అ. న. జలకందఫలభేదము, మఖాన్నము.

పానీయము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. త్రాగఁదగినది. ౨. రక్షింపఁదగినది. వి. అ. న. జలము.

పానీయమూలకము. సం. వి. అ. న. సోమరాజి, కారుగచ్చ ‡

పానీయవర్ణిక. సం. వి. ఆ. స్త్రీ. వాలుక, ఇసుక. (విల్యమ్సు)

పానీయశాల. సం. వి. ఆ. స్త్రీ. చలిపందిరి, ప్రప.

పానీయశాలిక. సం. వి. ఆ. స్త్రీ. =పానీయశాల

పానీయామలకము. సం. వి. అ. న. నీటియుసిరిక ‡

పానీయాలువు. సం. వి. ఉ. పుం. కందవిశేషము, ఒక జాతి దుంప

పానీయాశ్న. సం. వి. ఆ. స్త్రీ. బల్బజము, తృణవిశేషము ‡

పానుఁడు. సం. వి. అ. పుం. శౌండికుఁడు, కల్పాలి.

పానుపు(న్పు). వి. పఱుపు.

గీ. పూలపానుపుపై వ్రాలి వాలుఁగంటి...
నీలా. ౨. ౭౩.

సీ. మెత్తనిపాన్పుల మెఱయుశయ్యలు గల్గఁ
గఠినోర్విశయనించి కంద నేల..
భా. రా. సుం. ౧౪౭.

ఉ. భావము పల్లవింపఁ బువుఁబానుపుమీఁదికి
జేర్పున న్వయ్య,స్యావలి దార్ప ..
వైజ. ౮ ౧౨౫.

౨. మంచము

గీ. శివికేశ్వరి యాకారచేష్టితంబు, మఱియుఁ
దమకంబు రేఁచె నమ్మనుజపతికి, నందఁ
గొని పాన్పుకడఁ జేరి యుండునపుడు
చంద్రా. ౨. ౧౩౮

సీ. పాను వెక్కఁగ లేక బడలుచేడియ యొట్టు
లేకప్పరపుఁదిప్ప లెక్క నొప్పె...
రసిక. ౪. ౪౪.

జ. పాన్పుటిలు

పానుపు(న్పు)టిల్లు. వి. (పానుపు+ఇల్లు) పడుకటిల్లు

సీ. వానిపానుపుటింటిలోన నిల్చినఁ గాని కొంత
నెమ్మది గాదు కొమ్మలార
ఇందు. ౩. ౧౫

ఉ. .పాన్పుటిండ్లభ్యా,రాచ్చెము లేని మేటికిస
వోగిరపుత్రనతివాలకూటముల్ .
పా. శ. కుం. ౩. ౨౦౦

పాప. వి. (క. పాప) ౧. శిశువు, పిల్లవాఁడు

గీ. పల్మఱును దేఁటిచిన్నిపాపలకుఁగులికి, పువ్వుఁ
దేనియ సుగ్గులు పోసిపోసి ..
యయా. ౪. ౨౪

క. ఓపురుషోత్తమ యొట్లు ప్రపాలింపక
యుండుదుం జలంబున విధి నాపాపల
ముప్పురఁ దోడ్తోఁ జా పోపక చంపెఁ
దప్పితూతిదినములన్
ఉ. హ. ౨. ౧౪.

చ. ..వెన్కముందఱలను బిడ్డఁ బాప మమతం
గని పెంచినదాన వైనఁ గా నెఱుంగుదు
గొడ్డురాలి కిల చెక్కుడిమోహము లెంచి
చూడఁగన్ సారం ౩ ౫౦

౨ ఆఁడుపిల్ల, కన్యక

క. ఈ పిన్నది నా కూఁతురు, తాపసజనముఖ్య
మిమ్ముఁ దాఁ గొలువంగా, నో భూప యని
పూనెం బసిపాపనుఁడే యెఱుక లేక పనిగొన
వలయున్ భార అర ౪ ౩౧౭

సీ. పిన్నపాపవు నీవు పతిపరాధీనవు కార్య
నిర్ణయశక్తి గలదె నీకు సైష ౨ ౬౬

గీ. ఆత్మ తరుణి కుడిగము చేయంగ వలసి,పొంచి
సవరలపాపల గాంచుఁ బోవు
రాజ చ ౨ ౨౭

ఆ. లగ్నవేళ యైన లలనాలలామంబు,నరసి
కాన కాననాథవాసిఁ, డింతిమీఁదఁ గినిసి
యెచ్చోట నుంచితి,పాపఁ దెచ్చి నాకుఁ
జూపు మనిన భోజరా ౫ ౩౮౭

౩ (క. పాపె) కంటినల్లగ్రుడ్డులోఁ బ్రతిఫలించు
చిన్నబొమ్మ.

గీ. తాకెం బోకిఁ బాపయాజ యు.. .
ఆం వా ౨ ౧౮౩

విణ మృదువు

ఉ. భూపతి సమ్మతింబునఁ బోయి కరద్వ
యముఁ మోడ్చి విజ్ఞాపన చేసి గాంధసిక
సంఘము మెల్లఁ గొల్కిళ్ళం కియ,స్థాపకరోక్తి,
జొప్పడు నెసం గడు నిచ్చు నీతియానసం,
బాపలు మేదినీశ్వరుల మానసముల్ గిరగొంపుఁ
బాపులున్ కాశీ ౧ ౩౨౫

పాపఁడు. పి. ౧ బాలుఁడు, చిన్నవాఁడు

చ. అసమున మీఁదెఱుంగక మహాగ్రహవృత్తిఁ
గడంగి చెచ్చెరం,బనులకుఁ బోయి గాఁ
జనియెఁ బాపఁడు
భార. విరా. ౫ ౨౩౮.

క. చేతులం ద్రిప్పుచు పెదపెద, పాతరలాడుచు
యశోదపాపం డడవిన్
భాగ ౧౦ పూ ౪౨౮

సీ. .ఏల యుద్ధారించె నీపాపఁ డిటు ..
నృసిం ౪ ౨౭

క. నీపాపం డేపాపం,డీపాపగ్రామాల నడ్డ విడి
కినఁగొను మీ,దీపంబున దీపం బఖిరూపం
బగునట్లు సదృశరూపుఁడు నీకున్
కృ శకుం ౩ ౧౩౩

౨ మగశిశువు

తెరలము కడుపులోపలి నున్నపాఁపఁడు గాలఁ
దన్నినఁ గిక్కుతో,నదువఁ బోలుచు క్రాఁగి
తల్లికి నాద్యసన్నము దొడ్డు సైయడఁగి
కారణకార్యరూపము నైన యీసకలంబు
నీ,కడుపులోనిగి గాదె పాపఁడెఁ గాకనే
మతియెవ్వఁడెన్
గ ౧౦ పూ ౫ ౫౭

సీ. వెలిదమ్మి కేఁడి బొత్తుల చిన్నిపాపఁడు నలు
మోముదమ్మ వలయుసామి
దశా ౨ ౬౨.

గి. పాలు పోయింపుఁ డమ్మ పాపనికి ననిరెు
హరి ౨ ౯౩

పాపగ్రహము. సం వి అ పుం అశుభగ్రహము (శని, అంగారకుఁడు, రాహువు మొ)

పాపఘ్నము సం విణ. (అ ఈ అ.) పాపమును నాశము సేయునది మనుష్యాకృతికమైన పుడు, స్త్రీ లింగమున పాపఘ్నా అని ఆకారాంతమే యగును) వి అ. పుం తిలలు, నువ్వులు

పాపచేలి. సం వి. ఈ. స్త్రీ. పాఠ, అగలు సొంటు ?

పాపచేలిక. సం వి ఆ. స్త్రీ. =పాపచేలి.

పాపట¹. వి (√పాయు) కేశవీథి, సీమంతము

సీ. పవడంపుబొత్తులఁ జెవులు రూపడఁగంగఁ
బాపటఁ దలకట్టుభంగి గప్పు
భార విరా. ౧ ౨౮

క. దీపించ గగనమునఁ రజనీపతి వాణీశిరోజని
కురుఁ ముపైఁ, బాపటచందమునన్ ఛా,
యాపదము సమస్తచక్షురభిరామం బై
వరాహ. ౪ ౧౪౩

ఉ. శ్రీ లలితంపు భూతియును శేషవిభూషణ
మున్ శిరంబుపై, వేలుపుటేరు పాపటను
వెన్నెల ప్రవ్వును. వీర ౧ ౧

పాపట². వి (సం పర్పటః, క పాపళె, పాపడి) వృకధూమకము ?

సీ. జువ్వి మామిడి జీడి మురుగుడు మెలుగు
పాపట చంద్ర పపిరిక పాల రేల
హేం పంచ ౪ ౫౭.

గీ. పాపటఁ బొసంగి యామోదభరము నించె
కవిజ ౨ ౧౩

పాపటచేరు=పాపటబొట్టు. (√పాయు)

పాపటపోవు. అ క్రి (పాపట¹+పోవుదారి విడిచి తొలఁగు (శ ర)

పాపటబొట్టు. (√పాపట¹) చేరుచుక్క, పాపటకు సరిగా నుదుట వ్రేలెడు అలంకార విశేషము.

ద్వి. తెలిపైన వెన్నెల తెప్పచందమునఁ, బలిత
మా ముత్యాలపాపటబొట్టు,
ద్వి. శ పా ౧ ౨౫౬ పం.

సీ. బటువు ముత్యముల పాపటబొట్టు రాకిడి
జడబిళ్లలును గుచ్చు లడరి వెలుఁగ
హేం. మా. ౧. ౧౩౦.

పాపటము=పాపనము. వి (√పాయు) విరళప చేయు మున్నగువానిలోని కలుపు పోవుటకై దున్నెడు సాధన విశేషము (గొర్రెపైరుమీఁద గాదము పోవ దున్నెడు సాధనము (శ ర)

పాపటపుచ్చు. సం క్రి. (√పాపటపోవు)దారి విడిచి తొలగించు

గీ. అప్పు డతికాయుఁ డారాఁ యద్రిచరులం,
జమిలిచంపులు చంపి రిచ్చట నటంచుఁ,
దచ్చమూమధ్యమునకు రథంబు దూఱి, మాకి
పాపటపుచ్చి లోనుసలఁ జొచ్చి
రామా. ౬ ౧౬౫ (శ. ర పా)

పాపనము=పాటము (√పాయు)

పాపపతి. సం వి ఇ పుం ఉపపతి, ఱంకు మగఁడు (తి ని)

పాప(౦)పుమొన. వి. మల్లబంధ విశేషము

వ. లోమొన వెలిమొన యుసిమొన చదురు
మొన పుణ్యంపుమొన పాపంపుమొన చా
టడుగుమొన. .సరితాళంపుమొన లాదిగాఁ
గల పదిరెండుమొనలు... ప్రబంధ ౭౮.

వ ఉసిమొన ముమ్మొన చతురమొన పుణ్య
మొన పాపపుమొన చాటడుగుమొన . సరి
తాళంపుమొన యాదిగాఁగల పదిరెండు
మొనల నారితేరి హంస ౧ ౨౦౬

పాపపురుషము సం వి అ పుం. (తంత్ర) పాపాత్మకమును ధ్యేయము నగు వామకుక్షియందలినరాకార పదార్థము

పాపపురుషుఁడు. సం వి అ. పుం. పాపమయావయవభేదములతోఁ గూడిన పురుషుఁడు. (పరమేశ్వరుఁ డేపురుషుని సృజించెను. వీని లక్షణము- వీని శిరస్సు బ్రహ్మహత్య, మదిరాపానము కన్నులు, సువర్ణస్తేయము ముఖము ఇత్యాది.)

పాపభక్షణుఁడు. సం వి అ. పుం కాలభైరవుఁడు (విల్యమ్సు)

పాపము సం విణ (అ ఆ అ) ౧ దుష్కృతము గలది ౨ దుష్టము, కీడుచేయునది (పాపమృత్యువు) ౩ నికృష్టము, నీచము ౪ అశుభము, అమంగళము (పాపగ్రహము) వి. అ పుం విభీతకము, తాడి † (వై ని) న ౧ దుష్కృతము, చెడ్డపని, అసత్కార్యము (హింసాది) ౨ (దుష్కృతమువలనఁ గలుగునదియు నరకహేతు వైనదియు నగు) దురదృష్టము ౩ జాలిని పరిహాసమును తెలుపును (ఈ యర్థమున దీనికి అవ్యయమునకువలె విభక్తి యుండదు)

క అవురా ధర్మవివేక, ప్రవరుల పసగానఁ
బడిరొఁ బాపము పుణ్యోద్భవుల యదండ్యు
లదండన, వివరంబొనరింపఁ బడిరొ విధి
యెఱుఁగమిచేన్ భాగ ౬ ౧౧౧

పాపరోగము సం వి అ పుం ౧ పాపవిశేషముచేఁ గలిగిన రోగభేదము (గుఱ్ఱమును దొంగిలించినవాఁడు, కుంటి, దేవబ్రాహ్మణుల నాక్రోశింపఁ జేసినవాఁడు మూఁగ, ఇత్యాది పాపకృత రోగములు గ్రాహ్యములు) ౨ స్ఫోటకము, మసూరికా రోగము

పాపరోగి. సం విణ (న్ నీ న్) మహారోగముతోఁ గూడినవాఁడు

పాపర్ధి. సం వి ఇ స్త్రీ వేఁట, ఆఖేటము

పాపలము. సం విణ (అ ఆ అ) పాపగ్రాహకము వి. అ. న పరిమాణవిశేషము

పాపశమని. సం వి ఈ స్త్రీ శమి, జమ్మి. †.

పాపశీలుఁడు. సం. విణ. (అ ఆ అ) పాపము చేయుస్వభావము గలవాఁడు

పాపాఖ్యా. సం వి ఆ స్త్రీ (జ్యోతి) బుధుని యొక్క గతిభేదము

పాపాత్ముఁడు. సం. విణ (న్. ఆ న్ న్) పాపబుద్ధి గలవాఁడు, పాపి

పాపాపనుత్తి. సం వి ఇ. స్త్రీ పాపమును బోఁగొట్టుట, పాపపరిహారము

పాపి. సం విణ (న్ నీ న్) పాపము గలవాఁడు †

పాపిష్ఠుఁడు. సం విణ (అ ఆ అ) మిక్కిలి పాపముతోఁ గూడినవాఁడు

పాపీయుఁడు సం విణ (న్ సీ స్)=పాపిష్ఠుఁడు

పాపు. స క్రి (√పాయు) ౧ వెడలఁ జేయు; తొలఁగఁ జేయు

ఆ ఎల్లకార్యగతుల నెఱుఁగుదు రైనను,
నెఱుఁగఁ జెప్పవలయు నెఱిఁగినంత, వనియు
లేక మిమ్ముఁ బాపినకురుపతి, హితుఁడ
పోలె మీఁద నెగ్గుసేయు
భా॰ ఆది ౬. ౧౪౬.

ఆ చంద్రవదన యింక సైరంధ్రి నీచోట్టు,
వాపవలయు నేమిభంగినైనఁ, గాన వాడు
పలుకుగాఁ జెప్ప వెడలుట, కనుగుణముగ
నమ్మృగాక్షితోడ భార విరా ౩ ౩౦.

క మాతఁ దచటు వారె రథంబున్
భార ఉద్యో ౪ ౩౭

౨ ఎడఁబాపు, దూరముచేయు

క భోగములఁ బాప నిందా, భాగులఁ గాఁ జేసి
యదవివాల్పతిచెదరే భార శాం ౧ ౬౬

మ ఎదురై నిల్వఁగ నోపిలేని సమరోదీర్ణస్ఫుర
ద్బాహాసంపద సొంపారఁగ నన్నదమ్ముల
మిమ్ముం బ్రాణంబులం బాపుదుం, బదిలం
బేది తొలంగిలేని దివియుం బాతాళముం
లోనుగాఁ, దుది నీవొచ్చినచోటఁ దెచ్చి..
హరి. ఉ ౧ ౧౧.

౩. విడఁదీయు, వేఱుచేయు, బ్రద్దలుచేయు.

ఆ. కడుపు వ్రచ్చి రొదలు గలయంగ జల్లించి, పావి పావి చూచి పసిఁడిగాన, కపట కవము వైచి... భార ద్రో ౨ ౧౯౩

మ. మురవైరిం బురవైరిఁ బాపుట మహా మోహాంబు ద్రోహం బగున్
ఉ హరి ౨ ౬౭

చ. ...కనక మయాంగుళీయకము గ్రక్కునఁ జొప్పఁడ బాపి యుండఁగాన్

వ. సూక్ష్మాక్షరంబుల చేత లిఖియించి యుడిగ కనకమయశాసనపట్టిక పుచ్చుకొని చదువు కొనునది.. మార్క ౩ ౨౪౨, ౨౪౩

౪ పోఁగొట్టు, నశింపఁజేయు

మ. ప్రతివీరప్రకరంబు డంబు మెయిఁ గప్పం జొప్పనం బీక రయ్యో, కతమాదం గలరే వరేశ్వర శిరోగర్వంబు సర్వంబుఁ బాపతిమి
ఉ. హరి. ౪ ౩౯

గీ. పరులశేములు వాపంగఁ బాలుపడిన, యమరు తరువుల కొదవెఁ బుష్పములలేమి
సైప. ౪ ౨౬

౫ ఆకర్షించులాగు

వ...అక్కర్ణుండు సముదీర్ణ జ్వాలాజాలంబు లంబరంబునం బర్వఁ జూపట్టు వావాకారంబులు పేయం గార్ముకగుణంబున సంధించి తెగవాపినం గని.. భాగ కృష్ణ ౩ ౩౧౬

శా. హస్తంబుల్ వెదలంగఁ బాపికొని దైత్యస్వామి ఫాలస్థలన్యస్తప్రాంజలి యై నుతింపఁ దొడఁగెన్ గంభీర వాగ్గుంభనన్
ఉ రా ౩ ౯౧

౬ (చేల విడివడఁ జేయు)విన్న

ఉ. ద్రౌపది రూపమధుల్ గొనుచు రా నను రాయిమురారిముఖ్యు లా, సాప్పృథివీశ్వరుండు యమునందనుఁ డధ్వరభూమి శుద్ధిగాఁ, బాపఁ దొడంగె నాఁటి వృపథంబులఁ బూనివమేటి వాఁగటన్
కై. భా. రా. ౧౪౪.

పాపెర. వి. పక్షివిశేషము

ప్రూసుపొక్కటిశాఁడు మాలకాకి బెకాసి పాపెర గొరవంక

సీ అ. ఆది దైవపక్షు లతఁడు దీర్పు
హంస. ౩ ౧౭

పాపోసు=పాయపోసు. వి (క పాపోసు) ముచ్చె

సీ అడుగు కెంజిగురుసోయగ మింద్రసంబు పాపోసులకుఁ జూపలు జూప
గా వి ౩ ౧౨౫

సీ పదుదలలోన డాబాకి త్తి వదలు పాపోసులం గోరంటఁ బొలుచుగోళ్లు. గీ నడుమ సీ లున్న తోలుడాల్పెదఁగు మూప శుక ౨ ౪౨౬
అం గా ౨ ౪౯౮

పాప్మము. సం వి న్ పుం. ౧ పాపము, కలుచ ౨ రోగము (శే ని)

పామ. సం వి ఆ స్త్రీ గజ్జి, విచర్చిక

పామఘ్నము సం వి అ పుం గంధకము

పామఘ్ని. సం వి ఈ స్త్రీ కటుకరోహిణి

పామనుఁడు. సం విశే (అ ఆ అ) గజ్జి కలవాఁడు, కచ్ఛురుఁడు

పామము. సం వి న్ స్త్రీ=పామ

పామరుఁడు. సం విశే (అ ఆ అ) ౧ గజ్జి గలఁవాడు ౨ మూర్ఖుఁడు, తెలివి లేనివాఁడు ౩ ఖలుఁడు, దుష్టుఁడు ౪ నీచుఁడు

పామరోద్ధార. సం. వి ఆ. స్త్రీ. గుడూచి, తిప్పతీఁగ

పామారి. సం వి ఇ పుం గంధకము

పాము¹. వి. దే (క పావు, పాంవు, హావు. త పాంబు మ పాంబు తు హావు) ౧. సర్పము.

చ. చదివితి నెల్లవేదములు సత్క్రియఁ జేసితి
నూఱుయజ్ఞముల్, విదితముగా మహేంద్ర పదవీ
స్థితిఁ బొందితి దుర్మదంబునం, బదిఁ బెను
పాము నై యధికదుఃఖితుఁ డైతి...
భార. అర. ౮. ౧౨౧.

క. పామెఱుఁగుఁ బాముకాళ్లు
భార. శాం. ౮. ౧౭౨.

వ. పాము ప్రేలం గట్టినభంగి నింగి యవిసి కారిన
చందంబున కురిసి యిరువదిరెండవదివసంబు
నందు. హరి. ౨. ౨౩.
సారంగ. ౨. ౨౦౮.

౨ రాహుగ్రహము

క. పామరతోఁ బట్టఁ బాఱెను, పామర కలిరాజ
నిషధపతి మదలీలా, పాముగ నావేశంబునఁ,
బా మరవిందారిఁ బట్టఁ బాతినభంగిన్
సైవ. ౪. ౧౦౭.

సీ. ..పా మెఱుంగని చందమామగాని
కృ. శతం. ౩. ౨౨.

పాఁపపట్టెడ=పాముఱూప మైనపట్టెడ

ద్వి. పసమించుమువ్వలు పసిఁడిగంటలును, ససి
దిండికంతియుఁ బాపపట్టెడయు
ద్వి. పరమ. ౨. ౨౬. పా

పాఁపపాన్పు=సర్పశయ్య

సీ. భవునకు నుండ రెండవవెండిగుబ్బలి పద్మా
క్షునకు మాఱుపాఁపపాన్పు రామా. ౮౪.

పాఁపమేపుడుపులుఁగుకల్లు=గరుడమణి

రగడ. పొసఁగఁ జేతులఁ బాఁపమేపుడుపులుఁగు
కల్మురువుల్ బెలంగఁగ
అచ్చ. రా. యు. ౬౮.

పాఁపరాయఁడు=శేషుఁడు

మ... పాఁపరాయఁడు దలంగం బాఱె నపొప్పె
రమణ. అచ్చ. రా. యు. ౩౮౯.

గీ. చుక్కలమెఱుంగు లన్నియుఁ జాఱలాడి,
పాలమున్నీటితరగలపసల నేలి, దసలపైఁ
దనవెలుఁగులమిసిమి చెఱచుఁ, బాఁపరా
యఁడు గడలిలో నేపు నంద
చిత్రభా. ౫. ౧౦.

సీ. తెఱఁగంటి రాకమీనితేజ సొంపును గెల్చి
పాఁపరాయనిపసఁ బాఱఁ దోలి.
గామ. ౩౪౧.

(ఇట్లే. పాఁపతోఁడు.)

సీ. ఆకసం బెగఁబ్రాఁకె నజ్ఞాతహితకారి పాతా
ళమున కేఁగెఁ బాఁపతోఁడు
కళ. ౧. ౧౫.

గీ. పర్వతేంద్రంబుతరిత్రాడు పాఁపతోఁడు
క్రీడా. ౨౨౧.

పాఁపసముకట్లతేజీ=గరుత్మంతుఁడు

ద్వి. చికిలితేనగవుల శ్రీరంగవిభుఁడు, తెలిపాఁ
పసముకట్లతేజిపై నెక్కి, నోలఁగకి నిత్య
ముక్తులం చెరి కొల్వ
ద్వి. పరమ. ౫. ౮౨౪. పా

(ఇట్లే పాఁపసెజ్జ)

గీ. అమృతమధురంబు లగుగాడ్పు లాని యాని,
బొజ్జ పెంచిన పెనుపాఁప సెజ్జమీఁద శౌరి
పవ్వళించు సైవ. ౫. ౮౪.

పాముచెవులు=సూక్ష్మశ్రవణశక్తి గల చెవులు

(వ్యవ) వానివి పాముచెవులు

సా. చిన్నపామునకైనను పెద్దదెబ్బ

గీ. అహహ నీధీకగోద్వృత్తి నల్పులనక, యవ
రాజుల నడఁచివేయంగ వలయు, చిన్న
పామునకైనను బెద్దదెబ్బ సిం. సార. ౭.

పాముదలగాము=పాముఁ దలఁదన్ను వీశాదము
(ఎంత యధికుఁ డైనను వానిని మించినవాఁ
డుండు నని భావము.)

సీ ధరణిలోనఁ బాముతలగాము లుండు నం,గ్రి
ట్టిపాములు మెయిఁ జుట్టుకొనఁగ, నీవు శంక
లేక చేసి యున్న చోటికి, వచ్చినాఁడ పెద్ది
వాంఛితంబు   ద్వా. ౭ ౧౦౬

పాములకోఁడు=శేషుఁడు.

ఉ పాముల కోనిచాయ దివిఁ బన్నుచు బంగరు
గంగుసర్లతో, వా మెఱుపుల్ దగన్
అచ్చ భా ౨ ౨౬

జ సాఁపజగము, పాఁపజన్నిగట్టు, పాఁపజన్నిదము, పాఁపతూపు, పాఁపది, పాఁపపట్టైన, పాఁపమీను, పాఁపమేపరి, పాఁపమేపరిపచ్చ, పాఁపమేపుదు, పాఁపరమ్ము, పాఁపరా, పాఁపరాయిక్క, పాఁపకోఁడు, పాము దొండ, పాములవారిగాఁడు, పాముల మెంగఁడు, పాములవాఁడు, పాములవేట కాఁడు

పాము²=ప్రాము. స క్రి రుద్దు, గాచు (శ ×)

ద్వి పాముపుట్టలలోన బాహువుల్ సాఁచి,
పామినఁ గఱవక ఎఱుఁ దొలంగె
ద్వి నల ౪ ౫౦౪ పం

(వ్యావ) పిల్లవాఁడు మట్టి ఒంటిలించ పాము కొన్నాఁడు.

సాముదొండ. వి (√పామి) ఒకదినుసుదొండ తీ (శ ర)

పాములనారిగాఁడు. వి (√పాము) పక్షి విశేషము (శ ౧)

పాములమెంగఁడు. వి (√పాము¹) అహితుండికుఁడు, పాములవాడు.

గీ వచ్చెఁ బాములమెంగఁడు వదరులాఁడు
క్రీడా ౨౨౩.

గీ విహిపదంబుల పాములమెంగ డూఁడె, భోగి
రాజులు వర్తింప నాగసరము   క్రీడా. ౨౨౪

పాములవాఁడు. వి (√పాము¹) పాములఁ బట్టి ఆడించి జీవించువాఁడు, అహితుండికుఁడు

గీ పుట్టలోపలిపాము నభ్యుద్ధరించు, వశ్య
మంత్రమంతు పాములవాఁడపోలె, భర్త నభ్యు
ద్ధరించుఁ బాపంబువలన, నగ్ని మఱుకివయట్టి
పద్మాయతాక్షి   కాశీ. ౨. ౭౪

గీ వ్యాళసంగ్రాహిభామ మైవఱలు గాఁగ, డీఁ
దనంగను బాములవాఁ డనంగ
అం భా ౧. ౧౪౭.

పాములవేటకాఁడు. వి (√పాము) గిమ్మకుంతుఁడు

చ తడయక వచ్చె జేలుపులదారికిఁ బాముల
వేటకాఁడొగిన్
అచ్చ. రా యు ౧౭౨.

పాయ. వి. (√పాయు) ౧. చీలిక, భాగము; ఖండము

ఆ. బలము విఱిఁగి రెండుపాయ లై యిట్టు
లమ్మనుజవిభుని గురుని మఱువు సొచ్చె
భా ద్రో ౧ ౩౬౫

వ అమ్మహాహవంబునం బేరు కలరాకు లాయ
ఖుద్ధిగాఁ దాఁగ రొఱిఁగి ప్రేసిన జన్నిదంబు
ప్రేట్లం బంచివేసినగతిం బాయ లై పడిన
యొదలును.   కవిక ౨. ౧౯౪.

సీ. పైఁ ద్రిప్పి కప్పినప్రాఁదోలుపాయయుఁ
జే నున్న నీలయష్టియును గలిగి.
హరిశ్చ. ౪. ౨౧౩

౨ సగభాగము.

చ పటపట రాలికంబు మిరువాయలుగా నర
సింహమూర్తి వై, కుటిలనఖాగ్రకుంచికల
గ్రువ్వావె వానియురఃకవాటముల్
పారి. ౩. ౩౨.

దండకము... పెనుంజిల్వ రైు బల్విడిం జంగిలి
గ్రమ్మంగ రై లేయువాత న్వడిం దొచ్చి మై
పెంచి తత్కాయము రెండుపాయ ల్వతిం
చి గోపం త్రిఁ బోషింపవే
పారి. ౩. ౩౪.

౩ పక్షము

గీ. కొన్నిభూముల బలములు కురునృపాలుఁ,
బాండవులఁ గొన్నిభూముల బలము లీను,
గలిగి పాయలై కొన్నిభూముల బలములు,
రెండుదిక్కులయందుఁ జేరెవి యధిప
భా. భీష్మ. ౧. ౧౩౪

౪ (ఒకనదిలోనుండి) విడిపోయినభాగము

ఉ...కోల మెఱచేఁ నేఱులు లత్తి కాల్వ
లుం, బాయలుఁ గోళ్లు నూతులును బావులు
గొట్టు కులుకఁ జాఁగ మై, చేయఁగ నా
యోఁగాక మతి చేయనివాఁ డవి తామె
పుట్టునే ద్వా. ౬. ౮౧
నగాహ. ౧౦. ౧౫౭

౫ మునుము, వసాన, గా ఢ

చ. ఎగఁగలిచిచ్చు గాడ్పవి దొల్లన జెలిగ
నొక్కపాయగా, దిక్కొని యూ సపెంచిన
విధంబున నిక్కడిసేనయంతయుం, దగ విడి
చంపె భీష్ముఁ బలద్విషద్వహోగ్రతఁ గాండె
భా. భీష్మ. ౨. ౫

ద్వి. తోయధులలో నీచు నచ్చువాగఁ, దా నా
లుగాఁ గూడి నిలుగిడువార
ఉ. రా. యు. ౩౦౪ పా. ౨౨. పం

౬. అవకాశము, తె. పి

వ. పాలుపవెల్లి గొనజ పూగంబు పాయ
యిచ్చుచు కళా. ౪. ౬౩.

సీ. పట్రపక్కచూడిక్కి దివ్వెల గూడవాల్రణా
ల్పగుంచ నిరుకంచిఁ బాయ యొసఁగ
హంస. ౧. ౧౦౭

విశే. విభక్తము, విడిపోయిన

సీ. కే యనువాలునఁ బాయలైన రథాంగతతులు
వర్తించు సంధానకరణి పా. ౪. ౪౯.

పాయముంగము = పెదముంగము.

గీ. అస్త్రవిద్యలు గఱచి నా దైనయిచ్చ, మొగిన
తీర్పుంగ నిం దవ్వఁడోపు ననినఁ, బాయ
మొగ మిడి కౌరవుల్ పలుక కుండి, రేను
తీర్పద నని పూని నింద్రసుతుఁడు
భార. అర. ౫. ౨౨౪.

పాయఁపెట్టు. స. క్రి. (√పాగు) తొలఁగఁ
జేయు.

వ...జవనికా పాయానక్షీనం గొడిసూప్రు బహు
రూపు తెఱంగున.. నైష. ౪. ౨

పాయఁదోలు క్రి. (√పాయు) వెడలఁ
గొట్టు.

వ. అంత వారిలో నొక్కరుండు మిక్కిలి
మందమేం మ్మన సమ్మణిఁ గరంబు నొక్కి
పట్టుటయుఁ గశాపూర్ణుండు కోపించుకొని
వాఁ బాయంగోలి కళా. ౫. ౩౧

పాయఁబాఱు అ. క్రి. (√పాయు) పశ్యపగా
ముల కాంతక్రిరుణము చే వేసుట కా
భించు.

గీ. పవను గిరికి కస్తూరి ప్రాంచి యులరి,
పాయఁబాఱినభూదు నీర్వెట్టు మడుఁగు,
గళితమణియగు సామ్మునై కానఁ బడియె,
దుర్విదగ్ధుండు గౌరవదూరుఁ డగుచు
పాండు. ౩. ౨౨

పాయఁబెట్టు. స. క్రి. (√పాయు) విడుచు, పరి
త్యజించు.

గీ. .మదనబాణ, భిన్నహృదయుండై ధృతిఁ
బాయఁబెట్టి యతఁడు
భా. ఉద్యో. ౧. ౧౪౯

క...పాండుననంద్రసగ్రతనయుం, డనుమానము
వాయఁబెట్టి యస్త్రగురునితోడ

గీ. వలయుకోలఁగి నాలుం గత్తి వర్గసమితి,
యచ్చుపడఁగ నశ్వత్థామ సచ్చె ననియె
భార. ద్రో. ౫. ౩౧౪, ౩౧౫

క. ఈయున్నవార లందఱు,నా యానతి వినుఁడు
నెమ్మనంబులలోనం, బాయం బెట్టుఁడు
సంశయ,మీయర్థము వేదములకు నెక్కుడు
సుండీ. భీమ ౬. ౯౫.

పాయకట్టు. వి ఒకముఖ్యగ్రామముతోఁ జేరిన యుపగ్రామములసమూహము, జనపదము (శ ర)

పాయకారి. వి భాగప్రకారము భూస్వాతంత్ర్యము లేనిరైతు (శ ర)

పాయకుఁడు. సం వి అ పుం పదాతి, కాలుబంటు (వాచ లోను అ ని లోను 'పాయికః' అని కలదు కన్నడనిఘంటువున 'పాయిక,పాయక' అను రెండురూపములు కలవు ఇట పాదాంతానుప్రాసమును బట్టి 'పాయకులు' అనుటయే యుక్తము. లేదా 'పాయక' శబ్దము 'పాయిక' శబ్దభవ మనియుఁ జెప్ప వచ్చును)

రగడ కలహావిక్రమకళాకలితు లగుపాయకులు,
నలఘుబలసంపన్ను లగువెంకి నాయకులు
పి. శకుం 3 ౨౫౧.

విణ (అ. యికా అ) త్రాగువాఁడు

పాయుగిలు. అ క్రి (√ పాయు) తొలఁగు, జాఱు.

ఉ సారణగండ్లమార్గమునఁ జొచ్చినసన్నని గాలి
యొక్క యం,భోరుహపత్రనేత్ర నునుఁ బొం
కపుఁజన్నులమీఁదిసన్నపుం, జీరచెఱంగు
పాయగిలఁ జేసిన విశ్వధరాతలేశ్వరుం,డోర
యొనర్చెఁ జాపభయమంది నిజాననచంద్ర
బింబమున్ హైమ. 3 ౧౯.

గీ. సోమపితరులు తమలోన నేము నేము, దొడ్డ
వారి మటంచు వాదునకుఁ జొచ్చి,రోదలు
చేయంగఁ దా నొక్కరుండు పాయ,గిలి
విచారించి దహనుండు పలికె నగుచు
వరాహ. ౫. ౪౯.

పాయగొమ్మ. వి (పాయ+కొమ్మ) పంగల కొమ్మ

సీ . మెదచక్కఁ గస్తూరి మెదిచి పూసి,పాయ
గొమ్మల నల్లపట్టు తగిల్చి యక్కొనయాకుపై
కెండికోర వెట్టి, ఉ హరి ౫ ౫౬.
(వీరేశ, శ. ర పా)

పాయన. సం వి అ స్త్రీ శస్త్రములకు పదును బెట్టుట
(ఇది మూఁడువిధములు శరశల్యాస్థిచ్ఛేదనము లందుక్షారముచేతను మాంసచ్ఛేదనమం దుదకముచేతను సిరావ్యధనాదులందు తైలము చేతను తడిపి శస్త్రములకు పదును పెట్టుట

పాయనము. సం. వి అ న త్రాగించుట

పాయపోసు=పాపోసు వి (సం పాదపోషా ప్రా పా అపోస) ముచ్చె

సీ పాదరక్షాభిధ పరగును జెప్పన .తద్వాచ్య
ములు తెగుఁ బాయపోసు పాపోసు .
ఆం భా ౨ ౭౯౦

సీ ..పాయపోసు, లూడ్పులు పాపోసులు
అనఁగఁ బాదొత్తులకుఁ దనరు
సాం ని మాన ౪౪

పాయము వి (సం ప్రాయః ప్రా ప్రాఇవ) ఈడు, వయసు, యౌవనము,

క పదిరెండేడులపాయపు, సుదతీమణి యువ
యువములు సొబగు దలిర్పన్, గుదిగొన్నఁ
జిగిర్చి దశా ౯ 83

ఉ. పా యను పేర పేమి బలుపాయపునాడెపు
ప్రౌఢ రాచపా, పా యనుఁ గుందనంపు
మెఱుపా యను...
అచ్చరా రా ఆరి ౯౦

సీ . పాయ, గీ మీ దనంగను బ్రాయ మై
యొసఁగుచుండు. ఆం. భా. ౨ ౧౧౪.

పాయవడు. అ క్రి (పాయ+పడు) ౧. విడివడు, విడిపోవు

వ... భీమసేనుండు భవత్సేనాసాగరంబు పాయ
వడం దఱిమె భార. భీష్మ. ౨ ౩౫౬

గీ. కదియఁబడియున్న దౌడలఁ గాఁఱు జొనిప,
పాయవడఁ జేసె తిగుపాటిపలుచనైన,
యూపఘీసారములఁ బోసి యవియు లావు,
సేయకుండిన నొకఁడు లఙ్ఘించి చనిరె
వేం. పంచ. ౧ ౧౨౦

౨ చీలు, విచ్చు

మ. బలిమిం ద్రెంపఁగఁ బోలెఁ బాయవడుచుం
బర్యాయభంగింబుఁ, గిఱినూఱెల్లను సంచు
మోవఁ దెగిరాఁగాఁ గొంతసే వుండి తాఁ
బెలుచం గంటు పుటు క్కనం దునిసి వే
పృథ్విం బడెం జాలె మి, న్నుల ద్రోసె
న్సాదుష్టభు ల్గురుసె సెన్నో నై విరు లోప్ర
ఎన్ ఆము. ౪ ౩

క. మిటమి టని కటికిరెయిందం, బటపటపట
పగిలి పాయవడినవెదురులం, బుట మెగ
యుచు మత్తియము, ల్చిటిలిసగతి నాడె
కాల్మలితూలంబుల్ చంద్రి. ౧ ౧౫౨

౩ తొలఁగు, అపసరిల్లు

క. పాయవడు రథచయంబులు, సాయకవాతిఁ
జదరు ద్రోళు జలధా పటుగి, గ్గాయతితగ్గని
లీ [illegible] గాయిన మగు పాండుసుతబలంబు
నరేంద్రా భార. ద్రో. ౧ ౧౪౩

క. ఆయంపపదువు పాదివిసఁ, జేయార్పఁగఁ
గేశి ధనదసేనాగ్రసరుల్, పాయవడి విభుని
విడిచి ప, లాయనపరు లైరి మనసులందుఁ
దలఁకుచున్ హరి. ఉ. ౪ ౩౧

క. పాయువడ జొచ్చు గుంపులు, పేయును
మలఁకలఁ జరించి చించును గోణ, వ్యాయా
మగతుల వలయము, లై యుండం దిరిగి
కలఁచు నరిసైన్యంబుల్ భార. భీష్మ
౧ ౨౬౯. (దారి విడిచి తొలఁగు శ. ర)

౪ దూరమగు (కలిపడు అని శ. ర)

గీ. ఇంకఁ బొట్టలు నస్నేమి రెయున్నవారొ,
కులమునకుఁ బాయవడి యేను గులట నైతి,
నీవు సల్పాయుఋండ వై నీచ పోదు, నరక
మునకుఁ బరస్త్రీవినాశి వగుట
హరి. పూ. ౯ ౬౪.

పాయవఱుపు. స క్రి (√ పాయవడు) పాయవడఁ జేయు, తొలఁగ జేయు

గీ. కోలుమసఁగి గురుండు పాంచాలసేన, కేల
కును గొలకుచు దెచ్చె నీవు గిడఁగి, కారి
వులఁ బాయవఱుపు మేకతెమ యైన, నతనిఁ
బటమార్చుఁ జేకొని యగ్యలంబు
భార. ద్రో. ౫ ౩౦౧

పాయవాఱు. అ క్రి (పాయ + పాఱు) తొలఁగు

చ. ఎడ తెంపిగఁ గొందఱు పాయవాఱఁగన్
భార. విరా. ౫ ౬౧ (శ ర పా)

పాయవిచ్చు. అ క్రి (పాయ+విచ్చు) చీలు.

చ. వినుము నరేంద్ర పాండవులు విక్రమదుర్గముఁ
డైన పార్థునం, దనునకుఁ దోడ్పడం గడఁగి
దంతితురంగరథోత్కరంబులం, దునుముచు
సత్వరస్థగితిఁ బొఁచిన నీపెనుమూఁక
పాయవి, చ్చి నిలిచి చూచుచుండె నవి
చేష్టితు లైరి బలాధినాథులున్
భార. ద్రో. ౨. ౬౩.

పాయవెట్టు. స క్రి (√ పాయు) పాయవడునట్లు చేయు

ద్వి. ఇల భక్తగణవిషయేంద్రియేంద్రియమున, కిల
విషయేంద్రియావళులు సంధించి, బంధులాం
డొండు తాఁ బాయవెట్టుడును పండితా
దీక్ష. బి. పా. (క్రొత్త ప్రతిపా)

పాయసము. సం. విణ. (అ. ఈ. అ.) పయోవికార మైనది. (జలవికారము, క్షీరవికారము)
వి. అ. పుం. న. ౧. పరమాన్నము ౨. సరళద్రవము, దేవదారుబంకతోఁ జేసినధూపము

పాయసికుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) పాయసభక్తియుక్తుఁడు, పాయసమందు భక్తి గలవాఁడు

పాయి. సం. విణ. (న్. నీ. న్.) త్రాగువాఁడు

పాయికుఁడు. సం. వి. అ. పుం. పదాతికుఁడు, కాలిబంటు (వాచ)

పాయు. స. క్రి. విడుచు

క. నాయట్లు వడినయంగిన, నేగుచెలం గెయి-
యిట్టియెడను ధర్మా, పాయము నీ కగు
నను వెఱఁ బాయన గృహధర్మవృత్తిఁ బౌరవ
ముఖ్యా భాగ. శాం. ౧. ౧౦౩

చ. పరిపంథిమహీశులట్లు త, ద్భయమున బేర్చి
తాగణము వాపినొ కాక విరుద్ధధర్మముల్.
నైష. ౧. ౫౨

౨. (దారపుత్రాదులను) ఎడఁబాయు

చ. కలి దమయంతిఁ బాప సమకట్టె నతిం బతి
వాయ నోపఁ డా, లలన సుదీర్ఘసౌహృద
బలంబున భార. అర. ౨. ౪౭

గీ. మంటిమిద్దెలవారిక మగుపనులకు, నెలఁతిఁ
బాసినవారికి నిదుర చెడియె
ఆము. ౪. ౧౨౩

సీ. తనపట్టి బాయఁ జాలనిస్నేహమున వెన్క
వచ్చిన యమునాప్రవాహ మనఁగ
దశా. ౨౬౪

౩. క్రి. (త. పాయ్) ౧. అపసరిల్లు, తప్పుకొను

గీ. సాక్షియును ధర్మదిగ్నియు సాత్త్వ్యవిధులు,
తప్పఁ గాదు తప్పినను సధర్మయుక్తి, వరుణ
పాశసహస్రంబు వానిఁ గట్టి, పాయు
యేటేట నొక్కొక్కఁ డాయుతిముగి
భార. సభా. ౨. ౨౪౨

శ్లో. తిస్య సంవత్సరే పూర్ణే పాశ ఏకః ప్రము
చ్యతే సం. భార. సభా. ౯౧. ౪

సీ. పాయు తొలంగు మం చాయతవేత్రహస్తుల
మొత్తి పేలాకో తోఁద రాదు
భార. విరా. ౧. ౧౫౬.

ఉ. ఇదే మిదే మయా, యిప్పుడు దీనిచంద
మనియెం గలన్నాషిణి మోఁ జెమర్పఁగాఁ
గొప్ప విడఁగఁబాఱఁ జనుగుబ్బలఁ గొయ్యెద
వాయ కళా. ౩. ౭౦

౨. దూరమగు

సీ. రాజ్యమునకుఁ, బరువడి మే మింతఁ బాసిన
మాపుత్త్రిపౌత్త్రివర్గంబును బాయు నింక
భార. ఆది. ౬. ౧౨౪.

గీ. సాళ్వునకుఁ గాని యపుడ సంసారమునకుఁ,
బాసితిన యింక భీష్మునిపాలి కేల,
యరుగ భార. ఉద్యో. ౪. ౨౭౪.
హ. సం. ౨. ౧౩౯

౩. నశించు, పోవు

గీ. ఎఱుకు విలువిద్యకలిమికి హీనుఁ డయ్యెఁ,
బార్థునకు మనోరుజయును బాసె నంత
భార. ఆది. ౫. ౨౪౪

క. మాసినచందముఁ దనరఁగని, కోసిన డెందంబు
గలతరుణి పెలుఁగఁడ బి, ట్టేసిన మదనునిచే
ధృతి, వాసిన బెగ డొందు సింహబలుఁ
దట్టియెడన్ భార. విరా. ౨. ౩౨

౪. భిన్నమగు, తెగు

చ. ధర్మజవారిరాశికిం, జెలియలికట్ట వాసె
మనచే నగుకర్జముచంది మెట్టిదో
భార. ఉద్యో. ౪. ౨౨.

౫. విచ్ఛిన్నమగు, ఎడతెగు (ఈ యర్థమున వ్యతిరేకరూపమునవే ప్రయోగములందుఁ గాన వచ్చుచున్నది)

౬. పాయక చీకటియందును, నేయం బా నభ్య
సించె... భార. ఆది. ౫. ౨౬౯.

స్రగ్ధర. గ్రావాళిం గతకోరకకుటజరజోరాజి
దూర్వాంకురశ్రీ, తోవీక్షింపం దినానుక్రమ
మొలుపడుచుం దోఁచు చిల్లా తిరోభా,
వావిర్భావంబులం బాయక పొరయ నభ
స్స్రభగు ల్లబ్ధి పై సెం, తేవిప్పై పింఛి
కల్ బర్హాణులు దిరుగఁ గల్లింద్రజాలంబుఁ
జూపెన్ ఆము. ౪ ౧౧౨

చ మనమున మాటలం గ్రియల మన్నన లీ నొక
నాఁడు నెట్టి కా, మినులకు గారవంబు మెఱ
మెచ్చులకై పచరింతు గాని పా, యని
యనురక్తి నీరొడెన యగ్గిల మై కనుపట్టు
నాకు పా. ౧ ౧౧౭

౬ చెడు భ్రష్టమగు

సీ బందుల కిగపడఁ బాయు నన్వయమనుకలఁకి
మైఁ జెమటలు గ్రమ్మ దేర.
భా. విరా ౨ ౪౦

౭ అన్నము మొ॥ కాలాతిక్రమణముచే చెడి
పోవు, సాహీన మగు

క దిని పానినచవిచూడఁ గిలిగెఁ గాని పాస
కదిపినచవిచూడ బాగుగాదు
ఉ హర. ౫ ౧౧౨.

౮ విముక్తమగు, విడువఁబడు,

క సెమ్మని ధర్మజానలువురు, దమ్ములుఁ దిమ
యాయుధముల తమవర్మ వరూ, ధమ్ములయుఁ
గోడఁ సకలవి, తమ్ముగఁ బయంగ
వలయు దాస్యమువలనన్.
భార సభా ౬ ౨౬౧

౮ ఏమి సేయుదు నెవ్విధంబున నీప్రసవక్లేశంబు
వలనఁ బాయుదు భార అర ౩ ౨౪౨
భార ఆది ౩. ౧౫

౯. (ఋణము. అపేక్ష మొ) తీఱు

గీ. ప్రభువు సత్కారమున మేండఁ బాయు
వనియు,...చలివితి ససాధ్యకృతి కిట్లు పాహు
సంబు. రాఘవ. పేరి. ౧౯.

చ. కని గళసాంఘ్రి రత్నకటకంబులు ప్రాయక
యుండ నల్లనల్లనఁ జని యక్కుమారుని విలా
సము లేకట వాయఁ జూచి...
జైమి. భా. ౮ ౪౬

౧౦ విభక్తమగు, వేఱుపడు

ఉ పాసియు వేఱువాయు పని పైఁబడి
యొక్కఁడు వక్క నేనియుం, బాసిననాఁటి
పుత్త్రులుఁ బాయు కెంగిన జ్ఞాతివర్గముల్,
జూసిన బంధుమిత్రులు నొడంబడ నిచ్చిన
కొన్నయప్పులుం, బాసినయిల్లు వేఱు తెలుపం
దగు వానికి నూ రెఱుంగఁగన్
విజ్ఞా వ్యవ ౧౪౬

శ్లో విభాగ నిహ్నవే జ్ఞాతిబంధుసాక్ష్యభి
లేఖితైః, విభాగభావనా జ్ఞేయా గృహ
క్షేత్రైశ్చ యౌతకైః
యాజ్ఞ వ్యవ. ౧౪౯

క కొడుకులు కే పైనతుదిం, గొడు కుదయం
బైనఁ దండ్రి కొనునంశం బా, కొడుకుధనము
మును పాపిన, కొడుకులకుం దండ్రిధనము
గొన లే దండున్ విజ్ఞా వ్యవ ౧౩౫

పాయఁబట్టు=పట్టి పాయు, కడచి చను

గీ పగఁగఁ బుష్కరమార్గంబు పాయఁబట్టి,
యొగసి యొచ్చోటి కేగనో యెఱుఁగ
రాదు, కాంభవం బైన పావకి స్తంభ
మపుడు శివరా ౧. ౯౪.

జ. పాచిపుచ్చు, పాచు^{1}, పాపట^{1}, పాపట
చేరు, పాపటపోవు, పాపటబొట్టు, పాప
టము, పాపనము, పాపటపుచ్చు, పాపు,
పాయ, పాయఁదట్టు, పాయఁదోలు, పాయఁ
బాఱు, పాయఁబెట్టు, పాయగిలు, పాయ
గొమ్మ, పాయవడు, పాయవఱుపు, పాయ
వాఱు, పాయవిచ్చు, పాయపెట్టు

పాయువు. సం వి. ఉ పుం ౧. గుదస్థానము,
మూఁడి. ౨ భగము, ఆఁడుగుఱి. (శే. ని.)

పాయ్యము. సం విణ. (అ ఆ అ) ౧ నింద్యము, నిందింపఁ దగినది ౨ పానీయము, త్రాగఁ దగినది. వి. అ న. ౧ జలము ౨ (త్రాసు, మూర, తూములోనగు) మానము

పార. వి మత్స్యవిశేషము, ఒకజాతిచేఁప

ఉ.. పెస్, జెల్లయు పక్క పారయును నీచును
మచ్చగి ప్రబంధ ౧౯౫

పార. సం వి ఆ స్త్రీ ఒకానొక నది

పారంపరి. సం వి ఈ స్త్రీ = పారంపర్యము.

గీ వంశపారంపరీలబ్ధవైష్ణవాంక, పంచసంస్కార
విభవవిభ్రాజమానుఁడు
వైజ ౧ ౫౬

పారంపరీణము. సం విణ (అ ఆ అ) పరంపరగా వచ్చినది, వంశానుక్రమముగాఁ గలిగినది

పారంపర్యము. సం వి అ న ౧ కులక్రమము ౨ గురుక్రమము, సంప్రదాయము (ఈయర్థమున పుం అనికొందఱు శ ర)

పారంపర్యోపదేశము. సం వి అ పుం గురుపిత్రాదిపరంపరగావచ్చిన యుపదేశము, సంప్రదాయసిద్ధ మైన యుపదేశము, ఐతిహ్యము (ఇది పౌరాణికులకు నొకప్రమాణము)

పారకము. సం విణ. (అ ఈ అ) ౧ పూర్తి చేయునది ౨ పాలించునది ౩ ప్రీతి గావించునది

పారకి వి యోధ, యుద్ధము చేయుభటుఁడు

తే క్రుంకుగుబ్బలిపారకి కొప్పరించి, పట్టఁ జాఁక
వైచినబ్రద్దపరికిఁ, బోటి యగుచు ముగుర
కొత్తుపల్లెరంబు, భానుమండల మంతఁజూపట్టె
దర్యో. ఉ హరి. ౪. ౨౮౧.

వ శరవాలంబులు వదనంబులఁ గఱచికొని
కదనంబునకుం బఱచుపారకులును .
ఉ. హరి ౪. ౨౯౯. (చి ని. పా)

పారక్కు. సం. వి క్ పుం. బంగారు (వాచ)

పారక్యము. సం విణ (అ ఈ అ) ౧ పరలోకసాధన మైనది ౨ విరుద్ధ మైనది, ప్రతికూలము ౩ పరునికొఱ కైనది. వి అ పుం. ౧ శత్రువు, విరోధి, ప్రతికూలుఁడు (విల్యమ్సు)

పారగతుఁడు. సం విణ (అ ఆ అ) పారగుఁడు — వి అ పుం జనుఁడు

పారగామి. సం విణ (న్ నీ న్) పారగుఁడు

పారగుఁడు సం విణ (అ ఆ అ) ౧ అవలిదరిని పొందువాఁడు ౨ కార్యసమాప్తిని బొందువాఁడు ౩ అతినేర్చినవాఁడు, మిక్కిలి కుశలుఁడు

పారట వి వృక్షవిశేషము, ఒకజాతిచెట్టు

సీ [illegible] గాంచి [illegible] యీసీమ
పారట [illegible]
ప్రబంధ ౧౨౯

పారటీటము. సం వి అ పుం రాయి, శిల (త్రి కా)

పారడ=పాలడ వి బిడ్డలకు పాలు పోసెడు శంఖము (శ ర)

పారణ. సం వి ఆ స్త్రీ ౧ వ్రతాంతభోజనము, ఉపవాసమునుండి మఱునాఁడు చేయుభోజనము ౨ భోజనము కుడుపు

పారణము. సం విణ (అ ఆ అ) ౧ దాటించునది, పారముఁ గొంగించునది ౨ ఉద్ధరించునది, ఆపదనుండి తప్పించునది వి అ పుం. ౧ మేఘము ౨ తృప్తి ౩. వ్రతాంతభోజనము, ఉపవాస ముండి మఱునాఁడు చేయు భోజనము ౪ ఒకపుస్తకముయొక్క పూర్ణిగ్రంథము

పారణీయము సం విణ (అ ఆ అ) పూర్తి చేయఁ దగినది, ముగింపఁ దగినది.

పారతంత్రికుఁడు. సం విణ (అ ఈ అ) పరునిధర్మాదినియమములకు బద్ధుఁ డైనవాఁడు, పరాధీనుఁడు

పారతంత్ర్యము. సం. వి అ న పరాధీనత్వము

పారత్రికము సం విణ (అ ఈ అ) పరలోక సంబంధ మైనది (శ ర)

పారదము. సం వి అ పుం పాదరసము

పారదర్శకము సం విశే (అ స్త్రీకా అ) ౧ అవ్వలిప్రక్కను జూపునది ౨ అద్దము లోనగు దానివలె నవ్వలిప్రక్క కూడఁ జూపునంత తేటఁదనము కలది

పారదారికుఁడు. సం వి అ పుం పరుని భార్యను పొందువాఁడు, వ్యభిచరించువాఁడు

పారదార్యము సం వి అ న పరదార గమనము

పారదుఁడు. సం వి అ పుం ఒక మ్లేచ్ఛ జాతివాఁడు

పారదృశ్వుఁడు. సం విణ (న్ నీ న్) పారమును జూచినవాఁడు, [illegible] ౨ అతి తెలిసినవాఁడు, అతికుశలుఁడు

పారదేశికుఁడు సం విణ (అ ఈ అ) ౧ అన్యదేశస్థుఁడు ౨. దారి నడుచువాఁడు

పారధేనుకుఁడు. సం వి అ పుం శూద్రుని వలన క్షత్రియస్త్రీయందు పుట్టినసంకీర్ణజాతి వాఁడు. (వై ని)

పారమార్థికము. సం విణ (అ ఈ అ) ౧ పరమార్థ మగు శ్రేయస్సునకు సాధన మైనది (కర్మము. మొ) ౨. పరమార్థముగాఁ గలిగినది, కల్పితము గాక వాస్తవముగాఁ గలిగినది, స్వాభావికము.

పారమార్థికుఁడు. సం విణ (అ ఈ అ.) ౧ యథార్థము నెఱిఁగినవాఁడు ౨ యథార్థమం దాసక్తి గలవాఁడు 3. ముఖ్యుఁడు

పారమితుఁడు. సం విణ. (అ. ఆ అ) ౧ పారమును బొందినవాఁడు ౨ అతిశయించినవాఁడు

పారము. సం వి అ పుం న ౧ అవలిదరి, నద్యాదుల అవ్వలిగట్టు, అవ్వలిప్రక్క ౨ ప్రాంతభాగము, చివరిపట్టు, శేషావధి, కడపటిమేర

పారమ్యము. సం వి అ పుం ఉత్కృష్టత, శ్రేష్ఠత్వము

పారయము. సం విణ (అ ఆ అ) సంతోష పెట్టునది, తనుపునది

పారయిష్ణువు. సం విణ (ఉ) సంతోషపెట్టువాఁడు, తృప్తి నొందించువాఁడు

పారలౌకికము సం విణ (అ ఈ అ) ౧ పరలోకసంబంధి ౨ పరలోకమునకు హిత మైనది

పారవతము. సం వి అ పుం పావురాయి, పారావతము. (వాచ)

పారవశ్యము. సం వి అ. న పరవశత్వము, పారతంత్ర్యము (త్రి ని)

పారశవము. సం విణ (అ ఈ అ) పరశు సంబంధి, పరశుభవము

వి అ పుం. న ఇనుము పుం ౧ మార్త్తికము (శే. ని) ౨ ఆయుధము (వై ని) 3 ఒకానొక దేశము (వాచ)

పారశవుఁడు. సం విణ (అ ఆ అ) పరస్త్రీయందు పుట్టినవాఁడు, పారస్త్రైణేయుఁడు. వి అ పుం బ్రాహ్మణునివలన శూద్రస్త్రీయందు పుట్టిన యొకానొక జాతివాఁడు.

పారశీ(సీ)కము. సం. వి. అ. పుం. ౧. పర్షియా దేశము. ౨. పర్షియాదేశపు గుఱ్ఱము.

పారశీ(సీ)కుఁడు. సం. వి. అ. పుం. పర్షియా దేశస్థుఁడు.

పారశ్వధికుఁడు. సం. వి. అ. పుం. పరశుధారి, గండగొడ్డలి యాయుధముగాఁ గలవాఁడు.

పారసి¹. వి. (సం. పారశీక; తె. పారశీకం) ౧. దేశవిశేషము.

లయగ్రాహి... మాతంగమును బాగసి తుంగ ఘనఁ గాంచనశతాంగమును శారికె నొసంగ నృపుఁ డంతట్ చమ ౩. ౯౪

సీ. పచ్చనిహుమ్మంజిపనివాగె పక్కెర పారసి పల్లంబు పట్టమయము. మనుచ. ౪. ౨౭

పారసి². వి. స్వర్ణకారుఁడు, కంసాలి.

సీ. స్వర్ణకారాగ్ర్ధ పాగఁ బారసి యగసాలి సొన్నారి కంసాలి యనఁగఁ (ప్రయోగాంతరములేదు) ఆం. భా. ౨. ౨౭౪.

పారసీ. సం. వి. ఈ. స్త్రీ. పర్షియాభాష. (వాచ)

పారస్కరము. సం. వి. అ. పుం. ఒకానొక దేశము.

పారస్కరుఁడు. సం. వి. అ. పుం. గృహ్యసూత్రకర్తయగు నొకఋషి.

పార్యసకులీనుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) పరునికులమందుఁ బుట్టినవాఁడు (దత్తుఁడు కాదు)

పారస్త్రైణేయుఁడు. సం. వి. అ. పుం. పరస్త్రీయందుఁ బుట్టినకొడుకు.

పారాపహారా. వి. (హిం. పహరా. ఉ. పారా.) కావలి.

శా. ఘోరాకారులు శోణితాననులు రక్షోవీర సంకాశులుఁన్, పారా గ్రుమ్మరు ద్రిమ్మరీ లెదుగ సంభావించుచున్ మంచి శృంగారం బైన హజారమున్ విధుశిలాకక్ష్యాంతరంబు ల్గ్రమ, ద్వారద్వార కవాటము ల్గడచి సౌధం జెక్కి యాచెంగటన్.

రంగా. ౨. ౧౧౨.

పారాణి. వి. కుంకుమము లోనగువానితోఁ పాదములకు చేయు నలంకారము (చిని, శర, బ్రౌ) (వ్యవ) ముత్తైదువుల కాళ్లకు పారాణి పెట్టుదురు.

పారాణించు. స. క్రి. కుంకుమము మొదలగు వానితోఁ బాదముల నలంకరించు, పారాణి రాయు (చిని, శర, బ్రౌ)

పారాయణము. సం. వి. అ. న. ౧. వేదాదుల నాద్యంతముగా చదువుట; అంతయు చదువుట. ౨. పారముఁ బొందుట. ౩. అంకుశము ధనుస్సు, అంకుశముఁ జాఱకుండునట్లు కట్టిన త్రాడు.

పారాయణి. సం. వి. ఈ. స్త్రీ. ౧. సరస్వతి. ౨. కాంతి. ౩. ఆలోచనము (విల్సన్)

పారాయణికుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) పారాయణము చేయువాఁడు, పాఠకుఁడు (వాచ)

పారావతపది. సం. వి. ఈ. స్త్రీ. ౧. ఎఱ్ఱకాకితీఁగ ౨. కాకజంఘ, కాకిదొండ ‡.

పారావతము. సం. వి. అ. పుం. ౧. పావురాయి. ౨. మర్కటతిందుకము, కోఁతితుమికి ‡ (శర) ౩. పారదము, పాదరసము (వై. ని) ౪. నీచద్రవీహి, ధాన్యవిశేషము. ౫. ఈషత్పాండువర్ణము ౬. ఇంద్రనీలమణి

పారావతాంఘ్రి. సం. వి. ఇ. స్త్రీ. జ్యోతిష్మతి, ఎఱ్ఱడుతీఁగ ‡.

పారావతాంఘ్రిపిచ్ఛము. సం. వి. అ. పుం. ఒకదినుసు పావురాయి (ఆ. ని.)

పారావారము. సం. వి. అ. న. ఈవలియావలి దరులు. పుం. సముద్రము.

పారావరము. అని కొన్ని ప్రయోగములందు కన్పడుచున్నది. కాని యీ రూపము చింత్యము.)

ఉ.. పా, రావరదుర్నివారకణదుర్గంధరబంధుర
మంగళానిల, శ్రీశైలయాత్ర ... ౧౦౪

మ. పవనుండున్ గరుడుండు దు ... గతిన్
బారావరోల్లంఘన, ప్రవణప్రక్రియ ...
నవీన ౩ ౧౨౦

పారాశరి. సం. వి. ఇ. పుం. ౧ శుకుడు. ౨ వ్యాసుడు. న్. పుం. సన్యాసి.

పారాశరుఁడు సం. వి. అ. పుం. పరాశరుని కొడుకు—వ్యాసుడు.

పారాశర్యుఁడు ... =పారాశరుఁడు.

పారి¹=పరి. వి. ౧ వంతు, పర్యాయము.

క. ఎవని వంతు ... మనుజునకు రాజ
యోగము ... చే, ...
హం ఉ ౧౦. ౭౮

ఉ. ... క్షుద్రం ... నృగ ... సింగిణిం,
గాదుకొనంగఁ జేసి యొకపారియ మీఁదటను
బువ్వుఁదూపులన్ గంధ ౧౪౫

సీ. ... పారిజాతంబు ... కొంత యీపారి
చూతమే యిందువదన. ... వి ౩ ౭౪

పారి²=ప్రవాహి.

సీ. చుట్టుఁగంపరయో... పెట్టగా వెలిఁకురు ప
స్సైన కోటలు పారిమగులు. చంద్రా ౧ ౫౦
(శ. ర. పా. పాటిమగలు. మద్రి. పా)
శుక ౨ ౧౪౫.

సీ. అచ్చమై వాకిట గచ్చుటాయిమెఱుంగుపంచ
తిన్నెలు గొప్పపారిగోడ శుక ౨ ౪౦౭

జ: పారికాపు, పారితిరుగు, పారిగాఁడు, పారి
వెలుఁగు

పారి. సం. వి. ఇ. ఈ. స్త్రీ. ౧ ఏనుగుకాలిసంకెల. (వై. ని.) ౨ ఏనుఁగుకాలిసంకెల.
౩ గళంతిక, గిండి ౪ పాలుపిదుకుపాత్రము,
... ౫ ... ప్రబ్బ ... (శ. ర.)
౬ పూగ ... ౭ ... (కే. ని.)—న్. పుం.
౧ చిత్రమూలము ౨ జలమార్గము, నీటి
పిల్లి

పారిందుఁడు. సం. వి. (అ. ఆ. అ.) గాండ్రు కుఁడు

పారీంద్రము. వి. అ. పుం. సింహము.

పారికాంక్షి. సం. వి. న్. పుం. తాపసుఁడు, ఋషి

పారికాపు=పారివాఁడు. వి. (√పారి² త పారి కాపు) ౧ ప్రహరికాపువాఁడు

గీ. నిర్జరాపగ యీకొండనిల్చినంబు, పద్మబా
ధవుఁ డేకొంచె పారికాపు విక్ర ౨ ౧౫

౨ పరచగుఁడు

సీ. పారికాపులతోడఁ బఱగడంబులు వచ్చి
యున్నవాగలరా ... ంచి
వి ... ౭ ౭౫

పారిక్షితుఁడు. సం. వి. అ. పుం.—పరిక్షిత్తు కొడుకు—జనమేజయుఁడు

పారిజేము=పారిజము. వి. పారిభద్రము, పారి జాతము శ. (‘వృక్షవిశేషము, కొండబూరుగు’ అనికొందఱు. శ. ర.)

సీ. పారిజ మంచనఁ బారిజ మంచనఁ బారి
భద్రాఖ్యమై మీఱు...ఆం. భా. ౨. ౪౩.

పారిజాతము సం. వి. అ. పుం. ౧ దేవతావృక్ష భేదము ౨ పారిభద్రము ‡ ౩ ఒక ధాన్య విశేషము (శ. ర.)

పారిణాహ్యము సం. వి. అ. న. గృహోప కరణములు (శయ్యాసనాది)

పారిణి సం. వి. ఈ. స్త్రీ. పచ్చయిరుగుడు ‡

పారితథ్య సం. వి. ఆ. స్త్రీ. ౧ జడబిల్ల ౨ సిగపువ్వు (శ. ర.) ౩ పాపటయందుఁ బెట్టుకొను బంగారులోనగువానిబిల్ల (వాచ)

పారితిరుగు అ. క్రి. (పారి²+తిరుగు) ప్రహరి తిరుగు కో చుటుగు గా లి తిరుగు

క. క్రూరాత్ములైన రాక్షసు లేరూపముతోడ నైన చేరెంతు రోగిన్ బారితిరుగంగ నే గది, మారుత ఎగిలిం దవగచు మఱువకు మెండున్ మైరా. ౭. 33

పారితోషికము సం. వి. (అ. ఈ. అ.) సంతోషముకొఱకు నియ్యబడునది వి. అ. న. పన దనము

పారిపంథికుడు సం. విశే. (అ. ఈ. అ.) పథమును వర్జించికాని దానియందు వ్యాపించికాని యుండువాఁడు వి. అ. పుం. దారి నడ్డగించి కొట్టుదొంగ

పారిపార్శ్వికుడు సం. విశే. (అ. ఈ. అ.)— పార్శ్వమునఁ గొలిచి యుండు సేవకాది వి. అ. పుం. (నాట్య) స్థాపకునియొక్క అనుచరుఁ డగునటుఁడు

పారిప్లవము సం. విశే. (అ. ఈ. అ.) ౧ చంచలము, కదలునది ౨ ఆకులము, కలఁగినది వి. అ. న. చాంచల్యము, కలఁత

పారిప్లవ్యము సం. వి. అ. పుం. ౧ హంస (విల్సన్స్) ౨ చాంచల్యము, కదలిక ౩ కలఁత

పారిభద్రము సం. వి. అ. పుం. ౧ వారిజము, పారిజాతము ‡ ౨ దేవదారువు ‡ ౩ సరళము ‡ ౪ శాల్మలిద్వీపవర్షభేదము ౫ చెంగలకోష్టు ౬ బాడిదము ‡

పారిభావ్యము సం. వి. అ. న. ౧ చెంగల్వకోష్టు ౨ పూఁటపడుట, ప్రతిభూభవనము

పారిభాషికము సం. విశే. (అ. ఈ. అ.) పరిభాషవలన ప్రాప్తించినది

వి. అ. పుం. పరిభాషతోఁ గూడిన శబ్దము ఈ. స్త్రీ. పరిభాష. సంజ్ఞ

పారిమాండల్యము అ. ౧ రి మండల ౨ (న్యాయ) పరమాణు విశేషము

పారిముఖికము స. వి. (అ. ఈ. అ.) ముఖ సమీపమందు వర్తించునది

పారిముఖ్యము వి. అ. న. ముఖ సమీప మందు వర్తించుట సాన్నిధ్యము

పారియాత్రము సం. వి. అ. పుం. ఒక కుల పర్వతము

పారియాత్రికము సం. వి. అ. పుం. పారియాత్ర పర్వతము

పారిరక్షకుఁడు సం. వి. అ. పుం. భిక్షుకుఁడు

పారివ(బ)ర్హము సం. వి. అ. పుం. పెండ్లి కట్నము, పెండికానుక (ఆ. ని.)

పారివాఁడు=పారికాఁపు వి. (√పారి²)

౧ ప్రహరి కాచువాఁడు

చ. పతి వింతగుడారపుపారివారిగంటల రొద కుల్కి శేవ కువల ౨. ౧౧౦

౨ పరిచరుఁడు

సీ. పారివాఁ డనఁగను బరివరుం డొప్పును ఆం. భా. ౨. ౨౦౪

పారివెలుఁగు వి (√ పారి²) ప్రహా గా వెల్వు
చిన కింగా, చుట్టుకొంచె

గీ అర్ధచంద్రాభముగ శకటాళి నిలిపి, పార
లుగులు దొడ్లు వెల్వడ నమ్మ
విప్ర ౪ ౧౪౫

పారిషత్కుఁడు సం విశే (అ అ) పరి
గ్రహ సుజపువాడు దాని తెలిసిన
వాడు

పా పది (అ అ) ర
ఎత్తుఁ చేయు డ

పారిషదుడు సం వి (అ అ) ర
త్తు ందలి భృుడు రాజు కనుచరుడు,
రాజసభా ఖిధ ప్రిష్ట డు

పారిషద్యుడు సం వి (అ అ) పరి
షత్తు భ్యుడు భాస్థిత ధర్మజ్ఞుడు

పారిశ్రేయము సం విశే (అ అ అ) నా గలి
లేకయే పుట్టు

పా పానవ్యము సం విశే (అ అ) పాను
పునకు మా దుగా బుట్ట గి

పారిహారకుడు సం విశే (అ అ) పరి
హా ము చేయ వాడు

పా హార్య డిగి

పారీంద్రవ ౧ హా
కొండచిలువ అడగి

గిత్తు (పా భ) గగి
ప్రము ('పా భ ఖ' అని శ)
భాగి , విధ నము, విడఁదీయుట

ఆ పుట్టివారిలై బట్టి మాదూతలు, దోడితెతు
రిటకు దోడుతో ంచె బ్యా గల
నగవి నాశత్తు, నా వనితు జిహ్వలికి
పొందో ౯ ౧౦ సం

పారీక్షితుఁడు సం వి అ పుం ౧ పరిక్షిత్తు
జనమేజయుఁడు

పారీణుడు సం విశే (అ ఆ అ) ౧ పారము
ముట్టినవాడు మిక్కిలి కుశలుఁడు, పూర్ణ
ప్రతిభ గలవాఁడు

పారు=పాఱు అ క్రి ౧ పరుగెత్తు ఎగురు
శా క్రేంకుల్ గటి నభోంతరాళమునఁ బార
న్పక్షు మ ౩ ౧౯
ఆ ంగరాజుకోల్తలు శ్రీరంగనిగానవా
ఱిరే క్షు ంగి దిగుచు నహుతుల
ంగా నె తని బాహావి యనిక్
పాండు ౧ ౩౬
పాన చేయు (క ర) (వ్యవ) ఎద్దు
పాఱుకొనుచు ఁది
పాఱుడు

పారుకాడు అ క్రి (పారుఁ+ఆడు) పరు
గెత్తు ( ) పా , త్రిమ్మరు (గ్రా)
ద్వి పారావత వట డి విధులందుఁ, బారు
కాడెడు ప్రదుపదవ లవలన ద్విజ పాం
౧౦౯ పా ౬౬ సం ('పాఱకాడునీమృదు
మనుగా యువియు' ముద్రి పా)

రుచు ప (√ పా పాఱల్) ౧
నము ర
గ్రహణిరోగము

గీ గ్రహ ణ్యు యు బార్యుడసఁగిఁ బాచన
మునఁగను ఆం భా ౧౭౪

పారుతము=పారువము వి (సం పారావతః)
కపోతము పావురము

చ ఎరిఎరి రీతులం బ్రసవ వాణునికేళి దొంనర్చు
తోంటివిఘ్నిరి సెరపారుతంబు రొద గాసఁ
ఒడలదల యత్తి కుల ౪ ౧౯౫

పారుపట్లు. వి. బ. బాలికాక్రీడా విశేషము

సీ. గుజ్జనగూడులు గోలుగోలన్నలు గీరనగింజలు
పారుపట్లు హంస. ౫ ౧౫౫

పారుపత్తెగాఁడు. విణ. (√ పారుపత్తెము. త. పారిపత్తియక్కారన్) ౧ ఆయవ్యయాదులపై నధికారి (దొరతనమువారి కీయవలసిన ధనము జనులవలన రాఁబట్టెడి యధికారి శ. ర.)

క. కరణమును గ్రామరెడ్డిని, గ్రామం బిగుపారు
పత్తెగానిఁ దలారిన్, ఆతిథ్యైనవేళ నీ నలు,
గురతోఁ బొలివోనీకుఁ దులఁ గూడి సుఖించున్
హంస 3 ౭౯

౨. సేవకుఁడు.

గీ. అంత రక్కసిఱేఁ డత్తఱి వానలిచ్చి, పంప
వృషపర్వుఁ డప్పుడు సొంపు మెఱయఁ,
బలుతెఱంగులఁ దనపారు పత్తెకాండ్రఁ,
జెలువు మీఱంగఁ దొడుగు గైసేయఁ బనుప
యయా ౪ ౩౮.

పారుపత్తెము=పార్పత్తెము. వి. (క. పారు పత్య, త. పారుపత్తియం) ౧ ఆయవ్యయాదులపై అధికారము, అధికారము

క...ఎంతయు, వా కలిగినశిష్యుఁ డనుచు వనుఁ
దనుమునికన్ గైకొలిపి పారుపత్తెం, బొకఁడవ్వం
డిచ్చె నూళ్ళ కన్నిటి కలిమిన్.
శేష ౪ ౧౬౦.

౨. ఏపాటియదియుఁ గాక వృథాపీడల వీరిఁ
బఱచెదరె పోరాదా, నీపారుపత్తె మిచటం,
జూపకుము పరమ 3 ౨౭౬

ఉ. ఈవిధిఁ గానుపించి నిముశేంద్రుని కిటను
నాదుగొన్నదై, నీ వొకపారుపత్తెమును
సేర్పునఁ జేయఁగఁబోకు మిమ్మహీ, దేవ
వరేణ్యకోరికలు దీర్చుట కిచ్చినవాఁడ
నేను. పా. ము. 3. 300.

సీ. పాపాత్ముఁడవు నీకుఁ బారుపత్తె మియ్యఁగరాదు
చాలనిపనికిఁ గాల్పఁచరాదు రామలిం.
౫౧. చంద్రా ౧ ౧౪

౩ యోగక్షేమము.

క. ముల్లోకముపారుపత్తెము విచారింపన్
వరాహ ౧౧. ౬.

సీ. బ్రహ్మాండకోటుల పారుపత్తెముసెల్లఁగని
యున్కి నిద్దంపు మనసుతోడ పాండు ౧
౩ నైజ ౪ ౧౩౪.

జ. పారుపత్తెగాఁడు

పారువ¹. వి. గుఱుతు, ఆనవాలు (వాడుక శ. ర.)

సీ. కలికి జక్కవలు నీవలిగుబ్బలకు నుబ్బి పెంచెం
బారువ పట్టెకము
ఉ. రా. ౬ ౬౩

జ. పారువఁజూచు

పారువ(వా)². వి. పారువము, పావురము

సీ. కికకికఁ బారువక్రియఁ బల్కు పల్కంగ నల
కళాదేశంబు లంటి యంటి. విప్ర. 3 ౯౦.

చ. పలువగిపారువాపటకు పల్కఁగ వచ్చునో
కుల్కువచ్చునో శుక ౧ ౪౩౯.

వ...నీలంపు దూలంపు సొంపులఁ బెంపొందు
సున్నంపుగోడల జాడల మెలంగుపారువా
పారువాసౌరు వాటిల్లుసోరణగండ్లకెమ్మె
లు... ఇందు ౧ ౧౩.

పారువంపుగందులు. వి. బ. వస్త్రవిశేషము.

వ. పారువంపుగందులును తోఁపులును శ్రీరామ
తోఁపులును ద్వా 3. ౨౦౬.

పారువఁజూచు. స. క్రి. (√ పారువ¹) చక్కఁ
జూచు

గీ. చనుచు బారువఁజూచె నాఁ జక్కఁగాను,
జూచి వినుటకు... ఆం. భా. 3. ౧౩౫.

పారువము = పారువ, పార్వ, పావురము, పావురాయి వి. పారావతము, పావురము.

శా. ఊ, ర్జీనం బర్యోష్ణ సముద్రవజంబు ఎరిపాటిం
బారువాలోయనన్ హైమ. ౪ ౪

లయగ్రాహి. దూర మెగ బాఱుచు జోకార
మయి యన్నఱవ, వారువము చందము
బారువము మించెన్ సారంగ. ౧ ౧౩౧

సీ. పారావతం బగుఁ బావురాయి యనంగి
బారువ మనఁగను బావు మ
ఆం. భా. ౫ ౪౯

పారువు సం. వి. ఉ. పుం. ౧ గ్యహ ౨ అగ్ని

పారుషుడు సం. వి. అ. పుం. బృహస్పతి

గురుడు
పారుషేరు

పారుష్యము సం. వి. అ. న. — పరుష భావః — ౧ పరుసఁదనము, మెత్తదనములేమి ౨ క్రూరత్వము దయలేమి ౩ నిష్ఠురత్వము ౪ దుర్వాక్యము, పరుషమాట ౫ ఇంద్రుని వనము ౬ అగలుచందనము.

పారుష్యుఁడు వి. అ. పుం. బృహస్పతి (కేం. ని. విల్యమ్సు)

పారేవతము సం. వి. అ. పుం. ఈతిచెట్టు

పార్ఘటము సం. అ. న. పాంసువు దుమ్ము

పార్థక్యము సం. వి. అ. పృథగ్భావము, వేర్పాటు

పార్థము సం. వి. అ. పుం. అర్జునము తెల్లమద్ది ⚘

ఉదా.—పార్థారిష్టము వెం.

పార్థవము సం. వి. అ. న. పృథుత్వము, గొప్పతనము

పార్థసారథి సం. వి. ఇ. పుం. కృష్ణుడు

పార్థివము సం. విణ. (అ. ఈ. అ.) పృథివీవికారమైనది, పుట్టినది ౨ పృథివీభవము, భూమియందు గలుగునది, భూసంబంధి ౩ పృథివియందు విదితము. వి. అ. పుం. మృత్పాత్రము (త్రి. ని.) ఒక సంవత్సరము న తగర పుష్పము

పార్థివి సం. వి. ఈ. స్త్రీ. ౧ కుశాక్షీరి, తవక్షీరము ౨ సీత ౩ లక్ష్మి

పార్థివుడు సం. వి. అ. పుం. రాజు

పార్థుడు సం. వి. అ. పుం. పాండవుఁడు యుధిష్ఠిరా అర్జునుడు ౨ రాజు

పార్పత్తెము = పారుపత్తెము (శ. ర.)

పార్పరము సం. వి. అ. పుం. ౧ అన్నపుకిట్టము, మెదుకు ౨ క్షయరోగము ౩ కిదంకేసరము, కిడిమిపూవుటకరువు ౪ భస్మము బూడిద (వైని)

పార్వరుడు సం. వి. అ. పుం. యముఁడు వి. (అ. ఆ. అ.) వృద్ధుఁడు

పార్యాప్తికము సం. విణ. (అ. ఈ. అ.) సంపూర్ణము, పర్యాప్తము వి. అ. పుం. మృగభేదము

పార్వణము సం. విణ. (అ. ఈ. అ.) ౧ పర్వసంబంధి ౨ పర్వమందు విహితమైనది (శ్రద్ధాది), పర్వమునందు గలుగునది వి. అ. పుం. మృగవిశేషము

పార్వతము సం. విణ. (అ. ఈ. అ.) పర్వతమందు పుట్టినది, పర్వతమం దుండినది వి. అ. పుం. నింబము, వేము. ⚘

పార్వతి సం. వి. ఆ. స్త్రీ. ౧ గౌరి ౨ ద్రౌపది ౩ జీవంతి, పాలకూర ⚘ ౪ సల్లకి, అందుగు ⚘ ౫ క్షుద్రపాషాణభేదకము ధాతకి, ఆరె ⚘ ౬ సౌరాష్ట్రమృత్తిక ౭ అన్నము ఓగిగము

పార్వతీనందనుఁడు. సం. వి. అ. పుం. ౧ కుమారస్వామి. ౨ గణేశుఁడు.

పార్వతేయుఁడు. సం. వి. అ. పుం. సూర్యావర్తివృక్షము, ప్రొద్దుతిరుగుడుచెట్టు. వి. అ. న. సౌవీరాంజనము (వా. చ.)

పార్వము = పారువము. వి. పావురము.

చ. భ్రాంతితాంతకా, గ్రహ ౧౮౯ జంగాలం గిమిడి క్రాయుఁబుగా ఉద్ర్యోగిసాంద్ర యుల్ కవిక ౧ ౧

క. బక గాఁగ్లను గూఁకీలు నసెడు పేరులం దగఁగ పార్వములన్ సారంగ ౧ ౧౧౪

పార్శ్వకుఁడు. సం. విణ. (అ. స్వకా అ.) కపటోపాయముచే ధనమార్జించువాఁడు, కాపట్యముతో నగయువాఁడు, ద్రిమ్మరి.

పార్శ్వచరుఁడు. సం. వి. అ. పుం. అనుచరుఁడు, సేవకుఁడు.

పార్శ్వతీయము. సం. విణ. అ. ఆ. అ. ప్రక్కగా, ప్రక్క నుండునది.

పార్శ్వనాథుఁడు. సం. వి. అ. పుం. ౧ శేశనాదుఁడు (జైనదేవభేదము)

పార్శ్వపరివర్తనము. సం. వి. అ. న. ౧ పక్కకయి దేప్రక్క క్రిందుగా నొత్తిగిలి యుండెనో యా ప్రక్కను వాలి యుండు కట్టుట, పడుకయుండు ఒక ప్రక్క నుండి మఱియొక ప్రక్కకు పొరలుట ౨ విష్ణువునకు భాద్రపద శుద్ధైకాదశియందు జరుగు నుత్సవవిశేషము (భాద్రపదశుద్ధైకాదశి నాఁడు సుప్తుఁడై యున్న విష్ణువు మఱియొక ప్రక్కకు దొరలు నందురు.)

పార్శ్వపిప్పలము. సం. వి. అ. న. హారీతకి భేదము.

పార్శ్వము. సం. విణ. (అ. ఆ. అ.) సన్నికృష్టము, సమీపము. వి. అ. పుం. న. చంకకు క్రిందిభాగము, ప్రక్కయెముకలుండు భాగము. వి. అ. న. ౧ పక్కటెముకల సమూహము, ప్రక్కయెముకలగుంపు. ౨ మోసము. 3. చక్రముయొక్క ముందటి యిరుసు చివర.

పారుకొను. అ. క్రి. (పాఱు + కొను — స్వార్థము. గ.) పాపము సేసికొను.

గీ. వెలికిలఁ, బడిపొరుకొని గుండెబలుపడి నడిచి, పడఁగ వెలుంగని బొతలింపఁగను నవనాథ 3 ౧౧౬ గా (పాఱుకొని. సు.)

పార్శ్వలము. సం. విణ. (అ. ఆ. అ.) పర్శుసమాయము గలది.

పార్శ్వశయుఁడు. సం. విణ. అ. ఆ. అ. ౧ ప్రక్కవాటుగా పరుండువాఁడు ౨ (ఒకని) ప్రక్క పరుండువాఁడు.

పార్శ్వస్థుఁడు. సం. విణ. అ. ఆ. అ. ప్రక్క నుండువాఁడు, మిక్కిలి సమీపమం దుండువాఁడు. వి. అ. పుం. ౧ పారిపార్శ్వకుఁడు, స్థాపకానుచరుఁడు ౨ సంగడీఁడు, సహచరుఁడు.

పార్శ్వసూత్రకము. సం. వి. అ. పుం. భూషణవిశేషము (విల్యమ్సు)

పార్శ్వానుచరుఁడు. సం. వి. అ. పుం. అనుచరుఁడు, ప్రక్క కొలిచి యుండువాఁడు.

పార్శ్వుఁడు. సం. వి. అ. పుం. జినుఁడు.

పార్శ్వోదరప్రియము. సం. వి. అ. పుం. కర్కటము, ఎండ్రి.

పార్షతి. సం. వి. ఈ. స్త్రీ. ౧ ద్రౌపది ౨. దుర్గ.

పార్షతుఁడు. సం. వి. అ. పుం. ౧. ద్రుపదుఁడు. ధృష్టద్యుమ్నుఁడు.

పార్షదుఁడు. సం. వి. అ. పుం. పారిషదుఁడు, సహోదరుఁడు. ౨. దేవతలయొక్క పరిజనము. ౩. సభాసదుఁడు, సభ్యుఁడు

పార్షద్యుఁడు. సం. వి. అ. పుం. పారిషదుఁడు, సభ్యుఁడు (వాచ)

పార్షీ. (సం. పారశీకః, పారసీకః.) ఒక దేశము; ఆదేశభాష

సీ. మీఁగాళ్లపైఁ బొరలెడి బాగైనదోవతుల్ గీ
తలఁ బైఁడి పార్షీ పెంపలొప్ప కేయు ౫౯

పార్ష్ణి. సం. వి. ఇ. పుం. స్త్రీ. కాలిమడమ, గుల్ఫమునకుఁ గ్రిందిభాగము దండువెనుక, సైన్యపృష్ఠము (కే. ని.) పుం. జిగీష, జయింపనిచ్ఛ. వి. ఇ. స్త్రీ. వేదు కెత్తినయాఁడుది, ఉన్మత్త స్త్రీ. ౨. కుంతి

పార్ష్ణిగ్రహణము. సం. వి. అ. న. శత్రువును పృష్ఠభాగమునఁ దాఁకుట

పార్ష్ణిగ్రాహుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) అనుసరించువాఁడు

పార్ష్ణిగ్రాహుఁడు. సం. వి. అ. పుం. ౧. దండెత్తిపోవురాజునకు వెనుకదిక్కునుండుశత్రువు ౨. దండువెనుకభాగమునకు దళవాయి

పార్ష్ణిఘాతము. సం. వి. అ. పుం. తాఁపు, తన్ను

పార్ష్ణిత్ర. సం. వి. ఆ. స్త్రీ. అడకాలు మీఁగాలు మడమలను మూసికొనియుండు కుచ్చె.

పార్ష్ణిత్రము. సం. వి. అ. న. వెనుకనుండు కావలిదండునకు వెనుకనున్నదండు, ముందటనుండి రక్షించెడి సేన

పార్ష్ణివాహుఁడు. సం. వి. అ. పుం. వెనుకనుండి కార్యము నిర్వహించువాఁడు. (వాచ.)

పాఱ. వి. (త. పా. ఱ) అవధారణము, (భామిని) త్రవ్వెడు సాధనవిశేషము. (ఖనిత్రి అని శ. ర.)

సీ. పాఱ వాఁగను నవధారణంబునకుఁ బేరు
ఆం. భా. ౨. ౨౩౦

జ. పాఱమ్ము, పాఱవాతిరూపు, పాఱవాతియమ్ము

పాఱఁజల్లు. స. క్రి. (√ పాఱు¹) కలయఁజల్లు, అంతటనుజల్లు

చ. కినుఁగొని వర్షచిత్రపులకంబులు మేఘాలి
నివ్వటిల్ల నీ, వనితకుపైకదా ధనము వంగ
నేయక పాఱఁజల్లితివి భోజరా. ౪. ౪౪

(విశేషముగా వ్యయముచేయు అని భావము)

వ. పూవుదండ మహీమండలంబునం ద్రోచి
యేచి చెలంగి నలంగునట్లుగాఁ బదంబులం
ద్రొక్కి చిక్కుచీఱుగంజేసి చెల్లాచెదరుగాఁ
బాఱఁజల్లిన వి. పు. ౧. ౧౩౯

పాఱఁజూచు. స. క్రి. (√ పాఱు²) ౧. కలయఁజూచు (దృష్టించిచూచు అని శ. ర.)

గీ. పాఱఁజూచినఁ బరసేన పాఱఁజూచు
విజ. వి. ౧. ౨౯. హంస. ౪. ౨౪

సీ. ప్రాణేశుఁ జేరెరఁ బాఱఁజూచుచు వాని
కడు రేఁగి కాఁగిటఁ నిదఁగలేదొ
కలు. ౪. ౫౮

గీ. ఏఁగి తనకూఁతుసింగారమెల్లఁ బెక్కు,
మాఱు లెగదిగఁ గ్రేఁగంటఁ బాఱఁజూచి
కళా. ౪. ౬౪

౨. తప్పకచూచు.

గీ. పాఱఁజూచె ననంగఁ దప్పకయె చూచె నవ్వి
టకుని దోఁచు... ఆం. భా. ౩. ౧౩౩

పాఱఁదట్టు. స. క్రి. (√ పాఱు²) చిమ్మివైచు.

ఉ. ...అవ్వీరవరుల్ విధోవితతవీర రసోగ్ర
కటాక్షభావగం, భీరతఁ బల్లటీల్లొనుచు
తేజముబాఱుచు వింత వంతనం, జేరుచు
నంది చాఁపులను జిమ్మకటార్లటు పాఱఁ
దట్టుచున్. కళా. ౯. ౯౯.

పాఱఁ(గఁ)దో(ద్రో)లు. స క్రి (√పాఱు^{2}) దూరముచేయు, తఱుము

గీ. ఆ కరీంద్రుని యాటోప మపనయించి, మాఱు
కొన్న విదర్భేశుఁ బాఱఁదోలి
విక్ర ౪. ౧౧౨

శా సంపద్గర్వముఁ బాఱదోలి రిపులన్
జంకించి.. కాళ ౪ ౮౭

సీ శతమఖ ప్రముఖనిర్జరులఁ బాఱఁగఁద్రోలి
మెల్లలోకములఁ గాసిలఁ దలఁచు
దశా 3 ౧౧౭

పాఱఁబట్టు స క్రి (√పాఱు^{4}) బిగియఁబట్టు, అపుకొను, నిరోధించు

క... మెలఁపున నెదురుగఁ జని ప్ర, స్ఖలితవచన
రచన గొసఁగఁ గాయో పడో, కలరూపు
చెప్పు మనవుడు పలియించుచు గోర్కి పాఱఁ
బట్టుము వగలన్ భోజరా 3 ౨౫౯

గీ బాల్యమూర్ధాదిసాధునిఁ బాఱఁబట్టి, జవ్వ
నపురాజు వెలవిడ్డ శంబరారి, బలము లాత్మాం
గములనంగఁ బెంతుమీఱె బహు ౫౪౯.

పాఱబోఁత. వి (పాఱన్ + పోఁత) పాఱఁబోయుట. (శ ర)

పాఱఁబోయు. స. క్రి. (పాఱన్ + పోయు) కుమ్మరించు (శ ర)

పాఱనొత్తు. స క్రి (√పాఱు^{2}) పాఱఁదోలు.

గీ. ముదురుప్రాయంపుఁ బడఁతుల మదనకథలు,
బాదముచో సిగ్గుపడి పాటిపోవఁ బోచ్చె,
శైశవముఁ బాఱనొత్తుచు జవ్వనంబు, క్రమ
ముతో నంతకంతకుఁ గానిపింప.
కళా ౬. ౨౦౩.

పాఱమ్ము^{1}. వి (పాఱ + అమ్ము) పాఱవాతి యమ్ము, పాఱవంటి వెడదముఖము కలబాణము.

వ వెలయేటిపొంతలన్ బాఱమ్ములు తోమ్ము
కొలంకులం గాఁడ... మనుచ. ౪. ౩౪

క పారమ్ము లనివడిగల, పాఱమ్మున రఘు
వరుండు వడ వేసె నతూ, పారమ్మునఁ గుటిలవ్యాళ,
పారమ్మున మెలఁగునలఘుబలు మారీచున్
ఉ రా ౧. ౭౫౧

పాఱమ్ము^{2} వి ముప్పదిరెండు విన్నాణములలో నొకటి

సీ వింటాళము పఱమ్ము పెల్లాగు పాఱమ్ము
డొక్కరముత్తి డొక్కరమ్ము గీ ...
నాఁగఁ జెన్నెసగు చుండు, ముప్పదియు రెండు
విన్నాణములకుఁ జెల్లు ఆం భా. ౨ ౨౦౯

పాఱవాతితూపు. వి (√పాఱ) విశాలముఖ సాయకము అడ్డవాతియమ్ము

గీ ఉరవు మీఱంగి మావిడ్రమా నొకటి వేఁడిక,
గక్కసుని మైవ బెదగఁ యుక్కుతునియ,
లిమిమైఁ నది రెయిం దొడ్డె పాఱవాతి
తూపునఁ గడంగి నడుమనె తునియ వైచె
అచ్చ రా. ౧౭౩

పాఱవాతి(త)యమ్ము. వి (పాఱ + వాయి + అమ్ము) పాఱయొక్కవాదర వంటివాదరగల బాణము

సీ... అచ్చోట్టుబిడారు బొబ్బ మెకంబుపై నగ్గలం
బుగఁ బాఱవాతి, యమ్ములు నినుప...
అచ్చరా సుం. ౧౧౯. (శ ర పా)

పాఱవాఁడియమ్ములు (ముద్రి పా.) రామా
౨ ౫

పాఱవిడుచే. స క్రి (√పాఱు) ప్రసరింపఁ జేయు

సీ అంతర్విలోకన వ్యాప్తి యుద్యాసించి
బాహ్యంబునకు దృష్టి పాఱవిడిచి.
కాశీ. ౨. ౬౪.

పాఱవేయు. స. క్రి (√ పాఱు²) ౧. విక్షేపించు, విసరివేయు

ఆ ఆశ లనెడుత్రాళ్ల నమగఁ గోయఁగఁజేసి, పాఱవేయఁ గాని పరము లేదు, కొక్కు తిండియాసఁ జిక్కి చచ్చినయట్లు
వేమ ౧ ౨౦౧ ౩ ౧౬

(వ్యవ) ఆ కుళ్లుపండు పాఱవేయుము

౨ పోఁగొట్టు, (వ్యవ) వాఁడా పుస్తకము పాఱవేసినాఁడు

పాఱ(ఁగ)వైచు. సం క్రి (√ పాఱు) ౧ విక్షేపించు, దూరముగాఁ బడవైచు

వ కని యయ్యుగ్రశేఖరంబుఁ బాఱవైచి తత్క్షణంబ ప్రబుద్ధనయనుం డైన తండ్రికి నభివాదనంబుసేసి
భాగ ఆది ౨ ౧౮౨

చ ఎగుఁగవైచి కొట్టు టగి యెంత భవం బని బంతి యుగ్రిగా, మిగ వడిఁ బాఱవైచి
ప్రభా ౨ ౩౧

గీ నిత్యంబు లైన, కృత్యములఁ బాపి దైవంబ కిఁక నిట్టు. పాఱవైచితె మిన్నులు వడ్డచోట
మనుచ ౨ ౧౮

౨ విసర్జించు, నిరసించు

చ. పుత్త్రిని నటు పాఱవైచి నిజధుర్యత యంతయు నుజ్జగించి కాననమున కేఁగె భూవిభుఁ డనాధతఁ గుందె ధరిత్రి యంత యుఙ్
హరి పూ ౨ ౩౭

గీ పాణియాహారకబళంబుఁ బాఱవైచి, కూర్పరము నాకు పెనుపెట్టికూళవోలె, భోగమోక్షములకు జన్మభూమి యైన, కాశివిడిచి నరుం డన్యదేశ మరుగు
కాశీ. ౨. ౧౧౦

పాఱాడు=పాఱు². అ క్రి పరుగెత్తు; సంచరించు

గీ. ఆఁకలిని కొంది యడవిఁ బాఱాడునట్టి, బెబ్బులిని చేరి ముద్దులు పెట్టవచ్చు
పార్వ. ౩ ౩౯

సీ కొమ్మావి చాటునం గ్రమ్మి పేరముపెట్టి కాదుకక్క పాఱాడఁ గొంతసేపు
చంద్రా ౬ ౧౪౮ భాగ ౫ ౨. ౧౫౭

పాఱించు స క్రి (√ పాఱు) ప్రవహింపఁ జేయు

సీ. వినుఁ గీశ పెనఁగినఁ బెద్ద నొంపక రొఱ్ఱతి బాఱించి చేఁగలపాటి నాఁచి
ఆము. ౬. ౮౭.

పాఱిగంతులు వి. బ (√ పాఱు²) పరుగులెత్తి గంతులు వైచుట, బాలక్రీడావిశేషములు

ద్వి బంతు లాలంకి యప్పలములు పాఱి, గంతు లుద్దులు గుచ్చకాయలాటలును
ఆ మ క ౧ ౫౦ పా ౨౬. పం

పాఱిపోవు. అ క్రి (పాఱి+పోవు) వెడలిపోవు, పరుగెత్తిపోవు

చ ను బ్బొకయించుక విప్ప విచ్చుమొగ్గయి మఱి పాఱిపోదురు సమస్త దిశాగతు లైన యధ్వగుల్
ఆము ౪. ౧౩౧

ఉ ఇందుల కొక్కగాథ కల దింతటిలోఁ బతి పాఱిపోవఁడో, యిందునిభాననా వినుము...
శుక ౨ ౯౯

ఉ ఇమ్మెయి నిప్పు డగ్గ మయి యొప్పటి యట్టుల డాఁగురించి స్త్రీవిమ్ములఁ బాఱిపోవ కొకయించుక నిల్చితి కేని
హరి ఉ ౨. ౨౯

సీ తరిత్రాడువిడిచి బృందారకాసురకోటి పంచ బంగాళమై పాఱిపోయె
భీమ ౪ ౬౧

పాఱు¹. వి (త పాఱ్పు) బ్రాహ్మణజాతి. చూ. పాఱుత

జ **పాఱుఁడు, పాఱుటక్క, పాఱుటయ్య, పాఱుటమర, పాఱుత, పాఱుబాఁడు.**

పాఱు². (దీని తుమున్నంతరూపము కొన్ని క్రియాపదములకుఁ బూర్వమునఁ బ్రయుక్తమయి, మిగులన్, కలయన్ అను నర్థముల నిచ్చును.

ఉ.దా పాఱఁజూచు వెం.

ఇది కొన్ని క్రియలకు ప్వార్థమందును కొన్నిటికి ఆరంభార్థమునను అనుప్రయుక్త మగును

ఉదా అవియఁబాఱు, మాగఁబాఱు వెం.

(ఇంచుక్ స్థానమునఁగూడ వచ్చు నని శ ర)

అ. క్రి.—పారు (క. త పాఱు) ౧ పరుగెత్తు, వడిగాఁబోవు

మ...పాఱెన్ మనోవేగుఁ డై పతగేంద్రుం డమృతాంతికంబునకుఁ దత్పాలు ర్భయం బందఁగన్ భార ఆది ౨ ౯౧

ఉ. పాఱినఁ జూచి కౌరవ నృపాలుఁడు
భార కర్ణ ౩ ౧౦

గీ వివిధబాణపరంపర వెల్లిగొలిపె, భయరసము వఱ్ఱుపెట్టునఁ బగఱు పాఱ
భార విరా ౫ ౩౭

గీ ఓరిదుష్టాత్మ యే నిట్లు పోరఁ బెక్కుమాఱు లెగువంగ సిగ్గఱి పాఱుచుండు, నట్టిసీకు..
భార. అర ౬. ౩౮౫.

౨ (కి వెళ్లు) పోవు

గీ. అనుచుఁ గొందలపడుకొర్కు లగ్గలించి, చిఱ్ఱుముఱ్ఱాడుచుండు నచ్చెలువచెలువుఁ, దగిలి తనయిచ్చఁబాఱించి చిత్తంబుపజ్జ, నరిగి యిట్లను నక్కీచకాధముండు భార. విరా ౨. ౭౫

మ భయమే పెట్టనివారిఁ బిల్వమనఁగాఁ బై వచ్చి మీ రిన్నిబూ, మియ లాడం బనిలేదు పాఱు మవ్వఁబోమే లయ్యో...
కు. సం. ౭. ౧౩౯.

క. పామరతఁ బట్టఁబాఱుచు,పామర కవిరాజ నివహపతిహదలీలా, పామరసాకేశంబునఁ బామరవిందారిఁ బట్టఁబాఱెనభంగిన్.
శైవ. ౮. ౧౦౭.

(చ) జలాదులందు కొట్టుకొనిపోవు.

గీ వీరరససారకాసారవిహారణంబు, విష్ణుపదము నొప్పు నతనితో విగ్రహింప, దొరకొనిన వచ్చు మనకు ముద్దులుమునింగి, పాఱు వెంపట్లు తమ కింతిబంటి యనుట
ఉ హరి ౪. ౧౨౪.

గీ కల్లొన కూర్పవాత, ఘట్టనలఁ బాఱు పెను పొల్లకట్టువోలె అము ౪. ౧౩.

(ట) ఉన్మూలితమగు, పెల్లగిల్లిపోవు

సీ. స్వాంతధరాచక్ర మంతయు వశముగాఁ బావకోపతృణంబుఁ బాఱదున్ని
శివధ ౧. ౧౦౪

(త) మీఁదికిపోవు, ఎగయు

వ...పన్నీరు నించిన తన్నీరుతిత్తులొత్తి వియత్తలంబునం బాఱ కైవ్రాలుధారల వాద్యంబులం దడిసి అము. ౪ ౩౫

౩ ప్రవహించు.

క కేతకవిలం గొని రొమ్ముల, గీఱ మెఱుఁగు శారసములు గిఱికొలిపిన నో,ఱాతి మెయిం గ్రొన్నెత్తురు, వాఱ నతఁడు తేరిమీఁదఁ బడి మూర్ఛిల్లెక్ భా ద్రో ౫. ౧౩౭.

గీ మలఁక లై పాఱు నిర్ఝరామలజలంబు
శైవ ౫. ౬౩

చ అనయము ఝుమ్మ్ఝుమ్మని కలయంగఁ బాఱువివిధారుణధారలు
కు సం. ౧౧. ౮౨౧.

౪ సంచరించు, తిరుగు.

సీ గ్రహరాజు వాఱెడు ఘంటాపథము దాఁటి... శైవ ౮ ౩౮.

గీ. అంబరంబునఁ బాఱుతీవ్రాంశురథము.
కాశీ ౧ ౧౩౫.

౫. ప్రసరించు

ఉ. కేతకచాప మెత్తి యదువీరుఁడు డెబ్బదిరెండుబాణముల్, మీఱిన పౌంద్రభూవిభుని

మేను కలంతట నాఁటి వల్గదం, పాఱఁగ
జేసె. . ఉ. హరి. ౩ ౫౮

గీ గస్తురా లోకపరి రతికేళిమీఁద,మనసు
పాఱినఁ గంకటి మైలచీరఁ,బఱచి విడె
మొల్లరే యంచుఁ బలుకరింప
శుక ౨ ౪౫౭ కళా ౭. ౧౯౮

౬ పడు

ఆ అనువు నింద్రియములు మనము ధృతియుఁ,
దనుకంబు గాక అల్లడపడి సింహ,బలుఁడు
విషమబాణుబారిఁ బాఱె
భార విరా. ౨ ౩౧౫

గీ ఇఁక వరింపక చనియెదే యీవు చనిన,
చోటు లన్నియు నాబలమూర్తిచేతఁ,
బిడుగుపాఱినడొంక లై పెంపడంగు.
కళా ౬ ౬౮

౭ తొలఁగు

క అత్తఱి గంధర్వవిభుం డత్తామరసాక్షివదన
మఱుకునఁ గృపతో,నొత్తిమొగ మెత్తి
యశ్రులు మెత్తినఁ గొనగోరఁ బాఱమీఁ
టుచుఁ బలికెన్ మనుచ. ౩ ౧౩౭

౮. పూను, కడఁగు

ఉ బంటుతనంబుమాటలకుఁ బాఱకు పాండు
నృపాలుపాలు కై,కొంటయ చాలు..
భాగ ఉద్యో ౩ ౫౯

చ వల దని యెంత చెప్పినను వారిపై కడు
వేగపాటుమైఁ,బలుమఱు నాల్గెదం దొడరఁ
బాఱెదు... భార. విరా ౨ ౨౬౦

౯ (మనమునకు) వచ్చు, స్ఫురించు.

ఉ...మణికంధర యేక దేశసా,మ్యావగుణంబుచే
నతని చాతనియన్నను మద్దిచెట్లు గా,దైవత
మాని దిట్టినవిధంబు మనంబునఁ బాఱె
నంతటన్ కళా ౪ ౧౯

క. తనప్రాణము ప్రాణము లై, యనవరతముఁ
దన్నుఁ గూడి యాడెడుధూర్తుల్,మనమునఁ
బాఱిన సూరిఁ జనియెద నని మామతోఁ
బ్రసంగము చేసెన్ విక్ర. ౭ ౯౬

౧౦ కలుగు, ఉండు

చ మనసిజుఁడా విలాసవతిమానధనం బెద
సూఱగొన్నక్రం,దమఁ గుటిలాలకద్యుతులుఁ
దమ్మెద లంగవిభాతిఁ దీఁగ లా,నవకింజాఁ
రాజు సిఱునవ్వువెలుంగు సితాబ్జముల్ విలో
కనరుచు లుత్పలమ్ములను గైకొనియెం దమ
యచ్చు వాఱఁగన్. కు. సం ౫ ౬౪౬

౧౧ కదలు, చలించు

సీ. చూడవచ్చినవారిఁ బీడించి వెనుకొనఁ
బట్టింప నింతైనఁ బాఱదయ్యె
శుక ౨ ౧౧

౧౨ రాలు.

సీ. అమ్మహోగ్రవ్యాఘ్ర మమ్మహీజముక్రింద
కుద్వృత్తి నేతెంచి అదరులు వాఱ నో
రంతయుఁ దెఱచుచు...విక్ర ౩ ౮౦

మ గద సారించి త్రిదంష్ట్రినామఁ దగు రక్ష
పాలుఁ డొక్కండు బిట్టదరుల్ వా
మురారి రొమ్మబరి ప్రేయన్...
పాండు ౨ ౧౦౩

౧౩ నిండు

మ వెలవిం బాఱఁగ నవ్వుచుం బలికె నాత్మ
పించి. . హరిశ్చ ౨ ౧౯౦

క అని తన కథ చెప్పఁగించినఁ, దన కనుఁగవ
మెఱుఁగు లుబ్బఁ దాటంకములన్, జనుఁ
గవయు నడుము వడఁకఁగ, వనిత వెలవి
వాఱ నవ్వి వానికి ననియెన్
మనుచ ౨ ౪౦. చెన్న ౧. ౧౪౭

ఇయ్యఁబాఱు=ఇచ్చుటకు సిద్ధముగా నుండు

ఆ తనకు మీఁదుగట్టి తగనియ్యఁబాఱినాఁ,
డనుచు సీరపాణి యానసేసె.
వి. పు. ౬ ౩౪౧.

స. క్రి. పాఱించు, ప్రసరింపఁజేయు.

క. మఱచితిఁగామును వలగొన, కౌఁగిటి వని
మఱల వచ్చి రొయిలసాగ మునిం, చెఱకువిలు
కాఁడు వాటిన, మెఱుఁగుంబోఁగసఁగఁ
జొట్టె మెయి జిగి నిగుడఁగ. కళా ౧ ౧౧౪

౪ అటవీస్థలమున భైరవు,కటి నుండెడురుండ
మాలికల చందముగా, నటదవిరళనానావిధ,
పటవంశం బైన పోఁగువాటిర కలయఁగ
వరాహ ౮ ౪౭

విణ జీర్ణమైనది చూ పాఱుటాకులు.

వి = పాఱుడు ౧ పరుగెత్తుట చూ పాఱఁ
బోతు

౨ ప్రవహించుట చూ. పాఱుటేఱు ౨

సా పాఱెడుబండ్లకు (ఎదురు) గాళ్లుసాఁచు—
కోరి యనర్థమును దెచ్చికొను

చ పిలిచితి నన్న నిన్ను నతిభీతుఁడ విప్రుఁడ
నమ్మినాఁడ నీ, పలు కనృతంబుగాఁ దగునె
పాఱెడు బండ్లకుఁ గాళ్లుసాఁపఁగా, నలవడు
నన్నుబోటు మగఁడై యిటు చేసితిగాక
యాసతో, నిలుతు మురారి నన్నచట నీటుల
ముంచిన... ఉహారి ౨ ౩౧.

గీ ఐన సేమాయెఁ గాక ధరాధిపతులు, చేయఁ
దగినట్టి యీ దుష్టశిక్షణ నీకుఁ, బడిన భారంబె
పాఱెడుబండ్ల కెదురు,కాళ్లు సాచురె
రో పెట్టికొన వినుము నవల ౨. ౩౭
మైరా ౨ ౨౮

జ. పాఱఁజల్లు, పాఱఁజూచు, పాఱఁదట్టు,
పాఱఁదోలు, పాఱఁబట్టు, పాఱఁబోత,
పాఱఁబోయు, పాఱనొత్తు, పాఱవిడుచు,
పాఱవేయు, పాఱవైచు, పాఱించు, పాఱి
గంటులు, పాఱిపోవు, పాఱుఁబోతు, పాఱు
టాకులు, పాఱుడు, పాఱుతెంచు, పాఱు
పోగు.

పాఱుఁడు=పాఱువాఁడు. వి. (పాఱు^{1} + వాఁడు క పారువ త పార్వన్) బ్రాహ్మణుఁడు.

చ పేదవిప్రులకును ధారుణీశులకుఁ బోలఁగ
సఖ్యము సంభవించునే, పలుకక వేగ పొమ్మ
కట పాఱుఁడు సంగడికాఁడె యొండునున్.
భార. ఆది ౫. ౨౦౩

గీ అరుగుదెంచితి ననియు ధనార్థి ననియు, నిట్లు
వినుతించుటయు రాజ్యనేశ్వరుండు, తేఱ
కొనఁజూచి నగియు నీపాఱుఁ దధముఁడగుట
తోఁచుచున్నది ..
భార. శాం. ౩ ౮౭౯

ఉ పాఱుల పేరు చెప్పుకొని బానెడుపప్పునుఁ
బాయసంబునై, దాఱుపరంట్ల వంటకము.
భోజరా ౭. ౧౩౩.

ఉ పాఱులఁ గ్రొవ్వి యిట్లఱచు పాపపుమాటల
కుబ్బి నీవు నీ, కాఱులు ప్రేలెదోరి...
పద్మ ఉ. ౪ ౭౦.

పాఱుఁబోతు. విణ (పాఱు^{2} + పోతు)—పాఱి పోవు స్వభావముగలవాఁడు — పిఱికి, భయశీలుఁడు; సమరభీరువు

ద్వి నీవు వచ్చినవేళ నిలువక మాయ, పోవక
వని పాఱుఁబోతుఁ జేసితిని
ప్రభులిం ౮. ౧౧౨ పో ౪ పం.

సీ పంద కోఁచ పెటిక పాఱుఁబో తనఁగను
సమరభీరుని పేరు లమరుచుండు
సాం ని. మాన. ౩౭.

పాఱుటక్క. వి (పాఱు^{1} + అక్క, పాఱుఁడు + అక్క క. ర) బ్రాహ్మణజాతి స్త్రీ.

సీ బారవి పోనీదు పై నిద్రఁ బాఱుటక్కలు
వాడు మత్స్యణ్యాకథల ద్రోయు,
ఆము. ౮. ౫౦.

పాఱుటయ్య. వి. (పాఱు^{1} + అయ్య.) బ్రాహ్మణుఁడు.

చ. తోడిఁబెక వచ్చి హెచ్చరికతో మును
జన్నము లెన్నియేని రే,గ్పద నొనరించు
పుణ్యమున బాంధవ కొందిన పాఱులయ్య
లకా, వెదలు నదల్చి   కంగా ౧ ౬౩

పాఱుటసుర వి (పాఱు^{1}+అసుర) బ్రహ్మరాక్షసుఁడు

గీ అనిశఁ దర్శనత్వమునకు నేత్రాంబు లుపలఁ,
బ్రమదపులకితగాత్రుఁడై పాఱుటసుర,
యినువిమధ్యందినపుటెండఁ దనదు పెద్ద, బట్ట
తల మించఁ బ్లవు జేరఁ బాఱుతెంచి
ఆము. ౬. ౫౬

పాఱుటాకులు. వి బ (పాఱు^{2}+ఆకులు) పండుటాకులు, జీర్ణపర్ణములు (పాఱుఁడు+ఆకు మునులులోనగువారు వస్త్రమునకు మాఱుగా కట్టుకొనెడి యొకి దినుసు ఆకులు అని శ. ర)

సీ పర్యోదమాఱుగాఁ బాఱుటాకు లమర్చి
చాఁదునఁ దిలకంబు సంతరించి ..
హం ౫ ౩౪

ఉ మంచెలమీఁద నెక్కి కటిమండలిఁ జుట్టిన
పాఱుటాకు లిం, చించుక చంచలించి మరు
విల్లు బయల్పడఁ జేయఁ బిట్టలన్, జెంచెత
లార్చి బ్రచేయుదురు చిత్రము గా నొడిసెల్ల
బాహువు, లంచితదీధితుల్ చిఱుత
ద్యైన చనుంగవమీఁదఁ బగ్యగన్.
కాళ ౩ ౧౦

సీ. చెవుల కీతెల్లయుచ్చిఁతకాయ లింతేసి పారు
టాకులది కప్పసమి దప్ప
యయా. ౧ ౧౨౦

పాఱుడు^{1}. వి ($\sqrt{}$పాఱు^{2}) ౧ ధావనము, పరుగెత్తుట.

సీ...పరువు పాఱుడన ధావనము చెలఁగు,
— ఆం. భా. ౨. ౨౨౪.

౨ ప్రవాహము

గీ పాఱుడనఁ గఁ బ్రవాహ మా
ఆం భా ౨. ౩౦

పాఱుత. వి (పాఱు+త) (శ పార్వతి, త, పార్వాన్) బ్రాహ్మణభార్య, బ్రాహ్మణి. (శ. ర)

పాఱుడెంచు=పాఱుతెంచు. అ. క్రి (పాఱుతెంచు అని శ ర పాఱు^{2}+తెంచు, ప్యాక్షమున) ౧ పరుగెత్తు; ఎగురు

గీ ధూళి పెల్లుగ నెగయంగ నేల గోడి,
వడఁ గఁ జనుమాఁకఁ గని వడివడ వడంకి,
పాఱుదేరంగ నమ్మహాభాగుఁ దప్పు, డోద
కోదకమని నన్నుఁ గూడవచ్చి
భార విరా. ౫ ౨౪౬

మ తలయుం జీరయు వీడ సంభ్రమముతో
దైవోపఘాతంబు న,గ్గలికం గ్రుళ్లుచుఁ బాఱు
డెంచి వెస నాశక్షుండు తత్సూతికా,నిలయ
ద్వారమునందు నిల్చి శిశువుం దేతెమ్మ తె
మ్మంచు నా,కులుఁడై పల్కఁగ...
హరి. పూ. ౫ ౧౨౩

ఉ తెక్కలు లేఁడు గల్గిన నెతింగి జవంబునఁ
బాఱుడెంచి బి, ట్టెక్కెను కూటకోటికటు
తెల్లను నుగ్గులు గాఁ,గ గూరువున్
కాశీ ౧ ౧౧౩

౨. పఱతెంచు, పరుగెత్తివచ్చు

గీ అట్టియాలోను కదురయం బారఁ జొచ్చి,
యొయ్యఁ దలయంపి దిక్కున నొదిఁగి
యుండెఁ, బగతుఁడును వెనువెంటన పాఱు
డెంచి, కనిరెు నిద్రాయమాను నమ్మహా
నాథు   హరి ఉ ౨ ౧౩౬.

శ. వారును సంభ్రమమున నృపాారిరుపాశరము
పొంత వదలక క్రీడాగారములు గట్టఁ దొరఁ
గుదు, వారించుచుఁ బాఱుడెంచి వడి గంధ
ర్వుల్.   భార అర. ౫. ౩౨౧.

గీ. మన్మథుం డేయుకింశుకమార్గణములు, చన్నఁ
గవ తాఁటుటయుఁ బాంథసతియుఁబోలెఁ,
బాఱుదెంచి కీరంబులు పండ్లు గఱచ, వణఁకు
దాడిమిఁ జూచె భూవరుఁడు వేడ్క.
సైవ. ౧ ౯౪

౩ ప్రవహించు

ఆ. అంతఁ దెలిసి రాముఁ డతిశుచితాత్ముఁ డై,
యేఱు పాఱుదెంచు నెసకె మెసఁగ, నప్ర
మేయశరము లడరించె
భార ఉద్యో ౪ ౩౨౪

గీ రాజవంశజాఁ డగు భగీరథుని వెనుకఁ, బాఱు
దెంచిన చదలేఱు పాటియగునె
భీమ ౩ ౧౬

౪. వ్యాపించు, ప్రసరించు

ఉ. ఆవిషవృక్షగంధము రయంబు వెసఁగిం బయిఁ
బాఱుదేర నా,నావిధ రోగబాధలు జనంబు
నకున్ జనియించె హరి పూ ౬ ౬౭

పాఱుపోఁగు. వి (పాఱు² + పోఁగు) దూరదూర
ముగా పోయు నూలిపోఁగు (శ. ర)

పాఱువాఁడు=పాఱుఁడు.

వ...మాయట్టిరాజులకు మీయట్టి పేదపాఱువాఁ
లతోఁ గార్యకారణం బైనసఖ్యం బెన్నఁ
డును గాఁ నేరదు... భార. ఆది ౫ ౨౦౬.

మత్తకోకిల రాజయోగ్యము లైనయాహయ
రత్నముల్ జవసత్త్వవి, భ్రాజితంబులు వాని
కేఁటికిఁ బాఱువానికి నంచు...
భార అర. ౪ ౩౪౦

గీ. వాదుల మటంచుఁ జెప్పించి పత్తి కోట,
హైన దయ నీరరయే మైన నని విలజ్జ, జాటు
దనమున సభ లెక్కుచోరవకాంద్రుం, పాఱు
వారలనుద్ది చెప్పంగ నేల ఆము ౪ ౬౧

పాఱుపేట. వి దేవోత్సవవిశేషము. (శ. ర.)
పేట. (శా)

పాల¹=పాలగుమ్మ. వి చావము, పక్షివిశే
షము

సీ. పరువుకేలకు వచ్చెఁ బాల పయ్యెరవంక
కుడినుండి యెడమకు నడిచె నక్క.
పా. శకుం ౧. ౧౩౨ ఆం భా ౨ ౯౧

సీ నరియఁడు తెరు వాఁగె గరుడియఁ బాలయు
నెడమనుండియు వచ్చి కుడిని నిలిచె
ఉ. రా ౬ ౨౩౫ చంద్రా ౨ ౧౦౬

పాల². వి క్షీరిక †

సీ జావ్య మామిడి జీడి మురుగుడు పొంలుగు
పాపట చంద్ర పనిరికె పాల కేల,
కేం పంచ ౪ ౫౨౨

సీ నిష్వర్థప్రాలు తేనియ పాలసంకులు తారెడు
ములపెర్గు చాలుపప్పు
శుక ౧ ౧౫౮. ఆం భా. ౨. ౪౮.

జ. పాలగుమ్మడు, పాలమడ్డి

పాల³ వి నేత్రరోగవిశేషము

ద్వి పాల గట్టినకన్ను ప్రంగుడుకన్ను ప్రాలు
కన్నును నీరు గారెడికన్ను.
పండితా మహిమా. ౨౬౩ పా.

పాల⁴. విణ (√పాలు² ?) ౧ తెల్లనిది, శ్వేతము.
ఉదా. పాలకోడిపె పెు (శ. ర.)
౨. (సం పాటలః) పాటలవర్ణము కలది. తెలుపు
మించిన యెఱుపు గలది. (శ. ర.)

పాలంకి. సం వి ఈ. త్రి. కుందురువు † ఒక
గంధద్రవ్యము.

పాలంక్య. సం వి. ఆ. త్రి. కుందురుకము

పాలంక్యము. సం వి. అ న శ్యేనము, డేగ.

పాలక(ల్క)దలి. వి. (√పాలు²) క్షీర
సముద్రము.

గీ కొండవీ డేలువేంకప గూడి పాల్కడలిచేడు
చక్కి ఉలుమానికి మలదీవిఁ బుడుక ప్రాకలు
మూకల్లో వొదలి పొదలు,కడివి.పూ దో
ఁ లో వాడుగరితఁ దలఁకు
ఆచ రా బాల ౧ ౨

మ గణుతింపంగ నితండు పాల్కడలిక౯
గారాపుఁబుత్త్రిండు బ్రాహ్మణరా జోషధి
భర్త్రి హైమ ౮ ౧౮౧

చ రణ ౧ జే బోయి గణవాంఛగ ౘచ్చితి
బోరు మన్న సాగర ౧ధభర్త్రి నిన్నెదు
కౌరి సమర్థుఁడు గాక యన్యులో,ఎరు ౘ
మన్నఁ బాల్కడలిపజ్జను సేఁగుచు ను ౨
దశా ౩ ౧౯

పాల్కడలిముద్దులపట్టి=చంద్రుడు లక్ష్మి

చ వెన్నెలల్, మెలచి పాదు పాఁ దలి
ముద్దులపట్టి నృపహాక్ష్మిరా యల గర
ణాగనంబు నిను పాఁడిచూపు జా
గావుర౯ సా ౯

పాల్కడలివెన్న=చంద్రుడు

చ కే,వెలఁదిమగ డు పాల్కడలి ౨ నిలి
గణాన్నరాశి చు,క్కలదో ౘలిమాలిమణి
గల్వలవిందు పె శకుం ౨ ౧౮౪

పాలకన్ను వి ధాన్యవిశేషము (శ గ)

పాలకము సం వి అ పుం ౧ గుజ్జము
౨ చిత్రమూలము ౩ ఎనుగు మృదుక్క
పార్శ్వభాగము ౪ గజజ్వ ము ౯ చెంగల్వ
కోష్ఠ (శే ని)

పాలకాకి వి ($\sqrt{}$పాలు^{2}) పక్షివిశేషము

సీ పెళగువ్వ కాకు లావిల మూషక ప్పరగాఁడు
సెడలి పాలకాకి చిలుక
య యా ౨ ౨౪

పాలకాప్యుఁడు సం వి అ పుం ఒకముని
కరేణుపుత్త్రుఁడు, (ఇతఁడు జాతాదిలక్షణ
ములను దెలుపు శాస్త్రమును చి చెను)

పాలకాయ వి ౧ పాలచెఱుకాయ

సీ నునుపాలకాయరొంటులు నత్రశ్రీ గెలు
శ్రవణయుగ్మము కీర్తి నవధరింప
ఉ రా ౬ ౨౦

సీ కట్టాణి తెలిపాలకాయ ముత్తెపుటొంట్లు
గెలు గిన పీసు లగరి చి
సా ౦గి ౩ ౧౩౮

౨ భక్ష్యవిశేషము (ఇ పాలకాయవరె
నుండును)

వ తిమ్మనంబులు పాలకాయలు చక్కిలంబులు
మోరుండలు మనోహరంబులు గారెలు
బూరెలు ప్ర బ ధ ౧౧౨

పాలకి (ల్కి) పల్లకి పల్ల వాల ౧
(క తు గలక)

ఉ పె కూ తు , త్యాగు హైగవ
తె ర బ కే గుడె దానిగిజి
కిరాగివె అుంగు ండి పాలకిన్
నె ౪ ౧౪౯

వ శాం కితను సంభవం వాఁకిం బెట్టి
ఆము ౯ ౧౦౪

సీ ఎలకి ఎల్లకి పాలకి పాల్కి సాఁ బల్యాంకి
కాఖ్యలు సాం ని స్థా ౭౪

పాలకి=పల్లకి, ఎల్లన, పాలకి (శ ర)

జ పాలకిబొంగుచుక్క

పాలంబొంగుచుక్క ౧ ($\sqrt{}$పాలకి) ఒక
నక్షత్రము (శ గ)

పాలకుఁడు సం విశే (అ లికా అ) పాలించు
వాఁడు

వి అ పుం ౧ ఏలిక, రాజు, ౨ అశ్వరక్ష
కుఁడు ౩ పెంపుడు తండ్రి, పోషకుడు

పాలకుప్ప. వి (పాలు² + కుప్ప) క్షీరసాగరము, పాలసముద్రము.

ఆ గొల్లవారి బ్రతుకు గోఁ? తనవచ్చునే, గొల్ల కిరిఁ పాలకుప్పఁ ద్రచ్చి, గొల్ల శౌరి సురలు. భాగ. ౮. ౨౦౪.

పాలకూడు. వి. దే, (పాలు² + కూడు,) ౧ పరమాన్నము, క్షీరాన్నము

క ఆపాలకూటనే నిజ, మేపాటియుఁ దప్పరాడితేని... ఆము. ౪ ౨౨౪.

౨. విందు.

సీ పాలకూళ్లు గుడిచి పాలను మన సొమ్ము చేసి రం దనువొందఁ జేసి రందు. వీర 3 ౨౫.

ద్వి. పాలకూ ళ్గుడిచి నాపాలి కేతెంచి, వాలి దీర్పుఁడటన్న సంయము లలరి. మృ ౯ 3. ౬.

పాలకూర. వి. (పాలు² + కూర) మధుస్రవ స్త్రీ. (శ. ర బ్రౌ)

పాలకొడిసె. వి (√పాల⁴) శ్వేతకుటజము, వృక్షవిశేషము.

ద్వి. మద్ది పాలకొడిసె మారేడు వెలఁగ, బొద్ది పాపర జమ్మి పులుగుడు మెండి. ద్వి ౪ పా. ౪౯ పా. ౬౪౫ పం

సీ. కడప కొడిసె పాలకొడిసె బ్బిలొద్దుగు హంస ౪ ౧౧.

సీ. పాలకొడిసె యనఁబడు శ్వేతకుటజంబు.. అం భా ౨ ౫౧

పాలకొయ్య. వి యూపము (శ ర)

పాలగచ్చు. వి సన్నకున్న పుష్పాంత. (శ.ర. బ్రౌ)

పాలగరువు. వి. మీఁద ఇసుకగలదాలిపాలుగల నేల (శ.ర. బ్రౌ.)

పాలగార. వి. (√పాలు²) పాలగచ్చు, పాల కున్న పుష్పాంత.

సీ అనఁగ బ్రహ్మాండమండపాభ్యంతరమునఁ, బాలగార రచించిన లీల మెఱసి, పుడమి పిం డాఁ బోసినపాలుపు మిగిలి, పండు వెన్నెల నిండె దిఙ్మండలమున. శృ శకుం. ౨. ౧౯౬.

పాలగారె. వి (√పాలు²) భక్ష్యవిశేషము.

ద్వి వడలు మండెగలు లడ్వములు ఫేణీలు, కడుమెత్తనగు పాలగారెలు ప్రభులిం ౪. ౧౫ పా. ౨౧ పం.

పాలగుంజె. వి యూపము, పాలకొయ్య, (శ. ర. బ్రౌ)

పాలగుమ్మ = వాల. వి పాలపిట్ట (శ ర బ్రౌ.)

పాలగుమ్ముడు. వి (√పాల²) నల్లనేలగుమ్ముడు క్షీరవిదారి స్త్రీ.

(ఇటవ్యతిరేకలక్షణ అని శ ర శుక్లభూకూష్మాండస్య, అని రామాశ్రమివ్యాఖ్యా, తెల్లనేల (పాల)గుమ్ముడు అని లింగాభట్టీయము.)

పాలగోలిమిడి. వి. (పాలు² + గోలిమిడి) పయస్విని స్త్రీ. (శ ర)

పాలగోఁకుడు. వి. (పాలు² + గోఁకుడు) పాలకుండలోని అడుగంటు (శ. ర)

పాలఘ్నము. సం. వి అ పుం ౧ గుడ్డిశామంచి. స్త్రీ ౨. కుక్కగొడుగు, ఛత్ర (అ ని)

పాలచేఁప. వి (√పాల⁴) ఒకవిధమగు తెల్లచేఁప. (శ ర. బ్రౌ)

పాలచే(ర్లు)రులు. వి బ పాలనరము, వీర్యనాడి, (గజ్జనరములు. శ. ర.)

సీ. పాలచేరులు పట్టి తూలింప బలిమి నీడ్చు కొని డొంకలఁదూఱి చుట్టుఁ బెట్టు. మనుచ. ౪. ౪౨.

సీ. కటికిశాస్త్రులతోఁ గంద లుర్లి పదంగఁజేరి
పండులపాలచేర్లు గఱచు కుక. ౧. ౧౮౦

ఉ. పాఱకుఁ బాలచేర్లు బలుజాగిలముల్ కబ
ళించి యీడ్వఁగా. కడిందిపంది నోరఁబోయ
విడెంబునఁ గ్రుమ్మఁ గూలఁగన్
ఉ. రా. ౩ ౪౧౩

పాలచోటు. వి (√పాల⁴) సముద్రమునం దుండి మనుష్యులను భక్షించెడి తెల్లచోటుమీను. (శ. ర ప్రా)

పాలజీనువ. వి (√పాల⁴) పక్షివిశేషము

గీ. పాలజీనువ డాబయుఁ బైఁడికంటి, నీర్ల
ముచ్చును నుల్లంకి చల్లపిట్ట ప్రబంధ ౨౩౪

పాలచేఁకు. (√పాల¹) తెల్లచేఁకు. (చి.ని. ప్రా)

పాలడ. వి (√పాలు² త పాలడై) బిడ్డలకు పాలుపోయుట కుపయోగించు శంఖాకారమగు చిన్నగిన్నె

ఉ. పాలడలోఁబోసి చనుఁబాలు నెయిం
గిలకొట్టి కాళ్లపై బాలకునుంచి త్రేఁవ్ చెల
విపై నెడగా నిడి యుగ్గు పెట్టి...
సారంగ. ౧ ౪౪.

పాలతుత్తము. వి అంగడి మందు దినుసు ఛుగ్గరి ఒక విధమగుమందు వస్తువు (శ ర ప్రా.)

పాలతేఁకు=పాలచేఁకు.(ప్రా) వి తేఁకుదినుసు, గృహద్రుమము (శ ర)

పాలనము. సం వి అ న ౧ రక్షణము, పోషణము.
౨. (ప్రతిజ్ఞాదులు) తప్పక నిర్వర్తించుట, అనుష్ఠించుట
౩. అప్పు డీనినయావుపాలు, పేయూషము
౪. ఒకజాతిచేఁప (వై ని)

పాలనీయము. సం విశే (అ అ అ) ౧. పాలింపఁదగినది రక్షింపఁదగినది ౨. తప్పక యనుష్ఠింపఁదగినది.

పాలపండ్లు. వి బ. (పాలు²+పండ్లు) పాలు త్రాగుపిల్లలకు బొడము దంతములు.

గీ. కృతపయఃపాన నవమేఘ పృథుకములకు,
రాశి నొయ్యాన వడగండ్ల పాలపండ్లు
ఆము. ౪ ౭౨

పాలపండ్లు². వి (పాల²+పండ్లు) పాలచెట్టు పండ్లు

సీ. పనసపండ్లును ద్రాక్షపండ్లును బదరికాఫలము
లనంటులు పాలపండ్లు
హం. మా ౧ ౨౨౯

పాలపాపఁ(డు). వి (√పాలు ²) ౧ (స్తనంధయుఁడు) పాలుత్రాగెడి శిశువు; చిన్నవాఁడు, కుఱ్ఱవాఁడు

ఆ. పాలపాప వోయి బంటుగా నేవానిఁ జేసి
యతని మీఁద పేరఁ బెట్టి.
కు సం ౧౦ ౫౩౧

సీ. స్తనపాయి పసగును జంటివాఁడు,పసిబిడ్డ
చంటిపాపఁడు పాలపాపఁ డనంగ...
ఆం. భా. ౨ ౧౧౭

౨. చంద్రుఁడు, (పాలలోఁబుట్టినపాపఁడు)

సీ. అనిఁ బాఱుఁబోకురాకు నడంచి కొనుగెల్పు
పాలపాపనిఁ దాఁచు ప్రాభవంబు
చంద్రా ౧ ౨౦.

సీ. జనకక్షేత్రఫలం బయిన పాలపాపఁడు వర
వృద్ధిఁ గాంచునై వాత్సకుండు.
వసు. ౧ ౨౧

పాలపూస. వి (√పాల⁴) తెల్లని గాజుపూస

సీ. పసివాఁడు గట్టిన పాలపూసలె కాని పెట్టు
సొమ్ములు లేవు బిడ్డలకును .
కుచేల. ౧ ౩౬.

పాలబిళ్ళలు. వి బ (√పాలు²)=పాలుమంజెలు.

వ్యవ: మాపిల్లవానికి పాలబిళ్లలు రాలు [illegible].

పాలబుగ్గలు. వి. బ. (పాలు² + బుగ్గలు) తల్లి పాలు త్రాగు పసిబిడ్డబుగ్గలు. (పా లంటిన బుగ్గలు. శ ర)

వ...ఉగ్గు లిడి యుగ్గలపునిగ్గులు గలపాలబుగ్గలు ముద్దాడి... శుక. 3 ౪౫౪

సీ. తనకులస్వామితండ్రిని సుధాంబుధిఁ బోలుఁ
బాలబుగ్గల మించులీలఁ గనుట
విజ వి ౨. ౪౦

చ ముద్దుగాఱు పొం,దిక జిగి పాలబుగ్గలును
దేలికచూపులుఁ గోమలంపుటం, గకములుఁ
గల్గి యుం పొదవుఁగా సుతుబాల్యము తండ్రి
కెంతయున్ కవిరా ౨ ౪౪

పాలమడ్డి. వి (పాల) దూపద్రవ్యవిశేషము, (ఇది సాంబ్రాణివంటిది)

వ్యవ: స్త్రీలు తలంటుకొని పాలమడ్డి పొగవేసి కొందురు

పాలమన్ను. వి (√ పాల⁴) ధవళమృత్తిక, సుద్ద (శ. ర. బ్రౌ.)

పాలమీఁగడలు. వి బ ధాన్యవిశేషము

సీ. గొబ్బికాయలు బలుగుత్తులు పాలమీఁగడలు
శ్రీరంగాలు కాముదార్లు...
హంస. ౪ ౧౫౯.

పాలము. సం. వి అ పుం గర్షణము, పుం న. ద్రోణము, దోనె.

పాలముంజెలు. వి బ (√ పాలు²) భక్ష్యవిశేషము.

వ్యవ మా యింటిలో నేఁడు పాలముంజెలు చేసికొన్నారు

పాలమున్నీరు. వి జా (పాలు² + మున్నీరు) పాలసముద్రము, క్షీరసాగరము.

సీ. ప్రతివచ్చు నవవచ్చుఁ బాలమున్నీటికి
తక్షయం బుటజీవశాఖివృద్ధి. భీమ. ౧. ౧౦౬.

గీ. లచ్చి పొడమినచోటికిఁ బచ్చిపిల్లి, నయ్యె
సెయ్యంపుచెలి కింపు పాయసేల, జోటివగ
మానికపు సొంపుత్రాటి కన్న, సేటిదై
మించు పాలమున్నీటి కరిగి.
అప్ప రా. బాల. ౭౦.

పాలమున్నీటికూతురు=క్షీరసాగరకన్యక, లక్ష్మి. (శ ర)

పాలమున్నీటియల్లుఁడు=క్షీరసాగరజామాత. విష్ణువు.

గీ. గంధవాహంబు లేదును గలుగు గాఁగ,
విలయకాలానలజ్వాల మురికి గాఁగ, లచ్చి
చనుదోయి కుంకుమ బచ్చెనయుఁగఁ, బాల
మున్నీటి యల్లుండు బాణ మయ్యె
భీ మ. ౪ ౧౭౪.

పాలమున్నీటిరాకన్య=క్షీరసాగరకన్య, లక్ష్మి.

గీ. పాలమున్నీటిరాకన్య ప్రమదమునను
దశా ౨ ౨౯౧.

పాలముసిఁడి=పాలముసిని. వి (√పాలు²) (చి ని)

పాలముసిని=పాలముసిఁడి. వి. (√పాలు²) వృక్షవిశేషము. ?

సీ. మిరియంపు గాంద్రయు కేలగు ఖర్జూర
మూలంబులును బాలముసిని లీని, చెక్క
లును. (చిక చి ని.)

పాలయిండ్లు=పాలిండ్లు. వి బ (√పాలు²) కుచములు, చన్నులు.

మ త్తకోకిల...జక్కవల్, పాలయిండ్లు మరాళ
ముల్ కడ ధత్తి నిర్కరలం దగుల్ గా
లలిం గలకం విశ్చఁ గొలంకులంగఁజలంటు
చున్.
పిర. ౧ ౧౧౯. (పాలయిండ్లు, ముద్రి. పా.)

పాలయిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) పాలించు వాఁడు.

పాలహోరెము. వి (√పాలు²) క్షీరాన్నము.

క. సరసాల్కు లకేజేయపు, దరవిరిఁ బొగకట్టి
పసిఁడిమారివాణముతో,దుతఁ దెచ్చి పాల
యోరెం బలివలు ముప్పురకుఁ బెట్టు మని
యిడి చనుదుస్. అచ్చ రా బాల ౪౮.

పాలరాయి. వి దే (√పాల¹)పాలవలె తెల్లగ నుండెడిరాయి

వ్యవ. ఆ బుద్ధవిగ్రహమును పాలరాతితో నిర్మించినారు.

పాలవంక=పాలవాఁగు. వి (√పాలు) పాల వెల్లువ

ఉ. కేవలి పాటపాట నరకేంద్రుకతోఁ దిల
తండులాన్వయశ్రీ నటియింపఁ గైసదలి
త్రేఁకనిచన్నులు పాలవంకలై, కా నది
యార్వ... కాశీ. ౪ ౧౫౯

పాలవాఁగు=పాలవంక. వి (√పాలు²) ౧ క్షీరాబ్ధి, పాలసంద్రము

క ఇరుదక్కు మేను లాంఛనలు, దొరకొలపం
బాల వాఁగుతోఁ గలయనుంగై
అచ్చ రా బాల ౧౨౪

౨. క్షీరప్రవాహము, పాలవెల్లువ

పాలవిఱుగు(డు) వి (√పాలు²) కూసు, ఆమిక్ష.

సీ...ఆమిక్షసంజ్ఞ నై యలరుఁ గూసు,పాల
విఱుగు నాఁగ.. ఆం భా ౨ ౧౪౨.

పాలవెండి. వి (√పాల) తెల్లని వెండి, స్వచ్ఛమైన వెండి.

వ మాకటడుఁగుల నోడించిన పాలవెండి పాగ
దమ్ములు... ప్రబంధ ౪ా

పాలవెల్లి⁴. వి. (పాలు²) ౧. క్షీరాబ్ధి.

క తెల్లనిమేనును నమృతము జిల్లున జల్లించు
పొదుఁగు శితశృంగములుం,దెల్లగ నర్థుల
కోర్కులు వెల్లిగొలుపు మొదవు పాలవెల్లిం
బుట్టెన్ భా. ౯. ౬ ౨౫౨

గీ పొదమె,వెల్లవారవ మాపాలవెల్లియందే
దశా ౨ ౨౨.

౨. అంబుధి, సముద్రము

సీ సస్యభేదాంబుధు ల్చనఁ బాలవెల్లి నా
ఆం. భా 3. ౪౪

3 కాయమానవిశేషము, దేవునిపీఠముపై ద్రేలఁ గట్టెడు నొక విధమగు పందిరి

సీ మొల్లపూగుత్తుల ముగ్గు దిగ్గఁ బెట్టి మల్లె
పూవులఁ బాలవెల్లి గట్టి తపతీ ౮. ౨౮

పాలవెల్లి. వి బ సస్యభేదము.

సీ పెద్దవంకలు బాలవెల్లులు ముత్తెపుసరులు
సంబావులు చంద్రవంకలు...శాలి (గీ)ధాన్య
మొసఁగును పాం ని హూన ౫౨.
ఆం భా 3 ౪౪

పాలసంద్రము. వి (√పాలు²) క్షీరాబ్ధి

గీ. చంద్రుఁ డుదయించె నప్పాలసంద్రమునను
దశా ౨. ౨౪౨.

సీ. పాలసంద్రములయ్యెనోలి నేర్లన్నియు నలుప
శాబాలయ్యెఁ బులుఁగుశెల్ల
అచ్చ. రా అయో ౨౦

పాలసముద్రము. ఏ. వి (√పాలు²) క్షీరాబ్ధి

చ . పరగు (బురిందటాకములు పాలసముద్ర
ములౌ సముంబులై. విక్ర. ౧. ౯౧

పాలసుఁడు. విణ. (సం. పాలిశః ప్రా. పాలిసో, ౧ మూఢుఁడు, అవివేకి, యుక్తాయుక్తవివేకశూన్యుఁడు.

క. ఏలినవానిని దైవము, జాలిని బంధులను సము
చితారాధన సంశీలతఁ బ్రీతులఁ జేయని, పాల
సుఁడా ఫలములానవుడు మనుజేంద్రా
భార. ఉద్యో. ౨ ౩౩.

మ కరుణాతిశయంబుఁ బ్రజా, పరిపాలనరతియుఁ
బెనఁగువడియుల్లములో, దిరిగొన నిశ్చయము
నకుం, జోరఁజాలక తలఁచు పాలసుండును
బోలెన్ నిర్వ ౧౦. ౮౮

క చేతోజాతవిమర్దన, భూతిగ నినుఁ గొలువనట్టి
పాలసునకు సంప్రీతింగుడువంబెట్టిన, దాతకు
యమదండనంబు తప్పదు రుద్రా. శివతత్త్వ.
౨౬౫ సీలా ౧ ౧౧౦

౨. పాపాత్ముఁడు

క అలరిరయి శివుఁ బలికిన, పాలసుఁ దని కినిసి
వీరభద్రుఁడు ఫాలా, ఖీలవిలోచన దహన,
జ్వాలల మును దక్షు జన్నపాలను గాల్చెన్.
శివతత్త్వ ౩౦౨.

౩. దుర్జనుఁడు

గీ .. మేలెఱుకత్త, లానిపైకెక్కి కొంపనీపాలసుల
కెల్లఁ, జెదుమఁగల బల్లిదుఁడ వీవగదవె
తండ్రి. అచ్చరా బాల ౧౫౯

పాలసున్నము. వి. (√పాల¹) పాలగచ్చు.

సీ పటుహీరముతో చాలఁ బాలసున్న కొనర్ప
శర్కరాశ్మముతో చాల జాదు పూయ.
వసు. ౪ ౮౧

పాలాడు=పల్లాడు. స. క్రి (√పాలు+ఆడు)
ఖండించు.

క. పలఁబాటీనవానిని భటు, లలుఁగులఁ బాలా
డిరి... మనుచ. ౪. ౫౦

క. ఇలఁ దమకే సరి కేసరి,యలఘు పరాక్రమ
నిరూఢి ననియుద్భటులై, రొలుఁగులఁ
బోవఁగనీయక, యలుఁగులఁ బాలాడి రప్డు
దవ్వీరభటుల్. రామా. ౨. ౩౩.

పాలానుగు. వి.(పాలు²+అనుగు) దుగ్ధకుంభి. శ్రీ.
(శ. ర)

పాలారుచే(ర్చు)=పల్లార్చు. స. క్రి
(√పాలాడు ఇది పట్టుధాతుత్వార్థకరూప
పూర్వకముగానే తెలుచుగాఁ బ్రయోగములందుఁ
గానవచ్చుచున్నది). ౧ ఉద్దీపింపఁజేయు

మ కాంతలం, గరఁగించె రతికేళిఁ గృష్ణుఁడు
గృపం గందర్పుఁ బాలార్చుచున్
భాగ ౧౦ పూ ౧౦౦౨.

౨ పీడించు, బాధించు

ఉ మార్పుము కాలయాపన మమర్పక యప్పి
తాశిఁ బట్టి ప్రాలార్పఁగ నేల
భార ఆది ౭. ౨౧౩.

సీ తలఁపఁగ ల్పట్టిపూలార్ప కోకవేళ తగకెంచి
చనుదెంచు మగఁడు గలిగె శుక ౩ ౭౦౪.

౩ క్రీడింపఁజేయు, ఆడించు

శా ఈ రంగంబున వారు మీకు నెదురై రయమునిఁ
జెద్దుంబుమైఁ,జేరం జాతురు మీరు గైకొన
మితోఁ జేపట్టి పాలార్చుచున్, గారింపఁజావల
నొక్కపూఁపునన యామాతించి
మారి పూ ౯ ౫౫

క. బాలుఁడు గరమున నగ్రవ్యాళము ధరి
యించి యాడుపడుపున రక్షఃపాలునిఁ
ద్రుంపక యూరక, పాలార్చుట నీతియె
శుభప్రద యింకన్. భాగ ౩ ౭౭౯.

౪. చంపు.

గీ పులులఁ జట్టలు చీరి దుప్పులను తెక్క,లొక
లమ్ములఁ గ్రుమ్మి కూరాకువేసి,యమరఁ
జమరులఁ బట్టిపాలార్తు మిప్రడు, సామి
చూడుము నీకంట్ల సత్తు వనుచు.
పారం ౪ ౧ ౯౦.

౫. ఉపేక్షించు

వ. అట్టియెడ నీ కొడుకు గురునిం గదిసి యుతని
కిట్లనియె.

గీ పట్టిపాలార్చదరు మీరు పాండుసుతుల, నీవు భీష్ముండు నలిగిన దేవతలకు, నైన మార్కొన వచ్చునే.. భార భీష్మ. ౨. ౧౮౦

౬ ఎక్కువగా విమర్శించు

సీ పసిబిడ్డ నేఁమి పట్టిపాలార్పంగఁ దగవు గాదని యేల తలఁపఁ దయ్యె కాశీ ౪ ౨౬.

వ్యవ. ఆమాటకే అంత పట్టిపాలార్చద వేల

పాలావు. వి (పాలు² + ఆవు) ఎక్కువగా పాలిచ్చెడి ఆవు, పయస్విని (శ ర)

పాలాశము. సం విణ (అ ఈ అ) ౧ పలాశవికారమైనది, మోదుగుది (కోల మొ) ౨ పలాశముయొక్క అవయవమైనది ౩ ఆకుపచ్చనిది ౪ పలాశసంబంధి,వి అ పుం ౧ ఆకుపచ్చన ౨ తమాలపత్రము, చీకటిచెట్టుఆకు, హరిద్వర్ణము

పాలాశషం(ఖ)డము. సం వి అ పుం మగధదేశము

పాలాసత్రాళ్లు. వి బ అశ్వబంధనరజ్జువు (గుఱ్ఱము కాళ్లు కట్టెడిత్రాళ్లు అని శ ర)

సీ ..కైజా పొరు యన హయశిక్ష కంపనము వెలయఁ బాలాసత్రాళ్లన బంధరజ్జువు లొప్పు ఆం భా ౨ ౨౦౦

పాలి. సం వి ఇ ఈ స్త్రీ ౧ చెవికమ్మ, ఖడ్గలతాగ్రము ౨. అశ్రి, అంచు; కోణము ౩ శ్రేణి, వరుస ౪ అంకము, గుఱుతు ౫. ఎల్ల, హద్దు ౬ ఉత్సంగము, ఒడి ౭. ఛాత్రాదిదేయము, గురువధ్యయనకాలమున విద్యార్థిని భోషించుట ౮ యూక, పేను ౯. పోటు, మీనములుగల యోఁదుంది ౧౦ ప్రశంస, పొగడిక. ౧౧ వంకెన ౧౨ చదరపుకొలను. ౧౩. ప్రస్థము, కొండచఱుత్తము ౧౪ పరిధి. ౧౫ ప్రదేశము. ౧౬ కత్తిపిడి, దాపు (శ. ని.)

వి. ఈ. స్త్రీ. ౧ స్థాలి. ౨. ఆఢకన్య. ౩. ఒక విధమగు శాకా. (వై ని.)

పాలించు. సం స క్రి ఏలు

మ. ధరణీచక్ర మవక్రవిక్రమ కళాదర్పం బెలర్పంగ స్వైర్పరిరైయై నిర్మలసత్య ధర్మనియతిం బాలించె... మార్కం ౧ ౧౪౩.

పాలిం(డులు)డ్లు=పాలయిండ్లు. వి బ (పాలు² + ఇండ్లు.) స్త్రీ స్తనములు

సీ పసిఁడికుండలఁ బోలు పాలిండ్లభరమున సన్నపు గౌఁదీఁగ జలదరింప కాశీ ౧ ౩

సీ ఏ వీటిసతుల పాలిండ్లపై గంబూరనవహారములు చిప్పకవుచుమాన్ను. ఆము ౨. ౩

ద్వి ఎనయజక్కవలు పాలిండులు గాఁగ ద్వి హరిశ్చ ఉ ౨౬ వీర ౧. ౧౭౫

పాలిందము. సం వి అ పుం కుందురుకము. నల్లతెగడ, కాలమేషిక. ‡

పాలింది. సం వి. ఈ. స్త్రీ నల్లతెగడ, కాలమేషిక ‡

పాలింపించే. సం స క్రి పరిపాలింపఁజేయు.

క. క్రమమున సమస్తరిపులన్, సమరమున జయించి యగ్రజన్ముని మాన్యున్, విమలమతిన్ ధర్మాత్మజుఁ బ్రమదమునన్ విశ్వమెల్లఁ బాలింపించెన్ మార ౭. ౧౯౩

పాలింహిరము. సం వి స్త్రీ మండలి సర్పవిశేషము

పాలిక. వి అంతర్వారణ శరావము, వివాహాదులందు నవధాన్యములు మొలపించునట్టి మట్టిమూఁకుడు.

సీ. పాలిక జాజాల పాలిక జాఁగను నంతర్వారణ శరావాఖ్య దనరు. ఆం. భా. ౨. ౧౭౯.

పాలిక. సం. వి ఆ. స్త్రీ. ౧. పాలించు స్త్రీ ౨. కర్ణపత్రము, చెవికమ్మ. ౩. కత్తిలోనగు వాని పదనుగలయంచు. ౪. పెరుగుపెన్న లోనగువానిని గోయుకత్తి.

పాలికాఁపు. వి పాలేరువాఁడు

వ్యవ ఈవాఁడు మాపాలికాఁపు పనిలోనికి రాలేదు

విశే—(పాలు² + కాఁపు) భాగస్థుఁడు, భాగస్వామి (శ ర)

పాలికుఁడు. సం విశే (అ ఆ అ) ౧ పాలకుఁడు ౨ రక్షకుఁడు ౩ ముఖ్యుఁడు ౪ పూజ్యుఁడు వి. అ పుం. రాజు (శే ని)

పాలిచేట్టము=పాలికాఁపు. (√పాట¹) (శ ర)

పాలితము. సం విశే (అ ఆ అ) ౧ రక్షితము ౨ నిర్వర్తితము, తప్పక అనుష్ఠింపఁబడినది వి ౧. ఒకానొక దేశము ౨. శాఖోట వృక్షము

పాలిపోవు. అ క్రి (పాలు²) రోగాదులచే ఒడలు తెల్లవాఱు

వ్యవ దీర్ఘరోగముచే వాని దేహము పాలిపోయినది.

పాలియగాఁడు=పాళెగాఁడు.

(కాలఁదిసైన్యమునకు నాయకుఁడు, సేనానాయకుఁడు)

చ. కూరకా, గవులఁ జిల్లరల్ చలుపు రక్కసి
పాలియగాండ్రఁ గొట్టుచున్. కువల ౩ ౪

పాలియము=పాళెము దండువిడియు చోటు, సేనా నివేశము

ఆ. శితనగముఁ జేరి శృంగారవనముల, యందుఁ
జేసి పాలియంబు దిగిరి పార్వ. ౨. ౧౪౪

పాలిలము. సం విశే. (అ ఈ. అ.) తిలచూర్ణవికారము, నూఁబిండితో చేయఁబడినది. (పిష్టకము, పిండివంట.)

పాలివాఁడు. వి. (పాలు¹+వాఁడు) ౧. జ్ఞాతి.

గీ పొట్ట క్రొవ్వున నివ్వు దప్పుదమి యేని, కడిమి
రొమ్మెఁగియు పెఱుఁగవు గాక నీవు,
పాలివాండ్రకొ పదునాల్గులోకములకు, పాలను
మేపరు అతనిచే బలిని తుదకు.

అచ్చరా. ము. ౫౧.

౨ పాలేరువాఁడు. (శ. ర)

-విశే - భాగస్థుఁడు, భాగముతీసికొనువాఁడు; శత్రువు

గీ నీవు శుశ్రూష చిరకాలనియతిఁ జేసి, తేను
వృద్ధుండనైతి నా కింకఁ దపము, వలవ
దయ్య రాజును బాలివాఁడ రయ్య, తేమి
సేసిన ఫలములరయుడ నృపాల

భాగ ఆశ్ర. ౧. ౩౮

ఉ...ఈ, గంధవహాత్మజాది కృతకార్యులలో
నొకపాలివాఁడనై రామా. ౬. ౯౯.

శా...ముప్పేర నివ్విధంబునన కోల్పోఁ బాలి
దై నొంచె వడి, దైవం బిప్డు చతుర్థగర్భ
మిటుమీఁదం బొడ్డు లాచాలికిన్

హర ఉ. ౫ ౫౫.

పాలీవతము. సం వి అ. పుం కాండ గోస్యమగువృక్షభేదము. (ఇది పేడ పూసినముక్కలు నాఁటఁగా మొలచినవి.

పాలు¹. వి దే (బ పాళులు, పాలులు, పాళ్లు. ౧. దాయభాగము

ఉ. పాండుని యగ్రనందనుఁడు పాలడుగం దగ
నీఁడ యేని మా,కొం దన పేల ..

భార ఉద్యో. ౨. ౧౩౪

క పాలు గలవాఁడు మన కాక, జాలి యింటికి
తానా కారసానకు వచ్చెన్. ఆము ౩. ౩౨.

క. మాతండ్రియ పాళ్లలు నిర్ణీతములఁగఁ జేసి
చనిరి ద్వా. ౯. ౧౧౨.

౨. వంతు, భాగము.

సీ. గంగాసుతుండు శిఖండిపాలితనికి...పంథ భవుఁడు ధృష్టద్యుమ్నపాలు... భార ఉద్యో. ౨. ౨౯

చ స్ఫురదురుఘోరశస్త్రశిఖిఁ బూర్ణతరాముల బింబ మొక్కపాల్గరఁగ ననంగ నొప్పు శశి ఖండము... కు సం ౭ ౭౧.

సీ శశికవళోదరచ్ఛదపుఁజావడ లూరు చకచకఁ బిట్టి పాలికిఁ బెనంగ ఆము ౪ ౧౪౩ (ఇట సౌపమ్యద్యోతకము)
ఆం భా ౩ ౫౫

౩. వశము, లోఁబడు

సీ చిన్నిపాపని నలుఁగులపాలు పడఁగఁ బనిచి భార ద్రో ౨ ౧౪౮ మనుచ

క. బాలునిఁ గైకొని వసుమతి, పాలఁ బ్రియం బొంద నునిచి... దశకు ౬. ౮౭

౪. సన్నిధి, ఒద్ద; సముత్థము, ప్రోల

సీ...వను వను నాకిందు.. తప మెప్పఁ బలుపుచున్న నాతనిపాలికి .ఇంద్రుండు తా వచ్చి...భార. ఆది. ౩ ౨౩

ఆ బ్రహ్మచారి గురులపాల వసించి వేదమ్ము చదువవలయు ధర్మనియతి విజ్ఞా ఆచా ౧౯.

ఆ. నాఁడు జూద మత్స్యనరపతి సద్ధర్మవర్తి సుజనహితుఁ డవార్యబాహుబలుఁడు గాన నతనిపాల నందఱుఁ దగ,వైనపనుల నిలుచు టభిమతంబు భార. విరా ౧ ౬౪.

ఉ వచ్చినచెంచుపోఁడిఁ గని వేఁటవాఁడు నృపాలుపాలికిం, బొచ్చెము లేక తోకొనుచుఁ బోవఁగ విక్ర ౨. ౧౨౪

౫. పౌరుషము; బలము, శక్తి
(చూ. పాలుమాలిక)

౬. పక్షము, ఎడ.

ఉ. మీఁ డొకరుండె యుంక బలవిక్రమసంపద గల్గి పోరిలో, వాఁడిమిపొంపు మాపుగల వాఁడు సుయోధనుపాలఁ జేర్పు నీవేఁడిమి సూపి రూపడఁపు మీఁ పురందరపుత్ర .. భార. కర్ణ. ౧. ౬౭.

క. పాపకృతం బగుదుర్గతి, ప్రాపుఁ గనకయుండ నను బ్రబోధాధికలీలాపరిణతుఁ గావించితి, నాపాలిటివేల్ప నీవు నరసుతచరితా.
భార ఆర ౫. ౧౨౬.

ద్వి బసవబాలుండ నాపాలిలింగంబ, పండితా. పురా ౧౬౮ పా

-విణ.-అధీనము, వశము

ఉ. ద్రోణుఁడు భీష్ముడుం గృపుఁడు ద్రోణసుతుండును గర్ణశల్యులుఁ, బ్రాణము లా సుయోధనునిపాలివ యండ్రు...
భార ఉద్యో. ౧. ౨౯౯

క పరవశ మై మనము చెవులపాలిద యయ్యెన్
హరి. ఉ ౯. ౨౧.

క ఏల వెఱఁగంద నొకరుని,పాలిటిదే బుద్ధి వైశ్యబాలిక వినవే. కేయూర. ౨. ౬

౭ అర్హము, తగినది.

ఆ. ఎవ్వఁ డెఱుఁగఁబడిన నెఱుఁగంగఁ బాలివి, దైవరహస్యమ్ము లవియు నవగతంబు, లగుట యీపరాశరాత్మజుఁ డాశ్రిత,కోటి కర్థిఁ గృష్ణుఁ గుఱిచి చెప్పె
భార అను ౪. ౧౬౬.

ఉ అయ్యదిపోకచెక్కు .నవ్వఁగఁ బాలు రాగవమునం బడఁ బాలును విందపాలు పై.
మనుచ ౩. ౧౩౫

సీ. మనుజబాదిస్వేదములిన వస్త్రాదులు దాల్పఁ బాలివిరొ మందారతరులు
ప్రభా. ౧. ౮౩

౩ అవశ్యకము.

క. విను మనుజాన కెవ్విధమునఁ, దనచేసిన సుకృతదుష్కృతంబులు పొలయుం, దన కనుభవింపఁ బాలివి .. భార. అర. ౪. ౧౮౨.

జా: పాలాడు, పాలారుచు, పాలికాఁపు, పాలిచుట్టము, పాలివాఁడు, పాలుకొలుపు, పాలుగొను, పాలుపడు, పాలుపఱచు, పాలుపుచ్చు, పాలుపోవు, పాలుబాస, పాలుపెట్టు, పాలుసేయు, ఇం.

పాలు². వి. ఐ (సం పయః. క హాలు త. పాల్.) ౧ క్షీరము.

(దీని నొకకవి ఏకవచనముగాఁ బ్రయోగించినాఁడు)

ద్వి...కొడుకుఁ, బా యని యక్కునఁ బట్టి
పాలిండ్ల, నొత్తి
ద్వి హరిశ్చ. ఉ ౨౦౩౨

గీ పాలఁ బుట్టినమాత్రాన మేలిగుణము, లేదు
నీ కెల గల్గు నోనీరజారి. మనుచ ౩ ౪౧

సీ...పోసనాల్ పాలు నాఁ బొల్చు బహుళ,
క్షీర మగు .. ఆం భా. ౭. ౨౫౮.

౨ పత్తిమొదలగు చెట్లయందుఁగలిగెడి తెల్లని రసము; రసము (శ ర)

(చూ. చెఱకుపాలు)

—చిదిమినపాలువచ్చు = మిక్కిలి మార్దవముగు; దయారసముతో నిండు

గీ ..ఒడల్ చిదిమినఁ బాలువచ్చు, అతఁ డిది
కార్య మని నిశ్చయంబుసేఁత నాయభా
గ్యంబ యొండొక చేయుచేత
నిర్వ. ౯. ౨౨

—పాలఁజల్లిన నీరుంబలె = ఎరమఱిక లేనట్లు

క తలలోపల నాలుక పూ,సలలో వారంబుఁ
బాలఁజల్లిననీరుం, బలె వెలి రొయుఁగక...
పాండు ౩. ౫౯.

పాలవంటికులము = స్వచ్ఛమైన కులము, అకలంకమైన వంశము.

గీ. కాఁపుఁగోడలు కంటంత కాఁపురంబు,
పాలవంటి కులంబుఁ గాచ్చెఱచి యుతెల,
పాండు. ౩. ౮౧.

ద్వి. అలయల్ప సుఖమునకై పాలవంటి, కులము
మాలఁగఁ జేసికొని మసుచుంట. ద్వి. హరిశ్చ
పూ. ౧౩౫౫. కాం. ౩. ౭౭.

పాలలోఁబండ్లుపిసుకు = కీడు గలిగించు, అనిష్టమును గలిగించు.

పాలలోఁ బండ్లు పిసుకఁగాకే పాలు విఱిగి పోవును.

సీ గడ కే దనఁగ దేవకీదేవి బలఁగఁ జొప్పినఁ
బాలలోఁ బండ్లు పిసికి రమ్మ
ఉ. హరి ౫ ౨౭౦

పాలేటిచూలి = లక్ష్మి.

సీ. పాలేటి చూలి దైై యాలగాపరి యయి,
తద్దయు మేల్వాడు ముద్దరాలు.
అచ్చ. భా. ౧. ౫

(ఇట్లే పాలేటిరాచూలి, పాలేటి రాచకన్నియ. ఇం)

సీ ఏ సుందరాంగి పాలేటిరాచూ లన నమృతం
బుతోఁగూడ నవతరించె బ్రహ్మో. ౧. ౪.

క పాలేటి రాచకన్నియ, మే లారెడు చూపు
లెక మిడుమిడు కంచున్, జాలిం బురపురఁ
బొక్కుచుఁ, దూలిరి రక్కసులు కీడు
దోఁచిన నధిపా. భాగ. ౮ ౨౯౦.

పాల ముంచినను నీళ్లను ముంచినను = రక్షించినను శిక్షించినను.

ఉ. నీ విఁకఁ బాల ముంచినను నీళ్లను ముంచిన
మే లటంచు నిా, లావిరిఁబోణి కన్నుఁగవ
కాశ్రితవృత్తి వహించి...చం. రా ౩ ౪౮.

సా : పాలలోఁ బడిన బల్లివిధంబున.

చ . ఉమ్మలికంబునఁ గొంతి యుంతమున్, బడు
గయి పాలలోఁ బడిన బల్లివిధంబున నుండ
కుండునే. భార. ఉద్యో. ౩. ౧౩౫.

జా: పాలకు, పాలకడలి, పాలకప్పు పాలకూడు, పాలకోడిగా, పాలగార. ఇం.

పాలుఁడు. సం విణ (అ. ఆ అ) రక్షించువాఁడు, కాచువాఁడు ఉదా: గోపాలుఁడు, నరపాలుఁడు.

పాలుకము. సం. వి. అ పుం సూపము (శే ని)

పాలుకుఁడు. సం. విణ (అ ఆ. అ) సూపకారుఁడు, వంటవాఁడు వి అ. పుం అధ్వర్యుఁడు (శే. ని)

పాలుకొలుపు స క్రి. (√పాలుకొను)—పాలుగొనఁజేయు—పంచిపెట్టు

సీ ఏపరాత్పరు దివ్యరూపానుభావంబు భాగం
బులకు మేలు పాలుకొలుపు
కృ శతకం పీఠి ౯౪

పాలుగాఱు. అ క్రి. (పాలు² + కాఱు)
౧ పాలుస్రవించు ౨ మృదువగు

సీ పాలుగాఱుచుఁ జంద్రుమేలు గానఁగ
నొప్పు మోహనంబగు నగుమోముగోము
వాల్మీకి ౩ ౧౧౯

పాలు(ల్)గొ(గొ)ను. స క్రి (పాలు¹ + కొను) పంచుకొను, విభాగముచేసికొను

ఉ ఆదిమశక్తియైన తుహినాచలరాజతనూజ
వోశివము, తైదువయై నిశేశ్వరునియర్ధశరీరము
పాలుగొమ్మ శైవ. ౬ ౧౪

సీ ఎత్తిపాల్గొనిరి శచీంద్రునంటివానిఁ గల
గుండుపెట్టిరి కలశవార్ధి శైవ ౭ ౮౧

క మనుమలు తాతధనము పాల్గొన యోగ్యతి
గల్గి పంచుకొనుచోఁ దమకున్, జనకులు
పెక్కండ్రైనను, జనకులయంశములు
గొనుట సద్ధర్మమిలన్
విజ్ఞా వ్యవ ౧౩౪

పాలుసు. వి (√పాలు²) పాండురోగము, తెల్లఁబడుట

సీ. పాలుండు కాఁగఁ బాండువు విలసిల్లు.
ఆం భా. ౨. ౧౨౮

పాలుప(ల్ప,వ)డు. అ క్రి. (√పాలు¹
౧ లోనుకొను, సిద్ధపడు.

గీ ఓరి ప్రత్యక్షముఖ్యప్రమైకసిద్ధ,బహు
విరుద్ధార్థములు చెప్పఁ బాలుపడిన,యట్టి
వేదాంతమే శాస్త్ర మరయ్యొ సీని, బాధమ
మది చేసినపాప మేమి ప్రబోధ. ౨ ౭

ఆ కమలలోచనుండు ఖలుల శిక్షింపంగఁ
బాలుసేయ నీవు పాలుపడితి,వి .
భాగ. ౯ ౧౩౩

. . . పరిఘూ,కారములు కందమూలోద్దా
ములకుఁ బాలుపడెఁ గదా నీకరముల్.
హర ౮ ౧

సీ పాఱుఁడ నని పట్టపగలు నట్టేటిలోఁ బలుఁ
చేఁతలకుఁ బాల్పడినవాని. విప్ర ౪ ౪౪

క అల్పముల కేమి కృతసం,కల్పుల మై యడ
గఁద్రొక్కఁ గలరొ లేమో,పాల్పడి
గమ్మనుమా యల,కల్పాంతము నాఁటిరేఁ
గాడ్పుల నిటకున్. రామా ౮ ౪౦

చ పలుమఱుఁ దప్పులే పెకకఁ బాల్పడి
యుండుటగాక దుష్కృతుల్, తెలియఁగ
జాలు పొట్ను రసదీపకకావ్య కళారహస్య
ముల్ కవిరా ౧ ౧

౨ కలుగు, సంభవించు

క నృపధర్మవైశ్యధర్మము,లపాపకర్మములు జీ
నాభావముపా,లుపడినబ్రాహ్మణునకు
భార శాం ౫ ౪౯౩

గీ కులము పెల్లను బొలియింపఁ గుత్సితంపు
బ్రదుకు వచ్చెరా యనువగ పాలుపడఁగ
బ్రమద మొసఁగుడు దైత్రిలోక్య రాజ్యమై
భార శాం ౧ ౪౫

ఆ. ఎచట నున్న పెచటి కేఁగిన నీపాద,పద్మ
భక్తి మాకుఁ బాలుపడును, గాత మహా
యగుదు...రాము... అధ్యా. ౧౭. బా
(స్వాధీనమగు. అని శ. ర.)

౩. వశమగు, అధీనమగు

... ప్రోవఁగ బెంచునీకపాల్పడినదికర్ణసాదలఁ
భారతసంహితవిల్చుచాడ్పునన్.
పాండు. ౩ ౩౭.

(నీకే చెల్లినది అని భావము)

౪ అర్హమగు, తగు

సీ. ఈరైవతకశైలచారుకూటవిటంకకేలి కిం
కవ్వాతె పాలుపడునో పారి. ౧. ౧౩౧.

సీ. క్షితిశిరోభూషావిశేషనిర్మితికిఁ బాల్పడుపడి
యచ్చుల ట్లడుగులు దగ
పాండు. ౧ ౧౨౧

౫. సమర్థుఁడగు, శక్తుఁడగు

౬ బలి నాకనిఁ జెప్ప నేటికి,బలవంతుల నెల్ల
నోర్వఁ బాల్పడినాఁ డా, జలరుహనా
భుఁడు లోకంబుల నతనికి నెదురఁ జాలు
పురుషులు గలరే హరి ౬ ౧౦ ౧౯౫

పాలుప(ల్ప)టుచు. స. క్రి (√పాలుపడు)
పూనఁజేయు సిద్ధపడఁజేయు

సీ. మాధవస్మరణంబు మాన్పి లౌకికాదిపర
నంబునకుఁ బాలుపఱుపకేని
విప్ర. ౨ ౭౪

గీ అర్హలక్షణసంపన్న మైనహయము, భూప్ర
దక్షిణసంచారమునకుఁ బంపుభట్టిఁ దద్ర
క్షణమునకుఁ బాలుపఱుపు.
విక్ర. ౫ ౯౩.

పాలుపుచ్చు. స. క్రి (√పాలుపోవు) ౧ (పాలుపోఁజేయు) విభాగించు. (శ. ర) ౨. నిర్ణయించు.

ద్వి. పాలును నీళ్లు నేర్పఱిచి యారెంటిఁ, బాలు
పుచ్చిన మీఁద బాధింపు మనుఁడి.
ద్వి. శ పా. ౪౯ పా.

పాలుపోవు. అ. క్రి. (√పాలు¹) పాళ్లగు, విభక్తమగు.

గీ. అసురులకు దేవతలకు నయ్యవసరమునఁ,
బాలుపోకుండ నవ్వ డప్పద్మనయన,
యుభయవాదులు గూడి యయ్యుత్పలాక్షి,
పాదపంకజములకును బంటు లైరి
హర. ౭. ౧౦౫.

(ఋశ్యమూకపర్వతవర్ణనము) — ద్వి బలభేది
మొదలుగాఁ గరగు దేవతలు, కలయు నంబుధిఁ
ద్రచ్చి కన్న వస్తువులు,పనివడి తమలోనఁ
బాలుపోకున్న,వని చితో...దీనిపై ననఁగ
రం రా. ఆర ౧౯౪ పా ౧౨ పం

౨. నిర్ణీతమగు (బ్రౌ., శ. ర)

(వ్యవ.) నాకది రొటుచేయుటకును పాలుపో
లేదు

పాలుబోన. వి (√పాలు¹) ఉభయరాశి రైన అంబారములో కాఁపువానికిఁ జేరవలసిన వర్తన ధాన్యము. (శ ర, బ్రౌ)

పాలుమా(ల్మా)లిక = పాలుమాలిక. వి సోమరితనము. (శ. ర, బ్రౌ)

పా(లుమా)ల్మాలు=ప్రాలుమాలు. అ క్రి ౧. ఆసపడు, కక్కుఱితిపడు.

రగడ పాలుమాలి నృపాలునకు వనపాలు
లిడుసులుపాలు డాచెను
చంద్రా. ౪. ౨౩౪.

గీ. వానిఁ బోలినవెఱ్ఱినీటుకాని నాకని. క కని
పాలిపోవని మగవా,లిని గూర్చెద నీకుఁ
జాలలేవడిఁ బాల్మా,లినయది యనుచుం
బిలిచిన... శుక. ౧. ౪౪౨

మ రమణీబృందముఁ జూచి వాయుజలపర్ణ
గ్రాసు నాగాధిపుత్రముఖుల్ సైతము
పాలుమాలిరి పరోదధ్యాజ్యశాల్యన్నభో,
గములం గ్రొవ్వినరుల్ జితేంద్రియు లనం
గాఁ జెల్లునే. మల్లభూ. ౯౦. ౭౦.

౨. సోమరితనముపొందు, బద్ధకించు.

చ. అలసటలేక సద్గుణ మంతక తగ్గక
తొట్రుపాటునం, గలఁగక పాలుమాలక
వికారముఁ బొందక యాలసింపకం, దొలఁ
గక నిద్రమబ్బుగొని తూలక నిద్దఱు నేక
కాంక్షతోఁ, దలియకటారివానిబెడిదంపు
దుర్గం బొనరించి రంతయున్.

హంస. ౩ ౨౩౧

ఉ. కూలికి నూఱొ లంటి కిలకూరలకై పాల
మెల్లఁ జుట్టి పా, ల్మాలక యాత్మబంధు
జనులం దరియం జని ప్రాఁకటబ్బుకై, కూళ
తనంబునం బ్రభులకుం దమమర్దన మాచరించు
చున్. శుక ౨ ౩౬౩.

౩ లొంగు, వశమగు

సీ. పాలుమాలింపక పంచేంద్రియోద్వృత్తి నడఁ
చినకౌండిల్యానంతవాని చంద్ర ౨ ౪౮.

పాలువె(ప్పె)ట్టు. స. క్రి. (పాలు + పెట్టు) ౧ భాగించు, పంచు.

సీ. తండ్రి యీహాస్తగతం బైనయర్థంబు పెట్టి
వానికిఁ బాలుపెట్ట నేల.

పా. పంచ ౧. ౫౧౫.

వ .. కాకుం గామక్రోధలోభ మోహంబులకును
బెలుపేలు యధికారంబులు పాలుపెట్టెద నని
యొయ్యని యంటిని... నైష. ౪. ౧౩౪.

౨. నిర్ణయించు, స్థిరపఱచు (శ ˋ)

౩. నియమించు, ఏర్పఱచు

సీ. కోదండ్రగమి గూర్చుకొని దేవకీదేవి భక్తిఁ
గుంతి భజింపఁ బాలుపెట్టి.

జై. భా. ౩. ౭౧.

ఆ. పగఱలోన నొకనిఁ బాల్పెట్టు పెట్టుకాఁ,
దైన సమయఁ జూచి యరుగువాఁడ.

భార. కర్ణ. ౧. ౨౮౯.

పాలుషి. సం. వి. ఈ. స్త్రీ. భార్య, ఆలు. (వై. వి.)

పాలుసేయు. స. క్రి. (√పాలు¹) వంతుచేయు, నియమించు.

ఆ. కమలలోచనుండు ఖలుల శిక్షింపంగఁ, బాలు
సేయ నీవు పాలుపడితి, వైన నింకఁ బాలు
వాపన్నుఁ డైయున్న, తపసిఁ గావు మీవు
ధర్మవృత్తి భాగ. ౯ ౧౩౩

పాలూకుఁడు. సం. వి. అ. పుం. కింకరుఁడు.

పాలూరము. సం. వి. అ. న. రక్తోత్పలము, ఎఱ్ఱ కలువ (శే. ని.)

పాలూరుఁడు. సం. వి. అ. పుం. దూత. (శే. ని.)

పాలెలు. వి. బ. పిల్లల మొలత్రాటియందలి వెండి బంగారముల బిళ్ల (శ., ౬ ప్రా.)

పాలెము = పాళెము¹. వి. ౧ పరివారము, సేన

గీ. పాలె సేమని గిరిఁ జూడఁ బదరి యంపువార
మడికాఁడుల కొనిపాఱె మిదుగొ.

పార్వ. ౨. ౪౦.

వ. రాజవాహనుపాలెంబుఁ దివియించెద నని
చలము పట్టి... రా. వి. ౫. ౨.

౨. సేనానివేశము, దండువిడియుచోటు.

గీ. బంటు సెలుఁగవు గాసమి మ్మంటెఁ గసరె,
దవసరము వచ్చె మముఁ జూడు మనెడు
వారు, వైరి మగధేంద్రుపాళెంబునందు రిపులు,
డాసి చేవాసి యెలజాలుఁ జేసిరపుడు.

రా. వి. ౫ ౫.

౩. చిన్నయూరు, చిన్నగ్రామము.

ఉదా: రావులపాలెము, వాదపాలెము.

పాళెంబులుండు. అ. క్రి. (√పాళెము) కావలి యుండు.

సీ. పాళెంబు లున్నట్టి భటయోధవరావళిఁ గిట్టి
మూర్చాగమందఁ గీటడంచి. హై. ౩. ౨౪.

పాలెముండు. అ. క్రి. (√పాలెము.) కావలి యుండు, కాఁపుండు.

సీ. పండువాపురకాణి పావడం బిచ్చినక్షేత్ర
ములు వీథిఁ బాలెముండు భీమ ౧ ౩౮.

ఉ. నందివినాయకాదిగణనాథులు గూడిధృతా
స్త్రశస్త్రులై రొండలు పాలెముం
దురు మహీధరకన్యకు సావధానులైనంది
వినాయకాది గణనాథులుగూడి ధృతాస్త్ర
శస్త్రులై యందలు పాలెముందురు మహా
ప్రభునీటికి దక్షవాటికిన్ భీమ ౩ ౭౬.

ఆ పాలెమున్నవారిపై నొల్కి బూడిదమందు
చల్లి. ద్వా ౧౦. ౧౨౧

పాలేరు=పాలేరువాఁడు. వి. (పాలు¹+ఏరు¹) పేఁడిపాలికిదున్నెడుమదఁకవాఁడు. (శ. ర.)

ద్వి. ఏకేశ భూమి పాలేరులు గలిగి,కూర్మి సస్యంబులఁగూడి రహించు.
ద్వి నల ౧ ౨౩౦

పాలేరువాఁడు = పాలేరు. వి (√పాలు¹) పేఁడిపాలికి దున్నెడి మదఁకవాఁడు (శ. ర.)

పాలేఱు. వి ప్రా. (పాలు²+ఏఱు²) ౧ కాంచీపురప్రాంతమందలి ఒకానొకనది.

క... మూఱుకేరి కలహంసీమండలతాండవఖండన,
పాండిత్యంబునఁ దనర్చుపాలేటిదరిన్.
పరమ ౪ ౨౨౩

౨. పాలసంద్రము.

దండకము తొల్లేఱులు నేఱులుం గూడి
పాలేఱు నే ద్రచ్చుచో. నీలా ౨. ౪౧.

గీ. అట్టిదంతులారి,కొలఁకుపాలేటి నిండుజాబిలి
యనంగ. అచ్చ. రా. బాల. ౧౧.

పాల్లకుఁడు. సం. విణ. (అ. పల్లికా. అ.) పల్లెయందుఁబుట్టినవాఁడు, పల్లెటూరివాఁడు, జానపదుఁడు.

పాల్లవ. సం. వి. ఆ. స్త్రీ. పల్లవములతోడియాట.

పాళ. వి. (క పాళై) పోఁకలోనగు చెట్లయొక్క కప్పడిప్పతోఁగూడిన పూలగుత్తి.

రగడ పాళ కల్లది పోఁకఁ బ్రాఁక బందము
డాగియు,వాళి యది దిగజాఱునట్టిదందము
నగిరొ మనుచ. ౩ ౭౪.

(౨) ధాన్య విశేషము.

మ. సారిదిం చేర్చినతీఁగమల్లియలు ఖర్జూరంబులు
న్పువ్వుమం,జరులు న్మామిడిగుత్తులు న్గురు
మము ల్పెంపెంగలు న్పచ్చగ,న్నెరులుం
బాళలు గల్గి రాజపుఁగాంతిం దారు
మునిన్నాపి చేలరుదార న్నగుఁ బూపుఁ
దోఁటల బలాకానీకదంభంబునన్.
ఆము. ౧. ౬౬.

(ఇది రెండర్థములకు నుదాహరణము.)

పాళము. వి (సం ఫాలమ్, పారమ్, క పాళ, త. పాళం, మ. పాళం)

౧. (బంగారుమొదలగువాని) ముద్ద

ఉ. పాళము మీఱు పెద్దపెదపాళములై బలి
తంపుఁగాఁగులన్,మూలుగుచున్న ప్రాఁబసిఁడి
ముంచి ధనార్థుల కిచ్చు
పాండు. ౪. ౨౧౧.

౨ సమయము

రగడ భామ కోయకు వేగపడి పూఁబాళఁ
బాళము గాదు నేఁటికి. పారి. ౪. ౧౬.

౩ విధము (శ ర.) ౪. (=పాళా) బంగారు. మొ. వానికడ్డీ. (శ. ర.)

౫. హద్దు, మేర, అవధి.

ఉ. భవత్తమాజనకు నే మొనరించినయట్టి దేమి
యూ, పాళము దప్పఁ గ్రొవ్వినయభాగ్యుల
కూరక యొద్యవచ్చునే. హరిశ్చ. ౫. ౫౧.
పాండు. ౪. ౨౧౧.

పాళా=పాళము. వి. (క పాళం)—బంగారులోనగువాని—కడ్డీ. (శ. ర)

పాళి. వి. (సం పాళికా.) ౧ జూదమాడెడు పలక

ఉ...ప్రాణివితతుల్ పారెడ్ పగల్ రేయి
ప్రాంచితలున్ లోకము లెల్లఁ బాళియను
గాఁ జేయూర్చు కాలంబు.
మల్లభూ. వైరా ౪.౨

చ. బలితపుఁబద్మజాండ మనుపాళి ఘటించి చట
మీఁద బద్ధకీవు లమెడిసారె లుంచి రహి
పుట్టఁగ నమ్మిహికందుబాహముల్,గల బలు
పాచిక ల్గాని   చవు ౧. ౯౭

౨. పారెలపోఁత.

గీ. సకలనుతమూర్తసాక్షమాలికలొ గుప్త, మనుజ
పాళులొ దేవసంప్రార్థనములఁ,బూను సెత్త
మ్ములో రాజ్యభూరిభరము,లిల సదాపాళ
వృత్తుల కేల సెపుడు   హ. స ౩. ౧౪.

పాళియ=పాళె. వి. ౧ జూదమాడుపలక
(శ ర.)

౨ పాత్రము, పళ్లెము

గీ తళుకుసద్వ్యాహమునకమ రేంద్రదిగ్వి, లాసవతి
పైఁడిపాళియఁబోవితెచ్చు పాదములొనాఁగ
రాగభూర్యోదయేందు,బింబ మునఁబొందుకి
రణాంబరంబు లెసఁగె. ప. సం ౭ ౧౧౨

పాళియము=పాళెము. వి (త పాళియ)
(శిబిరము, సేనానివేశము 1)

ఉ...భూ, ర్యావనిభృత్తటాటవుల నాఁటివిహుల్
మృగయా విహారముల్, చేవ దలిర్పఁజేయు
టకు శీఘ్రము పాళియ మెత్తి కుంభజ,
గ్రామముతాప్రతీరగిరికాననమధ్యమునన్ వసిం
చుచున్.   కాశ ౩. ౫౨.

శ. అప్పుడయుఁ జెల్లెలు బలె మన్నమెప్పుడు
నిరకఁ గూడియుంద మిద్దఱమును సాం,
పొప్పు వని కారు పాళియ, మప్పుడె యెత్తి
వడి నరిగె రిమరావతికిన్.
వాల్మీకి. ౩. ౧౩౯.

పాళీ1. వి. ౧. వ్రాసెడి యినుప కలముకొక్కు-
మొన (శ ర) కలమునకు కొనను తగిలించి
వ్రాసెడి యినుము మొదలగువానిముక్కు.

ఉదా: బంగరుపాళీ, ఇత్తడిపాళీ మొ.

పాళీ2. వి. ౧. జూదమాడెడు పలక. ౨. జూదము.

పాళీ3. వి మల్లయుద్ధ విశేషము

మ. జవసత్త్వంబులఁ మేలె సాము గలదే సత్రా
ణమే మేను భూప్రవరుం బోసన మి
మ్మనంగి వలెనే పాళీ లభీష్టంబులే
భాగ. ౧౦పూ ౧౩౩౧.

పాళీ4. వి. కాలనియమము

(వ్యవ) సప్తాహములో పాళీ లేర్పఱచుకొని
భజన చేయుదురు

జ. పాళీజ్వరము

పాళీజ్వరము. మి. వి. (√పాళీ4) కాలనియమ
మునుబట్టి తగులుచు విడుచుచు నుండెడిజ్వరము

గీ. కటుకరోహిణిఁ బనుఁబాలఁ గలయ మూతి,
కడుపునకుఁ బోసి యుడు లెల్లఁ గలయఁ
జమురఁ,దీటుఁ బాళీజ్వరంబులంతియు వసయు,
గరిఁటెకామరసంబునఁ గలిపి చముర
(చి కి. చి. ని.)

పాళె=పాళి, పాళియ, పాళీ. వి (సం
పాళికా) జూదమాడెడు పలక.

సీ పాళెయం చన కాలిఫలము పేరు
ఆం. భా. ౨. ౩౦౫.

పాళెగాఁడు. వి (√పాళెము) ౧. దొర,
ప్రభువు; సేనాపతి.

సీ. పాలుపొందుపండుకావలిపాళెగాంద్రకునున్న
దాడిమ మిచ్చి కుదురుపఱిచి.
చంద్రా. ౪. ౭౪

గీ. వఱుఁదరాయరచ్చలును గల్గి వచ్చె నెఱుకు,
పాళెగాఁ డొక్కఁ డా చంద్రభానుకడకు.
చంద్ర ౨. ౩.

చ. అనయము జీవకోటికి భయంబుగ దారులు
గట్టి కొల్లఁగై, కొన పెల విచ్చెఁ జోరులకుఁ
గూర్మిపరాంగనలన్ రమింపఁగాఁ, బనిచె
విటావలిన్ భువనబంధుఁడు శేనియరాజకం
బుచేఁ, దనరప మై చరించె వసుధాస్థలి
కటిపాళెగాఁడొగిన్ అని ౩ ౯

గీ. దొరలు మన్నీలు చెలులు బండుగులు జెట్లు,
బంట్లు కబ్బంపుఁగూర్పవు లావెగాండ్రు,
గడనచేడియ లాడిగేల్ గాణ లాజ్ఞ, బాఁప
నయ్యలు దీర్పరు ల్బలసి కొలువ
నీలా ౧ ౪౯

పాళె(ము)పట్టు. వి (√పాళెము) దండునివసిం చెడిచోటు, నివాసము

మ. గురుఁ డాచార్యుఁడు ... స్వర్లోకము
పాళెపట్టు ద్విరదం బైరావతం బిట్టియ,
చ్చెరు వౌపాధన ముండియున్ మఘువుఁడు
మల్లభూ నీతి ౭౧

చ. కవి వచియించె రాక్షసనికాయ్యము గాఁగల
దంచు, దండకాటవి యటు గాన నిల్వ
మచటన్ బదునాలుగువేలరక్కసుల్, భవ
దనుజన్ములన్ గొలువఁ బాళెముపట్టొకచో
రహింప నీ,యవరజ దీని శూర్పణఖ సారసి
కొంచు పమాదరంబునన్
ఉ రా. ౪ ౧౦౯.

సీ. కమలాకరములు పాళెముపట్టు కొసఁగద
నెంచుఁడీ నాదన నంచలార
చంద్రా ౪ ౯౨. (చి ని. పా.)

పాళెము=పాలెము. వి. ౧ పాళెగానిపట్టనము.
(శ. ర.)

౨. చిన్నపట్టనము; పల్లె.

వ... పరిక్రమించి నెలిపాళెంబుకట్టగడపటఁ
గటకారు కుటీరవాటికం బ్రవేశించి.
క్రీడా. ౬౫

౩. పట్టనము, పురము.

గీ. మింటిపాళెంబు లేర్చుముక్కంటిహూవు,
గతినిపాతితకోహిణస్కంధుఁ డనిల, మాన
పాతితవేగసంపద్ఘనుండు,తార్క్ష్యుఁ డేతెంచె
దానవధ్వంసికడకు. పారి ౨ ౮౧

ద్వి. అలంబు సేసి పాండ్యావనీపాలు,పాళెంబు
డాసి కద్బాలికావణుల,మొఱపెట్టఁగాఁ
దనమూఁక లచేత,. నెఱపట్టి తప్పించి చెలఁగ
నాపట్ల రఘునా ౪. పా.

సీ. మూఁడుపాళెములు తెంపున గెల్చి పాదలు
జాబిల్లికాలువు వేల్పుబీర మెంత
యయా ౧. ౭౩.

౪ దేశము.

ఉ. డెబ్బదిరెండు పాళెములు రీవిఁ దలిర్చు
సమస్తదుర్గముల్ జొబ్బిలు
హంస ౧. ౫౨.

౫ దండు, సేన

చ. అద యిదె వచ్చె వచ్చె నరసాధిపుడాడి
యటంచుఁ బాళెముల్,బెదరి బరీదుఁ డేగు
నెడఁ బెంపఱి ఖానులు వెన్కముందుగాఁ,
గదిసి. నరస. ౩. ౧౨.

మ. ఇది యేపో మనపాళె మెల్ల వగ నట్టిట్టై
వెతం జెంద నిన్నదిలోన న్నివనయ్యె నాఁడు
మొఱ శుక. ౧ ౩౭౭

౬. సేనానివేశము, దండువిడియుచోటు

సీ. కేలను పాళెము విడుపట్టు విడాయ విడిది
యం,చనఁగ నివేశ మొప్పు.
ఆం. భా. ౨. ౧౯౪.

అ. ఇట్లు పైచి దాన నిలమీఁద దనుజాండు,
దిమ్మదిరిగిపడుటఁ దేటి చూచి, యసుభవింపు

చేసినంతయు నని పాళెమునను మరలి విభునిఁ గని భజించె.

రామా. ౭. ఉత్త. కుమల ౧. ౧౦౭.

౭ రాజగృహము, దివాణము

క కుంభోద్భవుపాళెమున ని, కుంభు దివాణమున భృంగి కులపతి గాఁగాఁ, గుంభోద్భవువగఁ ౩౩గిరి,శంభుని కింకరులు గర్వాంగంధమునన్

హర ౫ ౯.

౬ చోటు, వాసస్థానము

చ కలువలమేలికందువలు కామునికియ్యపుఁ బాళెముల్ వియోగులఁ బలఁకించువేళలు

భాగ ౧౦ పూ ౯౨౨

రగడ వేంకటశైలము విగతికరాళము, వేంకటశైలము విష్ణునిపాళెము ప్రబంధ ౩౯.

౯. కావలి, కాఁపు చూ పాళెముండు

జ పాళెగాఁడు, పాళెపట్టు, పాళెముండు, పాళెముడిగు, పాళెమువెడలు

పాళెముండు. అ క్రి (√పాళె ॥) కాఁపుండు,

సీ పండువానరకాణి గావదం బిచ్చినభద్రేభములు వీథిఁ బాళెముండు ౧ ౩౫

పాళెముడిగు. అ. క్రి. (√పాళెము) దండు విడియు.

క. ఈలీల పెండిమలకడఁ, బాళెముడిగి

ఉ. రా. ౪. ౧౪౭.

సీ. పాళెంబుడిగి యొక్క పజ్జ నిల్వకమున్న కూఁచిచేసినవాఁటి గుండెదిగులు

రా. వి ౨ ౭౯

వ. ఇవ్విధంబున రఘునాథుండు పాథోనిధిం దాఁటి .సువేలనగంబునఁ బాళెంబుడిగిన ..

దశా ౬. ౧౧౬.

పాళెమువెడలు. అ. క్రి (√పాళెము) దైత్ర యాత్రకు బయలువెడలు.

రగడ పచ్చబింటిదొర పాళెమువెడలెగా,కెచ్చ నూర్చి కడు విరహిణి బెదరెగా.

బహు. ౨. ౧౩.

పావంచ. వి మెట్టు, సోపానము (శ. ర., గ్రా —"పావంచా" అని వా)

పావకము. సం విశే (అ విశే అ) పవిత్రము చేయునది, పరిశుద్ధము చేయునగి, శోధకము— వి అ పుం ౧ నిప్పు ౨ వైద్యుతాగ్ని, మెఱుపునిప్పు ౩ అగ్నిమంథము, నెల్లి † ౪ చిత్రకము, చిత్రమూలము † ౫ భల్లాతకము, జీడి † ౬ విడంగము †. ౭ రక్తచిత్రకము, ఎఱ్ఱచిత్రమూలము † ౮ కుసుంభము, కుసుమ † ౯. మూఁడు అను సంఖ్య. న - సోమపానము. (వై వి)

పావకాత్మజుఁడు. సం వి అ పుం ౧. కుమారస్వామి ౨ సుదర్శనముని

పావకి. సం వి ఈ. స్త్రీ ౧ అగ్నిభార్య ౨. సరస్వతి

ఇ పుం ౧ కుమారస్వామి ౨ సుదర్శనముని

పావకుఁడు. సం వి అ పుం ౧ వరుణుఁడు. ౨ సూర్యుఁడు

పావకోడు. వి (పావలు + కోడు—౩ పావకోల్) పాదుక.

సీ పావాలు పావలు పావకోళ్లనఁ జెల్లుఁ బాదుకాభిఖ్యలు

పాం. వి. మాన. ౪౪.

గీ. అలరు పావాలు పావకోళ్లనఁగ గొడుగు,
పావ లనఁ బావ లనఁగను బాదుకములు,
దనరు .. ఆం. పద. పరి. ౧౦౪.

పావటీలు. వి. బ. మెట్లు, సోపానములు. (శ ర., గ్రా)

పావడ¹. వి. (క. పావడ, త. పావాడై, మ. పావాడా).

౧. స్త్రీలుకట్టుకొనెడు వస్త్రవిశేషము, అంగదట్టము, గాగరా.

సీ. లంగి,యన నంగదట్ట మం చనఁ బావడ యనంగ యోషాంతరీయ మై యొప్పుచుండు.
ఆం. భా. ౨. ౧౫౭.

చ. తొడవులు పుచ్చి నిర్జరవధూటులు పేలుపు ద్రాని చీనిపావడలు ధరించి...
పారి. ౪. ౨౭.

సీ. శశికదళోదరచ్ఛదపుఁబావడ లూరుచకచకఁ బట్టి పాలికఁ బెనంగ.
ఆము. ౫. ౧౪౩. చంద్రా. ౪. ౨౩౯.

౨. ధౌతవస్త్రము

సీ. బంగారుచెఱఁగులచెంగావిపావడ నొయ్యనొయ్యనఁ దడి యొత్తి నొసఁటి
వరాహ. ౯ ౧౩౯

చ. చెలికి మెఱుంగుఁబావడలచేఁ దడియార్చను ధూపవాసనల్,దలకొలిపెన్ ...
ప్రభా. ౪ ౧౩౦. చంద్ర. ౫. ౧౫౧.

౩ వస్త్రము, గుడ్డ

వ. అక్కాంత యిక్కడ నొక్కచిగురుం బోదరుటేఁటిమి నిడినదాన నని యాత్మణంబు తెచ్చి పెచ్చిలియుం దాను నప్పులకకప్పు పావడ యొదలించి... ప్రభా. ౧ ౧౩౮.

సీ. కమ్మబాతెలుపుఁ జెంగావిపావడ చెల్లఁ గంఠపీఠికను శంఖములు చెల్ల.
బహు. ౫. ౪౭. భీమ. ౫. ౧౧౦.

౪. ఒకవిధమగుమురఁటి.

గీ. దండిభవభూతివిభు లై నదండికవులు,సరస విద్వత్కవుల్ దనసరస వెలయ,వనిత విరుగడఁ బైఁడిపావడలు పిఁవ్రబుడమలరంగఁ జేరొలగమునసుండె. కృష్ణ. ౧. ౬౧.

మ......భూరమణు లత్యంతప్రమోదంబునం, గనఁగాఁ బల్లకిలోన నిండుమతి శృంగారాంగసంపత్కళల్,దనరన్ బంగరుతళుక్కుపావడలు పెంతన్ పెచ్చెలుల్ వేయఁగన్.
ఇందు. ౫. ౧౦౮.

పావడ². వి. పాదభూషావిశేషము.

చ. చరణతలంబునన్ బసపుసన్నపుపావడపెట్లు గంటలున్,విరుదులు గాఁగ...
రా. వి. ౨. ౫౪.

పావడము¹ = పావడ ¹, పాగడము ¹.

వి. వస్త్రము.

సీ. ఏ పేమ యని యాలి పెత్తినపరదేశిగాంల పావడములు తోరణముగ.
భార. విరా ౩. ౮౪.

పావడము². వి. (క పావడ, పావుడ) కానుక, ఉపద

సీ. పండువాసురతాణి పావడం బిచ్చినభద్రేభములుఁ బీశిఁ బాళిముండు. భీమ ౧ ౩౮

గీ. తనకుఁ బ్రహ్లాద యనుదేవతాపురంధ్రి,పావడముఁజేసె పెద్దాని భయముతోడ,వట్టితవ పారిజాతమాల్యంబు పొరిక,దరిసెనం బిచ్చి దీవించి తాపసుండు హర. ౬. ౧౫.

గీ. అనుచు నీవాల్గిమణులను నంబురాశి,పావడంబుగ నాచేతఁ బనిచె మీకు.
విక్ర. ౫ ౧౧౫.

పావనకము. సం. వి. అ. పుం. టంకణము, వెలిగారము.

పావనధ్వని. సం వి. ఇ. పుం. శంఖము.

పావనము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. పవిత్రము చేయునది, పరిశుద్ధముచేయునది (సాధనము). ౨. పవిత్రము, పరిశుద్ధము, నిర్మలము.—వి. అ. పుం.—౧. అగ్ని. ౨. సిహ్లకము, చిల్లపుడ్డి,

అందుగుబంతితోఁ జేసినధూపద్రవ్యము. ౩. పీత భృంగరాజము, పచ్చగుంటగలిజేరు. †. —న—౧. పవిత్రముచేయుట. ౨. ప్రాయశ్చిత్తము. ౩. జలము. ౪. గోమయము. ౫. రుద్రాక్షము. ౬. చెంగల్వకోష్టు. † ౭. చిత్రకము, చిత్రమూలము. †.

పావని. సం. వి. ఈ. స్త్రీ ౧ హారీతకి, కరక † ౨. తులసి. †. ౩. గంగ. ౪ గోవు, ఆవు. ౫. గ్రాసము, కబళము (వై ని)—ఇ. పుం ౧. భీముఁడు ౨ హనుమంతుఁడు, ఆంజనేయుఁడు

పావనుఁడు. సం వి. అ. పుం ౧ వేదవ్యాసుఁడు ౨. విష్ణువు. ౩ సిద్ధుఁడు.

పావమాని. సం వి. ఈ స్త్రీ పవమానాదులను గూర్చి ప్రవర్తించుఋక్కు.

పావర. వి. (క. పావల) అడుగు, పాదము.

సీ. పావర వైచుచో భామాకరాంచన్మణీకం
కణాళి ఘణిల్లు రనఁగ. ఇందు. ౨ ౧౨౩

పావరము. సం. వి అ పుం. పాచికయొక్క రెండుచుక్కలు గలపార్శ్వము ; ఆపాచికయొక్క ఒకదినుసుద్రోపు.

పావలు = పాగలు, పావాలు. వి బ. (క పావల్) పాదుకలు, పావళ్లు

క... అరుణ,శ్రీ మించువలనిపదముల,భామామణి
యూర్తి పైఁడిపావలు దొడిగెన్.
పారి ౨ ౭.

చ... దుప్పటిపై వలువా టమర్చిపావలు ముని
ద్రోల్ల మెట్టి శుకవద్య్వనిద్రాల లకాంగి
నిల్చెనన్. శుక. ౧. ౩౪౪.

క. పావలుఁ దెప్పులుఁ దొడుకొని,దేవ శివాలయ
ములోనఁ ద్రిమ్మరుపాపుల్. శివసా. ౨౯౧.

౨. పావళోడు.

పావళము. వి. పక్షివిశేషము, ఒకానొకపక్షి.

సీ. బలితపుఁగలిచె పావళము చేకుఱ చెంద
కొక్కెర రేఁటింత కాఱుకోడి.
యయా. ౨. ౨౪.

పావాడము = పవాడము². (క పావాడమ్) (పావడము. చి. వి. పా) ఒకకార్యము నెఱవేఱవలె నని దేవుని ప్రార్థించుకొని యాప్రార్థన నెఱవేఱినిదేవునియెదుట చేయుజిహ్వాచ్ఛేదనాది సాహసకృత్యము. (శ ర. ప్రా)

పావాలు = పావలు. వి బ. పావళ్లు.

సీ అడుగుకెత్తమ్ముల నపరంజిపావాలు కరముఁ
గేదారకంకణంబు కాళ. ౧ ౩౦

శా కేలన్ గూఁతలు పెట్టువాలు పురిచక్కన్
మించుపావాలు ముం,గాలన్ జాలుకెలంగు
డాలు .. ప్రబంధ ౧౫౪

గీ. బెలుఁగుచెంగావిదట్టిపైఁ జెక్కుకొన్న,వంకి
దులకింపఁ బసిఁడిదువ్వలువ వల్లె,వాటు
నెఱినీటు గులుకఁ బావాలు మెట్టి, రాజ
దేవేంద్రుఁ డంతఃపురంబు వెడలె.
ఉ. రా. ౭ ౩౬౫

పావి. విణ (సం పాపీ,ప్రా. పావి. క. పావి.) పాపాత్ముఁడు.

ఉ దేవుఁడ దూనియౌ యని మదిం దలపోఁతలు
సాకకొని ని,స్పృహ చేయుచుందముల నింద
రొఱవర్పద రిక్తు మూఁగ యన్,బావులనోరు
నీయొదవపాదతలంబునఁ దన్నినట్లుగా,నీ
వొకయింత యావు రని యొద్యఁగదన్న
కుమారరత్నమా. పరమ. ౨. ౧౭౬.

పావిలి. వి. చిన్నజాతిగోళికూర, పిచిల్లిక. †.

గీ. మిరియమూను పెన్నరియును దివ మేలి మైన,
తిలజమును లక్కపొడియును మలయజంబు,
ద్వీకరింపంగ మూఁపె పావిలిరసంబు,బుచ్చు
కొనఁ జోవు ప్రవరము లొప్పెడిమిగుల.
చిశి. ౨. (చి. వి.)

సీ. కుచ్చలి యుం చవఁగుచ్చలి యనఁగను గోలి
యటన్నను గోలి రూప్యఁ, బావలి యంచనఁ
బరగుఁ దద్భేదంబు...
ఆం. భా. ౨. ౮౪. (పావలి. ఆం. ౮. ౪)

పావు. వి. (సం. పాదః, క. త. పావు) వరహాలో నాల్గవభాగము; నాల్గవభాగము

సీ... పాదదీనారంబు పా వనఁ దగు
ఆం. భా. ౨. ౨౮౩

జ: పావులా.

పావుపావు. వి. మల్లబంధవిశేషము.

వ. చిట్టుముగు కత్తెర పావుపావు జోగినపావు
మొదలుగాఁ గలపదిరెండుపరువడులును...
ప్రబంధ. ౮౯

పావురపుఁబలుకు=పావురాపలుకు. వి (పావురము + పలుకు) మణితము. (౮ ౪)

పావురము=పారువము. వి (సం. పారావతః) పక్షివిశేషము, కపోతము

సీ. సురిగాలి దవదగ్ధతరుపర్ణతతి రేఁపఁ బావురా
లని డేగపదువు దూరె. అను. ౨ ౪౬.

రగడ. ఇంతి పావురపురొద యేల విసె దార
జము. మనుచ. ౩ ౯౪

జ: పావురపుఁబలుకు.

పావురాపలుకు=పావురపుఁబలుకు. (√పావురాయి).

సీ. మణితవాచకము లై మనుఁ బావురాపల్కు
లనఁగఁ గూకిపల్కు లనఁగ...
ఆం. భా. ౨. ౧౯౦.

పావురాయి. వి. (సం. పారావతః) పావురము.

ద్వి. నీవు నెమ్మనితో నిలిచితివేని, పావురాయులు
లక్ష పదివేలు గలవు.
ద్వి. తి. పా ౧. ౬. పా. ౧౪. పం.

ఆ. చిలిచి కేలఁ జెమిలి పెనుగువ్వ బకదారి, పావు
రాయి నీవడు పలుంవరింత, బెదరుకోడి గువ్వ
వదరుతోఁ గలపేడి, యాదిరైనపక్షు లకేఁడు
దీర్చు. హంస. ౩. ౧౩. ఆం. భా. ౨. ౯౬.

జ: పావురాపలుకు.

పావులా. వి. (√పావు-సం. పాదః, ఇ. పావల్) రూపాయలో నాల్గవభాగము—ఉదా: రూపాయకు నాల్గుపావులాలు.

పాశకపీరము. సం. వి. అ. పుం. ౧. చిత్రపలక. ౨. జూదపుటిల్లు.

పాశకము. సం. వి అ. పుం. ౧. పాచిక, అక్షము. ౨. బంధము, ఉరి. (ఉదా: కంఠపాశకము. మొ.)

పాశక్రీడ. సం. వి. అ. స్త్రీ. పాచికలాట.

పాశనము. సం. వి అ. న ఉరి, వల, బంధనము.

పాశపాణి. సం వి ఇ పుం ౧ వరుణుఁడు. ౨. బ్రహ్మదేవుఁడు

పాశబంధకుఁడు. సం వి అ పుం. పిట్టలను బట్టువాఁడు.

పాశబంధనము. సం. వి అ. న. వల, ఉరి.

పాశబంధము. సం. వి. అ. పుం. ఉరి, వల.

పాశబద్ధుఁడు. సం విశే. (అ. ఆ. అ.) వలలోఁ దగిలినవాఁడు, చిక్కుకొన్నవాఁడు.

పాశభృత్తు^{1}. సం. వి. త్. పుం.—పాశమును దాల్చినవాఁడు—౧. వరుణుఁడు. ౨. బ్రహ్మదేవుఁడు.

పాశము. సం. వి. అ. పుం. ౧. త్రాడు; మృగవిహగాదిబంధన మగురజ్జువిశేషము ౨. వరుణుని శస్త్రము. ౩ బ్రహ్మదేవుని శస్త్రము. ౪. పాచిక. ౫. నేతవస్త్రముయొక్క అంచు.

౨. (సమాసమందు కేశపర్యాయపదములకుఁ బర మైనచో వాని) సమూహము. (ఉదా. కేశ పాశము. మొ.) ౩. కర్ణశబ్దపూర్వక మైనప్రశం సార్థ. (ఉదా. కర్ణపాశము = సుకర్ణము) ౪. కుత్సితము (ఈయర్థమున నిది ప్రత్యయము గాన శబ్దాంతపూర్వక మయియే యుండును— ఉదా. భిషక్పాశుఁడు, వైయాకరణపాశుఁడు)

పాశముద్ర. సం. వి అ స్త్రీ. ముద్రాభేదము. (తంత్రసార) వామముష్టేస్తు తర్జన్యా దక్షముష్టేస్తు తర్జనీమ్, సంయోజ్యాంగుష్ఠకా గ్రాభ్యాం తర్జన్యగ్రే స్వకే క్షిపేత్, ఏషా పాశాహ్వయా ముద్రా విద్వద్భిః పరికీర్తితా)

పాశరజ్జువు. సం. వి. ఉ. స్త్రీ. సంకెల ; త్రాడు

పాశవపాలనము. సం. వి. అ. న —పశుసమూహమును రక్షించునది—ఘాసము, లేఁతపచ్చిక.

పాశహస్తుఁడు. సం. వి. అ. పుం. వరుణుఁడు.

పాశి. సం. విణ. (న్ నీ. న్) పాశముగలవాఁడు. వి. న్. పుం. ౧. పల్లెదాలుపు, వరుణుఁడు. ౨ యముఁడు. ౩. వ్యాధుఁడు, మృగపక్ష్యాదులఁబట్టువాఁడు. ౪. బ్రహ్మదేవుఁడు

పాశికుఁడు. సం విణ. (అ ఈ. అ.) పిట్టల వేఁటకాఁడు ; మృగయువు, వేఁటకాఁడు. (వాచ.)

పాశుపతము. సం. విణ. (అ. ఈ. అ.) పశుపతి దేవతగాఁగలది. (అస్త్రాది); పశుపతిదైవతము గాఁగలది. (హవిరాది). ౨. పశుపతిసంబంధి. —వి. అ. పుం. ఒకవృక్షము —న—పశుపతి రచితమగు శాస్త్రభేదము, పాశుపతమతము.

పాశుపతుఁడు. సం. విణ. (అ. ఆ. అ) శివ భక్తుఁడు ; పాశుపతాగమానుయాయి.

పాశుపాల్యము. సం. వి. అ. న. గోమహిష్యాది పోషణవృత్తి. (ఇది వైశ్యులకు విహితము.)

పాశుబంధకము. సం. వి. అ. పుం. యజ్ఞశాల.

పాశుబంధిక. సం. వి. అ. స్త్రీ. యజ్ఞవేది.

పాశ్చాత్యాకరసంభవము. సం. వి. అ. న. లవణభేదము.

పాశ్చాత్యుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. పడమటిదేశపువాఁడు, పడమటివాఁడు. ౨. వెనుకటివాఁడు. ౩. తరువాతివాఁడు.—వి. అ. పుం. వరుణుఁడు.

పాశ్యా. సం. వి. ఆ. స్త్రీ. ౧. వల. ౨. పాశముల సమూహము.

పాషండుఁడు. సం. విణ. (అ. ఆ అ) వేద బాహ్యుఁడు, వేదాచారత్యాగి.

పాషకము. సం. వి అ న. పాదాభరణవిశేషము (వాచ)

పాషాణగర్దభము. సం. వి. అ. పుం. క్షుద్ర రోగభేదము.

పాషాణగర్భ(క)ము. సం. వి. అ. పుం. నీల రత్నదోషము.

క. పాషాణగర్భ మనియెడు,దోషము నీలమున
నిసుక దోఁచుట దానిన్ భూషణయోగ్యము
గా దని,దూషింతురు. రత్న. ౫౪

పాషాణచతుర్దశి. సం. వి. ఈ. స్త్రీ. వృశ్చిక మాస శుక్లచతుర్దశియందు గౌరీనిమిత్తము జరుపు నొకయుత్సవము.

పాషాణదారకము. సం. వి. అ. పుం. కాసె యులి, టంకము.

పాషాణదారకుఁడు. సం. విణ. (అ. రికా. అ.) రాయితొలుచు పనివాఁడు, కాసీఁడు.

పాషాణదారణము. సం. వి. అ. పుం. కాసె యులి, టంకము.

పాషాణభేదన(క)ము. సం. వి. అ. పుం. వృక్షవిశేషము, కొండపిండిచెట్టు.

పాషాణభేది. సం. వి. న్. పుం = పాషాణభేదనము.

పాషాణము. సం. వి. అ. పుం. రాయి, శిల, గ్రావము.

పాషాణి. సం. వి. ఈ. స్త్రీ. తూనికగుండు. (వాచ)

పాసఁగు. వి (క. పాసగి) శాలిధాన్యవిశేషము. (శ. ర)

పాసనము = పాచేనము. వి. (సం. పాచనం) విరేచనము (శ. ర)

పాశి. సం వి. ఇ. పుం సూర్యుఁడు. (వై. ని)

పాసిక = పాచిక. వి. (సం పాశకః, క. పాచికె) జూదగాండ్రు చేతులంబట్టి దొర్లించెడి ద్యూతసాధనవిశేషము, అక్షము.

ద్వి. పాసికల్ చిత్తంపుఁబలుకపైఁ బెట్టి,యాసతి
యంతట నాట చాలించి
పండితా. పురా ౧౨౫. పా

సీ తనకు లాగయినచిత్తంబు గైకొని పన్ని
పాసిక దాళించి పాఱెఱింగి.
ఉ. హరి. ౩. ౧౨౦.

పాసెము. వి. (సం. పాయసం, ప్రా. పాఅసో, పాసో) క్షీరాన్నము.

మ. కలమాన్నంబును నొల్పుఁబప్పు ఘృతముఁ
గజ్జంబులుం బిండివం,టలుఁ బాసెంబులు
పానకాలు ఫలముల్...
వై. భా. ౬. ౪౨.

క. అరుదుగ నపు డొక్కొకరుండ,మరకతమణి
పాత్రి గగనమండల మయ్యెన్, జిరువడముల
పాసెము శశధరుఁ డయ్యెం జుక్క లయ్యె
ద్రాక్షఫలంబుల్. వైద. ౬. ౧౨౩.

సీ. ఖండశర్కర జాన్న కండచక్కెరలు దోసెలు
వడ శ్వేతపాసెములతోఁడ. భీమ. ౧. ౬౦.

పా : పాసెం బడిగినవారే పేదలా ? :—ఒక వస్తువు గుణమునుబట్టి దాని చక్కఁదనాఁ గోరినంతమాత్రమున దానికై వారు బెంగము వాచినవా రనరా దని భావము.

క. విడువక విూగానము సాగ,నిడుటయు మఱి
పాడుఁడనుట యొగ్గే పాసెం,బడిగినవారే
పేదలు, కొడిమెలుఁగట్టుఁడి యతనిఁ గొని
పని యేలా. ఆము. ౫ ౫౪.

పాహాతము. సం వి అ. పుం. బ్రహ్మదారు వృక్షము.

పి

పింగ. సం వి ఆ స్త్రీ ౧ గోరోచనము. ౨ ఇంగువ ౩ నాడి, పింగళనాడి. ౪ హరిద్ర, పసుపు ౫. చండిక, దుర్గ. ౬. త్వక్, క్షీరి, తవక్షీరము ౭ కుంకుమపూవు ౮ అల్లెత్రాడు. (విల్యమ్సు)

పింగకపిశ. సం. వి. ఆ స్త్రీ. తైలపాయిక, బొద్దింక.

పింగచక్షువు. సం వి. స్. పుం. కుంభీరము, మొసలి .

పింగజటుఁడు. సం వి. అ. పుం. శివుఁడు.

పింగడించే. అ క్రి. శోభాయుక్తమగు, ఒప్పు.

వ......ధరాసురాంబుదనికురుంబంబు పెంపడింపడి ... అంగడియంగడిం గడుఁ బింగడించిన...... నానావిధానకాయమానవితానంబు లవలోకించి... పాంచాలీ. ౨. ౬.

పింగము. సం. విశే. (అ. ఆ. అ.) పింగళవర్ణము కలది, గోరోచనమువంటి వర్ణముగలది. వి. అ. పుం. ౧. గోరోచనపువర్ణము. ౨. దున్న, మహిషము. ౩ ఎలుక, మూషికము. (విల్యమ్సు)

౪. మండలి సర్పభేదము. ఒకవిధమైన పాదపాము. (వై. ని.) ౫. పర్షిపము, ఆవశీ. (శ. ని.) న. ౧. కురువేరు. ౨. చిన్నజంతువు, అల్పమృగము. (విశ్వము) ౩. శిశువు.

పింగలి. వి (త. పింగళి, క. పింగడె) వెనుకటి భాగము, వెనుకటి ప్రదేశము.

చ. ఎలమిఁ గుమారుముంగలి సురేంద్రుఁడు రా
సుదధీశ్వరుండు పింగలి నడవన్...
కు. సం ౧౧. ౫౮౭.

ద్వి. ముంగల నిజగురుమూర్తి రాఁగఁగ, పింగలి
గోవిందప్రెగడ దచ్చాయఁ, ద్రొక్కుక
పాఁటక తొలఁగి ప్రమిక్కుచును
పండితా మహిమ ౨౯౭ పా.

విశే. వెనుకటిది; వెనుకటివాఁడు.

ఉ. మోదమునం దమూభవుని ముంగలి గా నడి
పించి తాను దుర్భేదబలాన్వితుం డగుచుఁ
బింగలి గాఁ జన... నిర్వ. ౬. ౧౮౬.

చ. అరదము సత్వరంబుగ శరావళి పెల్లుగఁ
బర్వఁ బాండవా,వరజాఁడు పోవనీక పాదు
వన్ వడిఁ బింగలివారు పోరెం బురికొని
భార శల్య. ౧ ౩౯౨.

క్రి విశే ద్రు అనంతరము, పిమ్మట.

ద్వి. ఓవరారుమూర్తి గ్రావహోదరశీర్ణ, మనఁగ
నంతకముఖా దానీతవా స్యనంగ మొంపలి
కదుృవము శీర్ణమైన,పింగలి నొకవిప్రుప్రియ
పుత్రు నంచి, పానరువంతమముఖంబువకు
రప్పించి, కొని రాఁగ...
పండితా. మహిమ. ౨౯౩ పా.

పింగళ. సం. వి. ఆ. స్త్రీ. ౧ (యోగ) ఒకా శోకనాడి. ౨. వామనమను దిగ్గజముయొక్క భార్య. అమరకోశము; యాదవనిఘంటువు. ౩. కుముదమను దిగ్గజముయొక్కభార్య. (కే. ని. హేమ. ని.) ౪. ఒకానొకవేశ్య. ౫. మైఁడికంటి. పక్షివిశేషము ౬. కర్ణిక. ౭. శింశుపావృక్షము, ఇరుగుడుచెట్టు. పుం. ప్రభవాది సంవత్సరములలో నొకటి

పింగళము. సం. విశే. (అ ఆ అ) నలుపు పసుపు కలిసినవన్నెగలది, గోరోచనపు వర్ణము గలది. వి. అ పుం ౧. గోరోచనమువంటి వర్ణము ౨. క్రోఁతి. ౩. ముంగిస ౪. చిన్న గుడ్లగూబ, క్షుద్రోలూకము. ౫ ఒకనిధి. ౬. స్థావరవిశేషము. ౭. పిల్లి, మార్జారము. న. ౧. పిత్తళి. ౨. హరిదళము. ౩. కురువేరు. (వై. ని.)

పింగళలోహము. సం. వి. అ. న. పిత్తళి, ఇత్తడి

పింగళాక్షుఁడు. సం వి. అ. పుం శివుఁడు.

పింగళిక. సం. వి. ఆ. స్త్రీ బలాక, ఒకజాతి కొంగ.

పింగళుఁడు. సం వి. అ. పుం. ౧. రుద్రుఁడు. ౨. సూర్యునిపారిపార్శ్వకుఁడు ౩. ఒకానొక నాగుఁడు సర్పవిశేషము. ౪. ఒకానొక యక్షుఁడు ౫ బ్రహ్మదేవుఁడు. ౬. విష్ణువు. ౭ అగ్ని. ౮. ఛందోగ్రంథకర్తయగు ఋషి

పింగసారము. సం. వి. అ. పుం. హరిదళము.

పింగస్ఫటికము. సం. వి అ. పుం. గోమేధికము, రత్నవిశేషము.

పింగాఁడి=పీంగాఁడి. వి (త. పింగాళము) ఒక విధమగు లోహపాత్రము.

మ...తట్ట లొడ్డికలు గంగాళాలు పింగాండ్లు
ఘుర్ఝరికల్ బిందెలు కొప్పెరల్ మొదలుగా
గాంగేయమాణిక్యభా,స్వరముల్ కోటులు
గ్రక్కునం జూడమోఁ దత్స్వాధాంతరాళంబు
నన్. వరాహ. ౪. ౧౧౨.

పింగాక్షుఁడు. సం. విశే. (అ. ఈ. అ.) పింగళవర్ణపు కన్నులుగలవాఁడు. వి. అ. పుం. శివుఁడు.

పింగాణము. సం. విణ. (అ. ఆ. అ.) నలుపు పసుపుతెలుపుకలిసిన రంగుకలది. వి. అ. పుం. నలుపుపసుపుతెలుపుకలిసినరంగు. (వై. ని)

పింగాణి. వి. (క. పింగాణి) ౧. ఒకవిధము తెల్ల చీనామట్టి; ఆమట్టితోఁజేసిన పాత్రము

వ...జాలవల్లికలు పింగాణి గిన్నియలు పన్నీరు చెంబులు...

ప్రబంధ ౨౦౫. మల్లంపు ౪ ౧౩

సీ. వటిత్రోల్లమురటి జవ్వాది పళ్ళెన తట్టు
పునుఁగుఁబింగాణి కప్పురపుఁగ్రోవి.

తైజ. ౩ ౮౪.

౨. (గిన్నె. చెం) పాత్రము

సీ. గాజుపింగాణి గిల్కులపావలు దపంబు
వన్నెలగిన్నె... ఋక్మాం. ౪. ౩౫.

సీ పచ్చలపింగాణిఁ బన్నీరు గులికినచందన
పంకంబు సవదరింప వరాహ. ౪. ౧౫౬

౩. గాజుపాత్ర

సీ .కాచము విలసిల్లు గాజు జనంగఁ బింగాణి
కుప్పె కుప్పియ కుప్పె యనఁగను దర్కృతచప
కాఖ్య తనరుచుండు ఆం. భా. ౨ ౨౦౭.

పింగాశము. సం. వి. అ. పుం. ఒకజాతిచేప.

న. కుందనము, అపరంజి,పరిశుద్ధమైన బంగారము. (వై. ని.)

పింగాశి. సం. వి. ఈ. స్త్రీ నీలిచెట్టు (వై. ని.)

పింగాశుఁడు. సం. వి అ. పుం. గ్రామాధికారి. (వై. ని)

పింగి. సం. వి. ఈ. స్త్రీ. శమి, జమ్మి. (వై. ని.)

పింగు¹. వి. మగగుటి.

క. ఇంగిత మెఱుఁగనితొత్తును,...నపకీర్తి వచ్చు
జేటూను కొల్చుట, పింగుకు పడిచెడు
పట్టును... కవిచా. ౪. ౧౨౧.
చంద్ర. వి. ౨. ౯౦.

పింగు². వి. ధనము.

(వ్యవ) పింగులేనివాఁడు పీనుఁగుతో సమానుఁడు.

పింగేక్షణుఁడు. సం వి. అ. పుం. శివుఁడు.

పింగేశుఁడు. సం. వి. అ. పుం. అగ్ని.

పించేము¹= పించెము. వి. (సం పింఛమ్. క. పిచ్ఛమ్) నెమిలిపురి, బర్హము.

సీ. గురిగెంద పేరులు గుబ్బచన్నులఁ దాల్చి
నెమిలిపించెంపుఁబుట్టములు గట్టి.

హర. ౫. ౩౮.

జః పించేము (లు) సేయు.

పించేము²=పీఁచేము. వి. (సం పింజమ్) మదము, గర్వము (శ. ర)

విణ ౧. మగించినది, బలవత్తరము.

ఉ ఆలలితాంగి ... నునుమించుకురుల్ సరుల్
తనర్చి యుం,పించము లై చరించె ననిపించె
ఘనాఘనజిద్విలాసరేఖ విప్ర. ౨ ౪౫.

(పించెము. ముద్రి. నెమిలిపురియని యర్థాంతరము.)

౨. కలఁతనొందినది. (చూ పిట్టపించము.)

జః పిట్టపించము.

పించేము(లు)సేయు. స. క్రి (√పించము1) నెమిలిపింఛము విప్పినట్లు విప్పు.

(పికిలిపిట్టలు) వ లవిటేలఁ ద్రిప్పుచుఁ బించ
ములుసేయుచుఁ దల లాడింపుచుఁ గటుకు
గటుక్కనఁ బల్లు నోఁక బిరబిరం జొట్టు
కొని .. ప్రబంధ. ౯౭౭.

పించెగొడుగు. వి. (పించెము+గొడుగు) నెమిలి పురితోఁజేయఁబడినగొడుగు.

క. ఆవటమహీరుహాం బాదిని ఫలపత్ర చిత్ర
దీప్తిస్ఫురణా, భూవల్లభవరనందన, భావిం
పఁగఁ బించెగొడుగుభంగి భజించున్.

హైమ. ౫. ౮౩.

పించె(ఛియ)ము=పించేము¹. వి.(సం. పింఛమ్. దీనికి వృత్తియందుఁ గొన్నిచోట్ల మువర్ణము లోపించును. చూ పించెగొడుగు) నెమలిపురి, బర్హము.

గీ తలను వలగొన్న పించెపుదండవాఁడు
ఉ రా. ౧ ౧౯ నీలా. 3 ౧౦౬

సీ చిప్పకూఁకటివానిఁ జిన్నినవ్వులవానిఁ జెరి
వినమంచిపించియమువాని.
పాండు ౧ ౨౧౩

జ పించెగొడుగు

పింఛము. సం వి అ. పుం. పిచ్ఛము, నెమలిపురి

పింజె¹. వి (పిచ్ఛమ్, పింఛమ్) పుంఖము, అల్లె త్రాటికిఁ గూర్చెడుబాణమూలము

ఆ. వెండిపింజెఁ బోలుచువెడఁదయమ్మున మిత్ర,
పేన ధరణిఁ బాఁగె శిరముఁ ద్రుంచి
భార. కర్ణ ౧ ౧౫౪

చ రథ వరనేమిఘట్టనతురంగఖురక్షతధూళి
గ్రాలఁగాఁ, బృథివి పగిల్చి బంగరు పుఁ
బింజలయమ్ములు లీల సేయుచున్
భా. రా. యు ౨౦౦౭.

చ... పసిఁడిపింజ లమర్చిన తూపులిట్టలం, దునిమి
అచ్చ. రా యు. ౨౦౭

జ. పింజలుగొను

పింజె². వి. (సం పింజ.) దూదేకులవానివిల్లు. (చూ. పింజారి)

జ. పింజనగ్రోలు, పింజనగ్రోవి, పింజారి, పింజించె¹

పింజ. సం వి ఆ స్త్రీ ౧ దూది, తూలము. ౨. పసుపు, హరిద్ర. ‡. 3. ఛట, సమూహము

పింజటము. సం. వి. అ. పుం. కంటిపుసి, నేత్రమలము.

పింజన. సం. వి ఆ స్త్రీ. సంగ్రహవాక్యము. (వై. వి)

పింజనగ్రోలు. వి. (పింజె¹+గ్రోలు) పింజనగ్రోవి.

ద్వి పింజించి పెదలెఁ దాఁ బృథుభస్మధార,
పింజనఁగ్రోల్లను బింజించినట్లు
పండితా. పురా. ౧౩౪. పా.

పింజనఁగ్రోవి. వి. (పింజె¹+గ్రోవి) దూదేకు విల్లు దూదిని చిమ్మునట్లు జలాదులను చిమ్ము గొట్టము

చ నరపతి యొండు విల్గొని గుణధ్వని చేసి
కుమారుమీఁద నిర్భరగతి నేసె నర్వి
శరంబు లురంబునఁ గాఁడ నెత్తు రాబిన పసు
గంటులం దొరఁగి పింజనఁగ్రోవులరీతిఁ
బాఱఁగా, నరుణమకిరిమాలిక్రియ నర్కుఁడా
పట్టి వెలింగనాఁటిలోన్ జై భా ౨. ౬౯.

పింజనము. సం. వి. అ న ౧ దూదేకువిల్లు, తూలస్ఫోటన యంత్రము. ౨ దూది లోనగు వానిని ఏకుట 3. ఒకజాతిచందనము ‡ (వై. వి)

పింజము. సం విశే. (అ ఆ. అ) వ్యాకులము, మనస్సుకలగినది, కలఁతపాటినది. వి. అ పుం. ౧ ఒకదినుసు కర్పూరము ౨. మారణము, చంపుట. వ. బలము.

పింజరము. సం. విశే. (అ. ఆ అ) ౧.ఎఱుపు మించినపసుపువర్ణముకలది, పీతరక్తవర్ణముగలది. ౨. పసుపువన్నెగలది, బంగారువన్నెకలది. 3. వ్యాకులము, కలఁతపాటినది. (శ. ర.) ౪. ధూళిమొదలగు వానిచే వ్యాప్తమైనది. వి. అ. పుం. ౧. పీతరక్తవర్ణము, ఎఱుపు మించిన పసుపువన్నె. ౨. పీతవర్ణము, పసుపువన్నె. 3. తామ్రము. ఎఱుపు. (శ. ర.)

౪. అశ్వభేదము. ౫. సర్పభేదము. న. ౧. బంగారు. ౨. హరిదళము, ౩. దేహమందలి అస్థిసమూహము, ౪. పంజరము, ౫ నాగకేసరము.

పింజలము. సం. విణ. (అ. అ. అ.) మిక్కిలి కలఁతపాటినది, అత్యంతాకులము. (నీవ. మెం.) వి అ. న. ౧ హరిదళము. ౨. కుశపత్త్రము, దర్భగడ్డియాకు.

పింజలి. సం వి. ఈ. స్త్రీ. మధిరముక కుశచేఁ జుట్టఁబడినదై ప్రాదేశమాత్ర మగుకుశపత్త్రద్వయము

పింజేలుగొను. అ క్రి (పింజలు,+కొను) పుంఖానుపుంఖమగు, (బాణప్రసారము) ఎడతెగకుండు.

చ అలుఁగుల దట్ట మైపాదమునగ్నికణంబులు
పోఁకి పైగఁబుల్, వాలినియుఁ దాంటిపేగ
ముడివోక క్రమంబున నొండొకంటిఁబిం,జలు
గొని క్రోచికొంచు శరసంఘము లక్ష్యముఁ
దాఁకు... పారి ౫. ౨౫ ౪ ౩౭.

ఇట్లే. పింజపింజగొను, పింజపింజఁగఁబుచుకొను, పింజపింజఁగాఁడు, పింజపింజతోఁదాఁకు మొ.

గీ. కరలి మరుఁ దూర్ధ్వలోకముల్ గలువ
పింజ, పింజఁ గొన చేయు పుష్పాస్త్ర వితతి
యనఁగఁ గన్నులకుఁ బండు గై తోఁచె
గగనభాగ, మందనం బైనతారకామండ
లంబు. అని. ౨. ౧౨.

గీ. వార లతిచిత్రశరలాఘవంబు పేర్చి పేర్చి
రొండొరుపయి సేయఁ బింజపింజఁ, గఱచు
కొని పాఱుతూపు లొక్కటియ పోలెఁ,
గానిపించుచుఁ దలఁపించెఁ గడలపోరు.
కళా. ౭. ౧౨౪. భా. రా. యు. ౭౩౬.

క. ఏణాక్షి నపుడు పెదసిం,గాణింగొని యలరుఁ
దూపుగమిఁ జక్కొరయో, భాణముగాఁ గలిగి
నకం, భాణపుద్వార పింజపింజఁగాఁడఁగ
జేసెన్. విజ. వి. ౧. ౬౨.

ఉ ..ఓ, కన్గొఁడున వేయిచేతుల మహోగ్రశ
రావళి పింజపింజతోఁదాఁకఁగ జేసితి...
భాగ. ౧౦. ఉ. ౪౩౬.

పింజానము. సం. వి. అ. న. బంగారు. (రా. వి.)

పింజారి. వి. (పింజె^{2}+అరి^{3}) దూదేకువాఁడు, ఒకానొక జాతివాఁడు.

సీ. అఁడు బిడ్డనుకారి యల్లుఁడు పింజారి మర
దలు కోడలు మారువాడి. కేతు. ౯. ౬౯.

వ...మైలారి మన్నారి తలారి తురక పింజారి
విప్రవినోదులును... హంస. ౨౯.

పింజించు^{1}. స క్రి (√ పింజె^{2}) చిమ్ము, విక్షేపించు.

మ. ఇభలోకేంద్రుఁడు హస్తరంధ్రముల నీ
రెక్కించి పూరించి చం, దభమార్గంబున
కెత్తి నిక్కి వడి నుద్ఘాటించి పింజింప నా,
రభటిన్ నీరములోనఁ బెల్లెగసి నక్రగ్రాహ
పాఠీనముల్ నభమం దాడెడుమీనకర్కట
ములన్ బట్టెన్ సురల్ ప్రాన్పడన్.
భాగ. ౮. ౪౫.

సీ కెంజాయ దిక్కులఁ బింజించుచిగురులు
కాలానలార్చు లై కానఁ బెనుప.
కలిక. ౪. ౧౩. పండితా. పురా. ౧౩౪. పా.

అ. క్రి. చిమ్మఁబడు, విక్షిప్తమగు.

ద్వి. అరగించినభస్మమంగంబులోనఁ బూరించి...
పింజించిపడలేఁదాఁబృథుభస్మధార.
పండితా. పురా. ౧౩౪. పా. వాద. ౨౦౨. మా.

పింజించు^{2}. స. క్రి. (√ పింజె) పింజెలుపోవు, కుచ్చెళ్లపోవు.

సీ. పింజించి కట్టినబిగువుపచ్చనిపట్టు తోఁబు
కారుమెఱుంగులఁ దుఱఁగలింప.
కలిక. ౬. ౧౯౦.

పింజిక. సం. వి. అ. స్త్రీ. పూలిచుట్టు, తూలనాళిక, ఏకు.

పింజూఁడు. సం. వి. అ. పుం. చంద్రుఁడు. (విల్యమ్స్.)

పింజూలము. సం. వి. అ. పుం. కళవర్తిక.

పింజూషము. సం. వి. అ. పుం, గులిమి, కర్ణమలము.

పింజె(జియ). వి. ౧. వస్త్రపుకుచ్చె, మడత.

సీ పరి కేనిరాకట్టుజాళువా పెంపులకట్టు బెడఁ
గారునీర్కావిపింజెతోఁడ. మనుచ. 3 ౪౧.

(నీర్కావిపింజె = పింజెపెట్టికట్టిన నీర్కావిదోవతి.)

క పెంజెమట జార దోవతి, పింజెలు మాటికిని
గాళ్లఁ బెనఁగొన... వాల్మీ 3 ౭౧

చ...మ్మోల్తర మగుకావివింజయ ..
వాల్మీ. 3. ౧30.

౨. మడత పెట్టి వెనుక దోఁపుకొనుదోవతి కొంగు, కచ్ఛభేదము.

సీ...కచ్ఛభేదాభిధాన మెసంగుఁ గాసె కుచ్చెల
కుచ్చె కచ్చె పింజె . ...అనంగ...
ఆం భా ౨. ౧౫3.

మ తగుకే నాయిలు సొచ్చి నామొదవు సద్దం
బులతోఁ గొంచుఁ బ్రాఁగఁ జోరత్వము
గాక యుత్తెఱఁగు ధీరత్వంబె యం చద్ధ
తిక ప్రౌఢి పీడక వెనుచక్కపింజె వదలక
చేపట్టుకుక వచ్చినక.
ఉ. రా. ౬ 3౬౧. (పింజమూర్తి)

జ : పింజించే2, పింజెపట్టు

పింజెపట్టు. అ. క్రి. (పింజె+పట్టు) కుచ్చెళ్లు పోయు.

సీ. మొలఁ బింజెపట్టి చెంగులు మాఁటి కట్టినవలి
పనీర్కావిదోవతి చెలంగ. నీలా ౧. ౬౦

(ఇట్లే. పింజబిగుచు. పింజెకట్టు.)
(గోవింద మంచనశర్మ)

సీ. గచ్చుదువ్వాఁజాయ కర కొంపు నీర్కావి
మడుఁగుదోవతి పింజెవిడిచి కట్టి.
క్రీడా. ౪3.

సీ. కడి యాకె యాఱు కుండెడు ప్రాఁతదోవతి
బిట్ట కేమయ పింజెపెట్టి కట్టి
శుక ౨. ౪౭౬.

పింజేటము. సం. వి. అ పుం. నేత్రమలము, కంటిపుసి

పింజోలు. సం వి అ. స్త్రీ. పత్రశబ్దము, ఆకుల చప్పుడు.

పింర. సం. వి అ స్త్రీ. విటజన సమాశ్రయము, వేశము (శ. ర)

పిండ. సం. వి ఆ స్త్రీ. ౧ పిండాయసము, ఉక్కు, ౨. కస్తూరీభేదము, 3 వంశపత్రి, వెదురాకువలెనుండు తృణవిశేషము. కీ.

పిండకము. సం. వి అ పుం. న ౧ పిండాలువు ౨. సిహ్లకము, చిల్లమడ్డి, 3. చోళము, ౪ అలిందము. వాకిలికి వెలుపలనున్న నలుచదరపుచోటు (వై. ని) ౫. గుండ్రని వస్తువు. (చెండు, గోలీ, మొ) ౬ జంఘ, పిక్క.

పిండఖర్జూరము. సం. వి. అ పుం. ఒకదినుసు ఖర్జూరవృక్షము

పిండగోనము. సం. వి అ. పుం. గంధరసము.

పిండతర్కుకులు. సం. వి. అ. పుం. పిండలేపభాగులగువృద్ధప్రపితామహాదులు ముగ్గురు.

పిండతైలము. సం. వి. అ. న. తురుష్కమను గంధద్రవ్యము.

పిండనము. సం. వి. అ. న. పిండముచేయుట ముద్దచేయుట,

పిండనిర్వాపణము. సం. వి అ. న. పితృదేవతలకుఁ బిండములు పెట్టుట.

పిండపదము. సం. వి. అ. న. (జ్యోతి.) అంకవిశేషము.

పిండపాతము. సం వి. అ. పుం కూడు లోనగునవి (బిచ్చము) పెట్టుట

పిండపాతికుఁడు. సం. వి అ పుం. బిచ్చపుకూటిచే బ్రదుకువాఁడు

పిండపాదము. సం వి. అ. పుం. గజము, ఏనుఁగు

పిండపాద్యము. సం. వి. అ. పుం = పిండపాదము.

పిండపితృయజ్ఞము. సం. వి. అ పుం గృహస్థుఁడు సాగ్నికముగాఁ బితరుల నుద్దేశించిచేయఁదగిన పిండదానమునెడియజ్ఞము.

పిండపుల. సం. వి. ఆ. స్త్రీ. చేఁదిసొఱ, కటుతుంబి. †.

పిండపుష్పకము. సం. వి అ. పుం. వాస్తూకశాకము. చక్రవర్తికూర. †.

పిండపుష్పము. సం. వి. అ న. ౧. తామరపువ్వు, ౨. తగరపుష్పము, ౩. మెట్లమాయి. (శ. ర.)

వి. అ. పుం. ౧. అశోకము † ౨. దాసనము. †.

పిండభాక్కు. సం. విశే. (డ్.) పిండముపొందువాఁడు, పిండముపొందఁదగువాఁడు. (మృతపిత్రాది.)

పిండము. సం. విశే. (అ. ఈ. అ) ౧. ఘనము, గట్టి. ౨. సంహతము, చిక్కఁగాఁ గూడుకొన్నది, దట్టమైనది.

వి. అ. పుం. న. ౧. గోళము, గుండ్రనివస్తువు. (అయఃపిండము.) ౨. పితృదేవతలకిచ్చెడు అన్నపుముద్ద. ౩. కూడు, అన్నము. (ఈ యర్థమున నిదితఱచు నీచవిషయముగానుండును.) ౪. జలము. ౫. శరీరము. ౬. శరీరమునందు ఏకదేశము. ౭. గృహమునందుఏకదేశము. ౮. భోగము. ౯. సిహ్లకము, చిల్లమద్ది. ౧౦. జప, దాసనపుపువ్వు, ౧౧ మదనవృక్షము. ౧౨. బృందము, గుంపు. ౧౩. గర్భము. (ఈ యర్థములందు కేవల "పుం" అని వాచస్పత్యాదులు.) ౧౪. బ్రతుకు.

వి. అ. న. ౧. ఆజీవనము, బ్రదుకుఁదెరువు. ౨. ఇనుము ౩. బలము,

పిండముస్త. సం. వి ఆ. స్త్రీ. నాగరముస్త †.

పిండమూలకము, పిండమూలము. సం. వి. అ. న గర్జరము, ముల్లంగి. †.

పిండరోపణము. సం. వి అ న. నాగరంగము, నారింజ. †.

పిండలము. సం. వి అ. పుం. సేతువు, ఆనకట్ట. ౨. వంతెన.

పిండలి. వి. (సం. పిండః.) ముద్ద

సీ. దిక్కులు నాలుగు నొక్కచోటికిఁ దెచ్చి
పిసికి పిండలి సేసి పిడుచగొనఁగ.
భార విరా. ౨. ౧౩౪.

వ...కసిమసంగి మూరి పసికి పిండలి చేసినచందంబున. ఉ. హరి. ౪. ౨౭౯.

(శ. ర. వ్రాఁతప్రతి పా. "పిండలివండుచేసి" ముద్రి.)

జ. పిండలివండు, పిండలివండులగు.

పిండలివండు. వి. (పిండలి + వండు.) ముద్దగానున్న బురద, చిక్కనిబురద

సీ. తురగఖురోద్ధూతధూళి దస్ఫురసిన వననిధి
పిండలివండుగాఁగ. భార. విరా. ౩. ౧౫౬.

గీ. అడవు లడఁచి కొండలమీఁద నడరి యఖిల,
వారినిధులను బిండలివండు చేసి, కపుల
హితు బ్రమింగి దెసలు చీకట్లుగొలిపి, పరగ
యవనసైన్యోత్థితబహుళరజము.
హరి. ఉ. ౨. ౧౧౯.

గీ. భానుదీప్తులకేఁడిచేఁ బల్వలంబు, లెండి
పిండలివండు గా నింకిపోయె.
వి. పు. ౪. ౨౧౭.

పిండలివండులగు. అ. క్రి. (√ పిండలివండు.) ముద్దగట్టినబురద కలియగు

గీ. అతనితపమున లోకంబు లదరె గిరులు,
వడఁకె జలధులు పిండలివండు లయ్యె.
చిత్రభా. ౨. ౫౩.

గీ. వారినిధు లెల్లఁ బిండలివండు లయ్యె.
సీతా. వి. ౨. ౭౧.

పిండలేపము. సం. వి. అ. పుం. చేతికి అంటుకొన్న పిండాంశభేదము.
(దీనిని ముత్తాతకుఁబూర్వులగు ముగ్గురు పితరులు కైకొందురు.)

పిండలోపము. సం. వి. అ. పుం. ౧. పితరులకు సంతతిలేమిచేఁ బిండములేకపోవుట. ౨. పితరులకుఁ బిండముపెట్టకవిడుచుట.

పిండసంబంధము. సం. వి. అ పుం. ౧. దేహముతోడి (జన్యజనకరూప) సంబంధము. ౨. పిండమునుఇచ్చువాఁడు పుచ్చుకొనువాఁడు అగు సంబంధము.

పిండసుఁడు. సం. వి అ పుం పరులపిండముచేఁగాని, భిక్షచేఁగాని జీవించువాఁడు.

పిండాతము. సం. వి. అ. పుం సిహ్లకము, చిల్లమద్ది.

పిండాన్వాహార్యకము. సం. వి అ. న. పార్వణశ్రాద్ధము.

పిండాభము. సం. వి. అ. పుం. సిహ్లకము, చిల్లమద్ది.

పిండాభ్రము. సం. వి. అ. న. కరక, వడగల్లు.

పిండాయసము. సం. వి. అ. న. ఉక్కు.

పిండారకము. సం. వి. అ. పుం. ౧. చిత్రాంగవ్యాఘ్రభేదము, చిఱుతపులి. (కే. వి.)

పిండారము. సం. వి. అ. పుం. వికంకతము. ములువెలమ. †. ౨. సర్పభేదము. న. ౧. తీర్థభేదము ౨. శాకభేదము. †.

పిండారి. వి. (హిం. పిండారి.) ఒకజాతివాఁడు, (ఈజాతివారు పూర్వము బందిపోటులుచేసెడి వారని వాడుక.)

గీ. ఏనుఁగులు కేయి బొందిలీ లెంచి చూడ,
లక్ష పిండారు లొకలక్ష లక్షతురక, లిచటి
బల మాన్యపాలున కెంచ భటులు.
కృష్ణ. ౩ ౨౫.

పిండారుఁడు. సం. వి. అ పుం. ౧. క్షపణకుఁడు. ౨. గోపుఁడు, గొల్లఁడు. (హే. వి.)

పిండాలక్తకము. సం. వి. అ. పుం. ఒకదినుసు లత్తుక.

పిండాలుకము. సం. వి. అ న. ఒకదినుసు ఆలువు (గెనుసుగడ్డ)

పిండాలువు. సం. వి. ఉ పుం. ౧. చిరుగడము. † ౨. కందగుడూచి †.

పిండాశుఁడు. సం. విణ. (అ. ఆ అ.) బిచ్చగాఁడు, భిక్షుకుఁడు

పిండాహ్వా. సం. వి. ఆ స్త్రీ. నాడీహింగువు, ఒకవిధమైన యింగువ.

పిండి. వి. (సం. పిండీ) ౧. పిష్టము, బియ్యము లోనగువానిపొడి, (దీని యామ్రేడితరూపము పిండి పిండి.)

గీ నన్ను గాచుట యరయంగ నిన్ను గాచి,
కొనుట యిప్పిండి యిన్నుకొన్నవని నిచ్చి,
కావవే నన్ను... భార. అశ్వ. ౪. ౨౩౦.

శా... పైఁ బందురం దొప్పఁగాఁ, గాసెక
కెన్నెల పిండి చల్లినకరంక -గల్వఫు
పండుపై, యయా. ౫ ౧౦౯.

చ. కదళిగభీరపుష్పపుటికాచ్ఛటఁ జేతుల నిప్ప
పిండిపైఁ, గుదురుగ నిల్పి...
ఆము. ౧. ౮౩

సీ. చేసికొండలు పట్టి పిండిపిండిగఁ గొట్టి
జలధిలో పెదజల్లఁగలబలంబు
ఇందు. ౧. ౧౫౨. నీలా. ౧. ౭౩. ౩. ౧౦

౨. నువ్వులు మొ, వానిఁ నాడించి, చమురు తీయఁగా మిగిలిన పిండి, ఉదా: తెలికపిండి మొ.

కొట్టినపిండి=బాగుగా వలఁగినది; మిక్కిలి పరిచితము.

(వ్యవః) విరాటపర్వము నాకు కొట్టిన పిండి.

పిండియిడు=దేహమును పిండిచేయు.

గీ. ఒండొకఁడ పైన నిపుడ నీపిండియిడమె,
బ్రాహ్మణుఁడ వౌట మాచేత బ్రదుకఁ
గంటి. మను. ౬ ౪. ౯౦

జ. పండికూడు, పిండికూర, పిండికొండ. పిండిదొండ, పిండిపించు, పిండిపీఁచము, పిండిపీఁచు, పిండిపోఁకలు, పిండిబొద్దికూర, పిండిమిరియము, పిండివంట, పిండివంటకము, పిండివడియము.

పిండి. సం. వి. ఇ. ఈ. స్త్రీ ౧. గుండ్రనివస్తువు, చెండు, ౨. బండికంటి నడిమితూము, నాభి, ౩. కాలిపిక్క, ౪. మంగ, పిండీతకము, ౫. పీతము; పీతవిశేషము, ౬. పిండీతగరము, ౭. సాఱు, ౮. ఒకదినుసు ఈఁదు, ఖర్జూరభేదము. ‡. (శ. ని.)

వి. ఇ. పుం. ౧. చూర్ణము, పిండి, (వై. ని.) ౨. తెలికపిండి. (వై. ని.)

పిండిక. సం. వి. అ. స్త్రీ. ౧. కాలిపిక్కమాంసము ౨. తురుష్కదేశమందు అందును బంకతోఁ జేసెడు ధూపద్రవ్యము. ౩. బండికంటి నడిమితూము, ౪. ఇల్లుకట్టుటకు ఏర్పరచినస్థలము, నివేశనస్థలము (వై. ని.)

పిండికూడు. వి. (√పిండి) సంకటి, చిక్కని యంబలి

క. ఒడ లల్లఁ బిండికూడుగఁ బొడిచి యొగయ
సత్తి త్రిప్పి భూస్థలి మఱియుం, బడవైచి
యురము మొగమును, నడిచెను వదమడి
తలప్రహారకకలఁబై.
భార. అర. ౬. ౨౪౮

క. కటకంఠ భక్తి వెలిగాఁ, గొటగా పెవ్వియును
నవియుఁ గొన్నిటిసాళ్లల్, మఱి పిండికూడు
పెట్టిన, మెఱియలక్రియ పెంరచు మీసమెడు
కుల మెఱపుల్. శివ. సా. ౧౯౭.

(పిండకూడు, ముద్రి)

పిండికూర=పిండిబొద్దికూర. వి (√పిండి) ఒక జాతికూరాకు. ‡

ఆ. ఉల్లిపుచ్చకాయ ముల్లంగి సొఱకాయ పిండి
కూర చేతిబీఱకాయ వై. భా ౪ ౯౬

పిండికొండ. వి. (√పిండి) కొండపిండి. ‡

సీ. కొండపిండి యనఁగఁ బిండికొండ యనంగ
నగభేదసంజ్ఞ గా నలరుచుండు.
ఆం. భా. ౨. ౬౫.

పిండితము. సం. విణ. (అ. ఆ అ.) ౧. పిండముగా చేయఁబడినది, ముద్దగాఁ జేయఁబడినది. ౨. సంహతము, చేర్పఁబడినది. ౩. గణితము, ఎంచఁబడినది. ౪. గుణితము, గుణింపఁబడినది. ౫. దట్టము.

వి. అ. పుం. తురుష్కమను గంధద్రవ్యము.

పిండిదొండ. వి. (√పిండి) తుర్యతుండి. ‡

సీ. తుర్యతుండి చెలఁగుఁ బిండిదొండ యనఁగ.
ఆం భా. ౨. ౬౦.

సీ ..కెక్కెర విమబొద్ది పిండిదొండ
హంస. ౪. ౧౦.

పిండిపించే1 = పిండిపీచే1. విశే. (√ పిండి) మిక్కిలివలఁగఁగొట్టఁబడినది, విమర్దితము.

మ. తరుగుల్మాదులు పిండిపించుగ మహాధాత్రీ
ధరిత్రీధరో,త్కరముల్ పెంపరి మగ్గుమావ
ముగ... హ. సం. ౧౧. ౫౬౦

పిండిపీఁచేము. విశే. (√పిండి) పిండియైనపీచేము కలది, నిస్సారము

సీ. పిండిపీఁచేంబు గాఁ బృథివీధరమ్ము లదంతు కే
కాలదండమున నథవ కాశీ ౩ ౩౯. (ఇట
గుండగుండగా అనిభావము)

పిండిపీఁచే=పిండిపించే.

గీ విరుదుమగల కొుత్తములన బిండిపీఁచే,సేయు
బలితంపుఁ జేస్పు లచ్చెరువుఁ జెనుప
భార. శల్య. ౧. ౧౨౭. (పిండిపిండిగా.
కరాలప్రతి. పా.)

పిండిపోఁకలు. వి. బ. (పిండి+పోఁకలు "గుడ పిండములు" (శ ర.) భక్ష్య విశేషము.

పిండిబొద్దికూర=పిండికూర. (√పిండి) బ్రా. ‡

పిండిమిరియము. వి. (√పిండి) పులుసుచేయక పిండితోను మిరియముతోను పలుచగా వండిన వ్యంజనవిశేషము (శ. ర.)

పిండిలము. సం. వి అ. పుం. ౧. వంతెన, సేతువు. ౨. మేఘము, ౩ హిమము, మంచు. (శే. ని.)

పిండిలుఁడు. సం. విశే (అ. ఆ అ.) ౧ మిక్కిలి పిక్కలుండగలవాఁడు. ౨. గణకుఁడు, లెక్కించువాఁడు.

పిండివంట = పిండివంటకము. వి. (√ పిండి) పిండితోచేయు భక్ష్యము.

తరలము. పలుతెఱంగులపిండివంటలఁ బప్పుఁ
గూడును నేతికుండలు...
భార. ఆది. ౬. ౨౮౭.

సీ. పెనుపాయసకడియంపుఁ బిండివంటలతోడఁ
గమ్మని సద్యోఘృతమ్ముతోడ.
వి. శకుం. ౧ ౧౩౫.

ఆ ప్రియము లేనివిందు పిండివంటలచేటు.
వేమన. ౨. ౪౯.

పిండివంటకము=పిండివంట. (√పిండి)

గీ వారయాత్రికు లనువొందవంతు లగుచుఁ వలచి
భుజియించి రొగిఁ బిండివంటకములు.
శైవ. ౬. ౧౭౦

శా ..నిఖిలమున్ సంపూర్ణ హైమ పత్త్రిపాత్రీ
మధ్యంబునఁ బిండివంటకములున్ దివ్యాన్న
ముల్ ...సంధిల్లె నొక్కుమ్మడిన్.
భీమ. ౨ ౧౩౮.

పిండివడియము. వి (√పిండి) పిండితోచేసిన వడియము, కూరవడియము.

గీ. ఎండు గుడి మ్రింగువానికి నంది పిండివడియ
మనుప లెక్కుటంగలే పుడమిలోన
విక్ర ౨. ౨౩౮.

పిండీకృతము. సం విశే. (అ. ఆ అ.) ముద్దగా చేయఁబడినది. (శ. ర)

పిండీతకము. సం. వి. అ పుం. ౧ మదనము. మంగ. ‡ ౨. తగరము. 3. ఘటిజ్జకము, మరువము ‡.

పిండీపుష్పము. సం. వి. అ. పుం. అశోకము. ‡

పిండీభూతము. సం. విశే. (అ. ఆ. అ.) ముద్దయైనది, ఘనీభూతము, గట్టియైనది.

పిండీరము. సం. విశే. (అ. ఆ. అ.) నీరసము, సారములేనిది.

వి అ పుం ౧ దానిమ్మ ౨ డిండీరము, సముద్రపునురుఁగు

పిండీశూరుఁడు సం వి అ పుం తిండియందు మాత్రముశూరుఁడు, పనులయందసమర్థుఁడు

పిండు¹ స క్రి (సం పీడ్ క పిండు) పాలు పితుకు

గీ మున్ను తాఁ గొన్నదూడతో మొదవు నవుడు, ఎదనమున కొప్పుఁ దెప్పించి సాధ్వి దాని మేను మెల్లన నివురుచుఁ దాను దానిఁ బిండఁ బోవఁగఁ బాలు లేకుండ గాను
వేం మా ౪ ౧౫౬

సీ కలదండిపసిఁ బిండి కాఁచి చేమిరిఁ బెట్టి రొఱగ కుండఁగఁ బట్టి యుట్టి గొట్టి
వేం పంచ ౪ ౪౫౫

౨ ఆవు మొ పాలిచ్చు

సీ పాలు పిండనిగొడ్డుబఱ్ఱె కార్పులు మెండు కల్లపిండికిఁ గాంతి మెండు
వేణు ౪ ౧౪

౩ (రసాదుల పైకివచ్చునట్లు) నులుము

మ దంభగవిమీ దం దబ్జటాఖండ కుంభయ్యాన బిండన్ విమలాంబువుల్ వెదలె
వరాహ ౧౦ ౫౯

పిండు² వి (సం పిండమ్, క పిణ్డు) సమూహము, గుంపు

గీ మొఱయు నాయూడుమాటలు తెఱవపిండు, నల్లములకు నిం పారెడునురులు గావె
భార విరా ౨ ౩౩౫

సీ మున్నాటయొబదిమూర్తిభేదములతో విహరించు కేఁట వేల్పు పిండు
భీమ ౨ ౫౨ రామా ౨ ౧౦౧

జ పిండుగట్టు, పిండుగొను

పిండుగట్టు¹=పిండుగొను అ క్రి (√పిండు²) గుమిగూడు, సంఘీభవించు

గీ కంటె గాంగేయు నతనిచక్కటికిఖండిఁ, బెట్టు మీఁతని మన మెల్లఁ బిండుగట్టి, పొదవి కొనివత్తము
భార భీష్మ ౩ ౧౬౦

గీ అనుచుఁ దద్వ్యక్తులత కప్పు దళలమరలు, విచ్చలించిరి విపుతిఁ బిండుగట్టి
రామా ౮ ౧౦౦

పిండుగొను=పిండుగట్టు¹ (√పిండు²)

మ మహోగ్రద్ధర సాధ్యుల్, మహా నీతస్వాంతం బులన్ బెల్లలమికొనఁగ నత్యాదరోత్కర్షముల్ పాండుసుతోపాంతంబునం బిండుగొని నిలిచి చూడ్కుల్ తదంగంబు గప్పన్
భార స్వర్గా ౩౪

ఉ కరిమదగంధమునకు మధుకరములు పిండుగొని ముసరి కటకటములభ్రాంతిర మర్యో
కు సం ౧ ౭౭

పిండురము=పిండు వి సమూహము, గుంపు

ఉ కాపున నీవంతమధుగర్వితకోకిలకీరకారికా, రావముఁ దేటిపిండురవరావము మెల్లని చల్లగాడ్పుఁబూ, దావులసొంపు మిగుల బాలికఁ దాలిమి గొల్లలాడెడిన్
కళా ౬ ౨౪౮

పిండోలి సం వి ఇ స్త్రీ కుడుచునపుడు నోటి నుండి పడినయన్నాంశము, కుడువఁగా మిగిలిన యన్నము

పింద్రము విణ అధికము, మిక్కుటము

శా అంతంతకుఁ బింద్రం బయ్యెఁ గనిండి కోఁత వలదా మీకున్ విచారింపఁగన్
వరాహ ౫ ౬౩

పిందె(దియ) వి మిక్కిలి లేఁతకాయ, బాలకలాటువు

సీ తల్లిదండ్రులరొద్దితనయులగతి కాకుమఱుఁగు పిందెలరీతి నాటె వహించి
పారిజా ౧ ౨౧౨

గీ. పిందియలు పూలు ముత్తియాలం దనర్చు,
గొల్లచెట్టులు వలర వల్లిదంపు,రావిరాశారి
చెలమక్కి గోన మెఱయు
అచ్చరా బాల ౧౧౭

పింపిణీ వి. స్త్రీ. వేణీవిశేషము, స్త్రీల యొక విధ మగుజడ, (వాలుగుపాయలజడ అని బ్రౌ)

మ. జడి గొన్కొర్కుల నింతి తాను మగవేషం
బూనిన న్పింపిణీ,జడలన్ బాఁపట రావిరేశ
జిగి పెచ్చన్ గొప్ప పొంకించి
ఎఱ్ఱ హం ౩ ౧౦౪

పింపిళులు,(ళ్లు)=పింపెసలు వి. బ. పెదవి మీఁదుగా నొకవిధమైనధ్వనిని గలిగించి నర్తించెడుబాలక్రీడావిశేషము

మ. దినముల్ కొన్ని చనంగ నంతఁ గడు నర్థిం
బొమ్మపెండ్లిండ్లు గుజ్జెనగూళ్లచ్చనగండ్లు
పింపిళులు లోనైనఖేలనముల్ మీఱఁగ
బోంట్లతో వలరు బాలాళ్ళన్న మెల్లప్పుడున్
కళా ౬ ౨౦౨

సీ. పింపిళ్లు చెండుగోరింపులు నోమనగుంటలు
వెన్నెలకుప్ప లాది దశా ౯ ౭౧

సీ. పింపిళ్లు త్రొక్కుళ్లు బేడిసెతిరుగుళ్లు నచ్చన
గండ్లు హం౨ ౫ ౧౫౫

జ. పింపిళ్లాడు, పింపిళ్లుగూయు

పింపిళ్లాడు అ. క్రి. (పింపిళ్లు+ఆడు) ౧ పింపిళ్లాటయాడు (చూ పింపిళ్లు) ౨ నర్తనముచేయుచు నమస్కరించు

రగడ. మణికూటస్థలి మలయుమణిప్రభువెరు
మాళ్లకుఁ గడుఁ బింపిళ్లాడుచు
హంస ౪ ౨౧౩ (నర్తించు అని శ. ర.)

పింపిళ్లు(ళులు)గూయు అ. క్రి. (పింపిళ్లు+కూయు, గునియు అని శ. ర.)
౧ పింపిళ్లాటయాడు

సీ. మాటికి నొత్తమ్మిమఱువునఁ బింపిళ్లుగూయు
తెగ్గురురాచకొమ్మగములు
యయా ౩ ౫౪

వ. యువజనంబులకుం గన్నులపండువులు గా
గుంపులుగుంపులై పింపిళ్లుగూయుచాలి
కలును వరాహ ౪ ౧౫౫

౨ నర్తించు, చిందులుత్రొక్కు, ఎగిరిపడు

వ. భావిపుంభావసంభావనాపరిచయంబు
సంపాదించువెంపువం బింపిళ్లుగూయుకలికి
కొమిరెల మొలకచనుమోసులం దులకరించిన
తళుకుపిబ్బెంపు తళతళల దళముకొనెనో
యనన్ వసు ౪ ౨౩

మ. బిగిచన్గుత్తులు గుత్తపుంబయటలోఁ బింపిళ్లు
గూయంగ కళా ౬ ౬

(ఇది యితరపదవ్యవధానము తోడను గన్పట్టుచున్నది)

ఉ. అలవేఁపుపదంతులపొమ్మనంబు పింపిళ్లొగిఁ
గూయఁ జొచ్చె
కవి ౪ ౨ ౧౫౦

౩ (భాగముచే) వంగియాడు

సీ. గంటెఁడుకేలైనఁ బంట కబ్బనిచేను బింపిళ్లు
కూయని గుంపుపైరు, గీ. పన్నిదమునకుఁ గాన
రెుప్పట్టునందు పాంచాలీ ౫ ౮౫

౪ (పింపిళ్లాటయందువలె పెదవులతో కూకూయని ధ్వని చేయుచు) చలించు

గీ. పిన్నబిడ్డ లెయ్యెడలఁ బింపిళులుఁగూసిరి
హరి పూ ౮ ౧౬౦

సీ. అళిబాలికలుముదం బెలరారఁ బింపిళ్లు
గూయుచు మధువులు గ్రోలి సోల
నృసిం ౨ ౬౮

పింపిసలాడు అ. క్రి. (పింపిసలు + ఆడు)
౧ బాలికలు పెదవిమీఁదుగా నొకవిధమైన ధ్వని చేయుచునర్తించు

గీ. చేడుకలు మీఱఁ బింపిసలాడు.
రుక్మి. ౧. ౭౨.

౨. నర్తించు, చిందులుద్రొక్కు.

సీ. కరులు బొమ్మలమీఁదఁ గులికి పింపిస
లాడ... రసిక. ౨. ౧౧౯.

(పెంపెసలాడు, అపముద్రి.)

పింపిసలు=పింపిళులు. వి. బ.(చూ.పింపిసలాడు.)

జః పింపిసలాడు.

పికపికలు = పికాపికలు, పకపకలు, పకాపకలు. విశే. బ. చెల్లాచెదరు.

క. మగ్గయినయతనిఁ గనుఁగొని, బెగ్గలమున
నచటిభటులు పికపిక లైనన్, డగ్గఱి పిశి
తాశను లోక, మొగ్గర మై కోట సార
సముద్ధతు లయినన్. నిర్వ. ౪. ౫౮.

క. ఒక ధూము రేఁగిలస్కారు, పికపిక లై తమ
లరణము పెంపున నన్యోన్యస్యకరాని సంపాతు
లచే, వికలతఁ గని రారులు తమరు వీ రవ
కానక రంగా. 3. ౨౦౩.

పికప్రియ. సం. వి అ. స్త్రీ. మహాజంబువు, పెద్ద నేరేడు. ‡.

పికబంధువు. సం. వి. ఉ. పుం. ఆమ్రము. మామిడి. ‡

పికము. సం. వి. అ. పుం. కోకిలము, కోయిల.

పికవర్ధనము. సం. వి. అ. పుం. కాకము, కాకి.

పికాంగము. సం. వి అ. పుం. పక్షిభేదము.

పికాక్షము. సం. వి. అ. పుం. రోచని. ‡.

పికానందము. సం. వి. అ. పుం. వసంతకాలము. (ఇట్టే పికబాంధవము.)

పికాపికలు = పికపికలు, పకపకలు, పకాపకలు. విశే. ౧. మిక్కిలి కలఁగినది, చెల్లాచెదరు.

సీ. కవిసినదిందుచీకటి పికాపికలుగాఁ బాఱఁగఁ
దోలినబంటుతనము. వరాహ. ౪. ౧౫౪.

చ. ఎలయఁగ లంకఁ గాల్చి తమ కేఁచిన
కోఁతిరొ కేఁడు గ్రమ్మరన్, గలవిక వచ్చు
నంచును పికాపికలై పఱతెంచి రందఱున్.
అచ్చరా. యు. ౯. ప్రబోధ. ౫. ౧౦౦.

౨. పికాపికలు చేయునది, చెదరగొట్టునది.

ఉ. సిగ్గునకుం బికాపికలు చిత్తమునున్నతి శేరి
వార్తలన్, గగ్గులకాంద్రు.. అగ్గజయానకుం
బతిక నద్యో యత్నేత్తరహః ప్రసంగముల్.
కవిక. 3. ౨౨౯.

పికిలి=పిక్కిలి. వి ౧ పక్షివిశేషము.

సీ. వంగపండు పికిలి ...గీ అనఁగ నిట్లని
పక్షిభేదాఖ్య లలరు. ఆం. భా. ౨. ౯౭.

ఆ. పికిలి కేలకొమిలి పెనుగువ్వ బకదారి...
ఆది రైనపత్తు లరఁదుదీర్చు.
హంస 3. ౧౨౯. ఇందు. ౨ ౨౯.

౨. పికిలిపిట్టలతూలికలతోఁ జేసినకుంచె.

సీ. పికిలిచేఁ జెక్కులమకరికల్ వ్రాతుఁ గా
నీక చెండు వ్రాతుకే యిగురుఁబోణి
దశా. ౭. ౨౭; కి. ౨.

జః పికిలిచెండు, పికిలిపూ.

పికిలిచెండు. వి. (పికిలి+చెండు.) పికిలిపిట్టరెక్కసన్నవియాఁకలతో కందుకాకారముగా చేసినకుచ్చు

గీ. అట్లు తమకంబుచే వేఁటలాడి మృగమ,
దంబుఁ జామరములు గజదంతములును, బిల్లి
గడ్డలు పులిగోళ్లు పికిలిచెండ్లు వాదిగాఁ
దెచ్చి యిచ్చి రయ్యవనిపతికి.
రసిక. ౧. ౧౧౨.

సీ...కస్తూరిలప్పు పొంపారుపికిలిచెండు.
నీలా. ౨. ౨౫.

పికిలిపూ. వి. (పికిలి+పూ.) పికిలిపిట్టతోఁక క్రిందియీఁకలనిమృదువైనతూలిక.

మ. పులిగోరుల్ పెరశేసి కస్తురిమెకంబుల్
పృష్ఠకవ్యాళిపి, ల్లులు గోరోజన మిఱ్ఱులున్
బికిలిపూలున్ గైకానుక లిచ్చి బోయ
దొరబిడ్డల్ గాంచి రాఘవవిభున్
రామా. ౨ ౫.

మ. తడవిండ్లున్ గటిమేనులున్ బికిలిపూదండల్
మిటారించుపెన్, బిడెముల్ ... పిసాళిం
పఁగాఁ, దుడుముల్ గూడుక వచ్చి చెంచులు
వశేంద్రుం గాంచి హర్షంబునన్.
ఉ. రా. ౪ ౩౭౩.

పికులు=పిగులు, పీలు. అ. క్రి. ౧ (వస్త్రము మొ॥ బిగువుచే) చినుఁగు

చ. పికిలి యజాండకర్పరము బీఁటలువాఱఁగ
మేను పెంచి యా, మకరనికేతనోదరనిమగ్న
మహీమహిళాలలామఁ గే, లకమునకాగ్ర
సంగతమదభ్రమరీసమరీతి గాఁగఁ గొమ్ము
కొనఁ దగిల్చి యెత్తఁ గిటిమూర్తిని దాల్చితి
గా జనార్దనా పారి. ౩ ౩౧

౨. పగులు, బ్రద్దలగు.

క. గూటగ్రుడ్లం బెట్టెన్,

గీ. పెట్టి ముదిగ్రుడ్లు పడకుండఁ గట్టు గాచి
పొదుగుటయు పెరకొని కొన్నిపూఁటలకును,
బికిలె హం. పంచ. ౧ ౪౫౦

పికేక్షణ. సం. వి. అ. స్త్రీ కోకిలాక్షము ? క
దిమనుగన్నేరు ?

పిక్క¹. వి. (సం. పిండికా) జంఘ, చిఱుతొడ

క. పిక్కలతొడల నడుములం, దొక్కటఁ బద
తలము నిడి సమున్నతి నొదలికన్, నిక్కించిన
నీయాసన, మక్కజము గ స్వస్తికాహ్వ
యంబగు జగతిన్ సీతారా. ౧ ౯౭.

సీ. చిఱుతొడ యనంగఁ బిక్క నాఁ జెలఁగు
జంఘ. ఆం. భా. ౨. ౧౩౭.

జః పిక్కచెదరు.

పిక్క². వి. (సం. స్పృక్కా) ఒకానొక చెట్టు.

సీ. తొవపువ్వుకామలతో లిమ్ముగాఁ బుచ్చు
పిక్కమూలంబులపెనఁగు వాపు.
ఉ. సం. ౫ ౨౧౭. ౨౧౮.

పిక్క³. వి. గింజ ఉదా॰ చింతపిక్కలు (వా.)

పిక్క⁴. వి. చిన్నరాశెము.

(వ్యవ) చేతిలో నాలుగుపిక్కలున్నవనివాఁడు
మిక్కిలి గర్వపడుచున్నాఁడు.

పిక్కచెదరు. అ. క్రి. (పిక్క¹+చెదరు) భయపడు, బెదరు.

వ. సమీపాటవీమధ్యంబుఁ జొచ్చి యాస్ఫో
టించి పిక్కచెదరక దిక్కులు పరిభ్ర
మించి... పాండు. ౩ ౭౯

౨. భయము, బెదరు

ఆ. పేర్మి నదురుగుండె పిక్కచెదరు లేక,
యుండ వచ్చఁ జేద యులుకఁ దక్కరమణి
గోఁచిపొఁతరాయఁడు దొంగల, మిండఁ
డనెడుమాట మేలు దలిసి కుచేల ౩. ౭౪

ఆ. అంటి పొడిచి పోటుగంటి వెంబడిఁదూఱు,
వీరవరులు పురుషకారపరులు మేర మీఱు
సంఖ్య మెఱయుదు రవ్వేట, నదురుగుండె
పిక్కచెదరు లేక రంగా. ౧. ౧౦౨

పిక్కటము. విణ. బిగువు

ఉ. ఆపలుకుల్ సుధారసమమంచితసారము లై
చెవుల్ సోఁకన్, భూపతి యాత్మహర్షరస
పూర్తికి నేమన వచ్చుఁ బూర్వసంతాప
దశాకృశశ్లథకసత్కనకాంగద ముద్రికాదిర,
త్నోపలభూషలంగముల యుబ్బునఁ బొల్చెను
బిక్కటంబు లై కవిరా. ౫. ౧౧౫.

జః పిక్కటిలు.

పిక్కటిలు.(ల్లు) అ. క్రి. (√ పిక్కటము) ౧. నిండు, పూర్ణమగు.

క దిక్కులు మేఘపథంబును, బిక్కటిలఁగ నవయవములు భీషణములు గా
భార మహా ౨౭

శ్లో అగ్నిం తేదదృశు స్తత్రస్థితం శైలమివాగ్రతః।
మార్గమా వృత్యతిష్ఠంతం సాక్షాత్పురుష
విగ్రహం॥ సం భార మహా ౧ ౩౬

సీ బిగువుఁబయ్యెదలోనఁ బిక్కటిల్లుచుఁ జాలఁ దళ్లుచన్నుల నొప్పుముల్లె పేరు
కళా ౪ ౧౦౩ నిర్వ ౧౦ ౧౦

౨ వర్ధిల్లు, పెరుఁగు

చ మతి లావు గూడఁ బైఁ, బొదలె ననంగిఁ బిక్కటిలెఁ బొల్తుకచన్నులు నాఁడునాఁటి కిన్
ఆము ౫ ౨౧

గీ అతివచన్నులు జక్కవ లగుట లేమి, యెందియం బింక దండలచాయ నిగుడి, రెక్క లైయుండ సొంపునఁ బిక్కటిల్లి వలిపె యెర్వ్యాద యనుచిన్నివలను దగుల
యయా ౪ ౪౩

౩ అతిశయించు, విజృంభించు

ఆ వగరు పుట్టె నంతఁ బెగడె దంతంబులు, నక్కినయును దగ్గఁ బిక్కటిల్లె, శిరము వ్రాల్పఁ దొడఁగెఁ జెదరె మనం బంతఁ, గడిఁది యైనముప్పు కాలమునకు
భాగ ౬ ౬౧

క సెరవయును పిక్కటిల్లఁగ, సురతం బొక వేళ సైనఁ జొప్పడమి మదిం, బరపురుష వాంఛ వొడమిన విరహంబున రేయి పవలు వేఁగుచు నుండున్ హంస ౫ ౧౫౬

వ పిక్కటిల్లినమక్కువ జై భా ౨ ౧౩

౪ వ్యాపించు, ప్రసరించు

క దిక్కులఁ దనబాణంబులు, పిక్కటిలఁగ నుల్లసిల్లి భీష్ముఁడు
భార భీష్మ ౧. ౨౯౨

చ విమలదరస్మితామృతము వెల్లివ చెక్కులఁ బిక్కటిల్లినన్ మమతను జేరఁగాఁ బిలిచి
ప్రభా ౧ ౧౨౫ వైజ ౨ ౪౪

౫ పిగులు, చినుఁగు

సీ బిలుఁగు పైఠాణి కంచెల యెక్కటిలి వలి కులుకుని బ్బెపుగబ్బిగుబ్బ లుబ్బ
రసిక ౩ ౪౭

సీ ఎవరనిపనివన్నెరవిక యెక్కటిలంగఁ గులుకు పాలుబ్బుగుబ్బలు చెలంగ శుక ౧ ౧౩

౬ ప్రకటితమగు, బయలు మెఱయు

క మిక్కుట మై యక్కటికము, యెక్కటిలన్ వెఱపు మానిపినయొక్కటికిన్,
అచ్చరా బాల ౨౪

౭ బీఁటలువాఱు, బ్రద్దలగు

వ ...గా డీవగుణగర్జాడంబరంబున నంబరంబు పిక్కటిల్ల మార ౭ ౬౭

సీ దివి పిక్కటిల మ్రోయు దివ్యదుందుభుల యారావంబు లభ్రగర్జనలుగాఁగ
దశా ౭ ౧ ౧౮

పిక్కము సం వి అ పుం ౧ ఇరువదియేండ్ల వయసుగల యేనుఁగు, ౨ యేనుఁగుగున్న వి అ స్త్రీ ముక్తాపరిమాణభేదము, ఒకవిధమగు ముత్యముల తూనిక

పిక్కారు వి (పిదప+కారు¹) దాళువా, శరదృతువు మొదలుకొని నీటియాసరాను పండెడు వెల్లపుఁబంట (శ ర)

పిక్కిలి=పికిలి వి ౧ పక్షివిశేషము (బ పిక్కిళులు, పిక్కిళ్లు)

సీ పట్టుజీనువు కొంగ పిక్కిలి మాలముచ్చు,
ఆ అది యైనపక్షు లతఁడు దీర్చు
హంస ౩ ౧౨౦

౨ ఒకానొక యడవిజాతివాఁడు

సీ. పెనుగొండదొర ద్రాలి పిక్కల్లొ పొందరైన
ప్రతిపక్షులను హతాహతము చేసి.
హై. భా. ౧. ౪౫.

(ఇది రెండర్థములకు నుదాహరణము.)

పిక్కు¹. అ. క్రి. పెనుదీయు. (శ. ర. ద్రా.)

స. క్రి. ౧. అపహరించు, దొంగిలించు.

సీ. దాఁచికొన్నను బలిశంపుఁజెంపుడు గాక
పిక్కిన నొకపోక పక్కు గాక.
విప్ర ౫. ౧౯.

౨. మోసపుచ్చు, వంచించు. (శ. ర. ద్రా.)

వి. ౧. వంచన, మోసము.

సీ. వంచనయెసంగు గీ. జాడుఁగు ప్రక్కు
కికురు పిక్కు ఆం భా ౨ ౨౯౨

౨. మర్మము, కిటుకు.

చ. పలుకులలోనఁ బిక్కు లోకపానుపురక
బోలయల్కఁ-బిక్కలుక, కలఁకలు దీఱు
ద్రెంక్కలును గాటపుఁగొఁగిటిలోని
పొక్కులు. అహల్యా. ౨. ౩౭.

3 మల్లవిద్యావిశేషము.

వ.. ఏకసరము పైసరము ఝంప పిక్కు కరలా
ఘవంబు మొదలగు వితంబులను.
మల్లుపు. 3. ౬౯

వ నయనవపుపారువ లివ రాకడ యేకసర
పైసర ఝంపు పిక్కు కరలాఘువమ్ము మొద
లగువితమ్ము లెఱిఁగి ప్రబంధ. ౩౭

పిక్కు². వి పెంపు, అతిశయము.

వ...వాలెంబు లగుతూణంబులబాణాసనంబు లాడి
ధిక్కరించునిక్కుల కిక్కు కాని క్కులరు
పిక్కులు .. ప్రబంధ. ౪౦

పిగులు=పికులు, పీలు. అ. క్రి. (వస్త్రము.
మొ. చినుఁగుచేపగులు; చినుఁగు.)

క. భువి పగిలెన్ రవి జాగిలెన్, దివి పిగిలెన్
దిగ్గజములధృతి సన్నగిలెన్.
రా. వి. ౨. ౪౨

అ. పిగిలెఁ బీరి నవఁగఁ బెంపొందుచుండును,
జెనిఁగె నపుట కాఖ్య... ఆం. భా. 3. ౯౧.

పిచండకుఁడు. సం. వి. అ. పుం. ఔదరికుఁడు,
తిండిపోతు, ఉదరంభరి.

పిచ(చి)ండము. సం. వి. అ. పుం. న. ౧. కడుపు.
౨. పలుపు. (వై. ని) 3. మృగములవీపు (శ.ర.)

పిచ(చి)ండిక. సం. వి. అ స్త్రీ జంఘ, పిక్క.
(వై. ని)

పిచండిలుఁడు. సం విణ (అ. ఆ. అ) పెద్ద
కడుపుకలవాఁడు తుందిలుఁడు

పిచేపిచే. వి పిచ్చుకలధ్వని కనుకరణము.

వ...చతుర్ఘటికావశేషంబు గా రాత్రి చనియె,
దిక్కులు ప్రకాశప్రకటింబొందెఁ, బిచ్చు
కలు పిచపిచమనియెఁ గాకంబులు గూశ
లిడియె... కం. పంచ ౪. ౫౦౪.

పిచవ్యము. సం. వి. అ పుం ప్రత్తిచెట్టు,
కార్పాసవృక్షము.

పిచుకము. సం. వి. అ. పుం మంగచెట్టు, మదన
వృక్షము.

పిచుతూలము. సం. వి అ. పుం. తూలము,
దూది.

పించుమంద(ర్ద)ము. సం. వి. అ. పుం. వేము,
నింబము. ‡.

పిచులము. సం. వి. అ పుం. ౧. ఝాబుకము. ‡.
౨. ఇజ్జలము, ఎఱ్ఱగన్నేరు. ‡. 3. తూలము,
దూది. ౪. నీరుకాకి, జలవాయసము. (వాచ.)

పిచువు. సం. వి. ఉ. పుం. ౧. దూది. ౨. కర్ష భేదము ౩. కర్షము

పిచ్చే¹=పిచ్చి. వి (సం. పిత్తజ. త. పిచ్చు.)

౧. ఉన్మాదము, పిచ్చి

సీ. వెఱ్ఱి యనంగను బిచ్చి యనంగ నున్మాద మనంగ నున్మాదసంజ్ఞ. ఆం. భా. ౧. ౧౩౨.

౨ అల్పము, తక్కువది.

ఉ కొన్ని గోణంగి కొన్ని గనిని కొన్నికుటారము లాడి మావరా, కన్నిక నిన్నివాళ్ల కిది యి న్నని కూటికిఁ బిచ్చపాటిఁ గొ, మ్మన్న మహా ప్రసాద మని హర్షరసోల్లసదాననాబ్జులై, యన్నలినాక్షి భర్త యిడునన్నియ గైకొను ముక్కధాన్యముల్
పాండు. ౪ ౧౮౪.

జ. పిచ్చేటిలు, పిచ్చేపట్టు, పిలుపిచ్చే

పిచ్చే². వృషణము, ముష్కము.

క పిచ్చలు వడివడి రాయఁగ...
చంద్రి. వి ౨ ౪౦.

పిచ్చ. సం. వి. అ స్త్రీ ౧ ధరణముఎత్తుగల ౧౨ ముత్తెములహారము, ఒకానొకముత్తెముల తూనిక, ముక్తాపరిమాణభేదము.

పిచ్చటము. సం. విణ. (అ. ఆ. అ) చదునుగా అదుమఁబడినది

వి. అ. పుం. ౧ ఒకానొక కంటితెవులు, నేత్ర రోగవిశేషము.

న. ౧. తగరము, వంగము. ౨. సీసము, నాగము.

పిచ్చటిలు. అ. క్రి. (√పిచ్చే) వడఁకు, కంపించు.

లయగ్రాహి. వచ్చెమురభేది ధరపిచ్చటిల సైన్యములు హెచ్చినదవకన్ రిపులు రిచ్చవడి చూడన్. ఆదిలక్ష్మీవిలాసము ౪. ౧౨౩. ప్రా.

పిచ్చపట్టు. వి. (√పిచ్చే¹) ౧. అధిక్యము. (శ. ర. ప్రా.)

౨. మూర్ఖపుపట్టు.

వ్యవ. ఈ విషయములో వాఁడు పిచ్చపట్టుపట్టి నాఁడు.

పిచ్చేలము. విణ. అతిశయించినది, అధికము.

ఉ. పెంపరయంగనొక్కరుదెఁ బిచ్చలమయ్యెను మేన ఘర్మముల్. రస. ౧. ౩. ౨౦.

జ. పిచ్చేలించు.

పిచ్చేలించు. అ క్రి (√పిచ్చేలము) ౧ అతిశయించు.

ఆ. అంతఁ బోక శౌరి యగ్రజుండును దానుఁ జక్రమును హలంబుఁ జటులగదయు, భుజములందుఁ దాల్చఁ బోరిఁబోరిఁ గదిసెదు, భీతి మానసమునఁ బిచ్చలింప. ఉ.హరి ౨ ౧౯౧.

ఆ. దేవతరువుమాడ్కి— తెల్లనిగొడుగుతోఁ, గూడఁ బసిఁడి కామకుంచె లచట, నిలిపి పొంతఁ గైదువులుసేర్చి యర్చనలిచ్చె నుత్స వంబు పిచ్చలింప. ద్వా. ౨. ౩

౨. భయపడు, భీతిల్లు.

చ...దైత్యవిభుండు సవిస్మయంబుగాఁ, దలపడి భూమిపాలుపయి దట్టముగాఁ బఱపెన్ శిలీముఖంబులు సురసిద్ధసాధ్యులు నభోవలయంబునఁ బిచ్చలింపఁగన్.
భా. రా. యు. ౨౧౪౯.

ఉ...వెన్నుఁడు నివ్వెఱ గొంద నందునన్, మేలని యార్చి రాసురులు మింట సుపర్వులు పిచ్చలింపఁగన్.
ఉ. రా. ౨. ౩౨.

క. ఒనరింపఁ బిచ్చలింపక, మునుకొని యయ్యెడఁ మనికి కొమనగాంద్రతనిన్, కెనసి పెనుగట్లుఁ జెట్లును, బెను బాదవఁగ యువ్వెటయెను బెగడక వాఁడున్. అచ్చరా. యు. ౧౨౧

౩ కంపించు, కదలు

చ బిగిచన్గవ యూర్పులఁ బిచ్చలింపఁగా
నిరం ౪ ౪౭

౪ ఆనందించు

గీ మెచ్చిచూచుచు వేమఱుఁ బిచ్చలింతు, రమర
కన్యక లతులహిమాచలమున
కు సం ౩ ౨౬౧

సీ ఒకకాంతప్రొద్దు లోకకథాప్రహేళికా
బిందుమత్యాదులఁ బిచ్చలించు
శివరా ౨ ౭౮

౫ క్రి అతిశయింపఁజేయు, ప్రశంసించు

గీ విశిఖనవకంబు నాటించి వెగడుపఱిచి, పేర్చి
యూర్చిన సురకోటి పిచ్చలించె, మెచ్చి
భీష్ముదు తల్ల విభ్యచ్చుఁ బోలు, నెక్కు
డగుఁ గాని యనఁదు గాఁడితఁ డనిరి
భార భీష్మ ౧ ౨౮౨

మ సుందరకుఁ దేశోపహానిగావించినన్, సభిక
ప్రాతము పిచ్చలించె నను నానాస్తోత్ర
వాక్యంబులన్ దశకు ౫ ౫౩

పిచ్చి=వచ్చు¹ వి ఉన్మాదము, వెఱ్ఱి

ఉ ఎచ్చటనైనఁ గంటిమె మహీస్థలి నిట్టి
విచిత్ర మెన్నడున్, బిచ్చపువానిఁ బిల్చి
తనప్రేయసి నిచ్చె నితండు పిచ్చికిం, బిచ్చి
జనించెనో యిదిరొ వెం పగుభక్తి యటంచు
వెంచెనో, యిచ్చట నేరి కింకఁ దలరొత్తి
కనన్ మన సొప్పు చెంతయున్ హరభక్త
విలాసము ౧ (చి ని)

విణ హీనము, నీచము

గీ నీచలక్షణసౌరుప్యముల, కొచ్చెముగ నేల
చొచ్చితి పిచ్చిపనికి
రామా ౮ ౨౫౯ (పిచ్చపనికి శ ర పా)

జ పిచ్చివాఁడు

పిచ్చిక=పిచ్చుక వి చటకము, ఒకజాతిపిట్ట

సీ చలనంబు లేక జాజలి తపోనిష్ఠ నాసీనుఁడై
యుండఁ బిచ్చికలు గూడు, గావించె
తన్మస్తకంబున భార శాం ౫ ౨౨౪

జ పిచ్చికకుంటు, పిచ్చికుంటు

పిచ్చికకుంటు=పిచ్చుకకుంటు వి (√పిచ్చిక) (శ ర)

పిచ్చికుంటు=పిచ్చుకుంటు వి (పిచ్చిక) అనూరుఁడు (శ ర)

విణ కాళ్లులేనివాఁడు (శ ర)

పిచ్చిటము సం వి అ పుం కీటభేదము, ఒకజాతిపురుగు

పిచ్చిలిపోవు అ క్రి (√పిచ్చిలు) చిప్పిలు

ద్వి పుడమి మోచినసాగపుంగవుఁ బట్టి,పిడు
కుసా విష మెల్లఁ బిచ్చిలిపోవ
రం రా యు ౨౯౪ పా ౨౨ పం

పిచ్చిలు(ల్లు) అ క్రి చిప్పిలు (నీటిబొట్టు మొ) లోపలినుండి పైకివచ్చు

ఉ గ్రుచ్చి కవుంగిటం బొదివి కో ర్వొప్పక
యించుక దువ్వి చెక్కులన్, బిచ్చిలుమాత్మ
ఘర్మజలబిందువు లొత్తి
చంద్రా ౬ ౧౪౩

చ సొలవక మేను కంటకము సోఁకినఁ గొండొక
శోణితంబు పిచ్చిలి తనకెంతనొప్పి యగు
వేం పంచ ౩ ౧౩౦

ద్వి పిలిపిలిపోవ మచ్చికల పిచ్చిల్ల, బిలిబిలి
లజ్జల బిరుదు లణంగ, పండితా మహిమా
౨౭౦ పా పురా ౧౨౩ పా

జ పిచ్చిలిపోవు

పిచ్చివాఁడు విణ (పిచ్చి + వాఁడు) ఉన్మత్తుఁడు (శ. ర)

పిచ్చె. వి. (సం పైత్యక) పిత్తకోశము, చేదు కట్టు.

సీ. గోజాగజంబుకగోధాఖుమార్జాలముల పిచ్చు
కనయాత్మబలమువలన (చి. కి చి. ని.)

పిచ్చెక=పిచ్చిక. వి ౧ చటకము, ఒకజాతిపిట్ట దీనిభేదములు: వెదురుపిచ్చుక, కొండపిచ్చుక, చెఱకుపిచ్చుక, ఊరఁబిచ్చుక, పొదపిచ్చుక, పేదపిచ్చుక, బంగారుపిచ్చుక. మొ

ఆ పెంచినట్టికోడిఁ బిల్లి భక్షించినఁ, గొంద
వగపు పిచ్చుకందుఁగలదె ప్రబోధ ౫ ౨౪

ఉ తూనిగ లాడఁ బొచ్చె దివి దాటి భ్రమిం
పఁగఁ బొచ్చెఁ బిచ్చుకల్. వార ౨ ౧౭

పిచ్చుకపైబ్రహ్మాస్త్రము = అల్పుని దండింప నధికప్రయత్నము చేయునపుడు దీనిని వాడుదురు.

క. పిచ్చుకపై బ్రహ్మాస్త్రము, విచ్చలవిడి నిగుడఁ
జేయువిధ మింతెకదా. ఉ. రా ౩ ౩౦౨

క. పిచ్చుకపై బ్రహ్మాస్త్రము, నచ్చుగఁ దొడిఁ
గినవితాన నబలపయిన్ మీ, కెచ్చుగఁ గోపం
బటు రా, వచ్చునె తప్పైన పైఁపవలయు
నటంచున్ కళాం. ౪ ౨౧.

(పిచ్చుక చిన్నపిట్టయగుటచే ఈపదము కొన్ని యెడల అల్పార్థ ద్యోతకముగాఁ బ్రయుక్తము ఉదా పిచ్చుకయాహారము, పిచ్చుకంత మొ

జా. పిచ్చుకకాలు, పిచ్చుకకుంటు, పిచ్చుక గోళ్లు, పిచ్చుక బియ్యము, పిచ్చుకబీఱ, పిచ్చుకుంటు

పిచ్చుకకాలు. వి (√పిచ్చుక) పర్పాటము. ‡

గీ. పర్పాటకంబు మనను బిచ్చుకకాలు నా
మూతృ భూత. ఆ. థా ౨ ౬౫

పిచ్చుకకుంటు=పిచ్చికకుంటు. వి. (√పిచ్చుక) అమాయుఁడు.

సీ. ఉత్తానుఁ డై కన్న కొరగి పిచ్చుకకుంటు
విప్రతిపంబు గా వినుతిసేయు.
కాశీ. ౧. ౧౨౬.

విశే. పిచ్చుకవలె కుంటుచు నడచువాఁడు, కుంటివాఁడు.

క వినఁ పిచ్చుకకుం టతిరయమునఁ బోకకుఁ
బడుట పేదముదుకఁడు పేర్మిఁబనముం
గోరుట దుర్యోధనుఁ డింక జయంబుఁ
గొనఁగఁ దలఁచుట యరయన్
భార కర్ణ ౧. ౩౨.

క. చీకుం బిచ్చుకకుంటును, మూకు శిఖండి
యను నిక్కముగఁ దమపాళ్లం, జేకొనఁ
జాలరు వారిం జేకొనఁగా వలయు ధవముఁ
జేకొన్నజనుల్. విజ్ఞా వ్యవ. ౧ ౪౪.

ఉ...ఈ, పిచ్చుకకుంటుమీఁదఁ గృపపెంపున
వామరలోకవాహినిం, దెచ్చితి...
వసు. ౫ ౨౦.

పిచ్చుకగోళ్లు. వి బ. ధాన్యవిశేషము

సీ ..గౌరికుంకుమల్ రజపెండ్లికొడుకులు పిచ్చు
కగోళ్లు ప్రయాగలు గొజ్జఁగ్రాలు
హంస. ౪. ౧౨౭.

వ...ఏలకిరాజనాలు పిచ్చుకగోళ్లు వంగారు
బుడమలు ప్రయాగలు. . ప్రబంధ. ౧౧౨.

పిచ్చుకబియ్యము. వి తృణవిశేషము

చ.వెనుకరుకు ప్రాల్ల బూదియును వీడలి పిచ్చుక
బియ్య మెంద్రయున్ ప్రబంధ. ౨౦౦.

పిచ్చుకబీఱ. వి. (√ పిచ్చుక) ఒకవిధమగు బీర ‡.

గీ బీఱపండ్లును బిచ్చుకబీఱపండ్లు, గొమ్మిపం
డ్లీఁతపండ్లును గొంజిపండ్లు. కాళ. ౩. ౮౯.

వ పొడుగు ములుపొడుగు బీఱ పిచ్చుకబీఱ
పేడి బ్రహ్మపేడి జాన్వి కలజాన్వి...పొంద
లగుకరులు... ఇంకు. ౨. ౬౦.

పిచ్చుకు(గు)ంటు=పిచ్ఛికుంటు. వి.(√పిచ్ఛిక వృత్తినివర్ణలోపము.) ౧. అనూరుఁడు, సూర్యుని సారథి

సీ. ప్రీతి నింతకు నేఁగుఁ బిచ్చుకుంటుకు ప్రొక్కు-
వినుతసాత్రాత్రుండు వినతపట్టి
హైమ. ౭ ౧౩.

చ. ప్రగ్గములన్ గవియాజ్ఞ మాటికిన్ ముడి
యిడఁ బిచ్చుకుంటురథమున్ నిలుపన్
ఆము ౨ ౪౯. ఉ రా ౧ ఊ

౨. గొల్లలను యాచించి జీవించునొకజాతివారు (కమ్మవారిని అడిగికొని జీవించుజాతి అని బ్రౌ)

సీ. బలిజీలవిత్తంబు పట్టెదాసరిపాలు గొల్ల
విత్తము పిచ్చుకుంటుపాలు రామలిం ౨౩

విశే. పంగువు, కుంటివాఁడు

గీ అవలఁ గొఱగాక పిచ్చుకుంటై యనంగఁ
దనుపుఁ గొనఁజొచ్చె . ఆము ౨ ౫౭.

సా పిచ్చుకుంటుమీఁదిభాగీరథి = కుంటివానిని
గంగయేవచ్చి స్నానము చేయించె ననుట
(అర్హతకుమించిన ఫలము లభించెననుట)

సీ పైతృకంబు. గీ పెట్ట సమకట్టువేళకుఁ
బిచ్చుకుంటు, మీఁది భాగీరథియుఁ బోలె
మీర లేఁగు, డెంచితిరి... వరాహ. ౪ ౯౪

ఉ. మీర లిందులకు వచ్చుట నామది నెంచి
చూడ భా, గీరథి పిచ్చుకుంటు పయికిం బ్రవ
హించుట నా నృపాగ్రణీ
కృ శతం. ౨. ౬౧.

పిచ్చె. వి. చింతగింజ

సీ. చింత యననంగను ంచ యా పిచ్చె
యనంగఁ దద్బీజంబు విలసిల్లు... ఆం. భా
౨. ౪౪ (పిచ్చు, అని శ. ర బ్రౌ)

పిచ్ఛ. సం. వి. అ. స్త్రీ. ౧. కోశము, ఒఱ. ౨. గంటి; గంటిమీఁదిమీఁగడ. ౩. పంక్తి, వరుస. ౪. ఛట, సమూహము. ౫. శాల్మలీవేష్టము, బూరుగబంక. ౬. అరఁటి. †. ౭. పోఁక † ౮. శింశుప. ఇరుగుడు. †. ౯. పిక్క, జంఘ. ౧౦ ఫణిలాల, పాము చొంగ. ౧౧. గుజ్జుపుకాళిపుండు.

పిచ్ఛకము. సం వి. అ. పుం. (నెమలిలోనగు వాని) పురి.

వి అ స్త్రీ నెమలిపురులకుంచె

పిచ్ఛతిక. సం వి అ స్త్రీ శింశుప ఇరుగుడు †.

పిచ్ఛనద్ధము. సం వి అ పుం ఒకజాతియుల్లి.† (వై ని)

పిచ్ఛబాణము. సం వి అ పుం డేగ, శ్యేనము.

పిచ్ఛము. సం వి అ న ౧. నెమిలిలోనగు వాని తోఁకయందలి యీఁక; నెమిలిపురి; రెక్క ౨. సిగ, చూడ ౩. శివుని త్రిశూలము. పుం తోఁక లాంగూలము

పిచ్ఛలదళి. సం వి అ స్త్రీ బదరి రేఁగు. †. (త్రి ని)

పిచ్ఛిల. సం వి అ స్త్రీ ౧ పూతిక. †. ౨. శింశుప, ఇరుగుడు † ౩ బూరుగు. †. ౪ ఒకానొకనది, (మే ని) ౫ కోకిలాక్షము, ములుగొరిమిడి † ౬. తేలుమణి † ౭ అగిసె. కూలీకృణము † కటుకరోహిణి. †. (వా. చ)

పిచ్ఛిలకము. సం వి. అ. పుం. ధన్వనము, తడ. †.

పిచ్ఛిలచ్ఛద. సం. వి అ. స్త్రీ. ఉపోదకి. దుంపబచ్చలి. †

పిచ్ఛిలత్వక్కు. సం. వి. చ్. పుం. నాగరంగము. నారింజ. †.

పిచ్ఛిలము. సం. విశే. (అ ఆ. అ.) (జిడ్డులోనగు వానిచే) జారుడుగలది. (కేవ.)

౨. చిక్కనగలది, కూరినది. మీఁగడకట్టినది. (ముద్దపప్పు కూ, స్నిగ్ధమాషాది.)

౩. పింఛము (సిగ) గలది. చూడాయుక్తము.

సం. వి. అ. పుం. ౧. సరసవ్యంజనాదిపలుచగా వండిన కూర కూ. ౨. స్నిగ్ధమాషాది, చిక్కనగుముద్దపప్పులోనగునది.

౩. శ్లేష్మాతకవృక్షము, విరిగిచెట్టు

అ. పుం. ఆ. స్త్రీ. బింబచ్ఛద, ఇరుగుడు. శే.

పిటంక్షోకి. సం. వి. ఈ. స్త్రీ. పెద్దపాపర, ఇంద్రవారుణి. శే.

పిటక. సం. వి ఆ. స్త్రీ. విస్ఫోటము, బొబ్బ.

పిటకము. సం వి. అ. పుం న. ౧ పొక్కు, బొబ్బ, స్ఫోటకము.

౨. ఇంద్రునిధ్వజముమీఁది యలంకారవిశేషము

పుం. చిన్నపెట్టె, చిన్నగంప

***పిటక్యా.** సం. వి. ఆ స్త్రీ. పటకసమూహము, పెట్టెలగుంపు.

పిటపిట. వి (ఎండవేడి॥వాని) తీక్ష్ణతను తెలుపు అనుకరణము.

క. కటికితోఁగరాచరియుండలు,పిటపిటఁ గాయంగ
మేను బీఁటలువాఱెన్. బహు ౩. ౬౨.

పిటము. సం. వి. అ. పుం. గంప, కండోలము.

న. చాలము, ఇంటిపూరికప్పు.

పిటాకము. సం. వి. అ. పుం. పెట్టె.

పిటాక్యా. సం. వి. ఆ. స్త్రీ. పిటాకసమూహము, పెట్టెలగుంపు.

పిటిలు(ల్లు). వి. పిడుగులు పడుటయం దగుధ్వని కనుకరణము.

చ. పిటిలుపిటిల్లనం బ్రిదిలి బ్రేలి పడం దొడఁగెం
బకర్దికా,తటముల మండుచుం బిడుగు
లందము... పార. ౨. ౨౧.

పిట్ట¹. వి. (సం. పిత్సత్) పక్షి, విహగము.

మ. వలరాయం డనుపేఁటకాఁ డలయువ్రాతం
బ్రుశేఁజాపుపిట్టలఁ బట్టన్ జెలినాభి యన్వై
లవుదండ స్గానుగ్రొమ్ముంచుఁడాల్,వలరయుం
గేఘుటియించి చన్నుఁగవ్రోవం బొంచె...
చంద్రా. ౪. ౧౭౯.

సీ. కాకిపిట్టకుఁ జాలఁ గడ లేనిబ్రతుకు కిడి చిలు
కకుఁ దడ వేల చేయఁదయ్యె.
నీలా. ౧. ౧౧౧.

సీ పిట్ట పక్కి పులుఁగు జిట్ట గువ్వ యనంగఁ
బక్షిసామాన్య మై పరగుచుండు.
ఆం. భా. ౨. ౯౬.

పిట్టదొర = పక్షిరాజు, గరుడుఁడు.

గీ. చట్టుపలఁ బుట్టులేగాడ్పుకొట్టునకును, జెట్టు
కాయలు రాలినయట్టునిట్టు, తొట్టుతొట్టునఁ
దారక ల్బిట్టు డుల్లఁ, బిట్టదొర కొరకట్టడ
కుట్టిపడిరెు. బహు. ౩ ౩

ఇట్లే పిట్రాజు

సీ. ఇలభోగిరాజును నిమ్మడి పిట్రాజు పదకనద
కలఁగాపాడుచంద్రుడు.
ఉ హరిశ్చ ౨. ౬౪.

సా: పిట్టకొంచెముకూఁతఘనము = చిన్నవాఁడు పెద్దమాటలాడుట

పిట్ట². వి. (సం. ఖిత్తం) మంటిగడ్డ, బెడ్డ.

ఆ గురునిమాట సరకుగొనమి దుశ్శీలత, పిట్ట
పుడుక గోరు పినుకఁ ద్రుంపఁ, గలవ
మరుగు టుదయకాలాస్తమయసమయముల
భోజుఁ జూచు టాయు వడఁచు.
భార. అను. ౪. ౯౦.

సీ...కెలయు లోష్టము పెల్ల పిట్టపెట్టు, గడ్డ బెడ్డ
యనంగ... ఆం. భా. ౨. ౨౩౦.

పిట్టకము. సం. వి అ. న. దంతకిట్టము, పండ్లపాఁచి.

పిట్టపించేము(లు). విశే. (పింఛము + పించము.) కలఁతఁబొందినది.

సీ. తెబ్బులితండంబు పిట్టపించము లయ్యె నలుఁ
గులపా లయ్యె తెలుఁగు తెల్ల.
తపతీ. ౪. ౩౯.

పిట్టపిడుగు. వి (పిడుగు + పిడుగు క. పిట్టు పిడుగు) పెద్దపిడుగు.

వ ..ఉద్భ్రాంతంబు లై యంబుధు, ల్వారణం
గట్టలమీఁదఁ బిట్టపిడుగు ల్మ్రోసె మహో
దగ్రతన్. భార. ద్రో. ౫. ౩౪౪.

ఆ పిట్టపిడుగువంటి పెట్టిదంపు బొబ్బ విన్న
మాత్ర భూకంప మైనట్లు తిరవళించె సకల
కాననంబు తపతీ. ౪. ౩౫

క్రి. విశే. అనివార్యముగా, తప్పక.

ఆ. ఘనుఁ డటంచు వేఁడఁగాఁ బోయినను
పెట్టుపిడుగు వైచి చంపుఁ బిట్టపిడుగు.
చంద్రా. ౪. ౨౪.

గీ పిడుగు మొత్తినగతిఁ గూలెఁ బిట్టపిడుగు
కవిస. ౧ అధికారము (౪ ర)

గీ పిట్టపిడుగుగ మగనిఁ జంపింప కిల్లి వెడల
దిల్లాలు కలియుగవిలయవేళ

సీ రాహుపూజాభిచారవిధాన మొనరించి శశిఁ
బిట్టపిడుగుగఁ జంపనైతు. కవిక ౩. ౧౧౦
(పిట్టబిరుగుడు, అపముద్రి)

పిట్టు. వి. (సం పిష్టమ్, ప్రా. పిట్ఠం క. త. పిట్టు) వాసెనమీఁదఁ బక్వముచేసినపిండి; పిండి

సీ. పిష్టము చెలఁగుఁ బిట్టన
ఆం. భా. ౨. ౨౫౬.

వ... పేరులుఁ దోసెలోలలుఁ బిట్టును గట్టును
దోఁపలుఁ బూపలు కూడకంబులు.
కాశీ. ౪. ౧౯౫.

పిట్టముదు=పిట్టురూపమైననైవేద్యము.

వ...శ్రీభీమేశ్వరమహాదేవరకు కోటిసంధ్యయం
(క)బోనమునప్పుటికిం బిట్టముదునకుం దెల్ల
గ్రొలకుంచము లిరవదియును...
ద. శా. ౪ ౧౨౭.

పిఠరము. సం. వి అ. పుం. న. స్థాలి, వంటకుండ.
పుం. గృహభేదము.
న. ౧. కవ్వపుకోల, మంథానదండము, ౨. ముస్తె.

పిఠరి. సం వి. ఈ. స్త్రీ. స్థాలి, వంటకుండ.

పిడక=పిడుక. వి (సం. పిష్టక, ప్రా. పిట్ఠఅ.)

సీ...పేఁడ నాఁ దనరు గోమయసంజ్ఞ పిడక
నాఁ దనరుఁ దత్పిష్టకంబు.
ఆం. భా. ౨. ౨౫౮.

పిడక. సం వి అ. స్త్రీ. పొక్కు, బొబ్బ

పిడకము. సం వి అ. పుం. పొక్కు, బొబ్బ

పిడి¹=పిడికిలి. వి (క త. పిడి) పిడికిలి, ముష్టి

సీ. పిడికిలి పిడి యన నదరును ముష్ట్యాఖ్య...
ఆం భా ౨. ౧౪౧.

౨ పింటినడుము, అస్త్రకము.

క. ఆతనిచనుమర విశిఖ,న్యూతము సేయుటయు
నొచ్చి స్రుక్కి పాలాంతుం డాతతకోప
సముద్ధతుఁ డై తుంచెం బిడికోలఁదిక నహితుని
ధనువున్. హరి. ఉ. ౬. ౧౬౩.

౩. పిడికిటిలో పట్టుకొను ఖడ్గాదులభాగము.

గీ. పిడి యనంగను త్సర్వాఖ్య వెలయు చుండు.
ఆం. భా. ౨. ౨౧౬.

సీ. నగపుకొప్పులజాలు మ గ రా ల పి డి కా లు
సొగసుసొమ్ములదాలు సొలపుకెలయు.
చెన్న ౫. ౪. ౨౬౪.

క. మారుముఖము వేదిమధ్యమెయి, యారతియద్దంబు
పిడియును యువ సెంతయుఁజో,ల్పారఁ గడు
వలిక పైఁ బుక,మారికి మధ్యంబు సింహ
మధ్యముతోఁ బెక్

కు. సం. ౩. ౭౯౪. ఉ. హరి. ౧ ౧౬౧

నులకపిడి = పిడియాకారముగాఁ జట్టినసులక
(గ్రా)

జః పిడికట్టు, పిడికిటికట్టు, పిడికోల, పిడిగంట,
పిడిగొట్టు, పిడిగ్రుద్దు, పిడిగ్రుద్దులాట, పిడి
పట్టు, పిడిమూర, పిడియము, పిడివాలు,
పిడివాదము మొ

పిడి². వి. (కె. త. పిడి) ౧. ఆఁడేనుఁగు.

గీ. పసిఁడికోరల నించి యిం పెసఁగ మదపు,
గ్రోలుచును జట్టు వలిపలు గ్రాల నడుమ,
నమరుపిడిపిండులోనిమహానగజేంద్రము, కాంతి
నలరుకుమారు నంతంతఁ గనిరి.

హరి. ఉ. ౩. ౧౫౪

వ. ఇట్లున్నపరమేశ్వరుకాంతరూపంబు దనకుఁ
గ్రూరరూపం బైనం గని వనంబుఁ జొర
నుల్కి యిభంబున కోఱపిడి నడ్డంబు పేర్చి
సాత్త్వించు బాస్తికోత్తముండునుం బోలె
మరుండు గౌరిరాకయ వార్చుచు నుండె .

కు. సం. ౫ ౪౯౬.

౨. ఆఁడుమృగము.

వ.. తొడిగినయమ్ముననె పడి పారలుపిడుల
విడువక బిడి మడిపడుకదంతులును...

ఉ హరి. ౪ ౭౯.

సీ. లాఁచి తప్పినజాగిలము గొట్టుకొట్టునఁ
గూడినపిడిఁ గూర్చెఁ గొమ్ములాడు.

శశి. ౪. ౪౪.

విశే. ఆఁడుజాతిది; ఆఁడుది.

క. పడిఁ దేఁకఁ దోలి రా జార్యాడి తొంకనపోటు
గా మరస్థలి వత్తు డ్యాపిడికిటి గొరకకా
చేయుం, బిడికిటి బిట్టిగని బిల్లమీఁటు గఁ
బత్తిరాజా. సారంగ. ౧. ౯౬.

సీ. అడ్డంబునిడుపుటాఁకడ్డలగతి మనుఁబిళ్లు డొం
కలనుండి గ్రెళ్లుదాఁట. మనుద. ౨. ౪.
(మనుఁబిళ్లు=ఆఁడుమన్నులు)

జ. పిడియేనిక, పిడిచేయు

పిడి³. వి. (క పిడి) వాద్యవిశేషము.

సీ. కారలు బిమ్మటకారలు శంఖముల్ కాహా
ళాల్ పసిఁడిఢక్కలును బిరులు, గాలి
కొమ్ములుం జోళ్లు కైముళ్లు రుంజలు

సొ. రా. యు. ౩. ౨౬.

పిడికట్టు=పిడికిటికట్టు. వి. (పిడి+కట్టు) వింటి
పడుము, లస్తకము (శ ర)

పిడికిటికట్టు=పిడికట్టు. వి (√పిడి1) వింటిపడుము.
లస్తకము

సీ...పిడికిటికట్టు వాఁగను లస్తకనామ మొప్పు.

ఆం. భా. ౨. ౨౧౧.

పిడికిలి=పిడి¹. వి స్త్రీ. (బ. పిడికిళులు, పిడికిళ్లు)
ముడువఁబడినవ్రేళ్లుగల అఱచేయి, ముష్టి.

క మాను మీవలవనిత్రుళ్లట వ్రజము నీవును
బిడికిటికాఁకున నొలఁగు దేను గినిపితి సెనికా.

భార. శాం. ౪. ౩౯౭.

ఉ. చామనిమేనులు గ్నసుపుఁ జల్లెడుసొంపుల
లోనఁ గల్గుబల్ గోములు మానపుంబొద
వులుం బిడికింట నడంగుకొనులుంకా.

శుక. ౨. ౩౩౧.

చ... రేల్,చవిరొమ్మిడిరిక్క మెత్తమును జక్కఁగఁ
జాఁచి మెఱుంగుఁబోఁడు లి,చ్చును బిడికిళ్లఁ
బట్టి యని జారి చనం దమగోళ్లు చుక్క
లం,చును .. నీలా. ౧. ౭౯.

చ.. అర్థికోటికిఁ, బిడికిళు లాదిగాఁగ బలి
కట్టుదు రల్పవడు రైశ్వర్యభావిమెల్.

విక్ర. ౧. ౪౪.

క. మఱియుం బిడికెఁడటుకులు, గిరిధరుఁ డటఁ
ద్రేఁచు నారగించినయతనికి, బరమాదరమున
నతనికిఁ, జిరకాలము భృత్యుఁడై వసింపఁగ
వలయుక్. కుచేల. ౨. ౯౯.

ప్రాణములు పిడికిటఁబట్టుకొను—మిక్కిలిప్రాణాపాయస్థితిలోనుండు, మరణభీతితోనుండు.

వ... ఉభయపక్షంబులలోపలఁ గొందఱు
ధైర్యంబుకలిమిఁ బ్రాణంబులు పిడికిటం
బట్టుకొని పట్టిబిగువున నిలిచిన .
వరాహ. ౪. ౫౯.

వ.. ప్రాణంబులు పిడికిటం బట్టుకొని పోవుచు.
ఆము. ౮ ౩౫

జః పిడికిలించు, పిడికిలింత.

పిడికిలించె. అ క్రి (√పిడికిలి త పిడిత్తపిడి). గుప్పిలిపట్టు, పిడికిలి యేర్పడునట్లు చేయి ముడుచు

గీ నిడుదమై వచ్చి యదలించి పిడికిలించి,
హనుమ కట్టల్కతో నిద తిను మటంచు,
నడుగుసెడిదంబ్రుతోఁకులఁ బుడమి వడఁకఁ,
బొడిచె వడి మించి శతకంఠు నెదఁ దనొమ్ము
సమీర. ౫ ౩౩.

గీ... పిడికి, లించి కరములు కాఁ గుదియించి
గునుకు, పరువునను దాఁటె బలుఁడు తొంబది
యడుగులు దశా. ౯ ౧౩.

స. క్రి పిడికిటఁబట్టు, గుప్పిట బంధించు

వ ..తూర్పున నుత్తరంబునం గలుగునరనాయ
కులు నానాసేనాసమన్వితు లయి వచ్చి చి
చ్చయినను బిడికిలింతు మనుచున్నవారు ..
భార. ఉద్యో. ౨. ౧౭౧.

సీ. వెన్నెరు గిలకొట్టి వెన్నముద్ద లొనర్ప నదు
పథం బంతయుఁ బిడికిలింప. శుక. ౮. ౨౫.

గీ. పిడికిలించి పట్టె నడుముఁ జేసి.
భోజరా. ౪. ౧౮౭.

పిడికిలింత. వి. (√పిడికిలించు) నమస్కార విశేషము

రగడ. వారణగిరిపై వరదస్వామికిఁ,బిడికిలింత
లని పెంపుగ నొడువుచు.
హంస. ౮. ౨౧౩

పిడికోల. వి (పిడి^{1} + కోల) నాగేఁటిమేఁడి, మేఁడికఱ్ఱ. (శ. ర)

పిడిగంట. వి. (పిడి^{1}) నిడుపుపిడిగలగంట

క. నిడుదచిగురనఁటియాకున, నిడి వివిధాన్న
ములు భూసురేశ్వరుఁ డొసఁగుక్, పిడిగంట
మొరయఁ జేయుచు, జలనిధితల్పునకుఁ
బూర్ణసంకల్పునకుక్. పాండు. ౨. ౨౨.

సీ పిడిగంటలును గేకిపించంబుఁ గుంచెలు, ఛత్ర
ముల్ బులితోళ్లు చామరములు
రాజ వి ౧. ౧౨౪.

పిడిగొట్టు. స క్రి (పిడి^{1} + కొట్టు) పశ్వాదులను పిచ్చలుగొట్టు, ఎద్దుపట్టు (శ ర. బ్రా.)

పిడిగ్రుద్దు. వి. (√పిడి^{1}) ముష్టిఘాతము, పిడికిటిపోటు, గ్రుద్దు, చూ. పిడిగ్రుద్దులాట.

పిడిగ్రుద్దులాఁట. వి.(పిడి^{1} + గ్రుద్దులు + ఆఁట)

౧ ముష్టియుద్ధము

క. వారింప రానిమదమున, వా రిరువురుఁ జట
చటారవంబులు చెగయం, బోరాడిరి వీరులు
చేయారఁగఁ బిడిగ్రుద్దులాఁట నాసమయ
మునక్. ఉ. హరి. ౮. ౨౨౪.

పిడిపట్టు. వి. (√పిడి^{1}) వింటినడుము, లస్తకము.

ద్వి. వడి రొక్కములపట్టు వదలె నన్నట్టు, పిడి
పట్టు వదలినఁ బెటిలి పేడ్తి, పెళపెళ
ధ్వనులును చెటచెటధ్వనులు, గలయ
దిక్కులఁ బర్వఁగా విల్లు విఱిగె.
రం. రా. బాల. ౨౨. పా. ౧౦. పం.
(క్రొత్తప్రతిపా.)

మ. జను శిల్ల కైవ్యాళ గంధి చూడఁగఁ బటు
జ్యాఘాతపూర్వంబు గా, నొనరించెం బరి
పూర్ణముష్టిఁ బిడిప ట్టొక్కింత నిక్కించుఁ
దై, యవయంబుల్ ఎదలించి విల్లు విఱిచెన్
హరి పూ ౯ ౪౩

పిడిమూర వి (పిడి¹ + మూర) పిడికిలికి పైచేతికిని నడుమనుండు కొలత, ముడువఁబడిన వ్రేళ్లుగల మూర రత్ని (శ ర వ్రా)

పిడియ(డ)ము వి (√పిడి¹) కటారి, బాకు

సీ. కుఱుచగాఁ గట్టినకరకదట్టీదిండు, వంకరిమ్మునఁ
బిడియాలు దోఁపి పి శకుం ౧ ౧౧౩

సీ. మెఱుపు పచ్చని దట్టి రొండుపుగాఁ గటిఁ
జుట్టి, యపరంజిపిడిపిడియంబుఁ జెక్కి
వాల్మీ ౧ ౧౭

మ. పులితోల్కాసెల నంట దోఁపినపొంబుల్
పీలిపూఁదావళంబులు బల్సింగపుఁజుంచు
దండకడియంబుల్ సారంగ ౧ ౬౩

క. పొద నుండి రొప్పబెబ్బులి, కోదమం జే
యిచ్చి పిలిచి కొఱవంజి రొుఁౣం, దదరక
గమచెదరక మది, బెదరక పదరక యఱుంచ
పిడెమునఁ గదిసెన్
చంద్రా ౨ ౯౦ సారంగ ౨ ౨౩౩

పిడియేనిక వి (పిడి² + ఏనిక) ఆఁడేనుఁగు

క. పిడియేనికపదుపు పొదువఁ గదుపేదుకఁ
గ్రాలుగంధగజపతిమాడ్కిన్
హరి పూ ౭ ౨౪

సీ. పిడియేనిక యనంగ వెలయుఁ గరిణి
ఆం భా ౨ ౧౯౪

పిడివాటు వి (పిడి¹) ౧ పనకట్టలను చేతికోలఁది ఎత్తి గింజలురాలఁగొట్టుట (శ ర) ౨ ఒడంబడిక. ఈడా పిడివాటుచీటి (శ ర, వ్రా)

పిడివాదము వి (√పిడి¹ క పిడివాదము) మూర్ఖపుపట్టు, మొండితనము (వ్రా "మూర్ఖవాదము" అని శ ర)

పిడివాలు వి (పిడి¹ + వాలు) ఎన్నని తోలుముక్కలతోఁ దయారుచేసిన గూడుచెప్పు, పాదరక్షావిశేషము

గీ. కాళ్లఁ బిడివాళ్లు నిశటమార్గప్రపన్న, రస
సముత్క్రమజనిత మారాగ మమర, నృపతిచే
సంపకము గాంచి యిల్లు సేర, వచ్చె సాదారిఁ
దన్న నోవల్లభుండు శుక ౩ ౧౪౦

పిడివేయు అ క్రి (√పిడి²) పసులకతిలోఁ చేయిపెట్టి త్రిప్పు, (శ ర)

పిడిసాన వి కొయ్యలకును రత్నములకును రంధ్రములు చేయు సాధనము, బరమా, ఆస్ఫోటని

సీ. పిడిసాన యనఁగను వేధిని వెలయును
ఆం భా ౨ ౨౯౯

మ. పాత్థనకు నుత్కంపంబు వాటిల్ల గ్రుడ్డిర
యంచుం బిడిసానచందమున ధాత్రీభాగముల్
గ్రొచ్చె న్వయ్యారదం బారభసంబు మానుపఁగ
లేఁడయ్యెన్ మురారాతియున్
కై భా ౫ ౬౪

పిడిసె వి ఒకజాతి పావురము

చ. ఎడిసెలు చేనిమీఁద నొకబిస్సున వ్రాలఁగఁ
జూచి శ్రీనాథుని చాటువు (వ్రా)

పిడు(ఱు)ఁజో(దు) వి పశువులదేహమందుఁ జేరి రక్తము పీల్చుదుక్రిమివిశేషము, గోమారి

గీ. పిడుఁ జనంగను బిఱుఁదా వాఁ బిడుఁదునాఁగ
వఱలు గోమారి ఆం భా ౨ ౭౭

గీ. కర్ణకంఠోదరాధారకంబు లగుచు, నమర
మయూర్యారు పిడుఁదుకండములతోడ, నచ్చ
టికి వచ్చె నొకయశ్వము
శుక ౩ ౩౯౭

సీ. పాలు చాలఁగఁ గ్రోలఁ జాలు నే తగ జాల
పొదుగులఁ బిదుఁదులు పొదలుచున్న.
సీతారా. ౩. ౪౩.

ద్వి. క్రమ మెట్లు నా కెఱుంగఁగఁ జెప్పవలయు,
నమితప్రభావ రాయల్లవు యనిన, పిదుఁ
దులు పొదుగునఁ బెద్దకాలంబు, గణుతింప
నున్న దుగ్ధము గ్రోలఁ గలదె
ప్రభు ౪ ౧౧౪ పా. ౧౫ పం

పిడుక=పిడక. వి (√పిడుచే) ౧ కరీషము, గోదమున్నగువానికి చఱచి రొండఁబెట్టిన పేడ ముద్ద

వ ..పిడుకగొఱపంబుతో మకంబునఁ బుటపుట
నై... బెదరుకొదమకట్టువగుంపు
ఆము ౪ ౩౫.

౨ వెలిమిడి, భస్మము. (చూ. కంటఁబిడుకఁ ద్రాము)

కంటఁబిడుకఁద్రాము = కంటిలో బూడిద పోయు, వంచించు.

ఆ. కంటఁ బిడుకఁ ద్రామి కడిమిఁ ద్రికూటాద్రి,
యాక్రమించిరి భా. రా యు. ౩౦౦

ఆ. కంటఁ బిడుకఁ ద్రామి గర్వంబు గిర్వంబు,
నడుప నైతి నేని నొట్టుపెట్టు.
దశకు. ౭. ౫౪

జః పిడుకమొసలి

పిడుకమొసలి. వి (√పిడుక) చిన్నమొసలి

గీ. పెలుక నిర్ఘూత కోచు తాఁబేలు పిడుక,
మొసలి శింశుమారము—పెద్దమొసలి...
హంస. ౪ ౧౭౭.

పిడుగు(డ్గు). వి. (క. త పిడుగు) అశని, మేఘములరాయిడిచేఁ గలిగిభూమిపైఁబడు తేజఃఖండము.

క. కడునలుకయుఁ గూర్మియు నేర్పడ నెఱిఁ
గించుటవి వానిఫలకాలము నెన్నిపిడుగును
గాడ్పును జనులకుఁ, బిడుటయు పీచుటయు
మొలకపడిరెండుభంగిన్.
భార. ఆది ౭. ౧౧౩.

చ. పిటిలుపిటిల్లనం బ్రిదిలి ప్రేలి పడం దొడఁగెం
జతుర్దిశాతటముల మండుచుం బిడుగు
తండము .. హార. ౨. ౨౧.

గీ ప్రమథపాత్రుండు గద వైవఁ బిడుగువోలె,
నదరు మెదఁ బొడి గాఁ జేసె నస్త్రగురుఁడు.
భాగ. భీష్మ ౨. ౫౪.

ఉ ..రా జీవవినోదిమండలము చిచ్చుఱపిడ్గును
బోలె పేచినన్. షోడ. ౨ ౧౦౫.

విశే (పిడుగువంటిది) అతిబాధకము, మిక్కిలి బాధించునది.

సీ. వాదకుఁ బగ యూరివారలకలనొప్పె
పెంపుడుకూఁతుండ్ర పెద్దపిడుగు... గీ. అనఁగ
విఖ్యాతిఁ గాంచు వాయాఁడుఁగూచి.
శుక ౩. ౨౦.

జః పిట్టపిడుగు, పిడుగుకైదువు, పిడుగుతునుక.

పిడుగుకైదువు. వి. (పిడుగు+కైదువు) వజ్రాయుధము.

సీ. పిడుగుకైదువుపెట్టు కడకట్టు గాఁ బయోధి
మహౌషధిరసంబు చమర ననఁగ.
వను. ౫ ౩౭.

పిడుగుతునుక(న్క). విశే. (పిడుగు+తునుక) అశనిఖండమువంటివాఁడు, మిక్కిలి సమర్థుఁడు.

సీ. ఆపన్నరక్ష చేయఁడు గాని సజ్జనపీడనం
బొనరింపఁ బిడుగుతునుక. రామలిం. ౧౩.

చ. ఉదిరిపనిండిచాయగల రొమ్ముల కప్పులు
చేఁడిపేలుపుం, గొదములు దావపావకుని
కణ్ణలు చిచ్చుఱకంటిపెచ్చులుల్, కుదజము
చేఁదుమల్ పిడుగుతున్కలు వానరవీర
లోకౘటల్, బొదివిరి లంక చుట్టునను భూగ
గనంబులు నిండ వార్చుచున్.
రామా. ౬. ౧౮౦.

పిడుచే. వి. (√పిడుచే) ముద్ద, కబళము.

సీ. పిడుచ ముద్ద యనంగఁ బిండంబు వెలయును.
అం. భా. ౨. ౨౦

పిడుచేగట్టు. అ క్రి. (పిడుచ+కట్టు) ముద్దగట్టు, దప్పిచే ద్రవహీనమై ముద్దవలెనగు.

గీ. పెదవి పేర్చెత్తు వాలుక పిడుచగట్టు, గొంతు
తడితీయ పెక్కటఁ గొంతతదవు, దాహ
మున కదకము లేక దరిచెని.
దశా. ౨. ౧౩౬.

పిడుచేగొను. స. క్రి (పిడుచ+కొను) కబళించు, మ్రింగు.

సీ. దిక్కులు వాలుగు నొక్కచోటికిఁ దెచ్చి
పిసికి పిండలి చేసి పిడుచగొనఁగ.
భార విరా. ౨. ౧౩౪

పిడుచేపాఁత. వి. (√పిడుచే) అలుకుగుడ్డ (శ ర.)

పిడుచే. స. క్రి (క. పిళుగు, త. పిళ్)

౧ పసరు మొ॥ పిండు.

గీ. బ్రహ్మ పిడిచినమందాకుపస రనంగి.
ఆము. ౨. ౭

సీ. పడిచిరఁ జమురు గారెడుమాంసములతోడఁ
దేటతియ్యనిజాంటి తేనెతోడ,
పి. కథం. ౧ ౧౩౫.

౨. ముద్దవలె నదిమి దిగఁదుడుచు.

వ. అచ్చటిభూరజంబు పుచ్చి పిడిచి నైచి
కూపాడిచిరి... హరి. పూ. ౫. ౧౬౯.

జః పిడుచే, పిడుచేగట్టు, పిడుచేగొను, పిడుచే
పాఁత.

పిడుం(డ)త. వి. (త. పిడియన్) మిక్కిలి చిన్న కుండ.

శ...మస్తకపీఠుఁదక్రభుం, గదవరుణులింతపద్యో
దయఁగా శరదోఁచుమరోజ మాల్యకభుం,
విడుతవిశాంగకో క్తివలపించుకొలుంగు...
కం. వంచ. ౧. ౫౯౧.

క. నిక్కపాగపిడుత గదరా, ముక్కు మొఁగం
బెన్నఁ గోఁతిముఖమున కెనయా...
చంద్ర. వి. ౧. ౮౨

సీ...ముష్టిమానభాండాఖ్య పిడుత, యవఁ దన
రారు. అం. భా. ౨. ౨౪౮.

సీ...కుండలు చట్లు మూఁకుళ్లు బుడ్లు, కదవలు
బానలు పిడతల్ పెన ళ్లన భాండముల్
తగు... పాం. ని. స్థావ. ౬౫.

పిడుపరించే. అ క్రి. (√పిడుపు) (పిడుగువలె) అతిశయించు. మిక్కుటమగు.

గీ ఊరునిదాఘవాతాహతిఁ గరులతలలు, బ్రస్సి
లోపలి ముత్యముల్ వరుస విరివి, మంగలము
లోని ప్రేలలభంగిఁ దూలి, ప్రేలిపడఁ
గాపెఁ గట్టెండ పిడుపరించి.
కు. సం. ౬. ౮౯౫.

పిడుపు=పిడుగు. (చూ. పిడుపరించు.)

జః పిడపరించు

పిణ్యాకము. సం. వి అ. పుం. న. ౧. తెలక పిండి, తిలకల్కము, ౨. హింగువు, ఇంగువ. ౩ సిహ్లాకము, చిల్లమడ్డి. ౪. కుంకుమపువ్వు. బాహ్లీకము (వే. ని.) ౫. కిణ్వము, బెల్లము మొదలగు సారాయి కుపయోగించు వస్తువు. (శే ని.) ౬. యవాని, ఒక దినుసుజీవము. ౭. (శే ని)

పిత. సం వి ఋ. పుం. తండ్రి. (తండ్రులు అయిదుగురు. చూ. పంచపితలు)

ద్వివ. తల్లిదండ్రులు. బ. పితరులు, వంశమందుఁ బుట్టి మృతులైన పూర్వులు, పితృదేవతలు.

పితర=పితరుఁడు. వి. (సం. పితృ. క. త. పితర), ౧. తండ్రి, జనకుఁడు.

వ...పితరయుఁ బితామహుండును బ్రపితా
మహుండును ననఁగఁ బిండసంబంధులు
మువ్వురు...మార్క. ౩. ౧౪౪, (శ. ర. పా.)

౨. (బ. పితరు) పితృదేవత. (చూ. పితరదొర.)
పితరు ముద్రి. పా.

జః పితరదొర.

పితరదొర. వి. (పితర + దొర.) పితృపతి, యముఁడు.

క. పితరదొర కేటక్రాటక, జతనంబునఁ దివియ
మిగుల జడుపున వెదలో, వెత కుడుచు
తపసిబిడ్డని, బ్రతికించి యసంబుఁ గిన్నబల్లి
దున కొగిక. నీలా. ౧. ౨౨.

—ఇట్లే:- పితరులతోఁడు.

క. మిత్తియుఁ బితరులతోఁడు, న్మత్తిలి తిరు
గంగఁ జూచి నలిఁ బోగ రదఁగక, మొత్తిన
తెలిగి త్తరవా, ల్తత్తిడిపెఱరాత నల్లలదొర
తాతా. అచ్చ. రా. కిష్కిం. ౧౦౭.

పితరుఁడు.=పితర. వి. (సం. పితా.) ౧. తండ్రి, జనకుఁడు.

క సతియుం బతియును సుతుఁడును, బితరుఁడు
నొండొరులతోడఁ బెనఁగడుచో స్వాతంత్ర్యిఁ
గైకొని మాన్పక యున్నతఁడు పంచత్రయము
దండు వరువఁగ వలయుక.
విజ్ఞా. ప్రాయ. ౬౬

౨ (బ పితరులు, పితాళ్లు) పితృదేవతలు, వంశమందుఁబుట్టి మృతినొందినవారు.

సీ పితరులఋణము దీర్చెదుననుచుఁ జెందని
దౌర్భాగ్యశీలిగోత్రమ్ము గ్రమ్ము.
రాఘవ. ౧ ౪౬.

ఉ. కృతమతి యై యేడేడులు హంతవహు
ధృతమునను బ్రీతి నొందించినను, బ్రతుఁ
డీరేడుంతరంబుల, పితరులఁ గొని దివికి జేరుఁ
బెంపెసలారక. భార అర. ౪. ౨౧౩.

జః పితరులచుక్క.

పితరులచుక్క. వి. (√పితరుఁడు) పితృదేవతాకమగు నక్షత్రము, మఘ, (శ. ర.)

పితలాటకము=పితలాటము. వి. (త. పిత్తలైతలాటకమ్) ౧. వంచన, మోసము, (శ. ర.) ౨. లోభిత్వము. (వా.)

పితలాటము=పితలాటకము. వి. (త. పిత్తలాట్టమ్) ౧. మోసము, వంచన, (శ. ర) ౨. లోభిత్వము.
(వ్యవ.) వాఁడు పట్టి పితలాటపు మనుష్యుఁడు.

పితాపుత్రులు. సం. వి. అ. పుం. ద్వి. (పితయుఁ బుత్రుఁడును) తండ్రికొడుకులు.

పితామహి. సం. వి ఈ. స్త్రీ. తండ్రితల్లి.

పితామహుఁడు. సం వి. అ. పుం. ౧ తండ్రి తండ్రి. ౨ బ్రహ్మ.

పితాళ్లు=పితరులు. వి బ. పితృదేవతలు, మృతి నొందిన పితృవర్గమువారు.

ద్వి విడువఁడే యొకఁడైన వృషభ మటంచుఁ
గొడుకులఁ గాంచుట కోరి పితాళ్లు.
రం రా అయో ౧౪౧. పా. ౭. పం.

ద్వి తండతండములు పితాళ్లు నొక్కొక్క, తర
ములవారు తత్క్షణము యేతేర.
పండితా. మహిమ. ౨౩. పా.

పితుఃపుత్రుఁడు. సం. వి. అ పుం. ప్రసిద్ధుఁడగు తండ్రియొక్క కొడుకు.

పితుకు=పిదుకు. స క్రి. (త. పిఴుక్కు) ౧. (పాలు) పిండు.

గీ. ఇద్ధరాదోగ్ధ్రిఁ గ్రేపుల నెలమిఁ జేర్చి, పితికి
కొనుఁ దని పనిచె సమ్మతము మిగుల.
హరి. పూ. ౦. ౧౩౧.

ఆ. అడిగెఁ బితికి వండె నద్దగించెను గోవు,
నరఁగ నిట్లు కొన్ని యగుద్వివర్మ, భాతు
పులు గఁ దెలియఁదగు తాని నెల్లను...
ఆం. భా. ౩. ౧౩౯.

౨. (పశువులు పాలు) ఇచ్చు, స్రవింపఁజేయు.

చ. సతతము నగ్నిహోత్రములు సాగుచు భూరి
హోమముల్ ఫలించుచున్, పితుకుచు ధేనువుల్
జలగభీరము లై చెలువొందుచు సర,
స్తతులు... హ. వరాహ. ౧౦౩. పా.

క. హరియు నెలమూఁడువానలు, సురభులు చ
న్నవని పితుకు సుకృతము జరుగున్, ధరఁ
గొంద్ర జేలు పండును, బరగుం బురుషా
యుషములు ప్రజలకు నెల్లన్
కాశీ. ౪. ౨౯౯.

పితువు. సం. వి. ఉ పుం. ౧. బ్రహ్మదేవుఁడు. ౨. అన్నము ౩. సూర్యుఁడు. (శే. ని)

పితృకల్పము. సం. వి అ పుం. పితరులనుద్దేశించిచేయుశ్రాద్ధాదికము.
౨ పితరులయుత్పత్త్యాదికమునుదెలుపు గ్రంథభేదము.

పితృకాననము. సం. వి అ. న. శ్మశానము.

పితృకుల్యా. సం. వి. ఆ. స్త్రీ. మలయపర్వతమునఁ బుట్టినయొకనది.

పితృగణము. సం. వి అ పుం. ౧. వంశమునందలి పూర్వులసముదాయము.
౨. పితృదేవతలగు అగ్నిష్వాత్తాదులు (వీరు ప్రజాపతులవలనఁ బుట్టినవారు)

పితృగామి. సం. విశే. (న్ నీ. న్.) పితను జెందునది, పితృసంబంధి.

పితృగృహము. సం. వి. అ న. ౧. శ్మశానము, వల్లకాడు. ౨. తండ్రియిల్లు.

పితృతర్పణము. సం. వి అ న. ౧. పితరులనుద్దేశించిచేయు జలతర్పణము. ౨ పితృతీర్థము. ౩. తిలలు, నువ్వులు. ౪. శ్రాద్ధములందుఁ జేయుదానము.

పితృతిథి. సం. వి. ఇ. పుం. స్త్రీ. అమావాస్య.

పితృతీర్థము. సం. వి. అ. న. ౧. తర్జనికిని అంగుష్ఠమునకును నడిమిచోటు, చూపుడువ్రేలికిని బొటనవ్రేలికిని నడిమిచోటు, ఉప్పలవాయి. ౨. గయాదితీర్థము.

పితృదాయము. సం. వి అ. పుం. తండ్రిసొత్తు, పైతృకధనము.

పితృదినము. సం. వి. అ న. అమావాస్య.

పితృదైవత్యము. సం వి. అ. న. అష్టకాదినమందు పితరుల నుద్దేశించి చేయుయజ్ఞము.

పితృనల్వము. సం వి. అ. పుం. రెండువందలనలుబది యంగుళముల పరిమాణము. (వై. ని)

పితృపక్షము. సం వి అ. పుం ౧ తండ్రివంశ, తండ్రితెగ. ౨. భాద్రపద కృష్ణపక్షము.

పితృపతి. సం వి. ఇ పుం. యముఁడు.

పితృపైతామహము. సం విశే (అ. ఈ. అ) తండ్రితాతలనుండి వచ్చినది (ధనాది.)
వ...పితృపైతామహం బయిన రాజ్యంబునకు నీయట్ల వారు నర్హులు .. భార. ఆది ౨. ౩౦.
మ. పితృపైతామహమైనరాజ్య మరి విచ్ఛే
ద్యంబు... భార అర. ౧ ౨౩౪.
శ్లో పితృపైతామహే రాజ్యే వోఢవ్యో తేఽన్య
థామతిః సం భార అర. ౩౦. ౧.

పితృప్రపా. సం వి ఆ స్త్రీ గయయందుఁ జేయు తర్పణరూపమగు ఆమ్రసేకము.
శ్లో గయాయాం పిండదానం య త్పితృకార్యం
త దార్యకమ్, ఆమ్రసేకస్తు య స్తత్ర సా
చారీ సా పితృప్రపా. (వై. ని.)

పితృప్రసువు. సం. వి. ఊ స్త్రీ. ౧. తండ్రి తల్లి. ౨. సాయంసంధ్య, మలుసంజ. ప్రొద్దు పొడుచుటకు ముందైదుగడియలవఱకును, ప్రొద్దు గ్రుంకినవెనుక మూఁడు గడియలవఱకునుగల కాలము. (శ. ర.)

పితృప్రియము. సం. వి. అ పుం. భృంగరాజము. గుంటకలగర. †.

పితృభోజనము. సం. వి. అ. పుం. మాషములు, మినుములు.

పితృమందిరము. సం. వి అ. న. ౧ తండ్రియిల్లు. ౨. శ్మశానము

పితృమేధము. సం. వి. అ. పుం. పితరుల నుద్దేశించిచేయు కర్మవిశేషము

పితృయజ్ఞము. సం వి. అ పుం. ౧ పితృతర్పణము. (ఇది పంచమహాయజ్ఞములలో నొకటి) ౨ పితృకర్మము.

పితృయాణము. సం వి అ పుం పితరులయొక్క చంద్రలోకగమనమార్గము.

పితృలోకము. సం. వి అ పుం చంద్రలోకమునకు మీఁదనుండు నొకలోకము. ౨. అగ్నిష్వాత్తాది పితృదేవసమూహము.

పితృవనము. సం వి అ న శ్మశానము

పితృవనేచరుఁడు. సం. వి అ. పుం ౧. శివుఁడు. ౨. భూతప్రేతాది.

పితృవ్యుఁడు. సం వి అ. పు ౧ తండ్రితోఁడఁబుట్టినవాఁడు

పితృశ్రాద్ధము. సం వి అ. న. పితనుగూర్చికాని పితరులనుగూర్చికాని చేయుశ్రాద్ధము.

పితృష్వ (తుఃస్వ,తుఃష్వ.) స సం. వి. ఋ. స్త్రీ తండ్రితోఁబుట్టినది. మేనత్త.

పితృష్వస్రీయుఁడు. సం. వి. అ. పుం. మేనత్తకొడుకు

పితృసువు. సం. వి. ఊ. స్త్రీ. ౧. తండ్రితల్లి, ౨. సాయంసంధ్యాసమయముసంజ.

పితృవాస్తు. సం. వి. ఉ. పుం. కుడిచెవి, దక్షిణకర్ణము.

పిత్తకోశము. సం వి. అ పుం. పిత్తధాతువుండు దేహమందలితిత్తి.

పిత్తఘ్ని. సం. వి ఈ. స్త్రీ. గుడూచి, తిప్పతీఁగ

పిత్తడి. వి (సం. పిత్తలమ్, క. పిత్తళె, త. పిత్తళై) ఇత్తడి

సీ...మను నారకూటంబు, పిత్తడి యంచన
నిత్తడి యన. ఆం. భా. ౨. ౨౪౯.

ద్వి. పిత్తడికడియముల్ పికిలిపూదండ, సొత్తం
బులగు నల్లముదుక గాజులను.
ద్వి. పరమ. ౪. ౩౨౩. పా.

పిత్తడికాసు. వి మత్స్యవిశేషము.

ఉ ఇనుకదొండుమ పిత్తడికాసు మల్లుమీను,
నల్లెయు గిండె రొయ్యపర కాదిగఁ జేపలఁ
బట్టి బెట్టుగన్. ప్రబంధ. ౧౯౫

పిత్తద్రావి. సం వి న్ పుం. మధురజంబీరము, తీయనిమ్మ†

పిత్తధర. సం. వి. అ. స్త్రీ. కలాభేదము.

శ్లో. షష్ఠీ పిత్తధరానామయాశయాపరికీర్తితా,
పక్వామశయమధ్యస్థా గ్రహణీసాప్రకీర్తితా.
(సుశ్రుత)

పిత్తము. సం వి అ న. దేహమందలి ధాతువిశేషము (చూ. ధాతువు.)

పిత్తరక్తము. సం. వి అ. న. రక్తపిత్తరోగము.

పిత్తల. సం. వి. అ. స్త్రీ. నీరుపిప్పలి.†

పిత్తలము. సం విశే. (అ. ఆ. అ.) ౧. పిక్కిలి పిత్తముగలది, పిచ్చగలది, వి అ. న. ౧. ఇత్తడి. ౨. భూర్జపత్రి, భూర్జపత్రము† ౩. అరిదళము.

పిత్తాతిసారము. సం. వి. అ. పుం. పిత్తమువలనఁ గలుగు అతిసారరోగము.

పిత్తాభిష్యందము. సం. వి. అ. న. పిత్తమువలన కంటనీరు కారెడి రూకతెవులు

పిత్తారి. సం. వి. ఇ. పుం. ౧. లాక్ష, లక్క. ౨. బర్బరచందనము, పీతచందనము.† ౩. పర్పటము, పర్పాటకము †

పిత్తు. అ. క్రి. అపానవాయువువిడుచు.

క. బడబడ పిత్తులు పిత్తుచు, బిడిబిడి బహు
భంగి మీఱుఁ బాఱుచు మఱి తా, నొడ
లెఱుఁగక పెనుమూర్ఛం, గడు పోలఁగఁ
దల్లి గాంచి కటకటపడుచున్

చంద్ర. వి. ౨. ౪౪.

వి. అపానవాయువు చంద్ర. వి. ౨. ౪౪
కవిచా. ౧౫౦.

పిత్ర్య. సం. వి. ఆ. స్త్రీ. ౧. మఘానక్షత్రము. ౨. అమావాస్య. ౩. పూర్ణిమ. (వై. ని.)

పిత్ర్యము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. తండ్రిది పితృసంబంధి. ౨. పితరులది.

వి. అ. పుం. మాషము, మినుము

న. మఘానక్షత్రము. ౨. పితృతీర్థము (చూపుడు వ్రేలికిని, బొటనవ్రేలికిని నడిమిచోటు, ఉప్పలవాయి. ౩. తేనె, మధువు

పిత్సత్. సం. శ. త్రి. పడనిచ్ఛగలది. ఇది సమాసపూర్వావయవముగానే యుండును.

పిత్సత్తు. సం. వి. త్. పుం. పక్షి.

పిత్సలము. సం. వి. అ. పుం. మార్గము, త్రోవ.

పిత్సువు. సం. విణ. (ఉ) పడనిచ్ఛగించునది; వెళ్లనిచ్ఛగించునది. శబ్ద. ౩. ౪౪.

వి. ఉ. పుం. పక్షి, పిట్ట.

పిదప. వి. ఔ. అనా. వెనుక.

సీ... పదపడి పిదప తర్వాత పిమ్మట. గీ. టనఁగఁ
బశ్చాత్సమార్థ మై యలరుచుండు.

ఆం. భా. ౩. ౪౩.

శా. వీరశ్రీనరసింహశౌరిపిదపన్ ...కృష్ణరాయఁ
డు విభుం డై రాజ్యసింహాసనం, బారో
హించె పారి. పీఠి. ౧౨.

గీ. మొదలఁ దేనియ లుట్టునంభోరుహాక్షి,ముద్దు
పల్కులు శ్రుతిపుటంబుల భుజించి, పిదప
భుజియింపఁ దొడఁగిరి త్రిదశవరులు,
దైత్యులును దథ్యమిథ్యామధురసములు
హర. ౬. ౧౨౧. వైష. ౩. ౧౧౫.

విణ. ౧. వెనుకటిగి, పిమ్మటిది, తర్వాతిది

ఆ. ఇవ్విధమునఁ గృష్ణుఁ డేఁగినపిదపటి, కథ
వినంగ నాకుఁ గౌతుకంబు ..

భార. ఉద్యో. ౩. ౪౧౨.

క. అట్టియెడ మాద్రిపిదపటి, పట్టి...

భార. కర్ణ. ౨. ౩౪౮

క. మొదలిటిపత్రము లెల్లను, మొదమున విలుచు
టకు దానమున కాడికి నిం, పొదవఁ బ్రమా
ణము లైనను, బిదపటిపత్త్రంబుచెల్లుఁ
దెనఁగున లందున్ విజ్ఞా. వ్యవ. ౩౪.

౨. తక్కువ, నీచము

ద్వి. మద మఱి వారోడ మాట లాడినను, పిద
పగు నే భక్తి పెద్దతికంబు.

పండితా. పురా. ౧౦౧. పా.

జః పిశ్వాదు.

పిదపిద. వి. అనుకుగా నుండుటను సూచించు ననుకరణము.

గీ. అంతఁ జలచల పిదపిద మనుచు ననిచి, కలల
పై విప్వ వాఱుచుఁ గరుడుగట్టి, తల
దలిర్పఁగ గర్భ మై తరతరంబ, వెల మసలఁ
జిరచిక్కి నస్నెలఁత కథిప.

కృ. శకుం. ౨. ౧౪౪.

విశే. ౧. (దీనికిఁ గర్మధారయమునందు నిగాగమం బగును) అనుకు, పలుచనిది. (చూ. పిద పిదన.)

౨. మృదువు, మెత్తనిది.

ద్వి. చెదరక యదరక చిడిముడిపడక, బెదరక వదలక పిదపిద గాక, క్రొవ్వాడి మూపక క్రూరత లేక. పండితా దీక్షా. ౭౧ పా.

వ...అమ్మహావాహినీప్రవాహం బెడఁ బెడఁ బొదవడినయెడలఁ బొదవడునినుము పిద పిదనిపద వెగని కూలుదరులును... శ్రీరం. ౧. ౧౩౨

జః పిదపిదన.

పిదపిదన. వి (√పిదపిద) ౧. అనుకుఁదనము, పలుచఁదనము. ౨. మార్దవము. మెత్తన. (శ.ర) విశే. అనుకు, పలుచనిది.

సీ. కలికిచేష్టలు భావగర్భంబు లైనను బ్రియుని మీఁదనుగూర్మి బయలుపఱుపఁ, బిదపిద నై లజ్జ మదిఁ బదనిచ్చినఁ జెలిమోనఁ బులకలు చెక్కులొత్తె భాగ. ౧౦ ఉ ౩౩౧, ౨౪౯౩

వ...శీకరపరంపరలచే దుగులు మదుగులుగొనినఁ బిదపిద నగుచుఁ జిదుకుచిదుకు మనురొంపులును... భాగ. ౧౦. పూ ౫౧౭.

పిదుకు=పితుకు. స. క్రి. (క పిదుక్కు)

౧. (పాలు) పిండు.

సీ. తనపేరఁ బృథివి నాఁ జనఁ జేసి గోరూప, యైనయవ్వసుమతి నమరగణముఁ, బనిచి రోహషధులను బహురత్నములఁ బిదికించి జగమ్ముఁ బోషించెఁ బృథుఁడు. భార. ద్రో. ౨. ౨౧౧.

చ. పిదికినదూలపా ల్వెదురుబియ్యము కావడి కుండ నించి యయ్యదుపతికిం బ్రియం బుగ .. కుశ. ౨. ౫౪౭.

౨. (పశువులు) పాలు ఇచ్చు

క...కొండవూల్, చన్నవిసి పాలు పిదుకుడు... వి. పు. ౧౪౮.

సీ. పాదపంబులు పుష్పఫల సమృద్ధి వహించె, నఖిలధేనువులు చన్నవిసి పిదికె జై. భా. ౬. ౯.

సీ. అదనుతోఁ జేఁపి చన్నవిసి రోహధుల మన్మోదవు కొండల కల్లఁ బిదుక సెఱఁగ. మనుచ. ౨. ౧౧.

పిధానము. సం. వి అ. న. మఱుఁగు, తిరో ధానము ౨ ఛాదనము, కప్పు, మునుఁగు. ౩ ఒఱ ౪. మూఁత, మూఁకుడు.

పిధాయకము. సం. విశే (అ యి కా. అ) కప్పు నది, మూయునది, మఱుఁగుపుచ్చునది.

పిన=పిన్న. (దీనికి వ్యస్తముగాఁ బ్రయోగము లేదు) విశే. చిన్న.

మ గయలోఁ గాశిఁ బ్రయాగ శ్రీగిరిని గంగా ద్వారనీలాచలో, జ్జయినీ ద్వారకలం..., దర్పణ, క్రియచే నాపినతమ్ముఁ డెఱ్ఱన యొనర్చెం దండ్రి కాహ్లాదమున్ ప్రభా. ౧. ౮.

(దీనియామ్రేడితరూపము. "పినపిన"=మిక్కిలి చిన్న.)

సీ కొనలు చూపెడిపినపిన కొలుబ్బుచనుదోయి యలఁతిపయ్యంటకు వాసచేయ. దశా ౯. ౨౧౦.

క. పినపిన మెఱుపులు పాటిపాటి, చినుకులు మసమసక లసఁగుచీకట్లుం దోఁచిన తొలకరి తొలకరు గానక, చని రాలోఁ బసియుఁ గన్న చాయల బుంటె. వేం. పంచ. ౧. ౪౮౧.

జ : పినగుమ్ముడు. పినతండ్రి, పినతల్లి, పిన వాఁడు, పినపిచ్చి.

పినగుమ్ముడు. వి. (√. పిన.) ఒకజాతిగుమ్ముడు. కీ. (సూర్యా. శ. ర.)

పినతండ్రి. వి. (√ పిన) తండ్రితమ్ముఁడు.

సీ. పినతండ్రి యని తండ్రిఁ గనమి జయంతుండు
వచ్చినఁ జెఱసాల వైచువారు.
దశా. ౩. ౯౨.

౨. తల్లిచెల్లెలిభర్త. (గ్రా)

***పినతల్లి.** వి. (√ పిన) తల్లిచెల్లెలు.

చ. మనపినతల్లిపట్టి భరమానసభోజివరుండు
దండకా,వనమున దూషణాద్యసురవర్గముతో
వసియింపఁ బోయెడిన్, జను మతఁ డాద
రించు నిను .. ఉ రా ౪ ౧౦౮.

౨. తండ్రితమ్మునిభార్య. (గ్రా)

పినద్ధము. సం విణ అ ౧ కట్టఁబడినది, బంధింపఁబడినది (వస్త్రము) ౨ తొడుగఁబడినది ధరింపఁబడినది. (కవచము)

పిననాఁడు=పిన్ననాఁడు. వి (√పిన) బాల్యదశ, చిన్ననాఁడు

చ. కనినది మాత్రమే యొకటి గాదు మఱి పిన
నాఁటనుండియున్, పెనరు వహించి పెంచి
మతి నేరిపి విద్యలు చెప్పి యెప్పుడున్, నిను
బెడఁబాయ కున్నయది...
ముకుంద ౩. ౩౦౮

పినపిచ్చి. వి. (√పిన) వృక్షవిశేషము ఒకానొకచెట్టు.

వ మఱియుం బెదపిచ్చి పినపిచ్చి నల్లింద
పుల్లింద యిప్ప కప్పురమద్ది.
వీశకం. ౨. ౧౪.

పినాకపాణి. సం. వి. ఇ. పుం శివుఁడు.

పినాకము. సం. వి. అ. పుం. న. ౧. శివుని విల్లు. (శే. ని) ౨. మట్టివాన. ౩. త్రిశూలము. (వై. ని.)

పినాకి. సం. వి. న్. పుం. శివుఁడు.

పినాకిని. సం. వి. ఈ. స్త్రీ. నదీవిశేషము, పెన్నానది. ౨. వీణావిశేషము.

పినుఁగు=పిలుఁగు. విణ. (క. పినుగు) ౧. దుర్బలుఁడు, శక్తిహీనుఁడు.

ద్వి మునికాపదద్ధ లా పినుఁగులు సరిరె.
బస. పు ౬. ౨౦౧ పా. ౭౩౯. పం.

గీ. కలి యొకకేల నొకకేల పిఁగుఁజన్నుఁ,
గవయు మాదుక చనుదెంచెఁ గాంత యోర్తు,
పినుఁగు పెన్నడు మిట్టటు బెనఁకకుండ, రెండు
దిక్కుల భర మాని యుండె ననఁగ.
సుద. ౫ ౧౩౧.

౨ అల్పుఁడు, నీచుఁడు.

సీ తన కమ్మృతముఁ బోసి యనుప వంచ
నదల్పఁ, బినుగురక్కసునకుఁ బ్రియము చెప్పి.
ప్రభా. ౧౮౭.

క. వనజాసనవనజోదర, సనకాదులు ముఖ్య
బాహ్యసంత్యాగము సే,సినవారు గారు
తక్కటి,పినుఁగులు బాహ్యంబు విడిచి
పెద్దయుఁ జెడరే శివతత్త్వ. ౨౫౬.

3 అవివేకి, బుద్ధిహీనుఁడు.

క. అని పక్షిహితము చెప్పిన, విని బెంగలి యైన
క్రోఁతి వీఁ దిరవున ఖాలువు దాను నుండి
న న్నొక, పినుఁగుం గాఁ దలఁచి కాద
త్రోలఁ దొడంగెన్ కేయూర. ౩. ౨౮౭.

౪. దుష్టుఁడు, క్రూరుఁడు.

క. పులుఁగులఁ బినుఁగుఁగిరాతుఁడు, వలఁ దవ్వు
లఁగఁ దిగిచి తగ్గి వగ్గొరపగ్గం, బలఘుతరకేల
మున సం,చలనము గావింపు చుండె వలసిన
భంగిన్. వేం. పం. చ. ౨. ౧౨.

౫ లోభి, పిసినిగొట్టు.

సీ. పినుఁ గీక పెనఁగినఁ బెద్ద నొంపక యొజ్జ,
పాటించి చేఁ గలపాటి నాఁచి.
అము. ౬. ౮౭.

౬. బోయవాఁడు, లుబ్ధకుఁడు.

గీ. చిగురుఁగండెలు గాలపుఁజివ్వ మెదుగు, లాది యగుసాధనంబుల నలవరించుకొని పాటా పాటినడలతోఁ బిసుఁగు కల్లఁ, గదిసి నడచిరి యమ్మహీకాంతునచుంత.
శుక ౧. ౧౬౫.

పిన్న=పిన. విణ. ౧ చిన్నది

క. ధవళాక్షి వయసునఁ బిన్నవు గాని వివేక గుణమునఁ మిక్కిలి పెద్దవు. .
కళా ౪ ౧౩౩.

సీ. నారి యాతేఁటిపిన్నలు తావి గ్రోలని,పువ్వుకోదండాస్త్రపుష్పకళిక. సుద. ౫. ౩౮

వ ..అనురూపలావణ్యరేఖాసంపన్నుం డైన పిన్నవయసురాకొమరు నవలోకించి ..
నైష. ౨ ౨౨.

౨. (విద్య మొ౦ వానిచే) అల్పుఁడు, తక్కువవాఁడు.

దండకము అష్టాపహాకోఁ దట్టిరాయంచవార్వంపుఁజో డైన నోరార నగ్గింప లేరన్నచోఁ బిన్న లెల్లెన్నఁగాఁ జాలువా రెన్న
నీలా. ౨ ౪౧.

౩ తేలికయైనది, చులకనిది (చూ పిన్నపని)

పిన్నది=చిన్నది, చిన్నవయసుది.

క. ఈపిన్నది నాకూఁతురు, తాపసజనముఖ్య మిమ్ముఁ దాఁ గొలువంగా, నోపుదు నని పూనె... భార ఆది ౭ ౩౧౯

ఉ. ఎన్నిమఁ గూర్తి సన్న విను మే మును దాల్చినమాల్య మిచ్చున,ప్పిన్నది రంగమం దయిన పెండిలి సెప్పుము...
ఆము ౧. ౧౪.

పిన్నవాఁడు=చిన్నవాఁడు.

ఆ. నాడువల్లభుండు నటుఁ డింత నిక్కంబు, పెద్దవారియట్ల పిన్నవారు.
భార. విరా. ౨. ౧౫౨.

పిన్నప్పుడు=చిన్నప్పుడు.

ఉ. కప్పురగంధి యాధరణికాంతతనూజ నృపాలచంద్రు పిన్నప్పటినుండియున్ జెలువ మందినచందము లెన్న శక్యమే.
ఇందు ౨. ౧౩౩.

పిన్నాతఁడు=చిన్నవాఁడు.

క. ఆన్నఁ గని యప్పు డతఁ డాయన్న విడువు భుజగనాథు ననవుడు నతఁడీ,పిన్నాతని ప్రాణంబులు, గొన్నది యిది దీనియసువులు గొనియెద ననియెన్. భార. అను ౧ ౮.

గీ అతినిదర్శనమున విలయార్ణవమున, మడివడికి సంచరించు నానుద్ధు లేల, నాఁటిపిన్నాతఁడీయదునందనుండు, సరవి మిమ్ముఁ గూడి తిరిగి యీచంద మయ్యె
జై భా. ౭. ౧౪౩

జ' పిన్నఁజేయు, పిన్నకక్కెర, పిన్నగోరఁట, పిన్నగ్రద్ద, పిన్నజమ్మి, పిన్నతనము, పిన్నతుమికి, పిన్నదూలగోవెల, పిన్ననవ్వు, పిన్నవాఁడు, పిన్ననుదురు, పిన్నపేరడు, పిన్నపని, పిన్నపాఁపర, పిన్నపాప, పిన్నపాపఁడు, పిన్నపాల, పిన్నబిడ్డాటలు, పిన్నమ, పిన్నములక, పిన్నముల్లంగి, పిన్నయిప్ప, పిన్నతేకము పిన్నవరగోఁగు

పిన్నండు. వి (త పిన్నంతండు) భూషావిశేషము

వ ..శ్రీ భీమేశ్వరశ్రీమన్మహాదేవరకు ... సమర్పించిన వివరము, పహిండిపిన్నండున్ను .. ఆ చంద్రార్కస్థాయిగాను సమర్పణచేసెను.
ద శా ౪ ౧౩౪౪.

పిన్నఁజేయు. సం క్రి (పిన్నన్ + చేయు) లాఘవపఱచు, చిన్నఁబుచ్చు, అవమానపఱచు.

ఉ. బల్లిదు నన్ను భీష్మజనపాలకుమారకుఁ బిన్నఁజేసి నా,చెల్లెలి రుక్మిణిం గొనుచుఁ జక్కనినిక్కపుబంటువోలె నీ,గొల్లఁడు వోయెడిన్... భాగ. ౧౦. పూ. ౧. ౬౨౨,

పిన్నకక్కెర. వి. (√పిన్న) పక్షివిశేషము, కక్కెర. (శ. ర.)

పిన్నగోరంట. వి. (√పిన్న) ఒకజాతి గోరంట, సహా. ‡. (శ. ర., బ్రౌ.)

పిన్నగ్రద్ద. వి (√పిన్న) చింద, పక్షివిశేషము. (శ. ర.)

పిన్నజమ్మి. వి. (√పిన్న) సెలజమ్మి, శమీరము. ‡. (శ. ర.)

పిన్నతనము. వి. (√పిన్న) ౧ బాల్యము, పసితనము.

చ. పిన్నతనాన నుండియు విభీషణుఁ డెంత పరోపకారియో. ఉ. రా. ౨ ౧౫౦.

౨ హైన్యము, కొంచెత, న్యూనత.

ఉ. ఎన్నఁడుఁ గానివీస మొక టిచ్చినవాఁడవు గావు నీట నీ,వన్నియకొండెకాండ్రు తగ వారవధూటులకై యొసంగు నా, చిన్నెలు నీవు చూచియు వివేకి తలవంపఁగ నేర వన్నిటం, బిన్నతనంబుఁ దాల్చితివి పెద్దగ నిన్నుఁ గని నాద నేటికిన్ విప్ర ౪ ౨౪.

౩ లఘుప్రవర్తనము, తప్పుపని, నీచకృత్యము.

ఉ తన్నిన వాఁడు తచ్చరణతామరసంబుల వ్రాలి నన్ను నే, మన్నదిలేదు నావలన నన్నియు నేరము లోర్చుకొమ్మ నా పిన్నతనం బొకొల్ల చెవిఁ బెట్టకు పెట్టిన సిగ్గు వోవు నా,యన్నియ నన్ను మా నగరివారికి దండుగఁ బెట్టనివ్వఁగుమ్. హం. పంచ. ౪ ౫౧౧

ఉ...ధనకాంక్షఁ గాదయో, పిన్నతనంబు చేసితిది పెద్దలు మెత్తురె రాజధర్మమే. భోజరా. ౨. ౧౬౬.

పిన్నతుమికి. వి. (√ పిన్న) కాకితుమికి. ‡. (శ. ర.)

పిన్నదూలగోకిల. వి. (√ పిన్న) దూలగోకిల కండూర. ‡. (శ. ర.)

పిన్న(ట,టి.)నవ్వు. వి. (పిన్న+నవ్వు.) మందహాసము, చిఱునవ్వు

చ కనుఁగవఁ బిన్ననవ్వు దొలఁక న్మునినాథుని కన్నుసన్న... పారి. ౧ ౫౫.

ఉ. సన్నలువాఱఁ బిల్కుచుఁ గుచంబులు నూపుచుఁ గొల్లగించి ప్రేఁ,గన్నులఁ దూఱఁ జూచుచు మొగంబున నమ్మరిపంబు దెచ్చుచుం, బిన్నట నవ్వును న్విడుచుఁ బొన్నతి నేణులు సప్పరించుచుం, జై న్నొదవించుచుం జఱచి చెయ్వులు దాల్చిరి వారకామినుల్ కు. సం. ౭. ౧౦౧.

మ. కురుముఖ్యుండును దోడిసైనికులుఁ జెక్కుల్ దూపు లొక్కుమ్మడిం గురియం బిన్నటి నవ్వుతో నతఁడు తత్కోదండమూశక్యకీ, తురథంబుల్ వికలత్వముం బొరయఁగా దోర్దర్పదుర్దాంతుఁడై, పెరవుం జేవయు లావునుం దలిపె సుర్వీనాథ యానేనకుక్. భార. ద్రో. ౪, ౪౨.

పిన్న(ట, టి.)నాఁడు. వి (పిన్న+నాఁడు) చిన్నతనము, బాల్యము.

గీ సకలదేశభాషావిశేషములయందు, పరుసఁ బ్రఖ్యాత మనఁగ సుకావ్యద్య మనఁగ, మిశ్రమన నొప్పుసత్కథామేళనంబు, లన్ని యన్నియు విన్నాఁడ బిన్ననాఁడ. విక్ర. ౧. ౨౪.

ఉ. మాపొరుగింటికూఁతుని కుమారికి పిన్నటనాఁటనుండియు, న్నాపయిఁ బ్రేమఁ గన్నది... శుక. ౨. ౫౫౪.

ఉ. పిన్నటనాఁటనుండి ననుఁ బెద్దగఁ జూచిన వంశవృద్ధులన్. హై భా. ౧ ౫౯.

ఉ. పిన్నటినాఁటనుండి రిపుభీకరుఁడై శుభలక్షణాఢ్యుఁడై... ఇందు. ౧. ౧౧౯.

పిన్ననుదురు. వి (√ పిన్న) ఏనుఁగునొసటి బుడిపి, వాతకుంభము. (శ. ర.)

పిన్ననేరేడు. వి. (√ పిన్న) కాకినేరేడు, కాకజంబువు. †. (శ. ర.)

పిన్నపని. వి. (పిన్న+పని) ౧. తేలికపని, చులకనైనపని.

గీ. అక్కటా యిట్టి దోఁచిన దొక్కమాట,
యంగహీనుండు గాన వాఁ డంత కోర్చెఁ,
గుణమకోమలి యిది యోర్చుకొనుట యెట్లు
పిన్నపని గాదు పైఁదింత పెన్నపలయు.
చంద్రా. ౪. ౧౬౨.

౨. అగౌరవపుఁబని, లఘుచేష్ట

సీ. ఈపిన్నపనులకు నెట్లు వచ్చితివనిబోధించి
చెప్పినఁ బోవవైతి...

గీ. అకట కామాతురత్వ మిట్లడఁచె నిన్ను.
సురాభాం. ౧౩౭.

పిన్నపాఁవర. వి. (√ పిన్న) ఒకజాతిపాఁపర, గోతుంబ †.
(వారుణి అని. అం భా., బ్రా)

గీ. వారుణి దనర్చుఁ బిన్నపాఁప రన...
అం భా. ౨ ౪౧.

పిన్నపాప. వి. (పిన్న+పాప) బాలిక; బాలకుఁడు.

క. మాపిన్నపాప లిచటికి, శ్రీ పార్వతి నోము
వచ్చి వెచ్చెర నొకదుర్వ్యాఘ్రపారివడుగుఁ
బొడఁగని, రాపాడువఁడు వారిఁ జూచి
యదయాత్మకుఁ డై పద్మ. ౩. ౧౯౭.

సీ. పిన్నపాఁపవు నీవు పితృపరాధీనవు ..
హైమ. ౨. ౭౭.

(శ్రీ మహావిష్ణువర్ణనము.) సీ ... పెనునీటఁ
దేలాడు పిన్నపాప. ఉ. రా. ౧ ౭౦.

పిన్నపాపఁడు. వి. (పిన్న+పాపఁడు.) బాలకుఁడు.

చ ఉరువ్యథాభరాంగత మొకవృద్ధవిప్రమిథు
నంబు మృతుం డగుపిన్నపాపనిఁ, బెట ముతిం
గొంచువచ్చి రఘువీరునివాకిట పైఁచి దీనతన్.
ఉ. రా. ౪. ౧౯౧.

ద్వి. మీకృపాప్రసాద మిమ్మెయి దేరవలెన్నపనిఁ
బూని యొకపిన్నపాపనిచేత, వనిపినం
జాలదే... ద్వి పరమ ౧. ౭౨౪. పొ.

పిన్నపాల. వి. (√పిన్న) మనుపాల, జీవంతి. †.

గీ పరగఁ మనుపాల యనఁ బిన్నపాల యం చ,
టన్న జీవంతిక. . అం భా ౨. ౭౭.

పిన్నబిడ్డాటలు. వి బ. (√పిన్న) బాలక్రీడలు.

ఉ మేటిగృహస్థు బ్రహ్మ యని మిక్కిలి
నమ్మితిమమ్మ చూడ నేపాటియు లేదు
మాకుఁ బరిపాలకుఁ డైవసరోజనేత్రు ని,
చ్చోట వసింపనీక యొకచోటికిఁ బో విధి
యించి పిన్నబిడ్డాటలు చేసె నీదుడుకు
లక్కట భారతికైనఁ జెప్పరే. భాగ. ౧౦.
పూ. ౧౨౧౨.

పిన్నమ (మ్మ). వి. (పిన్న+అమ్మ) ౧ పిన
తల్లి, తల్లిచెల్లెలు, మాతృష్వస

ఉ ...ఈపుత్తడిబొమ్మ కన్నఁగవ పోలిక వాలిక
గండుమీల కీ, బిత్తరిముద్దుగుమ్మగను
పిన్నమ పున్నమచందమామసుమీ. విజ. వి.
౨. ౧౦౭. (ఇటనాపమ్యద్యోతకము.)

౨. తండ్రి తమ్ముని భార్య. (వా)

పిన్నములక. వి. (√పిన్న) నేలములక, కంటకారిక. †. (శ. ర.)

పిన్నముల్లంగి. వి. (√ పిన్న) క్షుద్రమూలకము. †. (శ ర)

పిన్నయిప్ప. వి. (√పిన్న) మధూలిక. †. (శ. ర.)

పిన్నఱికము. వి. (√పిన్న) పిన్నతనము, బాల్యము.

గీ. బాల్య మగుఁ జిన్నతిక మనఁ బడుచుఁ
దనము నాఁగఁ బిన్నతికం బన...
ఆం. భా ౨ ౧౧౮.

పిన్నలి. వి ౧. ఆభరణవిశేషము

వ...శ్రీకాకొలని శ్రీవల్లభరాయనికి సమర్పించిన వస్తువులు...రు ౧౦ా తోను సన్నంపూస పేటు ౧ ఘంటలు ౩ తోను పిన్నలి ౧ ఒత్తులు ౨. పద్మకడుకులు ౨ ముత్యాల తిరుణామము ౧ . దశా. ౪ ౯౮౫.

౨. పిరి, మెలి.

ద్వి. మున్నుగా మొల నున్నముయ్యాలకావి,
పిన్నలి వడి మెడం బెనచి తిగిల్చి...
ద్వి. పరమ ౪ ౩౨౧ పా ౧౪ పం

ద్వి...నంబులు నచటిస్థానంబులవారుఁ బంచిన
భీతిఁ జేపట్టి గొబ్బునను, బిన్నలి దప్పించి
పెనఁకువఁ గేల, నున్నట్టికైదువు నాడిసి
కైకొనుచు
ద్వి పరమ ౪ ౩౨౧ పా ౧౯ పం

పిన్నవరగోఁగు. వి. (√ పిన్న) కమలవల్లభ ‡ (శ. ౭)

పిన్ని. వి (త పిణ్ణి) ౧. పినతల్లి, తల్లిచెల్లెలు ౨ పినతండ్రిభార్య (వా)

పిపతిషత్తు. సం వి. త్ పుం పక్షి. (మే ని)

పిపతిషువు. సం. విణ (ఉ) పడుటకునిచ్ఛకలది వి. ఉ. పుం. పక్షి.

పిపఠిష. సం వి. ఆ. స్త్రీ పఠించునిచ్ఛ

పిపఠిషితము. సం. విణ (అ. ఆ. అ.) పఠింప నిచ్ఛగింపఁబడినది.

పిపఠిషువు. సం. విణ. (ఉ) పఠింపనిచ్ఛగించు వాఁడు.

పిపాస. సం. వి. ఆ స్త్రీ నీరుఁద్రావనిచ్ఛ, నీరువట్టు, దప్పి.

పిపాసి. సం విణ (న్. సీ న్)=పిపాసువు.

పిపాసితుఁడు. సం విణ (అ. ఆ. అ.)=పిపాసువు.

పిపాసువు. సం విణ (ఉ) నీరుఁద్రావనిచ్ఛగొన్నవాఁడు, దప్పిగొన్నవాఁడు

పిపీతకి. సం వి ఈ. స్త్రీ వైశాఖశుద్ధద్వాదశి (వాచ)

పిపీతకుఁడు. సం వి. అ పుం. బ్రాహ్మణభేదము (వాచ)

పిపీలకము. సం వి. అ పుం చీమ

పిపీలము. సం వి అ. పుం చీమ

పిపిలి. సం వి ఈ స్త్రీ=పిపీలిక.

పిపిలిక. సం వి ఆ స్త్రీ ఆఁడుచీమ

పిపీలికము సం వి అ పుం ౧ చీమ. ౨. చీమలచే కూర్పఁబడినఒకదినుసుబంగారు (విల్యమ్సు)

పిపిలికామధ్యము. సం. వి. అ న. చాంద్రాయణభేదము

పిప్పట. సం వి ఆ స్త్రీ=పిప్యట. గుడశర్కర, పటికబెల్లము (త్రి ని)

పిప్పలకము. సం వి అ న ౧. స్తనవృంతము, చనుమొన, ౨ సీవనసూత్రము, కుట్టునూలు.

పుం. ౧. గుండుసూది, ౨ బండి, శకటము. (విల్యమ్సు)

పిప్పలము. సం వి. అ. పుం. ౧. రావి. ‡ ౨. బంధనములేనిపక్షి; ఖాతు (శ. ౪) ౩. చొక్కాలోనగువాని మీఁజేయి.

న ౧. చూచుకము, చనుమొన, (వై. ని) ౨. జలము, ౩ వస్త్రఖండ భేదము. ౪. ఫలము, పండు. (వై. ని.)

పిప్పలాదుఁడు. సం. వి. అ. పుం. ఒకఋషి.

పిప్పలాశనము. సం. వి అ పుం. ఏనుఁగు, గజము

పిప్పలి. సం వి ఇ పుం రావి. ‡

ఇ ఈ. స్త్రీ ౧ పిప్పలి, కణ ‡ ౨ గజకర్ణమూలము. (వై ని)

పిప్పలీమూలము. సం. వి. అ. న గ్రంథికము, పిప్పలికట్టె.

పిప్పి=పిప్పిరి. వి. (క హిప్పె త. తిప్పి) రసము పిండివేయఁగా మిగిలిన చెఱకు, ఆకు, మొదలగునది

గీ. చెఱకు విడిచిపరసమున కొఱఁగి రాక, పిప్పి
కరిగాదు నీఁగలపెల్లువోలె

కు సం ౧ ౩౦.

సీ పిసరు పిప్పి యున నిష్పిష్టతుషం బగు...

ఆం భా ౨. ౨౩౯

సీ పద్మాసనభిక్షితార్థంగఁ బంగువుఁ బోలు
భిన్నమాదుర్యుఁడై పిప్పిఁ బోలు,...గీ
సుకవి వాసర ధవ దివాంధ కవి కుకవి.

బహు ౧. ౧౦

పిప్పిక. సం వి. అ స్త్రీ. ౧ ఆఁడుకాటుకపిట్ట, (వై. ని) ౨ పళ్లపాఁచి, దంతమలము.

పిప్పిరి=పిప్పి. వి సారము తీసివేయఁగా మిగిలిన చెఱకు, ఆకుమొదలగునది.

ఉ...విరోధిసేనలం, బిప్పిరి సేసెదన్ సెలవు
పెట్టుము నీవు గదంగు మాజికిన్

వై. భా ౫. ౧౫౪

పిప్పీకము. సం. వి. అ పుం పక్షివిశేషము, (ఇది ప్రయాణమగువానికి దక్షిణదిక్కుగా నుండిన యెడల శుభసూచకము, బృహత్సంహిత.)

పిప్యట. సం. వి. అ. స్త్రీ. పిప్పుట.

పిప్లువు. సం వి ఉ. పుం పుట్టుమచ్చ, జటులము.

పిమ్మట¹. వి. జో ఏ (క పికకు. మ పిన్. త పిన్న,) ౧ వెనుక, అనంతరము, (చూ. పిమ్మటివ్రేలు)

2 మునుపు, పూర్వకాలము

శా ఈపారం బొకమాటు పిమ్మటికి నే నాచోఁ
టనో కన్నయ, ట్లూహింపం బయ్యెడి...

వసు ౪ ౯౪.

—పిమ్మటివ్రేలు. (పిమ్మట+వ్రేలు) వి బొటనవ్రేలి తరువాతివ్రేలు, తర్జని, చూపుడువ్రేలు

చ నడుఁకక బాల్యచాపలమున న్దనపిమ్మటి
వ్రేలఁజొక్కుపున్, గడియపుట ట్టటంచుఁ
ద్రిజగజ్జను లచ్చెరువంది చూడ నక్కడపటి
కొండ సొంపు లెఱుగం దవిలించి నటించు
శూలిపె, న్గొడుకు . వేం. పంచ. ౧. ౪.

అవ్య. క్రి ౧ అనంతరము, పిదప

మ...అయ్యరవిందాక్షికిఁ బక్షిపుంగవగవిహైమ్యా
యంగీవంబు నిగ్గ్రహమగ్నంబు నానర్చ
మున్న రుచిసౌరభ్యంబులం బిమ్మటన్,
మూఁయం ద్రోయుచు నించె సెమ్మనమునన్
మూర్ఛాసముచ్ఛ్రాయముల్

హైప. ౨. ౯౯.

తే తండ్రిపిమ్మట నివి యేము తగినభంగిఁ,
బంచుకొనవలె కిమ్మెయిఁ బ్రతిదినంబుఁ, బోరు
చున్నారము...విక్ర ౨ ౮ ఆము. ౩.౪౫

౨. పరోక్షమందు, చాటున.

సీ. కులుప పిమ్మట నిన్ను దూషించుపలుకులు
చెలఁజాలు నిజముగాఁ గొనుట...

భార. అను. ౪. ౩౭౪.

శ్లో. పరోక్షవాదిభి ర్మిత్ర్యా దోష స్తే సంప్ర
దర్శితః సం. భార. అను. ౧౫౪ ౧౩. ౨౦

సీ. ఎదుటఁ బిమ్మటనైన నెప్పు డేనియు భక్తి
సేయనో న న్నింతసేయ నేల.

చంద్ర. ౧. ౧౪౯.

పిమ్మట². వి. ౧. బాధ, దుఃఖము

క ఆరీతి నంతిపురమున, నారీతిలకము సఖీ
జనంబులు గొలువం, జేరినపిమ్మట మదిలోఁ,
గూరిన పిమ్మట విరాళిఁగొని నరుఁ డుండెన్.
(విజ వి ౩ ౩ మనోవ్యథ అని శ ర)

క. అలజడి సెంజలి పిమ్మట పిలు గుత్తలపాటు
కుందు నా నమరు దుఃఖాఖ్యల్
ఆం శే. ౧౦

౨ భయము.

చ పిడుగులు బిట్టు ప్రేలిపడఁ బిమ్మటఁ బొంగి
సమస్తజీవులుం, బడఁకఁగ ..
పద్మ ౯. ౨౩౧

—పిమ్మటగొను అ క్రి (పిమ్మట²+కొను) బాధపడు

క ఈరీతి నుండువారని, గారాబుఁబట్టి తలి
రుకైదువులదుస్సే, దారికట్టి సులక్షణ,
పేరింటి వధూటి లేమిఁ బిమ్మట గొనుమన్
శుక ౨ ౩౭౪

వ...తారు దిగ నిమ్ముశేక పిమ్మటఁ గొని నలు
దెసలం జూడ... అము. ౪ ౩౫.

పియ్యి=పీయి. వి విష్ఠ, మలము

వ. .యీపుణ్యాలకు యవండు ఆపెంచి కీ డాడిన
కూడుకి పియ్యి తిన్నవాండె .
సె శా. ౩ ౧౩౯౩. పా.

పిర. వి రూపాయలో రెండువందలయేఁబదియావ
వంతు, కానిలో నాల్గవభాగము.
(శ. ర బ్రా.)

పిరంగి (గీ). వి (హిం ఫిరంగి. మ పీరంగి, క. పిరంగి) లోపల మందును గుండును వేసి దట్టించి కాల్చెడిపెద్దలోహపుఁగ్రోవి.

ఉ...అచ్చమూపాళి గలంగ...రాలఁ దుపాకు
లం బలుఫిరంగుల భంగము నొందఁజేసి...
కృష్ణ. రా. ౩. ౮౧.

గీ ద్రుమము వహి నున్నచోటఁ బాఁదుకొని
యుండి, కురకైవడి నల్లమందుపొడి మెక్కి,
రాజవిధమున వరిపురిరాజ వేచి, వలలు
నొదకొను పరంగి వగపిరంగి.
ప్రబంధ. ౨. శుక. ౧. ౧౩౩.

శా కీలాభీలము లిప్పరాసులపిరంగీ లగ్నిమూ
ర్తుల్, రంగా. ౨ ౩౭, ౩. ౮౨.

౨ ఖడ్గము, పెద్దకత్తి

సీ వాలు ఖండా కరవాలు మేల్కత్తి తరవలి
నరాజి పిరంగి యడిద, మనఖడ్గనామ మై
యలరుచు నుండును...ఆం. భా. ౨. ౨౧౪.

పిరము. విణ (సం ప్రియమ్ క. పిరియ) ౧. ప్రియము, ఇష్టము.

గీ. ఒకగొడుగునీడ నీవు కీ డుడుంగ నడుపు,
గుడుసు కొండకు లోనైనపుడమిఁ గలుగు,
పజలకెల్లను బిరమైనపగిదిఁ బొలసు,విందుఁ
గావించెదను వేట వెడలుసామి.
చంద్రా ౨. ౨౨.

౨ హెచ్చువెలగలది (వ్యవ.) ఈనడుమ
బెల్లలు చాలపిరమైనది

జ పిరపడు

పిరపడు. అ క్రి (పిరము+పడు) ఇష్టపడు, ప్రియపడు

గీ .కాఁచురారూపుచట్టు చేస్తంపు జయ్య,
యయిచరాసనక్రవతి యడె పిరపడి,
నూరె ప్రబం. ౧౯౪.

పిరి=పురి. వి మెలి

సీ తనరు సూత్రము నూలు దార మనఁగఁ, బురి
పిరి యనఁగఁ దక్కరణవేష్టన మొప్పు...
ఆం భా. ౨. ౨౯౫.

మ. అసమబ్రహ్మకరోగ్రకాగ్రసనలీలాకారుఁ
దగ్గింధవా,వానుకుం దగ్గతి నున్న ఘోరభవ
పాశాయాసవిధ్వంసనవ్యసనుం డిప్పిరిత్రాళ్ల

నిల్వఁ దనివోక మ్మెఘవాదుండు పాకసమా
శేశిశుఁ జేసె... సమీర 3. ౧౧౧
(ప్రథమ పాదమున యతిచింత్యము)

౨. వెంటి, గడ్డివిరి.

క. పాల మిల్లి తోఁట గ్రామము, కలమ
పసులు మేయుకొఅను కాల్చిన నృపకాం,
తలతో సంగము చేసినఁ గలయం బిరి సుట్టి
వానిఁ గాల్పఁగ వలయున్
విజ్ఞా. ప్రా ౧౦౪

3 గోనెలుమున్నగునవి కట్టెడుత్రాడు (శ ర)

పిరివెంటి=మెలిపెట్టిపేనిన గడ్డిత్రాడు

ద్వి కసవుఁ బిరివెంట్లు గాఁ దాల్చి చేత, నస
లాఁగవరివియలభాతిఁ బట్టి
బస. పు. 3 ౫౭౯ పం

జః పిరిగొను, పిరిచుట్టు.

పిరిగొను. అ క్రి (౧ పిరి+కొను) ౧ మెలిగొను, పెనఁగొను, చిక్కుపడు

చ. సాళము గాఁగ భావములు జానఁదెనుంగున
నింపుపెంపుతోఁ, బిరిగొన ఆర్యులకుఁ గ్న
సాయశీలఁ గ్రాలఁగాన్ కు సం ౧ 3౫

తే విటుఁ దడిలును గినుకయుఁ బిరిగొనంగ,
ముక్కు వాతని నాతండు మూర్ఛవోవ
భారి ద్రో ౫. ౧౬౪.

చ కాఁగినపూఁతచేఁ గనకకందుకకాంతి వెలుంగు
చన్నులం, బిరిగొనుగొడ్డ ముత్తియపుఁబేరులు
వాయఁగ... ఉ హరి ౫ ౬౭.

౨ సాంద్రమగు, దట్టమగు, అతిశయించు

తే ఇవ్విధంబునఁ బలికినయంతిపలుకు, గాన
కేరక తన యప్పకదకు మగుడ, నరిగ
నవ్వగ మనమునఁ బిరిగొనంగఁ, జిన్నఁ
బోయిన మొగముతో సింహబలుఁడు.
భార విరా. ౨. ౫౯.

చ. అంత సకామనుఁ డైనకర్దముం, దరయ
విమోహి యై మనమునందలి ముందటవచ్చు
కోరికల్, పిరిగొనుచుండఁ దత్క్షణమ బిందు
సరంబున కేఁగి... భాగ. 3 ౪౬౧

క పిరిగొను తొలకరి మొగుళుల, భరితాంధం
కరిణమునను బాసటయయ్యెన్, బురివిచ్చి
యాడు నెమళుల, నిరస్తతాపింఛ పింఛ నిర్మల
దీప్తుల్ కవిక ౬. ౨౧

3 గుంపుగూడు, సంఘీభవించు

క నందయశోదలు గోపక, బృందంబులు గోపి
కలును బిరిగొని పగమా, నందంబునఁ జను
దెంచిరి భాగ ౧౦. ఉ ౧౦౫౯

పిరిచుట్టు. వి (పిరి+చుట్టు) (స్త్రీ పురుషులు కట్టుకొను) నడికట్టు

తే దర్భ ప్రేలియుంగగము మేఖలవిభాట్టు,
మడుఁగు పిరిఁదికిఁ బిరిచుట్టు బెడఁగు గాఁగ,
వడుగుచందంబు దన కడిమడుగు గాక
కొమరు గానేఁగె నలకట్టిగుజ్జువేల్పు
హరి ఉ ౧౦ ౨౪3.

చ పయఁట బిగించి నెన్నడుముపైఁ బిరిచుట్టుగఁ
జుట్టి కుంతలో, చ్చయము దృఢంబుగా
ముడిచి ..వెల్వడిరొ శక్తినివాసము.
కళా. ౬ ౬౦

పిరుపీ(ర్వీ)ఁకు. వి (పీఁకు+పీఁకు) ౧ పీఁకులాట, పెనఁగులాట

క తరుణీ యేరికిఁ జెల్లునె, యరయఁగ నీ వింత
వార మనుకొన విదిగో, పిరువీఁకుగ నున్నది
తాఁ, గిర మద్భుత మైన సవతికయ్యము
చేరన్. కళా. ౧ ౭౨.

౨. బాధ, కష్టము

క. ఈరాత్రి యకారణపుం, జేరుటకుఁ దదాత్మ
కాదని పిరుపి కగుచో, హ్వారయ భాగ్య
విహీనులు, త త్కవ్వరు వవని నుండలిక్ నను
బోలన్. ప్రభా. ౫. ౧౫౫.

శా...స, త్పాత్రప్రత్యగుణాభిరామ యశశ్శోభా
మాలలామంబు సంప్రీతిం జేయునసహ్య
దర్పవతులన్ బిఱ్ఱీఁకులం బెట్టుదుర్జాతుల్
శీతదయానయుం దదుచితాచారంబులన్నిచ్చ
లున్ పాండు ౪ ౧౪౬.

పిరువీఁకులాడు. అ. క్రి (పిరువీఁకులు + ఆడు)
పెనఁగులాడు

గీ ఒండొంటితోఁ బిరువీఁకులాడు శ్వాపదం
బులు ఆము ౬ ౧౮ (శర, పా)

(పోరికీకులాడు చేదంపా)

పిరువీఁకులువెట్టు. స క్రి (√పిరువీఁకు) బాధ
పెట్టు, కష్టపెట్టు

ఉ అమణిచిత్రితీనుదతి యన్యజనోత్కరసంగ
మంబుపైఁ, బ్రేమ జనించి యాత్మ పిరు
వీఁకులువెట్టఁగ. హంస ౫ ౨౦౭

పిరువీఁకు(లు)సేయు. స క్రి (పిరువీఁకు +
చేయు) ౧ పెనఁగిలాఁగు, పట్టిలాఁగు

క. కని చుట్టువాఱుకొని యిట్టునటుం బిరువీఁకు
సేయుకు వృధాశ్వరకుం, బని యేమి నిలువుఁ
దని యొయ్యన వారలపట్టు పదిల మగు
టరసి మదిన్. పగమ ౫ ౫౪

ఉ. బింబఫలోష్ఠి కన్నులను జేడిసమీ లిరు
దిక్కులన్ సమానంబుగఁ బర్వుచున్న
శ్రుతినామ సరోయుగశోభ లిట్టునట్టుం
బిరువీఁకుసేయఁగఁ గడున్ వమి కొందుకుఁ
గాక కెంటిమధ్యంబునఁ బారెడింబరువు
లారయఁ జూపల మట్టిదే కదా
ప్రభా ౨. ౮౧

ఉ. కౌఁగలించి పట్టి రతికిం బిరువీఁకులుసేయు
వల్లభుకా. వేం పంచ ౪ ౩౫౦

౨. బాధించు, పీడించు

తే. తగిలి పిరువీఁకుసేయ నుద్దండవృత్తిఁ జెలఁగు
టరయ కాని మనమువచ్చిన మిటారిఁ, గూడి
తమి మీఱ సయ్యాట లాడికొనుచు, నడువఁ
గూడునె మేదినీనాయకులకు
కువల. ౪ ౭౩.

చ...అవ్వనరుహనేత్ర కన్నుఁగవ వాలిక
రెప్పలఁ గప్పి పెద్దయుం, బెనఁగొన మన్మ
థుండు పిరువీఁకులుసేయఁగఁ దత్తరించు
చున్ విప్రు ౬ ౨౩ వేం పంచ ౩ ౧౨౪.

పిఱికి. విణ (సం భీరుకః) భయశీలుఁడు పంద

క విఱిగినచో నిలువక వెఱ, నుఱికెం దనరథము
మీఁది కోడితి పోపో, పిఱికి యని పలికి
నురుముగ, నఱికెం దత్సేనఁ బార్థనందనుఁడు
వడిన్. భార ద్రో ౧ ౧౮౪.

చ పిఱికివి గాక నీవు నొకప్రెగ్గడవే, సభలందు
భంగి మున్నెఱుఁగనివాఁడ వైఁద్రుమని
ఉ హరి ౪. ౧౭౯.

చ పెఱుకులు గాని బానుజవిభీషణు లుండఁగ
నీకు నగ్నమే దై భా ౬. ౬౯. అం.
భా. ౨ ౨౨౧

జ. పిఱికికండ, పిఱికితనము, పిఱికిపంద, పిఱికి
మెకము, పిఱికివాఁడు

పిఱికికండ. వి (పిఱికి + కండ) అధైర్యము,
భీరుత్వము

తే. పిఱికికండ యొకింత లే కఱిమి జేర్చఁ,
జెచ్చుఱకఁ బోవు వికచరాజీవనేత్ర, కళ్య
మేధంబు ఫలము తథ్యంబు గలుగుఁ, బదము
పదమున కిది వేదభాషితంబు
కాశీ ౨. ౭౨.

ఆ. తమకుఁ దామె ప్రల్లదంబునఁ బని లేని,
కయ్యమునకుఁ జనరు గాని తగిన, దురము
లైనఁ దివురుదురు తమయంతిన, పిఱికికండ
లేని విరుదుమగలు. ప్రభా ౨. ౬౦.

పిఱికితనము. వి. (పిఱికి √ తనము) భీరుత్వము.

క. వెఱ పెట్టెదిరా యున్నదు, వెఱుఁగని
నీయట్టివాని కవ్వ రొకో యీ, పిఱికితన
మింత యలవడఁ, గఱపిన వా రనుచు కౌరి
కలకల నవ్వెన్ భార ఉద్యో ౩ ౫౪

సీ. పిఱికితనంబున గుఱి దప్పి చనుటయు వెఱ
పున మఱపున గొఱకొఱయయుచు
అచ్చరా బాల ౪౫

పిఱికిపంద. విణ = పిఱికివాఁడు (√పిఱికి)
వ్యవ (వాఁడు వట్టిపిఱికిపంద)

పిఱికిమెకము. వి (√పిఱికి) జింక, హరిణము
(చి. ని శ. ర)

పిఱికివాఁడు. విణ (పిఱికి + వాఁడు) భీరుఁడు, భయశీలుఁడు

పీ. విరుదులనైనను బిఱికివాండ్రనునైనఁ జంపు
చోఁ గడపఁడుజముఁడు
భాగ త్రి ౧ ౭౫

పిఱు. వి (√పిఱుఁదు త పుఱ) వృత్తియందును కొన్ని క్రియలనుప్రయుక్తములగునపుడును 'పిఱుఁదు' శబ్దమునకు అంత్యవర్ణములోపింపఁగా మిగులు రూపము
ఉదా. పిఱుదెస, పిఱుతివియు, వెం

పిఱుఁదిచ్చు. అ క్రి (పిఱుఁదు + ఇచ్చు) వెన్నిచ్చు, వెనుకకు మరలు

గీ. ప్రధనభూములఁ బిఱుఁదీక పగఱనోడించి,జయ
ముఁ జేకొన్న సత్కీర్తి జగమెఱుంగు.
రంగా ౭ ౧౭౭.

పిఱుఁదు. వి జో. (క పిఱె) నితంబము,స్త్రీల కటి ప్రదేశమునకు వెనుకటి భాగము; వెనుకటి భాగము.

గీ. పదఁతి సంభ్రమించుచు నిట్లు పనులుసేయఁ,
బిఱుఁదు పాలిండ్లుఁ గొప్పుఁ గంపించు
చొప్పు, గనుఁగొనుచు కళా ౪. ౯౪.

గీ. గిఱుకుటందెలు ఘల్లనఁ గిరవాణి, మరలి
సురపంక్తి కరుగుచోఁ బిఱుఁదు చక్కఁ,
దనము కెఱివేణి చెలువు గన్గొని బలీంద్రుఁ,
డాది కన్నను మిగుల మోహంబుగాంచె.
దశా. ౧ ౩౫౫ నృసిం ౭. ౪౫

శా. ద్రోణాచార్య పిఱుందనొప్పి కృతహ
స్తుల్ భార ఆది ౮. ౯.

ఉ. సుందరరాజుఁ బుద్ధిబలముల్ గలయంబడి
గోవ్రజంబులన్, దండడిపెట్టకుండఁ బిఱుఁ
దన్ నడపింపఁగఁబంచి
భార విరా ౪ ౧౭౪

ఈ క్రింది యుదాహరణమున మాత్రము కటి పురోభాగము అను నర్థము కానవచ్చుచున్నది

ఉ. నునుఁజెక్కులినొక్కుచు గుబ్బలంటుచున్,
గప్పగవీడెమిచ్చి తమకంబున నీవి వదల్చి
యంత నీ గొప్పపిఱుందుపై వ్రాలసికూడిన
మేటికి స్వర్గమేఁటికిన్ ఉ రా ౪ ౧౯౯

జ. పిఱు, పిఱుఁదిచ్చు, పిఱుఁదుకొన, పిఱుఁదెక్కు, పిఱుతివియు, పిఱుతివుచు, పిఱుదీయు, పిఱుదెస, పిఱువడు, పిఱువెట్టు, పిఱువోవు, పిఱుసను

పిఱుఁదుకొను. స క్రి (పిఱుఁదు + కొను) వెంబడించు, తఱుము

సీ. రథ్యాప్రతీకోత్సవముచే గిరికోటి పిడుగుల
వెఱవిడిఁ బిఱుఁదుకొనఁగ.
ఉ హరి. ౩ ౭౪

పిఱుఁదెక్కు. అ క్రి (పిఱుఁదు + ఎక్కు) వెనుకపడు, వెనుకదిక్కు

క. తఱిఁదఱి వినుతో నడవక, పిఱుఁదెక్కిన
రుచులు దమము బిట్టదరుడు ని,ర్వ్యాఱ నిండ్ల
లోన డాఁగిన, తెఱఁగున నుద్దీప దీప దీప్తులు
వెలిఁగెన్. కు. సం. ౧. ౯౫.

పిఱుతి (ది) వియు. పిఱుతివుచే అ. క్రి (తి. పిఱుందిరుప్పు.) (పిఱుఁదు + తివియు) వెనుదీయు, జంకు.

క. పిఱుతివియక నాముందఱఁ, దెఱవా యిప్ప
గిది వాడఁ దెరవా మేల్ మేల్
అచ్చరా. అయో ౨౬.

క (ఎద్దును ఎనుబోతును). పిఱుతివియకయొకటి
నొకటిం,దఱుముచు నా రెండుఁబోరి...
శేష 3 ౨౫

వ...శకునితమ్ములు · గుజ్జుపుమొగ్గరంబులతో
నగ్గలిక నతనిపై వాహనంబులం బఱపి పిఱు
దివియక రాయిరాయి దాఁకినట్లు దాఁకి
భార భీష్మ. 3. ౯౧.

గీ పిఱుదివిచె నృసంగ వెనుదీసె ననుటఁ
దనర్చియుండు... ఆం. భా. 3 ౧౦౧

పిఱుతివుచే=పిఱుతివియు. అ క్రి (పిఱుఁదు+తివుచే) వెనుదీయు, జంకు

వ అప్పుడు కేకయసృంజయభూపతులుం దాము
ను వివిధాయుధపాణులై యదల్చి నిల్చిన
వాఁడునుం బిఱుతివక యదల్చి...
భాగ ౧౦. ఉ ౪౯౪.

క మనవాఁడై సంద్రుఁడు చెప్పినమాటలు
వింటి రింకఁ బిఱుతివక మలల్, గొనివచ్చి
కట్ట కట్టుఁడు, చనవలయున్ గడలి దాఁటి
సరగున మనకున్ యయా 3 33.

పిఱుదీయు=పిఱుతివియు. అ క్రి. (పిఱుఁదు+తీయు) వెనుదీయు, జంకు

సీ. పౌలనాలు బిగియించి పెలఁదిపెన్నెలఁ
జొచ్చుఁ బిఱుదీయ కేటిలో నుఱుకరణి.
మనుచ. 3. 3౧.

పిఱుదెస. వి. (పిఱుఁదు+దెస) పశ్చాద్భాగము. వెనుకప్రక్క.

సీ. పిఱుదెస పెవరైనఁ బిలిచిరో యని నిల్చి
బయ లాలకించి విభ్రాంతి గొనుచు.
చెన్న. ౪ ౧౯.

పిఱుసము. విణ. పరుసము, కఠినమైనది, తీక్ష్ణమైనది.

సీ. ద్వాదశరూపము ల్దాల్చి యుగ్రమయూఖుఁ
డేవేళఁ బచరించు నెండఁ బిఱుసము.
హరిశ్చ ౪ ౧౧ (క. ర పా)
(ఎండఁగరము, అని. ముద్రి పా)

వి పారుష్యము, రూక్షత్వము, కఠినదనము.

చ కఱచినపిసుఁగు స్వేదఁదక పెప్పరయున్ పెంపులఁ
బచ్చితోలులున్, . . తొమ్ముపయిఁ జేరిన
పెత్తురుతోడిగ్రేవుదున్, బిఱుముల చూపు
లం దఱచుబీఱనరంబులఁ గల్గురూపమై
ఉ హరి ౨ ౧౭౬.

పిఱుపడు. అ క్రి (పిఱుఁదు+పడు) ౧ వెనుదీయు, ౨ భయపడు. క ర

క చారులచే గాండీవి మహారథికులతోడ వచ్చె
నని విని గుండెల్, నీరై సైంధవతనయుఁడు,
పేరోలగ ముండి బిట్టు పిఱుపడి చచ్చెన్.
జై భా ౭ ౧౫౬.

పిఱువెట్టు. స క్రి (పిఱుఁదు+పెట్టు) వెనుకఁ బెట్టు, అలక్ష్యముచేయు, చులకఁజేయు

ఆ చలన మేది పుట్టుఁ జావునుం బిఱువెట్టి,
యామిషార్థిజనుల నపహసించు, చెలిమి
తోడశేమి కలిమి వాటింపని, రమణ నునికి
యజగరవ్రతంబు. భార శాం ౪ ౭౨.

పిఱువోవు. అ క్రి. (పిఱుఁదు+పోవు) వెనుదీయు, వెనుకకుఁబోవు.

సీ. పిఱువోక నందంద కతిమి కొమ్ములు పట్టి
తోదర నొండొంటిపైఁ ద్రోచిత్రోచి.
హరి. పూ. ౭ ౧౭౨.

పిఱుసను. అ క్రి. (పిఱుఁదు+చను) ౧. వెనుకకుఁబోవు.

సీ. ఉత్సాహ మెదలి నీ పునికియుఁ గని కురు
సంతతి యార్వఁ బాంచాలకోటి, పిఱుసని
పోవంగ నెఱుఁగవో
భార కర్ణ. ౩ ౨౯౫

ద్వి పిఱుసని యొక్కింత మఱుపున నిలిచి, మఱి
వచ్చి చూచుడు గతి గంటి గామి
బస. పు. ౩ ౪౦ పా ౮౧౬. పం

౨. వెనుదీయు, జంకు

క నెఱి నుఱికి వైరివీరుల, నెఱుఁకులు దూఱంగ
జేయునృపపుంగవునం,పఱ కోర్వక పిఱుసని
రని, వెఱచి విషణ్ణు లయి సకలవిషయాధి
పతుల్ భార ఆది ౮ ౨౦౨

కి. మఱుతురె యాడినమాటలు, పిఱుసని పోఁ
దగునె మీకు బెదరక యెదురై, తఱుముఁడు
భీష్ముని గీష్ముని, నెఱుఁగరె మ న్నెను
గలుగ నేలా వెఱవన్
భార భీష్మ ౨ ౧౫౦.

పిట్ట. వి ౧ పిఱుఁదు, నితంబము (శ ర)
౨ గుదము, ముడ్డి

సీ గాఁడు గుద్ద పిట్ట యనంగ గుదము దనరు
సాం ని మాన. ౧౯

సీ గుదసమాహ్వయము లౌ గుద్ద గాఁడు, పిట్ట
యనగను. . వేంక మాన ౮౦

పిలకము. సం వి అ పుం చర్మరోగ విశేషము

క. పిలకాదులఁ గంతులచే, నలమటఁ బడు
వారు భార అను ౫ ౧౦౧

శ్లో. గ్రంథిభిః పిలకై శ్చైవ క్లిశ్యన్తే భృశ
దుఃఖితాః సం భార. అను. ౨౨౦ ౩౪

పిలపిల. వి మూఁగుటయందును వచ్చుట పోవుట మున్నగు క్రియలయందును చెవులు తిక్కించుటయందు నగునను కరణము.

చ...ఈఁగలును జీమలు దొంతర గాఁగఁ బైప
యిన్ బిలపిల మూఁగ. పారంగ. ౩. ౧౧౪.

గీ. జంటఁ బిలపిలఁజను శుకశారికామ, యూర
కాదంబవితతుల... రసిక ౮ ౩౧.

చ పిలపిల నాజయధ్వజానిఁ బెద్ద శెదుర్కొని ..
శుక. ౧. ౩౨౨.

చ...పక్షులు వృక్షశాఖలన్, బిలపిలఁ జేరఁ
జొచ్చె . ముకుంద ౩ ౧౮౬.

ద్వి...మృగావళి భీతిల్లి కలఁగి, పిలపిల చెవు
శల్ల బిక్కరించుకొని, సోలవి నల్దిక్కు లు
నూచుచునుండ ద్వి. నల ౩. ౨౪౯

పిలాటము. సం వి. అ పుం వాహిత్థపార్శ్వ భాగములు, ఏనుఁగుముఖ మధ్యమునకు ప్రక్కచోటు (వై. ని)

పిలిపి(ల్పి)ంచు. స క్రి (√పిలుచే) ౧ పిలువఁజేయు, ఆహ్వానింపఁజేయు

చ జలరుహనేత్రుఁ గాంచి సరసత్వము మీఱఁగ
నొక్కపేలుపుం, జెలుకలకొల్కి రాచిలు
కచేఁ బిలిపించిన సత్యభామ కా,కలిక
తెఱంగు కొరి కడకన్నులసన్నలఁ జూపె...
పారి. ౩. ౨౦.

౨ రప్పించు, వచ్చునట్లుచేయు

సీ ఆచటిరాజులు బంటు నంపి భార్గవుసైన
బింకానఁ బిలిపింతు రంకమునకు
మనుచ. ౧. ౫౦
నీలా. ౩. ౫౬.

గీ ఇట్లు పిల్పించి సన్మాన మొసక మొసఁగ.
భీమ. ౧. ౨౨.

పిలిపిలి. విణ. చిన్నచిన్న.

ద్వి. అంత బంగరుగజ్జెయలు నందియలును,గలకల
రవణింపఁ గారుమెఱుంగు, పిలుప వా
నింటిలోఁ బిలిపిలివడల, మెలఁగుచు .
ద్వి. పరమ. ౫. ౩౪౭. పా.

పిలు=పిల్లు. పులు, పుల్లు. వి. తృణము, గడ్డి.

క. అలఁతులఁ జొరిగొనరు మహాబలు లాహో
ఘనులఁ గాని పవమానుఁ డిలం, బిలు
పెఱుకును బహుశాఖా, కులగగనస్పంది
వృక్షకోటులు దక్కన్
వేం. పంచ. ౧. ౨౦౪.

పిలుఁగు=పినుఁగు. విణ. అబ్బుఁడు, పిసినిగొట్టు.

క. కల దానవ్యాపికి బహుకలధౌతసువర్ణపూర్ణ
కంధ సదా యప్పిలుఁగుయతి మఱపు
మోసమ్ము, కలసేనియు లేక దానిఁ గని
రక్షించున్
వేం పంచ. ౧ ౨౧౪

(క. ర పా. 'పలుఁగుయతి' ముద్రి పా)

పిలుక(ల్క).=పిలువ. వి (సం పీలుకః) పశుపక్ష్యాదుల పిల్ల.

చ... లేటిలేఁ, బిలుకల వెంటఁ ద్రిప్పికొని పెం
చుచు... రామా ౨ ౪౧

ఉత్సాహ . చిలుకపిలుక ముచ్చటలు గులుక
చంద్రా ౩ ౯౪

ఉ... పాంథవర్గమ్ముల సేచు లేఁటిపిలుకల్ పెద
లేక సమాజాపితచ్ఛవిన్ వసు ౪ ౧౩౪

ఉ... లెమ్మెరపిల్కు లచ్చటన్
చంద్రా ౨. ౩౨

ఇట్లే అరఁటిపిలుక, కందపిలుక, జొట్టుపిలుక
మొ

విణ. చిన్నది ఉదా. పిలుకజొట్టు. మొ

జ. పిలుకవాఁటు

పిలుకవాటు. విణ. (పిలుక + వాటు) పిల్లలను పెట్టునది, ఈనునది.

వ.. పిలుకవాటుగోడిగలజావడంబులకుం బుట్టి..
బెదరు కొదమతట్టువగుంపు...
ఆము. ౪. ౩౫.

పిలుకు(ల్కు). వి. గర్వము, మదము. (చూ. పిలుకుమాఱు. మొ.)

జ. పరుషవాక్కులు.

సీ పిలుకు లాడినపోల్కి బెళ్కు మీసలఁ జిల్కు
చిలుకపల్కులబాధ సైలఁగ రాదు.
ఇందు. ౩. ౧౨.

జ. పిలుకుమాఱు, పిలుకుమార్చు, పిలుకుమార్పు,
పిలుకుమాలు

పిలుకు(ల్కు)మాఱు(రు;లు). అ క్రి. (పిలుకు + మాఱు) చచ్చు; నాశమొందు.

చ (కర్ణుఁడు) పరకుగొనండు పాండుసుతసైన్య
నికాయము నించుకేనియుం, గరులు రథంబు
లున్ హయులఁ గాల్బలముల్ దనమీఁక
విచ్చియున్, మరలియుఁ దూలియుం బిలుకు
మాఱియు నల్గడఁ బాఱియున్ వియచ్చరు
లకు వేడ్క సేయ...
భార. కర్ణ. ౧. ౫
('పిలుకుమాలియు', క ర పా)

చ ఇవి యరయంగ వింతపను లింద్రజుచావుఁ
దలంప వాని న్యాయమున శూలికైనఁ జెన
యన్ భర మాఁడు పిల్కుమారినన్, భువ
నము లెల్ల నిర్భయతఁ బొంది మహాద్భుత
మంది లక్ష్మణా, స్తవనకథావిధాచరణతా
పరతంత్రము లయ్యె రాఘవా.
నిర్వ. ౨. ౧౩.

గీ పెలపెలంపు పెలిటి సేమములకు, పెలవు చెలి
వపుగమికాఁడు పిలుకుమారి, రక్కసుల
చేతఁ జోఱుసు నక్కుచునకు, వగవ కట్లొత్త
సైయెల్ల నోగులఁ దంద్రి.
యయా. ౩. ౧౩౧.

ఉ... నేఁడు న్యాయంచితనంబునం బిలుకుమాలిన
నాథుని సుగ్రశక్రులన్, మంచు నినుండు
కోశఁ బరిమార్చుమహాబలుఁ జూచి.
భార. అశ్వ. ౪. ౬౩.
('పిలుకుమాలిన'. క. ర. పా.)

పిలుకు(ల్కు-) మార్చు (ఉచే) = పిలుకు మాలుచే(ల్చు) స క్రి (√పిలుకమాఱు) చంపు; నాశముచేయు.

క. విలు దుమురు సేసి గుఱ్ఱంబుల సూతునిఁ
బిలుకుమార్చి భుజగనిభశరం, బులఁ జేదృఱ
చిన నీ గ్గతి, కలఁగి పఱచి యొండు రథము
కర్ణుం డెక్కెన్. భార ద్రో ౪. ౧౪౪

గీ తవిలి యప్పుడు మల్లయుద్ధమున వానిఁ,
బిలుకుమార్పింపవచ్చుచు భీముచేత
భాగ ౧౦ ఉ ౪౧౮

గీ...తద్రథంబు లొక్క, పెట్ట కవిసిన నన్నిటిఁ
బిలుకుమార్చి భార కల్యా ౧ ౩౩౯

సీ. సముచితం బైనలజ్జాభరంబును బోలెఁ బ్రియ
సఖీసఖ్యంబుఁ బిలుకుమార్చి
కవిజ ౩ ౪౦ అచ్చ రా ను ౧౫౪

పిలుకు(ల్కు-)మార్పు(ఉపు) వి (√పిలుకు మారు) హింస, చంపుట

గీ పారిగొనుట పిల్కుమార్పు చంపుడు తును
మట, యనఁగఁ దగు హింస
ఆం. భా ౨. ౨౨౪

పిలుకు (ల్కు-) మాలుచే (ల్చు) = పిలుకు మాఱుచే(ర్చు) స క్రి (√పిలుకుమాలు) చంపు, నాశనముచేయు (శ ర)

పిలుచే(ల్చు) స క్రి ౧ ఆహ్వానించు రమ్మను. (దీనికి పిలువమి, పిలమి, పిలువక, పిలక, పిలువుము, పిలుము, పిలువుఁడు, పిలుఁడు, పిలువఁడు, పిలఁడు, పిలువని, పిలని, లొ. రూపములు సిద్ధించును)

సీ త్రిపదీగతత్రివేదీధర్మకలిత మష్టాక్షర మం
త్రంబు హరిపరంబు.

గీ. పిలిచి యాదలవలకేలు నిలువరించి, చదివె
నాశనిదక్షిణశ్రవణవీథి, నపుడు తచ్చిత్ర
మానంద మనుభవించె, నమ్మహాముని యంతర్ధి
నధిగమించె. కహ. ౧ ౧౫౮.

మ రమణం బిల్చి సరోవరం బనిలజా రాజీవ
రాజీవసత్పమదాళిప్రజచక్రవాకబక హంస
క్రౌంచ నాదంబులన్.
భార. ఆది. ౬. ౧౪౨

చ...లేఁ, గుడువఁగఁ బిల్తుఁగాని తనకుం గల
యాఁకటి ప్రొద్దొయుంగఁ డీకొడు కిటు వోక
తున్ మనము గుండెడు ని న్గని యూఱ
డిల్లెడున్ భార విరా ౨ ౨౧౩.

సీ రథముపై నున్న పార్థుండుఁ జూడఁగ లేమి
గరుడాగ్రజుఁడు పెట్టుగాఁగఁ బిల్వ

గీ గాఢ మై నిండె గాఢాంధకార మొకటి
దశా ౩. ౧౧౦.

గీ అనిమిషాధీశ్వరునిచెంత కనుపఁ దలఁచి, పుత్రుఁ
బిలు మన్న నూడిగంపుభటు లపుడు
సవల ౪ ౨౦౫.

౨ పేర్కొను.

ద్వి ఇల నింద్రజి త్తని యువ్వాని జనులు,
పిలుతు రెప్పుడు నట్టిపృథులవిక్రముని.
రం రా ఉ ౨౯. పా ౯. పం.

క...ఆటవికుని బ్రాహ్మణభర్తన్, గరుణం
బిల్చిక మీ కే,వర మిం పన వారు కృతి
వానునితోడన్ కాశ ౩. ౧౨౨

సా. ఊర లేనిది పేరఁబిల్చుటః లేనివస్తువును
నిర్దేశించి ప్రస్తావించుట

ఱః పిలిపించు, పిలుపు, పిలుపుడు, పిలువఁబంచు.

పిలుని. సం వి. ఈ. స్త్రీ. మూర్వ, చాఁగ †.

పిలువ=పిలుక.

ద్వి. అంత బంగరుగజ్జియలు నందియలును, గల
కల రవళింపఁ గాదుమొఱుంగు,పిలుప నా
నింటిలోఁ బిలిపిలినడల, మెలఁగుచు...
ద్వి. పరమ. ౫. ౩౪౮. పా.
(పిలుక చి. ని. పా.)

పిలుపిచ్చ. విశే. (పిచ్చ + పిచ్చ) మిక్కిలి హీనము.

సీ. పిలుపిచ్చవిద్యలు పీఁకవన్నియలును బేలుచఁ
దనంబులు ప్రేలడములు. పాండు. ౩. ౪౩.

పిలుపు(ల్పు). వి (√పిలుచు) ఆహ్వానము, పిలుచుట.

సీ. ఫెళఫెళారవభగ్నభీమకోదండంబు భృగు
రామువింటికిఁ బిలుపుదీమ.
చంద్రా ౧. ౭౧

చ. విలిపెఁడువిత్త మిత్తువని నీతికిఁ బాసినఁగాని
శూని యచ్చెలి కలవేనియుం బిలుపుఁ
జెప్పు దనీతికిఁ దుచ్ఛజాతికిన్
వేం పంచ ౧ ౧౧౪.

సీ. పదిపిల్పులకును దాఁ బలుకఁ గొంకెడు
కాంతి పలుమాఱు వింతఁగాఁ బలుక నేర్చె
కవిజ. ౩. ౧౨౪

పిలుపు(ల్పు)డు=పిలుపు. వి (√పిలుచు) ఆహ్వానము, పిలుచుట (శ ర)

పిలువ(ల్వ)ఁబంచు. స క్రి (పిలువన్ + పంచు) పిలిపించు, రప్పించు

ఉ. పాండుకుమారులన్ బిలువఁబంచి...
భార. ఆది. ౬. ౧౩౩.

గీ...పిలువఁబంపె, కొండపూదన్న మంత్రీశ్వ
రుండు నన్ను. భీమ ౧. ౨౧.

మ...నను...సంగీత కళారహస్యనిధిఁ బిల్వం
బంచి పల్కెన్ గృపన్. వసు. ౧. ౧౬.

పిల్ల. వి. (సం. పీలుకః ప్రా. పిల్లకో, పిళ్ళ, త. పిళ్లై.) ౧. పశుపక్ష్యాదిశాబకము.

గీ. విను వనంగను బిల్ల నా...తిర్యగర్భకములు
గాను దెలియవలయు. ఆం. భా. ౨. ౬౬.

గీ. మీను పిల్లలజన్మంబు మే లనంగఁబడునె...
దశా. ౧ ౧౩౭. పీలా. ౧. ౧౩.

౨. ఆఁడు శిశువు.

వ్యవ: మాపిల్ల కింకను వరుఁడు కుదురలేదు.

౩. బిడ్డలు; మగపిల్లలు

శా...పిల్లలుం బిల్లగో, శ్వ ల్లో యంచు
బయల్లనుం జెడుగుడుల్ ప్రేలేఁచి రవ్వే
ళలన్. రా. వి ౩ ౧౪.

సా: పిల్లలకుఁ బీఁటకోళ్లకుఁ జలి లేదు.

విశే. ౧ చిన్న ఉదా: పిల్లకాలువ, పిల్ల జెట్టి మొ.

క అని కామక్రోధాదులఁ, గనుఁగొని యావిష్ణు
భక్తి గడుఁబిల్లది దా,నిని మీరు సావధానం,
బున గొలువఁగ వలయు ననుచు బోధింపం
గన్ ప్రబోధ. ౨. ౫౦.

గీ బిరుదుటందియ వెంబడిఁ బిల్లజెట్లు,నమర...
గేహమున శేఁగు...మల్లమాళి.
శుక. ౨. ౩౫౭

౨ న్యూనము అల్పము.

సీ విశ్వపువరుఁ దని నీ వింత నీవింత పల్లచేతలు
చేసి వేలవైతి. చిత్రభా ౩. ౧౦౩.

జ: పిల్లఁగ్రోలు, పిల్లఁగ్రోవి, పిల్లఁడు, పిల్లకాయ, పిల్లగడ్డము, పిల్లగాఁడు, పిల్లగిలులు, పిల్లగోరు, పిల్లగోల, పిల్లజాట్టు, పిల్లజెట్టి, పిల్లదీవి, పిల్లనూయి, పిల్లపిల్లతరము, పిల్లపేఁచర, పిల్లపెసర, పిల్లపేగులు, పిల్లమొఱము, పిల్లత్రేలు, పిల్లసన్నాయి, పిల్లవిగ, పిల్లేరుగంతు

పిల్ల(న)ఁగ్రోలు,=పిల్లనగ్రోవి. వి. (పిల్ల + గ్రోలు.) (వ్యుత్పత్తియందు వర్ణాధిక్యము) మురళి, ఊఁదుటకు అనువుగా బెజ్జములు చేసిన వెదురు గొట్టము.

ద్వి. కొమ్మ యీతఁడె పిల్లఁగ్రోలూఁది ప్రజము,
కొమ్మలఁ గదు పెట్టి గొల్లవాఁడు.
ద్వి. భాగ. ౩. ౪౯. పా.

మ...దివ్యాప్సరో, లలనాబృందము లాడ దాన
వులు పిల్లం(గ్రోళ్లు పట్టంగ .
భీమ. ౪. ౧౯౧

సీ...కేలఁ జొక్కపుఁబిల్లఁ(గ్రోలుఁ బట్టి
నీలా ౧ ౭౧
యయా. ౪ ౧౫౭

పిల్ల(న)(గ్రోవి,=పిల్లన(గ్రోలు. వి (√పిల్ల) వృత్తియందువర్ణాధిక్యము, మురళి

సీ. పిల్లఁ(గ్రోవులు సెక్కపెట్టినవిండ్లు కంబళ్లు
మప్పట్లును నల్లెత్రాళ్లు శుక. ౨ ౫౪౫

సీ సెనువంతఁ గుండనో పిల్లఁ(గ్రోవి
నీలా ౧. ౧౦౯

వ .పిల్లన(గ్రోవులఁ గిన్నరలు
ఉ రా ౫ ౨౪౭.

క. తలచీరకోల కిరుచె, ప్వలు బిల్లన(గ్రోవి య
మరఁ బోలము దిరుగుచున్ చెన్న ౩ ౩౧.

బి. బాలక్రీడావిశేషము

సీ కోలాటములు పిల్లఁ(గ్రోవులు గుమ్మడిక్రోవి
కూఁతలు నూఁదుఁ(గ్రోవులు...
హంస ౩ ౧౪౬

పిల్లఁడు. వి (√పిల్ల) పురుషశిశువు, మగబిడ్డ.

ఉ మాధవనాథ నేను గృహామార్జన చేసుక
పిల్లఁ దేర్వఁగన్, వానికిఁ బాలు పోసి
కొని
ఆనందసుందరీవిలాసము ౨ ౧౭౪ (ద్రా)

పిల్లక. సం. వి ఆ. స్త్రీ పిడియేనుఁగు.

పిల్లకాయ. వి. (√పిల్ల) బాలుఁడు (శ ర)

పిల్లగడ్డము. వి (√పిల్ల) నడుమమాత్రముకొంచెము వెంట్రుకలుగల గడ్డము.

సీ. పిల్లగడ్డము మించి పెరిఁగిమీసలు కుక్షి
గోళంబుమీఁద సుయ్యాల లూఁగ
ఆము ౬. ౭౦.

పిల్లగాఁడు. వి. (√పిల్ల) బాలుఁడు. (శ. ర.)

పిల్లగిరులు. వి బ (√పిల్ల) బాలక్రీడావిశేషము. (శ ర.)

పిల్లగోరు. వి (√పిల్ల) బాలక్రీడావిశేషము.

శా . పిల్లలుం బిల్లగో, ర్వ ల్లో యంచు బయళ్ల ,
నుం జెడుగుడుల్ (ప్రేరేఁచి రక్కేళలన్.
రా వి. ౩. ౧౪.

పిల్లగోలె. వి (పిల్ల+కోల) చిన్నకఱ్ఱ.

భద్రకవృత్తము - పంచినపిల్లగోల కరయుగ్మ
పాదములఁ బట్టి యూఁది పశువర్గంబు వర
న్యాయమధ్యమధరిత్రిఁ గాచుసమయంబునన్...
అప్ప ౪ ౨౩౩. పా.

పిల్లజొట్టు వి (√పిల్ల) ౧ చిన్నజుట్టు

గీ. కావితిరుకాసెదట్టులఁ గావుబొట్లు, పొల్ల
సరు లొప్ప చిత్రాటిపిల్లజుట్లు, పెద్దచేత్రాళ్లు
గలతోడుబిరుదుజెట్లు (ప్రబంధ. ౭౨

౨ బాలురముందటిసిగ (శ ర)

పిల్లదీవి వి (√పిల్ల) బాలక్రీడావిశేషము

సీ తూరనతుంకాలు గిరిగింజలు పిల్లదీవాలంకి
బిల్లగోడు కాశ. ౩. ౩౩.

సీ కుప్పిగంతులు పిడిగ్రుద్దులాటలు పిల్లదీవులు
గొబ్బిళ్లు గూవనాలు.

గీ ఆదిగా శైశవక్రీడ లాడి రపుడు, రామ
కృష్ణులు గోపదారకులఁ గూడి.
వి పు. ౮. ౨౦౨.

గీ విమలచంద్రోదయారంభవేళయందుఁ, బిల్ల
దీవాటలను మల్లుపెనఁగుటలును.
శివరా. ౨. ౭౮.

పిల్లనూయి. వి (√పిల్ల) నూతిలోపలి చిన్ననూయి. (శ. ర.)
ఇట్లే: పిల్లబావి.

పిల్ల పిల్లతరము. క్రి. విశే. (√పిల్ల) పుత్రపౌత్ర
పారంపర్యముగా.

క. అవమతిఁ బిత్రుఘ్ను లగుభూధవుల పెదకి
పిల్లపిల్లతరము దునిమి భార్గవుఁడు ముని
యయ్యె... ఆము ౩. ౪౧

మ గుడి బ్రింగెవానికిం దల్లు లప్పుడముల్
గావునఁ బిల్లపిల్లతరముఁ భక్షింతు దాయా
దులన్ ప్రబోధ. ౨. ౭౪

పిల్లపీఁచెర. వి. (√పిల్ల) పీఁచర,శతావరి ‡.

సీ పిల్లపీఁచర యనఁ బీఁచర యనఁ బ్రబలును
శతావరి... అం భా ౨. ౫౫.

పిల్లపెసర. వి (√పిల్ల) కాకిపెసర,ముద్గపర్ణి. ‡

గీ పిల్లపెస రనఁగాఁ గాకిపెస రనఁ దగు
అం. భా. ౨. ౫౭

("పిల్లి" అను ముద్రి, ధాన్యవాచకమైనచో బ
"పిల్లపెసలు" అని శ. ర.)

పిల్లపేగులు. వి బ (√పిల్ల) చిన్నప్రేగులు
(వ్రా)

పిల్లము. సం విశే అ అ అ. తడికన్నుగలది,
చిల్లము, క్లిన్నాక్షము వి అ న. తడిసినకన్ను,
క్లిన్నాక్షి

పిల్లమెట్టులు. వి బ. పాదరక్షావిశేషము, ఒంటి
యట్టచెప్పులు

గీ. పిల్లమెట్టులు మొలవంకి చిల్లకోల.
పానందో ౫ ౫౪.

పిల్లమొఱము. వి. (√పిల్ల) తలక్రిందుగా వేసెడు
మొగ్గ; పల్లటీలాఁగు,

గీ. పిల్లమొఱములఁ బోడు కప్పించ రాదు, దీని
పేలాగునఁ దరింపఁ దీరు మనకు.
రామా. ౬. ౪౨.

ఆ. మీఁదనుండి పిల్లమొఱములు వేయుచు, వచ్చి
పుడమి నిలిచె వనిత రూర్తు.
చెన్న. ౨. ౨౨౪.

ఉ క్రొన్నెలదాల్పువేల్పు జిలుగుల్ వెలుఁగుల్
గొన శేటిఘోటిఁ జే, క్రొన్నవలంతిపిల్లగమి కొ
ల్లఁగఁ బిల్లమొఱమ్ము లేసె...
అచలా ౨. ౨౪.

పిల్లరీ. వి ఒకవిధ మగుపాట

ద్వి. పిల్లరీ పాడెడు పెనుపిశాచములు.
పల్నాటివీరచరిత్ర ౨౪౧ (వ్రా.)

పిల్లవ్రేలు. వి (√పిల్ల) చిటికెనవ్రేలు.

ఉ కోటికాండ్రు కృపణ వలకాలిపిల్లవ్రేల్,
ముట్టఁగఁ గోవి . జై భా ౭ ౪౧.

పిల్లసన్నాయి. వి (√పిల్ల) చిన్నసన్నాయి.
(వ్రా)

పిల్లసిగ(క)=పిల్లజుట్టు. (√పిల్ల) చిన్నజుట్టు

సీ. ప్రతిమాన వపనముండితమైనమస్తంబు పెద
తలఁ దూలాడుపిల్లసిగయు. వైజ ౨ ౫

క తనవంటిపిల్లసికయో,తనకుం బలెఁ దులసి
పేర్లు... వైజ. ౪. ౯౩

పిల్లాడి(ణి). వి ఆఁడుదాని కాలి నాలుగవవ్రేలి
యాభరణము

ఉ పేఁడు దలంప నీవరుఁడు తలపోయఁగ
నిం కొకవింత యాకెపిల్లాఁడి కరంబు వ్రేలఁ
బదిలంబుగఁ దాల్చినవాఁడు చూడవే.
కళా. ౪. ౨౦౩.

గీ పెలఁది మట్టెలు పిల్లాండ్లు వీరమద్దియలును
నందెలు...తాల్చె మార్చి మార్చి.
ప్రభా. ౪. ౧౩౭.

సీ. వయ కలవ్రేళ్ల మట్టియలఁ బిల్లాం డ్లిడి
పాయవట్టము పెట్టెఁ బై నొకర్తు.
ఆము. ౬. ౧౨౭.

సీ... తీరమున్న దా మట్టె యనఁగఁ, బిబ్బిరికాయ
గాఁ బిల్లాణి యనఁజెటి, బొద్దు గాఁగను
గ్రమంబుగఁ బదాంగు,శీవిభూషలు .
ఆం. భా ౨ ౧౫౧

పిల్లాకము. సం. వి అ పుం పిట్టపిల్ల,పక్షిశిశువు

పిల్లి^{1}. వి. (సం బిడాలః, క పిల్లి) మార్జాలము (దీనిభేదములు, జంగుపిల్లి, జవాదిపిల్లి, నీరుపిల్లి, పునుఁగుపిల్లి, బావురుఁబిల్లి, బూతపిల్లి, మానుపిల్లి మొ.)

సీ. జన్నిరోగికి బత్తెజొన్న వేసినయట్లు పిల్లి
కత్తిని వెన్న పెట్టినట్లు కేణు ౪ ౩౮

సీ పిల్లి యం చనఁగను జెల్లు బిడాలాఖ్య ..
ఆం. భా ౨ ౭౪
ఉ రా ౨ ౧౬౫

సా:—కాలుగాలినపిల్లి, అస్వస్థచిత్తుఁడు

ద్వి. కడు భయంకరమహోగ్రహానముల్ గడచి,
కాలుగాలినపల్లికరణి నీవెంట, నేల నీబంట
నై యెల్లందుఁ దిరిగి
ద్వి పారిళ్చ ఉ ౧.౨౪౫ పం

జః పిల్లికవ్రతనము, పిల్లికోల, పల్లిగడ్డ, పిల్లిశీలము

పిల్లి^{2}. వి ధూళియందుపల్లముకావించుకొని దాని నడుమను అణఁగియుండు నల్లివంటి కీటము (ఎ ని)

పిల్లికవ్రతనము. వి ($\sqrt{}$పిల్లి¹) వైదూర్యము.

సీ. పిల్లికవ్రతనంపుబిగియోడుబిళ్లలు పులుఁగురా
పచ్చమేలొప్పదియలును
అచ్చ. రా అయో. ౪.

పిల్లికోల. వి. ($\sqrt{}$పల్లి^{1}) మార్జాలహత్య, (ఇదిమహా దోషములలోనొకటి)

ఉ. మోఘము గాక నీవు తల మోచి యొనర్చిన
యట్టియుద్ధరం,శాఘము నేఁడు పిల్లికోల యై
చరణంబులఁ గ్రాఁచు...
వేం. పంచ. ౪. ౨౭౭.

పిల్లిగడ్డ. వి ($\sqrt{}$పిల్లి^{1}) పునుఁగుచట్టము,బిడాలకము, పునుఁగుపిల్లి శరీరమున పునుఁగుండు కోశము

గీ. అట్లు దమకంబుచే వేఁటలాడి మృగము,
దంబుఁ జామరములు గజదంతములును, బిల్లి
గడ్డలు పులిగోళ్లు పికిలిచెండ్లు, నాది గాఁ
దెచ్చి యిచ్చి రయ్యవనిపతికి
రసిక. ౧. ౧౧౭.

సీ పిల్లిగడ్డకుఁ దావి పెల్లుగా నొనగూర్చి కుంద
నంబున కేల కూర్పఁడయ్యె.
నీలా. ౧ ౧౧౧, ఆం భా ౨. ౧౬౧

పిల్లిశీలము. వి ($\sqrt{}$పిల్లి^{1}) కపటవర్తనము.

గీ శీల మఖిలంబు నిది పిల్లిశీల మనుచు, చదువు
లివి యెల్లఁ జెల్కలచదువు లనుచు.
పాండు ౩ ౩౬

పిల్లు—పిలు, పులు, పుల్లు. (కసవు,తృణము)

ఆ పల్లు గిట్టు నలకు వేరుండు దానైన, నాయ
మునకు పెచ్చ మధిక మైనఁ, బేద యైన ధనదు
పెన్నుద్ది యై చను, నాయమునకు పెచ్చ
మల్ప మైన. విక్ర. ౨. ౧౪౧.

పిల్లేరుగంతు. వి ($\sqrt{}$పెల్ల) పిల్లమెఱము, తలక్రిందుగావేసెడులాఁగు, పల్లటి (శ. ర.)

పిళ్ల. వి. (క. పిళ్ల, త. పిళ్లై) అఱవదేశమందలి కెల్లాలజాతికిడినపేరు

ఉ. ఎక్కడఁ బోయితో యెఱుఁగ కేనును
వెంటనె వచ్చి యప్పు డేఁదిక్కన నిన్నుఁ
గానక మదికా వెఱ గందుచు దేవుఁ డాన
నీ,బిక్కర మెత్తు నయ్యలవపిళ్లలవాడల నింత
పేపు నీ,యిక్కవ లన్నియుఁగా వెదకి యే
నిట వచ్చితి శేచి రావయా. వైజ. ౪. ౩౭.

పిళ్లారి. వి. (త. పిళ్లైయార్) విఘ్నేశ్వరుఁడు, వినాయకుఁడు.

గీ. గజ్జాకెలంపు పిళ్లారి కొక్కురాకు, బొజ్జదేవర
యేనుఁగుమొగముసామి, అన వినాయకు
నకుఁ బేళ్లొప్పు .. ఆం. భా. ౧. ౪౩.

గీ. చేరి యాచేవ్రమానిపిళ్లారి నడఁకి, చెక్కు లొవ
రించి యంగడిఁ జేర్చి యమ్మి, యింటి
కేఁగుట కార్య మిం కేటిదేవుఁ, డేను
గూటికి వగవఁగా నేమి కలదు
కుక ౩. ౨౫౮.

క. పిళ్లారిజియ్యకేజానఁ, జెల్లంబుగ జింకమావు
దేవరకతనన్, బెల్లదరారఁగఁ బుట్టిన, బల్లిదుఁ
డవు నీకు గద్దుపమలుం గలవే.
అచ్చ రా. కిష్కిం ౯౩.
(పిళ్లాఁజియ్య=వినాయకునితండ్రి, శివుఁడు)

పిల్లు. వి ఐ దూడలనుకుడువనీనియావులను, దూడలుచచ్చిన ఆవులను, మరులుకొలుపుటకై వాని యోనిమార్గమున చొప్పించి లాగెడు కులుచ కసవుపెంటి.

వ...క్రేవులం గొనవియావులం దొలంగిం గట్టి
పిల్లు పెట్టియు మందులు సల్లియుఁ జాల
దుఃఖపఱచి చేఁ పెటింగించువారును...
హరి. పూ. ౫ ౧౪౨.

పిశంగకము. సం. వి. అ పుం. ౧. పిశంగవర్ణము. ౨. విష్ణువు, ఒకానొక విష్ణుదేవుని యనుచరుఁడు.

పిశంగము. సం. విణ. (అ. ఆ. ఈ. అ.) తామర పుప్పొడివన్నెగలది, పింగళవర్ణముగలది.
వి. అ. పుం. కపిలవర్ణము, పింగళవర్ణము, గోరోచనవర్ణముగలది

పిశంగిల. సం. వి అ స్త్రీ. ఇత్తడి,రీతి.

పిశ(స)ము. సం విణ (అ. ఆ. అ.) పాపము నుండి విడివడ్డది.
వి. అ. న. బహురూపము, సర్జరసమను గంధ ద్రవ్యము. (వాచ.)

పిశాచకి. సం. వి. క. పుం. కుబేరుఁడు.

పిశాచద్రువు. సం. వి. ఉ. పుం శాఖోటవృక్షము. తపసిచెట్టు.

పిశాచభాష. సం. వి ఆ. స్త్రీ. ఒకానొక ప్రాకృత భాషాభేదము

పిశాచము. సం వి అ పుం ౧ దేవయోని విశేషము ౨ ప్రేతము ౩ పిల్లి, మూరారము. (వై. ని.)

పిశాచసభము. సం వి. అ. న. ౧. పిశాచముల కూటువ. ౨. పిశాచముల కొలువుచావడి, (లోక) సభ

పిశాచాలయము. సం వి అ పుం వేడిమిలేకుండఁ బ్రకాశించు గుణము, వేడిచూపకయే వెలుతురునిచ్చునట్టి గుణము (విల్యమ్సు)

పిశాచి. సం వి ఈ స్త్రీ ౧. పిశాచజాతి స్త్రీ. ౨. ఒకవిధమగు జటామాంసి. కీ.

పిశి. సం వి ఈ స్త్రీ జటామాంసి. కీ.

పిశితము. సం. వి. అ. న. ౧. మాంసము. ౨. చిన్నముక్క, స్వల్పాంశము.

పిశితి. సం. వి ఈ. స్త్రీ జటామాంసి. కీ.

పిశీలము. సం వి అ. న. అంసద్వయాంతరము, రెండు భుజశిరస్సుల మధ్యభాగము (శే. ని.)

పిశున. సం. వి ఆ. స్త్రీ ౧ స్పృక్కయను గంధద్రవ్యము, ౨ కొండబెండ కీ

పిశునము. సం. విణ అ ఆ. అ. ౧. సూచించునది, తెలుపునది, వెల్లడించునది, ప్రకటించునది. ౨. కొండెములుచెప్పునది ౩. పట్టియిచ్చునది, మోసపుచ్చునది. ౪. క్రూరము. ౫. దుష్టము. ౬. నీచము. ౭. మూఢము
వి. అ. పుం. ౧. దూడి. ౨. కాకి.

వ. ౧. కుంకుమపువ్వు. ౨. పట్టియిచ్చుట, కోస మున వెలిపుచ్చుట.

పిష్టకము. సం. వి. అ. పుం. న. ౧ పిండివంట, అపూపము.

పుం. నేత్రరోగవిశేషము ౨ కించిజ్జఘనాధిక్యమును, ప్రసాంత విస్తృతియుఁ గల గజవిశేషము (శ ర)

న నూఁబోడి, తిలచూర్ణము

పిష్టపచనము. సం వి అ న బుజీషము, పిండి వంటచేసెడు పాత్రము, బూరెలమూఁకుడు

పిష్టపాకభృత్తు. సం. వి త్. పుం. వంటచేసెడు పాత్రము

పిష్టపూరము. సం వి అ పుం ౧ వటకము, వడియము ౨ ఘార్తికము, నేతియందు పక్వమైన గోధుమపిండి మున్నగువానితోఁ జేసిన భక్ష్యము

పిష్టము. సం విణ (అ ఆ అ) ౧ చూర్ణితము, పొడిచేయఁబడినది ౨ పిసుకఁబడినది

వి అ న పొడిచేయఁబడిన ద్రవ్యము' పిండి ౨ సీసము.

పుం న పిష్టకము, నూఁబిండి

పుం పరిమాణవిశేషము (వై రి)

పిష్టమేహము. సం వి అ పుం ప్రమేహరోగభేదము

పిష్టవర్తి. సం. వి ఇ పుం పెసలు, మినుములలోనగువాని పొడి, ముద్గమాషాది చూర్ణము.

పిష్టసౌరభము. సం, వి అ న పొడిచేయఁగా సౌరభముకలది, చందనము శ్రీ

పిష్టాతము. సం. వి. అ పుం ౧. పటవాసము, వస్త్రములకు వాసనకట్టెడు బుక్కాము. ౨ కర్పూర కుంకుమ మిశ్రచందనచూర్ణము.

పిష్టికము. సం. వి అ. న బియ్యపుపిండితోఁ జేయు ద్రవరూపముగు నొక వంటకము.

పిష్టోడి. సం. వి. ఈ. స్త్రీ. శ్వేతామ్లిక, తెల్లచింత. శ్రీ.

పిష్టోదకము. సం వి అ న బియ్యపుపిండి గలిపిన నీరు

పిస. వి (క పిచ్చుక పిచ్చి) ౧. అవివేకము, తెలివిలేమి

చ రసికుఁడు గాని యర్థమధురం బగుకావ్యగభీర
భూరివాగ్విసర మెఱుంగ నేరఁ డవివేకి యొకా
నొకకారణంబునన్, వెసఁ జని రాజగేహమున
విద్రుమపంజరకీరిఁ జూచి తాఁ, బిస వెలతగ్గు
దూడ యని పిల్చును గొల్లఁడు జాతిభావలన్

చమ ౧ ౮.

౨ క్రౌర్యము, క్రూరత్వము

గీ ఇట్లు బాధించి శోధించి యొందు నొక్క,
పచ్చపైకంబుఁ గాన కప్పుచ్చిపోయె, నేఁటి
తెరవాటు పస లేక దాఁటిపోయె, ననుచు
వెసఁ బాటి పిస మాని యవలి కేఁగె.

వాల్మీకి ౨. ౬౬.

౩ కామము చూ పిసవెఱ్ఱి

జః పిసవెఱ్ఱి

పిసక. వి (త పిచ్చుక్కు) తలవెండ్రుకలందు చెమటచే బందవగొను మురికి (శ ర)

పిసపిస. వి (క పిసిపిసి) గుసగుస్వరహాస్యము చెప్పుటయం దగుధ్వని కనుకరణము

వ...కర్ణంబునన్ బిసపిస ననుమకరమంత్రంబు
చెప్పి... ప్రబోధ. ౩. ౫౧.

పిసరు. వి (క. పిసరు) ధాన్యాదులనుండి కడిగి తొలఁగించిన మలినపదార్థము.

(నిద్రించుచున్న కలహకంటకివర్ణనము) ద్వి...
చెమట,దొరఁగుకక్షంబుల దుర్గంధ మెసఁగఁ,
బిసరు గాఁచినకుండ పేర్పుచందమున, నెసఁ
గినబాఁకినోరెంతయుఁ దెఱచి.

ద్వి. హరిశ్చ. ఉ. ౧౯౫౧. పం. (కడిగినధాన్యముతోత్రోపుడుపడినది. అని శ. ర.)

౨. పిప్పి, నిష్పిష్టకుసుము.

సీ...పిసరు పిప్పి యయిన నిష్పిష్టకపంబగు...
ఆం. భా. ౨. ౨౩౯.

౩. లేశము, అల్పభాగము.

(వ్యవ.) వానికిఒక్కపిసరైనను దయ లేదు.

౪. పిష్ఠ, మలము, ఉదా:—పిసరు పెళ్లగ్రుద్ది వాఁడు. (శ ర. గ్రా)

పిసవెఱ్ఱి. వి. (√పిస) కామోన్మాదము, మిక్కిలి పిచ్చి.

క. పసగొట్టుబాపనయ్యా, పిసవెఱ్ఱికిఁ దగులువడి
తపింపఁగ నేలా, పసవెద్దు గదల కుండెను,
వసతికి ర మ్మచటి కేను వచ్చెదఁ బొమ్మా.
శుక. ౨ ౪౪౯.

సీ. పిసవెఱ్ఱికన రత్తి యొసరేఁగు నసగూఁటి
పూఁబోండ్లు తమయిండ్లపొంత కరుగ
హంస ౧. ౧౩౪

ఉ. అని నిశ్చయించి ధీరత్వనిరూఢుం డగుచుఁ
గమలవరుఁ డానక్కఁ,గనుఁగొని యి ట్లను
నేఁగ్రతను వలయక మల్లి పోయెదవు పిస
వెఱ్ఱిన్. కేం పంచ ౪ ౫౪౩.

విశ. మిక్కిలిపిచ్చివాఁడు; పిచ్చిది; అవివేకి, మూర్ఖుఁడు.

శా. నవ్వె న్నవ్వి నిషాదభర్త మృగసంతానంబుఁ
జంపంగ నే, నవ్వాఁడన్ బరమాత్మ గాక
పిసవెఱ్ఱి విప్ర యాచేతటుల్, ద్రవ్యింపం
బని లేదునుమ్మ మముబోంట్లన్ మీరి వారిం
బలెన్. వరాహ. ౨. ౧౭.

ద్వి. రసఘుటికాసిద్ధి ప్రార్థించునట్టిపిసవెఱ్ఱులను
జూచి బిందువే రసము, పరమూపధంబు
నిష్పందమారుతము...అనుచు నుపదేశ మెం
నఁగుచు...
ప్రభులిం. ౪. ౧౩౨ పా. ౧౯ పం.

పిసాళము. వి. ౧. వికాసము.

క. అంత వసంతము లతోత్సాహకంతము దీపించె
మత్తమధుకరకలభాస్రాంత మురుపుష్పరస
కృతంతము సకలద్రుమములఁ బిసాళము వెలఁ
గన్ పాండు. ౪. ౧౩.

౨ కాంతి, ప్రకాశము.

గీ దాడిమీబీజరాజికొందలకు మొల్లమొగ్గల
పిసాళమును మౌక్తికములనుపాణి, తమ్మి
పువ్వింటఁ గొలువున్న కెమ్మి తడయు, దంతు
రాలక సుస్నిగ్ధదంతపంక్తి.
పాండు. ౩. ౧౯౨.

౩ వ్యాపనము. (చూ. పిసాలి.)

౪ పరిహాసము

తే చాటుప్రౌఢిఁ బిసాళ మాడెదవు కాన
ల్నాటిబాపండవో క్రీడా. ౧. ౯౨.

గీ విప్రనారాయణునిఁ జూచి వెలఁది యపుడు,
కడుఁ బిసాళింపుఁబలుకుల నడపుచుండఁ,
జిలుకపలుకులతో డిమ్రాకులనుబోలి, విక్రృతి
లే కతఁ డీక్షింప వెఱఁగుపడిరి.
పరమ. ౩. ౧౯౬.

౫. దొంగయెత్తు, కపటప్రవర్తనము.
(చూ. పిసాలి)

జ:-పిసాలి, పిసాళించు.

పిసాళి. విశ (పిసాళము + ఇ³.) ౧. ప్రకాశము కలది శోభావంతము; మనోజ్ఞము.

సీ. జనకకన్యపిసాళిజఘనకందోయితో సరిరైన
మెట్టదామరలు కొన్ని. ఉ. రా. ౬. ౨౯.

చ. అలఁతిపిసాళినవ్వు మధురాధరబింబ
ఫలంబు... పాండు. ౪. ౧౩౨.

మ. కడిమిం జిల్కపిసాళిజక్కి నెమలొక్కన్...
నీలా. ౩. ౧౩.

క. గయ్యాళిచిలుకలకు, వయ్యాళిపిసాళియాలి
వశ మన్నంతన్. సారంగ. ౧. ౧౩౬.

౨. వ్యాపనముకలది, వ్యాపించునది.

చ. మెకరి విసాళితుమ్మెదల మూఁకకు గంధపు
గాలిరాకకుఁ, జకిత మృగాక్షి యౌర్వనిఁకఁ
జాలఁ గృపామతి నాదరింపుమా.
రుక్మా. ౩. ౧౫౪.

చ తొడరి విసాళిజక్కవలఁ దుమ్మెదదాఁటుల
నంచబోదలన్, మడువునఁ జూఁడఁ దోలుచు.
రసిక. ౩ ౪౭.

౩ పరిహాసయుక్తము, ఎగతాళితోఁగూడినది.

చ. కలికివిసాళినవ్వు లెసఁగన్ వటుధూర్తులు
కొంద ఱొండొరుం, దలకొన నెచ్చరించి...
ప్రభా ౧. ౧౦౨.

౪ మూర్ఖము, వివేకములేనిది

ఉ ఆఁకలిదప్పులం బడలినందుకుఁ దోడు విసాళి
కోయిలల్, కూఁకలానర్చి...
తపతీ. ౪ ౪౯

ఉ. ఈమిక్కిడిజంతకుం దగినమొండివిటుండు
నిశాటజాతియం, దొక్కఁడు లేక లక్కఁ
దని యూహపరుల్ నగఁ జేటగోటిబ,
ల్మొక్కలపుంబిసాళి ఖరము దటికిం జని
నిల్చి నిల్చినన్
చం రా ౫ ౪౧. ఆం భా ౩ ౬

౫. వంచకము, దొంగయెత్తుకలది.

శా. చాలుం జాలు విసాళివేఁతలు పదాబ్జాతం
బుపై మాటికిన్, వ్రాలం బోకు భవత్త్రివి
యానఖవిమిశ్రం బైపనీవత్సము...
నరస ౨. ౩౨

ఉ. అద్దమరేయిదాఁక పొల మారవి మారకేళీ
ముఖావహితన్, నిద్దురఁ గాచి యున్నమగ
నిన్ జగనీలివిసాళిజంత యుమ్మద్దియ సేవ
సేయ దొకముచ్చట యాడదు మూఁగవోలె.
పాండు. ౩. ౭౧; కళా. ౬ ౨౩౧

విసాళించు. అ క్రి (√విసాళము.) ౧. ప్రకాశించు, వెలుఁగొందు.

క. అక్కమలజాకర్ణంబులఁ, జక్కనికన్యకలు
పదుడు జనియించిరి లేఁ, జెక్కులదాలుపు
తళుకుక్కత, ళుక్క మనఁగ వాలుఁజూపులు
విసాళింపన్. వరాహ ౭. ౩

వ విసాళించుచంచలదృగంచలప్రభలన్ ఐచా
రించి . మనుచ ౫ ౧౦౧

౨ బయలుపడు, ప్రకటితమగు

మ...ఇష్టం బెద్ది జే నిత్తు నన్న నిజస్వాంత
విచింత్యమానగిరిజానాథస్వరూపంబు వల్కి
నయ దైన భయంబు భక్తియుఁ విసాళింపం
బ్రవార్ధంబునన్ కాళ. ౧. ౭౬

౩ వ్యాపించు, ప్రసరించు.

శా చంచల్లీలల హస్తకంకణమణిచ్ఛాయల్ విసా
ళింపఁ బూఁజించున్ వేమమహీవిభుండు
నవరాత్రంబులం గల్వలన్.
కాశీ. ౧. ౪౦

సీ. సతుల మైపూఁతఁ విసాళించువెన్నెలఁ దనుపు
వెన్నెల రసాయనముఁ గూర్చి
పారి ౨ ౪౬ జై భా ౭ ౧౯౬

౪ పరిమళించు

సీ సద్యోవినిర్భిన్నసారంగనాభికామ్యాత మై
విసాళించు మృగమదంబు మనుచ ౨ ౫౫.

వ ఘుమఘుమం బిసాళింప నలందుకొని...
పారి ౨ ౬౭

౫. చలించు, కంపించు

క సంపంగినూనె యంటన్,శింపాంగి కిరీటి
కొకతె చనుదోయి విసాళింపన్
విజవి. ౩. ౭౯.

౬. దొంగయెత్తువేయు, కపటముగాఁ బ్రవర్తించు

ద్వి. నీకంటె మిక్కిలి నెఱజాణ నేను, కొడుకుకై
విలపించుకొనుచు నీ వున్న,నెదప కెవ్వ
రొనర్తు రీపను లెల్లఁ, జాలు లేలెమ్మ విసా
ళింప కనుచు ద్వి. హరిశ్చ. ఉ. ౧౯౦౯.

అ. క్రి. స క్రి. పరిహసించు, వేళాకోళములాడు.

స్వీ. శేఁశచందురుఁ బిసాళించు నెన్నుదురు.
ద్వి. పారిజా. ఉ ౩౪౦.

వ ఒండొరులతో ననేకవిధసరససల్లాపంబులం బిసాళింపుచు నింపు దళుకొత్త.
కళా. ౧. ౩౯ కాశీ ౮ ౧౭౫.

పిసాసి. వి (సం పిశాచీ ప్రా పిసాజీ, పిసాచో, త. పిచాచమ్) పిశాచి, పిశాచము

క. ఆసపడి చుప్పనాతి పిసాసి తనుఁ గాని
హృదయజాతానీతా,యాసముఁ దలిపిన వని
పరిహాసము దొలఁకంగ నాతఁ డాసతిఁ
బలికెన్. చం రా. ౫ ౩౨.

విణ దుష్టుఁడు; దుష్టురాలు

సీ సం దడెంగినదొంగ సాకెనగొట్టు పిసాసి
దిమ్మరి చేరిజము బజారి
చెన్న ౨ ౨౪ ప్రబంధ ౮౭౭

పిసి. వి (దే పిసి) ౧ తొలియందుబిగఁగొట్టుటకై చెక్కిన స్తంభము, పట్టెలోనగువానిచివర, కొసి (౪ ౪)

౨ కేఁటయం దుపయోగించు సాధనవిశేషము

చ. వలలు నురుల్ సిడుల్ పిసలు వంకరదుడ్డులు
పందిపోట్లు... చంద్ర ౨ ౨౧.

పిసికిళ్లు. వి. బ. (√పిసుకు) పిసుకుటలు, మర్దనములు

మ...కాఁపుగుబ్బెతలపెన్గుబ్బల్ పునాసల్
వెలిం,బిసికిళ్లుం బిసికిళ్లు పాళికల కర్పించెఁ గా
నభస్యంబునన్. ఆము. ౪. ౧౩౩.

వ...గోవాళ్లకుఁ దిరువాళ్లఁ జూచువేడుకలలోఁ
బిసికిళ్లఫలము గల్పించునుపాయంబు లెంచి...
ప్రబంధ. ౮౭.

౨. జొన్నలోనగువాని శేఁతకంకులను నలుపఁగా వచ్చు బియ్యము, ఊఁచబియ్యము.

సీ. కాచేనుఁ జొచ్చి తిన్నన్నిజొన్నలు గోధు
మలు పిసికిళ్లుగ నలఁచి తిన్నఁడు.
ద్వా. ౧ ౧౪౧.

మ...కాఁపుగుబ్బెతలపెన్గుబ్బల్ పునాసల్ వెలిం,
బిసికిళ్లుం బిసికిళ్లు పాళికల కర్పించెఁ గా నభ
స్యంబునన్ ఆము. ౪. ౧౩౩.

పిసిడి=పిసిని. విణ లోభముకలవాఁడు, లుబ్ధుఁడు.

సీ పిసిడి యర్థముఁ గూడఁబెట్టిన ట్లావంకఁ
బోకుటీగకునైనఁ బోలయ రాదు.
కై. ఖా ౧. ౭౪.

ఆ మందులాడి చెడుగుమానిసి బూతంబు, పిసిడి
బిచ్చగాండ్లపెన్నుగుదియ. చెన్న. ౨. ౨౪.

ద్వి పరమ ౪. ౫౪౫. పా

జః పిసిడితనము

పిసిడితనము వి (√పిసిడి) లుబ్ధత్వము,లోభము.

చ రసికపుమాటలన్ మనసు రంజిలఁజేయఁగ
నేర్చు నీగులం, బిసిడితనంబు లేదు వలపించి
యలంపఁడు...బసవయ లక్ష్మణుస్ రతులఁ
బాయుట కింతునిబాయుటే సుమీ.
వి. పు. పీఠి. ౮౪

సీ పిసిడితనం బది పిమ్మటఁ దిట్టించుఁ గను
నహంకారంబు కష్టపఱుచు. నీతి. ౪౩.

పిసినారి. విణ (పిసిని¹+అరి.) వృత్తియందు వర్ణవికారము, లుబ్ధుఁడు, లుబ్ధురాలు.

సీ వితరణశౌర్యప్రవిష్టునకేకాక మీసము పిసి
నారి కోనకేల. వేను. ౪. ౨౪.

పిసిని=పిసిడి. విణ. (త. పిసిని.) లోభి, లుబ్ధుఁడు.

క. అపిసినిదక్క చాపము, కోపంగిట నిడికి
నరముఁ గొఱికిన రభసం, బేపార మిడిసి
మర్మని,రూపణ మెసరింప నక్క తోఁచుఁ
గూలెన్. హేం. పంచ. ౨. ౧౦౯.

జః పిసినారి, పిసినిగొట్టు, పిసినిపురుగు, పిసినివాఁడు.

పిసిని². వి. ఒకజాతి పండ్లచెట్టు. (గ్రా.) "పిసినిగ" వాడుక.

పిసినిగొట్టు. విశే. (పిసిని + గొట్టు. స్వార్థమున.) లోభి, లుబ్ధుఁడు.
(వ్యవ.) వాఁడు వట్టి పిసినిగొట్టు.

పిసినిపురుగు=పసిఁడిపురుగు. వి. (√పిసిని¹) పట్టుపురుగు, పొత్తిమాలి గూఁటిలోనిపురుగు. (గ్రా.)

పిసినివాఁడు. విశే. (√పిసిని₁) లోభి, లుబ్ధుఁడు.

ఆ. పిసినివానియింటఁ దీసుఁగు వెదలిన, కట్టె
కోలలకును గాను లిచ్చి, పెచ్చు మీఱు
నంచు వెక్కివెక్కి యేడ్చురా. వేమన ౧. ౩౭.

పిసుకు. క్రి. (క. పిసుకు.) ౧. పిండిలోనగు వానిని చేతితో మర్దించు, మెదించు; గట్టిగా నలుపు.

సీ. దిక్కులు సాలుగు నొక్కచోటికిఁ దెచ్చి
పిసికి పిండలి చేసి విడుచగానఁగ.
భార. విరా. ౨. ౧౩౪

గీ. గగనలక్ష్మి నిజోరునక్షత్రమాలి, కలు
వియున్నది జలములఁగడుగఁబిసుక, తెరయు
కుంకుడుపండులనురువనంగ .
ఆము. ౪. ౧౫౪.

చ...మంచునం, బిసికినపంచదార లన...
వైజ. ౬. ౧౨౯

వ...కాసరీదధి మండమూపరంబులుగాఁ బిసికి
యూరం బెట్టిన...కలమాన్నంపుఁజల్ది
ఆము. ౪. ౩౫.

౨. (భయాదులచే చేతులు) నలుపు. ఈయర్థమున ఆత్మనేపదరూపమే ప్రయోగములందు కానఁబడుచున్నది.

సీ. భాగ్యదేవతలార యీబారి గడపఁ, జెట్టిరే
యంచుఁ జేతులు పిసికికొనుచుఁ, గన్నునీర్లు
నించుచు నార్తకంఠ రైన, యాత్మవల్లభుఁ
గనుఁగొని యల్ల నగుచు.
హరి. ఉ. ౪. ౧౯౧.

మ అకటా బూరెయిడ నీకు వండి యిడఁ బుత్త్రీ
లు లేరైరరే,టికి నాయింటికిఁ దెచ్చి
తన్నియఁ గొనంటిక దోషి నే నంచు
నిం,చుక కంపించక హస్తముల్ పిసికి
కొంచుణ్... శుక. ౩. ౧౯౨

గీ. తెగడి యేడ్చుచుఁ జేతులు బిసికికొనుచు.
సారంగ. ౩. ౪౦.

3 (పాదములు మొ. చేతులతో) ఒత్తు, పట్టు.

క. ఒడ లంటఁ గాళ్లు పిసుకం, గడ వెడు
వేన్నీళ్ల నీయఁ గంచము పెట్టన్.
శుక. ౩. ౩౪౪.

౪. (చేతులతో) అదుము, నొక్కు.

ద్వి కదలక మెదలక కాలితో మూఁది, కది
యంగ పెనఁ బట్టి పత్తుకఁ బిసికి.
ద్వి. హరిశ్చ. ఉ. ౨౨౯

౫ గట్టిగా కలుపు

ద్వి వన గూర్పు కృతులు నావద్దును పెరుఁగుఁ,
బిసుకుచందపు బిలిబిలికృతుల్ కృతులె.
పండితా. దీక్షా. ౬. పా.

పిహితము. సం. విశే. (అ. ఆ. అ) ౧. కప్పఁబడినది, ఆచ్ఛాదితము. వి. అ. న. ౧. ఒక అర్థాలంకారము

శ్లో. పిహితం పరవృత్తాంతజ్ఞాతుః సాకూత
చేష్టితం,ప్రియే గృహాగతే ప్రాతః కాన్తా
తల్ప మకల్పయత్.

పీ

పీ.=పీయి, పియ్యి. వి (క. పీ. త. పీ) పురీషము, మలము. చూ. పీగ్రద్ద.

పీంగాడి=పింగాడి. వి. లోహపాత్రవిశేషము.

సీ. ఘర్ఘరికలును బింగాండ్లు తాంబాళాలు
గిన్నెలు పింగాణిగిన్నెలు కొప్పెరలు ..
హంస. ౫. ౩౫౩.

పీఁకె. వి. అటవికులు ధరించు శిరోభూషణ విశేషము, పక్షియీఁకలతోఁ జేసిన ఒకవిధమైన తురాయి

మ. పులితోల్కాసెలనంటఁదోఁపిన పిడెంబుల్
పీలిపూఁదావ కంబులు బల్ సింగపుఁజుంచు
దండ కడియంబుల్ చెంపలం జెక్కు పీఁకెలు
కెం జేగుఱుబొట్లు జుంజురుసిగల్ కారింపు
మైపూఁతలున్... పారంగ. ౧. ౬౩.

సీ. చారుసుధాధామశకలావతంసంబు పెదకొ
ప్పుపైనుండు పీఁకెగాఁగ. హర. ౬. ౪౧.

సీ జడకొప్పు శేషింపఁ బ్రాటి చుట్టగా బిన
దహహితరేఖ పీఁకెగాఁగ. కాశ. ౪ ౧౪౮.

సీ. పాలకంపు జుంజురు తలపీఁకె బొమిడికతోలు
చల్లడముపై నీలిదట్టి.
సానందో. ౫. ౮౩. పా.

పీఁకవని(న్ని)యలు. వి బ. పైపై వన్నెలు, పైపై మెఱుఁగులు.

సీ. విలువిచ్చు విద్యలు పీఁకవన్నియలను బెలు
చదనంబులు ప్రేలదములు

గీ. దుర్గుణంబులప్రోవులు ద్రోహమతులు, వార
కాంతలఁ దరిసిన వచ్చుఁ గీడు.
పాండు. ౩. ౪౩.

గీ. ద్రవిడ పరిచారకులవోలెఁ దరుణకొత్య, లద
పములు పూనిరాఁగొంద అవ్వెలంది, వన్నెల
లవారకపుఁ బీఁకె వన్నెలలరఁ, గంతు గురు
పల్లకీసేవగాంతు రందు. వైజ. ౨. ౪౪.

పీఁకు. స. క్రి. (క. పీకు) ౧. పెఱుకు, పైకిలాగు.

ఆ. కక్క రొమ్మెఱుంగు గురులింగజంగంబు,
లెక్క రొమ్ముడిసిపట్టి పీఁకఁగాక.
వేమన. ౨. ౩౩.

వ్యవ. వాఁడు చేనిలోని గడ్డియంతయుఁ బీఁకి వేసినాఁడు.

౨. పీడించు, బాధించు.

వ్యవ. తన కొఱకైన బదులిమ్మని నాల్గు దినముల నుండి వాఁడు నన్ను పీఁకుకొని తినుచున్నాఁడు (ఇట స్వార్థమున, 'కొను')

వి. పెనఁగుట. (చూ. పీఁకులాడు, పీఁకులాట)

జ. పిఱుపీఁకు, పిఱుపీఁకులాడు, పిఱుపీఁకులుపెట్టు, పీఁకులాట, పీఁకులాడు, పీఁకుపీకాడు.

పీఁకులాట. వి. (√ పీఁకులాడు) పీఁకులాడుట, పెనఁగులాడుట; చిక్కు, బాధ.

వ్యవ వానితో నాకెంతో పీఁకులాటగా నున్నది, ఈ వ్యవహారములో పీఁకులాట పెట్టకుము.

పీఁకులాటబేరము = తెగకుండ చిక్కులు పెట్టు బేరము.

పీఁకులాడు. అ. క్రి. (పీఁకులు + ఆడు) పెనఁగులాడు.

గీ. కునిసిన నరాంగకములఁ బొత్తులను గమించి,
పాశ కొండొంటితోఁ బోరి పీఁకులాడు,
శ్వాపదంబులు...
ఆము, ౬. ౧౪ (వేదం.పా)

పీఁకుపీకాడు. స. క్రి. (పీఁకు + పీఁకు + ఆడు. క. ర.)

సీ....పితవికారమై పిరబాధ, చారు శరీర
సంచయముండఁగా దీనిఁ గంకశిఖాగ్నిద్ధ
కాకకులము, లాదిగాఁ గలుగు క్రవ్యాద
ముల్ పీఁకు పీఁకాడుట పెంగిలియదొక్కె
నకట. భార. స్త్రీ. ౨. ౧౪.

౨. మిక్కిలి వికలముచేయు, వేఁచు.

శా. ..తొంటియు, తృష్ణత్వంబును దక్కి క్రుక్కి వగ బుద్ధిం బీఁకు పీఁకాడఁగాఁ జేష్టాహీనతఁ బొంది యగ్గురుఁడు సంక్షిప్తాంగుఁడై యున్నెడన్.
భార. ద్రో. ౫. ౩౨౦.

పీఁకె. వి ౧ కంఠనాళము.

వ్యవ దొంగలు ఆశిశువు పీఁకె పిసికి చంపినారు.

౨. కంఠధ్వని; కూఁత, అఱపు

శా. ఈలల్ పీఁకెలు దిక్కులం జెలఁగఁదా మెచ్చో
మృగశ్రేణిపై, గాలింబోవక పన్నదప్పు
టయు... కాశీ ౩ ౫౮

ఆ. పీఁకెపెట్టి యీలవెట్టుచు బడిబడిఁ, బాలు
తెంచి చుట్టు వాఱుకొనిరి, దివ్యరత్ననికర దీ
దీప్యమానమై, యతిశయిల్లు రాజసుతుని
యిల్లు పారంగ ౩ ౨౭. (‘కూఁతవెట్టియీల
గొట్టుచు’ ప్రాఁతప్రతిపా)

౩. సన్నాయి మున్నగు ఊఁదెడువాద్యముల ముఖమునఁజొప్పించెడి తాటాకుతోఁ జేయఁబడిన ద్విదళరూపమైన సాధనవిశేషము

(నాగసరములోనగు వాద్యముఖమునఁ జొప్పించెడు క్రోవిపుల్ల అని శ ర)

౪. ఊఁదుట కుపయోగించు ఆకుచుట్ట, బూర.

సీ. నిదుపున వాకులుమడిచి పీఁకెలుచుట్టి
యూఁదుచు నటియింతురొక్కచోట
వి. పు. ౮ ౧౫౧

౫. కాల్పఁగా మిగిలిన పొగచుట్ట.

(వ్యవ.) వాఁడు వీధిలోఁ బాఱవేసిన చుట్టపీఁకె తీసికొని పోవుచున్నాఁడు.

క. పీఁకెపొగ యమృతసారము, చేకొని పొగ
చుట్టమహిమఁ జెప్పం దరమా, నాకొనఁగ
రాదు గుడిగుడి, యాకునఁ బొగద్రాఁగు
వాఁడు దేవుఁడో మానుఁడో. (చాటువు.)

చూ: పీఁకెపాఱు.

పీఁకెపా(వా)ఱు. అ క్రి. (పీఁకె+పాఱు)

౧. పీఁకెవలెగుల్లయగు.

౨ కృశించు, చిక్కు.

గీ. కలమగర్భంబు లామహోత్పలదళాక్షి, చిక్కి
లకు నోడి తద్దయుఁ బీఁకెపాఱె, వెన్న చూపి
తృణం బూని యున్నరాని,వానఁ దల వంచు
చుండె నసారతంబు రసిక. ౨ ౧౦౧

సీ. బలురాజనంపుఁబొట్టలు పీఁకెవాఱెఁ బో
ముద్దియపిక్కల కుద్ది గాక
అచ్చ. రా. అర ౨౨

(౧ ౨. అర్థముల కివి యుదాహరణములు)

౩ చప్పటయగు, (శ. ర ప్రా.)

పీఁచేమడఁగు. అ క్రి (పీఁచేము+అడఁగు)

ఉక్కడఁగు, నశించు

ఆ. ఇతఁడు పరమహంసుఁ డే నిక్కముగను
గాకున్న నుగ్రగతిని నుండు టెట్లు, లిమ్మ
హాత్ము తేజ మెనసినఁ గువలయం, బెల్లఁ
బీఁచమడఁగదే తలంప చిత్ర భా. ౨ ౫౩

గీ. ఎచట దైత్యులు మెలఁగెద రచటఁ గదిసి,
పీఁచమడఁగింతు
భార అర ౧ ౫౧

పీఁచేమడ(ణ)ఁచే. స క్రి (పీఁచేము+అడఁచు)

ఉక్కడఁచు, చంపు, వధించు

సీ. చక్కాడె నురుమాడెఁ జాఁగిలాడెను
బిలుకుమార్చెను ద్రుంచెఁ బీఁచేమడఁచె...

గీ. అడఁచెఁ జెండె నణఁగఁ బొందగు వధించె,
నటుటకు సమాఖ్యలై...
ఆం. భా. ౩. ౧౨౩.

క. అకట తమమహిమ తా రెఱుఁగ, గరరూ
పతి యేలా తెగరుగాక మరుత్కం,టకు
పీఁచేమడంపచె వ, నెన్నికనిచె పంపినన
దమనితరాగము బలిమిన్. ప్రభా. ౨. ౫౭

సీ. తగరుకైఖరిఁ దూఁటి తెగువ నీవురగాలి
పీఁటవెట్టినపందిఁ బీఁచేమడఁచు.
సారంగ ౧. ౯౨.

చ. .అచ్చటికూరుల వానితోడుతన్, నలిపడఁ
కెంది పీఁచేములణంచి నవుం బ్రమదాత్ముఁ
జేయవే. వీర ౪. ౪౭.

పీఁచేము=పించేము. వి (సం పింజమ్) ౧ శక్తి బలము

సీ లావు సత్తి సత్తువ బల్మి పీఁచే మోవిక
యన వెలయు శక్తి ఆం భా ౨ ౨౨౧

౨. గర్వము, మదము.

ఉ తమ్ములదిక్కుఁ గన్గొనుచు దైత్యులపీఁచ
మడంగిదయ్యెడుం, గ్రమ్మఱఁ దోఁచె పీఁ
డోకఁడు .. నిర్వ ౯. ౯౨.

క నిఘఁ దోలుత స్వసైన్యముగా, వనిలోఁ
దగటార్చి పిదప యాదవుల జనార్దన
పూర్వజపూర్వకముగఁ, దునుముదు నీపీఁచే
మడఁగ దుర్గమశక్తిన్
హరి. ఉ ౨ ౨౨

ద్వి. పెక్కుంద్రు దైత్యులపీఁచేంబు లడఁచి,
పెక్కుచందంబులఁ జేర్చినగాని, దప్పక
విక్రమధనుఁడు కోపించి, విప్రైనవానర
విభునివక్షంబు, శూలంబు గొని పొడుచుట
యును. రం రా యు. ౩౫౪
పా. ౨౭ పం

జః పీఁచేమడఁగు, పీఁచేమడఁచు.

పీఁచేర. వి. శతావరి, పిల్లపీఁచేర. †

సీ...పిల్లపీఁచేర యనఁ బీఁచేర యనఁ, గి బ్రబ
లును శతావరి ఆం. భా. ౨. ౫౫.
హంస. ౪. ౧౦.

పీఁచు. వి. (క. పీచు) ౧. కొనఁచూరివి కొన్ని పదార్థముల లోపలనుండునార.

(ఉదా! టెంకాయపీఁచు, బీఱకాయపీఁచు)

గీ ఏఁచమాటలు జడగొన్న పీఁచుఁగురులు,
గలుగుపెలుకులు దగఁ బొడగనఁగ వచ్చి.
యయా. ౧. ౩౦.

౨. మీఁదిచర్మము, పైపొర

ఉ పాలుకబంతి క్రేలఁబడి సంజావఁ దోఁగి
తమాలపల్లవ,శ్రీల హసింప నుబ్బి కనుఁ
గ్రేవల కేవులు పుక్కిలింపఁగా,వాలికమేనిపీఁ
చెగయ వాడినమాల్యమువోలె వాదిమ,
వ్యాళము దీనిపగ్గ మయినట్టియవస్థఁ దలంతు
చెప్పదున్ మనుచ. ౫ ౫౦.

(వ్యవ) వారందఱు ఆదొంగను పీఁచు కేఁగఁ గొట్టివారు

పీఁట. వి (సం. పీఠః) కట్టి మున్నగువానితోఁ గూర్చుండుట కుపయోగపడునట్లు చేయఁబడిన పలక. (చూ. పీఁటమీఁదపెండ్లి)

—పీఁట(అ)మీఁద(టి) పెండ్లి=సిద్ధమైన పెండ్లి

గీ జారయను పేరు విన్నంత జాఱుటయును,
బీఁటమీఁదటి పెండ్లిండ్లు పెక్కు లెడసె.
శుక ౨. ౧౫౩.

జః పీఁటవెట్టు

పీఁటవెట్టు. స క్రి (పీట+పెట్టు) నిలువరించు, నిలుపు, ఆఁపు

వ ..ఒక్కపురాణ వృత్తాంతంబు కల దంచు
మాటలఁ బీఁటవెట్టి యాపెట్టిపట్టితోఁ జల
పట్టి పచ్చచట్టుపలపిట్టదిట్ట యి ట్టనియె...
శుక. ౨. ౨౩౭.

అ. క్రి. శేవక యొకచోటనే పాదుకొని యుండు, స్థిరముగానుండు

గీ. ఈఁకెటిపోటులఁ బడి ప్రేవు లీఁదులాడఁ,
బోయి పోలేక దగ దొట్టి పొదలు సొచ్చి,
బెండువడియును బోరనీదు పీఁటవెట్టి,
చూపులచె రొచ్చుఁ బ్రజ కొక్కసూకరంబు.
మనుచ. ౪. ౪౨.

పీతపర్ణి. సం. వి. ఈ. స్త్రీ. వృశ్చికఘ్ని, తేలుమణి. తె.

పీతపాద. సం. వి. ఈ. స్త్రీ. శారిక, గోరువంక.

పీతపుష్పము. సం. వి అ. పుం ౧. కాసమర్దము, కసివెంద. తె. ౨. కూశ్మాండము, గుమ్మడు. తె. (కే. ని)

పీతప్రసవము. సం. వి అ పుం పచ్చగన్నేరు. తె.

పీతఫల(క)ము. సం వి అ పుం ౧. శాఖోట వృక్షము ౨. కిర్మారము, వెదురు. తె

పీతభద్రము. సం వి అ పుం కర్ణికారము, కొండగోఁగు. తె.

పీతభృంగరాజము. సం. వి అ. పుం పచ్చ పువ్వులగలిగేరు. తె.

పీతమణి. సం వి ఇ పుం. పుష్యరాగము

పీతము. సం విశ (అ. ఆ. అ) ౧ త్రాగఁబడినది ౨. పసుపువర్ణముగలది

—వి అ పుం. ౧ పసుపువన్నె. ౨. పుష్యరాగమణి. ౩ కుసుంభము, కుసుమపూవు. ౪. గంధకము. (వై. ని), ౫ అంకోలము ఊడుగు తె. ౬. శాఖోటము. తె ౭. ఎంద్రకాయ.

—న—౧ బంగారు. ౨. హారిదళము ౩. పానము, త్రాగుడు.

పీతముండము. సం. వి. అ. పుం. బంగారుపచ్చుక, పచ్చతలపిచ్చుక. (వై ని)

పీతముద్గము. సం. వి అ పుం. పచ్చపెసర. తె.

పీతమూలకము. సం. వి. అ. న. ముల్లంగి. తె.

పీతయూథి. సం. వి. ఈ. స్త్రీ. పచ్చమొల్ల, స్వర్ణయూథి. తె.

పీతరక్తము. సం. విశ. (అ. ఆ. అ.) పసుపుగలసిన యెఱుపువన్నెగలది.

—వి. అ. న. పుష్యరాగము.

పీతరాగము. సం విశ. (అ. ఆ. అ) పీతవర్ణముగలది.

—వి అ పుం. పీతవర్ణము —న—౧ కింజల్కము, అకరువు. ౨ సిక్థకము, మైనము.

పీతరోహిణి సం వి. ఈ. స్త్రీ. కాశ్మరి, గుమ్మడు. తె

పీతలకము. సం వి అ న పిత్తళము, ఇత్తడి.

పీతలము. సం విశ (అ. ఆ అ.) పీతవర్ణముగలది.

—వి అ పుం. పీతవర్ణము.—న—ఇత్తడి.

పీతలోహము. సం వి అ. న ఇత్తడి. (వై. ని.)

పీతవాలుక. సం వి అ స్త్రీ పసుపు తె.

పీతవాసస్సు. సం వి స పుం పచ్చవలువదాల్పు, శ్రీకృష్ణుఁడు. (హాలా ని.)

పీతబీజ. సం. వి ఆ స్త్రీ. మెంథిక, మెంతిచెట్టు

పీతవృక్షము. సం. వి అ. పుం. శ్యోనాకభేదము. తె.

పీతసారకము. సం. వి. అ పుం ౧. సర్జకము. వేగిస. తె. ౨ అంకోలము, ఊడుగు తె. ౩. నింబము, వేప. తె.

పీతసారము. సం. వి. అ. పుం. ౧. గోమేధకమణి. ౨. బర్బూరము, తుమ్మ. తె. ౩. అంకోలము, ఊడుగు. తె. ౪. తురుష్కమను గంధద్రవ్యము.

—న—౧. మలయపర్వతపుపచ్చ చందనకాష్ఠము. ౨. హరిచందనము. తె.

పీతసారి. సం. వి. ఇ. న. స్రోతోంజనము.

పీతసాల(క)ము. సం. వి. అ. పుం. వేగిస.

పీతస్కంధము. సం. వి. అ. పుం. ౧. పంది. ౨. పీతవర్ణముగల బోదెతోఁగూడిన వృక్షవిశేషము.

పీతస్ఫటికము. సం. వి. అ. పుం. పుష్యరాగమణి.

పీతహరితము. సం. వి. అ. పుం. పసుపుగలసిన యాకుపచ్చ.

పీతాంగము. సం. వి. అ. పుం. శ్యోనాకభేదము. ‡.

పీతాంబరుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) పచ్చబట్టలుగలవాఁడు.

—వి. అ. పుం. ౧. విష్ణువు, పచ్చవలువవాఁడు. ౨. శైలూషుఁడు, నటుఁడు.

పీతాశ్మము. సం. వి. న. పుం. పుష్యరాగము.

పీతి. సం. వి. ఇ. పుం. పీతి, గుఱ్ఱము.—స్త్రీ. ౧. పానము, త్రాగుట. ౨. గతి, పోక. ౩. కల్లు దుకాణము. ౪. ఏనుఁగుతొండము, శుండ.

పీతిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. మ్రానిపసుపు. ౨. స్వర్ణయూథి ‡ ఒకజాతిపచ్చ అడవిమొల్ల.

పీతిగోరువంక. వి. (పీయి+గోరువంక) విట్చారిక, ఒకజాతి గోరువంక పిట్ట. (శ. ర.)

పీతిరిగద్ద=పిగ్రద్ద. వి. (పీయి + గద్ద) ఆశాయి, చీపరపిట్ట (శ. ర.)

పీతిరిగుంట. వి. (పీయి+గుంట) ముఱికిగుంట. (శ. ర.)

పీతిరిడొంక. వి. (పీయి + డొంక) మలమువలె దుర్వాసనగొట్టు డొంక.

ఉ. పోడులమ్రోడులార కడుఁ బూచిన పీతిరి
డొంకలార బల్, బాడిదచెట్టులార.
చంద్ర. వి. ౨. ౧౦౦.

(పీతిరికుక్కలార. ప్రాఁతప్రతి పా.)

పీతువు. సం. వి. ఉ. పుం. ౧. సూర్యుఁడు. ౨. అగ్ని. ౩. యూథపతి, ఏనుఁగుల గమికాఁడు. ౪. పక్షి. (వై. ని.) ౫. ఉగ్గగొబ్బి. ౬. కన్ను. (కే. ని.)

పీత్వాస్థిరకుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) త్రాగిన పిదప కదలక మెదలకుండువాఁడు.

పీథము. సం. వి. అ. పుం. ౧. అగ్ని, ౨. కాలము. ౩. రక్షణము. ౪. పానము—న. ౧. జలము. ౨. నేయి ౩. పాలు (వై. ని.)

పీథి. సం. వి. ఇ. పుం. గుఱ్ఱము

పీథుఁడు. సం. వి. అ. పుం. సూర్యుఁడు.

పీనకోష్ఠి. సం. వి. ఈ. స్త్రీ. పెసలు మొదలగువానిపొట్టు, శింబ. (వై. ని.)

పీనము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. స్థూలము, బలిసినది, బలుపుగలది. ౨. పెరిఁగినది, వృద్ధము. ౩. నిండయినది, సంపన్నము. ౪. మిక్కుటమైనది, అధికము.

—వి. అ. పుం. స్వేదము, చెమట (శ. ర.)

—న. ౧. స్థూలత్వము, ౨. సంతోషము (శ. ర.)

పీనస. సం. వి. ఆ. స్త్రీ. కర్కటి, దోస ‡

పీనసము. సం. వి. అ. పుం. రోగవిశేషము, పడిసెము

పీనస్కంధము. సం. వి. అ. పుం. అడవిపంది. (వై. ని.)

పీనాహము. సం. వి. అ. పుం. ఇటికలోనగువాని చేత కట్టఁబడిన నూతివాతికట్టు. కాగాఁడి.

పీనుఁగు(న్గు). వి. (క. పేణ, త. పిణం) శవము, మృతకళేబరము, ప్రాణముపోయిన బొంది.

క. నానాస్త్రంబులు మొందలు, చేని గుదెన్ బదలువడిన వీరభటాలపై, నేనుంగుల గుత్తంబుల, పీనుంగులమీఁదఁ జేరు పెలుచం బఱచెన్. భార ద్రో ౪ ౨౫

క పీనుఁగు నంటరు మాద్యశు, లై నెగడెడు పెద్దవారలందును జూడం, గాను మహా మానోన్నత, యీనీయెడు పూజనంబు హేయము నాకున్ హరి ఉ ౫ ౨౪౦

క తనయొడలం గలనెత్తురు, ధనహీనుని విడిచి పోవు దారాదిసుహృ, జ్జనములు విడుచుట యరుదే, మనుపీనుఁగు నిర్ధనుండు మదిఁ బరికింపన్ విక్ర ౨ ౧౩౨.

—నడపీనుఁగు = (నడచునట్టిశవము), జీవచ్ఛవము, నిస్సారుఁడు

క గడన గలమగనిఁ జూచిన, నడుగులకును మడుఁగు లిడుదు రతివలు లేములో, గడ నుడుగుమగనిఁ జూచిన, నడపీనుఁగు వచ్చెననుచు నగుదురు సుమతీ సు శ ౪౩

—పీనుఁగుపెంట = శవములప్రోవు

క. ఏనుఁగునెత్తుట గదయుం, దానుఁ దడిసి విలయకాలదండధరునిచం, దానం బావని మాగధ, సేనం బీనుంగుపెంటఁ జేసి చెలంగెన్ భార భీష్మ ౨ ౨౧౪.

ఉ. పీనుఁగుపెంటలై యొకటి పేరును నెందును లేకయుండున, ట్లేనుఁగులున్ హయంబులు సమృద్ధ జనావళియుం బకంగ హరి పూ ౫ ౪౯.

జ: పీనుఁగుదిండి

పీనుఁగుదిండి. వి (పీనుఁగు + తిండి) పిశాచము (శ. ర.)

పీనోధ్ని. సం వి ఈ స్త్రీ బలుపయిన (పెద్ద) పొదుగుగలయావు

పీవరి. సం. వి. ఇ. పుం. హ్రస్వప్లక్షము, పొట్టి జువ్వి

పీయి=పీ, పియ్యి. వి. దే. (క. త. పీ.) పురీషము, మలము

(వ్యుత్పత్తియందుఁ గొన్నిపట్లవర్ణాధిక్యము—చూ. పీతిరిగద్ద, పీతిరిగుంట)

చ ఉదరమునం ధరించి ప్రసవోద్భవవేదనఁ బొంది పిమ్మటన్, ముదిముదితైనపీతఁ బడి మూత్రమునం బడిలజ్జ వండుగా, నదవద గైన తల్లికిఁ బ్రియంబొ సుతుండు వృథాభిమానదుర్మదుఁ డగుతండ్రికిం బ్రియుఁడొ మానసవీథిఁ దలంచి చూడుమా హర. ౨ ౫౯

జ. పీతిగోరువంక, పీతిరిగద్ద, పీతిరిగుంట, పీతిరి డొంక

పియువు సం వి ఉ పుం ౧. కాకి ౨ సూర్యుఁడు ౩. అగ్ని ౪ గుడ్లగూబ ౫ కాలము. ౬ బంగారు (విల్యమ్సు) ౭ కిరణము. (కే ని)

పియూషమహస్సు. సం వి స పుం ౧ చంద్రుఁడు ౨ కర్పూరము (వాచ)

పీయూషము. సం. వి. అ. న. ౧. అమృతము. ౨. ఈనిన యేడునాళ్లలోని యావుపాలు.

పీయూషవర్షుఁడు సం వి అ పుం. చంద్రుఁడు.

పీయూషవర్షము. సం వి అ పుం. ౧ అమృతపువాన ౨. కర్పూరము.

పీరంగి=పిరంగి. వి. యుద్ధమునందు మందుగుండ్లు వేసి పేల్చెడు పెద్ద లోహపుఁగ్రోవి, యుద్ధసాధనవిశేషము.

గీ...నుగ్రోవి పిరంగి బాణము గుంటుగ్రోవి, జబురుజంగి తుపాకి జజా యనంగ, వెలయు నగ్నిప్రసారణాఖ్యలు మహేశ ఆం. భా. ౨. ౨౧౯.

పీరి. వి. తృణవిశేషము, ఒకజాతిగడ్డి

చ. పొను కెద పీరి తోఁగియు పొత్తరము...
ప్రబంధ ౨౦౦

పీరు¹. వి. త్రిగధార, గుమ్మ (శ. ర)

పీరు². వి తురకలు మొహరము పండుగలోఁ బూజించు విగ్రహము (గ్రా)-శ ర పీర్లు అని. బ.గా గ్రహించెను)

జః పీరుజాదా

పీరు³=పీలు. అ క్రి పిగులు, చిటులు. (శ ర, గ్రా)

పిరుచే(ర్చు)=పీలుచే. (శ ర)

పీరుజాదా. విణ (పీరు²+జాదా—హిం జాదా=కొడుకు) పీర్లను బూజించువాఁడు

సీ. పూతాత్ము లగువనుష్ఠాతలు నీ కేల తెఱచుగా
పీరుజాదాలె కలరు సిం వారి ౪. ౪౧

పేల. విణ (క పేల) బక్క, కృశము

ఉదా॰ పీలచేతులు, పీలపంట, పీలగింజ

(వ్యవ) పెండ్లికూతురికన్న పెండ్లికొడుకు పీలగా నున్నాఁడు

పేలకము. సం విణ (అ వికా. అ) శోధకము, అన్వేషించునది

—వి అ పుం పిపీలిక, చీమ.

పిలి=పికిలి, పిక్కిలి, పిగిలి. వి ౧ ఒకజాతిపక్షి

ఆ. ఒక్కరొకరుఁ కోఁడు నక్కకొమ్మును నిత్తి,
గొఱ్ఱెజంబు జొన్నఁ జాఱపప్పుఁ, బీలిగఱల
యుపకోలలు సెలవిండ్లుఁ, గాను కిచ్చి కర
యుగంబు మొగిచి. మనుచ. ౪. ౧౪.

౨. (క. త. పీలి) నెమిలి ౩. నెమిలిపురి, బర్హము; నెమిలియీఁక. (చూ. పీలిగరగ, పీలిపట్టెము. మొ.)

౪. పిడవదపుచుక్కాను. (శ. ర, గ్రా.) చూ. పీలికాఁడు.

జః పీలికాఁడు, పీలికుంచె, పీలిగరగ, పీలిగరగవాఁడు, పీలిజల్లి, పీలిజల్లెడ, పీలిదండ, పీలిపట్టెము, పీలినుఱుఁటి, పీల్కుంచె

పిలిక. వి (√పీలు) చినిఁగినబట్టముక్క, శీర్ణవస్త్రఖండము (శ ర, గ్రా)

పిలికాఁడు. వి (పిలి+కాఁడు) ఓడచుక్కాను త్రిప్పువాఁడు, మాలిమికాఁడు

చ కవి కవితాబ్ధిలోన ముఖగహ్వర మొదయు
జిహ్వ త్రెడ్డు హృత్పవనుఁడు పీలికాఁడు
మృదుభావలు రత్నములు... శివరా. ౧ ఉ.
ఆం భా ౧ ౧౫౭.

గీ వాకు మానీతిపదము మంత్రికి నెలవు, మంత్రి
లేకున్న రాజ్యంబు మనుజపతికిఁ, జెక్కు
వది యెంత గలిగినఁ బీలికాఁడు, లేని
పోడ చక్రంబు లేనిరథము.
పి శకుం ౪ ౧౪౯, వరాహ ౫ ౬౬.

పిలికుంచె. వి (√పీలి) పికిలిపిట్ట యీఁకలతోఁ జేసినకుచ్చు

గీ పీలికుంచెకలాటంబు చేరజంబు, మణులమొగ
ముట్టువన్ని పాహిణి యొకండు, కర్తయొదు
టికి గొనివచ్చె గంధవాహ, బాంధవం బగు
నౌకమహా సైంధవంబు మనుచ. ౪. ౭౭.

పీలిగరగ. వి (√పీలి, క. పీలిగరగ) నెమిలి యీఁకలతో నలంకరింపఁబడిన జలకుంభము. చూ పీలిగరగవాఁడు.

పిలిగరగవాఁడు. విణ (√పీలి) పీలిగరగ మోయువాఁడు

వ ..పీలిగరగవానికి ౫౦ (వృత్తి.) చే. శా. శక. ౧౧౩౫. Ep Ind Vol 5.

పీలిజల్లి. (పీలి+జల్లి) నెమలిపింఛముతోఁ జేసిన జల్లి, నెమలిపురితోఁ జేసినకుచ్చులజాలరు.

గీ. కటికరటి కంఠపీఠిపైఁ గంతుఁ దగడి, యరుదు
మారంతుఁ జేసినపీలిజల్లి, కెంపుగను పెన్నె
లుగుంపు ద్రిదిలి జార, వచ్చె నోకపతి
వసుమతీవరునిఁ జూడ   వసు. ౬. ౧౧

పీలిజల్లెడ. వి (√పీలి) పీలికుంచె

ద్వి. విరిసి పైఁ దూఁగు నీలాలఁదులజడలు,
వెరయు విరోధుల పీలిజల్లెడలు.
ద్వి. మారిచ. పుం ౧౦౭౭.

పీలిదండ. వి. (√పీలి) నెమలిపురిదండ, నెమలియీఁకలమాల.

గీ. ఆదిదేవుఁ డిప్పుడు గొల్లఁడై ముదమునఁ,
బీలిదండసిగ్బెము మట్టి పిల్లఁగ్రోలు, గేలఁ
బట్టి గోవులఁబడిఁ గేళి సలుపఁ, జూడఁ
గంటి నా కిది యేమి సుకృతఫలమొ
పారి. పూ. ౭ ౭౦

పీలిసొట్టెము. వి (√పీలి) నెమలిపింఛముతోఁ జేసిన తలపాగ, బర్హావతంసము

ఉ. విచ్చినకన్నుఁదమ్ములకు విందులు పెట్టు
పెదందకన్నులున్, బచ్చనిపట్టుఁ జేరఁగమఁ
ద్రాఁకినమచ్చయుఁ బీలిసొట్టెమున్, బచ్చిక
చాయయున్ జిఱుతపాయము గల్గి వెలుంగు
నిచ్చలో, రచ్చ రయునర్చ నందలిపరాకునఁ
దేలుచు వేడ్క నేలుచున్
పాండు. ౮. ౮౯

పీలిసురఁటి. వి. (√పీలి) నెమలిపింఛముతోఁ జేసిన వట్రువ విసనకఱ్ఱ

సీ. అలఁతి దంతంపుఁగామలపీలిసురఁటులు వో
ధించి వడిచిన జొంటి లేసె.
పి. శకుం. ౧. ౯౭.

పీలు=పికులు, పిగులు, పీఱుచె. అ. క్రి. వస్త్రము కొందలగునని విగువుచే చినుఁగు.

ఆ. పిగిలెఁ బీలె నఁగఁ జెంపొందుచుండును,
జినిఁగె ననుట గ్రామ్య పిరసమాఖ్య.
ఆం. భా. ౩. ౯౧.

జ: పీలిక.

పీలుకము. సం. వి. అ. న. ౧. చీమ, క్రిమిభేదము.

—పుం పక్షిపిల్ల. (శ. ర.)

పీలుచే (ల్చు) స. క్రి. (క. త. పీర్, హీర్.)

౧ జుఱ్ఱు, చప్పుడు కలుగునట్లుగా త్రాగు, పానముచేయు, (దీనికి పీలువక, పీలువమి, పీలువక, పీలువకము, మొ॥ రూపములుసిద్ధించును.

సీ. అరవింద మందిర యామోదముగఁ బీల్చు
కొందటిరక్తిమమించు ముద్దుబోడి
దశా. ౩. ౧౮౫.

గీ. ధరణిసౌఖ్యానఁ బొందుమధారసంబు, సౌధ
జాలమృణాళికాజాలకముల, సుకృలాక్షి
కటాక్షనీలోత్పలములు, ప్రేమమునఁ దప్పి
పోవంగఁ బీల్చికొనియె   నైష. ౪. ౨౨

సీ. కదఁకమై చే నాకొ కసవుబొండములట్ల పెట్టి
దంబుగఁ దల లీల్చికొనుచు
అచ్చ. రా. యు. ౨౮౫.

(తలలు=తలలోని రసము) అని భావము.

౨ ముక్కుతో లోనికి ఎగలాగికొను.

సీ. మును నసల్ దమిఁ బట్టి ముంగాళ్ల ముక్కు
జోదనలఁ బీలిచి పసర్కొనిన విడిచి.
ఆము. ౫ ౧౧౪.

(వ్యవ.) చెడుగాలి పీల్చుటచే ఆరోగ్యము చెడును

ఏనుఁగు తొండముతో నీళ్లు పీల్చుకొనిత్రాగును.

౩. మ్రింగు, కబళించు.

మ. ఇలకుం గల్గినజీవనంబుల నిజానిష్టోగ్ర
మార్తండమండలమానం దనవైరవైరి సభఁ
దాటం ద్రవదించిబీల్చి యన్యుల్యాల కొక్కు

ప్పుడిఁ గ్రుమ్మరింపఁ దగుఁదా సెం తైన
నం తైనమండలమున రాహు పాసంగఁ
దాల్పుగతి మింటం బర్వె నీలాభ్రమల్.
ఆము. ౪. ౭౨.

౪. ఇంకఁజేయు; హరింపఁజేయు.

వ...తప్తాయఃపిండం బాక తోయకణంబుం బీల్చె
నకైవడి బడబాగ్ని విజృంభించి యమ్మహాం
భోరాశిఁ బానంబుసేయు ..
సీతారా. ౨. ౧౫౭

తే. అతని రావించి నాలిచారానువృత్తిఁ, జెప్ప
దనా దీనిఁజేటివిచార మింకఁ, గమిచి
నామేని రక్తమాంసములఁ బీల్పఁ,సాఁగె నతి
గాఢతరబుర జ్వరరాగ్ని కుశ. ౨ ౨౫౧.

పీలుని. సం. వి. ఈ. స్త్రీ. చాఁగ, మూర్వ. ‡.

పీలువర్ణి. సం వి. ఈ. స్త్రీ ౧ మూర్వ, చాఁగ. ‡. ౨ బింబిక, దొండ. ‡.

పిలుపత్త్రము. సం. వి అ పుం పొరట,చాఁగ. ‡.

పిలుపాకవాది. సం. వి క. పుం వైశేషిక మతమువాఁడు. ఇతఁడు ఉష్ణము పదార్థము యొక్క అణువులయందే వర్తించునుగాని పదార్థ సమష్టియం దుండదనువాఁడు.

పిలుమూలము. సం. వి అ. న. పీలువుయొక్క వేరు.

వి. ఆ. స్త్రీ. ౧ శతమూలి, చల్లగడ్డ ‡ ౨. శాలపర్ణి, మయ్యాకుపొన్న. ‡ ౩ అశ్వగంధ, పెన్నేరు. ‡. ౪ తెలుపియావు.

పీలువు. సం. వి. ఉ. పుం ౧. బాణము ౨. పరమాణువు ౩. కృమి. ౪ ఏనుఁగు ౫ బ్రహ్మము ౬. అస్థిఖండము, ఎమ్ముకతునుక. ౭ గుడఫల వృక్షము, గోఁగు. ‡. ౮. చేయివడిమిభాగము ౯. కట్ఫలము, కేఁకు, ‡ (శే. ని)
ని. ఉ. న. గోఁగుపండు.

పీల్కుంచె. వి (పీలు + కుంచె—వృత్తిని వర్ణలోపము.) పెసిమిలియాఁకలతోఁ జేసినకుంచె.

మ. పెలవిం ద్లేమఁగుదంతముల్ పికిలిపూచెండ్లున్
బునుం గిత్తైమొ,రయిలుపుల గస్తూరి కప్పురంబు
పులితో గ్లొడ్డిలు జవ్వాదిపి,ల్లులు పీల్కుం
చెలు పుట్టకేసి పవరాలుత జల్లులున్
బందికో,మ్ములు ఛాబువ్వను జీకిపప్ప
మయినంబున్ గోరజం బాదిగ
ప్రబంధ. ౧౩౬.

పీవ. సం. వి ఆ స్త్రీ. జలము

పీవము. సం. విణ. (క. వరి. క) ౧ పీనము, స్థూలము, బలువుగలది. ౨ బలవంతము, బలిమిగలది
వి. న. పుం వాయువు.

పీవరము. సం విణ. (అ ఈ అ) ౧ బలిసినది, స్థూలము, అవయవముల పెనుపుగలది, కండపుష్టిగలది ౨ క్రొవ్వినది
వి. అ పుం. తాఁబేలు.

పీవరి. సం వి ఈ స్త్రీ ౧. కుమారి, శేఁబ్రాయపు స్త్రీ ౨ ఆవు, ౩ పిల్లపీఁచర ‡.

పు

పు. అవ. ౧ కొన్నిధాతువులకుఁ బ్రేరణార్థమున ఆగమముగా వచ్చువర్ణము ఉదా: మాను, మానుపు, మను, మనుపు.

౨ కొన్నిధాతువులపై భావాద్యర్థములందు వచ్చుకృత్ప్రత్యయము ఉదా: చూచు, చూపు; త్రేఁచు, త్రేఁపు, విడుచు, విడుపు; ప్రోచు, ప్రోపు మొ.

౩. కర్మధారయంబునందును కొన్నిచోట్ల తత్పురుషమునందును "ము" వర్ణకములకు బిందువు ముందు కలిగి కాని, లేకగాని ఆదేశముగా వచ్చునది పుగాగమము.

చ అరుణంపు బొండ్ల ఆము ౧ ౫౪

క మధ్యపుసమయమున మానుసపార్చ్వపార్శ్వం
ఖరయన్ భార ఆను ౨ ౫౪

సీ దిశాశరులు నాఁ దగుమరాళశపుంగరులు
ఆము ౧ ౫౩

పుంఖము సం వి అ పుం న ౧ బాణముక్రింది చివర,పింజ ౨ డేగ

పుంఖించు. సం అ క్రి పుంఖానుపుంఖముగాఁ దోఁచు,వెంబడిగాఁ దోఁచు

క క్రమ మొంద సాధజావళి,గిమకముగా శుద్ధ
సాళగములను సంకీర్ణము లౌగిఁ బుంఖింపఁగ
మంద్రము మధ్యము తార మత్యుదారత
మీరన్ సమీర ౬ ౨౦౫

పుంఖితము సం విణ (అ అ అ) పుంఖము గలది, పుంఖానుపుంఖముగాఁ జేయఁబడినది

పుంఖీభవించు సం అ క్రి పుంఖానుపుంఖమగు

సీ అఖిలదేశంబుల నమరుసాలెములఁ బుంఖీ
భవించినచిత్రగేహములను
హం ౨ ౨౩౧ (అధికమైన అని భా)

సీ యజ్ఞతంత్రములందు హవిరన్నములచేతఁ
బుంఖీభవించినపొట్టక్రొవ్వు
నిరం ౪ ౩౮ (అధికమైన అనిభా)

పుంగము సం వి అ పుం న సమూహము (వాచ)

పుంగవకేతువు సం వి ఉ పుం వృషభధ్వజుఁడు, శివుఁడు

పుంగవము సం వి అ పుం ౧ ఎద్దు, వృషభము ౨ ఓషధివిశేషము విణ శ్రేష్ఠము (ఉదా వానరపుంగవము)

పుంగాహము సం వి అ పుం నల్లగుజ్జము (వై ని)

పుంగుడు వి ౧ పులిపిరికాయ,అల్పగ్రంథి

తే పుంగుడు పులిపిరి యనఁ,నల్ప మైనట్టిగ్రం
థిగా నలరుచుండు అం భా ౨ ౧౩౦

౨ తెల్లపొడలకుష్ఠము (శ ర)

పుంజె వి మెట్టభూమి, వర్షాధారమునఁ బండెడు చేల (గ్రా) (వ్యతి నంజ)

పుంజెము వి (సం పుంజః క పుంజ) అఱువది పోగులనూలు (ముప్పదిరెయినిశలనూలు అని శర)

సీ షష్టితంతువులు పుంజ మన వెలయు
ఆం భా ౨ ౨౯౫

సీ పుంజపుకిట్లు దంపుటకుఁ బర్వెత్తుచో
హం ౨ ౨౨

తే ఎన్నికలు ఎట్టి పుంజంబు లేర్పరించి
శుక ౨ ౪౨౪

సా పిండికోలదిట్టె,పుంజముకోలదిబట్ట

జ పుంజాలదండ

పుంజము సం వి అ పుం రాశి,ప్రోగు

పుంజాలదండ వి (పుంజాలు+దండ) స్త్రీలు మెడను ధరించెడి యొకవిధమగు నగ

తే దండ నికిమెడఁ బుంజాలదండ పెట్టు,వనిత
చిన్నారిపొన్నారివయనువాని, విప్రనందనుఁ
గన్నంత వెకిలి యగుచు పాండు ౩ ౬౨

సీ మొలనూళ్లు నొడ్డాణములు సేసకంబుఁ బుం
జాలదండయు బిన్న సరము మొంగపుఁ, దీఁగ
యు కళా ౮ ౬౬ క్రీడా ౯౩

పుంజి వి సమృద్ధి,పెంపు

శా చెల్లెం గింతునిపంత మబ్ధిపొగ రచ్చెం గల్యా
రాతాలు రం,జిల్లె నృంచలపుంజితోడ విను
మింపెంచె భోగినిరాజి రా,జిల్లెన్
రా వి ౩ ౧౪

తే తానెఱున్నదనంతునిరామువల్లఁ,గన్ను గుట్టె
డుఁ గడుపుంజిగనుటవలన
శివల ౩. ౯౬

సీ...ఘంజరీటంబులపుంజిఁ దెలుప.
దశా. ౯ ౧౪౫.

—విశే. (ధనాది) సమృద్ధి గలది, సంపన్నము
ఉ: ఆగ్రామ మిపుడు పుంజిగా నున్నది. (శ.గ.)
ఆగ్రామమును పుంజిచేసినాఁడు. (బ్రౌ)
ఇ. పుంజికొను.

పుంజికా(క)స్థల. సం. వి అ స్త్రీ ఒకానొక యచ్చరి (విల్యమ్సు)

పుంజికొను. అ క్రి (పుంజి+కొను) గుబురుకొను, పుంజీభవించు (జరావర్ణన)వ పుంజికొని వెదలి నిడుదలై యుండుకఱకుగిలు నాసాకేశంబులును. కవిక ౫ ౧౧౦

పుంజితము. సం. విశే (అ ఆ అ) ౧ పుంజముగాఁ జేయఁబడినది ౨. ఒక్కటిగా అదుమఁబడినది

పుంజీ. వి (సం. పుంజః) నాలుగు, చతుష్కము (శ ర.)
వ్యు: మూఁడుపుంజీలు, నాలుగుపుంజీలు.

పుంజీభవించు. సం అ క్రి రాశివడు, ప్రోఁగువడు
సీ. పుంజీభవించినభువనగోళముభంగి సంకులాంగణమైనవంకదార
క్రీడా. ౧౧౨
సీ. వింతగాఁ బుంజీభవించి నానాధాన్యముల రాసు లుండెడి నిలయములును.
హంస. ౨. ౨౩౧.

పుంజీలము. సం. వి. అ. పుం. తృణస్తంభము. (వై. ని.)

పుంజా. వి. ౧. పశుపక్ష్యులలోఁ బురుషజాతి
ఉదా: పుంజా, కోడెఁ పుంజా పావురము, కోడి పుంజా, (చూ. పెట్ట)
౨. పుంజుకోడి, కుక్కుటము.

మ. గురుశంతస్వరయుక్తిమైఁ దగ కెసరా గోయంచు ఘోషించుచున్, ఖరిఁ బుంజా లొప్పుల విన్ ద్రిలింగగతి కొక్కుల్ పారశల్యార్పుచున్.
చంద్రా. ౫. ౧౧౫.
సీ పే రహల్య యటందు రొకనాఁడు వేలుపుటొడయఁ డెమ్మె, నఱఁ గోరి పుంజారూపునఁ జేరి నడురేయి తతి నింటిదరిఁ బొంచి యఱచుటయును అచ్చ. రా బాల ౧౪౭.
అం. భా ౨ ౯౨.
ఇ పుంజోదాలుపు

పుంజోదాలుపు. వి (పుంజా+తాలుపు) కుక్కుటధ్వజుఁడు, కుమారస్వామి (చూ భీమ ౨ ఆ. పాం ని దేవ ౭)
సీ పుంజాదాలుపు వేలుపులకోని దళవాయి జంటముమ్మొనలదంటవేల్ప.
అం సం దేవ. ౧౩.

పుంట=పూఁట, పురఁట. వి సంధ్య.
సీ సంధ్య యొప్పుచునుండు సంజనఁ బూఁటనఁ బుంట యంచనఁగఁ బురంటయనఁగ
అం భా ౧ ౯౪.

పుండరి. సం వి న్ పుం కాలపత్త్రవృక్షము యొక్క ఆకులవంటియాకులుగల యొక క్షుపము.

పుండరీకప్లవము. సం వి అ పుం గుంపుగా తిరిగెడు నొక పక్షివిశేషము

పుండరీకము. సం. వి అ న ౧ తెల్లదామరపూవు, ౨. తెల్లగొడుగు. (ఆ.ని) ౩. భేషజము, మందు, ౪ తీర్థవిశేషము ౫. మదవతిమను గంధద్రవ్య విశేషము. ‡. ౬. ఒకజాతి విషము. (వై ని) ౭. ఆమ్రఫలము
వి. అ. పుం. ౧. తెల్లవర్ణము ౨. ఆగ్నేయదిక్కునందలి యేనుఁగు. ౩. బెబ్బులి, వ్యాఘ్రము. ౪. రాచిలసర్పము ౫. ఆమ్రము, మామిడి. ‡ ౬. తెల్లబొదల కుష్ఠము.

౭. హస్తిజ్వరవిశేషము, ఏనుఁగులకు వచ్చు జ్వరభేదము. ౮ దమనకము. †. ౯ కమండలువు ౧౦ తెల్లచెఱకు †. ౧౧ ఒకదినుసు బియ్యము ౧౨ అగ్ని

పుండరీకముఖి. సం వి ఈ స్త్రీ నిర్విషమగు నొకజాతి జలగ

పుండరీకాక్షుఁడు. సం వి అ పుం విష్ణువు.

పుండరీయకము సం వి అ న స్థలపద్మము, మెట్టదామర పూవు ౨ ప్రపౌండరీకము †

పుండర్యము. సం వి అ న ౧ తీఁగ+లత ౨ శాలపర్ణియాకులవంటి యాకులుఁగల యొక క్షుపము

పుండలించు. అ క్రి. అభూతకల్పనముచేయు, లేని మాట కల్పించు (చి ని క ర)

పుండు. వి దే ౧ వ్రణము, కుఱుపు

సీ. క్రవ్యాగతోగ్రకాకవిధూత మక్షికాపుంజ
మై తగుచెన్ను పుంటితోడ
శుక ౩ ౩౮౭.

సీ పుంటిమీఁదను నీఁగ గంటు పెట్టును గాని
గిట్టిచెమ్మెనిపైఁ గదియలేదు
రామలిం ౧౭ ఆం భా ౨ ౧౭౮

౨ మర్మము, గుట్టు

తే ఒక్కట యవనరాట్సైన చక్కఁజేసి,
యుక్కణప పెందుచేత నీవోపలేవు, పేదపుం
డెల్ల బయలను బెట్ట వలయు
సిం. వార ౩౩

పుండ్ర. సం వి ఆ స్త్రీ తెల్లయావు, శ్వేతగోవు

పుండ్రకము. సం వి. అ. పుం నలుపుగలసిన యెఱ్ఱచెఱకు, ౨ నుదుటిబొట్టు ౩ మాధవి, బండిగురివెంద. †. ౪. తిలకము, బొట్టుగు. †

పుండ్రకుఁడు. సం. వి. అ పుం పట్టుపురువులను పెంచి బ్రతుకువాఁడు (విల్యమ్సు)

పుండ్రకేళి. సం వి. ఇ పుం ఏనుఁగు (వాచ)

పుండ్రము. సం వి అ పుం. ౧. నలుపుగలసిన యెఱ్ఱచెఱకు ౨ తెల్లదామర. ౩ పురుగు. ౪ పువ్వులగురివెంద, పుండ్రకము ౫ వంగదేశము ౬. పులి ౭ తిలకవృక్షము ౮ హ్రస్వప్లక్షము పుం న. నుదుటిబొట్టు (శ ని)

పుంత వి (సం పంథాః) ౧. ఉపరథ్య, పశ్వాదుల రాకపోకలచే నేర్పడిన ఊరిముందటిదారి

మ జాబిల్లిరానిద్దపుం,జిగి దళ్కొత్త వితర్దిఁ
దెమ్మెరలు మై నిండింపఁ గర్పూరధూ,ళిఁ
గరం బూనిన పుంతలుం బొదలు నాళీకాక్షి
వీక్షింపుచున్ వి సం ౨ ౨౬

౨ మార్గము

(వ్యవ) పెద్దలు త్రొక్కినపుంత మంచిగి

పుందాసుఁడు. సం వి అ పుం దాసుఁడు, బానిసవాఁడు

పుంధ్వజము. సం వి అ పుం. ౧ ఏజాతి యందుఁగాని మగది ౨ ఎలుక, కొక్కు

పుంఫిక. సం. వి ఆ స్త్రీ గుహ్యాజమలము (వై ని)

పుంభావము. సం వి అ. పుం ౧ ప్రౌఢత్వము ౨ పురుషత్వము

పుంరాశి. సం వి ఇ పుం (మేషాదులందు) పురుషరాశి (మేషమిధునసింహాదికములు విషమ రాశి)

పుంలింగము. సం విశే. (అ.అ.ఆ) పుంలింగము గలది (శబ్దము.)

వి. అ. న. పుం. ౨. మగతనము, పుంస్త్వము ౩ మగగుఱి, పురుషచిహ్నము ౪ ఒకానొక శబ్దధర్మము

పుంవృషము. సం వి అ పుం. ఛుచ్ఛుందరము. చుంచెలుక (విల్యమ్సు)

పుంశ్చలి. సం వి ఈ స్త్రీ ఱంకుటాలు

పుంశ్చలీయుఁడు. సం వి అ పుం పుంశ్చలి కొడుకు.

పుంశ్చలుఁడు. సం వి అ పుం మిండఁడు

పుంశ్చిహ్నము. సం వి అ న మగగుఱి (వాచ)

పుంసవనము సం విణ (ఉ ఆ అ) మగబిడ్డను బుట్టించునది (కి త్రి)

వి అ న గర్భచిహ్నము తెలిసెనతోడనే పురుష ప్రజగాఁబుట్టవలెనని చేసెడి యొకానొక శుభకర్మము (చూ కర్మము)

౨. క్షీరము. (వై ని)

పుంసానుజుఁడు. సం విణ (అ ఆ అ) అన్న గలవాఁడు. (వాచ)

పుంస్కోకిలము. సం వి అ పుం మగకోయిల, గండుఁగోయిల

పుంస్త్వము. సం వి అ న పురుషత్వము, మగతనము ౨. రేతస్సు ౩ పుంలింగము

పుంస్త్వవిగ్రహము. సం వి అ పుం. భూతృణము. కీ. (వాచ)

పుంహాలము. సం వి. అ. పుం. వ్యంగరోగము, ముఖమందు ఒకవిధమగు నల్లనిమచ్చలు బయలుదేరురోగము.

పుకిలించే=పుక్కిలించే. స. క్రి. నీళ్లు లోనగు వానిని గండూషించు.

చ. పరిగొనఁ దాల్చి సెట్టముగఁ బ్రేవులు చుట్టి
కపాలపాత్రలో, విరియఁ గలంచుఁ గ్రొమ్మి
దడు చంద్రుకశేరి తోలంగవైచు నెత్తురు
పుకిలించుఁ గండలు తుథూ యని క్రాయుఁ
ద్రిశూల ధారలం, జెరివిన ప్రేతమాలికలఁ
జిమ్ముఁ బిశాచవిభుండు వేడుకన్
ఉ హరి. ౨. ౧౨౪.

(చి ని శ ర పా "నెత్తురు చవిచూచు" మద్రి)

జః పుకిలింత.

పుకిలింత=పుక్కిలింత. వి (√ పుక్కిలించే) పుక్కిలించుట, గండూషము (శ ర)

పుక్కి=పుక్కిలి. వి బుగ్గలోపలి భాగము.

సీ...పుక్క పుక్కిలి బుగ్గ నాఁగ గండూష
మా. ఆం భా. ౨ ౧౪౩.

పుక్కటిల్లు. వి బ బాలక్రీడా విశేషము, రూపము విచార్యము)

సీ గొబ్బిళ్లు పుక్కటిల్లు, గుజ్జెనగూడులు...
హం స ౫. ౧౫౫

పుక్కశి. సం. వి ఈ స్త్రీ ౧ కలిక, మొగ్గ ౨ నీలిచెట్టు. ౩ చండాలస్త్రీ (మే ని)

పుక్కశు(సు)ఁడు. సం విణ (అ ఆ. అ.) అధముఁడు వి అ పుం ౧ చండాలుఁడు ౨ క్షత్త్రియస్త్రీయందు శూద్రునికిఁ బుట్టినవాఁడు ౩ నిషాదునికి శూద్రస్త్రీయందుఁ బుట్టినవాఁడు

పుక్కటిపురాణము. వి. (పుక్కిలి+పురాణము) నిరాధారమైనకథ అసత్యవార్త

తే. పుక్కటిపురాణములఁ బ్రొద్దుఁ బుచ్చు
నతఁడు, చాలుగా పురాణములు విప్పి
చదివి చెప్పు. రామలిం. ౫౩.

క. పటుశపము రాఁగిల్లఁగఁ బ్రస్ఫుటపటలం బొనఁగె
న్మృణ్భాసనం బీయ నొక, స్త్రైణ నిట్లన విని
రోక,వ్యక యిది పుక్కిటిపురాణ మయి
తోఁచెఁజుమీ. రామా. ౧. ౧౬౩.

పుక్కిలి=పుక్క. వి. ఔ బుగ్గలోపలి భాగము.

పుక్కిటిబంటి. పుక్కిటిపట్టు వచ్చునంత లోతు గలది.

తే సఖులు ప్రార్థింపఁగఁజేని లజ్జాప్రవంతి
పద్మగంధికి మోఁకాలిబంటి యయ్యెఁ, బడ
కయిలు సేరఁగఁజే మొలబంటి యయ్యెఁ,
బతిని డాయంగఁ బుక్కిటిబంటి యయ్యె
కవిజన ౩ ౬౫

వ... శిశిరకాలంబునం దివసాళించు కొలంకుల
లోనం బుక్కిటిబంటినీట నివాసమయంబుల
నిలిచియు... హర ౪ ౧౪

సీ. హిమవాతదారుణ హేమంతదినముల నిష్ఠఁ
బుక్కిటిబంటి నీరనుండి పద్మ ౪ ౮

క. ఒక్కనిమేషము రాహువు, పుక్కిటిలోఁ
దగులంబడక పోయెడుభానుం, డిక్కొండ
ప్రక్కఁ జిక్కక కాశీ ౧ ౧౩౪
బస. పు ౩ ౭౧ పా ౭. ౬౭ పం

తే. కమ్మకస్తూరిగుళికలు తమ్మిరేకు, నిదుర
మంపువఁ బుక్కిట నించి మేలు, కాంచి
కేళిక నుమిసె నాఁగమలముఖశ, కోట
రంబుల సెలదేఁటికొదమ లెగసె
పారి ౨ ౭౩ అం భా. ౨. ౧౪౩

చ: పుక్కిటిపురాణము, పుక్కిలించు, పుక్కిలించుకొను, పుక్కిలింత

పుక్కిలించే. స.క్రి (√పుక్కిలి) ౧ పుక్కిటఁబట్టు.

చ పెదలంపు గల్గునొళు లోకపేయి ధరించి
వియన్నదీజలం, బదరఁగఁ బుక్కిలించి రయ
మారఁగఁ దెచ్చి మహానలంబుపై, సెద పద
కుండఁ జల్ల .. పారి. ఉ. ౭. ౩౨.

సీ. (సుందరమూర్తివము) తిలకంబు బలుతేని
యలఁ బోఁకపోకల పుప్పొఁజాకులకావి
పుక్కిలించి భీమ. ౧. ౬౮.

౨. పుక్కిటఁబట్టి చప్పుడగునట్లు కదల్చు.

ద్వి. చెలులార విలసిల్లు శీతలోదకము, లలరుచు
గ్రుక్కుగ్రుక్కనక ద్రావుచును, పూరించి
గళగళఁ బుక్కిలించుచును, పారించి యుమి
యుచుఁ జప్పుడు గాఁగ.
పండితా. దీక్షా ౪౨. పా.

౩. పుక్కిటఁబట్టి ఉమియు, గండూషించు.

సీ కడుపార సెప్పిను ఘనముగాఁ గొని త్రావి
దిక్కులు సెరయంగఁ బుక్కిలించు.
భా రా యు ౨౨౧౭

ద్వి కొండొక ప్రొద్దుండి కోమలి తల్పు,
గ్రక్కునఁ దెఱచి యక్కాంతపై నీళ్లు,
పుక్కిలించుటయును..
పండితా. పురా. ౧౨౩ పా.

౪ వెడలఁగ్రక్కు, వెలువఱుచు

వ చేదినమేచకద్యుతులు పుక్కిలించు కర్పో
పల సోపానంబులు పి కకు ౧ ౭౬

అ. క్రి వెడలు, వెలువడు

ఉ కనుఁగ్రేవల జేవులు పుక్కిలింపఁగా,
మనుచ ౫. ౫౦.

పుక్కిలించుకొను. స క్రి (పుక్కిలించు + కొను స్వార్థమున) పుక్కిటఁబట్టికొను

వ ..గరుడుండు...సకల నదీజలంబుల సెల్లఁ
బుక్కిలించుకొని వచ్చి యయ్యావలంబు
నాఱంజల్లి. భార ఆది. ౨. ౧౦౧.

పుక్కిలింత. వి (√పుక్కిలించే) పుక్కిలించుట, గండూషము. (శ. ర.)

పుచ్ఛే. వి. కళింగము, కాళింగి. ?

అ. గురువుపకుమ బుచ్ఛకూరైన నీయరు,యారయు
కేశ్య కిత్తు రర్థ మెల్ల. వేమన. ౨. ౨౭.

మ. అంబక స్ఫోటకధట్టికాఘురపుటీహాల్క స్ఫురా
పానిపుచ్చులు వో దున్ని చలచ్చయాగజ
మదాపారప్లుతి స్నిగ్ధరిపుమ్కలసన్మం చిడి
ఆము ౧. ౪౨. ఆం. భా. ౨. ౮౨.

జః పుచ్చకాయ.

పుచ్చేకాయ. వి. (పుచ్చ+కాయ) కళింగము, ఒకవిధమగుకాయ

సీ. పుచ్చకాయలు దిన్నఁ బోరెడి మంత్రంబు
లిచ్చునే ఫలము లెందేరికైన   నీతి ౬౯

పుచ్చేటిక=పుచ్చేడిక. వి లజ్జ, సిగ్గు

తే... పురుషులాట, సిగ్గు పుచ్చటిక యు నాన
సిబ్బితి యన, వెలయు లజ్జాహ్వయంబులు .
వేం. ఆం మాన. ౪౨.

తే. సిగ్గు నా లజ్జ యనఁగను సిబ్బితి యన, నాన
యన పుచ్చటిక యనఁగానులజ్జ.
సాం. ని. మాన ౨౨. ఆం. భా. ౧. ౧౩౨.

పుచ్చేడిక=పుచ్చేటిక. వి ౧. సిగ్గు.

రగడ—పాలఁతి ప్రేంకణంబు చూడ బుచ్చఁ
బుచ్చడీక మసలు, కెలఁత వైత్రమాసమున
జనించు నించువిలుతుపసలు
వరాహ. ౩. ౯౨

౨. స్త్రీ.

క. కిచ్చడి పండ్ల రసావళి, పచ్చడి యొక పుచ్చడీక
బంతుల కిడిరోయ. బహుళా. ౪. ౩౬.

—విశే. సిగ్గరి, లజ్జాళువు. (చూ. పుచ్చడీకతనము.)

జః పుచ్చడీకతనము.

పుచ్చడీకతనము. వి. (పుచ్చడీక+తనము) లజ్జ, సిగ్గు.

సీ. పుచ్చడీకతనంబు పోఁబెట్టి గిరికన్య పతిఁ
గొల్వ జాయకానుదనుతోటు. మహాక. ౨. ౯.

పుచ్చియ(చ్చ్చ). వి. ౧ (తల) పుఱ్ఱె, పుసుక.

ద్వి. ఈయింతిఁ గాని వచ్చు కొటేఁగిన వన్ను,
బోయినప్పుడె తలపుచ్చియ ప్రింగు.
ద్వి. హరిశ్చ. ౪ ౧౦౧౫. పం. (చి. ని. పా. "పుచ్చెను" ముద్రి)

తే. తనరుచు గరోటి కర్పర పుసుక పుఱ్ఱె,
పుచ్చె యన . ఆం భా. ౨. ౧౩౩.
సాం. ని మాన. ౧౫.

౨. (కొబ్బర మున్నగువాని) పెండె. (శ. ర. ప్రా.)

(వ్యవః) ఈయెండకు కొబ్బరపుచ్చె లన్నియు రాలిపోవును.

పుచ్చివైచే. స క్రి (పుచ్చి+వైచు) ౧ పూర్తిగా తొలగించు మిక్కిలి పోఁగొట్టు.

తే ఇంత నాక్కింతసేపున కల్లవగవుఁ, బుచ్చి
వైచెదనని పల్కి ..   కళా ౩ ౯౧.

చ తను నెఱిఁగించి చిత్తమునఁ దార్కొని
యున్నకృపాంబురాశిలో, ననయము నోల
లార్చి చటులాహవఖేదము లెల్లఁ బుచ్చి
వైచిన...   వి. పు ౬. ౨౪౦.

౨. తీసివేయు, ఎడలించు.

వ ఇట్లు విరథుండును వికలహస్తుండును నై
విషణ్ణుం డగునన్నరనాథుండు ఖేదం గగుటం
గటకటంబడి యాకంకటబు విప్పులం బను
బుద్ధిం బుచ్చివైచి యొండొకకవచంబు
దొడిగె ..   భార. ద్రో. ౩ ౨౦౯.

చ. కలికిపిపాలినవ్వు లెసఁగన్ వటుధూర్తులు
గొంద యొండొరుం, దలకొన పెచ్చరించి
తమదండపుఁగోలల నున్నహాజుగోఁచులు
వెసఁ బుచ్చివైచి...   ప్రభా. ౧. ౧౦౨.

పుచ్చే^{1}=ప్రుచ్చే. అ. క్రి. (త. పుళు) ౧. పుచ్చి పట్టు, (పురుగు పట్టుటచే పండ్లు, కఱ్ఱలు, మున్నగునవి) చెడిపోవు.

(వ్యవ) పుచ్చినపండు దానము చేయఁగూడదు

౨. మిక్కిలిపండు,పరిపాకమువచ్చు.

(వ్యవ) నీపుణ్యము పుచ్చినది

వి ౧ పుచ్చుట, పుప్పి

(వ్యవ) పుచ్చున్నభాగము తీసివేసి మిగిలిన కాయ కూర కుపయోగింపుము

౨ ఆముదపుమడ్డి

గీ పప్పులో నుప్పు మిక్కిలిఁ బారజల్లి, నేతిలో
నాముదపుపుచ్చు నిండనించి, పులుసులో
గంజి మిక్కిలి గలయఁ బోసి, భక్ష్యము
లలోన మిరియంపుఁబదడు కలిపి.
చంద్ర వి ౧ ౬౫ (బ్రౌ పా)

జ. పుప్పి, పుప్పిపురుగు, పుప్వ

పుచ్చు². స క్రి (√పోవు) ౧ పోవఁజేయు పంపు

శా వీటన్ వీథుల నెల్ల నేనుఁగులపై విస్ఫా
ఘంటాధ్వనిం,జాటఁ బంపుఁడు పేర్మి
నుత్తరు జయాశ్చర్యంబుఁ బుణ్యాంగనా,
కోటిం బుచ్చుఁ డెదుర్కొనంగి..
భార విరా ౫ ౨౪౨

ఆ భూరిభుజుఁడు దాన పోయెనో నీ వెట,
యేని పుచ్చితో నిజేచ్ఛ నతని
భార. అర. ౩ ౩౮౨. మనుచ ౪ ౪౦

౨ పోగొట్టు, పాపు

క పరిభవకరుఁ డగుకీచకుఁ, బరిమార్చుట
యిపుడు గడవఁబడియెనె యిమ్మె, దురపిల్ల
నేల పేర్మిడిఁ, బోరిగొని నీమనముకలఁక
పుత్తు లతాంగి భార విరా ౨. ౧౯౩

ఉ...ఆత్మసంతాపము లెల్లఁ బుచ్చి విదితం
బగుసంపద లిచ్చి ..ప్రోవ లక్ష్మీపతి
యున్నవాఁడు . వి పు ౧ ౧౫౯

క దినమున మూఁడవయామం,బున నపరార్థంబు
యోగ్యముగ నాహారం,బునకుం గల్పించితి
నా, కనిమిషు లటుగాన మూన నాఁకలి
పుత్తున్ భార. అశ్వ ౩. ౭౨. (ఆకలి పుత్తుఁగుభుజింతును అనిభావము)

౩ తీయు; పైకితీయు

క పకపక నవ్వుచు నొకవి, ప్రుకశేఖరమాంస
మెల్లఁ బుచ్చి పునుకపాత్రికలోనఁ గడిగి
పెట్టుచు... ఉ హరి. ౨. ౧౪౯.

ఉ ఆవులచేతఁ బాలుగొని యందు క్రమంబున
నెయ్యి పుచ్చి య,య్యావుల కాఘృతం
బిడి ప్రియం బొనరించినయట్ల కాద...
వి పు ౨. ౯౦.

సీ పెనుఁగూపమునఁ బడ్డపృథుకిందుకము బాణ
తతిఁ బుచ్చి యిచ్చినధన్వి దక్క.
విక్ర. ౪. ౧౨౭

౪ వెళ్లించు, కడపు

వ ఆరాత్రి పుచ్చి మఱునాఁ డమ్మునులు
భా. రా బాల ౨౨౪

చ దినముల్ పుచ్చుచున్నవాఁడు విబుధాధీ
శుండు... నైష ౪ ౨౮ ఇందు ౨ ౧౨.'

౫ ఎదలించు, తొలఁగించు

క...పాంచాలురఁ, బొలియింపక కత్తళంబు
పుచ్చ నరేంద్రా భార ద్రో ౫ ౩౮

ఆ. మునుఁగు పుచ్చ వేల మొగ మేల యల
రింపవు భా రా అయో ౧౬

మ ఈ,ద్విజదేవాదులకుం గపాలకవచాస్థి
ప్రాతముల్ మేచులక, నిజమై యున్నవి
రుద్రచిహ్నా లివె వీనిం బుచ్చి రా పేర్చితే
కు సం ౨ ౧౫౯

౬ (అస్త్రాదులు) ప్రయోగించు, ఏయు

చ మురదనుజుండు పౌరవసమూహమునుం గని
రాజరాజుపై, శరనికరంబు పుచ్చి...
ఉ. హరి. ౧. ౪౦

క పిచ్చుకపయి బ్రహ్మాస్త్రము, పుచ్చిన
చందాన... పార్వ. ౩. ౮౮.

౭. తొడుచు, తుడుచు.

ఉ...ఓర్తు లతాంగి యొప్పెద్దుర్కట్టున ముంగిటం
గసవు గాంద్రయుఁ బుచ్చుచుఁ జేతిచీపురుం,
గట్టయుఁ దానుఁ దోచ్చెఁ గఱకంఠుని
నోంకృతి నాదిదేవునిక్ కాశీ ౬. ౨౬౨

౮. (తలుపు మొ) తెఱచు

ఉ. వి, శ్రోత్రముఁ దొయ్య లేచి తలు
పోరఁగఁ బుచ్చి నభోవి మర్శనా యత్తత...
పరమ ౩ ౨౩౫

ఆ వానిఁ బిలిచి నీవు వాకిలిఁ బుచ్చు మం,
దఱము మొగ్గగంబు దటియఁ దోచ్చె,
దము భార ద్రో ౨ ౨౪౦

౯ విడుచు,త్యజించు

క వావాస్త వివక యింతకు, నావృద్ధులు భిన్న
హృదయులై ప్రాణంబుల్, పోవిడుతురు
గా కవటికిఁ, బోవం బనిగలద యేచుఁ
బుచ్చెద నసువుల్ భార ఆశ. ౭ ౨౬౪

గీ .నలువపట్టి, యొండ శాక యొక్కింతసే
పూరకుండి, యున్న గనుచున వేడినిట్టూర్పు
పుచ్చె కాశీ ౧ ౧౦౧

౧౦ తీసివేయు

తే కుడుచు నెడ వానిపెనువ్రేలు కూటిలోన,
దునిసి పడి యున్న వ్రేలువుచ్చి తోయజాక్షి
భార అగి ౪ ౨౫౬

తే మనుజకృతతటాకాదులమన్నముద్ద, లైదు
పుచ్చక నుస్నాన మాచరింపఁ, జనదు
మార్క ౩ ౨౫౪ ఆము ౫ ౩౯.

౧౧ పెఱుగు,పెల్లగించు.

తే కోఱ, కల్లఁ బుచ్చిన నురగంబు లేమి
సేయు భార ఉద్యో ౩. ౩౯౦

వ ..రాజానుం బఱతెంచి శూలప్రోతుండయి
యున్న మాండవ్యునకు నమస్కరించి నాచేసిన
యజ్ఞానంబు సహించి నాకుం బ్రసాదింప
వలయు నని శూలంబువలన నమ్మునిం బాచు
చో నది పుచ్చరాకున్న .
భార. ఆది. ౪. ౨౬౪ భాగ. ౪. ౧౦౫

౧౨. చెఱచు,పాడుచేయు.

ఉ పతివ్రతామణుల్, వావులు పుత్తురిమ్మ
తలవంపులు చేకురటమ్మ జాతికిన్.
శుక ౧ ౪౦.

౧౩ పుచ్చుకొను,గ్రహించు

క ధనధాన్యపశుసమగ్రుం, డనఁ బరగడునట్టి
వైశ్యుఁ డధ్వరముం జే,యనినాఁడు బ్రాహ్మ
ణాధ్వరి,మునకు నతనిసొమ్ము రాజా పుచ్చి
యిడఁ దగున్ భాగ కాం ౩ ౪౩౧

చ పుడిసెఁడు గాని లేదిపుడు పుచ్చుక త్రాగిన
మద్య మింతలో, నొచ తెఱుగండు .
కాశీ ౩ ౪౩ నా పంచ ౧ ౨౩౪

౧౪ ఇగి కొన్ని సకర్మకక్రియలక్త్వార్థకరూపము
లకు అనుప్రయుక్తిమగుచు (చూ కప్పిపుచ్చు,
విడిచిపుచ్చు మొ)

జః పుచ్చివైచు,పుచ్చుకొను,పుచ్చుకోలు, పుత్తెం
చు, పుప్పించు

పుచ్చె(చ్చి)కొను. స క్రి (పుచ్చు^{2} + కొను,
స్వార్థమున)

౧ స్వీకరించు,తీసికొను

సీ ద్రౌపదీసహితుఁ డై ధర్మరా జాయుధాగా
గంబునం దున్నఁ గార్ముకంబుఁ ఆ బుచ్చి
కొనఁగఁ దనకుఁ బోలమి యెఱిఁగియు ..
భార ఆగి ౭ ౧౧౭

చ మన మురియాడుచుండ ననుమానముతోన
సుధేష్ణఁ జూచి నీ, వనయముఁ గోరినట్టిపని
యర్థి మెయిం జని చేయుదానఁ గా, కనుతన
మాటకాపాలఁతి హర్షముఁ బొందుచు నంది
యిచ్చుకాం,చనచషకంబు పుచ్చికొని చారు
విలోచన యార్తమూర్తియై
భార విరా ౨ ౧౦౨.

౨ లాగు,ఆకర్షించు

మ చలికత్తెల్ ధ్రువదర్శనంబుకొఱకుం జే
మట్టి పల్మారు నెత్తు లిడంగా మెంగ మెత్తి

నాయ్యనఁ దదస్త్రశ్రపాభారమున్, నెల
దోడ్తోడన మైకిఁ బుచ్చుకొనుచున్కింబోలె
వ్రీడావతి, తిలకం బానతిప్రముఖావము,
గ్రహాత్తీర్ణంబుఁ గావించుచున్
కళా ౮ ౮౯

౩ ఆరగించు, (తిను, త్రాగు)

తే చంద్రికాకేళిఁ బరిపాండుసౌధవీథి, శక్తిఁ
బూజించి దేవీప్రసాదమధువు, పుచ్చుకొని
విప్రుఁ డాశంకరపూరితము గ—
శివరా ౩ ౧౭

తే జపము హోమంబు ధ్యానంబు సలుపుతఱిని,
భక్ష్యపానీయమాన్యముల్ పాయసంబు,
బుచ్చుకొనువేళ శూద్రులఁ బొసఁగఁ బలుక,
రిం మవాగలపాపము లెంచ నరిది
శేష ౩ ౧౯

౪ అపహరించు,దొంగిలించు

చ ప్రియ మతి యజ్ఞసేనియు దరిద్రుని సేనియు
విప్రుఁ గిందఁ జేఁత యుభయలోకసౌఖ్య
ములు దవ్వుగఁ జేయు నతనిసొమ్ము పుచ్చి
కొంటయును మదర్థము గొనుట
భార అను ౫ ౬

శ్లో బ్రాహ్మణాన్యోవమన్యేత నిందేచ్చ క్రోధ
యేచ్చ వా,ప్రహరేత హరేద్వాపి ధనం
తేషాం నరాధమః
సం భార అను ౭౦౨ ౯

౫ స్వాధీనపఱచుకొను,వశముచేసికొను

చ ముష్ణు విశాలమేదినీ,ధవుఁడు సమస్త
రాజ్యము నితాంతబలోద్ధతులై సగోత్రులా,
హవమున గెల్చి పుచ్చుకొన
వరాహ ౨ ౪౨

తే పొరుఁ డొక్కఁడు సెం డైవబాలఁ దాను,
బాల్యమున నీటనడు జెల్లుబడిని బుచ్చు,
కొనిన హరి పూ ౭ ౩౮

౬ కొను,విలుచు

(వ్యవ) ఆపెద్దయిల్లు గొలుసు పేరా బాల
చౌకగా పుచ్చుకొన్నాఁడు

పుచ్చేకోలు వి (√పుచ్చేకొను) పుచ్చుకొనుట,
గ్రహణము (శ ర)

పుచ్ఛకంటకము సం వి అ న తేలు

పుచ్ఛజాహము సం వి అ న తోఁకకొందలు

పుచ్ఛటి సం వి ఇ ఈ స్త్రీ సెటికవిఱుచుట,
అంగుళిమోటనము

పుచ్ఛద సం వి అ స్త్రీ లక్ష్మణాకందము
(రా ని)

పుచ్ఛము సం వి అ పుం న ౧ లాంగూలము,
తోఁక, లోమముగలతోఁక ౨ వెనుకప్రక్క

పుచ్ఛి సం విణ (౯ ౯) పుచ్ఛముకలది
వి ౯ పుం ౧ కోడి ౨ అర్కము,జిల్లేడు

పుటకందము సం వి అ పుం కోలకందము
(రా ని)

పుటకము సం వి అ న ౧ దొప్ప,దొప్పవంటి
పాత్రము ౨ పద్మము,తామరపూవు ౩ జాజి
కాయ

పుటకిని సం వి ఈ స్త్రీ ౧ తామరతీగ,పద్మ
లత ౨ తామరలసమూహము

పుటగ్రీవ. సం వి అ స్త్రీ =పుటగ్రీవము (శ ని)

పుటగ్రీవము. సం వి అ పుం ౧ గగ్గరి, తరి
గడవ, పెరుఁగుచిలికెడుకుండ ౨ తామ్రకుం
భము, రాగికడవ (మే ని హేమ ని)

పుటచెండు=పుట్టచెండు. వి (పుటము+చెండు
క పుటచెన్డు) ఎగురఁగొట్టి ఆడెడివస్త్రాదికృత
మగుబంతి, దానితో ఆడుఆట.

సీ. సరిచేసి పుటచెండు చాటియాట గీ. ఆకట
యగచాల్లపోఁత నై యాడుకొనుచు
హంస ౩ ౧౪౬

పుటపాకము. సం. వి. అ. పుం. ౧. ఔషధపాకమునకై పుటము పెట్టుట. ౨. కీర్తిఅరుగుదల.

పుటపుట. వి. ౧. అదరుటయందగు ననుకరణము.

ద్వి. పుటపుటఁ గటములు బొరిఁబొరి నదర.
ద్వి. హరిశ్చ. పూ. ౧౧౫౨. పం.

౨. సంతోషము,ఆనందము.

వ...విటవిటీజనంబులకుఁ బుటపుటయును, విరహులకు వెరవెరయును...
ప్రబంధ. పీఠి ౬౨

విశే. సుందరము,విలాసయుక్తము.

క. చిటిపొటిసొమ్ములు పెట్టుక,పుటపుటగా వీథి
వెంటఁ బొరిగిండ్లబడిన్, విటులనిమిత్తము
మట్టెలు,చిటుకుచిటుక్కనఁగఁ దిరుగు...
హం. స. ౫. ౨౫.

ద్వి. పుటపుటగా జాజిపూవులు దాల్చి,బటువులు
గలమించుబటువు లింపొంద.
అ. మ. క. ౩. ౧౬౪. పా. ౩. పం.

పుటపుటన. విశే. (సం. స్ఫుటమ్) అధికము

వ...చదువ దొరఁకొనినవరునకుఁ గాలంబు చాలంబు, విఘ్నంబులు సకలోద్యమఘ్నంబులందులకు సామగ్రి గిటగిటనఁగొం తెఱుంగ నగుమదంబు పుటపుటన... ఆము. ౧. ౮౪.

జః పుటపుటనగు.

పుటపుటనగు. అ. క్రి. (√.పుటపుటన) ౧. స్ఫుటమగు, స్పష్టమగు.

చ. కిటకిటనయ్యె పెన్నడుము కేసరిమధ్యకు నాఁ
డునాఁటికిం, బుటపుటనయ్యె నారు కడుఁ
బొల్పు వహించెఁ దనూలతాద్యుతుల్.
పి. కళం. ౪. ౫౪.

౨. నున్ననగు,నిగనిగలాడు,మెఱపడియగు.

వ...మాపుమాపున మేపునక్షీరవణంపు మేపునఁ విడుకగొఱసంబుతోమకంబునఁ బుటపుటనై కతెంబకంబడిక్రొత్తఁగనిద్రియునం బెదరుకొదవు తట్టువగుంపు... ఆము. ౪ ౩౫.

౩. అధికమగు.

క. ఇట నరక మిట భూవలయం, బిట బలిసద్మంబు
నందునిరవు లని యనక, బటువులగునకుల
చెలువునఁ, బుటపుటనై యున్నచిన్నిబొజ్జ
గదలఁగన్. పాండు. ౨. ౩౫.

వ. చేమంతిపూబంతులం బుటపుటనై మిటమిటం
గాయుదట్టంపుఁబండువెన్నెల...
మనుచ. ౩. ౨౯.

పుటభేదనము. సం. వి అ. న. నగరము.

పుటభేదము. సం. వి. అ. పుం. ౧. ఏటికినీరువచ్చు మార్గము, నదీముఖము. ౨. నీటిసుడి. ౩. పత్తనము, ౪. ఆతోద్యము,చతుర్విధవాద్యము. ౫. పైనిమూసికొనియున్న కప్పువిరియుట. ౬. ఏటి వంపు. (శ. ర)

పుటము¹. వి. (సం. ప్లుతమ్,ప్రా. పుఅం, క పుట.) అశ్వగతివిశేషము. (దీనికి ఏకవచనమునందు ప్రయోగము కనఁబడలేదు.)

ఉ. తీరినతత్తడిన్ జవగతిన్ బుటముల్ దుమి
కించుచాడ్పునన్, దీరనితత్తడిన్ జవగతిన్
బుటముల్ దుమికించు వాగెఁ బెం,పార
బిగించి. చంద్రా. ౨. ౧౩౦

౨. మల్లవిద్యావిశేషము.

సీ. కణ్వాతటలు పుటము ల్గెస్తాలు మండీలు దాళా
లు డింకీలు దండెములును,లాఁగు లవంగను
రాజిల్లు... ఆం. భా. ౨. ౨౦౪.

విశే. (క. పుడైప్పు) అధికము,హెచ్చైనది.

క. హరిభక్తియు గురుభక్తియు,సురరక్తియుఁ
బుటము గాఁగ యోగీంద్రశిఖా,భరణము
ముక్తామయతా,స్ఫురణము భువనప్రశస్తముగ
జెగిదిరాకెన్. పాండు. ౨. ౧౩.

జః పుటపెండు, పుటముగులుకు, పుటముబ్బు, పుటముతెత్తు, పుటమెగయు.

పుటము². వి. జలనిర్గమమార్గము, తూము.

సీ. తూపరాణ పుటమ్ము తూ మొంపురము జల
దారి యంచనఁగును దనరుచు జల,నిర్గమము...
ఆం. భా. ౧. ౧౫౪.

పుటము. సం. వి. అ. న. ౧. దొప్ప, దొన్నె. ౨. దొప్పవలెనున్నట్టి పాత్రము ౩ కేఁత కొలుకలను గప్పియుండు దళసరితోలు. ౪ ఆచ్ఛాదనము,కప్పు. ౫. కనుకొప్పు ౬. గుజ్జు తాలిగోరిజ. ౭. పూలబుట్ట. ౮ మిథఃశ్లేషము ఒండొంటితో గుత్తముగాహత్తికొనుట ౯ జాజి కాయ. ౧౦. ఔషధపాకమునకై మన్నులోనగు వానిచే రెండు దొప్పలుచేసి యొకటిక్రిందను మఱి యొకటి మీఁదనుబెట్టి కూర్చి చేసిన పాత్రవిశేషము.

వి. అ. పుం. ౧. దొప్పవలె ముడుఁగుకొనుట. ౨. ద్వాదశాక్షరకమగు వృత్తభేదము. ౩ వర్తనము. (వై. వి.)

పుటముగులుకు. అ. క్రి. (√పుటము¹) పుటమెగయు,పైకెగురు

గీ. పనివలపులిచ్చుపచ్చాకు పసిఁడిపట్టు,బటువు
కోడును బటువుపై పుటముగులుకఁ,బూవి
రందల మెంతయు బోయ లంత.
రా. వి. ౨. ౪౩.

పుటముబ్బు. అ క్రి. (పుటము¹+ఉబ్బు) పైకి ఉబ్బు, ఉద్గమించు.

చ. అలికులవేణియూరు నవయావన మఞ్జులరావ
తోఁటలోఁ, బొలుచునితంబవేదికడఁ బొక్కి
లిడిగ్గియచెంత నీలసం, కలితనవాంబుయంత్ర
మగుఁ గానియొదకా రసగుంభనంబు సంధిలఁ
బుటముబ్బునే నడుము నిల్చి ఘనస్తనమూన
గుచ్ఛముల్. వసు. ౨. ౪౦.

పుటములెత్తు. స. క్రి. (పుటములు¹ + ఎత్తు) మీఁదికెత్తు,పైకెత్తు.

సీ. గుహగహంబుల చాఱఁ బరితోఁచ కొనసరింపఁ
బూగుత్తు లేటికిఁ బుటములెత్త.
కేం. పంచ. ౧. ౬౨. (బయటఁబెట్టు అని భావము)

సీ. ఉడుగక గుండెయు దడదడ మనుటఁ గొంపుల
దంటఁ బనుదోయి పుటములెత్త.
కువల. ౫. ౬౭.

పుటముపెట్టు=పుటమువేయు. వి. స క్రి. (శుద్ధిచేయుటకై లోహములను, ఔషధములకై గంధకాది ద్రవ్యములను) అగ్నితప్తముచేయు, నిప్పులోఁ బెట్టికాల్చు.

తే. కోటిజన్మోటియునటఁ గ్రొమ్మించుమించుఁ,
బొదివి మదనప్రతాపాగ్నిఁ బుటముపెట్టి,
తమ్మిగద్దియదాకట గ్రమ్మి యట్టి,కొమ్మఁ
గావింపఁబోలు నెత్తమ్మిచూలి.
వసు. ౨ ౩౨.

పుటమువేయు=పుటముపెట్టు.

సీ. రస మంటె ననుచు నీరసముతోఁ దఁ బుటంబుఁ
జేయ మేనువు చేర విశ్వకర్మ.
దశా ౧. ౨౨.

పుటమె(ములె)గయు. అ క్రి (పుటము+ఎగయు) ౧. మీఁదికెగయు,పైకెగురు

క. పుటమెగసి తాళవృక్షము, చటులోద్ధతిఁ
బూని పెటిల్ సారథి నవనిన్,వికటటముగఁ
బడవైచెను, బటుభుజసత్త్వంబు మెఱయఁ
బవనజుఁ డల్కన్. హై. ౩. ౮౨.

మ. జలగుంబరుయ్యెదకొంగు జాతి మెనుకన్
జేరాడ ముత్యాలపేరులు వక్షోజతటిం బుటం
బెగయంగాఁ ద్రోపాదఁ జన్నల్...
పారంగ ౩. ౪౬.

సీ. ఒండొంటితో రాయుచుత్తుంగకుచకుంభములు
పొంగంబులకుచు బుటముసెగయ.
భాగ. ౧౦. ఉ. ౬౮౮.

౨. దూఁకు,లంఘించు.

క. ఇటు నిశ్చయించి యప్పు డటు,నిటుఁ జూచి
మహేంద్రశైల మెక్కిన లంకా,పుటభేద
నంబువిరోధికిఁ,బట మెగయును వాయుసూతి
పొ మ్మని కదలెఁ. రామా. ౬. ౯౪.

పుటానిలము. సం. వి. అ. పుం. శిశిరర్తువందలి వాయువు. (వై. ని.)

పుటాపుటిక. సం. వి. అ. స్త్రీ. పూర్వము సంశ్లిష్టమై పిదప వీడియుండుట

పుటాలువు. సం. వి. ఉ. పుం. కోలకందము. శ.

పుటి. సం. వి. ఈ. స్త్రీ. ౧ దొప్ప, దొన్నె, ౨. పూలబుట్ట. (వై. ని.)

పుటిక=పుట్టిక. వి. (త. పుట్టికల్. క పుటిక) పిటకము, గంప

చ...కంబడిచింపులు నీలిపాఁత లీఁ,కలుఁ దగు
పావురంపుఁబుటికల్ గొని వచ్చి కుమార
సన్నిధిన్. సారంగ. ౧ ౧౧౬.

సీ...బుట్ట పుట్టిక పుట్టి పుట్టిక యనఁగఁ, దన
రును బిటకంబు... ఆం. భా. ౨. ౨౪౦.

పుటిక. సం. వి. అ. స్త్రీ. ఏలకి. శ.

పుటితము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. రెండుగా చీల్పఁబడినది, పాటితము, ౨. కుట్టఁబడినది, స్యూతము, ౩. ముకుళితము, ముడుఁగుకొన్నట్లు చేయఁబడినది; దొప్పగాఁ జేయఁబడినది. ౪. ఆద్యంతములందు ప్రణవాదియుక్తమైనది. (మంత్రము.)

వి. అ. న. దొప్పవలె కూర్పఁబడిన రెండు చేతులు, దోసిలి, హస్తపుటము.

పుటుక్కు. వి. తెగుటయం దగుధ్వని కనుకరణము.

మ....గంట పుటుక్కునం దునిసి శే పృథ్వీం
బడెన్ జాలె విస్ఫులింగల ప్రాకెన్ సుర
మండలభుల్ గురిసె చోస్నై విరు
అస్ఫారనన్. అను. ౪. ౩.

పుటోటజము. సం. వి. అ. న. ఛత్రము, గొడుగు, (త్రి. ని.)

పుటోదకము. సం. వి. అ. పుం. నారికేళము, కొబ్బర శ.

పుట్ట. వి. ౧. వల్మీకము.

చ. తిరుగుచుఁ బుట్టలం బొదలఁ ద్రిమ్మరు
పాముల రోసి రోసి నిష్ఠురతగదీర్ఘదండ
మున డొల్లఁగ ద్రేయుచు వచ్చివచ్చి...
భార. ఆది. ౧. ౧౫౭.

శా. పుట్టం బుట్ట శరంబునన్ మొలవ నంభో
యాన పాత్రంబునన్,పెట్టం గల్గను...
భాగ. ౧. ౮.

సీ. ఆయుధంబులు చేసి హుంకారములు రోసి
ప్రెంక్కువారును బుట్ట లెక్కువారు.
వరాహ. ౩. ౪౮.
కళా. ౧. ౧౬౨. ఆంభా. ౨. ౯.

౨. స్థానము, నెలవు.

క. ప్రియములపుట్ట లనంగ వినయములకుఁ
బెట్టె లనఁగ... వరాహ. ౯. ౧౩౮.

గీ. చలము సాధించుదిట్ట కోపాలపుట్ట.
శుక. ౩. ౧౯.

౩. సమూహము, (ఉదా) కానుకళ్ళపుట్ట మె.

(వ్యవ) ఆమంచములో నల్లులు పుట్టపుట్టలుగా నున్నవి.

౪. చిన్నపాద. (క. ర.)

౫. పునాది, గోడబలముకై లోఁతునుండి కట్టుటకు త్రవ్వుపల్లము.

(వ్యవ.) గోడలకు పుట్టలు త్రవ్వినారు.

జః పుట్టకాఁపు, పుట్టకాలివాఁడు, పుట్టకాలు, పుట్టకూడు, పుట్టకూడుమేసరి, పుట్టకొక్కు, పుట్టకోట, పుట్టక్రోవి, పుట్టగొడుగు, పుట్టగోఁచి, పుట్టచెంబు, పుట్టచూలు, పుట్టచేర్వు, పుట్టజున్ను, పుట్టతమ్ము, పుట్టతేనియ, పుట్ట

తేలు, పుట్టపుట్టాకు, పుట్టపురుగు, పుట్టపెద్ద, పుట్టబంగారము, పుట్టముంగి, పుట్టలమ్మ.

పుట్టంధుఁడు. వి. విణ. జన్మాంధుఁడు, పుట్టుగ్రుడ్డి.

శా. పుట్టంధుండవు పెద్దవాఁడవు మహాభోగంబులా లేవు నీ,పట్టెల్లం జెడిపోయె... కౌరవ్యవంశాగ్రణీ. భాగ. ౧ ౩౧౧.

సీ. తనజాయామూపాగమునఁ గన్గొనుచు పుట్టంధుండు మించుటద్దంబు చేనుంచుకొన్న.
సీతారా. ౩. ౮౩.

పుట్టకాఁపు. వి (పుట్ట+కాఁపు) భల్లూకము, ఎలుఁగుగొడ్డు (శ. ర బ్రౌ)

పుట్టకాలివాఁడు. విణ (√. పుట్ట+కాలు) వల్మీకపాదుఁడు, పుట్టవలె దుర్మాంసము పెరిఁగిన కాలుకలవాఁడు

పీ. వల్మీకపాదుఁడు వరలుఁ బుట్టకాలివాఁడనఁగను. ఆం. భా. ౨. ౧౨౨.

పుట్టకాలు. వి. ఔ. (√ పుట్ట) వల్మీకపాదము, పుట్టవలె దుర్మాంసము పెరిఁగినకాలు.

సీ పుట్టకాల్ సొట్టకేల్ వట్టి త్రేలుంజెవుల్ పట్టుకే కట్టిట్టు బిట్టుగదల.
చంద్ర. వి. ౧. ౫౧

పుట్టకూడు. వి ఔ. (√పుట్ట) పుట్టలో లభించు నాహారము (చీమగ్రుడ్లు మొ.)

సీ...వట్టిమాటలుగాను పుట్టకూటికి దాయ పెలుఁగునైనను బట్టి నిలుపఁగలము.
చంద్ర. ౨. ౨౫.

వ...పుట్టకూటికిం జీమలకుఁ బెదలునాకు మెలుంగులు గులగులకుఁ బుట్టలు నిశితనిజనఖరముఖకోటులఁ గోరాడ. మనుచ. ౪. ౩౮

(చీమగ్రుడ్లతో కలిసిన పుట్టమట్టిముద్ద. అని. శ.ర. కుక్కగొడుగు అని బ్రౌ.)

పుట్టకూడుమేపరి. వి. (√పుట్టకూడు) భల్లూకము, ఎలుఁగుగొడ్డు.

ఆ. అనిన సంతసిల్లి యుద్ధార రుంతయు, గారవించి యనుప గట్లకూఁడు, కొడుకుకొడుకుఁ బుట్టకూడుమేపరి యొఁడుఁ, దోఁడు గాఁగ నెలమితోడఁ జనిరి.
అచ్చ. రా. కిష్కిం. ౨౨.

ఇట్లే. పుట్టకూడుమేపుడు, పుట్టకూడుదిండి. మొ. (శ. ర)

పుట్టకొక్కు. వి. (√పుట్ట) పుట్టగొడుగు, భూస్ఫోటము.

గీ. ఒదవుపుత్రకురక్తమున బుద్బుదము లెసఁగి, పుట్టకొక్కులై యవి జనభోజ్యభావమంది...
భార. శాం. ౫ ౪౩౩.

సీ. పుట్టకొక్కనఁగను భూస్ఫోటసంజ్ఞయగు ..
ఆం. భా. ౨. ౨౬.

పుట్టకోట. వి. (√పుట్ట) కోటకు బలమునకై దానిచుట్టు చేసినమట్టిదిబ్బ, అండగోడ. (శ. ర. బ్రౌ)

పుట్టక్రోవి. వి. (√పుట్ట) వల్మీకనాళము, పుట్టకలుగు.

పీ. పుట్టక్రోవుల నైతమును దేఱ గలిగించి గేదంగి రేల కల్గింపఁడారె.
నైజ. ౩. ౧౨౧.

ద్వి. కటిలాబ్ధతిని బుట్టక్రోవులఁ జేర్చి, ఘుటఘుటఁ జీమలఁ గ్రోలుభల్లూకములు...
ద్వి. సా. ౪౭౧. (బ్రౌ.)

పుట్టగొడుగు. వి. (√పుట్ట) పుట్టకొక్కు, పుట్టయందు తెల్లఁగా గొడుగువలె మొలుచుమొలక, భూస్ఫోటము, కుక్కగొడుగు. శ్రీ. (శ. ర. బ్రౌ.)

పుట్టగోంచి. వి. (√పుట్ట, క. పుటగోచి.) గుహ్యాంగమునకు కప్పుట కుపయోగించు వస్త్రఖండము. (పెద్దకౌపీనము. అని శ. ర. గ్రా.)

చ. వల నగుపుట్టగోంచి బిగువాళ్లను సుంకపుఁ
గాసులున్ విభా,సిలుకరసాన గొడ్డలియు...
శుక. ౩. ౨౪౮.

సీ. నీపుట్టగోంచియు నీకావిచేస్తురుల్ వార
కాంతకు బట్టుచీర లౌను. హైమ ౩. ౧౦౩.

పుట్టచేమ్మ. వి (√పుట్ట) వల్మీకశింబి. ‡

సీ. వల్మీకశింబిరై వరలుఁ బుట్టచెమ్మ యటం
చన .. ఆం. భా. ౨. ౪౨.

పుట్టచూలు. వి. (√ పుట్ట) వాల్మీకిముని. (చి. ని. గ్రా.)

పుట్టచెండు=పుటచెండు. వి. (పుట్టము + చెండు) (వస్త్రము, మె. తోఁ చేయఁబడిన) ఎగురఁగొట్టియాడెడుబంతి.

క. ఎవ్వనితల దునిమిన నది, చివ్వనఁ బుట
మెగయుఁ బుట్టచెండుంబోలెన్, నవ్వె
నొకనవ్వు కత్తుక, చివ్వన లోఁబడఁ
గబంధపీఠమున నిలుచుచున్. కళా. ౫. ౧౬౩.

క. కుటిలాలక నీగుబ్బలు, బటువు లయి పెంగాని
కొగయు బంగిరునిగ్గుల్, పొటమరిలుఁ
బుట్టచెం డ్లో, నటుగాదే నింతపట్టి యాడుదు
నఁట కే. సారంగ. ౨. ౨౦౮.
రామా. ౮. ౫౧.

బ: బాలక్రీడా విశేషము.

సీ. పుట్టచెం డ్లుప్పనఁబట్టి లాలంకుట గుడుగుడు
గుంచాలు గుంటచాళ్లు. వి. పు. ౪. ౨౦౨.
కుదంశా. ౧. ౪౩.

పుట్టచేర్పు. (√పుట్ట) పాము, సర్పము.

సీ. చెలితోఁ బులక పుట్టచేర్పులమున్నించు కాపులఁ
గరుణించు వనితసాక్షి. హ. వ. ౪. ౪౩.

పుట్టజున్ను. వి. (√పుట్ట) పుట్టలో పట్టెడు తేనెపట్టు.

గీ. పుట్టతేనియ పెరతేనె పుట్టజున్ను, తొఁజ్జ
తేనియ గల వందుఁ... కాశీ. ౩. ౭౮.

పుట్టతమ్మ. వి. (√పుట్ట) ఒకజాతి తంబకీఁగ, శింబి. ‡ (శ. ర.)

పుట్టతేనియ(నె). వి (√ పుట్ట) పుట్టలో పట్టిన తేనెపట్టులోని తేనె.

గీ. పుట్టతేనియ పెరతేనె పుట్టజున్ను, తొఁజ్జ
తేనియ గల వందు... కాశీ. ౩. ౭౮.

సీ పుట్టతేనియఁ గ్రోలఁబోదలు చీమలమొక్క-
లూటి సైకొనదు భల్లూకగణము.
చంద్రా ౩ ౪౨.

పుట్టతేలు. వి. (√పుట్ట) ఒకజాతి పెద్దతేలు, మండ్రగబ్బ (శ. ర)

పుట్టనిమ్మ. వి. (√పుట్ట?) గడియారము. (చి.ని)

పుట్టపు(ఁబు)ట్టువు. వి. (√పుట్ట) వల్మీక సంభవుఁడు, వాల్మీకి.

చ... ఆప్రచురకవిత్వతత్త్వనిధి భక్తి భజిం
చెదఁ బుట్టపుట్టువున్. విక్ర. ౧. ౯.

గీ... అమృతమూర్తి, శ్రీ రఘూత్తముఁ దతని
చారిత్ర మరిది, పుట్టఁబుట్టువులకుఁ గాక
పొగడఁ దరమె. హ. వ. ౧ ౧౪.

(క.) ఎదఁ గుదు రగుచేడుకఁ బొగడుదుఁ బది
యరదముల దొరకొడుకుకత కడు నింపొ
దవఁ గదియించి యనమునఁ, బొదవిన బల్లి
దునిఁ బుట్టఁబుట్టువు కవివిన్.
అచ్చ. రా. బాల. ౯.

పుట్టపురుగు. వి. (పుట్ట+పురుగు) పాము (చి.ని.)

చ. కడుఁ దొడు సైన యుద్ధరితకర్మము నిగ్గొని
ముంచుఁగాక దొక్కుడఁ జన నిచ్చుఁ

బుట్టపురుగా కొలుగా కెపు దస్వతంత్రతగా,
మదుఁగు భజించి భేకముల మస్తమున స్ఫురి
యించి కొల్చి రొ, ఫ్రుదవి దయామతిం
గదుపు పోయుఁగ నుండు పాకాలి పా
మ్మనన్. హం. పంచ ౩. ౩౫౫.

పుట్టపెద్ద. వి. (√పుట్ట) సర్పము. పాము.
సీ. జక్కవపులుఁగుల జత విప్పకొద పుట్ట
పెద్దల మలకలఁ బెట్టురట్టు.
అచ్చ. రా. అర. ౨౧.

పుట్టబంగారము. వి. (√పుట్ట) ౧ పుట్టలో పాలుపోసికొనునప్పుడు తడిపిచెవులకు రాచికొనుపుట్టమన్ను (వా)
౨. మొలకబంగారు, పుట్టలలో పురుగులవలనఁ గలుగు బంగారు.

పుట్టము. వి (సం పటః త పుట్టమ్) వస్త్రము. బట్ట.
క. చెలఁగె సురదుందుభిస్వనములు మదమున
భూమకోత్తములు పయిపుట్టంబులు విడిచి
వీచి యార్చిరి... భార. ఆది. ౮ ౧౭౨.
సీ. పాంబట్టుపుట్టంబు పొట్ట నందంబుగా ఘన
జటా జూటంబు గలయఁ బొదవి.
విక్ర ౨. ౬౮.
సీ. వలిపక్రొందళుకుకోల్ చెలిపట్టుఁబుట్టముల్
గట్టినయట్లు దిక్కాంత లలర.
ఉ. రా. ౧. ౫౪ ఆం. భా. ౨. ౧౫౧
జః పుట్టచెండు.

పుట్టముంగి. వి (√పుట్ట)వకుల విశేషము. ఒక జాతిముంగి.
(వ్యవ.) ఎన్ని తిట్టినను వాఁడు పుట్టముంగివలె ఊరకుండును.

పుట్టలమ్మ. వి. (పుట్టలు+అమ్మ) ఒకానొక గ్రామదేవత, గవ్వదబిళ్ళలు మొంగముబాఁపు అను రోగముల కధిదేవత. (గ్రా.)
సీ. పుట్టలమ్మ యాటమ్మఁ బోరయింత లేదను...
గీ...విబివియయ్యాలి బసివి. కుక. ౩. ౪౯.

పుట్టి¹=పుట్టిక. (క ఱ పుట్టి) వి. ౧. బుట్ట.
సీ ..బుట్ట పుట్టిక పుట్టి పుటిక యనఁగఁ, దన
రుచు బిటకంబు .. ఆం. భా. ౨. ౨౪౦.
గీ. చెట్టుచెట్టునఁ బిట్టలు పుట్టికొలఁది, తేతి
ముద్దలవంటివి దీకు మెపుడు.
ఇంద. ౨. ౫౨.
౨. పేముతో గంపవలె అల్లి మీఁదఁ దోలు కప్పి కట్టి రేవుల దాఁటుటకు పయోగించు సాధన విశేషము
సీ పుట్టి నావలగోలు నాఁగోల మలరు
చుండు. ఆం. భా. ౧. ౧౫౮.
గీ. ఈఁదుకాయ్యలు తెప్పలు నీఁదుకాయ,
లదర లరిగోళ్లు పడవలు తరులు పుట్లు,
చేపదవ లోడ లాదిగాఁ జెలఁగువట్టి, యంబు
తరణంబులకు చెల్ల నధిపుఁ దతఁడు.
హంస. ౪. ౧౯౨.
చ. మజనజశైకభూమణము కూరత దుర్జనదూష
ణంబు నద్వ్యాజవిబుధాశ్రితప్రకతి తేదుకఁ
బ్రోపును రాజ్య చిహ్న కాక జలమహాబ్ధి
మేకమునఁ గట్టినపట్టము విజనంబు భూ,
భుజాలక కాక యిన్నియును బుట్టికకైనను
లేవ చూడఁగాన్. కు. సం. ౧౦. ౫౭౪.

పుట్టిముంచు=చెఱచు, ధ్వంసము చేయు.
క. మట్టోకటి కలదె నీకుం, దొట్టినమదమునఁ
దపోధనుఁ బరాకరునిగా, పట్టిటఁబుట్టి
ముంపకె, కట్టా కందర్ప కుసుమకాండ
ములవడిన్. కళ. ౩. ౧౧౪.
పంచచామరము ...గాఢప్పు కూర్మి కట్టి ముట్టి
కానిపుట్టి ముంచెగట్టులన్.
రామా. ౮. ౫౫.

పుట్టిమునుఁగు—చెడు,ధ్వంసమగు.

చ. వదలక కృష్ణరాయకరవాలమునం దసుధార నీట నభ్యుదయము నొంది శాత్రవులపుట్టి మునుంగగ... మను. ౧. ౪౧.

(వ్యవ.) అంతపుట్టి మునిఁగినప్పుడు చూతములే.

(...) ఏమిపుట్టి మునిగినదని నీవిటుల పఱుగెత్తుకొని వచ్చితావు.

జః పుట్టిమునుక, పుట్టివాఁడు

పుట్టి². వి ౧. ధాన్యమాన విశేషము

(ఈ పరిమాణము మండలభేదమునుబట్టి మాఱుచుండును.

బుట్టెపుట్టి, తూర్పుపుట్టి ౨౦ కుంచములు.

పల్లెపుట్టి=౭౦ కుంచములు.

మలకపుట్టి=౨౦౦. కుంచములు

పత్త్రములలో దీనికి గుఱుతు "ఖ", ఖండి యొక్క లుప్తరూపము (క్రా)

గీ. తల్లిచను బాలు గ్రుక్కెఁడు తక్కువయిన,
పుట్టెఁడును బొక్కరూ పను భూమిఁ బరగు,
నాడువు బొం కయ్యె...
హరి. పూ. ౫. ౨౩౫.

గీ. చెట్టుకొని కొల్చి పోఁతకుఁ బుట్టెఁ దమ్మ,
శ్రీ రఘుస్వామి రాజ్యంబు సేయునపుడు.
ఉ. రా. ౮. ౧౪౧.

వ .చేతిబాయ(క) కూంతురు జయమయిందులయు మినీశ్వర మహాదేవరసన్నిధానమున నుత్తరాయన సంక్రాంతి నిమిత్తమునం బెట్టించ్చిన కులోత్తుంగచోడ శక్రమునకుం బ్రోలు పాట్టి కుంకటూరి దక్షణామున చెఱువు దక్షణామున ముప్పదిపుట్ల విత్తుపట్లు సర్వాకర పరిహారముగా శ్రీచోడ (గ)ంగ్గదేవరిచ్చి. ద. శా. ౧౦౧౫.

౨. భూమాన విశేషము.

వ...గొల్లపల్లి తూర్పున పీలమదేవి...యివప రతాయుక్తోట జొలపకపుట్టి... ద. శా. ౧౦౧౬.

౩. తులామాన విశేషము. ఇరువది మణుగుల యెత్తు.

ఉదా: పుట్టెఁడుబెల్లము, పుట్టెఁడు పొగాకు. మొ.

పుట్టించు. స. క్రి (√. పుట్టు) ౧. కను, జనింపఁజేయు.

వ అ దీర్ఘతమునందును దానివలనఁ గాక్షీవదాదుల నేకాదశపుత్త్రులం బుట్టించిన.. భార. ఆది. ౪. ౨౩౪.

సీ .అతఁడు సర్వాకర్తృనిఁ బుట్టించె ననరణ్యభూపతి యతనినుతుఁడు.
హరి. పూ ౨. ౮౨.

౨ సృజించు, నిర్మించు

సీ అన్యోన్యవ్యథనకాంక్షులై పోరు ధరణీశులకు నెల్ల నాదశాదకును సైల, దుర్గంబులను వనదుర్గంబులను జలదుర్గంబులను మహీదుర్గములను, బుట్టించి... వి. పు ౧. ౧౦౦.

గీ బ్రహ్మ పుట్టించు మనుచు నారాయణుండు,
హరుఁడు హరియించు భువనంబు లవసర
మున కాశీ ౩. ౪౪.

౩ కలిగించు, ఒదవించు.

గీ ఇంపుఁ బుట్టించుఁగాక మీ యుద్ధతకును.
నైష. ౫. ౮౨.

వ...బదలికలు పుట్టించుచు ..
ఉ. రా. ౩. ౨౪౬.

౪ కల్పించు, కల్పనముచేయు.

సీ...ప్రబంధములు క్రొత్తలు పుట్టించుకొని లిఖింప. విక్ర. ౧. ౨౦.

(వ్యవ) వాఁడు నామీఁద లేనిపోనిమాటలు పుట్టించి చెప్పెవాఁడు

జః ప్రసంగమునకుఁ దెచ్చు.

వ. పాండవపక్షంబువారల తారతమ్యంబులు వినువాఁడై యమ్మాట పుట్టించిన వతనికి భీష్ముఁ డిట్లనియె.
భార. ఉద్యో. ౪. ౨౧౨.

పుట్టిక=పుటిక.

చ. పొగడలు దూసి పుట్టికలఁ బోసి రసాలయు
పద్రసాలభృం, జిగురులు డాసి ..
విహం. ౨. ౨౭.

ఉ. భూవరముఖ్యసన్నిధిఁ బోరుదు మామిడి
పండ్లపుట్టికల్, పొవఁగ
కళా. ౬. ౧౫౭. ఆం. భా. ౨ ౨౪౦

—బద్దలపుట్టిక=అబద్ధములగంపు; మిక్కిలి యసత్యమాడువాడు

ఉ. పైనపుదట్టి గట్టుకొని బద్దలపుట్టిక వెంట
రాఁగ రాఁపానిప పాని నవ్వువెలజవ్వని
రాఁ గని యొక్కసాని యూఁసాని మిటారి
నీకు దొరసానికి నీ దన చెల్ల దంచు భూ,
జాని పటానిగా యవక జిక్కి వెసం దిగి
కొమ్మ కొమ్మనెఁ. రా. వి. ౨. ౫౯.

—బోనపుట్టిక=అన్నపుబుట్ట

చ అమరులబోన పుట్టిక సహస్రమయూఖుని
కోడుకోడె సంతమసముచేయువిత్తు కుముదం
బుల చక్కిలిగింత .. పారి. ౨ ౪౦

పుట్టినయిల్లు=పుట్టినిల్లు, పుట్టిల్లు. వి ఔ
(పుట్టిన+ఇల్లు)

౧. ఆడువారి జన్మవంశము.

సీ. ఈకీతిఁ బుట్టినయింటికిఁ జొచ్చినయింటికి
వెప్పుదం వెలుబులుంబు. వరాహ. ౬ ౩

౨. జన్మగృహము, జనకగృహము.

క. కదంబలవంతుం డైనను, బుధమిని బ్రాయం
పుటాలఁ బుట్టిన యింటన్, దద పుంద
నిచ్చె కేనియుఁ, బదయుఁగ నంగడికిఁ దావె
సొపుట సుమతీ. సు. ౪. ౨౯

పుట్టినిల్లు (లు)=పుట్టినయిల్లు, పుట్టిల్లు.
(జనకగృహము.)

ఆ. పుట్టినింటి కేను బోయి యొక్కించుక,
యూఁడిల్లి వత్తు .. పారి. భా. ౧. ౧౮౦.
(జనన కారణము)

వ. అపుణ్యవంశంబు కంసాసురధ్వంసిచరణ
పల్లవంబు దనకుఁ బుట్టినిల్లు గావున కారణ
గుణ సంక్రమంబునఁ బోలె చాతురతోపుర
చ్ఛత్రధరుః ఖడ్గాది చిహ్నోపశోభితం బై.
భీమ. ౧. ౩౧.

(నెలవు, స్థానము.)

ఉ. నెట్టన నాపగాసుతుఁడు నేలకు బ్రాలె
నవంగ విన్న నా, కిట్టిఁడిపీను లేమి విను
కాఁటియ కౌర్వవు దుర్వినీతికిఁ, బుట్టిన
యిల్లు నై వినాశపోవఁగ వచ్చునె యింక
నాకు... భార. భీష్మ. ౧. ౬౫.

క...ఇది పుట్టినయిల్లు సిరులకెల్లఁదలంపన్.
కళా. ౨. ౧౧౮.

సీ. ఏము ప్రముచ్చులమె యూహింప బ్రముచ్చుఁ
దనాలపుట్టినయిండ్లు మీకొంల్లై కాక.
ప్రభా. ౧. ౧౦౭.

పుట్టిమునుక. వి. (√పుట్టి1) నష్టము, చెఱుపు.
(వ్యవ)వాఁడాపని చేసినయెడల నీకు వచ్చి
పుట్టిమునక ఏమి?

పుట్టిల్లు=పుట్టినయిల్లు, పుట్టినిల్లు.
(జనకగృహము)

సీ. సిరికిఁ బుట్టింటి వెచ్చెలు కాట మనవికి
డాకి నా మకరకుండలము లమర.
అము. ౪. ౧౧.

పుట్టివాఁడు. విణ (√పుట్టి1) పుట్టినదపువాఁడు, నావికుఁడు.

గీ. పుట్టివాని కొక్కరునిఁ దాఁ బొందుచేసి
వారి నదటఁ గాపేరివారియందు, ముంచు
టకు మున్నుగా నియమించిరొక్క, వాఁడు
కావీల కిట్టను నయము మీఱ.
పరమ. ౫. ౪౯.

పుట్టు. అ. క్రి. (క. పుట్టు.) ౧. జన్మించు, జననమొందు.

గీ. మన్మథు పుట్టుట యిది కదుఁజోద్య
మ్ము. భార. ఆది 3 ౧౭౦.

ఉ. పుట్టఁగఁ బుట్టఁగాఁ దునిమెఁ బుత్రుల
దేవకి గన్నయందఱం, గట్టిఁడి పాపజాతి
యగుకంసుఁడు... హరి. పూ. ౫. ౧౩౯

౨. మొలచు, అంకురించు.

గీ. చంద్రగుప్తుండు గావించె సరసగోష్ఠి,వట్టి
మ్రాఁకులఁ జివురులు పుట్టునట్టు.
విక్ర. ౧. ౧౧౨.

సీ. పుట్టె వల్మీకంబు పాదలు పాదశ.
కాశీ. ౫. ౧౨౩.

౩. కలుగు, సంభవించు.

క తగతరమ ప్రజలఁ దునిమెదు,వరునప్పటి
యుత్తికోలునకు సురవిద్యాధర ఖేచరులును
భీతిం, బొరసిరి తమదెసకు నేమి పుట్టునో
యనుచున్ భార. విరా. ౫ ౬౪.

గీ భక్తి దివిజాలచిత్తంబు పట్ట కున్న,నంతరా
యంబు పుట్టుఁ గార్యముల కల్ల
సైప. ౪. ౭౫.

౪. దొరకు, లభించు.

గీ. పులుఁగు పూరెడు ప్రియపడి పొలములందు,
మొలఁగి వెదకినఁ బుట్టదు మెతుకు లరఁగ.
హరి. పూ. ౬. ౫.

చ నముచినిషూదనాదులు మనంబున నొందిరి
ఖేదమోదముల్,ఖము గుడువంగ నోగిరముఁ
గట్టఁగఁ బుట్టమూఁ బుట్ట కుండుటన్.
హర. ౬. ౩౧. కుక. ౨. ౫౧౧.

౫. గోచరమగు, కనఁబడు.

శా .దివ్యప్రభా,దట్టం బొక్కటి పుట్టెఁ గట్టె
దుర సంధ్యాలక్ష్మికిం బుట్టమై.
వసు. ౪. ౫౫.

౬. ఏర్పడు.

ఉ...వెజ్జము పుట్టెఁ దమ్ముపూఁబొట్టములోనఁ
గానిదొంద కూరలు జాకముఁ జేరఁబోవఁ
గాఁ,బుట్టుట యెట్లు త్రోవ పరిపూర్ణదినే
శ్వరమండలంబునన్. దశా. ౧ ౭౩.

వి.—పుట్టుక ౧ జన్మము. ఉద్భవము.

ఉ. ఇట్టిపదంబు గాంచి పరమేశ్వరునిం గృతి
నాథుఁ జేసి యే,పట్టునఁ బూజ్యమూర్తి
యగుభారతసంహితఁ జెప్పఁ గంటి నా,పుట్టు
కృతార్థతం బొరసెఁ బుణ్యచరిత్రుఁడ నైతి
నవ్విభుం, గట్టెదఁ బట్ట మప్రతిమకారుణి
కత్వమహావిభూతికిన్
భార విరా. ౧. ౨౩.

సీ వలవంత లిఖువు కాంతలపుట్టు దూషించు
కారణంబులతోంటికథలు తెలుప.
ఆము ౫ ౬౦
ఆం. భా. ౧. ౧౦౦

౨. మొలక, అంకురము.

సీ సకలదైవతబుభుక్షాపూర్తి కవ్వాఁడు పుట్టు
గానని మేనిమెట్టపంట మనుచ ౧ ౧౭.

౩ (గ్రహాదుల) ఉదయము, పొడుపు.

శా...అప్పట్టునం,బుట్టుంగెంపున నింపు మీఱు
రవిపెంపుం బెంపి దట్టంపుకెం,బట్టుంబుట్టము
రంగు నింగిరమ కాపాదించుదివ్యప్రభా,
దట్టం బొక్కటి పుట్టెఁ గట్టెదుర సంధ్యా
లక్ష్మికిం జొట్టమై. వసు ౪ ౫౫.

—పుట్టుకర్ములు = పుట్టినదిమొదలు కర్మములే
ప్రధానములని సిద్ధాంతించి చేయువారు
(పూర్వమీమాంసకులు)

ద్వి. కారు లేఁటికిఁ బుట్టుకర్ము లైనట్టి,మీర
లీయర్థ మెమ్మెయి నెఱుంగుదురు.
ద్వి పరమ. ౫. ౩౫౭.

—పుట్టుముని = పుట్టినదిమొదలుగా లౌకిక
ప్రవృత్తులందు విరక్తికలవాఁడు.

ద్వి. తనుఁజొలుపుత్రరత్నముఁ బ్రసాదింతు,
ననఁగ నమ్మితిఁ గాని యున్న యీపుట్టు
ముని నైననిన్ను నిమ్ముల నిచ్చుకొలఁగ.
ద్వి. పరమ. ౩. ౧౫౩.

జః పుట్టంధుఁడు, పుట్టించు, పుట్టినయిల్లు, పుట్టినిల్లు, పుట్టిల్లు, పుట్టుఁగల్లరి, పుట్టుఁగవచము, పుట్టుఁజీకు, పుట్టుక, పుట్టుగట్టు, పుట్టుగుగట్టు, పుట్టుగొడ్డు, పుట్టుగొడ్రాలు, పుట్టుగ్రుడ్డి, పుట్టుగ్రుడ్డు, పుట్టుచెయువు, పుట్టుపాప, పుట్టుబడి, పుట్టుబోగి, పుట్టుభోగి, పుట్టుమచ్చ, పుట్టుమాఁగ, పుట్టువ, పుట్టువడుగు, పుట్టువు, పుట్టువుకట్టు, పుట్టువెట్టి, పుట్టిల్లు.

పుట్టుఁగల్లరి. విణ. (√పుట్టు) పుట్టినది మొదలుకొని కల్ల లాడువాఁడు, ఆజన్మానృతవాది.

గీ. పుట్టుఁగల్లరిదైన పాపములకు నెల్లదిట్టయై
లోకములచేతఁ దిట్టువడిన కట్టఁడికి నిట్టికష్టం
బుగా నొనర్చె,తగ విధాతృఁడు చతురుఁడై
నెగడఁ డేఁడు. భార. అర. ౫. ౪౦౫

పుట్టుఁగవచము. వి. (పుట్టు+కవచము.) పుట్టుకతోడి కలిగినకవచము,సహజకవచము.

చ. సలలితమైనపుట్టుఁగవచంబు నిసర్గజమైన
కుండలం,బులయుగళంబు నొప్పఁగ సుపు
త్త్రుఁడు కర్ణుఁడు పుట్టె...
భార ఆది ౫. ౨౨.

పుట్టుఁజీకు. విణ. (పుట్టు+చీకు) పుట్టుక మొదలు గ్రుడ్డియైనవాఁడు, జనుసాంధుఁడు, జనుసాంధము, గ్రుడ్డియైనది.

ఆ. పుట్టుఁజీకు వృద్ధుఁ బూతిగంధానను, వేద
జడునిఁ బొంద వెలఁది రోసి.
భార. ఆది. ౪. ౨౩౩.

ఉ. తప్పొనె చేటు వారలకు దైవముకన్నులు
పుట్టుఁజీకులే. కేయూర. ౩. ౩౩౦

పుట్టుక=పుట్టు,పుట్టువు. వి. (√పుట్టు) స్వార్థమందు క ప్రత్యయము, అని. శ. ర. క. పుట్టుహా. (జన్మము)

ఉ...ఈసమీరపుత్త్రుండు మహాత్ముఁ డా
కడ తొల్లిటిపుట్టుక సేతుపాదరుహంబు దీటఁ
దంచుఁ గొండలు బుధుల్ గణింతుం
దురు... ఉ. రా. ౫. ౬౩.
(ఉదయము,పొడుపు.)

సీ. సకలదైవతబుధస్థానమూర్తి కెవ్వానిపుట్టు
కామని రేని పెట్టపంట. అము. ౧. ౧౯

పుట్టుగట్టు=పుట్టుగుగట్టు.

ఆ పుట్టుగట్టుపతిని బొడమునమ్మ లవిందు,
కిరణి... యయా. ౩ ౧౪౧.

పుట్టుగుగట్టు=పుట్టుగట్టు. వి (పుట్టుగు+గట్టు.) పొడుపుఁగొండ,ఉదయపర్వతము.

చ వలపుల నోఁడు సేయుచోదువం బడ కింతియు
రాజు మీఁఱ లోఁనలరుచుఁ జూడ వచ్చె నన
నంతటఁ బుట్టుగుగట్టుమీఁదటన్, దలిరి
వలిర్పఁ దామరలదేవర దోఁచిన
యయా. ౫. ౧౫౧.

పుట్టుగొడ్డు. విణ. (పుట్టు+గొడ్డు) పుట్టుకనుండియు గొడ్డుతనముకలది,కేవలవంధ్య. (శ. ర.)

పుట్టుగొడ్రాలు. వి. స్త్రీ. (పుట్టు+గొడ్రాలు) పట్టిగొడ్రాలు,కేవలవంధ్యయగుస్త్రీ.

ద్వి పుట్టుగొడ్రాలిని బురవీథినడుమఁ, బట్టి
యీడ్చుచు రద్దుపద్దుచేయఁగను.
ద్వి. శ. పా. ౩. ౧౨౫. పం.

పుట్టుగ్రుడ్డి. విణ. (పుట్టు + గ్రుడ్డి.) పుట్టుక మొదలు గ్రుడ్డియైనవాఁడు,జాత్యంధుఁడు.

మ. కవిరాజాగ్రణి పుట్టుగ్రుడ్డనుచు నీకంజా
క్షికిం జెప్పి రయా,కవీశ మీరుకళ పద్మగాత్రి
యని చెప్పం దెల్పి... బిల్హ. ౧. ౧౧౨.

సీ. ఇలఁబుట్టుగ్రుడ్డన హితవర్యశ్రీతి...
పాం. ౩. ౧౩౪

పుట్టుగ్రుడ్డు. విశే. (పుట్టు+గ్రుడ్డు) గ్రుడ్డిగాఁ బుట్టినది. (పక్షి)

సీ. పుట్టుగ్రు డ్డైనసిబూమెఱతేజికిఁ దగిలెడుహా
విసితప్రతీతి. కేం. పంచ. ౪. ౧౨౧.

సీ. అలరారుటెగి దేఱువలదోరంబులఁ బుట్టుగ్రు
డ్డని పల్కుఁ బోలఁతికసులు.
హంస. ౫. ౨౧౦.

పుట్టుచె(య్యు)యువు. వి. (పుట్టు+చెయువు) పుట్టినప్పుడుచేయు సంస్కారము, జాతకర్మము. (శ. ర.)

పుట్టుపాప. విశే. ౧. పుట్టువునందే సర్వశరీరమందుఁ బ్రుంగుడు కలవాఁడు, పుట్టుకతోడనే శ్వేతరోగముకలవాఁడు. (బ్రౌ. చి. ని. శ ర.)

౨. పుట్టినప్పటినుండియు ధర్మసాఖ్య మెఱుఁ
గక పసిపాపవలె నుండునది,అసాధ,

సీ. అలిగి రొంతటిరాజాసాంద్రమైనను బట్టి పుట్టు
పాపలఁ జేయురట్టుకత్తె. క్రీడా. ౧౨౯.

(కెల్లారిమండలములో నిది రొంకతిట్టుగా వాడుదురు)

పుట్టుబడి. వి (√పుట్టు) పుట్టుక, ఉత్పత్తి (శ. ర బ్రౌ.)

పుట్టుబోగి=పుట్టుభోగి. విశే (√పుట్టు) పుట్టినది మొదలుకొని భోగము లనుభవించువాఁడు.

క. ఇది పుట్టుబోగి దీనికిఁ,గొదవ యేమియు లేక
యుండఁ గూర్పుకరమ్ము.
యయా. ౪ ౧౩౪.

పుట్టుభోగి=పుట్టుబోగి. వి. విశే. (√పుట్టు) పుట్టినదాదిభోగములనుభవించువాఁడు.

ఉ. బాలుర పుట్టుభోగులు నృపాలకమాధవు
లెందరేఁగుచేఁ, దూలినవారు...
చంద్ర. ౩. ౨౩.

ద్వి. నందనుండును నీవు జాతియు నెరలఁ, బొంద
పోవరు పుట్టుభోగులు విదారు.
ద్వి. హరిశ్చ. పూ. ౧౯౦౭. పం.

పుట్టుమచ్చ. వి. (పుట్టు + మచ్చ) పుట్టినప్పటి నుండియు దేహమునందుండెడి నల్లనిమచ్చ,తిలకాలకము. (శ. ర.)

పుట్టుమూఁగ. విశే (√పుట్టు) పుట్టుకనుండియు మూఁగయైనవాఁడు,మూఁగయైనది.

సీ పుట్టుమూఁగను తమ్మిపుట్టుగాఁ గైసేసి పగఁ
గు ప్రసాదవైభవమువాఁడు. భాను. ౧. ౩.

పుట్టువ=పుట్టువు. వి. (√పుట్టు) జన్మము.

ఆ. పుట్టుపుట్టువయనఁ బొఱుచు జన్మము ..
అం. భా. ౧. ౧౦౦.

పుట్టువడుగు. వి. (పుట్టు+వడుఁగు) ౧ పుట్టుకనుండియు బ్రహ్మచారిగా నుండువాఁడు,ఆజన్మబ్రహ్మచారి (శ. ర)

౨. విష్ణువు,హరి.

గీ... పుట్టు,వడుగుకామర పొక్కిలివాఁడు పసిఁ
డి,వలువవాల్పన హరిపేరులు...
సాం ని. దేవ. ౪.

పుట్టువు(గు)=పుట్టు,పుట్టుక,పుట్టువ. వి (√పుట్టు) జన్మము.

క .ఇటపుట్టువుగాకుండెడు సత్క్రమ,మవ్బ్రా
హ్మణులమునం దయరొయ్యెడుబాయక.
భార అర. ౧. ౨౬౪.

ఉ పుట్టుగచెట్టుకన్న లవఁబోసిన విత్తులు కాంతి
ము స్తకల్, ముట్టెయతోడి జీవములు...
కవిక. ౫. ౧౨౦.

ఉ. ఏఁ,బోరచియాఁడు బుట్టువునఁబుట్టి నిరర్థక
జీవనైతి సం,సారసుఖావహంబయిన సత్పుత్ర
జన్మముఁ గానఁబోలమిన్.
భార. ఆది. ౫. ౧౨౯.

జన్మసంబంధము.

ఉ. ఇక్కువ బిట్టుకట్ట కలికిచన్నుల మిట్టిపడ నేమి
పుట్టువొ, చక్కెరదీవికా వనిత సన్నపు
పొందిక నేమి వాదియో... కుచల. ౩. ౩౩

ఉదయము.

చూ. పుట్టుగుగట్టు

పుట్టువుకట్టు. వి (పుట్టువు + కట్టు) భవబంధము, సంసారమనెడి బంధము

రగడ ప్రాఁతమిన్నక్కొనల్ గనుంగొని బల్మి
పుట్టువుకట్టులూడిచి అచ్చ రా. యు ౨౪.

పుట్టువెట్టి. విశే. (√పుట్టు) పుట్టినప్పటినుండియు వెట్టియైనవాఁడు,వెట్టీడు (శ ర)

పుట్టెము. వి గుబురు,జొంపము

ద్వి మట్టమై తలిరుజొంపములలో నొక్క,
పుట్టెమైలో నొండపాద వడకుండఁ, దలి
రించి. ద్వి పరిమ ౪. ౨౫౦.

పుట్టినిల్లు. వి దే (పుట్టిన + ఇల్లు, వృత్తినివర్గ
లోపము చి ని శ. ౯ పుట్టిల్లని ఇంకను విచా
ర్యము.) పుట్టిల్లు

సీ. అరిదిదీవులమేలు నవఘళింపఁగఁ జాలుచలిత
కాంచీదామజఘనసీమ,గలిగి పుట్టినింటి
చిన్నెలఁ జెలఁగునట్టికలశవారాశిపట్టి...
ఘటికా. ౧. ౨.

గీ మూఁడుమూర్తులపుట్టినిల్లు మొదలివేలుపు
భాగి ౭ ౧౫౪.

(శ ర. పా పుట్టిల్లు ముద్రి. పా)

పుడమి. వి (సం పృథివీ, ప్రా పుడవీ క పొ
డవి. త. పుడవి) ౧ భూలోకము

సీ. అరఁదు గ్రమ్మఱ వాకొఁ దాఁగ మగుపారి
జాతంబు పుడమి కేతెంచఁ దెచ్చె
పారి. ౧ ౩౬.

గీ. ఎండ గుడి గ్రుంగువారికి నంది పిండివడియ
మనుప క్కొఱుంగదే పుడమిలోన.
విక్ర. ౨. ౨౩౭.

గీ. పుడమిలోపల మిథిల నాఁ బ్రోలు వెలయు.
నీలా. ౧. ౨౬.

౨. నేల,భూభాగము.

గీ. పుడమి తిలకంబులన్యాయమున వెలుంగ.
మనుచ. ౨. ౪.

ఆ పుడమి నేల యనిన భూవాచకం బగు...
ఆం. భా ౨. ౩.
పూర ౨. ౨౦.

౩ రాష్ట్రము, ప్రజలతోఁగూడిన దేశము.

ఉ పుడమియు రాజ్యము బంధుల,విడిచి ..
భార. అర ౨. ౩.

క. ఒడఁబడి మాకు వారికిఁ,బుడమి సగము
గాఁగఁ జేసి పొంది పొసఁగి యుం,డెడునట్టి
తెఱఁగు సేయుట... భార. ఉద్యో. ౩. ౪౭.
భార. ఉద్యో. ౩. ౪౧

జ పుడమికాన్పు, పుడమికాపరి, పుడమికాలువు, పుడమిదయ్యము, పుడమిగొర, పుడమిపట్టి, పుడమిబొట్టియ, పుడమిమగడు, పుడమిమోపరి, పుడమిఱేఁడు, పుడమివేల్పు

పుడమికా(నుపు)న్పు. వి (పుడమి + కానుపు)

౧ భూపుత్రి,సీత

ఆ పుడమికాన్పుమగనిఁ బొగడుచు నవు డాతు,
టెంకిప్రోడ యొందు నేని జనిరి.
అచ్చరా బాల. ౧౬౪

౨ భూజము,వృక్షము.

గీ. పొదివిచిగురును వలిగుబ్బ పూవుగుత్తి, లక్క
జపుఁబల్కులకనియ లరిదిలు, గంటు
తుమ్మెదగిమ్ముసు గలిగి రూపు, పుడమి
కానుపుఁ జేకొమ్మఁ బొగడఁ దరమె.
అచ్చ రా. బాల. ౧౪౦.

ఇష్టే. పుడమిపుట్టుగు.

గీ పుడమిపుట్టుగు లతలాన పూతఁ బోఁడి,
కొమ్మ పైఁబోడు మీఁద భూజమ్ములార,

తోడు నీడయు నగుచుఁ గాపాడుఁ దరని,
యభిమతైకఫలావాప్తి యగు నిజంబు.
రామా. ౫. ౨౪౪.

పుడమికావరి. వి (పుడమి+కాపరి) భూపాలుఁడు, రాజు.

గీ. పుడమికాపరిమేల్బంతి కదలి దాఁటె.
అచ్చ. రా. యు. ౯౧

పుడమితా(దా)లుపు(ల్పు). వి. (పుడమి+తాలుపు) భూభృత్తు, రాజు

తే కలఁకఁ జూపక క్రంతలు గనక చిత్తములఁ
బొరలు పెనుబాములవెంగి నలుగక, వేల్పు
దొరకైన వెలవక వెలయువచటి, పుడమి
దాలుపుగమిపెచ్చు పొగడ నరిది
అచ్చ రా బాల. ౪౦

౨. భూధరము, గట్టు.

వ. అప్పు డప్పుడమితాల్పనల్పకల్లోలినీవల్లభసముల్లంఘనదృఢతరనిహితమానుమచ్చరణతలపీడనంబు సైరింప నక్షమం బై.
చం. రా. ౪ ౩.

వ. పుడమితాల్పులకు నేలికవు గమ్మని.
దశా. ౫ ౧౧౫.

౩. శేషుఁడు.

సీ. పుడమిదాలుపు లయ్యుఁ బడగదాల్పన్నియు
మేటిసింగము లయ్యు మెకము లెల్ల
అచ్చ. రా అయో. ౨౦.

సీ. పుడమిదాలుపుఁజేయిపడగ లల్లాడంగ వడి
మెట్టు ..

గీ...వరాహమూర్తి. రామ. ౩౬౪.

పుడమిదయ్యము=పుడమివేల్పు. వి. (పుడమి+దయ్యము.) భూదేవుఁడు, బ్రాహ్మణుఁడు.

క. బవరమున నీవు రమ్మని, తవిలిన మీవంటి
పుడమిదయ్యంబులతో, దివిరి పోరుదుఁ గా
నఁగాఁ దగ, నవ్వుకొ నెంతురాచమన్నియుల
కింకైనన్. అచ్చ. రా. బాల. ౨౦౪.

గీ. పుడమిదయ్యము రొండుండి కదలి వచ్చి,
తిటుల... నీలా. ౧. ౬౨.

పుడమిదొర=పుడమితేఁడు. వి. (పుడమి+దొర.) భూపతి, రాజు.

క పుడమిదొర నిర్నిమిత్తం, బడపఁగ నే నెట్టి
నయ్య యాకర్ముఁడు నా,రొడ నడచిన
నడుబడి యోర్వఁగ దల్పద విను మటంచుఁ
బలికె నభయుఁడై. చెన్న. ౩. ౪౨౪.

క. పుడమిదొరతపసులై విరా, రదవిఁ జని
యిపుడు పురికి నరుదెంచితి క్రీనడుచు...
హై ౧. ౭౪.

(పుడమిదొర తపసులు=రాజర్షులు.)

పుడమిపట్టి. వి (√పుడమి) ౧. భూపుత్రి, సీతాదేవి

గీ తపసిజాబిల్లి జవరాండ్రదండ నుండఁ,బుడమి
పట్టికి మరిఁ గోర్కి పుట్టు కతిఁగి, వేడ్క
నాకపర్ణశాల గావించి యచటఁ, గొలిచె
వారాహవింగంపుఁగొవమదోయి.
రామా. ౫. ౬౫.

వ కటిల్లతవశ నిలుచున్న పుడమిపట్టిక ట్టెదుటఁ
బుడమి బిట్టవిసి పటిల్లన బగిలిన
యప్పట్టున మహాబిలం బగునొక్క మహా
బిలంబు గనుపట్టె ఉ. రా ౭. ౯౪.

౨. భూపుత్రుఁడు, అంగారకుఁడు. ౩ నరకాసురుఁడు.

పుడమిపుఁడు. మి. వి. (√పుడమి, సం. పృథివీశః.) భూపుఁడు, రాజు.

చ. పుడమిపుఁడుం ధరాధ్యుఁడును భూరి
బలుండును శౌర్యవంతుఁడున్.
కు. సం. ౧౧. ౬౧౪.

పుడమిపుట్టు. వి. ౧ చెట్టు. ౨. సీత.

గీ. పుడమిపు ట్టగు లతమాన పూవుఁబోఁడి
కొమ్మ సైఁదోడు మీకు భూజమ్ములార,

తోడు సీతయు నసుఁడు నాపాదుఁ దరసి,
యఖిలశైలకలాపార్తి యగు నినుంబు.
రామా. ౫. ౨౪౪. శ. ర. పా.
పుడమిపుట్టువు. ముద్రి. పా.

పుడమిచొట్టియ. వి. (పుడమి + చొట్టియ) సీతాదేవి.

గీ. పుడమిచొట్టియ యత్తల కడరఁ బ్రొక్కి,
తోడికోడండ్ర సంగడిచేడియలను, వెనరు
దైవారఁ గౌఁగిటఁ జేనచి యన్ని, గట్టు
మత్తైదువులఁ దద్ద గారవించె.
అచ్చ. రా. యు ౫౭౪.

పుడమిమగఁడు. వి. (పుడమి + మగఁడు) భూనాథుఁడు, రాజు

చ. పుడమిమగండ నీవడువు పొం దయినన్
నిజకాంతచర్మమే, కదఁ దొగఁగోసినావొ
యది కర్గొనెదన్... చెన్న. ౪. ౮౪

పుడమిమోపరి. వి. (పుడమి + మోపరి) పుడమిదాల్పు, శేషుఁడు.

సీ. పుడమిమోపరి పాఁపఁదగగుంపుల సొంపు
విడి పెంపు ..మెఱుపు మెఱప.
సమీర ౩. ౯౭.

పుడమిఱేఁడు. వి (పుడమి + ఱేఁడు) భూపతి, రాజు.

ఉ. తెప్పలు వాల్పు కప్పుడమిఱేనిమనోహర
మూర్తి నిచ్చలుం, దప్పక చూచి
శైవ. ౧. ౭౫.

గీ. పొగడికలఁ జెందు నెపుడు నప్పుడమిఱేఁడు
నీలా ౧. ౪౨.

పుడమివేల్పు (లుపు). వి (పుడమి + వేల్పు) భూదేవుఁడు, బ్రాహ్మణుఁడు.

సీ. సీతల్లి లచ్చమ్మ చే సంతసిల నోరములు
పెట్టఁ బుడమివేల్పులకు నెల్ల.
అచ్చ. రా. బాల. ౧౫.

గీ. ఇప్పు డమితాగ్రహాంబుధి సేనకేని, యిప్పు
డమివేల్పుగోలమువా రిందరేల, పెలి గిలి
యటంచు నున్నార లిష్టపాదు, పెలిఁ
బ్రకాశింపు నావుది వెలసినట్లు.
పరమ. ౨. ౧౩౬.

(ఇప్పుడమివేల్పుకోలమువారు = ఈ బ్రాహ్మణవంశమువారు)

పుడమీశుఁడు. మి. వి (√ పుడమి) సం పృథివీశః రాజు, పుడమిపుఁడు.

ద్వి. పుడమీశ వీరధనంబునకుఁ జే పాఁప.
బస. పు. ౩. ౨౪. పం.

క. పుడమీశ సత్యవాక్యము, నడపుము...
సకల ౨ ఆ.

ఇట్లు. పుడమీశ్వరుఁడు. (శ. ర.)

పుడి(ణి)కరించె. స. క్రి (√ పుడుఁకు) ౧. కొంచెముగా ఇచ్చు; ఇచ్చు ౨ (సన్నిపాతదోషముచే బ్రేళ్లకొనలతో వస్త్రాదులను) పీఁకుకొను. (శ. ర.)

జ పుడికిరింత.

పుడి(ణి)కిరింత. వి (√ పుడికిరించె) పుడికిరించుట, కొంచెముగా ఇచ్చుట; తుచ్ఛదానము.

సీ ..దాన మాఁ బాగము పెట్టొనఁ గీగి యీావి.
గీ పుడికిరింత పుడిగ తేగము పుడుఁ కనఁగ.
ఆం. భా. ౨. ౧౮౨.

పుడి(ణి)కిలి. వి. (√ పుడుకు) (అయిదు బ్రేళ్లతో) గ్రహించుట, తీసికొనుట.

క. మానక నిను దూషించుచు, మానిని నిను
ముద్దొఁ జేసి మన్నగొనంగా, నానాటికి
నానీచుల,చే నది యంతయుఁ బోవుఁ జెడి
పుడికిళ్లన్. భోజరా. ౩. ౯౦

సీ. మలపించి రొల్ల నిమర్మంబు అంటుచోఁ
బుడికిళ్ల నెలవులు పుడికెనైచి.
కవిక. ౩. ౨౨౨.

బ. బాలక్రీడా విశేషము.

గీ. మఱియుఁ బుడిసిళ్లు పెందలుగా మనసువచ్చు,
నాట లన్నియుఁ దోడితోయ్యలలఁ గూడి,
పడుచుతనమున జేడుకఁ బడుచు వాడు.
దశా. ౭ ౭౧.

సీ. బొమ్మల పెండ్లిండ్లు బువ్వపుఁబంతులు పుడి
సిళ్లు చెట్టుకొమ్మ బొమ్మరిండ్లు, గుజగుజరేకులు
గొబ్బిళ్లు సిగీగ బుడిసిళ్లు. హంస. ౫. ౧౫౫.

పుడిగ=పుడుకు. వి దానము, ఈవి

సీ ..దానవా...గీ. పుడికిరింతపుడిగ లేగముపుడు
కవఁగ. . అం. భా. ౨. ౧౪౨.

పుడిసిలి. వి జో (బ. పుడిసిలులు, పుడిసిళులు, పుడిసిళ్లు.) ప్రేళ్లువంచి దొప్పవలె కుదియఁ బెట్టిన అఱచేయి, చులుకము.

ద్వి. పిడికిట నడఁగునే పేర్చుకాలాగ్ని, పుడిసిట
నడఁగునే పొంగారుజలధి.
రం. రా. యు. ౨౯౩. పొ. ౨౯ పం.

సీ. ఈ జగజ్జాలంబు జఠోదరము చేసి చెల్లఁ
గ్రోలుదుఁ బుడిసిళ్లఁ బట్టి. ప్రబోధ. 3. 3౯.

సీ...బెట్టదఁచెఁ గాద, గీ. యతఁడు పుడిసెఁడు
నీరన... భార. అశ్వ. ౧. ౭౪.

గీ.. పుడిసిలి యన, భాపిలు నికుబ్జచతురంగుళీ
సమాఖ్య. అం. భా. ౨. ౧౪౦.

జ. పుడిసిలించు, పుడిసిరింత.

పుడిసిలించే. స. క్రి. (√పుడిసిలి.) పుడిసిటఁబట్టు.

చ...చండదిశాగజదండకాండముల్, విజయకునిం
వారిధుల్ పుడిసిలించుచు మందర మంగు
టంబునన్, జేయుముదానే...
భార. అర. ౨. ౧౦౪.

ఓ...లోచనాంతములు లేగుఁరింపఁ గోపంబు
చెనుట వర్షింప హస్తమున వియద్గంగనలి
లంబు పుడిసిలించి, నరాహా. ౧౦. ౬౫.

జ: పుడిసిలింత.

పుడిసిలింత. వి. (√పుడిసిలించే) పుడిసిలించుట, పుడిసిటఁబట్టుట. (శ. ర.)

పుడుఁకులు=పుఁబుఁకులు. వి. బ. శిశుక్రీ విశేషము.

వ పుడుఁకులు నడుకులు ..కాశీ. ౪. ౧౭౫.
(బుడుకులు...శ. ర. పా.)

పుడుక. వి. (√పుడుకు) ౧. తృణకాండము; సన్నని పుల్ల.

చ. కలహాము పెట్టికొంట పుడుకల్ నుఱు
మాడుట పెక్కు వాక్యముల్, పలుకుట. .
వెల్లలువలికే సిగొంటకుశలవ్యతిరిక్తము లెల్ల
వారికిన్. సిద్ధిశేష, 3. అ. (చి. ని.)

గీ...పుల్ల, పుడుక యనఁగను దృణకాండము
చను . అం. భా. ౨. ౪౭.

(అం భా. లోను కొన్నిముద్రితప్రతులలోను ఈపదము అన్యర్థ్యముగా నున్నను,వ్యుత్పత్తిని బట్టియు, చి ని. శ. ర. మతములనుబట్టియు ఉన్మర్థ్య మనుట యుక్తము.నిర్ధారకప్రయోగ ములు కాన రాలేదు.)

ఉదా. చీపురుపుడుక,పూరిపుడుక, వెం.)

౨ సమిధ,కట్టెపుల్ల.

గీ. అమరపతినందనుఁడు పాద పడఁగి చనిన,
ననురిమాయయు నుడివోయె వట్ల కాద్య,యదరి
దరికొని మండుతీవ్రానలంబు,పుడక లెడగల్గి
చినఁ బొనుఁగుపడదె. నిర్వ. ౬. ౧౧౦.

గీ. అగ్గి రవులించి యావాలు గుగ్గిలంబు,కడిపుడు
కలు కానుగుచిదుగులు...
ఆచ్చ. రా. యు. ౪౩౭.

3. పుల్లవలె నుండి పట్టుకొని త్రిప్పుట కుపయోగించురాట్నముయొక్క అవయవవిశేషము.

సీ. పుడుకఁ ద్రిప్పుదురయలబునఁ బ్రైఁట
జాఱుచో మినుకుగుబ్బలు తళుక్కని
రహింప. శుక. ౨. ౪౨౧.

—ముక్కుపుడక = స్త్రీ. నాసాభరణవిశేషము. (గ్రా. వా.)

—పుడకకుఁగొఱగాదు=ఒక పుడక పాటిదైన నుపయోగపడనిది.

క. పాదపుసు జక్కఁదనంబును,గడువల మైపట్టి
రొండలు గలిగియుఁ గలశ్వేతబుద్ధి యయ్యె
తేనియుఁ, బుడుకకుఁ గొఱగాదు వానిపుట్టు
వవేలా. వా. పంచ. ౨. ౨౭౬.

(వట్టి పనికిమాలినది. అని తాత్పర్యము.)

—పుడుకలు విఱుచు=కొండెములు చెప్పి మనసు విఱుచు.

కి. అని చెలి పుడుకలు విఱిచినఁ,గనుఁగొని యది
క్రొత్తగుమ్మ గావున మన సొగ్గిన నదియును
నే నొక్కనిఁ, గొని వచ్చెద నూరిబైటికొడికి ద
క్కి సుమీ. కుశ. ౧ ౪౪౨.

ద్వి. పుడుకలు విఱిచి రేపును మాపు వచ్చి
ద్వి. పరమ. ౩. ౨౭౦. పా. ౫. పం.

తనకొలఁదిపుడుక లేఱు=తనస్థితికిఁదగిన ప్రసంగము చేయు.

క. తలుసంటి దన్ను నెదిరిని, తెలుఁగఁడు దన
కొలఁదిపుడుక లేఱఁడు ..
కు. సం. ౪. ౬౮౦.

సా:—ప్రజ్ఞతో పుట్టినబుద్ధి పుడుకలతోఁ గాని పోదు=సహజమైనబుద్ధి చచ్చువఱకుండును.

పుడుకబావిలి. వి. (పుడుక + బావిలి.) స్త్రీ. కర్ణభూషావిశేషము. (శ. ర.)

పుడు(ఱు)కు. స. క్రి. ౧. (వాత్సల్యముచేతఁ గాని మోహముచేతఁ గాని చేతిమునివ్రేళ్లతో పట్టుకొను.

ద్వి. చిప్పకూఁకటి దువ్వి చెక్కిలి పుడికి,కప్పుక
దొక్కఁజేరదవు చింతించి.
రంగా. బాల. ౨౪. పా. ౯. పం.

సీ. కలికిరో యిమ్ముద్దాడఁ గౌఁగిట జేర్చునూఁకోఁడి
కుచములు పుడికిపుడికి.
భాగ. ౧౦. ఉ. ౬౯౨.

చ ..పిఱుందునఁ గే లమర్చుఁ జెక్కిలి పుణుకు
గజ్జఁ గవుంగిటను గీల్కొలుపున్ ...
యయా. ౫. ౧౨౫.

౨. పట్టు, పిసుకు.

వ. భూసురుం జేరి లోకరక్షణప్రశస్తం బైన
హస్తంబున నతనియడుగులు పుడుకుచు
మెల్లన నిట్లనియె. భాగ. ౧౦. పూ. ౧౬౯౭.

సీ. మెఱుఁగనంటులవంటిచిఱుఁదొడల్ పుడికిన
నంగంబు పులకించునట్టిపేళ. కుశ. ౧. ౨౧౧.

సీ నడుము పట్టెద నంచు సాధునిచిఱుతొడల్
పుడికిన ఛీ యనిపారలునవల.
హంస ౩ ౨౦౧.

౩. (క. పుడుకు) నిమురు,తడవు.

ద్వి మేలలు పుడుకుచు నిగిడినపగల,వాలుఁ
గన్నుల నీరు వఱదలై పాఱ
ద్వి. పారిజ. ఉ. ౧౭౪౪. పం

క. తొలితోడి మాయ శిష్యులఁ, దెలుపుచు గాత
ముఁడు నదికి దిగ్గన నరుగన్,జలకేళియుఁ
గొనఁ జీకటిఁ,బొలతుకయులు సొచ్చితేను
బుణుకఁగ నదియున్. పద్మ. ౩ ౩౧.

చ. కరమున రొమ్ము పుణ్కి శివుఁ గానక
తోఁచ గతానుఁడై ధరన్,దొరగినఁ గాంచి
భీతిలుచు... చెన్న. ౩. ౩౨౫.

౪. చిదుము,త్రుంచు.

క. ఏవేషము ధరియించిన,నావేషము ప్రా
పు నందమై యర్ధాంగ్రి,దేవుఁడు వెట్టఁగఁ బుడికిన,
భావంబున నుండు రూపు ప్రాయము
కలిమిన్. కాశీ. ౪. ౨౩౨.

సీ. కాకోదరస్వామికంఠనాళంబులు పుడు
కుడు మేలు కొక్కఁపూఁటలోన.
రాజ. ౭. ౨. ౫౪.

క. కలుషించి విరించిభుజ,మ్ములు ద్రొక్కి తదూ
ర్ధ్వశిరము పుడికిఁ గరరుహాం,చలమునఁ...
వరాహ. ౧౨. ౩.

౫. (సన్నిపాతరోగి వస్త్రాదులను వ్రేళ్లకొనలతో) పీకుకొను. (ఈయర్థమున ఆత్మనేపదరూపముతోనే యుండును)

ఉదా:—సంధియెత్తి వాఁడు ఒడలు పుడుకుకొనుచున్నాఁడు)

౬. కొంచెముగా గ్రహించు.

గీ పుట్ట లినుమంత లిడనిడఁ బొదలు పెరిఁగి,
పుడుకఁ బుడుకంగఁ గాటుక పోకఁ జూచి,
విత్తసముపార్జనవ్యయవృత్తులందుఁ, జిత్త
మిడికవర్తకునకుఁ జేటు గలదె
విక్ర. ౨ ౧౪౦.

౭. ఇచ్చు,దానముచేయు.

క. అడిగెడువారలు మునుమయి,పుడికెడువాఁ
డొకఁడు లేక పురపాల్పతయై,పడఁతులు
తలచై కులములు,సెడి యవ్యలు ప్రబలి
జగము శిథిలత నొందదా
హరి ఉ ౯ ౪౧

గీ భూమిసురులకు నింతైనఁ బుణుక నోప,బిడ్డ
లకుఁ బెట్టి యించుకైనఁ బెంప వలయు,
నెవ్వరైనను మనకు ము న్నిచ్చిరయ్య,యూ
రకేయుండు మింటిలో నోపవేని.
శేవ. ౧ ౯౪ దశకు ౫. ౧౪.

వి. ౧. ఈవి,దానము

సీ. దాన మూఁ బాగము పెట్టొసఁగిగి యీవి,
పుడుకురింత పుడిగ తేగము పుడు కనఁగ.
ఆం భా. ౨. ౧౪౨.

౨. కానుక,బహుమానము.

ఉ...మేల్మి,రతనముల దనర్చురవణమ్ములను బట్టుఁ
బట్టములను మిగులఁ బుడుకు లంది.
నీలా. ౨. ౫.

క. పుడుకలకొలు కప్పదు గడు,బిడియుడి యిడు
కొని కడిందిపేదబములతో,వడివడి వెలవెలఁ
దుల వెం,బడి వడకెంచిరి పొరిఁబొరిఁ
బ్రాయపుభోజాఁగుల్.
అచ్చ రా. అయో. ౧౪.

—పుడి(ణి)కిపుచ్చుకొను = పూర్ణముగా గ్రహించు

క ఇలవేఁడు కొనకశమద,కలనై పుణి పుణికి
పుచ్చుకొనిరి మురారీ. బహు. ౧ ౧౨౦.

సీ ఎగుబుజంబులవాఁడు మృగరాజమధ్యంబు
పుడికి పుచ్చుకొను సన్నడుమువాఁడు
విజ వి ౨ ౧౬౪.

(ఇట ఔపమ్యద్యోతకము)

చూ. పుడికిరించు, పుడికిరింత, పుడికిలి, పుడుక,
పుడుకబావిలి, పుడుకుఁగల్లు, పుడుకుఁజెట్టు,
పుడుకుఁదొడుకు, పుడుకుఁబసి, పుడుకుబాన,
పుడుకుమ్రాను.

పుడుకుఁగల్లు. వి (పుడుకు + కల్లు) ఈవుల రాయి,చింతామణి

గీ పుడుకుఁగల్లలజెట్టికై పాదమినట్టి,మెట్టవా
ల్పిట్టరాకొనిదిట్టకేల్పు,ద్రచ్చు లాడఁగూర్చి
మము నిచ్చఁ గాచుఁగాక
అచ్చ. రా. బాల. ౮.

పుడుకుఁజెట్టు. వి (పుడుకు+చెట్టు.) కోర్కుల నిచ్చుచెట్టు,కల్పవృక్షము.

సీ. చుట్టుఁగై దువుకోడు గట్టులరొకిమీనిఁ
బుడుకుదొడుకు మఱి పుడుకుఁజెట్టు.

గీ గబ్బు...రామభూభుజాని యశము.
రామ. ౨౧౩.

సీ. దుగతిగ కొంగములజగజెట్టితోఁబుట్టు పొగడు
వారల పట్టుపుడుకుఁజెట్టు.
అచ్చ. రా. బాల ౪.

పుదుకుఁదోడుకు. వి. (పుదుకు + తోడుకు.) కామధేనువు.

ఆ. పిన్నకోరియకము వెన్నకేశాకాళి, విన్న
వారెఁబలుకవెలఁదిఁ బుదుకుఁ, దోడుకు
రెక్కఁకొని నొదలిచూపాదయని, మేటి తేజఁ
బోలు దీటులేమి. రామ ౧౯౪

క. ఉడుకా విధ కున్నది మది,పడుకా మిడు
కంగ నుఱక పఱవం జనుచేకోడుకా నడు
కానల కిటు, దుడుకా నాపాలిపుదుకుఁ
దోడుకా నీకున్ అచ్చ రా అయో ౯౨

పుదుకుఁబసి. వి (√పుదుకు). కామధేనువు

సీ. పచ్చలగనులపైఁ బసిమి పచ్చిక యంచు వడి
మేయ వచ్చినపుదుకుఁబసులు
యయా. ౨ ౩౫

పుదుకుబాన. వి (పుదుకు+బాన) అమృతకలశము, సుధాకుంభము.

చ. కమలనిభాస్య యోర్తు చషకంబున మద్యము
నిండఁ బోసి యిం, ద మనుచు నొక్క
చంద్రముఖిఁ దార్కొని యిచ్చిన వారి
వక్త్రయు, గ్మము ప్రతిబింబముల్ దనరెఁ
గంజసుధాకరు లబ్జసామలా,భములకుఁ బోరు
చున్ బుదుకుబానకు నందు మునింగినో
యనన్ వి. పు ౭ ౪౭

పుదుకుమ్రాను. వి (పుదుకు+మ్రాను కామితార్థమునిచ్చుచెట్టు) కల్పవృక్షము

సీ. వేల్పురాయఁడు బత్తి వెలయఁ బుత్తెంచి
నపుదుకు మ్రాన్వలితావిపూవుటెత్తులు .
అచ్చ రా. అర. ౫౯

గీ. కొండవీ డేలువేలుపుఁగూడి పాల, కడలి
నడుచక్కి బలుమానికములదీవిఁ, బుదుకు
మ్రాఁకులు మారెల్లఁ బొదలి పొదలు, కడిమి
పూఁదోఁటలో నాడుగరితఁ దలఁతు.
అచ్చ. రా. బాల. ౨.

పుణుఁకులు=పుదుఁకులు. (శ. ర)

పుణుకు. వి. మత్స్యగ్రహణ సాధనము.

గీ. ఉంటగాలంబు లెర దీము లురురుగాల,
మొసుకు గొరక పుణుకు సొక్కు లెసఁగు
చుండు హంస ౪. ౧౭౪.

పుణ్య. సం వి ఆ స్త్రీ ౧ గంగానది. ౨ అర్ఘ్యము.

పుణ్యకము. సం వి అ న పుణ్యముకొఱకయిన ఉపవాసాదివ్రతము

పుణ్యకర్మము. సం విణ (న్. ఆ. న్ న్) ధర్మకర్మముతోఁగూడినది వి న్ న ధర్మకార్యము, సత్కార్యము

పుణ్యకాలము. సం వి అ పుం శుభకరమగు కాలము.

పుణ్యకీర్తనము. సం వి అ న పురాణాదులను జదువుట, పుణ్యవిషయములను చెప్పుట

పుణ్యకీర్తి. సం విణ ఇ ఎవనిని గీర్తింపఁగా పుణ్యము గలుగునో యట్టివాఁడు
వి. ఇ. స్త్రీ పుణ్యమును గలిగించునట్టి కీర్తి

పుణ్యకృత్తు. సం విణ. (త్) పుణ్యమును (ధర్మమును) చేసినవాఁడు

పుణ్యకృత్యము. సం. వి. అ న. పుణ్యమును గలిగించునట్టికార్యము

పుణ్యక్షేత్రము. సం వి అ న. పవిత్రభూమి.

పుణ్యగంధము. వి అ. పుం. చంపకము, సంపెంగ. †

పుణ్యగంధి. సం. విణ. (ఇ.) శుభావహగంధదేశముతోఁ గూడినది ఇంచుక శుభావహమైనది.

పుణ్యగంధికము. సం. వి. అ. న. తెల్లతామరపూవు, పుండరీకము. (వై. ని.)

పుణ్యజనుఁడు. సం. వి. అ. పుం. ౧. రాక్షసుఁడు, ౨ యక్షుఁడు, ౩ సజ్జనుఁడు. ౪. బ. ప్రాచేతసపుత్రులు (వీరు పదుండ్రు)

పుణ్యజనేశ్వరుఁడు. సం. వి. అ. పుం. కుబేరుఁడు, యక్షులరేఁడు.

పుణ్యతీర్థము. సం. వి. అ. న. పవిత్ర మగు తీర్థము

పుణ్యతృణము. సం. వి. అ. న. శ్వేతకుశము, తెల్లదర్భ ‡

పుణ్యదర్శనము. సం. విణ. (అ. ఆ. అ) ౧. పావన మైనదర్శనము గలది (దేవప్రతిమాది) ౨ అందమైనది
వి. అ. పుం. చాషపక్షి, పాలపిట్ట
న. పుణ్యక్షేత్రాదులను దర్శించుట.

పుణ్యఫలము. సం. వి. అ. న. పుణ్యము యొక్క ఫలితము, పుణ్యరూపమగుఫలము వి. అ. పుం. లక్ష్మికి నావాసమగు వనభేదము (వాచ)

పుణ్యభాక్కు. సం. వి. ఇ. (జ్) పుం. పుణ్యమును బొందినవాఁడు.

పుణ్యభూమి. సం. వి. ఇ. స్త్రీ. ఆర్యావర్త దేశము.

పుణ్యము. సం. విణ. అ. ఆ. అ. ౧. సుకృతము గలది, శుభాదృష్టమగు ధర్మముగలది ౨. శోభన కర్మముతోఁగూడినది. ౩. పావనము, పవిత్రము. ౪. సుందరము, మనోజ్ఞము, ౫. సుగంధి, మంచి వాసనగలది. వి. అ. న. ౧. శుభాదృష్టము, ధర్మము ౨ సుకృతము, సత్కర్మము, ౩ పవిత్రత, ౪. పశువులు నీరుత్రాగుతొట్టి, ౫. భర్తృ ప్రేమము కానపాగుటకు పుత్రుఁడు కలుగుటకును భార్య చేయువ్రతము కొందలగు కర్మవిశేషము. (జ్యోతి) ౬. లగ్నమునకుఁ దొమ్మిదవ స్థానము ౭. వర్షాకాలికమగు సహమభేదము, ౮. బంగారు. ౯. నీరు, జలము. ౧౦. పూత (వై. ని) ౧౧. ఆకాశము (శే. ని) ౧౨. మేష కర్కట తులామకరములను రాసులలో నొకటి.

పుణ్యయోగము. సం. వి. అ. పుం. పూర్వకృత పుణ్యఫలమును బొందుట.

పుణ్యలోకము. సం. వి. అ. పుం. ౧. పుణ్యముచేఁ బొందఁదగులోకము, (చంద్రలోకాది.) ౨. ధర్మిష్ఠజనము.

పుణ్యవంతుఁడు. సం. విణ. (త్. తీ. త్) ౧ సుకృతము గలవాఁడు. ౨. భాగ్యవంతుఁడు, మంచి యదృష్టముగలవాఁడు. ౩. సుందరుఁడు. మనోజ్ఞుఁడు.

పుణ్యశ్లోకుఁడు. సం. విణ (అ. ఆ అ) పుణ్యము కలిగించుకీర్తిగలవాఁడు. ౨. పుణ్యచరితగలవాఁడు. ౩ ప్రియంవదుఁడు

పుణ్యసహమము. సం. వి. అ. న. (జ్యోతి) సహమభేదము (వాచ)

పుణ్యసాగరము. సం. వి. అ. న. పుష్కరము. పుష్కరమూలము. ‡. (రా. ని)

పుణ్యస్థానము. సం. వి. అ. న. పుణ్యక్షేత్రము. పుణ్యమునుగలిగించు స్థానవిశేషము. ౨. (జ్యోతి) లగ్నమునకు తొమ్మిదవస్థానము.

పుణ్యాత్ముఁడు. సం. విణ. (న్. ఆ, న్. న్) పుణ్యస్వభావుఁడు. పుణ్యస్వరూపుఁడు.

పుణ్యాహము. సం. వి. అ. న. పుణ్యదినము.

పుణ్యాహవాచనము. సం. వి. అ. న. దైవాది కర్మ ప్రారంభమునందు మంగళార్థము చేయు శుభకర్మము.

పుతపుత. వి. తహతహను బాధను తెలుపుటయందగు ననుకరణము.
(చూ: పుతపుతమను, పుతపుతవోవు.)
జ: పుతపుతమను, పుతపుతవోవు.

పుతపుతమను. అ. క్రి. (పుతపుత + అను.)

౧. తహతహపడు, తమకించు.

క. మునినాథ పురోడాశం,బునకుం గడువాఁచి నోరు పుతపుతమనఁగా, నిను వేఁడెద యజ్ఞములకుఁ, జని యించుక దాఁచి తెచ్చి చవి చూపఁగదే. వి పు. ౬ ౧౬౫

౨. నొచ్చు,బాధనొందు.

చ. ప్రతిదినలోకలంఘనపురాయిడి పెట్టనఁబట్టి గట్టిపైఁ, బుతపుతమంచు నున్నకుఱుబోడ తలన్ ధరియింప నోడియున్ సతముగ సొమ్ము గాన నిడఁ జాలవుగా శిఖిపింఛవల్లి సా, గతమతధుర్యదానిఁ గటిఁ గట్టుము పుట్టము మిన్న కేఁటికిన్ పాండు. ౨. ౬౪.

(వ్యవ) ఆమాట విన్నది మొదలు నామనసు పుతపుతమను చున్నది

పుతపుతవోవు. అ క్రి (పుతపుత + పోవు.)

౧ తహతహపడు, తమకించు.

చ. అతులితభావగర్భితము లైన మృదూక్తులచేతఁ గెలికిన్, బుతపుతవోవు చున్ననృపపుంగవు చిత్త మెఱింగి. . విక్ర ౪ ౨౨౧.

౨ నొచ్చు,బాధనొందు

గీ ఎంత చేసిన నంతంత లెక్క లైన,బలముఁ జలమును జూప బాంధవరుజావ, రుండు రుక్మిణీవరు జ్వరరోగరాజు, భుజము లుద్ధతిఁ బుతపుతవోవఁ గఱచి, ఉ హరి ౬. ౧౦౪

(శ. ర పా పుతపుతఁబోవ ముద్రి పా)

పుతిక. వి బిచ్చము.

సీ. అక్కరకొల్లద చౌవంచవారాములం పుతిక బోవమ్మ అచ్చ రా. యు. ౫౯౭. (ప్రయోగాంతరము కనఁబడలేదు)

పుత్త. వి. (సం. పృష్ఠమ్. ప్రా. పుట్ఠ.) పృష్ఠము (శ. ర.)

పుత్తడి¹. (లి) వి. (క. పుత్తళి. తు. పుత్తలి.) బంగారము.

చ .తమ్మికెం, పులు గదియించినట్టిజిగిపుత్తడి ముక్కలిపీఁటమీఁద .. నీలా. ౧ ౬౧

ఉ పెండ్లికొమార్తెఁ జేయఁ దని పెద్దలు బల్కు మిటారితక్కువూఁ, బోండ్లు నృపాలపుత్రి కను బుత్తళిమేల్జిగిపీఁట నుంచి...
కృష్ణ ౪ ౩౫ ద్వి శ. పా ౧ ౧౭౬. పం.

జ. పుత్తడిపాలదిండి, పుత్తడిబొమ్మ

పుత్తడి². వి (సం పుత్తలిః. క పుత్తలిక) వస్త్రదంత కాష్ఠాదులచేఁ జేయఁబడిన బొమ్మ, పాంచాలిక

మ పురుషాకారముతోడ నున్న శిఖరోపుం స్త్వంబు లేదో యిదే,తరువో పుత్తడిరూపొ చిత్రము ను జైతన్యంబు శూన్యంబౌనో, విరసత్వంబులప్రోవొ నిర్భరకళావిజ్ఞానసర్వస్వమో, యరు దీచందము నంగనిల్పె ధృతియం దస్పందమందస్థితిన్
నృసిం. ౨ ౭౭.

చదువుపుత్తడి = విద్యామయమగుబొమ్మ, సరస్వతీదేవి

ఉ పుక్కిటిరోవరిం జదువుపుత్తడి హత్తిన పెద్ద సైన మీ,రొక్కకవేళ పాటవము నొందమిఁ జందినఁ జక్కఁబెట్టువా రు...
పాండు. ౫ ౨౧౭.

పుత్తడికాసు. వి. మత్స్యవిశేషము.

సీ. వాలుగు ముకుదొమ్మ పల్లికతట్ట పుత్తడికాసు పూమేను కడిసెలంబు. హంస ౪. ౧౭౮.

పుత్తడిపాలదిండి. వి (√పుత్తడి¹) హిరణ్యాక్షుఁడు.

సీ. పుత్తడిపాలదిండికొత్తు రేవచలాలఁ గన్నబాలెంతకుఁ గావుబొట్టు. చంద్రా. ౩. ౧౦౧.

పుత్తడిబొమ్మ. వి. (√పుత్తడి¹) ౧ బంగారు బొమ్మ,సువర్ణవిగ్రహము.

చ...క్రొమ్మెఱుంగుచాడ్పున నడ సేర్చుచిత్తిరువు
పొలిక పుత్తడిబొమ్మభాతి మోహనగతి
తోడ మంగళగృహంబునకుం గొనిపోయి
యచ్చటన్. పి. శకుం. ౪. ౧౪౨.

క. చిత్తజమహాగ్నికాఁకల,నెత్తు దఱిగి వన్నె
యెక్కె నెంతయు నెమ్మే, నత్తరుణికి జను
లందఱుఁ, బుత్తడిబొమ్మ యనుమాట బొం
కేల యగున్ ప్రభా. ౪ ౩౭

సీ ఎడఁదఁ గాఁపురపుఁబుత్తడిబొమ్మనిడువాలు
గన్నులా యీవాలుగన్ను లరయ
దశా ౧. ౧౬౪.

(బంగారు బొమ్మవంటి స్త్రీ అని భావము)

పుత్తలకము. సం. వి. అ. పుం శవాదులకుఁ ప్రతిమూర్తిగా పత్త్రాదులచే రచింపఁబడిన వస్తువిశేషము (చూ. పర్ణనరుఁడు)

పుత్తలము. సం. వి అ. పుం. విగ్రహము, వస్త్రదంతకాష్ఠమృదాదులచేఁజేయఁబడినబొమ్మ

పుత్తలి. సం. వి ఈ. స్త్రీ. విగ్రహము, వస్త్రదంతాకాష్ఠమృదాదులచేఁజేయఁబడినబొమ్మ.

పుత్తిక. సం. వి. ఆ స్త్రీ పెరయీఁగ, పతంగిక. ౨. బాష్పిక, మెట్టతోఁటకూర. ‡. ౩. చెదపురుగు. (విల్యమ్సు)

పుత్తెంచు. స. క్రి. (పుచ్చు+తెంచు,స్వార్థమున. దీనికి "పుత్తేరన్, పుత్తేన్, పుత్తేరక, పుత్తేక, పుత్తేరఁడు, పుత్తేఁడు, పుత్తెమ్ము, పుత్తెండు." మొ॥ రూపములగును.) పుచ్చు, పంపు, పోవఁజేయు.

ఆ. భూతలేశ నన్నుఁ బుత్తెంచి రిప్పుడు...
భార. ఆది. ౨. ౧౯౦.

వ...చోడగంగదేవర తమ్ముణ్డు ఉలగుయ్య
వందపెమ్మాడియు వీరిదేవుల వల్లభమహా
దేవులును శ్రీమద్దాక్షారామ భీమేశ్వర...
పూజయందుల చందన కర్పూరములకు నికే
ద్యమునకు నా చంద్రార్కస్థము నడచునట్టి
గంగగొణ్డచోడకైరాగి యాణ్డారిచేతం
బుత్తెంచిన మాట ఇరు... (ణ్డు) మాతలకుం
దగు పెలగాంజేకొని ..
ద. శా. ౪. ౧౧౭౬.

ఉ ఆసవమున కని నీదునివాసమునకు దివ
ములో నవశ్యంబును జే, సానుదతిం
బుత్తెంతు నిజాసక్తి ఫలింపఁ గొఱలం మఖి
మతశేఖర్. భార. విరా. ౨. ౭౧.

గీ తెలివ యిన్నాళ్లు నడుగఁ బుత్తేఁడు నిన్ను,
నరయునిది తప్పుగాద .. సైవ. ౩. ౧౨౩.

ద్వి. ఏకక్షణంబును నెదపక నియతిఁ, జేకొని
నీమేలు చెప్పి పుత్తెమ్ము.
రం. రా బాల. ౭౨ పొ. ౧౫. పం.

మ...తిరిగెడున్ దవ్వై జరాసంధుఁ డిట్లని
మిత్తెంబు నడింప నేమిటికి మీ శారాజా
సాత్త్వపరాధునిఁ బుత్తెం డిట నస్మదీయ
సమహాద్యోత్కృష్ట లక్ష్యంబుగన్.
హరి. ఉ. ౧. ౧౧౧.

గీ. అతఁడు ప్రార్థించి పుత్తేర నరుగుదెంచెఁ,
బొలఁతిచెంతకు నందుకుఁ బ్రొద్దు గ్రుంక.
శుక. ౨. ౬౫.

పుత్రంజీవకము. సం. వి. అ. పుం. పుత్రజీవక వృక్షము.

పుత్రిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. కూఁతురు, కన్య. ౨. పుత్తళి, బొమ్మ. ౩. యావకతూలము, లక్కదూది. ౪. పుత్రులు లేనివాఁడు ఎవతెని బుత్రికగాఁ బెంచుకొని దాని కడుపునఁ బుట్టిన కొడుకును దన వంశకరునిఁగా స్వీకరింపఁదలఁచునో యట్టి కన్య. ౫. స్వల్పార్థకము.

పుత్రకంద సం వి అ స్త్రీ లక్ష్మణా కందము ‡

పుత్రకము సం వి అ పుం ౧ శరభము ౨ శైలభేదము ౩ వృక్షభేదము, ఉమ్మెత్త ‡ ౪ పతంగము ౫ బొమ్మ

శ్లో మన్దాకినీసైకతవేదికాభిస్సాకందుకైః కృత్రిమపుత్రకైశ్చ, రేమే ముహుర్మధ్యగతా సఖీనాం క్రీడారసం నిర్విశతీవ బాల్యే
ఎం కు సం ౧ ౨౯

పుత్రకామ్య సం వి అ స్త్రీ పుత్రులు కావలెననెడి కోరికగలది పుత్త్రైషిణ

పుత్రకుఁడు సం వి అ పుం అనుకంప్యజనుఁడు (ఇది ప్రేమ, అనుకంప మొదలగువానియందుఁ బ్రయుక్తము) ౨ పుత్రుఁడు,కొడుకు

పుత్రకృతకుఁడు సం వి అ పుం పుత్రుఁడుగాఁ బెంచుకొనఁబడినవాఁడు

శ్లో యస్యత్వయా వ్రణవిరోపణ మిఙ్గుదీనాం, తైలం న్యషిచ్యత ముఖే కుశసూచివిద్ధే, శ్యామాకముష్టిపరివర్ధిత కోజహాతి, సోయం నపుత్రకృతకః పదవీం మృగస్తే
శకుం ౪ ౧౪

పుత్రజీవము సం వి అ పుం పుత్రజీవిచెట్టు

పుత్రద సం వి అ స్త్రీ ౧ వంధ్యాకర్కోటకి ‡ ౨ లక్ష్మణాకందము ‡ ౩ గర్భధాత్రీ క్షుపము ‡

పుత్రదాత్రి సం వి ఈ స్త్రీ మాళవదేశమందుఁ బ్రసిద్ధమగు లతావిశేషము ‡

పుత్రభద్ర సం వి అ స్త్రీ బృహజ్జీవంతి ‡

పుత్రశృంగి సం వి ఈ స్త్రీ జట్టుపు,అజశృంగి ‡

పుత్రశ్రేణి సం వి ఈ స్త్రీ మూషికకర్ణి,ఎలుకచెవిచెట్టు

పుత్రి సం విశే (న్ ఈ న్) పుత్రులుగలవాఁడు

పుత్రిక సం = పుత్రక (ఖడ్గపుత్రిక,అసిపుత్రిక, ఇం)

పుత్రిణి సం వి ఈ స్త్రీ బదనిక ‡

పుత్రీయ సం వి అ స్త్రీ పుత్రుఁడు కావలెనని కోరిక

పుత్రుఁడు సం వి అ పుం ౧ కుమారుఁడు, కొడుకు (పుత్రులు పన్నిద్దఱు)

శ్లో ఔరసః క్షేత్రజశ్చైవ దత్తః కృత్రిమ ఏవ చ,గూఢోత్పన్నోపవిద్ధశ్చ దాయదా బాంధవాశ్చ షట్,కానీనశ్చ సహోఢశ్చ క్రీతః పౌనర్భవ స్తథా స్వయందత్తశ్చశౌద్రశ్చషడదాయాదబాంధవాః
మను ౯ అధ్యా ౧౫౯ ౧౬౦

పుత్త్రపౌత్త్రీణము సం విశే (అ ఆ అ) వంశపరంపరగా వచ్చినది

పుత్త్రి సం వి ఈ స్త్రీ ౧ కూఁతురు ౨ దుర్గ ౩ వృక్షభేదము

పుత్త్రుఁడు సం = పుత్రుఁడు (ఇది ఏకతకారమును ద్వితకారముగూడ నగుటచే దీనితోఁ గూడిన సమాసములందు రెండురూపములను గ్రహించునది)

పుత్త్రేష్టి సం వి ఇ స్త్రీ పుత్రప్రాప్తికై చేసెడియిష్టి

పుదియ విశే (త పుదియ) అభినవము, క్రొత్తది ఉ పుదియబొట్టు

పుదియబొట్టు వి (పుదియ+బొట్టు) క్రొత్త బొట్టు, అప్పుడే పెట్టినబొట్టు

సీ కుదిరెల సొగసుఁ బ్రోచిన పుదియబొట్టురు
ఫాలపట్టిక పల్లవిల్ల ఘా రా అర ౨ ౭౨

పుద్గలము. సం. విణ. (అ. ఆ. అ) ౧. సుందరాకారముగలది, ౨. రూపాదివిశిష్టమైనది. (ద్రవ్యము). వి. అ. పుం. ౧ పరమాణువు. ౨. (బౌద్ధమత ప్రసిద్ధముగు) ద్వ్యణుకాదిపదార్థవిశేషము. ౩. జీవుఁడు, ౪ దేహము. (వై ని)

*పునరుక్తజన్ముఁడు. సం. వి న్. పుం. ద్విజాతి

పునరుక్తము. సం. విణ (అ. ఆ అ.) ౧. మరల చెప్పఁబడినది. (అర్థము,శక,శబ్దము) ౨ అత్యధికము,పైపెచ్చు వి అ న ౧ మరల చెప్పుట. ౨ (అలం) శబ్దార్థదోషములలో నొకటి.

పునరుక్తవదాభాసము. సం. వి. అ పుం. ఒక శబ్దాలంకారభేదము.

శ్లో॥ యత్రార్థఃప్రముఖేకించిత్ భాసతేపునరుక్తవత్, పునరుక్తవదాభాసోఽలంకారస్సన తాంమతః. (ప్రతాపరుద్రీయము.)

పునరుక్తి. సం వి. ఇ స్త్రీ. మరలఁజెప్పుట, వ్యర్థముగా మరలఁజెప్పుట

పునరుత్పత్తి. సం వి ఇ స్త్రీ. ౧ మరలఁ బుట్టుట ; పునర్జన్మము, అసత్యము (వాచ)

పునరూఢ. సం. వి. ఆ. స్త్రీ. (మరలఁ బెండ్లాడఁబడినది) మరలఁ బెండ్లియైనది

పునర్జన్మము. సం వి న్. న మరలఁ బుట్టుట, జన్మాంతరమెత్తుట

*పునర్నవ. సం వి ఆ స్త్రీ. గలిజేరు †.

పునర్ణవము. సం వి. అ పుం. గోరు

పునర్భవము. సం. విణ. (అ. ఆ. అ) మరలఁ బుట్టినది. వి. అ. పుం. ౧. సంసారము. ౨. గోరు.

పునర్భవి. సం. వి. న్. పుం. జీవాత్మ. (అ. ని.)

పునర్భువు. సం. వి. ఊ. స్త్రీ. ౧. మారు మనువుది. దిధిషువు.

పునర్యువ. స వి న్. పుం. చంద్రుఁడు. (వై.ని)

పునర్వాత్సము. సం. వి. అ పుం. పాలు కుడుపు తప్పి మరలఁ బాలు కుడువఁ దొడంగిన దూడ. (విల్యమ్సు).

పునర్వసువు. సం వి ఉ పుం ౧ ఒక నక్షత్రము (ఈ యర్థమున సంస్కృతమున నిత్యద్వివచనాంతము)

సీ. ఒకచోఁ బునర్వసు వూఁగ వృక్షముకొమ్మ
నుడివడ్డ ముత్యాలజోఁగువోలె.

కాశీ. ౧. ౧౩౭.

౨ విష్ణువు ౩ శివుఁడు ౪ కాత్యాయన ముని ౫ ఒకానొక లోకము

పునశ్చరణము. సం వి అ న. మంత్రము యొక్క పునః పునః పరనము

పునస్సంధానము. సం వి అ న ౧. మరలఁ గూడుట ౨ విచ్ఛిన్నమైపోయిన అగ్నిని మరల హోమకుండమునందుఁ గూర్చుట

పునాది. వి ౧ బలమునకై గోడ కడుగున భూమిలో లోఁతుగాఁ ద్రవ్వి పెట్టెడుగోడ, మూలబంధము (శ. ర)

(వ్యవ) నాలుగు దినములలో ఆ మేడపునాదులు లేచును

౨. బలమునకై లోఁతునుండి గోడ కట్టుటకు భూమిలోఁ ద్రవ్వు పల్లము.

(వ్యవ) ఆ మేడకు మిక్కిలి లోఁతుగాఁ బునాదులు తీసినారు

౩. ఆధారము,మూలకారణము.

(వ్యవ) అతనియైశ్వర్యమునకుఁ బునాది ఆయుద్యోగమే.

పునాసలు. వి. బ. (సం పునర్వసు.) సూర్యుఁడు పునర్వసునక్షత్రమునం దుండునపుడు చల్లిన రాగులు లోనగుధాన్యములు

మ... కాఁ పుగుబ్బెతలపెన్గుబ్బల్ పునాసచ్వేలిక్,
బిసికిల్లం బిసికిల్లు పాళికలకర్పించె నన్నభస్యం
బునన్. ఆము. ౪. ౧౩౩.

పునుఁగు(గ్గు). వి గంధమార్జాలమువలనఁ గల్గు నొకవిధ మగుసుగంధద్రవ్యము.

చ. ఘనగళశంపఁ గంచ మిడి కాటుకఁ దీర్చి
పునుం గినోమ్మఁ దట్టినది యలంది...
ఆము. ౨. ౧౨.

మ. బురుసాకోకలు జైతకోళ్లు సవరంబుల్
పున్గుజవ్వాజి కస్తురియుక్ గుంకుమసర్వ
వస్తువులు భృత్యుల్ గొంచు వెన్వెంట
రా .. ఉ. హరిశ్చ ౪ ౧౨౫.

ద్వి. క్రొత్తకస్తూరి పున్గు గూర్చిన మంచి, మెత్తని
గంధంబు మెయి నిండఁ బూసి.
ద్వి. నల ౧ ౪౪౯ పం.

జః పునుఁగుదావులు, పునుఁగుచట్టము, పునుఁగు పిల్లి పునుఁగు రాజనములు

పునుఁగుఁదావులు. వి బ. (√పునుఁగు వృత్తియం దేకవచనము) పునుఁగువాసనగల శాలిధాన్యవిశేషము

వ. .కూటికుప్పలు కాఱుసంపెఁగలు కందర్ప
భోగులు గజపతిలాగీలు బొందడీలు పునుఁగుఁ
దావులు తేకుతోలలు మోసనాలు...
ప్రబంధ. ౧౧౨

మ. పునుఁగుందావినవౌదనంబు మిరియంపుం
బొళ్లతోఁజట్టి చుయ్యనుచు నా దాఱనిమూర
గుంపు ముకుమం దై యేర్చువావం బెసఁగ,
రొ్కానుపచ్చళ్లును బాయసాన్నములు నూరుం
గాయలున్ జే సురుక్కను నేయుం జిలు
పాలవెల్లువగ నాహారం బిడు స్నీతునక్.
ఆము. ౧. ౭౨.

పునుఁగుచేట్టము. వి. (పునుఁగు+చట్టము.) పునుఁగుపిల్లి శరీరములో పునుఁగుండునట్టికోశము, పిల్లి గడ్డ.

చ. కెదురులముత్తెముల్ కలలవిండ్లు జవాది
పునుంగు చట్టముల్ ..మొదలగు కానుకల్
నృపతిముందట నుంచి జోహారొనర్చుచున్.
ఉ. రా. ౪ ౩౦౦

సీ పునుఁగుచట్టంబులు పునుఁగుకత్తి జవాజి
కస్తూరియును బచ్చకప్పురంబు
శుక. ౧. ౧౫౪.

పునుఁగు(గ్గు)పిల్లి. వి. పునుఁగునిచ్చుపిల్లి, గంధమార్జాలము

చ. పెదపెదదంతముల్ పునుఁగుపిల్లులు జల్లులు
జంటితేనియల్, మొదలగుకానుకల్ నృపతి
ముందట నుంచి జోహారొనర్చుచున్.
ఉ రా. ౪. ౩౦౦.

సీ బూతపిల్లి నాఁగను గమ్మపిల్లి నాఁగను,
బున్గుపిల్లి యటంచనఁ జెల్లు గంధమార్జాల
నామంబు... ఆం. భా. ౨ ౭౪.

పునుఁగురాజనములు. వి బ (√పునుఁగు) పునుఁగువాసన గలయొకవిధమగుశాలిధాన్యవిశేషము.

సీ పొన్నశ్రీరాజనా ల్పునుఁగురాజనములు
ముద్దుప్రా లారఁగ్లు ముత్తెసరులు
హం స ౪ ౧౨౫.

పునుక(న్క). వి ౧. తలపుఱ్ఱె, కపాలము.

ఆ. పునకఁ గుక్కతిత్తిఁ బోసినపాలు నీ, క్లధిక
నిండఁ బొరయునట్లు దుష్టమై యపాత్ర
విషయ మగునీగి వృధపోవు.
భార. శాం. ౧. ౩౩౧

సీ. కాశికానగరోపకంఠ దేశంబునఁ బగులవై చె
గరంబు బ్రహ్మపునుక. కాశీ. ౫. ౧౨౩

చ. కరమున నున్న పున్కయును గాముని
భూతియు... విక్ర. ౧. ౪

ద్వి. పాదలుచు వత్తలపుక్కయుఁ దక్క, మెద
డును రక్తంబు మేనిచర్మంబు, క్రమ్మర
భక్షింపఁగా లెక్కగొనక.
పండితా దీక్షా ౩౬. పా

సీ ..ఎదఁ బుక్కపరములు కుదుటపఱచి.
నీలా. ౧ ౧౩

౨. చిప్పరొమ్ముక, రొమ్ముక.

ఉ...జానువులపుక్కల మూడిచి కాళ్ళఁ జావఁ
గాల్గట్టువ కూద్రకుం భ్రమలఁ గప్పుచుఁ
దద్వ్యాధి గుఱ్ఱి పూచు న్వాపట్టునఁ గొంచు
మట్టికడఁ బ్రాణము దీసెఁ గదయ్య
భాస్కరా   భా శ ౩౬.

క జలరాశిఁ దిమితిమింగిల, ములు నాఁ దగువీల
సత్వములు విపరీతే, కులశైలములుఁ డె జల
చర, ములతోఁ రావెడల నుమియుఁ బునుకల
తోడన.   దశా ౧ ౧౫౩.

జః పునుకతాల్పు.

పునుకతాల్పు. వి (పునుక + తాల్పు) కపాల
ధారి, శివుఁడు.

అ. పునుకతాల్పు విల్లు దునిమెఁ దాటకఁ
జంపె.   అచ్చ రా. యు ౧౧౬.

పునుగు. అ. క్రి ౧ వెనుదీయు, సంకోచించు

ద్వి తనపీను వెనుకముందరిధనం బెల్లఁ, బునుగక
యాత్షణంబునఁ బెట్టి పొమ్ము.
ద్వి. పరమ. ౬. ౪౩౩. పా. ౯ పం.

ద్వి తనసాము మడిగిన దయతోడ నవ్వి, పునుగ
కెప్పుడు సొప్పభుజకరుఁ డైన, మాతిపాముకక
పుండ వనిరొ...
ద్వి. పరమ. ౩. ౫౧౨. పా. ౫. పం.

౨. త్వరపడు.

ద్వి. అతిథత్తి నీ వన్నుయట్ల వైష్ణవులఁ, బ్రతివార
మారగింపఁగఁ జేసి కాని, పునిగి రొ మందర
భుజియింప రొల్ల.
ద్వి. పరమ. ౬. ౪౫౫. పా. ౨౦. పం.

పునెము=పున్నెము. వి. సుకృతము. (శ. ర.)

క. వినవమ్మ భామినీమణి, మనమున నీ కితరసంగ
మము ప్రియ మైనన్, ముసు గొంతి కమల
బాంధవు, నెనసియుఁ బునె మఱుఁగనట్టులె
వర్తిలుమీ.   కుక ౧. ౩౪. (శ. ర పా.
పొనె మెఱుఁగునట్లుగ ముద్రి. పా.)

పున్న=పిన్న. విశే. చిన్నది.

ఉదా: పున్నకేలు. (శ ర బ్రౌ.)

పున్నమ. వి (సం. పూర్ణిమా, ప్రా. పుణ్ణమా,
క. పుణ్ణిమె.) పౌర్ణమాసి, శుక్లపక్షమందలి కడ
పటిదినము.

గీ. పేనఁ బ్రాణము వానినమీఁద మొగము,
మెఱసి యుండుఁగా రెండు నిత్తిఁగు కాంతి,
తోడఁ బున్నమనాఁటిచందురునిచంద, మను
రేఁడాడు మిక్కుటవృద్ధుసానంబు.
భార. స్త్రీ. ౨. ౯౪.

ఉ. పున్నమచందురుం దెగడుపొంకపుబెంపుల
రాచకన్నియల్   నీలా ౧ ౨౮.
విజ వి. ౨. ౧౦౮

తపసిపున్నమ=వ్యాసపూర్ణిమ, ఆషాఢపూర్ణిమ.

ద్వి. తరళాక్షి ముందటి తపసిపున్నమను, సరిభణి
తోయిడి గురుకట్నమిచ్చె.
పండితా. పురా. ౧౨౨. పా.

(తమసపున్నమ. అపముద్రి)

దవనపున్నమ=చైత్రపూర్ణిమ

గీ. దవనపున్నమ కాముకాధ్యక్షుఁడైన, తెలుఁగు
రాయఁడు...ఉత్సవం బవధరింప, నందుఁ
బోయితి...   క్రీడా. ౨౦౫.

—**నూలిపున్నమ=శ్రావణపూర్ణిమ.** (ఆనాఁడు
తోరము పూజింతురు)

ద్వి. నూలిపున్నమనాఁడు నూపురం బిమ్మి, బాల
భక్తుల కొప్పు బందువఁ జేసె.
పండితా. పురా. ౧౨౨. పా.

శ్లో. ఊర్జేవ్రతం మధౌదోలాశ్రావణేతంతు పూజ
నమ్, చైత్రేచ దమనారోపమ కుర్వాణో
వ్రజత్యధః. నిర్ణయసింధువు చైత్రవ్రత ప్రక
రణము.

పున్నాగ. సం. వి. అ. పుం. ముప్పదిరెండు నపుంసకరాగములలో నొకటి.

సీ. కాంభోజి కేదారగౌళ కౌశవరాళి పున్నాగ
గుమ్మకాంభోజి... హంస ౫. ౧౨౪.

పున్నాగము. సం. వి. అ. పుం. ౧. తెల్లయేనుఁగు. ౨. పురుషశ్రేష్ఠుఁడు. ౩. తెల్లగలువ. ౪. జాజికాయ. ౫. సురపొన్న ‡ ౬. నాగకేసరము ‡.

పున్నాగవరాళి. సం. వి. ఇ. పుం. ముప్పదిరెండు నపుంసకరాగములలో నొకటి.

సీ. గౌళ నారాయణగౌళ వసంత వరాళి పున్నా
గవరాళి శంకరాభరణమును ..
ప్రబంధ. ౯౬.

పున్నాట(డ)ము. సం. వి. అ. పుం. చక్రమర్దము, తంటెపుఁజెట్టు.

పున్నియ(న్నె)ము. వి. (సం. పుణ్యమ్, ప్రా. పుణ్ణమ్) సుకృతము.

గీ. ఎన్నఁడును నేఁగి కనట్టియిమ్మహాక్షేత్ర,కానము
వయుండుఁ గాఁపున్న జంతువులకు,కోఁటిశా
కంబు పున్నియం బెడలినప్పుడొ లోకమునఁ
గూల వలయుఁ గేలాడినట్లు
కాశీ. ౨. ౪౫

గీ. పురిపులుఁగు పొత్తు మెన లేని పున్నియంబు,
లేమిచేసెనో... నీలా. ౧. ౧౦౯.

సీ. ఎవ్వనిమన మెవ్వఁడెఱుంగు నన్నెము పున్నె
మును దేవుఁడెఱుంగు ననెడివారు
పారంగ ౩ ౧౨

సీ. విడుచు ని న్నెన్నఁడు విశ్వసింపక యన్న
నీసత్యమునకుఁ బున్నియము గాఁగ.
శివరా. ౩. ౧౩౦.

(ఇట వ్యతిరేకలక్షణచే పాపము = వైయర్థ్యక్రి
యము,అని తాత్పర్యము.)

శా... ఆ,భూమిన్ కోటలఁ దోఁటలం దిరిగి
మీపున్నెన మా కబ్బెకం, బేమిన్ లే కను
ఖాన నుండుదుము పారంగ. ౧. ౬౫

(ఇట మీచేసిన ఉపకారముచేత, అని భావము.)

—విణ. పుణ్యము కలిగించునది,పవిత్రము.

గీ. అప్పునంబుగ వాచేర్పున ట్లొనర్పఁ, గడఁగు
నిప్పున్నియపు బలుకబ్బమునకుఁ, గతికెలం
గెట్టులు అచ్చ. రా బాల ౨౪.

—నీపున్నెము = నీకుమేలగును (ఇది అనిష్టకార్యము చేయవలదు అని చెప్పుటయం దుపయుక్తము)

సీ. నీపున్నె మిచ్చట నీపగ్గ మొరయించి పోరు
దీర్పుము మంచుఁ బొందుపఱిచి
కువల ౫ ౫౪

పుప్పము. వి. (సం పుష్పమ్ ప్రా పుప్ఫమ్) పువ్వు.

సీ. పువు పువ్వు పూ నాఁగఁ బుప్పము విరి యల
రనఁ గుసుమాఖ్యలై యలరు నీకి
ఆం. సం. స్థా. ౪.

పుప్పి=ప్రుప్పి. వి. (√ప్రచ్చే¹) పురుగుపట్టి చెడి పోవుట

(పాలకీబొంగు వర్ణనము)

వ. ముక్కునొక్కు పుప్పి చీమదిండి రోఁకలమ్ము
పెలవు నిడుదగణుపు కేఁతయు ముదురు
సన్నము గమకంబు నీలధవళరక్తహారిద్వర్ణం
బులుం బొందలుగాఁ గలదుర్గుణంబులుం లేక ..
ప్రబంధ. ౬౦౫

విణ. పుచ్చినది.

తే. వివిధసంగ్రామజయరుద్రవీరభద్ర, రాజకరు
ణాకటాక్ష నిర్వ్యాజలబ్ధ, సకలసామ్రాజ్య
ఖనినిధినీ వకటరొక్క,పుప్పిభోగపులం కెలై
బాగులఁ దగూ. చంద్ర. వి. ౩. ౪౦.

సీ. పుప్పిపంటికి లేద పుట్టంబు చుట్టుట కొను
ధరుం జెద్దుకొంట రాఁడె. రామలిం. ౧౦.

పుప్పించే. స. క్రి. (పుచ్చే²+ఇంచే) తిరుగించు, తొలఁగింపఁజేయు.

గీ. బాదరుఁడీపాంతఁ జాల నున్నతిఁ దనర్చు,
తోరణస్తంభ మెక్కి యెవ్వారు చెలఁగ,
కుంద నిచ్చెనఁ బుప్పించి యందు మునిద,
యట్టు లైనను జేఁగెద నమరపురికి.
షోడ. ౩ ఆ. (చి ని శ ర)

౨ పుచ్చు, తొలఁగించు, తీసివేయు. (స్వార్థేం చుక్క)

ద్వి. విగతనేత్రద్వారవినిహితావృతము, లగు ప్రపాదప్రసూనాంబరావళులు, పుప్పించునంతన పురహరుకరుణ, నొప్పార నుదయించె నూర్ధ్వనేత్రములు. పండితా. మహిమ ౨౬౯.

ద్వి. ఎల్లయ్య మధుపయ్యగారి,తొప్పమియును లేక చొప్పగా దనక,రప్పించి కన్నులు పుప్పించె .. బసవ ౪ ౯౦౪ పం.

పుప్పిపురుగు. వి (√పుప్పి) నుసిపురుగు,కఱ్ఱ తొలిచి నుసి రాల్చెడిపురుగు
(చి. ని శ, ర. బ్రా)

పుప్పు. వి (√పుచ్చే¹) పశువులగొరిజలు ద్రస్సి పురుగులు పడెడువ్యాధి.

ఆ. నరిడి పుప్పు కప్పువాపురు కడుపూఁద,
యదురుఁద్రొక్క యనఁగ నదరి మఱియుఁ,
దెవులు కన్నియేని దవిలి యెంతయు
మహోగ్రంబు లయ్యెఁ బశుగణంబునందు.
హరి పూ. ౬. ౪౫.

ద్వి. కప్పువాపురుగాలి గజ్జెపట్రిక్క పుప్పు పంపరయూడు బొట్టు బొల్లాఁత...
నవ. ౧. ౩౦. బా. ౨౧ పం.

పుప్పుసము. సం. వి. అ. పుం. ౧. ఎడమప్రక్కనుండుఊపిరితిత్తి. ౨. తామరదుద్దు.

పుప్పొడి. వి. (పుప్పు+పొడి—క. పుప్పడి. క. పూఁపొడి.) పుష్పపరాగము,పూవులయందలి ధూళి.

సీ. చంద్రరుచిసమాకాశ్యతులగు తావు లడ
రెడు పుప్పొడులట్లొమెఱయు.
భార. విరా. ౪. ౫౦.

గీ. జడియ దళులకుఁ గురియు పుప్పొడుల ముసుఁగు మనుచ ౩. ౩౧. (ఇది కొన్ని ప్రయోగములందు పుష్పవాచక పదపూర్వముగాఁ గూడఁ గనబట్టుచున్నది.)

మ...చెంగల్వపుప్పొళ్లు నిం,చిన చంద్రోపల వేదిపై... పారి. ౧ ౪౧.

సీ. పువ్వుఁబుప్పొడిదుమ్ము పాదశి నిప్పొద
లలో సిద్ధాళులెపుడు వసించుచోటు.
ఉ రా. ౩. ౬౫.

పుప్పొడివన్నెలు. వి. బ. (పువ్వు+పొడి+వన్నెలు.) వస్త్రవిశేషము.

వ ..కంటకి వన్నెలునుఁ బుప్పొడి వన్నెలును రుద్రాక్ష వన్నెలును... ద్వా. ౩. ౨౦౬.
(ప్రాఁతప్రతి.)

పుబ్బ. వి సం. పూర్వా, ప్రా. పువ్వాహా. క. పుబ్బె.) పూర్వఫల్గుని, పదునొకండవ నక్షత్రము.

సీ. ఆశ్లేష నుత్కృష్టపీర,తనుజలాభము పుబ్బఁ
దనకులమున పెంపు పుబ్బ సౌభాగ్య విస్ఫూర్తి
సిద్ధి. భార. అను. ౩. ౧౬౭.

సా: పుబ్బ కేఁగినను బూఁతు కేఁగినను నిలువదు. చంద్రిక.

పుమనుజ. సం వి. అ. స్త్రీ. అన్న గలపడుచు.

పుమపత్యము. సం. వి. అ. న. మగబిడ్డ.

పుమర్థము. సం. వి. అ. పుం. ౧. పురుషప్రయోజనము. ౨. (ధర్మార్థకామమోక్షములనెడి) పురుషార్థము.

పుమాంసుఁడు. సం. వి. స. పుం. మనుష్యుఁడు, మానిసి.

పుమాఖ్య. సం. వి. ఆ. స్త్రీ. పురుషుని పేరు

పువ్ఫలము. సం. వి అ పుం. గర్భవాయువు (విల్యమ్స్)

పుయిలోట(ము). వి (√పుయిలోడు)౧ లజ్జా భయాదులచేఁగలుగు) జంకు,సంకోచము; వెఱపు, భయము.

గీ నీవుఁ దమ్ములుఁ నొక్కెడ నిలిచి చూచు,
చుండుఁ డని పల్కుటయుఁ బుయిలోట
తోఁడఁ, గీచకారాతిఁ దప్పక చూచి నగుచు,
నతని కిట్లని చెప్పె ధర్మాత్మజుండు
భార విరా. ౩ ౨౦౯

గీ. పరగి పుయిలోట లందుగుటఁ బగలు రేయుఁ,
బల్లెయందును వడవిలోపల విశేచ్ఛఁ, దిరిగి
నట్లు కృష్ణునిగూడి తిరుగఁ దొడఁగి,రంగ
నలు మదభరవిమూఢాత్మ లగుచు
హరి పూ ౯ ౧౪

సీ జనులు గాంచిన మానవము దూలఁ దన
కనుపుయిలోటమున మోము వుల్లగిలఁగ.
భార. విరా ౨ ౪౦

సీ. తల్లడింపు తలఁకు తల్లడము తలరు జళుకు
జంకెన జంకు జడుపు జాలి, పుయిలోట
జలదరింపు దిగులు వెఱ పల్కు వెఱ యుత్త
లము బీకు బెదరు బెగ్గిలుట యంజిక
యుదిల యటన సధృతి యగు ..
ఆం. భా. ౧. ౧౩౩

౨...సంశయము.

వ...ధర్మంబులు తేటపడ ననుగ్రహించుచుం
బుయిలోట వాసి నన్నుం గలివికొని కృపకు
భాజనంబుగాఁ జేయుట...
భార. అను. ౩. ౨.

పుయిలోడు. అ క్రి. (క. పుయిల్, హుయిల్,— ఆక్రందనము —పుయిల్ + ఓడు—సాక్రందముగా పడుగెత్తు) ౧. (లజ్జాభయాదులచే) వెనదీయు, సంకోచించు; వెఱచు, భయపడు.

క. పీఁచుఁగు నంటఁగ నగుఁ కౌరవాధకనూజాఁ
దనక పుయిలోడక న, న్నీనీచపుఁబనిఁ బస
పం,గా నీకుం దగునె పాపకర్మము గాదే.
భా॰ విరా. ౪. ౧౦౯.

చ ..ఏ,నొకగతి విన్నవింతుఁ బుయిలోడక
యిప్పుడు దాని నీ వొకిం,చుక వడి చిత్త
గింపు మనసూయఁడ వై మదిఁ గింక
వాయఁగన్. నృసిం. ౪. ౧౫౪.

క ప్రియ యి౯ రేటిది నావుడుఁ, బుయిలో
డిన పలుకుకుదల బాల్గులచేతన్, మయురసత
భజనగణము లుం,దయ మొందెన్ ఛంద
మొందెఁ దద్గుణయుక్తిన్
కావ్యా ౪ ౯

ఉ నీవిమలప్రభావమును నీవినయాదికసద్గుణం
బులున్, దేవుఁ డెఱింగి యుండియుఁ నిందల
కున్ బుయిలోడి రాజగ,త్పావని నీవు
గోరినవెపంబున నిచ్చటి కంపినాఁడు...
ఉ రా. ౬. ౨౪౧.

జ. పుయిలోట

పురఃపాకము. సం విశే (అ అ అ) పాకమును దగ్గిఱినది, ఫలోన్ముఖమైనది.

శ్లో: ఉప్తిక్షార్థక్రియాదారం తేఽభినన్ద్య గిరే
ర్వచః, ఆశీర్భిరేధయామాసుః పురఃపాకా
భిరంబికామ్ సం. కుసం. ౬. ౯౦.

పురఃఫలము. సం విశే. (అ. ఆ. అ) (ఫలము ముంగలగలది.) ఫలమును సమీపించినది.

శ్లో: పత్నీసత్పన్నాతిథి స్తిమితా సపర్యాం ప్రత్య
గ్రహీత్సేతిన వన్దహస్తా, భక్త్యోపపన్నేషు
హి తద్విధానాం ప్రసాదచిహ్నాని పురః
ఫలాని... సం. రఘు. ౨. ౨౨.

పురంజనుఁడు. సం. వి. అ. పుం క్షేత్రజ్ఞుఁడు, జీవుఁడు.

పురందర. సం. వి. ఆ. స్త్రీ గంగ.

పురందరము. సం. వి. అ. న. ౧ (జ్యోతి) జ్యేష్ఠానక్షత్రము ౨ చవ్యము, ఓషధివిశేషము

పురందరుఁడు. ౧ ఇంద్రుఁడు ౨ శివుఁడు ౩ అగ్ని ౪ విష్ణువు. ౫ చారుఁడు

పురంధ్రి. సం. వి. ఇ. ఈ. స్త్రీ ౧. కుటుంబము గల యాఁడుది. మగఁడును బిడ్డలును గల యాఁడుది, ౨ ఆఁడుది, (శ. ర) ఇ. పుం. ౧. ఇంద్రుఁడు, ౨ వరుణుఁడు.

పురఁట=పుంట, పూఁట. వి. సంధ్య

సీ. సంధ్య యొుప్పచు నుండు సంజనఁ బూఁటనఁ
బుంట యంచనఁగఁ బురంట యనఁగ.
ఆం. భా ౧. ౯౪

పురజ్యోతి. సం. వి. స్. పుం ౧ అగ్ని, ౨ అగ్నిలోకము.

పురటము. సం. వి. అ. న. బంగారు

వ...నికటపురటలతారూఢస్థలవిహంగమ
మిథునప్రోచ్య మానశ్రుతిభిః ..
సం. భాగ ౫. ౨. ౪.

(పురటలతాః=స్వర్ణవల్ల్యః, శ్రీధరుఁడు)

పురణము. సం. వి. అ. పుం. సముద్రము (వాచ.)

పురణి(డి)ంచే¹=పురాణించే, పురాయించే. అ. క్రి (సం. పూరణమ్.)

౧. వర్ధిల్లు, పెంపొందు, ప్రబలమగు.

వ ..కృష్ణుండు జన్మించినది యాదిగా గోవులు ప్రతివత్సరంబును బ్రసూతలై క్రేపులు పురణించి వచ్చుఁబా లెంతల్పతితతి మంతయు ఘృతం బయి పేర్చు...
హరి. పూ. ౭. ౧౩౧.

ఉ...కైసాయుచు పొర దూఱుచుఁ గుశంకలఁ
బోవకుఁ డన్నలార మీ, కేసును లన్యకావ్య
సరణిం బురణింపఁగఁ జేయ టొప్పగున్.
కృ శకుం పీఠి ౭

ద్వి. చింతింపఁ దగ దని చెలికాండ్ర నిలిపి,
పురణించుచును దనపూర్వకర్మంబు, తరువు
వాఁడై వెంటఁ దరిపునేయ
ద్వి. శ. సా. ౧. ౨౦ పా. ౧౭. పం.

౨. విజృంభించు, చెలరేఁగు

క...కురుబల మదె పురణించె బడలుపఱుతము
రమ్మా భార. ద్రో. ౫. ౩౮౦

ఉ...సంతానసమృద్ధిచే శుభవితానము తానక
మర్త్యవేశి సంతానముఁ గన్నదైవతవతంస
పురిం బురణించి నవ్వుచున్.
వసు ౧. ౧౨౪.

పురణి(డి)ంచే²=పురుడించే. స. క్రి పోలు, ఎనయు

ద్వి బుద్ధి బృహస్పతిఁ బురణించువాని, విద్ధ
తేజంబున నినుఁ బోలువాని
రం రా. అయో. ౭౫ పా ౧౩ పం.

ఉ పట్టెపుజుట్టు నిక్కు మెడ బాగుగఁ జివ్వవ
యారెపొంకమున్, రెట్టలబల్మి నెమ్మిఁ
బురణించినయీకలతోఁకలున్...గల్గుపుంజుఁ
జే,పట్టి గ్రహంబు నెక్కఁ గనుపట్టఁగ
నల్లులు దీసి యంకటన్. కువల ౪. ౨౦౩.

క. సత్త్వము సాహసమును దా,తృత్త్వమ్మును
విక్రమార్కు తెఱఁగునఁ గనకే,సత్త్వరగతిఁ
జనుదేరఁ బ్ర,భుత్త్వము ఘనమూఁడె యతనిఁ
బురణించెదవే. ద్వా. ౭. ౩.

—అ. క్రి ౧ సాటియగు, సమానమగు.

సీ. పుండరీకములతోఁ బురణించు కన్నులఁ
గారుణ్య మను తేనె గదలుకొనఁగ.
ఉ. హరి. ౨. ౧౪౭.

ద్వి. అరయంగ నే శైవయుత్సృతంబుతోడఁ,
బురణింపఁ దరువుగాఁ బుట్టించిరారో.
రం రా. అర. ౧౯౫. పా. ౪. పం

౨. మార్కొను, ప్రతిఘటించు

క. గిరితోడన కరిపోతము, హరితో బుత్త్రంబుఁ
జెనయుపట్టెద కాదే,హరితోడ నీవు
గావునఁ, బురణించుట
ఉ హరి 3 ౫౧.

3. ఒప్పు, అతిశయించు.

ద్వి సరి లేనినవరత్నసంఘసంఘటన, పుర
ణింపఁగా బాహుపురులు ధరించి
రఘునా ౮ పా ౧౬. పం

పురతటి. సం. వి. ఈ. స్త్రీ. క్షుద్రహట్టము. చిన్నయంగడివీథి

పురదేవత. సం వి ఆ. స్త్రీ. పురమునధిష్ఠించి యున్న దేవత.

పురద్వారము. సం వి అ న. పురముయొక్క వాకిలిగవను, గోపురము, పురము ప్రవేశించు ద్వారము

పురపాలుఁడు. సం వి అ. పుం. ౧ పురాధ్యక్షుఁడు ౨ శివుఁడు.

పురపుర. వి. ౧. బొబ్బలేచుటకు ననుకరణము.

మహాస్రగ్ధర...పదకరకటకభ్రష్టభూషావిశేషం,
బులుం జొప్పల్ దప్ప నెండం బురపుర
నడుగుల్ పొక్కఁగా...
ప్రబోధ ౫ ౯౪.

౨. దుఃఖించుట తహతహపడుట మున్నగువానికి ననుకరణము.

క. పురపురఁ బొక్కుచు బకపతి,కరంకముం
దేరఁ బనిచి...
శార. కాం. 3. ౫౧౨.

క. పురజను లెల్లఁ గనుంగొని,పురపుర బొక్కంగ
వధ్యభూమిస్థలికిం, ద్వరితగతిం గొని చని
యుగ్గరహింప రయమునర్పుచునను గోలుపమిఁ
దనలోన్. విక్ర 3 ౨౫.

క. పురపురఁ బడి యేడ్చు చుండె భూభాగము
నన్. దశకు. ౪ ౨౯.

3. తహతహ; బాధ.

చూ. పురపురగొను, పురపురమను.

జః పురపురగొను, పురపురమను, పురపురలాడు

పురపురగొను. అ క్రి (పురపుర+కొను) తహతహపడు, తత్తఱనొందు.

గీ తల్పమునకు సఖీప్రయత్నమున వచ్చి,నళిన
బోధకు నడుగడుగాను దఱియఁ,దలఁపు
పురపురగొనఁ దత్తరిలుతదీయ,కాంతునకుఁ
దక్షణము బ్రహ్మకల్ప మయ్యె
కవిక. 3 ౨౦౩

పురపురమను. అ క్రి (పురపుర + అను) పురతమను,నొప్పినొందు

వ...శోకోల్లంఘనంబునం బురపుర మనుచోడితల
నిమురుకొనుచు. ప్రబోధ 3. ౧౨

పురపురలాడు. అ క్రి (పురపురలు + ఆడు) తహతహనొందు,మిక్కిలి అపేక్షపడు

(వ్యవ) అతఁడాయుద్యోగమునకై పురపుర
లాడుచున్నాఁడు

పురభిత్తు. సం. వి. ద్. పుం శివుఁడు.

పురమథనుఁడు. సం వి అ పుం. శివుఁడు.

పురమార్గము. సం వి. అ. పుం. పురమునందలి వీథి;పురమునకుఁ గొంపోవుదారి.

పురము. సం. విణ. (అ. ఆ. అ.) పూర్ణము, ప్రచురము.

వి. అ. న. ౧. పట్టణవిశేషము. (పెద్దపెద్ద గృహములును జాట్లు నగర్తయు గలిగి యొక క్రోశమునకుఁ దక్కువకాని వైశాల్యముగలది); బహుగ్రామముల వ్యవహారమునకు స్థానమై పెక్కులు హాట్టాదులు కలిగియున్న ప్రధానగ్రామము. ౨ గృహము. ౩ దేహము. ౪. పాటలిపుత్రమను పట్టణము. ౫ కుసుమదళవృంతము, పూరేకుకాడ ౬. నాగరముస్త †. ౭ చర్మము. ౮ మేడ,గృహోపరిగృహము. ౯ స్త్రీలుండుగృహభాగము. ౧౦ మూఁడు అను సంఖ్య —వి అ పుం పీతఘుంటి,పచ్చగోరంట. †. ౨ ధాన్యరాశి. ౩. గుగ్గిలపుఁజెట్టు

పురరక్షుఁడు. సం వి అ పుం. తలారి,ఆరక్షకుఁడు

పురరిపువు. సం వి ఉ. పుం. శివుఁడు

పురరోధము. సం. వి అ. పుం. పురముముట్టడి.

పురల. సం వి అ స్త్రీ దుర్గ

పురశాసనుఁడు. సం. వి. అ. పుం. శివుఁడు.

పురశ్చరణము. సం వి అ న. ౧. ముందుగా ఆచరించుట ౨. (తంత్ర) గ్రహించిన మంత్రమునకు సిద్ధిహేతువగు ప్రయోగభేదము

పురశ్చర్య. సం. వి. ఆ. స్త్రీ = పురశ్చరణము.

పురస్కరణము. సం వి అ న. ముందిడుట. ౨. పూజనము. (చూ: పురస్కారము)

పురస్కరణీయము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. ముందిడఁదగినది. ౨ పూజింపఁదగినది.

పురస్కరించు. సం. స. క్రి. ౧. పూజించు. ౨. ముందిడుకొను.

వ...అంత సమస్తసైన్యంబులు సన్నద్ధంబులు కావించి వివిధాయుధంబులు ధరియించి సుధాశనులు మహాదేవిం బురస్కరించుకొని మహిషుమీఁదికి నరుదెంచిన.

మార్క. ౬. ౮౦,

పురస్కారము. సం వి. అ. పుం. ౧. ముందిడుట. ముంగలపెట్టుట. ౨ ముఖ్యత్వమునిచ్చుట. ౩. పూజనము. ౪. పరిగ్రహించుట. ౫. (దీని నుండి)అయితపఱచుట,సిద్ధముచేయుట. ౬. శత్రువాక్రమించుట,అభిగ్రహణము. ౭. అభిశాపము, అపదూఱుపడుట ౮. సేకము,తడుపుట; మంత్రజలాదులఁ బ్రోక్షించుట. ౯. ఎదురుచూచుట, ప్రతిపాలనము.

పురస్కృతము. సం. విశే. (అ. ఆ అ.) ౧. ముందిడఁబడినది, ముందఱపెట్టుకొనఁబడినది; (దీని నుండి) అనుసరింపఁబడినది. ౨. పూజింపఁబడినది. ౩. పరిగ్రహింపఁబడినది. ౪ శత్రువుచే వాక్రమింపఁబడినది. ౫ అభిశస్తము,అపదూఱుపడినది. ౬. తడుపఁబడినది, ప్రోక్షింపఁబడినది, సిక్తము. ౭. సిద్ధముచేయఁబడినది ౮. ఎదురుచూడఁబడినది. ౯ ఏర్పఱుపఁబడినది,నియుక్తము. ౧౦. అభిషిక్తము,అభిషేకముచేయఁబడినది. (రాజకులము. పెం॥ శే ని.)

పురస్క్రియ. సం. వి. ఆ. స్త్రీ. ౧. పురస్కారము. (ముందిడుట. పూజనము. మొ) ౨. పురశ్చరణము.

పురస్సరుఁడు. సం. విశే. (అ. ఆ అ.) ముందు నడచువాఁడు, పురోగముఁడు. వి. అ. పుం. ౧ ముందుపోవువాఁడు-దూత. ౨. అనుచరుఁడు, సేవకుఁడు. ౩. నాయకుఁడు,ముందుండి నడపువాఁడు.

పురహరుఁడు. సం. వి. అ. పుం. శివుఁడు, ముక్కంటి.

పురా. సం. వి. ఆ. స్త్రీ ౧. గంగ. ౨. ఒకానొకగంధద్రవ్యము. ౩. తూర్పు. ౪. కోట,

దుర్గము అవ్య పూర్వమున (ఈయర్థమున తెలుఁగునందు వ్యస్తప్రయోగము కన్పడదు)

పురాకథ సం వి అ స్త్రీ పూర్వకథ, ఇతిహాసము

పురాకల్పము సం వి అ పుం ౧ ప్రాచీనయుగకల్పము ౨ పూర్వకాలము ౩ అర్థవాదభేదము

పురాకృతము సం విణ (అ ఆ అ) పూర్వము చేయఁబడినది వి అ న ఇహజన్మమందును జన్మాంతరమందును చేయఁబడిన పుణ్యపాపాది కర్మము

పురాజుఁడు సం వి అ పుం ఇంద్రునికి శాంతికర్మములఁ జేయు పురోహితుఁడు (వై ని)

పురాణగుఁడు సం విణ (అ ఆ అ) ౧ పురాణగాయకుఁడు, పురాణములను జదువువాఁడు, సం వి అ పుం బ్రహ్మము, పరమాత్మ

పురాణపురుషుఁడు సం వి అ పుం ౧ విష్ణువు ౨ ముసలివాఁడు, వృద్ధుఁడు

పురాణము సం విణ (అ ఆ అ) ౧ పురాతనము, పురాభవము, పూర్వకాలపుది ౨ చాలఁగాలము చెల్లినది ౩ జీర్ణించినది, క్షీణము వి అ న ౧ సర్గప్రతిసర్గాది పంచలక్షణములతోఁ గూడిన బ్రాహ్మాది (చూ అష్టాదశ శ్లో సర్గశ్చ ప్రతిసర్గశ్చ వంశో మన్వన్తరాణి చ,వంశానుచరితం చేతి పురాణం పంచలక్షణమ్) ౨ పదునెనిమిది వి అ పుం న ౧ కర్షమెత్తువెండిటంకము, కార్షాపణము ౨ ఎనుబది వరాటకములకొలఁదియగు పణము

పురాణాంతుఁడు సం వి అ పుం యముఁడు (వై ని)

పురాణించు = పురాయించు, పురణించు^{1}.
అ క్రి (సం పూరణమ్) ౧ వర్ధిల్లు, అతిశయిల్లు, ప్రబలు

వ తంత్రీపాలుం డనం బరగినవాఁడ వాచేతం
గ్రేవులు పురాణించుటం జేసి కొండొక
కాలంబునన కడుపులం బెనుకు
భార విరా ౧ ౨౬

దండకము ఉల్లోక సౌందర్య ధుర్యస్థితిన్
విస్తృతం బౌనురస్సీమ శీమాతకై హార
వర్షోపలశ్రేణి రాణించు మించుల్ పురా
ణింపఁగాఁజేయు
పాండు ౪ ౮౮

౨ విజృంభించు (శ ర)

పురాణించు సం అ క్రి పురాణముచెప్పు

శా పెట్టం గల్గను గాళిఁ గొల్వను బురాణింపం
దొరంకొంటి భాగ ౧ ౮

పురాతనము సం విణ (అ ఈ అ) పూర్వము కలిగినది,బహుదినములనాఁటిది,ప్రాచీనము, జీర్ణించినది,క్షీణము

పురాధిపుఁడు సం వి అ పుం పురమున కధిపతి ఇట్లే పురాధ్యక్షుఁడు, మొ

పురాయించు = పురాణించు, పురణించు^{1}
అ క్రి ౧ వర్ధిల్లు (శ ర)
౨ విజృంభించు

దండకము శాక్వరస్కంధ బంధుత్వగంధంబు,
రూపించు మూఁపుల్ పురాయింప
పాండు ౪ ౮౮ (ముద్రి చి ని శ ర)

పురాయోని సం విణ (ఇ) ప్రాచీనమగు ఉత్పత్తి గలది వి ఇ పుం శివుఁడు

పురారాతి సం వి ఇ పుం శివుఁడు, (ఇట్లే పురారి)

పురార్ధవిస్తారము. సం. వి. అ. పుం. ౧. ఖేటకము. ౨. అస్త్రభేదము. (వాచ) ౩. పల్లెటూరు. (ఆ. ని.)

పురావసువు. సం. వి ఉ పుం. భీష్ముఁడు. (త్రి. ని.)

పురావిదుఁడు. సం. విణ (ద్) పురావృత్తముల నెఱిఁగినవాఁడు

పురావృత్తము. సం విణ. (అ ఆ అ) పూర్వము జరిగినది వి అ న ౧ పూర్వపు వృత్తాంతము. ౨. ఇతిహాసము.

పురి. వి. (త పురి) ౧ నెమిలిపింఛము బర్హము, నెమిలియీఁక

గీ. మేఘరాజులు సరసత మీఱఁ దమ్ముఁ,బరఁగ
విద్యుల్లతాదీర్ఘతరకటాక్ష,వీక్షణకలాపముల
గారవింప నలరి, నెమ్మి నర్తించుఁ బురి విచ్చి
నెమ్మిగములు. రామా ౬. ౧౦

క విరితేనెమేపరులకుఁ, బాఁతినీలపుసరుల శిరుల
కజ్జాక్షికురుల్,గుఱులై వెడవిలుతుని బెడఁ,
గుఱులై తగ నెమ్మిపురుల కొఁకదాఁపుఱులై.
చం రా. ౩. ౭౪.

క. పురి విచ్చి మయూరము లప్పురిసౌధశిఖా
గృహాగ్రముల నటియించున్
వరాహ ౯. ౧౫౧.

౨. పిరి, మెలి, పెన; పేనుటవలనఁగలుగు గట్టితనము.

సీ .తనరుసూత్రమునూలు దారమనఁగఁ,బురి పిరి
యనఁగఁ దక్కురణపేర్వన పెంపు .
ఆం. భా. ౨. ౨౯౫.

వ...తర్కత్రాడు పాపఁటిని రొండలిమలఁకలు
పురులు విడి... భీమ. ౪. ౬౦

౩. జగ్గిసారము.

శా. జాజాఁటంబు బురి రొక్క సంగముల
నందంబై యొరయించి వి, భ్రూవిలాస...
చంద్ర. ౧. ౧౦౮.

చ. కలకలసవ్వుమోము పురి గట్టినచెన్నుయి
మూఁగుమూఁగుమీసలు నపరంజిడా లెగు
బుజంబులు . కువల. ౩. ౧౧౨.

౪. కవియుట, ఆక్రమణము. చూ. పురికొను, పురికొల్పు)

౫. ఉత్సాహము, ఎచ్చరిక. (చూ పురికాఁడు)

౬. ధాన్యములు పోసి యుంచుటకు గడ్డితోఁ గట్టినకూటు, పెంటిగాడె. (శ. ర.)

(వ్యవ) మాపురి నిండ ధాన్య మున్నది.

౭. గోనెలు కుట్టుట కుపయోగించెడుత్రాడు. (శ. ర.)

(పురికోస అని వాడుక)

—కోలపురులు. = బాణములకుఁ గట్టినెమిలి యీఁకలు

సీ తూఁరగోలలు నాఁటి కుఱిగొని తనకుంచె
పొది నమర్చినకోలపురులుగాగ
కు. సం. ౧౨. ౯౨౭.

జః—పురికాఁడు, పురికొను, పురికొల్పు, పురినమ్మి, పురిపులుఁగు, పురిరెక్కించు, పురిరెక్క, పురివిచ్చు.

పురి. సం. వి ఇ ఈ. స్త్రీ ౧ నగరము, ౨. నది. ఇ పుం రాజు (కే ని.) వి. ఈ. స్త్రీ. ౧. కోట, దుర్గము. ౨ దేహము. ౩. సన్న్యాసుల ఉపాధిభేదము.

శ్లో. జ్ఞానరత్నేన సంపూర్ణః పూర్ణతత్త్వ పథ
స్థితిః, పరబ్రహ్మరతో నిత్యం పురీనామా
స ఉచ్యతే. మహానిర్వాణతంత్రము

పురికాఁడు. విణ. (పురి+కాఁడు) ఉత్సాహవంతుఁడు, ఎచ్చరికగలవాఁడు.

క. పైఁ దేమి బ్రాఁతి యుదిగో,తేఁ డిచ్చెదు
ప్రముచ్చువగల నెలఁత రమింపం, బోఁడిమి

చెదరే మరిఁ బుర్కొఁదవుగద కొదవకే
జగంబు తెలుంగుచ్. శుక. ౩. ౩౬.

పురికొను. అ. క్రి. (పురి+కొను) ౧. ఎచ్చరిక గొను, ఉత్సాహమునొందు;

క. ...బలములు దూర్యం,బులు వార్పులఁ
జెలఁగ రెండుఁబురికొని చతురం,గలసద్ధతు
లొప్పఁగ వడిఁ, దలపడిరి...
భార. భీష్మ. ౨. ౧౮౧.

సీ. దనుజేంద్రునిలుచుట గని సైన్య మెప్పటి
యట్టుల పురికొని యనికిఁ జొచ్చె
భార. భీష్మ ౩. ౩౬.

క. బరవసమునఁ గొ త్తలచే,సిరి పురికొని కదఁగి
దైత్యసేనలు మగుడన్. నిర్వ ౩. ౧౪

చ తెరలినసేన నిల్పి సముదీర్ణరయంబున రామ
సేయుచుం, బురికొనఁ జేసె దూషణుఁడు
భా. రా. అర ౧ ౨౦౬

౨ కదఁగు, ఉద్యమించు

చ. కరకరితోడిరిత్తయలుక ల్పచరించి మనోజ
కేళికిం, బురికొననీక కోపమునఁ బో
నడచుం గడు నల్గి... చిత్ర భా ౪ ౫౨

౩. దట్టమగు, సాంద్రమగు

క. సెలు లనఁగ సెంత ఊపే, పురికొని తెగ
బారఁడేసి పాదమెడు మీ రే,మురువుగ
జడ యల్లెదరు . శుక. ౨. ౨౩౩.

౪. అతిశయించు.

క పరికించుచు డెందంబునఁ, బురికొనుకౌతుకము
తోడ .. మనుచ. ౨. ౭.

౫. పెనఁగొను.

క. అనుటయు నచ్చరహృదయం,బున భయమును
సంభ్రమంబుఁ బురిగొనఁగా నొ,య్యనఁగర
భృతవల్లకియొక, యనుఁగుంజెలికరతలంబునం
డిడి యంతన్. పె. శకుం. ౧. ౨౧౭.

౬. కవియు, తలపడు.

క. పురికొనుచుం దరలుచు నొ,హరిహరి
నొక్కచోట నలవడు నొకచో, విరియు
నొకచోటఁ దిరుగు,దిరుగక యొకచోట
రెండుదెఱఁగులు నొచ్చున్.
భార. భీష్మ. ౨. ౧౮౩.

క ఉభయబలంబులఁ బురికొని...నభశ్చరులు
వొగడ సీమనం బోరాడెన్
భార ద్రో ౩ ౧౨౩.

౭ సక్తమగు, చిక్కు

చ...వచ్చె పుండరీక,స్థలయనునప్సరోంగన ముదం
బున దానివిలాసలీలఁ జూ,డ్కులు పురి
కొన్నఁ బైఁబడి
మార్క ౫ ౫౭.

పురికొల్పు(లుపు). స క్రి. (√ పురికొను) ౧. (యుద్ధాదులకు) ప్రేరేచు, ప్రోత్సాహపఱచు

క తిరిగినపందల సేఁటికిఁ,బురికొల్పఁగ నున్న
వారు వోదురుగాక ..
భార భీష్మ. ౨. ౧౫౨

గీ కామమోహిత యగువింతిఁ గ్రస్తిపఱుప,
నముఁజుఁ బురికొల్పి తిది నీకుఁ జనునె రామ
సైమ. ౭ ౧౩౦ భార ఉద్యో. ౩ ౫౩.

౨ పంపు, పుత్తెంచు.

క సైరింపకయుత్తెఱఁగురు, వీరాగ్రణి యిరువ
దేనువేలరథంబుల్, పోరికిఁబురికొలిపినవి,
స్ఫారగతిం గూడికవిసెఁ బార్థునిమీఁదన్.
భార. భీష్మ. ౨. ౩౩౮.

గీ. పురిగొలిపె నంచెఁ బుత్తెంచెఁ బుచ్చె
నంపెఁ,బంచెఁ బంపెను బంపించెఁ బనిచె,
ననఁగ,నలరు నంపించె ననుమాట కర్థ
మగుచు. ఆం భా. ౩. ౧౨౧.

పురిడిపిట్ట. వి. పూరేడు, పక్షివిశేషము (శ. ర.)

పురినమ్మి. వి. (పురి+నమ్మి. పురిగలనెమిలి.) మగనెమిలి.

క. పురులు గలఁ డిచ్చు నని తన,పురు లెల్లఁగళ
విల్లు సేయఁ బడుకల తానుం, బురులఁ
బొదకట్టి సెలయించుఁ,బురు లీకయ తక్కఁ
బోరాఁ బురివిమ్మ క్రియన్.
కు. సం. ౭. ౧౪౦.

—పురివిమ్మ = మగనెమిలి.

సీ. పాలతిసేనలితోడఁ బురివిమ్మ తనపురి ప్రతి
వచ్చు నని పామఁ బట్టెనేని
విక్ర. ౫ ౧౮౦.

పురిపులుఁగు. వి. (పురి + పులుఁగు) నెమిలి, బర్హిణము.

గీ. పక్కివాల్గాల్పునఁగునైదోడుప్రోలఁ, దొ
దరి యవయంబు సాదంగఁ బడసినట్టి,
పురిపులుఁగునెత్తి మెనలేని పున్నియంబు,
లేమిచేసెను .. నీలా. ౧ ౧౦౯.

క. ఇరువంకలఁ దన్నుఁ బొదివి,గొరువంకలుఁ
దుమ్మెదలును గోయిలలుం దంక్కరిచిలు
కలుఁ బురిపులుఁగులు, గొరగొర రా
మరుఁడు చెడలఁ గొమ్మ గలంపన్.
నీలా. 3. ౧౧.

పురియెక్కించు. స. క్రి (√ పురియెక్కు) ౧. పేని గట్టిగా పెనగొనఁజేయు, బిగియెక్కించు. ౨. పురికొల్పు, ప్రేరేచు, (క్రోధాదులను) రేఁపు.

(వ్యవ.) ఎవరో వానికి గట్టిగా పురియెక్కించుటచే నన్ను చెడఁ దిట్టినాఁడు.

పురియెక్కు. అ. క్రి. (పురి + ఎక్కు) పేనుటచేత గట్టిగా పెనగొను, బిగియు.

(వ్యవ) ఈత్రాడు చక్కఁగా పురియెక్కక పోవుటచే త్వరగా తెగిపోవును.

పురివిచ్చు. అ. క్రి. (పురి + విచ్చు) బిగిచెడు, సడలు; విడిపోవు.

చ. విడువనికౌఁగిలింత పురివిచ్చనిమచ్చిక తన్పు
లేనిసందడి...కల్గి యొక్కతై,వడి సెడఁబాసి
యింటికిని వచ్చితి వాతఁడు సేఁగునంతటన్.
కళా. ౫. 3౧.

గీ. ఎదసెఁ బురివిచ్చె నెదమయ్యెఁ గదసెఁ
జెంగెఁ బాసెఁ గెడించె నాఁగను బరగు
చుండు, వీడెననుటకు...
అం. భా. 3. ౭౫.

సీ. మతిమతిఁ బురివిచ్చె మాయూరపింఛిక
యపయశశ్రీఁ జెందె నంబుజంబు...గీ. జల
జలోచన నెలతలకు పాటిరాక.
ఇందు. ౨. ౧౬౫.

(పింఛము - విడుట - అనిధ్వని)

పురీతత్తు. సం. వి. త్. పుం. న. ౧ ఆంత్రము. (ఇది దేహారంభకమగు నాడీవిశేషము) ౨. హృదయమును గప్పికొనియుండు మాంసభేదము. 3. దేహము

పురీషణము. సం. వి. అ. పుం. మలము, విష్ఠ, (త్రి. ని)

పురీషమలము. సం వి. అ. పుం. మాషము, మినుములు (త్రి ని)

పురీషము. సం. వి అ న మలము, విష్ఠ, ౨ మఱికి, మాలిన్యము 3 మట్టిపొడి, (వై. ని) ౪ సలిలము, నీరు (శే ని.)

పురీషాధానము. సం. వి. అ న. మలకోశము.

పురీషోత్సర్గము. సం. వి. అ. పుం మలవిసర్జనము.

పురుకుత్సుఁడు. సం. వి. అ. పుం. మాంధాత కొడుకులలో నొకఁడు.

పురుగు(వు,ర్వు)=ప్రువ్వు. వి. (సం. పులకః) ౧. క్రిమి, కీటకము.

అ దుక్కినముష్ము పురుగు చెక్కినముష్మును,
శౌచమునకుఁ గాదు సంగ్రహింప.

వి. పు. ౪ ౧౬౩.

ఉ. నాయపరాధ మేమియు మనంబున నెన్నక
యూనిమానసస్థైర్యయ కృపావిధేయ యుది దీనికి
నెయ్యది యేవనంబునం, బోయి వసింతు
నేఁ బురువుపుట్టువు దీరెడుదాఁక...

కాళ. ౪. ౧౪౧

చ. జరపక విశ్వనాథునకు సత్యము దప్పినరాజు
రాజ్యసంహారణము నొంది దీనుఁ డయి
యార్తి పెనంగొను మేనిపుండ్లనుం బురుగు
రక్తిపూరముల బ్రుంగి పయింబయి
నంతకంతకున్, దొరఁగెడిపుర్వులం గలికి
తోఁడుచు వేడుక రిచ్చపట్టులన్

కావ్యా. ౨. ౧౨౨.

౨. పాము.—

(వ్యవ) వానిని పురుగు ముట్టుకొన్నది

ఆ. వక్రగతిన యెపుడు వర్తించు రంధ్రముల్,
వెదకుచుండు మిగుల విషము గురియు,నోఁగ
పడగఁ బెట్టు నోయన్న యే మందుఁ, జెట్టు
బన్న మసెడిచెడుగుఁబురుగు.

పారిశ్చ ౫. ౬౩.

ద్వ. అపాపజాతి వ్రేదరంటఁ గలచు,
నప్పుడు నమ్మ నే మని తలఁచితివో.

ద్వి పారిశ్చ ఉ ౧౭౫౯ పం

—పురుగుఁబుట్టలు=పురుగులు (ఇందు పుట్టకు
వేఱర్థము లేదు.)

గీ. అచ్చముగ నీటికందువ లరయువారు,
బురుగుఁ బుట్టలు చెదరనుబ్బుచును నొక్క,
పరిగ నవ్వుచుఁ జప్పట్లు చఱచువారు,సైరి
కద్వేశుఁ బాకెంబువార లెల్ల.

కువల. ౨. ౧౦౪.

జః—పురుగుమేయు.

పురుగు(వు)మేయు. అ. క్రి (పురుగు+మేయు)
నష్టము, నశించు.

ఆ. చదువు చట్టుపడియె శాస్త్రంబు మ
న్నయ్యె,బుద్ధి పురువుమేసెఁ బుణ్య మడఁగె.

భాగ. ౬. ౧౩౫.

ఆ. రాయ్యపుర్వు క్రొవ్వి రోధోవసుంధర,
కగపి తెగినపగిది నిట్టు లేల,జలతలంబు
విడిచి చనుదెంచి నాబుద్ధి, పుర్వుమేయఁ
బెట్టఁబొందఁగంటి శేం పంచ. ౪ ౫౩౬

పురుజత్తు. సం. వి త్ పుం ౧. విష్ణువు.
౨. కుంతిభోజుఁడు, (అర్జునుని మాతులుఁడు)

పురుటము. సం వి అ పుం ౧ మానవదంప
తులయందు ఇతర మానవులకు ఉండునసమానము
౨ సంలాపము ౩ జలజంతువిశేషము (శే ని)

పురుటాకు. (పురుడు + ఆకు) వి బాలెంతరాలికి
గర్భార్థముకట్టు నొకదినుసు ఆకు. (భూతులని)

చ. అలిక విభూతిరేఖ నవహారమునం బురుటాకు
మూట ..కన్పడఁగాఁ గురుమాపుచీరతో,
నెలపురు డోమె నంత ధరణీవరకాంత
యొకింత వింత గన్ ఇందు ౨ ౧౪.

పురుటాలు=పురుటియాలు. వి ఓ (పురుడు^{1}
+ ఆలు) బాలెంతరాలు, ప్రసూతి

క పురు డీబోటికి నిందిర,పురు దంబిక గాక
యొరులు పురుడే యనుచున్, బురుటాలికిఁ
బదిదినముల,పురుడు ప్రవర్తించి రెలమిఁ
బుణ్యపుగరితల్ భాగ. ౧. ౫౧౬.

సీ. పులి క్రొత్త యీనినపురుటింటిలోనికిఁ బురు
టాలితగవు గొంపోవు హరిణి.

పి శకుం. ౨. ౪౬.

పురుటిపాపఁడు. (పురుడు^{1} + పాపఁడు.) =
పురుటిలోని శిశువు, మిక్కిలి లేఁతశిశువు.
(ఇక్లీ. పురుటిపట్టి.)

తే. పురటిపాపనిఁ దొట్టెలోఁ బొందుగాఁగ,
బెట్టి జోపించుకొని తాను ప్రియసతి
యును...మందట నేఁగె నెలమి.
హరి. పూ. ౫. ౧౪౧.

తే...ఇపుడు, దేవకీసూనుఁ డైయున్న దేవదేవుఁ,
డితఁడు పూతనాప్రాణహాయితఁ దలిర్పఁ,
బురటిపాపఁ డైయుప్పారుపరువమునను.
హరి. ఉ. ౫. ౨౨౪.

వ. మేనకయు...అప్పురుటిపట్టి నల్లనల్లన పట్టి
కొని వ శకుం ౨ ౧౪౬

పురుటియాలు=పురుటాలు.

సీ. పొదివితేఁ గానక పొత్తులలోఁ బట్టఁ
బోనాడుకొనిన లేఁబురుటియాండ్రు
రామా ౬ ౨౫౦

(పొత్తులలోఁబట్టన్=పొత్తులలోని బిడ్డలను)

పురుటి(యి)ల్లు. వి. (పురుడు¹+ఇల్లు) ప్రసవగృహము, బిడ్డనుకన్నయిల్లు.

తే ..సూతి,కాగృహాభిధ పురుటిల్లు నాఁగఁ
దనరు. ఆం. భా ౨. ౧౬.

మ. ఘనసంతోషము మీఱఁగా దశరథక్ష్మా
పాలచంద్రుండు కే, చని కాంచెం బురు
టింటిలోపలను...రాముని...
దశా ౪ ౨౦

సీ. ఆది దివ్యానిదివ్యావతారమునకుఁ బూర్ణాం
బుకుంభంబు పురుటియిల్లు. కాశీ. ౨. ౪౦.

క. ఈపురుటియింటి కుద్య,ద్దీపంబును బోలె...
భాగ. ౧౦. పూ. ౧౧౫.

పురుడించే=పురణించే². (√పురుడు².) స. క్రి. ౧. పోలు, ఎనయు.

సీ. ఉరువిచ్చు గంగకాబురువడి వినువారిఁబురు
డించుచుట్టుల పరపికాన్య. ద. శా. ౧౦౦౪.

శా. సింగం బున్నగుహానికేతమునకున్ శీఘ్రంబు
నన్ వచ్చున్యాతంగంబుం బురుడించుచుం
బవనపుత్రస్వీకృతం బైనయా,రంగాగారము
పేర వచ్చి... భార. విరా. ౨. ౩౩౦.

సీ. బుద్ధి నింద్రాచార్యుఁ బురుడించు కూరత
వాసవుఁ దాలిమి వసుధఁ బోలు.
భార. అర. ౪. ౧౭౦.
హేం పంచ. ౧. ౧౨౨.

౨. ఉపమించు, పోల్చు

మ వరదివ్యాస్త్రవిదుండు బాహుఘనుఁ డశ్వ
త్థామ గాండీవితోఁ, బురుడింపం దగువాఁడు
వీని కన యీభూలోకసంచారు లెవ్వరు
లేరు... భార ఉద్యో ౪. ౨౨౭.

క. ఖరకరకిరభిన్నము లై,కర మెలమి వహించు
నరుణకమలంబులతోఁ, బురుడింపఁ దగుచు
గొజ్జఁగి,విరితేఁకులబంతిగములు వెలఁదికరం
బుల్. ప్రభా. ౨ ౪౯.

—అ. క్రి.=సామ్యమునొందు, సాటియగు

క...ఒండొంటితోడ బురుడించిన చెన్నుద్దుల
ముద్దుల ముద్దుల,సుద్దులబాలకుఁడు ద్రోచ
క్షోణిం బడఁగన్. వి పు ౪. ౧౩౭ (శ.ర)

ద్వి పొలఁతులు నీతోడఁ బురుడింపఁ గలరె
ద్వి హరిశ్చ. పూ ౨౪౬౪ పం.

సీ. నాతోడఁ బురుడించునాఁడు అందఱు విన
దశకు ౫. ౩౫

పురుడు¹. వి. దే. (క. పురుడు. త. పురుటు)
౧. జాతాశౌచము, సూతకము

తే పదిదినంబులు సన్నభూపాలు పతికిఁ,బురుడు
వెడలె... రామా. ౩. ౧౨౪.

ద్వి. పురుడు దీఱినయంతఁ బుణ్యాహవేళ,వరుస
నానుతులకు వంశోన్నతులకు.
రం. రా. బాల. ౨౦. పా. ౧౪. పం.

సీ. జాతసూతకమును సమ మగుఁబురుడు నా...
ఆం భా. ౩. ౫౬.

౨. పురుటిదినములు, జాతాశౌచకాలము.

క. ధరణిఁ గడుఁ బేదవారును, బురుటికి ఘృత
తైలధాన్యములఁ దెచ్చిర యుం,దర సంగ్ర
హింతురు . భార. అర 3 ౨౪౧.

సీ. నిను గన్న పురుటిలోనన శంబరుఁడు దెచ్చి
యుదధిలో వైచిన నొకక్రమమున.
హరి. ఉ. 3. ౧౯౭.

జః—పురుటాకు, పురుటాలు, పురుటిపాపఁడు, పురుటియాలు, పురుటిల్లు, పురుడుపోయు.

పురుడు². వి (క. పురుడు, పురుడి త పురై.)

౧. స్పర్థ, పోటి; మాత్సర్యము

క ధరణిఁ గలరాజు లెల్లను, బురు డనఁ
గాంపిల్యనగరమున కరిగెదరొం,డొరులం గద
వఁగ . భార. ఆది 8. ౨౭.

వ. ప్రభాకరుండు నభోమధ్యంబునకు వచ్చి
వెలుంగుచున్న నతనితోడిపురుడునం దేజో
మహిమ దలకొన్న... దేవవ్రతుండు.
భార. భీష్మ. ౨ ౧౩౦.

సీ. హరి పురాంతకుతోడిపురుడున రజతాద్రి
కెన గాఁగ నిది సృజియించెనొక్కొ.
వృ. విం ౨ ౪౦

క. రాజాలంకృత మర్కవిరాజిత మురుసింహ
మిథునరమ్యము ఘనవిభ్రాజిత మనుపురుడు
ననో,రాజతగిరి మింటితోడ రాయుచు
నుండున్. కు సం 8 ౯౪౫.

౨. పోలిక, సామ్యము.

క వరసతులుం బతులుం గదలడి,పురుడునఁ
దమలోనఁ జల్లఁబోరాడ
కు సం. ౯ ౨౭౦

సీ. కార్యసముత్సాహధైర్యపారంబులఁ బురుడు
చెప్పఁగ రానిపురుషవరుఁడు.
శా. పంచ. ౨. ౧౫౩.

సీ. తైవడి తైవడి తయిపడి కాదుపు మాదిరి
పోలిక మాడ్కి పురుడు,పోలిక యనఁగఁ
బొల్పొందు నుపమ పేరు...
అం. భా. ౨. ౩౦౨.

3. ఉన్నత స్థితి,గౌరవము.

ద్వి. దొరయు గాఁ దనియదే దొరకు బిడ్డండ,
పురుడు లే దనియదే పురుషార్థపరుఁడ.
పండితా పురా. ౧౧౩. పా

—విశ. సాటి,సమానము.

క పురుషోత్తముతో నొప్పెడుఁ,బురు డీతం,
డంద్రు... హరి ఉ. ౫ ౩౦.

క. పురు డిబోటికి నిందిర,పురు డంబిక గాక
యొరులు పురుడే యనుచున్, పురుటాలికిఁ
బదిదినముల,పురుడు ప్రవర్తించి కలిమిఁ
బుణ్యపుగరితల్ భాగ. ౮. ౫౧౭.

క హరుఁ డున్నతకరుణానిధి,శర ణన్నఁ బరి
గ్రహించు జగతి నతనికిన్,బురు డున్నదె
యుజకనకాం,బరు లెన్నఁగ లేరు తత్ప్రభావం
బనినన్. ఉ. రా. 3 ౭౪.

స. క్రి. (త- పురివు) ప్రేమతో సమత్వముచూపు;
నిమురు

మ హరిణీవచ్చెద కానకుం దపముపేయంబోద
మంచున్ మృగిం, బురుడున్
కు. సం. ౭. ౭౦౨.

జః పురుడించు, పురుడుచూపు.

పురుడుపోయు. అ క్రి. (పురుడు+పోయు)
(పురుటిలో బాలెంతరాలికి) ఉపచారముచేయు.
(వ్యవ) ఆమెకు పురుడుపోయుటకు తల్లిని తీసి
కొని వచ్చినారు.

పురుడుచూపు. స. క్రి. (పురుడు²+చూపు)
దృష్టాంతముగాచూపు, తార్కాణించు.

సీ. ఒరుఁ డొసంగినయాగి పురుడుచూపుచు లోభి
చే నర్థ మొయ్యనఁ దేదికొనుచుఁ, బురుడు
చూపినవైన బుడుకఁ జేరనివాని సంగడిఁ
బొచ్చపోకాగొనుచు. దశకు. ౫. ౧౪.

పురుదంశకము. సం. వి. అ. పుం. హంస.
(త్రి. వి.)

పురుదంశ(స)స్సు. సం. వి. స్. పుం. ఇంద్రుఁడు

'**పురురము.** సం. వి. అ. న. బంగారు.

పురుభోజస్సు. సం. వి. స్. పుం. ౧. మేఘము.
౨ పర్వతము (శే ని)

పురులు. వి (త పొరుల్ క పురుళు, హొంరుళు = యుక్తత)
౧. ధనము, పైకము.

క. పురులుఁగలఁ డిచ్చునని తన,పురులెఱుఁగక
పిల్తిమేము బుడుకక తానుం, బురులఁ
బొడకట్టి మెఱయుచుఁ, బురులీకయ తక్కఁ
బోయెఁ బురిపమ్మిక్రియన్
కు సం ౧ ౧౪౦.

౨ పరువు, గారవము, మానము. (బ్రౌను దీనిని "పురి" పదముయొక్క "బ వ."గా గ్రహించి "గర్వము" అనునర్థమిచ్చెను)

గీ మగలఁ గోరి తొల్లి మగువలు తపములు, వేసి
నవసి రనినచెట్టు లెందుఁ,గలవె దీని కచ్చు
నిలిపితి నీవ నీ,వలన సతులపురులు వొలిసెఁ
గాక. కు సం ౮ ౧౨౮

ద్వి వల దని వారింపఁ జలమున ముక్కు,పొలి
యించుకొన్నట్లు పురులు వోనాడి.
బస పు ౪. ౧౦౯ పా ౨౦౧ పం.

ద్వి. పుట్టినాఁడ కులముపురులు వోనాడ,పె
ట్టయ్యె తలఁచెదు పట్టి మాయయ్యె.
బస. పు. ౧. ౨౦ పా. ౪౫౯. పం.

ద్వి. ఇప్పాట నితరులఁ జెప్పెడి దేమి,తప్పులు
దారులు దడఁబడఁ బలికి,వెలసినచదువులు
వీటిఁబో త్రిత్త,పొలిసిపోయిరి తమపురులు
దూలఁగను.
బస. పు. ౧. ౬. పా. ౧౨౯. పం.

౩. స్వభావము, ప్రకృతి.

క. పురులు గలఁ డిచ్చు నని తన,పురు లెఱుఁగక
పిల్తి మేముఁ బుడుకక తానుం,బురులఁ
బొడకట్టి మెఱయుచుఁ,బురు లీకయ తక్కఁ
బోయెఁ బురిపమ్మిక్రియన్.
కు. సం. ౧. ౧౪౦.

౪. క్షాత్త్రము, పరాక్రమము (చూ. పురులోము.)

౫ సౌందర్యము

ద్వి బుద్ధు లెఱుఁగు లేఁబురులు ప్రాయమున,
సిద్ధంబు భక్తుల శివునిఁగాఁ దలఁచు
బస. పు ౧ ౪౨౪. పం.

జః—పురులోము

పురులోము. అ క్రి (త.పొగలోంబు. పురులు + ఓము) క్షాత్రము మెఱయించు, పరాక్రమము చూపు

క పురులోమె వాఁగ క్షాత్రము, మెఱయించె
నటంచుఁ దోఁచు ఆం భా. ౩ ౧౦౫.

పురువు విశ (ఉ ఉ, ర్వీ ఉ) ౧ ప్రచురము, మిక్కిలియైనది, మిక్కుటము వి ఉ. పుం. ౧ పరాగము, పుప్పొడి ౨ దేవలోకము, ౩ ఒకానొకదైత్యుఁడు ౪ యయాతికొడుకులలో నొకఁడు (వీఁడు యయాతికి శర్మిష్ఠయందుఁ బుట్టిన మూఁడవకొడుకు) స్త్రీ ఒకానొక నది

పురుషకము. సం వి అ పుం న. గుఱ్ఱములు వెనుకకాళ్లు రెంటిమీఁద మనుష్యునివలె నిలువఁబడుట.

శ్లో. దన్తాలికాధరణ నిశ్చలపాణియుగ్మ, మర్ధో
దితో హరిరివోదయశైలమూర్ధ్నః, స్తోకేన
నాక్రమతవల్లభపాలముచ్చైః, శ్రీ వృక్షకీ
పురుషకోన్నమితోగ్రకాయః .
శిశు. ౫. ౫౬ (ఆ. ని)

పురుషకారము. సం వి. అ పుం పౌరుషము, పురుషప్రయత్నము. (వ్యతి, దైవము.) - ౨. పురుషత్వము, పుంస్త్వము.

పురుషకేసరి. సం. వి. ఇ. పుం. నరసింహావతారమూర్తి.

పురుషత్వము. సం. వి అ న. మగవానితనము, మగతనము ౨. పుంస్త్వము, మైథునశక్తి. ౩. పురుషస్వభావము, పురుషధర్మము.

పురుషదంతిక. సం వి ఆ స్త్రీ. మేదకీ.

పురుషదఘ్నము. సం. విణ (అ ఈ అ.) మనుష్యునిబంటి, నిలువు, (చేతులుపైకి నిలువుగాఁ బట్టుకొని నిలుచున్న మనుష్యుని పొడవుకొలఁది)

పురుషద్వయసము. సం=పురుషదఘ్నము.

పురుషనాయకుఁడు. సం వి. అ పుం ౧ సేనాపతి, దళవాయి, ౨. రాజు

పురుషపశువు. సం వి ఉ పుం ౧ పశుప్రాయుఁడగు పురుషుఁడు. ౨ పురుషరూపమగు యజ్ఞపశువు

పురుషపుంగవుఁడు. సం వి అ పుం మనుష్యశ్రేష్ఠుఁడు ఇట్లే పురుషసింహుఁడు, పురుషశార్దూలుఁడు, పురుషవ్యాఘ్రుఁడు, మొ॥

పురుషము. సం వి. అ పుం ౧ (వ్యాక) క్రియలమీఁది విభక్తులసంజ్ఞ. ౨ శాస్త్రము. ౩ మరపొన్న. కీ ౪. మనుష్యునిపొడవు, నిలువు (ఇదియొక యవ్మాన విశేషము)
౫ పురుషకము, అశ్వస్థానక భేదము
శ్లో॥ పశ్చిమేనాగ్రపాదేన భువి స్థిత్వాగ్రపా
దయోః, ఊర్ధ్వప్రేరణయాస్థానమ శ్వానాం
పురుషస్మృతః.

పురుషమేధము. సం. వి. అ. పుం. యజ్ఞభేదము (ఇందు మనుష్యుఁడు పశువుగా విశసింపఁబడును)

పురుషవరుఁడు. సం. వి. అ పుం విష్ణువు.

పురుషవాహుఁడు. సం వి. అ. పుం. కుబేరుఁడు, నరవాహనుఁడు.
౨. గరుడుఁడు.

పురుషవ్యాఘ్రము. సం. వి. అ. పు. గ్రద. (వై. ని)

పురుషసూక్తము. సం. వి. అ న. ఋగ్వేదమున 10 వ. మండలమందలి, 90 వ. సూక్తము. (ఇందుఁ బదియారుఋక్కులు గలవు)

పురుషాంగము. సం వి అ న. మగగుఱి.

పురుషాంతరము. సం వి అ. న తరము, పురుషజీవితకాలము

పురుషాదుఁడు. సం వి అ. పుం (మనుష్యభక్షకుఁడు) రాక్షసుఁడు

పురుషాధముఁడు. సం వి. అ. పుం. పురుషులయందు మిక్కిలి తక్కువైనవాఁడు, మిక్కిలి నింద్యుఁడు.

[illegible] పురుషమృగము - A four-legged animal with a human f

పురుషాయణము. సం వి. అ పుం ౧. (ఆత్మప్రతిష్ఠగాఁగల) ప్రాణాది ౨ పురుషార్థము, (ధర్మార్థకామాది) ౩. పురుషకారము, పురుషప్రయత్నము.

పురుషాయితము. సం విణ (అ ఆ అ) పురుషునివలె ఆచరించునది. వి అ. న ౧ పురుషునివలె ఆచరించుట ౨. ఉపరతి, మగలాగు

పురుషాయుషము. సం. వి అ న పురుషుని ఆయుఃకాలము.

పురుషార్థము. సం. వి అ పుం ౧ పురుషప్రయోజనము (పురుషార్థములు నాలుగు — ధర్మము, అర్థము, కామము, మోక్షము) ౨. పురుషప్రయత్నము.

పురుషాశి. సం. వి. ఇ. పుం. రాక్షసుఁడు, మానిసిదిండి.

పురుషాస్థిమాలి. సం. వి. ఇ. పుం. శివుఁడు.

పురుషుఁడు. సం వి అ. పుం ౧ చతుర్ముఖబ్రహ్మ. (వై ని) ౨ మనుష్యుఁడు ౩ మగవాఁడు ౪ వంశమునందు ఒకతరమువాఁడు, తిగము. ౫ అధికృతుఁడు, నియుక్తుఁడు ౬ పరమాత్మ, విష్ణువు ౭ (సాంఖ్యతత్త్వములందు) ఇరువదియైదవ తత్త్వము ౮ (పురుషసూక్తమందు చెప్పఁబడిన) జగత్కారణమగు పురుషుఁడు

పురుషోత్తముఁడు. సం వి అ పుం ౧ పురుషశ్రేష్ఠుఁడు ౨ విష్ణువు, నారాయణుఁడు ౩ పరిజనశ్రేష్ఠుఁడు. ౪ జైనభేదము

పురుహము. సం విణ (అ ఆ అ.) ప్రచురము, మిక్కుటము, మిక్కిలి

పురుహూతద్విట్టు. సం వి ష్ పుం ఇంద్రుఁడు

పురుహూతి. సం వి ఇ పుం విష్ణువు, స్త్రీ దాక్షాయణి, ఈశ్వరి.

పురుహూతుఁడు. సం విణ (అ ఆ. అ) పెక్కండ్రచేఁ బిలువఁబడినవాఁడు, వి అ పుం ఇంద్రుఁడు

పురూరవుఁడు,(వస్సు). సం వి స్ పుం ఒక చంద్రవంశపురాజు (బుధునకు ఇలయందుఁ బుట్టినవాఁడు, ఊర్వశీకాముకుఁడు)

పురే=బాపురె (రే). అవ్య ౧ ఆశ్చర్యప్రశంసాదులను తెలుపును

(ఆశ్చర్యార్థము)

మ కలకంఠీ మణిసౌధజాలములఁ గాంచ్ఛుం
జూడ నమ్మక్క చుక్కలరా జద్దిర కాఁడు
గా మరనదీకంజాత కోశమో పురే,యల
ఘుస్వర్గశిరోగృహైకముకురం బంచుకా పురీ
వాసు లగ్గలముం బందెము వైచి చూచి
రపు డాకాంతాముఖాంభోజమున్.

రా. వి. ౫. ౬౩.

(ప్రశంసార్థకము)

శా విద్వేషుల్ మృతిం బొంది రీ,యుద్ధం
బేటికి నింకఁ జాలుఁ బని లే దోహో పురే
యంచు సంబద్ధాలాపము లాడి మాన్చె
మరలన్... భాగ ౮. ౩౮౨.

(ప్రశంసార్థకము)

గీ కావ్యనాటకాలంకారగానమదన, శాస్త్ర
పరిచయ మహిమంబు జాలపాద,భామినీ
మణి తెలిపె సుద్దామపటిమ, నా యనుర
భర్త మెచ్చి పురే యనంగ

ప్రభా ౪. ౬౪.

౨ (నిందార్థకము)

ఉ చాలు పురే సరోజభవ సత్పథవృత్తిఁ
దొఱంగి కూతు నిట్లాలరివై రమింప హృద
యంబునఁ గోరుట ధర్మరీతియే

భాగ ౩ ౩౮౦.

ఉ చాలుఁ బురే నరేశ్వర ప్రచండతరం బగు
నిట్టి సాహసం,బేల యొనర్చె దీవు ..

హరిశ్చ ౫ ౧౫౩.

చ ఘనకుపితాత్ముఁ డై యమునఁ గన్గొని
రాముఁడు వల్కె డాయఁ జేరిచఁ జనుదేశ
తక్కితి పురే... భాగ ౧౦ ఉ. ౫౦౦.

పురోగంత. సం విణ (ఋ. స్త్రీ ఋ) ౧ ముందునడచువాఁడు ౨ ప్రధానుఁడు.

పురోగతి. సం. వి ఇ స్త్రీ ౧ ముందునడచుట, ముందఱిపోక వి ఇ పుం కుక్క విణ. (ఇ) ముందుపోవువాఁడు

పురోగతుఁడు. సం విణ (అ ఆ అ) ముందఱనున్నవాఁడు, ముంగలనున్నవాఁడు.

పురోగముఁడు. సం విణ (అ ఆ. అ) ముందు నడచువాఁడు

పురోగామి. సం. విణ. (న్. నీ న్.) ౧. ముందు నడచువాఁడు ౨. ప్రధానుఁడు, వి. న్ పుం. కుక్క, శునకము. (శే. ని)

పురోగుఁడు. సం విణ (అ. ఆ. అ) అగ్రగామి, ముందునడచువాఁడు ౨ ప్రధానుఁడు

పురోజన్ముఁడు. సం విణ (న్ స్, అ న్) ముందు జన్మించినది వి న్, పుం. అగ్రజుఁడు, అన్న.

పురోజవము. సం. విణ (అ ఆ అ) ఎక్కువ వేగము గలది

పురోటి. సం వి ఇ పుం ౧ నదీప్రవాహము ౨. పత్త్రిశబ్దము, ఆకులచప్పుడు

పురోడాశము. సం వి అ పుం. ౧ హవిస్సు, యజ్ఞీయద్రవ్యము ౨ హుతశేషము ౩ సోమరసము ౪ పురోడాశసహచరితమగుమంత్రము ౫ పిష్టపాత్రము, పిండిపాత్రము (వి ని)

పురోడాశీయము. సం విణ (అ ఆ అ) పురోడాశమునకు హితమైనది

పురోడాశ్యము. సం = పురోడాశీయము

పురోణి. వి చిన్నయుత్తరము, చీటి (శ ర, చి ని)

పురోద్భవ. సం వి ఆ స్త్రీ మహామేద †

పురోధ. సం వి ఆ స్త్రీ ౧ పౌరోహిత్యము ౨ నియోగము, అధికారము ౩ నిరూపణము వి స్. పుం పురోహితుఁడు

పురోధసుఁడు. సం వి స్ పుం పురోహితుఁడు

పురోధానము. సం వి అ న ముందిడుట ౨ పౌరోహిత్యము

పురోధిక. సం. వి ఆ. స్త్రీ అందఱికంటె అధికురాలయినభార్య, మిక్కిలియనుంగయిన యిల్లాలు

పురోఽనువాక్య. సం వి. ఆ. స్త్రీ ఋగ్భేదము

పురోభాగి. సం. విణ. (న్ ఈ. న్) ౧ తనంతటముందుపడువాఁడు, పదటముగలవాఁడు ౨ ఈర్ష్యగలవాఁడు, ఈసుగలవాఁడు. ౩. ఎప్పుడు తప్పులేవెదకువాఁడు, దోషైకదృక్కు.

పురోభాగుఁడు. సం. విణ (అ. ఆ. అ) = పురోభాగి

పురోమారుతము. సం వి అ పుం. ౧. ముందటి ప్రక్కఁగొట్టినగాలి; పూర్వదిక్కునఁబుట్టినగాలి ఇట్లే పురోహితము మొ

పురోవర్తి. సం విణ (న్ ఈ న్) ముంగల నుండునది, ఎదురనున్నది

పురోహి. సం వి న్. పుం. తోడేలువంటి మృగవిశేషము (వై ని)

పురోహితిక. సం. వి అ స్త్రీ. పురోహితపత్ని.

పురోహితుఁడు. సం. విణ (అ ఆ. అ) ముందిడఁబడినవాఁడు ౨ నియుక్తుఁడు, ఒకపనిఅప్పగింపఁబడినవాఁడు — వి. అ. పుం. శుభాశుభ వైదిక కర్మములను చేయించుచు మేలు కీడులను దెలుపుచుండెడి యాచార్యుఁడు, ఓజ్జ (శ. ర. చి ని)

పుఱు.(ఱ్ఱు). విణ ఎడమది, వామము. ఇది "చేయి" పదమునకు పూర్వముగానేయుండును.

ఉదా: పుఱ్ఱుచేయి, పుఱుచేయి

జ° పుఱ్ఱుచేయి

పుఱు. (ఱ్ఱు) చేయి. వి. (పుఱు (ఱ్ఱు) + చేయి.) ఎడమచేయి, వామహస్తము

చ అరిగి మహాభయంకరతరాహవదోహలబాహు
వప్రతా, పరుచులు వోలుచెందిరపుఁబావడచే
బుఱుచేయి వీచి .. కువల ౨. ౧౭

పుఱ్ఱి. వి. సేయి కొలచెడిపాత్రము.

వ దివసమడిదగుంప్రలకు(ం)చాలు ౩. పప్పువ
౧ సేపుఱ్ఱి (౧) వీనిసరి ఘంప్పంగొ, రలు.. .
ద. శా. ౧౦౧౪

పుఱి (త్తి) య=పుఱ్ఱె. వి. (క. పుఱి) పుఱ్ఱె, కపాలము, తల యెముక.

చ. కఱచిన పీనుఁగు స్వాదుదరకప్పెరయు
బొమ్మలఁ బచ్చితోలులను, బుఱియల
పేరులను మెదడుపూఁతయు రుధి రమ్మని
మూగు నీఁగలను ఉ. హరి ౨. ౧౨౭

ద్వి. పుఱియల నంట ద్రిమ్మంగి పులిత్రేఁపు లదర,
నఱుగక పొరలాడి యఱచు రక్కసులు
ద్వి. హరిశ్చ. ఉ. ౧౭౩౭. పం

పుఱుడ. వి (సం పురోడాశః) భక్ష్యవిశేషము

క. ఉక్కెఱలను బుఱుడలపైఁ, జక్కెరలను
వడలపై నొసఁగు శేసెలను, గ్రుక్కిళ్లు
మ్రింగు టరుదా, పుక్కిళ్లం బెట్టుచుంద
ములు విన్నయ్యల్ బహు ౪ ౩౦

పుఱ్ఱు. వి ౧ చింపుటయం దగుధ్వని కనుకరణము
(వ్యవ) ఆ బట్ట పుఱ్ఱున చింపినాఁడు
౨ పలుచని మలము (శ. ర) ౩ పలుచఁగ బురదమెం. (గ్రా)

పుఱ్ఱె (ఱె)=పుఱియ.

సీ. ఎలనీటి బొండలంబులువోలె మెద డెల్ల
జొఱ్ఱిపైచిన డొల్ల పుఱ్ఱెగములు.
ఆము ౬ ౧౪

పుల=పుల్ల. విశ. పసుపు మించిన తెలుపురంగు గలది. (శ. ర. చూ. పులకండము)
జః పులకండము.

పులకండము=పుల్లకండము. వి. (పుల+కండము=పుల్లరంగుగల ఖండ శర్కర.) కలకండ, పటిక బెల్లము.

సీ. శర్కరాభేద సంజ్ఞలు నవాతు జామొజా
పులకండ మనఁగను బొలుపుగాంచు.
ఆం భా. ౨. ౨౫౧.

ద్వి. పులకండ మొలుకు నీ ముద్దులమాట, లల
వడ వీనుల శాలింపకున్న.
ద్వి. హరిశ్చ. ఉ ౧౯౯౫. పం

క. పలుకులఁ బులకండ మొలుకఁ బలికెం
గలకన్. మనుచ ౪ ౪౦ విక్ర ౭ ౪౫.

క. పులకండంబులు గలిపిన, నలు వగు సలిలము
రసాయనం బగు పగిదిన్ నరస ౩ ౪

పులకము. సం. వి. అ పుం ౧. ఒక దినుసు రాయి వజ్రమణి (వై. ని) ౨ మణిదోష విశేషము మణులయందలి చీలిక. ౩ కంద మ్మము ౪ గజాన్నపిండము ఏనుఁగున కిచ్చెడి యన్నపు కబళము ౫. హరిదళము ౬ గల్వర్కము, మద్యము త్రాగెడి పాత్రము ౭. కదపక్రి ౮ నలిపురుగు ౯ పురుగు ౧౦ చెట్టుమీఁది నల్లపురుగు (శ ర) ౧౧. గగుర్పాటు, రోమాంచము వి అ న ౧ లేచక మను గంధద్రవ్యము ౨ పుడుక ఇంధనము

పులకరము. వి (సం పులకః) ౧. గగుర్పాటు, రోమాంచము

సీ. పులక లనంగను బులకర మనఁగను గగ్గు
రనంగను గగు రనంగ, గరుడా ల్పనంగను
బరఁగు రోమాంచము .
ఆం. భా. ౧. ౧౪౧.

౨. జ్వరము. (శ ర)
(వ్యవ) వానికి నాల్గురోజులనుండి పులకరము తగులుచున్నది
జ పులకరించు

పులకరించు. అ క్రి (√ పులకరము) గగుర్పొడుచు, పులకితమగు

తే. మానసాయకశరవృష్టి నానకతనఁ, బొడమ
చలిచేత నెమ్మేను పులకరించు, కరణి
రోమాంచకంచుకకలిత మగుచుఁ, దనువు
గనసయ్యె దనుజమర్దనున కపుడు
దశా ౨. ౨౬౪.

పులకలు. వి. (సం పులకః) రోమాంచము. (దీనికి తఱుచు బహువచనమందే ప్రయోగము కన్పడుచున్నది)

సీ. పులక లనంగను బులకర మనఁగను గగ్గురినంగను గగు రనంగ, గగుర్పా ల్పనంగను బరగు రోమాంచము...
అం భా ౧ ౧౪౧

క. తరుణీ తరుణాంగుళములు, కరమునఁ దెమలించి యహీ మకరకులజశిఖా,భరణము తనువునఁ బులకలు, దొరయఁగ వనవీథిఁ బ్రియముతో విహరించెన్ ఉ. రా ౬. 33

చ నలినదళాక్షుఁ జూచి నయనంబుల నొద్వఁగఁ జాల కాత్మలన్, వఱఁచి తదీయమూర్తి విభవంబు దలంచుచుఁ గౌఁగిలించుచుం, బులకలు మేన జాదుకొనఁ బొల్తులు సొక్కిరి
భాగ ౧౦ ఉ ౧౦౭౭

వ...మిన్ను విఱిగి పయింబడినపడువున బెడంగు వడఁ గలయం దలకొనుపులక మొలకపయి రునకుం బాఱుదుర్వారవారిపూరంబునన్
మనుచ. 3 ౯

పులకాలయుఁడు. సం వి అ. పుం కుబేరుఁడు

పులకి. సం విణ (న్ నీ న్) పులకలు గలవాఁడు వి న్ పుం. కదంబము, కడిమి‡ (వై ని.)

పులకించు. సం అ క్రి రోమాంచితమగు, గగుర్పాటుగలదియగు

క పలుతలలు ముఖవికాసము, వొలియక పడియున్నసమరభూభాగము పె, ల్లలరినతామరకొలనిం, దలఁపించెన్ గగనచరవితతి పులకింపన్. భార. ద్రో 3. ౪3

సీ. అట్లు ప్రత్యక్ష మైనపద్మాక్షు నంత, రిక్షమునఁ గాంచి ముని ప్రమోదాశ్రుజలము, నిగుడఁ బులకించి కరటిఘంటికలతాళ, ములుఁగ నిట్లని యమ్మహాత్ముని నుతించె
ఆము. ౪. ౧౫

సీ పొలయల్కఁ దలఁపులఁ బులకించుఁ బులకించి బింకంపుఁగౌఁగిళ్ల బిగి భజించు.
కావ్యా 3 ౧౭౬

పులకితుఁడు. సం విణ. (అ ఆ అ) పులకలుగలవాఁడు, పులకించినవాఁడు, హర్షించినవాఁడు

పులకోద్గమము. సం వి అ పుం గగురుపొడుపు.

పులగ(గ్గ)ము. వి (సం పులాకః) పప్పు చేర్చి వండినయన్నము, కృసరాన్నము

క. పులగముఁ బాయస మట్టులుఁ,బలలము నర్చనకుఁ గాక పక్వము లయినం, గలుగు నభోజ్యత్వము వి,చ్చలవిడి వంటకము చేసి చనదు భుజింపన్ భార శాం ౧ 3౭౪

చ .చేసి మె,త్తనిపులగంబు బెల్లము ఘృతంబు ఫలంబులు నారగింపు చే,సిన మది మెచ్చి యాత్మపదసిద్ధికిఁ బాత్రముసేయు నాతనిన్
సిద్ధేశమఠ ౫ (చి.వి)

మ...మాయక్క నీ,కును బుల్గం బిడ పంచెఁ గైకొనుము. భల్లా ౫ (శ ర)

సా: పులగముపైనిపప్పు=(పులగములోనే పప్పు ఉండును కావున పైగా వడ్డించినపప్పు ప్రియముగా నుండదు)=అనావశ్యకమగుటచే ఎక్కువ ప్రియము గానివస్తువు.

క...అప్పిండియుఁ బులగముపైఁ, బప్పుగతిన్ పైప కతఁడు పాఱఁగఁ జల్లెన్.
చెన్న. బ. ౨. ౫౨.

పులపా(ల్పా)డుచే. అ క్రి. పులుకుపులుకునఁ జూచు, ఱెప్పలు మూయుచు తెఱచుచు నుండు.

చ. తడితల డిగ్గి ముంప జడతం దుదకొప్పులఁ
గన్ను విప్పి పుల్పొడుచుచు నీరు ముంగ
ఱలపోలిక ముక్కులఁ గూడ నోటఁ గొం,
తొడియుచు గూఁటికట్టి పగ కొంత్తుచు
ఱెక్కవిదుర్పు మున్నగా,వడఁకుచు కాక
చేష్టుడిగ వక్షము పక్షులు జానువుల్
చొరఁగ ఆము ౪. ౧౧౭

౨ కొప్పు వేయక చూచు

క. చప్పుడు సేయక సంజ్ఞకుఁ, జప్పట్లిడు
కొంచుఁ గొండసరియల వెంటన్, జప్పళ్లకుఁ
బులపాడుచుచుఁ, జో ప్పరయుచు నీల
వెట్టుచును కబరభటుల్.
భల్లా 3 అ (శ ర)

పులము. సం విణ (అ. ఆ అ) విపులము వి
అ. పుం పులకము, గగ్గురు

పులసరము. వి ౧ పాకము చెడుటవలనఁ గలి
గినపులుసు, (శ ర చి ని)
౨ అజీర్ణవ్యాధి, (బ్రౌ) 3 ఉద్రేకము
(బ్రౌ.)
జః పులసరి

పులసరి. విణ (√పులసరము) పొగరుఁబోతు

ద్వి కలవానియట్లు నిక్కంబు నీ వొక్క,పుల
సరితనమునఁ బుచ్చితి కొలుచు బస వ
పురా. ౪ ౧౧౧ పా (శ ర బ్రౌ)
బులుసరి. ముద్రి

పులస్తి. సం వి ఇ పుం పులస్త్యుఁడు

పులస్త్యుఁడు. సం వి. అ పుం సప్తర్షులలో
నొకఁడు (ఇతఁడు బ్రహ్మకర్ణమునుండి పుట్టిన
వాఁడు. ఇతనిభార్య కర్దమునికూఁతురగు హవి
ర్భుక్కు

పులహుఁడు. సం. వి. అ. పుం సప్తర్షులలో
నొకఁడు. (ఇతఁడు బ్రహ్మనాభినుండి పుట్టిన
వాఁడు. ఇతనిభార్య కర్దముని కూఁతురగు గతి)

పులాకము. సం వి అ పుం తుచ్ఛధాన్యము
పొల్ల. ౨. భక్తసిక్థము అన్నపు మెతుకు 3.
సంక్షేపము

పులాకి. సం వి న్ పుం వృక్షము, చెట్టు
(వై వి)

పులాయితము. సం వి అ న అశ్వగతిభేదము.

పులాలిక. సం వి. ఆ స్త్రీ నాసాగ్రదంశమను
విషోపద్రవభేదము

పులి¹. వి (క. పులి హులి త పుల్ =)
వ్యాఘ్రము వేఁగి

క పులి గోల వేసిన ట్రిట్టల పురయంబునఁ గడం
గుటయుఁ దద్వృక్ష, స్థలమునఁ గిరీటి కెం
దమ్ముల నాటఁగ నేసె బొమలు ముడి
వడుచుండఁగ భార. విరా ౫ ౧౮౮.

సీ నెల నెప్పుకొని రొప్పుపులి నైనఁ బీడించి
పడవైతుఁ జొచ్చి నీపాదమాన
మనుచ ౪ 3౪.

మ. .ఆపులికి దుర్వారోద్యమం బైనయా,హరి
యుం దోడటె ..
భార ఉద్యో ౪. ౨౫౭.

(ఇట శౌర్యగుణముచే పులివంటి వాఁడని
భావము)

సా. పులికూన పూరి మేయునాకొప్పకుల
మునఁ బుట్టినవాఁడు నీచకృత్యములు చేయఁ
డనుట.

—పులి నాకి విడుచుట = గొప్ప ఆపదతప్పుట

తే నాకవల్లభ నీమీఁద నాటికొన్న, మాని
కోపాగ్ని దివిజసంపదలమీఁదఁ, బోరొ
నంతియ చాలు నీపుణ్యమునను, వేయు
నేటికిఁ బులి నాకి విడిచినట్లు
వి పు ౧. ౧౫౬.

—పులిమీసల నుయ్యాల లూఁగుట, = ప్రాణ
హానికరమగు సాహసకృత్యమును చేయుట.

ఉ. చేరకుఁ డింతి నవ్వుఁ డిటుచేరినఁ బ్రాణము
మీఁద వచ్చునం, ఘోరమహాసంభవాన్వ
యుఁడు భూజ్యుఁడు గాన సహించియుంటి
గా, కారయ నన్ను కెంతటిబలాధిపు లైనఁ
దృణీకరింపనే, మీర లిటుంగ రిట్లు పులి
మీసల నుయ్యల లూఁగ వచ్చునే.
భోజరా. ౩ ౩౮.

ఈనినపులి = అతికోపముగల క్రూరుఁడు. (ఈనిన పులికి కోపక్రౌర్యము లెక్కువయని ప్రతీతి)

సీ. కొఱవితో నడునెత్తి గోకి నట్టీనిన పులితోడ
సాముకుఁ బూనినట్లు   వేం ౪ ౫౦

(ఈనిన పులితోడ సాముచేయుట = ప్రాణహానికరమగు సాహసకృత్యము చేయుట)

— మెత్తనిపులి = పైకిసాధువుగాఁ గనఁబడుచు తీక్ష్ణస్వభావము గలవాఁడు

చ. . ధర్మమూర్తి మెత్తనిపులి ..
భార ఉద్యో ౨. ౧౪

జ. పులికోచ, పులిగోరు, పులిగోరుపట్టెలు, పులిగోళ్ల వంకెలు, పులిచెవులాకు, పులిజున్ను, పులిజాదము, పులిపెంజర, పులిమెకము, పులియడుగుతపసి, పులియాట,

పులి². విణ. (√పులియు క. త పుళి) పులిసినది. శుక్తము.

(ఇది సమాసపూర్వావయవముగానే కాన వచ్చుచున్నది చూ పులికడుగు, పులికూడు)

పులిచేల్ల = పుల్లనిమజ్జిగ

సీ. పేరి పక్వం బైనపెరుఁ గుండఁ గవ్వంబు
పులిచల్లలో నుంచి చిలుకఁబోవు
శుక ౨ ౫౬౧

— పులిచారు = పుల్లనిచేరు, చేరు.

క. పులిచారు వంచె నొక్కతె, పులిచాఱలచీరఁ
గట్టి భోక్తల కొకతె, వలిచారు చంచరీకా, వలి
చారుచలక్కచాలి వహి వహి వొగడఁగా.
విజ. ౪. ౨౫.

జ పులికడుగు, పులికాపు, పులికాయ, పులిగంజి, పులిగాయము, పులికూడు, పులిచించలము, పులిచింత, పులిచెంచలి, పులిత్రేఁపు, పులినీరు, పులిపెట్టు, పులియంబలి, పులియఁబాఱు, పులియు, పులియోర, పులివరుగు, పులివోవు, పులుప, పులుసు, పులుసుఁగూర.

పులిందము. సం వి. అ. న. దేశవిశేషము

పులిందుఁడు సం. వి అ. పుం. అడవియందు వాసముచేయుచు మిక్కిలి జీవహింసాపరుఁడై తిరిగెడి యొకజాతి బోయవాఁడు (ఇంద్రుఁడదితిగర్భమును గత్తిరించుటవలని బ్రహ్మహత్యా పాపముచే తపశ్చర్యకుఁ బిదప తన దేహమునుండి పుట్టిన యొకజాతి; వసిష్ఠుని హోమధేనువు ఫేనమునుండి పుట్టినయొకజాతి

పులికడుగు. వి (పులి² + కడుగు) పులిసిన కడుగునీరు, ధాన్యామ్లము. (శ. ర)

పులికాపు. వి (పులి² + కాపు) ౧ లోహవిగ్రహములను శుద్ధిచేయుట కుపయోగించు చింతపండునీరు. (బ్రౌ)

౨ చింతపండు గలిపిన నీటితో లోహకృతములయిన దేవతా విగ్రహములను తోమి శుభ్రముచేయుట (వా)

పులికాయ. వి (పులి² + కాయ) పుల్లనికాయ

క పులిచెలికలోని కేఁగుం, బులికాయల కరిగి
యొక్క పులిచింతపాదం, బులి యుండ జాగి
లముచేఁ, బులిపులి గావించె నొకఁడు పులినే
నెల్లన్.   రా వి ౩ ౬౨.

పులికూడు¹. వి (పులి¹ + కూడు) పులియొక్క ఆహారము, వృషభము మొ.
ఆం. భా. ౩. ౬౦.

పులి(కూ)గూడు². వి. (√పులి²) పులిసిన యన్నము; పులియోర, ఉప్పు పులుసు,

కారము, పసుపు మున్నగువానిలో రుచికరముగా చేసిన యన్నము.

సీ. పులిపినవంటకంబును వృషభంబును పులి
కూడు వాఁగఁ బెంపొందియుండు
ఆం భా 3 ౨౦

(ప్రాఁతవ్రాఁత ప్రతులపా పులిహోరంబు అని బ్రౌ వావిళ్ల. పా. పులిహోరము=వ్యాఘ్రాహారము. బ్రౌ. వ్యాఖ్య)

3. భిక్షాన్నము, భిక్ష మెత్తి తెచ్చికొన్న యన్నము

క. పులిగూడు తిండి గొరగం,గలిచియు నోచెల్ల
యింత గల్పించెదు... కు సం ౪ ౧౪౪

చ. చెలి పులిగూడు మానుపని శ్రీదునిఁ గా
దని వసు ౧ ౯౯

పులిగోచే. వి. (పులి¹+కోచ) పులి మొగవంటి మొగముగలిగిన యొక విషజాతి పాలెపుర్గు. (శ. ర బ్రౌ, పురికోస అని వాడక)

పులిగంజి. వి (√పులి²) పుల్లనీళ్లు, ఆరనాళము, (శ. ర.)

పులిగాయము. వి (√పులి²) పూర్తిగా మానని గాయము, పులినీరు కాఱు గాయము (ఆతినగంటిమచ్చ శ ర)

శ తిలకించితివే నృప మొక్కల మగునీచెంచు
మేనఁ గలపలుగంటుల్, బలుసింగపుఁ
బలుగం ట్లా,పులిగాయము లెల్లఁ బెద్దపులి
గాయమ్ముల్ చంద్రా ౨ ౪౮

పులిగోరు. వి (పులి¹+గోరు) ౧. వ్యాఘ్రనఖము; పులిగోళ్లుపెట్టి చేసిన పతకము; అట్టి పతకము గలహారము. (శ ర)

క. ఇది పందికొమ్ము గాయము, లిది సింగపుఁ
గోర లీర లిది యేనుఁగుపో, ట్లివి పులిగోరుల
చెనకులు, నువ్వుగింజకుఁ గో టిడదు తనువు
గనుము నృపా రా. వి. 3. ౪౯.

సీ తీరైనగళమునఁ దోర మైనకడానిజాళువా
పులిగోరు తూలియాడ. ఇందు. ౨. ౧౪౧.

చ మెడఁ బులిగోరు ఫాలమున మేలిమిపచ్చల
రావిరేక .. చంద్రా. ౨. ౯.

౨. వ్యాఘ్రనఖము. వై.

సీ. పులిగోరుచెట్టన వెలయు వ్యాఘ్రనఖంబు...
ఆం. భా. ౨. ౨౨.

పులిగోరు పట్టులు. వి (√పులిగోరు) వస్త్రవిశేషము

వ...వెలిపట్టులును పచ్చంబట్టులును పులిగోరు
పట్టులు నుదయరాగపట్టులును చిత్రపట్టు
లును... ద్వా 3. ౨౦౨.

పులిగోళ్ళ వంకెలు. వి బ (√పులిగోరు) ధాన్యవిశేషము

సీ. ఏదుకత్తులు వంకె లినుకరాజనములు పులి
గోళ్ల వంకెలు బొగడసరులు.
హంస. ౪. ౧౨౯.

పులిచించేలము=పులిచెంచేలి. వి. (పులి²+చెంచలి) ఒకానొక యోషధి వై.

సీ విషకంటకాలామ్లవేతసంబును నీరుచించలం
బును పులిచించలంబు హంస. ౨. ౨౯.

పులిచింత. వి (పులి²+చింత) ౧ పులిచెంచలి, చుక్రిక, నేలపై ప్రాఁకు ఒకజాతి యోషధి వై. (చి ని. శ ౦ చూ పులిచెంచలి. దీనియాకు పుల్లగానుండి పచ్చడి కుపయోగించును)

౨. గుల్మవిశేషము పొదగా పెర్వుడు ఒకజాతి చెట్టు

సీ. పులిచింత మోదుగు ములుమోదుగును వెల్గి
పుల్లవెలఁగ వెట్టిచిల్ల చిల్ల
హంస ౪. ౧౧.

క. పులిచెలికలోని రేఁగు, బులికాయల కరి
యొక్క పులిచింతపొదం,బులి యుండ...
రా. వి. 3. ౨౨.

పులిచెంచేలి. పులిచింత, పులిచించేలము వి చుక్రిక ⚘ (చి ని శ. ర. సునిషణ్ణకమని ఆం భా. సీ. సునిషణ్ణ కాఖ్యదగును, పులి చింతయనఁగను బులిచెంచలియనంగ ... ఆం భా. ౭. ౬౭ చుక్రియును సునిషణ్ణకమును భిన్నములని అమరము.)

పులిచెలిక. వి (పులు²+చెలిక వృత్తిని వర్ణ వికారము) క్రొత్తగా బీడుపెట్టిన నేల

క పులిచెలికలోని రేఁగుంబులికాయల కరిగి
రా. వి ౩. ౬౫.

పులిచెవులాకు. వి (పులి¹ + చెవులు + ఆకు) ఒకానొక మందుచెట్టు

పులిజున్ను. వి (పులి¹+జున్ను) పులిపాలతోఁ జేసినజున్ను. (శ ర)

సీ హితబహుశ్రుతధర్మరతసారతాన్వపూర్వతల
మన్వ్యాజాలదుర్గముల నిలిపిఁ, పులిజున్ను
మొదలుగాఁ బురుషాయుషావధి కం దుండ
సవరణ ల్పొందువటిచి
ఆము ౪ ౫౭౧

తే గసగసలు వీకవిండ్లు సోగచిలుకలును, సింగ
ములు పులిపిల్లలు జింక లేడు,గములు మానిపి
కోతులు కాఱుపోఁతు, లేడి కదుపులు పులి
జున్ను పాడిపసులు ప్రబంధ ౧. ౧౩౫

చ కనుఁగొని పెమ్మనం బలరఁగాఁ బులిజున్నును
గోఁదుకన్నుఁ దె, మ్మనినను దెచ్చువాఁడ.
విక్ర ౧ ౧౬౪

మ. వశి నన్నర్ వెల యిచ్చి కొంద్రుం మురజి
ద్వక్షస్థలీరత్నముల్,పులిజున్నే నియు నమ్ముఁ
జూపుదురు . వణిగ్వర్యుల్ యశోధుర్యులై
సుద. ౧ ౨౫

పులిజూదము. వి (పులి¹+జూదము) ఒకానొక యాట. (గళ్లుగీసి పదునైదుకాయలను మేఁకలుగాను మూఁడుకాయలు పులులుగాను గ్రహించి యాడెడు ఆట పులిబోను అని కొందఱు)

సీ. ఒడ్డు,విడుపు సెట్టుడుగాయ విండ్లమ్ము
లాటలు పులిజూదములు
హంస ౩ ౧౪౯.

పులితొడుగు. వి (√పులు²) వన్య వత్రకంటకము ⚘ (గురివెందవంటి యాకులుగలది చి ని)

పులిత్రేఁపు. వి (పులి²+త్రేఁపు) అజీర్ణపు త్రేఁపు, పుల్లని త్రేనుపు

ద్వి పుఱియల నట మ్రింగి పులిత్రేఁపు లడర,
నఱుగక పొరలాడి యఱచు రక్కసులు
ద్వి హరిశ్చ ఉ. ౧౬౩౭ పం

పులినము. సం. వి అ పుం. న ౧ సైకతము, నీరువెలిసిన పిదపఁ గనఁబడు నిసుకదిబ్బ

పులినవతి. సం వి ఈ స్త్రీ నది ఏఱు.

పులినీరు. వి (పులి²+నీరు) రక్తము విఱిగి గాయములోనగు వానియందుండి కాఱెడి నీరు.

చ వెలుఁగుల కోని వే వెలుఁగు వేఁడిమి నుఱ్ఱిన
గ్రుక్కిళ్లపగా, కలశ సముద్ర నీ మృదుల
కాయముల న్బులినీరు గ్రుమ్మ బొబ్బలగతి
రూపకప్రతతి భాసిలె
చంద్రా. ౭. ౭౭.

క హరునఱకాలం జొరఁబడి, శిరమునఁ దెడ
లె నీదు సితఖండము చంద్రిర యది వెల
వడి నేఁడుఁ, దొరఁగెడుఁ బులినీరు గాంగ
తోయము పేరన్ చంద్రా ౫, ౪౫.

పులిపి(ల్పి)రి=పులిపులి¹. వి దేహమునందు మిరియములవలె లేచెడు దుర్మాంస విశేషము.

సీ...దొప్ప, చెవులఁ బిల్లికనులఁ జెక్కిలి పులి
పిరి గొగ్గిపండ్లును ముడికోఁతి ముఖము
హరిశ్చ. ౪. ౧౭౨.

ద్వి. కుఱుంబేఁచు గడ్డమున, బరుసు మీసముఁ
జెక్కుపైఁ బులిపిరియు నఱుకు బొడ్డును...
నవ. ౩. ౧౪౯. పా. ౨౩. పం.

ద్వి. మిడిపండ్లు చెక్కుటిమీఁది పులిపిరియు
ద్వి. హరిశ్చ. ౬. ౧౦౭౫. పం.

జ. పులిపిరికాయ

పులిపిరికాయ=పులిపిరి. (శ. ర)

పులిపులి¹. వి. పులిపిరికాయ (శ ర)

జ. పులిపులికాయ

పులిపులి². విణ. అవమర్దితము, నలఁగినది

చ. పులిపులి యయ్యె నంగలత పొక్కు సుధా
ధరబింబ మింతికిన్, నలివలి యయ్యెఁ
గౌను. . శుక ౧ ౨౧౫.

సీ. పులిఁ గ్రమ్ముకొని పులిపులిగ నీఁటెలఁ
గ్రుమ్మి యేపుతో మగఁటిమిఁ జూపువారు.
రసిక ౧ ౧౧౨

క. మిలమిలనిగోళ్లఁ జిలుపలు, గులగులలుగఁ
గొట్టు నచటి కోల్పులులు గవిం,బొల
వోలయ చెతిగి రొటుకులు, పులిపులి యన్న
పుడ కలిసి పులిపులిసేయున్
చంద్ర ౨. ౯

పులిపులికాయ=పులిపిరికాయ. (శ ర)

పులిపెంజెర. వి. (√. పులి¹) కాటుక రేకు
పాము. ఒకజాతి పొడపాము (శ ర)

పులిమిపుచ్చు. స. క్రి. (పులిమి+పుచ్చు) ౧ కప్పిపుచ్చు

సీ. నందుఁ దదే మన్న నవ్వుచు మీ కేల పొ
మ్మంచు నొకవేళ పులిమిపుచ్చు.
దశా. ౯. ౨౬౭.

౨. వంచించు, మోసముచేయు.

ద్వి. అలవిఁడివారల వణఁకించినట్లు, పులిమి
పుచ్చిన కేఁడు పోనీము నిన్ను
ద్వి. పరమ ౮ ౫౪౪. పా.

౩. నలిపివేయు.

ఉ. కరాళదివ్యబాణావళు లెచ్చి రా వొడిసి
యుగ్రతమప్రదరాగ్నికీలముల్, వోవఁ గరం
బులం బులిమిపుచ్చుచు మారుతి యుగ్రదాన
వుల్, త్రోవ సెదిర్చినం గడవిత్రొక్కుచు
మక్కునఁదూలి గ్రక్కునన్
రామా. ౬. ౨౦౮.

౪. తాటాతూటముచేయు, అతుకుల పనిచేయు

౫. తెలుఁగుకవిత్వము చెప్పక, దలఁచిన కవి
యర్థమునకుఁ దగియుండెడు మాటలు గొని
పలుకుఁ బ్రాసంబులు నిలుపక రొగిని
బులిమిపుచ్చుట చదురే నిర్వ ౧. ౮.

పులిమెకము. వి. (పులి¹ + మెకము) మత్స్య
విశేషము (శ ర. బ్రా)

పులిమెట్టు. వి. (√ పులి²) తేర్చినకడుగుయొక్క
అడుగుది (శ ర. బ్రా) అభిషుతము, పులియఁ
బెట్టిన కడుగు

తే... మెట్టనఁగ మెడు ద,నంగఁ బులిమె ట్టనంగఁ
జెలంగుచుండు, నభిషుతాఖ్య...
అం. భా. ౨. ౨౫౦.

పుల(ల్లి,ల్లె)య. వి. పర్ణకృతభోజన పాత్రము,
విస్తరి

క. పెలవాళ్లు మునియతుండై, పలాశపత్రముల
పులియఁ బాయక ద్విజుఁ డి,మ్ముల భోజనంబు
చేసిన, ఫల మిలఁ జాంద్రాయణంబు ఫలముం
గలుగున్. విజ్ఞా. ఆచా. ౮౪

సీ. అగ్నికార్యము దీర్చి హరుని నభ్యర్చించి
ములుమోదుగాకులఁ బులియఁ గుట్టె
కాశీ. ౩. ౧౨౧.

కే ఇచటి కొంగిలి పుల్లియ కెలవచ్చె
కాశీ ౩ ౬౫

ద్వి బ్రొద్దునఁ జని పది పుల్లెలాకులును, వేలిమి
సమిధలు వెలయు దర్భలును
ద్వి హరిశ్చ ఉ ౧౪౧౪ ౭౦

పులియంబలి వి (√పులి) పులిసిన అంబలి

చ ఎతి చెప్పిన నంతన మంది దాని నొయ్యన
దరిఁ జేరఁ బిల్చి పులియంబలి యించుక
పోసి మూకుటఁ చెన్నబ ౨ ౨౬

పులియఁబాఱు అ క్రి (పులియు¹+పాఱు, స్వార్థమున) పులియు పుల్లనగు

సీ పూఁబోఁడి కెమ్మోవి పులియఁబాఱని కేసె
ఎతిమోము కందనిచందమామ
చంద్రా ౬ ౧౭

పులియడుగుతపసి వి (√పులి¹) వ్యాఘ్రపాదుఁ డనుముని

(గంగానది) వ పులియడుగుతపసికొడుకు వేను
కొనెడు పాలకడలి వడువున వసంతసమ
యంబు ననుసరించు కుసుమసముదయ సమృద్ధి
పగిది చం రా ౩ ౨౫

(ఇతనికొడుకు ఉపమన్యువు వాఁడు కోరినప్పు
డెల్ల ఆహారము లభించుటకై శివుడు దధి
క్షీరాంబుధులు సృజించెను శివపురాణము)

పులియాట వి (పులి¹+ఆట) బాలక్రీడావిశేషము ఒక యాట

సీ చీకటిమొటికాయ చింతాకుచుణుదులు పులి
యాటలునుఁ జిట్లపొట్లకాయ
హంస ౩ ౧౪౬ ప్రబంధ ౧ ౬౧౩

పుఁయు¹ అ క్రి (√పులి²) పుల్లనగు
(వ్యవ) తరవాణి మిక్కిలి పులిసినది

పుఁయు². అ క్రి ౧ క్రొవ్వు, మదించు

రగడ తళు కొసఁగఁ బల్లవవితానముల సూన
ములఁ, బులియుఁ బికమధుపములు కోన
ముఁ గానముల రాఘవ ౨ ౬

౨ మురియు, గర్వించు

వ సత్యభామ సామాయంబుగా వాసుదేవున
కిట్లనియె

క కలిగ నొకజాంబవతి కృష్ణలవడఁ బడె
డేఁ వలపు సీతల కేగతి, బులియుకుకే సవ
తులుం గల, పొలతులచే పాటువడక పో రా
దనియొకొ ఉ హరి ౩ ౧౧౫

సీ మాటిమాటికిని సుమాళించి పాడుచుఁ బులి
యుచుఁ దనుఁ దాసె పొగడికొనుచు
విప్ర ౫ ౨౬

౩ బిగియు, బింకముతోనుండు

౪ వేసాలఁ బోవు రమ్మి, పూసజ్జకఁ బ్రొద్దు
వోదుఁ బులియుట చాలుఁ
హర ౪ ౧౩౪

పులియోగిరము=పులియోర వి (పులి+ఓగిరము)

వ గొంగలి పుగియోగిర ప్రబంధ ౧౧౨
వ గొంగలి పులియోగిరంబు దధ్యోదనంబు
హం౨ ౧ ౧౦౫

పులియో(హో)ర పులికూడు (క పులియోర హోర) వి (పులి²+ఓరము)
పులుసుకలిపిన అన్నము (శ ర) పులుసు, ఉప్పు, కారము, పసుపు వానితో రుచికరముగాచేసిన అన్నము

వ్యవ ఆ సమారాధనకు బూరెలు పులుహోర
చేసినారు

పులిరికము సం వి అ పుం పాము (౧ల్యమ్ము)

పులివరుగు వి (√పులి²) పులియఁబెట్టిన వరుగు

వ పడిదెములుఁ బులుపలుఁ, బులివరుగులు, వప్ప
డంబులు, బప్పులు కాశీ ౪ ౧౭౫

పులిపోవు (పులి2 + పోవు) అ క్రి పులిసిపోవు, పాడగు

ద్వి పాదలఁజెయ్యెడఁ బులిపోవని ప్రాణ,పద
మగుసోగిరం బొదవ నర్పించి
పండితా దీక్షా ౪౭

పులిసరి వి (త పులిశ్చై) పులుగుడు,వాతఘ్ని

సీ పులుగు దనంగను బులిసరి యనఁగను బాల
కీనిసంజ్ఞ పరగుచుండు ఆం భా ౨ ౭౭
(ఇందలి బాలకీనిపద మింకను విచార్యము)

పులు1 వి లోహరత్నాదుల మాలిన్యము, మాలిన్యము (ఈ యర్థమున కడుగుధాతువుతోఁ గూడియే తఱచుగాఁ బ్రయోగము లందుఁ గాన వచ్చుచున్నది హల్లుపర మగునపుడు కొన్ని యెడల ఉత్వలోపము)

క పదనికిరాఁ బులుగడిగిన,మదనాస్త్రము రేఖ
గలిగి మానిని మెయి చెన్నొందవఁ గయిసేసి
రప్పుడు,ముదితాజనములు ప్రమోదమున లలి
తముగన్ భార విరా ౫ ౩౫౫

ద్వి శ్రీనింకఁ బటికి నార్చినకుందనంపుఁ,గమ్మలో
మఱిఁ బులుగడిగినముత్తి,యమ్ములో నెఱ
తావి నలరుగందంపుఁ,గొమ్మలో యన
రం రా బాల ౪౫ పా ౧౧ పం

సీ పెనవి యోగులఁ దగ ద్రేయఁ బుల్గడిగించి
నిలిపిన గందగొడ్డలి యనంగ
పి శకుం ౩ ౧౪౨

క పదుతుకలలితాంగయష్టి పదనికిరాఁబుల్,
గడిగిన మరుఖడ్గలతిక,వదువున హేమాన
విలాస వైభవ మొందెన్ నిర్వ ౬ ౭౦

సీ చంద్రబింబముఁ బాలసంద్రంబులోఁ ద్రోచి
కిందల్లఁ బోఁ బులుకడుగ కున్న
విక్ర ౧ ౧౪౨

జ పులుగాకు

పులు2=**పుల్లు** వి (క పులు, పుల్లు) గడ్డి, కసవు

సీ పులు మేయుతమకంబు దొలఁగుట కాక
విహ్వాలబుద్ధిరై దాఁటె హరిణకులము
పాండు ౮ ౨౯౨

క వెలయాలివలనఁ గూరిమి,గలుగదు మతి
కలిగె నేని కడతేరదురా,పలువుర నడిచెడు
తెరువునఁ బులు మొలవదు మొలచె నేనిఁ
బొదలదు వేమా వేమ ౨ ౧౦౨

మ మత్తవేదండకుం,భరసై కాశనకాంక్షి రైన
మృగభూపాలుండు పుల్ మేయునే
మల్లభూ నీతి ౨౧

విణ అల్పము, నీచము (చూ పులుమానిసి)

పులుదిండిచట్టు=ఇంద్రనీలశిల (ఇంద్రనీలము గడ్డితినునని ప్రసిద్ధి)

వ అవ్వురంబునట్టనడుమ నిట్టలంపుఁబులుదిండి
చట్టులన్ గట్టినయభ్యంతరవప్రగోపురద్వా
రంబునన్ ఉరా ౬ ౨౯౮

పులుదిండిచలువ=ఇంద్రనీలశిల

సీ చెలితురుల్ పులుదిండిచలువ కా మామక
స్వాంతతృణగ్రాహులయ్యెఁగాన
చంద్రా ౮ ౧౦౨

పులుదిండిమానికము=ఇంద్ర నీలమణి

సీ పులుదిండిమానికంబులవన్నె గలయీఁకె
లాకవంకఁ జేఁ కట్ల నునుకు కొలుప
తపతీ ౧ ౯౧

పులుదిండిటా(యి) వి (పులు2 + తిండి + టాయి) తృణగ్రాహి, ఇంద్రనీలమణి

సీ పులుదిండిటామొత్తములలోవ లమరించి స్ఫ
టికసోపానముల్ సంఘటించి
ఉ రా ౨ ౨౯౨

జ పులిచెలిక, పులితోడుగు, పులుకాసి, పులు
కానిపురువు, పులుకానిపులుఁగు, పులు

గుడిసె, పులుదారి, పులుదాలినోరిమి, పులుపంట, పులుమానిసి, పులుమ్రాఁగ, పులుపడు, పుల్గ్రహము

పులుఁగు(ల్గు) వి ౧ పక్షి, పిట్ట

ఆ పులుఁగుఁ ద్రాటఁ బట్టి యలయించి యాడెదు, బాలునట్లపోశ బాణసురుఁడు, గడఁగి కృష్ణునముఁ గారించుచున్న వాఁడు
భార ద్రో ౩ ౨౪౩

క తొట్టినక్రొవ్వులు గలయలి, చెట్టడిచినచేటెం డేమి చెప్పుద బులుఁగుల్
మనుచ ౮ ౨౮

ఈ ఆదిమ పైన యండమునయం దుదయించెను గూబపుల్గు
కాశీ ౬ ౧౪

౨ ఒకజాతి పక్షి (దీనికూఁత అరిష్టసూచనము, ముఖము భీకరము,)

వ్యవ పులుఁగువలె ముగము పెట్టుకొని యెట్లు కూర్చున్నాఁడో చూడుము

జ పులుఁగుపిట్ట, పులుఁగు బొల్లఁడు, పులుఁగు ముక్కునొక్కు, పులుఁగురాడాలు, పులుఁగు రాపచ్చ, పులుఁగు రాబొల్లఁడు, పులుఁగు రాయఁడు, పులుఁగులనాఁడు, పులుఁగు టాయి, పులుఁగుఱేఁడు, పులుఁగుసాహేబు, పులుఁగు హుమాయిజోదు, పులుఁగరి, పులు రాతూపు

పులుఁగుపిట్ట వి (పులుఁగు+పిట్ట) గుడగూబ, ఘూకము (శ × ద్రా)

పులుఁగుబొల్లఁడు వి (పులుఁగు+బొల్లఁడు) గరుత్మంతుఁడు, గరుడుఁడు (శ ర)
(ఇట్టే పులుఁగు(ల్గు) రాబొల్లఁడు, పులుఁగు హుమాయి)

పులుఁగు ముక్కునొక్కు వి (√పులుఁగు) పల్లకీ బొంగువందలి దోష విశేషము

వ పొక్కిడి పులుఁగుముక్కునొక్కు పుప్పి చీమదిండి మొదలుగాఁ గలదుర్గుణంబులు లేక
ప్రబంధ ౧ ౬౦౫

పులుఁగురాబొల్లడు వి (పులుఁగు+రాచ+బొల్లఁడు) గరుత్మంతుఁడు, పక్షిరాజు

ఈ నల్లనిమేను నిల్వుతిరునామము పచ్చనిపట్టు నాభిపైఁ దెల్లని తమ్మియుం గలుగుదేవుఁడు కుంకుమవన్నె పులురా, బొల్లని రెక్కనల్పుఁ దెలుపుం గలపువ్వులదండఁ దెచ్చి యు, త్పల్లని జాంబలిం జిగురుఁబోఁడి కొసంగె వెంగ కృపామతిన్
వైజ ౧ ౬౯

పులుఁగురాడాలు వి (పులుఁగు+రాచ+డాలు) గరుడధ్వజము
దశా ౨ ౨౫౪

పులుఁగురాపచ్చ వి (పులుఁగు+రాచ+పచ్చ) గరుడపచ్చ, గారుత్మతము
అచ్చరా అయో ౮

(పులుఁగురాబొలఁడు=గరుడవాహనము)

పులుఁగు(ల్గు)రాయఁడు వి (పులుఁగు+రాయఁడు) పక్షిరాజు, గరుత్మంతుఁడు

లయగ్రాహి పులుఁగురాయనికి జో దగుజటాయువు
చం రా ౫ ౪౨

ఆ అపుడు పుల్గురాయఁ డర్మిలిఁ బుడమికి, డిగ్గి కేలుకొని దొంద మలరఁ, జేసి
అచ్చ రా యు ౧౬౮

పులుఁగులనాఁడు (√పులుఁగు) వి దేశ విశేషము

క వెలనాఁడు వేఁగినాడును, బులుఁగులనాఁ డ్పాకనాఁడు పొత్తపినాఁడును, అలములికి నాఁడు రేనాఁ, డలయక గనుఁగొంటి నచటి యబలలఁ గంటిన్
హంస ౧ ౫౩

పులుఁగుటాయి. వి (పులుఁగు+టాయి) గారుత్మతము, పచ్చ

తే ప్రోలి పల్గోటకొమ్మలఁ బులుఁగుటాలు,
గరిక యనిడాని   నీలా ౧ ౩౨

పులుఁగు(ల్గు)ఱేఁడు. వి (పులుఁగు(ల్గు)+ఱేఁడు) పక్షిరాజు, గరుత్మంతుఁడు

సీ ఎగసిన బలధూళి యొదుగుగా రాకుండఁ
బులుఁగుఱేఁ డెఱకలఁ బోవఁ జదియ.
కకు ౫ ౧౫౯

పులుఁగుసాహేబు వి (√పులుఁగు) పక్షిరాజు, గరుత్మంతుఁడు

వ పులుఁగు సాహేబు బాబారాయఁడ
ప్రబంధ ౧ ౭౧౬

పులుఁగువాహమాయిజోదు. వి (√పులుఁగు—పక్షి గుఱ్ఱముగాఁగలయోధు) విష్ణువు
అచ్చరా బాల ౪

పులుకాసి¹ వి క్షుద్రజల జంతువిశేషము

సీ. పులుకాసి నసిమిరి బుంగ పురువు
హంస ౪ ౧౮౭ వ్రాతప్రతి పా

పులుకా(గా)సి². విణ (పులు²+కాసి)—తృణమువంటిది—అల్పము, నీచము (చూ పులుకాసి పురువు)

పులుకా(గా)సి పురువు(గు)పుల్గాసి పురువు. (పులుకాసి²+పురువు) వి ఆకుపచ్చని చిన్న పురుగు (పచ్చరెక్కల పురుగు శ ర)

ద్వి రాజులు వాటించు రాణివాసముల,నోజతో
నూడిగం బొనరింపఁ దమకు, వరవులఁ గాఁ
జేసి వరుస వర్తింపఁ, బురిలోనఁ బులుకాసి
పురువులతెరమె
ద్వి. హరిశ్చ. ఉ ౧౪౩ పా ౪౫౪ ఒ.౦. పం.

తే మన్న పురుషునిఁ జెడనాడు మగుటమీఁదఁ,
బోయి పులుగాసి పురువయి పుట్టు ననుచు.
శుక. 3. ౧౪౯.

(ఇట పులుకాసి పురువులవంటివారు, అల్పులు, అని తాత్పర్యము)

సీ చండాంశురథముతో జగతిపైఁ ద్రెళ్లఁగ
గన్నెఱ్ఱసేసిన గర్వరేఖ,

గీ గల మహామహులకు మీకుఁ గణనసేయఁ,
గ్రవ్యభుక్కు లనంగఁ బుల్గాసిపురువు,లు...
పి. శకుం. 3. ౨30

పులుకాసి పులుఁగు. వి (పులుకాసి²+పులుఁగు) నీచమైనపక్షి.

తే ఇన్ని దేవళ్లఁ గొలిచి నే నేమి గంటిఁ,
బోయి పచ్చని పులుకాసి పులుఁగుచేత,
మోసపోయితి   శుక 3 ౪౯

(ఇట పచ్చనిపులుకాసిపులుఁగు=పచ్చరంగుగల నీచపక్షి, చిలుక, అని తాత్పర్యము

పులుకు(ల్కు) వి కనుఱెప్పలు తెఱచుటయం దగు ననుకరణము.

—ద్వి కట్టెఁడిపేరి కెక్కుడిబిడ్డఁ దమ్మ, పుట్టి
యిన్నాళ్లాయెఁ బులుకుపఁ గన్ను, దెఱవక
చను ద్రావఁ దిపురనిబిడ్డ ...
ద్వి పరమ 3 ౧౫౪ పా.

జ పులుకుపులుకు

పులుకు(ల్కు)పులుకుల్కు. వి (పులుకు+పులుకు) భయదుఃఖావమానాసూయాదులచే ఱెప్ప లప్పళించుచు తెఱచుచు చూచుటయం దగు ననుకరణము.

(భయమునకు.) క అని తెలసి పులుకుపులుకుమఁ
దనుఁ జూడం జూడఁ బట్టి కన్నెం గొట్టెక.
హం. పంచ. ౪. ౪౨౯.

(దుఃఖమునకు) ద్వి. పులుకుపులుక్కునఁ జూచి భూపాలునకుఁడు, కొలుకులఁ గన్నీళ్లు గ్రుక్కుచుఁ బలికెను.
ద్వి. క. పా. ౧. ౩౦. పా. ౫ పం

తే పులుకుపులుకునఁ జూచి యక్కలికితోడఁ, బలుకుపలుకున దైన్యంబు దొలఁకఁ బలికె.
పారంగ ౨ ౧౦౦

(అవమానమునకు) చ అనటయు మాట లేక హృదయాబ్జము జల్లన మోము వెల్లనై, కనలుచు నీరు జేఱుతెలికన్నుల నాతినిఁ బుల్కుపుల్కునం, గనుగొని.
మనుచ ౨ ౬౬

(అసూయకు) సీ భోగించువారలఁ బుల్కుపుల్కునఁ జూచి మెల్లన గ్రుక్కిళ్లు మ్రింగువారు. నైష ౪ ౫౩

శ్లో. భుంజానజనసాకూతపశ్యాయస్యాసుజీవినః
సం నైష ౧౪ ౨౫

పులుగ(ల్గ)రి. విణ (పులుగు + అరి౩ త పులనరివాళ్) జాడ తెలుపువాఁడు, అచూకి యిచ్చువాఁడు.

క...మూసా మృఖిలం,బును వచ్చు చేని నీచె, ప్పిన పులుఁగరివెచ్చ మెల్లఁ బెట్టెద మనినఁ
పరమ ౫. ౫౯

సీ ముగురు నల్గురు సాక్షులుగ నీక్రమంబున నిపుడు మా కొకపత్రి మిమ్ము వేగ,యేము నీపురమున కేఁగి తెచ్చెదము పుల్గరిధనం బనిరి... పరమ ౫ ౭౧

పులుగాకు. వి. (పులు + కాకు త పుళుక్కణ్) దుండగము, దుష్టచేష్ట

ద్వి. బలిమిమై శార్చి నీబలములు పేర్చి, పులుగాకులై బహుభంగుల నిట్లు, పులుగాకు లావరింపఁ బోలదే మాన్ప.
ద్వి. పారిజా. పూ. ౧౨౧౯. పం

ద్వి. పిలిచి యేకతముఁ జెప్పెద నంచు నోటఁ బలికిమాపఁగ రానిపలుకులు పలుకఁ, బులు' గాకు లేల పోపొమ్మన్న మమ్ము, బులుగాకు లాడు నీపలుగాకువాఁడు.
ఆ మ క. ౧ ౩౫. పా ౫. పం.

పులుగు(ల్గు). వి. ౧ గుఱుతు, చిహ్నము.

గీ కలఁక మామీఁది పనికేనికసరు దెలుప, పొలఁతి లేలు నీయుక్కియే పులుగు గాదె
ఆము ౫. ౭౦

గీ గునియుజాన్సిగ చెక్కిట గోరు మోవి,కెంపు లత్తుక సుదుర గంధంపు చిటులు, వాదపవ పంటువలువతో వచ్చినట్టి, పుత్ర యిది కానివదలకుఁబులుగుగాదె ప్రబంధ ౭౯౩

౨. జాడ, ఆచూకి

సీ కడ లేనిప్రేమంబు గప్పెద మంటిమా పుల కాంకురంబులు పులుగు చెప్ప.
వరాహ ౪. ౧౯.

వ ..చిక్కెం జిక్కె నిక్కడ నిక్కడ నక్కయక్క యని చేటికానికరంబు పొలసిన పులుఁ గెఱింగి పాండు. ౪. ౨౩౪.

పులుగుడిసె. వి (పులు^{2} + గుడిసె) పక్షుల వేటాడువాఁడు తాను మఱుఁగున నుండుటకై గడ్డితో నిర్మించుకొను చిన్నగుడిసె, కసవు గప్పినగూడిసె.

క పులుగుడిసెఁ బన్ని వల కా,ద్యలధరణిం బాదుపఱిచి ప్రసన్నకన్నుల్, గలపులుగు దీవ మిడి యుగ్గలపుందమిఁ గాచియుండఁగా దైవగతిన్. హం. పంచ ౨ ౧౦.

పులుగుడు. వి. పులిసరి. వారఘ్ని స్త్రీ. (ఇది నల్లపులుగుడు, తెల్లపులుగుడు అని ద్వివిధము అని. శ. ర. చూ పులిసరి.)

ద్వి మద్ది పాల కొడిసె మారేడు వెలఁగ, బొద్ది
* పాపర జమ్మి పులుఁగు మేడి
ద్వి ౪ పా ౨౪౯ పా ౧౧ పం

పులుదాలి వి (పులు² + దాలి) గడ్డికుమ్మ
(చూ పులుదాలినోరిముని)

పులుదారినోరిముని మి వి (పులుదాలి + నోరు + ముని) గడ్డికుమ్మవంటి నోరుగలఋషి, తీక్ష్ణమైన నోరుగలఋషి

ఉ బ్రాహ్మణమాత్రుఁడె యత్రినందనుం,
డాపులుదాలినోరిముని కడ్డము వారయ లేదు
వానికిం, గోపమెకాని శాంతియును
గూర్మియు లే దటువంటివారిలోన్
వి పు ౧ ౧౫

(దుడుకునోటిఋషి అని భావము)

పులుప=ఉలుప² వి (√పులి²) పులుచగా మారిన పుల్లని యూరుఁబిండి, విరళామ్లకలిత పిష్టము

తే ఊరుఁబిం డన లవణభావిత పిష్ట మొప్పుఁ,
బులుప యను నన విరళామ్లకలితపిష్ట,
మొనరు ఆం భా ౨ ౨౫౧

వ చిఱుఁగడములుఁ బడిదెములుఁ, బులుపలుఁ
బులివరుగులు నప్పడంబులు
కాశీ ౧౭౫

పులుపంట వి (పులు² + పంట) తృణధాన్యపుఁబైరు (వరి, గోధుమలు, మున్నగు సస్యము)

సీ తపఃశ్రీ వెలుంగ, నున్నెడఁ బులుపంట
లన్నియు నత్యంతవికలంబుగా నవావృష్టి
దోష,
గీ మావహిల్లిన భార అశ్వ ౪ ౨౨౦

పులుమానిసి విణ (పులు² + మానిసి) అల్పమనుష్యుఁడు, (ప్రాభవముచెడి) కొంచె పడిన జనుఁడు

సీ మునీంద్ర యేము, గలుగంగ దన లేవి పులు
మానిసికిఁబోలె నక్కఱవృద్ధున కట్టిచావు,
పాటిల్లె భార అశ్ర ౨ ౧౬౧
క పురమున కేతెంచె నతఁడు పులుమానిసి
యై దశకు ౪ ౧౭

పులుము స క్రి ౧ రుద్దు

తే కమ్మ,నూనెఁ దల యంటి పెసలు
గందానఁ బులుమ ఆము ౬ ౧౬
క ఎన్నగజాతీరస్నం, పన్నంబుగఁ దలలు
పులిమి మందోష్ణం బొ,పన్నీట జలకమార్చిరి,
కన్నియకును రామునకుఁ గామిను లంతన్
బ్రహ్మో ౩ ౧౫౧

౨ రాచు పూయు

తే కేలఁ గలవంటకపుఁదాలికిని పులిమిన,
ఘుసృణములు మించ ఆము ౫ ౧౪౩
ద్వి జలజారిగ్రుడు కప్పుచాయఁ గెంగేలఁ,
బులుము కాటుక పెంగంబున దిట్టపడఁగ
అ మ ౪ ౧ ౨౫ పా ౧౫ పం

౩ నలుపు, నలుచు

(వ్యవ) వాఁడు కన్నులు పులుముకొని లేచినాడు (గ్రా)

చూ పులిమిపుచ్చు

౪ కొట్టు

(వ్యవ) వానిని బాగుగా పులిమి పంపినారు (క ర గ్రా)

౫ అంటఁగట్టు, పైఁబడఁజేయు

(వ్యా) అన్న తాను చేసిన అప్పంతయు తమ్ముని నెత్తిని పులిమినాఁడు

౬ వంచించు (చూ పులిమిపుచ్చు)

వి కష్టము, దోగవిశేషము

సీ కష్ట, ములు మనఁ గుష్టనఁ బులు మన
విలసిల్లు ఆం భా ౨ ౧౭౮

జ పులిమిపుచ్చు, పులుముకొను, పులుముడు

పులుముకొను. స క్రి (√ పులుము) నలిపివైచు, మర్దించు.

తే. తిరుగు భిక్షాశనులమీఁద దృష్టి యిడని,
యదయురా లగు కలిమితొయ్యలిగృహంబు,
లలజడికిఁ దార్చుకై వడిఁ బులుముకొనిరొ,
వనజవిసరంబు హేమంతవాసరంబు
చం రా. ౫ ౨౭

పులుముడు. (√. పులుము) వి రుద్దుడు, మార్జనము

సీ. తోముడు ప్రాముడు తుడుపు రుద్దుడు
పులుము దన మార్జనసంజ్ఞ బొలుచుచుండు,
ఆం భా ౨ ౧౬౦.

పులుమ్రాను. వి (పులుం^{2} + మ్రాను) తృణద్రుమము

(తాడు, కొబ్బెర, పోక, ఖర్జూరము, ఈఁత మొ జాతిచెట్టు)

ఉ...తాడు మున్నగుతరుల్ పులుమ్రాఁకు
లనంగఁ బోలు ఆం భా. ౨ ౬౯.

పులువడు. అ. క్రి (పులుం^{2} + పడు) గడ్డివలెనగు, వలఁగు

క. పితేఁదికిఁ బోనిచ్చినవి, ల్లతితికిపై యల్లఁ
జాఁప నది గమఁగొని వెల్లుటికి చను లతలు
పలువడఁ, జెలుముం గడు నాస పుట్ట
శృంగాగ్రములన్.
భా రా అర. ౨. ౪౯

పులుసు^{1}(లుు)వి. (√ పులియు) ౧ ఆమ్లము, షడ్రసములలోనొకటి

చ జలధర ముప్పతోఁ బులు సోసంగు రసం
బని యప్పరోధి నిం, బొలయఁగఁ గ్రోలి
పై దధిపయోధియఁ గ్రోలఁగఁ బ్రాఁచి
దాటఁ బ్రెప్పులుసుఁగరుల్ల గ్రాయ నవివో
జదగం డ్లవ రాశఁ గానిచో, నిలఁబడ
వానిఁ దిన్నయపుడే చలిపండ్లు పడంగ
జేటికిన్ ఆము. ౪ ౧౧౬.

ఆ. పాలలోనఁ బులుసు లీలతోఁ గలసిన, విరిసి
తునక లగును విరివిగాను
వేమన ౧ ౧౬౦

సీ నెత్తిఁ దంగేడాకు మెత్తి రేచకి నిమ్మపంటి
పుల్సున నూఱి పట్టువెట్టి
శాళ ౩ ౧౧౦

౨ చింతపండు, ఒకటి రెండు మూఁడు కాయ దినుసులు, మున్నగువానితోఁ జేయువ్యంజన విశేషము, దప్పళము

గీ పప్పులో నుప్పు మిక్కిలి పాఁచజల్లి, చేతిలో
నాముదపుపుచ్చు నింత నించి, పులుసులో
గంజి మిక్కిలిఁ గలయఁ బోసి, భక్ష్యముల
లోన మిరియంపుఁబొడి గలిపి
చంద్ర వి. ౧ ౬౫

౩ ఉద్ధతి, గర్వము.

క. వనిత గజనిమ్మపండ్లను, ఘనముగ నో రూరఁ
జెప్పఁగా విందుము నీచనుగుబ్బల లావ
ణ్యము, విననప్పుడె వానిపులుసు విరుగుం
జుమ్మీ సారంగ ౨. ౨౨౧.

(ఆమ్లరసము అని రెండవయర్థము)

పులుసు^{2}. వి వృక్షవిశేషము †

సీ. భూతాంకుశ మశోకభూర్జ పత్త్రమ్ములు
బోళము మంకెనపులుసు గంగరేను .
హంస. ౪ ౧౧

పులుసుఁగూర. వి (√ పులుసు^{1}) పులుసు పెట్టి వండినకూర (శ ర)

పులోమ. సం వి. ఆ. స్త్రీ. భృగుభార్య, చ్యవనునితల్లి

పులోమజ. సం వి ఆ స్త్రీ శచీదేవి, ఇంద్రుని భార్య

పులోమజిత్తు. సం. వి. త్. పుం. ఇంద్రుఁడు.

పులోముఁడు. సం. వి. స్ పుం. ఒకదైత్యుఁడు, (ఇంద్రుని శ్వశురుఁడు.)

పుల్కసుఁడు. సం. వి. అ. పుం. ౧. బ్రాహ్మణునకు క్షత్రియస్త్రీయందుఁ బుట్టిన సంకీర్ణజాతి వాఁడు ౨ మాలవాఁడు.

పుల్గు(లుఁగు)రాతూపు. వి. (పుల్గు+రాచ+తూపు) గారుడాస్త్రము.

అచ్చ. రా. యు. ౩౪౩.

పుల్గృహము. వి (పులు^{2}+గృహము) గడ్డితో చేసినయిల్లు, పూరియిల్లు.

చ ..పొగలఁగా విరిఁ బ్రుంగెడు పుల్గృహంబు
లెల్లెడఁ గనుపట్టె... ఆము. ౪. ౧౭౭.

పుల్ల^{1}. (క పుళి త్త). విణ పుల్లనిది, పులుసు గలది, ఆమ్లము.

తే. మిసిమి గల పుల్లపెరుఁగుతో మిళిత మైన,
యావపచ్చళ్లు చవిచూచి రాదరమున.

హైమ. ౬. ౩౦.

(వృత్తియందు వికల్పముగా నిగాగమము) ఉదా పుల్లనిమజ్జిగ పెం.

జ. పులఁదీఁగ, పుల్లఁగంద, పుల్లఁగూర, పుల్లదానిమ్మ, పుల్లనీళ్లు, పుల్లప్రబ్బ, పుల్లబచ్చలి, పుల్లమామిడి, పుల్లయుసిరిక, పుల్లవెలఁగ, పుల్లాకు.

పుల్ల^{2}=పుల. విణ పసుపు మించిన తెలుపువన్నె కలది. (శ ర. కపిలవర్ణముకలది. అని బ్రా. చూ. పుల్లావు.)

జః పుల్లకందము, పుల్లగిత్త, పుల్లగోరెక, పుల్లప్రత్తి, పుల్లకావిలి, పుల్లపిల్లి, పుల్లావు.

పుల్ల^{3}. వి ౧. సన్నపుపుడక.

తే ..పుల్ల, పుడక యనఁగను దృణకాండము
చను... ఆం. భా. ౨. ౬౬.

(వ్యవ) పూచికపుల్ల, పలుదోముపుల్ల. పెం.

౨. చిదుగు, సమిధ.

చ. అనవుడు పుల్ల కొంతయుఁ బ్రియంబు
వహింపఁగఁ బక్షివైరి పీఁకున సకలాంగ
కంబులఁ బ్రకున్నము అయ్యెడు దీనిఁ
జాపవేయునిన విహంగమంబు రయ మారఁగ
నచ్చటిపుల్ల లెల్ల ముక్కునఁ గొని తెచ్చి
ప్రోవిడి యకుంఠిత మైనదయాగుణంబునన్.

భార. శాం. ౩. ౩౬౧.

3 వంటకట్టె, ఇంధనము.

(వ్యవ) పొయిలోనికి పుల్లలు లేవు

పుల్లవిఱుచు=మంత్రముల నుచ్చరించుచు పుల్లను విఱుచు

(పిల్లలు జడిసికొన్నప్పుడు పీడాపరిహారార్థము మంత్రముచ్చరించుచు పుల్లవిఱిచి పాఱ వేయుట ఆచారము)

సీ. పెనుఁజీకటులు గ్రమ్మ పెన్పైట వసియించి
వెఱచెఁ గా యని పుల్ల విఱిచి విఱిచి.

పాండు. ౩. ౧౪౬.

పా పువ్వు అమ్మినయూరనే పుల్ల అమ్మ వలసి వచ్చినది.

(ఎక్కువగౌరవము పొందినచోటనే మిక్కిలి హైన్యమును పొందె ననుట.)

పుల్లవిఱుపుమాటలు=విరసవాక్యములు, పెళుసు మాటలు.

(వ్యవ) నీపుల్లవిఱుపుమాటలతో వానిమనసు విఱిగిపోయినది.

జః పుల్లతి, పుల్లవడు, పుల్లవిఱుగు, పుల్లవిఱుచు.

పుల్లంటురాయి. వి. (పుల్ల+అంటురాయి) ఇంద్రనీలమణి

పుల్లఁదీఁగ. వి. (పుల్ల^{1}+తీఁగ). సోమలత, (దీని రసమును యజ్ఞములందు యజ్వాదులు పానము చేయుదురు)

సీ. కమురాకు నామంబు గైకొన్న వివి యంచుఁ
బుల్లఁదీఁగలఁ జూచి యలఁత నొంది
పాండు ౫ ౨౯౨

పుల్లకండము=పులకండము వి (పుల్ల² + కండము) ౧ కండచక్కెర, ఎటికబెల్లము
ద్వి. పుంగవుముద్దలు పుల్లకండములు, పలుకజ్జ
ములు నానబాలిడ్డెనలును
ద్వి. భాగ ౧ ౬ పా
౨ భక్ష్యవిశేషము
ద్వి. కండచక్కెరయును గరిజలు పుల్లకండంబు
లటుకులుఁ గడవల నిండ,యుండంగ
ద్వి. భాగ ౧ ౧౪ పా

పుల్లకంద వి (పుల¹ + కంద) ఒకజాతి కంద ! (శ ర ప్రా)

పుల్లగిలు(ల్లు)=పుల్లసిల్లు అ క్రి (√పుల్ల²) (భయాదులచే) వివర్ణమగు, భయపడు
సీ. జనులు గాంచిన మానుషము దూలఁ దన
కనుపుయిలోటమున మోము పుల్లగిలఁగ
భార విరా ౨ ౪౦
క. తనచేత నృపతిసుతుఁ డెత్తఁగినఁ బైవచ్చు
నని పుల్లగిలి పోఁ జూచుఁ,దనసత్త్వము
లత్యుగ్రంబున మెదలఁగఁ జూచి పాపి
పోవను వెలిచుఁ భోజరా ౫ ౬౪

పుల్లగూర వి (పుల్ల¹ + కూర) పులుసు పెట్టి వండినకూర (శ ర)

పుల్లగొరక వి (√పుల్ల²) నీరుకోడి, సలిల కుక్కుటము
తె. సలిలకుక్కుటనామంబు వెలయు నీరుకోడి
యనఁ బుల్లగొరక నన గుండలగి యన
ఆం భా ౨ ౯౨

పుల్లతి వి. (√పుల్ల³) ౧ మల్లసాధన మగునొక విధమైన దుద్దు (ప్రా) సాదవకాంద్రము గుణికై నాటెడుకోన (శ ర)
ఆ. కేలఁ బుల్లతియును నీలిమాలును బూని,కేలి
గతిఁ గటారికోల వట్టి,సంగడీలు గొల్వ
జనుదెంచె గోకమత్త,గజముభంగి కలహకంట
కుండు ద్వా ౪ ౬౫
౨ కెట్లు పోరునప్పుడు బరి గీచి యేర్పఱచు
కొన్నహద్దు (ప్రా)
సీ. పుల్లతిఁ బెట్టినభూమికిఁ గొనరిన నాదిరిపోటు
నకుఁ జే యొదుగుచున్న ద్వా ౪ ౬౦

పుల్లదానిమ్మ వి (పుల్ల¹) పుల్లనిరసము గల ఒక జాతి దానిమ్మ, అమ్లదాడిమము ! (శ ర)

పుల్లన వి పులుసు
తె. ఉప్పు పైనట్టిచక్కెరలప్పు లీడఁ,జేఁదువగ
గలయమృతంపుఁజెలమ యొనరెం,పుల్ల నం
డడికేశికరుట్లు నరిగె,వనిత కడుఁదియ్య
నానీదువాతెఱకును సారంగ ౨ ౨౦౫
(పుల్లయం దుండెడి అని యర్థాంతరము)
—విణ పులుసు గలది (శ ర)

పుల్లనీళ్లు వి బ (√పుల్ల¹) పులిసిన కూటినీరు, తరవాణి (చి ని ప్రా) కూటినీళ్లు, ఆరనాళము (శ ర)

పుల్లప్రత్తి వి (పుల్ల² + ప్రత్తి) ఒకదినుసు ప్రత్తి (శ ర)

పుల్లప్రబ్బ వి (పుల్ల¹ + ప్రబ్బ) అమ్లవేతసము, చుక్కకూర
సీ. అమ్లవేతససంజ్ఞ యగును జుక్క,పుల్లప్రబ్బ
యనంగి ఆం భా ౨ ౬౭

పుల్లబచ్చలి. వి (పుల్ల¹ + బచ్చలి) అమ్లకలంబి
తె. పొసఁగు నామ్లకలంబ్యాఖ్య పుల్లబచ్చలి
యన ఆం భా ౨ ౪౨

పుల్లమామిడి వి (పుల్ల¹ + మామిడి) కొండ మామిడి కానామ్రము !

ద్వి. పుల్లమామిళ్లు కర్పూరఖర్జూములు,నల్లని
యరఁటులు నారికేళములు. ద్వి.నల ౧.౯౬.

పుల్లయుసిరిక. వి (పుల్ల^{1}+ఉసిరిక) కొండయుసిరిక †. (దీనికాయలు పెద్దవి. శ. ర.)

పుల్లరి. వి (క. పుల్వారి. పుల్లు+అరి) ౧. పశువులు కసవు మేయుటకై ఇచ్చెడుపన్ను, తృణభాగధేయము

సీ. పుల్లరి వాఁగ నొప్పును దృణభాగధేయంబు..
ఆం. భా ౨. ౧౯౨.

ద్వి. అరి యప్పనంబు పుల్లరి సేయి పాలు,పెరు
గులు దెప్పించి పిల్చి గోపకుల
అ. మ. క. ౨. ౧౭౬. పా ౨౧. పం.

౨. గడ్డి. (చూ పుల్లరిమాన్యము)

పుల్లరిమాన్యము. వి. (√పుల్లు) ధర్మార్థము పశువులు కసవుమేయుటకై విడిచినబీడు ; గడ్డిబీడు... దేవరపసులకు పుల్లరిమాన్యమున్న... ఇట్టునిచెను. ౧౨౩౨. పె. శా. ౧. 333.

పుల్లరుజా. వి (పుల్లు+అరుజా) మత్స్యవిశేషము

తే. మోరి పక్కెర దొండును గూరముక్కు,
పుల్లరుజా గొచ్చె గొండెయు బొమ్మిడాయ.
హంస. ౪ ౧౭౩.

పుల్లపడు. అ క్రి (పుల్ల^{3}+పడు=పుల్లపలె నగు) ౧. (భయదుఃఖాశ్చర్యాదులచే) స్తంభించు, బ్రమసుపడు.

క. తల్లియుఁ దండ్రియు వెఱఁగునఁ, బుల్లపడక
వారికడకుఁ బోయి కదయఁగా, నొల్లక
పయనపువీడ్కోలు, శల్లం దనయిచ్చ నడచి
యేక్రైటు వెడలెక.
భార. ఉద్యో. ౪. ౧౬౨.

క. పుల్లపడి చలము లోనఁ,బొల్లయు నై
చనఁగఁ గొంతప్రొద్దు పెంగమునక, వెల్లఁ
దనము గదురు నిలిచి,రొల్లజనులు వినఁగ
వటియు నిట్లని పలికెక
భార. అర. ౪. ౩౪౪.

ఆ. నిప్పు ద్రొక్కినట్లు నిలువఁ డెచ్చోటను,
నాఁడుమునుకఁ గని మహాశతోదఁ, గూడఁ
బాతి శేటోనఁ జూచుఁ జూచి యప్పా
లఁతిగాక యున్న బుల్లపడును.
భోజరా. ౩ ౧౪౩.

౨. జంకు, సందేహించు

ద్వి. మలహారు నీగియు బిలబిల యగుచు, పుల్ల
పడఁగనేల పుల్లాంబుజాత, పల్లవితాస్య...
పండితా. పురా. ౧.౨౦.

పుల్లవావిలి. వి (పుల్ల^{2}+వావిలి) ఒకజాతి వావిలి, శ్వేతసురస † (శ. ర)

పుల్లవిఱుగు. అ క్రి (పుల్ల^{3}+విఱుగు) నిస్సారమగుటచే పుల్లలుగా విఱిగిపోవు, నిస్సారమగు, సత్వహీనమగు

(వ్యవ) ఈయేఁడు మాదబ్బచెట్టు పుల్లవిఱిగినది

క. వారలతోఁ బలుమారును, పోరాటం బాడి
యాడి పుల్లవిఱిగి యస్సారము...
శేష. ౧. ౧౧౩.

పుల్లవెలఁగ. వి (పుల్ల^{1}+వెలఁగ) పుల్లని కాయలు కాచు నొకజాతి వెలఁగ. ఆమ్లకపిత్థము †.

సీ వెలఁగపండులు పుల్లవెలఁగపండులు మోవి
పండ్లు నంకెనపండ్లు బలుసుపండ్లు.
కాశ. 3. ౬౪.

పుల్ల(ల)సిల్లు.(లు)=పుల్లగిల్లు. అ క్రి. (√పుల్ల^{2}) ౧. (భయాదులచే) వివర్ణమగు, భయపడు, చెదరు

సీ కమలారివామంబుఁ గైకొన్న విని యంచుఁ
బుల్లదీఁగలఁ జూచి పుల్లసిల్లి.
పాండు ౫. ౨౯౨.

మ అని భర్త్సించినఁ బుల్లసిల్లి విముఖుండై
పోరు వితృత్ప్రిభా, ధ్వనికాటాథముఁడు.
వరాహ. ౧౧. ౯౨.

౨ కలఁగు, క్షోభపడు

ఉ ..మగవారిచిత్తముల్, పుల్లసిలంగఁ జేయఁ
జారపొచ్చెము లాదఁగి నాఁడువారికే,
చెల్లును   వి ప్ర ౨ ౨౩౩

తే అంత నిక్కడ మానికులాగ్రగణ్యుఁ, డావ
టూత్తముఁ డటు పోగ నంపి చనినఁ,
దొలఁత మాటలు పడి పుల్లసిలినవాఁడు,
గనకఁ గొంకుచుఁ దనయాత్మగతమునందు
విప్ర ౪ ౭౮

౩ నొచ్చు, నొప్పిఁజెందు, బాధనొందు

వ ఆగ్రహించి మహీవల్లభుండు తదీయవిగ్రహంబు భల్లంబులం జిల్లులుపోవ జేసినం బుల్లసిల్లుసమయంబున
వరాహ ౫ ౩౭

క పందకుఁగాక పలాయన, కందళి పాహి యని
యందుఁ గలుగునె యని మి, న్నందినకోపం
బున సైచెం ద్రామముఖుండు పుల్లసిల శిల
నలంకన్   శేం పంచ ౪ ౧౯

౪ కుందు, దుఃఖించు

వ ఏతత్కార్యంబు సిద్ధించిన నయ్యార్యచరితుం డుల్లసిలుం గాని పులసిలండు, చింత యుడిగి సంతసంబు నొందుము
పి శకుం ౩ ౬౬

చ పులసిల జేల మానవులపుట్టువు పావన
మయ్యె నెప్పుడుం, గళవళ మేల రోగముల
కాలగతిం గడవట్టు నీతిబాధలును దరిద్ర
తావ్యథలు దవ్వులకే చను వాంఛితార్థముల్,
గలుగు సమేయచేతఁ గమలాధవుచే వట
పత్రశాయిచేన్   అప్ప ౪ ౩౧౮

పుల్లాకు వి (పుల్ల^1+ఆకు) ౧ పుల్లనియాకు
౨ (పుల్లి+ఆకు) తినిపాఱవేసిన రొంగిలి విస్తరాకు

క శతకోకిలములు విరహులఁ, జికాకుపడంగఁ
జేయుఁ జెలియా యవి పుల్లాకులు పెంచిన
కతముననో కడుఁ బుల్లాకుచేఁతనో వివరిం
పఁగ   చిత్రభా ౨ ౧౫౯

(పై రెండర్థములకు నిదియే యుదాహరణము)

పుల్లాయము వి (పుల్లి+ఆయము) గడ్డినుండి వచ్చు రాబడి, గడ్డిపన్ను
సా శా ౩ ౧౦౫౭

పుల్లావు వి (పుల్ల^2+ఆవు) కపిలధేనువు, పసుపువుమించిన తెలుపువన్నెగల యావు

శా ఆపెంజీకటి ప్రోలఁ గాన కడిదం బంకించి
శార్దూలమం, చాపుల్లావుశిరంబుఁ ద్రుంచి
తెగదో యంచున్ బులిన్ వెండియున్,
వాపోవం దెగ వ్రేసి భూవరుఁడు ద్రోవన్
ఖదరక్తంబుచేఁ, బైపై గీయుచుఁ జేరి చూచెఁ
దల ద్రెవ్వంబడ్డ యద్ధేనువున్
భాగ ౯ ౩౭

పుల్లి(లి)రుసు వి (పుల్లి+ఇరుసు) మోటగూ రొక్కతొండపుత్రాడు జరుగుటకు ఆధారమూగా నుండు ఇరుసు (కడప శ ర ప్రా)

పుల్లు=పులు^{2} విణ అల్పము (చూ పుల్లిరుసు)
వి (త పుల్) కసవు, తృణము, గడ్డి

చ మలసి నిదాఘవేళలను మాపు వెలార్చిన
తత్ప్రపాజలంబుల వరిమళ్లలోఁ బొడము
పుల్లి భుజించుచుటోధ్నికాచయంబులు
ఘటికా ౧ ౪౯

సీ గడ్డి గాదము గవతము కసవు కవన,
పుల్లి పూరి యనంగఁ జెల్లును దృణసంజ్ఞ
ఆం భా ౨ ౮౬

జ పుల్లంటురాయి, పుల్లరి, పుల్లరిమాన్యము, పుల్లరుజు, పుల్లాయము, పుల్లిరుసు, పుల్లుడి, పుల్లిటుకుపాము

పుల్లుడి వి ¦ (√పుల్లి) అప్పుడప్పుడుమాత్రమే సాగుబడి కుపయోగించునిస్సార మగునేల (శ ర ప్రా)

పుల్లుటుకుపాము (పుల్లు+ఉటుకు+పాము) గడ్డిమండి పై కుటుకుపాము, సర్పవిశేషము (శ ర ప్రా)

పుల్లైన వి (త పుల్లడి) ఒకజాతిమండు వెంకక్కి (శ ర ప్రా)

పుల్వము సం వి అ పుం ౧ దర్వీకరమను సర్పవిశేషము ౨ కృమి, పురుగు (శేని)

పువ్వాటు వి (పువ్వు+వాటు) పువ్వువలె ముందువెనుకలకు ఊగాడుట (శ ర ప్రా)

పువ్వాన వి (పువ్వు+వాన) పుష్పవర్షము.
ద్వి కొడుకుపై పువ్వానఁ గురిసిరి సురలు
నవ ౧ ౨౪ పా ౧ ౯౦

పువ్వార వి (పువ్వు+వారం) ౧ ఈఁదు, తాడులలో నగుచెట్లయొక్క పూఁత (శ ర) తాటిపూవులకు లేఁతతాటియాకులకును వరి మున్నగు సస్యముల వెన్నులకును పట్టుమెత్తని బూజావంటి పదార్థము, (పువ్వారము, వా) ౨ చేఁపల యూపిరితిత్తులయొక్క లోపలి భాగము (ప్రా)

పువ్వారు వి పువ్వు, (√పువ్వు)
సీ దక్షిణహస్తపద్మంబులఁ దాల్చిఁ లలితంపుఁ
బువ్వారు గళలతోడ
ఎరమ ౩ ౧౩౦ ౩ ౨౧
("గళ" ఇది తమిళభాషలోని బహువచన ప్రత్యయమగు "గళ్"నకు వికృతాంధ్ర రూపము, పూలతో అని యర్థము
పువ్వారుగళ=తిరుమణిపెట్టె అని చి ని
పువ్వారుకళ=పూరెమ్మ అని కళ క్రింద శ ర)

పువ్వారుఁదీఁగ. వి (పువ్వారు+తీఁగ) పుష్పలత
సీ పువ్వారుఁదీఁగకొమ్మలు కాలువలఁ ద్రొక్కి
ప్రవహించు పన్నీరు పసరుచేసి
రామా ౬ ౨౦౧

పువ్వారుఁబోఁడి (ణి) వి (పువ్వారు+బోఁడి) పువ్వువలె మనోహర యగునాఁడుది, ఆఁడుది
క పువ్వారుఁబోఁడిపై సరి, యొవ్వా రన
ధీమ్మఁ గాంచి యుంపొందితి నీ, వవ్వాలి
యొఱుఁగుదువె మా,యవ్వా పోషింపఁ బాడి
యగు నను నీకా విజ వి ౧ ౫౦
క ఎవ్వరిదానవు నీ పే,రెవ్వతె యేమిటికి వచ్చి
తిచ్చెంగటికిఁ, జెవ్వడి నీకెఁటఁగింతయుఁ,
బువ్వారుంబోఁడి నాకు బొంకక చెపుమా
రవి ౩ ౪౪
క పువ్వారుఁబోణి మదిలో, నివ్వెఱపడి చూచు
చుండ
శుక ౧ ౨౨౮ అచ్చరా అర ౫౫

పువ్విలు(వ్వుల)కాఁడు వి (పువ్వు+విలు కాఁడు) పుష్పధన్వుఁడు, మన్మథుఁడు
ఉ పువ్విలుకానితోడ నెరిపోలెడుచక్కనివాఁడు
భూమిలో, నెవ్వఁడు చెప్పఁడాయనుచు
వైష ౧ ౪౫
వ ఇవ్విధంబునఁ బువ్వువిలుకాని నవ్వుక్రొవ్వు
గలయలజవ్వని మగనిముందట ముద్దు
గురియుచు విక్ర ౭ ౬౫
క ఇవ్విధమున నాజవ్వని, పువ్వులవిలుకాని
దంతిపోలు పమరునదల్, నివ్వటిల మొంగ
మునను జేటు,వ వ్వొలయఁగ గురునియుప
వనస్థలిఁ జెందెన్ చెన్న ౨ ౨౩౮

పువ్విలుతుఁడు వి (పువ్వు+విల్లు) పుష్పధన్వుఁడు, మన్మథుఁడు
క పువ్విలుతుకేంద్రి యచ్చట, మువ్వంకమురు
వు మురళి ప్రోయించె మనం, బువ్వి
ళ్లూరఁగ పాండు ౫ ౨౨

పువ్వు (వు)=పూవు,పూ వి (సం పుష్పమ్, త పూ క హూవు) పుష్పము, విరి
ఆ పువ్వుపువ్వు నవ్వు జవ్వనిజాలిక
విజ వి ౧ ౭౮.

చ. పువు లింకఁ గోసి తెచ్చెడు శివపూజ కటంచు
దశాస్యుఁ డంచినన్   ఉ రా ౩. ౧౯౯.

చూ: పుప్పొడి, పుప్పొడివన్నెలు, పువ్వాటు, వెం.

పువ్వు(వు)ఁబోఁడి. (ణి) వి (పువ్వు+పోఁడి బ. పువ్వుఁబోఁడులు, పువుఁబోఁడులు, పువ్వుఁబోండ్లు, పువుఁబోండ్లు పువ్వుఁబోణులు, పువుఁబోణులు, పువ్వుంబోండ్లు, వెం) పువ్వువలె మనోజ్ఞారాలగు ఆఁడుది; ఆఁడుది.

గీ... భోగభాగ్యంబులును మంచిపువ్వుఁబోండ్లు,
కలిగియుండంగ.   దశా ౩ ౨౩

సీ పుణ్యంబుముడి మోచుపాలఁతుల కెల్ల
నీపువుఁబోఁడి యాఁదలభూషణంబు
కేయూరా ౧ ౩౬.

మ. తళుకుల్ గుల్కెడు నందుమేడలతుదన్
దార్కొన్న బంగారుకుండలు మిన్నేటను
గానుపించుచును విన్నాణంపుఁ దెల్వొం
గడున్, విలసిల్లం గని పైఁడితమ్ము లనుచున్
వేల్పుంబువుంబోండ్లు చేఁగులఁ దేరం జనఁ
జూచి నవ్వుదురు రంతుల్ గాఁగ జేజే
దొరల్.   యయా ౧ ౭౪

గీ... నాగకన్యలతోడికలహము,మనకుఁ గల్గి
వ్యైదవా లేక బోటనవ్రేలఁ, బుడమి
వ్రాసెద విని యేల పువ్వుఁబోణి
దశా ౨ ౩౨౮

గీ... భయంబు లేని,పాలుపుతో నున్న దీపువుఁ
బోణిచెంత.   శుక ౨ ౨౮౯.

పువ్వుగట్టు. స క్రి (పువ్వు+కట్టు) పరిమళము గలిగించు, వాసితముచేయు.

వ అభ్యంచితకాంచనప్రసవ సౌరభసమా
గమునం బువ్వుగట్టి గంధవహుండు సవరించిన
యందంపుగందవొడి...   వసు ౨ ౧౧

పువ్వుటమ్ము. వి (పువ్వు + అమ్ము) పుష్పబాణము.

గీ పొలతుకవిలుఁ బువ్వుటమ్ము లేడ్తెఱ ధరించి,
కట్టి బిగిసి యేతెంచె నక్కడిఁదిమగఁడు.
హ°. ఉ. ౬. ౬౮ (వ్రాతప్రతిపా.)

పువ్వు(వు)టెత్తు. వి (పువ్వు+ఎత్తు) ఒకవిధమగు పూలదండ, మాల్యగ్రంథి

సీ... పువుటెత్తు పూలపాట్లు, మనఁగి మాల్య.
గ్రంథి యగు   ఆం భా ౨ ౧౬౪.

పువ్వులపువ్వుఁబోఁడి. = పువ్వుల నమ్మెడు స్త్రీ, పుష్పలావిక.

గీ ఒక్కఁ డిడుచోట నలుగురు రొక్క
మిడిన, విటులఁ దెలుపుచుఁ దావులవిరుల
సరులు, గూర్చి యమ్మెడు రవ్వీటఁ గులుకు
గుబ్బ, జవ్వనపుటాండ్రు పువ్వులపువ్వుఁ
బోండ్లు   రా వి ౧. ౫౪

పువ్వు(వు)వింటిజోదు. వి (√పువ్వు) కుసుమధన్వుఁ డగుయోధుఁడు, మన్మథుఁడు

ఉ. ఆపువువింటిజోదు మధుపావళి నారి యొనర్చి
చక్కఁగా, మోపిడి పట్టి జా మ్మనుచు
వ్రేయఁగ మీఁటుచు నున్నవాఁడు .
పి కళాం. ౨ ౧౩౦.

పుష. సం వి. ఆ స్త్రీ లాంగలీవృక్షము.

పుషము. సం వి అ పుం. ఆఁడుగుజె (వై. ని)

పుష్కము. సం వి అ న పోషణము.

పుష్కర. సం వి ఆ. స్త్రీ మెట్టతామర. ‡

పుష్కరకర్ణిక. సం వి ఆ స్త్రీ. స్థలపద్మిని, మెట్టతామర ‡

పుష్కరచూడము. సం. వి. అ పుం. చక్రవాళపర్వతముమీఁది దిగ్గజభేదము.

పుష్కరనాడి. సం వి. ఈ స్త్రీ స్థలపద్మిని, మెట్టతామర ‡.

పుష్కరనాభుఁడు సం వి అ పుం విష్ణుఁడు

పుష్కరప్రియము సం వి అ పుం మైనము

పుష్కరబీజము సం వి అ న తామరవిత్తు

పుష్కరము సం వి అ న ౧ తామరపూవు, పద్మము ౨ తొండముచివర, తుండాగ్రము ౩ వాద్యభాండముఖము ౪ అసిఫలము, కత్తివాదర ౫ కత్తిఒఱ, ఖడ్గకోశము ౬ బాణము ౭ ఆకాశము ౮ గూఁడు, పంజరము ౯ ఉదకము ౧౦ యుద్ధము ౧౧ కూడిక, సంయోగము ౧౨ తీర్థభేదము ౧౩ గరిటె ౧౪ భాగము, అంశము ౧౫ మెట్టతామరదుంప, పుష్కరమూలము ౧౬ కుష్ఠమను ఓషధి, చెంగల్వకోష్టు ౧౭ ఒక ద్వీపము, (చూ ద్వీపము) ౧౮ బ్రహ్మకృతమగు నొకసరస్సు ౧౯ స్వర్గము వి అ పుం ౧ కొలను, సరస్సు ౨ నాగభేదము ౩ రోగభేదము ౪ సారసము, బెగ్గురుపిట్ట ౫ త్రిపుష్కరఘటయోగము ౬ ఔర్వము, బడబాగ్ని ౭ వాయువు ౮ శేషాహి ౯ మేఘములకు కూటస్థమగు మేఘవిశేషము —విణ (అ ఆ అ) శోభనము (శే ని)

పుష్కరమూల(క)ము సం వి అ న ౧ కుష్ఠౌషధి, (చెంగల్వకోష్టు) ౨ తామరవేరు ౩ పుష్కరదేశ ప్రసిద్ధమగు ఓషధివిశేషము

పుష్కరవ్యాఘ్రము సం వి అ పుం నక్రము, మొసలి

పుష్కరశాయిక సం వి ఆ స్త్రీ గుమిగా సంచరించునట్టి పక్షివిశేషము, (సుశ్రుతము సూత్రస్థానము ౪౬. ౧౦౫)

పుష్కరశిఖ సం వి ఆ స్త్రీ పుష్కరమూలము,

పుష్కరసాగరము సం వి అ పుం కుష్ఠౌషధి, చెంగల్వకోష్టు ?

పుష్కరసాదము సం వి అ పుం తామరలను దినెడియొక పక్షి

పుష్కరస్థపతి సం వి ఇ పుం శివుఁడు

పుష్కరాంఘ్రిజము సం వి అ న పుష్కరమూలము, కుష్ఠౌషధి

పుష్కరాక్షుఁడు సం వి అ పుం విష్ణువు

పుష్కరాఖ్య(హ్వ)ము సం వి అ పుం ౧ సారసము, బెగ్గురుపక్షి ౨ కుష్ఠౌషధి ?

పుష్కరి. సం విణ (న ణీ న) పుష్కరములు (తొండములు) గలది వి న పుం ఏనుఁగు

పుష్కరిక సం వి ఆ స్త్రీ రోగవిశేషము

పుష్కరిణి సం వి ఈ స్త్రీ ౧ కోనేఱు, నాలుగువిండ్లవెట్టుకోలఁది గల నలుచదరపుబావి ౨ తామరకొలను ౩ స్థలపద్మిని, మెట్టతామరతీఁగ ౪ పుష్కరమూలము ౫ తామరతీఁగ

పుష్కలకము సం వి అ పుం గంధమృగము ౨ చీల

పుష్కలము సం విణ (అ ఆ అ) ౧ సమృద్ధము ౨ శ్రేష్ఠము, వి అ పుం ౧ ఒకదినుసు మృదంగము ౨ పుష్కరమను మేఘాధిపతి భేదము ౩ గ్రాసచతుష్టయాత్మకమగుభిక్ష, నాలుగుకబళములబిచ్చము వి అ న ౧ ముష్ట్యష్టకాష్టకము, అఱువదినాలుగు ముష్టులపరిమాణము ౨ బట్టయంచు (వై ని)

పుష్టము. సం విణ (అ ఆ అ) ౧ పోషింపఁబడినది ౨ బలిసినది, బలుపుగలది ౩ పెంపఁబడినది ౪ సంపన్నము, సమృద్ధము ౫ శ్రేష్ఠము, ఉత్కృష్టము వి అ న పుష్టి

పుష్టి. సం వి. ఇ స్త్రీ. ౧ పోషణము ౨ వృద్ధి, పెరుఁగుట. ౩. బలుపు ౪ సమృద్ధి. ౫ అశ్వగంధ, పెన్నేరుకీ. ౬. మాతృకాభేదము. ౭. యోగినీభేదము ౮. ధర్మునిపత్నిభేదము.

పుష్టిక. సం వి అ స్త్రీ జలశుక్తి, గుల్లచిప్ప

పుష్టికరము. సం విణ (అ ఈ అ) పోషించునది, పెంచునది, సత్తువగలిగించునది.

పుష్టికర్మము. సం వి న్ న పెంపుకలుగుటకై చేయునొక విహితకర్మము

పుష్టికాంతుఁడు. సం వి అ పుం విఘ్నేశ్వరుఁడు.

పుష్టిద. సం వి. అ స్త్రీ అశ్వగంధ, పెన్నేరుకీ

పుష్టిదము. సం విణ (అ ఆ అ) పుష్టినిచ్చునది ౨ వృద్ధికలిగించునది

పుష్టివర్ధనము. సం విణ. (అ. ఆ అ) పుష్టిని పెంచునది వి అ పుం చాషము, పాలపిట్ట (శ. ని.)

పుష్ప. సం వి అ. స్త్రీ చంపాపురి. (కర్ణుని పట్టణము. ఇది యిప్పటి భగల్పూరు)

పుష్పంధయము. సం. వి. అ పుం (ఈరూపము వ్యాకరణవిరుద్ధము) భ్రమరము, తుమ్మెద ఉ...మత్తపుష్పంధయవేణి నిత్తు శిశుపాలునకు... భాగ. ౧౦. పూ. ౧౬౭౫

పుష్పకము. సం వి. అ న. ౧. పుష్పము ౨. కుసుమాంజనము ౩ కుబేరునివిమానము. ౪. నేత్రరోగభేదము, (కంటిలోనిపువ్వు) ౫. రత్నకంకణము. ౬. రసాంజనము ౭. లోహకాంస్యము. ౮. మట్టికుంపటి. ౯. కాసీసము వి. అ. పుం. కృష్ణునికేళిగృహములలో నొకటి. (శ. ర.)

పుష్పకరండకము. సం వి అ. న. పూలగరిడియ. ౨ అవంతిదేశమందలియొకశివోద్యానము

పుష్పకరండిక. సం వి. అ. స్త్రీ ఉజ్జయిని.

పుష్పకాలము. సం వి అ పుం వసంతర్తువు, ననకాఱు, పూఁదఱి ౨ ఆర్తవముకలుగుకాలము, ముట్టుతఱి.

పుష్పకాసీసము. సం వి అ న ఒకపర్వతధాతువు, ఒకవిధమగువన్నభేది.

పుష్పకీటము. సం వి అ పుం. భ్రమరము, తుమ్మెద

పుష్పకేతనుఁడు. సం వి అ. పుం మన్మథుఁడు.

పుష్పకేతువు. సం వి ఉ పుం మన్మథుఁడు —న కుసుమాంజనము.

పుష్పఘాతకము. సం వి. అ. పుం. వెదురు.

పుష్పచయము. సం వి అ పుం ౧ పుష్పాపచయము, పువ్వులుకోయుట. ౨. పుష్పసమూహము

పుష్పచాపుఁడు. సం వి. అ. పుం. మన్మథుఁడు, పూవిలుకాఁడు

పుష్పచామరము. సం వి అ. పుం. ౧ మదనవృక్షము, మ్రంగచెట్టు ౨. కేఁపచెట్టు.

పుష్పజము. సం. వి. అ. న. పుష్పరసము.

పుష్పదంతము. సం. వి. అ పుం. ౧. వాయుకోణమందలి దిగ్గజము ౨. విష్ణుదేవుని వాల్గుగుజ్జములలో నొకటి. (శ ని.)

పుష్పదంతుఁడు. సం వి. అ పుం. ఒకశివానుచరుఁడు.

పుష్పదము. సం. వి. అ. పుం. చెట్టు.

పుష్పదామము సం వి న్ న పూదండ

పుష్పద్రవము సం వి అ పుం పూలరసము, పూఁదేనె ౨ పూలనుండి తీసినరసము

పుష్పద్రుమము సం వి అ పుం పువ్వులు ప్రధాన మగుచెట్టు

పుష్పధన్వుఁడు సం వి న్ పుం మరుఁడు పూవిలుకాఁడు

పుష్పధారణుఁడు సం వి అ పుం విష్ణువు

పుష్పధుఁడు సం వి అ పుం వ్రాత్యబ్రాహ్మణునికి సవర్ణస్త్రీయందుఁ బుట్టిన యొకజాతి వాఁడు

పుష్పధ్వజుఁడు సం వి అ పుం మన్మథుఁడు

పుష్పనిక్షుము సం వి అ పుం తుమ్మెద

పుష్పనిర్యాసము సం వి అ పుం మకరందము, పుష్పరసము

పుష్పపత్త్రి సం వి న్ పుం మన్మథుఁడు

పుష్పపథము సం వి అ పుం ఆఁడుగుఱి

పుష్పపుటము సం వి అ పుం ౧ పూమొగ్గ ౨ అభినయహస్త విశేషము

పుష్పపురము సం వి అ పుం పాటలీపుత్రము. (పాట్నా)

పుష్పప్రచాయము సం వి అ పుం పువ్వులు చేతితోఁ గోయుట, (దొంగతనముగా కోయునపుడును, గడమొదలగువానితో కోయునపుడును "పుష్పప్రచయ" మగును)

పుష్పప్రచాయిక సం వి అ స్త్రీ పుష్పాపచయము

పుష్పఫలము సం వి అ పుం ౧ కపిత్థము, వెలఁగ ‡ ౨ కూశ్మాండము, గుమ్మడి ‡

పుష్పబాణుఁడు సం వి అ పుం మరుఁడు, మన్మథుఁడు (ఇట్లే పుష్పశరుఁడు మొ)

పుష్పభూషితము సం వి అ న వణిజుఁడు నాయకుఁడుగాఁ గలరూపకప్రకరణభేదము

పుష్పమంజరి సం వి ఈ స్త్రీ ౧ పూగుత్తి ౨ సస్యవిశేషము ౩ ధాన్యవిశేషము
సీ. తెక్కపాలలు కాకెక్కులు పుష్పమంజరులు సీతాభోగనరులు
హం ౪ ౧౨౭
వ. ఇప్పపూరాజనాలు పుష్పమంజరులు కస్తూరినిగరాలు ప్రబంధ ౧౧౨
వ. మాటిమాటికిఁ గ్రొంవివిరిగుత్తిపై వ్రాలి యెగయుభసలంత్తిఁ గొమ్మ పుష్పమంజరులు గ్రాయుమునలం బని గునుగున లాడుచు రా వి ౩ ౧౧౪

పుష్పమాల సం వి ఆ స్త్రీ పూదండ

పుష్పమాసము సం వి అ పుం వసంతఋతువు (రా వి)

పుష్పము. సం వి అ న ౧ పూవు ౨ స్త్రీరజస్సు ౩ పుష్యరాగమణి ౪ నేత్రరోగవిశేషము, కంటిపువ్వు ౫ పుష్పకవిమానము, కుబేరునివిమానము ౬ శృంగారవిలసితము ౭ గంధివనము ‡ ౮ మాచిపత్రి ‡ పుం. వికాసము (శే వి)

పుష్పరక్తము సం వి అ పుం సూర్యమణి వృక్షము

పుష్పరజస్సు సం వి స్ న ౧ పుప్పొడి ౨ కుంకుమము (శే వి)

పుష్పరథము సం వి అ పుం. ౧ క్రీడాయోగ్య మగురథము, పుష్యరథము ౨ పుష్పనిర్మిత మగు రథవిశేషము (వాచ)

పుష్పరసము సం వి అ పుం పూఁదేనె, మకరందము

పుష్పరసాహ్వయము సం వి అ పుం మధువు, తేనె

పుష్పరాగ(జ)ము సం వి అ పుం కొంచెము పసుపువన్నెగల శ్వేతమణి విశేషము

శ్లో॥ ఆపీతపాండురుచిరః పాషాణః పుష్పరాగస్తు

పుష్పలావి సం వి ఇ పుం పుష్పలావుఁడు, మాలాకారుఁడు వి ఈ స్త్రీ పూదండలు, బంతులు, గ్రుచ్చియమ్మెడు ఆఁడుది

పుష్పలావిక సం వి అ స్త్రీ పుష్పలావి

పుష్పలావుఁడు సం విశే (అ ఈ అ) మాలాకారుఁడు పూలబంతులు సరములు లోనగునవి గ్రుచ్చి యమ్మెడువాఁడు

పుష్పలిట్టు సం వి హ పుం = పుష్పలిహము (రూ పుష్పలిహము)

పుష్పలిహము సం వి అ పుం తుమ్మెద

పుష్పరోచనము సం వి అ పుం నాగకేసరము ⚘

పుష్పలోలుపము సం వి అ పుం తుమ్మెద (వై ని)

పుష్పవంతము సం విశే (త్ తీ త్)
౧ పుష్పములుగలది ౨ పుష్పములతో నలంకరింపఁబడినది
వి త్ అ పుం ద్వి (పుష్పవంతులు) సూర్యచంద్రులు

పుష్పవతి సం వి ఈ స్త్రీ రజస్వల, ముట్టుత

పుష్పవాటి సం వి ఈ స్త్రీ పూలతోఁట

పుష్పవృక్షము సం వి అ పుం పుష్పములు ప్రధాన మైనవృక్షము

పుష్పవృష్టి సం వి ఈ స్త్రీ పూలవాన

పుష్పశకటి సం వి ఈ స్త్రీ దివ్యవాక్కు—ఆకాశవాణి

పుష్పశకలి సం వి ఇ పుం నిర్విషమగు సర్పభేదము

పుష్పశరాసనుఁడు సం వి అ పుం మన్మథుఁడు, పూవిలుతుఁడు

పుష్పశూన్యము సం వి అ పుం ఉదుంబరము, మేడి ⚘

పుష్పసమయము సం వి అ పుం వసంతఋతువు

పుష్పసారము సం వి అ పుం ౧ కుసుమరసము, పూఁదేనె ౨ తులసి ⚘

పుష్పసౌరభ సం వి అ స్త్రీ పొత్తిదుంప

పుష్పస్వేదము సం వి అ పుం మకరందము, పూఁదేనె

పుష్పహాస సం వి అ స్త్రీ రజస్వల, ముట్టుత

పుష్పహీనము సం వి అ పుం ఉదుంబరము, మేడి ⚘

పుష్పాంజనము సం వి అ న పిత్తడితోఁ జేయఁబడినఅంజనవిశేషము

పుష్పాకరము సం వి అ పుం వసంతఋతువు

పుష్పాగమము సం వి అ పుం వసంతఋతువు

పుష్పాజీవుఁడు సం = మాలాకారుఁడు, మాలాకారి

పుష్పాసనము సం వి అ పుం మద్యవిశేషము.

పుష్పాపీడము సం వి అ పుం పూలసిగదండ

పుష్పాయుధుఁడు సం వి అ పుం మన్మథుఁడు

పుష్పావచయము సం వి అ పుం పువ్వులు కోయుట

పుష్పావచాయి సం వి ఇ పుం పుష్పాజీవుఁడు మాలాకారుఁడు

పుష్పాసవము సం వి అ న మధువు, తేనె

పుష్పాస్త్రుఁడు సం వి అ పుం మన్మథుఁడు

పుష్పాహ్వా సం వి ఆ స్త్రీ శతపుష్పి, సదాప చె

పుష్పి సం విణ (ఇ ఈ ఇ) ౧ పుష్పములు గలది వికసించునది ౨ పువ్వులచే సమృద్ధమైనది

సం వి ఈ స్త్రీ అతిబల, ముత్తవపులగము చె (వై ని శ ని)

పుష్పించు సం అ క్రి పూచు, వికసించు

గీ గీతము వహించి, తేజము పుష్పించెఁ
గ్రేంకణ మింతి మాకు సమీర ౧ ౧౨౮
స క్రి పుష్పింపఁజేయు

సీ చులుకగాఁ దన్ని యశోకంబుఁ బుష్పించి
విద్రుమాదరి యూర్తు విరులు గోసె, నవ్య
గీతులఁ గ్రేంకణము వికసింపించి వనిత
యొక్కతె ప్రసవములు గోసె
పి శకుం ౨ ౧౩౮

పుష్పిక సం వి ఆ స్త్రీ ౧ దంతమలము, ౨ లింగమలము, ౩ గ్రంథాధ్యాయసమాప్తియందు, ఆయధ్యాయముచేఁ బ్రతిపాదితమగు దానిని జెప్పెడి గ్రంథాంశభేదము (ఇతి శ్రీ మహాభారతే శతసాహస్ర్యాం సంహితాయాం వనపర్వణి అధ్యాయః, ఇది పుష్పిక) ౪ ఒకవిధమగు పిల్లనఁగ్రోవి (వై ని)

పుష్పిణి సం వి ఈ స్త్రీ రజస్వల

పుష్పితము సం విణ (అ ఆ అ) పుష్పించినది పూచినది ౨ వికసించినది, విరిసినది ౩ పుష్పములచే నలంకృత మగుదానింబోలె అందము గలుగునది (వాక్య మొ) ౪ సమృద్ధము, సంపన్నము (సువర్ణపుష్పిత మగుపృథ్వి) ౫ ప్రవృద్ధము, చక్కఁగా ఎదిగినది

పుష్పితాగ్ర సం వి ఆ స్త్రీ (ఛంద) అర్ధసమవృత్తభేదము

శ్లో అయుజి నయుగరేఫతో యకారో యుజి చ
నజౌ జరగాశ్చ పుష్పితాగ్రా

పుష్పోపజీవి సం విణ (ఇ నీ ఇ) మాలాకారుఁడు

పుష్యనేత్ర సం విణ ఆ స్త్రీ ఏరాత్రియందు మొదటినుండి కడవఱకు పుష్యనక్షత్రము కనఁబడునో యట్టిరాత్రి (వాచ)

పుష్యమి సం వి ఈ స్త్రీ ఒకనక్షత్రము ఎనిమిదవనక్షత్రము
(శ ర మాత్రము సం ని లలో లేదు)

పుష్యము సం వి అ పు ౧ పుష్యనక్షత్రము

వ ఉత్తరభాగంబునఁ బునర్వసు పుష్యంబులును దక్షిణభాగంబున సార్పాశ్లేషలును
భాగ ౫ ౨ ౯౩

౨ పౌషమాసము ౩ కలియుగము (మే ని) ౪ కూశ్మాండఫలము, గుమ్మడికాయ (శ ని)

పుష్యరథము సం వి అ పుం పుష్పరథము

పుష్యరాగము సం వి అ పుం పుష్పరాగమణి (శ ర)

పుష్యలము. సం వి. అ. పుం కీలము, మేకు. (వై ని)

పుసలాయించే. స క్రి (హిం. ఫుస్‌లానా) బుజ్జగించు. (శ. ర)
జః—పుసలాయింపు

పుసలాయింపు. వి. (√పుసలాయించే) బుజ్జగించుట, ఉపలాలనము. (బ్రౌ.)

పుసి. వి. శ్రోత్రమలము. దూషిక

సీ పుసి యటంచనఁగ నొప్పును శ్రోత్రమలము ..
ఆం భా ౨ ౧౩౪.

పుసుక్కు—(కు). వి. ౧ తుమ్ముట లోనగు వానియం దగుధ్వని కనుకరణము

వ్యవ:—నేను ప్రయాణ మగుచుండఁగా మా పిల్లవాఁడు పుసుక్కున తుమ్మినాఁడు

౨ తొందర

వ్యవ:—మావాఁడు పుసుక్కున ఆసంగతి వానితో చెప్పివేసినాఁడు

పుస్తకము. సం వి అ పుం. న ౧ పొత్తము. కళా ౪ ౪౫ క్రౌ. ౨. సిందూరము. ఉంచుకొనుదారు భాజనము. (బరిణి. మె వై. ని)

పుస్తకముద్ర. సం. వి. ఆ స్త్రీ (తంత్రశాస్త్రోక్తము) ముద్రాభేదము.

శ్లో:—వామముష్టిం స్వాభిముఖీం కృత్వా పుస్తకముద్రికా.

పుస్తము. సం. వి. అ. న. ౧. లప్పము చేయుట లోనగు శిల్పులపని, లేప్యాదిశిల్పకర్మము ౨. పుస్తకము. ౩. మాంసపు చెక్కలము. (శ. ర)

పుస్తి. సం. వి. ఈ. స్త్రీ = పుస్తకము.

పుస్తీ. (బ పుస్తీలు) వి. మీసము. (బ్రౌ) విణ. (సం. పుష్టమ్.) పెద్దది, దీర్ఘమైనది.

సీ. చేవలవలెను బుస్తీమీసము ల్కాలందాకెచ్చె
లలను జేత దస్త్రములలను. కేబు. ౪౯

పుస్తు. విణ ౧. అసహ్యము, రోఁతపుట్టించునది.

ద్వి అదివచ్చె నదలేసుఁ గనుచు నంతంతఁ, గది
యుచు మైపుస్తుకంపున కదసి, తొలఁగుచుఁ
బురజనుల్ తుప్పన నుమియ
ద్వి మారిచ ఉ. ౫౦౭. పం.

(ఇట. వి దుర్గంధము, అని శ ర. కాని "కంపు" గా గ్రహించి పైయర్థము చెప్పుటయే యుక్తము.)

౨. దుర్గంధము కలది చెడ్డకంపు కొట్టునది

ద్వి... మెడమీఁది కంతియు నీఁచుఁ, బోయిన
పెఱుఁదును బుస్తుదోవతియు
నవనాథ ౩ ౧౪౯. పా. ౨౯. పం.

వి. పూతిగంధము దుర్వాసన.

ఆ పుస్తు బాజా సాఁగఁ బూతిగంధ, మలరు
ఆం భా ౧ ౧౦౪

పుస్తుంగు. వి గుజ్జపుటీను పైఁ బఱచెడి యొకవిధమైన అలంకారవస్త్రము

మ. మురువై పేర్పుకడానివన్నియజరీమున్నూలు
పుస్తుంగు బం,గరుపల్లంబు...
రంగా. ౨. ౨౧౦

పుస్తె. వి. ౧ మంగళసూత్రము.

గీ ..పుస్తె, యనఁగ మంగళసూత్రాఖ్య యల
రుచుండు. ఆం భా. ౨. ౧౪౭

గీ పుస్తె గట్టినయది కొంద ల్పొంతరావు.
రుక్మాం ౪. ౧౨౦.

సీ. పుస్తెమాత్రమె కాని పోఁడి మెఱుంగని
గళమున హారముల్ గెలవు గొనిరొ.
దశా. ౩. ౪౨౭.

౨. తాళిబొట్టు, మంగళసూత్రమంటు గ్రుచ్చెడి స్వర్ణాభరణవిశేషము.

వ్యవ వాఁడు పెండ్లాముపుస్తెలుగూడ తాకట్టు పెట్టినవాఁడు

పుస్తెముడుపు వి కంటెబొట్టు, తాలిబొట్టు (క ర) మాఱుమనువు చేసికొన్నస్త్రీ, రెండవ సారి వివాహముచేసికొనిన ఆఁడుది (గ్రా)

విణ పుస్తెకట్టినదానివలె విడువరానిది, వదల్చుకొన శక్యముకానిది, అపరిత్యాజ్యము

వ్యవ — ఈ ముసలివాఁడు నాకు పుస్తెముడుపు, నేను మీతోఁ బెండ్లికి వచ్చుటకు వీలు లేదు, ఈయిల్లు నాకు పుస్తె ముడుపు, కదలిపోవుటకు వీలు కాదు

పూ

పూ=పూవు వి (క త పూ) ౧ పుష్పము, విరి

గీ అలరుపొక్కిటపొన్నపూవలన వెడలి,కులకుజన్మభూతమ్మిమొగ్గలకు సొగసు, జవిలి ముత్యాలకోడమ పెంజా లనంగ, నలరుఁబోఁడికి మెఱుఁగారునారు దనరు
నీలా ౨ ౨౧

సీ ఆనందకాననాభ్యంతరంబులయందు పిండు వారమునఁ బూ శిథిలపడఁగ
భీమ ౨ ౪౬

గీ కాలకంఠుని శిరసుపూ గగనగంగ
కాశీ ౧ ౨

రగడ నేర్పుపై నల్లయది తెఱలఁ దొలఁపూఁ దుటిమె
మకుచ ౩ ౬౪

౨ పూలదండ, మాలిక
విక్ర ౪ ౩౦

సీ చుట్టి చుట్టని పూలసొగసుకొప్పొకచేతఁ బట్టి సౌధం బెక్కఁ బడతి రొయికతె
ఇందు ౬ ౫

గీ ప్రొద్దుపోకకుఁ గస్తూరిబొట్టుఁ బెట్టి, కీలుజడయల్లి మరువానిపూలు చుట్టి, సొగసుచేసి యొగాదిగఁ జూచి సిగ్గుమురిపెమును బొందు నను జేరి ముద్దుపెట్టి
కువల ౪ ౧౮౮

౩ (అలంకారాదులకొఱకు బంగారు మున్నగువానితోఁ జేసిన)పుష్పాకారవస్తువు,చేఁతపువ్వు

సీ క్రొత్తరంగులఱవికలు బంగారుపూఁగుప్పె నవరముల్
దశా ౬ ౩౪ (పూకొప్పె ముద్రి)

సీ నీతండ్రి గంగన నిచ్చ నిచ్చలు మమ్మఁ బూజించె నపరంజిపూలచేత
నీలా ౧ ౧౫

౪ బాణాసంచు కాల్చునపుడు రాలునగ్నికణము

గీ వెలయు రేజవరాలుఁ బెండిలికి వెదురు, వెదలఁ దతి యను కమ్మతికద యనంగఁ, గ్రాలు బిరుసులు వెలివినఁ బూలుఁ బొగయుఁ,బెగపె నన మింట రిక్కలు నిరులఁ బర్వె
అచ్చ రా అరూ ౧౬

పూ సం విణ (ఊ)—తెనుఁగున సమాసములందు—శుద్ధముసేయునది, పవిత్రముచేయునది (ఖఁ అవు మొ)

పూంచే=పూఁచే, పూన్చు స క్రి (√పూను) ౧ గ్రహించు, పట్టుకొను

గీ అలఘుగదఁ బూంచికొని భీముఁ డతిరయమునఁ, గురుకుమారులపైఁ దీవ్రకోప మెసఁగఁ,గవియు టాత్మ భావించినఁ గంప మదరు
భార ఉద్యో ౧ ౨౬౮

క తరు వొకటి పెఱికి లాంగల ధరుఁ డుద్ధతిఁ బూంచి హాయరథ ద్విపసుభటో,త్కరముల మ్రగ్గింపఁగ నన్నెరవులు విచ్చుటయు మేటి నీధరుఁ డలరెన్
హరి ఉ ౩ ౯౨

౨ పూనఁజేయు

(క) ధరింపఁజేయు

ఉ. పాళవాఁటిమదిరయొక్క పేయిం జన సేయుచు
బల్లహుండదండు గెల్చి తత్కరివరకుంభమౌక్తి
కలశాకతిఁ బూంచె నిజాసిపుత్రికన్. కాని
దానశాసనము అం సం. ప ర. ౩౬౯. పా

(చ) వహింపఁజేయు, మోచునట్లుచేయు

క. కాంచనమాలాలంకృత, చంచత్తనులీల మెఱ
యు జవవాహ్యములం,బూంచి రథంబున
మణిమయ,పంచాననకేతు వెత్తె బంధుర
థింగిణ. భార విరా ౪ ౪౫.

పూండులు(ఁడులు). వి బ బహువత్సరాత్మ
కములయిన కాలవిశేషము.

(ఇది 'ఏండ్లు' పూర్వమందుగలిగియే యీయర్థ
మునఁ బ్రయోగములఁ గానవచ్చుచున్నది)

క. నావుడు ముట్టినజగడం, బీకేశా తీర్పవేని
యేడ్లం బూండ్లగ,నీ కేమి తీర్చెదు
జై. భా ౪ ౬౫

క అగుణమణి యొక్కని కిడు,బాగాలే చాల
బహుళపరిణయములకుఁ, బాగైన వలవ
లాకనివి,భోగింపఁగ నీమ కేండ్లు పూండ్లకుఁ
జాలన్ పాంచా ౪ ౬౨

చ...ఇట్టివి యెల్లఁ జూచిరా, పెంకిలు గట్టు
కొన్న మతేయేఁడులఁ బూఁడులఁ బట్టి
మనుచ. ౧. ౮౩. (క ర పా 'ఏండ్లును
బూండ్లును' ముద్రి పా)

విశే. బ. అనేకములు (సంవత్సరములు) అని
క ర.

పూఁగొమ్మ. వి (పూవు+కొమ్మ)పూలకొమ్మ

క తేఁగరువలిచే ముంగలి,పూఁగొమ్మలు పాయఁ
బడుచు. కళా ౧ ౩౮

ఇప్లీః పూఁగొమ్మ=పూలకొమ్మ (చూ కొమ్మ)

క. మాఁగిలి మాఁగిలి వృక్షమా,పూఁగొమ్మనమండి
మద్దము ప్రకాశింపన్, తేఁగొదమ సెమిలి
పక్కడఁ,గఁ గోయని వైశ్య మనకు గెల
వగఁ బామ్మా. క్రీడా. ౫౧.

పూఁచే=పూంచే. అ. క్రి. (√పూను) పూను,
ఉద్యమించు.

క ఈచందంబున దెలుపులు, పేచియుఁ బయిఁ
బూచి లాఁచి క్రేసియు...
ఉ. హరి ౩ ౬౩.

గీ పేరటాంబ్రయు హస్తపంకేరుహములఁ,
బూఁచి యెత్తిన కనకంపుఁ బూలకుండ,లు.
సైష ౬. ౭౨.

కా ఈహం బూఁచి పెనంగఁ జొచ్చి రఘు
వయ్యోకాంగవీరుల్. జై. భా ౨ ౭౪.

ఆ కిఁడె సైంధవుండు వీనిచుట్టును కృప,శల్య
గురుతనూజసౌమదత్తి, కర్ణకర్ణసుతులు గావలి
యున్నారు, పోటుమగలు గాన పూఁచి
పట్టి భార ద్రో. ౩. ౧౮౦.

చ పనివడి పూఁచి పట్టమి సుబంధురధైర్యము
నిర్వహింతు నే, ననుమతి సొన్నకుండుట
సమగ్రతపంబున తత్ఫలేచ్ఛ లేకుని విమో
క్షతృష్ణభర మొందమి కాము నడంచుఁ గాన
నియ్యమపులు లేమి సుమ్మే యనపాయతగా
నతఁ డాడె భూవరా.
భార. అశ్వ ౧ ౧౩౨.

ఆ మనము పూఁచి పట్టి మొనలేర్చికొనిపోవఁ,
బాండురాజసుతుల బలముగెలిసి, గాని
చేయు...
భార భీష్మ. ౩ ౫. కశాం. ౪ ౧౯౪.

స. క్రి ౧. కాల్చు, వహించు

(గజంబు) నీ చెవులం బ్రుంగ్గించి పూఁచిన
రౌద్రతరకేతు వినువీథిఁ జూపల కేక్కఁ
జేనుప. భార ద్రో. ౧. ౩౧౮.

శ్లో. వ్యావృత్తనయనః క్రుద్ధః ప్రమథ న్నివ
పాండవం. సం భార ద్రో. ౨౩. ౨౨.

ఉ. ఊఁచినకత్తి వంచనిపరాయుధాలోచన
మింట మంటలం, బూఁచినబాణజాలమునఁ
బూర్వముపర్వపురాణగర్వముస్, దేఁచిన...
ఉ. హరి. ౧, ౧౩౩.

గీ. అట్టహాసంబుతోఁ బ్రాస మలుకఁ బూఁచి,
రక్కసుఁడు వైవ...
భా. రా యు ౯౨౨.

౨. పూను, అవలంబించు

గీ. ఎఱుఁగునే నీదకన్నును కెందకన్నుఁ, జెలఁగి
పూఁచునేకతమ్మ వంచిన లతాంగి, యెట్టి
క్లేశంబులకు నైన నీడఁబోదు, తనమనంబున
నిగ్రహసంతానకాంత. శివరా. ౨ ౩౯.

౩. వైచు, ప్రయోగించు

ఉ. ..ఆ,ఘోరపుశక్తి సాలంకలంగ్రోయ మెఱుం
గులు ప్రజ్వరిల్ల ఘం,టారవ మభ్రవీథి
నిగుడం దగఁ గేల నమర్చి పేర్చి యు,వ్వైఁకిఁ
బూఁచినం దలఁకి వాఁడు మహోన్నత
ఘూర్ణితాకృతిన్.
భార. ద్రో ౫ ౨౨౯.

శ్లో...వైకర్తనః ప్రాహిణో ద్రాత్రసాయ.
సం. భార ద్రో. ౧౭౦ ౫౪.

జః పూఁపు.

పూఁజోలు. వి. (పూవు+చాలు) పువ్వుమాల, పూలదండ.

శా...పూఁతలు పెట్టువాలు . ని,ర్మలం బెర్గ్గాను
బెల్పుచాలు సెద సెమ్మిన్ నిల్వఁ
బూఁజాలు... ప్రబంధ. ౧౫౪.

పూఁజిల్కు-(లుకు)దొర. వి (పూవు + చిల్కు+దొర) పువ్వుబాణుఁడు, మన్మథుఁడు.

సీ. బొమవింటఁ దొడిగినపూఁజిల్కుదొరముల్కి
బొల్కి కస్తురితోడ బొట్టుదిద్ది.
మృ. వి. ౧ ౧౮.

పూఁజేప. వి. (పూవు+చేప) మత్స్యవిశేషము. (శ. ర.)

పూఁజేరు. వి. (పూవు+చేరు) పువ్వులదండ, పువ్వుమాల,

శా. శ్రీరంగేశునకున్ సదా యొసఁగు పూఁజే
రుల్ సమర్పించు టా,హారార్థం బగు...
వైజ. ౨. ౨౨.

పూఁట¹=పురఁట, పుంట. వి. ౧. సంధ్య.

సీ సంధ్య యొప్పుచు నుండు సం జనఁబూఁ
టనఁ బుంట యం చనఁగఁ బురంట యనఁగ.
ఆం. భా. ౧. ౯౪.

ఉ. రేపటిపూఁట సెన్నికొని ద్రేఁచు పసిం
గొనిపోయి మేపి తా,మాపటిపూఁట సెన్ని
వక్రమంబున నీఁ దగున్...
విష్ణు. ప్రా ౧౦.

(రేపటిపూఁట=ప్రాతస్సంధ్యాకాలము)

౨. అర్ధదివసము

క. పూఁట నగుకార్యగతు లొక,నాఁటన్ మఱి
నాఁటఁ గాదునయకార్యము లొ,క్కొఁటం
జేయుట మే లగు... రా. వి. ౨. ౩౬.

ఉ. పొంపిరి వోనిభక్తి నిరుపూఁటలు రాత్రులు
శిరభాను దర్శింపక యారగింపఁడు...
వైమ. ౫. ౮౪

క...తొల్లి భ్రష్టగునిగ్రహం,డొక్కం దలఁ
గఁడె ప్రోచిన,కొక్కరపై నొక్కపూఁట
కూటికిఁ గాఁగన్.
అను ౪. ౨౧౦. కేయూర ౩. ౧౪౩.

౩. దినము.

సీ. ఈపూఁట దప్పించి రెల్లి చూచెద నన్నఁ
బతివేద్కఁ జెఱచుట పాడి గాదు.
భోజరా. ౪. ౨౫౪.

దండకము . లోఁ దాల్మి దైవాఱఁగా చెయ్యి
కే మైన నీ కప్పనం బంచుఁ బూఁట ల్పడిం
ద్రోచుచాబల్లి దుల్ నీకు విందు ల్గదా...
నీలా. ౨. ౪౧.

వ. , కొన్నిపూఁటలన్ బుటపుట వైననన్నుం
గమంగొని మునీంద్రుండు ప్రియం బంది ..
మనుచ. ౬. ౩౯.

౪. సమయము, కాలము.

ఉ. దాఁటక మాన రెక్కడలి దాశరథుల్
తమదండిమూఁకతో, దాఁటినదాఁకఁ జాదక
కదా కని కావు మటంటివేని నా, పూఁటయు
కాచు. . రామా. ౪. ౪౨.

చ...అ,వ్వనిత విభాకరుం డపరవార్ధిఁ బడక
మణిమంజరీగృహం,బునకు నికేశ్వరుం డరుగు
పూఁట యటంచును నిశ్చయించి .
శుక. 3 ౨౧౧

జః పూఁటకూటిల్లు, పూఁటకూళ్లమ్మ పూఁట
కూళ్లు.

పూఁట². విణ (√ పూను) పూఁచివహించు వాఁడు, బాధ్యుఁడు

చ. బరవస మొప్పు నీవు గదపండువు సేయఁ
దలంచి కాఁకినం,గురుపతి నిర్జితుం డగుటకుం
బవనాత్మజ రేయను బూఁట పో,టరికిన మెల్లఁ
బాపుము భార. కల్యా ౨ ౧౭౯

క. మీఁకను ధర్మవిరోధమ్ము,గా కుండుట కేన
పూఁట గారవమున నా,లోకింపుఁడు
భార. శాం ౨ ౫౪౦

ద్వి. ఏసత్యమునకుఁగా నిప్పుడు నీకు, దాఁకుఁడ
నై జట్టి దక్కుచున్నాఁడ, వట్టిసత్యంబు సేఁ
డగు నాకుఁ బూఁట
ద్వి హరిశ్చ ఉ. ౧౫౩౩

సీ ..పూఁటకాఁ పనఁగను బూఁట యనఁగఁ
గీ దనరు లగ్నకసంజ్ఞ... ..
ఆం. భా. ౨. ౩౦౮

(శాసనములందు 'పూంట' అను రూపమేవాడఁ
బడియున్నది

వ...పెరపినబోలు నల్వురుం బూంటగా...
ద. శా. ౮ ౧౦౧౨. ౧౦౧౭)

వి...౧. ఒకఁడు చేయవలసినపనిని తాను చేసెదనని మతిరయికఁడు పూనుకొనుట, పూఁచి, బాధ్యత.

గీ. అఖిలభోగానుభవరోగ్య మైనతనువు, వదని
యును జపతపములపాలుచేసి, సౌఖ్య
మొందక చెడుమూర్ఖజనులఁ దెల్పఁ,
బూఁటరేఁ మాకు వా కట్టె పోవనిమ్ము
దశా. ౧౦. ౫౪.

వ ..అఖండవర్తితోపాద(ం)ణ్డుదీపం బొక్కటి
టికి మూండవు అదపుకాము బోయని
పూంట్లను నూంక్కబోలమారనివసమునం
బెట్టినపనులు ౫౦ దింటికి...
ద శా. ౮. ౧౨౦౦.

ఆ దానుబుణము దీర్చి తనపూఁట యిట్లు చె,
ల్లించి . పరిమ. ౮ ౨౪౮.

౨ కాకట్టు, కుదువ

సీ. విశ్వాస మొదవించి వృద్ధికి జడియక తలుచు
పూఁటలును బత్రములఁ బెట్టి.
హరిశ్చ ౮ ౧౨౧.

పూఁటకాఁడు. వి= పూఁటకాఁపు.

మ...మనోజా గెలిపింపం బూఁటకాంణ్డై)...
మల్లభూ. శృం. ౧౯.

పూఁటకాఁపు=పూఁటవాఁడు,పూఁట². విణ. (పూఁట² + కాఁపు) ప్రతిభువు, పూఁచి వహించినవాఁడు

సీ వినుమింతి యీయర్థమును ఘటింపఁగఁజేయఁ
బుష్పనారాచుండు పూఁటకాఁపు.
వైష. ౨. ౭౨

క. హరి నిచటికి రప్పించుట, కరయఁగ నే
బూఁటకాఁపు నైతి నటంచున్, సరసిజ
గర్భుఁడు శేషుని, శిరములపై నిడి నమ్మఁ
జెప్పెను గరుణన్.
కం. మా. ౮. ౨౨. ఆం. భా. ౨. ౩౦౮.

పూఁటకూటిల్లు. వి. (√ పూఁట) పూఁటకూళ్లు పెట్టెడు ఇల్లు.

మ. సడలెం భానుఁడు పశ్చిమంబునకు వైశ్యా
పూఁటకూటింటికిన్, గుడువంబోదమె లెక్క-
యిచ్చి కడుం గాఁకొన్నార మిప్పట్టునన్.
క్రీడా. ౧౫౫

పూఁటకూళ్లమ్మ. వి (పూఁటకూళ్లు + అమ్మ) పూఁటకూళ్లుపెట్టువంటలక్క, వంటపూఁటమ్మ.

సీ... పూఁటకూళ్లమ్మకుఁ బుస్తె మేల
వేణు ౪ ౧౩.

పూఁటకూళ్లవాఁడు. వి (పూఁటకూళ్లు + వాఁడు) పూఁటకూళ్లుపెట్టువాఁడు వంటపూఁటవాఁడు.

సీ... పూఁటకూళ్లవాఁ డనఁగ వంట, పూఁటవాఁ
డనఁగను బొలుపొందు...
అం శా. ౨ ౨౪౫.

పూఁటకూళ్లు వి బ (వృత్తియం దొకచో నేకవచనము కన్పట్టుచున్నది చూ. పూఁటకూటి యిల్లు) డబ్బు పుచ్చుకొని అన్నివేళలయందు పెట్టెడు అన్నము (వెలతీసికొని వేళవేళకు పెట్టెడు అన్నము (శ. ర)

పూఁటపడు. అ క్రి. (పూఁట² + పడు) బాధ్యతవహించుట, ఒకఁడు చేయవలసినపని తాను చేసెద నని పూనికఁగొను

క. ఖేదంబు వలదు నియమత, గోదానము లితనిఁ
జూపఁ బూఁటపడితి నే
భార శాం ౬ ౩౭౯.

ఉ. ఆనతి యిచ్చినట్ల సరియాఁకల నున్నప్రపన్ను
పాలికిఁబూనఁగ నేఁగి పూఁటపడి యొప్పగ
వాతనియప్పఁ దీఱిచెన్.
పరమ ౪. ౧౪౧.

సీ. తనవిత్తహాని కోర్చినఁ బూఁటపడవలె హిత
వున్నచోట నర్పియవలదు
రామలిం. ౪౭.

పూఁటవాఁడు=పూఁటకాఁపు. విశే. (√ పూఁట²) పూచివహించినవాఁడు, ప్రతిభువు

క. పెక్కండ్రు పూఁటవారలు, తక్కొక్కని పెంయి
పాళ్లు వరువఁ దగు నొకబాయం, బెక్కండ్రు
పూఁటయగుచో, నొక్కనిచే నైన నర్థ మొంద
యందు గొనన్ విజ్ఞా. వ్యవ. ౭౯.

పూఁట(పా)వాటు. వి (√ పూఁటపడు) పూచి, ప్రతిభూతము, బాధ్యత.

ఆ. అన్నదమ్ముఁ డైన నాలుమగం డైనఁ, గొడుకు
తండ్రి యైనఁ గూడి యుండి, పొత్తుధనము
నందుఁ బూఁటవాటును నప్పు, సాక్ష్యమును
వహింపఁ జనదు జగతి
విజ్ఞా వ్యవ. ౭౫.

పూఁటపెట్టు. స క్రి (పూఁట² + పెట్టు) పూచివహింపఁజేయు, ప్రతిభువుగాఁజేయు

క. అగు నగుఁ బోనిత్తునె నాపగ చేకుఱ
నిపుడ యొన్నిభంగుల నయినం, దొఁజాలుఁ
గాక విడుతునె, మగఁడఁ గదే పూఁటపెట్టి
మా కిచ్చోటన్ నిర్వ. ౧౦. ౨౦.

గీ. ఒయ్యఁ జేరిక చేసి నా పెమ్మిప్పఁజెప్పఁ,
బూఁటపెట్టుము నను...
పరమ ౪ ౧౪౦.

వ. వెయ్యిన్నియునూరుటంకాలకు నిన్నుంబూఁట
పెట్టి ద శా ౪. ౪౭౪.

పూఁడి. వి (త పూన్డి) చిన్నగ్రామము, పల్లె.

ఇది గ్రామనామముల చివర కనిపించుచున్నది
ఉదా. బెండపూఁడి, చిఱుతపూఁడి, ఇసుక
పూఁడి, పెదపూఁడి, బెల్లముపూఁడి మొ.

శ్లో... ద్విజాతివసతి (శా) కల బొల్లపూండి
నామ తత్ర నారాయణో నామధర్మ(క్షో)తి
వర్ధమానక్షత్రే ప్రతివసతిస్మ...
ద. శా. ౫. ౧౦౪.

వ. భవద్విషయే ద్వాదశఖణ్డి సహితమాల
వెల్లి నామ గ్రామః పొన్నపల్లినామగ్రామశ్చ
ఉత్తరవిషయే ఆలమినామగ్రామశ్చేతి
గ్రామత్రయ మేకీకృత్య ... పిఠాపురము.
శాసనము

(S 1024) Ep Ind 5 No 10

పూఁత. వి (√పూయు) ౧. (గంధాదుల) లేపనము, అలఁదుట

సీ దిక్కు లన్నింటను దెలుపార పూఁత గావించె
నుజ్జ్వలయశోవిభ్రమంబు.

భార విరా. ౫ ౩౭౦

గీ సంకుజగివాఁడు వలకేల జింకవాఁడు, ప్రాఁత
మగవాఁడు వెలిబూదిపూఁతవాఁడు, మిక్కు
టం బగుమక్కువ నొక్కవాఁడు, దనరఁ
గలలోన బ్రోలఁ గన్గొనఁగ నయ్యె.

అచ్చ రా. బాల ౧౩.

ద్వి. ఒకని నాముందట నొకకొండఁజేసి, పూని
నీ వతనిపైఁ బూయనిపూఁత, లేనిసత్యంబు
గల్పించి యెక్కించి

ద్వి. మారిశ్చ పూ. ౯౬౩

(పూయనిపూఁత = లేనిగుణము అని భావము)

సీ తలమూసె బలుకిప్పు ద్రావిడీస్తనపాళి
కస్తూరి నెఱపూఁత మస్తరింప.

రా వి ౨ ౫౦.

౨ (పూసికొనుట కుపయోగించు) చందనాది పరిమళద్రవ్యము, అంగరాగము.

చ...అప్పురుషుఁడు వచ్చునంతకును బూవులుఁ
బూఁతలు మేలిచీర లాభరణము లెక్కుడుం
జవులపాకవిశేషము లాదరింపను...

భార. అను. ౪ ౩౫౯.

మ...రత్నప్రస్ఫురద్భూషణం,బులు వస్త్రం
బులు పూఁతలుం దమలమ్ముం బుష్పంబులున్
లోనుగా, లలితద్రవ్యము లెల్ల నాకొసఁగ
మేలం బాడుచుం బ్రీతితోన్.

దశకు. ౩ ౮౦

ఉ...వేశ్యకు,చేఁతలు పూఁత లన్నవి గణిం
పఁగ మందుల కారు మందులై, చేఁతలఁ
గూడిమారములు సేయుదు రింతియకాక
దుర్వ్యటుల్.

వైజ. ౨. ౪౯.

౩. మన్ను సున్నము మున్నగునవి రాఁచుట, మేఁగుట

ఉదా.—పేడపూఁత, మంటిపూఁత, సున్నపుపూఁత. మొ

౪ (బంగారుమున్నగునీరు) పైనిప్రాముట, మొలాము.

గీ శుద్ధకాంచనపిండంబు సూర్యుఁ దిగిచి,
పూర్ణశశిపూఁత బంగారుపూఁదె వొసఁగి

శైవ ౮. ౧౬౮.

ఉ పూఁతపసిండివంటివలపున్ బచరించు
కులంబునీతికిన్, లేఁతగదమ్మ ..

మనుచ. ౩. ౩౩.

క లోనున్నరాగి వెలుపలఁ, గానంగావచ్చు
పూఁతకడియము భంగిన్.

పి శకుం. ౨. ౬౪.

౫ ఆవరణము, కప్పు

ఉ. ప్రాఁతల మేము నీకుఁ బలుమారులఁ
బొందక యున్న నాఁటినీ,చేఁతలు గంటి మంద
ఱకుఁ జిత్తముల న్వాలిఁ దోఁచు నూఁతలుం,
బూఁతలు నీవ యొండుదలపోఁతలు లేఁతలు
మమ్ము నెమ్మెయిన్, లాఁతులఁగాఁ దలం
పకు నలంపకు చాల నలంగియుండఁగన్.

(ఇట 'మాయ' అని భావము)

ఉ. హరి. ౪. ౯౩.

౬ బూటకము, అసత్యము.

సీ. పూఁదమాటలు గాని పొసఁగునే సరిచేయ
బంగార మీనిర్మలాంగమునకుఁ,బూఁతమా
టలు గాక పోలునే సరిచేయఁ గర్పూర
మీతనూగంధమునకు

వరాహ ౯. ౧౦౧.

(లేపనము1 అని అర్థాంతరము)

సీ. పూఁతమొద్దులుగాక పోల్పంగ వచ్చునే
చందనం బేమేనిగంధమునకు
హంస ౧ ౨౧౦

పూఁదఱి వి. (పూవు+తఱి) పుష్పసమయము, వసంతఋతువు (శ ర)

పూఁదీఁగ వి. (పూవు+తీఁగ) పుష్పలత, పూలతో నుండు తీఁగ

క. వనలు వెలిన లత్తెఁ దేనెలు,చిలికెం జిగు
రాకు గందెఁ జెదరె నలితతుల్, చనువున
నీపూఁదీఁగకు, ఘనమైన నృపింపాలుపొందు
గలుఁగఁగఁ బోలున్
నరస ౫ ౧౬౫ కళా ౧ ౧౪౯

పూఁదే(నె)నియ వి. (పూవు+తేనియ) పుష్పరసము, మకరందము

శా. ముక్కారుం బండును రాజనంబుఁ జెఱ
కుల్ గప్పారుపూఁదేనియల్
విక్ర ౧ ౯౦

సీ. ఎండ దూండు గురివెందపందిళ్లపూఁదేనెజడి
యుండుశిలలందు జాలువాఱ
మనుచ ౪ ౬౭

పూఁదేరు వి. (పూవు+తేరు) పుష్పనిర్మితమైన రథము (చూ పూఁదేరురాయఁడు)

పూఁదేరురాయఁడు వి. పుష్పరథుఁడు, మన్మథుఁడు

గీ. పూఁదేరురాయని కొలువుసెలవు, పగిది
కొప్పారు పసిఁడియుప్పరిగలోన
యయా ౫ ౧౧

పూఁదోఁట వి. (పూవు+తోఁట) పుష్పవనము, పూవుఁదోఁట

దండకము ఉప్పసంద్రంబు పూఁదోఁట
కాల్వంబులౌ దాఁటి నీలా ౨ ౪౧

ఉ. పూఁ,దోఁటను జిరగాంద్రము మనతొల్లిటి
వారలు తేర నిబిధుం, డేటికిఁ బోవఁగా
వలయు కళా ౪ ౧౩౨

పూఁపు వి. (√పూఁచు) ౧ పూనిక, ఉద్యమము, సంకల్పము

గీ. కర్ణశకునిదుశ్శాసనుల్ ఘనులు గాఁగఁ,
దలఁచి వారలఁ గొని మమ్ము గెలుచు
వాఁడ,వై మనంబున శంకింప కట్లు కీడు,చేసి
తా పూఁపు దప్పిన గాని రైతి
భార శల్య ౨ ౫౯

చ. చిడిముడిపాటునన్ జెలఁకసింగణిఁ బూని
మధుప్రియత్వ మేర్పడ వడి లావులున్న
వారిపైని జవుక్కున నెక్కి యుక్కు న,
విదళదు సందు చూచి తమి నేఁ డిదె గోవధ
మాచరించు పూఁపదరంగ నీవు పచ్చితురి
కాదువు పాంథులకున్ మనోభవా
సారంగ ౨ ౧౭౩

ఉ. నీ వొకరుండు దక్కఁగ ననింద్యపరాక్రమ
శాలి భీష్మునిం, జావఁగఁజేయ నెవ్వఁడును
జాలఁడు నీతలఁ పెన్నిభంగులన్,దైవము
పూఁపువోలెఁ దుది దాఁకనె యవ్విధ మిట్టు
లుండఁగాఁ,ద్రోవఁగ వచ్చునే రొటులు
దోఁచినఁ బోవదు చూచియుండుమీ
భార భీష్మ ౩ ౩౧౩

చ. విను మరిఁ జంపనుం జెఱుప నేచుట లెన్న
ప్రతాపభావణం,బున నెడ నుల్లిపుట్టులను
బొంకుల వానిఁ గలంగఁజేసి లేఁచినఁ దన
పూఁపు దప్వ భార శాం ౩ ౨౦

౨ మగటిమి, పౌరుషము

సీ. తోడరి జెబ్బులి నైనఁ జెదరేలఁ బడఁ
ద్రోయు పూఁపుగల్గినబంట్లపుట్టినిల్లు
యయా ౧ ౩౦

వ. రామకృష్ణు లిద్దఱుం గ్రోధసంరక్తలోచనంబులఁ గంసుదెసఁ గనుంగొనునప్పు డత్పూపునకుఁ గంసక్రౌర్యంబునకుఁ నందగోపాలాదు లగు ఘోషజనంబు లందఱుం దల్లడంబున   హరి పూ ౬ ౧౨౪

౩ తడవ, సారి (ఈ యర్థమున 'ఒక్క' శబ్దపూర్వకముగానే యుండును రెండు పదములను జేరి యుగపదర్థమునిచ్చును)

శా. కారింపన్ వల దొక్కపూఁపునన యాఘూతించి వాకున్ మహో,దారంబైన శుభం బొనర్పుఁడు భవత్ప్రఖ్యాతి నిండారఁగన్   హరి పూ ౬ ౫౫

సీ. పురుడించి మన పెంక్కపూఁపున వలరొత్తి గగనభాగమునకు సెగసి చనిన, నివ్వడి మెప్పుమి దప్ప   నా ఎంచ ౨ ౬

పూఁబచ్చేడము వి (√పూవు) పువ్వు లద్దకము గలవస్త్రవిశేషము

గీ. ప్రావృషేణ్యపయోధరపటలిచేత, గాడ్పు నీహారకరరేఖఁ గప్పుకరణి, ధరణిధరకార్ముకుఁడు శైలతనయఁ బొదివెఁ, బచ్చడంబునఁ బొల్చు పూఁబచ్చడమున   పాండు ౧ ౧౭౪

పూఁబాన్పు (వి √పూవు) పువ్వుశయ్య, పూసెజ్జ

మ. కెందమ్మిం బొందళపున్ రాతును వ్రాసినట్టి పడుకింటన్ మించుపూఁబాన్పునన్   ఉ రా ౪ ౨౨౨

(ఇట్లే—పూఁబఱపు పెం)

సీ. ఈఁగిరికుంజంబు లిందుశేఖరుదేవి మెచ్చు పూఁబఱపులు మెఱయ మెఱయు   హరి ఉ ౪ ౭

పూఁబాళ వి (పూవు+పాళ) ౧ (పోఁక మున్నగు చెట్లయొక్క) కప్పు (డిప్ప) తోడి పూలగుత్తి

క. పూఁబోణులకును విటులకు, వేఁబోకలఁ దలరుసొంపు వీడ్కొలుపుఁ బురిన్, శేఁబోఁక బోఁకతోఁటల, పూఁబాళలకమ్మతావిఁ బొదలిన గాడ్పుల్   భీమ ౧ ౬౫

క. లలనా విచ్చినపూఁబాళల వాశేఁబోఁకమోక లక్ష్మిగుసుకు సేసలలోపలిజల్లెడక, త్తులకొంతము విలసనమునఁ దోఁచెం గనుమా   వరాహ ౩ ౭౬

౨ గడ భామ కోయకు వేగపడి పూఁబాళఁ బాళముగాదు కేఁటికి   పారి ౪ ౧౩

పూఁబిందె(దియ) వి (పూవు+పిందె) మిక్కిలి లేఁతపిందె, పూప

సీ. పూఁబిందె నాఁ బూప యనఁగఁ గీ బ్రబలం నత్యంతబాలశలాటుసంజ్ఞ   ఆం భా ౨ ౩౯'

పూఁబోఁడి(ణి)=పూఁవుఁబోఁడి(ణి), పువ్వుఁబోఁడి(ణి), పువుఁబోఁడి(ణి) వి (పూవు+పోఁడి) బ పూఁబోఁడులు, పూఁబోండ్లు, పూఁబోణులు పుష్పమువలె మనోహరయగు స్త్రీ, స్త్రీ

ఉ. వీఁడె నలుండు విశ్వపృథివీవలయైకవిభుండు వచ్చుచున్నాఁ డని భీమభూమిపతినందనయాలిలంగఁ బల్కుపూఁబోఁడులమాట చెచ్చికొని ప్రోదిశుకాంగన యట్లు పల్కినన్, కేఁడిది వన్ను కేక్రియ సెలంగనో యని యుండె వార్తలోన్   నైష ౩ ౧౦౪

క. వాఁడు కొందలంకొని యాపూఁబోఁడి యనారతముఁ దెచ్చి భోజన మిడఁగా, నేఁడొక్కటిచనునంతకు, వాఁ డక్కడనుండు మచితవర్తనలమెయిన్   భోజరా ౨ ౧౩౭

శా ఏణీమాణవకాక్షి యాసరణి నుత్కృష్టో
త్తలం గల్గి నీ,ప్రాణేశుఁ వినుతించి పూజ
నల నారాధించి యాచెంతఁ బూఁ,బోఁణు
ల్వేఁడుక నూడిగంబు నలుపన్
కృ శకుం ౨ ౧౮౧ భీమ ౧ ౯౫

పూకు వి (క పుక్కు, పూకు) ఆఁడుగుఱి, భగము

పూగతీర్థము సం విణ (అ ఈ అ) సంఘమును పూరించునది (జై ని)

పూగపాత్రము సం వి అ న ౧ తమ్మపడిగము ౨ పోఁకలవట్రము, వక్కలాకులపెట్టె

పూగవీరము సం వి అ పుం, న తమ్మపడిగము, పతద్గ్రహము

పూగపుష్పిక సం వి ఆ స్త్రీ పెండ్లియందు అతిథులకు పోఁకలను పువ్వులను ఇచ్చుట

పూగఫలము సం వి అ న పోఁక చూ

పూగము సం వి అ పుం ౧ పోఁక, క్రముకము చూ ౨ బ్రహ్మదారువు, గంగరావి చూ 3 ప్రోగు, సమూహము, సమాజము ౪ భావము ౫ ఛందస్సు న పోఁక చూ

పూగరోటము సం వి అ పుం హింతాళము, గిలకతాడి చూ

పూగావపని సం వి ఈ స్త్రీ కత్తరి, అడకత్తెర (జై ని)

పూగి సం వి ఈ స్త్రీ పోఁక చూ

పూగొల వి (పూవు+గొల) పువ్వుగుచ్ఛము, పువ్వులగుత్తి

సీ క్రొవ్విరుల తేనెగి పూగొలల మాఁ పోఁపక
నవకంపుఁ దేదీఁగె నెవులునట్లు
కు సం ౮ ౯

పూచి¹=పూచీ వి (త పూచీ) బాధ్యత, కార్యము (శ ర)

పూచి²(క) వి తృణవిశేషము చూ (శ ర)

పూచీ=పూచి¹ వి బాధ్యత

(వవ్య) ఇంతటినుండి మీపూచీ నా కేమియు లేదు

పూచినమావులు వి బ ౧ తెల్లపొదల గుజ్జిములు ౨ పుష్పితామ్రములు, పూచిన మామిళ్లు చూ

సీ కుసుమితామ్రంబులును మచ్చగుజ్జిములును
మనుచు నుండును బూచినమావు లనఁగ
అం భా 3 ౪౮

ఉ పూచినమావులం దవిలి పూవిలుజోదున
కమ్మె మాధవుం,డేచినకంక నాతఁ దవియే
కానియే పథికావళీజయశ్రీచణుఁ డయ్యె
ఆము ౫ ౧౨౦

రెండర్థములకు నిదియే యుదాహరణము
(తప్పునుల్లు పాడము అని శ ర)

పూచే అ క్రి ౧ పుష్పితమగు, పుష్పించు

(దీనికి పూవమి, పూచని, పూవక, పూవక, పువ్వక, పూచదు మున్నగు రూపములు సిద్ధించును)

మానిని పూచిన మంచియశోకములన్ నర
పొన్నలఁ బొన్నలఁ గేదఁగులన్
భార ఆది ౪ ౨౦

ఉ పొన్నలు పూచెఁ బొన్న లాగిఁ బూవక
ముందఱఁ బూచె గోరటుల
కు సం ౪ ౪౪౩.

క పూవనికావనితరువులు, లేవమ్మని యాశ్రమమువన భా రా కిష్కిం ౭ ౨౬

ఉ నీ కిటక్, బువ్వళపూచెనంట తిగుఁ బొమ్మని యొక్కతె వల్కె నల్కతోన్ రామా ౧ ౧౯౧

౨ విచ్చు, వికసించు

ఉ అ, స్వామికి నర్చనం బొనఁగ శంబరశత్రుఁడు దత్తవాటికా,ధామవినూనవీరుత్కలఁ దన్పుగఁ బూచినపల్లకంబులన్ భీమ ౫ ౪౪

౩ శోభించు, ప్రకాశించు

గీ మంజుమంజీరకంకణశింజితములు, సమదకలహంసకలనినాదముల దొరయ, సరవిగతిఁ బూచి సరసులు సరి యనంగ, గంభ సురరాజుమ్రోల నర్తనమొనర్చె విక్ర ౨ ౪౯

౪ (చెమ్మచేత చిన్నచిన్నచుక్క లేర్పడుటచే) బట్టలు మొ డాగుపడు

(వ్యవ) బట్టలు పూచిపోయినవి (గ్రా వా) మాపాఁతలలో ధాన్యము పూచిపోయినది

౫ (నాలుక) చిన్నచిన్నపొక్కులు లేచుట వలన పుండువడు

(వ్యవ) నాలుక పూచి నోటికి కారము పట్టుట లేదు

౬ (అశ్వాదుల శరీరములు) మచ్చలుదేలు (చూ పూచినమావులు)

(వ్యవ) పూచిన ఆవుపాలు త్రాగఁగూడదు

౭ నిస్సారమగు, నిస్సత్త్వమగు

సీ పేఁకతోఁ గడుఁ బూచుప్రమాకుల విలువను భార సభా ౨ ౪౧

శ్లో అర్కప్రమాణా తా వృష్ఠా యద్యకేన నిపాతితా సం భార సభా ౬౪ ౯

జ పూఁగొమ్మ, పూఁజాలు, పూఁజిల్క, పూఁజేప, పూఁజేరు, పూఁదణె, పూఁదీఁగ, పూఁదేనియ, పూఁదేరు, పూఁదేరురాయఁడు, పూఁదోఁట, పూఁబచ్చడము, పూఁబాన్పు, పూఁబాళ మొ

పూజే వి (సం పూజా) దేవతాదులకుఁ జేసెడు అర్చన, సపర్య .

గీ దొమ్మిగూడి, పూజ లొనరించి యి ట్లని పొగడి రపుడు నీలా ౧ ౩౭

కం లోఁజూపు సేరుపరి మది, రాజులు తెలివెలుఁగు సెలవు రవణపు గనికన్, దేవాన బొబ్బిలి పీటం, బూజం గను గొల్లవేసపుఁదేవరకున్ అచ్చ భా ౧ ౨౨

చ గొప్పతమ్మికెం,పులు గదియించినట్టి జిగి పుత్తడిముక్కలిపీఁటమీఁద నిచ్చలముగ నుంచి పూజ లిడి నీలా ౧ ౬౧

జ పూజతి, పూజవారువము, పూజారి, పూజారిసాని

పూజ సం వి ఆ స్త్రీ ౧ అర్చన, దేవతాదులకుఁ జేయుసపర్య ౨ సత్కారము, సమ్మానన

పూజకుఁడు సం విశే (అ జీకా అ) ౧ పూజించువాఁడు, అర్చకుఁడు ౨ గౌరవించువాఁడు, సమ్మానించువాఁడు

పూజనము సం వి అ న ౧ పూజించుట, అర్చన ౨ సన్మానించుట, గౌరవించుట, సత్కరించుట

పూజనీయుఁడు సం విశే (అ ఆ అ) ౧ పూజించువాఁడు, అర్చించువాఁడు ౨ గౌరవించువాఁడు, సత్కరించువాడు

పూజేరి=పూజారి విశే (పూజే+అరి) అర్చకుఁడు, గుడిపూజచేయువాఁడు

ద్వి బాలవారిని దివ్వటీలను బల్లగోలలవారిని గుడిపూజరులను   బస పు ౩ ౫౧౦ పం

సీ పూజరిబ్రాహ్మణపుత్రి యొకర్తు సుగాత్రి వాఁబరగెడు కాంత గలదు

కళా ౪ ౬౦

పూజేవారువము వి (పూజే+వారువము) పూజావాజి, రాజులధిరోహించు ఉత్తమాశ్వము

ఉ ఓరి యటంచు నీవికసితోత్పలగంధిని మారునింటిసింగారపుఁ బూజవారువముఁ గారుమెఱుంగులలోనితేట నా, హూరిమి పట్టి నిట్టి నసగూటితనంబున వేలువెట్టి తా, రార గణింప నన్ను వినవో మఱి యిప్పురిలోని తక్కరిక్   విప్ర ౪ ౨౫

వ గండభైరవపూజవారువంబు లన నెందు గొని యెందు జాగిలంబులనుం గాంచి

మనుచ ౪ ౨౮

పూజారి=పూజేరి విణ (పూజ+అరి—సంధిని వర్ణవికారము) అర్చకుఁడు గుడిపూజచేయువాఁడు

వ పీనిం జేకొని పూజారిరామదేవని కొడుకులు   దశా ౪ ౬౭

వ పూజారులకు ౩ మూలస్థానకేశవ దేవపూజారి (౫)౨   ద శా ౪ ౬౮౩

క పూజారివారికోడలు, తా జాఱఁగ బిందె జాఱి దబ్బునఁ బడియెన్   వీథి ౧౭

ఉ పూ,జారివధూటి వచ్చి జలజాతవిలోచనఁ జేరి యిట్లనున్   విప్ర ౬ ౧౨౮

పూజా(జే)రిసాని వి (√పూజే) అర్చకురాలు, గుడిపూజసేయుస్త్రీ

ఆ తేనిధృతి ఘటించి తేను యాపూజారి, సానిఁ బిలిచి ప్రియము పాలఁ జెప్పి

విప్ర ౬ ౧౧౫

వ అనినం బూజరిసాని యొత్తెఱంగున నైన భూవరోత్తము న్వదకి తెత్తు నని యరిగిన

విప్ర ౬ ౧౧౭

ఇట్లే—పూజారివధూటి చెం

ఉ పూ,జారివధూటి వచ్చి జలజాతవిలోచనఁ జేరి యి ట్లనున్   విప్ర ౬ ౧౨౮

పూజించు సం ౨ క్రి అర్చించు, పూజచేయు

గీ భద్రమూర్తి మాయింటి కభ్యాగతుఁడవు, గావఁ బూజింపవలయు ని న్నారవమున

మార్కం ౩ ౩౫

సీ నీతండ్రి గంగన నిచ్చనిచ్చలు మమ్ముఁ బూజించె నవరంజిపూలచేత

అచ్చరా బాల ౧౫

పూజితవ్యుఁడు సం=పూజనీయుఁడు

పూజితుఁడు సం విణ (అ ఆ అ) ౧ పూజింపఁబడినవాఁడు ౨ గౌరవింపఁబడినవాఁడు ౩ అంగీకరింపఁబడినవాఁడు వి అ పుం వేలుపు (శ ర)

పూజిలుఁడు సం విణ (అ ఆ అ) పూజ్యుఁడు, వి అ పుం దేవుఁడు, వేలుపు

పూజె వి ఘటాదులమీఁదిచిత్రము, కుండలమీఁది రంగులతోఁ జేసెడి యలంకారము.

(చి ని, శ ర, బ్రౌ)

(వ్యవ) కుండకు పూజెలు పెట్టిరి (శ ర)

చూ పూజెకుండలు

జ పూజెకుండలు, పూజెగులు, పూజెసేయు

పూజెకాఁగులు వి బ=పూజెకుండలు

గీ ఘటవిశేషంబు లై కేనికదవ లనఁగఁ, బూజెకాఁగులు బుడ్లనఁ బోలుచుండు

అం భా ౩ ౩౬

ప్రాఁతవ్రాఁతప్రతులపా

(పూజెగులు అని శ ర)

పూజెకుండలు వి బ (√పూజె) అయిరేని కుండలు, (పెండ్లి సీమంతము మున్నగు శుభ కార్యములందు) రంగులువేసి యుపయోగించు కుండలు

గీ వీరటాంధ్రుల హస్తపంకేరుహములఁ, బూఁ
చియెత్తిన కనకంపుఁబూజెకుండ, లున్నత
స్తనములఁ గాఁగ నొప్పమిగిలెఁ, దరుణి
యనుబోలె నృపగృహద్వారభూమి

నైష ౬ ౭౨

మ నాల్గువం,కల నుపొంగుచుఁ బూజెకుండ
లలరఁగాఁ గై పొంది

యయా ౪ ౧౧౬

సీ పూజెకుండలు నిల్పెఁ బువ్వుఁబోఁడి యొకర్తు
శుభవితర్దికచతుష్కోణములను

ఽవరా ౨ ౫౬

పూజెసేయు స క్రి (√పూజె)—ఘటాదులను—చిత్రించు

సీ తురగ ఖురోద్ధూతధూళి దిక్కులఁ బ్రాఁకి
భుజగారి కెక్కులఁ బూజసేయు

ఉ హ ౬ ౬౦

(శ ర పా పూజెసేయు మద్రి పా)

పూజ్యపాదుఁడు సం విణ (అ ఆ అ) పూజింపఁ దగినవాఁడు, గౌరవింపఁదగినవాఁడు (వై ని)

పూజ్యము సం విణ (అ ఆ అ) శూన్యము, సున్న, (దీనికి సంస్కృతభాషలో నీయర్థము లేదు)

శా ముత్తుం డాతఁడు భావికాలజననంబుల్
వానికిం బూజ్యముల్ పొందు ౨ ౧౫౫

ఉ కైదువు సున్న పూజ్యములు కంకటకేట
శిరస్త్రలత్రముల్,లే దరదంబు తత్తడి
హుళిక్కి సహాయము సర్వమంగళం,బు

మనుచ ౪ ౧౦౫

సీ పేటిబలాడ్యులు మిత్రులై యుండియు
రాజ్యాధిపత్యంబు పూజ్య మయ్యె

కళా ౪ ౭౧

పూజ్యుఁడు సం విణ (అ ఆ అ) పూజింపఁ దగినవాఁడు వి అ పుం శ్వశురుఁడు, మామ

పూటము=పూట వి బరువు, భారము (శ ర) విణ బరువుకలది, భారవంతము, ముందువెనుకల సరియైన బరువుకలది

సీ రాకపోకలుచేయు దాళ్ల పూటంపుబండ్ల
బహుప్రకార చండధ్వనులను

ఎరమ ౫ ౪౦

(వ్యవ) ఎడవ పూటమైనది (గ్రా)

పూటీ వి చక్రముయొక్క ఆకులను కలుపుచు చుట్టు నమర్చెడి కఱ్ఱముక్కలు

(వ్యవ) ఈచక్రమునకు ఆఱు పూటీలు కలవు

పూట=పూటము వి బరువు

(వ్యవ) బండిముందు పూటైది

విణ భారవంతము, బరువుకలది, నిండైనది

(వ్యవ) పెండ్లివారు పూటైన రెండుబండ్ల సామాను తెచ్చినారు

పిండివంటలచే పొట్ట పూటైనది

పూడ వి గుదము, ముడ్డి (శ ర, చి ని)

పూడిక వి (√పూడు) నూయి మొదలగువాని యడుగు పూడియుండుమన్ను (శ ర, గ్రా)

పూడిపి(డ్పి)ంచే స క్రి (√ పూడు) ౧ పూడుచునట్లుచేయు

(వ్యవ) ఆచెఱువు పూడిపించినారు

౨ పూడ్చు, పాఁతు

గీ తత్తనువు మున్ను పెత్తుటఁ దడిసి పదన,యైన
ధరణిఁ ద్రవ్వి పూడ్పించె వినతులుండు

చం రా ౫ ౭

శ్లో శ్వభ్రే తదక్షిపదిషుప్రహితం స రామః

సం చం రా అర ౬

పూడు అ క్రి (క పూడు త పూడై) ౧ (మట్టి మున్నగువానిచే పల్లము) నిండు, నిండు

సీ. ఎగము దుమ్మువఁ బూడి చిగిరింత వా
మూయఁ బోఁగిననూతి పాఁతఱబోతియల
ఆము ౬ ౧౩

సీ. తల్లిదండ్రులయింటఁ దనపొట్ట పూడక గొల్ల
రై గోవులఁ గోరి కాచె కలు ౪ ౭౨

౨ (రంధ్రాదులు) మూసికొనిపోవు

(వ్యవ) వాని చెవితుట్లు పూడిపోయినవి

వి పూడిక (శ ర, బ్రౌ)

విణ (మన్ను మొదలగువానిలో) మఱుఁగుపడియుండునది (చూ పూడుఁబాము)

జ పూడిక, పూడిపించు, పూడుఁబాము, పూడుచు, పూడుపు

పూడుఁబాము. వి (√పూడు) మట్టిలో మఱుఁగుపడియుండు ఇరుదలలపాము

ఉ. శేషానిలభుగ్విభుం డురసహస్రశిరం
బులఁ దాల్చులోకముల్, హీనపుఁ బూడుఁ
బాము ధరియించెద నంచుఁ దలంచు
చాడ్పునన్ వి పు ౧. ౧౦ (శ ర పా
పూరిపాము మద్రి పా)

పూ(డుచే)ర్చు స క్రి (√పూడు) ౧ పూడఁజేయు, (మట్టి మొదలగువానిచే పల్లము) నింపు

చ. సరోవరంబుఁ బూడ్చినఁ దనయంత శంక
రుఁడు చేతికి వచ్చు నటంచు గోత్రభిత్తన
యుఁడు నిమ్నహీనగము దానిపయిన్ వడిఁ
దెచ్చి వైచినన్ కాశ ౪ ౭౦

మ. మాతుల్ తటాకంబులన్, గొలఁకుల్
పూడ్చినకుల్యాలుం బడుదు రాక్రోశించుచుం
దుర్గతిన్ శేవ ౩ ౨౧౪

౨ పాఁతు, నిక్షేపించు (శ ర)

పూడుపు. వి (√పూడు) ౧ పూడ్చుట ౨ పాఁతిపెట్టుట, నిక్షేపము, నిక్షేపించినధనము

గీ. పాలంచు నిక్షేపనామంబు పూడు పనఁగ
ఆం భా ౧ ౬౪

పూత వి (√పూచు) ౧ పూచుట, వికసనము (చి ని, శ ర, బ్రౌ)

(వ్యవ) మామిళ్లు ఇంకను పూత ప్రారంభింపలేదు

౨ (నాలుక మున్నగువానియందు) చిన్నచిన్న పొక్కులు లేచుట

(వ్యవ) నాయొద్ద నోటిపూతకు మంచి ఔషధమున్నది

పూతక్రతాయి సం వి ఈ స్త్రీ — పూతక్రతునిభార్య — శచీదేవి

పూతక్రతుఁడు సం వి అ పుం ఇంద్రుఁడు

పూతతృణము సం వి అ న తెల్లకుశ ‡

పూతద్రువు సం వి ఉ పుం పలాశము, మోదుగు ‡ (రాజ ని)

పూతధాన్యము సం వి అ న నువ్వులు

పూతన సం వి అ స్త్రీ ౧ ఒకానొకరాక్షసి (ఇది కంసునిదాది కృష్ణునిఁ జంపుటకై కంసునిచేఁ బంపఁబడి కృష్ణునిచే హత యయ్యెను) ౨ ఒకదినుసుకరక ‡ (ఇది సింధుదేశపుది) ౩ గంధమాంసి, జటామాంసి ‡ ౪ బాలగ్రహభేదము

పూతనము సం వి అ పుం గజవిశేషము (శ ర) మృతకళేబరము (అ ని)

పూతఫలము సం వి అ పుం పనసచెట్టు

పూతము సం విణ (అ ఆ అ) ౧ పవిత్రము ౨ తూర్పెత్తఁబడినది (ధాన్యాది) ౩ వడకట్టఁబడినది, వస్త్రాదిశోధితము ౪ క్రొత్తగా నిర్మింపఁబడినది, కనిపెట్టబడినది వి అ పుం ౧ శంఖము ౨ శ్వేతకుశము, తెల్లగఱిక ౩ వికంకతము ‡ ౪ సత్యము

పూతాత్ముఁడు సం విశే (న్ ఆ న్ న్) ౧ పరిశుద్ధమనస్కుఁడు ౨ శుద్ధదేహుఁడు

పూతి సం విశే (ఇ) దుర్గంధముగలది వి ఇ స్త్రీ ఎవిత్రత పుం ౧ దుర్గంధము ౨ క్రుళ్లుట ౩ ఖట్వాశముష్కము, పునుఁగుపిల్లివృషణము ౪ ౧ చీముఁగానను దుర్గంధవస్తువు ౨ శోపివత్రణము

పూతికము సం విశే (అ ఆ అ) దుర్గంధము కలది వి అ న విష్ఠ పుం ౧ పూతికరంజము, సెమిలడుగుచెట్టు ౨ పూతిమార్జాలము, పూతిపిల్లి ఆ స్త్రీ కొమ్మనగొస్టిపిండిచెట్టు (శాకభేదము)

పూతికర(రం)జము సం వి అ పుం సెమిలడుగుచెట్టు, ఒకవిధమగుక్రానుగు †

పూతికర్ణకము సం వి అ పుం కర్ణరోగభేదము

పూతికాముఖము సం వి అ పుం శంబూకము, కప్పచిప్ప

పూతికాష్ఠము సం వి అ న ౧ దేవదారువు † ౨ సరళవృక్షము (ఇట్లే పూతికాష్ఠకము)

పూతిగంధము సం వి అ పుం ౧ దుర్గంధము ౨ ఇగుది, గార † న రంగము, తగరము (వాచ)

పూతిగంధి సం విశే (ఇ) దుర్గంధముకలది, గదురుకంపుగలది

పూతిఘాసము సం వి అ పుం జంతుభేదము

పూతితైల సం వి ఆ స్త్రీ జ్యోతిష్మతి, మాలెరుతీఁగ

పూతిదారువు సం వి ఉ పుం దేవదారువు †

పూతినస్యము సం వి అ న నాసికారోగభేదము (దీనినుండి దుర్గంధమగుశ్వాసము వచ్చును)

పూతినాసికుఁడు సం విశే (అ ఆ అ) దుర్గంధముగొట్టు నాసికగలవాఁడు

పూతిపత్త్రము సం వి అ పుం శ్యోనాకభేదము, ఒకజాతిదుండిగము †

పూతిపుష్పిక సం వి ఆ స్త్రీ మాదీఫలము, మాతులుంగము †

పూతిఫలి సం వి ఈ స్త్రీ కారుగచ్చ, సోమరాజీ †

పూతిమయూరిక సం వి ఆ స్త్రీ అజమోద, ఒకవిధమగుఓమము †

పూతిమృత్తికము సం వి అ న నరకభేదము.

పూతిమేదము సం వి అ పుం అరిమేదము, విట్ఖదిరము, పెలితుమ్మ †

పూతివాతము సం వి అ పుం ౧ దుర్గంధముగల వాయువు ౨ బిల్వవృక్షము

పూతివృక్షము సం వి అ పుం దుండిగము, శ్యోనాకము †

పూతిశారిజ సం వి ఆ స్త్రీ ఖట్వాసము, పునుఁగుపిల్లి

పూతీకము సం వి అ పుం ౧ పూతికరంజము, సెమిలడుగుచెట్టు ౨ గంధమార్జాలము, పునుఁగుపిల్లి ౩ ఒకానొకతీఁగ (యాగములయందు సోమలతకు బదులుగా దీనిని వాడుదురు) (సీతామ్మవారిశోకయని వ్యవహారము)

పూత్కారము సం వి అ పుం 'పూత్' అని ఊఁదుట, ఊపిరిపుచ్చుట

పూత్కారి సం. వి. ఈ. స్త్రీ. ౧ సరస్వతి ౨ నాగులరాజధాని (విల్యమ్సు)

పూత్కృతము సం. విణ. (అ. ఆ. అ.) 'పూత్' అని ఊదఁబడినది, ఊర్పుపుచ్చఁబడినది

పూత్యండము సం. వి. అ. పుం. ౧ కస్తూరిమెకము ౨ గడురుకంపుగల యొకదినుసు పురుగు, గంధకీటకము (శే. ని.)

పూథిక సం. వి. ఆ. స్త్రీ. పూతిక, కొమ్మన గొఱ్ఱెపిండిచెట్టు (వాచ.)

పూదండ వి. (పూవు+దండ) పుష్పమాల

గీ. చేతిపూదండమీఁదవైచిన సురేంద్రుఁ, దది
కరంబువఁగైకొని   దశా. ౨. ౨౦

సీ. దోషాచరతపోఘ్నదూమాళి భారతీధవళాక్షి
కొప్పు పూదండలాన   ఉ. రా. ౧. ౨౮౮

పూదియ(దె) వి. (బంగారు మొ. వాని) పూఁ

మ. చరమాశానికషోపలాంచలములన్ సంధ్యా
ప్రకాశోదయం, బొరఁగావించి విరించి
చేఁగొనిన సూర్యాండ స్వదార్వస్నబం,గర
పుంబూదియకై వియద్వ్యపణి పేడ్కం గాల
మన్పచ్చు చెచ్చరఁ జెల్లించినగవ్యచార
మన మించెందారకాచక్రముల్
శైవ. ౭. ౧౫౯

సీ. కాలకళాదుచేఁ గరఁగు సంధ్యారాగమున
నైనయూటపూదె యనఁగ భానుమండ
లంబు   పరమ. ౩. ౨౭౦

ద్వి. చుట్టుప్రోవులఁ గొలుచులు గూడఁబెట్టి,
దిట్టకూళలకుఁ బూదియలు గాదియలు
అ. మ. క. ౧. ౭. పా. ౧ పం.

సీ. గుళిక పూదె యనంగ ఘటికావ్యాయం
బొప్పు   అం. భా. ౨. ౨౮౫

సీ. శుద్ధకాంచనపిండంబు సూర్యుఁ దిగిచి, పూర్ణ
శశిపూఁత బంగారుపూదె నొసఁగి, ఛాయ
మసుధూర్త కంచించె జగము నెల్ల, దల్లఁ
బొడిదు నదె చూడు తెలివి విధుఁడు
శైవ. ౭. ౧౬౮

విణ. బూటకమైనది, అసత్యము

సీ. పూదెమాటలు గాక పొంగునే సరిచేసు
బంగార మీనిర్మలాంగమునకు
వరాహ. ౯. ౧౦౧

(ఇట బంగారుపూఁ అని అర్థాంతరము)

జ. పూదెగట్టు

పూదుమ్ము వి. (పూవు+దుమ్ము) పుష్పపరాగము, పుప్పొడి

వ. మధ్యంపు దుప్పటంబులతెరలమురుపు లనం
గ్రమ్ము పూదుమ్ములముమ్మరంబులం గొమ్మలం
గానక   యయా. ౪. ౧౩

పూదెగట్టు అ. క్రి. (పూదె+కట్టు) పూఁగట్టు, పూఁగాచేర్పడు, ఘనీభూతమగు

సీ. కరచరణాదులు గలయోగవిద్యఁ బూదె
గట్టినతత్త్వబోధ మనఁగ   కళా. ౩. ౧౧

పూనము సం. విణ. (అ. ఆ. అ.) వినష్టము

పూనించే స. క్రి. (√పూను)—పూనఁజేయు—

౧ పురికొల్పు, ప్రేరేచు

సీ. ఆనించు నొకవేళ నరిది మోమున మోముఁ
బూనించు నొకవేళఁ బురుషరతికి
కళాం. ౪. ౩౬

౨ వహింపఁజేయు, తాల్పించు

క. తా నొల్ల నని సుమిత్రానూనుఁడు కడ
కోరసిల్ల శుభమతి భరతుం, బూనించిరి
మానవులు రామసుమతిం దదనుసారి యగు
రాజ్యంబున్   శ్రీరం. మా. ౩. ౧౬౮

పూనిక=పూనికి వి. (√పూను—క పూనిక)

౧ కడఁక, ప్రయత్నము

గీ. నీయశోలక్ష్మిఁ బోలు పూనికలఁ దపము,
సేఁడు గొనరించుచున్నాఁడు నీళగళుఁడు
వరస ౨ ౧౨౯

మ. దివిజప్రాణసమీరణగ్రహీళపుంశ్రీగ్రీవ మా
యాభుజం,గవిభంగప్రదమైనపూనిక విహంగ
స్యందనుం డీగతిఁ, రవివంశంబు నలంక
రించె చం రా ౨ ౪౯

౨ ఉద్దేశము, ఉద్దేశించినపని

క. నానాదేశంబుల బలు,మానవులం గూర్చి
నీవు మగధేశ్వర యీ, పూనిక నిట వచ్చితి
చెపుమా నిక్కము నిర్వహింతు మప్పని
రయమున్ హరి ఉ ౧ ౨౭

క. పూనిక గదవన దివ్య,శ్వేనప్రార్థనము సేసి
చేకొని యరుగ్బ్రేఁ, గానఁబడు చెట్లు సేమలు,
గానంబడ నటకి కంపఁగిట్టిన పిదపన్
విప్ర ౨ ౧౯

౩ ప్రతిజ్ఞ, ప్రతిజ్ఞావచనము, పట్టుదల

క. పూనిక సెలిపితి నతి యవ,మానముఁ బరి
తాపభరము మాన్చితి
భార విరా ౨ ౩౫౮

చ. దశకంఠకుంభకర్ణరణకలాకలాపము తృ
ణంబుగ నెంచి వధించి రాఘవుం,డిరవుగఁ
దా విభీషణున కిచ్చినపూనిక నిర్వహింపఁ
గన్ శ్రీరం మా ౨ ౧౨౧

శా. ఓరీ నీ విపు డంటుకొన్న మెయి నేకొల్లన్
జ్వలద్వహ్నిలో, నీ త్రై నిక్షమనిమించు
పూనికను బన్నింతున్ ధరన్ గ్రమ్మఱన్
ఉ రా ౩ ౧౨౫

౪ విధము, రీతి

క. నా,మానసములో నికోర్కు,ల, పూనిక యడి
గితిరి లోకపూజిత సైతిన్
కళా ౪ ౧౧౧

క. నీవదశలు గంటిఁ గదే, కానికె నగరఁ జెప్పి
కారించెద ని,శ్చ్నె నంచుఁ గుంటికుంకరి,
పూనిక చెదరించుఁ బోలఁతి బోమమూడి
పట్టన్ శుక ౩ ౩౫౭

క. అనృపతికి సంతోషం,బానఁగ లోకములు
చూపి యనుపెంచిన నీ, పేనిచెయువంబు
తొల్లిటి,పూనికచే యుండు నటుకఁ బో
మ్మని యనిపెన్ చిత్ర భా ౩ ౧౦౧

పూనికి(న్కి)=పూనిక వి (√పూను) ౧
కడఁక, ఉద్యమము

గీ. కుందలమ్ము, లిమ్ము నాపూన్కి యిది
సఫలమ్ము గాఁగ భార ఆది ౧ ౯౪

చ. త్రుమఁ గుఱుతు౯్న పుంగవానచారిజనం బెన
దోవదృష్టి క,ద్యమఁగదుగంగఁబూన్కి
ఆము ౪ ౨౫౮

(పూన్కి=పూనుటవంటిది అని భావము)

(మన్మథోపాలంభనము) గీ. పూనియుఁదువె నీ
పూన్కి బుగ్గిగాను నీరా ౩ ౧౭

౨ అభీష్టము, ఉద్దేశము

ఉ. సేనలతోడ నద్దనుజసింహుఁడు సంగర
కాంక్ష వచ్చినన్,బూనికి దీర్చి కింక
రులు పోరుటకున్ మది నుల్లసిల్లి
నిర్వ ౫ ౫౨

క. తరుణీ నీ పెవ్వతె వి,ప్వరి యేరిది నన్నుఁ
దెచ్చుపూనికి యే మి,త్తతి నన నాతనికి
నవి,స్తరతఁ దెలిపి యేలు మని యుపాసతిఁ
జూపెన్ చిత్ర భా ౫ ౧౩౯

౩ ప్రతిజ్ఞ, శపథము, దీక్ష

గీ. గురుని బలకార్యములు నెఱుంగుదుము
మనము, నతనిపూనికి బొంకు సేయంగవలయు,
దీని కెయ్యది కార్యంబు దాని నీవు బుద్ధి
సుచితంబుగాఁ దలపోయు మనుడు
భార ద్రో ౧ ౨౨౫

ఉ. నీ విటు లధిరతఁ బూనికిఁ దప్పినం బ్రతి,
జ్ఞాపరుఁడైన ధర్మసుతుకార్యము ధైర్యము
బాహువీర్యమున్, రూపతిపోక గాద
భార భీష్మ ౨ ౧౭౦.

గీ పులికళాసంబుగడ్డపైఁ బూన్కి మెఱయ,
పంచశుద్ధులు గావించి పాండుసుతుఁడు
భార ౮ ౧౧౧

౪ ఒడంబడిక, చేసికొనినయేర్పాటు

ఉ కాననదేశవాసములఁ గాఁతియ కోర్చి
యడంగి యుండి మీ,పూనికి దీర్చి మీ రలమిఁ
బొందుట యెల్లను బుణ్యదేవతా,నూనదయా
సమృద్ధి నను నొందుట గాదె సురేంద్ర
నందనా భార విరా ౫ ౩౪౯

౫ విధము, తెఱఁగు, రీతి

గీ పచ్చవిలుతునినదయాడు గచ్చకోల,పూన్కి
నవ్వేల్పుఁ జిగురాకుఁబోఁడియు నల,మాని
పరమేశ్వరునియాశ్రమంబుఁ జేరి
చంద్రా ౩ ౭౮

౬ ధారణము, వహించుట

గీ సారనీహార మణుఁపు విశాఖజొన్న, విత్తు
ధాత్రీతలంబునవెదలు చల్లఁ,దగుఁ బ్రగ్గంపుఁ
బూన్కి జడ్డిగ మనంగఁ,గిరిణబాహుళ్యమున
సుధాకరుఁడు పొడచె రా వి ౩ ౨౦

పూనిగొల్లలు వి బ గొల్లలో నొకతెగవారు
(శ ర, బ్రౌ)

పూనీరు వి (పూవు + నీరు) పన్నీరు

సీ పూనీరు కలువపుప్పొళ్లను దంపించి సునుపు
మీఱంగఁ గల్పనముఁ జల్లి
ల వి ౫ ౨౨

పూను=ఊను అ క్రి (క పూణ్) ౧ కడఁగు, ఉద్యమించు (దీని క్త్వార్థకరూపమగు 'పూని' కొన్నిపట్ల 'క్రి విశ' వలె ఆసక్తితో, పట్టుదలతో, శ్రద్ధతో, నొక్కి, గట్టిగా, మిక్కిలి, బాగుగా, మున్నగు నర్థముల నిచ్చును)

ఉ అచ్యుతాం,భోరుహగర్భు లిద్దఱును బూ
నిరి సర్వము నిర్వహింపఁగన్
భార అది ౨ ౯

క మానుగ ధర్మక్షేత్రం,బైన కురుక్షేత్రమున
మహాహవమునకుం,బూని మనబలముపాండవ,
సేనయు నిటువచ్చి యేమి సేసెం జెపుమా
భార భీష్మ ౧ ౧౮౧

చ రంభయును నచ్చరలెను నలుకన్ వరింపఁ
బూ,నినతనకోర్కి నొక్కమెయి నిండఁగఁ
జేయుటకై సైవ ౨ ౫౪

సీ కవ దలమ్ములు శేగ కొనిరమ్ము వాలద
కాఁటికి నని పూని నన్నుఁ బనిచె,గురుఁ
ఎత్ని భార అది ౧ ౧౧౪
(ఇట'ఆసక్తితో'నని యర్థము)

క నీవలలఁ గావఁ బెట్టుము, భూపాలక నన్ను
సేతు బూని యరపినన్,గోంకత్తులు రుజువడ
నొరయ,చేపక పెన్నుఁడును దప్పఁ జేద్పడ
వెచటన్ భార విరా ౧ ౨౪౭

చ పూని రణంబున కిప్పు డుద్యమం, బనువుగఁ
జేయఁగావలయు ఆము ౨ ౮౬
(ఇట'శ్రద్ధతో'అని యర్థము)

గీ ఇదియ నిశ్చయ మిమ్మాట వదలకుండు,
మనిన నీ వొక్కరుండవ యరుగుదేర,
వలయు లేకున్న నయ్యెడ నిలుచుదానఁ,
గానుజా నిక్కవం బని పూని పలికె
భార విరా ౨ ౨౬౮
(ఇట'నొక్కి'అని యర్థము)

చ పురుషవరేణ్యుఁ దిక్కకవిఁ బూని నుతింతు,
విక్ర ౧ ౧౩
(ఇట 'ఎక్కువగా' అని యర్థము)

సీ వానిచక్కఁదనంబు పూని చూచినఁ గాని
దిగులు తీఱదుసుండీ మగువలార
ఇందు ౩ ౧౫
(ఇట'బాగుగా'అని యర్థము)

౨ ప్రారంభించు, మొదలుపెట్టు

మ దిక్చక్రంబునం జల్ల కో,భవతత్కీర్తినదీమ
తల్లి ప్రవహింపన్ బూన ముమ్మృష్ణగా,

ఘనమై యొప్పెఁ గవీంద్రులన్ జెలువలం
గావ్యామృతం బెంతయున్
కళా పీఠి ౭౫

౩ ఉద్దేశించు, తలఁచు

గీ అడుగఁబూనినమాట యేరొండఁ జెప్పె,
నంతనుండియు మగిడింపు మమరరాజ
హైమ. ౩ ౨౧

చ అభ్యుదయ పరంపరాభివృద్ధిగా వారౌ
వర్షం బూనిన స్వారోచిషమనుసంభవం
బను మహాప్రబంధంబునకుఁ గథాక్రమం బెట్టి
దనిన మనుచ ౧ ౪౭

౪ వహించు (క) పక్షము వహించు

చ నరునకుఁ బూని పల్కితి వినం జవిమాలిన
దొడ్డపల్కు లే,నరగలిశేక బెట్టదరినప్పుడు
మూడుము నన్ను సూతనికా
భార కర్ణ ౨ ౨౭

(నరునకుఁబూని=నరునిపక్షమువహించి)

గీ అంబకై పూని వచ్చిబలాధికుండు, జామ
దగ్న్యుఁడు సాధింపఁజాలకున్న,వాని భీష్ముఁ
బాండవులకై పూనివచ్చి, కడిమి సాధించి
తౌర శిఖండి పోర (భార భీష్మ ౧ ౫౫)

క తను కిట్టిన నిట్టిక నమ్మలినవిధమున దేవతా
లికిఁ బూనితి చేనని రుద్రు నుతిక పైఁ
జని, చెనయుట శిఖిశిఖల వి.డుతే పెనయుట
గాదే కు సం ౪ ౪౨౩

(చ) పట్టుదల వహించు

సీ ఘనవిద్య సాధింతు నని పూనిపాఁ డిది
రొండు చెప్పరుసు ము న్నెఱుఁగకునికి
కళా ౨ ౩౦

౫ నియమము చేసికొను, ఏర్పాటుచేసికొను

ఉ వారలు పూనినట్ల వనవాసము ఎల్పిరి
భార విరా ౩ ౧౦౬

౬ నిలుచు, స్థిరముగనుండు

గీ పూనియున్నది నాబుద్ధి వానిమీఁదఁ, దగిన
పనిచేయు మీకేళ తాళకేసు (గంధ ౧౪౨)

౭ ఆశించు

(వ్యవ)వానికి వేంకటేశ్వరస్వామి పూనినాఁడు

౮ నిండు

(వ్యవ) మడిలో నీరు పూనఁగట్టినారు

సక్రి (త పూన్) ౧ తాల్చు, ధరించు,
ధారణసేయు

గీ ఎను దీవించి చేయెత్తి యిచ్చినట్టి,పువ్వు
మాలిక నాఁదలఁ బూనవైతి
హార ౬ ౧౯

గీ మేనఁ, గలపము లలంది తొడవు లంగ
ములఁ బూని పారి ౪ ౪౦

మ మతిలో నీఁదుశాస్త్రవిద్యలను సన్మానం
బునం బూనితిన్ విక్ర ౧ ౧౧౦

౨ ఎట్టుకొను, కైగొను, గ్రహించు, తీసికొను

శా ఏ,కేళయున్ సీతయు లక్ష్మణుండుఁ దను
సేవింపంగ విల్ పూని చె,ల్వా లీలందగు
రామమూర్తి రఘునాథాధీశ్వరుం బ్రోవు
తన్ విజ వి ౧ ౧

సీ హస్తాబ్జములఁ బూను నక్షమాల
హార ౪ ౧౧

క పూరునకు యౌవనముఁ గడు,గారవమున
నిచ్చి వార్ధకముఁబూని ధరిత్రీరమణుఁడు
వి పు ౬ ౧౭౨

౩ మోచు, వహించు

ఉ పూవులతేరు జక్కవలు పూన వసంతుఁడుఁ
దాను చెక్కి కు సం ౪ ౩౯౦

శా భూమీచక్రము పూని రెట్లు దలబాహుం
బన్నగస్వామి హైమ ౫ ౧౩౪

క సేనాధిపత్యమును దగఁ,బూనెద నను
మార్కొనంగఁ బురుషుల నుర్విం, గావను
భార ఉద్యో ౪ ౧౪౯

గీ అనినఁ బతియాజ్ఞ శిరమున నతఁడు పూని
ఉ రా ౭-౧౮౪

౪ (ప్రతిజ్ఞ) చేయు, పట్టు, అవలంబించు

ఉ ప్రేనితమూఁజాఁ డొక్కరుఁడు వీర్యసమగ్రుఁడ
పోలె వచ్చి నా పూనినపూన్కి యంతయును
బొంకగునట్లుగఁ జేసె
వారి ఉ ౩ ౯౯

ఉ ఏ నలరమ్మ లొద్దఁ బరమేశ్వరుచిత్తము
గారిచిత్తమున్, దాన కరంగి కూడ మఱి
దానికి సందియమేల వెండియున్, బూనెద
మూఁడులోకములఁ బుట్టినపూనికి వారి
కేమలు, స్మానుగఁగూర్తు నొక్కటిగ
మార్గణకోశలభావ మేర్పడన్
కు సం ౪ ౪౨౫

వ అతం డప్పువ్వులు గనినచోటు రుచి నడిగి
చెప్పించికొని గురుప్రభావంబును నిజతప
శ్శక్తియు మూఁది యప్పుని పూని చనియె
భార అను ౨ ౨౧౦

గీ అతివ రొన్నఁడు మామాట కడుగు దాఁట,
కుండుదానవు కేఁ డేమి రొణ్ణుండు దెలుఁగు,
పూని మాటికి నడువంగరానికినుక, నేసెదవు
నేర మెద్ది మాచెంతఁ జెపుమ
నీలా ౨ ౧౦౪

౫ పొందు, చెందు

గీ బాల్యమునఁ జేసి యేను జాపలముఁ బూని,
నిన్ను నాయాసపెట్టితి నిగ్రహమున
హైమ ౨ ౬౧

గీ (రామభద్రుండు) త్రాసచకిత, దారవచవా
గతభ్రాతృదర్శనమున, మానసములో నమో
దంబు పూనె నంత రాఘవ ౩ ౯౫

౬ నిర్మించు, ఏర్పఱుచు

సీ ఇమ్ములై మరుమాజారమ్ములై పొద లుండఁ
బూఁజవిరిలు వే ఱ పూనవలదు
వసు ౧ ౧౪౧

గీ పదఁతిజఘనంపు బెద్దదాబాలు పూని, కాయ
జాఁడు పొక్కిలను మరంగమునఁ దూఱి,
తెగువఁ గుచదుర్గయుగము సాధించుకొనుచుఁ,
దార్చునిశ్రేణి యన వళిత్రయము వెలఁగు
బిల్హ ౨ ౧౦౭

జ పూంచు, పూఁచు, పూఁట^{2}, పూఁటకాపు,
పూఁటవాఁడు, పూఁటవాటు, పూఁటవెట్టు,
పూనించు, పూనిక, పూనికి, పూనుకొను,
పూనుగాఁడి, పూనె, పూన్కికాఁడు,
పూన్చు, పూన్పు

పూనుకొను సం క్రి (√పూను+కొను-స్వార్థమున) ౧ చెందు, పొందు

సీ కుచకుంభభారభంగురమధ్యలతికలు పునరుక్త
గుణయుక్తిఁ బూనుకొనఁగ
కవిక ౪ ౩౬

౨ గ్రహించు, పట్టుకొను

మ అనుచుం బల్లెము కేలఁ బూనుకొని కార్యా
రూఢుఁడౌ కమ్మవారు కృష్ణ ౩ ౩౩

అ క్రి పక్షమువహించు

క పూనుకొని మేలుఁగీల్గొను, లోనయి విహరించు
వారి లోక మెఱుఁగదో పారి ౧ ౯౧

పూనుగాఁడి వి (√పూను) ఎద్దు మున్నగు వాని మెడపైనుంచు బండి మున్నగువానికాఁడి

సీ పంకరుహాంబులు బండికన్నులు, పొగ
డలు పలుపులు పున్నాగములు పగ్గములు
సహకారముల్ పూనుగాఁడి
కు సం ౪ ౪౩౯

ఆ పూనుగాఁడియంతభుజంగము లో నున్న,
వెలఁగబ్రాని వెడఁదతోలట మూవి, దీనఁ జేయి
వెట్టు లోన నున్నది సమి, శేష పేష మనుచుఁ
జిలుక చెప్పె కేయూర ౪ ౮౪

పూనూక వి (పూవు+నూక) మెత్తనినూక, (చి వి, శ ర) మిక్కిలి సన్ననూక

పూనూని వి (పూవు+నూని) సంపెంగనూనె (చి ని, ౯ ౪)

పూని వి (√పూను) బరణి, కరండము

రగడ త్రొక్కి సారు పదేసిమణుగులు తోలుత
నీ కుంకుమపుగోనెలు, మిక్కుటపుఁగస్తూరి
వలపుల మించుపునుఁ గిడఁ దగినపూనెలు
శుక ౧ ౧౩౩

పూన్కికాఁడు విణ (పూన్కి + కాఁడు)
పూనుకొన్నవాఁడు, అభినివిష్టుఁడు

చ ఎదపక పంచె సాకఁ డొకయేలినవాఁ డని
పూన్కికాఁడ వై, పాడువఁగఁ బోయె
దీవు హ సం ౪ ౪౧౭ (పూనికాఁడు
అపముద్రి)

పూన్చు(నుచే)=పూంచే ఎ క్రి (√పూను)
౧ పూను
(క) గ్రహించు, పట్టుకొను

ఉ ఫలమూ బలాప్తి కిబంధుల నొంపవచ్చు
టని ఎక్కి మహాగద పూన్చి వైచినన్
ఉ రా ౩ ౨౪

ఉ రాగతరంగిణీరమణిరత్నసువర్ణవిభూషణాదు
లిచ్చ్యాగతిఁ గొంచుఁ బోఁదలఁచి చంపఁ
గిరారము పూన్పెఁ బూన్చినన్
విక్ర ౮ ౧౨౯

(చ) వహించు, మోచు

చ హృదయములోన నిల్పి తప మిమ్ములఁ
జేయుచునున్న రానుతుఁడ్, ఎదమలవృత్తిఁ
బూన్ప ధృతి చాలక భూమివడంకె నొక్క
టన్ వి పు ౨ ౪౨ (బ్రా పా 'ఎద
మలవృత్తిఁ బూన ధృతిచాలక' ముద్రి
పా)

౨ వహింపఁజేయు, మోవఁజేయు

మ ఈయదుఁడు లోకఖ్యాతుఁ డుండంగ
గ, భువనేకశ్వేభరంబుఁ బూన్పఁదగు నే
పూనక జఘుబ్యాత్మజా
భార ఆది ౩ ౧౯౬

క తనయులకును మనుమలకును,దనచేయపు నూతి
పోసి తాల్చినస్వర్గంబునభరము వారిఁ
బూనిచి, పనిదీరి విధాత యీయర్థం గోలు
వుందుఁడ్ కహ ౩ ౧౨

౩ ధరింపఁజేయు

ఆ మహితకీర్తిభవ్యమాలికఁ బూన్చెద,నిన్ను
భార కల్య ౨ ౧౩౨

సీ నీకంటెఁ బాలసుండు,గలఁడె యెవ్వఁడు
పుత్రుఁ బోలియుంచె సాకృష్ణుఁ డొక్కటి
త్రద్రాజ్య మెల్లఁ దాఁ,గొని రిక్తపట్టంబు
నినుఁ బూన్ప నతనిపెట్టెదునన్న పిండంబు
గుడిచె దకట హరి ఉ ౨ ౨౫

౪ (రథాదులకునశ్వాదులను) కట్టు

ఉ సారథి జూచి నీవు గథంబునఁ బూన్పుము
ఘోటకంబులం,దేరఁ దదీయవర్మము లతి
స్ఫుట బంధముగాఁగఁ బెట్టు
భార విరా ౩ ౧౪౩

గీ అంచకోదములఁ బూన్చిన యరద మెక్కి
నైష ౬ ౨౨ హర ౮ ౧౧౨

౫ సంధించు, కూర్చు, అమర్చు

శా గుల్ఫముల్,కంకు న్వ్యద్వ్యఁ జేర్చి బాహు
యుగిముఁడ్ వ్రేళ్లం గదుం జిక్కవై,
యుండం జానువులందుఁ బూన్చి విష్ణు
తాన్యూఢైగ కళా ౫ ౧౫౫

చ బురుజులవెంట నిచ్చెనలు పూనిచి చీమలు
ప్రాఁకినట్టు లుద్ధరగతి నెక్కి
రంగా ౩ ౧౧౬

౬ సమర్పించు, ఇచ్చు, ఒసఁగు

సీ నీకంటె హరి బుద్ధిశేకరుఁ నిజపుత్రకములంబు
పూన్చి చక్రంబు వదల
కు ఎం ౨ ౧౬౪, ౧ ౩

చ చిటికనవ్రేలిగోరఁ గొని చిత్తున దీపము
లోచనంబుఁ బ్రహ్మస్ఫుటకమలంబు చేగ హరి
పూన్చెఁ దటుక్కన దక్షవాటికా,కట
కవిలాసినీ విటశిఖామణికి హరిణాంక
మాళికిన్ హం ౬ ౬౫

ఉ. ఆపద లెల్ల మాన్చి సుఖ మైనపదంబులఁ
బూన్చి యాత్మసంతాపము లెల్లఁ బుచ్చి
విదితంబగుసంపద లిచ్చి ప్రోవ లక్ష్మీ
పతి యున్నవాఁడు . వి పు. ౧ ౧౫౮.

౭ ఉంచు, పెట్టు

చ. .రథాంగపాణి కే,యురమునఁబూన్చె నొక్క-
యసితోత్పలమాలిక . శైవ. ౮ ౧౧౨

శా. .పంక్తికంఠునకు వాణీశుండు గాన్పించి
వీ,రాచారుం డతఁ డున్నయొక్కతలపై
మాస్తానిఁ బూన్పంగ నో,హో చాలింపు
దశాస్య... ఉ రా ౨ ౧౭౯

ఉ. పూసెను మేన సొమ్ము లిగిఁ బువ్వుల
దండలు చుట్టె శయ్యపైఁ, బూనిచె వక్క-
లాకులును... గంధ ౧౨౯

౮ పోయు

సీ తత్తక్రపూర, గీ మొకయలాబుశలాటు
ఖండోదరమునఁ, బూన్చి యటు డించి
తానను బొత్తు గలసి, సామిదప్పాన్నకబళ
ముల్ సామి కొసఁగు,నగుచుఁ జవు లెచ్చ
రించుచు చిగురుఁబోఁడి పాండు ౩ ౮౭

౯ నియోగించు, నియమించు

ద్వి జనకుండు సంగరస్థలి వానిఁ గూల్చి, తన
తమ్ముఁ బూన్చె నద్ధరణికి ననుచు
రం రా బాల ౭౨ పా ౧౩ పం.

ద్వి నాకూఁతునకుఁ గల్గునందను నఖిల,భూకాం
తుఁగా నీవు పూన్పుమీ యనుచు. .
రం రా అయో. ౧౮౦ పా ౨౮ పం
,, ,, ౮౬ పా ౨౨ పం

౧౦ కలుగఁజేయు, పుట్టించు

మ. లలితోద్యానపరంపరావికకుకాలాపప్రతి
ధ్వానముల్, వలభీనీలహరిన్మణీవికకుక
ప్యానభ్రమం బూన్పు... ఆము. ౧ ౫౧.

౧౧. మోపు, ఆరోపించు.

చ...తటిద్ధంబున నలయింతి నాపయినిఁ
బూన్చెను నేరమి యింతలోఁతయున్, విన
నలకింగడా యిపుడు నీమల కే మనుపాఁడ
దీనికిన్. సారంగ ౨. ౨౭౧

౧౨ గురిచేయు, (లక్ష్యము తప్పిపోకుండఁ
దగులుటకు బాణాదులను) నూటిగాఁ బట్టు,
ఉద్దేశించు

వ . జరిగి జరిగి గిరి గదలివచ్చుగతి వచ్చుచో
నచ్చెరువంగి పరేతరాజశిగి మరిం బోని
యారాకాశి కొనిగిలంబునకుం బూన్చి లెగ
నిండఁ దిగిచి జగతీవల్లభుం జేసె. .
రామా ౮ ౧౫౬.

ద్వి పుగవార మిముఁ బూన్పు పూజాఫలములు,
పొరిఁబొరి నొప్పించు పురుషుఁ డెవ్వండు
పండితా మహి ౩౦౮ పా

పూన్పు(నుపు). వి (√పూను) పూనుట,
పొందుట

ఉ వర్ణనపాత్రచిత్రగుణవైభవశోభితుఁ డత్తఱిం
గళా,పూర్ణుఁడు డేగకేఁటతమిపూన్పున వచ్చి
ముదంబునం దద,భ్యర్ణమహిం జరించు చోక
పక్షికిఁ బాతివడేగఁ బిల్చుచుం, దూర్ణత నేఁగ
నానిజవధూటియు బోఁటులు నున్నచోటి
కిన్ కళా ౬ ౨౩౫.

పూప¹. వి (√పూచే) ౧ పూఁబిండె, మిక్కిలి
లేఁతపిందె

గీ నాథ చివురులు రంజిల్లె ననలు మొలిచె, నలరె
విరులెల్లఁ బూపలు దలలునూపె.
వసు. ౧ ౧౩౬

చ కొలఁదికి మించుకెంజిగురుగుత్తుల మొగ్గలఁ
బువ్వుగుచ్ఛకం,బులఁ బువుఁదేనెఁ బుప్పొ
డులఁ బూపలఁ బిందెలఁ గాయలన్ ఫలం,
బుల నెపుడున్ సమగ్రపరిపూర్తి వహిం
చుచుఁ దద్వనవ్రజం, బెలమి వహించు
నందనసమృద్ధికిఁ గోటిగుణాధికంబుగన్.
కళా ౧ ౧౨ అని ౨. ౨౨.

౨. లేఁతపాప, చంటిపిల్ల, చంటిపిల్లవాఁడు.

క...కణ్వమునీంద్రుఁడు...ఆవేల్పుం బూపఁబోల్చు శిష్యునిచేతి కిచ్చి యాశ్రమంబునకుం దెచ్చి...
వి. శకుం. ౨. ౧౪౯.

సీ. కమ్మఁదెమ్మెరపూపదిమ్ము దా నే వేల్పు
మంచుమించులపాసుపంచదూది.
యయా ౧ ౧౯.

చ కలువలపూప వై మునులు గానియట్టి
కతల్ వచింపఁగా, వెఱఁగినసీతు నాఁకలియు
నేడ్పులు నా యనువారు...
కళా. ౬. ౧౭౨.

(శిశురూపమున దాల్చినప్రావీణ్యములు అని భావము)

తరళ...గాలిమేపరికేనిచూ,పుల బెదంగున బాస
వాల్కొన పూపకందుఁ దలంచు భాగులయ
సంబు... యయా ౧ ౨౦

(బాసవాల్కొనుపూప=చంద్రుఁడు.)

పూపయికందు...కృష్ణ 3 (శ. ర.)

3 శేఁద్రాయముకల స్త్రీ,తరుణి.

చ...దువ్వలువ నిద్దపుగుబ్బల ద్రాలుచుం గళం,
బలముచుఁ జెక్కు లంటుచు మదంచిత
రాగరసార్ద్రిమయ్యెఁ బూ,పలమెయి సోఁకి
నక్ విమలభావము నిల్చె నెయ్టిపట్టునక్
వసు ౫. ౧౧౨.

విణ లేఁత, మనోజ్ఞము

సీ పూపప్రాయపుకేళఁ బురుషుచెంతకు రాక
వెఱపుచేఁ గొన్నినా ళ్లరిగెనమ్మ .
కళా శ. ౪౧.

క. ఎద రగుట దెలిసి పాఱుం,బోడువఁడు గొని
చనిరెు మాఱుభూమికి నట సం,దడి
బొమ్మఁడు పెండ్లాడెడు,వడువునఁ గను
గాఁపుఁబూపవయసుమిటారిక్.
పాండు. 3. ౭౦.

ఉ. నంటున రాజదూతిక దినంబున నొక్క
కొపంబుఁ బూని శాం,రింటికి రాకపోక ఘటి
యించుచుఁ బ్రాయపుఁబూపకాఁపవా,ల్గిం
టిని జగ్గిచేసి... ఉ. హరిశ్చ. ౪ ౪౫

పూపచుక్కలరాజు=బాలచంద్రుఁడు.

సీ. పాటలంబగు జటాజూటంబునడునట్టు పూప
చుక్కలరాజు పొడుపుమాపు.
భీమ 3. ౧౯.

పూపనెలదాల్పుచెలిపట్టి=నలకూబరుఁడు.

గీ. మరుని కేళిఁ జేకేలఁదొంగ్రొమరునిఁ, బూప
నెలతాల్పుచెలిపట్టిఁ బోలఁజాలు,వానిచెలు
వంబు నడుపులకొని కైనఁ, బూని దిటముగ
వాక్రువ్వఁ బోలదెందు నీలా. ౧. ౭౨

పూపవెన్నెలతేఁడు=బాలచంద్రుఁడు

సీ అలరుఁబెంగడిమితోఁటల నాడు పూఁబోఁడి
పూపవెన్నెలకోనిఁ బూనుచాన
నీలా ౧ ౨.

పూపవేఁడివెలుఁగు=బాలసూర్యుఁడు.

సీ. జడదారితలమిన్నచాలుపు నెమ్మోము విరి
దామరల పూపవేఁడివెలుఁగ
అచ్చ రా బాల ౬౩.

పూప². వి. (సం పూపః) భక్ష్యవిశేషము, పోఁకయుండ.

వ తోఁపలఁ బూపలు మోదకంబులు గుడోద
కంబులు ముక్కలు... కాశీ ౪ ౧౭౫.

పూపము. సం వి అ పుం అపూపము, అప్పము, అపూపసామాన్యము, పిండివంట.

పూపల. సం. వి ఆ. స్త్రీ పోలిక, పోళి, అపూపము, పిండివంట.

పూపలిక. సం.=పూపల, పూపాలి, పూపిక, పూలిక.

పూపాలి. సం. వి. ఈ స్త్రీ.=పూపల.

పూపాష్టక. సం వి ఆ. స్త్రీ. ఆగ్రహాయణీ పూర్ణిమకుఁ బిదపఁ గృష్ణాష్టమియందు విహితమగుశ్రాద్ధము.

పూవిక సం =పూపల

పూమీను వి దే (పూవు+మీను) మత్స్య విశేషము, ఒకజాతిచేప
సీ వాలుగు ముకుదొమ్మ వల్లికకట్ట పుత్తడి కాను పూమీను కడిసెలంబు (పూమీను క్రొత్తప్రతి పా) హంస ౪ ౧౨౮

పూముగ్గ¹ వి (పూవు+ముగ్గ) ౧ ముకుళము విరియనిపువ్వు, వికాసోన్ముఖమైన ముకుళము
సీ ముకుళంబు నిగ్గు పూముగ్గనఁ దగు ఆం భా ౩ ౪౯
గీ అతనుఁ డట కోదుపూముగ్గయఁట శరంబు, చించినదియఁట తద్ధైర్యకంచుకంబు హైప ౧ ౭౦

పూముగ్గ² వి నిగ్గు, కాంతి
సీ ముకుళంబు నిగు పూముగ్గనఁదగు ఆం భా ౩ ౪౯

పూయనము సం =పూయము

పూయము సం వి అ న ౧ చీము, రసి ౨ జాదము ౩ పీసఁగు (క ర)

పూయరక్తము సం వి అ పుం నాసారోగ భేదము (ఇందు ముక్కునుండి చీము నెత్తురు కారును)

పూయారి సం వి ఇ పుం నింబము, వేము ‡

పూయాలసము సం వి అ పుం (సుశ్రుత) సంధిగతరోగభేదము

పూయించే వ క్రి (√పూచే) పుష్పింపఁజేయు
సీ పొన్నఁ ద్రేంకణమును బూయించె నొక్కర్తు చిఱునవ్వునుఁబాట దుఱఁగలింప యయా ౪ ౧౯

పూయు వ క్రి (క పూను) ౧ (దంతకాంతులను దేహముపైని) అలఁదు, ప్రాము
చ పొలుపుగఁ బూసి కట్టి తొడి భూరివిభూతి ప్రకాశితంబుగాఁ, గలయఁగ దట్టపూరి జనులు భార ఆది ౭ ౧౩౪
సీ కలపంబు పూయు తొయ్యలిమేనికమ్మ వాసనలు ఉ రా ౪ ౪౭
క దంతపుబరణిక్, నినిచినరొక్క ఎరిది యదిది, యని చెప్పక పూసెఁ దత్పదాంబుజ యుగళిక్ మనుచ ౧ ౩౭ దశా ౩ ౧ ౧౦
౨ (మన్ను మొ వానిని) మెత్తు, మేఁగు
సీ గోడలు పూయంగఁ గుమ్మి గందంబున మేదించినట్టి జవ్వాదియడుగు యయా ౧ ౪౩
సీ కుడ్యభాగంబులఁ గుంకుమంబులు పూసి విక్ర ౪ ౧౩౬
జ పూసికొను, పూసిగొండి

పూయోదము సం వి అ న నరకభేదము

పూరకము సం విణ (అ కా అ) ౧ నించునది ౨ నిండఁజేయునది వి అ పుం ౧ బీజపూరము మాదీఫలము ౨ (గణిత) గుణకమైన అంకము ౩ నాసాపుటముచే ఊపిరిని లోపలికిఁ బూరించుట (ఇది ప్రాణాయామాంగము) ౪ ప్రేతదేహనిష్పాదకమై అశౌచకాలమందు ఇయ్యఁదగు దశమపిండము (ప్రేతలయొక్క అతివాహికదేహము నశింపఁగా ఈ పిండముచే దాని దేహము మరలఁ బూర్తియగుచున్నది ఇది అశౌచకాలమునందును నియ్యఁదగినది)

పూరగించే వ క్రి (సం పూరః) ౧ నిర్వహించు, నెఱవేర్చు
క వగ పింక నెన్నటికిఁ దారు, మిగిలి ప్రతిన పూరగింప కోరిన చనుసా, మగఁటిమియు

లావు మాన్పుట, తగవె గురువను నతండు
దానికిఁ బూనెఁ భార ద్రో. ౨ ౩౫౯.

౨. గడపు, వెళ్లఁబుచ్చు

ఆ. నిదుర లుడిగి తరణి కెదురుసూచుచు నుండు,
వారు నగుచు రజని పూరగింప.
భా రా యు. ౨౭౬

అ క్రి ౧ దక్కు, అనుభవయోగ్యమగు

ద్వి నీరాజ్యభారంబు నీ కిటమీఁదఁ, బూరగింపక చెడిపోవుఁగా కనుచు
నవ ౫ ౬౨ పా ౨౪ పం (క్రొత్తప్రతి పా)

౨. వ్యర్థసంభాషణముచేయు, ప్రేలు

ఆ. సభలఁ బలుకు దీవు సరికేరు నా కని, యుద్ధరణంబు వచ్చె సెల్లవారి, కెఱుఁగవచ్చు
దీనఁ బెఱచోట ర జైన్య,యట్లు పూరగింప
నగుచె యిచట భార విరా ౫. ౮౮

శ్లో యత్త్వయా కథితం పూర్వం నాస్తి
మత్సమ ఇత్యపి, తత్సత్యం కురు రాధేయ
కురుముఖ్యై మయాసహ
సం భార విరా ౫౮ ౪౫

జః పూరగిల్లు

పూరణ. సం వి ఆ స్త్రీ గలిజేరు † (వై ని)

పూరణము. సం విణ (అ ఈ అ) ౧ పూరించునది, నించునది ౨ సంఖ్యాపూరణార్థకము (ద్వితీయము, తృతీయము) ౩ నెఱవేర్చునది ౪ (విల్లులోనగువానిని) పారించునది వి. అ. పుం. ౧ సేతువు ౨ సముద్రము ౩ విష్ణుతైలము, ఓషధివిశేషము న ౧ నించుట, పూరించుట, కొలితి లేకుండ చేయుట. ౨ ఉబ్బెంగుట, ఉబ్బుట. ౩ నెఱవేర్చుట ౪. సంఖ్యాపూరణము ౫ గుణించుట, గుణనము ౬ కుడుములు లోనగుపిండివంటలలోపల పెట్టెడు బెల్లము వేసి నూఱినపప్పుముద్ద లోనగునది

క...పూరణము లేనిబూరెయు, వీరణమును లేని
పెండ్లి వృథరా సుమతీ. సు. ౪. ౩౯.

౭. మృతాశౌచమం దిచ్చెడు భక్ష్యవిశేషము. ౮. వర్షము. ౯. వాపతంతువులు, పడుగునూలు. ౧౦. కుటన్నటము †. ౧౧. (వైద్యక) ద్రవములను లోనికిఁ జొప్పించుట. ౧౨ (విల్లు మొదలగువానిని) పారించుట ౧౩ అలంకరించుట

పూరణి. సం వి ఈ స్త్రీ ౧ పూరించుసంఖ్య ౨. దుర్గ ౩. బూరుగు. † ౪ కేష్టబంక †. ౫ చిన్నగలిజేరు. †. (వై ని) పడుగునూలు. (విశ్వ ని)

పూరము. సం వి అ పుం ౧ నించుట, నింపుట ౨ నెఱవేర్చుట ౩ జలవృద్ధి, నీళ్లపోటు, జలసమూహము (కొలను, చెఱువు మొ) ౪ వ్రణములను శుద్ధిచేయుట ౫ ధత్తూరభేదము, పూరి ౬ ముక్కుచేత శ్వాసమును బీల్చుట, పూరకము ౭ మాదీఫలము న. దాపా గురువు †

పూరయిత. సం విణ (ఋ. త్రీ. ఋ) ౧ నించువాఁడు ౨ నెఱవేర్చువాఁడు

పూరాల్చు. అ క్రి

క ధారణిఁగల మేతల్లను, ధారాళకరాళ వర్ష
ధారలచేతన్, నీరాముని గాఁగలదని, పూరా
ల్చినభంగి మునుప పొరిఁబొరిఁ గురిసెన్
విక్ర ౪. ౩౦.

పూరి1. వి (త. పూరి) గడ్డి, తృణము

ఆ కఱకుదర్భ పూరిపఱుపులు భిక్షాన్న,మశన
మట్టివారి నతిముదమున, సాదరించెఁ బ్రీతి
సాదిగర్భేశ్వరి,యయ్యు సేవగింపదయ్యెఁ
గృష్ణ భార ఆది. ౭. ౨౨౩., ౨౨౪.

సీ ఇల్లిల్లు దిరుగ కొక్కెం తల్పు శిఖ యచ్చెనే
నింటిలోఁ బూరి యిడి విసరక,రాఁజడు...
అను. ౪. ౧౨౭.

పీ...పుల్లు పూరి యనంగఁ జెల్లును దృణసంజ్ఞ.
అం. ధా. ౨. ౭౬

పూరి(రలు)గఱచు—యుద్ధాదులందు ఓడిపోయి క్షమింప వేడుకొనువారును అపరాధము చేసినవారును క్షమింపుఁడని విజేతలను దేవతాదులను బ్రార్థించుటకు సూచకముగా గడ్డి నోట నుంచుకొను

సీ. చావవేసరితోడ సరిగాక యొదలిచూపుల
దొరతనము లూరిఁ గఱచె
నీలా ౨ ౨౦

సీ. తనచంచలావలోకనచారుతకు నోడి సారంగ
నికరంబు పూరిఁగఱవ కవిరా ౪ ౬౬.

వ. ..కొందఱు నోటిబీగముల దాసళ్ళవెల్లిన
నోరులఁ బూరులు గఱచువారు...
ప్రబంధ ౮౭౭

ఇట్లే: పూరిమేయు

సీ. గ్రాసంబుఁ జెంద నెంతయు దేవతామణి
పూరిమేయఁ గడంగ సౌరభేన్వు...
ఇందు ౧ ౧౦౯

పూరికిఁ గైకొనక=గడ్డిపరకవలెనైనను చూడక, ఇంచుకంతయు లక్ష్యముసేయక

ఉ. ..ఆ,పోతర మేమిచెప్ప నమఁ బూరికిఁ
గైకొన కప్సరోవధూవ్రాతము...
ప్రభా ౧ ౮౨

ఇట్లే: పూరిపుడుకకుఁ గైకొనక

సీ. అనుభావశక్తి బ్రహ్మాదుల నొకపూరిపుడు
కకుఁ గైకొనిపోతరీఁడు
వరాహ ౨. ౧౭౦.

నడుమఁబెట్టిన పూరిగాలు=పచ్చగడ్డి వేసిన భగ్గమునును, మిక్కిలి వైరము కలిగియుండు నగుట

గీ. దనుజులవైరి శౌరి నందనులు నట్లు, రక్క
సులు మనవారు వారలకు మనకుఁ, బొసఁ
గుసె నడుమఁబెట్టిన పూరిగాలు, నేల చిత్ర
రేఖా తుది నింత పలుకు.
ఉ. హరి. ౫. ౧౭౯

చూ: పూరిపాము.

పూరి². వి. మృగములచనుఁబాలు. (శ. ర.)

సీ. భేరుండము౦ బ్రక్కఁ బెట్టి చన్నులపూరి
పాటించి శరభడింభముల కిచ్చు.
హై. భా ౪. ౩౯.

పూరి³. వి ఒకానొకరాగము

ఉ. భైరవి నాట...పూరి బేగడా, యారభి...
మొదలైన తగురాగము లింపు మీఱఁగన్.
చెన్న. ౨. ౨౩౬.

పూరి. సం వి ఈ స్త్రీ ౧ పిల్లనగ్రోవి. ౨. గలిజేరు (వై ని)

పూరించు. సం స క్రి నిండించు

గీ. ఘుస్మజలమునఁ బూరించెఁ గైటభారి,
యమ్మహోపల్వలంబుఁ గాళ్యంతరమున.
కాశీ. ౫. ౧౭.

గీ...శంఖ,మొకటి పూరించె దమరుగం బొకటి
బ్రదిపె (ఇట గాలిచే నిండునట్లు చేసె నని
భావము) వరాహ. ౫. ౧౧౭.

క. అరణ్యపర్వశేషము, పూరించెఁ గవీంద్రకర్ణ
పుటపేయమగుగాన్.
(ఇటపూర్తిచేయు. అని భా)
భార. అర. ౬. ౪౩౧.

పూరిక. సం వి. అ. స్త్రీ. ౧. పూరి, ౨. బూరె. (శ ర.)

పూరితము. సం విణ. (అ. ఆ. అ.) ౧. నింపఁబడినది. ౨. గుణింపఁబడినది. ౩ వ్యాప్తము.

పూరిపాము. వి. (పూరి¹ + పాము.) పచ్చిగడ్డి రంగుగలపాము, పసిరికపాము.

ఉ...శే,షానిలభుగ్విధుంతుదురపన్నగశేఖరంబులఁ
దాల్చెలోకముల్, హీనపుఁ బూరిపాము
ధరియించెద నంచుఁ దలంచుచాడ్పునన్.
వి. పు. పీఠి. ౧౧.

పూరిమము సం వి అ న ౧ మాలాబంధ విశేషము ౨ భక్ష్యభేదము (శే ని)

పూరీ వి (సం పూరికా, క, త పూరి) భక్ష్య విశేషము (శ ర)

పూరుదొన్న వి ఒకానొక చెట్టు (శ ర)

పూరుషుఁడు సం వి అ పుం మానవుఁడు, మగవాఁడు (పూరుషపక్షి, పూరుషజంతువు లెం)

పూరె(రే)డు వి జా (బ పూరెడులు, పూరెళులు, పూరెళ్లు, పూరేడులు, పూరేళులు, పూరేళ్లు) పక్షివిశేషము (మీనవల్లంకి కాలికి మాఁడుగోళ్లు గలిగి గుంపులు గుంపులుగా నుండు ఒకజాతి పక్షి బ్రౌ)

గీ పులుఁగు పూరెడు ప్రియపడి పొలములందు,
మెలఁగి వెదకినఁ బుట్టవు మెకము లదఁగ
హరి పూ ౬ ౫

ఆ కారుకోడి కాఁజ కక్కెర పూరేడు, కేరజ
ములు మఱియుఁ బేరు గలుగు, చిందవెందలు
గాఁగఁ బొందికేటకు మీఱు, పిట్టలెల్ల
గూండ్ల బిట్టు చెలఁగ యయా ౧ ౧౧౩

సీ పొదఁ దూఱు నొకమేటిపూరేటి వెలికిఁ
బోఁదోలి కైకొను నొక్కతోఁచిగాఁడు
మనుచ ౪ ౫౭

సీ పెల్లుగాఁ బొలుచుపూరేళ్లకుట్టులనద్దు దొడ్డ
యా బెళగువ్వ లొడ్డురవళి
చంద్రా ౨ ౭౧

పూర్ణ సం వి ఆ స్త్రీ ౧ చంద్రుని పదునేనవకళ ౨ పంచమి, దశమి, పంచదశి పున్నమ, అమావాస్య అనువానిలో నేదేని యొకటి

పూర్ణకకుత్తు సం వి ద పుం —నిండయిన మూఁపురము గలది —తఱపిరొద్దు

పూర్ణకము సం వి అ పుం ౧ తిలకము, బొట్టుగు ె ౨ పాలపిట్ట, స్వర్ణచూడపక్షి

పూర్ణకాముఁడు సం విణ (అ ఆ అ) కామము లెల్ల నిండినవాఁడు వి అ పుం పరమాత్మ

పూర్ణకుంభము సం వి అ పుం ౧ జలాదులచే నిండినకుండ ౨ యుద్ధములోఁ జూపు నొకవిన్నాణము, మల్లబంధవిశేషము ౩ (చోరుఁడు) గోడయందు కుంభాకారముగఁ జేసినరంధ్రము

శ్లో పద్మవ్యాకోశం భాస్కరం బాలచంద్రం,
వాపీవిస్తీర్ణం స్వస్తికం పూర్ణకుంభం, తత్కస్మిన్
దేశే దర్శయా మ్యాత్మశిల్పం, దృష్ట్వా
శ్వో యం యద్విస్మయం యాంతి పౌరాః
మృచ్ఛ ౩ ౧౪

పూర్ణకూటకము సం వి అ పుం పాలపిట్ట, చాషము (వై ని)

పూర్ణకూ(కు)టము సం వి అ పుం ౧ పక్షిభేదము ౨ చాషము, పాలపిట్ట (శే ని)

పూర్ణకోశ సం వి ఆ స్త్రీ ఓషధిభేదము

పూర్ణకోశము సం వి అ న అపూపము, అప్పము (శే ని)

పూర్ణకోష్ఠ సం వి ఆ స్త్రీ సాగరముస్తె

పూర్ణపాత్రము సం వి అ న ౧ వైదిక కర్మమునందలిజలపూర్ణమగు పాత్రము ౨ ౨౫౬ దోసెళ్ల కొలఁది (ఇదియొకమానవిశేషము) ౩ వర్ధాపకము, నూతనవస్త్రములు సొమ్ములు లోనగువస్తువులు కట్టను కొందలగువానికై నించినపాత్రము ౪ పుత్రజన్మోత్సవాదికాలము లందు సేవకులు స్వామివస్త్రాభరణాదులు

సంతోషముచే దోఁచుకొనుట, దోఁపు, వస్త్రాభరణాదులు పల్లెమం దిడి బంధువులు లోనగు వారికిఁ గట్నములుగాఁ బంచి యిడుట, వస్త్రాభరణాదులు సంతోషముచే బంధువులు దోఁచుకొనుట ౫ హోమాంతమందు బ్రహ్మకు నిచ్చు దక్షిణ (ఇది తండులపూర్ణ మగుపాత్రము)

పూర్ణప్రజ్ఞుఁడు సం వి అ పుం మధ్వాచార్యుఁడు, ఆనందతీర్థుఁడు
(ఇతడు ద్వైతమత ప్రస్థాపకాచార్యుఁడు)

పూర్ణబీజము సం వి అ పుం బీజపూరము, మాదిఫలము ‡

పూర్ణమ సం వి ఆ స్త్రీ =పూర్ణిమ (వాచ, కల్ప)

పూర్ణమసుఁడు సం వి స పుం ౧ సూర్యుఁడు, ౨ చంద్రుఁడు స స్త్రీ పున్నమ

పూర్ణమాసము సం వి అ పుం పున్నమ నాఁడు చేయుయాగము

పూర్ణము సం విణ (అ ఆ అ) ౧ పూరితము ౨ సకలము, అంత ౩ సమగ్రము, సఱి చేర్పఁబడినది ౪ ముగిసినది, సమాప్తము ౫ కడచినది, జరిగినది ౬ తనిసినది, తృప్తము, అపేక్షాశూన్యము ౭ శక్తికలది, పటువైనది ౮ తిరుగఁబడినది, సారింపఁబడినది (విల్లు మొ) ౯ చక్కఁగా ప్రోఁగునది —వి అ న ౧ వింటినారిని చెవిదాఁక తిగుచుట, ౨ (వైదిక) జలము వి అ పుం ౧ నాగభేదము ౨ దేవగంధర్వభేదము

పూర్ణముఁడు సం వి స పుం =పూర్ణమసుఁడు

పూర్ణయోగము సం వి అ పుం బాహుయుద్ధభేదము

శ్లో తృణాపీడం యథాకామం పూర్ణయోగం సముష్టికం, ఏవమాదీని యుద్ధాని (వా చ)

పూర్ణవైనాశికుఁడు సం వి అ పుం సర్వము శూన్య మని వాదించుబౌద్ధులలో నొకజాతి వాఁడు

పూర్ణహోమము సం వి అ పుం పూర్ణాహుతి, హోమసమాప్తియందు హోమద్రవ్యమును వేల్చుట

పూర్ణాంకము సం వి అ పుం (గణిత) నిండు అంకె (వ్యతి భిన్నాంకము) ఉదా ఒకటి రెండు మొ

పూర్ణానందుఁడు సం వి అ పుం పరమాత్మ

పూర్ణానకము సం వి అ న ౧ పటహము, తప్పెట ౨ భేరీపటహధ్వని ౩ చంద్రకిరణము ౪ వివాహోద్యుత్సవములందు కట్నమునకై నూతనవస్త్రములు పండ్లు మొదలగువవి నించినపల్లెము, పుత్రజన్మాదులందు బంధువులు లోనగువారు ఇంటియజమానునినుండి వస్త్రాభరణాదులను సంతోషముచే దోఁచుకొనుట, దోఁపు, పూర్ణపాత్రము ౫ పాత్రము (విల్యమ్సు)

పూర్ణామృత సం వి ఆ స్త్రీ చంద్రునిషోడశకళ (విల్యమ్సు)

పూర్ణాయువు సం వి స పుం —శతాయుష్కుఁడు అగు మనుజుఁడు —న శతవర్షపరిమితమగు జీవనకాలము

పూర్ణాలకము సం వి అ న =పూర్ణానకము (వాచ, కల్ప)

పూర్ణావతారము సం వి అ పుం ౧ నృసింహావతారము ౨ శ్రీరామావతారము ౩ శ్రీకృష్ణావతారము

పూర్ణాహుతి. సం. వి. ఇ. స్త్రీ. పూర్ణహోమము.

పూర్ణి. సం. వి. ఇ. స్త్రీ. ౧ పూర్తి ౨. పూర్ణిమ ౩. సముద్రపుపోటు (వై. ని.)

పూర్ణిక. సం. వి. అ. స్త్రీ ౧ నాసాచ్ఛిన్న యనెడిపక్షి (త్రి. ని.) ౨. పూర్ణిమ (వై. ని.)

పూర్ణిమ. సం. వి. అ. స్త్రీ పౌర్ణమాసి, పున్నమ

పూర్ణీభవించు. సం. అ. క్రి. నిండు, పూర్ణమగు. సీ. భువనభోంతరములఁ బూర్ణీభవించుతమంబుల నుచ్చాటనంబు చేసి అని ౩ ౧౮

పూర్ణోపమ. సం. వి. అ. స్త్రీ. ఉపమానము, ఉపమేయము, సాధారణధర్మము, ఉపమావాచకము అనెడు నాలు గంగములును గల ఉపమాలంకారము (వ్యతి. లుప్తోపమ)

పూర్తము. సం. వి. (అ. ఆ. అ.) ౧ పూరితము నింపఁబడినది, నిండినది ౨. ఛన్నము, కప్పఁబడినది. ౩ పాలితము, పాలింపఁబడినది —వి. అ. న. ౧ పాలనము, నెఱవేర్చుట ౨. పోషణము ౩. దానము ౪ ఖాతాదికర్మము (నూతిని బావిని చెఱువును త్రవ్వించుట, గుడికట్టించుట, తోఁట నేర్పఱచుట, అన్నము పెట్టుట.—ఇది 'ఇష్ట' శబ్దముతో కూడియే తఱచు ప్రయోగింపఁబడును చూ: ఇష్టాపూర్తము)

పూర్తి. సం. వి. ఇ. స్త్రీ. ౧ నించుట, పూరణము ౨ నెఱవేర్చుట, ముగించుట ౩ తృప్తి, తనివి ౪ (జ్యోతి) గుణించుట ౫. విరాళమిచ్చుట, పారితోషికము
విణ. (న్. నీ. న్.) పూరింపఁబడినది.

పూర్ద్వారము. సం. వి. ర. స్త్రీ, అ. న. పట్టణపువాకిలి, గవను

పూర్నము. వి. (సం. పూర్ణం, క. పూర్ణ) పప్పు బెల్లము మున్నగునవి కలిపి బూరెలు మొదలగు భక్ష్యములలోఁ బెట్టి వండెడు పదార్థవిశేషము. (శ. ర.)

పూర్యము. సం. విణ. (అ. ఆ. అ.) ౧ పూరింపఁదగినది ౨ పాలింపఁదగినది, పోషింపఁదగినది

పూర్వ. సం. వి. ఆ. స్త్రీ. తూర్పు, తొలిదిక్కు

పూర్వంగముఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ముందు నడుచువాఁడు, అగ్రగామి

పూర్వకర్మము. సం. వి. న్. న. ౧ పూర్వము చేసిన కర్మము ౨ మొదటఁ జేయఁదగుపని ౩ పూర్వజన్మమునఁ జేసినపుణ్యపాపకర్మము ౪ సన్నాహకార్యము, ఆరంభకార్యము

పూర్వకాయము. సం. వి. అ. పుం. మృగాదుల దేహముయొక్క ముందటిభాగము ౨ మనుష్యాదుల మొండెము

పూర్వకృతము. సం. విణ. (అ. ఆ. అ.) పూర్వము చేయఁబడినది. వి. అ. న. పూర్వజన్మమునఁ జేసినకర్మము

పూర్వకోటి. సం. వి. ఇ. స్త్రీ. పూర్వపక్షము, విప్రతిపత్తియందుఁ బూర్వోపాత్తి మగువిషయము.

పూర్వగంగ. సం. వి. ఆ. స్త్రీ. నర్మదానది (కల్ప.)

పూర్వచిత్తి. సం. వి. ఇ. స్త్రీ. ఒక యప్సరస.

పూర్వచోదితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧ పూర్వోక్తము. ౨ పూర్వోపాత్తము (ఆక్షేపాది.)

పూర్వజ. సం. వి. ఆ. స్త్రీ. అక్క, జ్యేష్ఠభగిని.

పూర్వజన్మము. సం. వి. న్. న. మునుపటి పుట్టుక

పూర్వజము. సం. విణ. (అ ఆ అ) ౧. ముందు పుట్టినది, మొదటఁ బుట్టినది. ౨. తొల్లింటిది, ప్రాచీనము. ౩. తూర్పుది.

పూర్వజాతి. సం. వి ఇ స్త్రీ పూర్వజన్మము.

పూర్వజుఁడు. సం వి అ పుం ౧. అన్న ౨. పెద్దభార్యకొడుకు ౩ పూర్వుఁడు (తాత మెం) ౪ బ పితరులు, చంద్రలోకమందలి దివ్యపితృగణము ౫. ప్రజానిష్పాదకు లగు పూర్వులు. (ప్రజాపత్యాదులు.)

పూర్వజ్ఞానము. సం వి అ న పూర్వజన్మమును గుఱించినజ్ఞానము

పూర్వతనము. సం విణ. (అ ఈ అ) పురాతనము, మునుపటిది,

పూర్వదక్షిణ. సం. వి. ఆ స్త్రీ ఆగ్నేయదిక్కు

పూర్వదిక్కు. సం వి శ్ స్త్రీ తూర్పుదిక్కు.

పూర్వదిక్పతి. సం. వి. ఇ పుం ఇంద్రుఁడు

పూర్వదిగ్బలము, సం. వి అ న. సూర్యాది గ్రహముల కాలభేదము

పూర్వదిగ్వదనము. సం. వి. అ. న మేషసింహధనూరాశిత్రయము. (వాచ)

పూర్వదినము. సం. వి అ. న ౧ పూర్వాహ్ణము ౨. ముందటిరోజు, గతదినము

పూర్వదిశ్యము సం. విణ. (అ. ఆ. అ.) తూర్పుదిక్కుది, తూర్పువైపుగా నుండునది.

పూర్వదిష్టము. సం విణ. (అ. ఆ. అ) పూర్వభాగ్యానుగుణముగాఁ గలిగినది. (సుఖదుఃఖాది) ౨ పూర్వవిహితము.

పూర్వదేవత. సం. వి ఆ స్త్రీ. (బ) (అనాదిగా దేవభావము గల) పితరులు

శ్లో. అక్రోధనాః శౌచపరాః సతతం బ్రహ్మ
చారిణః, న్యస్తశస్త్రామహాభాగాః పితరః
పూర్వదేవతాః॥ మను 3 ౧౯౨.

పూర్వదేవుఁడు సం వి అ పుం ౧ తొలివేల్పు, అసురుఁడు ౨ (ద్వి) నరనారాయణులు.

పూర్వదేశము, సం వి అ పుం. జంబూద్వీపమునందుఁ బూర్వభాగము, తూర్పుదేశము.

పూర్వపక్షము. సం వి అ పుం. ౧ శుక్లపక్షము ౨ ముందటిభాగము, ముందటిప్రక్క ౩ శాస్త్రీయ సంశయమును నిరసించుకొఱకుఁ బ్రశ్నించు ఫక్కికా, సిద్ధాంతమునకు విరుద్ధ మగు కోటి. ౪ (విషయి విషయము పూర్వపక్షము ఉత్తరము అనెడి) అధికరణమునందు మూఁడవ యవయవము ౫ (వ్యవహారమందు) ప్రతిజ్ఞ యనెడి ప్రథమావయవము (ఇదియే వాదియొక్క వాదము పూర్వవాదము) ౬. ధర్మాధికరణ ప్రాప్త మగువ్యాజ్యము

పూర్వపదము. సం. వి అ న ౧ సమాసమందుఁ గాని వాక్యమందుఁగాని పూర్వావయవమగు పదము ౨ పూర్వస్థానము

పూర్వపర్వతము. సం. వి. అ పుం తూర్పుకొండ, ఉదయాచలము

పూర్వపాలి, సం వి. న్. పుం. ఇంద్రుఁడు.

పూర్వపితామహుఁడు. సం వి. అ పుం. ప్రపితామహుఁడు, ముత్తాత.

పూర్వపీఠిక సం వి అ స్త్రీ కథాసంగ్రహము యొక్క అవతరణికాభేదము

పూర్వపురుషుఁడు సం వి అ పుం ౧ బ్రహ్మ ౨ పిత, పితామహుఁడు, ప్రపితామహుఁడు ౩ వంశమునందలి పూర్వుఁడు

పూర్వఫల్గుని సం వి ఈ స్త్రీ ఒకనక్షత్రము (చూ నక్షత్రము)

పూర్వఫల్గునీభవుఁడు సం వి అ పుం బృహస్పతి (వాచ)

పూర్వభ(భా)ద్రపద సం వి అ స్త్రీ ఒకనక్షత్రము (వాచ)

పూర్వభాగము సం వి అ పుం ౧ ముందటిభాగము ౨ మీఁదిభాగము

పూర్వభావము సం వి అ పుం ౧ పూర్వవర్తిత్వము, కారణత్వము ౨ పూర్వమైనదిగా నుండుట, పూర్వత్వము ౩ పూర్వవర్తి యగు భావము, పూర్వముగ నునికి (ఇది పదార్థము యొక్క ధర్మభేదము) ౪ (అలం) శృంగారరసము యొక్క పూర్వరాగమునాఁటి భావవిశేషము (చూ పూర్వరాగము)

పూర్వభావి సం విణ (స నీ స) పూర్వవర్తి, ముందున్నట్టిది (పదార్థమాత్ర) వి స పుం కారణము

పూర్వమీమాంస సం వి అ స్త్రీ మీమాంస (వేదమందు కర్మభాగమునకు సంబంధించిన యొకదర్శనము)
(వ్యతి ఉత్తరమీమాంస-వేదాంతము)

పూర్వము సం విణ (అ ఆ అ) ౧ మొదటి, ఆద్యము ౨ ముందటిది (వ్యతి 'పశ్చాత్' వెనుకటిది) ౩ ముందటికాలమునది, మునుపటిది (వ్యతి ఉత్తరము-పిమ్మటిది) ౪ మొదటిదిక్కుది, తూర్పుది (వ్యతి పశ్చిమము) ౫ తొంటిది, తొల్లింటిది, పురాతనము వి అ న పూర్వభాగము, ముందటిప్రక్క

పూర్వరంగము సం వి అ పుం నాట్యవస్తువునకు ముందు రంగవిఘ్నోపశాంతికై కుశీలవాదులు చేయు నాందీపాఠాది

పూర్వరాగము సం వి అ పుం నాయికానాయకులకుఁ బరస్పరమేళనమునకు ముందు కలిగెడి యనురాగవిశేషము, శ్రవణమువలనఁ గాని దర్శనమువలనఁగాని పరస్పరము వృద్ధిఁ బొందిన యనురాగముగల నాయికానాయకులకు అయోగమునందుఁ గలిగెడి దశావిశేషము (చూ కుసుంభరాగము, నాలవయర్థము)

పూర్వరాత్రము సం వి అ పుం రాత్రి యొక్క పూర్వభాగము, ముందటిదినమురాత్రి (శ ర)

పూర్వరూపము సం వి అ న ౧ రోగోత్పత్తికి ముందు సూచకమగు అవ్యక్త ౨ రోగము కలుగఁబోవుటను సూచించు చిహ్నము ౩ (వ్యాకరణ) సంధి చేయునపుడు పూర్వపర స్థానముల కాదేశముగా వచ్చు మొదటివర్ణము (వ్యతి పరరూపము) ౪ అర్థాలంకారభేదము (ఇం దొక్కటి కటాలునఁ బూర్వరూపము నొందినట్లు వర్ణింపఁబడును)

క తనరారు పూర్వరూపము, పునరాత్మగుణాప్తి
రైనఁ బురహరకంఠాంకునిలిప్తుఁడయ్యె నీయ
కమున శుభ్రశరీరుఁ డయ్యె భుజగేంద్రుఁ డనఁగ
ఆంధ్రచంద్రా ౧౨౬

పూర్వవర్తి సం విణ (స నీ స) ౧ ముందుండునట్టిది, మునుపటిది ౨ అన్యథా

సిద్ధి కొఱకై మునుపు వర్తించునట్టిది (కారణము)

పూర్వవాదము సం వి అ పుం (వ్యవ) వాదియొక్క వాదము (ఇది వ్యాజ్యముయొక్క ఆరంభావస్థలోనిది)

పూర్వవాది సం వి ఇ పుం (వ్యవ) వాది, వ్యాజ్యగాఁడు

పూర్వవృత్తము సం వి అ న ౧ (ప్రాచీనమగువృత్తము) ఇతిహాసము ౨ పూర్వపు నడవడి

పూర్వశైలము సం వి అ పుం ఉదయపర్వతము

పూర్వసంధ్య సం వి ఆ స్త్రీ తొలిసంజ

పూర్వసరము సం విశే (అ ఈ అ) ముందఱ పోవునది, అగ్రేసరము

పూర్వసాహసము సం వి అ పుం మూఁడు విధములుగల దండుగులలో మొదటిది (విల్యమ్సు)

పూర్వాగ్ని సం వి ఇ పుం గృహస్థాగ్ని, గార్హపత్యము, ఆవసథ్యము

పూర్వార్జితము సం విశే (అ ఆ అ) పూర్వకర్మములచే గడింపఁబడినది, పూర్వులచే నార్జింపఁబడినది వి అ న పైతృకధనము, తండ్రితాతలసొత్తు

పూర్వార్ధము సం వి అ పుం న, ౧ (గ్రంథాదులయొక్క) మొదటిసగము ౨ దేహాదులయొక్క క్రిందుభాగము ౩ తూర్పువైపునఁగల భాగము

పూర్వాషాఢ సం వి ఆ స్త్రీ ఒకనక్షత్రము

పూర్వానుయోగము సం వి అ పుం దృష్టిపాదభేదము (వాచ)

పూర్వాహ్ణ(హ్ణా)తనము సం విశే (అ ఈ అ) పూర్వాహ్ణమున జనించినది

పూర్వాహ్ణము సం వి అ పుం పగటియొక్క పూర్వభాగము, రేఁబగలు

పూర్వుఁడు సం వి అ పుం తొంటివాఁడు తండ్రి తాత ముత్తాత లు

పూర్వోత్తర సం వి ఆ స్త్రీ ఈశాన్యదిక్కు

పూఱే(రే)కు వి (పూవు+రేకు) పుష్పదళము

సీ. నిగిడి పూఱేకు లాగునఁ గత్తిరించినగడ్డంబు
గానఁ బొమ్ముఁ గమ్మిరింప (శైవ ౭ ౯౩)

రగడ కన్నులు గెదఁగి పూఱేకుఁ గలికాభరమున
దురుమును మణికర్ణిక కాశీ ౬ ౧౭౫

(బ) ధాన్యవిశేషము (శ ర, బ్రౌ)

పూలకము సం — ౧ పూలము పీలుదుల యున్నతభాగము (వై ని)

పూలగడ్డి వి (√పూ) తృణవిశేషము, ఒకవిధమైనగడ్డి

గీ. పుల్లు పూ రూఁచయును బూద పూలగడ్డి,
కదురు తుంగాకు తుంగలు కలయ విడిచి
హంస ౫ ౭౮

పూలగురివెంద వి (√పూ) వాసంతి (శ ర)

పూలపొట్లము వి (√పూ) ౧ ఆకులు మున్నగువానిలోఁ బూవులుంచి కట్టిన పొట్లము ౨ పూవుబుత్తి, పుష్పమాలావిశేషము

సీ. పువ్వుబుత్తి, పూలపొట్లము నాఁగ మాల్య
గ్రంథియగు ఆం భా ౨ ౧౭౩

౩ దీపావళినాఁడు పిల్లలు చక్రాకారముగ పువ్వులు రాలునట్లు త్రిప్పెడు ఒకవిధమగు బాణసంచు

(వ్యవ) ఈయేఁడు పిల్లలకు పూలపొట్లములు కట్టితిమి మఱి యేవస్తువులు కొనలేదు

పూలమట్ట వి (త పూమట్టై) మత్స్యవిశేషము (శ ర)

పూలము సం వి అ పుం గడ్డికట్ట, తృణాది స్తూపము ౨ ధాన్యతృణాదిముష్టి

పూలముడుపు వి (√పూ) గర్భిణికి చేయించెడు పుష్పధారణము (శ ర)

పూలాసము సం విణ (అ ఈ అ) గడ్డిలోనగువానికట్టను విడుల్చునది, తృణాదిస్తూపవిశ్లేషము

పూలి వి (క పూలి) ఒకానొకచిన్నచెట్టు (శ ర)

సీ ల్లగించెన పూలి తెల్లగించెన యుత్తరేను
గుబ్బురి సంబరేను హంస ౪ ౧౦

పూలిక సం వి అ స్త్రీ పూపభేదము (పోళి)

పూవత్తి వి (పూవు+వత్తి)—పూవులురాలు వత్తి ఒకవిధమైన బాణసంచు, కాకరవత్తి (శ ర)

పూవింటిజేజే వి (పూవు+విల్లు+జేజే) మన్మథుఁడు

శా ఏణీమాణవకాక్షి యాచెంతపూఁ, బోణుల్ వేడుక నాడిగంబు నలుపన్ బూవింటి
జేజేకడన్, బ్రాణాచారము వద్దరీతి విరి
కయ్యంబేరి పై బ్రాన్పరన్
కృ శకుం ౨ ౧౨౧

పూవింటిజోదు వి (పూవు+విల్లు+జోదు) మన్మథుఁడు

గీ చెక్కుఁజనుదెంచె నపుడు పూవింటిజోదు
చంద్రికా ౨ ౫౪

పూవింటివాఁడు వి (పూవు+విల్లు+వాఁడు) మన్మథుఁడు (శ ర)

పూ(ల)విలుకాఁడు వి (పూవు + విలు + కాఁడు) మన్మథుఁడు

సీ చని చూడఁగల్గినఁ జాలుఁ జేయును నవ్వు
కానిగాఁ బూవిలుకానినైన
యయా ౧ ౧౩

గీ ఏను ఘనుఁడనే మఱిమాటలేల లీల, పూల
విలుకానికేలి నన్నేలు బాల
చెన్న ౨ ౨౫౩

ఇట్లే పూవిలువాఁడు

మ త్తకోకిల వచ్చి యచ్చపలాక్షి పూవిలువాని
తూపుల వేఁగుచున్ ఇందు ౩ ౯౧

పూవిలుతు(ల్తు)ఁడు వి (√పూవు) పుష్పధన్వుఁడు, మన్మథుఁడు

చ పూవిలుతునిదేహయష్టిఁ బ్రభవింపఁగఁ
జేయ సమర్థమైన శైవ ౨ ౯౫

చ పూవిలుతునిదండగంబు దగకే సహి
యింపఁగ నీకు నిత్తికన్
దశ ౩ ౪౭

సీ అరవిరయకే నిప్పు లగుచేని నింతకుఁ బూవిల్తు
నఱచేయి పొక్కకున్న
రాజ చ ౩ ౧౧౧

క (కన్నులు) కమ్ములఁ బూవిల్తునిగ్రొత్త
మ్ములఁ జేరికిని, గొనక యడకించుఁగడున్
యయా ౪ ౩౭

ఇట్లే పూవులవిలుతుఁడు

సీ. కందర్పకారదండి కత్తలానివజీరుఁ దలరు
విల్కాఁడు పూవులవిలుకాఁడు గీ. నాఁగ
మదనాఖ్య లగు ఆం భా ౧ ౪౫

పూవిల్లు వి రూ (పూ+విల్లు) ౧ పుష్పధనువు, పుష్పచాపము

సీ. పుష్పచాపంబును బుష్పగేహంబును బూవిల్లు
నాఁగను బొదలుచుండు
ఆం భా ౩ ౫౭

కా. పూవింట న్నిషధాధినాథు గెలువం
బూనంగ రాకుండుటన్ (నైష ౨ ౯౬)

౨ (పూవు+ఇల్లు) పుష్పగృహము, పూలయిల్లు ఆం భా ౩ ౫౭

పూవు వి (√ పూచే సం పుష్పం) ౧ విరి, పుష్పము

క. పూవో పూవో యని చేసే వినఁ గందు
వని రోయెరిల్లెడు నా మైకీవంబు నిలుచునే
విను,బోవిడిచి మహోగ్రదుర్గముల పాల్ప
డఁగాన్ కు సం ౬ ౬౬౯

గీ. కైకొనుము దీని నని యిచ్చె నాకవనిత,
పూర్ణచంద్రనిభాస్యకు పూవుదండ
నైష ౩ ౧౨౦

గీ. పూవులు ననలు విరులు, పువ్వు లలరులు నా
మంబు లగు సాం ని ఘ ౫౭

౨ కాల్చిన కాఁకరవత్తి లోనగువానినుండి పుష్పాకృతిగఁ బడు అగ్నికణము (క ర)

(వ్యవ) మేము కట్టిన కాఁకరపూవత్తులకు మంచి పూవులు పడినవి

౩ కంటిలోఁ బుట్టుపువ్వు, నేత్రరోగవిశేషము

(వ్యవ) వారిపిల్లకు కంటిలో పూవువేసినది

౪ సొగసు, అందము

సీ. పూవు నా సొగసును బువ్వు మెప్పు
ఆం భా ౩ ౪౭

పూవుగట్టు=పుష్పపర్వతము.

సీ. విరులు నిలిచి, పూవుగట్టున గందవోడి
కోఁకఁ బరిమళభరితమై మెలయ
రామా ౭ ౧౪౪

పూవుఁదీవ(ఁగ) వి (పూవు+తీవ) పూవులు కలతీఁగ

కా. పూవుందీవల నొప్పు నొక్కభవనంబు
న్గారుడోత్కీర్ణమున్ మను చ ౨ ౨౨

పూవుఁదూపులజోదు వి (√ పూవు) మన్మథుఁడు

శా. హస్తం బుద్ధతిం జాచి కే, పూవుందూపుల
జోదు పుచ్చుకొనియెం బుండ్రేక్షుకోదండ
ముల్ నైష ౧ ౪౪

పూవుఁదేనియ(ఁనె) వి (పూవు+తేనియ) పుష్పరసము, మకరందము

ఉ. కొమ్మని పూవుఁదేనియలు కూరిమి నాకొస
లిచ్చి నీలా ౧ ౪

పూవుఁదేరు వి (పూవు+తేరు) పుష్పనిర్మితమైనరథము

గీ. వసంతుండు సూతుఁడై పూవుఁదేర,నరయఁ
గుసుమాయుధంబులు నిలిచి తెచ్చె (నిలి
తెచ్చి ముద్రి పా) కు సం ౪ ౪౩౯

పూవుఁబోఁడి =పూఁబోఁడి, పువ్వుఁబోఁడి, పువుఁబోఁడి వి (√ పూవు) పువ్వువలె మనోజ్ఞరైనస్త్రీ, స్త్రీ

గీ. కాఁపుఁబూవుఁబోఁడి క్రీడా ౧ ౩౪

కా. పూవుంబోఁడులు తేర విప్రవిధవల్
క్రీడా ౧౬౯

క. పూవుంబోఁడుల మాపుర,లో విధవిహార
సంగతులఁ దప్పరుఁడై (మనుచ ౬ ౬౧)

పూవుబెత్తు వి (పూవు+ఎత్తు) ఒకవిధమగు పూలదండ, పుష్పమాలావిశేషము

గీ కోఁటి గట్టిన చెంగల్వపూవుబెత్తుఁ, దరుపరిణ
తోరుకదళమంజరియుఁ గొనుఁడు
ఆము ౫ ౯౧

సీ కొలనవి యీరైదుగ్రొమ్ముడులఁ జాగపుఁ
జెట్లపూవుబెత్తులు గ్రొత్తకావు లీన
అచ్చ రా సుం ౧౧

పూవుటాయి వి (పూవు+టాయి) పుష్పాకారముగ నుండుటాయి పానవట్టము, లింగపీఠము

ద్వి పూవుటా వద నూకి పోవులింగములు, కావి
నదృశ్య మైన పటుచులింగములు
బస పు ౮ ౩౮౭ పం

(పూటాయి ప్రాఁతప్రతి పా)

పూషభాష. సం వి అ స్త్రీ ఇంద్రవగరి (వాచ)

పూష(క)ము సం వి అ పుం బ్రహ్మదారు వృక్షము

పూషాత్మజుఁడు సం వి అ పుం ౧ మేఘుఁడు ౨ ఇంద్రుఁడు

పూష(ణుఁడు) సం వి న్ పుం ద్వాదశాదిత్యులలో నొకఁడు

గీ భూతములు దీర్ఘమాడు నేఁ జొక చివర, పూష
మకరస్థుఁడైనయప్పుడు ప్రయాగ
కాశీ ౩ ౯౨

పూస. వి ౧ (గాజు, లోహములు, తులసి, రుద్రాక్షము, మొదలగువాని) చిన్నపూస, గుళిక

ఉదా.—గాజుపూస, బంగారుపూస, తులసిపూస, గురివిందపూస మొ

శా వేం, గ్గాజుంబూసలు సందులేక కదియ
గ్గాయంబులకా చేసినకా
అచ్చ. రా యు ౫౦౩

౨ సచ్ఛిద్రమణి (మణి అని క ర)

గీ మానికము రతన మనంగ మణి చెలంగు,
నదియు సచ్ఛిద్ర మైనఁ బూ సనఁ దనర్చు
ఆం భా ౨ ౨౮౭

౩ ప్రేలుమున్నగువానికిలు,శరీరమునందు చిన్న బుడిపివలె నుండు ఎముక

సీ చిటిప్రేలిపూసపై ఘటియిల్లు పెదపట్టు
చిమ్ములనురియడా ల్మమ్మరముగ
ఆము ౬ ౭౦

౪ ముద్ద (చూ వెన్నపూస)

పుట్టనిబిడ్డలకు పూసలు గట్టుట—ఇంకను సంభవింపనిదానిని జరిగినట్లే భావించి తత్సంబంధమైనకృత్యములు సలుపుట

ఉ ధరిత్రిలోపలన్, పుట్టనియట్టిబిడ్డలకుఁ
బూసలు గట్టుదు రమ్మలక్క చేసట్టిన
నుండుదాన నతికోపనుఁ డింటిగృహస్థు
రోగిణీ అహల్యా ౩ ౫౪

పూసలలో(ని)దారము = (దారములోనిదారము అన్నిపూసలను అంటిపట్టుకొని యుండునట్లు) అందఱితోను గలసి మెలసి యుండుట

క తిలలోపల నూలుక పూ,సలలో దారంబు
పాలఁజల్లిన నీరుం,బలె వెలియెఱుఁగక మన
ములు,గలసి యభేదమునఁ గాఁపురకద వల
దుండెడా పాండు ౩ ౫౯

సీ సకలబంధులకుఁ బూసలలోనిదారంబువలె
సరాగంబున మెలఁగుమమ్మ
పరాహ ౨ ౧౨౪

పూసగ్రుచ్చినరీతిగా = వరుసగా, సక్రమముగా

గీ తవదువృత్తాంత మంతయు ననుపుపదేఁగఁ,
బూసగ్రుచ్చినరీతిఁ జెప్పుటయు నపుడు
తపతీ ౩ ౬౩

ఇట్లే. పూసగ్రుచ్చినగతిగా, (భంగిన్)

క కొమ్మలఁ గాల్గొం బిండిగఁ, గ్రుమ్మి మగిడి పోయి పూసగ్రుచ్చినగతి ముగా, తమ్ముం బనిచినగోవుల,కమ్మునితెఱఁ గెల్లఁ జెప్పి పూర్ణ మొనర్చెన్
భార అను ౩ ౪౯

క అని యుపాధ్యాయులొత్తుఁడు, దనఁ జేపట్టినది మొదలు దా నచటికి వచ్చినయది తుదయుం గా దొగ,గాని యన్నియుఁ జెప్పెఁ బూస గ్రుచ్చినభంగిన్
భోజరా ౫ ౧౩౩

జ పూసకజ్జము, పూసకట్టు, పూసకామంచి, పూసద్రాడు, పూసనాను, పూసబొట్టు, పూసయెమ్మెక, పూసలగురివెంద, పూసలవాఁడు

పూసకజ్జము వి (√ పూస) మనోహరము, భక్ష్యవిశేషము (శ ర)

పూసకట్టు అ క్రి (√ పూస) చిన్నచిన్న పూసలుగా చేర్పడు

(వ్యవ) చేయి మంచిదిగనుక పేరుకొని చక్కఁగాఁ బూసకట్టినది

పూసకామంచి వి (√పూస) తృణవిశేషము (శ ర)

పూసజ్జ వి (పూవు+సజ్జ) పూవు లుంచెడు అల్లికబుట్ట

ద్వి గట్టిగా మాలిక ల్గట్టి పూసజ్జఁ,బెట్టి యావేళ నర్పించెద ననుచు
ద్వి పరమ ౫ ౩౮౧ పా

పూసద్రాడు వి (పూస+త్రాడు) (పశువులకు మెడనుగట్టు) కొలికిముడి గలత్రాడు

గీ పూసద్రాడు దుయ్యనలేదుపాలఁతి మెడకుఁ, బెరుపుఁ బా లింట నేడ్చినబిడ్డకైన, మిడుకలే దల్లదానను జెడిరి మొల్లఁ,బోయుతిమి ప్రాలు గలపట్టి పుట్టఁబట్టి
హరి పూ ౫ ౨౧౯

పూసనాను. వి (పూస+నాను²) కంఠాభరణ విశేషము

గీ కమ్మతీఁగ, పొగడము పూస నాన్కొట్టు బవిరపడగ, చుక్కబొట్టను బటిపాటిసొమ్ము గలిగి, కాఁపురముసేయు నప్పటఁ గాఁపు కొడుకు
హం పంచ ౪ ౪౧౬ (శ ర పా)

పూసబొట్టు వి (పూస+బొట్టు —మణులతో చేర్పరచినబొట్టు) పాపటబొట్టు, చేర్చుక్క

గీ రాగినగలు సదాచారరతియు దేవపూజ నిత్యాన్నదానంబుఁ బూసబొట్టు,చిరుత జల్లినకులసమ్మ చిన్నతిక్కు,గలిగి శిఖపట్టు సాతని కాఁపురంబు
శుక ౨ ౧౪౫, ౪౦౬

పూసయెమ (మ్మె)క వి (పూస + ఎముక) వెన్నెముక, వెన్నుపూస, కశేరుక

సీ అదరియుండుఁ గశేరుకాహ్వయంబుగను గ్రోశముక యంచనఁ బూసయెముక యనఁగ
అం భా ౨ ౧౭౩

సీ చేదోయి పుటుచరౌ చెవులు విల్వంక లై పూసయెమ్మెకములు బొందుకట్ట
కాశీ ౬ ౪౧ (చి ని పా) (పూస యెమ్మెక ముద్రి పా)

పూసరి వి (పూవు+సరి) పుష్పమాలిక

సీ సత్య కీల్జడకుఁ బూసరులు చుట్టి
ఉ రా ౧ ౪౪

పూసలగురివెంద వి (√పూస) (పూసలవలె నుండుగింజలుగల గురివెంద) గురువెంద, గుంజ ‡ (శ ర)

పూసలవాఁడు విణ (√పూస) రత్నములను పొసఁగట్టువాఁడు, మణికారుఁడు

సీ పొసలవాఁడు పూసలవాఁ డనంగను మణికారసంజ్ఞ రౌ మనుచు నుండు
అం భా ౨. ౨౯౯.

పూసికొను స క్రి (√పూయు) మీఁదఁబెట్టుకొను, (పైని) వైచికొను

క తనవానిచేయు కార్యంబున కడ్డము సొచ్చి చేరువన మెలఁగుచుఁ దానును బయిఁబూసికొనుటఁ దన్నమును మెలఁగిన మెలఁకువకును ముప్పుగఁ బిదపన్
భార విరా ౧ ౧౭౪

పూసిగొండి విణ (√పూయు) తనకు లేని సంబంధము కలిగించుకొనువాఁడు, అనావశ్యకముగా నితరులకార్యము తనపైని వైచుకొనువాఁడు చూ పూసిగొండితనము

పూసిగొండితనము వి (√పూసిగొండి) తనకు లేని సంబంధము కల్పించుకొని వ్యవహరించుట

సీ పూసిగొండితనానఁ బోయి యెవ్వరికైన గొడవలు గావించు కొండెగాఁడు గీ వారదుఁడు
వరాహ ౯ ౨౮

పృ

పృక్క సం వి ఆ స్త్రీ పిక్క † శాకవిశేషము (వాచ)

పృక్తము సం విణ (అ ఆ అ) ౧ కూడుకొన్నది, మిళితము ౨ సంబంధించినది ౩ నిండినది వి అ న ధనము

పృక్తి సం వి ఇ స్త్రీ స్పర్శము, తాఁకుడు

పృక్థము సం వి అ న ధనము, విత్తము (వై ని)

పృక్షము సం వి అ పుం ౧ అన్నము ౨ యుద్ధము ౩ వేగము (వై ని)

పృచ్ఛ సం వి ఆ స్త్రీ ప్రశ్నము, అడుగుట

పృచ్ఛకుఁడు సం విణ (అ చ్ఛికా అ ప్రశ్నించువాఁడు, అడుగువాఁడు

పృచ్ఛనము సం వి అ న అడుగుట, ప్రశ్నించుట

పృచ్ఛించు సం స క్రి అడుగు, ప్రశ్నించు (శ ర)

పృచ్ఛ్యము సం విణ (అ ఆ అ) అడుగఁదగినది జిజ్ఞాస్యము

పృతన సం వి ఆ స్త్రీ ౧ సేన ౨ సేనావిశేషము (౨౪౩ రథములును అన్నియేనుఁగులును ౭౨౯ గుఱ్ఱములును వేయిని న్నూట పదునేవురు కాల్బురను గలది)

పృతనాషాట్టు సం వి హ పుం ఇంద్రుఁడు (రూ పృతనాసాహుఁడు)

పృథ సం వి ఆ స్త్రీ కుంతి, పాండురాజు భార్య

పృథక్ సం అవ్య ౧ వేఱయిన, భిన్నము ౨ వేఱుగా, లేకుండ, విడిచి, కాక (వినార్థకము) దీనికి తెనుఁగునవ్యస్తప్రయోగము కన్పడదు)

పృథక్కరణము సం వి అ న వేఱుసేయుట, వేఱుపఱుచుట, విశేషించుట ౨ వేఱువేఱు విభజించుట

పృథక్త్వచ సం వి ఆ స్త్రీ మూర్వాచాగ †

పృథక్పర్ణి సం వి ఈ స్త్రీ పృశ్నిపర్ణి, కోలపొన్న †

పృథగాత్మత సం వి ఆ స్త్రీ ౧ వేఱు వేఱుగా నుండుట ౨ భేదము, వేఱిమి ౩ విశేషము

పృథగాత్మిక సం వి ఆ స్త్రీ వ్యక్తి

పృథగ్జనుఁడు సం విణ (అ ఆ అ) ౧ నీచుఁడు ౨ మూర్ఖుఁడు ౩ పాపి (శ ర)

పృథగ్బీజము సం వి అ పుం భల్లాతకవ, జీడి ‡

పృథాజము సం వి అ పుం అర్జునవృక్షవ ఏఱుమద్ది ‡

పృథాజుఁడు సం వి అ పుం కుంతికొడుకు (ధర్మరాజాది)

పృథిక సం వి ఆ స్త్రీ శతపది, పిల్లితేగ ‡

పృథివి. సం వి ఈ స్త్రీ ౧ భూమి, ౨ ఆకాశము (శే ని)

పృథివీక్షిత్తు సం వి త్ పుం రాజు

పృథివీపతి సం వి ఇ పుం ౧ రాజు ౨ యముఁడు ౩ ఋషభ మనెడిరోషధి ‡ ౪ అంగారకుఁడు, ౫ శాళి ‡ (శే ని)

పృథివీరుహము సం వి అ పుం చెట్టు

పృథుక సం వి ఆ స్త్రీ ౧ హింగుపత్రి ‡ ౨ స్త్రీశిశువు, ఆఁడుపిల్ల

పృథుకము సం వి అ పుం, న అడుకులు, చిపిటము (ఇది కేవల పుం అని వాచస్పత్యము) పుం పిల్ల, శిశువు

పృథుకోలము సం వి అ పుం రాజబదరము, పెద్దరేఁగు ‡

పృథుచితుఁడు సం వి అ పుం కుండలో ధాన్యము పోసి నిలువచేసికొను గృహస్థు (వై ని)

పృథుచ్ఛదము సం వి అ పుం ౧ హరిదర్భ ‡ ౨ పోఁక ‡ (వై ని)

పృథుపత్త్రము సం వి అ పుం, న ఎఱ్ఱ వెల్లుల్లి, రక్తలశునము

పృథుపలాశిక సం వి ఆ స్త్రీ శఠి, కచోరము ‡

పృథురోమము సం వి న్ పుం మత్స్యము, చేఁప విణ (న్ మ్ని, ఆ, న్, న్) పెద్ద వెండ్రుకలు గలది

పృథురోమయుగ్మము సం వి అ పుం మీనరాశి (విల్యమ్సు)

పృథుల సం వి ఆ స్త్రీ హింగుపత్రి ‡

పృథులము సం విణ (అ ఆ అ) స్థూలమైనది, బలుపు గలది

పృథువు సం విణ (ఉ వ్వీ ఉ ఉ) ౧ విస్తీర్ణము, విరివియైనది ౨ తఱుచయినది ౩ గొప్పది ౪ పెక్కు, అనేకము ౫ నిపుణము, నేర్పుగలది ౬ ముఖ్యము ౭ నానావిధము —వి ఉ పుం ౧ అగ్ని ౨ విష్ణువు ౩ మహాదేవుఁడు, శివుఁడు ౪ ఒకరాజు వేనునికొడుకు ఇతఁడు గోరూపయగు భూమిని పిదికి సస్యాదిఫలములు ప్రజలకుఁ గూర్చెను ౫ సుషవి, నల్లజీలకఱ్ఱ ౬ వానరము, కోఁతి స్త్రీ ౧ త్వక్పర్ణి ౨ హింగుపత్రి ‡ ౩ అహిఫేనము, నల్లమందు

పృథుశాలిక సం వి ఆ స్త్రీ నల్లజీలకఱ్ఱ (వై ని)

పృథుశింబము సం వి అ పుం శ్యోనాక భేదము

పృథుశేఖరము సం వి అ పుం పర్వతము (త్రి ని)

పృథుసూప్యము సం వి అ పుం చిఱుసెనగ, మసూరకము (వై ని)

పృథుస్కంధము సం వి అ పుం అడవిపంది (రాజ ని)

పృథూదరము. సం వి అ పుం మేషము, పొట్టేలు

పృథ్వి. సం వి ఈ స్త్రీ పృథువైనది ౧ పృథుత్వముగల స్త్రీ ౨ భూమి ౩ హింగుపత్రి † ౪ నల్లజీలకఱ్ఱ ౫ పెద్దయేలకి ౬ పునర్నవ, గలిజేరు ౭ (ఛంద) పదియేనక్షరములు పాదమున నుండు వృత్తభేదము

పృథ్వికా. సం వి ఆ స్త్రీ ౧ నల్లజీలకఱ్ఱ, ౨ హింగుపత్రి † (వై ని)

పృథ్వీక సం వి ఆ స్త్రీ ౧ పెద్దయేలకులు ౨ చిన్నయేలకులు ౩ నల్లజీలకఱ్ఱ ౪ హింగుపత్రి †

పృథ్వీకురవకము సం వి అ పుం శ్వేతమందారకము †

పృథ్వీగర్భుఁడు సం వి అ పుం లంబోదరుఁడు, విఘ్నేశ్వరుఁడు

పృథ్వీగృహము సం వి అ న గుహ (విల్యమ్సు)

పృథ్వీజము. సం వి అ పుం చెట్టు
న గడలవణము

పృథ్వీజుఁడు. సం వి అ పుం అంగారకుఁడు, కుజుఁడు

పృథ్వీధరము సం వి అ పుం కొండ, పర్వతము

పృథ్వీపతి. సం వి ఇ పుం =పృథ్వీశుఁడు

పృథ్వీభుజుఁడు సం వి జ్ పుం =పృథ్వీశుఁడు

పృథ్వీశుఁడు సం వి అ పుం రాజు, ఱేఁడు
(ఇట్లే పృథ్వీపాలుఁడు)

పృదాకువు సం వి ఉ పుం ౧ పాము ౨ తేలు ౩ పులి ౪ చిఱుతపులి, చిత్రకము ౫ చెట్టు ౬ ఏనుఁగు ౭ గోత్రకర్త యగు నౌకానాక ఋషి (శే ని)

పృశ్ని(ష్ణి) సం విణ (ఇ) ౧ ఖర్వము, పొట్టి ౨ స్వల్పము, కొంచెపాటిది ౩ చిత్రవర్ణము కలది —వి ఇ పుం అల్పకిరణము, అల్పమగు వెలుఁగు —ఇ స్త్రీ ౧ కిరణము ౨ భూమి ౩ నక్షత్రములతోఁ గూడిన యాకాశము ౪ దేవకియొక్క పూర్వజన్మమందలినామము ౫ మేఘము ౬ పాలు —ఈ స్త్రీ కుంభిక †

పృశ్ని(ష్ణి)క సం వి ఆ స్త్రీ కుంభిక †

పృశ్నిగర్భుఁడు సం వి అ పుం నరనారాయణులలోని నారాయణుఁడు
(ఇట్లే పృశ్నిధరుఁడు, పృశ్నిభద్రుఁడు)

పృశ్నిపర్ణి సం వి ఈ స్త్రీ కోలపొన్న †

పృశ్ని(ష్ణి)శృంగుఁడు సం వి అ పుం ౧ గణేశుఁడు ౨ విష్ణువు

పృషంతి సం వి ఇ పుం నీటిబొట్టు
శ్లో॥ పయః పృషంతిభిః స్పృష్టా వాంతి వాతాః శనైః శనైః (జాంబవతీ విజయం, వాచ చూ అమరవ్యాఖ్య)

పృషతము సం విణ (అ ఆ అ) చిత్రవర్ణపు బొట్లు గలది వి అ పుం ౧ బొట్లదుప్పి, తెల్లమచ్చలయిఱ్ఱి ౨ నీటిబొట్టు ౩ బొట్టు, మచ్చ ౪ వాయువునకు వాహనమగు దుప్పి ౫ దధ్యాజ్యము, పెరుగుతో కూడిననేయి (హోమద్రవ్యవిశేషము) (వై ని)

పృషతాంపతి సం వి ఇ పుం గాలి

పృషతాశ్వుఁడు సం వి అ పుం వాయువు

పృషత్కము సం వి అ పుం బాణము, అమ్ము

పృషత్తు సం విణ (త్) ౧ చిత్రవర్ణము గలది ౨ సేకయుక్తము, చల్లునది ౩ బ్రహ్మబిందువుతోఁ గూడినది (శ ర) వి త్ పుం ౧ బొట్లదుప్పి (శ ర) న నీటిబొట్టు బిందువు

పృషదంశకము సం వి అ పుం పిల్లి మార్జాలము (వై ని)

పృషదంశుఁడు సం వి అ పుం ౧ గాలి, ౨ శివుఁడు (విల్యమ్సు)

పృషదశ్వుఁడు సం = పృషదంశుఁడు

పృషదాజ్యము సం వి అ న పెరుఁగుతోఁ గలుపఁబడిననేయి, చిత్రాజ్యము

పృషద్బలము సం వి అ పుం వాయువు యొక్క అశ్వము

పృషభాస సం వి అ స్త్రీ అమరావతి, ఇంద్రనగరి

పృషాకర సం వి అ స్త్రీ క్షుద్రశిల, చిన్న ఱాయి

పృషాతకము సం వి అ న ౧ పెరుఁగుతోఁ గలుపఁబడిన నేయి ౨ నేతితోఁ గలుపఁబడిన పాలు (శ ని)

పృషోదరుఁడు సం వి అ పుం వాయువు విణ (అ ఈ అ) స్వల్పమగు ఉదరము కలవాఁడు

పృష్టము సం విణ (అ ఆ అ) అడుగఁబడినది, ప్రశ్నింపఁబడినది

పృషహాయనము సం వి అ పుం ౧ ధాన్యభేదము, ౨ ఏనుగు

పృష్టి సం వి ఇ స్త్రీ ౧ అడుగుట, ప్రశ్నించుట, జిజ్ఞాస, తెలియఁగోరుట ౨ తాఁకుట ౩ కిరణము (శ ర)

పృష్ఠగోపుఁడు సం వి అ పుం పిఱుఁదిప్రక్క కావలియగు బంటు

ఇట్లే పృష్ఠరక్షకుఁడు

పృష్ఠగ్రంథి సం విణ (ఇ) కుబ్జుఁడు, కుబ్జ

పృష్ఠచక్షువు సం వి ఆ స్ పుం ౧ ఎండ్రి ౨ ఎలుఁగుగొడ్డు, భల్లూకము (విల్యమ్సు)

పృష్ఠజాహము సం వి అ న పృష్ఠమూలము

పృష్ఠదృష్టి సం వి ఇ పుం ౧ ఎండ్రి ౨ ఎలుఁగుబంటి

పృష్ఠభాగము సం వి అ పుం ౧ పిఱ్ఱ ౨ వెనుకప్రక్క

పృష్ఠమాంసాదనము సం వి అ న ౧ పరోక్షమందు దోషములు పలుకుట ౨ కడచిన పనికి చింతించుట (శ ర)

పృష్ఠమాంసాదనుఁడు సం విణ (అ ఈ అ) పృష్ఠమాంసాదుఁడు, పరోక్షమున దోషములను చెప్పువాఁడు

పృష్ఠమాంసాదము సం =పృష్ఠమాంసాదనము

పృష్ఠమాంసాదుఁడు సం విణ (అ ఆ అ) ౧ వీఁపుమాంసమును దినువాఁడు ౨ పరోక్షమందు దోషము లెత్తి చెప్పువాఁడు, కొండెగాఁడు

పృష్ఠము సం వి అ న ౧ వీఁపు ౨ వెనుకప్రక్క, పశ్చాద్భాగము ౩ మూఁడి (శ ర) ౪ ప్రదేశము ౫ పుస్తకమండలిపుట (ఆ ని) ౬ యజ్ఞసంబంధిసామస్తోత్రవిశేషము ౭ కళ (శ ని)

పృష్ఠయానము సం వి అ న అశ్వాదులపై స్వారిచేయుట

పృష్ఠవంశము సం వి అ పుం వెన్నెముక

పృష్ఠవాట్టు సం వి హ్ పుం ౧ పశ్చాద్భాగమున బరువు లాగెడి యెద్దు ౨ యుగపార్శ్వవాహకవృషభము, కాఁడియొక్క ప్రక్క బరువు లాగెడి యెద్దు (వాచ)

పృష్ఠవాస్తువు సం వి ఉ న మేడ, ఇంటిపై నిలువు

పృష్ఠవాహ్యము సం వి అ పుం వీఁపుచే బరువుమోసెడి యెద్దు

పృష్ఠశయము సం విణ (అ ఆ అ) వెలికిలి పరుండునది, ఉత్తానశాయి

పృష్ఠశృంగము సం వి అ పుం అడవిమేఁక

పృష్ఠశృంగి సం వి న్ పుం ౧ పొట్టేలు ౨ దున్న ౩ పేడి, నపుంసకుఁడు ౪ భీముఁడు (కే ని)

పృష్ఠానుగుఁడు సం విణ (అ ఆ అ) వీఱుదఁ బోవువాఁడు, వెంబడించువాఁడు

పృష్ఠాస్థి సం వి ఇ న వెన్నెముక

పృష్ఠోదయము సం వి అ పుం మేష వృషభ కన్యా కర్కాటక ధనుర్మకరరాశులలో నొకటి

పృష్ఠ్యము సం విణ (అ ఆ అ) పృష్ఠసంబంధి వి అ పుం మోపు మోసెడి గుఱ్ఱము న పృష్ఠములనెడి యజ్ఞసంబంధిస్తోత్రవిశేషములసమూహము

పె

పె=పెను విణ (వృత్తియందు పెనుశబ్దమునకు మీఁదివర్ణములు లోపింపఁగా మిగిలినరూపము దీనికి పరుషసరళంబులు పరంబగునపుడు నుగాగమంబగు

ఉదా పెన్గురుజా, పెన్జెలువ, పెన్దరి మొ ఇందలి దృతంబునకు బిందువునగు పెంజీకటి, పెందెరువు, పెంధూళి మొ) పెద్దది, గొప్పది

పెంకి వి ఒకానొకతీఁగ (శ ర, బ్రౌ)

పెంకియ=పెంకె (చి ని)

పెంకు వి ౧ ఇంటికప్పున కుపయోగించు ఓడుబిళ్ల

వ్యవ ఆయింటి కింకను పెంకు వేయలేదు

౨ కుండ మున్నగువాని ఖండము

ఉదా కుండపెంకు, అద్దపుపెంకు, పుఱ్ఱెపెంకు మొ

సీ తనరును గరోటి కర్పర పునుక పుఱ్ఱె పుచ్చ
యనఁగను దగు బోర బొచ్చె బోఁకి, పెంచు
పెంచిక పెంచి పెంకంచనంగఁ దద్విశేషాఖ్య.
అం భా ౨ ౧౩౩
(ప్రాఁతప్రాఁతప్రతి పా)

పెంకుగట్టు అ క్రి (పెంకు+కట్టు) ముదిరి గట్టిపడు

వ్యవ ఆకొబ్బరకాయ లింకను పెంకుగట్టలేదు

పెంకె = పెంకియ విణ ౧ మొండికట్టె
(వేశ్యమాతవర్ణనము)
గీ పెంకెయనరాదు పట్టిగుంపె లుసేయ
శుక ౩ ౨౧
౨ మూర్ఖుఁడు (శ ర)
జ పెంకెతనము, పెంకెపురుగు

పెంకెతనము వి (పెంకె + తనము) ౧ మూర్ఖత మొండిపట్టు
వ్యవ వానిపెంకెతనము నానాఁటికి మితిమీఱుచున్నది

పెంకెపురుగు వి (పెంకె + పురుగు) బియ్యము చిట్టు మున్నగువానికిఁ బట్టెడు ఒకజాతిపురుగు (శ ర, బ్రౌ)

పెంచి = పెంచిక వి ఎగిలినకుండ మొదలగువాని ఖండము, పెంకు ఆం భా ౨ ౧౩౩

పెంచిక = ఎంచి, పెంచుక వి ఎగిలినకుండ మొదలగువాని ఖండము, పెంకు
సీ ఎనఁటులఁగాలఁగేలఁ, (గీ) దన్నియును బ్రేసియును వెఁ బిన్నపెంచి, కలంగఁజేసి పాయసము గూరలను గూడు, ఎడుచులకుఁ బెట్టి దొంతులు ఎగులవడిచె
హరి పూ ౫ ౨౧౭
క అంచితముగ తాళక మొక, పెంచికలో నుంచి యగ్ని బిఎసద్భకము గావించి పొగ వోవనీక యుదంచితముగ గరిటె నదిమి యది యట్టంగక చి కి (చి ని)

పెంచే¹ = పెంపు, పెనుచే స క్రి (√ పెరుగు)
౧ వృద్ధిఁబొందించు, వర్ధిల్లఁజేయు
శా కేవుల్మావు మతంగజంబును మణిశ్రీ ఖండముక్తాదియుక్, రా వాణిజ్యము పెంచి యేలఁగ నగుక్ ఆము ౪ ౨౪౫
గీ తానవరుసలు పెంచు గంధర్వగాయకులను జూచుచుఁ గక్ష్యాంతరములు గడచి
దశా ౧ ౨౬౪
సీ మది కింపుఁ బెంచు కమ్మనిపదార్థంబులు బహుపాకరుచులైన పాయసములు
విక్ర ౪ ౧౭౭
౨ (ఆహారాదులచే) పోషించు, సాకు, సంరక్షించు, కాపాడు
ఉ పెంచితి ధర్మమార్గమునఁ బ్రీతి యొనర్చుచు ధారుణీప్రజన్ భార ఆది ౨ ౨౦౨
మ అత్రవతియై తత్పుత్రు పెన్నండుఁజూడని యీభారముతోడఁ బెంచెఁ దనవైష్ణవ్యం బెల్లవారున్నగన్ కేయూర ౩ ౨౨౧
సీ బత్రభుతతులప్రక్కఁ బాయనియరులకు లు పెలుకలఁ బెంచు పల్లులను గలిగి
(కళా ౩ ౧౦)
ఉ సర్గ మొనర్త్రు బ్రహ్మయను సత్కృపఁ బెంతు జనార్దనుండు నా, భర్గుఁ డనంగఁ గ్రమ్మఱఁగఁ బారణసేయుదు విజ్ఞగంబు
పారి ౩ ౨౮
గీ మనిచెఁ బెంచెఁ బెనిచె అన నొనరుఁ, బ్రోచె ననుమాట ఆం భా ౩ ౧౨౩
౩ ఉబికించు, స్థూలముచేయు
చ అన విని మేను పెంచి రయమారఁగ మాతుఁడు తేర వోవనిచ్చెఁ గని
భార ద్రో ౧ ౨౦౦
గీ అమృతమధురంబులగు గాదృ లానియాని, బొజ్జపెంచిన పెనుపాఁపపొజ్జమీఁద
శైవ ౫ ౪౪
౪ చంపు, నాశముచేయు
సీ తనమహాహావదీక్ష దనమహాహావదీక్షపగిది నానావనీఎములఁ బెంప ('పోషించు' అని అర్థాంతరము) వసు ౧ ౨౭
సీ తనమదర్శనలీల తనమదర్శనలీలకరణిఁ బుణ్య జనవర్గంబుఁ బెంప ప్రబంధ ౪౯

సీ. పెంచె మన్నిగొనెను అనంగ బొందగు
వధించె ననుటకు సమాఖ్య దై
ఆం భా ౩ ౧౨౩

౫ ఆర్పు, ఆర్పివేయు

క. దీవియ పెంచి సుఖకేళిఁ దేల్చి నిజేశుఁగా
కేయూర ౩ ౨౧౮

అ క్రి మించు, అతిశయించు

సీ. పెంచు నెవ్వనిబుద్ధి పంచాస్త్రపరిపంథి పాద
పాథోజతాత్పర్యచర్య (కాశీ ౧ ౫౧)

పెంచె²=పెంచెక వి ౧ కుండలోనగువాని పెంకు

క. భవదురుతరపురదాహా, శ్రవణంబున మంట
వచ్చి బ్రహ్మాండఘటం, బవియించిన పెంచువ
నీ,భువనములో నుడుకఁ బెట్టి పొరఁబెదఁ
గపులకా రామా ౮ ౭౮

ఉ. క్రొవ్వినయేకలంబులను గొన్నిటిఁ గూల్చి
కమర్చి పెంచులం, జివ్వచు పెట్టిమన్నలఁది
చివ్వన నీ రిపురంగ పేర్చి నో, గ్లువ్విరు
లూరఁ ద్రేల్చి కాశీ ౩ ౫౦
ప్రభు ౨ ౫౩ పా ౮ ౨౦

౨ కరోటిభేదము ఆం భా ౨ ౧౩౩

౩ పెంచులబేరి

పెంచెక=పెంచె²

ద్వి. రాజితాంచితరత్నరాజ మందంగ, గాజు
పెంచుక లేఱ గమియించినట్లు
ఐస పు ౮ ౭౫౭ పం

పెంచేకొను స క్రి (√పెంచు¹) ౧ పెంచు,
వృద్ధిపొందించు

(వ్యావ) ఆతఁడు దండులో వైరము పెంచుకొను
చున్నాఁడు వీఁడు దూరక గడ్డము పెంచు
కొన్నాఁడు

౨ దత్తపుత్రునిగా స్వీకరించు, దత్తుచేసికొను

సీ. అధిప యీతఁడు గాక యన్యుఁడు కుమ్మి
మరుత్తుఁ డపుత్రుఁడై రూఢకేఁగా గీ భరత
జనకుఁడు దుష్యంతుపుత్రాతయైన, ఘనుని
దివ్యంతుఁ దగఁ బెంచుకొనియెఁ గావె
హరి పూ ౩ ౧౦౬

పెంచేలబేరి వి (√పెంచె²) బాలక్రీడా
విశేషము

సీ. పెంచులబేరి దోపిళ్లు గాలిపటంబు లొరిచేసి
పుటచెండు చాకిమూట
(హం ౩ ౧౪౬)

పెంజలువప్రోలు వి (పెను + చిలువ +
ప్రోలు) భోగవతి, పాతాళలోక ప్రధాన
నగరము

గీ. లలి నిరాహారులే యుండు నలువప్రోలు,
జలసి విసదారు లుండు పెంజలువప్రోలు,
కూడు లిదురయు సెలుదుఁ జేకూఱు కుండు,
వేలుపులప్రోలు నమ్మేటిమేటి కనరు
అచ్చరా బాల ౩౧

పెంజీకటి వి (పెను+చీకటి) గాఢాంధకారము,
కారుచీకటి

ఆ. ఖరకరాయుధాంశుకలన నమ్మాఁక పెంజీక
టులను విరియఁజేసె నతఁడు
ఉ రా ౩ ౨౪౨

క. ఆలోకంబగు పెంజీకటి కవ్వల నెవ్వం,
డేకాకృతి వెలుఁగు నతని నే సేవింతుఁగా
భాగ ౭ ౮౫

పెంకెమరు కు సం ౧౦ ౩౬

పెంజెర వి (పెను+జెఱ్ఱి) సర్పవిశేషము, ఒక
జాతిపాము దీనిభేదములు ఉడ్డుపెంజెర, ఎఱ్ఱ
పెంజెర, కుస్సుపెంజెర లోను

గీ. చెలఁగు సర్పభేదంబులు జెఱ్ఱి పెంజెర
పసిరికపాము నంగ ఆం భా ౧ ౧౪౮

సీ. శంఖపాలకులను జాతినాగులు నడ్డుపెంజె
రలను పెద్దపెంజెరలను. ద్వా ౭ ౧౦౦.

క కెం పటప్రాంగణంగఁ బెంకెర,ఖాన న్నగు లగుడ
మొత్తికొని ప్రాణంబుల్,పో నడఁచె సెట్టి
యాలో, దీవ్రతితయం బవో నిధిత్రయ
మర్యోక కేం పంచ ౫ ౫౫

పెంట¹ వి (క పెణ్ట) ౧ (ధూళిమున్నగు వానితోఁ గూడిన) చెత్తకుప్ప

(వ్యవ) అగదిలో పెంట లేకుండ శుభ్రముగా ఊడిచివేయుము

౨ (ఎరువుమున్నగు) కశ్మలపదార్థములకుప్ప

అ ఇంట నుండ గూడ దిప్పుడ కొని చని,
గుంటనైనఁ బెద్దకుంటనైనఁ, బెంటనైన
వైచి యింటికి నరుగుదాం, డనఁగ నద్దురుక్తి
లాలకించి కేం పంచ ౫ ౮౨

క ఈపార్వణంబు గొని గం,గాపావనజలము
లోనఁ గలుపు మటన్నన్, గోపించి చండి
యింటిన,మీాఎంబున నున్న పెంటమీాఁద
వైచెన్ కై భా ౪ ౧౦౦

గీ పెంటదొగ్గిలోఁ గడు ఎంటి శ్మశ్రు,చలన
ములఁ గ్రుక్కిళ్లొత్తువుల
ఆము ౬ ౧౩

౩ పూర్వము ఎశువులమంద ఉండినతావు, గోవులుమేయుగాదము ఎటు

సీ ఆశితముఎట్టు పెంట నాఁ దనరుచుండు
ఆం భా ౨ ౨౭

౪ పీఁడలు, బాధ

(వ్యవ) వాఁ డిచ్చటనుండి పోయినఁ గాని యీ పెంట వదలిపోదు

జ పెంటగట్టు, పెంటపట్టు

పెంట²=పేఁట¹ వి ౧ శాఖానగరము, పేఁట

ఉదా — మంగలపెంట మొ (శ ర)

౨ పెలవు, స్థానము

చ తలఁపులతిట్ట భావములతావక మూసలపుట్టి
నిల్లు గో,ర్కులపెలవీడు వల్వగలకూట మవ
ష్ఠలజన్మ దేశ మ్మున్మలికలపెంట వేదనల
మంద మనోభవుపేఁటపట్టు మూర్ఛలసహా
వాస మ న్విరహాసంతతతాపము వొందఁ
బార్వతీ కు సం ౫ ౫౭౮

ఉ చోరరాజి పేరాఁకటిపెంట కోటీర
తావళిగంట రథాంగకోకిలన్, దేఁటుల పెంట
మింటఁ బొడుతెంచె దిగేంద్రుఁడు కాలఘంట
యై కాళ ౪ ౯౮

పెంటగట్టు అ క్రి (పెంట¹+కట్టు) పెంటకై మందగట్టు (చి ని, శ ర)

పెంటపట్టు వి (పెంట¹+పట్టు) పశువులు నిలిచి పేఁడవేయుచోటు, దొడ్డి

వ మేఁతవెంబడిన్ గొలముపల్లంబులన్ దిరిగి
తిరిగి పెంట్రికలు పెట్టు పెంటపట్టునకు
వచ్చి మనుచ ౪ ౩౮

వ ఈపరిప్రదేశంబులఁ గారెనుపపెంటపట్లు
నీ రాఱుకేఱుఁబిడుకల దాల్లిడి
మనుచ ౪ ౨౦

పెంటి వి (క పెణ్ణ) పశుపక్ష్యాదులలో నాఁడుది

గీ పఱవ నోపకయున్న మై మఱచి పెంటిఁ,
బెనఁగియున్నను బ్రసవింప బోవనియున్నఁ,
దవులు గొనియున్న మృగములఁ దివిరి
యేయ, రంచి యాహారముగ మనుకొంట
లయిన భార ఆది ౫ ౫౩

గీ విపులమాహాత్మ్యతలంబులు వెదలునట్టి, వలఁది
మొత్తముల్ వొల్చు బర్వ్యేఁటకాఱు, పకులఁ
జంపిన గిరిగుహాప్రతతి వెదలఁ, బాఱు
పింగంపుఁబెంట్లకుఁ బాటి యగుచు
భార శ్రీ ౧ ౧౦౨

రగడ గోతి చిలుకపెంటి మగనిఁ గూడు
గూఁడు చేరఁ జనకు, నాతి పువ్వములకుఁగా
వనాన వాన పెట్టుకొఁగకు
వరాహ ౩ ౯౨

గీ అంతఁ బసవుటమెఱుఁగంజ యాముకవిసె, నలిని
కనుమూసెఁ దుమ్మెద కలఁగ కరఁగెఁ, బులుఁ
గిరవు చేరె మెఱుఁగుడుఁబురువు వెలిఁగెఁ,
బెంటి పెడఁబాసి జక్కవ యొంటిఁ దిరిగె
రామా ౬ ౧౦౪

విశే పశుపక్ష్యాదులలో ఆఁడుజాతిది

గీ వ్యంజనాహ్వానంబు దగుఁ బెంటిబెంక యనఁగ
ఆం భా ౨ ౭౮

పెంటికరడు=ఆఁడుతరఁగ

సీ కదలినీటను పెంటికరడు పొర్లువిధానఁ
గుఱుచ గా ముంగలి మెఱుము వైచి
ప్రబంధ ౧౦౯

('పెంటికరడు' చిన్నఅల యనిభావము)

చూ పెంటితనము, పెంటితాడు, పెంటిపడు,
పెంటిపోతులు

పెంటిక=పెంట్రిక వి మేఁకలు మున్నగుజంతువులు చిన్నఉండలుండలుగా వేయుపేఁడ

శా ని స్సారూపముగా భజింతు మదిలో
నీరూపు మోకాలా స్త్రీ,చనోన్నత కుంచము
మేఁక పెంటికయు యీ సందేహము
ల్మాన్చి కాశీ ౪ ౧౫

పెంటితనము వి (పెంటి+తనము) స్త్రీత్వము, దైన్యము

సీ తగునె యర్జున యీ పెంటితనము నీకు, దండి
వై లెమ్ము మనముపేదఱిమి విడిచి
భార భీష్మ ౧ ౧౯౨

పెంటితాడు వి (పెంటి+తాడు) ఆఁడుతాడి చెట్టు (శ ర)

పెంటిపడు అ క్రి (పెంటి+పడు) కవగూడు

ద్వి మృగపక్షిపశువులు మేఁతలు వదలి, పగలు
రేలును పెంటిపడి పాయవయ్యె
ప్రభులిం ౩ గతి ౨౦ పా ౧౮ పం

పెంటిపోతులు వి బ (పెంటి+పోతు) తిర్యఙ్మిథునము, పశుపక్ష్యాదులజత

సీ గండదనఁ బోతఁగాను దిర్యక్పురుషాఖ్య
యా తన్మిథునాభిధ పెంటిపోతు లనంగ
విలసిల్లు ఆం భా ౨ ౧౦౦

పెంట్రిక=పెంటిక

ద్వి కాటకోటండు నాఁ గలఁ డొక్కగొల్లఁ,
డేఁట పెంట్రిక తన కీశ్వరుఁ డనుచు
బస పు ౨ ౮౧౪ పం

వ మేఁతవెంబడిం బోలముపల్లంబులం దిరిగితిరిగి
పెంట్రికలు పెట్టుపెంటపట్టుగను వచ్చి
మనుచ ౮ ౩౪

పెండ=పేఁడ వి పశువిష్ఠ, గోమయాది

ఉ ప్రతాధీనతఁ బెండ యన్నమును ధేనువు
మూత్రముఁ బాలుఁ బానముం, గా నియతి
వ్రతించి బహుకామ్యఫలంబులఁ బొందు
భూవరా భార అను ౩ ౧౬

శ్లో కామ్యేష్టమ్యాం వర్తితవ్యం త్రిరాత్రం,
రశ్మై ర్వా గో శ్శకృతా ప్రస్నవై ర్వా
సం భార అను ౧౧౧ ౧౯

చ ప్రమదము లుల్లసిల్లఁ దనుపారఁగ నిద్రలు
వోయి పల్మఱుం, గమియు సెమర్చి మే
లెఱుఁగఁగా బోరిఁ బెండలు పెట్టి తేచి
వత్సములఁ దలంచి పంచితివి చన్నులు చేఁ
పాదవంగ హరి పూ ౭ ౧౬౫

(పెండలువెట్టు=పేఁడలువేయు)

సీ వాఁడును దనకుఁ దా వలచి కొట్టములోనఁ
బెండరొత్తెడునట్టిముండ కిచ్చె
ద్వా ౧ ౭౭

పెండరము వి పెండారము (శ ర)

పెండలము=పెండ్లము^{1} వి (సం పిండాలుః)

౧ ఒకజాతికూరదుంప

పెండారము. చూ. గండపెండారము.

*పెండారిమూఁక. వి. దండులోనుండు అల్లరి జనము.

పెండియము. చూ. పెండె(డియ)ము.

పెండిలి. చూ. పెండ్లి. బ. పెండిండ్లు.

ద్వి. పెండిండ్ల శోభలఁ బేరంటములను, బండువ
దివసముల ... బస. పు. ౩. ౩౭౯. పం.

జ. పెండిలగు, పెండిలిచేయు, పెండిలితిన్నియ, పెండిలిపాట, పెండిలియాడు.

పెండిలియగు = పెండ్ల(డ్లియ)గు.

పెండిలియాడు = పెండ్లా(డ్లియా)డు.

పెండిలిచేయు = పెండ్లిసేయు. స. క్రి. (పెండిలి+చేయు) వివాహముచేయు.

క. పాలఁతుల రూపవతులఁ బెం,డిలిచేసిరి
దొరలు పాండుభటుల కమరఁగ.
ఉ. హరి. ౪. ౧౯.

పెండిలితిన్నియ. వి. (పెండిలి+తిన్నియ) పెండ్లియరుగు, వివాహమునందు దంపతులు కూర్చుండు వేదిక.

గీ. చారుతరలీల వెలయ రాజసుత వేడు, కలరి
పెండిలితిన్నియ నిలిచె నపుడు.
ఇందు. ౨. ౪౦.

పెండిలిపాట. వి. (√పెండిలి.) వివాహములలోఁ బాడెడు మంగళగీతము.

గీ. బొమ్మపెండిలిపాటఁ బ్రొద్దు పుచ్చువెడంగు
నీలకంఠస్తోత్రనియతిఁ గూర్చు.
హార. ౪. ౧౧.

ఇట్లే పెండ్లిపాట.

గీ. ... పెండ్లిపాటలు దవరంగఁ బ్రియము
వెసంగ, కొండొరుల సందడింపుచు మచిత
లీల ... ఇందు. ౫. ౭౨.

పెండిలియాడు. స. క్రి. (పెండిలి + ఆడు.) వివాహమగు.

ఉ. ప్రీతి వహించి దానిఁ ద్రుణలించుఁడు
పెండిలియాడి . వి. పు. ౫. ౭౭.

పెండె(డియ). వి. ౧. ఇంటివాసములు మున్నగు వానికి అడ్డముగా వేసి కట్టెడికొయ్య, పెదుర బద్ద మొ.)

సీ. పెండెగట్టెడుచోటఁ బెనుఁబగడపుఁదీఁగ
లీఁతపెల్లెలు దుల్య మెపుడు నృపతి.
రా. వి. ౩. ౪౦.

ద్వి. కిడిమిఁ బెండెలు విర్గఁగా దిపుఁడనుచు
నెట్టన యింటిలోనికి నరుగుఁడనుచు.
పండితా. దీక్షా. ౪౩. పా.

గీ. గవనికట్టులు పెండియల్ గద్దియలును,
బాంఁణ్ణాచుచు సరగ లోపలికిఁ దూరె.
అచ్చ. రా. సుం. ౯.

౨. పోగాకు మొదలగువానియొక్క నగ. (కంట్లపు మూట)యందుపగము. (శ. ర.)

జ: పెండెకట్లు, పెండెముడుపులు.

పెండెకట్లు వి. బ. (పెండె + కట్లు.) పెండెలు వలె పొడుగుగాఁ దీర్చిన విభూతిరేఖలు.

సీ. శ్రీకాళహస్తి గౌరీపతిస్తోత్రములో పెట్టిన
పెలబూదిపెండెకట్లు . కాళ. ౪. ౧౦౩.

ద్వి. తెలుపారుబూది కొసలినింద పెత్తి,
కలయఁ జేతులఁ బెండెకట్లుగాఁ బూసి...
పండితా. దీక్షా. ౪౦. పా.

పెండె(డియ)ము¹ = పెండెరము. వి. అందె, పాదాంగదము, శూరులు బిరుదుగా కాలి యందు ధరించెడి అందె, గండపెండేరము.

ద్వి. దాకాలిపెండెరంబు దమరత్రుఁగ త్తి ..
ద్వి. కూఠిశ్చ. ఉ. ౧౩౭. పం.

ఉ. నిండినచేర్కు మీఱు నిట నీరరుహోదర క్షేత్ర రత్నపుం, బెండెము పెట్టు పెల్లవది పెగ్గిలి పెక్కాబాలయల్కఁ జేరలం, దండము పెట్టినట్టి మగతండము మారులఁ జేరకుండఁగాఁ బెండెముఁ బెట్టుచే యనచుఁ జేర్చి నుతింపఁగ బుద్ధి పుట్టెడున్.
చిత్రభా. ౩. ౪౪.

గీ. . పాదాంగదం బొప్పు నందె యనఁగఁ,
బెండెమనఁ బెండియం బనఁ బెండెర మనఁ,
గాను బెండేరమనఁగ .
ఆం. నా. ౨. ౧౫౦.

గీ. ... కమలారి హరిపదాక్రాంతుఁ డయ్యె,
ననఁగ మగరాలపెండియం బునిచె నొకతె.
ఇలా దేవీయము. ౧ ౧౨౫. (ప్రా)

చ. కలుకుహొరంగు పెండియము ఘల్లన
ఇలా దేవీయము. ౨. ౧౨౩. (ప్రా)

చ. వారి పెందలై దిక్పతులయాశ్రితులం దన రారి యున్నయా, బిరుదులఁ గ్రాలుపెండియముఁ బెం పగురత్నమయూఖచారునూ, పురమును వామపాదమునఁ
భా. రా. యు. ౧౯౩౭.

పెండె(డియ)ము². వి. పశువులదొడ్డిలోనగు వానికి కంప మున్నగువానితో చేర్పఁబడిన తలుపు, పలుగాఁడి.

సీ. ... దొడ్డయాఁబోతులై పుట్టి రచ్చొరుపుగఁ, బాటు వాల్గాలపు నూడు తెంతయుఁ గ్రొవ్వి యున లేనిలావున సెల్లకదల, పెంఁ గుచు గవి సెల్ల పోయుచు గోడలు పెంఁ గులు పెండెము ల్పెఱుగఁ ద్రొక్కి.
నీలా. ౨. ౪౩.

ఉ. నిండిన చేర్కు మీఱు నిటనీర రుహోదర క్షేత్ర రత్నపుం, బెండెము పెట్టు పెల్లవది పెగ్గిలి పెక్కొబాలయల్కఁ జేరల, దండము పెట్టినట్టి మగతండము మారులఁ జేరకుండఁగాఁ బెండెము పెట్టుచేయనచుఁ జేర్చి నుతింపఁగ బుద్ధి పుట్టెడున్. చిత్రభా. ౩. ౪౭.

పెండెముడుపులు. వి. బ. (పెండె + ముడుపులు.) ధాన్య విశేషము.

వ. పసుపు ముద్దలు మంచి విరులు రంభ చెక్కల్లు చిలుకుముక్కలు మధురములు చామరాలు పెండెముడుపులు రావ పన్నెలు .. నూట నాలుగు వగల పైరుల ప్రబంధ ౧౧౨.

పెండె(డే)రము = పెండెము¹. వి. శూరులు బిరుదుగా కాలియందు ధరించెడు అందె, గండ పెండేరము, అందె, పాదాంగదము.

వ. సకలకళల నడిసన్న చదురుల ప్రోడఁ బెరిగినది గాఁబోలుఁ గాలి పెండెరంబు నొక్కటి గలిగియున్నది ...
ప్రభా. ౩. ౭౨.

ద్వి. బిరుదుగా కలకాలఁ బెండెరం బెనఁగ,
బరగంగ బంగారు పాఁకలు దొడిగి . .
ద్వి. క. సా. ౧. ౧౭౭. పం.

ద్వి. సిరిమి దాకాలఁ బెండేరంబుఁ బెటి ..
ద్వి. సారంగ. ౨. ఆ. (శ. ర.)

పెండ్ల(డ్లియ)గు. — క్రి. (పెండ్లి + అగు.) వివాహితుఁడగు, పెండ్లాడు.

శా. ఎంతే వేడుక యైనఁ బెండ్లనుట కోకి ...
ఆము. ౬. ౧౦౯.

క. ద్వారవతి కేఁగి యర్జునుఁ, డారంగ సుభద్రఁ బెండ్లియై వచ్చి ...
భార. ఆది. ౩. ౧౬.

పెండ్లము¹ = పెండలము.

ఆ. చేమ కంద గనుము చిటిగోరు పెండ్లము,
పొటలు తెల్ల గనుము ..
హంస. ౪. ౧౩౧.

పెండ్లము² = పెండ్లాము. వి. (√ పెండ్లి. క. పెండలి) భార్య.

(రావణుడు రంభతో నన్న మాటలు.)

ఆ. కొడుకు పెండ్ల మైనఁ గోడలు గాక
పూఁ,బోఁడి యిట్లు దరుచె పోయిపోయి,
నీవు మాటలాడ నేర్తుఁ గదా యని, యెట్టు
లేని వాడు టిది క్రమంచె నిర్వ. ౬. ౬౪.

క. కొడుకుల పెండ్లముఁ జంపమిఁ గొడుకులఁ
బెండ్లాముఁ జంప గురుఁ డానతి యీ, వడు
గులకు నెఱిఁగి భాగ. ౯. ౪౮౧.

పెండ్లా(డ్లియా)డు. స. క్రి. (పెండ్లి + ఆడు.) వివాహమగు, పెండ్లిచేసికొను.

మ. .. ఆ రాజకుమార శేఖరుని సొంపుగన్
మీఱఁ బెండ్లాడఁ గన్యలనేకులా కను
చున్. ఇంపు. ౨. ౭౪

ఉ. . రామయాం,బారమణీమణిన్ భువన
పావనవర్తనఁ బెండ్లియాడె .
భీమ. ౧. ౫౫

చ. కమలునిఁ బెట్టవట్టెదవొ సాగర వల్లభుఁ
బెండ్లియాడెదో. శైవ. ౪. ౪౯.

పెండ్లాము = పెండ్లము² వి. (√ పెండ్లి.) భార్య.

క. పెనిమిటి చేతను బెండ్లా, మని కాదు
నిశ్చప్తదాని యనియును విలువం, గను
జాల విదుర్భగురా, అను, ..
భాగ. ౪. ౭౩౦.

శా. ... నరుఁడు పంగైయున్నఁ గైకొరు పెం,
డ్లామున్ బిడ్డలు నైతమున్ సురభియల్లా నీతి
వాచస్పతీ. మల్ల. ౩. ౮౩.

పెండ్లి = పెండిలి. వి. (బ. పెండ్లిండ్లు, పెండ్లిం డులు. వివాహము, పరిణయము.

(పెండ్లిండ్లు అను రూపము అము, అచ్చరా.
లలో నున్నది. శ. ర. యునంగీకరించినది.
కాని నిర్ధారక ప్రయోగములు లేవు.)

గీ. ముదిసి ముప్పునఁ బెండ్లికై మొంగము వేల్వ,
దగవు గా దని రాఁదయ్యెఁ దాతవేల్వ.
శైవ. ౪. ౧౭౯.

మొంగము వేల్చు = మొంగము వేలుచుట, ఆశా
సూచకముగా మొంగము చిట్లించుట అని
భావము.)

క. తనతమ్ముని బిడ్డల కా,తని తమ్ములు ముప్ప
రకును దద్దయు వేడ్కన్, బెనుపొందఁగ
త్రోవఁ బెండ్లిం, డ్లొనరించి కరంబు
గూర్మి యుప్పతిలంగన్.
అచ్చ. రా. బాల. ౧౯౩.

వ. వటువులకుం బెండ్లిండ్ల కనుపనీతుల
కుపనయనంబులకు అము. ౪. ౫౩.

ఉ. పెండ్లి నృపాలునింట నని పేరఁటమున్ ప్రియ
మొప్పఁ జెప్పు కళా. ౭. ౫౯.

వ. . పెండ్లిండ్లకును పెండ్లిసుంకాలు గొనం
గాను . పెండ్లిండ్లకు గానే పెండ్లి
సుంకాలు శివరాత్రి పుణ్య కాలమందు
సర్వ మా (౦) న్యంగాను విడి స్తిమి ...
ద. కా. ౪. ౭౦౩.

జ. పెండ్లగు, పెండ్లము, పెండ్లాడు, పెండ్లాము,
పెండ్లికుండలు, పెండ్లికూఁతురు, పెండ్లి
కొడుకు, పెండ్లిగుమ్మడి, పెండ్లిచవికె, పెండ్లి
దొర, పెండ్లివర, పెండ్లినడువు, పెండ్లిపీట,
పెండ్లిపెద్ద, పెండ్లిమఱుఁగు, పెండ్లివిడియము
పెండ్లివేయు.

పెండ్లికుండలు. వి. బ. (√పెండ్లి) భూమిలో పెట్టి పెండ్లియందుపయోగించు కుండలు, ఐరేని కుండలు. (శ. ర.)

పెండ్లికూఁతురు. వి. (పెండ్లి + కూఁతురు.)
౧. వివాహదీక్షితురాలు, వధువు.

గీ. పెట్టిరి నలుంగు లక్ష్మస్యఁ బెండ్లికూఁతుఁ
జేయ ఋషిపత్ను లర్థి నాశీర్యుతముగ.
ఆము. ౬. ౧౨౫.

౨. కోడలు. (శ. ర.)

(ఇల్లి పెండ్లికొమిరె చూ.)

ఆ. ... పరిణయ ముహూర్త, సమయ
మయ్యెఁ బెండ్లికొమిరె దేగ, దోడితెం
డటంచు వి. వం. 3. ౧౫౫.

పెండ్లి(డిలి)కొడుకు. వి. (పెండ్లి + కొడుకు.)
౧. వివాహ దీక్షితుఁడు, వరుఁడు.

గీ. ఇవ్విధంబున రుచికమునీంద్ర చంద్రుఁ, బెండ్లి
కొడుకును జేసినఁ బ్రేమమీఱ
దశా. ౬. ౨౭.

క. అనుగుల కొఱఁగినఁ బెండిలి, కొడుకవు గ
మ్మనుచు . . వ్రజి . అవనికాంతునిఁ
బలికెన్ వసు. ౫. ౫౪.
అం. భా. ౨. ౧౪౭.

౨. అల్లుఁడు, జామాత.

గీ. అర్థితో సోమధీశ్వరుఁ డాదియైన, పెండ్లి
కొడుకుల నెల్లను బిలువనంపె .
భీమ. ౨. ౪.

గీ. పెండ్లికొడుకవు మాకు నీవిసరహోకు, గూర్మి
నందన . . మనుచ. ౫. ౪. కాశీ. ౪. ౪౦.

పెండ్లిగుమ్మడి. వి. (పెండ్లి + గుమ్మడి) వివాహాది శుభకార్యములయందు మంగళార్థముగా ద్వారముల వ్రేలఁగట్టెడు గుమ్మడి, బూడిద గుమ్మడి కా. (శ. ర.)

పెండ్లిచవికె. వి. (పెండ్లి + చవికె.) కల్యాణ మండపము.

సీ. ఇట గాధిభూపాలుఁ డత్యంతముదముతో
జాతిమాత్యపుఁ బెండ్లిచవికెలోన . సత్య
వతిఁ దనపుత్రికామణి ధారపోసి యిచ్చి
దశా. ౬. ౨౯.

గీ. మెఱుఁగు సమకట్టు జల్లులమేలుకట్లు, జతల
రంజిల్లుతగు పెండ్లిచవికెలోన ...
భాను. ౪. ౫౬.

పెండ్లి(డిలి)దొర. వి (పెండ్లి + దొర.) వివాహ మహోత్సవము నడపునాయకుఁడు. పెండ్లిపెద్ద.

చ. అంత దినాంత మింత చనునప్పుడు విప్రుఁడు
లగ్న మెంతయుం, జెంతను జేగుదెంచె నని
చెప్పినఁ బెండ్లిదొరల్ గరుల్ హయల్,
దంతురితాతపత్త్రి బిరుద ధ్వజదుందుభి
ముఖ్య చిహ్నముల్, వింతలు గాఁగ
సేర్పఱచి వెడలఁ జూపిరి పౌరకోటికిన్.
రా. వి. ౫. ౫౭.

సీ. సమర సంక్రీడన సందర్శనాగతసురకోటి
పెండిలిదొరలు గాఁగ . విక్ర. ౪. ౧౨౪.

పెండ్లినడ(క). వి. (√పెండ్లి.) పెండ్లిలో ఊరేఁగునప్పుడు నడచునడకవలె నెమ్మదిగా, ఠీవిగా నడచునడక, మందగమనము.

గీ. నీటు వాటిల్ల నరిగ లనీరఁ బెండ్లి,నడల
నవ్విధి కరిగ నవ్వుదమిలేదు ...
శుక. ౨. ౧౫.

క. పెండ్లినడకల్ నడచె ..
భాను. ౧. ఆ. (శ. ర.)

పెండ్లినడుపు. వి. (పెండ్లి + నడుపు.) వివాహ వర్తనము, స్త్రీ భూషణములమార్పు.

ఉ. పాలయుగంబు గాని యమున్నపుత్త్రుఁబోలుబు
ఖండితవాయికాలలాపములు మది నియ్యా
కోల్ వలయు మానిను లేఁటికి వచ్చెదమ్మ
తాఁ బిలువని పేరఁటం బనుచు బెగ్గిలి వాధుల
గాఁగిలింపగాఁ, బోలుపుగ నందుఁ బెండ్లి
వడుపుల్ నడుపున్ వలిసాలి త్రిమ్మరల్...
విజ. ౨. ౧. ౧౩.

పెండ్లిపీఁట. వి. (√ పెండ్లి.) వివాహమునందు వధూవరులు కూర్చుండుపీఁట.

ఉ. . ఓర్తు పెక్కాగం,ఫులపని పెండ్లిపీఁట రెయిక
బోఁటియు బంగరుచేల వైచె నో,ర్తులలిని
దేవయాను దగఁదోడ్కొని వచ్చెను
వసన్ ... యయా. ౪. ౭౭.

పెండ్లి(డిలి) పెద్ద. వి. (√ పెండ్లి.) వివాహ మహోత్సవము నడపు నాయకుఁడు, నాయకురాలు.

క. పసపుల నలుఁగిడి రైదువ, విసరుహలోచ
నలు పెండ్లి పెద్దలయాజ్ఞన్, వసుభాధ్యత్కు
బుధుఁడున, కపిలాలకభరముఁ జేరఁటాం
ద్రోగిఁ బాదన్. మనుచ ౫. ౫౬.

ఉ. . తోడ్కొని రండు పోయి గాంధర్వ
వివాహ గీలకు ముదమ్మున మావశి పెండ్లి
పెద్ద నై .. ప్రభా. ౫. ౧౬.

గీ. అతఁడు శంభుండు విశ్వలోకైక సాక్షి,
యతఁడుగఁ బుత్తెంచినాఁడు నీ యనుఁగుఁ
గూఁతు, నిమ్ము పెండిలి పెద్దల మేము
వినాతఁ, దమీన గిరిరాజ భాగ్యవంతుండ
వైతి. హర. ౪. ౬౪.

పెండ్లియరుఁగు. వి. (√ పెండ్లి.) పెండ్లియందు వధూవరులు కూర్చుండుటకై చేసిన యరుఁగు, వివాహవేదిక.

సీ. పెద్దింటిలో నుండి పెంపారఁగాఁ బెండ్లి
యరుఁగు మీఁదికి వచ్చి ..
పరి. ౩. ౧౩౭.

పెండ్లివీడియము. వి. (పెండ్లి + వీడియము.) వివాహ నిశ్చయ సూచకముగా నిచ్చు తాంబూలము.

మ. ప్రియునిం గూర్పన్ మరం దెంత
యున్, గలిగెన్ దానికిఁ బెండ్లి వీడియము
సాఁగింపన్ మదిన్ జూచెనో. ...
చంద్రా. ౪. ౧౫౪.

పెండ్లిసేయు = పెండిలిచేయు. (√ పెండ్లి.)

గీ. గాధి యమ్మునిపుత్రు శీఘ్రమునఁ బెండ్లి,
చేసె . భార. అను. ౧. ౧౦౬.

గీ. ప్రీతుముతో విప్రవరునకుఁ బెండ్లి చేసె...
శుక. ౧. ౧౬౦.

పెందగడియ. వి. ఆకాశ బాణము.

సీ. పటుగతిఁ జముగాలి పదగలతోడన కడు వేగ
మునఁ బెందగడియ లెగసె ..
కు. సం. ౧౧. ౬౨౦.

పెందడ. వి. (పెను + దడ2.) పెద్ద కొయ్యత్రాసు, కాటా.

విశే. మిక్కిలి సమానము, కడు తుల్యము.

సీ. గంధ సింధుర కుంభప్రకాండ కరభ
కదలికా కాండ కాంత వర్గములతోడి,
పెందడలం గాంత పెందొడ లెందు నరయ,
మడవ రేఖకు సరియైన మగువ కలదె.
విక్రి. ౧. ౧౧౯. (పెందొడలు. అపముద్రి.)

పెందలకడ = పెందలాడ. క్రి. విశే. ద్రు. (పెను + తల + కడ.) ప్రొద్దు పోకమునుపు.

గీ. పెట్ట నోపితివా యొప్పుటట్ట యుండు, పెట్ట
లేకున్న నిచ్చేయు పెందలకడ, కొందల,

తోయింతులకు నొక్కటుచుండె గాక, నీ
పదాధార మేల య్య దాసరయ్యా.
వైజ. ౩. ౧౦౩.

క. పెందలకడనె వచ్చెద మని వాక్రుచ్చి .
ఉ. రా. ౪. ౧౬౩.

వ. ... దండనాథసామంత సందోహంబులఁ
బెందలకడన మందిరంబుల కనిపి .
ఆము. ౧. ౧౯.

పెందలాడ = పెందలకడ క్రి. విశే. ద్రు. (√పెను.) ప్రొద్దుపోక మునుపు.
(శ. ర., చి. ని.)

పెందిరువడి. వి. (పెను + తిరువడి) మహాభక్తుఁడు, గరుత్మంతుఁడు.

ఉ. ... పెందిరువడిం గనిరి ..
ఆము ౪. ౧౧.

పెందుఱుము. వి. (పెను + తుఱుము.) పెద్ద కొప్పు.

సీ. విరిబోఁడి మెఱుఁగు పెందుఱుమువిప్ప .
రసిక. ౩. ౧౫౫.

పెందెర. వి. (పెను + తెర) ౧. పెద్ద తెర, పెద్దజవనిక.

క. తదనంతరంబ పూర్ణము, పాదలుమదిఁ
మెట్టుఁద్రావల పుట్టికలయొదఁగ్, గదియం
బట్టినపెందెరఁ, గదియుంచిరి బంధుజనులు
కన్యావరులన్. మనుచ. ౫. ౬౯.

సీ. మక్కళించినతావు మంజిల్లిపెందెర లంగ
రంబులఁ బట్టి రొత్తువారు ..
హైమ. ౨. ౧౦౭.

౨. గొప్పఅల, మహాతరంగము.

ఉ. ... లతాంగి పోలెఁ ద్రైలోక్యప్రతిలక్ష్మ
ఘూర్ణదపయోనిధి పెందెరఁ బుట్టునింది
రన్ ... హంస. ౫. ౭౦.

పెందెరువు = పెంద్రోవ. వి. (పెను+తెరువు.) పెద్దబాట, రాజమార్గము.

వ. మాధవుండును బ్రయాణ సర్వసంభారవిరా
జితులఁ గలయం గనుంగొని తగినపల్లా
పంబులం జేసి కరుణగరఁబు పెందెరువు గై
కొని . భార. ఉద్యో. ౩. ౧౮౫.

ఉ. అంతటఁ బోంతఁ బెందెరువు నందరు చెంచు
పిఱిందివంది .. ఆము. ౨. ౭౪.

పెందొడ. వి. (పెను + తొడ)-పెద్ద తొడ.-ఊరు పూర్వభాగము, ఊరుమూలము.

సీ. ఇటువు పెందొడలు రంభల వంచు వైచిత్ర
మిథహస్తముల రీతి నేపుచూప .
దశా. ౨. ౨౯.

గీ. . పొసఁగుఁ బెందొడ యన నూరుపూర్వ
మథన .. ఆం. భా. ౨. ౧౩౫.

పెంద్రోవ = పెందెరువు. వి (పెను + త్రోవ). ౧. రచ్చ, రాజమార్గము.

గీ. తిలలు పై చెత్తి చల్లిన దిగువఁ బడని,
యంత సందడి పెంద్రోవలందుఁ గలిగ
హైమ. ౪. ౧౬౨

మహాస్రగ్ధర. ... హస్తీంద్ర హస్తాంచితకన
మధుల శోభల పెంద్రోవ లెల్లన్, జోడు
గొందన్ ఉ. రా. ౪. ౨౫౫.

౨. మోక్షమార్గము, ముక్తిపథము.

ఉ. ఏ విభు పాదపద్మరతుఁ డెన్నఁడు జవ్వరుఁ
బొంద లేని పెంద్రోవఁ జరింతురట్టి బుధ
లోపక నీ వరుదెంచుటం బ్రబో, జాహ్నవ
పరియొల్లఁ జిత్తము ..
భాగ. ౧౦. పూ. ౯౫౫.

పెంపగు. అ. క్రి. (పెంపు + అగు.) ౧. వర్ధిల్లు అభివృద్ధి నొందు.

క. నీపేర నీ సరోవర, మేపారన్ ఖ్యాతి
గాంచు నిందు మునుంగిన, శాపములు
వాయును పుణ్యా, శ్రీ పెంపగు మోక్షలక్ష్మి
చేకూరుం దుదన్. కేదా. ౫. అ. (శ. ర.)

౨. అతిశయించు, ఘనత కెక్కు.

ఉ. ఓ లలితాంగి యిందు సుఖముండు మృకండు
కణాద గాధిజా, ధూలముఖాది తీర్థ
చరియందు మతంగమహా తపస్విని, హ్మాల
గతుండు నిర్యవతిగాత్రుండు నిష్ఠమిహేతు
ణుండు ని, ర్వ్యాఘ్రి విభూమణుండు నగు
నంబర కేశుం దనంగం బెంపగున్.
పాండు. ౧. ౧౧౩.

పెంపరి = పెనుపరి. వి. ణ. (పెంపు + అరి) అధికుఁడు, గొప్పవాఁడు.

సీ. పెల్లుగా వెసఁ జిత్తజల్లుగా వెదచల్లు పెంప
రుల్ పెంపారు నంపగముల .
కృష్ణ ౩. ౫.

పెంపలు. అ. క్రి. (పెంపు + అలు) పెంపుచెడు, తక్కువపడు, తెప్పిలు.

చ. అద యిదె వృషభేశ్వరసాధిపు దాడియ
టంచుఁ బాశియుల్, బెదరి బరీదుఁ డేఁగు వెడఁ
బెంపలి ఖానులు వెన్కముందుగా గదిసి
పాయాళి నెక్కి పాయకంధరముల్ ఘాద
గాన కప్పడే, చదిపిరి వారివ స్తముల కత్రు
లటంచు భ్రమింతు రెంతయున్.
వరస. ౩. ౧౨.

చ. ... మదహస్తి హస్తగత పద్మినియుం
బలె పొంపు పెంపలన్ .
పారి ౧. ౧౦౧.

పెంపారు = పెనుపారు. అ. క్రి. (పెంపు + ఆరు) అభివృద్ధిఁబొందు, అతిశయించు.

ఉ. వీరలు ధర్మమార్గము సవిస్తరతం దగ వాడి
రేనియున్, వారలు గాని యియ్యకొనినన్
విను మచ్యుత యట్టిసంధి పెంపారంగ
నేర్పుటే యుచిత మైనది కయ్యము . .
భార. ఉద్యో ౩. ౯౨.

సీ. పారిజాతంబు పెంపారి జాతముదంబుచే
విడు విరుసరుల్ కేళులఁ జొట్టి .
దశా. ౨. ౩౪౭.

క. వారాముఖు భూప్రభృతికి, గాంధవద్య
స్తుతికతి కంటె మిగిలి పెంపారు గరిష్ఠత
గలపరి, పూరము శరటాంబు పేఁడి పాగ
డెద నిన్నున్. ఆము. ౨. ౧౦౧.

పెంపారుచే(ర్చు). స. క్రి. (√పెంపారు.) వర్ధిల్లఁజేయు, అతిశయింపఁజేయు

సీ. పాట పెంపార్పఁ జూపదు ప్రియాళువుఁ
జేరి పచపీథిఁ గూర్పదు కురవకంబు ..
విక్ర. ౧. ౧౩౩.

(ప్రియాళువుఁ జేరి (దానిని) పెంపార్పన్ పాట చూపదు అని యన్వయము.)

పెంపు = పెనుపు. వి. (√పెరుగు. క. పెఱ్పు.)

౧. అతిశయము, హెచ్చు.

సీ. మోహంబు వలనఁ బై మునురు లోభంబు
లోభావేశమునఁ గామ మగ్గలించు.
కామంబు పెంపునఁ గడఁగుఁ గ్రోధంబు
క్రోధంబున వైర మెంతయును బెరుఁగు.
భార. ఆ. ౪. ౨౭౭.

క. కరితురగరథ సమితిఁ బొంపరి పోయెడు
నాదులక్ష్మి పెంపున కెల్లన్, సరసిరుహా
కరదళ నీవ కృదురు గా పొవరించెదం గుడూ
పాల మొనఁగన్.
భార. విరా. ౨ ౧౨౨. సైమ. ౩. ౬౧.

౨. మహత్త్వము, గొప్పతనము.

చ. . పెంపున జమదగ్ని సూనుఁడును
బోలఁడు నిన్నని విందు .
భార. ఆది. ౫. ౨౨౨.

క. చెలిమియుఁ బగయును దెలివియుఁ, గలఁ
కయు ధర్మంబుఁ బాపగతియును బెంపుం,
దులువ తనంబును వచ్చును, బలుకుపడిన
కాన బొసఁగఁ బలుకఁగ వలయున్.
భార. ఉద్యో. ౨. ౬౦.

క. వారాంగన శ్రీరాముని, పేరిడి రాచిలకఁ
బిలిచి పెంపు వహించెన్ .
మొల్ల. రా. పీఠి. ౨౨.

౩. గౌరవము, ఆదరము, మన్నన.

క. మన వంశంబున వృత్తంబును పెంపున
గాకఁ జాల పుణ్యసతివి .
భార. విరా. ౧. ౧౧౦.

సీ. ద్రుపదభూవిభుఁడు పుత్రులకంటె నెంతయుఁ
బెంపు సేయుచు గారవింపఁ బెరిఁగి .
భార. విరా. ౨. ౨౧౬.

ఉ. అట్టిచరిత్ర మంబుజభవాత్మజుఁడైన మరీచి
చేత నే, గట్టిగ విన్నచందము దగన్ విని
పించెద నీకుఁ బెంపుతోన్ ..
వి. పు. ౧. ౧౩౦.

౪. ప్రాశస్త్యము, శ్రేష్ఠత.

చ. పెల పెట్టరాని పెంపునఁగలమాలిని బోదవి
బోగ్గయిపోయిరె యక్కటక్కటా .
హరి. పూ. ౬. ౪౧.

౫. ఉత్సాహము, పూనిక.

వ. ... యుధిష్ఠిరుండు సంభృత హృదయ
ప్రమోదుండయి పెంపున నిచ్చె సువర్ణ
భూషణ ప్రతతులు గోధనాయుతము బ్రా
హ్మణ ముఖ్యులకున్ ...
భార. ఆది. ౮. ౨౨౫.

క. కొనియాడుఁ జిత్రగణంబులు, గొనియాడ
ఋషివ్రజములు గురుసమ్మదముల్, జ
యించు వేల్పులకుఁ గంధని పెంపున నరుఁడు
గోవు దానము సేయున్. కాశీ. ౨. ౧

౬. ఎత్తు, ఔన్నత్యము.

ఆ. కాలిమియును బెంపుఁ దనరు సైన్యములు గ
విజయరోహితాద్రి చరలి చలిఁగ ...
భార. భీష్మ. ౧. ౧౦

౭. ఒప్పిదము, మనోజ్ఞత.

చ. కలకల నవ్వినట్లు తెలికన్నుల నిక్కి
చూచినట్లు తోఁ,బలుకఁ గదంగినట్లు కడు
భావగభీరత లబ్బినట్లు పెం, పొలయఁ
దనర్చి చిత్రరేఖ యొట్టిపదన్ శివ వ్రాసినట్లి
యా,చెలువున తాభిముఖ్యము ఘటింపఁ
దలంచెను దాను బోటియున్.
ప్రభా. ౧. ౧౩౮.

౮. నాశము.

సీ. పెంపు నా నాశంబు వృద్ధి దోఁచు.
అం. భా. ౩. ౫౬.

సీ. అనురక్తి కోఁచు మాతన సారసాటోప
మొంటికాంద్రకుఁ బెంపు లొసఁగు నెచటు.
హ. న. ౨. ౩౦.

(నలార్థమున, నాశము, కార్శ్యము అని
భావము.)

౯. విధము, రీతి, మాడ్కి.

వ. . భావిపుంభావసంభావనా పరిచయంబు
సంపాదించు పెంపున ... వసు. ౪. ౨౩.

క. పంపాతీరంబున నే,పెంపున విహరించె రాజు
పృథివీశుం డా,సొంపు వినిపింపు మా కను,
కంపమెయిన్ ... శేష. ౫. ౩౬.

౧౦. పెంపఁబడినది, పోషింపఁబడినది,

ద్వి. పెంపుఁ గొడుకుల నలిభరోచనుల.
ద్వి. పారిజ్ఞ. పూ. ౧౧౯౯.

గీ. పెంపుటిల్లుల కిమకను పెనఁచి పోకఁ
గొమ్మ మచ్చులఁ దగిలించికొన్న పరిగె, రాజ
చూడంగ చెప్పంగ రానికడిమి, నీఁటియలఁ
గ్రమ్మి కొంచిరి శేటిమగలు.
సుధా. ౨. ౧౪.

పెంపు = పెంచు. స. క్రి. ౧. పోషించు.

సీ. జగములఁ గల యనుస్థాతలతిను కాఁడు
పితృకోటిఁ గాంచి పెంపిన దొందదారి ..
రా. వి. ౩. ౩.

గీ. ఉల్లిపాఁటి చందకోదకములఁ, బెంపికొని
దానికంపు మాఁపువిధంగి... శ్వా. ౧. ౯౫.

౨. వసింపఁజేయు, పోఁగొట్టు.

శా. ఆప్పుట్టునం, బుట్టుం గెంపున నింపు మీఱు
రవి పెంపుం బెంపి వట్టంపుఁ గప్పట్టుం
బట్టునురంగు నింగిరము కాపాడింపు దిక్క
ప్రశా, ధట్టం బొక్కటి పుట్టెఁ గట్టెదుఁ
సంగ్యాలక్ష్మికిం జొట్టపై.
వసు. ౪. ౫౫.

ఉ. ... తాలమీఁద నక, పెంపితి విస్నిరో
యుదియు లీరదె . . (శ. ౯., పా.)

ఉ. . తాలవీఁద సొప్పించఁగ నిష్నిరో
యుదియు బీరదె .. (మంద్రి. పా.)
భాగ. ౧౦. పూ. ౧౫౪.

పెంపుడు. విశే. (√ పెంపు.) పెంపఁబడినది, పోషింపఁబడినది.

ఉదా. పెంపుడు చిలుక, పెంపుడు కొడుకు.

ఉ. పెంపుడుగాను హీనకులఁ బిల్ల మనన్నది
గాక మిక్కిలిగా, దంపరిగాక నట్టి తిరితీపరి
గాక .. ధనాభి. ౨. ౬౧.

పెంపుడుఁబోతు = (పరులచే) పెంపఁబడిన దూడ.

ద్వి. పెంపుఁ గోపాల యమ్మఁ బెంపుడుఁ
జేయు, కేలయు కిరంబు మిక్కిలి కాతె
రట్టు .. (ద్వి. పరమ. ౫. ౪౧౯. పా.)
(ఇట వింపాద్యర్థకోశము.)

పెంపుమీఱు. అ. క్రి. (√ పెంపు.) అతిశయించు, ఘనతకెక్కు.

సీ. ప్రతిదేశమును భోగభాగ్యసంపత్ప్రతి
సంపూర్ణవిభవమై పెంపుమీఱు
కవి. రా. ౧. ౨౦౩.

పెంపెక్కు = పెంపుమీఱు.

క. బుక్కాంబకు జన్మించిరి, చక్కనిరూపములఁ
బంచపాయకు లనఁ బెం, పెక్కిన భుజా
బలంబున, దిక్కరు లన హరిహరాదిప్పు
కుమారుల్. వరాహ. ౧. ౩౭.

ఉ. చక్కని దంచు వేల్పు పెలచానలకన్నను
సాటియౌ బాటఁ బెం, పెక్కి నటించు దేవ
విటు శర్వరి పోయగ మెంచుపట్టి మేల్,
కొచ్చుకలకత్తె యంచు దివిరిని నుతింపఁగ
నుండు నా కరమా మక్కువ నీనిగాగిటను
మత్తి యండినఁగాక చెల్లునే.
ఉ. హరిశ్చ. ౪. ౧౧౮.

పెంపెసఁగు = పెంపుమీఱు.

సీ. జపసత్యశౌచాది సకలగుణములఁ బెంపెసఁ
గిన మాయను లోకలక్ష్మి ..
భార. ద్రో. ౨. ౧౯౯.

చ. ప్రమహితశక్తిఁ బెంపెసఁగ భాస్కరమంత్రి
ప్రతాపధాముఁడై . . విక్ర. ౧. ౪౧.

పెంపెసలారు = పెంపుమీఱు.

చ. కురుపతి చూచి చిత్తమునఁ గోపము పెంపె
సలార నేఁడు మా, బలదము లాతనిం బొడువ
నట్లుగఁ బంచిన ...
భార. కల్య. ౧. ౩౩౫.

పెంపెసలార్చు = అతిశయింపఁజేయు, ఘనత కెక్కించు.

ఉ. మిహిరతనూజపాద్మ్యకుల మించి సమంచ దుదారశక్తిచే, బహిరబహిస్త్రము స్త్రకులఁ జాత్రము శేషశయానుకార్యని,ర్వాహాణసమర్థ మై యతిపరంపరఁ బెంపెసలార్చు నమ్మహో, మహాము సుదర్శనం బెప్పుడు మత్కృతిఁ గూర్చుఁ బ్రసన్నభావమున్. (వైజ. ౧. ౩.)

పెంపేపారు = అతిశయించు, ఘనతకెక్కు.

శా. గోపాలీకుచపీఠనంబులఁ గడున్ బ్రహార త్వముం జూపి పెంపేపారం గరపద్మ మాతనిది లోకైకాపకారి మహోత్రోత్రం గరము వధించి యీతఁడు లసత్కుంభీంద్ర విచ్ఛేదనవ్యాపారోగ్రమృగాధిపుణ్ డౌరా సుద్యద్వీర్య భాగ్యతన్.
హరి. ఉ. ౩. ౭౭.

పెంబోతు = బంబోతు. విణ. (పెను+పోతు.) మిక్కిలి బలసినవాఁడు, బలిష్ఠుఁడు.

క. పెంబోతద్దానవి యుద్ధం బదమాతులను ..
ఆము. ౬. ౨౮.

పెక(గ)లించు = పెకలుచు, పెగలుచు.

స. క్రి. (√పెక(గ)లు.) పెల్లగించు, ఉత్పాటించు, ఊడఁబెఱుకు

సీ. ఒకచేత భూజముల్ పెకలించు ఘోషింగ్రు డొకచేత కలభమై యుద్ధబిల్లు గీ. అద్దురాత్ముని మాయ లేమవఁగ వచ్చు ..
రాజ. చ. ౪. 30.

క. ఒకచేతఁ బట్టి తిరిపిన, నొక యింతయుఁ గదల,కన్ను నొగి హాఁకారించుచు బలిమి రెండు చేతులఁ, బెకలింపఁగఁ బూను టయును భేదిలకున్నన్. (కాశీ. ౪. ౬౩.)
శాకు. చ, ౧. ౫. వీలా. ౧. ౬౯.

పెక(గ)లు. అ. క్రి. ౧. పెల్లగిల్లు, ఉత్పాటిత మగు.

ఉ. వాయుజుపై వసం బెకలి వాయుగతిం జని కూలె సాలముల్ ... (సమీర. ౩. ౫౩.)

వ. ... వజ్రపాతమహానివహంబునం బెకలిపడు కొండల చప్పుళ్లకు నప్పుడప్పటి బెదరి యుప్పొంగు నెగయు జలపక్షుల ..
కాశీ. ౧. ౧౮౨.

౨. పగులు, బ్రద్దలగు.

గీ. ఘారుణీపాలుఁ డేసిన దహనతీవ్రసమశిలీ ముఖముల చేతఁ జాల నొచ్చి, దర్ప మెడ లక విలుగణధ్వని యుమర్చి, భీకరధ్వని దిక్కులు పెకల నార్చి.
వి. శకుం. ౩. ౧౪౦.

చ. పెకలి యజాండకర్పరము పీటలువాఱఁగ మోసు కొంచి. (పారి. ౩. ౩౧. శ. ర. పా.)

౩. రాలు, ఊడిపోవు.

ఆ. వగరు పుట్టె నంతఁ బెగలె దంతంబులు ..
భాగ. ౬. ౬౧.

వ. ... భువదరుణచరణనిపాతిఁ బెకలిన కఱకు టెంకలు మగుడ నిగురించిన ...
పను. ౨. ౧౧.

౪. కదలు, కదలిపోవు.

సీ. ఇఱుకు బ్రాఁకుల వైచి రేశిల్ల యమునఁ బ్రోఁచించిన నింతైన బెగలదయ్యె.
కుశ. ౨. ౧౨.

మ. అకటా ధేనువు మీఁదఁ జేయిడితో సామన్య వాక్యంబులన్, బెకలం ద్రోలితో బుభుక్షుఁ వగన్ జేయంగ నీ పైతితో ...
భరా. ౧౦, ౪౯.

౫. వదలు, విడిపోవు.

సీ. సన్నమై వలువెక్కి యొనలి చేయక కంటి
కెగువ కైచిన శిఖ పెగలుచుండ ..
క్రీడా. ౨౭.

౬. ప్రయాణమగు, బయలుదేరు.

ద్వి. ఒక్కండె రానిమ్ము యుద్ధంబు సేయఁ,
బెక్కురీతుల సేన పెకలి రానిమ్ము ..
ద్వి. కిరాటపర్వము ౨. ౩౯. పా.

గీ.. అతని కక్షౌహిణీదళకము, కలిగినను వందు
నొకకొంతిగాని పెకలి, యంతయును రాదు
చనుదెంచు వాయయూబడిని.
జై. భా. ౨. ౧౦.

జ : పెకలించు, పెకలుచు.

పెక(గ)లుచు(ల్చు) = పెకలించు, పెగలించు. – క్రి. (√పెక(గ)లు.) పెల్లగించు, ఊడఁబెఱుకు.

క. పెకలిచి యిచ్చినఁ జాలం, బ్రకటిత
దోశ్శక్తి బెండువడి దచ్చెద నే, మొక
రొకరమె ... దశా. ౨. ౧౬౭.

క. ఒకపాదపంబుఁ గేలం, బెకలిచికొని యుదుర
ఖదిర ఖీకరబాణం, బొకటి యతఁడేయ
నగ్గా,లికి విఱుగడు వడియుఁ జెట్టు చేచం
బయికిం .. రామా. ౭. ౯౨.

ఉ. కే తువులు గినయుండగఁ, గాలిదుమం బెకల్చి
కదనంబి శ బ్రాలిలస్థానము పొందలుఁగఁ,
దాలిమితో జేలమాఱెఁ బ్రద్యుఁగఁదోఁచఁగా.
కుక. ౩. ౫౩౧.

ఉ. కొట్టి పదేరుఁ బున్నకమఁ గొంటెఁ బెగ
ల్చితి మందికొండ ... శం. రా. ౭. ౬౧.

పెక్కండ్రు. స. బ. (పెక్కు-శబ్దమునకు మహన్మ హాత్త్వర్థకరూపము) అనేకులు; అనేకలు. (చూ. పెక్కు.)

పెక్కణము = ప్రెక్కణము. వి. (సం. ప్రేక్షణమ్. ప్రా. పెక్ఖణం) ౧. అభినయముతోడి నృత్యము.

సీ. మెఱుగుల చాయ యేకోకచందమున నిల్పి
కమలసంభవుఁడు పెక్కణ మొనర్చ ..
ఉ. హరి. ౪. ౨౧౬. (శ. ర., వీరేశ. పా.)

౨. మల్లరంగము. (చూ. ప్రెక్కణము. అని శ. ర.)

పెక్కణి. వి. (ప్రా. పెక్ఖణం.) నాట్యవిశేషము.

ఉ. పేరణి దండలాస్యమును బెక్కణి కుండలి
నాఁ జతుర్విధోదారములైన నాట్యముల .
వాల్మీ. ౩. ౫౧.

పెక్కలి. ఏ. ఒకానొక చెట్టు (శ. ర.)

పెక్కలించు. స. క్రి. పెల్లగించు, పెఱుకు.

కలిక. తరిని సద్గురునుతుల దాపరించినసదయు,
పెరిమె నాగపురంబు పెక్కలించిన విజయు.
అప్పక. ౪. ౩౩౩.

పెక్కు. స. (సం. పుష్కలః. - అమహదర్థకమైనప్పుడు, ఏ. పెక్కటిన్, పెక్కంటిన్, పెక్కటికి, పెక్కంటికి, పెక్కటన్, పెక్కంటన్, పెక్కటియందు, పెక్కంటియందు మొ. బ. పెక్కులు, మహన్మహాత్త్వర్థమైనప్పుడు, అనా. బ. - పెక్కురు, పెక్కండ్రు, పెక్కండ్రురు, పెక్కురకు, పెక్కండ్రకు, పెక్కండ్రురకు మొ. ఎల్లశబ్దమువలె నిది మహన్మహాత్త్వ మహదర్థక విశేష్యములకు విశే. గా వానికి ముందుగాని వెనుకఁగాని ప్రయోగింపఁబడును.) ౧. బహ్వర్థకము, అనేకములు, అనేకులు.

సీ. ... ఏకాకిత చనుచు పెక్కుఱ్ఱ్యాద నడుచు
నర్యోఁ, జిదచిద్ద్వయంబు పొచ్చి ...
అను. ౩. ౧౦.

(ఇట రూపములు అధ్యాహార్యము.)

సీ. అతనిఁ దొలఁగి మదొద్ధత మెందఱు పె
క్కాడంగ నేఁటికి ...
భార. అశ్వ. ౧. ౩౬.

క. కదనీతిఁ బర్వతుఁడుం, జెదరఁగఁ బలి
కాకి విడిచెఁ బెక్కుల యుఁకం, బద చాలు
వనుచు నేమును, వదవదపడి రాఁ ద్రిశక్తుఁ
డా దొరతోఁడన్. కక. ౫. ౯౦.

(ఇట మాటలు అధ్యాహార్యము.)

దండకము. . . నిస్తృత్తితోఁ గొల్వఁగాఁ జేకొ
కాటోటు రై పెక్కు రిల్లాండ్రుమం బుత్త
దుల్ మేడలు న్మారలున్ . చూచి
వేసారకే కాఁపురంబుల్ దిగం బుంచు
డొండంబుల న్నమ్మి . (సీతా. ౨. ౪౧.)

క. ఒక్కపురుషునకు భార్యలు, పెక్కండ్రగు
టెందుఁ గలదు పెక్కండ్రకు నాఁలొక్క
యగు టెయ్యుగములఁ, బెక్కుధవుల వినియు
నెఱుఁగ మెవ్వరివలనన్.
భార. ఆది. ౭. ౨౪౨.

ఆ. ఒక్కసతికిఁ బతులు పెక్కండ్రు రగుటిది,
సతులకొక్క గాన సతిని కృష్ణ సుందరాంగి
నారియం దేల యపరక్త యగు మనో
మదంబుఁ దగుఁబొఁగాక
భార. ఆది. ౮. ౨౫౫.

గీ. ... అంతఁ బెక్కండ్రు వృక్షు లంతయుంబు
నొంది ... అను. ౧. ౨౩.

ఉ. ... పెక్కు వనికలపై ..
మను. ౬. ౮౪.

క. పెనుఁజీకులఁ బెక్కుటిన్ ...
హరి. ఉ. ౭. ౧౩౦.

ఉ. ... ధర్మనిశ్చయవిధమ్ములు పెక్కుతేఁ
గించితి ... హరి. పూ. ౧. ౪౫.

శా. . పెక్కురూపములన్ ...
పారి. ౧. ౪౦.

చ. ... పెక్కులు రాగముల్ .
కు. ౯౦. ౬. ౪౦౪.

౨. అధికము.

సీ. పెక్కుగాఁగఁ జెరిఁగి క్రిక్కిరిసిన వనంబు
దవవహ్ని బరియించి దగ్ధమగును .
రామలిం. ౩౬.

౩. దృఢము, గట్టిది.

చ. ఎనయఁగ నొక్కపల్లెదొరయింటను బంటుగి
వాఁడు కాంత శిల్లను సమకూరి చేయు
పనులం బడియుండెడు వేళ నొక్కకామిని
యను గామునుం డొకఁడు పెల్లడి
మాలకు నేఁగి కయ్యపైఁ, బెదఁగిరి కంర
సీమలను బెక్కు కవుంగిలుఁ జేర్చి గట్టుగాఁక.
గంధ. ౧౪౬.

పెక్కురు = పెక్కండ్రు.

పెక్కులొక్కు. వి. పిట్టిపిట్టల ధ్వని కనుకరణము.

వ. . . పెక్కులొక్కునిపలుకు పికిలిల
కేలును. ప్రబంధ. ౪౯.

పెక్కువ. వి. (√ పెరుఁగు.) ౧. పెరుఁగుడు, వర్ధనము.

వ. ... కేల్మి శిల్ల దాని వర్ధనంబు చూరింప
కోపు యగి స్మాపారికం బని వింధ్యంబు
పెక్కువ యొడిఁగించి ...
భార. అర. ౩. ౨౬.

శా. కాశాదిత్యము మీఱఁ బెక్కువలమైఁ
గల్యాణ సౌమ్యాంగుఁడై, కేళీలోలతపస్వి
దారకసమాక్రీడం బ్రవర్తిల్లుచున్.
నిర్వ. ౧౦. ౧౩౫.

సీ. శివపూజ నాస్తిఁ జెప్పినచున్నల పెక్కు
వయుఁ ద్వ్యబ్రహ్మంబును నయమంజూప .
కాశీ. ౪. ౨౩.

౨. ఉన్నతి, ఎత్తు.

గీ. మొదలి పెక్కువయును బోయి మునిఁగ
నగ్రి, కలశజాని క్షేత్రమునఁ గంపు గావ
నైన, నొరుని యైశ్వర్య మీక్షించి యుప
తపించు, నట్టి ఖలుఁడట్టి యది యెద్దయాన
తలఁప. కాశీ. ౩. ౬.

(ఇవి రెండు మూఁడర్థముల కుదాహరణము.)

౩. ఆధిక్యము, ఘనత, గొప్పతనము.

ద్వి. శింజినీటంకార సింహనాదంబుల పెక్కువ
యాక్రోశతఁ నిలుచుకొనియె
భాగ. కర్ణ. ౧. ౬౨.

(పీల్చుకొనియె పాఠాంతరము)

ఉ. .. పెనంగిరి బాహుశౌర్యముల్ గ్రాలుచుఁ
దూన్పుచున్న నవఁ దక్కువ పెక్కువలేక
యుద్ధులై ... జై. భా. ౫. ౯౯.

(తక్కువ ఎక్కువలేక శ. ర. పా. ముద్రి. పా.)

క. పెక్కువ గల హరి యటువలెఁ, బెక్కువ
గల వేద మూని పృథుహుంకార, మ్మక్కువ
గలఁ జేయఁగ లో, మక్కువగల నిట్టు
లనిరి మఘువునితోడన్. (దశా. ౨. ౩౭.)

౪. ప్రేమ, అనురాగము.

సీ. హంస పెక్కువనిచ్చు హంసికి సోకొన్నర
వెలయాడు ముంగలుల కెంపు మిసల ...
కు. సం. ౪. ౪౬౯.

౫. సమూహము.

వ. .. పగటల నగవు వెన్నెలలోన తెక్కుల
పెక్కువలుం బోలెఁ గాంచించు పొన్న
మొగ్గలును . యయా. ౪. ౧౩.

విశే. ౧. పెద్దది, అధికము.

గీ. బెలుఁగు రవికాలలోపల నలువఁబోండ్ల, గబ్బి
చెబ్బుంపు బిగివలిగుబ్బ లమరఁ, జిత్రితాకృతి
యురులలోఁ జిక్కియున్న కలికి పెక్కువ
జక్కవకవలకరణి ..
ఘటికా. ౨. ౧౨౩.

క. జక్కవకవ పెక్కువయగు, మక్కువతో
రేయుఁ బగలు మనుజాధీశుం, డక్కాంతఁ
దక్కఁ జేర్పక, దక్కట కార్యంబు లెల్లఁ
దక్కి చరించున్. (కి ప్ర. ౩. ౩౯.)

౨. ఉన్నతము, ఎత్తయినది.

సీ. నీవు పెక్కువో లేక నేను బెక్కువో యంచు
సరి నిల్పు వానిభుజంబు సోఁక .
(రా. ౨. ౭౬.)

పెగడ = పెగ్గడ. వి. మంత్రి, ప్రధానుఁడు.
(శ. ర.)

పెగ్గడ = పెగడ. వి. ౧. మంత్రి, ప్రధానుఁడు.
వ. సర్వన్ కరపరిహారవృగాదారా ...
ఇచ్చితిమి, స(న్ధి)విగ్రాహి పోతన పెగ్గడ
గ్రాలు . . (ద. శా. ౪. ౧౦౪౭.)

౨. ఊరి పెత్తనదారు.

వ. . పెగ్గడకు త్త కరణాలకు త్త ...
భూమివృత్తులు గా నియ్యఁబడినవి ...
శా. శా. Ep. Ind. Vol. V 17.
S. 1185.

పెగ్గుమ్మడు. వి. (పెద్ద + గుమ్మడు.)
శ్రీ షష్ఠి. ? (శ. ర.)

పెగ్గురు = బెగ్గురు. వి. (సం. భృఙ్గః. ప్రా. పాఙ్ఖరం.) సారసపక్షి.

సీ. పెగ్గురుకోదువుల బెగ్గిల మగ్గించి కొంగల
పొంగెల్లఁ గ్రుంగఁ ద్రొక్కి.
ద్వా. ౧. ౨౧౯. (ప్రాఁతప్రతి. పా.)

పెచ్చుగిల్లు(లు). అ. క్రి. (√పెచ్చు.) అతిశయించు, చెలరేఁగు.

వ. ఇట్లు పెచ్చుగిల్లిన పచ్చవిల్తు పెచ్చు పెచ్చు
పెచ్చులిం జూచి కలంగి ప్రబల బలదర్పితుం
డగు వా దర్పకుని దూఱం దలంచి.
ద్వా. ౫. ౧౩౨.

క. పెచ్చిరి నీభక్తికి మది, నిచ్చెద నే నేఁడు
మింక నేవరమైనన్, బెచ్చెర నీమనమని
కృప, పెచ్చుగిలం బల్కుటయును శ్రీకా
త్మండై.
(శ్రీరం. మా. ౪. ౯౪౩. పిచ్చిగిలం. ముద్రి.)

పెచ్చారి. విణ. (పెచ్చు + అరి, వృత్తి యందు వర్ణ వికారము. క. పెచ్చు=పిచ్చి,అవివేకము.) మూర్ఖుఁడు.

క. వచ్చిన మునిపతి కర్ఘ్యం, బిచ్చిన పిదపన్
మహీశు లెల్లను వినఁగా, మచ్చరపు వాసు
దేవుఁడు, పెచ్చారితనంబు ప్రామపిల ని
ట్లనియెన్. (ఉ. హరి. ౩. ౧౦.)

పెచ్చు. వి. (క. పెచ్చు, హెచ్చు.) ౧. ఆధిక్యము, అతిశయము.

ఉ. ఒప్పులుగా భుజించిరి బుధోత్తము లాకఁటి
చిచ్చు పెచ్చువన్. (భీమ. ౨. ౧౩౯.)

౨. అధికప్రసంగము, దూలుమాటలు.

ఉ. వచ్చి కోపారు జేసి నిలువక నురనాథుఁడు
చూచి రంభతో, మచ్చర మేఁటికిన్ విరుదు
మాటలకుం బని యేమి నీకు నీ,పెచ్చులు
పల్కనేల నిముఁ బెంచితకంద్రికిఁ గీర్తి
మిక్కిలిం, దచ్చితి .. వాల్మీ. ౩. ౩౧.

౩. అక్కరను బట్టి నాగేటము పూర్వులోఁ దగు వానియందు అధికముగా నిచ్చెడు ధనము. (శ. ర.)

౪. ఫలాదుల [illegible] తోలు.

ఉదా: దానిమ్మ పెచ్చు. కొం.

ద్వి. అనిమిషుల్ వియపెచ్చువం దిద్ద నిప్పాకులొ
లవ రెక్కలు దోఁచె నశ్రమున ..
ద్వి. తి. సా. ౨. ౨౯. పా. ౨౪.పం.

౫. విధము, రీతి.

వ. కృష్ణభుజంగంబునంగంబున బుసలం బోవిడు
చుచుఁగార్చిచ్చుపెచ్చున మండిపడుచు నంబు
దంబుచందంబునఁ దిమురుచు .
చంద్రా. ౬. ౯౩.

వ. అట్టియెడ నడ్డగెట్టి మహారణ్యంబు
పొచ్చిన కార్చిచ్చు పెచ్చున
ఉ. రా. ౨. ౬౧.

విణ. అధికము.

సీ. ఎచ్చు పెల్లఁదనము హెచ్చు మిగిలి,
మిక్కిలి యెక్కువ మెం దగ్గలము పెచ్చె
దుగు నాఁగ నధికంబు దోఁచుచుండు .
ఆం. భా. ౩. ౨౪.

వ. భద్రదంతావళాభ్రంకషమోంకార బెచ్చఁ
బెచ్చు వుంగదలం గదలంకొన్న కరులం చెవుడు
పడ .. రా. వి. ౩. ౬౬.

(ఇట విశాలమని భావము.)

క్రి. విణ. అధికముగా, మిక్కిలిగా. (గ్రా.)

(చూ. పెచ్చుపెరుఁగు, పెచ్చురేఁగు.)

జ: పెచ్చుగిల్లు, పెచ్చారి, పెచ్చుపెరుఁగు, పెచ్చురేఁగు, పెచ్చువెచ్చు.

పెచ్చుపెరుఁగు. అ. క్రి. (పెచ్చు + పెరుఁగు.)
౧. మిక్కిలి అతిశయించు, పెంపెక్కు.

ఉ. వచ్చిన రాజసంఘములు ద్వారిజనేత్రల
తండ తండముల్, పెచ్చుపెరింగి[illegible]ం డఁ
దళుకేచు దల స్వ్యనఁ గ్రొచ్చినట్లుగా ..
[illegible]చేల. ౨. ౧౧.

గీ. జలయు రత్నాకరములు సంచులుగఁ జేసి,
పాదివి నిధు శల్లఁగొని సంచిమొదలు చేసి,
వేర మాడెడుపాటి యుకారలక్ష్మి, బచ్చు
లప్పులి మహాన్నరు పెచ్చుపెరిఁగి.
పాండు. ౧. ౧౧౧.

౨. విజృంభించు, చెలరేఁగు.

ఆ. అతఁడు పూజనీయుఁ డగు నే నెఱుంగుదు,
నైన ధనము లేగి నవదతనము, దప్పఁ బెచ్చు
పెరిఁగి వైగాలు గర్వింతు, రేల పగ
యడంగు నెట్టులైన.
భార. ఉద్యో. ౩. ౧౬౪.

ఆ. ఎదురి నుండ నెఱచి మదమతి దప్పఁగా,
వచ్చి రాఁదిఁగి తేల పెచ్చుపెరిఁగి, ప్రేలి
దివుద పట్టి వాలుక గోనెద, మానుమాను
రిత్తమాటలేల. భార. ద్రోణ. ౪. ౨౬౧.

పెచ్చురేఁగు. అ. క్రి. (పెచ్చు + రేఁగు.) చెలరేఁగు, విజృంభించు.

గీ. నలుగు రేవురు సంగడీ లలమితోడఁ, బోక
లాటలు నాడితోనఁ బోసికొనుచు, జాణ
తనములు నట్టకోనరాలు నోలయఁ, బెచ్చు
రేఁగుచుఁ గొలువఁగా వచ్చె నొకయు.
ద్వా. ౧౦. ౭౩.

పెచ్చెచ్చు. అ. క్రి. (పెచ్చు + ఎచ్చు.) మిక్కిలి అధికమగు.

ఉ. ... తిరుని భార్యను గాసిఁ బఱ్చారాశిం,
గా దౌనరింపఁ జూచెదవు కంతపుఁ
గ్రోధము పెచ్చుటెచ్చఁగన్.
భీమ. ౨. ౧౧౬.

పెజ్జటి. వి. వి. (పెద్ద² + జటి.) గొప్పయతి.
క. ఇటు లుండి కొంతవడి కా, కుటిలాలక
పలుకు వినెడి కుతుకంబునఁ బెజ్జటి
యిటులఁ బల్కె నక్తతఁ, బటుతర తేజ
తేకభావం బగుచున్. (వెన్నల. ౨. ౨౪౩.)

పెటపెట. వి. ౧. (పండ్లు కొఱుకుట, పెటులుట, విఱుగుట, ప్రేలుట, చిటుకులు పడుట, తాఁకుట మున్నగు వానియందగు) ధ్వన్యనుకరణము; అట్టి ధ్వని.

ఆ. పెదవు లదరఁ బండ్లు పెటపెటఁగొఱుకుచు,
దక్షుఁ డాగ్రహించి తపనుఁ బలికె...
భాగ. ౬. ౨౫౦.

ద్వి. పెటపెటఁ జిటిలి పెన్నిదురులు పడిరి...
ద్వి. హరిశ్చ. పూ. ౨౧౪౬.

ద్వి. పెళపెళ ధ్వనులును పెటపెట ధ్వనులు,
కలయ దిక్కులఁ బర్వఁగా విల్లు విఱిగె ...
రం. రా. బాల. ౬౬. పా. ౧౦. పం.

(దిక్కులద్రువఁగా విల్లు విఱిగె, ప్రాఁతముద్రి. పా.)

చ. మిటమిటఁ గాయు తాతపము మించఁగ
నోర్వక గండశైలముల్, పెటపెటఁ బ్రేలి
ప్రేలముల పెంపు వహించెను ...
చిత్రభా. ౨. ౯.

క. అం దొకకూఁద్రుఁడు సుమతి య,నందగుఁ
బద్మిని యనం దనర్చిన పరిపూర్ణేందువదన
యుల్లాలుఁగఁ, బెండవుటంబోని రేమి పెటు
పెటుఁ జేల్పఁగా. శుక. ౩. ౨౪౩.

సీ. చిటచిట యని గాలి చిట్టుగాఁ బెటపెట, గతికలంతంతలు చిటుకు లురలె.

ద్వా. ౩. ౯౪.

క. .. కురియఁగఁ దొరఁగఁగా, బెటపెట నుఱుఁకుచును వాన .

శేష. ౧. అ. (శ. ర.)

సీ. చీఁకఁ జేసి చీఁక ముఱుఁకవిఱుచు మ్రాఁకుల మ్రాఁకఁ బెటపెటల్ మలల విట్టుగఁ జేయు . యయా. ౧. ౪౪.

సీ. కులధరాధరకూటకోటిపాటనపటద్భవణాశని పెట పెటలతోడఁ

(వరాహ. ౩. ౨౩.)

౨. ఎండ తీవ్రముగా కాయుటవలం దగు సను కరణము.

క. పెటపెట పెటఁ గాచెఁ రవి .

(ఇటు ద్విరుక్తి.) రా. వి. ౫. ౯౭.

౫: పెటపెటమను, పెటపెటలాడు.

పెటపెటమను = పెటపెటలాడు. అ. క్రి. (పెటపెట + అను) పెటపెట అను ధ్వనికలది యగు.

ద్వి. పెటపెటమని తెగ ప్రిదిలి కంబంబు, పటపట వ్రయ్యలై పగుల నా నడుమ

ద్వి. భాగ. ౪. ౧౮౦. (శ. ర.)

పెటపెటలాడు = పెటపెటమను. అ. క్రి. (పెటపెటలు + ఆడు.) పెటపెట అను ధ్వని కలదియగు.

చ. .. విల్లు పుచ్చుకొని తప్పక యెక్కిడి నారి లాగుచోఁ, బెటపెటలాడుచు న్విఱిగె నెల్లఁగఁ జప్పుడు వింటఁ దంటఁగన్ ..

అచ్చ. రా. బాల. ౧౩౬.

పెటారి. వి. (సం. పేటారీ, పేటారికా: హిం. పేటారా.) పేటిక, పెట్టె.

చ. మలయుఁ బ్రమోద మూరి పలుమాఱు తీటు కూరిమి మోముదారి న్యీకరిలికి వారిజారి యమునారి పుచ్ఛప్రకటారి ప్రాయపుంగ్రిఁ గలిమి కొటారిదే కద జగాజగి పైడిపెటారి మూయుచే, వలుద కటారి యంచు శకటారి నుతించు మిటారి మించుగన్.

ముకుంద. ౩. ౨౦౨.

పెటిలిం(ల్లిం)చు. స. క్రి. (√ పెటులు.) పెటులఁజేయు, ధ్వనికలుగునట్లు పగుల్చు.)

చ. దినముల పెంపడంగ జడనిధి న్మునుఁగోలిన నీరులోనఁ జేరినలవణంపు ఘట్టముల ద్రుప్య దిరమ్మదరావము లద్రువ్వెక్కని పెటిలించు నార్భటులతో యనఁగా సతతిర్యయంకర, స్తనితములన్ సృజించె నతిసాంద్రఘనా ఘనగర్భగోళముల్. అను. ౪. ౭౭.

క. చటులతర సురభి బాణోద్భటనటనపటు ప్రతాపతాపాగ్ని శిఖన్, జటిలనుని తిపోరాశిన్, బెటిలించుచు వాని మనసుబిగిఁ జటిలించున్. చంద్రా. ౧. ౭౩.

(ఇట భగ్నము చేయు అని తాత్పర్యము.)

పెటిలిపడు. అ. క్రి. (√ పెటులు.) కాకచే వేఁగు, తపించు.

క. ఇటు లాతఁ డుండఁగా నక్కటికాలకయంత నడుఁ గుమారాత్రిన్, బెట్టి పడి పొన్నుపై నట్టిటు పడి తనలోనఁ దానె యూకాంతమునన్. విజ. వి. ౩. ౧౯.

పెటిలు. అ. క్రి. పెట్లు, చప్పుడగునట్లు పగులు,

క. అలరెం దారలు సంక్షోభోల్లసదవధి వ్యగ్ర్యామానదళాద్రి నభావళిఁ బెటిలు

కంకపటలంబుల పెగచిన గోర్పులంది
ముత్తెము లనఁగఁ.
పరమ. ౩. ౨౨౯. (శ. ర.)

పెటిల్లు. వి. పగులునప్పుడగు ధ్వని కనుకరణము.

సీ. పొన్నుపయిఁ బొరల నిబ్బరపు గుబ్బలపొర
పటలి పెటిల్లనఁ జిటిలి రాల...
కువల. ౩. ౨౪.

పెటుకు. వి. ౧. విఱుచుటయందగు ధ్వని కనుకరణము.

(దీని ఆమ్రేడిత రూపము. "పెటుకుపెటుకు")

వ. . . రక్తంబులు గుటుకుగుటుకునం
గ్రోలియుఁ గీకసంబులు పెటుకుపెటుకున
విఱిచియుఁ బ్రేవులు పుటుకుపుటుకునం
ద్రెంచియు . వరాహ. ౬. ౧౧౫.

విశే. పరుషము. విరసము.

(వ్యవ.) వారితో నీవు పెటుకుమాట లాడ వలదు.

పెటులు(ట్లు) = పెడులు. అ. క్రి. ౧. (వేడిమి, బిగువు, మున్నగువానిచే) చిటులు, పగులు, బ్రద్దలగు.

గీ. పెటిలె బ్రహ్మాండభాండంబు చిటిలె
దిక్కు, లురలెఁ బాతాళభువనంబు లదిరె
నభము . భీమ. ౪. ౬౧.

క. పోఁకముడి వీడఁ బులకలు, మూఁక లిడక్
జెమట గ్రమ్మ కాలి చలింపన్, కైక పెటి
ల్లని పెట్లఁగ, రాకేందునిభాస్యఁ గౌఁ
బురాంతకుఁ డంతన్. (పార్వ. ౩. ౫౩.)

౨. ధ్వనించు, శబ్దించు.

ద్వి. పెటపెట పెటిలి పెన్పిడుగులు పడియె.
ద్వి. మారిక్ష. ౨౧౪౬.

౩. ఉష్ణముచేత ఉబుకు ప్రేలు.

సీ. బాగిపెదిక్కులం బొతంబుల యంగములు
పెల్లై పారగఁ బిట్టలు చదఁబడిగ
మరఁదు. చంద్రా. ౨. ౩౪.

౨. తుపాకివంటి అగ్నిప్రసరణాయుధవిశేషము.
(పెట్లుఁగ్రోవి. అవి. శ. ర.)

సీ. పెటులుచప్పుడు లాక్షాభిదస్యయంత్రాగా
పరిరంభమనుభవము ఖేచరుల కొసఁగ.
మనుచ. ౫. ౪౪.

జ. పెటిలించు, పెటిలిపడు, పెటులుఁగ్రోవి, పెట్లకంబము, పెట్లగుండు, పెట్లదిమ్మ, పెట్లమారి, పెట్లాట, పెట్టుఁగ్రోవి, పెట్లుప్పు.

పెటులు(ట్లు)ఁగ్రోవి. వి. (పెటులు(ట్లు) + క్రోవి.) అడురుఁగ్రోవి, తుపాకివంటి దొక యుద్ధసాధనము.

వ. . . తుపాకుల పెళపెళలు పెట్లుఁగ్రోవుల
పెటపెటలు .. కృష్ణ. ౩. ౨౮.

పెట్ట¹. వి. (త. పెణ్ణై.) ౧. పక్షిపశువులందలి స్త్రీ వ్యక్తి.

గీ. కొక్కులార్చుచు లకుముకిపక్కి రీతిఁ, దిఱు
వుచు ధరణి పేమైనఁ దలుపుటగనిఁ, బెట్ట
యని గమకించి చూపెట్టుకొనుచు, నుండెఁ
బావురము ... పారంగ. ౧. ౧౨౨.

వ. సంచారార్థంబు దిక్కులకు వెడలు పక్కుల
రవంబులనక్కఁ దండనంబుపోని ముక్కున
వంకశంబులంబో చరణనఖాంకురంబుల
పెట్టమంపోవుమం గఱచియు, నిఱికియుం
బట్టి యేకాంతప్రదేశంబునం భక్షించుచుండిరి.
కాశీ. ౬. ౨౯౩.

౨. ఆఁడుకోడి.

సీ. కుక్కుటీశాబ మగును పెట్టయనఁగను ...
ఆం. భా. ౨. ౯౨.

విశే, పశుపక్షులలో స్త్రీజాతిది.

క. ఆలేమ యిల్లు వెడలెను, గోలయుఁ బెర
నొక్క పెట్ట కుక్కుటి గొమచుచున్
శుక. ౨. ౩౩.

పెట్టు³. వి. (సం. శిత్రమ్) లోష్టము, పెల్ల, బెడ్డ.

సీ. . వెలియు లోష్టము పెల్ల పిట్ట పెట్ట గడ్డ
బెడ్డయనంగఁ గనుపట్టు
ఆం. భా. ౨. ౨౩౦.

పెట్టమారి. వి. (పెట్టు¹ + మారి) ఆఁడుకోడి పోలికనుండు కోడిపుంజు.

సీ. కుక్కుటంబు పుంజనఁగ నదరునది
పెంటిపోలికనున్నఁ బెట్టమారి యనఁగఁ
బరఁగు. ఆం. భా. ౨. ౯౨.

పెట్టించు. స. క్రి. (√పెట్టు) పెట్టఁజేయు.

౧. (ఆహారాదులు) ఇప్పించు.

క. మఱియును నొకనాఁ డెవ్వరు, నెఱుఁగక
యుండంగఁ గౌరవేంద్రుఁడు ధర్మం, బెఱుఁ
గక విష మన్నముతో, గుఱుతొని పెట్టించె
గాడ్పుకొడుకున కతికిన్.
భార. ఆది. ౫. ౧౪౭.

౨. విడిపించు.

సీ. అప్పాటఁ బ్రబలు జటాసురు నడరి దండితుఁ
జేసి మనలఁ బెట్టించుకొనియె.
భార. విరా. ౧. ౩౪.

గీ. సమరమునఁ గావ నోపిన భార మొప్పఁ
జెప్పునే కొంకెరందు విప్పచ్చుఁ దడరి,
పశులఁ బెట్టించునప్పుడు నీ బలము విఱుంగ,
దర్యుశే నీవుఁ గర్ణుండు నచట లేరె.
భార. ఉద్యో. ౨. ౨౭౪.

౩. నెలకొల్పు, స్థాపించు.

సీ. పెట్టించె నెక్కైన వృద్ధ్యాస్పదంబుల ధర్మ
సత్రంబు లుద్యానములును.
చిత్రభా. ౧. ౪౬.

౪. నాఁటించు, పాఁతు.

వ. . వేలకొలఁది పెరువునకు నేను కొందవులను
ఇచ్చి ద్రుంఘర లేయి పోఁకద్రాక్షలు
పెట్టించి నీవురు దపస్వులకు నా చంద్రా
ర్కము భోజనము నడచునట్టుగా నీలోఁట
ఇచ్చి . ద. సా. ౪. ౧౦౫౪.

వ. . సహావాసి తియప్పరికం దగువాల వెట్టి
విలసిల్లొని పోఁకతోఁట పెట్టించి
ద. సా. ౪. ౧౧౧౪.

౫. కట్టించు, నిర్మింపఁజేయు.

సీ. పందిళ్లు వెట్టించి పైఁగొమ్మ లెగయించి
గుండుదూలము పవిశేయ్యఁ గూర్చి . .
ఉ. హరి. ౨. ౯౨.

౬. వ్రాలుచేయించు.

సీ. కలుగు సిద్ధ వ్యజనంబుల నెల్లఁ బట్టి తెప్పించి
యశ్వాగ్రహస్తీమకర్ముఁ, దైశ్వాశ్వరతర
శాస్త్రి యటంచును వ్రాలు పెట్టించు ...
పరమ. ౫. ౩౫౦.

౭. ఉంచునట్లు చేయు.

గీ. లీలఁ గలకంఠి పదముఁ గెంగేలఁ బట్టి, సప్త
పదములు పెట్టించె జనవిభుండు . .
ఇందు. ౬. ౬౨.

(త్రొక్కించు, అని భావము.)

పెట్టిపోఁతలు. వి. బ. (√పెట్టిపోయు.) అన్న పానాదు లొసఁగిచేయు పోషణము, ఆదరణము.

గీ. పెట్టిపోఁతల పోఁగపాని పెట్టిపాని, యింటి
కడ నుండి ధూర్జడు బంటువాఁడు. ...
శుక. ౨. ౨౦౯.

సీ. పుట్టినిల్లని పెట్టిపోఁత లాసించిన యక్క-
చెల్లెం డ్రెంత యడలవలయు.
నిరం. ౨. ౧౨౭.

పెట్టిపోయు. అ. క్రి. (√పెట్టు.) అన్నాదు లొసఁగి పోషణముచేయు.

సీ. పెట్టిపోసినవాఁడె చుట్టాలచేరికఁ గలిమి గల్గిన
వాఁడె కాంతవలపు. (రామలిం. ౪౪.)

పెట్టు. స. క్రి. (క. త. పెట్టు.) ౧. (అహారము, జీతము, బహుమానము, మొ॥) ఇచ్చు, ఒసఁగు.

(క.) ఆహారమిచ్చు.

చ. ప్రియమెసఁగం దగం బిలిచి పెట్టెదు కూరది
లెస్సకూడు ..
భార. ఉద్యో. 3. ౨౨౨.

గీ. అఖిలకళ్యాణగుణశీల యా సుశీల, పెట్టెఁ జేతి
మీఁదుగా వెల్లచుటములకు, భర్తతోఁ
గూడ ముత్తాటిపండు దినియు, నెత్తి మున్నస్త
గుజ్జుల నెందకొని. పాండు. ౮. ౨౬౩.

(చ.) జీతమిచ్చు.

క. పలికెవశంబెను వెనుకనుఁగొలిచిన భటుఁ
డరుగుచేనిఁ గొన్నధనం బీ,వలయును బతి
డా పనిపినఁ, గొలిచినదినములకుఁ బెట్టి కొలు
వుడుపఁదగున్. విజ్ఞా. ౨. ౩౮.

(ట.) బహుమానమిచ్చు.

సీ. పంచాంగమయ్యకుఁ బాగ సమర్పించు నట్టుక
కానికిఁ బెట్టు మురువు.
హంస. ౫. ౧౩౮.

(త.) అధికారమిచ్చు.

క. ... ఓజితికి దళవాయితనము పెట్టకు సుమతీ.
సు. శ. ౭౮.

(ప.) మాల్యము (వెల) గానిచ్చు.

ఆ. .. మేను, దీనిరహిఁ బుణ్యమమ్మరు కప్పు
రంబు పెట్టి యుప్పు గొనుట.
[illegible]

(గ.) ఇచ్చు, అనుభవింపఁజేయు.

క. కుడుచుట పెట్టక కూడ్రుఁడు, కడు వెచ్చుఁడు
మూర్ఛవట్టి కనకముఁగొలుచుం, బుడమిపతి
ధర్మకృతులకు, నిడ దగు సగము గాని మేది
నీశ్వరవర్యా. (భార. శాం. 3. ౮౩౨.)

ద్వి. ఏ మంద పెట్టిన వెఁగుఁ బ్రాణములు.
ద్వి. హరిశ్చ. ఉ. ౨౦౨౦.

సా: పెట్టిన తినువారే కాని తిట్టిన పడువా
రుండరు.

౨. ఇడు, వైచు, వేయులవలెనే ఇది సందర్భ
మును బట్టి పెక్కర్థముల నిచ్చును.

చ. .. అవ్వనంబున లతాలలనల్ మృదులా
నిలాపవృద్ధితకుసుమాక్షతావళులు సేసలు
పెట్టినయట్టి రైరి ..
భార. అది ౮. ౧౩. (ఇట చల్లు.)

క. అని తలఁచి యొక్కపత్త్రిక, తనతనయుని
పేర నేకతమ్ము స్వహస్త,మ్మున వ్రాసి
ముద్ర పెట్టి పనిచెనయుఁ దగుచుఁ జంద్ర
హాసుని భువనకు ననియన్.
జై. భా. ౧. ౬౩. (ఇట వేయు.)

క. .. లేఁజిగురుఁటాకులు పెట్టిరి, దిగదిగ
న ద్దేవియాజ్ఞ దివ్యపురంధ్రుల్.
భీమ. ౨. ౧౨౭.

గీ. ఎంత చేసిన వాసింపఁ గొదుటి కడుగు,
పెట్టదయ్యెను గజ్జావిభీమముగఁ, దోఁకఁ
ద్రిప్పుచుఁ గడు వెన్కఁ ద్రొక్కుఁ గాని...
కళా. 3. ౪౭. (ఇట ఉంచు.)

సీ. ఒకటి నొక్కటి చూచి యుతికి కేంకలు
పెట్టునీదల నుమిగూడి కెమురుపెట్టు.
శుక. ౨. ౩౮౨.

సీ. పరుసలుపెట్టి దువాళింప నుడి పిడి వెలి
మాపు మోపదు మెనుకకాలు.
కరాహా. ౧౦. ౧౯.

(పరాసలు పెట్టి = పంతులు వేసికొని.)

క్రొంగన్ను పెట్టు = మూగన్ను వేయు.

గీ. ఇరుట జంతులలోపల నెద్దియైనఁ, బెద్ద
నిద్రకు క్రొంగన్ను పెట్టెనేని, దాని కబ్బు
విమానకతంబు గొలుచు, బ్రహ్మరాజేంద్ర
లోకసామ్రాజ్యపదము. (వరాహ. ౯. ౪౯.)

(ఇట కన్నులు పోలవైచు అని భావము.)

౩. వర్ధించు.

ఉ. కంచము పెట్టికొన్నయది కర్పరయుగ్మము
చేతబట్ట సేకరించుచున్నవాఁడు మన
దేవర విష్ణుఁడు . . హర ౭. ౧౭౫.

గీ. పచ్చకామానికంబుల పళ్లెరములఁ, బచ్చ
గంధనిహార కేరపదములఁ జాచి, పెట్ట రని
పెండ్లిపెద్దలు పెదము పెట్టఁ, బెట్టుటకు
వంగవలకును బలెఁ దదవు.

శైవ. ౭. ౧౨౨

౪. (పన్ను, ఋణము, మొ.) చెల్లించు.

గీ. సఖ్య సంబంధములఁ జేసి చక్రధరుఁడు,
ద్రుపదుఁడును దక్కఁ దక్కిన నృపులెల్ల,
నరియఁ బెట్టనివారు లేరు .

భార. సభా. ౨. ౧౦౭.

క. అప్పిచ్చి నతనియాతడును, నప్పు మగుడఁ
బెట్టు నతనియాతడు గలచో, న ప్పిచ్చి
వాడు పొంకగు, నప్పు మగుడఁ బెట్టి నతని
యాడు నిజ మగుస్. విష్ణు. ౩. ౩౯.

క. అప్పులు పుట్టక పరపతి, దప్పు చరింపంగ
వారకరశాత్రులు మున్న ప్పిచ్చినవారలు
మా, యప్పులు పెట్టు మని చాల నలజడి
పెట్టన్. దశ్మా. ౪. ౧౧౦.

సీ. ... దాసిగా పెల కుంటెఁగి పెట్టి,
కొనుడు ... మార్కం. ౧. ౨౧౩.

౫. పోషించు, పెంచు.

(ఈ యర్థమున నిది పదార్థములతోఁ జేరును.
అప్పుడు పూర్వమందున్న విశేష్యముయొక్క
యుపర్ణకమునకు లోపపూర్ణబిందువులు వైకల్పి
కములు.)

ఉదా: సుఖపెట్టు, భయపెట్టు.

సీ. సభలోన నట్టు దుశ్శాసనుం డవమాన
పెట్టంగ నచ్చటి పెద్దలెల్లఁ, బలుకక
యుండఁగ ... (భార. ఆశ్ర. ౧. ౧౭౭.)

ఉ. అక్కట కొనపోయి యడియాసలఁ
జావక యున్నదాన ము, వెన్నక్కరి నే
దురంతదురితోత్కటబాధలఁ బెట్టియున్న
నా, కెక్కడి దుఃఖశాంతి

భార. విరా. ౨. ౨౭౭.

ఉ. పుట్టఁగఁ బుట్టఁగాఁ దునిమెఁ బుత్రుల
దేవకి గన్న యందఱం, గట్టిడి పాపజాతి
యగు కంసుఁడు తద్విధి చిత్తమున్ వగం,
బెట్టెడు రోహిణీకలితపింద ... కొండును
దప్పి మీని మీ, పెట్టయినన్ మహాత్మ భరి
యింత్రము దీవనఁ బొందు మెంతయున్.

హరి. పూ. ౫. ౧౩౯.

౭. ఆరోపించు, మోపు.

క. క్షమియించు వారిఁ గని చాలమి పెట్టుదు
రైనను దలంప ననూనక్షమయ కదా
మెఱయు తోడవు ..

భార. ఉద్యో. ౧. ౪౦.

క. ప్రీతిఁ గులశ్రేష్ఠునిపై, నాతతముగ లేని
బ్రహ్మహత్యాదిమహాపాతకము పెట్టి తిట్టిన,
యాతం డేనూటనాలు గచ్చుఁ బలం
బుల్. విష్ణు. ౨. ౪౯.

క. కోట వలసి యాచించెత, రోటుమి పెట్టం
గి తంగి యున్నటి యుదక ...

హర. ౬. ౫౨.

౮. అమర్చు, తీర్చు.

గీ. కూరు కొనపెట్టినట్టులు గొంద యుజ్జ్వ
లాయుధములు గంకటములు నమర నున్నఁ,
జూచి చావనివా రని చూడు చేర, నరుగ
కున్నవి కంకగృధ్రాదు లలికి.
భార. స్త్రీ. ౧. ౨౦.

గీ. ... కంకరాద్రి,కాననము మోచి మందరా
గంబు దాకఁ, బాజ పెట్టిరి తిమ్మలబలము
దొరలు. మనుచ. ౫. ౮౮.

సీ. ప్రియకు ధమ్మిల్లంబు పెట్టినాఁ డిక్కడ .
భాగ. ౧౦. పూ. ౧౦౨౬.

సీ. ముంగిట గోమయంబున గోముఖము దీర్చి
కడలు నాల్గుగ మ్రుగ్గుకట్ల పెట్టి.
కాశీ. ౪. ౧౮౧.

౮ అలఁదు, రాచు

చ. బిగిచనుదోయిఁ జందిరము పెట్టి నికేకద
సాంధ్యకృత్యముల్ (గంధ. ౨౪. పా)

చ. . తగుమాత్రము సున్నము పెట్టి చుట్టి
య, య్యిరుగడ నొక్కి యాకుమడు
పిచ్చిన . సారంగ. ౩. ౧౩౯.

చ. సురప్రకరంబు కళింగమేదినీ,విభు నవ
కీర్తికజ్జలము వేమఱు పెట్టి పరించు
నిచ్చలుఁగా. ఆము. ౧. ౪౦.

౯. ఆభరణాదుల ధరించు.

సీ. కట్టినచీరలు పెట్టిన తొడవులు కొక్కిడి
వాహంబులు .. విజ్ఞా. ౩. ౧౩౨.

సీ. ధరియింపనేర్చిరి దర్భకొట్టైదుఁబ్రేళ్ల లీల
మాణిక్యాంగుళీయకములు. (భీమ. ౧. ౪౦.)

క. ... బిరుదులు పోలికలు దున్నఁబెట్టిరో
యనఁగన్. ఆము. ౪. ౧౨౫.

౧౦. ధరింపఁజేయు.

సీ. ... బిసకాండహారంబు బెట్టు హారిణి.
హైమ. ౨. ౧౪౧.

సీ. పసివాఁడు కట్టిన పాలభూసర కాని పెట్ట
పొమ్ములు లేవు బిడ్డలకును.
(కుచేల. ౧. ౩౬.)

చ. .. కస్తురిం, గొని యిడు బొట్టు నా
కనుచుఁ గూర్మి నొసంగిదఁ బెట్టుచుండ ...
ఆము. ౫. ౬౨.

(బొట్టును. అను కర్మపదమధ్యాహార్యము.)

౧౧. కలిగించు.

సీ. అనలాక్షుఘనజటావనవాటి కెవ్వాఁడు వన్నె
పెట్టునసార్థవంపుఁబువ్వు.
మనుచ. ౧. ౧౭.

ఉ. . మృదుపల్లవకోమలతల్పదద్వయీ,
పాటలకాంతి మూలి మణిపంక్తికి వన్నియ
పెట్ట నాజగన్నాటకసూత్రధారి యదు
నందనుఁ దర్శిలి మ్రొక్కె .
పారి. ౧. ౧౨౦.

సీ. లచ్చి యన్నకుఁ దమ్ములకును వాదులు పెట్టి
కలకల నగుమోము కళల నీన ...
సారంగ. ౨. ౪౨.

౧౨. దిగవిడుచు, విడుచు.

ఉ. ... మదీయభార్య కీ,ర్తిప్రియ దినిఁ బెట్టి
చనుదెంచుట ధర్మువో నాకు . .
భార. ఆది. ౨. ౬౩.

చ. అదలిచి లక్ష్మణుండు విజయాత్మజుఁ
డాఁకినఁ జూచి యమ్ములం, బొదవఁగఁ
బుత్రుఁ బెట్టి చన కోపక్రమ్మఱ రాఁ
గాంచి ... భార. ద్రో. ౨. ౭౭.

గీ. తగిలి నా జీవమునకు నాధారమైన, నీవు
నను బెట్టి పోఁ జన్నె భావజన్మ.
కు. సం. ౫. ౫౫౪.

౧౩. (పశుపక్ష్యాదులు.) ప్రసవించు.

క. కటికి మి ట్లను నీకుం, గట్టని నీడముల
గావె కింధికటంబుల్, ప ట్టయినచోట
గ్రుడ్లం, బెట్టుము నీ వనిన
వేం. పంచ. ౧. ౫౮౫.

(వ్యవ.) ఆ కోడి నాలుగు గ్రుడ్లు పెట్టినది.

(వ్యవ.) ఆ యావు మంచిదూడను పెట్టినది.

౧౪. పక్షులు గ్రుడ్లను పొదివి పిల్లలను చేయు.

సీ. చతురభాషిణి యొకశారిక వర్తించు నది
పిల్లఁ బెట్టి యింపారుపండ్లు, తెచ్చి యస్మిలి
దాని కిచ్చుచో ...
భార. శాం. ౩. ౨౮౫.

౧౫. ఒప్పగించు.

గీ. చదువఁ బెట్టిరి వేదంబు పదముఁ గ్రమము,
సాంగముగ బాలకుని నుపాధ్యాయునొద్ద
కాశీ. ౪. ౧౩.

సీ. గరిమ మహాభాష్యగురువిరుద్ధను దగ
శాస్త్రము లెంతయుఁ జదువఁ బెట్టె.
పరమ. ౫. ౧౬౨.

౧౬. ఉంచు.

ఉ. వార్ధి లసత్తరంగహస్తంబుల నెత్తి
పెట్టెఁ దనపైకతతీరముఁ జేర న మ్మునిన్.
భార. ఆది. ౩. ౧౧౯

చ. .. సర్వపితామహుఁ డబ్జనాతియుక్,
సమధికదీర్ఘజీవి యను శబ్దము పెటక పిల్వఁ
డున్నఁడున్. హరి. ఉ. ౯. ౧౦౪.

గీ. మంత్రపుష్పంబుఁ బెట్టి మన్మథవిరోధి,మూర్ధ
భాగంబునందు పజ్మాద మెసఁగ.
నైష. ౭. ౧౧౦.

క. ఆ దైవత పెన్నటి కిఁ,పైఁడలిపై దయను
బెట్టి ప్రత్యక్షముగన్. (పార్వ. ౪. ౭౫.)

౧౭. పెలకొల్పు, నిలుపు.

ఉ. . ఖరాంశుమూర్తిపైఁ, బెట్టినచూడ్కితో
హృదయపీఠికయం దమృతాబ్ధిమందిరం బట్ట
మగటి ... (కవిక. ౬. ౯.)

గీ. నిండుకేసవి మరుభూమి నిర్మలముగఁ, జేర్మి
సలిలాన్నసత్రంబుఁ బెట్టినట్లు ...
భీమ. ౫. ౧౫౨.

గీ. ఇటుల నయ్యంబ మనసులో నీకుఁ బెట్టి.
పార్వ. ౪. ౪౨.

౧౮. నియోగించు, పనుచు.

ఉ. కటకుఁ గాపుగా నిదుర గానఁగఁ జాలెడి
వారిఁ గొందఱం, బెట్టుచు వచ్చి ...
భా. రా. యు. ౨౫౮.

గీ. మీర లెనమంద్రు భుజగేంద్రవారు వొద్ద,
భక్తిఁ బూజింపఁ బెట్టుఁడు పాశుపతుల.
భీమ. ౪. ౨౦౮.

౧౯. (నారు లోనగువానిని) గ్రుచ్చు, నాఁటు.

క. సుగ్రీవుఁ డయో,మీ పెట్టు పెట్టుగాఁడా,
చేపట్టినపెమకిఁ గినుక సేయుందగునే.
రామా. ౬. ౪౩.

చ. భయ మను తొల్లికక్ష విమలభావవసుంధరఁ
బెల్లగించి భక్తి యనెడువిత్తుఁ బెట్టి ప్రకట్టీ
వది సమ్మదవారిఁ జల్లగా, ...
కాశీ. ౪. ౧౨౨.

సీ. పేదకై కృషి చేసి పెట్టినసస్యంబు లెల్లఁ
బో దైవఁ గొల్వాళ్ల నరసి.
కవిక. ౫. ౧౬.

౨౦. చేయు, కావించు.

(ఈయర్థమున కొన్నిక్రియల తుమున్నంతరూప
ముల కనుప్రయుక్తమై వానిప్రేరణార్థ
మును తెల్పును.)

ఉదా: చేరఁబెట్టు = చేర్చు, కూడఁబెట్టు,
పరుండఁబెట్టు, లెం.

ద్వి. కడఁగి కన్నము పెట్టి గడియలఁ దీయు.
ద్వి. పల. ౪. ౨౫౯.

ఆ. అంతిపురములోని కన్యలపేరిటి, పోరు
టేఁగ నైనఁ బొలయకుండ, నాజ్ఞ వెట్టి
శారదానందగురు నాజ్ఞ,వెట్ట నేర నైతి వేల
నైతి. విక్ర. ౩. ౫౯.

గీ. పెక్కుమాటల నిటు జాగు పెట్టనేల.
కాశీ. ౨. ౭౭.

క. పూని పెట్టినతంత్రంబుఁ గానలేఁడు.
నిగం. ౪. ౨౦.

సీ. క్రించుఁ నీరిలో ముంచుచు నెత్తుచుఁ
గారించి తీరంబుసేరఁ బెట్టి.
భార. ఆది. ౫. ౧౬౬.

మ. ... తల్లిదండ్రుల్ మనంబు విరాజిల్లఁగఁ
గూడఁ బెట్టినధనంబుల్ ...
సారంగ. ౨. ౭౫.

౨౧. నిర్ణయించు.

క. ... దుర్యోధనుఁడు లగ్నము పెట్టఁగ ధవళ
చ్ఛత్రముపట్టఁగ దుర్జయుండు రథమెక్కు
తతిక. వరాహ. ౩. ౨౮.

సీ. కొలఁది యీ నీ దండవెల యెంత నా దండ
కును వెల పెట్ట నెవ్వనితరంబు.
ఆము. ౨. ౧౯.

౨౨. కట్టు, నిర్మించు.

ఉ. పెట్టనికోట నీకు హరి భీముఁడు పర్జునుఁ
డుండ రణంబునం, దొట్టిన మంటలు ..
భార. ఉద్యో. ౧. ౨౯౮.

చ. ... గద్దమున గూఁడులు పెట్టిన పక్షి
కోటి పెన్నొరప మొఱుంగఁడు ...
వరాహ. ౧౦. ౫౩.

౨౩. కల్పించు, పన్ను.

క. .. మదీయ సంగీతచాతుర్యంబు వార్తలు
క్రమంబున విజ్జగన్నాయకునకు వినంబడు
నట్టి యుపాయంబు పెట్టెదం గాక ..
కళా. ౨. ౭౧.

౨౪. (దారి) నిర్దేశించు, చూపు.

చ. వా, రరిగిరి చుప్పనాతి మద
ముంచుచు ముందఱఁ ద్రోవపెట్టఁగన్.
భా. రా. అర. ౨. ౧౬౧.

గీ. లేచి పోవంగఁ దత్తఱ మేచి తోడి,వారు
పన నేమ ముడిమోపు వటువ కెత్తి, పోవ
వాఁ డిందురం దని త్రోవ యడవిఁ, బెట్టి
రొకవాఁగు డిగ నీలపెట్టుటయును.
ఆము. ౬. ౮౩.

గీ. శ్రీరంగనాయకుఁడు పెటి,వట్టి త్రోవ
యయ్యెడు ... పరమ. ౫. ౩౫౫.

౨౫. మూయు.

ఉ. ... అతం డేవిధమో యెఱుంగఁ దలు
పిమ్ముగఁ బెట్టినయట్ల యుండఁగాన్.
మార్కం. ౫. ౧౩౪.

గీ. అనుచు రాగరసార్ద్రాంతరంగ యగుచు,
సుదతి కనురెప్ప పెట్టక చూచె వలని ..
కవిరా. ౨. ౧౫౧.

౨౬. ప్రహరించు, కొట్టు, చఱచు.

చ. ... పవనాశ్వము ధేయని కక్కసంబులన్,
పదపద గాఁగ త్రేపియును జాటులఁ
బెట్టియు నేమిచేసియున్, గదలంపలేక
యవ్విధము కవ్వడి కేర్పడ విన్నవించినన్.
వై. భా. ౪. ౮౮.

ఉ. ... త్రిమూర్తులఁ బట్టి కట్టి యాపట్ట ట్టున
నీక మేను పగపై పడగా కొకపెట్టు పెట్టి
తిన్. చంద్రా. ౩. ౩౪.

గీ. ఇట్లు కోలాహలంబు గాఁ బెట్లఁ బెటి ..
హైమ. ౪. ౬౬.

సీ. తోఁగల కెంగ్గలు వైవ దూర మేఁగమిఁ
బెట్టు చప్పట్లఁ జన్నులు జదలుఁ గదల.
ఆము. ౪. ౧౬౩.

౨౬. కొన్ని సకర్మకధాతువుల క్త్వార్థకరూపముల కనుప్రయుక్తమై "అత్యంతము, పూర్తిగా" అను నర్థములిచ్చును.

ఉదా : విడిచిపెట్టుము, వదలిపెటుము, ఆ మాటలు కట్టిపెట్టుము, వెం.

వ్యవ. అత్తగారు కోడలిని కోసిపెట్టుమన్నది.

౨౭. పలుకు, ఉచ్చరించు.

ఉదా . జయపెట్టు.

శా. .. భామా రోఁ దప మాచరింతు విధి క
బ్రహ్మణ్యముం బెట్టుచున్.
మనుచ. ౩. ౧౦౨.

సీ. శరదాగతారాతిధరణీరమణు లయ్యెడియ్యలు
పెట్టుచు సేవ సలుప. (సారంగ. ౧. ౬౨.)

వ్యవహారములోని కొన్నిప్రయోగ విశేషములు.

౧. కోఁడు బడి పెటి రేపు సెల విచ్చెదరు.

౨. ఎద్దు బండిని చెట్టునకు పెటినది.

౩. మే మింకను ఊరఁగాయ పెట్టుకొన లేదు.

౪. తద్దినముపెట్టు (ఆచరించు.)

౫. నైవేద్యముపెటు (అర్పించు.)

౬. బొబ్బలుపెట్టు (అరుచు.)

౭. కనుపెట్టుకొనియుండు (వేచియుండు.)

౮. ఒట్టుపెట్టుకొను. (ప్రమాణముచేయు.)

౯. బాణము సరిగా పెందకు గురి పెట్టి వేసినాఁడు.

౧౦. శాపముపెట్టు = శపించు.

౧౧. దయ్యాలపెట్టు = ప్రయోగముచేయు.

౧౨. ఏమొగము పెట్టుకొని వాఁ డిక్కడకు వచ్చును = ఏసిగ్గుమాలి వాఁ డిటకు రాఁడు.

౧౩. వాఁడు మామాట చెవిఁ బెట్టలేదు.

సా . చేతిలో వెన్న పెట్టుకొని నేతికై అంగలార్చుట = పరికరము సిద్ధముగ నుండఁగా కావలసిన వస్తువునకై తహతహపడుట.

ఉ. . నీవు గల్గ నే, నల్లవిభుండు రాఁ దరి
మహాపరితాపము నొంది యేల చింతిల్లఁగ
వెన్నఁ బెట్టుకొని నేతికి నేటికి నంగలార్పఁ
గన్. సారంగ. ౨. ౬౦.

కంటనువత్తిపెట్టుకొనుట. = మిక్కిలి శ్రద్ధ వహించుట.

మ. బ్రహ్మమిత్త్రుండు శిష్యులకున్
గంటను వత్తిబెట్టుకొని యాయుర్వేద సా
రంత ప్రౌఢుఁ జేర్పున్ .
మనుచ. ౫. ౭.

అ. క్రి. ౧. కలుగు, పొడము, ఏర్పడు.

క. గదగద వడఁకెదు మేనన్, నిడువెండ్రుక
పెట్ట . ఉ. హరి. ౬. ౯౬.

ఉ . మౌనిసమూర్తియుఁ దయ్యె మేనిపైఁ,
బెట్టినపుట్ట సెట్టివిసి బీఁటలు వాఱ ...
పాండు. ౫. ౨౪౯.

సీ. కనుపట్టులోయ గంగానిర్ఝరము వాఱఁ
జలువ యా నయ్యేటికెలఁకులందు, నిసుక
పెట్టిననేల మనుచ. ౨. ౧౯.

౨. పరిపోలు, పాటివచ్చు.

లయగ్రాహి. . ఈ చవికె నే చవియఁ బెట్ట
దని చూచి కైకొన్నచవి ...
భోజరా. ౭. ౧౨.

౩. కొన్ని యకర్మకక్రియల క్త్వార్థముల కను ప్రయుక్తమై ఆ యా పనులు పరిపూర్తార్థము చేయుటయును తెలుపును. సాయపడు, తోడ్పడు, అను నర్థముల నిచ్చును.

ఉదా. కొనిపెట్టు, చేసిపెట్టు, తెచ్చిపెట్టు,
వ్రాసిపెట్టు మొ॥

౮. కొన్ని క్రియారూపముల కనుప్రయుక్తమై ప్రేరణార్థకముగా నుండును

ఉదా చూపెట్టు—చూపు, చూపించు

(వ్యవ) నీనేర్పు చూపెట్టుము

రేఁపెట్టు—రేఁపు, రేఁగునట్లు చేయు

(వ్యవ) మఱచిన విషయములు జ్ఞప్తికి తెచ్చి యతనికోపము రేఁపెట్టవలదు

తినిపెట్టు—తినిపించు (వ్యవ) బిడ్డకు అన్నము తినిపెట్టు

నేర్పిపెట్టు — నేర్పు (వ్యవ.) నోరెఱుఁగని ముద్దరాలికి కొంటెమాటలు నేర్పిపెట్టఁదగునా!

పెట్టు. వి ౧ దెబ్బ, కొట్టు

క. దనుజేంద్రుఁ జెఱలు విడుమని, పెనఁగకు
పులిగొన్న మృగము పెట్టునఁబడునే, పనుఁ
ద్రావు బాలుఁడవు నీ, వనికల వడి చక్కఁ
ద్రోవ నలవియె నీకున్

హ. సం. ౧౦. ౧౩౨

గీ. ఎందు నీతివిహీనునిఁ జెందునట్టి, సిరిని దిట్టుదు
రెల్లు దాఁ జేర నితని, ననుచు భూజను
లందఱు నిసుముఁ గూడి,యున్న యగ్నికిఁ
బెట్లు రాకుండు నెట్లు?

కళా. ౩. ౨౫౫.

ద్విపద. కుదిసియగ్గదఁ బుచ్చుకొని బిట్టుఁ జేయ.
బెదరివాఁడొకవింత పెట్టొసరించి .

రంగా రా సుం. ౩౮౩

(వ్యవ.) కోలలేని పెట్టు, త్రాడులేనికట్టు
పడికొను పదిరోగముల పెట్టు
గోడపెట్టు చెంపపెట్టు రెండును తగిలినవి

౨. దానము, ఈవి

(చూ పెట్టుడు, పెట్టుపోఁతలు)

(వ్యవ) మాటలు మాయమ్మవి, పెట్టు సవతి తల్లిది పేగుచుట్టమా! పెట్టుచుట్టమా?

3 ఆవృత్తి, తతి

చ. అతనిన్ నాయకుఁ జూచి రోఁచి యని వీరావేశ
దుర్దాంతమై, కవిసెన్ గుంతభుశుండితో
మరగదాఖడ్గాదిశస్త్రాస్త్ర తీవ్రవిహారంబు
విరోధదుర్వ్యవహసంరంభంబుగా నొక్కపె,
ట్టవడిం దద్బలమెల్ల నారదుఁడు పెద్క్కాం
గుంచె సారింపఁగన్

భార విరా ౩. ౧౮౨.

(ఒక్కపెట్ట = ఏకకాలమందే.)

క. ఆ మహిమ మెఱుఁగఁ జేరని, పామరులా కార
భ్రాజఁ బరఁగుదు రొక పెట్టామడ చన
నోపక యర,యామడ చని నిల్చినట్టు లార్తి
విశేషి. వా రా. ౫.

చ. ద్రుపదునికేన పైవడి తోలినఁ జూచి వృకో
దరుండు దేవపతిసుతుండుఁ దాఁకి యనిశా

రణమున గ్గురు నొంపనేచి యుగ్ర పువడి మాత్స్య
కేకయ ముఖంబగు పాండవసైన్య మొక్కఁబె,
ట్ట పరఁగి నీ బలంబుల కడంక యడంచి
మదించి పేర్చినన్.

భార. ద్రోణ ౫ ౯౩

ద్వి. అంతంతఁ దప్పసెగ్రంతులై జనులు, గొంత
విశ్రమ మంది గొబ్బన చెలఁగి, కట్టలు గట్టి
వత్సరపర్వతము, బిట్టు గలఁగి నొక్కఁ-
పెట్టునఁ గూడి పర్వతాగ్రంబెల్ల వధమునా
నెరవి, 'పర్వతయాత్ర మమ్మఁ బాలింపు'

పండితా పర్వ ౩౭౧ పా

౪. మాటు.

వ. కవలు గడింది మగలు సాత్యకి సత్యపరా
క్రముండు పాంచాలోత్తముండగు నుత్త
మౌజుం డుదాత్తబలుండు శిశుపాల తన
యుండగు ధృష్టకేతుండు ధీరుండు భీష్మ
పాతన హేతువయిన శిఖండి యఖండ పరా
క్రముండు సాధ్రుండు రెంపవ రుద్రుండు
యాదవ శ్రేష్ఠుండగు చేకితానుండు మాన
ధనుండు ద్రౌపదేయు లకేయులు గేకయు
లేవురు లేవుర పట్టు

భార. ద్రోణ. ౧౬౯.

మానిక్ కావున నీదెస నాతనికిౙ విముఖ
త్వము గల్గదు భక్తిమెయిం, దానివయుం
బెనయుం గొనియాడుట దప్పదు కాంచెద
నాతనినై, నీవును నెయ్యముఁ గారుణి
కత్వము నెక్కొనఁ దమ్ముల నవ్విభుండున్,
లేవుర పెట్టుగ సంతతి కల్మియు నీ మది
నిల్పుము పెంపొలయున్.

భార. స్త్రీ. ౧. ౯౦

పెట్టుఁజుట్టము. వి. (పెట్టు + చుట్టము)

చూ. పెట్టు²

పెట్టుఁజెట్టు. (పెట్టు + చెట్టు) కల్పవృక్షము, వేలుపుఁజెట్టు.

పెట్టుకొను, స. క్రి ౧ తాల్చు, ధరించు.
నగలు పెట్టుకొను, పువ్వులు పెట్టుకొను

౨ వహించు.

వ్యవ రామదాసను పేరుపెట్టుకొను

ఈ కార్యభారము నేను నా నెత్తి మీఁదను
బెట్టుకొంటిని.

౩ ఉంచుకొను

వ్యవ ఈ బాలుని నేను నాయొద్దఁబెట్టుకొని
పోషించితిని, అతఁడొక వేశ్యను బెట్టు
కొనెను.

పెట్టుకోలు. వి. పెట్టుకొనుట.

ఉ. కేవలు శత్రునిం బరిభవించుట శత్తమఁ
రిత్త వైరముం, దామదిఁ బెట్టుకోలు సుఖ
తంత్రముగాదు సుసంధికాలముౙ, నీమద
గంగ రూపడఁగఁ జేయుటయుౙ బలదగ్గ
మైనవాఁ, డేమియునైన వధ్యుఁడను నిట్టి
వినిశ్చయమాత్మఁ గల్గుటన్.

భార. శాంతి. ౩. ౨౨.

పెట్టుక్రోవి. వి. చూ. పెట్టుఁగ్రోవి.

పెట్టుడు. వి. పెట్టు³.

పెట్టుబడి. వి. వ్యాపారమునందు ముందుగా వెచ్చమునకై మొదటపెట్టెడు మదుపు.

పెట్టుమందు. వి. వశ్యౌషధము.

ఉ. పతి నను నొల్లఁ డవ్విభునిఁ బాయుట
కోర్వఁగఁజాలనక్కటా, గతియిఁక నాకు
నెద్ది గజగామిని యానతి యిమ్మటంచు దు,
ర్మతమున సిద్ధురాలికిఁ గ్రమంబునఁ జెప్పినఁ
బెట్టుమందు నీ,పతి కిది పాలతో నిడుము
భర్త వశుం డగునంచుఁ బల్కఁగన్

యశ్మాం ౩ ౨౩౩.

పెట్టువడు. అ. క్రి. (పెట్టు + పడు) దెబ్బతిను.

పెట్టువోఁతలు. వి. బ. (పెట్టుట + పోయుట.) చూ. పెట్టుపోఁతలు

పెట్టె. దే. వి. (మొదట రూపము పెట్టియ)

౧ సొమ్ములు లోనగునవి యుంచుకొనుటకై కొయ్య యినుము దంతము మొదలగు వానితోఁ జేసిన పేటిక.

బొట్టుపెట్టె = తిలకమునకుఁ గావలసిన వస్తుసామగ్రి యుంచెడు పెట్టె

౨. పల్లకి నడిమిపెట్టె.

చ. కనక మనోజయంబుగఁ బ్రశస్త ముహూ
ర్తమునందు వేడ్కఁ బల్లకులు గదల్చి పెట్టెల
కెంపుల పాల్యకిఁ బోఁడబంది యం, దక
యమవృష్టిభోజాల. నుతప్రకరంబును గొల్వ
రా మురాంతకుఁడు మహేంద్ర వైభవము
నన్ గదలెం దురగాధి రూఢుఁడై.

వై. భార. ౩. ౭౧.

౩. బండి పరము మీఁద నమర్చిన పెట్టె.

౪. పాముగాని కోఁకటిబండపురుగుగాని చుట్టుకొనియుండు చుట్ట.

పెట్టెబండి. వి. గూఁడుండుచోట పెట్టె యమర్చిన బండి (చూ. పెట్టె³)

పెట్టెవేయు. అ. క్రి. (పెట్టె + వేయు) పెట్టెవలె (పాము మొ.) చుట్టుకొను. (చూ. పెట్టె⁴.)

సీ. కేరరూపంబునఁ బెట్టెవెట్టినశేష ఫణిరత్న
ఘృణులకుఁ బ్రాఁకువెట్టు

పాండు ౪ ౨౫౦

పెట్రకొలికికట్టు. స. క్రి. పెడరెక్కలు విఱిచి కట్టు

పెట్లకంబము. వి. (పెట్లు + కంబము) అదురువేటుగొట్టము (చూ. పెటులు)

పెట్లుదిమ్మ. వి. (పెట్లు + దిమ్మ) ౧ అదురువేటుదిమ్మ ౨ ఉత్సవసమయములందు ఊరేగింపు వేడుకలలో కాల్చు బాణసంచులం దొకటి ఒక అడుగు పొడుగును రెండంగుళముల దళసరియు గలిగి ఫిరంగివలె నుండునది. దాని నడిమిగొట్టమునందు మందునించి దానిని ఒక గట్టి గడ మీఁద నమర్చియుంతురు (చూ. ద్రోణ్యము.)

౩ చేలలో పశువులను దోలుటకై సర్వకార
ముగా పేనిపెట్టుకొనుచేరు
(చూ పెటులు)

పెట్లదిమ్మె. వి. (చూ. పెట్లదిమ్మ)

పెట్లమారి. వి. (పెట్లు + మారి) దెబ్బలు తిను స్వభావముగలవాఁడు, దెబ్బలు తిను స్వభావము గలది, కొట్లమారి (చూ పెటులు)

సీ కోరి బంటులఁ జాల గుణవంతము లటంచుఁ
బెట్లమారుల నీడు పెట్టఁదగునె
చంద్ర (అని ౪ ర)

పెట్లాఁగు. (పెట్లు + లాగు) మల్లబంధవిశేషము

పెట్లు. అ క్రి (చూ పెటులు.)

౧ వే (డిమి, బిగువు మున్నగువానిచే) బ్రద్దలగు, చీలు, చిటులు, పగులు

క పోఁకముడివీడఁ బులకలు, మూఁకలిడఁ
జెమట గ్రమ్మ మోవి చలింపన్, పైకె పెరి
ల్లని పెట్లఁగ, రాకేంద్రుని భాస్యఁ గనెఁ
బురాంతకుఁడంతన్
పార్వ ౩. ౫౩

౨ శాలి ధ్వనిపూర్వకముగ పగులు

౩ పొగిసె దిక్కులు పెంకెంబుల యంగములు
పెక్లె, సారిగఁబిట్టలు పెడఁదిరిగమురుండు
చంద్రా ౨ ౩౮

(చూ పెడులు.)

౪ తుపాకివంటి అగ్నిప్రసరణాయుధవిశేషము
(చూ పెటులు ౪)

పెట్టుఁగ్రోవి. వి (పెట్లు + క్రోవి.) ౧. అదురు వేట ట్టము

సీ కటుకు రైనట్టి జాంజాబు కెంద్రుకలు నిర్ఘ
గవియు మేనులఁ గెంపుఁ గన్నుగవయుఁ
గుఱుచజేవుఱు బొట్లు కురువింద ప్రాసకేరులు
నొంటి యట్టు చెప్పులను గలిగి, వలలను
పెట్టుఁగ్రోవులఁ బెద్దయురులను చరలను
బోనులు దీపములును, వసులు గిసులు పోగు
వాఱు కెంద్రుకక్రొల్లు బలువిండ్లు నమ్ములు
ఒక్లెములును, బందివాటులు నీఁటెలు బక్టె
సములఁ, బంట్రకోలలు నాదిగా బహువిధ
ముల, సాధనమ్ములు ధరియించి శబరపతులు,
వచ్చిరాఖేట క్రియా వ్యసన రతులు
హరిశ్చ ౨ ౭

౨ తుపాకివంటి యొక యుద్ధసాధనము

చ తుపాకుల పెళపెళలు పెట్లఁ గ్రోవుల
పెటపెటలు కృష్ణ ౩ ౨౯

పెట్లుప్పు. వి (పెట్లు + ఉప్పు) వేడిమికి బ్రద్దలయిన ఒకదినుసు ఉప్పు

పెరిలు. వి పెరిల్లు

పెళిల్లు. వి ౧ హాతియఁదగు ధ్వనికనుకరణము

దండకము వ్యాయామవేళా సునాయాసలీలా
కృతాఘాతలోలాయిత స్వర్ణశైలాగ్రసాలా
పతత్ పుష్ప వృష్ట్యాత్మశక్తి ప్రవ్యాప్తా
మరోత్సవ్రుష్టమేధా భవత్తుష్టియా ముష్టిచే

ప్రేయునంతన్ ఘెల్లించు నత్యంతకోపాంత
దుర్దాంతతంతన్యమానాభ్రశ్రేణి దోధూయ
మానాభ్ర విభ్రాజితాదభ్ర శుభ్రేతరాభ్ర
చ్ఛటావిర్భవ ల్లక్ష్య కోట్యగ్ర్యద ప్రేంఖ
దుశ్శృంఖలాసంఖ్య పుంఖాను పుంఖీభవ
ద్దీర్ఘ నిర్ఘాత నిర్ఘోషముల్ మీఱి యత్యుగ్రమై
యొక్క రావంబు పుట్టెన్

గరా ౨౩౨ నృసింహావతారదండకము

౨ పిడుగుపడుటయం దగు ధ్వనికి అనుకరణము.

క ధళధళ మెఱుపులు మెఱవఁగఁ, జెళపెళ
నుఱుముచుఁ బెరిల్లు పెరిలునఁ బిడుగుల్,
నలుగడఁ బడ బెడిదపు ధారలు గలఁ బలు
వాన గలధరంబులు గురిసెన్

కళా. ౪. ౧౨౯

(ఆమ్రేడితమునందు పెరిల్లు పెరిల్లు, పెరిల్ల పెరిలు)

డ. వి ౧ భాగము. అరఁటిపండ్ల గొలలో నొక పెడ

వ్యవ ఎడదారి పెడదారి ఎడమొగము, పెడమొగము చెంపపెట్టు ఎడపెడ తగిలినవి.

విశే ౧ పెద్ద

సీ నవ యభ్యసించిన పెడకొండలును బోని
యాఖిల సత్వ మత్తేభములును . .

పరమ. ౪ ౧౫౧

౨. వెనుకటి

వ ఆ సమయంబున మదచెద నుల్కాపాత శర్కరా వర్షాదులగు నుత్పాతంబులు గలిగ వానికి శంకింపక శకుని గడంగి రౌధవరులతో మీరు కోత్తలల నేయుం డేను బెడ ముట్టునఁ దాఁకి ధర్మనందనాదులను సమయించెద

భార. శల్య ౧. ౩౩౮

౩ విపరీతమైన.

ఉ ఈ పెడబుద్ధి నీకు జనియించెనొ రామ జడుఁ
డైనఁ దలఁచెనో!, హా! విధిఁ ద్రోయ నీకు
వశమా! లవణాసురుఁ బోరిఁ బడ్డవారికి
మవ్వారైన మనికే! యిఁక నూర్వుర బ్రహ్మ
లాఁగినన్, జావక పోదువోటు? కాన
సాగుదు నీ విలువిద్య లిచ్చుటన్

ఉ రా ౩. ౧౨౩.

౪ పెడఁగేలు, పెడఁబాపు, పెడఁబాయు, పెడకంటి, పెడకంత, పెడకచ్చ, పెడకట్టు, పెడకట్టె, పెడకాలు, పెడకేలు, పెడకోరికి, పెడగంటి, పెటగాలు, పెడచెవి, పెడచేయి, పెడతల, పెడదారి, పెడసెల, పెడబొబ్బ, పెడమర, పెడమరలు, పెడముఱు, పెడముట్టు, పెడమొగము, పెడయర్థము (పెడర్థము), పెడయుక్తి, పెడయొక్క (పెడ్రొక్క), పెడవాడ, పెడవాలి

పెడఁగేలు. వి (చూ పెకేలు, పెడచేయి) వెనుకకు త్రిప్పిన చేయి.

క. వారెత్తి యుగ్రుఁడై నం,గాలుఁడు చెట్టి
దము వ్రేయుటయుఁ బ్రదక్షిఁ బెడం, గేలం
గట్టిన గ్రాహులు, కాలావధి గామి దైవ
కారుణ్యమునన్.

దశకు ౭ ౨౮

పెడఁబాపు. స. క్రి. ''పెడబాయు''నకు బ్రేరణార్థకము

సీ. కామాతురుని జేసి కారింతు నొంఁడోరి నన
హీనుఁగావించి దైన్యపఱతు, పుత్రమిత్రా
దులఁ బొరిపొరిఁ బెడఁబాపి బహుదుఃఖ
ముల పాలుపఱతు

భోజ. ౪ ౨౦౦

వి. పెడబాయుట

పెడఁబాయు. స. క్రి. ఎడఁబాయు

మ. పురసేవించిన వాఁత వాఁడి యయినన్
సామ్రాల్లఁ బోనాడినన్, బురుషద్వేషిణి
యైన గొడ్డయిన సెప్పం గూఁతులం గన్నదైఁ,
బర కాలాంగము గర్భచేరియును నశ్చార్యం
బెడంబాసి యుప్పురుషుం డొండొక పెండ్లి
యాడినను దొప్పున్ దప్పులేదేమియున్

విజ్ఞా. ఆచా.

చ. జలగుహనాథుఁ డిట్లు రథసంబున నందన
పారిజాతముం, బలిమిఁ బెకల్చి యొత్తి విట
పంబుల వ్రేల దుకూల పల్లవం,బులు తడిఁ
బట్టి యూడ్చుఁ గొని పోవఁగ నీక పెనంగు
లీలఁ గ,ల్పలతిక లెల్ల, వల్లభలు ప్రాణవిభుఁ
బెడఁబాయ కేడ్తురే?

పారి. ౪ ౨౪

పెడకంటి. విశ. ఒక తెగకు చెందిన.

గీ. పంటకాటాటి పెడకంటి పాకనాఁటి

హంస. ౪. ౧౩౧

పెడకంటిరెడ్డి. వి. ఒక తెగ రెడ్డి.

పెడకంటివాండ్రు. వి బ ఒక తెగవారు.

పెడకంత. వి. తప్పుత్రోవ

పెడకచ్చె. వి వెనుకప్రక్కను దోఁపుకొను కొంగు

పెడకట్టు. వి (చేతులు) వెనుకకు విఱిచి కట్టిన కట్టు

పెడకట్టె. వి (చూ పెడసరికట్టె) మూర్ఖుఁడు. మూర్ఖురాలు.

పెడకట్టెమాట. వి కట్టువిఱుపు మాట

పెడకము. వి. వెనుకటి భాగము, పృష్ఠభాగము

క. వడి నెయిది యిభము ప్రతిమ౧, పుడురఁ
నొకఁడాడ సేయ నది పొంగఁదిరుగం, దఢ
టయుఁ బెడకమునను పాలుడి పర పొంగిపో
యార్చువాని నరఁ గాక

కు. సం. ౧౧. ౧౨౭

పెడకాలు. వి రెండుకాళ్లను ఒక పార్శ్వమునకు తెచ్చుకొను కాలు.

పెడకాలుగా గూర్చుండు = రెండు కాళ్లను ఒకప్రక్కకే పెట్టుకొని చతికిలఁబడి కూర్చుండు

పెడకేలు. వి. వెనుకకు త్రిప్పిన చేయి

ద్వి. కడుఁబొర్పు వనితఁ గోల్పడి దైత్యు చేతఁ
పెడకేలుగాఁ గట్టఁబడిన విధంబు, వ్రాలి
రావణుఁ జంపి వడి బ్రహ్మహత్య, పాలయి
ధరచుట్టు భ్రమియించు విధము.
పండితా. వాద. ౫౭౨. పా.

ద్వి. వడిలేచి మఱిపట్ట వచ్చుడు ద్విదాలు, పెడ
కేలు గాఁ బట్టి విట్టుద్రోచుడును
పండితా. మహిమ. ౧౨౬. పా.

పెడకోరిక. వి. కూడనికోరిక.

పెడగంటి = పెడకంటి.

పెడగాలు = పెడకాలు.

పెడచెవి. వి. చెవి వెనుకటిభాగము.

పెడచె(వి)వులపెట్టు. స. క్రి. శ్రద్ధతో వినకుండు.

గీ. బహువిధంబులఁ బలుకు నా పలుకులెల్లఁ,
జేదకన్నడి తన పెడచెవులఁ బెట్టి,
యీలకోలలు మఱుమాట లిచ్చి, యపహ
సించె దుర్యోధనుఁడు చేయుఁ జెప్పుటేల?
భార. ఉద్యో. ౪ ౩౬.

గీ. చెలువ యప్పలుకులు పెడచెవులఁబెట్టి, ధీర
గాఢ్యవ విగళవికార యగుచు, మదిర
పోయింపఁ దప్పని యెదురుచూచు, నలుగుఁ
దపిక్షైన మగుడఁ బోవలయుననిన.
భార. విరా. ౨ ౧౨౦.

క. వను సుప్రసాదదృష్టిం, గనుఁగను మేు
నిపుడు గొన్ని కాఱు లంచితిక, మునీంద్ర
వానిఁ బెడచెవులను బెట్టుము వేఱుగాఁ
దలంపక దయతోడ్
భార. కర్ణ. ౩ ౯౩.

సీ. గీ. శ్రీ జన సూక్తులవి పెడచెవులఁ బెట్టి,
తెరవ సురతి క్రియోక్తుల తీపిగ రు
విక్ర. ౩ ౪౧.

ఉ. ఇచ్చకు మెచ్చునచ్చినవాని వరియింపుమనిన
నమ్మాటలు పెడచెవులఁబెట్ట
ప్రభా. ౩ ౯౬.

చ. పడఁతుక పెక్కుభంగులను బల్కిన యట్టి
హితోక్తులన్నియుఁ, బెడచెవిఁబెట్ట
నలచ. ౬. ౨౭.

పెడచేయి. వి. వెనుకకు త్రిప్పిన చేయి. ౨. చేతి వెనుకటి భాగము, మీఁజేయి

పెడతల. వి. తల వెనుకటిభాగము, అవటువు.

ద్వి. అడరంగ పీఁచుల నంటికొన్నట్టి, కడుపులుఁ
బెడతలఁ బడిన కన్నులను.
పండితా. పర్వత. ౩౧౫. పా.

సీ. పెడతలఁ జెంపల నడునెత్తి ముందట నైదు
కూఁకటు లుండునట్లుగాఁగఁ, దలఁబోడి
గావించి ... శు. ౩.

బుద్ధి పెడతలఁ బట్టినది = బుద్ధి చెడినది.

పెడతలగండఁడు. వి. ఒరులమాటలు వినక మూర్ఖుఁడైనవాఁడు

సీ. పెనుపాఁప ఎగవాఁడు పెడతలగండఁడై
యుండె నీ మదవృత్తి యుఁడుగ వేల?
రాజశే. ౩ ౧౪౭

పెడదారి. వి. తప్పుత్రోవ, అపథము.

పెడనెల. వి. తీర్పరి (అప్ర) అని శ. ర

పెడబొబ్బ. వి. ౧ పెద్దయఱపు.

౨ యుద్ధమునం దుత్సాహముతోఁ జేయు ధ్వని

ద్వి. నగరు తల్లడమంగ నాతులు బెదర, భీక
రంబుగ నార్చి పెడబొబ్బ లిడిరి, యది
బాలుఁ డాలించి యాయుగ్గమంది, రోషి
కొడుకు మంచు నవిదలఁ బలికి
పల్నాటి బాలచంద్రుని యుద్ధము
పం ౯౯-౧౦౦ లు.

౩ విపరీతధ్వని

పెడమర. వి. వెనుకటిదిక్కు

వ. కృష్ణుండు దానితోడి సమరంబు వెపం
బుగాఁ దన భుజబలంబు సూపఁదలఁచి చాపు
టకై యంతలోనన దక్షిణ చరణం బొట్ట
యుండ నపరాంఘ్రిపాతంబునం గుంభ
స్థలంబు నొప్పించి యుతికి వీపు పెట్టి
యమ్మహాగజంబు దన్ను ద్రేయుటకుఁ
బురస్సత్తిని హస్తంబు గేలఁ గుదియఁ బుచ్చు
హరివం. పూ ౯ ౯౭

పెడమరలు(ర్లు) అ. క్రి. ప్రక్కకుఁ గాని వెనుకకుఁ గాని మరలు (తిరుగు)

గీ. పెడమరలి చూచె నొక చంద్రబింబవదన,
వేడ్క దళుకొత్త నొక రాజవిటకుమారుఁ
బెడమరలి చూచె వాని నప్పుడ మరుండు,
సానఁబెట్టిన మోహనాస్త్రంబుఁ దొడిగి
నైష. ౭ ౧౧౮

వి. ప్రక్కకుఁ గాని వెనుకకుఁ గాని తిరుగుట

పెడమర్లు. (చూ. పెడమరలు) అ. క్రి. ప్రక్కకుఁ గాని వెనుకకుఁ గాని మరలు, (తిరుగు)

ఉ. పం దీఁకెను గ్రుచ్చియెత్తెఁ గడు పొచ
రికపు బెడమర్లి క్రక్కునన్
చంద్రా. ౨

వి. వెనుకకుఁ దిరుగుట

సీ. ఇలమీఁద దలతాఁకి నీప్రక్క నాప్రక్క
పెడమర్లుగాఁ బొడి పెట్టి పెట్టి.
కాశీ. ౨

పెడమఱించు. స. క్రి. పెడమఱునట్లు చేయు.

ద్వి. ఉఱుకుచుఁ గ్రేళ్లు సూపుచుఁ బన్ని
కొనుమ గంతులు వైచుచును మణికట్లఁ
బెడమఱించుచు వ్రేళ్లు విడికిళ్ళించుచును..
పండితా. పర్వత. ౪౩౭-౪౩౯. పా

ఆ. పెడమఱలించి యరదిఁ దొడరక యాభూలి, మిత్తి భంగిఁ గుత్తిమీఁది కుఱికి, మును దిలీపుఁ డిష్టముగఁ గాచు నందిని, సింగపు పట్టు నా మృగేంద్రుకరణి. (ద్వా. ౧౦. ౫౬.)

పెడమఱలు. అ. క్రి. (పెడ¹+ మఱలు, వృత్తిని వర్ణలోప వర్ణవికారములు.) వెనుకకుఁ దిరుగు, వెనుక మొగమగు, ప్రక్కకుఁదిరుగు.

క. పఱతెంచి కదియఁబడి రౌద్రులఁ ద్రోచిన మోము దాఁకి తిరిగి గరుడి యస్త్రతతిఁ జక్రంబున వారి పెడమఱలె వైచెను దనుజానుజ మస్తకము దెగఁగ. నిర్వ. ౩. ౨౪.

క. . పృల్మాటును బెడమఱలి చూచుచు, నేటికి నెదురీఁదుమాడ్కి నింటికిఁజనియెన్. దశకు. ౩. ౧౨౦.

సీ. కొన్నిజాగిలములు కోలాగ్రమున నిల్వ నొక కొన్ని వెనుకకాలికిని నొడియ, నొడియు చోఁ గ్రోడంబు పెడమఱఁ దిరిగిన నవి జాతి కొమిదికి నట్లు కదియు. (రా. వి. ౩. ౬౬.)

పెడమల్లె(ల్లియ.) వి. (√పెడ.) వనమల్లికా విశేషము. [illegible]. ఒకజాతి అడవిమల్లె.

(ఇది మిక్కిలి గుబురయి గుజ్జయి బలుసుకంటె గొప్పవగు పత్త్రములుగల గుల్మము. దీని కుసుమములు మల్లియలట్లు కడుసౌరభము కలిగియుండును. అవి. చి. వి.)

సీ. మానుమింతియు మంకెన గిరికర్ణిక పెడమల్లె గొండమల్లియుఁ గోల. హంస. ౪. ౧౧.

పెడము. వి. (√పెడ¹.) ప్రక్కకుఁ దిరిగిన మొగము, మాఱుమొగము. (శ. ర.)

(చూ. పెడము పెట్టు.)

పెడముపెట్టు. అ. క్రి. (పెడము + పెట్టు.) కోపాదులచే మొగము ప్రక్కకుఁ ద్రిప్పుకొను.

సీ. భుక్తుఁ బాకముఁ జేసి భోజనము పెట్టినఁ గుడువంగ నొల్లక పెడము పెట్టి. హర. ౧. ౧౪.

సీ. బింబోష్ఠి తనయందు పెడముపెట్టినవేళ నిష్టార్థములు దెచ్చి యిచ్చువారు. వరాహ. ౨. ౧౩.

పెడమొగమగు. అ. క్రి. (పెడమొగము + అగు.) మాఱుమొగము పెట్టుకొను, పరాఙ్ముఖమగు.

ఉ. పొమ్మనఁ జూచుఁ జూచి మదిఁ బుట్టిన ప్రేమము పెక్కి కొప్పుముల్, గ్రమ్మనఁ గ్రమ్ములం బెడమొగం బయి కన్నులనీరు ప్రింగుచుం, గ్రమ్మఱఁ దా శకుంతల మొగం బగు నశ్రులు నించుఁ గొంతసే, పమ్మని జాలి, బొంది ధృతియంతయు నిల్వక విచ్చి పాఱఁగన్. పి. శకుం. ౪. ౨౪.

పెడ(మోము) మొగము. వి. (పెడ¹ + మొగము.) వెనుకకుఁ దిరిగిన మొగము, మాఱుమొగము.

వ. వెండియుం జెటకంబులకుఁ బెడమొగంబు పెట్టికొని పట్టఁబట్టం బోవు ప్రాణభర్తల వెంటంబడి (మనుచ. ౩. ౫౮.)

పెడమోమువడు. అ. క్రి. (పెడమోము + పడు.) మాఱుమొగముపెట్టు, పరాఙ్ముఖమగు.

సీ. ప్రేల్చుచుఁ బఱతెంచు ఖిదురంబు ననిమొనఁ బెడచేత బెడమోమువడఁగ నడిచి. నృసిం. ౨. ౧౧౬.

పెడయాకులఁబెట్టు. స. క్రి. (పెడ¹+ ఆకులన్ + పెట్టు.) విడిచిపెట్టు.

ఉ. ఓలము లేదు గూర్పు నని యూఁడి యుండితిఁ గూర్మి రాల్ల లేఁ, డాలము వేసి నన్నుఁ బెదయాపులఁ బెట్టె . .
కు. సం. ౧౧. ౨౭౪.

పెదరేఁచు. స. క్రి. (పెద¹ + రేఁచు.) మిక్కిలి ప్రోత్సహించు, పురికొల్పు.

క. ఇట్లాక్రమించినయాకలి తత్వవిముఖవిచారం బై యమరాచార్యునియంబు పడిం బెదరేప ... హ. వ.౩. ౯.

పెదలిక. వి. ఔషధి విశేషము, స్త్రీ.

సీ. త్రికటుకంబును వల్లి తిక్తకోశాతకీబీజముల్ బర్బురబీజములును, బృహతిద్వయంబుల బీజము ల్వసయును సైంధవంబును బత్త్రి పర్ణకములు, గోరోచనంబును కుంకేటి యెము కయుఁ బెదలిక వేరును బిల్లిపిచ్చుకీ మందు తెల్లను సెనయఁగ నిర్గుండి సాగంబులోఁద నక్యంబు కేయఁ, గీ. గుదురు దుర్వ్యాధు లెల్లనుఁ గుందిపోవు, సన్నిపాతాదు లెల్లను శాంత మగును మఱి, శిరోరోగములు మదోన్మాదములును, మానుఁ బదివాసరము లిట్లు పూని సేయ. (చి. క, చి ని.)

పెదలు = పెల్లు². వి. దే. గృహపృష్ఠభూమి, పెరడు.

క. పెర డనఁ బెద లనఁ బెళ్లనఁ, బరగున్ గృహపృష్ఠసీమ ... (ఆం. భా. ౨. ౧౯.)

పెదవట్టు. వి. కలుపుమొక్క, పనికిమాలిన మొక్క. (వట్టు = వంగజాతి చిన్న ముండ్ల మొక్క, విజ్ఞా.)

ద్వి. ఇందుల పెదవట్లు నందనోద్యాన,మందార ముఖ్యసంక్రందనతరులు .
పండితా. పర్వ. ౩౧౩. పా.

పెదవాడ. వి. (పెద¹ + వాడ.) పెనువీథి.

చ. నిను నఱచేత నుంచుకొని నేఁ బదివాళ్లకుఁ గొన్నతొత్తు మద్వనిత కలంబె నేఁ బెద వాడను వైవను యింత రేటికిన్.
శుక. ౩. ౧౩౪.

పెదవావి. వి. (పెద¹ + వావి.) విరుద్ధబాంధవ్యము, తగని చుట్టఱికము.

చ. పెదవిలువాఁడు వన్ బరిభవించె నిఁకన్ విను మారఁ జాల నెక్కుడి పెదవావు లెన్నదవు కామిని . ఉ. రా. ౪. ౨౧౪.

పెదవిసరు. వి. (పెద² + విసరు.) ప్రక్కవిసరు.

వ. ... ఆలోన వడిదంబునన్ బుదమిపతి పెద విసరు విసరి యమరవరు కరాంగుళంబులు దెగ నడిచె . మనుచ. ౪. ౧౧౫.

పెదవీఁక. వి. (పెద¹ + వీఁక.) పెద్దగా నిక్కియుండుట.

మ. కలయం జంద్రిక సోఁకఁ గర్ణికలు బొంకం బెక్కు యంతంతకున్, గలికాగ్రంబులు పట్టువాసె నెఱయంగా విచ్చి తోరంపు టుగ్గులు వీడం బెదవీఁక వీడి వెలికేఁకుల్ బాళము ల్దాయ లోఁదళముల్ బింకము చూపఁగాఁ గలువ లందం బొందెఁ గ్రొత్తావులన్. పి. కళం. ౩. ౧౫౮.

క. మిండికెడిఁ బెదవులం ద్రేళులు, మడిగెడుఁ గనుదోయి మొగిడె మా రుదురఁ గడున్, బెదవీఁకరొదలు చేసెదు, కడపల జపము నకు పేఁడు కలదో లేదో.
ఉ. హరి. ౪. ౪౪.

(వీఁక. చి. ని. పా.)

పెదవెట్టు. అ. క్రి. (పెద² + పెట్టు.) పరాఙ్ముఖమగు.

ద్వి. ....కారి,యుదుటునఁ దనబాహాయుగమునే బాని, మెదిచి చాఁగఁబట్టి పెద వెట్టించి,

పెడబెట్టు కోడలు పెం పెల్లఁ జాలిసి,
యడబెట్టుకొనుచు నోం బ్రమచు బ్రుక్కఁ
గను, వడిఁ గట్టెవైవ ...
అ. మ. క. ౫. ౨౨౨. పా. ౧౨. పం.

పెడసరకట్టె = పెడకట్టె. విణ. (పెడరసము + కట్టె.) మూర్ఖుఁడు, మూర్ఖురాలు. (శ. ర.)

పెడసరము. వి. (పెడ2 + సరము.) మూర్ఖ్యము, మొండితనము. (శ. ర.)

(విణ. మొండికు, మూర్ఖుఁడు అని. చి. ని.)

పెడిసె. వి. ఒకానొక పక్షి.

సీ. పిచ్చుక కేరిజ బెగ్గురు వడ్లంగి చీద చెమరుఁ
గాకి చిల్క పెడిసె. ప్రబంధ. ౨౩౪.

సీ. కలిచె లావుకపిట్ట చిలుక జీనువ కాఁజా
పెడిసె కేర్జము దబ్బు బెళవ కొంగ.
హంస. ౩. ౧౨.

పిడులు = పిఁడులు. అ. క్రి. బ్రద్దలగు, చీలు.

చ. పెదలి సువర్ణ పర్వతము పెక్కుతెఱంగుల
బ్రయ్యెనట్టు లప్పుడు వివిధప్రకారముల
ఘూర్ణిశిఖావలి ఖాండవంబు వ్రల్లదఁ గడుఁ
బర్వఁగాఁ బెటిఁగి కాల్పఁదొడంగ
హుతాశనుండు ...
భార. ఆది. ౮. ౨౪౯.

సీ. పెడులుగింటుల దూరుఖండివాలంబులు గ్రమ
మున నిడు సామధనములు గాఁగ
కు. సం. ౧౧. ౬౯౨.

పిడ్డ. వి. మట్టిపెల్ల. (శ. ర., చి. ని., బ్రా.)
('బెడ్డ' అని వాడుక.)

[illegible] 599 [illegible]

పెడక = పెడక1. వి. ౧. అసి, కత్తి మొదలగువానియొక్క పృష్ఠభాగము.

గీ. పెణక వాఁగను గరవాలపృష్ఠ మొప్ప.
ఆం. భా. ౨. ౨౪౧.

క. ఇసుపకెళ స్మంటకెలఁ బెసుదేఱల నాఁక
పెఱకఁ బీటపయిఁ బోఁ బెనరించుట
తగ దని, మున చెప్పిరి జనుల కాదిముని
వరు లెల్లన్ .. విజ్ఞా. ౧౬౩.

౨. ఇంటియొక్క ఏటవాలుగా నుండు పార్శ్వము.

వ్యవ. పెన్నుటి గాలివానకు ఆ యింటిపెణకఁ దూఁగిరిపోయినది.

పెణ్ణాస. వి. (పెణ్ణు + ఆస.) స్త్రీ వాంఛ, మగువపై వలపు.

క. ఉర్ణామల జగదంబిక, వర్ణాచలబిళ్వనాథు
నారాధించెన్, మణ్ణాసయుఁ బొన్నాసయుఁ,
బెణ్ణాసయు లేనివారి పెన్నిధు లగుటన్.
కాళ. ౩. ౧౭౫.

(మణ్ణాస = భూకాంక్ష, పొన్నాస = ధనాశ.)

పెణ్ణు. వి. (త. పెణ్, పెణ్ణు, క. హెణ్, హెణ్ణు.) స్త్రీ, ఆఁడది.

చూ: పెణ్ణాస.

జ: పెణ్ణాస.

పెతరులు = పితరులు. వి. బ. (సం. పితృ.) పితృదేవతలు.

మ. తమవంశంబునఁ బుట్టినట్టినరు లుద్యత్కీర్తి
గంగాపగాప్రవాహముఁ జేయఁగా సమకట్టి గట్టు
డిగుచో సాధనవ్యాలంబునాది తెంట్రము
గద్దెం దమ కంచు వారిపెతరుల్ గావింతు
రానందసాంద్రము మేఘుం గనుఁగొన్న
బర్హిణ సమూహం బట్ల లీలాకృతిన్.
జాహ్నవి. ౧. ౩౪.

జ: పెతరులపుడమి, పెతరులసామి.

పెతరులపుడమి. వి. (పెతరులు + పుడమి.) శ్మశానము, పితృవనము.

సీ. కడిఁదిగాఁ బెతరులపురము నగ్గి రవుల్చి
తోవరుఁబుట్టములఁ గొంటువులఁ జాల్చి.
అచ్చ. రా. యు. ౩.౨౩.

పెతరులసామి. వి. (పెతరులు + సామి.) పితృదేవతలకు ప్రభువు, యముఁడు.

గీ. జమునన్బైదోడు పెతరులసామి జముఁడు .
అన నంతకుం డొప్పు శ్రీమహేశ.
ఆం. శం. దేవ. ౧౯.

ఇట్లే : పెతరులఱేఁడు.

గీ. . గుదతాల్పు పెతరులఱేఁ డనంగఁ
గాలుని సమాహ్వాయము లగు ...
సాం. ని. దేవ. ౧౨.

పెత్తండ్రి. వి. (పెద్ద¹ + తండ్రి.) ౧. తండ్రి అన్న. ౨. పెత్తల్లిపెనిమిటి (గ్రా.)

పెత్తనగాఁడు. విశే. (పెత్తనము + కాఁడు.) అధికారి. (శ. ర., గ్రా.)

పెత్తనము. వి (పెద్ద¹ + తనము.) ౧. గౌరవము, అధికారము.

సీ. తగవులో నాపురందరుఁడైనఁ దనప్రజ్ఞ తాఁ
జెప్పుకొనినఁ బెత్తనము లేదు.
వేణు ౪. ౩౭.

(వ్యవ.) ఇఁక నీపెత్తనము సాఁగదు.

౨. వార్థకము, ముసలితనము

(వ్యవ.) అతనిని పెత్తనములో కొడుకులు
బాగుగా చూచిపెట్టిరి.

పెత్తల్లి. వి. (పెద్ద² + తల్లి.) ౧. తల్లియక్క. ౨. పెత్తండ్రిభార్య. (గ్రా.)

పెద = పెద్ద. విశే. (వృత్తియందే ప్రయోగము, ఆమ్రేడితమున పెదపెద.)

౧. విరివియైనది, గొప్పది.

గీ. ముకుదభూపాలు లనుజాండు మూర్త్యధనుల్ఁ,
దను నృపాలకుం దగ్రజానుజులకయును,హారము
శ్వేతములుదాఁట నరుగుచెంది, పెదహాజా
రంబుకడుచుక్క పెదరకొనుడు.
నుద. ౫. ౧౪౯.

చ. హతల నొనర్చి మోహితల నల్లయరో
ముఖి నాపుల స్త్యభూ,ఘతను విరూప లౌట
నను తో ముసలి స్పైదనిట్టకాడుకం, టతివ
రమించెఁ దా ముసలి యయ్యె .
ఆము. ౫. ౫౩.

గీ. విమల పుణ్యోద వాపోద విష్ణుపదియు,
మొదలుగాఁ గొన్ని పెదపెదనదులు గలవు.
వరాహ. ౧౦. ౧౫౪.

ద్వి. మెదిచి తెల్లనిభూతి మేనింద నలఁది, పెద
పెద రుద్రాక్షపేరులు వేసి ...
ద్వి. హరిశ్చ. పూ. ౧౩౬౫.

౨. తారము, ఉచ్చము. (కంఠస్వరాది.)

క. పెదపెదమాటల నిప్పగి దొడ్డకలకలము
గాఁగ దేకెరియుఁ దా, నది యియ్యదిరా
చూడుము, పద మనుచున్ చేర సింధుపతి
వచ్చుటయున్. రాజ. చ ౩. ౧౧౨.

పెదగంగయుదకము = కష్టసాధ్య వస్తువు, దుర్లభ పదార్థము.

సీ. అతనికృపారసామృతవృష్టి పెదగంగయుదక
మంచు ఘృతాచి మదిఁ దలంచె .
కవిరా. ౩. ౪౭.

(పెదగంగ = ఆకాశగంగ.)

౩. పెదనువ్వు, పెదపిచ్చి పెదమాట్టు.

పెదనువ్వు. వి. (√పెద.)) పెద్దజాతి నువ్వు. శ.

సీ. గోనువు పెదనువ్వు మలనువ్వు తెలినువ్వు
కునువు పెల్లగిసెయు గోగు జనుము
హంస. ౪. ౧౨౫.

పెదపిచ్చి. వి. (√పెద.) వృద్ధనిశేషము,

క. ... మాటియునం బెడబిచ్చి బిడబిచ్చి
కల్లింద మల్లింద యిచ్చు కప్పుర మద్ది .
పి. కథం. ౨. ౧౮.

పెదముట్టు. వి. (పెద + ముట్టు.) అత్యంతాక్రమణము, గొప్పముట్టడి.

లయగ్రాహి. కట్టెదురఁ దాఁకి పడఁబెట్టి పెంగ
పెట్టుఁ బెదముట్టునని వాలములఁ బెట్టుకొని
బీడున్ కు. సం. ౧౨. ౯౫౩.

పెదవి. వి. వాతెఱ, ఓష్ఠము.

క. పెండియు నధిక భయంబున,దండనమస్కృతు
లొనర్చి దైన్యంబున నో, రెండం బెదవులు
దడుపుచు, కొండేమియు ననక మిన్నకున్నన్
గరుడున్. కాశీ. ౪. ౧౩౦.

క. అని యడుగుచుండ బాలిక, కను మలుముచుఁ
బెదవి విఱిచి కటకట వాపో,యెను .
కళా. ౬. ౧౭౦.

జ : పెదవెత్తు.

పెదవెత్తు. అ. క్రి. (పెదవి + ఎత్తు.) పలుకు, మాటాడు.

సీ. బెదవెత్త వెఱచు నీబింబోష్ఠి తరువార సుకు
మార తరధీరకుకము గన్న.
శుక. ౩. ౭౨.

పెద్ద¹. విశే. (సం. పృథుః. త. పెరిదు.) ౧. (పరిమాణమునందు) అధికము, ఎక్కువది.

క. ఈ యున్న పాష్యప్రోలికిఁ, బోయి కడుం
బెద్దదవ్వు పోయినయ ట్లు,త్యాయతవిమల
తపోమహి,మా యిన్ని దినంబు లేల మసలితి
చెప్పుమా. భార. ఆది. ౧. ౧౧౬.

క. అనిన విని యాంబికేయుఁడు, మనమెంన
గడుఁబెద్ద దీని మార్కొనఁ గుంతీ,తనయులు
గొంచెం బయ్యెదరు, ననుమానింపక
కదలుఁ డటు రొ ట్లాకొ.
భార. భీష్మ. ౧. ౧౨౩.

గీ. మునికినాఁటివారు పెంపుతోలు కవపరు
లణఁగవారు ద్విజుల కాన పెద్ద, యనుచు
దేశభాషలను గుణంబును దిట్టు, నతఁడు
దంఱు వచ్చు కరపుణులు.
విష్ణు. ౨. ౫౬.

చ. .. పెద్దపవంటి కోఁతి...(ఆము. ౧. ౯.)

౨. ఉచ్చము, తారము. (కంఠధ్వరాది.)

చ. కొసరి వసంతకాలమునఁ గోయిల గ్రోల్చిన
భంగి నేర్చు న, బ్బసరుమానేత్ర కొండచరిఁ
బెద్దయెలుంగున పెక్కువెక్కు .
కాశీ. ౫. ౧౬౪.

౩. దీర్ఘము. (కాలము) చిరము.

ఆ. ఎట్టి సాధ్వులకును బుటిన యిండ్లను, పెద్ద
కాల మునికి తద్ద తగదు.
భార. ఆది. ౪. ౬౫.

ఉ. నెటన యిట్టియల్క మది నిల్పితి రక్కస
తాల్మిఁ జి చ్చోడిం,గట్టినయట్లు పెద్దయును
గాలము దీనికి వాఱు పెన్నడుం, బుట్టదు...
భార ఉద్యో. ౩. ౧౧౭.

వి. ౧. ఘనకార్యము, గొప్పపని.

సీ. అసుర వృత్తిఁ. ఆ,శేట కాక కార్యసిద్ధి
కా నేర్పునే, పెద్ద యెత్తికొనిన భీతి
మగుడఁ, బడుట కష్టసరణి బలిమి దయ్యము
తోడఁ, జెల్ల దింక నేమి సేయువాఁడ.
భార. శాంతి. ౧. ౧౦౫.

శ్లో. తాం చాపదం ఘోరతరాం ప్రపద్యన్తి
మనీషిణః, య దుద్యమ్య మహాకృత్యం
భయాదపి నివర్తతే.
సం. భార. శాంతి. ౬. ౨౪.

ఉ. మీదయ మాటఁ గల్గఁగ నమిత్త్రుల
నోర్చుట యేమి పెద్ద ...
భార. అర. ౩. ౧౩౦.

౨. గొప్పతనము, ఘనత.

తరువోజ. ... ధర్మమందు నతిశయత్తి జా మెచ్చ
నర్పిన లక్ష్మి, నిని వారిలోనఁ దా నే పెద్ద
పొందిక యీశానుఁ డేఁ దనయింటికిఁ జన్న,
నవమాన్యుఁ జేసె . కు. సం. ౨. ౧౮౧.

౩. విశే. అత్యంతము, మిక్కిలి.

గీ. ప్రియము పల్కెడువారిన పెద్ద మెత్తు,
రప్రియంబును బథ్యంబునైన పలుకు, వినఁగ
నొల్లరు .. భార. సభా. ౨. ౧౯౧.

క. . . అ, ద్విజసుతవచనంబు నిలుపుదు, హృద
యంబున నతఁడు పెద్ద యిష్టుఁడు మాకున్.
భార. ఆది. ౮. ౧౯.

ఉ. పెక్కురణంబులం గనియుఁ బెద్దయు నమ్మువు
నన్ను మద్గురుం, దక్కినవారు మేము నిమ
దాఁపము ప్రాణములు ..
భార. ద్రో. ౫. ౧౨౪.

(ఇటు 'ఉను' వాక్యాలంకారము.)

క. పాయఁ కెడవాడి వీరిఁ గొనియాడెదు పెద్ద
యనీవు .. కు. సం. ౨. ౧౨౨.

(ఇట ఉను' వాక్యాలంకారము

చ. బాల్యమునాదిగ దుష్టభావనం, బెరిఁ
గితి నీనిమిత్తమునఁ బెద్దయు దుఃఖితులైరి
పాండవుల్ .(భార. సభా. ౨. ౨౫౫.)

(పెద్దయుదుఃఖితులు = మిక్కిలి దుఃఖము
గలవారు.)

క. ఉద్దు లవు పెనకువలయుం, దిద్దఱు సరియైన
చోట నెవ్వఁడు పై పై, గద్దించి యరుగు
వాఁడు, పెద్దయు దండ్యుండు చలము
పెక్కువ కలిమిన్. విజ్ఞా. ౨. ౧౧౯.

(ఇట 'ఉను' వాక్యాలంకారము.)

జః పెగ్గుమ్మడు, పెద్దకాఁకర, పెద్దకులము,
పెద్దకొంగ, పెద్దగఁజాచు, పెద్దతుంగ,
పెద్దనిద్దుర, పెద్దనిద్దురవోవు, పెద్దపులి,
పెద్దపాల, పెద్దమాంసము, పెద్దమొసలి,
పెద్దప్రమాను, పెద్దరోగము, పెద్దవీధి, పెద్ద
ప్రేవు, పెద్దాకుచెట్టు, పెద్దింటమ్మ, పెద్దిల్లి
బెబ్బులి.

పెద్ద². (సం. వృద్ధః) ౧. వృద్ధుఁడు, వృద్ధురాలు,
ముసలి.

సీ. ముదివాఁడు ముదుసలి ముసలి పెద్ద ముదుకు
డొక్కడొక్కు ముదురుపక్కు పన్ను,
యరగడం బవఁగను నలరు వృద్ధాభిధ ..
ఆం. భా. ౨. ౧౧౯.

సీ. తల్లి మదేకపుత్త్రిక పెద్ద కన్నులు గాన
దిప్పుడు మూఁడుకాళ్ళ ముసలి.
వైజ. ౧. ౧౦౪.

౨. (వయోధికుఁడు) జ్యేష్ఠుఁడు, జ్యేష్ఠురాలు.

మ. వగఁ బొందంగ విరించి చేర్చినఁ గృపావం
తుండ వై మన్మథు, న్మగుడం జేసితి నీకుఁ
బెద్దకొడుకై మద్భక్తుఁ డై చెప్ప నొ,ప్పుగఁ
బ్రద్యుమ్నుఁ డనం
ఉ. హరి. ౨. ౨౦౦.

ఉ. అందఱిలోనఁ బెద్ద మహిమాన్వితరుక్మిణి
పారి. ౧. ౬౯.

3. వయసు గడచినవాఁడు.

క. పెద్దలు లేనియెడన్ మిం,మ్మిద్దఱు నే నొంటి
నునుచి యేఁగఁగ నగునే, యుద్ధియ యే మని
చెప్పుదు . కళాం. ౪. ౧౫.

౪. తెలిసినవాఁడు, తెలిసినది, విజ్ఞుఁడు, విజ్ఞు
రాలు.

ఉ. వేయివిధంబులందుఁ బదివేవురు పెద్దలు
సత్ప్రబంధముల్, పాయక చెప్పిరి ...
విక్ర. ౧, ౧౨.

గీ. ...పండితాళి,ధాన మగుఁ దబ్బికాఁడు పెద్ద
చదువరి యెఱుకగలుగువాఁడు సాఁగి
మేచకశిరోధి ... అం. భా. ౨. ౧౪౦.

సీ. కొప్పులు దఱుచయ్యె నిప్పుడౌ చని పేగ
పెద్ద లౌ ముదుసళ్లఁ బిలిచి రారె.
ఇందు. ౨. ౫. జాహ్నవీ. ౧. ౧౬.

౫. పూజ్యుఁడు, పూజింపఁ దగినవాఁడు.

సీ. పెద్దలఁ జూడఁగన్న భృత్యునికైవడిఁ జేరి
నమస్కృతుల్ సేయువాఁడు ..
భాగ. ౪ ౧౧౫.

చ. . కన్నెతనం బిటు వీటఁబోయెఁ బెద్దల
కును బెద్దయై తనరుతండ్రికిఁ దక్కువపాటు
దెచ్చితిన్. హరి. ఉ. ౪. ౯౧.

౬. (గౌరవాదులచే) అధికుఁడు, గొప్పవాఁడు, గొప్పది, శ్రేష్ఠము.

చ. అసురగణంబులోనఁ బరమార్థమ యింద్రుఁడు
పెద్ద ... భార. ఆది. ౫. ౧౨౦.

క. పెద్దలు హీనతఁ బొందిరి, తద్దయు హీనులు
సమృద్ధిఁ దనరిరి .
భార. సభా. ౨. ౧౮౧.

ఉ. హేమధరాధరేంద్రమున కెక్కటి పెద్ద
ధృతిన్ హైమ. ౧. ౨౭

గీ. తనదుకోడండ్రలోనఁ బెద్దయు గ నన్ను,
దేవకీదేవి మన్నించు నీవు సాకుఁ, జనవు
లిచ్చుటఁజేసి ... పారి. ౧. ౧౩౦.

౭. ముఖ్యుఁడు, ప్రధానుఁడు.

ఉ. పుత్రులు లేరు నాకు నిది పుత్రిక దీని
నలంకరించి నీ,క్షేత్రము గాఁగ నిచ్చెద
నకల్మషమానస నీకు దీనికిం, బుత్రుఁడు
పుట్టఁగా నతఁడు పుత్రుఁడు నాకని పల్కి
కొన్న యా,పుత్రుఁడు నారయుండు సరి
పుత్రుల కెల్లను బెద్ద లిద్దఱున్.
విష్ణు. ౧. ౧౨౦.

గీ. వీటిపెద్దతలారి బిసాన్టి కలికి, చిన్నపెంపుల
వేల్పుఁ బార్వతీదేవి పట్టెఁ, గాలభైరవుఁ
గుక్కురగణ పరివృతుఁ, డనుచరించిరి .
కాశీ. ౨. ౩౭.

వి. ౧. యజమానుఁడు.

గీ. కోరలా యిది మాయింటివారలకును, బెద్ద
లున్నారు రజేఁగి వారె పెండ్లిసేయఁ,
గలరు . విజ. వి. ౨. ౧౭౪.

౨. బ. వంశమందలి పూర్వపురుషులు (పితృపితామహాదులు.)

ద్వి. మా పెద్ద లిక్ష్వాకు మనుజేశముఖ్యు, లీపృథివీ
తల మేలి రిం పెసఁగ.
రం. రా. అయో. ౮౬. పొ. ౨. పం.

శా. మా పెద్దల్ హరిసంశ్రయంబున నె మున్
మన్నారు తత్కీర్తనా,లాపప్రీతిఁ గృతార్థ
జన్ములము తెల్లం జేము .
హరి. ఉ. ౫. ౮౬.

౩. బ. పితరులు, పితృదేవతలు.

(వ్యవ.) అన్నిజాతులవారును సంక్రాంతి
పండుగనాఁడు పెద్దలకు పెట్టుకొందురు.

పిల్ల పెద్దదగు = రజస్వలయగు.

(వ్యవ.) చిన్న వారిపిల్ల పెద్దదైనది.

పెద్దలఁజేయు = (గృహస్థధర్మము నడుపఁబ్రవేశ
పెట్టు) భార్యాభర్తలను కలుపు.

క. పెద్దలఁజేయఁగదరె నీ, ముద్దులజవరాలి
నజాని ముచ్చట లెసఁగన్, బెద్దలయనుమతిచే
నని, తద్దయు మదిలోనఁ బొదమెతాత్ప
ర్యమునన్. ఇందు. ౬. ౧౧౪.

పెద్దలలోఁగలియు = చచ్చు,మరణించు.

(వ్యవ.) అతఁడు పెద్దలలోఁగలిసి మూఁడు
సంవత్సరములైనది.

(ఇట్లే : పెద్దలఁజేరు.)

బడిపెద్ద = విద్యార్థులలో ముఖ్యుఁడు.

పెండ్లిపెద్ద = పెత్తనము వహించి పెండ్లి నడుపు వాఁడు.

పిన్నపెద్దలు = చిన్నవారును, పెద్దవారును.

జ: పెజ్జటి, పెత్తండ్రి, పెత్తనగాఁడు, పెత్తనము, పెత్తల్లి, పెద్దకాఁపు, పెద్దతండ్రి, పెద్దతల, పెద్దతల్లి, పెద్దన, పెద్దమనుష్యుఁడు, పెద్దమ్మ, పెద్దఱికము, పెద్దవాఁడు, పెద్దవారము, పెద్దవేలుపు, పెద్దపేయు.

పెద్దకక్కెర. వి. (√పెద్ద^{1}.) కర్కరేటువు, పక్షి విశేషము. (శ. ర.)

పెద్దకాఁకర. వి. (√పెద్ద^{1}) మహాకార వేల్లము. †. (శ. ర.)

పెద్దకాఁచి. వి. కాకాదని †. (శ. ర.)

పెద్దకాఁపు. వి. (√పెద్ద^{1}) గ్రామాధికారి. (వివ. అని. శ. ర)

పెద్దకులము. వి. (పెద్ద^{1} + కులము వ్యతిరేక లక్షణ) కడజాతి, చండాలకులము. (వా.)

పెద్దకూఁకటిమూఁగ. వి. ఒకజాతి భరద్వాజము, మాందిలవము. (అని. శ. ర)

పెద్దకొంగ. వి. (√పెద్ద^{1}.) బలాకము.

పెద్దగఁజూచు. స. క్రి. (పెద్ద^{1} + కన్ + చూచు.) ఆదరించు.

ఉ. పిన్నటనాఁటనుండి నను పెద్దగఁ జూచిన
వంశవృద్ధులన్, మిన్నక చంపి ...
వై. భా. ౧. ౫౯.

పెద్దగఱిక. వి. గంధాలి. †. (శ. ర.)

పెద్దగుమ్మడి. వి. పెండ్లిగుమ్మడి. †. (శ. ర.)

పెద్దగుమ్ముడు. వి. శ్రీపర్ణి. †. (శ. ర.)

పెద్దగోరంట. వి. కురంటకము. †. (శ. ర.)

పెద్దచేతరాసి. వి. మహాఝురసి. †. (శ. ర.)

పెద్దచేమంతి. వి. మహాసహా. †. (శ. ర.)

పెద్దజల్లిమొకము. వి. సృమరము. (శ. ర.)

పెద్ద(ద)తండ్రి. వి. (√పెద్ద^{1}.) ౧. తండ్రియన్న, ౨. పెత్తల్లి పెనిమిటి

(వ్యవ) భీష్ముఁడు ధృతరాష్ట్రునకు పెద్దతండ్రి.

ద్వి. తలపోయ మీ పెదతండ్రులై నట్టి, యల
సరోభూతమహాయోగులకును, బ్రత్యక్షమైన
గోపాలశేఖరుఁడు
ద్వి. పరమ. ౫. ౩౯౬. పా.

పెద్దతనము. వి. (పెద్ద^{1} + తనము.) ౧. పృథులత్వము, లావు

ఉ. ఎన్నడుము పెద్దతనంబు వహించె,
వేవిభుల్ దటము లై జనించె నిటు తామర
సాక్షికి నాఁడునాఁటికిన్ .
ఇందు. ౨. ౧౩౫.

౨. గొప్పతనము, గౌరవము.

ఉ. మన్మథమత్తాంధత నాక్రమభూమిఁ
కొక్కొరొకోయని కూయఁడే యతఁడు
కుక్కుటమై నడిరేయి గౌతము,బ్రేయసిఁ
బొందఁగోరి తన పెద్దతనంబు జలంబుపాలు
గాన్. నైష. ౫. ౬౯

గీ. కలది మా మాఁక నిప్పింతుఁ దొలఁగుఁ
డొకటి, యాఁడుదానిఁ జే వంటుఁ దనుచు
పెద్దతనము నభిమానమును పెంపుఁ గనఁగ
బలికె . అము. ౬. ౬౬

3. వయోఽధికత్వము.

గీ. పిన్నపెద్దతనంబు రూపింప నీదు, కాంతివం
తైన దివ్యతేజంబు మహిమ ..
కాశీ. ౨. ౬౫.

(పిన్నపెద్దతనము = పిన్నతనము, పెద్దతనము.)

క. ఇది యెంత పేర్చెదరు మీ, చదివినయాతనికె
తానఁ జదివినయది మా, సుదతియు కొందల
ఫలించెన్, దదభీష్టము పెద్దపిన్నతనముల
వయసన్. ప్రభా. ౫. ౯౪.

౪. ముసలితనము, వార్ధక్యము.

(వ్యవ) పెద్దతనముచే నతనికి కన్నులు బాగుగఁ గనఁబడుటలేదు.

పెద్దతల. వి. (√పెద్ద¹) నాయకుఁడు. యజమానుఁడు.

(వి. పెద్దగా నుండి కార్యములు నడపించు వాఁడు అని. శ. ర.)

చ. తలకొని యవ్వనీస్థపదతామరసంబుల తావి
గ్రోలి ఘూ,తలనుతకీర్తిసంపదకుఁ దాఁ దల
కొట్టునదైన భౌమము,లక్కలమున కెల్లఁ బెద్ది
తల గోత్రభిదాదులభూజ గాంచి యూ,తల
మణి సాటిలేవిదిగదా ధవ నీతల యంచు
తేమలుంగా. రామా. ౭ ౨౧౩.

క. పెద్దతల లేక మీ కీ నిద్దపురూపముల నెచట
నిల్పిన మనకుం, బెద్దతికము చాలదు పెం,
పద్దులు గల్పింతు రెందు బుజములు గలరే.
కళా. ౬. ౧౫౨.

పెద్ద(ద)తల్లి. వి. (√పెద్ద¹) ౧. తల్లిఅక్క. ౨. పెత్తండ్రి భార్య. ౩. తల్లికంటె పెద్దదియగు సవతితల్లి.

శా. ఐనం జెప్పెదఁ జిత్తగింపుము మహాత్మా
తండ్రి సింహాసనా,సీనుండై కొలువున్న
నే నచటికిం జేరంగ నాసించితిఁ, దానిం
గన్గొని పెద్దతల్లి కినుకన్ దట్టించి ...
వి. పు. ౨. ౮౩.

చ. . ధ్రువుండు దీనుఁడై, తనపెదతల్లిచేఁత
యును దండ్రి యుపేక్షయుఁ జెప్ప .
వి. పు. ౨. ౧౬.

పెద్దతుంగ. వి. (√పెద్ద¹.) పెద్దజాతితుంగ, తృణవిశేషము. శ్రీ.

గీ. ... జంబు నాదర తుంగ పెకజంబు పెద్ద,
తుంగ . హంస. ౫. ౪౪.

పెద్దతుమ్మి. వి. మహాద్రోణము. శ్రీ. (శ. ర.)

పెద్దదవనము. వి. మహాదమనము. శ్రీ. (శ. ర.)

పెద్దదుష్పి. వి. రామము. (శ. ర.)

పెద్దదూలగోవెల. వి. మహాత్మగుప్త. శ్రీ (శ.ర.)

పెద్దదోస. వి. రాజకర్కటి. శ్రీ.

సీ. పెద్దగోస వాఁ ద్రపుసముతోఁచు ..
ఆం. భా. ౨ ౩౧.

పెద్దన(న్న). వి (√పెద్ద.) ౧. జ్యేష్ఠుఁడగు నన్న,సోదరులందఱిలోను పెద్దవాఁడు.

క. అనుజుఁ డొకఁడు పెంగలి య్యైనను
దప్పెడుఁ గాని పెద్దనకుఁ గార్యజ్ఞా, నని
రూఢిలేక తక్కిన, ననుజన్ములు పెక్కు
వడుదు రనఁ సాధా. భార. అను. ౪. ౧౩౩.

౨. అన్న.

ఉ. ఏనిక రాముతో క్కెలుక పెక్కనరాపుతు
రాజు పౌరసే,నానియనుంగుఁ బెద్దన విశా
యకదేవుఁడు . భీమ. ౧. ౨.

పెద్దనిద్దు(దు)ర(ద్ర). వి. (√పెద్ద¹.) దీర్ఘనిద్ర, చావు.

ఉ. కందఁడు భీతిఁ గుందఁడు ప్రకంపన
మొందఁడు పెద్దనిద్దురన్, జెందఁడు ...
భాగ. ౬. ౪౨౦.

గీ. పెద్దనిదురను బ్రూఁగన్ను పెట్టుచున్న, మాన
వులఁ దెచ్చి దక్షిణమస్తకంబు,గా మహీ
శయ్యఁ బనిచి యుత్క్రాంతిదాన, మవని
దేవోత్తమున కొక్కయావు నిచ్చి.
వి. పు. ౪. ౨౫౦.

గీ. దక్షిణశ్రుతి మీఁదుగా ధాత్రిఁ బొంది,
పెద్దనిద్రను బ్రూఁగన్ను పెట్టువేళఁ, బంచ
జనులకుఁ దారకబ్రహ్మవిద్య, యభవుఁ
డుపదేశమొనరించు నపుడుకాశి.
కాశీ. ౨. ౫౩.

పెద్దనిద్దు(దు)రవోవు. అ. క్రి. (√పెద్ద¹.) చచ్చు, మరణించు.

సీ. ... చనె గంతుగొనెఁ గూలెఁ బెద్దనిద్దుర
వోయె బిద్దెఁ ద్రెళ్లె, ... డింకవేసెను
బ్రగ్గె ననఁ జచ్చె ననుమాట కాఖ్య
లయ్యె. ఆం. భా. ౩. ౮౩.

సీ. పెద్దనిద్దురవోయె బిడ్డలోరను గంతు
గొనియెఁ జనెఁ దరలెఁ గూలెఁ జచ్చె ..
ద్రుంగె ననఁగను మృతుఁడయ్యె ననుట
కలరు. వెంక. మాన. ౫౪.

పెద్దనువ్వు. వి. మహాతిలము. వై. (శ. ర.)

పెద్దనెల. వి. జ్యేష్ఠమాసము. (శ. ర.)

పెద్దనేరెడు. వి. మహాజంబువు. వై. (శ. ర.)

పెద్దపల్లేరు. వి. మహాపలంకష. వై. (శ. ర.)

పెద్దపాఁపర. వి. ఇంద్రవారుణి. వై.

గీ. ... ఇంద్రవారుణి చెలంగుఁ బెద్దపాఁపర
యనంగ. ఆం. భా. ౨. ౩౧.

పెద్దపీఁచర. వి. పీవరి. వై. (శ. ర.)

పెద్దపులి. వి. (పెద్ద + పులి.) బెబ్బులి, వ్యాఘ్రము.

క. పెద్దపులి పదలిచాఁపె మఱి, గద్దతికనమువను
నక్క కపులు పొదలలో, నుద్దవిడిఁ
జొచ్చి చిఱుతల,దుద్దం బడినట్టులయ్యె
నో యమకేంద్రా. దశా. ౪. ౪౦.

ఇట్లే : పెద్దమెకము.

సీ. పెద్దమెకముతోలు నిద్దంపుపట్టును మొల
దిండుగాఁ గట్టి మురియువాఁడు.
ద్వా. ౧. ౩౯.

పెద్దపులుఁగు. వి. పెద్దజాతి గ్రద్దగూబ. (దీని కూఁత అరిష్టసూచకము అందురు.)

ఆ. ఎలుఁగు చేసెఁ బెద్దపులుఁగు పా మటఁ
దోఁచె, దబ్బి బొబ్బ లిడియె నుబ్బు లడఁగ.
ద్వా. ౧. ౨౩౧.

పెద్దపెన్నేరు. వి. మహాశ్వగంధ. వై. (శ. ర.)

పెద్దపొల. వి. (పెద్ద¹ + పొల.) ౧. మనుష్యమాంసము, నరమాంసము.

వ. ... మాటిమాటికి మానిసికాటు మరిగి కెఱ
వులు గాచికాచి దగ్గఱిక వచ్చు దిను పెద్ద
పొలవలనఁ బుటపుటనై క్రుప్పకుల్లి
క్రుళ్లి గంతులిడు గబ్బి బెబ్బులుల వొడ్ల
జవంబులు మంత్రించి పారక దిగిచిన నీరు కే
పుడిగి గిరులు గ్రక్కదల వాపోవుచుఁ
దిరిగి తిరిగి ... మనుచ. ౪. ౩౩.

౨. (పూజ్యమైన జంతువు మాంసము) గోమాంసము. (శ. ర., గ్రా.)

పెద్దబీర. వి. రాజకోశాతకి. వై. (శ. ర.)

పెద్దబోడతరము. వి. మహాముండిని. వై. (శ. ర.)

పెద్దమనుష్యుఁడు. వి. (√పెద్ద¹) పూజ్యుఁడు, మర్యాదగలవాఁడు.

(వ్యవ.) పెద్దమనుష్యుఁ డగువాఁ డెవ్వఁడును
ఇట్టి అనాచారసంభాషణము చేయఁడు.

పెద్దమాంసము=పెద్దపొల. ఉ.వి.(√పెద్ద¹.) గోమాంసము. (గ్రా.)

క. ఎనుబదియేఁడులవార్ధక,మునఁ బ్రాక్తనశక్తి యుడిగి పోదాతనికిన్, దినియెడిది పెద్ద మాంసము, కొనియెడియది కల్లు మనముక్రొ వ్వొట్టుడుఁగున్. శివరా. ౪. ౧౫.

పెద్దమానేరు. వి. మహాజ్యోతిష్మతి. †. (శ. ర.)

పెద్దముత్తవపులగము. వి. అతిబల. †. (శ.ర.)

పెద్దములక. వి. మహావార్తాకి. †. (శ. ర.)

పెద్దముల్లంగి. వి. మహామూలకము. †. (శ. ర.)

పెద్దమొసలి. వి. (√పెద్ద¹.) పెద్దజాతిమొసలి.

గీ. పెలుక నిర్లూత కోచు శాఁకేలు పిడుక, మొసలి శింశుమారము పెద్దమొసలి. హంస. ౪. ౧౭౭.

పెద్దమ్మ. వి. (పెద్ద² + అమ్మ.) ౧. పెదతల్లి. ౨. జ్యేష్ఠాదేవి.

(అభాగ్యదేవత, ఈమె లక్ష్మీదేవిఅక్క యని ప్రతీతి.)

క. పెద్దమ్మ నాట్యమాడుత, దిద్దిమ్మని వత్స వాయితిమ్మనియింటన్. (చాటువు.)

౩. (తల్లులలోగొప్పతల్లి) జగజ్జనని, (లక్ష్మి. పార్వతి.)

ఉ. మిమ్ముఁ బురాణదంపతుల మేలు భజింతుఁ గదమ్మ మేటిపెద్దమ్మ దయాంబురాశివి గదమ్మ .. భాగ. ౧౦. పూ. ౧౪౪౨.

పెద్దమ్రాను. వి. (√పెద్ద¹.) మహానింబము. †.

సీ. ... పెద్దమ్రా ననఁగను వెమ్రా నన న్మహానింబవాచములంగా నెగడుచుండు. ఆం. భా. ౨. ౪౯.

పెద్దయీఁడ. వి. స్వర్ణపారేవతము. †. (శ. ర.)

పెద్దయేలకి. వి. బృహదేల. †. (శ. ర.)

పెద్దరోగము. వి. (√పెద్ద¹.) దేహమునకుఁ దీపెదువ్యాధివిశేషము, కుష్ఠరోగము. (శ. ర.)

పెద్దఱికము. వి. (పెద్ద² + ఱికము.) ౧. ఘనత, గొప్పతనము.

క. ఎఱుఁగమిచేఁ గటి నీపెద్దఱికంబు దలంప లేమి తప్పు గలిగినన్, మఱి దయచూడు మి ట్లం,దఱు నీకుం బనులు సేయుఁదగుదురు పేర్మిన్. భార. విరా. ౫. ౩౫౪.

ఉ. కేలతనంబులో ఘనులు పెద్దఱికంబు గణించుకొందురే, యాలములోపలన్ బలి యు నందఱిపైనము లంచుఁ బల్కుచున్. ఉ. రా. ౩. ౧౫౭.

౨. గౌరవము.

శా. నా మీఁదికరుణఁ గాదే, యీ మెయిఁ బెద్దఱిక మిచ్చి యిట్లాదంట నీ, వే మనుజాదనఁ బ్రసన్నుఁడ, వా మనుజుఁడ చూపె ధన్యుఁ డఖిలమునందున్. హరి. ఉ. ౫. ౧౨౫.

సీ. తనకుఁ బెద్దఱికంబు మొన సేయ వని దూఱు నధమ రాజునకు వర్ప లోఁపఁగి. ప్రభా. ౧. ౪౭.

౩. వివేకము.

క. ఏలిక నాదు ముఖాంక,శ్రీలకు కొఱఁ దదవ తేల తిర ముండఁగ కొఁక,వాలికి సేవలు వెట్టుట, పేలతనముగాక మాకుఁ బెద్ద ఱికంబే. ఉ. హరి. ౧. ౯౯.

పెద్దవరగోఁగు. వి. బృహత్పంపు. †. (శ. ర.)

పెద్దవాఁడు. విశే. (√పెద్ద¹.) (బ. పెద్దవారు, పెద్దవారలు.)

౧. ఘనుఁడు, గొప్పవాఁడు, పూజ్యుఁడు.

గీ. పెద్దవారికి శ్రీముఖంబొసఁగెద మేలు, పూవ
నీయంబు పుణ్యకర్మంబుగాక ...
హరి. ౪. ౪౨.

ఉ. కొమ్మయు మా కెటువంటి పెద్దవా,
రెంచ రాకింతయుం గలవియుంతుల నంచుఁ
దెవంగ . కళా. ౩. ౩౨.

౨. వయోధికుఁడు, జ్యేష్ఠుఁడు.

ఉ. నీవు గుణాంబురాశివి వినీతుఁడ వెంతయుఁ
బెద్దవాఁడవున్, భావనమూర్తి వాదరణఁ
బాయవు . ఉ. రా. ౫. ౨౫౯.

ఆ. ఎత్తి కౌఁగిలించి యీ వేళ మ్రొక్కెదు,
పెద్దవాఁడ వనుచుఁ బ్రియము మీఱ.
దశా. ౨. ౧౨౫.

౩. వృద్ధుఁడు, ముసలివాఁడు.

సీ. మనయమ్మ కడు సుఖమున నున్నదే యయ్య
పెద్దవాఁ డాయెఁగా పేర్మి నతనిఁ, బోషిం
తురే మీరు శుకి. ౨. ౫౧౯.

పెద్దవాకిలి. వి. గోపురద్వారము, (దేవాల యాదుల) ముఖ్యద్వారము. (శ. ర.)

పెద్దవారము. వి (√పెద్ద².) బుధవారము. (శ. ర., బ్రౌ.)

పెద్దవిన్నపము. వి. చెవుడు, బాధిర్యము. (శ. ర.)

జః పెద్దవిన్నపమువాఁడు.

పెద్దవిన్నపమువాఁడు. విశే. (పెద్దవిన్నపము) పెద్దచెవిటివాఁడు, బధిరుఁడు. (శ. ర.)

పెద్దవిరి. వి. మహానీలి. †. (శ. ర.)

పెద్దవీధి. వి. (√పెద్ద¹) రాజమార్గము, రాచబాట. (శ. ర.)

పెద్దవేము. వి. మహానింబము. †. (శ. ర.)

పెద్దవేలుపు. వి. (√పెద్ద¹.) సురజ్యేష్ఠుఁడు, బ్రహ్మ. (శ. ర.)

పెద్దవ్రేలు. వి (√పెద్ద¹) బొటనవ్రేలు, అంగుష్ఠము.

సీ. పొసఁగు నంగుష్ఠంబు పెద్ద. గీ. వ్రేలు
నాఁగను ఆం. భా. ౨. ౧౩౭.

పెద్దసేయు. స. క్రి. (పెద్ద¹ + చేయు.) ౧. గౌరవించు, గొప్పసేయు.

సీ. సవినయంబుగఁ గృతాంజలి యయి మన్నింత
పెద్దసేయుద నీవు పెద్దలకును, బెద్దవు .
భార. అను. ౪. ౪౧౦.

౨. స్తుతించు, పొగడు.

చ. ముదమున నిమ్మహీశుఁ డొకముద్దియ
మారఁగ నొక్కకాంతితో, సదమదమై
కదంగి రతిసల్పుట తెల్లమిగా నెఱింగియుఁ
మది వివరించి తోఁచు కథిమానము
దక్కిన వీరిమారుముల్, వదలక పెద్దసే
దివు వందిగితికా దగ నీ విచారముల్.
మనుచ. ౬. ౬౯.

౩. ఉన్నదానికంటె ఎక్కువగాఁ జేయు.

ఉ. ఎన్నఁడు నేర్చినాఁడవుర యీమటుమాయల
మాటలీవు నా, కిన్ని దలంప నేమిటికి
నిప్పుడు గోపము పెద్దచేసి యా,దున్న
పయాళికాఁ గను దొడ్డగఁ జెప్పె భయంబు
నాపి సారంగ. ౨. ౧౧౪.

పెద్దాకుచెట్టు. వి. (పెద్ద¹ + ఆకు + చెట్టు.) ఒకానొకయరటిచెట్టు. (శ. ర.)

పెద్దాపురి. వి. పెద్దాపురమందు చేయఁబడు శర్కర. (శ. ర.)

పెద్దారుగ. వి. వరకము, సస్యవిశేషము. †. (శ. ర.)

పెద్దింటమ్మ. వి. (√ పెద్ద³.) ఒకానొక గ్రామదేవత. (శ. ర.)

పెద్దిల్లు. వి. (√ పెద్ద³.) పూజ్యగృహము) - వివాహగృహము, పూజాగృహము.

వ. ఇట్లు శృంగారించి శైలవల్లభు పెద్దింటిలోనికిఁ గొడితెప్పించి రంత . వీర. ౩. ౧౬౩.

గీ. తలుపుఁ బుచ్చి లంజతల్లి పేలుపుల పెద్దింటి
లోని కతని నింపుతోడ. ఉ. తోడ్కొని
పోయి .. పరమ. ౩. ౨౬. ౨. ౨౬౩.

పెన. వి. ౧. మెలి, మెలిక.

సీ. ఉడుపథంబున జాజుమరురత్నతతిభాతి మెద
హారముల పెన పుడమిఁ దాఁక.
పాండు. ౫. ౨౬౪.

సీ. కొనలఁ జుట్టినతీఁగ పెనచేఁ జమరవాలపు
కరంబలఁ జుట్టి పట్టి తిగిచి.
పాండు. ౧. ౧౨౬.

౨. (పాము.) చుట్టు, బంధము.

క. వచ్చినఁ జూడఁగాంచి పెనల్, విచ్చుకొని
కదుం దిలంక విసదారిగముల్, విచ్చునొ
గ్గయి కదలక, ఒచ్చలవిడిఁ ఒఱచెఁ గట్లు
వీడం బజకుఁ. (నచ్చ రా యు. ౧౬౩.)

క. అప్పుడు గరుడుని తెక్కల, చప్పుడు మాగ
మున పెఱిఁగి పైరింపఁగ లే, కి పెనలుం
విడిచి రాఘవు, లొప్పఁగ భుజగంబు
లొక్కయొరవడిఁ బఱచెఁ.
భా. రా. యు. ౬౨౪.

౩. రెండుపశువులను చేర్చికట్టెడుకట్టు, లంకె.
(శ. ర., ప్రా.)

౪. గ్రుద్దులాట, నియుద్ధము.

సీ. తనరును తెనకువ పెనఁగులాట యనంగఁ
తెన యవ గుద్దులా టన నియుద్ధము . .
ఆం. భా. ౨. ౨౨౨.

జ: పెనఁగప్పు, పెనఁగొను, (పెన్గొను, పెనలు
గొను.) పెనఁగోలుపు, పెనకట్టు, పెన
చేయు, పెనవైచు.

పెనఁకు(న్కు)వ. వి. (√ పెనఁగు.) ౧. మెలిగొనుట, చుట్టుకొనుట, అల్లిక; మెలి, మెలిక.

సీ. లల్లిబిల్లి యతంగ నలరును బెనఁకువ . .
ఆం. భా. ౩. ౨౯.

చ. . నూత్నలతికాలతాంగుల సుదారగతిం
జలివాపి సెయ్యపుం, బెనఁకువ నేర్పు దక్షిణ
సమీరణుఁ డొయ్యనఁ దావు లంటుచున్.
వసు. ౧. ౧౨౪.

వ. అంకుశపుటలుఁగుల గ్రిందికొండల
ములుకులంగ తగులుకొనిన యుపసరిపెణల
పెనఁకువగల యిత్తికొమ్మసింగోటల గుప్ప
దుబులును . ప్రబంధ. ౪౭.

౨. సమ్మేళనము, కూడిక.

క. విను సత్త్వరజస్తమముల, పెనఁకువ కవుల
వెలుఁగొందు పెంపుగలుగు తుర్యనిరంజన
తత్త్వము పర, మనమా యది భావనీయ
మను వేదంబుల్ (భార. శాం. ౪. ౩౩౨.)

ఉ. ఇంద్రశిలావిభూషణకాంతరుచిచ్ఛటల్
పెనఁకువై తనచాపుల వంటి కొల్పఁగన్.
కక. ౨. ౫౫.

౩ (స్త్రీ పురుషుల) కలయిక, కూటమి.

సీ. పెనఁకువఁ దనిసిన తనువు లొండొంటితోఁ
గీలించి నిద్రించి మేలుకాంచి.
భార. విరా. ౨. ౨౩౭.

సీ. నిదని పెక్కువ ముట్టు గడచిన బుసకొట్టు
బొందుకుఁ దొడఁదట్టు బందికట్టు.
చంద్రా. ౬. ౧౫౧.

ఉ. .. బెడిదంపు పెనంకువ గోళ్ల నొక్కుచున్ ... దంపతుల్ తితిపిట్టలకై పడిపోరి రెంకయున్. చంద్రా. ౬. ౧౫౭.

౪. యుద్ధము, పోరు.

క. తాన యవశ్యముఁ బెనఁకువ, గాని యుపాయమునఁ బగఱఁ గడతేర్పఁ ధృతిం, బూని నడచు నెవ్వఁడు డెం,దానం జెయిపట్టి కొని యతఁడు నిద్రించున్.
భార. ఉద్యో ౩. ౧౯.

క. పెనకువ జగడము . యుద్ధంబునకుఁ జెల్లు . . ఆం సం. మాన. ౪౮.

౫. పెనఁగులాట, లాగులాట, నియుద్ధము.
ఆం. భా. ౭. ౭౭.

క. మెడ నొకపూలసరం బిడి, వడి నరిచిన నేఁగి పెనఁకువకుఁ బిల్చుటయున్ .
చ్చరా. కిష్కిం ౪౦.

౬. వివాదము, తగవు, వ్యవహారము, వ్యాజ్యము.

క. ఒక్కఁడు మానవ మాఁదఁగ, నొక్కఁడు దైవంబు నాఁడి రొదఁబడ కున్నన్, నిక్కపు మానవముం గొని, తక్కక పెనఁకువలు దీర్పఁ దగు సభ్యులకున్.
విజ్ఞా. ౩. ౩౧

క. మొదలిటి పత్రము శిల్లము, మదమున విలుచుటకు దానమున పాడికి విం,పొదవఁ బ్రమాణము లైనను, బిదపటి పత్రంబె చెల్లుఁ బెనఁకువ లందున్. విజ్ఞా. ౩. ౩౭.

౭. ఆసక్తి, శ్రద్ధ.

చ. అలికె మెదుర్పఁజాలు దొర సారపి కానక యయ్యెడయాలి దాఁ, బెనఁకువ మేటి పన్నములు పెక్కులు నేసి పసిండిఁ బాటలం, ధనువుఁగ దాని నిచ్చు నని దయ్యాళ్ళు మాఁకలు పైఁడికొండపై, ననతుము గాఢకంబులుగ నన్నియుఁ గాచుచు నుండు నెంతయున్. యయా. ౧. ౯౩.

పెనఁకువలుగొను = మెలివడు, చిక్కువడు.

వ. ... బదుగునడుము బెదరి వడవడ వడంకి నఱితిసరులు గలయంబడఁ దిరుగుచుఁ దిరుగు నెడఁ బెనఁకువలుగొన. భాగ. ౭. ౩౯౭.

పెనఁకువవితములు. వి. బ. (√ పెనఁకువ.) బాలక్రీడావిశేషము.

మహాస్రగ్ధర. బిరిగాయల్ కందుకంబుల్ పెనఁకువవితముల్ బిల్లగో ల్లాకుపీఁకల్ . పరివాంద్రం గూడి యాడున్ జనవరమునకుఁ డాశైశవక్రీడలందున్. ఇందు. ౬. ౧౮.

పెనఁగఁబడు. అ. క్రి. (పెనఁగన్ + పడు, స్వార్థము) ౧. మెలిగొను, పెనవేసికొను.

ఉ. పెండియు వాఁడు తీవ్రశరకేదనఁ జాఁపుచు దూఱువాఁడ వా,ఖండలసూతి యప్డు పెనఁగం బడురథ్యములన్ మరల్పఁగా నొంపు విధంబు గావక జై. భా. ౫. ౩౧.

౨. అలముకొనఁబడు, దట్టముగాఁ గప్పబడు.

ఉ. ఊసరవెల్లిచందమున నొక్కటి పింఛరాలు దేరఁగా, విూసలు గడ్డమున్ జడలు మేనదరంబును పీనలున్ జరా,ధూసరమైన నోమతతితోఁ బెనఁగంబడి దూదిరాశిగాఁ, జేసినచేతి నన్న రొంకకగ్గమునిన్ గని కౌతుకంబునన్. మనుచ. ౪. ౯౯.

పెనఁగప్పు. అ. క్రి. (పెన + కప్పు) పెనఁగొను, దట్టమగు.

సీ. ఎలమావిజొంపము ల్బలసిన నెత్తమ్మికొలని లోపలిదూలు మెలమిఁ బొదలి, పెనఁగప్పు రొంప్పిన ఘనఁటుల ... హసం. ౫. ౬౬.

పెనఁగాడు = పెనఁగులాడు. అ. క్రి. (పెనఁగు + ఆడు, పెనఁగి + ఆడు. అని. శ. ర.)
పెలిగొను, పెనవేసికొను.

ఉ. పవనజచాపముక్త శరులగ్రములం దున
మాడి కాండివో, నది పెనఁగాడఁగా నెడఁద
యమ్మునఁ గేతువు గూల్చి సూతుమేఁ,
నవియఁగ జేసినం బిలిచె నాతఁడు ...
భార. ద్రో. ౪. ౨౩౩.

ఉ. సారథి పద్ధ వశ్యములు సంచలతన్ పెనఁ
గాడి యీడ్చినం, దేరను వీడి యుగ్రబాణుఁడు
ద్రిప్పికొనం గని మాలి యడ్డమై, పోరన
వచ్చి యు వ్యూహగపుంగవకేతను సేసి
నిర్వ. ౩. ౨౫.

సీ. దోర్మూలములకుఁ, దొడికి భుజంబులతోఁ
పెనఁగాడుచు లీల మోములు గబళించి ...
హరి. పూ. ౭. ౩౭.

పెనఁగు. అ. క్రి. (క. పెణగు, త. పిణంగు.)
౧. పెనఁగొను, పెలిగొను, చిక్కుపడు.

సీ. సొత్తమ్మిమూలిజన్నిదము శయ్యాప్రవర్తిన
లానవశీనమాత్రములఁ బెనఁగి.
వసు. ౪. ౬౯.

౨. కూడు, కలయు.

కవిరాజ. చనిచని ముందట నాజ్యహవిర్ధృతి
సౌరభధూమలతాతతులం బెనఁగిన ప్రాఁ
కుల . భార. ఆది. ౪. ౨౧.

(లతలతో కూడుకొన్న. భా. ల. వ్యా.)

క. అనుపలుకులకు విషాదము, పెనఁగిన మోదం
బుతోడ ..
అం. భా. ౩. ౧౧౯. దశకు. ౩. ౧౪౫.

౩. (స్త్రీపురుషులు) కలియు, సంభోగించు.

క. మనసిజరాగంబునఁ బెనఁగిన యుక్తిని కడఁ
జూచి .. భార. ఆది. ౫. ౪౯.

సీ. పాతాళభువనాధిపతి శేషాహికిఁ బ్రియలతో
మసకానఁ బెనఁగఁగలిగె. భీమ. ౧. ౩౪.

౪. పోరు, యుద్ధముచేయు.

క. గిఱుపునెడ సేయునెడ వడిఁ, బిఱుచునెడం
బెనఁగునెడ నపారబలంబుల్ ...
భార. ఆది. ౫. ౧౨౪.

చ. నకులుఁడు సూతపుత్రుడు పెనంగునెడన్
నకులుండు సూతపు,త్రకునకు ని ట్లనున్ ...
భార. కర్ణ. ౧. ౧౨౩.

౫. వివాదపడు, తగవులాడు.

క. కడుసన్నపుఁ గార్శ్యము సెక్కుడుఁగోసము
తోడఁ బెనఁగి కుచకులు మార్గ్యం, బుడుగక
పెద్దయు వేగిం, బడుదురుచుమి లాటనృపతి
సారులనోర్చ్. కేయూర. ౨. ౧౧౭.

వ. . అలు చచ్చిన (అ) యాలికిం గలట్టిపాటి
తోడవు మగనిద కాని యాలివారు పెనంగి
రే(ని) మహాపాతకము ..
ద. కా. ౪. ౭౧౨.

౬. ఎదురాడు, మారాడు.

ఉ. నావుడు భామతోడ నరనాథవరేణ్యుఁడు
పల్కె నింక రాజకపదశాఖ యూహింతవు
చెప్పకు మి వ్వనిఁబూని బ్రహ్మయున్, దేవ
విభుండు నేఁ దరుగుదెంచి ప్రతిప్రతికూలు
రైన న్, నావిధ మేల మానుదుఁ బెనంగక
తక్కఁ బటుంచుఁ ద్రోయుచున్.
రుక్మాం. ౫. ౧౨౧.

సీ. అనవుడు వారితోఁ బెనఁగుట కొల్లక ...
దశకు. ౨. ౪౨.

౭. (తొంగక) పెంకితనముచేయు.

సీ. పెనఁగుకూఁకలముల బిరుదుతనంబులఁ జలము
డింపక తీర్పఁజాలుటయును ...
భార. విరా. ౧. ౯౫.

౮. గుంజులాడు, లాగులాడు.

గీ. నిగనిగల్ గుల్కు నధరమాణిక్య మొసఁగఁ,
గుబ్బచనుదోయి బంగారుకుండ లొసఁగఁ,
బెనఁగెఁ దఁపోటకమడికిఁ గాఁ బ్రియుని
తోడ, శిరిజాక్షులు ముగ్ధలు గారె
యెప్పుడు. దశా. ౩. ౭౪.

చ. కొమ్మయు నా రెటువంటి పెద్దవా,
రంచ రోకింతయుం గలనియింతులనెంచుఁ
బెనంగ వాత్మచే,లాంచ ముం దదీయ
మగు హస్త మరోజము లూఁదిపట్టుచున్.
శశా. ౩. ౩౨

౯. శ్రమపడు, ప్రయాసపడు.

చ. పెనఁగక ప్రాణరక్షణ మొనేత్తరయొనర్పుట
పాపము ఆము. ౬. ౨౮

౧౦. అడ్డపడు.

సీ. కిటకారివములకుఁ గాళ్ళక్రేళ్ళఁ బెనంగు
నంచలచే నడ యలసపడక.
దశా. ౨. ౨౯౬.

౧౧. అంటు, పట్టు, నాటు.

క. అని తమ కిక్రియ బోధం,చిన జారికపక్వ్య
పతులకుఁ జిత్తాభోగం,బునఁ బెనఁగినీక ప్రయు
తునీ, తనయుఁడు తనయుండుబిగి వదల
కిట్లనియెన్. పాండు. ౫. ౨౧౪.

౧౨. అలముకొను, వ్యాపించు.

చ. అనుటయు దేవమాత పదసాబ్జమునం దన
చూడ్కి నిల్పి యా,ననమున మందహాసము
పెనంగఁగ నిట్లను ...
వి. పు. ౭. ౧౧౫.

౧౩. ప్రబలు, అతిశయించు.

గీ. ఎలమి మఱి కొన్ని చెట్టుల కత్తియుత్తి,
యలసి మంగిసప్రూనితో వాని యుండఁ,
గుండ నిండారఁగా మంచి కూడుదినఁగ,
నింటి కేఁగను బదలిక లంటి పెనఁగ.
హంస. ౧. ౧౭౪

స. క్రి. ౧. చుట్టుకొను.

క. విని కోయ తీఁగ గాళ్లం, బెనఁగెం ద
ననుచుఁ గ్రాంగి భీష్ముఁడు
భార. ఆది. ౫. ౨౨౦.

సీ. క్రొక్కారు మెఱుఁగు తళుక్కని మెఱ
యఁగాఁ బానియుఁ జేతు చూపుఁ బెనంగ.
ద్వా. ౩. ౯౪.

౨. (రతియందు) కూడు, కలియు.

గీ. పఱవ కోపకయున్న పై మఱచి వెంటఁ,
బెనఁగియున్నను బ్రసవింప కొనసియున్నఁ,
గావులు గొనియున్న మృగములఁ దివిరి
యేయ, రెఱచి యాహారముగ మను కొఱకి
లయిన. భార. ఆది. ౫. ౫౩.

గీ. పడియు వడగంట్లు నింద్రగోపములు కూర్మి,
ఘనకభుఁడు క్రొమ్మెఱుం గను జవ్వనిఁ
బెనంగ, బన్ను సరమున సదలి పైపై నరాల,
కమలము కాఘలాబ్జరాగము లనంగ.
రామా. ౬. ౧౪.

౩. తలపడు, తాఁకు.

మ. అగ్గలికన్ దార్కొని తీవ్రబాణతతి
యాకాశంబునన్ జీకటుల్ గొలుపన్ నిల్చి
పెనంగిర య్యాహితులన్ ఘోరప్రకారం
బునన్ ... హరి. ఉ. ౩. ౧౧౦.

వి. పెనఁకువ, పెనఁగులాట.

(రాముని విశ్వామిత్రునితోఁ బంపుటకుఁ దండ్రి
విచారించుట.)

సీ. పెన్నుద్దికొమరుల పెనఁగులా పలలాలన
ద్వంద్వబంధురానందనములు.
చం. రా. ౨. ౬౫.

సీ. తొవపుష్పకాములతో బిమ్ముగాఁ బుష్ప
పిక్కమూలంబుల పెనఁగు వాపు ..
కు. సం. ౬. ౧౭.

గీ. కానివస్తువుఁ బట్టికోఁ గాంక్షచేతఁ, బెనఁగు
మాత్రంబె కాని లభించ దేమి .
రామలిం. ౫౮.

జః పెనఁకువ, (పెన్కువ) పెనఁకువవితములు,
పెనఁగఁబడు, పెనఁగాడు, పెనఁగులాట,
పెనఁగులాడు, పెనఁగువడు, పెనఁచు.

పెనఁగులాట(ము). వి. (√పెనఁగులాడు.)
౧. గ్రుద్దులాట, నియుద్ధము.
వ. ... వెనుక ముందరఁ జూపి మెలఁగుచుఁ
బెనఁగులాటలం జెలంగుచుఁ బిక్కటిల్లి
మర్కటంబులును .. ప్రబంధ. ౧౭౬.
౨. మెలిగొనుట, అల్లుకొనుట.
రగడ. . తరులతల పెనఁగులాటములు కోట
ములు . గాంధవ. ౨. ౬.

పెనఁగులాడు = పెనఁగాడు. అ. క్రి. (పెనఁ
గులు + ఆడు) ౧. మల్లాడు, పోరు, గుంజు
లాడు.
సీ. (సమీరబాలకుఁడు) హేలాంచితపుష్పమాలా
విచితకేశభృంగి మల్లములతోఁ బెనఁగు
లాడు . కవిరా. ౧. ౬౩.
ఆ. పిన్నవాఁడుబోలెఁ బెనఁగులాడుచు నుండె,
బాలుఁడైన కపటబ్రహ్మచారి, మాయమర్త్య
వర్ణుడు మసువరా ముందట ..
వీర. ౨. ౨౭౫.
(పెనఁగులాడు. అపపూర్ది)
౨. మెలిగొను, చిక్కుపడు.

ఉ. కోవలను మూఁగురులో చెదర మాల్యా
మూక్కరదాలు జారిపై, పెనఁ గొనసాగఁ
బున్నఁగవ విక్కురు నట్టుకద్రొక్కు జార
ముల్, మనరి పెనంగులాడ మరుమాలు
చెమర్ప కోర్కె చంపకప్రసవసుగంధితైల
మున భర్గునకుం దలయంటె నేర్పునన్.
జాహ్నవి. ౧. ౧౮౬.

పెనఁగువడు. అ. క్రి. (పెనఁగు + పడు.) చేరు,
కలియు.
క. కరుణాతిశయంబుఁ బ్రజాపరిపాలనరతియుఁ
బెనఁగువడి యుల్లములోఁ, బిరిగొన నిశ్చయ
మునకుం, జోరఁజాలక తలఁకుపాటునుండును
బోలెన్. నిర్వ. ౧౦. ౪౪.

పెనఁగొను, పెన్గొను, పెనలుగొను. అ. క్రి.
(పెన + కొను.) ౧. మెలిగొను, పిరిగొను,
అల్లుకొను.
ఉ. అనుడు మదంబు నమ్మియుఁ జాత్మఁ బెనం
గొన నన్నతోఁడ నిట్లను విదురుండు ...
భార. ఉద్యో. ౨. ౯౪.
చ. తిన్న నికన్ను మానిసుం,పునఁ బెనఁగొన్న
మల్లియలఁ బూచివకోనలు గాంచిరామక్క
చౌక్. వను. ౨. ౨౦.
౨. దట్టమగు, అతిశయించు.
చ. .. శంకరుని లోకశరణ్యుని భక్తవత్సలుం,
బెనఁగొను భక్తి వ్యాక్కమలుట దృఢం
బుగ నిల్పి యుండఁగన్.
సారంగ. ౩. ౧౧౨.
సీ. రణభీతులై శిబిరములు సొచ్చినవారి కొంపు
పెన్గొనఁ బూరిఁ గఱచువారి ...
సానందో. ౮. ౩౬.
క. అనుకంపలు చిత్తమునన్, పెనలు గొనఁగ
మానివరు పృథివీతలసామ్రాజ్యని కరమ్మ వచ్చి

సంభాషణలు వరసి యధిక గౌరవము దీపింపన్. ఎ. పు. ౫. ౧౦౪.

౩. ఒండొంటితో కలియు.

ఉ. కనిరియుచు సైంధవుం గడచి క్రందుగ నాతఁ
డెదుర్చు రాజులం, దునుముఁగ భూమికో
త్కరముతోఁ బదహస్త శిరంబు లుర్విపైఁ,
బెనఁగొని చారుభంగియును భీషణరేఖయుఁ
దాల్ప నెత్తురున్, మెదడును గ్రోలి భూత
ములు నిక్కుచు నీల్గుచుఁ జొక్కుచుండఁ
గాన్. భార. ద్రో. ౨. ౩౧౨.

స. క్రి. ౧. చుట్టుకొను, ఆవరించు.

ఉ. పంచిన కోపమున్ సమయభంగ భయంబును
నగ్గలించి యుల్లంబు పెనంగొనంగఁ బతులం
దగ సభ్యులఁ జూచుచూడ్కి రూక్షం బగు
చూడ్కి నా ద్రుపదకన్నియ వాచి ...
భార. విరా. ౨. ౧౩౯.

గీ. మలఁక లై పాఱు నిర్ఝరామల జలంబు,
పాఁప తరిత్రాడు పెనఁగొన్నభావ మొంద.
నైష. ౫. ౨౩.

౨. (రతియందు) కలియు, కూడు.

క. నను దూఱుము గౌతమముని, వనిఁ
దూఱుచుఁ గుసుమలసితవల్లీవిలసద్ధ్వనిఁ
దాఱుచు వచ్చెలిఁ బెనఁగొనఁ గోరుచుఁ
బొంచి ప్రొద్దు గ్రుంకినయంతన్.
ఉ. రా. ౫. ౨౯.

పెనఁగొల్పు. స. క్రి. (√ పెనఁగొను.) పెనఁగొనఁజేయు. (అతిశయింపఁజేయు)

మ. తన వాక్యంబులు తత్సభాజనుల కుత్సా
హంబు నాశ్చర్యమున్, బెనఁ గొల్పంగఁ
బపిండిబొమ్మ నగి గంభీరంబుగాఁ బల్కె—
ద్వా. ౨. ౧౯.

పెనఁచు. స. క్రి. (√ పెనఁగు.) ౧. పెనవేయు, మెలిపెట్టు.

క. చుంచి యొకచేతఁ గూర్మముఁ, నొకచేత
గజంబుఁ బటి పెనఁచి ...
భార. ఆది. ౨. ౨౯.

చ. బలితపు శాఖయందుఁ బదపద్మయుగంబుఁ
బెనంచి పార్శ్వశాఖలఁ గరకాండము
లొప్పనిపి కన్నులు మోడ్చి యధోముఖాబ్జుఁ
డై, తలకొని వ్రేలుచున్న యొక తాపసిఁ
గాంచె విభూతిభూషణోజ్జ్వలుఁ దగువాని
భోజనృపసత్తముఁ డా వటభూరుహంబు
పైన్. భోజరా. ౨. ౨౪.

౨. నిర్మించు.

ద్వి. ఉక్కునఁ బెనఁచిన నట్లున్నాఁడు వీఁడు
ద్వి. మారిశ్చ. ఉ. ౧౫౦౨.

౩. గట్టిగాఁగట్టు, బంధించు.

చ. ఉమియఁగఁ దన్ను నవ్వ నన నొచ్చెము
గాంచిన కొన్నిప్రాఁకు లా, ప్రమదల నవ్వు
గింపుఁ దని రంజిలు నేఁతలు గన్న చెట్లకున్,
దమ కలిశృంఖలన్ బెనఁచి నమ్మిక ముట్టెఁ
బురంబుఁ గంతుసైన్యముఁ గాని నా నలిన్
శుకపికాదులఁ గెలిచెనాళి పొల్పగున్.
ఆము. ౨. ౩౮.

౪ కూర్చు, చేర్చు, కలుపు.

చ. తెనుఁగుతెఱంగు సంస్కృతముతీరును గాని
యపప్రయోగముల్, బెనఁచిన కబ్బముల్
సభలఁ బెద్దతికంబుగఁ దెచ్చి ..
వాల్మీకి. ౧. ౧౩.

సీ. నందుండు కొమరునిఁ బొందుగాఁ గౌఁగిటఁ
బెనఁచి తద్దయును దీవన లొసంగ ..
వీలా. ౩. ౮౮.

సీ. పలుచఁగాఁ బండినవలిపంపుఁబాఁపట్లు పెసర
పప్పులతోడఁ బెనఁచిపెనఁచి.
నైష. ౨. ౧౨౦.

౫. మెలిపెట్టుకొను.

సీ. పుంఖీకృతపన్నహాభూరిశాహావశక్తు లను
రాగకేళికలఁ బెనఁచు కరణి.

వసు. ౬. ౮౩.

పెనపరి. విశే. (పెనవు + అరి.) వివాద శీలుఁడు, జగడగొండి, వివాదశీలురాలు.

క. అప్పు గొని పెట్ట కొల్లక, త్రిప్పి యుకార
ణము వసుమతీపతిసభకుఁ, జెప్పఁగవచ్చిన
పెనపరి, నప్పుడ దండించి ధనము వరువగ
వలయున్. విజ్ఞా. ౩. ౮౩.

ఆ. పుత్తికిన్నాఁటివారు పొంటకులు పెనపరు,
లుటవారు ద్విజాల కాన పెద్ద యనుచు దేశ
భావలను గులంబును దిట్టు,నతఁడు దండు
వచ్చు శతపణములు. విజ్ఞా. ౨. ౫౬.

చ. . అ పెనపరి పక్కరాలు పొంటపెట్టుచు
నీడిగిలంగ నంచలం,బున వడిఁ గట్టివైచి
కానిపొం దని కొట్టి మదేవుఁ దంతటన్.

జై. భా. ౨. ౧౧౧

పెనవు. స. క్రి. (√పెనయు.) ౧. కలుపు, కూర్చు, చేర్చు. (శ. గ.) ౨. పెనఁచు. (శ. ర.)

వి. ౧. వివాదము, తగవు. (ఆ. ర.) ౨. భేదము. (శ. ర.)

పెనము. వి. ౧. దోసెలు లోనగునవి కాల్చెడు ఇనుప పెంకు, ప్వేదని.

ఉదా: అట్లపెనము. పెం.

క. వనరాను లేదు సుప్పురి,పెనమున నీరులును
బోసెఁ బెల్లిన పడిగాన్.

కు. సం. ౬. ౨౧౨.

౨. చెంబురసము మున్నగునవి కాఁచుట కుప
యోగించు పెద్దయినుపపాత్రము.

ఉదా: చెంబుపెనము పెం.

గీ. బిట్టు కాలిన పెనములఁ బెట్టి పేప, మిట్టి
పడి యట్టె మూర్ఛిలుచట్టివారి . .

ఉ. రా. ౩. ౩౨౩.

పెనయు. అ. క్రి. (క. పిణై.) కలియు, కూడు, పెనఁగు.

ఉ. ... అని తేజుకార్ముకోద్రేకయుతుల్ మహో
గ్రకళితేషుచయుం బగు వల్లగల్వపూకేకుల
విగ్గులు పెనయు రేకను గ్రమ్మను చిమ్ము
చీకటుల్. ఉ. హరిశ్చ. ౩. ౧౦౪.

ఆ. పేరురూపుక్రియను బెనపియుండు ..

మేమ. ౧. ౩౩౬.

(శ. ర., ప్రా. పా. పెనఁగియుండు ముద్రి. పా.)

జ ' పెనపరి, పెనవు.

పెనవెట్టు. స. క్రి. (పెన + పెట్టు.) పిరిపెట్టు, మెలివేయు.

సీ. విమమానములు గాఁగ వసతోడఁ బెనవెట్టి
పెట్టెంబు గాఁ బ్రేవుఁ జుట్టినాఁడు ...

మనుచ. ౪. ౮౩.

సీ. పెనఁచి పెంద్రుకలతోఁ బెనవెట్టి చుట్టిన
ప్రాంతచంద్రికవన్నెపాగ యమర .

క్రీడా. ౧. ౨౨౩.

పెనవేయు = పెనవైచు. స. క్రి. (పెన + వేయు.) ౧. మెలిపెట్టు (శ. ర.)

౨. పశువుల కొకదానితో నొకటిఁ గొర్చి
బంధించు, లంకెవేయు. (శ. ర.)

పెనవైచు = పెనవేయు. స. క్రి. (పెన + వైచు.) మెలిపెట్టు.

గీ. అనుచు నక్క విలాసిను లచలకోర్య,
మెనయ బోధించి పెన వైచికొనుచుఁ
దప్పు ... కుక. ౨. ౨౯౬, ౨౫౯.

పెనిమి(న్మి)టి. పుం. (పెనుపు + ఇంటి, వృత్తిని వర్ణ వికారము.) మగఁడు, భర్త.

క. పెనిమిటి చేతను పెండ్లాముని కాదు వెక్కట్టు
డాసి యనియును విలుఁవంగను జాలని
దుర్భగు రాలను ... భాగ. ౮. ౨౩౦.

ఉ. . . ఇట్టు డీ వనఁబోడి కందకూ, పెనిమిటిఁ
గూర్చి పొం పలరఁ బెండ్లి యొనర్ప మదిం
దలంచెదన్. నీలా. ౧. ౮౯.

ఉ. . . మిటారి యూ నిశా,కాంతునివంటి
పెన్మిటి ముఖంబుఁ గనుంగొను నోరచూపు
లన్. గంధ. ౫౩.

సీ. మగని స్వతంత్రంబు మగువకుఁ జెల్లదు
మెలఁత విధంబు పెన్మిటికి వలదు.
నీతి. ౭౨.

పెను. = వి. విశే. ("పెనుపు" శబ్దముయొక్క తుదివర్ణము లోపింపఁగా మిగిలిన రూపము. దీనికి అచ్చు పరమగునపుడు ద్విత్వము వచ్చును. ఉదా. పెన్నద్ది, పెన్నూనె ఇం. పరుష సరళములు పరమగునపుడు "పెనుఁగొమ్మ, పెనుఁబాము, పెనుగాడ్పు" మున్నగు రూపములు సిద్ధించును. స్థిరవర్ణములు పరమగునపుడు, "పెనుమిన్కు, పెనువేటు, పెన్నెరు, పెన్మొసలి, పెన్సెగ" మున్నగు రూపములు నిష్పన్నము లగును.) పెద్దది, గొప్పది.

(చూ. పెనుత్రోవ, పెన్నద్ది ఇం.)

పెనుఁగొమ్మ. వి. (పెను + కొమ్మ.) చెట్టు మొదటి కొమ్మ, స్కంధశాఖ, కరటు.
(శ. ర., ఆ. వి.)

పెనుఁబాము. వి. (పెను + పాము.) ౧. అజగరము, కొండచిలువ.

ఉ. ఇది పెనుఁబాము చందమున నెంతయుఁ
భీమమునై జనంబులం, బెదరఁగఁ జేయు .
భార. విరా. ౧. ౧౬౦.

ఉ. తన పట్టిన నురియ వచ్చెనుఁబాము వదనంబు
ద్రయ్యం దఱిగిన . .
భార. అర. ౨. ౭౭.

సీ. . పెనుఁబాము నా నజగరాహ్వయము
వెలయు. ఆం. భా. ౧. ౧౮౪.

౨. ఆదిశేషుఁడు.

ద్వి. పెనుపొందఁ బెంచిన పెనుఁబాముచాపఁ,
దనచంకి నిటికి పద్మాయుతుం డగుచు.
ద్వి. పరమ. ౨. ౧౧౮. పా.

పెనుకూళ్లిమారి. విశే. (పెను + కూళ్లి + మారి.) ప్రతిచోటను భుజించువాఁడు.

సీ. గంగాధరుఁడను సంగడికాఁడు గాఁడొకో
పెనుకూళ్లిమారైన యనిమిషపతి.
వీర. ౪. ౪.

(యజ్ఞములందు పలువిధములగు హవిస్సులను భుజించువాఁడు.)

పెనుకొడ. వి. తృణవిశేషము.

గీ. పారికి పెనుకొడ కుండేటిపారుజు గరికి,
విరికి సాళ్వము నొంచు కుందురు గరిమిడి ...
హంస. ౫. ౮౫.

పెనుగువ్వ. వి. (పెను + గువ్వ.) ఒకజాతి అడవి పావురము.

ఆ. చిలిలి కేలకెమిలి పెనుగువ్వ బకజాతి, పావు
రాయి పికము పలుచరింత . .
హంస. ౩. ౧౩.

పెనుచే(న్చు)=పెంచు. స. క్రి. (√పెరుఁగు.) ౧. వర్ధిల్లఁజేయు, (ఆహారాదులచే) పోషించు.

ఆ. నయముతోడి యశ్వనముల భండారంబుఁ,
బెనుచి యగ్రవాహజములమీఁద, గాలియైన
నుడియఁగా నీక ..
భార. అశ్వ. ౨. ౪౮.

ఉ. ఆసనపీఠిఁ గ్రోధజనితారుణదీధితిఫాలభాగ
నేత్రానలకీలలం బెనుప హస్తమున న్నిశిత
త్రిశూలముంబూని .. పారి. ౪ ౭౪.

ఉ. . పుత్రులం, జేకొని పెన్ను చాపముఁ
జేయుము నావుడు మాద్రి తద్దయున్.
భార. ఆది. ౫. ౧౪౪.

౨. ఉబికించు, ఉబ్బించు.

చ. అనుజతనూజమంత్రి సుభటాప్తజనంబులపోరు
నూఁడి నెమ్మ్రనమునఁ బొంగి పై పెనిచి
మత్స్యమహీరమణుండు .
భార విరా. ౩. ౮౯.

౩. రక్షించు, సాకు.

సీ. పెనుపలేఁడాయె నే పృథ్వీసుపర్వకుమారు
నిర్గత జీవమారుతిముల. వసు. ౪. ౪౩.

గీ. .. సాకె మనిచెఁ బెంచెఁ, బెనిచె బ్రతికించెఁ
గాచె నేద వన నొసరుఁ, బ్రోచె ననుమాట
ఆం. భా. ౩. ౧౨౩.

అ. క్రి. పెరుఁగు, అతిశయించు, మించు.

గీ. అనుచుఁ బలికెనజనపతి మనుచుపేర్కు,
బెనుచువాలుఁగ మేలుగాఁ గనుచు వనిరు
దశా. ౧. ౧౩౬.

క. అనుచు న్నెచ్చెలు లాదన్, వినుచు స్మృది
లోనఁ బెనుచుపేడుక గనుచున్, ననుచు
న్నునునిగ్గువ వ్యవ్యనజానన యుండునంత
వైభవలీలన్. ఇందు. ౫. ౮౫.

పెనుజోగి. వి. (√ పెను.) శివుఁడు.

సీ. పెనుజోగితేజంబుఁ బృథుల ఘాతంబులు
దంత్యస్థిమయనికదంబసమితి. (చి. శి., చి.ని.)

పెనుపడు. అ. క్రి. (పెనుపు + పడు.) అతిశయిల్లు, వర్ధిల్లు.

సీ. బిరుదకాహళిమల పెనుపడం బైబ్రాయ
ఘనశస్త్రరోచు లాకసముఁ బ్రాఁక.
వై. భా. ౨. ౬౪.

ద్వి. కనినంత నే తురంగములసంఘములఁ బెను
పడి చెండాడు పెనుతిండిపులులు ..
అ. మ. క ౫. ౨౨౧. పా. ౨౭. పం.

క. ఘనమైన కోపవహ్నియుఁ, బెనుపడ ...
భా రా. ౭౪ ౨. (శ. ర.)

పెనుపరి. విశే. (పెనుపు + అరి.) ౧. వృద్ధి పొందించువాఁడు. (చి. ని., శ. ర.) ౨. అధికుఁడు, గొప్పవాఁడు

క. హరి పలికినవిధ మెంతయు, నెరవై యున్న
యది వింటె యిమ్మాటతెఱం, గరయు
దము తొలంత నీపెనుపరిచందం బెల్ల నెఱుక
పడియెడుఁ బిదపన్.
భార. ఉద్యో. ౩. ౨౧౪.

(పెనపరి — భేదశీలుఁడు అని శ. ర.)

పెనుపారు = పెంపారు. అ. క్రి. అతిశయించు, అధికమగు.

గీ. ప్రాణదానంబు వేఁడినఁ బార్థుఁ డభయ,
హస్తమిచ్చుచు దయ పెనుపారఁ బలుకు. .
భార. విరా. ౫. ౨౨౫.

మ. పెనుపారన్ శర మించ్చి తెట్లు గడిమిన్
భీమాగ్రజుం డాజిఁ గిట్టినఁ బట్టం గదు నగ్గ
మైనయెడఁ గ్రేడింతు ..
భార. ద్రో. ౧. ౩౭౭.

పెనుపు = పెంపు. వి. (√ పెనుచు.) ౧. వృద్ధి, అతిశయము.

క. అనవరతసౌఖ్యసంపదఁ, బెను పొందుచు
నుండు మాకు భీకరకాంతారనివాసాయాసం
బుల, ననఘా యిబ్భంగి నవయ నలవుట
వాదమున్. భార. అర. ౧. ౨౧౩.

సీ. (వర్షాకాలవర్ణన) ఎఱలపెను పట్టె నేలపైఁ
గొఱలఁ జొచ్చె విక్ర. ౪. ౨౭.

క. ఒనరింపఁ బిచ్చలింపక, మునుకొని యయ్యు
దవి మనికిమొనగాం ద్రతవిన్, కెనసి పెను
గట్లుఁ కెట్లును, బెనుపొదవఁగ రువ్వుట
యును బెగడక వాఁడున్.
అచ్చ. రా. యు. ౧౭౧

౨. పెంచుట, వృద్ధినొందించుట.

ఆ. పరిజనములఁ బెనుపు పతికి హితము .
భార. శాం. ౨. ౧౪౯.

౩. మహాత్మ్యము, గొప్పతనము.

క. మునిదివిజాదికలోకము, లనంతుఁ డనఁగ
జగతికెల్ల నాధారంబై, పెను పొందదు
శేషాత్ముని, వినుతింతున్
భార. శాం. ౨. ౩౬.

క. విను సైంధవుఁడు మహారథుఁ,డనిఁ బోక
పెనంగు నతని నాద్రౌపదికై, పెనుపుఁ
బఱచిరి కుంతీతనయులు ..
భార. ఉద్యో. ౪. ౨౨౨.

౪. పొడుగు, ఉన్నతి.

చ. పెనుపున నాకసంబఁదియు బృంహితముల్
దము నుగ్రగర్జిత, స్వనములతోడి మేఘముల
చందముగా నొనరింప మీఁది యోధనికర
మేయు సాయకవితానము భీషణవృష్టిగా
రయంబు,బుడఁ బయికొన్న యేనుఁగులపోరునఁ
దేరులు దేరి కెత్తుటన్.
భార. శల్య. ౧. ౧౨౧.

౫. గర్వోక్తి.

క. ... నీ, పెనుపులు లాలింపలుక పెనఁచిన
మేలే. దశకు. ౪. ౨౬.

౬. ఒప్పిదము, అందము.

గీ. కదళి దినియించె స్వగాంఘ్రికంబు దొడల
పెనుపున .. ఆము. ౫. ౩౦.

౭. సామ్యము, పోలిక.

క. . పెనుఱొదలు పొదల మొదలంటొదవు
తుమ్మెదల పదువు లినుపసరిపెణల పెనుపున
బనుపఱచుచు కళా. ౬. ౨౨౪.

౮. వైభవము.

చ. . నీవు గానఁగల వాత్మజా నొక్కని కాని
కెంతయుం, బెనుపు నిప్పరోజమునఁ
బెండిలిసేయుఁ డుగాక వేడుకన్.
హరి. పూ. ౩. ౧౩౫.

చ. నావుడు, బెనుపుగ నింద్రుపీటికిని
బేర్కొని పోరుదు జేని నేను నీ, వెనుకవ
వత్తు నంచు రతి వేడుకఁ బల్కిన
వీర. ౬. ౨౪.

(వృత్తియందుఁ గొన్నియెడల అంత్యవర్ణ
లోపము. చూ. పెను.)

విశే. ౧. పెద్దది, పరిమాణాతిశయము గలది.

ద్వి. వైద్యులకును మంత్రవాదులకును న, భేద్యం
బసాధ్యంబు పెను పగు వ్రణము.
పండిత. మహిమా. ౨౫౯.

చ. అన విని కూర్మ మిట్లను . . మత్స్యముంబు
లై, పెనుపవుసర్వము ల్గాలఁదివట్టఁగరానివి
లోఁ జరింప సొం, పెనవీన గంగ ..
హరి. ఉ. ౫. ౨౧.

౨. బహుళము, అధిక సంఖ్యాకము.

మ. పను లాజ్ఞాపనసేయు వేళలఁ దగంబ్రాపుల్
నిలింపోత్తముల్, పెనుపై కొల్తురు ..
నృసిం. ౧. ౬౦.

౩. అధికము, గొప్పది.

క. తనుఁ దొరఁగుతండ్రి నుడుపఁడు, మునివరుఁ
దని యతని చిత్తమున నేఁ బ్రొద్దుక్, పెను
పగ కోపంబు వసిష్ఠుని దిక్కునఁ గలిగె .
హరి. పూ. ౨. ౪౨.

క. పెను వైన యనావృష్టికి, జననాథుఁడు
వనటఁ బొంది . భా. రా. బాల. ౫౪.

క. పెను పగ వసురత్వ మువ్విభీషణుఁ డొందక్.
ఉ. రా. ౨. ౧౯౩.

జ: పెంజిలుకప్రోలు, పెంజీకటి, పెంజెర, పెందర, పెందలకడ, పెందలాడ, పెందళ్కు, పెందిరువడి, పెందుఱుము, పెందెర, పెందెరువు, పెందోడ, పెంద్రోవ, పెంబోతు, పెనిమిటి, పెనుఁగొమ్మ, పెనుఁ బాము, పెనుగుఱ్ఱ, పెనుజోగి, పెనుమసనము, పెనుమినుకులు, పెనుమ్రాను, పెనువెల్లి, పెనువ్రేలు, పెన్నపెఱుఁగు, పెన్నాటకము, పెన్నాటకమునేయు, పెన్నిక్కు, పెన్నిట్టు, పెన్నిదుర, పెన్నిధానము, పెన్నిధి, పెన్నుద్ది, పెన్నెఱులవాఁడు, పెన్నెఱులు, పెన్పులుఁగు.

పెనుమసనము. వి. (పెను + మసనము.) మహాశ్మశానము, కాశి.

చ. పెను మసనంబునం గలవు పెక్కులు తీర్థ
ములు .. కాశీ. ౬. ౧౨౪.

పెనుమినుకులు. వి. బ. (పెను + మినుకులు సమాసమునం దుత్తరపదము పరమైనపుడు బ వర్ణకలోపము.) వేదములు.

క. . ప్రాఁబలుకులు పెనుమినుకులు నా, వెల
యున్ శ్రుతులకుఁ బేళ్లు విశ్వాధిపతీ.
ఆం. నం. దేవ. ౪౧.

క. పెనుమినుకు కొనలు తెలిసిం, గనుఁగొను బల్లి
దుకనైన. గనరాని నినుం, గనుగొంటిమి ..
అచ్చ. రా. బాల. ౬౫.

క. ఎవఁడని గొనబుకాఁడా, పెనుమినుకుం
దెగలు వొగడు పేరిమికాఁడా .
అచ్చ. రా. సుం. ౧౭౧.

పెనుమ్రాను. వి. (పెను + మ్రాను.) ౧. మహానింబము. కీ.

సీ. పెద్దమ్రా ననఁగను పెనుమ్రా నన స్మహానింబ
నామములంగా నెగడుచుండు.
ఆం. భా. ౨. ౪౯.

పెనువెల్లి. వి. (పెను + వెల్లి) ౧ మహాప్రవాహము. (చూ. వెల్లి.) ౨. ప్రళయకాలమందలి ఏకార్ణవము.

వ ఇట్లు లోకంబెల్ల నేకార్ణవం బైన .
పదంపడి యప్పెనువెల్లి యుల్లవల్లఁ దిగిచి
పోవం దొడంగు నెడన్.
భార. అర. ౪. ౨౨౯.

పెనువ్రేలు. వి. (పెను + వ్రేలు.) అంగుష్ఠము, బొటనవ్రేలు.

క. నెమ్మని నీ దక్షిణహ,స్తమ్మున పెనువ్రేలు
దునిమి దక్షిణ యిమ్ము
భార. ఆది. ౫. ౨౪౩.

గీ. కూలి, కాలిపెనువ్రేలు దెమలించి
కరము లెత్తు,కొన నమగ్రతలేక గట్టి
విభుండు ఉ. రా. ౩. ౭౪.

పెన్న. వి. (సం. పినాకినీ. త. పెణ్ణై.) ఒకానొక నది, పినాకిని.

(ఇది ఉత్తరపినాకిని, దక్షిణపినాకిని అని యిరు
తెఱఁగులది.)

సీ. అందు ముఖాసీనుఁడైనఁ యక్ష్వరగేంద్రు
లంబుధుల్ నాల్గును .కృష్ణ,వేణి సరస్వతి
పెన్న యైరావతి...సతతంబుగొలుచు.
భార. సభా. ౧. ౮౧.

సీ. పెన్నాడి తల్పైన వీఁగఁదోలుటకును బృథు
ర క్తమున ముబ్బు పెన్న పాటి.
రామ. ౨౫౯.

గీ. చెలఁగు నే అన వది తద్విశేషసంజ్ఞ,యమరుఁ
బెన్న యనంగను జమున యనఁగ.
ఆం. భా ౧. ౧౬౩.

సా : పెన్నదాఁటినఁ బెరుమాళ్ళసేవ= పెన్నవది దాఁటుట యతికష్ట మనుట.

పెన్నడపులుఁగు. వి. (పెను+నడ+పులుఁగు.) కురము, పక్షివిశేషము. (శ. ర., గ్రా.)

పెన్నాటకము. మి. వి. (పెను +నాటకము.) ౧. మహానాటకము, పెద్దనాటకము. ౨. గొప్ప వర్తనము. ౩. అతిశయము, ప్రాచుర్యము.

క. పిప్పలితొప్పను పల్లంబు పొల్లంబును
బేలపిండి మెండును .. పెన్న పెన్నాటకం
బును గలిగి . కాశీ ౪. ౧౭౫.

పెన్నాటకముసేయు. స. క్రి. (పెన్నాటకము + చేయు.) విసరించిచెప్పు, అతిశయముగా వచించు

గీ. సంభవించిరి గంధర్వజాతి వనిపఁ, గలితనం
బేల పెన్నాటకంబుసేయ, ననఁగ ధీమేశ్వ
రునిఁ గొల్తు రప్పురమున, సాను లనుశేరి
యప్సరశ్చంద్రముఖులు. భీమ. ౧. ౭౭.

పెన్నిక్క. వి. (పెను + ఇక్క.) గొప్పస్థానము.

గీ. ఆ తరుణియక్క బహునృత్యగీతవాద్య, కళల
పెన్నిక్క వలరాజు కంచుతక్క ...
శైవ. ౧. ౧౦౮.

పెన్నిట్ట. వి. (పెను + నిట్ట.) పెద్ద ప్రవాహము.

గీ. గాఢసంస్పర్శభంగులు గలుగునట్టి, హోమ
సమయకృత్యంబుల నొదవి సౌఖ్యరసము
పెన్నిట్ట పొరిఁబొరిఁ గ్రమ్మ దేర, నమ్మదాం
బుధిఁ దేలిరి సతియుఁ బతియు.
భార. విరా. ౫. ౮౦౨.

పెన్నిదు(ద్దు)ర. వి. (పెను + నిదుర.) ౧. గాఢనిద్ర.

చ. కుచములమీఁదఁ బెన్నిదురఁ గూరినబాలునిఁ
దల్లి గానలే, కెచటికిఁ బోయెనో యనుచు
నేడ్చినయట్లు . వాసిష్ఠ. ౫. ౨౮౯.

౨. పెద్దనిద్దుర, చావు.

సీ. సమయుట యీల్గుట . మిత్తి పెన్నిదుర
నా మీఱును మరణము ...
ఆం. భా. ౨. ౨౨౫.

ఉ. . . శాంభవలోచనవహ్నిఁ గ్రాఁగి పెన్ని
ద్దురఁ బూని మే నెఱుఁగనేరక యుండెడి,
నీకు మ్రొక్కి వేసుద్దులు చెప్పినన్ మనసు
చొచ్చునె బోధము పుట్టు నేర్చునే.
వసు. ౪. ౪౦.

(ఇది రెండర్థములకు నుదాహరణము.)

పెన్నిధానము. మి. వి. (పెను + నిధానము) గొప్పనిధి.

గీ. పద్మముఖుఁ డైనయతఁడు నాపాలి కనకు,
పెన్నిధానంబు మాటలు పెక్కు లేల.
నైష. ౨. ౮౫.

పెన్నిధి. మి. వి. (పెను + నిధి) పెద్దనిక్షేపము, గొప్పపాఁతఱ.

ఉ. .. అత్యంతము చోద్యమై పెంపెయు
వణఁక మన్నివనానికిన్ ధరాక్రాంతము
లైనపెన్నిధులు కన్నులకుం బొడచూపు
లై వడిన్. శుక. ౧. ౧౯౨.

క. కాంచిన నతఁడును పెన్నుద్ధిఁ, గాంచినగతి
వలరి యెదురుగా వచ్చి ..
ఐత్రే. ౨. ౧౪౨.

పెన్నీ(నునీ)రు. వి. ఔ. అవా (పెను + నీరు.)
౧. అధికజలము, ఎక్కుడునీరు.

క. పెన్నెలలు గాని జక్కవ, కన్నులఁ
బెన్నీరు వెడలఁగా వెలరాలన్, జెన్నీరు
వెడలఁ గాలెన్, కిన్నియయుం జలకమాడఁ
గలిగె ననంగన్. రామా. ౬. ౧౨౫.

౨. సముద్రము

సీ. . పెనునీటఁ దేలాడుచున్నపాప.
ఉ. రా. ౧. ౮౦.

పెన్నుద్ది. వి. (పెను + ఉద్ది.) పెద్ద, ప్రతిస్పర్ధి, పోటిచేయువారి నాయకుఁడు.

వ. అంతట హరిక్రీడనం బను నాటకం
దొడంగి రెండు సంగడంబులై కృష్ణుండును
శ్రీధాముండును పెన్నుద్దులుగాఁ దక్కిన
వారునుం దమలోన దొరయుఖంగి దోయి
గట్టిరి. హరి. పూ. ౬. ౯౨.

వ. తానును బలభద్రుండును పెన్నుద్దులై యితర
వల్లవు లెల్ల నుద్దించుకొని
భాగ. ౧౦. పూ. ౬౩౦.

విశే. ౧. మిక్కిలి సమానుఁడు.

గీ. సురల పెన్నుద్దులై జరామరణభయము,
అని యెఱుంగక వర్తింతు రందఱుఁ బ్రజలు.
వి. పు. ౧. ౧౬౨.

ఆ. పేదయైన ధనదుపెన్నుద్దియై చను, సాయ
మునకు పెచ్చు మల్పమైన . .
విక్ర. ౨. ౧౬౧.

౨. మిక్కిలి గొప్పవాఁడు, మిక్కిలిగొప్పది.

గీ. విషము మ్రింగిన పెన్నుద్ది వేల్పు పోఁడు, మునివి
భారాతి మ్రింగి గట్టవఁగఁ ద్రేఁచె ...
కాశీ. ౪. ౨౩౬.

ద్వి. పెద్దలకోడు పెన్నుద్దులకొందలు .
బసవ. ౩. ౯౦౭. పం.

పెన్నె(న్నే)రు. వి. అశ్వగంధ. కీ.

సీ. పెన్నెరనంగను బెన్నెరనంగను దొమ్మడో
లనఁగను దోఁచు నశ్వగంధ . .
ఆం. భా. ౨. ౬౩.

సీ. సహదేవి జట్టుప చలిపిండి చిటిముటి
పెన్నేరు విషబొద్ది పిండికొండ ..
హంస. ౪. ౧౦.

పెన్నెఱులవాఁడు. విశే. (పెను + నెఱులు + వాఁడు.) పెద్దవెంట్రుకలు కలవాఁడు. కేశి.

గీ. పెన్నెఱులవాఁ డనంగను వెలయుఁ గేశి.
ఆం. భా. ౨. ౧౧౯.

పెన్నెఱులు. వి. బ. (పెను + నెఱులు) పెద్ద వెంట్రుకలు, దీర్ఘకేశములు. (వృత్తియందిది ఏకవచనముగాఁ గూడనుండును.)

సీ. ముడి విప్ప నడుగుఁదమ్ములపైని వ్రాలు
పెన్నెఱులు దేం ట్లగుట సందియము
గలదె. ఆము. ౨. ౩౦.

సీ. నిడుదపెన్నెఱిగుంపు జడ గట్ట నగరుమా
న్మనుమండు తపము గైకొనినచోటు.
మనుచ. ౨. ౯.

ఇట అతి దీర్ఘములగుకురు లని భావము.

సీ. అమృతంబుఁ గ్రోవు నీలాభ్రమో యది గాదు
కప్పుపెన్నెఱికొప్పుకొప్పు గాని.
దశా. ౨. ౨౪౪.

సీ. కొదమతుమ్మెదయొప్పు వదలింపఁ గలకప్పు
గులుకు పెన్నెఱికొప్పు లలవరించి.
రాజ. చ. ౨. ౧౨౬.

పెన్బులుఁగు. వి. (పెను + పులుఁగు.) గరుత్మంతుఁడు.

ఉ. ... మహా,భీలయాగాగ వ్యాళవిధుఁ
జెప్పులఁగేడ్పినమాడ్కి నీడ్చి వ,చ్చాలికుఁ
గాలభైరవుఁడు పైకుబునం బోకపోయ శత్రుఁ
గన్. పాండు. ౪. ౨౯౪.

పెన్మంగ. వి. వృషభవిశేషము.

సీ. కలివిరి గుంద్రయు గచ్చ పెన్మంగయు .
హంస. ౪. ౯.

(క్రొత్త, ప్రాఁత ప్రతి. పా.)

పెమ్మె = పెరిమె. వి. (క. హెమ్మె.) బ. వ. దంభవచనములు, బడాయిమాటలు.

ద్వి. జనవరాధమ కూరిజనుఁ డిట్టిరొదలఁ,
బెమ్మెలు పలుకునే పేర్పువశక్తి, సమ్మదంబు
గఁ జోపి జయ మొందుఁగాక
ద్వి. భాగ. ౧౦. (శ. ౬.)

పెయ్య = పేయ. వి. ౧. పాలువిడిచిన ఆఁడు దూడ, కంటి.

సీ. . . వెలయుఁ గోడె యనంగఁ పెయ్య
యనఁగఁ, గీ. గోప్రభృతిపుంస్త్ర్య
పత్యముల్. ఆం. భా. ౨. ౨౬.౨.

క. తలుగులపాది రొమ్ముకదనఁ బెయ్యలదామెన
రొమ్ముక్కవలన ననుపై యుండక, మెల
మోపి పెక్కుచుట్లన్, బలుద్రాటం జుట్టి
గోపభావం బలరన్.
భార. విరా. ౧. ౨౩౫.

వ. ... కోయావులకోడెలను అంబోతులం
జేపేది పెయ్యలను కదుపునంగూర్చి ..
ద. శా. ౪. ౬౫౯.

౨. లేఁగ, దూడ.

గీ. తలుగు లూడ్చి పెయ్యల సెల్లఁ దల్లిచన్ను,
గుడువవిడుచుఁ గొన్నిటి నలుగడలఁ
దోలు. హరి. పూ. ౫. ౨౦౭.

గీ. హేమశైలంబు దోగ్ధగా భూమిసురభి,
సకలరత్నౌషధులను గల్పించుఁడుఁ,
బృథుమహారాజు పంపునఁ బిదికె సెలవి,
మంచుగొండను పెయ్యఁ గావించి గిరులు.
హర. ౫. ౨౨.

౩. ఆవు, గోవు.

గీ. పాలు గిడుఁ బెక్కు దానికి బాము లెన్న,
పెయ్య కస్మలిగలదు మత్ప్రియనుతుండు,
పాల కేడ్చిన యపుడ చన్పట్టనిచ్చు.
భార. అను. ౨. ౪౨౩.

శ్లో. దేశకాలోపసంపన్నా, దోగ్ధ్రీ కాంతాతి
వత్సలా, స్వాదుక్షీరప్రదా నద్యా మమ
నిత్యాం నివేశనే.
సం. వా. అ . ౧౦౫. ౧౫.

సీ. వలయుగోరికి లియ్యఁగల పెయ్య గలిగి
ముష్టింపచుక్ పరితుష్టిఁ జెందు పెల్ల.
ఉ. రా. ౫. ౨౦౭.

వి. (ఆవుదూడలలోను గేదెదూడలలోను) స్త్రీజాతి.

ఉదా : పెయ్యదూడ.

జ : పెయ్యమ్మ.

పెయ్యమ్మ. పనికిమాలినవాఁడు, పనికిమాలినది, అప్రయోజకుఁడు, అప్రయోజకురాలు.

(వ్యవ.) వాఁడు వట్టిపెయ్యమ్మ.

పెర. వి. తేనెపట్టు, మధుకోశము.

ద్వి. గిరు లెక్క మణములఁ గ్రిక్కిరియంగఁ,
బెరలతేనియ లాని క్రేలరింపుచును.
రం. రా. యు. ౨౮౪. పా. ౨. పం.

సీ. తిర మొందఁ దేనియపెర లెత్తుటను గన్న
దాలవ నీతోగిరువాతలయ తలఁచి ...
నీలా. ౩. ౧౦౭.

చూ: పెరకేనియ, పెరయాఁడు.

పెరజే. వి. సర్పవిశేషము.

సీ. పాఁకకేటులుఁ జిల్కుగులియలు క్రాచులు
పెరజాలు గుజ్జుపుఁ బెరజా లెచట. గీ. గలవు
తక్కువవాజ్జీపోతులును . ద్వా. ౧. ౯౫.

పెరడు. వి. దే. (క. పెఱ.) గృహపృష్ఠభూమి, ఇంటి వెనుకటిదొడ్డి.

సీ. కరటిదానవవైరి పెరటికల్పద్రుమం బనమ
నేత్రుఁడు సిద్ధరసముచెలము.
పా. శకుం. ౪. ౪.

సీ. ఏపాధ్విపెరటిలోఁ బెలసోటఁ గని వజ్రి
వందనచని నిందనం బొనర్చు.
దశా. ౧. ౫౦.

సా: పెరటిచెట్టు మందు గాదు = పరిచిత వస్తువునకు విలువయుండదు. (సులభమగు పదార్థము నిర్లక్ష్యముచేసి నిరసింతు రనుట.)

ఆ. తమ కసాధ్యమైనఁ దమితోడఁ గాంక్షింతు,
రాగసాళిమును ధరాభినాథ, తమకు సులభ
మైన నమృతంబుఁ గైకొన, రెందుఁ బెరటి
చెట్టు మందు గాదు. శశా. ౪. ౩౯.

కే. ఏమిటికి నీదుమతికిని, రామైలిమి దుమ్ము
విడువరా దని యెంతేఁ, బ్రేమం జెప్పిన
విన విటు, మామాటలు పెరటిచెట్టు మం
దగునె నృపా. రుక్మా. ౪. ౨౦.

పెరతే(న)నియ. వి. (√పెర.) పెగనుండి తీసినతేనె, పట్టుతేనె, మధువిశేషము.

కే. అట్టు కణుకట్లు గాల్చిన, పెట్టెల నిండెట్ల
మఱియుఁ బెరతేనియలం, బెట్టంక నెసఁ
గుమ నాథుని, పట్టికి నిం పెసఁగ నిట్లు
ప్రతిదినసంబున్. శాశ. ౩. ౫౧.

క. ... మాయలతేనె పూఁదేనె జాటితేనె
పుట్టతేనె పెరతేనె కట్టతేనె పురుఁతేనె...
ప్రబంధ. ౧౧౨.

పెరయాఁగ. వి. (√పెర. పెర విస్తరించు తేనె టీఁగ.) పుత్తిక, ఒకజాతి తేనెటీఁగ.

క. పెరయాఁగల గతిఁ గవయుచుఁ, బోరిఁ
బోరిఁ గడుఁదురుల పగిదిఁ బొదువుచు ...
భార. ద్రో. ౧. ౨౫౮.

చ. అదురులు వాఁడి నూఁదికొని హస్తయుగం
బునఁ గింసవైరిఁ గ్రొవ్విదుర సురలు ప్రేమ
పెరయాఁగగతిం గలచె మ్మురాంతకున్ ...
ఉ. హరి. ౨. ౯౦.

పెరరేఁచు = ప్రేరేఁచు. స. క్రి. ప్రేరించు, పురికొల్పు.

(ఇది సానుస్వారమని చి. ని. నిరనుస్వారమని శ. ర. రేఁగు, రేఁచులను బురస్కరించుకొని సానుస్వారమనుట యుక్తము.)

క. . నిజసోదరులు పడినకోటి కిపుడుదైవము
నిన్నున్, బెరరేఁచి తెచ్చె నిత్త డెం దరి
గాదు ... జై. భా. ౨. ౨౧౫.

చ. ... ఓమునివర నీవు నేయు తపముం
జపమున్ బెరరేఁప నెల్లి నేఁడుట భవదగ్ర
వీథికి గడారపటుం డిటు వచ్చు మున్నె
రమ్యయన విను నేలినాఁడు చరితార్థుఁడ
వీవు చతుర్థ సంపదన్. పాండు. ౪. ౬౧.

మ. తరుణుల్ తల్లిరొమ్ముం గుచంబు లనుపం
దసైర్యముల్ దీయునై, పెరరేఁపన్ జను
దంచె గాక .. అము. ౨. ౬౬.

చూ: పెరరేఁపు.

పెరరేఁపు = పెరరేఁచు (శ. ర.)

పెరవణి = పేరణి. వి. (సం. ప్రేరణీ, విల్లామ్మా. క. పేరణి.) నృత్యవిశేషము.

ద్వి. అంగజారాతికి సానంద మొదవ, భృంగి
మందటీవంకఁ బెరవణి చూప.

ప్రభులిం. ౨. ౧౩. పా. (శ. ర., బ్రౌ. పా. పేరణి. ముద్రి. పా.)

పెరసు. వి. పొలసు, మాంసము. (శ. ర., బ్రౌ.)

పెరిమ. వి. (సం. ప్రేమ.) ప్రేమ, అనురాగము, వలపు.

క. సురలకు హిత వొనరించితి, ధా కేగుము
నిన్నుఁ బాడఁ దద్దయు శక్యం, ద్వారిత
పడుచున్నవారలు, హరివిక్రమ నీ సహోద
రాదులు పెరిమన్. హర. ౮. ౧౭౯.

క. గురుసుచ చెలిమూఁపున నెం, మరదోఁపఁగ
నిలిచి చూచె నధిపతి నతఁడుం, బెరిమం
జూచెను సతి .. పరమ. ౩. ౧౪౭.

క. మఱియును రెవ్వారి బిడ్డలు, మఱ యింతియు
కాక సుతులు మఱి యతిహితులే పెరిమను
బుట్టిన పుత్త్రిలు పెరుఁగఁగ శత్రులను
శ్రుతులు పెక్కులు వినవే.

కుచేల. ౧. ౫౯. (పెరిమె అపముద్రి.)

పెరిమె = పెమ్మె. వి. (క. పెర్మె. తు. పేర్మె, త పెరుమై) ౧. గొప్పతనము, ఘనత.

క. కలిమిఁ దలముగాని వ్యయంబులు పెరిమెల
కొఱకుఁ జేసి పోలియరె దుర్బుద్ధులు నారి
కేళజకమను, పులుఁగు దురైశ్వర్యమహిమఁ
బొలిసిన భంగిన్. కేయూర. ౩. ౧౪౬

గద. చెప్పమైనల్ల యది సెలులఁ దొలిపూఁ
దుటిమె, దర్పకున కర్పింపఁదలఁప దంతటి
పెరిమె. మనుచ. ౩. ౭౪.

క. అన్నది పావనగుణ సంపన్నతనుతియింపఁ
గలఁడె పన్నగపతియున్, మిన్నకయున్నది
మునిఁగిన్యన్న దఁ దమ్మరునికంద్రి యనఁ
దగుఁ బెరిమెన్. రామా. ౪. ౩. ౩౨.

౨. ప్రసిద్ధి, ఖ్యాతి.

గీ. అగ్నిబిందు విషేకుని జాహ్న్వాయుంబుఁ, గూర్చి
మధుకైటభారాతి కూర్మి మిగుల, బిందు
మాధవుఁడను పేరఁ బెరిమె వడసె.

కాశీ. ౬. ౧౧౬. (వ్రాఁత ప్రతి. పా.)

౩. ప్రాశస్త్యము, శ్రేష్ఠత్వము.

వ. మిరియంబు పెరిమె యెఱుఁ బసుపు పసయు
ఆవాళ్ళయు . గలిగి .

కాశీ. ౪. ౧౭౯. (చి. వి. పా.)

పెరుఁగాకు. వి. (పెరుగు² + ఆకు.) = పెరుఁగు తోఁటకూర, మహాబాష్పకాకము. నీ.

పెరుఁగు¹(గ్గు) = పెరువు¹, పెఱుగు. (క. పెరుకు. త. పెర్చు.) అ. క్రి. ౧. (వయఃప్రమాణాదులలో) ఎదుగు, వర్ధిల్లు, పెంపొందు.

సీ. . . పాండుకుమారులు .., ధృతరాష్ట్రు
నొద్దఁ, దత్సుతులతో నొక్కటఁ బెరుఁ
గుచు భూసురవరుల వలన . .

భార. ఆది ౩. ౧౨.

క మృతుఁడఁటపుట్టుఁ బెరుఁగు, మృతుఁడఁట
కేతోకఁడు గుడుగ మోనుఁదృప్తిన్ ..

హైమ. ౪. ౪౫.

గీ. వింధ్యకుమరాద్రిపోటికి వివిధశాఖ,కములు
మొలవ్రాసలుగఁ బెరుఁగి మదిఁ దలఁచె,
నెన్నఁడు ..

పాండు. ౫. ౧౨౭.

మ. పలుకందొయ్యలిచేతి రాచిలుక పెంపక్క
పెద్ది సాకాకరా, కలవాణిలఁ బ్రకాలకటని
యనంగా ... వర్తింతుఁ గాంతామణి.

విక్ర. ౪. ౫౦.

౨. ఉత్సాంగు, ఉత్సహించు.

సీ. జాతజాతకమున వాఁకల్లఁ బాండజాగమనంబు
విని సంతసమునఁ బెరిఁగి .
భార. ఆది. ౬. ౧౮౭.

౩. పూను, ఉద్యమించు.

క. చక్కనగు మనిన రక్కసుఁ, దక్కజముగఁ
బెరిఁగి . . భార. ఆది. ౬. ౨౦౩.

ఉత్సాహము. ... కౌతుకంబె యేఁగి పెం,
చాలుఁ బట్టికొత్త మధికకార్యశీల మెఱు
యఁగాఁ, బోలు ననుచుఁ బెరిఁగి రాజ
పుత్రు లరిగి . భాగ. ఆది ౬. ౬౫

౫. కలుగు, పుట్టు.

౬. తునుసేనఁ గదా గెలుచుట, కరముభరము
నరున కవకు గాండీవమునం, బెరిఁగినయమ్ముల
మంటలు, దరికొని తెగఁగాల్చునటిదయ
యగుఁజామ్మా (భా. ల. వ్యా. పా.)
భార. ఉద్యో. ౨. ౧౯౪

౭. తెగు, భిన్నమగు (ఈ యర్థమున విరసు స్వారమని శ. ౨. వ్యతిరేకలక్షణచే సబిందుకమునకే యీ యర్థము రావచ్చును. చూ. పెంపు.)

చ. పెరిఁగిన హారరత్నములపెల్లున నొక్కఁడఁ
దా ద్రుపద్రియు పారి. ౪. ౩౭.

వ. కరఁగిన కర్పూరంపుతిలకంబుతోఁ బెరిఁ
గిన తారహారములతోఁ బడలిన నెమ్మొ
గంబుతో . ఉ. రా. ౪. ౨౨౧.

విశే. ౧. ఏండ్లు చెల్లినవాఁడు, ఏండ్లు చెల్లినది (శ. ర)

౨. వృద్ధిపొందినది. (శ. ర.)

జ : పెంచు, పెంచుకోను, పెంపగు, పెంపఱము, పెంపరి, పెంపఱు, పెంపారు, పెంపారుచు, పెంపు, పెంపుడు, పెక్కువ, పెనుచు, పెనుపడు, పెనుపరి, పెనుపారు, పెనుపు, పెరుఁగుడు,

పెరుఁగు²(గ్గు). వి. = పెరుగు² (త. పెరుగు,) దధి.

గీ. మిసిమి గలపుల్లపెరుఁగుతో మిళితమైన.
శైవ. ౬. ౧౩౦.

ఉ. కమ్మనిజున్ను మంచిపెయి గట్టిది మీఁగ
డతోఁ బెరుంగు చొక్కమ్మగు జున్నుపాలు
చిలుక మ్మిసిదీపిసవెన్నముద్ద
హంస. ౨. ౧౧౧.

చ. రమణి యొకర్తు కొంటి మదురాపురికిం
బెఱుఁ గమ్మఁ బోవుచో
దశ. ౯. ౨౦౪.

ఉ. పేరినపేయి దుగ్ధములు పెర్గును మీఁగడ
యున్ సదా వ్రజాగారము పొచ్చి త్రాగి
తెప గింతులు వైచు మురారి పెంచఁగా.
అప్ప ౪. ౨౩౦. పా.

చ అరుణగభస్తిబింబ ముదయాద్రిపయిం గను
పట్టగన్నెలోఁ, బెరుఁగును వంటకంబు వడ
వంది యలం గుడువంగఁ బెట్టు నిర్భర
కరుణాధురీణ యగుప్రాణము ప్రాణము తల్లి
యున్నదే కాశీ. ౪. ౧౧౫.

పెరుఁగు వడ్లును గలిపినరీతి = ఒకరితో నొకరు కలియక యుండుట.

ద్వి. ఈ రీతి విశ్వాసం బెందును లేక, పెరుఁగు
వడ్లును కలిపినరీతి నుండ, వరిబాధఁ
దేకొంచి ద్వి. పరమ. ౫. ౩౫౭. పా.

జ : పెరుఁగాకు, పెరుఁగుతోఁటకూర, పెరుఁగు సంద్రము.

పెరుఁగుడు. వి. (√ పెరుఁగు¹.) వృద్ధి.

సీ. తగఁ ద్రివర్గాభిధ తగ్గ నిల్కడ పెరుఁగుట
యనునివి మూఁడు కొలఁది .
అం. భా. ౨. ౧౯౦.

పెరుఁగుతోఁటకూర=పెఱుకు తోఁటకూర. వి. (పెరుఁగు¹ + తోఁటకూర = పెరుఁగు

కలి పృదువైన తోఁటకూర.) మహాశాఖ్య శాకము.

సీ. ..పెఱుకుతోఁటకూర, పెరుఁగుతోఁటకూర యనఁగఁ జను మహాశాఖ్య సంజ్ఞ.
ఆం. శా. ౨. ౬౩.

పెరుఁగుసంద్రము. వి. (పెరుఁగు¹+సంద్రము) పెరుఁగుకడలి, దధి సముద్రము. (శ. ర)

పెరుమాకోయిల. వి. (పెరుమాళ్లు + కోయిల. త. పెరుమాళ్ కోవిల్.) కాంచీపురము, ఒకానొక పుణ్యక్షేత్రము.

క. కోయిలఁ దిరుమలఁ బెరుమా,కోయిలఁ దిరుపతులఁ గుంభకోణాదిక పు,ణ్యాయతనంబుల మాయం, బైరమి క్రుడఁ బోయెనొకా మురాంతకు ప్రతిమల్. (కాశీ. ౫. ౨౮౭.)

పెరుమాళ్లడుగుబుగ్గ. వి. (పెరుమాళ్లు + అడుగు + బు) విష్ణుపాదోద్భవయైనయేఱు, ఆకాశగంగ.

సీ. .. ముత్తెరువు లాఁడి తెలివాఁక పొంకా మరకుఁబంట, కఱకంఠుతలయేఱు పెరుమాళ్లడుగుబుగ్గ జడదారిచే యీటాట చదలువాఁక. గీ. అమరతటినికి నామధేయములు పొంబ.
సాం. ని. దేవ. ౧౬.

పెరుమాళ్లు. వి. బ (త. పెరుమాళ్.) దేవుఁడు, విష్ణువు.

చ. మన మశ్రాంతము పెంపు పెరుమాళ్ల రయంబుగ నీకన్ సమస్తముల్
పరమ. ౨. ౧౬౩.

చ. అలసతఁ గొంద నీ వీఁక గులామువకం బద్ద మాట వి,చ్చలఁ బెరుమాళ్ల కోవెలఁ బ్రసాదము కట్టడి సాగినప్పు డా,తఁడిచు ప్రసాద పాత్ర సతతంబుఁ గొసాఁడు. మన్న ప్రొక్కు యు, మొక్కులఁతుక స్వామి చిత్త మన్ని కోరావిరుమ స్మృదిశాంతరంగరై.
వైజ. ౨. ౧౨౭.

జ: పెరుమాకోయిల, పెరుమాళ్లడుగుబుగ్గ.

పెరువు¹(రు్వ) = పెరుఁగు. అ. క్రి. ఎదుగు, వర్ధిల్లు. (శ. ర.)

విశే. ౧. ఏండ్లు చెల్లినవాఁడు, వృద్ధుఁడు, వృద్ధురాలు.

సీ. పోవుచున్నార మీపువ్వుఁబోఁడియు నేనుఁ బెద్దకాలమువాఁటి పెరువఁ గాన లావు చాలదు జరాదైబ్యంబు కతమునఁ బాదచెక్కునప్పు డండిగడునప్పుడు.
కాశీ. ౨. ౧౬౩.

౨. పెరిఁగినది, వృద్ధిపొందినది.

క. . తెరువులం బెరువులై విరువులంగఁ బూది మురువు లలరుకదంబతరువులును.
రాజ. వి. ౨. ౪౬. (శ. ర., పా.)

పెరువు²(రు్వ) = పెరుఁగు. వి. దధి.

క. తరువంబెటినబానల పెరువులు మును గిలకరించి పేర్చిన వెన్నల్ మరువు తెసఁగఁ గ్రోలి
హరి. పూ. ౫. ౨౦౩.

సీ. పెరువులోఁ బాలును బెరువు వెన్నను వెన్న చల్లను జల్ల యాహ్యామునఁ గలవు.
హరి. పూ. ౫. ౨౦౬.

ఉ. ఒల్లమిచేవి పీరలకు సత్తర మీకు నృపాల పెర్వులుం, జల్లలు వమ్ము కొన్నయవి చాలఁగి మున్నవి ...
వి. శకుం. ౧. ౧౨౫.

పెర్కు = పెఱుకు. స. క్రి. ఊడఁబీకు ఊడఁదీయు.

ద్వి. ఆలోన పవనజుఁ డనఘాదవిజయు,లోలుఁ
డై వానిబాలుక పెర్కెంచెను
రం. రా. సుం. ౭౭.౭. పా. ౧౮. పం.

(శ. ర. పా. టీక చంపె. ముద్రి. పా.)

పెఱ. (సం. పరః. త. పిఱ. దీనికి వ్యస్తరూపముగాఁ ప్రయోగము లేదు.) అన్యము, ఇతరము.

క. చఱచి యొకచేతఁ గూర్మముఁ, బెఱచేత
గజమ్ము బట్టి భార. ఆది. ౨. ౭౯.

గీ. సభలఁ బలుకఁ దీవు సరి లేరు నా కని,
యిదె రణంబు వచ్చె నెల్లవారి, కేఁగి
వచ్చు దీనఁ బెఱచోట ర జైన,మాట్లు పూర
గింప నగునె యిచట.
భార. విరా. ౫. ౮౮.

వి. (సం. పరః = శత్రువు) పగవాఁడు, శత్రువు.

మ. పొసఁగంగా నేచ్చ గ్రాహిఁ గాం,తిఁ
బాపెఁ బెఱరాజకోటి
(రాజపత్నులను.) మనుచ ౫. ౩౭.

జ: పెఱగాయ, పెఱగాయసుద్దులు, పెఱత్రోవ, పెఱపోక, పెఱమగఁడు, పెఱవాఁడు, పెఱసుద్ది.

పెఱగాయ. విశే. (పెఱ + కాయ.) పనికిమాలినవాఁడు, అప్రయోజకుఁడు.
(చూ. పెఱగాయ సుద్దులు.)

పెఱగాయసుద్దులు. వి. బ. (√ పెఱ.) పనికిమాలినమాటలు, వ్యర్థవచనములు.

శి. ... సేసుగోరకోరికవితగా, నటునిటు
ప్రొద్దులు పుచ్చుచు, నటమటఁ బెఱగాయ
సుద్దు లాడెదవారా. శశా. ౩. ౩౮.

పెఱత్రోవ. వి. (√ పెఱ.) అన్యమార్గము, వేఱుత్రోవ, అపమార్గము, పెడత్రోవ.

చ. కనకదళాయతాక్షి మగవాఁడు పరాంగన
పొందుఁ గోరువాఁ, డని వినవేము యట్టి
రుచు లంటినచో మఱి వాశ సేయఁడే,
నిను నటుగానఁ బూని మగనిం బెఱత్రోవలఁ
బోవనీక పేర్పున నని బుద్ధిగాఁ గఱపు
ముద్దియ సందియమందకుండఁగన్.
శుక. ౧. ౪౩౪.

పెఱపోక. వి. (√ పెఱ.) అన్యప్రవర్తన, వేఱునడత, చెడ్డనడత, దుష్టప్రవర్తన.

చ. పురజను లప్పటప్పటికిఁ బుణ్యచరిత్రల
వారలక్షవిభా, స్వరమణిసాధమార్గముల
వచ్చుచుఁ బోవుచు నుండఁజూచుచుం,
గిరములు మెచ్చి (మొక్కుదురుగాని తదీయ
సురూపలక్ష్మి కిన్వ్వరుఁ బెఱపోకఁబోరు
మను వార్తాధం బెద నిల్పి పాయమిన్.
కళా. ౨. ౧౪౩.

పెఱమగఁడు. వి. (పెఱ + మగఁడు.) ఱంకుమగఁడు, జారుఁడు.

వ. . . పెఱమగలచే నంపించుక మఱలునప్పుడు.
చంద్రా. ౫. ౨౩.

పెఱవాఁడు. వి. (పెఱ + వాఁడు.) అన్యుఁడు లాఁతివాఁడు, పరాయివాఁడు.

కి. పెఱవారి నెల్లఁ దఱిమిడి, నఱకుదుఁ బాండు
క్షితీశనందనులను రూ,పఱ నేయుం జే
యాదటు ... భార. ఉద్యో. ౪. ౧౫౦.

తరళ. నగుచు నమ్మని పల్కె కోవరనాథనందన
నాయమే, వెగడుచుఁ బెఱవానిపోలిక
భేదవాక్యము లాడఁగా.
ఉ. రా. ౩. ౮౧.

పెఱసుద్ది. వి. (పెఱ + సుద్ది.) అన్యవచనము, వేఱుమాట; అపవాదము, నింద.

క. పెద్దతల లేక మా కీ, విద్దపురూపముల
నిచట నిల్పిన మనముం, బెద్దఱికము చాలదు
పెఱ,సుద్దులు గల్పింతు రెందు సుజనులు
గలరే. కళా. ౬. ౧౫౭.

పెఱిక(ర్క). వి. (తు. పెఱిక) ఈ ప్రక్కను ఆ ప్రక్కను ధాన్యాదులు పోసి ఎద్దు, గుఱ్ఱము మున్నగువానిమీఁద వేసి తోలించెడు గోనె మూట.

చ. మఱియును వన్నిధిం గల సమంచితకాంచన
రాశి బొందులం, బెఱికల మోపులం గొలఁది
పెట్టఁగఁ బొక్కగు బారువుల్ .
భార. అశ్వ. ౩. ౧౫౪.

ఆ. ఇక్కు ముట్టి చక్క నెక్కంగ మఱచి,
సంభ్రమముఁ బొంది పిఱుఁదఁ బ్రమథ
గణము, లార్వఁ బోతుమీఁది నద్దంబుపడి
యుప్పు,పెఱికవోలె వ్రేలి పఱచె జముఁడు.
కు. సం. ౨. ౨౦౬.

(పెఱిక. వ్రాఁత ప్రతి.పా.)

గీ. పెఱికయే చాల నాపడ్డి విఱుఁగఁజేయు,
దానిపైఁ దాను నెక్క
శుక. ౩. ౪౦౫.

సీ. పలుద యేనుఁగు మత్తెములఁ బట్టి పులుల
పైఁ బెఱికిన యుష్ట్రతోల్ పెఱికగములు.
చంద్రా. ౨. ౪౧

ద్వి. ఇన్నియుఁ జెప్పఁగా నేల యీ పసిఁడిమ
సైన్నవఁ గొనిపొందు గొన్ని పెర్కలను.
బసవు. ౪. ౧౧౪.

మోకాళ్లమీఁది పెఱిక = గమన ప్రతి బంధకము, కష్టకరము.

ఆ. ముసలివాని బ్రదుకు మోకాళ్లమీఁదటి,
పెఱిక యుంటె యంతవెట్టు పెట్టి, కొట్ట
నేల నీవుఁ గొడుకులుఁ గన్నాఁడ, విఱియ
నీడ రాఁగ నేసె చూడు. శుక. ౩. ౧౧౯.

జ: పెఱికపెట్టి, పెఱికాటము.

పెఱికపెట్టి. వి. (పెఱిక + పెట్టి.) పెఱికాటము చేయువెట్టి, వర్తకుఁడు.

ద్వి. కఱికండుగుడి యిద కంటి నే మనుచు,
బెడికపె ట్లాతనిఁ బిలిచి చూపుడును ...
బస.పు. ౨. ౪౦౭. పం.

పెఱికాటము. వి. (పెఱి + ఆట.) ఎద్దు మొ. వానిచే ధాన్యాదులు తోలించుకొని పోయి చేసెడి వ్యాపారము.

సా॰ కర్కటము కర్కాటము. రాఁగానే
పెఱికాటము పడిపోవును = వర్షము అధి
కము కాఁగానే పెఱికాట వ్యవహారము
ఆగిపోవును

పెఱికించు. స. క్రి. (√ పెఱుకు) ౧. పెల్లగింపఁ జేయు.

సీ. వేళ్లతోఁ దుతిఁ గల్ప వృక్షముల్ పెఱికించి
కొనిపోయి తన యుపవనముఁ జేసె.
కు. సం. ౪. ౩౭౪.

౨. ఊడఁదీయించు., పీఁకించు.

వ. చతురు లగుదితిసుతులు తమతమ నికేత
నంబులకుం గొనిపోవుటకై విఱుఁగకుండఁ
బెఱికించి సురకుమారకులతలల కెత్తించిన
ఘటితమణికోటికోటిమండితక,వాటసంఘా
తంబులును . ఉ. హరి. ౧. ౫౩.

౩. తోయించు.

చ. ... కప్పముల్ ధరణిపాలుఁ చేఁ గొని
మాఱువేల్ గజంబులఁ బెఱికించి తెచ్చె ...
భార. ఆది. ౫. ౩౯.

పెఱుకు = పెఱ్కు. స. క్రి. ౧. (వృక్షశిలాదులను) పెల్లగించు, ఉన్మూలించు.

గీ. తినము లాఁకటు నందఱుఁ బెఱికి కొంచు,బోవ
నీటఁ దామల్చి కొఱపుగ నమల్చి ...
భార. అను. ౩. ౨౨౩.

చ. గుఱుకొని చేల ద్రక్కులఁగఁ గ్రొచ్చియు
దున్నలు ద్రెంగియుండ్ కెలఁకు, బెఱి
కియు ... భా. రా. బాల. ౪౦౮.

౨. ఊడఁబీఁకు, ఊడఁదీయు, (ఖడ్గాదులు)
దూయు, పైకిలాగు.

క. పెఱికితి వలుఁగులు మేనులు, కొఱఁ బడ
కొల్లదలఁ గలయ నివిరితి పూరలి, త్రత్తి
నీకులు ద్రావక తెప్పిలవు ..
భార. ద్రో. ౩. ౧౬౦.

గీ. ఏచి మున్నీరు సేయుఁత నీఁద నగ్ని,
మఱుక వానికోలలు పెఱుకఁ గడఁగి,
నట్లు గాదె రాధేయ నీ వర్జునకుఁ, బోర
వెక్కటి మార్కొనఁ బూను టరయ.
భార. విరా. ౪. ౨౧౩.

గీ. ... వధియింపు మిపుడ యనుడుఁ, దలిసి
ఖడ్గఁబు పెఱికి దైతేయువీర్య,కఠినభుజదండ
ముగ్రవేగమున నఱకె.
భా. రా. అర. ౩౯౦.

౩. పీఁచు, లాగు.

గీ. చిత్తి తలడన్ని సుదతాల్పుచూప లూడఁ,
బెఱికి విసదారిరాయని బెదరఁ దోలి ..
అచ్చ. రా. సుం. ౧౫౮.

౪. మోయు, వహించు.

ఆ. బలిమిఁ గొనివధనము పదికోలలొట్టియుల్,
పెఱికి రాఁగ వైరిభీకరుండు, వచ్చె నతఁ
డుఁడుం ... భార. సభా. ౧. ౨౬౩.
(శ. ర., చి. వి. పా.)

౫. పొంగించు, పొంగించిచెప్పు.

సీ. వఱదఱేఁచునుగుల ముత్తెములఁ బట్టి ప్రాఁచు
లపైఁ బెఱికిన యుట్టితోఁ జెలిగమలుం
చంద్రా. ౨. ౪౧.

౬. అ. క్రి. పెల్లగిల్లు, ఉన్మూలితమగు.

గీ. .. మారుటంబుల తరువులు మారు వొంగి,
తఱిమిపాఱినఁ గూలు వేతసము లేల, పెఱికి
పోవని మా కేమిప్రియు మొనర్చు.
భార. శాం. ౩. ౭౬.

జ: పెఱికించు, పెఱుకుతోఁటకూర.

పెఱుకుతోఁటకూర. వి. (పెఱుకు + తోఁట
కూర = పెఱికి యుపయోగించెడు తోఁటకూర.)
పెరుఁగుతోఁటకూరి, మహాబాష్పము. శ్రీ.

సీ. ... పెఱుకుతోఁటకూర పెరుఁగుతోఁట
కూర యనఁగఁ, జను మహాబాష్పసంజ్ఞ ...
ఆం. భా. ౨. ౬౩.

పెఱుగు = పెరుఁగు. అ. క్రి. ఎదుగు.

సీ. తంటచుమ్ముల చేదు పెఱిగినచందంబు నేచె
రయంబునఁ జిత్రసేనుఁడ్.
భార. కర్ణ. ౧. ౯౬.

వ. ఇట్లు విరథుండును విక్షతదేహుండును నై
యతం డేదు పెఱిగినట్లు నిదుమఱింది యసు
వ్రుమతు పరదంబుమీఁది కరిగె ...
భార. భీష్మ. ౩. ౩౦.

పెలరు. అ. క్రి. (క. పెళఱు.) తొలఁగు.

క. అంక గొన కుథయబలములఁ, బొంతం
బఱి తలరి పెలర భువి గ్రక్కదలఁగ్, వింక
మదకరులు రెండుం, దాంకె వడిం గొండ
గొండ దాఁకినభంగిన్. (కు. సం. ౧౨. ౭౪౯.)

పెలుకు. వి. జలజంతువిశేషము.

గీ. పెలుక నిర్లూత కోమ తాఁబేలు పిడక,
కొఱసి లింకుమారము పెద్దమొసలి ...
హంస. ౪. ౧౭౬.

పెలుకు(ల్కు)ఉ. అ. క్రి. (భయాదులచే) విహ్వలించు, భయపడు.

చ. ఖలుఁడు బృహద్రథాత్మజుఁడు గర్వితుఁడై
మహీగోత్రరాజులం, బెలుకఁగఁ బటి
తెచ్చి భార. సభా. ౧. ౧౨౦.

చ. తద్విధ మంతయుం జేర్పడంగఁ జెప్పిన
విని కౌరవప్రభుఁడు పెల్కుటె తద్దయు
దుఃఖితాత్ముఁడై. భార. ఆది. ౨. ౧౧

సీ. వ్యాధశతంబు తటతటఁ బడఁగంగఁ బెలుకఁటు
దీనదృష్టుల మోముఁ ద్రిప్పిచూచు.
భార. విరా. ౪. ౨౦.

క. ఊఁక రెడుర రేగి మాఁకపు, నఱికి మెఱుఁగు
కొనుచు మిగుల నుగ్రాకృతియై, కఱకం
బైకొనఁ బెల్కుటె, పఱచిరి తద్భటులు
రాజపటుకుఁ బెలుచన్.
భోజరా. ౬. ౩౫౩.

౨. దిగులుపడు, బెంగపెట్టుకొను.

చ పాండురాజు దప్పినపిదపం దదాత్మ
జాలి పెల్కుటె తన్నని చేరవచ్చినన్.
భాగ. ౩. ౧౧.

పెలుచే(ల్చే). వి. ౧. అతిశయము, ఆధిక్యము.

క. సముఁడై యయుతున్ఁ దయ్యాన్నము
దుష్టం బగుటఁ జెప్పినను గుడిచె విషాన్నము
నాఁకటిపెలుచను
భార ఆది. ౫. ౧౪౯.

౨. ఆటోపము, ఔద్ధత్యము

క. నానాస్త్రంబులు ముందఱ, నే నిగుడన్
బెదరువడినసురభటులనై, సేనంగుల గుజ్జం
బుల, పీనంగులమీఁదఁ దేరు పెలుచం
బఱపెన్. భార. ద్రో. ౪. ౬౫.

౩. పట్టుదల, అభినివేశము.

ఉ. కలిశీత్యంబమఁ గాకి ఱెక్కలుదశాగరిబు
· పోరుచుండ నతిమాత్సర్యంబునం దా
మహేశ్వరుకై శంద్రముతోడ నీలగిరి పెల్పుఁ
జెప్పరుప ట్లున్నతిన్. కు. సం. ౧. ౨౯.

చ. అప్పు డయ్యారువాఁగు నొండొరులన్
దలకడచి పెలుచన్ దలపడినరయిడఁ బోదమి
దుమ్ము క్రమ్ముకొని సంజకెంజాయ యవఁ
జాలి మెఱయ రాజ. చ. ౨. ౪౪.

౪. ఆగ్రహము, కినుక.

క. సీతమ్ము లతివిశోకవిదూరల్, పతిఁ
దలఁపక నా పుత్రకు, పతిబాలకు వనపరాదు
నడిచిరి పెలుచన్.
భార. ఆది ౧. ౨౪. (చూ. ౧. ౨౩.)

క. అత్యుంగ్రస కోపము గదిరి నీచు గావున
జంకించినఁ గాని మెత్తఁబడిపోఁ, డని
మనమునఁ దలఁచి యటు లనియెం బెలు
చన్. భార విరా. ౨. ౫౪

క. కొట్టువడి యటకు మును చేతిట్టుంబడ
యేడ్చు నాదు దెసఁ గని మదిలోఁ, గటలుక
వొడమి నా సఖు, లిట నిరి మునీంద్రుతోడ
నెత్తిన పెలుచన్. మనుచ. ౪. ౨౬.

౫. క్రౌర్యము, దయలేమి.

ఆ. తగినయంతిధనము దాన యన్నరనాథు,
వల్కలముల ముడిచిన్నైచి యుడిపి, పెలుచ
వాలకాంగి పెడఁబాముఁ దలపట్టియార్చె...
మార్కం. ౧. ౨౧౪.

ఉ. ఎక్కడి కేగుదెంచితి మహావనిచారచికిత్స
నీవు నేఁ జక్కనివారిపదం బెఱుఁగ జంపితి
దొంగిలి నుబ్ మనీయులన్, రక్కసులన్
దినుం బోదిని ప్రాణముఁ గొండు ...
పాండు. ౫. ౧౦౪.

౬. విధము.

క. అది వోయి శక్రుదేహము, ఛిదురము గిరి
ప్రయ్య నడుచు పెలుచన్ లీలన్, విదళితము
చేసె ప్రయ్యలు, పొదలిన నెత్తురులతోడ
భువిఁ బడ వ్రాలెన్.
హరి. ఉ. ౬. ౨౧౮.

వి. (దీనికిఁ గర్మధారయసమాసమునఁ దఱుచుగా నిగాగమంబగు.) ౧. క్రూరము.

చ. పెలుచగురూపుతోఁ బునుకపేరులు దూల
వెడందవాలుఁకిన్, పెలవుల నాకికొంచు
విరువేతుల కేడెము వాలుఁ బూని మై,
పొలసుగివుల్కుడుం గిదురఁ బొట్టఁకుఁ గగ్గె
నటంచు నార్చుచున్, పొలయక వచ్చు
కాటకిఁగమంగొని రాజదదారి రామతోన్.
యయా. ౩. ౭.

(పెలుచగు పూఁపుతో శ. ర. పా.)

౨. కఠినమైనది, గట్టిది.

సీ. బలితంపుజంఘల పెలుచనితాఁకున నమర
యానములు తుత్తుమురు గాఁగ.
హరి. ఉ. ౫. ౧౬౧.

౩. అధికము, పెద్దది.

క. అనుటయుఁ బెలుచనియెలుఁగున, ఘనతూల
ప్రబలశాఖికాదుర్జయు నన్నను దాఁకిన
నతని ప్రభంజనుఁడను నామంబునకు నసత్యత
వచ్చున్. భార. శాం. ౩. ౩౭౭.

ఋ : పెలుచన.

క్రి. వి. ద్రు. ౧. అధికముగా, మిక్కిలి.

క. ... పెటి చెడి సురగాలి విసరె నిలువక
పెలుచన్. ఉ. హరి. ౨. ౨౪.

సీ. పెల్చ పల్లిండ్లు నిల్చెద నన్ను వదలించుఁ
బెలుచు గావింప నెంచినను గనరు.
విప్ర. ౩. ౧౫.

౨. శీఘ్రముగా, అవిలంబముగా.

గీ. కందుదోడలును వితిగిధరిత్రిఁ బెలుచఁ, గూలి
రూపఱి రారాజు ధూళిఁ బ్రుంగె .
భార. శల్య. ౧. ౯౦.

గీ. . నిఖిలైకగురుఁడవైన, నాదువాక్యంబుచే
భవార్ణవంబు పెలుచ, దాఁటుదురు మత్పా
దాంబుజధ్యానపరులు.
భాగ. ౧౦. ఉ. ౯౯౬.

శా. అంతేవాసులు నీవుఁ గూడుకొని మధ్యా
హ్నభిక్షక్రియల్, శాంతస్వాంతతజావహ్ని
పిం జలిపి పెల్చకా రండు .
హేమ. ౨ ౧౨౩.

౩. గట్టిగా, దృఢముగా.

గీ. దండధరుఁ పెల్చ డాకాలఁ దన్ని ధ్రువుఁడు,
నింద నందును వానికి నెక్కి
భాగ. ౪. ౪౪౯.

౪. బలాత్కారముగా.

ఉ. దివాంతరమాధుఁ డీ,చాయఁ దదీయ
పత్నిఁ బెలుచం బడ పీడిచికొంచుఁ బోయె
దుఁగా, గో యనుమూఢ్కి నంతట కకుంత
రవంబు పెలంగ నెల్లెడన్.
పారి. ౨. ౩౦.

౫. బిగ్గరగా, ఉచ్చైస్స్వరముతో.

సీ. తమనేసదిక్కు, గనఁగొని పెలుచ శోకార్ణ
రోమాకృప రోమాంరాధన పోర న శ్రాత్తి
రొప్పుదుఁ, జెప్పుదురు .
భార. ద్రో. ౫. ౩౨౨.

క. ఓయమునానది నీయం, బాయతముగ నాకు
వలయు నవగాహంబుకా, జేయఁగ రావో
తేవో, తోయము లని పిలిచె పెలుఁగు
తోత్రిలఁ బెలుచన్. హరి. ఉ. ౨. ౧౩.

౬. నిష్ఠురముగా.

ఆ. అలుక వొడమి కంపితాధరపల్లవుఁ, డగుచుఁ
బెలుచ నిట్టు లనియె వరుఁడు.
మార్కం. ౫. ౨౭.

పెలుచ(ల్చ)న. వి. (√పెలుచ.) ౧. అతిశయము, ఆధిక్యము.

ఆ. అలిగి యాడు వెంచి యాఁకటిపెలుచన,
నిలువలేక యసుర నింగిదాఁకఁ, బెరిఁగి
యురుగుదెంచె భీకరరూపంబుతో, నగ్రభంగి
భీముఁడున్న దెసకు.
భార. ఆది. ౬. ౨౯౧.

౨. ఆగ్రహము, కినుక.

క. జనని యనక యిక్కొంతయు, నను లంకించి
తటుగావునం బదము మహిం, దునిసిపడు
గాక యని పెల్చన శపయించుటయు
వెంచి జముఁ డాతురుఁడై.
హరి. పూ. ౧. ౧౮౭.

మ. అని యద్దేవి రయంబున న్నెగసి దైత్యా
ధీశుకంఠంబు పెల్చనఁ బాదంబునఁ జిక్కఁ
ద్రొక్కి .. (మార్కం. ౬. ౧౧౪.)

౩. ఉద్ధతి, ఆటోపము.

మ. అని కోపంబునఁ బల్కు నప్పవనుతో నా
భూరుహం బింత పెల్చన నీ వాడెద వంత
తక్కువనె పేలా లోకసామాన్యవృత్తి
నికాయంబున నన్ను నొక్కటిగ నిచ్చం
జూచితే .. భార. శాం. ౩. ౩౯౧.

విశే. అధికము.

క. ... మునిసత్తమ వారదృశ్యమూర్తు లయిరి
పెల్చన కరువలిచే నారిన ఘనదీపంబు
లనఁ బోలె గ్రక్కున నంతన్.
మార్కం. ౮. ౨౦.

క్రి. విశే. ప్ర. మిక్కిలి అధికముగా.

క. ఘనజాలములేకయుఁ బెల్చనఁ బిడు
గులతోడి వృష్టి చైద్యుని పాతంబునఁ
గురిసె భాగ. సభా. ౨. ౮౦.

చ. కలపనగంప యీ తపసి రాజాలం, బెలు
చన లేచి తెచ్చి తలపెట్టు వినోదపుఁదీట
పోవఁగన్. హరి. పూ. ౫. ౯౨.

౨. గట్టిగా, దృఢముగా.

క. అనిలసుతుఁ బట్టికొని పెల్చనఁ ద్రోచి
కడంగి కినుక శైలనికుంజంబునఁ బోని వాని
వక్షముఁ, దన దృఢతరముష్టిఁ బొడిచెఁ
దద్దయు నలుకన్. భార. ఆది. ౬. ౧౦౦.

క. అనఘుండు దాని దవ్వులఁ, గని ఘనుఁ
డయి పాండవుండు గాండీవగుణధ్వని
సేయుచు డాసినఁ బెల్చన సేయఁగడంగి
విలిచె సంరంభమునన్.
భార. అర. ౧. ౩౦౩.

౩. శీఘ్రముగా, చెచ్చెర, వెంటనే.

క. మనసిజరాగంబునఁ బెనఁగిన యిఱ్ఱిని లేడిఁ
జూచి కృతహస్తుఁడు పెల్చన నేనమ్ముల
నా కంటిని గ్రచ్చఁగ నేసెఁ గడుఁగఠిన
హృదయుఁడై. భార. ఆది. ౫. ౪౯.

ఉ. ... కావునన్, ఖేదము సేయఁగా వలయుఁ
బెల్చన నంతయుఁ గూడ దుందఁగన్.
భార. ఆది. ౭. ౧౩.

౪. బిగ్గరగా, ఉచ్చైస్స్వరముతో.

మ. అనినం బెల్చన నవ్వియమ్మునులతో నాతండు
నక్కొక్కరుం, డనుశాసింపఁ బ్రభుండె . .
హరి. పూ. ౨. ౧౦౪.

చ. ... లవలీదళగండమండలిం, దనుఁగవ
కామ్మృతుల్ దొరఁగఁగా నగు దేవ్యఁ

ఘోరకేశ్ర పెల్చన ..వంచనాఘనకుహనా
విహారపరికల్పితగద్గదకంఠవైఖరిన్.
వి.ప్ర. ౩. ౬.

పెల్ల. వి. మంటిగడ్డ, బెత్తిక.

శా. ఎల్లిం జంద్రికమించు నీరథముఖాఁడవ్వాఁడు
దిగ్భిత్తులం, బెల్లల్ రాలెదు నిష్ఠురస్తనిత
గంభీరాటహాసంబునన్.
భా. రా. యు. ౧౦౧౭.

మ. . . రదఘాతోత్థితరాజతాచలరజోవ్రాతంబు
నిండారుకొ,ముద్దియై దిక్కులఁ బిక్కటిల్లఁ
దనకొమ్ముం జమ్ములన్ వీడుపెల్ల దివిజం
దురుఁడై వెలుంగ ...
భోజసుతా. ౧. ౬.

పెల్లగించు. స. క్రి. (√ పెల్లగిల్లు.) ౧. (వృక్ష పర్వతాదులను) ఉన్మూలించు, పెకలించు.

సీ. బిందుసరంబులోఁ గుందనంపుందమ్మి వేసు
లేకుండంగఁ బెల్లగించి.
ప్రభా. ౧. ౧౨౦.

ద్వి. పృథుశక్తి రజతాద్రి బిగియారఁబట్టి,
పృథివి వేయఁగ నూఁచి పెల్లగించుటయు.
రం. రా. ఉ. ౩౫. పా. ౨౪. పం.

వ. ... అతండొక్కతరువుఁ గరయుగళినిఱియం
బట్టి పెల్లగింప. మనుచ. ౪. ౧౧౫.

ఊడఁదీయు, పీకు.

మ. ... దీర్ఘఘసటూర్ఘూటముఁ బెల్లగించుగతి
సాంద్రక్రోణిఁ గిమ్మన్ వెరం,బా పితృక్రూర
భగణ్న భావకులు ... అము. ౪. ౨౨.

౩. కదల్చు, ఊఁచు.

గీ. ఏడుపాతాళములును గగ్గోలువడియెఁ, బెల్ల
గించి మహీధ్రంబు పెకిలింపఁ, దిందిరా
ధర్తృ గిరి మీఁదికెత్తినపుడు గ్రక్కదలసాఁగ
బ్రహ్మాండకర్పరంబు. (కూర. ౨. ౪౬.)

౪. పెల్లలులేచునట్లు త్రవ్వు.

చ. భయ మహితోల్లికన్ విమలభాకరమంధరుఁ
బెల్లగించి భక్తి యహిదువిత్తుఁ బెట్టి ప్రతిథీ
నదిసమ్మదవారిజల్లఁగాఁ, నయముస నంతు
రించుచు వనల్ గొనలై యలుమిం
జెలంగి కాశి. ౪. ౧౨౨.

౫. కలఁతనొందించు, క్షోభపెట్టు.

ఉ. వారలఁ గాంచి శోకమనివారణఁ జిత్తము
పెల్లగింప న, గ్కారవసత్తముం జెలుఁగు
గద్గదికం దగులంగ నేడ్చుచుం ..
భార. మా. ౧౧౧.

పెల్లగిలించు = పెల్లగించు.

క. మగబొమ్మఁ జూడ నొల్లని, ముగుదతనం
బెల్ల మూలకుట్టుగ నిఁక పెల్లగిలించు
కొంటి కవిక. ౩. ౧౦౧.

పెల్లగిల్లు(లు.) అ. క్రి. (√ పెల్ల.) ౧. (వృక్ష పర్వతాదులు) పెకలు, ఉన్మూలితమగు.

గీ. . . పుడమి వగులఁ, బెల్లగిలి కూలెఁ దరు
వులఁ గొల్లలెల్లఁగూడఁబడిరి .
హరి. పూ. ౫. ౨౪౩.

సీ. వితతనిర్ఘాతమారుతఘట్టనంబునఁ బృథ్వీధరం
బులు పెల్లగిల్ల ... కాశీ. ౫. ౧౩౦.

గీ. అవని యొక్కెడ పాంబుకల్యాణవేళఁ, బెల్ల
గిలి నట్టి దేవుని పేరివాని, పెండ్లికొక పట్టనం
బైనఁ బెల్లగిలదె, యంచు భీష్ముఁడు నగియెఁ
దాలాంకుఁ జూచి. దశా. ౭. ౧౩౬.

శా. .. అవ్వీడు దుర్వారగ,ర్వారంభంబున
గంగలో వయిచువాఁడై ఘోరవీరంబు
ప్రా,కారాంతంబునఁ గొన్ని పెల్లగిల
మ,గక్రీడమై దివ్యఁగన్. (హరి. ౪. ౧౦.)

౨. ఊడు, ఊడిపోవు.

వ. . . ఈశ్వరా నీవు వైశ్వానరునిసప్త జిహ్వాపల్లవంబులు పెల్లగిల గిల్లితి .. భీమ. ౩. ౨౧౧.

సీ. ఒకమునీశ్వరుపిల్లపిక పెల్లగిలఁదీయు,నొక్క రూరాగేంద్రునిమూఁపుఁ జదుము. సీతావి. ౧. ౨౬.

౩. పాఱిపోవు, పలాయితమగు.

శా. వానిద్యూతంగంబుం బడ నేసి వాఁ డొఱగుచోఁ దన్మస్తకం బుర్విఁ డొ,ల్లం గేలివిధమొప్పఁ జేయ బలమెల్లం బెల్లగిల్లెన్ వడిన్. భార. ద్రో. ౧. ౩౧౩.

మ. రారాజ సైన్యంబు లొ,క్కొమ్మగిన్ బెల్లగిలంగ బట్టదరి నక్రోధాంతరంగంబు తోన్. భార. కర్ణ. ౨. ౩౫౭.

వ. పెల్లగిలకి కయ్యంబు సేయువారును విక్ర. ౪. ౯౭.

౪. చలించు, కలఁగు, క్షోభించు.

గీ. భీష్మునంపఱ కోర్వక పెల్లగిల్లి, శంఖులోడి రథావళి జలదపంక్తి, భూరిమారుతహతిఁ దూలపోవునట్లు, పఱచెఁ గని క్రీడి యుద్ధంబు పఱపెఁ దేరు. భాగ. భీష్మ. ౧. ౨౭౪.

ఉ. వేసలు పెల్లగిల్లి పఱచెన్ దశకంఠుఁడు కోట దగ్గఱం,గా నడచెన్ మణిస్ఫురిత కాంచనతోరణకాంతిఁ జూచుచున్. నిర్వ. ౪. ౫౩.

సీ. ఉల్ల మెల్లను బెల్లగిల్లి వింశతిరూపధారి కేంహాఁవకు విదారుఁ జెంద వె. కై. భా. ౭. ౧౪.

౫. వేడెత్తు, పగులు.

మ. ...చుక్కలు రాల నద్రి పెల్లగిల్ల ... పడి వోశ్యం బెట్టి వాపోవఁగన్. ఉ. రా. ౩. ౭౫.

౬. నశించు, చెడు.

చ. తలఁపులు చిక్కి కీలువడి తాల్ములు పెల్ల గిల్లంగఁ . . హరి. ఉ. ౩. ౭.

వ. ... నందభూమీశ్వరునకుం దగుతెఱంగున నత్తెఱం గెఱింగించిన నతండు ధైర్యంబు పెల్లగిల్ల విక్ర. ౩. ౧౦౬.

౭. వినఁబడు, బయలుపడు.

చ. అడుగవుగా త్రికర్ణుని గుణావళి వానితపంబు వెన్నునిం, బడ పెఁ బ్రసన్నుఁగా హరికృపం గృపగల్గి జగద్రహస్యముల్, పెదతలనున్న కర్ణమునఁ బెల్లగిల నృకిలార్థవేదియై, వడిసనినాఁ దతం దతని సంగరికాలమ మోతడు కాలమూర్తన్. కకు. ౫. ౧౦౧.

జ: పెల్లగించు.

పెల్లారు. అ. క్రి. (√ పెల్లు.) అతిశయించు.

క. ఎల్లారిఁ బ్రోవఁ గరుణం, బెల్లారిన కల్పవల్లి ప్రియకరలీలా,సల్లాలిత యనఁదగు శివు, నిల్లాలి వధూమతల్లి నీశ్వరిఁ గొలుతున్. శివలీలా విలాసము. ౧. ౧౨౫.

ఉ. ఆ రుచిరాంగిఁ జూచి యనయంబును దక్షుఁడు సమ్మనంబులో, నీరమణీలలామ మునవిష్టగతిం బ్రతివచ్చునాథు సే, నారసి యే క్రియం బరిణయం బొనరింపఁగఁ గాంతు నంచుఁ బెల్లారు విచారసాగరమునందు మునుంగుచునుండె నంతటన్. శివలీలా విలాసము. ౧. ౧౬౦.

పెల్లిదము. వి. (√ పెల్లు.) అతిశయము.

క. ఒడపెడు తృష పెల్లిదమున, వదనము వఱు వట్టి వట్టె ... భార. విరా. ౧. ౭౭.

విణ. అధికము, బహుళము.

చ. తదవసరంబునఁ బెలుచఁ దాఁకి సుమాలి
యుపేంద్రుపైఁ బటుప్రదరము లభ్ర మద్రి
శిఖరంబును వారినిమించినట్లు పెల్లిదముగ
సేసె నిర్వ. ౩. ౭౩.

పెల్లు. వి. (సం. పులక్. క. పెలక్.) ౧. అతిశయము, ఆధిక్యము.

క. దారుణకల్పాంతమరుత్ప్రేరిత హవ్యవహుల
శిఖలపెల్లిది యని...(భార. ఆది. ౭. ౩౯.)

ఆ. అశ్వసుభటరథులయంగఖండంబులు, రుధిర
కర్దమమున ద్రుంగియున్న, పెల్లు చూడ
రౌద్రబీభత్సకరుణాభయానకైకహేతువయ్యె
నధిప. భార. ద్రో. ౧. ౭౪౯.

గీ. ఎసఁగుసాఁకటిపెల్లున నిందునందు, పదవఁ
జరియించి యాహార మబ్బకునికి, నలసి యొక
జంబుకంబు భాగ్యమునఁ గాంచెఁ, గలహ
మొనరించి పోయినకదనభూమి.
నా. పంచ. ౧. ౧౮౯.

౨. ఉద్రేకము.

ఉ. ఒక్కనగంబు వచ్చి నినదోద్ధతి నొక్కట
దిక్కటాహముల్, పిక్కటిలంగఁ బెల్లున
గుభిల్లున శుక్తిమతీస్రవంతిపై, రక్కన వ్రాలి
యూఁగె భువనావళి నుద్భటవింధ్యవైఖరిన్.
వసు. ౭. ౧౪౬.

౩. ఉదుటు, ఉద్ధతి.

శా. చెల్లింపం దగు నీకు నీప్రతిన నాచేఁ జావు
సిద్ధంబు నీ, కె పెల్లం బొలియించు శక్తి
యని మస్ఫీతంబుగాఁ బల్కుచున్.
భా. రా. యు. ౧౫౪౯.

వ.... పెల్లం బగు పెల్లుకూఁత బ్రతిధ్వనించుచు...
అచ్చ. రా. యు. ౩౬౪.

౪. విధము, రీతి.

చ. పిడుగులపిండు బిట్టుఱియుపెల్లునఁ బార్థునితు
శంఖ మొత్తినన్.
భార. విరా. ౪. ౧౪౧.

వ. ... కదలి వెల్లివిరిసినపెల్లున సకలబలంబులం
గూడుకొని . రా. వి. ౫. ౭.

౫. గుంపు, సమూహము.

గీ. తెలియ రసవంతమగు కృతి తేఁగఁజేర,
దల్పరసకృతి తేఁగుమ దలఁప పెల్లఁ,
తెలుకువిడిచివరసమున తేఁగిరాక, పిప్పి
కరగదు నీఁగలపెల్లుపోలె.
కు. షం. ౧. ౩౦.

సీ. దర్పంబు గనుఁబాటు దాఁకఁబండఁగ గోడు
గులపెల్లు ఖచరద్వ్రక్కోటి నాఁగు.
భార. భీష్మ. ౭. ౧౧౯.

౬. ఆస్పదము, నెలవు.

ద్వి. వినయంబుచేట వివేకంబుకోట, యనురక్తి
యిల్లు సుదాత్తతపెల్లు, బసవఁడు కేవల
భక్తుఁడేయనుము. (బస. పు. ౭. ౧౩౪. పం.)

సీ. వైభవంబులకుఁ బెల్లు విద్యల కొరగల్లు
పురమంజాలక్ష్మికిఁ బుట్టినిల్లు.
శివద. ౧. ౧౬.

విణ. ౧. అధికము, బహుళము.

క. భారతవర్షమునకుఁ గాఁ, గౌరవులును
బాండవులును గాంతుం గడుఁ బెల్లై రావి
రొండొరులతోఁ, బోరం దగిరి .
భార. భీష్మ. ౧. ౭౨.

చ. బిసరుహపత్త్రలోచనకు బెల్లగు మోహము
సంఘటిల్లె ... పారి. ౧. ౧౦౦.

శా. ... పిల్లలుం బిల్లగో పెల్లో యంచు ...
రా. వి. కి. ౧౪.

౨. ఉప్పొంగినది, ప్రవృద్ధము.

క. అని యిరుదేవతా ప్రార్థనమ్ము నాదిమకవి
వినుతముగం గావించి నిలిచి పెల్లగుమల్లం,బు
నందు సేతాక పురాణముం జెప్పంగన్.
జై. భా. ౧. ౭.

క్రి. విశే. మిక్కుటముగా, అత్యంతము.

క. దోర్బలదులనయును దునిసెడు,విల్లును ధర
కొలుచుకొను విఱిగెడిసిదమును, బెల్లు దొరఁగు
నెత్తురునై, పల్లటిలం దోఁగ నపుడు
పాండవబలముల్. (భార. భీష్మ. ౪. ౨౪౦.)

సీ. ... పేదలై పెంచుట కలయంగఁ బెల్లు
పుట్టు,దురు ప్రజ లంతయు విరిగలవారు
గోరంగఁ బుట్టరు
భార. శాం. ౧. ౨౧౬.

జ : పెల్లారు, పెల్లిదము, పెల్లుకొను, పెల్లున,
పెల్లుమీఱు, పెల్లెత్తు.

పెల్లుకొను. అ. క్రి. (పెల్లు + కొను.) అతిశయిల్లు, విస్తరిల్లు.

క. పెల్లుకొనఁ గురిసి రప్పుడు,దల్లుగఁ దమ
చూడ్కులకును దలమిచ్చుమ ధూ,వల్లభుఁ
పైఁ బురభామలు కొల్లలుగా లాజమిళిత
కుసుమాంజలులన్. కవిక. ౩. ౧౬౦.

వ. ఎల్లెడలఁ బెల్లుకొని యుల్లంబులు జల్లనం బిడు
గులం వడం జేసియు ..
జై. భా. ౨. ౨౮.

పెల్లున. క్రి. విశే. ద్రు. (√పెల్లు.) అత్యంతము, మిక్కిలి.

క. వనరాశు లేడు నప్పుడు,పెనమున నీరులను
బోలెఁ బెల్లున నుడికెన్.
కు. సం. ౭. ౬౧౨.

ద్వి. పృథివిపై విప్రులు పెల్లునఁ జూచిఁ ప్రథమ
యుగంబునఁ బృథువుఁ బెంతించి.
రం. రా. ఉ. ౧౫౩. పా. ౧౫. పం.

క. కల్లలకెల్లను బుట్టిన,యి ల్లనఁ బెల్లునఁ
జెలంగు నెఱమిఱఁడుల కే,బల్లిదులం గొలు
యుగుదురె, తెల్లంబుగ నొకటి నీకుఁ దెల్పెద
వినుమా. అచ్చ. రా. బాల. ౧౦౪.

పెల్లుమీఱు. అ. క్రి. (పెల్లు + మీఱు.) అతిశయించు, అగ్గలమగు.

ఆ. ఓరిదోసకారి యుడుగనిక్రొవ్వునఁ, బెల్లు
మీఱి జగముతల్లియైన, ప్రామకొలపుసామి
ముద్దియ నిటు తేల, కొంచుఁబోయి దిప్పుడు
కొంకుదేక. అచ్చ. రా. ఆ. ౬౯.

సీ. ఐరావతగజంబు వాహోహణముచేయ నొల్లని
సౌందర్యంబు పెల్లుమీఱి. సుద. ౩. ౬.

పెల్లెత్తు. అ. క్రి. (పెల్లు + ఎత్తు.) అతిశయించు.

ఉ. . మది నల్లసిల్లి పెల్లెత్తినకెడ్క
నవ్వరమహీరుహమ్ముం దనసొమ్ము సేఁతనై,
మిత్తన కేఁడెఁ జిత్తవిభు మేకొని య చ్చుతు
డుండుఁ జెచ్చెరన్.
హరి. ఉ ౪. ౨౦౪.

పెళపెళ. వి. విఱుగుట, ఉఱుముట, అర్చుట, వానపడుట, మొదలగువానియందగు ధ్వని కనుకరణము.

గీ. విఱిగి పెళపెళ ధరఁ గూలె విపినతరులు.
ఉ. రా. ౨. ౪౪.

చ. పెళపెళ బల్లెముల్ విఱిచి భిల్లులం తల్లడ
మంద నద్ధతిన్ దలలను ద్రెంచి తేజమయి
వచ్చుతిరి ద్దొర నొంచెఁ దూపులన్.
ఉ. రా. ౪. ౪౧౫.

చ. పెళపెళ మబ్బు వి ట్టుఱుము ..
ఆము. ౪. ౧౦౧.

క. . . అడిదముఁ గొని, బెడిదముగా నఱకె
వాఁడు పెళపెళ నార్చెన్.
శశా. ౫. ౨౬.

సీ. ఎలమావిలోన రొక్కు పెళపెళ వార్చి
కోయిల పోటుఁ గోయిలకు పెట్టెను.
రాజ. చ. 3. ౯౦.

చ. పెళపెళ లేచిచీరఁ గతి బింకపుఁ జన్నులఁ
జేర్చికొంచు నే జలకములాడి యాడి .
మనుచ. ౪. ౭౮.

సీ. ఎలగోలుజల్లు మున్ పెళపెళ జేటువా ల్పడి
గాలి పట్టిండ్లఁ దడిసి చుండఁగ.
ఆము. ౪. ౯౧.

జ: పెళపెళయను.

పెళపెళయ(మ)ను. అ. క్రి. (పెళపెళ + అను.) పెళపెళమని ధ్వనిచేయు.

గీ. అతఁడు మృగకృత్తి పెళపెళ యనఁగ
ఆము. ౪. ౬౬.

సీ. కలమాన్నరుచితోడఁ గలపించు జాడ
దుప్పలంబపింజెలు పెళపెళ యనంగ.
పారి. ౨. ౧౯.

సీ. అంతరాంతరములం దస్థిఖండములు పెళ
పెళమనియెడు గిలుకు లెసఁగ.
భీమ. ౪. ౧౩౦.

పెళపెళారు. క్రి. పిడుగులు పడుటయందలి ధ్వని కనుకరణము.

గీ. పెళపెళా రని బెడిదంపు బిడుగు లురల
శుక. ౧. ౧౮౩.

పెళారు. వి. అవ్యక్తధ్వని కనుకరణము.

దండకము. ... ఘుంఘుమాఘుంఘుమద్దీర్ఘ నిర్ఘాత
నిర్ఘోషము ల్మించి యత్యుగ్రమై పెళ్ళు
కారంబు ఘట్టిల్ల పెళారం బనం బ్రహ్మాండ
భాండంబు భేదిల్ల ...
దశా. ౪. ౨౩౨. ౧౫౫. పా.

పెళుక్కున. వి. విఱుగుటయందగు ధ్వని కనుకరణము.

వ. . కదురు దివియు నంతలో నా పెళుక్కున
నడిమికిఁ దునకలై యుండినం గని ..
చెన్నబ. ౪. ౧౨౮.

పెళుచు. విశే. ౧. మూర్ఖుఁడు, పెంకె.

గీ. .. కాముఁ డితఁడు, కొనరి గొంతెమకోరి
కల్ కోరనేని, యిదకపోఁబో దిదఁబోవు
దీరు దివియఁ, జేను రాకున్న వైద్యికుల్
పెళుచు లండ్రు. పాండు. ౪. ౧౬౬.

౨. విరసము, పరుషము.

ఉదా: పెళుచు మాటలు.

(శ. ర., బ్రౌ. పెళుసుమాటలు. వా.)

3. అతి సులభముగా విఱుగునది.

(వ్యవ.) మునగకొమ్మ మిక్కిలి పెళుచు.

పెల్లబ్రమాను. దున్నిన పిమ్మట మెరక పల్లములు లేకుండ చదునుచేయుటకై యుపయోగించు పలక, పాపటము. (శ. ర., బ్రౌ.)

పెల్లాపెల్లి. వి. (సంగీ) రాగములలో నొకటి, స్వరస్థాయి భేదము.

ద్వి. లాలితంబుగను భైరవంబుఁ దాళంబు, సాళి
[illegible] పెల్లి జాగము జాయి, యుచిత
మొయ్యారంబు నొగిఁ బంజరంబు ..
బసవపు. 3. ౯౩౮.

పెల్లు¹. వి. విఱుగుట, విఱుచుట, కేకవేయుట, కాఁటుటమున్నగువానియందలిధ్వని కనుకరణము, ఆ ధ్వని.

సీ. నిక్కి పెళ్లని కొమ్మ లుక్కున విఱుగంగఁ
బిగిచి ధారుణిఁ బ్రోచి పసులఁ ద్రొక్కి.
పారి. పూ. ౩. ౮౩.

ద్వి. పె ల్పనుంతుల బెదరి యాపిట్టి, కల్లు
టదర సాకాశంబు ముట్టె.
ద్వి. వ. సారంగ. ౧. ౧౧. పా. ౧౬. పం.

ద్వి. అసురులచేతిశస్త్రాస్త్రంబు లాడిసి, వెనుఁ
బుచ్చి పెల్లున విఱుతురు కపులు.
రం. రా. యు. ౪౨౧. పా. ౫. పం.

ఉ. బెబ్బులిగొంతుఁ ద్రొక్కి యడిచి పెల్లున మూర్ఛిల
ద్రొళ్ళి దాఁటుచున్ ... అము. ౩. ౨౦.

పెల్లు² = పెడలు, పెరడు. వి. గృహపృష్ఠ భూమి, దొడ్డి.

క. పెర డనఁ బెడ లనఁ బె ల్లనఁ, బరఁగు
గృహపృష్ఠసీమ (ఆం. భా. ౨. ౧౯.)

ద్వి. నీ కేల పలవింప నీకుమారునకు, నీకును గాఁ
జేర నేఁ డిల్లుఁ బెల్లు.
ద్వి. మారిశ్చ. ఉ. ౧౮౯.

(ఇల్లుఁ బెల్లు, అనఁగా సర్వము అని భావము.)

పెల్లు³. వి. కంచెలను ఇండ్లగోడలను అడవి ప్రదేశములందుండువారు ఉపయోగించుకొను చిపురుగ గట్టిగానుండెడు ఒకజాతిమొక్క.

చ. గొతియలమంద యాఁ బసులగుంపు కృషి
క్రియదుక్కిటెద్దడా, డ్డిణికెడు పెళ్ళకంపబలి
యుంచినలోఁగిలి ముల్లుపెండెముల్, తఱు
పులగాఁడి కోడియలదా మెన గాదెలుఁ గొల్చు
గల్గి రో, కొఁతయు కేకయుల్లెడ్డ నౌక
గొల్లత ... హేం. పంచ. ౧. ౫౮౭.

పెల్లెము. వి. మద్యము చేయుటకు అనేక వస్తువులు చేర్చి చేసినపిండి, కిణ్వకము.

గీ. ... చెలఁగు కిణ్వకముపేరు, పెళ్ళె మనఁ
గను ... ఆం. భా. ౨. ౩౦౩.

పెసర = పెసరు. వి. ముద్గసస్యము. తె.

మ. .. కందియుందంబున పెసరపేరియును
మినుములుబలుఁపును .. భీమ. ౩. ౫౩.

గీ. ... ఎఱ్ఱతెల్లగంది చిర్నాలు జొన్న, తిర్పు
వఱుపట్టణము పిల్లపెసరగాయ, మళ్లు ...
హంస. ౪. ౧౨౩.

జ: పెసరగింజ, పెసరపప్పు.

పెసరగింజ. వి. (పెసర + గింజ) ముద్గసస్య బీజము.

గీ. అది విహంగము కాను విహంగముంబెఁ బెసర
గింజకు దక్కఁ జే పెసరగింజ, యబల యిటు
చూడు మప్పలియు టదంతుఁ గుటిల
చంచూపుటకోటిపట్టనముల.
కాశీ. ౬. ౨౯౬.

పెసరప(ర్ప)పు, పెసరుఁబప్పు. వి. (√ పెసర.) ౧. ముద్గసూపము.

సీ. పలుచగా వండినవలిపెంపుఁ జాఁపట్లు పెసర
పప్పులతోడఁ బెనఁచి పెనఁచి.
హైమ. ౬. ౧౨౦.

ఉ. కప్పురభోగివంటకము కమ్మనిగోధుమపిండి
వంటయున్, గుప్పెడు పంచదారయును
క్రొత్తగఁ గాఁచినయాలనే పెస,ర్పప్పును
గొమ్మువల్లనఁటిపండ్లును చాలుగు పైదువంబా
లున్, లప్పలతోడఁ గ్రొంబెరుఁగు లత్యుప
రొజ్జలయింట రూకకున్. క్రీడా. ౧౬౬.

క. పెసరుంబ ప్పేమిటికని, కసరు స్నాయు
గొనఁడు పండుగను గొయ్యకూరే, కొసరుం
బలుచనిచల్లరు, కొసరుం గనఁ దళదిలోభ
మున కే మందున్. బహు. ౫. ౭.

సీ. పెసరుఁబప్పును బాలుఁ బెరుఁ గోగిరంబులుఁ
బాయసాన్నంబులు పానకంబు.గీ. ... సాది
గా భక్ష్యభోజ్యలేహ్యాదులైన, బహుపదా
ర్థంబు లర్పించి ప్రణుతు లైరి.
హర. ౬. ౫౫౬.

౨. పెసలు విసరగా చేర్పడిన బ్రద్దలు (బేడలు) ముద్గధాన్యపుఁ బలుకులు. (వా.)

పెసరు = పెసర. వి. (క. హెసర్. త. పయఱు.) ముద్గసస్యము. కీ.

సీ. ముద్గంబు పెసర నాఁ బొల్చును . . అం. భా. ౨. ౨౩౫.

వ. .. గసగస రొంపక పెసఁగాఁ బెస రసుర గొనిరొ దవనిక పాదశ ... కాశీ. ౩. ౨౩.

వ. ... పెసరుమిన్న అన్నములోనైన ఎన్నఁబడినది పుట్టినది. చి. ఉ ... హ. ౮౪.) ద.-శా. ౪. ౧౩౦౪.

జ : పెసరుఁగాయ.

పెసరుఁగాయ. వి. (పెసరు + కాయ.) పెసర కాయ.

మ. పెసరుఁగాయకు మెత్తకన్నులకునై పేటాడుచున్ గొల్లలన్, మసలం జూచుచు ... రా. వి. ౨. ౬౫.

పెసలు. వి. బ. పెసరగింజలు, ముద్గధాన్యము.

దీనిభేదములు : నల్లపెసలు, పచ్చపెసలు, పిచ్చపెసలు, పిల్లపెసలు. వెం. (శ. ర.)

పే

పేఁట¹ = పెంట¹. వి. (సం. పిండా. త. పేట్టై. క. పేటె.) ౧. నగరము, పట్టణము.

క. ఎక్కడఁ జూచినఁ గాల్బల, మెక్కడఁ జూచిన రథంబు లిభతురగచయం, బెక్కడఁ జూచినఁ దామై, క్రిక్కిఱిసెం బేటసాల్గు కెలఁకుల సేనల్. కవిజ. ౩. ౧౬.

౨. శాఖానగరము, పట్టణమున కంటియుండుచిన్న యూరు.

ఉ. పురములు గాల్చి కూపములు పూడిచి పేఁటలు దోఁచి కోటలన్, ధరఁ బడఁ ద్రోఁచి . బ్రహ్మో. ౪. ౧౩౧.

౩. విపణిప్రదేశము, అంగడివీథి.

సీ. ... పేఁట యంచునఁగను విపణి యొప్పు. అం. భా. ౨. ౧౨.

పేఁట². వి. (√ పేఁడు.) హారములలో నొకసరము, యష్టి, దామము, త్రాడు.

సీ. పేఁట యంచునఁగను విపణిప్రదేశాఖ్య యొక సూత్రాఖ్యయై యొసఁగుచుండు. అం. భా. ౩. ౫౮.

(వ్యవ.) మూఁడుపేఁటలత్రాడు గట్టిగా నుండును.

పేఁడ = పెండ. వి. గోమహిషాదుల విష్ఠ, గోమయము.

గీ. ఇసుకనైనను లింగంబు చేర్చి కొలుఁడు, పేఁడనైనను లింగంబు బెట్టి కొలుఁడు, నీటనైనను లింగంబు నిలిపికొలుఁడు. భీమ. ౩. ౧౦౨.

సీ. పేఁడ నాఁగ గవాదివిష్ఠ మీఱును ... అం. భా. ౨. ౧౩౪.

సీ. పేఁడ నాఁ దనరు గోమయసంజ్ఞ ... అం. భా. ౨. ౨౫౦.

సీ. ఎద్దుముడ్డిని పేఁడ . . వేమ. శ. ౯౩.

జ : పేఁడగువ్వ, పేఁడపురుగు, పేఁడ్నిళ్లు.

పేఁడగువ్వ. వి. (√ పేఁడ.) పారావతవిశేషము. (శ. ర., బ్రౌ.)

పేఁడపురుగు. వి. (√ పేఁడ.) పేఁడయందుండు ఒకజాతి చెక్కెలపురుగు. (శ. ర., బ్రౌ.)

పేఁడు = పేను¹. స. క్రి. (దారము మొ.) పేను.
(శ. ర., గ్రా.)

(వ్యవ.) ఆమె తొడమీఁద దారము పేఁడు చుండెను (గ్రా.)

జ: పేఁట.

పేక. వి. వస్త్రముల నేఁతయందలి యడ్డనూలు.

ద్వి. తొడయందుఁ బొడమువాతూలఘట్టనలఁ, బడుగుఁబేకయుఁబోలెఁ బడ మహీజములు.

రం. రా. సుం. ౨౦౧. పా. ౧౯. పం.

రగడ....పాలెఁ డాగెను సన్నపుఁబేకల్

బహు. ౭. ౧౩.

పేగు(వు) = ప్రేగు. వి. ఆంత్రము.
(శ. ర., గ్రా.)

విణ. దగ్గర సంబంధము కలవాఁడు

(వ్యవ.) అది నా పేగు కనుక పామనము కాలే లేదు. (గ్రా.)

(వ్యవ.) మే మందఱము నొకపేగు. (గ్రా.)

పేచకము. సం. వి. అ. పుం. ౧. గుడ్లగూబ, ఉలూకము. ౨. గజపుచ్ఛమూలోపాంతము, ఏనుఁగుతోఁక మొదలిసమీపము ౩. పర్యంకము, మంచము. ౪. మేఘము. ౫. యూకము, పేను.

పేచకి. సం. వి. న్. పుం. ఏనుఁగు.

పేచి(చీ). వి. (హిం. పేచ్. క పేచ.) చిక్కు, బాధ.

(వ్యవ.) వానితో దినదినము నేదియో పేచీ వచ్చుచునే యున్నది.

జ: పేచీకోరు.

పేచిక. వి. ఒకానొక చెట్టు.

(శ. ర. జారగడ్డి, అని గ్రా.)

పేచిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. ఆఁడుగుడ్లగూబ. (వై. ని.) ౨. పింగళి యను సంజ్ఞగల పక్షి పైఁడికంటి. (కే. ని.)

పేచిలము. సం. వి. అ. పుం. ఏనుఁగు.

పేచీకోరు. విణ. (పేచీ + కోరు. హిం. పేచీ ఖోర్.) పేచీలుపెట్టువాఁడు, తంటాలమారి.

(వ్యవ.) వాఁడు పేచీకోరు.

పేచుకము. సం. వి అ. న. పేచులి. (త్రి. ని)

పేచులి. సం. వి. ఈ స్త్రీ. వాడీచశాకము. కీ. (త్రి. ని.)

పేచువు. సం. వి. ఉ. న. వాడీచశాకము. కీ. (త్రి. ని.)

పేట. సం. వి. ఆ. స్త్రీ మంజూష, పెట్టె.

పేటకము. సం. వి. అ. పుం. కదంబకము, సమూహము.

పేటన. వి. (సం. ఖేదనమ్.) బాధ, చిక్కు.
(మా. పేటనపెట్టు.)

జ: పేటన పెట్టు.

పేటనపెట్టు. అ. క్రి. (పేటన + పెట్టు.) ౧. చిక్కు కలిగించు, బాధకలిగించు.

మ. అవలోకించి వయస్యలార కడురమ్యంబైన
యీతోఁటలోన వినోదింతము గొన్ని
నాళ్లిచటఁ బెంటవెట్టు నీపాపిగాం,క్ర
వ్యభానందడి గాసిఁబొంద మన పేలా పాటి
పోవంగఁ జేయవలెం బేటనపెట్టియుంచు
నెలకు పై భీకరక్రక్రియన్.

వరాహ. ౧౧. ౮౫.

(వ్యవ.) వానిది రోఁదో పేటనపెట్టుస్వభావము కాని యూరకుండుస్వభావము కాదు.

౨. ప్రయత్నించు.

చ. పయిఁబయిఁ బండుకొల్పు విరిపైఁడి కసుం
గట్టిదినుమన్న తాయిలు,ప్పయు మఱి బంటు
బానిసలఁ బైరయుఁ బెయ్యముఁ జేసఁ
జెట్టు లోనయిన సమస్తసంపదలు నన్ను వితీ
ర్ణికి వెచ్చపెట్టఁగాఁ,బ్రియులు ధరించు
సొమ్ములకుఁ బేటనపెట్టెఁ జలింప కంకటన్.
కళా. ౬. ౭౫. (పేటనఁబెట్టె నూతనముద్రి.)

పేటము. సం. వి. అ. పుం. ప్రహస్తము, చప్పెట, ప్రేళ్ళుచాఁచినయట్టిచేయి.

న. ౧. కంకోలము, పెద్దగంప. ౨. పేటిక, పెట్టె. ౩. సమూహము. ౪. పరిజనము. (విలియమ్సు.)

పేటాకము. సం. వి. అ. పుం. = పేటకము.

పేటాడు. స. క్రి. (పేటు¹ + ఆడు ఇది, కొన్ని పట్ల 'పెఱుకు' ధాతువు నంటి ప్రయోగము లందుఁ గన్పట్టుచున్నది.) ఖండించు, త్రెంచు.

సీ. మదము గ్రాలంగ సామజయూథనాథుండు
గమలినిఁ బేటాడఁ గడఁగుచుండ్కి.
భా. రా. యు. ౧౪౦౪.

సీ. ప్రేవులు గండలు పెఱికి పేటాడి యంగదుఁ
గాని మెదళుల గల్చికొనుచు.
భార. స్త్రీ. ౨. ౯.

సీ. అంతఁ ద్రికూటాచలముతోన మున్నీటఁ
బెఱికి పేటాడి వైపింతు మనుచు ...
భా. రా. యు. ౨౦౩.

అ. క్రి. ౧. పెనఁగులాడు.

మ. పెసరుంగాయకు కొత్తకన్నులకుపై పేటాడు
మున్గోబ్బెలన్. రా. వి. ౨. ౬౫.

౨. అతిశయించు.

ద్వి. గోవులు పేటాడు కొసరు తిట్టులకు సం
పంగి భంగింపఁజాలంబాచకుడు, కొక్కె ...
అ. మ. ౪. ౩౧. పా. ౨౩. పం.

ద్వి. పాటమై మిగులవిద్యుత్కాదంబములఁ, బే
టాడు సారాజకేళోలగంబు.
ద్వి. పరమ. ౫. ౩౨౦. పా.

పేటి(టీ). వి. (హి. పేటీ. త. పేటు) నడికట్టు, సారసనము.

గీ. .. పేటి నాఁగను దనర్పు, సారసన
సంజ్ఞ ... ఆం. భా. ౨. ౨౦౪.

పేటి. సం. వి. ఈ. స్త్రీ. చిన్నపెట్టె.

పేటిక. సం. వి. ఆ. స్త్రీ. ౧ చిన్నగంప. ౨. చిన్నపెట్టె. ౩. ధూపభేదము. ౪. సమూహము. (శ. ర.)

పేటిలు. అ. క్రి. (√పేటు¹.) చీఁటలువాఱు, పగులు.

మ. . అల్పపుట్టన భుజంగస్థానలోకంబు
పే,టిలఁగాఁ జేయు త్రయీవిభూషు విమల
బాకీనప్రభుం గొల్చెదన్.
భార్గవపురాణము. ౩. ౧౯౫.

పేటు¹ = పేడు. వి. (సం. ఖేదః ?) చీఁటిక, బత్తిక.

చ. ఒకపాఁడు కస్తురిం,గొని యిడుం బోటు నా
కనుచుఁ గూర్కి కొసంగినఁ బెట్టుచుండఁ
జెల్లునుచు వెంగరిబు ప్రేమినటులౌకన
యూర్పుల నిలిక యింకిపో,యిన పలుపేట్లు
గోరఁగాని యొత్తాఁ పట్టెను మాటిమాటికిన్.
అము. ౫. ౬౨. (పేంట్లు. ముద్రి.)

సీ. పరువేద కొరసిపోవఁగఁ జెట్టినట్టి గంధపుఁ
బేట్లతో కొత్త నఖపదములు.
ప్రభా. ౫. ౬౨. (పేంట్లు. ముద్రి.)

సీ. పొంగు గంధపుఁ బేటుకొంగులం దిరమ్మద
రుచులుగా జాగరారుణ్య మదర.
శోభనా. ౩. ౧౦౯.

చూ: పేటిలు, పేటెత్తు, పేరేఁగు.

పేటు². వి. వేఁట నుపయోగించు నొకానొకసాధనము; కుతంత్రము, మాయోపాయము.

ఆ. ... మిళ్లు వలలు పేట్లు గోళ్లు దీమంబులు,
సాదిగాఁగఁ దెచ్చి రాటవికులు
పి. శకుం ౧. ౧౧౬.

క. పేటెత్తి చిపులతో విని, కోటగు పదు
పాయ మొకటి పుట్టింపఁదగుఁ, గోటాడ్డి
యైనఁ దాఁ గను, చాటున బందంగి వేఁట
పలిపెడుచేతిఁ. కవిక. ౨. ౪౪.

చూ: పేటాడు.

పేటు³. వి. (త. పేట్టు) సరిగ లోనగువానితో చేసినపట్టె. (శ. ర.)

పేటు⁴. వి. పర్వత శిఖరము. (శ. ర., బ్రా.)

సీ. శిఖరాఖ్య దొప్పును శిగరము గుబ్బ పే
టనఁ ... ఆం. భా. ౨. ౩౦.

పేటె(టు ఎ)త్తు = పేడెత్తు. అ. క్రి. (పేటు¹ + ఎత్తు.) ౧. చిటులు, చీఁటలువాఱు.

గీ. పెదవి పేటెత్తు సాలుక పిడుచగట్టు, దాహ
మున కుదకము లేక దడబడేని .
దశా. ౨. ౧౩౬.

ద్వి. పెనఁకువ నది తొల్లి పేటెత్తి యుంటఁ,
గని నీవు చిటిచిటిగాక భూనాథ.
రం. రా. బాల. ౯౦. పా. ౪. పం.

చ. ... ఇంపారు కలపంబు లబ్బాటునన్ పేటు
లెత్తి దొండోరుల దొత్తడిన్ బొడిపొడి
రై ... మనుచ. ౫. ౭౧.

చ. అలఁదిన చందనంబు వృథయాఁ జెమరింపఁగ
సమ్మదాశ్రులన్, దొలఁచినయట్లు వోయెడుఁ
గనుంగవ కాటుక పేటుగత్తెఁ జొక్కుల
మకరీవిలాసము గసురొప్పెడువ న్వారిఁ బాచు
కొని సో, చలి కయిసేయకమ్మ యని చేడియ
యొక్కతె విత్పు తెచ్చెలిన్.
పారి. ౩. ౧౨.

౨. తొలఁగు, స్థానభ్రంశము నొందు.

క. క్రేఁటుపడు వాఁడుఁ బిడికిటఁ, బోటుగొనం
గిటి పట్టి పొరి ప్రాణంబుల్, పేటెత్తి
నెత్తి మృతి క్రొప్పా టొక్కఁడ చాల నేలఁ
బడసైచి పడిన్. భా. రా. యు. ౭౨౯.

సీ. అప్పుడు చిట్టు ముట్టాడు కోరికలను దమ
కంబుచే నైన కత్తరములఁ, బేటెత్తి విలు
కడఁ జెదఁబాయు నిగ్గుల నొక్కింత
సుట్టూఁక లూఁగఁ దారి. విప్ర. ౩. ౭౫.

౩. తిగ్గు, క్షీణించు.

మ. . పేటెత్తిన లజ్జ సంప్రఘటకంబుల్
ప్రౌఢయ . మనుచ. ౨. ౩౯.

౪. అతిశయించు.

క. పా టెరుఁగని పతిక్రోలుపును, గూటంబున
కెలుఁగపడని కోమలి రతియుక్, పేటెత్తఁ
జేయు చెలిమియు, సేటికి నెదు రీఁదినటు
లెన్నఁగ సుమతీ. సు. క. ౭౯.

పేరేఁగు. అ. క్రి. (పేటు¹ + ఏఁగు.) చెలరేఁగు, విజృంభించు.

(వ్యవ.) ఆ యూరిలో దొంగలు మిక్కిలి
పేరేఁగి యున్నారు.

(వ్యవ.) భయభక్తులు లేక వాఁడు పేరేఁగి
పోవుచున్నారు.

పేడ. సం. వి. అ. స్త్రీ. మంజూష, పెద్దపెట్టె. (వాచ.)

పేడి. వి. (సం. షండః. త. పేడి.) నపుంసకుఁడు, మందుఁడు.

ఆ. ... సంధ్య సగ్గలి వాదటఁ, గూడఁగొని
యతఁడు పేడిఁ గాంచు.
మార్క. ౩. ౨౪౧.

క. వనఁ బేడికి దారక్రియయును కైవిటికి
మధురగీతియును బధిరు కత్యనుపమ రూప
దర్శనమును జేయుటఁ బోలుఁ గృష్ణుఁ
బూజించుటలఁ. భార. సభా. ౨. ౧౪.

క. చనుదెంచి పేడితనమును, వనితారూపంబు
నమర వాసవసుతుఁడు ...
భార. ౧. ౨౨౯.

పేడు = పేటు¹. వి. (ప్రా. పేండం.) దార్వాదుల, సన్న చెక్క.

సీ. ...పే దన నూత్న దారుభేద. గీ. మగుడు ..
ఆం. భా. ౨. ౩౭.

జ: పేడెత్తు.

పేడ(డియ). కళ. గడ్డము మీసము లేనివాఁడు, లేనిది.

ఉదా: పేడెమూతి, మొ. (శ. ర., చి. ని., ప్రా.)

పేడెత్తు = పేరెత్తు. అ. క్రి. (పేడు + ఎత్తు.) ౧. చీటలువాఱు, పగులు.

సీ. ఘుమ్మ సుగంధంబు తోమ్మ పైపై వలంది యది
వేఁగఁ బేడెత్త నలుకఁ జెందు.
పార్వ. ౪. ౧౫౬.

మ. .. ముజ్జగముల్ తల్లడమంద బ్రహ్మ
దలఁకెఁ బ్రాంతంబు పేడెత్తఁగన్.
మైరా. ౩. ౯౨.

౨. తొలఁగు, స్వస్థానమునుండి చలించు.

క. వాడింపుంబోటరిపై, పేడెత్తక పొంగిని
గాచబెబ్బులితోఁ బోరాడును ...
అప్ప. రా. యు. ౧౧౧.

౩. పోవు, వలించు.

శా. .. దిక్కుంభావళకాధిక్యయుత్, శ్రీశం
బొందిరి స్వాధికారగరిమల్ పేడెత్త నం
చాత్మలోన్. కాశీ. ౧. ౧౨౫.

స. క్రి. వీడు, వదలు.

గీ. మున్ను మాకు సహాయుఁడై యున్నవాఁడు,
మించుమదమందు నేఁ డాశ్రయించ కుండు,
నితఁడు మముఁ బాడఁ బాల్చి పేడెత్తఁ
డీతఁ, డెంతవాఁ డని చింతిల్లి రింత లాత్మ
రామా. ౨. ౧౨౫.

పేణి. (వి (సం. ఫేనికా. శ పేణీ.) భక్ష్యవిశేషము.

క. .. అంగరోల్లెలు మణుఁగుబువ్వలుం
బేణిలు నీరుకత్తిగెలు .. ఆదిగాఁ గల
భక్ష్యంబులు (హంస. ౧. ౧౦౫.)

వ. .. మణుఁగుఁబువ్వలు పేణీ లాబ్బట్లు ...
ప్రబంధ. ౧౧౨.

పేత్వము. సం. వి. అ. న. ౧. అమృతము, ౨. ఘృతము, ౩. తప్తమైన భూభాగము, కాలిననేల. పుం. పొట్టేలు, మేషము, (వై. వి.)

పేద. విణ. (సం. భీత. త. పేదై.) ౧. పిఱికి, భీరువు.

క. పేదమున సగుట ధర్మువుగాను వరేంద్రునకు
జగము గావం బ్రోవంగాదె
భార. శాం. ౧. ౯౧.

గీ. హంసడిభకులు లోనుగా సఖిలధరణిఁ,
బెరుగుకింటకకోటిచేఁ బేదలైన, నగపతుల
కత్తిరిపటములు చిరుగకుండ, గెరవుతో సుద్ధ
రించినవేల్పు శౌరి. ఉ. హరి. ౪. ౨.

౨. అశక్తుడు, అసమర్థము.

వ. ... ఇ ప్పేదగుబ్బలింబు లతిదూరం బెట్లు
పోవనోపు. భార. అర. ౨. ౧౩౨.

వ. అస్త్రం బస్త్రవ్యస్తంబు లుదయం బనర్ఘ్యాద
యంబు క్రొంతం బకించనంబు గంధమాద
నంబు పేద. కాశీ. ౧. ౧౦౦.

౩. దరిద్రుఁడు, బీదవాఁడు.

క. పేదలకును సాధులకును, వేదములకుఁ
బాపములకు వేయేల సమస్తాదిత్యులకును
దండము, కాద బ్రదుకఁ జేయు రాజా
గావింపంగన్. భార. శాం. ౧. ౬౩.

క. పేద విధానము గన్నట్లు ...
కు. సం. ౩. ౩౨౩.

ఆ. పేద యైన ధనదుపెన్నుద్దియై చను,
దాయమునకు వచ్చు మల్ప మైన.
విక్ర. ౨. ౧౮౧.

౪. సౌమ్యుఁడు, అనుద్ధతుఁడు.

క. ఈపాముఁ జంపఁ బ్రదుకుమె, నాపుత్రుఁడు
విడువు మర్జునక నావుడు వాఁ,డీపేదమాట
లెల్లను గోపవివశుఁడైనవాఁడు గొలుపవు
ముగ్ధా. భార. అను. ౧. ౧౧.

గీ. ఒత్తుకొనివచ్చు కటికుచోద్వృత్తిఁ జూచి,
తరుణి తనుమధ్య మెచటికో తలఁగిపోయె,
నుండదేనియుఁ గనబడకున్నె యహహ,
యుద్ధతులమధ్యమునఁ బేద యుండఁ దరమె.
కవిక. ౩. ౨౭.

౫. అల్పము, సన్ననిది.

క. గురుకుచవహనభరమ్మునఁ, బొరిఁబొరిఁ బేద
యవు నడిగి పోఁబోయినతద్భరవహనమునకు
భరపడు, కరిణిం జఘనంబు సతికి ఘనమై
యమరున్. కు. సం. ౩. ౨౬౨.

సీ. కుచకుంభయుగళి ప్రేంగువఁ దొట్రుపడి పేద
కాఁదీఁగ జవజవఁ గంపమొంద.
కాశీ. ౫. ౧౧౬.

లో: పేదకోపము పెదవులచేటు.

ఆ. పేదకోప మొందఁ బెదవులచేటుగా, కడికి
యేమిచేయనోపు నన్ను ... కళా. ౭. ౩౦.

చెవిపేద = వినుటయందు దరిద్రుఁడు; చాడీ
లకుఁ జెవి యొగ్గువాఁడు.

వ. అవశ్యంబు రాజులు చెవిపేద లని పలికి ...
కేం. పంచ. ౧. ౫౩౫.

పేదసాదులు = పేదలుసాధువులు.

(పేదసాదలు. వా.)

చ. మనపురియేలు నాతనికుమారిక సజ్జనురాలు
దానికే, రనమతి పేదసాదులకు నారసి
యన్నము పెట్టుచుండు.
భోజరా. ౫. ౨౬౩.

జ. పేదగిలు, పేదతనము, పేదరాలు, పేదఱు
పేదఱికము, పేదఱిమి, పేదపడు, పేద
వాఁడు.

పేదగిలు. అ. క్రి. (√పేద.) కృశించు, చిక్కు.

ఉ. కానునుం, బేద యనంగ దేహమును
బేదగిలం దుది నింక నీమనః,ఖేదము మాను
మమ్మ రసా. ౩. ౨౬.

పేదతనము. వి. (పేద + తనము) ౧. దారి
ద్ర్యము, సన్నఁదనము.

గీ. ఆపతివ్రత పెనిమిటి ననుసరించి, కులభమున
నిర్వ్యాజేర్గుర సుతులఁ గనియెఁ, బేదతనమునకే
కాద పెక్కురైన, బిడ్డల నోసంగు విధి
యెంత దొడ్డతనము. కుచేల. ౧. ౩౧.

క. గడుసువలిగబ్బిగుబ్బల, బెడిదపు భారమున
జడిసి పేదతనముతో, వడఁకెడి నీ నడుమున
కీ,య్యెడ గర్భసమృద్ధి యభయమిచ్చెఁ గద
చెలీ! ఉ. రా. ౭. ౧౭౩.

౨. పిఱికితనము, భయము.

ఉ. భయ మేఁటికి లబ్ధకలార యాత్మకున్,
పేదతనంబు మేలె మఱి మృత్యువు డాఁగడి
చోట లేదొకో. కుకు. ౪. ౧౦౫.

పేదరాలు. విశే. స్త్రీ. (పేద + ఆలు.) దరిద్రురాలు.

గీ. పేదరా లవఁగ దరిద్ర కెలయు ..
ఆం. భా. ౭. ౧౦౭.

ఉ. అక్కడ పేదరాలి గృహమందున .
భోజరా. ౪. ౧౮౭.

పేదరాలు పెద్దమ్మ = బీదయవ్వ.

క. ఆ రూఢి యశోద యనం, బేరుపడిన పేద
రాల పెద్దమగృహముం, జేరం జని యా
యవ్వయు, రా ర మ్మని ప్రియ మెలర్పఁ
బ్రముదితుఁ డగుచున్. శుక. ౨. ౨౩.

(పేదరాసి పెద్దమ్మ యని వాడుక.)

పేదఱపు. వి. (పేద + అఱపు.) దరిద్రపుమాట, దీనాలాపము.

ఉదా: సంపదకలవారు పేదఱపు లఱచు
చుందురు.

గీ. . తాన,యాకొఁ బలుమాఱుఁ జేరి పేద
ఱపు లఱచి,యును మనోజవికారవర్తనలు
సలిపె రాఘవ ౪. ౬.

పేదఱికము. వి. (పేద + ఱికము.) ౧. దారిద్ర్యము, బీదతనము.

క. ఒడమి గల వసెఁగు నినను, బుడమింగలవార
లెల్ల భూషింతురు శ్రీ,పెడఁబాసిన దూషిం
తురు, కడుఁ బేదఱికంబుకంటెఁ గష్టము
కలదే. విక్ర. ౭ ౧౪౬.

సీ. సెటి పేదవాని పేదఱికంబు వోవుచే ద్రవ్య
ప్రభావకీర్తనములవలన. సీతారా. ౧. ౯౪.

౨. అసమర్థత, చేతఁగానితనము.

ఉ. పేఁదుఱుగొన్న మానవుని పేముఱు గంటియు
బిటుగాల్చియుఁ, గాఁదియు నీటఁ ద్రొక్కి—

యుఁ మున్నొక్కని తీర్పఁగడంగుపెజ్జాన,
కోఁదగ నిన్నిచందముల నీకని దీర్చుటకై
పెనంగితివి, పేదఱికంబు గట్టుకొని బెట్టుగఁ
జిక్కితి నేమి సేయుదున్.
నృసిం. ౫. ౧౭.

(ఇట్స్వచతుర్థపాదమున ప్రాసము నిరనుస్వారము.)

౩. సూక్ష్మత్వము, సన్నఁదనము.

గీ. అధిక దౌహృదయసంపద వాసికెక్క,గంధ
వడిమికిఁ బేదఱికంబు మానెఁ,దలఁప
నట్టిద యుట్టివారలకునైన, లేమికాపుర
ముండునే భూమిలోన. వరాహ. ౩. ౯.

పేదఱిమి(ర్మి). వి. (పేద + ఱిమి) ౧. పిఱికితనము, నిరుత్సాహ.

గీ. తగునె యర్జున యీపెంటితనము నీకు,
దండిపై తెమ్ము మనసు పేదఱిమి విడిచి.
భార భీష్మ. ౧. ౧౯౭.

౨. దారిద్ర్యము, లేమి

క. ఆదినముల న ప్పురిలో, పేదవిడుండైన
విప్రుఁడు మిగులన్, పేదఱిమి నొగిలి ధన
,౦,పాద మతి భద్రకాళిపాలికిఁ జనియెన్.
ద్వా ౧. ౪౪.

సీ. బహుధనధాన్యసంపదలసొంపు వహించి
పేదఱ్మికిని కొమ్మ పట్టువాఁడు
విక్ర. ౫. ౧౨౪.

సీ. కమ్మఁబువ్వులుఁ బూఁత కెలలోపలకు లేక
పేదఱ్మికతమునఁ బెండ్లిలేక
నా పంచ. ౫ ౩౫.

(శ. ర., పా. పేర్మి ముద్రి. పా)

పేదవడు. అ క్రి. (పేద + పడు.) ౧. దారిద్ర్యమునొందు, బీదయగు.

గీ. చెల్లియుండియు స్వైరణసేయ నతఁడుఁ, పేద
వడియును నర్థికిఁ బ్రియముతోడఁ, దనకుఁ

గలభంగి నిచ్చవతండుఁ బుణ్యపురుషు
లని చెప్పి రార్యులు గురువరేణ్య.
భార. ఉద్యో. ౨. ౮౨.

గీ. ఒకబ్రాహ్మణుండు, ధనికుఁ డటు
తొల్లి యవిలంఘ్యదైవ ఘటనఁ, జిన్నవై
పుత్రు లుండంగఁ బేదపడియె.
కేయూర. 3 303.

౨. చిక్కు, కృశించు.

గీ. పదివేలగజములబలమున విలసిల్లు వనిల
సుతుండు గాఁడవిలోనఁ, గ్రుమ్మరి కాయ
లుఁగూరలుఁదిని పేదపడినఁ జూచి .
భార. అర. ౧. ౨౧౫.

3. సన్నగిల్లు.

గీ. తాఁ గృశత్వము నొంది సౌందర్యమునకుఁ,
బూర్ణభావంబు గొల్పెడు పుండరీక,నయన
మధ్యంబు పక్వజ్జనంబు పొగడెఁ, బరమపద
పోమకులు పేదివడియుఁ దిగరె.
కవిక ౬. ౧౮౬.

సా' పులి పేదపడినఁ బనులవాండ్రె యొక్కు
డుదురు

గీ. అకట మోమోట లేక తా రంత చేసి,
బ్రదికిపోయిరి పులి పేదపడినఁ బనుల,వాండ్రె
యొక్కుడి రనుకత వచ్చె
ఉ హరి. ౪ ౧౦౨ (వీరేశ. ౪ ౮ పా.)

పేదవాఁడు. విశే. (పేద+వాఁడు.) దరిద్రుఁడు,
బీదవాఁడు

సీ. నెతి పేదవాని పేదతనంబు వోవునే ద్రవ్య
ప్రభావకీర్తనమువలన. సీతారా. ౧. ౯౪.

పేను¹. వి. (క. పేను త. పేన్. బ పేలు) తల
యందు జనియించెడు స్వేదజవిశేషము,
యూకము.

గీ. శిరమునపైఁ బేనుఁ బొడగన్నఁ జేరఁబోయి,
హింససేయకు మని చేతికిచ్చెఁ దిగిచి ... ,
వైజ. ౨. ౧౫౮.

సీ. .. పే నమంగ. గీ. నలరు యూకాఖ్య ..
ఆం. భా. ౨. ౭౭.

గీ. వెఱలఁ గలిగినపేల నన్నింటిఁ దిగిచె.
పాండు. 3. 30.

పేను² = పేఁడు. స. క్రి. దారము మొ. కలిపి
పురియొక్కించి యేకముచేయు, పెనవెట్టు, కలి
పెట్టు.

ద్వి. బెడిదంబు గాఁగ ముప్పిరిఁ బేనినట్టు,లారు
నీలచ్ఛాయ సమర .
రం. రా. ఉ. ౧౧౭. పా. ౧౪. పం.

క. ఏనిద్రఁ జెందునంతకుఁ,దా నొల్లదు నిద్రఁ
దాల్పఁ దా నప్పుడు నా,మేను తనమేని
తోడం, బేనికొనుం దెలివ కూర్మి పెం పే
లడుగఁగన్. కేయూ. ౨. ౫3

పేన్నీళ్లు. వి. బ (పేఁడ + నీళ్లు.) కలయంపి
చల్లుటకై పేఁడ కలిపిననీళ్లు.

సీ ఆస్థానమందు విద్యావంతులను గని బ్రొక్కు
కుండెడుశుద్ధమూర్ఖజనుల, తటుకున గ్రామ
ప్రదక్షిణం బొనరించి నిల్చినచోటఁ బేన్నీళ్లు
చల్లి. వేణు ౪. ౧౯. (క. ర పా.)

పేపర. వి పక్షి విశేషము (శ ర, ద్రా.)

పేము = ప్రేము. వి. దే. ఒకజాతి బెత్తము,
వేత్రభేదము

సీ బెత్తమం చనఁగను వేత్ర మలరుఁ,
బే మటంచనఁగఁ దద్భేదంబు విలసిల్లు .
ఆం. భా. ౨. ౬౨.

చ. . గ్రామ్యతరుణీతతి డించినపేఁపగంపలం,
దలి మగుచున్న చెంగలువదండలకా ..
అము ౭. ౩౫.

జ : పేముబొద్దు.

*పేముబొద్దు. వి. (√పేము.) గోడ అంచుల యందు పేమువలె నేర్పఱచెడు బొద్దు, కుడ్యాలంకార విశేషము. (శ. ర.)

పేయ = పెయ్య. వి. చూడు.

చ. నందిపోతులును దారును పేయలు
సమ్మదంబునన్, గలిసి రమించు ధేనువులఁ
గాంచిరి . కు సం. ౬. ౭౦౩.

ద్వి. ధీయుత వినవయ్య దేవరదాసిఁ, బేయఁ
బాకము చేసి పెట్టవే యనిన ...
బ. పు. ౭. ౨౨౧. పా. ౩౫౮ పం.

పేయము. సం. విణ. (అ ఆ. అ) ౧. త్రాఁగ దగినది. ౨. రుచిగలది

వి. అ. న ౧. నీళ్లు ౨ పాలు. ౩. గంజి, జావ లోనగు పానీయము. (ఇది అష్ట విధాన్నములలో నొకటి) వి. ఆ. స్త్రీ. ౧. సిక్థయుక్త పేయద్రవ్యము, మెతుకులు కలిపి పుచ్చుకొనెడి పానీయము ౨. త్రాణ, కాఁపుడుగంజి. ౩. అచ్ఛమండము, స్వచ్ఛమైన మీఁగడ.

పేయువు. సం. వి. ఉ. పుం. ౧ సముద్రము. ౨. అగ్ని. ౩. సూర్యుఁడు. (ఆ. ని.)

పేయూషము. సం. వి. అ. పుం., న. ౧. అమృతము. ౨. నవఘృతము, క్రొత్తనెయ్యి. ౩. ఈనిన యేడురాత్రులలోని పాలు, ముఱ్ఱుపాలు, జున్నుపాలు.

పేర. సం. వి. ఆ. స్త్రీ. ౧. వాద్యభేదము. ౨. భూమి. (వై. ని.)

పేరఁటము. వి. ౧. వివాహాది శుభకార్యములలో సువాసినులు నడపు మంగళకృత్యమునకుఁ బిలుచు పిలుపు.

ఉ. పెండ్లి నృపాలునింట నని పేరఁటముల్
ప్రియ మొప్పఁ జెప్ప నిండ్లిండ్లకు శోభ
నాత్మకలు హేమపుఁబాత్రలఁ గొంచుఁ
బెద్దపూఁబోండ్లు చరించిరి .
కళా. ౭. ౫౯.

ఉ. ఎల్లియు సోఁకుటొజ్జ యతఁ డేపునఁ
జేయును గూఁతుపెండ్లి యంచల్లన పైఁడి
పళ్లెరములందును గందముఁ బూలు పచ్చఁ
బ్రాల్, పెల్లుగ నించి పొల్తుకలు పేరఁట
మున్ తగఁ జెప్పె వీటిలో, నల్లదెఁ
ద్రిమ్మరం దొణఁగి రింపుగ వాయిదముల్
చెలంగఁగన్. యయా. ౪. ౭౩.

౨. వివాహాది శుభకార్యములయందు ముత్తైదువలు వచ్చి చేయు మంగళకృత్యము.

సీ. కైసేసి శచి లోనుగాఁగల దేవపురంధ్రివర్గ
ములు పేరఁటము సేయ.
హరి. ఉ. ౧. ౨౪౨.

క. మారారిద్రోహు నింటికిఁ, బేరంటమువచ్చి
తనుచుఁ బిలుచను గోపన్, వైరమున
నదితిముక్కును భారతి నాసికయు వీర
భద్రుఁడు రుద్రా. శివ. సా. ౩౦౯.

(పేరంటమువచ్చు = పేరంటమునకు వచ్చు అని భావము)

౩. చిరంటీత్వము, ఐదువతనము.

సీ. . చిరంటీత్వ మెసఁగుఁ బేరంట మనఁగ
ఆం. భా. ౨ ౧౦౬.

పిలువని పేరంటము = అనాహూతముగా, అప్రార్థితముగా

చ. పొలయలుకాని యున్న పువుఁబోణులు
ఖండితనాయికాలలామలు మదిరియ్యకోల్
వలయు మానిను లేఁటికి వచ్చెనమ్మ తాఁ,
బిలువని పేరఁటం బనుచు బెగ్గిలి బాధులఁగాఁగ

లింపఁగాఁ, బోలుపుగనందుఁ బెండ్లినడుపుల్
నడుపున్ వలినాలి తెమ్మెరల్.
విజ. వి. ౧. ౧౩.

సీ. సిగ్గుమాలి, పిలుపని పేరంటమలవుపై
నిందఱు నవ్వఁగాఁ బఱతెంచి
రుక్మా ౫ ౭౬.

జ. పేరఁటాలికూర, పేరఁటాలు.

పేరఁటాలికూర. వి. (√పేరఁటాలు.) ఒక దినుసుకూరాకు. (శ. ర.)

పేరఁటాలు. వి. స్త్రీ (పేరఁటము + ఆలు, బ. పేరఁటాండ్రు, పేరఁటాండ్రురు.) పేరంటమునకువచ్చు చిరంటి, ఐదువరాలు

గీ. రిక్కరాయఁడు దిమిదిమాలి రేవెలందిఁ, బెండ్లి
యగునని కడచను పేరఁటాలు, మొనసి
యొరనినీటి క్రమ్మంచు పసిఁడి,కుందయనఁ
బ్రొద్దు మున్నీటఁ గ్రుంకెనంత.
ఆచ్చ రా అయో. ౧౨

క. చెలరేఁగి రెండుతో యం,బుల పేరంటాండ్రు
చిత్తముల నెంతయు నే,ద్కాలుబిాఁ జల్లు
లాడిరి, తలఁకక యభినవకుభాతశ్రవాతము
నన్. కళా. ౪. ౪౦

ద్వి. పేరఁటాండ్రు గోఁగిబాడు పెండ్లిపాటలకు,
శారికాకీరముల్ సందడిసేయు
రం. రా బాల ౪౮. పా. ౨౮. పం.

గీ. పేరఁటాండ్రగుఱు హస్తపంకేరుహములఁ,
బూఁచియెత్తిన కనకంపుఁ బూఁజెగుండ,
లున్నతస్తనములుగాఁగ నొప్పు మిగిలెఁ,
దరుణియును బోలె నృపగృహద్వారభూమి.
నైష. ౬. ౭౨.

౨. మృతచిరంటి, మరణించి సూక్ష్మరూపము నొందిన సువాసిని.

సీ. మృతచిరంటికి సాక్ష్య లెసఁగుఁ బేరంటాలు
బాఁగను . ఆం. సం. కూన. ౮.

ఉ. నిన్నటిరేయి నా యెదుట నిల్చెఁ బామ కల
లోన మాకు పేల్,పన్నెడు పేరఁటాల్
నిలిచి బాపఁడ రెడ్డికిఁ దెల్పరాద న
న్నెన్నడుఁదిన్నెఁ బెట్టి నుతియించుచుఁ
గొల్వ రటంచుఁబల్కె . శుక. ౨. ౮౮౧.

పేరఁబడు. అ. క్రి (పేరన్ + పడు,స్వార్థమున.) దట్టముగాఁ గూడు, సంఘీభవించు

క. కరిమదగంధమునకు మధు,కరములు పిండు
కొని ముసరి కటితటముల భ్రా,మరిమయ్యో
నగతటంబులఁ, బరువడి మొగులెఱిఁగి పేరఁ
బడినవిధమునన్. కు. సం. ౧. ౭౦.

పేరకమ్మ. వి. ఒకానొకనది

గీ. బెరసి వెన్నెల గాయంగఁ బేరకమ్మ, పులిన
తలముల నాయాయి కోలము లెఱిఁగి,తాల్పు
శస్త్రాస్త్రములు జారదంపతులకు, నసమ
బాణుండు తిరునాళ్ళు నన్నివాళ్ళ .
క్రీడా. ౨౧౩.

పేరగు అ. క్రి (పేరు¹ + అగు.) ప్రసిద్ధికెక్కు, విఖ్యాతమగు, గొప్పదగు.

గీ. మఱియుఁ బేరగు తులువల నఱుముసేసి.
నీలా. ౧. ౩.

రగడ. పేరైనమార త్తుపింగాణిగిన్నియలు .
హంస. ౩. ౩౫౬.

ఉ. . కడుఁ బేరగునట్టి తపంబుసేసి యుద్దాము
విభూతి నింకటిపదంబు భజించెద .
హరి. ఉ. ౪. ౪.

పేరజము. సం. వి. అ. న. = పేరోజము.

పేరడఁగించు = పేరడఁచు. స. క్రి. (√పేరడఁగు.) సంహరించు, చంపు.

ఉ. కారణమానుషత్వమునఁ గంసుఁడు లోనుగ
దుష్టదైత్యులం, బేరడఁగించుపొంటె నిటు

పృథ్వీజనించినవాని పాదిపం,బెరహాదాఘుఁగా
నెఱఁగి హరి. ఉ. ౧. ౪౦.

పేరడఁగు. అ. క్రి. (పేరు¹ + అడఁగు) రూపఱు, నశించు.

(చూ. పేరడఁగించు, పేడఁచు)

౯ **పేరడఁచు = పేరడఁగించు.** (√ పేరడఁగు)

గీ. వసుధలోపల నిరువురు వాసుదేవు, లున్నఁ
దదఁబాటుగాద యే నొక్కరుఁడన, పేరు
నెల్లింతు నని వీనిఁ బేరడంతు, మెచ్చి
భూపాలు రెల్లను బిచ్చలింప.
హరి. ఉ. ౭. ౯౩.

పేరడవి. వి. (పేరు¹ + అడవి) అరణ్యాని, మహారణ్యము.

చ. కోమలభాస్కరుం డనం,బడు వతఁ
డొక్కనాఁడు తనబాలసఖుండును దానుఁ
గూడి పేరడవిఁ జరించుచో ...
భోజరా. ౫. ౨౧౨.

క. పేరడవిలోన రాఁగా, నీరజహితుఁ డస్త
మించె నెటి సఖిలాశా,పూరితమై తమ
మెచ్చెను విక్ర. ౫. ౧౩౫.

సీ. . పేరడవి నాఁగను నరణ్యాని చెలఁగు.
ఆం. భా. ౨. ౩౪.

పేరణము¹ = పేరణి¹. వి. భాండోపరినృత్యము, నాట్యభేదము.

గీ. ఒండుపనులకు నాకు నెలవు లేకునికిఁ జేసి,
యభ్యసించితి శైశవమాదిగాఁగ, దండ
లాసకవిధమును గుండలియును, బ్రెక్క
ణంబు గొఱఁగును పేరణంబు.
భార. విరా. ౧. ౨౪౦.

సీ. పడఁకు పన్నగరాజు పడగలమీఁద సర్పం
సహకాంత పేరణము సూప ...
ఉ. హరి. ౪. ౨౧౮.

క. తాటించెఁ బేరణము నా,స్ఫోటించెఁ గిరీటి
వక్షము వృషాంకుఁడు . .
హర. ౩. ౭౭.

పేరణము² = పేరణి². వి. ౧. కవచము.

సీ. . పేరణ మనఁగను బేరణియన, మైమఱు
వనఁగను కవచంబు శోభిలు .
ఆం. భా. ౨. ౨౦౪.

౨. ఆవికె.

క. కారణములేని నగవును, బేరణమునులేనిలేవు
పృథివిస్థలిలోఁ, బూరణములేని బూరెయు,
వీరణములులేని పెండ్లి వృథరా సుమతీ.
సు. శ. ౩౭.

పేరణి¹ = పేరణము¹, పేరిణి, పెరవణి.
వి. (సం. పేరిణీ. క. పేరణి) నాట్యవిశేషము, భాండోపరినృత్యము.

సీ. నాట్య భేదంబుల నామము లెన్నఁగ నొక్కణి
గుజరాతి పేరణి లనంగ.
ఆం. భా. ౧. ౧౩౦.

ఉ. పేరణి దండలాస్యమును బెక్కణి కుండలి
నాఁ జతుర్విధో,దారములైన నాట్యముల ...
పాణ్డు. ౩. ౫౧.

లయగ్రాహి. చారుపద నూపురము లారభటి
మీఱ మణిహారములు చన్గవలఁ దూరవిల
సేలా,యశ్వరముల నచ్చరలు పేరణి
నటింప ... ఉ. రా. ౨. ౧౧౫.

ద్వి. కాదలేక పేరణి గోపఁ జంద్రరేఖ . .
వరుస నటించిరి వన్నెమీఱఁగను . .
రఘునాథా. ౭. పా.

పేరణి² = పేరణము². వి. ౧. కవచము.
౨. అంగీ, మోఁగాళ్లదాఁక వ్రేలాడు చొక్కా.

మ. తల విద్దాతగటీలు పేరణులు పైదట్లుగా
రుమీ మారకత్తులు జోళ్లుం బదనించినట్టి
కరహేతుల్ తక్కా గుల్కాంగ

రా. వి. ౨. ౫౪.

విణ. సాంద్రము, దట్టము

ఉ. పౌరుల సాధువాదములు బాంధవకోటి
ప్రమోదభావముల్, వార పధూవిధూవక
జనంబుల నాగరకంపుమాటలుం, భేరిణియై
దిగంతములఁ దిక్కటిలంగ

భోజరా ౪ ౭౭

పేరణి. సం ః ఇ ఈ. స్త్రీ. నృత్య విశేషము (విల్యమ్సు)

పేరము = పేరెము. వి. (సం ప్రేంఖా) రేచితము, గుఱ్ఱము మున్నగువాని గతివిశేషము.

గీ. శంకరుఁడు నందిపై నెక్కి హుంకరించి,
యతిశయార్భటిఁ, గవ్వన సార్చి పేర్చి,
చౌకళింపులు దుమికించి చక్రగతులఁ,దరిమి
పేరంబు దోలుచు నరిగె నలికి.

అని. ౪. ౪౭.

జ: పేరములువాఱు.

పేరములువాఱు = పేరెములువాఱు.

అ. క్రి. (√పేరమ.) పరుగెత్తు, ధావనవిశేషముచేయు.

సీ. కలరవంబుల రకంబులు పికంబులు గేర
రమణఁ గీరములు పేరములువాఱె.

భద్రాపరిణయము. ౧. ఆ.

వ. . గోవిందునిసేవకులు చారఁగూడక
పేరములువాఱిచారి తుపాకులు సంధించిన
మేనులు వంచి బొంకించి నాగదత్తుండు
తనబలంబుల నెచ్చరించి ...

ప్రబంధ ౩౭౭.

పేరాముట్టె. వి. ఒకజాతిమొక్క.

సీ. చేతి,బీఱ పేరాముట్టె పీఁచర ములు
గొలిమిడి చేదుపొట్ల యుమ్మెత్త తిప్ప,
తీఁగె

హంస. ౪. ౧౦. (కొత్తప్రతి. పా.)

పేరాముదిము. వి. (పేరు¹ + ఆముదము) ౧. రక్తైరండము. శ్రీ. (శ ర.) ౨. రక్తైరండతైలము. (శ ర.)

బ. పేరాముదాలు = పెద్దాముదపు గింజలు.

(తదితరమైనజాతి చిట్టిఆముదము శ ర)

పేరాయఁడు వి ఒకానొకజాతి కొండదొర. (బ. పేరాయులు.)

రగడ కొండలగ్గలఁరకుగొనని పేరాయలును
దండిపసమర్గభేదకులైన కోయలును.

పి. శకుం ౩. ౨౨౫.

పేరాలము. సం. వి. అ. పుం. పేతధూమలము, పసుపు పొగరంగు కలిపినరంగు. (వై. ని.)

పేరిణి = పేరణి¹. వి. నాట్యవిశేషము, భాండోపరి నృత్యము.

క. చెలి తకతోం తకతోంత, త్తళంగతోం ధక్త
తోం దదధిగిణతోమం, చలవోక దీఁకొఁ
బేటీణి, వెలయించుచుఁ జూచువారు విస్మయ
మందన్. దశా. ౭. ౨౯౧.

ద్వి. కోలాటమును బాత్రగొండ్లి పేరిణియుఁ,
గేళిక లోకలై లీల నటింప.

బస. పు. ౧. ౧౨. పా. ౫౨౯. పం.

సీ. చేల యురు మురువులీలఁ బేరిణి వగఁ బద
ఘాతమున కద్ది మెంచవఁజేసి.

ప్రబంధ. ౧౦౯.

పేరిమికాఁడు. విణ. [(√పేర్మి(రిమి¹)] గొప్పవాఁడు, ఘనుఁడు.

క. ఎనలేనిగొనబుకాఁ   డా, పెనుమినుకుం
జగములఁ బొగడుపేరిమికాఁడా ...
అచ్చ. రా. సుం. ౧౭౧.

(శ. ర. పా. పేరిమివాఁడా. ముద్రి.)

పేరీఁడు. వి. (పేరు¹+ఈఁడు².) ఖర్జూరము. †. (శ. ర.)

పేరు¹. అ. క్రి. (క. త. పేర్.) ౧. అతిశయించు, మించు.

ఉ. ఆ రమణీలలామ హృదయంబున నాదట
లంతకంతకుం, బేరఁగ నింపు సంతసముఁ
బెంపు వహింపఁగ   కేయూర. ౪. ౫

చ. బెడిదపుఁగొండ పెన్నెసకలఁ బేరిన వేదనఁబాప
గాముణుల్, వడి బెడిపోవు వేళ విడువంబడి
శోషితజీవనంబులై.   చంద్రా. ౨. ౨౧

ఉ.   వాఁడు ప్రాణముల నిల్చినఁ బాలిటఁ
దెచ్చి వెజ్జులం, బెట్టిగుణంబు చేసి మదిఁ
బేరిన కొంజిలి దీఱ వానికేఁ, బట్టముగట్టి
సారంగ. ౩. ౨౨౭.

౨ సాంద్రమగు, దట్టమగు.

ఉ. .. సర్వజంతుసంచారవిహీనమై రవి
నిశాకరదీప్తులు లేక చీకటుల్, పేరినయొక్క
చోటు గని పెద్దియు విస్మయమంది
యందిటుసన్.   హరి ఉ ౧౨ ౧౯౭

ఉ. పేరినఘోరవెంద్రుకిలు తీఁటలువాఱన
దీర్ఘకాయముల్ గల్గిన బ్రహ్మరాక్ష
సుండు   దశకు. ౧౦ ౬౪.

చ. .. తమంబున బేర దిక్కులన్.
ఉ. రా. ౫. ౨౩౯.

౩. ఘనీభవించు, గడ్డకట్టు, తోడుకొను.

గీ. సాగరమునీరు పేరుట శైలకులము, తెరవు
లిచ్చుట .   ఉ. హరి. ౨ ౫౬.

ద్వి. వడి వధ్యశిలలపై వడిసి యుంతంద, ముడువు
లై పేరినమనుజరక్తములు.
ద్వి. హరిశ్చ. ౧౬౩౪.

సీ. పేరి పక్వంబైన పెరుఁ గుండఁ గవ్వంబు
పులిచల్లలో నుంచి చిలుకఁబోవు.
శుక. ౨. ౫౬౧.

విణ. ౧. పెద్దది, గొప్పది.

క. . వరము గోరు పమాగోత్తమ నీ, వనిత
శుకంబు మహీజం, బునకుం బేరలమి వేఁడ
భూపవరేణ్యా   భార. అను ౧ ౭౫౪.

క. ధారుణిఁ బడియొడువు లిభాం, కారధ్వానం
బుచేయఁగా వినుచు నమో, నారాయణాయని
ముని, పేరలుఁగున నుగ్గడించె భీతాత్ముఁడై.
వరాహ. ౪. ౭౧.

౨. శ్రేష్ఠము, మంచిది.

సీ. వలపార   నను జూచి   కిలకిలనవ్వఁ
బేరైనముత్యాలపేరు వికు.
గవిక ౫. ౧౪౨,

౩ వృద్ధము, ముసలిది.

మ   డెందంబున   రాజనం, దను
చాపస్వరయ వేఁడి పేరలుఁగు నిద్రన్ మేను
తూఁగాడెను   విక్ర ౩ ౯౪.

క్రి విణ. అత్యంతము, మిక్కిలి

గీ   నసలఁ బే రసఁగ పవనములు నమేను
రణోవృష్టి బూది చలువ
ఆము. ౫. ౧౪౩.

వి. జౌ (క పెసర్ త. మ పేర్) ౧.
నామము, నామధేయము

వ. . ఉంగిడి యదురుఁద్రొక్కి యనువానికి
నా పేరు చెప్పినం జాలు
భార. విరా. ౧. ౨౭౬.

క. విను తీర్థయాత్ర చని యేఁ, బవ నుత్తమంబైన
బదరికాశ్రమమున నొక్కనిఁ గాంచితిఁ
గృశగాత్రునిఁ, దమఁ దను పేరింటివానిఁ
దాపసవర్యుఁ. భార. శాం. ౩. ౧౫౫.

గీ. కామసంచారహరణ ప్రగల్భమైన, శాస్త్ర
మను పేరి యధికలోచనము కలిమి
నైష. ౧. ౪౬.

గీ. మధువుఁ గాంతలపుక్కిటిమధువుఁ జేర్చి,
యీర్ష్యఁ బఘనూపఁ బొగడపై నెలయ
దావి, విరిసెఁ బొల్లి టిదళిములు విరులు
జడిసె, దీన నగ్గల్పునకు నుబ్బి తేఁటులార్చె.
ఆము. ౫ ౧౩౦

(దీని యామ్రేడితరూపము పేర్వేరు.)

సీ. దాదులు పేర్వేర ధరణీపతులఁ జూపి
చెప్పంగఁ జూచుచుఁ జేతఁ బుష్పమాలిక
యొప్పు భార శాం ౧. ౨౯

(పేర్వేరన్ = పేరుపేరు వరుసను, ప్రత్యేక
నామములతో)

సీ. పేర్వేర బొమ్మల పెండ్లిండ్లు సేయుచు
నబలలతోడ వియ్యంబు లందు
భాగ ౧౦ పూ. ౧౬౭౯

౨. (పేరుగల మనుష్య దేవతాది) వ్యక్తి.

గీ. ఇంక నీయజ్ఞఫలము నీ కిచ్చువటి, పెద
లెవ్వ రీ వచ్చినపేళ్లయందు
కు సం. ౨ ౧౫౯

ఉ భారతికి గాదిలి మువ్వురతోల్పపేరు
నిత్యమ్ముగ నాయువీయుఁ తఁ గళా
ధ్యుఁడు. హరి పూ ౧ ౩.

వ కమ్మాసారి పేరు ౧ టికి చిర (మె)ట్టు
వరి వడ్డినగేలకు పుటి ౧ ట్టికి చి ౧౦ కొడ
మంగ్గలి పేరు౧ ట్టికి (దా కా. ౧౩౭౪)

౩. శబ్దము, మాట, సమాచారము.

ఉ. . . ఎయ్యెడలందుఁ జండికాయతము
పేరు లేక ఖిలమై చనఁ గూల్తురో ...
కళా. ౬. ౨౬.

క. మాపాలు పాకింతఁ గమఁగొని, తాపసుఁ
డట వలపుపేరు దైవ మెఱుంగుఁడ, కాప
మొనఁగ మకరులుగాఁ, గోపరసావేశ
రూఢుఁ గుటిలేతుఁడై. రాజ. వి. ౨. ౫౬.

౪. కీర్తి, ప్రతిష్ఠ.

క. ఉక్కటి సురపతికైనను, బ్రొక్కము
నృపధర్మ మూఁది మొనతలఁబడినన్,
మిక్కిలిపేరును నిట దివి నక్కజముగఁ
బెంపుఁ బడయనగుట నుపేంద్రా.
భార. ఉద్యో. ౩. ౩౭౦.

మ. సరోజభవుం డింద్రుఁడు లోనుగాఁ
గల మరుత్సంఘంబుతో సేఁగుదెంచె
భువిన్ బేర్కొలసంయమాగ్రతతి వచ్చెం
బేర్చు మోరంబునన్
హరి. పూ. ౧. ౧౧౧.

౫ రూపము, మిష, వ్యాజము.

క. గురుఁ దల్లిని దండ్రిని సోదరు నకారణము
ప్రల్లదముఁబల్కిన ముష్కరుచేత నూఱు
పణములు, ధరణిశుఁడు గొనుట నీతి దండువ
పేరం విజ్ఞా. ప్రా ౪౩

సీ. తలిరుజొంపము పేరఁ బులకాంకురము
లూనుఁ బువ్వులపేర లేనవ్వు నవ్వు.
శివిరా. ౫. ౩౪.

క ఆ చపలాక్షికిఁగా మన కీచకు లందఱను
రాత్రి గీటడఁగించె రహా, స్వోచితవిధమున
గంధర్వాచరణముపేర భీముఁ దతి భీమము
గాన్. భార. విరా. ౫. ౩౩౧.

చ. కలయఁగ మంచిలగ్న మిది గట్టిగఁ బే గడ
లెన్నియు జ్యోశ్యులో, తెలిపెద నంచు నోర్తుఁ జను

చేర వచ్చుని కూర్తు నెచ్చెలిం, బిలిచెద
నంచు నొర్తు నొకతె రిడి వారిటు లేఁగి
రంద ఱచ్చెలియలవెంటనే సగము వి గ్గరిగాన్
రమణీలలామకున్   విజ. వి. ౩. ౨౧౮.

౫. మాఱు, ప్రతి.

మ. ... విమలముక్తాదామమా .. ప్రమదా
రత్నము పేరుగా నెద నిమం బాటించి
ప్రార్థించెదన్.   వసు. ౪. ౧౦౦.

సీ. నావాడపతి పంపినయమూల్య కటకముల్
గర్గపేరుగఁ బదాగ్రములఁ బెనగ.
వసు. ౧. ౧౫.

౬. ఎడ, విషయము.

ఉ. .. ప్రభువుల్ ప్రజారాజసా,పేత్తు నొకప్పు
డాశ్రితులపైఁ సముచితగౌరవోన్నతుల్.
పారి. ౩. ౩౯.

శ్లో. .. ప్రాయశ్చలం గౌరవ మాశ్రితేషు.
సం. కు. స. ౩. ౧.

జ. పేరఁబడు, పేరగు, పేరడఁగించు, పేరడఁగు, పేరడఁచు, పేరడవి, పేరామూదము, పేరీఁడు, పేరుంగరము, పేరుకొను, పేరుక్రించు, పేరుగాంచు, పేరుడు, పేరుపడు, పేరుపెట్టు, పేరువాడు, పేరువాలు, పేరెక్కు, పేరైనవాఁడు, పేరొందు, పేరోలగము, పేర్కొను, పేర్కొను, పేర్కోలు, పేర్చు, పేర్పు, పేర్చిందువు, ప్రెబ్బొత్తి.

పేరు^{2}. వి. దండ, హారము.

సీ. పెండెఁదన్ను పునుకలనిడుపేరు లొండొంటిఁ
బోరిఁబోరిఁ దాఁకి బోరొప్పుచుండఁగ.
హర. ౫. ౧౭.

సీ. ఉత్తగా రిచ్చిన హరినుదర్శనపుఁ బేరువకు
మక్తైదువ వనటఁ బొందు.
హంస. ౩. ౫౦.

పేరుంగరము. వి. (పేరు^{1} + ఉంగరము.) పేరు చెక్కిన యుంగరము, ముద్రిక. (శ. ర.)

పేరుకొ(ర్కొ,గొ)ను. అ. క్రి. (పేరు^{1} + కొను, స్వార్థము.) ౧. అతిశయించు, ప్రవృద్ధమగు.

వ. పేరుకొను కోరికలు దారుకొన దాయమెదం
బొంగిన యంగంబుల . (పారి. ౨. ౫౨.)

౨. ఘనీభవించు, గడ్డగట్టు.

(వ్యవ.) నేయి పేరుకొనినది.

(వ్యవ.) నీరు పేరుకొని మంచుగడ్డ యగును.

౩. ఖ్యాతికెక్కు, ప్రసిద్ధినొందు.

గీ. అకట వీరవ్రతస్థుండవై జగమునఁ, బేరుకొన్న
వాఁడవు యదువీరుచేతఁ, గోలుపోయితి
నీపేర్మి గోముదక్కి, యెందుఁ జేరుదు రింక
నీ రేలుజనులు. (హరి. పూ. ౯. ౧౭౫.)

చ. మును ఘోషయాత్రను బడంపడి గోగ్ర
హణంబునందుఁ బేరుగొనిన నీకు ని ట్లనుట
క్రొవ్వులు దక్కుము పాలు నన్నియున్.
భార. ద్రో. ౫. ౯౯.

౪. పేరుపెట్టు, పేరేలు.

గీ. పేరుకొని చెప్పె శకుని గాంధారి కంత.
భార. ఆశ్ర. ౨. ౩౪.

సీ. పేర్కొని పలుమాఱుఁ బిలిచి రా యనుట
లేకున్న న య్యింటిలోఁ గన్న కూఁడి.
భార. అను. ౧. ౭౭.

స. క్రి. ౧. పేరుపెట్టి పిలుచు, పిలుచు.

గీ. పతుల నన్నలఁ దమ్ముల నాకుల హితులఁ,
బేరుకొని వారు కొందంగఁ ప్రేమమెండి,
సమపుసంకులు వినువారి మనసుఁ దేల్చఁ,
గురుకుమార నారీజనకోటి వచ్చె.
భార. స్త్రీ. ౧. ౯౮.

ఉ. అమితసహస్రసర్గవిశదాయువు నన్నుతుల
రెవ్వఁడొర్కొనా, విమలతపంబు గైకొనక
వృద్ధత నూఁదక బాలుఁగా నవజ్ఞ మిగుల
నిట్లు పేర్కొనియె పర్వపితామహుఁ డిబ్బ
గాదియున్, సమధికదీర్ఘజీవి యనుశబ్ద
పెట్టక పిల్వఁ దొన్నఁడో.
హరి. ఉ. ౯. ౧౦౪.

మ. కని సింహాంతకుతోడ హంసునికి సంగ్రా
మంబు హత్తించి తద్దనుజుం బేర్కొని
యిక్కడిక్కడ ధరదిగ్భంబు గ్రక్కింతు.
ఉ. హరి. ౪. ౨౫.

౨. స్తుతించు, పొగడు.

ఉ. కొంచెపు లేమి నేయుమిరు గాండివఘోషముఁ
బాంచజన్యభీమారవమున్ సహింప దివిజా
వళికిన్ వశమే విజయుచ్చరుల్, పేరుకొనంగ
నా ద్భుతకపిధ్వజమైనరథంబుతోడనుం,
బోరిరి ... భార. ద్రో. ౩. ౩౦.

ద్వి. రజనీచరేంద్రుండు రావణుండుండ,
నెంచ నాముని మీరు మిగులఁ బేర్కొంటి,
రి .. (రం. రా. ఉ. ౫. పా ౨౯. పం.)

౩. ఉచ్చరించు, పారాయణముచేయు.

చ. ఏలఁ డొకరుండు పేరుకొనఁగానికలంపు
మహీయత క్త్రఁడి, య్యల (ఆము. ౬. ౩.)

వ. వారికి సమర్పితంబయ్యె ననుచు న ద్దేవుని
సహస్రనామంబులు పేరుకొని.
ఉ. హరి. ౨. ౧౨౭.

సీ. పేర్కొన్నవారికిఁ బెంగటికల్పకశాఖ గను
తించువారికి గాఁడిమురభి.
చం. రా. ౧. ౪౧.

౪. వచించు, చెప్పు.

క. పేరు ప్రమాదవశంబునఁ, బేరుకొనుట కల్ల
- యారోగ్య ... హైమ. ౪. ౮౪.

సీ. శ్రీకాళహస్తిమహిమ శృంగారలావణ్యకథలు
పేర్కొను కారికాగణంబు.
నృసిం. ౧. ౫౨.

(స్తుతించు. అని. శ. ర.)

౫. తలపెట్టు, ప్రస్తావించు.

క. చుట్టములంటాటలాడరు, బెట్టుదఁరురు కాత
వారు పేర్కొన రితరుల్ లేమివంటి
దైన్యము కలదే. సుద. ౨. ౩౬.

౬. స్మరించు, తలఁచు.

మ. . మయూరుని సొమ్మిల్లి విడంబిఁ బ్రస్తు
తులఁ బేర్కొంచున్ వదస్పృద్ధికిన్.
మను. ౧. ౯.

పేరుగుచ్చు. స. క్రి. (పేరు + కుచ్చు.) ౧. పేరుపెట్టి పిలుచు.

ఆ. .. పిలుచ పేర్చ నారడిఁబోయిన,ప్రజలఁ
బేరుగుచ్చి పనవిపనవి.
భార. మౌ. ౧౦౯.

గీ. పేరుదమ్మన దూలెడు పేరుగుచ్చి, కాకి
యడిగినఁ గసరదు కొడుకొవట.
బహు. ౨. ౬౯.

౨. చెప్పు, వచించు, ఉచ్చరించు.

చ. అనుటయు న మ్మునిప్రవరుఁ డాతని కిట్లను
నీవు పేరుగుచ్చినమనియెల్ల మేల
భార. శాం. ౫. ౧౦౫.

క. గాజనయజ్ఞభృత్యకోటిం,గొనియాడుము
నేఁత పేరుగుచ్చి కొలువునన్.
భార. ఆశ్ర. ౧. ౬౪.

సీ. తను కోరఁ బేరుగుచ్చినవారి కాయు
రారోగ్య మిచ్చువాఁ డమరుల వృచ్చు
వాఁడు. కే. పంచ. ౩. ౩౦౫.

పేరుగాంచు. అ. క్రి. (పేరు + కాంచు.) ౧. పేరుబొందు, నామము వహించు.

ఆ. దాసఁ జేసి జహ్నుతనయ నా జాహ్నవి,
యనఁగఁ బేరుగాంచె నమరగంగ.
జాహ్నవీ. ౨. ౧౨౪.

౨. ఖ్యాతికెక్కు, ప్రసిద్ధినొందు.

మ. ... ధన్యాత్ముఁడై పేరుగాంచె నిలన్
నందురిబాపయమంత్రిసూనుఁ డా శ్రీ సూర్య
నారాయణుం,డు . (జాహ్నవీ. ౧. ౮౮.)

పేరుడు. వి (√పేరు¹.) పేరుట, ఘనీభవించుట (శ. ర.)

పేరుప(ర్వ)డు. అ. క్రి. (పేరు¹ + పడు.) ౧. నామము వహించు, పేరుదాల్చియుండు.

క. ఆహాధి యశోద యనం, బేరుపడిన పేద
రాలి యద్దమగృహమునం, జేరి
శుక. ౨. ౨౩.

౨. ఖ్యాతికెక్కు, ప్రసిద్ధినొందు.

చ. . శ్రీపతి పయోధి ద్రచ్చునెడఁ గేతు
వుపై మణిమాల చేర్పఁ బేరుపడియెఁ గేతు
మాల మన రూపగువర్ణము దానిపేరిటన్.
వరాహ. ౧౦. ౧౨౦.

సీ. హయమేధరాజసూయము లనఁ బేర్పడ్డ
సవనతంత్రంబు లంతవలు మాకు.
మనుచ. ౨. ౪౩.

పేరుపెట్టు. అ. క్రి. (పేరు¹ + పెట్టు.) ౧. నామకరణముచేయు, పేరుంచు.

గీ. అంత సుమతికి సంజాతుఁడైనయట్టి, పట్టికిని
భట్టి యని పేరుపెట్టి .
విక్ర. ౧. ౧౭౪.

౨. నింద పెట్టు.

ఆ. చిచ్చు లేక చిముడుమచ్చరేఁడీనుద్ది, వజ్రసాధుఁ
డోర్పువాఁడె యోకటు, ఆగళోని పెట్టి
యతివ యెవ్వతో యింత,చేసి నను
మమ్ముఁ జెందుఁ దొలంత.
ప్రభా. ౧. ౧౩౪.

౩. నామకార్థము కొంతయిచ్చి కెలవిర్ణయించు.

(వ్యవ.) ఈ యావు నేదో రాముకపేరుపెట్టి
తోలుకొనిపొమ్ము

పేరువా(ర్వా)డు. అ క్రి. (పేరు¹ + వాడు.) యుద్ధాదులందు కార్యసూచకముగా నామము ప్రకటించు, పేరుచెప్పికొను.

వ అ య్యిరువాగును బేరువాడి పోరునప్పుడు ..
భా శల్య. ౧. ౧౨౪.

ఉ. సురరాజు కృష్ణు నీరేడుశరంబుల నుగ్ర
ధరేశ్వరు మప్పుడి రెంటనేసెఁ బేర్వాడి ..
పారి. ౫. ౨౧.

ద్వి. పిలుఁదు,లూరులతీరు నోరూరఁగాఁ
జూచి,పేరువాడి మరుండు పెళపెళ నార్వ్య.
రం. రా. వాల. ౬౦. పా. ౧౯. పం.

౨. క్రి. పేరొంగను, ప్రాకుమ్ము.

ఉ. కంటిసీరు కుచశైలములం దురలంగ నేడ్చె
నుత్ఫుల్లసరోజనేత్ర తనపూరుషుఁ బారకుఁ
బేరువాడుచున్. మైరా. ౩. ౧౩౭.

పేరువాఱు. స. క్రి. (పేరు¹ + వాఱు.) పేరొందను, ప్రాక్రుచ్చు.

గీ. చేసి యిటు లేకలమ్ముల బైసిఁగొనిరొ, జన
విభుఁడు మూడ నోకొన్ని జాగిలములు,
సారసారెకు బిరుదులఁ బేరువాఱి, చేరి విను
తింపఁ దమఁ బెంపు చెంచుదొరలు.
చంద్రా. ౨. ౯౧.

గీ. ఏల వీలో విషాదంబు లిట్లు గలిగె, వీరు
నారని మా రేల పేరువాఱు.
భోజరా. ౨. ౫౨.

పేరువు. సం. వి. ఉ. పుం. ౧. ఆదిత్యుఁడు. సూర్యుఁడు. ౨. అగ్ని. ౩. సముద్రము. ౪. పర్వతము. (శే. వి.) - పుం., స్త్రీ. గోరువంకపక్షి, కలవింకము. (శే. వి.)

పేర = పేరెము. (క. పేర.)

(చూ. పేరలువాఱు.)

జ : పేరలువాఱు.

పేరెక్కు. అ. క్రి. (పేరు¹+ఎక్కు.) విఖ్యాతమగు, ప్రసిద్ధినొందు.

సీ. శబ్దతర్కాదిశాస్త్రప్రసంగములఁ బేరెక్కిన
విద్వాంసు లొక్కచోట.
చం. రా. ౧. ౨౬.

ఉ. ... జగంబులోనఁ బేరెక్కినదానవంచు
. కాంతల గణింపుమ సత్య .
పారి. ౧. ౬౬.

పేరెము = పేరము. వి ౧. రేచితము, గుఱ్ఱము మున్నగువాని గతిభేదము.

సీ. ... పేరెము వేడెము జాతెము బవిరి వా రేచి
తంబు విలసిల్ల. (ఆం. భా. ౨. ౧౯౪.)

౨. గుఱ్ఱపుపరుగులవంటి యోధులధావనము.

రగడ. కోలతో విల్లు దగఁగొని కత్తిపేరెములఁ
గాలుకోలఁదిని బఱచు కదనప్రకారములు.
పి. శమం. ౩. ౨౨౫.

౩. పరుగు. (శ. ర.) ౪. శృంగారచేష్టా విశేషము.

గీ. సొగసు తెలి వాలు మునుసోగసొంపు
తళుకు, కులుకు చికిలి యొయారంపుఁ బేర
ముద్దుటు, పొలఁపు విడియంపుదెలింపు
చుఱుకు టెక్కు, లికిలి కెత రెచ్చు చూపుల
కలికిఁ గాంచి. ప్రబంధ. ౧౦౬.

జ. పేరెమువాఱు, పేరెముకట్టు.

పేరెము(లు)వా(ల్వా)ఱు. అ. క్రి. (పేరెము+పాఱు.) ౧. (మృగ ఖగ నరాదులు.) పాఱు, పరుగెత్తు.

(మాయాకురంగము) సీ. బిత్తరంబులు గాఁగఁ
బేరెముల్వాఱుచు హరిశ్చం. ౨. ౪౯.

మ. నిపాతితపక్షంబై నింగిఁ బేరెంబు
వాఱు వాహనహంసంబువలనను .
పారి. ౫. ౧౩.

(పావురము) లయగ్రాహి. పేరెములువాఱు .
సమీరుని హుటాహుటిని గోడెములాడుచు.
సారంగ. ౧. ౧౨౧.

సీ. కదుఁ బేరెములువాఱు గండుఁదుమ్మెదచాలు
కడకంటిచూపుల బెడఁగు నడఁప.
ప్రభా. ౩ ౧౮.

(మనుజాశనుఁడు.) సీ. ప్రజలపైఁ బేరె
ముల్ వాఱి వాఱి (మనుచ. ౪. ౧౧౪.)

క. పేరెంబువాఱి హల్లకి, కోరక కుంతంబుఁ
గేలఁగొని భీషణ హుంకారంబుమీఱ నద
లిచి, క్రూరత న శ్వాగ్నిమది మఱుక్కనఁ
బొడువన్.
చంద్ర. ౨. ౧౬౦, ౧౬౧.

౨. ఉఱుకు, గంతులువైచు.

సీ. జల్లులతోడి కెమ్ముల్లెంబు లెగవైచి పట్టుచుఁ
బేరెముల్వాఱు వారు. (కళా. ౮. ౪౧.)

మ. (కెమ్మల.) ... అతిప్రబంధగంధోత్తమ
గంధాను బంధురలగు సింధురయానల
యూథస్తనాభోగమణి ప్రభా స్తబకంబుల నల్లి
కిత గల్లవిత లోధ్ర చూర్ణంబుల నుప్పుమితా

వటువిలంబిహారంబులఁ బేరంబులువాఱెనో
యన . వసు. ౪. ౨౩.

౩. ప్రసరించు, వ్యాపించు.

సీ. రత్నాంగుళీయకప్రభ పేరములువాఱఁ గేలి
పద్మంబు కెంగేలఁ ద్రిప్పు.
కళా. ౫. ౧౧౭

పేరముపె(వె)ట్టు. అ. క్రి. (పేరము + పెట్టు.) పరుగిడు, పరుగెత్తు.

ద్వి. ధీరుఁడై నిజభుగ్నదీప్తులు నిగుడఁ, జాటి
పేరముపెట్టి సుడిఁగొద నొడిసి,పట్టి కూఁతలు
బెట్ట బలువిడి పోఁది.
ద్వి. హరిశ్చం. ఉ. ౧౬౨౫౫. పం.

సీ. దట్టించి చంగునదాఁటి పేరమువెట్టు సీదల
నంతంత నిలిచి చూచు.
అచ్చ. రా. ఆర ౪. ౩.

పేరలువాఱు. అ. క్రి. (పేరము + వాఱు.) పరుగులిడు, గంతులువేయు.

ద్వి. గములు,గట్టి పేరలువాఱి తిటలు ద్రోచి
దట్టంబులై సముద్ధతి సేఁగుదెంచి.
పండితా. పర్వ. ౩౬౦. పా.

గీ. మంజూమాకందమంజరీపుంజచర్వ,ణక్రియాకుంఠ
కలకంఠనాదసరణి, నాలకించిన మరుఁ డంత
రంగ, వసుధఁ జెలరేఁగి పేరలువాఱెనన్న.
చమ. ౧. ౪౯.

పేరైనవాఁడు. విశే. (√పేరగు.) విఖ్యాతుఁడు.

గీ. ...ఖ్యాతసంజ్ఞ,యగును పేరైనవాఁడు వాసైన
వాఁడు, మంతుకెక్కినవాఁడు నా మాత్ర
భూత. ఆం. భా. ౩. ౪.

పేరొందు. అ. క్రి. (పేరు¹ + ఒందు.) ప్రసిద్ధికెక్కు, ఖ్యాతిగాంచు.

సీ. ఏ భూసురశ్రేష్ఠుఁ డిలలోనఁ బేరొందెఁ
గాశికాస్త్రీమహాత్త్వకథ రచనర్చి.
ఇందు. ౧. ౮.

పేరాజేము = పేరోజేనము. వి. ఒకజాతి గరుడపచ్చ.

గీ. పేరాజంబు మణుల మొగముట్టు
మనుచ. ౪. ౨౮.

(శ. ర., చి. ని. పా. పేరజము ముద్రి. పా.)

పేరోజేనము = పేరాజేము, పేరోదనము. వి. (సం. పేరోజమ్.) గారుత్మతమణివిశేషము, ఒకజాతి గరుడపచ్చ.

సీ. నడిచక్కిఁ బేరోజనప్రఁజెక్కడపుఁబైఁడి
పళ్లెంబు ముక్కాలిపై ఘటించి.
దశా. ౬. ౨౬౮.

పేరోదము. సం. వి. అ. న. ఉపమణిభేదము.
(వాచ. కల్ప.)

పేరోదనము = పేరోజేనము. వి. ఒకజాతి గరుడపచ్చ.

సీ. గారుత్మతం బొప్పు గరుడపచ్చ,యనఁ
దద్వికేశాఖ్య యగును పేరోదనం బన ...
ఆం. భా. ౨. ౨౩౬.

పేరోలగము. వి. (పేరు¹ + ఓలగము. క. పేరోలగవు. త. పేరోలక్కం.) పెద్దకొలువు, (ప్రభువులు చేయు) మహాసభ.

గీ. ఏఁగి పేరోలగమున దేవేంద్రవిభవ, మొసఁగ
మొసఁగంగ వసియించి
ఉ. రా. ౩. ౨౫౪.

వ. ఆ రాజన్యుండు పేరోలగంబున రత్నసింహాస
నాసీనుండై యున్న యవసరంబున.
విక్ర. ౨. ౨౦.

సీ. అష్టవసుసంజ్ఞ యై యలరు కోల.
గీ. గమ్ము కోలు వన నదిమించి కానిపింపఁ
బోలుఁ బేరోలగమ్ము నొడ్డోలగ మన
ఆం. భా. ౨. ౧౬౧.

పేర్కను. అ. క్రి. (పేరు¹ + కను) ఖ్యాతి కెక్కు, ప్రసిద్ధినొందు.

గీ. . . జగంబుల నెల్లఁ బేర్కనినబుధులు, వారి
సప్తర్షిగణ మంద్రు శౌరవేంద్ర.
భార. అను. ౩. ౨౦౭.

పేర్కో(రుకో)లు. వి. (√పేరుకొను.) పేరు కొనుట. (శ. ర.)

పే(రుచే)ర్చు. అ. క్రి. (పేరు¹ + చు - స్వార్థమున.) ౧. అతిశయించు, వర్ధిల్లు.

చ. . పైకొనుతలు పోరగించు మదిఁగోర్కులు
పేర్చిన నప్పళించు
భార. విరా. ౨. ౩౧.

క. దైతేయులు దానవులును, భూతనిశాచర
పిశాచములు తద్దయు సంప్రీతిం బొదలఁగ
నాతని, యాతతసామ్రాజ్య మంతకంతకుఁ
బేర్చెన్. నృసిం. ౨. ౧౧౧.

౨. చెలరేఁగు, విజృంభించు.

గీ. విశిఖనవకంబు నాఁటించి వెగడుపఱిచి, పేర్చి
యార్చిన సురకోటి పిచ్చలించె.
భార. భీష్మ. ౧. ౨౬౨.

శా. ఆమాట ల్విని పాకశాసనుఁడు రౌద్రా
కారుఁడై పేర్చి పారి. ౪. ౭౦.

౩. ఉబ్బు, పొంగు.

క. చారుమనస్సమ్మదరసపూరము వెలిపేర్చునట్లు
పొలఁతికి విగళద్భూరి సనజనిత పయో,
ధారలు నానందబాష్పధారలు నొప్పెన్.
భార. ఆది. ౭. ౨౦.

౪. ఉప్పొంగు, సంతోషించు.

శా. శర్వాణీ స్తనచక్రవాకములు వక్షస్స్ఫురత్కా
సారముల్, గర్వం బింపెసలారఁగాఁ దఱిసి
పేర్కల్ నల్ప శోభించుముల్, సర్వాం
గీణముగా ధరించికొని యిచ్చం బేర్చు
కంఠుండు . హరి. పూ. ౧. ౨.

ఉ. ... అంబ యని చీరి పాలు మ్రుసుచుఁ
బేరిచి మూర్కొని పంచితిల్లి .
భాగ. ౧౦. పూ. ౫౧౯.

స. క్రి. (√పేరు¹.) ౧. ఒకదానిమీఁద నొకటి యేర్పఱుచు, అమరుచు.

వ. .. కిసలయతల్పంబులకు నిట మున్ను
సహాయుండ నగు నీకుఁ జితం బేర్పఁజాలఁ
వచ్చెనే . హర. ౩. ౯౩.

వ. ... సరయూతటంబున సౌధ పేర్చి యం
దా రాజశవ మిడి ...
భా. రా. అయో. ౨౩౬.

౨. కూడఁబెట్టు, నిలువచేయు.

ఉ. తరువం బెట్టినబానల, పెరువులు మును గిలక
రించి పేర్చినకన్నుల్, మరువు లెసఁగఁ
గ్రోలి . హరి. పూ. ౫. ౨౦౩.

౩. అధికముఁగఁజేయు

క. ఇది యెంత పేర్చెదరు మ్రోచదిచినయాకున
తాను జదివినయది మాన్యుదతియు నెందల
ఫలించెన్, దదభీష్టము పెద్దపిన్నతనముల
వరుసన్. ప్రభా. ౫. ౬౪.

వి. పెంపు. అతిశయము.

చ. అనిశము గ్రమ్ము పుష్పమధు వర్షజలంబుగ
చుట్టునుండి పేర్చున రతితోడిసంబెరము
చూపు విధంబునఁ బొల్చె భూజముల్.
ఉ. హం. ౫. ౫౭౨.

ఉ. .. పూరగాయలుం, గోయూచు సుక్కానం
బులంలగోళులఁ దోళులఁ గొంచుఁ
బేర్పునన్, గూయుఁ జంపి రేమఁగుల
కొమ్ములు సెమ్ములు గొంచు .
కు. సం. ౬. ౬౯౭.

చ. ... పేర్పునఁ బ్రతిలేక గర్జ నతికూరుఁ
గుమారు నడల్చి కాఁక . అసురాగ్రణి
తారకుఁడు .. (కు. సం. ౧౨. ౯౫౦.)

పేర్పు(రుపు). వి. (√పేర్పు.) ౧. అతిశయము
సమృద్ధి.

క. పేర్పున భుజించి సుఖసం,తర్పణు లగు
మానులకు ముదం బొనరించెన్, గర్పూర
ఖండతాంబూ, లార్పణములఁ బారితోషి
కాదులవలనన్. హై. భా. ౬. ౯౩

౨. ఒకదానిమీఁద నొకటి యుంచుట.

(వ్యవ.) ఇటుకావళ్ళ పేరుపు బాగుగా నున్నది

౩. ఘటవిశేషము, దాఁక.

గీ. ఒసఁగి రొమ్ము పేర్పులోఁ గాఁగు చున్న యూల
పాలు ... పాండు. ౮. ౧౪౮.

ఉ. ఆరయ స్వేదనాదివిధు లన్నిట నూతము
మందవీర్యనూ, ధారుణిలో శోధనవిధం
బొగిఁజేయఁడి యుప్పవోసి యూ, పేరుపు
లోనఁ బారదము పెటి జలంబులు సల్లి
మూసి డిం,పారఁగ మూసి మీఁద లఘు
వైనపుటం బిడి వండఁగాఁ దగూ
నూతనప్రదీపిక. (చి. ని.)

పేర్బిందు(వు). వి. (పేరు¹ + బిందువు.) ఘర్మ
బిందువు, చెమట బొట్టు.

సీ. పడఁడిఁ దొరఁగు పేర్బిందులతోడఁ గన్నీరు
ధారలఁ గదలుకొనఁగ.
కు. సం. ౫. ౫౯౯.

గీ. తలఁకి కనుఁగవఁ గన్నీరుధార లొలుక,
మేనఁ బేర్బిందు లురులంగ మెలఁకవొలిచె.
కు. సం. ౫. ౫౭౮.

గీ. వరదమూఖదీప్తి వెడలి పార్వతీముఖంబు,
ప్రీతి విలసిల్లఁ గలయఁ బేర్బిందుతెనఁగి.
కు. సం. ౫. ౫౧౯.

పేర్మి¹(రిమి). వి. (కి. పెర్మిత. ఫెరుమై.)
౧. అతిశయము, పెంపు, అభివృద్ధి.

ఉ. అర్మిలి నిల్పి యాగియఁ బ్రియంబున నా
రొయ్య నాఁడునాఁటుకిం, బేర్మి వహించుచుండె
నడపెం దనతమ్ములలోనివానిఁగాన్.
భార. విరా. ౧. ౭౬.

క. . ఘనసం,తాపంబు పేర్మి నితర,వ్యాపా
రము మానియుండె హరియును నచటన్.
పారి. ౧. ౧౦౭.

ఉ. ఆదర మింతలేక నరుఁ డాత్మబలోన్నతి
మంచివారికిన్, ఖేదము చేయుటం దనదు
పేర్మికిఁ గీడగుమాల మె ట్లమ,ర్యాద
హిరణ్యపూర్వకశ్యపన్ దనుజుండు గుణాఢ్యుఁ
డైన ప్రహ్లాదున కగ్గు చేసి ప్రళయంబున
బొందఁడె మున్న భాస్కరా.
భా. శ. ౧౦.

౨. గౌరవము, గొప్పతనము.

క. ధర్మతనూభవుఁడెస దుష్కర్మము రూపించి సభ
నొకండును మైమైఁ, బేర్మి సెడక పోసే
ర్పునె, ధార్మికు లింకెట్టివారు తథ్యం బర
యన్. భార. ఉద్యో. ౧. ౩౫౪.

క. అందుఁ గుచేలుండను ముని,నందనుఁ డొక్క
రుఁడు దినదినము హరిసేవా,నందంబున
సకలేంద్రియ,బృందములఁ బరిత్యజించి పేర్మి
వహించున్. కుచేల. ౧. ౭౫.

చూ: పేరిమికాఁడు.

పేర్మి(రిమి) = పెరిమ. వి. (సం. ప్రేమ.) ౧. ప్రేమ.

క. ధర్మార్థకామమోక్షద,కర్మంబుల శైశవాది
కాలంబుల నీ, నిర్మలభక్తియుఁ గల్గఁగఁ,
పేర్మిం గృపసేయు మదిరు ప్రియము
మునుంచా. వి. పు. ౨. ౨౫.

గీ. ఆర్యపైఁ బేర్మి యుట్టిదో యద్రియింట,
నిల్లటం బుండెఁ ద్రిభువనాధీశ్వరుండు.
హర. ౫. ౮.

౨. ఆసక్తి.

ఉ. పేరిమితో వలంబడినపట్టయుఁబోలె నపార
ఘోరసం,సారమిరంతపాశములసందు దగు
ల్పడి చే ధవత్పదాం,భోరుహచింతనంబు
మదిఁ బూనుట కేమితియుంటి
పచెల. ౩ ౪౨.

విణ. హితము, ఇంపు.

గీ. ఇతము పేరిమిం పసహితమెసఁగు సొంపు
సాం. ని. మాన. ౩౩.

పేలగింజ. వి. (√పేలు) నిప్పులో వేఁగిపడిన ధాన్యాదిబీజము.

వ. అక్కటకటా దైవంబు నీకింటికిం పేలగిం
జయుఁ బెద్దయయ్యెనే
సైష. ౧. ౧౧౦.

(పేలగింజయుం బెద్దియగు = స్వల్పవస్తువును మహాపదార్థముగాఁ గానవచ్చుట.)

ఉదా. జ్వరితుని రొమ్ముదలివేఁడిచే వడ్లగింజలు పేలగింజ లగుచున్నవి.

పేలపిండి. వి. (√పేలు.) పేలాలు విసరిచేసిన పిండి, సక్తువు. (శ. ర.)

వ్యవ. ఎంతకఠినగ్రంథమైనను వానికిఁ పేలపిండిగాఁ గాన్పించును.

(పేలపిండిగా = తేలికగా, లఘువుగా.)

పేలము. సం. వి. అ. న. (వృషణచిహ్నమగు.) అండకోశము.

పేలములు. వి. బ. లాజలు (దీనికి వృత్తిని ములోపము.)

ఉదా. పేలగింజ, పేలపిండి.

చ. మిటమిటఁగాయుచాతపము మించఁగసోర్వక
గండశైలముల్, పెటపెటఁ బ్రేలి పేలముల
పెంపు వహించెను. చిత్ర. భా. ౨. ౯.

సీ. బొరుగులు పొందలుగాఁ బోచిల్లుకొనును
బహువచనాలుగాఁ బరగుచుండు, ...
లాజలు దినరుఁ బేలాలనంగ. గీ. నక్షతలు
పేరు పోచిల్లునాఁగ
ఆం. భా. ౨. ౨౫౩.

శా. కాకోకాకోరతిశాస్త్రపర్య యనుచున్
ఘోషించుచందంబునన్, గాకోకోయని
కూసెఁ బుంజాలు మెల్లంగుం జొక్కిపేలాల
కున్, గాకోకో యన వేఁగుఁజుక్క పొడి
చెన్ గ్రుంకె న్విధుం డేదిది,క్కోకో కోమల
కైరవాళి కనఁగా నద్యత్ప్రభాతాగతిన్.
చంద్రా. ౫ ౧౧౮.

పేలవము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కోమలము, మెత్తనిది. ౨. కృశము, చిక్కినది. ౩. విరళము, పలుచనిది, పెలితిగలది. (వస్త్రాది)

వి. అ. న. మరిచము, మిరియము. (శ. వి.)

పేలా. వి. (త. పేలా.) నీళ్లు త్రాగెడు ఒక దినుసు గిన్నె. (శ. ర.)

పేలిక = ప్రేలిక. వి. (√పేలు.) పీలిక, జీర్ణవస్త్రఖండము, వస్త్రఖండవిశేషము, వస్త్రఖండము.

సీ..., శ్రీపేలిక యంచునఁ జేలికయన. గీ. జీర్ణ
వస్త్రైకదేశంబు చెఱఁగుచుండు ...
అం. శా. ౨. ౧౫౪.

గీ. దబ్బ్రపేలియుంగరవు మే ధా ని వా ట్టు,
మడుఁగుపేలిక పిరిచుట్టుఁ జెవఁగుగాఁగ
హరి. ఉ. ౧౦ ౨౦౩.

సీ. మొలనున్న ధవళంపు ముద్దుపేలికతోడ
నిమ్మైన కృష్ణాజినమ్ముతోడ.
భీ. ౨. ౭౪౯.

(మయూరాదివిశిఖము.) వ. కాకోదరంబుల యుదరంబులు చుంచుమాపుటంబులం జించినఁ బ్రేవులు బ్రోవులుపడం గడసి నాలుకలు పేలికల విధంబునం దూలం ...
సా. శా. ౪. ౧౦౦

పేలు = ప్రేలు. అ. క్రి. ౧. (ధాన్యాదులు) వేఁడిచే వేఁగిపగులు. (క ५) ౨. వేఁడిమిచే బయలుకోటిన చిన్నచిన్న పొక్కులు కలిగి యుండు.

వ్యవ. ఈ యెండలకు శరీరమంతయు పేలినది.

౩. (తుపాకి మున్నగునవి) ధ్వనించు.

వ్యవ. ఆ కాల్చిన తుపాకాయ బాగుగా పేల లేదు.

౪. ఉపయోగింపఁ దగని మాటలు అతిమాత్రముగా మాటలాడు, వదరు

(వ్యవ.) పెద్దలయెదుట నట్లు పేలరాదు.

జ: పేలగింజ, పేలపిండి, పేలములు, పేలిక, పేలుచు, పేలలు.

పేలుచే(ల్చు) = ప్రేలుచు. స. క్రి. (√పేలు.) పేలఁజేయు.

(క) కాల్పుటచే పగిలి యెగురఁ జేయు.

ఉదా: పేల్చినజొన్నలు, పేల్చినమాంసము మొ.

(చ) పగుల్చు, చీల్చు; ధ్వంసముచేయు.

సీ. కైదువుల్ విండ్లును గత్తళంబులు పేల్చి
బూరలుఁ దగులములు బుగ్గిఁ గలిపి
అచ్చ. రా. సుం. ౧౦౭.

(ట) తపింపఁజేయు, బాధించు.

గీ. బాణముల . బలములెల్ల, మంగళములతోడ
పేలాలమాడ్కిఁ బేల్చి.
రా. వి. ౫. ౨౨.

క .. పెండ్లపులం గొనిలేమి పెటపెటఁ
బేల్చెన్. శుక. ౩. ౨౪౩.

(త) తుపాకి మున్నగునవి కాల్చి ధ్వనింపఁ జేయు.

(వ్యవ.) తుపాకిపేల్చఁగానే పక్షులు పారి పోయినవి.

పేశకోశ(ష)ము సం. వి. అ. పుం. అండకోశము

పేశలము. సం. విణ. (అ. ఆ. న.) ౧. చక్కనిది, సుందరము. ౨. దక్షము, నేర్పుగలది ౩. కోమలము, మెత్తనిది. ౪. ధూర్తము, వంచనగలది ౫. అలంకృతము.

౧. అ. న. చక్కఁదనము, సౌందర్యము.

పేశస్కృత్తు. సం. విణ. (త్.) తాను గ్రహించిన కీటమునకు రూపాంతరమును గలిగించు కీటక విశేషము, భ్రమరము

పేశస్సు. సం. వి. స్. న. ౧. రూపము. ౨. హిరణ్యము, బంగారు. ౩. కోశము. ౪. అలంకారము, అలంకరణము.

పేశి. సం. వి. ఇ., ఈ. స్త్రీ. ౧. మాంసఖండము, మాంసపుఁదునుక. ౨. మాంసపిండము, మాంసపుముద్ద. ౩. అండము, గ్రుడ్డు. ౪. సుమకలిక, విరియఁబారుచున్న మొగ్గ. ౫. జటామాంసి.

౭. కత్తిఱుము, ఖడ్గపిధానము. ౮. నదీభేదము. ౯. పిశాచీభేదము. ౯. రాక్షసభేదము. ౧౦. గర్భమును చుట్టుకొనియుండు చర్మకోశము, చూలు నిలిచిన యించుక కాలమునందలి గర్భపిండము ౧౧ వాద్యభేదము. (ఈ యర్థము లందు ఈకారాంతమని వాచస్పతి) ౧౨ [illegible]ము (ఇది పుంలింగమును అని కొందఱు.) ౧౩ మాషవిదళము. ౧౪ కాలిచెప్పు. ౧౫. పండు లోనగువానిపైతొక్క.

పేషకుఁడు సం వి. (అ. [illegible] అ.) నూఱు వాఁడు, పొడిసేయువాఁడు

పేషణము. సం. వి. అ. న. ౧. మర్దనము, పొడిసేయుట. ౨. ఖలము, కల్వము; కళ్లము, ధాన్యము నూర్చుచోటు (అని కొందఱు.) పుం. వృక్షభేదము.

పేషణి. సం. వి. ఇ. ఈ. స్త్రీ. నూఱురాయి, సన్నెకల్లు, కలువము.

పేషము. సం వి అ. పుం. పొడిసేయుట, నూఱుట

పేషాకము. సం వి. అ పుం = పేషణి

పేషి. సం. వి. ఇ. పుం. వజ్రము.

పేసెము = బేసము వి. (సం పేశిక, పేసి. ప్రా. పేసో క బేసవు క. ర. పేసము, అని. చి ని) ఇలామిలలో అనుకుగా నుండు పదార్థము, గుంజు

గీ. పేసె మవంగను ఎఱ్ఱ్యాఖ్య విలపిల్లు
ఆం. భా. ౨. ౪౦.

ఉ. అల్లవఁ జేరవచ్చి ధవళాన్నముఁ గమ్మని
యాలనేతితో, బెల్లముతోడ నాల్కుఁడఫుఁ
బేసెముతోడను విమ్మపండ్లతో పిసాళికఁ
బ్రియంబున నార్వాళి పెట్టె భిక్షముక్.
హర. ౫. ౪౭. (పేసము. ముద్రి.)

పేస్వరము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. గళ శీలము, పోవుచుండు స్వభావము గలది. ౨. నాశము చేయునది.

పై

పై = పయి. వి. (పై.) సప్తమ్యర్థకము. ౧. మీఁదు, ఉపరిభాగము.

గీ. మీఁద, పె పయిని నాఁగ నూర్ధ్వాఖ్య
వగఁగు మంగు ఆం. భా. ౩. ౭౭.

గీ. పాలఁతి పయ్యెదకొంగు [illegible] బొంపుటెచి.
ఉ. హరి. ౧. ౪౦.

చ. పరసపుటల్కఁదీర్పుతఱి కార్గమదగ్నానంద
కాబ్జసంభరణగుణాప్తి నెన్నడుముపైఁ గటిపై
గళంబుపై, హరినలు లుబైకొన సుఖాంబుధి
నిచ్చలు దేలలాడు నిందిర కృపజూచుఁ
గాత ... పారి. పీఠి. ౪.

౨. విషయము, ఎడ.

వ్యవ. నాపై దయయుంచుము.

౩ వెనుక, అనంతరము.

గీ. కుడుపుపైఁ గుడ్పు దినవిద్రగూరి నగరఁబరత
నొందుఁ [illegible] కూసపగు విమాధుఁగు
గౌర. హరి. ౧. ౧౭౭.

చ పలపలదొ[illegible] [illegible] మాటికి
నేటవాలుగా, జలకణముల్ నిగుడ్పువెసన్
జడిపైజడి సందడింపఁగా, జలధరపంక్తి
దార్కొనుచు .. (ఛందం ౩. ౧౦౪.)

౪. బహిర్భాగము, వెలుపల.

ఆ. భక్తిఁగొలిచిరాఁగఁ బ్రాగ్జ్యోతిషంబుపై,
విడిసెఁ దత్పురమున విభుఁడు
సార. సభా. ౧. ౨౨౮.

ఉ. .. పరస్పరాత్మలం, దాశరథులైన
యమ యాకృతులచ్ఛటఁ బైకిదోఁప . .
ఆము. ౧. ౧.

సీ. అర్భకకీర్తి పై కావిర్భవించెనోయన మోము
పాండిమ యతిశయిల్లె విప్ర. ౧. ౩౭.

మ. . శ్వేతలయూచెం గలకంఠి యచ్చెరువునం
దాటంకరత్నప్రభల్, పలుకంబాఱిన చెక్కు
టద్దముల పైఁ బైపై విలంఘింపఁగాన్.
కాశీ. ౫. ౧౬౭.

వి. ౧ మీఁదనున్న.

చ. కరలుప్రవంతిఁ బై యిసుక క్రిందగుచేళ
ఆము. ౪. ౧౫౦.

సీ. నీపల్కుఁ జెండ్లేని పైకిమ్మొదివ్వంచు ...
బిల్హ. ౧. ౪౧.

౨. బహిర్భాగమందున్న, వెలుపలనున్న.

క. గడివాఁడు చెడుదెరయఁ దిగుఁ, జెడఁజేయుట,
చెడఁదరయని చెల్మియు తగుఁబై, గడివాఁడేపని
కగుఁ దన, గడివాఁడరియైనఁ దనకు గడికావఁ
ఒసున్. ఆము. ౪. ౨౬౬.

(దీని యామ్రేడితరూపము, 'పై పై.')

పైపై = పైపయి ౧. మీఁదను మాత్రముండు
నది. (నిజముపమా లేదని భావము.)

శా. . . కుకవిప్రణీతకృతి సామాన్యాకృతిం
బూని పైపై వన్నెల్ పచరింప దానిఁ దిల
కింపం బోరు ధీరోత్తముల్.
వసు. ౧. ౧౯.

౨. మిక్కిలి, అత్యంతము, అధికము.

సీ. పైపై మహాశ్చర్యపర్యుత్సుకంబులై తన
మీఁద నృపుల నేత్రములు వ్రాల.
వైజ. ౪. ౧౩౪.

౩. మితిమీఱి, కుముకెంట.

ఉ. ఏమను దాఁపురం బెఱుఁగ కేర్పడఁ
జెప్పితి. అవ్విబుధమానవతీమణి ప్రేమ
తోడఁ బైపై నడుగన్ వివేక వెంకపాటియు
చిల్కల కేమి సెప్పినన్. (కళా. ౫. ౪౩.)

గీ. జల్లుకొని వచ్చెఁ బైపైన పారవేయ,
యూధముల వేదమంత్రమూర్తు లుద్ధతిమున.
హర. ౩. ౩౭.

౪. సాధ్యమగు, సుకరమగు

ఉ. ధనము సంపాదించుట పైపైనున్న దను
కొంటివా "

పైపైగా = పయిపయిగా, సులభముగా.

వ్యవ ఆ తప్పు పైపైగా తేలిపోయినది
(శ. ర.)

పైపైమాటలు = అంతశ్శుద్ధిలేని మాటలు

పైపై చదువులు = అంతస్సారములేని చదువులు,
మంచిజ్ఞానములేని చదువులు.

పైపైపనులు = బాధ్యతలేని పనులు.

పైమీఁదిబట్ట = ఉత్తరీయము.

వ్యవ. వాఁడు తొందరలో పైమీఁదిబట్టకూడ
మఱచిపోయినాఁడు

పైపని = వంటతప్ప తక్కిన పని.

(వాడుకలోని ప్రయోగ విశేషములు.)

వ్యవ మాకీ సంగతి పైఁగాఁ దెలిసినది.

,, ఇది మనలోమనముండవలెనుగాని పైగా
పోనీయరాదు.

,, మాకీ పనివలన లాభములేదు సరిగదా పైగా
నష్టముకూడఁ గలిగినది.

,, నీవీ పనిచేసి పైగా నామీఁదఁ బెట్టితివి.

ఒ. పైఁట, పైఁటకొంగు, పైఁచేలు, పైఁబడు,
పైఁబెట్టు, పైమాటమి, పైకొను, పైకొలుపు,

పైచీర, పైచెఱఁగు, పైచేయి, పైచేయు, పైనడచు, పైపచారము, పైపడు, పైపయి, పైపాటు, పైపెచ్చు, పైయెద, పైవచ్చు, పైవెట్టు, పైవోవు

పైంగి. సం. వి. ఇ. పుం యాస్కుఁడు.

పైంజూషము. సం వి. అ. పుం. చెవి, కర్ణము.

పైండిక్యము. సం వి. న భిక్షుకత్వము, భైక్షుజీవిక.

పైండిన్యము. సం. పైండిక్యము.

పైఁట, పయఁట, పయిఁట, పయ్యాట. వి. (పై + అంట - వృత్తిని ప్ణలోప వర్ణవికార రూపములు. సం. పైతా (ప్రా. పఇరా) పయ్యెద, కుచోపరిచేలము, స్త్రీల ఱొమ్ముమీఁది వస్త్రము.

సీ. కాంతోత్తరీయంబు పైయెద పయ్యంట
పైఁట పయిఁట. (ఆం. భా. ౨. ౧౫౫)

సీ. అంగకంబులకాగు లరసి రొమ్ముఁ దోడంగ
సడలనీవయ్యె నెప్పుడును బైఁట
కళా. ౬. ౨౦౩.

ఉ. పైఁటను లాగులాడి కటిపై ఘటియించిన చే
విదల్పులన్ .. పోరాటమాడాయెనా యన
కోయారి రొమ్ముడాటములఁ బాటుఁపాటినన్.
పాంచా. ౫. ౨౦.

పైఁటకొంగు. వి. (√ పైఁట.) పయ్యెదచెఱఁగు.

గీ. నయముదళ్పొడుగతి కంకణములు మొఱయఁ,
గొమ్మసలియింపఁ బులకలు గ్రమ్మకొన్న,
గుబ్బయురగానరాఁ బైటకొంగుజాఱ, మగువ
యొజగతి తెగువతోఁ దిగువ నతఁడు.
దశా. ౩. ౬౯.

క. ... నిట్టూర్పు పవనంబు జవనంబునం
బైఁటకొంగదలింపఁ (మనుచ. ౩. ౨౯.)

ఇట్లే: పైఁటచెఱఁగు.

సీ. తులకించు జిలుఁగుదువ్వలువపైఁటచెఱఁగు
జాఱువాపాల్గు వసంతమాస .
ప్రబంధ. ౧౯.

పైఁడి=పయిఁడి, పసిఁడి, పహిండి, పహిణి. వి. ౧ సువర్ణము, బంగారము.

సీ. కనకాచలేంద్రంబు గళమునఁగట్టిన కిమనీతు
మగు పైఁడిగంట గాఁగ.
కు. సం ౭. ౬౨.

ఉ. వాసనఁ గేతకీదళమువంకఁ గళంకము లేని
పైఁడి యభ్యాసము చేసె నేని యగునప్పుసమా
నము నైష. ౬. ౪౩.

౨. ధనము, రొక్కము

దండకము. లోకత్రయిన్ నీకు నప్పంతు వే
మారునిన్ జారునిన్ జేసి రప్పింతు నేఁ బ్రాఁతి
యే పైఁడి నాపైఁకి యే పైఁడి లేదింటిలో
వింటివా (భోగినీదండకము. ౧౧ పా.)

సీ. ముని ప్రతిశ్రుతము చేసినపైఁడి రాచన్న
ముచ్చిచ్చునను వేగ వచ్చెదనుచ. గీ. వనరు...
పాండు. ౪. ౧౪౯.

సీ. తటి చూచి యిచ్చె నెద్దానిఁ బట్టికిఁ దల్లి
జాదమాడినపైఁడి చుట్టుకొనిన.
కాశీ. ౪. ౯౯.

౩. ఒకవిధమగు బంగారునాణెము.

క. మనుపగు వలిగానము విని, వనదేవత గరము
మెచ్చి వానికి నొసఁగెం, జనఁ బైఁడుల
పీడెలు వ్రచ్చినవిధమునఁ బొన్న తెలిమిఁ
దెలుపుగఁ బూచెన్. (కు సం. ౪ ౪౫౨.)

శా. . ధర్మైకవిత్తార్జనన్, సంభూతం బగు
పైఁడి కోటికొకపైనాణాటికిన్ హెచ్చుచు. .
ఆము. ౨. ౩౫.

౪ పిల్లలకు ముద్దుపేరు. (కానులు మొ. వంటివి.)

దండకము. . . నే మారువి॰ జారువి॰ జేసి
రప్పింతు నే బ్రాఁతియే పైఁడి నా పైఁడి యే
పైఁడి లే దింటిలో వింటివా
భోగినీదండకము ౧ . పా.

౫ కన్యాశుల్కము, ఓలి

గీ. ఊఁకు వన బోలి యనఁగ ౦ కనంగఁ,
పైఁడి యనఁ కన్యాశుల్కవాచక మగు.
ఆం. వా ౯ ౧౩౯.

౬ వేశ్యాభృతి

సీ. రో యనఁ పైఁ దన రొక్క మనంగను
వేశ్యాభృతికి సంజ్ఞ వెలయుఁ గు.
ఆం. వా. ౭. ౨౦౩

జ॰ పైఁడికంటి¹, పైఁడికంటి, పైఁడికొండ, పైఁడిగొల్లె, పైఁడిచాలాలు, పైఁడిబల, పైఁడితంగు, పైఁడితామర, పైఁడిదొర, పైఁడిసెలఁత, పైఁడిప్రత్త, పైఁడిముడుము, పైఁడియుమ్మెత్త, పైవచ్చు, పైపెట్టె.

పైఁడికంటి¹ = పయిఁడికంటి. వి (పైఁడివన్నె కి. పైఁగణ్ణి) కనకాక్షి యను నొక శకునపక్షి.

(క) దీనిపలుకులచే భావిశుభములు తెలియును

వ కాకికంబు దబ్బు గిబ్బులుఁగు గాలి
కినుఁబెంటి పైఁడికంటి లోనగుతిర్యక్కులు
భావిప్రయోజనసూచకంబులై యున్నయవి.
ఆము. ౬. ౬౬.

గీ. పైఁడికంటి, పలుకులకీతులు ప్రశ్నభాగం
బులు హం.స. ౪. ౪౩.

సీ. . కుడిభుజ మదరిన వాహనంబు దీర్చిన
పైఁడికంటి వే కిలయఁబలికిన బంగారు
కలశ, మెదురైన (ప్రబంధ. ౬౭౧.)

(చ) ఇది వీచిగ అపశకునము.

సీ. చెవులపో తెదురయ్యెఁ జెవుడు డాదెనఁ
జాపెఁ బలుమారు నిద వీచెఁ పైఁడికంటి.
ఉ రా. ౬. ౨౩౫.

ఆ. ఒంటిపాటఁ పైఁడికంటి వీచె, నెలుఁగు
నేసెఁ జెద్దపులుఁగు పామటుదోఁచె ...
ద్వా. ౧. ౨౧౩

(ట) ఇది తలుచు ఒతగూడి యుండును.

సీ. జంటఁబొఁకకు పైఁడికంటులు దిరుగఁగాఁ
గాడ నామది కెంతో వేడుకయ్యె.
కలు. ౪ ౯౦.

వి॰ బంగారుచాయగల కన్నులు గలది
(౪.)

పైఁడికంటి. వి. (√పైఁడి) కంఠభూషణము. (కంఠభూషణము అనర్థమున పైఁడికంఠె అని యుండవలెను కాని ఆం బా. కారుఁడు నానా స్థములలోఁ పైఁడికంటి అని వ్రాసియున్నాఁడు.)

సీ కంఠభూషణమును గనకాక్షినామంబు పైఁడి
కంటి యనంగఁ బరగుచుండు.
ఆం. వా. ౩. ౫౩.

పైఁడికొండ. వి. (√పైఁడి.) మేరుపర్వతము, కనకాద్రి

మత్తకోకిల. వెండికొండకుఁ పైఁడికొండకు
వింధ్యయున్ బలుకొండకున్, కొండ
రాయఁడు బంపె లేఖలు కోటికాలరి
పంపిచేఁ. వీర ౩. ౧౦౭.

చ. దస్యుభయాఁకలు పైఁడికొండపై,
ననయముఁ గాపురంబులుంగి సన్నియోఁ
గాచుచునుండు నెంతయుఁ
ముయా. ౧. ౯౩.

ఇత్లో॰ పైఁడిమల, కొం.

సీ. దేవళ్లకెంతులఁ దివియఁట గారాదు లలిఁ
బైఁడిమల తేఁకి నిలిపి రండు.
యయా ౩. ౩౪.

పైఁడిగోళ్లు. వి. బ. (√పైఁడి) కిన్నెర, వీణె మొదలగునవి మీఁటునప్పుడు పెట్టుకొనెడు బంగరుగోళ్లు.

ఉ. కీరముకోజ్జవాణి యొకకిన్నరి కిన్నెర మీఁటి
మీఁటి యొయ్యారపులీల నేఁగి వసుధా
ధిపుఁ గన్గొనె జిల్గుపయ్యెదన్, హారముఁ
జక్కఁబెట్టెడు కుచాహితహస్తము పైఁడి
గోళ్లు హింసారతిసేయుదర్పకుని సంపెఁగ
ములుకులఁబోలె మించఁగన్
మనుచ ౫. ౬౮.

పైఁడిచూలాలు. వి. (√పైఁడి.) వసుంధర, భూమి.

గీ. అమరెఁ బుప్పొడిదిప్పలై యంతనంత, మెట్ట
దామరపాకులమీఁద జాతి, పైఁడిచూలాలి
చెవిళ్లు వాయఁ దోఁట, కిలిమిచెలి పెట్టు
కెలవంటకంబు లనఁగ. (యయా. ౪. ౯.)

పైఁడిచేల. వి. (పైఁడి + చేల.) విష్ణువు ధరించెడి కనకాంబరము, పీతాంబరము.

ఉ. పైఁడిచేలకొం, గించుక జారి నొక్క
తరకేతను హస్తము కేలఁబూని
పారి. ౧. ౬.

పైఁడితంగేడు. వి జా. (√పైఁడి) వృక్షవిశేషము, బంగారమువలె పచ్చని పువ్వులు గల తంగేడు. †.

సీ. జిల్లేడు వెంపలి ఎద్దువెంపలి పైఁడితంగేడు
తంగేడు తగిడి యును. (హంస. ౪. ౧౦.)

పైఁడితామర. వి. (√పైఁడి.) ౧. బంగరు తామర.

ఉ. . పెల్లు కోటిలో, విచ్చిన పైఁడితామరల
వెంబడి వచ్చిన కమ్మగాడ్పులన్, మెచ్చుల
రీతి హర. ౬. ౧౦.

౨. స్థలపద్మము, మెట్టతామర.

సీ. స్థలపద్మ మగు మెట్టతామర యనఁ బైఁడి
తామర యనఁ బచ్చతామరి యన, నేల
తామర యన ఆం. భా. ౨. ౬౯.

పైఁడిదొర. వి (√పైఁడి.) ధనాధిపుఁడు, కుబేరుఁడు

సీ. అది పైఁడిదొరరాణియనుఁగుఁజెల్లెలుసుమీ
యువిద గారవము సేయుదువుగాని.
సుయా. ౪. ౧౩౫.

ఇట్లే పైఁడిరాయఁడు, పైఁడిఱేఁడు. మం.

చ. నలువయుఁ బైఁడిరాయఁడును, న్మలలును
సంద్రములున్ మొదల వందగు నిజ్జగ మెల్ల
నీవయై, వెలుఁగుచునుండు వేలుపులవేలుప,
మమ్మెనవారు దాలుపా.
చ్చ. రా. సుం. ౧౮౦.

పైఁడినెలఁత. వి. (√పైఁడి) శ్రీకాంత, లక్ష్మీదేవి

మ. గెలుపుంబైఁడినెలంతఁ గైకొనిరొ వగ్గిం
పన్ జగం బంతయున్ ..
యయా. ౧. [illegible].

(గెలుపుంబైఁడినెలంత = జయలక్ష్మి.)

పైఁడిప్రత్తి = పయిఁడిప్రత్తి. వి. (√పైఁడి.) బంగారువలె పచ్చనిగింజలుగల ప్రత్తి, కార్పాసభేదము. (శ. ర.)

సీ. . పాషాణముల కెల్ల పైఁడి ప్రత్తి.

పైఁడిముడుచు. అ. క్రి. (√పైఁడి.) ౧. గర్భాదానము చేయు.

ద్వి. ముని కోటకే పైడిముడిచిన పడుచు,
చనుగుబ్బ గోరొత్తి చను గబ్బివాఁడు
అ. మ. క. ౧. ౩౮. పా. ౧౧. పం.

౨. నిశ్చితార్థము చేయు. (శ. ర.)

పై(పయిఁ)డిముడుపు. వి. (√పైడిముడుచు.) నిశ్చితార్థము. (శ. ర.)

పైఁడియుమ్మెత్త. వి. (√పైఁడి.) కాంచనము. [illegible]

సీ. పైఁడియుమ్మెత్త నాఁ బరగుఁ గాంచ.
గీ. నాహ్వయము . (ఆం. భా. ౨. ౫౩.)

పైఁదేలు. అ. క్రి. (పైన్ + తేలు) బహిర్గతమగు, వెలువడు.

సీ. సర్వాతిశయిత రాజసము పైఁదేలఁగా జడ
గుంపు ముడికెంపు సొరుమీఱ.
ఇందు ౧. ౧౬౧.

పైఁబడు. అ. క్రి. (పైన్ + పడు) ౧. పూను, చలపట్టు

ఉ. పానీయము వేరువాఱు నని పైఁబడి
యొక్కఁడు వల్కెనేనియుం, దానినవాఁటి
పత్రములఁ వ్రాయు కెఱింగిన జ్ఞాతివర్గముల్,
డాపిన బందుమిత్త్రులు నొడంబడ నిచ్చిన
కొన్న యప్పులుం, వ్రాసినయిల్లు వేఱు
తెలుపందగువానికి నూ కెఱుంగఁగన్.
విజ్ఞా. వ్యవ. ౧౮౬.

౨. వ్యాపరించు, ప్రాప్తించు.

క. బిడ్డలకు బుద్ధి సెప్పని, గ్రుడ్డికిఁ బిండంబు
వండికొని పొండిదె పైఁబడ్డాఁ డని ఫీసుం
డొఱ్ఱగొడ్డములాడంగఁ గూడు గుడిచెద
వధిపా. భాగ. ౧. ౩౧౩.

పైఁబెట్టు. స. క్రి. (పైన్ + పెట్టు.) పెంపు.

ద్వి. వడుగులచేత నీవార్త విన్నప్పుడే, తడయక
వే రానితప్పు పైఁబెట్టి, యలుకమై ముఖ
పద్మ మర్వ్వలఁ జేసి, పలుకవో . .
ద్వి. హరిశ్చ. ఉ. ౨౦౦౯. పం.

పైకము. సం. (క. పైకె, ప బ్యా. త. పయిక్కం.)

౧. రెండు కాసుల నాణెము, కాకిణీద్వయము.

సీ. కా సనఁగాను గాకిణి పేరు విలసిల్లుఁ బైకి
మంచనఁగఁ దద్ద్వయము వెలయు.
ఆం. భా. ౨. ౨౪౮.

క. ఉరపైకంబును జేయని, హరివాసరమునకు
పై నిజాత్మజుఁ దునుమన్, గవాలుఁ జేతఁ
బూనిన్యకరణి యనుపమెులకు మేదఁ
గాల్పుటనుమ్మీ. దశా. ౫. ౧౪౩.

౨. రొక్కము, వెల.

సీ. . అమరు రొక్కమునఁ బైకమన ధనము.
ఆం. భా. ౨. ౨౪౫

సీ. కొమ్మ పైకమ్ము లేకమ్మ జాలుల కని మాచు
మీఁగారంపుఁ జాపుడలిపి .
రా. వి. ౧. ౫౪.

సీ. సగలుఁగెం ద్లెవి పైకమ్ము దప్పించు పై
కమ్ము పెప్ప నే చేకొనంగ బిల్వ. ౧. ౮౧.

౩. సమూహము.

క. సకియు నడుము విలాసరపైకము సొమ్ము
గము దీనిమృదుమధురోక్తుల్ పైకముఁ
దగదు న్నవలా, పైకములో నెల్ల మేలుబం
తిది బళిరా. జ ౧. ౨. ౧౦౪

చ. .. వీఁగెఁ బల్లకీ, కదల నతంబుగా నగరి
కావలిఁ గాచిన రాచపైకముల్
రా. వి. ౨. ౬౮.

సీ. ... పిండు కొత్తము తొట్టి పైకము
దాఁటెలార్ద. గీ. . . వర్గము తగు ...
ఆం. భా. ౨. ౧౦౦.

పైకూటమి. న. (√పై.) ఉపరిసురతము, పురుషాయితము.

సీ. ఉపరిసురతసంజ్ఞ యొప్పును మగపోల్కి-
కూటమి యనఁ బైకూటమి యన
ఆం. భా. ౨. ౧౪౦.

పైకొను = పయికొను. అ. క్రి. (√పై)

౧. మీఱు, అతిశయించు

చ. అనియని యుగ్గడించు ధృతి యల్లలనాడినఁ
దల్లడించుఁ బైకొనుతలఁ బోరగించు
భార. విరా. ౨. ౨౧

సీ. మాటిమాటికిఁ గూర్మి మాటువేసెద నన్నుఁ
బైకొన్నవలవంత బయలువఱుచు
విక్ర. ౧. ౧౨౯

౨. (కామక్రోధాదులచే) విజృంభించు, చెలరేఁగు

మ. అశ్వికులు పైకొని యేఁది మానవులం
దనిమిష ప్రమోదుపకు రథంబ లున
భార. భీష్మ. ౧. ౨౬౭

క. చలపాడిచి యంకిలిడుచును, ఒలుమలు ముం
గాళ్ళఁ ద్రవ్వి బలువిడిఁ ఒసికాఁ, ఫలఁ
గ్రుమ్మి విడుచుఁ బైకొని, పాలమంతయు
నవిసి యగుచుఁ బొగిరు పెలంగన్
సీతా. ౨. ౫౬

ఉ. చీకటితప్పనం బరులచేడియలన్ గమియింప
దూతికా,లోకముమాటతీపులకు లోఁబడి
భీత్యభిమానలజ్జలన్, బోకడఁబెట్టి ప్రాణ
శోకపాఁకముఁ గైకొనకుండు సాహసుల్,
పైకొని చేరి తన్నుఁ భయపాగ్న్యములందును
భక్తిఁ గొల్చి రాన్. నైష. ౭. ౪౨

మ. మగవారి నొమ్మిగ మెత్తి చూడఁ గులశాస్త్ర
ధర్మము లుప్పవే, తగవే పైకొనఁగాక కూర్మి
బలకంతంబైన నారాజు ధైర్యగుణో
దాతుని దర్తు మల్లముఖులారా యేల
చింతింపఁగన్. వరాహ. ౩. ౧౨౯.

మ. దంతావళిబృంహితంబు విని శైలాగ్రంబు
పైనుండి పైకొనుసింహంబు మాఱుంబడోలెఁ.
దశా. ౪. ౨౨౦.

౩. (యుద్ధాదులందు) ఎదుర్కొను, తాఁకు, పయిఁబడు.

క. దానఁ గడు దర్పి నాతని,సేన యరాతు లతి
యెఱిఁగి చెచ్చెర గలసం,తానముతోడం
బైకొని, యానృపతిఁ జెఱిచిరి .
గౌర. అశ్వ. ౧. ౧౯

వ. ఇవ్విధంబున నాచార్యుం డేచిఁ నతని
ప్రాపున భవత్సేనలు గలంగి పెగొనియె
భార. భీష్మ. ౨. ౬౫

సీ. ఎంతెంత నగపడినట్లు రఁగనిచ్చుఁ బైకొనఁ
జూచినఁ బరువువెట్టు (విక్ర. ౨. ౧౩౫.)

౪. మతించు, కదఁగు

ఉ. మేరువు బూరిగాఁ దఱచు మిన్నులచేతన
మూయఁ బైకొనున్, నీరధిఁ బుక్కిలింతు
నను కవిక. ౫. ౧౩౩.

క. నా కిపు డెఱిఁగింపుము సుశ్లోకునిచరి
తామృతంబు శ్రోత్రాంజలులన్, బైకొని
జుఱ్ఱియుఁ దనివిం, గైకొనకున్నది మనంబు
గరుణోపేతా. భాగ. ౪. ౩౭౨

౫. కలుగు, సంభవించు.

సీ. భయరసాటోపంబు పైకొని ముట్టినఁ గాతరుఁ డసులతోఁ గంప మదరె.
భార. విరా. ౨. ౧౦౭.

క. విను వత్సరగ్రహావళ్యను దేశంబులకు నశుభమును శుభమును బైకొను ...
మార్క. ౮. ౧౯౭.

సీ. తనువునఁ బైకొన్న తాప ముజ్జనచేసి తోలఁ గాడికన్నీరు తొలఁగఁద్రోచి.
విక్ర. ౧. ౧౫౯.

౨. పొందు.

ఉ. కన్నులపండువై ధగధగం బెగిరంగు దళంగళింపఁగాఁ, జెన్నువహించు నీపసిఁడి చేల వహించిన నీలవర్ణ స్వాయిస్సుతోఁ బాదు మీఁదినగ మెల్ల ఘనాఘనపంక్తి వర్షి పైకొన్న మెఱుంగులంగరుడఁ గొండగతిం దిలకించె నంతయుఁ . (కవిక. ౨. ౨౦౦.)

౩. చలపట్టు.

క. కొదు వాదు మీఱఁ బైకొని, సుమసారా శంబు వేసి ప్రహర్షింపకు ప్రాంరమునా రతి గమునా ధృతి,శమనా మదకీరగమున శంబర దమనా. రసిక. ౮. ౧౬౨.

౪. పడు, ప్రసరించు, మీఁదఁబడు, మీఁదగు.

చ. వరసప్రటల్కఁదీర్పుతతి శార్ఙ్గసుదర్శననంద శాఙ్ఖసం,భరణగుణాప్తి నెన్నదుము పైఁ గటిపై గళంబుపైఁ, హరిపలుఁ గేలఁ బైకొన సుఖాంబుధి నిచ్చలుఁ దేలలాడు నిం,దిర గృహరాచఁగాక . (పారి. ౪౫. ౮.)

గీ. పురుషు మన మెంత దృఢమైనఁ బువ్వుఁ బోఁడి, విశ్రుతి బైకొన్న సగపాంత పెన్న గాద. కవిరా. ౨. ౧౪.

సీ ఒతఁబద్ధయ వైన నడిరి పైకొనఁ జూచి చెన్నంటియురుట నిశ్చేష్టఁ బొరయు.
భార. విరా. ౨. ౩౦౯.

గీ. వయసువాఁడును మిగుల బాగయినవాఁడు, నన్నిట నొయారి యైయుండునట్టివాఁడు, దైవగతి నొంటిపాటునఁ దగిలెనేని, యోష చెడి పైకొనద యెట్టియువిదయైన.
సారంగ. ౨. ౯.

సీ. తమినిఁ బైకొను చకోరముల వేడ్కఁ జూచి పుంభావసంభోగమునకుఁ దివురు
దశా. ౩. ౧౪.

ఉ. కేరఁగ రాదు నవ్వి గిలిగింతలు పెట్టఁగ రాదు చెక్కులం, జీరఁగ రాదు గుబ్బలు ఘచిక్కునఁ గ్రుమ్మఁగరాదు కేళిలో, మీఱఁగరాదు పైకొని రమింపఁగరాదు
హంస. ౧. ౯౮.

౫. సోఁకు, వ్యాపించు.

ఉ. . నీకరుణార్ద్రదృష్టి పైకొన్న వసంత లక్ష్మి నెలకొన్నలతావళు లయ్యె వేసులో, యన్న శుకప్రకాండ విను మన్నిటఁ బుణ్య శరీరి వెన్నఁగన్. కవిరా. ౩. ౧౪౫.

సీ ప్రత్యూషపవనాంకురములు పైకొనువేళ వామదస్తూలిపరత్వమున లేచి
మనుచ. ౧. ౫౮.

స క్రి. ౧. కవుంగలించు, ఆలింగనముచేయు.

సీ. తొలుత రంభ. గీ. బలిమిఁ బైకొంటను లచిలునికినుకఁ, గవిస యొడ లిది గర్భా మనుచు వేఁడఁ, దత్తనువు మున్ను నెత్తుటఁ దడిసి పదన,యినధరణిఁ ద్రవ్వి పూడ్పించె వినకులుండు. చం. రా. ౫. ౯.

(' రంభాపరిరంభణారంభసంరంభం ' ౨౦. చం. రా ఆర. ౫ పైన గద్యము)

ఉ. నీవు మెఱుఁగు పైకొనుచు నుఁ జల్లఁగఁ గముఁగొను మానసకముల నెత్తి కురులంటున నునా. (కవిరా. ౫. ౧౩౯.)

ద్వి. ముద్దుగా నంగఁ దనుఁ దనరముల
నింపుగూరంగ నెలమి పైకొనుచుఁ గ్రా
గన్న, హాత్రి
ద్వి. పరమ. ౫. ౪౧౦. పా.

౨. ఆక్రమించు, ఆవరించు.

ఉ. అవ్యయవవ్యవాయ లోకప్పడుపీడికవాడ
కుండుఁ దీ, దివ్యసరోజధామకము దీధితిమాత్ర
దినేశమిత్రతా,భవ్యము దనఁగన్న నెడఁ
బాయుఁ బ్రదోషములన్నచోఁ బ్రదోషవ
వ్యసనంబు పైకొనఁగఁజాలునె దీని జగ
త్త్రయంబునన్ వసు. ౫. ౯౭.

మ. స్వవిఘ్నంబంతయుఁ గానదీక బహుళా
జ్ఞానాంధకారం బిస్నగఁ బైకొన్నఁ
బదార్థతత్వ మెఱుంగంగాలేను మాకు
దశా. ౧. ౨౧౪.

క. చను నెడ శ్రీరాముఁడు ప్రావని నవనిజరూప
వైభవశ్రీ నుల్లంఘుచు నిడి దాన విచిత్రా,
తనురాగప్రౌఢి వచ్చు తనుఁ బైకొనఁగన్.
రాఘవ. ౨. ౩౧. (రామాయణార్థమున.)

౩. పొందు, కూడు.

ఉ. మాచనవు ద్రోయక యీఁదగు లోభ
మోహమహల్, గైకొన పుట్టుచోట నవకంజ
దళాత్మునినామవిస్మృతిం, బైకొనకుండ
దావనె శుభంబగు మోఁదిమదీయజన్మముల్.
భాగ. ౩. ౫౩౦.

మ. సమయాభిజ్ఞతఁ గిమ్ముటంబు.. విదియారం
భించెఁ గాఁబోలునా, సుమరం దద్ధ్వని
మానిసుల్ రతిఁ దామై శాఖలం గొనన్.
ప్రభా. ౫. ౫౬.

౪. మీఱు, అతిక్రమించు.

సీ. ఖగముల కీమందగతి యేఁటి కని రాజ
హంసలఁ బైకొనునట్లు నడచు.
కు. ౧౦. ౯. ౬.

పైకొలుపు(లుపు) = పయికొలుపు. స. క్రి. (√పైకొను.) పైకొనఁజేయు,

(కలుగఁజేయు.)

ఉ. శాకనదీప్రదీప్తకలికంబుల నిచ్చలు నిల్పి
నన్నుమల్, పైకతలింగపూజనము సల్పుతఱిన్
రవణించుఁ దక్వడా,కాకులకింకిణీరవము
ఘంటలు ప్రోగుట ధూపధూమముల్, పై
కొలుపున్ సమర్థగతిఁ బర్వెడు గుగ్గులు
ధూపధోరణిన్. (పాండు. ౧. ౧౦౫.)

సీ. కామాక్షి యీ పల్లవములకు నీమోవి తళుకుఁ
గెంజాయఁ బైకొలుపుకొనక.
కవిరా. ౨. ౧౪౮.

(మీఁదఁ బడఁజేయు.)

మ. యతిరాజన్యతపోమహాజలము చల్లారంగ
సౌదామనీ, లతికాహుంకరితాపమహానికరలీలా
లాలసాపాంగసంగతతన్వంగీలకాంబుధిస్ఫుట
తరంగశ్రేణి పైకొల్పు మోహతపత్త్రాసన
యట్లు చేసిన జగజ్జాలోపకారంబుగన్.
కవిరా. ౪. ౪౭.

సీ. అదరి యింద్రుండు బ్రహ్మాస్త్రంబు పైకొల్ప
నది మురాంతకు నాభియందు డింద.
పారి. ౫. ౩౦.

(ప్రసరింపఁజేయు, వ్యాపింపఁజేయు.)

సీ. పసిఁడికొండగడు పైఁ బఱచిన యట్లు
దిక్కులఁ బసకాంతి పైకొలుపుచాని, పైవ
తేయు ... హరి. పూ. ౪. ౯౫.

(సోఁకఁజేయు.)

గీ. రమ్యలావణ్యధూర్తికరరత్నరాశి, కల్మషు
విరహాగ్నిశిఖలు పైకొలుపకమ్మ.
కవిరా. ౩, ౧౭.

పైచీర = పయిచీర. వి. (√పై) ఉత్తరీయము, పైబట్ట.

సీ. … శాఖలచేతియందు, వెదికుంభ్రణోజాలు
వెదగొంది ఒనాలువర్ణచిత్రితాజినము పైచిం
గాఁగ. భార. విరా. ౧. ౨౧౧.

గీ. ప్రాంతపైచీరచెఱఁగున బడుగువాఁడు, పేద
పైలంబు చిదిపి రా శన్ని యుడుచు.
నైష. ౮. ౧౪౭.

పైచెఱఁగు. వి. (√పై.) పైటకొంగు.

ఉ. చంచలనేత్ర యిట్లు తన సంగతి సొప్పుటఁ
గాంచి మాని నాఁ, గొంచెపుబట్టఁ బై
చెఱఁగు. శకు. ౩. ౩౭.

పైచే(యి). క్రి. (√పై.) ఎక్కువది, ధికము.
(వ్యవ.) ఆమె అందఱకు పైచేయి.

పైచేయు = పైకొను. స. క్రి. (√పై)
అంటు, సోఁకు.

సీ. పైచేయఁగలిగానే ప్రహ్లాదుని హిరణ్యాక్షశిశు వే
నగు నవగడపుఁబనులు. విప్ర. ౪. ౪౯.

(పైచేయు = బాధించు, అని భావము.)

పై(పయి)జోఁలు. వి. (హిం. పైజార్.) ముచ్చె,
పాపోసు. (శ. ర.)

ద. పైజాఁలు స్త్రీ.

పై(పయి)జోఁలుమిట్ట. వి. (√పైజోఁలు.)
మృత్స్న్యవిశేషము. (శ. ర.)

పైఠ. సం. వి. ఆ. స్త్రీ. ఆఁడువారిపైటం.
(శ. ర.)

(ఇది సంస్కృతనిఘంటువులలో లేదు.)

శా. . అంశాశ్రుతీ, సాపగ్రంథికులాంగ నాటుచ
కటీపైరాటుగ్రాహాశా, వాపాటచ్ఛర రామ
దాస శఠ దాసోహ మ్మనన్నందసా.
అప్ప. ౩. ౧౯. (శ. ర. పా.)

పైరకము. సం. విశే. (అ. ఈ. అ.) పిఠరము
నందు వండఁబడినది. (మాంసాది పిండివంట,
ఉండ్రాళ్లు, కుడుములు, కెం.) (శ. ర.)

పైరాణము. వి. ౧. ప్రతిసానపురము.

ఆ. ఇట్లు విక్రమార్కుఁ డేగ్లిన విజయుఁడై, కాలి
వాహనుండు లీలతోడఁ, జారు తెల్లఁ
బొగడఁ బైరాణమున మహోగ్రా జయుఁగఁ
జేసి రాజ్య మచటఁ. (ద్వా. ౧. ౧౩౫.)

(విక్రమార్కుఁడు) ఓ పైఠాణము దప్పల
విడిసిన. ద్వా. ౯. ౧౨౨.

౨. ఒకానొక [illegible].

సీ. రాణ నొప్పారు పైరాణంబుసింగిణీ తళుకుల
కోరులతరకటంబు మనుచ. ౪. ౭౦.

పైరాణి = పయిరాణి, పైరిణీ.
వి. (హి. పైరణి.) ౧. జీను.

సీ. జాళువాపైరాణిసాలుఁ దూలఁగఁజేసి గదు
రుతో ల్కాటిసీమఁ గదురుకొనియె.
టీకా. ౧. ౧౫౨.

సీ. గాలలోవి హులవాసి పి మది ప్రాపిన పైరాణి
దలిపెంపు గాంచె తోఁ (చంద్రా. ౨. ౭౮)

౨. జరిబట్ట.

సీ. పైరాణియరిచట్లపై నిగ్గుచివ్వలజవ్వాదివాసన
నివ్వటిల్ల. భాను. ౪. ౩౭.

సీ. మహాపుష్కలు ఘటించి పైఠాణి సవరించి ౝగి
మేని కొకవింతసిరి జనింప. (శశి. ౧ ౧౩౪.)

సీ. పైపచ్చడాల్ పత్తిరగపు మెఱుఁగుపై
రాణించు చలువపైరాణి మీఱ.
రా. వి. ౨. ౪౩.

౩. దేశవిశేషము.

సీ. వలికంప్రటంగిపై వలెవాటుచేసిన పైఠాణి
తగటుదుప్పటి నటింప. (రా. వి. ౫. ౩౫.)

వ. .. మేలిపలిపై సరిగించు చలువపైఠాణి
నేఖువ చేలముగుం గిడి
ఉ. రా. ౪. ౧౪౮.

పైఠిణీ = పైఠాణి. వి. ఇఫ్. జలతారు.

తా కంగులొ దరిన పైఠిణీ కోక వన్నెమీటి
గాణింపఁగాఁ, కెంగల్వల్ చెలిగొప్పునం
నొఱి పై కెంతం గుబాళింపఁగా
విజ. వి. ౨. ౧౫౪.

ఉ. మేలిపసిండివ్రాఁతచనుమిట్టలకుఁ గాలిచల్వ
పైఠిణి,చేలచెఱంగుతై యచటఁ జెల్వగు
కేలుప్రఫేటి పెంచరల్
ఉ. రా. ౧. ౫౮.

పైఠీనసి. సం. వి. ఇ. పుం. ఒక ఉపస్మృతికర్త (కల్ప.)

పైతామహము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. పితామహసంబంధి. ౨. పితామహునివలన ప్రాప్తము. ౩. పితామహుఁడు (బ్రహ్మ) అధిదేవతగాఁగలది. (అస్త్రాది.)

పైతామహికము. సం. విణ. (అ. ఈ. అ.) పితామహసంబంధి.

పైతృకము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. పితవలన ప్రాపించినది. ౨. పితృసంబంధి. ౩. పితృదేవతాకమైనది.

వి. అ. న. పితృదేవతావిషయకమగు శ్రాద్ధము.

పైతృమత్స్యుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కన్యకొడుకు, కానీనుఁడు. ౨. ప్రసిద్ధుఁడగువాని కొడుకు. (విశ్వము.)

పైతృష్వసేయి. సం. వి. ఈ. స్త్రీ. మేనత్త కూఁతురు.

పైతృష్వసేయుఁడు. సం. వి. అ. పుం. మేనత్తకొడుకు.

పైతృష్వస్రీయ. సం. వి. ఆ. స్త్రీ. మేనత్త కూఁతురు.

పైతృష్వస్రీయుఁడు. సం. వి. అ. పుం. మేనత్తకొడుకు.

పైత్తము. సం. విణ. (అ. ఈ. అ.) పిత్తధాతువుచేఁ గలిగింపఁబడినది (జ్వరాది.)

ఇట్లే. పైత్తికము.

పైత్రము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. పితృసంబంధి (శ్రాద్ధాది.) ౨. పితృపితామహసంబంధి. ౩. పితృదేవతాకము.

వి. అ. న. ౧. అంగుష్ఠతర్జనుల మధ్యభాగము. ౨. పితృసంబంధి. (దినము, మొ.)

పైద = పయిద. వి. (ఠ. పైదల్.) పిల్లవాఁడు.

క. పసుచుం బైదలు పన్నినఁగదవి చననీ చిఱుత
తోడి కియ్యమునకు కేఁ, గదఁగుట తగదని
యాయని,విడిచి దశాననుఁడు వారు విన ని
ట్లనియెన్. నిర్వ. ౩. ౪౩.

ఆ. తిరిగితిరిగి యధికసవత్రిములోడఁ, గోఁట
దొడ్డి చొరఁగఁ గొలఁబోయి, పసుచుఁ
బైద పెంచ కొకి నొవ్వ నడుముకో, యేమి
సేతు నంచుఁ ద్రెళ్ళుచుండె.
భోజరా. ౪. ౧౩౮.

ఉ. . . అలరు బిడ్డలు జంటఁ బైదలై
జాలధసార్జినంబు నిలు ముంగిలియై గర
పద్ము దర్పతకా, బాలిసవారి కెట్టు లను
వర్గను ధర్గ ... (పాండు. ౫. ౧౨౩.)

చూ. పైదలి.

పైదలి = పేయిదలి. వి. (పైఁడి + అలి.) ఆఁడుది, స్త్రీ.

సీ. జవరాలి నెఱికెఱి జడవాహముల మించఁ
దడియార్చి ముడిచెఁ బైదలి యొకర్తు.
వసు. ౫. ౧౧౭.

ఉ. ... నూఱుఁగఁ జొచ్చె వంటస్త్రీ, పచ్చని
వింటువాఁ డపుడు పైదలిపైఁ దలిరాకుఁ
గైదువుల్. విజ. వి. ౨. ౧౬౪.

క. పైదలి నలు వెన్న నలుతపడఁతికిఁ దరమె.
అచ్చ. రా. బాల. ౧౩౫.

పైనడుచు. అ. క్రి. (పైన్ + నడుచు.) దండెత్తి పోవు, మీఁదికి నడుచు.

గీ. వరుస మాళవబర్బరధరణిపతుల, పైనడిచి
భీషణంబైన ఖండనమున, బహువిధాయుధ
పటిమచే భంగపఱిచె. (కళా. ౭. ౧౧౫.)

పైనమ(ముల)గు = పయనమగు. అ. క్రి. (√ పైనము.) ౧. బయలుదేఱు.

ఉత్సాహ. ఇంకశంకలుజ్జగించి యుర్విభున్,
బ్రాపులేదు కొండుపాండు పైనమై ధరిత్రికిన్.
వి. పు. ౫. ౭౩.

ఉ. పైనము లైరి పాండునరపాలతనూజులు
పాంచాలీ. ౫. ౪౯.

వ. .. అతనితోడఁగూడఁ బావకపతేతగాజ
పాకపాణులు పైనంబులైరి .
వైమ. ౩. ౩౭.

౨. దాడివెడలు, దండెత్తు.

క. తనతేజము తనబలమును, దనగర్వము తన
మదంబు దనసంపదయున్, ఘనతరముగ
వచ్చెరువుగఁ, బనిగొనఁ బరహితుమీఁదఁ
బైనంబయ్యెన్. హర. ౨. ౯౨.

పైనము = పయనము. వి. (సం. ప్రయాణమ్. ప్రా. ప్రయాణం.) ప్రయాణము, బయలుదేఱుట.

ఉ. పైనమి దేలయన్నఁ గ్రతుభంగముఁ జేసిన
దోసము .. కళా. ౨. ౧౩౪.

ఉ. పడిమరకట్టగాడ్పుదురఁ బైనముపోఁగని
వెగ్గరేఁడు . చంద్రా. ౨. ౧౬.

పైనముచేయు = బయలుదేఱుఁజేయు.

ఉ. పైనముచేసి తంత్రీకను పంచెను పంతము
తోడ నిట్లతో, ధ్యానగిరింబు వెల్వడి . .
చం. గా. ౨. ౨౧.

జ పైనపు.

పైపచారము. విణ. (పై + పచారము.) వంచకము, కపటమైనది.

క. నయగారవుఁ దమిఁ గపటప్రియముల మెఱు
మెచ్చుబల్కి వింతను మిథ్యాచయముల
న్నపచారివు, నయగున మానిఁగూడి కొన్ని
నాళ్లు రమింపన్. విప్ర. ౪. ౧౩.

పైపడు = పయిపడు. అ. క్రి. ౧. మీఱు. (౨. ర.) ౨. మైకొను, కవియు, సంభవించు.

క. ఆపద సమస్తలోకులఁ, బ్రాపించుఁ దొలంగు
నపుడు పవనముభంగిం, బైపడునాపద దప్పించిన,
భూపాలా తలఁగు నొకఁ డొందు శుభం
బుల్ . భా. రా. అర. ౨. ౨౪౪.

(రెండిటికి నిదియే యుదాహరణము.)

౩. కడఁగు, ఉద్యమించు

క. పాపాత్ములారులనూరక, చూపోపక బాధ
పెట్ట సొఁగయుదు నెందుక, బైపడుదురు
దుష్ప్రాధుక, దీపించిన పాటివారి దెరువరు
గణా, శేష. ౪. ౪౩,

౭. అ. క్రి. పొందు, రతిఁజెందు, కూడు.

మ. వనితా యుల్లజగంబులుం బటమునన్
వ్రాయంగనేర్తున్ సుపర్వనరాహిప్రముఖ
స్వరూపములు చిత్రప్రాప్తిమైఁ జూపెదం,
గని నిన్నుం గలలోన పైపడిన యా కల్యాణ
రత్నాకరున్, మనవాఁడంచు సెజింగిపటి
మదిలో నున్నించి నన్మెచ్చవే.
ఉ. హ. ౫. ౧౧౪.

క. రూపము చెలువది చిత్తరు, రూపంబుల
యందుఁ గలదు సుచిగాని యతి దక్, పైఁ
బడి చోట మనసిని, పాపపుఁబిటుకింతే
లంబ బందయుఁ గలఁడే (కవిక. ౮ ౧౧౫.)

అ. క్రి., స. క్రి. ఎదిరించు, ఎదుర్కొను.

చ. క్రీడి త్రిగర్తునిచాపదండకే, తేరులు ద్రుంచి
పైపడి తమ్ముల నంతకు ప్రోలికన్పి.
భార. ద్రో. ౧. ౩౪౪.

పైపయి. వి. మీఁదిమీఁద, బహిర్భాగము.

చ. . ఘనపంక్తితోఁ బొడిగాని పైపయి
స్వేదలు బుద్బుదపంక్తులు వోలెఁ బోరులన్.
మనుచ. ౧. ౪౧.

విశే. మీఁదమీఁద నున్నది, బహిర్భాగమున
నుండునది.

చ. . భవాదృశసాదుచిత్తముల్, ఘుటి
తాపరాగముల పట్టునఁ బైపయి కిన్కఁ
బూనియున్, బారయువులోఁ గతోరతఁ
బ్రఫుర్ణికమాధ్యతోట చెప్పదున్.
దశా. ౩. ౧౬౩.

మ. అనుదుం బైపయి మాటగాక యిది యూహా
యాత్మ శృంగారకో, భవలీలాయక మేరి
కిప్రియము నీపల్కుల న్మనోవర్తనం, బును
చేకొంబగుజేని ... కళా. ౫. ౫౯.

(మనమునందు లేనిది అని భావము.)

క్రి. విశే. అధికముగా, మిక్కిలిగా.

ఉ. . కోసలరాజతనూజ సెయ్యపుం, జట్టికి
రామభద్రునకుఁ బైపయిఁ జేయుటఁ గాక
భద్రిముల్. ఉ. భా. ౬. ౫౫.

క. ఇప్పుని దలిదంద్రులకుం, జెప్పఁగ వశె వంచుఁ
దలఁప పిచ్చితి మిగులం, ముప్పిరిగొనుచుం
బైపయిఁ, గప్ప నీలా. ౨. ౭౦.

పైపాటు = పయిపాటు. వి. (√పైపడు.) ౧.
(కామక్రోధాదుల) విజృంభణము, ఉద్రేకము.

ఉ. ఘోటకరూపుఁడై యతఁడు క్రొవ్వెన
లారకు కూరిమి పైపాటున డాయ ...
కాశీ. ౪. ౨౩౦.

మ. గతిసంరంభము మీఱ నిర్గతధూరత్నంబు
పైపాటునన్. మనుచ. ౨. ౭౩.

శా. ప్రాంచద్భూషణ బాహుమూలరుచితోఁ
జాలిండ్లు పొంగారఁ బై యుంచు లోఁబడఁగఁ
గౌఁగిలించి . మనుచ. ౨. ౬౮.

౨. యదృచ్ఛగా వశమునఁ బ్రాపించుట.

క. నాపత్ని నిర్నిమిత్తము, గోపించి తొలంగి
పోవఁ గ్రుస్సి మనస్సం, తాపంబుతోడ వెద
కుచుఁ, బైపాటుగ నిన్నుఁ గంటి భాగ్యము
కతనన్. వరాహ. ౬. ౧౯.

(పైపాటు = తలవనితలంపు ?)

పైపెచ్చు = పయిపెచ్చు. విశే. ౧. నిస్సా
రము.

ఉ. ఆచ్చరపువ్వుఁబోండ్లు సరసామృతధారయుఁ
గల్పవాటియున్, ఆచ్చియుఁ జంద
మామయుఁ దలంపులమానికమును దలంపఁ
బైపెచ్చులు దీనికి న్సమరుచేయుచు నందిని
యబ్జు పాటుచుం, బచ్చికఁ బండియున్న
యది కామిని పేరుపుటాపుఁ జూచితే.
పారి. ౨. ౯౫.

౨. కేలోకటి, భిన్నము.

క. కేలోక టనఁ బైపెచ్చన, మాటు యిమ్మడి
యనఁగ సమాహ్వయములం పెం,పాఱను
వ స్త్వంతరముపు,కు . ఆం. శే ౧౫.

పైయెద = పయ్యెద, పయ్యెద. వి. (పై + ఎద) పైఁట.

సీ. .. ాంతో త్తరీయంబు పయ్యెద పయ్యంట
పైఁట పయింట. గీ. పైయెద పయంట
నాఁగను బరగుచుండు .
ఆం. భా. ౨. ౧౯౫.

పైరి = పయిర, పయర. (శ ర.)

పైరగు = పయిరగు. అ. క్రి. (పైరు + అగు.)

౧. సొగబడియగు.

సీ. అన్దె నేతకుడొచ్చినపుడున్నదీవిలోఁ బైయూ
ఱదీవులు పైరు గావె. కళా. ౧. ౧౭౯.

౨. పెరుగు, వృద్ధినొందు.

లయగ్రాహి. . సహకారములదేలా, ఫార
ముల జారుహిమవారిశ్రితసారణులఁ ద్రైరైన
చెంగలువయూరికలలో
వసు. ౧. ౨౨.

పైరము = పయిరము. వి. ౧. ధేనువు, ఆవు.

ఉ. క్రొత్తవ నొండొకళ్లు తమకే తమకే పిలు
పంచుఁ బైపయిక్షా, గొడ్డీలు పాఁడిపైర
ములు కోకలు గూకలు ముందుముందుగా,
కఱ్ఱుబు రిచ్చి వచ్చి అలవాకిలి గాతురు
కేకిరింబవల్ వైజ. ౨. ౭౨.

చ. బంటుబానిసలుఁ బైరియుఁ బయ్యరయుఁ
చేసుచెట్టు లో,నయినసమస్తపంపదలు పన్న
బిత్తిరికి వచ్చిపెట్టఁగాఁ, బ్రియలు ధరించు
సొమ్ములతోఁ బెటుకపెట్టఁ జలింప కంతకున్.
కళా. ౬. ౯౫.

పైరు = పయిరు. వి. (క. పయిర్. త. పయిర్. బ. పైరులు, పైర్లు, పైళ్లు.) ౧. సస్యము, చేను.

సీ. పై నంగను బయిరుపా పకి యనఁ
గాను సస్యము చెలఁగు ...
ఆం. భా. ౨. ౩౯.

చ. .. పువుఁదేనియుసోనకాలువల్, జనము
పైరుపంటలకుఁ జాలవె యిన్నటికైన సెన్నఁ
గఁ . ప్రభా. ౧. ౬౬.

ఉ. కొల్లగ సెల్లవైరులను గొంతును జంతున
లేక చేయఁగాఁ, దల్లడిమంది వచ్చితిమి .
నీలా. ౨. ౫౪.

౨. మొదటిపంట తర్వాత పొలమున పెట్టెడు సస్యము.

వ్యవ. మొదటిపంట సొమ్ము దానిది వానికి సరి పోయినది. పైరుపలన నాలుగు వందలు వచ్చినవి.

౩. ధాన్యము.

వ. కలియుగమహిమలు కాపరులు కాశీ
ప్రయాగలు ఎష్టికిములు గమ్మసరులు అట
నూటనాలుగు వగల పైరుల చేరుడు
బియ్యంబు పటిపసారంబులు .
ప్రబంధ. ౧౧౭.

గీ. పచ్చడంబులు సెనగలు పంచదార, పనస
పండ్లును కెంటకులు పైర్లు నన్ను, బియ్యములు
కూరగాయలు నెయ్యి మేఁక, పోతులాదిగ
గొంచు వినమ్రాత్తి మెఱసి.
షట్చక్రి. ౨. ౪౭.

౪. ఓషధి. (చూ. పైరులరొకిమీఁదు.)

ప్రయోగ విశేషములు : పైరుగాలి.

పైరుధాన్యములు = పెసలు, మినుములు, నూవులు. మొ.

లోకో. పైరుగాలి వీఁచినచోఁ జెంని పెరుఁగును.

ఈ. పైరగు, పైరులయొకిమీఁదు.

పైరులతొకిమీఁదు = పయిరులతొకిమీఁదు. వి. (√పైరు) ఓషధీశుఁడు, చంద్రుఁడు. (శ. ర.)

పైలపేటా. వి. అలంకారముగా చేసిన ఒక విధమగు అంచు.

సీ. మెలిపెట్టి చుట్టిన తెలిపరంగిముడాను పైల
పేటా దబ్బు పనులఁ జెలఁగు
శుక. ౨. ౪౭౭.

సీ. మెలిగొనఁ జుట్టిన తలపాగచెఱఁగుంచి పైల
పేటాచుట్టు పట్టుశాలు. (హంస. ౨. ౫౬.)

పైలుఁడు. సం. వి. అ. పుం., ఒక మునివ్యాసశిష్యుఁడు.

పైవచ్చు. అ. క్రి. (పై + వచ్చు.) మీఁదికి వచ్చు, ఉపద్రవకరమగు.

వ. అతఁడంత పరిహాసగర్వంబున నుద్వృత్తుం
డై కదంగి.

క. ఆహరమున్ బ్రతిమునఁ గదం, సాహసమునఁ
జేయిపట్ట జడియక తిదియనే, ఓహో తన
మెచ్చులు తన, కాహా పైవచ్చెననుచు నభ
వుఁడు మీటెన్.
(భాగ. ౧౦. పూ. ౧౫౪౦.)

గీ. రఘుకు పట్టించిపగివాఁడు కమలవైరి, కింపుఁ
బోలిన యుగ్రశేఖరుఁడు వాఁడు, తేనమా
మని చూడకు మాను చెలిమి, యకట
పైవచ్చు కొఱఁగకే మారికుమారి.
విజ. ౩. ౪౫.

(కొంతర్థముల కివియే యుదాహరణములు.)

పైవెట్టు. అ. క్రి. (పై + పెట్టు.) బయలుపఱుచు, ప్రకటించు.

సీ. పైవెట్టమియె కాని పైకొనఁతమికల్మి సత్త్వ
పులకలు సాక్షిపలుక. (శివ. ౩. ౨౧౩.)

పై(పయి)వోవు. అ. క్రి. (పై + పోవు.) ఉన్మార్గగామియగు, త్రోవతప్పి నడుచు.

వ. కరాళింపక లాఁతసేయక పైవోవక
క్రొక్కిరింపక ... (ఉ. హరి. ౪. ౨౧౩.)

(వీరేశ. పా. - ప్రయిపోవు, వావిళ్ల. పా.)

పైశాచము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. పిశాచకృతము. ౨. పిశాచసంబంధి.

వి. అ. పుం. ౧. పిశాచము. ౨. వివాహభేదము. (నిద్రించియు త్రాగి మైమఱచియు శీలము పరాకుపడి యున్న దాని రహస్యముగా చెఱచి కొను వివాహము. ఇది అష్టవిధవివాహములలో నష్టమము. శ్లో. సుప్తాం మత్తాం ప్రమత్తాంవా రహో యత్రోపగచ్ఛతి స పాపిష్ఠో వివాహానాం పైశాచశ్చాష్టమో౽ధమః.) ౩. అయోగ్యజీవి సంఘభేదము. ౪. దానభేదము (ఆక్రోశించుచు యిచ్చుట గాని యిచ్చి యాక్రోశించుటగాని గలది.)

పైశాచి. సం. వి. ఈ. స్త్రీ. ౧. ఒకానొక ప్రాకృతభాషాభేదము. ౨. రాత్రి. (విల్యమ్సు.)

పైశునము. సం. వి. అ. న. (పిశునభావము.) ౧. కొండెగానితనము. ౨. దూర్తత్వము, వంచకత్వము. ౩. దుష్టత్వము.

(ఇట్లే: పైశున్యము.)

పైష్టము. సం. విణ. (అ. ఈ. అ.) పిష్టసంబంధి.

పైష్టి. సం. వి. ఈ. స్త్రీ. సురాభేదము. (ఇది వివిధ ధాన్యవికారము.)

పైష్టికము. సం. విణ. (అ. ఈ. అ.) పిష్టముతోఁ జేయఁబడినది. - వి. అ న. పిష్టకసమూహము, పిండివంటల సమూహము.

పైసర = పయిసర. వి. మల్లవిద్యాసంబంధమగు వికములలో నొకటి.

వ. ఆ వీరుండు ఏకసర పైసర భృంగి కిరలాఘవంబులాదియగు షోడశోపవీతంబుల రీతులు నేర్చి. (హంస ౧ ౨౦౬.)

వ. ... యేకసర పైసరి ఝంపు పిక్కు కరలాఘవంబు మొదలగువిశేషమ్ము లెఱింగి
ప్రబంధ. ౭౮.

పైసరపుదండ. వి. (√ పైసరము) మల్లవిద్యాసంబంధమగు పదిరెండుదండెలలో నొకటి

వ. . కడియారభృంగి భృంగిపటలము పైసరపుదండ సింగపుదండ పాదలికదండ మొదలుగాఁగల పదిరెండుదండలును
ప్రబంధ ౭౮.

వ. పైసరపుదండ బోదలికదండ కూడ మడుగుపాదలికదండ మద్దెలసంచు మొదలగు దండలును.
మల్లి. పు. ౩. ౭౫ పా ౨౯ పం.

వ. .. అగ్నిపంచు సమదండె గజదండె భృంగిపటలము పైసరపుదండె సింగంబుదండ పాదలికదండ కుక్కుటపుదండ మొదలుగాఁగల పదిరెండుదండెల యఖండపాండిత్యంబు దెలిసి
హంస. ౧. ౨౦౬.

పైసరము. వి. ౧. మల్లవిద్యాసంబంధమగు వికములలో నొకటి

వ. ఏకసరము పైసరము ఝంపు పిక్కు కిరలాఘవము మొదలగు వితంబులును .
మల్లి ప్ర. ౩. ౭౫. పా. ౨౯. పం.

౨. రతి. (శ ౯)

౩. పైసరపుదండె

పొ

పొ¹ విణ. వృత్తియందు పొన్నుశబ్దమునకు లుప్తశేషము (దీనికిఁ బరుషములు పరమగునపుడు ను గాగమము నగును. మహేతరములు పరమగునపుడు మీఁదిహల్లునకు ద్విత్వమగును.)

ఉదా. పొంగట్టు, పొంబట్టు, పొమ్మెట్టు మొ.

పొ² = పో అవ్య. నిశ్చయమును దలపును.

ఆ తొల్లి సప్తమునుఁ దుర్భిక్షవేళ నననన్య
గతిక లగుచుఁ బ్రాణసంప్రాప్తికై, శవముఁ
గీసఁగసైన నమ్మ లంచిరిగాని, యొల్లరైరి పొ
నృపతుఁ డొసగు ధనము
పరమ ౪. ౧౭౮.

(స. ౧ పొ. ఒల్లనైరిఁట ఆద్రి పొ)

పొంకపడు. అ. క్రి. (పొంకము + పడు.) పొంకమగు, చక్కనగు
(చూ. పొంకపఱచు)

పొంకపఱ(ఱు)చు = పొంకించు. స. క్రి. (√ పొంకపడు.) ౧. పొంకపఱుచు, అమర్చు, తాల్చు, ధరించు.

గీ. ఎకిలి పూబంతివంతెపుఁ బిడికిడాని, పోఁత
యొఱపంచు మొలపంకి పొంకపఱచి.
కుచేల. ౨. ౪.

సీ. ధాత్రీభరముఁ దాల్చు తనచేయి యంతియు భుజ
పరిఘంబులఁ బొంకపఱచి.
పాండు ౧. ౯.

సీ. ఉదయరాగంబు సొంపొదవంగా ధరియించి
కంకణంబులు చాలఁ బొంకపఱచి.
కళా. ౪. ౧౨౪

౨. సవరించు, చక్కపఱచు.

వ. చిలుకముక్కుంగోళ్ల దువ్వి పొంకపఱచిన ఠావంకె చెవిగప్పు జాఱుగొప్పుల పూసరంబులు . ప్రబంధ. ౭౮.

౩. సిద్ధపఱచు, సిద్ధము.

గీ. వంచి పగఁ జొక్కువై నట్టి మంచముపయిఁ,
జలువచంగల్వచేమంతిజాజివిరులు, పఱచి
కడుఁ బొంకపఱచి రాన్పుమీఁద
సారంగ. ౩. ౧౪౦.

గీ. వేలుపులు వారు దనుజులు వీర లనుచు,
భూతసేనాళిమలం పొంకపఱచి.
దశా. ౨. ౪౩౬.

౪. స్వచ్ఛపఱచు, చక్కఁగాఁ జల్పు

గీ. ఇట్టి కావ్యస్వరూపంబు సర్పతించి, యింకఁ
గావ్యవిశేషముల్ పొంకపఱతు
వసు. ౬. ౯౦

పొంకము. వి. (√ తె. పొంకు.)

౧. ఉబ్బు, అతిశయము, ఉద్ధతి, గర్వము.

క. పంకంబులు లాఁతి నదులఁ, బొంకంబులుడిగి
తెలి పూరము స్వచ్ఛంబులగి పంచ
పంకజకోశంబుల విహరించనట జలమ్ములు
దనరెన్ ద్వా. ౭. ౭౯

క. చయిలతిగిన గరిమ, నీగుము నను
బోఁటితోడఁ జనుచుక నగవా,రాయణులు
వారి తుంచేకిఁ, బోయెడఁ బోయి
బ్రమపు పొంకము దుడుగుచుఁ.
భాగ. బ్రా. ౪. ౨౪

సీ. లీలఁ గట్టిన లోడఁ గోరంగనై చియు
పొంకనపోటులఁ బొంక మడఁచి
భార. కల్యా. ౧. ౩౪౦

క. పంకజనాభాజాదులఁ, బొంకం బడఁగంటి
తెలుగు భూరిబలమునన్.
కు. ౧౦. ౨. ౧౯౧.

౨. పొందిక, సౌష్ఠవము, ఒప్పిదము, సౌందర్యము.

గీ. స్వాంతములు పల్లవించెను సక్కదంబు,
లతఁ బంకజాతమ్ములపొంక మెడలె, మ
నము సుఖోదయస్ఫూర్తిఁ బొలుపు మిగిలె,
శారదాగమసమున కది ప్రజమకదా.
కవిరా. ౧. ౯౬.

సీ. శ్రీవత్సలక్ష్మంబు ...లరాజాలిపట్నం
జగతిపొంకంబు మెఱప.
విళా. ౨. ౨౮౨

మ. ఈ యుమటుంగుబ్బలపొంకి మీ మొగి
ములో నొయ్యారము
ఉ. రా. ౪. ౯౬

౩. నాసికమార్యము, ముద్దిపము.

గీ. ఈఁగి బ్రాలినఁ గింపు నీయగురుఁబోఁడి,
కెమ్మ మ్మొగినఁగఁ గెమ్మఁ దెలిపి,
యేలికొనవలె మన్మథకేళియందు
దశా. ౨. ౩౧౧.

౪. కాంతి, జిగి.

ఉ. ఆ లలితాంగి పుష్పవతియై దివసత్రయమున్
గ్రమించినన్, నాలవనాఁడు దా గురుజనం
బులు కుంకుమ సంకుపొంకమున్, బోలెడు
వల్పయుం బసుపుముద్దయుఁ గైకొని రా
శుక. ౧. ౪౨౩.

౫. అలంకారము.

ఆ. బూదిపూఁత సన్న భుజయుగళపొంకాలు .
వేమన ౨. ౧౯౩.

౬. విధము, రీతి

శా. ... కాలాహిం దలఁదాల్పరచ్చు విరి
పొంకానఁ దరంగ[illegible], త్రాలంబైనపయో
ధిఁ జేతులన్ [illegible]
మల్లభూ. నీతి ౪.

శ్లో. భుజంగమపి కోపితం శిరసి పుష్పవ
ద్ధారయేత్. సం. భర్తృ. ౪.

ఉ. తగ [illegible] దని చుప్ప వింబునిధి మోదం
గొప్పఁ గోడ్కొంచుఁ [illegible], యునపొంకం
బునఁ గ్రుంకెఁ బంకజహితుండు
భాను ౩ ఆ.

విశే. ౧. ఉద్ధతము, ప్రగల్భము, గొప్పది

సీ. కలికి నీగొప్పచ చకన్నుఁ బొంకమా టంపం
ద్రపు ఏర్పడంభయుగము
దశా. ౭. ౩౭౭.

సీ. విరులదండలతోడి వేణికాభారంబు పొంకంబు
పిఱుఁదులఁ బొరలిరాఁగ
[illegible] ౧ ౧౦౪

౨. సుందరము, ఒప్పదమైనది

సీ. ఇంచుమేలిమి నలయించు మేల్పలుకులు
కింపులకు న్నఁ బొంకంపు [illegible]
చంద్రి ౧౫.

వ. పద్మరాగమణిద్యోతమానీవిటంకంబులఁ
బొంకంపు [illegible] హజాగంబుఁ జేరి
ఉ. రా. ౫ ౭౪౯.

౩. యుక్తము, మంచిది.

గీ. సత్యమును మనిపికొనము, పొంకు
కంటెను జావైనఁ బొంకమనఘ.
మార్కం. ౧. ౧౯౩.

ఉ. పొంకముగాని యీవలనిబొంకులు మాచవి
గాఁక . . పారి ౧. ౧౨౫.

పొంకి. విశే. (పొంకము + ఇ.) పొంకముగలది, అందముకలది.

క. పొంకి నలినీరజ స్సల, సోంకినదోషంబు
వాయు [illegible] కలిశా, కంకి నపరాంబు
నిధిలో, గ్రుంకెనొకో యనఁగఁ బ్రొద్దు
గ్రుంకుడు నంతన్. (కు. సం. ౭. ౪౯.)

ఉ. ఇ[illegible] [illegible] [illegible]
[illegible] [illegible], [illegible]
[illegible]
[illegible]
[illegible]
బొంకి మెచ్చఁగన్ ఉ. హరిశ్చ. ౧. ౩౭

పొంకించు = పొంకముచేయు స. క్రి.
(√పొంకము.) ౧. కూర్చు, అమర్చు.

క. అని తలఁపు చూపికొంచుం, జనియెం
[illegible] [illegible] బొంకించి
[illegible]
నగవు [illegible]
[illegible]

([illegible])

౨. ఆయుతముచేయు, సిద్ధముచేయు.

క. పొంకించుఁడు మాయిట్టులఁ, గొంకుల
పీసంపుగుండ్లఁ గొమ్ముల నురులం, బొంకించి
దిగువగాలివ, లంకుల ఒండంగుబండ్లు పఱుపుం
డనుచున్. కవు. ౪. ౬౩.

౩. చేర్చు, కలుపు

వ. [illegible]కమదకరంబులు కర్పూరపాటీర
కస్తూరికాది సుగంధద్రవ్యంబులు నేసి
పన్నీటం బొంకించిన కనకరజతపాత్రంబు
లును సానందో ౧. ౧౬. పా.

౪. రచించు, కూర్చు.

వ. అంకితంబుగా నాపాంకింపంబూనిన శుక
చరిత్రం బను మహాప్రబంధంబునకుం గథా
నిబంధనం బెట్టెదనిన (శుకచ ౧. ౪౯)

అ. క్రి. శోభించు, ప్రకాశించు.

గీ. [illegible]
[illegible]
[illegible]

పొంగటిసెల. వి. (పొంగలి + సెల) మా శీర్షమాసము. (శ. ర)

పొంగటిపండుగ. వి (పొంగలి + పండుగ) మకరసంక్రాంతిపండుగ (శ. ర)

పొంగట్టు వి (పొంగు + పట్టు) మే[illegible] తియు, బంగారు[illegible] (శ. ర)

పొంగడియము. వి (పొంగు + కడియము) బంగరుకడియము.

ఉ. [illegible] కడకేలి పొంగడియ మొక్కటి పోయి
గలంచc దాచిన. [illegible] ౧౧-౩

పొంగరము. వి (√పొంగు) భక్ష్యవిశేషము, ఒకదినుసుపిండివంట

సీ. పొంగరంబులు సొజ్జెబూరె కాగులు నేయ,
[illegible]

పొంగలి [illegible] (√పొం[illegible])
(పొంగిలు [illegible] పొంగలు [illegible]
పొంగిళులు, పొం[illegible])

౧. పాలు [illegible] పొంగించినట్టియన్నము,
(పాయసము, అని ఆం భా ౨. ౧౭౨.)
(దీనిభేదములు, పప్పుపొంగలి, చక్కెరపొంగలి
మొ.)

గీ. అపుడు పొంగటిపానకియ్యంబుc దమ్ము,
కీర్తిమగ నంచు నొకకూళ చేయిచ్చి.
శుక ౨. ౫౬౪.

సీ. శ్రీరంగమున నాప దీనంగc బొంగల్లు
భోజనం బొనరింపc బోదము దప్పి.
అని. ౧. ౪౧.

ఉ. [illegible] పనకుc బాలును బియ్యము
లేల పొంగళ్ళ, పొంగి [illegible]
[illegible] లిపేయంగ[illegible]
[illegible]

మ. తినరెన్ వస్నెల దిష్టవిష్ణుకృపసద్యాలో
దయాస[illegible]మె, తన యాశాబలమెలc జేకుఱ
శశిస్థాలిన్ [illegible]జ్జాదితీ, తన యాశాబల
మెల్ల మె[illegible] ముదాత్మం బొంగలిం బట
జాలన [illegible]నోదయరా[illegible]కీలం బొంగు
మ్ముగ్గాళినా చంద్రికా. ౪. ౧౦౫

౨. (పొంగలి పొంగించుకొను పండుగ) మకర
సంక్రాంతి పండుగ.

సీ. పండుగులె[illegible] నాల పశువులకు బొంగలికి
దేవలకు గొబ్బికిని [illegible] గి కొలుచే [illegible]
కండెc గుండె లా [illegible]మ్మ రిచ్చు
హంస. ౫. ౧౪

పసులపొంగలి = మకరసంక్రాంతి మఱునాcడు
పసుల నలంకరించి చేయు ఉత్సవ
విశేషము

క. ఈ కీతి [illegible] వచ్చెక, [illegible]
[illegible]
[illegible] యొసcగc బసులపొంగలి వచ్చెన్.
శుక. ౨. ౫౬౨.

పొంగలించు. అ క్రి. (√పొంగలి.) నిక్కc
బొడుచుకొను, ఉలుకు.

ఉ [illegible]నుచుc బ్రస్తుతింప ననురాగమును బొంది,
పులక లంగములను బొంగలింపc, గొడుకుc
జేరc దిగిచి ... మై. ౨. ౧౧౦.

పొంగారు = పొంగు. అ. క్రి. (పొంగు + ఆరు¹.) ౧. ఉబుకు, ఉబ్బు.

సీ. ఉరవడి వర్ధిల్లుచున్న జలంబుచేఁ బొంగారి
దసశల్ల ద్రిమ్మరిగొనుచు గీ పయోనిధు
లాక్రమించఁ, బెల్లుగాఁగ జలము వెల్లివొడిచె.
భా. అ. ౮. ౬౨౫

మ. సుగంధ సంజాతీ పిరిగొలుపై, నడి
బొంగారెడిపాలు దించుటకునై.
భాగ. ౧౦. ఉ. ౩౫౯

క. కాంతునిఁ బ్రియ మంది చెలిరేఁగ, జనిత సుఖ
నిద్ర సేసి సముచిత మంగళంబున మేలం
కాంచి కియ్యంబున నాయితమయ్యె మేని
బొంగారంగన్ [illegible]

౨. [illegible] పైకి పొంగుమనొని వచ్చు.

శా. ప్రాంచద్భూషణవాహుమూలరుచిలోఁ బా
లిండ్లు పొంగారఁగై, కుంచుల్ మోవఁగఁ
గౌఁగిలించి యధరం గ్రోలఁ
మను. ౨. ౬౫

౩. ఉల్లసించు, మెండుకొను, నిండుగా నుండు.

౪. భృంగాభములై మెఱయుచు, రంగాష్టకసుమ
ధూమరక్తాభలచేఁ, బొంగారుచు మనఁదుఁ
జెలంగెను స్వరావనడంబివిలాసములతోడఁ.
వి. పు. ౬. ౭౧.

౫. సంగగుతోడవులఁ బూఁతల, నంగుగఁ
గైపేసి యందు నాడెగుతమిచేఁ, బొంగాడు
కేడుకతో, సింగారపుఁదోఁట దిరిగెఁ
జెలువలు దానన్. యయా. ౨. ౫౭.

ద్వి. అంగళ్ల సకలసామగ్రివస్తువులు, పొంగార
వేటికిఁ బురములో నను మ.
రం. రా. అయో. ౧౨౯ పొ. ౧౫. పం.

౪. వ్యాపించు, ప్రసరించు.

శా. ధూమారాధపుఁ దుగ్రఘర్ఘరరవంబుల్
నింగిఁ బొంగార హేలాదశోద్ధతశక్తి
యుక్తి నవలీలన్ గిహ్వాతిం జేరి దంష్ట్రా
దండంబున గ్రుచ్చి యెత్తి.
వి. పు. ౧. ౬౬.

వ. (పన్నెల.) పిండిచల్లిన తెలుంగునఁ
బొంగారుచు నీలా. ౩. ౧౦.

౫. విజృంభించు, లేచు.

మ. తిరోకల ఉగ్రది దీర్చి వాసవు వైచె నవ్వి
రుఁడున్ గిడు మరితంబుగ క్రీ నాసుర
భంగిఁ బొంగారి దారుణ వజ్రపాతరయం
బునం బెటుహస్తుఁడై.
భార. ఆర. ౫. ౧౭౦.

మ. త్రిదశే వితంపాల గాఁగుఁదగు చుంబొంగారి
యాస్ఫాలితప్రాత్రత కోదండము బాహుదండ
ములఁ బత్తిస్ఫూర్తిఁ దస్మాడి ..
నార. కగ్గ. ౩. ౨౮౬.

౬. సంతోషించు, ఆనందించు.

౭. వాడుగెఱింగినప్పుడు, పొరిగొనని చెప్పి
వ పొంగారుచు మూర్వాని మిమ్మను
పుంగ్రాదా మూ చెప్పడెఁగెఁ చెదం గిరిక
ఋత. నార. ఉత్త. ౪. ౬౪.

౮. ఆ వినడము వి చూడ దివ్వెవేనలు పొంగారె.
ఉ. హరి ౩. ౯౧

పొంగిలి వి. [illegible] యూవాగు

చ. పులుఁగులఁ జూడ మాయొడల బోధము
లియు మోహపెట్టిదో, సాల
యూఁకట లియునుం బని పొంగిలి తెచ్చి
తెచ్చి యంచుఁ బడలించు పిల్లలకు
ఁగొన్నెడు మక్కువ నింతకంటెకే, తెలఁ
పఁగి బంధులందు పనుభావరమోహము
మగ్నకోటికి. మార్క. ౬. ౩౦.
(శ. ర. పా. మేపొగి. ముద్రి. పా.)

పొంగు = పొంగారు. అ. క్రి. (క. తె. పొంగు.)

౧. ఉబ్బు, ప్రమాణాధిక్యమునొందు.

సీ. తొలఁకి మింటికిఁ బొంగు దుగ్ధపాథోరాశి
కెరఁదులమీఁది మీఁగడల మెఱుఁగు.
మనుచ. ౫. ౩౭

గీ. అంత హేమావతియు హృదయాంతరమున,
భూమివిభుమీఁది మోహాంబు పొంగి పొరలఁ,
వడికి యిలు సేర వేఱొక్క [illegible] గిది [illegible]
హం. ౫. ౩౪౧.

గీ. ప్రమదగరిమఁ, దెచ్చు మ తదను పుత్రకు
సంతసం దనవు పొంగఁ, బ్రబ్బి [illegible]
యుత్సవాంబరముఁ బూనె.
రామా. ౨. ౧౨.

౨. అతిశయించు, మించు, పెరుగు.

మ. మనమునం బ్రమదంబు పొంగి దివిషన్ము
ఖ్యుండు ధీరుం డెదురొ్కొనె నీహారగిరీశ్వ
రుండు సుమనఃకోదండసంహారునిన్.
వా. ౪. ౬౦

ఉ. పొంగిన [illegible] గిరాంగిఁ
గూడి యుండెను (నా. పంచ. ౩. ౧౬౮)

గీ. ఘనతరఫలా[illegible]కపిలికలుగ, గిరిరాజి
[illegible]తోరణములుఁ, బొంగు నెలమాని
[illegible]
నృపుఁడు వనా [illegible]

౩. వ్యాపించు, ప్రసరించు.

గీ. [illegible]లరి పాంచజన్యమూతి నప్పుడీయ, పాంచ
జన్య[illegible] బిది ప్రతిభటంబు, వారియుద్ధత
ధ్వానంబు దెసలఁ బొంగి, మ్రింగుఁ దన్మహా
శంఖసమిద్ధరవము. (ఉ. హరి. ౬. ౬౫.)

౪. సంతోషపడు, ఆనందించు, వికాసమొందు.

క. విని శౌరియుఁ దీఁగ గాల్లిం, జెనఁగెం దా
నమమఁ బొంగి భీష్ముఁడు
భార. ఆది. ౫. ౨౧౭.

క. ఘాటక నిగతి శరహతి, గిటడఁచి నిశాట
ఝూటకీశవాట, జ్యాటంకృతిభుగు [illegible]
పతి, యాటోపముఁ జూచి పొంగి రమరులు
నింగిన్. చం. రా. ౨. ౮౬.

చ. గుముదిని పొంగెఁ బద్మినులకుఁ దొలంగె
నభస్థలిం జకోరములు వెలంగెఁ గోక
నికాయము గ్రుంగె నిందుఁడు పూర్వభాగమున
వెలిం (శృం. శకుం. ౨. ౨౬౫.)

౫. విజృంభించు.

క. విను కొండిసోవఁ [illegible]దుఁ డెం, పున
మారొ[illegible] కడిమి మీఱి పొంగి యదరివన్,
మొన గుంతయైన విలుగుం, జను నేకయ్యంబు
(భాగ. ౧౦. ౧౮.)

పొడువక్కొల్లలైనన్

(బలరాముఁడు) చ. [illegible] సపెత్తెఁ గ్రసము
నాఁడు పొంగులకుకాలుని భంగి నదిల్చి
నిల్వ [illegible] ౫౪౬.

౬. [illegible], [illegible]

చ. [illegible] పక్షాలు మహామఖవాంతి
సుధాంశు[illegible], [illegible]లములు
పొంగుగాఁ [illegible]త్యకోటికిఁ, బెషివ[illegible]
[illegible] పెదపంటివోఁ
[illegible] గాహులు [illegible]
ఆము. ౧. ౬.

చ. పొలఁతుకి గుబ్బచన్నుఁగవ పొంగునకయ్యెద
చాలదయ్యె [illegible] వలి యుసురాగి మెంత
[illegible] నాగినిఁ గాంచునయ్యెడన్
కవిరా. ౫. ౧౨౪

౭. అతిశయము, విజృంభణము, ఏపు.

చ. [illegible]ధ్యాయునదోహాటలం బదలించి యాజ
నంబు నడపి వీక్షపారణము పొంగు
విసుక్తామె యెల్ల చోటులన్.
భార. శాం. ౬. ౩౦౦.

క. మిడుతలు వాలినక్రియఁ బోఁడి,పాడి
యయ్యెం గురుబలంబు పొంగిడఁగంగ
భార. భీష్మ. [illegible]

౨ గర్వము, ఉద్ధతి.

మ. ఘను వేచేతులు [illegible]
మోహాంధుని౯ హైహయూ,ప్లైనుఁ బెన్
రాజు సువర్ణుఁడై భృగుసేనూజుం డాలో
నెవ్విధం,ఘనకం బెచ్చె నెఱుం జేయుటల
నీపొం పడంగంతు [illegible]
బోరిపుచ్చెదన్ (హరి. ఉ. [illegible])

క. సంగరము చేకయుంచిన, పెంగి బుఁబులుల
సమదిసెంధుఁ [illegible] దొడరి
ఎవ్వైనెలును, పొంగుఁ దిమ [illegible]
పురి వీఁగఁటుక్ (. ౦ ౧ ౭౯.)

౪. [illegible] (౨.) ౫. గర్మవ్యాధి
విశేషము ([illegible] రోగము [illegible] వహ
రించు)

(వ్యా) ఆ పిల్లవానికి పొంగు వచ్చి తగ్గినది.

పొంగినపుడిసెఁడు = ఉన్నవ్వల్పసామగ్రికి
ల కాసంత గొప్పవత్తి.

క. అనుమంజ ఒక్కియు వ్వేచిన, ద [illegible]
డొడిసిపటి తేనఘునహోతిం, ఎనుకలంగ
సతికి నీపొం,గినపుడిసెఁడం [illegible] నసుచు
గలి యొనర్చెన్. ఉ. హరి. ౪. ౨౩౪.

జ. పొంకపడు, పొంకపఱచు, పొంకము,
పొంకి, పొంకించు, పొంగటిసెల, పొంగటి
ఎండు, పొంగరము, పొంగలి, పొంగ
లించు, పొంగాగి, పొంగుఁబ్రాలు,
పొంగుడు, పొంగుడుపడు, పొంగునీళ్లు,
పొంగులెత్తు

పొంగుఁబ్రాలు. వి. బ. (పొంగు + ప్రాలు.)
ధాన్యవిశేషము.

సీ. చంద్రవంకలు జినిసరులు కాంభోజాలు
పంగాకు ఘడమలు పొంగుఁబ్రాలు.
హంస. ౪. ౧౨౭.

పొంగుడు. వి. (√పొంగు) పొంగుట, ఉల్ల
[illegible]
(చూ. పొంగుడుపడు)

పొంగుడుపడు. అ. క్రి. (పొంగుడు + పడు.)
ఉల్లాసమొందు, పొంగు, అతిశయించు.

క. చాలఁ బరిపైత్రిప్పఁపె,ఆరీతివిభవముల కెడ్క
పొంగుడుపడఁగా, నారీజనసహచరుఁడై,
[illegible] మొక్క నధిపతి చేయుక
కావ్యా. ౩. ౧౧౯.

పొంగునీళ్లు. వి. బ. (పొంగు + నీళ్లు) చిట్టి
డుకు నీళ్లు ( )

పొంగులెత్తు. అ. క్రి. (పొంగులు + ఎత్తు)
ఉబికి పొంగు, హెచ్చు [illegible].

ఉ. కప్పురపున్ రజంబునఁ [illegible] బలియించి
సురంటిగాడ్పుచేఁ, [illegible] రవుల్
కొలిచి పుష్పతతిం గమలించి గంధపున్,
లప్పలు పొంగులెత్తి పొరలం జెరలించి
[illegible] డిప్పటిమఁదుతెల్ల విర
హాగ్నికి విందులుచేసి కోమలిన్.
కవిరా. ౩. ౧౦౮.

పొంచడము. వి (√పొంచు.) పొంచియుండుట,
దాఁగి వేచియుండుట

గీ. గూఢనివసతి పొంచడమునంగి, నలరు
ఆం. వ్యా. ౧. ౨౯౩.

పొంచెము. వి. మల్లసాధన విశేషము

సీ. ఒఱపుగఁ దిరుపట్టు కురుచ లెత్తఁగఁ బొంచ
ముల లాదుడింపులఁ బోరల మొదల,
ఒలిమి ప్రబంధ. ౭౨.

గీ రమ్మ్రచును బొంచములం గూర్చి రెండుకడల,
నిక్కి గిక్కి స్రుయి గిటు పటిరగి కూడ,
అరుగఁబడి కీలుల తగిలుక్ ఏర్నానుగిలి,
సురిని తలఁ దఁడఁ దాఁకించు నొక్క నొకరు
ప్రబం, ౮౯

పొంచిక వి (√పొంచె) యడుము కిను పట్టి కొనియుండుట పొంచియుండుట

మ భార్య పుట్టించు ప్ర యానా
య్య,ర్భంరాజం దిరిపోఁ గ్రిందఁ ల ఎం
జేపు వినికిఁ వొం,చిక నేలం ఉఁ బ్రబూల
కాలమును వచ్చి గార్వ్య మట్లుంషునో
గా ంచ ౫ ౯

(౪ పా ఇం న్దిప్పె తే ంచు ని ముద్రి)

పొంచి(చు)గొను అ క్రి (గ ం + క ను,
స్థ్యమున) దాగి నమయు నిరీక్షించి
యుండు, కను పట్టుకొను

గీ తోలుల క ష్మంగమున లపు కెంది,
పొంచికొనియున్న యి ప్వ్ర ఎంగి యుండు
ఉత్త ౪౦౫

ద్వి ఎను వంట మును పొం చుకొని ముప్పె (అ,
లను సెత్తింగియు పొంచుంగి యు
ఎండ్త ఉష్ణా ౧ గా

గీ పొంచుకొని జీకిమాట లాలించుకొంచు,
నచ్చటికి వచ్చ షేలుపురచ్చగాఁగు
వల ౫ ౪౦

పొంచియుం(చు)డు అ క (పొంచి +
ఉండు) ఎడ ం ముతో కనఁబడ క ద
మఱుఁగున మఱుఁగున కను గొనుచు ం,
దాగియుండు

వ అమ్మ డ వు నఱుం న క్కా-ఎఱపు గల
పాదయుగ్మమిం దు తి పొంచియుండిల
భార కల్య ౭ ౪౯

గీ చోరుఁ డలచంద్రుఁ డద్దంబు సొచ్చినపుడ,
వంచనము లేక ప్రియుఁడీ పొంచియుండి
వై ౧ ౧౭౪

మ అ బలం తిగుబ్రహ్మ నర్సము డాయక
రామిఁ బొంచున్న కో
దశా ౧ ౭౩౧

సీ ఎనలే మగఁటిమి నె గువాఁ దగుటకుఁ
గొం మండి క్రోఁలని ద్రుంచఁ డేని
నీలా ౧ ౪౩

పొ పి అ క్రి ఎ మదేశముతో కనఁబడకుండ
మఱుఁగున సమయమున పొంచియుండు, దాగి
యుండు

గ ల్లి, పి పువు ఉవ్వ ఎ ఱఁను
పొంచి పిందు,వరుఁడ గిడింవ నమ్ములు
నరునివిూఁద వా ద్రో ౪ ౩౦౨

సీ ఒక ఎం — ం ఖ ౪ గ యచటఁ
దిరుగఁ గొయి యుగఁబడియుండంగఁ
గొంచిచూచి నయమునకు్క కకొట్టను
ఎతెకు డరకఁ, గ్రుమ్మరఁగ
శారి ౪ ం ౭౨

గీ పొ ం ఎ ఁగి, దాఁగుకొనియుండె
నమవా దగు మహే
ఆం ౨ ౧

గీ అత్మలరుశి కూడిగము చేయుంగ వలసి, పొంచి
వ లపొంల గొంచ పోభ
రాఁడ చ ౭౯

ఎకె ను గేఁఖుతో ఎఁగి ంను పెట్టుకొని
యుండుట, ంగవి వ

ఉ ఎంచ లీయుఖుంబుఎంఖ బచ్చనివిల్లును యాని
యొక్క ం,ధంచుచు నిర్వ్యరణ బయఁచి
నెమ్మిఁ గరంచుకదంకఁ ఉాడుచూ,
మంచు గవాక్షసీమ నపు డాయుఱ

తెమ్మెరఁ గూడి వేడుకతోఁ, బొంచులు
నూదఁగాఁ దొణఁగెఁబో మకరాంకుఁడు
గానకుండఁగన్. విజ. వి. ౩. ౨౧౯.

జ : పొంచడము, పొంచిక, పొంచికొను, పొంచి
యుండు, పొంచులిడు.

పొంచులిడు. అ. క్రి. (పొంచులు + ఇడు.)
పొంచు, దాఁగియుండు.

మ. కరతూలంబున మించుఁ బొంచులిడి శాతుం
గ్రోలుఁ గప్పూరు ముం,గురులక్షిన్ గబళించు
వాతెర మెఱుంగుల్ దొద్దలాడుం బయో,
ధరకుంభంబుల నెక్కుడిగ్గుపెల పొంద న్నవి
కర్గుం ఎలో,దరినాభీనవదీర్ఘికం బొలుచు న
ధ్యాత్రీకు చూడుక్కల్ వెస౯.
కేయూర. ౪. ౧౯.

పొంజాతిమొగ్గ. వి. (పొన్ను¹ + జాతి +
మొగ్గ.) బంగారుజాజిమొగ్గ.

గీ. పంచదంతలదంతఁ బొంజాతిమొగ్గ, యుంచి
చెంగావి పెరుకపై వాంఛికూర్చి.
రా. వి. ౫ ౩౧.

పొంజిగి. వి. (పొన్ను¹ + జిగి.) బంగారుకాంతి.

చ. . పొంజిగి తొక్కులు గుందనంపుబొక్కు-
పూరు పూన .. దశా. ౨. ౧౩౪

పొంజే = పోఁజే. స. క్రి. (వార మున్నగు
వానిని) కుద్రముచేసి సన్నముగాఁ దీయు.

ద్వి. కసవులు సన్నంబుగాఁ బొంజెపొంజె, వివు
వతి యందించు వినయంబుతోడ.
(శ. ర. పొ.)
ద్వి. ప్రభు. ౪. ౨౦. గ౩. ౧౩౩. పా.

పొంటె. ప్ర. ద్రు. కొఱకు.

ఆ. . పూరుఁడు గ్రన్నన యుజ్రములు, నేపురను
ముహిసుభావ మెసఁగ, మనుజరూపిఁ
బుట్టుఁ దని, పంచె గిర్వాణహితముసేయు
పొంటె మతిఁ దలంచి.
భాగ. ఆది. ౭. ౨౩౪.

క. శివలింగ స్థాపనముఁ ద్రి,భువనములం బరమ
హితము పొంటెం గరుణ౯, ధవళాక్షి చేసి
తిన్ భార అను. ౫. ౨౩౨.

మ. భవనంబుల్ పెడఁబాపి సిద్ధపదవిప్రస్థా
నముం జేయుపొం,టె వినమ్రాంగకుఁడై
మహాత్ముఁడగు శంద్రుడ౯ వీడ్కొ-నంబోవ .
హరి. పూ ౨. ౨౦౭.

ఉ. కారణమానవత్వమునఁ గింపుఁడులోపుగ
దుష్టదైత్యులం, బోదఁగించుపొంటె నిటు
పృథ్వీజనించినవాని నాదిపం, కేరుహనాభుగా
నెఱుఁగి (హరి. ఉ. ౧. ౪౦.)

సీ. పెక్కండ్రపొంటెఁ గార్యమునఁ
బరాక్రమయిన ధనమునఁ దా నడుజడిపాటు
దుష్కర్మ పరిణతిఁ బొరయు, ఆ. కనికి నాక
లోకమునకు నిచ్చినలగు
భార. అను. ౨. ౭౪.

పొంత. స. (సం. ప్రాంతః) ౧. వంత, సమీ
పము.

క. . ంతినునందమునరదము,పొంతం బోవలదు...
భార. విరా. ౫. ౨౦.

క. చె కిరఁగని యగ్గిపొంత వెన్నయుఁ
ఎ తెఱ౯. విక్ర ౩. ౭౮.

సీ. క్రొ తదీవన లిని గాను మని పీసులపొంత
గాలుకలఁ జప్పళ్లుచేసి. (భాగ. ౬. ౯౪.)

౨. తీరము, ఒడ్డు.

సీ. పూర్వాపరాంబురాశిపొంతఁ గెంజాయచెఱ్ఱౌగ్న
విన పవదంపుఁబొద యుఁబంగ . చంద్రుండు
గ్రాలె నధిప. (భాగ. ద్రో. ౫. ౨౩౫.)

ఆ. ఉర్వీశ యొకదివ్య,పురుషుఁ డొక్క-
కొలనిపొంత నున్నఁ, గాంచి
నిర్వ. ౧౦. ౯౦.

శా. ఈమందాకినిపొంత నీమునులతో నీవృత్త
వాటంబులో, భామా రోఁ దప మాచ
రింతు . మనుచ. ౩. ౧౨౭.

౩. సైపు, చోటు, ప్రదేశము.

సీ. పూగీసుకంధరాపుంజితక్రముకతాంబూలీదళ
ము లొక్క-పొంత నెసఁగ.
వసు. ౫. ౪౯.

సీ. ఒకపొంతి ...లగాంచెనికరాంతప్రాంత
ముకచెంత ...లసంతతి కుజకాంతము
ప్రబంధ ౪౧.

౪. జోలి, ప్రసక్తి.

క. కౌంతేయాగ్రజుఁ ...లము,పొంతం బో
వొల్లఁ డనుమ బహు లి ద్యకొనఁ .
భా. ఉద్యో. ౧. ౨౩౫

క. విను మనఘ యింక ...తం,బునకం జోం
దుష్కృతంబు పొంతిపోఁ బో నే,
... ౩. ౫ ౪౨౫

సీ. తలఁ పెల్ల నష్టపడగ ప్రదీపితముగాఁ బున
రుక్తిదోషంబుపొంతఁ బోక
ప్రహ ౨. ౩

రూ. పొంతకడ, పొంతకతె, పొంతికాఁడు,
పొంతకుండ

పొంతకడవ = పొంతికుండ. వి. (√పొంత)
పొయ్యిదగ్గఱ నుంచుకొను నీళ్లకుండ

సీ. ... చుల్లినికటఘట మనఁ బొంతకడవ
యనంగ ఆం. భా. ౨. ౨౪౭.

పొంతకత్తె(త్తియ). విశే. (√పొంత.)
నాయికానాయకులను గూర్చు స్త్రీ.
(వి. అని శ. ౨)

సీ. పుట్టినీనామధేయంబు తావికత్తియ యన
నెడ,కత్తియ యనఁ బొంతకత్తియ యనఁగఁ
జుంబెనకత్తియ యనంగఁ దనరు.
ఆం. భా. ౭. ౧౧౦.

పొంతకాఁడు. విశే. (√పొంత.) నాయికా
నాయకులకు సంధానముచేయువాఁడు.

శా. ఆజన్మస్థిరధర్మకర్మనిపుణుండౌ రాజు రాచి
ల్కా-మే, లేఖలో డొకపొంతకాఁ డయి
తనుం ద్రిప్పంగ న య్యంతియు, యొల్లఁ...
వచ్చుటఁగోశేఁ బూపొదలలో నున్నట్లు
వీక్షించి యా,రాజవేషుణ వెంటనంటఁ బని
గారా మాఁ సాధస్థలిన్.
కుసల. ౪. ౧౪౭

పొంతకుండ = పొంతకడవ.

సీ. కొళ్ల సాఁకినఁ బొంతికుండలో విష్ఠించుఁ
గొద్దితో త్తులపొంతు రద్దు కిద్దు.
శేను. ౭౫.

పొంతన = పొంతనము. లాలనము, బుజ్జగింత.

చ. నయమున ప్రీతి నాపి మది నమ్మనఁ దఁటి వ
వాపె మాటలం, బ్రియ మునరించి పొంత
నల కేటము వెంచుచు సమ్మదంబునం, బయి
పడి గుహ్యముల్ ఒయలు పర్వఁచుఁ జెక్కుల
లజ్జ వాపుచుఁ, మెయివడి గౌరి నీశ్వ
రుఁడు మేకొలిపెన్ రతికిం గ్రమంబునన్.
కు. సం. ౯. ౩౪౫.

పొంతనము = పొంతన. వి. (పొందు +
తనము - వృత్తిని వర్ణలోపము.) ౧. (జ్యోతి)
గ్రహనక్షత్రాదుల ఆనుకూల్యము.

గీ. ఆతఁడును బొంతనము తెల్ల నరసి లెస్స,
యున్న దని పల్కె- యాకెయి యొక్క-
లగ్న, మేర్పఱిచి యుగుఁబోరుగు వెలుఁగ
నుండఁ, దశరథనూభవ నరినికి ధారవోసె.
శుక. ౨. ౧౭౭.

ఉ. .. గురూత్తమా యిటి సుఖాస్పదలగ్న
మొకండు నీవు పొంతనములఁ జూచి
పెట్టుమ వేం. మా. ౫. ౪౪

సీ. పొంతనంబులు చాలఁ బొందు లందురు
గాని, యెప్పుడీయెడఁ బాట్లఁ జెప్పరైరి
కలు. ౪ ౩౮.

౨. అనుకూలస్థానము, నెలవు, ఆస్పదము.

క. మంతనములు సన్నిధులకుఁ, బొంతనములు
ఘనములైన పుణ్యముల కిదా, నింతనపూర్వ
మహౌఘనిష్కృంతనములు రామనామకృతి
చింతనముల్ భాగ. ౯. ౩౬.

వ. . విద్వాంసులకుఁ జెన్నును వింతలకుఁ
బొంతనంబును ప్రబంధ. ౨౨.

పొంతువ. వి. పొత్తు, స్నేహము.

ఉ. శాంతనవుండు సర్వగుణసంతతికిం గలవాఁడు
గాఁ జేయు, త్యంతహితంబు లీవలుకు లాహవ
మొప్పమ ధర్మసూతితోఁ, బొంతువ మేలు..
పార. ఉద్యో. ౨. ౧౭౬

(పొంతము. శ ర పా, పొంతువు. చి. ౨ పా)

పొందమ్మిమొగ్గ. స. (పొన్ను¹ + తమ్మి + మొగ్గ) బంగరుతామరమొగ్గ.

సీ. కామకేళికిఁ బెంపుగుబ్బపొందమ్మిమొగ్గలు నే
రెదపెఁ జేర్చఁ గదానని
వై. శశిం. ౨. ౭౪

పొందళుకుబొమ్మ. వి. (పొన్ను + తళుకు + బొమ్మ.) బంగరుకాంతులీను బొమ్మ.

గీ. వన్నె దయసేయఁగదవె పొందళుకు బొమ్మ.
కృష్ణ. ౮. ౧౩౮.

పొందించు. స. క్రి. (√పొందు.) పొందఁ జేయు.

(౩) ప్రాపింపఁజేయు, పడయఁజేయు.

మ. ఎప్పుడున్, దనుజవ్రాతముఁ ద్రుళ్ళడంచి
దివిజేంద్రశ్రీవిలాసంబు పెంపునఁ బొందిం
చుట నీకు న్నైజముకదా భూతేశ భూరారి
మర్దనసంక్రీడ యొనర్చు లోకముల కత్యంత
ప్రమోదంబు గాఁగ.
నాగ. ఉద్యో. ౧. ౧౩౦.

గీ. శాంతిఁ బొందింపఁ బ్రాజ్ఞుమన్మతసహస్ర,
పరిచితంబైన బహుశాస్త్రపత్రయుంబు
కాశీ. ౨. ౨౨౫.

(చ) పేర్చు, ఉంచు.

ద్వి. అందంద యమరిన సాధూపకరణములు,
పొందించి పొంగించి భూమిజఁ దలఁచి.
రం. రా. కిష్కిం. ౨౦౨. పా. ౧౮. పం.

శా. నాతోఁ జలంబొప్పఁ జేసి డీకొల విశ్వ
నాయకునికిఁ బొందించినాఁ డెవ్వఁడో.
కాశీ. ౨. ౧౧౮

(ట) చొప్పించు, తూర్చు.

మ. అని ఎల్కన్ విని యేతదగ్నికృతపద్యం బత్త
తాళీదళంబున వ్రాయించి మెఱుంగుకత్తి
యొఱలోఁ బొందించి తా న తఱింబని
పొంతం గనియెన్
(శుక. ౧. ౧౦౩.)

పొందిక. వి. (పొందు + ఇక.) ౧. పొంకము, ఒప్పిదము.

క. అందముజెఱున వృథగాము, వం దళుకొత్తంగ
మధుగంధయుతరసోక్తిన్, పొందిక వహింప
నపుడొయిందుమతి పురోహితున కిట్లని
పలికెన్. ఇందు. ౨. ౧౦౯.

ఉ. పారము లేక యున్న కవిచాతురి మెచ్చరెఁ
తన్నలార తొయ్యారములోడఁ దాళధర

యత్నతుహినాంబు ఘటించుచున్న యం,భో
రుహగంధిన రతిపొందికమందల రాధి
కకున్ జే, మారలకు ప్రయత్నమున మద్దెల
కొక్కులు ద్రొక్కెనాట్యముల్.
గంధ. ౯.

౨. (స్త్రీపురుషుల) కలయిక, సంగమము.

క. పొందికకుఁ దగినయువతిన్, సందియ
మొక్కింతయు వలదు జనకరి స్త్రీ౯, తెచ్చెం
దుష్కులాదపి యనన్, వినుముగిది శాస్త్ర
వేదివిగదా తెలుపఁగ౯ (రామా. ౫. ౧౩౬.)

శా. . . నీదు మేలుపొం,దికలనుభోన్నతిఁ బొగడ
నీరజగర్భునకైన శక్యమే.
కళాం. ౪. ౭౬.

ద్వి. పదఁతి నీవలుఁగొంపుపసఁ గన్నవాఁడు,
తడవునే యాత్మఁ జింతామణిఁ దలఁచి,
కొలవ నీతోడిపొందికఁగల్గువాఁడు, మఱి
యేల దేవసామ్రాజ్యంబు వెదకు.
ద్వి. పరమ. ౨. ౫౭. పొ

౩. సహవాసము, చేరిక.

క. అంత నొకనాఁడు సీతా,కాంత మునిస్త్రీల
పొందికలు మరగి నిజ,ప్రాంతమహీరుహ
బహుఫల,సంతతిఁ గొని యిచ్చుఁజెలర్పఁ జన
కోంగన్ రామా. ౫. ౬౬.

౪. చెలిమి స్నేహము

సీ. తేనియల్ వడియుచోఁ దేనియల్ దమ
నాలికే వెలయుచులపొం,దికలఁ గెంద.
ఉ. రా. ౩. ౨౦౯.

సీ. చెలిమి చుట్టరికంబు చెల్మి నెమ్మి
గి పొం నొరిమె పొత్తు గారము పొందిక
యనఁ, బరగుచుండును మిత్రభావంబు
ఆం. భా. ౨. ౧౯౬.

౫. ప్రకృతి, స్వభావము.

చ. తలఁపఁగ నేను భూమరుఁడఁ దత్ప్రతి
పార్వతి వట్టిమాయ బ్రెబ్బులి భవదీయ
మానసముపొందిక నేర్పదఁ జూడ నీవు
తొ,య్యలి నటు వేడితిన్ ...
బ్రహ్మో. ౪. ౨౮౯.

౬. విధము, రీతి.

క. కింపులలుకావుఁ బెట్టుక, చెంపొలరా
మాంత్రికుండు చీకటిదయ్యా,లం బలుమ
బూది జల్లిన,పొందిక వెన్నెల చెలంగ
బుధులు నుతింపన్. ప్రబంధ. ౭౨.

పొందు = ఒందు. స. క్రి. ౧. ప్రాపించు, పడయు, అనుభవించు.

క. ఎంతతపం బొనరించియు, సంతానము లేని
వారు సద్గతిఁ బొందం,గాంతురె నీతప మేఁ
టికి ... (భార ఆది ౪. ౨౯౫.)

ఉ. దురితయోగమునం బిఱుకటుభావముం,
బొందు సుఖంబు దుఃఖమును బొందఁగ
జీవుఁడు (భార. శాం. ౫. ౬౦౪.)

ఉ. . నిన్ను విశ్వజనమాన్యుఁడ వంచును
విశ్వసించి యి,త్తఱి సుఖనిద్రఁ బొందితి ..
నైష. ౧. ౧౦౪.

ఉ. విప,ద్భారము నొంది వందురిన పల్గును
సజ్జ్వలరాజ్యవైభవో,దారులమై కనుంగొను
ముదంబునఁ బొందఁగఁ గాంచుకంటె
నిం,పారఁగ నొందు గల్గునె కృతార్థత
యుండును గౌరవేశ్వరా.
భార. అర. ౫. ౩౪౯.

౨. రతియందు కలియు.

ఆ. పాంచజనిఁ బొంద వెలఁది తోఁచి ...
భార. ఆది. ౬. ౨౩౩.

గీ. ఋషుఁడు గామించి పొందె నప్పువ్వుఁబోఁడి,
నైలుఁ డనఁగఁ బురూరవుం డపుడు జనన,
మొందె నమృతాంశువంశకళోదయుండు
హరి. పూ. ౨. ౩.

గీ. చంపకగంధి నెట్లు పొందె నాచార్యుఁ డేను,
నను విప్రుఁడంచు రమియించు నన్యసతుల.
శివరా. ౨. ౧౦౧.

౩. కలియు, (సమసిగా) కూడు

క. కులపాంసను లయి యహిత,బులు సేయుచు
నుండు చుట్టములఁ బొందక యిమ్ముల
నండువాఁడె పుణ్యుఁడు
భార. ఆది. ౬. ౧౭౧.

ఉ. విప్రులఁ బొందియున్న యపవిత్రులఁ బూ
జ్యులు గారె (భార. ఆది. ౨. ౬౩.)

చ. వరమునఁ బుట్టితిన్ భరతవంశమునఁ జొచ్చితి
నంమఁ బాండుభూవరునకుఁ గోడలైతి
జనవంద్యులఁ బొందితి నీతివిక్రమస్థిరులను
బుత్రులం బడసితిన్
భార. ఉద్యో. ౩. ౧౦౭

క. మందుల వేరై పిడపం, బొందిన సోదరుఁ
డొకం డుపేక్షిండై పోషం దరవ వాని
చుట్టలుఁ, బొంగిన వారలకు పోవు వో
దితగులకున్. విజ్ఞా. వ్యవ. ౧౩౯

శ్లో. సంస్పృష్టినను సంస్పృష్టి. (యాజ్ఞ. ౧౩౭)

౮. ఆశ్రయించు, అంటు, తాఁకు.

గీ. పుత్రి చేసినవిధులఁ దప్పురుషుఁ గాని, తల్లి
దండ్రులఁ బొందవు ధర్మయుక్తి.
భార. ఆది. ౬. ౨౫౭.

గీ. ఇచ్చ లేక క్రుంకినను దహించునట్లు, తీర్థ
మని బొందియున్న పాతకము గంగ.
కాశీ. ౫. ౮౬.

క. ...ఉదకంబులఁ బొందని బిసరుహపత్త్రము
చాడ్పున నది విజ్ఞానఫలము భూసురవర్యా.
భార. శాం. ౫. ౫౨౩.

ద్వి. భూమి సర్వాంగముల్ పొందంగ
మ్రొక్కి. పండితా. దీక్షా. ౮౬. పా.

౫. చేరు, ప్రాపించు.

ఉ. ...ం, ఘోరమహిస్సుచిఁ దప్తగిరిఁ బొందెదు
సంయ భా. ఆది. ౨. ౧౯౭

చ. ... వేదశాస్త్రముల యశేషపారగు
మదంబునఁ బొందను బుద్ధి బాహువిక్రమ
మున దుర్గమార్గజలగౌరవభారతభారతీసము,
ద్రముఁ దఱియంగ నేఁడెను విధాత్ర
నైనను నేరఁ బోలునే.
భా. ఆది. ౧. ౧౯.

౬. వలచు, ప్రేమించు.

గీ. ఇతనిచిత్త మెవ్వతెయేనిఁ జతుర లౌకికాల,
గొన్నయది నైత్యనాథునికూఁతు రితనిఁ,
బొందినట్టుల యితనికిఁ బొందు గలుగఁ,
బోలు నైనిక మయ్యు న ప్పాలఁతియంమి
హరి. ఉ. ౩. ౧౫౯.

౭. క్రి. ౧. స్నేహించు, మైత్రి గలిగి
యుండు.

క. ఈ లోకము దుఃఖప్రాలి, యా లోకము
భూరిసుఖనిరంతర మందు దేవాలియును లేక
యొండొరులతో నెన్నఁగఁ బొంది యుండు
దురు జను లనఘా.
భార. శాం. ౮. ౧౧౧.

ఉ. వారును మీకుఁ బొంది జనవల్లభు లెల్లను
భృత్యభావనం,బే సమస్తవస్తువులఁ జేకు
ఱఁగా బ్రదు కొప్పఁగాక
భా. ఉద్యో. ౩. ౩౩౫.

ఉ. [illegible] ప్రధానులెల్లను గడుఁబాతకర్ములం
చలంబున నిన్నను వన్నెఁ బొందనీక నయ
విహీనబుద్ధు లయి కల్లలు ప్రేలిరి
కేయూరా. ౩ ౧౪౮

౨ కూడుకొను, ఏకమగు

గీ. ఘనతపోనందు మూలంబుఁ గొలఁదికుండు,
వ్యాఘ్రమును ఆవు పొదమిచ [illegible]
న, [illegible] క్రిమును శోణితం [illegible] జాలు
[illegible]లు, న యోగంబును [illegible] ద్ధి నమసిఁ
బొంద [illegible] హరి అశ్వ ౨ ౮౧

౩ పొసఁగు, అనుకూలమగు

గీ. మొదల సంఘటియించినఁ బొందికార్య,
మవల ఘటింపనేని గౌరవము దప్పు,
ప్రాతమైనన్న నమ్మి పొమ్మను నృపాలు,
డెదురఁ దలవంచికొని యుండ నెట్లు
నేర్తు [illegible] హై ౨ ౬౬

౪ సంభ్రమించు, [illegible]

గీ. తండ్రి [illegible] లోదకిద నవి లు, పొందుఁ
బరిగో గిరిపై [illegible] ప్రతియుం [illegible], ముని
చేసిన [illegible]లు తిన్నవుకొనఁగాని, తల్లిదం
డ్రులఁ గొంగవు ధర్మయు
[illegible] ఆ ౬ ౨౪౦

ఉ. అ [illegible] [illegible] [illegible] రింపదిము
[illegible] [illegible] [illegible] లీ, [illegible] రకూ [illegible]
గకలం దగ వానికి నాఁదరూ [illegible] వె, [illegible]
సౌబగాని మంద (విక్ర ౬ ౯౦)

౬ [illegible]ంగిమించు, (గలయంపు) కూడుకొను

సీ. పదినెయంబు నొకింత వావి లేకయు జేర్చు
నెలఁతతోఁ బొందఁడె నీగురుండు
శశాం ౩ ౬౧

౭ ప్రవేశించియుండు, ఉండు

క. అవిన ఒని రూకటి చెప్పెద, వినుఁ జాతని
తోడ నమరవిభునకుఁ దగఁ బొందొనరింపఁ
డొక్కసమయంబున నడఁకువఁ గులిశధారిఁ
బొ[illegible]ద నేను
గౌరి ఉద్యో ౧ ౧౨౧

క. తన హృదయమునం దున్నఁడు, [illegible] నించుక
బొందఁగను నాయెపలోఁ దా, నిశము
[illegible] [illegible] కు ౦ ౬ ౧౪౩

గీ. [illegible] ఫువంకిగోరులఁ ద్రొక్కి త్రొక్కి,
కిటకిము [illegible] గందిందఁ గిటిచికి [illegible]చి,
వూన రొమకటియుఁ బోగునఁ గొందనీక,
వరిపె ముత్యాలపేరు విచ్చి ఫుఁబులుఁగు
పాండు ౪ ౨౩౯

౭ కలుగు, ప్రాప్తించు

వ [illegible] కేవలశాస్త్రగతింబులం బడి పొరలు
నంసారులకుం గల్పితంతంబ లైనను మో
క్షంబు పొం[illegible] రవి
వా రా ౧ ౬౧

క [illegible] [illegible]జగలు వృద్ధిం, [illegible] దురు సాధు
జనులకు, దారుగమ[illegible]లు పొందుఁ దల
[illegible] [illegible]ందున్ హరి ఉ ౯ ౩౯

౮ [illegible] [illegible] [illegible]కు, చి

సీ [illegible] కోతి, [illegible] హేతువులు నిచ్చఁ
[illegible]దిపేలు వాటిల్లుఁ బండితుం డందుఁ
బొందండు (హా[illegible] శాం ౬ ౩౨౦)

౯ (కన్న) మూఁతపడు, నిమీలితమగు
(వాలు అని. ౯ ౪)

ఆ కడుపునింపఁ గుడువఁగానము కేయొల్ల,
[illegible]న్ను బొందకన్నఁ గరము దప్పి
భార. ఆది ౬ ౨౬౬

(నిద్ర రాకపోవుటచే అని భావము)

గీ. ఎలమి యేప్రొద్దుఁ గను పొందనితి మరుఁడు,
కలహమున కంటకాఁడయి కాంతఁ ద్రివ్వ.
ఆము. ౪ ౯౮.

వి. (క. పొందు. త. పొరుందల్) ౧ పొందిక, ఔచితి, చక్కఁదనము, అందము

ఆ. మంటపొం దెసఁగి యాట్టన జెలన, చేరి
కొరవేఁద్రు చిత్తవృత్తి, కనుగొనంబగాఁగ
నానలుండగుచుఁ బ్రార్థించి యొకఁగొన్నఁ
జాఁబు పడదు. (సౌర. ఉద్యో. ౧ ౩౦.)

క. పలుకులఁబొందులేక రసభంగి యొఁ దుచుఁ
బ్రాఁకవద్దె మాటలఁ దిగుదెగ్గవ పి
యొకటఁ హృదయంగ మలరింప లేకయే,
పాలమును దారి చుట్టి క్రమముం దమ
మెచ్చుగ లోక మెల్ల నవ్వులఁ బొరయుఁ
బరించు కవుల్ నరదుర్విటులట్ల చూడఁ
గాన్ నిర్వ. ౧ ౬.

ద్వి. ఇసుకదిబ్బలఁబొందు నెఁగఁ జూపుచుండు
ద్వి. నల. ౧ ౯౮౧.

(పొంపిట = పొందునట.)

౨. పొత్తు, స్నేహము

ఆ. వసుమతీశపాల వర్తించు నేనుంగు, తోడ
మైన గోవుతోడమైన, వైర మగుచు వెలుంగు
వలవదు తా నెంత, పూజ్యుఁడైన జనుల
పొందు సేస్ప (భార. విరా. ౧. ౧౩౯.)

గీ. తల్లిదండ్రిపిమ్మట నివి దేము తగినభంగిఁ, బెంచు
కొనసేర కిమ్మెయిఁ బ్రతిదినంబుఁ, బోరు
చున్నారు మిట నీవు పొందు వాసెఁగఁ,
బంచిపెట్టి రక్షింపుమీ పార్థివేంద్ర.
విక్ర. ౨ ౭.

గీ. దుర్జనులలోనఁ, గ్రూర మెలుంగని
పోనుఁ దగ్గరుండు, వానితోఁ బొందు
కష్ట శుభమ్ము దువ్వు, సారమేయంబుతోఁ
బొందు జగతియందు. పీఠం. ౨. ౨౬.

౩. చనవు, అత్యంతస్నేహము.

శా. రాజయ్యుం దనయుండు రాజగుణయుల్
రాజిల్లం డొల్లండు సత్పూజాయోగ్యత
గల్గుజంధుతతికిం బొందీఁడు
హరి. పూ. ౫. ౬౩.

౪ కలయిక, (క) కూడిక, సంపర్కము.

సీ. కరచరణాద్యంగకంబు లేలాగొ రత్న
భూషణప్రకరంబుపొందు గోరుఁగ.
భాగ. విరా. ౧. ౧౭౬.

ఉ. భావజకేళి నచ్చుపడి వెలయాలి
కూటము, బావులమేలికంపుఁ దమపొందునఁ
గా కటమీఁద నిల్పునే.
కు. సం. ౭. ౧౫౭

(చ) స్త్రీపురుషుల - సంగమము

క అందునకుఁ గొలయి వన్నెల, గంధర్వాంగ
నల పొందు గాదని సంగా, గాంధువునఁ
బడియె దకట దివ్యాంధమ వెలుఁగు గని
గొందిసొచ్చిన భంగిన్ (మను.చ. ౨. ౨౬)

చ పెన్నదురులు వట్టి చైత్యములు చాల
ఘనంబయి మందువేసవిన్, బొదలఁగ నిక్కి
దంపతులపొంపు లసాధ్యులపొందుకై వడిన్.
ఆము. ౨ ౬౨.

(ట) సంపర్కము, కూటమి.

క. విను పొందుగూడకములచాతుర్థిన జతుకాష్ఠ
ములభంగి భూతింబులకున్, మనుజేంద్ర
కలుగుఁ బొం దా, ఎనినశోత్యన్యమధీశభావము
గలదే భాగ. శాం. ౬. ౧౯౨.

(త) ఐక్యము, అభేదము

మ. పరివాదా స్వదనాదిమోదమదిరాపానంబుచే
మత్తులై, హరి మేలంచు హరుండు
మేలనుచు నాలో కొందరీపొందెఱుంగరు...
ఉ. హరి. ౨. ౬౯.

క. కుందనపుఁగాఁపులింబులు, పొం దెఱుఁగక
యున్నబిరుదములు పలికిన ద, మ్ముందదుకు
లనుచు నాలిక, నిందీవరనయనజంఘ లేసరి
చూడున్. (పొందిక, ఔచితి అని రెండవ
యర్థము) పరాహ. ౧౧. ౪౪.

(ప) అంటియుండుట, సక్తమగుట.

క. చందనము సలిల కేలిని, పొందెడలినయొక్క
యింతి ప్రోడతనమునం, గిందర్పముద్రలుం
డెడు, కెంపువలపు దాఁటువేసెఁ గచనిచ
యంబున్. విప్ర. ౫ ౪౯.

౫. అనుకూల్యము, పొం.

సీ. రాజాజ్ఞోజ్జ్వలమంత్రరక్షాబలంబున రాఁబొంపు
గాదయ్యె రాత్రిచునకు.
శైవ. ౪. ౧౨౯.

క. అప్పుడు నా మాటల పొం,దున నెద నాప
డి దశ. ౯. ౪౫

౬. నెలవు, ఆస్పదము, శరణము, దిక్కు.

సీ. భవరోగముల మందు పటుతేజముల పొందు
చాయ వెన్నెలి చెల్మిఁ జేయువిందు.
శంభు. ౪. ౮ .

క. దాని పటుదండిముల కిమ్ము,రాకిము లబ్బ
గింప కపగతరాజ్య,శ్రీనిలయులై పిశా
చములు. గానఁగఁబడి రెందుఁ బొందు
గానక చెడి. కు. సం. ౪. ౩౨౧.

౭. సాహాయ్యము, తోడ్పాటు.

క. తా నెంతకూరుఁ డైనను, భూనాథుఁడు
మూలబలముపొం దొల్లక ని,ర్మానుపరిపంథి
వరవర,సేనాపారంపరీవిజేతయగునో.
వేం. పంచ. ౧ ౨౮౮.

గీ. ఇంత యత్నంబు సేయు నీ కేకదేశ,మునను
గూడదు దైత్యులపొందు లేక.
దశా. ౨. ౭౬.

౮. ప్రాప్తి, సంభవము.

గీ. దీని వెన్నెలు లేపారఁగాను నా ప్రపో
షితమయూరికి కరాళిపొందు గలిగె.
ఆము. ౬. ౧౦౫.

మ. ఆకిఁడద్విర్జము లేమి దుఃఖములపొం దావం
బయ్యెఁ జేసి . దశా. ౩. ౧౨౦.

౯ సంధి, ఒడంబడిక.

గీ. నేఁడు మిక్కానమునితోమ్మె నెత్తి రనిల,
సుతుఁడు మదమునఁ ద్రావుట నాచి
కొలఁది,ప్రతిన విర్చు నతం డని భయముఁ
బొంది, పొంపొంగోడిన నది తోల పొసఁగుఁ
జెప్పుము. (భాగ. శల్య. ౧. ౬౭.)

క. పొం దైన తెన్ను విరసమ్ముఁ,గ్రం దయ్యెడు
చందమైనరాజుల సెల్లన్, ముందట రాఁ జొచ్చి
క్రమం, బొందఁగ మమ్ముఁ బిలువఁ బంపుఁ
డౌయ్యన పిదపన్.
భాగ. ఉద్యో. ౧. ౪౫.

౧౦. వలపు, అనురాగము

గీ. ఇతనిచిత్త మెవ్వతె యేనిఁ జతుర యొకతె,
గొన్నయది దైత్యనాథునికూఁతు రితనిఁ,
బొందువట్టుల యితనికిఁ బొందుగలుగఁ,
బోలు దైవికమయ్యె నప్పొలఁతియుందు.
హరి. ఉ. ౬. ౧౫౯.

౧౧. విధము, రీతి, పద్ధతి.

క అని చెప్పిన రాజ్యముడిం,పునఁ దక్షేవా
వినీతిపొం దెఱుఁగక యా,మనుజపతి కొలువు
పోలఁ,దను వెసఁ జనుదెంచి సేవకులఁ
గనుఁగొనుచున్. పరమ. ౨. ౫౩.

వ. .. చప్పరించియుఁ జలిపొం దెఱుంగక ...
కవిక. ౫. ౧౧౦.

ఉ. .. విశ్వముల్, గబళింపంగ సమర్థ మిట్టి
దిను విశ్వం శేను గార్యంబుపొం,దు బుద్ధి

త్రింపను తెల్పఁగొల్చి మదిలోఁ దూగాఁ
డెదుర్. హరి. ఉ. ౫. ౧౨౬.

౧౨. ఉపాయము, తెరవు.

ద్వి. శాపమోక్షము నాకు సమకూరునట్టి, యా
పొందు దయ విరాజి నానతీవలయు.
నవ ౩. ౧౭౬. పొ ౯౦. పం.

౧౩. వెంట, మార్గము.

చ. నిచ్చలు నలకోటకొమ్మలుసందుల
పొందుల నేఁగఁగాఁ జూమీ, యులకుంచెం
బతంగుఁ దనసాయరథాంగముగా శతాంగ
ముర్. వసు. ౧. ౯౫.

౧౪. అవయవసంధి, కీలు.

క. .. తుండంబులు దునిసియు వంగంబులు
బ్రస్సియుఁ గుంభంబులు పగిలియుఁ
బొందులు నొగిలియు ...
వా. రా. అర. ౧. ౨౦౫.

విశే. ౧. స్నేహితుఁడు, నేస్తకాఁడు.

చ. .. పేరిటి జంటతుంటవిల్, గలదొరవిందు
పొందు విరిగల్వకుఁ జల్వకు నిక్క ...
బ్రాచికి వచ్చెఁ జెచ్చెరన్
హ. స. ౪. ౧౬.

ద్వి. కలువలఁగవాఁడు గాముల కేఁడు, జల
జంబులకుఁ బొందు జక్కవలిందు.
ద్వి. హరిశ్చ. పూ. ౨౨౦౨. పం.

౨. అనుకూలుఁడు, అనుకూలము.

గీ. అతనిపెనుకన కర్ణుండు ననుజగణము, శకుని
యును వారిపొందైనజనపతులుంను, బోయి
రమ్మెయి. (భార. ఉద్యో. ౩. ౩౮౪.)

ఉ. పూని సహాయమై నడపఁ బొందగువంశులు
తేలు ... దశకు. ౯. ౭౮.

క. పొందైనబంధువర్గముపొం దొల్లక యన్న
కోడికొత్తువిడిచి చేతంవగనినమునకేరుట,

వింబకు నొడికట్టి తీవు సీతచరిత్రా.
భా. రా. యు. ౧౩౩౫.

౩. యుక్తము, న్యాయ్యము.

ఆ. వచ్చినట్టిజనుఁడు గ్రాహ్యంబుచేఁ దృప్తిఁ,
బొందు వగుట [illegible] గొందుగాకు
[illegible] ౨. ౩౬.

౪ ఇది సందర్భమునుబట్టి మనోజ్ఞము, అను
గుణము మున్నగు నర్థము లిచ్చును.

సీ. సిరితస్త్రపేశల సేరముఁ బామపాదునకుఁ గాలు
వలు పొందుగ నమర్చి. (కాశీ ౪. ౭౮.)

ఉ. మగువాలతిన్నెలుం, గొందుగఁ గూర్చి
య పెమ్మలుఁగుఁబోఁడిని నల్వ యొనర్పఁ
బోలుఁబో నీలా. ౨ ౧౬.

ఉ. సురవల్లభుఁ గాంచి వంకపీరముపై,
కేరి విరున్నదనవాం, భోరుహానాళ
సూత్రములఁ బొందగ దీనిలతాంతము
ల్పను, గాగచియించి రించఁ గ్రొవ్వెదర్.
పారి. ౪. ౭.

సీ. తెల్లగ్రుడ్డులు తేలగిల్లి తీపులు పుట్టి రోమ
ముల్ పొందుగఁ దొట్టగిల్లి
కా: శ. ౫ ౧౧౧.

జ : పొంతనము, పొందించు, పొందిక, పొందుఁ
బట్టు, పొందుకాఁడు, పొందుకొను,
పొందుచేయు, పొందుపడు, పొందుపఱచు,
పొందుపాటు, పొందొందు.

పొందుఁబట్టు. వి. (పొందు + పట్టు) అను
కూలస్థానము, అనువగుచోటు.

ద్వి. పురి నున్న యిటుమీఁద బుద్ధి గాదనుచు,
బోయగూల్లకును దమపొందుఁబట్లకును, వారు
వా రిఁక నేఁగ వడినొక్కనాఁడు.
పండితా. మహిమ. ౨౫౯. పొ.

గీ. పొందుఁబట్టుల నవ్వులు పొడిచిపొడిచి ...
కళోన్నదరపరాయణత్వమునకుఁ, బార మె
ఱుఁగక తిరుగు నా బ్రాహ్మణుండు.
పాండు. ౩. ౧౭.

పొందుకాఁడు. వి. (పొందు + కాఁడు.) స్నేహితుఁడు, నేస్తకాఁడు.

ఆ. తొగలయెదురుచుక్క ముగురకేల్పుల
యిక్క, జగమువింక తమ్మికంటిదపొందు,
కాఁడు కేఁడిశేల్పు గాములరొకిమీఁడు,
తూర్పుకొండమీఁదఁ దోఁచె నంత.
అచ్చ. రా. అయో. ౪౧.

ఆ. ఎల్లతనువులందు నిరవొంది తగ్గోడఁ,
బొందుచేసి-ట్టి పొందుకాని, పొందు పొంద
లేఁడు పురుషుఁడు గుణము నా, గుణినిఁ
బోలె నట్టిగుణి భజంతు.
భాగ. ౮. ౨౧౫.

(శ్లో. గుణో యథా గుణినోఽవ్యక్తదృష్టేః
౧౦. భాగ. ౮. ౪౨౪.)

సీ. సంగడీఁడు పొందు,కాఁ డంటుచెలి
నేస్తకాఁడు సంగడికాఁడు నాఁగను మిత్రుని
నామము లగు. (ఆం. భా. ౨. ౧౭౮.)

పొందుకొను. అ. క్రి. (పొందు + కొను.) చెలికొను, నివసించు.

క. మందవిసర్పిణి యన నా,నందముతోఁ జీరపేను
నరపతిశయ్యం, బొందుకొని పెద్దకాలం,
బెందుం బో కచటనుండు నిష్టమెలర్పన్.
నా. పంచ. ౧. ౩౧౨.

పొందుచేయు. స. క్రి. (పొందు + చేయు.) ఏర్పఱచు, సిద్ధపఱచు.

గీ. పుటి వాని నొక్కరుని దాఁ బొందుచేసి,
వారి నందఱఁ గావేరివారియందు, ముంచు
టకు మున్నుగా నియమించి ..
పరమ. ౫. ౪౭.

పొందుప(వ)డు. అ. క్రి. (పొందు + పడు.)

౧. అనుకూలించు, సరిపడు.

అయుగ్రాహి. ..దితివందనులతోడం, బొందుపడ
సంధి రాయబారమునం జేసి తిరుగందువల
వారు వరవిందభవుశాఙ్గన్.
౯. పు. ౧. ౧౩౩.

వ. . నిన్ను నిక్కపుఁదోఁబుట్టువుగా మదిం
దలంతు సఖ్యంబైన వాలితోన పొందుపడుం
గావున నేఁగుమీ యెడఁగుమర్యం బాసి
కిష్కింధకున్. (భా. రా. యు. ౨౦౦.)

౨. (మాట.) పొసఁగు, సందర్భశుద్ధి కలిగి యుండు.

గీ. కృష్ణభోజాంగ్నకులు కురువీర యిట్లు, రేఁగి
మద్యపానం బొనరించి మదమునఁ, బొంది
కేళి నాడుచుఁ బొందుపడని, పలుకు లెసఁ
గంగఁ దిరిగి నవ్వులు సెలంగ.
భార. మౌ. ౪౧.

౩. తగు, ఉచితమగు

వ. . నీవంటిలోకప్రవర్తనులకు నేతత్ప్ర
కారంబు లుపన్యసింపందగుఁ గాక మాకుఁ
బొందుపడునే నీ వింక నేమియుం బలుకక
తలంగి చను ౦ (హరిశ్చ. ౪. ౧౨౫.)

సీ. గ్రహశాలాయంబు మహిఁ గ్రిందుపడ
రాల్పన నది పొందుపడ నిల్ప నతఁడె చాలు.
భా. రా. అర. ౨. ౨౪౭.

౪. సిద్ధించు, సమకూడు.

వ. .. నిరవలంబధ్యానంబు పొందుపడదు ...
ఆము. ౩. ౭౪.

౫. నచ్చు, విశ్వాసపాత్రమగు.

క. తీయమృదువాక్యములు దలఁపోయఁగ నా
యుల్లమునకుఁ బొందుపడినయ,ట్లైయున్నది
యీ సిద్ధుఁడు, మాయావియొ రొక్కమీట
మది యూహింపన్. కళా. ౩. ౯౦.

౨. సార్థకమగు.

క. అవనీనాథ స్వదేశ, భువనత్రయ మసెడు మాట పొందుపడ మహా,వివిధారణ్యంబులు విశ్వభువనములుగ నుండు చేదబుద్ధియు లేమిన్.
కుచేల. ౧. ౨౭

౩. తేలికొను, స్వస్థమగు.

ఉ. . వాడుకొమములం బొందుపడంగ సాంద్రతరభూరుహపంక్తుల చల్లనీడలన్, గంధఫలాదిఖాద్యములు గైకొని కొంకక నిల్చి కొండియున్.
బా. రా. యు. ౨౪౧.

౪. వ్యాపించు, నెరయు.

ఆ. ఉరము కిప్పుల మయ్యె నుల్లసద్వరికాంతి, పూర మంగకముల బొందుపడిరెను.
భాగ. ౯ ౯౧.

పొందుపఱు(అ)చు. స. క్రి. (√పొందుపడు.)

౧. చేర్చు, కూర్చు.

గీ. పూరకమున హంకారంబు పొందుపఱచి, సంభకంబున బిందువుఁగూర్చి యంత, రేచకమున సకారంబుఁ జూచి వానిఁ, దెలియు తెలివిరియే నని తెలియవలయు.
సీతారా. ౧. ౧౪౪.

౨. సవరించు, చక్కఁజేయు, తీర్చు.

గీ. పాలతిపయ్యెదకొంగు పైఁ బొందుపఱచి.
ఉ. హరి. ౧. ౧౪౦.

సీ. కాశ్మీరతిలకరేఖామధ్యమునయందుఁ బుణ్యంపు జటిలొట్టు పొందు పఱచి.
కాశీ. 3. ౨౧౭.

౩. అమర్చు, సిద్ధపఱచు.

ఉ. ... అవనివిభుఁడు, విష్ణురాక కొనరు విడిదులు నలుపొలుఁ, బురి నలంక్రియలను పొందుపఱచె.
పరమ. ౪. ౧౧౯.

సీ. పులిజున్ను మొదలుగాఁ బురపాయసావధి కందుండ సవరణల్ పొందుపఱచి.
అము. ౪. ౨౬౧.

౪. ఉంచు, పెట్టు.

వ. . . ఒక్కచోటి తాటంకమణిమహాకలాపంబులను మరుపలాశకుసుమచాపంబులకుఁ దూపులుంబోలె నిందీవరావతంసంబులు చెవులం బొందుపఱచ వైష. ౨. ౪౪.

సీ. పటికంపురాజాలవల్లికలోనఁ గప్పురపు వీడ్యంబులు పొందుపఱచి
వరాహ. ౪ ౧౫౨.

౫. నెలకొలుపు, నిలుపు

వ. ఇందిరాసుందరీమనోహరుండగు హరిని నానందంబులో డెందంబునం బొందుపఱచి చంచలతయు వేసట లేక తపంబుసేయు నయ్యవసరంబున .
ఘటికా. ౨. ౨౫.

పొందుపాటు. వి (√పొందుపడ) సరిపడుట, అనుకూలించుట. (శ. ర)

పొందొందు. అ. క్రి (పొందు + ఒందు.) పొంగుపడు, పొసఁగు.

క. ఇం దేమియునుంగలదె, సందియ మస్మజ్జయంబు సత్యము నిక్కపొందొందని పలుపలు పలు,కందగునే యోడి యకట కక్కుఱితి మెయిన్. హరి ఉ. ౩. ౨౩౯.

పొంపడు = పొనుపడు. అ. క్రి. కాంతిహీనమగు, చన్నఱు.

ఉ. వారిరి వాడియున్నకలువంబలెఁ బొంపడియున్నమోము దా, నాతిమలాంగిఁ గాంచి వినయంబున నల్లనఁ జేరి యిట్లనున్.
ప్రభు. ౨. ౧౦౭.

పొంపిరి. వి. (పొంపు¹ + పిరి, క. పొంబిరి.) ౧. పెంపు, అతిశయము

(చూ. పొంపిరిగొను, పొంపిరివోవు.)

౨. సాంద్రత, దృఢత్వము.

చ. . వాతెఱం జెఱఁ బొంపిరి దగ వాయునంద
నుఁడు క్రేవులఁ బ్రోవులముద్దఁ జెచ్చెరన్.
బా. రా. యు. ౧౬౫౬.

(పొంపిరిదగనించె = సందులేకుండఁగ గిట్టిగాఁ గ్రుక్కెను, అని భావము.)

విశే. సాంద్రము, దట్టము.

ద్వి ... ఐక్యమంది, మునిరూపమునఁ జేర్చి
మూఁడులోకములఁ, జెనఁచి పొంపిరిగాఁగఁ
బెడచేత ద్రేయ
ద్వి హరిశ్చ. పూ, ౧౫౧౦. పం

(దబ్బుచే మూఁడులోకములు ఏకమై ముద్దకట్టి నట్లు, అని భావము)

క్రి విశే. ౧ దళసరిగా, దట్టముగా.

చ. జలజభవాండ మెల్లఁ గలశంబువిధంబున
నంచులోన నుజ్జ్వలమగుచంద్రికాపటలి
నన్నుతికెక్కఁ బయఃప్రపూరమై, లలిత
కలాకలాపసదలంకృతచారుసుధామరీచియిం
పులగనియై తనర్చెఁ బయిఁ బొంపిరిగట్టిన
మీఁగడో యనన్.
భోజరా. ౪. ౧౦౪.

౨. వి క్రి, అత్యంతము.

ద్వి. కరతలంబులు రెండ్లఁ గదియించి మోచుచు,
బిగిసి పెందొడలు పొంపిరి రాయుచుండ,
వ్రేగి రాజహంస లక్ష్ణోయ్యనఁ జనుచు.
పండితా. పర్వ. ౩౮౩ పా.

పొంపిరిగొను. అ. క్రి. (పొంపిరి + కొను.) ౧. పెంపొందు, అతిశయించు.

ద్వి. కంపరం బవనిపై దింపించి మహిమ,
పొంపిరిగొన శౌరిఁ బొరఁ దట్టుచును.
బస. పు. ౫. ౫౨౩. పం.

౨. దట్టముగా నేర్పడు, సాంద్రమగు.

సీ. అమరేంద్రరక్షితంబగు సుధాకలశంబు మీఁదఁ
బొంపిరిగొన్న మీఁగ దనఁగ. ఆ...తూర్పు
వలనఁ దోఁచెఁ దుహినకిరణుఁడు .
భోజరా. ౨. ౧౦౩.

పొంపిరివోవు. అ. క్రి. (పొంపిరి + పోవు.) ౧. అతిశయించు, అధికమగు.

గీ. ఆనితంబిని మక్కువ నసఁగి పెనఁగి, యింపు
పొంపిరివోవ నన్నేలికొనఁగఁ, దలఁచి
పొందిన నది జన్మఫలముగాదె.
వై ర. విరా. ౨. ౭౬.

క. గురుభీష్మకర్ణసైంధవ, గురుతనయులతోడఁ
గూడఁ గురుపతిబలముం, బరిమార్చునట్టి
సత్త్వము, పురుహూతా యిమ్ము కరుణ
పొంపిరివోవన్. హర. ౩. ౨౪.

చ. . సాహసము పొంపిరివోవఁగ విల్చి
కైదువుల్, విను కలయన్నిటం జెనకు
విక్రమ మేర్పడ నేను జూచెదన్.
హరి. ఉ. ౧. ౧౬౨.

౨. పొంగిపొరలు, వెల్లివిరియు.

చ. నవములు పొంపిరివోయెఁ బ్రియాగమాధ
వుం, గొలువఁగ వచ్చు భాగవతకోటులు వోలె
ససంభ్రమంబునన్. భోజరా. ౨. ౨౩.

౩. వర్ధిల్లు, పెరుఁగు.

ఉ. పుట్టిన యాలుబాల్యమున పొంపిరివోయి
జగంబు లన్నియుం, దట్టుఁడవై జయిం
చితి మహంబున ..
భార శల. ౨. ౨౨౩.

వ. ఇవ్విధంబున పాదంపకు లనురాగసంపద పొంపిరివోవం బ్రాజ్యంబు లగు రాజ్యసుఖంబు లనుభవించుచుండిరి.
సైం. రా. ౧౨౩.

౪. వ్యాపించు, పర్వు.

చ. అనులనిష్ఠ మెచ్చులి దగఁ గుగ్రి
తపఃతతిసాహలంబునఁ ద్రిజగంబులం బొగిడు
పొంపిరివోవ సహస్రవర్షముల్, ననసౌఖ్య
ము సకరంబుగ నశంకతఁ గొమ్మదిఁ జేలఁ
దొమ్మిదిం, దునిమి వాడుకుం దలలఁ
దుబ్బురిఁ జూపె నాఁడు మెచ్చఁగన్.
నిర్వ. ౩. ౬౧.

౫. గర్వించు, ఘలరేఁగు, విజృంభించు.

సీ. ఏకాదశాక్షౌహిణీసంఖ్య దైఁ జెంపునఁ బొంపిరి
వోవు నప్పుడమిఱేఁడు, వనుకి నొక్కరుఁ
డును జనలేక యొక్కటియై పోయ
భార. శల్య. ౧. ౫.

వ. సహాయులై వచ్చిన వివిధదేశాధీశులును నాతోడిసుఖదుఃఖంబుల కియ్యకొని యగ్గలికమై వగిగ్గనైన సుయోధను సముద్రంబైన నీఁదను దెంపుసేసి పొంపిరివోవుచున్నవారు.
భార. ఉద్యో. ౨. ౨౧౪.

వ. .. సకలరాక్షసదానవదైత్యలోకంబులు జయజయశబ్దంబులు గావింపఁ బొంపిరివోవుచు నొక్కవాఁడు యుద్ధసన్నద్ధుండై
హ. పు. ౨. ౨౪౯.

౬. ఉప్పొంగు, సంతోషించు.

క. సరల విడిసి గెలుపునఁ బొంపిరివోవుచు
లంకఁ దలఁచి పెను పొనరఁ జయావరులఁ
బిలిపించి పోవము, పురమున కని చప్పు
దనుజపుంగవుఁ డెలమిన్.
నిర్వ. ౫. ౯౫.

బంధురవృత్తము. . గొబ్బున వచ్చు బలే
సకలప్రభుతులితనికి వతిసులభత వసుధా
సొంపిలి పొంపిరివోవు మదిన్.
పరమ. ౫. ౧౬౧.

౭. ప్రసిద్ధికెక్కు.

ఉ. భూరికిరియుద్ధకౌశలము పొంపిరివోయి
వెలుంగుచున్న చాణూరుని ముష్టికుం బిలిచి
నూలినవస్తువు లిచ్చి .
వి. పు. ౭. ౩౯౪.

౮. ఒప్పారు, శోభిల్లు.

చ. స్ఫురదరుణాంశురాగరుచి పొంపిరివోయి
నిరంతనీరదావరణములై ప్రకాశముల వైభవ
జృంభణ ముల్లసిల్ల . కిరణము వెలింగ వానర
ముఖంబులు శారదవేళఁ జూడఁగన్.
సార. అర. ౪. ౧౪౩.

చ. భాగవతపాదజలంబులు సోఁకి వేనిఁ
దత్పురుషుఁడు భూరి ంపదలఁ బొంపిరి
వోయినవైన వానిమంపెర యురగప్రశ్న ఉగతి
జముఁబోలసటంచ్రు గోడుల్.
భాగ. ౪. ౬౧౦.

క. పురజనులును బరిజనులునుఁ, బరమోత్సవ
లీలఁ బొదలఁ బయనవ్రుపిరిఁ బొంపిరివోవఁ
గదలె నతఁ డంబరచుంబిపతాకాత
పత్రము లమరన్. భోజరా. ౪. ౩౭.

౯. పుట్టు, కలుగు.

క. పొంపిరిపోయెడు తన యన్యకంపాలితయు
యునఁ బంక్తికంధరు సెట్టుం, జరపంజాలక
శోషము, పెంపునఁ గారాగృహమునఁ
బెట్టఁగఁ బనిచెన్. నిర్వ. ౭. ౬౨.

క. కరితురగరథసమితిఁ బొంపిరివోయెడు నాదు
లక్ష్మి పంపున కెల్లన్ సగౌరవముగ సీత
కుదురుగా నొసరించెదం గుతూహల మెసఁ
గన్. భార. విరా. ౨. ౧౨౨.

పొంపు¹ = పొనుపు. వి. (క. పొంపు.) ౧. పెంపు, అతిశయము.

(చూ. పొంపెసఁగు, పొంపుతలుఁగు.)

౨. పరాక్రమము, శౌర్యము.

ఉ. పో రొనరించి యక్కజపుఁ బొంపునఁ
గూల్చిరి క్రొంతకేల్పులన్.
అచ్చ. రా. యు. ౧౨౭

౩. ఒప్పు, అందము. (చూ. పొంపెసలారు.)

జ: పొంపెరి, పొంపిరిగొన, పొంపిరిపోవు, పొంపుతలుఁగు, పొంపెసఁగు, పొంపెసలారు.

పొంపు². వి. పెద వెనుకటిభాగము. (క. వి., గ్రా.)

పొంపుడు. విశే. పెంపఁబడినది, పోషింపఁబడినది.

ద్వి. కెలయు గీరంబు మిక్కిలి వాఁలరట్టు,
పాలు వి సోయిఁ నన్న పొంపుడు యు,
మలయు సొమ్మెపలు దిమ్మరి గిస్పకారు,
లు . . ద్వి. పరమ. ౩. ౨౪౪ పా

పొంపుతలుఁగు. అ. క్రి. (పొంపు¹ + తలుఁగు.) (అతిశయము) గోల్పోవు, క్షీణించు.

ఉ. పొడలఁ దూరువారుఁ బుట్టలమాటున,
నీఁగువారుఁ బిలువులెత్తువారుఁ, ద్రెళ్లువారు
బొబ్బరించువారును, కేలఁ బొరలువారు
నై రి పొంపుదలఁగి.
అచ్చ. రా. యు. ౧౪౧.

పొంపెసఁగు = పెంపెసఁగు. అ. క్రి. (పొంపు¹ + ఎసఁగు.) మించు, అతిశయించు.

ద్వి. సేతుకాశిముఖక్షేత్రంబులట్ల, భూతలఖ్యాతి
చేఁ బొదలుమఁ గోటిలింగక్షేత్రస్నానవలీలఁ
బొంపెసంగి మార్కండేయశంభుఁ డబ్జ
భూజాదివిధప్రాప్తి పొసఁగ పెరుంగు,
రాజమహేంద్రవరంబను వీడు.
ద్వి తి. సా. ౧. ౩. పా. ౧౧. పం.

పొంపెసలారు. అ. క్రి. (పొంపు¹ + ఎసలు + ఆరు.) ఒప్పుగు, మనోజ్ఞమగు.

క. కాటుక పొక్కడు చందమున నింకి
పొంపెసలారెన్. పోద. ౧. ౮.

(దీనికి ప్రయోగ మొక్కటియే కన్పడుచున్నది. ౩. ౮)

పొంబట్టుచేల. వి. (పొన్ను + పట్టు + చేల.) బంగారు పట్టువస్త్రము.

ఆ తెరలతా, కలితపుష్పరజము గాలిఁ
దూలి, పొలుచునగవిభుండఁ పొంబట్టుచేల
నాకసము మేలుకట్టు గట్టినట్లు.
కు. సం. ౩. ౨౫౫.

పొంబా. వి. ఒక విద్యావిశేషము.

క. గాదా పొంబా మొదలగుకోణశాపము
సలు . పల్లవ్రు. ౩. ౬౯.

పొంబెళుకు. వి. (పొన్ను + బెళుకు.) బంగారు కాంతి.

గీ. కళుకుపొంబెళుకుచుంమరకావిజిలుఁగుపావడ
మెఱుంగుచిన్నారిపైఁడిసోగు, గిలుకుటందెల
బలురవల్ వలను మీఱఁ, దప్పటడు
గుల నృపపుత్రి దనరె నంత.
ఇందు. ౨. ౧౪౧.

పొంబోరవేల్పు. వి. (పొన్ను + బోర + వేల్పు.) బ్రహ్మ.

పొకాడు = పోకాడు.

పొకారు(ఱు) = పోకారు(ఱు).

జ: పొకా(రు)ఱుచు.

పోకారుచే = పోకారుచే. స. క్రి. (√పోకాడు.) నాశముచేయు, చంపు, వధించు.

ఉ. భానుకుల ప్రసూతులు కృపాపరులంట
యవధ్యహింసకున్, బూనని పుణ్యులంట ..
నేఁడరయౌ, కానకన్న మానుకుఁ బోకారిచి
యున్నియు మిథ్యచెపితే.

గాథా ౨. ౫౩.

పోకాలు = పోకాలు. అ. క్రి. (ఇది కోపదుఃఖానిష్టద్యోతకముగా నుపయోగింపఁబడును)

౧. వెడలు, నిర్గతమగు.

క. పనిలేదు వానివాసం, బున నుండఁగ నిఁకఁ
బోకాలి పొమ్మని నసుఁడె, క్కున వెత్తురుట్టి
పడ పీ, దని గోపావే ఁ జటాలునఁ
గొట్టెన్. హరి. ౬ ౧౩౪.

శా. ఓహోచాలుఁ బోకాలిపోయెదరొ పోకో
కోటిక్రొవ్వేటికిన్. పుచ ౬. ౪౫

క. కరినిభయానతో నిదపోకాలెద మిన్నలు
వద్దచోటికిన్. కాశీ ౨. ౧౫౬.

ఉ. కేలగలించిపట్టి రతికెంచిరుఁకులుసేయు
వల్లభుం, బాలుఁబోకాలు విల్నిలువు సైచు
మొకించుక తాళుమాను మా, కేళి నిశానసం
ఁచుచు వీద్వదవాడి

వేం. పంచ. ౪. ౩౫౦.

౨. చచ్చు, మరణించు.

ఉ. పాటువడియెవత్రోవ మనసావిను మున్నభ
వాంబురాశిలోఁ, గోటులసంఖ్యలైన జన
కుల్ జనుల్ బహుధాతనూభవుల్, గాటపుఁ
బుటువొందరొ పోకాలరొ వీరలసంగ
మంబు మి, థ్యాట పొరింబొరిందలఁపుమా
కృతకృత్యుఁడ వయ్యెదిత్తటిన్.

ప్రబోధ. ౫. ౨౮.

క. కూలిన జటాయు వట్టి పొ, కాలక రఘు
పతికి సీతఁ గైకొని చనియెం, బోలస్త్యుఁ
డనుచుఁ దెలుపఁగ, నేల .

చం. రా. ౬. ౧౩.

ఇ: పొకాలుచు.

పోకాలుచే(ల్చు). స. క్రి. (√పోకాలు.) పోకాలఁజేయు, పోఁగొట్టు, నశింపఁజేయు.

శా. భోగం బిపు డెందుఁబోయె నకటా
నిశ్శంక లంకాపురి, ప్రాబల్యంబుఁ బోకాల్చి
చెదవు చం. రా. ౫. ౫౯.

పొక్కడ వి. వ్యథ

పొక్కలి వి. ౭ (ప్రాయి + కలు.) ౧. మూఁడు రాళ్లు పెట్టిన ప్రొయ్యి, ఎత్తుగడ్డల ప్రొయ్యి.

సీ. కాఁపురుష్వ్వెతలు పొంగళ్లుపెట్టిన పాలకరత
చారికలపొక్కళ్లిబోలు. (శుక. ౨. ౪౬.)

సీ. పొక్కళ్లవలెఁ గుంతములు చేర్చి యామీఁద
గడితంపుపచ్చ పువారు. గీ. బరి
తద్వేళ పాకెంబువార లెల్ల.

కువల. ౨. ౧౦౬.

౨. పొయిగడ్డ.

సీ. పొయి ప్రొయ్య నా నధిశ్రయిణి వెలయుఁ,
దచ్చిలానామంబు దనరుఁ బొక్కలి యన.
(ప్రాఁతప్రతి పా.) ఆం. భా. ౨. ౪౪౧.

సా: పొక్కటిరాళ్లవలె పోట్లాడుట = అల్పాగ్రమునకై కలహించుట.

,, వారు పొక్కటి రాళ్లరీతిగా నున్నారు = గాఢమైత్రితో నున్నారు.

పొక్కు వి. ౧. గుబురు.

సీ. ఏకొంతు నని పొక్కు యిడి పోయి మత్తాళి
చూడ నాకడఁ దొంగిచూడనైతి.

వేం. పంచ. 3 ౨౫౨. (శ. ర. పా.)

౨. పాయము.

ఉ. తక్కుల దుప్పి తండి గని కో యను
గోయను దిట్టు పెండెటికన్, బొక్కి వెదల్చి
విల్చినను బో యను బో యను ...
చంద్రా. ౨. ౫౦.

(ముద్రి. బొక్కవెదల్చి. (వ్రా. ప్ర)

పొక్కడి. వి. (పొక్కు + ఇడి, హ్రస్వమున) ౧. పల్లకిబొంగునందలి దోషవిశేషము. (పేడు లేచుట.)

క. పొక్కడి పులుఁగుముక్కు నొక్క పుష్టి
చీకుదిండి .. మొదలుగాఁ గలదుర్గుణంబులు
లేక ప్రబంధ. ౬౦౫.

౨. ఛీటు, ఛీటిక.

సీ. కడుఁబెట్టినట్టి బంగరుపూఁతపొక్కళ్ల పడుపు
జాపెడు శేనివరులవలన.
కళా. ౩. ౭౩.

పొక్కప(వ)డు. అ. క్రి. (√పొక్కు.) ౧. పరితపించు, దుఃఖించు.

ఉ. ఎక్కడివాఁడ వన్న కడునీరపుఁగాలిదవిం
జెరించె ది,చక్కనిమేను నీగరువచందము
కొందును గాన మక్కటా,నిక్కము మాకుఁ
జిత్రములు నీ రగుచున్నవి క్రూరిప ర్వ
ముల్, తెక్కలిగొన్నఁ బొక్కపడకే నిను
గన్నతల్లియున్. (ఉ. హరి. ౨. ౧౩౨.)

ఉ. వెక్కుచు లక్ష్మణుండు పలవింపఁగ
రాముఁడు చేరి యూఁగఁడగ, బొక్కపడన్
విభీషణుఁడు భూసుతమేలు వచించి యి
ట్లనున్. దశా. ౮. ౨. ౧౪౦.

౨. పగులు, ప్రేలిపడు.

ఉ. ...అవరదాంబురాశిలే,ఉండినవాఁడ పొక్కి
పడకుండునె పద్మభవాండభాండముల్.
కాశీ. ౧. ౧౨౩.

౩. కుందిపడు, కోపపడు.

ఉ. .. ఓరి ద్యావంగదమాట తొంటి పూవు
వైశ్యవరుఁగ నెఁబోలు నిన్నుఁ జిత్రాంగదుఁ
డన్నఁ బొక్కపడి యానృపనాథుఁడు
పల్కుఁ దండ్రికోఁకన్.
(వై. భా. ౫. ౧౩౧.)

౪. ఉలికిపడు.

క. కక్కుటితిరికాఁడు కార్యము,చక్కటి రెయుఁ
గండ సంధ్యజామున నతనిన్, బొక్కపడ
నీవు కోఁతల,నొక్కవ నది తెలియ మన
కనువుదప్పఁగావిగా.
సా. పంచ. ౧. ౩౨౦.

గీ. పూర్ణచంద్రోదయం బన్నఁ బొక్కపడును,
దరుణి కుసుమాకరం బన్నఁ దల్లడిలును.
విరా. ౩. ౧౦౬.

పొక్కపోవడి. వి. జనశ్రుతి.

పొక్కిలి. వి. దే. అవా. (క. పొక్కుళ. త. పొక్కుళ్.) ౧. బొడ్డు, నాభి. (బ. పొక్కిళులు, పొక్కిళ్లు.)

సీ. పొక్కిట నెత్తమ్మి పొలుచు నియ్యపుపట్టి
కెరవింబునఁ దనరారె నాభి.
హరి. పూ. ౫. ౧౧౨.

సీ. వలితరంగములు పొక్కిలిసుడ్లు నాఁగారు
కలువచాల్గుబ్బ జక్కవలకవలు. గీ.
అప్సరస్సులనఁగ, నప్సరఃకామినీమణు లలరి
రచటను దశా. ౭. ౨. ౨౩౬.

సీ. పొన్నపూవులఁబోలు పొక్కిళ్లబయలుగాఁ
గట్టనేర్తురు చీర కటిరథమున.
కాశీ. ౩. ౧౦౯.

సీ. పక్కడాల్వేలుపు పొక్కిలి పసిబిడ్డఁడంచ
లేదొక్కయాడురాకు. ఆం. శా. సం. దేవ.

౨. గుంట.

ఉ. వనితకుచాద్రులం బొదమి వాటపుఁబొక్కిలి
నిండి యబ్బి జాల్గొని కటిచక్ర మాని
మెఱుఁగుందొడలై వసు. ౨. ౬౪.

(‘బొడ్డు’, అని రెండవ యర్థము.)

౩. ఆంధ్రాక్షరములయొక్క అవయవ విశేషము.

ఉ. కన్నులు దిర్ఘియుల్ నగుమొగము బవురా
తలకట్టు తమ్మిపూ, వున్నమచందమామలకుఁ
బొక్కిలి చక్కఁదనంబుఁ జెప్పఁగా, నున్న చె
మేలుబంతులు పయోధరముల్ మఱి కాను
నున్న యూ, సెన్నిక కర్కు వ్రాఁతఫల
మివ్వరవర్ణినికి న్నిజంబుగన్.
విజ. ౨. ౧౦౪.

ఉదా : పొక్కిలి అంటనందువలన ‘ద’ ‘ర’ వళి నగపడుచున్నది.

జ : పొక్కిలిచూలి.

పొక్కిలిచూలి. వి. (పొక్కిలి + చూలి.) నాభిజన్ముఁడు, బ్రహ్మ. (శ ర.)

పొక్కు. అ. క్రి ౧. దుఃఖించు, శోకించు.

గీ. పుణ్యలోకంబులకుఁ బాసి పొక్కుచున్న,
మమ్ముఁ జేకొని కరుణాసమగ్రబుద్ధిఁ, బుణ్య
గతియందు నిలుపుము ..
భార. అర. ౫. ౨౪౨.

సీ. ఏతెరువైతినో యే నని పురపురఁ బొక్కు
చుండ ర బంధు లక్కటకట.
మార్క. ౫. ౧౬౭.

౨. పరితపించు, వేదనపడు.

చ. ఒకఁ డనిరుద్ధుఁ బాపుటకు నుల్లములోఁ బగ
లేదు వాదునైనిటులఁ దలంప కిందు రజనీ
సమయంబునఁ దోఁచ్చి యెవ్వఁడో, మకు
టము దన్ని నాశిరము మానికముం గొని
పోయె నంచు నిప్పుకలఁ బొరల్చినట్లు మది
పొక్కెడు నెక్కుడు తింగపాటులన్.
ఉ. హరి. ౫. ౨౭౩.

ఉ. అక్కట గంధవాహ తిగివా హరిణాంకునిఁ
గూడి పాంథులం, బొక్కఁగఁ జేయ ...
మనుచ ౩ ౫౦.

౩. బొబ్బపెచినదగు, బొబ్బలెక్కు, (పొక్కులు) పొడము, లేచు.

ఉ. దప్పి జనించె వ్రేళులపుటంబులుపొక్కఁ
దొడంగ (భార. విరా. ౧. ౧౪౭.)

క. అనవుడు జనపతి యడుగం, బనిపిన సేమారా
వి పుని సంతసై నోరు పొక్కఁడుగదా,
యనిపి యటుం జెలిసెమాత మని కడువేగన్.
సారంగ. ౨ ౨౬౧.

సీ. మేనఁ బొక్కులు పొక్క మెదిరించి
సున్నంబు మెత్తఁజెల్లునె మీకు మెలఁతలార.
నీలా. ౩. ౩౪.

(వ్యవ) ఓరి నీబొడ్డ పొక్క ఎంతపని చేసినావురా ?

౪. (వార్తాదులు) బయలుపడు, ప్రకటితమగు.

ఉదా : ఆమాట యూరిలోఁ బొక్కె అప్పుడే మూఁడు నాళ్లయినది.

౫. ఉలుకు, బెదరు.

ద్వి. నేఁ గినిసితిసేని, చక్కఁబెట్టఁగలేరు
సాదు లేఁగినను, బొక్కనిల్వదు తల పాల
మునఁ గాని.
ద్వి. హరిశ్చ. ఉ. ౧౨౬౦. పం.

వి. ౧. బాధ.

ఆ. అసురవరులు సురల నదరించి బెదరించి,
నాక మేలుచున్న నాఁటనుండి, కన్నకడుపు
గానఁ గంటఁ గూరుకురాదు, కడుపుఁ
బొక్కు మాన్పి కావవయ్య.
భాగ. ౮. ౪౭౪.

ఆ. కడువిచిత్ర మరయఁ గామునియంత్రంబు,
ఫణ్వోఁబోఁడి చుక్కబొట్టు గన్నఁ, గాంతి
బెరుఁగ గన్నఁ గదుఁ బొక్కు పుట్టుగా
వేమ. ౨. ౭౪.

౨. బొబ్బ, విస్ఫోటము, బొబ్బవలె నుండు చిన్నకురుపు

ఉదా. చెమటపొక్కు, గజ్జిపొక్కు మొ.

చ. మిక్కుటముగఁ గానుపించె నరకాళ్లను
బొక్కులుం పాదరక్ష లే,మిటికిఁ దొడుంగ
రైతిరి చెన్నబ. ౪. ౫౬.

సీ. మేనఁ బొక్కులుం పొక్కు మెదియించి
మున్నంబుమెత్తఁ జెల్లఁ జెవ్వాకు వెలఁతలారా.
సీం. ౩. ౧౪

౩. (క. పొక్కు) ఎండిలేచినపెల్ల (పలకపొక్కు, అని శరు) చూ. పొక్కెత్తు

౪. [illegible]

సీ. బొబ్బ నాగను జనశ్రుతి దివర్పుఁ,
గీ. పొలుగఁ డబ్బదమై పొక్కు పోవడి
యున ఆం. భా. ౧. ౧౧౨.

జ. పొక్కుడి, పొక్కుపడు, పొక్కుడు, పొక్కు ౨

పొక్కుడు వి (√పొక్కు.) ఎండచేలేచిన పెల్ల.

క. కాటుక,పొక్కుడుచందమున నింగి
పొంపె లారక షోడ. ౫. (శ. ర.)

పొక్కెత్తు. అ క్రి (పొక్కు + ఎత్తు.) ఎండుటచే పెల్లలేచు

గీ. పార పర్యపుఁబలుకలైఁ జదురు చూతు,
చెప్పడున బెద్దపలక పొక్కెత్తఁజేతు,
బాలరామాయణము పుస్తకాలు దాఁతు.
హంస. ౩. ౧౪౨.

పొగ = పొవ. (క. పొగె. త. పుగై.) ౧. ధూమము.

సీ. పొవ పొగ యన ధూమము తగు .
ఆం. భా. ౨. ౨౪౨.

చ. గగనము నీటిబుగ్గ కనగా జడివెట్టినవాళ్లు
భార్య కిన్, పొగ సారపుండ నారికేళఫలం
కొరియల్ దవిలించు
(ఆము. ౧. ౭౦.)

మహాస్రగ్ధర. గళిగ రత్రోదనిర్యత్కవాళవానిన
దోర్ధాఘహాసంబు ధూధ్భద్రిలముల్ బ్రో
యింపఁ గాదంబినిగతిని బొగల్ పెంపమి
న్నెల్లపైగాఁ (మనుచ. ౪. ౯౫)

౨. ఆవిరి, ఉష్ణము

గీ. ఏ నిమిగల జల్లపెరుఁగుతో మిళితమైన,
యూపపచ్చళ్లు చవిచూచి రాదరమున,
జాబిల్లు మరి మూర్ధమునఁ దాఁకి యొల్లఁ
దనముఁ, గొగిలు వెదలింప నాసికాపుటము
లందు. నైష. ౬ ౧౩౦

క. .. కూడిన కినుకన్, విడిన జడిమ డియుఁ
బొగలు వెడలెడు చూపుల్, పోడిమిగోను
నిట్టూర్పులు, వాఁడన డెందమున మేన
వడియు చెమటై. (పాండు ౫ ౨౦౪)

౩. పొగాకుచెక్క.

ఉదా. వానికి పొగతోఁట వలన మిక్కిలి లాభము వచ్చెను.

పొగలువెడలు. = అవిరిలేచు, తీక్ష్ణమగు.

జ: పొగకన్ను, పొగకట్టు, పొగకాడు, పొగచు, పొగచుట్టు, పొగచూరు, పొగచెట్టు, పొగపిడుత, పొగపు, పొగబండి, పొగబాణము, పొగయు, పొగవైచు, పొగమూపు, పొగాకు.

పొగకన్ను. వి. (పొగ + కన్ను.) చిటికన్ను, అగ్నినేత్రము, (శివుని) ఫాలనేత్రము.

సీ. పులితోలు చిత్రంపువలిపదుప్పటిఁ జేసి
పొగకన్ను కస్తూరిబొట్టుఁ జేసి.
ఫల్లా. ౪. (శ. ర.)

పొగకట్టు. వి. (పొగ + కట్టు.) ఇంటికప్పునందు నుండి లోపలి పొగలోఁ బ్రసరించి కట్టువలెఁ గాన్పించు సూర్యకిరణము. (శ. ర., శ్రా.)

పొగగూడు. వి. (పొగ + గూడు.) ఇంటికప్పు నందుఁ బొగపోవుట కేర్పఱచిన సందు (గొట్టము .. ., బ్రా.)

పొగచు = పొగపు. స. క్రి. (√పొగయు.)

౧. పొగపట్టించు, పొగఁగ్రమ్మఁజేయు.

సీ. అగరుధూపము వెటి యాభ్యంతరంబైన
గగనావకాశంబుఁ బొగచువారు.
నైష. ౬. ౧౦౭.

(శ. ర., పా. పొగపువారు. ముద్రి.)

౨. తాలించు, తిరుగఁబోయు.

చ. వలపులుఁగ్రమ్మఁగాఁ బొగచిపండిన కారపుఁ
గాయగూరలుప్పుళిములు
ఉ. రా. ౫. ౨౮౮.

పొగచుట్ట. వి. (పొగ + చుట.) పొగాకుచుట్ట. (శ. ర.)

పొగచూ(సూ)రు. అ. క్రి. (పొగ + చూరు.)

౧. ధూమితమగు; నిస్తేజమగు.

సీ. కనకవర్ణుండైన హైటభాసురవైరి పొగచూరి
నల్లనై బొగ్గువడియె. (భీమ. ౪. ౬౧)

ద్వి. చిలుకదు కిన్నెర జిగి దప్పి కేను, సొలయ
డెంయుఁ బొగిచూరదు వలువ.
ద్వి. హరిశ్చం. పూ. ౨౪౧౬. పం.

చ. అని భేదిదంబుగా మొదటియట్లన ఘోర
తపం బొనర్చుచుం,డెను మనభూవరుం డిది
గణించి ఖలారి ఒలా వలా దుర్వసని శత
కోటి యట్లు పొగచూరు నె
శ్రీరం. మా. ౨. ౧౦౫.

౨. (కూర మొదలగునవి పొ పొంటువ) పొగ వాసనవేయు.

(వ్యవ.) కూర పొగ యున్నది

౩. పొసఁగు, పొందుపడు (ఈ వ్యుత్పత్తికరూపమే కావచ్చును ?)

(వ్యవ.) వానికి పొగచూరు నది కాదు

పొగచొట్టు. వి. (√పొగ) పొగాకుముక్కలు, ధూమపత్త్రిక. † (శ)

పొగడ. వి. (త. మగిళ్ సం. వకుళ, ప్రా. వగుల) వకుళము †

గీ. పొగడఁదగువానిఁ గానరే పొగడ.
భాగ. ౧. ఫూ. ౧౦౧౫.

గీ. ననకురుపొన్నఁ గ వ్వ దెపుడు,
పొగడఁ జిక్కటి మధువులఁ బ్రోదిసేయు,
గింసుకి కొహదప్పెడి పెంపు వె, నలరు
విలుకాని ములు ల లిసి
క్రీ. ౧. ౧౩౩.

సీ. పొగడ. గి ంమదినరును
ఆం. న్యా. ౨. ౪౯.

జ. పొగడదండ

పొగడదండ. వి. (పొగ + , పొగడ దండ చోట యున్నది. అని వ్యు ?) కాలిక బొండగల మెడకుఁ దగిల్చుదు నొకవిధమైన దండసాధనము.

సీ. కవిరాజకంఠంబుఁ గౌఁగిలించెనుగదా పుర
వీథి నెదురెండ పొగడదండ.

భీమ. పీఠిక. ౧౭. పా. శ్రీనాథుని చాటువు.

క. చూచినయంతనె మదనుం, డా చపలుని నడ్డ
గించె నాతరువాతన్, వాచాగోచరదుర్మద,
వైచిత్రిం బొగడదండ వైచె న్వెలుచన్.

శుక. ౨. ౧౯.

తరల. గగనకేశ యటంచుఁ జందురుశాఖివేలు
గళంబునన్, బొగడదండ రయువర్చి నావిట
భూసురాగ్రణి దిట్టయై. (నిరం. ౩. ౨౬.)

ద్వి. జడియవీపులమీఁదఁ జాపరాత్తి, పొగడ
దండలు వైచి పోక .

ద్వి. పరమ. ౩. ౩౨౪ పా.

పొగడించు. స. క్రి. (√పొగడు.) పొగడఁ
జేయు, స్తుతింపఁజేయు.

క. అని చెప్పి విజేశ్వరుఁడు,తను దనమోహంపు
విటునిఁ దద్దయుఁ బొగడించి నలినలోచన
వేడుక, దనరాఁగఁ జనియెఁ బతియుఁ
తానును సరణిన్. (హంస. ౨. ౧౨౬.)

ఉ. కిలికిపినాళివవ్వ లెసఁగ స్వటుధూర్తులం
కొంద ఱొండొరుం, దలకొకి నెచ్చరించి
తమదండపుఁగోలలనున్న మాఱుఁగోఁచులు
వేసఁ బుచ్చివైచి కడుసొంపులుగాఁ బొగ
డించుకోఁజూపూ, లలపఁగి నిప్పుడింత తెగు
దారుల మైలిమి భద్ర నావుడున్.

ప్రభా. ౧. ౧౨౭.

పొగడిక = పొగడిత. వి. (√పొగడు.) ౧.
స్తుతి, మెప్పు.

గీ. పొగడిత యాంగఁ బొగడు నాఁ బొగడిక
యన, మెప్పు నా మెచ్చు నాఁగన నుతియు
వినుతి ఆం. భా. ౧ ౧౧౪.

మాలిని పొగడికిగనువేల్పు పూపజాలిల్లితాల్పు.

అచ్చ. రా. కిష్కిం. ౧౦౯.

గీ. పుడమి నెవ్వరు పొగడికఁ బొందఁగలరు,
మిర్జనుని చెంత నెంతసాధుత్వ మున్న.

రామ. క. ౩౨.

౨. ప్రసిద్ధి.

గీ. రంగుమీఱంగి మున్ను దెలుంగుబాసఁ, గబ్బ
ములు గూర్చి పొగడికఁగన్నవారి, భీము
నన్నయఁ దిక్కయసోము నెఱ్ఱప్రగ్గడను
బాచయయు గూర్మి నుగ్గడింతు

అచ్చ. రా. బాల. ౧౦

పొగడికోలు. వి. (√పొగడు) పొగడుకొనుట,
స్తుతించుకొనుట.

ఆ. అన్యకీర్తనంబు నన్యసిందియుఁ దన్నుఁ,
బరగఁ బొగడికోలుఁ బ్రచ్చికోలు, నాపగా
తనూజ యార్యవృత్తములు గా, వనిరి వీని
నాద్యులయిన మునులు.

భార. సభా. ౨. ౪౯.

పొగడిత = పొగడిక, పొగడ్త. వి.
(√పొగడు. క. పొగళ్తె. త. పుహళ్చి.)
౧ యశస్సు, కీర్తి.

క. జగముల నెల్లను నిండను, పొగడిత గడు
చలిమినేసి పొల్లయొదలితై, తగ వే జన్మవ్రత
మిటు, దిగవిడుచఁగ నేఁడు నాకుఁ బ్రభు
వనదపా. భార. అర. ౪. ౨౯౦.

౨. స్తుతి.

చ. భృగుఁ దనురాజు తొల్లి యతినిర్మలకీర్తియు
బ్రాహ్మణప్రియుం, డగణితవిక్రమోన్నతుఁ
డహంకృతిశూన్యుఁడు సత్యవాది నాఁ,
బొగడితకెక్కె రత్నమయభూషణభూషిత
తైనవత్సలై, తగు బహుధేనులన్ దినము
దానముసేయు మహీసురాళికిన్.

ఉ. రా. ఉ. ౩౫౫

పొగడు. స. క్రి. (క. పొగళ్. త. పుగళ్.) కొనియాడు, స్తుతించు, శ్లాఘించు.

చ. . తమ్ము నుత్తముల్, పొగడఁగ మ్మునిపా
మతులు పాండుసుతుల్
భార ఆ. ౨ ౨౪౯

క. విను నీవు పొగడికొని పల్కిన ఎలుసులు
పెక్కు గలవు .
(భాగ. ష. ౧ ౨౨.)

వి. ౧. స్తుతి

సీ. అగ్గింపనం గొనియాడుట యనఁగను
గైవారి మనఁగఁ బొగడ యనఁగఁ
గీ. బొగడిత యనంగఁ బొగ్గు నాఁ బొగి
డిక యన, మెప్పు నా మెచ్చు వాఁగను
మాఱు వినుతి. (అం. నా. ౧౭౪.)

క. హితకార్యగతులు చెప్పఁగఁ బొగి
డగుఁ, బొగడగు నెదు శౌర్యవలయు బుద్ధి
గలిగినన్. భా. కర్ణ. ౧. ౩౧౩.

౨. కీర్తి, ప్రసిద్ధి.

క. విను నవమానము పడి యి, ట్లునికిఁ బడయు
పొగడుకింకెు నుజ్జ్వలులై మార్కొనినది
లెస్స భార. ఉద్యో. ౧. ౩౪౨.

గీ. సెగడి జగమున సంతియుఁ బొగడువడసెఁ,
గాకతిష్మాతలాధీశ కటకపాలుఁడు
మార్కం. పీఠి. ౩౯.

ఱ: పొగడించు, పొగడిక, పొగడికోలు, పొగ
డిత, పొగడువడు, పొగడ్త, పొగడ్తపడు.

పొగడువడు. అ. క్రి. (పొగడు + పడు.) వినుతినొందు.

సీ. నూతరరూపంబు భీకరంబుగఁ దాల్చి పుండరీ
కాక్షుఁడు పొగడువడఁడె.
నా. పంచ. ౧. ౧౩౩.

పొగడ్త = పొగడిత. వి. పొగడుట, శ్లాఘనము, కీర్తి, ఖ్యాతి.

చ. సింధజుఁడు బాలు నొక్కరుఁ డంచ
లాత్మ వంగలిఁ గనఁ బెద్దఁజేయుచుఁ
బొగడెతుఁ దొచ్చె
గౌ. ద్రో ౧. ౪౫.

చ. గిరుడుని కాంతికి హరి పొగడ్తయును
ఏచె . ఉ. హరి. ఉ. ౨౪.

చ .. వినువన్ సుపీ జన్మమున శౌరసంబు
న్మిత్రల ధృతియుం బొగడగన మాతొక్కెప
మ్మను మావె దిన్ని ముక్.
రాఘవ. ౪. ౯౫.

గీ. పాడి గలిగిన విపుల వేశ్మలములెల్లఁ, జేరుటయు
గాసి కీర్తియుఁ జెందఁ బురుషు, ధరణిఁ
బొగడిత యందాఁకఁ బరగు నంత, కాల
ముసు బట్టలోంబ గలు చంద్రు.
భార విరా. ౨. ౬౩.

పొగిడ్తపడు. అ క్రి (పొగడ్త + పడు.) వినుతి నొందు

చ. అఖండితశౌర్యము న్నస్త్రవీర్యమున్,
భుబలమున్ పొగిడ్తపడ భూరిపరాక్రమ
శాలి భీష్ము నొక్కజముగఁ దాఁకి ...
భార. భీష్మ. ౨. ౩౩.

పొగపిడుత. వి. (√పొగ.) చిలుముగొట్టము.

క. విక్కు పొగపిడుతగదరా, ముక్కు మొగం
బెన్నఁ గోఁతిముఖమున కేవయా ..
చంద్ర. పీ. ౧. ౬౨.

పొగపు = పొగచూ. స. క్రి. (√పొగయు.) ౧. తాలించు, తెరుగఁబోయు.

చ. నాలుగన్, బొగపెనకూరలు న్వడియ
ముల్ వరుగుల్ పెరుఁగున్ ఘృతపుల్లతిన్...
అము. ౧. ౭౦.

౨. పక్వముచేయు, ఉడికించు.

చ. .. తేనియున్, పొగపెనపల్కులం బొగడి
భూతపతిన్ బలి మెచ్చఁజేసె
పాండు. ౨. ౨౯౦.

(పొదుగు, తాత్పర్యము)

౩. తాలింపు, తిరుగఁబోఁత.

వ. మగమగం బొగపుఁగింపులతోడఁ బ్రతి
ఘటించు రామరామోదంబును
రా. ౬. ౧౭౫

క. క్రొంబొగపుకూరగాగ తిరుగంబోఁతల మెంతి
ఘాకింబులవలపుం, దుంపొగ్గనావి శిఖిగాఁ,
గింబూరి జనయు వొగపెఁగొనట నుడిసెన్
(రా ౬. ౨. ౧౨౧)

సీ. తాలింపు తిరుగఁబోఁత పొగు పఁగ,
సంస్కారము వెలంగు
ఆ. భా. ౨. ౨౫౭.

పొగబండి. వి. (√పొగ.) ఆవిరిచే నడచు బండి, ధూమశకటము

(వ్యవ) పొగబండ్లువచ్చిన వెనుక ప్రయాణము సుకరమైనది.

పొగబాణము. వి. (పొగ + బాణము) ఒక రకము యుద్ధసాధనము.

మ. బిగురంబల్లపెనంబులున్ దిలసన్నిగ్ధోష్ణ
కుంభంబులున్, పొగబాణంబులుఁ జిచ్చు
బుడ్లుఁ బనియాఱ్పుం దారుఖండంబులున్. .
రంగా. 3. 33.

పొగయు = పొవయు. అ. క్రి. (√పొగ. త. ప్రకృతి.) ౧. పొగచిమ్ము, పొగకలదియగు, రాఁజు

చ. పొగయుచు రాఁజు కొక్కెరాంగి భోరన
మంటలు విస్ఫులింగముల్, నెగసి .
పురారినేత్రశిఖి మల్చె మహాశనిపాత
భీమమై. కు. సం. ౫. ౫౭.

గీ. కలిమయాత్మీయవంశంబుఁ గాల్చికొనఁగఁ,
బొగపి మండెడుకొఱవిఁ గొంపోవుకరణిఁ
గీర్ణచికురసువర్ణసువర్ణగాత్రి, జనకనృపపుత్రిఁ
గొనిపోయె దనుజవిభుఁడు.
రామా. ౫. ౨౦౭.

క. పొనంబు ప్రడుకు జక్కులు, పొనంబాని
యుగ్యోఁ బ్రొయ్యి పొగయమి వృష్టిన్.
ఆము ౪. ౧౨౬.

౨ కుములు, లోలోపల వేఁగుచు.

క. స్థానిలు దమలోఁ బొందినఁ, జేతోమోద
ము వదలెఁగి దోందుదు ర,స్నితిం బాసిన
ఁగతిని,భూతిం గడకొలువులు పొగయుదు
రనిపా. రా. ఉద్యో. ౨ ౨౬౫.

3 అవిశ్రమ్ము, ఊష్మవంతమగు.

సీ. ప్రశ వానిబలు [illegible] వెరగలి
యొండవాపులు నింపి నేలు వెండేఁ, బొగసి
దిక్కులు మొంనలనునిములు పెట
పొరిగఁ బిగాలు వడిఁ దిరిగె మరుఁడు.
ప్రబో. ౨. ౨౪

పొగయోడ. (√పొగ) ఆవిరిచే నడచెడి యోడ, ధూమనౌక

(వ్యా.) పొగయోడలచే విదేశవాణిజ్యము పెంపొందినది.

పొగరించు. అ. క్రి. (√పొగరు.) అతిశయించు, అధికమగు.

సీ. పొరి గులు పెట్టుచోఁ బొగరించురవమున
గహ్వరవివరంబు గలయఁ గెలఁగ.
భా. రా. యు. ౨౫౩.

పొగరు = పొవరు. వి. ౧. గర్వము, మదము.

సీ. గరువము పొగరు కావరము గెల్పు.
గీ. పోతరం బేర్చు నా గర్వ మొప్పు
చుండు ... ఆం. భా. ౧. ౧౩౩.

క. అల్లన తాటక యనియెడు, కల్లరిరాకాసి
పొగరుగదురఁగ వచ్చెన్.
అచ్చ. రా. బాల. ౧౧౨.

సీ. అలరుపిలుకాఁడ బలుపిరిగలిగినట్టి, దొరకొడుక
నంచుఁ బొగరునఁ ద్రుళ్లుకొందువు, పూని
యేఁతువె నీపూన్కి బుగ్గిగాను.
నీలా. ౩. ౧౬.

౨. ఉబ్బు, పొంగు.

శా. చెల్లెం గంతునిపంత మద్దిపొగ రెచ్చెన్
గల్వారాటాలం రం,జిల్లెన్
రా. వి. ౩ ౧౪.

క. పొగరు మొగకదలియక్కలిఁ, దగిలి
నిలుపఁబడిన గనపతరియుంబోలెన్.
కాశీ. ౧. ౧౩౩.

(చి. ని. పా. ఘనవితతియుఁబోలెన్' ముద్రి
పా.)

౩ (క. పొగర్. త. పుగర్) తళుకు, కాంతి.

గీ. పొగరుఁజూపులు చపలంబు లగును నైన,
రెండుపునములు మిక్కిలి నిశ్చలంబు,లు
పాండు. ౫. ౧౭౦.

వ. శినిమనుమండు పొగరుమిగులు వారాచ
నిచయంబులం బొదివిన.
భార. భీష్మ ౩ ౨౧౨.

(పొగరుమిగులు = తళుకుగలిగిన, అని భా. ల. వ్యా.)

౪. అతిశయము, మెండు.

గీ. అలరుఁబోఁడులకరచరణాధరముల, తొగరు
పొగరులఁ జగిరించి చిగురు లలరె.
ఉరా. ౬. ౬.

సీ. అగరుధూపపుఁబొగల్ పొగరారుపురులంగా
నవగవాక్షము వీక్షణములం గాఁగ
రాజా. ౬. ౧౦౩

౫. తీక్ష్ణగంధము, గాటు. (శ. ర., బ్రా.)

ఉదా: జీడిపొగరు తగిలి మొగ ముబ్బినది.

జ. పొగరించు, పొగరుఁబోతు, పొగరుపొడ,
పొగరుమార్చు, పొగరెక్కు.

పొగరుఁబోతు. విణ. (పొగరు + పోతు².) గర్వశీలుఁడు, గర్వశీలురాలు. (శ. ర.)

పొగరుపొడ. వి. (పొగరు + పొడ.) యౌవనమదముచే ఏనుఁగువకు దేహమునందుఁ బుట్టు పొడ, పద్మము

గీ. పొగరుపొడ యనఁ బద్మము ద్దగును ...
అం. భా. ౨. ౧౯౪.

పొగరుమార్చు. స. క్రి. (పొగరు + మార్చు.) చంపు.

సీ. త్రుంచెఁ బొగరుమార్చెఁ దునిమె మడిచె
మలిపె ననఁగ, గీ. బొసఁగు వధియించె
ననుటకు సాం. ని. మాన. ౩౨.

పొగరెక్కు. అ. క్రి. (పొగరు + ఎక్కు.) ౧. గర్వించు, మదించు

గీ. అంకెఁ దెడఁచుఁ బొగరెక్కి యుక్కున
నదరి రెలమి. నీలా. ౨. ౪౩.

౨ బలియు, మిక్కుటముగు, అతిశయించు.

ఉ. పాంథమనోభిమానవ,గ్నంకరణాంబులై
ఘనఘనాఘనముల్ పొగరెక్కె కేవలాం,
ధంకరణంబులై బహువిధంబుల మబ్బులు
గొల్వఁ గంటివే. రామా. ౬. ౨౩.

క. కరము పొగరెక్కె నంబగా, మురువిద్యుద్దీప
కలిక లుమిసిన ధూమ,స్ఫురణఁ బొగచూరె
ననఁగా, హరిమణిజంబూఫలానితాములరు
మలఁగా. అము. ౪. ౧౩౭.

పొగవైచు. స. క్రి. (√పొగ.) గుగ్గిలము, మొ. పొగవచ్చునట్లు నిప్పులమీఁదవేయు.

సీ. వేపాకు గోరంటనిగులు పొగవైచుఁ బోరు
మాన్పుచుఁ గడుపునకుఁ బెట్టు.
ఇందు. ౨. ౧౫.

పొగసూపు. స. క్రి. (పొగ + చూపు) దేవతాదులకు ధూపమువేయు, (కాల్చి పొగ కనఁబఱచు, అని ధ్వని.)

గీ. సరసధూపార్థమై కామశరములందుఁ, బుర
ములందును బొగసూపె భూవరుండు, మదన
సంహారుఁడును బురమర్దనుండు, నయిన
శేఖర కామోద మావహిల్లు.
నైష. ౮. ౧౦౯

పొగాకు. వి. (పొగ+ఆకు.) ధూమపత్త్రము. శ. (శ. ర)

పొగిలించు. స. క్రి. (√పొగులు.)-పొగులఁజేయు, దుఃఖపెట్టు.

మ. పొగమంబల్కులఁ జిల్కలన్ బెళుకు
మించుం జూపులన్ దెల్లి సంపగమి
న్నన్నడఁ గప్పుకొప్పు మెఱుఁగుంజాయన్
మయూరంబులన్, బొగిలించెన్ నొగిలించె
నొంచె గెలిచెన్ బూఁబోఁడి కీయందమున్,
బగవారు రామా. ౫. ౨౩౪.

పొగులు = పొవులు. అ. క్రి. ౧. కుములు, ఉడుకు.

ఆ. పొగిలిపొగిలి కాలు మగువదేహంబున, నగురు
పరిమళముల పొగలు వెడలె
భాగ. ౧౦. పూ. ౨౩౯.

(శ. ర. పా. ‘ అగురు ’ ముద్రితపాఠము.)

చ. క్రొం, బొగలుతరంగసంఘములఁ బొ
ర్మఁగ నూష్మజగత్త్రియంబునం బొగు
లంగఁజేయ సుద్దవిడిఁ బుట్టెను వల్లనిచిచ్చు.
పార. ౬. ౬౨౯

౨. పరితపించు, తాపమునొందు, బాధపడు.

సీ. కాంతి దళ్కొత్తు నీకడకంటిచూడ్కితోఁ
బొందఁగాని మేను పొగులుటఁగను.
భాగ. విరా. ౨. ౧౧౮.

గీ. బొరలుఁ గాలు వియోగాగ్నిఁ బొగులు
నొగులు. రామా. ౫. ౨౪౧.

ఉ. ఆ సమయంబునన్ బొగులు చాఁటి టిపెల్లిన
సంతకంశరుఁడ్, గానిలి .
మనుచ. ౬. ౪౦.

౩. దుఃఖించు, శోకించు.

క. కావునఁ గౌరవపాండవు, లీవసుధకునై
పెనంగు టెగ్గే దైవం, బేవంకఁ ద్రావాలె వారిక,
పోవుంగా కిది నరేంద్ర పొగులకు మింకన్.
భార. భీష్మ. ౧. ౪౩.

గీ మగువమొగమున కెనగాక మిగులఁ గొగిలి,
తొగలచెలికాఁడు పదియాఱు తునియలయ్యె.
నీలా. ౬. ౨౧.

వి. దుఃఖము, పరితాపము.

మణిగి ఒనికరము పిడములతునియలు చెదరి
యుండ, బెం,దడిగలుఁ బడగిలుఁ దఱచు
ముకుటములై,పుడమిఁ గలయుటకుఁ బొగు
లొలయ మదిన్. (భార. స్త్రీ. ౨. ౩.)

క కసుఁగొని జానకి దానవు,ఘనబలమునఁ బెక
లి రనుచుఁ గాకుత్స్థునిఁ దమ్ముఁడిఁ ఖనవి
యధికశోకంబున మూర్ఛిల్లుటయుఁ జూచి
పొగు లొందవి చెపట

ఘా. రా. అర. ౧. ౩౧.

ద్వి. జలజాప్తుఁ డుదయించె జనసాథ యంత,
నగరిఁ గోకిట్లు చక్రాంతరంగములఁ, బొగు
లెల్లఁ దీఱఁ దూర్పున రవి దోచె.
అ. మ. క. ౩. ౧౪౪. పొ. ౧౬. పం,

౫ పొగిలించు

పొచ్చెము=పొచ్చెము, ౭ చ్చెము,ఓచ్చెము
వి (త పొచ్చెం) త [illegible], దోషము

౮ పొచ్చంబులేనికలన, నచ్చపుమడిచీర
వలచుంటినవేళ, [illegible] న[illegible] రి [illegible]
డీ, [illegible] గి [illegible] [illegible]
తిరింతుక్ [illegible] వారి [illegible]

విజ కాంట్యయ

[illegible] ంచవి పూంలు [illegible] లకీపుంజెక్కు
బొ [illegible] చ్చె [illegible] చ్చుముకా గమాయులక్,
లల లం దేర్పఁ జూచుమగలం జేముల [illegible]
[illegible] ౧౪౨

౫ పొచ్చపోవ

పొచ్చెపోవు ఁ క్రి (పొచ్చము + పోవు)
౧ కొ [illegible]తవగ, తక్కువ డు

చ కలంగక [illegible]వట్ల [illegible] గలవిటు వగి
మంతయును [illegible]కొను ంతకు వొచ్చపో
కచే, గల [illegible] దఁ విడిచి
[illegible] ౪౨

౨ అగౌ వ, [illegible] వమునొందు

సీ వాని [illegible] [illegible]పో నాఁగికొనుము
గీ [illegible] వార కులతల్లులక
జములు దశగ ౫ ౧౭

పొచ్చెము = [illegible]ము వి (త పొచ్చం)
౧ కొఱత, న్యూనత, తక్కువ

సీ విపులు గను న్థి వే ఁనఁ గలిమిలోఁ
బొచ్చెంబుసేయక యిచ్చు టొకటి
భార అర ౭ ౧౯౪

[illegible] పేన చే, పొచ్చెము నొచ్చెముం జొరదు
భూసురి [illegible]రి నమ్మ [illegible]వుడుకా
పాండు ౨ ౫౩

౨ అవమానము, అగౌ[illegible]ము

[illegible] ఏనుఁ బం[illegible], బోవుట [illegible]
దతఁడు పొచ్చె సేయక నమ్మతించి [illegible],
[illegible] వసేయ వ [illegible] పాలక నమ్మవ మంది
వచ్చితిన్ [illegible]

[illegible] మె[illegible]
[illegible] [illegible] ౧ [illegible]
పోల [illegible] కీ[illegible] లక
[illegible] ౧౫

౩ దో[illegible], త[illegible]

౪ చ్చిన న[illegible] [illegible] బొ[illegible]ము తే
దిట్ల మగిడి పొ[illegible]
[illegible] ౪ ౩౯౭

విశ్రా[illegible] ది [illegible]కింటికి [illegible]చి ప్రోడ,
[illegible] [illegible]
౭౦ ౨౪౬

౪ [illegible], మో[illegible], [illegible]

చ [illegible] వె [illegible] యుంమున [illegible]గారవ
మొం[illegible] [illegible]ంబున నుచితంబుమై పరపి
[illegible] లేమిఁ ద యసేవ [illegible]గొనుటకు
ని[illegible]యించి (భా [illegible] ౧ ౨౪౩)

[illegible] [illegible]చ్చెము [illegible]యమునఁ బూని విపద్దశ
నొందకుండఁగా, [illegible] [illegible] [illegible]
మహనీయు [illegible]కట్టిద కాలము.
[illegible] ౧ [illegible]

౫ విశ్వాసము, ఒప్దేసము

౬ [illegible]చ్చెరువు నంవుట [illegible]యిచ్చుఁ [illegible]
కేళి లిపె [illegible]రును [illegible]చ్చుఁడు హిత
మేఁ కెప్ప[illegible] [illegible] కంతరంగమున
నిల్పఁ దగ[illegible] (భా [illegible] ౨ ౩౫౬)
ఇవ్వఁ గృ[illegible]కల్మి [illegible] చద్చినవరి[illegible]
[illegible]ముల నీ, విచ్చెదవుగాక మన

కునఁ, పొచ్చెములేక తగ వారి పుత్త్రుల
కధిపా. భార. శాం. ౧. ౨౭౫.

వి. ౧. తక్కువ, కొంచెము, అల్పము, న్యూనము.

క. ఇచ్చటిబంధులు నీవును, నచ్చెరువడి వినుచు
నుండ నయిదూళ్లును మా, కిచ్చినను జాలు
నంటిని, పొచ్చెముగా దింతవట్టు పూన్కియు
నుమ్మీ. భార. ఉద్యో. ౩ ౧౧

గీ. తక్కువ కొలంత పొచ్చెము తగ్గ కుందు,
కొదవ లొచ్చు కొదుక యనఁ బొదలు
న్యూనము ఆం. భా ౩ ౨౪

౨. కపటయుక్తము, అసత్యము.

మ. ఉదరమునందు విశ్వమును నున్నది వెల్లల
కాన్య మిమ్మెయిం, పొదలిన మద్దియా
పయిఁ పొచ్చెపుపాలుఁదపై వినోదనం,పడి
విలసింపఁగాను (హరి. ఉ. ౯. ౧౧౦.
వి. కపటము శ. ర.)

క. ఎచ్చోటనైన నధముఁడు, విచ్చలవిడి నుండు
లేదు పెంపించకయ క్, పొచ్చెపుఁజందం
బొల్లఁడు భాగ శాం. ౪. ౩౬.

చ. పురుషవరేణ్య యేల యిటు పొచ్చెపు
మాటల వన్నెలంగె దెవ్వరు జనకోటియం
దెలుఁగువారు (హరి. పూ. ౭ ౨౧౮.
వి కపటము. శ. ర.)

ఉ. భూమిఁ గవీంద్రవాక్యములఁ పొచ్చెము
వేయఁగఁ జెల్లెఁగాక (విక్ర ౧ ౯౦.)

చ. వెనం జని పోవ నెంతదవ్వునం, దతి
కయమైనయట్టి పనియైనను పొచ్చెముగాదు
రాఘవా. (భా. గా. అర. ౧. ౧౦౪)

పోట. వి. (స. ఫుటమ్. ప్రా. పోట, ఫుడ.)
౧. తాటియాకు దొప్ప.

సీ. ... కమ్మనఁ దాళపర్ణ మొనఁగఁగా, గీ. దత్పు
టం బౌను పోటయన
ఆం. భా. ౨. ౩౩.

౨. తాటియాకు యొక్క ఒకప్రక్క, పోరట.
(బ్రౌ.)

పోటకరించు. అ. క్రి. ౧. ఉదితమగు, హెచ్చుట.

సీ. పోటకరించిన విన్నపూవుచన్నులకు సరు
లలోఁ బసిఁడిపూస లనియున్న.
మృ. వి. ౧. ౯.

౨. స్ఫుటమగు, స్పష్టమగు.

(అతిశయించు - అని శ. ర.)

ఆ. గంధకరటి బాత్నకమలంబువోలె నెప్ప
రుమఁ డెలుఁగేల పోటకరింపఁ, గ్రుంచె
న వ్విరించిపంచమవదనంబు
కాశీ ౪. ౧౦౩.

౩. వర్ధిల్లు, పెరుఁగు, వృద్ధినొందు.

ఆ. ఘోషజనుల కెల్లఁ గుట్టలపై పేర్కు, పూఁట
పూఁట కలిమిఁ బోటకరించె, నిచ్చ క్రొత్త
యగుచు నీశుఁ జాతుని మీఁద, కేడ్క దముకుఁ
దొల్లి కలసినట్లు.
భా ౧౦. పూ. ౫౧౨.

గీ. విశ్వగర్భుఁడు తనగరికించ సంపదఁ, బూఁట
పూఁటకుఁ బూర్ణుఁడై పోటకరింప, క్రేకఁ
జాలాలితనమున పేల్చుపెద్ద,పాలఁతి కంటట
నీళ్లాడుప్రొద్దు లయ్యె
భాగ. ౯. ౫౦౧.

పోటకత్తి = పొట్టకత్తి, పొట్టకత్తి, పోట
కత్తి. వి. (√పొట్ట.) పైకినింకమరాక లోపల
నణఁగి యుండియుండు వరిపెన్ను, కలమాది
సస్యగర్భము.

క. వసఁవసాయ తెనపలో, చనచరణము లాత్మ
జాతశాలేయము లొప్పటనొకో యప్పుట్టిన

రాజనవ్రుం బొటకజులు నిగుడె జంఘుల
పేర్చి. చంద్రా. ౪. ౧౩౫.

చ. కటకరిరాజనంబుఁ బొటకజ్జులనెల్లఁ దృణీ
కరించుచున్. (భాను. ౨. ౧౨.)

చ . . రాజనంబులపొటకజ్జులున్ మఱియుఁ
బోవఁగ వాఁగటిచాలు నొప్పగన్ ..
అహ. ౨. ౫౨.

పొటక్రొవ్వు. వి. (పొట్ట + క్రొవ్వు.) తిండి వలనఁ గలిగిన మదము, మదము.

గీ. చుఱచుఱమటాలి దొర విన్నఁ జూచు
వాఁడు, నంతలోన నీవు వన్నదుగు
వఁడ,వా ఒలా పొటక్రొవ్వు గాకయు
నేను, గోత్రఁరిఁంతోఁ గొంపు కొసరు
లేక ౪పల. ౪. [illegible]

వ. ఆకట్టిఁడి పొటక్రొవ్వున నిట్టు పెట్టి
దంబు గావింప ఉ. రా. ౩. ౪౭.

పొటపొట. వి. (అ. పొడపొడ.) రాలుట ఎదుట మున్నగువానియందగు ననుకరణము.
(బొటబొట అని వాడుక.)

(క) రాలుటయందు.

చ. పెటపెటఁ ఒంట్లు గీఁటుచును భీకరుఁడై
కనుఁగ్రేవ నిప్పుకల్, పొటపొటరాల గండె
ములు పొంగి మునీంద్రుఁడు హుంకరించు
చున్ భాగ. ౯ ౨౨.

(చ) పడుటయందు.

సీ. కెంజికెల్లను గాతు కెలఁగి దిక్కరులకుఁ
బొటపొటఁ గన్నీటిబొట్లు పడియె.
రామా. ౭ ౪౪.

(పొటఁబొట. అపముద్రితము.)

(ట) రాలుటయందు.

క. పుటపుటనగుచునుఁగవ్వెఁ, బొట పొటఁ
గన్నుల దొరఁగ విక్ర. ౩. ౧౫౩.

(ఠ) కాయుటయందు.

క. తొటతొట చినుఁకులు వడి వడిఁ, వటరట
పెనుగాలి విసరి ధారాకంపంబై, పొటపొట
యరియఁగఁ గొడఁగ, బెటబెట మఱియు
మను వానఁ బిడుగులు పడియెన్.
శ్రీనివాసకవి. శే. ౧. అ. (క. ౭.)

(ప) స్వేదాంబులు పొడముటయందు.

ద్వి. పొటపొటఁ జెమట మైఁ బొడమ సాకి
కయుఁ, బుటపుటఁ గటములఁ బొరఁబొరి
పడర. (ద్వి. హరిశ్చ. పూ. ౧౧౫౧. పం.)

పొటమరించు = పొటమరిలు అ. క్రి. (√పొటము¹) ౧. ఉద్గతమగు, పైకివచ్చు.

క. [illegible] మేకన్నకొ [illegible] యొయ
డుప్పి హరితమ్ముత్తఁ బై, నారగయఁ బొట
మరించి, నారసములమొన లనంగ నవ
లవి ౧ంచెన్. అము. ౫ ౧౧౫.

ద్వి. కుటిలతలో నుండి కొనసాగి వెలికిఁ,
బొటమరించినతెఁ బురిగొన్న నీకయు.
[illegible] ౧. ౧౪౯ పా ౧౭ పం.

౨. (చిగురు, మొ.) అంకురించు, పుట్టు.

సీ. సొనగతి పొటమరించి నెఱవాసినదుట్టి
యూకురాలు ప్రగంప్లయుంపుఁ గొఱఁగ
[illegible] ౬. ౨౩.

సీ. [illegible] లినకిం తెల్ల వట
[illegible] పొటమరిం
[illegible] ౧౮. ౨౨.

౩. ఉబ్బు, ఉబుకు

వ. మేరవిరాఁ దిన్నయరల నన్నుకొని యరగిపున్న వాఁ గోరికిపెఁ పాటమరింపఁ గూరుకు మఁ గుతికిలంబడునవియును
మనుచ. ౪. ౨౬.

పాటమరిలు(ల్లు) = పాటమరించు అ. క్రి. (√పాటము¹.) ఉద్గతమగు, బయలుపడు, పుట్టు, కలుగు

క. కుటిలాలకకు నీగుబ్బలు, బటువులయి మొగాన కగయ బంగరుసిగ్గిల్, పాటమరిలఁబుట్టె చెండ్లా, నటుగాదే వింతపట్టి పూసదనఁటనే. సాంగ. ౨. ౨౦౯.

వ. రాజుంచునున్నలకన్నలం బాటమరిలి తోటతోటనఁ దొలంగి కన్నిటి చిటిపొటల నీటునవటియుండు (చంద్రా. ౧ ౧౨౯.)

క. ఇటులఁ దులలేనిరేఖ, పటిమయు బవ్వనము దినదినము బెట్టైనగు, లావాటమరిల కన్య పురుషుల, ఘుటియించిందొడఁగ రతికిఁ గామినివేడ్కన్. హంస. ౩. ౬౪.

పాటమర్లు = పాటమరిలు. ఉలుకు, ఉబ్బు, పొంగు.

సీ. వీచినబతుకుల్లప్రేగ్లు వెలుగ్రమ్మి పాటమర్లి కెంపులపొల్కి నమర
మ. రా. ౬౮. ౪.

పాటము = పాడెము. స. క్రి. (త. పుణై.) పుట్టు, ఘటించు

క. ఘనసాంశ్రుతిఁ డిములోఁ, జటిపాటిజగ దంబ సార్వభౌములకుం, బాటమిన చేతోవిలుపఁగి, నిజగను పప్పించు ద్దైశ్వర్యుఁ డధిపా. విక్ర. ౨. ౧౭౬.

జ. పాటమరించు, పాటమరిలు.

పాటము² = పాటము. స. (సం. పుటమ్) నాసాపుటము

ద్వి. పాటములతోఁ బుక్కి బోపిపోఁగలది, పటుగళ మూఁదికి భానుజుం జేగియు.
రం. రా. యు. ౪౧౬. పా. ౬ పం.

వ. మంకెనవిరిబింకంబు వెంకించునధరకోణము నెపంబున వెలుంగుముఖచంద్రబింబాలతారకలతోఁ దత్సఖుండగుగంధవహుం గూర్చి నొక్కింత నిక్కి చొక్కంపుఁ బాటములఁ జూపట్టి
ఆము. ౬. ౯౦.

పాటాపాటాన. క్రి. విశే. (గ్రా.) మెండుగా, అతిశయముగా.

పంచచామరము. తలాతలాగ్నిగుండ సౌర తల్లడిల్లి మిండఁగాఁ, బాటాపాటా ఎట్లలాటుఁగోటలై దంగెఁగాన్.
హరిశ్చ. ౨. ౧౪౦

పాటి = పాటి. విశే. గట్టి, సామర్థ్యుడు, సామర్థ్యము. (శ. ర.)

క. పాటికొంచెరసాని కెరఁడు, విటుఁడగుటనుఁబడియు నూరుపిడిచి కుచటికిన్, పెటుకుఁ గూటముం దోడ్కొని, మటమాయలఁ గుప్పుకొంచు మచ్చికఁ జేరన్
చంద్ర. ౨. ౧. ౪౫.

జ. పాటిపిట్ట, పాటిపాటి.

పాటిపిట్ట = పాటిపిట్ట. వి. (√పాటి.) ఒక జాతిపక్షి.

సీ. పాటిపిట్టయుల్లంకి పొన్నంగి తీతువ సున్నంగి యేట్రింతకొక్కరాయి. (ప్రబం. ౨౦౪.)

పాటిపాటి. విశే. (పాటి + పాటి.) మిక్కిలి అల్పము, మిక్కిలి కొంచెమైనది.

క. ఆటులేనియుఁ జెప్పెద నీ, పాటిపాటితల పోఁక లెల్లఁ బోవ వడుపుమ
శాంతను. ౪. ౨౧౦.

క. పినపిన మెఱుపులు పాటిపాటించిను లు
మసమసక లెసఁగు చీకట్లుం గోఁచిన నొకక
కొకరు గానక, చనిరి
కేం. ౫ం౨ ౧ ౪౭౧

పాటుకు(ప్కు) వి. (క. పొఱుక్కు) ౧ ప్రాపిపాడుచుట మున్నగువానియందగు నను కరణము

(క) చినుకులుపడుటయందు

(వ్యవ) నాలుగుగోలలనుండి పాటు మని యొక వానపొట్టగను లేదు

(చ) చీమ, తేలు, మున్నగునవి ట్టుటయందు

(వ్యవ.) కాలు గుమ్మముక్రిందఁ బెట్టవలోతనే తేలు పాటు వసిఁ ఎడిచినది

(ట) క్రేంమటయందు

సీ. పాటుకునఁ బవ్వలజాలుండు ఱదమట్ట విద
ళించి యటఁ బ్రొంది పరిపైచె
బహు. ౧. ౧౦౬

(కుటుకున, పడుక)

(త) ప్రాపు పొడు ఎ ంచు

ఉ. పొద్దు పాటక్కునం బోయిన భూధ
లాటము లెక్కఁ డ్సి ని..
కా. ౪. ౫౫

(ప) ప్రొద్దు క్రుంకుటయందు

క. బొటు యని తోఁచి ఎడకుక, బోయొనొ
రుసనంత ప్రొద్దు పాటునఁ గ్రుంకెను.
సారంగ. 3. ౧౬౯.

౨. పీడ, బాధ.

క. మఱియుఁ బ్రమాదాదులఁ జే, టొలుఁగఁ
పై పాటుకలేక రక్షకటికయ్యం. ౹౹ఆచు
కొని తనకు సేయక్కుదపాటునలేక కొంత
కాలము గడపె
కేం. హరి. ౧. ౪౧౧

పాటేలు = పొట్టేలు. రా. దా. తగరు, గొఱ్ఱె పోతు, మేషము.

గీ. ఒట్లు గంపెర్వులను బోలి యాపొట్టేళ్లఁ,
బటితెచ్చినవిభుఁ గాంచి ప్రమద ప్రమద,
మంది కవిరా. ౫. ౭౬.

చ. గొఱియ మేఁకపోతులను గొమ్ముపొట్టేళ్లను
గావుకొందు వేఖ. ౪౫

పొట్ట వి. (క. పొట్టె) ౧ కడుపు, కుక్షి.

సీ. పొట్టకై నా వాగు నాఁ పొట్ట నా డొక్క —
నాఁగ గిను ... కుక్షి కొఖ్యలు పేరొంది.
ఆం. నా. ౨ ౨౭.

గీ. పట్టెంల నొకఁ ... బోఁ ... డిఁ,
క్రోలి ఆయు ౫. ౧౧౭

ద్విప. చొచ్చు సేవాంతకంబు లున్నడిపెనుగలం
పొట్టలం బిట్టు పొట్ట, ల్బ్రిమ్మన్ శాతాసిధా
రస్ రా. ౪. ౬౨.

సీ. ఆవ పొట్టకొఱకుఁ గవిసి, జలచర స్థలచరం
బులకు బిగియించువారలు వ. మానఁగలు
వివరించిరి పాపముపరి.
హంసవి ౨. ౨౯. ౨౬.

(పొటకొఱకు = పొదిపోషణమునకై అని
భావము)

౨. పైక రాకుండ లోపల నణఁగి యుండెడి
గుణము పెర మొదలగువాని మృదుత్వము, కలమాలి
నిష్యగర్భము

వ. దిక్షోరామరాజేంద్ర బుఱ్ఱచిఱుపొట్టల
చంక్రమణంబుల పెట్టెకొండాదుల వాడు బిగువు
పొట్టలం గనుపట్టునవియు పకలమాలి
శారదాముఖాది బ్రీహిస స్యంబుల
భీమ ౨. ౫౧.

3 కప్పు, ఆచ్ఛాదనము

ఉదా. కినసొట్టలు = కనుబొప్పలు

పొట్టనిండు — జీవనాధారము కలిగియుండు

చ. అగియనుగాక రాయనవుటామ్మెల యంటము
ల దగినుస్, దలక మోపి మా
నొకపట్టు గొట్టకి లే ...నక్
వాం ౪ ౦

నాముకలోని కొన్ని [illegible]

పొట్టచించు న అక్షర యలేద ...ంల ఎరిక
లించినవు విద్యాగి ఫ మగి

ఉ. అక్కట పొట్టచించి తిక ర
డై లుం, ఒక లె యి మ్రని ద
మ్మన (క (౪ ౨౩౭)

పోవు నా ...నుగాని పొ యా ప గొట్టు—
జీ నాధా ము పో

నాగు పొ త ట్టకొని పోయినాడు =
అం లేక ఉుదా దచే

ఇ. ప ఱ, పొటక్రొవ్వు, పొట్టకి ఱ పొ
కిఱ పొ ల్టటి వా ను, పొట్ట నాడు, సొ
గీరనగింజలు, పొట్టపక్షెడ, పొట్టపెంజెర,
పొట్టపోయు, పొటపోసికొను, పొట్టపోసి
కొనువాడు, పొట్ట డు, పొట్టసా
వాడు

పొట్టకఅ(ట్రి) = పొటకిఅ (√పొట)
ఇంకన పైకిరాక లోపల ఎణగి ముడికియుండు
వరి మున్నగువాని వెన్ను, కలమాదిన్యగిక ము
(చి , ౪. ౪)

పొట్టకఱు ల వి (పొట్ట + కఱు) పొట
కలమాదిననగిక ము (చి) బాగా ల లు
పోని ని వెన్న (బ్రౌ)

సా. పొటకఱుకులు తిన్నవారికి ఆ చిడియ్యు
ముందవు

పొట్టలాటివాడు విశే. (√పొట్ట) జీతమునకు
గా కడుపుకూటికై పనిచేయువాడు (౪ ౪)

పొట్టగాడు వి (√పొట్ట) జీతమునకు మాఱుగా
అన్నము, కడుపుకూడు (౪ ౪)

పొట్టక్రొవ్వు (పొట్ట+క్రొవ్వు) — పొట
క్రొవ్వు

పొట్టగీర గింజలు వి (√పొట్ట) ఎ లక్రమా
శే ము

గీ. ...ట్టగీరనగి జలు ...ములు ...చ్చ
s ములు దా ... రా ... 3 మెక
మాట ... రిపగప్రలా , ల ... కవ
మ ...ప్తి నథ వించి (౫ ౨౦ ౬౧౩)

పొట్టపక్షెడ వి (పొట్ట + పక్షెడ) అశ్వాదుల
... చి ... ం ముస్నగు వి జాఱకుండ
వాని నడుము ... బిగించి కట్టెడ ...డ, టంగు
ను

... ట ... డను ... డిచి ... బుల
... లవులం గట్టి మె ... కకొం
బులత న ... రిం ంబుల ముంమిరా గా ంబు
ల ... పియు వావాల ... ఎగి ంభా
ణంబులు (పరాహ ౪ ౫౦)

సీ. ఒడ్డా ... ము ద ల్ప కోప నతి పొట్టప ట్టెడ
బిగి సెటువరె నహించు
చిత్రభా 3 ౧౦౯.

పొట్టపెంజెర వి (పొట్ట + పెంజెర) ఒకజాతి
కొండచిలువ

చ. ఒకొ్క ...మ్మగము అమంబులో పాఱజి
కోఱలచ గబళించి పొట్టపెంజెర నుడు
ఖుం ... దెచ్చి కని ... వ దొఱంగక త్రుంచి
మనుచ ౪ ౫౨

సీ. ప్రల్లదంబునఁ బ్రుళ్ల నల్లసాగులు నాగపెంజెర
లును పొట్టపెంజెరలును ... ౧౦౦

పొట్టపొరువు. వి. (పొరువు + పొరువు.) అతి సమీపస్థానము.

ద్వి. వితులత యొరువు కత్త్వము పొట్టపొరువు,
జంగమోత్సవము ప్రసాదంబు జగము.
పండితా. ప్ర్వ ౨౧౨. పా

పొట్టపోయు. అ. క్రి. (పొట్ట + పోయు.) తిండి పెట్టు.

క. పొరుగింటిపద్మినీసతి, గిరుకుచు మట్టియలు
గిలుకుగిలుకనినడవన్, మెలమెలు పుట్టనే
కాంక్షుర మేటికి మగండు పొట్టపోయక
యున్నన్ శు. 3 ౨౮౧

పొట్టపోసికొను. అ. క్రి. (√పొట్టపోయు) హీనవృత్తిచే గడుపునిండించుకొను.

వ. అదనంబుగా ధనంబు గూడఁబెట్టి
యొఁగిపింగా టీక పాయసకుం బలిపెట్టక
రటునకుం దిట్టునకు నొడికట్టుకొని కట్టెఁడి
లో పొట్టలపోసికొందుర
గాహ. ౯ ౧౨౩

పొట్టపోసికొనువాఁడు విణ (√పొట్టపోయు.) ఉదరంభరి

గీ పొట్టపోసికొనువాఁ డనంగను బొట్టసాఁ
కువాఁడనఁగ వెలయునుదరంభరిసమాఖ్య
ఆం భా 3 ౬

పొట్టము. వి గోఁచి, కాపీనము. (శ. ర.)

పొట్టవాఁడు. విణ. (√పొట్ట.) తుందిలుఁడు, పెద్దబొజ్జ గలవాఁడు.

సీ. ..బొజ్జవాఁ డనఁగను బొట్టకాఁ డనఁగను
బొజ్జలయనఁగ, ..తుందిలనామమై తోఁచు
నుండు . ఆం. భా. ౨. ౧౨౦.

పొట్టసాఁకువాఁడు. విణ. (√పొట్ట.) ఉదరంభరి.

గీ .పొట్టపోసికొనువాఁడనంగను బొట్టసాఁకు
వాఁ డనఁగ వెలయు నుదరంభరిసమాఖ్య .
ఆం. భా. 3. ౬.

(ప్రాఁతవ్రాఁతప్రతుల పాఠము.)

పొట్టి = పొటి. విణ. గుజ్జు, వామనుఁడు, హ్రస్వము.

గీ దితిజు మెట్టిన యా పొట్టిదిట్ట పిదప .
పారి. ౧. ౪౯.

ఆ. పొట్టివాఁడుకీడు పొడలపురుగుకీడు, వట్టి
యూసరీడు వఱకుకీడు, పొట్టినెయ్యికాలి
పొసఁగంగ కీడుగా
వేమన ౨. ౨౯౯.

వాడుకలోని కొన్నివాక్యములు ౧. పొట్టి గట్టి పొడుగు లొడుగు ౨. పొట్టిపోతురాజా కొలువు = బాధకమైనసేవ. 3. పొట్టి వానికి పుట్టెఁడు బుద్ధులు. ౪. వస్త్రమునకు పొట్టియు కమ్మరమునకు పొడుగును పనికిరావు.

౫. పొట్టించు, పొట్టింపుచీరణము, పొట్టి కాఁకర, పొట్టిపిట్ట, పొట్రేను

పొట్టింపు వి (√పొట్టి) ఒకవిధముగువస్త్రపు పని. (చూ పొట్టింపుచీరణము)

పొట్టింపుచిరణము. వి (√పొట్టింపు) ఒకవిధముగు చిన్నయులి. (శ. ర.)

పొట్టికాఁకర. వి. (√పొట్టి) పొట్టి కాయలు కాయుకాఁకర, కాకరభేదము.

పొట్టిపిట్ట = పొట్టిపిట్ట వి (√పొట్టి) పక్షి విశేషము.

గీ. జలధి యుల్లోలకల్లోలములను దగిలి, యడ్డె
యొగియుచు డిగుచును పొట్టిపిట్ట, పగిది
మెలఁగెడు నావల కెల్ల దసిం[illegible]
దశా. [illegible]

పొట్టియ(ట్టె) వి. ఒకజాతి నేని తేలు.

గీ. [illegible] కుట్టి,
కుడువ బూగాస్వాగి స్మృతి గానఁగలెక
అచ్చ [illegible] యు ౪౧

(వ్యవ) ఈమెఁగ పొట్టెకట్టెగి, కుమ్మడికాయ
చిక్క దగఁజేసి కేయఁగె.

పొట్టు వి. (సం. పోట్ట) ౧ ఊఁక, తుంపర

సీ. ఊఁక పొట్టుమూక [illegible]
కగము [illegible]

౨ కాయధాన్యములమీఁది త్వక్కు.

ఉదా. పెసపొట్టు కందిపొట్టు మొ.

౩ ఉల యున్నగు కాయల పెచ్చు [illegible] లేని ఉలవకాయ పెసకాయ మొ.

ఉదా. ఉలపొట్టు [illegible] వెట్టుదురు

సా. గట్టి విడిచిపెట్టి పొట్టుకు పోరాడినట్టు

౪ నలి, పొడి

౫ కట్టెదుటైకృపుక్ తెకువు గట్టిక వారలఁ
బొట్టు పొట్టుగాఁ, గొట్టక
చంద్రా. [illegible]

౬ (చేఁపలమీఁది) పొలుసు (గ్రా)

ఉదా. చేఁపలపొట్టు రానిమ్ము మొదలగు చెల్లకు
ఎక్కువగా చేయుదురు

౭ పొట్టుపొరలు

పొట్టుపొరలు = పొరలుపొట్టు వి. (పొట్టు + పొర) ౧ నలిగినది, నలివళ్లయినది

ద్వి. భోగికి నీవని యెమ్మెఁ బొరలిన రవదు,
భోగమంతయుఁ బొట్టుపొరలు గావింతు,
దట్టించి కనిపిన తగతలఁ గొట్టి, పుట్టపైఁ
బెట్టింతు ధనిరులఁ గెలువక
[illegible]

౨ [illegible]

క. అప్పాపాత్ముఁ [illegible]
చల బుతో పొట్టుపొరలయ్యెఁగ యమ్యంబు
[illegible] యువశక్యంబున రాజ్యంబు
పాలి[illegible]
భాగ. ఉద్యో. [illegible]

క. [illegible] పొట్టు పొరలవ్యాను ధీరుఁ
డొకానొక వ్రణ, విడిచి చరింపఁ దగ్గ
రదని (వేం. [illegible])

వ. [illegible] గలదు
లేదను [illegible] పొట్టుపొరలగు
[illegible]
([illegible])

పొట్టుపొరలు వి. (పొరలు + పొరలు)
ఉప్పొంగి [illegible] ఎంతో[illegible]ంచినది

వ. [illegible] పొట్టుపొరలగు[illegible]
[illegible] ఘటప్రతిభట ఎని
[illegible]

పొట్టము మూపాము, గుంపు

ద్వి. [illegible] కాంతు [illegible] దన
వెన్ను[illegible]లమును దాన, ఎట్టపైఁ బరకాలఁ
బొడిచి (ద్వి. [illegible] పొ)

ద్వి. మట్టపై తెలిసజొంపములతో [illegible],
పొట్టన లో[illegible]
ద్వి. [illegible] పొ

(పొట్టము [illegible])

విణ. దట్టము, సాంద్రము.

క. బోయలు పేటల్, పుట్టుపటిచి యా
చెంతలఁ, బొట్టెములగుపొదలఁ జేరి పొద
లడి పేర్కొఱ. చంద్ర. ౨ ౪౯.

పొట్టెలు = పొట్ట్రెలు. ౧. దే. తగరు, గొఱ్ఱె
పోతు, మేషము (గా. ౨)

పొట్టెలు = పొట్ట్రెలు, [illegible]. ౧ [illegible]
తగరు, మేషము.

గీ. దశ [illegible] డిచ్చొప్పటఁ బొట్టేలితల ధరిం[illegible].
భీమ ౩ ౩౭

సీ. దొరలు గొన్పెంది బంతులు గట్టి యర్పింప
బొట్టేళ్ల నెత్తురుబరద రొంపి.
శుక. ౧. ౩౬.

ద్వి. పులిసైనఁ బైఁబడి పొట్టేలువరె, [illegible]
మిము పోగలించి పట్టి వే యొత్తుము ...
ద్వి. హరిశ్చ. పూ ౪ ౭

పొట్రేను. వి. (పొట్ర + ఏను.) ఒకజాల రేఁగ
చెట్టు.

సీ. ఇడిసిన ఋషిపుత్రులయెడలఁ బొట్రేను [illegible]
రేగు [illegible] కోరిండ పొదలు.
ఆము. ౬. ౧౩

పొట్ల = పొట్ల వి. (సం. పటోలః. క. పొ[illegible].
త. పుడల్, పటోలిక, [illegible] తీఁగ

సీ. పటోలము పొట్ల యుపచనఁగను బొ[illegible]
[illegible]నఁగ. ఆం. భా. ౨ ౧)

జ. పొట్లపూరిక్క, పొట్లపూరిక్కనెల

పొట్లపూరిక్క. వి. (√పొట్ల.) పుష్యనక్షత్రము
(శ. ర.)

పొట్లపూరిక్కనెల. వి. (√పొట్లపూరిక్క.)
పౌషమాసము. (శ. ర.)

పొట్లము¹. వి. (సం. పోటలం. క. పొట్టణ,
పొట్టళ. త. పొట్టలం) ౧. పువ్వులు మున్నగు
నవి పత్త్రాదులలో నుంచి మూసికట్టినపుటము.
ఉదా. మిఠాయిపొట్లము, మందుపొట్లము,
కుంకుమపొట్లము. మొ.

సీ. చిగురుఁబొట్లపుఁగోయిఁ జెండమ్ము లనఁ
[illegible]
[illegible] ౪ ౧౧.

క. [illegible] పొట్లము [illegible]
[illegible] జుచో ..
[illegible] ౩ ౪౮౮

చ. [illegible] పొట్లముఁ, [illegible] విప్పిచట్టు
లతిమహా[illegible] న్యయ్యనకులు
ద్రోల వచ్చు[illegible] వినిపించు
[illegible] ఉ. రా. ౩. ౩౦.

ఉ. [illegible]
[illegible]ధనముగా పొట్లము[illegible] మరచిన [illegible]
[illegible]

సీ. [illegible] నూఁకి రొుత్తుచు,
[illegible]
కాశీ. ౩. ౧౧౦

పొట్లము². వి. (సం. పటలమ్) ౧. సమూహము,
గుంపు.

ఉ. అట్లు పఱచువారిఁ బొట్లముగా మన్నించి
సోఁకుఁ [illegible] క్రమగాని, కినుకతోడ
నతనిఁ గనుఁగొని బొమముడు, లదర నిట్టు
లనుచు సుదరి పలికె
అప్ప. రా. యు. ౧౦౦.

౨. [illegible]

క. ఆతిమతి నప్పొట్లము తను గితికొని [illegible]
తంగ నరిగి (అప్ప. రా. కిష్కి. ౩. ౩౨.)

(శ. ర. పా. పొట్లము ముద్రి)

పొట్లు. అ. క్రి. పురుగుపట్టి శిథిలమగు, పాడగు.

(వ్యవ.) దూలము పొట్టిపోయినది. (ప్రాంచి పట్టు. అప్ర. అని. శ. ర.)

పొడ¹. = పొడవు¹. వి. (√పొడము. సం. స్ఫుటః, క. పొడ, త. పుడై.) ౧ రూపు, ఆకారము, మూర్తి.

చ. తనపొడ చూపి శౌరి యుచితంబుగ జాతని తోడ నిట్లు [illegible] నరేంద్ర [illegible] విని యం[illegible] [illegible] మహిల [illegible]

హ° ఉ. ౧౪౧.

ద్వి. నా [illegible] గాంచిన నగరంబు వడఁకు

ద్వి హరిశ్చ. ఉ. ౧౧౯౩ ౦.

క. మిడుతగమి గవిసియుతఱుమనఁ, బొడనీడలు [illegible] దకుని [illegible] ప్రోవులఁ గలుగ , బుడమిం గిలత [illegible] [illegible] దుష్[illegible] [illegible]

([illegible])

[illegible] [illegible] బోలె [illegible] వెలఁగి, యబలఁ గంటిం [illegible] రయవమ్ము

విక్ర ర ౧౯౭.

౨. జాడ, గుఱుతు.

ద్వి [illegible] వచ్చి దరియించు రూపు, గలగ[illegible] [illegible] లేక గమ[illegible]

[illegible] రా ఉ ౧ [illegible] పా. ౧౯. పం.

ద్వి ఒదల [illegible] [illegible] యుమ [illegible] పుట్టు, పొడ లే [illegible] ద [illegible] గనో కాక.

[illegible] ర౯౨. పం.

ద్వి. [illegible] పమంగాఁ [illegible] మూం[illegible] వండెడిని, [illegible] పొడ [illegible] మూసెఁ జెప్ప.

[illegible] పు ౩. ౨౩౭ పం.

౩. [illegible], [illegible] . (ఈ యర్థమున దీనికి తెలుగు [illegible] లేక [illegible] అనుపడము అనుప్రయుక్తమై యుండును.)

చ. కడిమి నతండు బ్రహ్మవరగర్వమునం బొడ లేక మింటిలోఁ, నడఁగి విచిత్రవేగమున [illegible] శుగజాలము లంతకంతకుం, జడిగొనఁజేయుచున్

భా. రా. యు. ౧౦౫౪.

ద్వి. పడమటిదెసను దదాగంబునందుఁ, బొడము దిక్కుల నెల్లభూములు వెదకి, పొడ లేక దక్షిణ భూమి [illegible] చి, పా[illegible] దకుండంగఁ బుడిమిఁ [illegible]

[illegible] రా ౧౬౨. పా ౧౯. పం

౪. [illegible], కాంతి.

చ [illegible] దల [illegible] పొడ [illegible] శారదశీరదం [illegible], యుగ [illegible] మహీపతు [illegible] పొడ [illegible] [illegible] పిశంగ జాటమును [illegible] దేహ మెలర్పఁ [illegible] డు

హ° ఉ. ౬. ౧౦

౬. దేహాదుల [illegible] మచ్చ.

క. పొడచెదరి బొదచూచిన, రొయిడల్లతో [illegible] రెండు [illegible] బ్రంగల్, పెదలి [illegible] [illegible], నడుగిడఁగాలేవు బలి [illegible] యందలి [illegible] (మను.చ. ర. ౨౧)

మ [illegible] యుక్త [illegible] నిద్ర [illegible] మూల్, [illegible] నిన్ను భజయింతు [illegible] [illegible]

దశా. ౧ ౨౭౧

వ. . అంత నంతకంతకుం [illegible] పొడపై పొడపై [illegible] [illegible] గుమ్ముగాంకంబు .

కళా. ౩. ౧౦౩.

౬. ఆకులు మున్నగువానిసందులనుండి సూర్యాది కిరణములు ప్రసరించుటచేఁ జల్లమచ్చలవలె నేర్పడు కాంతి; ఎండ మున్నగువానియొక్క అల్పప్రసారము.

(వ్యావ.) ఇంటికప్పునకు రంధ్రము లుండుటచే ఇంటిలో ఎండపొడలు వెన్నెలపొడలును బడుచున్నవి.

(వ్యావ.) ఎండపొడ తగులును వసారాలోఁ గూర్చుండుము.

౭. సన్నని వస్త్రము, పలుచనిబట్ట.

ద్వి. కడలు పింజెలువారఁగట్టినపసిఁడి,పొడలు
కట్టింపుసొంపులు మవాళింప.

ద్వి. పరమ ౨. ౧౨౨ పొ.

జ. పొడకట్టు, పొడగనిపించు, పొడగను, పొడగాంచు, పొడగానుపు, పొడచూపు, పొడచూచు, పొడతాఁకు, పొడతెంచు, పొడగడ, పొడపత్తి, పొడపాటు, పొడపురుగు, పొడమాయించు, పొడమాయు, పొడయెండ, పొడలమెకము, పొడవడు.

పొడ². వి. దొరలుట, పొగలిక.

(చూ. పొడవెట్టు.)

పొడ(ణ)క. వి. ధాన్యాదులు పోసికొనుటకై ఈఁతబద్దలు మొదలగువానితో అల్లిన పెద్దబుట్ట, కనూలవిశేషము.

సీ. అలక్ష్యేష్ట కిరపగు పెరుపుమొగంబును
పొడకంతతలకాయ కుడితిగూనఁ,బోలెడు
పొజ్జయు చంద్ర. ౬. ౧. ౭౫.

సీ. ... తగుఁ గుఱూలాభిధ గాదె యనంగను
గరిసె యనఁగఁ, గీ. దద్విశేషసమాఖ్యలు
దనరుచుండుఁ, గొట్టు కూటు పొడకి
కుమి పొట్ట యనఁగ.

ఆం. భా. ౨. ౨౮౦.

గీ. మంచి బూరెలు పొణకల మాటుపెట్టి, పిండి
బూరె లొక్కొక్కటొక్క పెద్దవారి, విస్త
రులలోనఁ బొలంగ వినిపెట్టి, కసరికొటిన
విప్రు లాఁకటలు లేచి.

చంద్ర. వి. ౧. ౭౨.

పొడక(గ)ట్టు అ. క్రి. (పొడ¹ + కట్టు.) గోచరించు, కనఁబడు, ప్రత్యక్షమగు.

క. మొదలఁ బొడకట్టి పోవఁడె, యదృశ్యుఁడై
యొక్కొకప్పుడు డలఁ డగ్నివలనో,న్మదుఁడై
వచ్చినరావణు, యిడ యిప్పుడు మింట
డాఁగి యేయుంబోచ్చ.

రామా. ౭. ౧౩.

సీ. పొడగట్టె వెలుచు నీపువుఁబోఁడి ఝుంకార
భారాతిభయదమట్పదయుగన్న

సుపల. ౩. ౭౨.

గీ. కౌస్తుభోరస్కుఁడును నీలకాంతితనుఁడు,
నగుచుఁ బొడకట్టెనే నంల నమ్మువాత్మ.

చిత్రభా. ౫ ౧౪౫.

ఉ. కల్లకసంబుగాక పొడకట్టె పూర్వపురీతి
నేడు నాయుల్లమునందు నింకును .

భాగ. ౬. ౫౧.

పొడఁ(గా)నిపించు. స. క్రి. (√ పొడగను.) పొడఁగానఁజేయు, చూపు, కనఁబఱుచు.

క. [illegible] పులపడఁతుకకు మగనికిఁ, బొడచూపని
[illegible] పొడగనిపించు, జలనిధిశయ
[illegible] పాండు. ౨. ౭౭.

గీ. [illegible] నోగిఁ, ఓలి రా [illegible] పొడగనిపింమట
[illegible] వల ౨. ౭౭.

ఉ. వినుఁడు మహాత్మ [illegible] యరవిందహితాత్మజుఁ
దోడితెచ్చి మిమ్మును పొడగానిపింతు నని
క్రొంకొమ్మ [illegible] నేఁగి .

మొ. రా. కిష్కిం. ౯.

పొడగను. స. క్రి. (పొడ¹+కను. త పుప్రైకార్థ.) చూచు.

(కను ధాతువునకు వలెనే దీనికిని తుముస్నాద్యర్థ
మందును వ్యతిరేకార్థమందును వైకల్పికముగా
ఁ బొడగానక, పొడగానక పొడగానని.
మున్నగు రూపము లగును.

గీ. కొడుకుఁ బొడగాన కిప్పుడుఁ దడిగెనేని,
వానితో నింక చేయుము వాఁడ
వారం. ప్రో ౧. ౧౪౦.

ద్వి. ఆదిరి గౌతముఁ డహల్యాదేవిఁ జూచి,
పదఁతి పాషాణమై పడియుండు మీవు,
ఉగ్రముగ నెండ గాలి పెంధూళిఁ, బొ[illegible]
లుచు నెందును పొడగానఁబడక.
రం. రా. బాల. ౫౦. పా. ౨౧. పం

సీ. ఎవ్వఁడు [illegible]గంద్రుఁ హృత్పద్మవీధుల
భక్తిగ్రహమున కవ్యాజనము.
కా. ౫. ౯౬

గీ. ఊరకుండియుఁ [illegible] పెట్టుకొనువాఁడు,
[illegible]పో నున్న [illegible] దాఁగె వాఁడని.
ఆ. ౧౦

పొడగాంచు. స. క్రి. (పొడ¹ + కాంచు.)
[illegible], చూచు.

ద్వి. కలికి నవతిలకంబై సరిత్రిఁ, బొలుపారు
జాహ్నవిఁ బొడగాంచె మ్రొక్కి
రం. రా. బాల. ౫. పా. ౨౯౬.

గీ. [illegible] పొడగాంచె పిల్పులఁ బంపకుండు.
హా. ౪. ౨౯.

పొడగానుపు(వు). (√పొడగను.) పొడ
[illegible], దర్శనము, [illegible]

క. పుడమి [illegible] లెండ లెండలో, పొడగానుపులు
లేక ద్వారభూములఁ గుంపెన్, [illegible]కాపులు
[illegible]డియుండఁగ, బడుగుల [illegible] అబ్బుఁ గం[illegible]
భంజనుసేవల్. [illegible] ౧౧౩.

క. మాపని యేమియున్న యదిమానక [illegible]
డీ తెలుపునస్, మీ పొడగానుపుగల్గుటయు
మిక్కిలి యొప్పరము
[illegible]. ౪ ౨౨౨.

పొడచూ(సూ)చు. స. క్రి. (పొడ + చూచు.)
[illegible]గాంచు, మాయు.

ఉ. [illegible] లార్థిం బొడచూచినంతటనె విశ్వాధీశ్వ
రుం డిచ్చు [illegible]ం, కల్పార్థంబులకంటె పర్గ
న [illegible]బ్యాకంబుగా
(కావ్యా. ౨ ౧౦౮.)

సీ. — [illegible]డె ప్రేమమించ డా, [illegible]తురమై యెమరు
[illegible]బడుఁ గేతకుప్రేసిగి జనియాయముఁ
[illegible] తాతుం బోనిఁ [illegible] వస్థచరిత్రా.
(వై. విరా. ౬. ౭౧)

పొడసూ(సూ)పు. [illegible] (పొడ¹ + చూపు)
కనుపడు, తోఁచు, ప్రత్యక్షము

ఉ. [illegible]త్యంతము [illegible] సం న
[illegible] వానికిఁ [illegible] ముల్లన [illegible]
ఘులు [illegible] డచూపు [illegible].
త్రి. ౧. ౧౬౨.

చ. వొవరిగాక వీఁడు కురువీరులకుం బొడ
[illegible]వాఁ[illegible] (భా. విరా. ౪. ౯౧.)

సీ. అయిదుల [illegible]తోడఁ, పొడసూ
[illegible]పోఁ గుడ [illegible] [illegible]గ, ములుపెట్టు
చి [illegible]ంచిన మహాత్ము, గీ. తమిగ [illegible]
[illegible] ... భారా. శాం. ౧. ౧౩౮.

చ. [illegible] సుప్రసన్నుఁడై, [illegible] నవ్యచుంగరము
[illegible]తోఁ బొడచూపె భీమనాయకుఁడు
[illegible]పతిప్రతల కంఠికతోఁ గరుణా
[illegible]ంబునన్. భీమ ౫. ౧౧.

పొడతా(దా)మర. వి. (పొడ¹ + తామర) [illegible]
పొడలు పొడలుగా లేచుచుండు వ్యాధివిశేషము,
మండిలక[illegible], మండలాకారమగు వుప్ప[illegible]చు

సీ. .. తామర యనఁ బొడదామర యనఁ.

గీ. పండలకు మెప్పు ...

ఆం. భా. ౬. ౧౨౮.

౨. ఒకదినుసు పచ్చాకు. (శ. ర.)

పొడతెంచు = పొడము తెంచు. (పొడ¹ + తెంచు - తెచ్చు ధాతువునకువలెనే దీనికిని పొడ తేరను, పొడతేమి, పొడతేరక, పొడతేక, పొడతేకి, పొడతేక, పొడతేఁగా, పొడ తేఁడు, పొడతేరవు, పొడతలఁపు, పొడ తేరుము, పొడతెమ్మ ? మున్నగు రూపములు సిద్ధించును.) అ. క్రి. ౧. (సూర్య ఉ) ఉద యించు, పొడచు

క. ఱక్కసు లలరఁ బోరము, [illegible] గిమ లములు విరియ [illegible], ప్రాక్పు పసు [illegible] లు, [illegible] భాస్కరుఁడు పొడతెంచెన్.

[illegible] ౩౬.

శా. [illegible] ద్మాప్తుండు [illegible] లకు యున్న యుఖ మా[illegible]గ్ధంబునన్ [illegible]

[illegible] యు. ౧౬౧౫.

తే. అరుణగభస్తిబింబ [illegible] పొడ తేర .

కాశీ. ౪. ౧౧౪.

౨. కనఁబడు, తోఁచు.

సీ. పిడుగులలోని కాపు [illegible] ఘనములు

భా. రా. యు. ౧౬౬౬.

౩. పుట్టు, కలుగు.

చ. .. మెయిఁ బ్రాను పాటుతో, నెలుఁగున [illegible] లుపా టొదవ [illegible] వివర్ణతతోన [illegible] పలం, గిలగొను సౌరటంబు పులకింబు లతోఁ బొడతెంచెఁ గంపము .

[illegible] హరి. ౫. ౧౧౨.

పొడనీడ. వి. (√పొడ¹. ఇ. ప్రకాశనీడ.) సూర్యాదికాంతి ఆకులు మొదలగువానిసందుల నుండి ప్రసరించుటవలన పొడలుపొడలుగా నేర్పడిన నీడ.

క. మిడుతలెగయు [illegible] కొంపెలునియ్యప్రోవులుఁ గలయం, బుడమిం దిలలందులకేతిఁ, ఒడఁగా నుడువీథిఁ [illegible] ప చిరి [illegible]చన్ ([illegible] రా. యు. ౪౬౦.)

పొడిమంత్రి. వి. (√పొ[illegible]¹ అ. [illegible]) పృథ్వివి శే. ము.

ద్వి. పొడపత్రి [illegible] ము, [illegible] చింతయు పేము కలిగొట్టె గారి

ద్వి. శ. సా. ౬. ౩౯. ప. ౧౫. ౦

(ఇ తేలుకట్టునకు ని [illegible] ము. దీని యాకులతో [illegible] మూలలు గుమురు [illegible] యగును. బ్రౌ.)

పొడపాము. వి. (పొడ¹ + పాము) మేన మచ్చలుగల యొకానొక తుచ్ఛజాతిపాము.

క. కడిఁది విషకంటకంబుల, కడికండలుపేసి [illegible] కాపించితి [illegible] పొడపాము నీవు నంటితి, [illegible] నీలము వంతగూరు టుపాపవే.

హరి. పూ. ౩. ౪౨.

పొడ(డల)పురుగు, పొడపురువు(ర్వు). వి. (పొడ¹ + పురుగు.) మేన మచ్చలుగల యొక తుచ్ఛజాతిపా[illegible], పొడపాము.

ఆ. పొట్టివాఁడు [illegible] పొడలపురుగుకేడు, పట్టి [illegible] పొట్టి చెయ్యి కాలు పొసఁగఁగను గీడురా ..

వేమన. ౨. ౨౯౨.

గీ. వేటఁ బోయెడువారలు విభ్రమాలు, కలుగు దురు [illegible] కలిగిన

పై. శకుం. ౧. ౧౨౯.

పొడ(లు)పె(వె)ట్టు. అ. క్రి. (√పొడ³) ౧. దొరలు, పొరలు.

సీ. ఇలమీఁదఁ దిలదారుక నీప్రక్క నాప్రక్కఁ
బడిమర్లిగాఁ బొడపెట్టి పెట్టి.
కాశీ. ౬. ౧౮౪

సీ. నిద్రితద్రుమచ్ఛాయ నిలువక జుమ్మని వెంబడిగి
నద్వాగిపంక్తి పొడలువట్టె
ఆము. ౬. ౧౬

౨. బోరగిలఁబడు.

క. ఎడువారిఁ బొరలువారిన్, పొడిపడ్డవారిఁ
ముచ్చెగిపోయెడువారిన్, పడఁబడి ఏరిక్,
దయమునఁ దుడగొనువారలను గేరిచూచె
భయమునక్ శ్రీరం. మా. ౧ ౧

వ. ఇసుకలపాతుల నడుగిడనోపక నడపడ
త్రొక్కనిచోట్లు త్రొక్కి దిక్కున్న సుర
పొన్నగున్నలం గూడి తలియకొండల వెసలిప
యొదురాతాపసంపుల బొడెలకు గొడలు
పెట్టి ... దుముంగిడి ... చెంగట
తెన్నెలం ... ఉపట్టుచ గుల
డంగిన క్రొమ్మెడిముడి పడుట లెఱుంగక
శ్రీ. వా. ౨. ౯౦

పొడమాయించు. స. క్రి (√పొడమాయు)
రూపుమాపు, చంపు, నాశముచేయు.

శా. ద్విక్కోటిం గిరివాలకైరవుఁడు విద్వేషించి
విద్వేషులన్, తెక్కెక్కి ఒక్కుమ్మడిన్,
ఒలంబు సెలపున్ జెండాడి ఖండించు
న, ద్విక్కేంచున్ ఒడనై దుమారించుఁ బొడ
మాయించున్ బిరాచావలిన్, జొక్కించున్
భీమునోట కామినిషట్కితస్థూలోపహారంబులన్
కావ్యా. ౪. ౧౦౩

పొడమాయు. అ. క్రి. (పొడ¹ + మాయు)
రూపఱు, చచ్చు, నశించు, (చూ. పొడమా
యించు.)

పొడమించు. స. క్రి. (√పొడము.) పుట్టించు,
కాపించు.

గీ. పురుషునంమి సమానంబుఁ బోలఁదియుండు,
వ్యాసమునిముఖజ్యోత్స్న పొడమించు వరుసనవము,
శుక్లమును ... ణీతంబును
భాగ. ఆశ్వ. ౧. ౪౫.

గీ. జగతిఁ బొడమింప నంబుజాసనుఁడ వైతి.
రామా. ౬. ౨౦.

ద్వి. వరమేమి సంతుమివరి వేఁడు మనినఁ,
బరిపూర్ణతరలోకపాలత్వ మడగ, అడిగిన
నపుడు నాలవలోకపాలుఁ, బొడమింపఁ
దలఁపు నాబుద్ధిలోఁ గూడ
పం. రా. ఉ. ౭ పా. ౧౩. ౫౦

౨. తెలుపరించు, వర్ణించు.

ద్వి. నీవు, ఇక్కడఁ బొడమింప నీల
కొంకదవు, నిక్కంబు చెప్పవే నీదాస
మా (ద్వి. పరమ. ౫. ౪౧౯.)

పొడము(ద్రు) = పొడము¹. అ. క్రి. ౧.
(నానార్థ్యములు) ఉదయించు, పొడుచు

గీ. తెమ్మెయునుఁగు బార్బుమలను బొడమి
దొల్తనె మరలివచ్చి, లక్ష్మణుని మన్ని
... సము దల్లముగఁ గినుము.
అచ్చ. రా. యు. ౪౦౩.

౨. పుట్టు, జనించు.

మ. తిగునే యింత పురాంతకా తిలకతో
త్రైలోక్యముం గాచ ... వుగిదా దాసవ
వైరివై పొడమి లాభ్యు తీవయుం ...
రూపగుజ్జైవంబు గదాసుఁడవు .
ఉ. హరి. ౪. ౯౧.

క. ఆవిభునకు సర్వాపర, భావకుఁడై పిన్నకారి
పగిదిఁ బొడమె పం, కావహుఁడు పిన్నకారి.
వసు. ౧. ౨౪.

ఉ. . శిఖీ,మణులగుఁ గైశవి గర్భవార్థిఁ
బొడమెక సంపూర్ణచంద్రాకృతిన్
ఉ. రా. ౨. ౧౪౪.

౩. ఆవిర్భవించు, సంభవించు.

ఉ. ఘోరవ విస్ఫులింగములు వొడ్మెఁగఁ దర్పక
నేత్రనాళికాద్వారములందు వెల్వడియె
దారుణవహ్నిశిఖాకలాపముల్
[illegible] అ. ౪ ౪౧౦

గీ. జడలఁ గ్రొన్నెల మొడఁ బాఁపసరుకుఁ
దొడలఁ, బొడలతో శ్మశాన వెలిమిడిపూఁత
మించ, పొడమి ప్రేతేరి ముందటఁ బొడవు
ఎరాపెఁ, గొప్పులందెల్లఁ [illegible] పోటు
పల్వు. ఉ. హరి. ౭. ౧౩౧.

మహాప్రస్థ. ప్రమాదంబున వైకల్యంబు
యాగించినపుడు పొడమ
ఆము. ౩౦.

౪. జనించు, పుట్టు

సీ. ఎవ్వానిఁ బుట్టింట పశువులు పొడమఁ
గృతార్థులై యర్థించునట్టి ఉలరు.
పాండు. ౫ ౨౧౬.

౫. నంబగు, తోఁచు

ద్వి. అసువివిద్బినచంప కముమాత్రమైనఁ, గొడ
మదు మాయందు బరి [illegible] హింప
ప్రా. హరిశ్చం. పూ. ౧౦౩౫. పం

క. ... ఆపుప్పొంగోడికి వాఁగము, జవ్వాది
తొలంగునంతి వమకతి పొడమె
శుక. ౧. ౩౬౩.

మ. హరి చేయించిన యష్టభోగ్యమునసరా
ద్యోపచారంబులన్, హరి మోహ్మద ము
మోహమునం బొడమంగా నగ్హాసనావీనుఁ
డై .. ఉ. హరి ౧. ౧౨౧.

౬. ప్రకటితమగు, బయలుపడు

క. పొడకువ చేయుని కార్యము, పొడవుక
యుండంగఁ గప్పిపుచ్చెద మన నెవ్వఁడు
గాదు నేయు కార్యము, పెదవాయపుమనుజా
ళేల వెల్వెల్లవన్.
(పెయూగ. ౩. ౨౩౩.)

౭. పొడసించు, పొడకట్టు.

పొడముతెలివి = పొడము తెలివి అ. క్రి. (పొడము+తెలివి, స్వాధము) పుట్టు, కలుగు.

గీ. శేషవృత శేషశిఖరమసీమఁ బొగడు, వంచ
కాఁగిటనున్న హేమాంబుజంబు, పూర్వ
ముగ్గలి [illegible] పొడముదేర, మదు
మా [illegible] విరిబోసఁ.
పాండు ౫. ౨౯౯.

పొడయెండ. వి. (పొడ¹ + ఎండ) (ఆకులు [illegible] లగుటచే) సందులనుండి సూర్యకాంతి ప్రసరించుటచే కనుచ్చునట్టి అల్పముగా గాయు ఎండ.

సీ. పొడయెండ గాయుని [illegible]
[illegible]
హంస. ౪. ౧౬.

వ. [illegible] తెలయోక శేతనంబులు
[illegible] (గా. రా యు ౨౫౬౫.)

పొడలమెకము. వి. (√పొడ¹.) దుప్పి, చమూరువు. (శ. ర.)

పొడవగు. అ. క్రి. (పొడవు¹ + అగు.) ౧. మహోన్నతమగు, [illegible]

ఉ. [illegible] పొడవదియొక్కొ [illegible]
[illegible] బొడ్డుఁడు .
భాగ. అని. రా. ౧౪౬.

క. ఎడ యిమ్ము నా కొకించుక, తడబడ నా బుద్ధి కంటె త్రైలోక్యమునన్, బొడవైనవి యొల్లను గని, తడయక నీప్రియుని సెవ్విధంబునఁ జూత్తున్. హరి. ఉ. ౪. ౧౧౧.

(గొప్పవానిని అనిభావము.)

గీ. శరణు పొస[illegible] [illegible] పరిపిబాటి, [illegible] వాగ[illegible] [illegible] ని ప్రలయ [illegible]

క. అనుగ్గి దేవనికిఁ గుల, వామాతిలకంబు పుణ్య భాగిని గౌరి, క్రిమిహి[illegible] [illegible] పహిమ[illegible]లమ్ము [illegible] వైన [illegible] [illegible] ౧౧౦౯.

పొడవడఁగించు. స. క్రి. (√పొడవడఁగు)

౧. పొడవడఁగఁజేయు, రూపుమాపు, చంపు.

క. పెడగేలు గిట్టి పాపఁడు, గోడవలివిడిగాడ యుతనిఁ బొడవడఁగించెన్, నాడగూఁడ దీని నీతఁ, డొసలియం బెట్టి కాల్చుటుచితం బరయన్. భాగ. విరా. ౩. ౧౭౦.

క. పొడగాంచి యిగయె నతిచెం, పుడమిదవుని దేహమునుచుఁ బొడవడఁగింపన్, మణిసెను మందవిసర్పిణి [illegible]. (నా. [illegible] ౪౮.)

౨. పోఁగొట్టు, నశింపఁజేయు.

గ. [illegible] బ్రహ్మహత్యమొదలై [illegible]ములు, పొడవడఁగించును నిమిషమాత్రమున. కాశీ. ౬. ౧౩౯.

పొడవడఁగు. అ. క్రి. (పొడవు¹ + అడఁగు.)

౧. రూపుమాయు, చచ్చు.

గీ. పుడమి యొనినచందానఁ గదలఁ దిరుగు, దుడుకుమెకములం జూచేతఁ బొడవడఁగునె. పై. కమ. ౧. ౧౧౪.

వ. అట్లు యమునకుఁగుపునంబడిన హంసుండు పొడవడంగుట కల గంధర్వులు హరినామకీర్తనంబున గీతంబు లొనర్చిరి. ఉ. హరి. ౪. [illegible]

౨. చెడు, నశించు, పోవు.

ఉ. [illegible] తెలకొ[illegible], సొంపవడఁగన్ గలిం [illegible] [illegible] రాఘ. ౯. ౧[illegible]

గీ. పాలనాఖ్యపరిక్రాంతి పొడవడంగె, మౌని వరుల [illegible] [illegible] [illegible]

౩. భగ్నమగు, పాడగు.

గీ. అమరపతినందనుఁడు పొడవడఁగి చనిన, వసురమాయయు నడిపోయె [illegible]. నిర్వ. ౯. ౧౧౦.

గీ. అసవరాతోన్మత్తపిశాచి యసన్నగొలఁది, బుది[illegible] వచ్చుచున్నాఁకు బొడవడంగి, బో[illegible] ఓదిగోఁ డ[illegible] పొతరమునఁ, [illegible] [illegible] [illegible] కితఁగ[illegible] [illegible]ముగ. [illegible] ౪. ౫౭.

క. పీనాంత్రిత్వయునా[illegible], [illegible] రొుకఁడు నదప [illegible] బొడవడఁగెద యూ, సేన యునిఁ [illegible]భాగవి,హీనంబగుకిలను జలధి నెదలిన [illegible]ంగిన్. భార. ద్రో. ౧. ౭౦.

క. తొల్లి యుగాంత [illegible] తటి, నెల్లెడఁ బొడవడఁగఁ దాప మెక్కుడుగా [illegible] ధిల్లె [illegible] [illegible] ప్రాణులు తల్లడిలఁగ నిడివి యగుచు ధరణి అలంకన్. ([illegible] ౩. ౧౭.)

పొడవడఁచు. స. క్రి. (√పొడవడఁగు.) ౧. సంహరించు, చంపు.

క. వారల రథ్యంబులఁ దృశ్వారథులం బొడవ
డంచి ధరఁ గూలఁగించెన్.
భార. ద్రో. ౪. ౯౯.

క. కదలికెంపులసూలిపడఁతికి, నొడయుఁడవైరొల్ల
నిరుల నొఱియుచుఁ బగలన్, బొడవడఁచి
రాజధర్మము, లెడపక యిల వాల్గుచెలఁగు
లేలుచు మఱియున్.
పె. కథం. ౨. ౧౦౬.

౨. చెఱచు, పాడుచేయు.

క. అవమానితులై ధరణీదివిజులు క్రోధాగ్ని
శిఖల దీపించి మహాద్రివనద్వీపంబులతో,
నవని నయినఁ బొడవడంతు రప్రతికారుల్.
భార. అర. ౫. ౧౭.

క. మనుజులు ధర్మముఁ బొడవడఁచిన వేదముఁ
గర్మములను జెడుటకు భయమందిన
యింద్రాదులు గములా సనుఁ గావఁగ
మునులుఁ దాఘఁ జనిరి నరేంద్రా.
భార. శాం. ౨. ౨౦౨.

పొడవడు¹. అ. క్రి. (పొడ¹ + పడు.) అగపడు

సీ. ఆహూతులైన మహామునీశ్వరులచేఁ బొడ
వడదర్యో భూభువనతలము.
పారి. ౫. ౭౭.

వ. అమ్మహావాహినీప్రవాహం బెడసెనఁ
బొడవడిన యిడల ..
శ్రీరంగ. ౧. ౧౩౨

పొడవడు². అ. క్రి. (పొడవు¹ + పడు. వృత్తిని వర్ణలోపము.) ఔన్నత్యముచెడు, ఉక్కుచెడు, బలహీనమగు.

క. ఆఁకరముతోడ నొప్పును మూఁకలపై కవిసి
కఠినముష్టినిహతులన్, ద్రుంపుల శిలలన
నిసుఁగు ప్రోకలు గావించి రక్షుదు పొడవడఁ
జడిసెన్. భా. శా. ఈశ. ౫౩౪.

ద్వి. కదళీనికెవ్వగి కదలి నీడుచును, బొడవడు
యదుభోజవృత్తిగర్భమున, నంత ననంతు
ననంతకేలోంక, మెంతయు నానాఁటి
కెదుగుచు నుండ.
ఉ మ క. ౧. ౧౯ పా ౧౩. ౨౦.

పొడవఱు. అ. క్రి. (√పొడవు¹.) పెఱించు

క. కరువునఁ బూరితమై లో,హారసములోఁ
గాలునట్టు లంగజశోకో,ద్ధురశిఖిరశిఖను
విమ్మగఁ, గరఁగియుఁ బొడవఱక లోనఁ
గాలుచునుండెన్. కు. సం. ౫. ౫౪౯.

పొడవు¹ = పొడ¹. వి. (క. పాడైవు.) రూపము, మూర్తి, మూర్తిమత్పదార్థము.,

క. అడవిఁ బువ్వులు దేరఁగ, వడి నరిగిన
కిమునిఁ జంపి వానిని దనుజాల్, పొడవు
పెడఁ గాల్చి సురతోఁ, దనయక యబ్బాది
శుక్రుఁ ద్రావించి రాగిన్.
భార. ఆది. ౩ ౧౧౪.

క. లోకాలోకములోఁగల,చీకటియెల్ల నొక
పొడవు వేకొనియెను నా, నాకాశ మదరి
వచ్చె మ,హాకాళి మహాభయంకరాకారము
తోన్. కు సం. ౨. ౧౯౯.

క. పదునాలుగులోకంబులుఁ, బొదలింపం ద్రుంప
వలసి పొడవులు కొండై, తుదిఁ దా
నొక్కటి యగుదువు
ఉ హరి. ౨. ౭౯.

మధ్యాక్కర. ఎదురను దవ్వులఁ జూచిన
పొడవు కల్లఁ దక్షిణము, కదియఁగా
భార. అర ౨. ౧౬౯.

జ: పొడవడఁగించుఁ,పొడవడఁగు, పొడవడఁచు,
పొడవరు, పొడవడు, పొడవరు, పొడవు
చూపు, పొడవుచేయు.

పొడవు² = పొడువు(గు). (శా అన్మద్వ్యరూపము

ళ ర గ్రహింపలేను నిర్ధారక ప్రయోగమును
కన్పడలేదు కాని ఆ భా లోను పెక్కు గ్రంథ
ములందును క్వాచిత్కముగా భారతమునందుఁ
గూడ గనట్టుచున్నది) ౧ ౧ ఎళు

ఔన్నత్యము

క పొడవు పా గ ౯యను
అ ౬

గీ వి ఖ గాంచవ వ న కె దాటి
పొడవు గలిగియు
ఘా ఉ్యో ౪ ౯౭

గీ పొడవుమిగిలి పా దమ్ములవుఁగోక
౧ ౯౭

క ఒడ్డును బొడవు బాహు గ ఢతనము
గలిగి (జ్ఞతో మెల గి యా డ్డను గ
కంటెను ఆ గో డు నే ల గి
గుంపట ౧ ౯ (ద్వా ౭ ౬)

గీ న్నిత ద వ వు గా ను
వ ౪ ౭

౨ హై ౖయ నిడి

గీ వాను హిమనోకఁ మ్మున ఆకి మా
రము లయెఁ ల ౪ ము ౫
పొదవుగలిగి ఎగ్గ ఱా యంచ
రాహ ౬ ౫౯ (రాము ఆ౬
ు ౭౯

ఎత ు వహ్వా

క ఖ మి వలెంద లెచట జడవాహిను
లెచట నెచటి ఎఖ్యము ఎన డో ఎదదు
పొడ వడరు మాయెడ ౯ క మారి ము
లెచటి కెక్కు మహాత్మా
వను ౨ ౧ ౩

(ఔన్నత్యము అని రెండవ యర్థము)

౪ ఉన్నత ప్రదేశము, ఎత్తయిన స్థలము

సీ లావు శాఁడు జరాశైథిల్యంబు శతమునఁ
బొడ పెక్కువల్గుడు డిగెడు నద్గుడును
కాశీ ౨ ౧౬౩

గీ పొడవులకు నెల్లఁ బొడవు నొప్పుచు చరించు,
నెలవు దివ్యౌ ధంబు ల గాలంబు, గండ
భేరుండశ న ంభూతములను మరికిపట్టును
స్యౖ ష్ణ క బ
చిత్రభా ౪ ౧౧౭

వి ౧ ఉన్నతుఁడు, ఉన్నతము దీర్ఘము

క వాఎ గా బొడవు నా ఆు
క ఘ్న, గీ కుంకు ధర్మంబుగా నిది దోఁచు
నాకఁ అం భా ౨ ౧౨౩

చ గ ఁ గు హిన్నకీలను
ఆము ౧ ౯

౯ గొప్పవా డు గొ ్రి

క కడు ఘయయ్య ఘణముల పొడ్గై
గా బ ధభూరువాహై యె ను ధగ్న
౩ ల ద ల మ్నలోక్క న్నగారు
ర్రి చి తభా ౧ ౪౫

ది ఇవి ఖంటఁ నమలే యూరాఘువనగు నివి
యెల గెలువలే యిల రాజులకును బూని
ముంద ల ా రఘు
ా ను వ వృ
ా యి ౪౬ పా ౩ ౬౦

క్రి ణ ఎ మగా ఎత్తుగా పెద్దిగా

చ ప్రాణ దం బగు పావురంబు హైఁ, గడు
బొడ నేగి పెంటి బొడఁగానకి యుచ్చట
వ్రాలె (సారంగ ౨ ౬౪)

చ హరిపురిసాలమున్ గెలిచి యాతతతజ్ఞయ
లక్ష్మిఁ బూనికన్, బరిణయమాడు నే నని
కుభస్థితితోఁ బొడ వేఁగునంత ని ర్భర
గతితోఁ జరించు ద్విజరాజాళకంబును జూచి

చూచి తాఁ, నరుగక యంత నిల్చినది యప్పరి
గాటపుఁగోటయంతయున్. (చమ. ౧. ౭౨.)

క. అలసత నడుములను కెయ్యులంకుచు
దోఁచెన్, వెలివిరిసె నాభి జఠరము, కలకంఠికిఁ
బొడవు దోఁచి కానఁగవచ్చెన్.
రుక్మాం. ౧ ౧౪౧.

పొడవుచూ(సూ)పు. అ. క్రి. (పొడవు + చూపు.) కనఁబడు, తోఁచు, ప్రత్యక్షమగు.

గీ. నన్ను నొరయంగ వేఁడి యే నాథు యిచటఁ,
బొడవుసూపక డాఁగి తీపొదలలోన, నిన్నుఁ
వాసి చరింతనే నిమిషమైన
కు. ౨. ౫. ౫౪౯.

సీ. మధువిరోధికి లోన మదనాగ్ని పొడచూపఁ
బోలఁతికిఁ జనుదోయి పొడవుసూపె.
భాగ ౧౦ పూ. ౬౯౨.

గీ. జడలఁ గ్రొన్నెల మెడఁ బాఁ నరముఁ
దొడలఁ, గొడలతో ల్మిన వెలిమిపూఁత
మించఁ, బొడమి ప్రవేశనిముందిటఁ బొడవు
చూపెఁ, బొడుపులందెల్లఁ బొడువైన
బోటివేల్పు. ఉ. హరి. ౨. ౧౩౧.

పొడవు(చే)సేయు. స. క్రి. (పొడవు¹ + చేయు.) నిక్కించు, పైకెత్తు.

సీ. కడకొప్పు లోరయంగఁ గనుఁదమ్మ లర
మోడ్చి బొమదోయి యెక్కించెఁ బొడవు
సేసి. హైమ. ౫. ౯.

పొడసుత్తె. వి. (త. పొడిసుత్తి.) చిన్నసుత్తె.
(శ. ర., బ్రౌ.)

పొడి. వి. (క. పుడి. త. పొడి. - ఆమ్రేడితము 'పొడిపొడి'. బ. వ. పొడులు, పొళులు, పొల్లు.)
౧. చూర్ణము, నలి.

గీ. ద్విజపతి నీకు నిచ్చిన తీవ్రశక్తి, చేతఁ గవ్వడి
నడుము వని చూతునేని, వాను దేవునిచే నది
ప్రయ్యలయ్యెఁ, దునియలయ్యెను పొడి
యయ్యెఁ దొరఁగె ధరణి.
భార. ఉద్యో. ౨. ౭౩౨.

క. కడువెసఁ గలిపినయది గవ్వడిబాణజ్వాల
లడగవడి దావాగ్నిన్, ఏకుతిలు వొలిసిన
క్రియఁ బొడి,పొడి యయ్యెం గురుబలంబు
పొంగడఁగంగన్ (భార. భీష్మ. ౨. ౩౩౮.)

మ. పునఁగుండావి నవోదనంబు మిరియంపుం
బొళ్లతో (ఆము. ౧ ౭౨.)

౨. ఖండము, చిన్నముక్క.

క. చిత్రసేనుం డుఱికెం, బుడమికి రథహయ
సూతులఁ, బొడిపొడిఁగావించెఁ బవన
పుత్రుని గపియున్.
(భార. భీష్మ. . ౫౯.)

క. ఘను ఆత్మధరణ్యలికిన్, కుయిలపి
వాన్నపాన్లగిఁ, బొడింపుయు దుయ్యబాధ
పొంది యుండెన్. (ఆము. ౪. ౨౫౬.)

౩. (రత్నముల) ఖండము, రవ.
ఉదా. కెంపుపొడి, నీలపుపొడి.

౪. తెడియని భాగము.

(వ్యవ.) బట్టను పొడిగ నున్నది. ఇంకొకసారి తడుపుము

(వ్యవ.) మడమను పొడియున్నది; మరల తడుపుకొనుము.

౫. పొడిచీకటి, అవతమసము, చిఱుచీకటి.

గీ. ప్రొద్దువాయలు దూఱకపొల్లుచేసి, యినుము
చల్లిన రాలకు యిరలుగ్రమ్మి, నడవఁగారాని
యొక్కొకారడవి నపుడు, కాంచి వెలఁ
గంద నారాచకులవశీఁగు.
యయా. ౧. ౧౧౩.

౬. (క. పొడి.) పొట్ట, ఉదరము
(చూ. పొడిపోసికొను.)

విశే. ౧. తడిలేనిది, ఎండినది, శుష్కము, నిస్సారము.

(వ్యవ.) పొడిబట్ట, పొడిమెతుకులు, పొడిమాటలు.

,, మజ్జిగతో తడిపొడిగాఁ గలుపుకొనుము.

౨. అల్పము, చిన్నది, లేఁతది.

(గ్రా. వా. పొడితెమ్మెర.)

జః: పొడిగొట్టు, పొడిచీకటి, పొడిచేయు, పొడితెమ్మెర, పొడిదగ్గు, పొడిపిట్ట, పొడిపోసికొను, పొడిబడుకొను.

పొడిగించు. స. క్రి. (√పొడుగు) పొడుగు చేయు, పెంచు.

(వ్యవ) వాఁడు ప్రాఁతగోడ పొడిగించి కట్టినాఁడు.

(వ్యవ.) ఆతని కథ పొడిగించి వ్రాసినాఁడు.

పొడిచీకటి. వి. (పొడి + చీకటి.) చిఱుచీకటి, అవతమసము.

క. భూరిశ్రవుఁ డొక్కనితోఁ, బోరఁగ నేయించి తట్లు పొడిచీకటి సంహారరహితు సైంధవుని నరు, శౌరిపఱచి తిట్టి నీకుఁ బల్కులసనవే.
భార. కల్యా. ౨. ౩౨౬.

పొడిచే(సే)యు. స క్రి. (పొడి + చేయు.) చూర్ణముచేయు, నుఱుమాడు.

క. అంతటఁ బొడిచేసెఁ దదస్త్ర మనురన్ .
కవు. ౨. ౧౫౦.

క. పలువురఁ గాండము బగ్గింబులఁ దన యస్త్రంబు లపి డిసేసిన విచ్చలవిడిఁ బాఱెదు రథ్యంబుల సేయఁడు దివిజరాజపుత్రుఁడు గృపతోఁ.
భార. విరా. ౫. ౫౩.

పొడితెమ్మెర. వి. (పొడి + తెమ్మెర.) పిల్లవాయువు, మందమారుతము.

క. రాగరుచి గిలుగుడాల నల, భోగిని మఱి మఱువుఁ దిగిచి పొడితెమ్మెర తృష్ణాగతిఁ దరలింపఁగ సంభోగం బొసఁగుచ్ భుజంగపుంగవతతికిన్. (కేం. పంచ. ౧. ౧౧౦.)

పొడిదగ్గు. వి. (√పొడి) శ్లేష్మము తెగక వట్టి ధ్వనితో వచ్చు నొకవిధమైన దగ్గు, కాసభేదము.

సీ. పొడిదగ్గు కంఠంబుఁ బొరివుచ్చకయున్న తల ప్రకంపంబుఁ బొందకయున్న.
కాశీ. ౩. ౭౮.

సీ. వెన్నంటు డొక్కయు సన్నపుఁ బిక్కలు పొడిదగ్గు కాకిమూపులును మఱియు.
చెన్న. ౨ ౨౯.

పొడిపిట్ట. వి. (√పొడి.) పక్షివిశేషము, ఒకజాతి పిట్ట.

సీ. జిటువ మునుగుపూజిటువ గిజిగాఁడు వల్లడ పొడిపిట్ట వంగపండు, భరతము .
హంస. ౩. ౧౨.

పొడిపో(వో)సికొను. స. క్రి. (√పొడి.) పొట్ట నిండించుకొను.

క. తోడఁ గటఁ బూయఁ జెట్టన్, గుడుపుల చెప్పుదురు గాక గొనకొని గడియన్, జెడిరొండి బ్రతుకున కిడుమన్, బొడిపోసికొనంగఁ జెప్ప బుధులుంగలరే. (ద్వా. ౫. ౨౭౬.)

ద్వి. తడయక దేశమంతయుఁ ద్రవ్వికొనుచుఁ, బొడివోసికొని పొట్టుపార తాచు వేఁగి.
ద్వి. పరమ. ౨. ౭౩. పొ.

పొడిబడుకొను. అ. క్రి. (పొడి + పడు + కొను, స్వార్థమున) శుష్కించు, నిస్సారమగు.

ద్వి. అడియాసఁ దలితంద్రులడ యిడ యనుచుఁ, బొడిబడుకొనుచు నప్పుడు డెల్లఁ గడిచి ...
ద్వి. పరమ. ౩. ౧౫౦. పొ.

పొడుగు. అ. క్రి. (తె. పుడైవు.) ౧. ఉన్నతమగు. (శ. ర.) పెరుఁగు, హెచ్చు. (శ. ర., గ్రా.)

(వ్యవ.) బియ్యమువెల పొడిగినది. (గ్రా.)

వి. ౧. మీఁదు. (చూ. పొడుగుమడుగు.) (శ.ర.)

౨. ఉన్నతి, ఎత్తు.

క. తలపొడుగు ధనము పోసిన, వెలయాలికి
నిజములేదు వివరింపంగా. (సు. శ. ౫౫.)

౩. దైర్ఘ్యము, ఆయతి.

ఉదా: ఆ బట్టకు పొడు గెక్కువ వెడల్పు తక్కువ.

సప్తమీవిభక్తియందు దీని కొన్నిపట్ల యావదర్థక మగును. (వ్యవ.) ౧. దారిపొడుగునను వాఁడు వానిని తిట్టుచునేయుండెను = దారియందంతటను ... ౨. ఈ సంవత్సరము పొడుగునను వర్షములే = యావత్సంవత్సరము, సంవత్సరమంతయు.

విశే. ౧. ఉన్నతము, ఎత్తయినది

(వ్యవ.) వాఁడు పొడుగువాఁడు నేను పొట్టివాఁడను.

౨. దీర్ఘము, నిడివియైనది.

(వ్యవ.) ఈ చేఁదతాఁడు చాల పొడుగు.

౩. ఉత్కృష్టము (శ. ర.)

జ పొడిగించు, పొడుగుపాటి, పొడుగుమడుగు.

పొడుగుపాటి విశే. (పొడుగు + పాటి.) ఉన్నతము, ఎత్తైనది.

(వ్యవ.) కృతయుగమనుష్యులు పొడుగుపాటివారఁట.

పొడుగుమడుఁగు. వి. (పొడువు + మడుఁగు = మీఁదిమడుఁగు.) మిన్నేఱు, ఆకాశగంగ.

గీ. పొడుగుమడుఁగున గాంచిన యడుగువాఁడు.
చంద్రా. ౧. ౩౦.

పొడుచే(డ్చు). స. క్రి. (తె. పుడై.) ౧. (మాది, కొలకు. మొ. వానితో) గ్రుచ్చు, గ్రుచ్చిచంపు. (దీనికి పొడుపన్, పొడుపుము, పొడుము, ఆమ్రేడితమున పొడుపొడుము అను రూపములు సిద్ధించును.)

గీ. వామనుఁడు దర్భ గిండిలో వారిధార,
కడ్డమైయున్న శుక్రునియక్షిఁ బొడువ,
మిట్టిపడి కన్నుపోయిన లొటపోయె.
దశా. ౫. ౧౦౭.

సీ. అమృతగంధాసక్తమగు చంచుపుటమున వడి
సింధురంబులఁ బొడిచి యెత్తు.
పారి. ౫. ౭.

క. పులి మల డిగి యూళ్లకు వృత్తులరాజ రా
జనము మాన్పుకోఁ బనిచి గవిన్, సెలకొన
నురితులు గొని చని, పొలియునో యూరఁ
గుయి రేఁగి పొడుచునో చెపుమా.
ఆము. ౩. ౮౩.

మహాస్రగ్ధర. కవిసెన్ . పుళింద, ప్లవబృందంబు
ల్వాని న్వల్వాడిఁ బొడుపొడు మన్నుటక్కులు
న్మొల్కలున్ రాన్ (ఆము. ౬. ౩౫.)

౨. (పిడికిలి, కొమ్ము. మొ. వానితో) క్రుమ్ము.

క. చే సమరికొంచుఁ బొడువఁగ, డాపిన త
ద్భుజముతోడ డిగ్గరఁగ జయో,ద్భాసియయి
పట్టుకొనియె మ,హాసత్త్వుఁడు భీమసేనుఁ
డమ్మనుజాదున్. (భార. ఆది. ౬. ౨౦౮.)

సీ. తెగి గంటి లేనిపోటుగ నొడ్లయడ్డల గిద్దలఁ
బొడుచుమశేగిన విగాది.
వేం. పంచ. ౧. ౬౩.

గీ. కదిసి కోఁజ, తలపులను బొడ్చుచునుపడిఁ
దవిలి ఱంకెలిడుచుఁ బొగరెక్కియుక్కున
నడరి కలమి. నీలా. ౨. ౮౩.

౩. భేదించు, వఱచు.

గీ. ఎమిరు, గందకుండఁగఁ గొనవది శాన్య
ఫలము, బొగ్గిలకబోలె మొదలంటఁ
బొడువఁ జనదు. (భార. ఉద్యో. ౨. ౫౪.)

క. బెడిదముగఁ గతి గొడ్డటఁ, బొడువఁ బెగిన
బ్రూనఁ జిగురు వొడము
భార. ఉద్యో. ౨ ౭౧.

క. ఆడవులు ఆత్మఘోణీస్థలికిన్, నడుములవి
పొళ్లుపొళ్లుగఁ, బొడిపింపుము దిమ్మబాధ
పొందికి యుండదన్. (ఆము. ౪. ౨౫౬.)

౪. వేయు, విసరు.

సీ. కటకారికలకున్యఁ గనిన పొలిసిమాదఁ
బొడుచుఁ బూమునిగోల పుష్పంబుగ
క్రీడా. ౨౧౨.

౫. (దోమ, తేలు, ఎల్లి. మొ.) కుట్టు, కఱచు.

ఆ. తేలుకొలుపున్న మెల్లనే యించుక,
పొరలి చిన్నవల్లి పొడిచె నచ్చు, లేచి
కూరుచుండె (అచ్చ. రా యు. ౩౭౯)

౬. (తీరుపేను మొ. వానిని) క్రుక్కు.

గీ. ఎలయుసితాగ్రరఖులతోడ నీళ్లఁ గ్రుంకి,
యుంట సంటులు పరికించి యుల్లఁ బొడిచె,
గోరుముక్కుల దిగదువ్వి తూరుపక్తి, సెలుల
గలిగినపేల నన్నింటిఁ దిగిచె.
పాండు. ౩. ౩౦.

౭. చంపు, ఎగిరించు, ఆటలకాయలను చంపు.

వ. దీనికి (ఈధర్మానకు) ఎవ్వరు ఎగ్గు
దలంచినాను గంగ కెలుతపేయు గవిలలం
బొడిచిన దోషమునం బొందుదురు
౧౨౧౩. గు. జి. తేటా. ల. శా.

క. సారె యదె పొడువు మని రాయి, సారె
రాకొత్తె యత్నకేళిసమయంబున నిచ్చాభరితి
నాకొతఁ జెప్పిన, సారె కినికి పంజరమున
పొధ్వస మందెన్. వైజ. ౩. ౧౦౩.

గీ. అట్లు మెలఁగుట యేమిటి కంటికిని, నిత
చెక్కడిపిగ్గు మాయింటియతని, కాన్న
పుట్టింప మెలఁగుదు వట్టులయ్యెఁ, జూచి
వలెఁ జూచు నను వానిఁ బొడిచి ద్రోయ.
శుక. ౨. ౧౧౧. (ఇదొక తిట్టు.)

౮ పొడుచు, (కంప. మొ.) పొడుచు, నాటు.
(చూ. అడుకువొడుచు.)

క తినుకుపొడిపించి యాకుల, గుడిసెల వసి
యించె మంత్రిగురుభటయుతుఁడై ...
ఆము. ౩. ౧౪.

వ. పొదిరుటడవులు చొరంబాఱు పిడికడిత
కిమిఁ బురురపడి విఱిగిపడిన విటపివిటపంబులం
దడుకవొడిచినగతి నొందుచెడిలును
మనుచ ౪. ౩౮.

౯ కొట్టు, మోదు.

ఆ వాలిమస్తకంబు ప్రక్యంగ వడి గదం,
బొడిచె రుధిరవారిపూర మొలుక.
భార ఆర. ౧ ౧౫౯.

ఉ. మీఁద నిరుయ, కావరి మేల వచ్చెనని
గాలి తఁ బొడిపింపఁ జూచినన్.
పరమ. ౩. ౨౫.

౧౦ ఆను, తాఁకు.

వ ఒక్కయెడం గాలు వొడిచి మక్కున
ఎక్కంరపారితగళంబు నొక్కుచు ...
పాండు. ౪. ౨౩౪.

౧౧. ఒరయు, రాచు

సీ. పలుఁదచన్నులమీఁది పలుపచ్చిగందంబు
కమ్మతావులు దిక్కుముఖములఁ బొడువ.
కాశీ. ౫. ౫౨.

౧౨. ఒడ్డు, (పందెము) వైచు.

క. ఎ తినఁబుత్త్రులు మూడుచుచుఁ, బొత్తిడ్చినఁ
జన్నిదములు వొడుచుచు నత్యాధ్యపతి

గతి వీథిలో మత్తఁటోత్తము లంగళ్ల
మెఱయుచుండుదు రెలమిన్.

కు. సం. ౫. ౯౬.

౧౩. ముద్రించు.

సీ. కాలంబు పేరి కుంకరి యంబరంబునఁ బొడిచి
నట్టి యరుణముద్ర యనఁగ.

రా. వి. ౩. ౭౯.

క. ఇసుపాదము లర్చింపఁగఁ, జనుచోఁ జన
దర్ఘ్యమంత్రజలపాత్రలు దా, వినువీథి నాఁగఁ
బంచెను, ఘనముగఁ దనయానవొడిచి
కరికాలుఁడిల్లన్.

కొణిదెన శాసనము. ౧౧౪౬.

౧౪. (ఆజ్ఞ) పెట్టు, (ఆజ్ఞ) అనిచెప్పు, తెలుపు.

క. పెదదరువు లిచటఁ జెల్లవు, పుదమి నమాహ
రొంగలానవొడిచినఁ గోకల్, విడుతురె

కళా. ౩. ౧౯౩.

సీ. కవివరేణ్యుఁ గతోరికింరహుంకారంబు నాన
రించి మాయాన వొడుచువాఁడె

[illegible] ౪. ౩౮

ద్వి. పీనఁగఁ గాటి కెన్నఁగఁ దెచ్చి, కెకొని
తమయిచ్చగాఁ గాల్చి మరలి, ఘోరుండ
నాయాన వొడిచి యా శవము మొలనున్న
వస్త్రంబు మొనముకోకొనుని పెనుపాండ
నా కిచ్చి

ద్వి. హరిశ్చ. ఉ. ౧౬౧౨. పం.

౧౫. (యుద్ధము, ఋణము) చేయు
(చూ. కొడము పొడుచు. (క. ౭)

గీ. అధిప నీతనయుండు గయ్యంబు వొడుచు,
గెంపు వదలక విభవంబు పెంపు మెఱసె

భార. భీష్మ. ౧. ౧౪౨.

క. . కయ్యము లిరువది రెం డెన్నఁగఁ
బొడిచె జయమహీ వల్లభుడై .

కొణిదెన శాసనము. ౧౧౪౬.

క. వాఁడిమగునలుక లోకము, పోడిమి నెడఁ
గయ్య మట్లు పొడిచి వసటమై .

భార. శాం. ౧. ౬౩.

గీ. పాండుపట్టుల నప్పులు పొడిచి పొడిచి,
దొరతనంబున జొట్టాలఁ దిరిపి తిరిపి.

పాండు. ౩. ౧౯.

౧౬. అపహరించు.

సీ. వేదాదివిద్య శూద్రాదికిఁ జెప్పినఁ బొడి
చెద్దలిచ్చిన పొత్తుగనముఁ, బొడిచి తా
నీక మడచిన . గీ. ఆఁతఁడు తా నదప్పు
న్నరకి శతపణములు

విజ్ఞా. ప్రాయ. ౬౦.

అ. క్రి ౧. పోరు, యుద్ధముచేయు, పోట్లాడు.

క. కడిమిని ద్రుపదాధిపుతోఁ, బొడువఁగఁ
దమ కలవి యగునె భుజవీర్యమునన్.

భార. ఆది. ౬. ౬౮.

ఆ. మనము మోసపోయి మునిమమపతిమూతి,
తోడఁ బొడిచితిమి యుగోపవృత్తి, నతఁడు
సమయకాలమంతి సముఁ డిచిన, నచ్చెటో
యెఱుంగఁ బలయు నిజము

భార. విరా. ౫. ౩౮౨.

క. పోరాలిపట్టఁ బొడిచి మట్టు, శైరికులను దిరుగ
జయము సృష్టించు నగు .

ఆము. ౪. ౭౪.

౨. (సూర్యాదులు) ఉదయించు.

ఆ. పూర్వశిఖరిమీఁదఁ బొడిచె నినుఁడు

భార. ఉద్యో. ౨. ౧౧౪.

క. సెల పొడిచెం జెంగలువలు, నలి విడిచెం
జక్రవాకనయసూదికముల్, జలజలవిడిచె
న్వెన్నెల, జలజల దిక్కులను పొడిచెఁ
జీకటు లెదపెన్. (రంగా. ౩. ౧౯౬.)

ఉ. ... రవి గ్రుంకఁ దారకల్, పొడిచె ....
వరాహ. ౮. ౧౮౨.

౩. పుట్టు, పొడమ.

గీ. పశ్చిమంబున నింద్రచాపంబు పొడిచె.
హర. ౨. ౧౬.

ఆ. ఇనుడు గ్రుంకువేళ నిక్కుడఁ దాఁ గ్రుంకుఁ, బొడుచువేళ నట్ల పొడిచి పెరుఁగుఁ, జిత్ర మిదియ రాజశేఖర సృష్టిలో, నలువచేర్పు చెప్పు నలవి యగునె. (ద్వా. ౭. ౧౨౭.)

౪. (నీరు) ఎక్కు, పారు.

(వ్యవ.) ఈ కాలువనీరు మెట్టపొలములకుఁ బొడువదు.

ప్రయోగవిశేషములు: ౧. దానికి రంధ్రము పొడిచి సూత్ర మెక్కించినాఁడు. ౨. తన వ్రేలితోఁ దనకన్నే పొడుచుకొన్నాఁడు. ౩. ఆమాటలో వానికి కోపము పొడుచుకొని వచ్చినది. ౪. వాఁ డొకటి పొడిచి నాఁడు = గూఢభావముగల చిక్కుప్రశ్న వైచినాఁడు ౫. ఏఱు (సముద్రము) పోటు పొడిచినది = ఉల్బణమైనది, పొంగినది. ౬. వాఁడు నెత్తిపొడిచినాఁడు = పూర్వదోషములను ప్రకటించి చెప్పినాఁడు. ౭. అరుఁగుపొడుగునను ముగ్గుచుక్కలు పొడిచినారు. ౮. 'ధ' కు కడుపులో బొట్టు పొడిచిన యెడల 'థ' అగును.

జ: పొడుపు, పొడుపుఁగొండ, పొడుపువ్రేలు, పొడుము, పొడుమూకాయ, పొడువ, పొడువడు, పొడువు, పోటి, పోటి గాఁడు.

పొడుపు. వి. (√ పొడుచు.) ౧. (సూర్యాదుల) ఉదయము,

క... మేదిని వ్రచ్చినఁ బోనియట్టిపాపమ్ము,నిను పొడుపునఁ జెడని తమము పెంపెసఁగఁ గలదే. భార. అను. ౨. ౩౫౫.

క. పెలలు చనఁ గొన్ని యంతట, పెలుపొడు పిడ వంగడంపు వీరధి కనఁగా ...
సుద. ౨. ౮౧.

క. తెరాపొడుపునఁ గన్నీ, తే దాయమనమాత నేరుతే రా మదనా. ల. వి. ౪. ౭౨.

౨. (కొమ్మలు, మొ. వానితో) గ్రమ్ముట, పోటు.

(వ్యవ.) అది పటి పొడుపుల గొడ్డు.

౩. (నాడి, మొ. వానితో) గ్రుచ్చుట, కట్టు.

(వ్యవ.) ఆ ఆవికప మంతి రెండు పొడుపులు పొడు.

౪. (దోమ, నల్లి. మొ) కుట్టుట, కాటు.

(వ్యవ.) ఆ పిల్లవాని శరీరము నిండ దోమపొడుపులే

పొడుపుఁగొండ. వి. (పొడుపు + కొండ.) ఉదయాద్రి, తూర్పుకొండ

ఉ. ...అర్యుం డభిరాముఁడై పొడుపుఁగొండ పయిన్ వెలుఁగొందెఁ జూడఁగన్.
భార. శల్య. ౧. ౧౧౪.

ఇట్లే. పొడుపుగట్టు. మొ.

క. అలపొడుపుగట్టు నగరు, వ్వెలువడు రాజనకు ద్రోల శశాసతి మెచ్చులకుచ్చుఁ బట్టి వైచిన, కెలిపావడయనఁగఁ దూర్పు వెలుఁగం బాకెన్ (కువల. ౪. ౧౫.)

పొడుపుగుబ్బలి.

సీ. పొడుపుగుబ్బలిమీఁదఁ బూర్ణిమారాత్రులం దొనరించు చంద్రాతపోత్సవంబు.
హైమ. ౫. ౪౫.

పొడుపుఁదిప్పు.

ఆ. అంతఁ బొడుపుఁదిప్పు కొంతయుఁ గదఁ
కతో, బక్కదాయపడగ సామియబ్బు, వాడ
మటయును బొంగి యుదవిద్రిమ్మరిపోడు,
లాద్యులెసఁగ అంత కలిగి రవికి.
అచ్చ. రా. యు. ౧౬౫.

పొడుపుమన్నల.

గీ. పొడుపుమల నుండి పడమటికడలి కరుగ.
నీలా. ౧. ౩౮.

ఉ. పున్నమచందురుండు పొడుపున్ మలచక్కి
వసించి యున్నచాయ న్నవరత్నపీఠిఁ
గొలువై విలువైభవ మొప్పు మన్నెడన్.
చం. రా. ౨. ౫౩.

పొడుపు(డు)కథ. వి. గూఢభావముగల చిక్కుప్రశ్న.

(వ్యవ.) పిల్లలకు పొడుపుడుకథలన్న మిక్కిలి యిష్టము.

పొడుపుబ్రేలు. వి. తర్జని, జుట్టినవ్రేలు.

గీ. పంచాంగి మొలకోకలఁ బొడుపుబ్రేల, వెండి
యుంగరమును . (కుక. ౨. ౪౪౨)

పొడుము. వి. (√పొడుచు. త. పొడివు.) ౧. పొడి, చూర్ణము.

వ. మెదలు నడుములుం బొడుములుగ
బెడిదంపుటినుపగుదియల వడలువడ వడ
చుచు . అచ్చ. రా. యు. ౩౬౪.

౨. నస్యము, ముక్కుపొడి.

క. పొడు మడిగిన లేదందువు, వడివడిఁదల
త్రిప్పుచుండువారలు గుణులా. (చాటువు)

పొడుముకాయ. వి. (పొడుము + కాయ.) పొడుముంచుకొనెడికాయ, మారేడుబుఱ్ఱ. మొ.

పొడువ = పొడువఁడు, పొలువ. విణ. (√పొడుచు.) ౧. దుష్టుఁడు, పెద్దవాఁడు.

చ. కపటము పన్ని జానకి వశమ్ముగఁ దెచ్చినయట్టి
పాపకర్ముఁ బొడువం దనూజహితమంత్రి
సమేతముగా దశాస్యు ను, ద్విపులశిలీముఖ
జ్వలన దీర్ఘతరార్చుల నేర్తు విన్ము .
భా. రా. యు. ౫౦౨.

ద్వి. పొడువ నీ కెక్కడఁ బోవచ్చు ననుచుఁ,
చెక్కుభంగుల మొఱపెట్టంగ వెఱ్ఱిపక్క
లోఁబడఁ బట్టి కొట్టినరీతి.
ద్వి. హరిశ్చ. ఉ. ౧౧౧౦. పం.

సీ. ఎటులైనఁ గమ్మ నీ విది వోలు నిది వోల
దని తెల్పఁ దెలియునే యనదఁ బొడువ.
పాండు. ౫. ౨౨౯.

౨. అల్పుఁడు, నికృష్టుఁడు.

ద్వి. ఉన్నెంబు మాలినపొడువల మెల్ల, నెన్నంగ
న్నారము
(బస. పు. ౫. ౭౩౨. పం.)

పొడువఁడు = పొడువ. విణ. (పొడువ + అఁడు—స్వార్థమున) దుర్జనుఁడు, పెద్దవాఁడు.

క. మాపిన్నపాప లిచటికి, శ్రీపార్వతిసోమవచ్చి
చెచ్చెర నొకడు,ర్వ్యాఘ్రపారివడుఁగు బోదఁ
గని, రాపొడువఁడు వారిఁ జూచి యద
యాత్మకుఁడై. (పద్మ. ౩. ౧౭౯.)

క. ఎద రగుల దెలిసి పాఱుం,బొడువఁడు గాని
చనిరాఁ మాఱుభూమికి
పాండు. ౩. ౭౦.

పొడువు=పొడుగు,పొడవు^{1}. వి. (√పొడుచు. త. పుడెప్పు.) ('పొడుగు, పొడువు' అను ఉన్మధ్యరూపములే ఉన్నవి. ఈపదము అన్మధ్యమనుటకు నిర్ధారకప్రయోగములు లేనట్టే ఉన్మధ్యమనుటకును నిర్ధారక ప్రయోగములు లేవు. కాని క. ర. లో పొడుగుపడుగులోని చంద్రాంగద పద్యమందలి యనుప్రాసము కొంచెము నిర్ధారకముగా వచ్చును.)

౧. ఎత్తు, ఉన్నతి.

క. పొడవునఁ బ్రాయంబునఁ గడుఁ గడిఁది
బలంబునను వాఁడు నసదృశుఁ డీకొడుకని
యీతని నెంతయు, వెడమడుగుగఁ జూపఁ
దగ్గె యిందఱు నగఁగాన్
భార. ఆది. ౪. ౧౦౦.

క. పుడమికి వితస్తిమాత్రపుఁ, బొడవున వా
క్షేత్రరాజము విరాజిల్లున్
పాండు. ౨. ౨౨౨.

౨. మీఁదు, పైభాగము.

చ. పొడవునఁ జల్లె లేనగవు పొలుక కెప్పుల
నప్పళించుచున్. (మనుచ. ౫. ౬౫.)

విణ. ౧ ఎత్తైనది, ఉన్నతము.

ఆ. ఆక, సంబుకుంబేఁ బొడవు జనకుఁడు...
భార. ఆర. ౨. ౪౩౪.

(శ. ర. పా. 'పొడవు' ముద్రి. పా.)

చ. పొడవుగ నెల్లయంగడులఁ బ్రోవులు
వోసిన నూత్నరత్నముల్
(విక్ర. ౧. ౭౪.)

వ. కానుగు మొదలగుపొదలం బొడు వగు
నానావిధినపాదపకలాపంబులను .
మనుచ ౪ ౩౨.

౨. ఉత్కృష్టుఁడు, గొప్పవాఁడు, గొప్పది

గీ. జడలఁ గ్రొన్నెలపెడఁ బాఁకు నముఁ
దొడలఁ, బొడలతో హ్మైన వెలిమికిపూఁత
మించఁ, గాదమిత్రశేఖనిముందటఁ బొడవు
చూపెఁ, బొడవులందెల్లఁ బొడవైన కోటి
వేల్పు. ఉ. హరి. ౨. ౧౩౧

క్రి. వి. మీఁదుగా, ఎత్తుగా, పెద్దదిగా.
(మా. పొడవు క్రి. విణ.)

పొణకుకట్టె. వి. తేలికయైన యొకజాతికట్టె.
(శ. ర., బ్రౌ.)

పొతక. వి. పొత్తర, ఆకులు మొ. పొత్తిగట్టు
(శ. ర., బ్రౌ.)

(వ్యగ.) వాఁడు పొతకలాగున నున్నాఁడు =
లావుగా నున్నాఁడు.

పొతపు. విణ. ఇంపైనది, మనోహరము.

క. వితతవసంతగుణావళిఁ, బొతపగు వెలిమిమంచు
మీనమున నున్నతుఁడై, సితపక్షమి శని
రోహిణి, నతిశుభలగ్నమున వాసరాగమ
మేగెన్. శ్రీరం. ౨. ౩౭౫.

పొతము. వి. (సం. పటలమ్.) ౧. పొట్లము.

చ. ఇతఁ డొకనాఁటిరాతిరి రహిం దనవేశ్యతోఁ
బూవుఁదోంపముల్, పొతముగఁ గొంచుఁ
బోవుతఱి బోరన సం దొకతావు జాతి
యు, ప్రతిహతప్తై తనర్చినతపాయుధదీక్షవఁ
బద్దఁ జూచి యా, యుతమగునట్టిభీతిని శివా
ర్పిత మంచును బల్కి వెమ్మదిన్.
భల్లా. ౩. ౭౧. (శ. ర.)

౨. గుంపు, మొత్తము.

చ. అతఁ డొకనాఁడు పేఁటకొఱకై తను నేలిన
వారు కేడ్కతో, బొతముగఁ బైనమాటఁ
గని భల్లా. ౩. ౯. (శ. ర.)

క. విను మిచ్చేం లొకిక్కుటఁ, బెనపొతముగఁ
గోయరా - ప్రిదులకు యుండగన్.
విక్ర. ౨. ౪౮.

౩. పేన, దండు.

సీ. ... ఐదింట నీలంబొదిలి, కతవతి మూటను
బొతము దప్పఁగఁజేసి గవయుఁ బంద్రెం
టను గదఁక నొంచి ...
భా. రా. యు. ౧౨౬.

పొతుకు. వి. (త. పొదుక్కు.) ధాన్యపురాశి
చుట్టు గీఁచెడి గీత. (శ. ర.)

పొత్తపినాఁడు. వి. దేశవిశేషము.

క. వెలనాఁడు వేఁగినాఁడును, బులుఁగులనాఁ
డ్వాకనాఁడు పొత్తపినాఁడున్, అలములికి
నాఁడు రేనాఁ, డలయక గనుఁగొంటి నచటి
యధిపులఁ గంటిన్. హంస. ౧. ౫౩.

ఉ. పొత్తపినాఁటిలో విపినభూమిఁ గిరాతుల
కాటపట్టు లో,త్తరవన్యవస్తు పురమా
రసుపక్కణ మొప్పు .. కాశి. ౩. ౩.

(ముద్రిత. పా. 'పొత్తపునాఁడు' చి. వి. పా.)

పొత్తపుఁగూర్పరి. వి. (√పొత్తము.) కవి, శుక్రాచార్యుడు.

క. చదువులకు నొజ్జయై కడుఁ, బొదలిన
నాయకుఁడు పొత్తపుంగూర్పరిఁ, నిది దగి
వనిశించెద నెమ్మదిలో ల [illegible] వింత
మనికిత మున్నన్ ఉ. యా. ౪ ౬౧

పొత్తము. వి (సం పుస్తకం, ప్రా. పోత్థఅం. క. పొత్తగె) గ్రంథము, పుస్తకము, కావ్యము.

చ. వలపు మహామునీశ్వరులు వారక దాశవచింత
చేత నిశ్చలగతి నున్నవా రిది ఎకాచనివా
సమగాదు మీరుఁ గు,క్కలు గవియంగఁ
బాకెడి మృగంబులఁ జూచి సహింప
రా దటో, విలువుఁడు చేయు చేల అగునే
కేఁకట్టును జంకఁ బొత్తముల్.
ఉ. పారి. ౨. ౧౩౪.

చ. చిలుకకుటారిబోటియును జెందపువన్నియ
మేను పొత్తముం దెలుపఁ దల్లడమ్మి విరి
సింగవుగద్దెయు . నీలా. ౧. ౬.

క. పొత్తుర గ్రక్కుచు మూర్చా,యత్తుండై
తెలిసి పరుణుఁ దని యెుక విలుదం, జిత్తంబు
లేక వీరపుఁబొత్తము గట్టుకొనిపోయెఁ
బోయినపోకై. ఉ. పారి. ౧. ౩౬.

(వీరపుఁబొత్తము గట్టుకొనిపోవు = పరాక్రమ గ్రంథసమాప్తి చేసికొనిపోవు, శౌర్యము దక్క పాఱిపోవు - అని భావము.)

గీ. పాల మిటు చేయ నీ కు త్తరోత్తరాభి,
వృద్ధి యుని ఆము. ౧. ౧౪

జ పొత్తపుఁగూర్పరి

పొత్తర. వి ౧ (అరటి, మొ.వానితో చేయ బడిన) పొట్లము, పంచి.

వ పిశితఖండంబు లొండొండ యుక్ప్రోత్తగా
జాకుఁబొరలం గట్టియు
మనుచ ౪. ౬౦.

సీ. చాఱపప్పు బిగించి శరభాలపై చేయఁ దగు
పాటూటాకుపొత్తరులగుంపు
చంద్రా. ౯ ౪౧

౨ పొతకి, అదులు - మొ వానికట (..).
౩. పిత్రుకర్మ లందు విప్రస్థానం దుంచి
బ్రాహ్మణుల కిచ్చు ఆమద్రవ్యము.

ఉదా. ఇష్టులైన బ్రాహ్మణులు పొత్తరులు
పెట్టరు

పొత్తర(త్ర)ము. వి. (సం. ప్రస్తరః. ప్రా. పత్సరో.) దృషల్పుత్రి, నూరెడిగుండ్రాయి.

సీ. పొత్తర మన దృషత్పుత్రంబు విలసిల్లు .
ఆం. భా. ౬. ౨౯౯.

పొత్తరముల్లు. వి. తృణవిశేషము. కీ.

సీ. కారపొత్తరముల్లు వట్రింత కడురు
కార్యాకు చిగు హంస. ౫. ౪౫.

పొత్తి¹. వి. (సం. పుత్రికా. ప్రా. పొత్తిఆ. త. పొత్తి.) ౧. (శిశువుల శయ్యకును, గాయములు కట్టుటకును తడియొత్తుటకును నుపయోగించు మెత్తని) వస్త్రఖండము, గుడ్డముక్క.

క. ఉత్తానశయుతిఁ బొదుగుదు, పొత్తులలో
నునికి దివ్యపురుషుఁ డని తపోయుక్తులు
వినఁ గానరు పరమ. ౧. ౧౮౫.

సీ. భవపరాఙ్ముఖుఁ డైన పగిది సత్త్వముఁగూడి
పొత్తులపాన్పుపైఁ బొరలఁబడియు
కాశీ. 3. 30.

ఉ. ఎత్తిన నిబ్బరంపుఁబరు వింపుకు తగ్గక బల్
మెకంబులన్, పొత్తఁగిఁ దాకు గాయములు
నారసి కొలెద మున్న లజ్జగో,నాతుల కెల
పొత్తులని యొల్లఁడు
చంద్రా. ౨. ౫౧.

వ. అట్టఁ డపి యుత్పత్తిప్రదేశంబున ఋత్విక్తి
వసనుండగు వసుంధరారమణుండు మైత్రిని
పొత్తిం దలమేనితడిఁ దొడ్డిన యనంగంబ.
ద్వా. ౨౦౮.

మ. మగతుక్కమారు ఎడె నిగ్గ్వా పెం,
డలిపూఁజొంపపు పొత్తులం గొదవి ధాత్రీ
జాతముల్ బోలవా,డె.
వసు ౧ ౧౨౮.

౨. క్రిమికోశమువలనఁ గలుగు తంతుసము
దాయము, పట్టు.

(చూ. పొత్తిచీర, పొత్తినూలికాయ. మొ.)

౩. పోఁకఅరఁటి మొ. వెల్లపై పట.

ఉదా: పొడుముపొత్తి, పోఁకపొత్తి. మొ.

సీ. ననుబోఁటిపొత్తిఁ గుట్టిన దొంగమితోడ. .
ఆము. ౧. ౭౭.

౪. వస్త్రం, ఒట్టబద్ద.

సీ. . . వస్త్ర మగఁగుఁ బొత్తి.
అం. భా. ౨. ౧౫౭.

౫. పీలికలతో పొత్తిగఁజేసెడి కాఁగడాకొన,
కరదీపికాముఖము.

ఉ. కాఁగడా బాగుగా వెలుగుటలేదు, పొత్తి
మీఁద కొంచెము చమురు వేయుము.

౬. (పొత్తివలె నుదికియుండెడి కొంకణికొన్న
యొక్క) లంజె, పొట్ట.

ఉదా: లేఁత కొంకణికొన్నపొత్తులు తినుటకు
బాగుగా నుండును.

౭. పొత్తిక¹, పొత్తిచీర, పొత్తిదామరం, పొత్తి
నూలికాయ, పొత్తినూలిప్రువ్వు, పొత్తి
నూలు, పొత్తిపాగ.

పొత్తి². వి. (సం వర్తి. ప్రా. వద్ది.) ప్రేఁగడుపు,
పొత్తికడుపు.

పీ. ఇవి పొత్తి సెలవిన మృగనాభి మృగిసెత్తు
రులు గప్పళించిన సెలవులయ్యె.
రా. ౭ 3. ౫౮.

౨ పొత్తికడుపు.

పొత్తి³. వి. విశల్య. క్రీ.

సీ. తనకు విశల్యయై తరిగొట్టు వెన్నచెలులకు
పొత్తినాఁగ అం. భా. ౨. ౨౮.

౨ పొత్తిగడ్డ.

పొత్తిక¹. (సం. పుత్త్రికా. ప్రా. పొత్తిఅ
పొత్తి¹+ఇక, స్వార్థమున) బొమ్మలకు కట్టెడు
చిన్నవస్త్రము.

క. కురువీరుల గెలిచి తదంబరములలోఁ జిత్ర
వర్ణభాసురములుగాఁ, దర మెఱిఁగి లోచ
నోత్సవకరములుగా బొమ్మపొత్తికలకుం
డెండీ. భార. విరా. ౪. ౪౬.

ఆ. కర్ణసింధురాజశారదేంద్రాదుల, తలలపాగ
తెల్లఁ దడవి తెచ్చి, యొసఁగఁ బొమ్మలిమి
నిచ్చితి విరటుని,పుత్రి యడుగ బొమ్మ
పొత్తికలకు. భాగ. ౧. ౩౭౫.

౨. (శిశువుల కుపయోగించు.) వస్త్రఖండము,
గుడ్డముక్క.

ఉ. పొత్తికల నత్తమిల్లిన యయ్యుత్తానశాయినిం
దవపొత్తిగిట నిడుకొని సుదినంబుగా

ఎల్లెడ విలిచియున్న మరున్నటీతిలకముం
జేతిచూచి. కృ. శతం. ఆ. ౧౪౩.

౩. దొప్ప. (సం. పుటీ.)

శా. . ఒకా సుఖం బెయిఁగ కిండ్లన్ భిక్ష
భిక్షించి యం,టాకుం బొత్తికఁ బెట్టి తెచ్చి
మరమధ్యం జేర్చితిం జూడు శేఁ, డీకొండా
టపుఁ బెల్ల యు శ్కాయఁగ కొట్లిహార
భక్షించెడిన్. వేం. పంచ. ఆ. ౨. ౧.

పొత్తిక². వి. (పొత్తు + ఇక, స్వార్థమున) కూడిక, సంగతి, కలయిక.

గీ. ఆజ్ఞపొత్తిక సంపద లక్ష్మి నిచ్చి, బంధు
వర్గంబుఁ బోషించె బహువిధముల
విక్ర. ౪. ౩.

(ఆజ్ఞపొత్తికన్ = ఆజ్ఞయొక్క కలయికతో, ఆజ్ఞచేసి, అని భావము.)

పొత్తికడుపు. వి. (పొత్తి² + కడుపు.) క్రిఁగడుపు, నాభిక్రింది కడుపు.

(వ్యవ.) ఆమెకు పొత్తికడుపులో నొప్పి మిక్కుటముగా నున్నది.

సీ. పొత్తికడుపు క్రిఁగసుపు నాఁగనువర్తి
చనొండు. ఆం. భా. ఆ. ౧౩౭.

పొత్తిగడ్డ. వి. (పొత్తి¹ + గడ్డ.) పొత్తి, విశల్య. స్త్రీ. (శ. ర.)

పొత్తిచీర. వి. (పొత్తి¹ + చీర.) పట్టుచీర, కౌశేయము.

సీ. చెలఁగి చెలఁగి పొత్తిచీరలు గట్టెదు మాకు
కమ్మకు దర్శనమాయురస్తు.
క్రీడా. ౨౧౪.

వ. . మనుష్యుండు ధూపద్రవ్యంబులు గాని
చీమ యగు ... పొత్తిచీర గాని పసిఁడి
పుర్వగు. మార్క. ఆ. ౧౧౭.

పొత్తిదామర. వి. (పొత్తి¹ + తామర.) ముడుఁగుఁదామర, నమస్కారి. స్త్రీ. (శ. ర.)

పొత్తినూలికాయ. వి. (పొత్తినూలు + కాయ.) పట్టుకాయ, పట్టుపురుగు కాయవలె నిర్మించెడి గూఁడు.

ఆ. తనకుఁ దాన బంధ మొనరించుకొనియెడు,
పొత్తినూలుకాయ పురువుభంగి, నగుణ
మయ్యు సగుణతావాప్తిఁ బొందు వత్సరము
ప్రభృతి గుణము సంక్రమించి.
భార. శాం. ౬. ౧౯.

పొత్తినూలిప్రువ్వు. వి. (పొత్తినూలు + ప్రువ్వు.) పట్టుదారములు చేసెడి పురుగు, పట్టుపురుగు, పట్టుకీటము.

గీ. ఆయఁ గీలు పరిగ్రహ మది సమగ్రమై
నతఁడు పొత్తినూలిప్రువ్వట్లు తాన, తనకు
బంధంబు గావించుకొను నతాంగి .
భార. అను. ౫. ౨౩౦.

పొత్తినూలు. వి. (పొత్తి¹ + నూలు.) పట్టుకాయనుండి తీయు తంతుసమూహము

(చూ. పొత్తినూలికాయ. పొత్తినూలిప్రువ్వు.)

పొత్తిపాగ. వి. (పొత్తి¹ + పాగ.) పట్టుపాగ.

ద్వి. పాసఁ జుట్టినయట్టి పొత్తిపాగలును,
గసటులేనట్టి నీర్కావిదోవతులు.
ద్వి. పరమ. ౩. ౧౭౭. పం.

పొత్తు. అ. క్రి. (త. పొతు. క. పొత్తు.) ఒక దానితో నొకటి కలయు.

ద్వి. కోరయుఁ బొత్తినకొంగునఁ గప్పి, భోరునఁ
జని శివాగారంబు జొచ్చి
బస. పు. ౩. ౪౧౪. పం.

వి. ౧. స్నేహము, చెలిమి.

సీ. మంతనం బుండి యమర్త్యులతోడి పొత్తిం
తియ చాలు నిం కేల యనుచు.
భార. ఆది. ౨. ౨౧.

క. కౌరవనాయకు పాండుకుమారులు నీతోడి
పొత్తు మఱియెద మనఁగా
భార. ఉద్యో. ౨. ౩౮౩.

(పొత్తు = పొత్తునన్)

క. ఇత్తెఱఁగున మృగజాతుల, పొత్తులు మే
మెఱుఁగి మఱచు భూవల్లభుఁడుం, జిత్తము
లోపల నామునిసత్తము సద్వృత్తమునకు
సంతసపడుచున్. భాగ. ౯. ౬౦౦.

౨. సహస్థితి, సహవాసము, కూడియుండుట.

ఉ. చేటు పురంబున వారి కెప్పుడున్, గాకెటు
లుండు నిటియుపగాఢపుఁబొత్తుమనంగ
వచ్చునే. భార. విరా. ౩. ౩౨.

సీ. బాడబంబును దాను వార్ధికుక్షిలో సరి
పొత్తైయున్న దుర్జాతి వీఁడ.
నైష. ౨. ౭౨౨.

చ. మగలపొత్తున స్మైలఁగు మానల కేడ
తఱంబు లారయున్.
పె. ఇకుం. ౨. ౨౨౩.

౩. (అన్నదమ్ములంపు) కలయిక, కూడిక,
సహభావము.

క. పొత్తువఁ గొంకుచుట యెఘుయు గూడు
దూషించుటయున్.
భార. అను. ౪ ౧౦౯.

చ. తనఁ గనుఁబ్రామి యొండొకలతిం బతి
కొలకోటిఁ బోఁటిపొత్తున విరదనెగ్గెలఁ
గ కెదురవడి పారి. ౩. ౫౪.

సీ. .. పువ్వుఁబోఁడులఁ దానుఁ బొత్తుల భుజి
యించు మధురసంభావారవిధఁ దొలఁగి.
కాశి. ౨. ౧౧౮.

౪. సహభోజనము, సగ్గి, బంతికుడుపు.

సీ. పొత్తనఁగను పజగ్గి పొలుచు ..
ఆం. భా. ౨. ౧౬౯.

సీ. ఏను బొత్తుకుఁ రాక యున్నఁడు నారగింపని
యనురక్తు మజ్జనశుఁ దలఁచి .
విక్ర. ౬. ౫౯.

౫. సంబంధము.

క. కడుఁ బెద్దకాల ముండితి, పొందఁబడి యిం
టెంతకాల మున్నను మన కెయ్యెడలాభ
మేమి మతి యెప్పుడు నుచితమె యొరుల
యిండ్లపొత్తున నుండెన.
భా. ఆది. ౭. ౨౮.

(ఒరులయిండ్లపొత్తు = పరాధీనత అని ఫలితార్థము.)

గీ. ఈ కమతుక్రియుల నెల్ల నుగ్రవృత్తి, నేఁడు
పదినాళులేని నానిశితశరచయములఁ
గూల్చితి వేసరినట్టులయ్యె, మునితోడిపొ
త్తింకట మాను టొప్పు.
భార. భీష్మ. ౩. ౨౬౪

౬. సమష్టి, అవిభక్తత, ఉమ్మడి.

సీ. బలదేవుఁ డిది నాకుఁ బద్మనాభునకును,
బొత్తులసొమ్మను బుద్ధి సేసి.
హరి. పూ. ౩. ౨౫౬.

క. ఉత్తమమగుద్రవ్యంబును విత్తంబును వగ్గ
జునికి కంకాంకంబున్, బొత్తున నిచ్చి సహో
దరు, లత్తి సమాంశంబు గొనుట యర్హం
బెండున్. విజ్ఞా. వ్యవ. ౧౨౬.

ఆ. ఒకనిపొత్తు గూడి యొకతెరమున యొదవు
సదాన్న దానధనముకొలకు.
కళా. ౬. ౯౮.

(పొత్తుగూడి = ఒకనితోఁగూడి, ఉమ్మడిగా
అని భావము.)

౪. వృత్తము, వ్యాపారము.

శా. ...సద్భావం బారసి లోనిపొత్తు కలి
వృత్తంబున్ జనస్తుత్యముల్, గావింపందగున్.
భార. ఉద్యో. ౩. ౨౨౦.
(స్నేహము. ౪ ర.)

(లోనిపొత్తు = అంతరవృత్తము. భా. ల. వ్యా.)

౫. పొత్తువు¹, అనుకూల్యము, పొందిక.

క. మును మమ్ముఁ బొగడి పదపడి, యని వారల
గెలువ వరిది యని పొత్తుగఁ జెప్పినమాటకు
నే నొదఁబడ .
భార. ఉద్యో. ౧. ౩౨౨.

విణ. సహచారి, తోడు.

క. ఆపదలకెల్ల మూలము, కోపము పాపంబు
పొత్తు భా. రా. సుం. ౪౯౨.

క. ...కోపము పాపంబుపొత్తు కుపలయనేత్రా.
నా. పంచ. ౧. ౪౫౪.

క. కో...బు పా...నకుఁ బొ,త్తు .
కళా. ౩. ౨౨౯.

౬. సంబంధముకలది, సంబంధ.

ద్వి. చేకొని యెలిక చెప్పినచొప్పు,గాక నీపేద
తికము నాకుఁ బొత్తె.
ద్వి హరిశ్చ. ఉ. [illegible]

౭. ఒగితేము, కూడినది

ఉ. ఎత్తిలి కావు కావు మని యేడ్చి తదీయ
పయోధరాగ్రముల్, కస్తురిదాఁకి చీల్చికొని
క్రోకఁ గ్రమంబునఁ జన్నుఁబాలతో,
నెత్తురు మున్నుగాఁగ గణుతింపమ లైచను
సప్తధాతువుల్, పొత్తుగఁ బ్రాణముల్
వెసఁటి బొందియ త్రిక్కఁగ నొక్క ప్రేల్చి
డిన్. హరి. పూ. ౫. ౧౫౦.

జః: పొత్తిక¹, పొత్తుకత్తె, పొత్తుకాఁడు, పొత్తుగలయు, పొత్తుగుడుచు, పొత్తుగుడుపు, పొత్తుగొను, పొత్తుచేయు, పొత్తుటాలు, పొత్తుపడు, పొత్తుపఱచు, పొత్తుపోవు, పొత్తువచ్చు, పొత్తువాఁడు.

పొత్తుకత్తె (త్తెరు) విణ. (√పొత్తు.) స్నేహితురాలు.

వ. గోపిక లోపికలులేక తమతమపొత్తుకత్తెలం
దారుమ దత్తఱంబునఁ బదుగురు నేసురఁ
దుటుములు గట్టి. భాగ. ౧౦. పూ. ౪౪౦.

ద్వి. ధరణీశ్వరులు గొల్వఁ దనయంతిపురము,
పురము వెల్వడి యేను బొత్తుకత్తియలు,
గడువేడ్కతో నోముగలదని గొబ్బగుడి
కేఁగి మగుడి గ్రక్కున నేగుదెంచు, సమ
యంబు నీకును సమయంబు.
ఆ. మ. క ౪. ౧౯౫. పా. ౨౦. పం.

ద్వి. అత్త కోడలు చెల్లె యక్క యేరాలు,
పొత్తుకత్తియ తల్లి పోరామి యనక.
ద్వి. భాగ. ౭. ౩౫. పా.

ద్వి. అత్తఱిఁ జెలరేఁగి యాకన్యపొత్తుకత్తియల్
పనవేలి గావింపఁ దలఁచి.
ద్వి. పరమ. ౩. ౨౪౭.

పొత్తుకాఁడు. విణ. (√పొత్తు.) స్నేహితుఁడు, చెలికాఁడు. (శ. ర.)

పొత్తుగలయు. అ. క్రి. (పొత్తు + కలయు.)

౧. ఒకటిగాఁగూడు, ఏకమగు.

క. చిత్తం బూరక కలఁచెను, నెత్తము నా
తోడ నాడనేరవు గలగేఁ, బొత్తుగలసి
నీవును నీ, తత్తఱలు రంపు గెలిచెదం బర
వడితోన్. ఉ. హరి. ౩. ౧౧౭.

౨. సహభోజనమునకు చేరు.

గీ. ఒకయలాబుకలాటిఖండోదరమునఁ, బూర్చి
యటు డించి తానును బొత్తుగలిసి, సామి

హస్తాబ్జకలశములఁ బాము కొనఁగ, నగుచుఁ
జవు లెచ్చరించుచు నిగురుఁబోఁడి.
పాండు. 3. ౨౫.

3. సమానమగు.

పవనమయూరము. అత్తతిని దివ్యమృగజాతుల
ధింధిం,ధిత్తిమికిఁ జిత్తములు దేల నలన్పృత్తా,
య త్తమగు మెచ్చునకు నచ్చరల తోడన్,
బొత్తుగలచెన్ నృపతపోవన మయూరుల్.
కళా. ౧ ౨౧౫.

(పొత్తు గలచెన్, అపముద్రి).

పొత్తుగుడుచు. అ. క్రి. (√పొత్తు) ౧. సహభోజనము చేయు. (చూ. పొత్తుగుడుపు.)

౨. పనికివచ్చు.

గీ. సత్యములు పొత్తుగుడుచునా సన్నుతాంగి,
భళిర సత్యము లాస లై వచ్చు నీకు.
రాధికా. ౪ ౧౧. అని(వ్రా. పొత్తుగడచు ముద్రి

పొత్తుగుడుపు. వి. (√పొత్తుగుడుచు.) సహభోజనము, సగ్గి. (శ. ర.)

పొత్తుగొను. అ. క్రి. (√పొత్తు.) కలియు, కూడు.

వ. అజగరంబును యున్న యన్నరభోజను కుత్తు
కకుఁ బొత్తుగొని మిత్తింబు వెంట నంటం
జని భాగ. ౧౦. పూ. ౪౩౯.

పొత్తుచే(సె)యు. అ. క్రి. (√పొత్తు). ౧. స్నేహముచేయు, స్నేహించు.

క. మీరును సుగ్రీవుండును, గారవమునఁ బొత్తు
సేసి కపిసేనలతో, నా రక్కసుఁడు దోర్పడఁగ
ను,దారత సాధింపఁగలరు ధారుణియెల్లన్
భా. రా. కిష్కి. ౩౭.

౨. కలియు, కూడు, మిళితమగు.

ఉ. వచ్చినధర్మజుం గదిసి వారిజనాభుఁడు మ్రొక్కె
మ్రొక్కినన్, గ్రుచ్చి కవుంగిలించుకొనెఁ

సూర్మియు భక్తియుఁ బొత్తుసేయఁగా . .
కై. ఖా. ౧. ౧౧౧.

3. సమానమగు.

సీ. తోరంపుటుదకతోలియౌ ద్దాలకప్ప మత్తుకళలు
తోడఁ బొత్తుసేయు. హరి. ౬. ౩౪.

సీ. ప్రవ్వులు గోయుచోఁ బువ్వులు దమ నవ్వు
పువ్వుల తెలివితోఁ బొత్తుసేయ
ఉ. రా. 3. ౨౦౯.

(ఇటఁ జౌపమ్యద్యోతకము.)

పొత్తుటాలు. వి. (పొత్తు + ఆలు.) వేశ్య, వారాంగన.

సీ. భోగపుఁజేడియ పొత్తుటాలు, . . . వెల్లాట
కత్తె నా వేశ్య వెలయు.
సాం. ని. మాన. ౧౩.

పొత్తుపడు. అ. క్రి. (√పొత్తు) అమరు, అనుకూలపడు. (చూ. పొత్తుపఱచు.)

(వ్యవ.) ఎన్నివిధములఁ జూచినను వారికార్య
ము పొత్తుపడలేదు.

పొత్తుపఱచు. స. క్రి. (√పొత్తుపడు.) అమర్చు, అనుకూలపఱచు.

(వ్యవ.) వా రెట్లో ఆ వ్యవహారము పొత్తుపఱి
చిరి

సీ. చెలువైన చిల్కతేజీమీఁద పొనపరిపొందమ్ము
నొక్కడఁ బొత్తుపఱిచి.
చిత్ర. శా. ౨. ౧౦౭.

పొత్తు(లు)పో(వో)వు. అ. క్రి. (పొత్తు + పోవు.) పొత్తుతెగు, వదలుడు, కుదురు.

సీ. కురువింతపూఁదేనె వెరలకై తమలోనఁ బొత్తు
వోవక పోరఁ బోరుఁగొన్న.
పాండు. ౧. ౧౫౧.

(శ్వర.) ఆ పరికలు పొత్తుంటాక అల్లి పద
జేసి పెట్టినారు. (గ్రా.)

పొత్తువచ్చు. అ. క్రి. (√పొత్తు.) సమానమగు,
సరివచ్చు.

గీ. మృదులగోధూమసరులతో మేళవించి, వన్నె
పచ్చులపేరుతో పక్కలించి, పుష్పకుందబృ
౦దంబుతోఁ బొత్తువచ్చుఁ బదఁతి వాలిండ్లపై
నొప్పు పసిఁడిపేరు శివరా. ౭. ౫౧

పొత్తు(ల)వాఁడు. వి. (పొత్తు + వాఁడు.)
సమష్టిగా నున్నవాఁడు, ఉమ్మడివాఁడు, (అనే
కులతో) సమానసంబంధము కలవాఁడు.

గీ. తల్లి ధాత్రిగ బీజంబు తండ్రి పెట్టు, వంశధర
కార్థముగ నిది వారిభంగి, యేను పొత్తుల
వాఁడ నయ్యెదవుగాకను వీరలం దిప్ప డెవ్వరి
విడుచువాఁడ. (భార. శాం. ౫. ౨౬౭.)
(కరాళిప్రతి. పా. ధత్త్రిక. క్రొత్తప్రతి. పా)

క. పొతునఁ గుటుంబరిక్షము, బొత్తులవాఁండ
యప్పు పుచ్చినచోటన్, బొత్తులవాఁందఱు
ఋణ,వి త్తం బసుపంగవలయు విధివంత
మగఁ. విజ్ఞా. వ్యవ. ౩౭౦

గీ. బొత్తుగా నాడి యాటమి పొత్తువానిమీఁద
కెక్కించి సంతగా మెఱయువారు.
దశకు. ౫. ౭౫

పొత్తువు¹ = పొత్తు. వి. పొందిక, అనుకూల్యము.

గీ. క్రతువులను శత్రుమిత్రనిర్యాగములు
దళలు, నంశవేధయుగాశకీలాక్షరములు,
పొత్తువులు దెల్పి శాంతవిస్ఫురణఁ దనరు,
సత్కవీంద్రుని కృతి బుధసభల వెలయు.
శ్రీరం. ౧. ౧౭

విరు. మనోహారము.

ఉ. .. అంచనసుపొత్తువుఁబల్కులు వాసి
మెప్పుపొత్తుంకుల వాదఁ దిక్కు ...
అచ్చ. భా. ౩. ౪౦.

పొత్తువు². వి. (సం. పుస్తకం.) సరస్వతి. (శ.ర.)

పొత్తెము. వి. గరిడీసాలయందు క్రిందఁ బఱచెడి
యొల్లియమన్న, (శ. ర.) కెట్లు ఒకలికిఁ బూసి
కొనెడి యొల్లియమన్న. (గ్రా.)

మ. గరిడికిఁ బొత్తెము పట్టిచల్లడిము సింగాడిజా
గళీలఁ జేయుంకా,సు రహిన్ మీఱఁగఁజొచ్చి.
(కనకరంజని. ౫. ఆ ౧౫౩.) (శ. ర.)

పొద = పొదరు. వి. (త. పొదై. క. పొదె.)
ప్రకాండము, శాఖ, దట్టముగా నల్లుకొనియుండు
చిన్నచెట్లు తీఁగెలు మొదలగునది; పెద్దతుప్పు,
గుల్మము

ఉ. తిఱుగుచుఁ జుట్టలం బొదలఁ ద్రిమ్మరి
పాయుల కోసి కోసి ...
భాగ. ఆది. ౧ ౧౫౭.

గీ. పొదలఁ బుట్టలఁ బడియుండి పులుఁగు
మెకము, లూవ మేల్కొనుచుండికే యెక్కె
[illegible] భార. ఉద్యో. ౩ ౧౭౩.

సీ. పొంకమును బొసఁగ వాఁ బోలుచు గుల్మ
ఖధ ఆం. భా. ౭. ౩౬.

ఇ. పొదపెట్టు

పొదక¹ పొయిలుఁగు, పెద్దకంఠస్వరము.
(సం. క. గ్రా. చూ. పొదకలనెత్తు.)
జ: పొదకల నెత్తు

పొదకలనెత్తు. స. క్రి. (పొదకలు + ఎత్తు.)
పెద్దగొంతుకతో అఱచు.

ద్వి. పాదకలశాత్తి యా పుత్త్రిని జేరి,పెకలుచు
గోలతాల్బంధములార కావరేమూపుత్త్రి.
నవనాథ. ౯౧ పా. ౧౦. పం.

(బ్రా. పా పాదలసెలుంగత్తి ముద్రి)

పొదడు = పొదిటిసి ౯ణ పొట్టివాఁడు, వామనుఁడు

సీ. పొటి మొట్టి గిటక పొదటి పొదరు
గున్న యనగను వామనాఖ్య దనరు.
ఆం. భా. ౨ ౧౨౩.

పొదపె(వె)ట్టు. స క్రి (పొద + పెట్టు) ౧. అధికముగాఁ జెప్పుకొను, చెప్పుకొను, ప్రకటించు

క. అది కారణముగ నతనికి, సదృశం బగు
గుణము నీకుఁ జాలదు భువిలోఁ, బొదలని
పెద్దతికెంబులు, పొదపెట్టక మగిడి పొమ్ము
భోజనృపాలా ద్వా ౪. ౫౫.

(ఆరోపించు ౯ ర)

క. ఇది తగుఁ బిగి బనకి కిశా,విదులకు నీ
పమ్మత్రిమన పిద్యల యిఱుకిల్, పొద
పెట్టుట పాడుమంతుని, యెదుఁన్ వెసఁ
[illegible]
ద్వా ౪ ౫౯

౨ [illegible]యు, కాసించు.

క తదనంత రాబు చెపిన, హృపి దురుఁ దవ
లోన పెట్టికేలు నిలుపన్, పొదపెట్టి
వదలి యొకిబా, గొలంగిన పిశిలకు
దిరిగి చనుదెంచెన్. ద్వా ౪. [illegible]

క. అది తనదేహం బిచ్చుట, విదలింపం బట్టు
సలిలని ప్రుపముల [illegible], బోదు గొదించుచు
గాడ్పులు, పొదపెట్టి గతోవి కాగములు
దూరముగన్. పాండు. ౪. ౨౨౧.

౩. ఊఁదఁబెట్టు, చేర్చు.

క. చదివినకొడుకును సంపద,పొదపెట్టినతండ్రి
నిందఁబొరయనితల్లిన్, మదినున్న పగిదివర
చిన,మదలియుఁ జెలికాం డ్రటండ్రు
సుజనస్తుత్యా శేష. ౩. ౨౪౬.

క. పరబలముమీఁది సేనలఁ, బురికొల్పుచువాఁడు
పోలెఁ బొదపెట్టుచు న,మ్మురవైరి దఱుము
కొనిచనె, నాదము పుడు రాజసత్రయం
బెడగిలుగన్ జై భా. ౫. ౫౪.

పొదరిండ్లచుక్క. వి. పొదరిండ్ల యాకారము గల చుక్క, పునర్వసునక్షత్రము (శ. ర.)

పొదరిల్లు(లు) = పొదరుటిల్లు వి. దే (పొదరు + ఇల్లు) ఇంటివలెనుండు పొద, నికుంజము.

సీ. సంపెంగ పొందంటిచక్కి గోఁగుట గాంచి
యును రంచు మగిడి నోరూరుననియు.
పారి. ౩ ౫౧

స [illegible] పొద [illegible] చాలి యుదిగి యుద్దసఁ
[illegible] మున్నంతె [illegible] ౨. ౯౨.

చ పొదులు [illegible] పల్లవ్ [illegible] నింతియు
[illegible] ([illegible] ౫ ౧౪౯)

పొదరు = పొద. (దే. పొదలు) ౧. కాండము (బోద), లేక, ప్రధానముగా నల్లుకొని యుండుచిన్న చెట్లు తీఁగెలు మొదలగునది; పెద్దతుప్ప, గుల్మము.

గీ. ఇట్లు ప్రార్థించి పాంచాలి యట్టులేని, కింపు
బలుమందిరం బల్లఁ జేరనరిగి, యుల్లఁ
బోవు ను చెట్టులియున్నపొదరు, సొచ్చు
లేడిచంద్రంబునఁ దొచ్చుటయును.
భార. విరా. ౨. ౧౧౨.

గీ. లేచి మెలపునఁ దాను గీలించి యున్న,
మెట్టు సడలించి వాకిటఁ జెటినట్టి, తడికఁ
గెడించి పొదరునఁ దార్చి భూమి,సురశిఖా
మణి యటు లొంగి మ్రొచునపుడు.
విప్ర. ౩. ౬౭.

వ. పట్టలొత్తుకొని యెతుగిల పొదరుటడవులు
చొరంబాఱు పిడకడితికదుపు.
మను చ ౪. ౩౮

విణ. (పొదవంటిది) మూలము, ఆదికారణము.

పొదరుటిల్లు = పొదరిల్లు. (శ. ర., చి. ని)

క. ఆది యట్టిద యప్పునికిం, బొదరగుటన్ దూతి
ప్రీతిఁ బురికొనఁబలికెన్, జదురాలికిఁ దవు
లెత్తిన, యది నీతో నెట్లు మాటలాడం
గూడున్ వేం పంచ. ౪ ౭౩

జ. పొదరిల్లు చుక్క, పొదరిల్లు, పొదరుకొను,
పొదరుటిల్లు.

పొదరుకొను. అ. క్రి (√పొదరు) గుమిగూడు
సంఘీభవించు.

క. తమలోనఁ బొదరుకొని యుప్పతిము వాకిట
నిల్వఁబనిచి రహి నమ్మాడున్,సముఖమున
కరిగ నందుఁ ద్వరము జూపి యుఖా
రిలోఁ గరట మి ట్లనియెన్.
వేం. పంచ. ౧. ౪౯౩

పొదలా(లియా)డు. అ. క్రి. (పొదలు+ఆడు.)

౧. ప్రబలు, అతిశయించు.

గీ. చెన్నుమిగుల నొండొరులకుఁ జెప్పికొనుచు,
నద్భుతంబులు భయములు నాదరములు,
గౌతుకంబులుఁ బొదలాడఁగాఁ బ్రియుండు,
ప్రియురాలుఁ గ్రోలిరి నూతనప్రేమరసము.
హరి. ఉ. ౩. ౧౯౩.

(శ. ర. పా. పొరిపొరి - ప్రా త్తప్రతి.)

౨. కలఁగియాడు, చంచలించితిరుగు.

సీ. ... లఁ బొదువునుక్కలు దక్కటగాక
పొదలాడఁ జెట్లపైఁ బులుఁగుమూఁక.
పాండు ౪. ౨౯౨

పొదలించు=పొదల్చు. స. క్రి (√పొదలు)

౧. వృద్ధిఁబొందించు, వర్ధిల్లఁజేయు, హెచ్చించు.

క పదునాలుగులోకంబులఁ, బొదలింపఁ
ద్రుంపవలసి పొడవులు రెండై, తుదిఁ దా
రొక్కటి యగుదురు
ఉ. హరి ౨. ౭౯.

సీ. ఇది యజ్ఞదక్షిణ పొదలించునట్లుగా నప్ర
మేయధనంబు లావహించు
విక్ర. ౫. ౧౧౫.

వ పాండురడిండీరమండలంబులు సంబరంబులు
పొదలింప నమరియు నక్కాలంపు మహి
తాబ్జకామినీజాలపరిబ్రాజితంబు గా వున
నలిమిగానసూనకులీమకరాది పరివృతంబై.
చంద్రి. ౪ ౬౭.

౨ ఉప్పొంగించు, సంతోషపెట్టు.

క. సంపాతసంగిరింఖణ,ఝంపాసంపాత్యమానజల
కణరేఖా,సంపాతశీతలానిల,సంపద పొద
లించెఁ బరమహైమోత్తంసున్.
పాండు ౧. ౧౨౭.

౩. పుట్టించు, కలిగించు

క. చని సూనవచనరచనలఁ, జనవులఁ బరిరంభ
ణాదిసంభావనలన్, మనను గరఁగించి పుల
కలు, తనువునఁ బొదలించి రతులఁ దగిలించి
తగన్. విక్ర ౭. ౩౭.

౪. కదపు, పోఁజేయు.

ద్వి. తప్పియు నుల్లంబు తల్లడిలంగఁ, బ్రొద్దోక
రోఁడుగాఁ బొదలింపుచుండె.
ద్వి. తి సా. ౧ ౧౨. పొ. ౧౦. పం.

౫. కావించు, ఒనర్చు.

క. యాతనలం బొదలించుచుఁ, జేతులు విఁగఁ
బట్టి కొట్టి సేయనిబాధల్, పాతాళింపఁగఁ
జేయుచు, దూతలుచనఁ జూచి విష్ణుదూతలు
కరుణన్. శ్రీరం. మా. 3. ౯౧.

పొదలిక. వి. (√పొదలు) ౧. పెంపు, వృద్ధి

ద్వి. అదిగాక నీలోన నత్యంతదుష్టమదక
ణములు తామసరాజసములు, పెరుగు
చున్నవి వానిపొదలికవలన, ఎదసద్వివేకంబు
జనియింపఁ బోదు.

విష్ణుమాయావిలాసము పూ. ౨. ఆ (౯ ౦)

౨. పూనిక, ప్రయత్నము, ఉత్సాహము

క. భూదారము పేఁ దూఱిన, భూదారుం డెంతు
తొలఁగి పొదలిక సేసెన్, వైదువ గొని
రెండై చని, మేదినిఁ బడ దాని నపుడు
మిత్రులు పొగడన్
భార్గవద్విజయము ౭. ౨౩౨. (బ్రౌ)

3. ఒప్పిదము, అందము

వ. పొదలికల చెన్నుదలకలుకులుం గల బలిజ
కన్నడమిటారులు ప్రబంధ ౩౯

౪. పొదవము

సీ. వికటారివీరులప్రకటాహవమికళనూన్వ చిక
టారి పొదలికల్ చెన్నుమిగుల
శకా. ౨. ౧౬.

సీ. బొ నన్నుఁ జే తెల్లు మని హెచ్చరించుచుఁ
జకటారి పొదలిక తేన్పయువారు
కుకల. ౨. ౯౬.

సీ. చిరిలికోపుల కమ్మచేర త్రిమూర్తిని జకటారి
పొదలిక చెలువు గులుక. (దశా. ౧ ౨౯౬.)

౫ సంతోషము.

చ. పొదలనిసన్నపైట యనిమేషమునిశ్చలతార
కాఘలుం, బెదరని యట్టి యుంతటిని
జత్తరుబొమ్మకు భేదమెక్కుచో, పొదలిక
నీదుపేరు విని పుల్కలం బాల్కొను మేన
పోసవక్. రసు. 3. 33.

పొదలికకత్తెర. వి. (√పొదలిక.) మల్లబంధ
విశేషము, పదిరెండు పరువడులలో నొకటి.

వ. ఎదమడుగుపరువడికుడియడుగుపరువడి .
సగ్గుబంధకత్తెర జాగనకత్తెర పొదలిక
కత్తెర కోగినపావు మొదలుగాఁ గల
పదిరెండు పరువడులును
ప్రబంధ. ౩౯

పొదలికదండ. వి. (√పొదలిక.) మల్లబంధ
విశేషము, పదిరెండు దండలలో నొకటి.

వ పైసరపుదండ సింగపుదండ పొదలికదండ
యడుగడుగుపొదలికదండ మొదలుగాఁ
గల పదిరెండు దండలును
(ప్రబంధ. ౩౯.)

వ. అవ్వీరుండు సమదండ పొదలికదండ .
కుక్కుటపుదండ మొదలుగా గల పదిరెండు
దండల యఖండపాండిత్యంబు దెలిసి ...
మాళస. ౧. ౨౦౬.

పొదలిపుచ్చు. స. క్రి. (√పొదలు.) దాఁచు,
కప్పిపుచ్చు.

ద్వి. అదలించి కాదు లే దనుచు నీకల్ల, పొదలి
పుచ్చఁగ నింకఁ బోలదు నీకు.
పను. ౨. ౯౩. పా. 30. పం.

పొదలు. అ. క్రి. (త. పొదిర్. క. పొదళ్)
౧. పెరుఁగు, వర్ధిల్లు.

గీ. పొదలుఁ దఱుఁగుటకై పొద పొదవుఁ
బడుటకై కదుం జేరుఁ బాయుటకై .
భార. శాం. ౧. ౨౦౬.

గీ. మేను జీర్ణముగాఁ జేయుఁగాని మరణ మొందఁ
జేయదు విను కాలమెందు నరుని, పూర్వ
కర్మములు లాయువుఁ బొదలఁజేయు,

సన్నముగఁజేయ బ్రదుకును జావుఁ గలుగు. భార. అను. ౫. ౧౨౭.

క. కోకిలములఁ దలిచినఁ బలు,గాకులపొదిఁ బొదలునట్టి కష్టపుఁబులుఁగుల్, సాకు నన హ్యాయము లని యా,హా కూఁతలు మానఁ గలవె యని బ్రార్థనలన్. (కళా. ౬. ౨౩౦.)

౨. పుట్టు, కలుగు

క. పదియాఱువేలనార్వ్యరఁ, బొదలినయిలజవ్వనంబు తాలిపోవక యుం,పొదవెడువారిఁ గనియె న,మ్ముదితలు సద్దేవుఁ దన సముత్సుకలగుచున్. (హరి. ఉ. ౪. ౧౭౦.)

క. గిరియందుఁ దరువు పొదలిన,వరుసన కాయంబునందుఁ బ్రభవించె నహం,కరణము వా. రా. ౫. ౧౧౫.

౩. నివసించు, ఉండు.

క. ఇది సార మిగి యసారం, బిది తుల్పము ఘన మి దనక యెందును దాసై, పొదలుట దెలుపఁ జ దిలితునత,సదన స్తంభమున నెల్ల ఒగములు నెఱుఁగన్. (భోజరా ౧. ౮౩.)

సీ. పాలు చాలఁగఁ గ్రోలఁ జాలు నే తగ నాల పొదుఁగులఁ బిణుఁదులు పొదలుచున్న. శీతారా. ౩. ౪౩.

౪. ప్రకాశించు, పొల్చు, ఒప్పు.

గీ. కిరణబాహుళ్యమున సుధాకరుఁడు. పొదలె. రా. వి. ౩. ౨౦.

గీ. కుదురుకొనె నగేంద్రములు కూర్మకులాగ్రణీవసస్థితిం, బొదలె ఫణీశ్వరుండు బహుభోగసమున్నతి నుల్లసిల్లె ... విక్ర. ౨. ౪౦.

గీ. గట్టుదొరపట్టి యనలేని కనికరమునఁ, బొదలుచును మమ్ము ననయంబుఁ బ్రోచుఁగాత. నీలా. ౧. ౨.

౫. స్థూలమగు, ఉబ్బు, పొంగు.

క. గెలుపున మెయి వొదలఁగ పొం,టలమూనుఁడు రథము నడపి పాంచాలబలం, బుగులపడఁ బలుదెఱఁగుల, యలవుల విహరించె నుత్కటాటోపమునన్. (భార. కర్ణ. ౧. ౧౮౬.)

సీ. తనుమధ్య లనుమాటఁ దప్పింపఁగాఁబోలుఁ బొలఁతుక నడుములు పొదలఁబొచ్చె. మొ. రా. బాల. ౪౩.

చ. మదవతి మందమందగతి మార్దవ మొప్పఁగ వచ్చెఁ జైపయిం, బొదలుచునున్న రాగరసపూరముతో నెదిరించుకైవడిన్. విక్ర. ౪. ౨౧౨.

గీ. కైటభారాతియెదనున్న కౌస్తుభంబు పోల్కిఁ [illegible]టింటి కౌశవింతపొల్పు దెల్పు, బ్రియకుమారకు మోముజాబిల్లిఁ జూచి,పొదలె సుగుణాంబురాశి యాభూవిభుండు. సుద. ౨. ౧౦౨.

(ఇట సంతోషించెనని భావము.)

౬. ప్రబలు, అతిశయించు.

ఉ. కృతార్థతా,కలితులు ధీరు వేమవిభుఁ గానఁగఁ గాంచినపుణ్యు లెద్ది రే,కొలఁదుల నెన్నిజన్మములఁ గూర్చిరొ నాఁ బొదలన్ జనస్తుతుల్. (హరి. పూ. ౧. ౨౧.)

చ. పొదలితి రాజ్యభోగములఁ బూనితి దిగ్విజయోన్నతిం గడున్,వదలక దానధర్మముఖవర్తనలం దగునట్లు సల్పితిన్. రాఘవ. ౧. ౪౪.

౭. ఉద్రేకించు, విజృంభించు.

క. యాదవు లుల్లోకభుజా,శ్రీదర్పసముగ్రులని విశేషోత్తుల శా,పేదించినఁ దక్షణమా,త్రోదిత మగు మత్సరమున నుల్లము పొదలన్. హరి. ఉ. ౨. ౧౧౨.

౭. క్రీడించు

వ. తొట్టినవేడ్కలం బొదరిండ్ల కందువులం బొదలు రమణీరమణులును.
పారి ౨. ౫౨

౮. వ్యాపించు, క్రమ్ము.

క. తదనంతరంబ జనముల, కది పగ లిది రాత్రి
యనుచు నేర్పఱుపంగా, హృదయముల
కగోచరమై, చదలం బొదలెం గ్రొచ్చె
జలధరవితతుల్. విక్ర. ౪ ౭౯.

౧౦ విఱ్ఱవీఁగు, మిక్కిలి గర్వించు.

చ. హృదయము ద్రేఁ గొకింత సమయించెను
కొల్వపుఁ గ్రొవ్వుపెంపునం, బొదలెడు రంభ
కున్ సవతిపోరు ఘటించుట కింకిరాగ్రణిం,
బిది యిటు గొంత చేసితి
కళా. ౨. ౩

౧౧. తోఁచు, కనఁబడు.

ఉ. రృగన్నియ తేనిమేను తొలుగట్టు తుదం
బొదలెం గ్రమంబునన్ వసు. ౬. ౬

౧౨. ఫలించు

క. పండియుఁ బలితోర్కి పొదలు, రండవసతి
యన శరగుణరేఖఁ దనరుచున్, గండౌసఁ
గడునుతరత్నము, పాండురమణిలక్త్రీ వోలెఁ
బదసె పారిక్రుపన్. (రాఘవ. ౧. ౭౨.)

౧౩. అగు, ప్రవర్తిల్లు.

క. మొదలుండ నచటఁ బోయక, తుదిగొమ్మలు
నీటఁదడుపఁ దుద నివ్వలమై, పొదలుంగా
కది ప్రబలును వీర. ౪. ౧౫.

జః పొదలాడు, పొదలించు, పొదలిక, పొదలికతెర, పొదలికదండ, పొదలిపుచ్చు, పొదలుకొను, పొదల్చు

పొదలుకొను. అ. క్రి. (పొదలు+కొను, స్వార్థము) ౧. మెండుకొను, అతిశయించు.

వ. గొంగడిగాఁడు ఱుదలుగాఁ గలుగు
పక్షులు పొదలుకొనియుండు పిట్టపట్లును
సమ్మదంబున విలోకించుచు
చంద్రా. ౨. ౭౪.

సీ. ఉరగవల్లీగాఢపరిరంభణంబులఁ బోఁక ప్రాఁ
కులఁ గెంపు పొదలుకొనఁగ.
కాశీ. ౧. ౯౧.

౨ పొంగు, స్థూలమగు.

సీ. పెన్నిధిఁ గాంచినపేదచందంబునఁ బొలఁతుక
నీకొను పొదలుకొనియె (నిర్వ. ౭. ౭౬)

పొదల్చు = పొదలించు. స. క్రి. పొదలఁ జేయు, వర్ధిల్లఁజేయు.

చ. నీరుణంబు లిం,తటఁ జలమేది మేదినిఁ
బొదల్పుము విశ్వనృపాలమన్మథా
కావ్యా. ౨ ౮౩

పొదవు = ఒప్పు అ క్రి ౧. కలుగు, సంభవించు

గీ. కుడిచి కూర్చుండి క్రొవ్వునఁ బుడమిఁ దోని,
పడఁతిఁ దెచ్చుట నిట్టిచేడ్పాటు పొదవె.
ఉచ్చ రా యు. ౪౫౨.

మ పొదివెన్ ఘూర్ణితదుగ్ధధామనిబిడప్రోద్భూత
సంరంభముల్ వసు. ౪. ౨౦.

౨ ఎనఁగు, ఒప్పు

ద్వి. సమబుద్ధి నీతియు సౌమనస్యంబు, మొద
లైన సద్గుణంబులరాశి యునుచుఁ, బొదవిఁ
నీపెంపు పొల్లుగాఁజేసి.
రం రా. కిష్కిం. ౨౧౨. పా. ౧౯. పం

పొది. వి. (క., తు. పొదె. మ., త. పొది.
౧. దొన, తూణీరము.

సీ. కలికిచూపులకు భీతిని డాఁగి నిలిచినకైవడిఁ
బొదుల మార్గణము లలర.
వై. భా. ౫. ౧౧౧

సీ. తరకసమ్ము పొది బత్తళిక పాణిపదమ్ము
లొనె యనఁ దూణీర మొనరియుండు.
ఆం. భా. ౨. ౨౧౪.

గీ. పిడికిటమ్ములు వీఁపుననిడిన పొదియు.
చంద్రా. ౨. ౪౦

౨ మంగలి క్షౌరసాధనము లుంచుకొనెడి తోలుసంచి, అడపము (శ. ర) ౩ పొదుఁగు, ఉపధము.

సీ. పొట్టపొంగునఁ దల్లిపొదిఁ బాసి పిడికిఁ
బాఱి, క్రమ్మఱుఁ జెద్దపురువుతోడ
భోజరా. ౬. ౨౫

౪ సమూహము, మొత్తము, బాణసమూహము.

సీ. ఆడఁ గృహశారికలకు మాట గఱపి, ప్రోది
సెవఖుల రాయంచల పొదులు పెంచి, మంద
సంచారముగ సుకుమారమగుచు, మెఱసెఁ
బ్రత్యూషమున రసనమారణంబు
నృసిం. ౩. ౧౧౧

క. కోకిలములఁ దలిచిన బలు, గాకులవోలెఁ
బొదిలినట్టు కష్టపుఁబులుఁగుల్, నాకు
నసహ్యాగు లని యా, హా కూఁతలు మానఁ
గలవె యని ప్రార్థనలన్
కళా. ౬. ౨౭

చ. నెఱఁకులు నొంచెడం బొదులు నెఱెద
వస్తును గాత్రశాలలోన్
భార. విరా. ౪. ౨౦౧.

౫ కేశబంధము, ముడి.

సీ. ఇరుగడఁ బొది విచ్చి విరియు వేనలితోన
మోహాంధతమసంబు ముంచుకొనఁగ,
కు. సం. ౫. ౫౪౯

౬. మోపు, కట్ట.

క. తంగులపొది రొంటఁ జెట్యాలవాలమున
కొక్కువలన మనువై యుండఁగ, మొలమోప
- పెక్కుచుట్లన్, బలుద్రాటం జుట్టి గోప
భావం బలరన్. (భార. విరా. ౧. ౨౩౫.)

సీ. అనిన నిక్కం బిది యందఱు నొండొరు
లే మనియెదరో నీ కేలిసముల, పొది రోమ
దాఁచి మాఁచెదవని దాఁచితి .
భాగ. అను. ౩. ౨౪౯.

౭ కప్పు, ఆచ్ఛాదనము, ఆవరణ.

సీ. ఈ తెల్పుపొది విచ్చి యించుక చూచిన
నొప్పుమకన్న లెట్లుండునొక్కొ.
కేయూర. ౪. ౬.

ద్వి. ముడుతకుళ్లాయి కిమ్మల మిట్టిపడఁగ,
దట్టమై పొదిగట్టి తెరవాయి బెట్టి, కట్టిన
పెనుపు నకిలి చుంగ నలర.
ద్వి. పరమ. ౩ ౨౨౫. పా

ద్వి. పొది గప్పుమూలంబు భోగంబుగాఁగఁ, బది
నూఱుశిరముల ఫణిరాజుకరణి.
ద్వి. పరమ ౩ ౧౬౨. పా.

౮ వరుస, క్రమము

౯ పొదిఁ దనవంగిఖలలో, నదికిన నవ్వళులు
వర్గజాఖ్యాయులై మున్ (కావ్యా. ౩ ౩౬.)

జ పొదికట్టు, పొదిగూడు, పొదిగొను, పొది
చెఱు, పొదివిరియు, పొదుక

పొదికట్టు. వి (√పొది) వాకిలిముందటి పంచపాక, పంచాది, వసార. (శ. ర., బ్రా.)

సీ. ఒకవైష్ణవగృహంబునకు నెఱుంగక యేఁగి
పొదికట్టుమఱుఁగునఁ బొంచియుండ.
పరమ. ౪. ౧౭౬.

(శ. ర. పా. పొదిగిటిమఱుఁగున. ముద్రి.)

పొదికిలి వి. దే. ద్వారపార్శ్వము, గుమ్మము ప్రక్క.

సీ. ... ఆగడగఁబ వెలపటు,పొదికిళ్లఁ దవ్వుడు
విప్పుడు బ్రత్తిగింజలు నిడి ..
ద్వా. ౩. ౪౨.

సీ. కదళికాస్తంభముల్ పొదికిళ్ల నమరించి
కేళుల లందంగఁ గేలుకొల్పి
చెన్న. ౩. ౨౩.

పొదిగిలి. వి. దే. (√పొదుగు.) ౧. దండచేతి కిని బ్రక్కకును నడిమిభాగము, భుజాంతరము.

గీ. జనని పొదిగిటనున్న వాలుఁగఁ గడంక, నెత్తి
కొని తొమ్మపై నిడి యెత్తి విఎవ్రుఁ,
జన్నుమొనలు తదాననాబ్జమున నగిచె.
హరి. పూ. ౫. ౧౪౯.

సీ. లా లాక్షీపొదిగిళ్ల లోనున్న కుఱు చిన్నిచిన్ని
నవ్వులాగ రక్షించువారు.
పరాహ. ౭. ౫౩.

(పొదుగుళ్లు. అపముద్రి.)

క. పొదిగిళ్ల లోన బిడ్డల,ముదమున నిడి .
హరిశ్చ. ౫. ౧౩౧.

వ. పొత్తికల నత్తమిల్లిన యయ్యగ్రాననాయినిం
దనపొదిగిట నిడికొని సవినయంబుగా సన్నిధి
నిలిచియున్న మగున్నటీలికంబుదపం జేసి
చూచి. కృ. కపం. ౨ ౧౭౪.

౨. పొదికిలి, వ్యాపసాగ్యము, గుమ్మగుంగ్రంగ్బ.

ఉ. అక్క యిదేమొకాని తెలియంబడదాతఁడు
వీథికెంట బల్,టక్కులతోడరాఁ బొదిగిటన్
నిలువంబడి తొంగిచూచుచో
కువల. ౫. ౩౩.

ఉ. పొదిగిట నిల్చి చూడు విరితోఁడి ముదం
శెటఁ బిక్కటిల్లఁగా, నెమునగ వచ్చి ..
దశా. ౭ ౩౭౪.

పొదిగూడు. అ. క్రి. (పొది + కూడు¹.) గుంపుగూడు,

సీ. అరవిచ్చు తెలిమొల్లవిరులు మూటలుసొది
పొదిగూడి కెక్కలఁ బొదువుఁ గొన్ని.
పాండు. ౧. ౧౭౧.

పొదిగొను¹. అ. క్రి. (పొది + కొను.) ౧. గుంపుగూడు, దట్టమగు.

ద్వి. పదివేలకోటులభానుతేజములు, పొదిగొని
లోకముల్ పొదివినయట్లు
రం. రా. ఆర ౧౬౨. పా. ౧౬. పం.

క. తదనంతరంబ మిక్కిలి, పొదిగొన్న చిగుళ్ల
జొంపముల పొంపగు పూఁ,బొదరింటికిఁ
దార్చి సతిన్ కళా. ౪. ౧౦౦.

మ. వలపుంగ్రొవ్వరిసీటిరేటిదరిఁ జల్వల్ జల్లు
లేఁబొన్నగు,న్నలనీదన్ బొదిగొన్న మల్లి
యలక్రిందన్ గప్రపుం గద్దియన్
చంద్రా. ౪. ౨౬౫.

౨. కలియు, కూడు.

చ కదలక కృష్ణరాయ కరవాలమునం దగు
ధారనీట న,భ్యుదయము నొంది శాత్రవుల
పుట్టి మునుంగఁగ ఫేనపంక్తి తోఁ, బొదిగొని
పైపయిన్ వెడలు బుద్బుదపంక్తులవోలెఁ
బోయనన్ మనుచ ౧. ౪౧.

ద్వి కదలక ధర్మార్థకామముల్ మూఁడు,
పొదిగొన్న సిరిపోలెఁ బొలుపొందువాని.
రం. రా. సుం. ౨౪౦. పా. ౬. పం.

౩ వ్యాపించు, ప్రసరించు

క. కదలక విభుఁడును వివిధ,ప్రదరంబుల వెల్లి
గొలుపఁ బటువగుదీప్తుల్, పొదిగొన్న వేళ
నింగియుఁ, దుది నేమని చెప్పఁ వంపదొసర్చి
తోఁచెన్. కవిక. ౨. ౨౨౦.

చ. పొదిగొనుచూడ్కులన్ మెఱచిపోని మెఱుం
గులుగా నిగుడ్చుచున్ .. (కకక. ౬. కా౫.)

పొదిగొను². స. క్రి. (పొదిగి + కొను.) చుట్టుకొను, పరివేష్టించు.

ఉ. ... ఘనస్థిరకాయు లఘోరరాక్షసుల్, పొది
గొని కావ నిప్పులతో సమ్మతంబు మీర
ఛిద్రితిగా. (భార. అను. ౧. ౨౧౬.)

సీ. దనుజారి పారిజాతముఁ జేరి పొదిగొన్న
రాజన్యరాజీరములలోన. గీ. కలయఁ దొలు
తామతోయములు గలవు గాక
హరి. ౪. ౧౩౪.

పొదిచెడు. అ. క్రి. (√పొది.) పొదగు.

క. అది కదుపుఁగోలఁదియును దిని, సదనమునకు
మగిడివచ్చి పరిపొద్దున ని, ట్లద పరసి
యరుగఁ దిరుగం, బొదిచెడియుఁ జైరు .
వేం. పంచ. ౩. ౫౦.

పొదిటి = పొదడు. విశే. పొట్టివాఁడు, వామనుఁడు.

సీ. పొట్టి మొటికి గిటక పొదిటి పొదడు .
యనఁగ వామనాఖ్య దనరు
ఆం. భా. ౨. ౧౨౩.

పొదిరించు. స. క్రి. (√పొదురు.) పుష్పింపఁ జేయు, పూచునట్లుచేయు.

సీ. పొట్టుగు లేమావిఁ బొదరించె నొక్కర్తు
చూచియుఁ జేసంటిసొబగుమీఱ.
యయా. ౪. ౨౦.

(శ. ర. పా. పొదలించె. ముద్రి)

పొదివించు. స. క్రి. (√పొదవు.) పొదువఁ జేయు, వ్యాపింపఁజేయు.

సీ. ఒకవనుప్రతిమ యిం పూన్చు తెల్లనికావిఁ
బొదివించెడుకలాచి పూని నిలిచె.
చంద్రి. ౨. ౨౫.

పొదివిరియు. అ. క్రి. (పొది + విరియు.) ౧. గుంపుచెడు, విడిపోవు, చెదరు.

గీ. తెంలి పరచక్రము పొదివిరిసి పఱచ ...
కు. సం. ౧౨. ౭౫౬.

౨. బిగిచెడు, ధైర్యహీనమగు.

క. గిరిజలలితాంగములం పొరిఁ,బోరిఁ గనుఁగొని
సొగసి యనుకబొమ్మ జలమ్ముల్, దరలఁగ
విరిసినగతిఁ బొదివిరిగి మహేశ్వరు మనంబు
వికటం బయ్యెఁగా. (కు. సం. ౫. ౧౧౬.)

పొదుఁగు = పొదవు^{2}. వి. ఊధము, ఆవు మొదలగు వానికి పా లుండెడిచోటు.

మధ్యాక్కర. మృదురోమములును శంఖనిభ
శిర్ణముల్ మెత్తని వలుఁద, పొదుఁగును ...
భార. ఆది. ౪. ౯౯౭

ఉ. దండమె దీనివాలధి సుధానిభవాఃకరకంతె
దీని యీ,కుండపొదుంగు .
పాండు. ౫. ౨౪౪.

చ. పురి తేఁగఁ జగు స్తనంబులం, బలసి
పొదుంగు ద్రేఁగు పఱపంగ గభీరరవంబుతోడ
వీ,థుల నడయాడు బాలకులు దోరపుఁభీతిఁ
దొలంగి పాఱఁగన్. (భోజరా. ౬. ౨౦.)

సా॰ పొదుఁగు కోసి పాలుఁద్రాగు = అత్యాశచే మొదటికే నష్టము నందు.

జ॰ పొదుఁగుచేయు

పొదుఁగుచేయు అ. క్రి. (పొదుఁగు+చేయు.) ఈనఁబోవుసమయమున పశువు పెద్దపొదుగు కలదియగు.

(వ్యవ.) ఆవు పొదుఁగుచేసినది. పది దినములలో ఈనవచ్చును. (శ. ర.)

పొదుక. వి. (పొది + ఉక, స్వార్థమున) పొది, పొట్లము, మూట.

గీ. వంజా, దంతయును బుచ్చి పొదుకగా
నమరఁ గట్టి,కొనుచు పోఁబోకగుటయుఁ
జనియె (భార. శాం. ౩. ౪౯౯.)

పొదుఁగఁబట్టు. స. క్రి. (పొదుఁగన్ + పట్టు.) పొదిగిపట్టు, కప్పి పట్టుకొను.

వ. ... ఇవ్విధంబునం గలభాషితకంఠంబునకుఁ దనకంఠరంబు సద్దంబుఁ జేర్చి గ్రక్కు కనువీఁక దాని నిరుగేలం బొదుఁగఁబట్టుకొని సరసకరుణాపరవశత్వంబునఁ దొలంగక యా వృద్ధభామిని .. (కళా. 3. ౧౨౦)

పొదుఁగు = పొదువు¹, ఒదుఁగు. స. క్రి. (క. పొదిను, పొదుంకు, త. పొదుక్కు.) ౧. క్రమ్ము, ఆవరించు.

క. బ్రదికెదనంతకుఁ బురుషుఁడు, ప్రిదులక నిలువెల్ల వగలఁ బెనఁగొనియుండున్, గుదురు కొని దూది మూఁగుడు, పొదిగిన కార్పాస బీజమునకుం బ్రదియై.
కవిక. ౫. ౧౧౭.

సీ. చిదలఁ బ్రువ్వు లతనిఁ బొదుగఁ బుట్టలు వెట్టెఁ బుట్టగ్రోవులలోనఁ బుట్టెఁ జెట్లు.
వాల్మీకి. 3. ౧౪౦.

౨. (పెట్ట పిల్లలనుచేయుటకై గుడ్లను రెక్కలలో) కప్పు.

గీ. అంబునిధితీరమునఁ గులాయము బన్నిర్చికొని కలంగుచుఁ దిట్టిభి గ్రుడ్లఁబెట్టి, పొదిగ .
సిం. పంచ. ౧. ౬౨౦.

3. (రత్నములు, మొ.) ఖచితముచేయు, చెక్కు.

ఉదా : వజ్రాలు పొదిగిన యుంగరము.

అ. క్రి. కలియు, పైఁబడు.

గీ. పొదుగులజ్జ భయంబుల నొదుఁగు మనసు, ధైర్యకౌశల్యనిరంకుశత్వము వహించె.
కవిరా. ౨. ౩౩.

(క. ర. పా. పొదవు. ముద్రితపా.)

వి. శిశువులపొత్తుల కుపయోగించుగుడ్డ.

క. కలిఁ దోఁచి మూర్ఛ దెలి, కలభాషిణి యుండు సెజ్జతలంబున బొ, త్తుల రాచి మెత్తగాఁ బొదు, గలరించి కుమారు నునిచి రాణాదు లటన్. (ద్వా. 3. ౪౦.)

చూ : పొదిగిలి, పొదుగఁబట్టు, పొదుగుడు.

పొదుగుడు. విణ. (√పొదుగు.) ౧. పొదుగ్బడినది, కప్పబడినది.

(వి. కప్పడము, ఆచ్ఛాదనము. అని. శ. ర.)

క. ఉత్తానశయతఁ బొదుగుడు,పొత్తులలో నునికి దివ్యపురుషుఁ డని తమో,మతులు వినఁగానరు నను, నత్తెఱఁగున నాదకుము దయం బ్రోవఁదగున్.
పరమ. ౧. ౧౪౫.

౨. గ్రుడ్లు పొదిగి పిల్లలను జేయునది.

సీ. ధానలో దాఁచినపటుపుట్టము చించి పొదుగుడుకోళ్లకుఁ బొత్తిచేసె.
శుక. 3. ౫౦.

వి. బ. ౧. పొదుగుడుపొత్తులు, శిశువులకుపయోగించు వస్త్రఖండములు.

గీ. ఆ కుమారి పరంజ్యోతిపైనవాకు, బ్రాల చేఁటికిఁ బెట్టిరి ముగ్ధ లమచు, వగనిధంబునఁ బొదుగుళ్లనడుమ నగుచు,నుండు మందిరదీపి కాజ్యోతిఁ బోచి.
వరాహ. ౬. ౫.

వ. .తోలుంబట్టల పొదుగుళ్లపైఁ గ్రొమ్ముడుగు సెజ్జబిలువుచుంగుల నిక్కుటెక్కును ...
కళా. ౬. ౨౨౪.

౨. బాలక్రీడావిశేషము.

పొదుపు. వి. (త. పొదిప్పు.) ౧. వృద్ధి, పెంపు.

క. కయిపువఁబోసినవిధమున, నయదుగఁ దనరూప మెట్టిదట్టిద కాఁ ద,త్తున్నరథులు క్రేవుల నీనఁగఁ, బొరిఁబొరి సేఁటఁ గడుపుఁబొదు పసుదెంచెన్. (భోజరా. ౬. ౩౧౬.)

౨. మితవ్యయము. (గ్రా.)

(వ్యవ.) వానిదగ్గఱ పొదుపు లేదు, ఎంత డబ్బైనను చాలదు.

(వ్యవ.) పొదుపుగా వాడికొన్నయెడల కొలఁది సేఁబడిరూపాయలు చాలును.

విశే. పొందిక కలది, యుక్తము, సరియైనది.

(వ్యవ.) ఆమె సరుకు లన్నియు గదిలోఁ బొదుపుగా నుంచినది.

సీ. పొదుపుగా నమ్ముల పొదులు వీపునఁ జేర్చి .. మ. చ. ౨. ౫౨.

జః పొదుపుచేయు.

పొదుపుచేయు. స. క్రి. (పొదుపు + చేయు.) చక్కఁబెట్టు, పొందుపఱుచు.

(వ్యవ.) బుద్ధిమంతుఁడు తనకు చెడిపోయిన సంసారము పొదుపుచేసికొన్నాఁడు.

(వ్యవ.) పండినపంట పొదుపుచేసికొని యింటికిఁ దెచ్చికొనుము.

పొదురు. అ. క్రి. పూచు, పుష్పించు.

(శ. ర. చూ. పొదిరించు.)

జః పొదిరించు.

పొదువఁ(గఁ)బట్టు. స. క్రి. (పొదువన్ + పట్టు.) గట్టిగాఁ బట్టు, బిగియఁబట్టు.

మ. ....దగ్గఱియుగ్రకోపమున దోర్లీలాసముల్లాసియై, పొదువంబట్టి వహించెమూఁపుల ... భా. రా. అర. ౧. ౨౯.

ఇట్లే: పొదువఁగఁబట్టు.

ఆ. బోటిపిండుచేతఁ బొదువంగఁబట్టించి, రాజసమున దైత్యరాజతనయ, దొదరి దేవయానిఁ ద్రోపించె ... భాగ. ౯. ౫౨౩.

పొదువు¹ = పొదుగు స. క్రి. (త. పొదుక్కు.)

౧. కప్పు, ఆచ్ఛాదించు, క్రమ్ము, ఆవరించు.

సీ. వీఁకమై నకులునిఁ దాఁకి మర్మాననఁ దత్యుగ్రబాణచయమునఁ బొదివె. భార. భీష్మ. ౧. ౨౫౪.

సీ.... హేమము పొదివిన. గీ. యలతిరయమరాళగమి కటులందు మెఱయు. (ఆము. ౪. ౫౮.)

క. నిభుఁడు సద్దనుజానిచాపమ్ముఁ దుమురు చేసెను రథ్యమ్ముల సారథిని నంపధారలఁ బొదివెన్. ఉ. హరి. ౧. ౧౪౧.

క. దేవతాపతియాజ్ఞన్, మరలి వియచ్చర వాహిని మురహరునిం బొదివి ఘోరముగఁ బోరుసెడన్. పారి. ౫. ౧౫.

౨. చుట్టుకొను, పరివేష్టించు.

ఆ. భీమసేను నపుడు పెక్కుఁబలంబులు, పొదువు పెటిఁగి ద్రుపదపుత్రకుండు. భార. భీష్మ. ౨. ౩౬౩.

సీ. కలకలఁబలుక్కఁ చిల్కలకొల్కిఁ దమ జాతి గాఁవోలు నని చిల్కకొదుపు పొదువ. ఉ. రా. ౬. ౨౩.

గీ. వన్నెఁ బొగివిరి పొరుగిండ్లనున్నతపసు,లు .. మనుచ. ౬. ౫౧.

౩. అఱుము, ఆక్రమించు.

సీ. ఆత్మావనీమండలాసక్తిఁ బెదఁబాపి లలనానితంబమండలముఁ బొదువు. విక్ర. ౩. ౪౧.

౪. లోపల ఉంచు, మాటుపఱచు.

వ. ... విక్రమవిహారంబు ముగియించి గవుసెనఁ బొదివినకుసుమకోదండు పెండెపలపోఁతదళుకు టరిగె కెంబుంగున మెఱుంగు గడంగియుండు రాజమండలంబు మాగుడుపాటి కానిపించె. ప్రభా. ౫. ౫౪.

ఉ. … పారిజాతంబుఁ గ్రొన్ననమిన్నేటిపసిండి
నెత్తమ్మిచిగురుటాకునం బొదివి యిచ్చిన.
(పారి. ౧. ౫౭.)

౫. చెరువు, చెక్కుకొను.

సీ. కబరికాభగమ్ముపైఁ గస్తురిదఁగి పువ్వు
టెకులతోఁ గూడ రెలనిఁ బొదివి.
(వైజ. ౬. ౨౨.)

(చెరివి, పేదం. పా.)

౬. గట్టిగాఁ గూర్చు, చేర్చు

మ. తనయా రమ్మని కౌగిటం బొదివి విద్దా
చెక్కులన్ నొక్కి
(చంద్రా. ౬. ౫౬.)

ఉ. అన విని చాలఁ దల్లడిలి యాయతినాయకుకింక
మున్ రయంబునఁ దన్కౌఁగిటం బొదివె
కళా. ౩. ౨౫౦.

౭. (యుద్ధమున) మార్కొను, తలపడు

ఆ. కొడకపాటు చూచి కోపించి కళింగపతి
రథముపైఁ దేరు వఱపి భీముఁ బొదివి
పిడుగుఁగొదవ వోని నారసము బిట్టేసి
భార. భీష్మ. ౩. ౬౫.

గీ. గట్లు చెట్లును దప్పించి కిట్టఁగట్టి, వేగిరమ
దాటి చెడతోలి పేల్పఁ బొదువు
అచ్చ. రా. యు. ౭౯.

౮. స్పృశించు, తాఁకు.

క. అది యట్టకాదనిప్పనఁ, బెదలంటునె దేవ
దేవ శ్రీరమణీశున్, మది ననిచిన యు తమ
మునిఁ, బొదవునె యాపదలు సూర్యుఁ
బొదువునె తమముల్. (నృసిం. ౪. ౩౨.)
(బ్రహ్మ. అని, ౪. ౮.)

ఉ. లలితశరీరవృష్ట్యమృదులంబులు నీచరణంబు
లక్కటా, యిల యిది రూక్ష మిట్టు
ఉలియించుట గాదని ప్రార్థనామృదూ,
క్తులు చెలఁగంగ చెన్ పొదివి తోల్పదువు
లగు విన్నపంబులం, బలుమఱుం జేయుచుండ
మున బంగరుటందియ లుగ్గడింపఁగన్.
పాండు. ౨. ౩౨.

క. పదివాడితూపు లావుల్గుదొరన్ గుఱిచేసి
యేయ గొబ్బున నవి పైఁ, బొదువంగనీక
రెక్కలఁ, జదియంగా మోఁద ఒలిమి పడ
లక యతఁడున్. (అచ్చ. రా. అర. ౪౪.)

౯. పట్టుకొను.

చ. ముని యటు రాఁ దటాలున సమున్నత
పీఠము డిగ్గి నిల్చినం, గవనిరుపేదకాను ఉచ
గౌరవ మార్వ్యేక కంపమొందఁగా, జనపతి
చూడ్కి తోడనె ససంభ్రమసంభరితాను
కలపమై, యనపి వలగ్నమును బొదివి
నీళులు దీనదయాళుదర్శనుల్.
వసు. ౨. ౧౪.

క. గరుడుఁడు వొదివిన నాగము, కరణిన్ ..
భాగ. ౬. ౪౦౧.

౧౦. విన్యసించు, ఉంచు.

సీ. పల్లవమ్ములకు సంపల్లవమ్ములు గూర్పుపదము
లొక్కటి రెండు బొదువ చేర్చి.
అచలా. ౨. ౩౪.

౧౧. పక్షులు పిల్లలను జేయుటకు గ్రుడ్లను రెక్కలతోఁ గప్పు.

సీ. గ్రుడ్డులఁ బొదువు మక్కువలు దక్కుట గాక
పాదలాడఁ జెట్టుపైఁ బులుఁగుపోఁక.
పాండు. ౪. ౨౯౨.

౧౨. (రత్నములు లోనగువాని) ఖచించు,
చెక్కు.

ఉదా: రత్నలు పొదివిన యుంగరము.

౧౩. చేరఁదీయు, వశపఱచుకొను.

క. అని పలికి మఱియుఁ గొడుకుం, బనుపుచు
శోకమునమునుఁగు ధర్మజునిఁ దగం, దనకరి
ములఁ బొదువుచు ...
భార. ద్రో. ౨. ౨౫౬.

గీ. చాలుదురు వారు నృపతికి మేలుసేయఁ,
గీడొనర్పంగఁ గావునఁ గిల్బిషములఁ, బొరయ
కుండంగ వారల నరసికొనుచుఁ, బొదివి
నడపుట కార్యంబు భూవరునకు.
భార. శాం. ౨. ౩౬౧.

౧౪. అనునయించు, బ్రతిమాలు.

వ. మా బిడ్డలు నొక్కటియై భరింపడి యిప్పని
సక్కంజేసి కాక మీలోన నిట్టిరొయురపు
మాట లేల యని పొదివిపలికె.
భార. ఉద్యో. ౪. ౨౫౨.

౧౫. అనుకరించు.

వ. అప్పుణ్యవంశంబు చదలేటినీటివలని
సోదరీయన్నెహాలబ్ధంబులుంబోని పావనత్వ
శుచిత్వగాంభీర్యమాధుర్యంబులు చరితమన
స్స్వభావవచనంబుల ధరియించి సైదోడుం
బొదివి భీమ. ౧. ౩౧.

అ. క్రి. = పొదుగు. ౧. కవియు, పైబడు.

సీ. ఒక్కఁడు పెక్కండ్ర కెక్కైన విచ్చియుఁ
బొదివి చెటొకపోటు పొడుచువాడలు.
భార. విరా. ౩. ౧౬౪.

క. పొదువుచు విచ్చుచు బిఱువిడి, కెదురుచుఁ
దాఁకుచును మఱి మహీభాగము గ్రక్క
దలం గార్ముకవిద్యా,విదుఁడగు గురుతోడఁ
బోర విభిన్నబలంబుల్.
భార. ద్రో. ౧. ౧౪౪.

వ. ...దివిజగణంబులు నీలనివాసంబున రామామ
లతో సమరంబుసేసి యామారిసాహారిం
బెరసి విచ్చుచుం బొదువుచుండిరి ...
కా. రా. ౩. ౩౯.

౨. పొదవు, ఒదవు; కలుగు, పుట్టు.

గీ. పొంగుపాటు దనికి పొలుపాఱె నొత్తు సె,
వ్యగణ మగల నీరె దిగులు పొదివె.
భార. విరా. ౨. ౧౦౬.

క. విదితంబగు నద్దేవుని, సదమలరూపంబునందు
జగదూర్మ్ము లొగిం, బొదువుచు విచ్చుచు
పెలుఁగుచు, మది విస్మృతిసేయు మెంత
మావులధంగిన్. వా. రా. ౨. ౩౫.

౩. క్రమ్ము, వ్యాపించు

గీ. తరుణశైవాలజలపత్త్రిములు పొదువ, మర
కతచ్ఛాయఁ బొల్చు దళ్వరిభిబలము ..
అము. ౨. ౭.

చ. పిడుగుతునక్కలు వానరవీరు లొక్కటఁగ్,
బొదివిరి లంకచుట్టనను భూగగనంబులు
నిండ నార్పుచున్. (రామా. ౨. ౧౭౦.)

వి. కప్పడు, ఆచ్ఛాదనము, కప్పునట్టి వస్త్ర
చర్మాది.

గీ. పసిఁడిచెంగులరవసెల్ల పైన వేగ, పొదు
వుగాఁ గప్పుకొని పూలపొదమఱుఁగున,
నిలిచి యఱుకుచు బెళుకుచుఁ జెలులఁ జూచి,
చిలుకపలె ముద్దుపల్కులఁ బలికె నిట్లు.
వేం. మా. ౪. ౨౬౧.

వ. పొదువు విరియం దట్టి కనుంగొని నిరూపించి
సారథియని సవ్యసాచిం బిలిచి యిట్లనిరు.
భార. విరా. ౪. ౧౧౪.

వ. కూరులకోపానలాతిరేకంబులఁ దాకంబు
లగు దాకుశాఁఖల నింతింతలగుగుండెదిదుర
పలుఁ గందపొదువులఁ గలకమ్మకూర
భుజించుధాకినులును. (చంద్రా. ౬. ౯౩.)

జ: పొదివించు, పొదువఁబట్టు, పొదువఁబడు.

పొదువు² = పొదుఁగు. వి. ఊధము, ఆవులు
లోనగువాని పాలుండెడి చోటు.

గీ. సమయగ్గోపాలకాగ్రణి చదలుపేర్చుసురభిశా
భిల్లిపొదువునఁ గరమొసంగువిపులచంద్రికా
దుగ్ధపూరములు పిదికి ఘనతరశశోర
వత్ససంఘముల మనిచె.

పె. శకుం. ౨. ౧౯౦.

గీ. ... అవు, తనపుఁ దాఁ బొదువునఁ బడి
గ్రాశనేమొ, యునఁగి వానిఁ దన్నించి
యవల నంపె. (వేం. మా. ౪. ౧౫౮.)

పొద్దు = ప్రొద్దు. వి. (సం. బ్రధ్న. ప్రా. పద్దో. క. పొత్తు. త. పొళుదు.) ౧. దినము.

(వ్యావ.) నేటికి అయిదు పొద్దుల పురుడు అయినది.

గీ. పొద్దనఁగ నాఁ దనంగను బొద్దునాఁగఁ
బొదలుచుండునుదినము

ఆం. భా. ౧. ౯౦.

గీ. ముద్దుముద్దుగఁ గడుఁ బొద్దు పొద్దువన్నె,
పుట్టములు గట్టి చిటిపొటిపూఁతసొమ్ము,
పెట్టు . ఘటికా. ౨. ౩౪.

క. ఏపొద్దు ఖేదమున సంతాపించుచునుండె
నతఁడు ధరలో భార్యారూపవతిశత్రువని
కదా పెద్దలు పల్కు కేలతప్పు నటంచున్.

కవిరా. ౨. ౩౭.

౨. సూర్యుఁడు.

(వ్యావ.) పొద్దు పొడిచినది త్వరగా లెమ్ము.

పౌన్ = పౌను. వి. (దీనికి అచ్చుపరమగునప్పుడు ద్విత్వమగును.) బంగారము.

క. పన్నాముల జగదంబిక, పన్నామలవిశ్వనాథు
నారాధించెన్, పన్నానయుఁ బొన్నానయుఁ,
బెన్నానయు లేనివారికెన్నిక లగుటన్.

కాశీ. ౩. ౧౭౫.

సీ. కాంతనాభిధలు బంగారు బంగరు హొన్ను
పసిఁడి పసిండి పౌన్ పైడి పయిఁడి.

ఆం. భా. ౨. ౨౬౯.

ఉ. ... మూరుసామునం, బోదకరూఢిగాంచి
విరుదొందిన పౌన్మొలనూలిఘంటమూఁకట్టిఁ
దన మేటిరై పటుకటీతటి నీటగు నివ్వ
ధూటికిన్. ఉ. హరిశ్చ. ౩. ౭౦.

గీ. మృగమదముచెంతఁ గుంకుమరేఖవోలె,
నీలమణిపొంత నుదిరిపొగ్రేకవోలె, మేఘము
కెలంగటను దీఁగమెఱుపువోలె, నర్జునుని
చెంగట సుభద్ర యొలరె నపుడు.

విజ. వి. ౩. ౧౧౮.

పౌన¹ = పొన్న¹. వి. పున్నాగము. †.

సీ. పొన్న పౌన యనంగఁ బున్నాగమునఁ
దనర్చు సాం. ని. స్థా. ౫౪.

పౌన² = పొన్న². విశ. అల్ల, ఆ. (దూరముగా నుండు పదార్థమును జూపుటయం దుప యోగింపఁబడును)

రగడ. పొలఁతి యది చనసాఁగెఁ బౌనపొన్న
నీడలకుఁ, జిలుకపలుకులు తఱుచు కేరువని
నీడలకు . ఉ. రా. ౭. ౭౧.

మ. పొలఁతీ యీపౌనగున్నపొన్నవిరిబంతుల్ గోసె
బల్కొల్వగా, నలరన్ సాలెకు మెక్కుచున్
దిగుచుఁ బాఱై తుమ్మెదల్మించె ...

కవల. ౩. ౧౨౦.

పౌనఁటు = పౌరఁటు. స. క్రి. పొగచు, కాలించు.

సీ. ... కాలింపు తిరుగఁబోఁత పొగు పనంగ,
సంస్కారములో కాల్పుటయు కాలింపు
పైచినది పొరఁటినది పౌనఁటిన దన, ఇట్టి
ఆను సంస్కృతభాషాశబ్దంబులుగాను ...
ఆం. భా. ౨. ౨౫౨. (పౌనటు. అపముద్ర.)

పొనపొన. విశే. మిక్కిలికొంచెము, అత్యల్పము.

క. రాజులు నీతనిపాదాం, భోజములు ముట్టి
కెంచి పొనపొనదవుళన్, రాజితమకుట
మణిచ్ఛవి,రాజుల నీరాజనంబు రచియింతు
రనఁగ. ప్రబోధ. ౨. ౧౬.

చ. పొనపొననిద్రమబ్బునఁ బ్రఫుల్లసరోజదళాయ
తాక్షి మెల్లన నృపమోహాతాపమున నంప
టలోఁ జెరె ... (హంస. ౫. ౭౧.)

క. అని సిద్ధురాలు చెప్పినఁ, బొనపొనగా
భ్రమలు చెందఁ బులకలు వొడమెన్, మన
సిజశిఖి రుమనినచోఁ, గనుపడు ధూమాం
కురములగతి నృపుఁడేనన్.
హంస. ౧. ౬౫.

క్రి. విశే. ద్రు. ౧. శీఘ్రముగా, సత్వరముగా, (మెల్లగా అని బ్రౌ.)

క. పొనపొనఁ గానరు దేవర,పనుపునఁ జని
యచటఁ గంటిఁ బ్రాకియాంతరటద్ఘననినదు
గోత్రగిరినిభ,తను నత్రంశమనిపాణధరుఁ
గట్టెదురన్. వేం. పంచ. ౧. ౨౦౨.

౨. తిన్నగా, సూటిగా.

చ. పొనపొనఁ బొన్నగున్నపయి బోటిరొ మల్లిక
ప్రాఁకి మాటికిన్, నునువితకోనఁ జెందుచు
మనోహరభృగరవం బెసంగఁ గాలి నొర
యుచున్ రతిన్ నినుపతెన్ కెలువొందెడి ..
ఉ. రా. ౬. ౪౩.

౩. అక్కడ.

క. అల్లదె కంటే పొనపొన, తెల్లనిగట్టుపయి
మబ్బుదేరెడుపొలమం, దల్లెదఁ గూచిన
ధరణీవల్లభ సీరామునేన వాలుమెకంబుల్.
మనుచ. ౪. ౧౬.

క. మిసమిసయిను కొనెడిమింటన్, పొనపొన నల
తెల్లమబ్బుపొంతన దిసువా,టున నచె కలదో
లేదో, యనుమాత్రము గాఁగఁ గంటివా
నృపతనయా. సారంగ. ౧. ౧౨౪.

సీ. అగ్గద మక్కడ యచట యాడ యందలి
పొనపొన యరయ్యేడ యట,యందుఁ జాఁడప్రా
గ్గమై ... అం. భా. 3. ౬౬.

పొనరారు. అ. క్రి. (పొనరు + ఆరు.) ఒప్పు, శోభిల్లు.

మణవవృత్తము. కేకేరాయఁడు వీరిగేస్తుండుం,
డేటాల్ మీఱఁగడిటమాబ త్తిన్, నేకోవారలు
పెటఁ గావింపన్, బూజం తెందుచుఁ
బొనరార్మటీ. (అచ్చ. రా. యు. ౬౦౦.)

ద్వి. అనిమిషద్విరదంబు హస్తంబులోనఁ, బొన
రారుపలిదమ్మిపూమొగ్గ యనఁగ.
ద్వి. తి. పా. ౧. ౪. పా. ౧౬. పం.

క అని తెల్పుచు వారలఁ దోడ్కొని యప్పుడె
కదలి తపసికోలఁడులు సేఁఱు,శ్రమగోనలఁ
బల్లియలున్, బొనరారఁగఁ గడచి నైశ
మునఁ జను వెదలన్.
అచ్చ. రా. బాల. ౧౪౧.

పొనరించు = ఒనరించు, పొనరుచు. స. క్రి. (√పొనరు.) ౧. చేయు, కావించు.

క. .. పెక్కుసవనములు దనఁ జావ హూర్పి
వైదికయుక్తిం, బొనరించుచు ...
భాగ. ౧౦. ఉ. ౧౩౨౦.

శా. . శీతక్రియ, ల్పొనరింప నృపుకట్టి ...
దశకు. 3. ౧౨౮.

ఉ. .. ఓజ వహించి కన్నులకు మత్సవముం
బొనరించె చెంతయున్. (వైదు. ౬. ౫౨.)

౨. పుట్టించు, కలిగించు.

క. ధనమును విద్యయు వంశము, నను దుర్మ
తులకు మదంబుఁ బొనరించును ...
భార. ఉద్యో. ౨. ౩౫.

క. ధనవంతుఁడు రూపవియును, మనమునఁ దల
పోఁతు నధికమాన్యులు ప్రౌఢాం,గనసొత్తుది
కమురాగము, పొనరింపఁగఁజాలు నతఁడ
పురుషుం డెందుఁ. (దశకు. ౫. ౪౨.)

పొనరు = ఒనరు. అ. క్రి. ౧. కలుగు, సంప్రాప్తమగు.

క. అనఘా యగ్నీషోముల, ననుఁగా భావింప
జగమునకు సెప్పుదు హితం, బొనరింతుఁ
దత్సుకృతములఁ, బొనరినమద్భాగ్యనామముల
వివరింతుక్. (భార. శాం. ౬. ౪౩౦.)

ఉ. అనఘ యపూర్వమైన భవదాగమనంబు
తలంప నొక్కచోఁ, బొనరినక్కయ్య మిప్పు
డొగిఁబోయఁగ వచ్చినయట్ల తోఁచె
కళాం ౪. ౧౯౪.

(పొసఁగు, అని శ. ర.)

గీ. అనుచు నుగ్రశ్రవనుఁ డింపు పొనర జెల్ల,
తపసి యొండ్లకు జెఱఁగింప
నీలా. ౧. ౧౧౮.

౨. పొందుకలిగియుండు, పొత్తుగానుండు.

క. అనవుడు సిద్ధులుఁ దమలోఁ, బొనరితు
రొండొరులతోఁడ భూభుజా లలుకక్...
భార ఆది. ౭. ౧౧౧.

౩. ఒప్పు, పొసఁగు.

మ. అనిన న్మెచ్చి వృకోదరుం డితఁడు కార్యం
బింత దెల్లంబుగాఁ, బొనరం బల్కెను
యంచుఁ దేరెఱుఁగుసొంపుం బొంద ...
భార. ఉద్యో. ౩. ౧౪౩.

ద్వి. మును లేనిరోఱక్రొవ ముందట నున్నఁ,
బొనర నిక్కల యయ్యెఁ బోకల యనుచు.
బస. ప్ర ౩. ౭౯. పా. ౨౩౩. పం.

వి. ౧. పొంచిక, పొంకము. (దూ. పొనరాక,
పొనరుపడు.) ౨. ఇంపు. (శ. ర.)

జ: పొనరారు, పొనరించు, పొనరుచు, పొనరు
వడు.

పొనరుచే(ర్చు) = ఒనరుచే. స. క్రి. (√పొనరు.) ౧. చేయు, కావించు.

క. తనపేర్మికి ననుగుణముగ, వనరుహలోచనుఁడు
పుంసవనసీమంతా,ద్యనుపమ కల్యాణంబులు,
పొనరిచి సమ్మోదవిభవపూర్ణత నొప్పెన్.
హరి. ఉ. ౩. ౧౭౧.

సీ. తనముదిమి తాను గాని జవ్వనము కుమా
రున కొసంగి వానిన్ జనపాలనఖేలనలోను
నిగాఁ, బొనరిచి యానుకృతి పసిఁ దపో
వనమునకున్. ఉ. రా. ౬. ౪౦౩.

చ. ...గచ్చుకొట్టమున క్రొంతచెలంగెడి పట్టునం
బొనర్చిన వితలంబు రోగము విశీర్ణదశస్థలి
యందు నందలోన్.
(మార్క. ౩. ౩౨౬.)

౨. ఉపయోగించు, వినియోగించు.

క. తనకొలఁది నుపాయంబులు, బొనరిచి ధన
వంతుఁడగుట భూపగుణము నిర్థుని నిజ
ప్రజయును గై,కొనదు వినోధులును సరకు
గొనరు కుమారా. (భార. శాం. ౩. ౧౮౩.)

౩. పొసఁగఁజేయు, పొందుపఱుచు.

క. పొనరిచి యాడెడుమాటలఁ,గొనఁ దలఁపక
దుర్వినీతకోటిధనంబుల్, దనకిక్కవట్టి
తప్పులఁ,గొని సుజనుల కీగి నృపతిగుణ
మంద్రుబుధుల్. (భార. శాం. ౨. ౧౭౬.)

పొనరువడు. అ. క్రి. (పొనరు + పడు.) పొందుపడు, అనుకూలించు. (శ. ర.)

పొనలు. అ. క్రి. దగదగమందు.

ద్వి. .. తద్బిలాంతర్వీథియందు, కనలుచుఁ బొన
లుచుఁ గనగనయగుచు ..వరలుభూగ్రాగ్నిఁ,
జూడగని .

పండితా. పర్వ. కైలా. పొ. ౧౩. పం

పొనిక. వి. తృణవిశేషము, ముంజగడ్డి. శ్రీ.

సీ. పొనిక యంచనఁ దగు ముంజము .

ఆం. భా. ౨. ౬౪.

చ. నక్క_తోఁకయున్, బొని కెద కీరి
తోఁటఁగియు ప్రబంధ. ౨౦౦.

పొను = పొన్ను¹. వి. బంగారము.

(చూ. పొనుఁగంటి.)

జ : పొనుగంటి

పొనుఁగంటి. వి (పొను + కన్ను.) కనక నయనుఁడు, హిరణ్యాక్షుఁడు.

క. తొలుతఁ బొనుఁగంటి పుట్టుట,వలనం జాఁప
వశె ముదుఁగు వసుధాస్థలిపై

దశా ౩. ౨౧౨

పొనుఁగు¹. వి. నిగులు, నిప్పుకాంతిని కప్పివేయు భస్మము, తేజోహీనత.

అ. పొగయు మిసుఁగులుబును బొనుఁగులేని
శిఖియు, బహులశిఖలునైనపగిది నవను .

భారం. శాం. ౫. ౯౪.

విణ. నిస్తేజము, దీనము.

గీ. వీతలజ్జుఁడై పలుచె పౌవికవిభుఁడు, పొనుఁగు
ప్రజ సేల యాండి దురిమిపైన, వసురా
త్ముని వినుకొని యనువు లిఘుడు, గొనఁగ
వలయు కేలెమ్ము నద్వినుతకౌరవ్య.

భార. ఆది. ౬. ౨౩౭.

జ : పొనుఁగుపడు, పొనుఁగుపటుచేయు, పొనుఁగు
వోవు, పొన్పుగు.

పొనుఁగు². వి. తృణవిశేషము. (శ. ర.,వ్రా.)

పొనుఁగు³. విణ. వామనుఁడు, పొట్టివాఁడు.

సీ. పొట్టి పొట్టి . . పొనుఁగు బుడుత ...
యనగను వామనాఖ్య దనరు.

ఆం. భా. ౨. ౧౨౩.

జ : పొనుఁగుచేయు.

పొనుఁగుచేఁదు. వి. (√పొనుఁగు².) వృక్ష విశేషము. (శ. ర.)

పొనుఁగుప(వ)డు = పొనుపడు, పొన్పడు, పొంవడు. అ. క్రి. (పొనుఁగు¹ + పడు.) ౧. నిస్తేజమగు, కాంతిహీనమగు, చల్లారు.

క. మును సంకటపడి మూఁకలు, కనుకని విచ్చు
టయుఁ బిదప గాండివి మెఱసెం, బొనుఁగు
వడి యుండి తగుగాఁ,ద్రువ మండుమునఁ
నలంబుపోల్కి_ మహీశా.

భార. ద్రో. ౩. ౨౧౩.

అ. జగములెల్ల దాఁటిచాన త్రివిక్రమము,చరణ
నఖరచంద్రచంద్రికలను, బొనుఁగుపడియె
సత్యమున బ్రహ్మతేజంబు, దివసకరునియుదుఁ
దివియవోలె. భాగ. ౮. ౬౨౮.

గీ. అమరపతినందనుఁడు పొద వడఁగి చనిన,
ననుగమాయయు నడిపోయినట్లుకాదె, యదరి
దరికొని మండుఁదీవ్రానలంబు, పుడుక శెద
గల్గ పైచిఁ బొనుఁగు వడదె.

నిర్వ. ౬. ౭౧౦.

చ. కటరుమావిద్రుమద్రుమవితానము లాప్పఁ
బరాధి కింక మ,త్కటచటులోర్మి ఫాస్త
ముల గిర్వమునన్ పెదలంగఁద్రోచినన్,
బటుతరభావ మేదిశ బహుభంగి విశీర్ణత
నొంది క్రింద న,చ్చటనచటన్ బొనుఁగుపడి
ప్రగ్గినబాదబకీలలో యనన్.

నృసిం. ౧. ౩౩.

౨. క్షీణించు.

క. విను మా వృత్తి జగంబులఁ, బొనుఁగుపడియెడు
నీవు భువనప్రాణదవృత్తిం, బనుపడితిఁగానఁ
దగు నీ,యనుభవపదవి నీకె జాటు నలవడ
తింక౯. భార. అర. ౫. ౧౫౨.

శ్లో. నష్టకీర్తిరపాంలోకే భవాక్ జాతో హతా
శనః. (సం. భార. అర. ౨౨౦. ౧౫.)

ఉ. .. అతం డస్తమించిన ధాత్రి యస్తమిత
సుభాగభస్తికము రాత్రియుంబోలె నగు
నకలక్షణంబులు నశాస్త్రయుంబులై పొనుఁగు
పడుం గావున నీతనిపాలికిం బోయి నీ
యడుగందలంచిన యఖిలధర్మంబులు నడిగి
తెప్పించుకొని ..(భార. శాంతి. ౨ ౧౫.)

సీ. ప్రభువు లాశ్రితపక్షపాతంబు విడిచిరి పుణ్య
వర్తనములు పొనుఁగుపడియె.
వరాహ. ౬ ౩౧.

౩. శూన్యమగు, పాడువడు.

క. పసులకు లేఁ జెద్దదియై, పసచెడి పొలమెల్లఁ
బొనుఁగుపడి యుండఁగఁ గో,పసతోఁతంబుగ
వసుదేవసుతుఁడు చింతింప .
హరి. పూ. ౭. ౭౯.

౪. వికలమగు, అస్వస్థమగు.

క. మనమను సరస్వతిఁ గనుఁగొని, జననీ నామనమ
శోకసంతాపముననఁ, బొనుఁగుపడి వివేకము
నటఁ, గొనఁగొంటయై చాల నూలుకొన దని
పలుక౯. ప్రబోధ. ౫. ౧౯.

౫. కష్టపడు, బాధపడు.

ఉ. ... ఈ తరంగంబుగ సంసారతరంగమాలి
కాకుంభకుఁ బొనుంగుపడి యనంగీకృత
విజ్ఞానజ్ఞానవిలాసులై ... సంయులం జేసిన
కతమ్ము లనదగు నలసులకు ...
పాండు. ౪. ౧౧౧.

గీ. పాఁతగాదంబు నలప్రమఃప్రహారణంబుఁ,
గలసి బాధించుగతి దుఃఖగతిని బొంది,
పొనుఁగుపడుచున్నవాచిత్త మనఘ నేఁడు,
కలఁచి వెతనొంపఁగాఁ జేయఁగఁదగ దుఱక.
కిరా. ౧. ౧౯౭.

పొనుఁగుప(వ)ఱుచు. స. క్రి. (√పొనుఁగుపడు.) ౧. నిస్తేజముచేయు, చల్లార్చు.

సీ. అబల నీవార్త విన్నప్పుడ విజదేహజనిత
వియోగాగ్ని బొనుఁగుపఱిచె.
భోజరా. ౩. ౨౮౧.

౨. క్రిందుపఱుచు, తక్కువచేయు

సీ. ఛత్రాయమాణశేషఫణామణిప్రభ దినవాథ
దీప్తులఁ బొనుఁగుపఱుచు.
వైజ. ౪. ౧౧౯.

పొనుఁగుపోవు. అ. క్రి. (పొనుఁగు + పోవు.) క్షీణించు, నశించు.

సీ. కృతవిచారుండగు వతనిచేతోవృత్తి యనఘ
వర్జితమునఁ బొనుఁగుపోవ.
వా. రా. ౩. ౩౨.

పొనుపడఁగు. అ. క్రి (పొనుపు + అడఁగు.) క్షీణించు.

చ. ... అన్యతేజముల్, పొనుపడఁగంగ కెంత
యును బొందుగ నిండి వెలుంగుచుక్కలో,
నినుఁ డుదయాచలంబుతుద కెక్కుటయంబులు
చూచి క్రొమ్మెక్కఁగ౯. (నరా. ౩. ౨౯.)

పొనుపడు = పొనుఁగుపడు. అ.క్రి.౧. నిస్తేజమగు, కాంతిహీనమగు.

క. క్షేత్రపుఁ జాడిఁ గలిగిన, పుత్రులు
గ్రహములనుబోలెఁ బొనుపడుదురు స్వ
క్షేత్రమున నారయుండవ, పుత్రుఁడు గ్రహ
రాజుబోలెఁ బొదమొప్పుటయు౯.
విజ్ఞా. ఆచా. ౧౩౧.

౨. ఓడు, తప్పారు.

సీ. అటుపొలఁ బోనుపడు నట్టిదిశ్శో యిటఁ ...
భార. ఉద్యో. ౩. ౧౧౪.

౩. బలహీనమగు, నిస్సత్త్వమగు.

ద్వి. అనఘాత్మ కారకాన్యం బైనవాఁడు, పోను
పడి యుండఁడాసే భువనంబు లెల్ల.
రం. రా. ఉ. ౪౧. పు. ౧౧. పం.

చ. .. కలికద్వయంబుచా, డ్చున బిఱితెంచి
మంటలు మిడుఁగుఱులుం జెదరంగఁ దాఁకి
నే, పోనుపడి భస్మమై పొలిసిపోయెఁ బరస్పర
తుల్యశక్తులన్. (భా. రా. యు. ౧౦౪౦.)

౪. ఉడుగు, నశించు.

క. మనమునకు సుఖము గోరెదు, జనులకు నర్థ
క్రియావిశారద భంగుల్, పోనుపడ విడిచి
భరములే, కనికృతి యూహించి మాఁక నురి
బెట్టంగిన్. భార. శాం ౪. ౪౩.

చ. అన విని దేవకీసుతుఁడు హాసవినిష్ఠురవక్త్రుఁ
డై నృగా, లుని దెసఁ జూచి నీమనసులో
రణవాంఛ నరేంద్ర యిప్పుడుం, బోనుపడ
దేని సాహసము పొంపిరిపోవఁగ నిల్చి
కైదువున్, విఘులయున్నటం జెనఁగు
విక్రమ మేర్పడ నేఁడు జూచెదన్.
హరి. ఉ. ౧. ౧౨౭.

౫. విఫలమగు, వ్యర్థమగు.

గీ. అసురవర్యులమాయల నగ్ని దేవు, కడక
పోనుపడఁ దొడఁగుట గని రయమున, దేవ
మంత్రి యేతెంచి ..
హరి. ఉ. ౧౦. ౧౫౯.

౬. ప్రచ్ఛన్నమగు, మఱుఁగుపడు.

ద్వి. అలమంతలలోన కఱిగి దుగ్ధములు, గ్రోలి
నత్తువఁ దనకుఁజకు శర్వునికిఁ, బోద
గానరాకుండఁ బోనుపడి యున్న, యుద
కొక్కవాఁడు శ్రీ ద్దక్కనమీఁద.
నవ. ౧. ౩౫. పు. ౧౭. పం.

పోనుపు = పొంపు¹. వి. ౧. పెంపు, అతిశ
యము.

ద్వి. భూరిగుణంబులఁ బోనుపొందుజాని, శ్రీ
రాముఁ బట్టాభిషిక్తుంజేసి.
రం. రా. అయో. ౭౫. పు. ౧౪. పం.

ద్వి. అను తెఱంగియును సేనహూహ చేఱక్క
బోనుపు దూరెడు పిట్టపోలిక నుండె.
ద్వి. ఱి. పా ౨. ౩౦. పు. ౨౦. పం.

౨. ఉద్ధతి, గర్వము.

చ. అనవుడు ధరణీరమణుఁ డార నిశాట
కడిందిబంటపై, పోనుపున నిల్చి యాగడపుఁ
బోకలఁ బోయెదు (రవిక. ౬. ౩౦.)

(పరాక్రమము, అని శ. ర)

జ: పోనుపడఁగు, పోనుపడు, పోనుఁబాటు.

పోనుఁబాటు. వి. (పోనుపు + పాటు.) అభి
వృద్ధి, పొందుపాటు, అనుకూల్యము.

క. ద్రోహాత్తుల వైరానల, మూహింపక రాఁజ
పెట్టి యుత్క్రోధితులై, స్నేహంబు విడువఁ
జనునె య,పోహంబుగనుండుఁగాక పోనుఁ
బాటగునే. కేయూర. ౩. ౬.

పొన్న¹ = పొన¹. వి. (సం. పున్నాగః.
ప్రా. పొన్నన్. త. పున్నై.) పున్నాగము. శ్రీ.

సీ. కన్నె గేదఁగికన్నఁ బొన్నచాయనె యున్న
సన్నజాజాలచెన్న వన్నెమీఱె.
దశా. ౩. ౮.

సీ. పాదప సురపొన్న పారిజాతము పొన్న వెల్లి
పూలఁగుబిల్లు జెమిలియడుగు.
హంస. ౪. ౧౧.

పొన్న² = పొన². విణ. అల్ల, ఆ.

ఉ. అమ్మ పరాకు పోఁకమను పల్లవ తల్లని
పల్లికాగ్రకం,బు విప్పెద కప్పురంపుఁబడి

౯౬౫ పొదవ లివ్వి రసాలసాలత్రుం,గప్పు నిత్రువ్వ
జేవియలతాలవ పొన్నల ...

రా. వి. ౩. ౭౩.

గీ. జంటముత్యాలిచ్చెక్కడా లంటుచేత, పలిక
యా నతికమ్ములందు ఒలికోలఁకటు, గలిగి
చెంచులకెల్లను నిలుకడయిన పొన్న వలిమల
చెంత మాటూమి సామి.

ప్రబంధ. ౧౫౫

సీ. పొన్నయా నిబ్బ డింత పొన్నమానిని కిమ్ము
పొన్నయా నినఁబోటి కిన్నెలంత

రా వి. ౩. ౧౦౭.

పొన్నంకెవన్నియ. వి. (√పొన్న¹.) బంగరు
రకాలు.

గీ. బిగువు పదిలంబు మాంచి గంభీరవృత్తి,
ద్రొక్కి పొన్నంకెవన్నియు ద్రొక్కనిక్కి,
సరవి కైరని సెక్కి యుత్సాహలీల,
విక్కటిల్లఁగఁ ద్రొక్కించి యెక్కవగిన.

ప్రబంధ. ౧౭౦.

పొన్నంగి. వి. పక్షి విశేషము.

సీ. కొక్కెర పూరేడు గొఱవంక లావుక
పొన్నంగి కోవెల కన్నెకాడి.

యయా. ౨. ౨౪.

సీ. పొడిపిట్ట యుల్లంకి పొన్నంగి తీతువ గున్నంగి
కొంక్రెంతకొక్కిరాయి. (ప్రబంధ. ౨౩౪.)

సీ. గిజిగాఁడు పూరేడు కెర్లంబు పొన్నంగి
కొన్నడాయి పరికి కౌకవ రివ్వ . చల్లపిట్ట
గీ. యనఁగ నిట్లని పక్షిభేదాఖ్య లలరు.

ఆం. భా. ౨. ౯౦.

పొన్నగంటి. వి. ఒకజాతికూరాకు, మత్స్యాక్షి. శ్రీ.

శ్రీ. ... మత్స్యాక్షి పరగుచుండుఁ, బొన్నగంటి
యనంగను ... ఆం. భా. ౨. ౨౬.

పొన్నట్టు. వి. చట్టువము, దారుహస్తము, ఒకవిధ
మగు తెడ్డు.

సీ. చట్టువ పొన్నట్టు చట్టువం బనఁగను దారు
హస్తాభిధ తనరుచుండు.

ఆం. భా. ౨. ౨౪౪.

సీ. పొన్నట్టుఁ దట్టెఁ దేఁ బూని యన్నము
వంచె పలకెల లకవిరుల్ పంచె ననఁగ.

బహు. ౪. ౧౯.

పొన్నరి = పొన్నారి. విశే. (పొన్న¹ + అరి.)
మనోజ్ఞమైనది, సుందరము.

రగడ పొన్నరిగో సఖి పొన్న విరులగమి

ఇందు. ౩. ౩౫.

పొన్న(శ్రీ)రాజనాలు. సం. బ ఒకజాతి వరి
ధాన్యము.

సీ. పొన్న శ్రీ రాజనా లుప్పుఁగురాజనము లు
ముద్దుప్రా లారజ్లు మత్తుసరులు.

హంస. ౪. ౧౨౭.

వ. . వంగాకులుడములు ప్రయాగలు పసపు
గిన్నెర్లు గుత్తిబలుంగుత్తులు రావిళ్లూ రాజనాలు
పొన్న(శ్రీ)రాజనాలు నివ్వరులు ...

ప్రబంధ. ౧౧౨

పొన్నాడ. వి. ఒకజాతి చిఱుతపులి.

(శ. ర., బ్రా.

పొన్నారి = పొన్నరి. విశే. మనోజ్ఞమైనది
సుందరమైనది.

గీ. డాలుపగడాల బరణిఁ బ్రోయాలలాలు
పరిగుగతిఁ గావిచాలిఁ బల్బంతి యొసఁగఁ
బొసఁగియున్నట్టి పొన్నారిఁ బొగడఁదరమె
వలుదమైనను శేషోక్తి చిలుకకైన.

ప్రబంధ. ౨౯౦

పొన్న¹ = పొన్న. వి. (క., త. పొన
కనకము, బంగారము.

ద్వి. గోఁచి గట్టినవాఁడెగోళఁ దిరుఁగుల, నాఁది గడించినయవాలసరంబు, కసి కెందపుత్తొవులగతి రానివోసి, పానఁగునీవాతని పొన్నుకన్ను త్తివి. (ద్వి. పారిజా. ౬. ౨౯౦. పం.)

చూ : పొంగట్టుఁ పొంగడియము, పొంజాతిమెుఙ్గ, పొఁదళుకుబొమ్మ, పొంబట్టుచేల, పొంకెఱ్ఱు, పొన్నంకి వన్నియ, పొన్నరి, పొన్మొలనూలి ఘంట, పొ్రేకు, పొమ్మెట్టు, పొమ్మెడ.

పొన్ను². వి. (త పూణ్.) రోకలి మున్నగువాని కొన నమర్చెడులోహవలయము, శంబము.

గీ. వలలుఁ బొన్ననఁగాను శంబకసమాఖ్య.
ఆం. భా. ౨. ౨౩౯.

పొన్నూరు. వి. దే. (పొరుగు + ఊరు.) పొరుగూరు, గ్రామాంతరము.

సీ. ఉండిగ ల్నిందఁ బొన్నూళ్ల కేఁగడుచేరుల
కలంకభర్త్రికిఁ గానుకలువైవ.
కుశ. ౩. ౮౮౨.

ద్వి. ఉపిదయుఁ దానుఁ బొన్నూరి కేఁగుచును.
బస. పు. ౩. ౪౦. పొ. ౮౦౨. పం.

పొన్న(నుప)డు=పొనుఁగుపడు. ౧. క్షీణించు, తగ్గు.

చ. నవరుపాబంధుమండలము వాడిమి పొన్పడఁ
గొల్చెఁ బ్రొద్దు కే,డు .
భా. రా. సుం. ౩౭.

౨. నిస్సత్త్వమగు, నిస్తేజమగు.

చ. అనిమిషనాథునిం గలిచి యగ్ని పొనుంపడఁ
జేసి కాలు న్యయ్యనికొనుఁ ద్రోచి రాక్షసు
భయంపడఁజేసి వరాధినాథుకోవన మిగి
ంచి ... పద్మ. ౪. ౩౯.

పొన్మొలనూలిఘంట. వి. (పొన్ను + మొల నూలిఘంట.) బంగరుమొలగంట.

ఉ. ... మారుస్వామినాక్, దోరక రూఢిఁగాంచి
విరచొంతిన పొన్మొలనూలిఘంట మూర్తిఁ
దన కొంటియై వటుకటీతటి నీటుగ ని
వృధూటికిన్. ఉ. పారిజా. ౩. ౬౦.

పొ్రేకు. వి. (పొన్ను + రేకు.) బంగారురేకు.

గీ. నీలమణిపొంత నుదిరి పొ్రేకుపోలె, నర్జునుని
చెంగట సుభద్ర యలరె నపుడు.
విజ. వి. ౩. ౧౧౫.

పొప్పళి. వి. (క. పొప్పళి, పప్పళి.) స్త్రీలు ధరించు గళ్లగళ్ల సన్నని వస్త్రవిశేషము.

సీ. చిలుతపొప్పళి కోసి సరిగంచుపసరుపొప్పళి
కుచ్చెల చెలంగు వలువ గట్టి.
కుశ. ౧. ౧౮౫.

పొమ్మెట్టు. వి. (పొన్ను¹ + మెట్టు.) బంగారు మెట్టు, కనకసోపానము.

ఉ. ఇక్టైదుకేఁగి యారఘుమహీవరుఁ డామునిఁ
దోడితెచ్చి పొ, మ్మెట్టు మెఱుంగురంగుమను
మెండకడన్ మృదుదర్భపీఠిపైఁ బెట్టినమంచి...
ఇందు. ౧. ౧౨౨.

పొమ్మెడ. వి. (పొన్ను¹ + మెడ.) బంగారుమెడ.

గీ. రుక్మిణీముఖ్యసతులలో రూఢికెక్కఁ దళుకు
పొమ్మెడలోన నుదంతి మనిచి, ప్రకృతి
సంబంధియగు పరబ్రహ్మ మగుట, జాల
పైమెఱుఁగ దయి పరఁగి కారి.
సుదంశా. ౮. ౧౧౩.

పొయి = ప్రొయ్యి. వి. వంటముఖ్యమునకై యగ్నిని ప్రజ్వలింపచేయుటకు ఉపయోగించుటకై ఇటికలు మొ॥ వానితో నిర్మించిన సాధన విశేషము; అంతిక, అధిశ్రయణి.

సీ. అప్రొద్దు పొయి రాఁజనట్టి నిర్పెదయు
భోగించుసైశ్వర్యము గనిఘడియు.
పాండు. ౧. ౧౦౧.

సీ... పొయి ప్రొయ్యి నా నధిశ్రయణి వెలయు.
ఆం. భా. ౨. ౨౮౧.

చూ : పొక్కలి.

పొయిగారము. వి. కరువు, బాధ.

క. జారపతికరపతముక్కన్నల, దారఁగ నీతభృష్కరేఖ
కాంతారయుతమై, మారఁ దమ్ముతాలకురుచిఁ
బొయ్యిగారంబునఁ బోసి సదభ్రగతిఁబో రరి
గన్. కు. సం. ౮. ౧౭౯.

వ.... కాకొల్లక ౫౩ ప్రోలమధూమ ౫౩
పొయిగారముపనికెందామరకన్నెడ ౫౩...
ద. శా. ౪. ఉ. ౪౪.

పొయిదల. వి. (క. పొయ్‌ద్దలె.) కన్నగోనకుఁ దగిల్చి దొంగలు కన్నములోనుండి లోపలికిఁ జొప్పుక్రుతిమతిగన్ను, మాతుకల, చోరసాధనవిశేషము.

చ. పొయిదల నీలిదిం డొలికి బూడిద ముంతుల
బంతి ..ఆదిగఁ గల్గిన సాధనంబుల,న్నియు
సమకూరఁజేసికొని సేర్పునఁ జేఁగిరి మ్రుచ్చు
ప్రొద్దునన్. దశకు. ౫. ౪౭.

పొయ్యి = పొయి, ప్రొయి, ప్రొయ్యి. వి. వంటమున్నగువాని కుపయోగించుటకై యిటికె మొదలగువానిచే నిర్మించు సాధనవిశేషము; అంతిక, అధిశ్రయణి. (శ. ర.-ఇది గడ్డపొయ్యి, గాఁడిపొయ్యి, గుంటపొయ్యి అని త్రివిధము.)

పొర = పర. వి. (క. పొరె.) ౧. అరఁటి, తమ్మలపాకు, ఉల్లిగడ్డ మున్నగువాని పైనఁడు ఆవరణవిశేషము.

ఉదా: ఉల్లిపొర, ఇఱుకపొర, కెంపుపొర, అభ్రకపుపొర. మొ.

క. అరఁటియుఁ బత్త్రంబులచేఁ, బొరలైన
ట్లంతరములఁ బొందుచుఁ బ్రహ్మ,స్ఫురణ
వివృత్తముఁ బరపును, బొరలువైన విశ్వ
మగుఁ బ్రబోధనిధానా.
వా. రా. ౫. ౧౦౭.

చ. కరమువివి కాశి తెలిపొరదచేఁ దడి
రొమ్ము తిరొత్తి పై,పొరసడియా నెరయుం బిగిచి
పొంకముగాఁ గొనగోరఁ ద్రుంచి తేనుల
బొట్రులఁ దీసి తెరయున్ప్రముఖ మున్నకుఁ
గట్టి చుట్టి యు,య్యాలగడ తొక్కి. యా
మను పిల్చిన నంది విడెంబు సేయుచున్.
సారంగ. ౩. ౧౩౯.

చ. వికదవతాదభ్రుంబొరలకప్పినచే నొకమై
నభోమణిన్, లకుమటత్వ మొందుట మనం
బున శారది . అము. ౪. ౧౫౯.

ఈ యర్థమున నీపదము శకటరేఫయుక్తముగా పి. ఎం. లో గానవచ్చుచున్నది.

క. మెఱుఁగుల కచిరత కతిం, గఱయును
మణికనకములతోఁ గారిన్యము లేఁ,బొఱయుం
గాఢము దక్కఁగ, మెఱుఁ గొల్లను వచ్చి
గిరిజమోనన నిర్చెన్. (కు. సం. ౩. ౩౧౮.)

౨. (గుడ్డలనో చెయ్యెయుగా చేర్పబడిన) సంధి మున్నగువానియందలి భాగము; అర.

సీ. ఒరపుగాఁ బొలుపొందు మరగవల్లిదళంబు
పూగపూరితమైన పొరలతిత్తి.
శుక. ౩. ౧౪౦.

౩. మడపు, మడత.

సీ. మొలదట్టిపొరలవంకలు పొంకముగఁ జెక్కి
పిరిమట్టి చేలముల్ బిగియఁగట్టి.
దశా. ౨. ౧౮౩.

సీ. తనమధ్య లనుమాటఁ దప్పింపఁ గాఁ బోలుఁ
బొరలైన వడుములు పొదలఁజొచ్చె.
వెం. రా. బాల. ౪౩.

౪. నేత్రపటలము, దృష్టి కవరోధకముగాఁ గంటిలో బయలుదేఱు ఆవరణవిశేషము.

సీ. బొమలు కన్నులమీఁదఁ బొడిమి వ్రాలక
మున్న, పొర నేత్రముల కడ్డపాఱక మున్న.
కాశీ. ౩. ౮౪.

సీ. కనుఁగవఁ బొరలు గప్పినా లేదా మూత
మఁక్పాశ వడిత కప్పెడును వ్రాలు.
హరి. ౨. ౧౩౯.

సీ. పఠ పొర యనఁగను బటులంబు విలసిల్లు...
ఆం. భా. ౨. ౧౪౪.

౫. (తలుపు మొదలి వాని) ఛందు.

సీ. తలుపుపొరం బెండుబులుచాలు జడ జాతి
పదుపుద్వృతం బని పట్టుపట్టి.
రా. వి. ౩. ౧౩.

౬. (పువ్వు) రేకు.

వ. .. కేసరంబులు పొదరిపోవ మకరందంబు
చిందఁ బొరలు విఱుగం బుట్పొడి సదలం
గపోలభిత్తిభాగంబుల మెత్తి ..
పార. ౬. ౧౬.

సీ. పొరపొర విండఁ గప్పగ ముప్పతిల్లెడువిరి
సరుల్ కొప్పులఁ గరము. చెలివి.
యయా. ౫. ౧౦౦.

క....లే,మవ్వంపుఁబొరల మామిడి,బ్రొవ్విరులం
దొక్కటకుసుమకోమలి కోసెన్.
కు. సం. ౯. ౩౧౨.

౭. సర్పకంచుకము, పాఁపకుబుసము.

౮. కపటము, మాయ.

సీ. పొర లాని మేకాలుపులఁ జెట్టు మని పెఱు
కొలుపుచు రెండుకాల్కలు దనర్ప

గీ. తులువవిసదారిరాకూటువలకు నెందుఁ,
దలఁప నొక్కించుకయు మంచితనము గలదె.
అచ్చ. రా. బాల. ౧౦౬.

(పై రెండర్థములకు నిదే యుదాహరణము.)

౯. ప్రమాదము, తప్పు. (చూ. పొరపడు, పొరపాటు, పొరతెరువు, పొరపోవు. మొ.)

౧౦. అపాయము, అపద.

గీ. అకనిమూర్ఖుఁడైన శూలవిద్ధాంగుఁడైనఁ, బదక
డొంకచోటఁ బొర దప్పి బ్రతుకుఁగాని,
విప్రశాపాగ్ని తోడరిన విశ్రుతిఁబొంద,కుండ
బ్రతుకు జంతువులు లే పృథ్విమీదఁ.
శా. పంచ. ౩. ౩౨౮.

జ: పొరకటి, పొరతెరువు, పొరపడు, పొరపాటు, పొరపాతు, పొరపొచ్చెమాడు, పొరపొచ్చెగు, పొరపొచ్చెము, పొరపోవు, పొరమాలు.

పొరఁటు = పొనఁటు. స. క్రి. ౧. (కావ్యాదులు) పొగచు, తిరుగఁబోయు, కాలించు.

మ. గురుగుం జెంచలిఁ దుమ్మి లేఁజిగిరపాకం
బింద్రతిజీపల్లవో,త్కరముం గూడఁ బొరంటి
నూనియలతోఁ గట్టావికట్టారికో,గిరము
ల్మెక్కి ఆము. ౪. ౧౩౪.

సీ. . కాలింపు తిరుగఁబోఁత పొగు వనంగ,
సంస్కారమున నాఖ్య జనును దాలింపునైచి
పది పొరఁటినది పొఁటిన దన, నలుగు
సంస్కృతవాచకంబులుగాను ...
ఆం. భా. ౨. ౨౫౨.

౨. కేచు.

వ. కాఁగిన పెడఁదిమంగిలములఁ బొరఁటినఁ
బెల్లునఁ బెరపెర ప్రేలువారి .
దశకు. ౩. ౧౬.

క. భవమయకరపురదాహ,శ్రవణంబున మంట
వచ్చి బ్రహ్మాండఘటం, బవియించిన పెంచుక
నీ,భువనముతో మడుకఁబెట్టి పొరఁటెడఁ
గపులన్. రామా. ౭. ౬౭.

(శ. ర. పా. 'పొరంపెద ' ముద్రి. పా.)

పొరక = పరక. వి. ౧ గడ్డిపోఁచ.

సీ. పొరకలు మెయినిండఁ బూరించుకొని పచ్చ,
చెట్టుచందంబునఁ జెలిచేరి.
భా. రా. అర. ౨. ౫౧.

వ. . . గంతులిడుగబ్బిపొబ్బులుల నలఁగుడుల
దొడ్డజనంబులు మంత్రించి పొరక విడిచిన
నీరు మేఁ బుడిగి గిరులు గ్రక్కదలకాపోవు
చున్ ... మను. ౪. ౩౫.

౨. కొనపుముక, చీఁపురుపుల్ల. (శ. ర.)

౩. చీఁపురుకట్ట, సమ్మార్జని.

గీ. పొరక చీఁపురుకట్ట చీఁపు రని పల్కఁ,
దగును సమ్మార్జనికిని ...

ఆం. భా. ౨. ౨౨.

జ : పొరకచేప, పొరకసుడి.

పొరకచేప. వి. (√పొరక.) మత్స్యవిశేషము. (శ. ర)

పొరకటి. వి. (√పొర.) వాకిటిచేరువగోడ, ద్వారప్రాంత కుడ్యము.

సీ. పొరకటి యుసుపు నాఁ బొసఁగు ద్వార
ప్రాంతకుడ్యము (ఆం. భా. ౨. ౧౩)

పొరకసుడి. వి. (√పొరక.) ఎద్దులు లోనగువారి మీఁది యొకవిధమైన తప్పుసుడి. (శ. ర.)

పొరచి. వి. చేబదులుగా నడిగి తెచ్చుకొన్న ధనాదికము.

గీ. . పొరచి యన యాచితక మొప్పఁ బొరచి
యనఁగఁ, దద్విశేషంబు దినము ధాత్రి
వంద్య (ఆం. భా. ౨. ౨౨౮.)

పొరట. వి. (సం. పృష్ఠమ్.) పుస్తకపత్రపార్శ్వము, గ్రంథములోని పత్రముయొక్క పెడ. (శ. ర.)

పొరతెరువు(ర్వు). వి. (పొర + తెరువు.) అపమార్గము, కానిత్రోవ, తప్పుదారి, ప్రక్కదారి.

వ. ... ఎదురుమాటలు గాకుండనుండి చెదరి
పొరదెరువులం బడకుండ నరములపండు
పంపులకు దమతమకట్టిన కోటుకత్తుల
క్రొంగొండ ఖండితంబులకు మందగల కంప
మంచలు ద్రోచి . (మనుచ. ౪. ౩౫.)

ఉ. చీమచిటుక్కుమన్న పెరఁబెంపడి చిత్తము
తోఁచ జారతో, సేమిసుఖంబుగాంచు విటుఁ
డేటికి యీగ్రము వచ్చిపొర మిం,కె
మకీరుమిళనం పొరతెర్వులఁబోవుట కా
దటంచు నో,కామిని నేఁడు నాకువిగా
వినిపింపు నిలింపభర్తకున్.

దశా. ౪. ౧. ౧౦౩.

ఇక్లీ : పొరత్రోవ.

ద్వి. చెలులార మనము చేసినచల్వలెల్లఁ, గలిత
తాపము దీర్పఁగాఁజాలవయ్యెఁ, జెంబకనిలుపు
పూజ సేయక మనము, పొరత్రోవఁబోయినఁ
బోవునే తాఁక. (రఘురా. ౨౩. పా.)

పొరపడు. అ. క్రి. (√పొర.) ప్రమాదపడు. (శ. ర.)

వ్యవ వాఁడు పద్యమున కర్థముఁ జెప్పుటలో
పొరపడినాఁడు.

పొరపాటు. వి. (పొరపడు.) పొరపడుట, ప్రమాదము. (శ. ర.)

వ్యవ. ఈగ్రంథములోఁ గొన్ని పొరపాట్లున్నవి.

పొరపాఱు = పొరమాఱు. అ.క్రి. (√పొర.) తప్పుదారిని పోవు, అన్నజలాదులు అన్నకోశము లోనికిఁ బోక శ్వాసనాళములోఁ బ్రవేశించు.

వ్యవ : వానికి అన్నము పొరపాఱినది. ఎవరో
అతనిని దలఁచుకొనుచున్నారు కాఁబోలును.

పొరపిడి. వి. (పొరపు¹ + ఇడి) భేదము.

క. కరణ మధికారి యయినన్, ధర కొక్కఁడు
వ్రాయువా రతనికారైనన్, పొరపిడి పుట్టును
ధరణీశ్వరునకుఁ దదితరుల నిలుపవలెఁ బని
మీఁదన్. వేం. పంచ. ౧. ౩౫౨.

పొరపు¹. స. క్రి. (√పొరయు.) అద్దు, కలుపు, మిళితముచేయు.

ఉ. [illegible]ంచబారె[illegible]ధణి రయంగా నెత్త, భావ
మక్కు యుసురు [illegible] నీకఁ, దొలఁగఁ జెట్ట
కొన కిల కింకిణుంబుతోఁ, గొమ్మ వరఁటి
పండ్లు గూర్చి మఱఁది.

వైష. ౬. ౧౩౯.

వి. ౧. భేదము, భిన్నత్వము.

సీ. పడి జెలఁ దిరిగి క్రొంగ్గడు మదావళములుఁ
దోన రూపఱి హయకిశోరములును, బల్యాణ
ములఁ గ్రిందఁ బడిన రాహుత్తులుఁ గూలి
విజ్జనఁ దన్నుకొనెడు హరులుఁ, బొరవు
దట్టిన రథంబుల సమీపంబునఁ జచ్చిన
రథి రథ్యసారథులును, బొలిసిన వీరయో
ధులుఁ జెంత దుమురైన చక్రాది ధనురాది
సాధనములుఁ, జంపులైన మైరుంపులుఁ
ఛిద్రపరైన, వీసరంబులు నలిగిన చిందము
లును, ద్రుంపులైన చామరములుఁ దునుక
లైన, తొడవులును గల్గి సమర మత్యుగ్ర
మయ్యె.

వై. భా. ౫. ౧౯౨.

౨. వైరము, పొరపొచ్చము.

వ్యుత. అన్నదమ్ములకు పొరపులు కలిగినవి.

విణ. భిన్నము, విరుద్ధము, విపరీతము.

చ. పరగ సువర్ణ బంధ మృదు భావము గల్గియుఁ
దోను జాడఁగాఁ, బొరవగు చిత్రరూప
మును బోలె నసత్కవి కావ్య మిమ్మహిం,
బరగు సువర్ణ బంధ మృదు భావవిశేషము
తోన చెల్వుటన్, సరిఁయగు రత్న పుత్రి
కయు సత్కవి కావ్యము నొక్క రూపమై.

కు. సం. ౧. ౩౮.

ము పరపర్యం బరి భోగ జాంధ మదముం
జాలర్య్యి నిద్రారతుల్, పొరపర్య్యం బలు
తాల్మి నింత దగవుం గ్రోధర్య్యి నా జాత
ముల్, నెరపర్య్యిస్ మదజాతలంబు పరు-
సల్ నీరర్య్యి నా శేపముల్, పొరపర్యల్
దమవల్లి జాణ మతుల్ సోలింతుల్
దూలింటస్

ఉ. హ. ౫. ౧౦౦.

పొరపొచ్చెము. వి. ౧ (పొర + పొచ్చెము) కప
టము, దోషము, అవమానము. ౨. (పొరవు +
ఒచ్చెము) భేదము, వైరుధ్యము, కలహము.

పొరపొచ్చము. వి. ౧ (పొర + పొచ్చము)

చూ. పొరపొచ్చెము^{1}. ౨.(పొరవు + ఒచ్చము)

చూ. పొరపొచ్చెము^{2}.

చ. వెదరుచు నంతరంగమున భీతిఁ గండ
వడంబు మట్టి ప్రక్కదు పొరపొచ్చముల్
నెంపుగేనముఁ జెయ్యుల కోలినెత్తుశెట్టదు
పది నూవియుం గరువటీల్లెదు నీ మది నింత
దల్లడం,బొదవుడి దేమి కారణమొ యుగ్మలి
నా కెఱిఁగింపు మేర్పడన్.

కు. సం. ౪. ౫౯.

క. (వీరబాహుఁడు) తనచేతి మాంస భారం,
బును మదిరా పూర్ణ కలశమును జతనముగం,
గొని రమ్మని యుదలించుచుఁ, గనుగొని ధరణీ
కళత్రు కరమున నిచ్చెన్. వ. ఇచ్చినం
బుచ్చుకొని పొరపొచ్చంబు లేని మచ్చికం
దరణి కులపుంగవుం డంత రంగంబున

కొంకింత హేయతం బొందక లజ్జింపక
తాని పజ్జన తదీయ పూర్వకింకరులం గూడి
చనిచని యుండట ...

హరిశ్చ. ౫. ౪.

క. ఇచ్చినఁ గని యిరువురుఁ బార, పొచ్చెము
లేక పుడు సవతి పొలఁతి సుమిత్రకున్, మచ్చికఁ
బిలిచి కృపామతి, నిచ్చిరి చెఱొ సగము
దమకు నిడినందులలోన్.

రామా. ౩. ౪౯.

ద్వి. "పని విని రొద నింకఁ బారావతంబు,
గొమ్ముచునే" నవిన రాకొమరు వీక్షించి,
"పోరొదు గాక యీ పారపొచ్చె మేల,
నారొద" యనుచు నన్నరనాథ సుతుని...

నవనాథ. ౧. ౪౫. పుట.

ఉ. మొల్ల సుగంధి నా మనసు మోహము నాఱడి
పెట్టి నీవు న, న్నొల్లక పీడనాడెద వరూ
తగవా సుగవారి చిత్తముల్, వుల్లసిలంగఁ
జేయఁ బారపొచ్చెము లాడఁగ నాఁడు
వారికే, చెల్లును చెల్లఁ బో ప్రతము చెడ్డ సుఖం
బును దక్కదయ్యెఁ గా.

వి. పు. ౨. ౨౩౪.

విణ. కుత్సిత కల్మషములు గలది.

క. హరి యొకఁడు నీ కొకండవుఁ, బరమాప్తులు
గలిమి నరుఁడు భారతుఁ బనికిన్, తొండలు
కఁడు నీ కూరిమి, పారపొచ్చెము గాక
యుండదే తోచఁగ మరయన్.

భార. ద్రో. ౩. ౨౭౫.

క. తరుణీ నిను గాంచిన, పారపొచ్చపు మదిలోఁ
బోరఁ బొరిగొనకున్నను, ఖరనాథు శిక్షి
పెంపొందు, ఖరనాథుని గాక నాకు గర్వా
ర్హ్యమకున్.

రామా. ౫. ౧౪౨.

పారపోవు. అ. క్రి. (పార + పోవు.)

౧. నీరు ప్రాగునపుడు ప్రాగడు నీరు ప్రమాద
మున తప్పు దారిని పోవు. ౨. ప్రమాదవశమున
తప్పుగా నడచు

పారయించు. √పారయు. స. క్రి. పొందించు.

చ. అనుటయు నెక్కటుల్లును నాత్రితరక్షణ
శీలు నిను గ్రీడునఁ బారయింతువే యిది
కడుం దెఱుగుందన మేమతి మా, నిన మది
తోడ నమ్మమిన పెట్టిన యయ్యెరిఁ, ద్రౌప
దయ్యెదన్, మనమున నెగ్గగాఁ గొనక
మాలినిఁ గాంచిన యష్ట క్రొంచెదన్.

భార. శాంతి. ౩. ౨౧౩.

ఉ. అప్పుడు రంభ చాల భయమందుచు
నిమ్మని యుగ్రరూపము, దప్పక చూడ
మేను గరు వాల్చుచు నున్నది యింద్రు
కార్యమే, చొప్పడ నాను తో యతని
చూడఁగ నేరక యయ్యెఁ గొంటి నే, నిప్పని
కించు బుద్ధిఁ బారయించె దృగంచల
చంచలత్వమున్.

కళా. ౩. ౧౩.

చ. పసిఁడి మెఱుంగు టెక్కలిరు పక్కలయ
లర్క సురటుల్ వలెన్ సముల్లసదనమాని

లాంతరములఁ బొరయించుచు నేదదేర్ప
రా, త్రసుల జయింప నేఁగునెడ శార్ఙ్గికి
వాహనమై ధరించి సాం, పొసఁగెడు పుల్గు
రాయఁడు జయోన్నతు లిచ్చు నృసింహ
శౌరికిన్.

రామా. ౧ ౫.

పొరయు. స. క్రి. ౧. పొందు, అనుభవించు, చేరు.

సీ. పాండు కుమారులు వేదంబులును ధను
ర్వేదాది విద్యలు గఱచుచుఁ గడలేని
రొఱుకఁ దనరు, చున్నఁ దద్విపుల గుణో
న్నతి సైఁపక దుర్యోధనుండు దుష్కార్య
మెత్తి, దుర్ణయమున శకుని కర్ణ దుశ్శాస
నుల్, గఱపఁ బాండవులకు నఱుకు చేయఁ,
గడఁగెఁ బాండవులును గడు ధార్మికులు
గాన, పొరయరైరి వారి దురిత విధుల.

భార. ఆది. ౩ ౧౨

ఎత్తుగీ...విర్జితారి వర్గు, లై తెలుంగు వారి దైవంబ
రక్షించు, దురిత విధుల నెపుడు పొరయ
కుండ.

భార. ఆది. ౪. ౧౮.

క. ధరణీ సురులకు నెప్పుడుఁ గరము ప్రియము
సేయు మయ్యా కౌరవ వంశో,త్తర విప్రులు
సంతుష్టిం, బొరసినఁ జేకుఱు నశేష పుణ్య
ఫలంబుల్.

భార. అర. ౮. ౩౧౭.

సీ. అరుణాంఘ్రి తల దీప్తి నవని తలం బెల్లఁ
బద్మరాగస్థల భాతి నొనర, వదనేందు కాంతి
దిగ్వదన కైరవముల కాల చంద్రాతప లీల
నొనయ, నధరారుణద్యుతి నారణ్య తరులతా
సమితి పల్లవిత విభ్రమముఁ బడయఁ, దను
లత సుడిగము నెత్తావి గైకొని సమీరుఁడు
గంధవహుండను రూఢిఁ దనర, వఱలు
నయన రుచుల వన మయూరములు విద్యు
ల్లతావలోకనోత్సవంబుఁ బొరయ, నరుగు
దెంచెఁ దరువనస్థలి సువి, రాజితముగ శైల
రాజ తనయ

కు. సం ౭. ౩౩.

ఆ. నన్నుఁ బాంశుకేలి నున్న నర్మిలి నెత్తి, మేని
ధూళి దనదు మేనువొరయఁ, బ్రీతిఁ గౌఁగి
లించి మా తండ్రి గుణము లగ్గించి కన్న
నీరు నించు నతఁడు.

భార. భీష్మ. ౩. ౩౦౭.

సీ వాంసతూలిక పాన్పునందుఁ బండెడు మేను
కరినంపు సెలతోఁ గదిసె నేఁడు, గొడుగుల
నీడపై నడరఁ జెన్నగు మోము వారిఁ బర్వ
పెందూళిఁ బ్రుంగ నేఁడు, లలనలు లీలమైఁ
గొలువ నుండెడు భోగి కఱుటిలలో నున్న
వాఁడు నేఁడు, నానాజనములకు నాథుఁడై
కొఖిల్లు దొరి యనాధత్వంబుఁ బొరసె
నేఁడు ...

భార. ద్రోణ. ౨. ౨౩౯.

తరల. అరుల నెల్లను గెల్చి మేదిని యంతయున్
దుని కేవయున్, సిరియుఁ జెంపును గీర్తి
యున్ విలసిల్లఁగా మనుచుండియున్,

బుధజనసింహాలు పాండు భూవర పుత్త్రి
అక్కట పాదముం, బారయ పేర్తురె నిన్నుఁ
గోల్పడిపోయి పుష్కర లోచనా.

భార. స్త్రీ. ౨ ౪౯.

చ. అరులను మిత్రులం దెలియ నారయు
టెంతయు మాత్మకృత్య మ,య్యరతతి
దుర్లభం బరులు వీరన నుండియు మిత్రభా
వముం, బారయుటయుఁ సుహృజ్జనుల
పోలికఁ గల్గియు శత్రుతా గుణ,స్ఫురణ
మొక్కప్డు మాపుటయుఁ జాతుము గాద
ధరిత్రి గాల్గడన్.

భార. శాంతి ౩. ౨౨౪.

చ. దురితము చేసి తాపమునఁ దూలిన నింకిటు
చేయ నన్మతిం, బారసిన ధర్మసంచరణ
బుద్ధియు మేలని యూఁతినం గ్రియా,పరుఁ
డయి మేలు సేసినఁ బాదము పాదముగాఁ
గ్రమంబునన్, విరియు సమస్తముం దదఘ
విష్ట కళంకము నిర్భయంబుగన్.

భార. శాంతి. ౩. ౩౬౩.

చ. వరవర వాసవుం డడిగినన్ గురుఁ డిట్లని
చెప్పె బుద్ధితోఁ, బారయని పాతకంబులు
సబుద్ధిక పుణ్యములన్ వశించు నం,బర
మునఁ బట్టినట్టి మలపంకము గారములోన
వర్ధఁగా, విరిసినయట్లు నమ్ము మిది వేదము
చెప్పిన చేసఁ జెప్పితిన్.

భార. శాంతి, ౩. ౩౬౮.

క. సుర ముని సిద్ధ గణంబులు, పరివేష్టింపంగ
నతని పాలికి గంగాధరుఁ డేతెంచి
పెబ్బగఁ, బారయు నతని తోడఁ గరుణ
వొంటిరి పోరన్.

భార. శాంతి. ౫. ౩౩౪.

చ. మారుతము క్రొంక్కి యీ కరుణ నార్తి
దూలంగి యనూన భాగ్యముం, బారసితి నంచు
విడుకొని పోరు మహేంద్రుఁడు బ్రహ్మ
వాక్య యా, సురపతి నప్డు కౌక్క నిలోఁ
బోర్చు విసాంతర మాతఁ డందునుం, బరి
గొని యుగ్రవృత్తి నది పట్టఁ జలంబున
నమ్మహాత్మునిన్.

భార శాంతి. ౫. ౪౩౦.

గీ. బాహ్మణోద్దృష్టి కలిత ప్రవర్తనములఁ, గాయ
చేష్టితములను నన్యాయ పథముఁ, బారయ
నీకున్న సత్పథ విరతి గలుగు, సత్యశమదమా
హింసలు సత్పథములు.

భార. శాంతి. ౫. ౪౪౯.

ఆ. అగ్ని నల్లనైన నబ్జమిత్రుఁడు శైత్య, వర్ష సర్వ
వారలఁ బడిన మేరు,నగము సంచలించినను
బొంకఁ బారయుచే, నాదు పలుకు నెమ్మన
మున నమ్ము.

భార. అశ్వ. ౧. ౩౯.

శా. ఈ దేహంబునఁ బూర్వ దేహముల
యందేనిన్ బ్రతధ్యానదా, నాది ప్రోద్భవ
హోమ రోమ గల దాయా పుణ్య మీ
వర్ష కీ,దాదోషంబును మత్పతిం బారయ
కుందన్ మానుపున్ గాక నే, నాదుం
గావుతఁ దన్నిమిత్త పతి పాపా క్రాంతికిన్,
జాత్రముగన్.

కాశీ. ౪. ౯౨.

మ. ఎనయన్ సంయమి పూజ్యు లీరిటకు నేఁడే
తెంచుటల్ చేసి నా, పను లెల్లన్ సఫలమ్ము లయ్యె
నా తపము సాఫల్యంబునన్ బొల్చె గో, ఘన
కీర్తిం బొగడొందె మత్కులము నా
భాగ్యంబు లీడేరె నా, జననం బర్థి కృతా
ర్థతం బొరసె సంసారార్ణవోర్మ్యానలా.

రామా. ౫. ౧౧౬

గీ. కోరికల కంటె సాహస్ర గుణిత ఫలము,
బొరసి యవ్విభు జెయినోళ్లఁ బొగడువారు..

విక్ర. ౫ ౧౩౫

సీ. అమృతనామము యథార్థముగను ధరియించె
ననిమిషా లోకాప్తి నధిగమించి, శార్వాగ్ని
ధానంబు వన్నెకెక్కఁగఁ బూనెఁ గరి
యానల విలాసగతు లడంచి, క్షీరాప్యా
యము సార్థమై రహించ రహించెఁ జెలుల
మందస్మిత శ్రీలఁ బొరసి, వనసమాఖ్య
ప్రశస్త వాచకంబుగఁ దాల్చెఁ గొమ్మల
చిల్కపల్కులఁ జెలంగి, కమలభావంబు
నిక్కంబుగా ధరించె, లికుచ కుచల కచాళి
మేచకరుచిఁ గొని, శర మనెడి పేరు నిజ
మంద చెరసి మెఱసె, సఖుల తనువుల
బొరసి తత్సరసి జలము.

ఉ. రా. ౬. ౧౦౯.

౨. ప్రవేశించు.

ద్వి. పోఁడుఁ టేఁగవ నైనఁ బొరయంగ రాని,
మా తరుణీమణి మందిరమునకు ...

ప్రభు. లీ. ౩. ౧౨౪.

౩. క్రి. ౧. ప్రవర్తిల్లు.

చ. వరుఁ డిటు లాడు నే నృపగణంబు వినంగ
జలజంత వచ్చునే, గురు వరు సేనలం దరణి
గ్రుంకకమున్న తలంపఁ జాలి దు, స్తరమిది
యౌతఁడీ ప్రతిన దప్పక యుండఁగఁ దీర్చు
నట్లుగాఁ, బొరయక యున్న దుర్దశలఁ
బొందదె పాయుని నిందఁ గుందనే?

భార. ద్రోణ. ౨ ౨౪౯.

(పొరానంతరము "పొరలక యున్న" చూ. పొరలు.)

౨. కలుగు, జనించు

క. సురవరుఁ డందఱ ముందరఁ, దిగుణీమణి
నక్కొ మాచఁ దప్పక రామా, తురులకు భయ
మును లజ్జయుఁ, బొరయుబనట వినమో
రామ భూపాలమణీ.

దశా ౩ ౭౭.

చ. గురుకుచ కుంభ సంస్థితికిఁ గూడె నురంబున
నాలవాలముల్, పొరసెఁ గురుల్ ముఖాబ్జ
మునఁ బొడ్మెడు తావికిఁ జేరఁ తేఁటులై,
గరువపుఁ జూపులొరసి లేఁ గన్నుల క్రేవకు
సిగ్గులర్ప నా, వరనృప కన్యయఁ దభినవం
బుగ జవ్వన మంకురింపగన్

కవికర్ణ. ౩. ౧౨.

ఎత్తుగీ. తనదు పైత్యభ్రమంబున ధరయుఁ దిరిగి,
నట్లు యగు భంగి విటుని మోహమునఁ
దోఁచుఁ, గాన నిక్కంపుఁ గూరిమి గతిక
యుండుఁ, బొరయ దిలఁ బొర్సె నది
తెరవు మెసర.

కవికర్ణ. ౪. ౧౨౧.

పొరలఁబడు. అ. క్రి (పొరలన్ + పడు) దొర్లి
పడుచుండఁబడుగు.

ఆ. అగ్నిసన్నిభమైన వహ్నిమిత్రుఁడు శైలి, వష్ట
సర్వి పోరలఁబడిన తేరు, నగము సంచ
లించినను బోంకఁ బోరయునే, సాదు పలుకు
నెమ్మనమున నమ్మ.

భార. అశ్వ. ౧. ౩౭.

పొరలాట. వి. పొరలాడుట, లుఠనము.

సీ. నఖముఖోల్లిఖిత పరాఙ్ముఖముక్త బాష్పంబు
పటిమ దీపపుఁ జటచిటలు దెలుపఁ, బొరి
నుపాంశూత్సృష్ట ఫూత్కృతుల్ కృశ
మధ్యపార్శ్వ ముహుః ప్రకంపములు దెలుప,
రోదనోదంగాద్గద్య ముదిరిపాటునఁ బల్క
రింపఁ బుట్టెడు శీకరింత దెలుప, వలవంత
విసువు కాంతలఁ బుట్టు దూషించు కారణం
బులతోంటి కతలు దెలుప, నలఁతఁ బాను
పుపైఁ బొరలాట దెలుపఁ, దెగువ లోలో
ననే వచ్చు నగవు దెలుపఁ, గలఁక మా మీఁది
పనిలేని కసరు దెలుపఁ, బొలఁతి కేలు నీ
యున్కిదే పులుగుగాదె!

అము. ౫. ౭౦.

పొరలాడు. (పొరలి + ఆడు) అ. క్రి. పొరలు.

చ. తెడిదపుటాఁకటం బడలి బిడ్డలు వచ్చి
వసుంధరాస్థలిం, బడి పొరలాడుచుం బడెడు
పాటులు చూడవు బాష్పపూరముల్, జడి
గొన చేడ్చుపోరుడుప శక్యముగా దిఁక
కేమి కార్య మీ, పడుచులఁ బ్రోదిసేయుట
కుపాయము నా కెఱుఁగంగ జెప్పవూ.

శేష. ౧.

పొరలించు. (√పొరలు.) చూ. పొరల్చు. స. క్రి. పొరలునట్లు చేయు.

క. హాస్తికము మస్తకంబుల ధర నురలించియుఁ
బొరలించియు ...

ఉ. హరి. ౨. ౭౭.

పొరలిక. వి. పొరలుట, లుఠనము.

ఎత్తుగీ. పొరలికఁ బయోధిఁ జెందిన ఖురద
రయుండి, రొదలు జాడింపఁ గడ రాలి పడిన
రయుడ్డు, పెల్ల లజ్జావసాండముల్ పెంపు
గాంచుఁ, దాశక మహత్వమునను మాయా
వరాహ

చంద్రా. ౧.

పొరలు. అ. క్రి. (రూ. పొర్లు.) ౧. లుఠనమగు.

వ. మఱియు నక్కా సాయకంబులు పరగించిన
నసురసేన చనకం జాలక మొనలకుం దలం
గియుం గలంగియు నరదంబులలో దాఁగి
యుం దూఁగియు ద్విరదంబులలోఁ జిక్కి
యుం జొక్కియుఁ దురువునఁ బో కెఱ
చియుం బఱచియుఁ దరువులలోఁ దూఱి
యుం జాఱియుఁ బోటువడి పొరలియుం
గరలియు వాటువడి తెరలియుం మరలియు
బహు ప్రకారంబులం బఱవం దొడంగె
నయ్యవసరంబున.

ఉ. హరి. ౫. ౧౩౪.

ద్వి. విమలయు మాయయు వినువీథిఁ జనిరి, ప్రమ
దయుఁ బతియును బహుళ దుఃఖముల, వడ
లుచు బడలుచు నక్కటా యనుచు, పుడమి
ధూళి నొడల్గు గ్రుంగుడు గాఁగఁ, బొరలుచు
నొరలుచుఁ బోయితే యనుచు ...

ప్రభులిం. ౮. ౨౪-౭.

౨. ప్రవర్తిల్లు.

చ. నరుఁ డిటు లాడునే నృపగణంబు వినంగ
జయింప వచ్చునే, గురు కురు కేవలం దరిత
గ్రుంకకమున్న తలంపఁ జాల దు, స్తరమిది
యాతఁడే ప్రతిన దప్పక యుండఁగఁ దీర్చు
నట్లుగాఁ బొరలక యున్న దుర్దశలఁ బొంద
రె పాయని నిండఁ గుందనే?

భార. ద్రో. ౨. ౨౪౮.

(పాఠాంతరము 'పొరయుకయున్న'
చూ. పొరయు.)

౩. అలలవలె చలించి దొర్లు.

సీ. కోడె జక్కవ గల్పి గుబ్బచన్నుల మీఁదఁ
దరఁగ పయ్యెద కొంగు పొరలి పడగ .
దశా. ౯. ౧౩౦

౪. అటునిటుదొర్లు.

గీ...యదూద్వహుండు, పుష్పతల్పంబుపైఁజేరి
పొరలుచుండు ...
బలరామచరిత్ర. ౪. ౨౯౭.

(చూ. బ్రౌణ్య.)

౫. విరహాదులచేత దొర్లు.

చ. ఎడసెడఁ జూడుచుంటివో పయింబయి
నెమ్మది నిల్పుచుంటివో, గడెగడె కోరు
చుంటివో వగం బడుచుంటివో వేఁగు
చుంటివో,బడలుచుంటివోయరుచిపాల్పడు
చుంటివో యొగ్గుసిగ్గు లే, కదలుచుంటివో
పొరలుచుంటివో మూర్ఛమునుఁగుచుంటివో.

ఉ. ఒక్కతె భ్రాంతిచేఁ బొరల నొక్కడు
మాన్పఁగఁ బూటకాపె? నే, నెక్కడి
దాన? నీవు మును పెక్కడి వాఁడవు? నాకు
నీకు నే, మక్కువయున్నదైన నొకరాడెడి
పల్కులు నేను పల్కెదం, గ్రుక్కక,
యూరకెఁ బోరు నని కొన్నిదినాల
ఋణానుబంధముల్.
కృ. రాధామా. సం. ౩—౩౩. ౨౪.

౬. తిరుగు, సంచరించు.

ద్వి. పుట్టి కాననముల భ్రుంగుమై పొరలు, పొట్ట
యుబ్బ జవసంబులఁ గానలేని, యుట్టి
శ్రీకృష్ణుని వనితంబుఁ దలఁచి, పట్టి మో
హుణ్యోమునిరొంద మఱచు ...
అ. మ. క. ౩. ౧౨౫. పా. ౪. పం.

౭. అధికమగు.

వ్యా. .పురహారుఁడు ముప్పు, సాధించవచ్చిన
చందమున నేడు, పొరలిన కోపమున పొంగు
చున్నాడు ...
పల్నాటి. ౨౩౩. (అని బ్రౌణ్యము.)

౮. నేలపైఁ బడి యర్థించు, అభిలషించు.

చ. ఉరవడిఁ బోరికై కవచ మొల్లరు మంత్రము
లందుఁ దక్క నుస్థిర భుజశక్తి నైదువది
సేయరు దత్తిన తక్క మంటికై, పొరల
రథీశుఁ డీ కమలబుద్ధి భయార్తిఁ దక్క
వ్రజదోః, పరిభు శక్యతాన్య వరపాలక
అప్పురి రాకుమారకుల్.
ఆము. ౨. ౩౪.

పొరలరు=(ఇచ్చినప్పుడు కైకొందురు గాని
ఎట్లయినను ఏలిక హృదయమును కరఁ
గించి జాగీరులు సామంతరాజ్యములు సంపా
దించుకొనుటకై) నేలను బడి దండాలు
పెట్టరు.
చూ. సంజీవనీ వ్యాఖ్య

ఆ. కనులఁ బొరలు గప్పి కనుపించక నరుండు,
పొరలు దీయుచుంచు పొరలుచుండు, పొర
లయినను బోవు పూర్వజన్మంబునఁ, గప్పు
కొన్న పొరలు గదరవేడు.
వే. శత.

౯. (నీరు, పాలు మొ॥ పాత్రకధికమై)
దిగజారు.

౧౦. (పశువులు) సంభోగించు.

వి. పొరలిక.

ఎత్తుగీ. సారసాక్షుని పొరలును సదరనిదర,
మెంటేఁగి లాస్తైనఁ నైకొని యుంచుకొంటి,

తొసఁగ ఖండిత దక్షిణ బాహు జాంగ,
కారిఁ బలుమఱు గలిచె నా సత్యభామ.

ఉ. హరి. ౩. ౧౨౪.

పొరలుచు. (√పొరలు.) రూ. పొరల్చు. స. క్రి. పొరలఁజేయు, పొరలించు

పొరలుదండము. వి. (నేలపై) పొరలుచు పెట్టెడు దండము

పొరలువెట్టు. అ. క్రి. పొరలఁబడు, ఉరవడగు.

పొరలెత్తు. అ. క్రి. లేచిన పొరలు కలది యగు (చూ. ఎత్తు)

క. అరుణాంబుజ దళములలోఁ, బరగు తటి
త్తీవ్యవఁ గ్రించి సైన్యర్భకముల్, పొరలెత్తి
కదియ మూసిన, కరణి సుమాదేవి పదనఖం
బులు వెలుఁగుఁ.

కు. సం. ౩. ౪౪.

పొరల్చు. (√పొరలు) రూ. పొరలుచు. స. క్రి. పొరలించు, పొగలునట్లు చేయు.

చ. ఒకఁ డనిరుద్ధుఁ బాపుటకు నుల్లములో
వగలేదు వాఁడు సై, ఏకులఁ దలంప కిందు
రజనీ సమయంబునఁ దొచ్చి యొవ్వఁడో,
మకుటము దన్ని నా శిరము మానికమం
గొని పోయె నంచు నిప్పులకలఁ బొరల్చి
నట్లు మది పొక్కెడు పెక్కుడు భంగ
పాటునన్.

ఉ. హరి. ౫. ౨౭౬.

పొరి. వి. (రూ. పొలి) చంపుట. చూ. పొరి
గొను.

అవ్య. క్రి. ౧. అత్యంతము.

సీ. వంప కూలిక పొమ్మనఁజుఁ బంపెడుఁ జేను
కవచంబు నేలతోఁ గదియ జేయు, గొడుగుల
నీడపై వడరఁ బెన్నుగ నెమ్ము పొరిఁ బర్వ
పెండూరి క్రుంగఁ జేయు.

భార. ద్రోణ. ౨. ౨౩౯.

౨. దృఢముగా.

భుజంగప్రయాతము. ధరామండలిన్ గల్గు ధర్మ
వ్రతంబుల్, పురాణంబులన్ శాస్త్రపుం
జంబులందున్, గరం బింపు సొంపారఁగాఁ
గాంచి మానుల్, పొరింబల్కి రిట్లంచు
భూపాలుతోడన్

రుక్మా. ౧ ౭౫

౩. క్రమముగా.

తరళము. పొరిని వారలచేత యున్నత భూరుహా
యుధముల్ పరస్ఫుర కఠోర శిరస్థలంబుల
పై వడింబడి మస్తకుం, జర శిరః పతితంబులైన
లసన్మృణాళము లట్లు జర్జరిత మయ్యెఁ
దదా రవ ప్రతి శబ్ద మొప్ప నగంబులన్.

భార. అర. ౧. ౧౧౫.

౪. పునరర్థకము, మఱియు, మాటికి (ఆమ్రేడి
తమునందు పొరింబొరిన్, పొరిని పొరి, పొరిఁ
బొరి, మాటి మాటికి)

ఉ. చిత్తము జల్లనన్ మిగులఁ జేష్టుఁడుఁ
బెద్దయుఁ గన్ను నీరుచే, నొత్తుచుఁ జూచు
నర్దెసలు నూరక యిట్టును నట్టుఁ బోటు నా,
గ్గత్తి పొరిం బొరిం బిలుచు నెవ్వరు పల్కిన
నాలకించు డగ్గుత్తిక పెట్టు నె ట్లగుణో
యను నెక్కుడికేఁగనో యనున్.

భోజ. ౬. ౧౪౧.

ఉ. నీరజాయతాక్షు నీలోత్పల శ్యాముఁ, గాక
పక్షధరుని లోకవంద్యు, సమిత సహిత
రాము సాలింగనము చేసి, పొరిని పొరి
నుతించెఁ బొలుపు మిగుల.

పద్మ. ఉ. ౯. ౬౨.

పొరిగొనిపించు. (√పొరిగొను.) స. క్రి. పొరి
గొనఁజేయు, చంపించు.

ద్వి. కరుణమై నతఁడు దని కాంచి తోసిక,
పొరిగొనిపించి సీతాగులు వారింతు.
వర. ౨. ౫౯. పా. ౩౦. పం. (గ్రొత్తప్రతి.)

పొరిగొను. స. క్రి. (పొరి¹ + కొను.) ౧. చంపు, వధించు.

క. దురమునఁ గైదువుఁ గొని తనుఁ, బొరిగొన
జేరెంచునట్టి పురుషుని వేదాం,తరహస్యవేది
యైనను, బొరిగొనినను గిల్బిషంబు వొందదు
వత్సా. భార. శాం. ౧. ౨౯౫.

క. ఖలియురగుడొంగలు తమగా,దిలిచెల్లింద్రకు
ధనంబు దత్తుక గాకి,ట్టుల మఱిదిం బొరి
గొని నీ,వతి వైధవ్యంబు దెచ్చువారలుగలరే.
ఉ. రా. ౪. ౧౦౩.

౨. ధ్వస్తముచేయు, నాశముచేయు, సోఁగొట్టు.

క. ఇనవే యుద్ధాంతరథములఁ, బొరిగొనుటయుఁ
తెఱబలంబు పురికొనక తెఱిన్
భారం. ద్రో. ౧. ౨౪౪.

క. కావున నమరావతిపైఁ, బోవలయుం జట్టు
ముట్టి పొరిగొని పిదపన్, దేవతలపక్షమై
యుని, కేలీయుఁడు గదఁగొనని సెలుఁగుద
మతనిన్. నిర్వ. ౨ ౯౬.

క. మరగినసింహము మృగములఁ, బొరిగొనుచును
నములఁ గాఁ మహాలిని సంతతి, పరిచితపవనుఁడు
పశువులఁ, బొరిగొనుచును నరులదేహములు
రక్షించున్. మార్క. ౩. ౩౧౯

౩. తునుమాడు, ఖండించు.

క. మునుపైదువులం బొరిగొని,చని జొల్లిన
సుఱుము సేసి సర్వాంగములం,గొని ద్రచ్చు
రాముశరములు, దనుజానీకములఁ బొదివి
తరతరము పతిన్.
భా. రా. అర. ౧. ౨౦౩.

ఉ. ... అజాండమైన నిష్ఠురతిఁ బగుల్చు
తక్కొడిదిదో మచ్చగాంతిమల్లి లీలపైఁ,
పొరిగొని కొన్న భార్య యది పోలవు రావణ
నీ విచారముల్.
భా. రా. అర. ౧. ౨౫౬.

పొరిచూపు. వి. (పొరి¹ + చూపు.) ౧. భేద దృష్టి.

ఉ. మనలో మన మిటు పొరిచూ,పున నుండక
నిచ్చ సేకముగ నుండినఁ గుం,భిని యేలఁ
యని భృగురా,ముని దిట్టిరి క్షోత్రియా,త్త
ములు ముంగోపున్ (పాంచా. ౨ ౫౩.)

సీ. అయ్యా పెద్దవాఁ డయ్యోఁగాఁ కేర్మినతనిఁ,
బోషింతురే మీరు పొరిచూపులేక
శుక ౨ ౫౧౯. (పొగచూపు ముద్రి)

౨. ఏవగింపుచూపు

మ. ఘనగర్వాంధ మనస్కులై యిటులు దీక్షా
భంగదోషంబులన్, జనకుం దుండవధో
గతిం దెలఁప కాచారంబు ధర్మక్రమం,
బును నూహింపక కచ్ఛపంబుఁ బొరిచూపుల్
నూచి చేయంట స్వేచ్ఛనిగర్వంబున సేఁగి
రుద్ధతులకున్ సిద్ధించునే ధర్మముల్.
పాద ౫. ౬.

పొరిపు(వు)చ్చు. స. క్రి. (√ పొరివోవు.) ౧. చంపు, వధించు

క. భీముఁడు దర్పోన్నతులన్, ధూమాక్ష్యాదియుపుడ
పట్టి పొరిపుచ్చెద న,న్నామత ప్రెంగిదఁ
గృష్ణుని,తో మిత్రగణంబుతో సుతులతోఁ
గూడన్ (భార ద్రో ౫ ౨౧౦)

క. గురుపుత్ర శస్త్రనిహతిం, బొరిపుచ్చుటయ
తడయునేల పుణ్యాత్మకిఁ గాన్పిం బో
నట్లు సేయుట, పరికింపఁగ మేలు కాద
పగతుర కెనన్ (భార సౌ. ౧. ౧౫౩)

ద్వి. అశలి ఘనమైన నదరి సింహంబు, మేకలఁ
బొరిపుచ్చి మెసవునే మఱియు.
ద్వి. హరిశ్చ. పూ ౧౫౮౪. పం.

౨. హింసించు, బాధించు.

సీ. పాడిదప్పి కంఠంబుఁ బొరిపుచ్చకయు మున్న
తల ప్రకంపంబుఁ బొందకయు మున్న.
కాశీ. ౩. ౭౪.

క. సిగ్గవకి 'తియఁ బాతిరి,బగ్గనఁ బొరివుచ్చ
వీరభద్రుని ఘాటిన్,మగ్గలయి అమర్త్యుల్.
కాశీ. ౫. ౭౫.

పొరిమాఱుచే(ర్చు) = పొరిమాలుచే.
స. క్రి. (√పొరిమాలు.) ౧. చంపు, వధించు.

క. మారునియాకారముఁ బలు,మాఱును నిర
సించు రాక్షమారుల వీటన్, మాఱుర్వీశ
వడిఁ బొర్విమారు రిరివరులఁ దృణము
మాఱుంగ నెపుడున్. (రా. వి. ౧. ౪౯)
(క. స. పా. ౨౩, మాఱుతురు, ముద్రి పా.)

కు. హరిచేన గనఁగి దైత్యులఁ, బొరిమార్పఁగఁ
జొచ్చె మపి భూసురాగియులన్.
బొ. గా. యు. ౧౩౨౨.

ద్వి. కాలండ యెలనాగి యిసుమంతనాఁడు,
పూతనచనుఁగ్రోలి పొరిమార్చినాఁడు
సిం. భాగ ౩ ౪౯ పొ

౨. శమింపఁజేయు, ఆఱుచు

క. వింగియు గేలయు దాసై, పొంగినహాలా
హాలంబుఁ బొరిమార్చి రహిన్, వెంగలుల
మమ్ముఁ గావుము, గంగాగంగి త్రుంగికపిత
జటాంగా. కా. ౩. ౨౩౧.

పొరిమాలు. అ. క్రి. (పొరి¹ + మాలు.) ౧. చచ్చు, నశించు, పోవు.

క. అరి మిగలఁ గొనుట గ్రేపుల పొరిమాలం
బిటిశినట్లు భూవర కడుపుక పెరవునఁ బెని
చినయట్లగు, నరపతి ప్రజచేత నప్పనము
దగఁ గొనినన్. (భార. శాం. ౨. ౩౭౫.)

క. . నీపదస్పర్శముచే, గురుపాతకసంఘంబులు,
పొరిమాలుఁగదయ్య యోగిభూషణ గంటే.
భాగ. ౧. ౫౨౩.

౨. క్షీణించు.

ద్వి. ఊగవడిమై జట్టిఁ దిరిగి నిల్చుదును, బొరి
మాలి దిగ్గజంబులు పొదవడఁగ.
బస. పు. ౩. ౨౦౮. పం.

పొరిమాలుచే(ల్చు) = పొరిమాఱుచు.
స. క్రి. (√పొరిమాలు) చంపు, వధించు.

క. తేరులు మరలన్, వెల్చు మఁ గాల్బలములఁ
బొరి,మాల్చుచు రౌద్రముగ మారిమసఁగిన
భంగిన్. (భార. ద్రో. ౧. ౧౪౧.)

పొరివిళంగాయ. వి (త. పొరివిళంగాయ్.) భక్ష్యవిశేషము, వేఁపుగుబియ్యపుపిండి బెల్లపు పాకములోఁ గలిపి చేసెడ ఉండ

సీ. భక్తిఁ ద్రోసకు పాధ్య పరికరంబులు కట్టి
కట్టిన పొరివిళంగాయగములు.
ఆము. ౨. ౯౩

వ. ఉక్కెరలు కరిజలు పొరవిళంగాయలు
తిమ్మనంబులు పాలకాయలు
ప్రబంధ. ౧౧౨.

పొరివో(పో)వు. అ. క్రి (పొరి¹ + పోవు.) ౧. చచ్చు, మృతినొందు, గతించు, పోవు.

క. ఉరగాంగన వలఁబట్టెడు,గరుడునిక్రియ శక్తి
వట్టి క్రమ్మఱఁ పైచెన్, నానుతుఁడు శల్య
సూతునిఁ, బొరివోవఁగ నార్చెఁ బాండు
పుత్రబలంబుల్. (భార. ద్రో. ౧౫౨.)

తే. తనపొరిపోవునంతకు నుదగ్రతయుం గపటంబు
మానఁడేత్పుడు ధృతిరాష్ట్రిసూనుఁడు
భార. ఉద్యో. ౩. ౪౭.

సీ. ఊర్వశీసౌభాగ్యగర్వంబు వారించియు హరిణీ
సంతాపాగ్నికరణి యయ్యె.

నైష. ౩. ౩౭.

౨. క్షీణించు, తగ్గు.

క. ఒరులయినఁ జెక్కుదినములఁ, బొరిగొను నీ
బలము సెల్లఁ బొరివోవ నతం,డు

భార. శల్య. ౧. ౯౫.

(పొరివోవ అని భా ౬. వ్యా. పా)

పొరుగు(గ్గు) = పొరుప్పు. వి. (క. పొరె., పు...)

౧. ప్రక్క, సైపు

(వ్యవ.) మాపొరుగున నున్నయతఁడు గొప్పసన
వంతుఁడు.

౨. చేరువ, దగ్గఱ

చ. పొరుగున నుండి నీకి హితమును దగఁ జేసిద
నెప్పుడు పంచినన్. (పారి. కాం. ౩ ౨౩౦.)

గీ. ప్రియము నా కొంకు గలుగ దీత్రిభువన
ములఁ,గలదు ప్రియ మొక్కటియ చూడఁ
గాలకింర,కాశికాపట్టణమున నివేశనంబుఁ,
గరుణ సొంపార నిమ్ము నీపొరుగునందు.

వ. అనిన శంభుం డాగాక విశ్వంభర నాచేరు
వనే యుండు... (కాశీ ౪. ౨౨౫. ౨౨౭.)

విశే. ౧. ప్రక్కనున్నది, పార్శ్వస్థము

సీ. జీవితేశ్వరుఁ బాసి చిరకాలవసతిగాఁ బుట్టి
నింటనె యునికి బుద్ధిగాదు, పొరుగిండ్ల
విరుగిండ్లఁ బ్రౌఢవోకలకైనఁ బలుమాఱు
నరుగుట పాటికాదు. (పి. శకుం. ౪. ౪౫.)

సీ. పొరుగింటిమగవానిఁ బొలుపైన పెనుగోడ
యిర్వుల లోటికై సెక్కమూచు.

శుక. ౨. ౧౪౨.

సీ. ... పూర్వాపరంబులు పొరుగుటిండ్లు.

హరి. ౫. ౧౯.

౨. సమీపస్థము, దగ్గఱనున్నది.

క. పరణి నసహ్యసగాఁడవు, విరవుగ ఘాటిడ
సేయు నెలుఁగుల పొరుగూ,ళ్లిరవుగ వస్తి
కూరుల, కెరవుగ నిచ్చునది మిథము నెట్ట
యిన నురుస్ అము. ౪. ౨౨౧.

౩. ఇరుగునకు ప్రక్క నున్నది, ప్రక్కనున్నదాని
కావల నున్నది.

క. వెంకికఱపుక్రేల నండియు, మెండినిఁ
బొరుగుక్రేల వేలిమిపసిఁడిం, గొండోకక్రేల
జలంబును, నుండంగావలెయు బ్రాహ్మ
ణోత్తము లేక. (విజ్ఞా. ఆచా. ౪౪.)

౪. అన్యము, ఎత ము.

మ [illegible] భారాకికరాకపై కరిక కష్టం
జంపు సేయింటినా,గలుఁ బొర్గింటికి సేఁగ
కుండఁగ నహోరాత్రంబుఁ జిత్రంబుగన్.

శుక్ర. ౪. ౩౭.

ద్వి. పొరుగూరి కొక్కనాఁ దరుగ కొక్కదను.

బస. పు. ౩. ౪౯౧. ౨౦.

ద్వి. పొరుగింటిపనఁదేర్పఁబోయిదు కింప యిరు
గింటి... రొటుఁగ శేమియును.

౮. ము క ౩౦౪౦ పం. (నూతనముద్రి.)

సా ౧. పొరుగింటి పుల్లకూర రుచి. ౨. పొరు
గింటిపోట్లాట విన వేడుక. ౩. పొరుగింట
చూడు నా పెద్దచెయ్యి.

పొరుగిరుగు = ఇరుప్రక్కల నుండునవి.

ఉ. పొరుగిరుగ[illegible]క్రమంబులకుఁ బోవ [illegible]
జేరి వచ్చు దశా. ౪. ౧. ౭౫.

క. పొరుగిరుగువారికిలిమిక,గుడిగాఁ దాచెంతో
గోడు గుడుచుచు వీటం, దిరుగాడి .

హంస. ౪. ౩౧.

ఇట్లే : ఇరుగుపొరుగు

వ. . సాంద్రాణిధూపంబులతో వాపించు
ప్రాలంబ కుసుమమాలికాపరంపరలకాంతిసంప

దల కియుగుపొరుగు లగుపోరణగండిగొప్ప
నుబ్బాణిము త్రింపురాలతండంబులు ...
ఉ. రా. ౧. ౧౩౭.

జ: పొన్నూరు.

పొరువు(ర్వు) = పొరుగు. ౧. ప్రక్కనుండు
నది, పార్శ్వస్థము

మ. ఇరువుంబొర్వును విల్వకేశుఁడు మృకండే
కుండుగా వేరె నిహారణిమండలి భీమ
నాథుఁడు . భీమ ౫. ౭౯.

(ఇరువుంబొర్వున = ఇరుప్రక్కలనున్నవారని
భావము)

౨. దాపున నుండు నది, సమీపస్థము

వ. ఇట్లు పన్నగారి సగారిపొరువు తెరువునం జను
చున్నప్పుడు ఉ. హరి ౬. ౭౦

వి ౧. ప్రక్క, పార్శ్వము.

సీ కమలాక్షి యిదియేమి గాఁదెలంచితి విప్ర
దక్షిణహంబు నీవు దియుకాఁడ, హృదయంబు
పొరువున హృదయ ముండుటలేదె యేకీభ
వించిన యిరువురకును. (హర. ౧. ౭౪)

౨. దాపు, సామీప్యము.

క. బిరుదుగలమగలు గెలిచిని, తగ మిడిచంపింపఁ
గాపెదవు జనములు నీ, పొరువునఁ బో వెలి
కురు మాండవుల రాష్ట్రమును వెదకి
పోవెమ్మందనన్ (భార విరా ౩ ౬౦.)

క. ఆ ము నప్పిర్రఁ ధరియున, గురిపినదుర్గ
మం ౦ నింద్యకోటిగణితముల్, ధాణేనురాది
జము ల, పొవ్వునఁ బోయిన నఘంబు
పొందుదు గఢపా. (భార శాం. ౧. ౩౭౧.)

జ: పొట్టపొరువు.

పొర్లఁబాఱు. అ. క్రి. (పొర్లక + పాఱు.)
కలఁగిపాఱు, చెదరిపోవు.

ఉ... దానవుల్ చెదరి పొర్లంబాఱ యుద్ధాగ్ర
కుం, దలితంబై తగుకార్ద్రికార్ద్ర కొసఁగుక
మూశోరుశోర్యుల్ కనన్.
చంద్రా. ౧. ౯.

పొర్లాడు = పొరలాడు. అ. క్రి (పొరలి +
ఆడు, స్వార్థమున) ౧. పొర్లు, పొరలు.

సీ అన్నుపట్టినను బ్రమాఁగన్నుతోఁ బొర్లాడు
నేలపై నొకఁడ కినివరుండు.
కువల ౨. ౧౫౦

౨. పరితపించు

ఆ. పోలం పొం దెఱుఁగక పొర్లాడుచుండెడి,
భ్రాంతిజీవి కేమి పరము వేమ.
వేమన. ౧. ౩౫౪.

పొర్లిక = పొరలిక. (శ. ర.)

పొర్లుకట్ట. వి (√పొర్లు) వెల్లువ పొరలిరాకుండ
వేసెడు కట, పోఁతకట్ట. (శ ర.)

పొర్లుగాడి వి క్రొత్తకన్ను, నక్కతోకపొన్న. శ.

సీ. క్రొత్తపన్నయు కేలపొన్న, నా నక్క
తోఁకపొన్నయనఁ బొర్లుగాడి నా తోఁకటి
బంద నా రూఢికెక్కు.
అం. శా. ౨. ౫౫.

పొర్లుగింత. వి. (√పొర్లు.) దొర్లుట, లుఠనము.
(చూ. పొర్లుగింతలుపెట్టు.)

పొర్లుగింతలుపెట్టు. అ. క్రి. (పొర్లుగింతలు +
పెట్టు) దొరలిపడు, లుఠనముచేయు.

వ. గడగడవడంకుచు నుడుగని జడుపునఁ
దముఁ గౌఁగిలించు చెంచుమించుఁబోఁడుల
కౌఁగిళ్ల సనంగి పెనంగి వారియుసుంగుసుగ
లడంగ కొసఁ గొసరి దబ్బనం గొంటి
నెత్తంబువట్టులఁ బొర్లిగింతలుపెట్టు.
ఉ. రా. ౩. ౪౭.

పొర్లుదండము. వి. (√పొరలు.) నేలపైఁ బొరలుచుఁ బెట్టెడు దండము.

క. కటిఘటితశాటివసనఖండములకోఁ బొర్లు
దండంబు లిడువారలకు మార్గతృణద్రశిలా
శిలాపంబు లవ్వలం ద్రోచిపైచి
శుక. ౨. ౧౦.

రగడ. భక్తిస్థానము భక్తిప్రధానముఁ, బొసఁగఁగఁ
జేసిఁ బొర్లుదండములు
హం.స. ౪. ౨౧౩.

వ... కొండలు దిగదిగఁ గాలిఁ పొట్టిపొట్టల
బరువున బుసకొట్టుచు నడుగులు దడబడఁ
బోరగిలఁబడి యుతనిధ్తుల నూటిపొర్లు
దండంబులవగిలఁ బొర్లిపొర్లి పోవువారును
ప్రబంధ. ౬౮౮

పొఱుడు. వి. దే. గూను, వీఁపుపైఎంపు

చ. కల కగు పల్లవిహాసము పికారవముమేనను
నంటుబిక్కలంబున్ బొఱుడగువీఁపును వ్యాలబద్ధ
బొద్దును గల్గిన బ్రహ్మాత్మునుండు . .
పద్మ. ౨. ౧౯౧.

ద్వి. పొఱటిపాండ్యకుఁడు పొలుపార మున్ను,
పొఱుడువోయినవీఁపుపొఱుడు మానుటయు.
బస. పు. ౨. ౧౪౮. పం.

యౌ : పొఱుడువుచ్చు, పొఱుడువోవు.

పొఱుడువుచ్చు. స. క్రి. (√పొఱుడువోవు.) గూనుపఱుచు, వీఁపు వంకరచేయు.

ద్వి. ఒడల దించుచు నరం బొగ్గుచు వీఁపు,
పొఱుడువుచ్చుచు భుజంబులు బిగియుచును.
పండితా. పర్వ. ౩౪౧. పా.

పొఱుడువోవు. అ. క్రి. (పొఱుడు + పోవు.) గూనువడు, వీఁపు వంకరయగు.

ద్వి. పొరటిపాండ్యకుఁడు పొలుపార మున్ను,
పొఱుడువోయినవీఁపుపొఱుడు మానుటయు.
బస. పు. ౨. ౧౪౮. పం.

ద్వి. సాటి గూనిపాండ్యుఁ దన్నిఖిలావనీశు,
పొఱుడువోయినవీఁపు పొఱుడువోఁజేసి.
పండితా. వాద. ౨౦౯. పా.

పొఱయు = పొరయు. స. క్రి. పొందు.

క. ఎఱిఁగినవారికి నెందును, గుఱికొని తో
నుండుఁ దిన్నఁ గొనకుండెడువా, రెఱు
కలకుఁ జేరువయ్యును, బొఱయఁగ ద
వ్వతఁడు నిఖిలభువనములందున్.
నృసిం. ౫. ౭౪.

(శ. ర. పా. పొఱయందగఁడతఁడు. ముద్రితపా.)

పొఱి = పొరి. కలఁగు, క్షోభపడు.

(చూ. పొఱివుచ్చు)

పొఱివుచ్చు = పొరివుచ్చు. (√పొఱివోవు.) కలఁచు, క్షోభపెట్టు.

చ. వనగజ మంబుజాకర మవారణఁ జొచ్చి
కలంచి యాడఁగా, మనువుఁ గొంతసేప
కృపమాలినబోయలు ముట్టి చంపుచాడ్పున
భవదీయసేనఁ బొఱివుచ్చుగఁ జట్టుముట్టి
పార్థునం,దను నలయించి నిర్భయవిధంబునఁ
జంపె రనేకసైనికుల్.
భార. ద్రో. ౨. ౧౨౪.

(శ. ర. పా. పొరివుచ్చఁగ, ముద్రి.పా.)

పొఱివోవు = పొరివోవు. (పొఱి + పోవు.) కలఁగు, క్షోభపడు.

క. మఱపు మునుఁగుపడ నేర్పులు, తెలుపులు
గాని నిగుడ రెండుతెఱఁగులచేతన్, బొఱి
వోవు నెమ్మనమ్ముల, నాటి నియమున బల
రింపనేరరు రతులన్. నిర్వ. ౬. ౪౪.

(పఱివోవు. చి. ని. పా.)

పొల¹. వి. (సం. పలల. త. పులాల్.) ౧. మాంసము.

గీ. పులులు సైతము పొల మాని పూరి మేయు.
వరాహ. ౪. ౯౩.

చ. పొలకయి గారవంబయినపుత్రికిఁ డొక్కెడ
యేల హర. ౨. ౬౮.

సీ. . పొల యెఱచి కిఖుచు పొలను కిండ.
గీ. చియ్య యుంచన మాంసంబు చెలఁగి
ఆం. భా. ౨. ౧౩౧.

౨. చేఁపవాగిఁపొట్టు, సల్కము

సీ. లేమకిన్నలు పొలలేని మీలు.
చంద్రా. ౬. ౧౨౦

౩. దుర్గంధము (ఈ యర్థమున పలచు ధాతువనుప్రయుక్తమయియుండును.)

చ. పెమఁబొల పల్పుచున్న యది పీనుఁగుఁ
గాచినయట్టు లయ్యెడిన్.
భార. శాం. ౩. ౩౪౮

ఉ. పొల వలచె నేమి గీడోకొ, గలిగెడు నని
తలఁచి (భార. శాం. ౩. ౪౦౦)

తరికము. తిమవు విషాన్నెల పల్పు జాలరదాఁ .
భార. ఆది ౩. ౪౦.

సీ. నులివాదునాఁచుపల్వల గొంతోఁగిర్పిలేఁ
బొలపల్పుగాలి కేఁ బోకి రియుదిగి.
ఆము. ౨. ౫౩.

(ఇట చేఁపలదుర్గంధ మని భావము.)

క. విను గుడిలో నున్నసమయమున మరళి
ద్రవ్యములను బోల పల్చుట గల్గిన నాఁటి
దివసములఁ గల్గును మృత్యుసమాగమంబు
గుణరత్ననిధీ (భార. శాం. ౬. ౧౨౭.)

ద. ... పొలవలచు చుంచుతలలును ...
హరి. పూ. ౫. ౧౪౨.

జ: పొలదిండి, పొలయాలుక.

పొల². విశే. అ. అల్ల.

సీ పొలవాఁడు రాముఁడై బూతంపుఁజెల్వాలఁ
గొట్టిన దబదబల్ గట్టువడియె.
చమ. ౨. ౬౩.

(శ. ర. పా. పొలవాఁడు. ముద్రి, చి. ని. పా.)

పొలఁగు. క్రి. త్రిణత్రేణి. కై. (శ. ర, బ్రా)

పొలఁకువ వి. పక్షిభేదము

సీ పొలఁకిగ నయ్యంగి పూరేడు లావుక
పొన్నంగి దొఱయు సన్నిగాఁడు.
సుద ౩. ౧౯౪.

పొలఁతి(త్తి). వి. (క. పొలఁతి.) స్త్రీ, ఆఁడుది.

క చారుమనస్సమ్మదరఁ, పూరమ పెలి పేర్పు
నట్లు పొలఁతికి విగళిత్, భూరిస్తనజనితప
సౌగా, ఘ రిలు (భార. ఆది. ౬. ౨౦.)

చ నిన్ననుం, బడమిని దబ్బుఁ గోల్పడిరి
పొల్తి భవత్పతులైనపాండవుల్.
భార. సభా. ౨. ౨౭౪.

చూ. పొలఁతుక

పొలఁతు(లు)క. వి. (పొలఁతి + ఉక, స్వార్థము) స్త్రీ, ఆఁడుది

క. లలితాంగిఁ బడఁతిఁ దనకోఁ, దలిరూపముకంటెఁ
గడు చెదంగగు రూపో, జ్జ్వలకాంతికలుగు
దానిన్, పొలఁతుకఁ జొక్కర్తుఁ దనతపో
వీర్యమునన్. (భార. అర. ౩. ౨౭.)

గీ. తనయునుఁగుఁగూన చెలినుంట దలఁచి వెతలఁ,
దూలు నేల పొలంతుక .
అచ్చ. రా. కిష్కిం. ౬. ౨.

క. సకలోత్కృష్టోన్నతి పొల్తుక యయ్యాది
కీర్తివదయు నత్తీర్థము పొల్తుక యర్వా
భాగంబై, యకుటిలగతిఁ దీర్ఘపూర్తియుండు
వెలుంగున్. పాండు. ౨. ౧౧౭.

చ. పురుషులయందు భాగ్యమును బొత్తికయందు
విలాసరేఖయున్. (కాశీ. 3. ౪౫.)

సీ. ... పొలఁతుక పొలుక పొలఁతి పొత్తి .
ఆం. భా. ౨. ౧౦౪.

పొలకు. వి. కట్వాంగఫలకు. (శ. ర., శ్రా.)

పొలకువ. వి. ౧. జాడ, సూచన

సీ. పొలకువఁ గనుఁగొన్నఁ బోవువయ్యంబుల
విసరముల్ భీతిచే విస్తరిల్లి.
హంస 3. ౬3.

గీ. ప్రాణవల్లభు పొలకువ గానరాక, విన్నవై
యున్న యాసౌధవీథిఁ జూచి.
సారంగ. ౨. ౧౯౫.

౨. అలికిడి, చప్పుడు

సీ. చనఁగొంచుఁ గొంచి నుయ్యిని పొలకువ
విను విని కొంతస్పృశ వగెంచె,ను
విప్ర. 3 ౫౮ (పొలంకువ. ముద్రి)

పొలదిండి = పొలసుదిండి. వి (పొల¹ + తిండి.) క్రవ్యాదుఁడు, రాక్షసుఁడు

ఆ. పొలసుదిండ్లు రక్కసులు తొలివేల్పు,
లనఁగ నసురసంజ్ఞ లలరు
ఆంబా. ౧. ౬3.

గీ. లీలఁ బొలదిండిమూఁకలఁ ద్రోలువాఁడు,
వేలుపులపాలి పెన్నిధి యైనవాఁడు
ప్రబంధ. ౫౮.

ఇట్లే. పొలమేపరి, పొలమేఁతరి. మొ

క. ఆపొలమేపరియా డిపు, డేపుడమికి రాయఁ
డగుచు నేఁగినయెడలన్
అచ్చ రా అయో. ౫౬.

క. ... అచ్చలమే పెంచుకొని తులువజాడ
నమరు నృపాలమేఁతరివై ద్రిమ్మరు, పొల
మే తటినైన కేలుపులం సొరదునుమా.
అచ్చ. రా. బాల. ౧౧3.

ఉ. పొలకువణంపు కోని నిలిచి బాసటగాళ్ల
నటించు చేలతోయ్యాలి గతివేల్పుపొల్తుఁ బడి
యుంగదతోఁ దనచంద మంతయున్, బొల
పుగ విన్నవించుకొనఁ బోయె .
అచ్చ రా. కిష్కిం. ౬౦.

పొలపము. వి. (√పొలయ.) ౧. చలనము, కదలిక.

సీ. ఆఁగని కన్గొనునప్పు డయ్యంతికనుఁగనపొల
పంబు రాగంబు వొదలఁజేయు.
భార. అను. ౧. ౪౮.

చ. మోము లేఁతెమటఁ జెన్నొదవన్
బొలపంబు గన్నవన్, బొదలఁగ
నృసిం ౨. ౩౯.

ఉ. పయ్యెదఁ జక్కఁజేర్చెఁ బొలపంబు నమర్చెఁ
గటాక్షవీక్షలన్. (కావ్యా. ౧. ౩౦.)

గీ. పొలపములుం లేవు కలికివంకబొమలయందుఁ,
జిన్నినవ్వులు లేవు లేఁజెక్కులందు.
క్రీడా ౧. ౮౪.

౨ కాంతి, ప్రకాశము.

మ. మెలపిచ్చున్ దనువల్లి కల్లికకు నామీనాక్షి
గోలాక్షముల్, పొలపం బిచ్చు మెఱుంగుఁ
దీఁగలకు . శు. ౨౦ ౯. ౧౧.

సీ. మఱకకుండిన సేమ మెఱుఁగులపొలప
మేతన్మాత్రముల కాలిధళధళిమలు.
పాండు. ౪ ౪౨.

3. (గాలి మున్నగువాని) వ్యాపనము, ప్రసారము.

క. అగ్ని కమ్మ గాలిపొలపం,బునఁ దాలిమి దూలి
పోవఁ బొవులుచు .
బా. రా. యు. ౪౩.

క. ... చలికరువలిను,నొప్పెలపసవ విరియు పరు
వపుఁ,దొలుమొగడలవఁపు పెలుపు తోటల
లోనన్. పారి. ౫. ౧౦3.

ఉ. ... సన్నకరువలిపొలపంబుల నుత్సుంబులై
యున్నకురులు పొలుపార ...
శైవ. ౬. ౨౦.

౪. పరిమళము, సువాసన.

ద్వి. చాళ్ళరే మాయింటిపారిజాతమున, కిపొల
పము లే ది దన్నుండు దెచ్చి . .
విష్ణుమాయా. పూ. ౧. ౯ (శ్రీ. ర.)

సీ. పగడపువాకిళ్లు భాగికప్రపుటనంట్లు పొల
పంబు గుచి నివ్వి పుచ్చుకొనఁగ
చంద్రా. ౬. ౧౧౨.

విణ. వ్యాప్తము, విస్తృతము (వృత్తియందు
వికల్పముగా నంత్యవర్ణలోపము)

చ. పొలపవ్యాప్తమైన జలపూరంబు పాయు
యిచ్చుచుఁ జెరువు విడుఁ
కళా. ౪. ౬౩.

క్రి. విణ మిక్కిలి, అధికముగా.

సీ. పొలపంబు మెఱసి దిక్కులఁ గాంతి పూరించు
క్రొక్కారు మెఱుఁగుల నుక్కడంచి
భార విరా. ౬. ౨౩

గీ. పొదలు మెఱయించుఁ గన్నులఁ బొలప
మార్చు. భాగ. ౭. ౮౧౬.

పొలపరి. విణ (పొలపు + అరి) ౧. జాడ
తెలిసినవాఁడు (పొలము+ఒరి. సంధియందు
వర్ణాగమువికల్పము. అని శ. ర.)

ద్వి పొలుపున గర్జించుపొలపన్లు గలసి
ద్వి. హరిశ్చ. పూ. ౫౬౨. పం.

క. తలఁకరులున్ వెలవరులున్, బొలపరులున్
వచ్చి యంత భూపాలునితో
సారంగ. ౩. ౬౩౬.

౨. తెరవాటుకాఁడు, దారులుకొట్టు దొంగ;
దొంగ.

సీ. మార్గచోరకసంజ్ఞ మను పొలపరి యన .
ఆం. భా. ౬. ౬౬౧.

ద్వి. కదలఁగ కన్నుమఁ బెట్టి గడియలఁ దీయఁ,
బుదమి ద్రవ్యము కత్తు మూలల దాగ,
దాయంత పొలపరి ...
ద్వి. వల. ౪. ౬౬౮.

పొలపు. వి. (√పొలయు.) జాడ, పోఁబడి.

గీ. కలను సెమకిన మెకముల పొలుపు గాన,
మేము ... ప్రబంధ. ౧౬౬.

పొలపొల. వి. పొక్కుటయం దగుధ్వని కను
కరణము.

ద్వి. పో యను వల్లవ యక్కడ విడిచి,పోయితే
నన్నని పొలపొలఁ బొక్కు.
ప్రభులిం. ౮. ౪౭. పా ౪. పం.

(శ ర. పా. పురపుర ముద్రి.)

ద్వి. తెలి వొంది కాంతలదిక్కునఁ జూచి,
పొలపొలఁ బొక్కుచు బుత్రునిఁ జూచి.
ద్వి. శ. సా. ౬. ౮౬. పా. ౧౫. పం.

పొలమరి. విణ (పొలము+అరి.) ౧. జాడ
తెలిసినవాఁడు. (శ. ర) ౨. వితమరి, కార్య
దక్షుఁడు.

సీ. .. పొలమరి యనఁగఁ గాఁపుమ వితమరి
దోఁచు. ఆం. భా. ౩. ౪౯.

౩. కృషీవలుఁడు, కాఁపు.

చ. పొలమరులందుఁ గూఁత లిడ ..
ఆము. ౩. ౬౮.

సీ. అపటిలో దిగఁబడి విడికి వెల్వడలేక యెలుఁ
గెత్తి పొలమర్లఁ బిలుచువారు.
చంద్ర. ౫. ౩౯.

౪. ఆటవికుఁడు, బోయ.

లయవిభాతి. . ఒకశరము దొడి యొక్కపులి
శిరముఁదెగనేసెఁ బొలమరులు మెచ్చుయింతన్.
ఉ. రా. ౫. ౨౮.

౫. మార్గదర్శి, దారిచూపువాఁడు.

ద్వి. రంగభూవిభుఁ డొనరంగ భుజంగపుంగవ
ముఖు లెల్లఁ బొలమరు లగుచు
ద్వి. ఎరమ. ౩. ౨౪౩.

పొలమారు అ క్రి ప్రమాదపడు (చూ. పొలమార్పు స ౯.)

ణి. పొలమార్పు.

పొలమార్చు. స క్రి. (√పొలమారు.) పొలమారఁజేయు, ప్రమాదపడఁజేయు.

ద్వి. కౌరవులఁ, బొలమార్చి యంబరంబులు
గోఁచుకొనిన, బలిమి యాదేవుని ప్రాపునఁ
గాదె.
ద్వి. భాగ. ౧. ౭౩. ౧౨౭౦ పం.

(శ. ర. పా. పొలిమార్చు. అపముద్రి)

పొలము. వి. (క పొల. త పులం.) ౧. క్షేత్రము, పైరుపెట్టు నేల

సీ. పల సేగ్రపడఁగ దున్నఁ బొలములో నైన
విత్తంబులేకున్న ధాన్యంబు లగునె.
భార. శా. ౧. ౩౧.

క. ఇరువదియేఁడులు తినపొల, మొకుఁడు
గుడుచు చునికి యెఱిఁగియున్నేనియు
విజ్ఞా. వ్యవ. ౪౬.

౨. సస్యము, చేను.

సీ. . పండఁబాఱినపొల మొండఁబాఱె.
మనుచ. ౩. ౧౨౯.

క. పొల మిల్లు తోట గ్రామము, కలను పసులు
దోఁచుకొనుడు గాల్చిన .
విజ్ఞా. ప్రాయ. ౧౦౪.

౩. అడవి, అరణ్యము.

క. కాపవ్యుం డనుపేరను, దీపించిన యతని
భూరితేజము గని గ్రామపఁడు వలయు
మన కని, యాపొలమునఁ గలుగు దస్యు
లందఱుఁదమలో. (భార.శాం. ౩. ౧౬౭.)

చ. బిల్ల,దయ్యపుమూఁకఁ జెందిన పొలా
నసు మొన్నను వేఁటలాడుకోఁ, జయ్యనఁ
బోయి సారంగ. ౧. ౬౧.

౪. పసులు మేయుటకై దున్నక విడిచినపొలము;
పశువులబీడు.

క. పసులకు మే పెద్దదియై, పసచెడి పొల మెల్లఁ
బొమఁగుపడియుండఁగ
హరి. పూ. ౭. ౬౯.

చ పొలమున నెమ్మెయిన్ బసరముల్ చెర
విన్నఁడు (వి పు ౭ ౧౪౬.)

౫. ప్రదేశము, స్థానము

క. నిగ్మదసిద్ధసాధ్యగణములు, మొదలగు
నద్దాల నుబోధములపొల మయ్యెన్
భా. అను. ౪. ౧౯౧.

సీ. కలుపవర్తములున్న పొలముపొంత చనందు
కలిమి గుబ్బఁడు లేమిఁ గలఁగఁ డాత్మ ..
పాండు. ౨. ౬.

గీ. విప్రక్రోసులపొలములో నంతనంతఁ, జావులై
యుండెఁ బచ్చినజంతువులకు
కాశీ. ౨. ౧౪౬.

౬. దెస, వైపు.

గీ. ఒప్పు నాలుగుపొలములం దుపవనములు,
భువనసారంబు పేరికాపురవరంబు
భీమ. ౨. ౫౬.

౭ ఎల్ల, పరిహద్దు

గీ పొత్తు నిర్భాగ్య మాయూరిపొలము వెడలి.
భీమ. ౨. ౫౬.

౮. ఊరు, గ్రామము.

క. ఏపొలములు పాడగున్యానె, యాపల్లెను జొచ్చి
పెట్టి యేగద మేము
హరి. పూ. ౫. ౨౧౭.

౯. మార్గము, త్రోవ.

చ. . నీవు సన్, పొలమునఁ ద్రోవ కుండి నిముఁ
బుచ్చెద బచ్చెనరూపు పోకలన్.

భాగ. కాం. ౪. ౫౧.

సీ. అర్థిమైఁ బెక్కుర్ల నగ్రహారంబులు గా
నిచ్చు వనుట పొగడ్తపొలము.

దశకు. ౧. ౯౩.

౧౦. జాడ, పోబడి.

సీ. విని వారికడకును దనుజా రెవ్వరు నాడుపొల
మెఱుంగకయుండఁ బోదు నొక్క.

వై. ౨. ౧౨౩.

౧౧. విధము, రీతి.

గీ. భృత్యవర్గంబు విడిచినపిదపఁ గుడుము, వారిఁ
దన్నృతాశిదివసంబునందునిదుర, వోనిపుణ్యుఁ
డన్నృపుఁడు డిపొలములగు మహాధికక్రత
ములు దేహబాధకములు

భాగ. కాం. ౪. ౩౬౮

చ. పుంశుకలపొందు లేక ఫలగము చేయుమఁ
బ్రాతపద్ధమాటలఁ దనుచేర్పు చూపి యొక
టన్ హృదయం బలరింపలేక యే, పొల
ముగ గానియట్రిక్రమముం దివమెచ్చుగి
లోకవెల్ల నవ్వులఁ బోయన్

నిర్వ. ౧. ౬

(ఈ పదమునకు మేర, గడను మొ॥ వానితో
సమాసము వచ్చినప్పుడు 'ము' లోపము
శాసనములందు కన్పడుచున్నది.)

శాశా (౦) డి పొలమేర ఖ ౧. స ౫ నంబూరి
పొలమేర ఖ ౧ (కొ. శా. ౩౦౦.)

మావిణ్ణివాద పొలగడ సీమను హైగతముల

దా. శా. ౧౩౬౪

జ : పొలమురి, పొలముతెంకి, పొలముగోఁకరి,
పొలముపాటు, పొలమునిక్కి.

పొలముతెంకి = పొలమునిక్కి. వనవాసి,
ముని.

క. అని యిట్లు శిద సత్తిన బత్తి కేమఱుఁ
బొగడి పొలముతెంకి మునుదర్రొన్నదఁ
బోఁడి పని ..

అచ్చ. రా. బాల. ౧౬౧.

పొలముదోఁకరి. వి. (పొలము + దోఁకు +
అరి) పొలముదోఁకువాఁడు, సేద్యగాఁడు.

గీ. రెడ్డికొడుకు కైన యుక్తయుద్ధ బొడ్డిగేఁడు,
పొలముదోఁకరి కాలెనుబోతువంటి, వాఁ
డసో దాని మగఁడఁట .

ఉ. హరిశ్చ. ౪ ౧౭.

పొలముపాటు. వి. (పొలము + పాటు.)
సేద్యము, కృషి. (శ ర, త్రా)

పొలమునిక్కి(నికి). వి (పొలము + నిక్కి)

౧. వనవాసి, ముని.

క .ప్పుడితేతుల, దొరవట్టికఁ బొలమునిక్కి దొర
యిటనియోన్

అచ్చ. రా. బాల. ౧. ౬౪.

౨ వకాళనము, రోఁతి.

గీ బలులఁదొరులఁ దక్కిన పొలమునికి, బంట్ల
కొక్కకచిలుకున బడునవడఁగఁ, జెవి ..

అచ్చ. రా. యు. ౧౯౭.

పొలయలుక(ల్క). వి. (పొల¹ + అలుక.)
ప్రేమరుక్క విరుద్ధప్రచారమువలన నాయికా
నాయకులకు గలుగు కోపాభాసము, ప్రణయ
కోపము

చ. పంకులఁ దేరి లట్టిపడ భావికుంభంబులఁ
దెల్పుచేర్పుమైఁ, బొలయలుక ల్మరల్చి చెలి
పోలిక నీవిధు నిమ్నఁ గూర్పు ...

చంద్రి. ౬. ౯౨.

క. పొలతుకలు ప్రియమైనను, వలయుం
గాదు నని యారువక భీరుండై.
పి. శకుం. ౩. ౨౨౨.

ఉ. అతి ప్రౌఢ శ్వేతపాలయుల్కఁ రహించి
తొలంగివచ్చెనో, యీతరళాక్షి యంద్రుం
బుధు లెప్పుడు నాజగదేకమాతృకన్.
కాశీ. ౩. ౩౭.

సీ. పొలయుల్కఁ దాకకోఁ బలుకనివార్తి
వెలపించి కూర్తువు విశ్వనాథ
దశా. ౨ ౧౭౯

పొలయించు స. క్రి. (√పొలయు) ౧. ప్రసరింపఁజేయు, వ్యాపింపఁజేయు.

వ. కలికి వపులు నాపయిం బొలయింపుచు
వై. ౪. ౯

౨. కదల్చు, చలింపఁజేయు.

సీ. పొలయించుకయు నింత వెలిగాలిమారుత
మల్లార్చిన నెంతరమ్యంబు లగునొ.
కు. సం ౭ ౭౩౭

సీ. పొలయించి నీచూచు నలఁతికి మెదలుత్తి
కొని మాచు రాలేటికోదమ లివియు.
కు. సం. ౭. ౭౭౫

ద్వి. విలసించు నలయించు విలుమించు బొమలు,
పొలయించి సొలయించి పొలఁతు లన్యోన్య.
అ. మ. క. ౨. ౧౧౫ పా. ౧౩. పం.

౩. తేల్చు, సంతోషపెట్టు.

గీ. రతులఁ బొలయించె నాళరద్రాఖవదన, నతి
శయప్రీతిలలిత మాటాకు లిడఁగ.
కం. పంచ. ౪. ౩౮౩.

పొలయిక. వి. (√పొలయు.) ౧. సంచారము. ౨. వ్యాపనము. (శ. ర.)

పొలయు = ఒలయు. అ. క్రి. (శ. పుళంగు.) ౧. వ్యాపించు, ప్రసరించు.

సీ. ఇంపారుచోఁకున నిగురొత్తుచిత్తంబు లెలసి
రెయుండొరులపైఁ బొలయుచు మూర్ఛలు ...
భార. శాం. ౨. ౨౩౭.

చ. నీకగణాగ్ర్యదృష్టి సం, యమివర నాపయిం
బొలసినంతన పాముపాపి యెల్లప్పుడు
లును గద్దె (ద్వా. ౭. ౧౧౧.)

సీ. కదూ్వానలౌ గలఁకంగఁ బొలయంగ
సారంగపరుఁ దని చేరఁబోవు.
సారం. ౭ ౨౩౭.

౨ (గాలి) వీచు, వీఁచు

సీ. వానా కుసుంబుల నల్లఁ, బొలయు వేఁ
బోకిటి మలయుంపు, నింపాఱుచోఁవన ..
భార. విరా. ౨. ౨౩౭

ద్వి. దిశలమై ముకుందస్మారులఁ దోఁగి, పొలు
పాగఁ బసింపు పొలయుచున్నాఁడు.
రం. రా. ఉ. ౪౩ పా. ౨. పం.

సీ. గురుపత్ని నా కొక్క కుపసంబుఁ గుట్టము
చలిగాలి యొదలిపైఁ బొలయకుండ.
కాశీ. ౭. ౪౦.

౩. సంచరించు, తిరుగు.

క. కనకమృగరూపమునఁ జని, యినవంశ్యుఁడు
తిరుగ నన్నరుఁడఁ బొలయుటయున్.
భార. అ. ౬. ౩౨౩.

సీ. లీల నాముందట నాలేమ పొలసినఁ,
జూపిక్కకెఁ బాల్చనగాంచగాడు.
భార. విరా. ౨. ౭౬.

చ. సౌరభం, బొలయఁగ నొక్కయించఁ గని
బోరాలట్టి (దశకు. ౩ ౧౦౭.)

౪. ప్రవేశించు, చొచ్చు.

ఉ. పాలముం గైకొని దున్నఁగావలయుఁ గా
కాయోనప్రీదకుం, బొలయన్ శక్యఁడవే
పాలాయున ... (దశా. ౯. ౫౬.)

౫. తోఁచు, కనఁబడు, గోచరించు.

ఉ... పీతప్రసూనవగిదైన్యరతోద్ధరథాంగి పోల
చిం, తామయునిద్రలం బొలసి తాపము సేయఁ
దొడంగ నింతికిన్. (ఆము. ౫. ౭౪.)

వ. అని పలుకుచు నాళీకావళి విలోచనంబులం
బొలయు లజ్జాభినయదీపాంసంబులను
ఉ. హరి. ౨. ౭౩.

వ. దివ్వెలం బొలసి కుంటెనకాఁడోఁచి
మనుచ. ౪. ౧౧౪.

౬. ప్రకాశించు.

వ. తళతళం బొలయు తొలకరి మెఱుంగు మొలకల
లాఁగ గిలకల కు కలికి చెలికన్నెఁగొప
యును భీమ. ౧. ౧౧౬.

౭. పొసఁగు, అనుకూలించు.

సీ. దక్షోగ్రహిమవన్ముఖ తోన్న గల దది
పొలయ దం పెడ బుసెలుగాన్
౨. ౪. ౨౦౦.

క. ఆకేఁ డీగితఁ గొలుచుఁగ, నూఁడిలంబలికి
కొలిచియున్న యెన్నటులం, దేటి కినుంగొని
పయనం, పై చేపరుగాండు కేట కయిగఁగ
పలయున్. (కు. కసం. ౧. ౧౦౬.)

౮. మూఁగు, కవియు.

సీ. పొల యూడ్చి తినటకుఁ బొలయు పులుఁ
బోవ నదలించు హుంకృతిఁ జెదర
మంత్రము (పాండు. ౫. ౨౩౭.)

౯. కలుగు, పుట్టు

వ. . . వైజయంతికలన్ గాలుపలుపలన్ బొ
లయుచిలుగరుపలన్. (మనుచ. ౫. ౪౧.)

౧౦. ఎసఁగు, అతిశయించు, ఒప్పు.

చ. పొలయు సశోకకల్లి విభవవ్వెగొత్తులమీఁదఁ
గాలుకెం, దళిరులా నాఁగ మై నదరి . .
కు. సం. ౨. ౧౭౦.

మ. బలిదైత్యేశ్వరకంఠమయ్యె గిరిదరీభాగంబులన్
వేడుకల్, పొలయున్ గ్రీడలం గప్పు కిన్నర
సతుల్ దశా. ౨. ౧౫౩.

౧౧. తొలఁగు, అపసరిల్లు.

మ. కలకంఠార్భటి వొండొరుం బిలుచుచున్
గాఢచ్ఛదాచ్ఛాదికల్, పొలయుంగా
వసు. ౧. ౧౫౫.

ద్వి. తెలిసి యెవ్వరి సేమి తిట్టునో యనుచుఁ,
బొలసి వృత్తము చెంతఁ బొంచుండి రంత.
ద్వి. శ. సా. ౨. ౬౩ పా. ౨. ౫౦.

స. క్రి. దగ్గఱఁ జేరువయగు.

గీ. పొలసినవాని కాని గుబుగుబున్ నలరుఁదీఁగె,
తిన్నని శరీర మకుట యెందియుఁ గలదె
ఆము. ౨. ౩౦

- చేటికానికరంబు పొలసినఁ బులుఁ
గాతింగి. పాండు. ౪. ౨౩౬.

ఆ. పొలుపుటీఁగె కైనఁ బొలయంగరాదు సా,
యానఁజేసి మందయాన నిన్ను.
సారంగ. ౨. ౨౦౧.

జ. పొలపము, పొలపరి, పొలపు, పొలయించు,
పొలయిక, పొలసాడు.

పొలస. వి. మత్స్యవిశేషము. (శ. ర., బ్రా.)

పొలసా(సియా)డు. (పొలసి + ఆడు.) సంచరించు, తిరుగు.

సీ. పొందుమల్లియలపైఁ బొలసాడుఁ బొలసాడి
పుష్పంధయంబులఁ బోవఁ ద్రోపు.
విక్ర. ౧. ౯౫.

(శ.ర. పా..పొరలాడు, పొరలాడి అని ముద్రి.)

సీ. తల యెత్తి చూచుచుఁ బలుమాఱుఁ దన
తల్లి పిలువంగ నటునిటుఁ బొలసియాడు.
శోభరా. ౫. ౨౫.

సీ. పొలసాడు ఖచరాంగనల బెదంగు ...
కు. సం. ౩. ౨౫౪.

సీ. వలచన్నుఁగవలపైఁ బొలసాడఁ బొలసాడి
బాహిరంధ్రములపై నటనసేయు.
భీమ. ౪. ౧౮౦.

పొలసు¹(లుసు). వి. (సం. పలం. త. పులవు.)
౧. మాంసము.

చ. . . ఎక్కుడుజలజంతులం బొలసుకూరలం
వండి కొఱంద చిప్పలం, బిడుకఁగఁ బెట్టి
రామా. ౪. ౧౦౪

ఉ. తులువతొలిపేల్పు లిరువురు, బలితపుటా
మెసఁగఁ జదలఁ బలుమూకలతోఁ, నిలిచి
చలమార నల్లయుఁ బొలసును గురియించు
చున్నఁ బొదఁగాంచి పెసన్.
అచ్చ. రా. బాల. ౧౨౮

సీ. కప్పుచిప్పలఁ బొల్పుకండ లూడఁబీకిఁ కేపి
కన్నులఁ బునుఁశేపుమీఱ.
చంద్ర. వి. ౧. ౭౯.

౨. చేపమీఁదిపొట్టు, వల్కము

సీ. పొలసుదొర్లఁగఁ జామఁకేకిచప్పులాలు
తెలిగన్నులగుట సందియము గలదె.
ఆము. ౨. ౩౦

౩. మాంసదుర్గంధము. (శ. ర.) ౪. చేఁపపొట్టు
కలనఁ గల్గుదుర్గంధము, చేపకంపు.

గీ. నిలుకడ పాటిక్కు తావుల పొలసు నల్పు,
నిట్టి మాబొంట్లతోఁ జెల్మి యిట్టు పొసఁగు.
వసు. ౨. ౧౩౨.

ద్వి. పొలసు పైవఁగి నిడ పోపొమ్ము కొండఁ
దల కొత్తుకొన నీకుఁ దరమె యింతేల ...
ద్వి. పరమ. ౪. ౩౦౯.

౩ : పొలసుఁదిండి, పొలసుకంపు, పొలసుమేపరి.

పొలసు². వి. కౌటిల్యము.

సీ. పొలసుదొర్లఁగఁ జాచుకలికిమొప్పులమీఱు
దెలిగన్నులగుట సందియము గలదె.
ఆము. ౨. ౩౦.

పొలసుఁతిండి = పొలదిండి. వి (పొలసు + తిండి.) క్రవ్యాదుఁడు, రాక్షసుఁడు.

ఆ. చెడుగుపొలసుఁదిండియొడలని నిచటికిఁ
గడిమిమీఱ నంటఁగట్టి తెత్తు.
అచ్చ. రా. కిష్కిం. ౯౭.

ఆ. దిసమొలపొలసుఁదిండి, లేమ లక్ష్మణుని
గాఁగిలించి రపుడు. (వశి. ౧౦ ౪౭.)

ఆ. పొలసుఁదిండ్లు రక్కసులు తొలిజేలుపు,
లనఁగ నసురసంజ్ఞ లలరు ..
అం. భా. ౧. ౨౪.

౨. నైరృతి, అష్టదిక్పతులలో నొకఁడు.

గీ. పొలసుఁదిండి రక్కసి రాతిరితిరుగు
పేటి, యనఁగ నైఋృతి చుగు .
అం. భా. ౧. ౫౦.

పొలసుకంపు వి (√పొలసు.) మాంసపు దుర్గంధము.

గీ పొలసుకంపున బీభత్స వాదముఁజేయ, కట్టె
దుట వచ్చి నిల్చె రాక్షసుఁ డొకండు.
కాశీ. ౬. ౪౧.

పొలసుమేపరి=పొలసుఁదిండి. (√పొలసు.) క్రవ్యాదుఁడు, రాక్షసుఁడు.

గీ. పొలసుమేపరిగములు త న్నాదిని చుట్టు,
దట్టముగఁ గాచుకొనఁగ
అచ్చ. రా. యు. ౩౨౨.

పొలి¹. వి. (సం. ఫలము. క. పొలిపై.) పంట వృద్ధి. (శ. ర.)

జ: పాలికట్టు, పాలికి, పాలికేకలు, పాలిపాట, పాలివట్టు, పాలివోటు.

పాలి². వి. (సం. బలిః) బలి. (శ. ర.)

జ: పాలిమెర.

పాలి³. వి. (√పాలియు.) నష్టి. (చూ. పాలిపోవు¹) అ. మరణము. (వా. పాలికలను.)

పాలి⁴. వి. (సం. ఒలమ్.) నవకము, సారము (గ్రా. చూ. పాలిపోవు²)

జ పాలిపోవు.

పాలి⁵. విణ. నిలుకడగా నుండనిది.

(ఎ - పాలిజ్వరము.)

జ పాలిజ్వరము, పాలికి

పాలిక. వి. పికిలిపిట్ట మున్నగువాని తలమీఁది యీఁక ?

సీ. పిల్లికన్నులు మొనపిచ్చుక పల్లులు చెన్నెల
పాలికలు చిన్నితలలు. (ప్రబంధ. ౧౩౨)

పాలికట్టు. వి. (పాలి¹+కట్టు.) కిందికంప మున్నగు వానితో గూర్చి ఊడ్చుట కుపయోగించెడుకట్ట.

(వ్యవ) ఆకళ్లము పాలికట్టతో తుడువుము.

పాలికలను. వి. (పాలి³+కలను.) యుద్ధభూమి.

క. ఇంటం దవులునఁ జచ్చుట, కంటెను పాపంబు
లొండు కలవె నృపులకును, బంటకలను
పాలికల నిద్రగంట నిధానంబు గంట గాదె
మనకును. (భార. భీష్మ. ౧. ౯౯.)

క. పలకరుఁ గరవాలముఁ గొని, పాలికలనం
గలనఁ జెదరి పోదల మెఱుంగుల్.
ఉ. హరి. ౫. ౨౩౪.

పాలికి. వి. తృణవిశేషము. (దీనిభేదములు - కమ్మరపాలికి - ఎఱ్ఱపాలికి, అని గ్రా.)

గీ. కసవు కందురు గరిమిడి గతికి పాలికి.
ప్రబంధ. ౨౦౧.

గీ. పాలికి పెనుతెర కుంకేటి పారుటా ...
హంస. ౫. ౪౫.

పాలికి². వి. క్షుద్రజలచరవిశేషము.

సీ. నీరుకమ్మరపురుగ్వు నీకేఁగ తలకప్ప తెలిదమ్మ
కరిగెల పాలికె నత్తగుల్ల . .
హంస. ౪. ౧౯౩.

పాలికేకలు. వి. బ. (√పాలి¹.) పంట అభివృద్ధి పొందుటకై 'పాలో' అని వేయు పెద్దకేకలు, పెద్దకేకలు.

(వ్యవ) నేను నిద్రపోవుచుండఁగా వాఁడు పాలికేకలు వేసెను - నాకు వెంటనే మెలఁకువ వచ్చినది.

పాలిజ్వరము. వి. (పాలి⁵ + జ్వరము.) నిలుకడగా నుండక విడిచి తగులుచుండెడిజ్వరము.

(వ్యవ.) వానికి పాలిజ్వరము వచ్చినది.

పాలిపాట. వి. (పాలి¹+పాట.) కసవు నాటుచు నపుడు పంటకు అభివృద్ధి కలుగవలెనను ఉద్దేశముతో పాడెడిపాట. (వా.)

పాలిమె(మే)ర. వి. (పాలి² + మేర.) ఎల్ల, సీమ.

క. పాలిమే రన గడి యనఁగాఁ, బొలిమెర
యన నెల్ల యనఁగఁ బోలును సీమాస్థల
నామధేయములు .. (ఆం. భా. అ. ౨౪.)

సీ. ఊర్ధ్వనియుదయంబు వస్తమయము, నగు
పట్టు పాలిమేరలైనమహాక్షేత్ర మంతయుఁ
జొక్కుండ యనుభవించి.
భార. ద్రో. ౨. ౨౦౪.

గీ. ఎలనగవు దేరఁజూచి లోపలి కనుచుఁ
జేలుచిన్నెల కది పాలిమేర యేమొ.
ఉ. రా. ౬. ౩౦౨.

పొలియము. వి. కీసుపై కూర్చుండుటకు విడిచిన కొంతభాగము.

ద్వి. పురుడింప నిల నల్లపూసలు గెలియు, వగ
పునఁ బొలియంబు విడిచినగచ్చు,పల్లంబు..
ద్వి. పరమ. ౩. ౨౨౭.

పొలియించు. స. క్రి. (√పొలియు.) ౧. చంపు, వధించు.

క. బలుఁడును ముష్టికతోడం, దలపడి యమ్మైన
పెనఁగి దారుణముష్టిం, దలఁ గ్రుంగఁ బొడిచి
వానిం, బొలియించెం గృష్ణసదృశభుజ
చేష్టితుఁడై. (హరి. పూ. ౯. ౧౨౬.)

ఉ. ఇట్టులపైన బల్మిఁ బొలియింపుము వైరుల
ఉ. రా. ౭. ౧౬౪.

౨. నశింపఁజేయు, పోఁగొట్టు.

క. అతనికలిమిం, బొలియింత మిదియ
కర్జము . దశకు ౬. ౨౨.

పొలియిక. వి. (√పొలియు.) ౧. మరణము, ౨. నాశము. (శ. ర.)

పొలియు. అ. క్రి. ౧ చచ్చు

క. . రూరాధవీరులు పొలిసెం,బొలిసెదభీష్ముఁ
డనుచును, గలగింబడి యట్టులెత్తి కనుఁ
గొనుచుండన్. (భార. భీష్మ ౩. ౨౬౬.)

గీ. సీత వెలయింప వచ్చి నాచేతఁ బొలియు,
మాయలేడి నిశాచరముఖుఁగుఁ గొచ్చి,
యిపుడు పగఁదీర్చుకొన వచ్చె నేమొ కాక.
రామా. ౬. ౩౧.

౨. నశించు, పోవు, చెడు, పాడగు.

సీ. వ్రతములచేత నొవ్వని దుష్కృతంబులు
కృతువులఁ బొలియని కల్మషములు.
వి. పు. ౩. ౧౩౫.

క. ధన మెల్లఁ బొలియునంతటి, పనిపుట్టిన
చాలి బిడ్డఁ బాసి నిరాశం, జనునట్టి యదరు
పుట్టిన జనుఁ డేమికుందవలయు సత్యవ్రత
మున్. భోజరా. ౪. ౨౮౪.

గీ. చెదరి దశకంఠకోపీర్ణజీవనంబు, పొలియ
నీచందమున నంచుఁ దలుపురికరణి. జీవనము
కోసి రామా. ౬. ౩౩.

క. పలుతలలు ముఖవికాసము, పొలియక పడి
యున్న సమరభూభాగము
భార. ద్రో. ౩. ౪౩.

గీ. విధికృతంబునఁ జెడనున్నవేళలందు, బుద్ధిఁ
బరికింప కూరక పొలియఁగాదు.
భా. రా. యు. ౧౪౮౩.

సీ. ఘూరకైవాలంబుఁ బొదివినఁ బొలిసెను సే
నలపదంఘోరమహావిభ్రమంబు.
భోజరా ౮. ౨౦౬.

జ పొలి^{1}, పొలికలను, పొలియించు, పొలియిక, పొలివుచ్చు, పొలివోవు, పొలిసిపడు, పొలిసిపోవు.

పొలివుచ్చు. స. క్రి. (√పొలివోవు^{1}.) ౧. పొలివోఁజేయు, చంపు, వధించు.

ద్వి. మృగి మేరి కానివత్తు మేటిరక్కసులఁ,
దగ నేను బొలివుత్తుఁ దలిసి యీరెండు.
రం. రా. అర. ౧౮౪. పా. ౧౩. పం.

౨. చెఱచు, పాడుచేయు.

మ. . కురికళత్రంబుల పాతివ్రత్యంబులు పొలి
వుచ్చుచు . . హర. ౫. ౫౬.

పొలివెట్టు. వి. (పొలి^{1} + పెట్టు.) గుడి కేర్పఱిచిన స్థితి. (శ. ర.)

పొలివోటు. (√పొలి^{1}.) = పొలియూటు,పొలిపాటు.

క. ..అప్పగాను ... శ్రీరామానుజకూటానన
గాను పొలిపోటు గట్టి సమర్పించి యిచ్చిన
. . క్షేత్రం (దశా. ౪. ౮౧౦.)

పొలివోవు. అ. క్రి (పొలి³ + పోవు.) ౧ మొక్కవోవు, కుంఠితమగు.

సీ. పెప్పు మగోదగ్రబృంహితరౌద్రంబులగు పషి
తోయదహస్తు లనఁగ, రోషభీషణరేఖ
రొప్పుచు ఘీంకంబు పొలివోనిశడిఁదిబెబ్బులు
లనంగ. హరి. ఉ. ౭ ౬౦.

౨. క్షీణించు.

గీ. అదరుపెట్టావి పొలివోనియలసు లేక.
నిర్వ. ౯. ౨౯

సీ. తండ్రిచే సంపాదితములైన ధనధాన్యంబులు
ప్రతాపము పొలిఁబోవకుండ.
మార్క. ౭. ౩౪౦.

౩. చెడు, పాడగు.

సీ. అదరి పోరాటకు నదలైనచో నొవ్వ పొలి
వోఁగఁ గొవుట వోలునొక్కొ.
భార. భీష్మ. ౧. ౧౫౪.

క. పదియాఱుకేలమూర్ధ్వరఁ, బొదలిన యెల
జవ్వనంబు పొలివోవక యుం,పొదవెదువారిఁ
గనియె హరి. ఉ. ౪. ౧౯౦.

౪. నశించు, పోవు.

సీ. కలిగొట్టుపసరు మొగ్గలఁ గోర్కి పొలివోయి
మునుపటి మెల్లల మూఁగునవియు.
పారి. ౩. ౫౭.

గీ. దేవపూజలఁ బొలివోవి కావలములు.
వి. పు. ౩. ౧౩౫.

౫. చప్పు. (శ. ర.) ౬. భయపడు, జంకు.

క. అరిగి తురగముల మూఁకం, బొరిగొన విరథుఁ
డయి నృపతి పొలివోవక యుద్ధరగతి గద
గొని .... (భార. ద్రో. ౪. ౧౪౧.)

సీ. కేకలు పొలివోయి చేయునట్టిదికక కింకతోఁ
బొగిలి యాకీలతంగి. (యయా. ౩. ౧౦౪.)

౬. విఘ్నమొందు.

ఉ. భూపతి పారికాంక్షపదమూం భజియించుచు
వంబుజాకరం,బునఁ బడి తేలి యానృపతి
పుంగవ నీభుజపారగౌరవం,బున జప మొల్లఁ
దీకుఁ బొలివోవక నీ వికిఁ బట్టన
స్థలం,బునకయి పొమ్ము రాజునకుఁ బోలుగె
యాశ్రమవాసవిన్నుతల్. (కువల. ౪. ౯౩.)

౭. ఎడతెగు, విచ్ఛిన్నమగు

క. కవిగమును నూవిరక్తి, గరిమం దగుపాదు
పతిగానిఁ దలాంచిన్, తతీర్థమునవే నీనలు,
ఘంతోఁ బొలివోవిరకులఁగూడి సుఖించుచున్.
హంస. ౩. ౮౯.

౯. వ్యర్థమగు, వృథయగు.

చ. పొలఁతుక కాంతి యింత పొలివోవఁగ
నేక భార విరా. ౭. ౩౫

క. ఈరూపునఁ బొలివోయిన,దేహముతో వృష్ణి
భోజవిభు లేతేరన్ (ఉ. హరి. ౭. ౩౫.)

చ. మఖాద్యమనాదికర్మములన్, వౌరపితాకేని
బల్కు పొలివోవక యట్లగుఁగాక యం
చనన్. ఉ. రా. ౩. ౧౬౯.

పొలివోవు². అ. క్రి (√పొలి⁴.) నవకముతప్పు.

సీ. జేజేలదొరప్రోలు వెలువట్టి తెచ్చిన పొలి
వోని యచ్చరపువ్వుఁబోండ్లు .
యయా. ౪. ౮౬.

క. ఇవి పొలివోవని మగవాఁ,రివిఁ గూర్చెద
నీకు . కుశ. ౧. ౪౪౬.

పొలిసిపడు. అ. క్రి. (పొలిసి + పడు, స్వార్థము) పొలియు, భగ్నమగు, విఫలమగు.

క. పటుతరకృతవైరులు మతి,బలధుర్యులు
విమతు లున్నఁ బరకార్యంబుల్, పొలిసి
పడుం ... (కేం. పంచ. ౩. ౧౮౧.)

పొలిసిపోవు. అ. క్రి. (పొలిసి + పోవు, స్వార్థమున) ఉడుగు, శమించు.

గీ. అనుభవించితి విన్నిశాస్త్రీలిలవిషయ,భోగ
ములు కోర్కు లేమియుఁ బొలిసిపోవు.
వి పు ౬. ౧౩౮.

పొలు = పొల్లు. (చూ. పొలువోవు. మొ.)

పొలుచే(ల్చు). అ. క్రి ౧. కనఁబడు, గోచరించు

చ. ఉద్ధతమై త్రిశాఖమై, భ్రుకుటిలలాట
దేశమునఁ బొల్చెఁ ద్రికూటతటిత్రిమార్గగా,
కృతి (భార. సభా. ౨. ౫౧)

గీ. కన్నె క్రొక్కారు మెఱుఁగుఁదీఁగయును
బోలెఁ, బొలిచి యప్పుడ యడఁగు పూఁబోఁడి
మూర్తి. నైష. ౭. ౮౮

క. కలికి జన్నితోడనె గాలి పలికెఁ, బొలిచె
నక్షింటఁ గుమ్మరిపుర్వు మెలఁగి.
శుక ౨. ౨౨౭

ఉ. ఎక్కుడమైనవెల్లువున సాత్త్వికు క్రేఁగియు
వెల్లువపాలిపై నెక్కొను నడ్కి గ్రమ్మ
ఱఁ జేరెను (భాగ. విరా. ౨. ౭౩)

౨. (దేవతాదులు) ప్రత్యక్షమగు, సాక్షాత్కరించు.

గీ. శివుఁడు గిరిరాజకన్యకాధవుఁడు పొలిచె.
హరివం. ౫. ౧౪౧.

౩ బయలుపడు, వెడలు.

సీ. బద్ధమైయున్నది గుహాయందు వాకిచ్చు
పుట్టినయప్పుడ పొలిచి తోఁచు.
భార శాం. ౪. ౩౯౨.

౪. ప్రసరించు, వ్యాపించు.

మ. ... తలో,దరివాభీనవదీర్ఘికం బొలుచు
పద్మాశ్రీకుచూద్మ్యల్ వెసన్.
కేయూర. ౪. ౧౭.

౫ (గాలి) వీచు, విసరు.

శా. జంభారాతితనూజామీఁద బొలిచెన్ ...
కల్యాణవాతూలముల్. (హర. ౩. ౧౧౪.)

౬. కలుగు, పుట్టు.

సీ. చెన్నారుమైమిన్నకన్న మున్నుగఁ బొల్చు
జనవిస్మయప్రదసాహసంబు.
శుక. ౩. ౫౧౭.

౭ (సూర్యుఁడు, మొ.) ఉదయించు.

ఆ. పల్లవములు బహుళహస్తముల్ మొగు
డంగఁ, బూర్వశిఖరిమీఁదఁ బొలిచె దినపుఁడు.
విక్ర. ౩. ౧౦౫.

౮. ఉండు, వర్తించు

ఆ ఇంద్రుఁ, గులవగంబు లేదు పొలుచు
నధిప భార. భీష్మ. ౧. ౩౮.

గీ. హైని తొమ్మిదిక్రేవులపాటియుదను, ధరణి
సురవర్య నాడికందంబు వొలుచు.
కళా. ౫. ౧౬౩.

మ వాణి తిక్కలమహోరామోత్తిఁ బొల్చుం
గృపన్ వసు. ౧. ౪

౯ శోభిల్లు, ప్రకాశించు.

గీ అయ్యరణిఁ బుట్టి జనకసదృశాకృతియును,
భూరికాంతియు వెలుఁగంగఁ బొలిచె శుకుఁడు.
భార. శాం. ౬. ౨౫౧.

సీ. చాఁగినశాఖ లాగామక్రమకోలందులు బాగ
మెట్టంగఁ బొలుమదారి
భాగ. విరా. ౧. ౧౬౬.

మ. బహురత్నద్యుతిమేదురోదరదరీభాగంబులం
బొల్చు నిమ్మహీహార్యమునం జరింతు
మెప్పుడున్ (మనుచ. ౨. ౪౫.)

౧౦. స్థిరపడు. (శ. ర)

జ. పొలుపఱచేయు, పొలుపఱు, పొలుపారు, పొలుపు, పొలుపుమిగులు, పొలుపుమీఱు, పొలుపెసలారు, పొలుపొందు, పొలుపొదవు, పొల్పగు, పొల్పడరు, పొల్పమరు, పొల్పలరు, పొల్పెసఁగు.

పొలుసోరు. వి. (పొలు + సోరు.) వంకరసోరు. (శ. ర, బ్రౌ)

సీ. మెడ గంపెమోఁయు మిడిపండ్లు బొలు
సోరు
కంచిరాభక్తవి. హరిశ్చ ౪ ౧౪౩. (బ్రౌ.)

పొలుపఱచేయు స. క్రి. (√పొలుపఱు) నశింపఁజేయు

చ. ఫలితచికిత్స రోగములఁ బాప శుభక్రియలన్
మహోఘముల్, పొలుపఱఁజేయు
హేం పంచ. ౧. ౪౪౯

పొలుప(ల్ప)ఱు. అ. క్రి. (పొలుపు + అఱు) ౧. చెన్నుదొఱఁగు, వికృచెడు

క. మూఁడవవి త్తెల్లనదియుఁ బోఁడిమిచెడిపోవ
వనర పొలుపఱె యలుకన్.
[illegible] ౪. ౧౫౭.

చ. నీముఖాంబురుహంబు విన్నఁబోయినది
పొల్పఱె యమ్మ యిదేమి నావుడున్.
రామా. ౭. ౫౩.

౨. నశించు, పోవు. (చూ. పొలుపఱఁజేయు)

౩. క్షీణించు, తగ్గు.

క. నేఁడు పొలుపఱెనసీయ, మాయుకరణి .
భార. అను ౧ ౧౩౯.

పొలుపా(ల్పా)రు. అ. క్రి. (పొలుపు+ఆరు.)

౧. ప్రకాశించు, ఒప్పు.

సీ. పొలుపారుసారుల నలుపుతోఁడను గూడ
నలుపు చన్మోనలందు సాటుకొనియె.
విక్ర. ౧. ౧౬౬.

శా. భామాకోటిజితకుండలాభరణముల్ భామా
వలంబంబులై, భూమీవల్లభసూను క్రేలు
చెవులం బొల్పారె .. (నైష. ౬. ౫౪.)

౨. అతిశయించు

సీ. తెలికన్నుఁగవకాంతి పొలుపార నించుక
కను విచ్చి చూచినఁగాని యబల
భా. విరా. ౨. ౪౫

పొలుపు(ల్పు) వి. (√పొలుచు-క. పొలుపు.)

౧ రూపు. (అందము, శోభ, కాంతి, మొ.)

ఆ. వలువ తీరు సామి పొలుపు చెన్ను,
చక్కఁదన మనంగ సౌందర్య మొప్పును ,
ఆం భా. ౩ ౪౧

గీ. అనిన విని కన్యక లూనిన యలఁతినగవు,
తెలుపుమొగమున కొక క్రొత్తపొలుపు పొనర్ప
భా. ఉద్యో. ౩ ౩౬౪.

గీ. నలువ శాఁ జేయఁగల్గినపొలుపుగూర్చి
యయా. ౧. ౯.

౨. ఉల్లాసము, ఆహ్లాదము

రగడ. పెరిఁగె యువయుపతులకుఁ బిలుపులును
బొలుపులును. రాఘవ. ౨. ౬.

చ. ..బొడాగుమూఁకకుం, బొలుపులు వాసె ..
నీలా. ౩. ౪౪.

౩. జాడ.

సీ. మొదులనుడిర్రాట మఱఁచివేసినవీగ పొల్పు
గానఁగ నీని బొమిడికంబు.
దశ. ౧. ౨౬౦.

గీ. .. చెట్టు కొలఁ దైరి యారాజసింధురంబు,
పొలుపుఁ గనుఁగొనవలసి యుమ్మలిక
నొదవు. ఉత్త. ౭. ౧౮౨.

౪. స్ఫూర్తి, పెంపు.

గీ. తనుము ...త్యంబుఁ గృపయు శౌచమున
గురుఁ,వలనిభక్తియు వాయువు పొలుపు
నిచ్చు. (భార. అను. ౫. ౧౩౭)

౫. రూపు, ఆకృతి.

గీ. అట్టినన్ను రు చేర ధిక్కరంబులేని, పొలుపుతో
నున్న దీపువుఁబోణి. (శుక. ౧. ౨౪౬.)

౬. పట్టు, విషయము.

క. కా లీఁచవడఁ జరింపవ, నీలోకమున నె
సెల్ల నిహితభోగ,శ్రీలాభబుద్ధి సేవఁగు,
పోలఁడుతత్వంబుఁదెలుపుపొలుపున నిన్నున్.
పాండు. ౨. ౨౦౪.

౭. విధము, రీతి

క. వలి విరిసి వచ్చుఁజలనిధి,పొలుపునఁ దోతెంచు
ధర్మపుత్రుని (భార. భీష్మ. ౩. ౨౪౧.)

సీ. ధరతు,నీతి నుహోత్రునిభాతి భార్గవుబలె
రాముపోలిక భగీరథుని పొలుపున
హంస. ౧. ౪౨.

౮. మంచివిధము, మర్యాద.

ద్వి. వలవంత వెండియు వానిన పసుఁ, పొలఁతి
వెండియు నిది పొలుపు గా దనుచు.
పండితా. పురా. ౧౧౩. పొ

౯. పరిమళము, సువాసన.

చ. గొజ్జంగినీట ...త్రా చిత్రించు గందవొడి
పొలుపును . భీమ. ౧. ౧౧౭.

ఆ. భోగభామ్య మయ్యెఁ జూచిన సంపెంగ,
పొలుపు మధుకరాంగనలకుఁబోలె.
మనుచ. ౧. ౫౨.

౧౦. స్థైర్యము, ప్రతాపము.

క. ... పొలుపును బలుపు మెఱయునట్లుగ
నిలిచెన్. (భార. భీష్మ. ౨. ౯౫.)

ఆ. ప్రథితలక్ష్మణాస్త్రపావకజ్వాలల, కలత
వృత్తిఁ దాల్పెఁ బొలుపుదక్కి.
భా. రా. యు. ౧౩౭౫.

చ. వినివినవంతలోన తనవీనులు ప్రయ్యఁగ
మేను దుర్విషంబునఁ గరివీతమైనక్రియఁ
బొల్పుగలన్ (భా. రా. యు. ౧౩౭౪.)

విశే. ౧. (లౌకికి) అందమైనది, సుందరమైనది.

చ. అప్పుడు ద్రుపదాధిరాజసుతి పొల్పుగ
వండిన శాకమూలముల్.
భార. అర. ౧. ౪౪.

సీ. పొలుపులై నలరాచబులుపులై ...లు మునున్
మొల్లల కొనకొనంబు ముగువు నిం
యయా. ౧. ౧౨.

౨. అధికము, ఎక్కువ.

సీ. వలపు,పొలుపుగా రాచ నూల్కొలు
పుచుఁ గగిసి రాఘవ. ౨. ౬౩.

౩. ఉచితము, న్యాయ్యము.

చ. అగ్నిసాక్షికంబునఁ దగంగలయైనంతిఁ
బొల్పుగి సిక్కఁ గాని యయ్యలన్, మన
మున నేనియుం దలఁప
భా. ఆది. ౪. ౧౩౮.

పొలుపుమిగులు. అ. క్రి. (పొలుపు+మిగులు.)
ఒప్పు, ప్రకాశించు.

సీ. పటుశ్రవస్ఫురణమై ...దిశేలమాయ ములు
పూసంగి చెలగు పొలుపుమిగిలె.
విక్ర. ౨. ౭౦.

పొలుపు(లుపు)మీఱు. అ. క్రి. (పొలుపు +
మీఱు.) ౧. ఒప్పు, పొల్పు

సీ. ప్రతిశాని సహజసౌరభ్యంపుఁదోట ...ఠి పుట
భేదనంబునఁ బొలుపుమీఱు.
ప్రబోధ. ౧. ౩౯.

ఉ. మిటారించు కచంబులన్ జలపరించు
వలగ్నమునఁ బొల్పుమీఱఁగన్
కళా. ౩. ౧౭.

౨. అతిశయించు.

సీ... పూరకకుంభకరేచకంబులనిశ్వసంబుతోఁ
బొలుపుమీఱు. కళా. ౫. ౧౬౭.

పొలుపె(ల్పె)సలారు. అ. క్రి. (√పొలుపు) ఒప్పు, శోభించు, ప్రకాశించు.

చ. పొలుపెసలారఁగా నిగుడుపొంగెడువాఁడ
భాగ్యసంపదల్, కుల మభివృద్ధిఁ జెంద
హర. ౨. ౧౦౩.

చ. పురమున దేవగేహములు పొల్పెసలారున
వైభవోన్నతిన్. (కక్రి. ౧. ౬౪)

పొలుపొ(ల్పొ)ందు = పొలుపారు. అ. క్రి. (పొలుపు+ఒందు.) ఒప్పు, శోభిల్లు.

గీ. కరము పొలుపొందు కనియంగములకాంతి.
వైష. ౩. ౧౫౬.

సీ. పొలుపొందఁ గుంకుమబొట్టు పెట్టుచె కాని
ముద్దుగాఁ బిలకింబు దిద్దఁబోదు.
దశా. ౪. ౫౮.

మ. కంటకప్రకటమై పొల్పొందు శూలంబు
మిం, కుక్కుటపుంజెంపునఁ బూని
ఉ. రా. ౨. ౧౦౨.

పొలుపొదవు. అ. క్రి. (పొలుపు + ఒదవు.) అతిశయించు.

క. కొలిచినజంగిలి కోర్కులు, పొలుపొద
వఁగ . (నీలా. ౧. ౭౧)

పొలువ = పొడువ. విశే. ౧. దుష్టుఁడు, చెడ్డవాఁడు.

క. . . . ఇ,పాపము చేసినవాఁడగు, నా పొలువ
యుశరంగి విందు భార్యలచేతన్.
భార. శాంతి. ౩. ౪౩౮.

౨. దీనుఁడు, దుస్థితిలో నున్నవాఁడు.

సీ. ... తిట్టియు నడిచియుఁ దిరిగినవా లా
పొలువలకైఁ గృపగలిమి మేలు.
భార. అను. ౫. ౧౦౪.

పొలువడు = పొల్లువడు. అ. క్రి. తుయించు, తఱుఁగు.

చ. పొలువతనము.

పొలువతనము. వి. (√పొలువ) చెడ్డతనము, దుర్జనత్వము.

సీ. . ఈతండు సకల ద్రుపదపుత్రి నీడిచి తెచ్చి
పొలువతనమ్మున
భా. స్త్రీ. ౨. ౫౧.

పొల్ల = పొల్లు. వి. (సం. పలాలః. త. పుల్. క. పొల్ల.) గింజపట్టని ధాన్యము, తప్పు.

ఆ. పాదవుమీఁద మగలపొల్లలు శాలుల, పొల్ల
లును నిజంబపోలె నుండు.
కి. ౧౦. ౧౧. ౬౧౬.

సీ. తుచ్ఛధాన్యాభిధ తోఁచుఁ దాలు తాల
పొల్లకట్టు తలకపొల్లు పొల్ల
ఆం. భా. ౭. ౭౩౮. (ప్రాఁతప్రతి. పా.)

చ. పొల్లకట్టు, పొల్లతనము, పొల్లవడు, పొల్ల
వుచ్చు, పొల్లపోవు, పొల్లసేయు, పొల్లాపు.

పొల్లకట్టు. వి. (√పొల్ల.) పొల్లుధాన్యము.

గీ. . కళ్లాన కూర్పవాత,ఘట్టనలఁ బాలు
పెనుపొల్లకట్టుపోలె. (అము. ౪. ౧౩.)

సీ. తుచ్ఛధాన్యాభిధ తోఁచుఁ దాలు తాల
పొల్లకట్టు తలకపొల్లు పొల్ల.
ఆం. భా. ౭. ౭౩౮. (ప్రాఁతప్రతి. పా.)

పొల్లతనము. వి. (పొల్ల+తనము.) ౧. వ్యర్థతా
లాఘవము.

ఆ. యెల్లజనులుఁ జూడఁ బొల్లతనంబున, కోర్కి యుక్కుమీరఁ గోడి పాఱె.

భార. శల్య. ౧ ౧౩౩.

౨. పిఱికితనము.

ఉ. పాఱిపోయెఁ గడుఁ బొల్లతనంబున సూతపుత్రుఁడు (భార. ఆ. ౬. ౬. ౯.)

(పొల్లఁదనంబున, శ. ర. పా.)

శ్లో. ప్రత్యక్షం తవ గాంధారే ససైన్యస్య విశాంపతే, సూతపుత్రో ఽపయాతో ఽసౌ గంధర్వాణాం తదా రణాత్.

సం. భార. అర ౨౪౮. ౬.

పొల్లపడు. అ. క్రి. (పొల్ల + పడు) తుయించు (శ. ర.)

పొల్లపుచ్చు. స. క్రి. (√పొల్లవోవు) పొల్లవోవఁజేయు. (శ. ర.)

పొల్లవోవు. అ. క్రి. (పొల్ల+పోవు.) ౧. వమ్మగు, వ్యర్థమగు.

గీ. ఎల్లదివ్యబాణంబులుఁ బొల్లవోవఁ, జేయునట్టుగ బ్రహ్మాస్త్ర మంచినట్టి, క్షత్త్రియ మహాస్త్రంబు

భార. ద్రో. ౪ ౮౦.

సీ. అఖిలధర్మవిధిజ్ఞుఁ డత్రిభార్యాద్వయంబునకు బిడ్డలులేక పొల్లవోయె, సంసారమనుచు . (ఉ. హరి. ౪. ౩.)

౨. చెడిపోవు, నష్టమగు

ఉ. పండియుఁ బొల్లవోయె నని బ్రాహ్మణి లోపల నేడ్చు .. (ఉ. హరి ౨. ౨౬.)

పొల్లసేయు = పొల్లుసేయు. స. క్రి. (√పొల్ల.) ౧. వ్యర్థముచేయు, వమ్ముచేయు.

క. ...నామాటలు పొల్లసేయ నాయమె నీకున్.

పద్మ. ౯. ౫౧.

౨. అలక్ష్యముసేయు, నిరాకరించు.

గీ. ... ఇంతవట్టు, తల్లికును నేమఁ జెప్పకఁ బొల్లసేసి, దానిఫల మిచ్చు దానుగాంధనుఁడు గనిన

భీష్మ. ౩. ౮౩.

పొల్లావు. వి. (√పొల్ల.) కల్ల, అసత్యము.

సీ. కొల్లపు మ్మాన పొల్లావు లే దొండుఁ బలుఁకఁబని వది గాను (రంగ. ౬. ౭౬.)

పొల్లు = పొల్లు. వి. (౦. పెలాలు) ౧. గింజ లేని ధాన్యము, తప్ప

క. కేవలము దోసకిళ్ళఁ దివముం జేయుట కులము పొల్లుస, వాయము సేతులనె . .

భా. ౧౦. పూ. ౫౫౧.

క. పొల్లున బంచినవియ్యము, తెల్లనికాకులును లేవు తెలియ సుమతీ. (సు. శ. ౮.)

౨. నిరర్థకశబ్దము, పొల్లుమాట.

ద్వి. పొల్లు క్రియ యొద్ద పొదువు సంఘటన.

పండితా. దీక్షా. ౬. పా.

౩. అచ్చులేని హల్లు

క. పొల్లులయి తమ వట్టును, హల్లులు ప్రాణములతోడ (అప్ప. ౨. ౩౬.)

విశే. ౧ వ్యర్థము, నిష్ప్రయోజనము.

గీ. జముసిలావుఁ, జేవయును బొల్లుగాఁ గాఁగఁబేసి విడిచె (నృసిం. ౨. ౧౯౬.)

సీ. మాతలం బాకటి పొల్లగునె . .

రాఘవ. ౧. ౫౩.

౨. నిస్సారము, సారములేనిది.

గీ. ఇంత మీలోన గట్టి పొల్లేర్పఱచి, చెఱుగఁ జక్రంబు చాలదె శ్రీహరికిని.

దశా. ౯. ౬౦.

౩. న్యూనము, తక్కువ.

చ. శారదనీరద రూపమగా, పుట ముదకీల
నాకు నను బొల్లుగఁజేయుట నీకుఁ బాడియే.
భా. భీష్మ ౨. ౧౬౧

౪. అసత్యము, అబద్ధము

గీ ... పలుకు,కల్ల మఱచితె నీను మని పొల్లు
లైనఁ గిపపాటు గాకను రేల గావకచ్చు
భార. కల్యా. ౨ ౫౬.

శ్లో. సారమానీ న కూరి స్వ మృషా వచని
భ్రాంత, కూర్మో మితి దుర్బుద్ధే ర్న
శ్రీశ్చవతిః
సం. భార. కల్య ౩౮ ౨౬

ఆ ఒక్కొ బురుడు బొంకు పొల్లు దిగ్రేలు కల్ల
ఆం. భా. ౧ ౧౯౯

౫ నాసినది, పాడైనది.

సీ. పేదలై కృషి చేసి పెట్టినస్యంబు శాలఁ
బొల్లైనఁ గొన్నాళ్లు నవసి.
కాశీ ౫ ౧౭

స. క్రి పొల్లుగాఁబలుకు, ప్రేలు.

క. కల్లలు నప్రియమును పలుఁ, బొంగుచు వర్తింప
మప్పపురుషులడవ్వాల్, ఘట్టములఁ గాల్చి
చీల్తురు   కవధ. ౪. ౬౪

జ. పొలుపోరు, పొల్లువడు, పొల్లువోవు, పొల్లు
సేయు, పొల్పోవు.

పొల్లువడు. అ క్రి. (పొల్లు + పడు.) ౧. తగ్గు.
క్షయించు, (౧ ౪.) ౨. వ్యర్థమగు. (౪ ౪.)

పొల్లువోవు. అ. క్రి. (పొల్లు+పోవు). ౧ వ్యర్థమగు, నిష్ఫలమగు.

చ....దివ్యశరపుంజము లొక్కట నిష్ఫ పొల్లుపో,
యెడు (భార. ద్రో. ౩. ౧౯౯.)

సీ. ఒకచోటు చూచి వేఱొకచోటు నడి
ప్రేయు, పూఁపు లెచ్చరికలఁ బొల్లుపోవ.
కాశీ. ౮. ౭౭.

గీ. బూదిలో వేల్చినయవోలెఁ బొల్లుపోవు.
శేష. ౫. ౨౫౧.

౨. నిస్సారమగు, శక్తిహీనమగు.

సీ. దళితశాతకృపాణదంష్ట్రిపై నైరృతిభుజ
భుజంగిస్వామి పొల్లువోయె.
పారి ౫ ౧౨

౩. తగ్గు, క్షీణించు

గీ యుద్ధకిస్మ్రం ఁగిన నమరవరుల, కెల్లఁ
దెరోఒలంబులు పొల్లువోయె.
వి. పు. ౧. ౧౪౯.

పొల్లుసేయు=పొల్లసేయు. స క్రి (√పొల్లు.)
౧. వ్యర్థముచేయు.

ఉ జన్న మెల్ల నూరక సుహృల్లకస్థితిఁ
బొల్లసేయుటన్.   పార్వ ౪ ౪౦

౨. తక్కువపఱుచు

సీ. బుధులు భోజనసేస్తుఁ బొల్లుసేయ
మార్క. పీఠి. ౭౯.

పొల్పగు. క్రి. (పొలుపు+అగు.) ప్రకాశించు, ఒప్పు.

మ కృష్ణరాయ నను భాద్యక్షోణిశాయ క్రి
మాల్యాది నాశ్వాసము హృద్యపద్యముల
నాద్యంబై మహిం బొల్పగున్
ఆము. ౧. ౭౯.

పొల్పడరు. అ. క్రి. (పొలుపు+అడరు.) మిక్కిలి ప్రకాశించు.

ఉ. శృంగారముతోన పొల్పడర గర్భ
విలాసము మందహాసమున్.
కు. సం. ౩. ౨౬౪.

పొల్పమరు. అ. క్రి. (పొలుపు+అమరు.) ఒప్పు, ప్రకాశించు.

చ. . భావముఁ గరంబుఁ బొల్పరుయువానిఁ
గనుంగొని వింతి పార్థునిన్.
హర. ౭. ౧౨౦.

పొల్పలరు. అ. క్రి. (పొల్పు+అలరు.) ఒప్పారు, పొల్పారు.

గీ. పరవితోఁ దచ్చాపమోచననిమిత్తములగు
ప్రశ్నోత్తరములు పొల్పలరఁ గ్రీడి.
రాఘవ. ౩. ౧౦౦.

పొల్పెసఁగు. అ. క్రి. (పొల్పు+ఎసఁగు.) ఒప్పు, ప్రకాశించు.

ఉ. ఆత్మవశోమణివేదిఁ బొల్పెసఁగఁ
జాడ్యులపంకువుసేయు వేంకటస్వామి
పారి. పీ౧ ౧

పొల్వోవు = పొలువోవు. అ క్రి చెడిపోవు

మ. ఇప్పుడె దండించుట దొడ్డగాదయి
నచోఁ బొల్వోవు నీ యుంచత్తడిరాహు
కునిమాటచెల్లుఁగాడి చింతల్దక్కుఁడు
చం. రా ౨ ౩౫

పొల్ల = పొట్ల. వి. ఒకానొకతీఁగ, పటోలిక

సీ. పొట్లయం చనఁగను బొల్ల యనఁగ.
ఆం భా ౨. ౬౦

పొల్లులు. వి. బ. బాలికాక్రీడావిశేషము

సీ. అచ్చనగండ్లు దాయాలు పొల్లులు
హంస. ౫. ౧౫౫.

(ప్రాఁతప్రతి. పా. పొల్లీలు వ్రాఁతప్రతి. పా)

పొవ = పొగ. ధూమము.

సీ. గవులుకొల్పను సన్నపొవలతో రాఁజెడు
కామాగ్ని దక్షిణగంధవహుఁడు.
పి. శకుం. ౩. ౩౫

చ. పవదళ ... సారణగంధధూపపుం బొవలు
గమించు కేళిగృహముం బ్రియుఁడుంబున డాసి
యుచ్చటన్. చంద్ర ౧. ౯౦.

సీ. .. పొగ పొవ యన ధూమము తగు ...
ఆం. భా. ౨. ౨౪౨.

పొవడ = పొగడ. వి. వకుళము. కీ. (శ. ర)

పొవడు = పొగడు. స. క్రి. స్తుతించు.

వి స్తుతి.

పొవయు = పొగయు. ౧ పొగచిమ్ము, పొగ కలది యగు.

క. మనుకులేశ్వరశరముల్, పొవయనిమంటలు
వింటికి, వెవయుంబడి కడప కుందని నిలిచిరి
తారున్. (కవి. ౫. ౩౭.)

౨. కుములు, లోలోపలఁ దపించు.

క. అవమానమునఁ గుమిలుం డయి, పొవయుచు
కోపానలంబు పోఁడిమి వెలుఁగన్.
భా ర. సభా ౧. ౨౯౪.

చ. ప్రథమమె స్తుతఁ జూడక కంకనంట లోఁ,
పొవయుకృపాళికై యభయము స్మణిభూషలు
గుపిఁ బంపి (ఆము. ౪. ౨౪౮.)

పొవరు = పొగరు. వి. అతిశయము, పెంపు.

సీ. మోముద్రిప్పలు బొమ్మముడి తొమ్మ
తాటింపు రానిజంకెన కావరంపు బొవరు.
కుక. ౨. ౪౩౩.

పొవులు = పొగులు. పరితపించు, బాధపడు.

క. ఎవలింటి కూర్మిఁ దలఁచుచుఁ, బొవులుచు
కాసారికూలభూముల నుండెన్.
భా. రా. యు. ౨౬౪౦.

పొసఁగు. అ. క్రి. (త. పసై) ౧. కుదురు, పెంపేఱు, సిద్ధించు.

క. ఎఱుఁగుదు వేను సంధి పొసఁగదనియు
మహాత్మా. (భార. ఉద్యో. ౩. ౨౭౭.)

ఉ. సంధికిఁ జేఁగి కార్యము పొసంగక క్రుష్ణుఁడు
రాకయున్. (భార. ఉద్యో. ౪. ౧౬౫.)

గీ. పాండుగోత్రజ వడి రెండ్లు పొసఁగఁ జెప్పడ.
భార. శల్య. ౧. ౬౬.

చ. ...నీ వడి పొసంగక వచ్చితివేని రాజులోఁ, గపటమూగాఁ జెప్పి నిను గ్లానిఁ జేయుఁ జుమీ నిజంబుగన్. (సారంగ. ౨. ౧౫.)

౨. సంగతమగు, సరిపడు.

వ. మాటలు పొసంగవు. (కాశీ ౫. ౯౪)

గీ. వినఁగఁ బొసఁగునె యిది యేటివిధమొ గాక.
కాశీ. ౩. ౧౪౬.

౩. తగు, యుక్తమగు.

క. పుత్త్రికఁ బని చెప్ప టింకఁ బొసఁగునె దేవా (భార. ఉద్యో. ౪. ౬౨)

ఆ. భూమి యుతని కియ్యఁ బొసఁగదు మాకును.
జాహ్నవీ ౨. ౨౪.

౪. లభించు, దొరకు.

ఉ. ఏ రాజ టక్కె రామునకు నెన్న పొసంగవు
కళా. ౨. ౨౦.

౫. కలుగు, పుట్టు

క. ...గంధాద్యమభవములు, పొసఁగవు క్రీత మగుడి క్రమున (భా. శాం. ౨. ౩౦౩.)

గీ. పోయుచున్నార మిట నీవు పొందవొసఁగఁ, బెంచిపెట్టి రక్షింపుమీ పార్థివేంద్ర.
విక్ర. ౨. ౭.

గీ. భక్తిఁ గొన్నట్టివారి శ్రేయములు పొసంగ.
కువల. ౬. ౧౦౭.

౬. ప్రియమగు, ఇష్టమగు.

గీ. కేకి షడ్జంబె తక్కుఁ గోకిలపుఁ బంచమంబె యటుఁ దోయిపదరులు మదిఁ బొసఁగమి.
ఆము. ౪. ౧౦౨.

౭. చాలు, సమర్థమగు.

రగడ. గోర గోరఁట వించితివో కరిగొట్టు గొట్టగఁ గోయఁ బొసఁగవు.
వసు. ౩. ౧౪౯.

౮. శక్యమగు, సాధ్యమగు.

గీ. ... అట్టికర్మఫలంబు నా రనుభవింప, బోడ రది మాన్ప నేరికిఁ బొసఁగ దకట.
జాహ్నవీ. ౩. ౧౯.

గీ. ఆతరాపతిసౌందర్య మసమశరుఁడు, ఎసఁగఁ జెప్పనఁ బొసఁగునే యితరజనులు.
విక్ర. ౬. ౨౪.

౯. చెల్లు, సాగు.

క. మాయలు వాదము త్రోదని, పోయింగా కింక నిచటఁ బొసఁగునె యని ...
భార. ద్రో. ౧. ౩౬౨.

౧౦. ఐక్యపడు, పొత్తుగా నుండు

ఉ. వీరలు పాండుపుత్త్రులను వేసు దక్క పొసంగి మన్కి నై, పోరికమాటి యే వటులు బుద్ధులు చెప్పిన భంగియున్
భార. ఉద్యో. ౪. ౩.

సీ. తనయు లిం కేధంగి ధనవిభాగములకై పోరి తంబులు లేక పొసఁగియుండ్ర.
కాశీ. ౩. ౧౨౪.

౧౧. కూడు, కవియు.

క. వసుధాతువు గిరు ధాతువుఁ, బొసఁగిన వసుదేవసంప్రభూతార్థములం, జెసఁగుట.
మా. ౬. ౬. ౩౦.

౧౨. సార్థకమగు, సఫలమగు

ద్వి. పొసఁగదు నీయావి చూంచు నీపలుకు.
రం. రా. అర. ౧౧౧ పొ. ౩. పం.

సీ. పిలిచిన నేఁ గగ్గసీమాంతికంబు నా కువలను రాజత్వ మవనిఁ బొసఁగ. (సను. ౬. ౨౧)

౧౩. వదలు, ప్రవర్తించు.

గీ. రాజహంసంబు వలికె నో రాజవదన, పోరు దవుగాని యుపమతోఁ బొసఁగి మనుము.
హంస. ౧. ౧౪౪.

౧౪. సంభవించు, తటస్థించు.

సీ. చక్రభ్రమరము ప్రభావతితోడు పేంట యనురకు
జయమైనఁ బొసఁగ దనుచు.

ప్రభా. ౧. ౧౨౪.

౧౫. ప్రకాశించు, శోభించు.

సీ. వనజగర్భునివరంబున నిష్కళంకుఁడై పొడమిన
శశి యనఁ బొసఁగ మోము.

జాహ్నవీ. ౧ ౯౯.

౧౬. ఒప్పు, వెలయు.

చ. నీమది చిట్టిదానిఁ గాఁ, బొసఁగ వెలుంగ
వైతి నను .. భార కాం. ౬. ౨౧౯.

సీ. కలలోనఁ బుట్టినకథ లన్ని యున్నియుఁ బూస
గ్రుచ్చినయట్లు పొసఁగఁ జెప్ప.

కాం. ౬. ౬౦.

చూ. పొసఁగించు, పొసఁగుడు, పొసఁగుడు
కాఁడు

పొసఁగించు. స. క్రి. (√పొసఁగు.) ౧. పొసఁగఁ
జేయు, సమకూర్చు

క. కదియించి గబ్బిగుబ్బల, పొదుగున నీడేర్చు
చనులఁ బొసఁగించి సఖీ

హంస. ౩. ౨౨౮

౨. చక్కఁగాఁ బెట్టు, సాల్చు

సీ. అలికభాగమునఁ జింతాకువెడల్పుగఁ బొసఁ
గించుకొన్న విభూతిరేఖ. (శుక. ౨ ౩౨)

౩ గ్రహించు, పట్టుకొను.

సీ. అంబుఁ జంపి స్త్రాంబరాంచలమ్ముల గేలఁబొసఁ
గించి పలుమారు విసరువారు.

ఇందు. ౩. ౯౯.

పొసఁగుడు. వి. (√పొసఁగు.) పొసఁగుట,
అనుకూల్యము, ప్రాప్తి. (శ. ర, గ్రా.)

పొసఁగుడుకాఁడు. విణ. (పొసఁగుడు+కాఁడు.)
నేరము పొసఁగఁజేయువాఁడు.

(వ్యవ.) పొసఁగుడుకాండ్ర మాయలోపడకుము.

పొసక. విణ. తుందిలుఁడు, అంద.

సీ. .. పొట్టవాఁ డనఁగను బొసక యనఁగ...
తుందిలనామమై తోఁచుచుండు.

ఆం భా. ౨. ౧౨౦.

పొసపరి. క్రి. విణ ౧. మిక్కిలి, అత్యంతము.

ద్వి. పొసపరి కూన్యదుర్బోధలఁ దగిలి, భవితం
బులందని పాతకులార.

(బస. పు. ౬. ౨౧౯. పం.)

ద్వి. బసవయ్య యంత్రముల్ పన్నుటఁజేసి,
పొసపరి మాతోడఁ బోరుచున్నాఁడు.

బస పు ౮ ౫౪౪. పం.

౨ విస్తృతముగా, విశాలముగా.

ద్వి పొసపరి వల్లెల్లు పొట్టచెర్వ్వఁగ, వసకు
లేటన్నారును బ్రచ్చి నైపించె

పండితా. వాద. ౨౦౦. పా.

పొసపొస క్రి విణ త్వరితముగా (శ. ర)

పొసపోరు విణ. (√పోరు. క పొసపోర్.)
పసతోఁ బోరువాఁడు.

క యన్యులతోడన్, బొసపోరై బండారువు,
బసవఁడు హిస మైత్రి త్రావి బ్రతుకఁడె
రుద్రా శివ. సా. ౪౩౧.

పొసరాకు. వి దగ్గుకై మూచూచు నొక ఆకు.
(శ. ర.)

పో

పో. అ క్రి. ౧. పోవుధాతుప్రాప్తినాదర్థక
మధ్యమపురుషైకవచనరూపము. (చూ. పోవు.)

(వ్యవ) నీయింటికి నీవు పో

౨. (క) అవ్యయముగా నుపయోగపడుచు
'కదా' యను దాని యర్థమునిచ్చుచు నిశ్చ
యాశ్చర్యాదులను దెలుపును.

చ. ... దా నొకరుండ భుజాబలంబు చేఁ బునఁ గుదియించె నే యతఁడ పోకరు సేనకు మేటి.

భార. ద్రో. ౨. ౬౫.

క. పట్టిం గనుఁగొంటిని దొలు, పుట్టువు పుణ్యములు సేఁద పో ఫలియించెన్.

హంస. ౨. ౧౧౩.

ఉ. .. మగవాలతిన్నెలుగా బొందుగఁ గూర్చి యిమ్ములుగుఁ బోఁడిని గల్వ యొనర్పఁ బోలుఁ బో

నీలా. ౨. ౧౬.

శా. కేలీతల్పముఁ దీర్పఁ బో మృదులకింకిణీ ప్రవాళింబులన్. శివరా. ౩. ౭౪

(చ) కాక యనుదానియర్థ మిచ్చును

ఉ. ఎక్కడనుండి వచ్చెఁ బరువెత్తుచుఁ గొంటు తపస్వి వచ్చెఁ బో, యిక్కఁ గనికిన్

కపిరా. ౩. ౭౦

గీ. నీకుఁ జంపఁగ వచ్చెఁ బో నిరుమిష్ఠఁ, దగ్గి కోర్వఁగ వచ్చెఁ బో దైన్యగరిమ, మాఱు భుజియింపవచ్చెఁ బో మనచుతిపుటఁ, జెలుతి వానికిఁ జావు నిస్తరముగాని.

హరి. ౨. ౬౬.

సీ. తనుఁ గ్రమ్మఱంగఁ బిల్పింపఁ గోరియుండ నాతో విచారింపక పోవు పెట్టు, పోయెఁ బో ననుఁ బిల్వఁ జేయుక నా కెనుఁగెలఁగాణ్ణైయి విద్య నెఱపుకెట్టు, నెఱపెఁ బో ప్రభువు గుర్వెంచినాఁ డని మాఁచె పాకింప కీసొమ్ము పట్టు పెట్లు.

కళా. ౩ ౪౯.

(ట) ఆక్షేపణనిరసనాదులఁ దెలుపును

శా. . మోక్షులు, ద్మపథ్యాగమమాత్రపం కిడె పో మీ సంప్రదాయార్థముల్.

మనుచ. ౨. ౬౪.

(ఇవెపో = ఇవియే కాఁబోలును.)

శా. పోరా .. నాతపము పెంపుఁగ్ చూపించితిం దలే.

ప్రబోధ ౨ ౨౨.

(త) మాఱు అనుదాని యర్థమిచ్చును

క. నినుఁ బొరిగొనియెద నిద పో, జనులు మునులు విని ప్రమోదసంపదఁ దేలన్ .

ఉ. హరి. ౪. ౨౭౩

పో. సం. విశే. (స్త) ౧. శుద్ధము. ౨ శోధకము, శుద్ధముగాఁ జేయునది (ఈ పదమునకుఁ దెనుఁగున వ్యస్తప్రయోగము లేదు)

పోండి = పోఁడి. విణ. నిండుగా, పూర్తిముగా: అంతటను

క. పోండిగ నగజతపశ్శిఖి, మాండుజగింబులను తీవ్రముగఁ బర్విన

కు. సం ౬ ౭౧౪.

పోఁక. వి. (సం. పూగ ప్రా. పూగ్ అ, పూక్కమ్) ౧. క్రముకవృక్షము.

ఉ. పూచిన యొక్క పోఁక మనగ నోదిన

మనుచ ౨ ౫౯

ద్వి. పోఁకప్రోఁకలభాతి పువ్వులు నెఱపి నాఁ కోర్వఁ గొగణ స్తంభము శతి.

ద్వి. భార విరా ౫. ౧౦౧. పా.

గీ. పోఁక యనఁ బోఁక ప్రాయనఁ బాగ మొనరు.

ఆం. భా ౨ ౪౭.

౨ క్రముకఫలము, పోఁకపండు, పోఁకచెక్క

ఉ. కూఁకటి వేణితోఁ గురులు కూడకయున్న కుచప్రరోహము, లోఁపోఁకలతోడి సామ్యమును బొందకయున్న . కళా. ౧. ౨౬.

వ. మిరియములు అరసోల ౧ను పోంక్కలు ౧౦ దియి ఆకులు ౪౦ దియి ఇండులభోగము కాని నిత్యపడి అచంద్రార్కము నడచెంగ్లల వారు ... ద. కా. ౪. ౧౦౨౧.

౩. (పోఁకకాయవలెనుండు) శిశ్నాగ్రము. (గ్రా.)

౪. బొండము ఒలిచిన పూగఫలము. (గ్రా.)

౫. చన్ను, స్తనము, చనుమొన, చూచుకము. (గ్రా.)

౬. ముద్దుగోలీలు. (గ్రా.)

పోఁకయంత = పోఁకకాయంత, కొంచెము.

క. ఆఁకొంటి కిన్ని దినములు, పోఁకంతయు
భిక్ష పెట్టఁ బుట్టకయున్కిన్
భీమ. ౨. ౧౨౪

గీ. కేఁడి కుడుదాఁక సౌరవ మాకు గలిగెఁ,
బులిసినది గాక నన్నంబు పోఁకయంత,
కొఱఁగి పాండు. ౪. ౧౫౪.

బహు. పోఁకలంత.

క. అచట మహీధరములు, పోఁకలంతలైనఁ
బొడసూపఁ బోక యున్నె.
దశా. ౯. ౧౧౫.

పోఁకకుఁగైకొనక = పోఁకఁగానైనఁ జూడక, ఎంతమాత్రమును లక్ష్యముసేయక.

ఉ. . ప్రాణ మొక పోఁకకుఁగైకొన కుండు
సాహసుల్. నైష. ౭. ౪౨.

ఉ. వచ్చి నృపాలుఁ జూచి జనవల్లభ కాదన
కోహ మంతయున్, బొచ్చెము చేసి నన్ను
నొక పోఁకకుఁగైకొన కివ్విధంబునన్, జెచ్చెర
నేఁగుదెంచి రుక్మాం. ౪. ౫౩.

పోఁకకుఁబుట్టెఁ దమ్మ = మిక్కిలిచవుకఁగా నమ్మె.

గీ. చల్లపడె జేల సకలసస్యములుఁ బండెఁ,
బుడమి ధాన్యంబు పోఁకకుఁ బుట్టెదమ్మ.
వరాహ. ౧౦. ౩౩.

గీ. కొట్టుకొని కొల్చు పోఁకకుఁ బుట్టెదమ్మ,
శ్రీరఘుస్వామి రాజ్యంబు సేయునపుడు.
ఉ. రా. ౭. ౧౪౧.

చూ: పోఁకగంజి, పోఁకపేరు.

పోఁకగంజి. వి. (పోఁక + గంజి.) క్రముకఫల సారము, కాఁచు, కవిరి. (శ. ర.)

పోఁకపేరు. వి. (పోఁక + పేరు.) భక్ష్యవిశేషము. (మునిశిష్యుల వర్ణనము.) సీ. పోఁకపేరు లాసంగఁ బొంకపుజపమాత్రవలయంబు లని మెడ వైచు వారు. (చమ. ౩. ౭౫.)

పోఁకపాత్రి. వి (√పోఁక) క్రముకపర్ణపుపట్ట, పోఁకయాకులకు మొదటనుండు వెడల్పైన మెత్తనిభాగము.

ద్వి. అలివేణు లతేటఁ గలిమము, పాలుపారు
ననుపోఁకపాత్రిలోపలను
ద్వి. పరమ. ౭ ౫౧౦. పా.

సీ. మునుఁ బోఁకపాత్రిఁ గుట్టిన గొప్పగమిలోఁద
రంభాదళపర్ణములు పఱచి.
ఆము. ౧. ౬౭.

పోఁకబంతిపువ్వు : ఒకజాతి బంతిపువ్వు, ఒకానొక పువ్వు (శ. ర.)

పోఁకముడి. వి (పోఁక + ముడి.) స్త్రీలు ముందువైపు వైచుకొను చిన్నకోకముడి, నీవి

సీ. వడిఁ బోవుచోఁ బోఁకముడి జాఱ వలక
కేలు గిఱిగొని వస్త్రంబు గగిసె నొకతె.
ఇందు. ౬. ౫.

కగద పోఁకముడి పిడిఁ జెలి పొగడ నేఁటికి
నిక్కఁ, బోఁకప్రమాఁకలయొగ్గిపొద చీకటికి
నిక్క. ఉ. రా. ౬. ౬౧.

సీ. వరశంఖపూగసంపద గన్నము నీకు సతి
పోఁకముడి యుంత ఎడల రాగ
చంద్రి. ౬. ౧౭౬.

పోఁకప్రక్క. వి. (√పోఁక) పూగఖండము, పోఁకచెక్క.

చ. సోరెకఁ బోఁకప్రక్కకున్, గుడుకఁగఁ
గూటికిన్ మొలకఁ గోకక ...
కేం. పంచ. ౧. ౪౩౩.

పోఁకుండ. వి. (పోఁక + కుండ) పోఁకకాయ వలె గుండ్రముగాఁ జేయు తియ్యని భక్ష్య విశేషము. (వా.)

పోఁకత్తు వి. (పోఁక + కత్తు.) పోఁగదలిని, పోఁకచెక్కలను కత్తిరించు సాధనము, అడకత్తెర.

సీ. పోఁకత్తు వాఁగిన బూగదలిని,దవరు
ఆం భా. ౨ ౧౬౭.

పోఁగు = ప్రోఁగు వి తంతువు, దారము.

సీ. . . తంతువుగాఁ దెలంగుఁ బోఁగు పోఁ
చనఁగా . ఆం భా. ౨. ౨౭౪

క.. గాలిఁ ద్రవ్వినపోఁగుల్, జాతినపోఁగులు
నడుకం, దీరుపనే కాని నిలువఁ దీరక దిన
ముల్. కాశీ. ౨. ౯౭.

౨. పోఁగుఁద్రాడు, వేఁటాడుచోటఁ జుట్టును బిగించు రజ్జురూపమైన మృగబంధనవిశేషము, వాగుర, ఉచ్చు

క. ఈ పోఁగునకుఁ దగుల్పడనదియే,యట్టుండ
నన్నె చెప్పుము ప్రభా ౪. ౭౬

క. నానావిధపటఖండంబైన పోఁగు, వాఁటెరి
కలయన్. వరాహ. ౪౭౬.

క. మిడిబోనులఁ గాలుచ్చులఁ బడఁదోలియుఁ
బోఁగు లోనుబటిచియు
యయా. ౨. ౧౯.

౩. కర్ణభూషావిశేషము.

సీ. పోఁగు వాఁ దంతువున గర్ణభూష మీఁదు..
ఆం. భా ౩ ౫౬౫

సీ. చిలువపోఁగులను ద్రెళ్ళుపులఁ గీలనఁ జేసి
వలరాచనీటు మైఁ గలయ నలఁది.
హర. ౫. ౫౫.

గీ. చెవుల రుద్రాక్షపోఁగులు జవుకళింప.
మను. ౧. ౫౯.

౪. (ముక్కునఁ బెట్టుకొను) బంగారుమున్నగు వానితోఁ జేసినకాడ.

ఉదా' ముక్కుపోఁగు. (వ్రా)

జ: పోఁగుచుట్ట, పోఁగుపోఁత. పోఁగుపోయు, పోఁగువాఱించు, పోఁగువాఱు.

పోఁగుచుట్ట=ప్రోఁగుచుట్ట వి. (√ప్రోఁగు) వేఁటకుపయోగించు సాధనవిశేషము.

గీ చలిదిచిక్కంబుఁ దడవిండ్లు పాయకములు,
పోఁగుచుట్టలు దీమము లుర్లుఁగు వలలు
పానందో. ౫. ౫౪.

పోఁగుగోఁత వి పోఁగుపోయుట (శ. ర.)

పోఁగుపోయు. అ క్రి (పోఁగు + పోయు.) సంతతనైన తిన్నఁగా పోఁగుపాఱించి కట్టు, రప్పదీయు (శ ర, వ్రా)

పోఁగువాఱించు=ప్రోఁగువాఱించు. అ క్రి (√పోఁగువాఱు.) పోఁగువాఱు.

మ. అల్లన నానామృగసంఘముల్ మెలఁగు
పల్లెన్ బోఁగువాఱించి మఱునను ధాను
ష్కులు ఉ రా. ౩. ౪౦౭.

పోఁగువాఱు = ప్రోఁగువాఱు అ క్రి. (పోఁగు + పాఱు) పోఁగుగరె వ్యాపించు. (స. క్రి ఆవరించు. శ. ర.)

క. ఇం దుండి పోఁగువాఱుం, డిందందు న్వలల
నొడ్డుఁడు . కకు. ౪. ౭౨.

సీ. కొఱకొఱఁ బరువిడి మఱలి కోరలు చాఁచి
పొదలు దూఱుచుఁ జట్టి పోఁగువాఱి.
రసిక. ౧. ౧౦౩.

వ....ఆడాడ బోను లొడ్డించియుఁ బోఁగువాఱ
నియమించియు .. చంద్రా. ౨. ౭౪.

పోఁగొట్టు. స. క్రి. (పో + కొట్టు.) ౧. పగులఁగొట్టు, పాడుచేయు.

సీ. సంధ్య వార్చుఁగ నిమ్ము జలపాత్ర మనఁ
బోఁగొట్టిన నటించుకొనఁగవలసె.
హై. భా. ౪ ౩౭.

౨. కోల్పోవు.

ఉదా. వాఁడు తండ్రియిచ్చిన ఆస్తియంతయు పోఁగొట్టుకొన్నాఁడు.

౩. నాశనముచేయు, నష్టపఱుచు.

(వ్యవ) ౧ వైద్యుఁడు రోగికున్నజబ్బు పోఁగొట్టినాఁడు ౨ దీపము చీకటిని పోఁగొట్టును.

౩. చాకలి రెండుబట్టలు పోఁగొట్టినాఁడు.

౪. గతింపఁజేయు, దాఁటిపోఁజేయు, దాఁటఁబెట్టు

(వ్యవ) వాఁడు ఉద్యోగము సంపాదించుటకు మంచితరుణము పోఁగొట్టుకొనినాఁడు

పోఁచె. వి. ౧ (గడ్డి మున్నగువాని) పరక.

గీ. ఒంటికురు వేరుపోఁచ గంటగింప,నైరి
ఆము. ౫. ౧౦౭.

క. పుడిసెఁడు నీళ్లుం, బదియెడు గఱికి
పోఁచలుం, గదియించి
[illegible] ౩ ౪౪౧

౨. (గడ్డిపరకవలె సన్నముగానుండు) దారము, పోఁగు.

సీ. తంతువు గాఁ జెలంగుఁ, బోఁగు పోఁ
చనఁగా ఆం భా ౨. ౨౯౪.

మ. . పుంస్త్వం బేల హాపోఁచ కా, నవరంగా
సాగనిచ్చి మేల్ యుపతిపేపంబిచ్చి పుట్టిం
తునే .. (నిశి. ౫౭.)

౩. (పీసము మున్నగువాని) పాయ, మాత్ర ఖండము.

ఉదా: జిలకఱ్ఱపోఁచ, కేమపుపోఁచ.

పోఁచి = పోఁచీ. వి. మణిబంధప్రదేశము, మణికట్టుమీఁదిచోటు. (శ. ర.)

పోఁచీ = పోఁచి. వి. ౧. మణిబంధప్రదేశము, మణికట్టుమీఁదిచోటు. (శ. ర.) ౨. స్త్రీహస్తాభరణ విశేషము. (దీనిభేదములు: చేమంతిపూల పోఁచీలు, లవంగమొగ్గపోఁచీలు, చవ్వకపోఁచీలు.)

పోఁచొ అ. క్రి. తలపోయు, తలఁచు

ద్వి. మతి యంత బవరన్న మనసులోఁ దరయఁ
గోఁచి కిన్నురపోము ఉనలోన, దాఁ
ముఁడు [illegible] రా. భా.

పోఁజీ = ప్రోఞ్చి సం. క్రి. ౧. చీరు, చీల్చు.

సీ. గోఁచఁ బోఁజనమాచ్చి గొన్నింటిఁ జక్క
సాఁ,బాలుగా ప్రవత్యలు వాపివాపి
భార విరా ౫. ౩౫.

౨. ప్రత్తివాగి యున్నదానిని నలుసులేకుండ బాగుచేయు.

గీ. పోఁజి వసఁగి వలయు మంచిఁ జొప్పనను.
ఆం భా ౩ ౧౩౫.

ద్వి. పొందుగా [illegible] పోఁజినయట్టి,
నాగచెన్నాళ్ సన్నంబగాఁ జేరి.
ద్వి [illegible] ౯౮౩

పోఁడి = [illegible] ౧ చక్కనిది, మనోజ్ఞము, మనోజ్ఞరాలు.

ఇది కర్మధారయ సమాసమందు ఉత్తరపదమగు నపుడు ఉపమానవాచకమగు పూర్వపదమునకు నగాగమం బగును.

ఉదా అలరుఁగోఁడి, విరిఁబోఁడి, ననఁబోఁడి, తియ్యఁబోఁడి మొ॥

పై సమాసములు బహువ్రీహులనియు ఉపమానవాచకముపై మేనుశబ్దమునకు బోఁడి ఆదేశమైనదనియు చిన్నయసూరి మతము.

ద్వి. నా పెంపుఁగోఁకుల నలినలోచనల, నీ
పోఁడిమగువల నీపువ్వుఁబోండ్ల.
ద్వి. మారిక. పూ. ౧౧౯౯. పం.

౨. ఇది కేళ, శాక, శాఁకేశ, అనుపదము లతోఁ గలిసి యీక్రింది క్రియావిశేషణార్థ ములనిచ్చును.

ఉ. . భవదగ్నిహోత్రముల్, పోఁడిగ నెల్వఁ గాఁ బడిరొ   భా. ఆది. ౩. ౧౧౨.

క. ఈ భూమండల విభవ యెలిఁ పోఁడిగ నడపన్.   భా రా బాల ౧౧౭.

గీ. యాగముఖం బాదిగాఁగల క్రతువులచేత, నీఁ డవే యింపఁబడియెడుఁ బోఁడిగాఁగ
మార్క. ౭. ౯౧

ఉ. పోఁడిగ నెందునుం గలఁడు పో వ్యూను దానిని జెప్పవెండిరొ
భోజరా. ౧ ౭౪

సీ. ఈతఁడ పోఁడిసినధనరాసు లెవ్వియైనఁ, బోఁడిగా నీకు నీఁగలవాఁడ నేన
భార సభా ౨ ౧౭౪

ఉ. చెచ్చెరం, బోఁడిగ నేత్రలీయము ధూమము లాదిగ వచ్చి చూచిరి
భార ఆది. ౬. ౩౦౯

వి. (క పోలిక) ఒప్పు, చక్కన, అందము

ఉత్సాహ. వీఁడె బాహ్లికుండు వృష్ణివీర చూడు చచ్చియుం, బోఁడిదొలఁగకున్న మట్టి పొల్పున వ్యాలింగ   భార. స్త్రీ. ౨. ౯౧.

ద్వి. గదికలపోఁడి లెంకలనోలవాఁడి
ద్వి. తి. సా. ౧. ౩. పా. ౪. పం.

జః పోఁడిమి, పోఁడిమిగోను, పోఁడిమిమాన్పు, పోఁడిమివాలు, పోఁడిమినెరు.

పోఁడిమి = పోణిమి. వి. (పోఁడి + ఇమి.)

౧. ఒప్పు, అందము.

క. వినుఁ డింద్రప్రస్థపురంబున బధికుఁడుగ వ్రాఁ బోఁడిమితో నే, మునిచెద ...
భార. మా. ౧౩౧.

ద్వి. కేఁడుకవియూఱ నివ్విధమునఁ బెండ్లి, బోఁడిమి జను లెన్నఁ బొలుపొందఁజేసి.
ద్వి. నల. ౨. ౫౭౬.

క. శూర్పణఖవట్లు పోఁడిమిచెడ నుద్ధురభంగి భంగపెట్టిన   భా రా. అర. ౨. ౨౦.

౨ శోభ, కాంతి

చ. బొజుఁగుమూఁకటుం, బొలుపులువాఁ రిక్కలగమి పోఁడిమి మూ
నీలా. ౩ ౪౪

౩ సంపద, ఐశ్వర్యము.

క పోఁడికొని కృష్ణులై కన,పోఁడిమి యుడియేల   భా. ఉద్యో. ౩ ౧౯౧.

౪ శక్తము, మేలు.

సీ. యెప్పుడు నినుఁ బిలచు నతండు నంచి పోఁడిమి సేయఁగలాఁడు నీకు.
భా. ఆశ్ర ౨ ౫

శ్లో. పాండు స్సమ్రతి తే నిత్యం బలహస్త స్పమాపగః, త్వాం సదైవ మహారాజ శ్రేయసా ఽచ యోక్ష్యతి.
సం. భార. ఆశ్ర. ౭. ౧౬

౫ సుఖము, సౌఖ్యము.

ఉ. తేనిస్త్రీదన సో,భూపవరణ్యా యేను జెలిపోఁడుము లెంతటిదవ్వు మాకిఁకన్.
కళా ౭. ౨౨౨.

శా. . యిల్లాలో కొడుకో భరింపవశమే పోఁడుముల్ లేక   కాశి ౩. ౭౦

ద్వి తగినపోఁడిమిసేయుతల్లి లేకున్న, ...గవలె మతి తొట్టిమగబిడ్డలైన
బస. పు. ౩. ౩౭౦. పం.

౬. పెంపు, అతిశయము.

క. అవమానదుఃఖితుండయి, పావయుచు శోపా నలంబు పోఁడిమి పెలుఁగన్.
భార. సభా. ౧. ౨౫౪.

గ్వి. వాఁ డంతకార్యంబు వడిఁ జేర్చి ఏరిగి,
పోఁడిమిగాఁ దనభుజసత్త్వ మెసఁగ.
ద్వి భార. విరా ౪ ౬౪ పా

క. మోదముగలవాని కేడుముల పోఁడిమిచే,
నైదువగల కైదువుగల
ఇందు. ౪. ౭౩.

౭. గౌరవము, మర్యాద, మానము.

క. సేసు వారిఁ దొలఁగినం, బోఁడిమి
చెడదే భార ఉద్యో. ౪ ౩౫

సీ పిలుపు గల్గినవాఁడె ప్రియములు సిద్ధించుఁ
బోఁడిమి గలవాఁడె పొసఁగు మాట
నీతి ౨౨

మ. ఇపు డీపోఁడిమి చాలుఁ గాఁపురముపైం
డేలా విసర్జించెదర్ శుక ౪ ౫౬

క వాఁ డెవ్వఁడో యెఱుంగిమి, పోఁడిమి
చెడ లజ్జ గోలుపుచ్చె నత మఁ బూఁ,
బోఁడి వగచునెడ
ఉ హరి ౫ ౧ ౭౩

౮ పరాక్రమము, శౌర్యము

క శేఁ డెమ్మెయినైనను నీపోఁడిమి నెడఁ
దోవ తవిలి పొదువుదు నిన్నున్.
భాగ భీష్మ ౩ ౩౨

౯ శక్తి, సామర్థ్యము

ఆ . చిత్తమునకుఁ, బుట్టెఁగనట్టిపోఁడిమి
నొసఁగిరి భార అను ౪ ౩౨౯

౧౦ రూపు, ఆకారము

మ ఘునత స్నీమగపోఁడుముల్ పలుమఱుం
గన్నారఁ గన్నారమే
(భాగ ౮. ౩౮౮.)

ఉ. చేడియ యౌ యతం దరుఁ దెంది యమాత్య
సుహృద్భటాదులన్, జాడఁగ నందఱున్
దనకు దోడుగఁ గైకొని రాఁడు పోఁడు
ముల్, గోడిగచంద మొందె వళభూళుల
రత్నము తత్క్షణంబునన్ ఉ. రా. ౭. ౪౨౫.

౧౧. విసము, కీర్తి

వ .. వసువులందు హవ్యవాహునిపోఁడిమి
గాదిత్యులందు విష్ణుకరణి
భాగ. ౧౨. ౪౮.

చ . రుచన్స్వరోచిసం,పుటమున నాఁడులాగు
మగపోఁడిమియుం గలజంఘసంతతుల్.
కాశీ ౩ ౯౯.

౧౨ చేష్ట, పని, వడపడి, ప్రవర్తన.

ఆ. పొలఁతి యాలిమగనిపోఁడుము లేమియుఁ
గలిగినట్టిచొప్పు గానరాదు ...
కళా. ౪ ౬౫.

ద్వి ధనధాన్యవస్తువుల్ దగ నిత్తు ననుచు,
ముసుకొని మగపోఁడుములఁ జేయఁ బూని
మ ౩ ౧ ౩౪. పా.

(మగపోఁడుములు = సంభోగక్రియలు)

క వెదబడుగుంజడదాయల, వెనుగుంబోఁడు
ములఁ దిరుగఁ జేయుట యరుదే
(చంద్రా ౩ ౩౫.)

ఉ. జగ,త్పావనకీర్తి గాంచి తిది పాడిరు
నీ కిటువంటి పోఁడుముల్
(కళా ౩ ౭౫)

౧౩. లక్షణము, ధర్మము.

సీ. పాలిరడ్డికి మగపోఁడిమే లేదు గా గాది
కేలాగునఁ గడుపు నిక్కె
శుక ౨. ౪౨౨

(మగపోఁడిమి = మగతనము, పుంస్త్వము)

౧౪. అవధానము, ఏకాగ్రత

ద్వి. పరఁగఁడిత్రయానందబాష్పపూరములఁ, జర
ణాంబుజముల మజ్జనము గావించి పోఁడిమి
సీమా రి పొదగఁ గలిగ.
ద్వి. పరమ. ౨. ౯౮. పా

పోఁడిమిగొను. అ. క్రి. (పోఁడిమి + కొను.)
అతిశయించు. మిక్కుటమగు.

క. . పోఁడిమిగొను నిట్టూర్పులు వాఁడిన
డెందమును మేన వడియుఁ జెమటను నై.
పాండు. ౫ ౨౦౪.

పోఁడిమిచె(సె)డు. అ. క్రి. (పోఁడిమి+చెడు)
౧ రూపుమాయు, నశించు.

క మూఁడవ విల్లెత్తినదియుఁ,బోఁడిమిచెడిపోవ
నమఁగ పాలుపడె యలుకన్
హరి. ఉ ౪ ౧౫౭

౨ నిర్వీర్యమగు, నిస్సత్త్వమగు, బలహీనమగు,
ఓడిపోవు

సీ ఉరులు కుక్షిస్థాన యుగ్రబాణంబులు విజ
యునిచేఁ డిభుజము దూఱి, మూఁడు దేయు
నొచ్చియుఁ బోఁడిమిచెడక యాచ్ఛలియయుం
దలఁచె (భార. కర్ణ ౨ ౩౬౫)

క వరబాణాగ్నులఁ, మాఁడించితి నయ్యు
ధములఁ, బోఁడిమిచెడి తచ్ఛాఖములు
వెస విర్చెన్ హరి. పూ. ౨ ౧౭౦

౩ భగ్నమగు, విఱుగు

క మూఁడవవి ల్లెత్తినదియుఁ, బోఁడిమిచెడి
పోవనమఁగ పాలుపడె యలుకన్ .
హరి. ఉ. ౪ ౧౫౬.

౪ రూపుమాయు, నశించు.

క వాఁడి ముగుదలుక లోకము, పోఁడిమిచెడఁ
గత్తు మట్లు పొడిచి వనటమై
భార. శాం ౧ ౭౩

క నాఁ డర్ధరాత్రి పూతన, పోఁడిమిచెడ
వి. పు ౬. ౧౮౮

పోఁడిమిమాన్పు. స. క్రి. (పోఁడిమి+మాన్పు.)
ఉక్కడఁచు, రూపఱఁజేయు.

ఉ. .. ప్రేలెడు దుర్మదాంధులఁ, బోఁడిమి
మాన్పి మ న్మహిమమును బ్రకటించి హరింపు
ముల్కడుముల్. ఆము. ౨. ౭౭.

ఉ. . ఎటులైన నీతనిం, బోఁడిమిమాన్పి కాని
మఱి పోఁ దగ దంచు విచారభిన్నయై.
కుక. ౩. ౫౬౬.

పోఁడిమిమాలు అ క్రి. (పోఁడిమి+మాలు.)
రూపుమాయు, నశించు

ఉ వేఁడిమి మాపి రూపడఁపు వీరిఁ బురందర
పుత్త్ర యంతతోఁ, బోఁడిమిమాలు నాతఁడు
ప్రభూరిత మోన్నతి నిల్పు నీకడన్.
భార కర్ణ ౧ ౭౭.

చ విలసత్కృపాణకీలముల వేఁడిమి పోఁడిమి
మాలి విర్మిడిం, గలిసిన భూతిధాత్రి మఱి
క్రమ్మఱ రూపయి నిల్చి
మనుచ ౨ ౧౦.

పోఁత వి (√పోయు) ౧ (ఒలాదికము)
పోయుట, విడుచుట

సీ కన్నను గోరనఁ గ్రొవ్వుంచుటలు బౌకబోరి
నాజ్యధారలపోఁత గాఁగ
నిర్వ. ౫ ౧౨౨.

౨. పాత్రలు విగ్రహాములు మున్నగునవి చేయు
టకై లోహములను కరఁగిపోయుట

క మెఱుఁగుం,గా సందిటి పోఁతబొమ్మ
గతిఁ జూపట్టున్ కేం. పంచ ౫. ౨౩౦.

సీ పికిలి పూబంతిదంతపుఁ బిడికడాని, పోఁత
యొయారంపు మొలకఁ బొంకమించి,
కువల. ౨. ౪.

పెట్టుపోఁతలు = అన్నపానాదులిచ్చి పోషించుట.

(వ్యవ.) పెండ్లికొడుకున కాకని పెట్టుపోఁతలలో సన్నాహము.

,, కాపింట నాగరులకుఁ బెట్టుపోఁత యుండదు.

పోఁతఁబోఁయు. స. క్రి. (పోఁతన్ + పోయు.) విగ్రహాదులను చేయుటకై కరువులలో లోహాదులను కరఁగిపోయు.

ఉ. ..కన్నియరూపు గాఁ గరువుగట్టి మనో జాఁడు పోఁతఁబోయఁబో,లు స్వర్ణ కేరువులో ప్రభా. ౨. ౭౯.

పోఁతపాలు. వి. (పోఁత + పాలు.) పాలిండ్లు కుడిచిగ్రాసు స్తన్యము గాక శిశువులకుఁ బోసెడి యితరమైనపాలు.

(వ్యా.) ఆ పిల్లవాఁడు పుట్టినప్పటినుండియు పోఁతపాలె త్రాగుటచే ఏపుగాఁ బెరుఁగ లేదు.

పోఁతనీరు. వి. (పోఁత + నీరు.) ౧. ఘటాదులతో మొక్కలకు బోయు నీరు.

(వ్యా.) వర్షములు లేనందున నీ సంవత్సరము మొక్కలకు నన్నిటికి పోఁతనీటితోఁ బెంచ వలసివచ్చెను.

౨. స్నానార్థము ఘటాదులనుండి విడిగా భాండములతోఁ దెచ్చిపెట్టుకొను నీరు.

సీ. పోఁతనీరుఁ గాంచె భూమిష్ఠములు జలము వానిఁ గాంచెద నూపవారి జలము.

విజ్ఞా. ఆచా. ౫౦.

పోఁకుడుచు. స. క్రి. (పోన్ + కుడుచు.) కుడిచివేయు, పోఁగొట్టు.

ఉ. చిచ్చుతిక్కేరు పోఁదుడిచి నీధనమం తపు డెన్నఁగొల్పుచున్. (కళా. ౬. ౧౨౯.)

పోఁదేర్చు. స. క్రి. (పోన్ + తేర్చు.) పోఁగొట్టు, అపనయించు.

క. అని యొల్లఁ బోవఁ జూపను, కడకని పోఁదేర్చి పాపకర్మపుటాదయా, వను బంచిన ... (కళా. ౫. ౧౧౦.)

పోఁదోలు = పోవఁద్రోలు.

పోఁబుచ్చు. స. క్రి. (పోన్ + పుచ్చు) విడుచు, త్యజించు.

ద్వి. ... మత్స్యంబు, వచ్చిన నదియు శివప్రీతి యనుచు, నచ్చోన పోఁబుచ్చి యవల వైచుదుము. (బస పు. ౪. ౯౧౩ పం.) (పోనిచ్చి, తా త్రప్రతి పా)

పోఁబెట్టు. స. క్రి. (పోన్ + పెట్టు.) విడుచు, త్యజించు

శా. ప్రాణంబుల్ వలతేని రాజకునపాత్ర శ్రీరంబు పోఁబెట్టి నీ,రా క్రేంగులతోడ .

భా. రా. యు. ౧౦౩౨.

ఉ. .. తండ్రి తా, ని ట్టగునన్న నింక గాకని యొయ్యకతో ల్తొని యూగిన ట్టిఁ బోఁ,బెట్టెద దీని .. ఆము. ౫. ౮౦.

సీ. పుచ్చడీకతనంబుఁ బోఁబెట్టి గిరికన్య పతిఁ గొల్వ నా పూసఁ బడినచోటు.

మను. ౨. ౯.

పోక. వి. (√పోవు) ౧. గమనము, పోవుట.

సీ. ... ఈదివస మతిక్రమింప,కుండంగఁ బోక యు ట్లాదఁగూడు .

భాగ. ఆది ౧. ౧౧౪.

క. నకులము నలూకమును బో,కకు సంతస మంది యుండి గ్రక్కున

భా. శాం. ౩. ౨౧౦.

౨. సంధి మొదలగు షడ్గుణములలో నొకటి, యానము.

సీ. ... షడ్గుణము లరుచుఁ జేయుకొనఁగాఁ దగు సంధి పోరు పోక యునికి వెంటన సంశ్రయ మిగ్రయూ త్రి (ఆం. భా. ౨. ౧౭౯.)

౩. మరలిపోవుట, నివర్తనము.

ఉ. తనభుజశక్తియుఁ రిపులదర్పము నేర్పడఁ జూచిచూచి యొత్తులు దిగకున్నఁ బోక యిది లోకముచక్కటి .
భార. విరా. ౪. ౭౧.

౪. (పోయినవిధము) పోబడి, జాడ.

గీ. .. ఎవ్వ గతని,పోక తెలియక యద్భు తాంబుధి మునుంగ. (ఉ. రా. ౪. ౩౧౭)

౫. గతి, మార్గము, విధము.

(ఈ యర్థమున బహువచనములోనే ప్రయోగములు గన్పట్టుచున్నవి.)

వ. ... అమానుషంబు లగువానిం గొన్ని వేద మాయలం బన్ని పెక్కుపోకలం బోయితి
భార. ఉద్యో. ౪. ౭౩

మ. దివ్యప్రతిపోకలఁ బుచ్చి తింక దివిజా సిద్ధుల్ తపస్వుల్ గత్యర్జురై కాల్తురు గాక మూఁడభరముల్
హరి. ఉ. ౪ ౧౬౦.

గీ. నాఁడుఁ గొంచినగతిఁ బెక్కు పోక లమర, గామభోగభిక్షలు పర్యాయదృష్టిఁ, జూచు మునుతుల చేర్పడ నా చటంతు
రాఘవ. పీఠి. ౧౬.

౬. (ఈ క్రింది యర్థములందుఁ బ్రాయికముగా నివి బహువచనములోను, పోకలఁబోవు పోయినపోక అను పోవుధాతువుతోఁ గలిసి యును ప్రయోగములందుఁ గన్పట్టుచున్నది)

(క) ప్రవర్తనము, నడవడి.

గీ. ... ఈమరుత్కందళింపు,బోక వలోకిలం బులపోక లోర్చి, గోల పేరెల నిఁకఁ దాళఁజాలనమ్మ. (కృ. శతం. ౨. ౨౬౬.)

ఉ. . లోభఫుంబోం దప్పతంబు చిట్టకపుఁ బోకలు దబ్బర లౌర
పె. శతం. ౧. ౫౦.

ఆ. పుత్రమోహమున విభుండు పోయినపోక, తను వగచుచు మఱియుఁ గూడవచ్చి
రాఘవ. ౩. ౨౬.

(చ) కపటవర్తనము, మాయ, నటన.

ఆ. . ఇవ్విధమునఁ, బూని గాత్రి యన్ని పోకలఁ బోవుట (భార. ద్రో. ౩. ౩.)

ఉ. .. తిరస్కరించినన్, బోకలఁబోక నె మగిడిపోయెద వచ్చినత్రోవఁ బెంబడిన్.
వి. పు ౫. ౧౪౨.

గీ. బుద్ధిమంతుఁడు పోకలఁబోయెనాఁడె, తూర్పు విప్పంగ నోపు వాఁ డుడుకుఁగుజ్జు
౬ – ౫౬.

(ట) శృంగారచేష్ట, విలాసము

ఉ. పాల్పము లేక యానవహుషుపోయినపోకలు వానికిం, దగం ..
భార. ఉద్యో. ౧. ౧౬౩.

చ. కోమల పాల్పుపోకలు మోవికెంపు మైఁ, గగిరెడిచిన్నినవ్వు చెలిఁ దెల్ల కందము సేయు మాటలుఁ ... (కావ్యా. ౧ ౭౮.)

౬. నాశము, క్షయము.

ఉ. భూమికిఁ గాఁగెఁ బ్రాణములపోక దలంప
భార. భీష్మ. ౧ ౧౫.

సీ. ఆ నిర్జరేంద్రుబాహావిక్రమమునకు భుజగాంతకుని యోఁకపోక సాక్షి. (హ. ౬. ౨౨.)

గీ. పుట్టి వినుమంతి విదనిదఁ బొడలు బెట్టఁగ, ఫుడుకఁ బుడుకంగ కాటుకపోకఁ జూచి.
వి. ౨. ౧౬౦.

౭. ఇది కొన్ని ధాతువుల క్త్వార్థక లకినప్రయోగమై ఆయాక్రియలయొక్క సంపూర్ణతను దెలుపును.

ఉ. . ప్రతిజ్ఞాపరుఁడైన ధర్మజుతు శౌర్యము ధైర్యము బాహువీర్యముల్, రూపతిపోక కాదె యనురూపమె నీ కిది లోకనాయకా.
భార. భీష్మ. ౨. ౧౨౦.

(రూపఱిపోక = పూర్తిగా రూపఱుట.)
అదే పోకగాఁబోవు. ౧. పోయిమరలరాకుండు.
(వ్యవ.) అదేపోకగాఁ బోక త్వరగా రమ్ము.
౨. తిరిగి చూడకుండఁ బోవు.

క. ఇవ్విధంబున నిజరథంబు విఫలమనోరథంబై
పోయిన నదియపోకగాఁబోయి
భార. ద్రో. ౪. ౧౯౬.

పోయినపోక = పోయినవారు పోయినటు
పోవుట, మరల రాకుండఁబోవుట.

సీ. పోయినపోకకై పోయిరి ప్రేగులు దిక్కు
మొగమునైరి దిక్పతులు
పారి. ౫. ౩౭.

తే. బలసిరి రెక్కలను లనిలోఁ, బొలిసినారెల్ల
మనుచుఁ బోయినపోకై, నిలిచిరి వెల్వలు
మగుడఁ, దలకొనుబ్రదుకాసలేమిఁ, దలఁ
పవు దీనిఁ (ఉయ్యా. ౩. ౧౦౮.)

పోయినదేపోక = నడచినదే మార్గము, స్వచ్ఛంద ప్రవృత్తి.

ద్వి. చాయలఁగా, నాడఁ దలఁచురు తాము,
పోయినదేపోక పొసఁగ నానరు.
ద్వి. పరమ. ౩. ౧౫౫. పా.

పోకడ. వి. (√పోవు.) ౧. గమనము.

ఉ. పోకడరాకడల్ వశముపోవక మన్మథుఁ
డాన పెట్టిన, ట్లాకలకంఠి నిల్చె
కృ. శతం. ౨. ౫౮.

౨. చేష్ట, ప్రవర్తనము, నడత.

ఉ. మనపోకడ లేమని చెప్ప నాటలే,
కాని నృపాత్మజం దలఁపఁ గానము ..
కళా. ౬. ౨౪౪.

౩. నీతి, మర్యాద.

ఉ. . ఈకృతఘ్నునిం, బోరిగొని చేతనం
దనినఁ బోకడమాలినవార మయ్యు...
శార. శాం. ౩. ౫౦౫.

సీ. . . ఆరాజు నైజకృత్యంబు చెప్పఁ, గట
కటా యేల పోకడమాలి బ్రహ్మోద్భవం
బను పేరి దివ్యాంబుజమున, కెగ్గు దలంచి
తివి వరాహ. ౯. ౭౧.

౪. మరణము, చావు.

చ. ఇటు వగునయ్య కూరులకు సెల్లను బోకడ
యిట్లు కాదె యే,మిటికి నలందురన్
భా. ద్రో. ౨. ౨౫౮.

(ధరితుఁడు.) చ. గాఘువుఁ గాంచి తత్పథాం,
బుగహనుమాలి గ్రై ఒక పోకడ నేర్పొద
వన్ వచించుమన్ (ఉ. రా. ౪. ౧౦౮.)

౫. నాఁము, భంగిమ

ఉ. ఏకడఁ జొచ్చునో సుకృత మెచ్చట
డాగునొ తృప్తి యిప్పుడో, శాంతి కెం
దఱఁగిపోవునో సౌఖ్యము .
కవిక ౫. ౧౨౮.

పోకడపె(వె)ట్టు. స. క్రి. (పోకడ+పెట్టు.)
౧ విడుచు, త్యజించు

ఉ. దూరికా,లోకము మాటలేవులకు లోఁబడి
భీత్యభిమానలజ్జలం, బోకడపెట్టి
నైష. ౬. ౪౨. (శ. ర. పా.)

౨. పోఁగొట్టుకొను, నాశముచేసికొను, పాపకొను.

చ. . ఆ మనుష్యుఁడును దీర్ఘఫలం బఖిలంబు
గాంచి యుం,బురహదళాతు పాపములఁ
బోకడపెట్టుఁ బురార్జితంబులన్.
కాశీ. ౫. ౪౮.

౩. వ్యయించు, వెచ్చించు

సీ. కలధన మెల్లఁ బోకడపెట్టి సన్యాసి యై
బిచ్చ మెత్తని యగ్రజుండు
హంస. ౫. ౧౨౦.

౪. విక్రయించు, అమ్ము.

ఉ. . మదీయభార్య సత్పుత్రవతిన్ ధనార్థి
నయి పోకడఁ బెట్టెద రండు విల్వఁగన్.
హరిశ్చ. ౮. ౪౪.

ఉ. . నన భర్తృ ఋణంబునకై ధనార్థి యై,
మానితసత్యవాణ్నిరతి మానక పోకడ
పెట్టెఁ దాలిమిన్. (హరిశ్చ ౫. ౪౮.)

పోకమాను. వి. రొంపిమాను. (దమ్ముచేసిన పిమ్మట మిట్టపల్లములు సరి చేయుటకు మీఁద పాటించెడుమాను) లొల్లి, చదునుపట్టె (శ. ర.)

పోకలాఁడి. వి. (పోకలు + ఆఁడి.) మాయలాఁడి, కపటశీల.

క. చూపట్టఁగ గోమయమునఁ, జేప ట్టొనరించి
జడలఁ జెక్కి సాంగం, బా పోకలాఁడి
గైకొని, చేపికడ న్నిలిపి భక్తివివశయు
పోలెన్. శుక. ౨. ౩౭.

పోకలాఁడు. వి. (పోకలు + ఆఁడు) కపటశీలుఁడు, మాయకాఁడు

గీ. త్రిపురకాంతలశీలంబు లపహరింప, బుద్ధ
వేషంబు గైకొన్నపోకలాఁడు
కాశీ. ౨. ౪౨.

పోకాడు. అ. క్రి. (పోక + ఆడు.) ౧. పోవు, పాఱిపోవు.

ద్వి. నీ వేల పలుంప నీకుమారునకు, నీయను గాఁ
డైన నేఁ డింటఁ బెట్టఁ, బోకాడినట్టి
యాప్రోదని ద్వ, వాఁడు బోలునుగాక.
ద్వి హరిశ్చ. ఉ. ౧౮౯౪. పం.

౨. నశించు, చెడు

గీ.. ఆజ్ఞ నైరి, చెలువు పోకాడి బింబావశిష్టుఁ
డగుచు, నల్లనల్లన ప్రాలెడు నంబుజాతు.
పారి. ౨. ౫౮.

పోకారుచు(ర్చు). స. క్రి. (√పోకాడు.) ౧. చంపు, చంపుకొను.

క. ... అర్థిం బడి తత్త్వేతరలోకము పొచ్చెఁగఁ,
బోకార్తు దశాస్య నతనిపురి నీక్షున్.
భా. రా. యు. ౧౮౪.

ఉ. పుత్త్రా, నీ సుహృద్బాంధవులం,
బోకార్చితి ద్రుతుడు టింకఁ బొసఁగునె
చెపుమా భార. స్త్రీ. ౧. ౧౩.

౨. పోఁగొట్టు, పోఁగొట్టుకొను.

(౩) నాశముఁ బొందించు, భగ్నముచేయు, చెఱచు

శా. ఇచ్చెటం బ్రాణము, లోప్పకారికి
దుది నాదుపేలుపునకై బోంటిర నిటం
బింతయు౯ (కాశీ. ౩. ౭౨.)

ఉ. ఈకాయ మునలముఖమునఁ, బోకార్చి
యొలూకయోనిఁ బుట్టి
వేం. పంచ. ౨౯౭.

ఉ. శోకము బుద్ధిం, బోకార్చుఁ గానఁ
దాలిమిఁ, గైకొని శోకంబు విడువఁగా
వలయు నృపా. (భా. రా ౬. ౭౦. ౪౧.)

మ. హనుమంతుం దను నేఁటిమాట పలికాగ్యం
బట్లు పోకార్చి యీ, వని నెట్లుండెదువార
మాదొరకు దవ్వా యుద్యనంబు ...
చం. రా. ౨. ౭౦.

(౪) ఒడించు, అపనయించు.

మ. తటపృథ్వీజావళిన్ పాపుల్, బలి
యుంచెన్ లహరీసమీరగతుల నత్యుగ్రాంతి
పోకార్చెన్. శివరా. ౩. ౨౨.

క. . జన్మాంతర, మునసైనం బాపసమితిఁ
బోకార్తు నిటన్. శేష. ౧. ౧౪.

సీ. అఖిలకంటకుఁడైన యల దశకంఠదైత్యు
నటు పోకార్చినయతఁడు డితండు.
రాజు. చ. ౨. ౧౧౨.

(౫) పొగ్గు, పొగ్గుకొను.

ఆ. ... యీయవస్థ పూనియున్న, మాకు
మారుప్రాపు పోకార్ప నేఁడు నీవైన
ప్రోధితుమిాను భానకులుఁడ.
రాఘవ. ౧. ౩౦.

సీ. లోకాలకాండంబు పోకార్చి సద్భక్తిచర్య చేఁ
గొని వత్సరము లుండి (చెన్న. ౧. ౧౫౭.)

౩. పొడుపఱుచు, శూన్యముగా నుంచు.

క. ... మా వృషా, పోకార్చెం బని లేదు
నాపుడు ప్రగింభోజంబుల నున్నవ్యమున్.
రామా. ౩. ౭౮

౪. వ్యయపఱచు, వెచ్చించు

ఉ. కోకిలు నూనెలు సేతులు, పోకార్చితి వంట
కాకపోయెను (వేమ. ౧. ౧౩౪.)

౫. నిగ్రహించు, అణచు.

ద్వి. ఇదియు భావము గాఁగ నితరమత్స్యముల,
నఁగడఁ బోకార్చి యుండుల లబ్ధి.
బస. పు. ౪. ౯౧౦ పం.

పోకాలు = పో కాలు. అ. క్రి. (హి. పోహాల్.) పోవు. (ఇది అనిష్టకోపదుఃఖావసరములందుఁ బ్రయోగింపఁబడును.)

శా. తండ్రీ నాకు ననుగ్రహింపఁగదె వైద్యం
బంచుఁ బ్రార్థించినన్, గండ్రల్ గా నటు
లాడి ధిక్కృతులఁ బోకా ల్మంటివి
మనుచ. ౫. ౧౪.

పోకిరి = పో కిరీఁడు. విశే. (హి. పోక్రి.) దుశ్శీలుఁడు, దుర్మార్గప్రవర్తనముకలవాఁడు.

ఉ. మానవకానవుండు కనుమాలను వీఁడు...
బలుపోకిరి వాఁడు. సానందో. ౪. ౧౦.

చూ: పోకిరీఁడు.

పోకిరీఁడు = పో కిరి. విశే. (పోకిరి + ఈఁడు ప్రత్యయము) దుశ్శీలుఁడు, చెడ్డనడవడికలవాఁడు,

గీ. ... నీవు, బుద్ధిఁ జెప్పెదు ననిన పోకి
రీఁడు, వెలుపు హృద్వ్యథఁ దోఁచి యుర్విఁ ద్రుంగఁ
జూచి. సానందో. ౫. ౧౪.

పోకిళ్లమారి. విశే. (పోకిళ్లు+మారి.) దుర్మార్గప్రవర్తనముకలవాఁడు, దుష్టశీలుఁడు.

సీ. పాపిష్టి ఒజ డి పంచమహాపాతకియు వ్యతి
పాత పోకిళ్లమారి. (హంస. ౫. ౧౧౩.)

పోకిళ్లు. వి. బ. (√ పోకు¹) ౧. ఉప, ప్రవర్తనము.

ద్వి. ఏల మాపాపని కిటిలోపలను, బా లేమి
భ్రాంతి దప్పలఁ జేలఁగలవు, కాక పోకల
సడి గాక యీకాక,పోకిళ్లు మావాఁడు
పోనేర్చునటవె.
ఆ. మ క ౧ ౩౪ పా ౧. ౭౪. పం.

ఆ. ఆకు లెల్లఁ దిన్నమేఁకపోతుల లెల్లఁ గాక
పోయెనయ్య కాయసిద్ధి, లోకు లెల్ల కత్తి
పోకిళ్ళఁ బోదుర (వేమన. ౩. ౧౮౩.)

౨. దుశ్చేష్ట, చెడ్డనడవడి.

ద్వి. వచ్చిపొందిక నుండక పోకిళ్ళఁ బోవేల,
నయ్యవారు. మృ వి. ౨. ౭౨.

పోకు¹ = పోక. వి. (పోవు. దీనికి బహువచనమునకే ప్రయోగములు గలవు) ౧. (క) చేష్ట, ప్రవర్తనము

క. ఈకోలధ్వజా ననిపెన, బోకులచే నట్టుఁ
గడుపుఁ బొలిపినయరిపా,రీకలము సేయు
కోకం,బు ... (కావ్యా. ౧. ౧౨౩.)

(చ) మాయాప్రవర్తనము, కపటచేష్ట. (ఈ యర్థమున నిది పోవుధాతువుతోఁ గలిసియే ప్రయోగములందుఁ గన్పట్టుచున్నది.)

చ. ... వారచనంబులు మీమనోరథంబులును రీతు
సాధనంబులుగఁ బోకులఁ బోయితిరంచు
నవ్వుమున్. (భార. శాం. ౨. ౩౦౧.)

ఉ. కీలుచూపుపెండెముఁ దవిల్చినమంచము
కోడికైదువుం, బూనినప్రాంతకేల్పుఁ గని
పోకులఁ బోయిన పెన్నుఁ డిట్టినన్.
ఉ. హరి. ౨. ౧౭౮.

౨. చరిత్ర, వృత్తము

గీ. . కొడుకు కెన సైనయున్నిపోకలను
జూడఁ, గడనె నూఱును సైడేండ్లు కద్దము
నకు నా. ౪. ౭౨.

క. శ్రీకీర్తిచంద్రికల జిత్వపవిత్రతు లలరఁ
దలకొలిపెను నీపోకల పోకలపౌరుష
మాకుముదహితాన్వవాయుఁ డగుభూపతికిన్.
కావ్యా. ౬. ౩౫

౩. నష్టి. (శ. ర.)

పోకు² = పోపు. వి. పచ్చిక, ఎచ్చగడ్డి.

సీ. కేలువకడఁ బోయి పోకు మేయఁగఁ బాఁడి
యావులఁ బొదిలి వెంబడి నేఁడు.
హరి. పూ. ౬౯.

గీ. ఇట్టిగోరత్న మొక్కనాఁ డేకతంబ, పోకు
మేయుచు నుండి బెబ్బులి యొకండు, దానిఁ
గని భోజరా. ౪. ౧౨౯.

క. వా డిప్పుడు మునుపటిపెలవు వదలి
పోకు మిగులఁగం, దొడుకులకు ...
నీలా. ౧. ౬౫.

పోగండుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. వికలాంగుఁడు. ౨. న్యూనాధికాంగుఁడు, ఎక్కువ తక్కువలుగానుండు అంగములు గలవాఁడు. ౩. అయిదేండ్లు మొదలుగా పదియేండ్లవఱకుఁ గల వయస్సుతోఁగూడినవాఁడు. (బాలుఁడు.) అపోగండుఁడు. ౪. యువకుఁడు. (శే. ని.)

పోగర. వి. నకిషీ చెక్కుటకై స్వర్ణకారు లుపయోగించెడి సాధనవిశేషము. (దీని భేదములు: పైకట్టుపోగర. డబ్బపోగర, గోరుపోగర, కోఁతికాలుపోగర, గుబ్బపోగర, తిమ్మపోగర, కమ్మపోగర, మసపోగర. శ. ర., గ్రా.)

పోగిస. వి. బాలక్రీడావిశేషము.

సీ. గోటదొర్లుడుకాయ గొబ్బిళ్లు జాపిళ్లు నీగ
పోగిస బంతి దూగిలాట.
హంస. ౩. ౧౪౬.

పోగు = ప్రోగు. వి. (సం. పూగః. క. పోగు. త. పోక్కు) రాశి, కుప్ప.
ఉదా. వెంటపోగు, వడ్లపోగు మొ.

పోచిల్లు = ప్రోచిల్లు. వి. బ. శకునము చూచుట - ఉపశ్రుతి - ఇరుగు పొరుగిండ్లమీఁద గిల్లతోఁ జల్లునక్షతలు (అక్షతలు మున్నగునవి చల్లుట, ఉ. గ్రతిఁ ఎని శ ర)

ద్వి. ఒసరంగఁ బోచిల్లు వోతురు మఱియు, గద్దె
జాపింతురు గౌరి సోమదురు.
ప్రభు. ౩. ౧౯. పా. ౨౦. పం.

సీ. ప్రాప్తినాక్షతలు పోచిల్లు నాఁగ .
ఆం. భా. ౬. ౨౫౩.

సీ. చెలువుండు నను నిరీక్షించునా ప్రియముతో
ననుచుఁ బోచిల్లు నిత్యమును బోసి.
రుక్మాం. ౩. ౨౨౩.

పోట. . ణ. పెద్ద (దీనికి వ్యస్తప్రయోగము కాన్పింపదు.)
(చూ. పోటకత్తి, పోటముంజి)
జ. పోటకందులు, పోటకత్తి, పోటముంజి.

పోట. సం. వి. ఆ. స్త్రీ. ౧. పురుషలక్షణము గల యాఁడుది, మీసముగల యాఁడుది. ౨. దాసి. ౩. స్త్రీపురుషచిహ్నములుగల నపుంసక వ్యక్తి. ౪. రాజ్యము పరిపాలించు స్త్రీ, రాణి. (శే. ని.)

పోటకందులు. వి. బ. (పోట + కందులు.) పెద్దవిగానుండు తెల్లకందులు. (శ. ర.) (పోటికందులు అని గ్రా.)

పోటకత్తి. వి. (పోట+కత్తి. త. పోడుకత్తి.) అడవి నఱకెడు పెద్దకత్తి.

ఉ. తోరపుఁ బోటకత్తుల నెఱుల్లు సమగ్రము
గాఁగఁ గొట్టి . (పరమ. ౧. ౧౨౮.)

పోటకము. వి (సం. స్ఫోటకః ప్రా. ఫొటక్.) దేహమంతయు బొబ్బలు లేచెడి రోగవిశేషము, స్ఫోటకము

సీ. పోటకి మంచునఁ బాటకి మంచున స్ఫోటకి
సామపై పొలుపు గాంచు.
ఆం. భా. ౨. ౧౩౦.

పోటకి. ౦ వి. ఈ. స్త్రీ. తైలయంత్రము. (వై. ని)

పోటకుఁడు. సం. వి. అ. పుం. సేవకుఁడు. (విల్యమ్సు, ఆ ని)

పోటగళము. సం. వి. అ. పుం. ౧. నళము, కిక్కిసగడ్డి ౨. కాశము, రెల్లు. ౩. మత్స్యభేదము ౪ ఒకజాతి పాము. (వై ని)

పోటన. సం. వి. ఆ. స్త్రీ. కితవవాక్కు (వై. ని.)

పోటనబంతి. (పోటు + బంతి.) పుట్టచెండు, ఎగురఁగొట్టి యాడెడు వస్త్రాదికృతమైన బంతి.

సీ. పూగు క్షేపణి పోటనబంతి యనఁగ
ఆం. భా. ౭. ౩౦౭.

ఉ. పోటనబంతి వ్రేఁటుగతి భూవరుఁ డంఘ్రి
నఖాంచలంబులఁ, వ్రేఁటిన గట్టు
విట్టెగసి వసు. ౨. ౧౫౬.

పోటము. సం. వి. అ. పుం. ౧. కేళ్మభూమి, ఇల్లుకట్టఁదగిన భూమి. ౨. ఒకటిగాఁగూర్పుట.

పోటముంజి వి (పోట+ముంజి) పుట్టగోఁచి, పెద్దగోఁచి (శ ర.)

పోటరి. వి. (పోటు+అరి. త. పొట్టరి) శూరుఁడు.

ఉ. ... ఒక్కరుఁడుఁగాదు కూడ దఁగఁ
గర్గొన్న పోటరు లైన భర్త లేవురుగల
రంటి . . సార. విరా. ౨. ౨౫౮.

ఉ. . . పదించి బంటలిడు పోటరిగిబ్బలతోడ
నెక్కియుఁ గానుఁడు వచ్చెఁ బారిపద సైన్య
ముతో రణకౌతుకంబునన్.
(పారి. ౪ ౭౪.)

ఉ. ... జాంబవంతుఁ డప్రోపటరిధూమ్రుఁ
డమ్మేఁడు గనుంగొను మీతఁడు
భా. రా. యు. ౩౪౨.

పోటరిమగాటు. వి (పోటరి + మగాటు.) మహాశూరుఁడు.

చ ఎదపక పంచె సాకఁ డౌకరుడేలినవాఁ డవి
పూనికాఁడవై, పాముపఁగఁ బోయి
దీవు నో పోటరిమగాటవ
కు సం ౪. ౪౧౭.

పోటాడు. స క్రి (√పోటు) కలహించు. (మా పోటార్చు.)

పోటార్చు. స. క్రి. (√పోటాడు) పోట్లాడించు, కలహింపఁజేయు

వ. జాదంబు లొనర్చి పోటార్చి
దశకు. ౧౧. ౧౧౫.

పోటి. వి (√పోడుచు త. పోట్టి క. పోటి.) ౧. స్పర్ధ, ద్వేషము

సీ. లోలార్కునకు నీకు లోలోన నేమిరి పోటి
పుట్టదుగదా మాటమాట. (భీమ. ౭. ౭౭.)

ఉగడ మదిర మది రహిం మించ నమినిన,
మధురిమధురస మొనపుఁ బోటికి.
చంద్రి. ౪. ౬౩.

౨. పోటుఁగంబము, ఊఁతకొయ్య. (శ. ర.)

విణ. మాఱు, ప్రతి, ఈడు, సదృశము.

గీ. సాటి సాటువ తరబడి సవతు తరము,
దీటు సరి పాటి పోటి యుద్ది రొంన పాడి,

యీ దనఁగ నవ్యశాఖ్య లై యొసఁగు చుండు. ఆం. భా. ౨. ౩౦౨.

సీ. ప్రవహించు చుండు శ్రీభాగీరథికిఁ బోటి యమృతప్రవాహ్వయ యైన తటిని. కాశీ. ౬. ౩౦౪.

పోటి. సం. వి. ఈ. స్త్రీ. ౧. కోలుమొసలి. ౨. మంగాళదుము, పురీషనాళము (విల్యమ్సు.)

పోటికము. సం. వి. అ. పుం. కురుపు, పుండు. (విల్యమ్సు, ఆ. వి.)

పోటిగాఁడు. విశే. (పోటి + కాఁడు.) ౧. పోటిగ వాఁడు, స్పర్ధి (శ. ర.) ౨. సముఁడు ౩. మిత్త్రుఁడు

సీ. సమమిత్త్రియంత్యజులై చనుఁ బోటిగాఁ డన . ఆం. భా. ౩ ౪౯.

పోటు. వి. (√పొడుచు.) ౧. (ఈఁటె, కొమ్ము, పిడికిలి మున్నగువాని) పొడుపు, ప్రహారము.

క. ఏటున వాటున వ్రేటునఁ, బోటున దిశ ముఖముకు రౌద్రముగ నఱుముటయున్. నిర్వ. ౪. ౪౯.

చ. . పులికాటున నెద్దును నెద్దుపోటునన్, బులియు శరీరమున్ దొఱఁగ విక్ర. ౨. ౧౯౧.

గీ. అట్టు లొక్కొక్కపోటున నాలపోకు, లన్నియును నాత ముక్కునఁ గన్నఁగవల, నెత్తురులు గాఱ (నీలా. ౩. ౮౫.)

౨. దెబ్బ, హతి.

గీ. పాశమున నక్కడక్కడఁ బదిలమునకు, బ్రోవఁ జేసినతిమురుల మొదటిపోటు, దార ప్రోఁకలపటహుంపుదణఁగెను, దొంతి గా నిండ్ల ని లున్నయంతలోన. శవల. ౨. ౧౧౫.

సీ. డొంకలో డాఁగఁ బిడుగుపోటు దప్పెనె కా లొడ్డ నిలుచునే గాంగరుకము. రామలిం. ౫౯.

౩. (రోగాదులందు.) బాధ, సలుపు.

క. మందుఁ దినఁ బోటు మానును, మందుఁ దినఁగఁ జేయఁ బొలఁతి మహిలో నలచున్. కేన. ౧. ౬౦.

౪. పోరు, కయ్యము.

చ. కెలవక మన్న పోటు టుటుబీనులతోడ నళక్యమేని యుత్తేఁగది యేల నీ కుడుకు తేరి సారథి గమ్ము భా. 'రా. ౪. ౯౩.

క. . హాకతోడ నీవు లాఁగఁ, బూనించుట పొంద్ర నీకుఁ జో టేటికిన్. ఉ. హరి. ౩. ౫౧.

౫. శౌర్యము, మగఁటిమి.

క. నా కొడుకు పోటుమాటలు, నీ కేఁటికిఁ బొసఁగి నాద నేరవు భార. విరా. ౫. ౨౫౫.

సీ. పందకుఁ బోటు లోభగ్రస్తునకు సిగ్గి బోయకుఁ గరుణ నపుంసకునకు, నంగనా ముఖము . (పాండు. ౫. ౨౨౯.)

౬. (నదీసముద్రాదుల) ఉల్బణత, పొంగు.

గీ. . వేయింటిమీఁద సేనాబ్రేళ్లు, పొదవు పోటును నాఁటు నై పొలుపుమిగులు. వి. పు. ౩. ౯౬.

మ. . ఒక్కరొయ్యొద్దున బాష్పాంబుపూరంబు లుప్పతిలెఁ బోటుం బాటుగా నెంతయున్. మనుచ. ౩. ౧౩౬.

(పోటుంబాటుగా = హెచ్చుతగ్గులుగా.)

చూ. పోటునబంతి, పోటరి, పోటరిమాట, పోటాడు, పోటార్పు, పోటుఁగంబము, పోటుఁగలుపు, పోటుఁగూఁతలు, పోటుఁగూఁతలుపెట్టు, పోటుఁగోల, పోటుకాఁడు, పోటుకానితనము, పోటుగంటి, పోటుగుంజ, పోటుగోను, పోటుదోర, పోటుపొడుచు, పోటుబంటు, పోటుమగఁడు, పోటుముట్టు, పోటులాడు, పోటువాలు, పోటొగ్గు, పోటొడ్డు, పోట్లాట, పోటూపు.

పోటుఁగంబము. వి. (పోటు + కంబము.) ఊఁతగా నిలిపిన స్తంభాగికము

మ. తళ్పొదవు త్రిశాగము లాక్కుమ్మడిఁ
గ్రుమ్మరించుచోడ నాఁగం బూన్పబలోప్
పోటుఁగంబములో నా విలసిల్లు సౌధము
లవాకృష్ణసంస్పృశన్ (చంద్రా. ౧. ౧౨.)

పోటుఁగలుపు. వి. (పోటు + కలుపు) తొల్లిక మన్నెబవానితోఁ బోడిచితియు కలుపు (వా.) (కె దఃసారిటియు కలుపు - అని శ. ర. (గ్రా.)

పోటుఁగూఁతలు. వి. బ. (పోటు + కూఁతలు) కాఠిన్యోక్తులు, బీరములు, బెదిరింపుమాటలు, ధ్వానములు

సీ. ..మావిశొన యొక్క పెపెఁ నార్పు
టొఁబల పోటుఁగూఁతలు పెట్టసేని
రాజ. చ. ౩. ౮౦.

ఇఁటి : పోటుమాట.

వ. పొగరువగమబ్బిన నబ్బి తబ్బిబ్బుగా
సాగు బ్బగబ్బి పోటుమాట లాడి జగడించి ..
ఘటికా. ౨. ౧౪౪

పోటుఁగూఁతలుపెట్టు. స క్రి (పోటుకూఁతలు + పెట్టు.) బెదిరింపుమాటలాడు.

క. . వినుఁడని మించెదఁ గనుఁ,గొనరా యని
బోఁటి పోటుఁగూఁతలు పెట్టెన్.
కుక. ౨. ౫౩౨.

పోటుఁగోల. వి. (పోటు + కోల.) ౧. మృగాదులను పొడుచుటకై యున్న సన్నముగాఁ జేసిన కఱ్ఱ, ఒకానొక వేట సాధనము.

సీ. వలలును దిరలుఁ బ్రోఁగులుఁ జట్టఁగా లేదు
పోటుఁగోలకటియుఁ బుచ్చలేదు.
కా. ౩ ౫౬.

మ. . ఎద్దుల్ పోగులున్ పోటుఁగోలలు
జాలంబులు .. జెనుక్రీట౦..
బంధ ౧౯౦.

వ. వలలు హాటించి మాటు పెట్టించి
తెరువులు గట్టించి పోటుఁగోలలు నించి.
-౦వ ౨. ౩౦.

౨. ఊఁతకొయ్య. (శ. ర.)

పోటుకాఁడు. విశే. (పోట + కాఁడు.) శూరుఁడు.

గీ పాలనుమేపరు లార్చె .పోటుకాఁడు,
కడఁక దిగఁద్రోచి చక్కఁగ బుద్ధిమిత్రాళి.
అచ్చ. రా. యు. ౨౧౩.

పోటుకానితనము. వి. (√పోటుకాఁడు.) శూరత్వము

గీ. వే చెఱుంగని తనపోటుకానితనము
ౘ హరిశ్చ. ౪ ౯౬.

పోటుగంటి. వి (పోటు + గంటి) పొడుచుట వలనఁ గలిగిన గాయము, ౘటి

క మం దిడి నాపోటుగంటి మాన్పెఁ
గ్రమమునన్. దశక ౭ ౧౬.

సీ పోటుగంటులు దూఱి పోవుకూఁ లయిక్క
మునిపద్విరోధుల కెమ్మిచుక్క.
రాజ. చ ౨ ౪.

చ . భుజంగుల వ్రాదయుస్థలుల్ వాఁడిచి
కాంచక తోడన పోటుగంట్లఁ ..,
లలన ... కళా. ౧. ౩౧.

పోటుగుంజె. వి. (పోటు + గుంజ) కోట కుపయోగించు సాధనవిశేషము.

సీ. పాదిగువ్వలు కోటుపలకలు పోటుగుంజలు
చిక్కములు మరల్ జాగిలములు.
శుక. ౧. ౧౬౫

పోటుగొను స. క్రి. (పోటు + కొను.) పొడుచు.

క. క్రేటువకు వాఁడు పిడికిటఁ, బోటుగొనం
గిట్టి పట్టి పోకఁ బ్రాణంబుల్, పేకెత్త
భా. రా యు. ౪౨౦.

పోటుదొర. వి. (పోటు + దొర.) వీరుఁడు, శూరుఁడు. (వి. శూరుఁడు అని శ. ర.)

ఉత్సాహ. .. యాతుభటగణంబున మదించు
తనకు జడిసి పోటుదొరలు తొలఁగఁగా, వనజ
మిత్త్రసంతతి ననవద్యుఁ జేరఁ బోరికిన్.
రాఘవ. ౮ ౨౦౨.

పోటుపొడుచు. అ. క్రి. (పోటు + పొడుచు) ఉల్బణమగు, పొంగు

సీ. అనుదినపూర్వాపరాహ్ణవేళలఁ బోటు పొడిచి
విచ్చిననీటి ఘోరరవము (కాశీ. ౮. ౬౦.)

పోటుబంటు. వి. (పోటు + బంటు) యుద్ధవీరుఁడు, శూరుఁడు

ఉ. అరిబృందము పిల్చినఁ బోటుబంట
నై, యక్కడ కేల పోయితి ...
భార. ద్రో ౨. ౨౮౦

ఉ. మున్న శకాసురారిమణముఖ్యుఁ డనంగ
వతీర్ణ వరింప కేద్ర, న్నిజసర్వసైన్యబల
గర్వము మీఱ విదర్భమీఁద వత్తున్నత
శ క్తిమె విడిచి యుండఁగ నీ వోకపోటు
బంటవై, మిన్నక వచ్చి తేల .
విక్ర ౮. ౫౯.

పోటుమగఁడు. వి. (పోటు + మగఁడు.) యుద్ధవీరుఁడు, శూరుఁడు. (రూ. అని శ. ర.)

క. మాటలు కొక్కడికి నీ,పోటుమగలు
వినఁగ నింకఁ బోవుట తగదు ...
భార. విరా. ౫. ౮౯.

క. పోటు లగుపోటుమగ, లన్నీటన్ గహింతు
రుగ్రవిక్రమ లగుచున్.
పాండు. ౧. ౧౧౬.

ఇట్లే ' పోటుమారి.

ఉ. చిక్కనిపోటుమారివి వినీ వినువాగలు నవ్య
కేమి గా, కొక్కడుమాట లాడెదవు.
భార ఉద్యో. ౧. ౨౫౩. (వి. అని శ. ర.)

పోటుముట్టు. వి (పోటు + ముట్టు) యుద్ధసాధనము, ఆయుధము

ఆ. అతని పోటుముట్టు మాఱి ఖండించి,
దానఁ జావఁ బొడిచె దానవునిని.
భాగ. ౮. ౩౮౫.

సీ. ముద్దులఁగుంత ముమ్మొనపోటుముట్టును సర
వితో కొండుమా సములఁ బట్టి.
వాల్మీ. ౨. ౬౧.

పోటులా(ట్లా)డు. అ. క్రి. (పోటులు + ఆడు)

౧ యుద్ధముచేయు, పోరు.

ఆ తండ్రి బిడ్డ యన్న తమ్ముఁడు నా కొత్తి,
పోయి పోట్లాడి పుడమిఁ గూలఁద్రు
భార. భీష్మ ౧. ౮౭.

క. అగు నగు నని పోటులాడి గాహాభూమిన్
దశక. ౨ ౩౮.

౨ జగడమాడు

(వ్యవ) ఆ అన్నదమ్ములు గుపుడున విభాగము
లకై పోట్లాడుచున్నారు.

పోటువాలు. వి. (పోటు + వాలు.) పొడుచునట్టి ఆయుధము, త్రిశూలము.

ఉ. కేలను పోటువాలు దులతింపఁ దలం దొరగ
మేలు ... కల్గుసామికిన్.
చెన్న. ౩. ౩౮.

పోటొగ్గు = పోటొడ్డు. అ. క్రి. (పోటు + ఒగ్గు.) యుద్ధసన్నాహముచేయు, యుద్ధమునకు సిద్ధమగు.

గీ. విఱిగిపోయి క్రమ్మఱ నొక విష్ణుఁ జేరి,యట్టి
పోటొగ్గి వచ్చెద రిట్టిదివిజు, లయిన మే
మెదిరినఁ జాత మనుచు దనుజు లఖిల
సైన్యంబుఁ దగ నేకముఖము సేసి
హరి. పూ. ౪. ౪౦.

సీ. విచక్రుఁ డనఁగ, దైత్యేంద్రుఁ డట
యున్న తిత్తుక్కుమారిద్వ్యూతసఖుఁ డైనవాఁడు
వాసవునితోడఁ, బోటొగ్గి గలిపించెఁ
బూర్వగీర్వాణుల
ఉ. హ. ౪. ౨౨౦.

పోటొడ్డు = పోటొగ్గు. అ. క్రి. (పోటు + ఒడ్డు.) యుద్ధసన్నాహముచేయు, యుద్ధమునకు సిద్ధమగు.

గీ. ధృతరాష్ట్రితో ధర్మనిష్ఠమైనయుచితి
మాడిన నందుఁ బోటొడ్డియున్న, దొరల
భృత్యులమనములు తిరుగఁ బడవె.
భార. ఉద్యో. ౧. ౫౩.

పోట్టలి. సం. వి. ఈ. స్త్రీ. పొట్లము, మూట.

పోట్లాట. వి. (√పోట్లాడు.) యుద్ధము, జగడము.

సీ. పోరాట పోట్లాట పోరు కయ్యముచివ్వ
(ఆం. భా. ౭. ౨౨౨)

(వ్యవ.) అన్నదమ్ముల పోట్లాట మనము మాన్పలేము.

పోట్లావు. వి. (పోట్లు + ఆవు.) పొడుచు స్వభావము గల ఆవు. (శ. ర.)

పోడు. వి. ౧. తుప్పలు మున్నగునవి పెరిగియున్న యడవిచేలు.(చిఱుచేలుపై రగుచేల. అని శ.ర.)

గీ. చేలుఁ బోడ్లును తీర్లును జేరి చొచ్చి, పైరు
పచ్చలు మేసి .. (యయా. ౧. ౩౫.)

చ. అని తనపోడుచేనకడ కాతనిఁ బోకొని
పోయి బోయ యిట్లను .
భోజరా. ౬. ౨౪౨.

౨. గుల్మాదులవలన నేర్పడుచిట్టడవి, (దవి.

చ. తెఁ, వృక్షలకుఁ దోడు చిత్రగతి
మిన్నలఁ బాకెడు మాకులఁ దడు వెన్నిరు
లను పోకు కాలుకొని యేచ్చువెలుంగుల
కిరు కుకువో (వరాహ. ౪. ౨౪.)

వ. పోకలోనన డాగినాఁ డంద మేని,తేఁ
డిం లోఁ గ్రిసెఁ గాన మన్గు.
పండితా. దీక్షా. ౪౪. పా.

౩. పోడుగొట్టు.

పోడుగొట్టు. ౧. క్రి. (పోడు + కొట్టు.) అడవి నేలపైనుండు తుప్పలు మున్నగువానిని నఱకు.

గీ. చేను కాలించి పైరిడఁ గొట్టి గొట్టి,
నసెడుమాటకుఁ బోడుగొట్టనఁగఁ జెల్లు.
ఆం. భా. ౩. ౧౦౬.

సీ. నేల జల్లెడవలె నెలకొల్పి పాల మెల్లఁ
బోడుగొట్టి రిసఁ గోరాడి చప్పరింపుచు..
ప్రబంధ. ౧౬౩.

పోడువు. ౧౦. వి ఉ. పుం. కపాలాస్థితలము, తలపుఱ్ఱ పయిభాగము.

పోడా(డియ)ము. వి. అశ్వాదులద్రుతగతివిశేషము.

సీ. వెలిగిఱు నాకాశవీథిఁ బోడెంబు గా నవ
లీల నెక్కుడునట్లు గాదు. (నిం. ౩. ౯.)

సీ. ఎంతదూరము పోవు నీశ్వరుం డని శౌరి
విహగేంద్రుఁ బోడెంబు వెడల విడువ.
నిరం. ౩. ౩౬.

పోథము. సం. వి. అ. న. పందుపోక. (శ. ర.)

పోణి = పోఁడి.

జ : పోణిమి.

పోణిమి = పోఁడిమి. వి. (పోణి + ఇమి క. పోకిమె. త. పొణ్మై) ౧. ఒప్పు, చక్కన, అందము.

సీ. పికవాణి యగువాణి పృథివీశుఁ గలపోణిమిని
జానాతన యన మించనాడి
రాజ. వి ౧ ౬౧

గ౧డ. పోణిమిగ వలు కుజపూగములఁ బూగి
ములు, గణాది రాగ బరాగముల రాగి
ముల రాధిక. ౨. ౬.

౨. ఆదరము, గౌరవము

క. ప్రాణాద్రి కేగి మంచులు, పోణిమి నీ
కున్నఁ గిరిని పోల్పలరింగ
మొల్లగా యు. ౧. ౬౦

౩. లక్షణము, చిహ్నము, ధర్మము

ఉ. ప్రాణేశ్వరుండు కడు ని,ద్రాణత నున్నాఁ
డి దేమొ తక్కకన్నులకిన్, రాణింపనొ
యితనికి మగ,పోణిమియే లేవొ యనుచుఁ
బొక్కుచ మదిలోన్. (శుక. ౧ ౨౦౬)

౪. అవధానము, ఎచ్చరిక.

గీ. ఎచ్చరిక యెచ్చరింపేవ యేది పదిలము
హానికి పోణిమియునవొప్పు నవధానము .
ఆం. భా. ౧. ౧౩౯.

౫. సుఖము, సౌఖ్యము.

ఉ. ప్రాణముతోడ నుండి బహుభంగులపూజ్యము
లాచరించియుం, బోణిమి గాఁగ మోక్ష
మును బొందుట (రుక్మాం. ౫. ౫౬.)

పోత. సం. వి. ఋ. పుం. ౧. ఋత్విగ్భేదము. (బ్రహ్మకు సహాయుఁడు.) ౨. విష్ణువు.

పోతకము. సం. వి. అ. పుం. ౧. పోతము, పిల్ల. ౨. మొలక. ౩. గృహస్థానభేదము, ఇల్లుకట్టినచోటు.

పోతకి. సం. వి. ఈ. స్త్రీ. ౧. ఆఁడు తూరఁ బిచ్చుక. (వై. ని.) ౨. పూతికాశాకము. ౩. శ్యోశాకభేదము.

పోతజము. సం. వి. అ. పుం. పిల్లగాఁ బుట్టునది. (ఏనుఁగు గుజ్జము మొ.)

పోతధారి. సం. వి. ఇ. పుం. ఓడయధిపతి. (పిల్యగున్, అని)

పోతనము. సం. విణ. (౧. ఈ. ఆ.) ౧. పవిత్రము ౨. పవిత్రత గలిగించునది

పోతప్లవుఁడు. సం. వి. అ. పుం. నౌకచే దాఁటించువాఁడు, నావికుఁడు.

పోతము. సం. వి. అ. పుం. ౧. పిల్ల, బాలకము. ౨. పదేండ్లయేనుఁగు. ౩. మనుజులెక్కిపోయెడు ఓడ ౪. వస్త్రము. ౫. మొలక, మోసు. ౬. గృహస్థానభేదము, ఇల్లుకట్టినపట్టు, ఇంటి పునాదిచోటు. ౭. వహిత్రము, పడవ, తెప్ప. ౮. పైకిప్పరేని గ్రహించెను (కల్యాణ.) ౯. తరుణవయస్కమగు చతుష్పాజ్జంతువు (కే. ని.) ౧౦. పెద్దపులికవచ ప్వాన. (వై. ని.)

పోతరకత్తె. విణ. (పోతరము + కత్తె.) క్రొవ్వినది, మదించినది.

సీ. తచ్చనగొండి పోతరకత్తె కల్లరి వల్లంత
మాయలబెల్లి కటికి. (చెన్న. ౨. ౨౪.)

పోతరతుము. సం. వి. అ. పుం. కేనిపాతకము, ఓడనడుపు తెడ్డ.

పోతరము = పోసరము. వి. (త. పోతకము.) ౧. మదము, గర్వము.

ఆ. అతఁడు కొన్న సున్నితమదాంధత బాడి
గ కేఁగుదెంచి యా,పోతర మేమి చెప్ప
నుఁ బూరిఁ గైకొనక ..
ప్రభా. ౧. ౬౨.

గీ. క్రుళ్లి క్రొవ్వు తిమురు క్రుక్కి మల్లరమ్మ,
పోతరం బేపు నా గర్వ మొప్పుచుండు.
అం. భా. ౧. ౧౩౩.

౨. ప్రభావము.

క. అనవుడు విని సెలవులు వ్రాఁ వగుచుఁ
సొగసెచ్చు పోతరింబున దైవం, గనఁ
గొమనిమా నారాయణు
వరాహ. ౧. ౧౪౦.

పోతరమెత్తు. అ. క్రి. (పోతరము + ఎత్తు.) మదించు, గర్వించు.

ఉ. వ...త మటంచు దగ్గఱినచూతము నిన్నిట
నెంత చేసెనే, పోతరమెత్తియున్న మలి
పోతరవంబులఁ జీరి పంపుచుఁజా.
తపతీ. ౪. ౧౭.

పోతరి. వి. ఒకానొక చెట్టు (శ. ర., బ్రౌ)

పోతరించు = పోసరించు. అ. క్రి. (√పోతరము.) మదించు, గర్వించు.

గీ. పోతరించిన కాలనుపోతు లచట, వచ్చి
మదహస్తితోడఁ గొమ్మిచ్చు నధిప.
చంద్రా. ౨. ౬౫.

ఆ. ... పోతరించి యిట్టిపోతు లచట.
మనుచ. ౪. ౨౨.

పోతరీఁడు. విశే. (పోతరము + ఈఁడు.) మదించినవాఁడు, గర్వి.

సీ. అనుభావశక్తి బ్రహ్మాదుల నొక్కపూరిపుచ
కముఁ జైకొని పోతరీఁడు.
వరాహ. ౨. ౧౫౦.

పోతవణిజుఁడు. సం. వి. జ. పుం. ఓడ బేరగాఁడు.

పోతవాహుఁడు. సం. వి. అ. పుం. ఓడ గడపువాఁడు, తండేలు.

పోతాచ్ఛాదనము. సం. వి. అ. న. గుడారము.

పోతాధానము. సం. వి. అ. న. క్షుద్రమత్స్య సంఘము, చేపపిల్లల గుంపు, చిఱుచేపల గుంపు.

పోతాసము. సం. వి. అ. పుం. కర్పూరభేదము.

పోతిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. పూతిక. ౨. శతపుష్టి. ౩. మూలపోతి.

పోతు¹. వి. (త, మ. పోత్తు) ౧. ఎనుపక్ష్యాదులలో మగది.

సీ. గండరఁ బోతనఁగాను దిగ్యకప్రరుషాఖ్య
యా (అం. భా. ౨. ౧౦౦.)

గీ. పోతరించిన యిట్టిపోతు లచట.
మనుచ. ౪. ౨౨.

వ. అక్కలరివంబుల నుక్కఁదండసంబు
పోనిముక్కున నంకుశంబులఁ గాలుచరణ
నఖాంకురంబులం బెట్టనుం బోతునుం గఱ
చియు నిఱికియుం బట్టి
కా. ౬. ౨౯౪.

౨. మహిషము, దున్నపోతు.

గీ. ... పోతుమీఁద నద్దంబు పడి యుప్పు
పెఱికపోలె వెలిచి పఱచె జముఁడు.
కు. సం. ౨. ౨౦౬.

ఉ. ... వేశారక విన్న చెప్పెదను సైరిభ
వర్య మదీయగాథ యం, చారనియార్తిఁ
గ్రుంగుచు వృషాగ్రణి పోతును జూచి యి
ట్లనున్. హంస. ౫. ౩౪.

౩. ఆఁబోతు, వృషభము.

క. ... మంౘదటిఁ జని రొంకెబోతును,
దటుకునఁ బిడికిటను బొడిచెఁ దలవడ
చక్కన్. నీలా. ౩. ౬౪.

ఉ. ఇంతటనుండి ధాత్రిలో, గోవులఁ గాచి గాసిదల గొడ్డులఁ బోతులఁ బంపిరని ...
ఉ. హరి. ౩. ౧౪.

౪. కొన్ని జాతివాచకముల కనుప్రయుక్తమైనపుడు పురుషవాచకమై నిందార్థమును దెలుపును.

ద్వి. పుట్టుపుట్టువు మాలపోతు వీఁ డనక, పతితుని చిత్రలోకగతి దవ్వ ననక.
పండితా. దీక్షా ౪౩. పా.

ఉ. ధీరఘటాకితోడఁ జనుదెంచు యముండు కటానఁ జూచి సోమ కో రిది మాలపోత యుకు కొండక సేదకు వచ్చెదు
ఉ. హరిశ్చ. ౪. ౧౬౫.

వి. పశుపక్షి వృక్షాదులలో మగది.

ఉదా: పోతుపావురము, పోతుపిల్లి, పోతుతాడు¹ చూ.

ఆ. అంతిపురములోని కన్యల పేరిటి, పోతుటేఁగ నైనఁ బొలయకుండ, నాజ్ఞ వెట్టి
విక్ర. ౩. ౫౯.

జ: పోతుకరడు, పోతుగంటరాజనములు, పోతుగుజ్జముగలాఁడు, పోతుటీనెగుజ్జములు, పోతుమానికము, పోతురాజు, పోతురాతు.

పోతు². అప. తాచ్ఛీల్యార్థమందు వచ్చెడు నొకానొక ప్రత్యయము. (చూ. త్రాగుఁబోతు)

పోతుకరడు. వి. (పోతు¹ + కరడు) మగతరంగము, పెద్ద యల, కల్లోలము. (శ. ర.)

పోతుగంటరాజనములు. వి. బ. (√పోతు¹.) ధాన్యవిశేషము.

సీ. గరుడసరుల్ పోతుగంటరాజనములు కొండగతోడిమలు ముదుకసరులు.
హంస. ౪. ౧౭౭.

వ. ... శ్రీరంగాలు చింతపూలు గోరాజనాలు సన్నముత్తెంగులు కీలకబ్రాలు పోతుగంటరాజనాలు సీతాభోగాలు గాకిరంపుములు
ప్రబంధ. ౧౧౨.

పోతుగుజ్జముగలాఁడు. వి. (√పోతు¹.) యముఁడు

గీ. జముఁడు గుదెకాల్వ పోతుగుజ్జముగలాఁడు, దక్షిణపు రేఁడు దండ యమాఖ్య దొర
ఆం. భా. ౧. ౫౦.

పోతుటీనెగుజ్జములు. వి. బ. (పోతు¹ + ఈనె + గుజ్జము.) బాలక్రీడా విశేషము.

సీ. ఈనెగాజులు పోతుటీనెగుజ్జంబులు వాల్గుగింబాలాట నట్టకోఁతి.
హంస. ౩ ౧౪౩.

పోతుమానికము. వి. (పోతు¹.) వజ్రము, మగరాయి.

ఉ. రాజులుపోతుమానికపురాల జిరాలగుణాల సాంద్రా, రాజవగౌరవం బడపరాక ...
వేం. పంచ. ౧. ౬౫.

పోతురాజు. వి. (పోతు¹) ఒకానొక క్షుద్రపురుషదేవత.

సీ. పోతురాజు లటన్న బూతు నుడువు.
కుక. ౩. ౪౯.

పోతురాతు. వి. (√పోతు¹.) యముఁడు, మహిషవాహనుఁడు

సీ. అనిఁ బాఱుపోతురాతు నడంచి కొనుగల్వ పాలబాపనిఁ దాఁచుప్రాభవంబు.
చంద్రా. ౧. ౨౦.

పోత్రము. సం. వి. అ. న. ౧. వజ్రము. ౨. పందిమూతి. సూకరముఖాగ్రము. ౩. నాఁగటి దుంపకొన, లాంగలముఖాగ్రము. ౪. వహి

౪. క్రమము, వరుస, తెప్పు. ౫. వస్త్రము. ౬. పోత యనుఋత్విజునిపని, ఋత్విక్కార్యము.

పోత్రాయుధము. సం. వి. అ. పుం. పంది, సూకరము.

పోత్రి. సం. వి. న్. పుం. ౧. పంది. ౨. ఎనుపోతు, మహిషము. (వై. వి.)

పోత్రిదంష్ట్రాజము. సం వి. అ. పుం. పంది పంటియందుఁబుట్టు రేఁగుపండంత ముత్యము.

పోత్రిరథ. సం. వి. ఆ. స్త్రీ. జినశక్తిభేదము. జైనమతమునఁగల యొకానొకశక్తి.

పోధకి. సం. వి. ఈ. స్త్రీ. పిటకాభేదము, కనురెప్పలమీఁదఁ గలుగు పెట్టిని చెమటకాయ.

పోధము. సం. వి. అ. పుం. పెద్దఓడ. (వై. వి)

పో(వ)నడుచు. స. క్రి (పో(వ)న్ + అడుచు)

౧. తఱిమివేయు, కదలఁగొట్టు

గీ. తొంటి,యట్ల యిరుములఁ గుఱుఁ
బోనడుపవలయు (భార విరా ౩ ౯౦)

౨. విడుచు, త్యజించు.

క. అటు లేరియుఁ జెప్పెద నీ, పాటిపాటి
తలపోఁత లెల్లఁ బోవనడుపుము.
పాండు ౫ ౫౦.

౩. సంహరించు, లయింపఁజేయు.

ఉ. . . అజాండభాండముల్, వానను మీఁదఁ
బోవనడుపన్ ఆము. ౧. ౪.

పోనాట. వి (√పోనాడు) అపకీర్తి, అప్రతిష్ఠ.

క. . గోత్రము పోనాట వచ్చుఁగొలికి
భార్యల్. కేయూర. ౩. ౨౩౫.

పోనాడు = పోనిడు, పోవనాడు. స. క్రి. (పోన్+ఆడు త. పోక్కడి.) ౧ పోఁగొట్టు, వట్టపలుచు, పోఁగొట్టుకొను, కోల్పోవు

మ. సుర సేవించిన వాతివాడి యగుచున్
పోమెల్లఁ బోనాడినం, బురుదద్వేషిణి
రైన... విష్ణు. ఆచా. ౧౧౩.

క. .. నిర్మలచరితున్, మజమఁ గుమారుని
లీలాం,గజునిం బోనాడుకొంటిఁగద చే
సనుమన్. సారంగ. ౩. ౨౧౪.

సీ. ... తనతండ్రిపిమ్మట ధన మెల్లఁ బోనాడి
విదు పఠించనవృత్తిఁ గాంచి తిరిగి.
కుక్రి. ౪. ౯౨.

మ. కడు లేఁబ్రాయపుఁబూపచన్నుఁగవ సింగా
రంబుఁ బోనాడి యీ,కడఁబ్రూక్ కేమను
బోయి మ్రోల నిలువం గన్నయ్య కాపట్య
మెం,చఁడె (ఉ. రా. ౧. ౧౭౫.)

౨. త్యజించు, వదలు.

సీ రమణియు మగుమహారాజ్యంబు బోనాడి
యడవుల నిడుములఁ గుడిచి దప్పె.
భా. రా. యు. ౧౫౫౪.

గీ. సిగ్గు వోనాడుకొనిరచే చిఱుఁబోడి.
కుశ ౧. ౪౧.

౩ దూఱు, నిందించు

ద్వి. ఆ కైక నేల పోనాడెదు తండ్రి,పోకను
నీ వేల పోగిలె దీ వేళ.
రం. రా. అయో. ౧౩౯. పే. ౨౯. పం.

౪. ధిక్కరించు, తృణీకరించు, నిరసించు.

క. మారికము దాఁచి శెదని, పోనాడి
మొఱఁగి తొలఁగిపోయిన
వి. పు. ఒ. ౩౩౨.

సీ. తెలుగంటితెలవలతి కెల్ల చెలుపఁజూపులు
పోనాడుపూఁబోఁగిగములు.
చంద్రి. ఒ. ౯౫.

క. చక్కెరల ధిక్కరించి కేశాలం బోకాడి
కొంటురసంబుల నిరసించుమధురిమ నమరు
వధరబంధుకీవప్రమూవంబును ...
పాండు. ౩. ౧౪౯.

(ఇట ఔపమ్యద్యోతకము.)

పోని. విశే. (√పోలు. పోలిన అను క్రియాజన్య విశేషణముయొక్క సంక్షిప్త వికృతరూపము ?) వలెనున్న, పోలి.

క. కాయును మరకన్యపోనికన్నియ వంతక్.
భార. ఆది. ౭. ౧౪౦.

ఆ. . భూస్థలంబువలని, కరుగుదేరమున్నవరు
దేంద్రుదేవి చు,పోనిదాని దేవయానిని యెఱు.
భార. ఆది. ౩. ౧౭౦.

చ. రాగంబు పెడలం[illegible] పోనిచరణ
ప్రవాళంబులు. (హర. ౩. ౨౩.)

ఆ. తన్న పోనిదానిఁ దన్వి గోవగిఁ దన,దాని
కూఁతుఁ బంచె దపసికడకు.
భార. ఆది. ౭. ౨౩౩.

మ. ఖరినారాచపరంపరం ఒఱపి వీఁ,ం దాఁక
పాతాళగహ్వరముంబోవి నిజా[illegible]ముం
దెఱచి ఉ. హరి. ౭. ౨౬౨.

పోనిచ్చు = పోవనిచ్చు స. క్రి. (పోన్ + ఇచ్చు.) ౧ పోఁనియ్యకొను, పోవిడుచు.

క. ద్రోణుఁడు, మనలం బోనీక పెనఁగు
మాత్సర్యమునన్. (భార. ద్రో. ౭. ౧౧)

౨. దీనిప్రార్థనార్థకైకవచన బహువచన రూపములగు పోనిమ్ము, పోనీ, పోనిండు అనునవి ఉపేక్షను, అంగీకారమును దెలుపును.

వ. .. పాపంబుల వ్రాలి పాటం బాతకపాతేని
యీ పేరునిన ,తం దదియు నీవే నన్నుఁ
బోనిమ్ము ఈ ప్రభాతసమయంబునం బాడిన
చరమగీతం బైన నిచ్చి
ఆము. ౬. ౬౬.

శా. పోరిం దక్షు వయస్య లిట్లని రగుం బో
నిక్కము .. ఆము. ౫. ౫౯.

క, పోనీ సిద్ధుఁడు గాన నృమానంబున సిద్ధకయ్య
పచరించుఁడు ... (కళా. ౩. ౧౬౩.)

శా. పోనీ కేటికి పారెఁ బోయెఁ గదు
దుర్బుద్ధిన్ విచారింప నేలా
కాశీ. ౨. ౧౨౨.

పోనిడు = పోనాడు. స. క్రి. (పోక్ + ఇడు) ౧. విడుచు, త్యజించు.

క. అవరోధజనముఁ దోడ్కొని, భువి జనములు
నవ్వఁ గోటఁ బోనిడి పోపేరు,తుఫు మాకు
చేసి రంగా. ౨. ౧౪౩.

౨ పోఁగొట్టుకొను, కోల్పోవు.

సీ. తళుకగిల్లుపటాణిబలురాతుకమున్న మణిపీఠ
మందు సన్మాన మెల్ల. గీ. పోనిడి
విపంచి గాని . పారదుండు.
చం. రా. ౨. ౩౦.

పోనొత్తు. స. క్రి. (పోక్ + ఒత్తు) త్యజించు, విడుచు

క. ఇత్తెఱఁగున నయ్యింతులు, చిత్రజబాణముల
చేత నిగ్గంతయుఁ బో,నొత్తి మునిఁ బెండ్లి
యాడఁగ ౯ పు. ౫. ౧౫౨.

పోనోము. స క్రి. (పోక్+నోము.) పోఁగొట్టుకొను, కోల్పోవు.

గీ మతకరి మెకంబు చేకొన మరులుకట్టి, ధరణిఁ
బోనోమిన త్రిశంకుతనయుకులము,వాఁడగుట.
(చం. రా. ౫ ౫౪.)

పోపడు. అ. క్రి (పోవు¹ + పడు.) పోవు, చెడిపోవు.

క. తేపగ దీర్ఘద నంచుం, గోపంబున రాజ
కొడుకు గ్రుద్ధులు కొందుం, బోపడు
నట్లుగ .. భార. శాం. ౩. ౨౭౯.

౨. డిల్లపోవు, సత్త్వహీనుఁడగు.

చ. . కోపముతో మదిల్చికొని కోవులియఁగ
వెస వాని వ్రేయుడుం, బోవడి వాఁడు చిత్ర
ముగ భూమితలంబునఁ ద్రెళ్లె .
భార. అర. ౬. ౧౯౦.

పోవు = పోకు¹. వి, కసవు, గడ్డి

సీ. అంతట తర్ధేను వటవీస్థలంబునఁ బోవు
మేయుచుఁ జాలు చేపువచ్చి.
చెన్న. ౪. ౧౬౧.

పోబడి = పోవడి. వి. (పోవు + బడి) పోయిన
జాడ, జాడ, అనూకి.

సీ. పోయెఁ బో పోయినప్రోయాలిపోబడి వెదకి
పెట్టుట యేల విపరీత మయ్యె.
రామా. ౬. ౬౮.

సీ. తొడిబడి పొమ్ము పోబడి యెఱుంగక నోరఁ
గోఁదు లాక్కొనిఁ జూచి పలికెనేని.
వి. ౫ ౪౦.

వ. .. పవిండిగిన్నెం గానక వెఱఁ గంది
యగుగవలయుపరిచారకుల నెల్లఁ నడిగి
యెంమను పోబడి గానక
పరిమ. 3 ౭౩.

పోచెట్టు. వి (పోటు + చెట్టు.) అనురాగము
వలనఁ బుట్టినధ్వని, ప్రణాదము. (శ. ర)

పోయివచ్చు. అ. క్రి (√పోవు.) పోవు,
వెళ్లు.

క. వివిధశబ్దంబుల బోధవరణ్యా పోయి
వచ్చెదం బ్రియ మందన్.
భార. శాం. ౬. ౬౧౧

సీ. పరమకళ్యాణి యోభాగీరథీగంగ వార్ధి
భామిని పోయిరమ్మ. (కాశీ. ౨.౧౩౯.)

పోయు. స. క్రి. ౧. (క) - జలాదికము-విడుచు,
చలు.

ఆ. మీరు వగ్రజాండు. .. గాన పోయుంగ
వలయుఁ దిలోదకంబు లభ్యుదయోన్నతుఁడవు.
భార. స్త్రీ. ౨. ౧౭౬.

సీ. ప్రోదిగాఁ బన్నీరు ప్రోసి పెంచినకొన్ని
మరపొన్న యున్నదే సుందరాంగి.
విక్ర. ౫. ౧౯.

క. . మండెదు,పావకిలో నేయి పోయు
భంగి యు కాదే (ఉ. రా. ౨. ౧౯౯.)

(చ) - ద్రవపదార్థములను పాత్రాదులలో-
ఉంచు.

సీ. ఎఱుకలుం పడిమనీ కిపుర గువ్వలఁ బట్టఁ
బోయనీ రాడాదఁ బోలము నెరవు
ఆము. ౨. ౪౬.

ఉ. మధుపర్కపుఁజేనియ పోయు ..
నైష. ౬. ౭౭.

(ట) త్రాగుటకైయిచ్చు, (శిశువులకుఁ జాలు
మున్నగునవి) పట్టు, కోటవైచు.

క. అన్న, తనయుంను వీఁడు బాల్యంబున
నేడ్చును బాలు నాకుఁ బోయుం డనుచున్.
భార. ఆది. ౫. ౨౧౬.

ద్వి. (వనరాశితనయు) పరిపూర్ణమతి యోగిపతి
కడుపునకుఁ, బోసి పోషించె కొప్పగ...
ద్వి. పరమ. ౧. ౪౦. పా.

(త) విత్తు, చల్లు.

సీ. అలికులంబులకప్పు గలయంతయును బుచ్చి
నాటుపోసినభంగి నవక మెక్కి.
భార. విరా. ౨. ౫౨.

ఉ. పుట్టుగుచెట్లకు న్మొలవఁ బోసినవిత్తులు
కాంతిము స్తకన్, మట్టియుతోడిటీవములు...
కవిక. ౫. ౧౬౦.

(ప) - తలఁద్రాలు - ధారగాపెలుచు, జాలు
విడుచు.

చ. మణి వనమాలిచూడమున మానిని ముత్తెపుఁ బ్రాలు పోయఁడో... (ఆము. ౬. ౧౩౨.)

౨. (ఎత్తుగాఁగాని పఱపుగాఁగాని) వైచు, ఉంచు.

క. వెలిఁ బోసినపసిఁడుల,ప్రోవులు నాఁ
దమ్మి తెలమిఁ బూచె భేదంగై.
కు. సం. ౪. ౪౪౭.

గీ. . రాశి పోయుదు మణిలపాత్రములయందు
వందఱును దెచ్చినట్టిభిక్షాశనంబు.
కాశీ ౮. ౧౮౮

గీ. .మాపటిపండువెన్నెల చకోర,పోతవితతికిఁ
జాఁపట్టు వోసినట్టు (ఆము. ౨ ౬౦)

౩. (కరఁగినలోహాదులచే పాత్రప్రతిమాదులను) చేయు, నిర్మించు.

చ... విలాసరసంబునఁ బోసినట్టియాప్రతిమలో
వీ రనంగ (కవిరాజ. ౧ ౮౮)

సీ. జైనులు తమకులగురునిఁ గుందనపుఁ
బసిఁడి,ప్రతిమ గాఁ బోయించి ..
పరమ. ౫. ౧౪

౪. (వింటివారియందు బాణాదులను) సంధించు, తగుల్చు, కూర్చు

చ. ఇతఁడు సురేంద్రపుత్రుఁ డని యేయఁగ
బాణము వారిఁబోసి కాఁ, డితఁడు దినేంద్ర
పుత్రుఁ డని యేయక
భా. రా. కిష్కిం. ౧౭౩.

అ క్రి ౧ కలుగు,పుట్టు.

క. మాయురె తా రావలెనా, యాయెడ కి
వరుగుదెంతు వాయి ల్లనఁగా, నీయి ల్లనఁగా
కటో, వోయఁగ రా విట్టులైన భువి
సఖ్యంబుల్. కువల. ౪. ౧౨౬.

౨. కలదియగు

వ్యవహారములందలి ప్రయోగవిశేషములు

౧. కుఱుపు చీముపోసినది. ౨. ఒడ లంతయును సెమటపోసినది. ౩. వాఁడు శాస్త్రై వసంతము పోసినాఁడు. (చల్లు.) ౪. పిల్లకు నీళ్లుపోసినది. (స్నానము చేయించు.) ౫. తలంటి నీళ్లుపోయు. (అభ్యంజనము చేయు.) ౬. గోడకుమదురుపోయవలెను (ఏర్పఱుచు.) ౭ ఉసురు పోసికొను. (దుఃఖపెట్టు.) ౮. పురుడుపోయు. (ప్రసూతికృత్యము నెరవేర్చు.) ౯. పొట్టపోసికొను (జీవించు.)౧౦. రూపాయకు మానెడునేయిపోయు (కొలిచి యిచ్చు, అమ్ము) ౧౧. చదువునకుపోయు. (వెచ్చించు.)

జ : పోఁత, పోఁతఁబోయు, పోఁతపాలు
పోఁతనీరు

పోరచి వి. కానుక, ఉపాయనము.

గీ. గగనతలలక్ష్మి పోరచి గాఁగ విడినఁ, జాల
నొప్పారు మౌక్తిక సబక మనఁగ
పారి ౨. ౮౭.

సీ. పోరచి రాచిల్క,ప్రోయాలు గ నిపోవు
ఫలముల మాగ్గాలబాలికకును.
ఉదయనోదయము ౩. ౮.

విశ. ౧. నిస్సారము.

ఉ పోరచి యాఁడుఁబుట్టువునఁ బుట్టి నిరర్థక
జీవి నైతి (భార. ఆది. ౫. ౧౨౯.)

౨. వ్యర్థము, నిష్ప్రయోజనము

ఉ పుట్టినయింట్ల మానినులు పోరచిగా
ననికంబు నుందురే. (భాగ. ౯. ౬౨౬.)

౩. అలక్ష్యము.

సీ. పొగడ వలతు నన్నుఁ బోరచి చేయుచే
కుముదంబు చూపి యాకోమలాంగి.
రామా. ౧. ౧౪౯.

౪. విపరీతము.

శా. మించెన్ పోరఁబోరఁగల్ గడు విజృం
భించెన్ దనూగ్లాని ... (విజ. వి. ౨. ౩౬.)

పోరట. వి. పోరచి, కానక.

సీ. పోరిమిగలవాఁడె పోరుగింటిపోరట మగు
డింపఁగలవాఁడె తగవుమాటి.
రామలిం ౮౨

పోరాట(ము). వి. (√పోరాడు.) ౧. యుద్ధము, సమరము.

గీ. నీకతంబున నే మవినీతుఁడైన, యాసుయో
ధనుతోడి పోరాట దక్క, ఘనుధనంతుము
మాయంశ మగుధరిత్రి
భార ఉద్యో ౩. ౭.

క. నీరాటవనాటములకుఁ, పోరాటం బెట్లు
కలిగెఁ బురుషోత్తముచే, నారాట పెట్లు
మానెను (భాగ ౮ ౧౯)

క. వారలతోఁ బలుమాఱును, బోరాటం బాడి
యాడి పుల్లవిఱిగి యున్నారము
శేష. ౧ ౧౧౩

౨. కలహము, జగడము.

శా. ఈరీతిన్ గుమతోత్తులన్ జనని తవ్యామ్రేడింప
నారాటముఁ, బోరాటంబు ఘనంబు
లైన కాశీ. ౪. ౫౦

౩. (వాదాదులందు) పోరుట, పెనఁగులాడుట (శ. ర.)

పోరాడు. అ క్రి (పోరు + ఆడు) ౧ యుద్ధముచేయు.

సీ. రథ్యముల్ వడ్డ విరిగె లయ్యు నసిముద్గ
రాదుల నదరి పోరాడువారు.
భార. విరా ౩. ౧౬౯

క. పేరుకమైఁ దలపడి పో,రాడిరి ద్రుపదభగ
దత్తు లస్త్రబలము కా,ర్యాడంబరమును
వెలుఁగులుఁ, జూడను వినఁ జిత్రములుగ
కుంభధ్వంగిణ. (భార. ద్రో. ౧. ౧౬౪.)

౨. కలహించు, జగడమాడు.

గీ. ఆ రమణిఁ బ్రాణవిభుదండఁ జేరనీక,
యవ్విధంబునఁ బోరాడి యంతమునను ...
కళా. ౪. ౨.

సీ. వారియింతులకు ము న్వాదు లాపె ఘటించి
నలిరేఁగి పోరాడ నవ్వువాని.
ఉ. రా. ౧. ౩౧౯.

౩. (వాదాదులందు) పోరు, పెనఁగులాడు.

గీ. చుట్టములలోన నొప్పమి పుట్టునప్పు, డడ్డపడి
వారితోడఁ బోరాడియైనఁ, బూని యడు
పంగఁ బోరకున్నవాని
భార. ఉద్యో ౩. ౨౪౨.

వ. ఇట్లత్యంతఘోరం బైనదారిద్ర్యచింతాభరం
బున సంసారపారావారంబు దరియింపఁ
జాలక సుతులతోఁ బోరాడుచు
కుచేల. ౧. ౪౧.

పోరాని. విణ. (పోవచ్చుయొక్క వ్యతిరేకార్థక విశేషణరూపము) ౧ పోవ వీలుగాని.

క పోరానిపట్లఁ బొడుచుట, వైరిబలము దిరుగ
జయము వ్యగ్రము నగు
ఆము. ౪ ౨౬౪.

౨. ఆప్తుఁడు. (చూ. పోరానిచుట్టము)

పోరానిచుట్టము. వి. (పోరాని + చుట్టము = వచ్చినవెంటనే వెళ్లఁగూడని చుట్టము.) ఆప్తబంధువు, దగ్గఱచుట్టము.

ఆ. ఈవు పో,రానిచుట్టమవు మహాను
భావుఁ,డవు (భార. ఉద్యో ౩. ౩౨౯.)

క. పోరానిచుట్ట మితనికి, కౌరి యిచటి కెల్ల
భంగిఁ జనుదెంచు
హరి. పూ. ౬. ౧౨౨.

పోరామి. వి. (పోవచ్చుయొక్క వ్యతిరేకభావార్థకము.) ౧. పోవశక్యముగామి, పోఁగూడమి.

క. మాయాశబలం బై యటు,నే యుక పోరామి
భూతసృష్టి యొనర్చున్.
భార. శాం. ౫. ౧౬౩

దండకము. ఓంటివా రా చ పోరామి
యిట్టట్టుఁ బోరామికిన్ మాలమే యింతర
వ్వేలనే
భోగినీదండకము, భాగి. ౯. ౧౭౨.

౨. చెలిమి, స్నేహము.

క. గారాము సేసి మెల్లన, పోరామి
యొనర్చెఁ బిదపఁ బోరిగొనక యలుకన్.
భాగ ౧౦ పూ ౪౨౪

గీ. విధవతో సాధులో రాయువెలఁదితోడఁ,
జెడిపెతోఁ జాల పోరామి సేయుఁజనదు
కాశీ ౨. ౪౮

౩ భక్తి, ఆదరము.

క. ఆ,భూమిపాలుఁడా శాపముఁ బో,రామిం
గని యాత్మమందిరమునకుఁ దర్చెన్.
భాగ. ౧౦. ఉ. ౧౧౬౭.

౪. చిక్కు, బాధ

వ. నీ వీ సులభ్యరత్నంబు దాఁపవలయు
ప్రాణంబుపయివచ్చు పోరామియందును
నెవ్వరికి నెఱింగింప కుండునది
హరి పూ ౩ ౨౧౬. ( )

క ఇప్పుడు నీకు నైనపోరామియు మా,
రనఘా యిట రాకయు మదిఁ, గని
హరి. ఉ ౧ ౪౧.

క. ఆరామ కాముఫలనం, బోరాములు
వడుచు విక్ర. ౪. ౧౪౫.

విశే. ఆప్తము, ప్రియము.

క. ఆరామ కాముఫలనం, బోరాములు వడుచుఁ
దనదుపోరామిచెలిం,గారాముతోడ
(వి. ఆప్తత. అని శ. ర.) విక్ర. ౪. ౧౪౫.

పోరించు. స. క్రి. (√ పోరు.) పోరుఁజేయు, జగడమాడించు.

క. ఎంచఁగ నాగమనమునకు, నించుక చుట్టైన
నయ్యె నిది సౌభాగ్యము సాధ్యంబట కెవ్వా
రిని బోరించనిత్తుఁ గొంకేటికిఁ దరిం
పఁగ వశమే కళా ౨ ౪.

శా నీకున్ మర్త్యవ్యవసాయ మెక్కడిగు మున్
నే తెచ్చి పోరించి యే, శ్రీకిం బాత్రమనై
తినెచ్చెదవు నీచే నేల యీ నష్టముల్
హరి పూ ౮. ౪౧

పోరుడు. అ క్రి (పోరు + ఇడు) ౧ కలహపెట్టు, కలహము కల్పించు.

గీ దినముఁ బోరికుగాయకిఁగినివెల్తు, కలిమి
ఒవరాలునో యిక్కిన్న బిడ్డ, కంటగాఁదిరి
తోడు లోకములకీఁగు, నలు గోలు
వున్న కనకమండపముఁ
పిన ౨ ౬౯

౨ పోరుపెట్టు

ద్వి నెయ్యంబు నైఁ పలి యిమిగి బొమ్మలాఁ,
బాటించి వే తోకపాట పాడినను, బ టించి
వినక యిప్పాటఁ బోరదుము, బఁసోదరుని
మీఁదిపాటఁ బాడినను, గిలకిల వా యెత్తి
పేరి నవ్వుచును (ద్వి.పరిమ. ౫ ౩౪౪ పా)

పోరితమాడు అ క్రి (పోరితము + ఆడు) -వాదాదులందు - పోరాడు, పెనఁగులాడు.

ఉ. మీరును పాండుపుత్రులును మేరము దక్క
పొసఁగి మన్కికై, పోరితమాడి యే నటుల
బుద్ధులు సెప్పినభంగియున్
భార ఉద్యో. ౪. ౩.

ఉ. ... తా మును దీనికి నడ్డపెట్టనేఁ, బోరిత
మాడి యిట్లు నినుఁ బుచ్చుట కల్గినవాఁడు
సూచితే. నిర్వ. ౭. ౧౩౫.

పోరితము. వి. (పోరు + ఇతము, స్వార్థమున)
౧. యుద్ధము, సమరము.

ఉ. పోరితమైన నిం కను బుట్టు మహాపద గావు
నన్ ధరిత్రీరమణాగ్రగణ్య గణుతించి
యవశ్యముఁ బొం దొనర్పవే.
భార. ఉద్యో. ౨ ౨౨.

సీ. భగితకులము గీ. పోరితంబును ఘటి
యించి భూమిదేవిఁ, గ్రోఁ గావిం మసనియు
గాచేతలు (హరి. పూ ౫ ౬౭.)

౨. కలహము, జగడము

గీ. సవతి గగ్గినవ బోరితంబు లే కొక్క
డై యున్కి దగవు ...
బా. అను ౫ ౨౯౧.

గీ. తనయు లిం కేభంగి ధనవిభాగింపన్ పోరి
తంబులు లేక పొసఁగియుండ్రు.
కాశీ ౩ ౧౨౪

౩ స్పర్ధ, పోటు

చ. ఈను గలంకి పోరితం, బనుగవి మత్స
రంబు గలచుట్టి మనంబునఁ బుటు హింస
వీనన జనియించు
బా. కాం ౧ ౨ ౧

పోరిమి. వి. (√పోరు) యుద్ధపాటవము, ధార్ష్ట్యము.

సీ. పోరిమి గలవాఁడె పౌరుగింటిపోరట మగు
డింపఁ గలవాఁడె తగవునాటి.
రామలిం ౪౭.

పోరు. వి. దే. అనా (క, త. పోర్) ౧. యుద్ధము, కలహము.

క. పోరను మృతసంజీవని, కారణమన నిహతు
లయ్యెఁ గా రసురవరుల్.
భార. ఆది. ౩. ౧౦౩.

సీ. వదలక యేలినవాని ప్రస్తవమునఁ బోరిలో
నీల్గినవీరభటులు. (భార. సభా. ౧ ౭౫.)

చ. .. పోరున కరుదెంచె కేల్పొఁగొమరుం
డౌకరుం డురుదండహస్తుఁడై.
పారి. ౪. ౪౪.

౨. అస్వస్థతచే శిశువు కడతెగకుండఁ జేయు రోదనము, (భక్ష్యాదులకై పిల్లలుచేయు) అల్లరి

సీ. పేపాలు గోరంట త్రులు పొగిడై మఁ పోరు
మాన్పుచుఁ గడ ప్రసకుఁ బెట్టు.
ఇందు. ౨. ౧౫

ఉ. పో రనుపంగ నేఁ బలుకుబూటకి మెల్ల
నిద్దిఁజేసి యెదారి పోయెనోసు కుఁడు .
చెన్న. ౩ ౧౪౦.

ద్వి. బాలురపో రుడ్పఁ బండ్లు దోసెడును,
దలసిపత్రియుఁ బెయ్యదూడనుఁ గసవు
నలవడఁ గొంచురి మ్మని నియమించి.
ద్వి. హరి౩ ఉ ౧౪౧౮.

అ. క్రి. ౧ యుద్ధముచేయు, కలహించు, జగడమాడు

సీ. ఎక్కటెక్కటి పోరి యుద్ధవిద్యాప్రసంగ
యమంబుఁ దగుజరాసంధుబాణ, ధనురావ
వివిధసాధనములు . (భార. శాం ౧ ౩౩)

గీ. తగ నెమ్మె విష్ణునితోఁ బోరఁ దమ్ములారా.
ఉ. రా ౨ ౧౩.

గీ. పంచుకొని సేర కిమ్మెయిఁ బ్రతి
దినంబుఁ, బోరుచున్నారము
విక్ర. ౨. ౭.

౨. (క్షుద్బాధ మున్నగువానిచే శిశువులు) మిక్కిలి రోదనముచేయు, ఏడ్చు

శా. పోరం బొచ్చెఁగదయ్య యాఁకటికి నీపుత్రుం
డయో . (వేం. పంచ. ౪. ౪౪౪.)

గీ. అర్భకునిలీలఁ గావుకా వనుచుఁ బోర.
దశా. ౫. ౭౭.

స. క్రి. ౧. ఎదిరించు, మార్కొను.

చ. ... పుట్టినవ్వడ భుజశక్తి మాసుహుండు
కోశ సురాధిపుఁ బోర సేర్చెనే.!
కు. సం. ౧౦. ౫౧౬.

౨. (బాధను) కలిగించు.

సీ. సరి దెబ్బలాడుచో జాంబవంతునిగుద్దు
కోరక్కలోఁ గుట్లు పోరనొక్కెఁ.
సిం. నార. ౩౩

జ: పోసపోరు, పోరాట, పోరాడు, పోరించు, పోరిడు, పోరితమాడు, పోరితము, పోరిమి, పోరుదిండి, పోరుపెట్టు, పోరొడ్డు, పోరోగిరవునిరాబారి

పోరుదిండి. వి. (పోరు + తిండి) కలహాశనుఁడు, నారదుఁడు.

క. ఎదురైన పోరుదిండికిఁ, బదిశిరములపాలను
దిండి ప్రణతుండై
ఉ. రా. ౫. ౧౯౭.

పోరుపె(వె)ట్టు. అ. క్రి. (పోరు + పెట్టు)
౧ (బాధచేఁగాని, ఆఁకలిచేఁగాని) బిడ్డ ఏడుగక గట్టిగానేడ్చు, (భక్ష్యాదులకై) పిల్లలు పెంకితనముచేయు.

క. బిక్షార్థి మరుగుచో నొక, వృక్షసమీపమునఁ
బోరువెట్టుచు నుండఁ, వీక్షించి సంశ
యింపక, భిక్షునిరోగమునఁ డెచ్చి పెని
చితిఁ గరుణన్ (బ్రహ్మో. ౨. ౭౧.)

ఉ. ఎవ్వరు పట్టినన్ నిలువఁ డెంతయుఁ
గృష్ణుఁడు పోరుపెట్టెడిన్.
దశ. ౯. ౧౯౧.

౨. యుద్ధము కల్పించు, దెబ్బలాటపెట్టు.

ఉ. . వానికి వారికిఁ బోరుపెట్టి వృత్తాంత
విశేష మింకఁ గలదా యని రాజ
మునీంద్రుఁ జూచినన్. (కకు. ౨. ౧౨౦.)

పోరువ. వి. (క. పోర్.) ౧. పెల్లా, అంచు కమ్ములులేని తెల్లనివస్త్రము.

సీ. పస మించు మూదరపాకపోరువలచేఁ దడి
యాఱ నొత్తి కుంతలము లార్చి.
కళా. ౩. ౧౩.

౨. ప్రచ్ఛదపటభేదము, ఒకవిధమైన పట్టు దుప్పటి.

గీ. ప్రచ్ఛదపటంబు వెలయును బచ్చడ మనఁ,
బోరువ యనంగఁ దద్భేదము దగు నభవ.
ఆం. భా. ౨. ౧౫౬.

౩. పొర

ఉ. మహోత్పలము గాఁగ వ్యాళివిభుఁ
బెన్బులిఁ గీడ్పినమాడ్కి నీడ్చె నవ్యాలికుఁ
గాలభైరవుఁడు పైకుబుసం బొకపోరు
వత్తఁగన్. (పాండు. ౪. ౨౯౪,

పోర. వి (క పొర) డింభకము, పిల్ల.

వ. కేచుఁగూనల నేచినమక్కువం బ్రక్కల
డాఁచుబిడాలంబులును బిడాలంబులపోరల
నూరలం దెరలక మరగి తిరుగుగిరికలును
శ్రీరంగ. ౧. ౬౩.

పోరొడ్డు. అ. క్రి. (పోరు + ఒడ్డు.) యుద్ధమునకై వ్యూహముగా నేర్పఱుపఁబడు, బారులుగానిలుచు.

గీ. ఉభయబలములు నెదిరి పోరొడ్డి కదియు,
కరిఘటలయంతరాళంబు గాన నయ్యె
కవిక. ౨. ౧౩౮.

పోరోగిరవునిరాబారి. వి. (పోరు + ఓగిరము + నిరాబారి.) కలహాశనుఁడగుముని, నారదుఁడు.

సీ. పోరోగిరవునిరాబారికూరిమిపట్టి మామమామ
యనుంగుమామగారు.
అచ్చ. రా. బాల. ౬.

పోఱుఁడు. విశే. (క. పోర.) పడుచువాఁడు, బాలుఁడు. (శ. ర.)

పోౙి. విశే. (క. పోరి.) పడుచుది, బాలిక. (శ. ర.)

పోౙిగాఁడు = పోఱఁడు. (శ. ర.)

పోల. సం. వి. ఆ. స్త్రీ. ౧. పరిఘ, అగడ్త. ౨. తాళము, బీగము. (శే. వి.)

పోలఁడు = పోలిగాఁడు. వి. దూడలపోలఁడు, భీకరముగానుండు ఒకజాతి పెద్దపక్షి. (శ. ర., బ్రౌ.)

పోలము. వి. మృగములు దాఁగుకొనియుండు ప్రదేశము, పొద.

క. పోలములు వెదకి పక్కణ,పాలుర తఱుము
ముటయుఁ దల్లిప్రజ లుద్ధురగజం,పాలురు
గావ్రనఁ బఱచిరి పోలేశం దగులు౦డితిఁ బో
వారలకున్. (వేం పంచ. ౨. ౧౯౪.)

పోలము. సం వి. అ. పుం ౧. రాశి, ప్రోగు, ౨. మహత్త్వము, పెద్దదిగా నుండుట.
విశే (అ ఆ. అ.) మహత్త్వయుక్తము, పెద్దదిగా నుండునది, బలుపయినది.

పోలాని. వి. (హిం. పోలార్ = డొక్క.) (ఏనుఁగు మెడనుగట్టెడి) గంట.

సీ. వ్రేలుఁగొప్పులు వల్లవిడిపట్టుగద్దియల్ పాఁగ
మ్ముల లఁతిబోలానిగంట, లలరుసంభ్రములఁ
బైఁడిగొలుసులు గీ. అంగసంభవుమవపు
టేపుంగు లవఁగి, వఱలుదురు వీటఁ బణ్య
లావణ్యవతులు. (చంద్రా. ౧. ౩౨.)

సీ. జాతికీటిపచ్చలరావిరేకలు గమకపుపోలాని
గంటబోళ్లు. ప్రబం౯ ౨౯

పోలి. సం. వి. ఈ స్త్రీ. పిష్టకభేదము. (గోధుమ పోళీ, పూరీ.)

పోలించు = పోల్చు. స. క్రి. (పోలు.) ౧. ఉపమానముగాఁజేయు, సాటిగాఁదెచ్చు.

క. . పంచత్వముఁ బొందిన యున్న బంధుర
కరిఁ బో,లించుటయు దగి యొప్పెం,
కాంచాఱఁడు ..
భార. స్త్రీ. ౨. ౧౪౬.

మ. .. తత్సదృశతా పద్మాయుతాక్షుల్ దివిన్,
భువి నప్పన్నగలోకమందు నయినన్ బోలిం
పఁగా లే రటం,చు వితర్కించితి
ఇందు. ౨. ౧౭౧.

ద్వి. కేలిమైఁ జూచితిఁ గిన్నరాంగనలఁ,
బోలించి చూచితి భోగికామినులఁ, గల
యంగఁ జూచితి గంధర్వసతుల
రం. రా. అర ౧౬౯. పా ౧౮ పం.

౨. బాగుగా నాలోచించు, విమర్శించు.

మ. . కారణం బెఱఁగిసం బోలించి నాసేర్పు
రూ,పున సాహాయ్యము చేయువాఁడఁ
దెపుడూ పూర్వాపరం బంతయున్.
దశకు. ౭. ౪.

ద్వి ఏల యీతలపోఁత లినకులాధీశ, పోలించి
చూడుమీ బుద్ధిఁ గార్యంబు.
ద్వి. హరిశ్చ. పూ. ౭౦౬.

౩. పరిగణించు, ఎంచు.

గీ. . నీకలిమి తృణము, లీలఁ బోలింపలేమి
మృణాలగుణము .. (భర్తృ. ౧. ౧౪.)

పోలిందము. సం. వి. అ. పుం. ఓడకంబము, నావాంశభేదము. (త్రి. వి.)

పోలిక = పోలికి. వి. (√పోలు. క. పోలికె. త. పోల్.) సామ్యము, సాదృశ్యము, విధము, రీతి.

మ. ఇతఁ డాపాపనియట్ల వెంద్రుకలు వె
మింపారుకన్నుల్ జగ,న్నుతుఁ డబ్జాక్షుని
పోలికైన యరయున్
హరి. ఉ. ౩. ౨౦౩.

సీ. కనఁగవఁ బొరలు గప్పెనొ లేదొ చూత
ముక్తపోలిక సడలి కన్బొమలు ద్రాల.
దశా. ౨. ౧౩౯.

సీ. శిబిపోలిక మరుత్తుచెల్వునను దిలీపుకరణి
మహోత్రుని గారవమున. (విక్ర. ౨. ౬౯)

పోలిక. సం. వి. ఆ. స్త్రీ. గోదుమలతోఁ జేయు ఒకదినుసు పిండివంటకము. (పోళీ.)

పోలిక(ల్కి) = పోలిక.

సీ. తైవడి కావళి కయివడి కాదువు మాదిరి
పోలిక మాడ్కి పురుఁడు, పోలికి యనఁగఁ
బోల్పునకు నగుపేరు
ఆం. భా. ౨ ౩౦౨

క పెంపొంపిలోపల ద్రుంగినధేనువు చెత్తు
పోలికిని కల్యాంతమ్ము నిఁ దనభుజబల
మునఁ గలఁ, గనియును నిలిపె శౌర్య
గర్వము మెఱయన్
భా. ౯ ౧ ౧౫౨

ఉ భూరికళింకము సాగెఁ పోల్కికి నే
నెన యుంమఁ దోఁచినన్. (రామ ౨ ౨)

సీ. పుత్రులఁ గాంచినపోల్కి నీ కాంతఁ గఁ
జింతింప సరిలేరు గొంతి దక్క
విక్ర. ౧ ౮౭

విణ సదృశము, సమము, వంటి, బోఁటి.

గీ. షట్టిగాఁడవు గావున నీవు నిన్నుఁ, బొగడి
కొనఁదగు నకట నాపోల్కి యాఁడు,దాని
వెడకియు నెయ్యెడనైన నీకుఁ, బడయ
వచ్చునె యెఱుఁగక పలికె తిట్లు.
భార విరా. ౨ ౩౨౭

గీ గురువురుచు సౌఖ్యానమలఁ గరవు గట్టి,
పోవి చేసినకూళులపోల్కి రైరి
నిర్వ. ౭. ౭౦.

పోలిగాఁడు = పోలఁడు. ౨ మాదలపోలఁడు, ఛీకరముగానుండు ఒకజాతి పిట్ట.
(శ. ర, ద్రా)

పోలు. అ. క్రి. (క. పోలు. త పోల్.) ౧. తగు, యుక్తమగు.

గీ. పుట్టినప్పుడ కన్యకఁ బోలునట్టి,నరుడ
కిచ్చుట . . (భార. ఆది. ౪. ౧౭౪)

గీ. అతఁడు వచ్చె,నంత దాఁకఁ బాఁడ
వులకై కొంతపనర,కేలి వేడుకఁ జలుపుట
పోలదొక్కొ (భార. భీష్మ ౧ ౧౬౩.)

చ .. పురాంతకువిల్లు లీలపైఁ, జారగాని
కొన్న భాగ్య యది బోలవు గావఁణ నీవిచా
రముల్ (భా రా. అ. ౨. ౨౫౬)

౨ శక్యమగు, సాధ్యమగు.

ఆ అఁగ గ్నిదేవుఁ దన్పుతుఁ బనఁగ విప్ర,
గాశమునకు నెఱచి కొరగనఁగ, దీర్చు
కొనఁగఁ బోలుఁ దీర్ప రా దక్కనా ధి,శాప
మను సైనపాంథయము
భార. ఆది. ౧. ౧౨౯.

క హరి యెఱుఁగని చక్కటియుం, బురుషా
ర్థము నా కెఱుంగఁ బోలునె
భా. ఉద్యో ౪. ౧౭౨.

క. తాఁల నెన్నఁగనమ్మగు, ధూరేణు ఖరెక్క
పెట్టఁ బోలును ధాత్రిన్
భాగ ౧౧ ౬౧.

౩. కలుగు, సిద్ధించు

క శ్వేతద్వీపంబున ధవ,దాతకృపఁ గానఁ
బోలె నచ్యుతుఁ దద్రూ,పాతిశయము మా
చందము, యాతనికిఁ గంటి నిమ్ము
నచ్ఛత మెసఁగన్.(భార శాం. ౬. ౪౬౫.)

౪. సంగతమగు, పొసఁగు.

చ. . అది యెన్నిభంగులం, దలఁచినఁ బోల
దేమిటికతంబున నామన మిట్టు లయ్యెనో.
భార. ద్రో. ౨. ౨౬౨.

ఉ. అటి మహోగ్రకోపదహాశాంబకుఁ దట్టి
దయాగుణంబు దాఁ, బుట్టి మహోజా నిచ్చు
నటె పోలదు దాఁ జనదు...
కు సం. ౫. ౫౪౬.

౫ ఇష్టమగు, సమ్మతమగు

ఆ. మేలుగాక నీకుఁ బోలిన ట్లయిన నం, దరిగి
యేము వారు వర్థిఁ బొంది, యుండునట్లు ..
భార. ఉద్యో. 3 33.

ఉ. పేరిమి ధర్మజుం బరిభవించినద్రోహులు
వధ్యు లన్న సెవ్వారికిఁ బోలదే సుజన
వత్సల (భార ఉద్యో. 3. ౪౮.)

క ప్రా లొక్కటఁ గాని దానను, తైలము
దిగువాఱఁ బోయుదానను నీకుం, బోలినఁ
బ్రాలం గొలువుము, చాలము నీతోడఁ
బిదప జగడములాడన్.
కేయూర. ౨. ౧౩.

౬. ఒప్పు, శోభిల్లు.

గీ పోలయ విన్నింటిలోఁ దాను బోలి యున్న
ప్రస్తుతం బగునోషధీప్రస్థపురము.
కు సం ౪ ౯౬౩

ద్వి ధరణీశుఁ డున్నచందము పోల దనుచు,
మరుభయంబును బొంది యూరుపు లలర,
వడుకులు చేతులు నంటంటి చూచి
రం. రా అయో ౧౨౪ పా ౧౯. పం.

౭ అనుకూలమగు, లాభకరమగు

ద్వి. ఏలాకో మునినాథ యిబ్బంగిఁ గడఁగి,
పోలనిశకునముల్ పొడచూపఁ దొడఁగె.
రం రా బాల ౪౪ పా ౧౯. పం.

౮. సాటియగు, సమానమగు

ఉ. . జన్నయసిద్ధమంత్రికిఁ, రాజను భోజ
రాజు రవిరాజును గిన్నరరాజు దేవతా
రాజును బోల రంద్రుకవిరాజులు రాజ
సభాంతరంబుల౯ (విక్ర. ౧. ౫౨.)

౯. దీని తుమున్నంతరూపములగు 'పోలన్, పోలఁగన్' అనునవి ఈ క్రింది విశేషార్థముల నిచ్చును.

(క) చక్కఁగా, బాగుగా, పూర్ణముగా.

ఉ. పోలఁగ ధర్మశీలుఁ డయి భూమిజనాధిపుఁ
డైన భారతీపాలకురక్షణమున్ వదలి ...
భార. ఆది. ౬. ౨౬౪.

సీ. చాలపేరియు జనస్థానంబు విడిచి నీ వెంటఁ
బాటిపా మ్మిచట మనికి. గీ. పొసఁగ దే
విభ్ర దంతయుఁ బోల వింటి, రజనిచరవధా
ర్థము దాశరథులు వచ్చినారు .
భా. రా ఆర. ౨. ౧౪౨.

శా. శీలంబుం గుణముస్ శమంబు దమముం
జెల్వంబు శేఁద్రా రుసుం, బోలం జూచి
యితండు పాత్రుఁ డని. .
మనుచ. ౧. ౫౫.

చ. ప్రాకరాతపసో,త్కరముల వేగతిన్
మొఱఁగి క్రమ్మఱి వచ్చితి పోలఁ జెప్పవూ.
భా. రా. సుం. ౫౨౯.

(చ) న్యాయ్యముగా, యథావిధిగా.

ఉ . నాకునుం, బోలఁగ భర్త వీవ యిది
భూనుత ధర్మపథంబు నిక్కువం,బు ...
భార. ఆది. 3. ౧౪౮.

క. చూ లై యుండఁగ నొకరుం, డాలిం గా
సేలికొనినయాగర్భమునం, దా లలన గన్న
పుత్రుఁడు, పోలంగ సహోదనామపుత్రుం
డయ్యెన్. (విజ్ఞా ఆచా. ౧౨౯.)

౧౦. ఈ క్రింది ప్రయోగములందిది తుమున్నంతములకును, భూతార్థక్రియలకును అనుప్రయుక్తమై వితర్కమును దెలుపుచు 'శాఁబోలు' అను నర్థమిచ్చుచున్నది.

శా. . . వైద్యహితక్షితీశ్వరులు మాపాపోపాయులై మకుర్వరిం, గొంటింపం జనుదేరంబోలుదురు పోనీ లేరు వేగంబునన్.
భాగ. ౧౦. ఉ. ౮౮౩.

ఉ. పద్మముఖితోడ నెవ్వరేం బారిజాత,పుష్ప వృత్తాంత మెఱింగింపంబోలునొక్కొ.
పారి. ౧. ౧౦౯.

ఉ. . మూ,వంగడ మాట బొంకు మును వైశ్యునకుం గనెంబోలు నిన్నుం జే,గ్రాంగద యన్నం బొక్కపడి యానృపనూనుండు పల్కు ... (హై. బా ౫. ౧౪౭.)

ఉ. కుందిన మంచబోదలును గుబ్బలుఁగుల్ మగరాలతిన్నలుం, బొందుగఁ గూర్చి యమ్మెఱుఁగుబోఁడిని నల్వ యొనర్పంబోలు
నీలా. ౨. ౧౯.

స. క్రి. ఎనయు, సరిపోలు.

చ. సపంహం,బులఁ బకు లెవ్వరున్ ద్రుపదుఁ బోలఁగ లేరు ధరాతలంబునన్
భాగ ఆది ౪ ౩.

ఉ. మామిడిమంత్రిఁ గోల గుణిమంత్రులు లేరు వసుంధరాస్థలిన్ హైమ ౧. ౨

వి. సమత్వము

ఉ అతనుమధ్యాకూపు గడు వందముగాఁ గనుమాయుధుండు నా, చిత్తమునందు లేఖ గాని చిత్రము వ్రాసెనో పోలుపొంద నచ్చొతెనో (క సం ౬. ౭౪౫.)

జ. పోని, పోలించు, పోలికె, పోలిక, పోలుంబోలములు, పోలుచ, పోలుపొందు, పోలేలు.

పోలుంబోలములు. వి బ (పోలు+పోలమి)
ఉచితానుచితములు, మంచిచెడ్డలు

శా పోలాపానక్ పోరము స్నడిపి రద్యుత్ప్రీతిఁ బద్మేక్షణల్, పోలుంబోలము లింతయొన్నక మహాబోధిద్రుమచ్ఛాయలన్.
పాండు. ౫. ౨౯౪.

పోలుగ(వ). వి. పక్షివిశేషము.

సీ. పట్టుజేసుపు కొంగ పాపేరు పిచ్చుక పోలుగ పిక్కటి మాలద్రుచ్చు. (హంస. ౩. ౧౨౨.)

సీ. కొక్కరల్ కొక్కరల్ గువ్వలు వెలిచెలు వేలచెమిళ్లును బోలుగిలుకు.
రసిక. ౧. ౭౪ (బ్రౌ పా.)

పోలుగట్ట. వి. నొగకట్టు, కూబరము, బండినొగ మీఁదితోట్టి కీవలావల నమర్చిన కొయ్య (శ.ర.

పోలుచే(ల్చు) = పోలించే స. క్రి.
(√పోలు) సాటిగాఁదెచ్చు, ఉపమించు.

చ ఆద్రిపదేశదేశ గుం, బోలుపున నొండు దేశములు పోల్పఁగ నెవ్వియు లేవు
భాగ. ఆది. ౪. ౩.

పోలుపొందు వి (పోలు+పొందు.) ౧. వస్తుతత్త్వము, యాథార్థ్యము

ఉ అమ్మరో పోలుపొం దెఱుఁగ కమ్మసకోశ్యుసఁ దాళిమాట నిక్కమ్మని కోయఁబంచె ... (సారంగ ౩ ౯౪.)

ద్వి పోలుపొం దెఱుఁగక భూవల్లభుండు, ఆలిమాటలు నిక్క మని మది నమ్మి.
నవ ౨ ౯౯ పొ ౨౨ పం

౨ వివేకము, ఆలోచన, సందర్భశుద్ధి

ఉదా. వాఁడు పోలుపొందు లేకుండ మాటలాడుచున్నాఁడు

౩ సంగతి, వృత్తాంతము (శ ర.)

పోలువ(గ) వి. పక్షివిశేషము (శ. ర.)

పోలె¹. అవ్య ద్రు. (త. పోల్.) ఇవార్థకము.
(ఇది ప్రథమాదివిభక్తులకును, అవ్యయములకును దర్వాతవచ్చును.)
(క) సాదృశ్యవాచకము, (చలె అను నర్థమిచ్చును)

క. తన శిష్యగుణంబున దుర్జనుఁ డిష్టుఁడపోలె
నుండి సర్పముపోలెఁ, దన శిష్యగుడును
గిఱచును (భార. ఆది. ౬. ౧౧౭.)

చ. చేఁబెట్టి గిరివ్రజమున్పురంబులోఁ,
బోలయక నిత్య మొక్కఁ కని నూనెవోలె
వధించి . (భార. సభా. ౧. ౧౧౫.)

ఆ. పులుఁగుఁ ద్రాటఁ బట్టి యలయించి
యాడెను, బాలునట్లపోలె బాణగురుఁడు
భార. ద్రో 3 ౨౮౩

శి శిష్యాం, బానాగాంబికె లియవుసు, దానవ
దనుమనకు రమయు ధరయును పోలెన్
పాం పీ. ౧౪

శా. మా మర్దింబుఁ గదల్చి మోఱకుఁడునం
బోలెన్ శివారానకుండు
పార ౨. ౫౮.

చ క్రమ్మఱ చేరక పోలెఁ బశ్చిమ, వనిధ్యది
ధత్యక న్నిలిచె వారిజబాంధవబింబ
మర్యాదన్ కవిక ౪ ౬౫

(చ) ఉత్ప్రేక్షావాచకము.

క. నిద్దంపుముద్దుమొగంబులకు దొర గానిపిగ్గునం
బోలె ముసుంగఁబాతిన సెత్తమ్ములను.
నీలా. 3. ౧౦.

చ. చటులశృపీటసంస్థిత పాణ్లి బ్రీలక యుండ
గారి యిచ్చుటకును బోలె .
మనుచ. ౬. ౧౦౭.

పోలె². వి. (క పోలిగ త. పోలి) భత్యువిశే
షము. (పొంగిరము, బ్రౌ)

ద్వి. మూలపన్నారుల యాలోవిలోనఁ, బోలె
లున్నవి పంపు పోయి తెచ్చెదను.
బస పు. 3 ౪౭౭. పం

పోలెవాఁడు. విణ. (పోలె+వాఁడు) దుష్టుఁడు,
దుర్మార్గుఁడు.

సీ. పోలెవాఁ డగుచాట్లపాటు దుర్మార్గుండు పడి
పోటుకు గరాను పంద లంతె.
హంస. ౫. ౧౧౩.

పోలేటు. వి. (ప్రోలు + ఏటు¹.) పోలేరమ్మ
అను నొకానొక గ్రామదేవత. (శ. ర.)

పోలేము. విణ తేగువంతము, వడిగలది.

సీ. పోలేంబుపరువులఁ బోడముతేదంబున దగి
దొట్టి వడ దాఁకి తనవు నలఁగు.
పా. శకుం. ౪. ౧౬౫.

పోవచ్చు. క్రి. (పోన్ + వచ్చు) ౧.
పోఁదగు. (మా పోరాని, పోరాము) ౨.
పోవశక్యమగు.

సీ కేపించి కుంభినిక్రింగిరిఁ ట రాదు మనజ
పి హంఁడ నవి మలయు గాపి
భాగ ౧౦ పూ ౧౩౪౦.

పోవనాడు = పోనాడు స క్రి దూఱు,
నిందించు.

చ. . విగతుగాపతు లధీశశిక్షితుల్, . .
మత్కృతిఁ బ్రస్తుతించినన్, గలుగిలఁ బోవ
నాడినను గీర్తవు నాముది మోదఖేదముల్
సేం ప చ ౨ ౧౭౬.

పోవనిచ్చు = పోనిచ్చు. స క్రి పోవ నియ్య
కొను, పోవిడుచు

ఆ ఏల ప్రాణంబుల, నిట్లు వదలి పోవ
నిచ్చి యుండ (భార ౪ ౬౫)

పోవిడుచు. స క్రి. (పోన్ + విడుచు) పరిత్య
జించు, విడుచు, విడిచిపెట్టు.

క. ఓవుఁడు జేష్టితేరిముఁ, బోవిడిచి నవంబుఁ
బొందఁబు ట్టనుపేగం, దా వలయు
భా అను ౫ ౧౭౬.

క. కేవు ఋగా నతినితిఁ గోఁతిగి పోవిడువన్.
పు ర ౬౨.

ఉ. ఆడలు పోఁడు మే నొకమాట చెప్ప
దగు. దశకు. ౪. ౧౧౩.

ఉ. మాగద్రోపువం, బాలెద నన్నుఁ
బోవిడఁడు స్వర్గి విలోచనుఁ డంచు
నుద్రుఁడై. దశా. 3. ౨౦౨.

పోవు. అ. క్రి. (క., త. పో.) ౧. వెళ్లు.
(దీనికి పోవమి, పోమి, పోవని, పోని, పోయి, పోవక, పోక, పోవన్‌పోవ్, పోవుచున్, పోచున్, పోయినన్, పోయితిన్, పోతిన్, పోవడు, పోదు, పోఁడు, పోఁడు, పోవుదము, పోదము, పోదము, పదుము, పోద, పోదపోద, పోదపోదము, పోపదము, పోదఁడు, పోదఁడు, పఁ, పదఁడు, పో, పొమ్ము, పోపొమ్ము, పొండు మున్నగు రూపములు నిష్పన్నములగును.)

ఆ. ఎఱిఁగి దీనితోన యిప్పరోచనుఁ గాల్చి, పోద మనిన ధర్మపుత్రుఁ డనియె
భార. ఆది ౬. ౧౫౩.

గీ. అటు పోవఁగా నిచ్చి నిలుపు మచట.
భార. భీష్మ ౧. ౧౬౯

ఉ. పాయక తోలంగు మోసాలు పాపదమంచు మహోగ్రవంబుగా, నాయతివేత్రహస్తు లఖిలావనిపాలకులన్ బరాబరుల్, సేయఁగ
శివి ౧ ౨౨

గీ. ప్రౌఢ ప్రోకండము దటఁ బోదము నీవు, కాశికాస్థానమునకు నీకాలిత్రోవ ..
శివరా ౩. ౧౦౧.

గీ. నరికవాసమునకుఁ బోవ వలయు.
భార అశ్వ ౪. ౯౭.

వ. అభూపాలుండు హస్తపల్లవంబులు వదలి రాజహంసంబ పొమ్ము సుఖంబుండుమని విడిచి ... (నైష. ౧ ౧౦౯.)

గీ. రెండు కూడంగి వేగ పోదండు మనము, నీ రథచ్ఛేది గాకుండఁ గోరి యాఁగి, యితనిఁ బోకుండ గాఁగుడ మింతఁ దలరువారిఁ గానిపోవ కెట్లు పోఁచ్చుఁ దనక.
హరి. పూ. ౭. ౯౭౦.

క. మద మడఁగి యుక్కరుండును, గద చేకొని రాజరాజు కాల్నడ నెట పో, మదిఁ దలఁచి తోలఁగనో .
భాగ శల్య. ౨ ౩.

సీ. నిలుమొక యటు పోచున్నా, రలికుంతల నెలల నేల యానపాడితే దెఁ, జెలికాఁడఁ గాదె కని స్తైల్యచెవిలోఁ జెక్కుచెక్కుఁ దార్కొఁ బలికెన్ (ఉ. భా ౫ ౩౯.)

చ. అచ్యుతుఁ డుద్ధవుఁ బోవ నిచ్చినఁ గని పొంగి యాంత్రికసింహుఁ డుదంచిత సింహనాదుఁడై
భార భీష్మ ౨ ౧౪౦.

చ. నీ సేవియున్, గొఁగొ గాదు పోము గడఁ గ్రమ్ము నాకు నుదాత మానసా (భా. ద్రో ౧ ౨౨౩)

క. జనపతి యిట్లు శోకింపఁ గుందినఁ దనువు విడిచి పోద యనుచు నచ్చిన వారలు వచ్చిర
భార ద్రో ౨ ౧౯౫

ఉ. ... ఇంద్రలోకపద మిందులు సాటిగఁ బొందు క్రమ్మఱన్ (కాశీ ౬. ౨౨౬.)

ద్వి. ఆదిత్యరాగేంద్రు నాజగత్పూజ్యుఁ బోదండు దర్శింప
నవనా. ౪. ౧౨౨ పా ౧౮ ౦.

వ. నచ్చోటు విడిచి యచ్చటికేనియుం బోవఁ దలంచి (కళా. ౬. ౧౫౧)

౨. పరిపోవు, ఇప్పింపుమని పోవు, మరలి పోవు, తిరిగిపోవు.

క. విను సైంధవుఁడు మహారథుఁ, డాఁ బోక పెనంగు నతని ద్రౌపదికై, పెనుపఱుఁ బడిరి కుంతీతనయులు
భార. ఉద్యో. ౪. ౨౨౨.

ఉ. హరిహయుఁ డాగ్రహోజ్జ్వలితుఁడై యతనిఁ బాయుదిశాధినాథులం, విరుగఁడు పోకు పోకుఁ దని తిట్టి .. (పారి. ౫. ౧౩.)

క. ... అరఁడు చెఱం, బో లాఁతి నిద
నయకము . (ఆము. ౪ ౨౩౯)

చ. పొరిఁగొనుఁ దండఱుం గదఁగి పోవఁగ
నీక భార. ద్రో. ౨. ౪౬.

శా. ... వైరి బలసాంద్రుం డైనఁ బూజాదులం,
బోవం బోలుఁ జనో కిచేత నఁదేఁ బో
కావరింపం దగున్. (ఆము ౬ ౨౪౮)

౩. కదలు, గతించు, అతిక్రమించు

ఉ. ప్రొద్దిటు పోయెఁ గ్రుంకుచుండు నేనియున్,
రాఁడు (భా. ఆది ౩ ౧౧౯)

సీ. అకట మాతో నారు నడిపుల దుమలఁ
బొంగిరి రొకభంగిఁ బోయెఁ గాల,ము
భా. కిరా. ౧ ౪౮

నర్కుటవృత్తము అగి యే మెఱిఁగి చని
పోయినరేయి గిపుం, గిలున మట్టి ముప్వ
రయుఁ గ్రొర్య మడగ్రిఝుగ
భార స్త్రీ ౧ ౧౧౩

ద్వి. పోయిన జగడంబు పోవని మ్మనుచు
ద్వి. హరిశ్చ పూ ౪౭౩.

౪. పాయు, తొలఁగు, తప్పిపోవు, దాటిపోవు.

ఉ. నా విని సంజయుండు నరనాథున కిట్లను
నెట్టితప్పులుం, బోవఁగఁ ద్రోచి తాలిమియ
పూనుడు గావున
భార ఉద్యో ౧ ౩౨౭

శా. ఏరాజ్యంబునరుండు సోరికడి వో నీబోధ
మాలించు (ఆము ౬ ౪౧.)

క ..పోయెం దద్దగ్ధనంబు పుణ్యోత్సవముల్.
కళా ౪ ౫౭.

ఉ. నా,బుద్ధులు దప్పె నేమిటికిఁ బోయిన
నీళ్లకుఁ గట్ట వెట్ట
ఉ. హరి. ౫ ౧౫౮

౫. చచ్చు, మరణించు.

ఉ. .. కురునాథు మహాప్రియధర్మపత్ని నే,
సేకత మెట్టు లుండుదు మహీపతిపోదన
పోదు (భార. ఆది. ౫. ౧౪౪.)

క. దేవసముఁడుగాఁడె వాఁడు దివిజాలచేతం,
బోవనిదైత్యులఁ జంపఁడె ...
భార ఉద్యో. ౨. ౨౫౯.

౬. నశించు, ధ్వస్తమగు

ఉ. ఏకకరంబున రూపుమాఁగాఁ,జూచినఁ
బోవుఁ గాని పెఱచొప్పునఁ బోవదు . .
భార కర్ణ. ౧. ౨౬౬.

మ. ఎగి కల్పాంతమొ యిమ్మహోగ్రసలిలం
పెక్కొర్ణవాకరమై, పొంచెంబొదెనో యింత
తోన జగముల్ పోఁదెసెనో ధాతరు, యద్ది
దికి (హరి పూ ౭. ౧౬౪.)

సీ. అధ్యాత్మికులచే నదఁగనివిధిరితంబు దాన
ముల్ చేసినఁ బోనిక్కు. (వి పు. ౩ ౧౩౫)

౭. అణిపోవు, ఇంకిపోవు

ఉ. మారుతాపంతం, జేసి చలించి దీపకళ
చెచ్చెరఁ బోవుడు
భా. ఆది ౫ ౨౭౪.

శా. క్రమాంబుకణముల్ వోఁజేసెదం జూడు
మీ, నాకెంబొక్కటి కేలబూని విచలన్నా
శికవాతాహతిన్. (గంధ. ౫౧)

౮. నష్టమగు, చెడు

ఉ. విద్యయనదివ్యధనము ఖిలార్థికోటికిం,
బూర్తిగనిచ్చినన్ బెరుఁగు బోదు యుగాం
తపువేళనైన (భర్తృ. నీతి. ౧౩.)

గీ. ఎదియునుం గాక యైరావతాదు లబ్ధిఁ,
బొదముఁ బోయిన వెల్లను బూర్వసరణి
దశా. ౨. ౭౬.

శా. కంటే వాఁడు భవత్తపశ్చరణదీక్షాపాటవం
బొక్కటే,వింటం బోదని తానువచ్చి...
కవి. ౨. ౨౫.

౯. విరమించు, ఊరకుండు.

పోవు. అ. క్రి. (క., త. పో.) ౧. వెళ్లు.
(దీనికి పోవమి, పోమి, పోవని, పోని, పోయి, పోవక, పోక, పోవన్‌పోన్, పోవుచున్, పోచున్, పోయినన్, పోయితిన్, పోతిన్, పోవదు, పోదు, పోఁడు, పోఁడు, పోవుదము, పోదము, పొదము, పదము, పొద, పొదపొద, పొదపొదము, పొపదము, పోదఁడు, పొదఁడు, పఁ, పదఁడు, పో, పొమ్ము, పోపొమ్ము, పొండు' మున్నగు రూపములు నిష్పన్నములగును.)

ఆ. ఎఱిఁగి దీనిలోన యిప్పరోచనఁ గాల్చి,
పోద మనిన ధర్మపుత్రుఁ డనియె
భార. ఆది. ౬ ౧౫౩.

గీ. అటు పోవఁగా నిచ్చి నిలుపు మచట
భార. భీష్మ ౧. ౧౭౯

ఉ. పాయక తోలంగు మోసరిలు పాపడమంచు
మహోగ్రవంబు గా, నాయతి నేత్రహస్తు లతి
లావసి పాలకులన్ బరాబరుల్, సేయఁగ
కవిక ౧ ౭౨

గీ. ప్రౌఢ పోకండ మూఁదటఁ బోదము నీవు,
కాశికాస్థానమునకు నీకాలి|తోన ..
శివరా ౩. ౧౦౧.

గీ. ... వరికి వాసమునకుఁ బోన వలయు.
భార. అశ్వ ౪ ౮౭.

వ. ఆభూపాలుండు హస్తపల్లవంబులు
వదలి రాజహంసంబ పొమ్ము సుఖం బుండు
మని విడిచి పుచ్చె (నైష. ౧ ౧౦౭.)

గీ. రెండు కూడంగి కేగి పోదండు మనము, శో
ర్యథశ్చ్యుతి గాకుండఁ గోరి యాఁగి, యుతవిఁ
బోకుండ నాఁగుద మింతఁ దలఁచువారిఁ
గాని పోక కెట్లు పోవచ్చుఁ దనకు.
హరి. పూ. ౭. ౧౭౦.

క. మద మడఁగి యొక్కరుండును, గద చేకొని
రాజరాజు కాల్నడ నెట వో, మదిఁ
దలఁచి తొలఁగనొకో
భార. శల్య. ౨ ౩.

క. నిలుపక యటు పోచున్నా, రలికుంతల
కొలఁకుల నేల యానపడితె డేఁ, జెలికాఁడఁ
గాఁడె యని నై పెలిచి పిలిచి లోఁ జెక్కుచెక్కుఁ
దార్కొనఁ బలికెన్ (ఉ. భా. ౫. ౩౯)

చ. అమ్ముకుఁ బుష్పకుఁ డు వోవ నిచ్చినఁ
గని పొంగి యాంత్రికసింహుఁ డుదంచిత
సింహనాదుఁడై
భార. భీష్మ ౨ ౧౪౦.

చ. నీ సేమియున్, గొఁకొఁ గాదు
పోమి గడుఁ గష్టము నాకు సుదార
మానసా. (భా. ద్రో ౧ ౨౨౩)

క. జననాథ యిట్టు శోకం,బునఁ గుందినఁ
దనువు విడిచి పోద యనుటలు న,చ్చిన
వారలు పతుకె
భార ద్రో ౨ ౧౯౫.

ఉ. ఇచ్చితి నింద్రలోకపద మిందఱు పొందఁగఁ
బొందు క్రమ్మఱన్ (కాశీ ౬. ౨౩౬)

ద్వి. ఆదిత్యయోగీంద్రు నాజగత్పూజ్యుఁ బోదం
డు దర్శింప
నవనాథ ౪ ౧౬౬ పం. ౧౧ ౦.

వ. ... చోటు విడిచి యచ్చటికేనియుఁ
బోవఁ దలంచి (కాశీ. ౬. ౧౫౧.)

౨ ఏఁగిపోవు, తప్పించుకొనిపోవు, మరలి
పోవు, తిరిగిపోవు.

క. విను సైంధవుఁడు మహోగ్రుఁడు, దనిఁ బోక
పెనంగు నతని ద్రౌపదికై, పెనుపుఁ
బఱిచిరి కుంతీతనయులు
భార. ఉద్యో. ౪. ౨౨౨.

ఉ. హరిహయుఁ డాగ్రహోజ్జ్వలితుఁడై యనిఁ
గాలుండిరాధినాథులం, దిరుగుఁడు పోకుఁ
పోకుఁ డని తిట్టి ... (పారి. ౫. ౧౩.)

క. ... అతఁడు చెలంగ, బో లాఁతి నిర
వయశము .. (ఆము. ౪. ౨౩౯)

చ. పొరిఁగొనుఁ దండము గదఁగి పోవఁగ
నీక . భార. ద్రో. ౨. ౪౬

శా. ... వైరి బలసాంద్రుం డైనఁ బూజాదులం,
బోవం బోలుఁ జగో కిచేత నఁడే బో
కావరింపం దగున్. (ఆము. ౬ ౨౪౭)

౩. కడచు, గతించు, అతిక్రమించు

ఉ. ప్రొద్దు పోయెఁ గుచుండు నేనియున్,
రాఁడు (భాగ. ఆది ౩ ౧౧౧)

సీ. అకట మాతో వారు నదవుల దుమలఁ
బొంగితి రాకభంగిఁ బోయెఁ గాల,ము
భా. శాం ౧ ౪౭

నర్కుటవృత్తము. ...యే మెఱంగి చని
పోయినకేయి గాళం, గాలిన ముట్టి మువ్వ
రయుఁ గ్రొర్య మదగ్గి ను...
భాగ. స్త్రీ ౧ ౧౧౩.

ద్వి. పోయిన జగడంబు పోవని మ్మను వ
ద్వి. హరిశ్చ. పూ. ౪౭౩.

౪. పాయు,తొలఁగు, తప్పిపోవు,దాఁటిపోవు.

ఉ. నా విని సంజయుండు నరనాథున కిట్లను
నెట్టితప్పులుం, బోవఁగఁ ద్రోచి తాలిమియ
పూవదు గావున
భార. ఉద్యో. ౧ ౩౭౭

శా. ఏరాజ్యంబునరుండు నోరికిడి వో నీబోధ
మాలించు (ఆము ౭ ౪౧.)

క. పోయెం దపర్పనంబు పుణ్యోత్సవముల్.
కళా. ౪ ౫౭.

ఉ. నా,బుద్ధులు దప్పె నేమిటికిఁ బోయిన
నీళ్లకుఁ గట్ట వెట్ట
ఉ. హరి. ౫. ౧౫౭.

౫. చచ్చు, మరణించు.

ఉ. .. కురునాథు మనఃప్రియధర్మపత్ని నే,
నేకత మెట్టు లుండుదు మహీపతితోడన
పోదు . (భాగ. ఆది. ౫. ౧౪౪.)

క. దేవసముఁడుగాఁడె వాఁడు దివిజాలచేతం
బోవనిదైత్యులఁ జంపఁడె ...
భార. ఉద్యో. ౨. ౨౫౯.

౬. నశించు, ధ్వస్తమగు.

ఉ. ఏకళరంబున రూపుమాఁగఁగాఁ,జూచినఁ
బోవుఁ గాని పెంపొప్పునఁ బోదు ..
భార. కర్ణ. ౧. ౨౭౭.

మ. ఇది కల్పాంతము యివ్వుగోగ్రసలిం
ఫేశాగ్నిహాకారమై, పొంగెం జూచెనో యింత
తోన జగముల్ పోఁడపెనో ధాతయో, యిట్టి
దికృ (హరి. పూ. ౭ ౧౭౫.)

సీ. ఆధ్యాత్మవిఘ్నులచే నడిఁగినదురితంబు దాన
నెల్ల చేసినఁ బోనీక (వి పు. ౩ ౧౩౫)

౭ ఆఱిపోవు, ఇంకిపోవు

ఉ. మారుతాహతిం, జేసె చలించి దీపశిఖ
వెచ్చెరఁ బోవుడు
భాగ. ఆది ౫. ౨౨౮.

శా. శ్రమాంబుకణముల్ వోఁజెసెదం జూడు
మీ, నాకింపొక్కటి కేలబూని విచలన్నా
శీకవాతాహతిన్. (గంధ. ౫౧.)

౮ నష్టమగు, చెడు.

ఉ. విద్యయనుదివ్యధనం ఖిలార్థికోటికిం,
బూర్తిగనిచ్చినన్ బెరుఁగు బోదు యుగాం
తప్రవేళనైన (భర్తృ. నీతి. ౧౩.)

గీ. అదియుఁనుం గాక యైరావతాదు లబ్ధిఁ,
బొడముఁ బోయిన వెల్లను బూర్వసరణి.
దశా. ౨. ౮౭.

శా. కంటే వాఁడు భవత్తపశ్చరణదీక్షాపాటవం
బొక్కత్రూవింటం బో దని తానువచ్చి...
కవు. ౨. ౨౫.

౯. విరమించు, ఊరకుండు.

గీ. అంతఁ బోవక హేతుక యుక్తమహిత,యుక్త
పాటభాండాదిపదార్థములును, బ్రాహ్మణా
వలి కిచ్చె (భార. ఆశ్వ. ౧. ౧౦౭.)

చ. ఎఱుఁగక యింతఁ బోవు మఱి యీధన
వంబుల నెందు డాఁగినన్, వెఱచఱవంగఁ
దెచ్చి తెగఁద్రేయుక పోవె హిరణ్యుఁ
డంచు . (దశ. ౪. ౧౦౯.)

చ. తుడిచినఁ బోక మన్మథునిమర్దనతామహిమం
బొరిఁబొరిం, బదఁటిమెఱుంగుచెక్కులఁ
బర్వెడుఘర్మముఁగాంచి.
కళా. ౪ ౯౯.

౧౦. తీఱు, అడఁగు.

ఉ. ఆఁకలి వోవకున్నయది
భార. ఆది. ౭. ౭౪.

ఉ. సలిలంబు దప్పి వోఁ, ద్రాగినవారికి
నైష. ౨. ౯౧.

౧౧. తప్పు, మాను.

ఉ. తండ్రికి నోర్వక పోవు బిడ్డఁడే యుప్పుమిఁ
జేసినేనియును (నై భా. ౫. ౧౭౯.)

సీ. ఆమునీశ్వరుశాప మరయ సామాన్యమే యను
భవింపక పోదు వారునకైన.
జాహ్నవి. ౪. ౯౭.

౧౨. నడచు, ప్రవర్తించు.

ఉ. కావున మేలు సేయుఁడు జగజ్జనకోటికి రాజ
శాజ్ఞపైఁ, బోవుట
భార. శాం. ౨. ౨౭౦.

ఉ. . సత్కీర్తిపై మనఁగదన్న మహాత్ములు
పోవుత్రోవఁ బో,వన్న
భాగ. ౧౦. పూ. ౧౫౦.

౧౩. ఇది ధాతువుల తుమున్నంతముల కను
ప్రయుక్తమై యీ క్రింది యర్థములనిచ్చును.

(క) యత్నించు, అరంభించు.

క. ధనపతులబాలురు మదం,బున నిత్యముఁ
బాలుఁ ద్రావఁబోయిన నన్న,త్తనియెండు
వీఁడు... (భార. ఆది. ౫. ౨౧౭.)

సీ. పట్టు పాఱు మటంచుఁ బారావతంబును
పలిపై నే కేల విడువఁబోతి.
సారంగ. ౨. ౧౪౫.

చ. వరతమకోటరాహిఖణవర్గము దేసెలుసావి
తద్వనే,చరు లాగి లేఁచఁబోవుచు ...
కు. సం. ౭. ౩౦౧

ఉ. వగ్గలమైనమోహముఁ గడుమీకన యుత్తరఁగఁ
బోయి ముందటన్, బ్రొగ్గతిలంబడెన్ ...
హర. ౧. ౭౧.

(చ) సిద్ధమగు, ఉన్ముఖమగు.

క. ఇనుఁ డస్తమింపఁ బోయిన ..
భార. ఆది ౨. ౧౫౯.

సీ. . ఈనఁబోయినబఱ్ఱెయానికరణి.
వేణు. ౪. ౭౩.

౧౪. ఇది పెక్కు ధాతువుల క్త్వార్థముల కను
ప్రయుక్తమై యాక్రియలయొక్క పరి
పూర్తిని దెలుపును.

చ. రథద్విపాశ్వములు పాండవమధ్యము
తేరి వీథియుం, బెజవఱలై .దం గని భయం
పడి యుద్దాన వచ్చెనేని యా,త్తెఱఁగయి
పోవె యంచు నెడతెంపిగఁ గొండఱు
వాడుఁబాఱఁగన్
(భార. విరా. ౫. ౭౧.)

చ. .గ్వ్యజనంబులు వీని యూరుఁ బేరు
నెఱిఁగిపోదు రప్పు డొకరుండును గైకొన
కుండు నన్న ... భోజరా. ౫. ౩౫.

గీ. . తత్పాదలేపంబు గరఁగిపోయె.
మనుచ. ౨. ౧౩.

౧౫. వర్తించు, ఉండు.

గీ. చిఱుతవాఁడును వాఁడు సాటిఁ బోఁడు.
భార. ఉద్యో. ౨. ౧౮౬.

ఉ. ... దుర్వినీతిఁ, బుట్టినయిల్లు సైఁచి విడి
పోవఁగ వచ్చునె ...
భార. భీష్మ. ౧. ౭౫.

ఉ. . మచ్చర మొకప్పుడు మానకపోయి
తీవు పెంప్రోదవు (పారి. ౩. ౧౬.)

౧౬. చొచ్చు, ప్రవేశించు.

ఉ. అమ్మెయిన సొచ్చుచొప్పు తెలియక యిచ్చె
నంతియకాని యిమ్ములం, గ్రమ్మఱుభంగి
వాఁడు విన కానఁడు దీని నెఱుంగకున్కిఁ
జా,పమ్మునఁ బోయి మీరు పోరఁ బంచిన
మక్కువఁ జొచ్చి
భార. ద్రో. ౨. ౨౩౫.

ఉ. అది యొప్పునిలా గని మీకుఁ బోఁచినం,
జొం డటవైనఁ దక్కువెడబుద్ధిఁ బోయిన
నే నవశ్యముం, దండనసేయుదున్
పరమ ౨. ౬౪.

క. . . మేఖలకు హితము చెప్పుతలఁపునం,
బోకుము నీ వెన్నఁడు
కేయూర. ౩. ౨౬౪.

ఉ. బూటకపువ్విచారములఁ బోవఁగ నేమి
ఫలంబు భూవరా. (కవిరా ౧ ౧౮౭.)

౧౭. ప్రసరించు, వ్యాపించు

గీ. నాకవల్లభ నీమీఁద నాఁటుకొన్న, యాని
కోపాగ్ని దివిజసంపదలమీఁదఁ, గోయి
నంతియ చాలు నీపుణ్యమునను.
వి పు ౧. ౧౫౬.

మ. వలకేల్దాపలికిం గుచస్తబకవేవాలోలతం
బోవ డాఁ, పలికేల్ సిగ్గున మాఁపు
కళా. ౧. ౩.

౧౮. అగు, ఏర్పడు.

ద్వి. ప్రొద్దుకన్నరు బువ్వపోయినకన్న .
పండితా. మహిమ. ౨౬౩. పా

క. పోఁగుగఁ బోయితి వాఁకట, నా గెడిఁకి
కంచుఁ బలుక ... (పం. పంచ. ౪. ౫౫౩.)

౧౯. తీఱు, తొలఁగు, సిద్ధించు.

ఉ. ... శరీర మంతయున్, మచ్చట పోవ
దుర్వి .. భోజరా. ౬. ౯.

ఆ. గోఁగఁ బోవుపనికి గొడ్డలియును ...
కళా. ౪. ౨౦.

౨౦. (యుద్ధము, మొ.) జరుగు, సాగు.

గీ. నీవు భీష్మున కలికినఁ బోవ దేమ, గలుగ
నెంత పేల యతనిపైఁ గవియుము ..
భార. భీష్మ. ౩. ౩౩౫.

ఉ. లేవడిమీఁద శారిపలు లేవికతంబున సార
కుండినం, బోవమి నప్పనప్పులకుఁ బోరుట
వేఁగఁ దోఁచె నే మొగో
కుశ ౨. ౩౪౫.

గీ భుక్తిశేష, మనుభవించుమా నంత జీవ
నము బోక, గదఁగి (భా. ౩ ౯౭౦.)

౨౧ ఆఁకలి పోవు, తృప్తిపొందు.

మ. . విరిం బోక ద్రుమంబుఁ గైకొనఁ ..
ఆము. ౫. ౪౮.

౨౨. దొంగిలింపఁబడు, అపహృతమగు.

శా. భిక్షాపాత్రము పోయె నంచు మదిలో
వెగ్గిల్లఁగా నేటికిన్. (భీమ. ౪. ౧౦౦.)

క. అపరంజిగిన్నె పోయెఁగునఁ బోయె
నంమకే యువ్విరిన్ (విప్ర. ౫. ౧౪.)

౨౩. రమించు, సంభోగించు.

సీ. పకలుఁ గా దనుచు గోపాలుతోఁ బోయిన
గొల్లయిల్లాండ్ర కేగొడుకు వచ్చె.
అహల్యా ౩. ౩౪.

౨౪. చెల్లు, మాఱు.

సీ. తండ్రికి నిష్టపత్రములు దొంగిలిపోయి పోయె
నంతట నిచ్చి పొరయు విత్తము ...
పాండు. ౩. ౧౬.

౨౫. (గణిత) వ్యవకలితమగు, తీసివేయఁబడు.

(వ్యవ.) పదిలో ఎనిమిది పోఁగా రెండు మిగులును.

౨౭. ఇది కొన్నిపట్ల అర్థవిశేషము కలిగి కొన్ని పదములతోఁ గలిసి శబ్దపల్లవ మగును.

(చూ. నిద్దురపోవు, ఉబ్బరపోవు)

౨౮ వ్యయమగు, అయిపోవు.

గీ. కర్మఫలములు గుడిచినఁ గాని పోవు, వంటి
వానిఁ బ్రాయశ్చిత్త మపహరించు, నంమరు

భా. అను. ౫. ౧౧౭.

క వయునాద్యాగమువములు మే, లయినపదా
గ్థములఁ జేసి నజఁ దవివోఁగా, ఖయ
లావటించి చేసిన క్రియ నవ్యూరఃందగంధిక
వ్నకు మొప్పన్ (హేయూర ౪ ౧౩౩)

స. క్రి. ౧. పొందు.

ఉ. రాత్రి నిద్ర యేఁ, బోవఁగ వాదు
భార్యఁ గానిపోయినవాఁ డొకఁ డెవ్వఁడో
యతం, డేవిధమో యెఱుంగ

మార్క. ౫ ౧౩౪

చ సత్పురుషులు శాను దుర్దశలఁ
బోవుచునైనమఁ బ్రోతు రాశ్రితున్

కవిక. ౪ ౭౭

౨. రతిపొందుకూడు

ఉ పాయనిమందమంచి కుదపందరపం జను
డెంచు బోయునిక, బోయినఁ జీరచిక్కఁ
డట .. (వేం పంచ. ౧ ౫౮౭.)

క . ఏచేడియఁ బోయితి వన

వేం పంచ ౪. ౪౭౪.

౫. పోఁగొట్టు, పోఁమునుము, పోఁదేర్చు, పోఁగోలు, పోఁబుచ్చు, పోఁ,వెట్టు, పోక, పోకడ, పోకడపెట్టు, పోకలాఁడి, పోకలాఁడు, పోకాడు, పోకారుచు, పోకిళ్లమారి, పోకిళ్లు, పోకు¹, పోనడుచు, పోనాట, పోవాడు, పోనిచ్చు, పోనిడు, పోనొత్తు, పోనోము, పోపడు, పోబడి, పోయివచ్చు, పోరాని, పోరానిచుట్టము, పోరామి, పోవచ్చు, పోవవాడు, పోవనిచ్చు, పోవిడుచు, పోవుడెంచు, పోవైచు.

పోవుడెంచు. అ. క్రి. (పోవు + ఎంచు-స్వార్థమున) పోవు, గతించు.

ఉ . మునిశాపదినంబులు వోవుడెంచె నం,భో
రుహమిత్రుఁ డస్తగిరిఁ బొందెదు నంచు ..

భార. ఆది. ౨ ౧౯౭.

పోవైచు . క్రి. (పోన్ + వైచు.) పడవేయుఁ పాఱవైచు

క. . గంగలోన బోవైచె నజా.

శివసా. ౩౦౩.

పోషకుఁడు. సం. విణ. (పి. శా. అ.) పోషించువాఁడు

పోషణము సం వి అ. న పోషించుట.

పోషము. సం. వి. అ. పుం ౧ పెంచుట, పోషణము. ౨ పెరుఁగుట ౩ పెంపు, వృద్ధి, సమృద్ధి.

పోషయిత్నువు. సం విణ. (ఉ.) పోషకుఁడు. వి ఉ. పుం కోయిల

పోషించు సం స క్రి పెంచు.

సీ చిగురు లన్నియు హరించితి రింత వివా
శశ్రీలచ్చెనెవఁ బోషింపుఁ డనుచు.

ఉ రా. ౭. ౭౩.

పోషిత సం విణ. (ఋ. త్రి ఋ) పోషించువాఁడు.

పోషితము. సం. విణ. (అ. ఆ. అ.) పోషింపఁ బడినది.

పోష్టృ సం విణ. (ఋ. త్రి. ఋ.) పోషకుఁడు వి. ఋ. పుం. కరంజభేదము, ఒక విధమగు కానుగు. శ.

పోష్యపుత్రుఁడు. సం. వి. అ. పుం. దత్త పుత్రుఁడు.

ఇట్లే : పోష్యసుతుఁడు.

పోష్యము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. పోషింపఁదగినది. ౨. వశ్యపోష్యము, తప్పక పోషింపవలయునది ౩ పుష్టినొందునది, మేను గలది, వర్ధిల్లునది ౪. పుష్టినొందించునది, వృద్ధి కలిగించునది, పెంపుగావించునది ౫ విస్తరించినది, తఱచైనది

పోష్యవర్గము. సం వి. పుం పోషింపఁదగువారు. (బంధుజనాది)

పోసనము. వి (సం పోషణం, ప్రా పోసణం.) ౧ క్షీరము, పాలు.

మ. జవసత్త్వంబులు మేలి సాము గలదే సత్రాణమే మేను భూప్రవరుం గోసన మి మ్మనంగవలెనే .

నాగ ౧౦ పూ ౧౩౩౧

సీ. పోసనాన్ పాలు నాఁ బొల్పు బహుత

గీ. క్షీర మగు (ఆం భా. ౨ ౨౫౮.)

ద్వి పోసనంబులు ద్రావు పాసఁగఁ గూలికిని,
వాని కెల్లనయొబ్బొగాని కేఁడొకఁడు

ద్వి సానంద ౧౫౯. (బ్రౌ)

౨ పైపూఁత, పై మెఱుఁగు

గీ. ఖాసపోసనములు విశంబములు భ్రమలు, లేనివచ్చిన లివి వారకాంతలఁ దర్శన వచ్చుఁ గీడు (పాండు ౩. ౪౩)

౩. కాంతి, ప్రకాశము

వ. కెంపుపోసనంబు లగుదాసనంబులు గ. '

యయా. ౪ ౧౩.

పోసరము = పోతరము. వి. మదము, గర్వము.

క. నీనక్కఱమునఁ జరించిన, జోసము పోసనము కోఁడె తోఁచక కలిగెం, బోసరిము పోరె క్రొవ్వో (కేం. పంచ. ౧. ౪౧౩.)

జ · పోసరించు

పోసరించు. అ. క్రి. (√పోసరము) మదించు, క్రొవ్వు, బలియు, పుష్టమగు

వ కాల్గట్టి విడువ మొత్తనిగతిక కేసి పోసరించి పెదవుకోదమత్తుటువగుంపు.

అము. ౪. ౩౫.

వ. ...తెరువరులు తాల వంతానిలంబుల బలుపు కాలిపి మున్ను పరిక్షీణంబు లగుప్రాణపవనంబులం పోసరింపం జేసిరి

పాండు. ౪. ౧౬.

ద్వి ఆసీన యై చరణాబ్జముల్ సాఁచి, పోస
రించినకుచంబులు ఘుమ గు ఘ

అ. మ. క. ౧ ౧౭ పా ౧౨ పం.

పోసత్తెక్క. వి. మత్స్యవిశేషము, ఒకవిధమైన చేఁ (శ. ర)

పోసూడు. వి పాపోసు, ఉస్చె (శ ర)

పోహణ. వి ౧ వ్యవహారసంబంధము, కార్యస్థితి.

క. మనపురికావలివారిని, దండుగఁ బిలిపించి పడుగఁ దగు వారలు పోహణ యిటువలె వచ్చిన దని, వినిపింతురు నడచుగతులు పృథ్వీనాథా.

భరద్వాజచరిత్రము ౪ ౬౭. (బ్రౌ.)

౨. సందర్భము, కూర్పు.

క. దేహము లెస్సగ గంటిన,పోహణతత్త్వంబు లన్ని పొందుగఁ గలియున్. దేహము బద లికఁ బడినను, పోహణతత్త్వములు వచ్చి పొందవు వేమా

వేమ ౮ ౧౬౧. (బ్రౌ. పా.)

౩. కేర్పు, కౌశలము (బ్రౌ)

క. పాలఁకులఁ గూడవో రకులపోహణ
మాడ[illegible] (రాఘవా. ౩. ౧౧౪.)
(ప్రా. పా. 'పోఁడిమి మాడమొ' ముద్రి. పా.)

౪. వర్ణనము, పొగడ.

ఉ. నీమహాత్త్వమున్, బాహుబలంబు శౌర్య
మును భానుకులంబునఁ బుట్టుకీర్తియు—,
బోహణ చేసి రామకథ పూర్వులు చెప్పిన
వింటి (ప్రసన్నరాఘవశతకము.) (ప్రా)

ఊ: పోహణించు

పోహణించు. స. క్రి. (√పోహణ) ౧. కూర్చు, గుంఫించు

క. [illegible] పోహణించిన, హారము
ప్రబోధ ౧. ౭౭.

సీ. పొసఁగ ముత్తెపుసరుల్ పోహణించినవేలఁ
దమలోనఁ దో[illegible] కబ్బములు కూర్చి
[illegible] ౧. ౧౭౧

౨. పొగడు, నుతించు

ద్వి. వసుధ [illegible] నాకేఁడఁ,
బొసఁగ [illegible] పోహణింప
కుఁడు. (ద్వి. [illegible])

పోహిత్థము. సం. వి. [illegible] పుం. [illegible], పెద్దవోడ

పౌ

పౌండరీకము. సం. వి. అ. పుం. ౧. క్రిష్ట భేదము. ౨. యజ్ఞభేదము, ప్రపౌండరీకము

పౌండర్యము. సం. వి. అ. న. పుండరీక మను గంధద్రవ్యవిశేషము (ఇది కంటితెవులును పోఁగొట్టును.

పౌండ్రకము. సం. వి. అ. పుం. ౧. ఒక దినుసు చెఱకు. ౨. ఒక సంకీర్ణజాతి (చక్ర[illegible] వాఁడు.)

పౌండ్రము సం. వి. అ. పుం. ౧. ఒక దేశము. ౨. ఒకదినుసు చెఱకు. ౩. బొట్టు, తిలకము. ౪. భీముని శంఖము

పౌండ్రికము సం. వి. అ. పుం. ఒక దినుసు చెఱకు

పౌండ్రుఁడు. సం. వి. అ. పుం. క్రియాలోప ముచే వృషలత్వము నొందిన క్షత్రియభేదము

పౌంశ్చలేయుఁడు సం. వి. అ. పుం. పుంశ్చలి కొడుకు, [illegible]

పౌంశ్చల్యము సం. వి. అ. [illegible] తనము. [illegible]

పౌంస్నము [illegible] (అ. ఈ. అ.) ౧. పురు [illegible] ౩. పురుష [illegible] ౧. పుం [illegible] ౨. పుంసవనము (కే. [illegible])

పౌంస్యము [illegible] బలము ౨. యుద్ధము (కే. [illegible])

పౌఁజే = [illegible] (పుం [illegible] పౌజు. [illegible]) ౧. పంక్తి, వరుస, సమూహము.

గీ. పగిలు [illegible] పట్టించుకొను దివ్వెపౌఁజు [illegible] (వరాహ. ౫. ౭౯.)

సీ. [illegible] ముత్యాలుమాటలు గంధ్రగొడ్డంటఁ [illegible]
అచ్చ రా. బాల. ౭౦౧.

ద్వి. పచ్చమిన్న [illegible] పెద్దక్క, [illegible] ముస్తాఁకొవద్దకై యొప్పె
సం. రా. అర. ౧౫౩ పా. ౧౪. పం

౨. సేన, దండు.

సీ. [illegible]రువాపుజాజిపక్కాలలోఁ [illegible] తెల రేఁగు చిలుకగుజ్జుపుఁబొంజులికలతోడ.
విక్రి. ౫. ౧౪.

జ. పొంజుతీరుచు, పొంజువెట్టు, పొంజులకమ్మ, పొంజులుకోఁ, పొంజులుసేయు.

పొంజి(లు)తీరుచు(ర్చు) = పవుంజులుతీర్చు. స. క్రి. (√పొంజులు [illegible] - పొంజుతీర్చు.) [illegible]

[illegible] నాసికఁ [illegible] గాత్రవ, [illegible] [illegible] పొంజు [illegible] [illegible]
[illegible] ౧౯౩

[illegible] మాధి, [illegible] [illegible] [illegible] ముఖము, పొంజు [illegible]
[illegible] ౨౭౪

చ [illegible] [illegible] పొంజులుతీర్చి [illegible] (సమ [illegible] ౫౦)

పొంజులకమ్మ. [illegible] (పొంజులకమ్మ్) [illegible] కమ్మ, [illegible] ప్రక్క [illegible] పను

గీ తమ్మి [illegible]పులపొంజులకమ్మ [illegible]
[illegible]

ద్వి పొంజులకమ్మలు [illegible] రాజిల్ల [illegible] నెట్టి
ద్వి [illegible] సా. ౧౩ పా ౧౯ [illegible]

పొంజులుతీరు = పవుంజులు [illegible] (√పొంజు [illegible] పొం [illegible]) [illegible] నేర్పడు, బారులుకట్టు

గీ. మంది గుఱ్ఱాలు నేనుఁగులు మావుతులుం దొర లెన్నఁ బెక్కు లై, క్రిందగఁ గూర్మితో నెదురుగాఁ జని పొంజులుదీర యుయ్యా. ౪. ౧౫౫ (శ. ర పా. పొంజులు దీర్పఁజూచు మ్రొ. పా)

పొంజులుసేయు = పవుంజులుసేయు. స. క్రి. (పొంజులు + చేయు) పొంజులుతీర్చు, పంక్తులుగా నేర్పాటుచు

గీ పాలెముచుట్టుఁ గాచుటకుఁ బార్థునిఁ బొంజులుసేయఁ బంచి
వై. భా. ౩ ఆశ్వా.

పొంజువెట్టు. [illegible] క్రి (పొంజు + పెట్టు.) సేనను [illegible]దపించు

గీ. [illegible] క్రి, కానను మోచి మంద [illegible], బొఁ నెట్టిరి తన్మూల బలమునకు [illegible] (మనుచ. ౫. ౮౮)

పౌగండము సం. వి. (అ.) పౌగం[illegible] [illegible] సంబంధి, బాలసంబంధి
వి ([illegible] మొదలుకొని పదేండ్ల [illegible]గల) వయస్సు

పౌగండుఁడు. సం వి అ పుం. బాలుఁడు

పౌ[illegible]వము [illegible] వి [illegible] ౧. [illegible]ము, [illegible] [illegible] [illegible] మానము ([illegible])

పౌ[illegible]ము [illegible] [illegible] పాత్రవస్తు[illegible]

పౌ[illegible]కము [illegible] వి [illegible] న [illegible] కగలతేజ.

పౌత్రి [illegible] వి ఈ స్త్రీ కొడుకుకూఁతురు, [illegible]మరాలు

పౌత్రికేయుఁడు [illegible] (పుత్రికా[illegible]) [illegible] లకు [illegible] [illegible] కూఁతు కొడుకు

పౌత్రుఁడు. సం. వి. అ. పుం. కొడుకుకొడుకు, మనుమఁడు.

పౌనఃపునికము సం [illegible] ([illegible]) పునః పునర్భవము, మరిలమరలఁ గలుగునది.

పౌనఃపున్యము. సం. వి. అ. న. ౧. (మరల మరల) చెప్పుట, కలుగుట మొ. ౨. మఱియొకమాటు, పునర్వారము.

పౌనరుక్త్యము. సం. వి. అ. న. మరలఁ జెప్పుట, పునర్వారోక్తి, చెప్పినదానినే నిరర్థకముగా మరలఁ జెప్పుట.

ఇష్లీ: పౌనరుక్త్య[illegible]

పౌనర్భవ. సం. వి. ఆ. స్త్రీ. పునర్భువుకూఁతురు, మాఱుమనువుచేసికొన్నదాని కూఁతురు.

పౌనర్భవము. సం. [illegible] (అ. ఈ. [illegible]) ౧. పునర్భువునకు సంబంధించినది. ౨. పునరుక్తము.

పౌనర్భవుఁడు. సం. వి. అ. పుం. ౧. పునర్భువ (మాఱుమనువుదాని) కొడుకు. ౨. పునర్భువ రెండవమగఁడు.

పౌపికము. సం. విణ. (అ. ఈ. అ.) రొట్టెలు కాల్చువాఁడు (వై. ని.)

పౌరందరము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. పురందరునివలనఁ బ్రవ[illegible] ౨. పురందరుఁడు దేవతగాఁ గలది (హవిస్సు మొ.) వి. అ. న. జ్యేష్ఠానక్షత్రము.

పౌరకము. సం. వి. అ. న. ౧. ఇంటివెలుపలి తోఁట. ౨. పురమునకు వెలుపలితోఁట.

పౌరము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. పుర[illegible] ౨. పురమందుఁ బుట్టినది. ౩. పూర్వము [illegible] ౪. పూర్వదిగ్భాగ[illegible] [illegible] వి. అ. పుం. గ్రహస్థితిభేదము (తక్కిన గ్రహములకంటెఁ బ్రతికూలస్థితియందున్న గ్రహము) ౬. రోహిషము, కామంచిగడ్డి.

పౌరస్త్యము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. పురోభవము, ముందు కలిగినది. ౨. ప్రథమము, మొదటిది. ౩. తూర్పుదిక్కుది.

పౌరాణికుఁడు. సం. వి. అ. పుం. పురాణార్థములు తెలిసినవాఁడు; పురాణము చదువువాఁడు.

పౌరి. సం. వి. ఈ. స్త్రీ. రాజనగరిమందలి భృత్యులభామ.

పౌరికుఁడు. సం. వి. అ. పుం. ౧. పౌరుఁడు. ౨. పురపాలకుఁడు.

పౌరుఁడు. సం. వి. అ. పుం. ౧. పురవాసి, నాగరకుఁడు. (వ్యతి. జానపదుఁడు.) ౨. [illegible] ౩. బలరాముఁడు. (వై. ని.)

పౌరుషము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. పురుషసంబంధి. ౨. పురుషప్రమాణకము. -వి. అ. పుం. [illegible] పురుషుఁడు [illegible]దగినంత బరువు. -న. ౧. పుంస్త్వము, మగతనము. ౨. పురుషప్రయత్నము ౩. ఉద్యో. వ్యాపారము ౪. పరాక్రమము, మగటిమి, శక్తి, బలిమి ౫. శుక్రము, రేతస్సు ౬. మగగుఱి, పురుషచిహ్నము. ౭. పురుషుని చేయెత్తుపొడుగు ౮. ఘటీయంత్రము. ([illegible])

పౌరుషేయము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. పురుషునిచేఁ జేయఁబడినది ౨. పురుషునివలనఁ గలిగినది, పురుషునికి సంబంధించినది. ౩. పురుషత్వ[illegible], పుంస్త్వము[illegible] ౪. ఆధ్యాత్మికము. -వి. అ. పుం. ౧. పురుషవధము. ౨. జనసమూహము ౩. పురుషవికారము. ౪. పురుషునిపని, పురుషుఁడు చేసినపని.

పౌరేంద్రము. సం. వి. అ. పుం. చాతకపక్షి. (వై. ని.)

పౌరోగవుఁడు. సం. వి. అ. పుం. పాకశాలాధ్యక్షుఁడు, (రాజుయొక్క) వంటయింటి యధికారి.

పౌరోధసము. సం. వి. అ. న. పురోధసుని వృత్తి.

పౌరోభాగ్యము. సం. వి. అ. న. ౧. పురోభాగ భావము, తప్పులుమాత్రమె త్తిచెప్పుట ౨. ఈర్ష్య, అసూయ. ౩. దుండగము, దుడుకు. ౪. పిలువనిపేరంటముగాఁ జొచ్చుట. ౫. అధికప్రసంగము.

పౌరోహితము. సం. విణ. (అ. ఈ. అ.) పురోహితునికి ధర్మ్యమైనది. - వి. అ. న. ౧. పురోహితవ్యాపారము. ౨. అథర్వణవేదము. (శే. ని.)

పౌరోహిత్యము. సం. వి. అ. న. పురోహితుఁడు చేయుపని.

పౌర్ణమాసము. సం. విణ. (అ. ఈ. అ.) పూర్ణిమాసంబంధ, పున్నమకు సంబంధించినది. - వి. అ. పుం. పున్నమనాఁడు చేయవలసిన యాగము. (ఇది అగ్నిహోత్రముచేయువారు చేయుపని)

పౌర్ణమాసి. సం. వి. ఈ. స్త్రీ. పూర్ణిమ, పున్నమ.

పౌర్ణమాస్యము. సం. విణ. (అ. ఆ. అ.) పున్నమనాఁడు కలగునది (సూ. గాది.) వి. అ. న. పున్నమనాఁడు చేయుయాగము.

పౌర్ణమి. సం. వి. ఈ. స్త్రీ. పున్నమ (వాచ.)

పౌర్తికము. సం. విణ. (అ. ఈ. అ.) పూర్తమునకు సంబంధించినది, పూర్తమునకు (చెఱువులు త్రవ్వించుట మొ.) సాధనమైనది. (కర్మము.)

పౌర్వదే(దై)హికము. సం. విణ. (అ. ఈ. అ.) పూర్వదేహసంబంధి, పూర్వజన్మమునఁ జేయఁబడినది.

పౌర్వపదికము. సం. విణ. (అ. ఈ. అ.) - సమాసము - పూర్వపదమునకు సంబంధించినది, పూర్వపదగ్రాహకము.

పౌర్వము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. పూర్వకాలసంబంధి. ౨. పూర్వదిక్సంబంధి, తూర్పుది.

పౌర్వాపర్యము. సం. వి. అ. న. ౧. పూర్వాపరత్వము, ఒకటికొకటి ముందటిది వెనుకటిదిగా నుండుట ౨. అనుక్రమము, సోది.

పౌర్వాహ్ణికము. సం. విణ. (అ. ఈ. అ.) పూర్వాహ్ణభవము.

పౌలస్తి. సం. వి. ఈ. స్త్రీ. పులస్త్యబ్రహ్మ కూఁతురు, శూర్పణఖ.

పౌలస్త్యము. సం. వి. అ. న. యుద్ధము. (శే. ని.)

పౌలస్త్యుఁడు. సం. వి. అ. పుం. - పులస్త్యుని యపత్యము - ౧. రావణుఁడు ౨. కుంభకర్ణుఁడు. ౩. విభీషణుఁడు. ౪. కుబేరుఁడు. ౫. చంద్రుఁడు. (విల్యమ్సు)

పౌలి. సం. వి. ఇ. పుం. ఇంచుక వేఁచి యించుమించుగాఁ బక్వావస్థకుఁ దెచ్చినది, గుగ్గిళ్లు, అభ్యూషము.

పౌలు = పవులు., ౘగులు. క్రి. (శ. ర.)

పౌలోమి. సం. వి. ఈ. స్త్రీ. (పులోముని కూఁతురు) శచీదేవి.

పౌషము. సం. వి. అ. పుం. పుష్యనక్షత్రముతోఁ గూడిన పున్నమగలనెల, పుష్యమాసము. న. ౧. ఉత్సవము. ౨. యుద్ధము.

పౌషి. సం. వి. ఈ. స్త్రీ. పుష్యమాసమున వచ్చు పున్నమ.

పౌష్కరము. సం. విణ. (అ. ఈ. అ.) పుష్కర సంబంధి.

౭. అ. పుం. (విష్ణువు పద్మముగా నవతరించిన) పాద్మకల్పము. ౮. న. పుష్కరమూలము, మెట్టతామరదుంప.

పౌష్కలము. సం. వి. ౧. పుం. ధాన్యభేదము. ౨. న. సామభేదము (విశ్వము)

పౌష్టికము. సం. విణ. (అ. ఈ.) పుష్టిసాధనమైనది. ౧. పెంపుగలిగించునది, స్నిగ్ధమైనది. ౨. దేహమును పోషించునది, [illegible] కలిగించునది [illegible] కాచునది, బలము సేయునది. ౩. అ. న. చౌలకర్మసమయమందు గట్టుకొను వస్త్రము.

పౌష్ణము. సం. వి. న. రేవతీనక్షత్రము. వి. (ఈ. ఆ.) పూషదేవతాకమగునది (చరువు మొ.)

పౌష్పకము. సం. వి. న. పుష్పాంజనము.

పౌష్పి. సం. వి. ఈ. [illegible] పాటలీపుత్రనగరము. ౨. (పు. ఎభిపమగు) మద్యవిశేష

పౌష్యకము. సం. వి. న. గోమేదకము (వై. ని.)

ప్యా

ప్యానము. సం. విణ. (అ. ఆ. అ.) పీనము, బలిసినది. ([illegible] చూ. స్ఫాగము)

ప్యాయనము. సం. [illegible] (అ. ఆ.) పుష్టికరము, బలకరము. ౨. పటుత్వము కలిగించునది, [illegible] పెంపు.

ప్ర

ప్ర. సం. అవ్య. ప్రకృష్టార్థకము, మిక్కిలి. (దీనికి వ్యస్తప్రయోగము లేదు.)

ఉదా: ప్రమత్తము, ప్రచ్ఛాయము, ప్రసిద్ధము మొ॥

ఇది కొన్నిచోట్ల క్రియావాచకపదములకు ఉపపదమై, అర్థములేకయు ప్రయోగింపఁబడును.

ఉదా: ప్రయాణము, ప్రార్థన, ప్రశమనము, ప్రశాంతుఁడు.

ప్రంగ = పంగ, ప్రగ్గ. వి. (ఎడముగాఁ జాఁగిన.) వృక్షాదుల శాఖ, పలవ.

సీ. వైపాలె [illegible] ప్రంగలు భూతలు
[illegible] గము మనోహరాంత్రులను
కొం [illegible] నిర్వృతించు

భాగ. ౧౦ పూ. ౬౧

క. నా [illegible] టిగ ప్రంగ,
[illegible] మూలలబడిన, [illegible] లేవు
లిపి [illegible] దలిద [illegible] (మనుచ ౪ ౬౧)

ప్రంకు. [illegible] శేషము

ద్వి. పాలు [illegible] ప్రంగుడున్న, ప్రక
[illegible]

పండితా. మహిమ ౨౨౩

ప్రకంపనము. సం. విణ. (అ. ఆ. అ.) వణఁకించునది, మిక్కిలి చలింపఁజేయునది, అల్లలార్చునది. ౨. పుం. మహావాతము, బోరుగాలి. ౩. న. కంపము, మిక్కిలి వడఁకుట. చూ. [illegible]

ప్రకంపము. సం. వి. అ. పుం. ఎక్కుడు వడఁకు, ప్రచలనము.

ప్రకంపి. సం. విణ. ( ) అల్లాడునది, వడఁకునది.

ప్రకటనము. సం. వి. [illegible] ప్రకటించుట, ప్రకాశపఱచుట, వెల్లడిసేయుట.

ప్రకటము. సం. విణ. (అ. ఆ. అ.) స్పష్టము, తేటతెల్లము. ౨. ప్రసిద్ధము, వెల్లడియైనది. ౩. కానఁబడునది, ప్రత్యక్షము.

ప్రకటించు. స. క్రి. ప్రకాశింపఁజేయు, వెల్లడిసేయు.

ఉ. ... నేఁటిరణములోన నిట్లు ప్రకటించె భవద్భుజవీర్యకార్యముల్.

భార. కర్ణ. ౩. ౩౫.

చ. పురుషవిశేషవిస్ఫురణఁ బూజ్యుఁడు రాజులలోన నీయుధిష్ఠిరుఁ డని నీగుణాలిఁ బ్రకటించి మనంబులలోన

భార. సభా. ౨. ౧౭.

ప్రకటితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ప్రకాశితము, ప్రకటింపఁబడినది, తేటతెల్లముసేయఁబడినది, వెల్లడిసేయఁబడినది. ౨. కనుపట్టినది, గోచరించునది.

ప్రకటిల్లు. సం. అ. క్రి. ప్రకాశితమగు.

సీ. పదపల్లవంబునఁ బ్రకటిల్లుచునుండ లేఁజిగురొత్తి గాత్రి వెల్వాడిచి పాఱ (కాశీ. ౫. ౧౧౭.)

ప్రకటీకరించు. సం. స. క్రి. ప్రకటముచేయు.

వ. ... హృదయంబు ప్రకటీకరించి యఖిలభూత కరుణారసైకభావంబున

కళా. ౭. ౬౯.

ప్రకథనము. సం. వి. అ. న. చక్కఁగా చెప్పుట, వెల్లడించుట.

ప్రకరణము. సం. వి. అ. న. ౧. శాస్త్రసిద్ధాంతము ప్రతిపాదించు గ్రంథము. ౨. ఏకార్థప్రతిపాదకమగు గ్రంథాంశము, ఏకవిషయబోధకమగు గ్రంథభాగము. ౩. ప్రస్తావము, అవసరము. ౪. దృశ్యకావ్యభేదము. (ఇందు ఇతివృత్తము లౌకికమును కవికల్పితమును, శృంగారము అంగి, నాయకుఁడు విప్రామాత్యవణిజులలో నొకఁడు, ధీరశాంతుఁడు.) ౫. (మీమాంస) అంగవాక్యసాపేక్షమగు ప్రధానవాక్యము.

ప్రకరణి. సం. వి. ఈ. స్త్రీ. ఉపరూపకభేదము. (ఇందు నాయకుఁడు సార్థవాహాదిః నాయిక నాయకసమానవంశజాత.)

ప్రకరము. సం. వి. అ. పుం. ౧. సమూహము. ౨. చెదరిన పుష్పాలోనగునవి, చల్లఁబడినపుష్పాదు. ౩. అతిక్షేపము, ఆచలవిరిక్తమైనట్టి ౪. అగరు చందనము.

ప్రకరి. సం. వి. ఈ. స్త్రీ. నాటకాదులయందు కొంతకథాభాగమునందుమాత్రమే ప్రసంగవశమునవుండు గ్రంథభాగము.

ప్రకర్షకుఁడు. సం. వి. అ. పుం. మన్మథుఁడు. ([illegible])

ప్రకర్షణము. సం. వి. అ. న. ౧. ఉత్కర్షము. ౨. ఆకర్షణము. ౩. చక్కఁగా దున్నుట.

ప్రకర్షము. సం. వి. అ. పుం. ౧. ఉత్కర్షము, అతిశయము. ౨. బలిమి, శక్తి. ౩. మిక్కిలి కర్షణము, చక్కఁగా దున్నుట. ౪. విశేషత్వము.

ప్రకర్షి. సం. విణ. (న. ణీ. న.) అతిశయించునది, ఉత్కృష్టము.

ప్రకర్షించు. సం. స. క్రి. గొప్పవానినిగాఁ దలఁచు.

దండకము. లలాటాక్షు దర్శింపుమీ శేషభోగిన్ ప్రకర్షింపుమీ గాను భావింపుమీ

భోగినీదండకము.

ప్రకర్షితము. సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి లాగఁబడినది.

ప్రకల. సం. వి. ఆ. స్త్రీ. అతిస్వల్పభాగము.

ప్రకల్పన. సం. వి. ఆ. స్త్రీ. ఏర్పాటు, వ్యవస్థ.

ప్రకల్పించు. సం. స. క్రి. కలిగించు.

గీ. తొలఁగి ... కుటీగోరంబులో గాలి కుంభకమున, బలిమి నిలిపిన .. యది ప్రకల్పించఁ
సుస్థాదుశైశరుజల. (కాశీ. ౫. ౧౩౫.)

ప్రకల్పితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. చేయఁబడినది; కన్నఁబడినది. ౨. ఏర్పఱుపఁబడినది. ౩. రచింపఁబడినది.

ప్రకాండము. సం. వి. అ. పుం, న. ౧. చెట్టుయొక్క వేళ్లు మొదలుకొని కొమ్మలవఱకుఁగల భాగము, చెట్టుబోదె ౨. విటపము -విణ. శ్రేష్ఠము (ఇది ఉద్ఘశబ్దము వంటిది. చూ. ఉద్ఘము.)

ప్రకాండరము. సం. వి. అం. పుం. వృక్షము.

ప్రకామము. సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి కామముగలది, ప్రకృష్టకామము ౨. యథేష్టము -వి. అ. పుం. తృప్తి, తుష్టి

ప్రకారము. సం. వి. అ. పుం. ౧. సాదృశ్యము, పోలిక. ౨. (తర్క) విశేషణము, విశిష్టజ్ఞానమునందు విశేషణముగాఁదోఁచు పదార్థము. ౩. భేదము.

ప్రకాలనము. సం. విణ. (అ. ఆ. అ.) హింసించునది.-వి. అ. పుం. సర్పభేదము -వి. అ. న. మారణము, చంపుట

ప్రకాశకము. సం. విణ. (అ. కా. అ.) ౧. వెలిఁగించునది, వెలుఁగునిచ్చునది, వివరించునది, విశదీకరించునది ౨. ప్రకాశించునది, వెలుఁగునది.

ప్రకాశకజ్ఞాత. సం. వి. ఋ. పుం.-వెలుఁగును నిచ్చువానిని ముందుగాఁ దెలిసికొనునది - కోడి, కుక్కుటము.

ప్రకాశనము. సం. విణ. (అ. ఆ. అ.) ప్రకాశింపఁజేయునది, వెలయించునది, వెల్లడించునది. -వి. అ. న. ౧. ప్రకాశింపఁజేయుట, వెలయించుట. ౨. చూపుట, ప్రదర్శనము. ౩. వెలిఁగించుట. ౪. ప్రకటించుట, చాటుట.

ప్రకాశనారి. సం. వి. ఈ. స్త్రీ. వేశ్య.

శ్లో. ప్రకాశనారీధృత ఏవ యస్మాత్, తస్మా
త్త్వయం ధారయ సుప్రకాశత్.
మృచ్ఛ. ౩. ౯.

ప్రకాశము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. వెలుఁగునది, మెఱయునది. ౨. స్ఫుటము, తేటతెల్లమైనది. ౩. ప్రసిద్ధము. ౪. వికసించినది. ౫. తుల్యము. (శే. ని.)-వి. అ. పుం. ౧. వెలుఁగు, కాంతి ౨. వికాసము, వికసించుట. ౩. ఎండ, ఆతపము. ౪ ప్రసిద్ధి. ౫. గ్రంథభాగము. (అధ్యాయాది) ౬. గుఱ్ఱపుదేహముయొక్క పైఁదిభాగమందలి నిగ్గు ౭. ప్రహాసము, పెద్దనవ్వు. (మే. ని.)

ప్రకాశి. సం. విణ. (న్. నీ. న్) ప్రకాశించునది.

ప్రకాశించే. సం. స. క్రి. ప్రకాశింపఁజేయు.

ఉ. కాంత నిజంబె యొరికినిఁ గాకిఁ బోయిన
సుద్దులే ప్రకాశింతురు గాని యానడుమఁ
జేసినదోసము లెంచరెకదా.
సారంగ. ౩. ౫౬.

అ. క్రి. ౧. వెల్లడియగు.

క. అని తలఁచి తనదుతలఁ పెవ్వనికిఁ బ్రకాశింపకుండ (భోజరా. ౧. ౯౨.)

౨. కనఁబడు.

గీ. వెలుఁగుచుండెడి దీపంబు నేలవస్తువులఁ
బ్రకాశింపఁజేయునట్లు .
భార. శాం. ౪. ౧౩౭.

౩. ఒప్పు.

భుజంగప్రయాతము. . విశాలేక్షణంబుల్ ప్రకా
శింప విద్యుత్ప్రభాదేవి చూచున్
వరాహ. ౩. ౧౧.

౪. వెలుఁగు, మెఱయు.

ప్రకాశితము. సం. విణ. (అ. ఆ అ.) ౧ వెల్లడియైనది ౨ (గ్రంథము) ప్రకటితము. ౩. మెఱసినది, వెలిఁగినది. ౪ దృష్టిగోచరమైనది.

—వి. అ. న. ౧. వెలుఁగు. ౨ స్పష్టత.

ప్రకాశ్యము. సం. వి. (అ. ఆ. అ) ప్రకాశింపఁదగినది —వి. అ. న. వెలుఁగు

ప్రకిరణము. సం. విణ. (అ. ఆ. అ.) చెదరినది.

ప్రకీరము. సం. వి. అ. పుం. నెమలియడుగు చెట్టు †. మా పూతికర(౦)జము. †.

ప్రకీర్ణకము. సం వి అ. న. ౧ వింజామరము. ౨. విరివి.—పుం. గుఱ్ఱము

ప్రకీర్తన. సం. వి ఆ. స్త్రీ ౧ కీర్తించుట. ౨ పేర్కొనుట. ౩. ప్రకటించుట.

ప్రకీర్తనము. సం. వి. అ. న. ప్రకీర్తన

ప్రకీర్తి. సం. వి ఇ. స్త్రీ. గొప్పకీర్తి

ప్రకీర్తితము. సం. విణ (అ ఆ అ) ౧ కొనియాడఁబడినది. ౨. పేర్కొనఁబడినది ౩. వివరింపఁబడినది ౪ ప్రకటితము, బయల్పడినది

ప్రకీర్యము. సం. విణ (అ. ఆ అ.) చెల్లఁదగినది. —వి అ. పుం. ప్రకీరము.

ప్రకుట్యము. సం. వి. అ. పుం. అడవిమల్లె. †.

ప్రకృతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. చక్కగాఁ జేయఁబడినది. ౨. (గ్రంథప్రస్తావము వలనఁ బొందఁబడినది. ౩. మొదలుపెట్టఁబడినది ౪. నెరవేర్పఁబడినది. ౫. సహజసిద్ధమైనది.

—వి అ. న ప్రస్తుతవిషయము, ఎత్తికొన్న విషయము.

ప్రకృతార్థము. సం వి. అ. పుం. ప్రారంభించిన విషయము.

ప్రకృతి. సం. వి ఇ స్త్రీ. ౧. సహజస్థితి. ౨. సహజస్వభావము. ౩. సహజస్వరూపము. ౪. వంశసంభవము ౫. మూలకారణము. ౬. (వ్యాకరణ) అర్థవచ్ఛబ్దరూపము, ప్రత్యయాదులు చేరని మొదటి శబ్దరూపము ౭. సృష్టివిషయమున పరమాత్మని సంకల్పము, ఉపాదానకారణము. ౮ జననేంద్రియము. ౯. (గణిత) మానము, గుణకము, గుణకాంశము. ౧౦. పరమాత్మ. ౧౧. పగిది, రీతి ౧౧ ఒక ఛందస్సు (చరణమునకు ౨౧ అక్షరములుండు శ్లోకములు గలది)

ప్రకృతిత్రయము — వాత, పైత్య, శ్లేష్మములు మూఁడు.

ప్రకృతివ్యూహములు— దంష, భోధ, మండల, అసంహతములు నాలుగు.

ప్రకృతులు— స్వామ్యాది సప్తప్రకృతులు :— స్వామి, అమాత్యుఁడు, సుహృత్తు, కోశము, రాష్ట్రము, దుర్గము, బలము

అవ్యక్తాది అష్టప్రకృతులు.- అవ్యక్తము, బుద్ధి, అహంకారము, పంచతన్మాత్రలు - అనగా శబ్దస్పర్శరూప రసగంధములు.

ప్రకృష్టము. సం. విణ (అ. ఆ. అ.) ప్రకర్షము గలది.

ప్రకోపనము. సం వి అ న రూ. ప్రకోపణము ౧ ఉత్తేజనము. ౨ ఉద్దీపనము ౩ ఉద్బోధనము

ప్రకోపము. సం. వి అ పుం. ౧ తీవ్రమైన కోపము. ౨ ఉద్రేకము

ఉదా ఉపదేశము మూర్ఖులకు ప్రకోపము కల్గించునే కాని, శాంతము కల్గింపదు

౩. (సమాసములందు ఉత్తరపదముగా నున్నప్పుడు) అతిశయము, అధిక్యము.

ఉదా. వాతప్రకోపము

ప్రకోపించు. సం. అ. క్రి. ఉద్రేకించు, ముమ్మరించు.

ఉదా. పైత్యము ప్రకోపించినది.

ప్రకోష్ఠకము. సం. వి. అ. పుం. ప్రకోష్ఠము^{4}.

ప్రకోష్ఠము. సం. వి అ. పుం. ౧. తొట్టికట్టు. ౨. కలాచి, ముంజేయి మొదలుకొని మోఁచేతి వఱకును గల ప్రదేశము. ౩. ముంజేయి. ౪. భవనమునందు బహిర్ద్వారము కడనుండు గది ౫. ప్రాంగణము. ౬. ద్వారభాగము.

ప్రక్క. దే. వి. (సం. స్ఫిక్కా.) ౧. పక్షము. ౨. బరికెంక. ‡. ౩. పార్శ్వము.

సీ. హిమభాను మేనల్లుఁ డితని లావణ్యంబు తలఁ
చిన మఱక మాత్రమ్ము సుమ్ము, శతపత్ర
దాయాదుఁ డితని తేజంబు ముందరను
ఖద్యోత మాత్రమ్ము సుమ్ము, చతురానన
బ్రహ్మ యితని పొక్కిటి తామరకుఁ బరా
గాణు మాత్రమ్ము సుమ్ము, నిఖిల ప్రపం
చంబు నిక్క మీతని డొక్క ప్రక్కను
మెతుకు మాత్రమ్ము సుమ్ము.
పాంచాలీ. ౨. ౨౬.

ప్రక్కి. వి రూ. ప్రక్క.

ప్రక్కె. వి. పిచులము. ‡

ప్రక్షరము. సం విణ. (అ ఆ. అ.) ౧. వాఁడిగలది ౨. తీవ్రమయినది.

ప్రక్రమణము. సం. వి అ. న. ౧ గమనము. ౨. గమనప్రారంభము

ప్రక్రమభంగము. వాక్య దోషములలో నొకటి. ఉద్దిష్ట ప్రక్రమమునకు కలిగిన భంగము భగ్న ప్రక్రమత

ఉదా ఆ బంతులలో మొదటిది తెల్లనిది, మూఁడవది నల్లనిది, రెండవది పచ్చనిది పువ్వులు పూచును, కాయలు కాచును, పండు పండును.

ప్రక్రమము. సం వి. అ. పుం ౧ నడచునప్పుడు పెట్టెడి యడుగు. ౨ దూరమానము. ౩ ప్రారంభము. ౪. ముందరికి పోవు గమనము, గతి. ౫. క్రమము ౬. ఉపధ ౭. పనికి ముందుగాఁ జేయు ప్రయత్నము. ౮. అవసరము. ౯. క్రమపాఠపఠనము.

ప్రక్రాంతము. సం. విణ (అ ఆ అ) ౧. మొదలు పెట్టఁబడినది ౨. కదలినది. ౩ చర్చలో నున్నది. ౪ ముందు చెప్పఁబడినది. పూర్వోక్తము. ౫. అతిరిక్తము. ౬ ధైర్యము గలది.

—వి. అ. న. ౧. ప్రయాణ ప్రారంభము ౨. చర్చలోనున్న విషయము. ఎత్తికొన్న విషయము.

ప్రక్రియ. సం. వి. ఆ. స్త్రీ. ౧. ప్రకరణము ౨. అధికారము. ౩. మేలైన కార్యము. ౪. (వ్యాక) శబ్దరూపము కలిగిన విధము ౫. కావింపదగిన కార్యము. ౬. కార్యవిధానము.

ప్రక్లిన్నము. సం. విశే. (అ. ఆ. అ.) ౧ ఎక్కువగా తడిసినది, ఆర్ద్రము. ౨ తృప్తము పూర్తిగా తృప్తిచెందినది ౩. కరుణార్ద్రము

ప్రక్వణము. సం వి అ. పుం. వీణాధ్వని

ప్రక్వాణము = ప్రక్వణము.

ప్రక్షయము. సం. వి అ. పుం నాశనము

ప్రక్షరణము. సం. వి. అ. న. బొట్టుబొట్టుగా కాఱుట, ఓడుట

ప్రక్షాల(ళ)నము. సం. వి అ న ౧ చక్కగా కడుగుట ౨ శుద్ధిచేయుట ౩. స్నానము ౪. శుద్ధికార్యసాధనము. ౫. కడుగుటకుఁ దగిన నీరు.

ప్రక్షాలి(ళి)తము. సం. విశే. (అ ఆ. అ) ౧. సుస్నాతము. ౨. కడుగఁబడినది ౩ శుద్ధిచేయఁబడినది.

ప్రక్షిప్తము. సం. విశే. ౧. విసరివేయఁబడినది. ౨ (అక్రమముగా) దూర్చినది

ఉదా. ఈ గ్రంథములో ప్రక్షిప్తము అనదగిన పద్యము లున్నవి. అనఁగా గ్రంథకర్త రచింపనివి కలవు అని అర్థము.

ప్రక్షీణము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. క్షీణించి పోయినది. ౨. నష్టమయినది ౩. శిథిలించినది.

ప్రక్షుణ్ణము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. నలఁగఁగొట్టఁబడినది. ౨. పొడవఁబడినది.

ప్రక్షేపణము. సం. వి. అ. న. ౧. విసరివేయుట. ౨. (ధరలు మొ.) నిర్ణయించుట.

ప్రక్షేపము. సం వి. అ. పుం. ౧. విసరుట. ౨. చల్లుట. ౩ దూర్చుట. ౪. సముష్టివ్యాపారమందు వాటాదార్లు ఒక్కొక్కరు పెట్టిన పెట్టుబడి ధనము. ౫. కషాయములో కలిపిన పదార్థము.

ప్రక్షోభణము. సం. వి. అ. న ౧. క్షోభ కలుగుట ౨ ఉద్రేకము కలుగుట.

ప్రక్షోభించు. సం అ క్రి మిక్కిలి కలఁత పడు.

ప్రక్ష్వేడన. సం. వి. ఆ స్త్రీ. చూ. ప్రక్ష్వేడనము

ప్రక్ష్వేడనము. సం. వి. అ న. ౧ అగ్రమునందు ఉక్కుకొనకగల బాణము. ౨. బిగ్గరగా పెట్టిన ఘోష.

ప్రఖరము. సం. వి అ. పుం ౧ పక్కెర, ఏనుఁగు గుఱ్ఱము మొ వానికి తొడుగు కవచము, కంబళము. ౨. కంచర గాడిద. ౩. కుక్క.

—విశే. (అ. ఆ. అ) ౧ మిక్కిలి వేఁడిగలది. ౨. మిక్కిలి వాఁడిగలది ౩ మిక్కిలి కఠినయినది ౪ మిక్కిలి వేఁడిగలది, ౫. మిక్కిలి కఱుకైనది, ౬. మిక్కిలి కఱుకైనది ౭ మిక్కిలి వాఁడిగలది.

ప్రఖ్యా. సం. వి. ఆ. స్త్రీ. ౧. ప్రత్యక్షత. ౨. ప్రఖ్యాతి, కీర్తి ౩. వెల్లడి. ప్రకాశనము ౪. ప్రాదుర్భావము.

—విశే. ౧. స్పష్టము. ౨. పోలికగలది, సదృశమైనది. సమాసములందు ఉత్తరపదముగానే యుండును.

ఉదా : శశాంక ప్రఖ్యమగు మొంగము.

ప్రఖ్యాతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. మిక్కిలి ప్రసిద్ధి కెక్కినది. కీర్తి పొందినది, ౨ తృప్తము, ౩. పరిచ్ఛిన్నము, ౪. పూర్వక్రయాధికారముతో ఆత్మీయముగా ప్రతిపన్నమైనది.

ప్రఖ్యాతవప్తృకము. సం. విణ. (అ ఆ. అ) ప్రఖ్యాతుఁడైన తండ్రి గలది

ప్రఖ్యాతి. సం. వి. ఇ. స్త్రీ ౧. ప్రసిద్ధి, కీర్తి. ౨. స్తుతి, పొగడ్త ౩ ప్రత్యక్షత.

ప్రఖ్యానము. సం. వి. అ. న ౧. ప్రకటనము, వెల్లడిచేయుట. ౨ విజ్ఞాపనము, నివేదనము, ౩. ప్రత్యక్షత

ప్రఖ్యాపనము. సం వి అ న ౧ ప్రకటనము, వెల్లడించుట ౨ విజ్ఞాపనము, నివేదనము ౩ వార్తాప్రసరణము.

ప్రగండము. సం. వి అ. పుం మోఁచేతినుండి బుజము వఱకును గల బాహువు

ప్రగండి. సం. వి ఈ. స్త్రీ నగరమునందలి వెలుపలి గోడ

ప్రగడ. వి సచివుఁడు (చూ. ప్రగ్గడ, ప్రెగడ, ప్రెగ్గడ. ప్రెగ్గడ.)

ప్రగతజానుకుఁడు. సం. విణ. (అ ఆ అ.) దొడ్డికాళ్లవాఁడు. చూ. ప్రజ్ఞువు

ప్రగతము. సం. విణ. (అ ఆ. అ.) ౧. బొత్తిగా పోయినది. ౨. ఎడము గలది

ప్రగతి. సం. వి. ఇ స్త్రీ. ౧. ముందుగతి. ౨. పురోభి వృద్ధి

ప్రగధనము. సం. వి. అ. న. అల్లిక.

ప్రగమనము. సం. వి. అ. న. ౧. పురోగమనము. ౨. ప్రేమించుటలో మొదటియడుగు వేయుట.

ప్రగమము. సం వి అ. పుం ౧ ప్రగతి. ౨. ప్రేమయొక్క ప్రథమ ప్రాదుర్భావము.

ప్రగర్జనము. సం. వి అ. న బిగ్గరగా గర్జించుట.

ప్రగల్భ. సం. వి ఆ స్త్రీ. ౧. స్వీయాంతర్భేద విశిష్టనాయికా విశేషము. పదునెనిమిదేండ్లకు మించిన వయసు గలిగి సంపూర్ణ యౌవనముతో వెలయుచు రతికళా పరిజ్ఞానము మెండుగా నుండు స్త్రీ. ౨ ప్రౌఢ

ప్రగల్భత. సం వి. ఆ. స్త్రీ. ౧. దిట్టతనము, ధృష్టత్వము. ౨ గర్వము. ౩ ప్రవీణత, ప్రావీణ్యము. ౪. పరిపాకము ౫ దర్పనము, తోఁపిక. ౬ వక్తృత్వము, మాటకారితనము ౭. పదవి, అంతస్తు ౮. నిశ్చయము, దృఢచిత్తత. ౯. పెంకెతనము, ధూర్తత్వము ౧౦. ప్రగల్భచూపు శృంగార చేష్టావిశేషము.

ప్రగల్భుఁడు. సం. విణ (అ. ఆ అ.) ౧ ప్రతిభ గలవాఁడు, ౨ ప్రౌఢుఁడు

ప్రగాఢము. సం వి అ. న ౧. పెల్లు. ౨. ఆహారవిహారాభావము, దేహక్లేశము.

—విణ. (అ. ఆ. అ.) అధికము. ౨. దృఢము. ౩. పూర్తిగా ముంచఁబడినది.

—అవ్య. ౧. తీవ్రముగా. ౨. అధికముగా. ౩. దృఢముగా. ౪. బలవంతముగా.

ప్రగీతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. పాడఁబడినది. ౨. గానముతో ముఖరితమయినది.

—వి. అ. న. ౧. పాట. ౨. పాడునట్లుగా చదువు రీతి.

ప్రగీతి. సం. వి. ఇ. స్త్రీ. ఛందోవృత్తవిశేషము.

ప్రగుణనము. సం. వి. అ. న. సరిగానుంచుట.

ప్రగుణము. సం. విణ. (అ. ఆ. అ.) ౧ సరియైనది, నమ్రకముగలది. ౨. ఋజుమార్గమున వర్తించునది ౩. అగ్రతగలది. ౪. సమర్థతగలది. ౫. నేర్పుగలది. ౬. తెలివిగలది.

ప్రగుణితము. సం. విణ. (అ. ఆ అ) ౧. సరిచేయఁబడినది. ౨. ఋజుమార్గమునఁ బెట్టఁబడినది.

ప్రగుణీకరించు. సం స క్రి ౧. సరిచేయు. ౨. ఋజుమార్గమునఁ బెట్టు ౩ పోషించు

ప్రగుణ్యము. సం విణ (అ ఆ అ) ౧. అధికము. ౨. గుణోపేతము, ప్రశస్యతము

ప్రగృహీతము. సం విణ. (అ ఆ అ.) ౧ గ్రహింపఁబడినది ౨. (వ్యాకరణ) సంధికార్యము లేనిది చూ. ప్రగృహ్యము.

ప్రగృహ్యము. సం వి అ.న ౧ (వ్యాకరణ.) సంధికార్యము లేని అచ్చు "ఈదూదేద్ద్వివచనం ప్రగృహ్యమ్" పాణిని. ౧. ౧. ౧౧. శబ్దద్వివచన రూపాంతరముల నుండు ఈ ఊ ఏ లు ప్రగృహ్యములు. ౨. అభిజ్ఞానము. ౩. వాక్యము.

ప్రగ్గ. దే. వి ప్రంగయొక్క రూపాంతరము.

ప్రగ్గడ. (రూ. ప్రగ్గెడ) సచివుఁడు.

క. అతఁడు వారశిష్యులగురా,ధిపుఁ జేరంబోయి
దేవ దేవర సేనాధిపులం బ్రగ్గడ కొడుకులఁ,
గపిరుఁ డోకరుఁడ సన్నైవికముగాఁ
గూర్చెఁగ.

రామా. ౬. ౨౧౩.

ప్రగ్గము. దే. వి. పగ్గమునకు రెండవరూపము. (చూ పగ్గము) తాడు.

ఉ. దిగ్గియనంచ దూఁడుగాని తీరవనేతుర్వ పంకి
మీఁదుగా,నగ్గడ పుల్లకేసరమునందు వసిం
పఁగ నెక్కునాలిమక్క, ప్రగ్గము నందఁగాఁ
దరుమరంద సరోమకరంద గోష్ఠికిన్, బెగ్గల
మాడు లేంట్లు మరువింటికిఁ బూఁచె గుణ
ద్వయత్వమున్.

అము. ౫. ౧౨౨.

ప్రగ్గెడ. రూ ప్రగ్గడ.

ప్రగ్రహణము. సం వి. న. ౧. లెస్సగా గ్రహించుట ౨ సూర్యచంద్రగ్రహణారంభము. ౩. కళ్లెము ౪ ప్రతిబంధము. ౫. కట్టు. ౬. సమర్పణము. ౭ మార్గదర్శనము.

ప్రగ్రహము. సం. వి. అ. పుం. ౧. పట్టుకొనుట. గ్రహణము. ౨ సూర్యచంద్రగ్రహణారంభము. ౩. చెఱ. ౪. చెఱఁబడినది ౫. పగ్గము. ౬. కొరడా. ౭. ఏనుఁగు గుఱ్ఱము మొదలగు మృగములను మచ్చిక చేయుట. ౮. రశ్మి. ౯. త్రాసుసూత్రము. ౧౦. విష్ణునామము. ౧౧. బాహువు, ౧౨. మార్గదర్శి. ౧౩. దయ, అనుగ్రహము. ౧౪. కర్ణికారము. జ్యో. ౧౫. ప్రగృహ్యము.

ప్రగ్రాహము. సం వి. అ. పుం. ౧. పట్టుకొనుట, గ్రహణము ౨. వహించుట. ౩. త్రాసుసూత్రము. ౪. కళ్లెము.

ప్రగ్రీవము. సం. వి. అ. పుం., న. ౧. కలశము, ౨. ఒఱుగుదిండు. ౩. పెండె. ౪. ప్రాసాదము నందలి వాతాయనము, కిటికీ. ౫. ప్రాసాద శిఖరగృహము. ౬. వృక్షాగ్రము. ౭. మందిరమునకు చుట్టును కొయ్యతో కట్టిన ప్రాకారము ౮. విలాసమందిరము

ప్రఘటు. సం. వి. అ. స్త్రీ. శాస్త్రముల ప్రాథమిక సూత్ర విషయము

ప్రఘటావేత్త = ప్రాథమిక సూత్ర విషయములు మాత్రమే తెలిసినవాఁడు

ప్రఘణము. సం. వి. అ. పుం. రూ. ప్రఘనము, ప్రఘాణము, ప్రఘానము ౧. అలిందము, వాకిలి ముందుండు నలుచదరపు చోటు ౨. ద్వార ప్రకోష్ఠము, తలవాకిలి ప్రక్కనుండు గృహము. ౩. ఇనుపగుదియ. ౪. రాగి బింద

ప్రఘసము. సం. విశే. (అ. ఆ. అ) కుక్షింభరి. ఘస్మరము

—వి. అ. పుం. ౧. తిండిపోతుతనము ౨. రాక్షసుఁడు

ప్రఘాణము = ప్రఘణము.

ప్రఘాతము. సం. వి. అ. పుం. ౧. చంపుట. ౨. యుద్ధము.

ప్రఘానము = ప్రఘణము.

ప్రఘారము. సం. వి. అ. పుం. ౧. కాఱుట. క్షరణము. (జలాదిధార అని కొ ర.) ౨. యజ్ఞాదులందు అగ్నిహోత్రము మీఁద ఘృతాదుల కాఱుట. (వాచ.) చూ. ప్రాఘారము.

ప్రఘూర్ణము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. మిక్కిలి తిరుగుడుగలది. ౨. చుట్టు తిరుగుట. ౩. పర్యటనము, పరిభ్రమణము.

—వి. అ. పుం. అతిథి.

ప్రఘోషము. సం. వి. అ. పుం. ౧. పెద్దధ్వని. ౨. కోలాహలము.

ప్రచండము. సం. విశే. ౧. తీవ్రము ౨. అధికము ౩. దృఢము ౪. మిక్కిలి వేఁడిగలది. ౫. కోపాకులము ౬. భీషణము ౭. దుస్సహము. ౮. సరభసము. ౯. చేరరానిది ౧౦. వాఁడియైనది.

—వి. అ. పుం. కరవీరవిశేషము, (తెల్లగన్నేరు)

ప్రచక్రము. సం. వి. అ. న. ౧. ప్రయాణము సాగించుచున్న సేన ౨. పరిభ్రమించుసేన (సైనికుల ఆహారపదార్థముల అన్వేషణమునకై)

ప్రచక్షుస్సు. సం. వి. స. పుం. ౧. బృహస్పతి. ౨. గురుఁడు (గ్రహము)

ప్రచయనము. సం. వి. అ. న. (పుష్పాలు మొ.) కోసిపోఁగుచేయుట, సంగ్రహించుట.

ప్రచయము. సం. వి. అ. పుం. ౧ (పుష్పాదుల) పోఁగు, రాశి. ౨. గుంపు ౩. వృద్ధి. ౪. కొలఁదిపాటి చేరిక. ౫ అనుదాత్త ఉదాత్త స్వరిత ప్రచయములను స్వరములలో నాల్గవది ౬. శ్రేణియందలి అంకెలలో ప్రతి రెండేసి అంకెలకును సాధారణముగా నుండు వ్యత్యాసము ఉదా 1 4. 7, 10, 13, 16-ఇందు ప్రచయము. 3

ప్రచరణము. సం. వి. అ. న. ౧. ముందుకు సాగుట. ౨ ప్రచారములో నుండుట. ౩. చెలామణియగుట. ౪. పూనుకొనుట, కొందలిడుట ౫. వాడుట.

ప్రచరణి. సం. వి. ఈ. స్త్రీ. కొయ్యగరిఁటె

ప్రచరము. సం. వి. అ. పుం. ౧. మార్గము, బాట. ౨. ప్రయోగము. ౩. వాడుక. ౪. ఆచారము.

ప్రచరించు. సం. అ. క్రి. చరించు, తిరుగు. —స. క్రి. ప్రచారములో నుంచు.

ప్రచరితము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. ప్రచరించినది. ౨. ప్రచారములో పెట్టఁబడినది. ౩. (వృత్తిధర్మముగా) సాగింపఁబడినది.

ప్రచలనము. సం. వి. అ. న. ౧. (భయాదులవలన) వణఁకుట. ౨. వెనుకకు మరలుట. ౩. వాడుకలో నుండుట, చెలామణియగుట.

ప్రచలము. సం విశే. (అ. ఆ. అ.) ౧. (భయాదులవలన) వడఁకుచున్నది. ౨. బయలుదేరినది. ౩ నడచునది. ౪ ఘూర్ణితము. ౫. మార్గభ్రష్టము.

ప్రచలాకము. సం వి అ. పుం ౧. విలువిద్య. ౨. నెమలితోఁక. ౩. పాము.

ప్రచలాకి. సం వి. న్ పుం. నెమలి.

ప్రచలాయితము. సం విశే. (అ. ఆ. అ.) తూగ్లుట

—వి అ న (కూర్చుండి కునికిపాట్లు పడునప్పుడు) కలిగెడు తలయూఁపు

ప్రచాలము. సం. వి అ. పుం. వీణాకంఠ (భాగ)ము.

ప్రచితము. సం విశే (అ ఆ అ) ౧ (పుష్పాదులు) కోసి పోఁగుగాఁ బెట్టఁబడినది. ౨. (పదార్థములు) కూర్పఁబడినది ౩. అనుదాత్త స్వరము ౪ నింపఁబడినది

ప్రచురత. సం. వి. ఆ. స్త్రీ. ౧. ప్రాచుర్యము. ౨. బాహుళ్యము. ౩. విపులత.

ప్రచురత్వము. సం. వి. అ. న. ప్రచురత.

ప్రచురము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. బహుళము. ౨. విపులము. ౩ అధికము, పెద్ద, ఎక్కువ. సమాసములందుత్తరపదమయినప్పుడు అధికమని అర్థము.

ఉదా : శిల్పకళాప్రచురుఁడు, సద్గుణ ప్రచుర; జనము జనావృతః ప్రచురము.

ప్రచురీకృతము. సం. విణ. (అ ఆ. అ.) ప్రచురమయినదిగాఁ జేయఁబడినది.

ప్రచేత. సం. వి ఋ. పుం. (రథాదివాహన) చోదకుఁడు.

ప్రచేతసుఁడు. సం వి. స. పుం. రూ. ప్రచేతుఁడు, ప్రాచేతసుఁడు. ౧ వాల్మీకి. ౨. మనువు. ౩. దక్షుఁడు. ౪. వరుణుఁడు.

ప్రచేలకము. సం. వి. అ. పుం. గుఱ్ఱము

ప్రచేలము. సం. వి. అ. న. పసుపుపచ్చని చందనపు చెక్క.

ప్రచోదనము. సం. వి అ. న. చోదనము చేయుట, ప్రేరేచుట.

ప్రచోదని. సం. వి ఈ. స్త్రీ. ౧. వాఁకుడు. ౨. సంగడికెద్దు.

ప్రచోదితము. సం. విణ. (అ. ఆ. అ.) ప్రేరితము.

ప్రచ్ఛదము. సం. వి. అ. పుం. కప్పు, ఆచ్ఛాదనము.

ప్రచ్ఛన. సం. వి. ఆ. స్త్రీ. ప్రశ్న.

ప్రచ్ఛనము. సం. వి. అ. న. ప్రశ్నము.

ప్రచ్ఛన్నము. సం. విణ. (అ. ఆ అ) ౧. కప్పఁబడినది. ౨. రహస్యమైనది. ౩. దాఁచియుంచినది ౪ (వస్త్రము) తొడిగినది.

ప్రచ్ఛన్నతస్కరుఁడు = కనఁబడని దొంగ

—వి ౧ రహస్యద్వారము. ౨. వాతాయనము.

—అవ్య. రహస్యముగా.

ప్రచ్ఛర్దకము. సం వి అ. న వాంతి చేసికొనుట.

ప్రచ్ఛర్దిక. సం వి. ఆ. స్త్రీ వాంతి.

ప్రచ్ఛాదకము. సం. విణ (అ ఆ. అ.) రహస్యముగా నుండునట్టిది. (సమాసములం దుత్తరపదముగా నుండును)

ఉదా' యుద్ధవిషయ ప్రచ్ఛాదక సమితి.

—వి. అ. పుం పతి పరిత్యక్తయైన భార్య తన సంతాపమును మఱుఁగు పఱచి అన్యాపదేశముగా పాడెడు పాట

ప్రచ్ఛాదనము. సం. వి. అ. న. ౧ ఆచ్ఛాదనము. ౨. పైని ధరించునట్టి ఉత్తరీయము.

ప్రచ్ఛాదితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కప్పఁబడినది. ౨. దాఁచినది.

ప్రచ్ఛానము. సం. వి. అ. న. (గొంతు కొం.) పుండగుట.

ప్రచ్ఛాయము. సం. వి. అ. న. దట్టముగానుండు నీడగల ప్రదేశము.

ప్రచ్ఛిలము. సం. విణ. (అ. ఆ. అ.) నిర్జలము, జలములేనిది (వాచ)

ప్రజ. సం. వి. ఆ. స్త్రీ. ౧ సంతతి. ౨ జనము. (స, ఋ, దుస్, సు లు పూర్వపదములుగాఁగల బహువ్రీహియందు ఉత్తరపదమగు నీపదము సాంతమగును. వా. అప్రజసుఁడు, దుష్ప్రజసుఁడు, సుప్రజసుఁడు)

ప్రజననము. సం. విణ. (అ. ఈ. అ.) పుట్టించునది, జనకము. - వి. అ. న. ౧ గర్భాధానము. ౨ జననము, పుట్టుట, కనుట, ప్రసవించుట. ౩ అఁడుగుట.

ప్రజనము. సం. వి. అ. పుం. ౧ ప్రజననము, కనుట, ప్రసవించుట. ౨ ఆవు మొదలగువానియందు ఎద్దు మొదలగువాని గర్భగ్రహణార్థమగు మైథునము, (ఆవు ఎనుము లోనగువాని తొలిచూలు, [illegible])

ప్రజనిక. సం. వి. ఆ. స్త్రీ. తల్లి, జనని.

ప్రజల్పనము. సం. వి. అ. న. వట్టి మాటలాడుట, ఉపయుక్తము కాని యేమేమో యనుట.

ప్రజల్పము. సం. వి. అ. పుం. ౧ వాక్యభేదము. (అసూయేర్ష్యామదయుజా యోఽవధీరణముద్రయా, ప్రియస్య కౌశలోద్గారః ప్రజల్పస్సతు కథ్యతే.) ౨ ప్రేష్ఠ కథాభేదము. ౩ ముచ్చట, వట్టి యేమేమో మాటలు.

ప్రజవనము. సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి వేగము గలది.

ప్రజవి. సం. విణ. (న్. నీ. న్.) మిక్కిలి వడి గలవాఁడు, తరస్వి.

ప్రజాగరము. సం. వి. అ. పుం. ౧ మేలుకొనుట, రాత్రి మేలుకొని యుండుట, నిద్రలేమి. ౨ జాగరూకత. ౩. కావలి కాయువాఁడు, జాగ్రత్తతోఁ గాచుకొనువాఁడు.

ప్రజాత. సం. వి. ఆ. స్త్రీ. బాలెంతరాలు, ప్రసూత.

ప్రజాతంతువు. సం. వి. ఉ. పుం. సంతానము, వంశము.

ప్రజాతము. సం. విణ. (అ. ఆ. అ.) చక్కఁగా పుట్టినది. - వి. అ. పుం. అశ్వభేదము. (గోడిగయందు రేతస్స్కందనము గావించిన గుఱ్ఱము.)

ప్రజాతి. సం. వి. ఇ. స్త్రీ. ౧ ప్రజ. ౨ ప్రజననము, కనుట, ప్రసూతి. ౩ సంతతి (వాచ)

ప్రజాద. వి. ఆ. స్త్రీ. గర్భధాత్రీవృక్షము.

ప్రజాదానము. సం. వి. అ. న. వెండి.

ప్రజాద్వారము. సం. వి. అ. న. సూర్యుఁడు. (విల్సను)

ప్రజాపతి. సం. వి. ఇ. పుం. ౧. బ్రహ్మ. ౨. దక్షాది. ౩. రాజు. ౪. అల్లుఁడు. ౫. సూర్యుఁడు. ౬. అగ్ని. ౭. త్వష్ట, విశ్వకర్మ. ౮. యజ్ఞము. ౯. కీటభేదము. ౧౦. తండ్రి, జనకుఁడు. ౧౧. మాగుడి. ౧౨. ఒకానొక సంవత్సరము.

శ్లో॥ ప్రభవో విభవః శుక్లః ప్రమోదోఽథ ప్రజాపతిః. నిర్ణయసింధువు.

ప్రజావతి. సం. వి. ఈ. స్త్రీ. ౧ తోఁడఁబుట్టినవాని పెండ్లాము. ౨ కుటుంబిని, పిల్లలుగల స్త్రీ.

ప్రజాహితము. సం. వి. అ. న. ప్రజలకు హితమైనది, నీరు.

ప్రజినము. సం. వి. అ. పుం. గాలి.

ప్రజుఁడు. సం. వి. అ. పుం. పెనిమిటి, పతి.

ప్రజ్ఞ సం. వి. ఆ. స్త్రీ. బుద్ధి. ౨. సామర్థ్యము. చెలిపెడిమాటలు (సూరన ప్రజ్ఞ లేల పల్కెడు. శ. ర.)

ప్రజ్ఞాకాయుఁడు. సం. వి. అ. పుం. వాదించు వారలలో గొప్పవాఁడు (త్రి. వి.)

ప్రజ్ఞాచక్షువు. సం. వి. స్. పుం. బుద్ధియే నేత్రముగాఁగలవాఁడు. ౧. గ్రుడ్డివాఁడు. ౨. ధృతరాష్ట్రుఁడు (వాచ.)

ప్రజ్ఞానము సం. వి. అ. న. ౧. బుద్ధి. ౨. గుఱుతు (శ. ర.)

ప్రజ్ఞానుఁడు సం. విణ. (అ. ఆ. అ.) ౧. మంచి జ్ఞానముగలవాఁడు, పండితుఁడు. - వి. అ. న. ౧. మంచిజ్ఞానము, బుద్ధి. ౨. చిహ్నము. ౩. విశేషము.

ప్రజ్ఞాపత్రిక సం. వి. ఆ. స్త్రీ. పుస్తకమునందు గుఱుతుగాఁ జేసిన కాగితము.

ప్రజ్ఞాలుఁడు సం. విణ. (అ. ఆ. అ.) ప్రజ్ఞగలవాఁడు.

ప్రజ్ఞావంతుఁడు సం. విణ. (త్. తీ. త్.) ప్రజ్ఞగలవాఁడు.

ప్రజ్ఞావాదము సం. వి. అ. పుం. బుద్ధియుక్తమగుమాట.

ప్రజ్ఞావృద్ధుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ప్రజ్ఞలో పెద్దవాఁడు, అతిశయితప్రజ్ఞగలవాఁడు.

ప్రజ్ఞిలుఁడు సం. విణ. (అ. ఆ. అ.) ప్రజ్ఞాలుఁడు.

ప్రజ్ఞుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ప్రజ్ఞగలవాఁడు, ప్రాజ్ఞుఁడు.

ప్రజ్ఞువు. సం. విణ. ఉ. దొడ్డికాళ్ళవాఁడు (రూ. ప్రజ్ఞుఁడు)

ప్రజ్వరిల్లు(లు.) సం. అ. క్రి. ౧. మండు.

వ. సురభీంధనరచితంబగు చితి ప్రజ్వరిల్ల నధ్వర్యుసహితుండై
భా. రా. యు. ౨౨౬౪.

ఉ. .. దశమంబగు మస్తకము త్తరించి వేల్వఁ
గడఁగి హోమవహ్ని చటులంబుగఁ బ్రజ్వ
రిలంగఁ జేసినన్ (ఉ. రా. ౭. ౧౪౩.)

౨. ప్రకాశించు.

వ. ప్రభాకరుండు రోమకూపంబులం బ్రజ్వరిల్లు నిజరశ్మికలాపంబును
మార్కం. ౬. ౪౮.

తే. భీతికరమగు నుగ్రంపుభూతి మొకటి,
ప్రాంశుశృష్టమై దంపలు ప్రజ్వరిల్ల
భార. శాం. ౩. ౪౪౨.

౩. ఉండు, కలుగు.

సీ. బహునేత్రములు మేనఁ బ్రజ్వరిల్లుట సహ్య
తక్షుత్తురాహ్వానమోదాత్తకీర్తిఁ బరగు
భా. అను. ౫. ౪౦౦

ప్రజ్వలనము సం. వి. అ. న. ౧. మండుట. ౨. ప్రకాశించుట.

ప్రజ్వలించు సం. అ. క్రి. మండించు, మండఁజేయు.

వ. కుండిఁ ద్రికోణాకృతిగా నొక్కవేదిక
దక్షిణభాగంబుగాఁ గావించి శ్రౌతాగ్ని
యందుఁ బెట్టి ప్రజ్వలించి
భా. గా. యు. ౧౨౫౫

చ. అనలము ప్రజ్వలించి విహితాగమతంత్రము
లాచరించి సెం,పొనరఁగ మంత్రయుక్త
మగు హోమము మున్నొనరించి ...
మార్క. ౨. ౩౨౧.

సీ. చక్రవాకములకు శాంతిగా వెలిచి ప్రజ్వ
లించిన వహ్నిపటల మనఁగ
భోజరా. ౨. ౧౧౪.

ఆ. క్రి ౧ మండు (శ ర) ౨ ప్రకాశించు

సీ పద్మరాగప్రభల్ పయిపయి నిగిడించు, పాద
పల్లవరుచుల్ ప్రజ్వలింప
భా రా బాల ౬ ౪౯

ప్రజ్వలితము. సం విణ (అ ఆ అ) ౧ మండినది ౨ ప్రకాశించినది -వి అ న ౧ మండుట ౨ ప్రకాశించుట

ప్రడీనము సం వి అ న (పక్షి) ౧ నలు ప్రక్కలను పఱచుట ౨ ముందు పఱచుట ౩ పాఱిపోవుట, పలాయనము

ప్రణతి సం వి ఇ స్త్రీ నమస్కారము

ప్రణతుఁడు సం విణ (అ ఆ అ) ౧ మిక్కిలివంగినవాఁడు ౨ నమస్కరించినవాఁడు. ౩ అడఁకువగలవాఁడు

ప్రణదితము. సం విణ (అ ఆ అ) శబ్దించునది, ధ్వనిచేయునది

ప్రణమిల్లు సం అ క్రి ౧ నమ్రుఁడగు

వ వాఁడు వినయంబున శయ్య డిగ్గ నుఱికి
గన్ని దోలుకం ప్రణమిల్లి చేలుమోడ్చి
మహాత్మా, నీతలం పేమి ?
భాగ శాం ౩ ౨౮౮

౨ నమస్కరించు

క కని భక్తిఁ బ్రణమిల్లుడు, ముని యాతిథ్యం
బొసఁగ మోదంబున
భాగ శాం ౩ ౧౫౬

ఆ పరమభక్తితోడఁ బ్రణమిల్లి యున్నను,
శ్రద్ధకువలన మునినికాయ మెల్ల
భాగ ఆది ౧ ౨౩

వ. .. అయ్యిరువురు శంద్రిచరణంబులకుం
బ్రణమిల్లి. (మార్క ౩ ౬౪)

ప్రణము. సం విణ (అ ఆ అ) ప్రాఁతది, పురాతనము (వాచ)

ప్రణయకలహము. సం ః అ పుం నాయికా నాయకులకు పరస్పరము కుటిలప్రచారము వలనఁగాని చిట్టకమువలనఁగాని కలుగుజగడము, వలపు జగడము, నెయ్యంపుఁగయ్యము

ప్రణయకుపితుఁడు. సం విణ (అ ఆ అ) ప్రణయకోపముగలవాఁడు

ప్రణయకోపము సం వి అ పుం ప్రేమము యొక్క కుటిలప్రచారములవలన కారణము లేకయే నాయికానాయకులకుఁ గలిగెడికోపము, పొలయలుక, నెయ్యంపుఁగినుక

ప్రణయనము. సం వి అ న ౧ తెచ్చుట ౨ కొంపోవుట ౩ చేయుట, కరణము ౪ రచించుట ౫ (కారణాదులను) ఎత్తిచెప్పుట, ఉదాహరించుట ౬ అగ్నికి సంస్కారవిశేషమును జేయుట

ప్రణయనీయము. సం విణ (అ ఆ అ) ౧ మిక్కిలి కొనిపోఁదగినది ౨ సంస్కరింపఁదగినది (వహ్ని) ౩ వహ్నిసంస్కారసంబంధి. (ఇధ్మ కాష్ఠాది = వంటచెఱకు మొ)

ప్రణయము. సం వి అ పుం ౧ ప్రేమము, వలపు ౨ చెలిమి, మైత్రి ౩ విశ్వాసము ౪. ప్రార్థన,యాచన ౫ నిర్వాణము, మోక్షము

ప్రణయి. సం విణ (న్ నీ న్) ౧ ప్రణయముగలవాఁడు, ప్రేమగలవాఁడు ౨ ప్రేమింపఁబడినవాఁడు, ప్రియుఁడు ౩ పరిచయముగలవాఁడు -వి న్ పుం ౧ పరిచితుఁడు, చెలికాఁడు ౨ స్వామి, భర్త, ౩ భక్తుఁడు, కొలుచువాఁడు

ప్రణయించు. సం స క్రి జ్వలింపఁజేయు, మండఁజేయు.

చ హిమకరుఁ దప్పు డొప్పెఁ బ్రణయించి
కుహావృతి నిద్ధ గార్హపత్యముక్రియ
కళా ౧ ౭౪

(సూర్యోదయ వర్ణనము)
సీ యజనాభిరతులు ప్రదేశ గన్నలు ప్రణయింప
మునివరేణ్యులు పొంగి మ్రొక్కుచుండ,
అధ్వన్యజనులు దేశాంతరములకేఁగ హాలి
కులు కేదారములకుఁ జనఁగ
బ్రహ్మో ౪ ౧౮౩

ప్రణయిని సం. వి. ఈ. స్త్రీ. ౧. ప్రియురాలు, భార్య ౨. చెలిమికత్తె, స్నేహితురాలు

ప్రణవము సం. వి. అ. పుం. ౧. ఓంకారము ౨. విష్ణువు, పరమాత్మ ౩. స్తుతి (కే. ని.)

ప్రణష్టము సం. విణ. (అ. ఆ. అ.) ౧. మిక్కిలి నశించినది ౨. కనబడనిది, మఱుగైనది ౩. చచ్చిన, మృతము

ప్రణసుఁడు సం. విణ. (అ. ఆ. ఈ.) పెద్ద ముక్కుగలవాఁడు

ప్రణాదము సం. వి. అ. పుం. ౧. మహాధ్వని, పెనుమ్రోఁత ౨. అనురాగముచేఁ గలిగి న కంఠధ్వని ౩. కర్ణ, మొదలగు రోగములచే, చెవి యందు గుమ్మని మ్రోఁగు ధ్వని

ప్రణాది సం. వి. ఈ. స్త్రీ. ౧. వాకిలి ౨. గొడవ ౩. ద్వారము

ప్రణామము సం. వి. అ. పుం. ౧. మ్రొక్కుట ౨. నమస్కారము, మ్రొక్కు

ప్రణాయకము సం. విణ. (అ. ఆ. అ.) ప్రణయము కలిగించునది

ప్రణాయకుఁడు సం. (ఇ. ఆ.) చక్కగా [illegible] వి. అ. పుం. ౧. నాయకుఁడు, సేనాదుల నడపువాఁడు, దళవాయి, ౨. ముఖ్యుఁడు

ప్రణాయ్యము సం. విణ. (అ. ఆ. అ.) ౧. ప్రేమార్హము, ప్రీత్యర్హము ౨. సాధువు ౩. అగ్రాహ్యము, అసమ్మతము ౪. విరక్తము అభిలాష లేని (మే. ని.)

ప్రణాళము సం. వి. అ. పుం. ప్రణాళి ప్రణాళిక సం. ౧. నీళ్లుపోవు దారి ౨. నీళ్లుపోవుటకు భూమిలో పాఱు త్రోవ ౩. పంక్తి, వరుస

ప్రణింసితము సం. విణ. (అ. ఆ. అ.) చుంబితము, ముద్దు బెట్టబడినది

ప్రణిధానము సం. వి. అ. న. ౧. అర్పణము, ముందుంచుట ౨. ప్రయత్నము ౩. అభినివేశము, ౪. ప్రవేశము ౫. (యోగ) చింత విశేషముగు మనోభేదము ౬. భక్తి విశేషము ౭. కర్మఫలత్యాగము ౮. మనస్సు యొక్క యేకాగ్రత, ౯. ధ్యానాంతరములందుఁ బ్రవర్తింపక [illegible]

ప్రణిధి సం. వి. ఇ. పుం. ౧. వేగుచూచుట, ౨. [illegible] గుప్తచరుఁడు ౩. [illegible] ఏకాగ్రత, [illegible]నము, ౪. [illegible] యాచన, ప్రార్థన ౫. శ్లోకము యొక్క తాత్పర్యము (కే. ని.)

ప్రణిధేయము సం. విణ. (అ. ఆ. అ.) ౧. వేగులను బుచ్చుట ౨. ప్రయోగించుట, వినియోగించుట

ప్రణినాదము సం. వి. అ. పుం. మహాధ్వని, గంభీరధ్వని

ప్రణిపతనము సం. వి. అ. న. ప్రణామము, అభివాదనము

ప్రణిపత్తి. సం. వి. ఇ. స్త్రీ. = ప్రణిపాతము.

ప్రణిపాతము. సం. వి. అ. పుం. ప్రణిపతనము.

ప్రణిపాతరసము. సం. వి. అ. పుం. ఆయుధములమీఁద జపించు మంత్రవిశేషము. (ఆ. ని.)

ప్రణిహితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ఉంచఁబడినది ౨. స్థాపితము ౩. అర్పితము ౪. సమాహితము, సావధానమైనది ౫. ప్రాప్తము, పొందఁబడినది ౬. అంగీకృతము, ఒప్పుకొనఁబడినది ౭. వేఁగుచూడఁబడినది.

ప్రణీతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. చేయఁబడినది, రచింపఁబడినది (గ్రంథాది) ౨. విహితము, విధింపఁబడినది (దండనాది) ౩. క్షిప్తము, త్రోయఁబడినది, వైవఁబడినది ౪. నివేశితము, చొప్పింపఁబడినది ౫. ఉపసంపన్నము, పాకము చేసి సంస్కరింపఁబడినది. సం. వి. అ. పుం. యజ్ఞమునందు మంత్రముచేత సంస్కరింపఁబడిన యగ్ని. -వి. ఆ. స్త్రీ. యజ్ఞపాత్రవిశేషము. -వి. అ. నపుం. కము, పచనముగాని, సంస్కారముగాని చేయఁబడిన పిండివంటకము మొ.

ప్రణుతము. సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి పొగడఁబడినది.

ప్రణుతి. సం. వి. ఇ. స్త్రీ. మిక్కిలిపొగడిక.

ప్రణుతించు. సం. స. క్రి. పొగడు.

సీ. ప్రణుతింతు శేషఫణిరాజు నాలుకల్ ఒవిలెఁ
దయి యనుగ్రహీత్రి గిరము (కాశీ. ౭. ౧౩౦.)

సీ. ప్రాఁబల్కు తుదిఁ దోఁ బ్రణుతించు నయమి
ప్రవరులనుతిఁ ఇడిచెవులఁ బెట్టి
ఉ. రా. ౨. ౧౪౮.

ప్రణున్నము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. తొలఁగఁబుచ్చఁబడినది, తఱుమఁబడినది ౨. జరుపఁబడినది, ప్రవర్తితము ౩. కదల్పఁబడినది, బెదరించి పుచ్చఁబడినది ౪. వడఁకునది, కంపించునది ౫. పంపఁబడినది, ప్రేషితము.

ప్రణేజనము. సం. వి. అ. న. ౧. ప్రక్షాళనము, కడుగుట, తుడుచుట ౨. స్నానము ౩. కడుగుటకొఱకైన నీరము.

ప్రణేత. సం. విణ. (ఋ. ౹ ఋ.) ౧. చేయువాఁడు, గమించువాఁడు ౨. కొనిపోవువాఁడు, నాయకుఁడు, నేత ౩. (ఒకవిద్యనుగాని, సిద్ధాంతమునుగాని) స్థాపకుఁడు, బోధకుఁడు.

ప్రణేయము. సం. విణ. ౧. వశ్యము, అధీనము, లోఁగినది ౨. ప్రాపణీయము, పొందింపఁదగినది ౩. చేయఁదగినది ౪. నిర్ణయింపఁదగినది.

ప్రణోదము. సం. వి. అ. పుం. ౧. తొలఁగఁబుచ్చుట, తఱుముట ౨. నియమించుట.

ప్రణోదితము. సం. విణ. (అ. ఆ. అ.) ప్రవర్తితము, జరుపఁబడినది ౨. నియమింపఁబడినది, ఆజ్ఞాపింపఁబడినది ౩. తఱుమఁబడినది, పోఁగొట్టఁబడినది.

ప్రతతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. వ్యాప్తము ౨. విస్తృతము ౩. కీర్ణము, నెఱఁగినది (శే. ని.)

ప్రతతి. సం. వి. ఇ. స్త్రీ. ౧. విరివి, విస్తారము ౨. తీఁగ (హల. ని.) ౩. [illegible], విశేషముగాఁ జుట్టుకొనియుండు తీఁగ (శే. ని.)

ప్రతనము. సం. విణ. (అ. ఆ. అ.) పురాతనము, ప్రాఁత.

ప్రతప్తము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. మిక్కిలి కాఁచఁబడినది, వేఁడిసేయఁబడినది.

౨ వేఁడియైనది. 3 సంతాపమునొందింపఁబడినది, నొప్పింపఁబడినది

ప్రతమకము. సం. వి. అ. పుం. ఒకవిధమగు ఉబ్బసము (ఆ. ని.)

ప్రతర్కణము. సం. వి. అ. న. వితర్కించుట, చర్చించుట

ప్రతర్కము. సం. వి. అ. పుం. = ప్రతర్కణము

ప్రతలము. సం. వి. అ. న. పాతాళలోకవిశేషము. పుం. ౧ చపేటము ౨ చాచినవ్రేళ్లుగల అఱచేయి (మే. ని.)

ప్రతానము. సం. వి. అ. పుం. విస్తారము, విరివి, కొన్నితీఁగలయందు వంకరతంతువు

ప్రతానిని. సం. వి. ఈ. స్త్రీ. తీఁగ, లత

ప్రతాపనము. సం. విణ. (అ. ఈ. అ.) ౧ వేఁడిచేయునది ౨ సంతాపము కలిగించునది. వి. అ. న. ౧ వేఁడిచేయుట, కాఁచుట ౨ సంతాపము కలిగించుట, దండించుట. పుం. నరకము.

ప్రతాపము. సం. వి. అ. పుం. ౧ వేఁడిమి, తాపము. ౨ ప్రభ, కాంతి. 3. రాజాదులకు కోశదండములవలనఁ గలిగిన తేజస్సు. ౪. శౌర్యము, పరాక్రమము. ౫ శక్తి, బలిమి. ౬. ఉత్సాహము ౭. అర్కము, జిల్లేడు. [illegible]

ప్రతాపసము. సం. వి. అ. పుం. ౧. తెల్లజిల్లేడు. [illegible] ౨ ఒకజాతిరేడి (కే. ని.)

ప్రతాపించు. సం. క్రి. ప్రతాపముచూపు.

మ. కపుతో స్ఫాటికవ్యూహముం దొడరి మెచ్చించెన్ ప్రతాపించి వ్యాసపువర్ణాసన మెక్క (జై. భా. ౫. ౧౬౩.)

ద్వి. గరుడుండు మును సుధాకలశముఁ గొనిన, ఖగణి రాజులు చూడఁగాఁ బ్రతాపించి
అ. మ. క. ౪. ౨౧౧. పా. ౨౦. పం.

ద్వి. నాతి చించాపురినాథుండు నిత్య, మాతత శుభమూర్తియై ప్రతాపించు.
ద్వి. పరమ. ౫. ౩౯౪. పా.

ప్రతారకము. సం. విణ. (అ. ఇకా. అ.) వంచకుఁడు (క. ని.)

ప్రతారణ. సం. వి. ఆ. స్త్రీ. మోసము, వంచన

ప్రతారణము. సం. వి. అ. న. ౧ దాఁటించుట. ౨ మోసపుచ్చుట

ప్రతారము. సం. వి. అ. పుం. ౧. దాఁటించుట. ౨. మోసము

ప్రతారించు. సం. స. క్రి. మోసపుచ్చు.

గీ. కింటుమాటల ఒలిఁ బ్రతారించినట్టి, దంభవాసన, మామనస్తాప ముడుపు.
నైష. ౮. ౧౨౪.

ప్రతారిక. సం. వి. ఆ. స్త్రీ. నాభి, బొడ్డు. (క. ని.)

ప్రతారితుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) మోసపుచ్చఁబడినవాఁడు

ప్రతి ౧ వస్తువు, సదృశవస్తువు

సీ. అన్నెఁడు శిష్యుఁడు దా నిప్పించి యొక్కొక్క ప్రతిని నూఱునుకేయి ప్రతులు గాఁగ
భోజరా. ౭. ౧౪౦

వ్యవ. ఆ పుస్తకమునకు వేయిప్రతులు అచ్చువేయించినారు

౨ స్థలము, పొలము మొదలగువాని భాగము

వ్యవ. ఆయూరిలో మాభూమి నాల్గుప్రతులుగా నున్నది

3 నిదర్శనము

ద్వి. కథలను సీతుఁ గారణంబులును, జెప్పు మాటల విమ్ముఁ జప్పరించుటలు, చాగోష్ఠిగుణ ప్రతిచూపెద వినుము
పండిత. దీక్షా. ౫౨. పా. ౧౪. పం.

ప్రతి. సం. అవ్య. (ఇది సమాసపూర్వపదముగా నుండి యీక్రిందియర్థముల నిచ్చును.) ౧. ఆదానము, స్వీకరించుట. ఉదా: ప్రతిగ్రహణము. ౨. ఆభిముఖ్యము ఉదా: ప్రతిసూర్యగమనము ౩. వారణము ఉదా: ప్రతిషిద్ధము. (సమాసోత్తరపదముగా నుండి లేశము అనునర్థమిచ్చును. ఉదా: శాకప్రతి) ౪. వీప్సను తెలియఁజేయును. ఉదా: ప్రతిదినము, ప్రతిగృహము (ఈక్రింది యర్థములందు వ్యస్తముగా కన్పడుచున్నది వైకృతమని కొందఱు) ౧. సమానము

గీ. వేయు నేటికి నలపాండవేయుసాటి, పిడుఁ
డిల లేడు ప్రతి రఘువీరుఁ డొకఁడు.
విజ. వి ౧ ౯౪.

మ. ... ఎవ్వారు నీప్రతి లే రీభువనత్రయంబున
జగత్ప్రఖ్యాత వైరోచనీ
హరి. ఉ ౧౦. ౨౩౭.

సీ. సరి యుద్ది ప్రతి సదృశము నకఁగు
సాం. వి ౫ ౬౪

౨. ప్రతినిధి, మాఱు.

చ. నీను కీర్తిగ నర్పననే పిదఁగాని కాంధ
[illegible] (వై భా ౧ ౧౦౭)

సీ. . ప్రతి మాఱు బను నన ప్రతినిధి యగు
ఆ. గా. ౨ ౩౦౭

ద్వి. ఎన్నిన జగతి నహి ప్రతి యనఁగ
ద్వి. పరమ. ౫ ౪౩౩ పా.

ఉ. విన్నప మాలకించు రఘువీర నహిప్రతి లోక
మందు నా, కన్న దురాత్ముఁడున్
దా ౪ ౩౯

ఉదా: ప్రతిదినము, ప్రతిగృహము, ప్రతివత్సరము మొ.

ప్రతికంచుకుఁడు. సం. వి. అ. పుం. విరోధి, శత్రువు. (ఆ. ని.)

ప్రతికము. సం. విణ. (అ. ఆ.) కార్షాపణము వెలగలది, కార్షాపణమునకు కొనఁబడినది.

ప్రతికరము. సం. వి. అ. పుం. చేసినదానికి బదులు పారితోషికాదులు చేయుట

ప్రతికర్త. సం. వి. ఋ. పుం. బదులుచేయువాఁడు, విరోధి, శత్రువు.

ప్రతికర్తవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. మరలఁ జెల్లింపఁబడఁదగినది (అప్పు మొ.) ౨. బదులుగా చేయఁదగినది (అపకారాది) ౩. చికిత్సచేయఁదగినది. వి. అ. న. బదులుతీర్చుకొనుట, పగ మొ॥ తీర్చుకొనుట,

ప్రతికర్మము. సం. వి. న. ౧. బదులుచేయుట ౨. చికిత్స ౩. వస్త్రాద్యలంకరణము, సైసేఁత

ప్రతికశ(ష)ము. సం. వి. అ. పుం. కశాఘాతము (చబుకు దెబ్బ) నొందిన గుఱ్ఱము

ప్రతికారము. సం. వి. అ. పుం. ౧. మాఱుచేఁత, బదులుచేయుట, ప్రతిక్రియ. ౨. పగ దీర్చుట ౩. చికిత్స, పరిహారము ౪. నిరోధము, విఘ్నము

ప్రతికారి. సం. విణ. (కా. రీ. రి.) ప్రతికారము చేయువాఁడు.

ప్రతికార్యము. సం. ప్రతికర్తవ్యము

ప్రతికాశము. సం. విణ. (అ. ఆ. అ.) తుల్యమైనది, తుల్యత్వము కలది

ప్రతికుంచితము. సం. విణ. (అ. ఆ. అ.) వంగినది, వంకరైనది

ప్రతికుంజరము. సం. వి. అ. పుం. శత్రువగు కుంజరము.

ప్రతికూపము. సం. వి. అ. పుం. పరిఖ, అగడ్త. (వాచ.)

ప్రతికూలము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. అనుకూలము కానిది, విరుద్ధపక్షమును అవలంబించినది. ౨. వి. అ. న. విపరీతాచరణము.

ప్రతికృతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. మాఱుచేయఁబడినది, ప్రతిక్రియచేయఁబడినది. ౨. పరిహారముచేయఁబడినది, చికిత్సచేయఁబడినది. వి. అ. న. ౧. చేసినదానికి బదులొనఁగు పారితోషికముగాని ౨. విరోధము.

ప్రతికృతి. సం. వి. ఇ. స్త్రీ. మాఱుచేఁత, బదులుచేయుట. [illegible] ప్రతిబింబము, మాఱురూపు. ౪. [illegible] ౫. ప్రతిరోధము, ఎదిరించుట, విరోధము.

ప్రతికృష్టము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. రెండుసార్లు దున్నఁబడినది. ౨. ఆచారాదిహీనత్వముచే నిందింపఁబడినది, త్రోసిపుచ్చఁబడినది. ౩. నీచము, నికృష్టము.

ప్రతిక్రియ. సం. వి. ఆ. స్త్రీ. మాఱుచేఁత, చేసినదానికి బదులుచేయుట. ౨. పగతీర్చుకొనుట. ౩. చికిత్స, పరిహారముచేయుట. ౪. విరోధము. ౫. వస్త్రాద్యలంకరణము, ప్రతికర్మము.

ప్రతిక్రుష్టము. సం. విణ. (అ. ఆ. అ.) దుఃఖితము, దీనము.

ప్రతిక్షయుఁడు. సం. వి. అ. పుం. రక్షకుఁడు. (వాచ.)

ప్రతిక్షిప్తము. సం. విణ. (అ. ఆ. అ.) త్రోలఁగఁబుచ్చఁబడినది. ౨. వారితము, అడ్డగింపఁబడినది. ౩. తిరస్కరింపఁబడినది. ౪. బాధింపఁబడినది. ౫. నిందింపఁబడినది. ౬. ఆక్షేపింపఁబడినది.

ప్రతిఖురము. సం. వి. అ. పుం. ఒకవిధమగు మూఢగర్భము. (వాచ.)

ప్రతిఖ్యాతి. సం. వి. ఇ. స్త్రీ. ప్రసిద్ధి.

ప్రతిగతము. సం. విణ. (అ. ఆ. అ.) పరావృత్తము. వి. అ. న. ౧. పరావర్తించిపోవుట. ౨. పక్షిగతిభేదము, మఱలివచ్చిపోవుట, (ముందఱికిఁబోయి మరలి వెనుకకుఁబోవుట)

ప్రతిగర్జన. సం. వి. ఆ. స్త్రీ. మాఱుగర్జించుట.

ప్రతిగర్హితము. సం. విణ. (అ. ఆ. అ.) నిందింపఁబడినది.

ప్రతిగ్రహము. సం. వి. అ. పుం. ౧. స్వీకారము, గైకొనుట, పుచ్చుకొనుట. ౨. దానము పుచ్చుకొనుట. ౩. దానద్రవ్యము. ౪. సేన వెనుకటిబలము. ౫. తమ్మపడిగము, పతద్గ్రహము. ౬. [illegible] ౭. పరిచయుట.

ప్రతిగ్రహించు. సం. స. క్రి. పుచ్చుకొను.

చ. [illegible] రఘూద్వహుఁడు నిఃస్పృహవృత్తిఁ బ్రతి
గ్రహింప [illegible] నప్పుడె ద్విజగాఢధర్మములు
చూచి యొసంగుఁడు నా

ఉ. రా. ౭. ౨౩౨.

ప్రతిగ్రహీత. సం. వి. ఋ. పుం. ౧. ప్రతిగ్రహించువాఁడు, పుచ్చుకొనువాఁడు. ౨. పెనిమిటి, భర్త. ౩. దానముపుచ్చుకొనువాఁడు.

ప్రతిగ్రాహకుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) దానము పుచ్చుకొనువాఁడు.

ప్రతిగ్రాహము. సం. వి. అ. పుం. దానము పుచ్చుకొనుట. ౨. పతద్గ్రహము, తమ్మపడిగము.

ప్రతిగ్రాహ్యము. సం. విణ. (అ. ఆ. అ.) ప్రతిగ్రహింపఁదగినది, పుచ్చుకొనఁదగినది.

ప్రతిఘటనము. సం. వి. అ. న. మాఱొడ్డుట. (శ. ర.)

ప్రతిఘటిం(యిం)చు. సం. అ. క్రి. మాఱొడ్డు, ఎదిరించు.

వ. ...అఖిలంబును నాచార్యపుత్రప్రచోదితుం డై యుగాంతకాలానలుండునుం బోలెఁ బ్రతిఘటించి నిలిచిన ..

భార. ఆది ౨. ౩౪.

సీ. కాలలోచనునితోఁ బ్రతిఘటించి పదాం బుజమునఁ గన్గొన్న గౌతమతపస్వి.

ఉ. రా. ౭. ౧౯౪.

సీ. పారిజాతకపాదపారిజాతరిపుద్విపారిజాత శ్రీలఁ బ్రతిఘటించి. (దశా ౧. ౨౦.)

క. ప్రతిఘటియింపఁగ వచ్చుచు, ప్రతిభటులకు నసమసమరోగ్ఘల్గుమతోఁదన్. (భీమ. ౧. ౨౧.)

క. అరయ నీయుదయమునకుఁ, గారణమై యేకులంబు గాంభీర్యమునన్, దారాపతిఁ గన్న పయఃపారావారంబుతోడఁ బ్రతిఘటియించెన్. (నైష. ౪. ౯.)

ప్రతిఘట్టించు సం. అ. క్రి. ప్రతిఘటించు

ద్వి. గబ్బున జైనమార్గమై యాది యనుచు, నిబ్బందిజనమును నీయుబ్బు లూర, మెట్టి మాతోఁ బ్రతిఘట్టించి యాడ, పెట్టిన వాదంబు నిల్పి గెల్చినను.

బస. పు ౨. ౫౨౦.

ప్రతిఘము. సం. విణ (ప్ర. అ. అ.) ప్రతికూలము. వి. అ. పుం. ౧ మాఱుదెబ్బ, ప్రతిఘాతము. ౨ కోపము. ౩. పగతీర్చుకొనుట. ౪. మూర్ఖుఁడు. ౫. శత్రువు. ౬. వధము (శే ని)

ప్రతిఘాతనము. సం. వి. అ. న. మారణము, చంపుట.

ప్రతిఘాతము. సం. వి. అ. పుం. ౧. మాఱుదెబ్బ. ౨. ఎదిరించుట. ౩. అడ్డగింత, వారణము, వారించుట. ౪. మాఱుచేఁత. ౫. చంపుట

ప్రతిఘాతి. సం. విణ. (క. వీ. క.) పగతీర్చుకొనువాఁడు.

ప్రతిఘ్నము. సం. వి. అ. న దేహము. (వాచ.)

ప్రతిచింతనము. సం. వి అ న ధ్యానము.

ప్రతిచికీర్ష. సం. వి. ఆ. స్త్రీ. ౧. బదులు చేయుటకునిచ్ఛ. ౨. పగతీర్చుకొననిచ్ఛ.

ప్రతిచేయు. అ. క్రి (ప్రతి + చేయు) సాటి చేయు, పోల్చు

గీ. ఇంతి సెమ్మోము ప్రతిచేసి యున్నచోటఁ
జందురుని మేను పూర్వపక్షంబు నొందు.

విక్ర. ౪. ౧౭.

ప్రతిచ్ఛందము సం. వి అ పుం ౧ ప్రతిమ, ప్రతిరూపము ౨ ప్రతినిధి.

సీ కల్పకారామరేఖలఁ బ్రతిచ్ఛందంబు త్రిదశేంద్రుకోటి కామ్రేడితంబు గీ . మంత్రియున్నయదేవయ్యమహితయశము (ఇట ఔపమ్యవాచకము.) భీమ. ౧ ౫౩.

ప్రతిచ్ఛదనము. సం. వి అ న కప్పడు, కప్పుగువస్త్రము.

ప్రతిచ్ఛన్నము. సం విణ (అ. ఆ అ) కప్పఁబడినది ౨. దాఁపఁబడినది

ప్రతిచ్ఛాయ. సం. వి. ఆ. స్త్రీ. ౧ ప్రతిబింబము, నీడ ౨ ప్రతిరూపము, ప్రతిమ. ౩. సాదృశ్యము, పోలిక.

ప్రతిజంఘ. సం. వి ఆ. స్త్రీ. అగ్రజంఘ, పిక్కలయొక్క ముందిభాగము (వాచ.)

ప్రతిజల్పకము. సం. వి. అ. పుం దూతవాక్యభేదము.

ప్రతిజాగరణము. సం. వి. అ. న. కావలికాచుట

ప్రతికూపము. సం. వి. అ. పుం. పరిఖ, అగడ్త. (వాచ.)

ప్రతికూలము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. అనుకూలము కానిది, విరుద్ధపక్షమును అవలంబించినది. - వి. ౨. న. విపరీతాచరణము.

ప్రతికృతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. మాఱుసేయఁబడినది, ప్రతిక్రియచేయఁబడినది. ౨. పరిహారముచేయఁబడినది, చికిత్సచేయఁబడినది. వి. అ. న. ౧. [illegible] సినదానికి [illegible] పాఠిలోపి కాని ౨. [illegible]

ప్రతికృతి. సం. [illegible] స్త్రీ. మాఱుచేఁత, బదులు [illegible] ప్రతిబింబము, మాఱుగాపు [illegible] ప్రతిసిద్ధ ౯. [illegible] విరోధము.

ప్రతికృష్టము. సం. [illegible] (అ. ఆ. అ.) ౧. [illegible] రెండుచాళ్లు దున్నఁబడినది. ౨. ఆచారాదిహీనత్వము [illegible] నిందింపఁబడినది, త్రోసిపుచ్చఁబడినది. ౩. నీచము, ౪. [illegible] ష్టము.

ప్రతిక్రియ. సం. వి. అ. స్త్రీ. మాఱుచేఁత, చేసినదానికి [illegible] గతిక్రియ [illegible] ౨. చికిత్స, పరిహారము. ౩. విరోధము. ౪. [illegible] అలంకరించుట, [illegible] తీక్ష్ణము.

ప్రతిక్రుష్టము. సం. వి. (అ. ఆ. అ.) దుఃఖితము, [illegible] నము.

ప్రతిక్షయుఁడు. సం. వి. అ. పుం. రక్షకుఁడు. (వాచ.)

ప్రతిక్షిప్తము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. త్రోలఁగఁబుచ్చఁబడినది. ౨. [illegible] వారితము, అడ్డగింపఁబడినది. ౩. తిరస్కరింపఁబడినది. ౪. బాధింపఁబడినది. ౫. [illegible] నిందింపఁబడినది. ౬. ఆక్షేపింపఁబడినది.

ప్రతిఖురకము. సం. వి. అ. పుం. ఒకవిధమగు మూషగర్భము. (వాచ.)

ప్రతిఖ్యాతి. సం. వి. ఇ. స్త్రీ. ప్రసిద్ధి.

ప్రతిగతము. సం. విణ. (అ. ఆ. అ.) పరావృత్తము. - వి. అ. న. ౧. పరావర్తించిపోవుట. ౨. పక్షిగతిభేదము, [illegible] వచ్చిపోవుట, ముందు [illegible] పోయి [illegible] వెనుకకు పోవుట.)

ప్రతిగర్జన. సం. వి. అ. స్త్రీ. మాఱుగర్జించుట.

ప్రతిగర్హితము. సం. విణ. (అ. ఆ. అ.) నిందింపఁబడినది.

ప్రతిగ్రహము. సం. వి. అ. పుం. ౧. స్వీకారము, [illegible] కొనుట, పుచ్చుకొనుట. ౨. దానము పుచ్చుకొనుట. ౩. దానద్రవ్యము. ౪. సేన వెనుకటి [illegible] ౫. తమ్మపడిగము, పతద్గ్రహము. ౬. గ్రహణము. ౭. [illegible] చేయుట.

ప్రతిగ్రహించు. సం. స. క్రి. పుచ్చుకొను.

చ. [illegible] కుమారద్వయంబుకు [illegible] ప్రతి [illegible] మ్మునె [illegible] ధర్మములు చూచి యొసంగుఁడీ [illegible]

[illegible] ౭. ౩౩.

ప్రతిగ్రహీత. సం. వి. ఋ. పుం. ౧. ప్రతిగ్రహించువాఁడు, పుచ్చుకొనువాఁడు. ౨. పెనిమిటి, భర్త. ౩. దానముపుచ్చుకొనువాఁడు.

ప్రతిగ్రాహకుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) దానము పుచ్చుకొనువాఁడు.

ప్రతిగ్రాహము. సం. వి. అ. పుం. దానము పుచ్చుకొనుట. ౨. పతద్గ్రహము, తమ్మపడిగము.

ప్రతిగ్రాహ్యము. సం. విణ. (అ. ఆ. అ.) ప్రతిగ్రహింపఁదగినది, పుచ్చుకొనఁదగినది.

ప్రతిఘటనము. సం. వి. అ. న. మాఱొడ్డుట. (శ. ర.)

ప్రతిఘటిం(యిం)చే. సం. అ. క్రి. మార్కొను, ఎదిరించు.

వ. ...అష్టవసువుల నాచార్యప్రాత్యుత్పాదితుం డై యుగాంతకాలానలుండునుం బోలెఁ బ్రతిఘటించి నిలిచిన ...

భార. ఆది ౬. ౩౭.

సీ. ఫాలలోచనునితోఁ బ్రతిఘటించి పదాంబుజమునఁ గన్గొన్న గౌతమతిపస్వి.

ఉ. రా. ౮. ౧౯౪.

సీ. పారిజాతకపాదపారిజాతరిపుద్వి పారిజాత శ్రీలఁ బ్రతిఘటించి. (దశా ౧. ౬౦.)

క. ప్రతిఘటియింపఁగ వచ్చునె, ప్రతిభటులకు వసనుసమగఫల్గునతోడన్. (భీమ. ౧. ౬౧.)

క. ఆరయ నీయుదయమువలఁ, గారణమై యేకులంబు గాంభీర్యమునన్, దారాపతిఁ గన్న పయఃపారావారంబుతోడఁ బ్రతిఘటియించెన్. (సైమ. ౪. ౯)

ప్రతిఘట్టించే సం. అ. క్రి. ప్రతిఘటించు

ద్వి గబ్బున జైనమార్గమై యాది యానుచు, నిబ్బందిజనమును గీయుబ్బ లూర, మెట్టి మాతోఁ బ్రతిఘట్టించి యాద, సెట్టణ వాదంబు నిల్పి గెల్చినమ.

బస పు ౬. ౫౬౦.

ప్రతిఘము. సం. విణ (౧ అ. అ) ప్రతికూలము. వి. అ. పుం. ౧. మాఱుదెబ్బ, ప్రతిఘాతము ౨. కోపము. ౩. పగతీర్చుకొనుట. ౪. మూర్ఖుఁడు. ౫. శత్రువు. ౬. వధము (కే వి)

ప్రతిఘాతనము. సం. వి. అ. న. మారణము, చంపుట.

ప్రతిఘాతము. సం. వి. అ. పుం. ౧. మాఱుదెబ్బ. ౨. ఎదిరించుట. ౩. అడ్డగింత, వారణము, వారించుట. ౪. మాఱుచేఁత. ౫. చంపుట.

ప్రతిఘాతి. సం. విణ. (క. వి. క.) పగతీర్చుకొనువాఁడు.

ప్రతిఘ్నము. సం. వి. అ. న. దేహము. (వాచ.)

ప్రతిచింతనము సం. వి. అ. న. ధ్యానము.

ప్రతిచికీర్ష. సం. వి. ఆ. స్త్రీ. ౧ బదులు. చేయుటకునిచ్ఛ. ౨. పగతీర్చుకొననిచ్ఛ.

ప్రతిచేయు. అ. క్రి (ప్రతి + చేయు) సాటిచేయు, పోల్చు

గీ. ఇంతిసెమ్మోము ప్రతిచేసి యున్నచోటఁ
జందురునిమేను పూర్వపక్షంబు నొందు.

విక్ర. ౪. ౧౮.

ప్రతిచ్ఛందము. సం వి అ పుం ౧ ప్రతిమ, ప్రతిరూపము ౨ ప్రతినిధి

సీ కల్పకారామరేఖకుఁ బ్రతిచ్ఛందంబు త్రిదశేంద్రుకెంటి కామేహింతంబు, గీ. మంత్రియున్నయదేవసద్యముహితయశము. (ఇట నౌపమ్యవాచకము.) భీమ. ౧ ౫౩

ప్రతిచ్ఛదనము సం వి అ న కప్పడు, కప్పగువస్త్రము.

ప్రతిచ్ఛన్నము. సం విణ (అ. ఆ అ) కప్పఁబడినది ౨. దాఁచఁబడినది.

ప్రతిచ్ఛాయ. సం. వి. ఆ స్త్రీ. ౧ ప్రతిబింబము, నీడ ౨ ప్రతిరూపము, ప్రతిమ. ౩. సాదృశ్యము, పోలిక.

ప్రతిజంఘ. సం వి ఆ. స్త్రీ. అగ్రజంఘ, పిక్కలయొక్క ముందిభాగము (వాచ)

ప్రతిజల్పకము. సం. వి. అ పుం దూతవాక్యభేదము.

ప్రతిజాగరణము. సం వి. అ. న. కావలికాచుట

ప్రతిజాగరము. సం. వి. అ. పుం. ౧. మేలుకొనుట, మెలఁకువ. ౨. హెచ్చరిక. ౩. కాఁచుట.

ప్రతిజిహ్వ. సం. వి. ఆ. స్త్రీ. చిఱునాలుక, కొండనాలుక.

ప్రతిజ్ఞ. సం. వి. ఆ. స్త్రీ. ౧. ఏదేనొకపనిని దప్పక చేసెదనని దృఢముగా చెప్పుట. ౨. ఒప్పుకొనుట, అంగీకారము ౩. (న్యాయ) సాధ్యత్వముచేత పక్ష నిర్దేశము (పంచాంగన్యాయము యొక్క అవయవ భేదము)

ప్రతిజ్ఞాంతరము. సం. వి. అ. న. (న్యాయ) నిగ్రహస్థానభేదము (ప్రతిజ్ఞాతార్థమునకు ప్రతిషేధము కలుగఁగా స్వవికల్పమువలన తదర్థము నిర్దేశించుట)

ప్రతిజ్ఞాతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. దృఢముగాఁ జెప్పఁబడినది ౨. ప్రతిజ్ఞ చేయఁబడినది ౩. అంగీకరింపఁబడినది. వి. అ. న. ప్రతిజ్ఞ.

ప్రతిజ్ఞాతవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ప్రతిజ్ఞ చేయఁదగినది. ౨. అంగీకరింపఁదగినది.

ప్రతిజ్ఞానము. సం. వి. అ. న. ౧. చెప్పుట, దృఢముగాఁ జెప్పుట ౨. అంగీకారము ౩. ప్రతిజ్ఞ.

ప్రతిజ్ఞాసన్న్యాసము. సం. వి. అ. పుం. ౧. ప్రతిజ్ఞ [illegible] ౨. (న్యాయ) ప్రతిజ్ఞాహాని, ప్రతిజ్ఞను దిగవిడుచుట

ప్రతిజ్ఞాహాని. సం. వి. ఇ. స్త్రీ. (న్యాయ) ప్రతిజ్ఞను దిగవిడుచుట

ప్రతిజ్ఞేయము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ప్రతిజ్ఞ చేయఁదగినది. ౨. అంగీకరింపఁదగినది.

ప్రతితంత్రసిద్ధాంతము. సం. వి. అ. పుం. వాదిప్రతివాదులందొకఁడుమాత్రము ఒప్పుకొన్న సిద్ధాంతము.

ప్రతితరము. సం. వి. అ. పుం. కదపుఁజేయి, ఓడకొడ్డు లోనగు తరణసాధనము. (వాచ.)

ప్రతితాలి. సం. వి. ఈ. స్త్రీ. తాళపుఁజెవి.

ప్రతితాళము. సం. వి. అ. పుం. (సం.గీ) తాళభేదము

ప్రతితూణి. సం. వి. ఈ. స్త్రీ. వాతరోగభేదము.

ప్రతిదానము. సం. వి. అ. న. ౧. వస్తువుల మార్పు, పరివర్తనము ౨. దాపనిచ్చినదానిని మరల నిచ్చుట, న్యాసప్రత్యర్పణము.

ప్రతిదారణము. సం. వి. అ. న. ౧. విదారణము, చీల్చుట. ౨. యుద్ధము

ప్రతిదివము. సం. వి. న్. పుం. ౧. దినము. (విశ్వము) ౨. సూర్యుఁడు. (వాచ.)

ప్రతిదృష్టాంతసమము. సం. వి. అ. పుం. (తర్క) ఒకవిధమైన [illegible] సమాధానము.

ప్రతిదేయము. సం. విణ. (అ. ఆ. అ.) మరల నియ్యఁదగినది. వి. అ. న. ౧. కుదువ, తాకట్టు. ౨. తీసికొనిమరల నియ్యఁదగిన వస్తువు.

ప్రతిద్వంద్వి. సం. విణ. (న్. నీ. న్.) ౧. పగవాఁడు, శత్రువు. ౨. ప్రతికూలుఁడు, ఒవ్వనివాఁడు. ౩. తుల్యరూపుఁడు, సమానుఁడు. ౪. ఎవ్వనితో ద్వంద్వయుద్ధము చేయఁబడునో వాఁడు.

ప్రతిధ. సం. వి. ఆ. స్త్రీ. ప్రతివిధానము, ప్రతీకారము.

ప్రతిధానము. సం. వి. అ. న. నిరాకరణము. (వాచ.)

ప్రతిధ్వని. సం. వి. ఇ. పుం. ప్రతిశబ్దము.

ప్రతిధ్వానము. సం. వి. అ. పుం. ప్రతిధ్వని.

ప్రతిన. వి (సం. ప్రతిజ్ఞా.) ౧. ప్రతిజ్ఞ, శపథము

క. ఈప్రతిన యెట్టిదొకోఁగున, నప్రతిహతవృత్తి
నెగడు నట్టిదొకోఁగు లో, నప్రభువ నీవ చేయ
న,త్రప్రకట రాత్రిమప్రాప్తుఁడ నగుదుక
నర గ్రో ౨. ౧౭౬

గీ. గాతిఎాగింగఁ బాపి యిక్కడకు రాక్క,
సిద్ధివాహినిఁ బ్రవహింపఁజేసి కాని, లింగి
సంస్థాపనముఁ గల్పింప మనచు, బాహు
.ంయము లేకుండఁ బ్రతిన బట్టి.
భీమ ౪. ౧_౧.

౨ ప్రతిజ్ఞా వాక్యము.

సీ. అర్జును శౌర్యాది వనిలోన చేసిన యుత్త
రితోఁ బలికిన ప్రతిన నెఱప
భార వి ౬ ౬౦౧

క. ని ప్రతిన బలుకుమేనకకు
చంద్రా. ౩ ౫౦

౩ పట్టుదల, దృఢదీక్ష.

గీ. భర్తపని పూని నిజముగాఁ బ్రతిన బట్టి,
పోదు రావంచ కాననంబునకు
కాశీ ౭. ౩౭

ఆ. ప్రతిన వలదు వైరిం బట్టిన నృపతికి, దండు
వెడలఁ దీఱుకుండుఁ బీఱు.(ఆము. ౪. ౨౭౩.)

(సీతాదేవి) క. .. తా, మతిఁ దలఁచినటుల
పట్టిన ప్రతినయు నెఱవేర్పఁ దప్పి భావం
బసదే. (భా రా ౩. ౧౩౨)

౪. నియమము, నిష్ఠ.

ఆ నిర్జితేంద్రియుండు నిష్కాపరుం డంచు, నప్పు
పారసారెఁ జెప్పె దీవు, వీనిఁ బ్రతిన చెఱచి
విటుఁ జేసి తెచ్చినఁ, గలదె పంద మనినఁ
గాంత పలికె. (వైజ. ౨. ౭౭.)

౫. సామ్యము.

సీ. ప్రియపుణ్యఫలలీలఁ జెంద్రు మీఱుటఁజేసి
జంబీరములు కొంత సవతు వచ్చు, కంచుకా
వరణసంగతులు గాంచుటఁజేసి ద్రాక్ష
గుత్తులు కొంత ప్రతిన వచ్చు.
ముకుంద. ౨. ౫౫.

ప్రతినందనము సం వి. అ. న ఆశీర్వాదాదులచే సంభావించుట.

ప్రతినప్త సం. వి. ఋ. పుం మునిమనుమఁడు, ప్రపౌత్రుఁడు (వాచ)

ప్రతినవము సం. విశే. (అ. ఆ. అ) నూతనము, క్రొత్తది (వాచ)

ప్రతినాదము సం వి అ పుం ప్రతిశబ్దము, మాఱుమ్రోత

ప్రతినాయకుఁడు సం వి అ. పుం కృతియందలి నాయకునకుఁ బ్రతికూలుఁడగు నాయకుఁడు (రామాయణమందు నాయకుఁడు రాముఁడు, ప్రతినాయకుఁడు రావణుఁడు.)

ప్రతినిధి సం వి. ఇ. పుం. ౧ [illegible] ౨. మాఱు

ప్రతినియమము సం వి. అ. పుం. ౧ వ్యవస్థ, ఏర్పాటు.

ప్రతినిర్దేశ్యము సం. విశే. (అ. ఆ. అ.) మొదట నిర్దేశింపఁబడినదై గుణాంతరము విధించుటకును, దెలియఁగోరిన యర్థమును బ్రతిపాదించుటకును మరల నిర్దేశింపఁబడునది. ('సూర్యుఁడెట్లుగా నుదయించుచున్నాఁడు. ఎట్లుగా అస్తమించుచున్నాఁడు' నుచో ఎట్లుగాననుటను మరల నిర్దేశించుట యుపయోగించిన యెఱుపు గుణముతోనే యస్తమించునని తెలుపును.)

ప్రతినిర్యాతనము. సం. వి. అ. న ౧ మరల నిచ్చివేయుట ౨. పగదీర్చుకొనుట, మాఱుచేత.

ప్రతినివర్తనము. సం. వి. అ. న. ౧. లభించిన వస్తువునుండి నివర్తించుట. ౨. నివారణము.

ప్రతినివిష్టము. సం. విణ. (అ. ఆ. అ.) పట్టు పట్టఁబడునది. (శ. ర.) చలపాది, పట్టుదల గలది (ఆ. ని.)

ప్రతినివేశము. సం. వి. పుం. ఒక్కర, పట్టుదల, చలము.

ప్రతిపక్షము. సం. విణ. (అ. ఆ. అ.) సదృశము, సమానము. — వి. అ. పుం. ౧. విరుద్ధపక్షము. ౨. శత్రువు, ఎదిరి. ౩. (వ్యవహారమందు) ప్రతివాది, విపక్షుఁడు.

ప్రతిపక్షి. సం. వి. (న్. ఇ. న్.) ప్రతిబలుఁడు.

ప్రతిపక్షితము. సం. విణ. (అ. ఆ. అ.) ప్రతిపక్షముగలది. — వి. అ. పుం. (న్యాయ) సత్ప్రతిపక్షమను దోషముతోఁ గూడిన హేతువు (ఇది యొక హేత్వాభాసము.)

ప్రతిపత్తి. సం. వి. ఇ. స్త్రీ. ౧. ప్రాప్తి, పొందుట. ('స్వర్గప్రాప్తి') ౨. ఎఱుక, తెలివి, జ్ఞానము. ('శబ్దార్థప్రతిపత్తి' 'అభేదప్రతిపత్తి') ౩. ప్రవృత్తి, పూనిక. ౪. ప్రాగల్భ్యము, నేర్పు. ౫. గౌరవము. ౬. పదప్రాప్తి. ౭. ఫలశూన్యమగు కర్మాంగవిశేషము (ఇది మీమాంసకార్థము. శ్రాద్ధాదులందు దత్తమగు ద్రవ్యము కుశమయబ్రాహ్మణపక్షమున జలాదులందు నిక్షేపించుటయు ఫలశూన్యమగు కర్మాంగము) ౮. ప్రవేశము. (శ. ర.)

ప్రతిపత్తిపటహము. సం. వి. అ. పుం. వాద్యభేదము, నగారా.

ప్రతిపత్తిభేదము. సం. వి. అ. పుం. మతభేదము, అభిప్రాయభేదము.

ప్రతిపత్తిమంతుఁడు. సం. విణ. (త్. వ. తీ. త్.) ౧. ప్రగల్భుఁడు, శూరి. ౨. బుద్ధిమంతుఁడు, తెలివిగలవాఁడు. ౩. పూనికయందు చుఱుకుఁదనముగలవాఁడు. ౪. ప్రసిద్ధుఁడు, గొప్పవాఁడు.

ప్రతిపత్తు. సం. వి. ద్. స్త్రీ. ౧. ప్రవేశము. ౨. ఉపక్రమము, ప్రారంభము. ౩. బుద్ధి, జ్ఞానము. ౪. ద్రగడవాద్యము. ౫. పాడ్యమి. ౬. బహిష్పవమానస్తోత్రమందు ప్రథమస్తుతి. (వాచ.) అవతారికయగుశ్లోకము. ౭. బాధము. (కే. ని.)

ప్రతిపన్నము. సం. విణ. ౧. ప్రాప్తము, పొందఁబడినది. ౨. అవగతము, తెలియఁబడినది. ౩. స్వీకృతము, చేకొనఁబడినది.

ప్రతిపర్ణశిఫ. సం. వి. ఆ. స్త్రీ. ద్రవంతీవృక్షము.

ప్రతిపాదకము. సం. విణ. (అ. ఇకా. అ.) ౧. ఇచ్చునది. ౨. నిరూపించునది, స్థాపించునది. ౩. బోధకము, తెలుపునది, వివరించునది. ౪. ప్రాపకము, పొందించునది.

ప్రతిపాదనము. సం. వి. అ. న. ౧. దానము, ఇచ్చుట. ('పాత్రప్రతిపాదనము') ౨. నిరూపణము. ౩. బోధనము, తెలుపుట, వివరించుట. ౪. నెఱవేర్చుట, నిర్వర్తనము. ౫. కలిగించుట. ౬. ఉపక్రమించుట.

ప్రతిపాదయిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) ౧. బోధకుఁడు. ౨. దాత, ఇచ్చువాఁడు. ౩. నిరూపకుఁడు.

ప్రతిపాదించు. సం. స. క్రి. ౧. ఇచ్చు, దానముచేయు.

క. క్షితిపతులవలన సముపార్జితమైన ధనంబు
... దీనిం, బ్రతిపాదింపంగవలయుఁ బాత్ర
వశమునన్. (భాగ. సభా. ౧. [illegible])

౨. తెలుపు, నిరూపించు.

౪. ఉపనిషదుక్తికథంబులు, బ్రహ్మతత్త్వ మగు నిన్నుఁబ్రతిపాదించుచున్. (కళా. ౫. ౧౧౩.)

౩. కలిగించు (విల్యమ్సు)

ప్రతిపాదితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ప్రతిపాదింపఁబడినది, దత్తము, ఇయ్యఁబడినది ౨. నిరూపితము. ౩. బోధితము, తెలుపఁబడినది. ౪ చెప్పఁబడినది. ౫. కలిగింపఁబడినది

ప్రతిపాద్యము. సం. విణ. (అ. ఆ. అ.) ప్రతిపాదింపఁదగినది.

ప్రతిపాలకుఁడు. సం. విణ. (అ. అ. అ.) రక్షకుఁడు.

ప్రతిపాలనము. సం. వి. అ. న. రక్షణము.

ప్రతిపాలించు. సం. స. క్రి. రక్షించు.

వ. ఇట్లు ప్రస్తావశరాది వివాహంబులవలన సమస్తలోకంబులుం దానయై విష్ణుండు ప్రతిపాలించును. (వి. పు. ౪. ౧౮)

ప్రతిపాలితము. సం. విణ. (అ. ఆ. అ.) రక్షితము.

ప్రతిపూజనము. సం. వి. అ. న. ౧ ఒకరు చేసిన పూజనమునకు బదులుపూజనము చేయుట ౨. ఎదుర్కొని పూజించుట. ౩ ఒకరినొకరు పూజించుట, వందనాదులు చేయుట.

ప్రతిపోల్చు. స. క్రి. (ప్రతి + పోల్చు.) సరిపోల్చు.

ద్వి. బలగర్వమున మిమ్ముఁ బ్రతిపోల్పఁ జాలు,
బలియుర వానరపతులఁ జెక్కెంద్ర.
రం. రా. బాల. ౧౯. పొ ౨. పం.

ప్రతిప్రణామము. సం. వి. అ. పుం. ఒకరు చేసిన ప్రణామమునకు బదులుచేయు ప్రణామము, మాఱుమ్రొక్కు.

ప్రతిప్రయాణము. సం. వి. అ. న. మరలి వచ్చుట, మరలఁబాటు

ప్రతిప్రశ్నము సం. వి. అ. పుం. ౧. ఒక ప్రశ్నకు బదులుగా నడిగెడి ప్రశ్నము. ౨. ఉత్తరము, ప్రత్యుత్తరము.

ప్రతిప్రసవము. సం. వి. అ. పుం. (వ్యాక.) బాధకబాధకము, సామాన్యవిధిని బాధించెడి విశేషవిధిని బాధించు సూత్రాదికము.

ప్రతిప్రస్థాత. సం. వి. ఋ. పుం. అధ్వర్యునకు సహాయుఁడైన ఋత్విగ్భేదము.

ప్రతిప్రస్థానము. సం. వి. అ. న. శత్రుపక్షమును చేరుట, విరుద్ధపక్షము నాశ్రయించుట.

ప్రతిప్రహారము. సం. వి. అ. పుం. ౧. మాఱుదెబ్బ, దెబ్బకుఁదగిన మాఱుదెబ్బ. ౨. ప్రతిఘాతభేదము.

ప్రతిఫలనము సం. వి. అ. న. ౧. ప్రతిబింబించుట. ౨. సాదృశ్యము.

ప్రతిఫలము. సం. వి. అ. పుం. ౧. ప్రతిబింబము. ౨. చేసినకర్మమునకు ననురూపమైన ప్రతీకారము, తగినఫలము.

ప్రతిఫలించు. సం. అ. క్రి. ౧. ప్రతిబింబించు.

గీ. తరుణి కడు వింత నీముఖదర్పణమునఁ, బ్రతి
ఫలించెను శుకదష్టపక్వబింబఫలము ...
ఉ. రా. ౬. ౪౦౮.

౨. తగినప్రతికారమునిచ్చు.

ప్రతిఫలితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ప్రతిబింబించినది. ౨. తగినప్రతికారము చేయఁబడినది.

ప్రతిబంధకము. సం. విణ. (అ. ధికా. అ.) ౧. బంధించునది, కట్టునది. ౨. అడ్డగించునది, ప్రతిరోధకము. ౩. ఎదిరించునది, విరోధించునది. ౨. వి. అ. పుం. విటపము, కొమ్మ.

ప్రతిబంధనము. సం. వి. అ. న. ౧. బంధించుట, కట్టుట. ౨. చెఱయిడుట. ౩. అడ్డగింత, ప్రతిరోధనము.

ప్రతిబంధము. సం. వి. అ. పుం. ౧. బంధించుట, కట్టుట. ౨. అడ్డగింత, ప్రతిరోధనము. ౩. ఎదురించుట, మాఱొడ్డుట. ౪. ముట్టడి. ౫. సంబంధము. ౬. ఆశాభంగము, మనస్సు చెడుట. ౭. (సాంఖ్య) వ్యాప్తి, నియతసంబంధము. (అగ్నిధూమములకుం గల యెడదెగని సంబంధము)

ప్రతిబంధి. సం. విణ. (న్. నీ. న్.) ౧. బంధించునది. ౨. అడ్డగించునది. -వి. ఇ. పుం., ఇ. ఈ. స్త్రీ. ౧. ఆక్షేపము. ౨. ప్రకృతమగు వాదికల్పమునందుఁ బ్రవర్తించినపురుషునిఁ గూర్చి ప్రకృతమగు కల్పాంతరమును ఆపాదించుట. (ఇది ప్రతివాదిమతమందు అనిష్టాంతరప్రసంగము కలిగించు వాక్యమగును. దీనివలన వాదికి వలెనే ప్రతివాదికిని అనిష్టప్రసక్తి కలుగును.)

ప్రతిబంధించు. సం. స. క్రి. ౧. అడ్డగించు.

వ. మహాఋషుల వదలించి పితరులఁ బ్రతిబంధించి వసువులఁ బరిమార్చి
హర. ౩. ౯.

౨. ఒకదానికి చేర్చికట్టు. ౩. (రత్నాదులను) చెక్కు, తాపు.

ప్రతిబంధువు. సం. వి. ఉ. పుం. బంధుసమానుఁడు. (దౌహిత్రాది.)

ప్రతిబద్ధము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. (ఒకదానికి) బంధింపఁబడినది, కట్టఁబడినది. ౨. సంబద్ధము, సంబంధించినది. ౩. ప్రతిరుద్ధము, అడ్డగింపఁబడినది. ౪. స్థగితము, తాపఁబడినది. ౫. వ్యాపకము, నియతసంబంధము గలది, ఎల్లప్పుడు ఎడదెగక సంబంధించియుండునది. (ధూమమునందు అగ్ని ప్రతిబద్ధము)

ప్రతిబలుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. బలవంతుఁడు. ౨. సమానబలుఁడు. -వి. అ. పుం. శత్రువు.

ప్రతిబాధకము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. మరల్చునది, మఱలఁ దఁజేయునది, ఆఁపునది. ౨. అడ్డగించునది.

ప్రతిబాధి. సం. విణ. (న్. నీ. న్.) అడ్డగించునది. -వి. న్. పుం. విరోధి.

ప్రతిబాహువు. సం. వి. ఉ. పుం. బాహువుయొక్క అగ్రము. (వాచ.)

ప్రతిబింబము. సం. వి. అ. పుం. న. ౧. ప్రతిఫలనము. ౨. ప్రతిమ.

(బుధుని వర్ణన) సీ. ప్రతిబింబమో కాని రజనివల్లభునకు, ఛాయాకరమొ కాని యమృతరుచికి. (ఇటసాటి యనిభావము.)
కాశీ. ౪. ౧౯౧.

ప్రతిబింబవాదము. సం. వి. అ. పుం. జీవుఁడు ఈశ్వరునకుఁ బ్రతిబింబమని స్థాపించుటకైన వాదము. (ఇది వేదాంతులవాదములలో నొక భేదము.)

ప్రతిబింబించు. సం. అ. క్రి. మాఱురూపము తోఁచు, ప్రతిఫలించు.

వ. తొట్టితొట్టి యెడనెడ మడువులు గట్టినసజ్జకపుగొజ్జంగినీరునందుఁ బ్రతిబింబించు నవ్వురాకాంతలవదనారవిందంబులలోపలంబడి తేలియాడువాఁడని చేపంటిబంటులవడువునై ... (భీమ. ౫. ౧౨౦.)

ప్రతిబింబితము. సం. విణ. (అ. ఆ. అ.) ప్రతిఫలితము, ప్రతిఫలించినది.

ప్రతిబుద్ధము. సం. విణ. (అ. ఆ. అ.) జాగరితము, మేలుకొన్నది. ౨. తెలివినొందినది, మరల సంజ్ఞవచ్చినది. ౩. వికసించినది, విరిసినది. ౪. తెలియఁబడినది, జ్ఞాతము.

ప్రతిబుద్ధి. సం. వి. ఇ. స్త్రీ. ౧. మేలుకొనుట. ౨. ప్రతికూలమైన యుద్దేశము.

ప్రతిబోధకము. సం. విణ. (అ. ధికా. అ.) ౧ మేలుకొలుపునది. ౨. తెలుపునది, ఎఱిఁగించునది.

ప్రతిబోధనము. సం. విణ. (అ. ఆ. అ.) మేలుకొలుపునది. -వి. అ. న. ౧. మేలుకొలుపుట. ౨. బోధించుట. ౩. జ్ఞానము, తెలివి.

ప్రతిబోధము. సం. వి. అ. పుం. ౧. మేలుకొనుట, జాగరణము. ౨. జ్ఞానము, ఎఱుక. ౩. బోధనము, ఉపదేశము. ౪. వివేకము. ౫. స్మరణము. విణ. (అ. ఆ. అ.) మేలుకొన్నది, జాగరితము. ౨. ఎఱుఁగునది, తెలిసికొనునది.

ప్రతిబోధి. సం. విణ. (న్. నీ. న్.) ఎఱుఁగఁబోవువాఁడు, ప్రతిబోధమునొందఁబోవువాఁడు.

ప్రతిబోధితుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. మేలుకొలుపఁబడినవాఁడు. ౨. బోధింపఁబడినవాఁడు.

ప్రతిభ. సం. వి. ఆ. స్త్రీ. ౧. తోఁపిక, స్ఫూర్తి. ౨. దీప్తి, కాంతి. ౩. బుద్ధి. ౪. ప్రత్యుత్పన్నబుద్ధి, అప్పటప్పటికి క్రొత్తక్రొత్తగా వికసించెడుబుద్ధి.

ప్రతిభటించు. సం. అ. క్రి. ౧. పోటీయగు, సదృశమగు.

క. ఇప్పు డిపాట వాతోడం బ్రతిభటింపఁ గలయది. (కాశీ. ౧. ౧౦౦.)

౨. ప్రతియోధుఁడగు.

క. భీమునేచుంచును వానికి వక్కాణంబుగా మల్లయుద్ధసన్నద్ధుం డయి ప్రతిభటించి నిలిచె నంత. (భార. సభా. ౧. ౨౦౧.)

౩. ఎదిరించు, అడ్డగించు.

సీ. గుణకంబళాదుల గోవృషంబులఁ జిన్ని, పరవృషభము లని ప్రతిభటించు ...
భాగ. ౧౦. పూ. ౪౩౦.

ప్రతిభటుఁడు. సం. వి. అ. పుం. ప్రతిస్పర్ధి, ఎదిరి.

ప్రతిభయము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. భయంకరము. ౨. పాయకరము, ఆపత్కరము. -వి. అ. న. భయము.

ప్రతిభాతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. దీప్తిగలది. ౨. జ్ఞానమును బొసంగినది, తెలియఁబడినది.

ప్రతిభానము. సం. వి. అ. న. ౧. దీప్తి, కాంతి. ౨. బుద్ధి. ౩. ప్రతిభ, ప్రత్యుత్పన్నబుద్ధి.

ప్రతిభావంతుఁడు. సం. విణ. (త్. వతీ. త్.) ౧. దీప్తిగలవాఁడు. ౨. బుద్ధిమంతుఁడు. -వి. త్. పుం. ౧. సూర్యుఁడు. ౨. చంద్రుఁడు. ౩. అగ్ని.

ప్రతిభాష. సం. వి. ఆ. స్త్రీ. ప్రత్యుత్తరము, మాఱుపలుకు.

ప్రతిభాషించు. సం. అ. క్రి. మాటలాడు.

వ. ప్రాణావసానకాలంబున .. సంపతితోడం బ్రతిభాషించుచు ననాయాసంబునఁ గర్మశరీరంబులు విడిచి (పానందో ౧. ౧౩౧.)

ప్రతిభాసనము. సం. వి. అ. న. ౧. తోఁపిక, స్ఫురణము. ౨. పోలిక.

ప్రతిభాసము. సం. వి. అ. పుం. ౧. మనస్సున కటాలున తోఁచుట. ౨. తోఁపిక, స్ఫురణము.

౩. ప్రకాశము. ౪. మాయ. -విణ (అ. ఆ. అ.) ప్రకాశమానము, వెలుఁగునది.

ప్రతిభాసించు. సం. ౧౦ క్రి. ౧. స్ఫురించు.

వ. పరశురామదత్తం బయిన భార్గవాస్త్రం బను పేరిటి మహాశీయసాధనంబు రాధేయునకుం బ్రతిభాసింపకుండె.
భార. కర్ణ. ౩ ౩౪౨.

౨. స్పష్టమగు, ప్రకాశించు.

వ. అది విని నభవదభ్యర్థితం బైనయర్థంబు ప్రతిభాసించును. భార. శాం. ౬. ౭౯.

ప్రతిభిన్నము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. వాటఁబడినది, భేదింపఁబడినది ౨. ఉత్పాటింపఁబడినది, పెకల్పఁబడినది ౩. [illegible] సంబంధించినది.

ప్రతిభుఁడు. సం. వి. అ. పుం. ([illegible]) జమానుకుఁడు.

ప్రతిభువు. సం. వి. ఊ. పుం. పూఁటకాఁపు.

ప్రతిభేదనము. సం. వి. అ. న. ౧. ఉత్పాటనము, చీల్చుట. ౨. నేత్రాదులను పెకల్చుట. ౩. విభాగించుట, వేఱుపఱచుట.

ప్రతిభేదము. సం. వి. అ. పుం. ౧. ఉత్పాటనము, పెకల్చుట ౨. చీల్చుట, ఛేదించుట ౩. కనిపెట్టుట, కనుఁగొనుట.

ప్రతిమ. సం. వి. ఆ. స్త్రీ. ౧. శిలాదినిర్మితమగు విష్ణ్వాదిమూర్తి ౨. విగ్రహము, బొమ్మ, పతిమ. ౩. సాదృశ్యము. పోలిక ౪. ప్రతిబింబము ౫. అనుకృతి. ౬. చిహ్నము ౭. ఏనుఁగు వాతకుంభముక్రింది దంతములనడిమి చోటు, గజదంతబంధము.

ప్రతిమండలము. సం. వి. అ. న. సూర్యాదుల మాఱుటబింబము. ౨. సూర్యాదుల పరివేషము, పరిధి.

ప్రతిమల్లుఁడు. సం. వి. అ. పుం. ప్రతిభటుఁడు. శత్రువు.

ప్రతిమానము. సం. వి. అ. న. ౧. ఉపమానము, మాదిరి. ౨. శిలాదినిర్మితవిష్ణ్వాదిమూర్తి, విగ్రహము, పతిమ. ౩. ప్రతిబింబము. ౪. సాదృశ్యము, పోలిక. ౫. ఏనుఁగువాతకుంభము క్రింది దంతములనడిమిచోటు.

ప్రతిమార్గకము. సం. వి. అ. పుం. ఆకాశచారియగు సౌభపురము.

ప్రతిమాల. సం. వి. ఆ. స్త్రీ. అంత్యాద్యక్షరపద్యరాజి, పద్యముల జ్ఞప్తియొక్క పరీక్షకై యొక పద్యము చివరి యక్షరముతో నారంభించి చదివెడు పద్యముల వరుస. (శ్రా, శ. ర.)

ప్రతిముక్తము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కట్టఁబడినది, పరిహితము. (వస్త్రము.) ౨. తొడుగఁబడినది (కవచము.) ౩. విడువఁబడినది, పరిత్యక్తము.

ప్రతిముఖము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ముఖమున కెదురుగా నున్నది, అభిముఖము. ౨. దగ్గఱది, సన్నిహితము.

-వి. అ. న. ఒకనాటకసంధి. (చూ. సంధి.)

ప్రతిమూర్తి. సం. వి. ఇ. స్త్రీ. ప్రతిమ, ప్రతిరూపము.

ప్రతిమె. వి. (సం. ప్రతిమా.) ప్రతిమ, విగ్రహము.

క. ఆ ప్రతిమెలు నిలుపఁగవలయు నచట
మృదుపీఠములన్. (భాగ. ౬.) (చి.వి.)

ప్రతిమోచనము. సం. వి. అ. న. ౧. సడల్చుట, ప్రిదులఁజేయుట. ౨. పగతీర్చుకొనుట. ౩. విడిచి పుచ్చుట.

ప్రతియత్నము. సం. విణ. (అ. ఆ. అ.) ఒకరి ప్రయత్నమునకు మాఱుగ తగిన ప్రయత్నము చేయునది.

వి. అ. పుం. ౧. ప్రయత్నము. ౨. గుణాంతర మును గలిగించుట, సంస్కారము. ౩. రచన. ౪. వాంఛ, ఇచ్ఛ ౫. ఉపగ్రహము, అను కూల్యముచేత. ౬. నిగ్రహించి. ౭. గ్రహ ణము. ౮. (నిగ్రహము (పరిగ్రహము ?) ౯. చేకొనుట.

ప్రతియాతన. సం. వి. ఆ. స్త్రీ. ౧. ప్రతిమ. ౨. తుల్యయాతన. (శ. ర.)

ప్రతియాతనము. సం. వి. అ. న. పగదీర్చి కొనుట.

ప్రతియానము. సం. వి. అ. న. మరలిపోవుట, జారుకొనిపోవుట

ప్రతియుద్ధము. సం. వి. అ. న. ఎదుర్కొని యుద్ధముచేయుట, మార్కొనుట.

ప్రతియోగము. సం. వి. అ. పుం. ౧. విరోధము. ౨. విరుద్ధసంబంధము. ౩. ఎదుర్చుట, అడ్డగించుట.

ప్రతియోగి. సం. విణ. (న. నీ. న.) ౧. విరోధి, విరోధించునది. (న్యాయ ఘటాది, ఘటాద్యభావమునకు ప్రతియోగి) ౨. విరుద్ధ పక్షము. ౩. (విశిష్టబుద్ధినియామకమగు సంసర్గముయొక్క) సంబంధిభేదము. (చంద్రతుల్యముఖము అనుచోట సాదృశ్యమునకు చంద్రుఁడు ప్రతియోగి, ముఖము అనుయోగి ఇట కేవలముఖమనక చంద్రతుల్యముఖమనుచోఁ గల విశిష్ట బుద్ధియందు విశేషణముగా భాసించునది సంసర్గముయొక్క ప్రతియోగి, విశేష్యముగా భాసించునది సంసర్గముయొక్క అనుయోగి. ఇట్లే 'ఘటవద్భూతలము' అనుచో సంయోగమునకు ఘటము ప్రతియోగి, భూతలము అనుయోగి)

ప్రతియోధనము. సం. ప్రతియుద్ధము.

ప్రతిరంభము. సం. వి. అ. పుం. ౧. ప్రతిలంభము, లాభము. ౨. క్రోధము, ఆగ్రహము.

ప్రతిరథుఁడు. సం. వి. అ. పుం. ప్రతియోధుఁడు.

ప్రతిరవము సం. వి. అ. పుం. ౧. కలహము, వేగదము ౨. ప్రతిధ్వని. ౩. ప్రతికూలశబ్దము. ("సాధనముచే వీఁడు భుజింపఁదగఁడు, వీఁడు సాధనమును బలవంతముగా వమర్థించుచున్నాఁడు. ఇత్యాదిగా లోకములందు ఉద్ఘోషించుట ప్రతిరవము)

ప్రతిరుద్ధము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. అడ్డగింపఁబడినది ౨. ముట్టడింపఁబడినది

ప్రతిరూపకము. సం. విణ. (అ. ఇకా. అ.) (సమాసాంతములందు) సమానరూపముగలది, సదృశము. వి. అ. న. ౧. ప్రతిమ, విగ్రహము. ౨. ప్రతిబింబము. ౩. ఒకదానివలెనే కల్పింపఁబడినది. (పత్రము మొ)

ప్రతిరూపధర. సం. వి. ఆ. స్త్రీ. కమసాలిపడియచ్చు.

ప్రతిరూపము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. సమానరూపముగలది. ౨. అనురూపము, తగినది. వి. అ. న. ప్రతిమ, విగ్రహము.

ప్రతిరోధకుఁడు. సం. విణ. (అ. ధికా. అ.) ౧. అడ్డగించువాఁడు, ఎదిరించువాఁడు. ౨. ముట్టడించువాఁడు, కట్టువాఁడు.

ప్రతిరోధనము సం. వి. అ. న. ఎదిరించుట, అడ్డగించుట.

ప్రతిరోధము. సం. వి. అ. పుం. ౧. ఎదిరించుట. ౨. అడ్డగించుట, నిరోధము. ౩. ప్రతిబంధము. ౪. ముట్టడి. ౫. పరచౌర్యము, బలాత్కారమున దొంగలించుట. ౬. తిరస్కారము. ౭. (న్యాయ) సాధ్యానుమితివిరోధకమగు సత్ప్రతిపక్షదుష్టము నగు హేతువు.

ప్రతిరోధి. సం. వి. ఇ. పుం. ౧. ఎదిరించువాఁడు. ౨. బందిపోటుదొంగ.

ప్రతిలంభము. సం. వి. అ. పుం. ౧. లాభము, ప్రాప్తి, పొందుట ౨. ఉపాలంభము, దూఱాడుట.

ప్రతిలిఖించె. సం. స. క్రి. వ్రాయు.

సీ. పఠియించినను దీనిఁ బ్రతిలిఖించిన విన్న,
దానంబు చేసిన .. (కాశీ. ౩. ౨౨౨.)

ప్రతిలోమజుఁడు. సం. వి. అ. పుం. తక్కువ వర్ణమువానికి ఎక్కువవర్ణముగల స్త్రీయందుఁ బుట్టినవాఁడు

ప్రతిలోమము. సం. విణ. (౧. అ అ.) ౧ వామము, విపరీతము, క్రమముతప్పినది, అవరోహణక్రమముగలది. (వ్యతి అనులోమము) ౨ జాతిదుష్టమైన (మగనికంటె తక్కువ వర్ణముగల స్త్రీకడుపునఁ బుట్టిన)వాఁడు, తక్కువ వర్ణమువానికి ఎక్కువవర్ణముగల స్త్రీయందుఁ బుట్టినవాఁడు ౩. ప్రతికూలము. ౪. నీచము, అధమము, ౫. [illegible].

ప్రతివచనము. సం వి అ. న. ౧. ప్రతివాక్యము, మాఱుమాట. ౨. ఉత్తరము. ౩. ప్రతిధ్వని. ౪ [illegible]ద్ధివాక్యము.

ప్రతివచస్సు. సం వి. స. న. ౧ ప్రత్యుత్తరము. ౨. ప్రతిధ్వని.

ప్రతివచ్చు. అ. క్రి. సమానమగు.

క. అతివ్యక్షితిపాలుఁడు, పాతివ్రత్యమున సతుల
భాగ్యశ్రీలన్, సీతకుఁ బ్రతివచ్చినవి,ఖ్యాత
గుణాలంబ మాచమాంబ వరించెన్.

వి. పు. ౧. ౩౫.

సీ. బండికండెనతోడఁ బ్రతివచ్చునైచాయ నీలి
పచ్చడముతో మేలిరింప. (సైవ. ౪. ౯౩.)

సీ. తన్వంగి పారిజాతప్రవాళములతోఁ బ్రతి
వచ్చు నీహస్తపల్లవములు...

కాశీ. ౫. ౨౭౩.

ప్రతివర్ణికుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) సమానుఁడు, సదృశుఁడు.

ప్రతివసథము. సం. వి. అ పుం. గ్రామము, సంవసథము.

ప్రతివసి(యి)ంచె. సం. అ. క్రి. నివసించు.

గీ. దక్షవాటికి పశ్చిమద్వారభూమిఁ, బ్రతివసిం
చును సర్వాంగరమ్య యుఁచు.

భీమ ౧. ౯౭.

చ. ప్రతివసియించు గోవుఁ ఖురంబులనుండు
సమస్తతీర్థసంతతియు (కాశీ. ౨ ౧౫౭.)

ప్రతివస్తువు సం. వి. ఉ. న. ౧. సమానమైన వస్తువు, తుల్యరూపమగు వస్తువు. ౨. ఒకదానికి బదులుగా నిచ్చినవసువు

ప్రతివస్తూపమ. సం. వి. ఆ. స్త్రీ. ఒకయర్థాలంకారభేదము.

శ్లో॥ వాక్యయో రేకసామాన్యే ప్రతివస్తూపమా
మతా, తాపేన భ్రాజతే సూర్యః శూర
శ్చాపేన రాజతే. (చంద్రాలోకము.)

ప్రతివాక్యము. సం. విణ. (అ. ఆ. అ.) ప్రత్యుత్తరము చెప్పఁదగినది. - వి. అ. న. ప్రత్యుత్తరము.

ప్రతివాదము. సం వి. అ. పుం. ప్రత్యుత్తరము, మాఱుమాట, వాదిప్రయుక్తమగు న్యాయమునకు విరుద్ధమగు న్యాయవాక్యమును బ్రయోగించుట, ప్రతిపక్షవాదము.

ప్రతివాది. సం. విణ. (ఇ. ఈ. ఇ.) ౧. ప్రత్యుత్తరముచెప్పువాఁడు, మాఱుపలుకువాఁడు. ౨. విరుద్ధముగా పలుకువాఁడు, విరోధవచనము చెప్పువాఁడు. (వ్యవహార.) వాదిప్రయోగించిన

న్యాయమునకు విరుద్ధమగు న్యాయవాక్యమును వాదించువాఁడు, వాదికి ప్రతిపక్షమువాఁడు. వి. క. పుం. విరోధి.

ప్రతివాదించు. సం. అ. క్రి. వాదికి ప్రతిపక్షముగా మాటాడు. (శ. ర.)

ప్రతివాపము. సం. వి. అ. పుం. (వైద్య)మందులను కషాయాదులుగా కాఁచునప్పుడు గాని, కాఁచి దించినప్పుడు గాని యితరపదార్థముల నందుఁ గలుపుట.

ప్రతివారణము. సం. విణ. (అ ఆ అ.) నివారించునది (త్రి). వి. అ. న. నివారణము.

ప్రతివార్త. సం. వి. ఆ. స్త్రీ. ప్రత్యుత్తరము వంటిదగు వృత్తాంతవిశేషము

ప్రతివాసి. సం. విణ. (ఇ. ఈ. ఇ.) ఇరుగుపొరుగుల నివసించువాఁడు.

ప్రతివిధానము. సం. వి. అ. న. మాఱుసేఁత, ప్రతీకారము

ప్రతివిధి. సం. వి. ఇ. పుం. ౧. ప్రతీకారము, మాఱుసేఁత. ౨. ప్రతిచికిత్స, నివారణోపాయము

ప్రతివిష. సం. వి. ఆ. స్త్రీ. అతివస. తె.

ప్రతివిష్ణుకము. సం. వి. అ. పుం. ముచుకుంద వృక్షము.

ప్రతివీరుఁడు. సం. వి. అ. పుం. ప్రతిభటుఁడు.

ప్రతివెట్టు. వి. స. క్రి. (ప్రతి+పెట్టు.) ఎదుట నుంచు, సమానముగానుంచు.

ఉ. అంతర పెట్టిదో యని నిజాన్యముతోఁ
బ్రతివెట్టి రోహిణీ, కాంతుఁ బరీక్షసేయుటకు.
నైష. ౬. ౮౫.

ప్రతివేశము. సం. వి. అ. పుం. ఇరుగుపొరుగు ఇల్లు.

ప్రతివేశవాసి. సం. విణ. (ఇ. ఈ. ఇ.) ఇరుగుపొరుగున వసించువాఁడు.

ప్రతివేశి. సం. విణ. (ఇ. ఈ. ఇ.) ఇరుగుపొరుగులవాఁడు.

ప్రతివేశుఁడు. సం. వి. అ. పుం. ఇరుగుపొరుగులవాఁడు.

ప్రతివేశ్యుఁడు. సం. వి. అ. పుం. ఇరుగుపొరుగువాఁడు.

ప్రతివేష్టితము. సం. విణ. (అ. ఆ. అ.) వెనుకకుఁ జుట్టఁబడినది, వ్యత్యస్తముగాఁ జుట్టఁబడినది.

ప్రతివైరము. సం. వి. అ. న. పగతీర్చుకొనుట.

ప్రతివ్యూఢము. సం. విణ. (అ. ఆ. అ.) వ్యూహముగా పన్నఁబడినది, సిద్ధతీర్పఁబడినది.

ప్రతివ్యూహము. సం. వి. అ. పుం. మాఱొడ్డుట, శత్రువున కెదురుగా సేనను బన్నుట.

ప్రతిశబ్దము. సం. వి. అ. పుం. ౧. ప్రతిధ్వని ౨. ఘోషము, మ్రోఁత, బొబ్బ

ప్రతిశయనము. సం. వి. అ. న. ౧. ప్రతిస్వాపము, ఎదురుగాఁ బరుండుట ౨. ఈప్సితలాభమునకై ప్రత్యాదేశముచేత దేవునిమ్రోల స్నానభోజనాదులు వర్జించిపరుండుట. (వాచ)

ప్రతిశయితుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ప్రతిశయనము చేయువాఁడు

ప్రతిశాపము. సం. వి. అ. పుం. బదులు శపించుట, మాఱుతిట్టు.

ప్రతిశాసనము. సం. వి. అ. న. ౧. ఆజ్ఞాపించుట, పనిపంచుట ౨. పిలిచి పనిపంచుట, నికృష్టులగు భృత్యాదుల నియోగించుట.

ప్రతిశిష్టుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) ౧. పని పంపఁబడినవాఁడు, ప్రేషితుఁడు. ౨. ప్రత్యాఖ్యాతుఁడు, నిరాకరింపఁబడినవాఁడు.

ప్రతిశీర్షకము. సం. వి. అ. పుం. అద్ధి, కుదువ, తాకట్టు.

ప్రతిశ్యా. సం = ప్రతిశ్యాయము. (వాచ.)

ప్రతిశ్యాయము. సం. వి. అ. పుం. పీనసము, పడిశెము.

ప్రతిశ్రయము. సం. వి. అ. పుం. ౧. ఆశ్రయము, ప్రాపు. ౨. గృహము. ౩. సభ. ౪. యజ్ఞగృహము ౫. ఆశయము, పట్టు.

ప్రతిశ్రవణము. సం. వి. అ. న. ౧ ఆలించి వినుట ౨ అంగీకారము.

ప్రతిశ్రవము. సం వి అ పుం అంగీకారము.

ప్రతిశ్రుతము. సం. విశే. (అ. ఆ అ) ౧ అంగీకరింపఁబడినది. ౨. ప్రతిజ్ఞ సేయఁబడినది. వి అ. న ప్రతిజ్ఞ, ప్రతిన.

ప్రతిశ్రుతి. సం. వి ఇ. స్త్రీ = ప్రతిశ్రుత్తు

ప్రతిశ్రుత్తు. సం. వి. త్ స్త్రీ. ౧ అంగీకారము. ౨. ప్రతిజ్ఞ. ౩. ప్రతిధ్వని.

ప్రతిషిద్ధము. సం. విశే. (అ. అ.) నిషేధింపఁబడినది.

ప్రతిషేధకుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) ౧. నిషేధించువాఁడు. ౨. నివారించువాఁడు.

ప్రతిషేధనము. సం. వి. అ. న ౧ నిషేధము. ౨. నిరాకరణము. ౩ నివారణము.

ప్రతిషేధము. సం. వి. అ. పుం. ౧. నివారించుట, నిషేధము. ('వలదు చేయకుము' అని వారించుట, అడ్డగించుట) ౨. నిరాకరించుట. ౩. విరోధించుట. ౪. ఒక అర్థాలంకారభేదము.

శ్లో. ప్రతిషేధః ప్రసిద్ధస్య నిషేధ స్యానుకీర్తనమ్,
న ద్యూత మేత త్కితవ క్రీడనం
నిశితై శ్శరైః (చంద్రాలోకము.)

ప్రతిషేధించు. సం. స. క్రి. నిషేధించు.

వ. అరివ విని యయ్యరవిందాస్య యాదాస్యసందివవలంబితకూన్యకుఁ బ్రాసుప్రతం బైన చూపునం జూచి యాభూపాలుని బ్రతిషేధించె. (నైష. ౫. ౯౫.)

ప్రతిషేధోపమ. సం వి. ఆ. స్త్రీ. ఒక ఉపమాలంకారవిశేషము.

శ్లో. న జాతు శక్తి రిందో స్తే ముఖేన ప్రతి
గర్జితుమ్, కలంకినో జడస్యేతి ప్రతిషేధోప
మైవ సా. (కావ్యాదర్శము.)

ప్రతిషేద్ధ. సం. విశే. (ఋ. ద్వి. ఋ.) ప్రతిషేధకుఁడు.

ప్రతిష్కషము. సం. వి. అ. పుం. తోలువాఱు, కొరడాచర్మరజ్జువు

ప్రతిష్కసుఁడు. సం. వి. అ. పుం. చారుఁడు.

ప్రతిష్కుఁడు. సం. వి. అ. పుం దూత.

ప్రతిష్టంభము. సం విశే (అ.ఆ.అ.) అడ్డగింత.

ప్రతిష్టబ్ధము. సం విశే. (అ. ఆ. అ.) అడ్డగింపఁబడినది.

ప్రతిష్ఠ. సం. వి. ఆ. స్త్రీ. ౧ స్థానము, చోటు. ౨. నేల, భూమి. ౩. స్థైర్యము, నిలుకడ. ౪ గౌరవము. ౫. కీర్తి. ౬. (ఉద్యోగాదులందు) స్థాపించుట, నెలకొలుపుట, శాశ్వతముగా నిలుపుట ౭. దేవతావిగ్రహాదులకుఁ బూజ్యత్వాదులు గలిగించు సంస్కారభేదము. ౮. అడుగు, పాదము. ౯. నాలుగవఛందస్సు. ౧౦. మాహాత్మ్యము. (శే వి.)

ప్రతిష్ఠము. సం. విశే. (అ. ఆ. అ.) ప్రసిద్ధము.

ప్రతిష్ఠానము. సం. వి. అ. న. ౧. స్థానము, చోటు. ౨. ఆశ్రయము, విశ్రమస్థానము. ౩. విఖ్యాతి. ౪. వ్రతాదుల సమాప్తియందుఁ జేయు కర్మభేదము. ౫. దేవతావిగ్రహాదులకుఁ బూజ్యత్వము గలిగించు సంస్కారభేదము. ౬. గంగా

యమునాసంగమమందు చంద్రవంశపురాజుల రాజధానిపట్టణము, గోదావరీతీరమున గల శాలివాహనుని రాజధానియగు నొకపట్టణము.

ప్రతిష్ఠాపనము. సం. వి. అ. న. ౧. నిలుపుట, నెలకొల్పుట, శాశ్వతముగా నిలుపుట. ౨. ఉద్యోగాదులందు నెలకొలుపుట. ౩. దేవతావిగ్రహములను స్థాపించుట.

ప్రతిష్ఠాపయిత. సం. విణ. (ఋ. త్రి. ఋ.) ప్రతిష్ఠాపించువాఁడు.

ప్రతిష్ఠాపించు. సం. స. క్రి. ప్రతిష్ఠచేయు (దీనికి ప్రతిష్ఠచేయించు అని ప్రేరణార్థముకూడ చెప్పవచ్చును.)

మ. సమభూమిన్ బరమోత్సవంబునఁ బ్రతి
ష్ఠాపించె శ్రీరంగమున్
శ్రీరంగ. ౨. ౩౭.

క. విశ్వగురుండు వైశ్వానరుఁ బ్రార్థించి నియో
గించి భృగువచనంబు ప్రతిష్ఠాపించె
భార. ఆది. ౧. ౧౮౩.

మ. ... అయ్యనపాయుండు తదాశ్రమస్థ యగు
నుద్యద్రాజ్యలక్ష్మిన్ సుధాశనగేహంబున
శాశ్వతంబుగఁ బ్రతిష్ఠాపించెఁ జెంపేర్పడన్.
హరి. పూర్వ. ౩. ౩౯.

ప్రతిష్ఠించు. సం. స. క్రి. శాశ్వతముగా నిలుపు నిలుపు.

వ. ... హైయంగవీనపూర్ణతామ్రపాత్రంబున
యథాశక్తి ధర్మనిర్మితసమందరమూర్తిప్రతిమ
ప్రతిష్ఠించి షోడశోపచారంబులు సలిపి
వరాహ. ౯. ౧౫.

ప్రతిష్ఠితము. సం. విణ. (అ. అ. అ.) ౧. నిలుపఁబడినది, నెలకొలుపఁబడినది. ౨. శాశ్వతముగా నిలుపఁబడినది, స్థిరముగా నెలకొలుపఁబడినది, స్థాపింపఁబడినది. ౩. నెలకొల్పఁబడినది.

౪. విఖ్యాతము, వాసికెక్కినది. ౫. నిశ్చయింపఁబడినది.

ప్రతిసంక్రమము. సం. వి. అ. పుం. ౧. ప్రతిచ్ఛాయ. ౨. సంచారము

ప్రతిసంఖ్య. సం. వి. అ. స్త్రీ. ౧. ప్రసంఖ్యానము, చక్కఁగా లెక్కపెట్టుట. ౨. సాంఖ్యాదిసిద్ధమగు జ్ఞానభేదము.

ప్రతిసంఖ్యానిరోధము సం. వి. అ. పుం. బుద్ధిపూర్వకముగా భావములు నశించుట. (ఇది బౌద్ధమతసిద్ధమగుపదార్థభేదము)

ప్రతిసంగతిక. సం. వి. అ. స్త్రీ దుమ్మునపైఁబడనీక హరించుటకగు దుప్పటము

ప్రతిసంచరము సం. వి. అ. పుం. వెనుకకు మరలుట, వెనుకకుఁదిరుగుట. ౨. మరల లయించుట, ప్రలయభేదము. ౩. జగత్తు మరల ప్రకృతియందు లయించుట. ౪ సంచారము.

ప్రతిసందేశము. సం. వి. అ. పుం. సందేశమునకు మాఱుసందేశము, పంపినవృత్తాంతమునకుఁ బ్రత్యుత్తరము. (ఇది వాచికముగా నుండును.)

ప్రతిసంధానము. సం. వి. అ. న. ౧. ఒకటిగా గూర్చుట. ౨. ఇంద్రియనిగ్రహము. ౩. స్తుతి. ౪. అనుసంధానము, అనుచింతనము. ౫. అన్వేషణము, వెదకుట.

ప్రతిసంధి. సం. వి. ఇ. పుం. ౧. మరలఁ గూడుట. ౨. గర్భమును జొచ్చుట. ౩. యుగముల నడిమికాలము. ౪. ఉపరమము, ఉడుగుట. ౫. వియోగము. ౬. ప్రతిసధాంనము.

ప్రతిసంధేయము. సం. విణ. (అ. అ. అ.) ప్రతికార్యము, ప్రతీకారము చేయఁదగినది.

ప్రతిసంవేదకుఁడు. సం. విణ. (అ. ది. అ.) సవిస్తరముగా నెఱిఁగించువాఁడు.

ప్రతిసంస్థానము. సం. వి. అ. న. ప్రవేశించుట, ప్రవేశము.

ప్రతిసంహారము. సం. వి. అ. పుం. ౧. లోపలికి దీసికొనుట, ముడుఁచుకొనుట. ౨. సంకోచము, ముడుఁచుకొనుట. ౩. అంతర్భావము, లోపలఁ జేర్చుకొనుట. ౪. ఇచ్చుట.

ప్రతిసమము. సం. విణ. (అ. ఆ. అ.) విసదృశము.

ప్రతిసమాసనము. సం. వి. అ. న. నిరసనము, నివారించుట.

ప్రతిసరము. సం. విణ. (అ. ఆ. అ.) నియోజ్యము, నియోగింపఁదగినది. - వి. అ. పుం., న. ౧. భూషణము. ౨. రక్షాబంధనసూత్రము, తాయెత్తు. ౩. ఏనుఁగుకుంభముల క్రిందిచోటు. (శ. ర.) ౪. ఆరక్షకుఁడు, ఆరెకుఁడు. పుం. ౧. సైన్యపశ్చాద్భాగము, సేనవెనుకటి దిక్కు. ౨. వివాహాదులందు దీక్షార్థము చేతఁ గట్టుకొను తోరము, కౌతుకసూత్రము. ౩. మంత్రవిశేషము. ౪. మాల్యము, పూదండ. ౫. కడియము. ౬. వ్రణశుద్ధి. ౭. ప్రాతఃకాలము.

ప్రతిసర్గము. సం. వి. అ. పుం. బ్రహ్మయొక్క సృష్టికి సాటియగు మరీచ్యాదులసృష్టి. (ఇది పురాణలక్షణములలో నొకటి - చూ. లక్షణము.) ౨. ప్రలయము.

ప్రతిసవ్యుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ప్రతికూలుఁడు. ౨. విరుద్ధాచారుఁడు.

ప్రతిసాంధానికుఁడు. సం. వి. అ. పుం. బట్టువాఁడు, స్తుతిపాఠకుఁడు, మాగధుఁడు.

ప్రతిసారణము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. అపసారకము, తొలఁగించునది. ౨. దూరీకారకము, దూరముగాఁ జేయునది. - వి. అ. న. ౧. దూరీకరణము. ౨. (సుశ్రుత) అగ్నికార్యభేదము. (వాచ.) ౩. కంటియందు మందుపూయుట కుపయోగించెడి యొక బనిముట్టు. ౪. పాడి మొదలగువానితోఁ గాని, వ్రేలితోఁ గాని పంటిని రుద్దుట (వైద్యక.)

ప్రతిసారణీయము. సం. విణ. (అ. ఆ. అ.) స్థానాంతరమునకుఁ గొంపోఁదగినది.

వి. అ. పుం. (సుశ్రుత) క్షారపాకవిధి భేదము, క్షారములను వండువిధులలో నొకభేదము.

ప్రతిసారి. సం. విణ. (న్. ణీ. న్.) ౧. విరుద్ధముగాఁ బోవునది. ౨. నీచముగాఁ బోవునది.

ప్రతిసీర. సం. వి. ఆ. స్త్రీ. తెర, యవనిక.

ప్రతిసూర్య(క)ము. సం. వి. అ. పుం. ౧. కృకలాసము, తొండ. ౨. రెండవసూర్యుఁడు తోఁచుట. (ఇది అంతరిక్ష ముత్పాతభేదము.)

ప్రతిసృష్టము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ప్రేరితము. ౨. ప్రత్యాఖ్యాతము, నిరాకరింపఁబడినది. ౩. మత్తము, మదించినది.

ప్రతిసేన. సం. వి. ఆ. స్త్రీ. శత్రుసైన్యము.

ప్రతిసేయు. మి. స. క్రి. పోలు, ఉపమించు.

తే. రమణఁ బ్రతిసేయవచ్చు ... యౌదార్య
విభవధారియై మించుశ్రీరంగశౌరి కెపుడు.
వసు. ౧. ౩౪.

ప్రతిసోమ. సం. వి. ఆ. స్త్రీ. మహిషవల్లి. కీ.

ప్రతిస్నాతుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) స్నానముచేసినవాఁడు, జలకమాడినవాఁడు.

ప్రతిస్పర్ధ. సం. వి. ఆ. స్త్రీ. పోటి, పురుడు.

ప్రతిస్పర్ధి. సం. విణ. (స. ని. స.) పోటిచేయువాఁడు, మత్సరించువాఁడు.

ప్రతిస్పర్ధించు. సం. అ. క్రి. స్పర్ధచేయు, పోటిచేయు.

ఉ. వింధ్యం బను మహీధరంబు విబుధశైలం
బుతోఁ బ్రతిస్పర్ధించి. (కాశీ. ౧ ఆ. ౯౮.)

ప్రతిహతము. సం. విణ. (అ. ఆ. అ) మరలఁగొట్టఁబడినది, మాఱుదెబ్బపడినది. ౨. నిరస్తము, త్రోసిపుచ్చఁబడినది, తఱుమఁగొట్టఁబడినది. ౩. రుద్ధము, అడ్డగింపఁబడినది. ౪. ద్విష్టము, ద్వేషింపఁబడినది. ౫. ప్రతిస్ఖలితము, తొట్రుపడినది, మనసుచెడినది.

వి. అ. న. నిరాసము, త్రోసిపుచ్చుట.

ప్రతిహతి. సం. వి. ఇ. స్త్రీ. ౧. మాఱుకొట్టుట, మాఱుదెబ్బ. ౨. విఘాతము, అడ్డగింత. ౩. పరావృత్తి, కొట్టఁబడి మరలపోయుట. ౪. కోపము.

ప్రతిహర్త. సం. విణ. (ఋ. స్త్రీ. ఋ.) ౧. మరలఁగొట్టువాఁడు, మాఱుదెబ్బఁగొట్టువాఁడు. ౨. మరలఁదెచ్చువాఁడు. ౩. ఋత్విగ్భేదము (ఉద్గాతసహాయుఁడు).

ప్రతిహర్తకుఁడు. సం. వి. అ. పుం. ప్రతిహర్త.

ప్రతిహారకుఁడు. సం. వి. అ. పుం. గారడివిద్యయందు నేర్పరియైనవాఁడు. (వాచ.)

ప్రతిహారము. సం. వి. అ. పుం. మరలఁగొట్టుట, మాఱుదెబ్బ. ౨. ద్వారము. ౩. గారడివిద్య. ౪. (వ్యాక.) దంత్యాక్షరములయుచ్చారణమున నాలుక పండ్లకొనల నొత్తికొనుట. ౫. కల్పనము, కాఁచెలు. (శే. ని.)

ప్రతిహారి. సం. వి. న. పుం. వాకిటికావలివాఁడు.

ప్రతిహారుఁడు. సం. వి. అ. పుం. ౧. ద్వారపాలకుఁడు, వాకిటికావలివాఁడు. ౨. గారడివాఁడు.

ప్రతిహాసము. సం. వి. అ. పుం. ౧. నవ్వునకు మాఱునవ్వు. ౨. గన్నేరు.

ప్రతిహితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. హితమైనది. ౨. దగ్గఱగానుంపఁబడినది.

ప్రతీంధకము. సం. వి. అ. పుం. విదేహదేశము.

ప్రతీకము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ప్రతికూలము, విలోమము. ౨. అనురూపము. (శే. వి.)

వి. అ. పుం. ౧. అవయవము. ౨. ఏకదేశము.

ప్రతీకారము. సం. = ప్రతికారము.

ప్రతీకారి. సం. విణ. = ప్రతికారి.

ప్రతీకాశము. సం. = ప్రతికాశము.

ప్రతీక్ష. సం. వి. ఆ. స్త్రీ. = ప్రతీక్షణము.

ప్రతీక్షణము. సం. వి. అ. న. (ప్రత్యాశతో) ఎదురుచూచుట, అపేక్ష.

ప్రతీక్షించు. సం. అ. క్రి. ఎదురుచూచు.

వ. ప్రాచేతసాగమనంబు ప్రతీక్షించుచున్న
యెడ. (ఉ. రా. ౭. ౨౧.)

ప్రతీక్షితుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ఎదురుచూడఁబడినవాఁడు. ౨. భావింపఁబడినవాఁడు, ఎన్నఁబడినవాఁడు. ౩. గౌరవింపఁబడినవాఁడు.

ప్రతీక్షుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ఎదురుచూచువాఁడు.

ప్రతీక్ష్యుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. పూజ్యుఁడు. ౨. ప్రతీక్షింపఁదగినవాఁడు.

ప్రతీఘాతము. సం. = ప్రతిఘాతము.

ప్రతీచి. సం. వి. ఈ. స్త్రీ. పశ్చిమదిక్కు, పడమర.

ప్రతీచీనము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. పడమటిది, పశ్చిమదిక్కునందు బుట్టినది. ౨. పిమ్మటిది, అనంతరము రాఁగలది.

ప్రతీచ్ఛకుఁడు. సం. వి. అ. పుం. గ్రాహకుఁడు, పుచ్చుకొనువాఁడు.

ప్రతీచ్యము సం. విణ. (అ. ఆ అ.) పడమటిదిక్కునందలిది, ప్రత్యగ్భవము. ౨. అంతర్హితము.

ప్రతీతి. సం వి ఇ స్త్రీ. ౧. దృఢజ్ఞానము, ఎఱుక. ౨. ప్రసిద్ధి ౩. ఆదరము ౪ హర్షము ౫. దగ్గఱకుపోవుట, కదియుట.

ప్రతీతుఁడు. సం. విణ. (అ ఆ అ.) ౧ బయలుదేఱినవాఁడు, వెడలినవాఁడు. ౨ ఖ్యాతుఁడు ౩. జ్ఞాతుఁడు, తెలియఁబడినవాఁడు ౪. హృష్టుఁడు, సంతోషించినవాఁడు ౫. సాదరుఁడు, ఆదరముగలవాఁడు. ౬. ఆప్తుఁడు, ప్రత్యయితుఁడు. -వి అ. పుం. ౧. విశ్వేదేవగణభేదము. ౨. బుధుఁడు, విద్వాంసుఁడు. (కే. వి.)

ప్రతీపతరణము. సం వి. అ. న వెల్లువకెదుర్కొనిపోవుట, ఎదురీదుట.

ప్రతీపదర్శిని. సం. వి. ఈ. స్త్రీ. ఆఁడుది, అంగన

ప్రతీపము. సం విణ (అ ఆ అ) ౧ ప్రతికూలము ౨ విలోమము, తలక్రిందైనది.
వి అ న ఒక అర్థాలంకారము

శ్లో. ప్రతీప ముపమానస్యోపమేయత్వప్రకల్పనం, త్వల్లోచనసమం పద్మం త్వద్వక్త్రసదృశో విధుః (చంద్రాలోకము)

ప్రతీపవచనము. సం. వి. అ. న. ౧. ఎదురాడుట, ఆక్షేపించుట. ౨. తాఱుమాఱుగా మాటాడుట.

ప్రతీపవిపాకి. సం. విణ. (న. ఈ. న.) ప్రతికూలఫలము నిచ్చునది, ప్రతికూలముగా పరిణమించునది

ప్రతీపుఁడు. సం వి అ. పుం. ౧. శత్రువు. ౨. ఒకానొకచంద్రవంశపురాజు.

ప్రతీరము. సం. వి అ. న (నద్యాది) తీరము, గట్టు

ప్రతీవాపము. సం వి అ పుం. ౧ గళితమగు స్వర్ణాదులను ద్రవ్యాంతరముచే పొడిచేయుట (వాచ) రాలిన లోహపుఁబొడిని కాఁచి చాఁగఁగొట్టుట (శ ర) ౨. విక్షేపించుట ౩ జనోపద్రవవిశేషము (మారి, మశూచి లోనగునవి) ౪ త్రాఁగఁదగిన యౌషధవిశేషము ౫ ఔషధవిశేషముల యొక్క సంయోగభేదము

ప్రతీవేశము. సం. = ప్రతివేశము

ప్రతీవేశి. సం విణ (న. ఈ న) = ప్రతివేశి

ప్రతీష్టము. సం విణ (అ. ఆ అ) స్వీకృతము, కైకొనఁబడినది

ప్రతీహారము. సం వి అ పుం ౧ ద్వారము. ౨ పూర్వము నేను నీకిది మేలుచేసితినిగాన నిప్పుడు నీవు నాకు మేలుచేయవలె నెంచి చేయఁబట్టి సంధి

ప్రతీహారీ. సం. వి. ఈ స్త్రీ. ద్వారపాలిక. న పుం ద్వారపాలకుఁడు.

ప్రతీహారుఁడు. సం. వి. అ. పుం ద్వారపాలకుఁడు.

ప్రతీహాసము. సం. వి. అ. పుం. = ప్రతిహాసము.

ప్రతుదము. సం. వి. అ. పుం. పక్షిభేదము.

శ్లో. హారీతో ధనకః పాండుః చిత్రపక్షో బృహచ్ఛుకః, పారావతః ఖంజరీటః పికాద్యాః ప్రతుదాః స్మృతాః, ప్రతుద్యాద్య భక్షయంత్యేతే తుండేన ప్రతుదాః స్మృతాః
భావప్రకాశిక.

ప్రతున్నము. సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి వ్యధ పెట్టఁబడినది.

ప్రతుష్టి. సం. వి. ఇ. స్త్రీ. మిక్కిలి సంతోషము.

ప్రతూర్త్తము. సం. విణ. (అ. ఆ. అ.) ప్రకృష్ట వేగముతో కూడినది.
వి. అ. న. ప్రకృష్టవేగము (వాచ.)

ప్రతూలిక. సం. వి. ఆ. స్త్రీ. శయ్యా[illegible]ము.

ప్రతోదము. సం. వి. అ. పుం. గుఱ్ఱములోనగు వానిని కొట్టెడు ముల్లుకోల, కొరడా.

ప్రతోళి. సం. వి. ఈ. స్త్రీ. ౧. పెద్దవీధి, [illegible] ౨. గోపురము, పురద్వారము (శ. ర.)

ప్రతోషము. సం. వి. అ. పుం. మిక్కిలి సంతోషము.

ప్రత్తము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ఈయఁబడినది ౨. ఇచ్చి పెండ్లిసేయఁబడినది.

ప్రత్తి = పత్తి. [illegible] (తె. పత్తి) ౧. విత్తులలోనుండు దూది, కార్పాసము, పత్తిచెట్టు, కార్పాసి. దీని భేదములు.. ఎఱ్ఱప్రత్తి, జడప్రత్తి, పుల్లప్రత్తి, పైఁడిప్రత్తి, కొండప్రత్తి మొగి .. ఒప్పుఁ బ్రత్తి, యనఁగఁ గార్పాసి .
ఆం. భా. ౧. ౫౯
క. . ప్రత్తికొద్దునం గీసరిపాక .
ద. శా. ౪. ౯౩౫. ౯౩౯

౨. ప్రత్తిచేను.
వ. . ప్రత్తిసంపత్తియుం బొబ్బరయుబ్బరంబును
భీమ. ౩ ౫౪.

ప్రత్నము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. పురాతనము, మునుపటిది ౨. సంప్రదాయసిద్ధము, ఆచారమువలనఁ గలిగినది.

ప్రత్యంచితుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) పూజితుఁడు, అర్చితుఁడు.

ప్రత్యంజనము. సం. విణ. అ. న. అనురూపమైన అంజనము.

ప్రత్యంతపర్వతము. సం. వి. అ. పుం. పెద్దకొండ చేరువనుండు చిన్నకొండ.

ప్రత్యంతము. సం. విణ. (అ. ఆ. అ.) సన్నికృష్టము, దాపయినది. వి. అ. పుం. ౧. సన్నికర్షము, దాపు.
౨. సన్నికృష్టదేశము ౩. మ్లేచ్ఛదేశము.

ప్రత్యక్కు. సం. విణ. (చ్. ఈచీ. చ్.) ౧. అభిముఖము ౨. వెనుకనున్నది. ౩. అనంతరము, వెంబడివచ్చునది ౪. నివారింపఁబడినది. ౫. పడమటిది ౬. లోపలిది ౭. ఈడైనది, సాటియైనది. వి. చ్. పుం. ౧. జీవాత్మ ౨. పశ్చిమదేశము ౩. పశ్చిమకాలము ౪. పశ్చిమదిక్కు.

ప్రత్యక్చేతనుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. బుద్ధిమంతుఁడు ౨. స్వరూపచింతనపరుఁడు. వి. అ. పుం. ౧. అంతరాత్మ, పరమేశ్వరుఁడు. ౨. ఆత్మ, జీవుఁడు ౩. సాంఖ్యసిద్ధపురుషుఁడు.

ప్రత్యక్శ్రేణి. సం. వి. ఈ. స్త్రీ. ౧. ఎలుకచెవిచెట్టు, మూషికపర్ణి ౨. దంతిచెట్టు శ.

ప్రత్యక్పర్ణి. సం. వి. ఈ. స్త్రీ. అపామార్గము, ఉత్తరేణు శ.

ప్రత్యక్పుష్పి. సం. వి. ఈ. స్త్రీ. అపామార్గము, ఉత్తరేణు. శ.

ప్రత్యక్షజ్ఞానము. సం. వి. అ. న. ప్రత్యక్షముగాఁ బడసిన యెఱుక, కన్నారఁజూచి తెలియుట. ౨. ఇంద్రియ సన్నికర్షము వలనఁ గలిగిన జ్ఞానము, ఇంద్రియమునకు విషయమునకు మాటిరైన సంబంధముచేఁ గలిగిన జ్ఞానము

ప్రత్యక్షదర్శనము. సం. వి. అ. న. సాక్షాద్దర్శనము, కన్నారఁగాంచుట.

ప్రత్యక్షదర్శనుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) సాక్షి, ప్రత్యక్షముగా చూచువాఁడు

ప్రత్యక్షదర్శి. సం. విణ. (న్. నీ. న్.) సాక్షి

ప్రత్యక్షదృష్టము. సం. విణ. (అ. ఆ. అ.) ప్రత్యక్షముగా చూడఁబడినది

ప్రత్యక్షప్రమ. సం. వి. ఆ. స్త్రీ. ఇంద్రియములకును విషయములకును సాక్షాత్సంబంధముచేఁ గలిగిన యథార్థజ్ఞానము.

ప్రత్యక్షప్రమాణము. సం. వి. అ. న. ప్రత్యక్షరూపమగు జ్ఞానసాధనము. జ్ఞానేంద్రియము. (ఇది ప్రమాణములలో నొకటి)

ప్రత్యక్షభోగము. సం. వి. అ. పుం. ఒక వస్తువును దాని సొంతదారునకుఁ దెలిపి కాని తెలియనట్లు కాని యనుభవించుట

ప్రత్యక్షము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కనఁబడునది, కనఁబడునది. ౨. ఎదుటనున్నది. సన్నిహితము. ౩. చక్షురాదీంద్రియ గోచరమైనది. ఐంద్రియికము. ౪. స్పష్టము, తెల్లము. ౫. కంఠోక్తము. ౬. సన్నికృష్టము, ఒండొంటిని తారసించినది, నడుమ మఱియొకటి లేనిది. ౭. దైహికము, దేహసంబంధి. వి. అ. న. ౧. ఇంద్రియ సన్నికర్షము వలనఁ గలిగిన జ్ఞానము. ౨. కంఠోక్తత, విస్పష్టత్వము

ప్రత్యక్షవాది. సం. విణ. (న్. నీ. న్.) చార్వాకుఁడు, (వీనికి ప్రత్యక్షముతప్ప మఱియొకటి ప్రమాణముకాదు.)

ప్రత్యక్షవిహితము. సం. విణ. (అ. ఆ. అ.) ప్రత్యక్షముగా విధింపఁబడినది.

ప్రత్యక్షసిద్ధము. సం. విణ. (అ. ఆ. అ.) ప్రత్యక్షముగా ఏర్పడినది.

ప్రత్యక్షి. సం. విణ. (న్. నీ. న్.) ప్రత్యక్షముగా చూచినవాఁడు, సాక్షి

ప్రత్యక్స్రోతస్సు. సం. వి. స్. పుం. ౧. పశ్చిమ దిక్కుగా ప్రవహించు నదము. ౨. నర్మదము. వి. స్. స్త్రీ. నర్మదానది

ప్రత్యగక్షము. సం. వి. అ. న. అంతరింద్రియము.

ప్రత్యగాత్మ. సం. వి. న్. పుం. పరమేశ్వరుఁడు, బ్రహ్మచైతన్యము.

ప్రత్యగాశాపతి. సం. వి. ఇ. పుం. పడమటి దిక్కుఱేఁడు, వరుణుఁడు.

ప్రత్యగుదక్కు. సం. వి. చ్. స్త్రీ. వాయవ్యకోణము. (వాచ.)

ప్రత్యగ్దృక్కు. సం. వి. శ్. స్త్రీ. అంతర్దృష్టి, లోఁజూపు.

ప్రత్యగ్రథము. సం. వి. అ. పుం. అహిచ్ఛత్రదేశము.

ప్రత్యగ్రము. సం. విణ. (అ. అ. అ.) ౧. నూతనము, క్రొత్తది. ౨. శోధితము, పరిశుద్ధము.

ప్రత్యనంతరము. సం. విణ. (అ. ఆ. అ.) ప్రత్యాసన్నము, సన్నికృష్టము, మిక్కిలి దగ్గఱగా సంబంధించినది.

ప్రత్యనీకము. సం. వి. అ. పుం. ౧ సైన్యము. ౨. శత్రుత్వము, పగ. ౩ శత్రుపక్షము ౪ ఒక యర్థాలంకారము.

శ్లో. ప్రత్యనీకం బలవతః శత్రోః పక్షే పరాక్రమః, జైత్రనేత్రానుగౌ కర్ణౌ ఉత్పలాభ్యామధఃకృతౌ॥ (చంద్రాలోక. ౫)

ప్రత్యనీకుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ప్రతికూలుఁడు, విరోధి. ౨. ఎదిరించువాఁడు, మాఱ్కొనువాఁడు, ప్రతిద్వంద్వి. వి. ౩. శత్రువు, పగవాఁడు.

ప్రత్యనుమానము. సం. వి. అ. న. ప్రతిపక్షానుమానము. (వాది పర్వతము ధూమమువలన వహ్నిమంతము అనఁగా ప్రతివాది పర్వతము పాషాణమయము గాన, వహ్న్యభావవంతము, అనెడి ప్రతిపక్షానుమానము)

ప్రత్యభిజ్ఞ. సం. వి. ఆ. స్త్రీ. గుఱుతుపట్టుట.

ప్రత్యభిజ్ఞాతుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) గుఱుతు పట్టఁబడినవాఁడు.

ప్రత్యభిజ్ఞాదర్శనము. సం. వి. అ. న. మాహేశ్వర శాస్త్రభేదము.

ప్రత్యభియుక్తము. సం. విణ. (అ. ఆ. అ.) తానుచేసిన అభియోగమునకు మాఱభియోగము చేయఁబడినది.

ప్రత్యభియోగము. సం. వి. అ. పుం. అభియోగమునకు మాఱభియోగము.

ప్రత్యభివాదము. సం. వి. అ. పుం. అభివాదమునకు మాఱభివాదము.

ప్రత్యభిస్కందనము. సం. వి. అ. న. ప్రత్యభియోగము, వ్యాఖ్యేయమునకు మాఱువ్యాఖ్యేయము.

ప్రత్యమిత్రుఁడు. సం. వి. అ. పుం. విరోధి. శత్రువు.

ప్రత్యయకారకము. సం. విణ. (అ. ఆ. అ.) నిశ్చయము కలిగించునది, నమ్మిక కలిగించునది.

ప్రత్యయకారిణి. సం. వి. ఈ. స్త్రీ. ముద్దుటుంగరము, సికారుటుంగరము. (త్రి. ని.)

ప్రత్యయము. సం. వి. అ. పుం. ౧. దృఢాభిప్రాయము, గట్టితలంపు. ౨. విశ్వాసము, నమ్మిక ౩. నిశ్చయము ౪. భావము, ఆశయము ౫ జ్ఞానము ౬. ఆచారము ౭ శపథము ౮ అవకాశము ౯ అధీనము, వశము. ౧౦ హేతువు ౧౧ ఛిద్రము ౧౨ ఖ్యాతి, ప్రసిద్ధి ౧౩ సుప్తిఙాదిశబ్దభేదము ౧౪. సహకారి కారణము ౧౫ స్వాదువు

ప్రత్యయితుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ఆప్తుఁడు ౨. ప్రత్యాగతుఁడు, మరలినవాఁడు

ప్రత్యర. సం. వి. ఆ. స్త్రీ. బండికంటియాకు దృఢముగానుంచుటకై వానికడనుంచఁబడుచీల.

ప్రత్యర్థికుఁడు. సం. వి. అ. పుం. విరోధి, శత్రువు

ప్రత్యర్థము. సం. విణ. (అ. ఆ. అ.) సార్థకము. వి. అ. న. ౧. ప్రత్యుత్తరము ౨. విరోధము.

ప్రత్యర్థి. సం. విణ. (స. నీ. స.) ౧ ప్రతికూలుఁడు ౨. పోటీసేయువాఁడు. ౩ ఆక్షేపించువాఁడు (వ్యవహా.) ప్రతివాది. వి. స. పుం. ౧ శత్రువు. ౨ విఘ్నము

ప్రత్యర్పణము. సం. వి. అ. న. మరలనిచ్చుట, ప్రతిదానము

ప్రత్యర్పితము. సం. విణ. (అ. ఆ. అ.) మరల నియ్యఁబడినది

ప్రత్యవమర్శము సం. వి. అ. పుం. అనుసంధానము, గాఢచింతనము.

ప్రత్యవమర్షము సం. వి. అ. పుం. హననము, ఓర్పు.

ప్రత్యవరుఁడు సం. విణ. (అ. ఉ.) ౧. తక్కువవాఁడు [illegible] నికృష్టుఁడు, మిక్కిలి నీచుఁడు.

ప్రత్యవగోఫము సం. [illegible] గింత

ప్రత్యవరోహణము [illegible] అ. [illegible] పరో[illegible] దిగుట.

ప్రత్యవసానము [illegible] ము, [illegible]

ప్రత్యవనతము [illegible] (అ. ఆ. అ.) [illegible]

ప్రత్యవస్కందము [illegible] (ప్రవ[illegible]) [illegible] రొక్క [illegible] వంచి చెప్పఁబడును)

ప్రత్యవస్థ సం. అ. స్త్రీ. [illegible]

ప్రత్యవస్థాత సం. ఋ. పుం. [illegible] శువు.

ప్రత్యవస్థానము సం. వి. అ. [illegible] శువు.

ప్రత్యవహారము సం. వి. అ. పుం. ౧. [illegible] ము జగత్సంహారము ౨. యుద్ధార్థము ఉద్యుక్తులైన సైన్యములను యుద్ధమునుండి నివారించుట, ఉపసంహారము.

ప్రత్యవాయము సం. వి. అ. పుం. ౧. పాపము ౨. దురదృష్టము ౩. విపరీతాచరణము.

ప్రత్యవేక్షణము సం. వి. అ. న. పూర్వాపరాలోచన [illegible] యుండవలెనని యోజించుట, ఇది చేయఁబడినది, ఇది చేయఁబడలేదు అని విచారించుట.

ప్రత్య[illegible]ము సం. [illegible] పుం. [illegible] కము, ధాతు [illegible]

ప్ర[illegible]ము [illegible] పుం. ౧. ([illegible]) [illegible] కట [illegible]

[illegible] [illegible] దినదినము.

[illegible] [illegible] కత్తుల [illegible] (వ. చ.)

ప్రత్యా[illegible] [illegible] (పి. స్త్రీ. అ.) [illegible] సేయు వాఁడు.

[illegible] [illegible] (అ.) ౧. [illegible] మాత్రితము, [illegible] బఁడినది, [illegible]

ప్రత్యాఖ్యానము [illegible] అ. న. ౧. నిరాకరణము ౨. తోసివేయుట ౩. నిరాదరణము [illegible]

ప్రత్యాగతి సం. ఇ. స్త్రీ. మరలివచ్చుట, పునరాగమనము.

ప్రత్యాగమనము సం. వి. అ. న. ౧. మరలి రాక ౨. రాక, వచ్చుట.

ప్రత్యాగమము సం. వి. అ. పుం. = ప్రత్యాగమనము.

ప్రత్యాఘాతము సం. వి. అ. పుం. ౧. ఎదురు దెబ్బ, ఎదురుకొట్టుట ౨. ప్రతిచేయుట.

ప్రత్యాదానము. సం. వి. అ. న. మరలఁ బుచ్చుకొనుట, తిరుగఁ గైకొనుట.

ప్రత్యాదిష్టము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నిరాకరింపఁబడినది, నిగ్రహింపఁబడినది. ౨. తెలుపఁబడినది, ఆవేదితము. ౩. నిరస్తము. ౩. నిరాకృతము.

ప్రత్యాదేశము. సం. వి. అ. పుం. ౧. ఆదేశము, ఆజ్ఞ, పంపు. ౨. తెలుపుట, నివేదనము. ౩. నిరాకరణము.

ప్రత్యాధానము. సం. వి. అ. న. ముత్తెము, తిల.

ప్రత్యాధ్మానము. సం. వి. అ. న. వాతరోగభేదము.

ప్రత్యానయనము. సం. వి. అ. న. మరలఁ దెచ్చుట.

ప్రత్యాపత్తి. సం. వి. ఇ. స్త్రీ. ౧. మరల వచ్చుట, పునరాగమనము. ౨. వైరాగ్యము.

ప్రత్యాబ్దికము. సం. వి. అ. న. (తిథి) సంవత్సరము చేసెడు శ్రాద్ధము (శ. ర.)

ప్రత్యామ్నాయము. సం. విణ. అ. పుం. (వైదిక) ప్రతినిధిగా విధింపఁబడినది.

ప్రత్యాయకుఁడు. సం. విణ. (అ. యికా. అ.) బోధకుఁడు, బోధించువాఁడు. ౨. విశ్వాసకారకుఁడు, నమ్మించువాఁడు.

ప్రత్యాయనము. సం. వి. అ. న. ౧. బోధనము. ౨. విశ్వాసము కలిగించుట, నమ్మకము పుట్టించుట.

ప్రత్యాయితుఁడు. సం. వి. అ. పుం. విశ్వాసపాత్రుఁడు, ఆప్తుఁడు.

ప్రత్యాలీఢము. సం. వి. అ. న. విలుకాఁడు ఎడమకాలు ముందటికిఁ జాఁచి నిలుచుట.

ప్రత్యావర్తనము. సం. వి. అ. న. ౧. మరలుట, ప్రతినివృత్తి. ౨. ప్రతివిధానము, ఒకరు నివారించినదానికి మాఱునివారించుట.

ప్రత్యాశ. సం. వి. ఆ. స్త్రీ. ౧. కలుగునని యుండు ఆశ, ౨. [illegible] గణించిన యాశ.

ప్రత్యాశ్వస్తము. సం. విణ. (అ. ఆ. అ.) ఆశ్వాసింపఁజేయఁబడినది, ఓదార్పఁబడినది.

ప్రత్యాశ్వాసము. సం. వి. అ. న. ఓదార్చుట, ఊరడింపు.

ప్రత్యాసత్తి. సం. వి. ఇ. స్త్రీ. (కాలదేశముల చేత) దగ్గఱ, విప్రకర్షమునకు విరుద్ధము. ౨. సంనికర్ష, చేరిక. ౩. (న్యాయ) అన్వయప్రతీతి జనకమైన సామగ్రి.

ప్రత్యాసన్నము. సం. విణ. (అ. ఆ. అ.) అతిసమీపము, మిక్కిలి దాపయినది.

ప్రత్యాస్తారము. సం. వి. అ. పుం. ౧. సేనా[illegible] వ్యూహమున [illegible] యొక వ్యూహము [illegible]

ప్రత్యాహతము. సం. విణ. (అ. ఆ. అ.) మాఱుకొట్టఁబడినది.

ప్రత్యాహరణము. సం. వి. అ. న. ౧. మరలఁ గైకొనుట, మాఱుకొనుట. ౨. (యోగ) విషయములనుండి ఇంద్రియములను మరలించుట.

ప్రత్యాహరించు. సం. స. క్రి. ముడుచుకొను.

గీ. అంగములు కూర్మ మెట్లు ప్రత్యాహరించు.
హరి. పూ. ౩. ౭౧.

ప్రత్యాహారము. సం. వి. అ. పుం. ౧. (యోగ) చిత్తమును ఇంద్రియములను విషయములనుండి మరలించుట. ౨. ఉపాదానము, కైకొనుట. ౩. (వ్యాక) వర్ణసంగ్రహ విశేషము. (అణ్ అనునది 'అ. ఇ. ఉ.' అను వర్ణములయొక్క సంగ్రహముగాన ప్రత్యా

పకరణము.) ౪. (నాట్య) వాద్యవాదక సామగ్రీ విన్యాసము. (శ. ని.)

ప్రత్యాహృతము. సం. విణ. (అ. అ. అ.) మరల గైకొనఁబడినది, మరల పొందఁబడినది.

ప్రత్యుక్తి. సం. వి. ఇ. స్త్రీ. సమాధానము చెప్పుట, ఉత్తరము.

ప్రత్యుక్తము. సం. విణ. (అ. అ. అ.) ౧. సమాధానము చెప్పఁబడినది, ఉత్తరము. ౨. నిరాకృతము.

ప్రత్యుజ్జీవనము. సం. వి. అ. న. ౧. చచ్చిన పిదప మరల బ్రదుకుట. ౨. ప్రాణముఁ గలిగించుట, బ్రదికించుట.

ప్రత్యుత్క్రమణము. సం. వి. అ. న. ౧. ఉద్యమము, పూనిక. ౨. యుద్ధముకొఱకైన భటులయుద్యమము. ౩. శత్రువుపై దండెత్తిపోవుట. ౪. ప్రధానప్రయోజనము నుద్దేశించిన యప్రధానమగు ఆరంభము. ౫. ఒకకార్యోద్యమమునందు ప్రథమప్రయత్నము.

ప్రత్యుత్క్రమము. సం. వి. అ. పుం. = ప్రత్యుత్క్రమణము.

ప్రత్యుత్తరము. సం. వి. అ. న. మాఱు [illegible]

ప్రత్యుత్థానము. సం. వి. అ. న. ౧. మాఱు లేచుట, ఒకరిలేచినందులకు మాఱుగాలేచుట. ౨. యుద్ధమునకై చేయు సన్నాహము. ౩. అభ్యుత్థానము, (వచ్చినవారిని సత్కరించుటకై) ఎదురుకొని లేచుట. ౪. సన్నాహము చేయుట, ఆయితపాటు.

ప్రత్యుత్థితుఁడు. సం. విణ. (అ. అ. అ.) ఎదుర్కొనిలేచినవాఁడు.

ప్రత్యుత్పన్నమతి. సం. విణ. (ఇ.) ౧. తత్కా[illegible]బుద్ధికలవాఁడు. ౨. ప్రతిభ కలవాఁడు.

ప్రత్యుత్పన్నము. సం. విణ. (అ. అ. అ.) ౧. మరలఁబుట్టినది. ౨. అప్పుడు కలిగియున్నది; సమయమునకు స్ఫురించునది, కాలోచితమైనది.

ప్రత్యుదాహరణము. సం. వి. అ. న. విశేషణసాన్నిధ్యమును స్పష్టపఱచుటకై యిచ్చు విపరీతోదాహరణము.

ప్రత్యుద్గతి. సం. వి. ఇ. స్త్రీ. (సత్కరించుటకై) ఎదుర్కొనిలేచుట, ఎదురుచనుట.

ప్రత్యుద్గతుఁడు. సం. విణ. (అ. అ. అ.) ౧. సమ్మానించుటకై యెదుర్కొనిలేచినవాఁడు. ౨. ఎదుర్కొనఁబోవువాఁడు.

ప్రత్యుద్గమనము. సం. వి. అ. న. ప్రత్యుద్గతి, ఎదురుచనుట. ౨. సమ్మానార్థము ఎదుర్కొనిపోవుట.

ప్రత్యుద్గమించు. సం. అ. క్రి. ఎదుర్కొనిపోవు.

వ. [illegible] అంగనలు కొన్నిపజ్జలు ప్రత్యుద్గమించి [illegible] కాశీ. ౨. ౧౪౯.

ప్రత్యుద్[illegible]ఁడు. సం. విణ. (అ. అ. అ.) [illegible]

ప్రత్యున్నమనము. సం. వి. అ. న. మరలఁ బైకిలేచుట, పైకిచెంగలించుట.

ప్రత్యుపకారము. సం. వి. అ. పుం. ఉపకారమునకు బదులు ఉపకారము.

ప్రత్యుపక్రియా. సం. వి. ఆ. స్త్రీ. = ప్రత్యుపకారము.

ప్రత్యుపదేశము. సం. వి. అ. పుం. ఉపదేశమునకు మాఱుఉపదేశము, ఉపదేశించినవానికి ఉపదేశింపఁబడినవాఁడు తిరిగిచేయు విద్యాంతరోపదేశము.

ప్రత్యుపలబ్ధము. సం. విణ. (అ.అ.అ.) మరలఁ బొందఁబడినది.

ప్రత్యుపస్థానము. సం. వి. అ. న. సమీపము, దాపు.

ప్రత్యుపహారము. సం. వి. అ. పుం. కానుక.

ప్రత్యులూకము. సం. వి. అ. పుం. ౧. కాకి. ౨. గుడ్లగూబవంటి యొకపక్షి

ప్రత్యుప్తము. సం వి. స్. న. అ. పుం. ప్రత్యూషము (శ. ర)

ప్రత్యుషస్సు. సం. వి స్. ప్రత్యూషము, వేకువ.

ప్రత్యూషము. సం. వి. అ. పుం. న. ప్రభాతము. (శ. ని.)

ప్రత్యూషుఁడు. సం. వి. అ. పుం. ౧. [illegible] నొకవసువు. ౨. సూర్యుఁడు (వాచ)

ప్రత్యూహము. సం. వి. అ. పుం. విఘ్నము

ప్రత్యేకము. సం. వి. అ. న. వేఱువేఱు.

ప్రత్యేకించు. సం. అ. క్రి. ప్రత్యేకమగు, వేఱు వేఱగు. (శ. ర)

ప్రథ. సం. వి. ఆ. స్త్రీ. ప్రఖ్యాతి, పేరు

ప్రథమ. సం. వి. ఆ. స్త్రీ. ప్రథమావిభక్తి

ప్రథమకల్పము. సం. వి. అ. పుం. (అవలంబించుటకు) ముఖ్యమైనపక్షము (వ్య. అనుకల్పము.)

ప్రథమపురుషము. సం. వి. అ. పుం. (వ్యాక.) ఒక పురుషము, ప్రత్యయవిశేషము.

ప్రథమము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ఆద్యము, మొదటిది. ౨. ముఖ్యము, ప్రధానము. ౩. పూర్వము, మునుపటిది. వి. అ. పుం. ౧. (వ్యాక.) ప్రథమపురుషము ౨. వర్గము యొక్క మొదటి యక్షరము.

ప్రథమసాహసము. సం. వి. అ. పుం. ఇన్నూటయేఁబది పణముల దండుగు, దండభేదము.

ప్రథమాంగుళి. సం. వి. ఇ. ఈ. స్త్రీ. అంగుష్ఠము.

ప్రథమాశ్రమము. సం. వి. అ. పుం. మొదటి ఆశ్రమము-బ్రహ్మచర్యము.

ప్రథితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ఖ్యాతము, ప్రసిద్ధిపొందినది.

ప్రథితి. సం. వి. ఇ. స్త్రీ. ఖ్యాతి, ప్రసిద్ధి.

ప్రథిమ(ము). సం. వి. న్. పుం. విరివి, పృథుత్వము, స్థూలత్వము

ప్రదగ్ధము. సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి కాలినది, మిక్కిలి పృథక్కైనది.

ప్రదవీయము. సం. విణ. (స్. యస్. స్.) మిగుల దూరమైనది

ప్రదక్షిణము. సం. విణ. (అ. ఆ. ఉ.) ౧. కుడి, కుడి ప్రక్కని, కుడికి తిరిగివచ్చునది. వి. అ. న. దేవతాదుల నుద్దేశించి కుడికి తిరిగి వచ్చుట, వలగొనుట.

ప్రదక్షిణించు. సం. అ. క్రి. స. క్రి. ప్రదక్షిణముగాఁ దిరుగు.

వ. ఇంద్రానుజుం డమ్మునీంద్రులకుఁ బ్రత్యేకంబ యభివాదనంబు సేసి ప్రీతాత్ములకుం బ్రదక్షిణించి హరి. పూ. ౪. ౧౮౯.

వ. . . శివాలయంబు ప్రదక్షిణించి దేవకీనందను రౌహిణేయదిక్కు చూచిన . . హరి. పూ. ౬. ౪౪.

ఉ. . భద్రసంబు సొం,పార మహాప్రవాహవతి యై దివిజాద్రిఁ బ్రదక్షిణించి యొ,క్కెడ [illegible] యొండు జగత్పవిత్రమై. హర్య. ౪. ౧౪౪.

ప్రదక్షిణీకరించు. సం. స. క్రి. ప్రదక్షిణించు. ప్రదక్షిణముచేయు.

వ. ... విభూపాలుం బ్రదక్షిణీకరించి [illegible].

కాశీ. ౩. ౭౦.

ప్రదము. సం. విశే. (అ. ఆ. అ.) మిక్కిలి యిచ్చునది.

ప్రదరము. సం. వి. అ. పుం. ౧. బాణము, చీల్పు. [illegible] చీలిక, బీటిక. [illegible] బాణము. ౪. [illegible] గుదాగ్ని [illegible] స్త్రీవ్యాధి.

ప్రదర్శనము. సం. వి. అ. న. [illegible] పఱచి చూపుట.

ప్రదర్శితము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. చూపఁబడినది. [illegible]

ప్రదలము. సం. వి. అ. పుం. బాణము.

ప్రదవము. సం. వి. అ. పుం. ౧. కాలుట, మండుట. ౨. పక్షి [illegible]

ప్రదివ్యము. సం. విశే. (అ. ఆ. అ.) అతి దివ్యము, కాంతిచ్చు [illegible]

ప్రదాత. సం. విశే. (ఋ. ఋ. ఋ.) మిక్కిలి యిచ్చువాఁడు, గొప్పదాత.

ప్రదానము. సం. వి. అ. న. కన్యాదానము, గొప్పయీవి.

ప్రదాయకుఁడు. సం. విశే. ([illegible] యికా. అ.) ప్రదాయి.

ప్రదాయి. సం. విశే. (ని. నీ. ని.) మిక్కిలి యిచ్చువాఁడు.

ప్రది. సం. విశే. (ఇ. ఇ. ఈ. ఇ.) ఇచ్చువాఁడు, ప్రదానకర్త.

ప్రదిగ్ధము. సం. విశే. (అ. ఆ. అ.) చక్కఁగా పూయఁబడినది, లిప్తము. వి. అ. న. ఒక దినుసు కేఁపుడుమాంసము.

శ్లో. మాంసమ్ బహుఘృతై ర్దిగ్ధం సిక్త్వా
చోష్ణా ప్రసా ముహుః జీరకాద్యై ప్రయా
యుక్తం పరిక్షింత దృశ్యతే, తదేవ
ఘృతతక్రాభ్యాం ప్రదిగ్ధం క్రియాకౌ.మౌ.
([illegible] ౧౯)

ప్రదిష్టము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. చూపఁబడినది. ౨. ఆజ్ఞాపింపఁబడినది, చెప్పఁబడినది.

ప్రదీపనము. సం. విశే. (అ. ఆ. అ.) ప్రకాశింపఁజేయునది. [illegible] అంజనాదిగంధము [illegible] రక్తవర్ణముగల స్థావరవిషము.

ప్రదీపము. సం. వి. అ. పుం. దీపము, దివ్వె.

ప్రదీపించు. సం. అ. క్రి. ప్రకాశించు, స్ఫురించు.

వ. [illegible] ద్యోతమానద్వాదశ
[illegible] ప్రదీపించె.
గా. ౭. ౧౧౨.

క. [illegible] భాగవతమున నీ కీర్తి
[illegible], నానీ కీర్తను పూర్ణాకృతి
మయమై ప్రదీపించె

భాగ. ౧. ౧౧౪.

ప్రదీపిక. సం. వి. ఆ. స్త్రీ. చిన్నదీపము.

ప్రదీప్తము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. ప్రకాశితము. ప్రకాశింపఁజేయఁబడినది. ౨. దగ్ధము. కాల్పఁబడినది ([illegible] ని.)

ప్రదీప్తి. సం. వి. ఇ. స్త్రీ. మిక్కిలి కాంతి.

ప్రదేయము. సం. వి. అ. పుం. కానుక. విశే. (అ. ఆ. అ.) మిక్కిలిఁ దగినది.

ప్రదేశనము. సం. వి. అ. న. ౧. ఉపదేశము. ౨. రాజాదుల కర్పించుకానుక, ఉపాయన ద్రవ్యము.

ప్రదేశ(శి)ని. సం. వి. ఈ. స్త్రీ. జొట్టనవ్రేలు, తర్జని.

ప్రదేశము. సం. వి. అ. పుం. ౧. చూపుట, సూచనము. ౨. చోటు, దేశము. ౩. గోడ. ౪. జాట్టిలి.

ప్రదేహము. సం. వి. అ. పుం. ౧. పూఁత, లేపము. ౨. (వైద్య.) పూయునట్టిచమురు మొ.

ప్రదోషము. సం. విణ. (అ. ఆ. అ.) చెడినది, చెడ్డది. -వి. అ. పుం. ౧. దోషము, తప్పు, నేరము. ౨. మునిమాపు, సంజ.

ప్రదోహము. సం. వి. అ. పుం. పాలుపిదుకుట.

ప్రద్యుమ్నుఁడు. సం. వి. అ. పుం. మన్మథుఁడు; కృష్ణునకు రుక్మిణియందు మన్మథాంశమునఁ బుట్టినకొడుకు.

ప్రద్యోతనము. సం. వి. అ. న. ౧. వెలుఁగుట, ప్రకాశించుట. ౨ కాంతి.

ప్రద్యోతనుఁడు. సం. వి. అ. పుం సూర్యుఁడు.

ప్రద్యోతము. సం. వి. అ. పుం. కిరణము.

ప్రద్యోతించు. సం. అ. క్రి. ప్రకాశించు.

క. ...పద్యమునకు నిట్లు యమకబంధమునడుమం,
బ్రద్యోతించిన నది... (కావ్యా. ఉ. ౩౪.)
(ఇట ఉండఁగ అని భావము.)

ప్రద్రవము. సం. వి. అ. పుం. పలాయనము, పాఱిపోవుట.

ప్రద్రాణకుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) కష్టిత గతి నొందినవాఁడు, అతివిపన్నుఁడు.

ప్రద్రావము. సం. వి. అ. పుం. పలాయనము, పాఱిపోవుట.

ప్రద్రావి. సం. విణ. (న్. ణీ. న్.) పలాయమానుఁడు, పాఱిపోవువాఁడు.

ప్రద్విషత్. సం. శత్ర = ప్రద్విట్టు.

ప్రద్విట్టు. సం. విణ. (ష్.) ౧. మిక్కిలిద్వేషించువాఁడు. ౨. ప్రతికూలుఁడు, విరోధి.

ప్రద్వేషణము. సం. వి. అ. పుం. మిక్కిలి ద్వేషము.

ప్రద్వేషము. సం. వి. అ. న = ప్రద్వేషణము.

ప్రద్వేషించు. సం. అ. క్రి. విరోధించు, పగఁగొను.

వ. ఏను నీయధ్వరంబున కుపదర్శనంబు సేయు
చుండ నద్దివస్పతియు బృహస్పతియుఁ
బ్రద్వేషించి రోషంబు పాటింతురు ...
భార. అశ్వ. ౧. ౫౩.

ప్రధ. సం. వి. అ. స్త్రీ. ౧. కశ్యపునిభార్యలలో నొకతె. (దక్షునికూఁతురు.) ౨. నిధానము.

ప్రధనము. సం. వి. అ. న. ౧. యుద్ధము. ౨. యుద్ధమునందలికొల్ల. ౩. నాశనము. ౪. చీల్చుట. -పుం. ముద్గము, పెసర శ్రీ. (శే. ని.)

ప్రధమనము. సం. వి. అ. న. ౧. ఊదుట. ౨. తుమ్ములుకలిగించు మందు. (అ ని)

ప్రధర్షకుఁడు. సం విణ (అ. ష్టికా అ) ౧. ఎదిరించువాఁడు, చెనకువాఁడు. ౨. కారించువాఁడు, ఉపద్రవము చేయువాఁడు.

ప్రధర్షణము. సం. వి అ న. ౧. ఎదుర్చుట కాఁకుట. ౨. అవమానించుట, మేరమీఱివర్తించుట.

ప్రధానధాతువు. సం. వి. ఉ. పుం. పరమ ధాతువు, రేతస్సు. (వాచ.)

ప్రధానము. సం విణ. (అ. ఆ. అ.) ప్రశస్తము. ముఖ్యము. -వి. అ. న. ౧. (సాంఖ్య) సత్త్వరజస్తమోగుణాత్మికయగు ప్రకృతి. ౨. పరమాత్మ. ౩. బుద్ధి ౪ కార్యసహాయుఁడు, సచివుఁడు (ఇది మిత్త్రాదులలోనిది.)

ప్రధారణము. సం. వి అ. న. ఫలముపేక్షించి యిచ్చుట. (శ. ర)

ప్రధావించు. సం. అ. క్రి. పరుగెత్తు, పాఱు.

ప్రధి. సం వి. ఇ. పుం. బండికంటి కడకమ్మి, నేమి

ప్రధ్మాపనము. సం వి. అ. న. శ్వాసమార్గము అందు అడ్డుపాటు కలిగినప్పుడు ఊర్పునకు తోడ్పాటుగాచేయు చికిత్స.

ప్రధ్వంసము. సం.వి.అ.పుం. నాశము,ధ్వంసము.

ప్రధ్వంసాభావము. సం. వి. అ పుం. ప్రధ్వంసముచేఁ గలిగిన అభావవిశేషము.

ప్రధ్వస్తము. సం. విణ (అ. ఆ. అ.) పొత్తిగా నాశము పొందినది

ప్రనప్త. సం. వి. ఋ. పుం. మునిమనుమఁడు, ప్రపౌత్త్రుఁడు

ప్రనాలి. సం. = ప్రణాళి.

ప్రన్న. విణ. ౧. మనోజ్ఞము, చక్కనిది.

(వ్యుత్పత్తియందు నిగాగమము నిత్యము.)

క. వనితలు మేలపుమెయి మెలు,పునఁ దిగిచిన నొప్పవసరములు మొదలగు ప్ర,న్ననితోరములు ... (భార. స్త్రీ. ౨. ౧౪.)

సీ. మణికాంచనములచాపు లమరుచాపులకుఁ దన ప్రన్ననిమేను తెప్పంబు గాఁగ. శశాం. ౧. ౬౦.

ఉ. ప్రన్ననివన్నెకాఁడవనుఁబర్వతికొమ్మల మేను కాంతిసం,పన్నత కప్తపోమహిమ భామలపల్లవభోగ్య కాదకే. (కాశీ. ౪. ౪౬.)

ఉ. ప్రన్నని దైవధాతుఘురిరంజన నొప్పుమవ్రదికై వడిన్, గన్నులు రెండునుం జూనఁగఁ గాంచెడునెత్తుర ..
భా. రా. యు. ౧౨౦౬.

౨. సాంద్రము. (మనోజ్ఞము అని శ. ర.)

క. మున్నేమ చేన వలఁచిన,ప్రన్ననిభసితంబు నణఁచి . (పాండు. ౫. ౧౩౧.)

౩. కోమలము, మృదువు.

చ. ఫణఫలకంబు విచ్చి కడుఁ బ్రన్ననిమేను మెగయంగఁ జేయుచున్ .. (హైమ. ౫. ౨౯.)

ఉ. ప్రన్ననిపాదముల్ చిలుకవాతినఁ, గందదు మేనుఁదీఁగెయుఁ, గన్నులఁ గట్టినట్టు పొడగానఁగనయ్యెడు నాకు నిచ్చలీ
రాజ. చ. ౨ ౧౪౬.

సీ. వలచేత బంగారుజలపోసనముతోడఁ బ్రన్నని పట్టుతోరము ధరించి. (క్రీడా. ౪౩.)

ప్రన్నఁదనము. వి. (√ ప్రన్న.) ౧. సౌందర్యము, చక్కఁదనము.

ఆ. ఉలము గొన్నవాఁడు దోలు మేన నాఘాత, బంధనముల నొరులప్రన్నఁదనము, మెచ్చి నాఁడు ... (భార. అను. ౫ ౧౦౦.)

ఉ. . గుణప్రసన్నతన్, బ్రన్నఁదనంబుఁ జూపఁగలరంగయరాఘవమంత్రి నిచ్చలున్, వన్నెకుఁ దెచ్చు విద్య నభివాంఛితవస్తువులర్థికోటికిన్. (పాండు. ౧. ౫౪.)

౨. కోమలత్వము. మార్దవము.

ఆ....క్రమం బనంగ మేనిప్రన్నఁదనము,నిపుణత చేత గాదు ... (భార. శాం. ౨. ౩౪౯.)

ప్రప. సం. వి. ఆ. స్త్రీ. [illegible], [illegible]

ప్రపంచకము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. విరివి పొందించునది, విస్తరించునది. ౨. సవిస్తరముగా వివరించునది.

ప్రపంచనము. సం. వి. అ. న. ౧. విస్తరించుట, విరివిచేయుట. ౨. సవిస్తరముగా వివరించుట.

ప్రపంచబుద్ధి. సం విణ. (ఇ) మోసపుచ్చువాఁడు.

ప్రపంచము. సం. వి. అ. పుం. ౧. విస్తారము, విరివి, శబ్దవిస్తరము. ౨. వివరణము, వ్యాఖ్యానము. ౩. వైవిధ్యము, పెక్కువిధములు గలిగి యుండుట. ౪. సంసారము. ౫. ప్రతారణము, మోసపుచ్చుట. ౬. వ్యత్యాసము, తలక్రిందు. ౭. రచన. ౮. భూలోకము.

ప్రపంచముసేయు. సం. స. క్రి. విస్తరించు, అతిశయింపఁజేయు.

వ. చూచి యొండును ఫలంబు గానక యూ
ఱుగాత్రి యాయన నింక నేమి ప్రపంచంబు
సేసిన నెఱియ నెడసిపోవుటకక్కఁ బ్రయో
జనం బేమియు లేదు ... (కళా. ౪. ౩౩.)

ప్రపంచించు. సం. స. క్రి. విస్తరించు, అతిశయింపఁజేయు.

వ. తాత్పర్యనహ వైషమ్యాదిపరిహారార్థంబుగా
నింతయుం బ్రపంచింపఁబడిరి ...

కవిక. ౫. ౧౫౩.

ప్రపంచితము. సం. విణ. (అ. ఆ. అ) ౧. విస్తరింపఁబడినది, విరివిచేయఁబడినది. ౨. వ్యాఖ్యానము సేయఁబడినది. ౩. ప్రతారితము, మోసపుచ్చఁబడినది. ౪. సంపాదితము (వాచ.)

ప్రపతితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. పడి [illegible]పోయినది, రాలిపోయినది. ౨. క్రిందపడినది. ౩. [illegible], [illegible], ౪. [illegible].

ప్రపత్తి. సం. వి. ఇ. స్త్రీ. భక్తిపరులుచేయు శరణాగతి. (శ. ర.)

ప్రపథ్య. సం. వి. ఆ. స్త్రీ. హరీతకి, కరక. వై.

ప్రపదనము. సం. వి. అ. న. ప్రపత్తి, భక్తిపరులుచేయు శరణాగతి.

ద్వి. ... మహాపూర్ణగురుఁడు, తనగురుం డట్ల
ప్రపదన ముపాయంబు, తత్త్వంబు నీకు
సద్వైతంబ మతము, తత్త్వార్థ మిది ప్రప
దనమున కరయు.

ద్వి. పరమ. ౪. ౭౦౪. [illegible]

ప్రపదము. సం. వి. అ. న ౧. మీఁగాలు.

ప్రపదములం దులుఱు. (కవి. ౧. ౭) (శ. ర.)

౨. ముంగాలు, పాదాగ్రము.

ప్రపన్నము. సం విణ. (అ. ఆ. అ.) ౧. పొందినది, చెందినది. ౨. శరణాగతము, శరణొందినది, ప్రపత్తిచేసినది. ౩. పొందఁబడినది.

ప్రపన్నాదము. సం. వి. అ. పుం. చక్రమర్దము, తగిరస. వై.

ప్రపలాయి. సం విణ (న. సీ. న) ౧ పాఱిపోవువాఁడు. ౨ చెఱపట్టఁబడినవాఁడు, బంది.

ప్రపాఠకము. సం వి. అ. పుం ౧. వేదాధ్యాయముయొక్క అంశభేదము. ౨ శ్రౌత గ్రంథముయొక్క అంశభేదము.

ప్రపాణి. సం. వి. ఇ. పుం. అఱచేయి, పాణి తలము.

ప్రపాతనము. సం.వి.అ.న.క్రిందఁబడఁద్రోయుట.

ప్రపాతము. సం. వి. అ. పుం. ౧. పడుచుట, పాఱుట. ౨. క్రిందఁబడుట, పాటు. ౩. తటాలున పైఁబడుట, ఉన్నట్టుండి తాఁకుట. ౪. చెలయేఱు, నిర్ఝరము. ౫. కూలము, గట్టు. ౬. కొండచఱియ. ౭. ఉలికిపాటు. (శ. ర.)

ప్రపాదికము. సం. వి. అ. పుం. కోయిలి.

ప్రపానకము. సం. వి. అ. న. ఒకదినుసు పానకము, పటికబెల్లము మిరియములు లోనగునవి చేర్చిన యొకదినుసు పానీయము.

ప్రపానము. సం.వి అ.న. ౧ మిక్కిలి త్రాగుట. ౨. గుఱ్ఱపు పైపెదవియొక్క క్రిందిభాగము.

ప్రపాపాలిక. సం. వి. ఆ. స్త్రీ చలిపందిరిపెట్టుకొని వచ్చినవారికి నీళ్లుపోయుస్త్రీ.

ప్రపితామహి. సం. వి. ఈ. స్త్రీ. ప్రపితామహుని భార్య, ముత్తవ్వ.

ప్రపితామహుఁడు. సం. వి. అ. పుం. ముత్తాత

ప్రపీత(న)ము. సం విణ. (అ. ఆ. అ.) మిక్కిలి బలిసినది, మిక్కిలి పీనము.

ప్రపునా(న్నా)ట(డ)ము. సం. వి. అ. పుం. చక్రమర్దము, తగిరస. ‡.

ప్రపూరిక. సం. వి. ఆ. స్త్రీ. కంటకారిక వాఁకుడు. ‡.

ప్రపూర్వగుఁడు. సం. వి. అ. పుం. పరమేశ్వరుఁడు.

ప్రపోషించు. సం. స. క్రి. ఎక్కువగాఁ బోషించు.

మ. మావారితోఁ గూడఁ జయ్యనఁ గొంపోయి
సమస్తభోగముల నిత్యంబుఁ బ్రపోషింపు
చున్. (రుక్మా. ౫. ౭౦.)

ప్రపౌండరీకము. సం. వి అ. పుం. ఏనుఁగులకును మనుష్యులకును గంటికి హితకరమై తాలపర్ణియాకులవంటి యాకులుగల యొకత్రుపము. ‡. పుండరీకమను గంధద్రవ్యము. ‡.

ప్రపౌత్రి. సం. వి. ఈ. స్త్రీ. మునిమనుమరాలు.

ప్రపౌత్రుఁడు. సం. వి. అ. పుం. మునిమనుమఁడు పౌత్రునికొడుకు.

ప్రప్రపితామహుఁడు. సం. వి. అ. పుం. ప్రపితామహునితండ్రి.

ప్రప్రమాతామహుఁడు. సం. వి. అ. పుం. ప్రమాతామహునితండ్రి.

ప్రఫుల్తము. సం. విణ. (అ. ఆ. అ.) ప్రఫుల్లము.

ప్రఫుల్తి. సం. వి. ఇ. స్త్రీ. విరియుట, వికాసము.

ప్రఫుల్లము. సం. విణ. (అ.ఆ అ.) ౧. చక్కఁగా విరిసినది, వికసించినది. ౨. నవ్వునది 3. ప్రకాశించునది, మెఱయునది. ౪. ఉల్లసిల్లునది, సంతోషముగలది.

ప్రబంధ(ద్ధ.) సం. విణ (ఋ త్రీ. ఋ) ప్రబంధకర్త, గ్రంథకర్త

ప్రబంధకల్పన. సం వి ఆ. స్త్రీ. ఇంచుకసత్యమును మిక్కిలి కల్పనయుఁ గల కథ.

ప్రబంధము. సం. వి. అ. పుం. ౧. ప్రకృష్టబంధము, మిక్కిలికట్టు. ౨. అవిచ్ఛేదము, ఎడతెంపులేమి, ఎడతెగకుండుట 3. గ్రంథముయొక్క రచన. ౪. కావ్యము.

ప్రబ(వ)ర్హము. సం.విణ. (అ.ఆ.అ.) శ్రేష్ఠము, ముఖ్యము.

ప్రబద్ధము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. మిక్కిలి కట్టఁబడినది, బధింపఁబడినది. ౨. ప్రతిబద్ధము, అడ్డగింపఁబడినది.

ప్రబల. సం. వి. ఆ. స్త్రీ. ప్రసారిణి, గొంతెమగోరు. ‡.

ప్రబలంచేయు. మి. స. క్రి. దీపింపఁజేయు.

క. మరుఁడు గని ధన్వరంబుగ, మరుహాస్త్రం
చేయుటయును [illegible] కృష్ణునకునానికి

మూసెడుపట్లుఁగ, బరగిన గురుసుతుఁడు
పెద్ద ప్రబలంచేసెన్.

వ. ఇవ్విధంబున సర్వాస్త్రాను యమ్మహాస్త్రంబు
దీపింపంజేసిన ...

భార. ద్రో. ౫. ౩౦౫. ౩౦౬.

ప్రబలము. సం. విణ. (అ. అ. అ.) ౧ మిక్కిలి బలముగలది. ౨. మిక్కుటమైనది, ఉత్కటము. ౩. గొప్పది. ౪. ముఖ్యము. వి. అ. పుం. పల్లవము, చిగురు.

ప్రబలు. అ. క్రి. ౧. పెరుఁగు, వర్ధిల్లు.

గీ. గగన మెక్కుండ దిక్కుంగఁ గ్రాఁగిపోవ,
నంధకారంబు నీరంధ్ర మగుచుఁ బ్రబలె

కాశీ. ౫. ౮.

సీ. పైఁటచాటు బిఱుఁగక ప్రబలు ద్రావిడవధూ
కుచకుంభంబులు చూచి కొంకె నేమొ.

దశా. ౧ ౧౧౫.

౨. (సంతోషాదులచే) అతిశయిల్లు, ఉప్పొంగు.

గీ. వ్రాయ నేర్చినవాఁడె సద్వర్ణసమితి, వర్ధి
నర్థులు ప్రబల వ్రాయంగ నేర్చు.

విక్ర ౧. ౪౬.

సీ. చక్రవిద్వేషణాశ్రయగానిరోహిణీ పతిప్రతా
పము మెచ్చి ప్రబలుసంజ్ఞ.

ఉ. రా. ౧. ౩౦.

౩. వర్తిల్లు, ఉండు.

సీ. కాలకూటానలగర్వంబు సర్వంబు ప్రచ్ఛన్న
తనులీలఁ బ్రబలె ననఁగ.

హరి. పూ. ౬. ౩౯. (వర్ధిల్లు శ. ర.)

సీ. కర్ణజాకీర్తి లోకవిఖ్యాత మగుచుఁ,
బ్రబలుఁ గా కని దీపించి ...

జై. భా. ౨. ౯౯. (అతిశయిల్లు శ. ర.)

ప్రబల్హిక. సం. వి. ఆ. స్త్రీ. = ప్రవల్హిక. ప్రహేళిక, గూఢముగానుంచఁబడిన యర్థము గల కావ్యవిశేషము.

ప్రబాధకము. సం. విణ. (అ. అ. అ.) ౧. మిక్కిలి బాధించునది. ౨. మిక్కిలి యొత్తిలిగించునది. ౩. నిరాకరించునది

ప్రబాలము. సం వి. అ పుం న. = ప్రవాలము. ౧. చిగురు, కిసలయము, నవపల్లవము. ౨. వీణాదండము, ఒకగు. ౩. పగడము. (శే. వి.)

ప్రబాళఫలము. సం. ౧. అ. న = ప్రవాళఫలము ఎఱ్ఱచందనపు మ్రాను.

ప్రబాళాశ్మంతకము. సం. వి. అ. పుం = ప్రవాళాశ్మంతకము, ఎఱ్ఱ అశ్మంతకవృక్షము.

ప్రబాహుకము. సం. అవ్య. ౧. మీఁద, ఊర్ధ్వ భాగమున. ౨. సమకాలమందు, ఒకప్పుడే. (దీనికిఁ దెనుఁగునఁ బ్రయోగములేదు.)

ప్రబుద్ధము. సం విణ. (అ.అ.అ.) ౧. ప్రఫుల్లము, వికసించినది. (పుష్పాది) ౨. జాగరితము, మేలుకొన్నది. ౩. ప్రబోధముకలది, జ్ఞానముకలది. ౪. కార్యము చేయుటకుఁగాని, ఫలించుటకుఁగాని కదఁగినది.

ప్రబుద్ధుఁడు. సం. విణ. (అ.అ.అ.) పండితుఁడు. (శే. వి.)

ప్రబోధకుఁడు. సం. వి. అ. పుం. రాజులను మేలుకొలుపువాఁడు, వైతాళికుఁడు.

ప్రబోధనము. సం. వి. అ. న. ౧. మేలుకొలుపుట. ౨. మేలుకొనుట. ౩. (మూర్ఛాదులనుండి) తెలివినొందుట. ౪. యథార్థజ్ఞానము. ౫. చక్కఁగా బోధించుట. ౬. ఉద్దీపనము, రేఁపుట. ౭. పూర్వమంటుకొన్న చందనాదులకు పరిమళము పోఁగా పరిమళమునకై మరలఁబూసికొనుట, అనుబోధము.

ప్రబోధ(ధి)ని. సం. వి. ఈ. స్త్రీ. కార్తిక శుక్లైకాదశి. (ఈదినమందు విష్ణువు చాతుర్మాస్యక నిద్రనుండి మేలుకొనును.)

ప్రబోధము. సం. వి. అ. పుం. ౧. నిద్రలేమి, జాగరణము, జాగారము. ౨. మేలుకొనుట, జాగ్రత్త. ౩. (మోహాద్యావరణములను విడఁగా కలిగిన) తెలివి, (అజ్ఞానాదులను విడఁగా కలిగిన) తెలివి, జ్ఞానము, యథార్థజ్ఞానము ౪ వికసించుట, వికాసము. ౫ చక్కఁగాబోధించుట,వివరణము

ప్రబోధించు. సం. స. క్రి ౧. చక్కఁగాఁ దెలుపు

మ. కనుఁగొంటి భవదగ్రజుం డయినయతు
ల్యామిసౌభాగ్య విఖ్యాతనిచందంబున నీవు
నిట్టివిరు లొందం జూడఁ గాంక్షించెదం,
దనయా యెందున నీదృశస్ఫురణఁ జెంద
న్వచ్చు నానేర్పుఁ గ్రొక్కొను శీఘ్రంబున
నేఁటి మారక యశక్తుంబోలె తత్తఱపఁగన్.
వ. అనిప్రబోధించిన.
ఉ. రా. ౨. ౧౫౩, ౧౫౪.

వ. ..అన్నగువ యయుద్ధము సందచుల చెప్పటి యట్ల యోగవిద్యావిదగ్ధులుగాఁ బ్రబోధించె .. (మార్క. ౩. ౧౦౫.)

౨. ప్రేరించు.

సీ. రత్నంబులను వధూరత్నంబులను జేసి తత్త
పావిష్ణువిధానవిరతు, లయి ప్రబోధింపంగ
నలవిగాకున్నఁ దోయజాగర్భుపాలికి నరిగి ...
భార. ఆది. ౮. ౫౩.

౩. జ్ఞానోపదేశముచేయు.

వ. ... అతం డతనివిశేషజ్ఞత యెఱింగి వారల విడిచి తన్నుం బ్రబోధించుటకై ప్రార్థించి యతనిచేఁ బ్రబుద్ధుండైన ...
భార. శాం. ౪. ౩౪౨.

ప్రబోధితుఁడు. సం. విశే. (అ.ఆ.అ.) ౧. మేలుకొలుపఁబడినవాఁడు. ౨. చక్కఁగా బోధింపఁబడినవాఁడు.

ప్రబోధోత్సవము. సం. వి. అ. పుం. కార్తిక మాసమున దశమి మొదలు పున్నమవరకు జరుగు నుత్సవవిశేషము.

ప్రబ్బ = ప్రబ్బలి. వి. ఒకజాతి చిన్నచెట్టు.

సీ. ఈడెలు సంపంగు లియవుడు లొప్పగడలు
దబ్బలు ప్రబ్బలు ద్రాక్షలు మొల్లలు.
అచ్చ. రా. సుం. ౨౫.

వ. ... నీటిపండ్లపోటునఁ జాటులు ప్రబ్బగముల నెక్కొన క్రొంకక్కు లతండు లెలనఁ గన ... (అచ్చ. భా. ౨. ౩౧. పొ.)

సీ. సాగకులదొంతి నిం దగపడఁ జేయరే ప్రబ్బలార మరంగదబ్బలార. (రవిక. ౬. ౮౪.)

సీ ప్రబ్బ ప్రబ్బలి యనఁ బరఁగు కేతసంజ్ఞ...
ఆం. భా. ౨. ౪౪.

ప్రబ్బము. వి. పబ్బము, ఉత్సవము.

ద్వి. కుడిచివారమె పండుగులఁ బ్రబ్బములను.
పండితా. పురా ౧౧౫. పొ.

ప్రబ్బలి = ప్రబ్బ. వి ఒకజాతి చిన్నచెట్టు, కేతనము. స్త్రీ.

సీ. ప్రబ్బ ప్రబ్బలి యనఁ బరగు కేతసంజ్ఞ.
ఆం. భా. ౨. ౪౪.

ద్వి. పారిజాతంబుతోఁ బ్రబ్బల్ల సరిరు.
బస. పు. ౩. ౫౪.

ప్రబ్బికొను = ప్రబ్బు. అ. క్రి. (స్వార్థమునఁ గొను.) ౧. వ్యాపించు.

సీ. దాకాలిమీఁద నర్ధము పొంచి నిల్చినపటము
ద్యుతి భూమిఁ బ్రబ్బికొనఁగ.
భాగ. ౧౦. పూ. ౩౬౭.

క. అతిజఘనకోటరమున, నాళలనములు దైతి
యనల ముంచిన న్యస్తాశరశిలనంబున్,
హై కీలు ప్రబ్బికొనిరె సత్యాంతరమున్.
చెం. మల. ౧. ౩౨౧.

౨. పడు, ప్రసరించు.

ఉ. సుస్థిర యాత్ర వచ్చి కృపణంబునఁ జూడ
రాత్రినిధి దా, గొబ్బునఁ గట్టెదుం
బయటకొం గది మాన్పఁగఁ బోలెఁగాల్లచెఁ,
బ్రబ్బికొనం గుచోద్ధతధరంబు పటుం
బయికాపుబోలెఁ దఃబ్బిబ్బుగఁ జేతిక
జారకె పెన్నిటివస్త్ర ముతోవృతంబుగన్.
కళా. ౭. ౧౪౦.

సీ. పన్నఁపుపదములు జవ్వాదఁ బాలిండ్లబయ
వులు పదములఁ బ్రబ్బికొనఁగ.
భాగ. ౯. ౩౦౨.

౩. అతిశయించు, ఉప్పొంగు.

క. . నిబ్బరపువలపు మదిలోఁ, బ్రబ్బికొని
రాయికింత సైఁపరాదయ్యెఁ జెలీ.
అచ్చ. రా. అర. ౩౨.

క. అబ్బెఁ దగులాట మని మది, నుబ్బెడుచో
నంతరాయ మొనఁగూడుటయున్, బ్రబ్బి
కొను వెఱఁగుపాటది.. (కావ్యా. ౧. ౪౩.)

వ. ... ధూపధూమశ్యామికామిషంబున నిజ
స్వామి కొలువునకు నిబ్బరంపు వేడుబ్బునం
బ్రబ్బికొనుచుఁ జేరినశృంగారరససముద్రంబు
వలె ... (కళా. ౨. ౯.)

౪. పందిల్లు, కదియు.

సీ. రణభీరువులు వితరణభీరువులు కేరు ప్రత్యర్థ
అర్థులు ప్రబ్బికొనిన. (భాగ. ౭. ౫౫౪.)

ప్రబ్బు. అ. క్రి. (తె. పరప్వ.) ౧. వ్యాపించు.
పర్వు.

క. పలుదెస మంటలు ప్రబ్బఁగ, నలఘుస్ఫురణ
మున నిగుడునయ్యస్త్రంబున్, జలజాక్షుఁడు
గని ... (భార. కర్ణ. ౩. ౩౧౯.)

సీ. పవధు శల్లమ గ్రోలి తనియక మెచుపొంది
బవళాళ్ళు యుంతటఁ బ్రబ్బికొన్న...
హరి. పూ. ౨. ౩౪.

క. ... పొంకపు సంధ్యారాగపుఁరంగరయమున
జీకటాలఁ బ్రబ్బెఁ బయపంబున్.
భోజరా. ౪. ౧౦౫.

౨. పెరుఁగు, వర్ధిల్లు, అతిశయించు, అధికమగు.

సీ. పాండుఁ డవిర్ధముఁడ పాలించె రాజ్యంబు
పాండవు లెక్కుడు ప్రబ్బి యశము.
గీ. లాభమున భరతాన్వయాల్లాప మొసఁగఁ,
దగ నొసర్చిరి . . (భార. ద్రో. ౩. ౨౯.)

వ. కంకాలకాలికాపం బనేకనలావలంబియగు
చుం బ్రబ్బినం గడునిబ్బరంబగు నిద్రముం
బున... (హైమ. ౫. ౧౪౪.)

సీ. అధర్మం బంతకంతకుఁ బ్రబ్బ నధిక,
లవడలఁ జెలుపంగ .
భార. శాం. ౩. ౨౭౦.

౩. నిలుచు, నిలిచియుండు, వర్తిల్లు, ఉండు.

సీ. బలురక్కసుఁడు పోరఁ బ్రబ్బినాఁ డిట్టు స
న్నాతేఁగి మార్కొను మిప్పుడు. ...
రాఘవ. ౪. ౨౦౪.

సీ. గుణము వికారంబుఁ గోరికయును లేనినిరుణ
జగంబు సెతి ,జనించుఁ, బ్రబ్బు తొడవ
వంచుఁ బలుకుట దప్పు గా దీకుండవై
బ్రహ్మ మీవయైన ...
భాగ. ౧౦. పూ. ౧౨౩.

౪. పందిల్లు, కూడు.

గీ. ... నిబ్బరపుఁదూపు తడవింటఁ బ్రబ్బఁ
జేసి. ... (ఉ. రా. ౪. ౩౯౧.)

౫. క్రి. కలియు, కూడు. (శ. ర.)

సీ. మెదఁ గంపుటాకాలి నిడుకొని పదమూని
నిబ్బసుక్కైత బ్రబ్బి యమ్ము వెల్ల.
ఉ. రా. ౫. ౨౦౯.

ప్రభ. సం. వి. అ. స్త్రీ. ౧. దీప్తి. ౨. కిరణము.
౩. పుటభేదాంత్రకసమాచాలి సూర్యనిభాగము. ౪.

మర్గ. ౫. కావేరీని పట్టణము. ౬. ఒకఅప్సరస. ౭. సూర్యపత్నిభేదము. ౮. గోత్రభేదము.

ప్రభంజనము. సం. వి. అ. న. చక్కఁగా విఱుచుట. - పుం. వాయువు. విణ. (అ. అ. అ.) చక్కఁగావిఱుచునది.

ప్రభద్ర. సం. వి. అ. స్త్రీ. ప్రసారణీలత, గొంతెమగోరు. †

ప్రభద్రకము. సం. వి. అ. న. పంచదశాక్షర పాదకమగు ఛందోభేదము. పదునేనక్షరముల పాదములుగల యొకానొక వృత్తము

ప్రభద్రము. సం. వి. అ. పుం. నింబము, వేము. †.

ప్రభవ. సం. వి. అ. పుం. ఒకానొక సంవత్సరము.

ప్రభవము. సం. వి. అ. పుం. ౧. నదీమూలము. ౨. పుట్టుక, జన్మము. ౩. కారణము. ౪. ప్రభావము, పరాక్రమము.

ప్రభవించు. సం. అ. క్రి. జనించు, పుట్టు.

క. రాగిత్వము విడువదు నిను, రాగవిదూరుఁ
డగునతఁడు ప్రభవించును నీ,కు ...
భార. శాం. ౬. ౫౨౯.

సీ. పరులదోషంబునఁ బ్రభవించుఁ గ్రోధ మఱి
ణాతుమాయు క్రీఁశేని బోలియు
భార. శాం. ౩. ౪౨౧.

వ. . అతనికిఁ గుంభి యతనికిఁ బ్రలోభుఁ
డును బ్రభవించిరి .. (మార్క. ౧. ౩౧)

స. క్రి. పుట్టించు.

చ. అతులతపంబునన్ వరుణుఁ డన్మునిచే బహు
పుణ్యకర్మమున్, క్షితిఁ బ్రభవింపఁగాఁబడిన దివ్య
మునీంద్రుఁడు ...
భార. ఆది. ౪. ౧౫౬.

ప్రభవిల్లు. సం. అ. క్రి. కలుగు.

సీ. ప్రభవిల్లుఁ బద్మసౌభాగ్య సుందరలోచ
యభిమతప్రాప్తిఁ జెన్నొందినకృత.
హం. రా. ౧. ౪.

ప్రభవిష్ణువు. సం. విణ. (ఉ) ౧. ప్రభావశాలుఁడు. ౨. ఉత్కృష్టుఁడు, మేటి. వి. ఉ. పుం. ప్రభువు.

ప్రభాంజనము. సం. వి. అ. పుం. మునగ, శోభాంజనము. †. (త్రి. ని)

ప్రభాకరము. సం. వి. అ. పుం. ౧. జిల్లేడు. †. ౨. కుశద్వీపమందలి వర్షభేదము.

ప్రభాకరుఁడు. సం. వి. అ. పుం. ౧. సూర్యుఁడు. ౨. చంద్రుఁడు. ౩. అగ్ని. ౪. శివుఁడు. ౫. సముద్రుఁడు. ౬. ఒకమీమాంసకుఁడు. ౭. ఎనిమిదవ మన్వంతరమందలి దేవగణభేదము.

ప్రభాకీటము. సం. వి. అ. పుం. మిడుఁగుఱుఁ బురుగు.

ప్రభాగము. సం. వి. అ. పుం. ౧. విభజించుట, పంచుట ౨. (గణిత) భిన్నముయొక్క భిన్నము.

ప్రభాతము. సం. వి. అ. న. తెల్లవాఱుటకు ముందు నాలుగుగడియలకాలము, వేకువ

ప్రభానము. సం. వి. అ. న. దీప్తి, కాంతి.

ప్రభావము. సం. వి. అ. పుం. ౧. కోశదండముల వలనఁ గలుగుతేజస్సు. ౨. సామర్థ్యము, శక్తి. ౩. విక్రమము, మగఁటిమి. ౪. కాంతి. ౫. ఉద్భవము, పుట్టుక. ౬. మాహాత్మ్యము. (శే. వి.)

ప్రభాసంతుఁడు. సం. వి. అ. పుం. పరమేశ్వరుఁడు, రుద్రుఁడు.

ప్రభాసము. సం. వి. అ. పుం. మిక్కిలికాంతి. పుం., న. ద్వారకాసమీపమందలి యొక తీర్థభేదము.

ప్రభిన్నకరటము. సం. విణ. (అ. ఆ. అ.) మదముచే విరిసిన చెక్కిళ్లుగలది, (అనఁగా) మదము పట్టినది. (ఏనుఁగు.)

ప్రభిన్నము. సం. విణ. (అ. ఆ. అ) ౧. మిక్కిలి భేదింపఁబడినది, చీల్పఁబడినది. ౨. వేఱుపఱుపఁబడినది. ౩. మదముపట్టినది. (ఏనుఁగు.)

ప్రభువు. సం. విణ. (ఉ) ౧. స్వామి, ఏలిక. ౨. సమర్థుఁడు.

ప్రభూతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. సంభూతము, పుట్టినది. ౨. ప్రచురము, అధికము. ౩. ఉన్నతము, ఎత్తైనది. ౪. దీర్ఘము, నిడుద.

ప్రభూతి. సం. వి. ఇ. స్త్రీ. ౧. ప్రభవము, పుట్టుక. ౨. మూలము, ఉత్పత్తిస్థానము

ప్రభృతి. సం. వి ఇ స్త్రీ. మొదలు.
ఉదా : మునిప్రభృతిజనంబులు.

ప్రభేదము. సం. వి. అ. పుం. ౧. మిక్కిలి భేదించుట, చీల్చుట, మిక్కిలి-చీలిక. ౨ విభజించుట, వేఱుపఱుచుట. ౩. ఏనుఁగుచెక్కిలి నుండి మదముకాఱుట ౪. దినుసు, మాదిరి, భేదము. ౫ ప్రకారము, విశేషము

ప్రభ్రంశథువు. సం. వి ఉ. పుం. నాసికారోగభేదము

ప్రభ్రష్టకము. సం. వి. అ న. సిగవ్రేలెడు దండ.

ప్రమ. సం. వి. ఆ. స్త్రీ. ౧. (న్యాయ.) యథార్థజ్ఞానము. (వ్యతి - భ్రమము.) ౨. కొలఁత.

ప్రమతము. సం విణ. (అ.ఆ.అ.) ౧. చక్కఁగాఁ దలఁపఁబడినది. ౨. మంచిబుద్ధిగలది, మంచి ఆలోచనముగలది.

ప్రమత్తగీతము. సం. విణ. (అ. ఆ. అ.) అజాగ్రత్తతో పాడఁబడినది, ఏమఱుపాటుతోఁ బాడఁబడినది.

ప్రమత్తుఁడు. సం. విణ. (అ.ఆ.అ.) ౧. మిక్కిలి మత్తుగొన్నవాఁడు. ౨. ఉన్మత్తుఁడు, పిచ్చివాఁడు. ౩. అనవహితుఁడు, ఏమఱుపాటుగలవాఁడు. ౪. తప్పినవాఁడు, ఉల్లంఘించినవాఁడు. ౫. లంపటుఁడు, కాముకుఁడు. ౬. ప్రమాదపడినవాఁడు.

ప్రమథ. సం. వి. ఆ. స్త్రీ. హరీతకి, కరకము. [illegible] ([illegible])

ప్రమథనము. సం. వి. అ. న. ౧. క్లేశనము, మిక్కిలికలఁతపెట్టుట, దుఃఖపెట్టుట. ౨. చంపుట ౩ చిలుకుట, కలఁతఁబెట్టుట, విలోడనము, కలఁచుట

ప్రమథము. సం. వి. అ. పుం. ౧. గుఱ్ఱము ౨ ప్రమథగణము

ప్రమథాధిపుఁడు. సం. వి. అ. పుం. శివుఁడు. ఇట్లే ప్రమథనాథుఁడు.

ప్రమథి. సం. విణ. (న. నీ. న) చంపునది.

ప్రమథితము. సం.విణ.(అ.ఆ.అ)౧ చక్కఁగా మథింపఁబడినది, చిలుకఁబడినది. ౨. క్లేశపెట్టఁబడినది. ౩ అణఁగఁద్రొక్కఁబడినది. ౪. చంపఁబడినది. - వి. అ. న. నీళ్లుపోయక చిలికిన మజ్జిగ

ప్రమద. సం. వి. ఆ. స్త్రీ. ౧. యౌవనాదిమదముగలయాఁడుది, ఆఁడుది. ౨. ఏకాదశాక్షరపాదకమగు వృత్తభేదము, పాదమునకు పదునొకండక్షరములుగల యొకానొకవృత్తము.

ప్రమదకుఁడు. సం. వి. అ. పుం. పరలోకము లేదనెడు నాస్తికుఁడు. (వీఁడు నాస్తికులలో నొకతెగవాఁడు.)

ప్రమదము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. మిక్కిలి మదముగలది. ౨. ప్రమత్తము, మిక్కిలి మత్తు గలది. ౩. అనవహితము, పొచ్చరికలేనిది. ౪. లంపటము, కాముకము. ౫. మిక్కుటము, బలియము. - వి. అ. పుం. ౧. హర్షము, సంతోషము. ౨. ఉమ్మెత్త.

ప్రమదవనము. సం. వి. అ. న. అంతఃపుర స్త్రీలు విహరింపఁదగిన యుద్యానవనము.

ఇట్లే. ప్రమదకాననము. మొ.

ప్రమదావనము. సం. వి. అ. న. ప్రమదవనము.

ఇట్లే: ప్రమదాకాననము.

ప్రమదించు. సం. అ. క్రి. ప్రమోదమునొందు, సంతోషపడు.

ఉ. నీరూపము సంస్మరించిన నరుల్
నిరతంబుగ పుత్రధనాదిలాభ ముద్దీపితలీలఁ
గాంచి ప్రమదింతురు శ్రీవనితామనోహరా.
హ. వరాహ. ౨. ౫౫.

ప్రమనుఁడు. సం. విణ. (స్) ఉల్లాసము కలవాఁడు. సంతుష్టుఁడు. (రూ. ప్రమనసుఁడు.)

ప్రమయము. సం. వి. అ. పుం. ౧. మరణము, చావు. ౨. నాశము, క్షయము ౩. వధము, కొల, హింస.

ప్రమర్దనము. సం. వి. అ. న. అణఁగఁద్రొక్కుట, నలఁచుట.

ప్రమాణపత్త్రము. సం. వి. అ. న. ప్రమాణము నాధారముగాఁగొని వ్రాసిన పత్త్రము. బాస యాకు

ప్రమాణపురుషుఁడు. సం. వి. అ. పుం. [illegible]న్యాయము చెప్పువాఁడు, మధ్యస్థుఁడు.

ప్రమాణము. సం. వి. అ. న. ౧. (నిడివి. వెడలుపులను కొలుచు) కొలత, మానము. (అంగుళమానాది) ౨. ఇయత్త, పరిచ్ఛేదము. ౩. అవధి, మేర, హద్దు ౪. నిరూపణము, మేరల. ౫. గుఱి, ఒకదాని గుణదోషములు నిశ్చయించుటకు నమ్మఁదగిన యాధారము, సత్యవాది. ౬. ప్రమ, యథార్థజ్ఞానము ౭. ఐక్యము. ౮. తర్కశాస్త్రము. ౯. హేతువు. ౧౦. ప్రాస్యాక్షరము యొక్క మాత్ర ౧౧. త్రైరాశికమందు మొదటి యవయవము ౧౨. ప్రమితికరణము, [illegible]క్షాది జ్ఞానకారణము. (ఇవి ప్రత్యక్షము, అనుమానము, ఉపమానము, శబ్దము, అర్థాపత్తి, అనుపలబ్ధి, సంభవము, ఐతిహ్యము అని యెనిమిది. ఇందు మొదటి నాలుగు తార్కికుల మతమునందు, ఆఱు వేదాంతుల మతమునందు, ఎనిమిది పౌరాణికుల మతమునందు, నని క్రమముగా తెలియునది)

ప్రమాణించు. సం. స. క్రి. ప్రమాణముగాఁ జేయు

దండకిన [illegible] గనిత స్త్రీల యింగితముల్
[illegible] నపంగ నప్పుంచమంబున్
ప్రమా [illegible] దిటన్ [illegible]
[illegible]పాదక్రతుల్ (కవిరా. ౪. ౧౬౧.)

ప్రమాణీకరించు. [illegible] అ. క్రి. ప్రమాణముగాఁ జేయు.

వ. [illegible] మాలింద్రి మువత్స్యాధేంద్రసంగు జీవ
[illegible] ప్రమాణీకరింపం బాత్రం బరయ్యెను
హర. ౪. ౩౪.

ప్రమాత. సం. విణ. (ఋ. త్రి. ఋ.) ప్రమాజ్ఞానము కలవాఁడు, కలయూపుటతేఁగడువాఁడు. ఎఱుఁగువాఁడు.

ప్రమాతామహి. సం. వి. ఈ. స్త్రీ. మాతామహునితండ్రి భార్య.

ప్రమాతామహుఁడు. సం. వి. అ. పుం. మాతామహునితండ్రి.

ప్రమాథము. సం. వి. అ. పుం. ౧. ప్ర[illegible]నము, మిక్కిలిబాధించుట. ౨. చంపుట, వధము ౩. బలవంతముగాఁ గొనిపోవుట. ౪. ఉపద్రవము.

ప్రమాథి. సం. విణ. (ఇ. సీ. ఇ.) ౧. పీడించునది. ౨. చంపునది. ౩. కలఁచునది. వి. ఇ. పుం. ప్రభవాదిసంవత్సరములలో [illegible] బహుధాన్యపు తరువాతిసంవత్సరము

ప్రమాదము. సం. [illegible] పుం. [illegible] అనవధానత, ఏమఱుపాటు. [illegible] క్కిలిమ

ప్రమాది. సం. విణ. ([illegible]) [illegible] ప్రమాదముకలవాఁడు ౨. పిచ్చివాఁడు [illegible] గొన్నవాఁడు ౪. ప్రభవాదిసంవత్సరములలో పరీధావికి తరువాతి సంవత్సరము

ప్రమాపణము. సం. వి. అ. న. చంపుట, వధము.

ప్రమాపయిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) చంపువాఁడు

ప్రమార్జనము. సం. వి. అ. న. తుడిచివైచుట. కడిగిపుచ్చుట

ప్రమితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కొలువఁబడినది. ౨. నిశ్చయింపఁబడినది.

ప్రమితాక్షర. సం. వి. ఆ. స్త్రీ. ద్వాదశాక్షరపాదకమగు వృత్తభేదము, పాదమునకు పండ్రెండక్షరములుగల వృత్తవిశేషము.

ప్రమితి. సం. వి. ఇ. స్త్రీ. ౧. కొలఁత ౨. ప్రమాజ్ఞానము, యథార్థజ్ఞానము.

ప్రమి(మ్మి)ద. వి. దీపపాత్రము, మల్లకము, శరావవిశేషము.

గీ. దీపపాత్రంబు ప్రమిదనాఁ దేజరిల్లు.

ఆం. భా. ౨. ౨౪౬.

గీ. ధారుణి ప్రమిదయును సముద్రములు
చమురు, రవియు దీపంబుగా సంతతరతిగము
నను, భావనము యొనర్చి.

పరమ. ౧. ౯౩.

ఉ. రెండవయోగిపుంగవుఁడు ప్రేమసమాహ్వయ
మైనప్రమ్మిదన్, నిండఁగ భక్తియన్‌చమురు
నించి హృదబ్జము వత్తిగాఁగ

పరమ. ౧. ౯౪.

ప్రమీఢము. సం. విణ. ([illegible] ఆ. అ.) ౧. మూత్రితము, అతిమూత్రరోగి. ౨. ఘనము, గొప్పది (మే. ని.)

ప్రమీతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. మృతము చచ్చినది. ౨. యజ్ఞార్థము చంపఁబడినది.

ప్రమీల. సం. వి. అ. స్త్రీ. ౧. కునికిపాటు, తంద్రి. ౨. ఆఁడుమళయాళిప్రదేశపురాణి. (ఈబిడ అర్జునునితో యుద్ధముచేసినది.)

ప్రముఖుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. అభిముఖుఁడు ౨. ప్రథముఁడు, మొదటివాఁడు. ౩. ప్రధానుఁడు ౪. మాన్యుఁడు, పూజ్యుఁడు. ౫. శ్రేష్ఠుఁడు. వి. అ. పుం. ౧. సమూహము ౨. పున్నాగము, పొన్న. క్రి. వి. జరుగుచున్నకాలము. (శ. ర.)

ప్రముదితవదన. సం. వి. ఆ. స్త్రీ. ద్వాదశాక్షరపాదకమగు ఛందోభేదము, పాదమునకు పండ్రెండక్షరములుగల యొకానొక వృత్తము,

ప్రముదితుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి సంతోషించువాఁడు, హృష్టుఁడు.

ప్రమృతము. సం. విణ. (అ. ఆ. అ.) కృషి. (జీవనోపాయము)

ప్రమేదితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. [illegible] గలది, చమురుగలది. ౨. స్నిగ్ధము, స్నేహ[illegible] చే[illegible]. (అ. ని.)

ప్రమేయము. సం. విణ. (అ. అ. అ.) ౧. కొలువఁదగినది, కొలఁదియిడఁదగినది, పరిచ్ఛేద్యము. ౨. అవధార్యము, నిశ్చయింపఁదగినది, యథార్థముగా ఎఱుఁగఁదగినది, ప్రమాజ్ఞానమునకు విషయమైనది, యథార్థముగా తెలియఁబడినది

ప్రమేహము. సం. వి. అ. పుం మూత్రవ్యాధులకు సామాన్యనామము.

ప్రమోదనము. సం. వి. అ. న. ౧. సంతోషపెట్టుట ౨. సంతోషము. -విణ (అ. అ. అ) సంతోషపెట్టువాఁడు.

ప్రమోదము. సం వి. అ పుం. ౧. ప్రభవాది సంవత్సరములలో శుక్లసంవత్సరమునకు తరువాతి సంవత్సరము. (ప్రమోదూత అని శ. ర.) ౨. హర్షము. ఉబ్బు. ౩. (సాంఖ్య.) ముఖ్యసిద్ధివిశేషము. ౪, మిక్కుటమైన వాసన.

ప్రమోది. సం విణ. (స్త్రీ. నీ. న.) ౧. సంతోషపెట్టువాఁడు ౨. సంతోషించువాఁడు.

ప్రమోదించు. సం. అ. క్రి. ఆమోదించు సంతోషించు.

మ. . . తొలఁగకుఁ బ్రేరితుఁడై శ్రీదేవిపాదాంబుజ, ద్వితయం బంకతలంబుపై నిడి ప్రమోదింపన్ బ్రమోదించుచు, న్యాతుఁ డీయకొక్కి వచ్చువాఁడు . (హరి ఉ. ౫ ౧౯౬.)

సీ, ఏను పొత్తుకై యాదిగా నర్తులయువారిఁ దన యింతి నిదుకొని దనుజమథనుఁ, దండితాళకృత్యమునఁ బ్రమోదించి విలసితాలంకారములు దలిర్చు. (హరి ఉ. ౫. ౯౧.)

క. ... బహుభేదంబులైన మృగయావినోదంబులు చూపుచుఁ బ్రమోదించి కేలికిసాయకుండు ... (పద్మపు. ౪. ౯౦.)

శ్యా, అని వినుతింప రంగాధినాయకుఁడు, మునినాథుఁ జూచి ప్రమోదించి పలికె.

ద్వి. పరమ. ౪. ౩౪౫. పా.

ప్రమోదితుఁడు. సం. విణ. (అ. అ. అ) సంతోషపెట్టఁబడినవాఁడు. - వి. అ. పుం. కుబేరుఁడు.

ప్రమోహనము. సం. వి. అ న. ౧. మిక్కిలి మోహపెట్టుటకు సాధనమైనది. ౨. ప్రమోహము కలిగించు శస్త్రవిశేషము.

ప్రమోషించు. సం. స. క్రి. ౧. మోసగించు

వ (పుండరీకాక్షుఁడు.) తాను శిష్యుండును ఒక్కముఖంబునఁ బురుషులం బ్రమోషింపను గమల రుక్మిణియు నొకముఖంబునఁ బురంధ్రీజనంబులం బ్రలోభింపను సంకేతంబు సేసి (కాశీ. ౬. ౬౩.)

దం కందర్పబాణాహతిం జెంది లోఁగంటి మోహించి సంగంబు మోహించి రమోతేఁ దల్లిం బ్రమోషింతు కేలిల భూపాలకుం జేరి భాషింతు కేరితిఁ గామానలంబు న్నివారింతు భోగినీదండకము.

౨. దొంగిలించు.

దం. .. చిత్రవల్లోకచిత్రంబులన్ రాగపుత్రంబులం జేసి తత్తన్నిమిత్రంబులన్ నిత్యమున్యత్ర మెల్లం బ్రమోషించి ...

భోగినీదండకము.

ప్రమోహము. సం. వి. అ. పుం. ౧. మిక్కిలి మోహము, మిక్కిలి తెలివితప్పుట. ౨. మిక్కిలి కలఁత, కళవళపాటు.

ప్రమ్ము. స. క్రి. పరివేష్టించు, చుట్టుకొను.

క. ... అంగాందంబులఁ, బ్రమ్ము ఘనశ్యామ ప్రవహిన్ప ప్రకాశమున కిరా.

కిరా. సా ౩.౫౩.

ప్రయజ్యావు. సం. ఉ. పుం. అధ్వర్యుఁడు.
(వాచ.)

ప్రయతుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) ౧. సంయతుఁడు, ఆత్మనిగ్రహముగలవాఁడు, జితేంద్రియుఁడు, పరిశుద్ధుఁడు, పవిత్రుఁడు. ౨. ప్రయత్నముగలవాఁడు, పట్టుగలవాఁడు. ౩. సంస్కృతుఁడు. (శ. వి.)

ప్రయత్నము. సం. వి. అ. పుం. ౧. విడువనిపూనిక, మిక్కిలియత్నము. ౨. పూనిక, యత్నము. ౩. (వ్యాక.) బాహ్యప్రయత్నములలో నొకటి, ఉచ్చారణవ్యాపారవిశేషము. ౪. (వ్యాయ.) జీవనవృత్తిప్రయత్నము, గుణవిశేషము. (ప్రవృత్తిశ్చనివృత్తిశ్చ తథా జీవనకారణమ్, ఏవంప్రయత్నత్రైవిధ్యం తాంత్రికైః పరిదర్శితమ్.)
(కారికావళి.)

ప్రయత్నశైథిల్యము. సం. వి. అ. న. యోగాంగము నగు ఆసనమును సిద్ధింపఁజేయు ప్రయత్నవిశేషము. (ఇందు స్వాభావికప్రయత్నముయొక్క ఉపరమ ముండును.)

ప్రయత్నించు. సం. అ. క్రి. మిక్కిలియత్నించు.

ప్రయస్తము. సం. విశే. అ. చేయి,నూనెలోనగు వానిచేత పాకాలింపఁబడినది. (వ్యంజనము.)

ప్రయాగభయుఁడు. సం. వి. అ. పుం. గొప్పయాగములు చేయువారు తనస్థానము నాక్రమింతురేమోయని భయముకలవాఁడు, ఇంద్రుఁడు.

ప్రయాగము. సం. వి. అ. పుం., న. ౧. యజ్ఞము. ౨. గుఱ్ఱము. ౩. తీర్థవిశేషము. (ఈయర్థమున తత్రాదులలోనిది.)

ఉ. ... ప్రయాగఁ జేసిన, ప్రజాపతియజ్ఞము...
కాశీ. అవ. ౨. ౨౫౧.

సీ. వైకుంఠమునుండి వచ్చి వైకుంఠుండు తాను
సహాయుఁడై తీర్థమాడు ... గీ. పూనకునకు
రక్షుఁ డైనయప్పుడు ప్రయాగ.
కాశీ. ౩. ౯౨

౪. ధాన్యవిశేషము.

సీ. అర్థిఁ బ్రయాగంబు లార్జింప నార్జింపఁ
గానోప మెట్లు గంగాజలంబులు.
కవిజ. ౧. ౧౩.

ప్రయాగుఁడు. సం. వి. అ. పుం. ఇంద్రుఁడు.

ప్రయాజము. సం వి. అ. పుం. దర్శపూర్ణమాసాదులకు అంగమైన యాగభేదము.

ప్రయాణము. సం. వి. అ. న. ౧. పయనము, ప్రస్థానము. ౨. (శత్రువు) దండెత్తివచ్చుట, దాడి. ౩. ఏనుఁగుల నేత్రపూర్వప్రదేశము.
(శ. వి.)

ప్రయాణించు. సం. అ. క్రి. ప్రయాణముచేయు.

క. అంచలకెత్తల వడి ఋం,కించుచు బంగారు
పల్లకీ రెక్కి ప్రయా,ణించువెడం గాంత
లకు (వై. భా. ౧ ౨౫౫.)

ప్రయాతము. సం. విశే. (అ. ఆ. అ.) ప్రయాణమై పోయినది. - వి. అ. పుం. ౧. కొండచఱియం దున్నతప్రదేశము. ౨. సౌప్తికము, రాత్రియుద్ధము.

ప్రయామము. సం. వి. అ. పుం. ౧. సంయమము, నిగ్రహించుట. ౨. నిడివి. ౩. మిక్కిలి వెలలు హెచ్చుటవలన ధాన్యాదులందు జనులకుఁగల యాదరాతిశయము. (శ. ర.) ౪. [క్రమమునకు నియ్యఁదగినది (అని కొందఱు) హెచ్చుచున్న వెలలకు కొలఁదిపెట్టుట, మూల్యాధిక్య పరిచ్ఛేదనము. (వాచ.)] ౫. [illegible] లోపరువాని ద్వారమున ధాన్యములు వెలకు ప్రసిద్ధపఱచుట. (శ. ర.)

ప్రయాసపడు. అ. క్రి. (ప్రయాసము + పడు.) శ్రమపడు, అలయికచెందు.

క. గీర్వాణుఁడు తనసర్గం, బేరీతిఁ బ్రయాసపడ్డ
నీడేరక నిష్కారణము హానిఁ బొందఁగ,
పారకుఁ గావించి మిగుల సదమదమగు
చున్. (వరాహ. ౧౧. ౨౧)

సీ. లావణ్యవిస్ఫూర్తి మేలా వ్యయించున గాక
తుటిమాత్ర మేలా ప్రయాసపడఁగ
క్రీడా. ౨౦౮

ప్రయాసము. సం. వి. అ. పుం. ౧. [illegible]యత్నము, పూనిక, కడఁక. ౨. పరిశ్రమము, పాటు, ౩. క్లేశము. ౪. అవిద్యాదిపంచకము (అవిద్య, అస్మిత, రాగము, ద్వేషము, అభినివేశము.)

ప్రయి = ప్రయ్యి పై), వి (√ప్రయ్యు) ౧. విరివి, మూఱు

ఆ. భానూదయంబున, వసధ పురము ముంచి
కొనిన గణన,సేయరాని యట్టి వేఁగిముఁ
బ్రయ్యుఁ జాపంబు వగయు సెల్లభంగిఁ
గలుగు. (ప్రయి + ఉన్ = ప్రయియున్ =
ప్రయ్యున్.) (భా. మా. ౧౪౦.)

ప్రయిమాలు. అ. క్రి. నిందములత్యపెట్టుకుండు.

సీ. వినుము పాపములకెల్లనునధిష్ఠానంబులోభంబ
యది ధర్మంబు గలఁచి నరునిఁ, బ్రయి
మాలి యేమిటికయినను గ్రిఁధించువానిఁగా
నమకట్టు. (భార. శాం. ౩. ౩౯౯.)

ప్రయిపెట్టు. అ. క్రి. నిందపాలు.

సీ. కురువృద్ధుఁ దగుబాహ్లికుని దూఱు సేఁటికి
భీష్ముని పైఁ బ్రయిపెట్ట నగునె.
భార. ఉద్యో. ౩. ౧౯౫.

ప్రయుక్తము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. వాఁడికిఁగట్టఁబడినది ౨. ప్రయోగింపఁబడినది. (ప్రథమ పుం.) ౩. ప్రేరితము, పురికొల్పఁబడినది. ౪. విధింపఁబడినది ౫. మిక్కిలికూడు కొన్నది. ౬. ప్రయోజ్యము, పరంపరగా చేయఁ దగినది.

ప్రయుక్తి. సం. వి. ఇ. స్త్రీ. ౧. ప్రయోగము. (వినియోగము, ఉపయోగము. ౨. ప్రేరణము, పురికొల్పుట. ౩. ప్రయోజనము, కార్యము, [illegible]

ప్రయుతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. చక్కఁగాఁ గూడినది. ౨. దశలక్షసంఖ్యగలది. [illegible] దశలక్షసంఖ్య

ప్రయోక్త. సం. వి. (ఋ. [illegible] ఋ.) ౧ (పదాదులను) ప్రయోగించువాఁడు ౨. ప్రయోజకుఁడు, ప్రయోగించువాఁడు. కర్త, చేయువాఁడు ౪. ప్రేరకుఁడు ౫. (నాటకము) అభినయించువాఁడు ౬. అప్పిచ్చువాఁడు, ఉత్తమర్ణుఁడు

ప్రయోగము. సం. వి అ. పుం ౧ వాడుట, వినియోగము ౨ వాడుక, వ్యవహారము. ౩ (బాణాదులను) ఏయుట, వైచుట. ౪. (నాటకాదులను) నడపుట, జరుపుట. ప్రదర్శనము ౫. ఆచరణము, అనుష్ఠానము. ౬. కూర్పుట చేర్పుట, సంకలన ౭. (వ్యాక.) కర్త, కర్మక్రియలకూడిక ౮. అర్పణము, ఇచ్చుట. ౯. వడ్డికిచ్చుట, కుసీదత్వము. ౧౦. నిదర్శనము ౧౧. గుఱ్ఱము. ౧౨. [illegible]రితము (శే. ని.)

ప్రయోగాతిశయము. సం. వి. అ. పుం. (నాటక.) ప్రస్తావనాభేదము. (యది ప్రయోగ ఏకస్మిన్ ప్రయోగో౽న్యః ప్రయుజ్యతే, తేన పాత్రప్రవేశశ్చేత్ ప్రయోగాతిశయ స్తదా. సా. ద.)

ప్రయోగి. సం. విణ. (న్. ఈ. న్.) ౧. ప్రయోగించువాఁడు. ౨. ప్రయోజనముగలవాఁడు. ౩. ప్రేరకుఁడు, పురికొల్పువాఁడు.

ప్రయోగించు. సం. స. క్రి. ౧. ఉపయోగించు.

(క) స్వీకరించు, అవలంబించు.

వ. శుక్రమతంబునం బంచమోపాయం బైన యుపేక్ష వర్తిల్లు దానిం బ్రయోగించు భంగియుం జెప్పెద.

భార. శాం. ౨. ౪౧౪.

(చ) ఇచ్చు.

వ. ఆయుర్వృహీతుం డయినరోగికిం బ్రయోగించు నౌషధంబునుం బోలె (భాగ. ౪. ౨౯౯)

(ట) వేయు, బాణమువైచు

వ. ప్రతివీరులు ప్రయోగించు వివిధాస్త్ర శస్త్రవ్రాతంబులు దీరు దఱచి [illegible] నుచు (మార్క. ౬. ౧౬౪.)

(త) పలుకు, ఉచ్చరించు

దం. ఏతద్వరాలాపములఁ జిత్తంతాపములఁ గాఁ బ్రయోగింతురే (భోగినీదండకము)

౨. మంత్రతంత్రాదులను నడుపు, వడపు. (శ. ర.)

ప్రయోగ్యము. సం. వి. అ. పుం. గుఱ్ఱము

ప్రయోజకుఁడు. సం. వి. అ. ౧. కార్యము నెఱవేర్చువాఁడు, కలిగించువాఁడు, చేయించువాఁడు ౨. [illegible] వాఁడు, [illegible] భృత్యాదులను బనికిఁ బంపువాఁడు. ౩. ఋణమిచ్చువాఁడు, ఋణికుఁడు. ౪. (వ్యాక.) హేతుకర్త.

ప్రయోజనము. సం. వి. అ. న. కార్యము

ప్రయోజ్యము. సం. విణ. (అ. అ. అ.) ౧. ప్రయోగింపఁదగినది. ౨. అనుష్ఠింపఁదగినది. ౩. ఏయఁదగినది. ౪. పనిపంపఁదగినది. (భృత్యాది.) ౫. (వ్యాక.) ణిచ్ప్రకృతిధాతుకర్త. (కృష్ణుఁడు గోపాలకులచేత గోవులను గాపించుచున్నాఁడు. ఇట కృష్ణుఁడు ప్రయోజకకర్త, గోపాలకులు ప్రయోజ్యకర్తలు.) వి. అ. న. మూలధనము

ప్రయ్యి = ప్రయి, ప్రై. వి. (√ప్రయ్యు.) నింద, దూఱు

ఉ. ఆ, పంకజనాభుపై నెరయఁ బ్రయ్యెడి కేగను యగ్నిఁ జొచ్చెదన్.

కాశీ. ౫. ౧౬౩.

(ప్రబ్బిడి. శ. ర. పా. - మా. ప్రబ్బు. శ.ర.)

ప్రయ్యు. అ. క్రి. నిందనొందు, దూఱుకొందు చూ. ప్రయ్యఁబడు

ప్రయ్యఁబడు = ప్రయ్యు (స్వార్థమున 'పడు')

ఆ. వగలలోనఁ, బురుషహీన యైనఁ బరమ పతివ్రత యయ్యు జగముచేతఁ బ్రయ్యఁ బడదె (భార. ఆది. ౬. ౨౫౩.)

ప్రరీత్వ. సం. వి. న్. పుం. వాయువు. (శే. ని.)

ప్రరీత్వరి. సం. వి. ఈ. స్త్రీ. [illegible] యగు స్త్రీ (శే. ని.)

ప్రరోచనము. సం. విణ. (త్రి. అ. అ.) రుచిని గలిగించునది (కర్త్రా) ౨. అ. న. ౧. రుచికలిగించుట. - అ. ౨. (నాటక.) ప్రస్తావనయొక్క అంగము (సా. ద.) [illegible] ప్రయోక్త, [illegible] భేదము. (సా. ద.)

ప్రరోహణము. సం. వి. న. ౧. మొలచుట, పుట్టుట. ౨. మొలక

ప్రరోహము. సం. వి. అ. పుం. ౧. మొలకెత్తుట, అంకురించుట ౨. మొలక, అంకురము

ప్రరోహి. సం. విణ. (న్. ణీ. న్.) ౧. మొలచునది, మొలకెత్తునది. ౨. పెరుఁగునది.

ప్రలంబఘ్నుఁడు. సం. వి. అ. పుం. బలరాముఁడు.

ప్రలంబనము. సం. వి. అ. న. మిక్కిలి వ్రేలాడుట.

ప్రలంబము. సం. విణ. (అ. ఆ. అ) మిక్కిలి వ్రేలాడునది. - వి. అ. పుం. ౧. వ్రేలాడుట ౨. రెమ్మ, ఉపశాఖ. ౩. మెడకుఁజుట్టినపూదండ. ౪. హారవిశేషము. ౫. స్తనము. ౬. తగరము. ౭. గిఱకకాడు. ౮. లతాంకురము. ౯. గాథ. ౧౦. దోస.

ప్రలంబితము. సం. విణ. (అ. ఆ. అ.) వ్రేలాడునది, వ్రేలాడఁగట్టఁబడినది.

ప్రలంబుఁడు. సం. వి. అ. పుం. బలరామునిచేఁ జంపఁబడిన యొక రాక్షసుఁడు

ప్రలంభనము. సం. వి. అ. న. ఏమఱించుట, మోసపుచ్చుట, వంచనము.

ప్రలంభము. సం. వి. అ. పుం. ౧. మిక్కిలి లాభము పొందుట, పడయుట, ప్రాప్తి ౨. ఏమఱించుట, వంచించుట

ప్రలపనము. సం. వి. అ. న. ౧. మాటలాడుట, సంభాషణము ౨. ప్రలాపము, వదరుట. ౩. అనర్థక వాక్యము, అర్థములేనిమాట. ౪. ఏడ్పు, రోదనము, పసిఁయేడ్పుట

ప్రలబ్ధము. సం. విణ. (అ. ఆ. అ.) వంచితము

ప్రలయము. సం. వి. అ. పుం. ౧. నాశము ౨. కల్పాంతము. ౩. మృత్యువు ౪. మూర్ఛ. ౫. (అలంకార.) ఒక వ్యభిచారి భావము.

శ్లో. ప్రలయః సుఖదుఃఖాద్యైః చేష్టాజ్ఞాన
నిరాకృతిః (పా. ద.) ౬. అస్పందనస్థితి,
కదలకుండుట. ౭. శ్లేష్మము, (శే. ని.)

ప్రలవము. సం. వి. అ. పుం. ౧. లేశము ౨. ఖండఛేదము. మిక్కిలి ఛేదించుట. ౪. అతపైఁ గప్పియున్న [illegible].

ప్రలాపము. సం. వి. అ. పుం. ౧. సంభాషణము, మాటాడుట. ౨. (పెద్దవాఁడు లోనగు వారి,) అర్థశూన్యమైన మాట, పలవరము. ౩. ఏడ్పు.

ప్రలాపహము. సం. వి. క. పుం. ఒక విధము కాటుక.

ప్రలాపి. సం. విణ. (న్. నీ. న్.) ౧. మాటాడునది. ౨. వదరునది.

ప్రలాపించు. సం. అ. క్రి. ౧. అనర్థకార్యము లైన మాటలాడు. (శ. ర) ౨. (దుఃఖములో) కేకలువేయు.

వ. అయ్యయో శ్రీరామభద్రుని యర్ధాంగ
లక్ష్మి నేఁటితో మాస్వామి సెఱఁబాసి
పోయితే యని బిట్టుగాఁ బ్రలాపించు
వారును (ఉ. రా. ౬. ౫౮.)

ప్రలీనము. సం. విణ (అ. ఆ. అ) ౧. ప్రళయము నొందినది. ౨. మిక్కిలి లీనమైనది ౩. చేష్టశూన్యము, మూర్ఛనొందినది

ప్రలేపము. సం. వి. అ. పుం. వ్రణాదులకుఁ బూయు నూనె మొదలగుమందు దినుసు.

ప్రలోభనము. సం. వి. అ. న. మృగములను పట్టుటకు పెట్టుమచ్చు. ([illegible])

ప్రలోభము. సం. వి. అ. పుం. మిక్కిలి లోభము, పేరాస.

ప్రలోభించు. సం. స. క్రి. మోసగించు, వంచించు.

వ. ఒక్కముఖంబునఁ బురస్త్రీజనంబులఁ బ్రలో
భింపను సంకేతంబు చేసి వేఱువేఱు మార్గం
బులం గాశికానగరంబుఁ బ్రవేశించి.
కాశీ. ౨. ౮౩.

ప్రలోభ్యము. సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి మోహింపఁదగినది, ఆకర్షించునది.

ప్రల్ల. (సం. ప్రలాపః) అర్థములేనిమాట.

ద్వి. ప్రేల్లువారుచు నీదఁ గేకరింపుచును, ప్రల్లఁ
బల్కుచు నెడపాటఁ బాడుచును.

పండితా. పురా. ౧౦౧ పా.

ప్రల్లఁదనము. వి (ప్రల్ల + తనము; ప్రల్లద + తనము = ప్రల్లదము అని శ. ర.) ౧. వదరఁబోతుఁదనము, వాచాలత్వము.

ఉ. ప్రల్లఁదనంబుచే నెఱుకపా టొకయింతయు
లేక యిచ్చటన్, బల్లిదుఁడైనశత్రునిభు నబ
ద్ధము లాడినఁ ద్రుంగి పోదురు ...

భా. శ. ౭౯.

ఉ. ప్రల్లదనంబుచే నసదు పల్కిన బోదుల
నెంపువోవునే ..(అచ్చ.భా ౪. ౨౩. పా.)

౨. పొగరుఁబోతుఁదనము.

ప్రల్లదకాఁడు. విశ (ప్రల్లదము + కాఁడు) ప్రల్లదుఁడు.

చ. .వాదకాంద్ర కదఁ బ్రల్లదకాఁడ్రైద
చేతికాను లవిపోకడపెట్టుచు నే మదంబు
నన్. (భల్లా. ౩. ఆ. చి. ని.)

ప్రల్లదము. వి ౧. పారుష్యము, పరుసఁదనము

గీ. వెలఁది వాదంబు పానంబు వేఁట పలుకు,
ప్రల్లదంబును .. యనెడుసప్తవ్యసనములఁ
జనదు తగుల. (భార. ఉద్యో. ౨. ౪౪.)

౨. అప్రియవచనము, పరుషవచనము, దుర్భాషణము.

ఉ. ప్రల్లద మేది యిట్లు శిశుపాలుఁడు వజ్ర
హతాద్రికుబ్యుఁడై, క్రొళ్లుడు వాని దైన
పృథుదేహ మువెల్వడి తేజ మంబరం, బెల్ల
వెలుంగి ... (భార. సభా. ౨. ౭౯.)

సీ. ఓయి విశ్వామిత్ర యూహింప కీరితిఁ బ్రల్ల
దంబులు పల్కఁ బాడి యగునె.

హరిశ్చ. ౧. ౧౪౭.

వ. ఇవ్విధంబునం బ్రల్లదంబు లాడెదరుగాన
మిమ్ము బాలుకలం గోయక నెలవులం
ద్రిల్పక ప్రాణంబులు గొనక యిట్లు సైరింప
వచ్చె (శైవ. ౩. ౬౭.)

క. కోపించి వారు దుర్వ్యవ్యాపాండిత్యమునఁ
బ్రల్లదము లాడుదురే ...

వరాహ. ౩. ౬౫.

క. గురుఁ దల్లిని దండ్రిని సోదరుని వకారణము
ప్రల్లదముఁ బల్కినయు,మ్మరుచేత .

విజా. ౨. ౪౩.

౩. దుష్కార్యము, చెడ్డపని.

ఆ. ... ఇట్టికడిమి నమ్మియే ప్రల్లదంబులు,
సేయఁదొడఁగి తనుచు ..

భార. అర. ౬. ౨౪౫.

గీ. వీటఁ దమ కెవ్వ రెదు రని వెఱపులేక
చెల్లుబడిఁ బ్రల్లదంబులు సేయఁదొడఁగి,
రథపురెంకలు (హర. ౫. ౭.)

౪ ధార్త్యము, ధార్ష్ట్యము, పొగరుఁబోతుఁ
దనము.

గీ. కోపమున హలధరుఁ డొక గుండు వైవ,
దానిఁ దప్పించుకొని ప్రల్లదమున వతని.

క. నగి యాసవకలశముఁ గొని, జగతీరుహ
శాఖ యెక్కి చాపలమున వృజ్జగతిపయి
వైచె ... (భాగ. ౧౦. ఉ. ౫౪౪.)

శ్లో. స వంచయిత్వా గ్రావాణం మదిరాకలశం
కపిః, గృహీత్వా హేలయామాస ధూర్త
స్తం కోపయన్ హసన్.

సం. భాగ. ౧౦. ఉ. ౧౪.

వ. సవరనిపాపలం దడవితడవి . కొనిపో
వచ్చినఁ బయిపడి విదురఁజాలక నెవంగు
తల్లులఁ బ్రల్లదంబునం ద్రెళ్లం ద్రోచి
తిట్టుచు. (ఉ. హరి. ౧. ౫౩.)

సీ. అప్పాటఁ దొలుమేన నతిగర్వులై ప్రల్ల
దమ్ములఁ జెక్కుచ్రద దప్పులేక, తిట్టియు
భార. అను. ౫. ౧౦౪.

మత్తకోకిల. ప్రల్లదంబున పేల్చు నుద్ధతిఁ బాతి
రాజనివాసము, గొల్లపెట్టి సమస్తవిత్తముఁ
క్రూరతం గొనిపోవఁగా.
భాగ. ౩ ౨౨౫ (దుష్కృత్యము శ. ర.)

౫. వ్యర్థభాషణము.

క. పల్లవులు రజ్జు లనం, బల్లదము లనంగ
వ్యర్థభాషణములకుఁ, బేళ్లై వర్తిలు.
అం. శే ౪౩.

విణ. గర్వముతోఁ గూడినది.

ఉ వింటిరె వానిప్రల్లదపు వెంగలిమాఁటలు
శకుం ౪ ౧౭౨.

ప్రల్లదీఁడు = ప్రల్లదుఁడు. విణ (ప్రల్లదము + ఈఁడు.) దుష్టుఁడు, దుండగీఁడు

సీ చక్కనిమోమంబు చిక్కఁబట్టెద నన్నఁ
బంచబాణుఁడు గదుఁ బ్రల్లదీఁడు
విక్ర ౧. ౧౨౯ (చిక్కనిమోమంబు. శ. ర.)

ప్రల్లదుఁడు = ప్రల్లదీఁడు. విణ. ౧. దుష్టుఁడు, దుర్మార్గుఁడు.

ఉ. ప్రల్లదుఁడైన యొక్కకులపాంసను చేసిన
దానఁ దక్కులంబెల్లను దూషితం బగుట.
భార. ఆది. ౧. ౧౨౫.

క. కావున నాప్రల్లదులగు,భూవరులజయించి...
మార్క. ౮. ౧౭౯.

గీ. . ప్రల్లదులచేత వంశపాపకులచేత .
కల్లరులచేతఁ దర్పించుఁ గలియుగంబు.
హై. బా ౮. ౨౧౨.

౨. పొగరుఁబోతు, క్రొవ్వినవాఁడు.

ద్వి. ప్రల్లదుఁ డొకచాకి భక్తుండ ననుచు.
బస. పు. ౪. ౧౦౧. పా.

ఉ. బల్లదుఁడైనవానరుఁడు బాహుబలంబునఁ
బట్టి యుద్ధతిఁ బ్రల్లదుఁడైన రక్కసుని ...
భా. రా. యు. ౧౧౯౭

౩. దుండగీఁడు, అగడములుచేయువాఁడు.

ద్వి. తల్లి లేకుండినతనయుఁడు గానఁ, బ్రల్లదుఁడై
యిన్నిపాట్లకు వచ్చె.
బస. పు. ౩. ౬౪. పా.

ప్రల్లదురాలు. విణ. (ప్రల్లద + ఆలు.) దుష్టురాలు.

క. . కోపమునను రక్కసియుఁ గరము ప్రల్ల
దురాలై (దుర్భాషలాడునది అనిభావము
నిర్వ ౫. ౧౨౧

ప్రవక్త. సం వి ఋ పుం. ౧. చక్కఁగా చెప్పువాఁడు, చక్కఁగా మాటాడువాఁడు ౨ వేదాదులఅర్థము నుపదేశించువాఁడు.

ప్రవచనము సం వి అ న ౧ చక్కఁగా మాటలాడుట, లెస్సగాచెప్పుట, చాటుట, వెల్లడించుట. ౨. అర్థానుసంధానముతో వచించుట, అర్థముచెప్పి వివరించుట. వేదాదిశాస్త్రము ౪. మాట, వచనము. ౫ బౌద్ధుల ముఖ్యసిద్ధాంతము.

ప్రవచనీయుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ప్రవక్తవ్యుఁడు, చక్కఁగావివరింపఁదగినవాఁడు ౨. ప్రవక్త. (శే ని)

ప్రవణము. సం. విణ. (అ. ఆ. అ) ౧ క్రిందికి ఏటవాలైనది, వాటపుపల్లము ౨ వడిదుడుకైనది, జాఱుపైనది ౩ ప్రహ్వము, వంగినది, వంకరైనది. ౪. ఆసక్తము, తగులుగలది ౫. స్నిగ్ధము, నెయ్యముగలది ౬. నమ్రము, అడఁకువగలది ౭. క్షీణము, తఱఁగినది. ౮. సమర్థము - వి అ పుం, న. ౧. నాలుగుదారులు కలియుచోటు, చతుష్పథము. ౨ ఉదరము, కడుపు.

ప్రవత్స్యత్. సం. (శ౧ర.) ప్రవాసముసేయనున్న, పరదేశమునకుఁబోవనున్న.

ప్రవత్స్యత్పతిక. సం. వి. అ. స్త్రీ. మగఁడు పరదేశమునకుఁబోవనున్న యాఁడుది.

ప్రవయస్సు(యుఁడు.) సం. విణ. (స్) ౧. మిక్కిలివయస్సుచెల్లినవాఁడు, వృద్ధుఁడు. ౨. పురాతనము, పురాణము.

ప్రవరణము. సం. వి. అ. న. ౧. పిలుపు, ఆహ్వానము. ౨. వర్షాకాలాంతమందు శ్రాద్ధులు చేయు ఉత్సవవిశేషము.

ప్రవరము. సం. విణ. (అ. ఆ. అ.) శ్రేష్ఠము, మేటి. - వి. అ. పుం. ౧. పిలుపు, ఆహ్వానము. ౨. అగ్న్యాధానముచేయునపుడు బ్రాహ్మణుఁడగ్ని నిగుడించి చేయు స్తోత్రవిశేషము. ౩. సంతతి. ౪. గోత్రము. ౫. కప్పడము, గవుసెన. ౬. ఉత్తరీయము, పైరవాసము. ౭. నల్లపెసర. శ్రీ. ౮. సముద్రపుటుప్ప (శే. వి.). - న. అగరుచందనము. శ్రీ.

ప్రవరవాహనులు. సం. వి. అ. పుం. ద్వి. అశ్వినీదేవతలు.

ప్రవర్గము. సం. వి. అ. పుం. అగ్నిహోత్రము, హోమాగ్ని.

ప్రవర్గ్యము. సం. వి. అ. పుం. అగ్నిష్టోమాది యాగములకు అంగభూతమైన యాగవిశేషము.

ప్రవర్తకుఁడు. సం. విణ. (అ. ర్తికా. అ.) ప్రవర్తింపఁజేయువాఁడు, నడపువాఁడు

ప్రవర్తనము. సం. వి. అ. న. ౧. ప్రవర్తిల్లుట. ౨. ప్రవర్తింపఁజేయుట, నడపుట.

ప్రవర్తయిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) ప్రవర్తింపఁజేయువాఁడు, నడపువాఁడు.

ప్రవర్తించు. సం. అ. క్రి. నడుచు.

క. .. రాజు ప్రవర్తించిన పోలికఁ జన గురుతల్ప గమన మూచితము మీకున్. నైష. ౪. ౬౪.

స. క్రి. ప్రవర్తిల్లఁజేయు, జరుపు, చేయు.

మ. విశ్రాంతి యస్, యజనంబున్ విబుధ ప్రమోదనముగా నమ్మైఁ బ్రవర్తించి సర్వ జగత్పూజ్యత నల్లసిల్లుచు...
(హరి. పూ. ౬. ౧౩౩.)

వ. కపటకైతవం బెఱింగియుం బాపద్యూతంబుఁ బ్రవర్తించి యధర్మప్రవృత్తుండ వయితి గావున . (భార. సభా. ౨. ౨౨౩.)

వ. గీతవాద్యనృత్తంబులును నాదిగాఁగల వివిధ శుభాచారంబులం బ్రవర్తింప నియోగింప వలయు (భా. విరా. ౩. ౨౩౬.)

ప్రవర్తిల్లు. సం. అ. క్రి. ౧. ప్రవర్తించు, జరుగు.

వ. ప్రజానాశనకారణంబై ప్రవర్తిల్లిన యాడిబకయుద్ధంబు తెఱం గెఱింగించెద
మార్క. ౨. ౨

౨. కదఁగు, ఉద్యమించు.

ఉ. లోకముల్ శుభసమేతములై యను రాథముల్ ప్రవర్తిల్లరుగా సమస్తజగతీపతి పీడ యొనర్పఁ గ్రమ్మఱన్.
హరి. పూ. ౫. ౪.

౩. ఉండు.

వ. గృధ్రంబును జంబుకంబును ముదంబునం బొంగుచు బోయి తమతమ కులంబులలోఁ బ్రభూతంబులై ప్రవర్తిల్లె.
భార. శాం. ౩. ౩౭౧.

వ. . మదీయలోకంబున సుశ్లోకుండై నిత్యస్థితి సత్యాదాత్తపదవిం బ్రవర్తిల్లు పుణ్యాత్ముం దగుటకుం దనువు దొఱంగవలయు వనిలేదు. (భార. శాం. ౨. ౪౪౩.)

౪. కలుగు, పుట్టు.

వ. ఇవ్విధంబునం బ్రవర్తిల్లు జనవాదంబు గ్రమ క్రమంబున సమస్తదేశంబుల నెరసి చెల్లు చుండె. (భార. విరా. ౩. ౩౧.)

ప్రవర్ధిలు(ల్లు). సం. అ. క్రి. వృద్ధిపొందు.
వ. జలంబున నెసఁగు బుద్బుదంబునుబోలె నొకయండం బుద్భవిల్లి క్రమంబునం బ్రవర్ధిలి యుదకంబునం దుండె
మార్క. ౪. ౭.

ప్రవర్షించు. సం స. క్రి. కురియు.
శా. ... దేవేంద్రదిశాపాలకుల్, పాలన్ సంతస మంది దివ్యసుమవర్షంబుల్ ప్రవర్షించి ర, వ్వేళన్ (ఉ. రా. ౨. ౭౧)

ప్రవలు=ప్రబలు. అ క్రి వృద్ధిబొందు, వర్ధిల్లు.
చ ప్రవలుచు మించు మించుముగ రానిగరాలఁ గరాళితం బగున్, ధవళసరోజరాజమునఁ . వెలయఁజూపించెరన్ గనిరొ ..
అచలా ౧. ౪౪.

ప్రవహణము. సం. వి. అ. న. కర్ణీరథము, మూఁపున మోచికొనిపోవు పల్లకి మొదలగువాహనము, మట్టితోఁ జేసిన బాలకాదుల క్రీడాశకటము.

ప్రవహము. సం. వి. అ. పుం. ౧. ప్రవహించుట, పాఱుట, ౨. వాయువు. ౩. మహావాయువు, సప్తవాయుస్కంధములలో నొకటి. (ఇదియె గ్రహములకు సంచారము గావించును.) ౪. బహిర్గమనము, పత్తనమువదలిపోవుట.

ప్రవహించు. సం. అ క్రి పాఱు.
(భిల్లరాజపుత్రి వర్ణనము) గీ. ... కందుకక్రీడ గావించు ఘర్మవారి, గరఁగి డిగజాఱు నవ గైరికద్రవంబు, గిరులఁబ్రవహించు ధాతు నిర్ఝరము లనఁగ. (వరాహ. ౨. ౧౧౪.)

ప్రవల్హిక = ప్రబల్హిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. ప్రహేళిక, గూఢముగానుంచబడినఅర్థముగల కావ్యవిశేషము.

ప్రవాచకము. సం. విశే. (అ. చికా. అ) ౧. వివరణముచేయునది, వ్యాఖ్యానము చేయునది. ౨. ప్రవక్త, మాటకారి.

ప్రవాణము. సం వి. అ. న. నేఁతవస్త్రమునకు అంచుకట్టుట.

ప్రవాణి. సం. వి. ఈ. స్త్రీ. సాలెవాని సాధన విశేషము, లాకి.

ప్రవాతము. సం విశే. (అ. ఆ. అ.) మిక్కిలి గాలికి ఆస్పదమైనది. (దేశము మొ॥)

ప్రవాదకుఁడు. సం విశే. (అ. దికా. అ.) వాయించువాఁడు.

ప్రవాదము. సం వి. అ. పుం. ౧. పరస్పర కథోపకథనము, ఒకరితోనొకరు ముచ్చటలాడుట. ౨. లోకవాదము, లోకమునందంతట వ్యాపించినమాట, పరంపరగా వచ్చినమాట.

ప్రవారణము. సం. వి. అ. న. ౧ ముందుగా వరించుట. ౨. నిషేధము ౩ కామ్యదానము.

ప్రవార(క)ము. సం. వి. అ పుం. గవుసెన, ముసుఁగు.

ప్రవాళఫలము. సం. వి. అ. న = ప్రబాళఫలము, ఎఱ్ఱచందనపుమ్రాను.

ప్రవాళము. సం. వి అ పుం., న.=ప్రబాలము. ౧. పగడము, ౨. వీణాదండము, ఒళగు. ౩. చిగురు.

ప్రవాళాశ్మంతకము. సం. వి. అ. పుం = ప్రబాళాశ్మంతకము, ఎఱ్ఱ అశ్మంతకవృక్షము.

ప్రవాసనము. సం. వి. అ. న. ౧. పరదేశవాసము. ౨. పరదేశమునకు వెడలఁగొట్టుట. ౩. చంపుట, వధము.

ప్రవాసము. సం. వి. అ. పుం. పరదేశవాసము.

ప్రవాసి. సం. విణ. (ప్ర. నీ. ప్ర.) పరదేశయాత్ర చేయువాఁడు, యాత్రికుఁడు.

ప్రవాసితుఁడు. సం. విణ (అ. ఆ. అ.) ఊరు వెడలనంపఁబడినవాఁడు, దేశాంతరమునకు వెడలఁ గొట్టఁబడినవాఁడు

ప్రవాహకుఁడు. సం విణ. అ. మిక్కిలి వహించువాఁడు. - వి. అ. పుం. రాక్షసుఁడు.

ప్రవాహనము. సం వి. అ న. ౧. తఱుమఁగొట్టుట. ౨. విరేచనము.

ప్రవాహము. సం. వి. అ పుం ౧ వెల్లువ, స్రోతస్సు ౨. (దేశకాలములందు) ఎడతెగకుండుట, సంతతి, పరంపర. ౩. ప్రవృత్తి. ౪. వ్యవహారము. ౫ ఉత్తమాశ్వము.

ప్రవాహి. సం. విణ. (ప్ర. నీ ప్ర.) ౧. మిక్కిలి వహించుకొనిపోవునది. ౨. తొలఁగఁబుచ్చునది, తఱుమఁగొట్టునది ౩. ప్రవహించునది, పాఱునది. - వి. ఈ. స్త్రీ. ఇసుక

ప్రవాహిక. సం. వి. ఆ. స్త్రీ. అతిసారరోగము.

ప్రవిదారణము. సం. వి అ. న ౧. అవదారణము, మిక్కిలిచీల్చుట. ౨. యుద్ధము. ౩. గత్తర, అల్లరి - విణ. (అ. ఆ. అ) ౧. ఆకీర్ణము, చెదరినది. ౨. చీల్చునది (కర్త)

ప్రవిద్ధము. సం. విణ. (అ. ఆ అ.) త్రోసి పుచ్చఁబడినది, పాఱవైవఁబడినది.

ప్రవిభాసిలు. సం అ. క్రి. ప్రకాశించు.

మ.. .కర్మంబె యత్యధికంబై ప్రవిభాసిలు
న్సురభిమల్లా నీతివాచస్పతీ.
మల్లభూ. నీతి. ౯౧.

ప్రవిలయము. సం. వి. అ. పుం. ౧. మిక్కిలి లయము, మిక్కిలిలీనమగుట. ౨. పూర్ణనాశము.

ప్రవివరము. సం. వి. అ. పుం. కీతశాస్త్రము. ప్ర.

ప్రవిష. సం. వి. ఆ. స్త్రీ. అతివస. ప్ర. (వాచ.)

ప్రవిష్టుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ప్రవేశించినవాఁడు, చొచ్చినవాఁడు.

ప్రవిస్తరించు. సం. స. క్రి. విస్తరిల్లఁజేయు, విరివిచేయు.

తే. గీ. విద్య చోద్యంబు గాఁగఁ బ్రవిస్తరించి,
పదఁతు లానరించి రప్పుడు భరతఫణితి.
కవిరా. ౧. ౧౯౨

ప్రవీక్షించు. సం. స. క్రి. చూచు.

శా. ఆగూఢోరగవైరియైన శతపత్రాక్షుం బ్రవీ
క్షించి (ఉ హరి. ౨. ౧౭౫.)

ప్రవీణుఁడు. సం. విణ. (అ. ఆ అ) కుశలుఁడు, నిపుణుఁడు.

ప్రవీరుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ఉత్తముఁడు, శ్రేష్ఠుఁడు ౨. మిక్కిలి శూరుఁడు. ౩. మంచిభటుఁడు.

ప్రవృంజనీయము. సం వి అ పుం. ౧. ప్రవర్గ్యము. ౨. మహావీరము.

ప్రవృత్తకము. సం వి అ న ౧ రంగమును ప్రవేశించుట ౨ వైతాళీయ ప్రవరణీయమగు మాత్రావృత్తభేదము

ప్రవృత్తము. సం విణ (అ ఆ అ) ౧. ఆరంభింపఁబడినది. ౨. నడచినది, ప్రవృత్తిగలది ౩. కూర్చిపోవునది. ౪ గుండ్రనిది, వృత్తము, వర్తులము. - వి. అ పుం. వర్తులాభరణము, గుండ్రనిసొమ్ము. (ఖనిర) - న ప్రవృత్తి.

ప్రవృత్తి. సం. వి ఇ స్త్రీ. ౧. ప్రవాహము, నిరంతరప్రసరణము ౨ పాదసూపుట (ఊకా. కనునుప్రవృత్తిసమయము.) ౩ వర్తనము. ౪.

వృత్తి, జీవిక, బ్రతుకుఁదెరువు. ౫. ఐహికకర్మములందు ముఖ్యముగా వర్తించుట (వ్యావృత్తి నివృత్తి.) ౬. వార్త, వృత్తాంతము. ౭ ఇంద్రియములు స్వస్వవిషయములందు సంచరించుట. ౮. ఏనుఁగుమదము. ౯. అవంత్యాదిదేశము (మే ని.) ౧౦. (న్యాయ.) (చికీర్షాకృతిసాధ్యతాజ్ఞానాధీనమగు) ప్రయత్నభేదము. ౧౧. కోశస్థధాన్యము, కొలవలు. ౧౨. మాత్రము (శే ని.)

ప్రవృత్తిజ్ఞుఁడు. సం. వి అ పుం. వేగులవారిలో నొకతెగవాఁడు, వృత్తాంతము నెఱింగినవాఁడు

ప్రవృద్ధము. సం విశే. (అ. ఆ. అ) ౧ పెరిఁగినది, హెచ్చినది. ౨. ప్రౌఢము. ౩. పెద్దది, పృథువు.

ప్రవృద్ధి. సం. వి. ఇ స్త్రీ. ౧ మిక్కిలివృద్ధి ౨ ఉన్నతి

ప్రవేకము. సం విశే (అ అ అ) ఉత్తమము, ముఖ్యము.

ప్రవేటము. సం వి. అ. పుం. యవలు (త్రి ని.

ప్రవేణి సం. వి ఇ, ఈ స్త్రీ ౧ ఏనుఁగుమీఁదఁ బఱచెడి యుల్లెకంబళి ౨ (స్త్రీలు భర్తృవిరహాదులందు) కైసేయక యొక్కజడగా పెనఁచుకొన్న కురులు ౩ జలాదిప్రవాహము.

ప్రవేత. సం. వి. ఋ పుం రథికుఁడు.

ప్రవేదనము. సం వి. అ. న. తెలుపుట, జ్ఞాపనము.

ప్రవేపము. సం వి అ. పుం. మిక్కిలివణఁకు, కంపము.

ప్రవేలము. సం. వి. అ. పుం పీతముద్గము, పచ్చపెసర. శ.

ప్రవేశకము. సం. వి. అ. పుం ఒకానొక నాటకాంగము. (నీచపాత్రములచే, రంగమందుఁ బ్రదర్శింపఁబడనివిషయములు వస్తుసంగతికై అర్థోపక్షేపకముగా నిందుఁ జెప్పఁబడును. ఇది ప్రథమచరమాంకములం దుండదు.)

శ్లో. ప్రవేశకోఽనుదాత్తోక్త్యా నీచపాత్రప్రయోజితః
అఙ్కద్వయాన్తర్విజ్ఞేయః. (సా. ద.)

ప్రవేశనము. సం. వి. అ. న. ౧. ప్రవేశించుట, చొచ్చుట. ౨ చొప్పించుట, ప్రవేశపెట్టుట. ౩. ప్రధానద్వారము, తలవాకిలి. ౪. సింహద్వారము. (వాచ.)

ప్రవేశము. సం. వి. అ పుం. చొచ్చుట.

ప్రవేశించు. సం. స. క్రి, అ. క్రి. చొచ్చు.

వ అమ్మునివ్వరు పగిదురుం బ్రవేశింతురు.
మార్క. ౧. ౭౮.

ప్రవేష్టము. సం వి అ పుం ౧. బాహువు, చేయి. ౨ బాహ్వధోభాగము, చేతిక్రింది భాగము. ౩ ఏనుఁగుపృష్ఠస్థానము. (ఆరోహకుఁడుకూర్చుండు కందపుష్టిగల పట్టు.) ౪ ఏనుఁగుపంటియిగురు, గజదంతమాంసము. (వాచ.)

ప్రవేష్టించు. సం. క్రి చుట్టుకొను

శా మేనాపత్యసత్పుత్రి, నెమ్మెను ద్దాల్చి
శుభాధిదేవతలు సంప్రీతిం బ్రవేష్టింప
ని,శ్యావందంబున వంది మొందు నరవిందా
వాసచందంబునన్. (వసు. ౫. ౧౨౫.)

ప్రవ్యక్తము. సం విశే. (అ. ఆ అ) స్పష్టము, వెల్లడియైనది

ప్రవ్యాహారము. సం. వి. అ. పుం. మాటలను (సంభాషణాదిని) దీర్ఘముగాఁ జాగించుట, దీర్ఘభాషణము.

ప్రవ్యాధము. సం. వి. అ పుం. అధికబలముతోఁ బ్రయోగింపఁబడిన బాణముపడుచోటు.

ప్రవ్రజనము. సం. వి. అ. న. సన్న్యాసియగుట, సన్న్యాసము, గృహస్థాశ్రమమందలి పుత్రాదులను వదలిపోవుట.

ప్రవ్రజిత. సం. వి. ఆ. స్త్రీ. ౧. జటామాంసి చె. ౨. బుద్ధభిక్షుకీభేదము.

ప్రవ్రజితుఁడు. సం. విణ. (అ.ఆ.అ.) సన్న్యాసి యైనవాఁడు.

ప్రవ్రజ్య. సం. వి. ఆ. స్త్రీ. ౧. పర్యటనము, దేశము త్రిమ్మరుట ౨. చతుర్థాశ్రమము, సన్న్యాసము. ౩. వానప్రస్థాశ్రమము.

శ్లో. రత్నాతనూత్రాః ప్రవ్రజ్యాం కల్పవృక్షా
ఇవాశ్రితాః (సం. కు. సం ౭. ౭.)

ప్రవ్ర్యజ్యావసితుఁడు. సం. విణ. (అ ఆ. అ.) సన్న్యాసచ్యుతుఁడు, సన్న్యాసమునుండి వీడినవాఁడు

ప్రవ్రాజము. సం. వి అ. పుం. సన్న్యాసము.

ప్రవ్రాజిక. సం. వి. ఆ. స్త్రీ. తాపసి, సన్న్యాసిని.

ప్రవ్రాజిత. సం. వి. ఆ స్త్రీ ౧. తపస్విని ౨. జటామాంసి. చె.

ప్రవ్వ వి (క. పరవి = మృణ్మయఘటము.) కుండ, ఘటము (శ. ర.)

క. ఎవ్వలన జగము అన్నిటఁ, బ్రవ్వ
జలము నిలిపినట్లు ప్రజఁ బుట్టించెన్
భాగ. ౭. ౨౦౫.

ప్రశంస. సం. వి. ఆ. స్త్రీ. ౧. స్తోత్రము, పొగడిక, కీర్తి, యశము. ౨. ప్రస్తావము.

ప్రశంసకుఁడు. సం. విణ. (అ. పీ. అ.) పొగడువాఁడు.

ప్రశంసనము. సం. వి. అ. న. పొగడిక, స్తోత్రము.

ప్రశంసాముఖరుఁడు. సం. విణ. (అ. ఆ అ.) బిగ్గరగా పొగడువాఁడు

ప్రశంసించు. సం. స. క్రి. ౧. స్తుతించు, పేర్కొను.

వ. భరద్వాజుండు ప్రముదితాత్ముం డగుచు
నమ్మహాత్ముం బ్రశంసించి వినతుండై వీడ్కొ
నియె. (భార. శాం. ౪. ౧౧౭.)

శా. గజవక్త్రి మాకు సఖివక్త్రింగా.
బ్రశంసించెదన్ (మార్క. ౧. ౪.)

మ. హరిఁ బ్రశంసింపంగ రాక మునీశ్వ
రులున్ (ఉ. హరి. ౨. ౩)

౨. ప్రస్తావమునకు తెచ్చు.

దండకము. ఏకీతిఁ గామానలంబున్ నివారింతు
నేనాతిలోఁదన్ విచారింతు నేవెంట రాచూలి
వంచింతు నేవంకఁ గోర్కుల్ ప్రశంసింతు.
భోగినీదండకము.

ప్రశంసితుఁడు. సం. విణ. (అ ఆ. అ) పొగడఁబడినవాఁడు.

ప్రశంసోపమ. సం. వి. ఆ. స్త్రీ. ఒక విధమగు ఉపమాలంకారము.

శ్లో. బ్రహ్మణో ప్యుద్భవః పద్మ శ్చంద్ర శ్శంభు
శిరోధృతః, తౌ తుల్యౌ త్వన్ముఖే నేతి సా
ప్రశంసోపమోచ్యతే. (కావ్యాద. ౨. ౩౧.)

ప్రశమనము. సం. వి. అ. న. ౧. శాంతత కలిగించుట. ౨. శాంతి ౩. వధము, హత్య.

ప్రశమము. సం. వి. అ. పుం. ౧. మిక్కిలి శమము, మిక్కిలిశాంతి. ౨. నివృత్తి, ఉడుగుట.

ప్రశమితము. సం. విణ. (అ. ఆ. అ.) శాంతి కలిగింపఁబడినది, ఓదార్పఁబడినది.

ప్రశస్తము. సం. విణ. (అ. ఆ అ.) ౧. ప్రసిద్ధికెక్కినది, కొనియాడఁబడినది. ౨. శ్రేష్ఠము.

౩. క్షేమము. ౪. నేయి, నూనె లోనగువానిచే బాగపఁబడినది.

ప్రశస్తాద్రి. సం. వి. ఇ. పుం. ఒకానొక పర్వతము.

ప్రశస్తి. సం. వి. ఇ. స్త్రీ. ౧. ప్రశంస, పొగడ్త. ౨. ప్రసిద్ధి.

ప్రశస్యము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ప్రశంసింపఁదగినది. ౨. ప్రసిద్ధికెక్కఁదగినది.

ప్రశాంతకాముఁడు. సం. విణ. (అ. ఆ. అ.) కామము మిక్కిలి అడఁగినవాఁడు, తృప్తుఁడు.

ప్రశాంతము. సం. విణ. అ. ౧. మిక్కిలి శాంతి నొందినది. ౨. మృతము, చచ్చినది.

ప్రశాంతి. సం. వి. ఇ. స్త్రీ. మిక్కిలి శాంతి. ౨. విశ్రాంతి, విరామము.

ప్రశాఖ. సం. వి. ఆ. స్త్రీ. అగ్రశాఖ, కొనకొమ్మ.

ప్రశాఖము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. పెక్కుశాఖలుగలది, పెద్దశాఖలుగలది. ౨. పంచమదశయందున్నది. (గర్భపిండము) ఈదశయందు కరచరణము లేర్పడును.

ప్రశాసకుఁడు. సం. విణ. (అ. సీ. అ.) ౧. మిక్కిలి శాసించువాఁడు, నియమముచేయువాఁడు, విధించువాఁడు. ౨. ఆచార్యుఁడు

ప్రశాసనము. సం. వి. అ. న. ౧. శిష్యులు మున్నగువారికి మంచిచెడ్డలను దెలుపుటకై కర్తవ్యాకర్తవ్యములను బోధించు వాక్యములను బలుకుట; కర్తవ్యతను దెలుపు వాక్యమును జెప్పుట. ౨. ఏలుట, పరిపాలనము.

ప్రశాస్త. సం. విణ. (ఋ. స్త్రీ. ఋ.) ౧. ప్రశాసించువాఁడు, నియమించువాఁడు, కర్తవ్యాకర్తవ్యములను బోధించి నడపువాఁడు. ౨. ఏలువాఁడు, రాజు. - వి. అ. పుం. ఋత్విగ్భేదము.

ప్రశిథిలము. సం. విణ. అ. మిక్కిలిశిథిలము, బిగిలేనిది.

ప్రశిష్టుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ప్రశాసింపఁబడినవాఁడు.

ప్రశిష్యుఁడు. సం. వి. అ. పుం. శిష్యునియొక్క శిష్యుఁడు.

ప్రశ్నదూతి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. ప్రహేళిక (శ్రీ. ని.)

ప్రశ్న(ము.) సం. వి. అ. పుం. ౧. అడుగుట. (తెలియనిదానిని తెలియఁజెప్పుమని యడుగుట.) ౨. (వ్యవహార.) విచారణ. ౩. వివాదాంశము, చర్చావిషయము. ౪. సమస్య ౫. గ్రంథముయొక్క స్వల్పపరిచ్ఛేదము.

గీ. కలఁగి వద్దను బెరుఁగును గలభ్రుభంగి,
వకటవికటంబులగుప్రశ్న లడిగ .
వా. రా. ౨. ౧౩౨.

క. కమలేక్షణ నీ వడిగిన, విమలప్రశ్నములు
బ్రహ్మవిద్భేదకయోగ్యము లతిదుర్లభ
ములు ... (వా. రా ౨. ౧౩౪.)

ద్వి. పాకశాసనుఁ డేల ప్రశ్నగావించె.
ద్వి. హరిశ్చ. ౨౪౦౨.

ప్రశ్నవివాకుఁడు. సం. వి. అ. పుం. ౧. ప్రశ్నోత్తరదాయకుఁడగు నొక జోస్యుఁడు. (వాచ.) ౨. వివాదములను తీర్చు మధ్యస్థుఁడు.

ప్రశ్ని. సం. వి. ఈ. స్త్రీ. కుంభిక, నాఁచు. (శ్రీ. ని.)

ప్రశ్నోపనిషత్తు. సం. వి. ద. స్త్రీ. ఒకయుపనిషత్తు. (ఇందు ఆఱుప్రశ్నలును ఆఱు ఉత్తరములు నుండును.)

ప్రశ్రథము. సం. వి. అ. పుం. మిక్కిలిసడలినది, బిగితేలినది, ప్రశిథిలము.

ప్రశ్రయము. సం. వి. అ. పుం. ౧. మరియాద, వినయము, అనునయము. (శ. ర.) ౨. ప్రణయము, వలపు.

ప్రశ్రితుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) వినీతుఁడు, వినయముగలవాఁడు.

ప్రశ్లిష్టము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. పెనఁచుకొనఁబడినది, పెనగొన్నది ౨. వి. అ. పుం అకారాదులకు పరమగు నచ్చులతోడి సంధియందు నాదేశమగు నచ్చు

ప్రశ్లేషము. సం. వి. అ. పుం. గుత్తమైనకూడిక, గాఢమగు కలయిక

ప్రశ్వాసము. సం. వి. అ. పుం. ఊర్పు, కోష్ఠమందలివాయువును బయటికి వెడలఁబుచ్చుట

ప్రష్ట. సం. విణ. (ఋ. ష్ట్రీ. ఋ) అడుగువాఁడు, ప్రశ్నించువాఁడు

ప్రష్ఠవాహము. సం. వి. హ. పుం. అలవాటు పఱచుటకు కాఁడిమోపెడి యెద్దులదాపునఁ గట్టెడికోడె

ప్రష్ఠుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. అగ్రగామి, అగ్రేసరుఁడు. ౨. శ్రేష్ఠుఁడు

ప్రష్ఠౌహి. సం. వి. ఈ. స్త్రీ. తొలుచూలిపడ్డ

ప్రసంఖ్య. సం. వి. ఆ. స్త్రీ. ౧. మొత్తము, పెరసి ౨. చింతనము, ఆలోచన.

ప్రసంఖ్యానము. సం. వి. అ. పుం. ౧. లెక్కించుట, గణనము. ౨. సమ్యగ్జ్ఞానము, ధ్యానము, చింతనము. ౩. కీర్తి, ప్రసిద్ధి.

ప్రసంగము. సం. వి. అ. పుం. ౧. ప్రకృష్టసంగము, మిక్కిలితగులు, మిక్కిలికూడిక. ౨. ప్రస్తావము. ౩. ఆసక్తి వ్యాపృతి. ౪. చర్చావిషయము. ౫. సంగతిభేదము (శ్లో. సత్రసక్తి ఉపోద్ఘాతో హేతుతావసర స్తథా, నిర్వాహకైక్యకార్యైక్యే షోఢాసంగతి రిష్యతే. ఆఱుసంగతులలో నొకటి ఇది తలఁచుకొన్నప్పుడు ఉపేక్షింపరాకుండుట; తలంపునకు వచ్చినప్పుడు ద్వేషింపఁదగినది కాకుండుట.) ౬. వ్యాప్తి. ౭. అనురక్తత్వము. ౮. మైథునాసక్తి. ౯. ప్రాప్తి.

ప్రసంగించు. సం. స. క్రి. ౧. ప్రస్తావించు.

వ. అని పలికి తనతోడికోడలిం బ్రసంగించి.

భోజరా. ౬. ౧౩౦.

వ. పదంపడి కార్యంబు ప్రసంగించి నాయాడిన మాటలకు నయ్యుధిష్ఠిరుండు పలికినవచనంబు లింత యొప్పునే.

భార. ఉద్యో. ౨. ౧౧౭.

౨. విస్తరించి చెప్పు.

కా. శ్రీరామాయణముఖ్యమానకథాశ్రేణుల్ ప్రసంగించుచున్ ఉ. రా. ౮. ౩౨౫.

ప్రసంజనము. సం. వి. అ. న. ౧. ప్రస్తావము, నడుమఁ దెచ్చుట, సంపర్కము కూర్చుట ౨. ప్రయోగమునకుఁ దెచ్చుట, వినియోగించుట.

ప్రసంధిల్లు. సం. అ. క్రి. కూడు.

ఉ. . సకలాంగముల్ ప్రసంధిల్లుటచేత నిత్యమగుఁ దేజము లేక ప్రతాపవీర్యమై.

భేషజకల్పము. ౧౭. టీ.

ప్రసక్తము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ప్రసంగవిషయమైనది, ప్రస్తావమునకు సంబంధించినది. ౨. నిత్యము.

ప్రసక్తి. సం. వి. ఇ. స్త్రీ. ౧. ప్రసంగము, ప్రస్తావము. ౨. వ్యాప్తి. (అతిప్రసక్తి = అతివ్యాప్తి.) ౩. అనుమతి.

ప్రసక్తించు. సం. అ. క్రి. ప్రస్తావమునకు వచ్చు. (శ. ర.)

ప్రసజ్యప్రతిషేధము. సం. వి. అ. పుం. ఒక ప్రసంగమును ఆలోచించి (యుట్టిదానిసే.) నిషేధించుట. (వ్యతి పర్యుదాసము)

శ్లో. ప్రసజ్య ప్రతిషేధోఽయం క్రియయాసహ
యత్ర నఞ్ । పర్యుదాస స్స విజ్ఞేయో య
త్రోత్తరపదేన నఞ్.

ప్రసజ్యము. సం. విణ. (అ. ఆ అ) ౧. తగులుపడఁదగినది కూడుకొనఁదగినది ౨. ప్రయోగింపఁదగినది, అనుసంధింపఁదగినది. ౩. ప్రసక్తింపఁదగినది, కలుగఁగూడినది

ప్రసత్తి. సం వి ఇ. స్త్రీ ప్రసన్నత, నైర్మల్యము.

ప్రసత్వా. సం. వి న్ పుం. వాయువు. విణ. (న్. రీ. న్) మాంసమును భక్షించు జంతువు. (శే. ని)

ప్రసత్వరి. సం. వి. ఈ. స్త్రీ. ౧. తల్లి ౨. ప్రతిపత్తి, జ్ఞానము. (శే. ని)

ప్రసన్న. సం. వి. ఆ. స్త్రీ ౧. సుర, కల్లు ౨. ప్రసవోన్ముఖయగు. గోవు (శే. ని)

ప్రసన్నము. సం. విణ (అ. ఆ అ.) ౧. నిర్మలము. ౨. సంతుష్టము ౩. దయగలది, అనుగ్రహముగలది ౪. తేటయైనది, తెలివిడియైనది. ౫. సరియైనది, సమంజసము.

ప్రసభము. సం వి. అ. న. బలాత్కారము. పుం. వేగము. (శే ని.)

ప్రసమీక్షణము. సం. వి. అ. న. ఆలోచనము, వివేచనము.

ప్రసయనము. సం. వి. అ. న. ౧. బంధనము ౨. తంతువు, పోగు. ౩. జాలము, వల.

ప్రసరణము. సం. వి. అ. న. ౧. చాఁగుట నిగుడుట. ౨. పలాయనము. ౩. తృణాదులు తెచ్చుటకై సేన లిటునటుపోక, ఆసారము.

ప్రసరణి. సం. వి. ఈ. స్త్రీ. = ప్రసరణము.

ప్రసరము. సం. వి. అ. పుం. ౧. మిక్కిలి నిగుడుట, చాఁగుట. ౨ వ్యాపనము, పర్వుట. ౩. సమూహము. ౪. యుద్ధము. ౫ నారాచాస్త్రము, ఇనుపబాణము. ౬. వేగము ౭. అనునయము, వినయము (శ ర) ౮. ప్రలయము. ౯. ప్రణవము. (శే. ని.)

ప్రసరించు. సం. అ క్రి = ప్రసరిల్లు.

౧. ఆవిర్భవించు, అభివ్యక్తమగు.

క. ముఖమున బహువేదములఁ ప్రసరింపఁగఁ
జేసి వానికి మేలుచేత బుద్ధి.
భార. శాం. ౬. ౫౨౦.

౨. ప్రవర్తించు.

క. రాగాదులఁ, బరిభూతులఁజేయు చిట్టి
ప్రసరింతు రిలన్. (మార్క. ౪. ౬౪.)

౩. వ్యాపించు.

శ. . .సురాసురులు ... దుగ్ధసింధువు మథియిం
చొదంగిరి. డిండీరపిండఖండంబులు బ్రహ్మాం
డంబునం బ్రసరించె. (హర. ౬. ౫౭.)

౪. క్రి. వ్యాపింపఁజేయు.

మ. వినతానూనుఁడు దాని పైపై మహావిస్తీర్ణ
ముల్ గాఁగ గ్రక్కున రెక్కల్ ప్రస
రించి వాయుసమసంక్షోభంబునం బాఱి
తాఁకిన .. (హరి. పూ. ౪. ౧౩౬.)

(ఇట విప్పు అని భావము.)

ఉ. ధర్మంబునకుఁ జలనం బొలసిన నెలవులను
విచిత్రంబులగుజన్మంబులఁ గర్మంబులం

ప్రసరించి లోకస్థితి నిర్వహించు ...
హరి. పూ. ౪. ౧౩.

ప్రసరిల్లు. సం. అ. క్రి. వ్యాపించు.

సీ. దిక్కరిణీబృంద కుంభకూట యానినమిల్లఁబు
దిదిఁ ప్రసరిల్లె ననఁగ.
హరి. పూ. ౭. ౧౬౩

ప్రసర్పణము. సం. వి. అ. న. ౧. పాఁకుట, ౨. వ్యాపనము, ప్రసరణము.

ప్రస(శ)లము. సం. వి. అ. పుం. హేమంత ఋతువు. (వాచ.)

ప్రసవకము. సం. వి. అ. పుం. ప్రియాళు వృక్షము.

ప్రసవనము. సం. వి. అ. న. ౧. మిక్కిలిబిడ్డలను గనుట. ౨. మిక్కిలిఫలముల నిచ్చుట.

ప్రసవబంధనము. సం. వి. అ. న. ఆకులోనగు వాని తొడిమ, వృంతము.

ప్రసవము. సం. వి. అ. పుం. ౧. బిడ్డనుగనుట. ౨. కాన్పు, గర్భమోచనము. ౩. బిడ్డ, అపత్యము. ౪. పువ్వు. ౫. ఫలము, పండు. ౬. కార్యము. ౭. పారంపార్యప్రసంగము. ౮. ప్రేరణము. ౯. ప్రసృతి. ౧౦. అనుజ్ఞ.
(శ. ని.)

ప్రసవస్థలి. సం. వి. ఈ. స్త్రీ. ౧. పుట్టుచోటు, ౨. తల్లి. (వాచ.)

ప్రసవించు. సం. స. క్రి. ౧. (బిడ్డను)గను.

వ. రాజాధిదేవి యావంత్యులగు విందాను
విందులం బ్రసవించె. (హరి. పూ. ౧.)

౨. పుష్పించు.

సీ. వినఁ దన్నితివో ప్రసవించె నశోకంబు ...
సమీ. ౧. ౧౨౮.

ప్రసవిత. సం. వి. ఋ. పుం. తండ్రి, జనకుఁడు.

ప్రసవిత్రి. సం. వి. ఈ. స్త్రీ. తల్లి.

ప్రసవ్యము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ఎడమ, ౨. కుడి. (శ. ర.) ౩. అనుకూలము. ౪. ప్రతికూలము, విపర్యస్తము. ౫. అయుక్తము.
(శ. ని.)

ప్రసహనము. సం. విణ. (అ. ఆ. అ.) సహనములేనిది, ఓర్పులేనిది. (శ. ర.)

వి. అ. పుం. మాంసాహారియగు పక్షి

- వి. అ. న. ౧. మిక్కిలిఓర్చుట. ౨. కౌఁగిలించుట.

ప్రసహము. సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి సహించునది. - వి. అ. పుం. ౧. మాంసాహారియగుపక్షి, బలవంతముగాఁ బట్టితిను పక్షి విశేషము.

శ్లో. కాకో గృధ్రఉలూకశ్చ చిల్లశ్చశశఘాతక.
చాషో భాసశ్చ కురరః ఇత్యాద్యాః ప్రసహాః
స్మృతాః (భావప్రకాశిక)

౨. ఎదుర్చుట, తాఁకోర్చుట.

ప్రసహ్యాచోరుఁడు. సం. వి. అ. పుం. బలవంతముగా పైఁబడి దోఁచుకొను దొంగ.

ప్రసహ్యాహరణము. సం. వి. అ. న. బలవంతముగా కొనిపోవుట.

ప్రసాతిక. స. వి. ఆ. స్త్రీ. అణుధాన్యము, సూక్ష్మధాన్యము. (వాచ.)

ప్రసాదకుఁడు. సం. విణ. (అ. దికా. అ.) ౧. తేర్చునది, నిర్మలము చేయునది. ౨. సంతోషపెట్టునది, ఉల్లాసముగూర్చునది.

ప్రసాదనము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. తేర్చునది, తేటచేయునది. ౨. నిష్కళము గావించునది, కళంకపుచ్చునది, ఉపశమింపఁజేయునది. ౩. సంతోషపెట్టునది, ఉల్లాసము గలిగించునది వి. అ. న. ౧. తేర్చుట. ౨. ప్రసన్నముగాఁ జేయుట. ౩. సంతోషపెట్టుట. ౪. అనుగ్రహము కలిగించుట. ౫. అన్నము. (శ. ర.)

ప్రసాదము. సం. వి. అ. పుం. ౧ అనుగ్రహము. ౨. నైర్మల్యము, ప్రసన్నత, తేటదనము. ౩. కావ్యగుణములలో నొకటి. ౪. దేవనైవేద్యము. ౫. గురుజనాదులచే భుక్తపరిశిష్టమైన అన్నము మొదలగునది. ౬. విరామము. ౭ మనస్సు

ప్రసాదించు. సం. స. క్రి. అనుగ్రహించు.

వ. ఆగృధ్రజంబుకంబులకు వాఁకిలి యెన్నం
డును లేకయుండం బ్రసాదించి యంతర్హితుం
డయ్యె. (భార. శాం. ౩. ౩౭౧)

క. శరణంబు వేఁడెద భవచ్చరణంబులు
గనుఁగొనం బ్రసాదింపఁగదే.
భార. ఉద్యో ౩. ౪౦౭

వ. అని యిట్లసమ్రజ్జనకుండు ప్రసాదించిన సేమము
పెద్దకాలంబునకు (మార్క. ౧. ౯౨.)

(ఇట అనుగ్రహపూర్వకముగాఁ బలికిన అని భావము)

ప్రసాధకము. సం విణ (అ. ధికా. అ.) ౧. మిక్కిలిసాధించునది, నెఱవేర్చునది ౨. తీర్చునది, శుద్ధిచేయునది ౩. వస్త్రాదులచే అలంకరించునది

ప్రసాధనము. సం వి. అ న. ౧. మిక్కిలి సాధించుట, చక్కఁగా నెఱవేర్చుట. ౨. సిద్ధి. ౩. క్రమముగా ఏర్పఱచుట. ౪. అలంకరణము, కైసేత, అలంకారము, భూషణము. ౫. శుశ్రూష. ‐ పుం. కంకతిక, దువ్వెన (శే. ని.)

ప్రసాధని. సం. వి. ఈ. స్త్రీ. కంకతిక, దువ్వెన.

ప్రసాధిక. సం వి. అ స్త్రీ. ౧. (రాణి మొదలగువారికి) అలంకారముచేయు స్త్రీ, కైసేయునది. ౨. నీవారధాన్యము, నివ్వరులు.

ప్రసాధితము. సం. విణ. (అ. ఆ. అ) ౧. నిష్పాదితము, పరిపక్వముచేయఁబడినది, చక్కఁగా సాధింపఁబడినది. ౨. అలంకరింపఁబడినది.

ప్రసారణము. సం. వి. అ. న. ౧. చాఁచుట (శాఖాప్రసారణము,) (న్యాయ.) క్రియా భేదము. ౨. వ్యాపించుట, పర్వుట. ౩. శత్రువును చుట్టుకొనుట. ౪. తిగుచుట. ౫. (వ్యాక.) సంప్రసారణము

ప్రసారణి. సం వి. ఈ స్త్రీ. గొంతెమగోరు, కింటుభరి. †

ప్రసారము. సం వి . పుం వ్యాపనము, వ్యాపించుట.

ప్రసారి. సం. విణ. (న్ ణీ. న్) ప్రసరించునది.

ప్రసారిణి. సం. వి. ఈ. స్త్రీ. లజ్జాలులత. †.

ప్రసారితము. సం విణ. (అ. ఆ. అ.) ౧ విస్తరింపఁబడినది, విరివిగా చేయఁబడినది, వ్యాప్తము గావింపఁబడినది. ౨ తిగువఁబడినది, (శ ర)

ప్రసితము. సం విణ (అ ఆ అ) ౧ బద్ధము, కట్టఁబడినది ౨ తత్పరము, ఆసక్తము, తగులు గలది ౩ మిక్కిలిశుభ్రము. ‐ వి అ. న. పూయము, చీము

ప్రసితి. సం. వి ఇ స్త్రీ. ౧ కట్టెడు సాధనము. (సంకెలమొ.) ౨. తంతువు ౩ జాలము, వల (వాచ) ౪ నిర్బంధము. (శ ర.)

ప్రసిద్ధము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ఖ్యాతి కెక్కినది, ప్రసిద్ధికెక్కినది. ౨. ప్రసాధితము, అలంకరింపఁబడినది.

ప్రసిద్ధి. సం. వి. ఇ. స్త్రీ. ౧. ఖ్యాతి ౨. నిష్పత్తి మిక్కిలిసిద్ధి, చక్కఁగా ఈడేఱుట. ౩. అలంకారము, నగ.

ప్రసువు. సం. విణ. ఉ. బిడ్డ లోనగువాని కనునది. ‐ వి. ఉ. స్త్రీ. ౧. తల్లి. ౨. ఆఁడు గుఱ్ఱము, గోడిగ.

ప్రసూత. సం. వి. ఆ. స్త్రీ. బాలెంతరాలు.

ప్రసూతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కానుపుకొందినది, పుట్టినది ౨. పొడమినది, ఫలించినది. ౩ కనినది, ప్రసవించినది.
వి. అ. న. పువ్వు.

ప్రసూతి. సం వి. ఇ స్త్రీ ౧ ప్రసవము. కానుపు, గర్భమోచనము ౨ (పువ్వులులోనగునవి) తలచూపుట, పొడచూపుట ౩ ఫలితము ౪ బిడ్డ, పిల్ల. ౫ తల్లి.

ప్రసూతిక. సం. వి ఆ. స్త్రీ బాలెంతరాలు

ప్రసూతిజము. సం వి అ న. బాధ, దుఃఖము.

ప్రసూనము. సం. విణ. (అ ఆ అ) పుట్టినది, (కాచ) వి. అ. న. ౧. పువ్వు. ౨. పండు

ప్రసూనేషువు సం వి. ఉ పుం. పూవిలుకాఁడు, మన్మథుఁడు.

ప్రసృత. సం వి ఆ. స్త్రీ. జంఘ, కాలిపిక్క

ప్రసృతజుఁడు. సం వి అ పుం పరస్త్రీయందుఁ బుట్టినవాఁడు. (కుండగోళకాది)

ప్రసృతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నిగిడినది, చాఁగినది. ౨. కొనసాఁగి పెరిఁగినది ౩. వ్యాపించినది, పర్వినది. ౪. వేగితము, త్వరింపఁబడినది. ౫. వినీతము. ౬. గతము. ౭. నియుక్తము, నియోగింపఁబడినది. ౮. తీర్పఁబడినది. (క. ర) - వి. అ. పుం, న. రెండుపలముల కొలఁది. - వి. అ పుం. చేర, పుడిసిలి.

ప్రసృతి. సం. వి. ఇ. స్త్రీ. ౧. చాఁగుట, వ్యాప్తి, ప్రసారము. ౨. ప్రవహించుట. ౩. చేర, పుడిసిలి. ౪. తంతువు, దారము. ౫. వాక్కు. ౬. జాలము. ౭. తాత్పర్యము. ౮. బంధనము. (కే. వి.)

ప్రసృత్వరము. సం. విణ (అ. ఆ. అ.) ప్రసరించునది.

ప్రసృమరము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ప్రసరించునది. ౨. ప్రవహించునది, ఒలుకునది.

ప్రసృష్టము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. తొలఁగఁబుచ్చఁబడినది, దిగవిడువఁబడినది. ౨. గాయపఱుపఁబడినది.

ప్రసేకము. సం. వి. అ. పుం. ౧. స్రవించుట, కాఱుట. ౨. ఆసించనము, చల్లుట, తడుపుట. ౩. జాఱుట, చ్యుతి ౪. గరిఁటె లోనగువాని చిప్ప.

ప్రసేకి. సం. వి. న్. పుం. అసాధ్యవ్రణభేదము.

ప్రసేదిక. సం వి అ స్త్రీ. చిన్నతోఁట.

ప్రసేవకము. సం. వి అ పుం. ౧. వీణకరిపె. ౨. సూత్రరచితపాత్రము.

ప్రసేవము. సం. వి. అ పుం ౧ ధాన్యము పోయుసంచి. ౨ ఎండుపుఁదట్ట. ౩. వీణకరిపె విణ. (అ. ఆ అ.) ౧. స్యూతము, కుట్టఁబడినది. ౨ గ్రథితము, గ్రుచ్చఁబడినది

ప్రస్కందనము. సం. వి. అ న. ౧. అస్కందనము, గంతువైచుట, క్రేళ్లుదాఁటుట. ౨. విరేచనము. ౩. ఆపాదనము,. కలిగించుట.

ప్రస్కందము. సం. వి. అ పుం. కుంటము అనఁబడు చక్రాకారమగు వేదిక.

ప్రస్ఖలనము. సం. వి. అ. న. తడఁబడుట, తొట్రుపడుట, అడుగుతొట్రిలుట, కాళ్లుతడఁబడి పడుట.

ప్రస్తరణము. సం. వి. అ న. ౧. సెజ్జ, శయ్య. ౨. ఆసనము, పీఁట.

ప్రస్తరము. సం. వి. అ. పుం. ౧. చిగుళ్లలోనగువానిచే కూర్పఁబడిన సెజ్జ. ౨. రాయి. ౩.

రత్నము. ౪. దుర్భముష్టి. ౫. గ్రంథముయొక్క భాగవిశేషము. ౬. కథము. (శ. ర.)

ప్రస్తరించు. సం. స. క్రి. ౧. విస్తరించు, పెంపొందించు.

సీ. యజ్ఞతటాకంబునందుఁ గ్రుంకులు వెట్టి,
బ్రహ్మర్షిపితృతృప్తిఁ బ్రస్తరించు
భీమ ౩ ౧౧౮

క. చిలిచెలువు ప్రస్తరింపన్, దొలుదొల్త నజాండు
గురువునన్ లఘు విడెనా, వెలయున్
ఫాలము నాసిక, యలసాంగత్యమునఁ గంర
మట గల మరియ్యెన్. (సుదంతా ౩ ౩౬)

(ఇది రెండర్థములకు నుదాహరణము)

౨. ప్రస్తారముచేయు

సీ. జనియించెఁ బ్రస్తరించినఁ గ్రమంబున యర
సతభజన లనంగ సప్తవిధములు
అప్ప. ౪. ౮౬.

ప్రస్తవము. సం. వి. అ. పుం. ౧. స్తోత్రగీతము, స్తుతిసామము. ౨. ప్రస్తావము. ౩. సమయము

క. . . . వ్రారలు నీప్రస్తవమున ని,మ్ములఁ
గృతము దలంచి ప్రాణములు విడుతు రనిన్.
భార. సభా. ౧. ౩౮.

క. అనఘా నీప్రస్తవమున, నని నీల్గిన వీరభటుల
యనుపొమ్ముల. . .
భార. సభా. ౧. ౩౯.

ప్రస్తవించు. సం. స. క్రి. విషయమునకుఁదెచ్చు, ప్రస్తావమునకుఁదెచ్చు.

ఉ. సమ్మతిఁ బ్రస్తవించు శుకశారిక లాగవు
భాషితంబులన్. (హర. ౫. ౩౧.)

ప్రస్తారపంక్తి. సం. వి. ఈ. స్త్రీ. ఛందోవిశేషము.

ప్రస్తారము. సం. వి. అ. పుం. ౧. పఱచుట. ౨. చిగుళ్లు మొదలగువానిచే ఏర్పఱచిన సెజ్జ. ౩. సెజ్జ, శయ్య. ౪. చదునైన ప్రదేశము. ౫. తృణప్రధానవనము, పృథువిస్తారము. (శ. ర.) ౬. (ఛంద) లఘుగురువులను దెలుపు క్రియాభేదము, ఛందశ్శాస్త్రమునందలి ప్రత్యయవిశేషము.

ప్రస్తారవర్త్మము. సం. వి. న. న. నేత్రరోగభేదము.

ప్రస్తావన. సం. వి. ఆ. స్త్రీ. ౧. స్తోత్రము, స్తుతించుట ౨. ఆరంభము ౩. ఉపోద్ఘాతము, అవతారిక. ౪. ఆముఖము, నాటకముయొక్క అంగభేదము.

ప్రస్తావము. సం. వి. అ. పుం. ౧. ఆరంభము, ఉపక్రమించుట. ౨. అవతారిక, ఉపోద్ఘాతము. ౩. ప్రసంగము. ౪. అవసరము, తగినతఱి, యుక్తసమయము. ౫. ప్రకరణము ౬. సామావయవభేదము ౭. ప్రకృష్టస్తవము, అధికమైనస్తుతి.

ప్రస్తావించు. సం. స. క్రి. ప్రస్తావమునకు తెచ్చు (శ. ర.)

ప్రస్తీత(మ)ము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. సంహతము, గుమిగూర్పఁబడినది, ఒక్కటిగా కూడినది. ౨. ధ్వనితము, మొరయింపఁబడినది, మ్రోగింపఁబడినది. (వాచ.)

ప్రస్తుత. సం. వి. ఆ. స్త్రీ. (ఈనఁబోవు సమయమున) పొదుగుచేసినయావు.

ప్రస్తుతము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. మిక్కిలిస్తుతింపఁబడినది. ౨. ఆరంభింపఁబడినది. ౩. ఉపస్థితము, సమీపించినది. ౪. ప్రకరణముచే ప్రాప్తించినది, ప్రాసంగికము. ౫. ప్రతిపన్నము, ప్రాప్తము. ౬. ఉద్యతము, సిద్ధమైనది, సిద్ధముచేయఁబడినది. (శ. ర.)

వి. అ. న. ౧. ప్రస్తావమునకు వచ్చిన విషయము. ౨. ఉపమేయము.

ప్రస్తుతాంకురము. సం. వి. అ. పుం. ఒక అర్థాలంకారము.

శ్లో. ప్రస్తుతేన ప్రస్తుతస్య ద్యోతనే ప్రస్తుతాంకురః, కిం భృఙ్గ సత్యాం మాలత్యాం కేతక్యా కణ్టకేద్ధయా. (చంద్రాలోకము.)

ప్రస్తుతించు. సం. స. క్రి. మిక్కిలి. కొనియాడు

చ. .. పుడమిజనంబు రాజులును భూసుర లున్ వినుఁ బ్రస్తుతింపరే.

భార. ఉద్యో. ౧. ౩౨౩.

క. అని చెప్పిన నమ్ముని యమ్మనుజపతిం బ్రస్తుతించి (భార. శాం. ౫. ౩౪౯.)

చ. తద్ధనప్రతతియు దైత్యనాయకుఁడు పంప బకాధిపుఁ బ్రస్తుతించుచున్.

భార. శాం. ౩. ౫౨౧.

ప్రస్థపుష్పము. సం. వి అ పుం. ౧. మరువకము, మరువము. † ౨. చిన్నాకులతులసి. †. ౩. జంబీరభేదము, ఒకవిధమగు నిమ్మ. †.

ప్రస్థము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. పోవునది, ఉండునది, వసించునది. ౨. వ్యాపించునది, పర్వునది. ౩. నిలుకడయైనది, స్థిరము. - వి అ. పుం, న. ౧. కొండనెత్తము, పర్వతమునందలి సమభూమి. ౨. ముప్పదిరెండుపలముల కొలఁది, నాలుగుమానికల కొలది. (వైద్య.) రెండుశరావముల కొలఁది. ౩. ఉన్మితవస్తువు, తూనికవేయఁ బడినవస్తువు. (మే. ని.)

ప్రస్థానము. సం వి. అ. న ౧. గమనము, పోక. ౨. జిగీషువుయుద్ధమునకై వెడలిపోవుట. ౩ ఉపదేశోపాయము, దర్శనమును బోధించు శాస్త్రము. (ఉపనిషత్తు, గీత, బ్రహ్మసూత్రము లనెడి మూఁటిని ప్రస్థానత్రయ మందురు.)

ప్రస్థాపించు. సం. స. క్రి. చక్కఁగా స్థాపనము చేయు. (శ. ర.)

ప్రస్థాపితము. సం. విశే. (అ. ఆ. అ.) పంపఁబడినది, ప్రేషితము. ౨. చక్కఁగా స్థాపింపఁబడినది.

ప్రస్థాయి. సం విశే. (న్ నీ. న్) పోవువాఁడు, పయనమగువాఁడు

ప్రస్థిక. సం వి. ఆ స్త్రీ. అంబష్ఠాలత †.

పస్థితము. సం. విశే (అ ఆ అ) ప్రయాణమై పోయినది, ప్రయాతము

ప్రస్థితి. సం. వి. ఇ. స్త్రీ. బయలుదేఱుట, గమనము, పోక.

ప్రస్థితుఁడు. సం విశే (అ ఆ అ.) పయనమైన, వాఁడు, బయలుదేఱినవాఁడు

ప్రస్నవము. సం వి. అ. పుం. స్రవించుట. కాఱుట

ప్రస్నుష. సం వి ఆ స్త్రీ మనుమనిపెండ్లము.

శ్లో స్నుషాశ్చ ప్రస్నుషాశ్చైవ ధృతరాష్ట్రస్య విహ్వలాః

సం భార కల్య ౬౦ ౩౦.

ప్రస్ఫురించు. సం. అ క్రి తోఁచు, కన్పట్టు.

సీ. కలికురక్కసుని నొక్కయనిఁ జక్కఁగఁ ద్రొక్కి భద్రకాళిక యందుఁ బ్రస్ఫురించు.

పాండు. ౫ ౨౯.

ప్రస్ఫురిల్లు. సం. అ. క్రి. ప్రకాశించు.

సీ మేఘకాభ్రింబున మెఱయుచునింద్రచాపము లీల వనమాల ప్రస్ఫురిల్ల, నల్లనువుజాయమే నొప్ప . . (హరి. ఉ ౪ ౬౫.)

ప్రస్ఫోటనము. సం వి అ న ౧ వికసనము, విరియుట. ౨ ప్రకాశనము, బయలుపుచ్చుట. ౩. చీల్చుట. ౪ ధాన్యముచెరుగుట ౫ చేట.

ప్రస్రవణము. సం వి. అ. న ౧ మిక్కిలి కాఱుట, మిక్కిలిస్రవించుట. ౨. సెలయూట.

౩. చెలము, ఉచ్చ. ౪ మూత్రవిసర్జనము. - వి. అ. న. ఒకపర్వతము, మాల్యవంతము.

ప్రసావము. సం. వి అ. పుం. ౧ ప్రవించుట, కాఱుట ౨ మూత్రము

ప్రస్వేదాహ్వా. సం వి అ స్త్రీ పిరంగిచెక్క

ప్రహతము. సం విశే (అ ఆ అ) ౧ కొట్టఁబడినది, చంపఁబడినది ౨ వితతము, విస్తరింపఁబడినది ౩ క్షుణ్ణము, పొడిచేయఁబడినది, పలుమాఱు రాపాపునొందినది, త్రోవ ౪. వ్యుత్పన్నము (శే ని)

ప్రహారకుటుంబి సం వి ఈ స్త్రీ కుటుంబినీ క్షుపము

ప్రహరణకలిక. సం వి ఆ. స్త్రీ చతుర్దశాక్షరపాదకమగు వృత్తభేదము

ప్రహరణము. సం. వి. అ. న ౧. కొట్టుట, ప్రహారము. ౨. ఆయుధము ౩ యుద్ధము. ౪. దమము

ప్రహరము సం. వి అ పుం జాము, యామము.

ప్రహరి. వి. (సం ప్రాకారః) ప్రాకారము, చుట్టుగోడ. (శ. ర.)

సీ. అలదేవమణిఁ గావలి యిడ్డప్రహరి నా,
గళిమాన ఘంటికావళులు మెఱయ.
పారి ౪. ౬౩.

ప్రహరి, సం. వి. న్ పుం యామికుఁడు, గంటలు కొట్టుటకు ప్రహరకాలమునందు అధికారము గలిగియుండు బంటు.

ప్రహరించె. స క్రి కొట్టు.

ఉ. ...గదచేఁ బ్రహరించినఁ గంప మేమియుం,
జెందక నిల్చి (రామా. ౨. ౧౦౯.)

క. కదనసములఁ బ్రహరించిరి, యదఁచిరి లాత
మల ... (శివరా. ౪. ౪౯.)

ప్రహరిచరించె. అ. క్రి. (ప్రహరి + చరించు.) ఊరు, కోట మొ. వానికాఁపుదలకై చుట్టిరావచ్చు; ప్రదక్షిణముచేయు.

చ ప్రహరిచరించు కప్పడును భైరవు లర్థనిశా
గమనంబులన్. భీమ. ౧. ౧౦౭.

ప్రహరిచుట్టు. అ. క్రి. (ప్రహరి + చుట్టు.) అలంగము తిరుగు, ప్రదక్షిణముచేయు.

మ. అని చింతించుచు నొక్కధామమునకున్...
గంధర్వకాంతల్ సుకంఠరవినాదాతిశయం
బులోఁ బ్రహరిచుట్టం గంటిఁ జిత్రంబు
గాన్. (వసు. ౪. ౭౭.)

ప్రహరిదిరుగు. అ. క్రి, (ప్రహరి + తిరుగు. ఊరు, కోట. మొ వాని కాపుదలకై చుట్టుతిరుగు, ప్రదక్షిణముసేయు; చుట్టుతిరుగు.

గీ. ప్రహరిదిరుగుట చాలించి భైరవుండు, గవని
మొగసాల యరుఁగుపైఁ గన్ను మొగిచె.
కాశీ. ౩. ౨౩౫.

క కలిఁ బ్రహరిదిరుగుచెల్లరఁ, జాలకగ
గిఱరించి నగరు చొచ్చి కదంకన్
రామా. ౭. ౧౧౨.

సీ. తనదుర్గమునకు నత్తెందివంబును నిశభాను
భాస్వంతులు ప్రహరిదిరుగ ...
వరాహ ౩. ౭౫.

ప్రహర్త. సం. విశే. (బు. స్త్రీ. బు.) ప్రహరించువాఁడు కొట్టువాఁడు, యుద్ధము చేయువాఁడు

ప్రహర్షణము. సం విశే. (అ. ఆ అ) మిక్కిలి హర్షము గలిగించునది. (కర్త.) వి. అ. న. మిక్కిలి హర్షము గలిగించుట అ. పుం. బుధగ్రహము.

ప్రహర్ష(ర్షి)ణి. సం. వి ఈ. స్త్రీ ౧. పసుపు ౨ త్రయోదశాక్షరపాదకమగు వృత్తవిశేషము. (కాళ)

ప్రహర్షించు. సం. స. క్రి. సంతోషించుట.

ఉ. కాంచనగర్భ శతక్రతుముఖ్య త్రిదశేంద్రులు ప్రాభరితిఁ గీర్తించిన మెప్పుతో వినని కృష్ణుఁడు మర్త్యకృతకీర్తనం బ్రహర్షించి వినున్. (ఉ. రా. ౧ ౪౨.)

ప్రహసంతి. సం. వి. ఈ. స్త్రీ. ౧. యూథిక, అడవిమల్లె. కీ. ౨. వాసంతి కీ. ౩. పెద్ద కుంపటి.

ప్రహసత్. సం. (శతృ) నవ్వుచున్న.

ప్రహసనము. సం. వి. అ. న. ౧. పెదనవ్వు. ౨. పరిహాసము. ౩ దృశ్యకావ్యవిశేషము. (భాణవత్సన్ధిసన్ధ్యఙ్గలాస్యాఙ్గాఙ్కైర్వినిర్మితమ్, భవేత్ప్రహసనం వృత్తం నిన్ద్యానాం కవికల్పితమ్) (సా. ద.)

ప్రహసించు. సం. స. క్రి. పెద్దనవ్వునవ్వు, తిరస్కరించు.

వ. జంఝాపవన ఘూర్ణమానార్ణవంబు కలకలంబునఁ గలకలం బ్రహసించె.
వరాహ ౪ ౧౨౦.

సీ. రథనిస్స్వనంబులఁ బ్రహసించి పరవీర, భయదంబులై భటాట్టహాసంబులు విగుడ.
వరాహ ౩. ౪౨

ద్వి. ... యమితతేజమున, భానుకోటిస్ఫూర్తిఁ బ్రహసింపుచున్న, మానినందనుఁ గాంచి .
(ద్వి. పరమ. ౨ ౬౩౦)

(ఇట ఉపమావాచకము.)

ప్రహస్తము. సం. విణ అ. చప్పట, చపేటము.

ప్రహస్తుఁడు. సం. వి అ పుం. రావణునిమంత్రి యగు నొకరాక్షసుఁడు.

ప్రహాణము. సం. వి. అ. న. విడుచుట, త్యజించుట.

ప్రహారము. సం. వి. అ. పుం. ౧. ఆఘాతము, దెబ్బ; కొట్టుట. ౨. చంపుట.

ప్రహారవల్లి. సం. వి. ఈ. స్త్రీ. మాంసరోహిణి. కీ.

ప్రహారి. సం. విణ. (స. జీ. క.) ప్రహరించువాఁడు.

ప్రహాసము. సం. వి. అ. పుం. ౧. అట్టహాసము, పెద్దనవ్వు. ౨ పరిహాసము. ౩. అపగీతము, పరిహాసాత్మకమగు ప్రబంధము ౪. ప్రభాసమను తీర్థవిశేషము.

ప్రహాసి. సం విణ. (స. నీ. స.) ౧. నవ్వించువాఁడు. ౨. నవ్వువాఁడు. ౩. పరియాచకము చేయువాఁడు. - వి. స. పుం. విదూషకుఁడు

ప్రహి. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ఉంచఁబడినది. ౨ పంపఁబడినది, ప్రేరితము. ౩. క్షిప్తము, వేయఁబడినది, వింటనుండి విడువఁబడినది. (బాణము.) ౪. నియుక్తము. వి. అ. పుం., న. సూపము, వండినపెసరపప్పు కూ. (శే. వి.)

ప్రహితుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) వ్యక్తపన్నుఁడు (శ. ర.)

ప్రహృష్ట. సం. విణ. అ. ౧ మిక్కిలి హర్షించినది. ౨. రోమాంచయుక్తము. ౩. విస్మితము. ౪. ప్రతిహతము. (శే. వి)

ప్రహేణకము. సం. వి. అ. న. పిష్టకభేదము, ఒకదినుసు పిండివంట.

ప్రహేళిక. సం. వి. అ. స్త్రీ. ప్రవహ్లిక. ఇది యొక పొడుపుకథవంటిది. (తరుణ్యాలిఙ్గితః కణ్ఠే నితమ్బస్థలమాశ్రితః గురూణాం సన్నిధానేపి కః కూజతి ముహుర్ముహుః.) దీనికి ఉత్తరము. ఈపద్యమున జలపూర్ణకుంభము. ఇది శాబ్దీ ఆర్థీ అని ద్వివిధము.

ప్రహ్లత్తి. సం. వి. ఇ. స్త్రీ. అహ్లాదము, సంతసము.

ప్రహ్లన్నుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) సంతుష్టుఁడు.

ప్రహ్రా(హ్లా)దము. సం. వి. అ. పుం. ౧. మిక్కిలిఅహ్లాదము, ప్రమోదము. ౨. శబ్దము,

ప్రహ్వము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. వాటమైనది, ఏటవాలైనది, ఒకప్రక్కజాఱుడైనది. ౨. వంగినది, నతము ౩. అడఁకువగలది, నమ్రము ౪. ఆసక్తము, తగులుగలది.

ప్రహ్వాయము. సం. వి. అ. పుం. పిలుపు, ఆహ్వానము.

ప్రా

ప్రా¹. విణ. (వృత్తియందు ప్రాఁత శబ్దమున తొలి యచ్చుమీఁది వర్ణము లోపింపఁగా మిగిలిన రూపము చూ ప్రాత.

ఉదా : ప్రామినుకులు, ప్రాపెల్లు మొ. దీనికి అచ్చు పరముగునపుడు యడాగమమును, పరుషములు పరములగునపుడు నుగాగమము నగును.

ఉదా: ప్రాయిల్లు, ప్రాయేఱు, ప్రాఁగెంపు మొ.

సీ. చిలిలి ప్రాఁగెంపుటెట్టికల గోడలుపెట్టి
వజ్రంపు గారల పనులొనర్చి
(ఉ. రా. ౨. ౭౯౨.)

మ. ...మస్ ప్రాఁగెంపుటా మేడలో, నలుకన్
గిల్లడగొట్టు కేలికి .
ఉ. రా. ౪. ౨౨౨.

ప్రా². వి. (సం. ప్రాసః) ప్రాసము, పద్యపాద ద్వితీయాక్షరము (ఇ. ప్రాసం.)

క. విలసత్పాదాద్యక్షర, ములవక్కను ద్వితీ
యములు ప్రాసల్లు ప్పులలోని తమతమ
పాదంబుల యతిపై వన్నెపాదములఁ బ్రాఁ
బురన్. (కవిజనా. సంజ్ఞా. ౬౨.)

ఆ. పలుకెలుంగులైన పలుకులు గలిగియుఁ,
బ్రాలువల్లుకొని వెలుఁగవిత, దశ్న్యకొల్లన్ .
ద్వా. ౪. ౧౯౧.

ఉదా : ప్రాయిల్లు, ప్రాగెంపు మొ.

ప్రావడి = ప్రాసము వడియును.

మహాక్కర. అమరఁ బ్రావళ్లు రెండుసాఁ
కెలఁగి వాల్గుచోట విరతి యాదిత్యుమీఁద
కవిజనా. జాతి. ౨౫.

ప్రాంగణము. సం. వి. అ. న. ౧. ముంగిలి, అజిరము ౨. గృహభూమి, ఇంటినేల. ౩. పణవము ఉడుక

ప్రాంగము. సం. వి. అ. పుం. పణవము, ఉడుక. (విల్యమ్సు)

ప్రాంచత్. సం శత్రు ప్రకాశించుచున్నది, ఒప్పుచున్నది.

శా. ప్రాంచద్భూషణజాలముల రుచితోఁ
బాలిండ్లుబొంగార... (మనుచ. ౨ ౬౯)

ప్రాంజలము. సం. విణ (అ ఆ. అ) ౧. నున్ననిది, సరళము ౨ సుబోధము, చక్కఁగాఁ దెలియునది ౩ నిలువైనది (విల్యమ్సు)

ప్రాంజలి. సం విణ (ఇ) చేతులు మోడ్చినవాఁడు, మోడ్పుగేలివాఁడు. - వి ఇ. పుం చేమోడ్పు.

ప్రాంతము. సం. వి. అ. పుం. ౧. చివర, అంచు. ౨. (కెదవి, కన్ను లోనగువాని) కొనలు ౩. ఎల్ల, పొర. ౪. చిట్టచివర, కొట్టకొన. ౫. మూల, కోన. ౬. తీరము. ౭. సమీపము

ప్రాంతరము. సం. వి అ. న. ౧. దూరగమ్యమగుమార్గము, దవ్వు పోవలసినదారి. ౨. చెట్లు

పెంపలఁగువాని నీడలేనిదారి ౩. వనము. ౪.
కోటరము, తొఱ్ఱ

ప్రాంశువు. సం. విణ. (ఉ) ౧. ఉచ్చము, ఉన్నతము. ౨. నిడుద, సాఁగినది.

ప్రాఁకు. అ. క్రి. ఎక్కు, పైకిపోవు.

సీ. వంకదారకుఁ జేరి వాకిటి వద్దదంబులు పెట్టి
కొమ్మల మొకు వైఁచి, ప్రాఁకి లోపల
జొచ్చి . (ఉ. హరి. ౩. ౩౪)

ఉ. ప్రాఁకుదుమా త్రికూటశిఖరంబులమీఁదికి .
భా. రా. యు. ౨౮౦.

మ. ఇదె గంధర్వులు వచ్చి ముట్టుకొని రిం
కొట్టాక్క యంచున్ భయం, బొదవం బల్ల
ములందు డాఁగియు సమీపోర్వీజముల్
ప్రాఁకియున్. (భార. విరా. ౩. ౨౯.)

(ఇట సప్తమ్యర్థమున ప్రథమ)

౨. ఉన్నతస్థానమునొందు, అభివృద్ధినొందు.

క. మానవము దుర్లభము సో,పానం బగునది
దివముక్తిపదమగుటకున్, దానిఁ గని తొంటి
చందము, రానీక సముద్యమమునఁ ప్రాఁకఁగ
వలదే. (భార. శాం. ౬. ౨౩౯.)

౩. ఱొమ్ముతో జరుగు, జరుగు.

క. ... చన్, గొండలనడుమను ప్రాఁకెడు
కుండలిరాజ యనఁగ జారుకొను రోపా
యున్. (ఆము. ౫. ౨౫.)

ఉ. ... కాలు ప్రాఁక నది నీవియు వీడఁగఁ
దోడిభామినుల్, గలకల నవ్వ. ...
వైజ. ౨. ౧౧౧.

ఆ. చిల్లలోన తోఁక నిగిడి తిన్నఁగఁ ప్రాఁకు,
పైట మూఁకఁడైన ప్రాఁకలేదు.
సేతు. ౧. ౨౯.

౪. వ్యాపించు, ప్రసరించు.

గీ. ఘర్మోదయము నిగ్గఁబాలిండ్లఁ ప్రాఁకనీక
కలువ పూయుదు గోలగంధంబుఁ
బనుపు ... కాశీ ౩. ౧౦౯.

(చి. ని. పా. ప్రాఁకనీక ముద్రి.)

క. ఆఁకొన్నమృత్యువో వలెఁ, ప్రాఁకిన లయ
కాల రుద్రఫాలానలమో ...
ఉ. హరి. ౩. ౧౩౮.

క. కేఁకుల పురయఁగ నీగతి, దోఁకొని చని
చదల రత్నతోరణదీప్తుల్, ప్రాఁకెడుభవ
గృహములు .. (భోజరా. ౪. ౮౪.)

౫. (తీఁగ మొ.) అల్లుకొను.

మ. అని గొజ్జంగులచెంగట సురభిళంబై దట్టమై
చెట్లఁబ్రాఁ,కిన యాచల్లనిమాధవీలతలదిక్కుం
జొక్కమై యుండె ... (విప్ర. ౨. ౨౯.)

౬. చుట్టుకొను, ఆవరించు.

క. మీఁక చెడ నీదుదూతలు, ప్రాఁకంగా నిప్పు
దప్ప పైక మడుగు. (శేష. ౩. ౨౬౩)

(వ్యాపించి ఆవరింప అని భావము.)

మిన్నులుప్రాఁకు. = ఆకసమునంటు

క. .. ఫణిరాజఫణా,నికమణిరుచులు మిన్నులు
ప్రాఁక నగాధంబులైన ..
వరాహ. ౪. ౧౧౮.

సీ. ఒకదివి నిండుచంద్రికలు మిన్నులుప్రాఁకు
నొకదివిఁ జీఁకటి యుబ్బి కాయు.
కాశీ. ౧. ౧౨౯.

పట్టిబయలుప్రాఁకు = నిరాధారప్రదేశగమనము
చేయు.

సీ. కాంతినిముద్రాక్ష్యసంకాశులై పట్టిబయలు
ప్రాఁకఁగఁ జాలు బ్రహ్మవిదులు.
ఉ. రా. ౮. ౩౦౫,

వి. = పాఁకు ౧. (నీరు మున్నగువాని) చాలు,
నిలువై యుండుటచే కలిగెడు పచ్చనిపాచి
నీరు.

సీ. కన్నెరు జడిగాని క్రమ్మఁ బ్రాఁకెక్కినక్రమ
కపోలభాగములు గలిగి.
భార. అర. ౪ ౨౮.

౨. (పండ్లకుఁబట్టిన) పాఁచి, మురికి
ద్వి. వీఁక లోకముల వేవించినపండ్ల, ప్రాఁకు
పోకున్న సాంద్రశీతాగ్నిరుద్ర, ప్రింగన
గొండి పై మింగితి బసవలింగకుమార
పండితా. మహిమ. ౩౦౪ పా.

ద్వి. ప్రాఁకువట్టినపండ్లు బ్రద్దచేతులును
బస పు. ౩. ౧౧౧౪

౩. తీఁగె ప్రాఁకుటకు ప్రక్కను నిలువఁబెట్టెడు
కఱ్ఱ, ఉపఘ్నము.
ఉ. ఊర్జితశక్తినుద్భటుం డై పెనుపెన్ సమీర
సుతునల్కకుఁ బ్రాఁకిడినట్లు వీఁకతోన్
భార. విరా. ౨ ౨౫౦.

సీ. ప్రాఁకునఁ దీఁగఁ గూర్పంగఁ జేరని కొమ్మ
గుణము సేకొనియ ధనుఃకోటిఁ గూర్చి.
భాగ ౧౦. ఉ. ౧౨౧.
(చి. వి. పా. ప్రాఁకున, ముద్రి. పా.)

గీ. మనసుపాదునఁ బొడమి సమగ్రభక్తి, రసపరి
ప్లుతిఁ దాలిమి ప్రాఁకువడని తనరు ...
పై శకుం. ౨ ౧౬౨.

౪. ప్రాపణము.
గీ. ప్రాఁకుఁజేసిన వర్తనల్ పదటఁగలిపి, క్రొత్త
వర్తన జేసిరి కోఁడెకాండ్రు.
వేమన. ౩ ౩౨

౫. ప్రాఁచితీఁగె, నీటియందు బయలుదేఱు
పచ్చనితీఁగె, శైవాలము. శ్రీ.
(రూ. పాఁకు.)

ఉ. ప్రాఁకుడు, ప్రాఁకువెంచు, ప్రాఁకులాడు,
ప్రాఁకొను.

ప్రాఁకుడు = పాఁకుడు. వి. (√ప్రాఁకు) ౧. ప్రాఁకుట. ౨ పాఁచి. (శ. ర.)

ప్రాఁకుడెంచు. అ. క్రి. (ప్రాఁకు = తెంచు, స్వార్థమున) పైవచ్చు, వ్యాపించు.
గీ. గగనభాగమునఁ గొన్ని యల్లనఁ
బ్రాఁకుడెంచె, నవుడు.
వేం. పంచ. ౪. ౨౨౮.

ప్రాఁకులాడు. అ. క్రి. (√ప్రాఁకు.) పొర్లాడు, దొరలు
సీ. ఎదఁజొక్కి నిదురపోయెడి కుంభకర్ణుండు
బిట్టురించుచు లేచి ప్రాఁకులాడె.
దశా ౪. ౨౦౪.
౨. క్రి ఆశ్రయించు.
వ్యవ. వానిని పట్టుకొని ప్రాఁకులాడిన లాభము లేదు

ప్రాఁకొను. అ. క్రి. (ప్రాఁకు + కొను.) పాఁచి పట్టు, నీరు నిలువైయుండుటచే పచ్చని మురికి గలదగు
క. ప్రాఁకొన్ననూతి యుదకము, పేఁకలపాడి
యును కోఁత మేదిని సుమతీ
సు. శ. ౧౦

ప్రాఁగబ్బము. వి. (ప్రాఁత + కబ్బము.) వేదము
సీ. ప్రాఁగబ్బపుం బెల్కుబడి చిక్కు దీర్పరి
గారుడాది పురాణకవనకర్త.
పాంచాలీ. ౩. ౩౪.

ప్రాఁచి = పాఁచి. వి. వారిపర్ణి, చిన్నయాకులు
గల యొకజాతిపాఁచి.
సీ. ప్రాఁచిపేరాకు నా వారిపర్ణి చెలంగు.
ఆం. భా. ౧. ౧౭౪.
ద్వి. కమియమిరాఁచటఁ బ్రాఁచి గప్పియుండి
యును, మలినంబైన గంగాంబువులట్ల.
పండితా. పురా. ౧౩౭ పా.

చ. అఱుగఁ బురంబునం దొగల నంతర
దాయరఁ బ్రాఁచిఁ గప్పునన్వలపులు మీఱ.
ఆము. ౧. ౬౧.

౨. నీరు నిలువయుండుటచేఁ గలిగెడు పచ్చని ముఱికి.

సీ. పాథోధిజలయుక్తిఁ బ్రాఁచిపట్టిన దిశాకరు
లు నాఁ దగు మరకతపుఁగరులు
ఆము ౧. ౫౩.

గీ. సంతతజలాంతరాళ సంస్థానమహిమఁ బ్రాఁచి
పట్టినకొనితో బయలు మెఱపి, వచ్చె వలి
గట్టు తొలిపట్టి (వసు. ౫ ౩౭.)

విశే. పర్యుషితము, నిలువయున్నది (చలిదిపొ.)

సీ. పెరుఁ గంతయును గ్రోలి పిదప భాజన
యందు సంపూర్ణముగఁ బ్రాఁచిచల్లనుచు
హరి. పూ. ౫ ౨౦౭.

(ప్రాఁతది అని శ. ర.)

ఆ. అనుపనీతుతోడ నావితోఁ బొత్తుపఁ,
గుడుపఁ జెల్లుఁ బ్రాఁచి కుడుపఁ జెల్లు
విజ్ఞా. ఆచా ౩౧.

చ. దధిపరాహాధియుఁ గ్రోలఁగఁ బ్రాఁచి దాటఁ
జెన్నులనుఁగఱుల్లఁ గ్రాయ .
ఆము. ౪. ౧౧౭.

౨. అపరిశుద్ధము. (చూ. ప్రాఁచిపడు)

౩. ప్రాఁతది.

ద్వి. ప్రాఁచికేదాంతముల్ భవ్యపదాబ్జముం,
కాఁచిసభావన మొక్కంటి కాఁచి.
పండితా. దీక్షా. ౭౦. పొ.

జ : ప్రాఁచితీఁగ ప్రాఁచిపడు, ప్రాఁచిపని, ప్రాఁచిపురువు.

ప్రాఁచితీఁగ = ప్రాఁచి. వి. కాశిపర్ణి. కాఁచుఁ దీఁగ. (వై. ని.)

ప్రాఁచిపడు=పాఁచిపడు. అ. క్రి. (√ప్రాఁచి.) అపరిశుద్ధమగు.

ఆ. గంగనీర చెంత గలఁగను జదపినఁ, బ్రాఁచి
పడినపాదవఁబట్టియున్న, స్నానయోగ్యము. .
విజ్ఞా. ఆచా. ౫౦.

ప్రాఁచిపని = పాఁచిపని. వి. (√ప్రాఁచి.) పూర్వదినమున నుపయోగించిన పాత్రలు మొ. శుద్ధిచేయుట.

సీ. ప్రాఁచిపనుల్ సేయ తెచుకొదంద్ర కొన త్తల
వలని భయంబుకంటె. ఉ.రా ౫. ౨౮౨.

ప్రాఁచిపురువు. వి. (√ప్రాఁచి.) క్షుద్రజల జంతువిశేషము

గీ. . నీరు,పాప నీకెప్ప నీర్పల్లి ప్రాఁచిపురువు,
లాది కొఱగాని జంతువు లన్నివిడిచి.
(హంస. ౪ ౧౯౭)

ప్రాఁజేదువు. వి. (√ప్రాఁత.) వేదము.

(జ. వ అని శ. ర)

సీ. గీ తోఁచెఁ బ్రాచీమహీధరోత్తుంగ సరణిఁ,
బ్రాఁజదువుమానికంబుల బరణితరణి.
పారి. ౪. ౪౯.

శా అ,నందోబ్రహ్మ యటన్న ప్రాఁజదువు
నంతర్బుద్ధి నూహింపుమా.
మనుచ. ౨. ౭౨.

ఉ. పదములయుక్తిఁ జేసి గురుసన్నిధిఁ బాఠక
లోకముఁ డోలిఁ బ్రాఁజదువులు . . తుది
ముట్టఁజెంగఁ బరిస్ఫుటంబుగన్.
భోజరా. ౪. ౨౨౦.

ప్రాఁత = పాఁత, వి. ౧. వస్త్రము. (శ. ర.)

౨. జీర్ణవస్త్రము, వస్త్రఖండము, గుడ్డపేలిక.

సీ. పెనుమైలయగు పీలిపేలిక చెలఁగట్టి
పైజోక యుల్లనిప్రాఁతదాల్చి.
భా. రా. బాల. ౫౯౩.

ఉ. ప్రాఁతలు మీఁదఁగప్పినఁ గృపాళుని
కోర్చితి (కాశీ. ౩. ౧౦౦.)

వ. ... కతేయకంబడి ప్రాఁతఁ గనిరైన నీద కనిరైనం జెదరు కొదమకట్టువగుంపు ...
ఆము. ౪. ౩౪.

వి. (దీనికి ఉత్తరపదము పరమగునపుడు బహుళంబుగా తొలియచ్చుమీఁదివర్ణంబుల కెల్ల లోపంబగు. చూ. (ప్రా.) ౧. ప్రాచీనము, పూర్వపుది.

ద్వి. పసరింపఁ గ్రొత్తేమి ప్రాఁతేమి యింక.
బస పు. ౫ ఆ. పం

గీ. ప్రాఁతయనఁగఁ బురాణాఖ్య పరఁగుచుండు
ఆం. భా. ౩. ౨౩.

౨. పూర్వకాలపుది, చిరకాలమునుండియున్నది.

గీ. భక్తిమతి లింగపతియను ప్రాఁతమాట,
నేఁడుగాఁగద్దె నే యలినీలవేణి.
హర. ౨ ౧౩.

క. తనదు ప్రాఁతందలమున్, స్థానికుఁ
డొసంగి.. అను. ౨. ౯౫. (వేదం.పా.)

౩. భృత్యుఁడు, సేవకుఁడు.

ఆ. పసులఁగాచి కాని ప్రతుకఁ గొరవుల
ప్రాఁతలమను న్న కేమ ధర్మపుత్రు, పశు
గణంబు కెల్లఁ బాలింతు .
భార. విరా. ౧. ౨౮౫.

౪. పూర్వపరిచితుఁడు, పరిచితుఁడు.

ఉ. ప్రాఁతల కేమ నీకుఁ బలుబాములఁబొందక
యున్న వాఁడవె స్వ్రేతలు గంటిమి ...
ఉ. హరి. ౪. ౯౩.

గీ. ... కేలుంబు కెల కేలుగలుగఁ బ్రాఁత,
బాతిఁ గాఁ జేయు మరిపవి చేరకుండ ...
ఆము. ౪. ౨౫౭.

౫. జీర్ణము, చినిఁగినది.

గీ. కట్టుబట్టలు గాని ప్రాఁతబట్ట దయమ్ముఁగోఁచు
లకు నిచ్చి ... (ఆము. ౫. ౭౮.)

గీ. .. ప్రాఁతపైచీరచెఱఁగున బడుగువాఁడు,
కొమ కెలంబు చిదిపి యా తన్ని మడుచు.
హైమ. ౭. ౧౪౭.

ప్రాఁబసిఁడి = చిరకాలమునాఁటి బంగారము.

ఉ. బలితంపుఁగాఁగుబల్, మూలుగుచున్న
ప్రాఁబసిఁడి మంచి ధనార్థుల కిచ్చు ..
పాండు. ౪. ౨౧౧.

ప్రాఁబాఁపఁడు = ముసలిబ్రాహ్మణుఁడు.

గీ. వచ్చి ప్రాఁబాపఁ డొకఁ డిచ్చఁ బాణి
సాఁచి,తడవి నీ దెవ్వ రన్న.
కళా. ౧. ౧౯౭.

ప్రామానికము = కెంపు.

సీ. ప్రామానికపునిగ్గుఁ బ్రామానికపు శిలాపట్ట
భంగంబులు పరిఢవిల్ల.
సారంగ. ౧. ౧౧౨.

జ ప్రా,ప్రాఁగబ్బము, ప్రాఁజదువు, ప్రాఁతకాఁపు ప్రాఁతగిల్లు, ప్రాఁతచదువు, ప్రాఁతపలుకు, ప్రాఁతమగవాఁడు, ప్రాఁతమాట, ప్రాఁతతీకము, ప్రాఁతవడు, ప్రాఁబడు, ప్రాఁబల్కు. ప్రాఁబల్కుదెమ్చు, ప్రాఁజంగము, ప్రాకేకే, ప్రాదయ్యము, ప్రామడుగు. ప్రామినుకు, ప్రాయేటు, ప్రావిరి, ప్రావెల్లు.

ప్రాఁతకాఁపు. విశే. (ప్రాఁత + కాఁపు.) చిరకాలకాపు.

వ. కిరఁత యెలర్ప దొడ్డమన గ్రంథము
సైచియు శాక్కునాఁటిలో, పతరఁగఁ
బ్రాఁతకాఁపులము రక్కడ గొమటులుబు
లందరున్. (హరి. పూ. ౫. ౨౫.)

ప్రాఁతగిల్లు(లు). (√ప్రాఁత.) ప్రాఁతబడు.
(శ. ర., చి. వి.)

ప్రాఁతచేదువు. వి. (ప్రాఁత + చదువు.) వేదము.

గీ. ప్రాఁతచదువులు వలశాలిపసిఁడియందు,య
యుమ గూర్చుండు వీఁటయు నగుచు ...
రత్నాం. ౧. ౧౨౫.

ప్రాఁతపలుకు(పల్కు) = ప్రాబల్కు.
ప్రాతమాట. వి. (ప్రాఁత + పలుకు) వేదము
సీ. తొలిసదువులు ప్రాఁతపలుకులు మిసుకులు
ప్రామిసుకులు తొంటిబాసలనఁగ, వేదాఖ్య
లగు . . సాం. ని. మాన. ౨.

ఉ. పలుకుచెలందికీ మనికిపట్టగు . ప్రాఁత
పల్కులు బోఁటాటముగా నదువంగనేరకే,
తల దిగఁ ద్రేటులంబడిరి .
అచ్చ రా. బాల. ౩౯.

ప్రాఁతమగవాఁడు. వి. (√ ప్రాఁత) పురాణ పురుషుఁడు, శివుఁడు
గీ. ప్రాఁతమగవాఁడు చెలిబూదిపూఁత
వాఁడు (అచ్చ రా బాల ౧౩)

ప్రాఁతమాట = పాఁతపలుకు.
వి. (√ ప్రాఁత) వేదము
సీ ప్రాఁతమాటలె కాని బహువాగ్విభూతి
లేని యజు గెల్తు రచ్చటి యవనినురులు
హ వ ౧ ౪.

ప్రాఁతతీకము. వి (√ ప్రాఁత) దాస్యము, సేవ
ద్వి. తరతరంబులను బ్రాఁతతీకంబుగలుగఁ,. .
బ్రతుకంగఁ గోరు నీ పరిచారజనులె.
ద్వి పరమ. ౩. ౨౧౨. పా.

ప్రాఁతపడు = ప్రాఁబడు. వి (ప్రాఁత+పడు.) పాఁతగిల్లు, మాయు, కుప్పపట్టు.
ఉ. పలుకులబొందు లేక రసభంగము సేయుచుఁ
బ్రాఁతపడ్డమాటలఁ దమ సేత్సు చూపి . .
నిర్వ. ౧. ౨.

క. . . ప్రాఁతపడిన కృపాణం,బులు గడుగు
వాఁడనిడ నీ,గళరక్తముచేత సేఁడు ఖరకర
వంశా. కవిక. ౨. ౨౧౩.

ప్రాఁతు = పాఁతు. స. క్రి. భూమిలో పాఁతి పెట్టు.
ద్వి . ఒకపోతు నొలసి చచ్చుడును,
నచ్చోటఁ బ్రాఁతినఁ గెచ్చెర మొలచె,
నచ్చుగా నీమట్టి .
బస. పు ౫ ౭౨౨. పం.
సీ. క్రమమున నాల్గుమంచములోల్లక్రింద నేఁ
బ్రాఁతిన యవి మీఁదఁ బొల్లగాఁగఁ
గైకొనుఁడు . (ద్వా. ౯. ౧౦౩.)
వి. మూలము.
గీ. నగశిఖరశల్ల పిగపట్టి దిగిచినట్లు, హాల్ల
కల్లోలముగఁ బ్రాఁతు పెల్లగిల్ల.
బహు. ౩. ౭.

ప్రాఁబడు = ప్రాఁతపడు. అ. క్రి. (ప్రాఁత + పడు.) ౧. మాయు, నశించు, పోవు.
సీ ములు పడిప్రాఁబడ్డ వలరాజుడాగులమీఁద
గంధపుఁబూఁత మేళవించి. (విక్ర. ౯. ౪.)
క. చెలు లెఱిఁగిన నాడెదరను,తలఁకడి
ప్రాఁబడియె నిపుడు .
కవిక. ౩. ౧౦౨.
చ. బలిచెడి సంచరించెదవు ప్రాఁబడిపోయెను
నీవివేకమున్. (క్రీడా. ౭౦.)
౨. అలవడు.
చ .. వలరాయనిక్రొవ్విరిబోఁడికని ప్రాఁ,
బడనిరూపయారి దారి కనుపట్టఁ గొలం
కుసఁజేరి రెంతయున్. (చంద్రా. ౭. ౨౩౯.)

ప్రాఁబల్కు(లుకు) = ప్రాఁతపల్కు. వి. (ప్రాఁత = పలుకు) వేదము. (శ్రుతియందేక వచనాంతము.)

క. … నీవలంకులం బొందుగఁ బ్రాఁబల్కు-
నడుపుపాళిక నుప్మా (నీలా. ౧. ౯౧.)

క. . ప్రాఁబలంకులం బెనుమినుకులం జాబెల
యయిన్ బ్రకులకును బేర్లు .
అం. సం. దేవ. ౪౧

ప్రాఁబల్కు-కదలం = ఉపనిషత్తులం.

సీ. ప్రాఁబల్కు-కదలవెంబడి మెలంగుచు వేల్పు
గమిచేత బ్రెుక్కులం గనెడుచామ.
అచ్చ. భా. ౧. ౬.

ఇట్లే. ప్రాఁబల్కు-కుదలం.

సీ. ప్రాఁబల్కు-కుదలతోఁ బ్రణుతించుసంయమి
ప్రవరుల నతిఁ బెదచెవులఁ బెట్టి.
ఉ. రా. ౨. ౧౩౮.

ప్రాఁబల్కు-చాల్ తల్లి = వేదమాత.

దండకము ప్రాఁబల్కు-చాల్ తల్లి క్రిల్గంటు
ప్రాఁబల్కు- లూర్పుంగముల్.
అచ్చ రా. యు ౧౬౧.

ఇట్లే. ప్రాఁబల్కు-కల్కి-

సీ. ప్రాఁబల్కు-కల్కి-పాపటకు సిందూరమై
యెవ్వానిపదకాంతి యెసక మెసఁగు
ఉ రా. ౫ ౬౯.

ప్రాఁబలుకుటెంకి = సూర్యుఁడు.

గీ. తమ్మిచుట్టము మిన్నురతనము ప్రొద్దు, ప్రాఁబ
లుకుటెంకి సూర్యుఁడా.
అం. భా. ౧. ౭౧

ప్రాబల్కు-ప్రముచ్చ్చ = వి (√ప్రాఁత.) సోమకుఁడు.

దండకము మున్నీరునాత్తించి ప్రాఁబల్కు-
ప్రుుచ్చునవ్వడివ్వి-చ్చి. (నీలా. ౧ ౪౧.)

ప్రాక్. సం. అవ్య. (దీనికి తెనుఁగున వ్యస్తప్రయోగము లేదు.) ౧ ముందు, ముందట ౨. మునుపు. ౩ మొదట, పూర్వము. ౪ తూర్పున. ౫. ముంగల. ౬. పఱకు. ౭. లేకనను.

ప్రాక = పాక. వి. దూలము లంచక కట్టిన యిల్లు, శాల. (శ. ర.)

ప్రాకట్యము. సం వి అ. న. ప్రకటముగా నుండుట, ప్రసిద్ధత.

ప్రాకరణికము. సం. విశే. (అ. త్రీ. అ) ప్రకరణముచే ప్రాప్తించినది, ప్రస్తుతవిషయమునకు సంబంధించినది. (ఉపమేయాది.)

ప్రాకషికుఁడు. సం. వి. అ. పుం. ౧. స్త్రీలకు నర్తనము గఱపువాఁడు, నట్టువుఁడు. ౨. పరదారోపజీవి, ఇతరుని పెండ్లముచే పొట్ట ప్రోచికొనువాఁడు. (వాచ)

ప్రాకామ్యము. సం. వి. అ. న. ౧. ఇచ్ఛయొక్క స్వాతంత్ర్యము. ౨. ఇచ్ఛాపూర్వకత్వము. ౩. అడ్డు లేనియిచ్ఛ. (ఇది అష్టసిద్ధులలో నొకటి.)

ప్రాకారము. సం. వి. అ. పుం. చుట్టు వైచిన వెలుగు, గుడి లోనగువాని చుట్టుగోడ, ప్రహరి.

ప్రాకారీయము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. ప్రాకారమునకుఁ దగినది. (ఇటుక మొ.) ౨. చుట్టు ప్రాకారము గలది.

ప్రాకాశము. సం వి అ. పుం. కుండలాభరణము.

ప్రాకాశ్యము. సం. వి. అ. న. ౧. స్పష్టముగా నుండుట, తేటతెల్లముగా నుండుట. ౨. ప్రసిద్ధి ఖ్యాతి.

ప్రాకృతప్రలయము. సం. వి. అ. పుం. ప్రళయభేదము.

ప్రాకృతమిత్రము. సం. వి. అ. న. తనకు సహజశత్రువగు రాజుయొక్క దేశమునకు ననంతరదేశపురాజు.

ప్రాకృతము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. స్వభావసిద్ధము, సహజము. ౨. సామాన్యము, సాధారణము. ౩. అల్పము, అముఖ్యము. ౪. ప్రకృతివలనఁ బుట్టినది. ౫. దేశీయము. (భాష) వి. అ. న. ఒకానొక భాష.

ప్రాకృతశత్రువు. సం. వి. అ. పుం. తనదేశమునకు తరువాతివాఁ డగురాజు.

ప్రాకృతికము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. ప్రకృతివలనఁ గలిగినది. ౨. మిథ్యాత్మకము, భ్రమాత్మకము. ౩. ప్రకృతిసాధ్యము.

ప్రాకృతుఁడు. సం. విణ. అ. అ. అ. సంస్కారము లేనివాఁడు, నీచుఁడు, పామరుఁడు.

ప్రాకెన(న్న) = పాక్షైన. చూ. పాకెన్న.

క. తగఁ బ్రాకెనయయు దీపించి,నగవులవన
లైనవసుల యయా. ౪. ౧౧౫.

మ. ... మహాప్రాకెన్న చెలంగెఁ గీర్తిలతిలకల్
పాకారి లోకంబునం,టను బ్రాకె న్నయ
మెప్పు పాంచా. ౪. ౩౧.

ఉ. ధరణీమహేంద్రులు .. క్రమయుక్తరీతిఁ
బ్రాకెన్న రొమువర్చి రింపలర
ఇందు. ౬. ౬౫.

ద్వి. ప్రాకెన్న జేసిరి బ్రహ్మాదు లెల్లఁ, బ్రాకటాకీ
ర్వాదఘణుకులు మీఱ. మ్మ. వి. ౩. ౫౮.

ప్రాక్కు. సం. విణ. (చ్. చీ. చ్.) ౧. ముందు ప్రక్క తొంగమైనది, ముందటిది. ౨. మునుపటిది. ౩. తూర్పుది.

ప్రాక్కూలము. సం. విణ. (అ. ఆ. అ.) కొనలు తూర్పువంక తిరిగినది. (కుశాది.) వి.అ.న. తూర్పువంకగా కొనగల దర్భపోఁచ

ప్రాక్తనము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. పూర్వపుటది, మునుపు గలిగినది. ౨. మునుపటి కాలపుది, మునుపటి జన్మమునది. ౩. ప్రాచీనము ప్రాఁతది.

ప్రాక్ఫలము. సం. వి. అ. పుం. పనస. కై.

ప్రాక్ఫ(ఫా)ల్గుని. సం. వి. ఈ. స్త్రీ. పూర్వఫల్గుని, పూర్వాభాద్ర.

ప్రాక్ఫాల్గునుఁడు. సం. వి. అ. పుం. బృహస్పతి గ్రహము.

ప్రాక్ఫాల్గునేయుఁడు. సం. వి = ప్రాక్ఫాల్గునుఁడు.

ప్రాక్శిరుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) తూర్పు వంక తలగలవాఁడు.

ఇట్లే ప్రాక్శిరసుఁడు, ప్రాక్శిరస్కుఁడు.

ప్రాక్సంధ్య. సం. వి. ఆ. స్త్రీ. పూర్వసంధ్య, తొలిసంజ.

ప్రాక్సవనము. సం. వి. అ. న. యజ్ఞమునందలి ప్రథమసవనము.

ప్రాక్స్రోతస్సు. సం. విణ. (స్.) తూర్పు దిక్కుగా ప్రవహించెడిది. సం. వి. స్. స్త్రీ. నది, ఏఱు.

ప్రాఖర్యము. సం. వి. అ. న. ౧. మిక్కిలి వాఁడియైనదాని ధర్మము. ౨. కటుత్వము. ౩. మస్తత్వము. ౪. ఉత్సాహము.

ప్రాగభావము. సం. వి.అ. పుం. ౧. (న్యాయ.) ఇప్పుడు లేక భవిష్యత్కాలాది ప్రతీతి సిద్ధమగు వినాశియగు అభావము.

ప్రాగల్భ్యము. సం. వి. అ. న. ౧. దిట్టతనము, ధృష్టత్వము. ౨. గర్వము. ౩. ప్రతిభ, నేర్పు. ౪. పరిపాకము. ౫. ధర్షణము, తొలఁచిక. ౬. వక్తృత్వము, మాటకారితనము. ౭. '[illegible] అంతరస్తు. ౮. నిశ్చయము, దృఢదీక్ష.

౯. ఈశానకోణము, పూర్వోత్తరము. ౧౦. స్త్రీ. శృంగారచేష్టావిశేషము. (శ. ర.)

ప్రాగుత్తరము. సం. విణ. (అ. ఆ. అ.) పూర్వోత్తరదిక్కునది.

ప్రాగుదీచి. సం. వి. ఈ. స్త్రీ. పూర్వోత్తరదిక్కు, ఈశాన్యకోణము.

ప్రాగ్జ్యోతిషము. సం. వి. అ. పుం. ఒకానొకదేశము. (దీనికి కామరూప మని నామాంతరము. వి. అ. న. ఒకానొకపట్టణము.

ప్రాగ్దేశము. సం. వి. అ. పుం. తూర్పుదేశము.

ప్రాగ్భారము. సం. వి. అ. పుం. ౧. అతిశయము, ఉత్కర్షము. ౨. పరభాగము, ముందటిభాగము. ౩. పర్వతాదుల శిఖరము.

ప్రాగ్భావము. సం. వి. అ. పుం. ౧. ముందునికి. ౨. ఉత్కర్షము, అతిశయము.

ప్రాగ్రసరుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. మొదటివాఁడు. ౨. అగ్రగామి, ముందునడచువాఁడు.

ప్రాగ్రహరము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. శ్రేష్ఠము, ముఖ్యము. ౨. మొదటిది. ౩. ముందు నడచునది. (శ. ర.)

ప్రాగ్రాటము. సం. వి అ. న అఘనదధి, గడ్డగా నుండని పెరుఁగు (అ. ని)

ప్రాగ్ర్యము. సం. విణ = ప్రాగ్రహరము.

ప్రాగ్వంశము. సం. వి. అ. పుం. ౧. మునుపటి వంశము. ౨. హవిర్గృహమునకుఁ దూర్పుభాగమున యజమానుఁడు లోనగువా రుండుట కైన గృహము.

ప్రాగ్వంశకుఁడు. సం. వి. అ. పుం. విష్ణువు (వాచ.)

ప్రాఘాతము. సం. వి. అ. పుం. యుద్ధము. (వాచ.)

ప్రాఘారము. సం. వి. అ. పుం. ౧. కారుట, స్రవణము. (జలాదిధార. అవి. శ. ర.) ౨. యజ్ఞాదులందు అగ్నిహోత్రముమీఁద ఘృతాదులు కారుట. (వాచ.)

ప్రాఘుణకుఁడు. సం. వి. అ. పుం. అతిథి.

ప్రాఘుణికుఁడు. సం = ప్రాఘుణకుఁడు.

ప్రాఘుణుఁడు. సం. వి. అ. పుం. అతిథి.

ప్రాఘూర్ణ(ర్ణి)కుఁడు. సం. వి. అ. పుం. అతిథి. (వాచ.)

ప్రాఙ్న్యాయము. సం. వి. అ. పుం. వ్యవహార విషయమగు ఉత్తరభేదము, ఇది పూర్వవిచారణయందు జరిగినన్యాయము నెత్తి చూపుట. (వాచ.)

శ్లో. ఆచారేణావసన్నో౽పి పునర్లేఖయతే యది,
సో౽భిధేయో జితః పూర్వం ప్రాఙ్న్యాయస్తు స ఉచ్యతే.

ప్రాచారుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ఆచారప్రచ్యుతుఁడు, ఆచారము విడిచినవాఁడు.

ప్రాచార్యుఁడు. సం విణ. (అ. ఆ. అ.) ప్రాప్తాచార్యుఁడు, ఆచార్యుని బడసినవాఁడు. (శబ్దాది.)

ప్రాచి. సం. వి. ఈ. స్త్రీ. ౧. తూర్పు. ౨. పచ్చాపుచెట్టు, పాతకపత్రి. శ.

ప్రాచిక. సం. వి. అ. స్త్రీ. ౧. వనమక్షిక, అడవియీఁగ. ౨. ఆఁడుడేగ, ౩. పాంచాలి. ౪. పల్లకి.

ప్రాచీరము. వి. (సం. ప్రాచీరః.) [illegible] పాపమకాలాదుల [illegible] కట్టుబడి. (వాచ.)

సీ. (ప్రాచీనావీతసంబంధు) [illegible] [illegible]
వెనుకఁబ్రాచీనము ప్రాయఁబ్రాచీనంబుగఁ
దమిదారాధనంబు,

గీ. దండఁ దనదేహ మిడుకంగఁ దమకపడెడు
వనిత . వై. భా. ౮. ౧౩౩.

ప్రాచీన. సం. వి. ఆ. త్రీ. ౧. చిఱుబొద్ది. ౨. పనకత్తి. ౩. రాస్న.

ప్రాచీనతిలకము. సం. వి. అ. న. చంద్రుఁడు. (అ. ని.)

ప్రాచీనపనసము. సం. వి. అ. పుం. బిల్వవృక్షము.

ప్రాచీనబర్హి. సం. వి. స. పుం. ౧. ఇంద్రుఁడు, ౨. ఒకానొకరాజు. ౩. ఈశ్వరుఁడు. (శ. ని.)

ప్రాచీనము. సం. విణ. (అ. అ. అ.) ౧. పూర్వదేశపుది, ముందటిది. ౨. తూర్పుది, తూర్పునఁ గలిగినది, తూర్పుదిక్కుగాఁ దిరిగినది. ౩. పూర్వకాలపుది, మునుపటిది, పురాతనము, చాలాకాలమునాటిది.

వి. అ. పుం న. ౧. కంపకోట, వృత్తి.

ప్రాచీనవిత్తు. వి. విణ. [illegible]

సీ. కుసుమ,బాణ మారాంతకోరు వాణి ప్రక్కల
మొన్నుచిత్రాట్లమారి ప్రాచీనవిత్తు.
(హంస. ౫. ౧౧౩.)

ప్రాచీనాగ్రము. సం. విణ. (అ. అ. అ.) తూర్పువంక కొనగలది, ప్రాగగ్రము. (శక.)

ప్రాచీనామలకము. సం. వి. అ. న. పానీయామలకము.

ప్రాచీనావీతము. సం. వి. అ. న. కుడిభుజము మీఁదుగా జెందెము ప్రక్క వ్రేలవేయుటము.

ప్రాచీనావీతి. సం. విణ. (క్రి. సీ. స.) ప్రాచీనావీతము ధరించినవాఁడు.

ప్రాచీనావీతుఁడు. సం. విణ. (అ. అ. అ.) ప్రాచీనావీతము ధరించినవాఁడు.

ప్రాచీపతి. సం. వి. ఇ. పుం. ఇంద్రుఁడు.

ప్రాచీరము. సం. వి. అ. న కంపకోట.

ప్రాచుర్యము. సం. వి. అ. న. ౧. విస్తారము. ౨. సమూహము.

ప్రాచేతసుఁడు. సం వి. అ. పుం. ౧. వాల్మీకిముని. ౨. మనువు. ౩. దక్షుఁడు. (విల్కిన్సు)

ప్రాచ్యము. సం. విణ. (అ. అ. అ.) పూర్వదేశపుది, ముందటిది. ౨. తూర్పుది, తూర్పుదిక్కునున్నది ౩. పూర్వకాలపుది, మునుపటిది. ౪. పురాతనము, ప్రాఁతకాలపుది. వి. అ. పుం. శరావతి యనునది యెల్లగాఁ గలప్రాగ్దక్షిణముల మధ్యదేశము.

ప్రాజంగము. వి. (ప్రాఁత + జంగము) శివుఁడు.

చ. ... జగంబుఁ బ్రోవఁ బ్రాజంగము ధీర
వారిధినిషంగము ... ఆశ్రయించెదన్.
అహల్యా. ౧. ౩.

ప్రాజకుఁడు. సం. వి. అ. పుం. సారథి.

ప్రాజనము. సం. వి. అ. పుం. న. పసులను దోలెడిములుకోల, తోత్రము.

ప్రాజాపత్యము. సం. విణ. (అ. అ. అ.) ౧. ప్రజాపతి దేవతగాఁగలది, (చర్వాది.) ౨. ప్రజాపతివలనఁ బుట్టినది. ౩. ప్రజాపతి సంబంధమైనది. వి. అ. పుం. ౧. (మీ రిరువురు కూడి ధర్మము చేయుఁడని వరునితో పరిభాషించి కన్య నిచ్చి చేయుట.) వివాహభేదము. ౨. దైవభేదము. ౩. పితృలోకము. వి. అ. న. ౧. వ్రతభేదము. (ఇది పండ్రెండు దినములు చేయఁ దగినది. "త్ర్యహం ప్రాత స్త్ర్యహం సాయం త్ర్యహ మద్యాదయాచితం. త్ర్యహం పరంచ నాశ్నీయాత్ ప్రాజాపత్య మితి స్మృతం."

(వాచ.) ౨. రోహిణీనక్షత్రము. ౩. ప్రయాగ తీర్థము. ౪. అధికారము. (శ. ర.) ౫. గర్భాధాన సంస్కారము. (శ. ని.) వి. అ. స్త్రీ. ఇష్టి విశేషము. (ఇది ప్రవ్రజ్యాక్రమమున కంగము.)

ప్రాజి. సం. వి. ఇ. పుం. డేగ (వాచ.)

ప్రాజికము. సం. వి. అ. పుం డేగ

ప్రాజితృ. సం. వి. ఋ. పుం. సారథి, తేరు తోల్పరి.

ప్రాతేతే. వి. (√ ప్రాఁత.) రాతువుఁడు.

సీ. వేయొండువిధ్గాని తూటి ప్రాతేతెలోని
ప్రేవులుడిపట్టి కేఁచి బల్కు, దంత .
అచ్చ. రా. సుం. ౧౧౯.

ప్రాజేశము. సం. వి. అ. న. రోహిణీనక్షత్రము.

ప్రాజ్ఞ. సం. వి. అ. స్త్రీ. ౧. మంచి బుద్ధిగల ఆఁడుది. ౨. బుద్ధి. (శ. ర.)

ప్రాజ్ఞి. సం. వి. ఈ. స్త్రీ. ౧. లోకవ్యవహారమందు మిక్కిలి తెలివిగలయాఁడుది. ౨. పండితుని భార్య. ౩. సూర్యపత్ని.

ప్రాజ్ఞుఁడు. సం. విణ. (అ. జ్ఞా. జ్ఞే. అ.) ౧. బుద్ధిమంతుఁడు. ౨. దక్షుఁడు, సమర్థుఁడు. వి. అ. పుం. ౧. పండితుఁడు. ౨. రాజశుకము, రాచిలుక. ౩. కల్కిదేవునియన్న. వి. అ. స్త్రీ. బుద్ధి. వి. అ. పుం. వ్యష్టిసహితమై విశేషజ్ఞానమాత్రభాసకమగు జీవచైతన్యము. (వాచ.)

ప్రాజ్యము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ప్రచురము, అధికము. ౨. గొప్పది. ౩. పొడవైనది.

ప్రాడ్వాకుఁడు. సం. వి. ఇ. (ఒకానొకప్పటి) మోసగాఁడు, వంచకుఁడు.

సీ. తలవిత్తు తలఁగాక ప్రాడ్వాకుఁ డుచ్చిష్ట
కొండు నుద్దులమూర యరిటికొట్టె
(హంస. ౫. ౧౧౩.)

ప్రాడ్వివాకుఁడు. సం. వి. అ. పుం తగవరి, అక్షదర్శకుఁడు

సీ. పంచబాణతీఁ బ్రాడ్వివాకు లై పటుభ్రూ
లాజ్జల కొప్పగించిరి చదువు శల్ల.
(మనుచ. ౩. ౧౨౯.)

ప్రాణంతము. సం. వి. అ. పుం. ౧. వాయువు. ౨. రసాంజనము.

ప్రాణంతి. సం. వి. ఈ. స్త్రీ. ౧. ఆఁకలి, ౨. హిక్క, ఎక్కిలి. ౩. వెక్కిటు.

ప్రాణకము. సం. విణ. (అ. కి. కా. అ.) ప్రాణి, చేతనము. - వి. అ. పుం. ౧. జీవక వృక్షము. ౨. ౨. బోళము ౩.

ప్రాణకరము. సం. విణ. (అ. ఆ. అ) ప్రాణము కలిగించునది, సత్తువ కలిగించునది

ప్రాణగొడ్డము. వి. విణ. ప్రాణహింసకము. ప్రాణమును పోఁగొట్టునది. (ఇది అనింద్య గ్రామ్య మని చిన్నయసూరి. (పరి,మాట కెం.) "ప్రాణపుట్టుభయము" అని ప్రౌఢవ్యా.)

చ. .. భవిరతిఁ బెద్ద కాసపడి పాడిదొఱంగినఁ
బ్రాణగొడ్డపుం,బను లగు నవ్విధంబు మన
పద్ధతిగాదె జగం బెఱుంగఁగన్.
(భార. అను. ౪. ౧౩౪.)

సీ. ప్రాణగొడ్డము వైనపురము పాషాణములఁ
బరులకొమ్ముల కాసపడెడువారు.
(వైమ. ౪. ౫౩.)

చ. త్రిదశులు పిల్చి పంపు దొరకొనుమాఁ
గాని దేవతాపు పెల్లిదముగఁ జేసి,యంతఁ
గాని తెవడి తెడపు ప్రాణగొడ్డ మూఁడుక...
(కు. సం. ౪. [illegible].)

క. ప్రియదమ పేరు పిడియు నయ్యకొందలపాటొంది ప్రాణగొడ్డ మగుటఁ దప్పుం దోలఁ గఁబాలెదను ... భార. అను. ౪. ౩౨౦.

ప్రాణగ్రహము. సం. వి. అ. పుం. ముక్కు.

ప్రాణఘాతకము. సం. విణ. (అ. ఆ. అ.) ప్రాణమును నాశనము సేయునది, ప్రాణము పోఁగొట్టునది.

ప్రాణఘ్నము. సం. విణ. (అ. ఆ అ.) ప్రాణమును నాశనము చేయునది.

ప్రాణచ్ఛేదము. సం. వి. అ. పుం. వధము, హత్య.

ప్రాణత్యాగము. సం. వి అ. పుం. ప్రాణమును విడుచుట, ఆత్మహత్య ౨. మరణము.

ప్రాణథము. సం. విణ (అ. ఆ. అ) బలవంతము, బలము గలది.

వి. అ. పుం. = ప్రాణము. (వాచ.)

ప్రాణద. సం. వి. ఆ. స్త్రీ. ౧. హరీతకి. శ.

ప్రాణదండము. సం. వి. అ. పుం. మరణదండనము.

ప్రాణదము. సం. విణ. (అ. ఆ అ.) ౧. ప్రాణముల నిచ్చునది. ౨. దాత.

వి. అ. న. ౧. జలము. ౨. నెత్తురు. ౩ ఋద్ధి యనుగంధ ద్రవ్యము. పుం. జీవకము, వేఁగిస. శ.

ప్రాణదయితుఁడు. సం. వి. అ. పుం. పెనిమిటి, మగఁడు.

ప్రాణదాత. సం. విణ (ఋ. త్రీ. ఋ.) రక్షకుఁడు, ప్రాణములను గాచినవాఁడు, ప్రాణముల నిచ్చువాఁడు.

ప్రాణదుఁడు. సం. వి. అ. పుం. ౧. విష్ణువు ౨. చికిత్సకుఁడు, వైద్యుఁడు.

ప్రాణధారణము. సం. వి. అ. న. ౧. శరీర ప్రాఁదికొనుట, దేహయాత్ర. ౨. జీవనోపాయము, బ్రదుకుఁదెరువు. ౩. సత్తువ, జీవనశక్తి.

ప్రాణధారము. సం. విణ. (అ. ఆ. అ.) ప్రాణముగలది.

వి అ పుం ప్రాణి, చేతనము.

ప్రాణనము. సం వి. అ. పుం. జలము. వి. అ. న. ౧. ఊర్పుట, శ్వాసవ్యాపారము. ౨. జీవనము, బ్రదుకు. ౩. ప్రాణము కలిగించుట.

ప్రాణనాథుఁడు. సం. వి. అ. పుం. ౧ పెనిమిటి ౨. యముఁడు (విల్యమ్సు)

ప్రాణనిగ్రహము. సం. వి. అ. పుం. ప్రాణాయామము.

ప్రాణపతి. సం వి. ఇ. పుం. ౧. ప్రియుఁడు, చెలువుఁడు, పెనిమిటి ౨. ఆత్మ.

ప్రాణపత్ని. సం వి. ఈ. స్త్రీ. కంఠస్వరము ఎలుఁగు.

ప్రాణప్రద. సం. వి. ఆ. స్త్రీ. ఋద్ధి యను ఔషధి. శ

ప్రాణప్రదము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. బలము నిచ్చునది. ౨. ప్రాణము నుద్ధరించునది.

ప్రాణభాస్వత్తు. సం. వి. త. పుం సముద్రము.

ప్రాణభృత్తు. సం. విణ. (త. తీ. త.) ౧. ప్రాణము గలది, చేతనము. ౨. ప్రాణమును పోషించునది. వి. త. పుం. చేతనవస్తువు, ప్రాణి.

ప్రాణమయకోశము. అ. పుం. పంచకోశములలో నొకటి.

ప్రాణమయము. సం. విణ. (అ. ఆ. అ.) ప్రాణముగలది. వి. అ. పుం. ప్రాణమయకోశము.

ప్రాణము. సం. వి. అ. పుం. ౧. ఊపిరి, ఉసురు. ౨. ఉసురు. (ఈయర్థమున బహువచనము.) ౩. హృదయమందలిగాలి. (ఇది పంచప్రాణములలో నొకటి, పంచప్రాణములు - ప్రాణము, అపానము, సమానము, ఉదానము, వ్యానము.) ౪. గాలి. ౫. బలిమి, బలము. ౬. జీవుఁడు. ౭. బ్రహ్మము ౮ ఇంద్రియము. ౯. కావ్యజీవము ౧౦. ఖాదియగు ఒత్తు అక్షరము. ౧౧. శక్తి (ఆ. ని) ౧౨. కాలమాన సాధనమగు శ్వాసము. ౧౩. బోళము. ౧౪. దేహమందలి దశవృత్తిక మగువాయువు. ౧౫. మూలాధారమందలి వాయువు. ౧౬. పరాత్మ దేహసమష్ట్యుపహితచైతన్యము.

విశే. (అ.ఆ.అ) ౧ పూరితము, నిండింపఁబడినది. ౨ మిక్కిలి ప్రియ మైనది

ప్రాణముపైవచ్చుట = హాని యగుట

ద్వి. పతి విన్నప్రాణంబుపై వచ్చు ననక.

పండితా. దీక్షా. ౪౩. పా.

ప్రాణంబు ప్రాణము = మిక్కిలి ప్రియము, ప్రాణముకంటె నధికము.

గీ. కాదుఁ బ్రాణంబుప్రాణమై నన్నుఁ దన్ను,
కాఁగ భావించి యాదేవి గారవించు.

భార విరా. ౧. ౩౧౬

ప్రాణావంగలుగుట = జీవించియుండుట, ఊపిరి కలిగియుండుట.

క. మానక ధృతరాష్ట్రుఁడు ప్రాణావంగల గనఁగ. (భార. ఉద్యో. ౩. ౩౪౫.)

అంచేఁ బ్రాణముతీయుట = అన్నిటికి సిద్ధ మగుట.

సీ. మునీరము నెవ్వరిదిత్త మెత్తెలఁగునందు,నాట మై యుండు నది రొల్ల నలయునట్లు,వేసి నిహరింపుఁ, జిం తెగనేయు గతి,నముష్యుఁ డంచేతఁ బ్రాణంబు ద్రితి గదలి.

భార. ఉద్యో. ౨. ౧౨౨.

ప్రాణము పిడికిటఁ బట్టుకొనుట = ధైర్యము వహించుట. (తెగించు అని భావము.)

క పదఁతి రొంటులైనఁ బ్రాణముఁ, బిడికిటఁ బట్టుకొని కేఁడు ప్రియుతో నిష్ప్రపుడు నరేఁ బలుకక యుండుక,తన వుండును మాఁకగాను దాలిమితోఁ చన్.

కళా. ౬. ౨౦౫

ప్రాణములు విడిపించు = చంపు, ప్రాణములు విడుచునట్లుచేయు

క. .. విడుపక మూర్కొన్న నద్దవిడిఁ బ్రాణంబుల్, విడిపించికాని పాయఁగ, విడువఁడు

హై. భా ౪. ౧౪౦

సా. ప్రాణముగలిగి బలుసుకూరఁ దినియు నైన బ్రదుకుట.

క. కలిమికి రాజ్యవిభూతికి, విలత్రతములు పూని వదలకగతిఁ జావన్,వలవదు ప్రాణము గలిగిన, బలుసుగూర దినియు నైన బ్రదుకఁగ వచ్చున్ రుక్మాం. ౫. ౧౫౫

ప్రాణమయము. సం. వి. అ. పుం. = ప్రాణాయామము.

ప్రాణయాత్ర. సం. వి. ఆ. స్త్రీ. ౧. ప్రాణముయొక్క శ్వాసప్రశ్వాసాదివ్యాపారము. ౨. భోజనాది.

ప్రాణహాని. సం. వి. ఇ. పుం. ౧. మరణకర్త ము. ౨. (జగత్ప్రాణుఁడు) వాయువు. వి.ఇ. స్త్రీ. జీవముయొక్క నాశ మైనది.

ప్రాణరంధ్రము. సం. వి. అ. న. ౧. ముక్కు. ౨. నాసాపుటము, ముక్కుతొఱ్ఱ.

ప్రాణవృత్తి. సం. వి. ఇ. స్త్రీ. జీవసంబంధి యగు (శ్వాసాదిక) వ్యాపారము.

ప్రాణసంకటము. సం. వి. అ. న. ౧. ప్రాణము నిలుచునా నిలువదా యనుసందేహించు సంకటపు యపాయము, మరణము గలిగింపఁగల పట్టి యవస్థ, గొప్పవిపత్తు.

ఉ. . . పాంథులుబతికెఁ ధరిత్రిపై, నరుగిరేఁ
ప్రాణసంకటము సైనరు కాశిక మందు
జేసరిక. వేం. పంచ. ౧. ౩౬౫.

ప్రాణసంశయము. సం. వి. అ. పుం = ప్రాణసంకటము.

ప్రాణసద్మము. సం. వి. న్. న. దేహము.

ప్రాణసమ. సం. వి. ఆ. స్త్రీ. ప్రియురాలు, భార్య.

ప్రాణసముఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ప్రాణముతో సమానుఁడగు ప్రియుఁడు. వి. అ. పుం. ౧. ప్రియుఁడు, పెనిమిటి.

ప్రాణహరము. సం. విణ. (అ. ఆ. అ.) ౧ బలమును హరించునది. ౨. ప్రాణమును దీయునది (విషము లోనగు) 3. దేహమునుండి దేహాంతరమును పొందించునది.

ప్రాణహారకము. సం విణ. (అ రికా అ) ప్రాణమును హరించునది, నాశకము.
వి. అ. న. ఒకవిషము వత్సనాభము. కొ

ప్రాణాం(త)తికము. సం. విణ (అ. తికా అ.) ౧. మరణమును కలిగించునది. ౨ ప్రాణములున్నంతవఱకు వర్తించునది. 3. భయంకరము, అపాయకరము. వి. అ. న. వధము

ప్రాణాఘాతము. సం. వి. అ. పుం. ప్రాణఘాతము. (శ. ర.)

ప్రాణాచారమాడు. తె. అ. క్రి. ప్రాణాపాయముచేయు. (శ. ర.)

ప్రాణాచార్యుఁడు. సం. వి. అ. పుం. రాజవైద్యుఁడు.

ప్రాణాతిపాతము. సం వి. అ పుం. = ప్రాణఘాతము.

ప్రాణాత్మ. సం. వి. న్ పుం జీవాత్మ.

ప్రాణాత్యయము. సం వి అ పుం ౧ ప్రాణములు పోవుసమయము. ౨. ప్రాణముపోవుట, మరణము

ప్రాణాదము. సం విణ. = ప్రాణాంతకము.

ప్రాణాధిపుఁడు. సం వి అ పుం. ఆత్మ

ప్రాణాపానములు. సం. వి ద్వి. అ పుం. ప్రాణవాయువును అపానవాయువును, ఉచ్ఛ్వాసము, నిశ్వాసము. (విల్యమ్సు.)

ప్రాణాపానులు. సం. వి. అ. పుం ద్వి. అశ్వినీదేవతలు.

ప్రాణాయనము. సం. వి అ. న. ఇంద్రియము

ప్రాణాయామము. సం వి. అ. పుం. ప్రాణవాయువును (నాశికాముఖములందు సంచరించెడు దానిని మంత్రపూర్వకముగా) నిరోధించుట. (ఇది యోగాంగము లగునష్టాంగములలో నొకటి.)

ప్రాణాహుతి. సం. వి ఇ. స్త్రీ భోజనమునకు మునుపు పంచప్రాణరూపాగ్నిని తృప్తిచేయు ఆహుతి.

ప్రాణి. సం. విణ (న్. నీ న్.) ప్రాణముగలది, జీవించునది, బ్రదుకునది. వి. న్. పుం. ౧. జంతువు, జీవము. ౨ మనుష్యుఁడు.

ప్రాణిజాతము. సం. వి. అ. న. సర్వజీవసమూహము, జీవసమష్టి.

ప్రాణిద్యూతము. సం. వి. అ. పుం. న. ౧. కోడిపందెము లోనగునది, సమాహ్వయము, యుద్ధము. (శ. ని.)

ప్రాణిమాత. సం. వి. ఋ. స్త్రీ. గర్భధాత్రి క్షుపము. శ.

ప్రాణిహింస. సం. వి. ఆ. స్త్రీ. జీవములను హింసించుట

ప్రాణిహిత. సం. వి. ఆ. స్త్రీ. పాదుక, పావలు. (త్రి. ని.)

ప్రాణేశ. సం. వి. ఆ. స్త్రీ. ప్రియురాలు, పత్ని.

ప్రాణేశము. సం. వి. అ. పుం. ఒకానొక వాయువు. (విల్యమ్సు.)

ప్రాణేశుఁడు. సం. వి. అ. పుం. ప్రియుఁడు, పతి.

ఇట్లే: ప్రాణేశ్వరుఁడు కూ.

ప్రాణోపహారము. సం. వి. అ. పుం. ఆహారము (విల్యమ్సు.)

ప్రాతఃకాలము. సం. వి. అ. పుం. వేకువప్రొద్దు.
కా ప్రాతఃకాలము వాయసంబు .
నైష. ౮ ౧౯.

ప్రాతర్. సం. అవ్య. (ఇది తెనుఁగున సమాస పూర్వపదముగానే యుండును)
ఉదా: ప్రాతఃకాలము, ప్రాతస్స్నానము, ప్రాతర్భోక్త. ౧. వేకువ. ౨. సూర్యోదయము మొదలు రెండు ముహూర్తముల కాలము.

ప్రాతరచకము. సం. వి. అ. పుం. ఒకానొక సర్పము. (శబ్ద.)

ప్రాతర్గేయము. సం. వి. అ. న. ప్రాతఃకాలమున గానముచేయఁదగిన సామము. (త్రి. ని.)

ప్రాతర్గేయుఁడు. సం. వి. అ. పుం. స్తుతిపాఠకుఁడు, వేకువను రాజాదుల గీతాదులచే మేలుకొలుపువాఁడు.

ప్రాతర్దినము. సం. వి. అ. న. లేఁబగలు, దినముయొక్క మొదటి భాగము.

ప్రాతర్భోక్త. సం. వి. ఋ. పుం. కాకి

ప్రాతర్భోజనము. సం. వి. అ. న. = ప్రాతరాశము.

ప్రాతస్తనము. సం. విణ. (అ. ఈ. అ.) ప్రాతఃకాలపుది, వేకువది

ప్రాతస్త్రివర్గ. సం. వి. ఆ. స్త్రీ. (దేనియందు ప్రాతస్స్నానముచే త్రివర్గము లభించునో) గంగ

ప్రాతస్సంధ్య. సం. వి. ఆ. స్త్రీ. ౧. తొలిసంజ. ౨. సంధ్యోపాసనభేదము

ప్రాతస్సవనము. సం. వి. అ. న. ప్రాతఃకాలమునందు చేయఁదగిన సోమయాగాంగకర్మభేదము.

ఇట్లే ప్రాతస్సవము కూ.

ప్రాతాని. ప్రధాని, మంత్రి
వ. . చైత్రబ(ల) బృహస్పతి వారముఁ
గళింగలోనిబోదగంగ దేవుని ప్రాతాని
బుడిమిరిదాను నాయకకొడ్కు ...
దశా. ౪ ౧౧౮౫

ప్రాతిక. సం. వి. ఆ. స్త్రీ. జపా, దాసనము. శ. (రాని.)

ప్రాతికూలికము. సం. విణ. (అ. ఈ. అ.) ప్రతికూలమైనది.

ప్రాతికూల్యము. సం. వి. అ. న. ప్రతికూలత్వము. (వ్యతి. ఆనుకూల్యము.)

ప్రాతిజనీనము. సం. విణ. (అ. ఈ. అ.) జనులకు సాధకమైనది.

ప్రాతిపక్ష్యము. సం. వి అ. న. శత్రుత్వము, పగ.

ప్రాతిపదికము. సం. వి. అ. పుం. అగ్ని. వి. అ. న (ధాతుభిన్నంబును ప్రత్యయభిన్నంబును కృత్తద్ధితభిన్న ప్రత్యయాంత భిన్నంబును వాక్య భిన్నమునగు) అర్థవచ్ఛబ్ద రూపము, నామము.

ప్రాతిభము. సం. విణ (అ ఈ అ) ౧. ప్రతిభకు సంబంధించినది. ౨. ప్రతిభవలన జనించినది

వి. అ. న. ౧. (యోగులకు కలుగు) ఉపసర్గము, విఘ్నభేదము. ౨. ప్రతిభ, బుద్ధి వైశద్యము (విల్యమ్సు.)

ప్రాతిభావ్యము. సం. వి. అ. న. ౧ పూటకాపుతనము, ఉత్తర వాదిత్వము ౨. ధనము. (వాచ)

ప్రాతిభాసికము. సం. విణ. (అ. ఈ. అ) ప్రతిభాసించునది, మిథ్యయైనది. ౨. (ఒకదాని.) వలె కనఁబడునది.

ప్రాతిలోమ్యము. సం. వి అ న. ప్రాతికూల్యము, విరోధము (విల్యమ్సు.)

ప్రాతివేశికుఁడు. సం. వి. అ. పుం పొరుగువాఁడు.

ఇట్లే ప్రాతివేశ్మకుఁడు, ప్రాతివేశ్యకుఁడు పెం.

ప్రాతివేశిని. సం. వి. ఈ. స్త్రీ. (సమీప గృహవర్తినియగు) దూతికా విశేషము, (ప్రతాప రుద్రీయము.)

ప్రాతివేశ్యుఁడు. సం. వి. అ. పు. ౧. పొరుగువాఁడు, ప్రక్కయింటివాఁడు.

ప్రాతిశాఖ్యము. సం. వి. అ. వైదికవ్యాకరణ విశేషము. (వేదములలో ప్రతిశాఖకు చెందిన వ్యాకరణము.)

ప్రాతిస్వికము. సం విణ. (అ. ఈ. అ.) తనకుమాత్రము కలది, అసాధారణము. (శ్రీ. వి.)

ప్రాతిహార(రి)కుఁడు. సం. వి అ. పుం. ప్రతిహారకుఁడు.

ప్రాతిహార్యము. సం. వి అ. న. ౧. గారడీ విద్య ౨. అద్భుతము 3 ద్వారపాలకత్వము, పారా.

ప్రాతీతికము. సం విణ (అ. ఈ. అ.) ప్రాతిభాసికము.

ప్రాతీపుఁడు. సం. వి. అ. పుం. శంతనుఁడు. (శ్రీ. వి.)

ప్రాతీపికము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. ప్రతికూలము, విరుద్ధము. ౨. ప్రతికూలముగా నడచునది.

ప్రాత్యయికము. సం. విణ. (అ. ఈ. అ.) నమ్మదగినది. విశ్వసనీయము.

ప్రాత్యయికుఁడు. సం. వి. అ. పుం. ప్రతిభువు, పూటకాఁపు.

ప్రాథమకల్పికము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. క్రొత్తగా చదువ నారంభించినవాఁడు, (శిష్యుఁడు) ౨. మొదట ప్రారంభింప తగినది. (వేదాధ్యయనాది.)

ప్రాథమికము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. ప్రథమము, మొదటిది. ౨. మునుపటిది, పూర్వము. 3. మొదటిసారి కలిగినది.

ప్రాథమ్యము. సం. వి. అ. న. ప్రథమత్వము.

ప్రాదయ్యము. వి. (√ప్రాఁతి) [illegible]

మ. ...బంటవలెంతి యల్లుఁడును బ్రాదుర్భవింత్రి
కొబ్బంతియును, బలుచందంబులఁ బోరి...
అచ్చ. రా. యు, ౩౪౭.

ప్రాదుర్భవించు. సం. అ. క్రి. పుట్టు.

వ. .. నాదుశరీరంబునం బ్రాదుర్భవించిన
శృంగారకళాధురంధరుం డైనపురుషుండు
ఋగ్వేదం బని .. వరాహ. ౧. ౯౯.

ప్రాదుర్భావము. సం. వి. అ పుం. ౧. పుట్టుక. ౨. పొడచూపుట. ౩. (దేవాదుల) అవతారము.

ప్రాదుర్భూతము. సం విణ (అ. అ అ) ౧ పొడచూపినది. ౨. పుట్టినది

ప్రాదుష్కరణము. సం వి అ. పుం. ౧. ప్రకాశనము ౨. పొడచూపించుట.

ప్రాదుష్యము. సం. వి అ న ప్రాదుర్భావము,

ప్రాదేశనము. సం. వి. అ న. త్యాగము, దానము.

ప్రాదేశము. సం. వి. అ. పుం. ౧. జాత్తిలి, తాడిక ౨. ప్రదేశము.

ప్రాదేశి. సం. విణ (ప్ర. నీ. స.) ప్రాదేశపు కొలతగలది, జాత్తెడు

ప్రాదేశికుఁడు. సం. వి అ. పుం. కొద్దిభూమి కధిపతి, మండలాధిపతి.

ప్రాదేశిని. సం. వి. ఈ. స్త్రీ. చూపుడువ్రేలు

ప్రాధనికము. సం వి. అ. న. నాశకర మగు ఆయుధము, పోటుముట్టు.

ప్రాధానికము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. ప్రధానము, ముఖ్యము. ౨. ప్రధానమునకు (ప్రకృతికి) సంబంధించినది.

ప్రాధాన్యము. సం. వి. అ. న. ౧. ప్రధానత్వము, ముఖ్యత్వము. ౨. ఉత్కర్షము, అతిశయము.

ప్రాధేయపడు. వి. స. క్రి. వేఁడుకొను. (శ. ర. ప్రాధేయపడు అని గ్రహించినాఁడు, కాని దానికి ప్రామాణ్యము చింత్యము.)

వ్యవ వాఁడు చాలఁ బ్రాధేయపడుచున్నాఁడు.

ప్రాధ్వము. సం. విణ (అ అ. అ.) ౧. ప్రణతము, నమ్రము.

వి. అ. న. ౧. దూరమార్గము. ౨. బంధనము
అవ్య. ఆనుకూల్యము (శే. స.)

ప్రానుడుగు(వు). దే. (ప్రాఁత + నుడుగు) సామెత.

శ. మధుమర్దనుఁ బ్రానుడుగులఁ బొగడుచు
వెడఁగుల, బడుగుల మముఁ బ్రోవుము
ఉ. వి. ౩. ౧౦.

చ. కుడుములు చాల మెక్కి కలఁగుచ్ బలు
లాయపుతేఁటి మెక్కి ప్రానుడువులచన్నె
కెక్కి. అహల్యా. ౧. ౮.

ప్రాపకము. సం విణ. (అ. ఇకా. అ.) ౧. కొంపోవునది, పొందించునది. ౨. సమకూర్చునది. (విల్యమ్సు)

ప్రాపడు. అ. క్రి (ప్రాపు + పడు-వృత్తిని, వర్ణలోపము) ఆశ్రయము కలిగియుండు, ఇరవు కొనియుండు.

మ. ప్రమదోద్దామ సుఖానుభూతి గలలోఁ
బ్రాపించుటన్ మున్న చిత్తములం బ్రాపడి
యున్న యయ్యురుపురం దర్శ్యేశ పీఠిం
చుచో ... వారి. ఉ. జ. ౧౩౫.

ప్రాపణము. సం. వి. అ. న. ౧. పొందుట, పడయుట. ౨. పొందించుట, కొనిపోవుట. ౩. సమకూర్చుట, ఒడఁగూర్చుట.

ప్రాపణికుఁడు. సం. వి. అ. పుం. వణిజుఁడు, వర్తకుఁడు.

ప్రాపణీయము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. ప్రాపింపఁదగినది, పొందఁదగినది.

ప్రాపము. సం. విశే. (అ. ఆ. అ.) పొందునది, చేరునది.

ప్రాపించు. సం. స. క్రి. పొందు.

సీ. వీరలకు దుష్ప్రాపమైన యిట్టిపరిజ్ఞానమేను ప్రాపించితి. భార. అర. ౫. ౧౧౬.

క. ప్రాపింతురు మోక్షసుఖము పశుపతి నీచేన్. శివతత్త్వ. ౭౯.

క. ... గోమతిఁ బ్రాపించి ప్రాద్గ్రంథిన యంతన్. ఉ. రా. ౬. ౭౮౪.

అ. క్రి. ప్రాప్తమగు, కలుగు.

క. .. ధాత్రీపాలోత్తమ శుభములు, ప్రాపించును ధర్మతత్పరతసిద్ధించున్.
భార. అను. ౫. ౩౧౪.

శా. . గీర్వాణాధీశుఁడుఁ బొందలేనిశుభము లాప్రాపించునీకు. ద్వా. ౧౦. ౬౯.

ప్రాపితము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. కొంపోవఁబడినది, పొందింపఁబడినది ౨ పొందఁబడినది.

ప్రాపు. వి (సం. ప్రాపణం.) ౧. అండ, ఆశ్రయము.

క. ఆలమికొనియుండొరుల ప్రాపులఁ బ్రాపుల చెలిమికలిమిఁబొంది
భార. ఉద్యో. ౨. ౮౬.

గీ దీనిప్రాపున నేల సాధింపకుండు, విమతశూరుఁడు త్రిజగతీవిజయసిద్ధి.
నైష. ౩. ౧౬౦.

౨. దిక్కు, రక్షణము, ఏడుగడ.

ఉ. .. ఏము ధర్మ్యాలము ప్రాపున దాపున నిల్వఁగల్గుటన్. హరి. ఉ. ౧. ౧౮౫.

శా. ... అనేకాంతాదిగా, వ్యాకీర్ణప్రథితార్థ రూపమహితంబై, యంబ్వ్రతేణంబు ప్రాపై మాకున్ పిద లీవుతన్ ...
మల్లభూ. నీతి. ౧.

గీ. ఎంచి చూడంగ మాకుఁ బ్రాపెవ్వరింక, దీనులకు నీవె నీకన్న దిక్కుగలదె.
జాహ్నవి. ౧. ౭౩౯. పొ.

౩. సాహాయ్యము, తోడ్పాటు.

గీ. . ఆదిత్యకులరాజమౌళుఁ డేమిచెప్ప నడుము దోడుప్రాపు సుస్థిరతఁ దనర.
రాఘవ. ౩. ౧౧౬.

ఉ. వాలి నృపాలమౌళి చతురంగబలంబుల ప్రాపుఁ గోరకం, జాల పరాక్రమించి... కుశ. ౧. ౧౮౦.

౪. అవలంబము, అండ.

సీ. కృత్యపంచకము సాఁగింపలేఁ డేయంతి ప్రాపు లేక కృతాంతభంజనుండు.
కాశీ. ౪. ౧౫౦.

ఆ. ప్రాపుఁ జూపువాఁడు పరమపూజ్యుం డయ్యె, ప్రాపుఁ జెఱుచువాఁడు పశువు వేమ వేమన. ౩. ౬౯.

౫. స్థానము, నెలవు.

ఉ. . యేపారెఁ గీర్తిలక్ష్మికిఁ, బ్రాపై తొల్లింటిరడ్డి రాజులకరణిన్.
వి. పు. ౧. ౩౧.

గీ. సత్యమున కాస్పదము సదాచారమునకు, ప్రాపు నైపుణ్యమునకుఁ జేపట్టుఁగొమ్మ.
ఉ. రా. ౧. ౩౪.

౬. సమీపము, దగ్గఱ.

గీ. . ప్రాపు చక్కి మరంగట పజ్జ చెంత, నికటాభ్యాసము లనఁగ మహిని.
ఆం. నా. ౩, ౭౯.

ఉ. ... మహాత్మ మా, ప్రాప్తజనంబు బ్రోవుము ప్రపన్నజనావన లోకపావనా.

దశా. ౩. ౧౫౬.

విశే. తోడు, సహాయము.

సీ. ... పింఛాజాదమునకు, గీ. ప్రాప్తరై
చేరద త్తుంబురవము గుణము, రావణుని
దిక్కంటంబుల శ్రయ్యఁ జేయ.

భార. ద్రో. ౧. ౩౪౬.

(వి. ఆశ్రయము. అని శ. ర.)

ఉ. ... నీవు ప్రాపులోఁ బ్రాపయి వచ్చి దేవ
కలపాల మదీయభుజాబలంబు స్వామీ,
పాదగానకే ... ఉ. హరి. ౪. ౨౩౬.

మ. మహీషం దప్పుడు జన్యభూమిఁ దనకుం
బ్రాప్తైవబల్యేపుడు,క్షహారం బంపినఁ జూచి
మండిపడి ... వరాహ. ౧౧. ౧౦౮.

జ : ప్రాపదు.

ప్రాప్తకారి. సం. విణ. (క. తి. క.) యుక్తమగుదానిని చేయువాఁడు.

ప్రాప్తకాలము. సం. విణ. (అ. ఆ. అ.) యుక్తకాలములోఁ గూడినది, తఱితోడినది, తగినది. ౨. యౌవనము కలది.

ప్రాప్తపంచత్వము. సం. విణ (అ. ఆ. అ) పంచత్వము నొందినది, మరణము నొందినది.

ప్రాప్తభారము. సం. వి. అ. పుం. బరువు మోసెడిమెకము.

ప్రాప్తము. సం. విణ. (అ. ఆ అ.) ౧. పొందఁబడినది, లబ్ధము. ౨. చేరఁబడినది, ఆసాదితము. ౩. కలిగినది, జరిగినది. ౪. ఉపస్థితము, వచ్చినది. ౫. కూడుకొన్నది, కూడుకొనఁ బడినది, సంబంధింపఁబడినది. ౬. ఊహింపఁబడినది. సమాప్తము. ౭. ఉచితము, యుక్తము. ౮. అనుభవింపఁ బడినది. (సుఖదుఃఖాది) ౯. విధి ననుసరించి కలుగునది. ౧౦. వర్ణింపఁబడినది. (అన్నాది) ౧౧. స్థాపితము, నెలకొల్పఁబడినది ఉంపఁబడినది. ౧౨. సమర్థము, శక్తము. (ఈయర్థము తెలుఁగునందే కన్పడుచున్నది.)

చ. పరముని సేను తానఁడని పల్కఁగఁ
బ్రాప్తుఁడఁ గాను .

కు. సం. ౭. ౯౭౦. కాశీ. ౩. ౧౨౪.

ప్రాప్తరూపుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. రూపవంతుఁడు, సుందరుఁడు, మనోహరుఁడు. ౨. ప్రాజ్ఞుఁడు, బుద్ధిమంతుఁడు.

ప్రాప్యము. సం విణ. (అ. ఆ అ.) పొందఁదగినది, కూడుకొనఁదగినది.

ప్రాప్తి. సం. వి. ఇ. స్త్రీ. ౧. పొందు, లాభము. ౨. పొందుట, చేరుట కదియుట. ౩. కూడుకొనుట, సంధించుట. ౪. ప్రసారము, వ్యాప్తి. ౫. ఉదయము, ఉత్పత్తి. శుభోదయము. ౬. ధనాదివృద్ధి. ౭. ఒక యైశ్వర్యము. (ఇది అష్టసిద్ధులలో నొకటి. దీనివలనఁ గోరినది తోడనే పొందఁబడును.) ౮. సంహతి, కూటువ. ౯. పూర్వకర్మఫలము ౧౦. దైవము, విధి. ౧౧. సంయోగ స్వరూపము గుణభేదము. ౧౨. (అలం.) ముఖసంధ్యంగభేదము. (ఇది సుఖాగమమనఁబడును. ౧౩. (విధియుక్త) బలీయస్త్వము. ౧౪ శక్తి (ఈయర్థము తెనుగునందే కన్పట్టుచున్నది)

ద్వి. కావున శివభక్తిగణములమహిమ,భావింపఁ
దలఁప మీప్రాప్తియే చెపుమ.

బస. పురా. ౧౬౫. పొ. ౨౭. పం.

మ. హరికంకాళము చేతిముద్ర ... పుంకరపా
పీనకరుకపాల మురుభిక్షాపాత్రగా విశ్వ
సంహార వర్తించు మహాప్రభోపహారి
పేరిటం బూని నీప్రాప్తియే.

కు. సం. ౪. ౪౩౩.

శా. సింహాక్షావత ... శేషుల, స్త్రీయై పార్వతి
నవ్యాభామతిగఁ జాఁ జింతింప నీప్రాప్తియై
కు. సం. ౮. ౭౭౩

౧౪. కంసుని భార్యాభేదము.

ప్రాప్తించు. సం. స. క్రి. పొందు

శా. ... ఇంతం తనన్ రానిమ్ము, త్రేతాన్ నను
గావిచేయు నిది నన్నేలాగు ప్రాప్తించె .
ఉరా. ౮. ౨౯౯.

ప్రాప్యము. సం. విణ. (అ. ఆ. అ) పొందఁ దగినది.

ప్రాప్త్యాశ. సం. వి. ఆ. స్త్రీ. ౧. లాభేచ్ఛ, పొందుకోరిక. ౨. (అలంకార) ప్రారంభింపఁబడిన కార్యముయొక్క అవస్థాభేదము.

శ్లో. ఉపాయాపాయశంకాభ్యాం ప్రాప్త్యాశా
కార్యసంభవః. (ప్రతాపరుద్రీయము.)

ప్రాబల్యము. సం. వి. అ. న. ౧. బలిష్ఠత, శక్తి. ౨. ఉత్కర్షము, ఆధిక్యము

ప్రాభంజనము. సం. వి. అ. న. స్వాతి.

ప్రాభంజని. సం. వి. ఇ. పుం. ౧. హనుమంతుఁడు. ౨. భీముఁడు

ప్రాభవత్యము. సం. వి. అ. న. విభుత్వము, ప్రభుత్వము.

ప్రాభవము. సం. వి. అ. న. ౧. ప్రభుత్వము, దొరతనము. ౨. శ్రేష్ఠత్వము

ప్రాభవముమెఱయు. మి. అ. క్రి. ప్రభుస్వభావమలవడు, ప్రభుత్వముతో నలరారు.

గీ. . . గర్భమైనది మొదలుగాఁ గశ్యపాగ్ర,
పత్ని భావంబుతోనఁ బ్రాభవము మెఱసె.
దశా. ౩. ౧౦౭

ప్రాభాతికము. సం. విణ. (అ. ఈ. అ) ప్రభాతమునకు సంబంధించినది.

ప్రాభృతము. సం. వి. అ. న. కానుక, ఉపహారము, రాజాదులకు సమర్పించు సరకు.

ప్రామథి. సం. వి. ఇ. పుం. (కల్పభేదమున) సప్తర్షులలో నొకఁడు

ప్రామాణికము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. ప్రత్యక్షాది ప్రమాణసిద్ధము. ౨. శాస్త్రసిద్ధము. ౩. హైతుకము, హేతుయుక్తము.

ప్రామాణికుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) ౧. మర్యాదాభిజ్ఞుఁడు, మేర నెఱిఁగినవాఁడు. ౨. శాస్త్రము నెఱిఁగినవాఁడు ౩. పరిచ్ఛేదకుఁడు, కొలుచువాఁడు, ప్రమాత. ౪. సత్యముతప్పనివాఁడు. (శ. ర.) ౫. ప్రత్యక్షాది ప్రమాణముల నంగీకరించువాఁడు. వి. అ. పుం. వర్తకమున కధిపతి. (విల్యమ్సు)

ప్రామాణ్యము. సం. వి. అ. న. ౧. తద్వతి తత్ప్రకారకత్వరూపమగు జ్ఞానధర్మభేదము, ప్రమాణత్వము. ౨. నమ్మఁదగియుండుట, విశ్వసనీయత. ౩. దృష్టాంతము ౪. పాత్యము. ౫. ప్రమాణము.

ప్రామాదికము. సం. విణ. (అ. ఈ. అ.) ప్రమాదమువలనఁ గలిగినది.

ప్రామాద్యము. సం. వి. అ. న. ప్రమాదము, పొరపాటు ౨. అ. పుం. ౧. వాసకవృక్షము.

ప్రామార్జ్యము. సం. వి. అ. న. అప్పు, ఋణము (త్రి వి)

ప్రామిడి. వి. ౧. క్రౌర్యము.

ఉ. ఏమని చెప్పవచ్చుఁ బరమేశ్వర వీఁడు ధరా
తలంబునన్, ప్రామిడిఁ జేసినట్టి ఘనపాతక
కోట్లకు లెక్కలేదు .
భల్లా. ౩. ఆ. (శ. ర.)

౨. అజ్ఞానము.

సీ. ఈయిల దిక్కులఁ గాఁ బ్రామిడిగడీఁ జోరఁ
బన్నెచ్చి కాఁగిట సంగ్రహించు.
కుచేల. ౧. ౩౯.

ద్వి. వనితయు తే దారగింపక పోవరాదు, ప్రామి
డిర్లై యేడుపడి యుండుదానఁ, గామిని కెఱుఁ
గక .. బస పు ౪. ౫౦౩. పం

విశే. ౧. క్రూరుఁడు.

ఉ. ప్రామిడి కానఁ గించిదపరాధము నైపక
యుట్లు దిట్టఁగా, నేమి ఫలంబు గల్గె ...
వరాహ. ౮. ౫౧.

౨. పరుషము.

సీ. కాఁకలాయలతిండి కాఁకప్రామిడికోరఁ
కేకఁజేసెర దీవిచిగురుమావి. మరా. ౫౯

ప్రాఁ(త)మినుకు(న్కు). వి. (√ప్రాఁత)
వేదము.

సీ. ప్రామినుకులు నూత్రపఠిచి లోకహితంబుగా
నిర్వహించె పెవ్వానిబుద్ధి.
వరాహ. ౧. ౯

క. ప్రామినుకల పూఁబోఁడుల, సీమంతపుఁ
గెందిరంబుచే బలె వరుణ, శ్రీ మించు నతని
పదముల ... పారి. ౨. ౮

శా. శ్రీమన్మంగళ వైభవంబులఁ బ్రవేశించెం
బురంబున్ మునుల్ ప్రామిన్కుల్ పరి
యింపఁగాఁ గ్రమమున్ బెక్కు .
గాఘా. ౪ ౨౪౭.

క. .. గరితలకుఁ జెని, మిటిపలు కరయుంగఁ
బ్రాఁతమిను కంద్రుగదా.
అచ్చ. రా. అయో. ౫౧.

సీ. మిన్ను ముట్టిన ప్రాఁతమినుకుకేకలకొలం
కృతి దిక్పత్తు లరలిపడఁగ.
వరాహ ౧౦. ౫.

ప్రామినుకులంచు = వేదాంతము.

శా. పటుంగైదుత్రకోడ ప్రామికటంతుల్
మెట్టు మెట్ప్రిడ ... రామా. ౩. ౫౪.

ప్రామితొత్నము. సం. వి. అ. న. మరణము.

ప్రాము = పాము¹, వాము. స.క్రి (తే. పరంబు)
౧. (పేలపిండ్లై-కాలు మొ॥ వానితో) తాచు,
నలఁగఁజేయు.

వ. .. దిధిముఖుం బట్టి మొగంబున పెరాకా
ట్లును గూడ పేలంబ్రామిన విసంజ్ఞాఁడై
తెలిసి ... భా. రా. సుం ౫౪౧.

క. కదుపడిఁ గాల్లఁ జేతులఁ, బాడి పొడిగాఁ
బ్రామి అవయవములు వెతికి వధిం
చెన్. మార్క. ౧ ౩౯.

సీ అనుపమాపంధ్యవింధ్యదూష్కర్తి నిలఁ బ్రామి
మలయాగ మర్విశి వెలియొనర్చి.
నరస. ౫. ౧౯౧

(ఇట ఔపమ్యద్యోతకము.) దశకు. ౫ ౧౨౩.

౨. పూయు

గీ మాటిమాటికిఁ గోపసంభ్రమము పేర్మిఁ, గతు
పాత్రంబులం దున్న కమ్మ బూది, వదనములఁ
బ్రామికొనుచు . కాశీ. ౮ ౩౭.

ఉ పగిదపుఁజాయచెందిరిము ప్రామినపాండ్య
వధూకుచంబులన్ ఆము. ౧. ౫౪

౩. నులుము, నలుపు

ఉ. ... పొంజనబావ్పతోయధా, రాపరిపూర్ణ
వక్త్రమఁ గరంబులఁ బ్రాముచు పెద్ద
నూర్చుచున్. భాగ. ౧. ౧౯౨

౪ రుద్దు, పులుము.

క. కలశస్తనిమణికంకణ, కలశస్తనిపాద మొఁ
యఁగా నాకాశ పడిన్, దలఁ బ్రామి పనీఁడ
కొప్పెర, జలములు చెలులడి యొపఁగ
జలకంబార్చెన్. విజ. ని. ౩. ౯౦

ఉ. చాన యొకర్తు కేలుకుసుమంబునఁ బుంచెలిమీటఁ
బాటిగా, మేను కిరంబుఁ బ్రామి ...
ఇందు. ౬. ౧౯

౫. పీడించు.

గీ. ప్రామె జఠరాగ్నిచేఁ గింకరోమి యనుచు,
నదరు వేదనచేఁ .. బలవరింపఁగ సాగె నబ్బుక్క-
నక్క-. హం. స. ౧. ౧౯౧.

సీ. యజ్ఞశాలలుఁ బ్రచ్చి యగ్నికుండంబులు పూడ్చి
పశుశ్రేణి నూడ్చిపిడిచి, హోతలఁ బ్రామి
యుద్గాతలఁ బొరిగొనియు సదర్మకుల సది
న్నులను గొరాడి. హరి ఉ. ౪. ౫౪.

జ. ప్రాముడు

ప్రాముడు. వి. (√ ప్రాము.) మార్జనము, పులుముడు, రుద్దుడు.

సీ తోముడు ప్రాముడు తుడుపు రుద్దుడు
పులుము దన మార్జనసంజ్ఞ పొలుచుచుండు.
ఆం. భా. ౨. ౧౬౦

ప్రాయణము. సం. వి అ. న ౧ ప్రారంభము ౨. జీవితయాత్రామార్గము. ౩. తనయిచ్ఛను చచ్చుట, తనంతటఁ జచ్చుట. ౪. శరణుఁ జొచ్చుట. ఆశ్రయించుట. (విల్యమ్సు)

ప్రాయణీయ. సం. వి అ. స్త్రీ. యజ్ఞమునందలి మొదటిది వసమువంటి యిష్టి.

ప్రాయణీయము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ప్రారంభదశయందలిది, ప్రాథమికము. - వి. అ. పుం. సోమయజ్ఞముయొక్క ప్రథమదివసము.

ప్రాయము. సం. వి. అ. పుం. ౧. పోక, పోకడ. ౨. ప్రాణములను విడిచి పోక; చావు, మరణము. ౩. మరణార్థము స్వకర్మ పరిత్యాగపూర్వకమైన ఉపవాసము, ప్రాయోపవేశనము. ౪. అధికభాగము, ఎక్కువ. ౫. తలంపు, బాహుళ్యము. ౬. వయస్సు.

శ్లో. ప్రాయా వయసాం స్వస్థ దశా ప్రారబ్ధ్యాం
భావకః వయః. (వై. వి.)

శ్లో. ప్రాయో వయసి బాహుళ్యే తుల్యానశన
మృత్యుషు ... (వై. వి.)

౭. యౌవనము.

క. ప్రాయము జలకల్లోల, ప్రాయము కాయం
బు నస్థిరంబు . వాల్మీ. ౭ ౯౦.

క. రాణించినసీకాఁగిటఁ, బ్రాణేశ్వర నాకు
మగుడఁ బ్రాయము వచ్చెన్.
ప్రబోధ. ౨. ౪౫.

గట్టిప్రాయమునది = ప్రౌఢురాలు ౨. పరిణతవయస్క.

ఆ. నీవు కానసంబు, గానసచ్చునందు గట్టి
ప్రాయమునది, పుణ్యమూర్తి యమలబుద్ధి
నోర్తు. భార. అను ౨. ౫.

(వృద్ధురా లని సంస్కృతభారతము.)

శ్లో. ద్రక్ష్యసే స్త్రియం, తపస్వినీం మహా
భాగాం వృద్ధాం
సం భార. అను ౫౦. ౨౪. (చూ. ౪౫.)

ప్రాయపువాఁడు = యౌవనవంతుఁడు, తరుణుఁడు

ఉ. ప్రాయపుఁడన్, వాఁడొకఁ డుత్తమాంగ
మున వై పుగనుంచెఁ గిరీటమయ్యెడన్.
ఇందు. ౫. ౧౧౪.

(ఇట నకారాగమము చింత్యము.)

విణ (అ ఆ. అ.) తుల్యము. (శ. ని, వై. వి.)

ప్రాయశ్చిత్తము. సం వి. అ. న. ౧. పాపపరిహారార్థము చేసెడుకర్మము. ౨. పరిహారము, ప్రతీకారము. ౩. రోగచికిత్స. (శ. ని.)

ప్రాయశ్చిత్తి. సం విణ. (క. నీ. క.) ప్రాయశ్చిత్తము చేయునది.
వి. ఇ. స్త్రీ = ప్రాయశ్చిత్తము.

ప్రాయశ్చిత్తికము. సం. విణ. (అ. ఆ. అం) ౧. ప్రాయశ్చిత్తము చేయునది. ౨. ప్రాయశ్చిత్తము చేయఁదగినది.

ప్రాయస్. సం. విణ. పెల్లు, అధికము. (ఇది తెనుఁగున సమానపూర్వ పదమునందే ప్రయోగింపఁబడును.)

అవ్య. కలుచుగా, బహుతరముగా

క. .. ప్రాయః పౌరుషులు లేరు పాండవ
సేనన్. జై. భా ౪ ౧౫౦

ప్రాయి¹. వి. ౧ పౌరుషము, శౌర్యము

క. రేయిసురివూని చెప్పెన్, ప్రాయః పౌరు
షులు లేరు పాండవసేనన్, బ్రాయిగల మగ
లు వరరాధేయుఁ డతులు దిక్కనుచుఁ దలి
యఁగ నాకున్. జై. భా ౪ ౧౫౦.

(ఈ క్రింది యర్థములందిది బహువచనాంతము గానే కన్పడుచున్నది)

౨. శక్తి, సామర్థ్యము.

ఉ. చాలెదువాఁడ వన్నఁడుఁగ జావునఁజేటును
బొందవంచు నీ ప్రాయిలకుదోయి లొగ్గుటది
భాగ్యఫలంబుగ నేమునమ్మి ప్రాణ్యాల సలీల
నండ నదియంతయుఁ బొంకుగఁ జేసితి
హరి. పూ ౯. ౧౫౭.

గీ. పెలసెను భయాన్వయంబులు వృద్ధిఁబొంద,
ప్రాలుప్రాలునుగల మంత్రి పోలమంత్రి.
భీమ ౧ ౪౪.

క. ప్రాయిలుగలవాఁడు భాగ్యము, పోలెను సేవ్యుఁ
డగు నరుఁడు ప్రాలుపుగనేనన్, ప్రాలు
దొలంగుడుసుమూకయ, పోలెన సేవ్యుఁడగు
కెట్టి పురుషుండైనన్. కు. సం. ౭ ౧౨౭.

౩. గుణసంపద. (భాగ్యము ౬౨ శ. ర)

ద్వి. ప్రాయిలుగల్గ మహాప్రాభవశీలిమింక, పో
లరయ్యెదవి సేమలీలమన్నెదను.
బస. పు. ౧. ౧౪౭. పం.

గీ. భూమిప్రాదుడుయ్యాసలేదు బోలఁతి పెండకుఁ,
పెనుపుప్రాలింట నేత్ర్వబద్ధైక్ష, ఏదుబక
పల్లదాను పెదితెల్లఁ, బోయితిమి ప్రాలు
గల పట్టిపుట్టఁబట్టి. హరి. పూ. ౫. ౨౧౯

(ఇట వ్యతిరేకలక్షణచే దుర్గుణపుంజమని యర్థము. ప్రాయి అని ప్రాతప్రతి. పా. అని శ. ర.)

౪. సౌమంగల్యము, ఐదువతనము.

సీ. ప్రాల్గలరతిదేవి భాగ్యసంపదఁగదా ప్రసవ
సాయకచచ్చి బ్రతికితివు. నైష ౭ ౧౩౮.

జ. ప్రాయిఁడి, ప్రాలుమాలిక, ప్రాల్మాలు.

ప్రాయి². వి. ౧. బియ్యము. (చూ నడుప్రాయి) ఇది బహువచనాంతముగానే ప్రయోగములందుఁ గన్పట్టుచున్నది.

క. పీలపెలుగందనోకరుని, పాలిటిదేబుద్ధి వైశ్య
బాలికవినవే, ప్రాలసరి తైలమమ్మియుఁ,
దాలాభముఁగొనద తొల్లి తక్షాలు మెచ్చన్.
కేయూర. ౨. ౭.

గీ. బ్రహ్మచారిభుజంబు మాత్రము నడింపుఁ
బ్రాలు ఆము. ౬. ౪౧.
భార. అను. ౩. ౧౯౪

(నడింపుఁబ్రాలు = దంపుడుబియ్యము)

౨. ధాన్యము. చూ. జిలకఱప్రాలు, జొన్నఁ
ప్రాలు, విప్పరిప్రాలు, పెం.

౩. అడుకులు, పృథుకములు.

సీ. పాలుదాలును ముద్గచేలుప్రాలును పేల్పు
చాలు మేలును గలవేలుపాఁడ.
ప్రబంధ. ౨౨౪.

౪. తలఁబ్రాలు.

శా. ... కంధుఁడు ప్రాలు పోసెఁ దలపైఁ
బూర్ణేందుబింబాస్యకున్. వీర ౩. ౧౪౪.

చ. మలె మనుమాలి చూడమున మానిని మున్తెఱుఁ
బ్రాలు కోయుంటో. అము. ౬. ౧౩౨.

మ. ... రఘుపుంగవుఁడు శ్రీ తమ తోయమృతఁబ్రా
ల్పెంచెన్ పాణిపంకజంబులన్.
ఉ. రా. ౧. ౨౩. కేలా. ౧. ౧౦౨.

౫. అక్షతలు.

గీ. ... చెప్పఁ, గౌరవ లా రాముఁడిచ్చె ముత్తి యపుఁబ్రాలు, కరఁకతోఁ జల్లి రవ వద గండ్లు రాశి అధ్య. రా. కిష్కి. ౦. ౨౩.

సీ. ... ప్రాలు నా నక్షతలు పలుకు ...

ప్రాయిఁడి. విశే. (ప్రాయి¹ + ఇడి) పౌరుష హీనుఁడు, పౌరుషము లేనివాఁడు.

ఉ. వాయకమున్ స్మరగంటిమియు నానయు నమ్మఁగఁజేసి చూడఁగా, దీయనతీక్ష్ మదీయగృహా మిప్పుడ వెల్వడఁ బ్రోచి రండు గా, లేయకలీఢ మైన మాని లేన్నఁగఁ జూతురు యన్యదూషితం, బాయఁగనైచుఁగా భటల ప్రాయిఁడి యైనను నిశ్చయించు నే. పారి. ఉ. ౯. ౮౦.

(వైరఁగా వకలు అపముద్రి.)

౨. భాగ్యహీనుఁడు, దరిద్రుఁడు, (పౌరుష హీనుఁడు, దీనుఁడు అని శ. ర.)

క. పోయి గొని పెట్టఁజాలక, ప్రాయిఁడిరై యరుగునతఁడుఁ బరదేశము దాఁ, బోయి నతఁడు మాఁడుఁ జెలల్, పోయిన కుంది వద్ది సహితముగఁ బెట్టఁదగున్. విజ్ఞా. వ్యవ. ౨౯

ద్వి. ప్రాయిఁడితనములఁ బనియు లే వింక, పోయును నని రేల విచ్చేయు మనుఁడు. పండితా. పురా. ౧౧౮. పా.

(ప్రాయిఁడితనముల పని = నిర్భాగ్యచేష్ట అని భావము.)

ప్రాయికము. సం. విశే. (అ. తా. అ.) తఱచైనది, బహుళము.

[illegible]. సం. వి. ఇ. పుం. గుజ్జము.

[illegible]. వి. (ప్రాయిక + [illegible]²) సముద్రము

మ. ... అవమిం జేర్కొనియున్నయట్టి విజ యస్మద్ధీశ్వరుం గాచిగా, [illegible] మస్మత్సిద్ధియని ప్రాయోటంబు గాఁ జొద్ధతిన్. నిర్వ. ౧. ౩౯.

క. వనవిధి రాయప్పను బ్రాయోజనముఁ న్పరతఁగ ... ఆం. భా. ౧. ౧౫౨. అధ్య. రా. బాల. ౧౫౨

ప్రాయోగికము. సం. విశే. (అ. తా. అ.) ౧. నిత్యప్రయోగార్హము. ౨. ప్రయుక్తము, ప్రయోగింపఁ బడినది

ప్రాయోపవిష్టుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) ప్రాయోపవేశము పూనినవాఁడు.

ప్రాయోపవేశము. సం. వి. అ. పుం. మరణార్థము ఉపవసించి కూర్చుండుట.

ప్రాయోపవేశనిక. సం. వి. అ. స్త్రీ = ప్రాయోపవేశము.

ప్రాయోపేతుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) ప్రాయోపవేశము పూనినవాఁడు.

ప్రారంభణము. సం. వి. అ. న. ౧. ఆరంభించుట. ౨. కడఁగుట.

ప్రారంభము. సం. వి. అ. పుం. ౧. ఆరంభము, మొదలుపెట్టుట. ౨. ప్రయత్నము, కడఁక.

ప్రారంభించు. సం. అ. క్రి. స. క్రి. మొదలు పెట్టు.

శా. ధీరోదాత్తుఁడు శత్రుజిత్తనయుఁ డద్దివ్యాశ్వమున్ దానుఁ బా, నీరజాక్షియు నెక్కె యయ్యతలమున్నిశ్శంక తత్స్వాశ్వరం, ప్రారంభించిన ... మార్క. ౨. ౩౨౯.

శా. ధీరోదాత్తపతి ప్రియాంవరము భక్తిప్రౌఢ యాతన్విదాఁ, ప్రారంభించె మహారణ ప్రియుఁడు సాంప్రత్యర్థితో మార్కండేయ. హరి. ఉ. ౪. ౧౧౭.

గీ. ప్రారంభించిన వేదపాఠమునకుఁ బ్రత్యూహమాచరించితో, యేకాలమ్మునఁ దన్ను బాధఁ బెట్టదేవు . . పాండు. ౩. ౩౩

ప్రారబ్ధము. సం. విణ. (అ. ఆ. అ.) ప్రారంభింపఁబడినది.

వి. అ. న. ౧. ప్రారంభింపఁబడిన కార్యము; పూనిక. దేహోద్యారంభకమగు కర్మవిశేషము. (కర్మము-ప్రారబ్ధము, ఆగామి, సంచితము అని మూఁడువిధములు, అందు ప్రారబ్ధము అనుభవించియే తీఱఁదగినది.)

ప్రారబ్ధి. సం వి. ఇ. స్త్రీ. ౧. ఆరంభము ౨. ఏనుఁగుకు కట్టుకంబము, ఆలానము.

ప్రారోహము. సం. విణ (అ. ఆ. ఈ. అ.) ప్రరోహణశీలము, మొలచునట్టి స్వభావము గలది. వి. అ. పుం. ప్రరోహము, మొలక.

ప్రార్ణము. సం. విణ (అ. ఆ. అ.) ప్రకృష్టమగు ఋణముగలది.

వి. అ. న. ప్రకృష్టమగు, ఋణము, ప్రధానమగు అప్పు.

ప్రార్థకుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. అడుగువాఁడు, ప్రశ్నించువాఁడు. ౨. వేఁడువాఁడు, యాచించువాఁడు. ౩. మనవిచేయువాఁడు-విల్యమ్సు.)

ప్రార్థన. సం. వి. ఆ. స్త్రీ. ౧. ప్రార్థనము ౨. (అలం.) గర్భసంధ్యంగభేదము.

శ్లో. రతిహర్షోత్సవానాంతు ప్రార్థనాభవేత్.

౩. ముద్రాభేదము. శ్లో. ప్రసృతాంగుళికౌ హస్తౌ విద్ధశ్లిష్టౌచ సమ్ముఖే, కుర్యాత్స్వహృదయే సేయం ముద్రా స్యాత్ప్రార్థనాభిధా.

ప్రార్థనము. సం. వి. అ. న. ౧. యాచనము, వేఁడుట, అడుగుట.

ప్రార్థనీయము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. అడుగఁదగినది. యాచనీయము. వి. అ. న. ద్వాపరయుగము.

ప్రార్థయిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) ౧. అడుగువాఁడు, వేఁడువాఁడు. ౨. వివాహార్థి, వరుఁడు.

ప్రార్థి. సం. విణ. (న్. నీ. న్.) ౧. వేఁడువాఁడు. ౨. అడుగువాఁడు.

ప్రార్థించు. సం. స. క్రి. ౧. వేఁడు. ౨. అడుగు. (శ. ర.)

మ. అని ప్రార్థించిన సద్విభుండు విని యత్యంతానుకంపార్ద్రుఁడై, యనిమిషున్ గింకరు తోఁడ . మార్క. ౨. ౧౨౪.

ప్రార్థితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. అడుగఁబడినది. ౨. వేఁడఁబడినది, శత్రుసంయతము. ౩. హింసింపఁబడినది. (శే. వి., త్రి. వి.)

ప్రార్దితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. హతము. చంపఁబడినది. ౨. యాచింపఁబడినది. ౩. అభియుక్తము.

ప్రాలంబము. సం. విణ. (అ. ఆ. అ.) వ్రేలాడునది. వి. అ. న. మెడనుండి సరిగా నురమున వ్రేలెడిపూదండ లోనగునది.

ప్రాలంబిక. సం. వి. ఆ. స్త్రీ. మెడనుండి సరిగా నురమున వ్రేలెడి స్వర్ణహారము, అలంతికాభేదము.

ప్రాలుమాలిక=పాలుమాలిక. వి. (√ప్రా ఉ.) ౧. సోమరితనము, బద్ధకము. (శ. ర.) ౨. ఒకానొక కావ్యదోషము, శ్లేషాదులనిర్వాహ యొప్పుటప్పుట కవి అవలంబింపకపోవుట.

సీ. ... [illegible] ప్రాలు [illegible] యము. [illegible]

మును రత్న మింటుపడునైన వాక్యదోష
మును ... ,   ప్రబంధ. టీ. ౧౭.

ప్రాలేయకరుడు. సం. వి. అ. పుం. = ప్రాలేయాంశువు.

ప్రాలేయము. సం. వి. అ. న. మంచు, హిమము, నీహారము.

ప్రాలేయరశ్మి. సం. వి. ఇ. పుం. = ప్రాలేయాంశువు.

ప్రాలేయశైలము. సం. వి. అ. పుం. = ప్రాలేయాద్రి.

ప్రాలేయాంశువు. సం. వి. ఉ. పుం. ౧. చంద్రుడు, చలివెలుగు. ౨. కర్పూరము.

ప్రాల్మా(లుమా)లు=లుపామాలు. అ. క్రి. (√ప్రాలు¹.)

౧. పోమరియగు, బద్ధకించు.

సీ. ప్రాల్మాలి మిగుల సార్వమిఁగ్రమ్ము క్రొ
మ్ముడిఁ దనికొలుగ్గ విరవాదిదండ విరియ.
ఆము. ౨. ౬౧.

వ. ఇట్లానష్టపూర్వద్విజన్ముండు కష్టమార్గంబున
నెలవి నెలఁతయుం దానును బ్రాలుమాలి.
పాండు. ౩ ౧౯.

౨. కక్కుఱితిపడు, ఆశపడు.

మ. ధర నై తోఁచుకటుంబరక్షణకుఁగాఁ
బ్రాల్మాలి .. కొలఁకింబడుస్థకవి
మను చ. ౧. ౯.

శా. ... యుత్సాహ్లండియు దొంగసొమ్ములకునై
యుల్లంబ్రాల్మాలికే.   విప్ర. ౫. ౩౫.

గీ. ఇంతమాత్రమునుభంబునకేల యుట్టి, పేరఁ
బ్రాల్మాలితి నటంచు విభుని జూము, చక్కఁ
జూతంగ సిగ్గయి క్రయ్యదిగ్గి.
శకా. కి. లాభా. విప్ర. ౫. ౧౦.

౩. అలయు, శ్రమపడు.

సీ. గృహకృత్యకరణసంభ్రమముఁ బ్రాల్మాలి
యొంటరియు నిద్దుర నెనయువారు.
ఇందు. ౩. ౯౭.

ప్రావ². వి. పద్ధతి, త్రోవ.

సీ. త్రిజగజ్జనులకు నతిపతిన్యాయ మై చాలిన
ప్రావ యాచార్యసేవ. వైజ. ౨. ౧౧౨.

విణ. ఒప్పైనది, చక్కనిది.

వ. సాయమనర్పం బూనినయయ్యురంబగు నిట్టులఁ
గట్టంబునకుఁ బ్రావ యగు త్రోవ యొట్టి
దనిన.   యయా. ౧. ౨.

క. .. నీ, కగవిడిచి పోయిదాన ప్రా,వగ శా
కాణాది యైన వలపులకంటన్.
కళా. ౩. ౧౯౧.

క. ఆవేళ మహీసారవు, రీమానం బైన యొదరు
యొకండు గడుం, బ్రావగ మారిదానుం దనఁ
గా వెలసినవాఁడు బంధుగణములు దానున్.

పరమ. ౧. ౧౭౬. క. ర. పా. (ప్రోవఁగ. ముద్రి.)

ప్రావ³. వి. ౧. దోషము.

నీతు వానిప్రావ కొట్టినది. (శ. ర.)

౨. కవనమందలి విపరీతార్థ సూచక మగు ఒకా
నొక వాక్యదోషము.

(ఇది చుట్టుప్రావయని భీమన.)

సీ. జల్లిమాటలు నపశబ్దములును జొజ్జుటల్లికల్
ప్రావలం దతుకు బలుకులును
ప్రబంధ. టీకా. ౧౭.

క. మొదలాట వడిమూఁడును, గదియింపక
యుత్తికట్టి కరమునవసువాఁ,డెక్క వచ్చెడి
నవళ్ల,యొదవిన యాచుట్టుప్రావ లాల్లరు
కృష్ణా.   ఛందోదర్పణము. ౪. ౭౧.

క. కొడుంగులకు సంధి సెగ్గులు, కొడమినపుప్రావి
దుష్టమదర్యూహ ఘాతలమున నిప్పెదు సెదవిన
మదిపిరి యమరంబడు నీకోదనినఁ జొట్టు
ప్రావిమగఁ గృతులక్.
కవిజనా. దోష. ౨౧.

ఆ. అవని భూపుండు పుట్టె వసుర కులమున్ధంగి,
బుధులంగురులు నయలబుద్ధిఁ దలఁప, విచ్చు
నష్టమతుల నితనికి శ్రీవాసు,దేవుఁ డనినఁ
బొట్టు ప్రావికృతుల. కవిజనా. ౦౪. ప.

ప్రావటము. సం. వి. అ. పుం. యవలు.

ప్రావడి. వి. (ప్రా¹ + వడి) ప్రాసము.

క. విలసత్పాదద్వయమున,ముల వర్ణగు సాద్యస్థి
యములు ప్రావళ్లు, స్నలకొని తమతమ
పాదంబులయతిపై నన్నిపాదములఁ బ్రాఁల
లమరుక్. కవిజనా. సంజ్ఞా. ౨౭.

ప్రావణము. సం. వి. అ. న. ౧. కప్పుకొను వస్త్రము, ముసుఁగు. ౨. ఉత్తరీయము.

ప్రావరము. సం. వి. అ. పుం. ౧. వెలుగు, కంచె. ౨. ఉత్తరీయము.

ప్రావారకీటము. సం. వి. అ. పుం. ఒక దినుసు కీటము.

ప్రావారము. సం. వి. అ. పుం. ౧. ఉత్తరీయము. ౨. కంబళి. (శ. ర.)

ప్రావాసము. సం. విశే. (అ. ఈ. అ.) ౧. ప్రవాసమునం దియ్యఁబడునది. ౨. ప్రవాసమునందు చేయఁదగినది.

ప్రావిరి. వి. (ప్రాఁత + విరి) ప్రాఁతపువ్వు, వాడి నలిఁగిన పువ్వు.

ఉ. తేఁటికలాలు కొంచ్య మరఁదించి ...
వాడినపెక్కువిరాది ప్రావిరుల్, కొలఁగఁ

ప్రభాతవాయువులు కోలఁ ఝుం ఝరి
దాతికోత్కృతిక్. ప్రాంచ. ౧. ౧౧౯.

ప్రావీణ్యము. సం. వి. అ. న. ప్రవీణత్వము, నేర్పు.

ప్రావు = పరవు. అ. క్రి. వ్యాపించుట. (శ. ర.)

ప్రావృట్కాలము. సం. వి. అ. పుం. వర్షాకాలము, వానకారు.

ప్రావృట్టు. సం. వి. ట. స్త్రీ. ౧. వర్షర్తువు.

ప్రావృడత్యయము. సం. వి. అ. పుం. ౧. వర్షర్తువుచివర. ౨. శరత్కాలము.

ప్రావృతము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. మిక్కిలి ఆవరింపఁబడినది, క్రమ్ముకొనఁబడినది, కప్పఁబడినది. ౨. కప్పుకొనఁబడినది. (దుప్పటి) వి. అ. పుం. న. కప్పుకొనువస్త్రము.

ప్రావృతి. సం వి. ఇ. స్త్రీ. ౧. ఆవరణము. వెలుఁగు, కంచె.

ప్రావృత్తికుఁడు. సం. వి. అ. పుం. దూతభేదము.

ప్రావృషాయణి. సం. వి. ఈ. స్త్రీ. కపికచ్ఛువు, దూలగొండి. ఔ.

ప్రావృషికము. సం విశే. (అ. ఈ. అ.) వర్షాకాలమునఁ గలుగునది
వి. అ. పుం. స్త్రీ. నెమలి.

ప్రావృషిజము. సం. విశే. (అ. ఆ. అ) ప్రావృట్కాలమునఁ బుట్టినది వి. అ. పుం తుపాను, ఝుంఝూవాతము, వానగాలి.
(శ్రీ. వి.)

ప్రావృషేణ్యము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. ప్రావృట్కాలమునఁ గలిగినది, ప్రావృట్కాల సంబంధి. ౨. వర్షాకాలమున వియ్యఁ

తగినది. (యుగానకు) ౩. వర్షాకాలమున చేయఁదగినది. వి. అ. పుం. ౧. కదంబము, కడప. చె. ౨. కుటజము, కొండమల్లె. చె. ౩. ధారాకదంబము, నీటికడిమి. చె.

వి. అ. స్త్రీ. ౧. కపికచ్ఛుర, దూలగొండి. చె. ౨. రక్తపునర్నవ, ఎఱ్ఱగలిజేరు.

వి. అ. న. ప్రాచుర్యము, పెల్లుఁదనము.

ప్రావృష్యము. సం. వి. అ. పుం. ౧. ధారాకదంబము, నీరుకడిమి. ౨. కుటజము, కొండమల్లె. ౩. వికంకతము, కానురేఁగు. చె.

ప్రావేణ్యము. సం. వి అ. న. సన్నని ఉన్ని కప్పడువస్త్రము. (విల్యమ్సు.)

ప్రా(ఁత)వేల్పు. వి. (√ ప్రాఁత) పూర్వదేవత, రాక్షసుఁడు.

వ. . వేల్పులుం బ్రావేల్పులును నవలప్రభావ
నానికేవంబుల మానకవాహనములఁ బ్రద
క్షిణంబులుఁ బ్రణామంబులుం జేసి
భీమ. ౪. ౯౧.

క. నిరులచెలి మగనియడుగునఁ, గర మరుదుగఁ
బొడమి ముజ్జగంబులయందున్, గరగిరిక
సెలఁపులనక్కర, విరిబోఁడి బొజంగ బ్రాఁత
వేల్పులగొంగా. అచ్చ. రా. ఆర. ౧.

ప్రావేశనము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. ప్రవేశించునప్పుడు ఇయ్యఁబడునది. ౨. ప్రవేశించునప్పుడు చేయఁదగినది.

ప్రావేశికము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. ప్రవేశమునకు సాధనమైనది.

ప్రావ్రాజ్యము. సం. వి. అ. న. ౧. సన్న్యాసిత్వము, సన్న్యసనము. ౨. పర్యటనవ్యాపారము, త్రిమ్మరితనము.

ప్రాశకుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) తినువాఁడు, భక్షకుఁడు.

ప్రాశనము. సం. వి. అ. న. ౧. కుడుచుట, భోజనము, ఆహారము.

ప్రాశనీయము. సం. విణ (అ. ఆ. అ.) తినఁదగినది, ఆహారింపఁదగినది.

వి. అ. న. ఆహారము.

ప్రాశస్త్యము. సం. వి. అ. న. ప్రశస్తత్వము, మేలిమి. ౨. స్తుత్యత, కొనియాడఁదగియుండుట.

ప్రాశాస్త్రము. సం వి. అ. న. ౧. ప్రశాస్తయనెడుఋత్విజునికర్మము. ౨. ఏలుబడి, ప్రశాసనము.

ప్రాశించు. సం. స. క్రి. ౧. తిను, భక్షించు.

సీ. దళకోజిచర్వితోద్వాంతపర్ణముకాని ప్రాశింప
రీతిల్లుఁ బరభృతంబు. చంద్రా. ౩. ౩౦.

గీ. శిష్టశాకాన్నలవముఁ బ్రాశించి తపసి, కోప
ముడిగించి పరపూర్ణకుక్షిఁ జేసె.
భాగ. ౧. ౩౨౪.

రం. రా అయో. ౮౮. పా. ౧౦. పం.

౨. ప్రాశనముచేయు, త్రాఁగు.

ద్వి. పాదోదకంబులు ప్రాశించికాని, యొదపఁ
గావింపఁ డితరసత్క్రియలు.
పండితా. పురా. ౯౩.

సీ. వసన బ్రహ్మక్షత్రివైశ్యులు . ముమ్మాఱు
ప్రాశించి మూతి యద్దము విడువ కొకమాటు
ముమ్మాటు కొనరఁ దుడిచి.
విజ్ఞా. ఆచా. ౫౩.

వ. ..అదుర్గంధరసంబులు నయినయుదకంబులు
బ్రహ్మతీర్థంబున హృదయపర్యంతంబు డిగ్గ
శుద్ధిబుద్ధ్యర్థంబు ప్రాశించునది.
కాశీ. ౫. ౨౦౧.

ప్రాశితము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. తినఁబడినది, భక్షితము. ౨. ప్రాశనముచేయఁబడినది. (శ. ర.) - వి. అ. న. ౧. తినుట, కుడుపు. ౨. పితృతర్పణము, పంచయజ్ఞములలో నొకటి.

ప్రాశిత్రము. సం. వి. అ. న. యజ్ఞమందు బ్రహ్మ నుద్దేశించి యియ్యఁబడు పురోడాశాది భాగము.

ప్రాశువు. సం. వి. ఉ. పుం. కుడుపు.

ప్రాశ్నికుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) ౧. ప్రశ్నచేయువాఁడు. ౨. ప్రశ్నోత్తరదానమునకుఁ దగినవాఁడు. ౩. సభ్యుఁడు. (త్రి. వి.)

ప్రాసంగము. సం వి. అ. పుం. కాఁడికి ముందటికాఁడి.

ప్రాసంగికము. సం. విణ. (అ. ఈ. అ) ౧. మిక్కిలిసంగము (కూడిక) వలనఁ గలిగినది. ౨. కూడిక గలది, సంబద్ధము. ౩. ప్రసంగవశమున వచ్చినది, ప్రస్తావవశముగాఁ గలిగినది. ౪. ప్రస్తుతాంశమునకు సంబంధించినది. ౫. యుక్తసమయముగలది, తగినతఱితోడిది.

ప్రాసంగ్యము. సం. వి. అ. పుం. కాఁడి మోపెడి ఎద్దు.

ప్రాసఁగు. వి. సస్యవిశేషము.

సీ. ఏకోట విరిపోట నిరుకారునం బండుఁ బ్రా
సంగువరి చేలఁ బసిఁడిచాయ.

భీమ. ౨. ౫౪.

మ. బలుమల్ పండెను దొండమూక్కుపడిరొం
బ్రాసంగుఁజేల్ .. శివరా. ౪. ౧౯.

ఉ. ప్రాసఁగువిత్తువంటిగొలు పాఱుకోలంబునఁ
బుట్టి ... పాండు. ౩. ౩.

(స్వచ్ఛమైన దని భావము.)

ప్రాసకము. సం. వి. అ. పుం. ౧. ప్రాసము ఈఁటె. ౨. పాచిక, పాశకము.

ప్రాసనము. సం. వి. అ. న. త్రోయుట, వేయుట. ౨. పరఁదోయుట, దిగద్రొబ్బుట. (విల్యమ్సు.)

ప్రాసము. సం. వి. అ. పుం. ౧. త్రోయుట, క్షేపము. ౨. ఈఁటె, కుంతము. ౩. పద్యపాదమున రెండవయక్షరము. (ఇది తెనుఁగునందే.)

శ్లో. . తతి రాద్య మనంతరాక్షరం ప్రాసః
ఆంధ్రశబ్ద చింతామణి. సంజ్ఞా. ౧౨.

ప్రాసవము. సం. విణ (అ. ఈ. అ.) ప్రసవసంబంధి. (ప్రసవము = పువ్వు.) (శ. క.)

ప్రాసాదకుక్కుటము. సం. వి. అ. పుం. (మఱగిన) పావురాయి. (త్రి. వి.)

ప్రాసాదప్రస్తరము. సం. వి. అ. పుం. ఇంటి బోడిమిద్దె. (డాబా.)

ప్రాసాదమండన. సం. వి. అ. స్త్రీ. ఒక దినుసు పూరిదళము. (విల్యమ్సు.)

ప్రాసాదము. సం. వి. అ. పుం. ౧. నగరు, రాజభవనము; సౌధము, హర్మ్యము. ౨. దేవళము, దేవగృహము. ౩. ప్రేక్షకులు కూర్చుండుటకై యెత్తుగా వైచినరంగము. (విల్యమ్సు.)

ప్రాసాదికము. సం. విణ. (అ. ఈ. అ.) ౧. ప్రసాదముగా నియ్యఁబడినది. ౨. ప్రసాదము గలది. ౩ సుందరము, అందమైనది. (విల్యమ్సు.)

ప్రాసించు. స. క్రి. (సం. ప్రాశించు) భక్షించు, తిను.

ద్వి. తనసతియును దాను తత్ప్రసాదంబు, నను
రక్తిం బ్రాసించి ...
ద్వి. పరమ. ౨. ౧౯౦. పా.

ప్రాసికుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) ప్రాసాయుధధారి, ఈఁటెకాఁడు.

వి. అ. పుం. ఈఁటెతో యుద్ధముచేయుబంటు.

ప్రాస్థానికము. సం. విణ. (అ. ఈ. అ.) ప్రస్థాన (ప్రయాణ) సమయమునకు సంబంధించినది. ౨. ప్రయాణమునకు కనుకూలమైనది. (యాత్రకుఁ దగుమంగళ ద్రవ్యము లగు శంఖదధ్యాది.)

ప్రాస్థికము. సం. విణ. (అ. ఈ. అ.) ప్రస్థము కొలఁది గలది. ౨. ప్రస్థముచే కొనఁబడినది. ౩. ప్రస్థము పట్టునది. ౪. ప్రస్థపరిమిత ధాన్యాదికము విత్తఁదగినది. (క్షేత్రము)

ప్రాహము. సం. వి. అ. పుం. నృత్యోపదేశము.

ప్రాహ్ణము. సం. వి. అ. పుం. ఉదయము మొదలు పదిగడియలవఱకుఁ గలకాలము, వేఁబగలు.

ప్రాహ్ణేతనము. సం. విణ. (అ. ఈ. అ.) ప్రాహ్ణసంబంధి, ప్రాహ్ణమునఁ గలుగునది.

ప్రి

ప్రిదిలపఱుచు. స. క్రి. (√ప్రిదులు) పోఁగొట్టు.

గీ. పెలుపులపెల్లు మాపొంటి యాలకించి
పెదలఁ జావకొడుకుల గెల్లఁ ప్రిదిలపఱిచి,
పోఁకకి ... అచ్చ. రా. బాల. ౭౯.

ప్రిదులఁబోవు=ప్రిదులు. (తొలఁగిపోవు, తప్పి పోనిపోవు.)

క. ప్రిదులంబోవఁగ నీక చంపుటయు కాటి
రంబు. హరివ. ౩. ౬౫.

ప్రిదులిపోవు = ప్రిదులఁబోవు. (√ప్రిదులు)

వ. మఱియు నందంద తఱుమూచుం బ్రిదిలి
పోవుచు నిక్తెలుంగునం దార్పుసయుయం
బున. భా. రా., అర. ౨. ౫౨.

ప్రిదులు. అ. క్రి. ౧. విడియు.

సీ. ప్రిదిలి కైరవదళక్రేణి కొప్పున దీపెు కళ
కాంతపంక్తుల బలము లాకె.
మను. ౩. ౨౩.

౨. పదలు.

క. తెల్లము గ నుతుపడుట విని, జ ల్లని
డెందంబు పెదర సంధులు ప్రిదులన్.
భార. ద్రో. ౨. ౨౮౪.

క. హృదయము మదరంగ సంధులు, ప్రిదులంగఁ
జిత్తము గలంగఁ బెంజము టాదవన్.
భా. రా. అర. ౨౭౭.

౩. జారు, గళితమగు.

ఉ. శ్వేనముఖంబునం బ్రిదిలి చొచ్చెర మేదినిఁ
బడ్డకారికన్. మార్క. ౮. ౨౪౨.

క. ... ఒకభంగిఁ బ్రిదిలి పడి యది ..
భోజరా. ౪. ౨౩.

ద్వి. పెదవులు దడవుచు బిగిచన్నదోయిఁ,
బ్రిదిలినపయ్యెద బిగియఁ జేర్చుచును ...
రం. రా. అర. ౧౮౯. పా. ౮. పం.

౪. ఊడు, విడిపోవు.

గీ. కీలు ప్రిదిలి తటిల్లత నేలఁ బడిన ...
హ. సం. ౫. ౫౩౭.

గీ. పెంపు గను పొన్నలుంగుంపు ప్రిదిలి జారు.
వసు. ౭. ౧౧.

సీ. అనయంబుఁ దివ్వనియమునవ గనయంబు
ప్రిదులంగ మెలఁగి పో ర్కాదవఁజేయు.
భార. శ్రీ. ౨. ౧౩౩.

చ. ప్రిదిలినసీవిఁ గేల సవరించు తలోదరి
తొత్తుఁ గాంచి ... వైజ. ౩. ౯౭.

౫. తగ్గు, క్షీణించు.

వ. అట్టియెడ సుభయులంబుల సుభయులబల
బులును ... చలంబులు వదలక బలంబులు
ప్రిదులక పేరంబు కదలక ...
శుక. ౪. ౯౯.

ఉ. ప్రిదులని కార్యసంపదలఁ బెట్టినదండలు ద్రివ్వఁగ రెండు గడుఁగుచు హుంకరించుచును గైదువుఁ బాపుచుఁ. కళా. ౮. ౧౦౨.

క ... తెలుఁగని యుండద్రింబులు, వెవరయ్యా నీ కొసఁగుడుఁ బ్రిదులనిబద్ధిన్
నీలా. ౧. ౧౧౫

౬. తొలఁగు, తప్పు, తప్పుకొనిపోవు.

క. అన ఘుమఘుమాయఁ డిట్లను, జననాయక దీనికై విచారం బేలా విను ముట్టిచేరు తాక్కొట, వెనుపాతముగఁ గోయ రాద ప్రిదులక యుండదే. విక్రి. ౨ ౮౪.

ద్వి. ఎక్కైనమందు మీ విట్టారగింపఁ బెట్టుడు నీరూన ప్రిదిలితోనే. బసవ. పు. ౫. ౨౫.

చ. (వాయునందనుఁడు.) మహోగ్రహుం బునన్ బ్రిదులంగనీక పట్టుకొని.

౭. పోవు.

ఆ. (పురధుఁదను రాజర్షి ... నియతభోజియును ననంగుఁడునై, ప్రీతిదపమునందుఁ బ్రిదుల నీక. మార్క. ౭. ౨౮౦.

గీ. ... పెక్కుజాల్లు తదావ్యాసన ప్రిదులనీని, ఘనవిభూషాదులు .. కళా. ౮. ౧౦౭.

౮. పడు, పతితమగు, ఊడిపడు.

ఉ. అది పోషూవ్యాయమైన గర్భముగఁ జేప్రియా య త్రైము విక్కలాపదియు గైకొని తాల్ప్రి యుంతవ ధరించపంచాల తుర్యేస్థలిన్ బ్రిదులన్ వైచినఁ జూచి ...
హరి. పూ. ౩. ౫.

ఉ. పోరింబోరి, స్మృతదంత బుక్క లెమ్ముదంచు వెత్తుత నంజాడు గ్రావ్య ప్రేవులన్ ప్రిదిలి కదిండి నా ఉదదిఁ జేరొక్కన వెంఁదిరి [illegible]టులన్. అ. రా. యుద్ధ. ౧. ౨౫.

ద్వి. బల్లిదుచేతిలోఁ బడినధనంబు పిల్లి పట్టిన దొప్పు ప్రిదులకపోరు.
ద్వి. హరి. ఉ. ౧౩౦౮.

౯. (మాట) వెలువడు.

క. .. మాటల్, ప్రిదులక హృదయం బెరియఁగఁ, బెదవులు దదవుచును
భాగ. ౩. ౪౪.

౧౦. వెనుదీయు. సంకోచించు.

ద్వి. తలసాల నిలుచున త్రతి పెట్టరుమనుటఁ బెలుచఁ దుమ్మినఁ, భీతిఁ బ్రిదులుచు నిలిచి.
ద్వి. హరిశ్చ. ఉ. ౯౯౮.

క. మాతల్లి కూఁతు నల్లుని చేతెలఁగుదుఁ జూతు ననుచు చెప్పెదుఁ గదు వాం, ధాతప్ర రయై యున్నది, ప్రీతి దొలఁబ్బంగ రమ్ము ప్రిదులకు బావా. చెన్న. ౩. ౧౮౪.

జ: ప్రిదిలపఱచు, ప్రిదులఁబోవు, ప్రిదులిపోవు.

ప్రియ = పిర. వి. కానిలో నాల్గవ భాగము.
(క. ర., గ్రా.)

ప్రియ. సం. వి. ఆ. స్త్రీ. ౧. ప్రియురాలు, భార్య. ౨. ఆడుది.

ప్రియంకరణము. సం. విణ. (అ. ఆ. అ.) అప్రియమును ప్రియముగాఁ జేయుటకు సాధనమైనది.

ప్రియంకరి. వి. ఈ. స్త్రీ. ౧. శ్వేతకంటకారి, తెల్లవాఁకుడు. చూ. ౨. బృహజ్జీవంతి. చూ. ౩. అశ్వగంధ, పెన్నేరు. చూ.

ప్రియంకరుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) ౧. ప్రియమును జేయువాఁడు. ౨. ఇంపయిన వాఁడు.

ప్రియంగువు. సం. వి. ఉ. స్త్రీ. ౧. ప్రేంకణము. చూ. ౨. రాజిక, వల్లాక. చూ. ౩. కంగు ధాన్యము, కొఱ్ఱలు ౪. పిప్పలి. చూ. ౫. కటుకరోహిణి.

ప్రియంభవిష్ణువు. సం. విణ. (ఉ) = ప్రియంభావుకము.

ప్రియంభావుకము. సం. విణ. (అ. ఆ. అ.) ప్రియమగునది.

ప్రియంవదము. సం. వి. అ. పుం. ఒకానొక పక్షి.

వి. అ. స్త్రీ. ద్వాదశాక్షర పాదకమగు ఛందోవిశేషము. పాదమునకు పండ్రెండక్షరములు గల వృత్తవిశేషము.

ప్రియంవదుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ఇంపుగా మాట్లాడువాఁడు, మధురభాషి, ౨. ఇచ్చకమాడువాఁడు.

వి. అ. పుం. ౧. ఒక గంధర్వుఁడు.

౨. ఒక ఖేచరుఁడు

ప్రియకము. సం. వి. అ పుం ౧ చిత్రమృగము, చిత్రవర్ణముగలజింక. ౨ పీతసాలకము, వేఁగిస. ‡. ౩. నీపము, కదప. ‡ ౪. ప్రియంగువు, ప్రేంకణము. ‡. ౫. ధారాకదంబము, నీరుకడిమి. ‡. ౬. అసనము. ‡ ౭ తుమ్మెద. ౮. పక్షివిశేషము ౯ ఊసరవెల్లి (విల్యమ్సు.) ౧౦ కుంకుమము (శ ర)

ప్రియకర్మము. సం వి. న్ న. ౧ ప్రియమైన కార్యము. ౨. ప్రీతికలుగునట్లు నడుచుకొనుట.

ప్రియజీవము. సం. వి. అ పుం. శ్యోనాక వృక్షము.

ప్రియత. సం. వి. ఆ. స్త్రీ. ప్రియత్వము.

ప్రియతమము. సం. విణ. (అ. ఆ. అ) మిక్కిలి ప్రియము. వి. అ. పుం. మయూర శిఖా వృక్షము.

ప్రియతోషణము. సం. వి. అ. పుం. రతిబంధ విశేషము.

శ్లో. నారీపాదౌ స్వహస్తేన ధారయే [illegible] పరి, స్తనాపీడకరః కామీ కామయే త్ప్రియ తోషణః. (రతిమంజరి.)

ప్రియత్వము. సం. వి. అ. న ౧. స్నేహము. ౨. ప్రేమ.

ప్రియదర్శనము. సం. విణ. (అ. ఆ. అ.) చూచుట కింపయినది, సుందరము. వి. అ. పుం. ౧. చిలుక. ౨. క్షీరికావృక్షము.

ప్రియదర్శి. సం. విణ. (న్. నీ న్) ప్రీతితో జూచువాఁడు. వి. న్. పుం. అశోకుఁడనురాజు.

ప్రియ(ం)పడు. అ క్రి. (ప్రియము + పడు) ఇష్టపడు.

ఉ. వీరకుమార! రాజును నిను వేఁడెదఁ బ్రార్థన
సల్పుమయ్య కెంపార మఘం బొనర్పఁగఁ
బ్రియంపడి దక్షిణ లేమి వచ్చితిన్.

మార్క. ౩. ౮.

చ. ధృతరాష్ట్రనామనకు దాన నపాయము
లేకయుండఁ గోప ముడిగి వీరు సేయుదురు
బాంధవ మిజ్జగమున్ బ్రియంపడున్.

భార. ఉద్యో ౧. ౩౯.

క. ఈరూపము కడుఁ బ్రియపడి, గౌరవమునఁ
దాల్చి పేర్కఁ గ్రాలెదవు .

భా. రా అర. ౨. ౩౯౮.

ద్వి. ఇట్టు మేల్కని మాఁడఁ బ్రియపడువారు.

పండితా. పర్వ. ౩౫౦.

ప్రియపుత్రము. సం వి. అ. పుం. పక్షివిశేషము. (విల్యమ్సు.)

ప్రియప్రాయము. సం వి. అ. న. పలుకుబడిసొంపు, వక్తృత్వము.

ప్రియభాషి. సం. విణ (న్. ణీ. న్.) ప్రియముమాటాడువాఁడు.

ప్రియమధువు. సం. విణ. (ఉ) మద్యము ప్రియమైనవాఁడు. వి. ఉ. పుం. బలరాముఁడు.

ప్రియము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ఇష్టము. ౨. ఇంపయినది, మనోజ్ఞము. ౩. ప్రేమగలది, ప్రేమించునది. ౪. హెచ్చువెలగలది. (విల్యమ్సు.) వి. అ. పుం. ప్రియకమను మృగవిశేషము. వి. ఆ. స్త్రీ. ౧. చిట్టేలి. †. ౨. వృత్తాంతము. ౩ మద్యము. ౪. ఒక దినుసు మల్లె †. వి. అ. న. ౧. ఋద్ధిఅనెడి ఓషధి. † ౨. జీవకము అనెడి ఓషధి. † ౩ వలపు, నెయ్యము. ౪. దయ, అనుగ్రహము. ౫. సంతోషము.

ప్రియవక్త. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) ౧. ఇంపుగా మాటాడువాఁడు, ౨. ఇచ్చకములాడువాఁడు.

ప్రియవచనము. సం విణ. (అ. ఆ అ.) ప్రియములైన మాటలాడునది వి. అ. న ఇచ్చకపుమాట

ప్రియవర్ణి. సం. వి. ఈ. స్త్రీ. ప్రియంగువు. †

ప్రియవల్లి. సం. వి ఈ. స్త్రీ = ప్రియవర్ణి. †

ప్రియవాది. సం. విణ. (న్. నీ. న్) ౧ ప్రియము మాటాడువాఁడు, ౨ ఇచ్చక మాడువాఁడు.

ప్రియవాదిక. సం. వి. ఆ. స్త్రీ మంగళవాద్యధ్వని.

ప్రియసందేశము. సం. వి. అ. పుం. ౧. ప్రియమైన వృత్తాంతము. ౨. ప్రియమైన సంవాదము. ౩. చంపకము, సంపెంగ. †.

ప్రియసఖము. సం. వి. అ. పుం. ఖదిరము, చండ్ర. †.

ప్రియసాలకము. సం. వి. అ. పుం. అసనము. వేఁగిస. †.

ప్రియాంబువు. సం. వి ఉ. పుం. మామిడిచెట్టు.

ప్రియాపత్యము. సం. వి. అ. పుం. కంకపక్షి. రాఁబులుఁగు. (శ. ని.)

ప్రియాలము. సం. వి. అ పుం ౧. మోరటి. †. ౨. అసనము. †. వి అ. స్త్రీ. ద్రాక్ష. †.

ప్రియుఁడు. సం. వి. అ పుం. భర్త, మగఁడు.

ప్రియుతనము. వి. ప్రియత్వము.

ఆ॥ తదుపచారములకు నోడఁగుచు నేలమ్మ,
నాకు నిన్నితు ప్రియుతనంబు లనిరొ.

పరమ. ౫. ౩౨౩.

ప్రియోక్తి. సం. వి. ఇ. స్త్రీ ౧. మంచిమాట. ఇంపయినమాట ౨. చాటువాక్యము, ఇచ్చకము.

ప్రీ

ప్రీణనము. సం. విణ. (అ. ఈ. అ) ప్రీతి కలిగించునది, తృప్తిఁబుట్టించునది. వి. అ. న. ౧ తృప్తిఁబుట్టించుట, తర్పణము. ౨. రక్షణము.

ప్రీణము. సం విణ (అ ఆ అ.) ప్రీతినొందినది, తుష్టినొందినది ౨ పురాణము, ప్రాతది. ౩. పూర్వము, మునుపటిది.

ప్రీణసము. సం. వి. అ. పుం. చేఁపపిల్ల.

ప్రీణితుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) తృప్తి కలిగింపఁబడినవాఁడు, సంతోషితుఁడు.

ప్రీతి. సం. వి. ఇ. స్త్రీ. ౧. హర్షము, ఉబ్బు. ౨. ఆహ్లాదము. సంతోషము. ౩. తృప్తి, తనివి ౪. దయ, కనికరము. ౫. ప్రేమ, వలపు. ౬. ఆసక్తి, తగులు, స్నేహము. ౭. ప్రసాదనము,

కలఁకఁ జేయుట. ౪. విష్కంభాది యోగము లలో నొకటి. ౫. మన్మథుని భార్యలలో నొకతె.

ప్రీతిజుష. సం. వి. ఆ. స్త్రీ. అనిరుద్ధుని భార్య. ఉష.

ప్రీతిదత్త. సం. విణ. (అ. ఆ. అ.) ప్రీతిచేత నియ్యఁబడినది. వి. అ. న. (అత్తగారిచేతఁ గాని మామగారిచేతఁగాని ప్రేమచే నియ్యఁబడినదియు, పాదవందనకాలమునం దియ్యఁబడినదియు నైన) స్త్రీ ధనము.

ప్రీతిదాయము. సం. వి. అ. న. ప్రీతితో నిచ్చు దానము, కానుక.

ప్రీతిదుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ప్రీతిని కలిగించువాఁడు. వి. అ. పుం. విదూషకుఁడు.

ప్రీతుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ప్రీతిఁ బొందినవాఁడు, ముదితుఁడు. ౨. తనిసినవాఁడు, తృప్తినొందినవాఁడు. ౩. ప్రియుఁడు.

ప్రు

ప్రుంగుడు = పుంగుడు. వి. శ్విత్రము, తెల్ల కష్టము. (శ. ర.)

పృశ్ని. సం. వి. ఇ. పుం. ౧. సూయి. ౨. అగ్ని. (శే. వి.)

ప్రుచ్చు = పుచ్చు. అ. క్రి. పుచ్చిపట్టు, పురుగుపట్టు.

ఉ. దేవనగంబు పాఁతగిలి త్రెళ్లిన నం దొక
కీడు గల్గునే యావనజాక్షి నిట్లు చెదనాడిన
నక్కట నోరు ప్రుచ్చదే.

సీ. మడుగులు పసులకాల్మడిఁ బ్రుచ్చదొరుగండి
క్రంతలు పెనురొంపి ప్రంతలయ్యె.

హరి. పూర్వ. ౭. ౫.

మ. ... పీఁదు పటులో పాయొత్తుఁడై రొప్పుదుం,
బిదుగం బ్రుచ్చ్వడునోరు ... భాగ. ౬. ౧౨.

ప్రువ్వఁగదిట్టు = ప్రుచ్చునట్లుతిట్టు, పడఁదిట్టు, అధికముగాఁ దిట్టు.

చ. పురమిజనంబులెల్ల నినుఁ బ్రువ్వఁగఁ దిట్టఁ
గవింపుమన్కి— భార. ఉద్యో. ౨౧౦.

సీ. జనులు ప్రువ్వఁగఁ దిట్ట నడిఁ గోర్చి యార్జించె
ఐశ్వర్యతో హారవృత్తిఁ బనీఁడి ప్రాఁగు

పాండు. ౩. ౧౦౫.

జ. ప్రుప్పి, ప్రువ్వు.

ప్రుప్పి = పుప్పి. వి. (√ప్రుచ్చు.) ౧. పుచ్చుట. (శ. ర.)

౨. రత్నదోష విశేషము

క. ఈ రత్నమునకుఁ బ్రుప్పియు, గారయు
కర్కశమునఁ గకసరులు మాఁడే, పారుపవి
యెల్లఁ దెలియక, వారికి ధరియింప జగతి వల
దెవ్వరికిన్. రత్నపరీక్ష. ౨౪.

ప్రువ్వు=పరువు. వి (√ప్రుచ్చు) పురుగు, కీటము

క. వినుకూడుగూరపాకము, గనుగొని ప్రాయి
వాపిడింపఁగా నప్పుడసం, జనితములై ప్రువ్వులు
గల, గొనమిలమిలపొందలు .

భార. శాస. ౨౦.

శా. ప్రువ్వుల్ గారుచు నీచుకంపుఁ గుఱుచున్
గోఁతై . మల్లభూ. నీతి. ౯.

క. ప్రువ్వులఁ బాములు మొదలుగఁ గ్రొవ్వ
గఁ నెందుఁ బరఁగి కొని కాలించున్.

హరి. ఉ. ౯. ౫౨.

ప్రుషితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. చల్లఁబడినది. తడుపఁబడినది. ౨. సేవింపఁబడినది, ౩. పూరింపఁబడినది.

ప్రుష్టము. సం. విణ. (అ. ఆ. అ.) కాల్పఁబడినది, దగ్ధము.

ప్రుష్వము. సం. వి. అ. పుం. ౧. వర్షర్తువు. ౨. జలబిందువు. విణ. (అ. ఆ. అ.) వేఁడిమైనది.

ప్రుష్వుడు. సం. వి. అ. పుం. సూర్యుఁడు.

ప్రె

ప్రెక్కణము = పెక్కణము. (సం. ప్రేంఖణమ్.) వి. ౧. అభినయముతోడి నృత్యము.

గీ. ఒండుపనులకు వెలపు లేకునికిఁజేసి, యభ్య
సించితి శైశవమాదిగాఁగ, దండలాసక విధ
మును గుండలియును, ప్రెక్కణంబు తెలం
గును పేరణంబు. భార. విరా. ౧. ౨౪౦.

౨. మల్లరంగము.

వ. అనిచెప్పి తన యియ్యకొని గర్జించి గజాల
స్యంబునం ప్రెక్కణంబుచొచ్చి భూపాలుని
ముందట భుజాస్ఫాలంబుచేసి ప్రెక్క-
మరలునెడ. భార. విరా. ౨. ౧౪.

(శ. ర. పా 'అంగణంబుసొచ్చి' ముద్రి. పా)

ప్రెగడ = ప్రెగ్గడ. వి. ౧. మంత్రి, అమాత్యుఁడు.

క. ప్రెగడల మనసులు విరసము, లగుగతి నడపు
రిపురాజ్య మరసి విభిన్నం, బుగఁజేసి.
భార. ఆశ్ర. ౧. ౪౦.

క. . ప్రెగడలకుం జెప్పి తీర్పు పెంపేర్పడఁ
గన్ .. భార. ఉద్యో. ౨. ౯౫.

సీ. ప్రెగడ ప్రెగ్గడయనఁదగుఁ బ్రధానుండు.
ఆం. భా. ౨. ౧౯౩.

౨. ప్రధాన పురుషుఁడు. (శ. ర.)

ఇది కొన్ని గృహనామములకుఁదను గనఁబడు చున్నది.

ఉదా. తల్లాప్రెగడ, రెబ్బాప్రెగడ మొ.

ప్రెగ్గడ = ప్రగడ. ప్రగ్గడ, ప్రెగడ, ప్రెవడ. వి. (పేరు+కడ.) ౧. అమాత్యుఁడు, మంత్రి.

ఉ. పిలిచినఁగాక నీవుగాక ప్రెగ్గడ పేరఁబలుండు
తంగి .. ఉ. హరి. ౪. ౧౯౯.

చ. అనవుడు నిట్లనున్ విదురుఁడక్కట ధర్మ
సుతుండు బాంధవుం, డును చెలికాఁడునుం
దగు భటుండును ప్రెగ్గడయున్ గురుండుఁ
గాఁ, గా నృపవరేణ్యునీకు ...
భార. ఉద్యో ౨. ౨౪. దశకు. ౧౧. ౫౫.
ఆం. భా. ౨. ౧౯౩.

౨. ప్రధాన పురుషుఁడు. (శ. ర.)

జ ప్రెగ్గడసాని.

ప్రెగ్గడసాని. వి. (ప్రెగ్గడ + సాని.) మంత్రి భార్య.

సీ. ప్రెగ్గడసాని నా వెలయుమంత్రి. గీ.
భార్య ఆం భా. ౨. ౧౦౪.

ప్రెబ్బొత్తి. విణ (పేరు¹ + బొత్తి.) పెద్ద గుంపుగానున్నది.

(కి). విణ. నిశ్చయముగా అని శ. ర.)

ద్వి. ప్రెబ్బొత్తి పెయ్యలపెద్ద రొక్కరుఁడు
బసవ. పు. ౫. ౧౩౧. పా. ౨౯. సం.
(తల్లాణ. ౫. అని శ. ర.)

(ప్రాతప్రతి ప్రా, ప్రెబ్బొంత క్రొత్తప్రతి
పా.) ౫. ౪౫౯. సం.

ప్రెవడ = ప్రెగడ. (శ. ర.)

ప్రే

ప్రేంకడము = ప్రేంకణము¹.

సీ. ... ప్రేంకడ మనఁగను ప్రేంకణ మనఁ
జోఁచుఁ బ్రియంగువు. ఆం. భా. ౨. ౪౯.

గీ. అంబుజాసన రొమ్ముకొల గానంబు సేయఁ,గడు
వికాసంబు నొంది ప్రేంకడపుఁదరువు, నతి
రొలసంగ నవీనప్రభూత విసర, విగళిత
సంతానశాసనములను. దమ్ము. ౩. ౩౫.

(శ. ర. పా. ప్రేంకణము. మద్రి. పా.)

ప్రేంకణము¹ = పేరింకణము. వి. (సం. ప్రియంగు.)

౧. ప్రియకంగువు, ప్రియంగువు.

జగత. జాతి పేరింకణము జగ నీపాటల.

శశాం. ౨. ౧౧౭.

సీ. కళికి పేరింకణముచెంగటఁ బాడి పాగడపై కుమిలిని విడి ముదురుకుత్తు లాడె.

ఉ. రా. ౬. ౩౭.

మ. . . పేరింకణము వ్వంపఁగ గోఁగును వ్యకుళముం గంకెలియు న్మావియున్.

రామా. ౧. ౧౫౦.

౨. పిరియాకంగువృక్షము.

రగడ. ప్రదుకు మల్లన గంధవాడికి నీపేరింకణము, దదయ కిటు నీ కిత్తుఁ దగ రత్నకంకణము. మనుచ. ౩. ౭౪

ప్రేంకణ(ము)². వి (సం. పేరింఖణమ్) ఒక విధమైన నృత్యము.

ఉ. అమరవరేణ్య పేరింకణము లాడెడువేలుపులేమఁ జూచి. పార. ౧. ౨౫

సీ. కిరములఁ గలశముల్ చేర్చి కొందలు భక్తులాక్కడఁ బ్రేంకణల్ ద్రొక్కఁగాను.

హం. మా. ౨. ౧౧౪.

ప్రేంఖ. సం. వి. అ. స్త్రీ. ౧. డోల. ౨. నృత్యము. ౩. పరిభ్రమణము. త్రిమ్మరుట. ౪. గృహభేదము. ౫. అశ్వగతి విశేషము.

ప్రేంఖణము. సం. విణ. (అ. తు. అ.) ౧. పరిభ్రమించునది, త్రిమ్మరునది. వి. అ. న. [illegible] ౧. [illegible], ఉయ్యాలలాడుట. ౨. డోల. ౩. ఒక్క అంక [illegible], [illegible]) [illegible]

విశేషము. (శ్లో. గర్భావమర్శరహితం ప్రేంఖణం హీనవాణుకమ్ అసూత్రధార [illegible] విష్కమ్భప్రవేశకమ్, నియుద్ధసంఫేటయుతం సర్వవృత్తి సమాశ్రితమ్. ౪. పర్యటనము. ౫. ప్రవేశము. శ. ర.) ౬. నృత్యవిశేషము.

ప్రేంఖితము. సం. విణ. (అ. ఆ. అ.) ఊఁపబడినది, ఉయ్యాలఁగలది. ౨. కంపితము, కదల్పఁబడినది.

ప్రేంఖుఁడు. సం. వి అ. పుం దాసుఁడు. (శ. వి.)

ప్రేంఖోలనము. సం.వి.అ.న =ప్రేంఖోలము.

ప్రేంఖోలము. సం. వి. అ. పుం. ౧. డోలనము ఊఁగుట. ౨. అల్లలాడుట, కదలుట.

ప్రేంఖోలించు. సం. అ. క్రి. వ్యాపించు.

క. శృంఖానుశృంఖరింఖా సంఖాతవసుంధరారజమ్ములు చదలం, బ్రేంఖోలింపఁగ సంఖ్యాకంఖాటం బేరవరిగి కామాతురతన్.

వరాహ. ౫. ౯౬.

ప్రేఁప్రాలు. వి. బి. (ప్రేలు + ప్రాలు.) ప్రేలగించాలు.

గీ. తలఁచు, బ్రహ్మాన్యదేవస్వములకు మెగ్గ, కప్పఁ జిచ్చిడి ప్రేఁప్రాలు కొలకఁ దివురు .. చెప్రచెంపుడ మాప్రాహ్మణ బ్రువుండు.

(శ. ర. పా. పేలాలు మద్రి. పా.)

పాండు. ౪. ౧౯౬.

ప్రేక్ష. సం. వి. ఆ. స్త్రీ. ౧. చూచుట, చూపు, ఈక్షణము. ౨. తోఁచిక, కనఁబడుట. ౩. ప్రేక్షకత్వము. ౪. జనసామాన్యమునకు ఆదరవు ప్రదర్శనము. ౫. నృత్యదర్శనము. (శ. ర.) ౬. [illegible] కర్మ [illegible] ఒక

వివదమానులయొక్క శుభాశుభములు పర్యాలోచనము. ౮. చెట్టుకొమ్మ ౯. బుద్ధి. (శ. ర.)

ప్రేక్షకుఁడు. సం. వి. అ. పుం. చూచువాఁడు, చూపఱి.

ప్రేక్షణకూటము. సం. వి. అ. న. కనుగ్రుడ్డు, నేత్రగోళము. (కల్ప)

ప్రేక్షణము. సం. వి. అ. న. ౧. చూచుట, చూపు. ౨. తోఁపిక, ఆకారస్ఫూర్తి ౩ కన్ను. ౪ జనసంబంధియగు నాటకాది ప్రదర్శనము. ౫. జనసామాన్యమగు ప్రదర్శనములు జరుగుచోటు. ౬. నృత్యేక్షణము.

ప్రేక్షణిక. సం. వి. ఆ. స్త్రీ. నాటకాది ప్రదర్శనములు చూచుటయం దాశగల స్త్రీ.

ప్రేక్షణికుఁడు. సం. వి అ. పుం. ప్రేక్షకుఁడు.

ప్రేక్షణీయము. సం. విణ (అ. ఆ. అ) ౧. చూడఁబడునది. ౨. చూడఁదగినది, దర్శనీయము, చూచుటకు సొబగైనది. ౩. ఆలోచింపఁ దగినది, విచారింపఁ దగినది.

ప్రేక్షాకారి. సం. విణ. (న. నీ. న.) ఆలోచించిచేయువాఁడు.

ప్రేక్షాగారము. సం. వి. అ. న. ౧. రాజులయొక్క మంత్రాలోచనార్థ మగుగృహము. ౨. నాటకరంగము.

ప్రేక్షావంతుఁడు సం. విణ. (త్. వతీ. త్.) సమీక్ష్యకారి, ఫలాఫలములను ముందుగా నాలోచించిచేయువాఁడు.

ప్రేక్షి. సం. విణ. (న. నీ. న.) ౧. చూచువాఁడు. ౨. నిపుణముగాఁ బరిశీలించువాఁడు.

ప్రేక్షితము. సం. విణ. (అ. ఆ. అ.) చూడఁబడినది, దృష్టము. వి. అ. న. చూపు.

ప్రేక్ష్యము. సం. విణ. అ. ప్రేక్షణీయము.

ప్రేగు(వు) = పేగు, అంత్రము.

సీ. . ప్రే గన సాంత్రంబు వెలఁగుచు ...
ఆం. భా. ౨. ౧౩౩.

గీ చెలువ యీబాము లనుభవించినఁగాని తెలి
యదే ప్రేగులోపలికోఁటు వంటి . .
శుక. ౩. ౯౯.

సీ. రుధిరార్ద్రకరములు రుచిరప్రవాళముల్
ప్రేవులపోవులు ఫేనతతులు.
భార. ద్రో. ౨. ౧౨౮.

చ. పిరిగొని చాల్పు సెట్టుచుఁగఁ బ్రేవులు
చుట్టి ... ఉ. హరి. ౨. ౧౨౪.

ప్రేచు. ప్రేరేచు, ప్రోత్సహించు. (శ. ర.)

ప్రేతకృత్యము. సం. వి. అ. న. చచ్చిన వానికై చేయు చరమక్రియ.

ప్రేతగతుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) మృతుఁడు.

ప్రేతగృహము. సం. వి. అ. న. శ్మశానము. వల్లకాడు

ప్రేతగోపుఁడు. సం. వి. అ. పుం. శ్మశానముఁ గావలివాఁడు

ప్రేతనది. సం. వి. ఈ. స్త్రీ. వైతరణి.

ప్రేతనరుఁడు. సం. వి. అ. పుం. పిశాచము, భూతము.

ప్రేతపక్షము. సం. వి. అ. పుం. భాద్రపదకృష్ణపక్షము, పితృపక్షము.

ప్రేతపతి. సం. వి. ఇ. పుం. యముఁడు.

ప్రేతపురము. సం. వి. అ. న. యమపురము, సంయమని.

ప్రేతభావము. సం. వి. అ. పుం. మరణము.

ప్రేతభూమి. సం. వి. ఇ. స్త్రీ. శ్మశానము, ఒలికిమిట్ట.

ప్రేతము. సం. విణ. (అ. ఆ. అ.) మృతము, చచ్చినది, పీనుగు. వి. అ. పుం. ౧. నరకమందుండు జీవభేదము. ౨. పిశాచభేదము.

ప్రేతమేధము. సం. వి. అ. పుం. పితనుద్దేశించి చేయు శ్రాద్ధరూపమగు యజ్ఞము.

ప్రేతరాక్షసి. సం. వి. ఈ. స్త్రీ. తులసి. †.

ప్రేతరాట్. సం. వి. అ. పుం. యముఁడు.

ప్రేతవనము. సం వి. అ. న. వల్లకాడు, ఒలికిమిట్ట, శ్మశానము. (ఇట్లే ప్రేతకాననము మొ.)

ప్రేతవాహితుఁడు. సం. విణ. (అ. అ. అ.) పిశాచము పట్టినవాఁడు, భూతావిష్టుఁడు. (త్రి. వి.)

ప్రేతశరీరము. సం. వి. అ. పుం. చచ్చి యమాదిలోకములకుఁ బోవుజీవుని శరీరవిశేషము, యాతనా శరీరము

ప్రేతహారుఁడు. సం. వి. అ. పుం. ౧. పీనుఁగును మోచికొని పోవువాఁడు, శవవాహకుఁడు. ౨. దగ్గఱిచుట్టము.

ప్రేతాధిపుఁడు. సం. వి. అ. పుం. యముఁడు.

ప్రేతావాసము. సం. వి. అ. పుం. శ్మశానము, ఒలికిమిట్ట.

ప్రేతాస్థిధారి. సం. వి. న్. పుం. శివుఁడు.

ప్రేతి. సం. వి. ఇ. స్త్రీ. ౧. మరణము ౨. పోక, పరుగు, పలాయనము. వి. ఇ. పుం. అన్నము.

ప్రేతికము. సం. వి అ. పుం పిశాచము, భూతము.

ప్రేతేశుఁడు. సం. వి. అ. పుం. యముఁడు.

ప్రేతోద్దేశము. సం. వి. అ. పుం. పితరుల నుద్దేశించిచేయు తర్పణాది.

ప్రేత్యభాక్కు. సం. విణ. (క్.) మీఁదటిలోకమందుఁ గర్మఫలముల ననుభవించువాఁడు.

ప్రేత్యభావము. సం. వి. అ. పుం. మరణించిన పిదపఁ గలుగు పునర్జన్మము మరణమునకుఁ బిదప ఆత్మకుఁగలుగు భావము. (ఆ. వి.)

ప్రేత్వుఁడు. సం. వి. న్. పుం. ౧. ఇంద్రుఁడు. ౨. వాయువు

ప్రేపు¹ = రేపు. వి. ఉదయకాలము, వేకువ.

ఉ. ప్రేపులు రేలుఁ బెద్దయును చెప్పి ...
నృసిం. ౧. ౩౨.

ప్రేపు². వి. పరంపర, వరుస.

గీ. కదఁగి వీని, నేపుమాపెదఁ దూపుల
ప్రేపు లిగయ ..
భా. రా. యు. ౧౫౬౧.

ప్రేప్స. సం. వి ఆ స్త్రీ. ౧ ప్రాపించుటకు నిచ్ఛపొందుతలంపు. ౨. ఇచ్ఛ ౩. ఊహా, సంభావన. (విల్యమ్సు.)

ప్రేప్సువు. సం. విణ. (ఉ.) ప్రాపింప నిచ్ఛగించువాఁడు. ౨ ఇచ్ఛగించువాఁడు. ౩ ఊహించువాఁడు.

ప్రేమ(ము). సం. వి. న్ పుం. న. ౧. సౌహార్దము, చెలిమి, మక్కువ. ౨. నెయ్యము, స్నేహము. ౩. హర్షము, ఉబ్బు. పుం. ౧. వేడుక, పరిహాసము, పరియాచకము. ౨. గాలి. (మే. వి.)

ప్రేమపాతనము. సం. వి. అ. న. (ఆనందము వలని) కన్నీరు. ౨. (దానినిగార్చు) కన్ను.

ప్రేమబంధము. సం. వి. అ. పుం. గాఢాను రాగము.

ప్రేమి. సం. విశే. (స. విం. శ.) ప్రేమ గల వాఁడు.

ప్రేమ = పేము. వి. (శ. వికరంబు. దీనికి వృత్తి యుండదు ప్రేప అనురూపము కలుగును.)

౧. వేత్రవల్లి, బెత్తపుఁదీఁగ. శ్రీ.

క. ఇది ప్రేపయనెడి ప్రమథులు, ప్రియముగ్ర దలిర్ప దీఁకఁ గోలలు, గుదియలు గైకొంద్రు.
హరి. ఉ. ౬. ౧౪.

ఉ. ... వీరలాగారల బేములఁ ప్రేముల ..
పి. శకుం. ౨. ౧౪.

సీ. పులి కటంబునఁ ప్రేపపాదనుండి మూని పుంగవుమీఁద నుఱికిన
వరాహ. ౩. ౭౦.

౨. వేత్రము, బెత్తము.

సీ. లవణంబు నింబపల్లవముఁ ద్రిప్పెడువారు ప్రేమ మంచంబులోఁ బెనుచువారు.
శివరా. ౨౩౦.

క. అనుటయు రసలింగమునిదు తనవస్త్రమున ప్రేప సజ్జదంతపు బరణిన్.
మనుచ. ౧. ౩౭.

ప్రేముఁడు. సం. వి. డ. పుం. వాసవుఁడు, ఇంద్రుఁడు. (వై. ని.)

ప్రేముడి. వి. (ప్రేమ+ముడి = ప్రేమబంధము.)

౧. వాత్సల్యము, పిన్నలయెడ పెద్దలకుండెడి ప్రేమ. (స్నేహము అని శ. ర.)

క. నాతోడి ప్రేముడిం గడు, నాతుర రై యుందురు చూడుదురు ...
భార. విరా. ౪. ౭౧.

ఉ. ... పెంచిన తల్లిదండ్రులకుఁ బ్రేముడి గా రయిరేఁ బాయకుండు ... ఖ్ర. ౩. ౧౦

౨. అనురాగము, ప్రణయము.

వ. .. (చంద్రసూర్యుల) కళత్రంబు లగు శ్యామాఛాయలచేతఁ బ్రేముడిం బొదువం బడినయట్లు ... ఆము. ౬. ౯౭

శా. ... త్వదాగమున మాత్మన్ గోరుచుం బ్రేముడిన్.

ఉ. రా. ౭ ౧౨౫. ఆం. భా. ౧. ౧౩౬.

జ : ప్రేముడించు.

ప్రేముడించు. అ. క్రి. (√ప్రేముడి.)

౧ ప్రియపడు.

చ. చవులకుఁ బ్రేముడించు పనికంబును నాలుక.
భార అర. ౬. ౧౨౩.

౨. అనురాగమొందు.

చ. మనసిజాస్త్రకో తటిఁగి మానిని నీదెసఁ బ్రేముడించుట . దశకు ౧౦. ౧౨౨.

౩. శోకించు, దుఃఖించు.

గీ. భీమనందనుచావునఁ బ్రేముడించి, ధర్మతన యుండు బాష్పంబుధార లదర
భార. ద్రో. ౫ ౨౫౪.

గీ పతుల నన్నలఁ దమ్ముల సుతుల హితులఁ,
జేయరాని వారు తెందంగఁ బ్రేముడించి,
పనవుపలుకులు వినువారి సనటఁ దేల్పఁ,
గురుకుమార శారీవకోటి వచ్చె.
భార. స్త్రీ. ౧. ౯౭.

౪. బాధపడు.

గీ. చావు తథ్యంబు మనకు విచార మేల,
పెక్కుదివసంబు లాఁకటఁ బ్రేముడించు,
వా. పంచ. ౧. ౩౭౪. (శ. ర. పా. పెల్లు కుడుచు, ముద్రి. పా.)

౫. మధురముతోఁ బలుకు.

సీ. ఏ మని నాతోఁ బ్రేమమించుచునాఁడొ
సు,భద్ర పుత్రునిఁ జూడఁజనిన సమ్మ్మ.
భార. ద్రో. ౨. ౨౫౨.

(శ్లో. సుభద్రా) వత్సకే తం మా మభిమన్యు
మపశ్యతీ. సం. భార. ద్రో. ౭౩. ౨౩.

ప్రేయసి. సం. వి. ఈ. స్త్రీ. ప్రియురాలు, భార్య.

ప్రేయాంసుఁడు. సం. విశే. (స్. యస్. న్.) మిక్కిలిప్రియుఁడు వి. న్ పుం. ౧. ప్రియుఁడు, భర్త. ౨. పెన్మిటి. వి. న్. న. (ప్రేయము) సుఖస్తుతి, ఇచ్ఛకము.

ప్రేయోపత్యము. సం. వి. అ. పుం. నారాయణపక్షి.

ప్రేరకుఁడు. సం. విశే. (అ. రికా. అ.) ౧. పురికొల్పువాఁడు, రేఁచిపెట్టువాఁడు. ౨. పంపువాఁడు, ప్రేషకుఁడు.

ప్రేరణ. సం. వి. ఆ. స్త్రీ. (వికృష్టములగు భృత్యాదులను కార్యాదులందు) నియోగించుట, పని పంచుట. ౨. ప్రేషణము, పంపుట. ౩. పురికొలుపుట, ప్రేరేచుట. ౪. త్రోయుట, వైచుట. ౫. (వ్యాక.) ప్రేరణార్థము

ప్రేరణము. సం. వి. అ. న. = ప్రేరణ.

ప్రేరణి. సం. వి. ఈ. స్త్రీ. నృత్యవిశేషము.

క. కంటకిప్రేరణి దండలాసకముఖ్య నృత్యంబు
లభ్యసిల నెరపుచుంద.
కవిరా. ౧. ౧౬౫.

ప్రేరణీయము. సం. విశే. అ. అ. అ. ప్రేరింపఁదగినది.

ప్రేరించు. సం. స. క్రి. పురికొలుపు, ప్రేరణము చేయు.

క. ...తారాజాలు పెల్ల కోటల నిటు ప్రేరించెన్.
హరి. ఉ. ౨. ౧౧.

తరువోజ. తారాజుఁ బ్రేరించి యాజానువాహు
నావ్వఁ బలికించి యాశనిర్క్రోధ, మారంగఁ
జేసెద. (మార్క. ౧. ౧౫౦.)

క. ... సమలక్షయుఁ బ్రేరింపంగ నా...
త్తరరతి, లంపటయున్ మధ్య యాపెను
అలన దలంపున్. (కాళహ. ౩. ౩౬.)

ద్వి. ప్రేరించు నీశ్వరప్రేరణఁజేసి ...
పండితా. వాద. ౧౬౪.

ప్రేరితము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. పురికొల్పఁబడినది, రేఁచిపెట్టఁబడినది. ౨. పుచ్చఁబడినది, పంపఁబడినది. ౩. నియోగింపఁబడినది.

ప్రేరిత్వము. సం. వి. ఉ. పుం. సముద్రము. (శ. ని.)

ప్రేరేచు = పెరరేచు, ప్రేరించు. స. క్రి.
౧ ప్రేరణచేయు, పురికొలుపు.

క. ... ఉజ్జ్వలదహనాకృతిఁ దనరుఁ, దల
రంగఁ బ్రేరేప నీల కా పెఱ సుడుగున్
భార. ఆది. ౨. ౧౬౮.

గీ. ... పెక్కువిద్రఁ బ్రేరేచునయ్య యుట్లు ...
హరి. ఉ. ౧. ౭౫.

ఉ. తన్నుఁ బ్రేరేచఁ దిద్దివసంగతి ...
శశిశేఖరముపాఖ్యానచరిత్రము. ౧. ఆ. (చి. ని.)

ఉ. .. ఎవ్వరైనఁ బ్రేరేచిరో నిజ కొక్కటఁ
బలికెదొ ... (ఉ. రా. ౨. ౧౭౫.)

౨. ప్రయోగించు.

మ. ధనకల్పాంతపతంగబింబముక్రియం బానఁ
ప్రేరేచుచుం, దనిపెం బయ్యెడ ...
హరి. పూ. ౪. ౧౨౩.

౩. కలిగించు, ప్రవర్తింపఁజేయు.

క. కారెక్కు మనసు విరహము, ప్రేరేప యయోగ
దశ్ము ... (వి. పు. ౭. ౩౫౭.)

ప్రేరేచుట. క్రి. (సం. ప్రేరణము.) ప్రేరణము. (శ. ర. గ్రా.)

ప్రేరేపించు. స. క్రి. = ప్రేరేచు. (శ. ర. గ్రా.)

ప్రేత్వము. సం. వి. న. పుం. సముద్రము.

ప్రేత్వరి. సం. వి. ఈ. స్త్రీ. నది .

ప్రేలడము. వి. (√ప్రేలు.) ప్రేలుట

సీ. [illegible]విద్యలు [illegible]యలును [illegible] వదరుబోతు ప్రేలడములు .

గీ. .. ఇది యాది యైన,దుర్గుణంబుల ప్రోవులు,
ద్రోహమతులు, వారకాంతలఁ దదవిన
నవ్వఁగేటు (పాండు. 3. ౪3.)

ఆ. మనను కాదు నాకు మానినీమణులార,
ప్రేలడములు గట్టిపెట్టి పొండు, .
చంద్రా. ౨. ౧౪౪.

ప్రేలరి. విశే. (ప్రేలు¹+అరి²) వదరుఁబోతు, వ్యర్థపుమాటలాడువాఁడు.

క. ప్రేలరు లై పెదయుఱుపుల, జాలిగొనక
పొందు తొలఁగి... (మారి. పూ. న. ౧౬.)

ప్రేలరిమాటలు. వ్యర్థపుమాటలు, అసత్య వచనములు.

క. వలవని ప్రేలరిమాటలు. నవిగింపకు నన్ను ...
భార. ద్రో. ౫. ౩౬౦.

ఉ. కలుపనగంప యూ తపసి .. అపాయపుఁ
ప్రేలపుమాట లాడి కృరులమతికైన మారక
విరోధ మొనర్చుచుండు ..
మారి. పూ. ౫. ౯౨.

ప్రేలరితనము. వి. (ప్రేలరి+తనము) వదరుఁబోతుతనము.

క. [illegible] [illegible] . దూషించెదు నీ,
ప్రేలరితన [illegible], [illegible]
[illegible] [illegible] [illegible].
[illegible] [illegible] ౩. ౪౭.

క. ప్రేలరితనమున విటుఁ డిం, [illegible] లాడి
నవ్వితి ... (విష్ణు. ౫. ౧. ౧౪౯.

ప్రేల(లా)లు. = పేలలు, పేలాలు.

గీ. . మంగళములోని ప్రేలలట్లంగిఁ దూలి,
ప్రేలిపడఁ గాకఁ గట్టెంద వెడుకరించి.
కు. సం. ౬. ౪౯౫.

గీ. మంగళములోని ప్రేలాలమాడ్కి—
ఉ. హరి. ౪. ౩౧౨.

చూ: ప్రేఁబ్రాలు.

ప్రేలిక = పేలిక. వి. (√ప్రేలు².) చింపి గుడ్డ.

సీ. పెనుపైల యగునీలి పేలిక మొలఁగట్టి పై
నొకయుల్లిప్రాఁత దాల్చి.
భా. రా. బాల. ౫౯3.

సీ. తల నిట్టునట్టు గా వలవి దొల్లమి గాఁగఁ
బెనఁచిచుట్టిన కావి ప్రేలికయును.
హరిశ్చ. ౪. ౨౧3.

సీ. ... ప్రేలిక యంచువఁ జేలిక యను. గీ. జీర్ణ
వస్త్రికదేశంబు చెలఁగు చుండు.
అం. భా. ౨. ౧౫౬.

ప్రేలిపడు. అ. క్రి. (ప్రేలు²+పడు.) తెగచేత వేఁగి పై కెగసిపడు.

గీ ... మంగళములోని ప్రేలలట్లంగిఁ దూలి,
ప్రేలిపడఁ గాకఁ గట్టెంద వెడుకరించి.
కు. సం. ౬. ౪౯౫.

సీ. పగిలి భద్రేభకుంభముల ముత్తియములు
పెటిలి వల్లిక్కులఁ బ్రేలిపడఁగ.
శై. భా. ౪. ౨౩.

ప్రేలు¹ = పేలు. అ. క్రి. ౧. వదరు, కాఁగుఁ చెడుమాటలాడు.

క. కాలుఁదుఁ బ్రేరేఁచఁగ విటు, ప్రేలుచుఁ [illegible]
టన [illegible] [illegible] [illegible]
[illegible] ... భార. ఉద్యో. ౨. ౪౦౦.

క. ప్రేలెడి ... [illegible] మిగులన్, వాలుక
గలుగు[illegible], చాలుగ నగకనముఁ
[illegible] ... ఉ. హరి. ౩. ౫౦.

క. అయనవిరుఁ బ్రేలెదవుమఁ దీ యిట్లుగరాకు
[illegible] ... కళా. ౪. ౬.

క. ... నమఁ, గనలించుమఁ బ్రేలెకటఁ ..
ముకుం. ౫. ౧౧.

౨. (వర్షంబు) కురియు, రవముచేయు.

మ. హరపాదాంబుజసక్తచిత్తులగు సత్యాదుల్
ప్రకంపించుచు ... కోపోద్రేకిన్ ..
మల్లభూ. కృం. ౭౪.

౩ (అగ్నిస్ఫుర్ణుచే) ధ్వనించు, శబ్దముచేయు.

ఉ. .. పిటులంపిటుల్లనం బ్రిదిలిప్రేలిపఠం
బోదఁగొంటకుర్ద్దికా, కటములమందుచుం బిదు
గుతండము. హర. ౨. ౨౧.

జ: ప్రేలడము, ప్రేలరి, ప్రేలరితనము, ప్రేలు
గొండి, ప్రేలుడు, ప్రేలువాఁడు.

స. క్రి. వదరు, వాగు.

ఉ. . పెక్కులు పెక్కుభంగులను ప్రేలుచు
నుండఁగ నీవు దాచికిన్, ప్రముక్కకవించు
మందుడు. భార. ఉద్యో. ౨. ౭౩.

వ. ... కొందఱుదుర్భలలక్ష్మలవాక్యంబులనంతం
దఁబ్రియుని ముందట మందిరమేలంబునం
ప్రేలుదురు .. కాశీ. ౨. ౭౯.

వి. ప్రేలుట. (చూ. ప్రేలరి.)

జ: ప్రేలిక, ప్రేలిపడు, ప్రేలుడు.

ప్రేలు². అ. క్రి. కాలు, దగ్ధమగు.

ఉ. ... ఇఁకఁగొన్ని కాళ్లపైఁ, దనరయు ము
ప్రింగఁగోయి రామశధన్యుని దివ్యశరాళిఁ
బ్రేలెకఁగనియెదుఁధ్రముం.
ముకుం. ౫. ౨౧.

౨. [illegible], కానములోఁపడు.

వ. ... కార్యస్రవత[illegible] [illegible],
తద్రోచమకుల [illegible] ప్రేలియుఁ
దదీయ[illegible] [illegible] ...
హరి. ఉ. ౪. ౧౩౫.

౩. (తాపాదికముచే) వేఁగి[illegible]గు.

ఉ. ... పతివ్రతాశిఖాకలాపముల్, గలగానఁబ్రేలి
దూలిపోని కాలరయంబున ...
[illegible] ౨౬౦.

మ. ... మున్నున్న ఇల్లినరీతిం బరుఁ బ్రేలి
మాత్రీకముల్ పుట్టించి మార్గములన్.
వరాహ. ౪. ౩౫.

ఉ. వేసఁగిపట్టఁ గ్రాఁగి వృథివిలోమంతయు
వేఁడిమంగలం, బై పెక విఁదఁ బ్రాలిని
పర్ణంబులు లాజలుబోలెఁ బ్రేలఁగా.
వైజ. ౧. ౯౯.

సీ. ... [illegible]దమంగలములఁ బోరఁటివఁబెల్లువఁ
బేరపేరఁ బ్రేలుచారి. దశకు. ౩. ౧౭.

౪. (భయాదికముచే.) తుల్లిపడు, అదరిపడు.

ఉత్సాహ. కూనిరి వియచ్చరులు పొలిసి
దశాధిపులు వ్రాలి రమరప్రభువు దూలి
రురగేంద్రుల్, ప్రేలిరి మరుత్తులు ...
భాగ. ౭. ౩౭౫.

చ. అరవిరి కోటపై నరిగి యాతఁడు ... ఒక
దుప్పింగవయుఁ బ్రేలి భయజ్వరతప్తచిత్తమై.

గీ. అచమారుపు యూథంబు బ్రోచి మంచె.
పాండు. ౫. ౧౫

(వేఁగు అని క. ర.)

౫. (తాపము, వేఁడిమున్నగువానిచే.) శరీరము
పైని పొక్కు, లెక్కు.

ద్వి. అక్కాంత మూపొప్పు చక్కటి దొక్కఁ
దక్కల్లఁ బ్రేలిన నక్కలుం బండి.
బస. పు. ౩. ౨౯౪. పం.

౬. (సుద్ది, గింజ మొ.) ప్రద్దలగు. చూ. ప్రేలిక.

గీ. పసమీకాంతకు ప్రొద్దునఁ బట్టు మఱ్ఱ్యారకము
చేరులం దెట్టి యారాచపెద్ద, ..
అచ్చ. రా. బాల. ౯౫.

౪. పూఁట, దినమైకభాగము.

సీ. . ఇరుప్రొద్దుఁ గుడుపును హింప లేమి.
భార. అను. ౫. ౯.

ఈ యర్థమున రూపవిభక్తికముగ వ్యవహారము నందును, శ. ర. లోను గానఁబడుచున్నది

౫. ప్రాతఃకాలము, ప్రభాతము; ఉషఃకాలము.

౬. ఆయనతో రణ మిప్పుడు, చేయఁగ మది
గొల్ప దస్తశిఖరికిఁ జేరెం, దోయజ
మిత్రుఁడు చేటికిఁ, బోయి మనము వత్తె
పెల్లిప్రొద్దున దనికన్.
భార. భీష్మ. ౨. ౨౫౨.

మ. రమణుల్ ప్రొద్దున మేలుకాంచి .
భాగ. ౧౦. పూ. ౯౧౧.

శ్లో. ఉషస్యుత్థాయ .
సం. భాగ ౧౦. ౨౨. ౩)

మ. వినుమామధ్యమునందుఁ బ్రొద్దునశిరోవిన్యస్త
హీరాంకమై, కనకస్తంభము పుట్టుఁ బుట్టి
యినుఁ డాకాశంబుఁ బ్రాకంగ దా,నుమ
హాచోపృవఁ జిక్కఁగాఁ బెరిఁగి భామం
జేరి మధ్యందినం,బునఁ దద్బింబము ముట్టి
క్రమ్మరు నటుం బ్రొద్దుం దిగంజాఱఁగన్
ద్వా. ౪. ౧౭3.

వి. బ ప్రసవదినములు

శా .. ఇక్ష్వు చతుర్థగర్భ మిటుమీఁదం బ్రొద్దు
లామాలికన్. హరి ఉ ౫. ౫౫

క. ముద్దియ మునిపూర్ణ్యత్క్షములను, ఉద్దామ
శ్రీ సమృద్ధి నొందఁగఁ గనిరయిన్, బ్రొద్దులు
నిండుటఁజేసి అ,పద్దీప్తప్రసవాప్రభాను శత
కోటినిభుల్. రామా. 3. ౧౦౪.

ఉ. ... ఉన్నతరయాళు మక్షత్రమాశికన్,
ప్రొద్దులు పొద్దియున్నయది పూర్ణదినానః
కసియకాషికన్ వైమ. ౯. ౧౪.

(ఇట వేళ అని భావము.)

జ: ప్రొద్దగు, ప్రొద్దుఁగల్లు, ప్రొద్దుఁగుఱ్ఱఁడు, ప్రొద్దుఁగొడుకు, ప్రొద్దుఁగొమరుఁడు, ప్రొద్దుచాలి, ప్రొద్దుజరపు, ప్రొద్దుతిరుగుడు, ప్రొద్దుపెల, ప్రొద్దుపట్టి, ప్రొద్దుపాటు, ప్రొద్దుపుచ్చు, ప్రొద్దుపొడుపు, ప్రొద్దుపోక, ప్రొద్దురిక్క, ప్రొద్దురిక్కపెల, పొద్దులపెల, ప్రొద్దులవేళ, ప్రొద్దులుచ్చాచ్చు, ప్రొద్దువోవు, ప్రొద్దెక్క.

ప్రొద్దుఁగల్లు(లు). వి (ప్రొద్దు + కల్లు) సూర్యకాంతశిల.

సీ. పిల్లికన్ రతనంపుఁ బెద్దమందసములు ప్రొద్దు
గల్నాడెంపు మిద్దియలును
అచ్చ రా. సుం. ౯.

పొద్దుఁగుఱ్ఱఁడు. వి. (√ప్రొద్దు.) సూర్యపుత్త్రుఁడు. సుగ్రీవుఁడు

గీ వినుము వాల్మీకిఁ జూచి యస్వేల్పుతపసి,
వల్క రాజందమాన లప్పుడిఁ బంప, కత
మెలంగఁగ నద్దరిగట్టుమీఁద,నుండి కర్ణాని
ప్రొద్దుఁగుఱ్ఱండు దలఁకి
అచ్చ రా కిష్కిం ౨.

ఇట్లే యముఁడు, శని, కర్ణుఁడు నెం అర్థములు ప్రకరణము ననుసరించి వచ్చును.

ప్రొద్దుఁగొడుకు. వి. (√ప్రొద్దు) ౧. యముఁడు, ౨ శనైశ్చరుఁడు, 3. సుగ్రీవుఁడు, ౪ కర్ణుఁడు. (శ. ర)

ప్రొద్దుఁగొమరుఁడు. వి. (√ప్రొద్దు) సూర్యపుత్రుఁడు, సుగ్రీవుఁడు.

గీ. ఒకర నిద్దొరచేఁ గానిచని రాజింత, చేడు
జగమున నితనికి వింత యైనఁ, బ్రొద్దుకొడు

కుసుమని యెల్లఁ బొసఁగఁ జేయు, నింక నీ
వెవ్వఁడవొ మాకు దెలుపఁగఁ బలుకు.
అచ్చ. రా. కిష్కి. ౧౦

ప్రొద్దుచూలి. వి. (√ప్రొద్దు) సూర్యుని పుత్రుఁడు, సుగ్రీవుఁడు

గీ అనుచు వేడుకొనిన విని రాగవుఁడు ప్రొద్దు,
చూలి చెమ్మొగంబుఁ జూచి పలికె
అచ్చ రా. యు ౫౦.

ప్రొద్దుజెరపు. అ. క్రి (√ప్రొద్దు) కాలము గడపు.

ఆ వాఁడు ప్రౌఢ గాన వానిచే మెల్లనఁ,
గళల నేర్తు నాకుఁ గళల నేర్పు, గలుగ
వానితోడ,గవయ నొల్లక ప్రొద్దు,జెర
పుటకును విడియ వెరవు గాన.
కేయూర. ౨. ౬౪.

ప్రొద్దుదిరుగుడు. వి. (ప్రొద్దు + తిరుగుడు) సూర్యావర్తిని ! (శ ర.)

ప్రొద్దునెల. వి. (√ప్రొద్దు) వైజననము, ప్రసవ మాసము.

గీ. .. ప్రొద్దునెల యనంగ, వైజనన మెసఁగు.
ఆం భా. ౨. ౧౦౯.

ప్రొద్దుపట్టి. వి. (√ప్రొద్దు) సూర్యపుత్రుఁడు, యముఁడు.

సీ. ప్రొద్దుపట్టికి నిది బోనట్టి త్రియనుమా, ప్రౌఢి
తోడుత నదవుడుపు గాని.
యయా. ౪. ౧౩౬.

(ఇట్టి సుగ్రీవుఁడు, కర్ణుఁడు, శని మొ. అర్థ ములు ప్రకరణమునుబట్టి చెప్పనగును.)

ప్రొద్దుపాటు. వి. (ప్రొద్దు + పాటు) ప్రొద్దు తిరుగుప్రదోషకాలము, అస్తమానము.

గీ. ప్రొద్దుపాటున బహుభక్ష్య భోజ్యలేహ్య,
చోష్యపానీయములు పాకశుద్ధి గాఁగ ...
వరాహ. ౨. ౧౩౦.

ప్రొద్దుపు(వు)చ్చు. అ. క్రి. (√ప్రొద్దు.) కాలముగడపు.

వ . అమ్మహీసురులుం గొంతకడచని శిష్టగోష్ఠీ
వినోదంబులం బ్రొద్దుపుచ్చి . .
కాశీ ౬. ౧౫౮.

క ఇం,పుగ సుఖసత్కథలఁ బ్రొద్దుపుచ్చ
నరసుఁ డై నిర్వ. ౬. ౩౫.

వ. అనాయాసం బైన యానంబున సుచిత
ప్రయోజనంబులు వదలి వేదశాస్త్రప్రసంగం
బులం బ్రొద్దుపుచ్చి యపరసంధ్యావిధులు
నిర్వర్తింపవలయు
వి. పు. ౪. ౨౧౨

క. .. వేడుకయాటల, వచ్చోటన్ బ్రొద్దు
పుచ్చి యల్లన మగిడెన్. ద్వా. ౧౦. ౧౫.

ప్రొద్దుపొడుపు. వి (√ప్రొద్దు.) సూర్యోదయ కాలము

క తొలుత నాకానాకభూసుర, నిలయము
కడు వసతి యగుట నివసించితి వ్వన్నిలయ
పతి ప్రొద్దుపొడుపునఁ గులభామినిఁ బ్రీతిఁ
బిలిచికొని యు ట్లనియెన్.
వేం. పంచ. ౨. ౯౨.

ప్రొద్దుపో(వో)క. వి. (√ప్రొద్దు.) కాలక్షేపము; వినోదము.

క. అనఘ మహోద్యానం బిం, దొనరింతము
ప్రొద్దుపోకయును నగు నాదం,బునకుం
బ్రియుఁడవు. ... భార. సభా. ౨. ౧౩౪.

ఆ. పూని మనము గొంత ప్రొద్దుపోకకు రాము,
రెత్తు మాఁద శివ నెత్తు వనఁగ, మనము ....
భాగ. ౧౦. [illegible]

గీ. భువనబాధలు దనకిట్లు ప్రొద్దుపోక, లొగనురా
రాతిపేర్చినట్లోడదగుచు.
నృసిం. ౨. ౧౨౪.

ఇట్లు ప్రొద్దుపోకడ.

ఉ. ఇంచుక ప్రొద్దుపోకడకు చెవ్వరితో నను
నేమి చెప్పుదుం .. విక్ర. ౬. ౩౭

ప్రొద్దురిక్క. వి. (√ప్రొద్దు) ఉత్తరఫల్గునీ నక్షత్రము. (శ. ర.)

ప్రొద్దురిక్కనెల. వి (√ప్రొద్దు.) ఫాల్గున మాసము (శ ర.)

ప్రొద్దులనెల. వి. (√ప్రొద్దు.) వైజననము ప్రమాతిమాసము.

క. ప్రొద్దులనెల నంతట నమ్ముద్దియ యనవద్య
లగ్నమున వేనిజెగిం, ప్రొద్దులనెల గల
వంగ నగు, ముద్దుకుమారకునిం గనియె
మోదము మీఱన్. దశా. ౪ ౧౨౭

గీ. . నతికిం ప్రొద్దులనెల తోచ్చెం జదం
కొచ్చ కళా. ౫. ౧౨౫

ప్రొద్దులవేళ. వి. (√ప్రొద్దు.) ప్రభవసమయము.

ఉ . ఒకానొకనాండు పాపురం,గట న
యాడు నొక్క మృగకాంతకుం బ్రొద్దులో
చాలంశేయుట కతనం... శుకల. ౨. ౨౫

ప్రొద్దులుచొచ్చు. అ. క్రి. (√ప్రొద్దు.) ప్రభాతకాలమగు.

సీ. ప్రొద్దులుచొచ్చెం గద్రూదేవి కిపు డని
ప్రియమందు వినుగర్భిణి గుణించి.
పాండు. ౫. ౨౨౯.

ప్రొద్దుపో(పో)వు. అ. క్రి. (√ప్రొద్దు.) అల
[illegible]

గీ. సత్య యంతట నేమింతో కాలదనుక,
పోయి రాదయ్యెం జెలి ప్రొద్దుపోయి
సనుచు. పారి. ౧. ౪౦.

గీ. .. ప్రొద్దుపోయినదాని దని బుజ్జగించి, ...
భీమ. ౨. ౧౩౪.

క. అని పలికి ప్రొద్దుపోయెన్, జనవర నిద్రింపు
మనుచు దశా. ౪. ౧౭౩,

ప్రొద్దెక్కు. అ. క్రి. (√ప్రొద్దు.) కాలము మించు, వేళ యతిక్రమించు.

క ఒక్కొక్కనాం డొంటితో, మిక్కలి
దూరంబు పోయి మృగయాలము ప్రొద్దెక్క
నదాంక వనంబునం జిక్కన దుఃఖించు రాజ
చిత్తములోనన్. వి. పు. ౩. ౨౫౭.

సీ. మణియష్టిం గేలిబట్టి హాణపద్మనుధ నీను
లోలాడం బ్రొద్దెక్కు మేలుకాంచి.
ఆము. ౪. ౧౩౫.

ప్రొయి = ప్రొయ్యి. వి. అధిశ్రయణి, వంట కనువుగా అగ్నిని ప్రజ్వలింపంజేయుటకు ఇటుకలు మన్నుగుడాలతో నిర్మించెడు సాధనవిశేషము.

క. విచుకూడుకూరపాకము, గనుంగొని ప్రొయి
వాపిడింపంగా నప్పుడ ...
భార. మౌస. ౨౦.

క. అనిపలుకంగ నవ్విప్రుడు, ఘనముగ నత్యా
నలోనం గాంతయు యత్నంబునం బ్రొయిలు
మంట సేయుచుం, గనుపొగ, పొరకుంద
మంటకడుపడిచేశాన్. శుక. ౧. ౧౨౯.

క. దినదినమునకు రొమన,మనకేగక యున్న
నింటం బ్రొయిరాంజుడుగా. శుక. ౩. ౨౫౪.

(ప్రొయిరాజుడు = తిండిలభించుదని భావము.)

సీ. పొయి(ప్రొయ్యి)పాసధిశ్రయణి నెలయు.
ఆం. భా. ౨. ౨౪౧.

ప్రొయ్య = ప్రోయి. వి. అధిశ్రయణి.

క. పోసలు ప్రజలు జక్కులు, పోసంబుల యబ్బెఁ బ్రొయ్య పొగయమివృష్టిన్. ఆము. ౪. ౧౨౬.

జ: ప్రొయ్యాడు.

ప్రొయ్యాడు. స. క్రి. (√ప్రొయ్యి.) పొయిలోఁ బెట్టు.

గీ. పతియవాపఁగిఁ దునియఁగా విఱువవలయు, కొడలఁ గాళ్లలఁ జేతుల దొడలఁ బట్టి, కదఁగి యనువుగఁ జేసి ప్రొయ్యుడుదుఁగాని, కర్త్రి గొడ్డలియడుగఁ జేఁ గట్టియలకు. భార. విరా. ౧. ౪౮.

ప్రొల్ల. వి. తృణవిశేషము. ?.

చ. వెసఁ దురు ప్రొల్లబూదియను వీడలిపిచ్చుక వియ్యమెంద్రయున్. . మొదలు గాఁ బూది రచింప .. ప్రబంధ. ౨౦౬.

ప్రో

ప్రోంఛనము. సం. వి అ న ౧ తుడిచి వైచుట. ౨. మార్జనము, కడుగుట. 3. పళ్లయందు మిగిలినధాన్యము మొ వానిని ఏరుకొనుట.

ప్రోంరము. సం. వి. అ. పుం. పశ్వగ్రిహము, తమ్మపడిగము.

ప్రోఁగు¹ = పోఁగు. వి. ౧. తంతువు, దారము.

(శ. ర) ౨. పోఁగుత్రాడు, వేటలో తెరకట్టుటకై పైనికట్టెడు పెద్దత్రాడు.

క. వెలువడిరి పేటినలుది, కుక్కలఁ గుక్కలు ప్రోఁగు లురులు కొమ్ములు బద్దెంగులు పంది పోటు లమ్ములు, వలలు తెరలు దీమములు నివంగులఁగొనుచున్. వరాహ. ౪. ౭౧.

జ: ప్రోఁగుఁద్రాడు, ప్రోఁగుచుట్టు, ప్రోఁగువాటించు, ప్రోఁగువాటు.

ప్రోఁగు². వి. ౧. కర్ణాభరణము, కుండలము.

సీ. లాఁగదాఁగుడుతోఁగప్రోఁగు లిడుచుప్రోద కోలలు దోపంగులు దోలఁచుకొంటి. అచ్చరా. బాల. ౯.

శా. ప్రబ్బుంజాయలగేలుగంట్లు చెలి దూరఁ రం జాలంత ప్రోఁగులు ... రా. వి. ౨. ౭౦.

సీ. ...ప్రోఁ గవఁ గర్ణవేష్టనభంజఁద్రాటలయు... అం. భా. ౨. ౧౪౯.

౨. ఆకు, దళము.

సీ. లలితంపుఁ దులసిప్రోఁగులు ద్రుంచి కోటిలో వైచికొంచుఁ దురీవ వచ్చువారు. కువల ౨. ౧౪౩.

ప్రోఁగుఁద్రాడు. వి. (√ప్రోఁగు¹.) వేటలో తెరకట్టుటకై పైని కట్టెడు త్రాడు.

క. కొండలలోఁ జేసిన తమ, పండినచేలకు వరాహపంక్తులు చేరరా, కుందకు చెల్లని చామర, ఖండంబులు ప్రోఁగుఁద్రాళ్లఁ గట్టుదు రెలమిన్. కాశీ. 3. ౯.

సీ. పిసుకకుంపటు లాకుతడికలు ప్రోఁగుఁద్రాళ్ల్యాడిగొడ్డంప్ల మవ్వంపుటురులు. శుక. ౧. ౧౬౬.

క. ఉద్దివిడిఁ గవియుకుక్కలు, గద్దతివివ్వంగు లిర్లు గడు చేదినమే, శద్దులు మొదలుగ వేఁటకు, దిద్దినయవి ప్రోఁగుఁద్రాళ్లఁ దెర చీరగముల్. యయా. ౧ ౧౧౧.

(ప్రోఁగుఁద్రాడు. శ. ర పా.)

ప్రోఁగుచుట్టు. వి. (√ప్రోఁగు.) వేటాడు సాధనము.

చ. తలముడు లుర్లు పోసలు తెరల్ [illegible] గిటెలు ప్రోఁగుచుట్టలున్, చిల[illegible] చిల్ల

కోలలు విచిత్రగదాధనురాదిసాధనంబులు
దనరంగ ... ఇందు. ౨. ౫౮.

వ. ... తెరచీరకట్టలు ప్రోఁగుచుట్టలు దొడ్డి
వల లేటివల కుందేటివల పందివల ...
మొదలుగా వలయు వలలును .
కాశీ. ౩. ౮౭.

ప్రోఁగువాఱించు = ప్రోఁగువాఱు.

వ. . భుజం బప్పళించి మృగయావర్గంబునుం
దానును నిరర్గళప్రచారంబుల డాయ నేఁగి
ప్రోఁగువాఱించి (పి శ కుం ౨.౧౪.)

వ ... వింధ్యవసుంధరాధరపరిసరారణ్యంబు
చరిసిమృగంబులు మెలంగుపట్లరసి మల్లు
తారు వేయించి ప్రోఁగువాఱించి వలలును
దెరలు నెత్తించి బోనులు దీమంబులు
నొడ్డించి హరిశ్చ ౨ ౧౫.

ప్రోఁగువాఱు = పోఁగువాఱు. స క్రి.
(ప్రోఁగు^{1} + పాఱు) పోఁగుగ్రాఁడు పఱపు,
ప్రోఁగుత్రాఁడు వ్యాపింపఁజేయు.

మ పటుతారాపటఖండమండిత నిజప్రాగంశుభా
రాపరిస్ఫుటసూత్రంబులఁ బ్రోఁగువాఱి వెస
సంక్షోభాహమార్గాఖ్యమూ, నటవిం
సు. ౪ ౧౯.

గీ . బోను లమరిచి తెర లెత్తి ప్రోఁగు
వాఱి, చుట్టి గుంపుగా లమెకినులఁ బోవ్రు
వెట్టి. గా వి. ౩ ౫౭.

ప్రోఁచే = పోఁచే. స క్రి నలుసులు లేకుండ
శుభ్రపఱచు.

ఉ. ప్రత్తినిఁ బ్రోఁచెమన్ వడికి బ్రాహ్మణుఁ
డిచ్చు పవిత్రతంతువుల్, . మైనతోరము
శుభోన్నతి హస్తమునన్ ధరింపుచున్
ఉ. హరిశ్చ. ౪. ౮౦.

ప్రోక = ప్రోఁగు. వి. (సం. పూగః) సమూ
హము, రాశి.

చ. కమలవనంబు చేతినయగణ్యతపంబు ఫలంబు
చక్రయుగ్మములముదంబుప్రోక. ... ఒప్పె
సఁగ దామరసప్రియబింబ ము త్తితిన్.
. . నిర్వ. ౬. ౭౭.

ఉ. అంబిక కంచుఁ దెచ్చినమహామణిసంఘము
ప్రోకవోసి ... కాశీ. ౬. ౧౬౮.

క. ఆఁకరముతోడ నొప్పెను,మూఁకలపై కుతికి
... హీనఁగు,ప్రోకలు గావించి రపుడు పొద
పదకవడిన్. భా. రా. యు. ౫౩౪.

(ఇచట సానుస్వారనిరనుస్వార ప్రాసము.)

౨. స్థానము; నివాసస్థానము.

ఉత్సాహ. పారయఁ జెప్పఁ దృష్టివగలప్రోక
యైనయట్టిదు, స్తరపుటున్కి కొల్లఁబాటుఁ
దన్కఁడించుకేనియున్.
భార. స్త్రీ. ౧. ౪౭.

గీ. పుణ్యకులశీలమహిమలప్రోక యనఁగ,నిష్క
ళంకపాతివ్రత్యనిధి యనంగ,వెలయునంద్యాల
నారభూవిభుని దేవి కళా. ౧. ౬౧.

ఉ .. అ,వన్నెలప్రోక యాదలను వావిరి
బలైకము త్తియంపుఁబ్రాలెన్నఁడునింతు
నీలా. ౧. ౧౦౨.

౩. ప్రోకలుగట్టు, ప్రోకలుగొను.

ప్రోకలుగట్టు. అ. క్రి (√ప్రోక) గుంపుకట్టు,
సంఘీభవించు.

ఉ. తిత్తుర్యనీ, కేఁకట వోవఁ గ్రోలి దరిని
మ్మగుచెట్టులనీడ నుండఁగాఁ, బ్రోకలు గట్టి
వారిఖగముల్ కేయూర. ౩. ౭౪.

(సానుస్వారనిరనుస్వారప్రాసము.)

ప్రోకలుగొను. అ. క్రి (√ప్రోక) గుంపులగు,
సంఘీభవించు.

క. కోకనదంబులు ముగుడం, గోకంబులు
విరిసి దిశలకుం జన మొఱఁగై, ప్రోకలు
గొని మూత్తికనిక,రాకర మనఁ దారలెసగఁ
నంబరవీథిన్. కు. సం. ౭. ౯౪.

ప్రోక్షణము. సం. వి. అ. న. ౧. (నీళ్లు) చిలుకరించుట, చల్లుట, సేచనము. ౨. యజ్ఞమునందు పశువును వధించుట. ౩. వధము.

వి. ఇ., ఈ స్త్రీ. ౧. ప్రోక్షించుటకైన జలము. ౨. అట్టిజలమున కాధారమగు పాత్రము.

ప్రోక్షణీయము. సం. విణ. (అ ఆ అ.) ప్రోక్షింపఁదగినది - వి అ. న. ప్రోక్షించుటకైన జలము

ప్రోక్షించు. సం స క్రి (యజ్ఞమునందు) పశువును వధించు, వధించు

వ. ఆకర్ణింపు మధ్వర్యుండు పశువుం బ్రోక్షింపుచుండ యతి నిరీక్షించి యిది హింస గాదే యనిన నతండు. భార. అశ్వ ౨ ౬౧.

మ. భుజయూపంబున గోవృషాఖ్యపశువుం బ్రోక్షించి శక్రాంతి యాగ యజనంబున్ .
హరి పూ ౭ ౧౪౩

౨. చల్లు, (నీళ్లు) చిలుకరించు.

క. అని నిశ్చయించి హస్తంబున జలములు పూని తల్లి పామ్మని ప్రోక్షించిన
వరాహ ౧౦ ౪౦

ప్రోక్షితము. సం విణ. (అ ఆ. అ) ౧. చిలుకరింపఁబడినది ౨. (యజ్ఞమునందు) వధింపఁబడినది. ౩. యజ్ఞమునందు మంత్రాదులచే సంస్కరింపఁబడినది (కల్ప.)

ప్రోగు = ప్రోవు, పోగు. వి. (సం. పూగః.) సమూహము, గుంపు.

చ. చలువలరచ్చపట్టు జలజంబులచుట్టు విరాళి కల్కి ప్రోగుల కనుకట్టు జక్కవలగొట్టు ..
రా వి. ౪ ౮.

చూ : ప్రోపడు¹, ప్రోపెట్టు.

ప్రోచికోలు. (√ప్రోచు.) (బలహీనత్వము పొందిన గవాదికము) కాపాడి యనుభవించుకొనుట.

ఉదా. వానికి ఆయావును ప్రోచికోలుగా నిచ్చినాఁడు. (శ. ర.)

విణ. వ్యర్థము.

ఉదా. గడ్డిపోచయు ప్రోచికోలు కాదనఁగా మనుష్యునిఁ జెప్పనేల.
(శ. ర - వా. పోచికోలు.)

ప్రోచిళ్లు = పోచిళ్లు. వి. బ. శకునము చూచుటకై ఇరుగుపొరుగుఇండ్లమీఁద అక్షతలు నీళ్లు చల్లుట. (శ ర.) శకునము చూచుటకై ఇరుగుపొరుగిండ్లమీఁదఁ జల్లెడు అక్షతలునీళ్లు

ప్రోచు. స. క్రి (సం. పుష్) ౧ (అన్నపానాదులచే) పోషించు, పెంచు, రక్షించు, పాలించు.

క. అనమా నిప్రస్తావమున, నని నిల్చినవీరభటుల యనుపోష్యుల నెల్లను బ్రోచె .
భార. సభా ౧ ౩౯

శా. భూవిస్తారము నాక్రమించి ప్రజలంబ్రోవంగ దండింపనుం, గావ న్నేర్చి మహక్రియల్ నడపె . (భార. శాం ౧. ౧౭౧.)

ఉ . మమ్ము నందఱుం, బ్రోవుము బాంధవాప్తజనపోషణకాంక్షను ధర్మ మున్నదే
ఆము. ౩. ౫౭.

క. శారద పత్రపులఁ బ్రోచు జన్నయసిద్ధున్.
విక్ర. ౧. ౭.

సీ. అఁ నవారాతి యమరులఁ బ్రోవంగఁ బూని యాయదువంశమున జనించి ..
పారి. ౧ ౩౭.

౨. పెంచు, వృద్ధిచేయు.

ఉ. భావములోనికిలుపరిపాటిఁ బరిస్ఫుటతావిలాసమున్, బ్రోవఁగ నేర్కతో నిమః భూపతికై యొదయాదుదృష్టి లజ్జావతి యొట్టకేల కౌతుకమునన్ మగిడించి.
వైజ. ౫. ౧౭౪.

శా. ఆకర్షించిన దేవభర్తయు జగం బాశ్చర్యపూర్ణంబు లుప్రదీపింప దనుఁ జూడ కాశ్చ

గుణగాత్యప్రౌఢ గంధర్వయూ,షాకంఠధ్వని
శారీవృంతరచనా చాతుర్య హేవాకస,జ్ఞా
కస్త్రీమణి కంకణోల్లసదమందక్రేంకృతుల్
ప్రోవగన్. కవిక. ౧. ౫౦.

జ: ప్రోదిశోలు, ప్రోవడు, ప్రోపతి, ప్రోపడు.

ప్రోఁడ = ప్రోఁడఁడు. విణ. (సం. ప్రౌఢ.) ౧. ప్రగల్భుఁడు, సమర్థుఁడు.

సీ....అస్త్రగురుండుఁ దత్తనయుండుఁ గృపుఁడు
రాధాసుతుండుఁ గీ. వాడిమానును లంద్రు
ని శ్వాలు శోకనిఁ జొదివిరిచ్చి రాపెక్కండ్రు
ప్రోఁడ లిదియు, మగఁటిమియు
భార స్త్రీ. ౨. ౮౬.

గీ. పుడమిఱేఁడుల నడఁచినప్రోఁడ వీవ.
పారి ౧. ౪౯.

ఉ. చూడవుగాని రాకొమరుఁబోదులఁ బోల్పఁగ
రానికయ్యపుంబ్రోఁడల భాసుకోటిరుచిఁ
గాల్చిన బిల్విలుకాండ్రఁ జక్కరా,ప్రోఁడు
తెంగంబువారల. రామా ౪ ౧౮౯

౨. చతురుఁడు, నేర్పరి.

మ. ... అప్పురందరాదిబృందారకచతుష్టయంబు
మూఁడ్నాడి ప్రోఁడ లగు వేల్పుచేడియలచేత
దమయంతికిం గానుకలుగా . పంపిరి
నైష. ౩. ౩౪

వ. ...ప్రోఁడలగు చెచ్చెలులు . (సధూవరుల)
తార్చి కూర్చి చనుటయు. . పారి. ౨. ౫౨

౩. అధికుఁడు, గొప్పవాఁడు.

ఉ. సర్వజగంబుల న్నటనచాతురిఁ దాఁ గడు
ప్రోఁడ యంచు దుర్గర్వము పూని శాస్త్రగతి
గైకొన కొల్లక రంభ యాడె ...
విక్ర. ౨. ౯౩.

సీ. అరయఁ గట్టికసీలలంత లయ్యును వింకమున
బ్రహ్మశిఖ మూట్టు ప్రోఁడలార
ప్రభా. ౧. ౧౦౪.

౪. విటి.

గీ. ... బుద్ధి చెప్పిన వినియెడుప్రోఁడ గాఁడు. .
భార. స్త్రీ. ౧. ౮౯.

వి. ౧ ప్రౌఢ, ప్రౌఢత్వముగల స్త్రీ.

సీ .. ప్రౌఢ ప్రోఁడ యనం జన మాటు ...
ఆం. భా. ౨. ౧౦౫.

౨. ఆఁడుది, స్త్రీ.

సీ. ఏప్రోఁడఁ జూచిన నింపొందు ఘనసార
ఘనసారసారోదకలితరీతి. (లంవి ౩. ౪౦.)

దండకము. ఏమి భాషించిరే నేఁడు నీతోఁడఁ
గ్రీడించుప్రోఁడల్ కుమారీ
భోగినీదండకము

జ . ప్రోఁడతనము

ప్రోఁడఁడు = ప్రోఁడ. నిపుణుఁడు, జాణ.

క. ఏడెనిమిది దినముల నీ,రేడుజగంబులను
వ్రాసి యిచ్చెద నీకున్, జూడుము చిత్ర
పటములోఁ, బ్రోఁడండై నిన్నుఁ బొంది
పోయినవానిన్. వి పు. ౭. ౧౬౨.

ప్రోఁడతనము. వి. (√ప్రోఁడ) ప్రౌఢత్వము, నైపుణ్యము

చ. చెలువము విద్దెయుం గొనముఁ జేవయుఁ
బ్రోఁడతనంబుఁ దల్పియున్ .
నీలా. ౧. ౯౨.

ప్రోఁఢము = ప్రౌఢము. సం. విణ. (అ.ఆ.అ.) ౧. ప్రవృద్ధము,చక్కఁగా పెరిగినది. ౨.వయస్సు నిండినది, పెద్దది. ౩. ప్రగల్భము, దిట్టతనముగలది. ౪. నిపుణము, నేర్పుగలది. ౫. గొప్పది, బలముగలది. ౬. ఉద్ధతిగలది, ఉరవడిగలది. ౭. దట్టమయినది. ౮. పెండ్లాడఁబడినది. ౯. పయికెత్తఁబడినది. ౧౦. తర్కింపఁబడినది. వి. అ. స్త్రీ. ౧. స్వీయాంతర్భేదవిశిష్టనాయికాభేదము; స్వీయనాయికలలోని భేదము. (పదునెనిమిదిమొదలు పైబడిన వయస్సుగలిగి సంపూర్ణయౌవనముగలది. క. ర. . మున్నతి

కొండ్లు మొదలుకొని ౫౫ ఏండ్లవరకుఁగల వయస్సుగలది. వాచ)

ప్రోఢి. సం. వి. ఇ. స్త్రీ. = ప్రౌఢి.

ప్రోతము. సం. విశే. (అ. ఆ. అ.) ౧ కుట్టఁబడినది ౨. నిడివిగాఁగాని నిలువుగాఁగాని చాఁపఁబడినది. (వ్యుతి ఓతము.) ౩. బద్ధము, కట్టఁబడినది. ౪. గ్రుచ్చఁబడినది ౫ ఊఁటఁబడినది చొరఁబడినది. ౬ కూర్పఁబడినది, సంధింపఁబడినది వి. అ న ౧. వస్త్రము, సేతఁ వస్త్రము. ౨ కుట్టుట.

ప్రోతోత్సాదనము. సం. వి అ న. ౧ గొడుగు ౨ వస్త్రకుట్టిమము, పటకుటీగము, డేరా.

ప్రోత్కృష్టము. సం. వి అ. న. మిక్కిలి గట్టి క్రోఁత

ప్రోత్ఫలము. సం వి. అ పుం. సింగపుతోఁక వంటి పువ్వులుగల యొకానొక చెట్టు.

ప్రోత్ఫుల్లము. సం విశే. (అ. ఆ అ) చక్కఁగా విరిసినది.

ప్రోత్సారితము. సం. విశే (అ ఆ అ) ౧. తొలఁగింపఁబడినది ౨ పురికొల్పఁబడినది, ప్రేరితము. ౩. దిగవిడువఁబడినది, పరిత్యక్తము ౪. ఇయ్యఁబడినది, దత్తము. (విల్యమ్సు.)

ప్రోత్సాహకుఁడు. సం. విశే. (అ ఈ. అ.) ఉత్సాహపెట్టువాఁడు.

ప్రోత్సాహనము. సం. వి. అ. న. ౧. మిక్కిలి ఉత్సాహపెట్టుట, పురికొలుపుట. ౨. ఒకానొక నాట్యాలంకారభేదము. (సా. ద.)

ప్రోత్సాహము. సం. వి. అ. పుం. మిక్కిలి ఉత్సాహము.

ప్రోథము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. ప్రసిద్ధము. ౨. స్థాపితము, ౩. పయనమునుండునది. ౪. ప్రియము. -వి. అ. పుం., న. ౧. గుఱ్ఱపు ముట్టె, అశ్వనాసిక. పుం. ౧. పిఱుఁదు. ౨. జీర్ణవస్త్రము. ౩. గర్భపిండము. ౪. భయము, దిగులు ౫. గర్తము, గోయి ౬. పిఱుఁదుల యందలి గుంట

ప్రోథి. సం వి ఇ. పుం. గుఱ్ఱము.

ప్రోది. వి. (సం వృద్ధిః ?) ౧. పోషణము, పెంచుట

గీ మధుకలాలస యంతఁ గ్రమంబుతోడఁ,
దల్లిదండ్రులప్రోదిని దరుణి యగుచు, ...
కళా. ౫. ౩౬.

౨ అతిశయము, ఆధిక్యము, వృద్ధి, పెంపు.

సీ. తనకూటములఁ బ్రోదిఁ దాల్చు రంభాదుల
సరసభావము దప్పి శిరము వంప.
వసు ౨. ౧౧౩

సీ. అంగదమణిదీప్తు లలమి యొప్పగు తన
భుజయుగళకాంతికిఁ బ్రోది సేయ
హరి. ఉ. ౭. ౫౯.

౩ ఒప్పు, శోభ

మ తదీయనిర్ఘరసమీరాందోళితైలానుగం,
ధినికుంజాంతినవేందుకాంతమణివేదిం బ్రోది
మై విశ్రమించిన . (వసు. ౨. ౧౩.)

౪ వైభవము, సంపద

క. అదట సేనఁగు డిగి .. ముత్తైదువలారతు
లీఁగాఁ బ్రోదిన్ దనవగరు సొచ్చెఁబూవిల్
మెఱయన్. (యయా. ౪. ౧౬౧.)

ఉ. అన్నగరంబు ప్రోదిఁ దనరారఁగఁ దమ్ములఁ
గన్నతల్లిని . (రాఘవ. ౨. ౪౫.)

౫. ఉత్సాహము, పూనిక.

క. . . స్వామికార్యము సేయం, బ్రోది గల
వాఁడు నిదె నీ పాదంబులకు దిక్కు నాక పర
మార్థముగన్. (సా. పంచ. ౧. ౩౯౮.)

విశే. ౧. పోషించుచుండునది, సహచరము,

సీ. పుష్పవర్షములకుఁ బ్రోది యై వినువీథి దేవ
దుందుభినాద మావహిల్ల. (హర ౬. ౮౮)

౨. పెద్దది, గొప్పది

చ. పతి మతిలేని కోడిగపు బాఁపని నీ వొకప్రోది
చేసి పేర్కొని విప్ర ౨. ౭౩.

క. . త న్నెంతయుఁ బ్రోది సేయఁ దగని
ట్లనియెన్. (వి పు. ౧ ౨౪)

౩. అతిశయింపఁజేయునది, పోషకము

వ. పాదలుమవసోన్మాదంబునకుం బ్రోది
గాఁ బాదంబునం గాదంబరి గండూషించి
మను చ ౩ ౨౭.

౪. పెంచఁబడినది, సాఁకఁబడినది

వ. పోషితరాజకీరంబులు నేయఁబ్రోదికోయి
లలు మంగళగానం బొనర్ప
సై. ౧ ౯౫

ఉ. కోమలి ప్రోదిరాచిలుకకున్ ఁల మర్మిలి
నందియయ్యె మే, సోమని దయ్యెన
య్యెడ రామా. ౩. ౯౭.

గీ. అందియలమొరపంబున నరుగుదెంచి, ప్రోది
రాయంచ రయమునఁ బోవునవ్విధంబున.
భార. విరా. ౪. ౨౯.

జ: ప్రోదిగొను, ప్రోదిపట్టు, ప్రోదియొనర్చు,
ప్రోదిపెట్టు, ప్రోదిసేయు.

ప్రోదిగొను. స. క్రి. (√ప్రోది.) పోషించు, రక్షించు.

మ. అసిఁ జెండాడి విపక్షవృక్షముల కార్యా
గ్నిచ్ఛటం జేర్చి శ,త్రుసరత్సరములన్
రజోర్విశలమున్ సంపూర్ణముం జేసి వై,ర్య
నృగార్దిం బోషరించి ప్రోదిగొన నుద్య
త్కీర్తిసస్యోఘము, శ్యాస సిద్ధించు నెయ్యంచుఁ
బల్కు నరసార్వభౌమయోధావళిన్.
నరస. ౩. ౧౭.

క. ప్రోదిఁగొనఁదగినపుష్పఫలాదులు గొడ్డంట
బ్రచ్చి ... కవిక. ౨. ౧౮.

ప్రోదిపట్టు. వి. (√ప్రోది.) పోషణస్థానము.

సీ. పున్నమవెన్నెలప్రోదిపట్టిది యని కాంతం
బులగుశశికాంతరుచులు,
కు. సం. ౩. ౨౬౧.

ప్రోదియొనర్చు. స.క్రి (√ప్రోది.) సంరక్షించు. పాలించు.

ఉ. వసుమతీసురవంశవతంస మెల్లవా,రు
న్వినుతింపఁ బెంపెసఁగఁ బ్రోదియొనర్చుచుఁ
దల్లిఁ దండ్రి నెం,దు న్విధానురూపతను
దోహదభోజనపూజనాదులన్
పాండు. ౨ ౧౨.

చ ...కుంచెల,న్నగపినమాయతౌఘములు నిర్భర
సౌరభసంప్రదాయ మిం,పుగ నధివాస ధూప
ములఁ బ్రోది యొనర్చుచు నిచ్చె నర్చనన్.
సైమ. ౪. ౧౩౨.

తరళ సరళవైఖరి మజ్జగంబులఁ జాలఁబ్రోది
యొనర్పఁగాఁ, గరళకంధరు డున్నవాఁడు...
దశా. ౨ ౬౫.

ప్రోదిపెట్టు. స. క్రి (√ప్రోది) పోషించు.

సీ. క్రొవ్వారుకెందమ్మికోలఁకునఁ బ్రొద్దునఁ
బొలసినవలపులఁ బ్రోదిపెట్టి.
భాగ. ౮. ౨౬౬.

సీ. రమణీయమందిరారామదేశంబులఁ బువ్వుఁ
దీఁగెలకును బ్రోదిపెట్టు.
భాగ. ౧౦. పూ. ౧౬౭౭.

ప్రోదిసేయు. స. క్రి. (√ప్రోది) ౧. పోషించు, పెంచు.

వ. కాఁజా కొక్కెర చింద లాదిగాఁగలపాది
కేఁటకుం బ్రోదిచేసిన పతంగంబులును ...
కాశ. ౩. ౪౬.

౨. సంరక్షించు, పాలించు.

క. ... పొత్తులలోన నుంచి కూరిమి, చెలఁ
గఁగ వావాటఁ బ్రోదిసేయుచుఁ బెనుపన్.
చంద్ర. ౧ ౧౦౩.

క.... జగ మెల్లం బ్రోదిసేయఁజాలెడు నీకున్.
అచ్చ. రా అర. ౧౦౪.

౩. అతిశయింపఁజేయు, అధికముసేయు

వ. గహ్వరంబులనుండి బ్రాయుసింహ
నాదంబులం బ్రోదిసేయు తరంగతురంగ
గళగళారావంబు నొండొండ రోదసీకుహ
రంబులు నిండ. కాశ. ౧. ౧౪౨.

గీ. ఆతపంబునఁ దిరుగు నైరావణంబు, స్వాదు
ఫలరసగంధంబు స్వప్రభాప్రభూతదానంబు
గంధంబు ప్రోదిసేయు
వరాహ. ౧౦ ౧౨౭.

ప్రోద్ఘుష్టము. సం. విణ. (అ. ఆ. అ.) ౧ ప్రతిధ్వనించునది. ౨ పెద్దధ్వనిచేయునది.

ప్రోద్ఘోషణ. సం. వి. ఆ. స్త్రీ. ౧ చాటుట ౨ బిగ్గరగ శబ్దించుట

ప్రోద్ఘోషణము. సం. వి. అ. న. = ప్రోద్ఘోషణ.

ప్రోద్యతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧ లేపఁబడినది ౨. చఱుపైనది, పనిపడిగలది

ప్రోపడు¹. అ. క్రి. (ప్రోగు + పడు) రాశియగు, కలిసిపోవు.

ఉ. ... రక్కసుతోడ రక్కసుం, బ్రోపడ
వ్రేయుచుం గపులు పోరుచునుండఁగ నన్ని
శాచరుల్. భా. రా. యు. ౯౨౦.

ప్రోపడు² అ. క్రి. (ప్రోవు + పడు) పోషింపఁబడు. (శ. ర.)

ప్రోపరి. విణ. (ప్రోవు + అరి³) ౧ రక్షకుఁడు, పాలించువాఁడు.

ఉ. కల్లల కెల్ల నిల్కడలు గాఁ రెకలుంగొన
నేల ప్రోపరుల్. (అచ్చ. రా. అయో. ౩౪.)

౨. పోషకుఁడు, ఆహారమిచ్చి పెంచువాఁడు.

ఉ. ... క్రొం, బూవిలుకాని సాహిణపుఁబ్రోపరి
యామని వచ్చె నత్తఱిన్.
కృ. శకుం. ౧. ౬౦.

ప్రోపఱు. అ. క్రి. (ప్రోవు + అఱు¹.) ౧. శక్తిచెడు, బలహీనమగు.

ఉ. ... వాహముల్, ప్రోపఱ నెల్లవారును
బ్రభూత భయార్తిఁ గలంగి రయ్యెడన్.
హరి. పూ. ౪. ౧౦౦.

౨. రక్షణలేకుండు.

క. ఈపాపజాతి రక్కస, యేపగిదిఁ గడంగి
యచటి కేతెంచెనొ యీ, పాపం డిమ్మెయి
నెట్లో, ప్రోపఱిరి నిదేమిమాయ పుట్టెనొ
యెఱుఁగన్. హరి ౫. ౧౫౬.

ప్రోవు. వి. (√ప్రోచు) ౧. పోషణము, ఆహారమిచ్చి పెంచుట.

చ. ఒకరునిచేతఁ బ్రోవుచు దదున్నతి ప్రాపున
గాంచి యెల్లపెం,టకును గొఱంత లేక
పొగడం దగుసంపద నొంది
భార. ఉద్యో. ౨. ౬౬.

క. ఆపార్థుఁడు గోపానల,దీపితుఁడై విశిఖ
శిఖలఁ దీవ్రవిహతి నత్త్రాపులఁ గమి నేర్చి
నమునిఁ బ్రోవు గుడువఁ బుచ్చె వారిఁ బుర
వంశనిధీ భార ద్రో. ౧. ౨౫౩.
(ఇట ఆతిథ్యమని తాత్పర్యము.)

క. ఏ నమ్ముడుగడవఁగఁ ద,త్సూనులు గను
గందు లగ్గఁబాండవు నీ వి, ట్లైనతతి నెంత
దుఃఖమొ, యీనీప్రోపానపడెను నిరుగురు
పులకున్ పాండు. ౩ ౩౫.

౨. రక్షణము, పాలనము.

దండకము ... ఏపు దీపించునీ ప్రోవు ప్రేమా
పలం గ్రేవుల వైపరీత్యంబుగాఁ బాపి
యాపద్భుజం డొక్కచో డాఁచినన్.
పారి. ౬. ౬౯.

కం. ఆపురము నతో త్రతుం దను,భూపాలుండేలు
వతని ప్రోవున వైశ్యం,దేపారు నొకఁడు .
శుక ౨. ౬౧.

3. విజృంభణము.

గీ. ... వైరులప్రోపడంచి ..
ప్రబోధ. ౨. ౪3

సీ. కొమ్ముల వడి నూఁది కుదియింతుఁ ప్రో
పఱ వనువాఁడు పడవైచి యనువుదప్పఁ
బట్టి పెల్లుకఱ ముక్కు గుట్టుదు నను
వాఁడు (హరి పూ ౬. ౧33)

ప్రోపెట్టు. స క్రి (ప్రోగు + పెట్టు.) ప్రోగుగా నుంచు

లయగ్రాహి ముట్టి . బిట్టదరికేల మెద
మట్టి తెగ నెత్తుపడునటులు శిరంబులను
మెట్టులుగొనం బ్రో,వెట్టు.
కు. సం ౧౨. ౯౫3.

ప్రోయాలు. వి (ప్రోవు + ఆలు.) (ప్రోలు + ఆలు. అని) ఇల్లాలు, భార్య, స్త్రీ

ఉ . ఆనలుమో ఱవేఁ ప్రో,యాలు ప్రవీణ
మానినిమహోన్నతిన ర్ధుఁ జేయుతన్
రామా ౧. ౮.

సీ. జవ్వని బిత్తరి చాన ప్రోయాలన్న కొన్న
లేమ నలికి గోల (ప్రబంధ ౨౬౭)

దండకము గుజ్జుప్రోయాలికిన్ సజ్జకంబైన
యందంబు నొందింపవే పారి 3. 3౮.

క ఆలోలనయనఁ గనుఁగొని, ఇది యచ్చర
ప్రోయాలో కాకల్లమునియాలో యను
చున్. (విజ వి. ౨. ౪౭)

ప్రోలు. వి. దే. అనా. (సం. పురీ. క. పొజలు. త. పొజిల్.) ౧. పట్టనము (బ. ప్రోలులు, ప్రోళులు, ప్రోళ్లు)

సీ. ... ఈప్రోలికి వాముదగేల . .
భార. ఆది. ౬. ౨౬౪.

ఉ. ... భూవలయంబునఁ బ్రోలు కెల్ల కా
రూపినభంగిఁ జూచి .. (దశకు. ౮. ౨.,

మ.... కామినీకామిసం,రతి కేలా రుద్రలెచ్చుఁ
గంతుకలహోన్మాదంబు లా ప్రోలునన్.
అము. ౨. 3౧.

౨. లోకము.

మ. ... శివశర్మా వేదశాస్త్రాగమాం, బుధి
చంద్రోదయ చంద్రలోక మిది యీప్రో
లేలుచుండుం, గళానిధి ...
కాశీ. ౪. ౧౬౧.

3 స్థానము
(కావేరి వర్ణనము)

సీ జలధినాయకు నేలుబడి గన్నయిల్లాలు నిఖిల
పుణ్యపుఁజాలు నిలుచుప్రోలు ...
శుక. ౧. 3౬౭.

౪. పెండ్లిలో నాగవల్లినాఁడు రంగులతోఁ చెక్కెడి పిండిపట్టు, అస్థలము.

సీ ఒజ్జన మొనరింప సుచిత్రక్రమంబునఁ బుణ్యాం
గనల్ గడిఁ ప్రోలు వ్రాచ్చి.
కళా ౭ ౮3

మ. సరలం గూర్చినకొప్పుతోఁ బసపుమిన్న ర్గేలు
నెమ్మోముతో, గరికున్నాగ మసాని ప్రోలు
దిగంగా అంచుకై తూగ్యముల్, మొర
యుంగాఁ గదు నొప్పె సాకిబలి ...
వేం పంచ. ౪. 3౭౦

జ . ప్రోగ్రాము, ప్రోగ్రుకుపు

ప్రోల్గుదుపు స. క్రి (ప్రోలు + కుదుపు) ప్రేరేచు (అప్ర ౪. ౮)

ప్రోవగు. అ క్రి. (ప్రోవు + అగు.) గుంపగు, గుంపుగూడు

క కావునఁ బాండవపక్షము, భూవల్లభకోటి
యిచటఁ బ్రోవగును .
భార. ఉద్యో ౧. ౧౬.

ఉ. వేవురు చంద్రులోలిఁ బదివేవురు సూర్యులు
లక్షపావకుల్, ప్రోవయి యున్నయట్టి దగు
భూరితరం బగు తేజము.
హరి. ఉ. ౭. ౨౧౫.

ప్రోవు = పోగు, ప్రోగు. వి. సమూహము, గుంపు.

చ. ఆదటులఁ గొండలం బడి మహాపద గూ
పతి చన్నవారి ని,ప్పుడు గొనివచ్చి
కృష్ణుఁ డొకప్రోవుగఁ గూటువమూఁకఁ
గూర్చెను, .. భార. ఉద్యో ౨. ౨౦౮.

గీ. ప్రోవు లిడ్డమృణాలకర్పూరవిరతిఁ, గాంచి
వైదర్భి మదిలోన గళివళించెఁ జాల
కాయాతచంద్రికాజాల మనుచు.
నైష. ౨. ౧౧౬.

జ. ప్రోవగు, ప్రోవుకొను, ప్రోవుకొల్పు, ప్రోవుగట్టు, ప్రోవుతీయు.

ప్రోవుకొను=ప్రోవుగట్టు. అ క్రి (√ప్రోవు) గుంపుగూడు, గుంపగు. (మా ప్రోవుకొల్పు.)

ప్రోవుకొల్పు = ప్రోవుకొనఁజేయు. స క్రి, (√ప్రోవుకొను.) ప్రోగుగాఁజేయు.

చ. . ఇప్పుగొంబునిధి పల్మఱుఁ జెల్లెలి
కట్టమీఁదఁ జెల్లరుదుగఁ బ్రోవుకొల్పెడు
మహాములలోములమౌక్తికావలిన్.
కవిక. ౬. ౧౧౨.

ప్రోవుగట్టు. అ క్రి. (√ప్రోవు.) రాశియగు, కూడు.

వ. ... వేవురు విభాకరులు పదివేవురు ప్రోశియ
పావకులను బ్రోవుగట్టినట్టిపగిదిం ...
హరి. పూ ౮. ౩౯

ప్రోవుదీయు. (ప్రోవు + తీయు). రాశినుండి దీయు.

ఉ. కమ్మరివారిజాలిక చకోరవిలోచన ముద్దు
గుమ్ము రయూ,వమ్ముదరిన్ రసాచులిన వస్త్రము
చుంగులు జాఱఁ గట్టి తాఁ, గమ్మనిజ్యోఁ
తతోఁ గరవఖమ్ముల ఖాండము లంగజాస్త్ర
హా,తమ్మునఁ బ్రోవుదీసి విటతండము
గుంపులు లార విచ్చెఁగన్. విధి. ౨౩.

ప్రోషము. సం. వి. అ. పుం. ౧. కాల్చుట. ౨. సంతాపము. ౩. కాలుట.

ప్రోషితభర్తృక. సం. వి. ఆ. స్త్రీ. ప్రియుఁడు దేశాంతరగతుఁడైయుంట ఖేదము నొందియుండునాయిక.

ప్రోషితుఁడు. సం. విణ (అ. ఆ. అ.) దేశాంతరగతుఁడు

ప్రో(ప్రౌ)ష్ఠపదము. సం. వి. అ. పుం. భాద్రపదమాసము. వి ఆ. స్త్రీ పూర్వాభాద్రయు ఉత్తరాభాద్రయు

ప్రో(ప్రౌ)ష్ఠము. సం. వి. అ. పుం. ౧. ఎద్దు. ౨. పీఁట, పీఠము. ౩. ఎగిరియెగిరిపడెడు మత్స్యవిశేషము, శఫరము.

ప్రోహము. సం. వి అ. పుం ౧. తర్కము ౨. ఏనుఁగుకాలు ౩. ఏనుఁగు మోఁకాలు. ౪ కూర్పు, సంధి. ౫ నేర్పు. (శ. ర.)

ప్రోహుఁడు. సం. విణ (అ. ఆ. అ.) ౧. తార్కికుఁడు. ౨. నేర్పరి.

ప్రౌ

ప్రౌఢ = ప్రోఢ. సం. ఆ. స్త్రీ. స్వీయాంతర్భేద విశిష్టనాయికా విశేషము స్వీయనాయికలలో నొకతె. (పదునెనిమిదియేండ్లపైబడిన వయస్సుకలిగి సంపూర్ణయౌవనము గలది. శ. ర. ముప్పదియేండ్లు మొదలుకొనిఁ యేఁబది యేండ్లవఱకుఁగల వయస్సు గలది. (వావి.)

ప్రౌఢము. సం = ప్రోఢము.

ప్రౌఢి. సం వి. ఇ. స్త్రీ. పరివృద్ధి, చక్కఁగా ఎదుగుట, నిండుగా పెరుఁగుట, పరిపాకము. ౨. వృద్ధి, పెనుపు. ౩. గొప్పతనము, గౌరవము. ౪. ప్రాగల్భ్యము, దిట్టతనము. ౫. గర్వము, అహంభావము, క్రియలందు తమకు రాఁగల్గి

గలదొకటి నిశ్చయము. ౬. సామర్థ్యము, నేర్పు. ౭. చర్చ, వివాదము. ౮. ఉత్సాహము. ౯. పాతోక్తి. ౧౦. ప్రౌఢమ్మ వాచకము.

వ. భావములయందు సత్యంబులేవ బుధు లందు వసంతంబు ప్రౌఢి మాసంబుల మార్గ శీర్షంబునునేను. భాగ. ౧౨. ౪౮.

ప్రౌఢిమ(ము.) వి. (సంస్కృతభాషలో ప్రౌఢి శబ్దమేగాని యిదిగానఁబడదు.) ప్రౌఢత్వము.

మ. ... కవిర త్నేను దర్పోపహ నిగమ శాస్త్రప్రౌఢిమల్ గాంచితిన్.
ఇందు. ౧. ౧౬౮.

శా. ... గారవించి పలికెఁ గంభీరవాక్ప్రౌఢిమన్.
శైవ. ౧. ౧౨.

మ. పురాణప్రౌఢిమన్ మించితిన్ ...
విక్ర. ౧. ౧౧౦.

ప్రౌణుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧. నేర్పరి. ౨. మిక్కిలి అపసారకుఁడు, మిక్కిలి తొలఁగఁబుచ్చువాఁడు.

ప్రౌష్ఠపది. సం. వి. ఈ. స్త్రీ. భాద్రపదపూర్ణిమ.

ప్ల

ప్లక్ష. సం. వి. ఆ. స్త్రీ. (ప్లక్షద్వీపమునుండి బయలు వెడలిన) సరస్వతీనది.

ప్లక్షప్రస్రవణము. సం. వి. అ. న. సరస్వతీ నది పుట్టినచోటు.

ప్లక్షము. సం. వి. అ. పుం. ౧. జువ్వి. ౨. కలిజువ్వి. ౩. సప్తద్వీపములలో నొకటి. (చూ. ద్వీపము.) ౪. పెరటికలుపు, దిడ్డికలుపు. ౫. ద్వారపార్శ్వమందలి ప్రదేశము. శ. రాజ. ని.

ప్లవ. సం. వి, అ. పుం. ప్రభవాది సంవత్సరములలో నొక సంవత్సరము

ప్లవంగమము. సం. వి. అ. పుం. ౧. కోఁతి. ౨. కప్ప.

ప్లవంగము. సం. వి. అ. పుం. ౧. కోఁతి. ౨. మృగము, జింక. ౩. ప్లక్షము. జువ్వి. ని.

ప్లవకము. సం. వి. అ. పుం. ౧. కప్ప. ౨. కోఁతి. ౩. ప్లక్షము, జువ్వి. ని.

ప్లవకుఁడు. సం. వి. అ. పుం. దాఁటువాఁడు.

వి. అ. పుం. ౧. చండాలుఁడు. ౨. కత్తి మొనలగువాని పైనాఁడు దొమ్మరి మొదలగు నర్తకుఁడు.

ప్లవగతి. సం. వి. ఇ. స్త్రీ. కప్ప.

ప్లవగము. సం. వి. అ. పుం ౧. కోఁతి. ౨. కప్ప. ౩. ప్లవము నెడిపక్షి. ౪ శిరీషవృక్షము, దిరిసెనపుఁజెట్టు.

ప్లవగుఁడు. సం. వి. అ. పుం. సూర్యసారథి, అనూరుఁడు.

ప్లవనము. సం. విణ. (అ. ఆ. అ.) ప్రవణము, నిమ్నము, క్రిందికి ఏటవాలుగా నున్నది.

వి. అ. న. ౧. దాఁటుట. ౨. ఈఁదుట. ౩. మునుఁగుట, క్రుంకుట, స్నానము. ౪. దుముకుట. ౫. మహాప్రవాహము, పెనువెల్లి. ౬. వాటపుఁబల్లపునేల, ప్రవణము. ౭. నింపుట.

ప్లవము. సం. విణ. (అ. ఆ. అ) ౧. తేలునది, ఈఁదులాడునది. ౨. దాఁటునది.

వి. అ. పుం. ౧. తేలుట, ఈఁదుట. ౨. నీరు పొంగినవెల్లువ. ౩. దాఁటుట. ౪. తెప్ప. ౫. కప్ప. ౬. కోఁతి. ౭. వాటపుఁబల్లపునేల, ప్రవణము. ౮. గొఱ్ఱె. ౯. ఒక దిమ్మునుచేఁపవల, పులము. ౧౦. శాని. ని. ౧౧. నీరుకాకి. ౧౨. నీరుకోడి. (కారండవము, కొక్కెరకోడి.) ౧౩. జంబుకము. ౧౪. ప్లక్షవృక్షము. ౧౫. [illegible]

ప్రతిగతి. ౧౬. క్రోరణము. ౧౭. పర్కటి, జువ్వి. శ. ౧౮. శాకీసుమ్మ. శ.

వి. అ. న. ౧. కలుపడియైనది. ౨. గంధతృణము.

ప్లవికుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) ౧. తెప్పచేత నద్యాదులను దాఁటించువాఁడు. ౨. తెప్పచేత నద్యాదులను దాఁటువాఁడు.

ప్లవుఁడు. సం. వి. అ. పుం. ౧. శత్రువు. ౨. శ్వపచుఁడు, మాలవాఁడు.

ప్లా

ప్లాక్షము. సం. వి. అ. న. ప్లక్షఫలము, జువ్వి పండు.

ప్లాయనము. సం. వి. అ. న. పలాయనము, పాఱిపోవుట.

ప్లావనము. సం. వి. అ. న. ౧. ద్రవద్రవ్యము నటుగడలఁబర్వుట, వెల్లిగొనుట. ౨. స్నానము చేయించుట, ముంచుట. ౩. మిక్కిలి జలములోఁ గూర్చుట, బహుతరజలసంయోజనము. ౪. ప్రవాహము, వెల్లువ.

వి. ఈ. స్త్రీ. పృథివ్యాదిభూతముల ధారణాభేదము.

శ్లో. స్తంభనీ ప్లావనీ చైవ శోషణీ భ్రామణీ
తథా, మ్లాపనీ చ భవం త్యేతాః భూతా
నాం పంచధారణాః.

సం. కాశీ. ౫౦. ౪౪. అ. (వాచ.)

ప్లావము. సం. వి. అ. పుం. ప్లవము.

ప్లావి. సం. విణ. (న్. నీ. న్.) ౧. ప్రవహించునది. ౨. ప్రచారము గలిగించునది, పర్వఁజేయునది. వి. న్. పుం. ౧. పక్షి. ౨. మగలేడి.

ప్లావితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. తేలింపఁబడినది, తేల్పఁబడినది, ఓలార్పఁబడినది. ౨. జలాదులచే అంతట వ్యాప్తమైనది. ౩. తడుపఁబడినది, మిక్కిలి జలాదులలోఁ గూర్పఁబడినది.

ప్లాశి. సం. వి. ఇ. స్త్రీ. శిశ్నమూలమందలినాడి.

ప్లాశుకము. సం. వి. అ. పుం. మిక్కిలి తక్కువ కాలములో పండెడి యొక దినుసువడ్లు.

ప్లీ

ప్లీహఘ్నము. సం. వి. అ. పుం. ముల్లుమోదుగు. శ.

ప్లీహము. సం. వి. న్. పుం. హృదయమునకు ఎడమప్రక్క నుండెడు మాంస విశేషము; మాంసము పెరుగుటవలన నయిన రోగవిశేషము.
వి. ఆ. స్త్రీ. ప్లీహము.

ప్లీహారి. సం. వి. ఇ. పుం. అశ్వత్థము, రావి. శ.

ప్లీహశత్రువు. సం. వి. ఉ. పుం. ప్లీహఘ్నము.

ప్లీహోదరము. సం. వి. అ. న. (ప్లీహము పెద్దదిగా పెరిఁగెడి) రోగవిశేషము.

ప్లు

ప్లుష్టి. సం వి. ఇ. పుం. ౧. అగ్ని. ౨. ఇల్లు కాల్చుట, గృహదాహము. ౩. స్నేహము, చమురు. ౪. తుషారాలయము గాడు.

ప్లుతగతి. సం. వి. ఇ. పుం. కుందేలు, శశము.
వి. ఇ. స్త్రీ. ౧. దాఁట్లచేఁబోవుట, అశ్వగతి విశేషము.

ప్లుతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ఈఁదునది, తేలినది. ౨. ప్రవాహము పైనిపర్వినది, వెల్లువపాఱినది. ౩. దాఁటఁబడినది. ౪. మూఁడుమాత్రలుగలది. (స్వరము.) ౫. ఆవరింపఁబడినది. ౬. క్రుంకులిడఁబడినది. ౭. తడుపఁబడినది.
వి. అ. న. ౧. దాఁటు, గంతు. ౨. (వేగముగ అంతమేరయు సమముగాఁబోవుడు) అశ్వగతివిశేషము, విబ్బరము. (చూ. ధార.) ౩. దాఁటుట, దాఁట్లచేఁబోవుట. ౪. అడ్డముగాఁ బోవుట, తిర్యగ్గతి.

వి. అ. పుం. మూఁడుమాత్రలకాల ముచ్చరింపఁబడెడు స్వరము.

ప్లుతి. సం. వి. ఇ. స్త్రీ. ౧. ప్రవాహము, వెల్లువ. ౨. దాఁటు. ౩. అశ్వగతివిశేషము ౪. స్వరమును మూఁడుమాత్రలకాల ముచ్చరించుట.

ప్లుషము. సం. వి. అ. పుం. కాల్చుట, దాహము.

ప్లుష్టము. సం. విణ. (అ. ఆ. అ.) కాల్పఁబడినది, దగ్ధము.

ప్లో

ప్లోతము. సం. వి. అ. పుం. గాయము మొదలగువానికి కట్టుగుడ్డ, శస్త్రకర్మముయొక్క ఉపకరణభేదము. ౨. వస్త్రము.

ప్లోషణము. సం. విణ. (అ. ఈ. అ.) కాల్చునది, నీఱుచేయునది. వి. అ. న. కాల్చుట, దాహము.

ప్లోషము. సం. వి. అ. పుం. కాల్చుట, దాహము.

ఫ

ఫ. సం. ఒకానొక యక్షరము

ఫ. సం. వి. అ. పుం. ౧. ఝంఝూవాతము, వానగాలి. ౨. నోరు మిక్కిలితెఱచి యావులించుట, జృంభావిష్కారము ౩. ఫలభాగము. ౪. వర్ధనము ౫. యజ్ఞసాధనము ౬. పెచ్చుట, [illegible] ౭. రూక్షభాషణము, పరుషముగాఁ బలుకుట ౮. ఫూత్కారము ౯. నిష్ఫలవాక్యము

ఫంజి. సం. వి. ఈ. స్త్రీ. భార్గి 🌳. (వామన హాటి.)

ఫంజిక. సం. వి. అ. స్త్రీ ౧. భార్గి. 🌳 దేవతాడము 🌳 ౩ దురాలభ, తీఁటకపెంద. 🌳.

ఫంజిపత్రిక. సం. వి. అ. స్త్రీ ఆఖుకర్ణి, ఎలుకచెవియాకు. 🌳.

ఫండము. సం. వి. అ. పుం. జఠరము, కడుపు.

ఫక్కి. సం. వి. ఈ. స్త్రీ. రీతి, ప్రకారము. (శ. ర.)

ఫక్కిక. సం. వి. అ. స్త్రీ ౧. తత్త్వనిర్ణయార్థమగు పూర్వపక్షము ౨. అసద్వ్యవహారము ౩. హేత్వాభాసము, సత్యాభాసము. ౪. కపటోపాయము, జిత్తు. ౫. అవిచార పూర్వకముగాఁ గలిగియున్న యభిప్రాయము. ౬. తార్కికనిర్దేశము. ౭. గ్రంథము.

శ్లో॥ ఫణిభాషితభాష్యఫక్కికా విషమా కుండలనామవాపితా. సం. నైష. ౨. ౯౫.

ఫట్. సం. అవ్య. ౧. మంత్రోచ్చారణమం దుచ్చరింపఁబడు అనుకరణ శబ్దము. ౨. యోగము ౩. అస్త్రనామకమగు మంత్రభేదము ౪. విఘ్ననివారణమునం దుపయోగింపఁబడునది.

ఫటము. సం. వి. అ. పుం. ౧. పట్ల. ౨. కితవుఁడు, వంచకుఁడు, మోసకాఁడు.

ఫడింగ. సం. వి. ఆ. స్త్రీ ఝిల్లిక, ఈలపురుగు

ఫణ. సం. వి. ఆ. స్త్రీ. = ఫణము.

ఫణాధరము. సం. వి. అ. పుం. సర్పము.

ఇట్లే ఫణధరము

ఫణాభృత్తు. సం. వి. త్. పుం. సర్పము

ఫణము. సం. వి. అ. పుం. పాముపడగ.

ఫణావంతము. సం. వి. త్. పుం. పాము.

ఫణాకరము. సం. వి. అ. పుం. సర్పము.

ఇట్లే ఫణాధరము మొ.

ఫణి. సం. వి. న్. పుం. ౧. పడగగల పాము, భోగి, పాము. ౨. రాహువు, ౩. పతంజలి (మహాభాష్యకారుఁడు.) ౪ మరువకము.

ఫణికేసరము. సం. వి. అ. పుం. నాగకేసరము. 🌳.

ఫణిచక్రము. సం. వి. అ. న. వివాహాదులందు శుభాశుభసూచక నాడీకూటమును దెలుపుటకైన చక్రవిశేషము.

ఫణిజ. సం. వి. అ. స్త్రీ. ఒకానొక వృక్షము.

ఫణిజిహ్వ. సం. వి. ఆ స్త్రీ ౧ మహాశతావరి. వై. ౨. మహాసమంగి వై.

ఫణిజ్ఝకము. సం. వి. అ. పుం. ౧ మరువము. వై. ౨. జంబీరము, నిమ్మ వై.

ఫణితము. సం. వి అ. న. గమనము.

ఫణితల్పగుఁడు. సం. వి అ. పుం. శేషశయనుఁడు—విష్ణువు,

ఫణితి. సం వి. ఈ స్త్రీ. వాక్కు. (శ. ర.)

సీ. అతినీలకుంతలయమృత పూరంబులో దొర
వచ్చు నీముఖ సరసఫణితి
కాశీ. ౫. ౨౭౩.

ఫణిని. సం. వి. ఈ స్త్రీ. సర్పిణి అను ఓషధి వై

ఫణిప్రియము. సం. వి. అ పుం. గాలి.

ఫణిఫేనము. సం. వి. అ పుం. నల్లమందు.

ఫణిభుక్కు. సం. వి క్. పుం. ౧. నెమలి, గరుడుఁడు.

ఫణిముఖము. సం. వి. అ న ఇంటికిఁకన్నము పెట్టుదొంగలకు మట్టి త్రవ్వుటకై యుపయోగించునొకవిధమగు గుద్దలి, చోరసాధనము.

ఫణివల్లి. సం వి ఈ స్త్రీ. నాగవల్లి. వై. తమలపాకుతీఁగ

ఫణిహంత్రి. సం. వి ఈ. స్త్రీ. గంధనాకులి, సర్పాక్షి. వై.

ఫణిహృత్తు. సం. వి త్. స్త్రీ. క్షుద్రదురాలభ. వై. ఒకవిధమగు కపింద. వై.

ఫణీంద్రుఁడు. సం. వి. అ. పుం. ౧. శేషుఁడు. ౨. వాసుకి. ౩ పతంజలి.

ఇట్లే: ఫణీశ్వరుఁడు.

ఫత్కారి. సం. వి. న్. పుం. పక్షి.

ఫరంజా = ఫరుఁజా. వి. (కత్తి. హిం.వాని.) పిడి, త్సరువు.

కా. బంగారంపు ఫరజా గ్రొంజాళీవాల్పస్త్రైన
డాలున్ జెరా,నింగాణెం దొవలకా వహిం
చుచు .. రంగా. ౩. ౪౯.

ఫరము. సం. వి. అ. న. ఫలకము, పలక, కేడెము.

ఫరవానా. హిం వి. (హిం. ఫర్వానా.) రాజాజ్ఞ, శాసనము.

క. హాతకారా ల్గొనివచ్చిన, ఫరవానా చూచి
హార్షపరవశుఁ డగుచున్, శిరసావహించు
కొనుచుం, దిరమగు బహుమానజలధిఁ
దేల్చెన్ వారిన్. రంగా. ౨. ౧౪౪.

ఫరుబకము. సం. వి. అ. న చెక్కలాకుపెట్టె, తాంబూలకరండము.

ఫర్ఫరము. సం. విశే. (అ ఆ. అ.) చంచలము.

ఫర్వరీకము. సం వి అ. పుం ౧ తోపేటము, ప్రేళ్లుచాఁచిన అఱచేయి. అ. న. ౧. నవపల్లవము, లేఁతచిగురు. ౨. మృదుత్వము. ఆ స్త్రీ. పాదుక

ఫలకంటకము. సం. వి. అ. పుం. కంటకి ఫలద్రుమము, పనస. వై.

ఫలకపాణి. సం. విశే. (ఇ) పలక చేతఁగలవాఁడు, కేడెముచేఁబూనినవాఁడు (యోధుఁడు.)

ఫలకము. సం వి. అ. న. ౧. పలక, కేడెము. ౨. పలకవలె చదునైన యుపరిభాగము. ౩. వ్రాయుట కుపయోగించు శిలాదిపట్టకము. ౪. పీఁట. ౫. అఱచేయి. ౬. ఫలము, ఫలితము. ౭. లాభము. ౮. ఆర్తవము, రజస్సు. ౯. బాణాగ్రము. ౧౦. తామరపూవునందలి దుద్దు. ౧౧. అస్థిఖండము, శిరస్సునందలియెముకలపైన చదునైనయస్థి. ౧౨. నాగకేసరము.

ఫలకయంత్రము. సం. వి. అ. న. భాస్కరాచార్యులు కనిపెట్టిన యొకజ్యోతిశ్శాస్త్రయంత్రము

ఫలకర్కశ. సం. వి. అ. స్త్రీ. వనకోలి, కారుకేగుచెట్టు.

ఫలకసక్థుఁడు. సం. విణ. (అ. ఆ అ.) పలకవలె వెడలుపైనతొడలుగలవాఁడు.

ఫలకి. సం. విణ. (న్. నీ. న్.) ౧. ఫలకములుగలది, పలకలుగలది. ౨. పలకదాల్చినవాఁడు, కేడెము ధరించినవాఁడు. వి న్. పుం. ౧ ఒకవిధమైనచేఁప. (మే. ని.) ౨. కఱ్ఱపలకతో చేసిన యానసము. పుం. న. చందనవృక్షము.

ఫలకృష్ణము. సం. వి. అ. పుం. ఓఁక, పానీయామలకము. కీ.

ఫలకేసరము. సం. వి. అ. పుం. కొబ్బరిచెట్టు.

ఫలకోశము. సం. వి. అ. పుం. అండకోశము, వృషణము.
ఇట్లే: ఫలకోశకము. (త్రి. ని)

ఫలగ్రాహి. సం. విణ. (న్. ణీ. న్.) ఫలించునది, కాలమునఁ బండ్లుపండునది (చెట్టు) వి న్. పుం. ఫలవృక్షము.

ఫలచమసము. సం. వి. అ. పుం ౧. దధిమిశ్రితవటత్వక్చూర్ణము, పెరుఁగుకలిపిన మఱ్ఱిపట్టపొడి. ౨. న్యాయభేదము.

ఫలచోరకము. సం. వి. అ. పుం. చోరమను గంధద్రవ్యము.

ఫలత్రయము. సం. వి. అ. న. ౧. కరక, తాడి, ఉసిరిక అని మూఁడుఫలములు. ౨. ద్రాక్ష, ఖర్జూరము, కేసరము అని మూఁడుఫలములు.

ఫలత్రికము. సం. వి. అ. న. కరక, తాడి, యుసిరికలు.

ఫలదము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. ఫలము నిచ్చునది, ఫలించునది. ౨. లాభముకొనఁగూర్చునది. ౩. ప్రతిఫలము నిచ్చునది, పారితోషికమిచ్చునది. వి. అ. పుం. వృక్షము.
ఇట్లే: ఫలప్రదము.

ఫలనము. సం. వి. అ. న. ౧. ఫలించుట, పండ్లు పండుట. ౨. లాభము నిచ్చుట.

ఫలనిర్వృత్తి. సం. వి. ఇ. స్త్రీ. ఫలము కలుగుట.

ఫలపాకము. సం. వి. అ. పుం. ౧. కరమర్దకము, కలివె. కీ. ౨. పానీయామలకము. ఒకజాతి ఉసిరిక. ౩. పండు పండుట.

ఫలపాకాంత. సం. వి. ఆ. స్త్రీ. ఒకసారి ఫలించి నశించు అరఁటి, వరి. మొ. ఓషధి.

ఫలపాకి. సం. వి. న్. పుం. గర్దభాండవృక్షము.

ఫలపుచ్ఛము. సం. వి. అ. పుం. ఏరండవృక్షము, ఆముదపుఁజెట్టు.

ఫలపుష్పా. సం. వి. ఆ. స్త్రీ. పిండఖర్జూరి (రా. ని.)

ఫలపూరము. సం. వి. అ. పుం. మాదీఫలము. కీ.
ఇట్లే: ఫలపూరకము.

ఫలప్రియ. సం. వి. ఆ స్త్రీ. ప్రియంగువు, ప్రేంకణము. కీ.

ఫలభాక్కు. సం. విణ. (క్. క్. క్.) ఫలము బొందువాఁడు.

ఫలభూమి. సం. వి. ఇ. స్త్రీ. కర్మముల ఫలముల ననుభవించు స్థానము (స్వర్గము మొ.)

ఫలమత్స్య. సం. వి. ఆ. స్త్రీ. కలబంద. కీ.

ఫలము. సం. వి. అ. న. ౧. పండు. ౨. పంట. ౩. పరిణామము, ఫలితము. ౪. ప్రతిఫలము. ౫. కార్యము. (వ్యతి. వచనము.) ౬. ఉద్దేశము. ౭. ప్రయోజనము, ౮. లాభము, వడ్డి.

౯. సంతానము. ౧౦. పండులోని గింజ. ౧౧. శారిఫలము, కొత్తపలక. ౧౨. కత్తివాదర. ౧౩. ఫాలము, నాఁగటికఱ్ఱు. ౧౪. బాణము ములికి. ౧౫. ఫలకము, కేడెము. ౧౬. జాజికాయ. ౧౭. త్రిఫల. ౧౮. ప్రత్తికాయ (శ. ర.) ౧౯. కల్లోలము, పెద్దయల. ౨౦. ఆర్తవము, రజస్సు. ౨౧. ముష్కము, వృషణము. ౨౨. దానము, ఈవి. ౨౩. కుటజము. ‡. ౨౪. (వ్యాక.) కర్త్రాది వ్యాపారనిష్పాద్యమైన ప్రధాన ప్రయోజనము, ధాత్వర్థజన్యమగు సంయోగాది. శ్లో. యస్యార్థస్య ప్రసిద్ధ్యర్థం ఆరభ్యంతే పచాదయః తత్ప్రధానంఫలం తేషాం వలాథాది ప్రయోజనం. (హరికారిక.) ౨౫. (గౌతమ ప్రోక్తమగు.) ప్రమేయభేదము. ౨౬. (గణిత.) త్రైరాశికమునందలి మూఁడవ రాసులలోను రెండవరాశి ౨౭. ఒకక్షేత్రము యొక్క చదరపుకొలత ౨౮ పందికోల చివర. (శ.ర.) ౨౯. కక్కోలము. ‡. (వాచ.)

ఫలముఖ్య. సం. వి. ఆ. స్త్రీ. అజమోద, ఓమము. ‡.

ఫలముద్గరిక. సం. వి. ఆ. స్త్రీ. పిండఖర్జూరి. ‡.

ఫలయోగము. సం. వి. అ. పుం. (అలం) సమగ్రమగు ఫలప్రాప్తి.

శ్లో. సావస్థా ఫలయోగః స్యాద్ యః సమగ్ర
ఫలాగమః. (సా. ద.)

ఫలవంతము. సం. విణ. (త్రి. వత్. త్.) ౧. పండ్లుగలది. (వృక్షము.) ౨. ఫలమునకు సాధనమైనది. (యాగాది) ౩. ఫలముతోఁగూడినది. ౪. ఫలితము లిచ్చునది. వి. త్. పుం. పండ్లతోఁగూడినచెట్టు.

ఫలవంధ్యము. సం. వి. అ. పుం. గొడ్డుచెట్టు, పండ్లుకాయని చెట్టు.

ఫలవతి. సం. వి. ఈ. స్త్రీ. ప్రియంగువు, ప్రేంకణము. ‡. (విల్యమ్సు.)

ఫలవర్తులము. సం. వి అ. పుం. కాళింగవృక్షము.

ఫలవృక్షకము. సం వి. అ. పుం. పనసచెట్టు.

ఫలశాకము. సం. వి. అ. న. (పత్రం పుష్పం ఫలం నాళం కన్దం సంస్వేదజం తథా) అను షడ్విధశాకములలో ఫలరూప మగుశాకము. (కూష్మాండాది)

ఫలశైశిరము. సం. వి. అ. పుం బదరవృక్షము.

ఫలశ్రేష్ఠము. సం. వి. అ. పుం. మామిడిచెట్టు.

ఫలషాడవము. సం వి. అ. పుం. దానిమ్మ. ‡.

ఫలసాయము. మి. వి. పంట. (శ. ర)

ఫలస్థాపనము. సం. వి. అ. న. సీమంతోన్నయనమనెడు సంస్కారము.

(ఇందు ఔదుంబరఫలములు రెండు స్థాపింపఁబడును గాన యిట్టిపేరు.)

ఫలస్నేహము. సం వి. అ. పుం. అంకోటవృక్షము

ఫలహాకము. సం. వి. అ. పుం. ఫలకము, పలక. (విల్యమ్సు.)

ఫలహీ. సం.వి.ఈ. స్త్రీ. ప్రత్తిచెట్టు. (విల్యము.)

ఫలాంతము. సం. వి. అ. పుం. వెదురు. ‡

ఫలాఢ్య. సం. వి. ఆ. స్త్రీ. కాష్ఠకదళి, అడవియరఁటి. ‡.

ఫలాదనము. సం. వి. అ. పుం. శుకము, చిలుక.

ఫలాధ్యక్షము. సం. వి. అ. పుం. రాజాదనము, పాల. ‡.

ఫలాపేక్ష. సం. వి. ఆ స్త్రీ. ఫలము నెదురుచూచుట, ఫలమునందలి యాశ.

ఫలామ్లము. సం. వి. అ. పుం. అమ్లవేతసము, పుల్లప్రబ్బలి. ‡. న. చింతపండు, వృక్షామ్లము.

ఫలాశనము. సం. వి. అ. పుం. చిలుక.

ఫలాస్థి. సం. వి. ఇ. న. కొబ్బరికాయ.

ఫలి. సం. విణ. (స్. సీ. న్.) ౧. ఫలములుగలది, పండ్లుగలది. (వృక్షము.) ౨. ౧ంది ఫలితముగలది, లాభకరము వి. న్. పుం. చెట్టు. ఇ. పుం. మత్స్యభేదము. ఈ. స్త్రీ. ప్రేంకణము ‡

ఫలి(యి)ంచు. సం. అ. క్రి. పండు.

సీ. ఆహారములు పెట్టునది పితృకోటికి ఎవి వారి కర్పంబులై ఫలించు.
మార్క. ౩ ౨౦౯.

చ. నీమహానీయసంగమంబున ఫలియించె నాతలంపు వోయిద... మార్క. ౩ ౩౭౧.

ఫలిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. నిష్పావి, [illegible] ౨. బాణాగ్రము, అలుగుములికి.

ఫలితము. సం. విణ. (అ. ఆ. .) ౧. నిష్పన్నము, ఫలించినది, పండినది. ౨. ఈడేఱినది. నెఱవేఱినది. వి. అ. పుం. పండ్లుపండినచెట్టు. ఆ. స్త్రీ. రజస్వల. అ. న. శైలేయము, [illegible]

ఫలినము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. [illegible]గలగి. వి. అ. పుం. పనస. ‡. చెట్టు.

ఫలిని. సం. వి. ఈ. స్త్రీ. ప్రియంగువు, ప్రేంకణము. ‡. (ఇది మామిడికి ప్రియురాలని కవి సంప్రదాయము.) ౨. కరిగొట్టు. ‡.

ఫలీకృతము. సం. విణ. (అ. ఆ. అ.) దంచి పొట్టూడునట్టు చెరుగఁబడినది. (ధాన్యము.)

ఫలేంద్రము. సం. వి. అ. పుం. అల్లనేరేడు, రాజజంబువు. ‡.

ఫలేగ్రహి. సం. వి. ఇ. పుం. - తగుసమయమున - ఫలించునది - చెట్టు.

విణ. (ఇ) కాలమునఁ బండ్లు పండునది.

ఫలేపుష్ప. సం. వి. ఆ. స్త్రీ. ద్రోణపుష్పి, తుమ్మి. ‡.

ఫలేరుహా. సం. వి. ఆ. స్త్రీ. పాటలి, కలిగొట్టు. ‡.

ఫలోత్తమ. సం. వి. ఆ. స్త్రీ. ౧. విత్తులేని ద్రాక్ష. కిసిమిసి. ౨. త్రిఫల.

ఫలోత్పత్తి. సం. వి. ఇ. స్త్రీ. ౧. ఫలము కలుగుట. ౨. లాభము. వి. ఇ. పుం. మామిడి ‡.

ఫలోదయము. సం. వి. అ. పుం. ౧. ఫలము పొడసూపుట, కోర్కి ఫలించుట. ౨. లాభము. ౩. ప్రతీకారము. ౪. హర్షము. ౫. స్వర్గము.

ఫల్గనము. సం. విణ. (అ. ఆ. అ.) ఫల్గునీనక్షత్రమునఁ బుట్టినది. వి. అ. పుం. ఫాల్గునమాసము.

ఫల్గుని. సం. వి. ఈ. స్త్రీ. ౧. ఒక నక్షత్రము. ౨. తుక్కమేడి, కాకోదుంబరిక. ‡

ఫల్గునీభవుఁడు. సం. వి. అ. పుం. బృహస్పతి గురుఁడు (విల్సను)

ఫల్గునుఁడు. సం. వి. అ. పుం. అర్జునుఁడు.

ఫల్గువాటిక. సం. వి. ఆ. స్త్రీ. కాకోదుంబరిక, తుక్కమేడి. ‡.

ఫల్గువు. సం. విణ. (ఉ) ౧. సారములేనిది. పసలేనిది. ౨. నిష్ప్రయోజనము, ౩. చిన్నది. మాత్రము. ౪. నిరర్థకము. ౫. దుర్బలము, సత్తువలేనిది. ౬. మిథ్యయైనది, కల్ల. ౭. రమ్యము. వి. ఉ. స్త్రీ. ౧. వసంతసమయము, ౨. కాకోదుంబరిక. ‡. తుక్కమేడి. ‡. ౩. గయాతీర్థమందుఁగల యొకనది. (గులాల్ అను) ఒకవిధమగు సెల్లనిపొడి. (దీనిచే హోళీపండుగునందు వసంతము లాడుదురు.

ఫల్గువృంతాకము. సం. వి. అ. పుం. కొ[illegible] భేదము, దుండిలము. ‡.

ఫల్గూత్సవము. సం. వి. అ. పుం. హో[illegible] పండుగు.

(దీనిని హిందువులు ఫాల్గున పౌర్ణమాసియందు చేయుదురు.)

ఫల్యము. సం. వి. అ. న. పువ్వు.

ఫల్లకి. సం. వి. ఇ. పుం. మత్స్యభేదము.

ఫల్లఫలము. సం. వి అ. పుం శూర్పవాతము, చేటగాలి.

ఫల్లా. అవ్య. (హిం. ఫల్లా) సరే (అంగీకారమును దెలుపును.)

క. ఫల్లా కాని విమ్మవు డా, కిల్లాకిల్లాకు వచ్చి కించిన్మాత్రక్, హల్లాకు నూలు కొల్వుచుఁ జెల్లాకుంజెదరఁజేయ శీఘ్రము మెవారిక్. రంగా. ౨. ౨౪౩.

ఫలీన. క్రి. విణ. ద్రు. గట్టిగా.

క. తరలక ధే యని మనుఁగే, సరవుంద రటున భరీన జాడించినఁ దా, నరుగక చండితనంపుం, గరకరి కుశస్సైంధవంబు గళవళ పడుచుక్. చంద్రా ౩. ౬౫.

ఫా

ఫా. సం. వి. ఆ. పుం. ౧. నిష్ఫల భాషణము. ౨ సంతాపము ౩ వృద్ధి. విణ వర్ధకుఁడు (దీనికిఁ దెనుఁగున వ్యస్తప్రయోగము లేదు)

ఫాంటము. సం విణ (అ ఆ అ) అనాయాసముగా చేయఁబడినది. వి. అ పుం. న ఆయాసములేక చేసిన కషాయము, కషాయమున చిలుకునప్పుడు తోలఁబుట్టెడు వెన్నచిద్రుప.

ఫాండము. సం వి అ న కడుపు, ఉదరము.

ఫాటకి. సం. వి. ఈ. స్త్రీ. పటిక.

ఫాణి. సం. వి. ఇ. స్త్రీ. ౧. కండచక్కెర. ౨. కరంభము, దధిమిశ్రితసక్తువు, పెరుఁగుతోఁ గలిపిన పేలపిండి.

ఫాణితము. సం. వి. అ. న. కండచక్కెర.

ఫాలఖేల. సం. వి. అ. స్త్రీ. పూరేడుపిట్ట.

ఫాలనేత్రుఁడు. సం. వి. అ. పుం. ముక్కంటి శివుఁడు.

ఫాలము. సం. వి. అ. పుం న. నాఁగటికఱ్ఱు. ౨. పాఁపటదీర్పుట, సీమంతభాగము ౩ కట్టు, మోపు ౪ మదురు. పుం ౧. నిమ్మనిత్తు. ౨. ఒకానొకచెట్టు న. ౧. నూలితోఁ జేసినవస్త్రము. ౨. దున్నినపొలము. విణ. (అ. ఆ అ.) నూలితోఁ జేయఁబడినది (మే. ని)

ఫాలాహతము. సం. విణ. (అ. ఆ. అ) దున్నఁబడినది (విల్యమ్సు)

ఫాలుఁడు. సం. వి. అ. పుం. ౧. బలరాముఁడు ౨ శివుఁడు. ౩ కృషీవలుఁడు, కాఁపు.

ఫాల్గునము. సం. వి అ. పుం. ౧ ఒకమాసము. ౨. ఏఱుమద్ది. ‡

ఫాల్గునానుజము. సం. వి. అ. పుం. ౧. చైత్రమాసము ౨ వసంతకాలము.

ఫాల్గుని. సం వి. ఈ. స్త్రీ. ఫాల్గునమాస పూర్ణిమ.

ఫాల్గునికము. సం. వి అ పుం ఫాల్గునమాసము.

ఫాల్గునీభవుఁడు సం వి అ పుం గురుఁడు, బృహస్పతి.

ఫాల్గునుఁడు. సం వి. అ పుం. అర్జునుఁడు

ఫి

ఫి. సం. వి ఇ పుం. ౧ పాపము. ౨ కోపము, ౩. నిష్ఫలవాక్యము. ౪ దుష్టుఁడైన మనుజుఁడు.

ఫింగకము. సం. వి. అ. పుం పక్షివిశేషము, ఒకజాతి పక్షి.

ఫిరంగము. సం. వి. అ. పుం. ౧ ఒకానొక దేశము ౨. పరంగివారి రోగవిశేషము.

ఫిరంగి. సం. వి. ఇ. పుం పరంగివాఁడు. విణ. (ఇ. ఈ. ఇ.) ఫిరంగరోగము కలవాఁడు.

ఫు

ఫు. సం. వి. ఉ. పుం. ౧. మంత్రోచ్చారణ పూర్వకమగు ఫుత్కారము. ౨. తుచ్ఛవాక్యము.

ఫుకము. సం. వి. అ. పుం. పక్షి.

ఫుట్. అవ్య. శ. ౧. ఊఁదుట మొదలగు వాని యందగు ధ్వనికి అనుకరణము. ౨. కేఁచుమని కూపెట్టుట.

ఇట్లే : ఫూట్. మొ.

ఫుత్కరము. సం. వి. అ. పుం. అగ్ని

ఫుత్కారము. సం. వి. అ పుం. ౧ ఊఁదుట. ౨. బుస్సుమనుట, పాము బుసకొట్టుట. ౩. ఎగరోఁజుట. ౪ కేఁచుమని కూపెట్టుట.

ఇట్లే ఫూత్కారము.

ఫుత్కృతి. సం. వి. ఇ. స్త్రీ. ఫుత్కారము.

ఇట్లే : ఫూత్కృతి.

ఫుప్ఫసము. సం. వి. అ. పుం. శ్వాసకోశము, ఊపిరితిత్తి

ఫుల్లతువరి. సం. వి. ఈ. స్త్రీ. పటికారము, పెలిగారము. (ఆ. వి)

ఫుల్లదామము. సం. వి. న్. న. పాదమునకుఁ బందొమ్మిదియక్షరములుగల వృత్తభేదము.

ఫుల్లనేత్రము. సం. విణ (అ. ఆ అ) విప్పారిన నేత్రములుకలది

వి. అ. పుం. ఒకవిధమగు లేడి, న. విశాలమైన కన్ను.

ఇట్లే : ఫుల్లలోచనము మొ.

ఫుల్లఫాలము. సం. వి అ. పుం. ధాన్యము చెరుగునప్పుడు కలుగుగాలి, చేటగాలి.

ఫుల్లము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. వికసించినది, విరిసినది. ౨. పూచినది.

వి. అ. న. చక్కఁగా విరిసినపువ్వు.

ఫుల్లరీకము. సం. వి. అ. పుం. ౧. దేశభేదము. ౨. సర్పము.

ఫుల్లి. సం. వి ఇ. స్త్రీ. వికాసము, వికసించుట, పూచుట.

ఫూ

ఫూత్కృతము. సం. విణ. (అ ఆ. అ) ౧. ఊఁదఁబడినది. ౨. నీటిబుగ్గ మొదలగువానివలె పైకి చిమ్మఁబడినది. ౩. గట్టిగా కూపెట్టునది.

వి. అ. న. ౧. గాలియంత్రములోనగు వాని ధ్వని. ౨ కేఁచుమని బిగ్గరగా కూయుట

ఫూత్కారము = ఫుత్కారము.

ఫె

ఫెళఫెళ. వి. చటపటలచప్పుడు

గీ. రమ్యమేఖలఘుళిఘుళిల్ రత్నహేమ, కలిత
నూపురఝుణఝుళిల్ చటపటలు, ఫెళ
ఫెళల్ గిలుక్కుచుట్టెలగిలగిలల్ ర,హింత
రాయంచకద నిల్చెఁ జంచలాక్షి.

హంస. ౩. ౫౪.

ఫే

ఫేన. సం. వి. ఆ. స్త్రీ. సాతలాక్షుపము శ.

ఫేనకము. సం. వి. అ పుం. ౧. ఫేనము. ౨. పిష్టకభేదము, ఒకదినుసు పిండివంట.

వి. ఆ. స్త్రీ. జలపక్వతండులచూర్ణము, నీటితో నుడికించిన వరిపిండి.

ఫేనదుగ్ధ. సం. వి. ఆ. స్త్రీ. ఒకజాతిక్షుపము. శ.

ఫేనము. సం. వి. అ. పుం. ౧. నురుఁగు. ౨. సముద్రపు నురుఁగు. ౩. నోటి నురుఁగు లేక చొంగ. ౪. నాలుకయందూరు తియ్యనియుమ్మి. ౫ మంచు.

ఫేనవాహి. సం. వి న్. పుం. ౧. వడియఁగట్టు వస్త్రము. (విల్కిన్సు.) ౨. వస్త్రము. (వాచ.)

ఫేనాగ్రము. సం. వి. అ. న. బుగ్గ, బుద్బుదము, బుడగ.

ఫేనాశని. సం. వి. ఇ. పుం. నురుపున వజ్రాయుధముగాఁ గలవాఁడు, ఇంద్రుఁడు.

ఫేనగిరి. సం. వి. ఇ. పుం. (సింధునది సమీపమునను్న) ఒక పర్వతము. (విల్యమ్సు)

ఫేనిక. సం. వి. ఆ. స్త్రీ. ౧. పక్వాన్నభేదము. (కాజాఅనివాచ) ౨. భక్ష్యవిశేషము, ఫేణి (శ. ర.)

ఫేనిలము. సం. విణ (అ. ఆ. అ.) నురుఁగుగలది. వి. అ. పుం. ౧ బదరీవృక్షము, రేఁగుచెట్టు. ౨ అరిష్టవృక్షము, కుంకుడు. వి. న. మదనవృక్షఫలము, ఉమ్మెత్తకాయ. ౩. రేఁగుఁబండు

ఇట్లే ఫేనలము.

ఫేరము. సం వి. అ పుం. సృగాలము, నక్క.

ఫేరవము. సం. వి. అ పుం. నక్క.

ఫేరవుఁడు. సం. విణ. (అ. ఆ. అ) ౧. ధూర్తుఁడు. ౨. ఘాతుకుఁడు, హింసకుఁడు. వి. అ. పుం రాక్షసుఁడు

ఫేరుండము. సం. వి. అ. పుం. = ఫేరము.

ఫేరువు. సం. వి. ఉ. పుం. నక్క, జంబుకము.

ఫేల. సం. వి. ఆ. స్త్రీ. ఎంగిలి, ఉచ్ఛిష్టము.

ఫేలము. సం. వి. అ. న. ఎంగిలి.

ఫేలి. సం. వి. ఈ. స్త్రీ. = ఫేల.

ఫేలిక. సం. వి. ఆ. స్త్రీ. = ఫేల.

ఫేషువా. వి. (మహా. పేష్వా.) కార్యాధ్యక్షుఁడు.

సీ. పెంట్ల మీఁజువసంతఫేషువా హాజరున
నుండి చెలాముఁజేసికొనుర చెలంప ... మదపు
పోటుమాటల బండుగదారి నక్షము.

అని. ౩. ౯౧.

ప్సా

ప్సా. సం. వి. ఆ. స్త్రీ. భక్షణము, తినుట.

ప్సాతము. సం. విణ. (అ ఆ. అ) భక్షితము, తినఁబడినది.

ప్సానము. సం. వి. అ న. ౧. తినుట, ఆహారము, భోజనము.

బ

బ. ఇది ఒకయక్షరము.

బ. సం వి. అ పుం ౧ వరుణుఁడు. ౨. జలము ౩. సీటికడవ. ౪. పురుషుఁడు. ౫. భగము. ౬. సింధువు. ౭ గమనము. ౮. గంధనము. ౯. తంతుసంతానము, పోగులసమూహము ౧౦ వపనము. (మే ని. దీనికి తెనుఁగున వ్యస్తప్రయోగములేదు.)

బంక. వి. (సం. పంకః. క. బంకె.) ౧. (చెట్ల) జిగురు, నిర్యాసము.

సీ. ఆకురాలుపుగండ్ల సాసెడు సాసనింతడు
గూఁడి బంకటియంగలార్చి.

ఆము ౫. ౧౧౭.

ద్వి. అడవిచెట్లులబంకలాకులునలము, పెడపట్టి
చెక్కలు వెల్లిగామోచి,కొనితెచ్చు ...

పండితా. పురా. ౧౨౯. పా. ౯. పం.

౨. ఆసనమునుండి జిగటపడెడి రోగవిశేషము. (శ. ర.)

౩. లోధము. (చూ. బంకెత.)

జ: బంకతెవులు, బంకదుత్తెర, బంకపురుగు, బంకమన్ను, బంకముచ్చు, బంకెత.

బంకతెవులు. వి (√బంక.) సస్యములకుఁ గలిగెడు రోగవిశేషము. (బ్రౌ.)

బంకదుత్తెర. వి. (√బంక.) ఒకవిధమగు తెండ. ౨. (చూ. కుత్తిరి.)

సీ. మయ్యాకుపొన్నయు, కొంగబీఁతు త్రిభంక
మత్రిహంసపాదిగంటె ..

బంకపురుగు. వి. (√బంక.) ఒకవిధపుగు కీటము.

(ఇది ప్రాఁకునపుడు వెనుక వల్లనిచాతిక శేర్పడును.)

బంకమన్ను. వి (√బంక) కుంభకరమృత్తు, కుండలుచేయుమన్ను, జిగురుగలమన్ను

సీ. .. బంకమన్నవఁగఁ గుంభకరమృత్తు.
ఆం. భా. ౨. ౫.

బంకముచ్చే. విణ (√బంక) పిసినారి, లోభి (శ. ర.)

బంకు. విణ ౧. వృద్ధుఁడు. కూరునివలె నటించువాఁడు. (శ. ర.)

చ ఆతనికింటెను బంకుపీరుమ, ద్విసభుజ
శక్తికిందరముగారు
ఉ హరి. ౪. ౧౩౧.

౨. కావలివాఁడు (గ్రా, శ. ర.)

వి. ౧. కత్త్య, ఇంటిలోపలిభాగము.

ద్వి. పొందలగునిమ్ము లిమ్ముగఁ గనుంగొనుచు,
గొదుకల బంకుబంకులు దాఁటి చనుచు.
ద్వి తి. సా. ౧౨౯. పా. ౧౦. పం.

బంకెల. విణ. (√బంక.) బుబ్బురాలు

ద్వి. బంకెలల్ బంకెలల్ పచ్చిరక్కసులు .
పండితా. పురా. ౧౧౬. పా. (శ ర. పా)

బంగనబయలు. వి. (బయలు + బయలు.) బట్టబయలు. (శ. ర.) (వ్యావ) గోడ తీసివేయఁగానే పెరడు బంగనబయ లయిపోయినది.

బంగరపుగట్టు. వి. (√బంగరము.) మేరుపర్వతము.

.... బంగరపుగట్టు, కుదను గనుపట్టునీల
తోయద ముబంగ... ఉ. రా. ౨. ౪౨.

బంగరము=బంగారము. వి. కాంచనము, సువర్ణము.

మ. .. విరించిచేఁ గొనిన మూర్యం దక్ష
దార్వ్యాన్నబుం, గరళుంబూడియశై...
హైమ. ౮. ౧౫౯.

ఉ. ఇత్తడి రాగి బంగరములిప్పటియప్పుల కైవఁ
జాలవు... శేమ. ౩. ౧౨౩.

జ బంగరపుగట్టు.

బంగరు(వు.)=బంగారము, బంగారు. వి. స్వర్ణము, బంగారము.

గీ. బంగరు నేయుటకొఱకు...
ఆ. మ. ౨. ౮.

ఉ ముంగిటికల్ప భూరుహము మూలధనంబు
నివేశనంబులో, బంగరునావ ... జగంబు
లందు మా మంగళశైలవల్లభుసమం బగు
దైవము లేదు చూడఁగన్. అని ౧. ౪౨.

క. కరు వేఁటికి బలితపుబం,గరు లేఁటికి ...
నిన్నువిడిచి చనుకెడఁ దరుణీ.
రసిక. ౬. ౧౧౦.

శా. ఇమ్మై సాథోత్తమపార్వతీగిరికులం గానీ రమా
విష్ణులం,గానీ యూపినపాటి బంగరుపుపూ
గావించి సేమచుంచున్,దానం బీఁదగు ...
వరాహ. ౯. ౬౨.

ఉ. పరిఖ నిశాగ్రరయాంబుపరిపాటిఁ దలిర్పఁ
బదారుదశ్మిఖం,గరువున శైవరాజ గృహ
కల్పన కర్ణిక గాఁగ ...

జ. బంగరుఁగంటి, బంగరుకొండ, బంగరుగట్టు, బంగరుగుండు, బంగరుచేల, బంగరుపిచ్చిక.

బంగరుఁగంటి. వి. (బంగరు + కన్ను.) హిరణ్యాక్షుఁడు.

సీ. గొంటుబంగరుఁగంటి కంటువేలుపువింటిగుణ
రథంబున వంటు గుండెదిగులు.
ఉ. రా. ౨. ౨౧౪.

(గొంటుబంగరుఁగంటి కంటువేలుపు = క్రూరుఁడగు హిరణ్యాక్షునకు శత్రు వగుదేవుఁడు, విష్ణువు అని భావము.)

బంగరు(వు)కొండ. వి. (బంగరు + కొండ) మేరుపర్వతము

ఉ. బంగరుకొండనుండి దిగుభాల దివాకరులీల
రాముఁ డు,త్తుంగమణీమయాసనముఁ డొరపు
వేడుక డిగ్గి ... ఉ. రా. ౧. ౧౪౧.

ఉ. ... నీలవర్ణ నీ,యున్నతిఁ జూడ మీఁది
వగ మెల్ల ఘనాఘనపం_క్తి పర్వి పై,కొన్న
మెఱుంగు బంగరువుకొండగతిం దిలకించె
నెంతయున్. కవిక. ౬. ౨౦౦.

బంగరుగట్టు. వి. (బంగరు+గట్టు.) మేరువు.
(రాక్షసవర్ణనము.)

మ. బంగరుగట్టుపట్టు కాఁడవి నిర్గమించి
సౌవర్ణవాహినీజలావగాహనంబునకు వచ్చు
నచ్చె కృశివోవన స్తం బేర ను కదంబకంబు
డంబున ... శం. రా. ౨. ౭౩.

బంగరుగట్టువింటివాఁడు = మేరుధన్వుఁడు, శివుఁడు.

ఉ. ... బంగరుగట్టువింటివాఁ డబ్బుర మైన
నవ్వుఁబురాసురులంజగటార్చుపాదుషా ...
౯ గల్వాఁగుం గృతికేత కప్పుడున్.
శం. రా. ౧. ౧.

బంగరుగుండు. వి. దే. (బంగరు + గుండు.) మేరువు.

ఆ. గుంటక నాని గెలుకఁ గళలాభ్యుదిఁ దెబ్బ,
[illegible] మాని యరుగుఁ దనిన, మనుచు
ఘనమనిఁ గంటి మనుచు బంగరుగుండు, కరి
యులకపీంద్రు సందుఁ గాంచి.
సమీర. ౧. ౧౫౩.

ఉ. బంగరుగుంటివింటిదొరపాటి యతం డగు
కేటి పాటి మీ, యంగలగొంటురక్కసుల
రాయిడి గెంటెడుపోటుబంటు...
సమీర. ౨. ౪౧.

బంగరుగుంటివింటిదొర = శివుఁడు.

బంగరు(వు)చేల. వి. (బంగరు(వు) + చేల.) కనకాంబరము, పీతాంబరము.

మానిని. బంగరుచేలయుఁ బద్మవిభాతుల
బాహుచతుష్కము... కళా. ౨. ౧౪౦.

చ. ... సురాధిపుఁ డద్రిమువల్లభుంబు వ,
య్యన డిగి వల్లెవాటుగ భుజాగ్రమునం దగు
మేలిజాళువా, జిమఁగుమెఱుంగు బంగరువు
చేల చెఱంగు కటీతటంబునం, బెనఁచి...
దశా. ౨. ౩౪.

బంగరుపిచ్చుక. వి. (బంగరు + పిచ్చుక.) పక్షివిశేషము.

క. ... బంగరుపిచ్చుకఁ గొంచుఁజ, వింగిలి
సాకువప్రభులుఁగు ..అచ్చ. రా. అర. ౬౨.

బంగల. వి. ౧. కుంపటి, అంగారధానిక. (శ.ర.)
౨. బండికుంపటి, ఒకచోటనుండి వేరొక చోటికి తీసికొనిపోవుట కుపయోగించు కుంపటి.

గీ. బంగలయనంగ బండికుంపటియగుభవ.
అం. భా. ౨. ౨౪౧.

('బండిగలయది' ప్రాఁకప్రతి.)

బంగలా. వి. (హిం. బంగలా.) గృహవిశేషము.

ద్వి. బంగరుపని రంగు బంగలా యుంటి,
ముంగల... హ్వ. వి. ౧. ౨౬.

బంగారము = బంగరము,బంగరు,బంగారు.
వి. (సం. భృంగారః. ప్రా. బంగారో. క.

బంగారవు. త. వంగార) కనకము, పసిఁడి.

క. ... బం,గారము బోలెఁడుకోడంన,కు ..
హరి. పూ. ౫. ౨౪౫.

ఉ. హరిమిత్రుంత్రితోడ నలకూబరుఁ డేకతమాడి
పెద్దబం,గారపుఁగోరఁ గల్పవని తాజని
కాంతము తైనచీరలున్. మనుచ. ౫. ౯౨.

విశే. (బంగారమువంటిది) అధికమూల్యము కలది; దుర్లభము.

సీ. కప్పుకో ˜ల బంగారిమా పువుబంతు లవి
సువర్ణలతోదయములనుమ్మ.
కవిరా. ౧. ౭౧.

బంగారయ్య. విశే. (బంగారు + అయ్య) బంగారువలె ప్రియమగువాఁడు, ప్రియుఁడు

క.... నాబం,గారయ్యా నీవు చల్లఁగా నుండు
మింకన్. శుక. ౨ ౩౧.

బంగారు(వు) = బంగరు, బంగారము. వి ౧. స్వర్ణము, పసిఁడి.

సీ. చదలేటిబంగారు జలరుహంబులతూండ్లు
భోజనంబులు మాకుఁ బువ్వుఁబోణి.
నైష. ౨. ౪౯

ద్వి. కలఁకిఁ దొలంగినకమలినిపోలె, బలుమట్టు
గడిగిన బంగారుపోలె.
రం. రా. బాల ౫౧. పా. ౫. పం.

ఉ. కారు మెఱుంగు లయ్యె నసుఁగాంతికిఁ
జైపార గివికేయం బం,గారువు లయ్యెఁ
జేచెగలఁ గండినపట్లు కవిక. 3. ౨౨.

౨. బంగారుతోఁజేసిన భూషణము.

గీ. ఉంగుటముగట్టులు గలతల్పటురము కూడి,
గందపట్టెలు కూడి బంగారు కూడి, నీటి
వాకిటిపోటిసే గిడుత కెప్రదు
అము. ౨. ౧౦.

(ఇది రెండర్థములకు నుదాహరణము.)

విశే. ౧. అపురూపము.

సీ. మించుమేను నటు కౌఁగిలించి చూచెద నన్నఁ
జెలి యది బంగారు చేసికొనెదు.
సారంగ. ౨. ౨౨౫.

౨. మిక్కిలి ప్రేమపాత్రము.

(వ్యవ.) మా అమ్మాయి బంగారుతల్లి నేను చెప్పినట్లు వినునమ్మ.

బంగారు బొమ్మకు మసిపాతగట్టు = అమూల్యముల వస్తువులఁ గూర్చుట.

ద్వి. పొంఁగిన బంగారుబొమ్మను దెచ్చి,మసి
పాతఁ గట్టుట మాకు సమ్మతమె.
ద్వి. నల. ౧. ౭౪౧.

జ. బంగారయ్య, బంగారు కడుపువాఁడు, బంగారుకుండ, బంగారుకొండ, బంగారు తీఁగ

బంగారుబోఁడి = బంగారువలె మనోజ్ఞాంగులగు ఆఁడుది, ఆఁడుది.

ద్వి. బంగారుబోఁడుల పాలిండ్లఁ బోలు,
బంగారుకుండల పసమించి ..
ద్వి పరమ. ౧. 33. పా.

బంగారు మొలక = సంపంగి మొక్క.

సీ. పంజాలు కర్పూరపాదపంబులు తెచ్చి జల
సోఁగి బంగారు మొలకఁ దెచ్చి.
హర. లీ. ౯. ౨౫.

ముంగొంగు బంగారము = ముందుకొంగునముడిచి కొన్నబంగారము.-అతిసులభము, ఎప్పుడును సిద్ధముగా నుండునది.

(వ్యవ.) భగవంతుఁడు భక్తులకు ముంగొంగు బంగారు.

సీ. ముక్కంటికర్వముపాని ముంగొంగుబంగారు...
రామలిం. ౧౨.

బంగారు కడుపువాఁడు. వి. (బంగారు + కడుపువాఁడు.) హిరణ్యగర్భుఁడు, బ్రహ్మ.

ఆ. పలుకువెలఁది మగఁడు బంగారు కడుపు
వాఁడు ... అనఁగ బ్రహ్మపేరు లబ్జమాశి.
ఆం భా. ౧. ౩౯.

బంగారుకుండ. వి. (√బంగారు.) సువర్ణ కలశము.

గీ. గుబ్బచనుదోయి బంగారుకుండ లౌనఁగ.
దశా. ౩. ౯౪. రామా. ౨. ౧౧౭.

విశే. బంగారుకుండవలె మనోహరరాలు, మనోజ్ఞురాలు.

గీ. కొమ్మ బంగారుకుండ జలమ్ము లనుచుఁ,
దమ్ము లతకూన మంచిసుమమ్ము లనుచు.
విజ. ౨ ౨. ౧౪౨.

(ఇది వి. విశే ల కుదాహరణము)

మ. బళిరా కేరకుఁడేరి దక్కె నిటు లీబంగారు
కుం డంచుఁ జం,కణదాటించుచు
పాండు. ౩ ౬౩, చూ. ౬౫, ౬౬.

బంగారుకొండ. వి. (√బంగారు) మేరుపర్వతము (శ. ర.)

విశే. ౧ మంచివాఁడు

ఉదా. వీఁడు మాబంగారుకొండ (శ. ర)

౨. ప్రేమాస్పదము.

(వ్యవ) నాబంగారుకొండా నిన్ను విడిచి నే నుండఁగలనా? నాబంగారుకొండ యేఁడీ నాభాచాలకొండ యేఁడీ.

బంగారుతీఁగ(గె). వి. (బంగారు+తీఁగ.) ఇది విశేషము, ఒకవిధమగు ప్రశస్తమగు చెఱకు. కీ.

(వ్యవ.) చెఱకులలో బంగారుతీఁగ చాల రుచి కలది, మెత్తనిది.

(బ.) ధాన్యవిశేషము.

సీ. బంగారుతీఁగెలు గంగాజలమ్ములు కస్తూరి
నిగరాలు కటకసురులు. హంస. ౪. ౧౨౯.

సీ కణజము లిన్నింద బంగారుతీఁగెల గూర్పఁ
జాలమేమఱి ముత్తెసరులు గూర్ప.
కవిజ. ౧. ౧౩.

బంగాళీ. వి. ఎనిమిది పురుషరాగములలో నొకటి.

సీ భైరవి మాళవి బంగాళి హిందోళి రాగమం
జరియు శ్రీరాగగౌళి భూపాల లన్నిది
పురుషరాగంబులు హంస. ౫. ౧౨౩.

సీ. భైరవిశ్రీరాగబంగాళిహిందోళి మాళవులును
రాగమంజరియును. ప్రబంధ. ౯౫.

బంగాళము వి. (సం. వంగః) వంగదేశము.

సీ. జోడనల్ ద్రొక్కించు సూరసేనాంగ
బంగాళముల్ పంచబంగాళమాగను.
దశా. ౧౦. ౧౧౩.

ద్వి. గౌళ నేపాళ బంగాళ పాంచాల, చోళేంద్ర
ముఖుల రాజులఁ బొక్కఁజేసి.
ద్వి. పరమ ౪ ౭౩౨. పొ.

బంగాళి. వి. వంగభాష

(వ్యవ.) బంగాళిభాషలో పెక్కులు ఆఖ్యాయికలు వెలువడినవి.

బంగి. వి. (సం భంగీ క. భంగి. త. బాంగి.) గంజాయి, మత్తు కలిగించుపదార్థ విశేషము

సీ . జడగాఁజ గంజా బంగి యనఁగఁ గలం
జాహ్వయంబు లలర సాం ని మాన. ౩౪.

జః బంగిముచ్చు

బంగిముచ్చు. విశే. (బంగి + ముచ్చు.) బంగి త్రాగువాఁడు. (శ. ర.)

బంగు. వి. గంజాయి, కలంజము

సీ. బంగు గంజాయి నాఁ బరగుఁ గలం
జాఖ్య ... ఆం. భా. ౬. ౩౧౪.

ఉ. గుడిగుడి ద్రాగ బంగు జడఁ గూర్చినచిల్లు
గుడాకుకుద్దమై, బడి రవిలించి ద్రోవిపాగ
కచ్చెదుకీలిని మించ .. (పార్వ. ౨. ౯౭.)

బంటరి. విణ. (బంటు + అరి. స్వార్థమున.) శూరుఁడు.

ఉ....భూరిసుఖాధిపత్యములఁ బొందుదురప్పురి
పోటుబంటరుల్. (శుకస. ౧. ౪౪.)

బంటతీకము. వి. (√ బంటు.) దాస్యము.

క. చేరఁడుమాకలఁ బిడికెడు, కూరయుఁ గాని
యొక్కపూఁటకూటికి దొరయై, యూరికిఁ
బంచినఁ బోఁబడు, పారోహిత్యంబు బుద్ధి
బంటతీకముగా. ద్వా. ౨. ౧౪౩.

బంటి. అప. నీరు మొదలగువాని పరిమితిని దెల్పు ప్రత్యయము.

లయగ్రాహి. పత్తుకలబంటి యగు నెత్తురులు
దోయిళుల, నెత్తి చవిఁ గ్రోలుచును ...
భార. స్త్రీ. ౨ ౭.

గీ ... మద్దులు మునింగి, పొలు పెంపట్లు తమ
కెంఠబంటి యనుట ..
ఉ. హరి. ౪. ౧౨౪.

వ. ... యమునాజలంబులు సొర నందు సుందర
సుందరులు సొచ్చి పదప్రమాణంబు జాను
దఘ్నంబు కటిద్వయసంబు మధ్యమాత్రంబు
కుచంబులబంటి యని పలుకుచు ...
భాగ. ౧౦ పూ. ౧౦౯౯.

ఉ. అత్తరళాయతేక్షణకటాక్షవిలాస రసప్రవా
హముల్, పత్తుకబంటి తామరల కుందలము
న్కలు గండుమీలకున్. విజ. వి. ౩. ౧౫.

ద్వి. కోకట నోకపెట్టు రూఢిగాఁ బడిలి,
మూందకూఁకురి కిన్క ముక్కునబంటి.
ద్వి. హరిశ్చ ఉ ౧౦౧౧. పం.

గీ. ధనము దోడ్తేన ముక్కునబంటి యయ్యె.
కేం. కుచ. ౧. ౨౧౧.

(ఇట వృత్తిని నగాగమము.)

బంటు. వి. (సం. భటః. క. బంట.) ౧. భృత్యుఁడు, పరిచారకుఁడు.

వ. స్వస్తిశ్రీ శకవర్షంబులు ౧౦౯౨. నేంటి
చైత్రశుద్ధ ౫ మంగళవారమునాండు విషువ
సంక్రాంతి నిమిత్యమున శ్రీ వెలనాంటి
రాజేంద్రచోడయరాజులబంటు వెలనాంటి
లోని .. కెరపాటి నిజవాసమండైన పోతి
నాయకుండు శ్రీ కోణవగిరి త్రిపురాంతక
మహాదేవరకు ... ధారాపూర్వకముగా ..
ఇచ్చి (కావల్యాపురము శాసనము. సు. జే.)

సీ. ... బంటు పరవుఁడు గుండడు నాఁగ
దాసాఖ్యలుగాఁగఁ దనరు.
అం. భా. ౨. ౨౯౭.

గీ. పతులప్రస్తరంబు బంట్లకు దీర్పంగ, వలయు
ననుట కు. సం. ౧౧. ౪౦౨.

మ. ... తాపం బాఱఁగఁ గాఁగిలించుకొనవే
తథ్యంబు నీబంటనే, ..యామాపత్యబింబాధరీ.
హైమ. ౭. ౫౧.

౨. శిష్యుఁడు.

చ. గొనముల ప్రోక యంగిపను కూరిమియున్నఁడు
వేల్పుటొజ్జ పేర్మిని గనుకొన్నబిడ్డ మఱి
మాకును బంటు ... (యయా. ౩ ౧౩౦.)

(శ. గ. పా నీకుఁజట్టు ముద్రి పా.)

౩ యోధుఁడు, జోదు.

గీ. ... భటుఁడు, పరగు జో దన వెం కన బం
టనంగ. ఆం భా. ౨. ౧౭౪.

సీ తోదరి బెబ్బులినైనఁ బెడకేలబడఁద్రోయు
పూఁపుగల్గినబంట్ల పుట్టినిల్లు.
యయా. ౧. ౩౦.

విణ. ౧. భక్తుఁడు.

సీ. మునిమాపు బలుగంబమునఁ బుట్టి బంటు
నక్కఱఁ గాచినట్టిసింగంబు పేత.
భాగ. ౧. ౪౯.

క. కొలిచినబంటుల కోర్కులు, చాలు వార
వఁగఁ విడుపకేలు ప్రశ్నింద్రవవకున్
నీలా. ౧. ౨౧.

౨. శూరుఁడు, పరాక్రమశాలి.

క. ధరలో శూ రా గ్ర్య యము లు, పరగుణ
మెఱవకాఁ దనంగ బం టనఁగాఁ బోఁటఁ
యన పడిగలవాఁ డన, బిరు దన వాఁడి
మగఁ డనఁగ ... (ఆం. సం. మాన. ౫౧.)

ఉ. నాపతి డాగురించి కుమారాగరి న న్నిటరి
దెచ్చి బంట వై, పాపము లేల యాడెదు.
భా. రా సుం. ౧౯౩.

క. ఇంటం దెఱ్ఱలనఁ జచ్చుట, కంటెను రాజుంబు
లాండు గలదె నృపులకున్, బంటై కలనఁ
బోలియుటఁ, గఁట నిధానంబుఁగంట కాదే
మనకున్ భార. భీష్మ ౧. ౯౯.

(క ర పా. 'పంటకలను బొలికల'నిదిము ద్రి.పా.)

దుక్కిబంటు = దుక్కిపనిచేసెడి సేవకుఁడు, పాలేరు.

చ ఒకద్రుటిశాల మేని పని కొగ్గక మీఁదులు
చూచు దుక్కిబంట్లకు మడిఁ జేనఁ
గలువల కొడంబడి ఘాసములూడ్చుకూలి
కాంద్రకు ... (వేం. పంచ. ౧. ౬౭౧.)

జ: బంటరి, బంటతికము, బంటుతనము, బంటు
వాఁడు, బంట్రౌతు, బంట్రౌతుతనము.

బంటుతనము. వి. (బంటు + తనము.) పరాక్రమము.

ఉ. బంటుతనంబుమాటలకుఁ బోలరు పాండు
నృపాలు రై, కొంటయ చాలు
భార. ఉద్యో ౩. ౫౯.

ఉ. ... ద్రుహ్యుఁ డెంతబలియుండో కదా యని
కొందరాడి, ట్లుడుకుట్ల వాఁడిఁ బ్రసంగు
నకు నొక్కనిఁ బంపిన నంటి చాలకే, యుని
తెర నైన బంటుతన మిట్టిది నీకె తగుం
గుమారకా. ప్రభా. ౨. ౫౯.

బంటువాఁడు = బంటు. వి. (బంటు+వాఁడు. స్వార్థమున) సేవకుఁడు, బంటు.

ఉ. కావఁ దపస్విఁ బిల్వఁగ నొకానొక
చేడియ లేద బంటువాఁ, డైనను లేచి
యప్పటువు నంపఁగ నేఁటికి ...
వి. ప్ర ౫. ౬౧.

గీ. పెట్టుపోఁతలసాగ పాని పెట్టిసాని, యింటి
కడ నుండి యత్తాడు బంటువాఁడు
శుక ౨. ౨౦౯.

బంట్రౌ (ట్రవు) తు. వి. (బంటు + రాతు.) సేవకుఁడు.

క చాలఁ గురంగటి మదుఁగుల, గాలాప్రస్వేటు
లాడఁగా దొరకినబల్మీలు చవిఁ జేర్చ
నపు డాప్రాలెంబున డిగిన బక్కబంట్రౌతు
లకున్. కువల. ౨ ౧౦౯.

సీ. నిల్చినాఁ డితఁడు పోనిం దల్కమంట
బంట్రౌతుపాడియె యని డాయువారు.
రా. వి. ౫ ౫.

క. త్వరితమ్ముగఁ దలవాకిలి, దెఱచుక బంట్రౌతు
నొటికిటయుఁ దీఱస్ .
హంస. ౪. ౧౬౭.

బంట్రౌతుతనము. వి (√ బంట్రౌతు) శూరత్వము.

శా. నీబాణంబులు రాల నీధనువు ఖండీభూతమై
పోవ...నీబంట్రౌతుతనంబు శ్రీలరయునే
నిశ్నైవ్వయున్ నవ్వరే .. (ఇందు. ౪. ౫౩.)

బండ¹. వి. విశాలశిల, చాఁపరాయి, కొండ

సీ. ... బందన నిశాలకల రొంప్పు.

ఆం. భా. ౨. ౨౯.

ఉ. వన గల దొందల స్గదురబందలఁ గాకల
విండి పొంగుచా, ధ్రుసరత్రుఁకాలచే విభురఁ
భాతిన నివ్వరియోగిరంబు .

చంద్రా. ౨. ౪౬

ఉ. పలుదులు పచ్చరాచలు వబందల గ్రాలుచు .

సారంగ. ౨. ౧౯౧.

౨. పొట్టిగోఁకలి. (శ. ర)

విశే. ౧. పొద్దుతేటినది. (ఆటిగినది. శ ర.)

(వ్యవ) ఇది బండకత్తి; తెగదు. (పాషాణము వంటిది.)

౨. బుద్ధిహీనుఁడు, మందుఁడు, చులుకలేని వాఁడు.

ద్వి. బందలు గొకతాపములు సాష్టాంగ,దండ
ప్రణామములఁ జరిఁదరిఁజేసి

పండితా. పురా. ౧౩౪. పా.

(వ్యవ.) వీఁడు బండ; వీని కెంత చెప్పినను ఒక్కముక్క రాదు.

(వీనిది బండబుద్ధి యేది చెప్పినను గ్రహింపలేదు.)

జ : బండకత్తు, బండచింత, బండతనము, బండతల, బండారు.

బండ². వి. (సం. భండః. క. బణ్ణ. త. వండన్)

౧. ఘోరకృత్యములుచేసి బిచ్చమెత్తెడు ఒక నీచజాతి.

ఉదా : బండవాఁడు, బండది. (శ. ర.)

౨. శైలూషాదులగు జాయాజీవులలో నొకజాతి వాఁడు

సీ. బందలు బూతులు పరిహాసకులు నట్టువా
రాదిగాఁ గలవారు దక్క ...

విష్ణు. ౨. ౧౧౭.

విశే. ఆకతాయి. (శ. ర.)

బండతిట్లు=బందవాతివాండ్రు తిట్టుకొనుతిట్లు. (అనఁగా బూతులు.)

గీ. కండకన్నులవాని జాఁకటను బండ,తిట్ల
తేతాకకలసారెఁ దిట్టువాని.

ఆము. ౬. ౨౦.

బండబూతులు = బందవాండ్రు తిట్టుకొను బూతులు. (బందుబూతులు. శ. ర.)

జ : బండగుఁడు. బండాట, బండెత.

బండఁగి. వి ౧. దీము, వేఁటకాఁడు పశుపక్ష్యాదులను బట్టుకొనుటకై పెంచినమృగము పక్షి లోనగునది.

సీ. ... గాడ్పుమృగము బండఁగిఁ జేసి రొుల
యించి పెలలోనియిట్టికేయు.

కు. సం. ౪. ౩౪౯.

క. డేగలను వేఁటయురులన్, జాగిలముల జాతి
మంగిసల బండఁగులన్, వేగఁ గొని ...

చంద్రా. ౨. ౪౧.

౨. వేఁటకాండ్రు మృగములు మున్నగువానిని బట్టుకొనుట కుపయోగించు కపటయంత్రవిశేషము, ఒకవిధమగు బోను.

క. పొంకించుఁడు మాయిట్టులఁ,గొంకుల సీసంపు
గుండ్లఁగొమ్మల నురులం,బొంకించి దిగువ
గాలివ,లంకుల బండంగిబండ్ల పట్టుం
డనుచున్. (కకు. ౪. ౮౩.)

క ... కుక్కలు ప్రోగులురులు కొమ్ములు
బండం,గులు పందిపోటులు ...

వరాహ. ౪. ౪౧.

చ. మిడిబిండ్లు బండఁగులఁ గొమ్ములఁ
జాదులు వల్లెత్రాళ్లఁ జే,వ్వలకడికోల్
ధరించి యురువంకలఁ జేరికి కొంత ఉద్ధతిన్.

చంద్ర. ౨. ౨౧.

(దీనిని శ. ర. 'బండగు'గా గ్రహించి 'బోను' అను నర్థమిచ్చెను.)

బండఁడు¹ = బండ¹. విశే. బుద్ధిహీనుఁడు, మందుఁడు.

ద్వి. బండఁ డనక కడు మందరి యనక, రెండు
చేతులు లేని మొండి వీఁ డనక.

పండితా. పురా. ౧౦౧. పా.

బండఁడు² = బండ². విశే. ఆకతాయి. (శ. ర.)

బండగుఁడు = బండ². విశే. ఆకతాయి.

గీ. డాంబికులచేతఁ బచ్చిబండగులచేతఁ, గల్ల
రులచేత దర్పించుఁ గలియుగంబు.

హై. భా. ౮. ౨౧౨

బండకెత్తు. అ. క్రి. (√బండ¹.) మొండికెత్తు, ఆకతాయియగు.

(వ్యవ.) వాఁడు బొత్తిగా బండకెత్తిపోయి
నాఁడు

బండచింత. వి. (√బండ¹?) తింత్రిణీవృక్షభేదము, ఒకజాతి చింతచెట్టు.

సీ. బండచింతయు నల్లబలుసు నురభి చీకిరేను
కూఁకుడు సెమ్మి ప్రేంకణమ్ము.

హంస. ౪. ౧౧

బండతనము. వి. (బండ¹ + తనము.) మొండితనము

క. ఇట్టికి వాఁడినవాఁడో, యొట్టిదుకొన్నాఁడో
యనుచు నుల్లసమాడం, బట్టుచు మగిడి
చూడక, పత్తనమున కేఁగె లజ్జ బండ
తనమునన్. (శు. హరి. ౧. ౩౬.)

బండతల. వి. (బండ¹ + తల) బట్టతల, జుట్టు లేనితల. (రాయివలె నున్నగానున్న తల.)

సీ. కేలయూనింగియూఁదాలముల్ వాయింప కెంజ
మావులఁ బట్ట బండతలయును, బ్రోఁకాలు
ముడి పెట్ట ... (కు. సం. ౮. ౧౩౫.)

బండము. వి. (సం. భాండము.) వస్తువు, దినుసు.

క. కొలుచాదిగ గలబండముఁ, గొలుచు నెడం
దూఁచుచోటఁ గుటిలతఁ దఱుఁగన్, గొలి
చినఁ దూఁచిన బండము, దళిమున వేవారి
మీఁద దండువు దగులున్.

విజ్ఞా. ౨. ౪౭.

బండరి = బండారి. వి. (బండరు + ఇ².) కోశాధికారి

ద్వి. బండరుల్ గొట్టరుల్ బానిసె లీడు, బండ
రుల్ గొట్టరుల్ బానిసల్ గాఁగ.

పండితా. పర్వ. ౩౭౨. పా.

చ. . సంపన్నుఁ డనం బ్రసిద్ధిగను బండరికే
తగుఁగాక భూమిపై, నెన్నఁగ

చెన్న. ౪. ౩౩౪

బండరు = బండారము. వి. కోశాగారము

ద్వి. ప్రతిలేని తనయింటిబండరుధనము, శత
సహస్రాబ్దసాహస్యు నిలి.

పండితా. పర్వ. ౩౭౨. పా

జ: బండరి.

బండరువు = బండారువు, బండారము. వి. (సం. భండారః) ౧. కోశాగారము, ధనగృహము, బొక్కసము.

సీ. బండరు వంచన బండార మంచన బొక్కస
మంచనఁ బొసఁగుచుండు, నల్లభాండా
గారము (ఆం. భా. ౨. ౧౫)

క. ఆసౌమ్యునకును భూసుర, భూసురహస్తములు
గాదె బండరువులుగాఁ, జేసినపురూరవుఁడు
ది, గ్వ్యాపితపీతకీర్తి చక్రవర్తి జనించెన్.

పి. శకుం. ౪. ౨౭.

ద్వి. బండరువం దున్న పద్మరాగములు, బండరు
దెంచుడు బ్రాళెల్లినట్లు.

పండితా. మహిమ. ౨౬౯. భా.

౨. కోశము, బొక్కసము.

సీ. ఆయాధికవ్యయానధికంబునుం బ్రజావిరుద్ధం
బుగాఁగ బండరువుఁ గూర్చి.
అము. ౪. ౨౬౪

ద్వి. మునుల ముముక్షువుల మూలబండరువు.
పండితా. దీక్షా. 3. పా

ద్వి. కోలికమారయ్య మూలబండరువో, శంకర
దాసయ్యకెంకరయో
పండితా పురా. ౧౫౭. పా

బండవలము = బండాలము. వి. ౧. సంచి
మొదలు, మూలధనము. (శ ర)
౨. సామర్థ్యము. (శ. ర)

బండాట(ము). వి. (శ. ర. బండ¹ + ఆట.)
అకతాయితనము
గీ దొడ్డబండాటమునఁ గోకఁ బ్రోసికొనుచు,
గుడిసెజంతలు కవిక. ౪. ౯౫.
(శ. ర. పా బండాటము. ముద్రి. పా)

బండారపుటిల్లు. వి (బండారము + ఇల్లు)
కోశగృహము, ధనాగారము.
సీ. ఇరులబండారంపుటింటికిఁ బెట్టిన బొందు
మల్లెలకోటఁ బోరగలిచి
ఉ హరి ౨. ౧౬౧.

బండారము=బండరు, బండరువు, బండారు¹.
వి. (సం భాండాగారః ప్రా. భాండాఅర, భాండార. క. బండారవు) ౧. కోశాగారము, బొక్కసము
సీ. బండారములయందుఁ బరమవిశ్వాసుల భక్తుల
దక్షులఁ బంచితయ్యా.
భార. సభా. ౧. ౪౭
శా. ..ప్రద్యుమ్నుం డాహవకేళి సేయువేడ్కఁ
... విశ్వాన్తశ్రాంతకలంబు లొక్కటొకగా
విండార బండారముల్.
ఉ. హరి. ౨. ౨౫.
౨. ధనము.

ద్వి. దండింప రా దను తలఁచిన నిట్లు,బండార
మంతయుఁ బాడుచేసితివి.
బస. పు. 3. ౧౧. పం.
చూ: బండారపుటిల్లు, బండారి

బండారి. వి. (బండారము+ఇ¹) కోశాధ్యక్షుఁడు.
క. బండారితోడఁబుట్టువు, నిండినయశ మెల్ల
వరదనీటఁ గలిసి తాఁ, చెండిలి గా కట
ముస్నే, యుండెడుగర్భమున లజ్జగొండెడు.
మదిలోన్. చెన్న. ౧. ౧౭౦.
ద్వి. భక్తవత్సలుఁడ సేఁ బర్వతప్రత్తి,భక్త
రత్నములకు బండారి యితఁడు
బస. పు. ౨. ౨౧౭. పం.
గీ. తనరుశులమత్రిగండప్రతాపరుద్ర, మనుజవరు
నకు బండారియును మహాధి,కారియును
నా పుత్త్రుఁడును నయి గణన కెక్కె ...
మార్క ౧ ౪3.
(శ. ర. పా. సేనాని ముద్రి పా.)

బండారిల్లు(లు). వి [బండారు¹ + ఇల్లు(లు.)]
కోశాగారము.
మహాస్రగ్ధర ఉర వౌచాగంబు భోగం బుధ
యము నొకపా ఉగ్రసేనావనార్థం, బిర
వా ల్బండారు బండారిలు చోర నొక
పాలు అము. ౪. ౨3౭.

బండారు¹ = బందారు. వి (బండ¹ + ఆరు)
౧. పసుపు, హరిద్ర, తాతిమీఁదటాది పూసి
కొనెడి పసుపు. హరిద్రావిశేషము.
క. బండారు నాపపిండియు, పెండియు మతి
కొట్టిపింది విచరముతోడన్, పెందుగ నడి
కలితోడను, నొండొంటింగలిపి పెట్ట నొప్పుగ
మానున్. (చి. కి. చి. వి.)
ద్వి. కసి గలసిగల సంగళ్లఁ బూదండ, లొన
పరి బాగుకై తొలుతరంగఁ జుట్టి, బంగారు

గలిబిలపడి మిట్రిపాట్లు పడి, పిండి గందములు
ముద్దరిగొనఁ బూసి.

ఆ. మ. శ. ౨. ౭౨. పా. ౨౨. పం.

సీ. గొరగర్లై మైలారుఁ గొనియాడు నొక
కేల నొసలిపై బండారుపసుపుఁ దాల్చి.

కాశీ ౩. ౨౩౦.

౨. వృక్షవిశేషము, ఒకజాతిచెట్టు.

సీ. చవికె బండారాకుసందుల డిగి మంచు
తుంపురుల్ దుప్పటిఁ దొప్పదోఁగ.

రా ౯. ౨. ౮౦

జ: బండారుపిచ్చిక.

బండారు² = బండారము. వి. ధనము.

(చూ. బండారిల్లు.)

జ: బండారిల్లు.

బండారుఁడు. సం. వి. అ. పుం. బక్కెలను గాచు వాఁడు. (శ. ర.)

బండారుపిచ్చిక. వి (√బండారు¹.) కీత ముండము, పచ్చతలపిచ్చుక. (చి. ని., శ. ర.)

బండారువు = బండరువు. వి. బొక్కసము.

మ. తనబండారువు చూఱ యిచ్చెనొకొ కంద
ర్పుండు సేఁ దంచు .

కు. సం. ౧౦. ౩[illegible]

బండాలము=బండవలము. వి. (సం. భాండం.)

౧. సంచిమొదలు, మూలధనము

గీ. మొదలు బండాల మనఁ దగు మూలధనము.

ఆం భా. ౨. ౨౬౪.

౨. సామర్థ్యము. (శ. ర. బండారము. అని వ్యవ. దాని బండారము బైటపడినది.)

బండి. వి. (క. బండి. త వండి. . బ. బండులు, బండ్లు.) ౧. శకటము.

గీ. ...బండ్లు యరుగఁగ శకటసమూహ్యరై యలరు
చుండు. (ఆం. భా. ౨. ౨౦౭.)

గీ. తెప్పదరలఁగ బండు లీలెంచుచున్న, యవి
మహాత్మ ... (భార. అను. ౪. ౩౦౯.)

సీ. బండులు విఱుగంగఁ బైదాఁటి పందిళ్లు పడఁ
ద్రోచి తలుపులు పదలకొత్తి.

హరి. పూ. ౬. ౧౩౯.

౨. రథము.

సీ ఎఱుఁగులుఁ బులులుఁ గారెనుఁబోతులును
బూనుబండిపై దేవాంతకుండు వచ్చె

రామా. ౭. ౬౬.

సా: నిండుబండికిఁ జేట బరువె=ఘనకార్యము నిర్వహించువానికి ఆసందర్భమున నొకచిన్న కార్యము చేయుట కష్టము గా దనుట.

క .శౌ,ర్యాటోప నిండుబండికిఁ, జేటబరువె
యువనినాథ చింతింపంగన్

రుక్మా ౩ ౧౨.

ఇట్లే నిండుబండికిం జేట భరమె

ఉ ఘోరపుబాధలఁ బొందుచాంటిమైఁ,
బాటిలునాత్మకున్ భరమె పాపము నీయది
నిండుబండికిం, జేట భరంబె యేమిటికిఁ
జేయవు విప్రుఁడ కిల్బిషంబులన్.

సైవ. ౪ ౪౬.

పాఁకుడిబండ్లకుఁ బదములు సాఁచుట = అక్కఱకుమాలిన సాహసకృత్యమును జేయుట.

ద్వి పాఁకుడిబండ్లకుఁ బదములు సాఁచు,
వితెఁడిపగిది వివేకంబు మాలి.

ద్వి. హరిశ్చ. ఉ ౨౪౦౪. పం.

చ. పిలిచితినన్న నిన్ను నతిభీరుఁడవిప్రుఁడ నమ్మ
నాఁడ నీపలు కన్నతంబు గాఁ దగునె
పాకుడుబండ్లకుఁగాళ్లు సాఁపఁగా, వలవదు
నన్ను పోటుమగఁడై యిటుచేసితిగాక
యాసతో, విలుకు ... నీకులమంచినఁ
బాలమంచినన్ (ఉ. హరి. ౨. ౩౧.)

జ: బండికన్ను, బండికల్లు, బండికుంపటి, బండి గురిగింజ, బండిగురివెంద, బండిపులి, బండి

బాట, బండిబారు, బండిబొఙ్గరము, బండి
రక్కసుఁడు, బండిరక్క

బండికన్ను. వి. (బండి+కన్ను) ౧. బండి
చక్రము.

సీ. కన్నులయ్యును బండికన్నులయ్యును జంద్ర
సూర్యు లవ్వనికడ నొంపు గనిరి
ద్వా ౧౨ ౧౦౧.

క. బాసలఁట బండికండ్లఁట, చేసన్నఁట
(ఇట సాంకేతపదము.) శుక ౨ ౧౧౩.

౨. రథచక్రనాభి, బండికంటి నడిమిరంధ్రము

సీ బండికల్లనఁగను బరగును జక్రంబు బండికి
న్ననఁగను బరగు నాభి
ఆం భా ౨ ౨౦౨

బండికల్లు(లు). వి (బండి + కల్లు) బండి
చక్రము, బండికన్ను, రథచక్ర

గీ త్రిపురసంహార మొనరించునపుడు హరుఁడు,
బండికల్లు నిమేను గింజి ..
మంచ ౫. ౮౦.

గీ. కన్ను వలమానికము బండికల్లు జగిలె,
గాఁడు సైరొప్పు మిక్కిలికంటివేల్పు,
నలరఁజేయువలంతి యగ్గలపుఁ జల్లఁదనము
నొంపుచు నంతకంతకు వెలింగె.
అచ్చ. రా అయో ౧౯

సీ ఆది మనోమయం బగునొక్కచక్రంబుఁ
గల్పించి బ్రహ్మ జగద్ధితముగఁ, గల్పించి
యాబండికలు డొల్ప .. (కాశీ. ౧ ౪౪.)

సీ. బండికల్లనఁగను బరగును జక్రంబు
ఆం. భా. ౨. ౨౦౨.

బండికుంపటి. వి. (బండి + కుంపటి.) ఒకచోట
నుండి వేరొకచోటికి తీసికొనిపోవుటకు వీలగు
నొకవిధమైనకుంపటి, బంగల.

గీ. బంగల యనంగ బండికుంపటి యగు భువి...
ఆం. భా. ౨. ౨౮౧.

బాడిగిల్లు. అ. క్రి. కలగండ్లు పడు, కష్టముల
ననుభవించు. (శ. ర.)

బండిగురిగింజ. వి. (√ బండి.) బండిగుర్వింద
పూస.

వ. బండిగురిగింజ తీఁగ చప్పరంబులచొప్పున
నుప్పరంబు నంటు కప్పురంపుటనంటి గుప్ప
మనక్. ఉ. రా ౬. ౨౬.

సీ. వల్లగించెను పూలి తెల్లగించెన యుత్తరేను
గుబ్బిరి సంబరేను బండిగురిగింజ ..
హంస ౪. ౧౦.

బండిగురివె(ర్వె)ంద. వి. (√ బండి) మాధవి,
ఒకజాతిగురివెంద ‡.

సీ తగును మాధవియు బండిగురివెంద,నంగ. .
ఆం. భా ౨. ౫౨

సీ వర్తించుఁ బూఁదేనె వాఁకచెంగట బండి
గుర్వెంద పొదరిండ్లఁ గొంతతడవు.
భాస ౪. ౯౬

ద్వి. కుందవర్ధనములు కొండగోఁగులును, బండి
గుర్వెందలు పారిజాతములు.
ప్రభు. ౨ ౧౭. పా. ౭. పం

సీ. కన్నె గేదఁగిసంపెఁగలగుంపుసొంపులు గలుగు
గందపుచెట్లు గ్రందుకొన్న,చోట నింపైన
పన్నీటికాలువవెంట నందపు బండిగుర్వెంద
పొదల ఇందు ౩ ౪౪.

బండిపులి. వి. (√ బండి) ఒకజాతిపులి.

ద్వి ముద్వల గిలగిల మొఱయ జాడించి,
క్రొవ్విన సుబ్బొంగుకొదురుసాళ్వములఁ,గని
నంతనే కురంగముల సంఘములఁ, తెనుపడి
చెండాడు పెనుబండిపులులు.
అ. ను. క. ౫. ౨౨౧. పొ. ౨౬ పం.

సీ. కనుమలం గొనగూర్పు మనుబిల్లనై దిద్దుకొడ
బండిపులిమార యుది కృపాణ.
చంద్రా. ౨. ౪౨.

బండిబాట. వి. (√బండి.) ఘంటాపథము, రాజమార్గము.

సీ. బాట యనంగను బండిబా టనఁ దగు
ఘంటాపథము ... (ఆం. భా. ౨ ౯.)

బండిబారు. వి (బండి + బారు) రథసైన్యము.

చ. . అట్టపై, నిలిచినకృత్తమ స్తకము విచ్చెఁ
గొల్పఁగ బండిబారునన్ (కకు. ౫ ౧౨౪.)

బండిముగ్గరము. వి. (√బండి) శకట వ్యూహము (శ ర)

బండిరక్కసుఁడు. వి (√బండి) శకటాసురుఁడు (చి ని)

బండిరిక్క. వి (√బండి.) రోహిణీనక్షత్రము (శ. ర)

బండు. వి. (క. బండు.) ౧. అవమానము (ఆకతాయతనము శ ర)

గీ తాను భిక్షాకపాలంబు దాల్చి వచ్చి బండు
సేయుటకంటె రాకుండు టుచితు
కాశీ ౭ ౮౦

౨ ఆకతాయమాట

(వ్యవ.) నన్ను వాఁడు బండుబూతులు తిట్టి నాఁడు. (శ ర)

బండెత. వి. (√బండ².) బండజాతి యాఁడుది.

ద్వి మిండెతలక్కత్తెకి మిగిలినగొంట్లు,కొండెంపుఁ
గొఱవులు బండెత లమ్మచ్చులు
పండితా. పురా ౧౧౬ పా.

బండ్లకల్లులు. వి. బ. బాలక్రీడావిశేషము.

సీ. బండ్లకల్లులఁ జొప్పబెండ్లమంచంబులు
గంగెద్దులాటలు గీ . ఆడుకొంటి
హంస. ౩ ౧౪౬.

బంతి¹. వి. ౧. కందుకము, చెండు.

చ. ఇరుపుర నీలనీరజనిభేక్షణ లించినచెక్కుతోఁ
బరస్పర మొదిరించి కాంచనపుబంతుల
దచ్చనవాటులాడఁగా. (శైవ ౩ ౯౫.)

ఉ. పట్టక ముంద క్రొన్ననలబంతులు గందున
గోరు నాటఁగన్, గట్టిగ మందుఁగొంత
లును (నీలా. ౨. ౨౩.)

గీ. కందుకము చెండు బంతి నాఁగను దనర్చు.
ఆం భా. ౨ ౧౨౪.

౨ బాలక్రీడావిశేషము, చెండుతో నాడెడి యాట, బంతియాట.

సీ. గోటదొర్లుడుకాయ గొబ్బిళ్లు కొపిల్లు నీగ
పోగిస బంతి దూగిలాట
హంస ౩. ౧౪౬.

సీ. తూరనతుంకముల్ దోపిడియాటలు బంతి
యాలంకి ప్రబంధ. ౬౧౩.

౩ పుష్పవృక్షవిశేషము, ఒకజాతి పువ్వుల చెట్టు.

ఉదా బంతిపువ్వు, బంతినారు. మొ॥

౪. పేటకాంద్రమను, చోరులు నుపయోగించు ఓషధివిశేషము

గీ భల్ల మది యేల యాయచ్ఛభల్లములకు,
నయ్య యీబంతి నీకబంతి యయ్యెనేని.
చంద్రా ౨. ౪౩.

గీ బంతి తలముళ్లు వాకట్టుబదనికలును, నక్క
కొమ్ములుఁ బూనువా రుక్కుమిగిలి.
సుద. ౩. ౬౬.

ద్వి తలముళ్లు చాక నిద్దపుగద్దగోరు, బల
పంపుబదనికల్ బంతి కత్తెరయు
ద్వి పరమ. ౬. ౪౯౫.

బంతి². వి. (సం. పంక్తిః. ప్రా. పంతి. క. బంతి.) ౧. వరుస, పంక్తి

సీ. . . బారు బంతి, వరుస చాల్ చాలుపు
పొఁజు సొరిది చాలు నాఁగను బంక్తినాను
దగును (ఆం. భా. ౨ ౩౪.)

ఉ. వాలుకబంతి ప్రేలుబడి వంటాకు దోఁగి
కమాలపల్లవశ్రీల హసింప.
మనుచ. ౫ ౫౦.

౨. ఆ సేతలు భోజనముచేయుటకు ఏర్పడినవరుస.

చ. . . అర్క పుత్రము, ఖ్యాలు రఘురాముబంతిఁ
బ్రియ మెప్ప భుజించి సుఖించిరెంతయున్.
ఉ. రా. ౫ ౧౬౭.

సీ. బంతికూళ్ళకుఁ బ్రీతిఁ బఱతెంచి తోడ
తోడఁ గలయఁ బంతులు సాగఁ గలరుగాక.
చంద్రా ౩ ౪౫.

౩. పంక్తిలోఁ బెట్టెడు భోజనము

సీ. వారివారిప్రభుత్వసారతమ్య మెఱింగి గిరి
కుండు బంతి సాగించువాఁడు
కువల ౨ ౬౧.

(వ్యవ) నేఁడు వారియింట అట్లబంతి

బంతితేరులపంటవలంతిఁ ఆఁడు = చాల్పుతేర్ల దొర, దశరథభూపాలుఁడు

గీ. బంతితేరులపంటవలంతిఁ ఆని, కొడుకు దొర
యగునతనికి (నీలా ౧ ౪౩)

బంతిమోములదొర = పంక్తిముఖుఁడు, రావణుఁడు

గీ. వారిఁ దద్దయు నర్మిలి నాగవించి, బంతి
మోములదొర తనబంతిఁ గుడువఁ, బెట్టి
పీడెంబు లిడి (అచ్చ రా. యు. ౨౪.)

జ: బంతికట్టు, బంతికుడుపు, బంతికూడు, బంతులుసాఁగు, బంతెనగుండులు

బంతి(తులు)కట్టు. స. క్రి. (బంతి¹ + కట్టు) చతుష్పాజ్జంతువుల నొండొంటి నొకపలుపుతో కట్టు

వ. మహిషాజాదికప్రముఖాటవికమృగంబులం
బట్టుకొని బంతికట్టుకొని కాంత్రోవనిగడికి
నడుచునప్పుడు ... కాశీ. ౩. ౩౭.

సీ. దొరలు దప్పించి బంతులుగట్టి యార్చించు
పొట్టేళ్ళ నెత్తురు బురదరొంపి.
కుశ. ౨. ౬౭.

వి. కుప్పనూఁడుచునప్పుడు ఎడ్లవరుసకుఁ గట్టెడు పలుపు. (శ. ర)

బంతికుడుపు. వి. (బంతి¹ + కుడుపు.) ఆసేతలు చేరి భుజించుట, సగ్ధి. (శ. ర.)

బంతికూడు వి. (బంతి² + కూడు.) పెక్కండ్రు పంక్తులుగా కూడి చేయుభోజనము, పంక్తిభోజనము, సగ్ధి.

సీ. బంతికూళ్లకుఁ బ్రీతిఁ బఱతెంచి తోడ
తోడఁ గలయు బంతులు సాగఁ గలరుగాక.
చంద్రా ౩. ౪౫.

సీ. బంతికూళ్లకుఁ జాలుపడుపోటుబంట్లు వా
రేరయా యని యని కేఁగువారు.
రా. వి. ౫. ౫

బంతులుసాఁగు అ. క్రి. (బంతులు² + సాగు. పరంపరగా వ్యాపించు, వరుసగా వ్యాపించు.

మ. . చెకుపయి బంతుల్ సాఁగఁ దాటంగ
దీ, ప్తులు దశా. ౨. ౩౭౪

బంతెనగుండులు. వి. బ. (బంతి² + ఎన + గుండు) భోజనపంక్తిలో ఒకరికొకరు విసరుకొను కబళములు మొ॥

సీ. ఇన్ని యుండఁగఁ బంచి యిడుట మెచ్చరి
తన మనుచు బంతెనగుండు లాడు వాఁడు.
భాగ ౧౦ పూ. ౪౭౭.

బంద = బందా, బందాయి. విణ (సం. బద్ధః క. బందం. హిం. బన్దా) బద్ధుఁడు, లొంగినవాఁడు

క. రూపము చెలువది చిత్తరు, రూపంబుల
యందుఁ గలదు రుచిగొని చలి దన్, బైపడని
చోట ఘన వీడు, పాపపువిటుకంటె లంజ
బందయుఁ గలఁడే. (కవిక. ౪. ౧౧౫.)

బందడము = బందలము. వి. శతముఖభాండము, కడవదళాను. (శాంతివుంద. శ. ౪)

సీ. ...శతముఖభాండాఖ్య శవరు ళాన, పవ్వ
గంగాళము బందడ మనఁగను ...
ఆం. భా. ౨ ౨౪౬.

బందన. వి. (సం. బంధనం. క. బందనే.) జిగట, నిర్యాసము, బ్రూనిబంక. (చూ. బందనగొను.)

జ : బందనగొను.

బందనగొను. అ. క్రి. (బందన+కొను.) జిగట కలదియగు.

వ. ... ఇందీవరమరందంబులఁ బొందడిం బడి
బందనగొను వలిమించుఁ గ్రొవ్వుంచుకొడు లేఁది
యాఁది ... మనుచ. ౩ ౨౮.

బందపుదాఁటు. వి. (బందము + దాఁటు.) బందము వేసినకాళ్ళతో దాఁటెడు దాఁటు, ఒకవిధమగు పశుధావనము.

సీ. గవని కవ నొన్నె రయమున్న వియదట్టించుతో క్ర
ధరు బందపుదాంట్లఁ దఱిమి తఱిమి.
ఆము. ౨. ౨౪.

బందము = బందాము. వి. (సం. బంధః) ౧. దూలముపైగుజ్జుల బిగువునిమిత్తము లంకెగా కొనర్చిన పట్టె (శ. ర) ౨. చెట్టెక్కువాఁడు కాలికి తగిలించుకొనెడిత్రాడు

రగడ. పాళ కల్లది పోఁకఁ బ్రాఁక బందము
దగిలె. (మనుచ. ౩. ౬౪.)

క. పోకును నిచ్చెనయును దా,టాకులబందంబు
పొత్త నగువడదోలన్. (సురా. ౫౯.)

౩. పశువులకు రెండుకాళ్లు చేర్చికట్టెడు త్రాడు.

సీ. బందంబుగొనియలవుగిడి పేమంగులధార కుద్దిగ
వకుభారఁ దునుము (కేయూర. ౧ ౨౯.)

జ : బందపుదాఁటు, బందముత్రాడు, బందము
వేయు.

బందముత్రాడు. వి. (బంధము + త్రాడు.) పెరుగు పెను చిలుకునపుడు కవ్వము త్రిప్పుటకుపయోగించు కవ్వపుఁద్రాడు.

ఉ. మంద పెత్తి దైత్యులను ద్రవ్వుల కొక్కు
చేసి వాసుకిన్ బందము త్రాడొనర్చి శ్రీ
పాలసముద్రముఁ జిల్కుటల్ ...
కృ. శతం ౨. ౧౯౯.

బందము వేయు. అ. క్రి. (బందము + వేయు.) బద్ధునిఁజేయు.

ద్వి. నిన్న గా వట పెన్ను నీరజోదరుఁడు,
బన్నపఱ్చుచు బలి బందంబు వేసి.
పండితా. వాద. ౨౧౬. పా.

పా. సుందరికాళ్లకు బందము వేయు.; ఎదిరివారి మాటలకు ముందే ప్రత్యాఖ్యానమును సూచించు; అది భావము.

(వ్యవ) అతఁడప్పుడే సుందరికాళ్లకు బందము వేయుచున్నాఁడు.

బందల(శ)ము = బందడము. (శ. ర.)

బందా = బంద.

గీ. తామరసనేత్రలిండ్ల బందాలు గారె.
మనుచ. ౨. ౪౩.

మ. . వా, తలపు ల్మీఱఁగ నూనపాయసమని
బందాగా వితర్కించుచున్, తెలుపం
డెన్నఁడు గాఁగిలించునో మఖశ్రీఁ గాంచు
టెన్నండో కో. (ఇందు. ౩. ౧౪.)

మ....వకో,త్పలపత్రేక్షణ బీబిమాయలకు బందా
గాక ... సొమ్ము పార్జింపకే.
విప్ర. ౪. ౨౧.

జ : బందాకోరు.

బందాకోరు. విశే. (బందా + కోరు, పార్సీ మున) వశవర్తి.

సీ. తారావధూటి బందాకోరుగాఁ జేసె మన
జయుఁ డౌఁడె జాణ యనిపించె.
శుక. ౪. ౧౯౪,

మ. మనుజాం దీశుఁడు ... యెంతటివాఁడు వీఁ
డయిన బందాకోరుఁగాఁ జేసెదన్.
హంస. ౨. ౩౯.

బందాటము. వి. అభినివేశము, పట్టుదల.

గీ. కూళ లడుగుచుఁ దుదిఁ బిచ్చవాఁడునైన,
కొడఁబడుచు హస్తగత మైన కోడియ
నడచి, దొడ్డబందాటమునఁ గోళ్ళఁ ద్రోసి
కొనుచు, గుడిసెజంతలు తెరువాటు గొట్టి
రభ్రుడు. కవిక. ౪. ౯౫.

బందాము = బందము. (శ. ర.)

బందాయి = బంద. విణ. వశవర్తి, లోపడిన వాఁడు.

ద్వి. చోళేంద్రముఖుల రాజులఁ జొక్కఁజేసి,
తనకు నైజంపుబందాయిలం జేసి,కాని...
ద్వి. పరమ. ౪. ౨౩౨. పా.

బందారు = బండారు¹. వి. ౧. హరిద్ర, పసుపు; పసుపుచెట్టు.

సీ. ... పసుపు బందారు నాఁగను హరిద్ర
చను (ఆం. భా ౨. ౨౪౯.)

౨. వృక్షవిశేషము, ఒకానొకచెట్టు.

సీ. గొంగడిముసుఁగుతో గొల్లలు చట్రాతిపైని
బందారాకుఁ బఱచికొనఁగ.
శుక. ౨. ౩౪౨.

బందారుబసవన్న. వి. బాలక్రీడావిశేషము.

సీ. తుమ్మెదరేఁపుళ్లు తుమ్మరసారెలు బందారు
బసవన్న పత్తికాయ. (హంస. ౩. ౧౪౬.)

బంది = బందె. విణ. (సం. బంధీ. క. బంది) నిర్బంధింపఁబడినవాఁడు, నిర్బంధములో నున్నవాఁడు.

గీ. విప్రకృతులైన యబ్బందివేల్పులెల్ల, మనఁగఁ
గోరి సేవాని మన్నించిరూఢి.
హర. ౪. ౪౮.

వి. ౧. ఇబ్బంది, కష్టము; నిర్బంధము; చెఱసాల.

(వ్యవ.) మొనటుకు డబ్బు లేక చాల ఇబ్బంది పడితిమి. కాని యిప్పుడు డబ్బు దొరకినది. ఇంక బంది లేదు.

ద్వి. భావింప మన మీఁద బందిఁ జిక్కితిమి,
దేవర గలిగ నా చావు దప్పెడిని.
బస. పు. ౨. ౩౯౭. పా.

సీ. ఏతదర్థము కదా ఋషి దేవతాకోటి బందిఁ
బెట్టినవాఁడఁ బట్టి తెచ్చి.
కాశి. ౬. ౨౨౧.

౨. బందిపోటు. (నిర్బంధము అని శ. ర.)

సీ. అధ్వరాదిక్రియల్ ప్రవర్తింపక
తెక్కలి బంది యేదిక్కులందుఁ, దఱచు
చయ్యె ... (భార. శాం. ౨. ౧౯.)

౫ : బందికత్తె, బందికాఁడు, బందిగము, బందిగీఁడు, బందిపోటు, బందివట్టు, బందివాటు, బందిపెట్టు.

బంది. సం. వి. ఈ. స్త్రీ ౧. బంధము, చెఱ. ౨. ఖైది.

బందికత్తె = బందెకత్తె. విణ (బంది+కత్తె.) దోపుడుకత్తె, బందెపోటుచేయుస్త్రీ.

గీ. తలఁచు పూయుదు రోలగందంబుఁ బసుపు,
బందికత్తెలు నరకప్రపంచవేళ ...
కాశి. ౩ ౧౦౯.

మ.... సాధ్వీప్రాణివ్యాసం గొలుపో,యి బలిష్ఠం
దగుకాముచారిఁ బడి నే నిట్లోర్తునే బందిక,
త్తెబడిం బాపవుఁదృష్ణ యిప్పు దకటా
దీర్ఘాకృతిన్ రాల్పెడిన్.(భాగ. ౯. ౫౩౫.)

బందికాఁడు = బందెకాఁడు. విణ. (బంది + కాఁడు.) బందిపోటు చేయువాఁడు.

గీ. పేర్చి దివసశ్రమంబున మీఁద బలిసి, బందికాఁ
డైనఁ బొరుగులఁ బ్రతుకఁ గనుమె.
మను. ౩. ౧౨౧.

సీ. విహరింప బందికాఁదవుచు శౌచుస్నాఁదవవయుత
స్ఫురణఁజేసదటుగల్గి. (పారిజా. ౪. ౧౦౪.)

బందిగము. వి. (√బంది. క. బంధిగ.) చెఱసాల.

గీ. ధర్మమార్గంబు దప్పనితండ్రి నుగ్రసేను
శృంఖలాబద్ధునిఁ జేసి బంది,గమున విడి
మేటిదైత్యులఁ గావుపెట్టె ...
వి. పు. ౫. ౩౧౨.

గీ. అదరుఁ గారాగృహంబు గుయ్యారము చెఱ,
సాల బందిగ మనంగను
ఆం. శా. ౨. ౨౨౬.

బందిగీఁడు. విశే. (బందిగము + ఈఁడు.) చెఱ సాలయం దుంచఁబడినవాఁడు.

సీ. ధర బందిగీలఁగాఁ దాల్చి తెచ్చితిగదా
మాళవచోళనేపాళనృపుల ...
రంగా. ౨. ౩౯.

బందిపోటు. వి. (√బంది.) ౧. నిర్బంధపుఁజికొట్టు, చౌర్యము, దొంగతనము, నిరోధించి దోఁచికొనుట. (దోఁచుట. శ. ర.)

సీ. పరగుఁ జెక్కులి యన బందిపోటనఁగను
దొంగతన మనంగఁ జౌర్యంబు చెల్లు ...
ఆం. శా. ౨. ౨౯౨.

బందివట్టు. అ. క్రి. (బంది + పట్టు.) బందిపోటుచేయు.

సీ. కన్నంబు వెట్టి తెక్కలి గాని యంతంబు
పలువురతోఁ గూడి బందివట్టి.
దశకు. ౬. ౯౫.

సీ. పగ లాఁడుదానికి మరిగి బ్రుచ్చిలి బంది
వట్టి కన్నంబులువెట్టి తెరువుఁద్రొక్కి ...
కు. సం. ౩. ౭౩౩.

౨. నిర్బంధముచేయుట.

సీ. విడని పెన్మిక్కువ మట్టుగడచిన బునకొట్టుఁ
బొందునకుఁ దొడఁబట్టు బందివట్టు.
ఉత్త్రా. ౬. ౧౫౧.

బందివాటు. వి. (√బంది.) నిర్బంధము.

ద్వి. కనుఁగొన శాఁకైన కాలకాళిమ్యపనిత
పాలు మ్మను బందివాటులమాత.
ద్వి. పారిజా. ౪. ౧౦౯౫. పత్రు,

(బందివాటులమాత = నిర్బంధములకు పుట్టినిల్లు.)

బందివెట్టు. అ. క్రి. (√బంది.) బందిపోటు చేయు, నిర్బంధించి దోఁచుకొను.

ద్వి. జంగమార్చన సేయు సమయంబునందు,
దొంగలు బందివెట్టంగ నూహించి.
బస పు. ౨. ౩౮౨.

బందు¹. వి. (క ఎరుఁపు.) గృధ్రవిశేషము, బోరుకపక్షి, (రాబందు. అని. శ. ర)

గీ. పొత్తుకొని పొత్తులాడి పెన్నుత్తరాలుకఁ,
జాఁచువారల కొంకయు సొబగుమీఱు,
బూరుగులపోల్కిఁ బొలిచి రపొప్పియసేల,
బూచిగములును బందులుఁ బొదలియాడు.
అచ్చ. రా. యు. ౧౩౫.

బందు². వి (సం. బంధః. క. బందు.) ౧. ఆవరణము, అచ్ఛాదనము.

ద్వి. గొనకైనయెలవీఁగగుమి గప్పకొన్నుసుమఁ
బొన్నచెట్టుబందున నందమైన, చందురా
తిన్నపై ... (విష్ణు. మా. వి. ౪. ఆ.)
(శ. ర.)

౨. చుట్టుకొనుట, అల్లికొనుట.

వ. ... పోఁకబ్రూఁకులతీఁగలబందునఁ బొందిన
ద్రాక్షపందిళ్ళసందునను . .

(బందున = అల్లికలో.) ఉ. రా. ౯. ౨౪.

౩. పెట్టె మొ. వానిమూలలబిగించెడి యినుము పొందలగువాని తగడు. (శ. ర.)

(వ్యవ.) ఆ పెట్టెకు బందులు వేయుము.

౪. నిరోధము, కట్టివేత. (శ. ర.)

౫. గోపనము. (శ. ర.)

జ : బందుకట్టు, బందుకట్టుకొను.

బందు² = బందుగు, బందుగుఁడు. వి. బంధువు. (దీని కేకవచనాంతముగ ప్రయోగము కానరాదు.)

గీ. భద్రజాతిరేఖలంగు లప్పట్టుటయునఁ, బ్రకటిత
సత్పాత్రి నొవ్వ సిబ్బములతోఁడ, విమల
వారాశి ఫేనఖండములతోడి, కవ్యభృంగొండ
బందులో కాక యనఁగ.

శివరా. ౨. ౧౦.

(ఇట నౌపమ్యము ద్యోతకము)

ఉ. మరుఁ బరిమార్చి కంథరనఖీమాన మడంచి
గృహార్థుఁ జేసి యా,తరుణుల యీలువుల్
చెఱచి కాపురులం జెదఁగొట్టి యింత దుర్భ
రమున నీకనిం బడిపెఁ బాయుఁడు బందుల
బ్రోఁగ నాఁగ నీ,మరుగురుఁ డింతచేసెను...

హ. వం. ౧౦. ౫౨౯.

బందుకట్టు. స. క్రి. (బందు¹ + కట్టు.) చేయు, సంసిద్ధమొనర్చు.

సీ. తమఁ గని చెంతుతల్లిని తోఁగురాలుగా
బందుకట్టినయట్టి పాపజాతి.

ప్రబంధ. ౭౫౬.

సీ. అంతఁ దోలుకాఁటిరాత్రి రహస్యభంగిఁ,
గాంతిమతిచిర్చి నను బందుకట్టి యునికి, సేమ
కోకకోగిపాల్కుంణుఁ బూని ...

శుక. ౪. ౪౯.

వి. సన్నాహము.

ఉ....చక్కఁల్ మొనసేసి యొంటఁ బగదంబం
దాక్కొనన్ కొని ప్రొద్దటఁదారుణ్యాగ్ర
బందుక ట్టగుట తెలుసుదీపకం జెప్ప
నిశ్చితిలో పోటు మిటారిఖాడ్గము ...

ఉం. రా. ౩. ౭౨.

౨. జాతికట్టుపాటు. (శ. ర.)

అంతఁబందుకట్టు = పర్పూసిచేయుట.

గీ. చెంతిరత్నగ్రాగర్భ లందలబందుకట్లు, బెబ్బురు
వస్త్రాలు మంజిష్ఠ చిలుకచాలు,కొండయాగాఁ
గను జదివించిరి ...(యయా. ౪. ౧౨౧.)

బందుకట్టుకొను. స. క్రి. (బందుకట్టు+కొను.) వశపఱచుకొను.

సీ. అడ్డాలు విడిచేల్పు లమరగాం ద్రమురేంద్ర
కార్యక ర్తల బందుకట్టికొనఁగ.

కవల. ౩. ౯.

బందుగు(వు) = బందు², బంధువు. వి. (సం. బాంధవః ప్రా. బంధవో.) బంధువు, చుట్టము.

క. నందుఁడు మామక గాదిలి,బందుగుఁడు...

నీలా. ౧. ౯౧.

ఉ. . అ త్తతోఁ, బావల పీదపాదలను
బందుగులన్ దవియించె కొంతయున్.

అచ్చ. రా. బాల. ౧౯౭.

చ. ... బందుగులు పల్కుటఁ గైకొని రాక
యున్కి ... వైజ. ౩. ౧౩.

గీ. ... చుట్టము లన, బందుగు లనంగఁ దెలఁ
గున బాంధవాఖ్య.(ఆం.భా. ౨. ౧౧౨.)

బందుబస్తు. వి. (హిం. బందోబస్త్.) ఏర్పాటు, కట్టుదిట్టము.

ద్వి. ఈమేను బందుబ స్తేమి కాదాయె,వెల
ఫలి యంచు పెంచి పోషించుచును.

పృ. వి. ౨. ౭౩.

బండి = బంది. వి. ౧. పశువులదొడ్డి, బందె దొడ్డి.

సీ. ... కట్టఁ గాపింప వశమె కేమి మూఁగ
బందెలఁ బడిపోయిఁ బశుగణంబు.

మను. ౩. ౧౨౯

౨. పొలుపోఁబడిన పశువు. (చూ. బందెదొడ్డి.

౩. పశువులబందుగ, చేలలోఁ బడిన పశువులను విడిపించుకొనుట కిచ్చెడి సొమ్ము. (శ. ర.)

క. ఎనుమునకు బంద పొత్తిక,గాన నగు . . ఒదయుఁ డాతేగి విడిచినన్. (విజ్ఞా. ౨. ౪.)

౪. ఇబ్బంది, కష్టము.

గీ. చుట్టముల కెల్ల పశువులంగట్టి యురక, ప్రజకు బందెలు గొల్పంగఁ బ్రభుఁ డీవు.

శివ. ౩ ౧౯౨.

ద్వి. పోసిక బందెలఁ బొరలించి తపసి, దానవుం డై నల్లద్రావుచున్నాఁడు.

ద్వి. మారిశ్చ. ఉ. ౪౫౦ పం.

సీ. ఆదికాలమునాఁటియగ్రహారంబులు బందెలు గల్పించి పాడుసేయు. (వి. పు. ౨. ౧౦౩.)

జ : బందకత్తె, బందకాఁడు, బందగొను, బందదొడ్డి, బందెలపోతు, బందెలమారి, బందెలునుట్టు, బందవట్టు.

బందెకత్తె = బందికత్తె. విణ. (బంద+కత్తె.) దోపుడుకత్తె.

సీ. మదనసమ్మోహనమంత్రాధిదేవతల్ పంచ శిలీముఖు బందెకత్తెలు ..

భాగ. ౬. ౪౪౫.

బందెకాఁడు = బందికాఁడు. (√బంద.) వి. బందికారి, బందిపోటుదొంగ. (చెఱలోవేయు వాఁడు. అని శ. ర.)

సీ. ... బందకాఁ డనఁ దగు బందికారి.

ఆం. భా. ౨. ౨౯౧.

వ. జలరుహామిత్రుఁ డాత్మరుచిసంపదఁ జీఁకటి బందెకానిన్, గలఁగుచు బిలిలోనడిక్కై కొని... పారి. ౨. ౫౯.

బందెగొను. స. క్రి. (బంద + కొను.) ౧. నిరోధించు. ౨. కష్టపెట్టు, ఇబ్బందిపెట్టు, చెఱ పెట్టు.

గీ. అరుణ కిరణాది రాజకుద్దాంతగణముఁ, దొరకల బందఁగొని యుండు మాయా తేఁటి, యంధకారంజృంభితంబైన. ...

కరిక. ౪. ౯౨.

(రండర్థముల కిదియే యుదాహరణము.)

బందెడ. వి. తెల్లవావిలి, శ్వేతసురస. ఔ.

సీ. .. బందెడ యనఁ దెల్లవావిలి యన శ్వేత, సురసాభిధానమై పరగుచుండు.

ఆం. భా. ౨. ౫౧.

సా : బందెడకు పచ్చి లేదు, కొడలికి క్రొత్త లేదు.

బందె(ల)దొడ్డి. వి. (బంద + దొడ్డి.) బందె, పశువులచెఱ.

గీ. పుట్టినిలు డించి యత్తయిల్ మెట్టినట్టి, కోడలి తెఱుంగు కొఱుచే స్వేదనాడి, బందెదొడ్డికిఁ జను కోడెచందము. (రా. వి. ౩ ౧౪౨.)

బందెలపోతు. విణ. (√బంద.) నిర్బంధము కలిగించువాఁడు, కష్టపెట్టువాఁడు. (చెఱసేయు స్వభావము కలవాఁడు. శ. ర.)

ద్వి. అచ్చి వారొదుర బ్రహ్మకుఁ బోవరాదు, పురిలోన బందెలపోతీతఁ డనఁగ.

ద్వి. మారిశ్చ. ఉ. ౩౨౭. పం.

బందెలమారి. విణ. (√బంద.) ౧. బందెల పోతు.

ఉ. కొండల మండెడి మృగను గొబ్బున నాయక వాలకించి యా,బందెలమారిచంద్రికగ భాగ్యముఁగోరకు మానదండమా.

చంద్ర. వి. ౨. ౧౩౭.

౨. చెడ్డవాఁడు, దుష్టుఁడు.

సీ. మాకు బందెలమారి మండటి పాపాలమొద్ద భగిడి. హంస. ౫. ౧౧౫.

బందెలునుట్టు. స. క్రి. (బందెలు + చుట్టు.) నిర్బంధపెట్టు.

ఉ. బందులఁ బట్టి సజ్జనుల బాధలఁ బెట్టి
యసాధకోటిఁ బెన్,బందెలుపట్టి యూర
ములు పట్టి పథంబులు గొట్టి బిట్టరై.
భాగ. ౬ ౧౦౭.

బందె(లు)పట్టు. స. క్రి. (బందె+పట్టు.) ౧. నిర్బంధపఱుచు.

గీ. భరత మీతల్లి పతి బందెపట్టి నీకు, రాజ్య
పట్టంబునకు వేఁడి రాము నడవి, కనిచె
భా. రా. అయో. ౨౩౩.

౨. కొల్లగొట్టు.

సీ. చోరసంచయ మగ్రహారముల్ బందెలుపట్టి
సమస్తసంపదలు గొనిరి
వి పు ౨. ౧౨౪.

బంధకము. విశే. (అ. ధీశా. అ) ౧. బంధించునది, కట్టునది. ౨. పట్టుకొనునది. ౩ స్త్రీలను చెఱుపువాఁడు, రతిహింసకుఁడు.-వి. అ. పుం. ౧. కట్టుత్రాడు. ౨. ఆనకట్ట. ౩. వినిమయము, మాఱుపు.౪. ప్రతిజ్ఞ ౫. పత్తనము.-వి. అ. న. ౧. చెఱ, బంధము. ౨. చెఱసాల.

బంధకరణము. సం. వి అ. న. సంకెలవైచుట, చెఱపట్టుట. (విల్యమ్సు)

బంధకి. సం. వి. ఈ. స్త్రీ. ౧. పుంశ్చలి, ఱంకుటాలు. ౨. పణ్యస్త్రీ, భోగముది. ౩. పెడిరేమఁగు, ఆఁడరేమఁగు. ౪. గొడ్డురాలు, వంధ్య.

బంధనగ్రంథి. సం. వి. ఇ. పుం. ౧. ప్రణాదులకుఁ గట్టెడికట్టు మొదలగువానిముడి. ౨. ఉరి. ౩. పశులనుగట్టు పలుపు.

బంధనము. సం. విశే. (అ. ఈ. అ.) ౧. బంధించునది, కట్టునది. ౨. నిరోధించునది, అడ్డగించునది. ౩. ఆశ్రయించినది.-వి. అ. న. ౧. బంధించుట. ౨. కట్టుట, సంకెల మొదలగువానితోఁగట్టుట. ౨. చుట్టుఁగ్రమ్ముకొనుట. ౩. బంధము, కట్టు. ౪. కట్టుటకైన సాధనము, (గొలుసు, త్రాడు మొ॥ ౫. పట్టుకొనుట. ౬. చెఱ, నిర్బంధము. ౭. చెఱసాల. ౮. రచన, నిర్మాణము ౯. కూర్చుట. ౧౦. గాయపఱచుట. ౧౧. తొడిమ, వృంతము. ౧౨. ప్రాణాదులకుఁ గట్టెడి కట్టు. ౧౩. అడ్డు, ప్రతిబంధము. ౧౪. సంబంధము. ౧౫. వధము, కోల.

బంధనస్తంభము. సం. వి. అ. పుం. ౧. ఏనుఁగు మొ॥ వానినిఁ గట్టుకంబము. ౨. కొండగోఁగు. క్షు.

ఇట్లే. బంధస్తంభము

బంధనాలయము. సం. వి. అ. పుం. చెఱసాల.

ఇట్లే: బంధనాగారము. మొ॥

బంధము. సం. వి అ. పుం. ౧. కట్టు, ముడి. ౨. (తలవెండ్రుకలుకట్టు) దారము. ౩. సంకెల, కట్టుగొలుసు. ౪. చెఱపట్టుట, బందిచేయుట. ౫. పట్టుకొనుట. (గజబంధము.) ౬. రచన. (పరమబంధము మొ॥) బంధము ౭. నిర్మాణము. ౮. సంబంధము. ౯. కూర్పు, ఒకటిగాఁగూర్చుట. (అంజలిబంధము) ౧౦. ప్రాణములకు కట్టెడుకట్టు. ౧౧ ఒద్దిక, ఏకమత్యము, అనురూప్యము. ౧౨. పరిణామము, ఫలితము. ౧౩. సంయోగవిశేషము. (ఇది కామశాస్త్రమున ౮౪ చెప్పఁబడినది.) ౧౪. (అలం) చిత్రాలంకారవిశేషము. (ఖడ్గబంధము, పద్మబంధము మొ॥ ౧౫. (పటము మొదలగువానికి చుట్టువైచు.) చట్టము. ౧౬. దేహము. ౧౭. ఉదుపు. ౧౮. (నదికి) సంకెలకట్టుట. ౧౯. కన్నులు చక్కఁగా మూఁతపడని రోగవిశేషము.

బంధించు. సం. స. క్రి. కట్టివేయు.

సీ. ... ఇంద్రియవ్యాపార మడిగించి క్రియలెల్ల
విడిచి పుణ్యపాపబంధంబుల నోపిబంధిం
పంగఁ బడక మనోవృత్తి నొడిచి...
భార. ఆది. ౫. ౬౦.

బంధింపించు. సం. స. క్రి. కట్టించు.

వ. ... నలునిచే సేతువు బంధింపించి తన్మా
ర్గంబున జని . . (భాగ. ౯. ౧౬౭.)

బంధితము. సం. విశే. (అ.ఆ.అ) ౧ బంధింపఁబడినది, కట్టఁబడినది. ౨ చెఱపెట్టఁబడినది.

బంధిత్రము. సం. వి. అ. పుం. ౧. చర్మవ్యజనము, తోలువీవన. ౨. మచ్చ, కల. (విల్యమ్సు.)

బంధిద్రుఁడు. సం. వి. అ. పుం. మన్మథుఁడు.

బంధుకము. సం. వి. అ. పుం. బంధుజీవము, మంకెన. పూ. - వి. ఆ స్త్రీ. బంధకి, అంకుటాలు. (విల్యమ్సు)

బంధుకుఁడు. సం. వి. అ. పుం. జారజుఁడు, అంకుమగనివలనఁ బుట్టినవాఁడు.

బంధుజీవము సం వి అ. పుం. మంకెన. పూ. (ఇట్లే. బంధుజీవకము.)

బంధుత. సం. వి ఆ. స్త్రీ. ౧ బంధుత్వము. ౨. బంధుసమూహము.

బాధుత్వము. సం. వి. అ. న. చుట్టఱికము.

బంధుర. సం. వి. ఆ స్త్రీ. వేశ్య.

బంధురము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. ఉన్నతానతము, మెరకపల్లములుగా నుండునది, విషమము. ౨. నమ్రము, వంగినది. ౩. వంకరైనది, వక్రము. ౪. రమ్యము, ఇంపైనది. ౫. బధిరము. చెవుటిది. ౬. బాధకము. - వి. అ. పుం. ౧. హంస, కలహంస. ౨. పక్షి. ౩. కొంగ. ౪. వాయువిడంగము. ౫. తిలకల్కము, తెలక పిండి. ౬. ఆఁకుగుడి. ౭. బంధుజీవము, మంకెన. పూ. ౮. మకుటము. ౯. పేలపిండి, పత్తువు.

బంధులము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. నమ్రము, వంగినది. ౨. రమ్యము, ఇంపయినది. వి. అ. పుం. బంధుజీవము, మంకెన. పూ.

బంధులుఁడు. సం. వి. అ. పుం ౧. అంకుటాలి కొడుకు, అసతీపుత్రుఁడు. ౨. వేశ్యయింటి అనుచరుఁడు.

శ్లో. పరగృహలలితాః పరాన్నపుష్టాః, పర
పురుషైర్జనితాః పరాంగనాసు, పరధననిరతా,
గుణేష్వవాచ్యా, గజకలభా ఇవబంధులా
లలామః (మృచ్ఛకటిక. ౪. ౨౭.)

బంధువు. సం. వి. ఉ. పుం. ౧. చుట్టము. ౨. సహచరుఁడు, తోడివాఁడు. (ప్రవాసబంధుః ధర్మబంధువు మొ॥) ౩. జ్ఞాతి. ౪. మిత్త్రుఁడు. ౫. బంధుజీవము, మంకెన పూ. ౬. ఒకవర్గమునకు నామమాత్రమున చేరినవాఁడేగాని నిజముగా దాని విహితకృత్యములు చేయనివాఁడు.

ఉదా ' క్షత్రబంధువు బ్రహ్మబంధువు.

బంధూకము. సం వి అ పుం ౧ మంకెన. పూ. ౨. పేఁగిస, పీతసాలకము. - న. పూ. బంధూకపుష్పము.

బంధూరము. సం. విశే. (అ ఆ అ.) ౧. ఉన్నతానతము, ఒకచో ఉన్నతమై మఱొక్కచో ఆనతమునైనది, విషమము. ౨. నమ్రము, వంగినది. ౩. రమ్యము, ఒప్పిదమైనది. - వి. అ. న. ఛిద్రము, రంధ్రము.

బంధూలి. సం. వి. ఇ. పుం. బంధుజీవము, మంకెన. పూ.

బంధ్యము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. బంధింపఁదగినది, కట్టఁదగినది. ౨. ఒక్కటిగాఁగూర్పఁ

తగినది. ౩. రచింపఁబడినది. ౪. నిబద్ధము, కూఁబడ్డది.

బంపు. వి. (క. బంపు.) పండ్లపాఁచి, పాఁకుడు.

సీ. సన్నుతింపుచుఁ జేరుజటివరేణ్యులకోటిబంపు
కంపున పొగఁ(బ్రాఁకుపగటు.
చంద్రా ౧ ౬౧.

బంబ. విశే. (క. బంబ.) పెద్దది, స్థూలము.

ద్వి. ... భవ్యహస్తములు, బంబలింగంబులఁ
బాపనివారు. ప్రభు ౩. ఆ.
(శ ర. పా పంబి ముద్రి. పా.)

జ: బంబోతు.

బంబోతు = పెంబోతు. విశే.(బంబ+పోతు.) ఎద్దువలె బలిసినమేను గలవాఁడు.

సీ. బంబోతు నా పెద్దువలెను మిక్కిలి యొడ
ల్బలిసియుండెడివాఁడు పరగుచుండు
ఆం భా. ౨. ౧౨౦.

వి. బలసినయెద్దు. (బ్రౌ)

బంభరము. సం. వి. అ పుం తుమ్మెద.

బంభరాలి. సం. వి ఈ స్త్రీ. ఈఁగ. (విల్యమ్సు.)

బంభ్రమించు. సం అ. క్రి. మిక్కిలితిరుగు.

క. కీటకముఁ దెచ్చి భ్రమరము, పాటవమున
బంభ్రమింప భ్రాంతంబై తత్కీటకము
భాగ ౮ ౧౬.

సీ. నుడువుమంత్రము కాని వెదఁగుమంత్రముఁ
గాని పరమేష్ఠిచిత్తంబు బంభ్రమించె .
సమీర. ౮. ౨౬.

(మిక్కిలి కలతపడె నని భావము)

బంహిమ(ము). సం. వి. న. పుం. బాహుళ్యము, పెల్లఁదనము.

బంహిష్ఠము. సం. విశే. (అ. ఆ. అ.) మిక్కిలి బహుళము.

బంహీయము. సం. విశే. (స. యసి. స.) మిక్కిలిబహుళము.

బకచరుఁడు. సం. వి. అ. పుం. వేషధారి, మోసగాఁడు.

శ్లో. అధోదృష్టి ర్నైష్కృతికః స్వార్థసాధన
తత్పరః, శఠో మిథ్యావినీతశ్చ బకవ్రత
చరో ద్విజః మ. స్మ. ౪. ౧౯౬.

బకదారి. వి. ౧.పారావతవిశేషము.

సీ. పారావతం బగుఁ బావురాయి యనంగఁ. .
తద్భేదములుగాను దనరుచుండును ... బక
దారి దూరబారులనంగ .
ఆం. భా. ౨. ౭౯.

క. మేలైన లకోరి లాడ్డీలుం బదరీలు పల్ల
టీల్ పక్కువ లూఁచీలుం బకదార్లును
గూకీలు వసెడుపేరులం దగినపార్వములన్.
సారంగ. ౧. ౧౧౬.

వ. మరకతంపు టుప్పరిగకొనగ దక్షి
యాలుకొను బకదారిపారువామిటారితీరున ...
చం. రా ౩. ౨౫.

రగడ ..ఇట్టలపురతిపేశఁ గవకివ తెసఁగు నీబక
దారిపిట్టలు శుక. ౧ ౧౩౩.

౨. పారావతము, పావురము.

చ అలజలజారిపైరి యగడాడెడుచిల్కయనన్
బజాతి బల్లులవ చకోరి వారిజము తూరిన
నాముదిలో లకోరి వాఁకలబకదారి మూరి
కలకంఠ మెఱుంగ దొంకెత దారి తేవలము
తుటారి శారి యని వాడి కడున్ వలరాకటారి
కిన్. చంద్రా. ౪, ౧౭౩.

బకము. సం. వి. అ. పుం. ౧. బకోటము, పక్కెకొంగ. ౨. బకపుష్పము. శ.

బకరుక. సం. వి. ఆ. స్త్రీ. ౧. చిన్నకొంగ. ౨. గాలిచే వంకఁబడినచెట్టుకొమ్మ.(విల్యమ్సు.)

బకలము = బగళము. వి. అపహరణము. (చూ: బకలముసేయు.)

ఇ: బకలముసేయు.

బకలముసేయు = బగళముచేయు. స. క్రి (బకలము + సేయు.) తొలఁగించు.

సీ. బకలంబుసేసె పాటకక్షేత్రపాణియై కటిమి
విప్రేశ్వరదండసాధుఁడు ..
శ్రీరం. ౧. ౧౩౭.

బకవృత్తి. సం వి ఇ పుం = బకచరుఁడు.

బకాను. వి చిలుకపేరు ? (శ. ర)

బకి. సం. వి. ఈ. స్త్రీ. పూతన.

బకుఁడు. సం. వి. అ. పుం. ౧. భీమునిచే చంపఁబడిన ఒకరాక్షసుఁడు. ౨. కృష్ణునిచే హతుఁడైన ఒకరాక్షసుఁడు. ౩. కుబేరుఁడు.

బకురము. సం. విణ. (అ ఆ అ.) భయంకరము. (వాచ.)

బకోటము. సం. బకము.

బక్క = బ్రక్క. విణ. ౧. కృశుఁడు, దుర్బలుఁడు.

గీ. వారికంటెను బలిరాయ యీబక్కబాపఁడు...
పార్వ. ౪. ౧౦౯.

సీ. ... బడుఁగగన బడుగన బక్క యనఁగ,
వెలయు నవాంగుండు ..
ఆం. భా. ౨. ౧౧౯.

ఉ. ... క్రొద్దత్యనికేవ పెక్కుడిచి శాపసి
బక్కలికింక ... (పం. రా. ౨. ౯౫.)

౨. అల్పము, నీచము.

ఉ. పెక్కుర బక్కదైవముల పేరుఁ గొల్చెద
రట్లు కాదయా. దా. శ. ౨౫.

చ. బలకరభుండవుల్ గలిగి బక్కనిరూగి
యటంబ్రవు తప్పుటల్. (రా. వి. ౨. ౩౧.)

ఇ: బక్కచిక్కు, బక్కటిల్లు, బక్కపలచ.

బక్కచిక్కు. అ. క్రి. (బక్క + చిక్కు.) మిక్కిలికృశించు.

చ. ... నీతను వనంకబలాఢ్యము బక్కచిక్కి
యున్నది .. కుశ. ౩. ౪౦౦.

బక్కటిల్లు. అ. క్రి (√ బక్క.) ౧. కృశించు. (శ. ర.)

(వ్యాక) ఆయెద్దు బక్కటిల్లినది.

బక్కమజ్జిగ. వి (బక్క + మజ్జిగ) నీళ్లు అధికముగా చేర్చిన మజ్జిగ. (శ ర)

(ఇట్లే బక్కచల్ల మొ॥)

బక్కరించు. స క్రి నిగిడించు.

ఉ. .. వెన్కొ చెవి బక్కరించి యెలుకుం
బొదకట్టిన ప దాఁటుచున్.
శివల. ౨. ౭౪.

బక్తరు. వి (హిం బఖ్తర్. కవచము.)

సీ పందీఁ బెలలు గంటి పాలు నుక్కున కొకొ
బక్తరుగుట్టాల బసిక బసిక ...
రంగా. ౩. ౨౨౩.

బక్షి. వి (హిం బఖ్షి) సేనాధిపతి.

సీ. మునిషీ యొకఁడు చెప్ప మొనసి బక్షీ చెప్ప,
దరువాత నాముజుందారు చెప్ప.
వేణు. శ. ౧౭.

సీ. వరుస బక్షీచిత్తనవీకల్యుఁ డైనను గడుదీర్ఘ
వత్తివకాల కైన. (వేణు. శ. ౪౭.)

బగనము. విణ. (సం భగ్నః.) భగ్నము, పాడైనది.

క. అగినిగణంబున కిరుదస, నగణముతోఁ
గూర్చి చెప్పు సత్కవి మదిలో, నగిరైనఁ
దిట్టి యైనను, బగనముగాకుండఁ గమల
భవుఁడో శివుఁడో. (కవిజనా. సంజ్ఞా. ౫౦.)

బగబగ. (అగ్ని, కురుపు, మొ.) అధికముగా మండుట కనుకరణము.

ఉ. ... సోదరుం, బగగొని రాజ్యలోభమునఁ
బట్టి వధించిన దుష్టకర్మునిన్, బగబగమండు
మంటలకుఁబట్టి కమర్పఁగ లేదు పద్మజా.
రుక్మా ౨ ౨౦ (శ ర.)

వ....దిగదిగన విసరి బగబగన మండు చిరుఁగు
సొదమంటలకు ... (మనుచ. ౪ ౬౦.)

(వ్యవ) మండువేయుటచేత కిరుపు బగబగ
మండుచున్నది

బగళమగు. అ. క్రి (బగళము + అగు) అపసరిల్లు, తొలఁగు

సీ. అవసరం బిప్పుడ యగు నంతదాఁకను బగ
ళమై నిలుఁడు దిశాపాలవరులు
నృసిం ౧. ౭౦.

బగళము = బకలము. వి అపసరణము

గీ. శిరసి భద్రమహాకాళి శృంగిరిటులు, పాయ
బగళంబు తొలఁగు విచ్చేయుఁ దనచు
భీమ ౫ ౨౫

జ: బగళమగు, బగళముచేయు.

బగళముచేయు = బకలముచేయు. స. క్రి (బగళము + చేయు.) తొలఁగించు, తప్పించు.

ఉ. పాయఁ దొలంగుఁడంచుభయపార్శ్వము
లన్ బగళంబుసేయుచున్
శైవ. ౮. ౧౪౫.

బగి. వి. ప్రక్క, పార్శ్వము.

సీ. బగిని బింగన్నకోడిగములు వీక్షించి హాసం
బుతోఁ జెయి ప్రేసిప్రేసి.
వరాహ. ౧౧. ౧౦.

సీ....పార్శ్వసంజ్ఞ, కెలనఁ గెలఁ కనఁ గడ
యన బగి యన ప్రక్క యనంగఁ
గప్పట్టు ... (ఆం. భా. ౨. ౧౩౭.)

బగితి. వి. (సం. భక్తి.) పూజ్యులయందుఁ గల యనురాగము.

ద్వి. ఈతనిబగితియు నితనికిఁ గూర్పు జాతని
కూర్మియు .. (బస. పు. ౫. ౩౪౬. పం.)

ద్వి. పను లేదఁ దా లేద బగి లేద బగతి.
బస. పు. ౩. ౭౦౨. పం.

జ: బగుతుఁడు

బగిస. వి వృక్షవిశేషము.

సీ. కేల,తాడి బగిస పోఁక తాడుకొబ్బర
చెట్టు పెద్దమాను. (హంస. ౪. ౧౧.)
(బగ్గిస. క్రొత్తప్రతి పా.)

బగిసి = బైసి, బవిసి. వి స్త్రీలమర్యాద, పాతివ్రత్యము.

క. అబిడ గర్భోత్పత్తికి, బైసి బగిసియు మాలి
పతింత ద్యుతిమీఁదన్, లోఁ బోదమినడచి
మించినఁ, బ్రాబల్యము గలుగువిటులపాలిది
యయ్యెన్ (హంస. ౨. ౭౨.)

గీ. ... వీరిబగిసికి మతి గారవించి మారుఁడు,
కాయసిద్ధి యొసంగుచే కల్ల గాక.
శుక. ౩. ౯౪.

బగీలు. వి. (క. బగీలు త. పగీల్.) సంతాపము నందలి ధ్వనికి యనుకరణము.

ఉదా: ఆమాట వినఁగనే నాకడుపులో బగీలు
మన్నది. (శ. ర.)

బగుతుఁడు. వి. (√బగితి) సం భక్తః.) భక్తుఁడు.

ద్వి. బగుతులపాదుకాప్రకరములు సాకు, నగవడి
నంచు నందంద ప్రొక్కుచును.
బస. పు. ౧. ౫౬౩. పం.

బగ్గము. విణ. (సం. భగ్నం.) భగ్నముకొందినది, చెడినది, పాడైనది. (చూ. బగ్గముపాడు.)

జ: బగ్గముపాడు.

బగ్గముపాడు. విణ. (√బగ్గము.) చిక్కిలి పాడైనది.

సీ. చేతక్రోవులు వైచి భీతిఁ జైవులఁజార
బగ్గముపాడై తుపాకిమూఁక.

రా. వి. ౫. ౧౫.

బగ్గరి. విణ. (బగ్గు + అరి³.) బగ్గనిమండిపడు వాఁడు. (శ. ర.)

బగ్గి = బుగ్గి. వి బూడిద, దుమ్ము

గీ. కాక పెంచినమాట నిక్కంబయేని ప్రాఁత
పరివారములతోట బగ్గి పడిరి

శుక. ౨. ౨౭౪.

జ: బగ్గిపెట్టు.

బగ్గించు. స.క్రి. (సం.భంగః √బగ్గు) గద్దించు, కోపమున నదలించు.

ద్వి. దిగ్గన లేచి వల్దనలను జూచి, బగ్గించి
పలుక శబ్దం బెట్లు దోఁచె.

పండితా. పర్వ. ౩౯౩. పా.

బగ్గిపెట్టు. స. క్రి. (బగ్గి + పెట్టు) బుగ్గిలోఁగలుపు.

గీ. ఏకకాపీనధారియై యింటి కింటి, కెక్కి
సిగ్గును భయమును బగ్గిపెట్టి.

శివధ ౫. ౬౦.

(ఇట వదలి అని భావము.)

బగ్గు. వి. ౧. పొరివుచ్చుటయం దగు ననుకరణము.

క. సిగ్గుగడి విరియఁ బాఱెరి, బగ్గనఁ బొరివుచ్చు
వీరభద్రుని ధాటిన్ సుగ్గు అయి ...

కాశీ ౪. ౭౪.

౨. (మనస్సు) పరితపించుటయం దగు అను
కరణము.

క....అకటా, బగ్గనమండెడునీకును, సిగ్గించుక
లేదు ... (శుక. ౩ ౨౭౦.)

౩. బ్రద్దలగుటయందగు అనుకరణము.

ద్వి. పరవశుండై గుండె బగ్గున నవియ.

ద్వి. శ. పా. ౩. ౧౦౧. పా. ౨, పం.

౪. (నిప్పు, కుఱువు మొ॥) మండుటయం దగు అనుకరణము.

(వ్యవ.) నిప్పు బగ్గున మండుచున్నది.

,, కుఱువు బగ్గున మండిపోవుచున్నది.

జ: బగ్గరి, బగ్గించు, బగ్గుండి, బగ్గున, బగ్గు
బగ్గురుమను, బగ్గుమను

బగ్గుండి. వి. (బగ్గు + పిండి.-వర్ణలోపము.) చిమ్మినపుడు బగ్గున మండినట్లు కనఁబడెడు చూర్ణము, ఎఱ్ఱనిపిండి.

సీ. దిక్సతీమణులు మత్తిలి చల్లులాడెడు గడి
తంపుబగ్గుండిపొడు లనంగ.

రసిక. ౪. ౯౪.

గీ. త్రాడుఁదాలుపుచెలి పైఁడిమేడమీఁద,గొండ్లి
సలుపుచు నసుగులఁ గూడి చల్లు,లాడు
బగ్గుండిపొడులు.

అచ్చ రా. అయో. ౧౩.

బగ్గున. క్రి. విణ ద్రు. (√బగ్గు.) తొందరగా.

సీ. వలపక్కచూడ్కి కవ్వల యాదవాగ్రణు
ల్బగ్గున నిరువంకఁ బాయ రొసఁగ.

బహు ౧. ౧౦౭.

బగ్గుబగ్గురుమను=బగ్గుమను. అ క్రి (√బగ్గు.) బగ్గుబగ్గనమండు.

వ. ... ముక్కంటికెక్కిన నక్కటికం బతి
యిక్కటికిరాతిరుఁడియ నగ్గలపుటలుకయగ్గి
బగ్గుబగ్గురుమన. ... (కువల. ౨. ౩౬.)

బగ్గుమను. అ. క్రి. (బగ్గు + అను.) బగ్గనమండు. (శ. ర.)

బచేనికాఁడు. విణ. మొత్తనివాఁడు, చేసినట్లెల్ల మారకుండువాఁడు.

గీ. విభుఁడు కొనటివాఁ డైనను వృద్ధుఁడైన
దన్ను మెచ్చుకొ యొక్కతెఁ దగిలి[illegible],

బలునికాఁడేని చెప్పఁడుఁ బరుసనైనఁ జెరక
తక్కుడు ధర చెట్టిపడఁటియైన
కేయూర. ౩. ౨౨౫.

బచ్చెలి. వి. (క. బచ్చలి త. పసలి) కలంబి. కీ.
(దీనిభేదములు: తీఁగబచ్చలి, పెద్దబచ్చలి, ఎఱ్ఱ
బచ్చలి, మట్టుబచ్చలి)

బచ్చికోళ్లు. వి ఒకజాతికోళ్లు
వ. . . డేగలు, పికిలులు, బచ్చికోళ్లు
ప్రబంధ ౭౦౫

బచ్చు = బచ్చువాఁడు. వి (సం. వైశ్యః)
౧. వైశ్యుఁడు, కోమటి
క. వచ్చినవాఁడకు వచ్చుం, జొచ్చినవాసంబుఁ
జొచ్చు బచ్చు కివార్చనకు శంభుభక్తుల
వెదకన్. హర. ౨. ౪౫.

గీ. బలయురత్నాకరములు సంచులుగఁ జేసి
చేర మాడెనుపాటి యుదారిలక్ష్మి, బచ్చు
లప్పురి నున్నారు పెచ్చుపెరిఁగి.
పాండు ౧. ౧౧౧.

౨. కోశాధికారి, ధనాధ్యక్షుఁడు.
వ. ఉత్తరాయణసంక్రాంతినిమిత్తమునం
బెనుంగొండబచ్చు నూరపపెట్టి మనుమణ్డు
జక్కిపెట్టికొడ్క పమ్మనుపెట్టిన అఖణ్డ
వర్తి(లోహద)ాది య ఒకొక్కణ్డు
ద శా. ౪ ౧౦౩౫

ఉ. లాలనఁ గ్రొత్తిజెబ్బులికి శాసము పెట్టిరి
యాసనంబుగా, గోలయు సాదు సైనరయిక
కోమటికిన్ నివధంక్రబచ్చుకున్ ...
నైష. ౭. ౧౧౫.

ద్వి దేవరదాసయ్య దేవదాసీఁడు, భావింపఁ
గిన్నరబ్రహ్మయబచ్చు.
• బస. పు. ౨. ౪౯౨. పం.

౩. వర్తకుఁడు, వ్యాపారముచేయువాఁడు

ద్వి. ఇత్తు రత్నపరీక్ష యెఱిఁగి చేరట్టు బచ్చుల
కోశ నల్లునవయ్యప్రభువు.
బస. పు. ౨. ౨౫౩. పం.

క. రాణింపఁ బల్కు తనపని, జాణై కొమ
గొలుచు సంతసప్రదటఁ దొలఁగుం, ప్రా
చెడఁ గవుడుమానిక, నాణె మెఱుఁగ బచ్చు
గాఁగ నరపతిచేఁ దగున్. (అము. ౪. ౨౭౯.

చ. మరునకుఁ జైత్రమంత్రి వనమండలరాజ్య
ఫలైకకాంచనో, త్కరము కరం బొనంగ
టయుఁ దావుల బచ్చులంచేరి తచ్ఛదావ
ణముఁ గాచు విప్పుపరువంబుగ నెన్ని
కొక్కఁజేయుచున్. (వసు. ౩. ౧౩౭.

వెన్నెలబచ్చు = చంద్రుఁడు. (వెన్నెలయను
కోశము అధికముగాఁ గలవాఁడు.)
వ. . మీమొగముల మిలమిలలు గిలుకొడి
వచ్చెఁజామీ వెన్నెలబచ్చు ముచ్చు ...
వసు. ౪. ౨౩

బచ్చువాఁడు = బచ్చు వి. (√బచ్చు.
వైశ్యుఁడు, కోమటి
క. . మోహనుఁ డ, స్ఫురుగలవాఁడు తగుఁ
వారథియగు నొక్కబచ్చువాఁ డద్విటన్
శుక. ౧. ౪౨౦

బచ్చెన. వి. (సం ప్రచ్ఛన్నం. క. బచ్చణె
౧ పూఁత, లేపనము.
గీ. గంధవాహంబు లేదును గఱులు గాఁగ
విలయకాలానలజ్వాల ములికి గాఁగ, లచ్చి
చనుదోయికుంకుమ బచ్చెనయుఁగిఁ, బా
మున్నిటియల్లుండు బాణ మయ్యె.
భీమ. ౪. ౧౨౮

సీ. చీలలు చెదరి బచ్చెన చిట్టి వానలఁ గూ
కొమ్మలతోఁడిగోపురములు.
చంద్ర. ౩. ౪౦

ఉ. వచ్చె వసంతకాలము రవారవభ్రుఁదెసపిం
నీరునన్, బచ్చెన మాటితేఁటినిసుప్రా

దీరఁగ వ్రాసియున్న యా, బచ్చెనబిల్లి వంది
మసుభాణుఁడు ... (సుక. ౨. ౪౫.)

౨. రంగు, వర్ణము.

సీ. కైసేసికొనుచుఁ బ్రాక్తరుణి సొమ్ములకునై
పట్టిన బచ్చెనబరణి యనఁగ .
వరాహ. ౪ ౧౪౫.

క. ... పై పై, వింతఁగ వింతఁగఁ బల్మఱుఁ,
బంతించుటఁబోలె మెఱిబచ్చెన పెచ్చున్.
పాండు. ౨. ౪౧.

క. పొచ్చెములు లేక పటమున,నచ్చాంద్రమ
న స్తనంధయాధరణాంకున్, బచ్చెనవొత్తిన
రీతిని, ముచ్చటగా వ్రాసి గారిముందట
నిడుచున్. (పార్వ ౪. ౧౩౧.)

(బచ్చెనవొత్తు = అచ్చొత్తు.)

౩. గుఱుతు, చిహ్నము.

సీ. లక్కవం బాది కళంకానవా లడియాలమై
బచ్చెన యనఁగఁ జిహ్న, గీ. మలరు
ఆం భా. ౧ ౮౦

౪. వంచన, కపటము, మోసము.

చ. సులభమొ దుర్లభంబొ యని చూడకెఱుం
గవు ..యిడుములందగఁ.. నినుఁ బుచ్చెద
బచ్చెన రూపుపోకులన్.
భార. శాం. ౪. ౫౧.

విణ వంచకము, మోసగించునది

చ. కనుఁగవఁ బాటఁ జూచెదవు గాని మనంబునఁ
జూడవు స్త్రీలం, దనిపెదుగాని భావమునఁ
దన్ప వొకప్పుడు నీప్రవీణత,ల్వనుపద వింక
నీనటలు బచ్చెనచేఁతలు చాలుఁ జాలు .
వరస. ౨ ౧౪.

క. ఇచ్చిన నాసొమ్ముంతయు, మచ్చిక రాఁ దీసి
కొన్నిమాసంబుల కా, నెచ్చెలిని గన్నుఁజం
కటు, బచ్చెనమాటలను బయలుపందిలి
యిడుచున్. ప్రబంధ. ౩.౨౫.

ఉ. ఎచ్చటనుండి వచ్చితిరొ యెయ్యెడ కేఁగఁ
దలంచినారొ యీ, ముచ్చట లేల మాకు.
ద్విజముఖ్యకోసం జనుఁ దట్టిచో టికిం, బచ్చెన
మాటలేల .. (శ్రీరం. మా. ౨. ౯౯.)

చూ: బచ్చెనవెట్టు.

బచ్చెనవెట్టు. అ. క్రి. (బచ్చెన + పెట్టు.)
సిద్ధముచేయు.

ద్వి బండియుఁ బోణకయు బచ్చెనవెట్టి, బండి
కెల్లెడ నందిపడగలు గట్టి
బస. పు. ౩. ౧౫౦. పం.

బజెగ(గే)డి. విణ. దుష్టురాలు, దుష్టుఁడు

క. బజగేడిమాటలు చెవి విడి మజనుఁ గుమా
రుని లీలాం,గజానిం బోసాడుకొంటిఁగద కే
డనుచున్. (సారంగ. ౩. ౨౧౪.)

సీ ఓవరిపైన నీ కునికిఁ గావించిరే బజగేడి
యని దూఱు బావగారు. (కుక. ౩. ౨౯౪.)

సీ పాపిష్ఠి బజగేడి పంచమహాపాతకియు వ్యక్తి
పాత పోకిళ్లమారి. (హంస ౫. ౧౧౩.)

బజారము. వి ౧. ప్రలాపము, ప్రల్లదము.

సీ బజారము కాఁగఁ జెలఁగ నాఁ బ్రల్లా
పావిధి (ఆం భా. ౧ ౧౧౭.)

౨ వ్యభిచారము. (చి. ని)

బజారపుఁ బలుకులు = స్వేచ్ఛాలాపములు,
స్వైరాలాపములు.

శా. పాలిండ్లపైఁ బల్మఱుఁన్, జీర ల్జాఱ
బజారిపుంబలుకులం జెట్టాడుచుం బాడుచు,
న్నారాచోక్కుల దిక్కులం దిరిగికన్నం
గన్నె వ్యాస్నెలన్. (బహు. ౩. ౫౯.)

బజారి. విణ. (సం జారిణీ ప్రా జారీ. బజారు + ఇ.)
౧. దుష్టుఁడు, చెడ్డవాఁడు.

సీ. .వ్రాత్యుఁడు బజారి ...
హంస. ౫. ౧౧౩.

౨. వ్యభిచారిణి.

సీ. అవలోకములఁ జేర్చి యలద్వితీయుఁడవిష్ణు
శిష్టుని భ్రష్టుఁజేసినబజారి.
బహు. ౫. ౧౪౯.

౩. రజ్జులాఁడు, వ్రేలరి.

ఉ. ఏల బజారి రంతు లిడి యెవ్వరు మెత్తురు
నోరిలోపలన్ ప్రేలిడినప్పుడుం గఱవఁ జేరెఁడు
పీనుఁగుఁడు . (సారంగ. ౩ ౫౭.)

వి. ధూర స్త్రీ.

సీ. ... బజారి యనంగ దండులంతె, గట్టిజంత
జాఁగ గయాళి యనఁగను ధూర్తయోషా
విధ దోఁచుచుండు. (ఆం. భా ౨. ౧౧౪.)

బజారించు. అ. క్రి (√ బజారు.) వ్యభిచరించు.
(చి. ని. బజాతించు. శ. ర.)

బజారు. వి. (సం ప్రచారః ప్రసారః. హిం
బజార్) అంగడివీథి. (బజాఱు. అని. శ గ.)
(వ్యవ.) ఈయూరిబజారు లన్నియు విశాలముగా
నున్నవి.

బజారుమాట = వీథులయందు చెప్పుకొనెడు
మాట. (శ ర.)

జ: బజారి, బజారించు.

బజీతు. వి (హిం. ఫజీహత్. మిశ్ర(గ్రా.) కష్టము,
దుఃఖము.

క. మన కేల దుష్కరం బగు, పనిఁ బూను
బజీతు దేవపతి కేఁడె నటం, చని తెల్పవచ్చె
దేవా, తనురతు పరోపకారితాధికముగదా.
పార్వ. ౩. ౩౭.

విశే. భంగముఁబొందినది, అవమానము నొందినది.

గీ. ... చుట్టాలచేత బజీత నగుదు
కుక. ౨. ౧౨౪.

జ: బజీతుచేయు.

బజీతుచేయు. స. క్రి. (బజీతు + చేయు.) పరా
భవించు, అవమానించు.

గీ. ఆఁడుదాని బజీతుచేయంగ నగునె.
అను. ౫. ౫౧.

చ. అవనితనూజపైఁ గదిసె నం తత కీచకుఁడు
మోవిరక్కసింగవయఁదలంచుదాని నప్పుగా
దన కిట్లబజీతుజేసె ... నమగ్రదావ్యాదన.
భోజనుతా. ౩. ౧౨౯.

బజ్జడి. వి. (సం. భంజలి) అశ్వగతివిశేషము.
(పాదన్యాసవిశేషము. శ. ర)
ద్వి బహుచిత్రగతులతో బజ్జళ్లు ద్రొక్కి.
పల్నాటివీరచరిత్రము. ౨. భా. (శ. ర.)

బజ్జి. వి. (క, త. బజ్జి.) అనుకుగాఁజేసిన వ్యంజన
విశేషము.

మ. ఫలముల్ పానకముల్ రసాయనము లంబ
ళ్లూరుబిం డ్లూరుఁగా, యులు బజ్జుల్ దధిపిండ
ఖండములు నం దావిర్భవించెన్ దగన్.
రాజ. చ ౨ ౧౨౪.

సీ. కలవంటకములు బజ్జులు పిండివంటలు
చక్కఁగ జొన్న రసాయనములు.
ఘటికా. ౨. ౧౬.

సీ ఒకట్రేలఁ జవి చూచి యొరఁ ద్రోచినబజ్జి
యామ్రమాణమును జేర్చునామ్రఫలము
పాంచా. ౪. ౫౯.

బటానబయలు=బట్టబయలు. (బటాక
బయలు, స్వార్థమున కకారాగమము అని శ. ర.)
విశే. ప్రకటితము.

క. .. అ, తొయ్యలి యాఁచక యాఁచక,
పయ్యెదగొంగును బటానబయలుగఁ జేసెన్.
సారంగ. ౩. ౧౬.

(బటాకబయలు, శ. ర. పా.)

ఉ అటఁ గనుచున్ బటానబయ లైనచనుంగవ
పైటఁ జేర్చ . కేవల లేచి ...
ఉ. హరిశ్చ. ౪. ౧౪౦,

, (బటారబయలు. ముద్రి.)

బటాని¹. విణ. దుష్టుఁడు, చెడ్డవాఁడు.

సీ. వంచ దలంచినదొంగ సాకెనగొట్టు పిసాని
ద్రిమ్మరి కేరిజము బటాని. (చెన్న. ౨. ౨౪.)

బటాని². వి. కాయధాన్యవిశేషము.
(శ. ర, వ్యవ.)

బటాబయలు = బట్టబయలు. విణ. ప్రకటితము.

చ. అనవుడు నవ్వికాలతరలాక్షి కటాక్షములందు
సంకురిం,చినకీసుకళ బటాబయలు సేయక
నవ్వ ... (సారంగ. ౨. ౧౧౩.)

బటాబూరము. వి. (బూరము + బూరము) ఆడంబరము.

ఆ. దాయ మెత్తసో యీసార దాఁక నీక,
కట్టి గాలిచెడ నిడ పానికలనిదయ్య,మల
బటాబూర మిం దేమి ముట్టఁగలదు, పొంది
వచ్చిన వ్రాలక పోవుఁగాక.

ఉ. హరి. ౩. ౧౪౧. (చి. ని, శ ర., వీరేశ,
కేటూరి పారములు .. పానికలను వచ్చి
పట్టెనో భూతమిం దేమి పుట్టఁగలదు.
వావిళ్ల. ప్రాఁతప్రతి పా.)

బటారము. వి. (సం. పటుః) ఆడంబరము.

ఉ. . పైని బటారమె కాక వానికిన్,లోన
లొటార మాట మది లోకు లెఱుంగర
చేయు నేఁటికిన్. (కపతి. ౨. ౨౩.)

(వ్యవ.) లో లొటారము బయలు బటారము.

వ. ... ముద్దులకటారంబులును బయటి బటా
రంబులును ... ప్రబంధ. ౮౯.

(గొప్పది. అని. శ. ర.)

బటుది. వి. పానపాత్రము, త్రాగుగిన్నె.

సీ. ... గిన్నె బటుది కోర. గీ. తబ్బుర
తరంగఁ బవుకమా ...
సాం. ని.మాన. ౨౫.

బటువారు. అ. క్రి. (బటువు + అరు.) ఒప్పారు, అందముగా నేర్పడు.

సీ. చక్కఁగా బటువారుసందడుకుచ్చెళ్లచెలఁగు
మట్టియలపైఁ జెందులాడ. (విధి. ౧౨.)

(బటువారు = గుండ్రముగా నగుటచే నొప్పుగు అని భావము.)

బటువు.¹ వి. (సం. వర్తులం.) ౧. గుండ్రన, వర్తులత్వము.

గీ. బటువు లొంది, యలరెఁ గొమ్మలకుచ
ములయందములను. (ఉ. రా. ౬. ౧౧.)

ద్వి. పుటపుటగా జాజిపూవులు దాల్చి,బటు
వులు గలమించుబటువు లింపొంద.
అ. మ. శ. ౩. ౧౬౯ పా ౪. పం.

౨ అంగుళీయకవిశేషము, గుండ్రనియుంగరము.

సీ. ... అంగుళీయవిశేష మలరును బటువు.
గీ. వాఁగ. (ఆం. భా ౨. ౧౫౦.)

గీ. తళుకుజిగికెంపుబటువు ప్రత్యర్థిభిన్న, మధ్య
రుచి చండమార్తాండమండలంబు, తనవిమల
కీర్తికాంతకు నవఁగమించు,నతఁడు సౌందర్య
నలుఁడు విఖ్యాతబలుఁడు.
చంద్రా. ౧. ౪౫.

౩. ఉపధానవిశేషము, గుండ్రని తలగడ.

సీ. . తల,గడ తలాడ తలాఁడి తలయంపి
యొఱఁగు నా నుపధానసంజ్ఞ నై యొప్పు
చుండుఁ,దద్విశేషాభిధానంబు తగునుబటువు,
బిల్ల దిం డన ... (ఆం భా. ౨. ౧౬౩.)

సీ. యామిని శయనించునాకాశనీలతల్పము
మీఁదఁ జెంగావిబటు వనంగ,గీ ... చంద్ర
బింబంబు పొడిచె. (వరాహ. ౪. ౧౪౫.)

సీ. ఇలయను నీలయుఁ బాదనళినముల్ గుబ్బచన్
బటువులఁ జేర్చి యుంతముగ నొత్తె.
వాల్మీ. ౧. ౮౦

౪. (శ. బటువు = సౌందర్యము.) అందము.

ద్వి. వటపలదీకుహో నయములప్రోవో,బటువుల
పిండో శోభనకదంబంబో.

ద్వి. పరమ. ౮. ౨౪౧.

౫. దిట్టతనము, ప్రౌఢత.

వ. బటువు మిగిలి యిటనికాయంబు రాయిడిం
బడి పుటపుట సైకతాలంకృత చాటువుల
మాటకారితనంబు మెరసె .

మనుచ. ౫. ౧౦౧

విశే. ౧. వర్తులము, గుండ్రనిది.

గీ . . వర్తులాఖ్య చెల్లు, బటు వనఁగ వట్రు
వనఁగను (ఆం. బా ౩. ౧౭.)

క. కుటిలాలక నీగుబ్బలు,బటువు లయి పొంగాని
కెగయుబంగరునిగ్గుల్, బోటమరిలఁబుట్టచేం
ట్లౌ,నటుగాదే నింతపట్టి యాడుమనఁటకే.

సారంగి. ౨ ౨౦౭.

ఉ. బటువుంజన్నులు చందమామ తళుకుల్
ప్రస్ఫావకాంచీలస,త్కటిరీల ల్గలజవ్వనుల్
తపులు గాఁగాఁగాక . (మల్ల శృం. ౩౧.)

౨. అందమైనది, మనోజ్ఞమైనది.

గీ. ... ఎదుటఁ, బసివలపు లిచ్చు పచ్చాకు
పసిఁడిపట్టు, బటువుకోడును బటువులై
పుటముగుబ్బకఁ, బూని రందల పొంతయు
బోయ లంత (రా. వి. ౨. ౮౩.)

బటువుబిల్ల = గుండ్రని తిలగడ

గీ. ... పైటలో మరునిబటువు,బిల్లక్రియఁ
బట్టుఁగంచెల బిగువుఁజన్ను, నిక్కుఁ దిన్నెలఁ
జాక్రాళి పెత్తమాడు. (ఆము. ౧. ౫౯.)

సీ. పకిపెలపట్టెమంచముఁ బట్టుఁదలగడ బటువు
బిళ్లలు మార్యపటపుఁబుంబు. (వైజ.౩.౪౮.)

జ : బటువారు, బటువుకత్తి, బటువుకైదువు,
బటువుకైదువుజోడు, బటువుగువ్వ, బటువు
పుల్గు, బటువువాలు, బటువువాలుకొల్పు.

బటువు¹. విశే. (సం. పటు.) ౧. గొప్పది,
పెద్దది, అధికము.

క. అటుముందటపటుకైతో,ద్భట మయి దిట
మయి నిగాఢదళసంతతివి,స్ఫుట మయి కడు
జా,వట మయి బటు వయిన దోఃకవటము౦
గనిరొయిక్. ప్రబంధ. ౨౦౪.

గీ. పోయగముచేత బటు పైనపొఁబుగుచేత.

కవిక. ౬. ౧౫౮.

౨ దృఢము. (శ. ర.)

బటువుకత్తి. వి (బటువు¹ + కత్తి) చక్రము.

గీ. . వేయంచుఁబలుఁగు, చుట్టుఁగైదువు గుదు
మవా లొప్పడియడిదము, బటువుకత్తి నాఁ
జక్రము. (ఆం. భా. ౧. ౫౨.)

బటువుకైగువు=బటువువాలు. వి. (బటువు+
కైదువు.) చక్రము. (బటువుఁగైదువు. శ. ర.)

సీ వచ్చె,చున్నఁ గల్గొని వాఁడు గ్రన్నసం
దూలంగ ద్రుద్దుల బటువుకైదువుల నడిద,
ముల మరల్చినఁ బోక. ..

అచ్చ. రా. ౨౬౪.

సీ. బటువుకైదువవాని భాసమానప్రగాంకభాగ
మానస్మికాస్యంబువాని. (దశా. ౨. ౨౫౪.)

బటువుకైదువుజోడు. వి. (బటువుకైదువు +
జోడు.) చక్రాయుధుఁడు, విష్ణువు.

సీ. . బటువుకైదువుజోడు బమ్మతండ్రి ...
గీ. హరిపేరులలరు... (సాం. ని. దేవ. ౮.)

బటువుగువ్వ. వి. (బటువు + గువ్వ.) బటువు
పుల్గు, చక్రవాకము.

గీ. జంటపిట్ట బటువుగువ్వ జక్కవ యనఁ గో
కాహ్వయంబు లగు... (సాం. ని. తిర్య. ౪౫.

బటువుపుల్గు=బటువుగువ్వ. వి. (బటువు¹ + పుల్గు.) చక్రవాకపక్షి.

సీ. ఇటు జోడు వీడనిబటువుపుల్గుటపుంగుచట్ట
పుట్టువు మెట్టుఁ జూచినాఁడ.

ప్రబంధ. ౧౪౭.

బటువువాలు=బటువుకైదువు. వి. (బటువు¹ + వాలు) చక్రము.

గీ. ... చుట్టు,వాలు నుడివాలు వట్రువవాలు
బటువు,వాలు పదినాలంచులవాలు విల్ల,వా
లన సుదర్శనాఖ్యలు వఱలుసాంబ.

సాం. ని. దేవ. ౧౪.

బటువువాలుతాల్పు. వి. (బటువువాలు + తాల్పు) చక్రధరుఁడు, విష్ణువు.

క. అబ్బటువువాలుతాల్పును, గుబ్బలివిలుకాఁడు
నంచగుజ్జుపుజోదుం,గొబ్బున నడ్డము వచ్చిన,
నిబ్బరముగఁ బోర వేఁడు నినుఁ దగ
టార్తున్. (అచ్చ. రా. యు. ౫౦౧.)

బట్ట. విశే. (క. బట్ట. త పరస్థై) వెంట్రుకలు లేనిది, ఆవరణరహితము, ఆచ్ఛాదనరహితము. (చూ. బట్టతల వెం॥)

వి (సం పటః. క. బట్టె. ప్రా. పటో.) ౧. వస్త్రము.

గీ. కట్టుబట్టలు గాని ప్రాఁతబట్ట దయను,
గోఁచులకు నిచ్చి ... (ఆము. ౬. ౫౭.)

సీ. బలము తక్కువ లైనఁ బైబట్ట బరువగు
సంచార మడిగిన సడలు రక్షి.

రాధికా. ౫౦.

౨. వస్త్రఖండము, గుడ్డ.

సీ. ... గుడ్డ గా బట్ట గాఁ జెలఁగొందు వస్త్ర
ఖండము ... (ఆం. భా. ౨. ౧౫౬.)

౩ పనులదేహమువిూఁది తెలివి లోపించిన
వాఁడు. (శ ర , గ్రా.)

ఉదా : బట్టావు మొ.

జ : బట్టగట్టు, బట్టతల, బట్టతలవాఁడు, బట్ట
మేఁక.

బట్టకదప. వి ధూళీకదంబము. శ్రీ.

సీ. . తద పేఁకు కదప బట్టకదప కాఁడిచె.

హంస ౪. ౧౧.

బట్టకడిమి. వి. (బట్ట + కడిమి.) ధూళీకదంబము. (చి. ని., శ. ర.)

బట్టగట్టు. అ. క్రి (బట్ట+కట్టు) కేశాద్యావరణరహితమైనదగు.

శా. . మన్మథవిహారశ్లేషవిభ్రాంతిచే, బాంధు
బారెను బట్టగట్టెఁ దల చెప్పన్ లోఁత
సంసారము కాశీ. ౪. ౧౪.

చ. ప్రతిదినకేశలుంచనపురాయిడి చెట్టన బట్ట
గట్టి పైఁ, బుతపుత మంచు నన్నకాలు
బోఁడతలన్ ధరియింప నోడియున్.

పాండు. ౨. ౬౪.

౨ అట్టకట్టు, బట్టవలె తలయేర్పడు.

సీ. తల మాసి పువ్వు పెట్టులకు జల్గురుమాలుబట్ట
గట్టిన తల బట్టగట్టి. (ప్రబంధ. ౫౫౫.)

బట్టతల. వి (బట్ట+తల.) కేశాద్యావరణరహితమైనతల, ఖల్వాటము.

గీ. ఇనునిమధ్యందినపుయెండ తనదు పెద్ద,బట్టతల
మించఁ బిల్వఁ జేరఁ బాఱుతెంచి.

ఆము. ౬. ౪౬.

సీ. సునుబట్టతలలపైఁ గనకంపుఁ జెఱఁగుల
పట్టుఁజేరలు మాయుఁజుట్టినారు.

హైమ. ౪. ౬౫.

ఇత్లి : బట్టబోఁడల.

సీ. కంటులై మెఱుఁగిన కెంపులత్రాగకంఠోత్కి బట్ట
బోఁడలగాని పోఁగు లమర. (హైమ. ౪. ౯.)

బట్టతల పోఁకాలు ముడిపెట్టుట = అసాధ్యమగు పనిచేయుట.

సీ. తడుబట్టతలల పోఁకాళ్లను ముడిపెట్ట జేసెర్తు
మఱియును జేసి చేర్తు. విప్ర. ౪. ౭౮.

బట్టతలవాఁడు. విణ. (√బట్టతల.) ఖల్వాటుఁడు.

శా. ఎండ న్స్ఫూర్తి తపింప బట్టతలవాఁ డొండే
నిలన్ నీడఁ గోర్చుండగన్ దాళకుజంబుక్రింది
కరుగన్ . . (మల్లభూ. నీతి. ౭౮.)

బట్టబయ(బై)లు = బటానబయలు, బటాబయలు, బట్టబయలు. వి. ఔ. (బయలు+బయలు. అని చి. ని., శ. ర.) వృక్షాద్యావరణాచ్ఛాదనరహితమగు బయలు.

మ. .. వన్యావృక్షవితానంబులు లేనిబట్టబయ
లన్ శాకాశనుండై యమూల్యధవుఁ జింతిం
చుచు చేసెఁ దపమున్ దాత్పర్య ధైర్యం
బునన్. (పి. కథం. ౨. ౧౧౨.)

ఉ. తొట్టినరోమవిస్ఫురణతో ధరణిం గల
పక్కమిస్థలుల్, బట్టబయళ్లుగా మెదడు
వట్టినపాండుకపాలఖండముల్, గట్టినవెండి
చాళములకైవడి నంట ఖురాంచలంబుల,
న్మట్టె నిషాదమ స్తములు మారమణీరమ
ణుండు తిల్కియై. (వరాహ. ౭. ౪౫.)

గీ. గరుడగంధర్వభుజగకిన్నరపిశాచ, భటులు
చావడిముంగటి బట్టబయలఁ, జటులతర
వృత్తిఁ గోటులసంఖ్య లెసఁగ నిజ్జగర్భుండు
గొలు వున్న యవసరమున. (కాశ. ౨. ౪.)

ఉ. ప్రోలున బట్టబైట నిజపుత్రకుఁడుం బలు
గాకి యుట్టిరో, వేలుపులెల్ల నిగ్గులొ టార
విగ్రహసేం బలిదైత్యవల్లభా.
వశా. ౨. ౪౨౩.

సీ. తమపొంత్రు గుదియించి తలఁచుకున్నను దార
లేఁటికిఁగా బట్టబైట బ్రేలు.
ఉ. హ. ౧. ౪౧.

విణ. (బట్టబయలువంటిది.) ప్రకటమైనది.

ఉ. . అమ్మక్కల గుట్టు బట్టబయలై గని
పింపఁగ కారి పొన్నపై, సెక్కు రమించు
చున్కి .. (సారంగ. ౨. ౭౦.)

బట్టమేఁక. వి (√బట్ట) పశువిశేషము. (శ. ర.)

బట్టి¹. వి. బహుమానము.

ఉత్సాహ. అట్టివేళ విశ్వకర్మ యరుగుదెంచి దీని
కిన్, జట్టి పట్ట దంచు పాంచజన్యజన్య
శంఖమున్, బట్టిగాఁగ నిచ్చి యలఘధన్వర
త్సరద్వయమున్, జాట్రవేల భూవరునకుఁ జూపి
యేకతంబుగాన్. (కసు. ౨. ౧౦౯.)

బట్టి² = బట్టికాఁడు. ౧. చిలుక.

సీ. మాణిక్యమకుటంబు మాటి మ స్తమునందు
బట్టియాఁకల పెట్టి ముట్టిపడిరి.
ఘటికా. ౧. ౧౫౩.

౨. వాగ్ధోరణి. (చూ. బట్టికాఁడు.)

జ: బట్టికాఁడు

బట్టి³(ట్టీ). వి. (క. బట్టి, బట్టీ.) మందులు వండుటకును ఓమము మొదలగువానినుండి ద్రవము తీయుటకు నుపయోగించెడిప్రొయ్యి, ఆవము.
(శ. ర.)

బట్టికాఁడు = బట్టి². వి. (√బట్టి².) ౧. చిలుక.

గీ. చదువు శుకసంజ్ఞ బట్టికాఁ డనఁగ రాదు,
తమ్మ యనఁ జిలుక యనఁగ. ...
అం. భా. ౨. ౭౯.

౨. గోరువంక, శారిక.

సీ. బట్టికాఁడుల నింపు పుట్టుమట్టుగఁ జేయఁ
బట్టి మాటలఁ గఱపంగరాదు.
సీలా. ౨. ౧౧౦.

గీ. ఇంతి కూఁతలు నొడ్డీలు పల్లటీలు, పాఁపు
రాతలును బెకవాట్లు బట్టిగాండ్రు, వంతలు
మొసళ్ల కేశ్లము బ్రంచకొళ్ళ చిలుకలు పికాచి
కటువము ల్గలవి పలుక. (హంస. ౫. ౧౪౩.)

బట్టినగోల. వి. ఎత్తనగోల.

సీ. తనయ గోబ్యుద్ధారదండాఖ్య తను త్తనగోల
నా బట్టినగోల నాఁగ.
ఆం. భా. ౨. ౨౬౩.

బట్టియ¹ = బట్టె¹. వి. కాలువ. (చి. వి.)

బట్టియ² = బట్టె². వి. సున్నము మున్నగునవి తయారుచేయుటకు కట్టినకట్టడము.
(అంబవమునం దిది మాళి యందురు.)
ఉదా. ఇటికబట్టియ, సున్నపుబట్టియ. (చి. వి.)

బట్టు = బట్టువాఁడు. వి. (సం. భట్టః) స్తోత్రములుచేయు నొకజాతివాఁడు.

గీ. ... బట్లు, క్రిక్కి లవఁ బారకాఖ్యలు
సేయుచుండు. (ఆం. భా. ౨. ౧౭౬.)

గీ. ...నభోమండలంబుఁ, బూఁతటిల బట్లు కవి
రాజుఁ బొగడి పొగడి. (శైవ. ౮ ౬౩.)

గీ. పుటములు దట్టెలుంగ విచ్చి చుట్టములకు,
బట్టులకుఁ బేదలకుఁ గోరినట్టు లొసఁగి ...
అచ్చ. రా. యు. ౫౪౭.

ద్వి. కొఁగంది రఘురాముబిలువిద్య పెంపు,
కలిగాని తలపోసి తల లూఁచియూఁచి,
బట్టుకైవడి మెచ్చిపటుశరధ్యములు, తెట్టత్తి
రఘురాముఁ జేర్కొని పొగడె.
రం. రా. యు. ౩౫౧. పు. ౨౨. పం.

[illegible]: బట్టువాఁడు.

బట్టువాఁడు = బట్టు. వి. (బట్టు + వాఁడు.) స్తోత్రములుచేయు నొకజాతివాఁడు.

ఆ. పేదబట్టువానివినయంబు లధికంబు ...
వేమన. ౩. ౧౫౩.

సీ. దర్పకాకార దాతలరాయ యని పెంటఁ
బడు బట్టువారికిఁ బాలుపైచి.
శుక. ౪. ౧౧౧.

బట్టె¹ = బట్టియ¹. వి. కాలువ, కుల్య. (శ. ర., బ్రౌ.)

బట్టె² = బట్టియ². వి. సున్నము మొదలగునవి తయారుచేయుటకు కట్టిన కట్టడము. (చి. వి.)

బట్లె. వి. కటాహవిశేషము, ఒకవిధమగుమూఁకుడు.

సీ. ...మరగు దడ్డము పొద బట్లె మల్ల, యనఁ
గను దద్విశేషాభిధ ...
ఆం. భా. ౨. ౨౪౭.

బడ = బడా. విణ. (క. పడు, హిం. బడా.) పెద్దది. (చూ. బడగొండ.) - క్రి. విణ. అత్యంతము, మిక్కిలి. (చూ. బడబాశి.)

[illegible]: బడగొండ, బడబాశి.

బడగ = బడవ. విణ. (క. బడగ.) అవినీతుఁడు, తుచ్ఛుఁడు.

ద్వి. అడిగెడువారు కే కయ్యా నీ వింత, బడగ
వైతివి మఱ బాపురే యనుచు.
బ. స. పు. ౪. ౨౩౫. పం.

బడగులు. వి. బ. నీలగిరిప్రాంతమందుండు ఒక జాతి జనులు. (వడగరులు అని శ. ర.)

బడగొండ. వి (బడ+కొండ.) కొండవలె పెద్ద యాకారము కలిగి నీళ్లు కలిగిన మేఘము. (శ. ర.)

బడపు. వి. కష్టము.

గీ. చోద పల్లట మల్లట చోదుము బడ,ప
యిడు మగచాటు బా మనఁ బరగుఁ
కష్టము ... (ఆం. భా. ౧. ౧౫౦.)

బడబ. సం. వి. అ. స్త్రీ. ౧. ఆఁడుగుఱ్ఱము, పెగోడిగ. ౨. ఆఁడుగుఱ్ఱమురూపమున సూర్యుని వలన అశ్వినులను గనిన అశ్వినియనెడి అప్సరస్త్రీ. ౩. దాసి. ౪. వేశ్య. ౫. బ్రాహ్మణస్త్రీ.

బడబడ. వి. ౧. బొబ్బలు వడగండ్లు మొ. తొందరగా పడుటయందగుధ్వని కనుకరణము.

ద్వి. పిడుగులు మెఱుములుఁ జేర్చు వేగమున,
బడబడ వడగండ్లు వడియె నెల్లెడల.
ద్వి. హరిశ్చం. పూ. ౨౧౮౯. పం.

౨. మ్రింగుట లోనగువాని ధ్వని కనుకరణము.

క. బడబడ పేవల మ్రింగికి,కడుపుమి యాఘల
మటంచుఁ గ్రోధముతోడన్ ...
పద్మ. ౭. ౨౮౨.

౩. అధికముగా మాటలాడుటయం దగుధ్వని కనుకరణము.

(వ్యవ.) వాఁడు బడబడ వాఁగుచున్నాఁడు.

౪. ఇనుపతగడు మున్నగువానిని కొట్టునప్పుడు అగు ధ్వని కనుకరణము.

(వ్యవ.) కమ్మరివాఁడు డబ్బా బడబడ వాయించుచున్నాఁడు.

౫. నీరు కొందలగునది కాఁగుటయం దగు ధ్వని కనుకరణము.

(వ్యవ.) ఆ బిందె బడబడ కాఁగుచున్నది.

బడబాకి. విశే. (బడ+బాకి?) మిక్కిలిగొప్పది, మిగుల పెద్దదయినది.

ద్వి. పెంపినకురులును నిడుదకోఱలును, బలు
పైన కడుపును బడబాకికోరు.
రం. రా. అర. ౧౯౦. పా. ౨౭. పం

ద్వి. వడఁకుకంపెసఁగఁడి బడబాకికోరు, చెదను
చెవులుఁ గుఱుచఁచుగడ్డమును.
పర. ౩. ౧౪౯. పా. ౨౦. పం.

బడబాగ్ని. సం. వి. ఇ. పుం. = బడబానలము.

బడబానలము. సం. వి. అ. పుం. బడబాగ్ని, సముద్రమునందుండు అశ్వాకారముగల యగ్ని.

బడబాముఖము. సం. వి. అ. పుం. = బడబాగ్ని.

బడరుఁడు. వి. (క. బడ. త. బళ.) ౧. దేవుఁడు, అల్పుఁడు.

క. ఒడలు గుడి యంతరాత్మయ్య బడరుం డను
పలుకు లుడిగి భక్తిని గుడియే, గుడి యనియు
లింగమూర్తియు, బడరుం డని కొలువ తుది
పాతకము శివా. (శివ. పా. ౨౬౦.)

౨. దరిద్రుఁడు.

క. తొడవులు చిదికిన యిమ్ములు, గుడిమట్టు
గపాల మిల్లు గుడి ముడిరొ రెండ్లక్కుడు,
గట్టుబలువు దో లగు, బడరునకై నవయ
నేమి ప్రళయము వచ్చెన్
ప. సం. ౭. ౯౭౦.

బడలించు = బడలఁజేయు, బడల్చు. స. క్రి. (√బడలు.) శ్రమపెట్టు, అలయించు.

క. పడి గెలవా రని భటులను,బడలింతకు మదము
నిడుదపయనంబుల మం,డ్రదుపేనబినిన్ విడి
చిన,దొడలన్ బ్రజదప్పినొప్పు తెలుఁగుమ
కరుణన్. (ఉ. రా ౭. ౨౮.)

౨. నొప్పించు, బాధపెట్టు.

సీ. జంబుమాలిని మూఁడు శరముల బడలించి
యూపాతు నాల్గింట నుదుటు మూన్చి.
ఉ. రా. ౪. ౨౨.

౩. క్షోభపెట్టు, వ్యాకులపెట్టు.

ఉ. ... భీమసం,గ్రామకుతూహలంబున జగ
త్త్రయమున్ బడలించురాక్షస,గ్రామణులన్
హరించి మముఁ గావఁగదే శివ యంచు
మ్రొక్కెనన్. (ఉ. రా. ౧. ౩౧౨.)

ద్వి. పరిపూర్ణశశిసోము బడలించుమోము.

ద్వి. పల. ౧. ౯౨౫. (ఇట నౌపమ్యద్యోతకము.)

బడలిక. వి. (√బడలు.) ౧. శ్రమము, అలయిక, శ్రమచిహ్నము.

చ. పదపుర పెట్టునయ్యెడ ముదస్రాశన కెల్లక
కూటిపేదకై,బడలిక నూడునచ్చిలుకప్రగ్గము
లన్. (ఆము ౨. ౪౯.)

చ. అడిగినయంతలోన సరసాన్నములన్ సమ
కూర్చు నాఁకటన్, బడలిక తెందనీక ...
పారి. ౧. ౨౧.

గీ. ... జడిబడి బడలిక లొదలఁ బొదఁడు.
దశా. ౧. ౧౩౭.

క. అలవలసి యుంటి నిన్నుం, గనుఁగొనుటే
చాలు బడలికలు కనుపించెన్
శుక. ౨. ౫౨౨.

డలు. అ. క్రి. ౧. శ్రమపడు, అలయు; వాడు

గీ. సొమ్ముగంబులకావిఁ గ్రమ్ము కేఁటి,మాఁక
లీలాబ్జములఁ జోప లేక బడలు
వరాహ. ౧౧. ౯౬.

ఉ. కన్నియలార మే స్వదశఁ గంటిర నా కని
బొంక జేర్పునన్. (పారి 3 ౧౪)

వ. ... కరఁగినకపురంబుతిలకంబుతోఁ జెరఁగిన
శారపారములతో బడలిన సొమ్ముగం
బుతో ... (ఉ రా. ౪ ౨౨౧.)

౨. నొచ్చు, బాధనొందు.

గీ. అరుగుదెంచితి రందుల కనుట గాదు, పదము
లెక్కడ బడలెనో కద మునీంద్ర.
శుచల ౨. ౪౫.

వి శ్రమము, అలసట. (చూ బడలుపడు.)

జ: బడలించు, బడలిక, బడలుపడు, బడలుపఱుచు, బడల్పు.

బడలుప(వ)డు=బడల్పడు. అ. క్రి. (బడలు + పడు) ౧. అలయు, శ్రమనొందు

ఆ. బడలుపడితి రాజ్యభారంబు భరియించి,
పొడమె మతి విరక్తి భూనుపర్వ
కాశీ ౬. ౭౭.

క. ... పవనుం, బడలువడఁ బెఱచుక్రియఁ
దద,బద ధూళియు గాడ్పు వీచెఁ బ్రతి
కూలంబై. (కు సం. ౫. ౪౯౦)

వ. ... వెళవెళమనుచప్పళ్లతో డుల్లి చెఱల
ముఱిపడక బడలువడక
ఉ. రా. 3. ౩౭.

౨. నొచ్చు, బాధనొందు.

క. నతిరేఁగి యార్చి కొరకు, బలసుభటులఁ
బొడిచి రాజ బడలువడంగన్.
భార. ఆది. ౬ ౩౧.

వ. . మొదలు వదుగులం బొదుయుగ
వెడిదంపుటినుపబడియల బడలువడ వడఁ
చుచు . (అచ్చ. రా. యు. ౩౬౪.)

గీ నకులుఁడును దదనుజుఁడు సాత్యకియు సాము,
భద్రకోడుకును సెదిరినబలము లెల్ల, బెదరఁ
జెదర బడల్పడఁ బెల్లు సావఁ,జేయఁ గవి
కారవులు సంధి సేయువారు.
భార. ఉద్యో. ౨. ౧౩౭.

3. చీకాకుపడు, క్షోభపడు.

క. కరిహయనరనికరము, బడలువడం దతిసె
నలి నధికృరు లార్వన్.
భార. విరా. 3. ౧౩౪.

చ. తనగదఁ జేసి రాక్షసులదారుణశస్త్ర
చయంబు నశ్రమం,బున నతిధీరుఁడై విలిచి
పోరి నిశాచరులన్ బడల్పడన్, ఘనభుజ
దండచండహతిఁ గ్రాఁచిన సుక్కడి రక్క
సున్ కుబే,రున కలిఁగింప
భార అర. 3 ౩౬౩.

౪ చెడు, నశించు, చచ్చు.

ఉ కయ్యము కల్గినట్లయిన గంధగజప్రకరంబు
కుంభముల్,ప్రవ్యుఁ దురంగపంక్తులు ధరం
బడఁ దెరిగ ముల్ బడల్పడన్.
భా ఉద్యో. 3. ౬౨.

వ విచ్ఛిన్నంబులైనవయవంబులును వెడల
రుధిరంబులును బడలుపడు బలంబులును
గొండలవడువున బడు మాంసఖండంబు
లును .. సమరాంగణంబు భీషణమయ్యె
భాగ. ౧౦. ఉ. ౪౧౭

౫. చాఁప చుట్టగఁ బడు.

గీ. ...బడల్పడిరొ సనఁగఁ,జాఁపచుట్టగఁ బ
నని తోఁపఁబడుము. (ఆం. భా. ౩. ౧౦౪.

౬. పడు, కూలు.

సీ. కనిగొట్టుచిన్న రెమ్మలఁ ... కొట్టెన్ మఱిసి
రేకొమ్మలు బడలుపడెన్. (విప్ర. ౩. ౬౩.)

౩. పలఁగు.

ఉత్సాహవృత్తి. కడబడక పేర్చి పడి నడుగు విడు
వేగమునఁ బుడమి పెను ప్రయత్నలయి బడలు
పడి ప్రుంగెన్. (భా. రా. యు. ౧౯౪౩.)

బడలుప(వ)ఱు(అ)చే. స. క్రి. (బడలు + పఱుచు.) ౧. అలయించు. శ్రమపఱచు.

క. ... రుద్రుండు రౌద్రఘమున్నిద్రుఁడై మఱ
ప్రాణవాళిం బడలుపఱిచి మెఱుంగు మెఱ
చినచందంబున. (వరాహ. ౫. ౧౧౩.)

౨. నొప్పించు.

క. నిర్జరులం దర్జించి కిన్నరులవెన్ను మోచి
కింపురుషులఁ జంపి గరుడుల బడలుపఱిచి...
హర ౩. ౯.

౩. చీకాకుపఱుచు

సీ. ఇరువురకోదండగురుతరజ్యానాద మదరి
బ్రహ్మాండంబు బడలుపఱుప.
భా. రా. యు. ౧౨౪౪.

బడలువాపు. స. క్రి (బడలు + పాపు.) చంపు, సంహరించు.

గీ. లాఁచిగవిఁదోచ్చి యచ్ఛభల్లములగముల
బడలువాపకయున్న నీబంటఁగాను.
వే. పంచ ౨ ౧౯౪

బడ(లుచే)ల్చు = బడలించే. స. క్రి. (√ బడలు.) పడఁగొట్టు.

క. కరితలభంబు కొమ్మ పృదు గైకొని విఱ్ఱునఁ
బ్రిప్పు లోడువై, ఖరి గిరి పెత్తు సంగరము
నై పడి పవ్వలయాద్రిఁబట్టు గోఁట రహిని
మత్తఖడ్గిని బడల్చు రణంబుగఁ గొట్టు
లోహముద్గరసముదాయ మచ్చిఱుతకై పృథ
భూపతి యాదవోద్ధతిన్ (రా. వి. ౨. ౨౩.)

బడప(ఁడు) = బడగ. విణ. (క. బడగ.) అవి
నీచుఁడు, తుచ్ఛుఁడు.

(వ్యంగ.) ఓరిబడవా ఎంతపని చేసితివిరా !

వి. భృత్యుఁడు, సేవకుఁడు.

చ. ... సైఁచుమిరా, బడవనితప్పు సేయఁ బోకఁ
బట్టక మానితి చేఁటకానికల్.
కవి. ౪. ౬౩.

జ : బడవపడు, బడవవాటు.

బడ(బ)వ. సం. వి. ఆ. స్త్రీ. ౧. ఆఁడుగుఱ్ఱము, గోడిగ. ౨. బ్రాహ్మణస్త్రీ. ౩. దాసి. ౪. అశ్వినీనక్షత్రము.

బడవపడు. అ. క్రి. (బడవ + పడు.) దాసుఁడగు, భృత్యుఁడగు. (చూ. బడవవాటు.)

బడవవాటు. వి. (√ బడవపడు.) దాస్యము.

సీ. బడవవాటున వాటుబడ్డచద్దఁగనిమ్మ కాయ
గాచినచెయి కాయగాచె. (ప్రబంధ. ౩౫౫.)

బడవా. విణ. (సం. వడవా. క. బడవా.) ౧. కార్చునది; కార్చువాఁడు.

సీ మద్యపాయులతోడ మచ్చిక కారాదు
బడవాల గొప్పగాఁ బట్టరాదు.
వేము. ౫౨.

సీ. బడవాకుఁ బ్రతి రొన్న బహాదరుకోపాలు
దళివాయి లోకయూర ధర్మచేటు.
వేము. ౩౪.

జ : బడవాతనము.

బడవా(బా)గ్ని. సం. వి ఇ. పుం. సముద్రమందు బడబ(గోడిగ) ముఖమునం దున్నకాలానలము, వార్వపుటగ్గి.

బడవాతనము. వి. (బడవా+తనము.) కార్పుట.

సీ. పంచాంగములు మోసి బడవాతనముఁ జేసి
పల్లెకూటము చెప్పి పసులఁ గాచి.
వేము. ౪౧.

బడా = బడ. విణ. (హిం. బడా.) గొప్పది.

చ. ... మెఱుంగుఁడప్పు టలం, జిలుకుబడా
రుయాడి బలుదిన్నెలపన్నెల పరాంత
కాకి ... (భార్గవపురాణము. ౬. ౧౧౪.)

బడాపగలు = పట్టమధ్యాహ్నము.

చ. ... సమవంటిసాధ్విని బడాబగలం గనఁ
గొంద్రుజారులు ... (శుక. ౩. ౭౯.)

[illegible] : బడాయించు.

బడాయి. వి. (ఉ. బడాయి. హిం. బడాయీ.) తననిగొప్పతనము.(గర్వము, అతిశయము. శ.ర.)

(వ్యవ.) అబ్బా! వాని కెంతబడాయి!

(చూ. బడాయించు.)

బడాయించు. స.క్రి.(√బడా. ఉ. బడాయిమ.)

౧. అభివృద్ధిచేయు. (శ. ర) ౨. పురికొలుపు, ఉత్సాహపఱచు.

వ. ... బీతుకోదులను బడాయించుచు
ప్రబంధ. ౪౭౭

అ. క్రి. అభివృద్ధియగు. (శ. ర)

(వ్యవ.) వానిస్థితి యంతకంతకు బడాయించు చున్నది.

బడి¹. అవ్య. ద్రు. ౧. వెంబడి.

(క.) పశ్చాదర్థకము, వెనుక.

ఆ. అనిన దానిబడిన యరుగుదెంచినబంధు,
జనులలోన నొక్కకుంభి ప్రొక్కి, యిట్టు
లనిరి ... (దశకు. ౫. ౧౦.)

ఉ. ... దక్షిణదిక్కు నోపఁగాఁ, బూవెద
మేము వేరునికి బాల్పుగఁ గాంచి యతండు
సేవయుం, దానును గోటముట్టదము దక్కి
వెనం జనుదెంచు మాబడిన్.
హరి. ఉ. ౧. ౨౪.

క. అంతు హరిసుతుఁడు పులుఁగుబడిం దప్పక
యరిగె నటి పడిం బఱవ నిరాశ్రయుఁడయి
తిరిగి తప్పద,బడిం దమ్మునిఁ గాన కేక వెద
కుచు నార్తిన్. చంద్ర. ౩. ౯౩.

(ఖ.) అనంతర్యార్థకము, పిదప.

గీ. వృషభలాభనాహాతి నోకింత గదలి యూఁడు,
పల్లకీ[illegible]చుపెల్లు వెగ్గచాలు

గతి బల్కుబడి కెరవిచాటునఁ గన్యకాజను
నింతిపల్యరున కన్యాప్రింతిరుమంచు.
ప్రభా. ౨. [illegible]

సీ. భువిఁ గవితాకన్యఁ బుట్టించె నెవ్వాఁడు
బడి నాగమము తెల్ల నడపె నెవఁడు ...
వసు. ౧. ౯.

(ట.) తత్క్షణమే, వెంటనే.

క. ఉత్తమధర్మము సత్యము, వృత్తంబు
బలంబు నగుట వినఁబడి బడిఁ ద,ద్విత్తము
విషాద మంద మ,హోత్తరమూర్తి రౌత
వారిజాననమెదలెన్.(భార. శాం. ౩. ౧౪౩.)

ద్వి. పొదపొద లొవ్వుచు పోలుచుఁ బాఱిపడిఁ
బూజకుండలు పగలఁ దన్నుచును, బడి లేచి
మఱి పట్టవచ్చుడు ద్విజాలు ...
పండితా. మహిమా. ౨౪౮. పు.

(త) సహార్థకము, తోడ, కూడ

క. ... చనియెం గేకయనుతానుచారికలబడిన్.
భార. విరా. ౧. ౩౦౭.

క. అని చెప్పి మిమ్ముఁ దోడ్తేఁ, బనిచినఁ బని
వింటి ననివఁ బ్రతిహారిబడిన్, దమహేంద్రు
సన్నిధికిని, మహేంద్రుఁడు వచ్చి వినయ
మహనీయుండై. (విక్ర. ౨. ౧౪౨.)

క. భూరమణులు భవదీయప్రాణులు రా
వలయుఁ గదలి మనబడి ననుచున్.
హై. భా. ౪. ౧౪౦.

౨. సప్తమ్యర్థకము, అందు.

శా. ... తలద్వ్యాభృశస్త్రౌఘలవెంటఁగాను,బడిన్
నిర్భగ్నులై. (యము. ౩. ౩.)

గీ. ఘంట ఖంగని మ్రోయ సంగళ్లబడిని,
మరిగి తియ్యసళాదిని... (హంస. ౨. ౪౧.)

విశే. ౧. వెనుకనుండునది.

గీ. పిరుకదఁ గోళ్లఁ గూడియున్నదిఁ గనరమ్మ
వెంగలుబడి వాహినుల కెట్లు [illegible]
వచ్చు ... (పీఠు. ౩. ౨౨.)

౨. విడముడి, వాయువు.

సీ. తామరపగవాఁడు దయిరుండు గూడి నీబడి
చూపుఁ గుడిచూపుఁ బరిఢవింప
ఉ. హరి. ౧. ౧౧౭.

౩. చిన్నది, అల్పము.

క. బడిపనులవారి గొల్లల, గుడిపంబుల జంగ
వరుస గాని చేకొలఁదిన్, బడి మూరుఁ
ద్రిదండంబున, నెదమఁ గుడి స్మారసింహ
ము తివరితిక (హైజ. ౪ ౬౫)

ద్వి. బడిపెలకాంద్రను కోజాలవారి, బడిపనుల
జనులను బంతంబుబంట్ల.
బస. పు ౩. ౫౧౧. పం

వి = బడిమి. ౧ చక్రాకారభ్రమణము, గుండ్ర
ముగా త్రిప్పుట. (చూ. బడిద్రిప్పు.)

౨. అనుసరణము, వెంబడించుట.

సీ. ఇది మింటఁ బఱచుపక్షీంద్రుఁ జూపిన నీడ
బడి వాలునందాఁకఁ బఱవఁ జాలు.
మనుచ. ౫. ౩౧.

సీ. అకట నీమీఁద రా నంత రొయుంగని
దానవే రొను నీతలఁపుబడిన, నడచెద .
కళా. ౬. ౬౩.

౩. విధము, రీతి.

మ. ... నాస్రాపీక్ష్యముం గోలుపోయిబలిష్ఠుం
డగుకాముబారిఁ బడి నే నెట్లోర్తునే బందిక,
త్తెబడిం బాపపుత్రుష్ణ యిప్పు డకటా దీర్ఘా
కృతిన్ రొప్పెడిన్. (భాగ. ౯. ౫౭౫.)

క. తొడిఁబడ విమరాతురు నవి, విడువుమనుట
కంటెఁ గలద వేఱె పగ నేర్పడరఁ
గథాదుల వోకటం, బడి దోఁచుం బలికి
మైత్రిఁ బాపుట రొంప్పన్.
అము. ౪. ౧౯౧.

౪. మార్గము, త్రోవ.

శా. పరగి రామ్యాత మును దేవపారదృశ్యా,
[illegible] త్రవణాతు రైవమ్ము బట్టివారడ

కడుదూర పైనకొంత్ర, తమి కారల
బడి దప్పఁ జూచె ఖగాళ.
హరి. పూ. ౭. ౭౭౩.

క. ఒక్కట నొక్కట దప్పఁగ, నెక్కడికేనిఁ
గొనిపోయి యొలమి రక్షించున్, దక్కన
వనితలు తనబడి, నక్కడ నక్కడను వరసి
యరసి భ్రమింపన్. (హరి. పూ. ౯. ౭౯)

౫. తరబడి, పరిమాణము, కొలఁది.

ఉ. వేలబడిన్ వణిగ్విపణివీథుల చాటకతార
రాసులు . (చమ. ౧. ౭౭.)

౬. క్రమము, వరుస.

మ. ఆరవిందానన తెల్ల వల్ల నపు దయ్యా
స్థానముం జేరి బం,గరు బెత్తంబులవారు పేరు
బడి వక్కాణించి చూపందమున్.
రామా. ౭. ౯౦.

౭. దిట్టతనము, శౌర్యము.

సీ. గుహఁ జొచ్చి నిదురించుకొల్పులి చే
లాక్కాల్పి బడిఁ బిల్చుఁ దిట్టుఁ బైఁ బడక
యున్న. రా. వి. ౩. ౬౪

౮. పన్ను, భాగధేయము.

సీ. అరి బడి యప్పన ముప్పన పంగడు పంజ ప
న్నాడికొ గిది బెడిగ, కొ రవఁగాఁ
జెలంగును భాగధేయంబు ...
ఆం. భా. ౭. ౧౯౭.

౯. వేగము, శైఘ్ర్యము.

చ. ప్రిదిలివనీవిఁ గేల నవరించుతలోదరి కోర్తుఁ
గాంచి లో,గదిరినపాపభీతి బడిఁ గన్నుల
మూడ్చ ... (సైవ. ౩. ౯౬)

క. బడి నేఁగుదెంచి యొఱు దుని, పిడుగుల
బలె ... వాల్మీ. ౭. ౯౧.

బడికొల్ది = విధముకొల్ది, పాలికబట్టి.

గీ. తల్లిబడికొల్ది చెట్టంబు మల్లపంబు, లాడు
దురు నిన్నుఁ గూర్చి న స్మశానకథాంబు...
శాకి. ౪. ౯౭. (ద్వి. ని. పా.)

వ: బడికొను, బడికొల్పు, [illegible] బడిబడి

బడికొను. స. క్రి. గా. అనుసరించు.

ఉదా. పెద్దలు చూపిన మార్గమును బడికొనుట చిన్నలకు శ్రేయస్కరము.

౨. పోలు, సదృశమగు.

ఉదా. తండ్రినిఁ బడికొను కూఁతుర దృష్టవంతురాలగును.

బడికోడి. వి. ౧. పెద్దజాతికోడి. (గ్రామ్య) ౨. భక్ష్యవిశేషము.

బడికోలు. వి. ౧ ఒడికొనుట, అనుసరించుట. ౨. చాలు, పోలిక, సామ్యము.

మ. అళి శేత ద్వదనేందురాగ మిళనా పాదు
ర్భవత్కోర కంబుల తేనెల్ సుధలంచు
రా కొకతె సెబ్బోముత్తెఁ జైత్రంపుఁ బు
వ్వులలోఁ దద్గుణ లయ్యె గంధఫలిఁ
బువ్వుల్ పుట్టి పోఁదోలె నా,చ్ఛల! తేఁటుల్,
తెలిచెందుఁ దల్లి బడికోల్ చెట్టాట యౌశా
మహిన్

అము. ౫ ౧౩౨.

(తల్లి ఒడికోల్ చెట్టు = తల్లిపోలిక యందలి మద్గుణము.)

బడిఁద్రిప్పు. చూ. బడిత్రిప్పు.

బడిగల్లు. వి. చోపదారు, జాతిబోను.

సీ. అవనిని రూకరాశా జనిత నీరు మెఱుంగదే
నీవి యాదూరదృష్టి యనిన, దాళ నాద
యూతఁడు వద్ద బ్రమాణించి యూగతీఁ
దోడ్తెచ్చి నిచటికి నాఁడు, బవిరియాతఁడు
దన్నుఁ బ్రథమంబునందు గృహారామమునఁ
గాంచుటాదిగాఁగ, నది తుదగాఁగ వచు
స్తంబు వినిపించి తత్ప్రసంగంబునఁ దనదు
పేరు, కులము విద్యయు నన్నటి కోరి
యును, చెప్ప యూ కోర్కి సాధించు
చింతఁ దక్క, చింత దూలఁగఁ దోఁగు
చుంచితిఁ, గోలుకుఁ, బోవ బడిగల్లువడిరూ
జో పొలఁతి యనిరూ.

కళా. ౩. ౧౦౫.

బడిత. వి. రూ. ఒడితి, బడితె.

౧. ఇనుప కట్ల గుదియ, పరిఘము. ౨. దుడ్డు కఱ్ఱ, జంతువులను గొట్టు కఱ్ఱ ౩. గోడమదురునకుఁ బెట్టు కఱ్ఱ.

బడిత పాఠము. వి. చదివిన పాఠము.

ద్వి. విడువు మీఁదే కాలి విద్దెలొజ్జలకు, బడిత పాఠము దొంగ పదరు లన్నియును ...

ద్వి. హరిశ్చ. ఉ. ౧౨౭.

బడితి = బడిత.

బడితె = బడిత.

బడిత్రిప్పు. రూ. బడిఁద్రిప్పు. స. క్రి. ౧. (మరణ దండనము పొందినవానిని ఊరేఁగింపు సెక్కించుటకు పూర్వము) నగరము చుట్టును ఊరేఁగించి త్రిప్పు.

౨. (బడిమి + త్రిప్పు) బడియు, (దృష్టిదోష పరిహారమునకై) దిగఁదుడుచు.

ఎ. గీ. దాని తెలిసేత మాయటఁ గేసరాన్న,
క్రుంచ మప్పుడు బడిద్రిప్పి పోవ కొంకె...

చమ. ౨.

బడిపనులు = చిన్న పనులు. (రూ. బడి³.)

ద్వి. అగ్గడి చుట్టు విల్వాకోక సురభి, గుగ్గులు
క్రముకాది కుజములు పెట్టి, మరువంబు దవ
నంబు మాచిపత్త్రియు,మరువము బహుపుష్ప
వాటికల్ నాటి, బాలవారిని దివ్వటీలను బల్ల
గోలలవారిని గుడిపూజరులను, ఒడిసెల
కాంద్రను నోటాలవారి, బడి పనుల జనులను
బంతంబు బంట్ల, ద్వారపాలుర సువిధానుల
విండ్లవారిఁ దలారుల వారక యేలి ..

బస. పు. ౩. ౨౧౧ పం.

బడిపెద్ద. వి. ౧. ఉపాధ్యాయులకు సహాయుఁడుగా నుండఁదగిన ముఖ్యవిద్యార్థి. (ఇంగ్లీషు-మానిటర్.) ౨. బడికిపెద్ద. యజమానుఁడు.

బడిబడి. అవ్య. ద్రు. ౧. ఒకరివెంట నొకరు.

క. ...ప్రమదంబున బంధు జనులు బడిబడి
రాగన్. సునంద. ౨. ౧౫౫. (ప్రాన్య.)

చ. కడు నతి పెక్కువట్టి యధికంపుఁ గులీనతచే
నతండు స్వర్గదుల జనాధిపుల్ దనకుఁ గవ్వల
నిశ్చిత మందు రెండవే, బడిబడిఁ జెప్పె
వంత నది పాటిగఁ బట్టక వారి యూసుచే,
నడపాదలేక పోయెనఁట యత్నము లయ్యెఁ
గులాభిమానముల్.

కళా. ౩. ౪౪.

౨. మాటిమాటికి. ౩. తరితరము. ౪. వెస
వెంటనే. తత్క్షణమే.

చూ. వెంబడిన్.

బడిమి. వి. ౧. బడియుట రూ. బడియు.

౨. చక్రాకారభ్రమణము.

ద్వి ..నీ కష్టాత్మురాలి, నిందయుఁ జూడంగ
నీ తలంబునను, బందిగాఁ గొనిపోయి
పట్టముచుట్టు, బడిమిగాఁ ద్రిప్పి కూపంబు
లోపలను, ఒడఁద్రోసి రందు యూపని
వెంతైన, మునిలేదింక ముమ్మాటికి వెలవ
చనుఁడని పలుక .

ద్వి సారం. ౩. ౧౪౭-౧౫౨. పం

౩. భూతబలి.

బడియు. రూ. బడె ౧. చిన్న దుడ్డుకఱ్ఱ

సీ. అర్భుచు గోపాలు రందఱు నందంద బడి
యల రాలను బడఁగ వైచి, కొన్ని దవ్వుఁ
బానిఁ గొమరార వానిన కొని థాత్రిఁ
దారఁగింది కొన్ని లీల, నిక్కవెళ్లని కొమ్మ
లుక్కన విఱుగంగఁ దిగిచి ధారుణిఁ ద్రోచి
పగులఁద్రోసి కొన్ని యువ్విధమున నన్నింటి
రాల్పంగ నిష్ఫలంబయ్యె నన్నిచతరువు
ఫలనిపాత మాతంబగు బహుళతరము
చటులశాఖా విభంజన జనితరవము, సమద
గోపాల నిజహాగకారవంబు, గలసి గగ
నంబు శబ్దాత్మకంబాయె.

హరి. పూ. ౬. ౧౪

గీ. ఏమి చెప్పఁగ నున్నది? యేమిటయినఁ
గాక వెదలింపుచున్నాఁడు వాళ్ల కుంచు?

మనము లోఁగితిమేని లోఁగునె శివాజ్ఞ?,
యముఁడుము నడఁకిన నడఁకునే బడియపెట్టు?

కాశీ. ౨. ౧౪౪.

పిచ్చిబడియ = మూర్ఖుఁడు.

౨. శవయానము.

బడియు. స. క్రి. (దృష్టిదోష పరిహారమునకై) దిగఁదీయు, దిగఁదుడుచు.

ఉ. ఊరుల దీఁగఁ బోలి కృపరోర్వడఁగాఁ
దన కేఁత నవ్వుతో, జేయనపా లపాంగ
ములు గెంటఁ బ్రసాదము చేసిన న్నికా,
నాయమఁ డెంతయుం బ్రియమునం
గయికోఁడొకొ నాల్గు దిక్కులం, బ్రాయపు
చంద్రికల్ బడిసి పాఱఁగఁ జైచుచు
న పురార్థముగ.

సై. ౩. ౧౩౩.

(వడిసి, వడసి అని పాఠాంతరములు.)

చ. అని చెలులెల్ల దూరి ధవళాంబుజ భాజన
రాజి నాఁటించిన కుసుమాన్న రాశి పయిఁ
జక్కని చెందొవ జోకి నిల్పి యవ్వనితకుఁ
బొట్టురా బడిసి చైచి సుగంధ ఫలాళి వాటిఁ
కా,యని యుకరీకి బంటులకు నామిదిఁ జేసి
రనేకభంగులన్.

పండితా. పర్వత. ౩౫౯. పు.

(బడసి అని పాఠాంతరము.)

బడియోగిరము. (బడి³ + ఓగిరము) కొంచెముగా పెట్టిన యన్నము.

బడిలి. వి. తూఁటు, బెజ్జము, రంధ్రము.

బడివాటు. వి. (బడి³ + వాటు) చిన్న దెబ్బ.

వ్యవ. బడివాటుజ్వరము = కొద్దిగా తగిలిన జ్వరము.

బడివారడి. వి. రూ. బడేవారడి. ౧. తలపన్ను, వ్యక్తిగతముగా ప్రతి ఒక్కరికిని విధించిన పన్ను. ౨. రెంటికిని గల భేదము.

బడివేటు. వి. (బడి + వేటు.) చూ. బడివాటు.

బడిశ. బడిశము.

బడిశము. సం. వి. అ. న. (రూ. బడిశ, బడిశి, బలిశము.) చేపలను బట్టు గాలము.

బడిశి. బడిశము.

బడిసి. వి. రతు. (ఓరుగల్లు దేశీయ తెలుగు) అని గ్రామ్యము.

బడిసివాటు. వి. (బడిసి, √బడియు + వాటు) దిగఁదీసి వైచుట.

విణ. దిగఁదీసివైచినది, దిగఁదుడుపైనది.

సీ. బ్రహ్మలోకంబు గాశీకి బడిసివాటు, విష్ణు
లోకంబు గాశీకి వినిమయంబు, దాస
దాసానుదాస బృందంబుగాక, యింద్ర
చంద్రాదిలోకంబు లిద్ధమహము.

కాశీ. ౪. ౧౫౭.

బడగ. వి. ఒకజాతివాఁడు. బ. బడగలు.

బడగు. రూ. బడుగు.

బడుగు. వి. శవము.

విణ. కృశము, కృశించినది, క్షీణించినది

సీ. కొంబుఁగక్కు విగుత్తులై మీఁటిన నవియు
వట్లింపొందు గుబ్బపాలిండ్ల తోడఁ, గడుఁ
గృశత్వంబునఁ బిడికిటి లోపల నడఁగెడు
బడుగు కెన్నడుముతోడఁ, జిఱునవ్వు తెలి
విగ్గు చిలుకుచుఁ దనరారు కలికి లేఁజెక్కు
టద్దములతోడ, జగతి కెందును లేని చక్కఁ
దనాన సొంపగు చిన్ని ముద్దు మొగము
తోడఁ, గరము విలసిల్లు సకలాంగకముల
తోడ, రహిఁ దనర్చు నలంకార మహిమ
తోడ, ద్వారక ఖల దండ నింపారుచున్న,
ప్రతిమ నొక్కటి చూచె భూపాలచంద్ర

కళా. ౭. ౧౩౨.

౨. శక్తిహీనుఁడు, అసమర్థుఁడు.

మ. అడగే నిన్ను వరంబు వేగమ యమాల్యాకార!
విచ్చేయునా,మదు రాజార్థ విభూషణుండు
వరమా నన్వాఁడు యుష్మద్దృశుల్, బడు
గుల్ వాంఛిత మీసమర్థులె? వృథాలాప
ప్రబంధంబులక, జడిపెట్టం బని లేదు
మిన్నక తపశ్చర్యా విరోధంబుగాన్.

కాశీ. ౪. ౫౦.

౩. అల్పుఁడు.

క. కడుఁగొత్తలు నీవిటుకను, బడుగుం బాటించి
మిన్ను ప్రోఁచెదవు నీ, యడుగులకొని,
యాటకుఁ బను, పడి కారము నీకు మమ్ముఁ
బాడియె పోఁగదన్

హరి. ఉ. ౯. ౫౩.

సీ. నీ విక్రమ క్రీడ నిజ హృదయంగమం బై,
మెచ్చు శ్రీధరుం డనుఁగుఁ దండ్రి, నీ యాజ్ఞ
కొండెన శిరక ముద్రిత వదనుఁడై వర్తించు
వాగ్వరుండు, నీ కూపు కౌర్యక నిటలాక్షుఁ
డును తమాఫలకంబు చాటునఁ బాయఁ
డెప్పుడు,నీ విరహోక్తి చిహ్నిత జయ జంగమ
స్తంభమై యున్నాఁడు జంభవైరి, యింకఁ
దక్కిన బడుగుల కెన్న బేల?, యిట్టి నీ
వీట్లు పసిబాల నేఁచుటెట్లు?, పర్వతం
బెత్తు కేలన బంతియొత్తి, కడిమి కెలుపంగఁ
జూచితే కాయజన్మ!

కవికర్ణ. ౩. ౧౧౭

(ప్రాఁతప్రతులలో బడగు అని ఈ శబ్దము
అకారమధ్యముగా నున్నది కన్నడ
భాషలో ఇది బడగు, బణగు.)

బడుగుదేవర. బడుగల దేవర.

గీ. ఇదె కంటిరే శ్రీమహేశ్వరం బనుచు, నదె
మీఁదట మహేశ్వరావాస మనుచుఁ, గడు
సొప్పు బహు హేమకలశంబు లనుచు,
బడుగుదేవర యర్థపతి యండ్రుఁ డనుచు
జయపెట్టుఁ డిటుగూడ సాఁ కెల్లననుచు జయ
జయఘోషము జయజయ యనుచు.

పండితా. పర్వత. ౨౯౧. పొ.

బడువ. రూ. బాడువ. వి. పల్లపునేల.

బడువు. బడుగు.

క. కాన్నుల నీసడి నవ్వును, గన్నుల చెలువంబుఁ
జన్నుగవ యొప్పిదమున్, నెన్నడుము
బడువుఁ దనమును, బిన్నవకౌలఁ దెగడు
సోము పొలుపును మెఱయన్.

పద్మ. ౧ ౧౫౯.

బడె. రూ. బడియ. చిన్నదుడ్డుకఱ్ఱ

సీ. ఆ పద్మముఖిఁ బాసి యేపోడిమియు లేక
పచ్చవిల్తునిచేతఁ జచ్చుకంటె, నిగ్రహం
చేద పాణిగ్రహోత్సవ సౌఖ్యమాపోవఁ
దొలితొలి ననుభవింతు, నటమీఁద బ్రతుకు
నైవాధీన మెట్లయ్యె నయ్యెఁ గాకేమి
సేయంగవచ్చు, చావులేకుండ నాజముచేత
నాకు దెచ్చినవారుగలరె యీ సృష్టియందు
నడుము నడిఁకి యున్న నడుముకొను బడె
పెట్టు?, వీరలెల్ల నీతి విదులుగారె?, దూర
ధృతిఁ జేసి చేరువ నగు కీడు, తప్పఁద్రోచు
తెరవు చెప్పగలరె?

భోజ. ౪ ౪౫.

బడే. విశ. పెద్ద.

బడేగండ్లు = పెద్దకలుగులు.

సీ. పెనుఁగంప తోడుగు లీడ్చిన పెల్కు సని
యయ్యెగగనంబుతో రాయు కాననములు,
కడులావు మానిని కాఱరాచిన చీమ
చాఱయ్యెఁ బక్ష్యాది జంతుపంక్తి, బడె
గండ్ల కొంటెమైఁ బడిన విఘ్నేశ వాహము
లయ్యె హరిదంతహస్తిపకులు, వనపాలు
రడుగులోఁ బడఁగ్రుక్కు-తాళ్ళీ ఫలాకృతు
లయ్యెఁ గులాచలములు, మృదుల గోమయ
పిండ సమ్మిళిత కార, వెల్ల ఫలబీజ సమస్థైరి
వీర్ల బ్రజలు, కమలసంభవ వరదావ గర్వితా
సుగహర పట్టణ నిర్ఝరా క్రమణ విస్మృతి.

పాండు. ౫. ౧౨౭.

బడే = బడె.

సామెత ' బడేసాయబు జోస్యుల్యులా! తొలి
యేకాదశి యెప్పుడు '

బడ్డు. వి ౧ మగగుఱ్ఱ (శ ర) దడ్డు, ముఖ్యముగా ఏనుఁగుమేఢ్రము (గ్రామ్య.)

౨. పోతు

(మాండలిక) గొంపబడ్డు

బణ్ణము. వై. వి క్రొత్తయిత్తడిపాత్రముల సమూహము (శ. ర.)

బతిమము. వై. వి వ్రతము

సీ. ఆ నిపల్కు మణికంధరుని దిక్కునందు
దృష్టినిగుడ్చి యొక్కింత చెవియునొగ్గి,
యొకకేల మాటఁగాదక యుండఁగల భావి
తికి పొంఙ్ఞ సేయుమ నిల్చలత్వ, మునకొకిం
చుక సేపు వినియూర వాగీశామినుల పే
లిట్టిఁద యనుచునగిన, నదియేమి యొఱ్ఱఁ
గింపుమని యాలకొంగి తన్నవయంబు
నడుగ నిట్లనియె నతఁడు, నీకు పేరుని
చెప్పుదు నీరజాక్షీ !, యదేఁచుకొనియొద
ననిన నవ్వడేప రాదు, పరవు బంధుమిఁ

దానట్లు బతిమి వేఁడి, మిగులఁ బుద్ధి రంథ
చేసిన తగవు వినుము.

కళా. ౩. ౫౧,

తే. గీ. నియమము మఱవరాదు సేమంబు చేకుఱంబు,
కట్టడియు వంగ దేవతా కార్యనియమము, సంజ్ఞ
గాఁ బల్కఁ బడు జన్నె జన్నియ యన బత
మనఁగ వ్రతము తెలియుఁ బార్వతీశ.

ఆం. భా. ౨ ౧౪౪.

బతికించు. రూ. బ్రతికించు.

బతిసీ. వి. ఒకరకము పట్టుబట్ట.

రగడ. తెలిపట్టులు మంజిడులును, దోఁవులు
తెల్లులుఁ జెంగావులు సకలాతులు, ఖలి
పంబులు దుప్పట్లును మూదావళులును
కోబులు జిలిబిలి జాతులు, గిండెంబులు
బతిసీల్ దసలీలును గిము కాకరకులు సుకదట్ట
మ్ములు, కంటకి గుజ్జరి మదవులు కొంద
లుగఁ గలిగిన పలుతెన్నెల పుట్టమ్ములు ..

కవికర్ణ. ౩. ౧౯౫.

బతిమలాడు. (వ్యవ) = బతిమాలు.

బతిమాలించు. స. క్రి. (√బతిమాలు.) ప్రే. బతిమాలునట్లు చేయు.

బతిమాలించుకొను. స. క్రి. ఇతరులు తనను బతిమాలునట్లు చేసికొను.

బతిమాలిక. వి. బతిమాలుట.

బతిమాలు. వి. అనునయపూర్వకముగాఁగాని, దైన్యముతోఁగాని అడుగు, ప్రార్థించు, లాలన చేయు.

ఉ. ఒక్కొకనాఁటి నీ వదరు లుల్లమునం దల
పోసి పోసి యే, చక్కఁదనంబైన నోర్పు దరిఁ
జేరదుగాఁ యని చాల నమ్మితిన్, మక్కువ
లేనిచోట బతిమాలిన నాయది కందుఁగాక
నా, తక్కువ నీకు ప్రస్తుతమైన మితి దప్పిన చేసట
గాదె యెంతయున్.

శృం. రాధా. ౩. ౧౩౧. పా.

బతిమాలుచు. రూ. బతిమాల్చు (√బతిమాలు.) ప్రే. స. క్రి. బతిమాలఁజేయు.

క. గత జీవుఁడు ప్రేఁ గనిరొండి, కతయది ముని
యుద్యోఁ బంక్తికంఠుని రొండఁ డా, నతఁడు
మును బ్రతికెఁగా., బతిమాలిచె జగముఁ
జచ్చి భారము వాసెన్.

రామా. ౭. ౨౩౦.

బత్తడిక. రూ. బత్తళి, బత్తళిక. వి. అంబుల పొది.

బత్తాయి. వి. బత్తావియా దేశమునుండి వచ్చిన ఒకజాతి నారింజ.

బత్తి. వై. వి. భక్తి, విరాళి.

ద్వి. రండు పండితుఁబట్టి తెండీక్షణంబ, రెండు
గన్నులఁ గొలకుండ పుద్భుండు, పలుపుండు
వలచిన భంగి నింకెల, మఱి చూచి కొని
రొంద మల్లికార్జునుని, బత్తియు గిత్తియుఁ
బండితుపాలి, మిత్తియు గిత్తియు విూరకుం
డకుడు ...

పండితా. మహి. ౪౯-౫౦. పా.

ద్వి. వంచి యనుచు కొక్క వరుని గీర్రంచి
యుంచిన బత్తి మా యుంటికి వై కొలి

భ్రష్టుఁడుఁ దనయుండు భ్రష్టుఁడు నతనిఁ,
బెట్టుఁడు నంబెన్న పేరంచు నరుగ ...
పండితా. మహిమ. ప్ర. ౧౬౬.

బత్తీయము. హై. భత్యము, కయిజీతము.

బత్తీస. హిం. ముప్పదిరెండు.

ద్వి. రమణ బత్తీసాది రాగంబులకును .
ద్వి. భాగ. (చూ. ప్రాణ్య.)

బత్తీసు = బత్తాయి.

బత్తుఁడు. దే. వి. కముసాలెవారి పట్టపుఁ పేరు. చేతిపనులు చేసి జీవించు జాతులలో అయిదు జాతులవారు తమ నామధేయమున కుపనామముగా పెట్టుకొను పేరు

ఉదా వడ్లబత్తుఁడు = వడ్రంగి.

హై. వి. భక్తుఁడు.

కడుపుబత్తుఁడు. తన కడుపే దేవునిగా భావించువాఁడు.

ద్వి. కట్టడులకు లోనుగాక మాయలను, మట్టి
మల్లాడి నిర్మల లింగసేవ, గట్టిగాఁ బట్టని
కడుపు బత్తులకు, పొట్టు భక్తి ఘటించు విల
సనము ...
ప్రభులిం. ఇష్టలింగగతి. ౧౬. ౧౦౯. పా.

క. బత్తులు మనువాకత్తుల, కొత్తిరి పశు సమూహ
ముందములు చందములొ, కొత్తురు ఖార
లంకారవి, పత్తిమిరవవారుల ప్రభలు ప్రబ
లంగను.
పాండు. 3. ౪౮.

ద్వి ఎగుదుర్ రాక బత్తుఁ డీ ప్రాటు కనుచు,
సెగుదకున్నను లింగ పొంటుఁగుఁగా కనుచు.
పండితా. పర్వత. ౨౯౦. పా.

బత్తెము. రూ. బత్తియము. ప్రతిదినము రాబడిగా వచ్చు భత్యము.

బదనామి. హిం. అవమానము, చెడుపేరు.
(బదలాము అని వాడుక మాట శ. ర.)

బదనిక. వి. వేఱొక చెట్టుమీఁద మొలచునట్టి తీఁగ.

సీ. బదనిక వదనిక బవనిక యన వందచమఁ
దిప్పతీఁగ నాఁగను గుడూచి . .
అం. భా. ౨. ౫౮.

బదర. వి. ౧. పగులు.

(వ్యవ.) ఆ కుండ బదరపోయినది.
౨. పాఁచితీఁగ. వై.

సం. అ స్త్రీ ౧. నారేలి. వై. ౨. పాఁచితీఁగ. వై. ప్రత్తిచెట్టు. వై. ౩. ప్రత్తి.

బదరము. సం. వి. అ. న. ౧. రేఁగుపండు. ౨. ప్రత్తికాయ.

—వి. అ. పుం. ౧. ప్రత్తిచెట్టు. వై. ౨. ప్రత్తి కేడ.

బదరి. సం. వి. ఇ. స్త్రీ. రేఁగుచెట్టు. వై.

ద్వి. బదరి తింత్రిణీ బిల్వపాటలీ క్రముక, కదళీ
వటాశ్వత్థ ఖర్జూర లుంగ ...
ద్వి. నల. 3. [illegible]

బదరిక. సం. వి. అ. స్త్రీ. ౧. రేగుచెట్టు. కీ. ౨. రేగుపండు. ౩ ప్రత్తిచెట్టు కీ. గంగానదీ మూలమందు గల అధార ప్రవాహములలో నొకదాని పేరు.

బదరికము. వి. పెట్టె

ఆ మూఁడు వగల పగిది ముడుపులు దెప్పించి,
కలయ నొక్క బదరికమున నుంచి,
కాంతలేశ్వరుని నగరి పురోహితుఁడైన,
గాలవునకుఁ గౌతుకమునఁ బనిచె

జై. ౧. ౪౬.

బదరికాశ్రమము. నరనారాయణ తాపసుల ఆశ్రమము

బదరీచ్ఛదము. సం వి అ క్లీ. సుగంధద్రవ్యములలో నొకటి.

బదరీతపోవనము. బదరికాశ్రమమందు తపస్సు చేసికొనుటకు గల వనము.

బదరీనారాయణము. వి పుణ్య స్థలములలో బదరికాశ్రమమయిన స్థలము

బదరీపత్రము. సం వి. సుగంధ ద్రవ్యములలో నొకటి.

బదరీవనము. సం. వి. రేగుచెట్ల వనము.

బదరీవాస. సం. వి. అ. స్త్రీ. దుర్గ. (బదరీ వనమందుండునది.)

బదలాయించు. స. క్రి ౧. (ఉద్యోగులను) ఒక చోటనుండి మరియొక చోటికి మార్చు. ౨. ఒకదానికి మాఱుగా నింకొకటి యిచ్చు

బదలాయింపు. వి. మార్పు. చూ. బదలాయించు.

బదులు. వి. (ఉ. బదిల్) ౧. మాఱు.

క. వేడుక యొసంగ విభునకుఁ, జేడియ చేఁ
తకును బదులు చేయని చెయువుఁ, బీడని
క్రీడాభరమును, జూడని చూడ్కియును
బ్రథమ సురత క్రీడన్

కవిజ. ౩ ౧౦౮

౨. అప్పు.

(వ్యవ) చే బదులుగా అయిదురూపాయలు తెచ్చుకొన్నాను కుంచెడుబియ్యము బదులు పుచ్చుకొన్నారు. ఇంకను బదులు తీర్చలేదు.

౩. ప్రతి

సీ. పోలికయనఁగఁ బోల్పొందు నుపమ పేరు,
ప్రతిమాఱు బదు లనఁ బ్రతినిధి యగు.

ఆం. భా. ౨. ౩౦౨.

బద్ద. రూ. బ్రద్ద. వి. ౧ కాయయొక్క ఖండము.
ఉదా. గుమ్మడి బద్ద, సొరకాయబద్ద.
౨. వెదురు లోనగువాని చీలిక, పాయ.
ఉదా: వెదురు బద్దల చాప.
౩. చీఁటు, పగులు.
ఉదా: అద్దము బద్దలయినది.

(వ్యావ.) అలుకాల్గు బద్ధమయినవి.

౪. విల్లు, ధనుస్సు.

ద్వి. వెలఁదివాఁడంబ్రాకెకెకె విదోర్బలంగను, దను
కొత్తుకలియుబద్దలు సవరించి.
ద్వి. పరమ. ౩. ౨౪౧. పా.

౫. పేము, వేత్రము. (చూ. బద్దలవారు.)

విణ. బద్దవంటిది, పలుచనిది, సన్ననిది.

ద్వి. వాటుఁగాలును తోటివకెనున్న నడుము,
బద్దపిక్కలు నంట బలసినతొడలు.
ద్వి. పారిజ. ఉ. ౧౦౭౯. పం.

జ : బద్దపరి, బద్దపరికి, బద్దలవారు.

బద్ధకము. వి. (సం. బంధకం.) పాలుమాలిక, మాంద్యము. (శ. ర., గ్రా)

జ : బద్ధకించు.

బద్ధకించు. అ. క్రి. (√ బద్ధకము) పాలుమాలు, మాంద్యముపొందు. (శ. ర.)

బద్దపరి = బ్రద్దపరి. వి. (√ బద్ద.) పేముతో నల్లినకోడెము. (శ. ర.)

బద్దపరికి. వి. (√ బద్ద.) పలుచనివిల్లు.

సీ. బద్దపరికి యనఁ బలుచనివిల్లు యగు ..
ఆం. భా. ౩. ౩౨.

బద్దలవారు = బ్రద్దలవారు. వి. (√ బద్ద.) వేత్రధరులు.

ఉ. హెచ్చినసంభ్రమంబున వసేకులు బద్దల
వార లెక్కడఁ, వచ్చిరయి పోఁది రాకొ
అవువారిఁ గకాచికొై తన న్వదిన్.
కళా. ౨ ౪౦.

బద్దించు. స. క్రి (సరిగా మన్నదా లేదా యని కొలిచినదిని తిరుగఁగొలుచు. శ. ర.) లెక్క సరిగా మున్నదా లేదా యని మతియొకసారి పరీక్షించు. (వా.)

బద్దు = బద్దుర. వి.(సం. అబద్ధమ్. ప్రా. అబద్దు. క. బద్దు.) అబద్ధము, అసత్యము, బొంకు.

సీ. అబద్దు లాబద్దు లాబద్దు లాబద్దు లెన్నియుఁ
బరికింప నెదట నుండె ...
శివధ. ౪. ౫౮.

క. ... గ్రద్దత్తుక చూచి నీనుకు, బద్దులతో
నుండు నమచుఁ బలుకఁగ నెఱుఁగన్.
పా. పంచ. ౧. ౫౪౬.
(శ. ర. పా. బద్దుర ముద్రి. పా.)

గీ. బద్దు నా బొంకు నాఁగ దబ్బర యనంగ ...
చెల్లుఁ బేర్లు, ధర నసత్యమునకును ...
ఆం. సం. మాన. ౫౪౭.

జ : బద్దుకొను, బద్దులపుట్టిక.

బద్ధుఁడు. విణ. (సం. బద్ధః) బంధింపఁబడినవాఁడు, పరవశుఁడు.

క. బద్ధులఁ దొలుపుట్టుక ముద్దులబాలకుఁడు
ద్రోచెనోడిఁ బడంగన్.
వి. పు. ౪. ౧౩౮.

బద్దుకొను. స. క్రి. (బద్దు + కొను స్వార్థమున.) అబద్ధముగఁ జెప్పు, కల్పించిచెప్పు.

గీ. పుట్టితో లేలు విటులన న్నటిలంజ,మద్దు
లాకొన్ని లేనివి బద్దుకొనుచు, ననఁటిపం
డ్లొల్చి చక్కెర నద్దుకొనుచు, దాని పనివెట్టి
తోల్గుమాత్రంబు చిక్కు.(బహు. ౫ ౯౩.)

బద్దుర = బద్దు. వి అసత్యము, బొంకు
(శ. ర, గ్రా)

బద్దులపుట్టిక. వి (√ బద్దు.) బొంకులాడి, అబద్ధాలకోరు.

ఉ. పైనపుదట్టిఁగట్టుకొని బద్దులపుట్టిక వెంట
రాఁ ... (రా. వి. ౨. ౫౯.)

బద్దె. వి. దశ, బట్టకొన.

సీ. బద్దె యంచునఁగను వత్తియనంగను దశ
మంచునఁగను వెలఁగుదశలు.
ఆం. భా. ౨. ౧౫౩.

ద్వి. ... పరివంథ్రుఁ జేసెఁ గె,బద్దిఁ గూర్చిన తత్పదంబులును.

పండితా. పర్వ. ౩౪౪. పా.

బద్ర. వి. (సం. ద్వాదశ. ప్రా., హిం. బారహ్.) పండ్రెండు.

క. అత్తీవుంచ తీగ దగయ,సత్తా దచ్చార్కపంచ
బాణం చీరె, విత్తిగ యుద్ధగ బద్రలు,
చిత్తంబునఁ దలఁచినట్లు చేతిఁ దచ్చున్.

ఉ. హరి. ౩. ౧౨౧.

బద్రవము. వి. (సం. భద్రం.) పదిలము, జాగ్రత్త. (శ. ర.)

బధిరితము. సం. విణ. (అ. ఆ. అ.) బధిరముగా చేయఁబడినది.

బధిరిమము. సం.వి.ఇ.పుం. చెవుడు,బధిరత్వము.

బధిరుఁడు. సం. వి. అ. పుం. చెవిటివాఁడు.

బద్ధగుదము. సం. వి. అ. న. ఒకవిధమైనరోగము. (దీనిచే మలబంధాదులు కలుగును. కల్ప.)

బద్ధఫలము. సం. వి. అ. పుం. కరంజము, చె. (రా. ని.)

బద్ధము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. కట్టఁబడినది. ౨. సంకెలవేయఁబడినది. ౩. పట్టుకొనఁబడినది. ౪. చెఱపెట్టఁబడినది. ౫. కట్టుకొనఁబడినది. ౬. అడఁపఁబడినది. ౭. నిర్మింపఁబడినది. ౮. కూర్పఁబడినది, ఒకటిగాఁ జేర్పఁబడినది. ౯. పొదుకొన్నది, నాటుకొన్నది, స్థిరము. ౧౦. మూయఁబడినది. (కవాటము లో.) ౧౧. చెక్కఁబడినది, తాపఁబడినది. ౧౨. రచింపఁబడినది. (పద్యము.) ౧౩. చిక్కుకొన్నది. ౧౪. గద్దకట్టినది, కదుములుగట్టినది. (నెత్తురు.)

బద్ధముష్టి. సం. విణ. (ఇ.) ౧. పిడికిలిపట్టిన వాఁడు. ౨. పిసినిగొట్టు, కృపణుఁడు.

బద్ధమానుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) మానము పూనినవాఁడు, మిన్నకుండువాఁడు.

బద్ధరసాలము. సం. వి. అ. పుం. [illegible] ఒకజాతి రాచమామిడి. చె.

బద్ధరాగుఁడు. సం. విణ. (అ. ఆ. అ) ఒకదానియందు అనురాగము నిలిపినవాఁడు.

బద్ధసూతము. సం. వి. అ. పుం పాదరసము యొక్క పాకవిశేషము.

బధ్యము. సం. వి. అ. పుం. నీళ్లురాకుండకట్టిన కట్ట. (శ. ర.)

బనాతు. వి. (హిం. బనాత్.) వస్త్రవిశేషము ఒకవిధమైన ఉన్నిబట్ట.

రగడ. కెంపుమాలలును మార్గ్యపుటములు బనా
తులును, పకళాతు లిం పొప్పుచలికప్పడంబు
లును ... (హంస. ౫. ౩౫౬.)

బన్న(ము)పడు. అ. క్రి. (బన్నము + పడు.) భంగమునొందు, అవమానము నొందు.

గీ. తక్కఁగలయింతిగముల పాదమ్ము లదరఁ,
బట్టుకొని యీఁచి పీడెల్ల బన్నపఱఁగ,
దొడ్డగాని రథకుంజరతురగతతులు, దమక
వలవమునికిఁ దిగఁద్రావి చనిరి.

భార. మా. ౧౭౭.

క. అలిగిన నలుగక యుగ్గులు, పలికిన మఱి విని
యట్లు ప్రతివచనంబుల్, వలుకక బన్నము
వడి యుడఁ, దలపెఁ యున్నతఁడ చూప
ధర్మజ్ఞుఁ డిలన్. (భార. ఆ. ౩. ౧౪౭.)

బన్నపఱుచు(ర్చు) స. క్రి. (√బన్నపడు.) భంగము నొందించు, అవమానపఱుచు.

ద్వి. నిన్నుఁ గాదట యున్న నీరజోదరుఁడు,
బన్నపఱచుచు బలి బంధించు లేదె.

పండితా వాద. ౧౬. పా.

బన్నము. వి. (సం. భగ్నః. ప్రా. భణ్ణం. క. బన్నం.) ౧. అవమానము, పరాభవము.

గీ. వాఁడు ప్రాపుది పడినబన్నములు మాచ ...

భార. ఉద్యో. ౩. ౨౪౫.

సీ. ... నీవు సారథ్యమునకుఁ జొరకయుండ, శూర
నీకని బలాంభోధిఁ దఱియవచ్చు మార్గంబు
నిట్టి బన్నంబు గలదె.
భార. కర్ణ. ౧. ౨౪౫.

మ. వసతి క్రమ్మఱ చేరనొద్దదతు నీ బన్నంబు
నీఁగం గదుమే. (భా. రా. అర. ౧. ౧౬౦.)

౨. అవమానము, ఓటమి.

శా. నీ కే శిష్యుఁడ నయ్యెఁ దుష్పదినిజా
నీకంబుచే బన్నమున్, గైకొంటిం గద
చాలదే .. (దశా. ౫ ౬.)

క. ... బన్నముఁ జెందఁ బడారికాంతి ...
భా. రా. ౨. ౬౦.

సీ. అపజయసంఖ్యలై యెలరు బన్నము వెలుఁ
గోటమి యాడుట ...
అం. భా. ౨. ౨౨౮.

౩. ఆపద, కీడు.

క. మండిత ఘుటీఁడు మనలం, బయిచిన బన్న
ములు ... (భార. ఆశ్ర. ౧. ౧౧౮.)

క. ... మ ర్త్యకోటిబన్నము గడచేదు ...
భా. రా. ౩. ౩౧౮.

క. మదిరాక్షులపలపలంబడి, వెందలం దొక్కటఁ ద్రుమ
బన్నములఁ జెంది రహ ...
రసిక. ౩. ౧౫౨.

౪. చెఱుపు, నాశము.

దండ ... తొక్కెల్ల బాహోండ్ల బలసేము
లొక్కటన్ముణిచి బన్న మొందింపకా ...
సీలా. ౨. ౮౧.

౫. నిష్ఫలము.

క. ...బన్నంబు బన్నంబు తేకుండఁ గడచేను.
శుక్ర. ౫. ౧. ౫౭.

౬. నిరాకార్యము, అవమానము.

ఉ. ఎక్కుడుఁ జాల్లి [illegible] [illegible]
[illegible] [illegible] [illegible], బన్నము
[illegible] [illegible] [illegible] [illegible]

రాదలం, బన్నములాడి సేయఁగ [illegible]
వచ్చెడుఁ గాక... (కు. సం. ౫. ౧౩౫.)

గీ. గురుని భీష్ము వధియించి కౌరవేశ, నన్ను
కొట్రుఁడు దమము బన్నములు పలికె.
మార్క. ౮. ౧౩౯.

జ : బన్నపడు, బన్నపఱచు.

బన్న(ణ్ణ)సరము = బన్నసరి. వి. (వర్ణ
సరః.) ౧. పలువిధము లగు మణులం గ్రుచ్చిన
హారము.

ఉ. అని వర్ణింపందగి వవర్ణనలం గడచి నర [illegible]
మణిగణంబులు నిజమణిగణంబుతో బన్న
సరంబులై వెలుంగువకాండ [illegible]
కర్పూరపాళి [illegible] యుండె ...
కు. సం. ౩. ౭౭.

గీ. కాదియాట పెట్టి వనపాదఁ దలఁగిరనరు,
బరణిమాశట వెలకొన్న బన్నసరము.
పాండు. ౪. ౨౩౧.

౨. హారము, హారవిశేషము.

సీ. ... పన్నగవిసరము బన్నసరము.
వరాహ. ౯. ౭౮.

ద్వి. చనుకట్లమీఁదఁ బచ్చలబన్నసరములు
దారహారంబులును బొందుపఱచి.
రం. రా. బాల. ౫౫. పం. ౩. ౭౦.

గీ. మృగమదాలేపమును మాని దగరుకలనఁ,
బన్నుఁగవమీఁది కొప్పెరి బన్నసరము.
ఆము. ౫. ౧౦౬.

ద్వి. పలిగొన్నపల్లవులబన్నసరము.
పండితా. దీక్షా. ౪౬. పొ.

ద్వి. కుంకుమ లపండదాఁపుల వెలసరము, రంజిల్ల
బణ్ణసరము గీలించి.
ద్వి. కళవ. ౪. ౨౭౪. [illegible]

సీ. వరవివేకంబు ముత్తెరగ యుత్తరంబు బన్న
సరంబు గాఁ బరగుచుండు.
అం. భా. ౨. ౧౮౪.

బన్నసరి=బన్నసరము. వి. ౧. హారవిశేషము.

సీ. విరుల సన్నగుబన్నసరులఁ జెన్నగుమిన్న
పలుదగుబ్బలఁ గ్రాఁగి తొలఁగ జేసె.
చంద్రా. ౪. ౧౫౯.

ఉశ్వాస. సందిదండ లుంగరాలు సన్నబన్న
సరులు పోన్నందెలు... (ప్రబంధ. ౨౬౩.)

గీ. పరగ వెలలేనిచౌకట్లు బన్నసరులుఁ, బవిమి
పొప్పారుపచ్చలు పతకములును.
యయా. ౫. ౧౦౦.

బబ్బుర. వి. వృక్షఫలాదులపై నుండు త్వక్కు, తొక్కు, పెచ్చు.

సీ. మీఁదిబబ్బురగీచి మృదువుగాఁజేసిన విశుల
మృణాలహారములు వైచి.
పి. శకుం. ౩. ౪౧.

సీ. కరకకాయలమీఁద గలుగు బబ్బురయును
విప్పలిమూలంబు తిప్పతీఁగె.
అప్ప. ౨.౪౩౦

ఆ. తప్పి యుల్లి ఖుంరి యుప్పు కరక్కాయ,
బబ్బురయును భృంగి ప్రసవమునను, చాన
వస్యములను బరగింపఁ చాముల, వివము
తొలఁగిపోవు జేగిరమున. (చి. శి. చి. ని.)

బబ్బురించు=బొబ్బురించు. అ. క్రి ౧. అఱచు.

సీ. ఎదఁ బొక్కి నిదురపోయెడికుంభకర్ణుండు
బబ్బురించుచు లేచి ప్రాఁకులాడె.

దశా. ౪. ౨౦౪. (పలవరించు అని భావము.)

౨. అదరిపడు, దద్దరిల్లు.

ద్వి. పాతాళలోకంబు బబ్బురింపఁగను, అతల
జ్యాఘోష మందంద జెలఁప.
ద్వి. భార. విరా. ౩. ౫౩.

బబ్బులి. వి. (క. బబ్బులి.) ప్రబ్బలిచెట్టు.
Ep. In V. 100. పా.

బభ్రుధాతువు. సం. వి. ఉ. పుం. సువర్ణగైరికము. (రా. వి.)

బభ్రువాహనుఁడు. సం. వి. అ. పుం. అర్జునునకు చిత్రాంగదయందుఁ బుట్టినకొడుకు, మణిపురరాజు.

బభ్రువు. సం. విశే. (ఉ.) ౧. పింగళవర్ణము గలది. ౨. రోగమువలన బట్టతలగలవాఁడు. ౩. ఖలపువు, కళ్లమూడ్పువాఁడు.–వి. ఉ. పుం. ౧. అగ్ని ౨. పింగళవర్ణము. ౩. ఒకయాదవుఁడు. ౪ శివుఁడు. ౫. విష్ణువు. ౬. విశాలమను దేశభేదము. ౭. నీరావరి. ౮. రా. ముంగి. ౯. పింగళవర్ణము. - స్త్రీ. కపిలగోవు.

బమ = బ్రమ. వి. (సం. భ్రమః. క. బమ.) భ్రాంతి, భ్రమ.

వ. .. సుమనికరంబుల దూరంబులం గనుంగొని తాఁటిపోద యనుబమ నోదల నెదుగ.
ప్రబంధ. ౧౯౬.

జ: బమయించు

బమయించు. స క్రి. (√బమ) భ్రమింపఁజేయు, మోసపుచ్చు

క. .. నేఁ డిట చుటంబై బమయించెను
నన్నున్ ... (ప్రబంధ. ౬౩౦.)

బమి. వి. (సం. భ్రమిః.) భ్రమణము.
(చూ. బమిపుర్వు.)

జ: బమిపుర్వు.

బమిపుర్వు. వి. (బమి + పుర్వు.) భ్రమరకము, తుమ్మెద.

సీ. విరితేనెత్రావుడు మరునల్లె బమిపుర్వు తుమ్మెద
తేఁటి ముద్దుగలకాళ్లు,పురు గన భ్రమరంబు
పొలుచు ... (పాం. వి. తిర్యం. ౫౯.)

బమ్మ=బమ్మఁడు. వి. (సం. బ్రహ్మ. క. బొమ్మ.)
౧. హిరణ్యగర్భుఁడు, బ్రహ్మదేవుఁడు.

క. తమ్ములకన్నను గన్నులు, తొమ్మిది గుణము
బను పొద్దుఁ బొయ్యలి కంచుం, బమ్మ
తనతీయుగ్గోపుం,తమ్మున ప్రాపించితాంగకం
దలిపెఁ జెవులఁ. (కవిజ. ౧. ౨౨.)

గీ. బమ్మకోలయునఁ బుట్టినబల్లిమఁదత్తు.
అచ్చ. రా. సుం. ౭౦.

౨. బ్రాహ్మణుఁడు. (చూ. బమ్మరాకాసి.)

౩. వేదము. (చూ. బమ్మచారి.)

బమ్మయమ్ము = బ్రహ్మాస్త్రము.

గీ. బమ్మయమ్మేర్చి యజ్ఞగబంటుమీఁద, నైన
వది సంపజాలక వానిఁ గుదియఁ గట్టి
నైచిన ... (అచ్చ. రా. సుం. ౧౩౨.)

జ: బమ్మఁడు, బమ్మకట్టు, బమ్మచారి, బమ్మరాకాసి.

బమ్మఁడు = బమ్మ. వి. (√బమ్మ.) బ్రాహ్మణుఁడు.

క. ... రమ్మని యంపేఁ జాలును, బమ్మఁడు
నావెంటఁ బెద్దపరుగున వచ్చున్.
వైజ. ౪. ౩౩.

బమ్మకట్టు. వి. (√బమ్మ.) బ్రహ్మాస్త్రబంధము.

ఆ. అనుచు వేఁడుకొని నినమానుమంతునకుఁ గడుం,
వగ్గి వల్లనయ్యె వాతఁ డంతఁ గడఁకఁ
బ్రాఁతమినుకునుదుపులు గొదఁగినఁ గడిఁది
మీఁటి బమ్మకట్లు వీడె.
అచ్చ. రా. సుం. ౧౪౦.

బమ్మ(మ్మా)చారి. వి. (√బమ్మ. - సం. బ్రహ్మచారీ.) బ్రహ్మచారి, వటుఁడు.

గీ. పా మ్మనినఁ బోయి యొకచిన్నబమ్మచారి,
వేత గిన్నెయఁ బత్తెంచెన్ ...
వైజ. ౪. ౭౯.

క. అయన బమ్మచా రొట్టారము. ...
వైజ. ౪. ౧౧.

సీ. ... కడుపుదాల్పు, వడు గొంటిజంటము
వాఁడు బమ్మాచారి యన బ్రహ్మచారికి
గ్లమర ... (పాం. ని. మాన. ౬.)

బమ్మర = బవ్వెర. వి. బ్రాంతి.

౧. (చూ. బమ్మరపడు, బమ్మరవోవు.)

జ: బమ్మరపడు, బమ్మరవోవు, బమ్మరించు, బమ్మరిల్లు.

బమ్మరపడు. అ. క్రి. (బమ్మర+పడు.) దిగ్భ్రమ చెందు.

ద్వి. అమ్మహాధ్వని విని యామందవారు, బమ్మర
పడి లేచి పరికించి చూచ.
ద్వి. భాగ. ౧. ౧౦. పా.

బమ్మరవోవు. అ. క్రి. (బమ్మర + పోవు.) దిగ్భ్రమచెందు.

ద్వి. మిమ్మఁ గోఁతులు పట్టి మెదిచిన వారు,
బమ్మరవోవుచుఁ బరతెంచినారు.
రం రా యు ౩౨౮. పా. ౧౪. పం.

బమ్మరాకాసి. వి. (√బమ్మ.) బ్రహ్మరాక్షసి.

సీ. బమ్మరాకాసులభంగినిఁ జె ట్లెక్కి వదరుచు
నున్నట్టిబర్హిణములు. (రసిక. ౩. ౧౪౪.)

బమ్మరించు=బమ్మరిల్లు. అ.క్రి. (√బమ్మర.)

౧. చాంచల్యము నొందు.

సీ ...శయానుం డయ్యె నావేఁ డయ్యెఁ
బిత్తరితేఁ గని బమ్మరించెనేని, వది పిత్త
గ్రహము .. (భార. ఆర ౫. ౧౫౩.)

('ఉన్మదించెనేని' ముద్రి.పా.)

సీ. పాదమూలినస్సైన వడిఁ బట్ట నమకట్టి తో
కించి కానక బమ్మరించు.
భార. విరా. ౨. ౩౦౧.

సీ. లోలాక్షి తన్ను వాలోకించు తెలుపున
భావించి మెమ్మతి బమ్మరించు.
దశకు. ౩. ౧౫౨.

౨. భ్రమించు, దిద్దిరఁదిరుగు.

ఉ. తనలత యుబ్బిపోవ వెడిదంబుగఁ గొప్ప
నిజాస్త్రవేదనన్, వనచరకోంత తె ట్లెక్కి
నాకుబికొఁగిలి వాసి కీచుచు, ...
బమ్మరించుచు ... (భోజరా. ౫. ౯౪.)

బమ్మెరిల్లు=బమ్మెరించు. అ. క్రి. (√ బమ్మెర.)
౧. దిగ్భ్రమచెందు.

ఆ. అగ్నిదాహాభీతి సంగారవర్ణుండు, బమ్మెరిల్లి నేలఁబడిన .. (భార. ఆది. ౩. ౪౪.)

ఆ. అనుడు ఘనుఁడు భోజుఁడును మది క్రుక్కుచు, బమ్మెరిల్లి పసిఁడిబొమ్మ వాడు, జాన మల్ప మున్న దానవు మీరాజా, దాన మెంత .. (ద్వా. ౨. ౫౧.)

౨. భ్రమించు, దిద్దిరఁదిరుగు.

సీ. పన్నగంబుల కెల్ల భయము మిక్కుటముగాఁ బాతాళలోకంబు బమ్మెరిల్లె.
విక్ర. ౪. ౫౦.

బమ్మెరత. వి. మోహపెట్టుట (చూ. బమ్మెరకత్తె)
రూ: బమ్మెరకత్తె.

బమ్మెరకత్తె. విశే. (బమ్మెర + కత్తె) మోహపెట్టునది, భ్రమకలిగించునది.

ద్వి. రొమ్ముల సంపట్లు కోఁకప్రామిండ్లు, బమ్మెరకత్తెలు నమ్మనిబోంట్లు ... వన్నెకత్తెలు వారవనితలు మఱియు.
పండితా. పురా. ౩౫౩. పా.

బమ్మెర=బమ్మెర. వి. (సం. భ్రమః. ప్రా. భమ.)
౧. భ్రాంతి.

సీ. ... బవిరి బమ్మెర యన భ్రాంతి చెలఁగు.
ఆం. భా. ౧. ౧౦౩.

౨. మోసము, వంచన. (చూ. బమ్మెరగొల్పు.)
రూ: బమ్మెరగొను, బమ్మెరగొల్పు, బమ్మెరపోక, బమ్మెరపోవు.

బమ్మెరగొను. అ. క్రి. (బమ్మెర + కొను.) బమ్మెరపోవు. (చూ. బమ్మెరగొల్పు.)

బమ్మెరగొల్పు. స. క్రి. (√ బమ్మెరగొను.) భ్రమపెట్టు, మోసపుచ్చు.

క. ...మన్మథు లక్ష్యము సేయక, బమ్మెర గొల్పెడ నటించు వారలు వల్కెన్.
పార్వ. ౪. ౧౬౩.

బమ్మెరపోక. వి. (√ బమ్మెరపోవు.) బమ్మెరపోవుట, భయముచే దిగ్భ్రమచెందుట.

మ. ... బృహద్గతిజనిశ్వాసైకనిశ్వాసవీ, చికతో బమ్మెరపోకతో నటకు ... ఒకకాంతార మృగంబు భిన్నఖురటంకోదగ్రమై తెంచినన్.
హం. పంచ. ౨. ౧౬౬.

బమ్మెరపోవు. అ. క్రి. (బమ్మెర+పోవు) ౧. భయవిస్మయాదులచే మూఢమగు.

క. ఆ వెడిదపుఁ బ్రశ్నోత్తరముఁ గా, దే బమ్మెరపోయి తెందుపడిరి . (హరి. పూ. ౯. ౪౯.)

చ. పలుకుమె యిట్లు గొంతి విని బమ్మెరపోయితి మింత యెట్టిదం, బు లగునె మాటలు ...
భార. ఉద్యో. ౪. ౨౨.

చ. జలరుహాక్షుఁడు. .నొంచె బలవదరాతి యోధులను బమ్మెరపోయి కలంగి పాఱఁగన్.
భాగ. ఉ. ౧౦. ౪౦౫.

రూ: బమ్మెరపోక.

బయాఁకలు = బయ్యాఁకలు. వి. బ. (క. బయకె) వేవిళ్లు. గర్భిణీలక్షణములు.

ఆ. చెలువ బయాఁక లైనఁ జెప్పనేటికి సన్న సిగ్గుపడుచుఁ జెలువ చెంతఁ దలఁగు.
ద్వా. ౩. ౩౧.

గీ. ఇట్లు వర్తింప నాతనియింతి గర్భ, కలితయై చిట్టుముల బయాఁకలు చెంగమునఁ, జేటు గనుపింప ... (శుక. ౨. ౧౪౬.)

బయకాఁడు. వి. (√ బయలు. వృత్తివర్ణలోపము.) ౧. స్వరాదుల ప్రకటించువాఁడు; వైణికుఁడు.

సీ. ... బయకాఁడు వీణాగాఁ దనఁ బొల్పు వైణికుడు ... (సాం. ని. ముక. ౧౦.)

గీ. ఘంచముఘ్రుఁదంతి బయకాఁడు పట్టి మీఁట,
గమ్మ మనసాదకాను గ్రమ్ము కరణిఁగాఁగ.
కావ్యా. ౩. ౬౫.

సీ. మన పైన నొకసారి కనుఁదాను బయకాని
మునిఁ బిల్చి పాడింపఁ గొనఁగరాదు.
చం. రా. ౨. ౨౫.

౨. గాయకుఁడు, పాటపాడువాఁడు, రాగమును తెలుపరించువాఁడు.

సీ. పరిహాసకులు నటుల్ బయకాండ్రు తొంగ
పాల గాచిసా రని తెల్పు కటికవాని.
హ. రా. ౪ ౨౨౩.

సీ. ఇంపుసొంపులఁ బాడు కొలఁకేఁటిబయకాఁ
లకు వన్నెమీఁటు నీలము లాసంగ.
అని ౨. ౪౧.

౩. గానవిద్యోపాధ్యాయుఁడు.

ఉ. బయకాఁడు లొనర్చినట్టి ప్రా,వేశ
మంగళ ధ్రువలు వీనుల కింపుగఁ బాడి
రంగనల్. (నైష. ౬. ౧౪౭.)

ఉ. అలరాజని భాస్యయొలుంగు గట్టిగా,
కోయిల కంచుకు త్తికలకుఁ బయకాఁ డన
వచ్చు నెచ్చెలీ. (విజ. వి. ౧. ౧౧౯.)
(ఇట ఔపమ్యద్యోతకము)

౪. జంత్రగాత్రముల రెండిటియందును నేర్పుగల వాఁడు

సీ. గాణయం చనఁగను గాయకాభిన చెల్లు వీణె
కాఁడనఁ దగు వైణికుండు, బయకాఁ
డనంగ మధ్యకారి విలసిల్లు
అం భా. ౨. ౨౯౩

తెలుఁగంటిబయకాఁడు = దేవవైణికుఁడు, నారదుఁడు.

సీ. నిలుచుండి వీణ చేతులఁ బూని తెలుఁగంటి
బయకాఁడు తేల్కాల్పుపదముఁ బాడ.
కవల. ౧. ౧౨౫.

మూపుకొమ్ముమబయకాఁడు = తురగముఖ గాయకుఁడు, తుంబురుఁడు.

గీ.... మూపుకొమ్ముమబయకాఁడు మధురగానా,
రీతి రంగారఁ బాడ సంగీతభరణి.
శ్రీరం. మా. ౪. ౧౫౯.
(మూపుకొమ్ము అపముద్రి.)

బయకము = బయ్యంక. వి. నాట్యవిశేషము.

ద్వి భ్రమరముల్ సాకేముల్ బయకముల్
మెఱసి, రమణఁ బంచాంబిచేరణి యాడు
వారు. (పండితా పర్వ. ౪౩౫. శ్రీ త్రప్రతి.)

బయకారము. వి (బయలు + కారము².) గానము. (చూ. బయకాఁడు.)

ఉ. . కిన్నెరమెట్లబంతిసం, గాతపుసన్నబంతి
బయకారపుఁగన్నదగాళిపంతుకా, సాత
తతానతానలపసం దివుటాడెదు ...
పెద్దనచాటువు.

జ: బయకారి.

బయకారి. విణ (బయకారము + ఇ².) సంగీతము పాడువాఁడు

గీ మంతుఁ దన నొప్పు మెఱవింతవహింతకాలి,
సొగసుబయకారిజాణను జూచి దగ్గి.
హంస. ౫. ౧౬౯. (విలాసవంతుఁడనిభావము.)

బయలీడించు. స క్రి (√బయలు.) వట్టియాన కలిగించు

గీ దూఱఁ దగునిన్ను నొకటికిఁ దొంటియట్ల,
కల్లకూరిమి మెఱపువాక్యముల నన్ను, నిన్న
డును బయలీడించె దిదియకాద, కటిల
తడిపోఁతఁ గుత్తుక గోయు టనఁగ
ప్రభా. ౫. ౧౨౪.

బయలు = బైలు. వి. దే. (సం. బహిః. ప్రా. బహి. క. బయల్.) ౧. ఊరు, మందిరము మొదలగువాని బహిఃప్రదేశము, వెల్లువలిటుచో.

సీ. అపంచగాదధాత్రీపదంబెవ్వానికవివాఉలగా
నేఁగునట్టి బయలు. (మనుచ. ౧. ౧౧.)

వ. ... మందిరంబు ప్రవేశింపక యొక్క బయల
నిఖిలబంధుమిత్రపరిజనపరివృతుండై నిలిచె.
భార. కల్యా. ౧. ౪౧.

గీ. ... తాను, బయటఁ గొలువున్న పసిఁడి
కొండ (నైమ. ౨. ౪౨.)

౨. శూన్యప్రదేశము, వట్టిచోటు, అవకాశాది
శూన్యమగుప్రదేశము.

ఆ. ...నీవ యుర్వి రేలు, గుత్తములును, పేరుఁ
గులు లేనిబయలు నీ, తలఁపె కట్టికొనుము
ధర్మతనయ (భార. శల్య. ౨. ౬౨.)

ద్వి. పండినచే లెల్ల బయలుగా మేసి.
ద్వి. మారిశ్చ పూ. ౪౯౨. పం.

సీ ఇంద్రజాలపువిద్య నెచ్చోటనైనను బయలు
పట్టణముగాఁ బన్నవచ్చు
విక్ర. ౪. ౧౧౩.

గీ ఎల్లవారును జాడంగ నిట్టిబయల, నెట్లు
సంగమ మగు నని యింతి యన్న.
భార అది ౩ ౪౨.

గీ. . తెలు, పులుగఁ దోఁచె సొందమావుల
బయళ్లు (ఆము. ౨. ౪౬.)

క. దినకరుఁ బాపి తత్ప్రభఁ, గొనివచ్చెద
ననుచె యొట్టిదమతియు నారా, మునికరశిఖిఁ
బడ వరిగడు, పని వలవదు పేత నీకు
బయలం గలదే (బా. రా. అర. ౨ ౧౫.)
(పైఁబైనున్నదా ? సులభమా ? యని భావము.)

౩. ఆకాశము.

సీ. పసిఁడిపుంభంబులు బయ లంటుచులు
ప్రుమ్కరావర్తంబు పులివతలము.
భీమ. ౧. ౯౩.

మ. చెలియల్ గన్నియ ముద్దరా లబల నీకే
మంబు చింతించు నిర్మల దీక్ష బయ
లాడుమాటలకునై మర్యాదఁబోఁ దట్టి దు
ష్కులజాతుందవు ... తెగద్రెంచుఁగాని
యగునే ... (భాగ. ౧౦. పూ. ౨౯.)

ఉ. చెచ్చెర విప్ప డీబయలు చెప్పినమాటలు
నమ్మ వచ్చునే. (వీర. ౨. ౧౫౨.)

౪. అవకాశము, సందు.

ద్వి. అహితకుమారులచేత నంచితమణుల, బహు
తరద్యుతి సొప్పుభద్రపీఠంబు, బట్టించికొని
పేల బయ లిచ్చి పాయు, నెట్టన భూదేవి
నెమ్మి సేకొంచి.
రం రా. ఉ. ౧౬౯. పొ. ౨౬. పం.

ఆ. భానుదీప్తు లదర బయలీక మేఘముల్, నీద
వేయుచుండ ... (భా. రా. యు. ౨౬౦.)

విశే. ౧. శూన్యము, వట్టిది.

వ. అక్కురరాజు దవచుట్టును బయ లగుటఁ
గలయం జూచి. (భార కల్య ౧. ౩౯౯.)
(ఇట పేసారహిత మని భావము.)

గీ. ... అపుడు మనసైనికులుఁ గీచకారిసెదుర,
వలికి పాసిన బయ లయ్యె నతని మనము.
భార. భీష్మ ౨ ౯౨.

ద్వి. భక్తవత్సల నిన్నుఁ బరికింపఁ దరమె,
భక్తియోగము దక్క బయలుమాటలకు.
రం రా. బాల ౧౬ పొ. ౨౦. పం.
(బయలుమాటలు = వ్యర్థాలాపములు.)

౨. బహిర్భూతుఁడు, వెలువలివాఁడు, బహి
ర్భూతము.

ద్వి. భావంబులకు నెల్ల బయ లైనవాఁడు, దేవ
దేవుఁడు సర్వదేవతామయుఁడు.
రం. రా. ఉ. ౫౯. పొ. ౨౦. పం.

క .. అతడ వాయుడ, పండితుఁడును విరుదు
నైనతతికిని బయలై. (ఆము. ౪. ౨౩౨)

౩. ప్రకటము, వెల్లడియైనది.

సీ. పొన్నపువ్వులఁ బోలుపొక్కిళ్లు బయలుగాఁ
గట్ట నేర్చు చీర కటిభరమున.
కాశీ, ౩ ౧౦౯.

క. నా విని యిష్ట దీ భావం, బెవనితకు నీవని తను నిది యనుచు బయల్, గావించి తథ్య మిథ్యాభావంబులు మీరలేరు పలుకఁగ వలయున్. కళా. ౩. ౨౦౯.

క్రి. విశే. శూన్యముగా.

గీ. బయలు నవ్వుచుఁ బడుకిల్లు వాచికొనుచు.
దశకు. ౬. ౧౫౪. (బయలు = ఊఱక. అని భావము.)

ఇ: బంగనబయలు బయకాఁడు, బయకారము, బయలీదించు, బయలుదామర, బయలుదేఱు, బయలుద్రొక్కు, బయలుపుచ్చు, బయలుమెఱయు, బయలుపఱచు, బయలువెడలించు, బయలువోవు, బయలెక్కు, బయలేఱు, బయల్పట్టు, బయల్వెదలు

బయలుదామర. వి. (బయలు = తామర.) నీటికి పైటనుండు తామర, మెట్టతామర.

ద్వి. వనవిల్లుతరధుల నగడుజంఘలును, బయలు దామరలఁ గేర్పఱుచుపాదములు.
ద్వి. పారిజా. పూ. ౮౯౯. పం.

బయలు(ల్)దేఱు. అ. క్రి. (√బయలు) ౧. గృహాదులనుండి వెలువడు.

గీ. బయలుదేఱివసుతుఁడు లోపలను సతియు, గాని యన్యులు లే రైరి ఖచరపతికి.
దశా. ౨. ౫౧.

సీ. మునుఁ గేసికొని మాలమాల డాఁగిన దిశాధిపుల కిప్పుడు బయల్దేఱఁ గలిగె.
ఉ. రా. ౧. ౧౫౦.

౨. పుట్టు.

(వ్యావ.) అతని కొకకొడుకు బయలుదేఱినాఁడు.

బయలుద్రొక్కు = బయలుపడు. (√బయలు.) ప్రకటమగు, వెల్లడియగు.

సీ. ప్రబలబాహాంతరద్రఢిమఁగాఠిన్యంబు బయలు ద్రొక్కఁగఁ గులపర్వతములు. గీ.... కొల్చి యేఁచిరిల్లు ... కాశీ. ౩. ౨౧.

బయలుప(ల్ప)డు = బయలుద్రొక్కు. అ. క్రి. (బయలు + పడు.) ౧. ప్రకటమగు, వెల్లడియగు.

క. కలిమికి భోగముల కదా, ఫల మని యేఁ జెలిసి బయలుపడఁ జెల్లుగ వి,చ్చలవిడి భోగింపక . (భార. విరా. ౧. ౧౮౦.)

వ. వీర సఖులు వచ్చుచున్న వారు మంత్ర రహస్యంబులు బయలుపడకుండవలయు ...
నైష. ౨. ౯౭.

గీ. నేసఁ బ్రాలు చల్లిరి వేడుక ల్బయలు పడఁగ. నీలా. ౩. ౫౨.

౨. గోచరించు.

(క.) కనఁబడు.

చ .. బాలపై, వలు వెడలన్ బయల్పడిరియు వల్లకుచంబులుఁ గత్తియుగ్మమున్.
భార. ఆది. ౮౮౩.

చ. . చల్లునీట మయిపూఁత గరంగినఁ జన్ను దోయిపై, నరుదుగఁ గామముద్రలు బయల్పడకుండఁగఁ గప్పె ధారణీ,శ్వరకరనిర్గళత్సలిలసాంద్రసరోజసమాజపత్త్రిముల్.
విక్ర. ౫. ౫౫.

గీ. అట్టిరమణుండు దివియ నహార్యతనయ, విభు మణిస్తంభమున నరవెడలి బయలు, వతి యెనంగుచు .... (వసు. ౬. ౪౭.)

(చ.) తెలియు, వ్యక్తమగు.

ఉ. వారలు పూనినట్లు వనవాసము సల్పిరియేఁ టేఁడి తన్మా రయఁగా బయల్పడనియట్లుగ నుండెడువత్సరంబులును, చేరువచేరువల్ గడచె ... (భార. విరా. ౩. ౧౦౬.)

వ. ... అని కప్పి పల్కాంబోయి బయల్పడఁ బిల్కి .... కు. సం. ౫. ౬౦౫.

౩. నిర్గమించు, వెలువడు.

వ. ... కమనీయసౌందర్యలీలఁ బయలుపడిన
కామిని యిందిరాకామిని యనియును ...
ఉ. రా. ౨. ౬౧.

బయలుపుచ్చు. స. క్రి. (√బయలు.) ప్రకటించు వెల్లడిచేయు.

సీ. సద్వస్తు బయలుపుచ్చుంగ రా దనుచుఁ గో
రిక్కగుంపుల చేర్పరింపదయ్యె. గీ. ...
నిస్తంద్రచంద్రికావిలసనంబు.
చంద్రా. ౫. ౬౨

బయలుమెఱయు. అ. క్రి. (√బయలు.) బయలుపడు, వెల్లడియగు

గీ. వాలి యజ్ఞాతవాససంవత్సరంబు, నిండ
కుండంగ మున్న పార్థుండు బయలు, మెఱసి
సమయంబు దప్పెఁ ...
భార. విరా. ౫. ౩౬౮.

ఆ. కురులు గూడ మేను మెఱుఁగెక్కఁ
జాలిండ్లు, బయలు మెఱపెఁ.. తోయజాస్య
కలరుఁ బ్రాయమైన.
వెం. పంచ. ౩. ౩౦౧.

గీ. సంతతజలాంతరాళసంస్థానమహిమఁ, బ్రాఁచి
పట్టినమేనితో బయలు మెఱసి, వచ్చె వలి
గట్టుతొలిపట్టి . వసు. ౫. ౩౬.

బయలువ(ప,ల్ప)ఱుచు. స.క్రి. (√బయలు) బయలుపడఁజేయు, ప్రకటముచేయు.

సీ. మాటిమాటికిఁ గూర్మి మాటు వెదకెద నన్నుఁ
జైకొన్నవలవంత బయలువఱుచు.
విక్ర. ౧. ౧౨౪.

ఉ. అంత దశాననుండును ... మణిమేద్విష
ద్భీషణకోపవహ్ని నేత్రాంతరకోణకాంతు
లు బయల్పఱుపఁ ... (ఉ. రా. ౩. ౯౬.)

బయలువెడలించు. స. క్రి. (√బయలు.) బయటికి వెడలఁజేయు, నిర్గమింపఁజేయు.

బయలు(ల్)వోవు. అ. క్రి. (బయలు+పోవు.) ౧. బయలుపడు, వ్యక్తమగు.

ద్వి. ఒనరంగ లోలోన నొసఁగి నిక్కొక్క,
వనిఁ బంప వేఁడెద బయలు వోకుండఁ,
కేపెద వేనియుఁ జెప్పెద నహుచు.
పప. ౩. ౧౪౨. పౌ. ౧౫. పం.

౨. వెలుపలికిఁబోవు

గీ. ... అయలరుఁబోణి, ధరణియం దొక్క
రాజనందనునిమీఁద, నిలిపెనఁట బయల్వో
కుండ నెమ్మనంబు. (నైష. ౩. ౧౯.)

బయలెక్కు. అ. క్రి. (బయలు + ఎక్కు.) బయలుపడు, ప్రకటమగు

సీ. వెలువలచూపులా కలిగిన, యీ కల్ల బయ
లెక్కఁ గా కని బకకులంబు.
కళా. ౨. ౬౯.

బయలేఱు. వి. (బయలు+ఏఱు) ఆకాశగంగ.

ద్వి. బయలేఱు వెల శిరోభాగదేశముల, నయ
మార భోగిసంతతి ౘందనమ్ము, లగుచున్న...
ద్వి. పరమ. ౧. ౩౧. పౌ.

బయల్వట్టు. అ. క్రి. (బయలు+పట్టు.) స్థానము విడిచిపోవు, పాఱిపోవు.

సీ. పట్టు గావక బయల్వట్టి రాదిత్యులు ఖచ
రులత్రోవలు గట్టువడిరి.
ఉ. రా. ౧. ౨౮౫.

బయ(లువె)ల్వెడలు. అ. క్రి. (బయలు + వెడలు.) బయలుదేఱు, నిర్గమించు.

గీ. వింధ్యభూధరమును బయల్వెడలి యచట,
నఖిలలోకైకకర్మద యైనయట్టి, నర్మదను
గ్రుంకి ... వాల్మీ. ౨. ౬౫.

లయగ్రాహి. చెలువమ్మున బయల్వెడలి కమ్మ
నగువింటఁ, దమ్మివిరిముల్కి వెడిదమ్ముగ
నమర్చి ... నీలా. ౩. ౩౯.

బయిడాలము = బైడాలము. (శ. ర. చూ. బైడాలము.)

బయిరవాసము = బైరవాసము. వి. అంగవస్త్రము. (చి. వి.)

బయిరాగి = బైరాగి. వి. శూద్రసన్యాసి. (శ. ర.)

బయిరి = బైరి. వి. శ్యేనభేదము, ఒకజాతిడేగ. (ఇది గద్దంతయయి పెడఁదనిదుదనల్లనిఛాయలంబు లక్కనం గలిగి తోఁకపై మీఁది యుండి సమము లయి పొండిపాఁగిన ఱెక్కలు గలిగియుండు. చి. ని.)

బయిలు = బైలు. (శ. ర.)

బయిసణ = బైసణ. వి. పిసాళుకాయయొక్క బంధనము. (శ. ర)

బయిసి = బైసి. వి (సం. భవిష్యమ్.) ౧. అనుగ్రహము, దయ.

ద్వి. మాకోఁటిభక్తులమనికియు నునికి, నీబయిసియె కాద గిరిలోపకార.
బస. పు ౫ ౩౧౦. పం.

౨. గౌరవము, గొప్పతనము.

ద్వి. బయసైనమెయిక నీప్రజలలోపలను, బయసి పోవుట కొంత పాపంబు కొంత.
ద్వి. శ. పా. ౨. ౩౭. పం.

సీ. తొడివి క్రమ్ముఱఁ గాలు విడిచి పక్కజా డుంగు జాడిఁగి యాయముఁ బట్టి త్రుక్కఁ జేయుఁ. గీ. జేసి యిటు లేకమ్ములబయిసిఁ గొనియె, జనవిభుఁడు కూడ వాకకొన్ని జాగిలములు. (చంద్రా. ౨ ౯౧.)

౩ మేర, హద్దు. (చూ. బయిసిమాలు.)

౪. శోభ, సొంపు. (చూ. బయిసిమాలు.)

౫. భాగ్యము. (శ. ర)

జ : బయిసిమాలించు, బయిసిమాలు.

బయిసిమాలించు. స. క్రి. (√ బయిసిమాలు.) గౌరవము చెఱుచు.

(వేశ్యమాత.) సీ. .. పోటివిటుల. గీ. బయిసి మాలించుఁ దనపిన్న దయనుజాఁటి, పడుపు బుద్ధులు దలపెట్టి .. (వైజ. ౨. ౭౪.)

బయిసిమాలు. అ. క్రి. (√ బయిసి.) ౧. మర్యాదతప్పు.

చ. తగవులు విల్వఁ బాల్పడినదైవము తొక్కట నీవు ప్రముచ్చువై, మగువలమాత్రకుం బయిసి మాలిన చేరికఁజెప్పికొందము ...
పరమ. ౪. ౧౧౦.

౨. మేరమీఱు, హద్దుమీఱు.

గీ. బాళిఁ గడుఁదూలి జవరాలిపై విరాళి, బయలుమతి మాలి తమి సోలి బయిసిమాలి.
కళా. ౭. ౯౨.

౩. శోభతఱుఁగు, సొంపుచెడు.

గీ. ప్రియము గలిగిన వంగికరింపవలదు, ముంద దీవన లేపాడి మాముజాచి, బైసిమాలిన పరమనిర్భాగ్యరాలు,విధవ దానియాకృస్సున విషసమంబు (కాశీ. ౨. ౭౫.)

బయిసుక = బైసుక. (శ.ర.) (చూ. బైసుక.)

బయ్యఁకలు = బయఁకలు. వి. బ. పేవిళ్లు, దౌహృదము.

సీ. . పేవిళ్లు నాఁగ బయ్యంకలం చనఁగను దౌహృదాఖ్యలు చెలంగు.
ఆం. భా. ౨. ౧౦౯.

బయ్యఁడు. విశే. మందుఁడు. (శ. ర.)

బయ్యకపుల్ల. వి. పక్షివిశేషము.

సీ. ... గుడిబె బయ్యకపుల్ల పీకుడ బెగ్గురు జిర్కటురక ... (హంస. ౩. ౧౨.)

బయ్యన. వి. భైరవుఁడు ? (ఇది తిమ్మన, తిప్పయావంటిది.)

బయ్యనబాళికేఁడులు = కుక్కలు, కునకములు కాలభైరవుని ప్రియవాహనములు.

ఉ. బయ్యనబాళికేఁడు లాకపట్టునఁ బట్టినవారు పట్టెదరే. (కళా. ౪. ౪౭.)

బరక. విశే. కఱకైనది. (శ. ర.)

బరకట. విశే. అసత్యము, పొల్లు. (ఇది తరకట శబ్దపూర్వకముగానే కానవచ్చుచున్నది.)

వ. ... అవ్వోయవ్వ కడుపుకూటికి దబ్బు రాడితి నని తలంచి యుండావే అది కల్ల గాదు కైలాట గాదు తరకటబరకట గాదు తబ్బిబ్బు గాదు. (వేం. మా. ౫. ౩౭.)

క. తరకటబరకట కాదే, తరుణీ నామాట నీకుఁ దార్కాణ యగునే. (దశా. ౮. ౨౭౯.)

బరకము. వి. ౧. ఒకవిధమగు గోనె, పెక్కు గోనెలు కలిపి కుట్టిన ఒకవిధమగు ఆస్తరణము.

సీ. ... గోనె యం చనఁగను గోణి పరగుఁ, దద్విశేషాభిధ తగును బరక మన ...
అం. భా. ౨. ౨౬౬.

౨. దూదిబరువు. (శ. ర. గ్రా.)

బరగడ. వి. ధాన్యపురాశి లోనగువానిమీఁద వేసెడు మట్టిముద్ర (శ ర., గ్రా)

బరగడము. వి. వృక్షవిశేషము (శ. ర.)

బరగు. ఉపశాఖ, చిన్నకొమ్మ, రెమ్మ.

సీ. బలుఁగు గోల బరగు పెల యన నుపశాఖ చెలఁగు . (అం భా. ౨. ౩౮)

బరణి = బరిణె. (సం. భరణీ. క బరణి త. పరణి.) కాటుక మొదలగునవి యుంచు డబ్బి, కరాటము.

సీ. భరణి మీఁదను దార్వు బరణి డబ్బి.
అం. భా. ౨ ౧౬౬.

గీ. తోఁచెఁ బ్రాచీమహీధరకోత్తుంగసరణిఁ, బ్రాఁ జదువుమానికంబులబరణి తరణి.
పారి. ౪ ౪౯.

క. అనుటయు రసలింగము నిడు, తన వట్రువ ప్రేఁపసజ్జదంతపుబరణిన్, నినిచిన రొయిక పసరు ... మనుచ ౧. ౪౭.

బ: బరణికెలు.

బరణిచుక్క. వి. భరణీనక్షత్రము. (శ. ర.)

బరణికెలు. వి. (√బరణి) బరణికప్పు, డబ్బిమూఁత.

క. సుడిగాలి ధూళిఁ జాట్టుచు, వడిగా నందంత తిరుగవలయం బగుచున్, బుడమి యను బరణికెలు తిరిగెడు కరణిం గ్రాలె నట్టి గ్రీష్మమునందున్ వాల్మీ. ౨ ౮౪.

బరతము. వి. పక్షివిశేషము

సీ. బరతము కోకిల పవిరెక తంగేడుగొరవంక జక్కవ చెరువుకోడి. (హంస ౩. ౧౨)

బరతుపిట్ట. వి పక్షివిశేషము (శ. ర., చి. ని)

బరపట. వి. తృణవిశేషము. బ. తృణధాన్యవిశేషము.

గీ. గునుక లూదర్లు బరపటల్ గోర్లుగొండు, లల్లిబియ్యంబు వెదురుబియ్యంబు ...
కాశీ ౩. ౧౫౧.

బరమా. వి వడ్రంగి మున్నగువారు కొయ్యలు మొ॥ వానికిని ఱాలపనివారు రత్నములకును బెజ్జముచేసెడుసాధనము. (శ. ర , చి. ని)

బరవసము. వి. (హిం. భరోసా = ఆధారము, ఆశ్రయము. క. బరవస = అభినివేశము.) ౧. ధైర్యము.

గీ. బవర మెల్లియ బిరుదవై బరవసంబు, గలిగి చావుము చావక తొలఁగరాదు.
భార. ఉద్యో. ౪. ౨౦౩

చ. . తమ్ము నని బోయగతిన్ గిరిశుం డెదిర్చినన్, బరవస మొప్పఁగా గెలిచి పాశుపతాస్త్రముఁగొన్న శక్రుభీ,కరుఁడు ధనంజయుండు ... భాగ ౩. ౬౧.

క. ఈలీల వియోగానల,కీలామాలాతితాపకీలిత హృదయాం,దోలనమానితఖేలనయగు, బాలిక కోకసకియ గదిసి బరవసమలరన్.
చంద్రా. ౪. ౧౫౬.

౨. అభినివేశము, పట్టుదల.

క. విరటుఁడు ద్రుపదుఁడు దోడుగ,నీ బరవశ
ముగ నొత్తి విడిచి బలిమి నడిగినం, గురు
పతియు నొంచి యిచ్చునె, ధరలోఁ జక్క
పగ మిటికగవులం గలవే.
భార. ఉద్యో. ౧. ౧౫౧.

క. జనకుని పనుపున కలరుచు, మనమున ముద
మొందవ సగరమనుజపతిసుతుల్, కనుకని
బరవసములఁ గొనకొని సరభసగతుల నరిగి
గురుధృతు లెసఁగన్
భా. రా. బాల. ౪౦౫.

3. ఉత్సాహము.

సీ. లెక్క కెక్కువ లగునక్కసీమాకిల బర
వసం బొనరించి పలుకెలుఁగుల.
అచ్చ. రా. యు. ౯౩.

క. హరిసేనతోడ నినజుఁడు, బరవసమున
రాకసమయభంగము సేసెన్
భా. రా. కిష్కిం. ౪౧౪.

బరాతము వి. ౧. తా నీయవలసినదానిని మఱి యొకనియొద్దనుండి తీసికొమ్మని వచ్చినవానితో చెప్పుట, లిఖితపూర్వకముగా ఆజ్ఞయిచ్చుట

సీ. మోయీను కుగ్రాణమును చెప్ప వర్లగింప
లకు బరాతముల్ సరవి వ్రాయు.
వేణు ౬౫.

౨. బహుమతి, పారితోషికము

(వ్యవ) ప్రతిసంవత్సరము నాకు దసరాబరాతముల క్రింద పదిరూపాయి లగును.

బరాబరి. వి (హిం. బరాబర్ = సమానము, హెచ్చుతగ్గులు లేనిది.) ౧ హెచ్చరిక.

సీ. మరునిముందఱ బరాబరిసేయు కంచుకులను
చేతుల వెండిగుదె లనంగ. (పారి ౨. ౩౬.)

గీ. బర్బరీఘూర్జరులు బరాబరులు సేయఁ, బల్లకీ
యెక్క సల్లకీపల్లవోష్ఠి, వల్లకీవాణి వాణి
ప్రఫుల్లకీర్తి, గారవమ్మునఁ జేరె శృంగార
వనము. రా. వి ౩. ౪౪.

సీ. స్వస్తికహస్తులై సమ్ముఖంబున బరాబరి
గాఁగ పర్యుసుపర్యు లుండ. (కాళ. ౨. ౪.)

సీ. . పక్క కొమ్మలు బరాబరు లొనర్ప.
అచ్చ రా. సుం. ౩౫.

విణ. ౧. పరిపూర్ణము.

చ. అతఁ డొకయంగనన్ గలయ నప్పటి
నుండియు నేల రాకపో, పతివలతోడ నే
మనుచు వాగతిఁ బక్కాద నంచు నీగ్గునన్,
సతి మునుఁగున్ బరాబరిగఁ బయ్యెద
నూర్పదు జంకుచూపులన్, హృతిఁ గొన
నీదు చెక్కుల వహించును పాండుపలాండు
కాంతులన్. గంధ. ౧౨౨.

౨. సరియైనది. (శ. ర)

జ: బరాబరిక.

బరాబరిక. వి. (√బరాబరి) హెచ్చరిక.

సీ తనదు దండప్రఁగట్టుయుగు బెత్తముగఁ బట్టి
ప్రతిహారులను బరాబరిక చేసి
చంద్రా ౩ ౪౨ (శ. ర, చి. ని పా.)

బరి.¹ విణ (క. బటి.) ౧ అనావృతము, కవచాదులు లేనిది. (చి. ని.) (వృత్తియందుబరిగి శబ్దమున కంత్యవర్ణము లోపింపఁగా మిగిలిన రూపము)

క. శిరమునఁ గగ్గంబుల నెత్తు రొలుక బరిమేని
తోడఁ దూలక బాహుస్ఫురణంబు మెఱయ
పాయక,పరంపరలు నరునిమీఁదఁ బఱచెం
బెలువన్. (భార కర్ణ 3. 33౫.)

సీ కదిసి విష్వక్సేనుకై దండ యొసఁగిసియుఁ గడు
వేగ మదరంగఁ గదకు నూఁకి, బరిమేని
గరుడుని నురవడిపై నెక్కి పదపద ము
సారి పన్ని సోఁకి (వాల్మీ ౧ ౧౦౬.)

వ అరవులు లేనిబరగొండ లన నొల్లెడఁ
బొలుచుబరిమేనుంగులును ..
(అచ్చ. భా. 3. ౧౫.)

౨. (క. బరి.) కేవలము, పట్టిది. (చూ. బరిగోగి.)

బరి¹. వి. ౧. పార్శ్వము, ప్రక్క, పార్శ్వ దేశము.

క. పరిఘమున నురము శిరమును,బరియు నడిచి
ధనదు మూర్ఛపాలుపఱిచి.
హరి. పూ. ౪. ౧౫౩.

గీ. జనవిభుండు నాఁట పవ్యాపసవ్యగతులఁ, దిరుగుచోఁ గర్ణతూపులు బరులు రెంటఁ,గట్టి
కనుపట్టె నొక్కలు గలవహాను,హేధకంబు
విధంబున నేకలంబు. (వరాహ. ౪. ౭౫౩.)

క. దురమున నెంత దొడ నెంల,బరి శిరము...
భా. సం. ౧౧. ౮౬౦.

౨. గీత, రేఖ.

గీ. పగలు బరి వ్రాసి యాఁగి దర్పంబుఁ జలముఁ,
గోలుపుచ్చుము రారాత్రిక్రోధవహ్ని,యుఱక
నిటు మండ నాఁడెదు నదుటుఁగలుగు,వాఁడు
గుండియగలవాఁడు గాఁడె జగతి.
హరి. ఉ. ౭. ౫.

ద్వి. పర్ణశాలకుఁ జుట్టు బరులేదు వ్రాసి,వర్ణించి
యీబరుల్ వడి దాఁటకమ్మ.
రం. రా. అర. ౧౮౬. పా. ౨౧. పం.

క. స్మరమాంత్రికుండు నిలుపం,గరానిరోమాళి
పన్నగము నిలుపుట దు,స్తర మని తలఁచుక
వ్రాసిన,బరులను మీ యీ సరోజపత్త్రాక్షీ
వళుల్. వరాహ. ౩. ౧౧౬.

౩. హద్దు, మేర, నియమము.

క. బరి తప్పి తప్పుచేఁతలఁ బొరలక ...
నిరం. ౩. ౩౨.

సీ. పతియాజ్ఞఁ దల నిడి బరి యింత గడవని
లలనల కీయింతి తిలకలక్ష్మి.
కేయూర. ౧. ౩౬.

౪. తోత్రము, ఏనుఁగును దోలుసాధనము.

సీ. ..తోత్రంబు బరి యనఁగ,సారెగోలయనంగ
నలరుచుండు. (ఆం. భా. ౨. ౧౯౫.)

౫. వేష్టనము, చుట్టుపాఱుట. (చూ. బరిగోను.)

జ : బరిగోల, బరిగోను, బరిడాగు, బరిప్రోటు, బరివిడుచు.

బరి², వి. ౧. దొంగ, చోరుఁడు.
(చి. వి., శ. ర., (ప్రా.)

మ. అవనీశత్రిదశేంద్రు చూపుబరి కన్యాగండ
పాళిద్వయీ,నవలావణ్యరసంబుఁ గొల్లగొని
యంతన్ ... (సుసుచ. ౫. ౭౨.)

౨. శత్రువు.

గీ. చిచ్చువారతను బరివారిఁ జిక్కువడక, తప్పి
పోయినవార పో కద్దు లెందు.
కాశీ. ౬. ౨౯౪.

బరికట్టె(ట్టియ). వి. (√బరి¹.) ౧. దరిద్రుఁడు.

సీ. ... వెలయఁగ దరిద్రుండను పేద యన బికారి
యంచన బరికట్టె నా ...
ఆం. భా. ౩. ౧౪.

౨. బరిగమ్ము, అలుగులేని యీఁటె.

మ. ... పద్మరాగంపుఁగుప్పలు విప్పులనుచుఁ
గందలు బరికట్టియల నట్టి కంకట్లు
గాలుపం బాలుపడి తిరుగు భూతభేతాళ
బాలికాపులకోలాహలంబులును.
కాశీ. ౨. ౬౨.

బరికాఁడు. వి (√బరి².) తోత్రముతో నేనుఁగు ప్రక్కలను బొడుచువాఁడు. (మావటివాఁడు. అని. శ. ర.)

మ. మది శంకింపక ముష్టివిక్రమరసోన్మాదంబునన్
భూవిభున్,గద వ్రేటుంగ నతండు పైఁబడి
భుజాగర్వంబునన్ బట్టె నా,రదుఁ డార్యం
బరికాఁడు నిర్భయతఁ గేరం జూచినం
బిట్టును,న్మదకుండాలముల్ల దిక్కులితవామ
శ్రావణున్ రావణున్ (నిర్వ. ౬ ౫౫)

బరికాయ. విశే. (√బరి¹.) కొంటె, గుణహీనుఁడు.

గీ. ... బరికాయ కొంచె కాఁ దోఁచు
ద్రష్టుఁడు ... (ఆం. భా. ౩. ౧౨.)

బరికె. వి. చువ్వ, సన్నని నిడుపైన కర్ర.

సీ. చిగురాకుబరికెలు గగనచూతమునకు నలఁతి
యూడలు వియద్వటమునకును.
పి. శకుం. ౩. ౨౦౧.

౨. గణుపుగలయెండినతాటిమట్ట. (శ. ర., గ్రా.)

విణ. చింపిఱి. (శ. ర.)

గీ. నిడుద పాదములు మిడిగ్రుడ్లు బడుగుటొడలు,
గుంతచెవులు గుజ్జుకాలుఁ గుందకడుపు,
మిట్టపండ్లును బెంతయు బెట్టిదంపుఁ,బలు
కులును దురాచారంబు బరికెతలయు.
మార్క. ౫. ౧౪౧.

(బఱికితలయు. చి. ని. పా.)

సీ. ముడివడ్డబొమలును ముమ్మూలముక్కులుఁ
బల్లపెంద్రుకలును బరికెతలలు
ఉ. హరి. ౨ ౧౨౨.

వ. ... ఒక్కదీవుని నడుమ నిడుకొని ... బరికె
తలల కణుకుఁగొండరులు సమరెంచిన నప్పు
రమహారుణీకుండు. (స్వా. ౧౧. ౨౬.)

బరిగమ్మి = బరికట్టె. వి. (బరి + గమ్మి.)
అలుఁగుతేనియీఁటె.

ద్వి. గొడ్డలి బరిగమ్మి కూటికుండయును, దుడ్డు
గోలయుఁ బట్టి ...
బసు. పు. ౩. ౧౧౨౧ పం.

బరిగా(కా)యపోటు. వి. (బరిగాయ+పోటు.)
బాలక్రీడావిశేషము.

సీ. గడ్డనబోడి రుక్కసికొక్కు బరిగాయ
పోటు గిరనగిల బొంగరములు.
హంస. ౩. ౧౪౮.

బరిగి. విణ. ఏమియు లేనిది, శూన్యము.
(చూ. బరిగిరాకు.)

జ : బరికట్టె, బరికాఁడు, బరికాయ, బరిగమ్మి,
బరిగాయపోటు, బరిగిరాకు, బరిగోగి.

బరిగిరాకు. వి. (బరిగి + రాకు.) చేసుచేయని
గుజ్జుముక్కిడిరాకు.

సీ ...బరిగిరా కవఁ బల్యాణబంధ రహితహాయ
సమారోహకాభిఖ్య యలరుచుండు.
ఆం. భా. ౨. ౨౦౩.

బరిగె. వి. ధాన్యవిశేషము.

సీ. బరగ సజ్జయు ... (హంస ౪. ౧౨౪.)

బరిగొ(కొ)ను. స క్రి. (బరి + కొను.) పరి
వేష్టించు, చుట్టుకొను.

గీ గిరికొనెను బ్రహ్మ బరికొనె గ్రిక్కొనె జు
వెలయు వేష్టించె ననుటకు ...
ఆం. భా. ౩. ౧౧౪.

చ. కరముల మూఁపులూఁదుకొని కన్నుల్వ...
వసు. ౩. ౧౫౬.

బరిగోల. వి. (బరి + కోల) ౧. తోత్రము,
ఏనుఁగులను తోలుటకై ప్రక్కలను పొడిచెడి
యర్ధచంద్రాకారమైన అలుఁగు గల కేలు
దండము.

తరుణోజ. అరిశంబరుంబరుఁ దగుభీమఁ బల్కు
లనుబరిగోలల నలఁచుట మేలు.
భార. స్త్రీ. ౨. ౫౯.

క. బరిగోలచేత మదపిం,ధురముం గవలించినట్లు
దూతల వాభూ,వరుఁ గవలించుచు ... .
భారా. ఆర. ౧. ౨౩౩.

క. అప్పులుకుల కలుకలు మది, ... పొషాప్పరఁగ
బరిగోలల, నొప్పించిన భద్రగజము మాల్యా
న్నగతిన్. (ఉ. హరి. ౫. ౨౭౦.)

౨. బాణము.

చ. ... అయ్యవం,గుని మమవాఁడికొత్త్యబరి
గోలవిధంబున నల్కఁ బల్కఁగన్ ....
కాశీ. ౩. ౪౫.

వ. ... చెంతవిలుకాని బరిగోలల కెంగున...
వరాహ. ౩. ౯౭

౩. కాటికాపరివాని చేతికఱ్ఱ.

సీ. శక్రుభీకరమైన కాకాని సమరునీకేల నీచపు బరిగోల యుండ. (హరిశ్చ. ౧. ౨౪౯)

బరిచి(చీ). వి. (హిం. బర్ఛీ.) ఈఁటె, కుంతము.

సీ. ... నేజ బరిచి యీఁటె యనంగఁ బరగుఁ గుంతము ... ఆం. భా. ౨. ౨౧౪.

ద్వి. పరశుపట్టిసముల శాఁతుల వాఁడి,బరిచీల నురుగదా ప్రముఖాయుధముల.
ద్వి. సా. ౨. భా. (శ ర.)

బరిజోగి. వి. (√బరి¹.) - వట్టిజోగి - పాముల వాఁడు.

క. గరుడుఁడు తోలుక తిరుగును, బురముల నాడింతు రుదరపోషణముఁ గొరకున్, బరిజోగులు పెట్టెల నిడి, తరుణు లాలించుకొంద్రు మణులు కలకలవారిన్. (జై. భా. ౪. ౭౨)

బరిడ = బరిణె. వి. బరణి.

చూ: బరిడగవ్వ, బరిడపురుగు

బరిడగవ్వ. వి. (బరిడ + గవ్వ) భక్ష్యవిశేషము

వ. ... సరడాలు బరిడగవ్వలు ...
హంస ౧. ౧౦౪

బరిడ(ణె)పురుగు. వి. (బరిడ + పురుగు.) బొద్దీఁక. (శ ర., గ్రా.-బండపురుగు చి ని.)

బరిణె(ణియ) = బరణి. వి. కాటుక పెం॥ ఉంచుకొను కరాటము, డబ్బి. (చి. ని.)

సీ. మరున కర్పింప కాముని సుమకట్టినపచ్చదా బరిణెలభాగుఁ గాంచి. (ఉ. రా. ౬. ౧౪.)

శా. ... ఒక్క చందనగంధి గందవొడిబరిణెయు నొక్క పుండరీకనయన యగురుధూపధూమ కరండంబును ... (వి. శకుం. ౧. ౯౬.)

సీ. కలంతకారుద్దికొని కొప్పునమరించు బరువెత్తి కాటుకబరిణె పెదకు. (కుక్. ౩. ౪౭.)

బరిదెగు. అ. క్రి. (√బరి².) హద్దుమీఱు, విశృంఖలమగు.

సీ. బరిదెగినది విడివడినది యనేఁగవు వెలయుచుండును విశృంఖలసమాఖ్య.
ఆం భా. ౩. ౨౪.

(వ్యవ) వాఁడు బరిదెగి సంచరించుచున్నాఁడు.

బరిపోటు. వి (√బరి².) మల్లబంధవిశేషము, ముప్పది రెండు విన్నాణములలో నొకటి.

వ. తుట్టును బరిపోటును రొండివేటును షణంబును (మల్లపు. ౩. ౭౯)

సీ రూఢింపు బరిపోటు రొండివేటు ... గీ. ముప్పదియు రెండువిన్నాణములకుఁ జేర్లు,
ఆం భా. ౨. ౨౦౯.

బరియు. అ. క్రి. వ్యాపించు, పర్వు.

ఆ. చందనంబు గలయ సఖి బల్మిఁ బూసినఁ, బోలఁతి వదనలీల పొలిచెఁ దరలు, వుబ్బి బరియఁ గల్గు పూసినయద్దంబు,భంగివోలె నిజవిభాతిఁ దఱఁచి (కు. సం. ౯ ౨౬౩.)

బరివిడుచు. స. క్రి. (√బరి²) మృగములను బట్టుకొనుటకై పురికొల్పు), ఉసికొల్పు.

క ... భయంకరములగు వేటకుక్కల, బరి విడిచిన నవి వధించె బహుమృగతతులన్
హరిశ్చ. ౨. ౨౦.

బరివెంక. వి. పిచులము, పక్కచెట్టు

సీ. పాలపండులు రెమ్మపండులు బరివెంక పండులుఁ జిటిముటిపండ్లు ...
కాశీ. ౩. ౭౯.

సీ. ఇక్కడ గుడితూర్పుదిక్కునఁ బరిగచెట్టున్నది దానికి సుత్తరమునఁ, బరివేఁడుదవ్వున బరివెంక పడమటి కెలవునఁ దొమ్మిదినిధులు మీఁతి, ధనదుండు దాఁచినధనము పెక్కున్నది ...
క్షే. ౫. ౨౩౭. (చి. కి. చి. ని.)

బరిస = బడిత. వి పరిఘము (ఇనుపకట్లగుదియ అని శ ర)

సీ. బరిస బడిత యనఁ బరిఘ మొప్పు
ఆం భా ౨ ౨౧౮

బరీదు¹. వి ౧ మహమ్మదీయులలో నొకతెగ ఆ తెగవాఁడు

గీ. షాదుషావారి మీఁజుబరీదు సైదు ఫక్కీను
మొగల్ గరీబు పఠాణు లాది పౌఁజులఁ
బలాయన మొనర్చుపటిమగల్గు తురకదొర
లము మాకు హిందువుల ధరమె
రంగా ౨ ౩౯

చ. కదలక యుత్కలేంద్రుని సవాయి బరీదు
నడంచు దుర్జయుస్ కళా పీఠి ౩౮

బరీదు². వి తూఁకము సరిపడుటకై వేసెడు తాయి పడికట్టుతాయి

సీ. వక్కలలోఁ దక్కువకు వైచిన బరీదు లోక
నికి నరకుతో నొడిని వైచె బహు ౧ ౯౬

బరుకు. స క్రి గోళ్లతోగీఱు గోఁకు

సీ. ఒకతెల్ల బరుకుకొనుచు
దశకు ౬ ౧౫౮

క. ఖురపుటమునఁ గడు పొయ్యెన బరికి
కొనుచుఁ జిక్క నిలుచుఁ బలుమఱు
నెదురన్ భార అర ౨ ౨౭

బరుజా. వి గజ్జె కింకిణి (శ ర చి ని)

బరులు. వి ఒ వస్త్రవిశేషము

సీ. సెల్లలు నీడంచు వలిపాలు బరులును పట్టు
జబ్బూలు మంచిపరకతాలు ధనా ౩ ౩౭

బరువడి. అవ్య ద్రు మఱల

క. మాకన్నియ కాతండు వరుండగు బరువడి
రండని కార్యోక్తిమై మరల్చిరి వానిన్
భోజరా ౩ ౨౫౩

బరువు. వి (సం భరః) ౧ సరుకు నింపినసంచి మోవఁగునది

సీ. బరువు డించి కటారి పరుఁజించి నిల్చి యిం
డెందు వచ్చెదరని యెదురువారు.
అము. ౬. ౮౮

గీ. పయనమునకై నయవి యమర్పంగ నపుడు
పరిచరుల కానతిచ్చెనఁ బటకుటీర పాత్ర
సామగ్రి మొదలైన బరువులెల్ల
హంస ౧ ౧౦౪

౨ భారము తూఁకము

క. ప్రంగల్ నెడలినకొమ్మల బరువున నడు
గిడఁగా లేవు బలిసి యందలి దుప్పుల్
మనుచ ౪ ౨౧

సీ. అపద ప్రాప్తింప నన్యార్తికిఁ గృశించు
భారంబు పైఁబడ్డ బరు వెఱుంగు
రామలిం ౪ ౨౦.

విశ ౧ అశక్యము

గీ. నాకు నభయంబు దయసేయ నీకు బరువె
వైష ౪ ౧౦౦

౨ అధికము

క. కూ పెట్టుదు దొరముందఱ ననుఁ బట్టు
మని పలువ నతఁడు బరువగుభీతిన్
శుక ౧ ౪౫౩.

౩ సహింపరానిది

క. కన్నులకుఁ జూడ బరువై యున్నది యొల
నాగ గర్భము భాగ ౧౦ పూ ౮౯

చూ బరువుపడు

బరువుపడు. అ క్రి (√బరువు) బరువెక్కు

సీ. భారంబు ధరియింప బరువుపడ్డదివో శె
షూఁపుమూఁపుననుండి మొక్కలమున అని
లంబుతేడును నంచెలంచెలుగట్టి యా కాశ
వీథి నందంద నడచు కాశీ ౧ ౧౩౧

బరుసడ్డసరము. వి (బరుసు + అడ్డసరము) ఒక జాతి అడ్డసరము ‡ (అంబష్ఠ అని శ ర)

బరుసు. విశ (సం పరుషః) ౧ బిరుసైనది
(చి ౨ శ ర)

ద్వి. బరుసుమీసలు చెక్కుపైఁ బులిసరియు.
నళ ౩ ౧౪౬ పా.

౨ గఱుకైనది

గీ. బరుసుఁగరసానఁ దీడినపందిపోట్లు ధూరి
ధూళిదీపములయందుఁ బొందుపఱచి
వేం. పంచ. ౨. ౧౯౮ (శ. ర. పా. పరుసు కఱసాన ముద్రి)

సీ. వెలుచదీఱనరాలు వెనుఁగొన్న మువ్వంక
బరుసుకుత్తుకఁ ప్రేవుసరులు ప్రేల
చంద్ర. ౩. ౫౧

జ. బరుసద్దసరము

బర్కరము. సం. వి. అ. పుం. ౧ ప్రాయపుఁ బశువు ౨ మేఁక ౩ పరిహాసము (శ. ర.)

బర్బటము. సం. వి. అ. పుం. రాజమాషము బొబ్బర ⚘

బర్బటి. సం. వి. ఈ. స్త్రీ. ౧ రాజమాషము ⚘ ౨ వేశ్య

బర్బర. సం. వి. ఆ. స్త్రీ. వాయింట ⚘

బర్బరము. సం. వి. అ. పుం. ౧ బారంగి ⚘ ౨ బొబ్బర ⚘ ౩ ఒకదేశము విణ. గఱుకులు గలది

బర్బరుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ౧ అనార్య జాతివాఁడు నీచుఁడు అధముఁడు ౨ మూఢుఁడు మందుఁడు

బర్హము. సం. వి. అ. పుం. న. ౧ నెమిలిపురి ౨ ఆకు ౩ పరిజనము పరివారము ౪ గండి వనము ⚘ ౫ పచ్చాకు ⚘ ౬ మాచిపత్రి ⚘ (శ. ర.)

బర్హి. సం. వి. న్. పుం. నెమిలి

బర్హిచూడము. సం. వి. అ. న. నెమిలిజుట్టు చెట్టు (శ. ర.)

బర్హిణము. సం. వి. అ. పుం. ౧ నెమిలి ౨ దర్భ ⚘ (శ. ర.)

బర్హిణవాజము. సం. వి. అ. పుం. నెమిలియీఁకలు గట్టినబాణము

బర్హిణవాహనుఁడు. సం. వి. అ. పుం. కుమారస్వామి

బర్హిర్ధ్వజ. సం. వి. ఆ. స్త్రీ. దుర్గ

బర్హియానుఁడు. సం. వి. అ. పుం. కుమారస్వామి ఇట్లే బర్హివాహనుఁడు

బర్హిర్ముఖుఁడు. సం. వి. అ. పుం. ౧ అగ్ని ౨ దేవత వేలుపు

బర్హిశ్శుష్మ సం. వి. న్. పుం. అగ్ని

బర్హిష్కము. సం. విణ. (అ. ఆ. అ.) యజ్ఞీయతృణముచేతఁ జేయఁబడినది

బర్హిష్కేశుఁడు సం. వి. అ. పుం. అగ్ని

బర్హిష్మంతుఁడు. సం. విణ. (త్. మతీ. త్.) పుం. ౧ యజించువాఁడు ౨ కుశయుక్తుఁడు

బర్హిష్ఠము సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి పెద్దది వి. అ. న. కురువేరు హ్రీబేరము ⚘

బర్హిస్సు. సం. వి. స్. పుం. న. ౧ దర్భ ౨ దర్భలపఱపు పుం. ౧ అగ్ని ౨ దీప్తి న. జలము ౨ యజ్ఞము ౩ ఆకాశము

బఱటు. దే. క్రి. (త. పఱండు క. ఎరడు) ౧ పైగాగోయు గోయు

గీ. బఱటికొనిపోయి కృతవర్మఁ బన్నఁబఱిచె
భార. ఉద్యో. ౩. ౩౯౪

గీ. ఒండొరు బఱటి పెచ్చెలులు వనఁగ
కళా. ౪. ౧౨౭

ఆ. మూఁగవానియెదుట ముక్కు బఱటరాని
చందమయ్యె భోజరా. ౬. ౩౭౭

బఱిదు(ళు). వి. (త. పురణి) ౧ చెట్టుపట్టమీఁది గఱుకుభాగము త్వగవయవము

గీ. బఱిదు లెత్తియున్న పరుసంపుటోడకులు
కు. సం. ౬. ౬౯౪ (ప్రాఁత ప్రతిపా.)

ఉ. జరకుక్కుంజరచర్మపట్టములకున్ పరివచ్చు
బఱుళ్లమేనులున్ ముంజాలు గల్గఁ గొందఱు
సముద్ధతి వచ్చి పులిందవల్లభుల్
పి. శకుం. ౧. ౯౮

గీ. త్వగవయవము దనరు బఱుదునాఁగ
ఆం. భా. ౨. ౩౮ (బెఱడు పెండుక)

౨ బొబ్బర చెట్లపైపట్ట

గీ. మైపూఁతపసుపును మధుకంబు సైంధవలవ
ణంబు చిత్రమాలంబు బఱదు
అప్ప ౨ ౪౩౧

వి. బ. గఱకు

సీ. పతిమంచెఁదలలును బఱదులు దబ్బర మిడి
సిన గ్రుడ్డులు శు సం ౬ ౯౯౪
(‘బఱుదులు’ ముద్రి)

ద్వి. వద్దు మొగంబును వలుద చేతులును బ్రద్ద
చిఱుఁదొడలు బఱదుప్రక్కలును
పండితా దీక్షా ౪౧ పా

ద్వి. బోఱమీసలును దొంజాఱు గొప్పబిరుసు
వాఱెడు మేనులు బఱడుఁబ్రక్కలును
ద్వి. హరిశ్చ ప్రా ౫౬౨ పం

బఱబఱ. వి. ఈడ్పుటయందగు ధ్వని కనుకరణము (వ్యవ) వానిని కాలుఁబట్టి బఱబఱ యీడ్చెను (శ ర)

బఱి = బరి. (హద్దు మేర) మా. బఱివోవు
జ. బఱివోవు

బఱివోవు. అ. క్రి. (బఱి + పోవు) హద్దుమీఱు
క. అఱుగొను గుబ్బచన్నులు మెఱుఁగుం
గన్నులును గలుగు మెచ్చులనవలా కులుకోడ
ముండరత్నము బఱివోవఁగ విడిచివట్టి
బ్రహ్మకు కేకే క్రీడా ౧౬౭

బఱ్ఱియ = బఱ్ఱె. వి. ౧ మహిషము (చి ని)
౨ మహిషి

బఱ్ఱె = బఱ్ఱియ. వి. ఎనుము మహిషి
దండకము మాడలుం గోకలున్ రూకలున్
గఱ్ఱెలున్ బఱ్ఱెలున్ మేడలుం గోడలుం
జాడి నీలా ౨ ౪౧

సీ. పచ్చిబఱ్ఱెతోల్బఱ్ఱెచుచ్చాలమెట్లందికొనఁ
దాన యూరాళ్ల గుత్తవట్టి ఆము ౬ ౯౯

సీ. ఎనుపెంటి యన బఱ్ఱె సాఁగను దనరు
మహిషి ఆం భా ౨ ౨౬౪

బల. సం. వి. అ. స్త్రీ. ౧ ముత్తవపులగము ‡
౨ (విశ్వామిత్రుఁడు రామలక్ష్మణుల కుపదేశించిన) విద్యావిశేషము

బలంజె = బలిజె. వి. శూద్రజాతివిశేషము
వ. రాచకార్య బలంజెకార్య నిమిత్తమయిన
బలంజెవారిలోని విరాళింపన్ను
ద శా ౪ ౧౩౮౫.

బలఁగ(ల్గ)ము. వి. (సం. పరిగ్రహః. క. బళగ)
౧ పరిజనము. సేవకులు.
క. కలిమికి నొప్పగు నీగియు బలిమికిఁ దొడవైన
యట్టి బలఁగమునై భార విరా ౨ ౧౯౦

ద్వి. పసఁత సోమాదులబలఁగంబుపాలు కెనుక
చట్టులు సతుర్వేదులపాలు
ఒస పు ౮ ౩౫ పం

సీ. బలఁగి మై వరశంఖపద్మమహాపద్మమకరాది
నిధులు నేమమునఁ గొలువ కాశీ ౩ ౪౭

౨ బంధువర్గము
సీ. యాదవులు కొలఁదిపెట్టఁగరానిబలఁగంబు
గలవారు హరి ఉ ౨ ౧౮౩

చ. నాకుఁగలయట్టి బలంగము లెల్లఁ బాసి
కళా ౩ ౧౪౬

గీ. తోడి బలఁగమైనట్టి చుక్కల వలసఁద్రోవఁ,
జూప నేతెంచె నన వేగుఁజుక్క వొడిచె
మనుచ ౩ ౫౪.

సీ. నిజకుమారుల నైన నిండుబల్గము నైన విడు
తురు లోభంబు విడువ లేక
శివయోగసారము ఉ ౨. ౩౫

౩ సైన్యము
క. బలఁగము గల భూపాలుఁడు గెలని మహీ
శ్వరులబుద్ధికిని బ్రేఁగగుచున్
భార శాం ౨ ౩౫౭

ఆ. పాండ్యుఁ దశిరథుండు బలఁగంబు గల
వాఁడు భార ఉద్యో ౪ ౨౬౬.

౪ సమూహము, పరంపర.
గీ. అంతకంతకు వర్ధిల్లు హరికుమార్ల బలఁగమున
కిది చాలద న్తలఁపులోడ కళా ౩ ౧౩౦

ఉ. లంచముఁ బట్టు వంచలబలంగముచే నడ
లంగ రా. వి ౪ ౯౦.

రగడ లలిఁ జెక్కెఁ గరువలి బలంగము లవంగ
ములః. రాఘవ ౨ ౬

బలకరము. సం విణ (అ ఈ అ) ౧ బలమును చేయునది ౨ దృఢము బలవత్తరము

చ. బలకరపుందవుల్ గలుగు బక్కెనియోగి
యటంద్రు తద్భటుల్ రా వి ౨ ౪౧

వి కావలి రక్షణము (ఈయర్థము తెలుఁగు నందే)

గీ. గాలితేజీమెకంబులు క్రోలుపులులు కోదమ
సింగము త్రెంటఁ ద్రాగుడుమెకంబు లల
భరద్వాజమునిరాజనిలయమునకు బలకరం
బున్న జోదులఁగిదిఁ బొలిచె
రామా ౫ ౫౧

సీ. వరుస కింద ఆటంచు వంతు లేర్పడియున్న
బలకరంబులవారి యల లములు
శుక ౨ ౧౯

బలకాయించు. సం అ క్రి (బలము + ఇంచు సంధిని వర్ణాగమాదులు) అతిశయించు (శ ర చి ని బ్రౌ)

బలకొట్టు. అ క్రి ఆ అని శ్రుతిఁబట్టు (శ ర)

బలకొను. వి అ క్రి (బలము + కొను) అతిశయించు

గీ. నీయందు బుద్ధివాక్కర్మములను
క. అలవడఁజేయుచు నందఱు బలకొని
అలవున సేవించుచును గృతార్థులు నగుచున్
భాగ ౧౦ ఉ ౧౨౦౪

క. తలఁపఁ జతుష్పదు లధికులు బలకొని మఱి
వానికంటెఁ బాదద్వయమున్ గల మనుజు
లలఘుతములు భాగ ౩ ౯౬౪

బలజ. సం వి ఆ స్త్రీ ౧ వరారోహ ౨ యూధిక అడవిమొల్ల ‡

బలజము. సం విణ (అ ఆ అ) బలమువలన గలిగినది వి అ న ౧ పట్టణపువాకిలి పురద్వారము ద్వారము ౨ క్షేత్రము పొలము ౩. సస్యము ౪ యుద్ధము

బలద. సం వి ఆ స్త్రీ అశ్వగంధ పెన్నేరు ‡

బలదము. సం వి అ పుం ౧ ఎద్దు ౨ పౌష్టిక కర్మమునకు అంగమగు వహ్నిభేదము ౩ జీవకము వేఁగిసచెట్టు

బలదేవ. సం వి ఆ స్త్రీ త్రాయమాణ కలుగానుగు ‡

బలదేవుఁడు. సం వి అ పుం ౧ బలరాముఁడు ౨ వాయువు

బలద్విట్టు. సం వి ష్ పుం ఇంద్రుఁడు

బలపడు. వి అ క్రి (బలము + ఎడు) దృఢపడు బలముకలదగ (అధికమగ శ ర చ బల పఱచు) (వ్యవ) నీసాక్ష్యముచే అతనివ్యవహారము బలపడినది

బలప(ల్ప)ము వి ౧ గోర సాధన విశేషము

ద్వి. బలపంబు భ్రమరాలఁ బట్టిన క్రోవి యొలికి
లోపలిబూది యొగి పైల మందు
ద్వి వారిజ ఉ ౨ ౨౪౫ పం

సీ. జిలుగుఁ గన్నపుఁగత్తి బలపంబు మొగ
మాయమందు తాలపుటాకు పైలగోఁచి
వేం పంచ ౩ ౧౯౯

ఉ. కత్తెర కాలికిప్పడము కాటుకయు న్నెల
గోల చీరయుం గుత్తెపు టొట్టనంబులును
గుక్కలకట్టును బండిబల్పముల్
చెన్న ౩ ౨౯౪

౨ కరిని పలకపై వ్రాయు సాధనవిశేషము పలకపుల్ల

గీ. బడిని యూర్ధ్వదు పూజించి పలకమీఁద
బలపమున వ్రాసి వెలి వ్రాయిఁ దొలఁగఁ ద్రైచి
ఉ హరి ౩ ౧౨౨

ద్వి. పటుతరంబుగ వ్రాసి బలపంబు నంద
పండితా మహిమా ౧౯౯ పా

క. అనినఁ దనయిచ్చ నిన్నుం బొనరింపఁగడంగి
యొగి యొకనిడు బలపంబును లాతము
బొంతయు గ్రక్కున నాతని కిచ్చి వాని
గుణములు చెప్పెన్. ద్వా ౭ ౧౧౨

బలపఱుచు(ర్చు) మి స క్రి (√ బలఁడు) దృఢపఱుచు (వ్యవ) అతని యుపపాదనమును నేను బలపఱిచెదను

బలప్రసువు సం వి ఊ స్త్రీ రోహిణి (బలరాముని తల్లి) వసుదేవుని భార్య

బలభద్రము సం వి అ పుం ౧ గవయమృగము ౨ లోధ్రము లొద్దుగ †

బలభద్రిక సం వి ఆ స్త్రీ త్రాయమాణ కలుగాను గు †

లభద్రుఁడు సం విణ (అ ఆ అ) మిక్కిలి బలముగలవాఁడు వి అ పుం ౧ శేషుఁడు అనంతుఁడు ౨ బలరాముఁడు

లభిత్తు సం వి త్ పుం ఇంద్రుఁడు బలారాతి

లభృత్తు సం విణ (త్) బలవంతుఁడు

బలము సం వి అ న ౧ బలిమి సత్త్వ ౨ బలాత్కారము ౩ సైన్యము ౪ స్థౌల్యము బలుపు ౫ రూపము ౬ శుక్లము ౭ రక్తము ౮ గంధరసము ౯ దేహము ౧౦ పల్లవము చిగురు

బలముచేయు మి స క్రి అతిశయింపఁజేయు అధికముగా జేయు

సీ రంగి దేరడు చొకారపు నీలిచల్లడంబులడంబు
చీకట్ల బలముసేయ   సారంగి ౩ ౨౪

బలయిక వి (√ బలయు) పెంపు అతిశయము

వ ఇట్లు వలరాచకలయికల బలయికల సొలపు
వలపులు గొలుపు తలంపుల నబ్బలియుం
డునుం జెల్వయు నలరుచున్నంత
యయా ౫ ౧౩౩

బలయు స క్రి (సం వల్ క బళసు) పరివేష్టించు చుట్టుకొను ఆవరించు కప్పు

గీ లీల మారిఁబో నచ్చరలేమపిండు బలసి
యభినందనము సేయఁ బొలిచెనిట్లు
భార శాం ౩ ౩౩౭

గీ అమరముఖ్యు కరమర్థితోఁ దన్ను బలసి
కొలిచి నడవ శీతాద్రి కథవుండు నడచెఁ
చేర్మి   కు సం ౪ ౩౬

చ కోర్కులక్రిందు చేష్టితంబులఁ దడఁ
బెట్ట భావముల పూఁపు బయల్పడ వారి నిద్ద
ఱన్ బలసి మరుండు కుల్యారసపాకము
తీపులు గ్రోల్చె విన్కలిన్   హరి ఉ ౩ ౪

సీ నిలుపెల్ల కెంద్రుకల్పలపి సెలయుఁ ద్రవ్వు
కొని మనుతొల్పందిగున్న కెన్ని
అచ్చు రా బాల ౪౬

అ క్రి ౧ కడఁగు పూను

సీ తలతల మంచు సూత్రవతీ సతిపతి బలసి
ముందర బరాబరి యొనర్ప   దశా ౩ ౧౪౪

వ ఎమెల్లం బలసి ఎరివేష్టించి వత్తుము
భార ఉద్యో ౪ ౩౦

౨ కలియు కూడు

౭ మిత్రకాంతాపలక్షితారాత్రికములు శ్రుతి
హితద్విజకామినీసుస్వరములు మృగవిశా
లేక్షణాదత్తమృగమదములు బలసి యందు
శుభార్థాభివము దెలుప   వసు ౫ ౪౯

ద్వి వలమురి సెలవాఁడి వలయపుఁగత్తి బలసి
చూపట్టెడు పాణియుగ్మమును
ద్వి పరమ ౨ ౯౪ పా

౩ బలవంతుఁడగు బలముకలదియగు పుష్టి కలదియగు

౪ సొబలునీతియుఁ గర్ణ భుజాబలమును గూడి
తనకు సామ్రాజ్యంబీఁగా బలసి తెలియు
వాఁడై యాచే లాఱడు మనంబునం దే
ప్రొద్దున్   భార కర్ణ ౧ ౨౨౨.

గీ పసిమి నిరవొందెఁ బిందియల్ బలసె
వసు ౧ ౧౩౪ (ఎదుగు అని భావము)

౫ బలయిక ఎలసికొను

బలరాముఁడు సం వి అ పుం కృష్ణుని అన్న (వసుదేవునికి రోహిణియందుఁ బుట్టినవాఁడు)

బలవంతము. సం. విణ. (త్. వతి. త్.) ౧ అశక్యము, అసాధ్యము

ఉ. మంత్రి యొకమహాత్తమాత్రంబు చింతించి యున్నదీర్ఘమైనయూర్పు నిగుడ నెంతచింత దీని కిది మహాబలవంత, మేమి సేయవచ్చు నిందువదన. శివరాత్రి. ౨. ౩౧.

౨ ప్రబలము

క. పతిశుశ్రూషను కామినులకు బలవంతము పెఱనెయ్యములు సేయుఁ దత్సదృశములే. భార. ఆది. ౬. ౧౯౦.

సీ. ఇచ్చుట నైశ్వర్య మిట్లు ప్రాపించితి మింతటఁ బగ బలవంతమయ్యె. హరి. ఉ. ౨. ౯౪.

౩ బలాత్కారము

క. బలవంతము జూదమునకుఁ బిలుపంబడి మగుడ నగునె. భార. సభా. ౨. ౧౪౨. (శ. ర. పా. బలవద్వ్యాపారార్థముగా ముద్రి. పా.)

౫ బలుపు గలది, స్థూలము ౬ దట్టమైనది (చీకటి మొ॥) ౭ మేలుచేయునది అతిశయించినది ౮ సేన గలది

బలవర్ధిని. సం. వి. ఈ. స్త్రీ. జీవక మను ఓషధి

బలవిన్యాసము. సం. వి. అ. పుం. సేన నుపన్నుట, వ్యూహము

బలవ్యసనము. సం. వి. అ. న. సైన్యముయొక్క అపజయము

బలసికొను. స. క్రి. (బలము + కొను స్వార్థమున) పరివేష్టించు, చుట్టుకొను

వ. కొమ్మకొమ్మకుఁ బెక్కండ్రుగా నుక్కుమిగిలి లెక్కకు నెక్కుడగుచు విక్రమాటోపంబునఁ గోట బలసికొనుటయు. కళా. ౭. ౪౩.

అ. క్రి. అతిశయించు, పెంపొందు

వ. బలసికొను కోలాహలమ్ము లిమ్ముగ నందదుల నెడగలుగగన్. మను. చ. ౬. ౪౧.

బలసూదనుఁడు. సం. వి. అ. పుం. ఇంద్రుఁడు

బలస్థితి. సం. వి. ఇ. స్త్రీ. శిబిరము, పాళెము, దండువిడియుచోటు

బలా = బళా. అవ్య. ౧ ఆశ్చర్యార్థకము (దీని యామ్రేడితరూపము బలాబలా)

క. అటులు ప్రణమిల్లి దివిషత్కుటిలాలక రాచతపసికొమరుఁ గని బలా జటులా వీరికిఁ దాలిమిఁ జిటిలించియె నెప్పుడొక్కసిక వేయింతున్. శకు. ౧. ౧౪౩.

గీ. చుఱచుఱను జూచి దొర నిన్నుఁ జూచువాఁడు నంతలోనవె నీవు నన్నడుగువాఁడవా బలా పొట్టక్రొవ్వుగాక. కువల. ౫. ౬౬.

౨ ప్రశంసార్థకము

ఉ. ప్రేమను వన్నె బెట్టి వలపింగ నాయునేరాండ్రు గల్గ మమ్మోములఁ జూచునే యిఁకను ముచ్చటగా ననికే బలాబలా యేమిటిమాట నామన సొకింత యెఱుంగిరుగా వ్రజాంగనల్. దశా. – ౩౬౪.

పంచచామరము. ఓ బలాశితోడ బాల బట్టి బిట్టు మట్టి నిన్ వాళావాళిన్ వాలావాల భయాంబుభుత్కఁ దీర్చెదన్. మను. చ. ౫. ౯౭.

బలాంగకము. సం. వి. అ. పుం. వసంతకాలము

బలాంచిత. సం. వి. ఆ. స్త్రీ. బలరాముని వీణ

బలాక. సం. వి. ఆ. స్త్రీ. కొక్కెర, బిసకంఠిక

బలాకిక. సం. వి. ఆ. స్త్రీ. చిన్నజాతికొక్కెర

బలాటము. సం. వి. అ. పుం. ముద్గము, పెసర

బలాత్కరించు. సం. వి. క్రి. బలాత్కారము చేయు (శ. ర.)

బలాత్కారము. సం. వి. అ. పుం. ౧ మిక్కిలి నిర్బంధించుట, బలవంతపెట్టుట ౨ బలిమితోఁ బీడించుట, కాఱియపెట్టుట

బలాత్కృతుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) నిర్బంధపెట్టఁబడినవాఁడు, బలవంతపెట్టఁబడినవాఁడు

బలాత్మిక. సం. వి. ఆ. స్త్రీ. హస్తిశుండి

బలాదూరు. వి (హిం బలాదూర్)దిగదుడుపు

చ తమ్మికంటిబలంబుతోఁ గంటు బలాదూరని
రొయించక ఎలామూ రనిన నీ నడుమంత్రపు
దొరతనము నీబంటునెఱతనము హాస్యరసం
బున కాస్పదంబయ్యె ప్రబంధ ౭౮౮

విశే అపాయకరము చేటు తెచ్చునది

బలాధ్యక్షుఁడు. సం వి అ పుం ౧ దళవాయి సేనాధిపతి ౨ యుద్ధమంత్రి

బలానుజుఁడు సం వి అ పుం కృష్ణుఁడు

బలాబలాధికరణము. సం వి అ న (మీమాం) ఆకాంక్ష అనాకాంక్ష అనెడి బలాబలములను నిశ్చయించు న్యాయవిశేషము

బలాభ్రము. సం వి అ పుం మేఘాకారముగాఁ బన్నినసేన

బలామోటు. సం వి అ స్త్రీ నాగదమని ‡

బలాయము. సం వి అ పుం వరుణవృక్షము ఉలిమిరిచెటు

బలార(రా) అవ్య ఆశ్చర్యార్థకము

మ అయ్యంబుజానన సేబసు బలార జాణ
వు దన్నా యింత తెంపొంద కుండిన
వాఁడే మగవాఁడు నీతపము పండె న్నిండె
సౌఖ్యస్థితుల్ శుక ౪ ౧౩

శా నేఁడు నిర్భీతిన్ బాలికఁగొంచుఁ బోవ
నుచితంబే కండగర్వంబు దుర్నీతుల్
యాదవవీరసింహములతో సేనా బలారా
బలారాతి ప్రోద్భవు డింతసేసె నిది తీరా
వీరరాణ్మౌళికిన్ విజ వి ౩ ౧౬౨

బలారాతి. సం వి ఇ పుం ఇంద్రుఁడు

బలారె=బళారె. అవ్య ౧ ప్రశంసార్థకము

చ రమా సతికి బలారె పుట్టినిలుచందము
దెల్పఁ బురీంద్ర మెన్నఁగన్
పి శకుం ౩ ౨౦౧

గీ బలారె సేబాసు నాఁగ నలరుచుండుఁ
బ్రశంసార్థములుగ ఆం భా ౩ ౬౬

౨ ఆశ్చర్యార్థకము.

ఉ ఎవఁగఁ ద్రోసినన్ విడుత దీవగలాఁడి బలారె
యుక్తమా శశాం ౩ ౭౫

బలావలేపము. సం వి అ పుం బలిమివలని గర్వము

బలాశ(స)ము. సం వి అ పుం ౧ క్షయరోగము ౨ కఫము ౩ ఆహారము లోపలికి పోకుండునట్లు అడ్డగించు గొంతునందలి రోగవాఁపు

బలాహకము. సం వి అ పుం ౧ మేఘము ౨ ఒకజాతికొక్కెర ౩ ఒకానొకపర్వతము ౪ ఒకానొక ప్రళయమేఘము ౫ విష్ణువు రథముయొక్క గుఱ్ఱములలో నొకటి ౬ సర్పవిశేషము

బలి. సం. వి ఇ పుం ౧ ఉపహారము. (పూజార్థమైన కానుక, విధివిహితమైన కానుక) ౨ భూతయజ్ఞము (ఇది గృహస్థుని పంచమహాయజ్ఞములలో నొకటి ౩ పూజ ౪ భోజనము చేయఁగా మిగిలిన యన్నాద్యంశములు ౫ దేవతకుఁ బశువుగా నర్పించు జంతువు ౬ కప్పము ౭ చామరదండము ౮ ఒక అసురరాజు (ఇతఁడు ప్రహ్లాదుని కొడుకు కొడుకు ఇతని న మట్కై విష్ణువు వామనావతారమెత్తెను ఇతఁడు ఏడుగురు చిరంజీవులలో నొకఁడు) వి ఇ స్త్రీ ౧ కడుపుమీఁది ముడుత ౨ ముదిమిచేత చర్మమునందు గలుగు ముడుత ౩ గృహదారుభేదము చూరు ౪ గుహ్యస్థియందు మొలకవలెనుండు మాంసపిండము విశే (న్ నీ న్) ౧ బలముగలది ౨ బలుపుగలది వి న్ పుం ౧ ఎద్దు ౨ పంది ౩ లొట్టియ ౪ దున్నపోతు ౫ యోధ జోదు ౬ కుందము మొల్ల ‡ ౭ కఫము ౮ బలరాముఁడు ౯ మాషము ‡

బలికరుఁడు. సం విశే (అ ఆ అ) ౧ కప్పముగట్టువాఁడు ౨ యజ్ఞములు చేయువాఁడు

బలిజ(జె)=బలంజె. వి శూద్రజాతివిశేషము, ఆ జాతికి సంబంధించినవాఁడు

సీ. బలితీలవిత్తంబు పస్టైదాసరిపాలు గొల్ల
విత్తము పిచ్చుగుంటిపాలు రాములిం ౨౩

బలిజెవాఁడు. శూద్రుఁడు

వ. సెన్నడఱ కులుకులు గల బలిజెకన్నడమిటారులు ప్రబంధ ౮౭

సీ. కాఁపువాండ్రు నా నాలవవాండ్రు నా
బలిజెవాండ్రనఁ జను శూద్రసమాహ్వయ
ములు ఆం సం మాన ౨

బలితము. విణ (సం బలిష్ఠః ప్రా బలిట్ఠో)

౧ బలిష్ఠము మిక్కిలి బలము గలది

సీ. హిడింబుం డను బలితంపు రక్కసు
చెలియలను భార ఆది ౬ ౨౧౧

చ. వరుణుఁడు వైచెఁ బాశమున వైచిన నచ్చలి
తంపుఁగైదువుం గరమునఁ బట్టి దానవుఁడు
త్రమ్మఱ వైచె ఉ హరి ౧ ౩౧

సీ. బలిమికాఁడు వలుద బలియుఁడు బలిసిన
వాఁడు వలము ఒల్లిదుండు లుపు బలితము
లావరి యన బలవంతుఁడు దగరుచుండు
ఆం భా ౨ ౧౧౯

౨ స్థూలము లావైనది

సీ. కృశదైత్యజాతి వర్ధిలు నిటు లనురీతిఁ గలశంరి
శేఁగొను బలిత మయ్యె ఉ రా ౨ ౧౩౮

సీ. బలితంపు నరిపెణల్ శుక ౧ ౧౮౦

౩ అధికము పెద్దది

సీ. బలితంపు చేడ్పాటు తొలుకరియదను
క్రొక్కారునీరు దాలుపుగములయీఁద
అచ్చ రా బాల ౬౩

చ. కలికివరాటరాజపుడు కప్పురవీడెము కొక్కై
నవ్వుచున్ వలునడపంబు వానికి ఫణాధర
వల్లి దళాంతరంబునన్ బలితపుదేలు మైన
మునఁ జిన్ని వైష ౬ ౧౪౧

౪ సాంద్రము, దట్టము

క. కులుకతొలిపేల్పుఁగూటువ బలితపుఁబెన్మ్రొ
గులుఁజాలు పయ్యరకుఁ దగన్
నీలా ౧ ౨౦

చ. బలితంపుశిఖల్ విదుర్పఁగా
దశా ౨ ౨౬

౫ గాఢము

గీ. మత్స్యయంత్రశిల వందనుండును నొగలపై
బ్రమందినట్లు క్రొమ్ముగతిలఁ జాఁగి బలితంపు
మూర్ఛఁబొంద భార విరా ౪ ౧౪౩

క. అనిలజుసారథియును గురుతనయుని రథ
చోదకుఁడు నతని నాతనినిం గాని యుల్లం
బుల బలితపు దునుకు సొరఁగ ననికిఁ దొలఁగఁ
దోలిరి రథముల్ భార కర్ణ ౧ ౧౧౦

బలిదానము. సం వి అ న దేవతకు బలి నిచ్చుట

బలిధ్వంసి. సం వి న్ పుం విష్ణువు

బలినందనుఁడు. సం వి అ పుం బాణాసురుఁడు
ఇట్లే బలిపుత్త్రుఁడు బలిసుతుఁడు మొ॥

బలిపుష్టము. సం వి అ పుం ౧ కాకి
౨ చక్కొంగ (శ ర)

బలిపెట్టు. మి స క్రి బలియిచ్చు బలివేయు

వ. జమదగ్నిదురాగ్రహదుర్గకుం బలిపెట్టు
విధంబున నెట్టకేలకుఁ గేలికుఠారంబున
రేణుక శిరంబు గఱుక్కునం దెగనఱికిన
దశా ౬ ౭౫

బలిపోదకి. సం వి ఈ స్త్రీ ఉపోదకి చూ॥
బచ్చలి *

బలిప్రియము. సం వి అ పుం లోధ్రము
లొద్దుగ

బలిబంధనుఁడు. సం వి అ పుం విష్ణువు

బలిబడుట. వి మల్లబంధవిశేషము ముప్పదిరెండు
విన్నాణములలో నొకటి

వ. బలిబడుటయు రొండిపేటును బణంబును
ప్రబంధ ౮౭

బలిభుక్కు-(జము.) సం వి జ్ పుం కాకి

బలిమందిరము. సం వి అ న పాతాళము బలి
దైత్యుఁడు వసించు చోటు

బలిమి(ల్మి) వి. (√బలియు - సం. బలమ్)

౧ బలము, సత్తువ.

ఉత్సాహ. బలిమిఁ బట్టఁగలిగి పాశుపతము
దొడుగఁ జేటికిఁ గలిగె ములుకు కాయ కత్తుగల్లు
గొనఁగ నేల కు. సం. ౨. ౧౯౪

సీ. కలగుండుపడఁ జెండుకరి నైనఁ జెవి పట్టి
బలిమినైఁ జెత్తు నీ పాదమాన
మను. చ. ౪. ౩౪

సీ. ఇతని బల్మిని కాదె యెంతయు భీతులై ధృత
రాష్ట్రనందనుల్ ధృతి దలంకి
భార. ఆది. ౬. ౨౭౭

చ. కరముల బల్మిచే మెఱయు కంజహితుం
డను మేటి కెట్టితో కువల. ౪. ౧౯.

౨ శౌర్యము, పరాక్రమము.

సీ. బలిమి నీయని భూమివలయపతుల
భార. ఆది. ౧. ౮

క. ఏలయ్యా నిట్లు వచ్చితి వేలెమ్ము రణం
బులో బలిమి చూపుము
హరి. ఉ. ౬. ౨౦౭

సీ. పరవర్గదుర్గముల్ బలిమి గొనఁగ
పారి. పీఠి. ౧. ౮

౩ బలాత్కారము.

క. కామభయమునన్ మాద్రిఁ గదుసన్ వందురి
వారింపఁగ బలిమిం దత్సంభోగసుఖవిమో
హితుఁ డయ్యెన్ భార. ఆది. ౫. ౧౪౨

క. విరటుఁడు ద్రుపదుఁడు దోడుగ బరవస
మున కత్తి విడిచి బలిమి నడిగినన్
భార. ఉద్యో. ౧. ౨౫౧

౪ అతిశయము, పెంపు.

గీ. చెప్ప నిఁకఁ జేల వారల చెలిమి బలిమి
సుద. ౪. ౬౮

౫ ఔదార్యము.

సీ. దుక్కిటెద్దుల బల్మితోఁ నిచ్చు
నీలా. ౧. ౪౭

జ. బలిమికాఁడు, బలిమికొను, బలిమికోలు, బలిమిచెడు.

బలిమికంబు. వి. బెస్తలు పల్లకి మోయునపుడు పలికెడు హెచ్చరికపదము.

వ. బెస్తలు వీస్తుగా మోచి నిబ్బడుగు
మారడి బలిమికం బొడ్డిక బొట్టడి
ప్రబంధ. ౬౦౫

బలిమికాఁడు. విశే. (√బలిమి) బలవంతుఁడు.

సీ. అక్షౌహిణీత్రితయంబు బలంబునఁ బరుల
నోడించిన బలిమికాఁడు భార. సభా.
౧. ౧౩౫ (చి. ని. పా. బలిమివాఁడు
ముద్రిపా.)

సీ. బలిమికాఁడు వలుద బలియుఁడు అన
బలవంతుఁ డు దనరుచుండు
ఆం. భా. ౨. ౧౧౯

బలిమికొను. అ. క్రి. (√బలిమి) బలాత్కరించు (చూ. బలిమికోలు)

బలిమికోలు వి. (√బలిమికొను) బలాత్కారము.

సీ. బలిమికోలున నవ్వు దళుకొత్తినను మొగం
బెల్లఁ దానైనది వెల్లఁదనము
హరి. ఉ. ౮. ౧౫౯

బలిమిచెడు. అ. క్రి. (బలిమి + చెడు) క్షీణించు, బలహీనమగు (చూ. చెడు ౧౩)

ఆ. వాఁడిఁ బొదలు జఠరవైశ్వానరుఁడు గఫ
ప్రముఖదోషయుక్తి బలిమి చెడిన జాలి
మవకౌషధంబు బలమిచ్చుగతి
ఆము. ౪. ౨౩౦

బలి(లీ)ముఖము. సం. వి. అ. పుం. వలీముఖము, క్రోఁతి.

బలియించు. స. క్రి. (√బలియు-క. బలియిసు)

౧ బలపఱచు, దృఢముగా చేయు, పుష్టికల్గించు.

చ. గొఱియలమందయాఁబసుల గుంపు కృషి
క్రియ దుక్కిటెద్దుల దొడ్డి తెకెడుపెద్ద కంప
బలియించిన లోగిలి మల్లుపెండెముల్.
శం. పంచ. ౧. ౫౭౬

క. కులపతి జనార్దనునకును బలియించిరి ముగురు
నేకపత్నీవ్రతముల్ ఉ. హరి. ౪. ౧౯

సీ. సతతద్విజప్రతిష్ఠాశాలిరై బలియించు నట్టుల
లియించి గీ. ఎసఁగ వలయు సాంగ
రాజ్యమెల్ల కెత్తుగ స్వాంగరాజ్య మొక్క
రొత్తుగ నృపతి యాయుష్య వరత
ఆము. ౪. ౨౩౦

సీ. అంతఁ బలియుడు ననియట్టి యాహారంబు బలి
యింపమనె మేను ఎటువుగాను శివ. ౪. ౬౯

౨ వృద్ధిచేయు. హెచ్చుచేయు.

సీ. ఎలుకలు దులకు బలియించి పాలి
యించి బలిఁ గేరు ఎంట లంతి సరియె
నీ. ౧. ౫౨

౩ బంధించు. నిశ్చలముగ యు

చ. ప్రవరకరాఖ్యయోగి బహుభంగుల భావన
లిచ్చి మర్దనం బెనగగ ధాతు వేర్చి బలి
యించి రంబు నిశాంత మంతయు వ్యాపు
వుగఁ జేయ మైమఱచి నాతిగళోగ్మణిభూష
లెన్న దాత్రపుఖులు చేరి ఎల్కివను
బల్కదుఁ జూచియుఁ జూడ దెంతయున్
వసు. ౩. ౧౦౬

౪ కూర్చు.

సీ. వలయుసంబారలు వడియాలు బలియించి
దళమైన క్రొవ్వుతోఁ దాల బోసి
హరి. ౨. ౧౨౧

బలియు. అ. క్రి. (సం. బలమ్) ౧ వర్ధిల్లు. పెరుగు. లావెక్కు.

ఆ. అమరవరులకెల్లఁ గమలజాండం బెల్ల
బలిఁ దిరస్కరించి బలియు వడుగు గోప
సుతుల కెల్లఁ బాపుఁ బెనుఁబాము
గళము దూఁటుగట్ట బలియకున్నె
భాగ. ౧౦. పూ. ౪౭౨

సీ. కోనలోఁ బావలోఁ గుములుగాఁగ బలి
సిన పెదురు కొంపముక్రింద
దశా. ౪. ౩౭

గీ. నాకజలజాక్షి నిఖిలపేదనడుము బలిసి యుల్ల
సల్లన వలిసీమ నాక్రమించె
మను. ౩. ౧౨౧

౨ అతిశయించు. అధికమగు.

క. బలురక్కసు లెత్తిన కత్తులతో దివియలు
బలియ దుందుభు లులియన్
రామా. ౬. ౧౧౨

చ. క్రొందలిరుకటారివీరుడు దనర్పఁగఁ
బోలఁ దంతి గానిచో బలియు నెమేన
గంధరసభార్వర శీత సువర్ణ శైఖరుల్
అచలా. ౨. ౩౭

౩ ఎబిడమగు. దట్టమగు.

క. కొమరుమిగుల బలియు సుగంధము గల విరి
సోన సురపథంబునఁ దొరుగన్
రఘువ. ౧. ౬౭ (రామాయణారమున)

క. అటుగున్న మొగులు బలియుచుఁ జిటపొట
మని పొటపట చినుకులు వడి దొచ్చుట
యాదిగాగ కళా. ౪. ౭౯

౫ బలిమి బలియించు. బలుపు. బలుపుకొను.

బలియుఁడు. విశే. (సం. బలీయస్) ౧ బలవంతుడు. దేహబలము గలవాడు. (బ. బలియురు)

చ. ఈతఁడు సురేంద్రు నైన బలియుండు
హిడింబుడు భార. ఆది. ౬. ౧౯౪

మ. బలియుండా సొబగుండు భావభవదర్ప
భ్రాంతుఁడై వచ్చి
భార. విరా. ౨. ౨౭౧

క. అమితోన్నతిఁ గనియె నృపప్రమద మను
గుణప్రసన్నవనుని వలనం గొమరు మిగుల
బలియు సుగంధము గలవిరిసోన సురపథ
మునఁ దొరుఁగన్
రఘువ. ౧. ౬౭ (భారతార్థమున)

౨ శూరుడు.

క. బలియురగు రాజులును గాక నిలువక తెర
లంగ వీర నీప్రాపున శత్రులఁ దాకో
దలంచి కృపాదులు నిలిచిరి
భార. కర్ణ. ౩. ౨౩౦

క. క్షత్త్రియులఁ దొల్లి యలుకకుఁ బాత్రము సేసి
తెగె వాఁడు బలియుఁడు గంగాపుత్త్రుఁడు
పుట్టుమి గాక భార. ఉద్యో. ౪. ౩౧౩

౩. సమర్థుఁడు.

చ. తడయక మందు దైలపరితప్తకటాహము కేలు
దామరం దొడికిలి పట్టి రాహువు విధుం
గబళించినరీతిఁ జాపఁ బ్రొమ్ముడుఁగున
కేఁగు భద్రకరిమాడ్కి సుధన్వుఁ డుచొచ్చి
బిట్టుగా మడికెడిమాసెతొట్టి బలియుర్
హరిదాసులు నత్యసంపదన్
జై. భా. ౪. ౧౩౩

బలివారు. మి. అ. క్రి. పెంపు

క. అలరు విలుకాని కొడుకవు బలివారఁడె
వాఁడె పట్టి బాణుఁ డుషామం గళసూత్ర
వైభవము నీ కల గాచెంగాక
జై. భా. ౮. ౧౬౩

క. మీ రీ కొండికపాపని బలివారుండని సెల
వొసఁగఁ గింకరులు రభసమునన్
జై. భా. ౭. ౪౦

బలివి. వి. ఒకానొక చెట్టు.

వ. నేరేళ్ల మారేళ్లఁ గలువుల బలువులఁ గొడి
సెల నొడిసెల వందుగుల బిందుగల
పి. శకుం. ౨. ౧౪

బలిష్ఠము. సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి బలము గలది. వి. అ. పుం. ఉష్ట్రము. లొట్టియ.

బలిష్ణువు. సం. విణ. (ఉ.) అవమానితుఁడు.

బలిసద్మము. సం. వి. న. పుం. పాతాళము.

బలిహరణము. సం. వి. అ. న. భూతయజ్ఞము.

బలీకము. సం. వి. అ. పుం. చూరు.

బలీయము. సం. విణ. (స్. యసీ. స్.) ౧. ఎక్కువ బలము గలది. ౨. మిక్కిలి ముఖ్యము. ౩. మిగుల ఫలకారి.

బలీవర్దము. సం. వి. అ. పుం. ఎద్దు.

బలు. విణ. (క. బలు వృత్తియందు బలువు శబ్దము లోని 'వు' వర్ణము లోపింపఁగా మిగిలిన రూపము.) ౧. బలిష్ఠము. బలముగలది. లావు. (హల్లు పరమగునప్పుడు దీని యుత్వమునకు లోపము వికల్పము.)

వ. అమ్మహీపతి పడవాళ్లం బనిచి బలుమావు
తులను బలంబులను బహిరంబునకు వెడల
నియోగించిన భార. భీష్మ. ౧. ౭౨

మ. బలుక్రొంపుటనంటికొప్పరపుఁ దిప్పల్ గప్పి
యుప్పొంగు జాల్గలగొజ్జంగులనీరు
వసు. ౧. ౧౩౪

౨. అధికము.

చ. టక్కరి బలుమోపు మోచునయగారితనం
బది యుట్టిగట్టినన్ ఉ. హరి. ౪. ౪౬

గీ. ఆదరి యుడివోని బలుసిరు లిడెడునట్టి గట్టు
దొరపట్టి నీలా. ౧. ౨

ఉ. కాలుచేతిఁబల్ త్రొక్కుల
అము. ౨. ౮౭

౩. పెద్దది. గొప్పది.

క. మండెడుబలుసారగమున గుండియ వగులంగ
నేసి గూల్చితి దీనిన్ హరి. ౮. ౫౪

చ. మిడుతలపిండువోలెఁ గడుమిక్కిలిగాఁ బలు
మూఁకఁ గూర్చి హరి. ఉ. ౨. ౧౨౬

గీ. బెదరి చేరని బలియుని బిగియఁ బట్ట కతని
వైవడిసే వచ్చి హత్తఁ జేఁత క్రమము పెనఁ
గడు బలుమీనుత్రాటఁ జేఁదు కొద్దు
గాలంపువేఁటకాఁ డుపవ గాఁడె
అము. ౪. ౨౫౪

క. బల్కీరముచే రాఘవ. ౪. ౨౨

౪. దీర్ఘము. పొడుగుగలది.

సీ. ఎలఁకెదు కారాకు లలితాస్థిచయముగా సోలు
కొమ్ములు బలుకేలు గాఁగ కు. సం. ౪. ౪౫౪

౫. తీక్ష్ణము. వాఁడియైనది.

గీ. అర్థచంద్రబాణంబున యాదవేంద్రుఁ డేసి
తోడన బలుదూపు లేదు నఱకి యతని
వేగంబు మాన్చి ఉ. హరి. ౩. ౫౯౨

క. చేసిన నా పోయిన కార్యంబు విన్నవించిన
విజయుండు బలు కెంగంబుతోఁ దానికి
నుత్తరంబు పలుకం దొడంగిన వారించి వారి
కోదరుం డిట్లనియె భార ఉద్యో ౨
౧౨౩ (కోపసూచకమని భావము)

క్రి. విణ. మిక్కిలి

మ. జల్లుపయ్యెంటిలోన్ గులుకున్విచ్చుపు
గబ్బినిబ్బరపుఁ జన్నుల్బల్మిటారింపగా
దశా ౨ ౩౫౧

జ. బలుగుత్తి బలుహజ్జమోకము

బలుఁడు. సం. వి. అ. పుం. ౧. బలరాముఁడు
౨. ఇంద్రునిచేత హతుఁడైన యొకానొక రాక్షసుఁడు

బలుగు. వి. ఉపశాఖ, చిన్నకొమ్మ

సీ. బలుగు గోల బరగు చెల యన నుపశాఖ
చెలంగు ఆం. భా. ౨ ౩౮

బలుగుత్తి. వి. (√బలు) సస్యవిశేషము

ద్వి. పొలుపు గైకొనక కప్పురభోగి క్రేఁగ
బలుగుత్తి కడుమెత్తఁ బడి మొత్త ముడిగ
విష్ణుమా. పూ. ౩ ఆ. (౪ ౮)

౨. ధాన్యవిశేషము

సీ. గొబ్బికాయలు బలుగుత్తులు పాలమీఁగడలు
శ్రీరంగాలు కామదాళ్లు హంస ౩ ౧౨౭

బలుగూటిబొద్ది. వి. ఒకజాతి కూరాకు మొక్క

చ. దుస్సరి బలుగూటిబొద్ది చెలి చల్మిడి
హంస ౪ ౧౩౨

బలుజీవి. వి. (బలు + జీవి) బలిష్ఠమైనచైతన్యము
దృఢమైన జ్ఞానము

చ. విని బలుజీవి వోయి మది విహ్వలమై
భార మౌ ౮౧

బలుపారు. అ. క్రి. (√బలుపు) పెంపెసఁగు
అతిశయించు

చ. అనిలసుతుండు పూన్కి బలుపారఁగ
గొండొక దీర్చు పేర్చు నొందిన భుజసంపదం
గాఁతఁ దీర్పఁగ నింకఁ గడంక నుండునే
భార శల్య ౧ ౫౪

బలుపు(ల్పు). వి. (√బలియు) ౧. దార్ఢ్యము
బలము

సీ. శత్రులకడ బుద్ధియు బలుపు గలుగు వారల
నెఱిఁగి భార ఆ క్ర ౧౬౬

క. అనిఎలికిన ఖరుతో నమ్మహేంద్రులపొలుపు
బలుపు మహిఁ బంచవటంబున మన్న తెఱఁగు
చెప్పిన భారా ఆర ౧ ౧౫౭

చ. అనవిని యుల్లనవ్వుచు బలానుజుఁ డాతనిఁ
జూచి రోమ నీ పనికిఁ గడంగుచో హరుఁడు
బల్పున సంకిలి గాఁగ గడ్డపాటునకు
దొడంగ నేనియుఁ గడుం బ్రియము
వారి ఉ ౮ ౮౪

సీ. ఎదిరిపకోడి ముస్నవసి యూకెలు పెడ కాళ్ళ
గాఁడ్క సురుబడి వేసి దేసి యది వేయ
మదికినక్క వడరి బల్పునఁ బట్టి కబళించి
యందంద కదిమి కదిమి దశకు ౭ ౩౩

౨. పుష్టి, పీవరత్వము

క. అలుపున్ సొలుపున్ వేఁట తలఁపున్
జక్కొనల వలుపుఁ దనుమధ్యమునం బల
పున్ మై తెల్పున్ కవి పొలుపు గ్గాంచి
గుసగుసలఁ బోవుచుఁ గాంతల్
ఉ వారిథ ౨ ౭౨

రగడ. ఎరగా మధుమదనులకు బలుపులును గెలు
పులును బెరిగి యువయువతులకుఁ బిలు
పులును బొలుపులును రాఘవ ౨ ౬

౩. బడాయి, డంబము

చ. మత్స్యనాథు పసులఁ బట్టి యుద్దారలతోఁ
జెడి పాఱితి కర్ణ యిప్డు కయ్యపు బలు
పాడె దిప్డు మన యర్జును నమ్ములు దుష్ప
వట్టెనే భార కర్ణ ౨ ౨౫

౪. ఏపు, విజృంభణము

వ. అట్టియెడ నకులనందనుం డగు శతానీకుండు
బహుప్రకారబాణంబుల వివిధ విక్రమ క్రీడ
నలుపు బలుపుఁ గనుంగొని
భార భీష్మ ౨ ౪౦౫

౫ అతిశయము

చ ధృతి బలు పొప్ప నిల్చి సహదేవుఁడు శ్రేఁకని
నారసంబుఁ గ్రూరత నుర మాడ సేయ నది
రక్తము సోఁకక యుచ్చి పోవుడున్
భార భీష్మ ౩ ౩౭

గీ హరి యొకండ జగత్కర్త యఖిలభర్త విశ్వ
సంహార్త భోక్త వివేకయోక్త తలఁపు బలు
పును గొలుపును దెలుపు   నృసిం ౪ ౧౦౩

వ గెలుపు బలుపు లిగురొత్త
అచ్చ రా యు ౩౬౪

విణ ౧ బలిష్ఠము మిక్కిలి బలముగలది బలము
కలవాఁడు

సీ బలుపు చేనిక కొమ్మటల వలపైఁ ద్రోవఁ
దవిలించి కట్టిన సవరములను
యయా ౧ ౧౧౯

సీ ఎఱ్ఱజర్లమిడిగ్రుడ్లు నెగు పెడతలచండ్లు పలు
చనిడొక్కలు బలుపుబరులు ప్రబంధ ౧౩౩

౨ దృఢము

సీ బలుపైన దుర్గముల్ పంచేంద్రియంబులు సరవిఁ
ధైర్యంబు సర్వబలము   నీతి ౭౧

క తలుపులు బలుపుగఁ బెట్టించి దెసలు వరి
కించి వెసన్   భా ర యు ౧౭౩౦

౩ సాంద్రము దట్టము

గీ కురులకప్పున నెలదే వయిరులు బెరసి
మరులుగొలుపంగ మరుచేతియురులు దగిలి
కన్ను గానక మాఱుమగండు మగఁడు
బలుపుఁ జీకటిఁ దప్పంగఁబడి విసువఁగ
విక్ర ౭ ౬౩

ఉ మబ్బు త్రోవకుం బలుపుగఁ గ్రమ్మి దు
మ్మొగసి పాఱె వడిన్ సురగాడ్పు
పెంపునన్   అచ్చ రా కిష్కి ౬౦

ఉ సూత్ర మోజకుం బట్టుచుఁ దట్టియ
ద్దరులు బల్పుగఁ జేయుచుఁ గట్ట రాపడన్
మట్టుచు రాజనార్థ శతమాత్రము గట్టిరి
వాఁడు వానరుల్   భా రా యు ౨౮౨

౪ సహాయము తోసట

మ బలదేవుండును సత్యకప్రముఖుఁడుఁ బ్రద్యు
మ్నుండునున్ లోను గా బలువై తో
నడువన్   హరి ఉ ౫ ౫

జ బలుపారు బలుపుచూపు బలుపెక్కు బలు
రక్కసి

బలుపు(ల్పు)కొను. అ క్రి (బలుపు + కొను
స్వార్థమున) అతిశయించు

ద్వి తలఁప బిడ్డఁడె వీఁడు దయ్యంబు గాక
లుమాఱు నీరీతి బలుపుకొనేల
ద్వి పరమ ౩ ౧౫౧ పొ

చ పరిభవ చింత చిత్తమున బల్పుకొనం
భా రా యు ౮౩౦

బలుపుచూపు. అ క్రి (√ బలుపు) బలియు
స్థూలత్వము నొందు

సీ కటికుచంబుల నీర్ష్యఁ గాంచనే నేఁడైన
బలుపుజూపె నదేమొ యలఁతి నడుము
దశా ౮ ౧ ౧౪

బలుఎక్కు. అ క్రి (√ బలుపు) అతిశయించు
పెందుకొను

క తెలుపెక్కు దిశలు వెన్నెల బలుపెక్కఁ
జకోరికలకు బందువు లయ్యెన్
రుక్మా ౪ ౧౩౨

బలురక్కసి. వి (బలుపు + రక్కసి క ర)
ఒకజాతి ముండ్లమొక్క (బలురక్కస చిని)

బలువి(ల్వి)డి. విణ (బలుపు + ఇడి స్వార్థమున)
బలాఢ్యుఁడు శూరుఁడు

సీ బలువిడి యనఁగను బల్లిదుండనఁగను దండి
వాఁడన బలాఢ్యుండు చెలఁగు
ఆం భా ౩ ౧౧

వి ౧ శౌర్యము పరాక్రమము

చ అజావిగోమహిషవర్గములన్ బహుభూష
ణంబులన్ బలువిడిఁ గప్పముల్ ధరణి
పాలురచేఁ గొని   భార ఆది ౫ ౩౯

చ. దొరఁకొని దివ్యబాణములు ద్రోణుఁడు
బల్విడి నైంద్ర మాదిగా వరుసయి చేయ
భార ద్రో ౫ ౨౬౩

ఉ. కాలకుఁ బట్టిరో సురలు బల్విడి నాపయి
నెత్తిరింత రయో చేవిధ మైతివే
కు సం ౧౦ ౫౧౪

క. కరికాలచోడనరపతి వరగంగ నిజలాంఛన
ములు బలువిహిమవద్గిరితటముల నేతుమహీ
ధరతటముల నిలిపెం బక్రధరతుల్యుండై
శా ప మ ౫౭ ౧౧౪౬

౨ ఉద్రేకము

క. ఇదుమలఁ బదమూఁడేడ్లుం బడి కుదుఁ
గోపించి వచ్చి బలువిడి నీకవ్వడిఁ దఱియ
నుతికి వడి నిప్పుడె భార విరా ౪ ౨౫౩

క. వనబలము గదియు బలువిడి గనుగొని యర్జు
నుఁడు దొలఁకఁ గవియఁగఁ జేరుబ్బునఁ
దాఁకె వారిసైన్యము
భార ద్రో ౧ ౧౩౭

౩ సత్తువ

క. వాయువు లువిడిఁ గుజములఁ ద్రోయు
తెఱంగున ఉ రా ౩ ౧౫ (బలువడి
ముద్రిపా)

౪ విధము రీతి

గీ. కవిసుసంగినమృత్యువు కరణి యంత కాల
రుద్రునికైవడి కాల దండధరుని బలువిడి
యలవడు దురము లోన నిర్వ ౧ ౪

౫ వేగము

ద్వి. కాల వాపోవుచు బలువిడి వేగి హాలింగ
హాలింగ హాలింగ యనుచు
బస పు ౩ ౪౯౧ పం

చ. కోదులకును జేయి వీచి మును దోల
నతండు రథంబు బల్విడిన్
భార భీష్మ ౨ ౨౫౦

వ. అద్దనుజకరాదులప్రతిహతంబయి బల్విడి
మీఱి వచ్చి తాఁకిన నిట రాముకోనఁ
దొరఁగన్ రుధిరంబు మహోద్భుతంబుగన్
భా రా అర ౧ ౨౦౧

౬ బలాత్కారము

ఉ. రంగదుదారకీర్తి యగు రక్కస గంగనఁ
బెన్ జలంబుపై భంగ మొనర్చి వన్మజన
పాలుఁడు బల్విడి నాఁచికొన్న రాజ్యాం
గము లెల్ల నిచ్చి నిర్వ ౧ ౪౧

దండకము పెనుంజిల్వనై బల్విడిన్ జంగి
లిన్ మ్రింగునై తేయువారన్ వడిం దొచ్చి
పారి ౩ ౩౭

క్రి విశే ద్రు ౧ శీఘ్రముగా వెంటనే

మ. జ్వలనజ్వాలికలాత్మసన్నిహితకళ్యాత్కాంతి
సంరక్షకై జలదుర్గస్థలి నిల్వ బల్విడిఁ దమ
స్పందోహముల్ వచ్చె నా
రాజ చ ౨ ౬౩

ఉ. దేవర నన్నుఁ బంపు మవలీలఁ ద్రివిష్టప
మాక్రమించి సురరాజును బల్విడిఁ బట్టి
తెచ్చెదన్ ఉ రా ౪ ౨౬౫

శా. వసిష్ఠముని యాగోవుం బ్రబోధింప హుం
కారం బప్పుడయట్ల చేయ శకుల్ కాంభో
జాలున్ బల్విడిన్

వ. యోనిప్రదేశంబున యవనులను శకృత్ప్ర
దేశంబున శకులును నవతరించి
భా రా బాల ౫౫౩

౨ అత్యంతము మిక్కిలి

చ. బలువిడిఁ బాపకర్మములపై మన మూఁదక
దుర్జనక్రియల్ వి పు ౧ ౯౫

సీ. లువిడిఁ జెనులోయఁ బడిన క్రొన్నెలకాల
చలులలో నిఱుగిడఁ దఱచు మెఱచు
వసు ౨ ౨౧

౩ బలాత్కారముగా

ద్వి బలువిడి నంటఁగఁబట్టి ప్రాఁగొమ్మ నలఁచిన
ట్లాలింగనంబు గావించి
రం రా ఉ ౪౧ పా ౨౫ ౮౦

జ బలువిడిగోను

బలువిడిగోను అ క్రి (√బలువిడి) అతిశ
యించు అధికమగు

తరువోజ బలువిడిగోని జాజుబాష్పోదకముల
బాల కన్గవ వే డిపగవాఱులొప్ప దల
ంచె కు సం ౫ ౫౭౨

బలువు(ల్వు) వి (సం బలమ్ క బలు) బలము
శక్తి

క ఆతత లు డగు భీష్ముని చేతి బలువు
ద్రోణునంప పెల లవియుటయుం జాతు
రటురిండు భార ఉద్యో ౪ ౧౯౨

ద్వి ఎరగినపెనుగాలి బలువున జనీ
బస వు ౭౫ పా ౫ ౮౦

చ అలర బలన్తుయముగ్ధుకొడుకై తగు విక్ర
మునిండు ర వణు బెలు చగు కుంభకర్ణుని
విభీషణు గా చినవారు మీాతే బలువున
నెల్లెడల్ గెల్చ యయా ౨ ౯౧

విణ ౧ అధికము మిక్కుటము గాఢము

ఉ వలంబున పాండవకోటి కెప్పుడుం జిలు
దలంచిరో బలువు సేసితి వైరము నాకు
నింక నీ వీటికి వారివీటికిని పెక్కునమర్యాదు
కయ్య మొప్పగుస్ భార భీష్మ ౩ ౪౪౯

(బలువుసేయు — పెంపొందించు అని భావము)

క ఎడమట పెటసంజ నిండె బలువుగ మతి
యుస్ యయా ౨ ౯౯

చ చిదియవు కొండపై బడి జీమ చిటుక్కు
నినం గరంబులుం ఒదములు దోశయుం
దలయు బల్విగుప్రాన్కు నడం తోకింత
యుస్ గదలక నిల్చిరొయిడ్య నుర గింబడి
పోవగ సేర్తు లాగుకై నుదకములోని కిట్టి
తెఱఁ గున్నదిరో పెరన్త్వకోటికిస్
హరి ఉ ౫ ౨౦

చ అతఁడు ప్రదీప్తకోపముఖుఁడై పటుశక్తి
నురంబు వైచినన్ పతి యురదంబు పైఁబడిరో
బల్విగుమూర్ఛ మునింగి
భార శల్య ౧ ౨౪౧

సీ ఎదలోన బలువంత లెంతబల్మెన యున్నఁ
జెలుల కావంతైనఁ జెప్పఁబోదు
గంధ ౧ ౯౭

౨ దృఢము సడలనిది

క ప్రేమ కుల పావనిఖునసంధులు బలువుగ
బంధించి ఎట్టి పైపై దివియన్
భా ౧౦ ౺౦ ౪౧౭

ద్వి ఎన్మిది వదనముల బలువుగా నాక్రింది
ఎళ్ళిమనాళి తిలక్రిందుగా జొట్టి
ద్వి ఎరవు ౨ ౪౪ పా

సీ మహాగ్రాహ మాతనిపాదకమలంబు
బలువుగా గఱచి తిగువ వై భా ౫ ౧౦౩

జ బలువిడి

బలువుఁడు విణ బలవంతుడు బలియుఁడు
(చి ని శ ర ప్రా)

క అడవిలోపలిరె జ్యా మది రొల్ల మన రాదు
బలువుడు పైకొన్న బాధసేయు నీతి ౭౪

బలుసు వి ముండ్లు గల ఒకజాతి చిన్న చెట్టు (ఇది
వర్ష కాలమున ఫలించును దీనిపండ్లు ఎఱ్ఱగా
నుండును) కానమర్దము † (గాంగేరుకము
అని శ ర)

మ బలుసుల్ పండెను దొండముక్కవడిరొక్
ప్రాసంగు జేల్ శివ రా ౪ ౧౯

సీ వెలగపండులు ప్రుల్లవెలగిపండులు తెలి
పండ్లు నంకెనపండ్లు బలుసుపండ్లు
కాశీ ౩ ౯౯

సీ బలుసు కార కసివెంద యనఁ గాను
మర్దము అం భా ౨ ౯౩

బలుహాజ్జమొకము వి (√బలు) ఏనుఁగు
(శ ర చి ని) ఇట్లే బలువంజమొకము

క పలుగొమ్మల మెక మనఁగా నిల నొక్కఁడు
మెక మనంగ నేఁగ నంగా బలుపంద
మెకము వా కిరియుప్పాకివా
అం సం తిర్య ౨

బలూలుఁడు. సం విణ (అ ఆ అ) బలవంతుఁడు (వాచ)

బలెం. అవ్య ద్రు ఇవార్థకము

(క) ఉపమావాచకము (ఇది ప్రథమాదివిభక్త్యంతముల కనుప్రయుక్తంబై సాదృశ్యార్థము నిచ్చును)

చ జలదముఁ బాయు క్రొమ్మెఱుఁగుచాడ్పున
నాయకరత్నకూన్యపై యలకదు వారవల్లరి
క్రియఁ వారిజాంకుఁడు లేని రాత్రియుం
బలె రవి బాసి గావిలెడు పద్మిని పైవడి సంత
సొంది వర్తిలెడు ఎతివ్రతల్ వసుమతీసుతఁ
గాంచి దశాస్యుఁ డిట్లనున్
రామ ౫ ౧౪౪

క మనియె బలిబలె శౌనకళమదమ కుల
సైపుణి ఘణికి పుచ్చుకొనియె మురారీ
బహు ౧ ౧౨౦

క ప్రామికుకులపూఁబోఁడుల సీమంతపు జెంది
రంబు చేబలె వరుణ శ్రీ మించు గతని ఎద
ముల బామామణి యొార్థ ఎయి డిపావు
దొడిగన్ పారి ౨ ౪

(చ) ఉత్ప్రేక్షావాచకము

చ అనిమిషపట్టణంబు పురహార్మ్యపతాకలు
మువ్వ్రమోఁతతోఁ దవగ్రవాఎం క్తిపై గల
కతామరసంబులఁ గప్పఁ గ్రింద నుండును
నిజలక్ష్మి చేసరి పణల్ మెఱయంగఁ
దదీయలక్ష్మికం కను మొగమెత్తి చూచు
తతిఁ గన్నులు కేలికి మాయగా బలెన్
ఆము ౨ ౧౫

క నృసింహనృపసం క్రందనుసత్కీర్తి చతఁ
గడలి త్రిలోకి, మందస్మితంబు చేఁ బలె
నరస ౫ ౪౩

ఉ ఫణీంద్ర కన్యలు నృసింహు నమంద
యశోమరందనిష్యందము గ్రోలు చుందురు
విషాగ్ని వహింపగ లేమికిం బలెన్
నరస ౫ ౭౨

బలే. అవ్య ౧ చూమి

(క) నిశ్చయార్థకము

చ అతండు ప్రాలినదాఽ ప్రాల కుండిన బలే
కుముకోఁటులకుం ప్రియుం జగున్
భార ఉద్యో ౨ ౯౪

మ అక్రోశించుచుం జత్తు రక్కఁడ నయ్యం
ధులు మాఁడుపాతకము లింకం జెందు
నన్నుంబలే భా ౧ ఆయో ౧౭౭

చ ఎట్టుకొనిచా గఱగన్న బలే యెఱుంగు
ఉ వారి ౪ ౪౯

శా నినుం గాయఁ ం డావిర్భూతరతిం ధను
ర్లతికఁగా నంగీకరించుచుం బలే పూవింట
న్నిషదాధినాథుఁ గెలువం బూనంగి రాకుం
డుటన్ నైష ౨ ౯౯

(చ) ఆశ్చర్యార్థకము

క మీ సేగు లెల్ల నచ్చెద వేఁరకుఁడు మీరు
లేక వేగుట మాకున్ జేసెం జేయఁడు
బాలకుఁ డాసురపుంజనులు నిజము లని
యెదరు బలే వారి పూ ౫ ౨౩౦

గీ ఇన్ని గుణములు గలిగిన యన్నరునకు వన్ని
గుణములు గా బలే యవగుణంబు లకట
యత్యంతనిర్దయుం డగు విధాత యచ్చుల
మునఁ బరాఙ్ముఖుం డయ్యె గేని
కాశీ ౪ ౩౪

బల్బజము సం వి అ పుం తృణవిశేషము మొదవ గ్గీ (క ర)

బల్య. సం వి ఆ స్త్రీ ౧ అశ్వగంధ పెన్నేరు గ్గీ ౨ అతిబల గ్గీ

బల్యము. సం విణ (అ ఆ అ) ౧ బలము గలది ౨ బలమునిచ్చునది వి అ న ౧ శుక్రము, రేతస్సు ౨ బలసాధనము

బల్ల. వి ౧ దారుఫలకము కూర్చుండుటకై కాళ్ల మర్చిన యొత్తుపలక (శ. ర క్రా)
(వ్యవ) చేను కెళ్లుసరికి వాఁడా బల్లమీదనుండి లేచి నిలువఁబడెను ౨ కడుపులోని దుర్మాంసపు బిల్ల
సీ బీదవరాలతోఁ బెరుఁగువాఁగడుపులో బల్ల నల్లడలయందుఁ ద్రుళ్లిపడిఁగ గీ బేఁగదన యిల్లు పెడలె నా వృద్ధవేశ్య శుక ౩ ౩౦
ద్వి పిల్లికన్నులు బల్ల పెరిగినకడుపు గిల్లచూపులుఁ జాల గిటికొన్న బొచ్చు
నవనాథ ౩ ౧౪౯ పా ౨౫ పం
౩ తూము నాలుగుకుంచముల కొలతమానము ద్రోణము (కుంచము శ ర)
గీ తోఁచు జోరామయ బునఁ దూమునందు బల్లయనువట్టి మాట అం భా ౩ ౫౭
గీ తూము మంత ముకుసంబు బల్లకుంచము పోల తవ్వ పడి యడ్డ ధాన్యములు కొలుచు వానికిఁ దగును అం సం మాన ౫౨
జ బల్లకట్టు బల్లకూర్పు

బల్లకట్టు. వి (బల్ల + కట్టు) పెడలుపైన అడుగు గల పడవ (శ ర క్రా)

బల్లకూర్పు. వి (బల్ల + కూర్పు) బల్లలను దగ్గఱగా చేర్చి మేకులు మొదలగువానిచే బిగించుట (చి ని)

బల్లకో(గో)ల = బల్లెకోల. వి (సం భల్లః హి భాలా = బల్లెము-బల్లెకోల) పొడిచెడు ఆయుధము బల్లెము
ఉ [illegible]ల్లపు బల్లకోలల ముదుంగవు మేటి కటారిపోటులన్ భలము లచ్చుటన్ హృదయభల్లములై తగు భిల్లకోటికిన్
చంద్ర ౨ ౧౦
ద్వి భాషాప్రణీతమ న్బలుబల్లగోల సేషణా త్రయ మనుపెలుఁగక నొండిచి
బస పు ౫ ౮౧౭ పం
జ బల్లలకోలలువాఁడు

బల్లకోలలవాఁడు. వి (√బల్లకోల) బల్లెము పట్టువాఁడు
ద్వి జాలవారిని దివ్వటీలను బల్లగోలలవారిని గుడిపూజరులను బస పు ౩ ౫౧౦ పం

బల్లణము. వి వాద్యవిశేషము
ద్వి మలపంబు ముఖవాద్య మిల బల్లణంబు, బొల్లావణియు మలపును విమర్ద్వాణము
పండితా పర్వ ౩౮౩ పా ౧౯ పం

బల్లాడదట్టీ. వి ఒకవిధమగు కాసె (శ ర, క్రా)
వ పచ్చపట్టు బల్లాడదట్టీలలీలఁ జాల పెఱుచు కొఱపు మిగులు పెంగలిగములగు మురుల నడుమ కళా ౬ ౨౪

బల్లానితెట్టులు. వి బ వస్త్రవిశేషము
వ చలి కప్పడంబులు సకలాతిగుడారములు బూర్నీసులు బల్లానితెట్టులు ఆదులగు పటవిశేషంబులు ప్రబంధ ౬౦౫

బల్లి. వి. (సం పల్లీ క పల్లె) గృహగోధిక, తఱచుగ నిండ్లగోడలపై ప్రాఁకుచుండెడి ఒక జాతి సరీసృపము (ఇది శకునము దెలుపును)
చ ఉమ్మలికమ్మున గొంతి యింతకున్, బడు గయి పాలలోఁ బడిన బల్లివిధంబున నుండ కుండునే భార ఉద్యో ౩ ౧౩౫
ద్వి ఎల్లెడ శుభములే యొసఁగు నీ కనుచు బల్లి దీప్తంబుగాఁ బలికెఁబో చెవిక
రం రా అర ౧౯౫ పా ౧౮ పం
సీ బల్లి యన నొప్పును గృహగోధిక
అం భా ౨ ౭౮
జ బల్లిపఱ

బల్లిగట్టు. వి ఆయుధవిశేషము
రగడ బల్లిగట్టుల గడల ప్రభలు క్రమ్మంగ నింగి పి కథుం ౩ ౨౨౫

బల్లిదము. విణ (సం బలిష్ఠమ్) బలిష్ఠము, బలము గలది
గీ కాముఁ డను బల్లిదపు వేఁటకాని కారిఁ బడుట కింతయు నా సింహబలుఁడు దలరి
భార, విరా, ౨ ౨౪.

గీ బల్లిదంపుటాఁబోతులు పెల్లుకేఁగి తోడరి
త్రోచి తొక్కఁగా
హరి పూ ౫ ౧౭౩

క గొబ్బున లేచి భుజంబులు దబ్బునఁ జఱచు
కొని బల్లిదపుదిట మెఱఁగన్ నీలా ౩ ౬౨

బల్లిదుఁడు. విణ (సం బలిష్ఠః క బల్లిద) పరాక్రమశాలి శూరుఁడు

గీ పరశురాముని గెలిచిన బల్లిదుండు భీష్ముఁ
డవనీశ లీతని పేరు వినినఁ బాఱుచుండుట
యెఱుఁగవే భార ఉద్యో ౨ ౨౦౯

చ ఇది యొకఁడేల యీజగము లిన్నియుఁ
జెన్నునఁ గన్నతల్లి బల్లిదుఁ డగు శౌరిపే
రురములీల మెయిం దనయాట యిల్లుగా
ముదము దలిర్ప నొప్పెసఁగుముద్దియ యీతని
కూఁతురక్కట యీ యుదధివరేణ్యు పుణ్య
మునఁ గాంచెఁ డెందున నీడు గల్గునే
నృసిం ౩ ౬

౨ బలవంతుఁడు

క తల్లియుఁ దండ్రియు నితరులు బల్లిదులై
తోడ నాడుపడుచులు నడుమన్ దల్లడపడు
తైకల మిది వ సిం ౧ ౧౧౨

చ అది యట లుండె నీయన మహామహుఁ
డర్కజుచెంత నుండి బల్లిదుఁ డగు వాలినేల
విదళింప కుపేక్షు యొనర్చి
ఉ రా ౫ ౭౧

సీ బలువిడి యనఁగను బల్లిదుం డనఁగను
దండివాఁ డన బలాఢ్యుండు చెలఁగు
ఆం భా ౩ ౧౧

౩ అధికుఁడు గొప్పవాఁడు

క తొల్లిటి తపసులకంటెను బల్లిదుఁ డీతండె
పో తపశ్శక్తి ననంతె ల్లగు దృఢనిగ్ర
సలుప భోజరా ౮ ౭

క. పెనుమినుకుకొవలు తెలివిం, గనుఁగొను బల్లి
దునకైనఁ గనరాని విభుం గనుఁగొంటిమి
మే మిప్పుడు అచ్చ రా బాల ౬౫

సీ బలుద బలియుండు బలిసినవాఁడు
బలము బల్లిదుండు బ్బలవంతుఁడు తనరు
చుండు ఆం భా ౨ ౧౧౯

బల్లిపఱి వి (√బల్లి) బల్లులపరంపర

సీ ఇర వొందు లోలార్కుఁ డెం దుర్వి
శూన్యమై బలుచుక్కగమి బల్లిపఱులు పూన
చంద్ర ౩ ౮౧

బల్లు. వి ౧ తెల్లవాఱుటయం దగు అనుకరణము

ఉ జలజాతజాలముల్ మొల్లమి పల్లవిల్లఁ
దమము దమముందటి కోటి కేఁగఁగా
బల్లునఁ దెల్లవారె రా వి ౧ ౮౭

ఉ బల్లునఁ దెల్లవాఱిన నృపాలుఁడు మంత్రుల
బిల్వఁ బంచి సారంగ ౧ ౩౦

౨ విఱుగుటయం దగు ధ్వని కనుకరణము

క పాదంబులు పెట్టుడుఁ ద త్పాదప ఘనశాఖ
విఱిగి బల్లన నచ్చైచ్చర్నాదమున దిక్కు
లద్రువఁగ భేదిల్లె విహంగ తతులు భీతిం
బఱవన్ భార ఆది ౨ ౮౨

క కొమిలి ఎడగ బల్లున విఱిగెన్
ఉ హరి ౫ ౩౨

౩ రాలుటయం దగు ధ్వని కనుకరణము

సీ పుండ్ల కీఁగలు ప్రాలఁ బండ్లు బల్లున రాల
గండ్లఁ దన్నులు చీల రొండ్లు ప్రేల
చంద్ర వి ౩ ౧౭౮

బల్లైకోల=బల్లకోల. వి (బల్లెము + కోల) పొడిచెడి ఆయుధవిశేషము

సీ వరుణుండు వైచు మవ్యపుబల్లైకోల నా
దరఁగ తూరుపుగట్టుదాఁక నిగుడ
శుక ౩ ౩౨౦ (క ర పా పిల్లగోల
ముద్రిపా)

బల్లెము. వి (సం భల్లః త పల్లైయమ్) కెము
డాకువంటి అలుఁగు గల బాణవిశేషము (దీనికి
వృత్తియందు 'ము'వర్ణలోపము చూ బల్లైకోల)

చ పటిమనటించు పోఁగ వగపాగల పెన్నడు
చెంగులుం గట్టి,పటులఁ గటారులుం గుఱుచ

బల్లెము లుండిన పిల్లబంట్లకై ఘటిలిన డేగలన్ రా వి ౨ ౫౩

క. విల్లున్ బల్లెపుఁ గోలలు గైకొని అచ్చ రా అర ౫౧

సీ. బల్లె మనంగను భల్ల మమరు ఆం భా ౨ ౨౧౮

జ. బల్లెకోల

బల్వ(ల్బ)జం. సం వి అ స్త్రీ తృణవిశేషము మెదవ †

బళా = బలా అవ్య ప్రశంసార్థకము

గీ. ఔ బళాయని తను రాజు లభినుతింప నౌబ
ళాధిపుఁ డలరె విఖ్యాతమహిమ
రామా ౧ (క ౪)

(ఇది వ్యతిరేకలక్షణచే గేలి సేయుటలో సైతము వాడఁబడును)

శా. ఔ నానే తెలయాలనా యిటుల నీ వాడన్
బళా గాలు పో పో దశా ౮ ౮౯

గీ. దొంగవలె వచ్చి యిచ్చట దొంగినావ
దేమయా బావగారు పెద్దామె కోపగించి
నందులకు బళా మంచివాఁడ వేమ నందును
ముసలాపెరో వివేకి వైజ ౪ ౩౬

బళాబళ అవ్య ప్రశంసార్థకము

(ఇయ్యది వ్యతిరేక లక్షణచే పరిహాసార్థము నందును ప్రయోగింపఁబడును)

చ. కొలువుగఁ గొండకట్టెలకుఁ బోయెడివాని
విధంబు దోఁప గొడ్డలి యిది యేమి దీన
జగడంబు బోగరింపఁగ వచ్చితే బళా బళ
భృగురామ దశా ౬ ౧౧౯

బళాయి వి (సం బలవాన్ క బళాయి) బలవంతుఁడు

గీ. ధనము కోరాక మచ్చె నీతఁడు బళాయి
వీఁడు ప్రాణాన సరిగిన వెదకి వెదకి సుసల
మిప మార్చఁగా కేల ముసఁగ నిచ్చు
నితని గద్దియింత మని నిచ్చియుంతు రపుడు
కాశీ ౮ ౨౫౨

బళారే = బలారే. అవ్య ప్రశంసార్థకము

ఉ. సుగ్రీవ బళార యింతపనికిన్ హను
మంతుఁడు దక్షుఁ డంచు నుర్వీశశేఖ
రుండు రఘువీరుఁడు దగ్గఱఁ బిల్చి మారుతిన్
రామా ౬ ౫౫

బళి = బళిర, బళిరా, బళిరే, బళీ, బళీరె. అవ్య ౧ ప్రశంసార్థకము (ఆమ్రేడితమున బళిబళి)

చ. తెలుఁగున జెప్ప నేర్చిన సుధీజను లెల్ల
సెబాసు ధూర్జటీ బళి యని దళ్కు గుల్కు
వగఁ బాటిలు తేటమెఱుంగు మాటలన్
మెఱుఁగువగాంచు బెళ్కు జిగిమించు ప్రబంధ
కతల్ ఘటింతువే ఇందు ౧ ౩౪

గీ. విరుదు చదుర వగుదు బళిబళి
కళా ౧ ౧౪౯

౨ సంతోషమును దెలుపు ననుకరణము

క. ఎలఎలఎల యని చిలికం బెళపెళపెళ
యనుచు సుతిమె చెఱకు మెఱుంగుల్ తళ
తళతళ యని మెఱసెన్ బళిబళిబళియనుచు
హాలికపటలి నటించెన్ విప్ర ౩ ౫౪

బళిర = బళి అవ్య ప్రశంసార్థకము

గీ. రామాయణాది బహువిధ గ్రంథముల
యందు బ్రౌఢి దెన్నఁ బూర్వ సిద్ధాంత
పక్షము లొప్పఁగఁజేయు బళిర సుగదళ
పద్మనాభ ప్రభుండు దశా ౧ ౪౩

బళిరా = బళి అవ్య ప్రశంసార్థకము

మ. కీర్తి పుష్కలాన్యం బిడి కోకఘాటి
బళిరా కట్టించి తౌద్యప్తికేదులఖాశౌగ్ర
కపాల మర్థపహారి దూర్భాంగల ప్రోతీకిన్
ఆము ౧ ౪౨

మ. బళిరా సత్కవి కాదు కళా ౧ ౧౫౨

బళిరే = బళి అవ్య ప్రశంసార్థకము

మ. బళిరే హైమశిరీష నిల్కడలు సెబా సయ్యారె
అలివేణుల్ వినుతింప సల్పెనటనం బా
కామ్య తత్సన్నిధిన్ చంద్రి ౨ ౯౮.

ఉ మంథనగ మాడిననాఁటి పరిభ్రమక్రమా
మ్రేడిత వేగవాసనలు మేకొలిపెన్ బళిరే
కదత్రముల్   రామా ౪ ౧౦౭

బళీ = బళి. అవ్య మెచ్చును దెలుపునది ప్రశంసార్థకము (దీని ఆమ్రేడితరూపము బళిబళీ)

మ శివపూజానియమంబు మాని తొలికేకే పెద్ద
మాహిమ్మతిభవుఁ డాతండు బళీ కనం
బడెను   ఉ రా ౩ ౨౨౪

ఉ బళీ కుందన మెందునుం దొరయు
కొమ్మనిగారపు మేని చాయకున్
నీలా ౧ ౫౪

గీ కదనధాత్రీతలమున హుంకారగర్భ మైపడిన
శత్రుమస్తకం బాడుతన క శబరము చూచి
మెచ్చి బళీ యీటువంచు గొని యాడు విల
సనం బళిగయి చె   వరాహా ౫ ౩౮

బళీరే = బళి అవ్య ప్రశంసార్థకము

శా జోరా మీటు లీరె కంపిత మహో
యాందోళిత స్ఫూర్తి   చంద్ర ౧ ౧౨౪

బళువు వి (త ఎళువు = క్రౌర్యము) అధికర గర్వము ప్రాభవము

గీ రాయసమ్ములు సరికమ్మ వ్రాయఁ దగదు
విశ్వకర్మ కటంచన వినక మీరు ఎడక
యిలు కట్టుఁ డంచని బళువు చాటుఁ బ్రథ
మిక కామినీ భోగపరత నతఁడు
పార్వ ౧ ౬౨

బవ సం వి అ పుం (జ్యోతి) కరణములలో నొకటి

బవంతము వి ౧ మోసమ్ము కపటము

ఉ ఈ పలు కేల పోల నిఁక కెన్ని బవంతము
లీవు చేరినన్ జాపులకోర్కి దీర నినుఁ
జాడక కోపముదీరదు
శ్రీరం మా ౨ ౬౩

౨ ఛద్మము మిష

సీ వలి బవంతంబు టక్కు దత్తూరంబు పెద్ద
నా ఛద్మ మా   ఆం సం మాన ౬౯,

బవంతి. వి ౧ చిత్రవర్ణ వస్త్ర విశేషము

గీ పప్పళి బవంతి కరకంచు పట్టిమార్పు మాద
శింబులు దళ్లు బొమ్మంచు లుడుత చాలి
లేను గడుగు లవ మీఱు నిట్లు చిత్రవస్త్ర
విశేషముల్ చిత్స్వరూప ఆం భా ౨ ౧౫౮

సీ చెంగావి జిలుగు కుచ్చెల కండియ బవంతి
రాయంచ లడుగుల వ్రాలి మెరయ
పార్వ ౩ ౮౮

౨ పలురంగులతో చేయు వ్రాఁతపని

ద్వి చుట్టుబవంతుల జాపట్టుపట్టు పుట్టముల్
గట్టి రొమ్ముపాగను గైసేయ
ఆ మ ౪ ౫ ౨౮౬ పొ ౨౦ పం

౩ చతుశ్శాలము = నలుదిక్కుల నభిముఖముగా నడు మెడము విడిచి కట్టిన ఇల్లు

ద్వి నవరత్నరతుల విన్నాణంబులైన నవరంగ
ములను వింతల వంతులును
ఆ మ ౪ ౩ ౧౪౭ పొ ౧౬ పం

సీ నవరత్నమయమైన భువనేశ్వరంబులోఁ జొట్టు
బవంతుల చూచి చూచి   తపతీ ౩ ౫౫

సీ మగజా నబుకెల్లినిగనిగల్ గనుపట్టు వగ
చుట్టు జొట్టు బవంతిలోన   రా వి ౫ ౭౫

విణ చిత్రవర్ణపు వ్రాఁతపనిగలది

గీ మిసిమి గెంటను కాంతి లెవ్విసర వింత
వగ బవంతి దుప్పటి వలెవాటు వైచి
సారంగ ౩ ౧౩౭

బవ(వి)ని వి జాతరలయందు ఒక జాతివారు చేసెడి నృత్యము (చూ బవనీఁడు)

జ బవనీఁడ

బవనిక = బదనిక

సీ బదనిక వదనిక బవనిక యన వంద చను
ఆం భా ౨ ౫౮

బవ(వి)నీఁడు విణ (సం భ్రమణః క బవని + ఈఁడు)౧ జాతరలలో సుద్దులు పాడుచు ఆడునట్టి ఒక జాతివాఁడు

గీ పరశురాముని కథ లెల్లఁ బ్రౌఢిఁ బాడె
జాయతరక్తి బవనీల చక్రవర్తి   క్రీడా ౧౩౦

చ. దుసికిల జాఱుకొరసిగ దుప్పటినీటు లలాటి
పట్టికం బొసఁగువిభూతిపైఁ బసుపుబొట్టును
దొట్టినకల్లుచొక్కు చెక్కుసముగ నెత్తి
గాతినవికచరపుఁ జాపులు గాఁగనంబడన్
జెఁ జనుదెంచె నొక్కబవనీఁడు దదీయ
మీపభూమికిన్ శుక ౨ ౮౧౩

౨ ఇతరులను స్తోత్రములు చేసి జీవించు జాతులలో నొక తెగవాఁడు

సీ. శూద్రసంఘుప్రశంసి పరగు బవినీఁడనంగ
ఆం భా ౨ ౨౯౭

సీ. ప్రాణులించు సేశవీరం దేవి నొకవేళ బవినీఁ
డయి సమగ్రభక్తిగరిమ శాశి ౭ ౨౩౦

బవరము. వి. (సం. ప్రహారః ప్రా. పహార క. బవర) యుద్ధము

చ. బవరము సేయుచుండియును భాషణముల్
దగఁ బల్కుచుండగా నవినయవృత్తిపై
వలవ దాయుధ మార్చుట
భార భీష్మ ౧ ౧౮౯

క. దివిజారి దర్పనం బన్యవిధములన్ నాకు
దొరక దని వనభంగంబు వడిం జేసితిఁ జేసితి
బవరము నారక్షకోటికి బలములతోడన్
భా రా సుం ౮౩౬

చ. చక్కరవిలుదాల్పు బవరంబులం దవిలి
చెన్నారుకెన్నెల పులుఁగుల మొత్తంబు
లును నీలా ౩ ౧౦

బవరి = బవిరి. విణ. (క. బవరి) ౧ సాంద్రము

చ. కనురెప్పలకప్పు దప్పనుతికి బవరితరితీపు
చూపుచూపు తీరువులు ప్రబంధ ౮౯

గీ. మిసిమిగల సావి సెలతావి సనపుటాకు
పసిమి రొమగఁ బ్రాఁకు జిగిరేకు బవరిటాకు
పలుకు తెలి పట్టిపేరు చప్పరపు రెత్తి నేద
డెర్పరి కొమలార చెలువ కనుచు
చంద్రా ౮ ౧౬౩

౨ వర్తులము గుండ్రము

గీ. బవరి మొలనూలి గంటల రవళి నిగుడ గండె
పెచ్చులి యిచ్చు జైదండఁ గొనుచు
ప్రబంధ ౫౩౬

ద్వి. ఆ ప్రమానిచుట్టు బవరిగాఁ జుట్టి శ్రీపతి
మూర్తు లెల్ల వినయభాషణముల వినుతి
సేయుచును ద్వి పరమ ౩ ౧౬౬

౩ ఇంటిచుట్టు గోడ ప్రహరి
(దొంగబంటు) సీ. వచ్చి త్రిమ్మరు తలవరులు
గన్గొనకుండ బవరిచుట్టును బలుపమున ద్రావి
వేం పంచ ౩ ౨౦౧

౪ బవరిచుట్టు

బవరిచుట్టు. అ. క్రి. (బవరి + చుట్టు) గుండ్రముగ తిరుగు

ద్వి. తవిలి మల్లియచాలు తావికై కదిసి బవరి
చుట్టినయట్టి భ్రమరాళి కరణి
ద్వి పరమ ౮ ౨౯౦

బవిర = బవిరె. వి. చెవికిఁ బెట్టుకొను గుండ్రని నగ. వర్తులాకారమైన కర్ణాభరణ విశేషము

సీ. జాలఁది చెక్కులచెంత వ్రేలుచుండుట
కేయుపాసన చేసెనో బవిరజోడు
రసిక ౫ ౬౦

గీ. రత్నతాటంకములు బవిరలును దాలి లీల
ముత్యాలసరములు కీలుకడెము లాదియగు
సొమ్ము లంగంబు లాని యలరె నని విభుఁడు
నీతసింగార మభినుతించె ఉ రా ౬ ౧౧౯

గీ. చెవులపూవులు బవిరలు చేరుచుక్క కొప్పు
వలయును సవరించి రొప్పుమీఱ
కళా ౭ ౬౬

బవిరి = బవరి. చిత్రి. విణ. గుండ్రము వర్తులము

సీ. బవిరి గడ్డమువాఁడు పన్నిదం బిడి డాఁగ
వచ్చు నందపుటెన్ను మచ్చువాఁడు
గీ. అర్జునుండు సరాక్రకెపార్జునుండు
విజ వి ౨ ౧౬౮

సీ. బవిరిసొంపులచెంపపనికప్పువిడిరొంట్ల కడి
నీలములకప్పు గప్పుగుప్ప రా వి ౩ ౧౨౫

ద్వి. పచ్చల పదకంబు బవిరి చెక్కడపు పొచ్చు
ముత్యపుతాళి యొదపై నమర్చి
రఘువా ౭ పా ౧౩ పం

వి. ౧ చుట్టు వలయము

గీ బవిరి చుట్టు వేడెమున వలయాభిధల్
ఆం సం మాన ౩౬

౨ అశ్వగతివిశేషము, రేచితము

సీ పేరెము వేడెము జాలెము బవిరి నా రేచి
తంబు విలసిల్ల ఆం భా ౨ ౧౯౭

౩ భ్రాంతి భ్రమ

సీ బవిరి బమ్మెరయన భ్రాంతి చెలఁగు
ఆం భా ౧ ౧౦

* బవిరిచుట్టు బవిరితిరుగు బవిరితీర్చు బవిరిదిద్దు

బవిరిచుట్టు. అ క్రి (√బవిరి) ప్రదక్షిణించు చుట్టివచ్చు

చ సురగిరిచుట్టునుం బవిరి చుట్టెద వేల దినేశ
రత్నసంబరతము దేవతారాధనముఁ బాయక
కాచెద నంచు నేఁటికిన్ బస ౨ ౧౩౯

బవిరితిరుగు. అ క్రి (బవిరి + తిరుగు) వలయాకారముగ చుట్టు

క చెవులతో డవులరుచులు గటములనటనములుఁ
సలుప బవిరి తిరిగి రొమ్ముడియుచు నొడిసి
కెలంకుల జడియుచు భాగ ౭ ౩౯౬

బవిరితీర్చు. స క్రి (బవిరి + తీర్చు) ఆవరింపఁ జేయు వ్యాపింపఁజేయు

సీ పైపైగుబాళించు పైపూఁతఘుగఘుగల్ పల్ల
వాళిక బవిరితీర్ప ఘటికా ౨ ౨౧౩

బవిరిదిద్దు. స క్రి (బవిరి + దిద్దు) వర్తులము గావించు అం గుండ్రదనము గలిగించు

క ఎంతగడ్డంబైన నింత లే దౌసపరితీరుగా బవిరి
దిద్దింపవచ్చు రామా ౨ ౧౧౦

గీ ఒజ్జగ వేసిన సిగ వింత యొఱపుఁ జూచి
బవిరి దిద్దినచెంపలబాగుఁ జూచి
విజ వి ౩ ౭౧

బవిరె = బవిర. వి కర్ణభూషణవిశేషము

సీ చెవులపువ్వు బొగడ బవిరెరాకెక కుంపెన
రావిరేక ముర్వుఁగఁ గర్ణభూషవిశేషము
లొప్పెల్చు ఆం. భా ౨ ౧౪౭

గీ బవిరెలును గొప్పు వలయును బడఁతి రొార్త్తు
దిద్ద శ్రుయా ౪ ౯౦

గీ జిల్లిబొట్టులు బవిరులుఁ జంద్రికలును
మొదలుగాఁగ సొమ్ములెల్లను ధరించి
చిత్రభా ౩ ౨౨

బవిళి. వి మూర్ఛ

సీ సొరుగు సొలపు సొమ్మ సొలిమిడి సోలు
సుమాళము బవిళి హైమఱపు భ్రమరి, యనఁగ
మూర్ఛాహ్వయం బలరారుచుండును
ఆం భా ౨ ౨౨౩

బవిసి = బగిసి. వి ౧ నియతి భాగ్యము

గీ ఆలరుఁ గట్టిడి బవిసి దయ్యమ్ము దైవి కట్టడి
యనంగ నియతిగాఁ గాలకంర
ఆ భా ౧ ౯౯

౨ గౌరవము (శ ర)

బవిసినము. వీణాదండికను సారకాయకును వేయు కట్టు

సీ తంతి యనంగను దంత్రి వెలయు నలరును
గుబ్బకాయ యన నలాబువు బవిసిన మనఁగఁ
దద్బంధన మగు ఆం భా ౧ ౧౨౬
(ప్రాఁత క్రొత్త ప్రతి బ్రౌ పా బవిసనము
శ ర పా బవిసెనము ప్రాఁతప్రతి పా)

బవ్రి = బవిరి. విణ గుండ్రనిది

సీ కెంపుటోడుబిళ్లలకప్పు లుదిరిబంగరు
బవ్రిటాకుల బచ్చలు డంబు మీఱ కళాం
౪ ౧౪౦ (శ ర పా బైరి ముద్రిపా)

బష్కయము. సం వి అ పుం తఱపిదూడ

బష్క(య)యిణీ. సం వి ఈ స్త్రీ తఱపి దూడ గలయావు తఱపియావు

బస. వి సంకేతము

సీ పరగు సంకేతంబు బస యనంగ
ఆం భా ౧ ౧౦౩

౨ వాసస్థానము, ఉనికిపట్టు

బసవఁడు. వి (సం వృషభః ప్రా వసహో) అచ్చుటెద్దు అచ్చుపోసి స్వేచ్ఛగాఁ దిరుగ విడిచిన ఎద్దు ఎద్దు

చ బసవఁడు ఱంకె వైచి హిమపర్వతసాను
వనాంతరంబులం బవిరిక జేసి
వార ౩ ౩౨

చ నొసల విభూతిఁ బూని కడునున్న నిరోమంగు
తోలు గప్పి రా జసమునఁ బాములందొడిగి
చార త్రిశూలపినాకవాస్తుఁడై రౌఁ బరఁగి వ
వేడ్కతోఁ దనదు నింతియుఁ దానును వ్ర
నోలిఁ దా బసవని నెక్కి జోటహిమ
భానునిఁగొండకు వెండికొండకున్
వీర ౩ ౭౪

ఆ రాతిబసవనిఁ గని రంగుగా మ్రొక్కుచుఁ
గుమకు బసవనిగని గ్రుద్దుచంద్రు బసవభక్తు
లెల్ల పాపులు తలపోయ వేమ ౩ ౨౪౦

జ బసవన బసవెద్దు

బసవన(న్న). వి (√బసవఁడు) వృషభము (వ్యవ) బసవన్నా పాలుత్రాగుదురా అనిన తల యూఁచినట్లు

బసవెద్దు వి (బసవఁడు + ఎద్దు) అచ్చుటెద్దు అచ్చుపోసి స్వేచ్ఛగాఁ దిరుగవిడిచిన వృషభము

క నఁగొట్టుబాఁపనయ్యా పిసవెత్తికిఁ దగులు
పడితపింపఁగ నేలా బసవెద్దు గదలకుండెడు
వసతికి రమ్మంచటి కేమ వచ్చెదఁ బొమ్మా
శుక ౨ ౪౬౯ (బసవెద్దా = వంది అని భావము)

క కొసరు వగమాటలలుకలుఁ గుసిగుంపులు
తిట్లు పోరికొట్టులు జారుండసమ సుఖం
బుగఁ గైకొను బసవెద్దగు మగఁడు మండి
పడుఁ గుసుమాంగీ శుక ౧ ౪౪౧ (ఇట ఎద్దువంటివాఁడు అని భావము)

బసికేలు. వి బ మల్ల సాధన విశేషము

వ బసికేలు గస్తాలు పుటంబులను నట్టి వరుస
ఫలితంబులును మల్లుపు ౩ ౭౯

బసివి. వి (సం పశుపి క బసివి) ౧ పశుపతి (ఈశ్వరుని)కి పరిచర్య చేయుటకు బాల్యమునందే సమర్పింపఁబడిన స్త్రీ (త్రా ఈమె యవివాహితగానే యుండును ఇది కన్నడ దేశ సంప్రదాయము)

గీ బసివి యనఁగను దనరును బశుపి పేరు
ఆం భా ౨ ౧౧౦

గీ అతిమనోహరచంద్రకాలాంతరమున బసివి
సెనపెను వైశ్యుఁ డింపెసఁగ రాత్రి

క వేఁగిన నా బసివి మహా జాగరతన్ కంథు
పదవ నంమార్జనకై పోఁగా
శివర ౭ ౪౪ ౪౫

వ దేవర బసువులు లింగి అక్క రొల్లి పెదనాగి అవిరి మెచ్చుతునక వైతమైనవారికి గ్రామం దక్షిణాన గుంటూరి తెలువు పడమటను క్షేత్రం ౧ చిట్టమరుసుంగారు సమర్పించెను ద శా ౪ ౬౦౨

గీ ఇన్ని దేవళ్లఁ గొల్చి నే నేమి గంటిఁ బోయి
పచ్చనిపులుఁగానిపులుఁగు చేత మోసపోయితి
నని కుంద మొనయు ఖేద మారట మొనర్ప
విసివి యయ్యారి బసివి శుక ౩ ౪౯

౨ ఒకానొక తిట్టు

సీ కడకుఁ బోయిన నొక్కకడఁ ఒరుండఁగ
రాదు మఱఁదలు కొండెలమారి బసివి
అహ ౩ ౪౪

బసుకు. స క్రి పొడుచు గ్రుచ్చు

సీ పందికొలలుఁ గంటి పాఱ నుక్కున కిశే
బత్తరుగుజ్జాల బసికి బసికి
రంగా ౩ ౨౨౩

బసుమము. వి (సం భస్మ ప్రా భసుమ) భస్మము బూది

ద్వి వసిగొను సన్న్యాసి వామనపురము వసది
మంటపమును బసుమానఁ గలసె
బస పు ౬ ౨౧౯ పం

క. తెస ధవళితఘుటిక నీకే, నొసఁగెద నీకోరఁ
దగిన యువిదల దెస నీ బసుమము నొడలం
బిడి వను వసదృశగతి వశ్యలగుదు రాచెలు
లధిపా సానందో ౫ ౧౪౯

ఉ. యీబసుమంబు కప్పురమె యీతిరి వేణిరొ
పట్టుఁజీరలే యీవిభూషైన వల్కలము లీతప
మిష్ట మనోజభోగమే ఉ రా ౩ ౧౦౬

బస్తకము. సం వి అ న శామకము లవణభేదము ఒక విధమగు ఉప్పు

బస్తకర్ణము. సం వి అ పుం సాలవృక్షము

బస్తగంధ. సం వి ఆ స్త్రీ ఒక దినుసు తులసి

బస్తము. సం వి అ పుం మేఁకపోతు భాగము

బస్తా. వి గోనసంచి

(వ్యవ) ఆ బస్తాలో ధాన్యము పోసి యుంచినారు

బహి. వి (సం బహిః) వెలపల వెలి (మా బహిరొయునర్చు బహివడు)

బహిత్రము. సం వి అ న యానపాత్ర విశేషము (శ ర)

బహిరొయొనర్చు. మి స క్రి (√బహి) బహిరెట్టు వెలివేయు

సీ. ఆత్మజా లెఱిఁగిన నాదరింపరు చూచి
బంధువు లెఱిఁగిన బహిరొయునర్తురు
భాగ ౧౦ పూ ౯ ౮౭

బహిరంగము. సం విణ (అ ఆ అ) ౧ బయటిది, వెలుపలిది బయలుపడినది ౨ పెఱలాతి వి అ న ౧ వెలుపలిభాగము ౨ వెలుపలి అవయవము ౩ పొత్తు ౪ (మీమాంసా) ఒక కర్మమునందు దీక్షాద్యర్థ మగు పూర్వభాగము ౫ (వ్యాక) ఘటిత నిమిత్తకమగు కార్యము (వ్యతి అంతరంగము)

బహిర్ద్వారము. సం వి అ న తలవాకిలి తోరణము, సింహద్వారము.

బహిర్లంబము. సం వి అ పుం (గణిత) సమకోణముకంటె పెద్దకోణముగల త్రికోణము

బహిర్లాపి. సం వి ఈ స్త్రీ ఉత్తరము వేఱు మాటలయం దణఁగియుండునట్లు అడుగునట్టి విషమసమస్య (శ ర)

బహిర్వికారము. సం వి అ పుం సవాయిరోగము

బహివడు. అ క్రి (√బహి) వెలివేయఁబడు కులములోనుండి బహిష్కరింపఁబడు

సీ. బహివడ్డ ద్విజున కల్పపుఁబ్రాచితం బిడి పవిఁ
డికై తా వానిబంతిఁ గుడిచి
అము ౬ ౬౯

బహివెట్టు. స క్రి (√బహి) వెలివేయు కులమునుండి బహిష్కరించు

సీ. బహివెట్టినతనియన్న ఆ. మును నిజాగ్ర
జానకు మును పెండ్లియాడిన పురుషునన్న
మును సభోజ్య మంద్రు
భార శాం ౧ ౩౨౨

బహిష్ఠము. సం విణ (అ ఆ అ) బయటిది వెలిది

బహిష్కరణము. సం వి అ న ౧ వెలియింద్రియము (వ్యతి అంతఃకరణము) ౨ వెలుపలికిఁ దఱుమఁగొట్టుట ౩ వినాయించుట

బహిష్కరించు. సం స క్రి వెలివేయు బహివెట్టు (శ ర)

బహిష్కారము. సం వి అ పుం ౧ వెలికిఁ దఱుముట ౨ వెలివేయుట ౩ వినాయించుట

బహిష్కృతుఁడు. సం విణ (అ ఆ అ) ౧ వెలువరింపఁబడినవాఁడు ౨ వెలిపెట్టఁబడినవాఁడు

బహిస్. సం అవ్య స్ ౧ వెలి, వెలుపల ౨ బయట (వ్యతి) అన్య ఇంటికి బయట ౩ వేఱుగా ప్రత్యేకముగా ౪ తప్పు (దీనికి తెనుఁగున స్వతంత్రప్రయోగము లేదు)

బహులకము. సం. వి. అ. పుం. ౧ జల్లెడు ‡ ౨ ఎండ్రి ౩ దాత్యూహము, కూకురుగుండఁగి అనుపిట్ట.

బహులకరము. వి. అ. పుం. లొట్టియ ఉష్ట్రము

బహులకరి. సం. వి. ఈ. స్త్రీ. చీపురు సమ్మార్జని

బహులకరుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) ౧ మిక్కిలి చేయువాఁడు చుఱుకైనవాఁడు ౨ పెక్కువిధముల నుపయుక్తుఁడైనవాఁడు ౩ ఖలపువు కళ్లము ఊడ్చువాఁడు

బహులకర్ణిక. సం. వి. ఈ. స్త్రీ. ఎలుకచెవిచెట్టు

బహులకుఁడు. సం. వి. అ. పుం. సూర్యుఁడు

బహులకూర్చము. సం. వి. అ. పుం. ఒకదినుసు కొబ్బెరచెట్టు మధునాళికేరికము ‡

బహులక్రమము. సం. వి. అ. పుం. మూఁడుపదముల కెక్కుడు పదముల క్రమపాఠము

బహులగంధ. సం. వి. అ. స్త్రీ. ౧ కుందురము ఒకానొక గంధద్రవ్యము ‡ ౨ లవంగపుపట్ట ౩ యూథిక అడవిమొల్ల ‡ ౪ నల్లజీలకఱ్ఱ

బహులగంధద. సం. వి. అ. స్త్రీ. మృగమదము కస్తూరి

బహులగంధము. సం. విణ. (అ. ఆ. అ.) మిక్కుటమయిన వాసనగలది వి. అ. న. ౧ త్వచము లవంగపట్ట దాల్చినచెక్క ౨ కుందురుకము. ‡

బహులగ్రంథి. సం. వి. ఇ. పుం. పక్కిచెట్టు ఝాబుకము ‡

బహులతరకణిశము. సం. వి. అ. పుం. రాగిధాన్యము

బహులతరము. సం. విణ. (అ. ఆ. అ.) ప్రాయికము, తఱుచు

బహులతిక్త. సం. వి. అ. స్త్రీ. కాకమాచి ‡

బహులతిథము. సం. విణ. (అ. ఈ. అ.) మిక్కిలి, పెక్కు అనేకము

బహులత్వక్కు (చము). సం. విణ. (చ.) భూర్జపత్త్రవృక్షము బుజపత్త్రి ‡

బహులదుగ్ధము. సం. వి. అ. పుం. గోదుమధాన్యము

బహులధా. సం. అవ్య. అనేకవిధములచేత, పెక్కురీతులను

చ. పలుకులు వేయు నేమిటికిఁ బార్థివుఁ డాత్మ
భుజాభృతక్షమాతలమున గుట్టుకేడు
బహులధా యరయించి యడంచి అము
౪ ౨౫౦ (దీనికి గ్రంథాంతరములఁ
బ్రయోగము మృగ్యము వి క ర)

బహులధాన్యము. సం. వి. అ. పుం. అఱువది సంవత్సరములలో నొకటి

బహులధారము. సం. వి. అ. న. ఇంద్రుని వజ్రాయుధము

బహులనాదము. సం. వి. అ. పుం. శంఖము

బహులపత్త్రము. సం. వి. అ. పుం. నీరుల్లి ‡

బహులపత్త్రి. సం. వి. ఈ. స్త్రీ. ౧ లింగిని ‡ ౨ ఘృతకుమారి ‡ ౩ తులసి ‡ ౪ బృహతి ‡ ౫ గోరక్షదుగ్ధ ‡ ౬ జతుక ఒకజాతి గబ్బిలము

బహులపత్త్రిక. సం. వి. అ. స్త్రీ. ౧ భూమ్యామలకి నేలఉసిరిక ‡ ౨ మేథిక, మెంతి ‡ ౩ మహాశతావరి ‡

బహులపర్ణము. సం. వి. అ. పుం. సప్తచ్ఛదవృక్షము ఏడాకులఅఁటి ‡

బహులపర్ణి. సం. వి. ఈ. స్త్రీ. మేథిక, మెంతి ‡

బహులపర్ణిక. సం. వి. అ. స్త్రీ. ఆఖుకర్ణి ఎలుకచెవి ‡

బహులపాత్తు. సం. వి. ద్. పుం. మఱ్ఱి ‡

బహులపుష్పము. సం. వి. అ. పుం. నింబము, వేప. ‡

బహుప్రజము. సం. విణ. (అ. ఆ. అ.) పెక్కుప్రజలు గలది. వి. అ. పుం. ౧. పంది ౨. ముంజగడ్డి. ‡.

బహుప్రదుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి యీవికాఁడు, దానశౌండుఁడు.

బహుఫలము. సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి ఫలములు గలది. వి. అ. పుం. ౧. కదంబము, కడప ‡ ౨. వికంకతము ‡

బహుఫలిక. సం. వి. ఆ. స్త్రీ. భూమిబదరి, నేలరేఁగు ‡

బహుఫేన. సం. వి. ఆ. స్త్రీ. సాతల, సంబరేను ‡

బహుబలము. సం. వి. అ. పుం. సింహము

బహుభుజ. సం. వి. ఆ. స్త్రీ. దుర్గ.

బహుమంజరి. సం. వి. ఈ. స్త్రీ. తులసి ‡

బహుమతము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. గొప్పగా నెన్నఁబడినది ౨. అనేకమతములు (అభిప్రాయములు) గలది

బహుమతి. సం. వి. ఇ. స్త్రీ. గొప్పయున్నిక, గొప్పమదింపు, బహుమానము

క. బహుతురగ శకటగోగణ, బహుళ బహు
గ్రామములను బహుమతి నిత్తున్
భార. అను. ౩. ౨౧౩

బహుమలము. సం. వి. అ. న. సీసము.

బహుమానము. సం. వి. అ. పుం. గొప్పగా భావించుట, మిక్కిలి గౌరవము. వి. అ. న. గొప్పవారు తక్కువవారి కిచ్చు పసదనము, సన్మానము.

బహుమానించు. సం. స. క్రి. మిక్కిలి గౌరవించు.

మ. అహహా లోకము లేకొలంది మను ..
ముందు వేసవికి నీక క్రీక వాగీశుల,న్మహ
ముల్ పూర్వమునందు కయ్యానిగ ముప్పాళ్లపౌర
పౌత్రంబుగన్, బహుమానింతురు వారి ...
కృ. శతం. ౧. ౩౨. (ఇట్ట అక్రమంబుతురు అని భావము.)

బహుమాన్యుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి గౌరవింపఁదగినవాఁడు.

బహుమార్గగ. సం. వి. ఆ. స్త్రీ. ౧. గంగానది ౨. చెడిప, ఉంకుటాలు.

బహుమార్గము. సం. వి. అ. పుం. పెక్కుదారులు కలియుచోటు, చత్వరము.

బహుమార్గి. సం. వి. ఈ. స్త్రీ. పెక్కుమార్గములు కలియుచోటు, చత్వరము.

బహుమూర్తి. సం. విణ. (ఇ) అనేకమూర్తులు గలది, పెక్కు ఆకారములు గలది. వి. ఇ. స్త్రీ. వనకార్పాసము, అడవిప్రత్తి ‡.

బహుమూర్ధుఁడు. సం. వి. డ. పుం. విష్ణువు.

బహుమూల. సం. వి. ఆ. స్త్రీ. శతావరి, చల్లగడ్డ ‡

బహుమూలకము. సం. వి. అ. న. ఉశీరము, వట్టివేరు.

బహుమూల్యము. సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి వెలగలది, మహార్ఘము, వి. అ. న. మిక్కిలి వెల

బహురంధ్రిక సం. వి. ఆ. స్త్రీ. మేధ ‡

బహురస. సం. వి. ఆ. స్త్రీ. అధికమగు రసము కలది-మహాజ్యోతిష్మతి ‡

బహురూపము. సం. విణ. (అ. ఆ. అ.) పెక్కురంగులు గలది, చిత్రవర్ణము గలది. వి. అ. పుం. ౧. సరటము. ఊసరవెల్లి పెక్కు రూపములు గలది. ౨. కేశము ౩. సర్జరసము, సజ్జరసము.

బహురూపుఁడు. సం. వి. అ. పుం. ౧. విష్ణువు ౨. శివుఁడు ౩. మన్మథుఁడు (శ. ర.)

బహురేతసుఁడు. సం. వి. డ. పుం. చతుర్ముఖబ్రహ్మ.

బహురోమము. సం. వి. డ. పుం. మిక్కిలి రోమములు గలది-గొఱ్ఱె.

బహులగంధ. సం. వి. అ. స్త్రీ. ఏలకి ‡.

బహులచ్ఛదము. సం. వి. అ పుం. రక్తశోభాంజనము. ‡

బహులము. సం విణ. (అ ఆ అ) ౧ దట్టమైనది, నిబిడము. ౨. తెలుపు. ౩. అనేకము, పెక్కు. ౪ నల్లనిది (వాచ) ౫. (వ్యాక) ప్రవృత్త్యాది విధేయధర్మము శ్లో క్వచిత్ప్రవృత్తిః క్వచిదప్రవృత్తిః క్వచిద్విభాషా క్వచిదన్యదేవ, విధేర్విధానం బహుధా సమీక్ష్య చతుర్విధం బాహులకం వదన్తి వి అ పుం ౧. కృష్ణపక్షము ౨ అగ్ని ఆ స్త్రీ ౧ ఆవు. ౨ పెద్దయేలకి ‡. ౩. నీలిచెట్టు అ న. ౧ ఆకాశము ౨ తెల్లమిరియాలు ౩. నలుపు (వాచ)

బహులీకరణము. సం వి అ న బహుళముగా చేయుట ౨ తూర్పెత్తుట, చెరగుట

బహువచనము. సం వి అ న (వ్యాక) బహుత్వమును తెలుపు ప్రత్యయము.

బహువల్కము. సం వి అ పుం మోరటి, ప్రియాళువు. ‡

బహువారము. సం అవ్య పెక్కుమాఱులు.

బహువారకము. సం వి అ. పుం శ్లేష్మాతకము, విరిగి. ‡.

బహువిధము. సం. విణ (అ ఆ అ) పెక్కుతెఱఁగులు గలది, వివిధము. (శ. ర)

బహువీర్యము. సం వి. అ పుం ౧ విభీతకము, తాడి. ‡. ౨ తండులీయశాకము, చిల్లికూర ‡ ౩. బూరుగు ‡ ౪. మరువకము ‡

బహువు. సం. విణ. (ఉ.ఉ హ్వీ.ఉ) ౧ విపులము, అధికము, ఎక్కుడు. ౨. పెక్కు, అనేకము.

బహువ్రీహి. సం. విణ (ఇ) మిక్కిలి వ్రీహి (=ధాన్యము.) గలది. వి ఇ. పుం. (వ్యాక) తెలుపు అన్యపదార్థ ప్రధానమగు సమాస విశేషము. (ఇది తద్గుణ సంవిజ్ఞానము, అతద్గుణ సంవిజ్ఞానము అని ద్వివిధము. సమాసార్థ ఘటక పదార్థములకు సంయోగ సమవాయాద్యన్యతర సంబంధ మున్న రెండుల తద్గుణ సంవిజ్ఞానము. ఉదా చిత్రవస్త్రునిఁ దీసికొనిరమ్ము, లంబకర్ణునిఁ దీసికొనిరమ్ము. అది లేనిచో నతద్గుణ సంవిజ్ఞానము ఉదా. దృష్టసముద్రునిఁ దీసికొనిరమ్ము

బహుశత్రువు. సం వి. ఉ. పుం చటకము, ఊరఁబిచ్చుక

బహుశస్. సం అవ్య స్ ౧. మిక్కిలి, తఱుచుగా ౨ మాటికి, పెక్కుమాఱులు. ౩. ప్రాయికముగా, సాధారణముగా.

బహుశల్యము. సం. వి. అ. పుం రక్తఖదిరము, ఎఱ్ఱచంద్ర. ‡

బహుశాలము. సం. వి. అ పుం. స్నుహీవృక్షము, జెముడుచెట్టు. ‡.

బహుశ్రుతుఁడు. సం విణ. (అ. ఆ అ) అనేకశాస్త్రముల నధ్యయనము చేసినవాఁడు.

బహుసంతతి. సం. వి ఇ పుం. మిక్కిలి సంతానము గలది, ఒకదినుసు వెదురు ‡

బహుసారము. సం వి అ పుం మిక్కిలి చేవ గలది, మిక్కిలి సత్తువగలది ఖదిరము, చంద్ర ‡.

బహుసుత. సం వి ఆ స్త్రీ పిల్లపీచర, శతమూలి ‡

బహుసువు. సం వి. ఊ స్త్రీ. పెక్కు బిడ్డలను గన్నయాఁడుది, పెంటి పంది.

బహుసూతి. సం వి ఇ స్త్రీ. ౧. పెక్కు బిడ్డలఁ గన్నయాఁడుది. ౨ పెక్కుఁదలిసూడి యావు, పరేష్టుక.

ఒహుస్రవ. సం వి ఆ స్త్రీ. సల్లకి, అందుగు. ‡.

బహూకరించు. సం. స. క్రి. సన్మానించు, మన్నించు.

క. ఈ దంపతులు చరాచరప్రపంచంబు
రక్షించుచుఁ గాక యనుచు దీవించిన విరించి
బహూకరించి సనకసనందన సనత్కుమా
రాదుల సంభావించి   కళాపూ ౬ ౭౪
(తథాస్తు అని సమ్మతించి అని భావము)

క అని యిట్లు తండ్రి చెప్పిన వివక్తోక్తులు
విని యా శుకుఁడు విద్యానిధి సమ్మానమున
బహూకరింపమిఁ గని వేదవ్యాసుఁ డతని
గని యిట్లనియెన్   వాసిష్ఠ ౧ ౧౪౦

బహూదకుఁడు. సం వి అ పుం శౌచార్థము మిక్కిలి ఉదకములు కలవాఁడు - ఒకానొక సన్యాసి

బహ్వపత్యము. సం వి అ పుం మిక్కిలి పిల్లలు గలది ౧ పంది ౨ ఎలుక

బహ్వాశి. సం విణ (వ నీ వ) తిండిపోతు

బహ్వృచుఁడు. సం వి అ పుం ఋగ్వేదము చదువువాఁడు (శాఖా బ్రాహ్మణుఁడు- కాశిక)

బా

బాండువ. వి (సం భాణ్డః) కుండ, ఘటము (చి ని, శ ర)

బాంధకినేయుఁడు. సం వి అ పుం కులట కొడుకు లంజకటాలి కొడుకు

బాంధవము. సం వి అ న ౧ బంధుత్వము చుట్టరికము

క పవనునకును నీకును బాంధవము గలదో
భార శాం ౩ ౩౨౪

ఈ యర్థము తెలుఁగుగ్రంథములందే కనఁబడుచున్నది

౨ మైత్రి

చ తమ సగఁబాలు గోలుపడి దాని నయిప్పుడు
గోరు వీరికిన్, సముచితవృత్తి నిచ్చి తమ
పాయున పంతసముండి యున్కి యుక్తము
ధృతరాష్ట్రసూనునకు దాన నశోభనము లేక
యుండుఁ గోవ మడిగి వీరు వేరువడుట
బాంధవ విఘటనముం బ్రియంబుపడుక్
భార ఉద్యో ౧ ౧౯

బాంధవుఁడు. సం వి అ పుం ౧ చుట్టము ౨ జ్ఞాతి ౩ మిత్రుఁడు ౪ భ్రాత

బాంధవ్యము. సం వి అ న చుట్టరికము (విల్యమ్సు)

బాఁకా. వి (హిం బాంకా) కాహళము ఊఁదెడి వాద్యవిశేషము చర్మవాద్యవిశేషమని చి ని నిరనుస్వార మని శ ర

వ్యవ పెండ్లివారు ఊరివెలుపల బాఁకా పట్టించుచున్నారు

బాఁకు. వి (క బాకు హిం బాంక్) ౧ కటారి కత్తి వంకరకత్తి

సీ గొనబుగా నురులఁ జెక్కిన చెంగుతోడ
కేసెఁడుబాఁకుతోఁ బొల్పు నీవిదట్లు
రా వి ౨ ౪౪

చ తన కిది దక్కె వంచుఁ బ్రముదంబునఁ
బంక్తిముఖుండు మీనకేతుని చిగురాకుబాఁకు
మదిఁ దూఁటినఁ దాలిమి మాలి
ఉ రా ౩ ౧౧౫

ఉ మీనుసిడంబు రాకు రహి మించిన చెక్కుల
తేట చెక్కు మై నైన ప్రసూనసాయకము
లన్నియు చేయుచుఁ గన్యచెంగ్గట బా
నటు చిమ్మ మందవపుఁబాయల గేదఁగిరేకు
బాఁకుచే   భాను ౩ ౨౩

గీ బాఁకు వంకి చిల్లాణ మనఁగను శస్త్ర
ములరు దండును   అం భా ౨ ౨౧౪

బాఁజే. వి (హిం బాజ్) ఒకవిధమగు డేగ శ్యేనవిశేషము
(ఇది రొంకమాఱు విడిచిన పులుఁగు మీఁదికిఁ బోయి పులుఁగును గొట్టును గాని రెండవ విడుపునకుఁ బోవదు మిగుల శౌర్యంబు గలిగి కరంబు లలాలసీయంబై యుండును. చి ని)

తే. పాఁకుడును గిడ్డు లగుడు పేసడును గురుజా, బాఁపఁ జాలకట్టె జాలియ శైల యణుజా, సోరణంబును నాదిగాఁ జేరువడిన. కేఁటడేగల గికికొన విడిచి కడిమి.   హరిశ్చ ౨ ౨౨

బాఁడు = బాపఁడు. వి (సం. బ్రాహ్మణః తె. బాటు = తుంటెన వాఁడు)

ఉ. ఇట మీఁద నేవకో, తేఁడఁగఁ బోయెడిం గరణదేశపు జాణఁడు గాఁగ బోలు నీ, బాఁడు పణోపహారపరిపాటి రయంబుఁగఁగ వచ్చు టినిచేన్   క్రీడా ౧౫౯.

బాఁడు. స క్రి (సం. బాధా తె బాదు) కొట్టు, తాడించు

క నేలం బడి పొరలు చున్న మహిషంబున ఘట్టించియు రజ్జుపరంపరల బాఁదియు రాల నువ్వియు .   శేష 3 ౧౯౯.

క అటచేతులం బాఁదుచుఁ దూఁపులఁ బట్టి వుచుఁ గవిసియుఁ దనివిగొనక   వీర ౪ ౧౦౭

జ బాఁదుకొను.

బాఁదుకొను. స. క్రి (బాఁదు + కొను స్వార్థమున) కొట్టు, తాడించు

క ఎద్దొక్కఁ డడుగఁ దీసిన, గద్దటి యుఱుఁబోతు నొక్కకడ కీడ్చుటయున్, పెద్ద మునిగోల చేఁ జే, కొద్దిన్ బడి యడర బాఁదుకొనుచున్ దున్నెన్   శేష. ౪ ౯ ర

బాఁపఁడు = బాఁడు, బాఁపనుఁడు. వి (సం బ్రాహ్మణః ప్రా బ్రాహ్మణో) బ్రాహ్మణుఁడు, పాఱుఁడు.

సీ ఒక వాఁడు చనుచోట నోరి బాఁపఁడ పెట్టు, పెట్టు మనుచు.   వరాహ. ౭ ౩౩

శా చాటుప్రౌఢిఁ బిసాళి మాటెదవు కాస ల్నాటి బాఁపండవో   క్రీడా ౬౨.

క. నందుఁడు తూకొం గాదిలి, బందుగుఁ డాలినికి నొజ్జ బాఁపఁడ వగుటన్ ..   నీలా. ౧. ౧౯౨.

బాఁపత. వి. (బాఁపన + త, వృత్తియందు వర్ణలోపము) పాఱుత, బ్రాహ్మణస్త్రీ.

ద్వి. ఱవిగుంపు వడకల కోడె బాఁపతలు, అసమానగతి వచ్చిరావిప్రవరులు .   అ. పు. క. ౫. ౨౩౬.

క. అపాఱుఁ డవ్యవనిత, వ్యాపారుం డగుట యెఱిఁగి వంచించి విప్రప్రాపిత భక్ష్యము లిడి యా, బాఁపత హరియించె నతని ప్రాణానిలమున్.   పానందో. ౫. ౯౧.

సీ. బాఁపత యంచన బ్రాహ్మణి చె క్కొందు ..   ఆం భా. ౨. ౧౦౯.

బాఁపన. వి (సం. బ్రాహ్మణః.) ౧. బ్రహ్మకులము.

మ నీ పాలికి దేవుఁ డింక జనినీఁడే యంచుఁ దా నాఁడఁ గావలెనె బాఁపన మొప్పె రైన సరియే   శుక. ౨ ౪౧౬.

ద్వి. పరిణమించితి నిన్ను బాఁపనవడుగ, తిరుగక యీమాట తిరము గా నిలుపు   ద్వి. హరిశ్చ ఉ. ౧౪౭౧. పం.

సీ. పరగుఁ జతుర్వర్ణ బాఁపన రాచ కోమటి రెడ్డి నాఁగను   ఆం భా ౨. ౧౩౦

౨ బ్రాహ్మణుఁడు

చ. పలుకులు వేయు నేఁటికిఁక బ్రాహ్మణ మూనుఁడ నీవు నీకు దో, ర్బలమున నేమి కారణము బాఁపనపోటును గప్పకాటునుం, గలదె ధరిత్రి   విక్ర ౪ ౬౩

ఉ. నా బాహుబలిమి కోర్వఁగ, నీ బల మది యెంత బ్రతుంతు నెతి నీక్షణమే, నా బలిమి నేల వెనఁగం, గా బాఁపనపోటు కప్పకాటుం గలదే.   రుక్మాం ౫. ౨౫

జ. బాఁపత, బాఁపనక్క, బాఁపనచీమ, బాఁపనమ్మ, బాఁపనయ్య, బాఁపనుఁడు, బాఁపతికము.

బాఁపనక్క. వి (బాఁపన + అక్క) బ్రాహ్మణస్త్రీ, పాఱుత. (శ ర.)

(వ్యవ) బాఁపనక్కలు స్నానమునకుఁ బోవు
చున్నారు

బాఁపనచీమ. వి (√ బాఁపన) బ్రాహ్మి వృక్షములయందుండు గోరోజనపు వర్ణము గల యొక జాతి పెద్దచీమ (శ ర)

బాఁపనమ్మ. వి (బాఁపన + అమ్మ) బ్రాహ్మణ స్త్రీ పాఱుతి

తే మున్న పురుషునిఁ జెడనాడు మగువ మీఁదఁ
బోయి పులుగాని పురువయి పుట్టు ననుచు
బాఁపనమ్మలు చెప్పిన పాట పేరె
యనుచు శుక ౩ ౧౮౭

బాఁపనయ్య = బాఁపనుఁడు, బాఁపఁడు, బాఁడు. వి (బాఁపన + అయ్య) బ్రాహ్మణుఁడు పాఱుఁడు

గీ అపుర పెచ్చితి నో బాఁపనయ్య నిన్ను
వారిజ ౪ ౨౯

ఆ బాఁపనయ్య యొసఁగు బాఁపనయ్యల కగ్ర
హారవార సార భూరి గంధసార రత్నాంబర
మాన్యమాన తతులు మహిని వెలయ
సానందో ౧ ౨౯

ఆ అంతఁ బెద్ద బాఁపనయ్యల యానతి వడిని
అచ్చ రా బాల ౧౯౨

బాఁపనుఁడు = బాఁపఁడు. వి బ్రాహ్మణుఁడు పాఱుఁడు

సీ అమరును విప్రుండు పాఱుఁడు బాఁపఁడు
బాఁపనుండు గీ పుడమి వేల్పన
ఆం భా ౨ ౧౪౦

బాఁపతికము. వి (బాఁపన + తికము) బ్రాహ్మణత్వము

గీ బ్రాహ్మణ్యము తనరారు బాఁపతికమన
ఆం భా ౨ ౧౪౧

బాకి. విణ విస్తృతము విశాలము వెడఁద

చ అతిసాధు మునీంద్రుఁడు వోలె నేత్రముల్
దెఱచెఁ బాకినోరు మొదలింపఁ గైపుక
పట్టనంచు భాగ ౯ ౨౦౪

ద్వి ఎసఁగిన బాకినో రంతయుఁ దెఱచి
ద్వి. హరి(ఉ) ౬ ౧౯౫౧ పం

సీ బాకి నోరు మనరాదు పగ పాటి పెదరించు
నొంటి పల్లవరాదు కంటగించు
శుక ౩ ౨౧

వి (= బాకీ) అప్పు ఋణము (శ ర)

జ బాకినోటిమెకము

బాకినోటిమెకము. వి (బాకి + నోరు + మెకము) పంచాస్యము సింహము (శ ర బ్రా)

బాకీ = బాకి. వి (క బాకి త బాకీ హిం బాకీ) అప్పు ఋణము

సీ పైక మీఁజాలక బాకీ టకాయించి యొక
గొడ్డెములఁ బల్కు చుండినాఁడు
రంగా ౨ ౧౪౧

బాగగు. అ క్రి (బాగు + అగు) ౧ ఒప్పు రమ్యమగు

సీ ఇంతి సంపెఁగచెంత నెంత బాఁగాయెఁ
చేమంతిబంతులు వింతకాంతి నెరసి
దశా ౩ ౭

గీ వయసువాఁడు ను మిగుల బాగయినవాఁడు
నన్నిట నొయారిగా యుండునట్టివాఁడు
సారంగ ౨ ౯

౨ నెఱవేఱు

గీ అన్నఁ గరకూలమునఁ గూర్చ్బ నమరఁ
దరఁడు నడఁగఁ దనకూలములన బాగయ్యెఁ
బనులు కళా ౫ ౯౫

బాగడము. వి కట్టడము

ఉ చందురు రాతి బాగడపు జంట బవంతి
విజ వి ౩ ౧౭౭

బాగము(గా)లు = బాగలు. వి బ (సం భాగః క బాగ త పాక్కు) పోఁకచెక్కలు వక్కలు

గీ పండుటాకులు కపురంపు బాగములును
ముత్తియపు సున్నము లవంగములును
కవిరా. ౫ ౧౬౪

గీ. లీల జేసన్న బరణి బాగాలు గులికి, యుద్ధ
ఉసుఁ బెట్టి చుట్టి యాకిచ్చి యిచ్చి ..
విక్ర. ౭. ౯౬.

సీ. బాగాలు నెఱ సౌకట్టు పద్మాక్షి యొసఁ
గిన . మనుచ. ౩. ౬౬.

క. సోగ లగు వెండి యాకుల, లాగునఁ దల
నాకు మడిచి లలనఁ యొసంగన్, బాగాలు
వేసికొని తన, బాగా లున్నట్టి మేడ పజ్జకు
జేరగన్. సారంగ. ౨. ౧౯౪

సీ. పూగభాగమ్ములు పొలుచు బాగాలన
ఆం భా. ౨ ౧౬౭

బాగరి. విణ. (బాగు + అరి) సుందరుఁడు, అంద
గాఁడు, సుందరి, అందకత్తె
ఉ. తెల్లని దీవితమ్ము గొలఁదేటిచెలెన్ దగు
సౌరు బాగరిన్, పాల్కడలి యిల్లట
పల్లవిఁగాంచి రయ్యెడన్ రామా ౩ ౪౪
గీ. నాగరకముద్ర గల మంచి బాగరి యఁట, నాగ
వాసములో వింతనటనల దఁట, కులుకు
గుబ్బలప్రాయంపుఁ గోమలి యఁట, వలచి
వలపింపదే యెంతవాని నైన
విజ వి ౧ ౧౧౦

బాగలు = బాగములు. చూ కపురము.

బాగిలించు. అ క్రి (క. బాగిల్ = వాకిలి, ద్వారము) బయటఁబడు, వెలువడు.
క. నగరంబు వెలువడి వచ్చినయది మొదలు
ఎండఁ బాతిపోయెదు సాకారం బడిలి
వింక బాగిలింపక యుంగిలించిన విడుతువే .
దశా ౭ ౪౭

బాగు. వి. (కం భగః, త పాంగు) ౧ ఒప్పి
దము, సౌందర్యము, సొగసు.
గీ. పసిఁడి చంపకదామంబు బాగుఁ జూర్చి, వాలు
క్రొన్నెల చెలువున వాఁడిదీర్చి...
భాగ ౭. ౨౬౬.
సీ. బలుపోయగంపుఁగొలఁదు, వాఁగ నలు
తొందు నయ్యోలవాఁగ బాగుఁబొగడ నలవి
యు పలుకుల బొలఁతి నైన. నీలా. ౨. ౧౪.

౨. విధము, రీతి
ఆ. అలిగి బకుఁడు, వీనిబాగు చూడ వేఱించు
డాసిన, తయవుఁ బెటికి గొనుచుఁ దాఁడు
దంచె భార. ఆది ౬. ౧౯౨.
సీ. నిగిడి పూఁటఁకు బాగుగఁ గత్తిరించినగడ్డంబు
గాన రొమ్ముఁ గమ్మిరింప, హైమ. ౩ ౯౩
ఉ. రా ౩ ౧౦౩.
౩ క్షేమము (వ్య)
(వ్యవ) మావా రందఱును బాగున్నారు
౪ ఆరోగ్యము
చ బడిబడిఁ గూరలే మనుచు వచ్చు సువారకు
వారిఁ జూచినా, యొడలికి బాగు లేదు మతి
యొక్కటి యొల్లను పార్వ. ౨ ౯౯.
౫. భద్రము, శుభము
సీ మంచి మేల్ బాగు లెస్స యన శుభంబు
లలరు సాం ని మాన ౩౩
చూ బాగుపడు
విణ ౧ చక్కనిది, సొగసైనది
క. సోగులగు వెండి యాకుల, లాగునఁ దలనాకు
మడిచి లలన యొసంగన్, బాగాలు వేసి
కొని తన, బాగాలున్నట్టి మేడ పజ్జకు
జేరగన్ సారంగ. ౨. ౧౯౪.
౨. యుక్తము, తగినది
గీ బహుకథా సంగతులు పేయ బాగుగాదు ...
కాశీ. ౧. ౪౯.
సీ దట్టంబు నీకట్టినట్టి చెంగావికి బాగు గాదని
కేలఁ బయుఁట నిమిరె మనుచ. ౬. ౭.
క వేగ నరేంద్రుఁడు రాకే, బాగా యిటు
చనఁగ . . సారంగ. ౨. ౨౪.
౩. శుభ్రము, పరిశుద్ధము. చూ. బాగుచేయు.
బాగునకుఁ దెచ్చు, పరిశుద్ధము చేయు.
సీ. చందురు నునుఁగాంతి కంఠెర్చి కూర్చి బాగు
నకుఁ దెచ్చినయట్లు గొమరు మిగిలి ...
భార. విరా ౨. ౫౨.
జ. బాగగు, బాగరి, బాగుచేయు, బాగుపడు,
బాగులాఁడి.

బాగుచేయు. స క్రి (బాగు + చేయు) చక్కఁబఱచు (క ర క్రా)

(వ్యవ) నిర్భాగ్యుని బాగుచేయువాఁడు లేఁడు

ఆ వియ్యము బాగుచేయును

బాగుదార. వి చూరకత్తి చిన్నకత్తి ఆయుధవిశేషము

చ నూతన పలాశసుమం బను బాగుదారచేఁ
జలమున నయ్యతిన్ నఱకె సారసనాయక
వీరుఁ డంతటన్ చంద్రి ౨ ౭౪

గీ బాగుదారన నల్పావి పరగు
ఆం భా ౨ ౨౧౮

సీ బాఁడుపెట్టినయట్టి బాగుదార్లరుమాలు తెగ
వైచి తెగ నొరల్ పేయువారు
మల్లుఅ ౨ ౪

బాగుపడు. అ క్రి (బాగు + పడు) భద్రము నొందు మేలొందు

ఆ ద్రోహబుద్ధినైన దొంగతికమునైన నటుల
నైన సాహసమునైన సంప దధిపుచేత
సాధించి ధనమును ఒడుగు తెచ్చి బాగు
పడును వేమ వేమ ౩ ౧౩౭

బాగులాఁడి. విశే (బాగులు + ఆఁడి) అందకత్తె సుందరి

చ అసురసుర్లై యలంతి నడు మల్లలనాడఁగ
ముందుముందుగా నొసపరి బాగులాఁడి
యపు డొక్కతె వచ్చి సారంగ ౧ ౩౭

బాగెము. వి (సం భాగ్యమ్) సుకృతము పుణ్యము

గీ రాజ గాఁడమ్మ కంబము రాయఁ డితని
వేసమును మేలు బాగెము నేసియుంట
నిపుడు గనుఁగొంటి మని పల్కె నెలుఁగు
దొరల యయా ౧ ౧౨౦

ఉ సంతాపము రానిదెపు నిరతంబును
వేసట లేని ప్రాపురా పాపము లేవిఁ బాపు
కల బాగెపు నెమ్మది కొపు బూమిలో,
నైపున నీశ గాక వెలవారికి లేదుగదా
ధరామరా ప్రబంధ ౮ ౨౯

బాగోతి = భాగవతుఁడు (సం భాగవతః కృష్ణుఁడు మొదలగువారి వేషము వేసికొని యాడి జీవించువాఁడు)

ఉ బాగోతుల బచ్చుగాని కొక కొంచె
మనంగ గ్రహంబు వేయమిక్
క్రీడా పీఠి ౫౭ భా

బాజారు. = బజారు. వి (సం ప్ర సారః హిం బాజార్ క బాజాను) ఇది చి ని క ర లలో శకటరేఫముగా గ్రహింపఁబడినది నిర్ధారకప్రయోగములు లేవు అంగడివీధి విపణి

క పూజారివారికొడులు తా జాఱఁగ విందజాతి దబ్బునఁ బడిరయిన్ హైజాఱు కొంగు
దడిసిన బాజా తేతి తిరిగి చూచి పక్కన
నవ్వెన్ వీధి ౧౭

సీ కూరగాయల కంచుఁ గోరి తా బాజాఱు
కును మఱిమఱి లేఁగుఁ గొమరులోడ
హంస ౧ ౨౧౭

సీ అంగడి బాజాఱనంగ విపణి పొల్చు
పా ని మాన ౪౪

బాజే. వి (క బాజా) ౧ శ్రేణి వరుస

క కేకే రాతాబాజా తే గ జగి నొగిఁ దగిడి నెగ
డఁగాఁ జాలెడు మేత్తే జూసెడు కుత్తుక
గల కేకేకున్ అచ్చు రా ౪౦ ౨౭

సీ కొట్టి తోలఁగ నీకు గోవృషభంబుల బాజా
గాదు గురాలబోఁటిగాని విం నార ౧౫

వ ప్రసూనరాజాల రాజిలి బాజాలగు జాజులు
బోదులు చేయుచు
భార్గవపురాణము ౫ ౧౨౫

౨ గృహపార్శ్వములయందు దమర్చుడు పొడు
నైన దారువిశేషము పొడుగైన లావుగల
కఱ్ఱలు (ఇది మాలముకంటె సన్నముగా
నుండును)

(వ్యవ) ఈ యింటికి మంచి బాజా లమర్చినారు

బాజేబందు. వి (సం భుజబంధః, క బాజుబందు త పాశిపందు) సందిటఁ గట్టుకొను భూషణము

సీ. పులిగోరు తాళి పచ్చల బాజుబందు నిద్దా
మొల్కడాని జల్తారుపాగ — వేణ ౫౯

సీ. కంకణంబులు మూడిగా ల్బాజుబందులు
కేయూరహారముల్ కీలిసరులు
కృష్ణాభ్యుదయము ౩ ఆ ౪ ర

బాట వి (సం వాటః క వ బె త పా బె
హిం భాట్) ౧ విశాలమార్గము బండిదారి
దారి

సీ. కోయిల రొదసేయ గూయదే కంబు
దంతి వచ్చినబాట గుంత రా
రామలిం ౧ ౩౫

సీ. బాట యనంగను బండి పాటన దగు ఘంటా
పథము — ఆం భా ౨ ౯

సీ. బాట నా దిక్కు త్రోవయుఁ జెలంగు
ఆం భా ౩ ౪౩

౨ దిక్కు ప్రదేశము

సీ. ఒకవాట నాఖేట కలాటవికి టాట మొక
బాట వనఘోటకకుల ఝాటము
ప్రబంధ ౪౫

జ వాటసారి

బాటసారి విణ (√బాట) త్రోవ నడచు
వాడు తెరువరి పథికుడు (చి ని ౪ ర)

ఉ. అత్తఱి బాటసార్లు ఎర పైన భువిం బడు
వారి నెత్తురున్ మత్తగజంబు గన్న గరివన్
శుక ౨ ౧౮

భాడతి వి (హిం భాడా అద్దె పెల) వేశ్య
కిచ్చెడు రొక్కము చూ బాడతికాఁడు

౨ బాడతికాఁడు

బాడతికాఁడు విణ (బాడతి + కాడు బ
బాడతికాఁజు బాడతికాండ్రు) విటుడు

మ. ఎడకోఁజి కడసాచ్చి చిల్లరక్కంబు లాడుచు
లోకాల లాడవాడం బలికి తగ కోపాలలు
గాన బాడతికాఁజి బజ్జగించుచు
శు సం ౭ ౧౩౬

బాడ(వు)బుఁడు. సం వి అ పుం బ్రాహ్మణుఁడు

బాడవ(బ)ము. ౧ అఁడుగుఱ్ఱముల సముదాయము

౨ ఔర్వాగ్ని బడబానలము

బాడవేయులు సం వి అ పుం ద్వి అశ్వినీ
కుమారులు

బాడవ్య(బ్య)ము సం వి అ న బ్రాహ్మణ
సముదాయము

బాడాసువు సం వి ఉ స్త్రీ బాడిస (౪ ర)

బాడింగనము సం వి అ పుం వార్తాకి ముల్క ‡

బాడిగ వి (సం భాటకః ప్రా భాడఅ
క బాడిగె త వాడహై) ౧ ఒకఁడొకని
సొత్తు నుపయోగించుకొనుటకై ఆసొత్తు గల
వాని కిచ్చెడు ధనము అద్దె (౪ ర)

(వ్యవ) ఆ యింటికి నెలకు ముప్పదిరూపా
యలు బాడిగ

౨ జీతము

ద్వి. బాడిగ నీకిచ్చి ఎతిథక్తి సేయు బాడ
లన్నియు నీదు సంగతి సేర్చి
ద్వి వారిశ్చ ఉ ౧౧౭౯ పం

సీ. బాడిగ కూలి సంబళము జీత మనంగ వేతన
సంజ్ఞలై ఖ్యాతి జెందు
ఆం భా ౨ ౩౦౩

బాడిత = బాడిస వి వడ్రంగి కట్టెలు చెక్కు
సాధనవ (చి ని ౪ ర బాడితె ప్రా)

సీ. చంద్రుకల మోపులను దువ్వెనలు గేదె
కొమ్ములు ప్రాతకుండలు చిన్న బాడి
తలును — చెన్న ౨ ౨౦౪

సీ. కొండ జీతిని సందుసందులు చక్కగా
బాడిత నటికింప బాడియండ్రు
భోజరా ౫ ౩౧౬

బాడిదము వి (సం పారిభద్రః) దేవదారువు ‡
(చి ని ౪ ర)

బాడిస=బాడిత వి వడ్రంగి కొయ్య చెక్కెడు
కొఱముట్టు

సీ. బాడిస నటికిన భంగిఁ గొన్నింటిఁ దుత్తుని
యలుగా జిట్టు ద్రుంచి త్రుంచి
భార విరా ౫ ౩౫

ఉ. కేవల సాధనంబు లిరుగేల వహించి నటించు
నమ్మహా, భావనీనట్ల యుక్కుటులి బాడిస
యుం గొని నీవు మామకీ నాశ్వసంభంబునన్
మెలఁగ వేం పంచ ౩ ౨౪౧

గీ. వర్ధనికిఁ జేరు వెలయుచుండు బాడిస
యటం చనంగఁ జెవ్వఁదిలింగి
ఆం భా ౨ ౩౦౦

బాడు. వి. (శ. పాడు) గవుసెన ప్రావరణము ముసుఁగు

సీ. బాడు పెట్టినయట్టి బాగుదార్ల రుమాలు తెగ
వైచి తెగ నౌరల్ సేయువారు
వల్లపు ౨ ౪

సీ. ప్రావరణ మౌఁ బరదా యనంగను
బాడు నాఁగ ఆం భా ౨ ౧౫౯

జ. బాడుగోలు, బాడువెట్టు

బాడుగోలు. విణ. (వాడ + కోలు) వ్రాత్తా హరుఁడు (మానహీనుఁడు అని శ. ర.)

ఉ. పెండెము బాడుగోలునకు భృత్యునకు
న్మెడనూలు మొలత్రాడులకుం బెనకాని
కియ్యఁగన్ వాంస ౫ ౧౩౬

బాడుదల. వి. (శ. పాడుదవై) ఇది ఎట్టుధాతువుతో వ్యవహితముగను ఉవ్యవహితముగాను అనుప్రయుక్తమై ప్రయోగింపఁబడెడి ఘోరకృత్యము సాహసకృత్యము (అవమానించుట అని శ. ర.)

గీ. బాడుదల నొండెఁ బటము పాండుతనయ
ముఖ్య భార కర్ణ ౨ ౬

సీ. ఛీఛీఁ బాకెడి పురుహూతు వెన్కఁగాని
బాడుదలఁబట్టి నృసిం ౨ ౧౧౬

చ. కడిఁది మగంటిమిం దొడరి కయ్యమునం
దన బాహుదర్పమేర్పడ నమరేంద్రు బాడు
దలఁబట్టినరావణి భా రా యు ౪౪౪

బాడువ = బడువ. వి. (శ. పాళి) పల్లపుసేల.

చ. మిన్నేటి బాడువల పొన్నలపుల్గులు నెమ్మి
కోఁడెలు చెదర రొద లాదవ్రాయు
పోతుటేనుంగులను ఆచ్చ భా ౩ ౩౮

గీ. ధరణి విస్తారనిమ్నమై దనరఁజేసి, బాడు వన
బడు వనఁగిను బరగుచుండు ఆం భా ౨ ౫
చంద్ర వి ౩ ౪౦

బాడువెట్టు. స. క్రి. (బాడు + పెట్టు) ముసుఁగు పెట్టు

మ. చెరకైతువ్రమా శరాసనము వేఁటోఁటన్
సూనాస్త్ర పంచకముం దాపున బాడు
ట్టి టు తెంచ న్మించు గొజ్జంగియున్
గ్గి గుసుజాపరుంజా వెలయ న్మారుండు
ధేయం బనని శుకఘోటిం గుదెఁ దట్టి
మీఁదెవడిగా సుత్రాముమోసాలకున్
పార్వ ౨ ౧౧౪

బాడ. వి. బురద పంకము (శ. ర. ప్రా. బాడి-వాడుక)

బాఢము. సం. విణ. (అ. ఆ. అ.) ౧ దృఢము ౨ మిక్కిలి అధికము ౩ గట్టి(ధ్వని)

బాణ. సం. వి. ఆ. స్త్రీ. ౧ శరపుంఖము బాణము పింజ ౨ నీలఝుంటి నల్లగోరంట కీ ౩ సరస్వతి

బాణకారి. వి. బాణసంచులు కాల్చువాఁడు

గ. చిత్రవిచిత్రగతులు గాఁ జూపుచు భాణ
కారులు ముందఱ నడువ హంస ౩ ౨౯

బాణగంగ. సం. వి. ఆ. స్త్రీ. (రావణుని బాణముచే నిర్మితమగు) ఒకనది

బాణజిత్తు. సం. వి. త్. పుం. విష్ణువు

బాణధి. సం. వి. ఇ. పుం. అంపపొది

బాణపాతము. సం. వి. అ. పుం. ౧ అమ్ముల యేటుదూరము ౨ అమ్ము పోవు మేర

బాణపుంఖ. సం. వి. ఆ. స్త్రీ. శరపుంఖ, వెంపలి కీ

బాణపుఁజివ్వ. వి. (బాణము + చివ్వ) ఒకవిధమగు బాణసంచు

వ. పెట్లుఁ గ్రోవుల పెటపెటలు, జబురు
జంగుల ఫిరంగుల ధిమధిములు, ధమామీల
ధమధమలు, బాణపుఁజివ్వల జిఱజిఱలు ।
కృష్ణ ౩ ౨౯

బాణము. వి ఒకవిధమగు ఫిరంగి (దీనికి వృత్తిని మువర్ణలోపము చూ బాణవిద్దె మొ)

గీ బాణములఁ జివ్వలుచిచిన బాణములను గ్రోవులను గుంటగ్రోవుల   రా వి ౫ ౨౨

గీ సురగ్రోవి పిరంగి బాణము గుంటగ్రోవి జబురుజంగి తుపాకి బజాయి నాఁగ నలయు నగ్ని ప్రసారణాఖ్యలు మహేళ
ఆం భా ౨ ౨౧౮

దయ్యపుబాణసరిచిల్కు — తామిస్రాస్త్రము

సీ సరగ దయ్యపుబాణసరిచిల్కు దొరఁగిం
ఒగలఁ గూరుచు ముల్కికొగుల జేసి
చంద్రా ౬ ౯౦

జ బాణపుఁ జివ్వ బాణవిద్ద బాణసంచు

బాణము. సం వి అ పుం ౧ అమ్ము శరము ౨ గుఱి లక్ష్యము ౩ బాణముచివర ౪ ఎ ఱ శరపుంఖము ౫ ఆవుపొదుగు ౬ అయిదు అనుటకు సంకేతనామము ౭ శబ్దము ౮ వాక్యము ౯ అగ్ని ౧౦ నీలఝిటి నల్లగోరింట ౧౧

బాణముద్ర. సం వి ఆ స్త్రీ ముద్రాభేదము

శ్లో యథా హస్తగతా బాణా స్తథా వాస్తాం
కురం ప్రియే బాణముద్రా సమాఖ్యాతా
రిపువర్గనికృంతనీ   (వాచ)

బాణలి. వి (క పాణలె త పాణలి) వేఁచుట మొదలగువాని కుపయోగించు లోహపాత్రవిశేషము

సీ కంచువు బాణలి కంచు కంటనఁ దగు
ఆం భా ౨ ౨౪౩

బాణవారము. సం వి అ పుం వారవాణము కవచము

బాణవిద్దె. వి (బాణము+విద్ద) బాణసంచు బాణసంచులు కాల్చు విద్య

వ చక్ర బిరుసులుఁ బంచవన్నె బిరుసులు గజ బిరుసులు మొదలయిన బాణవిద్దల శైఖరులు చిత్రవిచిత్రముగాఁ జూపుచు బాణకారులు ముందఱ నడువ   హంస ౩ ౨౯ (బాణవిద్య ముద్రిపా)

బాణసంచు. = బాణవిద్దె వి (బాణము+సంచు) తుపాకిమందుతోఁ జేసి వేడుకకుఁ గాల్చెడు పూవత్తులు చిచ్చుబుడ్లు లోనగునవి (వ్యవ) ఈ సంవత్సరము దీపావళికి బాణసంచు చాల తక్కువ

బాణా. వి (త పాణత్తడి) దండాయుధము

గీ గడలు బాణాల్పటాలు నగ్గలికఁ బూని
ఎగవడల్ ద్రొక్కుకొనుచు నిబ్బరపు బీరములు గనంబడె మరల్ మ్రోలఁ జెలఁగి
సాధన లొనర్ప   రసిక ౧ ౮౧

జ బాణకత్తి బాణవంకిణి

బాణాకత్తి. వి (బాణా+కత్తి) ఆయుధవిశేషము పొడగుపాటకత్తి

క మనసిజుఁడు మెఱుఁగుఁ జాయల నన
బాణకత్తి దూసినం బొలుపొంచెన్
భోజసుతా ౩ ౬౬

సీ ఇట్లుండు శక్తి వహించు గుహుం డన్న సరణి
బాణకత్తి చాఁచి చాఁచి
హరు ౨ ౨౧

బాణావంకిణి వి (బాణా+వంకిణి) దండాయుధమువంటి బాఁకు బాణకత్తి

శా బాణావంకిణి బెద్దకత్తి గుమితిన్ బాణాసన ప్రౌఢిమన్ ద్రోణాచార్యుల కైనఁ
ఒల్కుదురు నేర్పుల్   కళాం ౨ ౧౭

బాణావలి. సం వి ఇ ఈ స్త్రీ ౧ బాణముల పంక్తి ౨ ఏకవాక్యముగ నున్న యైదుపద్యముల వరుస (విల్యమ్సు)

బాణాశ్రయము. సం వి అ పుం ౧ అమ్ముల పొది ౨ ధనుస్సు విల్లు

బాణాసనము సం వి అ న విల్లు ధనుస్సు

బా(వా)ణిని. సం వి ఈ స్త్రీ ౧ విదగ్ధురాలు ౨ నర్తకి ౩ ఉత్తమస్త్రీ (మే ని)

బాణుఁడు. సం వి అ పుం ౧ ఒకానొక రాక్షసుఁడు ౨ కాదంబర్యాది గ్రంథకర్త

బాతలిం(ళిం)చు. అ క్రి ౧ బ్రద్దలగు
సీ. దీర్ఘ కంఠకఠోర ఘుర్ఘురస్వనమునఁ గాకోల
గోళంబు బాతలింప శివరా ౧ ౬౧
౨ అఱచు మొఱపెట్టు
ద్వి. కాకాక కామాక యనుచు మోచేతు
లూఁతగా వెనుకకు నొఱఁగి వాలికిలఁబడి
పొఱుకోని గుండె బలువిడి నడచి పడఁగ
వెలుం గని బాతళింపఁగను నవ ౩
౧౫౬ పా (తత్తరపడు అని శ ర)
౩ సంభ్రమించు తత్తరపడు
గీ. శేఁటిఁ జూడఁగని వెస బాతళించువారు సైన
మునులను జూచి హస్తాబ్జ మెత్తి వెలు
పుడుగుఁ డోడ కుండుఁడు వెడలుఁ డనుచు
వంచితాలాపముల భీతి నపనయించి
పి శకుం ౩ ౧౦౫
చ. తపముల్ ధరణిం బడి బాతళింపఁగా
వరాహ ౫ ౧౧౨

బాతి. వి (సం భక్తిః)(సానుస్వారమని శ ర)
౧ ప్రీతి ఇష్టము ఇంపు
క. అతఁడు కాలాంతరమున బాతిగ భవదీయ
భవ్య పరలోకవిధుల్ చేతోగతి భక్తి పరి
స్ఫీతములుగఁ జేయు భార మా ౧౨౦
ఉ. బాతిగఁ జైకొన న్వలయు పెద్దన
చాటువు
౨ శ్రద్ధ జాగరూకత
క. ప్రాతఃకాలము సనియెడు బాతిగ సంధ్యాది
విధులు పరిపాటిగ నీ వాతత మతిఁ జేయుము
భా రా బాల ౩౩౮
క. పాతాళలోక మంతయు బాతిగ శోధించి
హయము పరికించి
భా రా బాల ౪౦౪
క. అని బాఁతి బాతిపెట్టిన వెనుఁ బాఁతవరాల
పోలఁ బెకలించి ఘనస్తని కిచ్చి
కేం పంచ ౪ ౫౦౧
౩ రీతి విధము

ద్వి. కీఁ డేమిబాతి నీకెలఁదిఁ జేకూర్చు
(రం రా కిష్కిం ౨౦ చి ని)

బాతు¹(వు) వి జలపక్షివిశేషము ఆడేలు
గీ. బాతవంగ నగు శరారి
అం భా ౨ ౬౩
మ. తలఁ బక్షచ్ఛట గ్రుచ్చి బాతువులు కేదా
రంపుఁ గుల్యాంతర స్థలి నిద్రింపఁగ
ఆము ౧ ౬౫

బాతు². వి (హిం భాత్) అన్నము
సీ. పండనము బాతు సాద పోగిర మన
జరుగు నన్నము పేళ్లు
సాం ని మాన ౨౨

బాద. వి (సం బాధా) వేదన నొప్పి బాధ
గీ. కపట యంగలారుపు వెత వంత గోడు బాద
యంగద వగ పనఁ బరగుఁ బీడ
సాం ని మాన ౩౩
సీ. బాద లెగులు నొవ్వి వందురు అవంగఁ
జను వ్యథ అం భా ౧ ౧౫౦

బాదము = బాదాము. వి (సం బాదామమ్
క బాదామి త వాదామరం హిం
బాందామ్) ఫలవృక్షవిశేషము (దీని గింజల
లోని పప్పును భక్షింతురు శ ర)

బాదరము = బాదరు (శ ర)

బాదరము సం విణ (అ ఈ అ) ౧ బదర
సంబంధి బదరవృక్షము - రేఁగు చెట్టునకు
సంబంధించినది ౨ ప్రత్తిది నూలిది నూలితో
నేయ బడినది వి అ పుం ౧ ప్రత్తిచెట్టు
కార్పాసము స్త్రీ ప అ న ౧ రేఁగుచెట్టు
౨ పట్టు ౩ జలము ౪ నూలివస్త్రము నూలి
పోగు ౫ దక్షిణావర్తమగు శంఖము కుడి
కైపుగా సుడిచుట్టియున్న సంకువు ౬ ఫాలము
వి అ స్త్రీ ప్రత్తిచెట్టు కార్పాసవృక్షము

బాదరాయణసంబంధము. సం వి అ పుం
లేనిపోని దూరాకృష్టమగు సంబంధము

శ్లో॥ యుష్మాకం బదరీచక్ర మస్మాకం బదరీ
తరుః బాదరాయణ సంబంధో యూయం
యూయం వయం వయమ్ చాటువు

రాయణి సం. వి. ఇ. పుం. శుకుఁడు

రాయణుఁడు సం. వి. అ. పుం. ౧ వ్యాస ముని ౨ కెత్తివాఁడు ౩ నిష్ప్రయోజకుఁడైన పురుషుఁడు (శ. ర.)

దరించు అ. క్రి. (√ బాదరు) ప్రతిఘటించు
గీ. నిస్సాణములమ్రోఁతె విఁగి మిట్టి మురారి
పాంచజన్యమ్ముతో బాదరింప ఉ. హరి
౫ ౬౦ (ఇట ఔపమ్యద్యోతకము)
గీ. మొలకనవ్వుఁ జెట్టెఁ గ్రాలు ముత్యాలరాచ్రేక
ధవళిమంబు బొట్టుతో బాదరింప కాశీ
౩ ౨౪౦ (ఇటను ఔపమ్యద్యోతకము)

దరు=బాదరము వి. (క. బాదర=ప్రత్తి) తుపాకిలో జానకి క్రాఁ డుంచెడుతావు
సీ. బాదరు వాఁగను బరగుఁ దుపాకిలోపలను
జానకి క్రాఁడు నిలుపు తావు
ఆం. భా. ౨ ౨౧౯
జ. బాదరించు

దాముము. సం. వి. అ. న. బాదముకాయ (శ. ర.)

దాము=బాదము (శ. ర.)

ధ సం. వి. ఆ. స్త్రీ. బాధనము

ధకము సం. విణ. (అ. ఆ. అ.) ౧ బాధించునది పీడించునది వి. అ. పుం. ఋతుకాలమందు బిడ్డలు పుట్టుటకు నడ్డగించు స్త్రీరోగవిశేషము

ధనము. సం. విణ. (అ. ఈ. అ.) ౧ బాధించునది పీడించునది ౨ నిషేధించునది అడ్డగించునది వి. అ. న. ౧ పీడ కాఁతియ ౨ రద్దు ౩ తొలఁగఁబుచ్చుట నివారణము ౪ నిషేధము నిరాకరించుట ౫ ప్రతిబంధము అడ్డగించుట

ధము. సం. వి. అ. పుం. ౧ పీడనము కాఁతియ ౨ కొందలము, దుఃఖము ౩ ఎగ్గు, హాని ౪ అపాయము ౫ ప్రతిషేధము, నిషేధము ౬ ప్రతిబంధము అడ్డు ౭ (న్యాయ) వ్యాప్యాభావము గలది (వహ్న్యనుమితియందు వహ్నివ్యాప్తి వముగల హ్రదము బాధము ఇది హేత్వాభాసములలో నొకటి)

బాధించు సం. స. క్రి. బాధపెట్టు
కా. ధనాదానసంధాపారుష్యముతోడ
సాధుజనులం బాధించె రక్తాంగకుం డే
పాపాత్ముఁడు నీ పితామహుఁడు సుమ్మీ
వంశవిస్తారకా వరాహ ౨ ౯౭

బాధితము సం. విణ. (అ. ఆ. అ.) ౧ పీడితము నొప్పింపఁబడినది ౨ కష్టపెట్టఁబడినది ౩ అడ్డగింపఁబడినది ప్రతిబద్ధము ౪ నిషేధింపబడినది ౫ త్రోసిపుచ్చఁబడినది నిరాకృతము ౬ ఖండింపఁబడినది ౭ (న్యాయ) సాధ్యాభావవత్పక్షము గలది (ఉదా. వహ్ని అనుష్ణము)

బాధిర్యము. సం. వి. అ. న. చెవుడు

బాధ్యత. సం. వి. ఆ. స్త్రీ. ౧ బాధ్యత్వము ౨ పూఁచీ

బాధ్యము. సం. విణ. (అ. ఆ. అ.) ౧ నొప్పింపఁదగినది బాధింపఁదగినది ౨ నిషేధింపఁదగినది ౩ నిరాకరింపఁదగినది రద్దుసేయఁదగినది

బాన. వి. (సం. భాండః ప్రా. బాణమ్ క. బానె త. పానై) ౧ కడవ పెద్దకుండ
సీ. తతముఖభాండాఖ్య తనరు బాన
ఆం. భా. ౨ ౨౪౬
మ. కడు నుద్యన్మానవిచ్ఛేదనం, బిడి పూరిం
పఁగరాని బాన నరునే రయోరీతులం ద్రిప్పఁ
జాలదు వల్లభై ౨ ౨
మ. ఘనసూచీముఖ కూచకాగ్ర ధవళాంగ స్తబ్ధ
రోమాళి దుస్సిన బ్రహ్మాండము కూంట్ల
బానవలె భాసిల్లఁగ
దశా. ౩ ౧౫౩ పాంచాలీ ౫ ౭౫
౨ ఎతవు కడవ (శ. ర.)
జ. బానగిలు

బానగిలు(ల్లు). అ క్రి (√ బాన) బలాత్కృతమగు బలవంతముగ లాఁగఁబడినదగు

ఉ పూనినరీతి వాని తలఁపు ల్వాడిఁ బ్రాసములుం
జలంబునం బానగిలంగ నీడ్చి యొకపద్యముఁ
గూర్పఁగవచ్చుఁ గాక యాఖ్యాన కథాను
కూలముగఁ గావ్యముఁ జెప్ప వశంబె
ద్వా ౧ ౨౦

బానసము. వి (సం మహానసః కి వాణసు)

౧ వంటశాల

సీ శివుఁ డాత్మసుతు నభిషేకింబు సేయుడు
దిగధీశు లంతన ధిక్కరించి పనులద్దరాఁడ
జంభారి బానసమున కనలుండు రాఁడ
కు సం ౧౦ ౭౭౭

ఆ ధూమిని నవమాన పఱచి యునిచెఁ గుక్క
బానసమున దశకు ౧౦ ౧౦౧

ఉ శౌరి కరాసిధారచేఁ ఎచ్చడిచేయఁగా
జముని బానసముం బురడించు చ్చోటికిన్
ఉ హరి ౪ ౧౯౬

౨ వంట

శా నీ చిత్తంబునన్ మెచ్చునట్లే వండం గడు
నేర్తు బానసమునం దిచ్చోటనే కాదు నన్నే
వీటన్ మిగులంగ నెవ్వఁడును లేఁడు
భార విరా ౧ ౨౧౭

గీ హరియు మాహిష్మతీ పురి కరుగుదెంచి
రక్షగాఁ బట్టి తిరిగెడు రాక్షసులకుఁ దొలుత
జము బానసము నింటి త్రోవఁ జూపి
ఉ హర ౧ ౧౩౯

బానసమువాఁడు = వంటవాఁడు

వ అ కల్మాషపాదు నొక్కనాఁ డొక్క బ్రాహ్మణుం డధిక క్షుధార్తుండై వచ్చి సమాంసంబయిన భోజనంబడిగిన నిచ్చిపోయి వాఁ డంతఃపురంబున నుండి మఱచి యర్థరాత్రంబు నప్పుడు దలంచి తన బానసంబు వానిం బిలిచి భార ఆది ౩ ౧౧౪

బానసపుబాడబుఁడు = వంటబ్రాహ్మణుఁడు

గీ తెచ్చి యొక వైష్ణవుఁడు గాను మెచ్చి ననుచ
బానసపు బాడబులచేతఁ బంపుటయును
ఆము ౪ ౧౯౬

జ బానసీఁడు

బానసీఁడు. వి (బానసము + ఈఁడు కు బాసిగ) వంటవాఁడు వల్లవుఁడు

ఉ నన్నెఱుఁగ బానసీని నొకనిం బురిఁగాన
యట్లుగాఁగ మేన్ గాఁచియపెట్టి
నొండికింబుగ వండుదు నెల్లవారలున్
భార విరా ౧ ౮౮

బానిస. వి దాసి

గీ దాసి యొప్పు బానిసయనంగ దత్త
ఆం భా ౨ ౨౯౫

చ బంటుబానిసలు భైషము పెయ్యలు నే
చెట్లులో నయిన సమస్త సంపదలు నన్న
వితీర్ణికి కెచ్చుపెట్టఁగా కళా ౬ ౯౨

క అవ్వారాంగనబానిస ముప్వురు నీల్గటక
దాన మూలం బనుచున్ విక్ర ౬ ౧౩౦

బానిసము. వి దాస్యము బానిసతనము

గీ వరవుడం బనఁ బను పన బానిసమున దా
నామంబులై యుండు
ఆం భా ౨ ౨౮౯

జ బానిసీఁడు

బానిసీఁడు. వి (బానిసము + ఈఁడు) సేవకుఁడు భృత్యుఁడు

గీ లాఁదోఁటకావలి బానిసీంద్రు పాల
జచ్చిరి కేఁడు అచ్చ రా సుం ౧౨౪

సీ బానిసీఁడు బంటు వరవుఁడు గుండ
వాఁగ దాసాఖ్యలు గాఁగఁ దనరు
ఆం భా ౨ ౨

ఆ కొల్వుకాఁడు లెంక గుండఁడు నవుకరు
బంటు జీతకాఁడు బానిసీఁడు వరవుఁ
భటుండు నఱలు ఆం పదా నర ౩

బాపు = బాపురే. అవ్య ౧ ప్రశంసార్థకము (దీని యామ్రేడిత రూపము బాపుబాపు)

ఆ బాపు కన్నగాడ బాపు నిశ్శంకుండ, బాపు
బల్లిదుండ బాపు మచ్చు, యనుచుఁ బేరు
లెల్ల నగ్గించి యగ్గించి వినుతి సేయ .
దశకు ౫ ౧౩౧.

మ అరరే శౌరి బళీ ధ్రువుం డహహా భద్రా
శ్వుండు వహ్వా తలో,దరి ప్రహ్లాదుఁడు
మేలు బాపు మహిభర్తల్ విప్రు లౌరా
వణిగ్వరు లాహా వరాహ. ౭ ౯౩

చ అనుటయు బాపు బాపు నను నాసలపా
లొనరించి నెమ్మదిం, జను వార నెల్లె
తెంగిరి భోజరా ౪ ౨౪౨

౨ సంతాపార్థకము

క యతిసుతుఁ డేఁట నిర్ఘాతా,యత భీకరబాణ
పాత మఁట బాపు విధీ
భా రా ఆయో ౨౦౮

౩ ఆశ్చర్యార్థకము

ద్వి ఘనుఁడె చేఁటలవేమ కలియుగ సోమ,
ఘనుఁడ చేఁటలవేమ ఘనధాన కామ,
బాపు చేఁటలవేమ బసవేశ ధామ
పండితా పురా ౧౬౪ పా

ఆ చెల్లదమ్మి తొగల పీని కన్దోయితీ, రేపుమాపు
బావు రేపు మాపు సారంగ ౨ ౪౧

ాపురు. అవ్య ప్రశంసార్థకము

ఆ భళిర మేషరాజ బాపు దురద్రాశ, ఔర
దుహికేంద్ర యరరె తగర
క్రీడా ౨౩౨

ాపురె(రే) = బాపు. అవ్య (క బాపురే)

౧ ప్రశంసార్థకము .

క భుజగర్వ మడఁగఁ జుట్టిన,భుజగాస్త్రము
లిట్టు నట్టుఁ బారలం బడినన్, గజిబిజి లేదు
మొగంబున, మఱి బాపురె వీనిఁ బోల
మగలుం గలరే ఉ. హరి. ౫ ౨౮.

చ స్వరము లయారె మేలు శ్రుతి బాగురె
మూర్ఛన కంపితంబు బా,పురె బలిరయ్య
డాల్ మెఱసెఁ బో ...
ఉ. రా. ౬. ౧౩౫.

చ కటుకున నస్తమించెఁ బలి దైన్యముఁ జూడఁ
గ నోడి తారకా, పటలము నుం ద్రియామ
యును బాపురె యింతుల వాఁడి పంత
ముల్ . నైష ౭ ౧౬.

గీ బాపురే నన్ను బీదవాఁపని విధంబు,నను
గనుంగొని యర్ఘ్యదానం బొసంగ, వచ్చి
తిజ దశా ౮౧. ౩౦౧

౨ ఆశ్చర్యార్థకము

ఉ శృంగారరసంబునం గరువు కట్టి మనోజ్ఞ
సువర్ణ కారికుం, డీ గమణీ శిరోమణిని నింపున
ము న్నొనరించె బాపురే చిత్రభా ౩ ౪౧

గీ ఔర లేవాఁడిమాపుల యాఘుకంబు, బాపురే
భూరికటితటీభారమహిమ
పాండు, ౧. ౧౧౮

బాబా. వి (సం బడబా) ౧ అశ్వము, గుఱ్ఱము

సీ పచ్చనిడాలులోపలిప్రోగ్దుబాబాల రత్న
కింకిణాలయారవమువలన రామా.౧ ౧౨౪.

గీ మాటలో దచ్చికడలఁ, బఱచి క్రమ్మఱు
నచటి బాబాతుటములు నీలా ౧ ౩౪

సీ పరగు నశ్వంబు బాబా వావురము వారు
వము జక్కి కత్తడి మావు గుఱ్ఱ మన
ఆం. భా ౨ ౧౯౬.

౨ వాహనము.

సీ తోరంపుసాంబ్రాణి ధూపధూమము గట్టు
పగిదారి బాబాల బారు తీర్చ
దశా ౧ ౨౬౫.

సీ కేలిహానారి దువాలించె నొక్కటి,తొడుకు
బాబా నెక్కి తోలె నొకటి .
వరాహ ౫. ౧౧౭.

సీ రాజీవభవుని గారాపుఁబట్టపుదేవి యంచ
బాబా నెక్కి నలరుఁబోణి భీమ. ౧ ౪.

తొగబాబాపా = మన్మథుఁడు

శా పన్నీటన్ జలకా లాడి తొగబాబా
పాదుసా కాయపుం,జెన్నల్ వ్రాసిన చీరఁ
గట్టి శుక. ౪. ౧౦౬ (తొగ = పక్షివి
శేషము, చిలుక.)

బాషా = వాహనము గల పాదుషా = రాజు

బాబారాతు. వి (√బాషా) కుబేరుడు
(శ ర)

బాబు. వి (హిం బాబ్) ౧ పూజ్యుడు (శ ర)
౨ తండ్రి పినతండ్రి
(వ్యవ) నీ బాబుతో చెప్పకొనుము మీతండ్రి
మీ బాబుగారింటికి వెళ్లినాడు
౩ ఇది కొన్నిపట్ల వాత్సల్యమును ఆదరమును
సూచించును
ఉ పాయనిప్రేమ బాల్యమునఁ బెంపఁడ
చిన్నకుమార రార బా బా యను పల్కులం
దొలఁగి యో గజగామిని
శశాం ౨ ౭౮

బాభ్రవి. సం వి ఈ స్త్రీ దుర్గ

బాము. వి (సం భవః) ౧ జన్మము పుట్టుక
క ఇప్పుడు మూఁడవ బాముగ దప్పక మీ
కిరువురకును దనయుఁడు నైనన్
భాగ ౧౦ స్కం ౧౩౩
మ ఏ పునఁ బ్రాణిక్రికరంబు పావనములం
బొందింపుచుం బుణ్యపుం బనికిం దవ్వఁ గఁ
బాయుచున్ మెలఁగఁగా బాము మిమ్మెయిం
బోయె   హరి ఉ ౫ ౧౭౨
క బాము లనన్ జన్మములకు భంగమ్ముల
కున్   ఆం సం నానా ౬
౨ శ్రమము కష్టము బాధ
సీ ఏబాము లెఱుఁగక యేపారు మేటికిఁ బసుల
కాపరియింట బాము కలిగె
భాగ ౧౦ పూ ౧౯౮
గీ కఱకుఁ జూపక శ్రంతలు గనక సెత్తముల
బారలు పెనుబాముల నొంగి నలుగక వేల్పు
దొరకైన తెలియక తెలయు నచటి పుడమి
బాలుపుగమి   ఆచ్చ రా బాల ౮౦
క నికాటి స్తోమమ్ముచేత నాఁడు బాముల
నకలంబుఁ జెప్పఁ బాగు గ
భా రా. సుం ౩౨౬

గీ అగచాటు బాముననఁ బరగుఁ గష్టము
ఆం భా ౧ ౧౫

బార¹. వి (క బార) ౧ వ్యామము అడ్డముగా
సాఁచిన రెండుచేతులతోడి బొమ్మకొలత
సీ బారయం చనఁగను మీఱును వ్యామంబు
ఆం భా ౨ ౧౪
ద్వి వారెంట నొక్కొక్క పర్వతం బలరు
నారూఢదివ్యరత్నాకరంబు లవియు
పండితా పర్వ ౩౭౪ పా
౨ చేయి (చూ బరచాఁచు)

బార(లు)చాఁచు = చేతులు చాఁచు
గీ ప్రకటమైన తరంగల బారసాఁచి ప
నభిముఖంబుగఁ బొంగు తరణికన్య
వార పూ ౬ ౯౬ (వ్రాఁత ప్రతిపా)
వ గగన మంతయుం గబళించుటకు నొక్క
కడకు నొత్తుకొని పోవ బారలు చా
చందంబున   ప్రభా ౨ ౧౦
మ తద్వికాల వలయాకార స్ఫురద్భూరుహ
చ్ఛటమై బారలుసాఁచు దీర్ఘ విపుల
జస్రస్ఫుదశ్రేణిచే   కక ౩ ౫౭
(ఇట వ్యాపించు ఆని భావము)
జ బారకట్టి బారకాఁడి బారపట్టి బా
పోయు

బార²=బారా వి (సం ద్వాదశ ప్రా వారహ
హిం బారహ్) పండ్రెండు
సీ భార యనం దగు ద్వాదశకము
ఆం భా ౨ ౩౦
గీ భారకై నీటికాసుపు పాపయప్ప
ఆచ్చ రా ౬౪
గీ బార దుగ దచ్చి యని వచః ప్రౌఢి దన
సెత్తమాడ దొడంగెడి   ఇందు ౫ ౧౧

బారదుగ జగములు = పదునాలుగు లోకములు
క బారదుగ జగములానినబొజ్జగి లాఁడ చె
దుగ కొండల కాణాచి కాఁడా
ప్రబంధ ౨౧

జ. బారసాల, బారాది.

బారంగి. వి. (సం. భార్ఙ్గి) ఒకజాతి మందుచెట్టు, గంటుబారంగి.

సీ.. బారంగి గంటుబారంగియుఁ జెఱు,తేఁ
కవఁగ భార్ఙ్గి తెలియును. ఆం. భా ౨. ౫౪.

బారకము. వి. (సం. భారకః) బరువు. (శ ర)
(వ్యవ.) నా యొడలు బారకముగా నున్నది
జ' బారకించు.

బారకట్టె. వి. (బార¹ + కట్టె) బారెఁడు పొడుగు కట్టె.

గీ గడ్డిబొడ్డుదలెను కేను గాంచంప, బారకట్టెల
తెఱఁగున భావులలర, ఇనకయాగంబుఁ
జూడ వచ్చెను చంద్ర. వి. ౧ ౮౩

బారకాఁడి. వి. (బార¹ + కాఁడి) దున్నుటకై కోఁడెల నలవరించు కాఁడిమ్రాను. (చి ని క్రొ., శ ర)

బారకించు. అ క్రి (√ బారకము) భారమగు, బరువగు
(వ్యవ.) వాని ఒడలు కొంచెము బారకించినది. (చి ని, శ ర.)

బారకీరము. సం వి౹ (అ ఆ అ) బారగ్రాహి. వి అ. పుం. ౧ ఒడలోవలము ౨ యానాశ, చేను. ౩ కేతికేతిని, దుర్వ్యస ౪ (నీరాజిత మయిన) గుల్మము.

బారపట్టె. వి. (బార¹ + పట్టె) స్తంభముమీఁద నడ్డముగా నమర్చెడు నిడుపాటి పట్టె. (శ ర.)

బారపోయు. స క్రి (బార¹ + పోయు) చేయి చాగునంత కొలఁది నూలుపడుచు (శ. ర.)

బారసాల. వి. (√ బార² సం. ద్వాదశాహః. ప్రా వారసావహో, పాలి. బారసావహో) నామకరణము అను శిశువులకు చేయు సంస్కార విశేషము. (చి. ని., శ. ర.)

బారసి. వి. (సం. ద్వాదశీ ప్రా బారసీ.) ద్వాదశి, పక్షములయందుఁ బండ్రెండవ తిథి.

క. వినిపించుచది యమస్మృతి, సతి భక్తిం
గొలుచు బహుజనములకు కాకాహా,స్మృతు
లున్నవి బారసిని మనినయడల గఁ దాన
పెల్ల విభవము కలుగున్.
భార. శాం ౪. ౨౫౨.

సీ. బారసి పోనీదు పైనిద్రఁ దాఁటుఁ,నక్కలు
వాడు మక్కువ్యాకథలఁ బ్రోయు .
అము. ౪. ౫౦.

గీ. బారసి యనంగ ద్వాదశి పరగు . .
ఆం. భా ౧. ౭౭.

బారా = బార². వి (సం. ద్వాదశ, ప్రా. బారస, హి. బారా) పండ్రెండు.

ఉ తెలయాంధ్రుఁ నుఁ దాను వినోద లీల
బా,రా పది దచ్చి యిత్తిగ దుగా యని
పన్నిద ముగ్గడించుచున్ నిరం ౨. ౨౨

మ. . తచ్చాటు చాపంచ యి,త్తిగ బారా దుగ
యంచుఁ జిల్కరోద లుద్దీపించఁ దా దవ్వు
లన్ . కళా. ౩. ౧౪౧

బారాటి. వి మెట్టభూమి

గీ. చాటిపార గాక చిట్టూటచోటు గాక, తెల్లి
తల గాక క్రీఁ జెద శ్వేదపురువు, రాతి
పోటును లేని బారాటినేల . .
వి|ప్ర. ౨ ౧౭.

బారాది. వి౹ (బార² + ఆది) ౧. అనేకములు.

క బారాది సొమ్ము లుండఁగ, పోరము తే
కొనుచుఁ జనిరి నండజము .
పాండు. ౪. ౨౩౨.

క. వా రిరువురు. హోరాహోరిఁగఁ బోరి,
బారాది దినంబులు .. అము. ౩. ౧౫.

౨. మిక్కుటము, అధికము.

మ.:. .ఎగువబాలికేర బారాది యగు దూరం
బేగఁ బోగుచాటించి యత్రాపిట వల కాలం
చెర కొత్తి .. మను చ. ౪. ౩౩.

భారి. వి. (సం. పారి. క బారి.) ౧. వాలిగొలుసు, ఏనుఁగు కాలఁ గట్టెడు గొలుసు.

గీ వ్యర్థ గొలుసు గొప్ప నెలయును భారి
యనఁగ అం భా ౩ ౬౧

గీ మత్త, వారణేంద్రంబు ద్వారంబుఁ జేరి
పెద్ద భారిచే న్రాఁకి వారలఁ బారిసమరె
రా వి ౫ ౨౦

౨ హింస బాధ

క చారణము సలమునఁ బటుగదా యష్టిని
మృ,త్యారతి భారి సమరు బలు భారి గడపలేక
మతిసెఁ బ్రతిభట బలములో
హరి ఉ ౭ ౯౮

ఉ కేవముఁ బాయువాఁడఁ గట చిత్రజ భారికి
నోర్వ వచ్చునే విక్ర ౮ ౪౬

గీ వ్యర్థ గొలుసు గొప్ప నెలయును భారియనఁగ
అం భా ౩ ౬౧

౩ అపద కష్టము

తరువోజ ఏసును బ్రజలును నీ ధర్మపత్నియు
నే యుపాయంబున నిబ్భారిఁ గడవఁగా
నేర్తు భార అది ౬ ౨౪౮

శ్లో నహి తోరా౦ ప్రపశ్యామి యేన ముచ్యేయ
మాపద సం భార అది ౧౮౧ ౪౨

వ మన భాగ్యంబునం గుమారుని కీభారి గడచె
హరి పూ ౫ ౧౭౬

ద్వి వీరభద్రయ్య యీ భారిఁ గడపిన వారల
జాతరవచ్చెద నన్న, నసుష్టితో బ్రేళ్ళ
నారతు లిత్తు పండితా పురా ౧౬౦ పా

౪ లక్ష్యము గుఱి దృష్టి

గీ అందితోష వాస మతనవిగ్రహా మన
వశ్యమైన బ్రహ్మచర్యంబు గాముని భారిఁ
బడమి భార అను ౫ ౧౭౧

గీ కామఁ డను బల్లిదపు వేఁటకాని భారిఁ
బడుట కెంతయు నా సింహబలుఁడు దలరి
భార విరా ౨ ౨౪

గీ బ్రాహ్మణుఁడు పెంపలి, భారిఁ బడి చావఁ
గాంచనిపాతకంబు మాన్పుకొన రాదు జన్మ
జన్మముల వడుచు భరాహ ౬ ౨౪

క ఓరి పశుపాలపుత్రక దూరీకృతధర్మ పర
వధూదూషక నా భారిఁ బడి తెందుఁ బోయెదు
హరి ఉ ౩ ౧౩౭

గీ మన కుమారులలోన నయ్యనిలతనయు, భారి
కగఁబడు కాని భార భీష్మ ౩ ౭౦

౫ కపిల యొద్దనకు నిర్బంధముగా చేర్పబడిన
దారి (శ ర)

వి గొప్పది

గీ వ్యర్థ గొలుసు గొప్ప నెలయును భారి యనఁగ
అం భా ౩ ౬౧

(క) నిడుపైనది

గీ ఉత్తాలమైన పడగ గల తేరెక్కఁ బెద
భారివిల్లు చేత నొప్పఁగ నేఁగె నాఁటి
రణమున హరి ఉ ౧౦ ౨౬

వ ౧౨రు పెటుంగు భారికంబముల పం
ముల నించి ఇందు ౧ ౧౪

(చ) ఉదారము

సీ ఎట్టపుర చేపట్టి యుంచంగా నె గుడిసె
వేటుకు భారిగుణము రాదు వేమ ౪

(ట) పృథులము పెద్దది

గీ ఆ యల్లవ ప్రభుండు భారిమద్దెల తిన
యారారు పలకములను గమకమున నిల్పి
ప్రభు ౧ ౭౬ పా

(త) ఎక్కువ వెలకలది

సీ భారి సాల్వాలు దెచ్చి బహుమాన మిమ్మన్నఁ
జౌక ఖరీదు వస్త్రముల నిచ్చు
వేమ ౬౫

జ భారిగోను భారిగోటియ భారిగొష్టియ భారి
ముద్ర భారిసమరు

భారిగోను. స క్రి (భారి + కొను) హింసించు
బాధించు

ఉ చంపుదు నేఁ గృతాంతు శిఖదండముయో
ఖుల భారిగొందు నెం కాశీ ౪ ౨౪
(ముద్రిపా కాపికొందునేం - ప్రాఁత
ప్రతిపా)

భారిగోటియు = భారిగొష్టియు. వి (భారి +
గోటియు) బలియుచ్చుటకుఁ దెచ్చిన గొఱ్ఱె

గీ. మమతఁ గలయట్టి బాంధవగణము సుతులు,
దారలుఁ బరివారమును గంధకరులు హరులుఁ,
గుటిల కపియూథములు భారిగొఱియ
లగుదుఁ, దెగిరి మునుముట్టి
సౌ. రా. యు. ౧. ౭౭.

ద్వి. సాధించి యూహరిశ్చంద్ర భూవిభుని, క్రోధ
కాళికి భారిగొఱియగాఁ జేసి
ద్వి. హరిశ్చ. పూ. ౩౭౬ పం

భారిగొఱ్ఱె(ఱ్ఱి)యము=భారిగొఱియము. వి (భారి + గొఱ్ఱియ) బలియిచ్చుటకుఁ దెచ్చిన గొఱ్ఱె
కా ఏరా మారుని భారిగొఱ్ఱియను నన్నిట్లే
కురా తాళఁగా, శేరా శుక ౩ ౨౧౯.

సీ. గరుడ కిన్నర యక్ష గంధర్వులను మాయ
చెలులకు భారిగొఱ్ఱెలుఁగఁ జేసి
ప్రభు. ౧. ౫౪

ఉ కదుపు లోరగించి కన్నులు ముకుళించి,
బిఱ్ఱబిగిసికొన్న బీదయోగి, యముని భారి
గొఱ్ఱె యతఁడేమి సేయును.
వేమన ౩. ౧౯౯.

భారి(బే)దము. వి. (సం. పారిభద్రః) పారిభద్రము, బాడిదపుఁ జెట్టు.
ఉ ...బాణంబు లసురకై వేసిన నా, త్రిదశ
రిపుఁడు ఖూచిన భా,రిద మనఁగా రుధిర
ములు ధరిత్రిం బరగెన్. రుక్మాం. ౫. ౭౪.

సీ. వారిజ మంచన భారిజ మంచనఁ భారి
భద్రాఖ్యలై మీఱు
ఆం. భా. ౨. ౪౩.

భారిముద్ర. వి. (భారి + ముద్ర) దీనారభేదము, ఒకవిధమగు నాణెము.
సీ. ఎడబెట్టు సంగను సెరుప నా భారిముద్ర
యన దీనారభేదములు చెలఁగు ...
ఆం. భా. ౨. ౨౩౪.

భారిసమరు. స. క్రి. (భారి + చమరు.) ౧. చంపు. సంహరించు.
గీ. కాలపర్వంబు లైన లోకముల యముఁడు,
భారిసమరెడు చాడ్పున...క్రీడి సంచె రిపుల.
భార. విరా. ౫. ౫౯.

ఉ....మదము మీఱి మహాంధ సింధురము
లొక్క మొగిఁ జతుర్బలములఁ, భారిసమర
రుధిరవారిధి నోలాడు, చుండె భూతగణము
లొక్క యనఁగ. కు. సం. ౧౧. ౨౦౪.

గీ దుర్ముఖు నికశాస్త్రంబునఁ ద్రుంచి నిల్చు
మారిమునఁగి దైశేయుల భారిసమరె ...
మార్క. ౬. ౧౦౩.

౨. బాధించు, హింసించు.
సీ. ఉపదర్మ మొదలు సల్పి యూరసంబుతోఁ గట్టి
పరిచారకులఁ బట్టి భారిసమరి . .
కు. సం. ౨. ౨౦౦.

క దారుణ ముసలమునఁ బటుగదాయష్టిని
దు,ర్వారత భారిసమరు బలు,భారి గదల
జేక హరి. ఉ. ౭. ౯౪.

సీ. ఎడ తెని క్రంతల నొగిచి చాల్పడఁ ద్రోచి
చరణాగ్రమున భారిసమరి సమరి . .
దశకు. ౫. ౧౨౩.

౩ పాడుచేయు, ధ్వంసము చేయు.
సీ. నరుగొండ శకలించె నామూరు మర్దించె
సీరంగపట్నంబు భారిసమరె
వరాహ. ౧. ౩౦.

భారిసము. వి. వేషము.
గీ. వేష మగు వాలకమ్ము నాఁగ, వేసమున
భారిసము నాఁగ ఆం. భా. ౨. ౧౪౬.

భారీ=భారి. (సం పారి.) ఏనుఁగు కాలఁ గట్టెడు గొలుసు
సీ. అలరు నంఘ్రులఁ దైఁడి గొలుసులు భారీలు
నొమ్మని త్రొమ్మించు నిండు జాజా ...
(వారనారీవర్ణనము) చంద్రా. ౧. ౩౭.

మ. తలిరుం జొంపపుఁదాలు పూరబలు నిద్దా
జాలు బత్తేఁటి గంపుల చాలున్ వితేజో
లులు తరు లంటం ద్రొక్కఁ దేఁటిగ దేవ్యాల
భారీలు జగాచో కాయలరు జాగా మూవటి
లొప్పఁగా, వలరాదంతుల పైబడిన్ మమ
త్రోవన్ ద్రిమ్మఱన్ దెచ్చెరల్.
చంద్రా. ౪. ౭౩.

బారు. వి. (సం. వారః. క. బారు.) ౧. పంక్తి, వరుస.

మ. రెల్లు జీరల కన్గ్రేవల నల్లపత్త్రిముల
బారుల్ దీర్చు భద్రాకృతిన్. చం. రా. ౨. ౪

గీ.. తీఱు శస్త్రధారలును మీఱు గాముల
బారు గల్గి, పేరు గల వేల్పు దొరలచేఁ దీఱు
నాత్మబలము వీక్షించి.. ఉ. రా. ౪. ౩౩౨.

గీ. వారణేంద్రంబు ద్వారంబుఁ జేరి పెద్ద,
బారిచే జైరిబారులఁ బారిసమర...
రా. వి. ౫. ౨౦.

౨. సమూహము, సేనాసమూహము

గీ. కాఁడా చేసిన మొత్తంబు బారు
కుటుము పేర్మ సమూహమునకు ..
ఆం. సం. మాన. ౭౭.

గీ. ఘూకలోకాది దళసహస్రీ సమృద్ధ, విలప
నము మీఁద సేఁగుట బలిసెనపుడు, తద్వి
లాపాన తద్ద విలపించె కాకకోకు వ్రాద్ధి
బారు. కపు. ౫. ౧౭౭

సీ. పగటిగాసంబు దప్పక యుండ దినలోకా
మాదిరి కొంటరి కోడుమూక. గీ. మొదలు
గాఁగల బాగులు మొనకు నిచ్చి .
రా. వి ౫ ౧౩

విశే. దీర్ఘము, పొడవైనది.

ఉ. యూ, పట్టున మీఁలఁ గాంచి యొక బారు
పలం దివియించి రేపువన్.
ద్వా ౧ ౨౩౯.

సీ. కినిసి గోండ్రిలుచుఁ జైకొను పంచనఖములఁ
బారుటేఁకొల డిందు పతిచి పతిచి.
కృ. శకుం. ౧ ౬౧

జ. బారుచాపు? బారుచేయు, బారుదీరు,
బారులుతీర్చు, బారుకట్టు

బారుచాపు. వి. (బారు + చాపు?) పెక్కుమారులు కల కేకు. వస్త్రవిశేషము. (శ. ర. ప్రా.)

బారుచేయు. స. క్రి. (బారు + చేయు) కుపాకిలో మందు శేసి కూరు. (శ. ర. ప్రా.)
(వ్యు.) వాఁడు కుపాకి బారుచేసినాఁడు.

బారు(లు)దీరు. అ. క్రి. (బారు + తీరు) ౧. బారుగానుండు, పంక్తిగా జేర్పడు.

గీ. కులయవిలయసుగంధ సంబంధ మంద, పవన
నిశ్శ్వాస వీచికల్ బారుదీర .
వేం. పంచ. ౪. ౩౦౭.

వ. పొదలు గదలి యొగసి నడుము నొడ తెగని
బారుదీరిన మగకేఁటి దాఁటు సామునిదొర
చెలికాని రాకకుఁ గట్టిన కలువతోరణం బని
పేరకొనుచు రా. వి. ౩. ౧౧౪

౨. (యుద్ధమునందు) మొనఁగా జేర్పడు.

గీ. దైతేయవీరు లపుడు చేరి శేర్వేలు
బారులుదీరి. దశ. ౨. ౩౭౧.

మ. తత్పటు వక్షోజయుగంబు ఱెక్కల
మీఁదం బారుదీరు న్నృపా ఇందు. ౨.
౧౫౪. (ఇట ఎదురొక్కను అని భావము.)

బారులుతీర్చు. అ క్రి. (బారులు + తీర్చు) వరుసలుకట్టు, పంక్తులు తీర్చు

సీ. కానుక బారులుతీర్చు పెనుగ్రామముల
నోర్చు . దశ. ౧. ౨౦౫.

బారువ = బారువు. వి. (సం. భారః. క. బారువు) ౧. ఇరువదిమణుగులకొలఁది.

సీ. రుక్మిణి యొసఁగ బారువ తావి కుంకుమ
కర్పూరము యొసంగ సందమదము ...
భాను ౪. ౭౭.

౨. ఇరువదొక్కటులకొలఁది.

ఆ. ఎన్న నాల్గుమాడలొక్కటి కర్షంబు, నాల్గు
కర్షలైన నగు పలంబు, పలము లొక్క
నూఱు తులయగుఁ దుల లొక్క, యిరువ
దొకటి బారు విధి మతంబు. ద్వా. ౭. ౧౩౩.
(ప్రాంత ప్రతిపా.)

వ. అట్టి కిరీటం బెట్టి దనిన నూఱుబారువ లైన
కంబుతోఁ దీర్చి నాలు గేని జీవములఁ
దాఁచించి యుండు. వేం. మా. ౪. ౧౭౧.

బారువు(ర్వు) = బారువ. (ఇరువది మణుగుల కొలఁది.)

చ. మతియును సన్నిధిం గల సమంచితకాంచన
రాశి బంధులం, జెలియల పౌత్రులం
గొలఁది పెట్టఁగఁ జెక్కుగు బారువుల్
జనుల్, పెంగు పడంగ...నడిపించె భూవరా.
భార. అశ్వ. ౩. ౧౫౪.

క. అనుదినము రెండు బారువు, లను పడు కాంచ
నము లొసఁగు సాత్భర్యము గా...
విక్ర. ౨. ౧౧౩.

క దినదిన మెనిమిది బారువుల, కనకంబు న
గురియు చుండుఁ గావున. . పద్మ.౧౦ ౫౨.

బారువెట్టు. స. క్రి. (బారు + పెట్టు) యుద్ధమునకు సిద్ధపఱుచు.

క. అని వన్నుఁ బనుప నద్భుతి, మనుజేశ్వర
బారువెట్టు మా రాజుల ని,ర్వ్యని తూర్యు దనసు
మాదార చనుదెంచున్ . .
కుచే. ౨ ౧౦౪.

బార్బటీరము. సం. వి. అ. పుం. ౧. ఆమ్రాస్థి, మామిడిటెంక ౨. తగరము ౩ అంకురము, మొలక

బార్బటీరుఁడు. సం. వి అ. పుం ౧ గణికా సుతుఁడు, జెల్లకొడుకు.

బార్హతము. సం. విణ. (అ ఈ అ.) బృహతీ సంబంధమైనది, ములఁగది. వి అ న. బృహతీ ఫలము.

బార్హద్రథి. సం. వి. ఇ. పుం. బార్హద్రథుఁడు

బార్హద్రథుఁడు. సం. వి. అ. పుం. బృహద్రథుని కొమారుఁడు, జరాసంధుఁడు.

బార్హస్పత్యము. సం. విణ. (అ. ఆ. అ) బృహస్పతిసంబంధి. వి. అ. న. ౧. పుష్యనక్షత్రము. ౨ నీతిశాస్త్రము.

బార్హస్పత్యుఁడు. సం. వి. అ. పుం. ౧. బృహస్పతిపుత్త్రుఁడు. ౨. అగ్ని.

బాల. సం. వి. ఆ. స్త్రీ. ౧. పసుపు. ఱ. ౨. మల్లికాభేదము. ఱ. ౩. ఒకానొక యలంకారము, ౪. త్రుటి. ౫. ఘృతకుమారి, కలబంద. ఱ. ౬. ఒకానొక గంధద్రవ్యము, కురువేరు. ౭. అంబష్ఠుని భార్య. ౮. నీలఝుంటి, మల్లెగోరంట. ఱ. ౯. పదియాఱేండ్లు వయసు కల కన్య ౧౦. గోవు. ౧౧. దేవి. ౧౨. నారికేళము, కొబ్బెర. ఱ ౧౩ చిట్టెలుక ఱ

బాలకప్రియము. సం. విణ. (అ. ఆ. అ.) బాలుర యందు ప్రీతికలది వి. ఆ. స్త్రీ. ౧. ఇంద్రవారుణి, పెద్దపాఁపర ఱ. ౨ కదళి, అరఁటి ఱ

బాలకము. సం వి. అ. పుం. ౧. వలయము, కడియము. ౨. గుఱ్ఱపుతోఁక, ఏనుఁగుతోఁక. ౩. తలవెండ్రుక, కేశము వి అ. న ౧. బాల అను గంధద్రవ్యము. ౨. కురువేరు, హ్రీబేరము. ౩. అంగుళీయకము, ఉంగరము. ౪ వలయము, కడియము.

బాలకి. వి. (క బాలికి, బాలక) బాలిక చిన్నవయసుది, తరుణవయస్సుకలది.

చ పువ్వుఁబోఁడి,గనుఁ దనహస్త మెత్తుటయు
గ్రక్కున లేఁజిగురంచుఁ గోకిలం, బాకటి
రయంబునం గదియ నుల్కి వడంకుమఁ
బాలె నొక్క బా,లకి తనబోఁటితోడన
బలాయిది కాటుక తీఁగె పొమ్మనన్.
భోజరా. ౩. ౧౪౫.

క. వలలం బెట్టం, జాలెడు నీకన్నులతో,
బాలకి సదృశముతె వలలఁ బడు మత్స్యంబుల్
క్రీడా. ౯౧.

ఉ. దీ,పం బహురేశ్వరార్థముగ బాలకి లోల
విశాలనేత్రి గొ,మ్మాంబిక నిల్పె భక్తిమతి
నైజ . కాసవపద్యమంజరి. ౮. కా ౫.

బాలకుఁడు. సం. విణ. (అ. లి ఆ.) ౧. శిశువు, పసిపాప. ౨. చిన్నవాఁడు, పిన్నవాఁడు. ౩. మూర్ఖుఁడు. వి. అ. పుం. ౧. శిశువు, పిల్లవాఁడు. ౨. పదునాఱేండ్లకు లోఁబడిన వయస్సు గలవాఁడు. ౩. మూర్ఖుఁడు.

బాలకృమి. సం. వి. ఇ. పుం. పేను.

బాలక్రీడ. సం వి ఆ స్త్రీ బాలురయాట బాల్య వినోదము

బాలక్రీడనకము. సం వి అ న బాలురయాట బొమ్మ వి అ పుం చెండు (రాజని)

బాలక్రీడనము. సం వి అ న బాలురయాట, బాలురయాటబొమ్మ

బా(వా)లఖిల్యుఁడు. సం వి అ పుం అంగుష్ఠమాత్రప్రమాణముగల ఋషిగణవిశేషము (వీరు సూర్యరథమునకు ముందు పోవుదురనియు అఱువదివేవురనియుఁ జెప్పఁబడుదురు)

బాలచర్య. సం వి ఆ స్త్రీ బాలుని నడవడి

బాలచర్యుఁడు. సం వి అ పుం కార్తికేయుడు కుమారస్వామి (త్రి ని)

బాలతంత్రము. సం వి అ పుం గర్భిణీచర్య మంత్రపానితనము (త్రి ని)

బాలతనయము. సం వి అ పుం ఖదిరము చంద్ర ‡

బాలతృణము. సం వి అ న శష్పము లేత కసవు ‡

బాలదలకము. సం వి అ న ఖదిరము చంద్ర ‡

బా(వా)లధి. సం వి ఇ పుం వెండ్రుకలుగల తోఁక

బాలపత్త్రము. సం వి అ పుం ౧ యువాసము తీఁటకసింద ‡ ౨ చంద్ర ‡ వి అ న క్రొత్తయాకు - ఇట్లే బాలపత్త్రకము

బాలపాశ్య. సం వి ఆ స్త్రీ ౧ పాపటక్రింద నుండు బంగారు లోనగువానిచే రచితముగు రేకు ౨ వెండ్రుకలను గట్టుటకుఁగాని వానితోఁడఁ దెవంది యల్లుటకుఁగాని యుపయుక్తముగు ముత్యాలసరము (విల్సను)

బాలపుష్పి. సం వి ఈ స్త్రీ యూధిక అడవి మొల్ల ‡

బాలపుష్పిక. సం వి ఆ స్త్రీ బాలపుష్పి ‡

బాలభద్రకము. సం వి అ పుం విషభేదము

బాలభైషజ్యము. సం వి అ న ౧ రసాంజనము ౨ శిశువుల యౌషధము

బాలభోజ్యము. సం వి అ పుం చణకము సెనగలు (రాజని)

బాలము. సం విశే (అ ఆ అ) ౧ శిశువు నిసువు ౨ క్రొత్తగాఁ బొడమినది (బాలచంద్రుఁడు) క్రొత్తది ౩ మూరఖము ౪ పరిశుద్ధము (యజ్ఞపశువు మొ॥) వి అ పుం ౧ శిశువు నిసువు ౨ ఎన్నవాఁడు పదునారేండ్లలోఁబడినవాఁడు ౩ గుఱ్ఱపుపిల్ల ౪ తోఁక గుఱ్ఱపుతోఁక ఏనుఁగుతోఁక ౫ కేశము వెండ్రుక ౬ అయిదేండ్ల యేనుఁగుపిల్ల ౭ మత్స్యభేదము ౮ నారికేళము ‡ పుం న కురువేరు గంధద్రవ్యవిశేషము

బాలమూలము. సం వి అ పు చిన్న ముల్లంగి ‡

బాలమూషిక. సం వి ఆ స్త్రీ చిట్టెలుక గిరి

బాలయజ్ఞోపవీతకము. సం వి అ పుం ఉ స్కూటము జన్నిదము (త్రి ని)

బాలరాజము. సం వి అ న వైడూర్యమణి

బాలవత్సము. సం వి అ పుం ౧ లేదూడ ౨ పావురము

బాలవము. సం వి అ పుం (జ్యోతి) కరణములలో నొకటి

బాలవాయజము. సం వి అ పుం వైడూర్యము (బాలవాయపర్వతమందు పుట్టునది విదూరనగరమందు సంస్కరింపఁబడును)

బా(వా)లవాసస్సు. సం వి స న ఉ వస్త్రము (కల్ప)

బాలవాహ్యము. సం వి అ పుం అడవిమేఁ

బా(వా)లవ్యజనము. సం వి అ న చామర

బాలవ్రతుఁడు. సం వి అ పుం (మంజుఘోషుఁడను) పూర్వజినదేవుఁడు (త్రి ని)

బాలసంగడము. వి మల్లసాధనవిశేషము

సీ. తత్పార్థసంబుద్ధి తగుఁ గంబము గొలచ కటి
కన లోడు సంగడము బాల,సంగడము నీతి
గోశా మునంగ..   ఆం. భా. ౨. ౨౦౪.

బాలసంధ్య. సం. వి. అ. స్త్రీ. తొలుసంజ, రేఁతసంజ.

బాలసము. వి. (సం. బాలిశ్య) బాలిశగుణము, మౌర్ఖ్యము.

ఉ. వలి సన్నులు సిక్కనితాలు సూడఁ గా
బాలస మంద చిత్రరతిఁ బ్రౌఢలు గావున
సౌక్యభంగిఁ బాం,చాలన శైనఁ గాంత
లనిజం బిది యుట్టిది నాఁగఁ జాలునే.
కు. సం. ౭ ౧౭౯

బాలసాత్మ్యము. సం. వి. అ. న. (బాలులకు సుఖమును చేయునది) క్షీరము

బాలసూర్యము. సం. వి. అ. పుం. వైడూర్యము. ౨ ళ్లే బాలసూర్యకము

బా(వా)లహస్తము. సం. వి. అ. పుం. ౧. వాలధి, వెండ్రుకలు చేబుకొనియుండు తోఁక. ౨. కేశసమూహము

బాలాక్షి. సం. వి. ఈ. స్త్రీ. కేశపుష్పీవృక్షము.

బాలాజీ. వి. (హి. బాలాజీ) తిరుపతివేంకటేశ్వరునకు బైరాగులు వాడెడుపేరు (శ. ర.)

బాలాతపము. సం. వి. అ. పుం. లేయెండ.

బాలార్కుఁడు. సం. వి. అ. పుం. ౧. ఉదయసూర్యుఁడు. ౨. కన్యారాశిస్థ సూర్యుఁడు.

బాలి. సం. వి. ఇ. న్. పుం. వాలి, సుగ్రీవుని యన్న.

బాలిక. సం. వి. అ. స్త్రీ. ౧. బాల, నిసువు. ౨. పదునాఱేండ్లకు లోఁబడిన వయసుకల పిల్ల. ౩. కన్యక. ౪. ఆఁడుది. ౫. కర్ణభూషణము, చెవికాగడ. ౬. పీఁక, పత్రకాహళ ౭. వాలుక, ఇసుక. ౮. చిట్టేలకి. ‡.

బాలిని. సం. వి. ఈ. స్త్రీ. అశ్వినీనక్షత్రము.

బాలిమము. సం. వి. న్. పుం. బాల్యము.

బాలిశము. సం. వి. అ. న. ఉపధానము, తలగడ.

బాలిశుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) ౧. బాలుఁడు, పశితనము కలవాఁడు. ౨. పిల్లవాఁడు, పిన్నవాఁడు. ౩. మూర్ఖుఁడు, మూఢుఁడు. ౪. జాగ్రత్త లేనివాఁడు. వి. అ. పుం. బాలుఁడు.

బాలీశము. సం. వి. అ. పుం. మూత్రకృచ్ఛ్ర రోగము.

బాలీసు. వి. (సం. బాలిశమ్, హిం. బాలిశ్) వెనుకకు చేరఁబడుట కుపయోగించు దిండు, ఒరగుదిండు.

సీ. బాలీసు రతనంపు కీలుబొమ్మలు చిటిచాపలు
పడఁద వింజామరములు. రసిక ౧. ౬౧

సీ. పట్టెమంచంబు ను బఱపు ను బాలీసుఁ
జందుగుపెట్టెలు మందసముల.
నీలా. ౩ ౭౭.

బాలుక. సం. వి. అ. స్త్రీ. వాలుక

బాలుకము. సం. వి. అ. పుం. పానీయామలకము. ‡ న. ౧. ఏలావాలుకము. (గంధద్రవ్యము) ౨. కర్కటి, నాఁగుదోస, ‡ ౩. కర్పూరము ౪. యంత్రభేదము. అ. స్త్రీ. ఇసుక, వాలుక

బాలుకాగడము. సం. వి. అ. పుం. మత్స్యవిశేషము

బాలుకాత్మికా. సం. వి. అ. స్త్రీ. శర్కర, చక్కెర.

బా(వా)లుకాప్రభ. సం. వి. అ. స్త్రీ. నరకవిశేషము.

బా(వా)లుకాయంత్రము. సం. వి. అ. న. ఔషధపాకార్థమగు యంత్రభేదము, మందులు వండుట కుపయోగించు యంత్రము.

బాలుకి. సం. వి. ఈ. స్త్రీ. కర్కటీభేదము, నాఁగుదోస. ‡ (త్రి. ని.)

బాలువు. సం. వి. ఉ. పుం. ఏలావాలుకమను గంధద్రవ్యము.

బాలూకము. సం. వి. అ. పుం. విషభేదము.

బాలెంత. వి. (క. బాణంతి) బాలెంతరాలు, నవప్రసూత.

క.. అ, వ్వనితకు బాలెంత తెలుంగునఁ
బన్నులు సేఁసె నప్పుడు గూరిమి పేర్మిన్.
భార. అర. ౩. ౩౫౨.

సీ. లేఁడిపిల్లలకు బాలెంతదివ్యంగులు పంకంబు
లిచ్చుచుఁ బండితిల్లు. కై భా. ౪ ౩౯.

రగడ. ఏటవా ళైనయది యీ యరఁటి
బాలెంత, చేటునకు యుగు చూలుచేఁ గలుగు
చుం కెంత ... మనుచ. ౩ ౬౪

౨ బాలెంతబోళము, బాలెంతరాలు.

బాలెంతబోళము. వి (బాలెంత + బోళము. వ. వాళంతి బోళ.) బాలెంతల కిచ్చెడి ఔషధము (వై ౦)

బాలెంతరాలు. వి. (బాలెంత + ఆలు) నవప్రసూత

గీ .పుష్పాడి పేరి రతి, పొసఁగ నవ్వలి
క్రొవ్విరి పూరిటిల్లు, వింత గాఁ జెండేఁ జేఁటి
బాలెంతరాలు కువల. ౩. ౧౨౫.

బాలేయము. సం విణ. (అ ఈ అ) ౧. బాలురకు హితమైనది ౨ మెత్తనిది. ౩ బలికి హితమైనది వి అ పుం ౧ గాడిద ౨. అంగారవల్లరి, నిప్పువన్నె గుత్తుల కానుఁగు కై చాణక్యమూలకము, ఎన్నముల్లఁగి కై న వితున్నకము, మైలుతుత్తము

బాలేయశాకము. సం వి అ పుం భారంగి. కై.

బాలేష్టము. సం వి అ పుం. రేఁగుచెట్టు.

బాలోపవీతము. సం. వి. అ న ౧. కౌపీనము. ౨ ఉరస్కటము, జందెము

బాల్యము. సం. వి. అ. న. చిన్నతనము, మొదటి వయోవస్థ ౨. (చంద్రాదుల) క్షీణావస్థ. ౩. మూర్ఖత్వము, బుద్ధి పరిపాకము లేమి (విశ్వము)

బాల్హాయనము. సం వి.అ.న. ఇంగువ. (వాచ.)

బాల్హి. సం. వి. ఇ. పుం. ఒకదేశము.

బాళి. వి ౧. కాంతి, కోరిక, వలపు, అనురాగము

గీ. వనజలోచన చేసు గాఁచబిసట్టి, దానవ్రై తేని
కెటుకైన మానవేంద్రుఁ, గూర్చి సాత్రాణ
మిచ్చెదత్తి కొమ్ము, లేని పక్షమైనను నా
మీఁది బాళి విడుము కువల. ౩. ౧౧౪

సీ. పద్మాకరములు బాళిమైఁ జేరఁబోళి
పొత్తమ్మి తూఁడులు నెమకి నెమకి.
చంద్రా ౪. ౫౭

సీ శ్రీ సూర్యకుల సుధాసింధు రాకాంచ
పాలమున్నీటిపై బాళిమాని. ఉ.రా. ౧ ౩౯

గీ. తాళఁజాలక మదిలోనఁ దరులు బాళి, (గూ
పోలు మఁజాల విరాళిఁ దేలి నీలా. ౨ ౭౦

చ. సరసిజాత్రు గుణస్థితి గఁడుదేఁటి నిక్కి
మగు బాళిమై నధరపల్లవ మంటుటఁ గంటి
వలి కువల ౩ ౧౨౨

సీ చిలుకలకొలికి నీ చిన్నవాతెర యంచు
బాళితోఁ జిగురాకుఁ బంట నొక్కి.
దశా. ౩. ౭౯

౨. శ్రద్ధ, ఆస్థ

మ కుమారికా సుఖమె బాళిన్ శాత్రుమల్
నీవు చిత్తనఁ గావింతువె కళాం ౪౭.

క. ఏలాగున గలిపించెనో, బాళి మెయిన్
బ్రహ్మలోక పర్యంతము నే, నాలోచన
సేయఁదరించితిఁ శుక. ౩ ౪౪

౩ ఆనందము, సంతోషము

గీ. సిరులు వలదిక్కులను దీడి చెలులఁ గూడి,
బాళి నుప్పొంగి చంద్రమతి లతాంగి.
ఉ. హరి. ౩. ౧౫

౪. ప్రేమ, వాత్సల్యము.

క. కేళి కమనీయ కానన, పాళిక లిలుతి
మురంగి పాళికలా బింబాళికలు బాళికది
మిన్, బాలికఁ దెచ్చిరి వివాహ భవనంబున
కున్. వసు. ౩. ౧౭౫

ఆ. బాళిఁ బలుకఁ బెంచి బాపురేగానిక, కొప్పు
గించుకొనితి ... దశా. ౧. ౧౫౨

సీ. జాలుగ్రేలును సంకు గ్రాలుడాలును చిల్ల
వాలుకేలును గల బాళివాఁడ.
ప్రబంధ. ౨౨౪.

౫. విధము, రీతి.

క ఈపరి యందఱు మొక్కుచిదుమై వెంటనే
గుంపు లుడ్డలు కుటుములు మూకలుగా డాక
మీఁఱ నాలుగు కోపులతో నీనిన పులల
బాళిని యూఁతలు గ్రమ్మిన లీలను
ప్రబంధ. ౮౯౯

౬. ప్రాణికి

శా. రక్షః కులాధ్యక్షు డె, వ్వాఁడుస్
మాపురిఁ జేరి నీకరణి గర్వస్ఫూర్తి నిట్లాడఁ
గా, లేఁడుగ్రుండ వతండు వచ్చినను
బాళిన్ రమ్ము మేఁతావనన్
ఉ రా. ౩. ౧౯౮

౭ చింత, వ్యథ. (చూ బాళిగొలుపు)

జ బాళిగొను, బాళిగొలుపు, బాళితాఁకు,
బాళిపట్టు

బాళిగొను. స క్రి (బాళి + కొను) వలఁచు, అనురాగము నొందు

ఉ ఏలలు పాడుదు రందు నవ్యగుల్, బాళి
గొనంగ కాలి వనపాలిక పాలిక బాలికా
మణుల్ దశా ౧. ౧౧౬.

బాళిగొలుపు. స. క్రి (√ బాళిగొను) చింతిల్లఁ జేయు, తాపెట్టు

గీ తా నెఱింగియు నీజాతి గాని దానిమాట
లెల్లను గొండగా మదిఁ దలంచి, కుడిచి
కూర్చుండి వను బాళిగొలుప నేల
విప్ర ౪. ౭౭

బాళితాఁకు. అ క్రి (బాళి + తాఁకు) సొమ్మసిలు, మూర్ఛిలు

గీ. వడకెంద బాళితాఁక, వైముఖచెఁ గడ
పట్టె సొమ్మసిలె ననఁగ, మూర్ఛ కా
సాం. ని. మాన. ౪౨.

బాళిపట్టు. అ. క్రి. (బాళి + పట్టు) పూనికగొను

క. మదికయు విభుఁడును జేర్పులు, వదలినఁ
గని రపుడు పారవశ్య సుఖంబుల్, మదినాఁటి
యున్న మదన, ప్రదరంబును వేఱుక బాళి
పట్టిన భంగిన్ కళా. ౪. ౨౧

బాళు. అ క్రి శ్రేయమొందు, మేలొందు.

ద్వి పాది గల్గి భూమిఁ గాఁపురములు చేసి,
బ్రదికి బాళెదమని పరగువారలకు, వలవంత
వేళ దేవర దయ్య మనఁగఁ, గలదు .
ద్వి. పరవు. ౩ ౧౫౪. (చి. ని. పా.)

బావ. వి (సం భావుకః, ప్రా భాఉ, క. బావ)

౧ అక్క మగఁడు.

సీ బావయు మఱఁదియు బవరానఁ గూలిన
వనిత వా రేమి కావలయు నీకు .
ఉ రా. ౪ ౨౧౬.

ఆ పంచదారఁ బొరపి భక్షింపఁగా నెత్త,
భావమ్ము మనుచు బావనగినఁ, దొలఁగఁ
బెట్టె రోషకిలికించితంబుతోఁ, గొమ్మ నరటి
పండ్లు గూర్మి మఱఁది నైష ౬. ౧౩౯.

౨ భర్తయన్న

క ఇది యొల్లను నొకతెఱ యూ, పదుమూఁ
డేఁడులను నాకు బావ కొడుకుచే, నదయ
మగు కూడు గుడుచుట, యది యొక తల
యయ్యె భార. ఉద్యో ౩. ౧౯౨.

సీ బావ యొప్పం పను పలుకుల నే మగు నాతని
కొడుకుఁ గీడాడ నేల
భార. ఉద్యో. ౩ ౧౯౫.

సీ. అత్త యంచనఁగను నలరు వదినెన్యంబు
జాయాపతులకును జనను నైన, మామ నాఁ
దత్పితృ నామ మై విలసిల్లు నదరు బావ
యనఁ దదగ్రజాఖ్య. ఆం భా. ౨. ౧౧౪.

౩. భార్య అన్న.

సీ అదరు బావ యనఁ దదగ్రజాఖ్య ...
ఆం. భా. ౨. ౧౧౪.

క. భూవర పద్మాక్షుఁడు దన,బావ మాకుం
డగుట కనియుఁ బలుకక యుండెన్ ...
భాగ. ౧౦. ఉ. ౩౦౪.

శా. బావా నీవచనంబు నిక్కము సుమీ ...
భాగ. ౧౦. పూ ౧౬౨.

౪. తనకన్న పెద్దవారైన మేనత్త మేనమామల కొడుకు (చూ మేనబావ)

౫. కామిని తనవలచినవానికి వావి కల్పించి పిలుచు వరుస

చ. మఱంది యటంచు బావ యని మామ
యటంచు ను నల్లుడంచు నం,దఱకును నన్ని
వావు లిడి . దశా ౨ ౩౬౬.

ఉ...బలీంద్రుఁడిప్పుడో,కోమలి నీవు నే నమృత
కుంభము ద్రావినఁ జూచి గోపబా,లామణి
వంచుఁ బొల్గానఁ దలంచెద మన్నను నవ్వు
చుస్ మృగా,క్షిమణి బావ నీవు దధిఁ జిల్కఁ
గ గోపిక నైన కోసమే దశా ౨ ౩౫౩

౬ బావమఱంది

బావంచి = బావంజి. వి కాసుగ) ఇ.

సీ. బ్రాహ్మియు శంఖయు బావంచి విత్తన
ములు నపామార్గమున్ మొదలి వే్ల
అప్ప ౨ ౪౩౦

బావంజి = బావంచి. వి కాసుగచ్చు ఇ వాగజ (చి ని ౪ ర)

బావమఱంది. వి (బావ + మఱంది) చెల్లెలిభర్త

ద్వి... తెలిచిన మిగుల మోదించి యా బావ,
మఱంది నెన్నడు మ నుమ్మలిక రట్టింప,
నలతి నవ్వుచు నిడుపగు పెద్ద యినుప,
గొలుసు గీల్కొలిపి యా కుమారంబు వెంట,
డించిన .... ద్వి పరమ ౭ ౫౨౫

బావి. వి (సం వాపీ, ప్రా వావి ౪ బావి హిం బావడి) ౧ వాపిక, డిగ్గియ, నడబావి

శ్లో. ద్వారహీనో భవేత్ కూపో ద్వారే
ణైకేన వాపికా, ద్వైకిద్వారా పుష్కరిణీ
దీర్ఘాకారా తు దీర్ఘికా, కుల్యా విధుతతోయ
శ్చ తటాకః పరికీర్తితః.
తత్వరత్నాకరము. (చి ని.)

చ. నుతజలపూరితంబు లగు నూతులు నూఱిటి
కంటె నూన్నత, వ్రత యొక బావి మేలు.
భార ఆది ౪ ౯౩

సీ. తలిరుతేమావి క్రొత్త ఒవాదిఒలు క్రోవి వల
పుఱదీవి వెంగలువ బావి.
అచ్చ రా. బాల. ౧౩౬.

గీ. . తెల్దరిగఁ గుక్క, వనికి బోవులఁ బడుటకుఁ
బసువుల యెరవు, టెఱలకు మొసళ్లు ..
అము. ౨. ౫౩.

౨ చెలమ, కూపకము.

సీ నునుఁగావి జిగి మోవి వన తేనియల బావి.
నీలా. ౧. ౫౬

౩ తటాకము, చెఱువు

ఉ . మగు,తూస్నుఁడు గాంచె నొక్కరొడె.
వాస్త డాగముస్ గీ కాంచి యీబావి
యగుఁ దురంగములు నీరద్రావునది ...
జై భా. ౨. ౭

తిల్ల గా: — తీర్థవిశేషము. పట్టిస క్షేత్రమందలి యొకి తీర్థము

సీ అంతఃప్రవాహ రై యావిర్భవించె నే ధరణీ
ధరమున పొంతఁ దల్లిబావి. కాశీ. ౩ ౨౭

బావిలి(లీ). వి (క బావిలీ, త పావిలి) స్త్రీ కర్ణ భూషావిశేషము, అఁడుది కొన చెవులందుఁ బెట్టుకొను నలంకారవిశేషము

చ వరుస మెఱుంగు బావికపు వజ్రపుఁగుమ్మల
గచ్చుపై బరా,గరి యొనరించు ముత్తియపు
బావిలి నిగ్గు పరాకుఁ దెల్ప
కువల. ౫ ౯౭.

సీ అలికరేఖకుఁ బోల కరుకుక్రొన్నెల లీల
నెలవంక బావిలీ చలన మంద
సమీర. ౩. ౨౧౪

గీ రత్నతాటంకములు బవిరలును బావి, లీలు
ముత్యాలసరములు కీలుకడెము, లాది యగు
సొమ్ము లంగంబు లాని యులరె...
ఉ. రా ౬. ౧౧౭.

జః బావిలీగొలుసు.

బావిలీగొలుసు. వి (బావిలీ + గొలుసు) వగవాఁడు కొనచెవిని ధరించెడి భూషావిశేషము (౪ ర)

బావుకొను. స. క్రి. కన్న మొదలగునవి చేయి నిండ ఎత్తి కోట నిడుకొను.

గీ. ఓలిఁ గట్టిన యుట్లను నుతికి పెద్ద, బానలం
దున్న వెన్నలు బావుకొనుచు, నుట్టులను
ద్రవ్వి బానల నురలఁ ద్రోచి
హరి. పూ ౫ ౨౦౫, ౨౨౪

దండ. కడుం దియ్యని మంచున్ వడిన్ బావు
కొంచున్ గడన్ జూచుకొంచున్ వెడన్
ద్రిప్పుకొంచున్ చెన్న. ౫ ౨౯౭

౨ అన్నము లోనగునది నోట సరుదుకొను

చ కరతల మెల్లఁ జాఁచి పులఖండము నెయ్యిని
బిండి నుండ్రముల్, పొరిఁబొరిఁ గళ్లు సేయు
చును బుగ్గలఁ బెట్టుచు బావుకొంచు
వీర ౧ ౫

౩. అనుభవించు.

(వ్యవ) ఈ వ్యవహారములో నీ వేమి బావుకొంద మని దిగితివి?

బావురు = బావురుఁబిల్లి. వి ౧. మహా మార్జాలము, గండుపిల్లి.

సీ బావురుఁబిల్లి నా బావు రనఁగఁ, జను
మహామార్జాలసంజ్ఞ. ఆం. భా ౨ ౭౪.

౨ గండుపిల్లి కూఁత కనుకరణము

చూ బావురుఁబిల్లి

జ బావురుఁబిల్లి, బావురుగడ్డము, బావురుగాఁడు, బావురుమను

బావురుఁబిల్లి. వి (బావురు + పిల్లి) మహా మార్జాలము, బావురని కూయు గండుపిల్లి

ద్వి వెడిదంపు బావురుఁబిల్లివాలికని, దాడిఁ
బడ రాచిల్కఁ ద్రోయుచందమున
ద్వి హరిశ్చ ఉ ౨౪౩౬

ఉ మీకు బలెఁ బెంచినవారికి ముద్దు గాక
పె,న్బావురుఁబిల్లికిం గలుగునా మొగమోట
యొకింత చిల్కపైన్ కళా ౬ ౨౭౧

బావురుగడ్డము. వి (బావురు + గడ్డము) పిల్లి గడ్డము, మేకగడ్డము. (శ. ర.)

బావురుగాఁడు. వి. (బావురు + కాఁడు) బావురుఁబిల్లి, మహా మార్జాలము.

ఆ. లిబాఁ జెలుకఁ బెంచి బావురుగానికి,
నొప్పగించురీతి ద శా. ౧. ౧౫౨.

ఉ బావురుగానిఁ జూచి మెఱు పైకొనఁ దల్లిక
మంచు మారుతే, జీవతె గుండె జల్లుమనఁ
జేప్పడి వేల్పువెలంది
ఉ. రా. ౪ ౧౯౫

బావురుమను. అ. క్రి (బావురు + అను) (జనశూన్యమగుటచే) బావురుమను మాఱు మోఁత కలదియగు (శ ర. బ్రౌ.)

(వ్యవ) పిల్లలు ఊరికి వెళ్లినతర్వాత యిల్లు బావురుమను మన్నది

బాష్కలుఁడు. సం వి అ పుం ఒకానొక ఋషి

బాష్పపూరము. సం. వి. అ. పుం. కన్నీటి ముంపు

బాష్పము. సం వి అ. పుం. న ౧. కన్నీరు. ౨ తోటకూర ౩ ఊష్మము, అవిరి. ౪. ఇనుము.

బాష్పాంబువు. సం. వి ఉ న. కన్నీరు.

బాస. వి (సం భాషా, ప్ర. భాసా, క బాసె.) ౧ (ఒకరి యభిప్రాయ మొకరికి తెలియ పఱచుటకై యుపయుక్తమగు శబ్దజాలము.) ఆంధ్రాదిభాగ

గీ అచ్చతెనుఁగు, బాసచే నిప్పుడే నొన
ర్పఁగ దొడఁగిన, నీల యను పేరఁ దేజాన
నివ్వటిల్లు, నింతి పెండిలి కత తెలఁ గట్టు లనిన.
నీలా ౧ ౨౩.

సీ బాస నా శపథంబు భాష మెలయు . .
ఆం భా. ౩. ౫౬.

౨ మాట, పలుకు, హితవచనము.

సీ అంత నత్యుగ్రపు ఆయుధ విద్యారహస్య
ప్రయుక్తులఁ బలికిరి పలికిన బాసఁ జూడ,
నత్యుత్తమత్రయాన్వయు లగుదురు .
భార. అది. ౩. ౨౨౬.

చ. తమఁ గుఱుమన్న పుంగవావచారిజనంబెడ
దోషదృష్టి కుమ్మయు గడుగంగఁ బూన్కి

డగ దల్గిన సర్వము బాస నీగి పశ్యుకు గ
సౌనర్పు దాడి కగు ఆము ౪ ౨౫౭

౩ ప్రతిజ్ఞ శపథము

ఉ ఆ సభలోనఁ గొన్న ఋణమంతయు నీఁగఁ
గఁ గంటి వడ్డితో బాస కొంతయుం
దొలఁగఁ బాఱకు తీర్చెద నిప్డు
భార కర్ణ ౩ ౧౯౫

క ఆసాగరవిభుఁడిట్లను బాస వలికినాఁడ
వేను బాణునితోడఁ
ఉ హరి ౬ ౨౬౧

వ అమరులపాలివాఁడు వారి యాయన
యిచ్చిన బాసఁ దప్పఁడు
ఉ ర ౨ ౭

౪ ప్రమాణము ఒట్టు

గీ పిల్చిరి రాకాసి ప్రోలు విభీషణునకుఁ దిరము
గా నిచ్చి పెక బాసఁ జేతివట్టి చాలు
పేరింటి బూఁబోఁడి నోలిఁ గూడి తాను
దమ్ముఁడు దగ నయోధ్యకును వచ్చె
యయా ౩ ౩౭

చ ఒలకము లాడి యాడి యొకచాన కరస్థిత
కేళ రైయ్యు నృపున్ పెలువడి చూచె లోఁబడితి
నీకని బాసకు నిచ్చెనో యనన్
మనుచ ౫ ౬౮

౫ వ్రతము

ఉ ధూసురకోటి వేడుటయుఁ బోఁడి గఁ
బ్రాణము లైన నీఁగి నా బాస దినేశ లోక
మునఁ బ్రస్ఫుటము
భార అర ౭ ౨౮౯

శ్లో వ్రతం హి మమ లోకోఽయం వేత్తి
కృత్స్నో విభావసో
సం భార అర ౩౦౧ ౨౫

ద్వి దూపకుల్ ప్రుంగ సాధ్యులు గడు బొంగ
బాసయు దుదిముట్ట ధవుఁడు చేపట్ట
పండితా పురా ౧౩౭ పా

ద్వి బాసహీనుని బొంది పాడిరో దోస
మున్నట్లు బస పు ౫ ౬౫

౬ ఒడంబడిక సమయము

ఆ పాండురాజసుతులు బాసటై నడవడి
గడచి కయ్యమునకుఁ గాలుద్రవ్వుచున్న యట్టు
లైన నిన్నరనాథుతో సంధిచేయు టొప్పు
భార విరా ౩ ౧౦౯

క తోత్తుల కేలా బాస లంటఁ బండితం
డ్లంట చేసన్నంట విన్న వారు చెప్ప
నాలోన్ శుక ౨ ౧౧౩

౭ నిమిత్తము కారణము

క ఈ బాలుఁడు రుచిరమూర్తి యొవ్వరి
తనయుం డేబాసఁ జేర నరుదుఁడు
దశకు ౨ ౮౦

గ కస్య నయనానందనః నిమిత్తేన కేన భవ
దతిథో జాతః
సం దశకు ౧ ౧౭ పా

౮ సరస్వతీదేవి (చి ని)

జ బాసవాలు బాసరాల్దిట్టలు బాసవార్ధార
బాసనేయు బాహాడు

బాసట. వి. సహాయుఁడు సహాయము తోడు

గీ అడరి బాసట లై యొక్కరడ్డపడిన, మొఱపు
మొఱచిన చాడ్పునఁ దఱియఁ జోరుము
భార విరా ౫ ౧౬

ఉ ఈసునఁ దానుఁ దమ్ములు నరేంద్రుఁడు
గ్రందుగ సౌమదత్తికిన్ బాసటలై
కడంగె భార భీష్మ ౨ ౨౩౧

మ కామరపాకులున్ గుహాళులున్ గండో
లములన్ బూని బాసట వేదంబుఁ బఠిం
చుచుం గదిసి వైశంపాయనాదుల్ సము
త్కటభంగిం గొలువం గ నేఁగె ముని
కాశీ ౪ ౧౩౨

౯ సాహాయ్యము తోడ్పాటు

ఉ బాసట లేదు క్రొవ్వడర బంటుతనంబునఁ
దాఁకి కేనియున్ భార విరా ౫ ౨౮౦

ఉ ఆ వసుధామరుల్ తమ బాసటచేత
సమీపదేశముల్, వావిలిఁ బోవ నుండఁ దగు
నట్లుగ నారయు చుండి రంతయున్
వి పు ౨ ౧౩౩

చ. ప్రథమ గర్భవతిన్ సతిఁ బుట్టినింటికిన్,
కొడుకొని వచ్చుచో నిచట దుస్సహమైన
ప్రసూతి వేదనం బడియెడు నిర్యోగం బగిన
బాసట లేదు , విప్ర ౮ ౩౫.

బాసటము. వి. విషము ?

క. ఆ సమయంబున వెన్నెల, బాసటమునఁ
దోఁచి తోఁచి పార్థివమణిపై, నేసె మనో
భవుఁ డెంత యుఁ,గాసిల నెలదేఁటి పెక్కు
గసుల శరంబుల్. ౬ శకుం ౩ ౧౭౦

ఉ. పలుచని లేఁత కెం జిగురు బత్తళికం బెక
లించి తేనియం, గొలిచిన బాసటంబు గల
క్రొవ్విరి తూపుల పాండు. ౫. ౧౨౭

ఉ. ఎదలు గలంగి కుంలంగు తెరువరుల నేయ
బాసటంబు చిలికిన మరుని చిలుకుల వోని
తుమ్మెద దిమ్ముల వలరులం గాంచి
యయా. ౮. ౧౩

బాసనము. వి. వంటపాత్రము (శ ర)

బాసము. వి బంగారము, మణ ల కొం. ఉంచు
తాళె, సంచి. (శ ర)

సీ పైఁడిబాసముఁ గెట్టఁ బడ పైచి దుడ్డు పెట్టకుఁ
బాఱుచు నె యొక్క నైన్యముచువారు
ఆము ౬. ౩౩.

బాసవాలు. వి (బాస + వాల) ఋషి, జడదారి

క ఆశ్వాసవాలు కొలమున, విబోధ కవతి
స్మరుండు. అన నప్పనమంత్రి పెంపొందు
ధరన్. చెన్న, పీఠి. ౨౧.

ఉ. సరవిం దాపుర బాసవాల్మగుడ భాస్వ
ద్రావు పాదాప్త భా,గ్య రమోత్కర్ష ము
కల్మిఁ గర్కశ మహోగ్రావస్థి తు లొప్ప ముఖ,
స్ఫురణం దాల్చి సముజ్జ్వలాననులై
పొం పూన చంద్ర. ౮. ౧౮౮.

గీ. కొండవలె వచ్చు తోలి కెల్పుఁ గొమ్ముఁ జూచి,
బాసవాల్మిన్న యూ రాచపట్టి కనిరొ...
అచ్చ. రా. కౌం. ౧౧౧

౨. దేవత. (శ. ర.)

బాసవాల్కన్నుఁబూప = అత్రి నేత్రోద్భవుఁడు-
చంద్రుఁడు

తరల. గాలికుపరి తూని చూ,పుల బెడంగును
బాసవాల్కనుపూపకందుఁ దలంచు బా,
గు లయసంబు బడేమియూ తనమున్ సతం
బుగఁ దాలిచెన్. యయా. ౧. ౨౦.

బాసవాల్దిట్టలు. వి. (బాసవాలు + దిట్టలు)
సురలు, దేవతలు

క సురలకు వేల్పులు కేలర్, తెలుఁగంటులు
బాసవాలుదిట్టలవం చే ల్లిర వగు
ఆం. భా. ౧. ౬౨.

బాసవాల్దొర. వి. (బాసవాలు + దొర) ౧. ముని
శ్రేష్ఠుఁడు

సీ. లేచ కాభ్యాస సంయూచ శాత్రియచాతురిఁ
జేసి బాసవాల్దొరలఁడిగిరి వసు. ౫. ౬.

౨. దేవేంద్రుఁడు. (శ. ర.)

బాసచేయు. అ క్రి (బాస + చేయు) ప్రమా
ణముసేయు, ఒట్టు పెట్టుకొను.

ఉ కన్నియఁ గాని వేఱొకతెఁ గాను
నమ్ము కా, దన్నను నీదు పాదియుగరా
మృత మా నిట వాసచేసెదన్
విజ. ౨ ౧. ౯౩

బాసాడు. అ. క్రి. (బాస + ఆడు) మాటాడు,
భాషించు

గీ తెలుఁగదేల యన్న దేశంబు తెలుఁగేను,
తెలుఁగు వల్లభుండఁ దెలుఁగొకండ, యెల్ల
నృపులు గొలువ నెఱుఁగవే బాసాడి, దేశ
భాషలందుఁ దెలుఁగు లెస్స ఆము. ౧.౧౫

బాసికదండ. వి. (బాసికము + దండ) తల ముందు
ప్రక్క నుంచఁబడిన పుష్పహారము. (శ. ర.)

బాసికపట్టు. వి (బాసికము + పట్టు) పద్మా
సనము (శ ర.)

బాసికము. వి (క బాసిక దీనికి వృత్తియందు మువర్ణలోపము చూ. బాసికదండ ము) వివాహకాలమునందు అర్ధచంద్రాకారముగాఁగాని, మూఁడు ప్రక్కల కేర్పడునట్లుగాని, వధూవరులనొసటఁ గట్టెడు ముత్యములు, పుష్పములు మొదలగు వానిచే చేయఁబడిన లలాటకము, ఎద్దులు మున్నగువానికి నొసటఁ గట్టు భూషణము

చ. బాలికాళికతిలక బాలచంద్రుఁడు చలింపక వజ్రపుజోడు బూనెనా, ముకుర కపోల
యోర్తు నునుముత్తెపు బాసిక ముంచె
వేడుకన్ చంద్రా ౬ ౨౯

సీ. మేలు కుళ్ళాయితో డాలొందు ముత్యాల
బాసికంబు లలాటపట్టి బెరయ
రా వి ౫ ౪౯

సీ. చేరఁగా రాదె బాసికము కేల్సోఁకిన
యంతనే వెడుకె యేణాయతాక్షి
ఆము ౨. ౨౧

ఊరుమూలము (వ్యంగ్యార్థము)

ద్వి. బాసికంబులు స్వర్ణపట్టము లూపన్చి,
గోరాజమూర్తిఁ గైకొన్న కుబ్జులను, గౌర
వంబున ఒండికట్టి బస పు ౭ ౧౫౨

జ. బాసికదండ, బాసికపట్టు

బాహ. సం వి అ స్త్రీ బాహువు, చేయి (శ్లై ని)

బాహాత్తరి. విణ (క భాహత్తర) మహత్తరము, అధికము

ద్వి. ద్వారపాలుడు శివుద్వారపాలురుగ, ఘన
కీర్తి కెందియుఁ గలుగు బాహాత్త, రనియో
గమును బురారికిని బాహాత్త, రనియోగముగ
నతిప్రీతి నర్పించి
పండితా పర్వ ౩౮ ౨ పా

బాహాము. సం. వి. అ పుం. ౧ చేయి ౨ గుఱ్ఱము. (ఆ ని.)

బాహాటము. విణ (సం. బాహ్యాటమ్) బయలు పడినది, బహిరంగము. (శ. ర.)

(వ్యవ) వాఁడా విషయమును బాహాటముగా చెప్పినాఁడు

బాహాబాహి. సం అవ్య ఒకరినొకరు బాహువులతోఁ బ్రహరించుచు చేయునది (పోరు

క. ఆహవము చేసి రంగజ, మోహాంధులు గడిమి
మెఱసి ముష్టిముష్టిన్, బాహాబాహిఁ గ
కచి, సాహసము చలఁబు దివిజ సంఘము
వొగడన్ కాశీ ౫ ౧౪౧

బాహిరపోవు. అ క్రి (బాహిరము + పోవు) ౧ బయలుపడు, స్పష్టమగు

క. కావున వంచన బాహిరపోవక యుండెం
మనరిపుం డిమర్పంగ వమ్మునేని
భార విరా ౨ ౨౭౪

౨ మూర్ఛిల్లు, సొమ్మసిల్లు

ఉ. కట్టయు నైచె నెన్నదురు గాఁడ ధ్వవత్తి
యుండు మాద్రి శేఁ, లట్టి వతండు సో
యును బాహిరపోవక తేలి
భా౯ శల్య ౧ ౩౭౭

శ్లో. తా౯ పాషి ప్రథోపన్యే తవ పుత్త్రే
తాడితః, ఇధగా గ్లతి సర్వాంగ ఆవిష్ట
స్వనన్, ప్రతిలన్య తితిస్సంజ్ఞాం మహాదీః
సం భార శల్య ౨౬ ౩౨

బాహిరము. విణ (సం బాహ్యమ్, ప్రా బాహిర క. బాహిరవు)

(దీనికి వృత్తియందు మువర్ణ లోపము వి. బాహిరపోవు) ౧ వెలిగైనది, దూరమైనది

గీ. వలయునన్న ప్రాణంబులు పలుదెఱఁగుల
నేర్పువిధముల నె మొదఁగూర్చి వేడ్క
నున్న నీ వుపయోగింప నొల్లకునికి, గా
మమునకు నీతికి బాహిరంబు.
భార. ఉద్యో. ౩. ౨౧౮

మ. నైక తన సౌభాగ్యంబు శోభిల్లఁగా,
కెంపార విభుండుఁ దాను మనఁగా

కేడ్పాటుతో సేన బాహిరమై యుండెద
నొంటి నీ వకట నన్నే కాకినిం జేసితే.
భా. రా. అయో. ౪౮

౨ బహిరంగమైనది

౩ ఆవులింత తుమ్ము హాసంబు నిష్ఠీవనంబు
గుప్తవర్తనములు గాఁగ, జలుప వలయు
నృపతి గొలువున్న యెడల బాహిరములైనఁ
గలని తగ్గులగుట భార. విరా. ౧. ౧౩౪

గీ. ఉవిద నిద్దంపు జంఘల సవతుఁ గోరి, కలమ
గర్భఁబు లడఁచు లోఁగంటకములు, చాతు
రిల వించి మఱి దివసక్రమమున, నిలువ కవి
బహిరము లైనఁ దలలు వంచు.
ఆము ౫ ౩౩

౪ ముర్ఛ పొమ్మ (చూ బాహిరపోవు)
౫ బావారపోవు

బావారుఁడు. విణ (సం బాహ్యామ్) దూరుఁడు, వేఱయినవాఁడు

ఉ. కి అటు గాక కర్మగతి లంపటుఁడై నగుదు
నేని నల్వురలబాగితమై, నట యిట దిరు
గుమ మోక్షుని, కటవృత్తికి బాహిరుండ
గానె కుమారా భార శాం ౧ ౫౯

బాగాకము. సం విణ (అ ఈ అ) బయటిది, వెలుపలిది వి అ పుం ఎద్దు

బాహీకుఁడు. సం వి అ పుం బాహీకదేశపు రాఁజు

బాహు(వు) సం వి ఉ పుం. ౧ చంక మొదలు వేళ్లవఱకు నుండు భాగము, భుజము

శా అనిలశాధ్రుద్బాహు వేష్టింప
ఆము ౫ ౫౦.

గీ. నాయెదుర బాహుప్పలించి
భార. విరా. ౨ ౪

౨. వ్యాఘ్రాదుల ముందటికాలు. ౩ (గణిత) కోటికర్ణ భిన్నమగు క్షేత్రావయవ-రేఖావయవ భేదము. ద్వి. ఆర్ద్రా నక్షత్రము.

బాహుకము. సం. వి. అ పుం. క్రోఁతి.

బాహుకుంథము. సం వి. అ.పుం.(పక్షి) కొక్క.

బాహుకుఁడు. సం వి అ పుం నలుఁడు కర్కోటక దష్టుఁడైన పిదపఁ దాల్చిన పేరు

బాహుచాపము. సం వి అ పుం. రెండు బాహువులు రెండువైపులఁ జాఁచి పట్టినకొలఁత, బార (విల్యమ్సు)

బాహుజము. సం వి అ పుం ౧ చిలుక. ౨ స్వయముగా మొలచిన నువ్వు

బాహుజుఁడు. సం వి అ పుం (విరాట్పురుషుని) భుజమునందుఁ బుట్టినవాఁడు, రాచవాఁడు, క్షత్రియుఁడు

బాహుత్రాణము. సం వి అ పుం న చేతికవచము (బాణాదుల దెబ్బ తగులకుండఁ జేతికిఁ గట్టుకొను ఇనుప కవచము) ఇట్లే బాహుత్రాణము

బాహుద. సం వి అ స్త్రీ ఒకానొక నది.

బాహుదంతకము. సం వి అ న ఇంద్రప్రోక్తమగు నీతిశాస్త్రము (ఇది పంచసహస్రాత్మకము)

బాహుదంతి. సం వి న్ పుం. ఇంద్రుఁడు

బాహుదము. సం వి అ న బాహుపురి (శర)

బాహుపాశము. సం వి. అ పుం యుద్ధమందలి యొక విన్యాణము (కౌఁగిలింతయందువలె బాహువులు పెడమట్టు వైచుట)

బాహుపురి. మి వి (బాహు + పురి) కేయూరము, భుజకీర్తి, సందెకడియము

ద్వి బాహుపు ర్గుంగరా లుపటుకంకణములు,
బాహువు లంగుళావళి కాంతు లీన ..
౧౦ రా బాల ౬౫. పొ. ౧౫.

సీ. బిగువుఁ గౌఁగిళ్లచేఁ బ్రియు బాహుపురు
లొత్తి కుమ్మెలు వోయిన కుచతటములు .
ప్రభో. ౬. ౬౨.

౨. ధాన్యవిశేషము.

సీ. అత్తుక కొత్తులు అక్ష్మ్రమనోహరా ల్చారతి
నేసలు బాహుపురులు. హంస. ౪. ౧౩౭.

బాహుభూష. సం. వి. ఆ స్త్రీ. కేయూరము, సందికడియము, భుజకీర్తి

బాహుభూషణము. సం. వి అ. న. బాహుభూష

బాహుభేది. సం వి. న్ పుం. విష్ణువు (కల్ప.)

బాహుమూలము. సం వి అ న. చంక, కక్షము

బాహుయుద్ధము. సం. వి అ న యుద్ధము, జెట్టిపట్టుపట్టుట

బాహులకము. సం. వి అ న. ౧. నానావిధత్వము, పెక్కుఁ రీతులు గలిగియుండుట ౨ (వ్యాక) వర్ణలోప వర్ణాగమ వర్ణవ్యత్యయాది నానావిధ కార్యములు గలిగి యుండుట

శ్లో. క్వచి త్ప్రవృత్తిః క్వచి దప్రవృత్తిః క్వచి
ద్విభాషా క్వచి దన్య దేవ, విధే ర్విధానం
బహుధా సమీక్ష్య చతుర్విధం బాహు
లకం వదన్తి

బాహులగ్రీవము. సం. వి అ. పుం. నెమలి. (అ. ని.)

బాహులము. సం విణ. (అ ఈ. అ) ౧. నానావిధము. ౨ అనేకసాధ్యము, పెక్కింటిచే సాధింపఁదగినది వి అ. పుం ౧ అగ్ని. ౨ చాంద్రమాన కార్తికమాసము న. ౧. నానావిధత్వము. ౨. బాహుత్రాణము, చేతికవచము

బాహులీ. సం వి. ఈ. స్త్రీ. కార్తికపూర్ణిమ.

బాహులేయుఁడు. సం. వి అ. పుం. కుమారస్వామి

బాహుల్యము. సం. వి. అ న ౧. బహుళభావము, పెల్లుఁదనము, తఱచు. ౨ నానావిధత్వము ౩ సాధారణ్యము, సామాన్యస్థితి.

బాహుశిఖరము. సం. వి. అ న. మూఁపు, మూఁపుదల.

బాహుసంభవుఁడు. సం. వి అ పుం. క్ష యుఁడు.

బాహుసహస్రభృత్తు. సం. వి. త్. పుం. సహస్ర భుజుఁడు, కార్తవీర్యార్జునుఁడు

బాహూబాహువి. సం. అవ్య. ఒకరినొకరు బాహువులతో ప్రహరించుచు చేయునది (పోరు.

బాహ్యకర్ణము. సం. వి అ పుం నాగభేదము ఒకానొక ఏనుఁగు (వా. చ)

బాహ్యము. సం విణ (అ. ఈ అ) ౧. వెలుపలిది, బయటిది ౨ వేఱు, అన్యము ౩ వెలి యైనది, లోనుగానిది ౪ వెలిపెట్టఁబడి.

బాభ్రా. సం వి పుం ఒకానొక దేశము

బాహ్లి(హ్లీ)కము. సం వి అ. పుం ౧ ఒకానొక దేశము ౨ బాహ్లీకదేశపు గుఱ్ఱము. ౩. గంధర్వభేదము న ౧. కుంకుమపువ్వు ౨. ఇంగువ

బాహ్లీకుఁడు. సం వి. అ. పుం. ౧. బాహ్లీకదేశపు కాఁపు ౨. బాహ్లీకదేశపు రాజు ఇట్లే, బాల్హకుఁడు, బాహ్లీకుఁడు.

బాహ్లీజము. సం. వి. అ. పుం. బాహ్లీకదేశమునఁ బుట్టిన గుఱ్ఱము.

బి

బింకము = బింగము.¹ (క. బింక) ౧. బిగువు

సీ. జిలుగైన కనకంపుఁ జీనాంబరము కొంగు
పాలిండ్ల బింకంబు బయలుపఱుప.
హర ౨. ౭౯

చ. గురతర శాతకుంభ మయ కుంభకుచంబుల
కుల్కు బింకమా, తెలుపవే యొప్పు
శుక. ౧ ౩౯౪

౨. గర్వము.

ఉ. కొండొక రొండు చోటువలెఁ గొంక
బింకముతో వరుండు ధీమం దని
మాటికి న మున్నతి సెప్పుదు ...
రాఘవ ౪. ౯

వ బింకంబులు సడలక విక్ర ౪ ౯౮
గీ బిగు వన బింక మనఁగ బరగు గర్వంబు
ఆం భా ౨ ౨౨౧

౩ ధైర్యము
చ ద్వారపాలురన్ గెంటి చెడ మట్టికొంచుఁ
ఘోరు నిర్భర గర్వము నుబ్బు బింకమున్
మెఱయఁగ వచ్చి యాఁకుర మించె
ప్రభా ౧ ౮౧

ద్వి ఇంక నె ట్లని యాత్మఁ గొంకక మనకు
బింకంబు వదలక పృథు సాహసమున
పండితా పురా ౧౩౨ పా

౪ శౌర్యము శూరత్వము
సీ అచటి రాజులు బంటు నంపి భార్గవు డైన
బింకానఁ బిలిపింతు రంకమునకు మనుచ
౧ ౫౦ (‘గర్వము’ అని వ్యాఖ్య)

ఆ కొంకు లేని పెతలఁ గుండడి ముగుదల డంక
తనము మీఱ జంకు లేక బింకమునఁ
గలంచె దింక నెన్నఁడు నీకు వంక గల్గ
దోటు జంకతాల్ప నీలా ౩ ౨౧

౫ తీక్ష్ణత రౌద్రము
వ ప్రళయ సముద్రంబు దొరయు సంకర్ష
ణాగ్ని బింకంబున ఉ రా ౨ ౬౧

౬ అభిమానము పట్టుదల
చ చనదు వినోదకోష్ఠ మిఁక సాగవు బింకము
లాలకింపుఁడీ చం రా ౬ ౫

౭ అతిశయము పెంపు
శా గం డారన్ మదసారథంబునకు బింకం
బెక్కఁ గ్రోధాగ్నికిన్ లేదండస్వామి
మదంబు సేసె కు సం ౧ ౮౬

వ కోమిరి హరిణలోచనల చలిత కంకణ
సంకులప్రేంకారంబు లానసాహాదకేదు
రాళీ ఝుంకారంబుల బింకంబు లడంప
ఆము ౭ ౩౫

విణ ౧ దృఢమైనది గుల్లకానిది
సీ పొలయల్కఁ దలఁపులఁ బులకించుఁ బుల
కించి బింకంపుఁ గౌగిళ్ల బిగి భజించు
కావ్యా ౩ ౧౨౨

సీ కరిమూల రుచుల బింకపుఁబింక జాతులు రమ
ణతో వింజామరములు వీవ వి పు ౧ ౧౮

౨ బిగుసైనది సడలనిది
చ పెళపెళ లేని చీరఁ గటి బింకపుఁ జన్నులఁ
జేర్చికొంచు మనుచ ౫ ౬౮

వ ఇరుగెలంకులఁ గుంకుమపు ముంకుల పెదజల్లు
బింకపు చంకల పొంకంబును
ప్రబంధ ౭౮

జ బింకమెక్కు

బింకమెక్కు అ క్రి (బింకము + ఎక్కు) నిక్కు పైకిలేచు
మ మను సారథ్యము నివ్వటిల్లఁగ మనో
హాదంబునన్ దేఁటు లల్లన రోలిన్ జడ
లంగ కేకులు సముల్లాసంబునన్ బింక
మెక్కు భార ఉద్యో ౨ ౧౧౦

బింగన్న. వి (బింగి + అన్న సం భృంగి) ప్రమథగణములలో నొకఁడు భృంగిరిటుఁడు
సీ బగిని బింగన్న కోడిగములు వీక్షించి హాసం
బుతోఁ జేయి ప్రేసి ప్రేసి
వరాహ ౧౧ ౧౦

బింగము^{1} = బింకము విణ దృఢము గట్టిది
ఉ బింగపురాలు గా హిమము పేరిన యగ్గిరి
ద్రోవ దుర్వహోత్తుంగకటీతటాలసగతుల్
తురగాస్యలు సంచరించుచో
పి కథం ౨ ౧౦౭

బింగము^{2}. వి అభ్రకము (చి ని)

బింగీలు వి బ గుంజీళ్లు (చూ బింగీలుపెట్టించు)
జ బింగీలుపెట్టించు

బింగీలుపెట్టించు స క్రి (√బింగీలు) గుంజీళ్లు పెట్టించు
గీ నన్ను బింగీలుపెట్టించునాఁడె యయ్య,
వారు నిద్రింపఁగాఁ జూచి చేరి యచటి,
చింతప్రేళ్లొక్కమ్మ వంచుక పిగకుఁ గట్టి,
విడిచి యురికితిని హంస ౩ ౧౭౪
(బింగిళ్లు పెట్టించుట అని ప్రా)

బింగురాజు. వి కాకికంటె నల్లగాను చిన్నది గాను నుండు పక్షి విశేషము (బ్రౌ)

బిందము¹. వి (సం వృందమ్ శ బింద) సమూహము గుంపు

గీ బింద మై పూచి ఎర్విన కుందలతల తోన
వడములు పూచె   కు సం ౬ ౭౬౧

గీ గట్లు పెకలించి సంద్రముల్ గలఁచఁ జాలు
కోఁతి బిందము లారాముఁ గొలుచుఁ జొమ్మ
అచ్చు రా సుం ౧౫౮

బిందము². వి (సం భిన్నమ్) ఉపద్రవము ఆపద

గీ రతిరొయిలుం గగు నది వలరాజు పేరు చెప్పి
పనవాడు నదిరేమి చిత్ర ముగ్గు సెయిదఁ
దడ పెద్ది మరుఁడు దండెత్తి పోవఁ బోవ
నడుమను బిందంబు పుట్టె నొక్క
కు సం ౫ ౫౬౭

చ నడు మసదు ఆడు గిడుచోటఁ గాల్
దమలినంత నకొనుకు బింద మయ్యెడున్
కు సం ౮ ౧౬

బిందించు. సం స క్రి ౧ (నీళ్లు) చల్లు నివేదించు

(మధుపానవర్ణనము)

సీ వింధ్యవాసిని కేకమీరకు మున్నుగా నెల్ల
వేల్పులకు బిందించి మ్రొక్కి   ద్వా ౪
౨౩౪ (రెండిటికిదియె యుదాహరణము)

౨ (వానచినుకులు) చిలుకు

(వ్యవ) ఆర్ద్రొబిందించిన అటువదిరోజాలు వటపు

బిందియ = బిండె. (శ బిన్దిగి) బింద

చ కామరకంటి యొకర్తు కేటకాన్నెల పటి
కంపు బిందియల నించిన గొజ్జంగి పూవు
నీటిచేఁ, దలఁగడిగెన్ యయాతికి
యయా ౪ ౮౬

మ జలముల్ తెచ్చిన పైఁడిబిందియల మెచ్చం
బోని ఘర్మాంబుకందళపుం జన్నుల
మిన్న   కుచేల ౫ ౯౦

బిందీ. వి (సం బిందుః) చేరుచుక్క లలాట భూషావిశేషము కృష్ణా ౩ అ (శ ర బ్రౌ)

బిందుచిత్రకము సం వి అ పుం బొట్లుదుప్పి ఒక విధమగు జింక

బిందుజాలకము సం వి అ న ౧ బిందుసమూహము ౨ ఏనుఁగుతొండము మీఁది మచ్చలు

బిందుతంత్రము సం వి అ పుం ౧ చదరంగము చతురంగక్రీడనము ౨ నెత్తపలక శారిఫలకము ౩ పాచిక పాశకము

బిందుపత్రము. సం వి అ పుం బుజపత్రి భూర్జపత్రము ‡

బిందుఫలము. సం వి అ పుం ముత్యము (విల్యమ్సు)

బిందురేఖకము సం వి అ పుం ౧ అనుస్వారము ౨ ఒకజాతి పక్షి

బిందువు. సం వి ఉ పుం ౧ బొట్టు ౨ సున్న ౩ ఏనుఁగు దేహమునందలి మచ్చ ఏనుఁగు దేహముపై చిత్రించిన వన్నెచుక్క ౪ (క్షేత్రగణిత) స్థూలత్వ దీర్ఘత్వములు లేకయు లక్షింపరాకయు ఉన్న వస్తువిశేషము ౫ అనుస్వారసూచకమగు రేఖాభేదము ౬ దంతక్షత విశేషము ౭ భ్రూమధ్యము ౮ (నాటక) అర్థప్రకృతభేదము (బీజము బిందువు పతాక ప్రకరి కార్యము అను అర్థప్రకృతులలో నొకటి బిందువు అవాన్తరార్థమునకు విచ్ఛేదము కలుగఁగా దానికిఁ గథ యందు మఱలఁ గూర్పు గలిగించునది) ౯ నాదజన్యమును క్రియాప్రాధాన్య లక్షణమును అగు చిచ్ఛక్తి యొక్క అవస్థాభేదము ౧౦ బీజభేదము ౧౧ లవము లేశము ౧౨ అవయవము ౧౩ శుక్రము (శ ర)

బిందుసరస్సు. సం వి స్ న ఒకానొక సరస్సు

బిండె = బిందియ. వి గొంతు సన్నముగా నుండెడు లోహపాత్ర విశేషము

చ. మెలఁత మెఱుంగంబు చందురుని మెచ్చుఁ
గుచంబులు కుందనంపు బిం,దెలకగు సంప్ర
తుల్ చమ ౨ ౪౨

సీ. కాంతాపరాధులఁ గౌముది నడికింపఁ
బెట్టిన పటికంపు బిందె యనఁగ
పి. శకుం ౩. ౧౭౨.

సీ. తామ్రాదిభాండముల్ దనరు బిందె
యనంగ ఆం భా ౨. ౨౪౫

బింబ. సం. వి. అ స్త్రీ దొండతీఁగ ‡

బింబజ. సం. వి అ స్త్రీ దొండ. ‡

బింబటము. సం వి అ పుం ఆవ, సర్షపము ‡

బింబఫలము. సం. వి అ. న దొండపండు

బింబము. సం. వి. అ పుం న ౧ (చంద్రసూర్య)మండలము. ౨. ప్రతిబింబము ౩ కమండలువు ౪ అద్దము. ౫ ఉపమేయము ౬ ముఖము ౭ చిహ్నము ౮ ఉపదానము ౯ సామ్యము. (కే ని) (వ్యుతి) ప్రతిబింబము పుం. కృకలాసము, ఊసరవెల్లి న ౧ దొండపండు ౨. ప్రతిమ విణ సమానము

బింబి. సం. వి ఇ. స్త్రీ బింబ

బింబితము. సం విణ (అ ఆ అ) ౧ ప్రతిబింబించినది ౨ పటమున ప్రతివ్రాయఁబడినది

బింబోష్ఠి. సం వి. ఈ స్త్రీ దొండపండువంటి పెదవి గల ఆఁడుది, ఆఁడుది

బికారి. విణ. (సం. విశారీ, క బికారి, త పిశ్చాక్కరి, హిం. భిఖారీ) ౧ దరిద్రుఁడు, అవిరక్తభిక్షుకుఁడు

సీ వెలయు దరిద్రుండు బి,కారి యం దన
ఒరికట్టె నా ఆం భా ౩ ౧౪.

సీ. అవిరక్తభిక్షుకుఁ డలరును బికిరాలమారి
బికాసి బికారి . ఆం భా ౨ ౧౭౬.

౨ అప్రయోజకుఁడు, అసమర్థుఁడు.

గీ. కుంటికుడుపు లశక్తులు కుష్ఠరోగు, లంధులు
ను వృద్ధులు బాలు రాది గాఁగఁ, గాశి కరు
గంగ లేని బికారు లెల్ల, మోక్షమును బొందు
దురు గాశి దక్షవాటి. భీమ. ౫. ౨౧.

గీ. ప్రయోగమునకు, శుద్ధిగాఁ గూర్చు కుఱక
విజ్ఞోడు పడఁగ, గణము లూహించి కూర్చు
బికారికుకవి కవిసర్పగారుడము. ౧. (శ.ర.)

౩ ధూర్తుఁడు.

సీ అకతాయ బికారియడిబండ గుండఁడు .
హంస ౫. ౧౧౩.

బికాసి. విణ. (సం భిక్షాశీ, త పిశ్చాక్కసి.) అవిరక్తభిక్షుకుఁడు, వైరాగ్యము కలుగని బిచ్చగాఁడు.

సీ అవిరక్తభిక్షుకుఁ డలరును బికిరాలమారి
బికాసి బికారి ఆం. భా ౨. ౧౭౬.

బికి(క్కి)రము. వి (సం. భికిరమ్.) భిక్షము.

మ అకటా మోహము వోదు స్థండిలశయుం
డై నీరసాహారపుం,బికిరం బెత్తి చతుర్థవేళఁ
దినుచున్ మల్లభూ వై ౧౫

సీ. బికిరముల్ గొను మినుసీక వలంతి .
అచ్చ. రా. బాల. ౬౮.

ఉ నీ,బిక్కిర మెత్తు నయ్య రవ పిల్లలవాడల
నింతసేపు నీ,యిక్కువ లన్నియున్ వెదకి
రమే నిట వచ్చి లేచి రావయా ..
వైజ ౪. ౩౮.

గీ భిక్ష తిరిపము బికిరము బిచ్చమాయ, వార
ము ను జోగు నాఁగను వరలు .
ఆం భా. ౨ ౧౭౫.

జ బికిరాలమారి

బికిరాలమారి. విణ (√బికిరము) బిచ్చమెత్తు స్వభావము గలవాఁడు

సీ అవిరక్తభిక్షుకుఁ డలరును బికిరాలమారి
బికాసి బికారి ఆం భా. ౨ ౧౭౬.

బిక్క. విణ ౧ బెదురుకలది

ఉ. తేనియ కుండ మూచికొని దిక్కులు నాలుఁగు
బిక్క చూడ్కి నే,దేనియుఁ దాఁచు
కొంచు . . కేయూర. ౨. ౧౧౨.

౨. హీనము.

సీ. గద్గదస్వరము బిక్కయొలుంగుతోఁ గూడ
వెలఁగ హరిస్తుతుల్ సేసికొనుచు ..
కళ ౧. ౧౯౮.

౩ విస్ఫారము

గీ. కాన తత్సేవకుల మీఁద కదియు టెట్టు
బిక్క లగు నీదు చేతులు ప్రేతరాజ
శివలీలా ౨

౪ ఖిన్నము

(వ్యవ) వాఁడు బిక్కమొగము వేసినాఁడు

౫ నిఱుపేద (శ ర)

బిక్కి. వి (క బిక్కె) ౧ అక్షోటకము వృక్ష విశేషము (శ ర) ౨ గారచెట్టు (బ్రౌ)

బిక్కిరించు. స క్రి ౧ విక్కించు తిక్కించు

ద్వి పిలపిలఁ జెవు లల్ల బిక్కిరించుకొని
ద్వి నల ౩ ౨౬౯ (శ ర)

౨ చికిలించు

వ కన్నులు బిక్కిరించి పెక్కిరించుచున్
కొండకోఁడకు లంఘించుచు
వేం మా ౧ ౨౩౦

బిక్కుబిక్కు. వి ఏకాకిత్వాదులచే మనసునకు కలుగు దిగులున కనుకరణము
(చూ బిక్కుబిక్కుమను)

జ బిక్కుబిక్కుమను

బిక్కుబిక్కుమను. అ క్రి (బిక్కుబిక్కు + అను) దిగులుపడు భయమునొందు (బ్రౌ)

(వ్యవ) ఆ యింట్లో వాఁడొకఁడును బిక్కుబిక్కు మనుచు నున్నాఁడు

బిగ=బిగ్గ. క్రి విణ ద్రు (చూ బిగఁబట్టు)

బిగఁగట్టు. వి (బిగియన్ + కట్టు) బిగియఁగట్టిన కట్టు

ఉ అమ్మహీకాంతు నవజ్ఞఁ బెట్టె బిగ
గట్టుల నెల్ల నడల్చ శుక ౧ ౪౭౦

బిగఁబట్టు. స క్రి (బిగియన్ + పట్టు) ౧ బిగియఁబట్టు నిరోధించు చలింపకుండఁ జేయు

సీ చలన మొందక నిజస్వాంతంబు బిగఁబట్టి
పంచేంద్రియము లడఁగించినాఁడు
కుచేల ౧ ౨౮

సీ స్ఫటికస దక్షమాలిక చేతఁ బట్టి చిత్తము
బిగఁబట్టి వేం మా ౨ ౪౧

౨ గట్టిగా పట్టుకొను

గీ జగతిపైఁ బాదములు రెంటఁ జక్కఁ జాఁచి,
పాణులఁ దదగ్రములు బిగఁబట్టి సదుర,
జానువులఁ జేర్చి యున్కి యా సాధుచరిత
తాపసేంద్రులు పశ్చిమస్థాన మంద్రు
కళా ౫ ౧౬౦

వ సురియతోడి కరంబు కరంబు చలంబుతో
బిగఁబట్టి వలకేలి కరవాలంబులం దలలు
కఱుక్కనఁ దెగ నఱుకు సురవీరులును
ఉ రా ౪ ౨౭౧

బిగఁబూను. స క్రి (బిగియన్ + పూను) గట్టిగా బట్టుకొను

సీ చని యప్పురముఁ జొచ్చి తన మది మేర్పడఁ
గోల చే బిగఁ బూని తూలికొనుచు
వెన్న ౪ ౧౯

బిగాడు వి బీడు (చి వి)

బిగాది విణ ౧ ధూర్తుఁడు మోసకాఁడు

సీ తెగి గంటి లేనిపోటుగ నొడ్లనద్దల గిద్దలఁ
బాడుచు వేణిన బిగాది
వేం పంచ ౧ ౮౬౩

౨ పిశాచి

గీ ఇప్రుడు గన్గొనఁగఁ బీడ విడిచి బిగాది
యట్టి నట్టు లయ్యె నింకెచ్చోటి కరుగవలయు
రసిక ౪ ౩౪

బిగి. వి (√ బిగియు క బిగి) ౧ అభినివేశము పట్టుదల దురాగ్రహము

క మావులు విల్లును దుముకై పోవఁగ జైచిన
నతండు పాలివాని బిగిన్
అచ్చ రా యు ౧౯౩

క ప్రయుతుని తనయుఁడు తనయుండుఁ బిగి
వదలక యిట్లనియెన్ పాండు ౫ ౨౧౪

క రుఱుతు ను బిగియును గల్గ యు నెఱుఁగఁ
డతం డించు కయిన నెల్లెడలందున్
నీలా ౧ ౪౪

వ తిగిచినఁ బిగి వదలక పయిఁ బడి జైచిన
విడువక కళా ౩ ౨౬౬

౨ బిఱుకము, దార్ఢ్యము కాఠిన్యము

ఉ. కీ, లాడినయంతలోడ బిగి యాడిన
తాలిమితోడ వచ్చె . సుద ౩ ౪

సీ. పాలయుల్కఁ దలపులఁ బులకించుఁ బుల
కించి బింకంపుఁ గౌగిళ్ల బిగి భజించు
కావ్యా ౩ ౧౨౨

క. మగవాఁడు భాగ్యవంతుఁడు, మగువకు నొ
ప్పుగుతె యిట్లు మానవు బిగి గ,ట్టిగఁ దాల్పఁ
దవంతన యూ,డిగ మిటు నటు సేయ
నతని డెందము గరఁగున్ శశా. ౪ ౬౨

చ పగడపుఁ జిట్టలన్ మనికిపట్టుగఁ గట్టిన
పట్టుజీనువుల్, జిగి బిగి మించు చెంచువులఁ
జించినచో రసపూర మూర
వసు ౧ ౧౧౩

విణ బిగువు, దృఢమైనది, కఠినము

సీ పెద్ద తామరకంపు బిగి పట్టెయలచేత సొబ
గైన ముత్యాల సోరనములు
యయా ౧ ౯౭

చ ఉరస్థలంబుం జన్నుల నెదురొత్తి మక్కువ
వనుం బిగి కౌఁగిటఁ జేర్ప వేఁటికేఁ
పారి ౧ ౧౧౭

చ బిగి కౌనులున్ నీలా. ౧. ౩౯.

చ. దాని బిగి చన్నులు దాని పెడంద కన్ను
లున్, దమి తెలయింప ఉ రా ౫.౧౫౫

బిగి(యి)ంచు. స క్రి (√ బిగియు) ౧ బిగియఁ
గట్టు, గట్టిగాఁ గట్టు

చ చేలము నడుమ న్బిగించుచు నిలా
నిహితాత్మ శిరః కిరీటుఁడై పారి ౩.౪

సీ కుండ బొజ్జల క్రింద ద్రిండుగా బిగియించి
గడితంపు మడుఁగులు గట్టినారు
సైష ౭. ౬౩

సీ పాలనూలు బిగియించి కెలఁది కొన్నెలఁ
జొచ్చు బిఱుదీయ కేటిలో నుఱుకు కరణి ..
కుసుచ. ౩. ౩౧.

౨. (గడియ మొ.) గట్టిగావేయు, నొక్కు.

గీ తలుపు, మూసి గడియ బిగించెద మోస
పోక, తెల్లవాఱిన మీరది తెలిసికొనుడు...
శుక. ౨. ౧౨౨.

చ. .ఆయస,స్ఫురణఁ దనర్చు కోట తలుపుల్
బిగియించ గఁ బంచి . . కుచల ౩. ౪.

౩ అదుము, అదిమిపట్టు, గట్టిగాఁ బట్టుకొను.

క. అపుడు హిమాచలకన్యక, త్రిపురాంతకు
కంఠంబున తనదోర్వల్లిన్

ఉ. చుట్టె బిగించి పట్టి పురసూదన యీ గర
కౌగ్నిఁ గంధరా, ఘట్టమునందు నిల్పుము...
భీమ. ౪. ౬౨.

గీ. అట్లు దేర్చుచు సతి నతఁ డపుడు విడక,
కౌఁగిట బిగించెఁ జైపయిఁ గాముఁ డడర
కళా ౪ ౧౦౧

౪ (జడ మొ) ముడుఁచు, ముడివేయు.

సీ శిరమునఁ గొంజడ బిర వార బిగియించి విమ
లాక్షమాల హస్తమునఁ దాల్చి
ద్వా ౭. ౧౦౩.

౫ (పైఁట మొ) సవరించు, చక్కఁజేయు.

ఉ బాలిక నాఁటిరేయి పతి పజ్జకుఁ బోయి
పయింట కొంగు కెం,గేల బిగించుచు న్నెలను
గేరెడు లేనగుమోము వంచి దశా ౬ ౪౩.

౬ (కోపాదులచే) ముడుఁచు, మూయు.

గీ పెదవులు బిగించి నేత్ర దంష్ట్రికలు మెఱయ .
మనుచ ౪. ౧౧౩

చ అవ్నాగవాసంబులు నాగరక విలోకంబునం
జెలరేఁగి మొగంబులు బిగించికొని వేదు
రెత్తిన గతి నరిదియుత్తన్. అము. ౪. ౩౫.

౭ నొప్పించు.

౮ లెక్కఁగొనక నరుఁ గృష్ణుని, నుక్కఱఁగ
బిగించి మూర్ఛ నొందించి ధరన్
జై భా. ౭ ౧౯౦

బిగితము. విణ (√ ౧ బిగి) దృఢము.

సీ. బిగితంపు ముష్టికంపిత రైన యసిధార విమత
కరాస్థులు విఱిచి విఱిచి హరి ఉ. ౭.౧౭.

బిగిబద్ద. వి. (బిగి + బద్ద) రెండు గాడి కమ్ములకు
నడుమ చేయు బిగువు బద్ద (క ర.)

బిగియఁబట్టు. స క్రి (బిగియన్ + పట్టు) కష్ట
ముచే భరపఱచుకొను.

గీ. తెడరి చేరని బలియుని బిగియ బట్టి తలని
మైవడి నేవధ్వి హత్త జేత క్రమము పె
గడు బలుమీను ద్రాట జేదు నొద్ద
గాలంపు వేటకాడు వేమ గాడె
ఆము ౪ ౨౫౧

బిగియారు అ క్రి (బిగి + ఆరు) ౧ బిగువగు గాఢమగు

క. కట్టిన చీరయునుం బై బెట్టిన చీ యును
మొాలి బిగియారం గ జుట్టిన చీరయు
బోలెను నెట్టన పొదివినది దేవా ని గుణ
త్రయమున్ భార శాం ౪ ౩౧

సీ. కౌంగలితో గేలు గీలి చి గ్గమ్మెను మేనను
బెరయిం చి మెలపు తోం బిగియారు కౌగిట
సాగియించి మగలు ర డు ను గదిసి
రొుక్కండు గాగ వారి ఉ ౬ ౩

గీ. ఘనకు బు వ క ంబుతోం
గదియ జిప్పుచు బిగియా గౌగిలించి
విక్ర ౬ ౯౯

బిగియు అ క్రి ౧ బె ను

చ. కృష్ణార్జునులు దేవ డిగి త తులంబ టి
వారుణాస్త్రంబు కతి బ ం బెద్ద గాలక
యున్న యా భీమని ర ంపు డిగ్గ ద్రోవ
డిగక బిగిసిన నచ్యుతుం డతని కట్లనిరొ
భార ద్రో ౫ ౩ ౬

సీ. వగ గా డి యుపు గొంత బిగిపెదే యని నవ్వు
మెలు గు బోడిని ఒండ్లు గొటికి ఆట్టి
రసిక ౫ ౧౬౦

క. ఎత్పైతామహ మగు నీ క్షితి య తియు
జక్క ఎగము చెచ్చెర నా కిమ్మితరుని గా
వనుం జూడవు ధృతి నీ వని బిగిసితేని తెగి
ర మ్మనికిన్ మార్క ౭ ౨ ౫౪

౨ దృఢమగు

చ. మేఘునాదునిన్ బిగియం గవుంగిలించి
కడుం బ్రీతి వహించి దశాస్యు డిట్లనున్
ఉ రా ౪ ౩౫౭

ఆ. తెలదట్టి పొరల వంకలు పొంకము గ
జెక్కి రిచ్చు పేలము ల్బిగియం గట్టి
దశా ౨ ౧౭౩

క. తిన్నోతి గు బిగియన్ బెనంచుచు
దల వాంచి నగవు బెరయ గ బలికెన్
మనుచ ౩ ౧౦౬

౩ క్రిక్కిఱియు గుమిగూడు

గీ. బిరుదము దలు పెద్దలు బిగిసి రాజు వెంట
లచుచు నడిచెడి వేళ నేరి
ర వి ౨ ౬౩

౪ దృఢముగా గట్టి బిగించు

సీ. మొత్త పై మ రతాయత్త పై గంబూర
మెగయ విశ నముల్ బిగియ నలచు
వసు ౧ ౧౪౧

గీ. హిమ గ బ పై బోలు పొందు హేను
శిఖర మ గ దనరారు కెంజెడ లైనచి
కట్టి యందుం జుట్టిన దివిజాప గామల
ప్రవాహ మన నహిబంధంబు వలల బిగిసి
కు సం ౩ ౩౩౪

జ. బిగ గట్టు బిగ బట్టు బిగ బూను బిగి
బిగిబద్ద బిగియ బట్టు బిగియాడు బిగియెక్కు
బిగుచు బిగుతు బిగుమానము బిగువారు
బిగువ బు బిగువు బిగువుందన్ను బిగవు
కొను బిగ బిగ్గ ట్టు బిగ్గన బిగ్గర

బిగియెక్కు = బిగియు అ క్రి (బిగి + ఎక్కు) దృఢమగు గట్టిపడు

సీ. నిట్టలు గ్రోమచు నెరవులకల మేర లెల్లను
బిగియెక్కి రొుర్పడంగ
భార విరా ౧ ౭౪౫

బిగుచే స క్రి (√బిగియు) బిగించు బిగియ జేయు

ద్వి. కూలంబు లంకించి పురియలు బిగిచి వారి
ముల్ జళిపించి రం రా యు ౨౭౭
పా ౧౨ పం

మ. కొమరుం దుప్పటి కాసె గా బిగిచి బగ్గుల్
మీాజు క్రొం జైరుమాల్ అహ ౧ ౯౯

బిగుతు. విణ (√బిగియు) గుత్తము, వదులు కానిది (చి ని, శ ర, ప్రా)
(వ్యవ) ఈ కడియము చేతికి బిగుతుగా నున్నది

బిగుమానము. వి (బిగి + మానము) బింకము, బెట్టుసరి.

ఉ ఈ, యండజరాజయాన కైన యా పురుషుండు పుదన్యుఁ డీ జగన్మండలి నెవ్వఁ డంచు బిగుమానముతోఁ బురి కేఁగ నంతటన్ దశా. ౭ ౧ ౫౨ (బిగిమానము అని ప్రా)

బిగువారు. అ. క్రి (బిగువు + ఆరు¹) ౧ బిగువగు, దృఢమగు.

ఉ నాకుఁ జే, కామక చేసే నీ నృపతి కామిని నాదగు భాగ్య మెంత సా, మైన్మన నేల దీని బిగువారెడు కౌఁగిటఁ జేరఁ గల్గినన్
శుక ౩ ౫౩౪.

౨ ఉగ్రమగు, భీకరమగు.

వ. అని భంగించి యార్పులు సందడింప మొగంబు బిగువారఁ గ్రోధ శోకంబులు మనంబునఁ బెనఁగొనన్ ...
భార. ద్రో. ౨. ౨౬౯

బిగువాలు. వి (బిగువు + వాలు) కట్టుత్రాడు, కట్టెలమోపు కట్టుత్రాడు

చ. వల నగు పుట్టగోఁచి బిగువాల్లను సుంకపు కాసులు న్విభా,సిలు కరసాన గొడ్డలియుఁ జెక్కుమున న్సొరకాయ బుఱ్ఱలోఁ, జలిదియు శుక ౩. ౨౪౫.

బిగువు. వి (√బిగియు) ౧ అదుముడు, నొక్కుడు

సీ. పృథులాంకుశంబుల బిగువులు డించినఁ గొంకక జాడించు కుంజరములు
భా. రా యు ౫౧౮.

౨. దృఢత, దిట్టతనము, పటుత్వము

గీ. మురువు కెమ్మోని బిగువు కెమ్మోవి నగవు, వలర నిట్లగు వాల కొరావాలవాల
దశా. ౮. ౩౩.

క. మగవానికంటె మానువు గ, దుగువ కడలఁ బ్రాయ మంద్రు మానవతి నీ, జిగి బిగువు లంతకంతకు, మిగులఁగఁ బాలు పొందుటకు నిమిత్తముఁ జెపుమా కళా ౪. ౪౭.

౩ బెట్టుసరి

సీ అలుకలుఁ దరితీపు లాసలుఁ బ్రియములు నగవులు బిగువులు నయము భయము , .
కాశీ ౪ ౩౦.

వ ధైర్యంబు కలిమిఁ బ్రాణంబులు ఒడికటం ఒట్టుకొని పట్టబిగువున నిలిచిన విలోకించి.
వరాహ ౭ ౫౯.

౪. ధైర్యము, దిట్టతనము

మ వలచే వజ్రము బొమ్మలో బిగువు గర్వంబుం బ్రమోదంబు మీ,సలలో నవ్వు వొయారముం జెలఁగ నుత్సాహంబుతోన్
దశా. ౪. ౪౮.

వ బింకంబులు సడలక బిగువులు దక్కక బిరుదులు ప్రుక్కక . విక్ర ౪. ౯౮.

గీ. దిట్ట మతిది బిగువు నాఁగ ధృతికిఁ బేర్లు.
ఆం. సం మాన. ౫౭

౫ గర్వము.

మ ఒలు మీసల్ వడిఁ గొల్పుచున్ బిగువుతోఁ జౌలస్త్యుఁ డేమంటి వొ,వలసల్ దీపెకె యూర్ధ్వలోకములు దేవర్షీంద్ర నావుడున్ ఉ. రా. ౫ ౨౦౦.

గీ బీర మనఁగను బిగు వన బింక మనఁగఁ, బరగు గర్వంబు ఆం. భా ౨ ౨౨౧.

౬ గర్వోక్తి.

మ. జగ మెల్లం గొనియాడ నప్రతిమదోస్సంపత్తిఁ బెంపొంది యా, తగవుం గానక పిమ్మటన్ జెడఁగ నై దర్పించి తెల్లప్పుడున్, బిగువు ల్వల్కెడు పారెసారెకు ...
హరి. ఉ ౮. ౧౯౫.

క. అదుము నీ బిగువులు వో, నాదుము పలుకులకు నేమి యది గాకున్నన్
వాల్మీకి. ౩. ౫౬.

౭. బింకము, బిగి.

క తెగ నిండ ఫాలనయనుఁడు నగ చాపము
దిగిచినపుడు నాగేంద్రుం డు బ్బిగువున
మొగంబు లదరుటఁ బొగ లెగయఁగ
విషము భోగులు భోగులునఁ గ్రక్కెన్
భీమ ౪ ౧౩౭

౬ త్రాటితో గాలిచెడు ఒకజాతి కొలఁకి
(శ ర)

విణ ౧ గంభీరము

వ ఈ రెండు క్రూర కర్మంబులకుఁ గర్ణునిఁ
గడికండలు సేయక శాంతిం బొంద నేర్తునే
యని బిగువు కెలుంగునం బలికి దిగ్గన లేచి
భార ద్రో ౫ ౨౫౩

క ఆ వెలవున వర్ధనికల వీనులకుం దోఁచునేది
విధినందన హై మానిక నాయకకృత ఘంటా
నాదము నృహరి బిగువు నగవుం బోలెన్
పాండు ౩ ౧౧౫

౨ గట్టిది దృఢము శిథిలము కానిది

గీ ముదురుఁ దీఁగెల బిగువు గా మోపు గట్టి
హర ౧ ౨౦

గీ పైఁటలో మరుని బటువు బిల్లక్రియఁ బట్టుఁ
గంచెల బిగువుఁ జన్ను నిక్క
ఆము ౧ ౫౯

బిగువుఁదన్ను. అ క్రి (బిగువున్ + తన్ను)
బిగియు బిగువగు బిగిసియుండు

సీ వలిపె పావడ గ్రుచ్చి వెలయించు నొడ్డాణ
మెగయు కుచ్చెళ్లపై బిగువుఁదన్న
కంధ ౧౪౩

బిగువుకొను. అ క్రి (√బిగువు) బిగువగు
(శ ర)

బిగ్గ = బిగ్గన. క్రి విణ ద్రు (√బిగియు)
౧ పదులకుండ దృఢముగా

సీ మొలకట్టు కాసెలోపల బిగ్గఁ జెరివిన బలు
తమ్మి కెంపుల బాఁకు మెఱయ
రసిక ౧ ౭౪

గీ మందపులుఁగు లకట యలిగి మతి
మంతు మెడ బిగ్గ నులిమి చంపె
కేయూర, ౩ ౩౪

ఉ ఇగ్గడు పెన్కకుం బయికి నీడ్చినఁ బైఁటఁ
దొలఁగఁ జేయఁ గే లొగ్గడు రమ్మ పోఁక
ముడి యూడ్చినఁ గ్రుంగిలి రెండు
కొంగులుం బిగ్గ నడంచుచున్ విడిచిపెట్టదు
బాల నవం బ నేమి విజ వి ౨ ౩౦

౨ గట్టిగా బిగ్గరగా

ఉ ఆనత మౌళి యై యటులు ప్రార్థన సేయు
మునీంద్రు శాంబరీ మానుష వేషధారి దయ
మాన మనస్థితి బిగ్గ నవ్వుచున్
పాండు ౪ ౧౧౨

గీ బంగారుఁ దగటు దుప్పటి బిగ్గ మొలఁ
జుట్టి నీల ౧ ౭౧

బిగ్గఁబట్టు. స క్రి (బిగ్గన్ + పట్టు) దృఢముగా
పట్టు గట్టిగాపట్టు

వ విషయంబుల వెంట వంటె పాఱెడి యింద్రి
యంబుల బుద్ధి సారథు లై మనోనామకంబు
లైన పగ్గంబుల బిగ్గఁబట్టి ప్రొగ్గం దిగిచి
భాగ ౨ ౧౨

ఉ ప్రియుండు పాదమ్ముల బిగ్గఁబట్టి వివిధ
మ్ముగఁ బీడిత నామధేయ బంధమ్మున
మన్మథావాహము దా నొనరింపఁగ
రాజశే ౩ (చి ని)

బిగ్గన = బిగ్గ. క్రి విణ ద్రు (√బిగియు) ౧
గట్టిగా దృఢముగా

సీ కరము బిగ్గనఁ బట్టి కట్టిన వల్లియ యూడిన
వ్రాలినఁ గాంచి విడిచి పుచ్చి
వీర ౨ ౨౭౪

ఉ రాఘవుఁ డపూర్వపు వన్నెపసిండి దుప్ప
టిన్ బిగ్గనఁ జుట్టుకొంచుఁ దగుపెద్దలుఁ
దమ్ములు వెంట రాఁగ సుద ౧ ౯౨

౨ బిగ్గరగా ఉచ్చైస్స్వరముతో

మ ఘనసంతోషభవాశ్రు లై శిఖిశిఖా శాకినీ
యందు నుత్కనినాదంబుల బిగ్గనం బలు
కుచున్ గాంధారి మాంధారికే,శను
మల్ల హై ౭౫

బిగ్గర. క్రి. విశే. ద్రు. (√బిగియు.) ౧. కదలకుండ, దృఢముగా.

సీ. కెంపుల పట్టు కాసెలో మురళికా వాకంబు
కొనివి బిగ్గర బిందు పెనఁచి కట్టి
రుక్మా ౧. ౧౨౪.

క. డిగ్గన యగ్గజగామిని, నగ్గలికన్ సరసి లోని
కథిపుఁడు తివియన్, బెగ్గడిలి కరయుగ
మ్మున, బిగ్గర మెడ కౌఁగిలించి బెగడఁగ
నగుచున్. ఉ. రా. ౬. ౯౦

సీ. కౌఁగిళ్ల బిగ్గరఁ గదియించి మేనుల నిరవుర
చేతుల పెలమి వలమె యయా. ౫. ౨౬.

చ. దిటమగు చెల్వమున్ గొనముఁ దేజాను గల్గిన
ముద్దుగుమ్మకుం, దటుకున నొక్క పాల
సునిఁ దారిచి బిగ్గర నంటఁ గట్టి
నీలా. ౧ ౧౧౦

౨. ఉచ్చైస్స్వరముతో, గట్టిగా

(వ్యవ.) అంత బిగ్గరగా మాటలాడకు, నలుగురను వింటురు.

బిచ్చగాఁడు. విశే (బిచ్చము + కాఁడు) బిచ్చమెత్తుకొనువాఁడు

గీ మగనికంటి కొరుసు వగలాఁడి శివసత్తి, బలుగ
యాళి పొరుగు పాలి జాలి, మందులాఁడి
చెడుగు మానని బూతంబు, పిసిఁడి బిచ్చ
గాండ్ల కెన్ను గుదియ. చెన్న. ౨. ౨౪.

బిచ్చన. విశే. దృఢము.

వ సేవకోన్నమితంబు లగు నిచ్చలపు బిచ్చన
గచ్చుటరిగల నీడల జాడల సర్వాభరణ
మణి కిరణ జాలంబు తరణిఘృణుల నవలఁ
ద్రోయ .. ఇందు. ౧. ౧౩.

బిచ్చము. వి. (సం. భిక్షా, ప్రా. భిక్ఖా) భిక్ష, తిరిపము.

గీ. భిక్ష తిరిపము బికిరము బిచ్చ మాయవారము
ను తోగు నాఁగను బలులు ..
ఆం. భా. ౨. ౧౩౫.

గీ. తోలు కట్టుక తిరుగు బిచ్చాల శివుని...
దశా. ౩. ౫౬.

సా నీ బిచ్చాని కొకదండము శేఁపిశి తోం
వయ్యా!

విశే అత్యల్పము, క్షుద్రము.

(వ్యవ) బిచ్చపుఁ గూటికి పేదతికమా ?

జ బిచ్చగాఁడు, బిచ్చమెత్తు.

బిచ్చములె(మె)త్తు. స. క్రి. (బిచ్చములు + ఎత్తు) యాచించి పుచ్చుకొను

సీ. సంతలోఁ బ్రత్తి బిచ్చములెత్తి నూటొకం
పగల జన్నిదములు వడికి వడికి .
శుక. ౪. ౧౦౯.

బిజెమాడు. అ. క్రి (క. బిజమాడు.) విజయము చేయు, వచ్చు

సీ బిజమాడు దేవర నిజకృపాదృష్టిఁ
జెన్నారు నాయిల్లు బిడారు మీకు . .
కాశి ౧ ౩౫.

బిటారము. వి ఒకవిధమగు విలాసము

ఉ బాలనయ్యు నీ, వింతటి జంతకం చెఱుఁగ
మింతకు మూలము నీకు శాపునం, గాంత
బిటార మాటి కపి కాంతపు గమ్మని కాక
మిచ్చినన్. సమీర. ౨౨౨.

చ. మొగము బిటారమున్ నుదుటి ముంగురులున్
దళుకొత్తు చూపులున్ ఉ రా ౬ ౯౨.

ద్వి నలువునఁ గ్రొత్త కట్టాణి ముత్యములు,
డాలించు సరణి బిటారంబు లొకటఁ, గీలించు
కరణి జక్కర లుప్పతిలఁగ
ద్వి పరమ ౩ ౧౩౦ పా.

ద్వి. రాజిత శైవాల రమణీయ లోమ, రాశీలకల్
బిటారములు వాటింప .
విష్ణు. పూ ౨ (శ. ర.)

జ · బిటారి, బిటారించు.

బిటారి. విశే. (బిటారము + ఇ) బిటారముగలది, విలాసవతి. (శ ర)

బిటారించు. అ. క్రి. (√బిటారము) ఒప్పు, శోభించు.

ద్వి. బొడ్డుమానికము కెంపుల బిటారించు
నొడ్డాణము నమించు నుదరబంధంబు ...
ద్వి. పరమ. ౨. ౯౪. పా.

బిటీకి. వి దుష్ట స్త్రీ చెడ్డయాఁడుది
గీ చొచ్చి చచ్చిన చండాలుఁ జూచు మాడ్కిఁ
జూడ కల్లంత నోసరించుచు గృహాంత
రాంతభిత్తిక చెంతఁ గంకటికి నరుగు బిటీకి
వీక్షించి యప్పటి పెద్దసెట్టి శేం పంచ
౩ ౧౯౧ (‘పలువభార్య’ అని లక్ష్మీ
నారాయణీయము (ప్రయోగాంతరము లేదు)

బిట్టకబిట్టు = బిట్టబిట్టు క్రి విణ అకస్మిక
ముగా కటాలున
ద్వి కటకటా శాకించెఁ గాక యత్తవసి కాద
బిట్టకబిట్టుగాఁ బసుల్ వచ్చు బస పు
౬ ౨౫౦ ౨౦ (‘కాదేని బిట్టపిడ్గరవగు
ల్పచ్చు (క్రొత్త ప్రతిపా)

బిట్టబిట్టు క్రి విణ ద్రు (బిట్టు + బిట్టు) కటా
లున
గీ ఇది విచారింపకేని కృతీశ్వరుండు పిడుగు
మొత్తినగతిఁ గూలు బిట్టబిట్టు
కవిజ సంజ్ఞా ౩౫
ఆ వచ్చి యాలి మానవతి నోరకన్నులఁ జూచి
బిట్టబిట్టు మురతమునకు వేగపడిన నచట
కలి గాడి దీవంబుఁ జూప యిట్టు లనిరొ
సుదతి ఎతికి కేయూర ౩ ౭౧౫
ద్వి పెరుఁగు చిక్కెఁడు కాన బిట్ట బిట్టువిసి
ధరణిఁ జెందిన వాఁడె తన కైక్య మనుచు
ప్రభులిం ౩ ౪౮ పా ౧౮ ౨౦
ద్వి అర్మిలి నినుఁ గూడ నాసించి నట్టి కర్మం
బునకుఁ దీరుగడ యొద్ది తల్లి బిట్టబిట్టుగ
నొండ నిట్టి దుష్కర్మము
పండితా పురా ౧౪౨ పా

బిట్టిలు. అ క్రి ప్రాకు?
వ కుపాక వేట్లకు నిలుపోపక గుభులు గుభు
ల్లునం బరిభాక్రోడంబునం బడి చే యాడింప
నేరమి నడుగు వట్టి బిట్టిలి యొడ్డునకుం దేలిన
కొండొట్లు నాయక వాడీలును
రా వి ౫ ౩౩

బిట్టు. వి ౧ అతిశయము
గీ బెట్టు నిబ్బరము బిటము బిట్టు గాట మనఁగ
నతిశయ మగును ఆం భా ౧ ౬౬
సీ ఎఱపట్టు తెఱ బిట్టు నొరపట్టు చిఱు చట్టు
ఎల జెక్కడొర సెక్కు ప్రబలువాఁడు
అచలా ౧ ౬౨
౨ ఔద్ధత్యము గర్వము
చ తఱిమి వికర్ణుఁ డప్పు తనుఁ దాఁకిన నాయకభీ
మన్యుఁ డల్గి బిట్టుఱ విలు ద్రుంచి సారథి
వధం దురగంబులఁ జావ నేసి
భార భీష్మ ౨ ౪౦౨
చ కురుబల మేఁ గుదెంచె నకొగోవుల బిట్టుఱఁ
బట్టు దానిపైఁ బరిగొని శౌర్యస పద యు
బాహుబలంబునుఁ జూపఁ బూని రమే నరి
గద నట్టె భార విరా ౪ ౨౦
ఉ బిట్టుఱ నెమ్మియుం గెలువఁ బెల్కుఱ
లేచియు పెట్టి లేచినం బట్టియు నడ్డనం
బుల నపార భుజాబలగర్వ మేర్పడన్
ఉ సం ౧౧ ౪౧౪
౩ ధైర్యము
౪ టిట్టిభికాహంకృతికిం గట్టల్క జనించి
కడలి కడ కొండొకచోఁ బెట్టినగ్రుడ్ల
హరించెం బిట్టతి వీక్షించి టిట్టిభిక గాఢా
త్రిన్ శేం పంచ ౧ ౬౨౧
అవ్య అత్యంతము మిక్కిలి
సీ బిట్టు గట్టనఁ బెల్లు పెద్దయుఁ దద్దయు
అత్యంతముగ ననుట కాఖ్యలయ్యె
ఆం శే ౫౪
క్రి విణ ౧ శీఘ్రముగా వేగముగా
మ విరథుం డై పొలివోని బంటు తనమున్
వేగంబు నొప్పంగ బిట్టు రదంబున్ డిగు
నప్డు చేతి గద నుగ్గురాల వేసెన్ ధను
ర్ధరుఁడు భార భీష్మ ౨ ౫౬
ఉ మానని కోప మిట్టు మది మల్లడి గొల్పఁగ
మింటికిన్ మహాశ్యేనము పోలె బిట్టుగని
రొమ్ముకడు మక్కున నుగ్రవిగ్రహుం డై
పాండు ౪ ౨౯౨

గీ విష్ణుండు వచ్చు పక్షిపతి నెక్కి హైఁడి
దుప్పటి చెఱంగు దూలఁగా బిట్టు వాగెలఁ
దోలికొనుచు వరాహ ౭ ౧౧౪

౨ తటాలున అకస్మాత్తుగా

వ ఇట్లు నిషధరాజచేతం బట్టువడి బిట్టు
మేల్కాంచి యక్కాంచన హంసంబు
నైష ౧ ౧౦౧

ఉ ఆ నినదంబు బిట్టు విని యప్పుడ గార్దభ
రూప ధారులై ధేనుక ముఖ్య రాక్షసులు
తీవ్రగతిం బఱతెంచి వి పు ౩ ౧౯౭

చ కడచిన నేమి చెప్ప నతిభీకర దుస్స్వప్న ముండ
రీతి నప్పుడ తన నిద్ర మేల్కనిన పోలిక
గ్రాగుచు బిట్టు లేచి కేయూర ౨ ౩౩

౩ అధికముగా

స్రగ్ధర చాకుండం బోకుండఁ గౌరవ్యులకు
వశమై బిట్టుల్కి మూర్ఛిల్లకుండన్
భార ఉద్యో ౧ ౩౨౩

ఉ అత్యుత్తమధీరతాగుణసమున్నతి మేరు
మహీధరంబు భూభృత్తిలకుండు నైషధుఁడు
బిట్టు చలించెఁ గదా తదాహతిన్
నైష ౭ ౯

ద్వి రాజితం బగు నాపయోజలరాశి బ్రాబల్లు
నాదిఁ జంద్రసమాగమమున బుట్టి తారా
పథంబున వెల్లివిరిసి బిట్టుబ్బి దెసలకు నిట్టు
గొడుచుడు పండితా వాద ౨౧౨ పా

౪ గాఢముగా దృఢముగా

సీ మట్టియ లొండింటి బిట్టు దాఁకఁగ జేల
నందంద మొనిగాళ్ల నప్పళించు
భార విరా ౨ ౨౫౦

క అట్టియెడఁ బుండ్రనంకును ధట్టించి యదూ
ద్వహుండు దళముష్టిహతిన్ బిట్టదుక
నయిదు ముష్టుల ఉ హరి ౩ ౩౨

౫ బిగ్గరగా ఉచ్చైస్స్వరముగా

క అట్టియెడ దేవదత్తము బిట్టొత్తె నరుండు
పెక్కు పిడుగుల క్రోఁతన్
భార, ద్రో ౩ ౨౨౧.

చ ధీతి బిట్టు లిరియుచుఁ బోరు పత్తతి
వియోగముఁ బొంది రథాంగ దంపతుల్
నైష ౭ ౧౫౪

జ బిటుబిట్లు బిట్టువడు

బిట్టుబిట్లు. క్రి విణ (బిట్టు + బిట్టు) తటాలున
అకస్మికముగా

ఉ అప్పుడు బిట్టుబిట్లు విభుఁడా తరుణిం గనుఁ
గొన్నఁ బుప్పొఁడి రుప్పరవీథిఁ దోలుకొని
యుగ్రగతిం బఱతెంచి భోజరా ౪ ౭౭

మ అతని రమేతెంచుట బిట్టుబిట్లు గని కాంత
ల్విస్మయాక్రాంతలై భోజరా ౫ ౪౪

బిట్టువ(ప)డు. అ క్రి (బిట్టు + పడు) తత్తర
పడు కలవరపడు

వ ఇట్టి తెఱంగున బిట్టువడి గుట్టు చెడి గట్టు
పడిం జేరుటకై యగడతం బడి మునింగి దరిఁ
జేరి రా వి ౫ ౩౩

బిడ = బిడ్డ. వి ౧ కూఁతురు

ఉ చింత యొనర్ప సాగకుము చిన్ని బిడా యని
పొంఁద్రోసి యత్యంత రయంబున నృపులు
తన్నని కొల్వఁగ ధీర చిత్తరై
పార్వ ౪ ౧౦

౨ ఆ ఈ ఏ అనుపదములకు అను
ప్రయుక్తమై స్త్రీయను నర్థమిచ్చును (చూ
ఆబిడ ఈబిడ ఏబిడ)

బిడము. ౧ం అ న అట్టుప్పు వంటఉప్పు

బిడలవణము. సం వి అ న అట్టుప్పు

బిడాబిడి క్రి విణ సత్వరముగా వడిగా

వ కఫాలు కఫాలున చూరణబడి బడి వెడా
లునఁ జొచ్చి బిడాబిడి సరిబిత్తరుల మిడుకఁ
దతిమి మత్తిన ప్రబంధ ౪౭౭

బిడారము. వి (క బిడార) ౧ వాసస్థానము,
ఉనికిపట్టు

చ గడిదొర గాన ద్రుచ్చిమి దిగంబడి యప్ప
టికిన్ బిడార మాకెడలిన బంధనంబు శిఖ
గైకొని గాడ్పు సమాన భూతతన్
చంద్రా ౨ ౧౯.

౪ కాన బిడారంపు సామిఁ గన్గొని పలికెన్
అచ్చ రా కాల ౧౪౭

౨ శిబిరము, దండువిడియుచోటు

సీ కదలిపోని బిడార మడుగు ముట్టఁ గలంది
గాలి రజోవ్యాప్తిఁ గాకుచేసి
వసు ౪ ౧౨

౩ విడిది, విడియుచోటు

మ శుభావహలీలన్ విడియించె వారలను
జాళ్వా బల్పిడారంబులన్ ల వి ౫ ౨౫

గీ శార్ఙ్గపాణి రాజసంబునఁ గుండిన రాజ
ధాని డాయ వచ్చిన మునుమున్న పోయి
రుక్మ బాహుఁడు బిడారములు నలుపా
లమర్చి

గీ విడియించి చంద్ర ౫ ౧౩౪ ౧౩౭

బిడారు. వి ౧ వాసస్థానము ఉనికిపట్టు

సీ పేలము సాశము వీడుపట్టు బిడారు విడిది
యుంచ నఁగ నివేశ ముప్పు
ఆం భా ౨ ౧౯౪

గీ సరగఁ దనుఁ జూచు వారి కెవ్వరికి నైన
మలబిడారును మలఁకల నలరు పేరు
యయా ౨ ౪౪

గీ ఈ కెలంది రేఖల్ పైఁడిలో కెలంది యా
కెలంతి లలాటంబు లేసేలంత యా సుపాణి
రదశ్రేణి రేఖ సుపాణి యా బిడారు మృగి
మదశ్రీ బిడారు విజ వి ౧ ౧౨౦

౨ విడిఁది విడియుచోట

సీ విజమాడు దేవరు నిజకృపాదృష్టిఁ జెన్నారు
నాయిల్లు బిడారు మీకు కాశి ౧ ౩౫

వ రాజవాహనుపాలెంబు దివియించెద నని
చలపట్టి యుబ్బు కట్టయుత్తరంపు గట్టున
కారు పెట్టించి పెండు గ దండుగుడారు
బిడారు లంటు సూడాలు లంటించి కాణంబు
పరగించిన రా వి ౫ ౨ (సుధా
కాము అని టీక)

౩ తుపు, సార్థము, వణిక్సమూహము (శ ర)

బిడాలకము. సం వి అ పుం ౧ నేత్రౌషధ
విశేషము ౨ పునఁగుచట్టము ౩ పిల్లి
న హరిదళము (శ ర)

బిడాలపదకము. సం వి అ న పదియారు
మాషముల యెత్తు

బిడాలము. సం వి అ పుం ౧ పిల్లి ౨ కను
గ్రుడ్డు ౩ నేత్రరోగౌషధము

బిడాలలవణము. సం వి అ న ఒకజాతి ఉప్పు

గీ బిడాలలవణ మంటుప్పు చాటుప్పన విల
సిల్లు ఆం భా ౨ ౨౪౯

బిడాలవణము. మి వి ఒకవిధమగు ఉప్పు
(శ ర గ్రా)

బిడాలి సం వి ఈ స్త్రీ విదారి ముయ్యాకు
పొన్న

బిడి(డె)యము. వి (సం వ్రీడా ప్రా విడ్డా)
సిగ్గు (చి ని శ ర)

చ మొగము బిడెంబు పెన్నుదుటి ముంగురు
లున్ గలుగొందు చూపులున్ ఉ రా ౩
౨ (శ ర పా మొగమ బిటారమున్
ముద్రి పా)

(వ్యవ) క్రొత్తల్లునికి అత్తవారియింట బిడియ
మెక్కువగా నుండును

ద్వి మది బిడియంబు వదలి
ద్వి శ సా (శ ర)

బిదుగు విణ (క బిదుకు) బుద్ధిహీనుఁడు తెలివి
తక్కువవాఁడు

క బాగ నుడ్డు కుడిచి మంట న్నగ మరుగం
గాలి యేడ్పుసఁగ వన్నగమున్, డిగ నుతికి
దుష్టబుద్ధిం, దెగి తిట్టుచు బిదుగు బదుగు
దేహము విడిచెన్ కేం పంచ ౧ ౪౨౧

బిదువు. వి (క బిదుపు బిదపు) అవకాశము
(శ ర)

విణ అవకాశము కలది (శ ర)

బిడేన. క్రి విణ ద్రు తటాలున

ఉ అంతట కొక్కెరెంచు పంది నింతింతలు
చెక్కులై పడఁ బయిం బడి కొంచె బిడేవ
కాని క్రొ వ్వంతయుఁ గాఁతి కాఁతి యచ
టాఱిక చే తను దోఁగినట్లు గాన్
యయా ౨ ౯

బిడౌజుఁడు. సం వి స్. పుం ఇంద్రుఁడు

బిడ్డ=బిడ. వి ౧ శిశువు
వ బిడ్డలారా యేలాగున నతి క్షుత్పిపాసాకు
లంబులై కులాయ కూలంబులం గులగులం
గూసెదరు హైమ ౧ ౧౧౦
సీ కట్ట నిల్వని చెర్వు గడియలోపల నిండు
బ్రతుకఁ జాలని బిడ్డ బారెడుండు
వేణు ౭౬
ఆ కూన నిసువు బిడ్డ కుఱ్ఱ పొట్టఁ డనఁగ
శిశుసమాఖ్యలగు అం సం మాన ౧౨
౨ అపత్యము సంతానము
సీ ఎట్టి బిడ్డనఁగ నపత్యంబు దగు
ఆం భా ౨ ౧౧౧
క నీచసఁ గోపింతువె కుల భేదము గా ఒకు
టయును బిడ్డలఁ జెఱుపం గాదని
కినియుచు
భార భీష్మ ౩ ౪౪౨
ఉ అంద్రసునన్ బిడ్డల వెంటఁ బెట్టుకొని భీతిలి
చేరితి మర్వి క్రిందటన్ ఉ రా ౨ ౨౨౧
౩ మగశిశువు కొడుకు
గీ కలిమి జవరాలు నోముక కన్న బిడ్డ
దశా ౬ ౬౨
౪ కూఁతురు
మ భూసతి తిలకంబుం దుదఁ ద్రోవఁ గళ్య
పుర కార్తిం బిడ్డ యై పోవదే
ఆము ౫ ౪౬
ఉ ఓయి దయావిహీనమతి యారక యీ పసి
బిడ్డఁ గొట్టఁ గాఁ జే రొుటు లాడె నీకు
మనుచ ౫ ౭౬
క మాతాపితృవర్జితుఁ డగు, నీతని కే పెట్టు
బిడ్డ నిచ్చితి నరకాూ . కాశి ౬ ౪౯

బిడ్డ బిడ్డ తరము. పిల్ల పిల్ల తరము వంశపరంపర
ఆ బిడ్డ బిడ్డ తరము బ్రతుకుఁ డాశ్రయించి
భీమ ౫ ౭౧
జ బిడ్డకుట్టు బిడ్డతల్లి

బిడ్డఁడు. వి ౧ కొడుకు
సీ బిడ్డనుఁ జేరఁ బిలిచి పద్మాక్షుండు
వరాహ ౫ ౯౪
ద్వి చెన్నయ్య మాతాత చేరమ తల్లి చిన్నయ్య
కక్కయ్య బిడ్డ చే ననుచు
బస పు ౧ ౫౧౦ పం
ఆ గొడ్డు వీఁగి కన్న బిడ్డండు కవున ఉత్ప
లాక్షి ధూర్తుఁడైనవాని దుశ్చేష్టితములెల్లఁ
నధిపు సెఱుఁగ నీక యడచుచుండు
కాశి ౪ ౭౬
౨ శిశువు
క బిడ్డని గరముల తొమ్మున నడ్డంబుగఁ బట్టి
పదము లల్లన యిడుచున్
భాగ ౧౦ పూ ౧౪౦
సీ అంతఁ జాతకర్మ మాచరించిరి బిడ్డనికి
గృహ్య సంప్రోక్త నియమ పరత
కాశి ౪ ౧౩

బిడ్డకుట్టు వి (బిడ్డ+కుట్టు) ప్రసవవేదన బిడ్డను
కనునప్పటి నొప్పులు
క గొడ్రాలు బిడ్డకుట్టే మెఱుఁగున్
హైజ ౩ ౧౨౬
సీ గొడ్రా లెఱుంగునే బిడ్డకుట్టనుట మాన్పిం
పవా వంధ్యకు నిను వొసంగి రా వి ౧ ౩౬
చ చెలువకు బిడ్డకుట్లు విలపిల్లఁగ భిల్లపురంధ్రు
లంతలో కాశి ౩ ౨౬

బిడ్డతల్లి. వి (బిడ్డ+తల్లి) బాలెంతరాలు, నవ
ప్రసూత (శ ర)

బిడ్డ(డ)=బిడ్డ. వి బిడ్డఁడు కొడుకు
(చి ని బ్రౌ)
మ పులిగోరుల్ పెర లేసె కస్తురి మెకంబుల్
పుస్త జవ్వాజి పిల్లులు గోరోజన మిఱ్ఱులున్
బిలికిప్పాలున్ జల్లులున్ మానిపంతులుఁ

గుంపేర్లమఁ జాఱపప్పు నెలవిండ్లుఁబ్ బాఱ
వాతంప కట్టలుఁ గైకానుక లిచ్చి బోయ
దొరబిడ్డల్ గాంచి రాఘూవిభున్
రామా ౨ ౫ (చి ని క ర పా)

(అంప కట్టలు గైకానుక లిచ్చి బోయదొర
బిడ్డల్ గాంచి రాఘూవిభున్ ముద్రి పా)

చిత్తరపోవు. అ క్రి (చిత్తరము + పోవు)
చలించు (శ ర)

చిత్తరము. వి ౧ విలాసము సౌందర్యము

లయగ్రాహి వృత్త గతిఁ ద్రేవుల్ చిత్తర
ములం దిగిచి మెత్త మెదడు ల్మ్రానని గుత్త
గొనుచుండఁ ధియవృత్తిఁ గల నొప్పెన్
భాగ ౬ ౩౪౩

సీ చిత్తరము కులుకు బెడఁగు బెళుకు
హొయ లగఁగ విలాస మొప్పుచుండు
ఆం భా ౧ ౧౩౯

సీ తలఁద్రాలు వోయు చిత్తరముఁ దెల్పెడు
చాయఁ గ్రొన్నన ల్దోయిల్ల కొల దినొఁగి
విజ వి ౧ ౧౨౯

సీ నాతిక ముఖకి నెన్నడుము గ నఁగ నయ్యెఁ
దనరు నెత్తరుల చిత్తరము దరలె
వసు ౩ ౨౦

౨ నాట్య విశేషము

గీ బాల్య సంపూర్ణ భావంబు పాయఁ బాయఁ
దరుణ యౌవన లక్ష్మి నర్తనము సూపె
అధికతర మైన తెర తీసినంత లోన చిత్త
రము చూపు పాతగత్తివోలె
నిరం ౨ ౯

౩ తళతళ, కాంతివిశేషము (ప్రకాశము అని
శ ర)

వ మగ వేడిస మొత్తంబుల చిత్తరంబులు
చిత్తగించుచు వసు ౩ ౧౫౪

రగడ బెళుకు వేడిస మీాల చిత్తరంబులు గంటె
కెలఁత బెళ్కుఁ గలాడ నీదు చూపుల
గంటె దశా ౧. ౩౨౫ (ప్రా పా)

ద్వి మేలైన చిత్తరమ్ములు కిమ్మ పెడిదపు
వాలుఁ గత్తులుగల భయంకరులఁ గింకరుల
ద్వి హరిశ్చ ఉ ౨౪౪౩ ౮౦

విణ ౧ సుందరము చక్కనిది

గీ చిత్తరపు గుబ్బ చన్నుల గిరిశ శైఖరిఁ జెన్ను
మీాఱె రసిక ౩ ౬౬

ఉ కేళి నీ చంపకగంధి చిత్తరపుఁ జన్నుల
మీాఁద సుఖించు చుండు
విజ వి ౧ ౭౧

౨ చంచలము

చ సుధాంశు మండలీ సువదన యంచు చిత్త
రపుఁ జూపుల దంచు లతాంగి యంచు
ప్రబోధ ౮ ౬

మ అనిమేషస్థితి మాన్చు చిత్తరపుఁ జూపు
మనుచ ౨ ౩౩

సీ తునిఁగియు మొలచు నద్భుతపుఁ గన్నుల
విల్లు తనకుఁ దా మెఱయు చిత్తరపునారి
రసిక ౮ ౭౬

౩ సరసము విలాసము గలది

చ మలయజగంధి చిత్తరపు మాటలు వీనుల
సోకినంతనే అని ౨ ౨౪

చిత్తరపుపాటు సర.త

గీ నుదువులో నారజంపు చిత్తరపు పాటు
బొమ్మలో బిగువు సొగడ సేఁగు నాకారి
పెంట నయ్యె వెమ్మకాఁడు కుచేల ౫ ౫
(చిత్తరపుపాటు ముద్రి)

చిత్తరపుఁబనులు. మన్మథ క్రీడ

వ సెన్నెల పులుగుల మొత్తంబుల చిత్తరంపుం
బసలకు మెత్తఁబడి నీల ౩ ౧౦

జ చిత్తరపోవు చిత్తరములాడు చిత్తరి[1]

చిత్తరములాడు. అ క్రి (చిత్తరములు + ఆడు)
వ్యాపించు

సీ శరదభ్ర శుభ్ర నిశ్చల దేహనిస్ఫుర ద్ధాకధకృ
ముల చిత్తరములాడ వి పు ౩. ౧౦

బిత్తరి¹. వి (క. బిత్తరి, బిత్తరము + ఇ³) శృంగారచేష్ట గల యాఁడుది, విలాసిని, ఆఁడుది, స్త్రీ.

క. ప్రాయపువాఁడట సద్రూప, శ్రీయుక్తిఁ
దలిర్చుబిత్తరి నీవును నటయా, వో యాతని
యాత్మ యినుమో, దారో కులిశంబో
చెలి దొలంగక యుండవ్ ప్రభా. ౪ ౪౭

క. గత్తంపు గుబ్బలురమున, హత్తుగ సరి యాని
యాని యా రసికుండున్, బిత్తరియును
చెనఁగిరి కళా౦ ౩ ౧౦౭

ఉ. బిత్తరి యోర్తు ముత్తియపుఁ జేరు వలగ్న
మునన్ ఘటించి .. వసు ౬ ౧౪

గీ. గోతి బిత్తరి యుగ్మలి కొమ్మ కల్కి, మడఁతి
జోటిక ముద్దుగుమ్మ యన స్త్రీ సమాఖ్య
లంచనఁ గాను జెన్నలరుచుండు
ఆం. భా. ౨. ౧౦౪.

విశే. మనోహరమైనది.

చ. హరుకౌఁగిలింట ప్రమందిన లతాంత శరున్
భవదీయమైన బిత్తరి కడకంటి చూపులు
సదా సృజియించు ననేకమూర్తి గా ..
వరాహ. ౧౧ ౩౩.

సీ. హురుమంజి ముత్యాల యొరగు పాఁగ
మెఱుంగు నొసలి బిత్తరిబొట్టు ముసుగు
వేయ .. సారంగ ౬ ౩౯

బిత్తరి². వి మల్లబంధ విశేషము.

చ. సరిగ సలాము చేసి ముడిసన్నపు ద్రాళ్లు
ధరించి మల్లురై, బిరబిరఁ దానకంబు లిడి
పేర్కొని మీసలు దువ్వి బిత్తరిన్, జొర
కరఁ జొచ్చి త్రేసి బరి చొంగణ మీసము
కత్తిచే బయమున్, గరవశమున్ నృసింహ
మను గైకొని కెట్లను గాంచి కెంబడిన్.
ప్రబంధ. ౫౧.

క... యారసికుండున్, బిత్తరియును చెనఁగిరి
సరి, బిత్తరులం బిరుదు కెట్లు, పెనఁగిన
మాడ్కిన్. కళా౦. ౩. ౧౦౭.

బిత్తరించు. అ. క్రి (√బిత్తరము, సం. విస్తారః, క. బిత్తరిసు) ౧ వ్యాపించు, ప్రసరించు.

సీ. శ్రేణీధరములపై విహరించు విహరించి బింబా
ధరములపై బిత్తరించు .

గీ. నారాయణాస్త్ర వహ్ని. భీమ. ౪. ౧౪౦.

౨ విలసిల్లు, ప్రకాశించు, తళతళలాడు

సీ. కలికి కెమ్మోవి నిగ్గులు పర్వరా తెల్ల బింబ
ఫలచ్ఛాయ బిత్తరింప సుద. ౫ ౨౩.

ద్వి. పడఁతి వర్షాకాశ పతి పాఁగ వందు,
కొడుకు సంపదలమైఁగొని బిత్తరించు ..
ద్వి పరమ. ౫ ౩౯౭. పా.

గీ. నృత్తవేషంబు మిక్కిలి బిత్తరింప, వచ్చె
నూర్వశి సకియ లిర్వంకఁ గొలువ .
వాల్మీ ౩. ౩౦.

ఉ. అన్నవ కౌనుదీఁగ యసి యాడఁగఁ
బయ్యెదఁ బిక్కటిల్లుచున్, జన్నులు తొంగ
లింప మరుసావన దిద్దిన రూపులో యనన్,
గన్నులు బిత్తరింప మైం.రా. ౧. ౧౩౪

చ. అర యొరడించి వైచిన శయంబుల కత్తులు
బిత్తరింపఁగా, నరిగెల బంట్లు చాలరిగె
నప్పుడు చప్పుడు గుప్పళింపఁగన్ . .
రావి ౨. ౫౪.

౩. అతిశయించు.

గీ. చిత్త మిగురింప కేడ్కలు బిత్తరింప, నవ
యవంబులఁ బులకంబు లంకురింప
వరాహ. ౧౧. ౧౦.

వ. .గొజ్జంగి నీటి కొత్తావి బిత్తరించు గంధపొడి
పొలుపును భీమ. ౧. ౧౧౩.

౪. చలించు, ఊఁగాడు, అదరు.

సీ. కదుకునోష్ణము లైన కర్ణపార్శ్వంబులఁ
జెనుపాఁప పోఁగులు బిత్తరించు ...
భీమ. ౩. ౧౯.

గీ. పిక్కటిల్లిన చనుకట్టు బిత్తరింప .
పాంచాలీ. ౨. ౧౩.

౫ సరసమాడు.

సీ. చిందు లేనియలును చెమట చిత్తడియును
గ్రొత్తావిఁ దమలోన బిత్తరింప పి శకుం
౨ ౫౧ (మిళితమగు అని భావము)

సీ. మద్రికా మాణిక్యముల దీప్తి కెంగేలి
పించెంబుఁ గుంచెతో బిత్తరింప క్రీడా
౩౪ (మిళితమగునని భా)

౨. తహతహపడు

వ. అని యుత్తలంగున నప్పొలంగు బోఁడి
బిత్తరించుచుం గ్రొత్త వలవంతలఁ దత్తరిం
చుచు నీలా ౨ ౧౧౭

బిత్తల. వి. దిసమొల (శ ర చి ని)
(చూ బిత్తలి)

జ. బిత్తలి

బిత్తలి. విశే. (బిత్తల + ఇ) దిసమొలవాఁడు
దిగంబరుఁడు దిగంబరి

ఆ. పుట్టు బిత్తలివలెఁ బోవు బిత్తలివలెఁ దిరుగు
బిత్తలివలె దేహి ధరణి నున్న నాఁటి కైన
నుపకారి కాలేఁడు వేమ ౧ ౫౦

ఆ. అత్తటి బిత్తలై ఘన మదాత్తను చిత్తపు
మత్తులో నన భిక్షురి తత్తరింపక యు
పేక్ష్యని వాకిలి దీసి హంస ౨ ౨౨

గీ. రాజముఖులార శుక్రవారమున భావ్య,
జలముల మునింగి బత్తి బిత్తలి యై రావిఁ
గౌఁగిలించిన మా కెల్ల కార్యసిద్ధి కలుగ
దశా ౯ ౨౯

బిత్తెడ. వి. చక్కిలములు మున్నగు భక్ష్యములను
వేఁచెడు పాత్రలోనుండి పైకిఁ దీసెడు సాధన
విశేషము

సీ. చనుచు బిత్తెడ యన శష్కులికాప్రముఖ
సముద్ధరణ సాధకాహ్వయంబు
ఆం భా ౨ ౨౪౪

బిదలము. సం. విదలము భిక్షాపాత్రము

బిద్దము. విశే. (సం. భిన్నమ్) ౧ బ్రద్దలైనది
భిన్నము

ఉ. దత్తుఁ గూఁకురి నఖాంకురంబుగన్
బిద్దము చేసె పైఁ బసగు మునిండని గర్భముతోడ
యండమున్ కాశీ ౨ ౨౧

౨. వేఱైనది అన్యము

ఉ. ఆకృతియందు దోక లేశమాత్రము బిద్దము
గాక నీకుఁ బ్రతిబింబము వోలె వెలుంగు
చున్న నీ పెద్ద కుమారు
పి శకుం ౪ ౧౨౪

బిద్దు. అ. క్రి. చచ్చు

మ. సింగముల్ కడగొట్టైన మనుబిస్సుగంత
గొనె జంకల్ బిద్ద దొరెంగిటుల్
సారంగ ౧ ౧౦౪

ఆ. పెద్ద నిద్దురవోయె బిద్ద దొరెను గంత
గానియె వనుట పేళ్లగును మృతునకు
ఆం సం మాన ౫౩

బిద్దె(ద్దియ). వి. నరకము దుర్గతి (చి ని శ ర)

సీ. బిద్ద బిస్త యనంగ వెలయు దుర్గతి
ఆం భా ౧ ౧౫౦ (బిద్ద ప్రా)

బిద్దెము. వి. ఆట (చూ బిద్దెమువాఁడు)

జ. బిద్దెమువాఁడు

బిద్దెమువాఁడు. వి. (బిద్దెము + వాఁడు) ఆట
వలన జీవించెడి యొకానొక జాతివాఁడు

వ. భోగమువారును దేవనాటకపు జంగాలును
జంగాలు బిద్దెమువాండ్రు తెల్లకొక్కబత్తులు
పిపనత్తులు బత్తులు పల్నాటి వీరులు
హంస ౩ ౨౭

బిబ్బిలికాయ. వి. ఆభరణ విశేషము అందుదాని
కాలి మూడవ వ్రేలి నగ

సీ. కలుకుఁబిల్లాండ్లు బిబ్బిలికాయలును మట్టియలు
వీరముద్దలు నందియలును కళా ౩ ౨౪

సీ. వీరముద్ద నా మట్టె యనఁగఁ బిబ్బిలికాయ
నాఁ బిల్లాణి యనఁ జిటి బొద్దు నాఁగను
క్రమంబుగఁ బదాంగుళీ విభూషలు
ఆం భా ౨ ౧౫౯

బిబ్బీ. వి. (హిం. బీబీ) తురుష్కస్త్రీ

సీ. ఎదలపైఁ జొరదలు పయ్యెదలు జాఱఁగ
జాఱు బిబ్బీలకు మునుంగుఁ లబ్బఁ జేసె.
వసు ౧ ౪౭

క. నిబ్బరపుఁ గలికి చూపులు, జబ్బించుక లేని
యొడలు సన్నపు నడుమున్ మబ్బుకురు
లుబ్బు నగవులు, బిబ్బీలకుఁ గాక కలవె
పృథివీస్థలిపై వీఠ ౩౩

సీ. భర్తృజామాతృ సౌభ్రాత్రాదులాజిలో
వ్రాలుట జాలు బిబ్బీల కతన.
రంగా ౩ ౨౩౭

బిబ్బి². వి. తోరణము (శ ర) (చూ మకరబిబ్బి)

బిబ్బోకము. సం. వి అ పుం ౧ నాయికకు గర్వాతిశయముచేత ఇష్టవస్తువునందును కలిగెడు అనాదరము. ౨ గర్వము వలని యనాదరము. ౩. విలాసము, శృంగారచేష్టా విశేషము.

బిభిత్స. సం వి ఆ స్త్రీ. ఖేదించునిచ్ఛ

బిభిత్సువు. సం. విణ. ఉ. ఖేదింప నిచ్ఛగించువాఁడు.

బిభీషకము. సం విణ. (అ షి శా అ) భయపెట్టునది

బిభీషిక. సం వి. ఆ స్త్రీ. ౧ బెదరించుట. ౨. భయము.

ఉ. కృష్ణుఁ జేపట్టి బిభీషికల్ ధరణిపాలుర
కిప్పుడు మాపితి . భార. సభా. ౨ ౪౦

బిమ్మిటి. వి. ౧. పారవశ్యము, వివశత (నిర్ధారక ప్రయోగములు లేవు)

క కడిమిం దాఁకిన యురవడిఁ, బిడుగడఁచిన
భంగి నైన బిమ్మిటి తోడన్, సుడివడుచు
నుండి కొండొక, దడవునకుం దెలిసి
భా. రా సుం. ౨౯.

చ. వెలఁత యొకర్తు. ప్రుక్క కరంబు
బిమ్మిటిం గలఁగి పొరింబొరి న్వ్రడఁకు నైవడిఁ
గావఁగ నయ్యొ నయ్యొడన్ నృసిం. ౩. ౯౭.

ఉ ..గజంబు గజంబును ద్రొబ్బు నైవడిన్,
ఖేదిల ద్రొబ్బ నయ్యసుర బిమ్మిటి నొంది
చెముర్చి... భాగ. ౧౦. పూ. ౧౧౪౩.

౨. మిణుమిట్లు గొనుట.

ఉ. కాంచి విరించి నందనుఁడు కన్నులు బిమ్మిటి
నొంద . పాండు. ౨. ౧౯౦.

విణ దుర్ధర్షము, తిరస్కరింప శక్యముగానిది

క. కరికోటికి బిమ్మిటి యై తత్కరవాల
కరాళఘాత కరినత పేర్చున్
హరి ఉ. ౬. ౨౦౮.

గీ. తనకుఁ బిమ్మిటి యైన యర్జునుని బాహులీల
నమ్మియుఁ ద్రోవంగ లేక
భార. కర్ణ. ౧. ౬.

జ. బిమ్మిటిగొను. బిమ్మిటిపోవు.

బిమ్మిటిగొను. అ. క్రి. (బిమ్మిటి + కొను) వివశత్వము నొందు

ఆ విపుల శోక జలధి మునిఁగి, పేర్చు కల్లడ
మున బిమ్మిటి గొనియెడుఁ, జిత్త మింక
నేమి సేయు వాఁడ. భార. ద్రో. ౨. ౧౪౬.

ద్వి భూకాంతులు పాదమ్ములు సడలి,
బిమ్మిటిగొని లోన భీతిల్లి రంత
అ మ క ౫. ౨౬౩. పా ౨౭. పం.

బిమ్మిటిపోవు. అ. క్రి. (బిమ్మిటి + పోవు) ౧. మూర్ఛిల్లు.

చ అంగదు నా ప్రజంఘుఁడును, బిడికిట
బిట్టుగాఁ బొడవ బిమ్మిటిపోవుచు దేరి
భా రా. యు. ౧౧౯౨.

౨ వివశత్వము నొందు (శ. ర.)

బియ్యము. వి (సం బీజమ్, ప్రా బీఅం. క చేయ) (ఈ శబ్దము తఱుచుగ నేకవచనాంతంబగానంబడియెడి) తండులములు, వడ్లు దంచి చెఱిగగా కలుగు పదార్థము.

గీ బియ్య, మునఁగ జాత్యేక వచనమై యమరఁ
దండు,లము దనరు ఆం.భా. ౨.౨౫౩.

ద్వి బియ్యంబు సయితంబు పెసలు నువ్వులును,
నెయ్యు తెఱఁగున. అచటఁ బోయింపు...
రం. రా ఉ ౧౬౪ పా. ౩. పం.

సీ కలసి వణిక్పురోధల తోడఁ బుణ్యాహముఁ
బియ్యములకునై పొత్తులాడి ..
అమ. ౬. ౬౯.

బిరంజి. వి భక్ష్య విశేషము
చ చక్కని బొక్కు తెక్కులరసంపు బిరంజి
ప్రియాంగనాళికిన్ గ్రక్కున నోరికిచ్చి
తమిఁ గౌఁగిటఁ జేర్చుచు ప్రబంధ ౧౧౮

బిరడ(డా). వి (క బిరడి) ౧ వీణె లోనగు
వాని తంతి చుట్టెడు తతి మెనకొయ్య (ప్రా)
గీ జీవరత్నంపు మేరువు చికిలి కెంపు బిరడలును
గరుడపచ్చల కరిణె జీని వ్రాఁత గొంటు
గవిసెన రాణ దనరు వీణె యొకయింతి
నిల్పెను తెలఁది యెదుట వాల్మీ ౩ ౧౩౨
సీ శ్రుతులు విజ్జోడైనచోఁ దంత్రిఁ బిగువుగాఁ
బీడించి గిటగిట బిరడఁ ద్రిప్పు
శైవ ౧ ౧౧౭
౨ బరణి పీపా మొ॥ వానికి పైనున్న మూఁత
గీ బిరడ బుచ్చిన సొమ్ముల భరణి వోలె
ల వి ౧ ౪౫
క శృంగార రసము నింపుచు బంగరు బరణు
లను బంచబాణుం డమరించెం గద నీలపు
బిరడ ల నంగాఁ గుచచూచుకములు నలు
పగుఁ జెలికిన్ ఉ హరిశ్చ ౨ ౨౮
గీ తొడ లనంట్లు పొఁకాళ్లు బిరడలు పిక్కలు
శరధులు రై యొప్పు లలన కెపుడు
హంస ౮ ౧౬౧

బిరబిర = బిఱబిఱ. వి త్రిప్పుట మొ॥ వానియం
దగు ననుకరణము
క చరచర యన బిరబిర యన జరజర యన
నిట్లు కొన్ని శబ్దానుకృతుల్ పరగుచు
నుండును జగతిని ఆం భా ౧ ౧౨౮
చ బిరబిరఁ ద్రిప్పివైచుటయు బెట్టుగ నెత్తురు
నోరఁ గ్రక్కుచున్ ధరణి తలంబునం
బడిరి వి పు ౧ ౪౬౬
క్రి విణ ద్రు అతిత్వరితముగా
చ సరిగ సలాము చేసి ముడిసన్నపుత్రాళ్లు
ధరించి మల్లుకై, బిరబిరఁ దానకంబు లిడి
పేర్కొని మీసలు ద్రువ్వి ప్రబంధ ౭౧
సీ ఉద్ధతి గదాదండంబు బిరబిరఁ ద్రిప్పి
యా సురవరేణ్యు కరినివైచిన
దశా ౨ ౮౨౪
చ మెఱుఁగు కృపాణి చెల్లు జిగి మించి
నటింపఁ బదాంగదధ్వనిం బిరబిర సోఁగు
డెంచి ఇందు ౨ ౬

బిరా = బిరాన. క్రి విణ అతి శీఘ్రముగ
ఉ తముస్ బిరా గుసేదారులు మెచ్చ
శాత్రవవిదారులునై జయ మంది యున్నా
డన్ ప్రబంధ ౪౭౨

బిరాన = బిరా. క్రి విణ ద్రు త్వరితముగా
(బిఱాన చి ని క ర)
చ కదుపడి ముష్టి కింత తెలి గాఁ బొదనుండి
బిరానఁ గైదు వే తెడల గిఱుక్కనన్
మరలి చంద్రా ౨ ౧౦౨
గీ తే యనఁగఁ జయ్యన ననంగ తెస ననంగఁ
గ్రచ్చ అన గ్రక్కున ననంగఁ గ్రన్నన
నన నప్పళ మన బిరాన నా నొప్పుచుండు
ఝుడితి పదతుల్యములుగాను
ఆం భా ౩ ౪౧

బిరాలున = బిరీలున క్రి విణ ద్రు శీఘ్ర
ముగా
క తెప్పరి లేచి బిరాలున ముప్పిరిగొను కినుక
ఎత్తు పొఁపులు చూపన్ దప్పురపు దిటముఁ
దాల్చుచు కప్పెర శివసత్తి పోల్కి గ్రాలుం
డంతటన్ రంగా ౩ ౧౩౧
చ మడువు దప్పు బిరాలున నీవు రాఁగదే
చెన్న ౩ ౪౨

బిరి. వి రేఖ గీత (చూ బిరిగాయలు)

బిరికీ. వి ౧ కంఠభూషావిశేషము
(చి ని క ర ప్రా)
౨ మంచములకు కుర్చీలకు అందముకొఱకు
ప్రక్కలకు వేయునట్టి చెక్క తయారు
చేసిన చిన్నచిన్న కమ్ముముక్కలు
(వ్యవ) ఆ మంచమునకు బిరికీలు వేయుట
తోడనే అందము వచ్చినది

బిరిగాయలు. వి బాల్యక్రీడావిశేషము
మహాస్రగ్ధర బిరిగాయల్ కందుకంబుల్
సరివాండ్రన్ గూడి యాడున్ జనవరసుతుఁ
డాశైశవక్రీడయందున్ ఇందు ౨ ౧౭

బిరీలున=బిరాలున. క్రి విశ ద్రు శీఘ్రముగా
క దనుజాల కుహాశి గుండుల్ గనఁబడు
డాబాలు పలకలం దాఁకి బిరీలునఁ దిరుగుఁ
దము కువల ౩ ౧౧

బిరుక్కున. క్రి విశ ద్రు శీఘ్రముగా
గీ వనజనేత్రలు తెర యెత్తి వంప నెదుట
రాజుఁ జూచి బిరుక్కున రమణి దృక్చ
కోరికలు ద్రావె సుద ౫ ౧౫౯

బిరుదము సం వి అ పుం సామర్థ్యచిహ్నము
చ ప్రబలము లైన కౌతుక కృపారస వత్సలతాద
రంబులన్ కబలితచిత్తులై యవుడు నా
కుమారితరోక్తి కామధేను బిరుద మిచ్చి
తల్లిఖిత నూపురము న్భువనైకమాత యయ్యె
బల మదంఘ్రిఁ దాఁ దొడిగ నా బిరుదం
బిది చూడు మేర్పడన్ ప్రభా ౨ ౯౩

బిరుదాయత్తు. విశ (√ బిరుదు సం బిరు
దాఢ్యః) బిరుదు గలవాఁడు
గీ అగును బిరుదాఢ్యుఁడు బిరుదాయత్తనంగ
ఆం భా ౩ ౨౬ (ప్రాఁత వ్రాఁత
ప్రతిపా బిరుదాడి క్రొత్తప్రతిపా)

బిరుదు వి (సం బిరుదః క బిరుదు) ౧
శౌర్యము
క బిరుదు గల మగలు గల రని తర మిడి
చంపింపఁ జూచెదవు భార విరా ౩ ౬౦
క ఉరుతరబలదర్పంబున బరిపంథి రణంబు
సేయఁ బైకొని పిలువన్ బిరుదతి తొలఁ
గుట కంటెను మరణం బెంతయును మేలు
మగవారలకున్ భా రా కిష్కిం ౨౧౮
చ బిరుదునఁ జేర్చు జేవురిపు భీమదరాహత
పుష్కరాత్మ సుం దరసవిశేషధాము సము
దంచిత సత్త్వమహోగ్రరాజ కుంజర మధ
రాకృతిం బ్రబలు రాఘవ ౩ ౮౨

౨ సామర్థ్యము. శక్తి
సీ కురురాజుసైన్యంబు బిరుదు నమ్మక మంటి
గురుఁడు పార్థునకు మఱొక్కఁడే యంటి
భార ద్రో ౨ ౯౭
గీ బింటఁ గొని బ్రేయ బ్రేయఁగ బిసుగు వుట్టి
వెట్టి బిరు దింతె పొమ్మని పట్టి యణఁచె
మురతనూభవునిం బట్టి శూలపాణి మల్ల
సంగ్రామకేళి సంభావనముల హర ౪ ౭౧
౩ శౌర్యచిహ్నము సామర్థ్యచిహ్నము
సీ నవ్వెడు తిలలను గ్రొవ్వాగు చేతుల బిరుదులు
పెట్టిన చరణములను భార కర్ణ ౩ ౧౪౬
సీ కల్పాంత భైరవాకారులై శూరులై బిరుదు
లందిన భటుల్ పెక్కు వేలు
ఉ రా ౩ ౧౫౯
క తనయెడ విశ్వాసము భూజనులకు లే కుండె
నేని జగతీశుఁడు పెట్టిన బిరుదున కనుమతి
గలిగినఁ జిరకాలంబు మనికికిం గీడొందున్
దశకు ౧౧ ౯౭
క బిరు దర్వ తిచ్చిరే యా దొరకున్ నీకు
నిఁకఁ గీర్తి దొరకుం గద నా సరిపాత్రకు నీ
కెక్కుడి బిరు దని యెన్నుకొని నన్నుఁ
జేర్కొని తిట్టెన్ వాల్మీ ౩ ౨౨
౮ పౌరుషవాక్యము
గీ ఇంత బిరుదులు పచరించి యింక నీకు
జాణఁగి పోరాదు నీదు వచోమహత్త్వ మెల్ల
మెఱయంగ నా పురోహితుని తోడ వనభు
వాదింప వలయుఁగ దయ్య యిపుడు
పరమ ౫ ౧౬౪
౫ వాదము చర్చ
క బ్రహ్మత్వము లఘు వగు నని బ్రహ్మ యమ
బిరుదులకు వచ్చి యట్టఁడు గా గా బ్రహ్మకు
కళలఁ దప్పురి బ్రహ్మజనుల్ బ్రహ్మఁ
జిక్కుపఱుపరె చర్చల్
భాగ ౧౦ పూ ౧౬౦౨
౬ మదము క్రొవ్వు (చూ బిరుదెక్కు)
౪ ప్రతిజ్ఞ (క ర)
విశ ౧ శూరుఁడు

చ. ఇక్కడి సేన యంతయుం, దరమిడి చంపె భీష్మబలదర్పమహోగ్రతఁ గంటె యింక నే బిరుదాకా నీలమేఘము మనఁ జేర్చి యనిం దగటార్చు వాతనిన్ భార భీష్మ ౨౫

గీ. వాలి కొడుకు సింగదుం డనువాఁడు దేవ కంటె కడిమి నీతఁడు తండ్రికంటె నెక్కు, డర్కుఁడాచల మేలు నీయరిది బిరుదు
భా. రా. యు ౩-౨౬

గీ. హాటకాచలధీరుండు మేటిబిరుదు
కాశీ ౧ ౨౫

౨ సమర్థుఁడు సమర్థురాలు

సీ. అమ్మహావీరున కనతిదూరంబున బిరుదు మూఁకల నడిపించి భార ద్రో ౩ ౩౫

ఆ. పసులఁ గాఁచి గొల్లపడుచుల కెఱపించి బిరు దితిండనంగఁ జేర్చి తిరిగి తట్లు గాదు నాకు నగ్గమై ఆగె నేఁడు
హరి పూ ౯ ౧౦౫

గీ. అరిది బిడ్డలఁ ఒడసిన బిరుదుసతుల నామములు నన్వయంబులు నీమనంబు పూనఁ జెప్పుదు వినవయ్య మానవేంద్ర
భాగ ౬ ౨౫౫

౩ ధీరుఁడు

సీ. బిరుదుల నైనను బిడీకివాంద్రను నైనఁ జంపుచోఁ గడఁడు జముఁడు
భార స్త్రీ ౧ ౨౫

సీ. నీమది ధర్మ్మకన్నిమై నున్నది క్షైరంబు విడుపగ వారు ద్రోణ భీష్ములు గలరని బిరుదులై యున్నవా రగునె రాజన్యుల కడిఁగి కుడువ భార ఉద్యో ౩ ౩౫

బిరుదండె = గండపెండేరము

చ. చెంద్రగుజ్జరసు మంటిన వాము పదాంబుజంబునై, నిగళము నా సురాసుర వినిర్జితమా బిరుదండె ఘల్లనం వీరభద్రుండు చనెన్ శశిమౌళి సమీప భూమికిన్
భీమ ౫ ౧౧౦

జ. బిరుదాయత్తు బిరుదు గద్యాలు, బిరుదు తనము, బిరుదులాఁడు, బిరుదెక్కు

బిరుదుగద్యలు. వి (√బిరుదు) ఒకవిధ మగు బంగారు నాణెము

వ. శ్రీధనదప్రోలి చోడి నారాయణ దేవరకుం బడిహారి మత్తినాయకుని కూంతురు కొమ్మసు దనకు ధర్మముగా నఖండ దీపము నకుం బెట్టిన బిరుదుగద్యలు
ద శా ౪ ౯౪౩

వ. అఖండ దీపమునకు గొతియ ౫౫ కిం బెట్టిన బిరుదుగద్యలు ౧౯
ద శా ౪ ౯౪౪

(ఇట్లే బిరుదు రూకలు)

వ. నరేంద్రేశ్వర మహాదేవరకు సంధ్య దీపము నకుం బెట్టిన బిరుదురూకలు పది
ద శా ౪ ౯౯౨

వ. సంధ్య దీపానకుం బెట్టిన బిరుదురూకలు పది ద శా. ౪ ౯౯౫

బిరుదుతనము. వి (బిరుదు + తనము) సామర్థ్యము

సీ. పెనఁగు తూకలముల బిరుదు తనంబులఁ బలము డింపక తీర్పఁ జాలుటయును
భార విరా ౧ ౯౫

బిరుదులాఁడు. విశే (బిరుదులు + ఆఁడు) పౌరుషవాక్యములు గలవాఁడు
(ప్రతిజ్ఞావంతుఁడు శ ర)

గీ. అర్థితో నోషధీశ్వరుఁ డాదిరైన, పెండ్లి కొడుకుల నెల్లను బిలువ నంపె గర్భితనమున జగదీశుఁ గాలకంఠుఁ, బిలువఁ బంపక మానె నబ్బిరుదులాఁడు భీమ ౨ ౮

బిరుదెక్కు. అ క్రి (బిరుదు + ఎక్కు) మదించు, క్రొవ్వు

ద్వి. తిరిగి కెంద్రటుక పడిఁ దగి పోఱఁ బొడిచి, బిరుదెక్కి గమిఁ గాయు పెద్ద పందులును
నవనాథ ౧ ౩౫ పా ౪ పం

ద్వి. కొలకంక ముక్కులఁ జేర్చునఁ జంచి, తొలి తొలి ఫలములఁ దొరఁగు రసంబు, అర

గన్ను గొట్టుచు నందంద క్రోవి, బిరుదక్కి
కడు జిగిబిగిఁ బొనరించి .
నవనాథ ౧. ౧౦. పా ౫. పం.

బిరుసన. వి. బిరుసుఁదనము, కాఠిన్యము.

ద్వి. జిగి దప్పి చెఱఁగులు చిఱు బీఁట లెత్తి,
పగులుచు బిరుసనై పలఁకిన నాఁటఁ, దోడి
కొలు వడి వాడఁ దుద గాలిఁ దూలి, కడు
వడి నందంద కారాకు రాలె .
నవనాథ ౧. ౯ పా. ౨. పం

బిరు(ఱు)సు^{1}. వి. (క. బిఱుసు) ౧. కాఠిన్యము, పారుష్యము

సీ. చండ భీషణ మైన జము గదా దండంబు
బిరు సంతయును బాసి బెండు పడియె.
భీమ. ౪ ౧౦౮.

కవిరాజవిరాజితము గురుకృపళాంతన వోక్తులఁ
దేల్చియుఁ గొంకక రమే నిరవుం దగవున్,
బిరుసున జూపి యనేక విధంబులఁ బెక్కులు
వల్కియుఁ జూచితి రాఘవ ౪ ౧౧౮.

క. ఉఱుకుచు నె కరినముష్టిన్, నెతి చెడ నడి
వీపు నొడిచి నిజ భుజముల నేఁ, డ్తెఱ మెఱయ
వాని సంధులు, బిఱుసున వెనుకకుఁ గుదించి
పెడకేల్ గట్టెన్. కళా ౭ ౭౮.

చ. వెఱపు జనింప సీతపయి నే పఱతేర
నృపాలుఁ డొక్కచే, బిఱుసునఁ బట్టె
నయ్యెడల బెల్కుఱ రాక్షసిఁ బట్టె నొక్క
టన్ భా. రా అర. ౧. ౧౫౧

గీ. వేఁట జూదంబు పానంబు మాట బిరుసు,
కఠినదండంబు తరళాక్షి కాని యీవి,యనెడి
వ్యసనంబు లేడింటి యందు
రుక్మాం. ౩. ౪౭.

౨ పౌరుషము, శౌర్యము.

సీ. తోరంపు బిరుసున దుర్వాసునఁ దలనివిధు
మార తనికి భావింప నితని, కే నన్ను పని
సేయు మెంతయు నభిమతార్థం బని కని .
రాఘవ. ౩. ౨౩.

క. దురదురఁ బరువిడి బిరుసున, హరిహరి నిలు
నిలువు మను మ నసురయు గదిసెన్
భాగ ౫ ౧౦ ఉ ౧౬౧.

౩ ఉద్ధతి, ఉదుటు

గీ. తద్విరోధిస్త్ర విజృంభణమున, కెదుర
లేక మూర్ఛ న్మన మదము లడఁగఁ,
దత్ప్రతివిధాన కుశలాభ్యుత ప్రయత్నమున
బిరుసుడింప కపు డొప్పె ననిలసుతుఁడు
రాఘవ ౪ ౨౦౯.

క. చండాయ కిరణ పటలీ, హిండితి మేఘంబు
జూడ నినవంశ్య ధనుః, కాండాచ్ఛాదిత
మయ్యెను, శండాల విభుండు బిఱుసు
చూపుచుఁ గదియన్ సుద ౫ ౧౧౩.

౪. కాలము, సమయము (ఈ యర్థమున ఒక్క
శబ్ద ప్రార్వ్యకము గానే యుండును.
చూ. పెట్టు వి ౩-వ అర్థము)

క. అందునఁ గనలి హాయంబులఁ, గ్రందుగఁ
దతిమియును గరులఁ గాలాడియు మీఁ,దం
దేరులు వఱపియు శర,బృందార్చులఁ చేర్చి
రొక్క బిఱుసున నసురల్
రామా ౪ ౨౭౪.

౫ విధము.

ద్వి. వసుధ నెత్తినఁ దోఁగి వనరుచుఁ బడ్డ,యసు
వులఁ బోరిగొన్న యా యింద్రజిత్తు, బిరు
సున మృగముల పీఁచంబు లణఁచి, ధరణీ
తలేశుఁ డత్తతి వేఁట మాని
నవనాథ ౧ ౫౭ పా ౧ పం.

ఆ. అతని వింట వెడలు నమ్ముల వేగ మై, చిత్రి
రేమి చెప్ప వెఱువు కట్ట తెగిన బిఱుసుఁ
దోఁచె కళా. ౭. ౧౨౧.

౬ పరుష భాషణము.

చ. బిరుసులు వల్కి నన్ను వెఱపింపఁ దలం
చెదొ ఇట్టిపెట్టు నీ, గరువము ...
వేం పంచ. ౩, ౧౧౧.

సీ. శైత్య మూచి, కోపించి మానవముహాళ
యీ పదుచును దెచ్చియు నే మందఁ దేఁ

మీఁదఁ ఆ బెట్టిసాఁడ వనుచు బిఱుసులు
పలుకంగ నతఁడు పలికె నంత నతివతోడ
భాగ ౯ ౪౦౭

౪ బాధ కష్టము

సీ నికట ద్రుమస్థిత నీలకంఠరంబులు పురులొడ్డి
వానల బిరుసు మాన్ప కాశి ౨ ౬౯

విణ ౧ గట్టిది కఠినము గఱుకు పరుషము

గీ మదనునకుఁ జిగుర్వాలును మంచివిరుల
శరములను వాఁడిగాఁ జేసి బిరుసు పదను
బువ్వఁ దేనియ నించె నాఁ బొల్చు నచట
ప్రబంధ ౪౪

ఉ పట్టుచీరలే యీ బిఱు సైన వల్కలము
లీతప మిష్టమనోజభోగమే
ఉ రా ౩ ౧౦౭

చ బిఱుసుగ నేటికిం దఱుచు ప్రేలెదు
కూరుఁడ వైన నిల్చి నీ పలుఁ దనంబు
మాపుము వై భా ౪ ౩౯

మ ఎండగందు లెంలం ద్రోచెం గడల్
ప్రుక్కఁగాఁ ద నింకెన్ బిరు సయ్యెఁ
బండెఁ బడియెం బర్ణంబు టర్వ్యస్థలిన్
ద్వా ౪ ౮

౨ క్రూరము

గీ కేసరుల కంటెఁ బులులకంటెను బిరు
సులై పొగరు మిగిలి జల్లుకొని వచ్చెఁ
బైపైని సారమేయ యూధములు
హర ౪ ౩౮

౩ తీక్ష్ణము వాఁడి యైనది

క వడి నేగుదెంచి సురథుఁడు పిడుగుల గమి
కంటె మిగుల బిరు సగు శరముల్ జడి
గొలిపి వై భా ౫ ౫౭

౪ ఉద్ధతము ఉద్ధతుఁడు

క ఎఱిఁగియు బిఱుసైన పాయము పెక్కుకు
సుమతి సు క ౪౫

క బిరుదములు పెట్టుకొని తుది బిరుదార్థము
నిలుప లేని బిరుసు నృపులకున్, బరికించి
కోయు వని పోన, నరుదగు పరగండ భైర
వాంకుఁడు లీలన్. కావ్యా ౧ ౧౩౧

౫ అధికము

గీ వారుణంబులఁ బఱపె దుర్వారలీల బిరుసు
తహతహ వినువీధిఁ బిచ్చుగుంటు
కాశి ౩ ౧౨

బిరుసు². వి ఒక విధమగు బాణసంచు

సీ కోదనీ సరసీ జాల పాదపద్మ కుముద
రూపము లౌ కుంచి కోలగములఁ జెలఁగు
బిరుసులు పగలు వత్తులుగ నమరఁ బరగు
బహుచిత్ర బాణవైభవముఁ గనుచు
ప్రబంధ ౪౪

మ సుముహూర్తం బరుదెంచె నంచు నవ్ర
డా కూరాగ్రగణ్యుం డుదగ్రమదేభాగ్రణి
పెక్కు నూతన పతాకాపుండరీకావళుల్
ద్యుమణిం బోలిన పంజాలుం బగలు వత్తుల్
మంచి యాకాశ భాజము విండాసుర క్రోవు
లున్ బిరుసులున్ బ్రహ్మాండము నిండ
గన్ ఒహు ౪ ౪౭

గీ నెలయు లేవజరాలఁ జెండిలిక నెదురు
నెడలఁ దతీ యను కమ్మరి కడ యనంగఁ
గ్రాలుబిరుసులు నెఱపినఁబూలుఁ బొగయు
నెగసె నన మింట రిక్కలు నిరులఁ బర్వె
అచ్చ రా అయో ౧౨

౨ ధాన్య విశేషము

వ జాజి కుసుమలు దూసలు భీమగుదెలు
సేడాకు మొలకలు గుజ్జురులు బిఱుసులు
జొన్న ప్రాలు చిన్నిచుక్కలు
ప్రబంధ ౧౧౨

౩ బిరుసుఁగ్రోవి

బిరుసుఁగ్రోవి. వి (బిరుసు + క్రోవి) చిచ్చు
బుడ్డి ఒకవిధమగు బాణసంచు

ఆ అరని వింటి కాడలు నతుల్మ లేగ శై చిత్రి
రేమి చెప్ప బిరుసుఁగ్రోవి ముట్టించిన
కొలఁగుఁ దోఁచె కళా ౮ ౧౨౧

బిఱబిఱ = బిరబిర. వి త్రిప్పుట చుట్టుట మొ వానియం దగు ననుకరణము

చ కఱకఱ మంకుచున్ బొదువఁ గన్గొని
మారుత సూతి వాలమున్ బిరబిరఁ ద్రిప్పి
కొట్టుటయు వెం డయి తచ్ఛిరమున్ వెకా
లున్ సమీర ౪ ౧౩

చ కఱకరి నెక్కు లార్చి యుబుకంబడుచున్
గడిదేరి దంపతుల్ బిఱబిఱఁ జుట్టుచున్
బికిలిపిట్టలకై పడిఁ బోరి రంతయున్
చంద్రా ౬ ౧౫౨

క్రి విశే ద్రు త్వరగా శీఘ్రముగా

ఆ పెండ్లికొడుకు నిలిపి బిఱబిఱఁ గన్నెను
సాగను దిద్ది పెద్ద లిగురు లొత్త
నీలా ౩ ౯౧

ఆ కడలి కోఁతి కుటమ దొడరిన బిఱబిఱ
రెండు కొనలు బెరసి గండు మెఱయఁ
బోరుచున్న రౌద్దలఁ బోలదిండి పోటరు
లడవి కెలవు బంట్లఁ గడిమి నలమి
అచ్చ రా యు ౧౭౫

ద్వి బిఱబిఱ లేచి యాపృథివీశుకత్తి యొఱ
దూసి రొమ్మునసుంపఁ జొచ్చినను
ద్వి క సా ౧ ౪౧ పా ౭౬౫ పం

బిఱీన క్రి విశే ద్రు త్వరితముగా

చ ఎదురుగఁ జాఱుడెంచు నొకరోకలముం
గని చేఁప నీటి కెదురెక్కిన లీల బిఱీన
దూఱి రాఁ జదుముక నిల్చె
చంద్రా ౨ ౧౦౧

కా ఎడు చెర్ల బఱీన రాఁగదట యోలె జాగు
ఉ హరిశ్చ ౩ ౩౪

బిఱీలున. క్రి విశే ద్రు త్వరితముగా శీఘ్రముగా

క అప్పుడుకు లాలించి బిఱీలునం జనుఁదెంచు
తలవరులం జూచి చంద్రా ౫ ౬౩

బిఱుబిట్టు. వి కాలు మున్నగునవి పడుటయందలి ధ్వని కనుకరణము

క అంచెవిత్రాలు గను నత్తఱిఁ బడె నొక
యంపకట్టి దానికి నిలువం బిఱుబిట్టున
కాలు వడెన్ అము ౬ ౮౪

బిట్టబిగియు అ క్రి (√బిగియు + బిగియు)

౧ మిక్కిలి బిగిసికొను

గీ ఆర్యులు పురోహితులు నన్నఱుగుదేర నూర
కయె బిట్టబిగుసుక కూరుచుండు సహజ
ధార్త్యముఁ బూని శైశవమునందె తండ్రి
కడఁ గెంద దండుఁ దుద్దండుఁ డగుచు
ఉ రా ౮ ౩౨౩

ఆ కడుపు లోఁగింది కన్నులు ముకుళించి
బిట్టబిగుసుకొన్న బీదరాగి యమునిచారి
గొట్టి యతఁ డేమి సేయును
వేమ ౧౯౯

౨ మిక్కిలి బెట్టుసేయు

గీ పేద లయ్యును గడు బిట్టబిగిసి యుండ్రు
వట్టి యభిమానములను గర్వములఁ బట్టి యల్లు
వారికి సెల్ల నీయవగుణంబు పెన్నఁ బెట్టి
నది యింత బిసువ నేల కాశీ ౭ ౫౦

సీ బీరంబుతో బిట్టబిగిసె శాక్కరుండు దమ
ఘుండు ప్రాబంధికావి గొనియె
పాంచా ౨ ౩౨

బిట్టు. వి ౧ బిరుసుతనము పారుష్యము (దీని యామ్రేడితము బిట్టుబిట్టు బిట్ల బిట్టు)

సీ బొరుసు కోమల బిట్టు నోఁ బడ్చి ఎగుపున
నందించి నూనెచే మెఱుఁగు పెట్టి
వైజ ౩ ౮౦

౨ తడిక బిగువుగా నిలచుటకై త్రాడు గట్టి యీడ్చి యానించెడి కొయ్య

ఆ ఒడల ధూళి బూసి జడలు ధరించిన
నాడయఁ డయిన ముక్తి బడయలేడు తడిక
బిట్టువెట్ట తలుపుతో సరి యాసె
వేమ ౨ ౪౧౭

౩ ఎండ మున్నగునవి కాయుటయందలి యనుకరణము

చ పుం బిలుకున కొంత దొడ్డపని పెన్నెల బి
జ్జని గాసినంత లోపలన కరంగిపోంగు పసి
బాలుర చిత్తము మెత్త చేయఁగన్.

పాండు ౫ ౨౧౨

౪ త్రిప్పుట మొ॥ వానియందగు ననుకరణము

చ కరికలభంబు కొమ్మపుడు గైకొని బిఱ్ఱున
ద్రిప్ప లోకు చైఖరిఁ గిరి నెత్తు సంగ
డము కైవడి నవ్వలయాద్రిఁ ఒట్టుఁ గోట
రహిని మత్తఖడ్గిని బిడల్చ రజంబుగ గొట్టి
లోహము ద్గర సముదాయ మచ్చిఱుత కైపున
భూపతి యావనోద్ధతిన్ రా వి ౨ ౨౮

౫ పఱచుటయందగు ననుకరణము

సీ వినువీథి బిఱ్ఱుబిఱ్ఱునఁ బాఱు కరికిరమ్ములు
దాఁకి చాదంతి కళవళింప

చంద్రా ౬ ౯౨

౬ ఉద్ధతి శ ర విణ ఉద్ధతము (శ ర)

౭ బిట్టబిట్టు బిఱ్ఱబిగియు

బిలకము. సం వి అ పుం పల్లిక (శ ర)

బిలకారి. స వి న్ పుం మూషకము (రా ని)

బిలము. సం వి అ న ౧ రంధ్రము తొఱ్ఱ ౨ గర్తము పల్లము ౩ అవకాశము తెఱపి ౪ గుహ ౫ యోనిద్వారము (అ ని) పుం ౧ ఉచ్చైశ్శ్రవము ఇంద్రుని గుఱ్ఱము ౨ వేతసము ప్రబ్బ ‡

బిలవాసము. సం వి అ పుం జాహకము నల్లతొండ

బిల(లే)వాసి. సం వి న్ పుం సర్పము

బిలశయము. సం వి అ పుం సర్పము

బిలాహరి. వి ఇరువదినాలుగు శ్రీరాగములలో నొకటి

సీ భూపాళగౌళులన్ బురుషరాగాష్టకం
బాహిరి లలిత బిలాహరులను

ప్రబంధ ౯౫

సీ సలలిత బిలాహరి కురంజి ధన్యాసి పూర్వ
గౌళ వరాళి నాట భల్లాతికి హింస
౫ ౧౨౩ 'బిలహరి' అని పాఠము

బిలబిలి. విణ స్వల్పము అల్పము

క విష్ణురథ క్రీహాలాయుధు నీదగు కర్మాను
ష్ఠానములకు బిలిబిలి నిర్గలకును కిపుఁడు వల
చునే తలపోయన్ శివ సా ౪౨౮

ద్వి పనిగూర్చు కృతులు నావద్దను బెరుఁగుఁ
బికుకుచందపు బిలిబిలి కృతుల్ కృతులె

పండితా దీక్షా ౬ పా

చ బిలిబిలి మాటలాడఁ దమఁ బెంచినవానికి
ముద్దు గాక యా ఎలికెడు చిల్కపిల్లఁ గని
బాగురుఁ బిల్లలు సంతసిల్లునే

ద్వా ౧ ౧౮

(తొక్కుఁ బల్కులని భావము)

బిలువము వి బిల్వము మారేడు ‡

సీ బిలువ మున దవర్చు బిల్వమునకు

సాం ని స్థా ౫౮

బిలేశయము. సం వి అ పుం ౧ సర్పము ౨ ఎలుక ౩ బిలమున వసించు జంతువు ౪ కుందేలు శశము ౫ ఉడుము గోధ ౬ సల్లకి ‡

బిల్ల(ళ్ల). వి ౧ బిల్లిక (సూర్య చంద్రుల బింబము

గీ బిల్ల బిల్లిక యనఁగను బింబ మొప్పు

ఆం భా ౧ ౮౭

౨ ఖండము ముక్క

గీ జలజనాథుండు కోదండచతురుఁ డగుచు
గుఱ్ఱములతోఁడ సారథిఁ గూలనేసి వార
వయుఁ జక్రరక్షకద్వయముఁ ద్రుంచి కల్లు
బిల్లలు చేసి పెగ్గలము నవ్వె

ఉ హరి ౩ ౯౯

సీ. బలితంపు జాన్నఁ బిళ్లలచందమునఁ గ్రొవ్వు
కొండదును వోరూర ద్రుంగికొనుచు

అచ్చ రా యు ౨౪౫

ద్వి. పెల్లుగాఁ గావిరి బెరసి యుద్ధంపు, బిల్లి
పోలికె రవి బింబంబు దోఁచె.
ద్వి. హరి(వ). పూ. ౪౧౦. పం.

౩. గుండ్రపు బిండు.
సీ. కుఱు గద్దె బిల్ల ప్రకోష్ఠము నిచి
గీ. పాండ్యుఁ గనియె ఆము. ౪ ౫౭.
సీ. సకిసెల పట్టెమంచము బట్టుతలగడ బఱువు
బిల్లలు సూర్యపటపుఁ గొఱపు, హైజ. ౩. ౭౪
సీ. ఉపధానసంజ్ఞలై యొప్పుచుండు. గీ. తద్వి
శేషాభిధానంబు తగును ఒంటువు, బిల్ల
దిండిన అం. బా. ౨ ౧౬౩

౪ పలుచని, గుండ్రనివస్తువు
గీ గవ్వ చమరిన దారు వక్రంపు బిళ్ల, వోలె
మెయ్యగఁ ద్రోచి తేఁ బొద్దు పొడిచె
సు.సుచ ౫ ౪౦

౫ గాజుమీఁద మూఁత వేయుటకై యుపయో
గించెడు గుండ్రని పలక
సీ తండుల మాష ముద్గముల గాసెల నించి
మీఁద బిళ్ల లమరి పెత్తు పెట్టు .
శుక ౩. ౩౪౭

౬ కర్ణభూషావిశేషము.
ద్వి మించు దంతపు బిల్ల నమరు, చిఱుత కాసెలు
వలచెంపల నమర ద్వి నల. ౩. ౧౨౩ పా.

౭ మెడ మొదలగుచోట్ల గుండ్రముగా లేచెడు
నెత్తురుగడ్డ (శ ర.)
(వ్యవ) వానికి తొడలో బిళ్ల కట్టినది

౮. ఆఁడుపిల్లల మొలకుఁ గట్టెడు ఆభరణ
విశేషము
(వ్యవ) వారి అమ్మాయికి ౧౦గారు బిళ్ల చేయించి
నారు

౯. కపిలరాట్నము. (శ. ర.) ౧౦ ాళ్ల పని
వాఁడు బిందున కంటించెడు చక్రము.
(శ ర.) విణ గుండ్రనిది. (చూ. బిళ్లబొట్టు)

జ. బిల్లకట్టు, బిల్లకఱ్ఱలు, బిల్లగోడు, బిల్లగోల,
బిల్లనేఁత, బిల్లబిద్యము, బిల్లమీఁటు, బిల్ల
పెట్టు, బిల్లవాలు, బిళ్లచెప్పులు, బిళ్లబొట్టు.

బిల్లకట్టు. అ. క్రి. (బిల్ల + కట్టు) మెడ లోనగు
చోట్ల నెత్తురు గడ్డకట్టు (శ. ర.)

బిల్లకఱ్ఱలు. వి. ౨. (√బిల్ల.) తడుల పాకకు సుడి
లకు క్రిందను, మీఁదను సంతన చేసి కట్టెడు
కఱ్ఱలు. (శ ర)

బిల్లగోడు. వి (బిల్ల + కోడు) బాలక్రీడావిశే
షము.
సీ తూరనతుం కాలు గిరనగింజలు బిల్లదీ వాలంకి
బిల్లగోడు కాశీ. ౩. ౩౩
సీ కోలక్రోఁతులు బిల్లగోళ్లు దూఁదనగోల లంద
లంబులు మఱి పరికాళ్లు
వి పు ౭. ౨౦౨.
మహాస్రగ్ధర. బిరిగాయల్ కందుకంబుల్ సెనఁ
కువవితముల్ బిల్లగోల్ లాఁకుఁబీకల్ సరి
వాండ్రన్ గూడి యాడున్ జనవరసుతుఁ
డా శైశవక్రీడ యందున్. ఇందు. ౨. ౧౭.

బిల్లగోల. వి. (బిల్ల + కోల.) క్రీడాసాధనవిశే
షము.
సీ. వరుణుండు తైచు మవ్వపు బిల్లగోల నాఁ
దరఁగ తూరుపుగట్టుదాఁక నిగుడ
శుక ౩ ౩౨౩.

బిల్లనేఁత. వి. (బిల్ల + నేఁత.) బట్టల నేఁతలో
నొకభేదము.
వ .నిద్దంపు పనిమి హురుముంజి బిల్లనేఁత
పట్టు జాకటు పచ్చడంబును
ప్రబంధ. ౬౦౫.

బిల్లబిద్యము. వి. (√బిల్లి) బాలక్రీడావిశేషము.
సీ చిక్కణబిల్లయు జెల్లము గోడుగును బిల్ల
బిద్యము లక్కిబిక్కి దండె .
హంస. ౩. ౧౪౬.

బిల్లమీఁటు. వి (బిల్ల + మీఁటు) బిళ్ల ఎగుర
వైచుట.
క. పడిఁ బెజఁ బోలి రాజాన్వది దొంకెన
పోటుగా సురస్థలి నవు డా. పిపీలికి గొర

కన్ జేయన్, విశిఖటి వి స్ఫురగతి బిల్ల
మీటుగఁ బడియెన్. సారంగ ౧. ౯౬.

వ. కనుకటి దట్టి కట్టు [illegible]డికట్టఁ దొడిఁగి
రుత్తి తెరపిగాని పఱపి పెంగాళ్లు వత్తు
స్థలంబున సాని కెల్లకిలఁ బ్రదేశ్ల బిల్ల
మీటుగాఁ జిమ్మిచు. కళా ౩. ౨౬౬.

బిల్లము. సం. వి. అ. న. ౧. పల్లము. ౨. ఆల
వాలము, పాదు. ౩. ఇంగువ. ‡.

బిల్లమూలం. సం. వి. ఆ. స్త్రీ వారాహీ
కందము, ఒకజాతి దుంప.

బిల్లమెట్లు. వి. ౧. (బిల్ల + మెట్లు.) ఒకవిధమైన
చెప్పులు

వ...పదంబుల బిగువారు బిల్లమెట్లు నిరతము
సీఁకులఁ గందిర్లఁ గడియంబులు
ప్రబంధ ౬౧౫

సీ. నీలికాసెలు మెడనీలికుచ్చుల త్రొక్కు బిరు
దైన వడికెలల్ బిల్లమెట్లు బిల్హ ౩ ౩౪

గీ. ఆంఘ్రియుగమున బిల్లమెట్లమరఁ
దొడిఁగి ఇందు ౫. ౮.

బిల్లవాలు. వి. (బిల్ల + [illegible]) [illegible] కంకణము,
చుట్టుకైదువు.

గీ. [illegible] బిల్ల[illegible],
[illegible]
ప్ర. ౯ ౩౩౦

సీ. బిల్లవాలన [illegible]
సా. ౧. ౯౪ ౧౪

బిల్లసువు. సం. వి. ఈ. స్త్రీ పదిమందిబిడ్డలను
గన్నతల్లి.

బిల్లిక = బిల్ల. వి. (చంద్రసూర్యుల) [illegible]
గీ. బిల్ల బిల్లిక యనఁగను బిరుదు మెంపు
ఆం. భా. ౧. ౭౮

బిల్లు(ల్లు). వి. (క. బిల్ల.) వృక్షవిశేషము. సౌంధ్ర
కము. ‡.

సీ. సారవ సురపొన్న వారిజమును పొన్న
సెల్లి మూలుగ బిల్లు కెమిలియడుగు
హంస. ౪. ౧౧

(వ్యవ) బిల్లుకఱ్ఱతో మంచములు చేయుదురు.

బిల్వ. సం. వి. ఆ. స్త్రీ హింగుపత్రి, ఇంగువాకు

బిల్వకీయము. సం. విణ. (అ. ఆ. అ.) బిల్వ
వృక్షము నాటినది.

బిల్వము. సం. వి. అ. పుం. మారేడు ‡

బిళ్ల(ల్లల)చెప్పులు. వి. ౯. (బిళ్ల + చెప్పులు)
తోలుబిళ్లల గుచ్చులమర్చిన చెప్పులు

సీ. బిగి గొప్పఁ దొడిఁగిన బిళ్లచెప్పు
[illegible] లాసగ. శ్రేష్ఠ[illegible]నిలువు రవసి
పాలాగ్రసీమ రా. వి. ౨. ౪౪

వ. బేగడలతోడి బిళ్లలచెప్పులు దొడిఁగి
వి. పు. ౩. ౧౪౫

బిళ్లబొట్టు. వి. (బిళ్ల + బొట్టు) వర్తులాకారమైన
తిలకము.

సీ. నుదుటఁ గెందిరమునఁ [illegible] దిద్దు కొ[illegible]
జేర బెగడుగు కస్తూరిఁ బెట్టు బిళ్లబొట్టు
ఉ. హరిశ్చ. ౪. ౧౬

సీ. గీఱుచు గమ్మడిఁ బనామము దీర్చు నా
మాని బిళ్లబొట్టు [illegible]
[illegible] ౪ ౧[illegible]

సీ. మాణిక్యమునుల యొగ్గాణంబు ధూళిపైఁ
బెట్టిన కస్తూరి బిళ్లబొట్టు కాళ ౧. ౩౧

బిస. వి. [illegible]త్రపుకీలు, మీ[illegible].

సీ. తగినట్టి మూస్తీని గండపొల్లి [illegible]
మెఱయు క్కైవడి బిస మీటిన [illegible]
ప్రబం. ౧[illegible]

వ. [illegible]గయుండు బిస కొమ్ము సంఘటించిన
కాలి కోసులం బడి. హంస. ౪. ౩౭

సీ. మీటు నా బిస యన మా యుత్సతన
కీలము ఆం. భా. ౨. ౬౮

బిసకంఠి. సం. వి. స్. పుం. బకము, కొక్కెర.

బిసకంఠిక. సం. వి. ఆ. స్త్రీ. పెద్దబెగాళ, ఒక జాతి కొక్కెర.

బిసతంతువు. సం. వి. ఉ. పుం. తామరతూఁడు నందలి సన్నపోఁగు.

బిసనాభి. సం. వి. ఇ. స్త్రీ. పద్మిని, తామరతీఁగ. (త్రి. ని.)

బిసనాళిక. సం. వి. ఆ. స్త్రీ. మృణాళము, తామరతూఁడు.

బిసనాసిక. సం. వి. ఆ. స్త్రీ. ఒకజాతికొంగ. (విల్యమ్సు)

బిసప్రసూనము. సం. వి. అ. న. తామరపువ్వు, పద్మము. (శ. ర.)

శ్లో. బిసకుసుమ [illegible] ము॥

బిసబిస. [illegible] [illegible] అనుకరణము.

ఉ. బిసబిస [illegible] నుడి[illegible], [illegible] పడిలేచి
[illegible] మన[illegible], బిస వెడి
మార్గముఁ గానక, మసలి[illegible]
నాగ. ౧౦. ఉ. ౧౨౦౧

సీ. వేఁడి [illegible] బిసబిస [illegible] గుప్పలఁ [illegible]
[illegible] తెలఁ దటతటఁ [illegible] దొలఁగ
శ్రీ. ౩. ౨౮

ఉ. బిసబిస యని గాలి బిట్టుగాఁ [illegible]
[illegible] వంతలు చినుకు లురిలె
ద్వా. ౩. ౯౪.

౨. వే[illegible] నడచుట మొదలగు వానియందగు అనుకరణము.

సీ. చను దెంచి బిసబిస దను నంటికొమ్మని
వచ్చిన నగుచు నవ్వలని కరుగు
సారంగ. ౩. ౨౫౭.

చ. బిసబిసఁ [illegible] కొక [illegible] నడచుఁబుడు
[illegible] మెఱుంగు మెట్టికల్, ముసలిక [illegible]
[illegible] వచ్చిక నిల్చుడు భద్రభీకరన్...
పాంచా. ౪. ౨౧

చ. బిసబిస వాలు కీలుజడ పిక్కలు ద్రొక్కుచు
[illegible] నటింపఁగా [illegible] ద్రొక్కుచు
వచ్చి నృపాలుతోఁ డుతన్
సారంగ. ౧. ౩౭

ఇట్లు. బిసబిసబిస

సీ. బిసబిసబిసఁ బోవు పెనుపిల్ల నిలలేక [illegible]
మేఘముల పటా[illegible]గను..
సమీర. ౪. ౪౮

బిసము. సం. వి. అ. న. ౧. తామరతూఁడు, మృణాళము ౨. తామరతీఁగ.

బిసరుహము. సం. వి. అ. న. తామరపువ్వు, పద్మము. (శ. ర.)

బిసలము. సం. వి. అ. న. కిసలయము, చిగురు. (ఆ. ని.)

బిసవర్త్మము. సం. వి. అ. న. ఒకజాతి రెప్పల తెవులు

బిసి.¹ విణ. (క. బిసి) వేఁడియైనది (చూ. బిసినీరు.)

౨. పిసని.

బిసి.³ వి. తడిబిల్లు, తడిక బిగువుగా చేయుటకై తాడు గట్టి లాగి యానించెడుకొయ్య (శ. ర.) బిసిపోవు

బిసిని. సం. వి. ఈ. స్త్రీ. ౧. తామరతీఁగ, పద్మిని ౨. తామరతంపర, పద్మవనము

బిసినీరు. వి. (బిసి¹ + నీరు) వేఁడినీరు

సీ. ఎరనీరు బిసినీరు లెందు పేరాడించు నీరు
చల్లియుఁ బెర్రపార మచట ప్రబంధ ౫౪.

బిసిబిసి. విణ. మార్దవమును, కాఠిన్యమును గలది.

గీ. మఱియు కొన్నిరౌ బిసిబిసిమాట లమరఁ,
ప్రియము చెప్పియు ప్రభా. ౫. ౨౪

బిసిలము. సం. విణ. (అ. ఆ. అ.) బిససంబంధి, బిససమీపము

బిసిపోవు. అ. క్రి. (బిసి³ + పోవు.) పట్టువదలు. (శ. ర.)

బిస్తం. వి. దుర్గతి

సీ. బిద్ద బిస్త యనంగ బెలయు దుర్గతి
అం. భా. ౧ ౧౫

బిస్తము. సం. వి. అ. పుం. కర్ష మెత్తు బంగారము మాడ (రాం. గురిగింజల యెత్తు)

బిస్సటు. వి. బిస్సు మను ధ్వని
(చూ. బిస్సట్లు పెట)

బిస్సట్లుపెట్టు. అ. క్రి. బిస్సు మని ధ్వని రు నట్లు విసరు

సీ. ...లంబు లల్లాడ ...మా వతిమ ...టుగ
బిస్సట్లు బెట్టునా...
పా. శరా. ౧ ...

బిస్సాటి. ... (సం. విస్సాటి) ... ౩గుబారెడు బిచ్చగాడు

గీ. ...టి పెద్దతలారి బిస్సాట కలికి
రించిరి మును... సాకొకసులను
...

బిస్సు. వి. ౧. గాలి వీచుటయం దగు ననుకరణము

చ. ఎడుగులు రాల్పు గాడ్పు లయి బిస్సున
వీఁచు ప్రవాహపంక్తులై కడ లముంచు
నట్లు ...గర్వము ...పఁగఁ వప్రశా
ఖలల్ కకు. ౬ ౧౦౩

... గనగనలాడు కుంపటులు కంపల ... లఁ
గక్కురాళ్ళ బిస్సను వసనా ...గాలి
పొర లాడెడి పాముఁ తేళ్లు పుట్టలన్
సానందో. ...

౨. వేగముగా పోవుట మున్నగువానియం దగు ననుకరణము

సీ. చదల బిస్సునఁ బోవు పైనికావయవమున్
నాఁట వేవేలు స్వర్గమఁ జలింప
చంద్రా. ౨ ...

చ. ...లగు డాఁకటం బుఱచు ...ఖరి బిస్సున
పొగ వంబు ...క్రియ
సారం. ౧ ...౩

బీ

బీకర. వి. బీఱ, కోశాతకి

సీ. బీకర బీఱ నా బెలయుఁ గోశాతకి
అం. భా. ౨ ౬౦

బీగము. వి. (క. బీగ) తలుపు లోనగువానిఁ వేయు తాళము

ఉ. పట్టుగు డారముల్ చికిలి ... గరు ...
చిక్కు బీగపు ... రెప్పలుఁ ... పలు
...టులు వాల్మీ. ౩ ...

సీ. నానావిధ ప్రదివ్య ... భారముల్ ...
...యులను బీగము లమర్చి
శుక. ౧ ...

సీ. ... బీగము ... లను ...పలియ
...బో ర్తలపు... మగిలుగో
వాంస. ౨ ...

సీ. ...గము ... నగి నరోమయార్గ
విశేషోక్తి యొప్పు అ. భా. ౨ ...

౨ బీగముచేయు బీగముద్ర

బీగముచేయు. వి. ఐ. (బీగము + చేయు) తాళము ... కీలకము ... వెవి కుంచిక

గీ. చిక్కు చిలువాన ముకయుంటఁ జేర్చి తలుపు
చిలకు ముద్రించి బీగముచేయు ...
చిక్కు కొను శుక. ౩ ...

ద్వి. బీగంబు చేయుచే బీగముల్ ...
ద్వి. పరమ. ౬ ...

బీగముద్ర. వి. (బీగము + ముద్ర వృత్తియందు ముపర్ణలోపము) కప్పు ...

చ. నలినహితాన్వయుఁడు ... డిను
డిందిరయింట్ల బీగముద్రలు కరకుంచిక
విఘటితం ...సరించి మున్న
చం. రా. ౨ ...

చ. పరగాడు రత్నకొట్టడులు భద్రముగా ...
బీగముద్రలన్ గరిమ ...నర్చి
వాంస. ౧ ౧౧...

బీజకము. సం. వి. అ. పుం. ౧. మాతులుంగము, మాదిఫలము ‡. ౨. పీతసారము ‡ ౩. పుట్టునప్పుడు శిశువున కుండు చేతుల స్థితి విశేషము. (విల్యమ్సు) న. బీజము, విత్తు.

బీజకృత్తు. సం. విణ. (త్రి. లి. ల.) బీజమును కలిగించునది. వి. త్రి. న. వాజీకరణము

బీజకోశము. సం. వి. అ. పుం. విత్తనములుండెడి రడుంబిప్ప, కాయ. ౨. తామరపూవు [illegible]

బీజగణితము. సం. వి. అ. న. ౧. ఒక వస్తువు యొక్క ప్రమాణకారణములను [illegible] వేగించుట ౨. అవ్యక్తగణితభేదము

బీజగర్భము. సం. వి. అ. పుం. పటోలము, పొట్ల ‡

బీజగుప్తి. సం. వి. ఇ. స్త్రీ. ౧. విత్తుండెడి కాయ ౨. శింబి, తింబతీఁగె

బీజధాన్యము. సం. వి. అ. న. కొత్తిమిర ‡.

బీజన్యాసము. సం. వి. అ. పుం. ౧. నాటకవస్తుమూలమును కలుపుట ౨. బీజము నుంచుట

బీజపాదపము. సం. వి. అ. పుం. భల్లాతకము, జీడిచెట్టు ‡ (విల్యమ్సు)

బీజపుష్పము. సం. వి. అ. పుం. ౧. మరువకము ౨. మదనవృక్షము. ౩. మాదిఫలము ‡

బీజపూరణము. సం. వి. అ. పుం. మాదిఫలము ‡ ఇట్లే, బీజపూర్ణము (వై. ని.)

బీజపూరము. సం. వి. అ. పుం. మాదిఫలము ‡ ఇట్లే బీజపూరకము.

బీజపేశిక. సం. వి. అ. స్త్రీ. అండకోశము

బీజఫలకము. సం. వి. అ. పుం. బీజపూరము, మాదిఫలము. ‡.

బీజమాతృక. సం. వి. అ. స్త్రీ. పద్మబీజము.

బీజము. సం. వి. అ. న. ౧. విత్తనము, విత్తు. ౨. విత్తుట (శ. ర.) ౩. అంకురము, మొలక. ౪. కారణము, మూలము. ౫. రేతస్సు ౬. కథా నాటకాదుల వస్తుమూలము. ౭. మజ్జ. ౮. తత్త్వావధానము, తత్త్వము ౯. మంత్రమూలాక్షరము, మంత్రభేదము. ౧౦. అవ్యక్తగణితభేదము ౧౧. ఋతువు. (వై. ని.) పుం. మాదిఫలము ‡

బీజరత్నము. సం. వి. అ. న. మాషకలాయము, వృక్షవిశేషము. ‡

బీజరేచనము. సం. వి. అ. పుం. జయపాల వృక్షము (విల్యమ్సు.)

బీజవరము. సం. వి. అ. పుం. చిక్కుడువిత్తు

బీజవాపము. సం. వి. అ. పుం. ౧. విత్తనముల విత్తుట

బీజవాహనుఁడు. సం. వి. అ. పుం. శివుఁడు (విల్యమ్సు)

బీజవృక్షము. సం. వి. అ. పుం. అసనవృక్షము. (రా. ని.)

బీజసువు. సం. వి. ఊ. స్త్రీ. భూమి, పంట వలంతి

బీజహర. సం. వి. ఆ. స్త్రీ. బీజహారిణి

బీజహారిణి. సం. వి. ఈ. స్త్రీ. మాయావిని, డాకిని ఇట్లే, బీజాపహారిణి.

బీజాంకురన్యాయము. సం. వి. అ. పుం. ఒకానొక న్యాయము. (చూ. న్యాయము.)

బీజాకృతము. సం. విణ. (అ. ఆ. అ.) విత్తఁబడి-దున్నఁబడినది. (పొలము.)

బీజాక్షరము. సం. వి. అ. న. మంత్రములో కూర్పఁబడు నక్షరము.

బీజాఢ్యము. సం. వి. అ. పుం. మాదిఫలము. ‡. (విల్యమ్సు.)

బీజాధ్యక్షుఁడు. సం. వి. అ. పుం. శివుఁడు (విల్యమ్సు)

బీజామ్లము. సం. వి. అ. న. వృక్షామ్లము, చింతపండు (వాచ.)

బీజి. సం. విణ. (న్. సి. న్.) ౧ బీజముకలది, (సమాసాంతమున నున్నప్పుడు) బీజమువలనఁ బుట్టినది. వి. న్. పుం. ౧ బీజాధానము చేసిన వాఁడు, ఉత్పాదకుఁడు. ౨ తండ్రి. ౩ సూర్యుఁడు

బిజెగొట్టు. విణ. పేచీకి [illegible]

సీ. తెవులుగొట్టు వయసు దీఱిన మొనిదొ రాజ
వఁ లినదిరొ [illegible]గట్టు వన్నె [illegible] ౩౯

బీజోదకము. [illegible] అ. న. [illegible] (శ్ర. ని.)

బీజ్యుఁడు. [illegible] ౧ [illegible] వలనఁ [illegible]ట్టినవాఁడు. [illegible] కులమునందుఁ బుట్టినవాఁడు

బీట. [illegible] (గొ) [illegible] పసము సాను స్ఫారమని [illegible])

సీ. నిర్ఝరప్రబలవేణికి [illegible] జత్రాలఁ జేరిన
గాచి పెనీటలెగయు [illegible] ౪౮

[illegible] జనుఁగిట్టునఁ బొసిన
[illegible] సెన్, బీటలతోడి వాతెఱయు.
వి. పు. [illegible]

[illegible], బీటగు, బీటతీయు, బీట లగు, బీటలుపోవు, బీటలెగయు, బీటవాఱు.

బీటగిలఁబాఱు=బీటగిలు. అ. క్రి. (బీటగిలు + పాఱు వ్యాప్తమున) బీటలుతీయు, పగులు

చ. ఇంకి బీటగిలఁ బాఱిన రేయి [illegible].
కు. సం. [illegible]

బీటగి(లు)ల్లు. అ. క్రి. (√బీట) బీటతీయు, పగులు

వ. [illegible] ఘనాంతరంబు
బీటగిల్ల నిశాటపు భేదనంబు లొక్కరయి
[illegible] భీమ. ౩. ౨౧౧.
(చూ. బీటగిలఁబాఱు)

బీట(లు)తీయు. అ. క్రి. (బీట(లు) + తీయు) పగులు.

(వ్యవ.) ఈ కుండలకు నేల బీటతీసినది. గచ్చు బీటలు తీసినది

బీటలగు. అ. క్రి. (బీటలు + అగు) పగులు

క. [illegible]గండు తుమ్మెదల కొదలు చెవుల నాటు
[illegible]టలగు దండంబులతోడ నీలా. ౩. ౧౦

బీటలుపోవు. అ. క్రి. (బీటలు + పోవు) బీటలు వాఱు, బ్రద్దలగు

సీ. భేరీధ్వనుల నింగి బీటలు వోకుండఁ గరిక [illegible]
[illegible]కరోత్కారము వదులు
భార. భీష్మ. ౧. ౧౧[illegible]

బీటలెగయు. అ. క్రి. (బీటలు + ఎగయు) బీటలు వాఱు, పగులు

ఉ. [illegible]భరంబు బీటలెగయ జేడి నిక్కు[illegible]
[illegible]డ్రువలు నిగిడించెదవు. నైష. ౪. [illegible]

బీట(లు)వాఱు. అ. క్రి. (బీట + పాఱు) బీటగిల్లు, బ్రద్దలగు

సీ. కడ బీటవాఱి కెవ్వడ వడు మోకతో
ముడిఁగి వాడిన రెమ్మలు వడఁకు చూప
[illegible]

ఉ. [illegible] గట్టు [illegible]
బీటవాఱితి, ఎప్పుడు కీలుగంటు దెఱియక
విటకంటకిగాసి యయ్యెపెన
వి. ప్ర. ౨. [illegible]

క. [illegible] బీటలువాఱఁ దివురుచిందముల [illegible]
హలంబులకుఁ గలంగఁబడెక ..
భార. విరా. ౪. [illegible]

సీ. పగిలి బీటలువాఱి తగడెత్తెఁ గుబుసంబు
తోరంపు బెల్లుల్లి తునుకలట్లు. భీమ. ౪. ౧౩౦

బీటిక. వి. బీట, పగులు

ఉ. మీటగుమీల నెల్ల మును ద్రిమ్మంగి [illegible]
బున నా సెకొండ [illegible]టికకంటఁ దోఁచు
[illegible]గ నేయబడి [illegible] పై జెలంగఁగా
ఆము. ౨. ౫౪.

సీ. ..పగులుడు బీటిక లంగు [illegible] గి పోషటము
దనర్చు ... ఆం. భా. ౨. ౧౩౦.
జ బీటికలెగయు.

బీటికలెగయు. అ. క్రి. (బీటికలు + ఎగయు)
[illegible]
సీ. వననీట గుప్పలించెను గళావతి యూర్త జగి
తాని బీటిక లెగయకుండ
[illegible] ౨. ౪౮

బీడు. వి. [illegible]. (క. బీడు. హిం. బీహడ్.) ౧. [illegible]న్న నిభూమి, కంచె.
ఉ. కోలం కనంగను బీడు నాం [illegible] నసా[illegible]
[illegible] యన వ్రహతభూమి [illegible] లెసఁగు.
ఆం [illegible]. ౨. ౬.
సీ. చేలం బోర్లను బీళ్లను జేరి చొచ్చి, పయిరు
పచ్చలు మేసి . యయా ౧. ౩౫
సీ. పాలివాటికిం గ్రొత్తచేలు దీర్పంగ బీళ్లం
జెటులు గొడ్డంటం గొట్టికొట్టి
ఉ. వారి. ౪. ౧౩
సీ. వంకలను డొంకలను బీళ్లం బాళ్లం జాళ్లం,
గుప్పలను దిప్పలను మళ్లం గుళ్లం గూళ్లం,
[illegible] . హంస. ౧ ౧౦౯
౨. వట్టిపోయిన యినుము. (శ. ర.)
(వా.) బీటికళాయి
విణ రిక్తము, వట్టిది
సీ. రుక్త లొటారంబు రిక్తబీడు, ప్రోల్లు నా
రిక్తాంగ్రి శోభిల్లు ఆం. భా. ౩ ౧౫.
[illegible] బీడుకాఁపు

బీడుకాఁపు. వి. (బీడు + కాఁపు) బీడునసుండు సేద్యకాఁడు.
ద.. నగరికిపొలంబున్నా, బీడుకాఁపునకు నాలుగు
పొల్లున్నా . . ద. శా. ౪. ౭౧౦.

బీతు. వి (సం. భీతిః.) వెఱపు, భయము
సీ... వెఱ యుత్తలము బీతు బెదరు బెగ్గి,లట
యాంజకి యుండిల యటన నధృతి యగు.
ఆం. భా ౧, ౧౩౩.

[illegible] తని బొసట గాం గొని, యూతులువల
నడెంచి జన్న మలర నొనర్తుక్ నీతలంపున
నిపు డేమియు నీ తునుపక యనుపు
మనిన [illegible]
[illegible] బీతుగుడుచు [illegible] ను [illegible]

బీతుకుడుచు. అ. క్రి (బీతు + కుడుచు) భయపడు
- వి[illegible]తము లైన వ[illegible] లవేశము లక్కడి
[illegible] మారి [illegible]
[illegible] ౩. ౨౩.

బీతుగొను. అ. క్రి. (బీతు + కొను) భయపడు
(చూ. బీతుగొ ఎ.)

బీతుగొల్పు(లుపు). స. క్రి. √బీతుగొను.)
[illegible] పెట్టు
- [illegible]సంగల బీతుగొల్ప కక్కస మగు
[illegible] జనుడంత నత్తఱిని
[illegible] నాటప్రసారమేయమల్.
కవిరా ౨. ౭౨.

బీద. విణ (సం భీతః) ౧. భయపడినది. (శ. ర)
వా బీదతనము ౨ నిస్సారమైనది
సీ [illegible]లపై పేహంబు చిక్క బీదవరంబు
[illegible] మచమనుండు
[illegible] నరుం డిట్లు సుట్టం[illegible]
వి పు. ౭. ౩౬౬.
వ...అంగకి [illegible]లందుం బొడగాపు బీదవరంబు
లను [illegible] కలరొక
[illegible] ౪ ౨౮
సీ బీదవరంబు [illegible]
[illegible] ౪౧౨
- దరిద్రుఁడు, పేదవాఁడు
గ [illegible] లిపి, యల్ల
నల్లన [illegible] చెర్చి దివక
[illegible] కాండైనం బొం
వుల [illegible] ౩. ౧౨౧

వి సన్న్యాసి

శీ గోణముచారి బోడ బీద గి కావులు
గలాడు సన్న్యాసి నా తెలుంగు యతి
నమాఖ్యలు సాం ని మూన ?

౫ బీదకన్నువడు. బీదతనము.

బీదకన్నువడు అ క్రి (బీద + కన్ను + పడు) దీని బలుపుచే సన్నగిలిన కన్నులు గలదగు

వెండ వులగింప లేక తనకేంబాడ లాండును
రెండు నేః వి పొడిమగి బీదకన్నువడి
బూడిద ండున బోశెబూ క పా కెడు
కొక ను వ్విస్ పాండు ౫ ౧౮

పా బీదగలచి గారె ని అత్యంత
తెల్పను

గీ స్నాన వెంవరి చుగ్రుడు ఎయి సేయు
నపుడు కగపా మున క ముడుగనపుడు
ఎందువద్రు. బొంతపై నుండు మ ఒ
బీదగతిచిగ బూరె యా బిత్తునకన
పేం ఎం ౧ ౨౧

బీదతనము వి (బీగ + తనము) ౧ అకితనము

చ ఎలిచిగ గకండు దిబీగతగ బ
గా తేరు దల ఎయి లోః తే గ
ఘ గి గి చెల్లె గోరా గనే
భాః ౯ ౨౩

౨ దారిద్ర్య దైన్యము

శీ అమృతం ౨ కి మ్మస బీ అ న
నడుంగ గా గ గా గనచు కొక డ
తా • ౩౬

బీభత్సము ణ (అ ౩ అ) ౧ ఎవ
బుట్టించునది గోతి గలిగి చు గి అ హ్య
కరము ౨ ౩ ౬ హ్యించుకొనునది
ఏవగించునది గోయునది ౪ (భీభత్స రఎవి
యమున) వికి కము వికారము గొందినది
(మవపు రెం వి ఆ పుం ౧ ఎవ రోగటు
గోత గుప్ప ౨ ఒక రసము (దీనికి
స్థాయిభావము జుగుప్స)

బీభత్సుఁడు ఎం వి అ పుం అర్జునుఁడు
(చూ ని కే ని)

బీభత్సువు ఎం విణ (త) ౧ చెడిపోయి
అ గ్యాకరమైనది గి బ ఒట్టించునది
ఎవగించుకొనునది గోయునది ౨ ౨
అర్జునుఁడు

గీ వీరులకు డు బీభత్సవిధము కలుగు
కార్యంబు సేతకు గ కి విరథంగల
గడఁఎడక బీభత్స యఁ గ బీ ను
ను నబిదా మయ్యె
వార విరా ౪ ౧౮

శ్లో చర్య కర్య భీభ న్న యుద్ధమ
కదంచన వ గ గ నప్యేఖ భీభ
రతి విశ్రుతి ౨ ౧ వి౧ (వా

బీయము వి బియ్యము తండులము

వ దేవరకు మధ్యాహ్న నివేద్యముగ
గు గ ముల బీయ వ
గ నా ౪ ౧౧

౧౮ బ వ్యమయి కంటక గుల్మళిగ
వులు బండు గోకి ఒ ౦ మంచితుప్ప
ట్లచ్చి తకాయ లంత అయి యరుణ
లయి కి గిమచుట్టు గారిద్రాణంబ లం
మధురంఎ లయి యుండు ద్రో ర గా వ
గారిద్రాభింబులయి క యల వారితంబు ం
యుండు చి ౧)

బీరగాఁడు ౧ బీరము + డు) క
వంతుఁడు

౧ తగరము వాఁడి చేసి పడతాఎసి గాక
బీరగాఁడు గాఁ బోగడెదు
శు సం ? ౬౮

బీరము వి (సం వీర్యము దీనికి వృత్తియుం
మావర్ణలోపము చూ బీరగాఁడు) ౧ శౌర్యము
పరాక్రమము.

క. బీరము లావును మిగులఁగ, శూరులు దఱి
తైనఁ దొడరఁ జచ్చిన చోటన్ .
భార. విరా. ౪. ౨౨౨.

గీ సురనదీపుత్త్ర వినుఁ డాతుఁ జూడ నర్ధరథుఁడ
నగు దీవులావు బీరంబు నరయ .
భార ఉద్యో ౪. ౨౩౭.

సీ పమ్మిన కృష్ణు బీరమ్ములు వొగడుచు నున్న
నీ వాలుక యొక్కఁడయ్యె బ్రయ్యావలయు
నాఱు బ్రయ్యలు గాఁగ
భార సభా ౨ ౮౧

౨ ధైర్యము
ఉ అమర్త్యవిభుండు భీతి యొఱుంగకుండ
నెడ బీరము సేయుచునుండె
నిర్వ ౬ ౧౪౩

క అని తలపోయుచుఁ గూరిమి, వనజాక్షులఁ
గూడి మునుపు వదలియు బీరంబు నిగుడ
మునివరు నాశ్రమ, వనమున కేతెంచె దివ్య
వనితామణి దాన్ చిత్రభా. ౨ ౧౧౩

ఉ బాణతనూభవుఁ డోడి పాఱె కార్యం
బున బీరముం దగవు వాఱడివోక.
భాగ. ౧౦. ఉ. ౪౧౬.

౩ అహంకారము, గర్వము.
క పోతిఁ దివిరి యరిగె బల్, బీరముచే వన
విఘాతలీల నెరపుచున్.. రాఘవ ౪ ౨౨

సీ. బీరంబుతో బిఱ్ఱబిగిసెఁ గాశ్మీరుండు.
పాంచాలి. ౨. ౩౨.

గీ. బీర మునఁగను బిగువు వద బింక మునఁగ, బరగు
గర్వంబు... ఆం. భా. ౨. ౨౨౧.

౪. బిగువు, కాఠిన్యము.

సీ. పడ మున్న పండ్ల సంపద పెంపు పాలిండ్ల
బీరం బనక సారె సారె దలఁచి . .
పాండు. ౩. ౬౨.

౫. గర్వోక్తి.
క. పవనజా గద యును నీ గాం,డీవమును నెటు
వోయె నంగడికిఁ, బాంచాలిం, దివిచికొని
వచ్చునెడఁ బలిమిత మెఱుఁగనె బీర ములు
పలుకుదు తోడ్తోన్
భార. ఉద్యో. ౪. ౧౯౯.

విణ కఠినము.
సీ. బీరంపుఁ జనుఁగవ బిగువు జాఱఁగఁ దాలె...
చంద్రా. ౧. ౯౭.

జ బీరగాఁడు

బీరాఁజు. స క్రి తుడిచి కుప్పచేయు.
(చి ని., ౪ ర.)

బీరిజము. వి (సం బీజః) అండకోశము.
గీ వృషణములు బీరిజములు నా వెలయు
ఆం. భా. ౨. ౧౩౬.

బీరు(వ)వా. వి అంతస్తులు గా అడ్డుఁల్ల లమర్చిన
బీగపు పెట్టె (౪ ర)
ఉ చెంగట బీరువాగముల చెల్వము గల్గిన
కేలిగేహ సీమన్ కువల ౫ ౧౦౨

బీఱ. వి ౧. ఒకానొక తీఁగ, కోశాతకి స్త్రీ.
(దీని భేదములు.-ఊరబీఱ, గుత్తిబీఱ, చేఁదుబీఱ,
నేతిబీఱ మొ॥)
సీ. బీకర బీఱ నా వెలయుఁ గోశాతకి ...
ఆం భా ౨. ౬౦.
గీ. బీఱపండ్లును బిచ్చుక బీఱపండ్లు . .
కాశీ ౩ ౬౯
గీ బీఱపువ్వులఁ బోనిటఁకి, సాలువాటులు
నిఁచి యాస్థానిఁ గట్టఁ అము. ౨. ౭౫

విణ పెద్ద (చూ. బీఱజెడలు మొ॥)
బీఱకాయచిక్కు = విడివడని సమస్య,
ద్వి ఎక్కడఁ దీరని యీ బీఱకాయ, చిక్కు
డా నీతనిచేఁ దీరుచెట్టు .
ద్వి. పరమ. ౫. ౩౬౨.

జ. బీఱజెడలు. బీఱవరము.

బీఱజెడలు. వి. బ (బీఱ + జడలు) పెద్దజడల
మొత్తము.
క. కేశాకోశపుఁ దీఁగలుఁ, చేరికలుఁ గశాస
ములును బీఱజడలుఁ దాఁ, దాలు మ
టెట్లొకొ ... కళా. ౩. ౬౨.

రము. వి (బీఱ+నరము) పెద్ద నరము

సీ. తెలంగునన్, బేలగు మూఢవాక్య
మును బీఱనరంబుల తోడి కుక్షియుం,
దూలెడు వక్రదంతముల నోరు ను గల్గి
యొకండు పుట్టినన్ . వి పు ౨ ౧౩౪

ఉసురెల్లి చందమున నొక్కట బీఱ
నరాలు దేరఁగా మనుచ ౪ ౩౭

పిఱుముల చూపులం దఱచు బీఱనరంబుల
గల్గు రూపమై ఉ హరి ౨ ౧౨౬

. అ క్రి ౧ ప్రలపించు, ప్రేలు

అతిమతి రుద్రు నెంత చెడనాడెదు
సోమము ద్రాగి యున్మత్తుడవై, యెఱుఁగక
బీఱెదో కు సం ౨ ౧౬౧

(బీఱు అపను క్రి)

౨ రేఁగు, చెదరు

క. ప్రూరపుఁ జూపులన్ నిడువ కోఱలు
నుగ్రపు మోము నెత్తుటన్, జేరిన కోరమీస
ములు బీఱిన వెండ్రుకలుం గల్గియు,
పాఱిన బ్రహ్మరాక్షసుఁడు
భోజరా ౪ ౧౧౫

ౘ ౧ అధికము (చూ బీఱెండ) ౨ బల
హీనము. (చూ బీఱువాఱు) ౩ వ్యర్థము
(చూ బీఱుపోవు)

బీఱుపడు, బీఱువాఱు, బీఱుపోవు
బీఱెండ

పడు. అ క్రి (బీఱు + పడు) ౧ గిలుగురు
ను

. తలిరుఁ బులుఁగు పిలుపని, పేరఁట మేలె చి
చెవులు బీఱుపడన్ వేసాఁగ చెప్పఁగ
వేం పంచ ౧ ౯౭౨

౨ వ్యర్థమగు.

౨ తలఁపులు చిక్కి బీఱుపడి తొల్తలు పెల్ల
గిలంగ హరి. ఉ. ౩ ౭

వాఱు. అ క్రి (బీఱు + వాఱు) ౧ బల
హీనమగు, నిస్సారమగు. ౨

సీ. రాధాసుతుం డర్గగణుఁడు కుండలములుఁ
గవచంబుఁ బోవుట కారణము గ బీఱు
వాఱిన వాఁడు భార ఉద్యో ౪ ౨౩౪

౨ ప్రలాపించు, పలవించు

గీ. వంకరైన తలం బెల్ల వసుమతిని, యరయ
మృత్యుపదం బగు వార్జవాన్వితంబు బ్రహ్మ
పదం బిగతి తధ్య మేల, యీ యఱతాఱతలం
పుల బీఱువాఱ భార ఆశ్వ ౧ ౧౦౭

శ్లో. కిం ప్రలాపః కరిష్యతి
సం భార అశ్వ ౧౧ ౪

౩ రేఁగు, చెదరు

ద్వి. ఈఁగ పైఁ బడ జాఱు నీ యెఱుకువదన,
బాగైన పాపట పై బీఱువాఱు
ద్వి హరిశ్చ పూ ౧౬౦౧ పం

బీఱుపోవు. అ క్రి (బీఱు + పోవు) ౧ బల
హీనమగు, నిస్సత్త్వమగు

గీ. బీఱుపోయి రస్యఁబులు మాఱు మొగము
వడిన భార భీష్మ ౩ ౨౫౬

వ. ఉద్యానంబులన్ జానుమం జను సమ్మవాః
, రఘుని రఘు వేగఁబునకుఁ గాక నీరువట్టునం
బీఱుపోయి సైనికు లంతనంత నిలిచిరి
కృ శకుం ౧ ౬౬.

ఆ. మంత్రివర్యు, లౌకఁడు సనిన ద్రోవ
నొక్కఁడు వోవక, బీఱుపోయి పదరి
పాఱుటయును ఉ రా ౩ ౨౪౪.

౨ జంకు, వెనుదీయు

మ. కని రాధేయుఁడు దివ్య బాణ నిహతిం
గౌంతేయు సైన్యంబు నెల్లను నొప్పించిన
బీఱుపోయి వది భార కర్ణ ౨ ౩౬౯

చ. ఇంచుక సైఁచి పెనంగ నోపినన్, నిలు
వక బీఱుపోయినను నీవు కనుంగొనఁ గూల్తు
మిద్దఱన్ . హరి. పూ. ౯ ౫౬.

౩. పరాఙ్ముఖుడగు, విముఖమగు.

సీ. కవ్వడి యేచి మార్గణ చయంబుఁ బెల్లడరిం
చిన బీఱుపోయి.... భార. కర్ణ. ౨. ౨౩౭.

శ్లో. విముఖీకృత్య సమరే సుశర్మాణం ధనం
జయః సం భార కర్ణ ౪౭ ౪౨

సీ కౌఁగిలించిన లోను గాక వెగ్గలమైన
భీతిచే మిక్కిలి బీఱువోయి
మొ రా బాల ౬౪

౪. వ్యర్థమగు, వృథాయగు, విఫలమగు

సీ పెరిగి దట్టంబులై బీఱువోక తనర్చి సకల
సస్యములు దున్నకయ పండు
రాజ చ ౧ ౫౬

గీ ప్రతినవబ్రహ్మచర్యాప్తి భవ్యతరత, పోబ
లంబునఁ గడు బీఱువోని గోఁచివాఁడు
హ న ౪ ౧౭

గీ. బీఱువోయె ననంగమ మీఱు వ్యర్థ, మాయె
ననుటకు ఆం బా ౩ ౧౧౨

బీఱెండ. వి (బీఱు + ఎండ) వెంపగు నెండ. తీక్ష్ణమగు నెండ

సీ బీఱెండ తాఁకున బీటలువాఱిన పచ్చిగోడల
మాడ్కిఁ బగిలె దిశలు
వార ఉద్యో ౪ ౧౧౮

సీ సమీరణుండు, పుట్టి తీవ్రత నేఁచ బెట్టుగాఁ
జఱచుచు విసరె బీఱెండతో నెసఁగె
నుమ్మ హరి భ్రా ౬ ౧౭౦

సీ విప్రప్రతీపంబైన నీ ప్రతాపంబుతో
పొమ్ముకుందాడె బీఱెండ వేఁడి
నైష ౮ ౯౧.

బు

బుంగ. వి చిన్నమూతి గల కుండ.

ఉ పన్నీరపరంజి బుంగలను నించి
వేం పంచ ౪ ౩౪౧.

గీ గల్లుబుంగయును బూని తనమేని పొల
సుకంపు, లలముకొన వీరబాహునివాహ్య
యమున, కపటచండాలవేష సంకలితుఁ
డగుచు. హరిశ్చ ౪. ౨౧౩

గీ. పాలుపు మీఱంగఁ దృణరాజభూరుహా
ముల, యగ్రముల నున్న బుంగల యాస
వంబు, నొడిచికొని తెచ్చు . సురా. ౫౬

జః బుంగనామము, బుంగపురువు

బుంగనామము. వి (బుంగ + నామము) నడ ఎడము లేక తీర్చిన తిరుమణి. (శ ర.)

బుంగపురువు. వి (బుంగ + పురువు) క్షుద్ర జంతువిశేషము.

సీ గులకరింతయు నీరుగుట్టు శంఖనఖంబు ఫ
ణాని నసిమిరి బుంగపురువు
హంస ౪ ౧౭౬ (క్రొత్త ప్రతిపా)

బుక్క=బుక్కా, బుక్కాము. వి (క బుక్కి హిం బుక్కా) గందవొడి, సుగంధచూర్ణః పటవాసకము (వస్త్రములకు వాసన కట్టె గందవొడి శ ర)

సీ. కలితమై తరుముఖ సలితమై విరిధూళి నెఱఁ
గొక్కపు బుక్క నింప వలదు
అచలా ౨ ౭

బుక్క. సం. వి. అ స్త్రీ ౧ గుండె, హృదయము. ౨. అగ్రమాంసము. (సం.వి.స్ పు అని వాచ)

బుక్కనము. సం. వి. అ న. ౧. మొఱుఁగు, అఱచుట, కూపెట్టుట ౨ మృగముల కూఁ కుక్కమొఱుగు

బుక్కము. సం వి అ పుం న ౧ హృదయమందలి మాంసపిండము, గుండె (క్రొత్త. నందు ప్రసిద్ధమైన మాంసము) ౨ అగ్రమాంసము ౩ హృదయము. ౪. ఛత్తుక అగ్ని ౫ రక్తము వి అ పుం. ౧ మేఁక ఛాగము ౨ సమయము

బుక్కసుఁడు. సం వి అ పుం పుల్కసుఁడు చండాలుఁడు

బుక్కా = బుక్క.

సీ. పునుఁగుచట్టంబులు బుక్కార జంబు
పొంక మగు మగిలల పొంతఁ దరలి
హంస. ౧. ౭౦

గీ గంధచూర్ణంబు చెలఁగు బుక్కా యనంగ,
గంధవొడి యనఁగాను బుక్కా యన
భవ ఆం భా ౨ ౧౬౨

౨ బుక్కావాఁడు

బుక్కాము = బుక్క. వి గంధవొడి
రగడ చెలఁగ యీ గేదంగి నీకె బుక్కాము
చిలుకు పుప్పొళ్ల చెంచెతల బుక్కాము
మను ౪ ౩ ౭౮

శా అక్కా యీ గురివెంద పందిరుల చాయం
గంటివే మంజరుల్ గిక్కాలంకష
కాంతితో మనల నుద్దేశించి సౌరభ్యముల్
బుక్కాముల్గ నొసంగుచున్
విప్ర ౨ ౬౦

బుక్కారము. సం వి అ పుం ౧ సింహగర్జనము సింగిపుబొబ ౨ మృగముకూఁత

బుక్కావాఁడు. వి (బుక్కా + వాఁడు) గంధవొడి లోనగునవి అమ్మువాఁడు (శ ర)

బుగడ = బొగడ. వి (శ బుగడి) ౧ ఆఁడువారు కొన చెవిని ధరించెడు భూషావిశేషము
సీ అలిక మంటెడు ముంగురులఁ గెంపుబుగడల
చెవిచాయ కడుకొన దవుల దువ్వి
సమీర ౩ ౨౦౭

చ బుగడలు సాను తీఁగె మెఱుపుల్గొను
కమ్మలు సొగసు దలిర్ప నచ్చెలియ
సొమ్ముల నెమ్మెల నొప్పు నెంతయున్
హంస ౨ ౧౮౮

౨ బుడిపి బొప్పి
సీ ఒగిదొట్టి మిట్టలై బిగువులై బుగడలై మొగ
డలై నిగనిగన్నిగల సొగడి
నరస ౫ ౧౧౩

౩ తటాకజలనిర్గమస్థానము చెఱువులోనుండి
నీరు బయటకు పోవు తూము
గీ కర్ణభూషణమును దటాకజలనిర్గమస్థలంబును
బుగడ నా మనుచు నుండు ఆం భా
౩ ౫౪ (ప్రాఁతప్రాఁతప్రతులపా ఠొదగ
క్రొత్తప్రతిపా)

బుగబుగ. వి (శ బుగబుగా) ౧ (నెత్తురు మొదలగునవి) ఒలుకుట పొంగుట మొదలగు వానియందగు ధ్వని కనుకరణము
చ చేతినాఁగటం దగిలిచి కోఁర కత్తి
బెడిదం బడరన్ నడుగ్రొత్తి మొత్తివన్
బుగబుగ నెత్తు రొల్క నిల బోరగిలం
బడె భాగ ౧౦ ఉ ౯౮౩

సె బుగబుగ మంచు గర్భజలపూరము ఘూర్ణిల
హర ౬ ౬౨

ద్వి మొగమున కేవురు మురువు నటింప బుగి
బుగ నిగుడ నూర్పుల బొగి లెగియ
ద్వి వారిశ్చ పూ ౧౧౫౬ పం

౨ పరిమళము వ్యాపించుట కనుకరణము
సీ బుగిబుగి వాసనల్ నిగుడంగఁ గెమ్మోవి
యది పెంచ్చి మోము ముద్దాడ వలదె
సారంగ ౨ ౯౭

ద్వి బుగబుగ వను తావిపువ్వుల పరి లలిత
మౌ ఒటుపుబిళ్లలనూర్యపుటము గలచందు
వయును
ద్వి శ సా ౧ ౨౧ పా ౧౫ పం

చ బుగబుగతావులం బొదలు పుప్పొడిచే మక
రందధారచే విప్ర ౩ ౨౬

౩ పరిమళము ఐశ్వర్యాదులవలనఁ గలుగు
మిట్టుపాటు
సీ మృగనాభి నికరంపు బుగబుగల్ గను
చోటఁ జదలేటి తుంపురుల్ చదరు చోట
మనుచ ౩ ౧౧౧

సీ మృగనాభి తిలకంబు బుగబుగల్ గల
లలాటముపై మృదూర్ధ్వపుండ్రంబు దీర్చి
విజ వి ౨ ౭౧

గీ ఇంకిట్టి సమయ మెవ్వరికి లేదు నేఁటి
యామిని బుగబుగల్ నీకు సరసమె, కాల మిటు
వలె నుండునే కాలకంఠ,కంఠ గరళ కళంక
రాకాశశాంక కా వి ౮ ౫౦

బుగులు. అ. క్రి వ్యాపించు.
సీ నెమలికంచి, సురటీలు కర్పూరచూర్ణ
తాంబూలంబు లగరుగంధము కావి బుగులు
జాజి, పన్నీరుచెంబులు . .
సావండో ౧. ౧౩౮
వి. గుప్పునకొట్టువాసన, సువాసన (చూ బుగులుకొను)
జ బుగులుకొను, బుగులుపుచ్చు, బుగులువోవు.

బుగులుకొ(ల్కొ)ను. అ. క్రి. (బుగులు + కొను-స్వార్థమున) ౧. వ్యాపించు
సీ బుగులుకొంచును దావి దగ నామతించు
కస్తురిజీనిబ్రాతల దుప్పటములు
యయా ౪ ౧౨౦.
చ విప్ర మిథునంబుల కిచ్చిరి దివ్యవాసనల్,
బుగులుకొనంగఁ జేసి నయపూర్వ మనో
హర వీటికావళుల్ రాజ. చ. ౩.౧౮౦
ఉగడ కొమ్మ యిక్కడ బుగుల్కొని యొ
నేలాలతలు ఉ రా ౬. ౬౧.
౨. అతిశయించు, విజృంభించు
గీ దంటమోములదేవర దనివి దీఱ, బుగులుకొని
పెక్కుఁ దద్ద యబ్బురము గాఁగ
అచ్చ. రా యు ౨౮౦
వ జిగి మిగులు తీగలదోర నిగనిగల మిగుల
బుగులుకొను నెగులునస్ వసు ౪ ౨౩
౩ చిప్పిలు, పైకిలేచు
ఉ వీలక కాల జిహ్వికుముఖ వీరులు మున్న కుశా
శుగాహతిన్, గూలిరి రక్తధారలు బుగు
ల్కొన లక్ష్మణుబ్రహాల
జై భా. ౬ ౧౯౩.

బుగులుపుచ్చు. స. క్రి. (√బుగులు పోవు) బయలుపఱచు.
ద్వి ఇం కొక్కభయము, పుట్టుచున్నది
మాకు భూపాలపుత్రిఁ, బట్టి రాజులు గాకఁ
బఱచి రటంచు, బుగులుపుత్తురో మీరు
పురిలోన వనుచు...
నవనాథ. ౩. ౧౫౧. పొ. ౧. పం.

బుగులుపోవు. అ. క్రి. (బుగులు + పోవు) బయలుపడు (చూ. బుగులుపుచ్చు.)

బుగులుబుగులు. వి (క బుగిల్ బుగిల్) నీళ్లు కొం॥ పై కెగయుటయందలి ధ్వని కనుకరణము.
వ బుడబుడాను కారంబులై బుగులు బుగు
ల్లను చప్పుళ్లతో నురువులు గట్టుచు జలంబు
లుప్పరం బెగయ . భాగ. ౮ ౫౫
వ మిగులు వగల బుగులు బుగులున సెగవి
రొగవి మనుచ. ౩ ౯.

బుగుల్లు. వి. మండుటయం దగు ధ్వని కనుకరణము.
ద్వి. పొడఁగాంచి నందనుఁ బోడఁ గానలేక,
కడుపు బుగుల్లనఁ గడఁగు శోకాగ్ని,
నడలుచు . నవనాథ ౨ ౯౧. పొ.
(భుగల్లన ముద్రిపా.)

బుగ్గ¹. వి (క బుగ్గి) ౧ చెక్కిలి, దౌడ, చెక్కిలి లోపలి భాగము
వ ఇప్పుపూ కొంగ్గలం బోని బుగ్గలందు
మనుచ ౩ ౨౮.
వ వనదేవతల్ సురన్, ధరవతుశాఖు పెల్లను
నవల్ గనఁ గ్రాయఁగ నించు బుగ్గలన్,
దొరసె మధుప్రపూర్ణత మధూకములం
బృథు పాండుపుష్పముల్
ఆము ౫ ౧౨౫
సీ పుక్క పుక్కిలి బుగ్గ నాఁగ గండూష
మా ఆం భా ౨ ౧౪౩.
జ బుగ్గరించు.

బుగ్గ². వి. (క. బుగ్గె త. పుక్కై) ౧. సంతత ధారగా నీరుపై కుబికెడు పర్వతాదులందలి స్థలవిశేషము.
వ. మఱియుఁ బ్రతిబింబితారుణ తరుణ కిరణం
బుల నిగ్గుల దేరు నీరు బుగ్గలఁ జెన్నారి
వినోదపరాయణంబులై వడయాడు కాటుక
కొండలకరణి... చంద్రా. ౨. ౮౪.

సీ. ఊటకాండము బుగ్గ యుదకంబు జల
పుష్కర్ణము నదప్రవాద శంబరంబులు .
కాశీ ౩ ౨౨౪.

౩ బుద్బుదము, నీటిబుడగ

సీ. ఉబ్బు బుగ్గలు గబ్బిగుబ్బలు గాఁగ విస్తృత
మైన తరఁగలు దరులు గాఁగ
యయా ౨ ౪౨.

క పురి రాకొమరుల కీర్త్యం, బరవాహిని
భుజగపురికి బలువిడిఁ జని యం, దిరవుకొన
నెడము చాలమి, మరలినతటి బుగ్గలన
నమరు సౌధంబుల్. సాందు ౧ ౧౦౪

ద్వి గగనాంబు రాశి బుగ్గలు పుట్టి యడఁగు,
పగిది తారలు పలపలఁ గ్రుంకఁ దోఁచఁగ..
ద్వి. పరమ ౪ ౩౧౫ పా

బుగ్గరించు. అ క్రి (√బుగ్గ) ౧. బుగ్గ
లుబికించు

ద్వి బొమ లెత్తైచుచు బుగ్గరించుచును, దమ
కించి దాఁటుచు దండ యిచ్చుచును
పండితా పర్వ. ౩౪౧ పా.

౨. కొంచెము వికసించిన దగు.

ద్వి క్రిగ్గాలి దూలఁ దాకినఁ బొంగి తుదలు,
బుగ్గరించిన యట్టి మొగ్గపుష్పములు
బస పు ౪. ౧౨౬

బుగ్గి. వి బూడిద, దుమ్ము, ధూళి
(మన్మథదూషణము) గీ . తెరువరులను, బూని
రేఁకుశ నీపూన్కి బుగ్గిగాను ..
నీలా ౩ ౧౬.

గీ దుమ్ము దువ్వ దుమారము త్రుమ్ము తుమురు,
దవ పదటు బుగ్గి నాఁగను దనరు ధూళి
ఆం. భా. ౨. ౨౨౦

బుగ్గు. వి. ౧. పరిమళము వ్యాపించుట కను
కరణము.

ఉ. డగ్గఱి మేదినీ పరి బృఢప్రవరుండు సువర్ణ
పాత్రలన్, బుగ్గన దివ్య సౌరభవిభూతి
దొలర్పఁగ సాక్కరించె .
హైష. ౮. ౧౦౮.

౨ అకస్మాత్తుగా పుట్టుటయం దగు
కరణము.

ద్వి. విపినాంతరంబున విహరింప నంత, ర
తదీయ వనోపకంఠమునఁ, బొలుపొం
నిలో బుగ్గనఁ బొడిచి
పండితా పర్వ ౩౮౬

బుచ్చి. విణ చిన్న, అల్పము (శ ర)
జ బుచ్చిగాఁడు, బుచ్చివాఱు

బుచ్చిగాఁడు. విణ (బుచ్చి + కాఁడు)
వాఁడు (శ ర)

బుచ్చివాఱు. అ క్రి (బుచ్చి+పాఱు)
పోవు (శ ర)

బుజి. వి (సం భుజః) ౧ బుజము

చ ఉత్పల చ్ఛదో,జ్జ్వలతకు గో
బిసవల్లి సముద్భవ సౌకుమార్యకుం,ద
కంబుజల్ బుజలు తత్పురి కన్యన
లెన్నఁగాన్ గమ ౧

౨, వస్త్రపుతలనము

వ కందర్పకళల చెన్నునం బూవు
యొత్తున సోగ తీఁగెలబాగున బ
బుజంబులను పాఁడు ౩

౩ సున్న (చూ. బుజయిడు)
జ బుజయిడు, బుజవైచు

బుజపత్తిరి. వి (సం భుజపత్రః) వృక్షవి
ఒకానొక చెట్టు (శ ర.)

బుజము. వి. (సం భుజః) బాహువు

సీ ఒంటికాల బుజంబు నూర్ధ్వంబుగ
తడవుగా నిలుచుండి తప మొనర్చు
హర

క. గొబ్బున లేచి బుజంబులు, ద
ఱచుకొని నీలా ౩ ౬౨

సీ. భుబసమాఖ్య యగు బబ్బుచట్ట బుజం
ఆం భా ౨

బుజాలు మూఁడగు = ఒడలుపొంగు

ుగవానిఁ గనిరి కంబుదు, పగవానిం బోని
నిఁబట్టపుదేవుల్, జగతీనాయక నావుఁడు
ముగ మొక యింతయు బుజాలు మూఁడయి
వే...న్ సారంగ ౧ ౩౯

బుజము పుట్టువు.

పుట్టువు. వి. (బుజేము+పుట్టువు) బాహు
క్షత్త్రి)యుఁడు
తనయుని పట్టున కత్తులఁగున,
డయి పుట్టువుకుజ్జ బెబ్బులులఁ దెచ్చి,
నియుఁ బూజ లొసంగి యత్తపసిరాయఁ,
తఁ దా జన్న మొనరిఁచు వదనునందు.
ఆప్ప ౦ బాల ౧౨౩

డు. అ క్రి (బుజే+ఇడు) టున్నమట్టు
గువ ఉ...గంబు లెల్లను దగ సృజించి,
ఁతఁ దపేప్పప్పు చూచుచో నబ్జభవుఁడు,
క్రై లోఁమచున్న మధ్యంబునందు,
జయిడిన చందమున నాభి పొలుచు మిగుల.
భోజసుతా ౨ ౨౭

కృపుఁ విచుఃఖమ్ములఁ, దనరార
సావధాన మతిం గి,న్గొని కా
క్క దబ్బఱ,యని బుజయుడు పరిది
గిన కలకున్ చంద్రా. ౪. ౧౩౨.

చే. స క్రి. (బుజేలు+ఖైచు)
ట్టు, కుండలీకరించు
ంభరాభోగ వివిధమూర్త్యంతర స్ఫురి
నుభావంబు బుజలుకైచి
పాండు ౨ ౧౧.
రి నిల్చినయప్పు ఐవిరె వ్రాయఁగ
యి బుజకైచె వేమాళ్ల పూటలెక్క
బహు. ౫. ౯౭.

ు = బుజ్జవము. వి ఉపలాలనము.
జ్జగించు.)

స క్రి. (√ బుజ్జగము. క. బుజ్జఇకు.)
లాలించు.

గీ. పోసి రా యెల్లవారి కాపోకనములు, నారగిం
పుఁడు లెండు మీ కమృతమస్తు, ప్రొద్దు
పోయెను జాం డని బుజ్జగించి, మ్రొక్కి
యంజలి యొత్తె నమ్మదుక పఙ్తి.
భీమ. ౨ ౧౩౪.

ద్వి. లజ్జయు సిగ్గును బుజ్జగింపంగ .
బస పు. ౪. ౧౯౪

క గామను కోక ముడుగఁగఁ, గృతమతి
బోధించి బుజ్జగింపుఁడు మీరల్.
భా రా. కిష్కిం. ౭౮౧

౨. స్తుతించు, పొగడు.

సీ వాక్యాసనుం డనువాని నిక్కంబుగా నల
బ్రహ్మదేవుఁడే యని నుతింతు, శ్రీనాథ
విఖ్యాతిఁ జెన్నొందు బుధవర్యుఁ బురుషో
త్తముఁ డటంచు బుజ్జగింతు. కృష్ణ. ౧ ౧౧.

బుజ్జగింత. వి (బుజ్జగించు) ఉపలాలనము
ద్వి. బుజ్జగింతలుఁ బొరి బొంకు మాటలును,
మజ్జాతు లగు వారి మాటలు గావు
ద్వి వారిశ్చ ఉ. ౭౭౪ పం

బుజ్జగింపు. వి (√బుజ్జగించు.) ఉపలాలనము
చ కూరిమి చాలఁగఁ బుట్టఁ జేయు నేర్పులు
గడ లేని కూటములఁ బొందగు మాటల బుజ్జగిం
పులన్, గలసి పెనంగి రొక్కటను గాంతుఁడు
గాంతయు నొక్కభంగులన్ ధనా ౨ ౯౦

బుజ్జవము = బుజ్జగము. వి. ఉపలాలనము.
క దానికిఁ జేరు సుద,ర్శన యన్నరనాయ
కుండు సంప్రీతి మెయిం,బెనిచి తన యగ్ని
హోత్రం,బునఁ బరిచర్యలకుఁ బనిచె బుజ్జ
వములతోన్. భార. అను. ౧. ౪౭.
చ. చెవుడుపడంగ నల్గడలఁ జేరుచు న న్నొక
డెందు చేసి మీ, రిది యది యంచు బుజ్జ
వము లిన్నియు చెన్నఁగ నేల.
కు సం. ౭. ౭౪౭.
దండకము బుజ్జవం బొప్పగా బొజ్జలో .
నొక్కపజ్జన్ జగజ్జాలముల్ ...
కాశీఖ. ౧. ౯౨.

బుటా. వి. (హిం. బుటా.) వస్త్రముల మీఁద నేయు పువ్వు

ద్వి. జరి బుటా చీరయు జాళువా అవికె
ద్వి క సా ౧ ౧౮. పా ౨ పం.

బుటుకు. వి. మునుగుటయం దగు ధ్వని కనుకరణము

సీ. కమలాప్తుఁ డుదయింపకయు మున్న బుటు
కున మునుఁగు సంగమతీర్థమునకు నేఁగి .
పాండు ౫ ౨౮౬

బుట్ట = బుట్టి. వి (సం పుటః, క. బుట్ట) పుష్పాదు లుంచెడి కరండము (శ ర)

సీ. పిల్ల పల్లిక నాఁ బ్రసిద్ధ విశేషమా బుట్ట
పుట్టిక పుట్టి పుటిక యనఁగఁ, దనరును బిట
కంబు ఆం భా ౨ ౨౩౯

(పుట్ట అపముద్రి, బుట్టివ్రాఁత, ప్రాఁతప్రతిపా.)

బుట్టి = బుట్ట. వి (సం పుటీ, క. బుట్టి, బుట్టె) పుష్పాదు లుంచెడు కరండము

శా. తారాప్రోష్ఠులఁ గాలనాథుఁడు వియద్వ్యా
రాశి వేఁటాడి ప్రాప్తారంభం బను బుట్టిఁ
బెట్టి నులివాయం గుంజి యీఁ దాఁటెఁ
జెన్నారన్ వైచిన జాలదో యనఁగ శోభా
కింకనత్వంబునన్, దారా నాయక మండలం
బమరెన్ నస్త్రగావ కూటంబునన్
కాశి ౪ ౯౬.

సీ పెట్టెసారము పట్టి బుట్టలోఁ దులపిని జత
నంబు భానువాసరము తీపు విప్ర. ౩.౪౪.

సీ. గణనమీరిన శార్ఙ్గి గుణములు హృదయ
సంపుటి నించు క్రియ విరుల్ బుట్టఁ బెట్టి ..
పాండు. ౨. ౧౪.

బుట్టిక = బుట్టి. వి. (సం. పిటకః. బుట్టి + క స్వార్థమున) బుట్ట

ద్వి. కలవరంబుల బుట్టికలఁ జేతఁ బట్టి .
ద్వి. శ. సా. ౨. (శ. ర.)

బుటె. వి. తులసాధన విశేషము.

గీ. గొరకను సుగాలమును గ్రద్దగోళ్లు బ
చూరి బాడా ధరించు నవ్వీరుఁ డెవ్వఁడు
హంస. ౧. ౨౦

బుడకోడి. వి. నీరుకోడి. జలకుక్కుటము.
(శ. ర ప్ర

బుడగ = బుగ్గ. (సం. బుద్బుదః శ. ర) బుద్బుదము

(వ్యవ) ఆ నీటిపై బుడగలు తేలియున్నవి

బుడపోల. వి వనకంటక గుల్మవిశేషము. కై
(చి ని

బుడబుడ. వి ౧ క్రుక్కుట నీటినుండి పైకి
లుట మున్నగువానియందలి ధ్వని కనుకరణ

క బుడబుడ నెత్తురు గ్రక్కుచు, విడిచె
బ్రాణములు దైత్యవీరుం డంతన్
భాగ ౩ ౪౦

క రుధిరము వాతిం, బుడబుడఁ గ్రక్కుచు
యసుర ప్రాణిమిం బడిరయున్
సమీర ౧ ౧౪

గీ బుడబుడ ధ్వని నెపలు బుద్బుదములందు
మనుచ. ౪ ౧

ద్వి పొడఁగన్నవా రెల్ల బుడబుడఁ బొక్క
నడలుచు మగిడి గృహంబున కరిగ
నవనాథ ౨ ౧౦౧. పా ౪ ప

౨ బొబ్బలు లేచుటయం దగు ననుకరణ

అ అడుగు లెండ బుడబుడఁ బొక్కి
నిర్ఘరాంతరముల నిలుచు భార ౮
౨. ౯౪ (శ. ర పా పొడవడ-ముద్రిపా

బుడమ. వి. ౧. ఒకజాతి చేఁతిదోస, తిక్తోర్వా
భేదము. కై.

ఆ. వచ్చి వీరు వారుఁ జొచ్చి విచ్చల
బుడమతోట పెటిబుచ్చినట్టు, లేదుదినము
దనేక వస్తువులును, గొనుచు నేఁగి
గొనలు పొఁగ హ్వా. ౭. ౯

సీ తిక్తోర్వారుక యనఁ జేఁతిదోస యన
తెలఁగుచుండు, బుడమ నాఁ ద
మొప్పు ... ఆం. భా. ౨.

౨. సస్యవిశేషము. (బుడుము అని. శ. ర.)

సీ. చిరుతరి పచ్చగన్నెరు తీఁగమల్లియ బుడుము
రాజనము నాఁ బొలుపుగాంచు, వ్రీహి
భేదంబులు. అం. భా. ౨. ౨౩౪.

౩. ౧. ధాన్యవిశేషము

ఉ. బాడములు పొంగఁ బ్రాలు
హంస. ౪. ౧౨౭

బుడమము. వి. పొదలు

(వ్యవ.) వాఁడు నాలుక బుడమునకుఁ బెఱుకు కొని చచ్చెను. నీ చెవులు బుడము అంటఁ గాఁగోసెదను. (శ. ర. ప్రా.)

బుడి. ౧. తొట్రుపాటు. (చూ. బుడిపడు.)

౨. బుడిపడు.

బుడికిస్సు. వి. బాలక్రీడా విశేషము. (శ. ర.)

బుడిగ(గె). వి. ౧. బుడ్డి, చిన్నమూతి గల చిన్న కుండ

గీ. పాల బుడిగెలు వడిసెల ప్రాఁతమెట్టు ...
హంస. ౨. ౮౯.

గీ. కాఁగు మజ్జిగముంతయుఁ గడవ గూన, బాన
కెసలయు బుడిగెలు పరపుచట్టి ..
హంస. ౫. ౧౧.

గీ. అల్పముఖ భాండ నామధేయంబు చెలఁగు,
బుడ్డి బుంగ బుడిగ నాఁగ ..
అం. భా. ౨. ౨౪౯.

౨. కమండలువు.

సీ. పొసఁగుఁ గమండలు బుడిగ యనంగను
బుడ్డిగ యనఁగను బుడ్డి యనఁగ, బోశె
నాఁగను ... అం. భా. ౨. ౧౮౮.

౩. ఎద్దుమీఁది కొకజ్ఞఘ్ర పిద్ద. (శ. ర. ప్రా.)

బుడిగి = బుడుగు. విశే. వామనుఁడు, పొట్టి వాఁడు. (శ. ర. ప్రా.)

సీ. బుడుత గుజ్జు బుఱుక బుడిగి... అం. భా. ౨. ౧౨౩. (బుడికి ప్రాఁత ప్రతిపా.)

బుడిపి(డ్పి). వి. ౧. దేహమునందు ఉబ్బుగా లేచెడు బొప్పి. (శ. ర.)

సీ. దళ మెక్కి గాత్రంబు చెలువు దప్పక
మున్న బుడుపులు మేన నేర్పడకమున్న ...
కాశీ. ౩. ౧౮౮.

క. పిగ్గువడి నిడుద బుడుపులఁ, బొగ్గువలెం బడిన
వజ్రముం గని సురరా, జగ్గణముతోఁ దన
ధృతి, యుగ్గువడన్ జే పితామహునికడ
కరిఁగెన్ కళా. ౧. ౨౦౯.

౨. వృక్షాదులం దేర్పడు గ్రంథి, ముడి

గీ. కంతి కణింతి బోటు ముడి గుబ్బ బుడిపి
ముడుత యనంగను బొసఁగు గ్రంథి..
అం భా. ౨. ౮౪

చ. నడుమ సరింత లేక మలినంబును గూడక
లోను క్రిందుగాఁ, బుడుపులం బోక
ఒప్పెడు రుచి చిప్పలోఁ బడిన యా ఘన
తోయకణంబు ముత్యమై, పుడమి ననర్ఘ్య శ్రీ
రత్నమునఁ బోలు సముజ్జ్వల కాంతి చంద్రి
కన్. రత్నపరీక్ష. ౪౮.

బుడిపె. వి. !

ఆ. తిలలు చల్లి బోరఁగిల చట్టి...యు,బొప్పగ
యడంగినంత బుడిపె లెల్లఁ, జన్నుబాల
నునిచి కన్నుల నెదనెదఁ, విడువ మూత్ర
నేత్ర పీడ యడఁగు. (చిక. చి. వి.)

బుడిబుడి¹. విశే. ౧. అస్పష్ట ధ్వని కలది.

గ. ఆడఁదుర లేమి వల్కి యురియాడుట
నొండొరుఁ గూడ నుండుటన్, బుడిబుడి
మాటలాడుటను అప్పుడు హారిఁ బట్టు
సంకులము పుట్టు సాత్యకి నిర్వ్రయించుచున్...
భార. ఉద్యో. ౩. ౩౯౩.

౨. తొట్రుపాటుకలది.

క.. .బుడిబుడి నడకన్, గదలుకొని మెకము
లెడనెడ, నడుగడుగున భయము పడుచు నద
ముల నడుమున్. అచలా. ౩. ౪౦.

క. గడగడ వడఁకుచు సభవుని, మదిబుద్ధ్య
భయంబు మెఱుఁగు మదమును మదిలోఁ,
దడఁబడ గడిబడి యుడుగని, బుడిబుడి
బ్రెక్కలిడి హస్తములు మొగిచి వెసన్.
శ్రీరం. మా. ౪. ౨౭.

వ గురుజనంబు లేమజేసిన సందడిం బడి యుప్పదంతి బుడిబుడి నడలతో నగరరక్షాధిక్షేపదక్షం బగు సాహసంబు సహాయంబుగా సముద్యస్థల పరణిం గైకొని శుక ౩ ౩౦౨

౩ కృత్రిమము తెచ్చిపెట్టుకొన్నది

క ఒడలు వసివాడ్లు వాడన్ నెడయూర్పు నిగిడ్చి పెల్లగు కరాంబుజము దుర్యాడ మోఁది లేచి బడిబడి బుడిబుడి రొదుపు లెసంగ భూవరుతోడన్ సారంగ ౨ ౨౧౫

క అడుగులు పుడమిని వడి నిడి గుడుగుడుమని నడచి కొట్టుకొని ఎడి నాకిల్లదుము గొని లెణకు నంచని బుడిబుడి రొద్దువులను క్రమము పొందె రీతిన్ పార్వ ౪ ౧౨౩

ద్వి చిడిముడి మానముల్ చికిలించుటలును
బుడిబుడి జపములు బ్రూన లెన్నుటలు
పండితా దీక్షా ౫౭ పా

౪ అల్పము కొంచెము

ద్వి కిడుకుచుఁ జిన్ని కొంగేలఁ జైకొంగుఁ గదియుంచి బుడిబుడి కన్నీరు దెచ్చి
ద్వి హరిశ్చ బ్రా ౨౩౪౨ పం

వ ముత్తియంపు ముంగఱ రంగునఁ గదలుకొను బుడిబుడి కన్నీటఁ బ్రతిఫలించి
మనుచ ౩ ౨౭

౫ చిన్నచిన్న

క నిడునిడు నడకలు నడచుచు నెడనెడ నడుగిడఁగ నడరి యిల దిగఁబడఁగా బుడిబుడి నొడువులు నొడువుచుఁ జిడిముడి తడఁబడఁగఁ బడుగు నీరక్ రాజన్
భాగ ౭ ౫౪౧

క్రి విణ ద్రు తొందరగా

సీ పచ్చుకాజీనుగుఁ గ్రొంబసుల పోరణగండ్ల బుడిబుడిఁ బొదలి దూబూచు లాడి
చంద్రా ౧ ౪౨

సీ రాజు దూరుల యిండ్ల కేకతంబునఁ దదాప్తుల వెంట బుడిబుడిఁ బోవువారు
వసు ౪ ౬౫

ద్వి పుడమిపై మకుటంబు బుడిబుడి దొర్ల
అ మ క ౪ ౨౦౬ పా రామ ౪౩౦

జ బుడిబుళ్లుపోవు

బుడిబుడి². వి బాలచంద్రుఁడు (చూ బుడిబుడితాల్పుఁడు)
జ బుడి బుడి తాల్పుఁడు

బుడిబుడితాల్పుఁడు. వి (బుడిబుడి² + తాల్పుఁడు) బాలచంద్రుని ధరించినవాఁడు శివుఁడు

చ చెడుగుల విష్ణుభక్తి నిరసించు దురాత్ముల పాతకలక్ష్మి చేపడుటకుఁ గాని హీనులఁ బ్రభావ తిరస్కృత లోకపాలుఁడా బుడిబుడి తాల్పుఁ డందు నొకపూటయు నుండఁగనీక త్రోచి పో నడచుఁగలంచు దండముల సారటపెట్టు మహోగ్రమూర్తియై
పాండు ౪ ౨౭౯

బుడిబు(వు)ళ్లుపో(వో)వు. అ క్రి (బుడిబుడి¹+ పోవు) తొట్రుపడు

ద్వి ఎడపక యని నరుల్ బుడిబుళ్లుపోవ
ఎస వృ ౫ ౧౯౩

ద్వి బడఁబడ వీరభద్రుతోద్యుక్తి నడచి బుడివుళ్లు వోవుచు భూసురుల్ నరులు పండితుఁ జూచి నైపక నొక్కనాఁడు పండితయ్యా నీవు పారాణుఁడవు భూతియు రుద్రాక్షములు దాల్పవగునె
పండితా దీక్షా ౧౦ పా

క జడునై మందట దోఁపక తడఁబడ బుడిబుళ్లువోవ ధరణీశ్వరుఁ డర్యాడ వారిఁ జూచి మీ కిచ్చిడిముడిపా టేల వచ్చెఁ జెప్పుం డనినన్ శ్రీరం ౫ ౧౦౫౨

ద్వి బుడిబుళ్లు వోవుచు భూసుర లెల్ల
బస పు ౬ ౫ పం

బుడిపడు. అ క్రి (బుడి+పడు) తొట్రుపడు

క బుడిపడుఁ గాటులు నిలుపక, పడఁ బోవుం ఉ హరి ౬ ౧౬౪

బుడుక. వి మునుక, స్నానము.

గీ స్నానంబు తనరుచు దానంబు మునుక బుడుక మజ్జన మన
ఆం. భా. ౨. ౬౦.

బుడుగు = బుడిగి. విణ ౧. పొట్టి

గీ...బుడుగువడుగురూపున బలి నడుగువాఁడు...
చంద్రా. ౧ ౪౦ (శ. ర పా బడుగు ముద్రిపా)

౨. నీచుఁడు.

(వైశ్యదూషణము) సీ. బాసంబు దతిపి చేర్పున నమ్మికొనుటకుఁ గఱవుఁ గోరదు దోసకారి బుడుగ. కాం. పంచ ౧. ౪౬౩.

బుడుత. విణ ౧. పొట్టివాఁడు, వామనుఁడు

సీ. బుడుత గుజ్జు బుడుక అనఁగను వామ నాఖ్య దనరు ఆం భా. ౨ ౧౨౩

౨ శేఁత

గీ. బుడుత కొమ్మల పూవొగ్గ ముడుచు వేల్పు, చిరకృపాదృష్టి మనల రక్షించుఁగాక ...
వరాహ. ౬. ౭౯.

సీ. బుడుత కల్వల విందుఁ బోలు చెన్నొసలిపైఁ జెలఁగంపు రాకేశ చిందులాడ. నీలా ౧. ౪౫.

వి. బాలిక, బిడ్డ, కుమారుఁడు.

శా. వింతే యీ బుడు తెంత న స్థఁబుచఁ గావింపం దను స్మెత్తురే... అము. ౬. ౧౦౯

గీ తిలక మొంగిఁ దీర్చి మితభక్తి సలిపి కంట, బూపెం శెఱుఁగని యొకపాటి బుడుత యాకు,మడుపు లందీయ మోహంబు మురులు గొల్ప, కడకె నలభామ నిజకేళి కేళ్మసీమ
హంస ౧. ౧౨౦.

వ....ఇంత లింతల బుడుతలతో వింతులతో బంతులు సాగి . . ఉ. రా ౮. ౧౬౩.

సీ...బాలకసంఘ నవ్వు నవ్వు.. బుడుత కుఱ్ఱ బొట్టె బొడిగ శేఁత ..
ఆం. భా. ౨. ౧౧౭.

గీ అంత నడియక మిగిలి యున్నట్టి సోఁకు' గంట్లు పదియత్తుకల కొని పాలి కేఁగి, మిక్కుటంబుగఁ బాముల కోఁత బుడుత, మగతనం బెల్లఁ బలుమఱుఁ బొగడి యనిరి . .
అచ్చ. రా. సుం. ౧౨౩.

బుడుతఁడు. వి చిన్నవాఁడు, బాలుఁడు

సీ కుఱుదూఁపు పరుప్యంట చెఱఁగులో నిడి కొన్న ముద్దుబల్కుల చిన్ని బుడుతఁ డమర శుక. ౧. ౧౩

ఉ రారి కుమార యన్న న,బ్బుడుతఁడు కన్నొసల్ పుడమిఁ బొందఁగఁ జాగిలి మ్రొక్కె వేడుకల్, వడవిలినయ్య మిమ్ము కడబాయక వచ్చెద సామిఁ జూపవే.
చెన్నబ ౩. ౪౭

సీ కిరాడు దుప్పటి చెఱఁగు చేఁ బూని కంబడి గిండి కొని వచ్చు బుడుతఁ డొడుఁగ . .
ఉ. రా. ౬. ౧౯౦.

బుడుతకాసీలు. వి. బ. వస్త్రవిశేషము.

రగడ. బుడుత కాసీలు మహాముదులు నిరాసీలు సరిసేయరాని హంసావళులు లాకీలు... హంస ౫. ౩౫౬. (బుడుతకాళిలు క్రొత్త ప్రతిపా)

బుడుబుడుక్క = డుబుడక్క. వి. సన్న మగు నడిమిభాగము గలిగి విరివి యగు రెండు తుదలందు తోలుతో కప్పఁబడిన చిన్న వాద్యము

సీ. డుబుడక్క యనఁగ బుడుబుడుక్క యనఁగ మొడుకు నాఁ దనర్చు మొడుక్క పేరు. . ఆం. భా. ౧. ౧౨౭.

౨. బుడుబుడుక్కలవాఁడు.

బుడుబుడుక్కలవాఁడు = డుబుడక్కవాఁడు. వి. (బుడుబుడుక్కలు+వాఁడు) సోయిబ వాఁడు. (శ ర.)

బుడుసర. వి. కాకమాచిక. (చి. ని.)

బుడ్డ వి (౹ బుడ్డి) ౧ వృద్ధి చెందిన అండము
పా బుడ్డ నమ్మ రోఁటను బడ్డట్లు (శ ర)
౨ నీటి బుగ్గ (శ ర)
జ బుడ్డకాఁకర బుడ్డగించు బుడ్డగింపు బుడ్డ తుమ్మ బుడ్డపక్కి బుడ్డపిడుగు బుడ్డబుడు
ర బుడ్డవాఁడు

బుడ్డకాఁకర. వి (బుడ్డ+కాఁకర) కర్కవల్లిక ‡ (చి ని శ ర)

బుడ్డకోణజే=బుడ్డపిడుదు. వి పశువుల దేహమును బట్టి నెత్తురుపీల్చు నొకజాతి గోమారి (వాచ)

బుడ్డగించు. అ క్రి (√బుడ్డ)(ఎంది) ముట్టితో భూమి మొదలగువానిని పెల్లగించు
చ ఒకమతి బుడ్డగింప విలరోదకముల్ ఎలు
కబ్బి చిప్పక్రచ్చుకొను మహాభ్రవీధిఁ జన
నాకరసి స్మోయి చెంచి
ఆము ౪ ౨౧
ఉ అటదిభిద నవారిఁ ద న్నినమహిం గుమి
గూడి ఎందు లం కట బుడ్డగింప బెడిదం
బగు లోయలఁ బర్వ చంద్రా ౨ ౫౨

బుడ్డగింపు వి (√బుడ్డగించు)(ఎంది) ముట్టితో కోరాడుట
గీ ఎంది నల గేకల మ్మనఁ బరగు ఘృష్టి
బుడ్డగిం పనఁగఁ దధ్ధరామాలి గేరు నభవ
ఆం భా ౨ ౨

బుడ్డతుమ్మ వి (బుడ్డ+తుమ్మ) వృక్షవిశేషము
సీ జమ్మి ఎలకు గార చంద్రి ఎటికె తెల్ల
యుప్పు లొద్దుగి డిడ్డు బుడ్డతుమ్మ
వాంస ౪ ౯

బుడ్డపక్కి వి (బుడ్డ+పక్కి) మత్స్యవిశేషము (శ ర)

బుడ్డపిడుఁ(పే)దు=బుడ్డకోణజు. (బుడ్డ+పిడుదు) ఒకజాతి గోమారి (శ ర)

బుడ్డబుడుసర. వి (బుడ్డ+బుడుసర) ఓషధి విశేషము (శ ర)

బుడ్డవాఁడు. విశే (బుడ్డ+వాఁడు) అండవృద్ధి కలవాఁడు (శ ర)

బుడ్డి=బుడ్డిగ. వి ౧ కమండలువు
సీ పొసఁగుఁ గమండలు బుడిగ యనంగను
బుడ్డిగ యనఁగను బుడ్డి యనఁగ
ఆం భా ౨ ౧౩౩
౨ అల్పముఖభాండము చిన్నమూతి గల చిన్న కుండ
గీ అల్పముఖభాండ నామధేయంబు చెలఁగు
బుడ్డి బుంగ బుడిగ నాఁగ
ఆం భా ౨ ౨౪౫
౩ చిన్నమూతి గల కాచపాత్రవిశేషము గాజు సీసా (శ ర)

బుడ్డిగ=బుడ్డి వి కమండలువు

బుత్తె వి రూని ఆఁడుగుతి (చి ని)

బుత్తి వి (సం భుక్తిః క బుత్తి) ౧ బలి దేవతాదుల కొసంగెడి యాహారము
ఉ శ్రీకుత్తుకఁ గోసి బుద్బుదవిఘూర్ణిత ఘనిల
హైన నెత్తుటన్ బుత్తి రూనర్తు దుర్గకు
ప్రబోధ ౩ ౯
౨ భోజనము
శా ప్రాణాహుతిఁ గొను నాకత బాణావళి
యాతుధాన భామిని యంచ ప్రాణముల రాగ
ణాదిమ కోణపసముదయము బుత్తి గను
టకు మొదలన్ చం ౦ ౨ ౩
౩ భోగము ఇహలోకసౌఖ్యము
మ ఈ విపుడు గూర్పం బూను నీ యుచి
ర్ం దనుఁగుం గబ్బము నిమ్ము నిచ్చలభ
త్రి స్మృత్రియున్ బుత్తియున్ నెవరొప్ప
న్నమకూర్పు చెప్పెడును నే నీ యుద్ధనే
యుండెడన్ శీలా ౧ ౧౫
గీ గిత్తరి త్తడివాఁడు బుత్తిముత్తు లిడంగ జాలు
వాఁ డౌఁదల జాలువాఁడు
అచ్చ రా బాల ౧౪

ుద్ధి. వి. (సం. బుద్ధిః. క. బుద్ధి) బుద్ధి, తెలివి.
ద్వి. పెద్దల కోఁడు పెన్నుద్దుల పొందలు, బుద్ధుల
ప్రోఁక విబుధనిదానంబు ...
బస. పు. ౩. ౯౦౬. పం

గీ. బుద్ధి యుంచన తెలయును బుద్ధిసంజ్ఞ.
అం. భా. ౧. ౧౦౨.

ఉ. నా, బుద్ధులు దప్పె నేమిటికిఁ బోయిన
సిగ్గులు గట్టుదట్టు నీ, యుద్ధము లోని నీడ
కాటు లాసపడం బోసఁ గుం దలోదరీ.
ఉ. హరి. ౫. ౧౫౮.

ఉ. బుద్ధి యొకింత లేక చెడిపోవఁ దలం పిడెఁ
గాక యిత్తతిన్.
అచ్చ. రా. సుం. ౧౨.

బుద్ధిచెప్పు, బుద్ధిమోకము.

ుద్ధి(ద్ధులు)చెప్పు. అ. క్రి. (బుద్ధి+చెప్పు) సత్ప్రవర్తన మెలఁగించు, మంచి నడవడిని బోధించు.
సీ. అతనిఁ గన్గొనెఁగి యోగిత జారు బొందిన
సుద్దులెంగిన రాజా బుద్ధిచెప్పు.
శుక. ౨. ౫౧౪.

ఉ. బుద్ధులకర్త యై యొచటఁ బాచిన సేది
చరించు నేరికిన్, బుద్ధులు చెప్ప తాను పలు
వోఁకల పోవఁ దొడంగు. .
ఉ. హరి. ౧. ౬.

ుద్ధిమోకము. వి. (బుద్ధి+మోకము) వక్కు.
గీ. వక్కు బుద్ధి, మోక మన జంబుకాఖ్యలో...
సాం. ని. తిర్య. ౮౪.

ుద్ధి. సం. వి. ఇ. స్త్రీ. ౧. మనీష, మతి. ౨. ఎఱుక, జ్ఞానము. ౩. వివేకము, తెలివి.
క. అనిలజునకుఁ బాలఁడై నా, తనయుఁడు
పోరసంబు గాక ధర్మజుఁ పెట్టఁబిల్చినఁ బోని
చ్చుట రాధా, తనయునకున్ బుద్ధి యగునె
తప్పెం దప్పున్. భార. కర్ణ. ౩. ౩.

క. పెద్దలు లేనియడన్ ... బుద్ధి చెడరలఁ
బట్టెన్. కళా. ౪. ౧౫.

౪. మనస్సు. ౫. ప్రతిభ. ౬. తెప్పిఱుట, మూర్ఛదేఱుట. ౭. (సాంఖ్య) సుఖదుఃఖాదులగు నెనిమిది ధర్మములు గల ప్రకృతి పరిణామభేదము. ౮. (వేదాంత) నిశ్చయాత్మకమగు వృత్తి గల అంతఃకరణము, అంతఃకరణవృత్తులు నాలుగింటిలో నొకటి. (మనస్సు, బుద్ధి, చిత్తము, అహంకారము) అని అంతఃకరణము నాలుగు తెఱఁగులు కలది. వానిలో బుద్ధి - పండ, మేధ ప్రాజ్ఞి, చార్వి, గృహీతి, చత్వరి అని యాఱు భేదములు కలది. (శ్రై. ని.) దీనికి క్షయము కలిగించునవి.- శోకము, క్రోధము, లోభము, కామము, మోహము, పరాసుత, ఈర్ష్య, శ్రీమానము, విచికిత్స, హింస, అసూయ, జుగుప్స అనునవి. దీనికి వృద్ధికరములు నింబాట రూషవృంతములు. శ్లో. నింబాట రూషవృంతాశ్చ బుద్ధి వృద్ధి కరామతాః. (వాచ.) ౯. ఆలోచన, తలఁపు
క. నీవు సుయోధను పాలికిఁ, బోవఁగ వల
దనియు నొక్క బుద్ధి యొఱిఁగెదుమే,
గోవింద యతఁడు మంత్రులుఁ, గావర
ముఁ జిక్కి వినరు కార్యవచనముల్.
భార. ఉద్యో. ౩ ౨౪

తరువోజ. మతి దీని గాంగేయ విదుర కల
శజాశ్వత్థామ గౌతముల్ బుద్ధిఁగా నెంచం
బడుదురు. భార. ఆది. ౬. ౧౨౯.

బుద్ధివదలు. మఱచు.
క. చని రవ్వల నమ్మనులును, వనచరుఁడును
వారిబుద్ధి వదలక మదిలో, ననుదినము
కందమూలా, శన మొనరించుచును నితర
సంగరహితుఁడై.
వాల్మీకి. ౨. ౧౧౫.

బుద్ధిచె(సె)ప్పు. మి. అ. క్రి. ౧. ఉపదేశించు.
సీ. ప్రద్యుమ్నునకుఁ గుమార సమేతముగ ధర్మ
పుత్రువకడ నిల్వ బుద్ధి చెప్పి ...
హై. భా. ౩. ౭౧.

౨ కూడనిపని వల దని బోధించు చీవాట్లు పెట్టు

వ మఱియు బహు ప్రకారంబుల బుద్ధి
చెప్పియుం బ్రియంబు పలికియు
నైష ౬ ౧౧౫

ఇట్లే బుద్ధులు చెప్పు

గీ ఏమరక దీని రక్షింపు మీవు నియతి ననుచు
బుద్ధులుచెప్పి యయ్యరుణుఁ డరిగె
కా ౫ ౨౩

బుద్ధిమంతుఁడు. సం విణ (త్ మతి త్) మంచిబుద్ధి గలవాఁడు

బుద్ధియోగము. సం వి అ పుం బుద్ధిచేత పరమాత్మ తోడి కూడిక పొందు యోగ విశేషము

బుద్ధిశాలి. సం విణ (న్ నీ న్) బుద్ధిమంతుఁడు

బుద్ధిసహాయుఁడు సం వి అ పుం ఆలోచన చెప్పుమంత్రి (ఎ లా)

బుద్ధీంద్రియము. సం వి అ న జ్ఞానేంద్రియము (కన్ను చెవి ముక్కు నాలుక తోలు అని యివి యైదు వ్యతి కర్మేంద్రియము)

బుద్ధుఁడు. సం విణ (అ ఆ అ) ౧ అలియఁబడినవాఁడు జ్ఞాతుఁడు ౨ మేలుకొన్నవాఁడు జాగరితుఁడు ౩ ఎఱిఁగినవాఁడు తెలివిగలవాఁడు వి అ పుం ౧ పండితుఁడు ౨ (బుద్ధ) తత్త్వజ్ఞానముచే జన్మబంధము వీడ తాను నిర్వాణమును పొందక మునుప లోకులకు నిర్వాణోపాయమును బోధించు జ్ఞాని ౩ శాక్యముని బుద్ధదేవుఁడు (విష్ణుని చతుర్వింశత్యవతారములలో నిరువదియొకటవ యవతారము దశావతారములలో తొమ్మిదవ యవతారము)

శ్లో తతః కలౌ సంప్రవృత్తే సంమోహాయ
సురద్విషామ్ బుద్ధో నామ్నా జినసుతః
కీకటేషు భవిష్యతి॥ సం భాగ ౧ ౩ ౨౪

బుద్బుదము. సం వి అ పుం ౧ నీరుబుగ్గ ౨ అయిదు దినముల గర్భపిండము (పంచరాత్రేణ కలలం బుద్బుదాకారతాం వ్రజేత్)

బుధ. సం వి ఆ స్త్రీ ౧ జటామాంసి ౨ బుద్ధి (వై ని)

బుధతాత సం వి అ పుం చంద్రుఁడు

బుధరత్నము. సం వి అ న మరకతము పచ్చ గరుడపచ్చ గారుత్మము (రా ని)

బుధవారము సం వి అ పుం ఒకవారము సౌమ్యవారము ఇట్లే బుధవాసరము

బుధసుతుఁడు. సం వి అ పుం పురూరవుఁడు

బుధానుఁడు సం విణ (అ ఆ అ) ౧ బ్రహ్మవాది ౨ ప్రియవాది ౩ వేదములను జదివించువాఁడు ఆచార్యుఁడు ౪ విజ్ఞుఁడు సాధుఁడు వి అ పుం కవి

బుధితము. సం విణ (అ ఆ అ) తెలియబడినది

బుధిలుఁడు. సం విణ (అ ఆ అ) విద్వాంసుఁడు తెలిసినవాఁడు

బుధుఁడు సం విణ (అ ఆ అ) ౧ పండితుఁడు తెలిసినవాఁడు ౨ బుద్ధిమంతుఁడు ౩ మేలుకొన్నవాఁడు వి అ పుం ౧ పండితుఁడు ౨ దేవత వేల్పు ౩ బుధగ్రహము ౪ చంద్రునకు తారయందుఁ బుట్టిన కొడుకు

బుధ్నము సం వి అ పుం ౧ (పాత్రమొ వాని) అడుగుభాగము ౨ వృక్షమూలము వేరు ౩ మిక్కిలి క్రిందైనభాగము మిక్కిలి యధోభాగము ౪ ఊడ

బుధ్నుఁడు. సం వి అ పుం శివుఁడు

బుబ్బుదము. వి (సం బుద్బుదః) భత్యువి ఎము

సీ బుబ్బుద మనంగఁ దనరును బుద్బుదంబు
లక్షుణ యనంగ లట్వ చెలంగు మండు
ఆం భా. ౨ ౨౧

బుభుక్ష. సం. వి. అ. స్త్రీ. భుజింపనిచ్ఛ, ఆఁకలి.

బుభుక్షితుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ఆఁకలిగొన్నవాఁడు, క్షుధితుఁడు.

బుభుక్షువు. సం. విణ. (ఉ.) ౧ ఆఁకలిగొన్నవాఁడు ౨. విషయభోగాభిలాషము గలవాఁడు (వ్యతి. ముముక్షువు)

బుభుత్స. సం. వి. అ. స్త్రీ. బోధగానిచ్ఛ తెలిసికొనుట కగు కోరిక.

బుభుత్సువు. సం. విణ. (ఉ.) తెలియఁగోరినవాఁడు.

బుభూష. సం. వి. అ. స్త్రీ. ౧ ఉండుటకు నిచ్ఛ. ౨. అగుటకు నిచ్ఛ

బుభూషువు. సం. విణ. (ఉ.) ౧ ఉండఁగోరువాఁడు ౨ కాఁగోరువాఁడు.

బుయ్యి. వి. ఆఁడుగుఱి.

గీ. పాపలగనుతావు పత్తబుయ్యి
సాం. ని. మాన. ౧౯.

బుయ్యారము. వి. (హిం. భుయ్యారహ్) చెఱసాల, కారాగారము. (శ. ర. మిశ్రక్రి.)

బురకట. విణ. బూటకము, అసత్యము, బొల్లు. (ఇది కరకట శబ్దపూర్వకముగానే సోదాకత్తెల మాటలందుఁ గానవచ్చుచున్నది)

గీ....ఎఱుంగనేర వీవు, గానఁ దరకట బురకట
గాదు మేలు, వేరు బురకని తోడితే తార
కాణ, రెండు రెండే దినాలనోదుండి
నాదు, మాట మఱువకుమని పోయె సుఱిచి
నాఁడె ప్రబంధ ౬. ౨౬.

బురకడము. వి. ఉడుముల వేఁటాడు కుక్క.

సీ.. .ఉడుపవేఁ పవు బురకడ మనంగ .
ఆం. భా. ౨. ౨౯౦.

బురజె. వి. చిఱుగజ్జె. (అప్ర - శ. ర, క్రొ.)

బురద. వి. పంకము.

గీ. పారలికఁ బయోధిఁ జెందిన బురద కొండి,
కొమలు జాడింపఁ గడ రాలి పడిన కొద్దు,
పెల్ల లజ్జాసనాంపెముల్ పెంపు గాంచుఁ,
దావకమహత్త్వమునను మాయావరాహ.
చంద్రా. ౧. ౪౫.

క. గరగరిక నిచ్చు గలుగక, బురదం గలఁగు
టయు కాక పొలుపఱఁగా దామర మొగ్గల
పేరిటి తామర మొగ్గలు పోలఁగల ముగుద
చనుగవన్ యయా. ౪ ౪౫

గీ. .రొంపి బురద, చదుకు నా నొప్పుఁ
...ంక, మార్యచత్తరిరంస
ఆం. భా. ౧. ౧౫౫

జ బురదకమ్మి, బురదకొయ్య, బురదపాము.

బురదకమ్మి. వి (బురద + కమ్మి) కడపక్రింది కమ్మి (శ. ర.)

బురదకొయ్య. వి. (బురద + కొయ్య) బురదకమ్మి. (చి. ని.)

బురదపాము. వి. (బురద + పాము) రొంపిలో సంచరించు పాము, నీరుపాము. (శ. ర., క్రొ)

బురి. సం. వి. ఇ. స్త్రీ. బులి

బురీలు. వి (పక్షులు) ఎగురుటయం దగు ధ్వని కనుకరణము

చ. వడి సరివంక నొక్క—గారవంక బురీలున
లెవ దానిపైఁ, దొడిఁబడ డేగ వేసి యది
దూరముగాఁ దఱుమన్ విజీనద, త్తడి కాసఁ
బన్న . . చంద్రా. ౨. ౧౦౭.

బురుక¹ = బురుకఁడు. వి. ప్లవపాయి, బిడ్డఁడు.

గీ జెయ్యి రమె మందుఁ గొదనాల్గుచెఱఁగు
లందుఁ, దిరిగి కనుగొన కొందు దేవరకు
దొరయు, పురుడు కేఁగాన నీబంటు బురుక
గాన, వామన మెఱుంగు తిరుమేని సామి
గాన ప్రబంధ. ౧౪౯.

విణ. ౧. వామనుఁడు, పొట్టివాఁడు.

సీ. పొనుఁగు బుడుత గుజ్జు బురుక బుడిగి...
వామనాఖ్యఁ దనరు. ఆం. భా. ౨. ౧౨౩.

౨. చిన్న.

సీ. కొమరొందు నేకరంగు మెఱుంగు తలగడల్
లిఖితంపు బురుక కాల్పట్టెబటువు
ఉ. రా. ౫. ౧౬౦.

ఆ. పితికి లేఁడు బురుక పిట్ట యంత, గాని
లేఁడు వీనిఁ గ్రక్కొందునా లేఁడు, జెండి
పాఱజైతు ఖండనమున ద్వా ౭. ౩౦

బురుక². వి. గుఱ్ఱము తలయందుంచెడు కురాయి.

చ. కరివరదుండు వచ్చి ఖునగ్గిరిక రాగము మంద
రాగమున్, గరమున నొత్తి పక్షికురంగంబు
శిరంబున నుంచ జాళువా, బురుక తెఱంగునం
దనర దశా. ౨ ౧౪౮.

బురుకఁడు¹=బురుక¹. వి. పసివాఁడు, బిడ్డఁడు

క. ఎఱుకో రొుఱక యటంచుం, గొరవంజి
నటించె నొక్కగురుకుచ యంతన్, బురు
కఁడు బంగరుబుట్టియు, సారిదిం గొల్లాపు
రమ్మ సుద్దులు తెలియన్ దశా. ౪. ౨౭౭.

సీ బురుకఁడు చంక బంగరుబుట్టి తగుజాతి
వినికిగాఁ గొరవంజి విధ మొనర్తు
ఉ. రా. ౫. ౧౩౯.

విశ. పొట్టివాఁడు. (శ. ర)

బురుకఁడు.² వి. వేఁటకుక్క. (శ. ర.)

బురుకా. వి. (హిం. బుర్కా.) గవుసెన, ఆచ్ఛాదనము.

శా. చల మొప్పన్ మరుపాదుసాహి జగముల్
సాధింప దండెత్తి ము, త్రిలి బ్రహ్మాండపుఁ
గెంపు దక్కు బురుకాదేరిజ నెత్తింప నం,
దలి యస్తాచల పూర్వశైల శిఖర స్తంభాగ్ర
భాగంబులన్, గల మాణిక్యపు బిళ్లలో
యనఁ దగెన్ గంజాప్త చంద్రాకృతుల్.
భాను. ౪. ౫౪. (బురకా. అని. శర.)

బురుజో. వి. (హిం. బుర్జ్) ౧. కోటకొమ్మ

గీ. మూల కొత్తళములు చెల్లు బురుజు లనఁగ...
అం. భా. ౨. ౧౯.

మ. . కార్యంబు దీపింప కోట బురుంజు
గదియంగ డాసిరి గరిష్ఠం బైన వేగి,
బునన్. రంగా. ౩ ౧౦౪

(ఈకవి దీనిని పూర్ణబిందుయుతముగ వాడెను)

౨. చిన్నగంట.

సీ బురుజు చిఱుగంట మువ్వ గజ్జె యన
క్షుద్ర, ఘంటావిశేషముల్ గన్పట్టు
చుండును . అం. భా ౨. ౧౫౧

(బ్రౌ ప్రాఁతప్రాఁత ప్రతులపా బురు
జప్ర అని శ ర.)

బురుడ. వి. (క. బుఱుడె) అసత్యవచనము కల్ల

ఆ. జల్లి బురుడ బొంకు సటు హుళక్కి యి
వసత్య మభవ. .అం. భా ౧ ౧౧౯
(బురుడా. శ. ర)

బురుదుఁడు. సం. వి. అ. పుం. పేదరవాఁడు
(శ ర.)

బురునీ(ర్నీ)సు. వి. మెత్తనికంబళి.

మ బురునీసుల్ సకలాతి యాంతో గ్రక్ష
హోగాసికల్ దోమ బ, తెర మంచంబులు
ధూమధూసర హ సంత యంత్రముల్
కుంకుమా, గురుసారంగ మదానుశే
ములున్ ... చం. రా. ౫ ౨౪

మ. తనమేవం దగఁ దోఁచు సొమ్ములయిన
దగ్గోల్లోఁ గొంచు నల్లని మేలౌ బురునీసు
కప్పడము చాల నిమ్మంచ చేతెంచె
శుక. ౨ ౨౬౫

రగడ చాదరలు శైరిణిల్ చక్కని కళా
యీలు, నడరు బల్లానికెం ట్లమర
బుర్నీసులు. హంస. ౫. ౩౫౯

బురుమా = బరమా. వి. వడ్రంగి సాధనవిషము. (శ. ర.)

బురు(స)సా. వి (హిం. బురుసా.) ౧. వెండి
బంగారు మొలాముగల మాలు, జరీ.

గీ. ఇమ్ముగా చెల్పసిండి తారుకులు మెఱ
విరిసరుల్ దట్టముగఁ జుట్టివేసినట్టి, దా

రవికమీఁదఁ బై చెంగు బిగిచి కట్టవట్టి
బురుసారుమాల్గాయ శిఖ్టు దనర
రసిక. ౧. ౮౩

ఉ. గంధవుఁ బూఁతఁ జోలు లవికం దగ
గుబ్బల మీటు పారవుం, జందవు పాటు
మాటు బురుసాపని పయ్యెద నీటుఁ జాటు
సే,యం దగు మేల్ముసుంగమర..
శుక. ౨. ౯౬.

౨. జరీపనిగల వస్త్రము. (ఎఱ్ఱపట్టు శ. ర.)
కగడ పీతాంబరంబులను చేర్పడిన బురు
సాలు . హంస ౩. ౩౫౬.

సీ. జరబాబా సేరాజు బురుసా తగటి యనఁ
గల ధౌతవస్త్రము లొప్పఁగుచుండు .
ఆం భా. ౨ ౧౫౫.

వ. గజాంబుధిరాజ పుత్రికా రాత్రికంబు పవి
రింపం బరంపరలై బారుదీరు ప్రతాపాంబు
రంబులనం బరగు బురుసలతో
కువల. ౫. ౯౪.

బుఱ్ఱ. వి. కొబ్బరికాయ లోనగు వాని గుల్ల

గీ. ఎన్నఁడును మున్ను వారల రొంపు నొపఁ,
గాన మెట్లు సముద్రంబులోన బుఱ్ఱ,జైవఁ
గొన్నంత గొను గాక వారి గొల్వ, మాకు
శక్యంబె చని గాని మాట లేల.
భార. భీష్మ. ౨. ౨౭౨.

క. వ్యూహాద్వయంబు నీగతి, సాహసమున
నెదుర మార్కురైల రజ స్సం,దోహంబు
నిండి కొండక,టాహము చెంద్రంబు బుఱ్ఱ
డాలు వహించెన్. వరాహ. ౧౧. ౬౩

శీ. మారేడుబుఱ్ఱలో మంత్రాక్షతంబులు పద
ముల విబ్జోడు పాదరక్షలు .
శుక. ౨. ౪౪౨.

౨. వీణె మున్నగువాని కదుర్చెడు సొరకాయ

వ ..వెల్లిసొరకాయల బుఱ్ఱలం గట్టిన సరకట్ల
కిన్నరలు మొఱయ ... కాశ. ౩. ౩౬.

౩. పాములవాని నాగసరము. (శ. ర.)

(క బురడె, బుఱడె.) ౪. పుఱ్ఱె, తలపుఱ్ఱె,
కరోటి (శ ర)

(వ్యవ) వాని బుఱ్ఱ పెద్దది.

విణ పెద్ద (చూ. బుఱ్ఱముక్కు.)

జ. బుఱ్ఱకత్తి, బుఱ్ఱకాయ, బుఱ్ఱగాఁడు, బుఱ్ఱ
జింక, బుఱ్ఱతలము, బుఱ్ఱపిట్ట, బుఱ్ఱబాడిస
బుఱ్ఱముక్కు, బుఱ్ఱముక్కువాఁడు

బుఱ్ఱకత్తి. వి (బుఱ్ఱ + కత్తి) చెట్లకొమ్మలు నఱు
కెడు పొటుకత్తి, పెద్దకత్తి. (శ. ర. గ్రా)

బుఱ్ఱకాయ. వి (బుఱ్ఱ + కాయ) ౧. బుఱ్ఱ,
కొబ్బరకాయ మొ॥ వాని గుల్ల.

ద్వి గాలిఁ దూలాడెడు గడ్డంబుజింక, తూల
నుంచిన భూతి బుఱ్ఱకాయయును
నవనాథ. ౪. ౧౧౯. పొ. ౬ పం.

గీ. కాలిచీర ముసుఁగు కచ్చడంబును జూచి,
బోడతలయు విడుదబొట్టుఁ జూచి, గోఁచి
కోక నెదురఁ గోలయుఁ జిక్కంబుఁ, గట్టి
యున్న బుఱ్ఱకాయఁ జూచి. ఉ. హరి.
౪. ౪౨. (సొరకాయ కమండులువు అని
శ. ర.)

౨. తల, శిరము. (ఇది తలకాయ మొ॥వంటిది.)

సీ. సలిలంబు గళగళ తలలమీఁదటఁ బోసి
బుఱ్ఱకాయల నెత్తి పొడిచి పొడిచి
వాల్మీకి. ౨. ౯౬.

బుఱ్ఱగాఁడు. వి కుఱ్ఱఁడు

వ అమ్మా దోసెఁడు ముష్టి బుఱ్ఱగాఁడికిఁ
ఒక్కటఁడు ముద్ద పెట్టవే యక్క .
మృ. వి. ౨. ౨౭

బుఱ్ఱజింక. వి. (బుఱ్ఱ + జింక) బుఱ్ఱముక్కు గల
జింక.

బుఱ్ఱటం. వి. బుఱ్ఱటకొమ్ము. (చూ. బుఱ్ఱటకొమ్ము)

బుఱ్ఱ(ఱ)టకొమ్ము. వి. (బుఱ్ఱట + కొమ్ము)
పిల్లఁ బిల్చెడు గొట్టము, చిమ్మనగ్రోవి.

చ...గుర్వైతలు గుబ్బచనుంగవ బంధిలోకువన్,
'నిలిచి రొయిక గ్లోక్ల యిటు నీరజాక్షి రవహల్లి
కోర్వులనుమ్మలు నిగుడించుచున్ గని బుఱ్ఱట
కొమ్ములఁ జిమ్మ లాడుచున్.
ఘటికా. ౨ ౧-౨౫.

క. ఎలదీవలపైఁ గలయం, బొలసిన చంద్రా
తపంబు పోలిక జెలుగున్, జలువలు గట్టిరి
పట్టిరి, పొలఁతులు కెలకంకపనీఁడి బుఱ్ఱట
కొమ్ముల్ రాజ ద ౨. ౧౫౩.

మ. ముదితల్ గొందఱు కెంపుటొబుఱట
కొమ్ముల్ బూని రమేశేరసీట దళత్పంకజ
నేత్ర రౌహార్త చంద్రా ౪. ౨౪౫.

బుఱ్ఱతలము. వి. (బుఱ్ఱ+తలము) బుఱ్ఱరోఁతము. (శ. ర.)

బుఱ్ఱపిట్ట. వి (బుఱ్ఱ + పిట్ట) ఒకజాతి సాపురము (శ ర)

బుఱ్ఱబాడిస. వి (బుఱ్ఱ + బాడిస.) తాళ్లు చెక్కుడు బాడిశ. (శ. ర)

బుఱ్ఱముక్కు. వి (బుఱ్ఱ + ముక్కు) పెద్దరంధ్రములు గల ముక్కు
సీ మడి బొమ్మలును బుఱ్ఱముక్కు తీరుపు కాళ్లు
లాకచేతులు కెఱ్ఱి లక్షణములు
ధల్లాణ. ౪ (శ ర)

బుఱ్ఱముక్కువాఁడు. వి. (బుఱ్ఱముక్కు + వాఁడు) ఖురణసుఁడు, పెద్ద ముక్కురంధ్రి గలవాఁడు
సీ. బుఱ్ఱముక్కువాఁ డన గద్దముక్కువాఁ
డనఁగను గ్రమముగా నలరుచుండ్రు, ఖురణస
ఖరణసుల్ ఆం భా ౨ ౧-౨౧

బుఱ్ఱి. వి ౧. హరిణవిశేషము, ఒకజాతి జింక. (ఇది మూరకు మించిన పొడవు కలిగి, మగవాఁడు జేనెల నిడుదలై బాఁకువంపు లయిన జేనెఁడు కొమ్ములు కలిగియుండును. చి ని తతిపాఠ్య. శ ర.)
క. వనచరులను బ్రాచుచు నటఁ, జని జనపతి
కాంచె కొక్కు చక్కు నిబుఱ్ఱిన్, మునివిభ్రతి
కెంపుడు బుఱ్ఱిని . పి. శకుం ౨ గొ.
విశే పొట్టిది, చిన్నది. (చూ. బుఱ్ఱిజింక, బుఱ్ఱిపంది కెంపు)
జ: బుఱ్ఱిజింక, బుఱ్ఱిపంది

బుఱ్ఱిజింక. వి.(బుఱ్ఱి + జింక) పొట్టిజింక (చి ని.

బుఱ్ఱిపంది. వి. (బుఱ్ఱి + పంది) పొట్టిపంది. (చి.ని.

బుఱ్ఱు. వి పిట్టలు మున్నగునవి యెగురునపుడగు ధ్వని కనుకరణము.
ద్వి. బెదరుఁజిత్తము నాకుఁ బిట్ట బుఱ్ఱనిన
ద్వి. హరిశ్చ భా. ౧౫-౨౪ పం
ఆ. చీమ చిటుకు మన్నఁ జిమ్మట బుఱ్ఱన్న
నిదురలేక భూమి నిర్జరుండాలించునఁ
డబల కాలి చప్పుడనుచు.
వేం పంచ ౪. ౨౪౩
ఈ. చీమ చిటుక్కు మన్న వినఁ జిమ్మట బు
ఱ్ఱన నేఁగునంతలో, నే ముదమంది మాను
హంస ౩. ౪౦ (జెఱ్ఱు. శ ర పా)
సా పిట్ట బుఱ్ఱు మన్న తట్టు చంకఁ బెట్టును
(ఇది ఎతీకితనమును తెలుపును)

బులాకి. వి (హిం బులాక్.) అడ్డబాస
సీ మొగముపై నవ్యాజ తిలకము జాతికెంపుల
బులాకి వేం ౭

బులి. సం. వి ఇ స్త్రీ ౧. గుదము, మూఁడి ౨ భగము, ఆఁడుగుఱి. (శై. ని)

బులియు. అ క్రి మురియు
అ అలరఁజేయునచ్చరలపిండు ముక్తకన్యలను
పెండ్లియాడి బులియుచున్న...కళా ర. ౨౧౬
జ బులుపు.

బులుపు(ల్పు). వి (√బులియు.) ౧. అభిలాష, ఉబలాటము.
క....జనవరుఁడటుఁ దరలి రయంబునఁ జనియొ
వధూటిఁ జూచు బులుపెదఁ బొదలన్.
రసిక. ౨. ౧౦౫

మ. అనిన విని గొల్లకొమరులు, వనభోజనము మిన్నఁ గైకొనఁగ వలచిన బుల్బును గోడెల గెల్వఁగ నోపని జడుపును గల్గి కాడు పడియుండి రొగిన్. నీలా. ౩. ౬౦

౨ విలాసము.

సీ. పొలుపులై వలరాచబులుపులై పలుమొనల్ మొల్లల కొకవింత మురువు నింప
యయా ౧. ౭౪

సీ. హొరఁగు చెన్నె హొర పొయ్యారము బులుపు హొయి లనఁగ విలాస మప్పుచుండు . . ఆం. భా. ౧. ౧౩౯.

౩ బింకము.

వ అలుకలు చాలఁ గమ్మనవయ యయగారిఁ దమమ్మ కింత బుల్బులకుఁ బనేమి తొఁ దొలఁగిపోయిన యప్పటినుండి పిల్లయుఁ బలుకదు వైజ. ౪ ౧౩.

బుల్లి. వి. శేషము, మిగులు
సీ.. బుల్ల బెల్ల మనంగఁ బొసఁగు శేషము
సాం ని మాన. ౧౯

బువి. వి (సం భూః) పుడమి, భూమి.
గీ భూమికి సమాఖ్య లగు బువి పుడమి నేల, మన్ను పంటవలంతి నా .
ఆం సం. స్థా. ౨౨.

బువ్వ. వి అన్నము, ఓగిరము.
ఆ. అమ్మ బువ్వ పెట్టుమనఁ డొకనాఁడైన..
దశా. ౪. ౧౩౯.
ఆ అన్న మధికమైన నదియుఁ దాఁ జంపు నా, యన్న మంటకున్న నాత్మ నొచ్చుఁ, జంప నొంప బువ్వ చాలదా జెర్యోల, విశ్వ...
వేమ. ౩. ౭౦
సీ....అన్నంబు కెలయుచుండు, బువ్వ .
ఆం. భా. ౨. ౨౫౩.
జ: బువ్వంపుబంతి, బువ్వకుడుపు, బువ్వము.

బువ్వంపుబంతి. వి. (బువ్వము+బంతి.) ౧. వివాహాదులలో సహభోజనమునకై చేరిన బంధువుల వరుస.
గీ. చిగురు విలుకాని జాతర చేయఁ బూని, కొలముసాముల నందఱఁ గూడ బెట్టి,వంతు గలయంగ బువ్వంపు బంతి విందు, పెట్టి కెలమిఁ జకోరంపుఁ బేరటాండ్రు.
పారి. ౨. ౪౭.
గీ నిఖిల బంధులతోడ మాణిక్యదీప, జాలము వెలుంగు పెండిలి చవికలోనఁ, బసిఁడిపీఁటల బువ్వంపుబంతి సాగి, సోదరులతోడఁ బ్రేమఁ గూర్చున్న వేళ. దశా. ౩. ౨౩౩.
౨ బాలికా క్రీడా విశేషము
సీ. బొమ్మల పెండ్లిండ్లు బువ్వంపు బంతులు ..
హంస. ౫. ౧౫౫.

బువ్వకుడుపు. వి (బువ్వ + కుడుపు) అన్నప్రాశనము. (శ. ర.)

బువ్వము. వి (√బువ్వ) ౧ వివాహములో బంధువులందఱును కలసి భుజించుట, పెండ్లివారి సహభోజనము
గీ అపుడు బువ్వంబు లలరించి యల విరించి, ముఖ్యులను యథోచితములు ఘటించి, కేశవవిభుండు మఱియు లోకైకవిభుల, భూరివిభుల సభక్తిగాఁ బూజచేసె.
ముకుంద. ౩. ౩౦౦.
సీ ..బువ్వమునంగ స్వజనవివాహ సజ్జితవరు...
ఆం భా. ౨. ౧౪౯.
చ వెలఁగి వివాహశోభనము చేకొని రాముఁడు సీతయున్ శిఖిన్, వలగొని వచ్చి సప్తముని వందనమున్ గురువృద్ధ బంధుమం,డల యుగపత్ప్రణామము నొనర్చి పరస్పర లజ్జ లాత్మ రం,జిలఁ దగువారితోడుత భుజించిరి బువ్వమునన్ వధూవరుల్. రామా. ౪. ౧౨౩.
౨. అన్నము, ఆహారము
ఉ కాముక హృద్వ్యథం గలఁచు కవ్వము బువ్వము దేవకోటికిన్, యామవతీశ బింబ

ముదయాచల మెక్కెఁ బ్రభాళి
పెక్కువన్. కాళ. ౪. ౯౨.

సీ బువ్వంబు గుడుచుచో బ్రోదిరా చిలుకలు పరి
పక్వదాడిమీ ఫలరసములు
చంద్ర. ౩ ౧౧౩.

గీ. వేలుపుల కెల్ల వేలుపై వెలయు తాను, మామ
యిలువేల్పు దర్శించి మధురభక్ష్య, చోష్య
పానీయ భోజ్య వస్తువులతోడ, హైమ భాజ
నముల బువ్వ మారగించె ప్రబంధ. ౭౦౩

బుష. సం. వి. అ స్త్రీ. మూస.

బుస. వి (దే బుస) ౧. పాములు మొ॥ వాని ఫూత్కారము. ౨. నిట్టూర్పు (చూ బుసకొట్టు)

జ బుసకొట్టు, బుసక్రోవులు, బుసపుర్వు, బుసబుసలాడు, బుసపెట్టు.

బుసకొట్టు. అ క్రి (బుస + కొట్టు) ౧. (పాము, సింహము మొ.) ఫూత్కారము చేయు.

సీ భూరిభుజంగికా భుక్తనిర్ముక్తుఁడై వారక
బుసకొట్టువానిఁ జెగడి వసు. ౧ ౪౫ (ఇది
రెండవయర్థమునకుఁ గూడ నుదాహరణము)

సీ వాటింప నోరిబొబ్బాటమే వడి గాని
ఘోరాజిలో బుసకొట్టుచుంట గీ కొదవ
దవశంచుఁ గ్రమ్మఱ మదితుఁ డైన, యల్ల
నరసింహుఁడును బోలె నరసి. ౫. ౭౯.

సీ. కమలాకరములపైఁ గవిసి నీరు గలంచి
క్రోలుచు బుసకొట్టుఁ గొంతతడవు ...
వరాహ. ౧౧. ౪౬.

౨. నిట్టూర్పు విడుచు

సీ. ఈసడించుచుఁ గన్ను లెఱ్ఱఁ జేయుచు బుస
కొట్టుచుఁ బకపక బిట్టు నగుచు .
అచ్చ. రా. యు. ౧౯౫.

క. వన్నిం తలయుంచిన ఖలు, నిక్నే బుజావిధి
వధింతుఁ జే యని యార్చుల్, మిన్నందఁగ
బుసకొట్టుదు, వన్నిచుఁడు భాగరు వెడలు
నక్షత్రోక్తిన్. అము. ౬. ౨౬.

బుసక్రోవులు. వి. (బుస + క్రోవులు) ఒకవిధమగు తుపాకులు.

ద్వి. క్రోవులు జబురుజంగులు పిరంగులను, బుస
క్రోవులును గసాబులు తుపాకులును, వసుధ
లీలఁగ కొక్కెరడిఁ గాల్చి రిపుల. .
అ. మ కే ౩. ౧౪౧ పా. ౧౫

బుసపుర్వు. వి. (బుస + పుర్వు) పాము

సీ బుసపుర్వుజా భోగి వెలయు .
సాం. ని. తిర్య. ౭౦.

బుసబుస. వి. నీర్లుపొంగుట మున్నగువానియందగు ధ్వని కనుకరణము (శ. ర)

బుసబుసలాడు. అ క్రి (బుసబుసలు + అడు) బుసకొట్టు.

క. పున్నాగంబుల వలగొని, పున్నాగము
విఱుచ ఫణులు బుసబుసలాడన్, పున్నాగ
మకుళ నాన్నృప, పున్నాగము చూచిచూచి
పారిఁబోరి నవ్వున్ కృ శకుం. ౧. ౭౫

బుసము. సం. వి అ న. ౧. పొల్లు. ౨. ఉదకము (కై ని.) అ స్త్రీ ౧. పిడక. ౨. ఇంగనము, వంటకట్టె. ౩. మీఁగడ తీసిన పెరుగు

బుసపెట్టు. అ. క్రి. (బుస + పెట్టు) బుసకొట్టు, నిట్టూర్పు విడుచు.

క. ఉసురుసురనుచుం బొరలును, గసరును ఒక
దఱిగి వెసను గడగడ వడఁకు, న్వ్యసువున బుస
పెట్టును వె,క్కసమగు మగువల రాచవెగలఁ
గ్రాఁగుచు మఱియున్. నీలా. ౨. ౭౪

బుసి. వి. (సం. బుసమ్.) బుసము, గాబు.

సీ . బుసనంజ్ఞ బుసి యన ...
ఆం. భా. ౨. ౨౩౭.

జ: బుసిపోవు.

బుసి. సం. వి. ఈ. స్త్రీ. పశ్చిమ సముద్రము నడుమ నుండెడు వరుణోద్యాన నది. (శ. ర.)

బుసిపోవు. అ. క్రి. (బుసి + పోవు) నిరర్థమగు, చెడు.

గీ. చెడిపె బుసిపోరు నవఁగను జెడిరు నవఁగ,
నాఖ్య లగుఁ గార్య శైకల్య మర్యో
వనుటకు . . అం. శే. ౯.

బుసుకుజొన్న. వి. (బుసుకు + జొన్న) ఒకవిధ మగు జొన్న.

గీ. . బుసుకుజొన్న, యనఁగ జొన్నవిశేష మొ
నహి విభూష ఆం. భా ౨ ౨౩౪.

బుస్తము. సం. వి అ. న. ౧. మాంసపిష్టక భేదము. (వాచ), వేఁపుడు మాంసము యొక్క కాల్చినముక్క.. (అ ని) ౨. పనసపండు మొ వానియందు త్యాజ్య మగు తొక్క మొదలగుభాగము.

బుస్సు. వి ౧. తూఁటయం దగు ధ్వని కనుకరణము

వ ..శరభంబుల నీక్షించి మొక్కలు ముడించి
బుస్సనం దూటి కటాలునం దన్నికొని
రొంగయు గండభేరుండంబుల యొకలం
బోడమిన గడుసు పెనుగాలి
చంద్రా. ౨. ౭౪.

౨ ఊఁదుటయం దగు ధ్వని కనుకరణము

సీ. కడువడిఁ గ్రమ్మతి కనుకట్టు సైచిన
బుస్సన నెగసూఁది పోవఁజేసె .
చెన్నబ. ౫ ౩౧౭.

౩. సర్పాదులు చేయు పూత్కారమున కనుకరణము.

చ. మొకమున బుస్సమంచు నహి గ్రాగిన
నెట్లు భయంబు చెందునో.. హర. ౪. ౨౩

తోటకము. కొంచక నాల్కలు గ్రోయుచు
మంటల్, నించుచు నింగియు నేలయు
నెల్లన్, ముంచుక బుస్సన గ్రాఁగుచు
వాఁడిన్, మించిన పాముల మేల్పులు
కేసెన్. అప్ప రా యు. ౧౫౦.

బూ

బూఁజే=బూఁదు. వి. (సం. పూతిః, క. బూజా, త. పూంజా)

౧. దుర్గంధము, బుస్తు.

ఆ. బుస్తు బూఁజు నాఁగ, బూతిగంధ, మనరు...
అం భా. ౧. ౧౦౪.

౨ ఎండ సోకమిచే తడివస్తువులపై పట్టు మకిల. (చూ. బూఁజేపట్టు)

(వ్యవ) ఈ చింతపండు బూఁజుతో నున్నది.

జ : బూఁజేపట్టు.

బూఁజేపట్టు. అ. క్రి. (బూఁజే + పట్టు) బూఁజు కలది యగు. బూఁదుపాఱు.

సీ బూఁజాపట్టిన దేహములపై దళంబుగా మల
యజ పంకంబు లలఁదినారు... హై ష. ౪. ౬౩.

బూఁదారు. అ క్రి. (బూఁదు + అరు¹) బూఁజు పట్టు.

క. భూదేవుఁడు దా నేమిట, బూఁదారిన
యొక్క కాసుఁ ద్భోరయించుటయున్,
లేదఁట సకలము నడపిన, యీ దొరగతి
సంచరించునఁట యిది తగదే.
విప్ర ౪. ౧౪.

బూఁదు=బూఁజే. (సం. పూతిః) ౧. దుర్గంధము ౨ ఎండ సోఁకమిచే తడివస్తువులపై పట్టు మకిల. (చూ. బూఁదారు. బూఁదుపాఱు.)

జ బూఁదారు, బూఁదుపాఱు

బూఁదుపాడు. అ క్రి (బూఁదు + పాఱు) బూఁజాపట్టు

సీ. బూఁదుపాఱఁగ మేన బూదిఁ బూసిన
వారు, త్రిముఖాస్త్రములు కేలఁ ద్రిప్పువారు .
పాండు. ౧ ౧౬౫.

బూక. వి అసత్యము, బొంకు

సీ . బూక నా బూటకం బనఁగను. .అబద్ధ
గంజ్జరై యలరుచుండు ....
అం. భా. ౧. ౧౧౭.

బూక్కము. సం. వి అ న. హృక్కము.

బూగర. వి ౧. తమిదలు మొదలగు ధాన్యముల మీఁది పొట్టు.

సీ. పరగును బుససంజ్ఞ బుసి యన గాచిన
బూగిర యన   ఆం. భా. ౨. ౨౩౭

౨ ఇండ్ల వాసములకు పట్టుకు బూసి (శ ర)

బూచి. వి (క. బూచి.) భూతము, పిశాచము

సీ. పురిటిండ్ల బూఁచుల పోల్కెఁ బూఁబోద
లపై సంపడి సెఱపు నిందిందిరములు
-రవిక. ౩. ౧౫౪

ఉ ఆలరుం బ్రౌఢపుఁగన్నుల కలికి మది
మగఁడు బూచి గావున
వేం పంచ ౩ ౧౭౦

ఆ .బూచి, గాము సోఁక పత్తి గాలి దయ్యము
బూత, మనఁ బిశాచసంజ్ఞ లలరు నభవ.
ఆం భా ౧ ౬౩

విశే ౧ (బూచివలె భియము కలిగించునది)
వికృతమైనది.

ఉ కాలినమోటువంటి కొఱగాని శరీరము ఎల్ల
కంట్రుకల్, గ్రాలెడు బూచి గడ్డమును
ఖల్వాటకంబును ..   వి. పు. ౨. ౧౩౫.

౨ బాలక్రీడా విశేషము

సీ దూచియు జాబిల్లి బూచి కన్నులకచ్చి గుడి
గుడి కుంచంబు కుంచెనగిరి...
హంస. ౩ ౧౪౬.

జ బూచి మొనలవాఁడు, బూచివాఁడు,
బూచుల దొర, బూచుల రాయఁడు,
బూచుల ఱేఁడు.

బూచిమొనలవాఁడు. (బూచి + మొనలు + వాఁడు) భూతేశుఁడు, శివుఁడు

సీ. మొనలకై దుశ బూచి మొనలవానిఁ గలంచి
తులంత కత్తిని సోయఁదులుబ నొంచి .
అచ్చు. రా. యు. ౪. ౫౪.

బూచివాఁడు. వి. (బూచి + వాఁడు.) బూచి, భూతము. (శ. ర.)

బూచులదొర. వి. (బూచులు + దొర) శివుడు.

చ చదలుమ్మనిఁ గొట్టితి జాగ కాని బూచుల
దొరఁ బోలితి న్మిగుల సొంపున నేలితి ముజ్జ
గంబులన్   అచ్చు రా. యు. ౪౯౬.

గీ. జముపగతుఁడు బూచులదొర జంగమయ్య,
యోగికంబులు భవదాఖ్య లలరియుండు,
ధాతృమత పదజల జాత మాతృబూత
ఆం. భా ౧. ౩౬

బూచులరాయఁడు. వి (బూచులు + రాయఁడు) భూతేశుఁడు, శివుఁడు

వ. తనరుచునుండు చాల్పు టరదంబుల నేని
యనుంగుపోద శేఁపున నిట వచ్చి ర్ విడిన
బూచులరాయని విల్లుఁ గన్గొనన్
అచ్చు రా బాల ౧౭౧

బూచులఱేఁడు. వి.(బూచులు + ఱేఁడు) శివుడు భూతేశుఁడు.

ఉ. జూచి నమస్కరించి శ్రుతిసూక్తుల పన్నతి
చేయువానితో, బూచులు ఱేఁడు పల్కె...
చెన్న. ౪ ౧౩.

బూటు. విశే. (క. బూట = బూటక మోసము.) బూటకీఁడు.

గీ జగము లెల్లను సాయుజ్య మిగుల కునికిఁ,
గనియు వినియు నెఱుంగుదు వనజనేత్ర
యింత భయమును బొంద నీకేల మది
భు,జంగభూషణు నబ్బూటగొంగఁ జేసి.
కు. సం. ౪. ౪౨౬.

(ప్రయోగాంతరము దొరకలేదు.)

బూటకము. వి. (క. బూటక, త. పూట్టకం.)
౧. మాయ, మోసము

క. నేఁ దేడుదినములయ్యెను, తోడిమిం చెడ
సాగి నీదుబూటకమో దము,హ్యాడైనను

తేనెనో యిది,వేఁడెద సత్యంబుఁ జెప్పవే
కరుణాబ్ధి. కాశీ. ౩. ౯౭.

దండకము...నీ బూటకం బెవ్వరు న్నేటుగా
నారయన్ శేరుగా . నీలా. ౨. ౪౧.

౨. అసత్యవచనము, కల్లమాట.

ఉ. పోరుదుపంగ నేఁ బలుకు బూటక మెల్ల ని
ఒద్దఁ జేసి రయ్యె,వారిని బోయెనో సుతుఁడు...
చెన్న. ౩. ౧౪౦.

సీ బూక నా బూటకం బనలగను. అబద్ధ
సంజ్ఞ లై యలరుచుండు
అం. భా. ౧ ౧౧౭.

విశే. అసత్యమైనది

సీ ఒంతులఁ దిరుగ నీపదములజే శీఘ్రఁబూ రెలం
దనుమాట బూటకంబె
పార్వ. ౫. ౧౭౦.

ఉ విష్ణు శంకరుల భక్తి దృఢంబుగ గల్గెనేని
నా, నాఁటికి వాని కన్ని సుగుణమ్ములు
దామె ఘటింప ముత్తుఁ డా, బూటకపు
న్విచారములఁ బోవఁగ నేమి ఫలంబు
భూచరా. కవిరాజ. ౧. ౧౪౭

జ. బూటకుఁడు. బూటకీఁడు.

బూటకీఁడు. విశే (బూటకము + ఈఁడు) మాయావి, మోసగాఁడు.

ఆ. నన్ను కూలి యిలరు లెఱుఁగ, కుండఁ
దలఁపు వెడలికొనిపోవ, జనులెల్ల బూట
కీఁడు పొరిపోయెసంద్రు
బస. పు. ౧. (శ. ర.)

బూటకుఁడు. విశే. (√బూటకము) బూటకీఁడు మాయావి.

గీ. అరయ నావంబరాణి ప్రాణ్యాని చుసుచు,
బాటుచుంగెడి నీతి శాస్త్రము నిజంబు,
బడుగు లెచ్చోటి కేఁగిన బ్రదుకు గలదె,
బూటకులఁ గాని మెచ్చరు భూమిపతులు.
కుచేల. ౨. ౧౦౭.

ద్వి కపటులనే కాని కలితవిజ్ఞాన, నిపుణుల
నొల్లరు నేఁటి బూటకులు ..
ప్రభులిం. ౩. ౧౦౧. పా. రా. పం.

బూడిద = బూది, బూడ్ద. వి. ధూళి, దుమ్ము భస్మము.

గీ రాజసంబున హస్త్యశ్వ రథ పదాతి, పాద
ఘట్టన మేరువు మీఁదఁ బసిఁడి, బూడిదలు
కేఁగ నొకనాఁడు వాడిపెట్టి
వరాహ. ౬. ౧౨౯.

సీ మసి బూడి దయ్యె నిర్మలకేలి దీప్తి కాకమ
లిసీ కహ్లార కైరవములు భీమ. ౪. ౧౪౩.

సీ నీటు బూడిద యన నొప్పఁ డున
భస్మాఖ్య.. అం. భా. ౨. ౨౭౨.

బూడిదలోని హోమము = వ్యర్థము.

ఉ. మూఁడవకంట నీఱుగుట మున్నె యెఱుంగఁ
నైతి నక్కటా, బూడిదలోని హోమ
మయిపోయిన దంతయు భావసంభవా
తపతీ ౩ ౯౩.

జ. బూడిదగుమ్మడి, బూడిదపండు, బూడిద పన్ను.

బూడిదగుమ్మడి. వి. (బూడిద + గుమ్మడి) కూష్మాండ భేదము, ఒకజాతి గుమ్మడి, పెండ్లి గుమ్మడి. (శ. ర.)

(వ్యవ.) ఈ బూడిదగుమ్మడి కాయ తెల్లది, వడియములకు పనికిరాదు.

బూడిదపండు. వి (బూడిద + పండు.) విభూతి యుండ.

చ. అడవికి వేటకై చని గిరి యాతఁ డొకా
నొక నాఁ డొకింతయున్, కూడ దొరకింప
లేక తన కుంపోడ లాండును రెండుఁ జేతకై,
పాడవుఁగ బీదకన్న వడి బూడిదపండును
బోరె బూఁదుపాకెడు నొక దుష్కృతిం
గవియ . పాండు ౫. ౧౪.

బూడిదపన్ను. వి. (బూడిద + పన్ను) శ్మశానమునందు శవమును కాల్చుటకై యిచ్చెడు పన్ను. (శ. ర.)

బూడ్ద=బూడిద, బూది. వి భస్మము, బూడిద.

క ..అప్పను లాదవక చెడు బూడ్ద విడిన
హుతముల కరణిన్ భా రా యు. ౧౦౧.

సీ. పొలుచు నీరాజ్య విభూతి క్రేఁ గయ్యోనే
దైవంబుకంటికి ధరణినాథ, చక్రంబు పని
సేయ నడి సన్న నీపెంపు బూడ్ద వెట్టయ్యె
భూరికీర్తి మార్క. ౧. ౧౪౬.

సీ. కిరణంబుల గోటిఁ గెరుట కెడలించి పూరెళ్ల
బిడుకల బూడ్దఁ గలిపి...ద్వా. ౧.౨౩౮.

ఆ. వల్లెకోడితలలు తెల్లనిగొంగళ్లు, కొండలబూడ్ద
పూఁత రొండలరోఁత, యిట్టి వేషములను
బొట్టకోసమె సుమీ. విశ్వ
వేమ ౩ ౧౯౩

బూతగెనుసు. వి. (బూతము+గెనుసు) ఒకవిధమగు గెనుసుగడ్డ

గీ పొసఁగు తెల్లగెనుసు బూతగెనుసు ....
హంస. ౪. ౧౩౧.

బూతపిల్లి. వి (బూతము+పిల్లి) గంధమార్జాలము, పునుఁగుఁ బిల్లి

ఆ. కికిలిపూలు బూతపిల్లు లేనికొమ్ము, ఎలరఁ
దేనె పెద్ద కెలగపండ్లు
యయా. ౧. ౧౦౩.

ఆ. మహిని బూతపిల్లి మచ్చికయును బోరె,
రాచమాట నమ్మరాకయుండు...
ధల్లా (౪. శ. ర.)

సీ...బూతై, పిల్లి నాఁగను గేమ్మపిల్లి నాఁగను
బున్గపిల్లి యటంచనఁ జెల్లు గంధ, మార్జాల
నామంబు ఆం. భా. ౨. ౮౪.

బూతము. వి. (సం. భూతః) ౧. పిశాచము, దయ్యము.

ఆ. ...దయ్యము బూత, మనఁ బిశాచసంజ్ఞ
లలరు నభవ. ఆం. భా. ౧. ౭౩.

క. అతటి కొన్నెలదగు మజ్జాతా జాబిల్లి కెజ్జ
జగమున కల్లన్, రాతిరి సోఁకిన చీకటి,
బూతము విడువంగఁ జల్లు బూతియుఁ
బోలెన్ యయా ౨. ౮౧.

౨. పృథివ్యాది పంచభూతములలో నొకటి.

ఉ. చక్కని వారిలో మిగులఁ జక్కనివాడవు
గాన నీకెనా, చక్కనివారిఁ జంద్రుని
వసంతునిఁ గూరుచుకొంటి వంద నా,
జక్కర వంటిరాజ యొకసక్క మదేమని
కూర్చుకొంటి వమ్మక్క యరూపకం
బయిన యారెల తెమ్మెర నాలి బూత
మున్ .. విజ. ౩. ౪౫

౩ ప్రాణి, జంతువు. (శ ర.)

జ బూతగెనుసు, బూతపిల్లి

బూతి. వి. (సం. భూతిః) ౧. బూది, బూడిద.

క. బూతము విడువంగఁ జల్లు బూతియు
బోలెన్. యయా. ౨౮౧.

౨. తిండి. (శ. ర)

బూతు. వి (క బూతు) ౧ కుత్సితపుతిట్టు.

ద్వి. కొలనివారల బూతు గెరలఁ దిట్టుచును...
ద్వి. హరిశ్చ ఉ. ౧౩౯౪. పం.

సీ. ఎక్కలమ్మ యటన్న నొక్కట కొదవను
బోతురాజా లటన్న బూతు దుదువు ...
శుక. ౩. ౪౯.

౨. అసత్యము.

సీ. బూతు నా బూతె నా ... అబద్ధ సంజ్ఞలై యలరుచుండు.. ఆం. భా. ౧.౧౧౯.

౩. బట్టు, స్తుతిచేసి జీవించువాఁడు.

ఆ. బూతు వొగడినట్లు వొగడెదు పొగడంగ, వలయునేని సుగుణవంతు లయిన, కర్ణశల్యు లాదిగాఁ గల వీరులఁ, బొగడుచుండ రాద ప్రౌఢవోక. భార. సభా. ౨. ౪౯

౪. అసభ్యముగా తిట్టువాఁడు

గీ. బూతు కూనగాఁడు పాపకుండు, బొంకు లాఁడు ముచ్చు ముందరి కొండీఁడు, కల్లు ద్రాగువాఁడు సాక్షి విజ్ఞా ౩ ౧౦౪

శ్లో॥ స్త్రీబాలవృద్ధకితవమత్తోన్మత్తాభిశస్తకాః, దృష్టదోషశ్చ అసాక్షిణః

యాజ్ఞ. ౨ ౭౧.

(దృష్టదోషః దృష్టవిరుద్ధవచనః అని వ్యాఖ్య)

గీ. వాదులానితోఁగ వాట్లనితోఁపెను, బూతు తోఁడను బూతుతోఁడఁ దిండిపోతుతోడ, ఆ నటమటీనితోడ నడియరితోఁపెను, ఖలకు సెత్తమాడ శెరవుగాదు.ఈ వారి ౩ ౧౧౨

సీ. ఒండలు బూతులు పరిహాసకులు నట్టువా రాదిగాఁగల వారు దక్కఁ,చెఱువారియాలు తాఁ బ్రియుఁడు వారింపఁగఁ బరుతోఁడఁ బల్కినఁ బణశతంబు తెలిసి దండువల విధింప వలయు. విజ్ఞా ౨. ౧౧౬.

బూద¹. వి. తృణవిశేషము

గీ. ... గడ్డి, పుల్లపూ రూచయును బూద పూలగడ్డి, కదురు తుంగాకు తుంగలు గలయ విడిచి ... హంస. ౫. ౪౩.

బూద². వి. పాలకుండ

మ. ఉదయోదాలాభుల చెక్కి నిక్కి సకాశాం కోపేంద్రసంయుక్తఁలై, చదలన్ బూద కళాంకవీఠి కరవిస్తారంబులన్ బట్టి పి, ట్టదుమంగా రొఁ జకోరగోపతతిపాత్రై చంద్రికాక్షీరముల్, పొదలెన్ ఘూర్ణిత దుగ్ధధామనిబిడప్రోద్భూత సంరంభముల్.

వసు. ౪. ౭౦.

బూది=బూడిద, బూడ్డ. వి. (సం. భూతిః) భస్మము. బూడిద, గోమయభస్మము.

మధ్యాక్కర. ప్రోక్షైన భస్మంబు వాయఁ ద్రోచి యబ్బూదిలో నడఁగి, యేవురు గొడుకులతోడ నందొక్కయింతి యత్యుగ్ర, పావకదగ్ధులై యున్నఁ జూచి యప్పౌరులు దాని, భావించి కుంతియుఁ సుతులు వని శోకపరవశు లగుచు.

భార. ఆది ౬. ౧౬౫.

గీ. ఒండునకు బిడ్డ నిచ్చిన ఫలద మొందు, బూదిలో నేయి వేల్చుటఁ బోలు...అపాత్ర జనులకుఁ బెట్టుట పౌరవేంద్ర

భార. శాం. ౧. ౩౩౨.

క. ఆదిత్యాస్త్రజ్వలనము, భూదిగ్గగనములు నిండి పొదివి మహోగ్రంబై దానవు ఘన దేహము, బూదిగ నొనరించెఁ జిత్రముగ నొకమాత్రన్ భా. అర. ౪ ౪౧౨.

సీ. కకపాలదలిబూదిఁ గన్నులలోఁ బ్రామి చాధింతు రప్పురః పల్లవకుల. హర. ౫. ౧౦.

జ. బూదిచలువ, బూదిపొలసుదిండు.

బూది². వి. తృణవిశేషము.

చ వెనుకను ప్రోల్ల బూదియును వీడలి
పిచ్చుక. . మొదలుగ బూది రక్షింప . .
ప్రబంధ. ౨౦౦.

బూదిచేఱచు. అ. క్రి. (బూది + చెఱచు.) బూడిదపట్టు.

గీ వనలఁ జేరసఁగుపవనములు వహేరు
రజోదృష్టి బూదిచఱవ అము. ౪. ౧౪౫.

బూదిపొలదిండి. వి (బూది + పొలదిండి) భస్మాసురుఁడు

సీ. మును బూదిపొలదిండిమనము పక్కునఁ
బ్రదించి భవుని మెప్పించు నీ బంటుతనము .
చంద్రా ౩ ౫౬.

బూడె. వి. (సం. భూతః) చతుర్దశితిథి

గీ .బూడె యనఁ జతుర్దశి తెలయు
ఆం భా. ౧. ౭౭.

బూమాట. వి (√బూమె) హానికర మగు మాట

శా. ఏ బూమాటలు వచ్చునో యనుచు ముస్నె
వన్నియుం జెప్పితిన్, సాబుద్ధులే వి
సురా. ౧౧౯.

బూమి. వి (సం. భూమిః) భూమి. నేల.

ద్వి రాముఁ బట్టముగట్టి రాజుఁ గావించి,
బూమెల నేలింతుఁ బొగడొంద ననుచు. .
రం. రా. అయో. ౭౭. పా. ౨౯ పం.
(చి ని. పా ప్ర)

సీ. బాసఁ దప్పక బూమి రాసవాఁపని కిచ్చి
విజయు చేకొన్న యన్నిటికటలు ...
ప్రబంధ. ౧౬౪.

బూమియ=బూమె. వి (సం. భూమి శా. ప్రా. భూమి అ, భూమియా,) ౧. మాయమాట.

మ. భయమేమి పెట్టనివారిఁ బిల్వ మనఁగాఁ
బైవచ్చి మా కిన్ని బూమియ లాడం బని
లేమ కు. సం ౭. ౧౩౯.

౨. మాయవేషము.

ఉ వేమ యొక్కర్తు వేడుక వలీకవళీకరణంబు
జాతిగాఁ, భూమియ దాను బన్నికొని
పోకలఁ బోవుచునుండగా ద్యుపా, భీమభవీ
భవంతి యయి బింబఫలాధర యోర్తు పార్థివ,
గ్రామణి చూడ దాని మెండ గ్రక్కున వైచె
మధూకదామమున్ నై ష. ౩. ౯౭.

ఉ ఏనిక మోము బూమియ వహించి చరించుచు
నుండుఁ గామధుగ్ధనువు కాశీ ౬. ౬౧
కళా. ౬. ౨౨౪

౩. వంచన (శ ర)

౪ మాయ (శ ర.)

బూమె = బూమియ. వి. ౧. మాయమాట. (ఇది తఱచుగ బహువచనాంతముగఁ గాన వచ్చుచున్నది)

శా ఆమాటల్ విని నవ్వి పంక్తివదనుం డేరార
యీ బూమెలేలా మీరేలిక నా ప్రయాణ
కథ లెల్లన్ విన్నవాఁడై వధూ,స్తోమంబున్
గొని డాఁగనేఁగ ఉ రా. ౩ ౧౭౭.

౨. మాయవేషము

సీ. కోటి తాఁ బేటి బూమెలు పూని మంథాన
శైల మెత్తిన ధీర మేలుకొనుము ...
ఉ. రా. ౫. ౨౪౨.

౩. మాయ.

క. పుట్టితి బుద్ధి నెఱింగితిఁ, బుట్టించితి జగము
సగముతోఁ దొలుసు ప్రాయం, బిట్టి విసూతన
సృష్టులు, పుట్టుట లే దార యిట్టి బూమెలు
భూమిన్ భాగ ౧౧ పు ౫౩౬.

గీ తిలక మొగిఁ దీర్చి మిత భుక్తి సలిపి వెంట,
బూమె లెఱుఁగని యొకపాటి బడుగ
యాకు, మడుపు లందీయ మోహంబు మరుల
గొల్పి, వడలె నలబామ నిజకేళి వేశ్మసీమ.
హంస ౧. ౧౨౦

౪. అబద్ధము.

సీ బూతు నా బూమె నా బూకనా బూటక
మ్మనఁగను వేడబ మనఁగఁ దొడిమె
గీ యనఁగను నబద్ధసంజ్ఞలై యలరు
చుండు . అం. భా. ౧. ౧౧౭.

౫. వంచన, మోసము.
(చూ. బూమెచేయు.)

విణ వంచకుఁడు, మాయగాఁడు.

ద్వి ఒకవిచారము మాకు నొదవె నీరాజా,
సుకవాసి పనిపంచ చూపుగుఱ్ఱంబు, బూమె
కుంటరి రొమపోతుపై వాన . .
ద్వి హరిశ్చ ఉ. ౧౪౯౭. పం.

జ బూమాట, బూమెకత్తియ, బూమెకాఁడు,
బూమెచేయు, బూమెలాఁడి, బూమెలాఁడు.

బూమికత్తి(త్తె)య. విణ. (√బూమె) వేషము వేయునది, వంచకురాలు.

సీ. పుష్పలావికరూపు బూమెకత్తియరూపు
గంధవాహిని రూపు గ్రొత్తకత్తులంటె . .
కాశీ. ౫. ౩౧౬.

బూమెకాఁడు. విణ. (√బూమె) మాయావి, వంచకుఁడు

సీ. పూవుటమ్ముల చేయు బూమెకాఁడు ...
ధశా. ౧. ౩౪.

బూమెచేయు. స. క్రి (బూమె + చేయు) మోసపుచ్చు, వంచించు

గీ. వన్నెఁ గొనివచ్చునపుడు భూనాథ నీవు,
నీకుఁ గలుగు వ్రతంబులు నియమములును,
చెలియఁ జెప్పిన నిన్నేల కేరిచూతు,
భూప వలవదు నన్నింత బూమె సేయ.
రుక్మా ౫. ౧౦౪.

ఇక్లే, బూమెలుచే(సే)యు

ద్వి. చేసినచేరమి చేసేఁతఁ గుడుచఁ, జేవి యూ
బూమెలు సేసె దైవంబు
ద్వి హరిశ్చ. ఉ. ౪౨౪. పం.

సీ. క్రుసమిలో పట్టియా బూమెలు సేయంగ నే
నేర్తు మఱియును నేన నేర్తు...
విప్ర. ౪. ౨౯.

బూమెలాఁడి. విణ. (√బూమె) బూమెకత్తె (శ ర.)

బూమెలాఁడు. విణ. (√బూమె) బూమెకాఁడు. (శ ర.)

బూర=బూరగ. వి. (సం. పూరః. ప్రా పూరో) ఊఁదునట్టి వాద్యవిశేషము, కాహళి భేదము, బాఁకా.

గీ. అపుడు కోఁతులెల్ల నూఁదు వాయనికడంక,
నారకులచేత వడిఁ గమ్మలనిచి యొల్ల, కోన
త్రిమ్మరి మూకలఁ గూడఁబెట్టి, కిని మెఱు
యుంగ బూర పట్టించి తరలి.
అచ్చ. రా. కిష్కి. ౧౩.

సీ. నీరుపుట్టువయును నీరు పుట్టువయును
బూరయు దొడవుగా బొలుపు మెఱయ . .
అచ్చ. రా. బాల. ౩.

విశే. స్థూలము. (శ. ర.)

జ: బూరకాలివాఁడు, బూరకాలు, బూరగడ్డి, బూరగొమ్ము.

బూరఁడు. విశే. (సం. పూరః) విజృంభించువాఁడు

ఉ. చెప్పిన వర్దురాత్మకుఁడు సింగఁడు బూరఁడునై సుహృత్తముం, దప్పక చూచి పూర్వసుకృతంబునఁ గాంచిన సొమ్ము నెమ్మినై, నిప్పులిమేరకేసరమహీరుహమూలమునందు డాఁచిపో, నొప్పు నొరు ల్గనుంగొనక యూరికరోా కొనిపోవఁ జూచినన్
వేం. పంచ. ౧. ౩౦౪.

బూరకా(గా)లివాఁడు. విశే. (బూరకాలు + వాఁడు) ఏనుఁగుకాలు గలవాఁడు

సీ...బూరకాలి,వాఁ డెనఁగఁ బ్రవృద్ధపాదుఁడు దనరాను ఆం. భా. ౨. ౧౨౨

గీ. వ్రేలుడగు బొజ్జగల బూరగాలివాని . .
ఆము. ౬. ౧౯.

బూరకా(గా)లు. వి. (బూర + కాలు) ఏనుఁగుకాలు, రోగముచే వలముగాఁ బెరిఁగిన కాలు.

సీ. బూరకాళులు నీచఁబోయినచేతులుఁ గోల మూఁపులు గుదిగొన్నతొడలు . .
ఉ హరి. ౨. ౧౨౨.

బూరగ = బూర. వి. ౧. ఊఁదెడు వాద్యశేషము.

ద్వి. సంగీతవాద్యఘోషంబులు మెఱఁగ, బూరగల్ గంచుకొమ్ములు కాహళములు ...
ద్వి. నల. ౨. ౫౫౧.

౨. నాగస్వరంబునకు శ్రుతియిచ్చెడు వాద్యవిశేషము. (శ. ర)

బూరగడ్డి. వి. (బూర + గడ్డి) తృణవిశేషము. (శ ర)

బూరగొమ్ము. వి (బూర + కొమ్ము) ౧ ఊఁదెడు వక్రవాద్యవిశేషము, కొమ్ముబూర

ఉ .అద్భుత,స్ఫారతరార్భటిం బిరుదుసంకులఁ దారలు బూరగొమ్ములున్, భేరులుఁ దమ్మటంబులును భీషణవృత్తిని బిట్టు మ్రోయఁగన్. కళా ౫ ౧౧౫ (ఇట రద్వయ ప్రాససాంకర్యము)

ఉ తారలు బూరగొమ్ములును దప్పెటలున్ పటహంబులున్ బదుల్, నూఱులు వేలు మ్రోయ
రామా ౮ ౬౯

౨ శంఖము.

వ మొసలివారొంటుల నాయఁడ బూరగొమ్ముగల తుపాసి .. ప్రబంధ ౨౧౬

సీ శంఖము చిందము సంకు బూరగ్గొమ్మనఁ దనరారు . . ఆం. భా. ౧. ౧౬౧

బూరట. వి. (సం. పూరః.) ఉబ్బు, పొంగు, ఉబ్బణము. (చూ. బూరటిల్లు)

జ: బూరటించు, బూరటిలు.

బూరటించు. స. క్రి. (√బూరట) బూరటిల్లఁ జేయు, నింపు (శ. ర.)

బూరటిలు(ల్లు). అ. క్రి. (√బూరట) నిండు.

క. అతఁ డం,బుదస్థై గర్జిల్లె వథము బూర
టిలంగాన్ . భార. ద్రో. ౫. ౨౨౧.

గీ. . నభోమండలంబు, బూరటిల బట్లు కవి
రాజఁ బొగడి పొగడి . . నైష. ౮ ౬౩.

సీ కలముపైఁ గీలించి గాలి కెత్తిన చాఁప
వోలె మిన్నంతయు బూరటిల్లె .
భార. ఉద్యో. ౪. ౧౧౬.

గీ. పడగతోడను దునుమాడి పటుహయములఁ,
జంపి సారథిఁ బరిమార్చి సకలవథము, బూర
టిల్లంగ సింగంబుపోల్కిఁ బెలుచఁ, బోరి
నుద్దీర్ణగర్జాపరిస్ఫూర్తిఁ జెలఁగె.
హరి. ఉ. ౬. ౧౫౬.

బూరము. వి. ఆడంబరము. (చూ. బటా
బూరము.)

జ. బటాబూరము.

బూరి(రె)యు. వి.(సం. పూరికా) భక్ష్యవిశేషము.

సీ ...ఉండ్రాలు నూబిండి పుండ్రేక్షులుం దోసె
యుసఁట పండ్లుం బూరియలు ఘృతంబు.
గీ. నాదిగా భక్ష్యభోజ్య లేహ్యాదు లయిన,
బహుపదార్థంబులు వార ౬ ౫౫

గీ. బూరియలు లడ్డువాబులు బొరలి పాఱ
నైష ౬ ౧౨౪.

మత్తకోకిలము. పాయసంబుల రొంపులన్
బహుభంగి బూరెలు నట్టులు పేన్లయుఁ
బాలును . హరి. పూ. ౮ ౧౫౨

సీ. గారెలు బూరెలు చారులు సారులఁ గమ్మని
మాంసముల్ ఘుమ్మను మనుచు ...
ఉ. రా. ౬. ౧౨౨

సీ... బూరె యనంగను బూరెల కేగు ...
అం. భా. ౨. ౨౫౫.

క. పూరణము లేని బూరెయు . . సు. శ. ౩౬.

బూరుగు(వు)¹= బూర. వి. కాహళీ భేదము.

సీ. బూరుగు నాఁగను బూరుగుబ్రామిని నూఁదెడు
బూరలు నొవరు . . వేంక. నాసా. ౧౨౧.

క.. బూరుగు నా నూఁదు వాద్యమును కాల్మ
లియున్ అం సం నా ౧౨.

బూరుగు(వు)². వి కాల్మలివృక్షము

ఉ హితోపదేశ కర్తల పలుకున్, వినక కుజ
నుండు సాహసమునఁ జెడు బలుగాడ్పుఁ
దొడరు బూరుగు లీలన్ ఉ రా ౨. ౧౦.

గీ. పొత్తుకొని మొత్తులాఁడి పెన్నెత్తురొలుకఁ,
దాచువారల కెంతయు సొబగు మీఱ,
బూరుగుల పోల్కిఁ బొలిచిరి
ఆన్ప రా యు ౧౩౫.

చ. .నీ వటుకిడింది వగిండవు నిన్ను దాకినం,
బెలుకటి పేరు బూరుగ నశించితి గాకిటు
పల్కి లేఁటికిన్ భాగ. కాం. ౩ ౩౯౦
(ఇట నిస్సారమని భావము)

సీ పూరణి తేజరిల్లు, బూరుగం చనఁగను .
అం. భా. ౨ ౪౮

గీ బూరువా యింత పలుపును బాడవుఁ గల్గి,
నీవు మృగపక్షి సంశ్రయణీయ మగుచు ...
భార కాం ౩. ౩౭౪.

జ బూరుగుదీవి

బూరుగుదీవి. వి. (బూరుగు² + దీవి) శాల్మలి
ద్వీపము (శ. ర)

బూర్నీసు. వి. మిక్కిలి మెత్తగా నుండుకంబళి

వ...చలికప్పుడంబులు సకలాతి గుడారములు
బూర్నీసు గల్లాలి చెట్టు గిప్ప నక్క గోడ
సరాదుల పటవిశేషంబులు

ప్రబంధ ౭౦౫.

బూటకొమ్మ=బఱ్ఱటకొమ్మ. చిమ్మన గ్రోవి, నీళ్లు చిమ్మెడి గొట్టము.

✿ తోడనె లేచి దాడము ప్రలోదము గా
సెనుబోతుతో జము౧, మాడిన నక్కటిన్
మడుగు లూనిన నెత్తుట వగ్న శృంగముల్,
ప్రోదతనంబునం దగిన బూటకొమ్ములు
గాఁగఁ జల్లుపో,రాడిరి నిన్న రావణ రణా
వని భూతశాచ బాలికల్

౪ విశ. ౨ ౧౧౪.

బూల. వి శే౩ కాటిప్రమాణిలోని మొత్తని పేరు (శ. ర. ప్రా)

బూలి. విణ. (√ బూల) నిస్సారమైనది (శ. ర)

బూసము. వి. (సం. బుసమ్) ధాన్యము. (శ. ర. ప్రా)

సీ. బూసంబు దఱిపి చేర్పున నమ్మికొనటకుఁ
గఱవుగోరెడు దోసకారి బుడుగ

వేం పంచ. ౧ ౪౨౩.

బూసి. వి. ఇండ్లవాసములపై పట్టెడు సాలెపట్టు. (శ. ర. ప్రా.)

బృ

బృంద. సం. వి. అ స్త్రీ ౧. తులసి. ‡. ౨. రాధిక ౩. గోకులమునకు సమీపముందున్న అరణ్యము, బృందావనము.

బృందము. సం. విణ. (అ. ఆ. అ) అనేకము, అసంఖ్యాకము. వి. అ. న. ౧. సమూహము, గుంపు ౨. రాశి, ప్రోఁగు ౩. దశార్బుద సంఖ్య, పది యర్బుదములు

బృందారకము. సం. విణ (అ ఆ రికా అ.) ౧ విరివియైనది, బహుళము ౨ శ్రేష్ఠమైనది ౩ మనోహరము, ఇంపైనది. ౪ గౌరవాస్పదమైనది

బృందారకుఁడు. సం. వి అ పుం ౧ వేల్పు, దేవత ౨ (సమాసాంతమున) ముఖ్యుఁడు, ప్రధానపురుషుఁడు.

బృందారణ్యము. సం బృందావనము

బృందారము. సం విణ (అ ఆ అ.) ౧ విరివియైనది, గొప్పది. ౨ శ్రేష్ఠమైనది. ౩ మనోహరము, ఇంపైనది

బృందావనము. సం వి. అ. న. ౧ గోకులమునకు సమీపమం దున్న యడవి. ౨. తులసికోట, తులసిచెట్టు వేయుటకై యెత్తుగాచేసిన వట్ర దిబ్బ

బృందావని. సం వి ఈ స్త్రీ. తులసి ‡

బృందిష్ఠము. సం. విణ (అ ఆ అ) ౧ మిక్కిలి గొప్పది ౨ మిక్కిలి చక్కనిది.

బృందీయము. సం విణ. (స్ సీ స్) ౧ ఘనతరము, విశాలతరము. ౨ సుందరతరము, ఒక దానికంటె నెక్కుడ చక్కనిది

బృంహాణము. సం విణ (అ ఆ అ) వర్ధకము, పెంచునది. వి. అ. పుం ఒకగెబసు పిండివంట న. ౧. వర్ధనము, పెంచుట ౨ మీంకారము, ఏనుఁగుగీఁక (విల్యమ్సు)

బృంహితము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. వర్ధితము, పెంపఁబడినది ౨ పెరిఁగినది, అధికమైనది. వి. అ. న. ఏనుఁగుయొక్క గీఁక.

బృసి. సం. వి. ఈ. స్త్రీ. ఋషుల యాసనము.

బృహచ్చంచువు. సం. వి. ఉ. పుం. మహా చంచుశాకము. ‡.

బృహచ్చిత్రము. సం. వి. అ. పుం. మాదీఫలము. ‡.

బృహచ్ఛల్కము. సం వి. అ. పుం. చింగటమత్స్యము.

బృ(వృ)హతి. సం. వి. ఈ. స్త్రీ. ౧ పెద్దవీణ ౨ విశ్వావసుని వీణ ౩ దేహమునందు ఱొమ్మునకును, కొన్నెముకకును నడుమ నుండు భాగము. ౪. కప్పడు దుప్పటి, ఉత్తరీయభేదము. ౫ వారిధాని, నీరు నిలువచేయు చోటు. ౬. క్షుద్రవార్తాకి, చిన్నములక ‡ ౭ కంటకారి, వాకుడు. ‡. ౮. వాక్కు. ౯. నవాక్షరపాదకముగు ఛందోభేదము.

బృ(వృ)హతిక. సం. వి. అ స్త్రీ. ఉత్తరీయము, పైని కప్పుకొను వస్త్రము

?ృ(వృ)హత్తు. సం. విశే (త్. తీ. త్.) పెద్దది, గొప్పది, ఉరుజ్జనది వి. త్. పుం, విష్ణువు న. ౧. వేదము ౨ సామభేదము. ౩. బ్రహ్మము.

బృహత్కందము. సం. వి. అ. పుం ౧ గృంజనము, తెల్లుల్లి ‡. ౨. విష్ణుకందము. ‡

బృహత్కాసము. సం. వి. అ. పుం రెల్లు. ‡.

బహృత్తాళము. సం. వి. అ. పుం. హింతాళము, గిలకతాడు. ‡.

బృహత్తిక్త. సం. వి. అ. స్త్రీ. పాఠ. ‡. (రాజ. ని.),

బృహత్తృణము. సం వి అ న. వెదురు. ‡.

బృహత్త్వక్కు. సం వి చ్. పుం. వృక్షభేదము.

బృహత్పత్త్రము. సం వి అ. పుం. హస్తికందము. ‡ అ స్త్రీ త్రిపర్ణిక ‡

బృహత్పాటలి. సం వి. ఈ. స్త్రీ. ఉన్మత్త, దుత్తూరము ‡ (త్రి ని)

బృహత్పాదము. సం వి అ. పుం వటము, మఱ్ఱి. ‡

బృహత్పారేవతము. సం వి అ పుం మహాపారేవతము

బృహత్పాలము. సం. వి. అ. పుం కోఁడిచెట్టు (అ ని.)

బృహత్పాలి. సం వి. న్. పుం. అడవిజీలకఱ్ఱ.

బృహత్పీలువు. సం. వి. ఉ. పుం. వరగోఁగు, కొండగోఁగు. ‡

బృహత్పుష్పి. సం. వి. ఈ. స్త్రీ. ఘంటారవవృక్షము.

బృహత్ఫల. సం వి అ స్త్రీ. ౧. కటుతుంబి. ‡. ౨. మాహేంద్రవారుణి ‡ ౩. కూశ్మాండి, గుమ్మడి ‡. ౪. మహాజంబువు, పెద్దనేరేడు. ‡.

బృహదంగము. సం. విశే (అ. ఈ. అ.) పెద్ద శరీరము గలది. వి. అ. పుం. ఏనుఁగు.

బృహదమ్లము. సం. వి. అ. పుం. కామరంగము.

బృహదారణ్య(క)ము. సం. వి. అ. న. ఒకానొక ఉపనిషత్తు (ఇది శుక్ల యజుర్వేదోపనిషత్తు.)

బృహదేల. సం. వి. ఆ. స్త్రీ. పెద్దయేలకి. ‡.

బృహద్గృహము. సం. వి. అ. పుం. కారు రూపదేశము. (వాచ.)

బృహద్గోలము. సం. వి. అ. న. నీటిపుచ్చ. ‡

బృహద్దళము. సం. వి. అ పుం. ౧. హింతాళము, గిఱకతాడు ‡. ౨. పట్టికా లోధ్రము.‡. (రాజ. ని.)

బృహద్ధలము. సం. వి. అ. న. మహాలాంగలము.

బృహద్బీజము. సం. వి. అ. పుం ఆంబాళము, ఆమ్రాతకము.‡. న అండవృద్ధి.

బృహద్భట్టారిక. సం. వి. ఆ స్త్రీ దుర్గ.

బృహద్భానువు. సం. వి. ఉ. పుం ౧ అగ్ని. ౨ చిత్రమూలము ‡.

బృహద్రథంతరము. సం. వి. అ. న. ౧. సామభేదము ౨. అగ్నిభేదము.

బృహద్రథుఁడు. సం. వి అ పుం. ౧. ఇంద్రుఁడు. ౨ ఒకరాజు. (జరాసంధుని తండ్రి)

బృహద్రథము. సం. వి. అ. పుం. యజ్ఞపాత్రభేదము

బృహద్రావి. సం వి. ఇ. పుం. ఒకజాతి చిన్న గుడ్లగూబ, క్షుద్రోలూకము.

బృహద్వలి. సం. వి. ఈ. స్త్రీ. ఒకానొకనది.

బృహద్వల్కము. సం. వి అ పుం. పట్టికాలోధ్రము, తెల్ల లొద్దుగు. ‡.

బృహద్వాతము. సం. వి. అ. పుం. (అన్ని రోగమును హరించు) ధాన్యభేదము.

బృహద్వారుణి. సం. వి. ఈ. స్త్రీ. మహేంద్రవారుణి, పెద్ద చేదుపుచ్చ. ‡.

బృహన్నల. సం. వి. ఆ. స్త్రీ. విరాటనగరమున అజ్ఞాతవాసము నాఁటి అర్జునుని పేరు.

బృహన్నలము. సం. వి అ. పుం. పెద్దకిక్కిస. ‡

బృహన్నారదీయము. సం. వి. అ. న. ఒకానొక ఉపపురాణము.

బృహన్నౌక. సం వి. ఆ. స్త్రీ. చదరంగము

బృహన్మరీచము. సం వి. అ న. మిరెపకాయ (శ ర)

బృహస్పతి. సం. వి. ఇ పుం ౧. సురగురువు, వేల్పుటొజ్జ ౨ ఒక గ్రహము ౩ ఒకముని (వాచ)

బృహస్పతిచక్రము. సం వి. అ. న. ఒకానొక గోచారచక్రము. (బృహస్పతి యున్న నక్షత్రము మొదలిడి జన్మనక్షత్రము వఱకు లెక్కింపఁగా మొదటి నాలుగు రాజ్యమును, తరువాతి నాలుగు సౌఖ్యమును, పిమ్మట యొకటి యైశ్వర్యమును, తరువాతి యైదు ప్రీతిసిద్ధిని, అటుపిమ్మటి యాఱు పీడను, పై నాలుగు మృత్యువును, అటుపై మూఁడు సుఖమును ఇచ్చును. (వాచ.)

బృహస్పతివారము. సం. వి అ పుం. ఒక వారము, గురువారము, (ఇదియె లక్ష్మివారము అని కూడ అనఁబడును.)

బృహస్పతిసవము. సం. వి అ పుం. ఒకానొక యజ్ఞము. (వాజపేయయాగము చేసి పిమ్మట బ్రాహ్మణుఁడు బృహస్పతి సవనము చేయవలయును.)

బె

బెంగ. వి. ౧. విరహవ్యథ, ఎడబాటువలని దుఃఖము. (చూ. బెంగకొను.)

౨. మనోవ్యాకులత, కలవరము.

(వ్యవ.) ఆ పిల్ల పెండ్లికై తల్లియున్న బెంగ తండ్రికి లేదు.

౩. కేక, బొబ్బ. (చూ. బెంగలిడు.)

జ: బెంగగొను, బెంగటిలు, బెంగపెట్టుకొను, బెంగలిడు, బెక్కొట్టు.

బెంగగొను. అ. క్రి. (బెంగ + కొను.) విరహవ్యథ నొందు.

ఉ. . . ధారుణీకాంతుఁడు సంతసం బడరఁ గ్రన్నన నన్ను నవించిదంటచే, వంతఁ గలంగి బెంగగొని వాలెము దాలిమి దూలి కేవ్రు
సీ,చెంతకు వచ్చి హెచ్చు తమిఁ జేకొను మా కొదలఁగూడు చేడుకల్ రసిక ౫౪.

బెంగటిల్లు(లు). అ. క్రి (√బెంగ.) బెంగపెట్టుకొను

(వ్యవ.) ఆ కుఱ్ఱవాఁడు తండ్రికొఱకు బెంగటిల్లియున్నాఁడు.

బెంగపెట్టుకొను. అ. క్రి. (√బెంగ.) ఎడబాటు వలన మనోవ్యథచెందు

(వ్యవ.) ఆ పిల్ల తల్లికై బెంగపెట్టుకొని అన్నము తినుటలేదు

బెంగలిడు. అ. క్రి. (బెంగలు + ఇడు.) కేకలు వేయు, బొబ్బలుపెట్టు

ఉ. బెంగలిడంగ గంటి యిట పెంటిని గావక తేలిపోయి చిత్రాంగి విచిత్రరత్నభవనాంగణసీమను దేల వ్రాలె నా,బంగరుముద్దు పావురము ... పారంగ. ౨. ౪.

బెండ. వి. (క. బెండె, త. వెండై.) గోజవ్వా, ఎద్దుజాలుక. కృ.

(తెలుఁగున ఒకవిధమగు కూరగాయలచెట్టు, దీనిభేదములు కప్పురపుబెండ, ఏడాకుల బెండ.)

గీ. ... బెండ, యవఁగ గోజవ్వ దగు ...
ఆం. భా. ౨. ౬౪.

క. బెండా మూర్ఖుండా యూ,దొండా మీయండ కిప్రుడు తోరము వీచాలక్ ...
చంద్రి రాద. చంద్ర. వి. ౨. ౧౦౦.

బెండగిలు(ల్లు). అ. క్రి (√బెండు.) ౧. ఎత్తువడు, బలహీనమగు

గీ. బెండగిలెను నాఁగ నెత్తువడిరాయి, వసుట తగును. ఆం భా. ౩. ౯౫.

౨. వ్యథనొందు, బాధపడు

చ. చిటిపొటిమబ్బుల్ చీకటి ఘటియించి యుధ్వగనికాయము బెండగిలం దటిల్లతా, కుటిలత గొంచపాటిచినుకు ల్దొరఁగించె ధరాతలంబునన్ శుక. ౨. ౩౪౦.

౩. పెల్లగిల్లు, ప్రయాణమగు. (శ. ర.)

బెండగు. అ. క్రి (బెండు+అగు) భగ్నమగు, చెడు.

మ. మును లంకాపురిలోన రావణుబలంబుల్ రామసైన్యంబుతోఁ, బని గావించునెడన్ నిశాచరుల నుద్ఘాటించి రామావనీశుని మెప్పించితి నట్టినా కొక మనుష్యుం డెంత నాపేరు విన్నను దేవాసుర వీరసైన్యములకైనన్ గర్వముల్ బెండగున్.
వి. పు. ౬. ౨౬౮.

౨. నిస్సారమగు, బలహీనమగు.

గీ. ఏమి చెప్పుదు నీకు నుద్దామవిక్రమాభిరాముండు నాఁ జనుసక్కిరీటి, కరము గరము బెండగుటయు గాండీవంబు, వడిరెుఁ బుడమిపైఁ గురునరపతికేణ్య.
భార. అశ్వ. ౪. ౩౯.

బెండాబెడగు. విశే. వ్యర్థమైనది.

క. ... చిందరవందరలై చీకాకై తారుమారై పంచబంగాళమై చెల్లాచెదరై గజిబిజియై బెండాబెడగై కకావికలై ...
ప్రబంధ. ౯౭౭.

బెండు.² వి. (క. బెండు.) జీలుగు.

క. మనుజాంగనలం బట్టుట, దనుజాంగనలం బెట్టుఁ
గాక దనుజాంగనలన్, మనుజులు పట్టుట
కును దొరకొనిరే బెండులు మునింగి
గుండులు దేలెన్. ఉ. హరి. ౫. ౨౧౯.

క. పెకలిచి యిచ్చినఁ జాలుం, బ్రకటిత
దోశ్శక్తి బెండుపఱచెఁ దబ్బిదము ...
దశా. ౨. ౧౬౭.

విశే. నిస్సారము.

క. ... దుర్ణయము ను ప్పెట్టిదము ను బెండు
ను నగుపలం, గొదవదు నీనాలుకకు నరహా
న్నత రొముప్రదున్. భార. ఉద్యో. ౧. ౩౬౩.

ఉ. పక్షికులేంద్రుఁ డల్గి నిజపక్షపరంపరఁ
బుట్టుగాడ్పువర్ష, రాక్షసరాజ సైనికుల
రాయిడిఁ జేసిన బండుటాకులట్లక్షమర్ష
తక్షణంబయిన నచ్చట నిల్వఁగ లేక బెండు
లై, దక్షిణవార్ధిలోఁ బడిరి దైవవశంబున
లంక ద్రోవగన్. ఉ. రా. ౨. ౧౦౪.

జ: బెండగిలు, బెండగు, బెండుగొను, బెండు
చేయు, బెండుపఱచు, బెండుబొమ్మ,
బెండుమానిసి, బెండువడు.

బెండుగొను. అ. క్రి. (బెండు + కొను) బలహీనమగు.

సీ. దట్టంపు వలపులకమి బెండుగొని పాఱ
పాఱెను గుండియ జల్లనంగ నీలా. ౨. ౭౩

బెండుచేయు. స. క్రి (బెండు + చేయు) నిస్సారముఁజేయు

సీ. మండెడు పటుకాలదండంబు చేతులఁ
బిసికి వేఁడిమి యార్చి బెండుచేసి.
హరి. పూ. ౪. ౧౫౫.

బెండుపఱచు. స. క్రి. (బెండు + పఱచు.) ౧. బలహీనతఁబొందించు.

శా. ... దైర్యధ్వంసి యౌ బెండుదున్.

సీ. ద్రోణుని నిరువదిబాణంబులఁ దవుల్చి
భీముని మున్నాట బెండుపఱచి.
చిత్రభా. ౬. ౧౦౯.

సీ. కక్కర్ల నెత్తురుగ్రక్కించి కొక్కెరపిండు
గుండియ లెల్ల బెండుపఱచి. గీ. పాశు
పంబు విజయుపాలఁ జేరె. ద్వా. ౧. ౨౩౭.

౨. సంహరించు, చంపు.

సీ. చండ్రశేఖరి మీఱి కొండలోయలఁ దూఱి
గండశిమ్మలఁ జేరి బెండుపఱచు. గీ. ...
కసుంతలావండనుండు. కృ. శకుం. ౩. ౭౯.

గీ. సామి పాలిన్న పసు విని సారికడలి, కొంక్క
మలచెంత గడెకడ ప్రన్నఁ జాలఁ బెండు
బెండాడి మెకముల బెండుపఱచి, దేవరకు
వేడ్క పుట్టించు దేవుగాన.
శుక. ౧. ౧౫౭.

బెండుబొమ్మ. వి.(బెండు + బొమ్మ.) బెండుతోఁ జేసినబొమ్మ, జీలుగుబొమ్మ.

మ. ... బెండుబొమ్మగతి నుండె స్పందితం
బొల్కనై. ఆము. ౫ ౬౩.

బెండుమానిసి. వి. (బెండు + మానిసి) పిఱికివాఁడు, భీరువు.

(బలహీనుఁడైన మనుష్యుఁడు అని శ. ర.)

వ. . వారలగరుడకపిధ్వజంబులఁ జక్రగాండీ
వంబులు బెండుమానసులకుభీషణంబులు.
భార. కర్ణ. ౨. ౪౬.

శ్లో॥ అర్జునేగాండివం కృష్ణేచక్రం తార్క్ష్యకపి
ధ్వజౌ, భీరూణాంత్రాసజననం శల్య హర్ష
కరం మమ. సం భార కర్ణ ౩౪ ౧౪.

బెండువ(ప)డు. అ. క్రి (బెండు + పడు) ౧ నిస్సత్త్వమగు, బలహీనమగు.

గీ దైత్యుచేత భీతి, బలుచెఁ గొంత బెండు
వడియుండెఁ గొంత భార. అర ౭ ౨౬

క. పాండవబల మల్పం బై, యుండం
గృష్ణుఁడు ధనంజయుఁడును దప్పిం,
బెండువడఁగఁ గని మనమున, గండడఁగఁగ
జేల గెలుపు నైకొనవచ్చున్.
భార. శల్య. ౧. ౩౦౯.

లయగ్రాహి. విండులను గోలుసు దండిగను
గేలఁ గానికొండగుమా లారయుము బెండు

పడ కే మున్గండభుజశక్తి మెయి నెండు
కొని... పె శకుం. ౧. ౧౧౩.

౨. సారహీనమగు.

సీ. చండభీషణ శైవజమగదాదండంబు లీల
సంతయును బాసి బెండువడియె.
భీమ. ౪. ౧౦౪.

సీ. భామినీమణి బెండువడనిపింగిణులు నీ కను
బొమ్మ లైక్షవకార్ముకునకు
కవిరా. ౨. ౧౬౦.

క.. పీనుల్, బెండువడ నోంద్రపెట్టుచు,
దుండగపు ఖరంబు తన కొదు ర్బుచ తేరన్.
కేం పంచ. ౩. ౫౫.

(ఇట చిల్లులుపడు అని భావము)

౩. వ్యర్థమగు, నిష్ఫలమగు.

సీ.. అదియు, సద్ద్విజోత్తముమీఁద జపలతఁ
గావించు నభిచారకర్మంబునట్లు బెండువడి
పఱచేఁ గని పద్మోదరుఁడు .
భాగ. ౩. ౬౭౬.

సీ. దనుజాధముఁడు పెనుకొయుఁ దప్పించెనో
భిదురంబు సేఁడేల బెండువడియె
భాగ. ౯. ౩౪౬.

౪. అలయు, శ్రమనొందు.

వ.. ధృష్టద్యుమ్నుండును బెండువడి యున్న
వాఁడు ... భార. కర్ణ. ౧. ౧౫.

వ. ... పండువెన్నెల నిండున బెండువడి
తాలిమి చిందువండ్రై ... మనుచ. ౩. ౨౭.

౫. అల్పమగు, తక్కువయగు, ఉడుగు, నశించు.

గీ. .. బిరుదు రాతులవార్తలు బెండువడఁగ.
కళా. ౭. ౬౭.

గీ. గర్వములు బెండువడఁ గౌతుకములు
ముదులఁగ. నృసిం. ౨. ౯౦.

గీ. నాగభీషణబాణప్రయోగములను, భీమవరభర
చేష్టలు బెండువడఁగ. రాఘవ. ౪. ౧౨౬

౬. ఖేదము నొందు, దుఃఖించు.

వ. ... మహాత్మ సమ్ముఖంబున నాలోకించు
చుండియు బెండువడి రోలంబునం దళ
ప్రాణ నైచుకొని మిన్నకున్నయది ...
పి. శకుం. ౨. ౩౫.

వ.. ఒక్కరొండ జాతివిరోధం బైన నెల
పెలంబాయుచు నొక్కచాయ రాశి మిశ్ర
త్వంబు దాలకుండిన బెండుపడుచు ...
శుక. ౨. ౧౬౦.

౭ నిశ్చేష్టమగు.

క అబెడిదపుప్రమోఁతకుఁ గా,దే బమ్మెరపోయి
దేవ దేవరనగరన్, వే బెండువడిరి నెంగి
ములపై బెగ్గలికంబు దేఁచ బరిజను లెల్లన్.
హరి పూ ౯ ౪౪.

బెండడి. వి. ౧. రొంపి, ఇటుకలు తాళ్లు, నెండ లగునవి కలిపి గోడకట్టుటకు మధ్యను వేయు పలుచనిమన్ను, సున్నము మొ.

సీ అగరుజంబాలంబు నందు బెండడి చేసి
పన్నీరు వెల్లవఁ బరిఖఁ దార్చి గీ భీమనా
థని నగరి యారామకేళ్య బూజ చేసిరి
సహకారభూరుహముల భీమ. ౫ ౧౦౦

వ. . ఆందంద ప్రవహించునిందూపలస్యం
దంబులకు విందు లగు నిందీవర మరందం
బుల బెండడిం బడి... మనుచ. ౩. ౨౭.

సీ కంకర బెండడి గార సోద యనంగ శేప
విశేష మై తోఁపఁ దగును.
ఆం. భా. ౨. ౧౪.

బెకబెక. వి కప్పలు కూయుటయందగు ధ్వనికను కరణము. (చూ. బెకబెకలాడు)

జ: బెకబెకలాడు.

బెకబెకలాడు. అ క్రి (బెకబెకలు + అడు) బెక మని కూయు. (శ. ర)

(వ్యవ.) కప్పలు బెకబెకలాడును.

బెంగొట్టు. అ. క్రి. (బెంగ + కొట్టు) వాపోవు. (శ. ర., బ్రా.)

బెగడించు. స. క్రి. (√ బెగడు) భయపెట్టు, బెదరించు.

క ...చిగురు విలుకాఁడు రతి నను, బెగడించెదు
నీవు సహజ భీరువ వగుటన్.
ప్రబోధ. ౨. ౫౨.

క. బెగడించి నిసుఁగ, శిక్షించెద రని చెప్పిన...
భాగ. ౧౦. పూ. ౪౨౧.

బెగడు = బెగ్గడు. అ. క్రి. (క. బెగడు.) ౧. జంకు, భయపడు.

క. గగనమున వచ్చుచక్రముఁ, ఖగరాజుంబోలెఁ
చక్రి చేఁబట్టి వడిన్, మగుడంగఁ ద్రిప్పి
వైచిన, బెగడక . ఉ. హరి. ౩. ౧౦౨.

క. కొంగలు విరిదొండ కేఁడిమి, నిగుడ శుక
శ్రేణి పసరు నింగి నిండఁగ, బెగడెఁ బ్రజ
హారితివాజాల, గగనమణిస్యందనంబు గది
సెనో యనుచున్. ఆము ౪ ౧౬౬

ద్వి. జక్కవల్ బెగడంగ జలజముల్ ముగుడ,
తోయజగంధముల్ దోఁగి తుమ్మెదలు,
మ్రోయుచు ...
రం. రా. ఉ ౧౦౭. పా. ౪. పం

౨. కలఁతనొందు, వ్యాకులపడు.

ద్వి. గగురుపొడుచుచు మేన్ గంపింప మనసు,
బెగడఁ జిత్తంబున భీతిల్లు నతికి ..
పండితా. మహిమా ౨౫౯ పా.

ద్వి. ఒకవృద్ధబ్రాహ్మణుఁ డువిదయు దాను,
సుకుమారతనుఁడైన సుతుఁడు చచ్చుటయు,
బెగడి శోకించి
రం. రా. ఉ. ౧౫౦ పా. ౧౩. పం.

౩. బెంగపెట్టుకొని దుఃఖపడు

వి. ఎలనాగ పుట్టినయింటివారలు దన్ను నరయ
కుపేక్షించునప్పుడు బెగడు. కాశీ ౬ ౧౬౫.

క. బెగడువల దనుచు బెట్టిద, మగు నెవ్వగ
నగడుపడుచు నాఁడుబడుచు లేఁపగవారికి
వల దన నాఁపగవారికి నేల యొసఁగెఁ
బద్మజుఁ డనుచున్ వసు. ౬ ౬౨.

౪. వడఁకు, కంపించు.

క. దిగ్గిన యుగ్గజగామిని, వగ్గలికఁ సరసిలోని
కధిపుఁడు తివియ, స్మొగ్గడిలి కరయుగ
మ్మున, బిగ్గర కొండ కౌఁగిలించి బెగడఁగ
నగుచున్. ఉ. రా. ౬. ౯౦.

౫. విభ్రాంతిక, భయపడు.

సీ. బెగ డంతకంతకు మిగిలిన నింతికిఁ బదముల
నట దొట్రుపాటు దొడఁగె.
భార. విరా. ౨. ౧౦౬.

గీ. విడుపుతలఁ గని కన్నీరు దుడిచి మార్మిఁ,
గాఁగిలించి వీడ్కొలిపిఁ గ్రమ్మఱంగఁ,
బోక బెగడగ్గలింప నప్పువ్వుఁబోఁడి.
హరి. పూ. ౧ ౧౪౫.

చ. మొగమువిటారమున్ నుదుటిముంగురులున్
దళుకొందుచూపులున్, జిగిచనుదోయి చెమ్మ
గిలు చెక్కుల కేటలు ముద్దుమాటలున్, బెగ
డును నవ్వుఁ దత్తఱము వేడుకలున్ గల
లీల చెయ్వులన్ . . ఉ. రా. ౬. ౯౨

జ బెగడించు, బెగడుగుడుచు, బెగడువడు,
బెగడుపఱచు

బెగడుగుడుచు. అ క్రి (బెగడు + కుడుచు)
భయపడు

సీ మేదినీపతి క్రూరుఁ, డగుచేని లోకంబు
బెగడుగుడుచు. భార శాం. ౨. ౧౪౭

గీ. అగజ భయ మంచెఁ బ్రమథులు బెగడు
గుడిచి, రుపనిషత్తులు ఘోషించె కొక్కు
పెట్టెఁ, గాలకంఠునిమౌళి శృంగాటకంబు,
గాండీవంబునఁ దాడింపఁ బాండవుండు.
హర. ౪. ౪౯

బెగడు(ప)వడు. అ. క్రి. (బెగడు + పడు) భయ
పడు.

చ. . నీదుసైన్యముల్, బెగడువడన్ మదించి
యతిభీమసముద్ధతి నింక సొమ్మయుం, దగఁ
దనభీతి రూపుల మదిన్ జనియింపఁగ
నాక్రమించినన్. భార. ద్రో. ౫. ౨౨౪

గీ. రాజు తేజస్వి యై గ్రహరాజుమీఁద, నలిగి
దాడిగ వెంటాడ నిలువ కతఁడు, బెగడు
వడి పాఱుచోఁ జేయి తగిలినట్టి, ఛాయ
యిది యన నీలలాంఛనము మెఱసె.
మను-చ. ౪. ౨౬.

వ...పాసుచరద్భుజంగసంఘంబులన్ భూభా-
రంబులన్ బెగడువడి... ఉ. రా. ౩. ౧౯౧.

క.. కడవిల్తుం డడరించు పువ్వుతూపు లని
బెగడుపడి .. ఇందు. ౪ ౩౪.

బెగడు(ప)వఱుచు. అ. క్రి (√బెగడుపడు) వెఱపించు, భయపెట్టు

సీ. శకునిపై నఱువదియమ్ములు నాటించి
యనుచరులను. గీ. బెగడు వఱచె నా
భీముండు .. భార. శల్య ౧. ౧౭౬

బెగ్గడిలు(ల్లు). అ. క్రి (√బెగ్గడు) భయపడు, వెఱఁగొందు, జంకు.

సీ చతురంగబల మతిసాంద్రతఁ గవిసిన యగ్గ
లికమునకు బెగ్గడిలక
భార విరా ౪ ౬౨

చ మిగుల జగంబు బెగ్గడిల మించెఁ దదుద్ధత
వృష్టి . కళా. ౪ ౭౪

చ ధైర్యము దూలిన బెగ్గడిల్లి వి,చ్చలవిడిఁ
బెర్చు పెవ్వగల సందడి డెందము గంది
చేడ్పడున్ భార విరా ౨ ౨౯౩

క అగ్గజగామిని కాముని, యగ్గలికకు బెగ్గడిల్లి
.. సిగ్గున కేకాంతసదనసీమకుఁ జనియెన్
విక్ర ౧ ౧౨౬

౨. వ్యాకులపడు, కలఁతనొందు

ఉ. ఒక్కటి మున్న వచ్చుటయు నున్నవి
రామికి బెగ్గడిల్లుదు, న్మక్కువ మక్కుపట్టు
నకు మాపున నన్నియు వచ్చునేని నే,
నక్కలి కేతి తక్కుకల మారయ నుండుదు
మార్క ౭. ౬౬

క. అగ్గలపువలపువను మమ, బెగ్గడిలుచు నుండి
యిప్రుడు పెనిమిటితోడన్. నీలా ౩. ౯౩

౩. దుఃఖపడు, చింతించు.

గీ. శ్రాద్ధపిండోదకాదివిశ్రాణనముల, శ్రీయమే
శ్వరతీర్థానఁ జేసి మనుజుఁ డుద్ధరించును
నరకకూపోదరముల, బెగ్గడిలు కేడుతరముల
పితృగణములు. భీమ. ౩. ౧౧౪.

గీ. ప్రియసఖవియోగవేదన బెగ్గడిల్లి, పనుపు
చున్న సుధామధూపాళసుతుని, మదన
మాయావిభూతి మార్మ్రసలె నవఁగ, వెల్లిగాఁ
జిమ్మచీకటి ల్లుఁగొనియె.
పాండు. ౫. ౧౩౨.

౪. లజ్జించు, సంకోచపడు.

చ. క్రమమున రాజపాళి రొండ గానవిభాళ
పటంబు దీయఁ ద,త్క్రమలదలాడి బెగ్గడిలి
క్రమ్మఱ రాఁ గాను సారసారయన్.
చంద్రి. ౬. ౧౩౩.

బెగ్గడు = బెగడు. అ క్రి. (శ. ర.)
జ బెగ్గడిలు.

బెగ్గలము=బెగ్గలికము. వి. (సం. విక్లబః, ప్రా. విక్కలో.) ౧. భయము

గీ. అతఁడు సైరింప రాని కో ప్పదురుటయును,
బెగ్గలంబున నరదంబు డిగ్గి పాఱె.
భార. విరా. ౫. ౧౬౦.

చ. తొడిగినకైస్సవాస్త్రమునఁ ద్రుంగితి పొ
మ్మని వేంకు నేసినం, బిడుగులపిండుకొల
వతిభీకరతం జను దేర మూలు గాఁ, దొడుగు
శరంబు లే కతఁడు ఘోరపుబెగ్గల మొత్తి
క్రేయఁగాఁ, గడువడిఁ దేరు డిగ్గి పడెఁ
గాలియనాగ మహాప్రహ్లాదంబునన్.
ఉ. హరి ౪. ౨౯౨.

ఉ జారులు చోరులుం గరము సంతస మందఁగఁ
జీకువాలు పెం,పార జగంబు బెగ్గలము
నచ్చెరుపాటునుఁ బొంద సాంద్రమై.
దశకు. ౨. ౬౦.

౨ విహ్వలత, వివశత్వము.

గీ. బెగ్గలం బంతకంతకు నగ్గలింప, కొదవ
చెమటతోఁ జిత్తంబు చెదర
భార విరా. ౨. ౩౪.

చ అతఁడు నిజాంగనాసహిత మంతటఁ
గూడినఁ దద్వియోగ సం,భృతమహనీయ
శోకమున బెగ్గలమందుచునున్న నన్ను...
దశకు. ౩. ౨౯.

౩ వ్యాకులత, కలఁత.

క. కడు భీతియు బెగ్గలమును, ఎడరఁగ నిది
యొక్కకల మహాద్భుతము ...
మార్క. ౧. ౨౩౯.

జ: బెగ్గలించు, బెగ్గలికము, బెగ్గిలు.

బెగ్గలించు. అ. క్రి. (√ బెగ్గలము.) ౧. భయపడు.

సీ. ... మ న్నిట్టిబిమిర, మెఱుఁగ మెన్నడు
నా జను లెల్ల బెగ్గలించునట్టుగ ...
నిర్వ. ౭. ౩౯.

ఆ. పుడియు గాలిఁబుర్వుఁబోడి దన్నుఁ
గప్పునో, యనుచు బెగ్గలించు.
భార విరా ౨ ౩౦౪.

సీ. ఇంతికి నింతకుఁ గంతుబాణంబుల సొగ్గ
పుట్టునో యంచు బెగ్గలించు.
దశకు. ౩. ౧౫౨

౨. విహ్వలించు, కలఁతనందు.

చ. తెఱి చలిపన్ దశాననుఁడు వీరభటావళి
యుం గడంగి డగ్గతి జలధీశనందనులు
గ్రందుకొనన్ రథహీనులైన యత్తతి
నుఱుమాడఁ జొచ్చినఁ బదాతులఁ గూడి
కడంగి పెల్లుగం, బఱచిరి పట్టణంబుదెసఁ
బౌరజనంబులు బెగ్గలింపఁగన్.
నిర్వ ౫ ౭౩.

బెగ్గలికము = బెగ్గలము. వి (√ బెగ్గలము) భయము.

క. ఆబెడిదపుఁ బ్రేవాఁతకు వే బెండువడిరి పొంగ
ముల,పై బెగ్గలికంబు దేఁబఁ ఒరిజను లెల్లన్.
హరి. పూ. ౯ ౪౩.

బెగ్గిలు(ల్లు). అ క్రి. (బెగ్గలము.) ౧. భయపడు, వెఱచు.

మ. బలధూళ్ పిండిలికందు గాఁ గలఁగె నానా
వారణశ్రేణి బె,గ్గిలి గ్రుంగ్గంబడియె . .
హరి. ఉ. ౪, ౧౨౩.

గీ. అవఘు నీచేతఁ దగుట దా విని నితాంత,
శోకమగ్నుఁడై యుండి నీరాక విట్టు,
వినుట బెగ్గిలి ప్రాణముల్ విడిచె ననుచు..
భార అశ్వ ౪ ౪౫.

క. బాలుఁడు నిసాటవికటా, ధీలాకారములు
చూచి బెగ్గిలకున్నే. భా. రా. బాల. ౧౭౨.

మ. .. పె ల్లార్చి దాయలు బెగ్గిల్లఁగ జేసె...
చంద్రా. ౭. ౯౪.

౨. వ్యాకులపడు, విహ్వలించు.

క. ఉతని బాసలు గాఁ గాని, యూతులఁపల
పడఁచి జన్న ములెం నొనర్తున్, నీకలఁపుప
విపు డేమియు, నీ తుమపక యనువు
మనిన బెగ్గిలి యతఁడున్.
అచ్చ. రా. బాల. ౯౭.

వ చని నిపుణికాదిసఖీజనంబులకుం దద్వృ
త్తాంతం బెఱిగించిన నదరిపడి యందఱుం
జనుదెంచి మదనవేదనం బరవశలైయున్న
యగ్గిరినందనం గని లగ్గ బెగ్గిల్లి
కు. సం. ౫. ౭౧

౩ బెంగగొను, ఉత్కంఠనొందు.

క అగ్గలపు వలపుసొలపుల, బెగ్గిలుచుండితివి
మున్ను ప్రియసాంగనితో, డగ్గఱఁగఁ జేయు
నపుడీ, నీ గ్గటికిఁ బోడమెనమ్మ చిత్తరు
బొమ్మా రసిక ౫ ౧౭౨.

౪ సంచలించు, చెదరు.

ఉ ఎక్కుడులావుఁ జూచి మది రొయింతయు
బెగ్గిలె మేను చేష్టలం, దక్కు . .
భార. విరా ౫. ౧౧౨.

క. అని తలపోయుచుఁ దమలో, మునుకుచుఁ
దికమకలు గొనుచు మురరిపుకటకుం, గున
కుచు సేగిరి, ఘనరాత్మసుఁ గన్నకన్నుఁగన
బెగ్గిలఁగన్. భాగ. ౭. ౩౨౫

౫. చింతించు, దుఃఖించు.

శా. రక్షోనాయకులార నిర్జరవరవ్రాతంబుచేతన్
సుధా,భిక్షాపాత్రము వోయె నంచు మదిలో
బెగ్గిల్లఁగా నేఁటికిన్ భీమ. ౪. ౧౦౦

౬. అధైర్యము చెందు.

సీ.. బెదరు బెగ్గిలుట .అటవనధృతియగు
ఆం. భా. ౧. ౧౩౩

౭. తగ్గు, సడలు.

చ. ... అడంగె బుద్ధిబె,గ్గిలె నభిమానము..
చంద్రా. ౪. ౧౭౦. (చెదరు అని. శ. ర.

బెగ్గురము=బెగ్గురు. వి. సారసపక్షి.

సీ. ... బెగ్గుర మువ సారసమ్ముఖ కలరు ..
పాం. వి. తర్క. ౭౧

బెగ్గురు=బెగ్గురము. వి. (సం పుష్కరః.) సారసపక్షి, ఉర్య్యాలపులుఁగు.

సీ. కాఁజా బెగ్గురు నీరుకాకి కంకణమును గొంగ
డాబయు గువ్వ వంగిపండు.
యయా. ౨. ౨౪.

సీ. బెగ్గురుయ్యాలచేఁబట్టి యుర్య్యాలపులుఁగు
నాఁగ సారసమగు. అం. భా. ౨. ౯౪.

బెజ్జము. వి. (క. బెజ్జ.) రంధ్రము, తూఁటు.

సీ. తెలివిజొన్నల జొండితీఁగలు నిగిడించు
చదలు కమ్మచ్చు బెజ్జము లనంగ. గీ
చుక్క లమరె. పారి. ౨. ౩౭.

సీ. శాతకోమావళుల్ సరభసలీల నక్షత్ర
పంక్తులకు బెజ్జములు వేయ.
సీతావి ౨. ౧౩౫

మ. ప్రళయాఖిలఘునాఘునారవసమారంభంబులౌ
పోటుఁగూఁ,తల త్రైలోక్యోదరముల్ పగిల్చి
మతి యంత నొక్కిక తద్రక్తధారలఁ గ్రోలఁగ
గమకంబుగాఁ దెఱచుచక్రంబో యనఁగ
బెజ్జ మిం,పలరం దాలుచు పాంచజన్యము ..
చంద్రా. ౧ ౮

జ• బెజ్జముగలయు, బెజ్జములుపుచ్చు.

బెజ్జముగలయు. అ. క్రి (బెజ్జము + కలయు) సంకీర్ణమగు.

సీ. ప్రాజ్ఞులు వేదశాస్త్రంబులు మఱచిరి సకల
వర్ణములు బెజ్జంబుగలసె. వరాహ ౮ ౩౧.

బెజ్జములుపుచ్చు. స. క్రి (బెజ్జములు + పుచ్చు) రంధ్రములుచేయు.

సీ కుటిలపాటలజటాంకురకుట్టనంబులు జగ
దండనీవ బెజ్జములుపుచ్చు.
కాశీ. ౫. ౧౦౫.

బెట్ట. విశ. (క. బెట్ట.) తీక్ష్ణము. వేఁడిదైనది.

ఉ. ... వీడల కేల బోఁగుబడి పిద్దతికంబున
బెట్ట వీరము. ఉ. హరి. ౪. ౧౭౦.

జ: బెట్టుగాను.

బెట్టగాను. అ. క్రి. (√ బెట్ట) ప్రాపుడు.

ఉ. సాఁగిలి మ్రొక్కు బెట్టగాను సాఁగిలి
మ్రొక్కును నవ్వు మోరకే, సాఁగిలి
మ్రొక్కు మేనమ్మఱచు... శ్రీరం. ౩. ౧౪౦.
(బిట్టగాను. ముద్రి. పా.)

బెట్టించు. స. క్రి. (√ బెట్టు) పట్టుతప్పించు, పట్టూడునట్లు చేయు

(వ్యవ.) మఱియొకమాఱు బెట్టించినచో మల్లు ఊడి వచ్చును. ('నిర్బంధమునుండి తప్పిలించు' అని శ. ర. కాని యతఁడు చూపిన ప్రయోగములలోని యీ పదము పెట్టించు గాని బెట్టించు గాదు.)

బెట్టిదము. వి (√ బెట్టు) ౧ క్రౌర్యము.

క.. లోకము నెఱచుట బెట్టిదంబు గలు
గుటఁ జామ్మ్ర భా. రా. యు. ౨ ౧౫.

వ ... కుండలీకరణయందు దిట్టతనంబుతో
బెట్టిదంబుఁ గనిపించుకొడప్ .
ఉ. రా ౨. ౭౧.

౨. సాహసము, తెగువ.

వ....ఈ కట్టిఁడి పొట్టక్రొవ్వున నిట్టిబెట్టిదంబు
గావింప గట్టువిల్లుపట్టినదిట్ట రొట్టు మట్టు
పెట్టకున్నాఁడో ఉ రా. ౩. ౮౭.

౩ ఉద్ధతి, గర్వము.

వ అని పలికి పలికినట్ల బెట్టిదంపుఁ బెంపు
సొంపు వొంపిరివోవ సన్నద్ధుండై యుద్ధ
యాత్ర గావించి రాఘువ ౪ ౧౫౨

క. మదకరులకరణి గురుపోతుల బె,ట్టిదముల
శరభంబులగతిఁ, గదిసిరి
ద్వా ౫ ౧౩౦ (ఇట ఔపమ్యద్యోతకము)

౪. బ. నిష్ఠురవచనములు, సాహసోక్తులు.

క. అని బెట్టిదంబు లాడుచు ..
వి. పు. ౨. ౧౫.

వ. ... ఇష్వాసాద్యుఁడు ప్రియవచనంబులం
బోఁడు బెట్టిదంబులఁ గాని చక్కం
బడఁడు. భార. అర. ౭. ౧౮౩.

క....నినుబోఁటివాఁడు గెలిచినదైవన్, భట్టన
గావించెద నని, బెట్టిదములు పలుకఁ గాక
పిఱికియు నగునే. వీర. ౨. ౭౧.

విశే. ౧. క్రూరము.

సీ...ములమూలం బెల్ల నీరాచకులము సాల,
బెట్టిదం బిక్కలంబునఁ బుట్టె నగుచు.
భార. భీష్మ. ౧. ౬౦.

క. ... బెట్టిదమైన జాగిలంబులు, చెదరక
డాయంగ యయా. ౨. ౭

౨ భయంకరము, ఘోరము.

క కదియుచుఁ బాయుచుఁ బట్టుచు,.. కినుకం
గడు బెట్టిదముగఁ జెవఁగిరి చలంబు
డింపక కడిమిన్. భార. విరా. ౨. ౩౪౮.

చ. .ఏకతమున నిట్టి బెట్టిదపుఁగానఁ జరిం
చెద వేల సన్మతీ. హ. వ. ౩. ౫౮.

సీ. ఘోరాభిధానంబు గోర మనంగను బెట్టిదం
బనఁగను వెలయుచుండు.
అం. భా ౧. ౧౩౨.

౩. కఠినము, దృఢము, గట్టిది

క. అది బెట్టిదంపు తెరవున, మృదుభూతోపాయ
మునను మెయికొనద ప్రజం, బోదుక
పలయు నాజ్ఞాసం,పద గల పాతకము
తోడఁ బలి యరహితుఁడై
భార. శాం. ౩. ౧౭౦

ఆ. .. బెట్టిదంపుగుండె బెదరఁజాలె.
రాఘవ. ౪ ౬౯

౪ తీక్ష్ణము

(క) వాఁడియైనది.

గీ భేదిల నతండు తనకైన బెట్టిదంపు,టంపజ
పెంపు చూపి రూపణఁచె నతని.
రాఘవ ౪. ౬౮.

(చ) వేఁడియైనది

వ. ఇట్టి బెట్టదంపు వెట్ట కాలంబున గట్టుపట్టి యుట్టుపడరాని బీరంబునఁ బంచాగ్ని మధ్యంబున నుండి ... వ్యా. వి. ౨. ౫౩.

౫. అధికము, పెద్దది.

క. తెగడ వల దనుచు బెట్టిద, ముగు పెద్దగ
తెగడుపడుచు పాడుఁబడుచు లే,పగవారికి
వల దన వా,పగవారికి పేల రూపఁగొఁ
బద్మజాఁ దనుచున్. భను. ౬. ౬౨.

సీ. కని మురాలోకశరత భీకరతఁ జూపు, శరధికి
పొంగంబు గాక దాశరథి శరధి, యట్టిదగు
టకు బెట్టిదంబైన కలఁకఁ, గపు లలుకతోడ
నుండ నంగదుఁడు పలికె
చం. రా. ౬. ౮౯.

క ..తవిలెఁ గదా నీకు బెట్టిదపుఁ బాపము
దాన్ భోజరా ౬. ౩౫౭.
(క్రూరము. అని క ర.)

౬ అశక్యము, కష్టము.

క ఇది తత్త్వరహస్యార్థవిధము, పదసంగతిఁ
దనుఁగుపలుపఁ బ్రాజ్ఞులకును బెట్టిద
మగు వా రా. ౧. ౧౧

౭ పరుషము, కఱకు

క బెట్టిదమును కెండును నగు పలు,
కొదవదు నీనాలుకకు నయోన్నత యుక్తు
డున్ భార. ఉద్యో. ౧. ౩౬౩.

౮ బలాత్కారముతోఁ గూడినది, నిర్బంధముతోఁ గూడినది

గీ రంభను బలిమిమై నిటులపట్టి, బెట్టిదముకేళి
నలమట బెట్టి విడిచి, పెట్టా దశకంఠుఁడు
ఉ. రా. ౪. ౨౨.

౯. తీవ్రము, చుఱుకైనది

వ. గుహాముఖంబుల వెడలు గాడ్పుల
చాడ్పున నాసికారంధ్రంబుల నీరంధ్రం
బులై నిట్టూర్పులు బెట్టిదంబుగా వడర.
దశా ౨. ౧౬౨.

క్రి. విశ తీవ్రముగా.

చ కేతుదండము నిరుమాఁడు తూపులఁ
ఒడం గడు బెట్టిద పేసి యుజ్జ్వలాస్త్రము
లడరింప. భార భీష్మ ౧ ౨౭౩.

బెట్టిదుఁడు. విశే. (√బెట్టు.) ౧. క్రూరుఁడు, నిర్దయుఁడు.

చ. ... జయంబు గోరి మీఁదుకు బలశౌర్య
సంపదను రూపముగాఁ బొగడొందు
భంగులన్, జెవఁగిరి లేమి సేయుదురు బెట్టి
దుఁడై విధి తప్పఁజూచినన్.
భార. శల్య. ౨. ౪౦౯.

చ. ఓ, పదపసరోజసారథి యవారణ
నన్నను గ్రోలనిమ్ము బెట్టిదుఁ డగు కాము
కూపులఁ దాడింబడకుండఁగఁ గావు
మి త్తతిన్. భార. విరా. ౨. ౧౨౧

౨ కఠినుఁడు.

క. మృదువులకుఁ జాల మృదువులు, విదితయశా
వినుము పాండవేయులు గడు బెట్టిదులు
బెడిదంపువారికి, మదలోభిత్వములు లేవు
మందునకైనన్ భార. ఆశ్ర ౧ ౧౦౪

౩ ఉద్ధతుఁడు.

చ. ఓడుగులుఁబోలె నుద్దవిడి బెట్టిదులై పొలి
యింపఁ బూని పైఁబడఁ జనుదేఁ జూచి
భా రా యు ౧౯౫౧

క ఇది పరమఘోరసాధన, మొదిరించిన పెట్టి
పగతుసేనిఁ జెలఁచుఁ బెట్టిదుమీఁదఁ గాని
కైదువు, మదరోంచెడువానిమీఁద నని
వీడ్కొనిరోన్ ఉ. రా ౨. ౨౭౪

౪. శూరుఁడు

క ఇట్టగు పోటుఁగక వచ్చితి, మెట్టోకో
మనభంగి వీర లిందఱును గడున్, బెట్టి
దులు మనకు మార్కొను,నట్టికొలఁది గాదు
భీతి యడరెడుఁ ద్రోణా
భార విరా ౪ ౫౪

శ్లో తాఞ్జేతుం సమరే శూరాన్ దుర్బుద్ధి రహ
మాగతః. సం భార విరా ౩౯ ౧౬

బెట్టిదురాలు. విశే (√ బెట్టిదము) బెట్టిదము కలది (శ ర)

బెట్టు. వి. (క. బెట్టు) ౧ ఉద్ధతి

ఉ అట్టిరొండం గనుంగొని జయద్రథుఁడున్
ద్రుపదుండు వచ్చి యాకట్టుపకాకు లిద్దఱు
గ్రక్కున నడ్డము సొచ్చి రొండొరున్,
బెట్టుగఁ దాఁకి ...
భార. భీష్మ. ౧. ౨౬౦.

సీ. వక్రగతులు మీఱ వర్తించుచందంబు
బెట్టుగా వడి మిల్లఁ బెట్టు రట్టు
ఇందు. ౧. ౮౮.

వ. రాక్షసులును ... వేల్పులును దమలోన
దాయాదసంబంధంబునం బొడమిన వైరాను
బంధంబునం బరస్పరవిజిగీషులై యెదురు
కేలంబులు పెట్టి కట్టుపకాకులై ప్రతి
ఘటించి బెట్టయి పెట్టుకొనియున్న సమయం
బున. భీమ ౪. ౪౮.

౨ క్రౌర్యము

ఉ పల్మఱు బెట్టు చూపినన్, జుట్టములైనఁ
దాళుదురె .
ఉ రా ౨ ౩౦౯ (ఉద్ధతి శ ర)

౩. పటిమ, దిట్టతనము.

ఉ. సత్యభామ దుర్దాంతమదంబుతో భువ
గదం గడు బెట్టుగ వైచె దైత్యు న,త్యంత
రయంబునన్ ఉ హరి. ౧ ౧౪౨

వ . కట్టెఁడి మరునియంపవెలకట్టియు బెట్టునం
బుట్టు బెట్టిదపు నొప్పి దొట్టి .
వసు. ౨. ౧౪౦.

౪. అతిశయము.

సీ బెట్టుగా నడిమింతఁ జొట్టివచ్చిన మబ్బు
తెలియు సేనిక తోలుపలువగాఁగ.
యయా ౨ ౩౬.

ద్వి పదహతి మేదినీభాగంబు వగుల, నదలుపు
బెట్టున నాకస మగల
రం రా. యు. ౨౯౩ పా. ౨ పం.

౫. ధైర్యము, బింకము, బిగువు.

సీ మణికపంక్తులయట్లు మార్తు రుద్ధతిఁ జూప
గట్టుఁదాలుపుఁబెట్టి బెట్టుఁజెందె.
ఉ రా. ౨ ౫౦.

(వ్యవ.) పెండ్లివారు బెట్టుగా నున్నారు.

౬. గౌరవము. (శ, ర.)

విశే. ౧. దృఢము, శిథిలము కానిది.

వ. అచ్చాపదంబు మిక్కుటంపుటుక్కున మొక్క
పెట్టి బెట్టుగా నారి సారించిన ...
ఉ రా. ౭. ౧౧౨.

౨. అధికము, పెద్ద.

సీ బెట్టుగాఁ బట్టుచల్ గట్టి పైపై పికల్ చల్లు
నిట్టూర్పులఁ బాడఁ బాచి.
రాజ. చ. ౩. ౧౪౬.

శా. ఓరీ రొయ్యఁడ వీవు పోతరంములో సన్మాది
త్వై యిప్పు డే,నారిం బట్టితి బెట్టుగా మెఱం
యిడన్ ... కళా. ౩ ౧౫౪.

మ.. తెల్పుంబోంట్లయాటల్ దివిం, బెరపెన్
దైత్యునిచే జగత్త్రయమునం బెట్టై భయ
భ్రాంతియున్ ఉ హరి(వ). ౪. ౯౯

గీ. పికిలిపిట్టలు డేగలు బెట్టుదురలు.
శుక. ౧ ౧౫౮

ద్వి. గట్టులై గుట్టులై కామునిపసిఁడి,చిట్టలై
బెట్టులై చెలఁగుపాలిండ్లు
ద్వి. పరమ ౩. ౧౫౨

౩ అశక్యము, కష్టము

ఉ దే,వా వలె మాకు సౌక్యదళవాయి
ధరాధరశ్రైరికిన్ మహా,దేవచమూకదంబక
పతిత్వము దాల్చుట బెట్టు గావునన్.
వరాహ ౬ ౭౦.

క. పట్టినఁ బట్టువడని నినుఁ, బట్టెదనని
చలముఁ గొనినఁ బట్టుట బెట్టే .
భాగ ౧౦ పూ ౩౮౫.

చ తనచతురంగసేనలు శతంబులు వేలును
గోట్లునుం ధరం, బెనఁగ నఁ గూల్చె వీఁడు
కడు బెట్టుమచున్ ఉ. హరి ౬. ౭

౪ ఉన్నతము, మీఁదికుబికినది

సీ. కాఱుమేఘములు బలుకోఁజమీసములను బిగి
వంపుచూపులు బెట్టుగ్రుడ్లు బిల్హ. ౩. ౩౪.

క్రి. విశే. ౧. పరుషముగా.

ఆ. .. ఎట్టివారి నితఁడు బెట్టు పలుకు.
భార. విరా. ౪. ౨౨౩.

శా....కాఁగా బిటుకంటి పల్కుదక తోడ్తో
నింత బెట్టాడ కే, నో కాంతామణి కల్గిగా
నితని చెయ్యుల్ మన్ను వీక్షింపుడున్.
కళా. ౩. ౭౭.

౨. అత్యంతము, మిక్కిలి, ఎక్కువగా.

గీ. అట్టిరేఁను నృపాలుర నాహవమున, గిట్టి
యీతఁడు పరి చాఁపకట్టుపడఁగఁ, గొట్టి
చతురంగబలముల బెట్టు గలఁచు, నూర
కుండుట తగదని యుడుటు మీఁతి.
చంద్రా. ౬. ౯౫.

గీ. విడిచి కాపాయవస్త్రము ల్పెట్టువిసరు, గాలి
కొండించుకొనుచు నాకలమునందు.
దశా. ౧. ౧౭౪.

౩. శీఘ్రముగా.

క. ప్రదరప్రవాహమున న,మ్మదవద్ద్విరదంబు
పటుగమన ముడిపి ముదం, బొదివిన సాత్యకి
విలు బె,ట్టు దునిమె నమ్మగధనాథుఁడు
మహోగ్రుండై. భార. ద్రో ౪. ౩౫

సీ ఇరువెయి దొలిచి బెట్టిలఁ దూఱునది
యును . భార విరా ౩ ౧౬౧

౪ దృఢముగా, గాఢముగా.

గీ భీష్మునకుఁ దోడుపడువారి బెట్టు దాఁక
భార. భీష్మ. ౨. ౩౮.

(కీచకుఁడు) మ. . ఆ హిడింబరిపుఁ డీవ్ర
క్రోధుఁడై పట్టి బె,ట్టుగఁ ద్రోపాడఁగ..
భార. విరా. ౨. ౩౪౩.

వ క్రించుఁదనంబునన్ బునఃపునఃపరిభవకారి
యై కాటియం బెట్టు సిరిపట్టి బెట్టియన్
గాఁడి చనునలరంప కట్టియల గుట్టు చెడి
తెచ్చుకొచ్చునై మనుచ ౩ ౯

౫. గట్టిగా, బిగ్గరగా

చ మొత్తములై పెనుగ్రద్ద లాడె బెట్టుగి
వినిచెకి శివారుతము దుల్లెఁ గదున్ వడి
నుల్కు లెల్లెడన్ భార. ద్రో. ౧ ౧౩౭

ఆ. అరుగుదెంచి యమ్మహావది వీక్షించి, చేతు
లెత్తి బెట్టు చిట్ట మిడిచి, ఘోరకోపవేగ
ధీరోక్తులిలియంగఁ, బలుకు నిట్లు క్షేత్ర
పాలకుండు. పాండు. ౫. ౧౩౮.

సీ. కత్తులఁ గోసినకాయముల్ క్షారవాహినుల
ముంపఁగ బెట్టుపనవువారి. ఉ.రా. ౩.౩౨౩.

౬. క్రూరముగా.

ఆ. చేదిబలము సెల్లఁ జెండి మాత్స్యప్రభద్ర
కులు మేలుకాంచి ద్రౌపదేయు,లను శిఖండిఁ
గూర్చికొని తన్నుఁ దాఁకిన, బెట్టు చంపె
నంతవట్టువారి. భార. సౌ -౨ ౩

౪. నిండుగా, సాంద్రముగా.

గీ. విరులు వీగఁదాల్చి కర్పూరవీటిఁ జబురు,
గొట్టుచు ద్విజాండు తెన్నెల బెట్టు గాయ
ఆము -౨. ౪౩.

జ. బెట్టించు, బెట్టిదము, బెట్టిదుఁడు, బెట్టిదురాలు, బెట్టుక్రోవి

బెట్టుక్రోవి. వి (బెట్టు + క్రోవి¹.) ఒక విధమగు వేఁటసాధనము

సీ. వలలును బెట్టుక్రోవులుఁ బెద్దయురులును
దరలును బోనులు దీమములును
హరిశ్చ -౨ ౯.

బెడ(ణ)ఁకు. అ. క్రి ౧ చలించు, కదలు, తొట్రుపడు

గీ. అటపైచిన వ్రేలుచు నవారిహంబు, నుపరి
భాగాంతరంబుల నున్న నార, చీర లేపాటి
బెడఁకినఁ జిరుగువనుచు, విటపము కదల
కుంచు నుర్వీరుహాముల వరాహ ౮. ౯౭.

చ. చనిరొఁ జెనంగుచుఁ మఱియు సన్నల
వచ్చుదఁ గాని మించి పొ,మ్మనియు బెడఁ
కియుఁ మగుడి యంతట నిల్చి లాగుచున్.
యయా ౫ ౧౭.

సీ గతిసంభ్రమంబున గరము బెడంకుచు నక
నక ల్గుడుచు సెన్నడుము సొబగు
కళా ౪ ౧౦౫

సీ. పిఱుదు భారంబున బెణఁకెడుపదములు చనుఁ
గవ ప్రేఁగున జడియు కాను కాళ ౧. ౪౪.

౨. తొలఁగిపోవు.

సీ. . . త్రిజగంబు వడంక బెడంక నిత్తువే,
యుబలజీవనానిలములన్నియు నాఘ్నుష కేతు
సంగతిన్. వసు. ౪ ౫౦.

ఆ. బిగియఁబట్టి రొండు బెణఁకనీ కడిగ సే,
యర్థ మందుఁ గలదొ యను తలఁపున.
ప్రభా. ౪. ౯.

౩. ఒప్పాచెడు

చ . ఘనితంబున వర్షముచేత నగ్నిపైఁ గదు
రుట నద్దమున్ లతయుఁ గాంచనకుంభ
ములుఁ బెడంగునే. పాండు ౧. ౧౭౭.

విశే. చలించునది.

మ జడవేషంబును గ్రామ్యభాషలు . బెడఁగుం
జూపులు . . బరిస్ఫుటము గాఁ దానుండెఁ
బ్రచ్ఛన్నుఁడై. వి. పు ౩. -౨౪౮.

వి. చలనము. (శ ర.)

బెడఁగారు. అ. క్రి. (బెడఁగు + అరు.) ౧. రమ్యమగు, ఒప్పు.

సీ కలహంసగమనలై కడు బెడఁగారియుఁ
గరమ్మృణాళంబులఁ గరము మనిచి.
విక్ర. ౧. ౪౭.

సీ. బెడఁగారుకాలాహిఁ దొడుకకే నూఁగారు
తోడు సొల్లఁగాక తాఁ దొడుకు మనిన.
పాండు. ౫. ౧౭౪.

సీ సరిలేని రాకట్టుజాళువా పెంలకట్టు బెడఁ
గారు నీర్కావిపింజెతోడ. మనుచ. ౩. ౪౧.

౨ అతిశయించు.

సీ బెడఁగారుదరుల రొమ్ముపొదమును నామీఁదఁ
జను జక్కవలనిక్కు చక్కఁదనము.
వసు -౨ ౧౧౦.

బెడ(ణ)ఁగు=బెళఁగు. వి (క. బెడంగు, బెడగు, త విళంగల్)౧. సౌందర్యము, చక్కఁదనము.

సీ. పలుకులముద్దును గలికిక్రాల్గన్నుల తెలివును
వలుఁదచన్నుల బెడంగు. భార. ఆది ౩-౨౪.

గీ హరిణపై రామపర్ణశాలాంచితవన,భూముల
బెడంగు దృశ్యపర్వముగ మెలఁగుచు . .
రాఘవ. ౩. ౭౫.

వ. . అడుగడుగునకు వడవడ వడంకుచుం
బిడికిట నడంగునడుముల బెడంగునుం గలిగి...
భీమ. ౧. ౧౧౪.

౨. విలాసము.

క. అతరుణి మున్న చని మద,సాతుఁడై
వగలచేష్టఁడైయున్న యజ్ఞక్రతుకరకమండ

లుత్రం, బ్రీతిఁ బ్రబోధించి కానిరూ బెడఁగుగ
నంతన్. భార. అర. ౩. ౨౬౭

ఉ. . కరంగనివాఁడు కల్గునే, రూమ్యాడ
రంభ దాను మెఱయించు బెడంగుల కంచు
నవ్వుచున్ కళా ౩ ౩౩

ఉ ఆకసుదోయిబెడంగు లాకురుల్, గాన
జగంబునన్ గలువకంటి నొకర్తును గంటి
నిర్యూడన్. కృ శకుం. ౨ ౧౦

౩ మెఱుఁగు, కాంతి

సీ నిండుఁజందురునేలు కొమ్ముగంబుబెడఁగు
నిలువుటద్దమునకుఁ జెలువు నొసఁగ.
విక్ర ౪ ౨౧౯

సీ పవనాగ్నిశిఖలతో దివిఁ బ్రాఁకె శేగాము
కజకుజాంజాలుచెంద్రుకల బెడంగు.
ఉ. రా ౧. ౭౨

౪. విధము, క్రమము.

గీ. భీష్ముఁ డొడ్డన కూర్చినబెడఁగు సాల నొప్పెఁ
గౌరవయోధులయుబ్బు మెఱసె.
భార. భీష్మ. ౩ ౧౧.

మ. కావి రసునిద్రాటీకమున్ గన్పడన్,
జలసాన్నారిబెడంగునన్ దనర వర్షాకేళి
విన్నంగడిన్ చంద్రా ౪ ౧౮

విణ ౧ మనోహరము, మంజులము

చ కర్ణుఁడు పుట్టె సూర్యమం,డల మొకో
భూతలంబున బెడంగయి దీప్తసహస్ర
కంబుతో, జలిఁగడు నాన్
భార ఆది ౫. ౨౬

క కిడుకొండ యొక్కనంతకు, నుడుగక
యచ్చునుప నడచి యుగ్రాటవిలో, విడిసె
బహుశీతజలముల, బెడఁగగునొకచెఱువు
నొద్దఁ బెద్దయు డప్పిన్
భార. అర ౨. ౧౦౭

మ. అనుచుం గంకణనిస్వనంబులు బెడంగై
బ్రాయఁ గాంచీకల,స్వనముల్ వీనుల
విందుసేయ ... విప్ర. ౩. ౭౯.

చ. ఒక్కొక్కగడంగడున కాని తను
చేడియల బెడంగునడుగుల నడుగు లాను
డలుగా నచ్చి .. వసు. ౪. ౨౩

౨. పోటు, మూర్ఖము.

సీ. బింబోష్ఠి నీ చంద్రబింబాననము కాని
బెడఁగునోటను ముద్దుపెట్టఁ దగునె.
శుం. ౧. ౪౩.

ద్వి అగపడ్డబెడఁగులమగు మమ్ముఁ బ్రోవఁ,
దగ వగుఁబొండయ్య దయ గల్గుఁడయ్య.
పండితా. పర్వ. ౩౪౭ పొ.

౩ పెద్దది

క ద్వారవతీపురమున బిం,డారక మహాతీర్థమున
బెడంగై ముద్రా,కారంబులై త్రిశూలా,
కారములై పంకజములు గానంగఁబడున్
భార అర. ౨ ౨౫౧

క కీర్తిధనుఁడైన యాతని,మూర్తుర కని కరుగ
నరిది మగువ! బెడంగై, మార్తాండమండ
లంబున, గర్తమయంబైనత్రోవఁ గానఁగ
వచ్చున్ వైష. ౫. ౧౨౫.

సీ. ఘనగాత్రమహిమ నాకాశ మెత్తెడుభంగి
బెడఁగైనరూనుఁగుల్ పెక్కుచేలు
ఉ రా. ౩. ౧౫౯.

జ బెడఁగుపడు, బెడఁగారు, బెడఁగొందు,
బెడఁగొండ

బెడఁగుప(వ)డు. అ క్రి (బెడఁగు + పడు)
అందగించు

వ ముత్తిపండుల వడుపుగల మడమల బెడంగు
పడి. అము. ౬ ౯౭

క కలికివరు మదనకదనపుఁ, బలుపుల కలకలము
బెడఁగువడుమేఖలము,వ్యాలరవళిఁ దగిలి గకొ
గొనఁ, గల కలకంఠరుతంబు పలుపుగమకము
గనియెన్ భాగ. ౬. ౯౯

వ.. బెడంగుపడ నడుమక్రంత నర్త్యంతదర,
నీయంబులై మెఱయు మంగళద్రవ్యం
బుల ... మనుచ. ౫. ౮౧

బెడఁగొందు. అ. క్రి. (√బెడఁగు.) శోభిల్లు.
సీ. ... దాపలిచేతియందు, బెడిదంపుఁగోలలు
బెడఁగొంద బహువర్ణచిత్రితాజనము పైచీర
గాఁగ   భార. విరా. ౧. ౨౧౧
సీ. బెడఁగొందు నెచ్చోటఁ గడమ యింతయు
లేక సామగ్రి శుభవస్తుసంచయంబు.
కాశీ. ౨. ౨౭.

బెడఁద. వి ౧. ఆపద, ఇడుమ
చ. . నా,యెడ హృదయంబులోఁ గృప
వహించి తపోధనవర్య సారెకుం, బెడఁదలు
చుట్టి యప్పు పయిఁ బెట్టక యింతటఁ
దృష్టిఁ బొందుమీ.   హరిశ్చ ౩ ౧౨
లయవిభాతి. కో,త్తల కెదురుఁ జేయఁ గని
కలఁగికురకోటి మది బలుబెడఁద వచ్చె నిఁక
గెలుపరిది   కళ ౨ ౧౩౧
క. బెడఁద దస చేటు . అనఁ జను విపత్తు..
ఆం. సం. మాన. ౫౯
౨. గొడవ, బాధ.
శా. చాలుంజాలు బెడంద యేల పద మా
హ్మద్భృత్యసమీపోర్వికిన్. రసిక ౫ ౧౫౯.
౩ దూఱు, నింద
క. వచ్చెఁ గద బెడఁద మన కిఁక, నిచ్చట
నడయాడెఁగూడ దటకేనియు వే,వచ్చిద
శుక ౩ ౪౯౦
జ బెడఁద కాఁడు

బెడఁదకాఁడు. విశే (బెడఁద + కాఁడు.) బాధ సేయువాఁడు
ఉ. ఏను మొదలన బెడంద కాండ్రగు యోగి
బృందారకులచందం బెఱింగినదాన నగుటం
జేసి పాశంబుఁ జేసికొనియున్న దాన
హర ౨ ౧౨౭

బెడక. వి. ఉత్తగోడ   (శ ర)

బెడగొండ. వి. (బెడఁగు + కొండ. వృత్తియందంత్యవర్ణలోపము) పెద్దకొండ.
గీ. .. యీదురంత,కర్మ మిత్తఱి బెడగొండ
కరణిఁ బెరిగి   మట్టుకొనియె నన్ను.
జాహ్నవీ. ౪. ౯౬.
వ   ఆడవులు లేనిబెడగొండలన కొల్లడ
బొలుచు బిరయేనుంగులును
అచ్చ. భా ౩. ౧౫.

బెడద. వి. భక్ష్యవిశేషము.
వ. . కిరిజకాయలు బెడదలు లడ్వాలు
ఆదిగాఁగల భక్ష్యవిశేషంబులు .
హంస ౧ ౧౦౫.

బెడబెడ. వి అప్పటమున్నగువానియం దగుధ్వని, అట్టి ధ్వని కనుకరణము
చ బెడబెడనార్చె మారుతి
మొ. రా యు ౧. ౧౦౬.
ద్వి బెడిదంపుతూపుల బీభత్సుఁ గప్ప, బెడ
బెడమన నార్చి పేర్చి పోరాడ
ద్వి భార. విరా ౪ ౫౯ పా.
ద్వి బెడిదంపుఁజినుకులు బెడబెడ రాల
ద్వి భాగ ౨ ౩౨. పా
వ   గండశిలలు బెండుపడి తండోపతండం
బులై బెడబెడఁ బొరలివచ్చె...
శేం మా ౪. ౨౭.
సీ పిడుగు పెళ్లునఁ బడియెనో యనఁగను
గడిఁదియుర్ముల బెడబెడ యనంగ
ద్వా ౩. ౯౧.

బెడయు. అ క్రి వికలమగు, పటుత్వముతప్పు.
ద్వి .. మొదలఁ, బెడసి రాలుచు నున్న పెడ
తలనరల, దులిచినసికయు సందులఁ బాయ
వట్టి, బలువుగప్పిన గొగ్గిపండ్లును .
నవనాథ ౩ ౧౪౯. పా.

బెడసు. విశే కఱకు, కఠినము.
ద్వి . బడబాఁకినోరు, బెడసుచెవులుఁ గుఱు
పీఁచుగడ్డమును   నవనాథ ౩ ౧౪౯. పా.

బెడాన. క్రి విశే. ద్రు. త్వరితముగా.
క . తక్కిఁకరు లప్పుడు బెడానఁ జెలిచిరి
తలంపుల్,   చం. రా. ౭. ౫౫.

బెడాబెడలు. విణ. చెల్లాచెదరు, మిక్కిలి చెదరినది.

సీ. పాఱుడా రిపు కదంబము బెడాబెడలుగా
నురవడి మొనలపై నుఱిమినపుడె.
రామ ౨౫౨.

బెడాలున. క్రి. విణ. ద్రు త్వరితముగా

సీ అకుముకిరీటిఁ గొంచక మున్గి నీట బెడాలున
దవ్వులఁ దేలునదియు ఉ. హరి. ౩. ౩౭

వ .. చుఱుకుఁగ్రొవ్వాఁడి మొనలకోరికోలల
చందంబున సందంబులగు పెలలబృందంబు
ఘులుఘులు మనంగఁ బొంగి బెడాలునఁ
దూఱి . . బోరున నెత్తురు గురియు
చంద్రా. ౨ ౭౪ (బెడారున ముద్రి)

వ .. కఫాలుకఫాలునఁ జాఱణ బడిబడి
బెడాలునఁ జొచ్చి విడాబిడి సరివిత్తరుల
మిడుక దరిమి ప్రపంధ ౪౭౭.

బెడిగ. వి భాగధేయము, పన్ను

సీ. అరి బడి యప్పన మప్పన పంగము పంజి
ప న్నాడికో ల్పగిది బెడిగ, కోరనఁగాఁ
జెలఁగును భాగధేయంబు
ఆం భా ౨ ౧౯౨

బెడిదము=బేడిదము. విణ (సం భీతిదమ్) ౧ భయంకరము

గీ బెడిదముగ జేయ రథములపండు మఱియుఁ,
గవిసి తోడ్పడ ... భార. భీష్మ ౨. ౪౪

ద్వి. పిడుగులకంటెను బెడిదంబు లైన,
ద్వి హరి పూ ౫౯౫ పం.

క. పొడిచినఁ దడయక పిడికిట, నడిదము
బెడిదముగ నెగడ నతఁ డశ్వము న,య్యొడ
కదరించిన . ద్వా ౭. ౩౭

౨ అధికము, హెచ్చైనది

సీ. పిడికెడుపూరికై బెడిదంబుసాహసం బెట్టు
చేసితి వని తిట్టువారు. వరాహ ౧౦. ౪౧

క. అకటా బెడిదపువలపుల, నెకలం బడి
త్రేఁగుదానిఁ జేపట్టఁగ నొల్లక ..
నీలా. ౨. ౧౧౨.

చ. బెడిదపుఁ గిన్కతో ... ఆము. ౧. ౯

౩. తీక్ష్ణము. (క) వాఁడిదైనది.

సీ... దాపలిచేతియందు, బెడిదంపుఁగోలలు
బెడఁగొంద . భార. విరా. ౧ ౨౧౧.

చ. ... బెడిదమైన యదఃకరవాలధారచే,
విదళితమై శిరోధి పడె. . సౌ ౫. ౧౨౬.

క. అంతి విదర్భశుఁడు బెడిదపుఁదూపుల,
నింతింతలు తునియ శైమహిం బడ నేసెన్
విక్ర ౪. ౧౦౩

(చ) మిక్కిలివేఁడిదైనది.

క బెడిదమగు నెండసోఁకునఁ, దొడిమలు
వసివాడి ననలు దొరఁగ లతిల నె,ల్లెడ
పారి. ౪ ౧౯

౪. శీఘ్రము, వడిగలది.

వ ... బెడిదంపునపెక నపెరి
మనుచ. ౪. ౧౧౫

౫. కఠినము. (క.ర)

వి. ౧. హింసాకృత్యము, క్రౌర్యము.

అ . ఉచితంపుఁగొలఁదిదై, నడచినట్టి వారు
బెడిదములకు, నంత సొత్తు రెట్టు ..
భార. ఉద్యో ౧ ౩౮౪

౨ తీక్ష్ణత (క) వేఁడిమి

సీ దీర్ఘకాలస్ఫూర్తి దీపించువిలయాగ్ని బెడిద
మెల్లను సమాపితశకంబు చంద్ర. ౧ ౧౯

సీ అబ్జాసనునకు దినాత్యయం బొందునత్తఱి
సర్వభూతబృందముల కొక్క. గీ పెట్ట
యాదిత్యరశ్ములు పేర్చి చేరు,నట్టి బెడిదం
బునకు నోర్వక . హరి. పూ. ౧. ౧౬౧

(చ) వాఁడిమి.

ద్వి. ... దంభోళిధారఁ, గలిగిన వాఁడియుఁ
గాలదండమున నలరెడు బెడిదంబు నలవీర
భద్రు, ఘనతరరౌద్రరేఖయు నైక్యమంది.
ద్వి. హరి. పూ. ౧౨౫౦. పం

క. బెడిదముగఁ గత్తి గొడ్డటఁ, బొడువఁ
దగినప్రమాణఁ జగురువాడము ...
భార. ఉద్యో. ౨. ౬౧.

౩. పరుషవచనము, కఠినోక్తి.

చ. తగవ్రువఁ గౌరవ రాజు బెడిదంబులు వల్కిన
రయుని సైంధి రయు,వ్ర గ నిలుమీ ...
భార. ఉద్యో ౩. ౨౪.

జ. బెడిదుఁడు, బెడిదురాలు.

బెడిదుఁడు. విణ. (√బెడిదము. సం భీరిదః.)

౧. భయంకరుఁడు, క్రూరుఁడు

ద్వి. బెడిదుండవై నీఁడవఁ బృథివిఁ జేర్పడితి
రం. రా. యు. ౫౩౭. పా. ౧౭. పం

సీ. క్షుత్పిపాసలవానసుఁ దరితుద్రుఁడు . బెడి
దుండు వీని నమ్మొడికెలం గయ్యెది
శం. పంచ ౩ ౧౨౨.

౨. కఠినుఁడు (శ. ర.)

బెడిదురాలు. విణ. (బెడిదము + ఆలు.) బెడిదముగలది. (శ. ర.)

బెడియు. అ. క్రి. ౧ (కాళ్లు, చేతులు మొ.) కొట్టుకొను.

గీ. ప్రమాను మీటుగ నెగయు గోమాయు
వప్పుడు ... యరచుచు బెడిసి మడిసె
హంస. ౧. ౧౯౩.

౨. కొంచెము తొలఁగు, తప్పుకొను.

ఆ. కుడిసి బెడిసి కదిసి చూపివఁ బోవక, జనక
తనయకుచము తనదుగోర, గంటిచేసి పలుచు
కాకంబుఁ గనుఁగొని పద్మ ౭ ౧౧౨.

౩. తొట్రుపడు, తడఁబడు

సీ ఒకపనిఁ బూని వేఱొకపని ఘటియించు
బెడిసి మాటలను దబ్బిబ్బులాడు
ఉ. హరిశ్చ. ౪. ౩౬.

౪ దుసికిలు, తప్పిపోవు.

(వ్యవ.) ఆమంత్రము వానికి బెడిసికొట్టినది.

౫. బుసిపోవు, (కార్యము) చెడు.

గీ. బెడిసె బుసిపోయె నవఁగను బెడిసె నవఁగ,
నాఖ్యలగు కార్యహానికల్యమయ్యె ననుటలు...
అం. కే. ౯.

బెడుసు. వి. క్రౌర్యము.

గీ. అనిన నమ్మాను అలిగిన వటు కిరాతుఁ,
బుభులుపులుకుఁగఁ గనుగొని పలుకకున్న,
బెడుసుఁ జూపినఁగాని రయ సుడుగ
గడుసు,బాఁపనపిసాచులకు భీతి దోఁప
దనుచు వాల్మీ ౨. ౯౪.

బెడ్డ=పెడ్డ. వి మట్టిపెల్ల, లోష్టము.

సీ. పెలయు లోష్టము ..గడ్డ బెడ్డ యనంగ
ఆం భా. ౨. ౨౩౦. (తాటియాకు ప్రతి, క్రొత్త ముద్రి. పా. పెడ్డ ప్రాఁతముద్రి. చి. ని., శ. ర., బ్రౌ వాడుక బెడ్డ.)

బెత్త=బెత్తిలి. వి చాఁచిన తర్జని మొదలైన నాలుగువ్రేళ్లు, చతురంగుళి.

సీ. బెత్తయు బెత్తిలి యనంగఁ జతురంగుళీ
సంజ్ఞ సాగుచుండు
ఆం భా. ౨ ౧౪౦ (తర్జని మొదలైన నాలుగువ్రేళ్ల యడ్డుకొలఁత, శ ర)

సీ. బారెఁడు మూరెఁడు ... పుడిసెఁడు బెత్తెఁ
డసెడి, ఇవి మొదల్గాఁగలపెల్లను వ్యామాది
పరిమితార్థములుగాఁ బరగుచుండు
ఆం. భా ౩. ౨౪

బెత్తము. వి (సం. వేత్రమ్, ప్రా వేత్త. బెత్త) వేత్రము ‡

సీ ఒకకేల భసితభద్రాక్షతోడిబెత్తంబు సందిఁ
గట్టినతరుణేందుధరుఁడు. కాళ ౧. ౩౦

సీ ... బెత్త మంచనఁగను వేత్ర మలరు .
ఆం భా ౨. ౬౨

బెత్తిక=బెత్తు. వి ఎండిలేచిన మట్టిపెల్ల. (శ ర)
(వ్యవ) ఈయరుఁగు బెత్తిక లూడుచున్నది.

బెత్తిలి=బెత్త. వి చతురంగుళి, తర్జని మొదలైన నాలుగువ్రేళ్ల యడ్డుకొలఁత. అని శ. ర.

చ. కలఁక దొలంగ వేదవతి గ్రక్కున బెత్తిలి
యెత్తి ప్రేయుఁడుఁ, మలచపుపేణి నట్ట
నడుమన్ దగి చేతికిఁ దున్క చిక్క ...
ఉ. రా. ౩. ౧౨౩.

సీ... బెత్తయు బెత్తిలి యనంగఁ జతురంగుళీ
సంజ్ఞ సాగుచుండు. ఆం. భా. ఖి. ౧౪౧.

బెత్తు¹. వి (సం. వేత్రం.) బెత్తము.

ద్వి. కత్తులు మొలల నీలికాసెలు పేఁప,బెత్తులు
సురెలు ముప్పిరిత్రాళ్లు నల్ల,గొంగడులును
గల్గి... ద్వి తి సా. ౨. ౩౦ పా. ౧౬. పం

సీ వామనుకోలెమ్ము వన్నె బెత్తుగఁ జేసి ఫణి
హారములు రూగపట్టెఁ జేసి.
భల్లా. ౪ (శ ర.)

క. ఇల సెమ్ముల నాడించఁగఁ, దొలకరినట్టుల
కొలంపుదోర యెత్తిన చే, నలరెడుపుత్తడి
బెత్తనఁ, దళుకుమెఱుఁగుదీఁగె మెఱుపు ధన
దాప్తుదెసన్. ఘటికా ౨ ౪౧

౨ బెత్తులవాఁడు.

బెత్తు²=బెత్తిక. వి (ఎండిశేచిన) మట్టిమొ పెల్ల

మత్త మహేంద్రుఁ డాహవకౌతుకా,యత్త
చిత్తత సర్వదిగ్వలయాఖరక్షితిభాగముల్,
బెత్తు లెత్త గభీరఖైరవభేరికాపటహంబు
లు,ద్వృత్తిత్రాయం . కళాం ౫ ౧౧

బెత్తు³. వి గౌరవము (శ. ర.)

విణ సాధారణము.

క. బెత్తుగను వార్ధకేమని,వృత్తినా మసెడు
పల్కు విన నొల్లక య,త్యుత్తములు మొదల
నుండియుఁ, జిత్తము నినుఁ జేర్చి ముక్తిఁ
జెందాదరు హరీ కుచేల ౩ ౫౫

బెత్తులవాఁడు. వి వేత్రధరుఁడు (బెత్తులు¹ + వాఁడు)

గీ. పసిఁడిబెత్తులవా రిరుగెసలఁ గ్రమ్మ .
రసిక ౧ ౭౦

గీ. పసిఁడిబెత్తులవాం డ్రిరుగెసలఁ గ్రమ్మ,
హెచ్చరికల బరాబరు లెసఁగఁ జేయ.
అచ్చ. రా. యు. ౨౦౩.

బెదరఁబాఱు. అ. క్రి. (బెదరు + పాఱు.) అదురు, చలించు.

(సముద్రుఁడు) అ. పురుషమూర్తితోడఁ బ్రో
ష్ఠైనదైన్యంబు,తోలెఁ గానుపించి భావ
రుండ, నీ కృపాదృష్టి నొకటి లేకున్కి
యారసి, బెట్టిదవుగుండె బెదరఁబాఱె.
రాఘవ. ౪. ౬౯

బెదరించు. స. క్రి. భయపెట్టు.

లయగ్రాహి.. చుఁ జెలంగి
హావించుచు గా. ౩. ౨౧౬

సీ. జగ మడ్డఁ ద
గట్టులరొుకిమిాని. ,
సిలా. ౧. ౫౨

వ... హస్తతలతాళకా లంబునం బె
దరించితి . నైష. ౨. ౪౬

బెదరింపు. వి (√ బెదరు క. బెదరిక) భయపెట్టుట, అదలించుట

శా. పోపొం డమ్మరొ పోవు బెట్లు బెదరింపు
ల్మానుఁ డిచ్చోట చంద్రా. ౨. ౧౪౩

బెదరు. అ క్రి. (క బెదఱు) ౧. భయపడు

సీ అని డాయ వచ్చి యయ్యనిలనందనుఁ డీవుఁ
బిడికిటఁ బొడిచిన బెదర కసుర. అ. వలను
నూడ కొండు వగవక .
భార. అది. ౬. ౨౯౨.

క . ఓ,పినయంతయుఁ గాచికొనుఁడు బెద
రక పనులన్ భార విరా ౪. ౭౯

సీ పొదలమాటున నుండి యదలించుచును
రొప్పి కదియంగఁ జూచిన బెదరి తొలఁగు
విక్ర. ౨. ౧౩౫

౨ జంకు, వెనుదీయు

క వడి నెయిది యభయము బెదరక మను
వెలు,వడి శర మొగి నేసి యార్చువానిన
గాఁకన్. కు సం ౧౧ ౬౨౪

సీ. పాల యాడ్చి తినుటకుఁ బాలయుపుల్గులఁ
బోవ నదలించుచుంగృతి బెదరె మంత్రము.
పాండు. ౫. ౨౩౭.

(మంత్రోచ్చారణము చెడెనని యభిప్రాయము.)

వి. ౧. భయము, జెఱుపు.

సీ. బెదరొందఁ హరిముఖ్యబృందారకశ్రేణి...
గీ. భూరిభేరీనినాదంబు బోరుకలఁగ.
ఇందు. ౧. ౧౭౪.

సీ. గ్రుచ్చి శ్రీహరి యొత్తుకొనఁగ సేమఱుపాట
బెదరుచే నెదగుండె యదరుచుండ.
ఉ హరిశ్చ. ౧ ౨.

౨. సంకోచము, జంకుదీఁత

ఆ. అదరు బెదరు లేక యన్యులసొమ్ముల,
దాన మిచ్చువాఁడు దాత .
వేమ ౧. ౧. ౧౩౪.

౩ అవిశ్వాసము, అపనమ్మిక

వ.. విశేషించియు నపూర్వత్తియఁ జలంబు
లోనం గూడుకొనియు రాజునకు ప్రజాబాధ
లఱుగ కెళ్లని బెదరు వా. వారలఁ
జేఁపఁ గొనవలయును ఆము ౪ ౨౨౨

౪ అస్థైర్యము

సీ వెఱ యుత్తలము బీఁకు బెగడు బెగ్గిలుట
. అధృతియగు ఆం భా ౧ ౧౩౩

జ బెదరఁబాఱు, బెదరించు, బెదరింపు, బెదరుగొడ్డు, బెదరుపడు, బెదరుపోతు.

బెదరుగొడ్డు. విణ (√బెదరు) పిఱికివాఁడు, భయశీలుఁడు

(వ్యవ) ఈ పిల్లవాఁడు పట్ట బెదరుగొడ్డు

బెదరుపడు. అ క్రి (బెదరు + పడు, స్వార్థమున) భయపడు, వెఱచు

గీ నిల్కపలుకులను, గండుతుమ్మెద
కును, బెదరుపడునట్టి శరదిందువదనఁ జూచి
భాను ౩. ౪౪.

బెదరుపోతు. విణ (బెదరు + పోతు) భయశీలుఁడు, భయశీలురాలు (శ. ర)

(ఇది కొన్ని యెడల ఔపమ్యద్యోతకము)

బెనాసి. వి పక్షివిశేషము

సీ ద్రమానుపాక్కిటిగాఁడు మాలకాకి బెనాసి.
ఆ. అదియైనపక్షు లతఁడు దీర్చు
హంస ౩. ౧౨

బెబ్బరిలు(ల్లు). అ క్రి భయపడు

సీ గుటగుట మని రొప్పి గుప్పునఁ బైఁ దూఱు
బెబ్బులిధాటికి బెబ్బరిలక ...
మల్లుపు. ౧ ౫౯.

బెబ్బులి. వి (పెద్ద¹ + పులి) ౧. వ్యాఘ్రము, కోల్పులి.

ఉ. లాలనఁ గ్రొత్తబెబ్బులి కళాసము వెట్టిరి
యాసవంబుగా. నైష. ౬. ౧౧౫.

క. అబ్బురపుటంపపోనున, బెబ్బులివలె
రామా. ౭ ౧౦౭.

వ బెబ్బులికేద్రిమ్మరితో, ల్పుల్లిమ్మతిమిఁ గప్పు
కొన్న ఒలువేల్పునకున్ నీలా. ౧. ౧౯.

(బెబ్బులికేద్రిమ్మరితోలు = వ్యాఘ్రాసురాజినము)

౨ శ్రేష్ఠవాచకము (ఈయర్థమున సమపోత్తరపదముగనే యుండును.)

సీ పింగ మనఁ జందమామ యంచనఁగ
మిన్న, గీ యనఁగ బెబ్బులి యన మద
హత్తి యనఁగఁ, బైకడను నిల్చి శ్రేష్ఠపై
పరగుచుండు ఆం. భా. ౩ ౧౫.

బెరయించు. స. క్రి. (√బెరయు.) ౧. పొందించు.

చ ఆరదము డోలి వింట గొనయంబు దవిల్చి
మెఱుంగుటమ్ము లచ్చెరముగఁ బూన్చి
యయ్యుతియబంటుల నిద్దపుమేను లెల్ల
వా,విరి నయంగ నేపి గొడిపెల్ బెరయించిన
సైఁప నోప కచ్చిరుడుమగల్ వడిం బిరువు
వెట్టఁ దొడంగిన నంగదుం డొగిన్.
అచ్చ. రా. యు. ౧౭౯.

ద్వి హరియభ్రకరుల కంపాంకుశాహతుల, బెర
యింప మెఱిలిదు పేర్మి నుఱుమఁగ.
ఆ. మ. క. ౧. ౨౧. పా. ౨౬. పం.

౨. కూర్చు, కలియఁజేయు.

వ ... ఒదవుసమ్మదంబునం బొదలుచేనులు
బెరయించి. ... జక్కవలు . .
భార. విరా. ౨. ౨౪౦.

౩. అంటించుకొను, లగ్నము చేయు.

ఉ . భూమిరజమంగములన్ బెరయించెఁ
బిచ్చుకల్. విక్ర. ౪. ౨౭.

బెరయు. అ. క్రి. (క. హరవం, త. పరవు.)

౧ వ్యాపించు

క. ఇరుదెస సేనాంగంబుల, బెరసిన పెంధూళి
యెగసె   హరి ఉ ౩. ౧౧౧

గీ. కలయ బెరసిన పాండవకౌరవప్ర,చండసైన్య
ద్వయంబు .   భార ద్రో ౧ ౧౩౯

౨ కలుగు, జనించు.

సీ బెగి దంతికంతకు మిగిలిన నింతికిఁ బదముల
నట, దొట్రుపాటు బెరసె
భార విరా ౨ ౧౧౬

గీ బీజమునమండి వృక్షంబు బెరసినట్లు
వా రా ౨ ౧౨౫

మ బెరసె స్మైన నిగిడ్చినట్లు వలు లుబ్కెఁ
దుర్బలాంగంబుల లంకురము లూనె రదం
బు లంఘ్రులవడంకు ద్దెకె   పారి ౫ ౪౬

౩. సంభవించు, అగు

ఉ. వాహనమాతయోధరథవర్గము లొక్కటఁ
గుప్పఁగూర నా,రోహకపాతముల్ బెరయ
బ్రాలయుచు దంతులు మ్రొగ్గ
భా. రా యు ౫౩౧

క ఎటు జనించెఁ బ్రపంచం, బెట్టిది రూపంబు
దీని కీ భవపాశం, బె ట్టూడును వలలందును,
బిట్టు వెడలినట్లుముక్తి బెరయున్ దండ్రీ
వా రా ౫ ౨౪౪

౪ కవియు, కూడుకొను

క తల కంటుగించు చుండఁగ, బలిమిని నౌషధ
రసంబు పానముసేయం, దలకొనురోగా
ర్తునిక్రియ, నలమటతో బెరయు తెగువ నలు
గుల పడుచున్   నిర్వ. ౧౦ ౭౯

చ అనలసమీరణాత్మకము లైన మహాస్త్రము
లేపి రుద్ధతిన్,దనుజాలు గాడ్పుతో బెరసి
నిల్గడ నొక్కట విస్ఫులింగముల్ కనకనఁ
గ్రాలి శాఖశిఖల్ వెస ముంచె సురేంద్ర
నందనున్.   హార ౭. ౧౪౦.

౫. ఒప్పు, ప్రకాశించు.

క. కులశిఖరినిభులు తనరం, గల శిష్యులలోన
నెల్ల గౌరవ మారగలశీసుతుండు కరుణా,
కలశీతలగ్నదృష్టి బెరయఁగా మముఁజూచున్.
పాండు. ౫. ౨౦౦.

గీ ప్రజల పై నంధకారంబు బలిసి యుండఁ,
దారకంబులు కాంతి నెంతయును బెరసె
శివ ౨ ౩౬ కావ్యా ౨ ౨౭.

౬ అధికమగు, అతిశయించు

మ అరదం బెక్కి ప్రమోద మేర్పడఁగ
నయ్యుగ్రూరుఁ డేతెంచుచున్, బరమాహ్లా
దము భక్తియుక్తియును దాత్పర్యంబుఁ
జిత్తంబులో, బెరయం గృష్ణుని
చూడఁగ నేఁడు గల్గెను గృతార్థం బయ్యె
నాజన్మమున్   వి ఫు ౭. ౩౩౦

క బలభేది విఫాలా యని, జలజభవాండఁబు
పగుల జయకాహళముల్, నలుఁగడల
మొరయ సేనా,కలకలములు బెరయ నరిగెఁ
గాశీపురికిన్   వరాహ ౪ ౬౩

అ అంతఁ దెలియకున్న నార్పులు బొబ్బలుఁ,
బరుషభంగి బెరయఁ బటహమురజ,శంఖ
కాహళాది సంకులరావముల్, మొఱయఁ
జేసి రొక్కమ్రోఁత గాఁగ
భా రా యు. ౮౫౯

౭ కలుగు, ఉండు

సీ. బలదేవసాత్యకిప్రద్యుమ్న వసుదేవు లాదిగా
బెరసినయాదవాగ్ర,గణ్యులు
భార ఆది ౮. ౨౧౫

క కురునాథ యుపరిచర వసు,చరితంబు ప్రసంగ
తిలన సంప్రాప్తంబై, బెరసెను
భార. శాం ౬. ౩౭౫

౮ కూడు, గుమిగూఁడు, సంమీభవించు

క. కరితురగరథపదాతులు, బెరసి కదిసి చుట్టిన
ముట్టిభీషణహేతి,స్ఫురణ మెఱయఁజేసిన
భార. ద్రో. ౧. ౨౫౬

వ . చామబోల నెంటియయు, గొమ్మబోల
కాటికయు, బాదబోలదొడ్డనయు, గొమ్మ
కొనతల్లియయు బెరసినబోలు వలువురవప
మున బెట్టినయొద్దు. ౫౦. దా. శా. ౧౦౧౧.

గీ. హలధరుండును హరియు సాత్యకియు
మఱియుఁ, బేరు గలవార లందఱు బెరసి
సభకు, నరిగిరి. ఉ. హరి. ౫ ౨౭౫

౯ ఏకీభవించు, ఒకటిగాఁగూడు

క. ఎనయఁగ శుక్లము శోణితమును బెరసి
జెలందిగర్భమున నెలకొను
భార. అశ్వ ౧ ౧౭౮

గీ సురనదియును గాళిందియు బెరసినట్టు,
కాంతిపూరంబు శోభిల్ల కాంతమూర్తి
భార విరా ౧ ౧౨

౧౦. వీఁచు, విసరు

క. సుఖస్పర్శం బై, బెరసెం బవనంబు
హరి పూ ౬ ౯౫.

మ. బెరసెన్ జందనశైలమారుతము గంభీరా
ప్సరోనృత్యముల్, దొరసెన్
విక్ర ౧ ౧౭౦

౧౧ అంటు, తగులుకొను

గీ. అనుచుఁ గ్రమ్మఱువేళ నీహారవారి, బెరసి
తత్పాదలేపంబు గరఁగిపోయె
మనుచ ౨ ౧౩

సీ పొంచె హత్తె గవిసెఁ జెంచెఁ దార్కొనెఁ
గూడె బెరసెఁ గ్రిక్కిఱిసెను బెనఁగె
దొరసె, నంటెఁ గదిసెఁ జేర నన నంటె
నని తోఁచు అం భా ౩ ౧౧౯

౧౨. తారసిల్లు

ఆ అరులగుణము లైన నగ్గింతు లెప్పుడుఁ,
గలయ బెరసినపుడు గలితనంబు, మెఱయు
దురు మహాత్ములు
భార విరా. ౪ ౨౨౩.

స క్రి ౧ పొందు

క. గిరిజయు గిరీశుఁడును నొం,డురువులకై తప
మొనర్చి రొకొకరు లోకశ్లన్, బెరయం
బడసి పరమసుఖ,భరితాత్మకు లైరి జగము
ప్రమదం బందన్ భార అను ౩ ౪౧

గీ మానవనిజాముఁ డపవర్గమార్గవృత్తి, బెరయుఁ
బరబుద్ధి నెవ్వాని పేరు దలఁచి, యతఁడు
శ్రీరాముఁ డఖిల సన్నుతికిఁ దగఁడె.
భను. ౧. ౪౭.

క. అని యా నంది శపించిన, విని యానందించి
సురలు విరులు గురిసి ర,వ్వియవీథి దేవదుం
దుభులును మొరసెన్ బెరసె సుఖము
లోకము లెల్లన్. ఉ. రా. ౩. ౮౫.

౨ పరివేష్టించు, చుట్టుకొను.

గీ దివ్యదుందుభీరవములు దిక్కు లెల్లఁ, బిక్కి
టిల్ల దిదేశులు బెరసి కొలువ, నభ్రమాతంగ
పతి నెక్కి యమరలోక, నాయకుఁడు వచ్చె
ద్వారకానగరమునకు వి. పు. ౭. ౮౭.

౩, ఆవరించు, కప్పు.

ద్వి పెల్లు గాఁ గావిరి బెరసి యద్దంపు,బిల్ల
పోలికి రవిబింబంబు దోఁచె.
ద్వి హరిశ్చ. పూ ౪౧౦. పం

సీ ఒగిఁ బౌరగృహముల నుత్పల లుదయించె
బెరసెఁ గావిరి రవి బింబ మపుడు
భాగ. ౧౧. ౭౮.

౪ సమీపించు, దగ్గఱిల్లు.

గీ కందవిరులు, జెలఁదినిట్టూర్పుగాడ్పుల
వెచ్చుదాలి, బెరసి యరత్రోవయంద మర్మ
రము లయ్యె నైష ౨ ౧౧౭.

గీ తెరవరులు గవికరముతో బెరసి కొలువ.
రాఘవ ౧ ౩౭ (రామాయణార్థమున)

౫. అనుకరించు.

చ గొరిసెలయందముం గుఱుచ కొమ్ముల చం
దము నెన్నుమందమున్, గరువపు మేనిలో
నుదుటు కాఁగడుపెన్పొదు గింద్రనీలముల్,
బెరసినముక్కు మీఁగడబలెన్ జెలువొ
గళకంబళంబు నున్, హరు వగు కామధే
నువు సుధాంబుధిఁ బుట్టె నభీష్టదాత్రి యై.
దశా. ౨. ౨౪.

౬ ప్రతిఫలించు, ప్రతిబింబించు.

గీ మాళవాధీశమకుటాగ్రమణులయందు, భీమ
నందనరూపంబు బెరసి యునికిఁ, దద్విరక్తి
పరీక్షించి తారు దార, యరిగి రవలకుఁ
జతురంతయానధరులు శైవ. ౫. ౭౮.

జ: బెరయించు.

బెరస. వి. పందెమునకుఁదగిన ఒకజాతికోడిపుంజు. (చి. ని.) విశే. ౧. క్రుప్పుడురాలినది.

ఉదా బెరసపులి పెం (చి ని)

౨. ఈఁకలు రాలినది.

ఉదా బెరసకోడి పెం (చి ని.)

బెర(ఱ)సు. విశే. (సం. పరుషః) ౧ క్రూరుఁడు, క్రూరురాలు.

క ఆబ్బెరసుపాలసుదిండుల, నుబ్బణఁపఁగ. .
నీదుపెద్దకొమరుని నిమ్మా.
అచ్చ రా బాల ౯౬.

గీ మొఱకుఁదనమున నవి యెల్ల సరకుగొనక,
బెఱసుఱక్కసి యని సేయుకొఱకు రాఁగ
సమీర. ౫ ౩౦.

౨. పరుషము, నిష్ఠురము, (మాట)

వ. గోవిందుండు తాను దుర్యోధనుండు దెగియె నని సెట్టనం జెప్పిన బెరసుంబల్కులు గా నయ్యాంబికేయుని యుపేక్షనుం గొడుకులకీడునం దక్కులంబునకు సంశయంబు వాటిల్లుట యుగ్గడించుటయు
భార శల్య ౨ ౩౭౭

౩ ముదుగైనది, ముతకది

సీ ఒరగట్టుపంచెలు బెరసుపచ్చడములు .
నీలా ౩. ౪౯.

బెరిక. వి ఒకజాతి అఁడుపక్షి. (ఇది శుభమును తెలుపు శకునపక్షి)

సీ. గవనిచెల్వట బెరికయుఁ బోతు వలగొని
వలపెక్క నూపెఁ జేవలఁతిఁ జెవురు
ప. శకుం. ౧ ౧౩౨.

బెరికి. విశే. దుష్టుఁడు, దుష్టురాలు.

సీ దరిజేసి చెఱగొట్టు బెరికి బెగాకొను విస
పాలవిత్తు చిల్వ్విసము దగులు.
హంస. ౫ ౧౧౭.

వి. ౧ న్యూనత, కొఱఁత.

క. విను సింత గాక వడిమికి, మురియక నను
బ్రోయి వడిచిముడఁబాఱక దయే,బెరికియును
లేక మిక్కిలి,గరగర నగుచేయు బ్రాలికల
మాన్నంబుల్. వై. భా. ౮. ౧౯౮.

౨. విలాసము ?

సీ అలయంచ నడలించుచెలులజంకెన మించు
బెళకుచూపుల ముంచుబెరికి యొకటి, గీ.
గాని మఱి యేమి వల దని కంకణంబు,
గట్టుకొని నిల్చుపతిదృష్టిఁ గ్రమ్మతించి
కువల ౪ ౧౩౨.

బెరుకు. వి ౧ భయము

గీ. నీకుమాఁపునిఁ బెంచిన ట్లాకుమారు,
నరసి రక్షింపుమీ మది బెరుకు లేక
వి పు ౭. ౧౦౨

సీ బెగ్గు కెఱుంగని గాఢపరిరంభమున నల్లిబిల్లి
గొంచుఁ బెనంగు పెనకువలను కళా ౩ ౩౭

౨ పరుషవచనము.

ద్వి నరనాథ యీగ్రిద్ద నాయిల్లు సొచ్చి, బెరుకు
లాడుచు నన్నుఁ బెద్ద కాలంబు, గారింపు
చున్నది
రం రా ఉ. ౧౫౪. పా ౨౭. పం.

౩. ప్రయోజనము.

గీ. చెక్కు మీఁటిన వస గాఱుశిశువు భక్త,
నుగ్రతప మొనరించుచు నున్న నతని,యతుల
తపము విఘ్నంబుసేయంగఁ బూని, పెక్కు
మాయలు పన్నిన బెరుకు లేదు
వి. పు ౨ ౬౨ శ ర సా
(బెరుకులేదు. ముద్రి పా)

బెఱుకు. విశే. పిఱికి, భయశీలుఁడు.

క. కొఱవకుఁడు పాఱకుఁడు చిం,దఱవందఱ
గాకుఁ డేల ధైర్యముఁ దూలన్, మఱదిలిర
కులముఁ గీర్తియు, బఱుకులగతి నింత వలదు
బీరము చెడఁగాన్. ఉ హరి ౫. ౨౨౭

ఆ. చెఱకువిల్తుతండ్రి చెప్పునమాటలు, మొఱకుఁ
దనముకల్మి సరకుఁగొనక, కఱకుకడిమి
నతని బెఱుకు గా నెంచుచు, నెఱుక మాలి
గరుడుఁ డిట్టు లనియె. సమీర. ౬. ౧౪౩.

వ. బెదుకు బాఁపనపిసాని బోయల
నమ్మించి ప్రబంధ. ౩౭౭.

జ. బెదుకువాఁడు.

బెదుకువాఁడు. విణ (బెదుకు + వాఁడు, స్వార్థము న.) ౧. పిఱికివాఁడు, భయశీలుఁడు

ఆ మేడిపండు జూడ మేలి మై యుండును,
పొట్టవిచ్చి చూడఁ బురుగు లుండు, బెదుకు
వాని మదిని బింక మీలాగు రా
వేమ ౧ ౫౭

౨ మూర్ఖుఁడు, అవివేకి

ఆ ఏ ననేకపతుల సేనసె కాఁపురముంటఁ, గాని
యింత బెదుకువాని నెఱుఁగ
చెన్న ౨ ౫౩

బెలంచి. వి పక్షివిశేషము, (శ ర బ్రౌ)

బెలఁకు. అ క్రి చలించు

ద్వి వలనొప్ప శృంగారవాహినిలోన, బెలఁ
కెడు క్రొమ్మించు బెడిస యనఁగ
ద్వి పరమ ౬ ౪౫౨ పా

వి చలనము

సీ బెలకుల క్రొవ్వాఁడి వలచివచ్చు కటాక్ష
మలఁతి పొన్నల పొలు పార్చియార్చి
కకు ౧ ౧౭౬

బెలము. వి (సం బిలమ్) కలుఁగు, రంధ్రము

సీ బిలనామధేయంబు బెల మనంగ సొరంగ
మనఁగ సొరఁగ యుంచనఁగ నొప్పు
ఆం భా ౧ ౧౪౫,

బెలయు. అ క్రి వ్యాపించు

ఉ. కోరిక లంకురింపఁ దనకూర్మినతింటిని
యూరుపేరముల్, చేరినమేన నెల్లెడలఁ జె
న్నలరన్ [illegible] లోకమ్మై, నీరిక
లెత్తఁగ న్నులకు నెక్కుడు[illegible]
నవ్వు నిం,డా మొగంబున బెలయు
నప్పరమేశ్వరుఁ డొప్పె నెంతయున్
నృసిం ౫ ౨౭

బెలుకు = బెళుకు. అ. క్రి (భయాదులచే) చలించు.

క ఓ చెలి రమే నతిథి సపర్యాచరణార్థ్యుఁడ
నటంచు నాకస్మిక మా,రాచదొర పలుకు
పలుకుల, కాచిలుకల కొలికి యులుకు నలుకున్
బెలుకున్ కృ శకుం ౨ ౪౨.

గీ కలయ మెలఁకువ బెలుకుచుఁ గులికికులికి,
వలపుఁ దెలుపుచు నరయరఁ బలికిపలికి,
యలపుసొలపున నిలువక నిలిచినిలిచి, మొనసి
ప్రియుఁ గూడె మరి పాడి ముద్దులాఁడి
శశాం ౩ ౧౧౧

శా సారెన్ సిగ్గున నవ్వుచున్ బెలకుచున్
సారెన్ వటం దేలమన్, సారెన్, గోప
ముచే బొమ లుమ్మడివడన్ వర్తింపుమన్
బొంచె తన్వీరత్నంబుల
మల్లభూ ౨ ౪.

బెల్ల = బెల్లము^{1}.

వ మిరియముల ౯ రసాల ౧ సక్కెపల ౩
ఉప్పుకు ౧ బెల్లకు ౨౦ యిండ్లుల పురోహితు
నికి దిన ౧ క్రింబ కు ౩ జీవితమాడ
దా శా ౪ ౧౦౧౫

బెల్లము = బెల్ల. వి (క బెల్ల త వెల్లం) గుడము, చెఱకురసము కాఁచిచేసిన యొక ఘన పదార్థవిశేషము

ద్వి అమృతంపు పెల్లంపుటచ్చులు మంచి, యమ
రేంద్రు నెలదోఁట యరఁటపండులను
ద్వి పరమ ౫ ౪౩౭ పా

సీ గుడము బెల్లము చెఱకడ మనఁ దగు
ఆం భా ౨ ౨౫౧

బెల్లము^{2}. వి మగగుఱి

సీ బుల్ల బెల్ల మనంగఁ బొసఁగు శేఫము
సాం వి మాన. ౧౯

బెల్లి. విణ (త వెళ్ళి) పిచ్చి మనది, మోసపుచ్చునది.

ఉ చల్లని బెల్లిమాటలపస న్మసకొల్పుచు నెల్ల
వారలన్, మెల్లనఁ బెంచీపె తుది మేర
యొకింతయు లేక యారకే, కొల్లగ
రొక్క మెల్లఁగ గింజుకొను వేలప్రో
పరుల్. అచ్చ రా. అయో ౩౪.

సీ. ఓసిచెల్లి యిమ్ముసలివగ్గు నీకుఁ దోడై
వచ్చునో . కళా. ౩. ౧౨౪.

ద్వి. కల్లమోహంబులు కపటకృత్యములు, బెల్లి
మాటలు వట్టిబిగువులు తమకు, సహజంబు
లగువారసతులు సేవింప ప్రభు. ౪. ౧౮౪

బెల్లించు. స. క్రి. (త. వెహుల్) ౧. వంచించు, మోసపుచ్చు

ద్వి. నంబులు తారు గొన్ని,మాయల మముఁ
గనుమాటి యీరీతిఁ, గల్లలు పచరించి
కపటపు మనల, బెల్లించి యివి తక్కఁ
బెనఁగఁ జూచెదరు
ద్వి. పరమ. ౪. ౩౨౦. పా.

ద్వి. నయగారిమాటల నటనచూపులను, ప్రియ
ముల నయముల బెల్లించి పొంచి
అ మ క ౩ ౧౨౯ పా ౧౯ పం

౨ ఉబ్బించు, ముఖస్తుతిచేయు

సీ. తెలయును దేలించె బెల్లించె నూతించె
నవఁగ నెక్కించె నంచనెడి మాట
ఆ భా ౩. ౧౨౪

జ బెల్లింపు

బెల్లింపు. వి. (√బెల్లించు) బెల్లించుట, వంచనము

క. అల్లందు కందుకొని నీ,బెల్లింపులఁ ఒడిన
మొదలఁ పెనుబాముల కే, యిల్లయితి
ఇలా ౪ (శ ర)

బెళకు. అ క్రి ౧ చలించు.

సీ. భీష్ముని వడిఁ దాఁకి బెళఁకి పోరని కాక
పరశురాము లటంచుఁ బలుక రా?
భోజకులా. ౧ ౬౧

క. ఉడురాజముఖి రత్నము, కుడియెడమల
బెళఁకి చూచుకిలుకుజూపుల్, కాపెట్టిఁ
డుభయకరములఁ దొడఁగి వరుని సేయు
కిలుకతూపులు గావే రా. వి. ౪౬.

ద్వి. బెడఁగు లై బెళఁకక బెళుకన్నులను
ద్వి పరమ ౨ ౧౦౨, పా

౨. ఒరయు.

సీ. తెలుగుదువ్వలు వింత బెళఁకిన గరుడాల్చు
తను లెట్టు లోర్చునో ధాతువత్రు గి. ధర
ణమున కంచు జనము లచ్చెరువు గొండ.
పాండు. ౪. ౩.

ద్వి నులిగాయు లెడను గానుగగింజకావి,
నులిదినపేరు చన్నులమీఁద బెళఁక.
అ. మ క. ౧. ౨౬. పా ౨౧. పం.

వి చలనము

గీ దయనయాదుల గురు లిడ్డతారయెతులును,
బులులఁ బొడిచినవాఁటిపాములను దొంటి,
రెయుంటిజగడంబు బెళఁకు లింపొసఁగ నడచె,
డాక నరపాలుకెంట నొంటరులమూఁక,
రా. వి ౨ ౫౯

సీ కంఠహారంబులగంతుల జతగూడి పిడికెడు
నడుము దా బెళుకుఁ జూప అని ౫. ౨౯

బెళఁగు = బెడఁగు. వి. చక్కఁదనము

చ. బెళఁగు దలిర్పఁగా నధరబింబముఁ
జించెడుచోటఁ జిల్కరౌ కళలఁ
గలంప నేర్చఁ గలకరి
పాంచా. ౫ ౨౪
(క ర పా. బెళుకు. ముద్రి. పా)

బెళగువ్వ. వి (బెళవ + గువ్వ) ఒక జాతిపావురము

సీ పెల్లగాఁ బొలుచుపూరేళ్లకుట్టుల సద్దు
దొడ్డయా బెళగువ్వ లొడ్డురవళి.
చంద్రా ౨ ౭౧

సీ పెనుదవ్వ దగ దొట్టఁ జని రెట్టవడఁ గొట్టె
నుడుకీడి బెళగువ్వ నొక్కయణుజా.
మనుచ. ౪. ౫౮

బెళబెళ. వి ౧ నడుమనపుడు కలుగువస్త్రాదుల ధ్వని, అట్టిధ్వని కనుకరణము

క జలసేవనఘుళఘుళ ల,స్పలముల పళపళలు
భోక్తృభళభళ లబలావళిపట బెళబెళ
లంగద,ఝుళఝుళ శోభిదవించె జనము
సుతింపన్. బహు. ౪. ౨౪

సీ. బంగారుపరిగంచు రంగుకుంగి డితంపుఁ దలి
దుప్పటము బెళబెళలనీన. ఘటికా. ౨ ౫.

సీ. జాతి హస్తసరోజసన్నిరుద్ధాంతమై బెళబెళ
బనిదిండివలువ మొఱయ నిరం. ౩. ౩౫.

బెళవ. వి. పక్షివిశేషము, ఒకజాతిపిట్ట

సీ. కలిచె కాటుకపిట్ట బెళవ వామనపాతు
పసిరిక లకుముకి పావురాయి
పార్వ ౬. ౭౭.

సీ. . చెన్నడాయి పరిక బెళవ రివ్వ,వంగ
పండు పికిలి. గీ. అనఁగ నిట్లని పక్షి
భేదాఖ్య లలరు. ఆం. భా. ౨. ౯౭

జ బెళగువ్వ

బెళా(లు)న. క్రి. విశే. వేగముగా

ఉ. శ్రేపిన లేదుబంతి యని శ్రేటున కెంబడిఁ
జొచ్చి బిత్తరిన్, డాసి బెళాన లాగను
ప్రబంధ ౮౯౦

చ. కఱకఱి మందుచున్ బొదువఁ గన్గొని
మారుతసూతి వాలమున్, బిఱబిఱఁ ద్రిప్పి
కొట్టుటయు బెం, డయి తచ్ఛిరమున్
బెళాలువన్, వితెగిన . సమీర. ౪ ౧౪

బెళికించు. స. క్రి. (√ బెళుకు) చలింపఁజేయు,
కదల్చు

గీ తమ్మి చిరువలిఁ గదలువిధాన మే నొ,కింత
యిటునటు బెళికించి యంత మఱియు
ప్రబంధ ౧౦౭

ఉ చన్నులకన్న ము న్బొడము సాహసముల్
బెళికించు దృష్టికిన్, మున్నుగఁ బుట్టుఁ
బెద్దలను మోసముపుచ్చుమనీష .
హంస. ౫ ౨౩౨.

బెళుకు(ళుక్కు). అ. క్రి ౧. తళతళ ప్రకాశించు,
ప్రకాశించు.

సీ. కడఁదగూఁడులనుండి కన్నెలపులుఁగులు
తెమలె నా నేత్రాంచలములు బెళుక
ప్రబంధ. ౨౯౦

సీ. దరహాసరుచిగాంగఝరి గెలుకొన వాలుఁగల
లీల బెళ్కువాల్గన్ను లలర.
ఉ. రా. ౬, ౧౩౧,

ఉ. కన్నులు బెళ్కఁ జైఁట వలిగల్పిచనుంగవ
గుల్క నైకపున్, సన్నడు మల్కమోము
జిగి విద్దపునవ్వులు చిల్క గంబురా,సన్నపు
గందపునవ్వలవు చక్కనిమై కెలహిచ్చు
జాళువా, వన్నె మెఱుంగురంగు సుసవల్వ
చెఱంగు దురంగలింపఁగాన్
ఇందు ౫. ౧౦౩.

క. శ్రీ లగువీములసంగతి, నాళీకత బెళుకుకలికి
నయనమ్ముల పై, వ్రాలినమదాళిమాలిక,
పోలికఁ దాఁకలసాలపు పొలుపు వహిం
చెఁ చం రా ౩ ౮౬.

౨ భయాదులచే చలించు, కంపించు

గీ పసిఁడిచెఱఁగులఁగవసెల్ల పైన వేగఁ, బొదుపు
గాఁ గప్పుకొని పూలపొదమఱుఁగున,
నిలిచి యళుకుచు బెళకుచుఁ జెలులఁ జూచి,
చిలుకవలె ముద్దుపల్కులఁ బలికె నిట్లు
వేం మా ౪. ౨౬౧.

సీ సారెలు బెళకినఁ జక్కఁజేయు మటన్న
నిదె ఇత్తు విలుమని నదికి నేఁగు.
చంద్ర ౧ ౧౩౫

క ఊలకు స్వాన్నెలవేఁడివి, కళుకు సృకపిక
మిళిందహంసార్భటికిన్, బెళుకు న్మలయా
నిలునకు, జెళకుంబూపొన్నుపందుఁ జిరవిర
హాత్రిన్ హంస ౧ ౮౧

చ తిలకులు గుల్క బెళిగ్క నుఁదమ్ముల నశ్రు
మరందబిందువుల్, దొలఁక
దశా. ౪ ౫౨

౩ బెణఁకు, స్థానము తప్పు

ఉ పట్టఁగ వచ్చినట్లు దరి సొఱుచుఁ బాదము
బెళ్క నేలపైఁ, గట్టుక తెప్పునం ఒడి
దిగుల్పడి మూర్ఛితుఁ డైనఁ జూచి
కార్తిక ౫ ౭౩. పా

౪. భయపడినట్లు నటించు.

చ కలయనివింతవాఁ డెదురుగా నడతేరఁగ
డాని యువ్వలం, బెళుకుచు నమ్మచెల్ల తరుణీ
చెఱఁగించుక సోఁకె దానికిం, దలఁపున

నేమి సేయునో కదా యని నెచ్చెలితోఁ
బల్కు చెమ్మలు దులకింప వాఁడు తనుఁ
జూచినఁ బల్కున నవ్వు వీక్షలన్
శుక ౨ ౧౦౪.

౫ కంగారుపడు కలఁగ [illegible]

చ కలకలనవ్వు మోమొగము కమ్మని తమ్మి
యటంచుఁ దుమ్మెదల్ [illegible] గమ్మి
రేఁగ భయమంది [illegible] చూమ
ద్రిప్పవోఁ గలికి [illegible] చక్కనయిఁ
గ్రమ్మఁ దళుక్కునఁ బైటజాఱఁగా బెళు
కుచు నబ్బలి [illegible]
తివంగన్ [illegible] ౧౫

౬ [illegible]

[illegible] మఱిందినూర [illegible] దోడినో [illegible]
కొకానొకనింక ఘటింప [illegible] బోకది
సినసేర్పుచేత [illegible] వొందిజార
[illegible] తకున్ [illegible]

౭ ([illegible]) ౧ [illegible]
కాంతి

[illegible] కులఁ [illegible] లిగిబి [illegible]
[illegible] కుపలా [illegible] లత్ర్వము [illegible]
[illegible] [illegible] ౧ ౨౧

గీ [illegible] దోఁ [illegible] బోడి [illegible]
[illegible] గన్నుల బె [illegible]
గన్నుల [illegible] యు నియె [illegible]
మా [illegible] మీాన [illegible] యో [illegible]
[illegible] ౧ ౨ [illegible]

[illegible] కలకల నవ్వు [illegible] టల దీట
[illegible] లోఁగా [illegible] నైట వేయు
[illegible]
బెళ్కు [illegible] శేనివగ [illegible] ని
మాటికిఁ గుల్కు [illegible]

౨ తళతళ [illegible]

ఆ కడు విచిత్ర మగయుఁ గామునియ [illegible]
పువ్వుఁబోఁడి చుక్కబోలె [illegible]
బెళుకు [illegible] గడుఁ బొకు [illegible]
వేమ ౨ [illegible]౪

౩ చాంచల్యము

గీ తొలఁకుసిగ్గున వాల్చూపు బెళుకఁ జూప
దశా ౨ ౨౬

సీ [illegible]లికి బెడిసబెళ్కు కలువ కెంకదంబు
ఖంజనదీప్తిఁ గన్గవ రచించి దశా ౭ ౪౭

౪ మాటయందలి చమత్కారము

గీ నిలుచునో యపుడు గరుగంబుఁ జలియసీక
పలుగ గాళ్లుగ మొగముగఁ దొలఁకుతెలివి
యొపెలియఁ గవ నవ్వోని బెడఁగు వారిఁ
గన్నుఁ బ్రప గి [illegible] యున్నకడిమఁ
గనియె కువల ౨ ౩౦

మ [illegible]నుమ యీాయనుమాన మేల బెళుకు
ల్వ్యే రేల నీయాన జవ్వని నీచేతిది నాదు
దేహమును జీవంబున్ గృథామాట లేలనే
గశా ౨ ౩౪౦

క కందుగవమాటల జెళకల మందస్మితరుచిర
వచనమాధురిచేతన్ కుంకుడుకుఁ గొంగ
పూర్తి నిడి దమగగ గి చి చెలి ఘటించెన్
రతికిన్ హంస ౨ ౧౯౯

౫ తీక్ష్ణత

సీ [illegible]కులాడినపోల్కి బెళ్కు వీనులఁజిల్కు
చి[illegible]క ఎల్కులబా[illegible] మెల గ రాకు
ఇందు ౨ ౧౨

విణ ౧ చంచలము చలించునది

సీ జెక్కు జూపులవేఁడి గెలిచి క్రైకొనియెనో
[illegible] గ్రిందఁ [illegible] జనంబు కాలయ
ఉ రా ౩ ౧౦౩

క పలపలనలయని చినికెం బెళపెళపెళ
యనుచు నటిప బెళుకు మెఱుగుల్ తళ
తళతళ యని వెలుగ జిలిబిలి
యనుచు హాలికపటలి నటించెన్
విప్ర ౩ ౫౪

సీ బెనక క్రై తళుకులు గులుకుకన్నంచెన్ను
కలువల కెంజంతచెలువు గొలుపు
యయా ౧ ౧౨

౭ బెళికింపు, బెళుకుడేరు

బెళుకుదేరు. అ. క్రి. (బెళుకు + తేరు, స్వార్థమున.) తళతళ ప్రకాశించు.

సీ. ఇసుకదిన్నెల మెట్టు పసిఁడిచెంపలఁ గొట్టు
పిఱుఁదుపై మొలనూలు బెళుకుదేర.
వీథి. ౯. (బెళుకుఁదేర. ముద్రి.)

బెసబెస. వి. త్రోయుటయందగు ధ్వనికనుకరణము.

చ. ముసుఁగిడి పండుకొ న్నమనుచు మోహము
తోడ వితర్దిఁ జూచి తా, నుసురసు రంచు
ఖిన్నుఁ డయి యొయ్యన నేఁగి కవాట
మధ్యలన్, బెసబెసఁ ద్రోచి . .
హంస. ౪. ౧౧౩

బెసుకు. అ. క్రి. ౧. (స్వస్థానమునుండి) తప్పు. (శ. ర.)

(వ్యవ) వానికాలు బెసికినది.

౨. వికలమగు.

(వ్యవ) ఆ వ్యవహారము బెసికినది.

బెస్త. వి పల్లకీలోనగువానిని మోయుటచేతను, చేఁపలను పట్టుటచేతను జీవించు నొకజాతి వాఁడు, బోయీ.

సీ. భారవాహకుఁ జేరు పరగుచుండును బెస్త
మోపరి బోయఁడు బోయి నాఁగ.
ఆం. భా. ౨. ౨౭౭.

సీ తనప్రోల నుండు నందలము గానక దాఁటి
పేరెలుంగున బెస్తఁ జీరువారు. అము. ౪. ౮.

మ. తలిరుంగ్రైదువురాయఁ డద్వయగులపై దండెత్తి
నే గాలిబె,స్తలచేఁ బంపిన పండుటాకుఁ
దళటీజాబుల్ గనుంగొంచు . . .
చంద్రా. ౪. ౭౮.

బెహారము = బేహారము. వి. (సం. వ్యవహారః) వాణిజ్యము, క్రయవిక్రయ వ్యాపారము.

క. పెక్కం డ్రొక్కటిరై తా, రొక్క
బెహారంబె యాడుచుండఁగ దానం, దక్కట
కలిగిన వందఱు, నొక్కటిగా ననుభవించు
టుచితం బెందున్. విష్ణు. ౨. ౭౦.

క. అలను విప్రులు చేయఁగ, హాలికులై రాజు
లడఁగ నంత్యజాలు బెహా,రా లాడం గష్టపుఁ
గలి,కాలంబున వర్తనములఁ గత్తరఁ గల
యున్. వరాహ. ౯. ౧౨౫.

జ: బెహారి.

బెహారి = బేహారి. (√బెహారము.) క్రయవిక్రయములు చేయువాఁడు, వణిజుఁడు.

చ. . అందటి కొక్కబెహారిచే రహస్య
నియతి మూల్య మందుకొని యచ్చుటికిం
గొనిపోరె వారలన్. కళా. ౬. ౯౯.

బే

బే = అంబే. వి. గోవాలియఱపున కనుకరణము.

క చేయనుఁ దల్లీ నీ పెటఁ,బోరొద వను నన్ను
డించి పులివాతఁబడం, బోరొదవే యను...
భోజరా. ౬. ౪౪.

బేగఁడా. వి ఒకానొక రాగము.

ఉ. . ధనాసరి ఘూర్జరి పూరి బేగఁడా,
యారభి రామకల్లి మొదలైన తగురాగము
లింపుమీఱఁగన్. చెన్న. ౨. ౨౩౬.

బేగడ. వి కాకిబంగారు, అభ్రకము.

గీ ఒకరొకరి యింటిముందటి యుదిరిపసిఁడి,
మేరువంతేసి రాసులై మెఱయు ననఁగఁ,
దెల్లబేగడకొండ యాస్తి యగు నలకు,బేరుఁ
డెన యాతని యీవీటి బేరులకును
చం. రా ౩ ౫౭. (తెల్లబేగడకొండ = వెండి
కొండ)

వ బేగడలతోడిబిల్లలచెప్పులు తొడిగి
చెంగావికావెకొకలు కట్టుకొని
వి పు. ౮. ౧౪౮.

గీ. కాకిబంగారవంగ బేగడ యనంగ, నభ్ర
కము దోఁచు ఆం. భా. ౨. ౨౮౭.

బేగము. వి. (హిం. బేగమ్.) రాణి, రాజభార్య.

సీ. ప్రబలి సాహేబు సుబా యెంత యేలిన
బేగంబులకుఁ గుట్టుపోఁగులేదు. వేణు. ౧౪.

బేగి = వేగి. క్రి. విశే. (సం. వేగః) శీఘ్రముగా. (శ. ర.)

బేషేమాలు. విశే. (హిం. బేజామాల్) పాడఁబట్టఁబడినది, చికిలిచేయఁబడినది, ప్రయోగించుటకు సిద్ధపఱుపఁబడినది.

మ. రమణీరత్నము జగ్గుల్ మీఱు క్రొంబేజా
మాల్, జము దాడిం బొరుకెంచి
అహ. ౧ ౯౯

ఉ. అద్దమురేయిదాఁక నిద్దుర రాక యక్కుపి
మనీషి మనోజునిపొన్న బేజుమాల్, పెద్ద
ఓరంగియుఁకుడుల బెగ్గిలి
సమీర ౨ ౫౧

జ. బేజామాలు చేయించు, బేజామాలుచేయు.

బేషేమాలుచేయించు. స. క్రి. (√ బేజామాలు) చికిలిచేయించు

ఉ. పంచశరుండు పాంథజనబంధనబంధురబుద్ధి
దండువో, నెంచ ధణావసంతుఁ దశఁ
డెత్తెడు కత్తుల బేజామాలుచేయించెనో
నాఁగఁ బల్లవములెల్ల వగంబుల మించెఁ
గోయిలల్, గాంచె వనూనతానకలగానని
దాన కుహూనినాదమున్
సమీర ౧ ౧౨౫.

బేషేమాలుచేయు. స. క్రి. (√ బేజామాలు) చూ. బేజామాలు చేయించు

బేటంబేటము. వి. (బేటము + బేటము) అత్యంతానురాగము.

క. మాటలఁ జెయ్యుల బేటం, బేటముగా నల
వరించె నెసఁగఁగ సతి లాలాటితటన
యనుఁడు కు. సం. ౧ ౧౭౭.
(పరస్పరానురాగమని వ్యాఖ్య.)

బేటము. వి. (క. బేట) ౧ అనురాగము.

సీ. ప్రీతి నీవినుకలి బేటంబు గానియున్న కెలఁ
దుల బేటంబు వృథయ కాఁగ.
కు. సం. ౫. ౫౫౩.

చ. పొంతనల బేటము లెంచుచు, గౌరి
నీశ్వరుఁడు కేళిలసెన్ రతిలిం గ్రమంబు
నన్. కు. సం. ౯. ౩౭౫.

౨. సంభోగము.

ద్వి. మతి యట్లు గాక యమ్మగువపై దృష్టి
నాటించి చూచినయనముల్ డిల్లి, బేట
మూనించి యుబ్బినకోల గోని, కెుగుడించిన
కాళ్ల నిల నర్కుకైచి.
పండితా. పురా. ౧౪౪. పా.

జ. బేటంబేటము.

బేటి. వి. (హిం. ఛేటీ) కైరము

వ. అని యిట్లు కెండిగుయు నొండొరుల మీఱుచు
పాటికిన్ బేటికిఁ జాటెల్లరోసంబున నెడ
నెడ హాసంబు లడర వాల్మీ ౩ ౫౭

బేటు=పేటు. వి. చి. ని. (ఇది సానుస్వారమని శ. ర.) ౧ అడుసు మొ. యెండినపుడు విచ్చు పెల్ల.

ఉ. అగ్గిరి యెక్కి దాశరథి లట్ల ప్లవంగతురంగ
మంబులన్, డిగ్గిన నంగదుం డిదెసుఁడీ
మనమారుతి త్రొక్కి లేచినన్, దిగ్గన నేలఁ
దూలి చనుదెంచినకొండ యెఱుంగ రాదె
యీ, డిగ్గతికూట కాంచనతటంబుల నంటిన
మంటిబేటులన్ రామ ౭ ౩౫

చ. అలఁదిన చందనంబు వృథయౌఁ జెమరిం
పఁగ సమ్మదాశ్రులన్, గొంఁచినయట్లు
వోయెడుఁ గమంగవకాటుక బేటు లెత్తుఁ
జెక్కులమకరీవిలాసము గగుర్పొడువన్
పారి ౩ ౧౨.

చ. కస్తురిం, గొని యిడు బొట్టు నాకనుమఁ
గూర్మి నొసంగినఁ బెట్టుచుండె [illegible]
మొగంబు వ్రేసినటులౌ తన యూర్పుల నింకి
యింకి పోయినపలుచేట్లు గోరఁ గని
యొత్తిసెపట్టెను మాటిమాటికిన్.
ఆము. ౫ ౭౨

౨. కొండలోవగువానియందలి చీలిక (శ. ర.)

బేడ1. వి. రూపాయలో నెనిమిదవవంతు, సరక రూపాయ. దీనారము (వరహా)లో ౩౨ వంతు

వ. దీనారమందు ద్వాత్రింశదంశం బైన బేడ
యుంచవలెఁగను తెలియుచుండు.
ఆం. భా. ౨. ౨౬౩.

బేడ¹. పొట్టుతీసిన కాయధాన్యములపప్పు.

ఉ. బెల్లపుటచ్చులున్ పెసగి బేడలుఁ జిమ్మిలి
నువ్వుటుండలున్ హర. ౨. ౯౧.

గీ పెరుఁగు వడియంబులును బచ్చివరుగు బేడ,
లురుతరాచ్యుతపూజోపకరణపేటి,కలును .. ఆము. ౨. ౯౮.

సీ. పప్పు బేడ యన నూపంబు తనరు
అం భా. ౨. ౨౪౭

బేడ. స వి అ స్త్రీ పడవ

బేడ(ము). సం వి. అ న. చిల్లులేకుండదట్టముగాఁ గూర్చుట.

బేడస(ము) = బేడిస. వి. మత్స్యవిశేషము. ఎగిరెడిచేఁప, పాఠీనము

సీ లుబేడసలతోడఁ గలహింపఁ దగుజాడఁ
గలికి కేటవెడందకన్ను లమర.
చంద్రా ౨ ౧౧౪

సీ. వరకొక్కెరలు బేడసమీలఁ దరఁగలు
తెగదాఁటి నడిమికిఁ దెచ్చుకొనఁగ
కకు ౨. ౭౦

సీ బేడిసంబుల నిచ్చె వేడుక కాంద్రకు గండెల,
బలుదుండగీల కిచ్చె ద్వా. ౧ ౨౪౦

బేడా. వి గర్భలయమునకుచుట్టునుండెడి మండపము

సీ దర్పణాకృతిఁ దళత్తళలాడుకంబాలు డంబై
చెలంగు బేడా హారంగు. సిం నార ౧౨

బేడిగె = బెడిగ. వి (సం భాటకః, క. బాడిగె.)
పన్ను, భాగధేయము
(బేడిగ. అని చి ని, శ. ర, బ్రౌ.)

వ . సాగివచ్చినపూర్వపు మాన్యపు క్షేత్రాలకుప్రకితము బేడిగరొఖం యీతదాతిథిపుణ్యకాలమందు తమతండ్రి వీరపసాయనింగారికి పుణ్యముగా ధారవోసియిస్తిమి.
గు జి గుత్తికొండ. శా. ౧౫౦౭.

బేడిజెము. వి. మాయ, టక్కు. (శ. ర., బ్రౌ.)

బేడిదము = బెడిదము. విశ. భయంకరము.

క. బేడిద మగు నా దెబ్బకు, నోడక ...
శాశ. ౪. ౧౭౭.

బేడిస¹ = బేడస. వి. మత్స్యవిశేషము, పాఠీనము.

ఉ. బింబఫలోష్ఠికన్ను లను బేడిసమీ లిరు
దిక్కులన్ సమా,నంబుగఁ బర్వుచున్న. .
ప్రభా. ౨. ౮౧.

సీ. కొరద దాసరికొయ్య కొఱ్ఱ మీనులను
ముచ్చుంగు బేడిస జెల్ల చాఱమీను.
హంస ౪. ౧౭౮.

జ. బేడిసతిరుగుళ్లు

బేడిస². వి నమస్కారము.

రగడ అనిశంబును వృషభాద్రినియతశ్ఘురిపేరిట
హరికిని బేడిస లెన్నుచు హంస ౪ ౨౧౩.

బేడిసతిరుగుళ్లు. వి బ (బేడిస + తిరుగుళ్లు.)
బాలికాక్రీడావిశేషము

సీ పిప్పిళ్లు త్రొక్కుళ్లు బేడిసతిరుగుళ్లు నచ్చన
గండ్లు దాయాలు పౌళ్లు హంస ౫ ౧౫౫.

బేతాళము. సం. వి అ. పుం ౧ పిశాచము.
౨. భూతావిష్టమృతదేహము (శ ర)

బేతాళుఁడు. సం. వి అ పుం యమకింకరుఁడు. (శ ర.)

బేత్రి. వి (హిం బేత్రి) మూఁడు. (ఇది సొగటాలాటపరిభాష)

సీ. కంకణంబులు మ్రోయఁగా దుగా బేత్రి
పౌశం చంచుఁ బంచెమల్ వైచువారు
చమ. ౧. ౧౦౨.

బేది. వి. (సం. భేదీ.) పాసనము, విరేచనము. (శ. ర, బ్రౌ.)

బేరకత్తె. విశ. (బేరము + కత్తె.) బేరముచేయునది, బేరమాడునది.

చ. సరస మెఱుంగు చంద్రముఖి సొలసిదంట
యను బేరకత్తెయున్. మై రా. అరో. ౧౨.

బేరగాఁడు. విశ. (బేరము + కాఁడు.) బేరము చేయువాఁడు.

(వ్యవ.) ఈ వారము బేరగాండ్రు ఎక్కువగా వచ్చుటచే పశువులధర చాల చుఱుకుగా నున్నది.

బేరజము. వి. ౧. కుత్సితప్రవర్తనము, చెడ్డనడవడి.

రగడ. ఇంతి పావురపుఱొద యేల వినె దార
జము, వింతయే విరహిణుల కెత్తఁబెట్టు
బేరజము. మనుచ. ౩. ౭౪.

ద్వి. జగడించు నల బేరజమునకు నోడి, పొగు
లుచు నిలు సొచ్చి పోవంగ లేక.
ద్వి. పరమ. ౪ ౩౦౨ పా.

౨ బ. పరుషవచనములు.

గీ. కాంతుఁ డపరాధియై ధైర్యకలనఁ బేరఁ,
గెరడము లాడు దైన్యంబు గీలుకొనిన,
బేరజము లాడు.
శృంగారరసాలవాలము ౨ ఆ (౯ ౪)

విణ ౧. కుత్సితుఁడు, కుత్సితురాలు, కుత్సితము

చ. ప్రౌఢవారిజముఖ యోర్తు చూచి పతి
ప్రేమ భరంబు మరల్పరాదు బేరజపు
లతాంతబాణుఁడు కరస్థితపల్లవఖడ్గధారచే,
గజిబిజి చేసెనే . రాజ. చ. ౩ ౭౩

క. దొరకొని తనుఁ బొదివి కడున్, సరగను
జదలికిని వొగిని జను బేరజపుం, గరువలిఁ గల
తొలఁకెకె, నరుదుగ గుచతాల్పునీటి కనిచెం
గడిమిన్, నీలా. ౧. ౮౪.

క ఊరార్చు యడుగ నమ్మది, బేరజ మిది విన్న
నీకుఁ బెనుదుఃఖంబౌ . శుక. ౨. ౪౩.

క. రమ్మనక పోదు తాత్పర్య మ్మధికము దేవ
దేవి కిది సహజంబే, యమ్మగలి బేరజ
మ్మది, రమ్మని నను మాట నమ్మరా దెప్పటి
కిన్. వైజ. ౪. ౪౨.

చ...ఎంతటిగయాళి బేరజపున్ విచారముల్,
దెలియనివానిపైఁ గలది లేనిది చాల ఘటించి
తండ్రిబిడ్డల కడనేయఁజూచి తకటా . .
సారంగ. ౩. ౪౯.

గీ. అమరపతికొల్వునకు వచ్చి సుకుమారుండు,
గులుకుపాలిండ్లు గయ్యాళి కలికికొండ్ల,
యారజపు బేరజపుఁ దేర లవుడు జాపి కచ్చు
కొని దూఱు కెప్పుంగ నమ్మకరణి.
చంద్రా. ౩. ౨౮.

౨. ధూర్తుఁడు.

సీ. ... కేడ ములుచ బేరజ మన ధూర్తుపేరు
కెలయు. ఆం. భా. ౩. ౮.

౩. నేర్పరి, చతురుఁడు

చ. నడవడిగల్గువాఁడు కడు నాణెము చేఁగల
వాఁడు రూపవని, బెడఁగగువాఁడు బల్
రతుల బేరజమై తగువాఁడు నిద్ధరన్
హంస ౫. ౨౧౬

బేరము. వి. (సం. వ్యవహారః, ప్రా. ఓహారో- దీనికి వృత్తియందు మువర్ణలోపము.) క్రయవిక్రయవ్యాపారము, వాణిజ్యము.

సీ. బ్రాహ్మణుం డయ్యు బేరములాడు దుర్జాతి
యంధకూపంబున నవకుఁ డగుట.
ఈ రా. ౩. ౩౨౫.

మ. ధన మార్జింపుడు నార్జితం బయిన తద్ద్ర
వ్యంబు బేరంబుచేఁ, గొనసాగింపుడు వడ్డి
వానికలనన్ గూర్తు న్మతింగొంత .
ప్రబోధ ౪. ౩౩

౨ కొనునపుడు వస్తువుల వెలకొలఁదిని నిర్ణయించుట, మూల్యనిర్ణయము. చూ బేరమాడు

జ . బేరమాడు.

బేరమాడు. స. క్రి. (√ బేరము) కొనునపుడు వస్తువులను కొంతవెలకు ఇమ్మని అడుగు.

(వ్యవ.) అతఁడు కందులు బేరమాడుచున్నాఁడు.
ఓడబేరమరుగు = వాణిజ్యమునకై ఓడపై ద్వీపాంతరమున కేఁగు

క. ఈరీతి వణిగ్వల్లభుఁ డారూఢిగ నోడబేర
మరిగిన తఱి . శుక. ౧ ౬౦.

జ: బేరకత్తె, బేరగాఁడు, బేరసారము, బేరి¹.

బేరసారము. వి. (బేరము + సారము.) క్రయవిక్రయవ్యాపారము

వ. ...కొమ్ములు తాళ్లు దక్కం దిరిగియు
ధారణ దరఁగియు బేరసారంబులయెడఁ

దఱుఁగు మెఱుఁగు చేసియు వదనంబుగా
ధనంబు గూడఁబెట్టి. . వరాహ. ౯. ౧౨౩.

గీ ఈడము వళంద బందర యింగిలీషు, కిళము
మొదలైన పేఁటలగార లెల్ల, సారభద్రవ్య
ములు బేరసార మాడఁ, బిలువనంపిరి తమ
తమపేఁటలకును హంస. ౧. ౧౧౨

బేరి^{1}. వి (బేరము + ఇ^3,-క. బేరి) వైశ్యుఁడు, బేరగాఁడు

సీ కుడుము రూకల కల్లఁ గొనవైతిఁగా యంచు
బేరి తిఱినియారి వేర మొంద
శుక ౨ ౫౬౩

సీ కోటికిఁ బడగెత్తుకొనియున్న పెక్కుమల్
పెక్కులై వర్థిల్లు బేరిజనులు హంస ౨ ౯

సీ వైశ్యసామంబులు వఱలఁ గోవట్లన బేహారు
లనఁగను బేరు లనఁగ.
ఆం భా ౨ ౨౭

బేరి^{2}. వి (సం. భేరీ. క. బేరె) దుందుభి, వాద్యవిశేషము.

క. టెక్కెములు డోవలు బేరులు, జక్కి
తెగలు బొడమటయు నెంగొని యని
కిన్. అచ్చ రా యు ౧౩౯

సీ తా నున్నకేళి కంతటికి గణాచారి పెక్కు
సుద్దులు మ్రోయు పెద్దబేరి శుక ౩ ౧౭.

బేరీజు. వి (హిం బేరీజ్.) ౧ రాజులకిచ్చుపన్ను మొత్తము ౨ లెక్కల వివరణము (శ ర., బ్రౌ) (వ్యవ.) మీ రీబేరీజు సరిచూడుఁడు

బేల. విణ (సం. భేలః) ౧ మూఢుఁడు, తెలివిలేనివాఁడు, అవివేకి, మూఢురాలు, తెలివిలేనిది

ఉ. సంపద దక్కియుండఁగ నశక్తు లనంజను
దుమ్ముఁ దిల్చి పూజింపఁగ నంత బేలె
పతి. . భార. ఉద్యో ౧ ౩౧౪.

అ. అంతిపురములోని కన్యల చేరిటి, పోతుటేఁగ
నైన బొలయకుండ, నాజ్ఞ పెట్టి శారదానంద
గురు నాజ్ఞ, పెట్ట చేరనైతి బేలనైతి.
విక్ర. ౩. ౫౯.

చ యగ్నిసాక్షికం, బునఁ బరిణీతయైన సతిఁ
బొల్పుగ బ్రోవఁగాని యన్యలఁ, మన
మునఁ నేనియుం దలఁప మావిని యిట్టి
ధర్మాత్ము నన్ను నిట్లని పలుకంగ నీ కగునే
యన్యులఁ బల్కినయట్లు బేలవై.
భార. ఆది. ౪ ౧౩౬.

శా కాంతా శైశవచాపలంబున లతా కాంతార
వీథిం దిరి, శ్రాంతిం బొందెద బేల? బేలవై
ననుక్ శక్యంబె పట్టంగ . వైష. ౨ ౪౬

సీ ముగ్ధకుఁ బేళ్లగు ముగుద యన మ్మొద్దరాలు
నా గోల నా బేల యనఁగ
ఆం. సం. మాన ౪.

౨ భీరువు, పిఱికి

గీ. బేల యీ బేరజపుఁదనం బేల యింక.
నీలా ౨ ౯౪.

ద్వి కోమలదేహావు గోలవు బేల, వేమియు
నేపాటు నెఱుఁగవు నీవు
రం రా అయో ౧౬౩ పా.

జ బేలతనము, బేలపోవు, బేలరి.

బేలతనము. వి (√బేల) ౧ అవివేకము, తెలివితక్కువతనము

ఉ బేలతనంబున నిన్ను నమ్మి నా గుట్టును
జేము న్మిగులఁ గోల్పడిపోయితి నేమి
సేయుదున్ పారి ౧ ౧౨౬

ఉ. బ్రహ్మ దానికి, లాలితరూపయౌవనకళా
లలితాంగవిలాసవిభ్రమం, బేల యొసంగె
బేలతిన మేటికి నిచ్చె . అహ. ౩. ౧౧.

క. మొదటికి నిహమే లేదఁట, పిదపం బర
మెటులు గల్గు బేలతనము గా, కిది మతము
గాదు . దశా. ౯. ౫౭.

౨ భీరుత్వము, కాతర్యము (చి. ని.)

బేలపోవు. అ క్రి (√బేల) నిస్సారమగు.

గీ బీజమాత్రంబు చిక్కక బేలపోవ, నెల్ల
ధరణియు . శ్రీరం. మా. ౩. ౧౪.

బేలరి. విణ. (బేల + అరి^{3}) వివేకహీనుఁడు.

ఉ. చాలుఁ బురే సరోజభవ సత్పథవృత్తిఁ
దొరంగి కూఁతు ని, ట్లాలరివై రమింప
హృదయంబునఁ గోరుట ధర్మరీతియే, బేలరి
వైతి. భాగ ౩ ౩౭౦

బేలు. విశే. వివేకహీనుఁడు, వివేకహీనురాలు, వివేకహీనమైనది.

చ. తనముఖ మంబుజాత మని దందడి మూఁపు
నళివ్రజంబుతోఁ, బెనఁగు విదగ్ధ ప్రోల
నొక బేలుపతిం గని కు ౫౦ ౯ ౨౭౪

క. సౌబలునీతియుఁ గర్ణుభుజాబలమును గూడి
తనకు సామ్రాజ్యం బీఁ,గా బలసి వెలయు
వాఁడై, యూచే లూఁటడు మనమునం
దేప్రొద్దున్. భార కర్ణ ౧ ౨౨౨

శా కడుం దోస మీ బేలుంజెద్దు
దశకు ౬ ౬

వి. మోసము. చూ బేలుపడు, బేలుపోవు మొ

జ. బేలుఁదనము, బేలుపడు, బేలుపఱచు, బేలుపోవు, బేలువెట్టు, బేల్పాటు

బేలుఁదనము. వి (బేలు + తనము) అవివేకము, తెలివితక్కువ

క. ఏలిక నాదు మఖాంశ,శ్రీలకు నోరుఁ దడవ
నేల శిర సుంచెఁగ మోఁ,కాలను సేసలు
పెట్టుట, బేలుదనము గాక మీకుఁ బెద్దతి
కంచే. ఉ హరి ౧ ౯౬

బేలుప(ల్ప)డు. అ క్రి (బేలు + పడు) మోసపోవు

క... కని నమ్మాటల బేలుపడితి .
భోజరా. ౬ ౫౫

చ. .. తమించుచు నెయ్యుండొరు చేతఁబడ్డ యీ,
మెనుఁబగ నొంది మాటపస బేల్పడి
క్రమ్మఱఁ జేరు టొప్పునే.
భార శాం ౩ ౨౫౨.

క. బలియుండగు పగతుని కడ, గలిగి చన
ద్వలయు వాఁడు కార్యముకొఱకై, కల
ఁగఁబడ్డిన బేల్పడి, కలిపికొనఁగవలదు .
కేయూర. ౩. ౨౬౨.

బగు.

శా. ఏ కార్యంబు ఫలించె నీవ చెవులా రేకం
బుగా నాత్మమ,ర్మాకారస్థితితోడ బేలుపడితి
క్లైకే నృపుల్ ప్రాక్తనుల్.
హరి. పూ. ౭. ౭౭.

బేలుప(ల్ప)ఱచు. స క్రి. (√ బేలుపడు) వంచించు, మోసపుచ్చు

క యకటా యెవ్వతియొ వివేకవిహీనుం,
డని యితని బేలుపఱిచెం .
శుక ౨. ౨౭౦.

క ఆ బొమ్మకు గిలిగింతలు, నీబోటిని బేలు
పఱిచి నేఁ డిది చుట్టం,బై బమయించెను
నన్నుక్, సాబానే బాల ప్రబంధ ౬౩౦

చ నన్ను బేల్పఱిచి యాత్మజుఁ డున్నెడ
కేఁగి సత్వరం,బునఁ జను దెంతు నంటవి
భోజరా ౪. ౧౪౧.

మ త్రిపురస్త్రీలఁ బతివ్రతాపణుల సారం
బుంఛ్ఛలీవర్తనం, బుపదేశంబొనరించి బేల్ప
ఱచి పారి ౩ ౩౪

బేలుపోవు. అ క్రి (బేలు + పోవు) మోసపోవు

ఉ ఇప్పులి నిజంబుగ నగ్గనుఁగొన్న యప్పుడే,
చేవ దలిర్పఁ బైఁబడక చింత రొనర్చుచు
బేలుపోయి నే, నేవగ దానవో, యనుచు
శుక ౨ ౨౫౬.

గీ ఏల రేఁచుచున్నాఁడు హృదయభవుఁడు,
నెలఁతయును నేను సమదృష్టి నిలిచినపుడు,
బేలుపోవును దాన యీకీ తెలుఁగఁడు,
తెల్లవాఱంగవలెఁ గదా దేవకృపను.
పి. కకుం ౩. ౧౬౫.

సీ. కోలుపోయె ననంగ బేలుపోయె ననంగ
మోసపోయె ననుట పోలుచు ...
అం. భా. ౩. ౯౪

బేలువెట్టు. స. క్రి (బేలు + పెట్టు) మోసపుచ్చు.

క. తానట మాంసముఁ దిన దట, యీ
నక్కయు బేలువెట్టె నిన్నాళ్లును .
భార. శాం. ౩. ౬౬.

ఆ. కపట మెఱుఁగకుండఁ గాంతకుఁ గాంతకుఁ,
బాలుచేసి చాల బేలుపెట్టి.
దశకు ౬ ౧౨౫

బేల్పాటు. వి. (√ బేలుపడు) మోసపోవుట
వ. బేల్పాటుల చిత్తంబునం, దొదవఁ
దశకు ౧౧ ౫౫.

బేసడము. వి శ్యేనభేదము, ఒకజాతిడేగ
వ బేసడంబులు జలకష్టలు తఱుకు మించు
మొదలగు డేగలం గరంబులఁ గల చిత్తం
బుల హత్తించి షండు ౨ ౬౦

బేసము = పీసెము. వి (క బేసవు) చిక్కని
పండ్లరసము, గుజ్జు
సీ పాకవేళారంభపరిపాటిఁ దమయంతిఁ ఒగి
లినపనసక్రొంబండ్ల బేసము
పాండు ౧ ౧౧౭
వ మొత్తంబులై చిత్తంబులు మత్తంబులుగఁ
దత్తరంబునం దియ్యనిపండ్లకుఁ గయ్యంబులు
సేసి పయ్యన నేసరేఁగి బేసంబులు గాసం
బులు గాని భాగ ౭ ౪౪౭
చ దవియగు తేనె జొబ్బిలెడు చక్కెరమామిడి
పండ్లబేసమం భాను ౩ ౨౨

బేసరి. వి స్త్రీల నాసికాభూషణవిశేషము (ఒక
జాతిముంగర శ ర)
(వ్యవ) ఈ బేసరి వెల యెంత?

బేసి. విశే (సం విషమః) సరిసంఖ్య కానిది
(సంఖ్యలలో నొకటి, మూఁడు, ఐదు మొదలగు
నవి.)
క బేసి యనన్ విషమమనకుఁ బేర్లై వెల
యున్. అం. శే ౪౪.
జ బేసికంటి, బేసికంటిమామ, బేసికంటి
వేల్పు, బేసికైదువుజోదు, బేసితాపసులు

బేసికంటి. వి. (బేసి + కన్ను) విషమాక్షుఁడు,
శివుఁడు.
సీ. నగఁ గల్గినను జాలు మొగసాలవాకిలి
కాపించు నబ్బేసికంటినైన
యయా. ౧. ౭౫.

బేసికంటిమామ. వి (√ బేసికంటి) హిమ
వంతుఁడు.
సీ గట్లరాయఁడు బేసికంటిమామ, చలికొండ
. నా హిమగిరినామంబు లెసఁగు . .
సాం. ని. స్థా. ౫౫.

బేసికంటివేల్పు. వి (√ బేసికంటి) త్ర్యంబకుఁడు,
శివుఁడు
ఆ వెండికొండఁబోలు వెలిగిత్తపై నెక్కి,
బూసవాలుగములు బలసి కొలువ, నాకసంబుఁ
బుడమి నలమిన వెలుఁగువఁ, గానవచ్చె
బేసికంటివేల్పు చెన్న. ౪. ౭౦.
సీ మిక్కిలికంటిదేవర బేసికంటివేల్పు.
అం సం దేవ ౬.
ఇట్లే బేసికంటియొకిమీఁడు, బేసికన్నులదొర,
మొ॥
క. దేవర నీవిపు డలుగఁగ, నీవెంటఁదుక బేసి
కంటియొకిమీఁడొ జముం,డో వేల్పుటోఁడో
నెత్తురు,ద్రావుడుగమి కాఁడో నీళ్లరాయఁడో
చెపుమా అచ్చ రా సుం. ౫౯.
క అది నిండెనేలి నిన్ననిఁ, గదియంగా వెంచు
బేసికన్నులదొరయున్.
అచ్చ. రా. యు. ౪౩౬.
గీ గుజ్జువేల్పుతండ్రి, బేసికన్సామి యన
నీదు పేళ్లు పాంబ సాం ని. దేవ ౩.

బేసికైదువుజోదు. వి (బేసికైదువు + జోదు)
విషమశరుఁడు, పంచబాణుఁడు, మన్మథుఁడు.
(శ. ర.)

బేసితాపసులు. వి. బ. (బేసి + తాపసులు)
సప్తమహర్షులు.
శా...మిన్నెట నీ,రాడంబోయెడి బేసితాపసులు
మేలౌ ప్రోల సిద్ధించెఁ గా, యాడంబోయిన
తీర్థ మంచు మదిలో హర్షింతు రక్రాంత
ముస్ నరస. ౫. ౫౩.

బేహారమాడు. అ క్రి. (బేరహాము + ఆడు)
వాణిజ్యము చేయు.

ద్వి. పూని బేహారమాడి పోవువారలను, బోనీక
మీఁద కాఁపులు పెట్టి.
ద్వి. పరమ. ౪౮౭ పా

బేహారము = బేహారము, బెహారము. వి
(సం. వ్యవహారః) వాణిజ్యము.

సీ. బేహారమాడింపఁ బెరిగినధనమునఁ గోటుల
సంఖ్యలై కొలఁది మీఱ నా. పంచ ౫. ౧౩.

జ. బేహారమాడు, బేహారి

బేహారి. వి (బేహారము + ఇ) బేహారి, వణిజుఁడు

ఉ. గురుపదపంకజాతములు గొల్వనివారలు
ఘోరమహాబ్ధిని, స్తరణకుఁ గర్ణధారరహితంబగు
నావను సంగ్రహించు బేహారిగతి భూరి
దుస్తరభవాంబుధిలోన మునుంగుచుందురు
భాగ. ౧౦ ఉ. ౧౨౨౯

మ. మీర లిట్లతిక ష్టస్థితి నొడబేహారులపాలై
పోవ నాచెట్టపట్టితిరే యందు
కళా. ౬. ౧౧౪

ద్వి. ఇగవోఁగ నెన్నికకెక్కు బేహారులు,
వాసుల గంతులఁ దోగవాత్తుగా దెచ్చి
ద్వి. పరమ. ౬. ౪౭౬ పా

బేహారమాడు. అ. క్రి. (బేహారము + ఆడు)
వాణిజ్యము చేయు

గీ. కృషి సేయుటయును బేహారమాడుట
యును భాగ. ౭౦. ౨. ౨౫౬.

గీ. అన్ని దీవులఁ జెచ్చు లాభార్థకోట, యర్థులకు
నిచ్చి కీర్తిబేహారమాడు, నవని త్రిపురాంత
కుండు వంశాబ్ధివిధుఁడు హర. పీఠి. ౨౬.

సీ. కిష్మంతంబులలోన గనులు ద్రవ్వించి
బేహారమడించి యన్యాయధనముఁ జోర
నీక పి. శకుం. ౪. ౧౨౫

గీ. అశ్వముల గోర్పుతెంబుల నమ్ముకొనుట,
యొషఁ దా నెక్కి బేహారమాడుకొనుట,
యొనర మధుమాంససేవయు సత్రగమున,
నెందుఁ బెక్కండ్రు చేయుట నెగ్గు లేదు
విజ్ఞా. ౧. ౩౨

బేహారము = బెహారము. వి (సం. వ్యవహారః) క్రయవిక్రయ వ్యాపారము, వాణిజ్యము.

క. కరిసనమును బేహారము, వరవిపశులఁ
గూర్చుటయును ననఁగా వృత్తుల్ గవరు
లకు హరి. పూ. ౩. ౧౩౦.

గీ. పారలౌకికకుసీద, మాసపదువారి కిదియ
బేహారమరయ నైష. ౩. ౫౨

జ. బేహారమాడు, బేహారి, బేహారికుఁడు.

బేహారి. వి (బేహారము + ఇ) క్రయవిక్రయ
వ్యాపారము చేయువాఁడు, వణిజుఁడు

క. బేహారులు మితసత్య,వ్యాహారులు వచ్చి
నిలిచి వలసినవస్తు, వ్యూహములు నించి
రప్పురి, నాహారిదశ్వాన్వవాయు నా ధృతి
వలనన్ ఉ. రా. ౩. ౧౫౪.

సీ. కోట్లు బేహారులగొనబుటంగడులందఱచుగా
గొండెమల్ తలుపులంద
అచ్చ. రా. బాల. ౪౭ పరమ ౪. ౧౯౬.

బేహారికుఁడు. వి (√ బేహారము. సం. వ్యావహారికః) కోమటి, వణిజుఁడు

ద్వి. లెక్కకు నవనిధు ల్లొక్కని ధనదు,
పెక్కుడెవ వెచ్చని బేహారికులును.
ప్రభు. ౧. ౧౦ పా. ౨౨. పం

బై

బైజే. వి ప్రలాపము, అర్థములేనిమాట (అజ్ఞానము అనిశ్రద్ధ పనికిమాలినపని యని. బ్రౌ)

ఉ. కల్లలు వేదముల్ స్మృతులు గల్లలు కల్లలు
యజ్ఞకర్మముల్, కల్లలు పైతృకక్రియలు
కల్లలు ఘోరతపఃప్రభావము, ల్లల్లలు దే
వభాగ్యములు గావున బైజెలు మాని
మామతిం, బెల్లవిధంబులన్ నడుపు
డిమ్మల ముక్తికిఁ బోవఁ గోరినన్.
వి. పు. ౪. ౩౨౮

సీ. రజ్ఞ్రోలుడు పలుము పలవరింపు బై
ప్రల్లదము వదరుబదాగళి బజారము నాఁ
జెలఁగ సాంద్రలాపాభిధ.
ఆం. భా. ౧. ౧౧

బైజికము. సం విణ (అ ఈ అ) బీజసంబంధి
వి అ పుం కొలక లేఁతచిగురు
వ ౧ మూలము, కారణము ౨ ఆత్మ ౩ శిగ్రుపుతైలము మునగనూనె

బైటఁబెట్టు. స క్రి (√బైలు) బయలుపఱుచు
సీ ఏడఁ బోయెనొకొదా కోడలో మాంజిష్ఠి
పెనుబండువునఁ బైటఁబెట్టఁజాల
కాశీ ౪ ౧౦౭

బైటితుంగ. వి తృణవిశేషము (తుంగలో భేదము)
గీ పరిక మల్లాది మొదయము బైటితుంగ
మొదలుగాఁ బూరి రవలింపఁ బొదలు
వెంలు ప్రబంధ ౨౦౧

బైడాలము=బయిడాలము వి కోపము కినుక
సీ కన లన బైడాల మనఁగను తనరుఁ
గోపము అం భా ౧ ౧౩౫

బైడాలవ్రతము. సం వి అ న ఎల్లవారిలోన గపటము గప్పిపుచ్చి పైకి ధార్మికునివలెఁ గనఁబడుట
శ్లో యస్య ధర్మధ్వజో నిత్యం శక్రధ్వజ ఇ
వోచ్ఛ్రిత ప్రచ్ఛన్నాని చ పాపాని
బైడాలం నామ తద్వ్రతమ్ (వాచ)

బైడాలవ్రతి. సం వి స పుం ధార్మికవేషమును బూనిన వంచకుఁడు

బైదలము. సం విణ (అ ఈ అ)=వైదలము బద్దలు పుల్లలు మొదలగువానితో అల్లినది
వి అ పుం ౧ ఒకవిధమగు భక్ష్యము రొట్టె ౨ కాయధాన్యము వ ౧ సన్యాసులు ధరించెడు పాత్ర ౨ బద్దలు పుల్లలు మొ వానితో అల్లినబుట్ట

బైరవాసము — బయిరవాసము (సం బహిర్వాసః) ఉత్తరీయము పైబట్ట
సీ కట్టిన యుతకనీర్కావిదోవతియు నాపై
బిగించినయది ప్రాఁతబట్ట తలఁజుట్టుకొన్న
చింపుల బైరవాసంబు చెమటచేఁ గఱఁగడు
పేసబొట్టు శుక ౨ ౪౪౨
గీ బైరివాసంబు దోవతి యంచు యనఁగ నిల
బహిర్వాసాభిఖ్య లలరు
సాం ని మ న ౩౪

బైరాగి=బయిరాగి వి (సం విరాగీ) విరక్తుఁడు సంసారమునందు తగులము లేనివాఁడు
గీ అన్నపానంబు సతత మభ్యాగతులకు
బైరాగులకును తైర్థికులకును గోరిన
యర్థవితతి నిండువేడుక నొసఁగుచు నుండు
నంత బ్రహ్మో ౨ ౧౬౦

బైరి=బయిరి వి ౧ శ్యేనభేదము ఒకజాతిడేగ
గీ లగుడు గిడ్డు జాలె జలకట్టె కణుజా
వేసడము బైరి కురుజా వాశిణ యను డేగ
కోలము సాళువముల ప శకుం ౧ ౧౧౦
సీ యీబైరి కంకణం బెగయఁ బో బాడ
వున కెక్కియుంది డించి తానుగ్గఁబట్టు
చంద్రా ౨ ౪౪
సీ సాళ్వము జాలె వేసడము డేగ లగుడు
బైరి కణుసరంబు నొరణంబు జలకట్టె గిడ్డు
చెంచడ మన శ్యేనభేదములు
అం భా ౨ ౯౦
౨ మొసలి
సీ మొసలియు డేగయుఁ బొల్చు బైరి
యనంగ అం భా ౩ ౪౭

బైలగు. అ క్రి (బైలు+అగు) బయలుపడు
సీ గర్భగార్భకతనూకాంతి బైలగులీల విను
లాంగి నూఁగారు విపులమయ్యె
ఉ రా ౨ ౧౩౪

బైలు=బయలు. వి దే ౧ (ఊరు మొ॥వాని) వెలుపలి ప్రదేశము
క శే నొక్కనిఁ గానవచ్చెద నూరిబైఁటి
గుడికడ కనుచున్ శుక ౧ ౪౪౩
౨ వృక్షలతాదిరహితప్రదేశము
సీ పెన్నెలబైట గర్వించి పంచశరుండు కలువ
తూపులను లక్ష్యంబు సేసె వాల్మీ ౩ ౯౯

సీ. జవరాండ్రమందహాసముల కెందమ్మికాని
నిలువరు పండువెన్నెలలబైట
ఉ. రా. ౫. ౨౭౧

౩. ఆకాశము.

సీ. ప్రసవాస్త్రమాయావి బైట వ్రాసినసుడి
విసరువానవకు గంభీరనాభి
పి. శకుం. ౨. ౧౭౭

విశే. ౧ ప్రకటము, వెల్లడియైనది

శా. తానే దొంగిలి గిన్నె శిష్యవరుచేతిం బం౦
చౌర్యంబు బైలైనం దూటఁ జనంగ
నేరమిని విప్ర. ౫. ౬౨

సీ. గబ్బిగుబ్బలు బైలుగాఁగఁ బైటఁ జెఱంగు
జాఱించి సవరించు సారెసారె.
ఘటికా. ౨. ౩౪

౨ తొలఁగినది

సీ. పఱ్యాద రుక్కుంత బై బైనవో నింతి
రుకు తే దాడిమకంత నొడియఁ జూడ
రా. వి. ౩. ౭౬.

జ: బైటఁబెట్టు, బైలగు, బైలుదేఱు బైలుదేర్చు,
బైలుపడు, బైలువట్టు, బైల్పడు

బైలుదేఱు. అ. క్రి. (√బైలు) గృహాదులనుండి
వెలువడు

వ్యవ. ఎక్కడికో బైలుదేఱినాఁడు

బైలుదేర్చు. స. క్రి. (√బైలుదేఱు) బయలు
దేఱఁజేయు, వెలువరచు వెలిపుచ్చు.

సీ. తనహిరణ్మయగర్భతను బైలుదేర్చిన ట్లంగ
రంగద్ద్యుతి యతిశయింప షందు ౧ ౩

బైలుపడు. అ. క్రి. (బైలు + పడు) ప్రకటితమగు,
వెల్లడియగు

గీ. జలరుహోత్పలపదనఖంబులను బోలఁ, జాల
కెంతయు తిక్కుచా బైలుపడిరోఁ.
రసిక. ౨. ౧౦౪ (ఆకాశమునందుండు
అని శ్లేషార్థము బేలపడు ముద్రి పా.)

మ. . జిలుగుంగుచ్చెళ్లకొం గత్తి గుబ్బలపైఁ
గప్పిన బైలుపద్దమ్ముపనప్రాంతంబు వీక్షించి ..
దశా. ౭. ౧౨౩. (వ్రా. పా.)

బైలువట్టు. అ. క్రి. (బైలు + పట్టు,) బయలుపడు,
బైటవ్యాపించు, బయటునుపొందు.

మ. తనతోఁబుట్టువు బైలువట్టినను సంతాపంబు
శైలేంద్రనందనకున్ భర్త యడంగగన
వ్యగళు నానానిమ్నగాశ్రేణికిన్, జనియిం
చన్ శరవహ్నిప్రమందినసరస్వంతు ద్దయాం
చద్వేలోచనవీక్షామృతనిర్ఝరావళిఁ బున
స్సంపూరితుం జేయవే సమీర. ౧. ౬౬
(నిరాశ్రయయగు అని భావము)

బైల్పడు. అ. క్రి. (బైలు + పడు) బయల్పడు,
ప్రకటమగు

చ. ద్యుమణి పడంగ విచ్చుచరమోదధి బైల్పడ
వచ్చుబాడబో,ద్గమితశిఖాని కాయభున కాంతి
యన నదరారె సంధ్య ముకుంద ౩. ౪౩

బైల్వము. సం. విశే. (అ. ఈ. అ.) బిల్వసంబంధి,
మారేడుసంబంధము గలది.

వి. అం. పుం. మారేడుపండు

బైసణ = బయిసణ. వి. వీణాసారకాయరొంక్క
బంధనము (శ. ర.)

బైసి = బయిసి, బగిసి. వి. ౧. గొప్పతనము,
గౌరవము ఆధిక్యము

గీ. అమృతమును రత్నమును బోయినపుడ
ఫణుల,బైసి చెడిపోవుఁ దుది నీరుపాము
లగును. వై. భా. ౪. ౭౧.

ఉ. నీ,బైసి తొలంగఁ దొత్తువలెఁ జాపెడఁ
గూటికిఁ దిరసుం గెడన్.
నా. పంచ. ౧. ౧౪౯.

ఉ. ఎప్పట్టునఁ జాదినన్ శిశువిబైసి
రొయుంగగరాదు భామినీ. హర. ౪. ౨౯.

శా. ధానుష్క్కన్నతి చెప్పఁ దీరునె మునీంద్రా
మేరువో మందరం,బో నీచారము దాని
బైసియు నిఁకన్ మోపెట్టఁగా గావన్.
చం. రా. ౩. ౧౪౯.

౨. సొంపు, చక్కఁదనము.

సీ. కోరచూపుల రొప్పి చేరు గ్రుడ్డులవాఁడు బైసి
మాలిన ప్రూని పలుఁకవాఁడు
వరాహ. ౨. ౪౫.

సీ. బండికండెనచాయ బైసిమాలిన మేన కెందడు
గందపురొంపి కొత్తివాఁడు మనుచ. ౪. ౭౩.

౩. నియతి, భాగ్యము.

గీ అలరుఁ గట్టెడి ఒసిసి దయ్యమ్మ బైసి,
కట్టడి యనంగ నియతిగా ఆం భా ౧౯౯

౪. ఈలువు, పాతివ్రత్యము, స్త్రీలమర్యాద.

చ. అగు నగు బైసిమాలిచిత నంచు విజృంభణ
వృత్తి నివ్విధిన్, సాగయనిమాటలం జెవులు
మూడకు సైఁచినదానఁగాను న్యాయగనికి
నిన్నువంటి కాఁలమాలినమానుసు లేడె.
శేం పంచ ౩. ౨౭౫.

జ బైసికోను, బైసిగాఁడు

బైసికోను. స క్రి. (√బైసి.) చంపు

గీ ఇటు లేకలమ్ముల బైసికొనియె, జనవిభుఁడు
మూడ నొకకొన్ని జాగిలములు
చంద్రా ౨ ౯౧

బైసిగాఁడు. వి (√బైసి) గౌరవహీనుఁడు
(ఇట వ్యతిరేకలక్షణ)

గీ వ్రాసికొన్నారు బాఁపన బైసిగాండ్రు
శుక ౨ ౨౪౭

బైసుక=బయిసుక. వి ౧ నియమము,ఏర్పాటు
ప్రతిజ్ఞ

సీ కోగిణిఁ గొసరి బైసుకి పెట్టె పలకపై
పారెలు వోయించి సరిము మూచి
ఉ వారి ౩ ౧౨౦

గీ పలకఁ దణుమక బైసుక పల్లటిలక.
ఉ హరి ౩. ౧౨౪.

చ ... అతిసాధుమునీంద్రుఁడునో రె జేత్రముల్,
దెలకక బాకినోరు కుదలింపక బైసుక
పట్టె నందు . . భాగ. ౯. ౨౦౭.

ఆ . అవనినాథుఁ డెఱుఁగ డాగ్రహంబే కాని,
నీచవృత్తి నిట్లు నీకు నేల, ప్రాణ మిత్తు
ననుచు బైసుక పెట్టంగ,వలదు రమ్ము భూప
వరతనూజ. రుక్మాం. ౫. ౧౫౬.
(శ. ర. పా. బైసిక. ముద్రి. పా.)

౨. నెలవు, స్థిరనివాసము.

క భావంబున సంతసంబు బైసుక పెట్టన్.
విక్ర. ౭ ౭౯.

బొ

బొంకణము. వి బొక్కణము, విభూతిసంచి

ఆ. కటితటంబునందుఁ గట్టినగోఁచియు,నొల్లఁ
ఒడిలి విట్టు లొంటిఁ దిరిగి, చంకబొంకణ
మును సడలిన దిఁకపైన, గొండలందుఁ
దిరుగకుండు దేవ బస. ౩ (శ. ర.)

బొంకప్ప. వి మత్స్యవిశేషము. (శ. ర.)

బొంకరి. విణ (బొంకు + అరి)అసత్యవాది,కల్లరి.

ఉ ఆ, బొంకరిదివ్యవాణియుఁ దపోధను
లున్ మము నిట్లలంతురే భార.కర్ణ.౩.౫౯.

సీ పొలుచు నసత్యుండు బొంకరి యన..
ఆం. భా. ౩. ౧౨.

బొంకి. వి కరోటిభేదము, పుర్రెపెంకు.

గీ తనరును గరోటి కప్పెర పునుక .. బోఁకి
బొంకి, పెంచు పెంకు తద్విశేషాఖ్య.
ఆం భా. ౨ ౧౩౩.

బొంకించు. స క్రి (√బొంకు.) ౧. మోసపుచ్చు,
వంచించు.

సీ బ్రూరజం బని చాల బొంకించి యమ్మరో
కుమిలి నిగ్గులు దేరుకుమ్మ గుప్పి.
చంద్రా ౪, ౧౬౭.

౨. అసత్యమగునట్లు చేయు.

క. మాటలయట్టిది యగునే, బోటనులోకంబు
వలుకు బొంకించెద నే, మాటలకంటెను
వని నా, పో టగ్గల మింక నమ్ము
భూభుజ నన్నున్ కు. సం. ౧౧. ౬౦.

౩ బొంకఁజేయు, అసత్యమాడునట్లు చేయు.

వ్యవ . శ్రీకృష్ణుఁడు ధర్మరాజును బొంకించెను.

బొంకింపు. వి. (√ బొంకు) మల్హణధని శేషము

వ. .. ఉదాయింపువితంబును, బొంకింపువితంబును .. మల్హణ. ౩. ౭౯.

బొంకు. అ. క్రి. అబద్ధమాడు.

క. ఇప్పురికిం జనుదేరఁ గతము బొంకక
చెప్పుమా. భార. విరా ౧. ౩౧౮.

క. చను బొంకఁగ బ్రాణాత్యయమున సర్వ
ధనాపహరణమున... భార ఆది ౩.౧౪౪

ఉ. ఇంకనివారిధుల్ ధరణి కెవ్వరి వేఁడని
యింద్రు లెన్నఁడున్, బొంకనిధర్మనందనులు
నృపతికుంజరమానులు పొల్తు రప్పురిన్
విక్ర ౧ ౪౨

వి ౧ అసత్యవచనము

క. బొంకాడెడుగతితో దీ, వింకిటఁ జూచు
కొనుఁ డితని నెట్లుడిచెదనో.
హరి. పూ ౫ ౨౩౧

ఉ. బొంకము గానియీవలని బొంకులు మాచవి
గావు రుక్మిణీ,పంకజపత్రనేత్రకును బ్రాణ
పదంబులు గాని . పారి ౧. ౧౨౫.

అ. జల్లి బురుడ బొంకు పొల్లు దబ్బఱ .
మాలెక్క నా నసత్య మభిధ
అం. భా. ౧ ౧౧౯

౨. అసత్యత్వము, కల్లతనము

గీ బొంకునకు నోర్చి బ్రహ్మాస్త్రమునకుఁ గాఁగ,
బ్రాహ్మణుఁడ నని చెప్పి తత్పాదభక్తిఁ,
గలిగి మెలఁగంగ భార కర్ణ ౨ ౪౪

గీ. కాలదండం బమోఘంబు గాఁగ నేన,
యాచరించితి దీన దశాననుండు, నొచ్చినను
నొవ్వకున్న నానోదువు బొంకఁ,జెందునటు
వలెఁ గాకుండఁ జేయుము , .
ఉ. రా. ౩. ౩౬౧.

సీ. అయింతి ప్రద్యుమ్ను జాయగాఁ బలికిన గౌరి
మాటకు బొంకుగలుగ దనుచు.
ప్రభా. ౧. ౧౨౭.

౩. తప్పు, పొరపాటు.

క పెట్టు బయలుగాఁ గరువలి, పట్టి పెడంకచు
ను వేగుబరులు మరంబున్, జొట్టుకొని విసర
నాడెగ,దెట్టి మిగుల నడిఁకి బొంకుచేసితి
వనుచున్. శై. భా. ౨. ౪౦

విశే. (క. బొంకు) అసత్యమైనది.

సీ వినుము మాతాన్వయంబున నీవు పుట్టుట,
బొంకు . భార. ఉద్యో. ౪. ౫౯.

ఉ. భూతపతిప్రసాదవిధి బొంకగు నెందును
లేమి దశకు. ౨. ౩.

గీ. ఆత్మవత్సర్వభూతాని యనుట బొంకె
ఆము ౫. ౪౩.

జ' బొంకించు, బొంకింపు, బొంకులబోన,బొంకు
లాఁడి, బొంకులాఁడు.

బొంకులబోన. వి (√ బొంకు) అసత్యమాడునది; అసత్యమాడువాఁడు, బొంకులబుంగ.

సీ. నక్కచిక్కులమారి పెక్కుకురూపి దూబర
దిండి బొంకులబోన మొండి.
చెన్న. ౨. ౨౭.

బొంకులాఁడి. విశే (బొంకులు + ఆఁడి) కల్లలాడునది, అసత్యములాడునది (శ. ర.)

బొంకులాఁడు. విశే (బొంకులు + ఆఁడు) కల్లలాడువాఁడు, అసత్యములాడువాఁడు.

అ బాలకుండు వృద్ధు పగవాఁడు చుట్టంబు,
బూతు మానగాఁడు పాతకుండు, బొంకు
లాఁడు మ్రుచ్చు మంచరి కొండీఁడు, కల్లు
ద్రాగువాఁడు గాఁడు సాక్షి. విజ్ఞా.౩ ౧౦౪

బొంగరము. వి. (సం. భ్రమరకః) బాలురాడుకొను బొమ్మరము, బొంగరములతో నాడుకొనెడియాట

సీ. బొంగర మనఁగను బొమ్మర మనఁగను
భ్రమరాభిధానంబు పరఁగుచుండు.
అం. భా. ౨. ౩౦౪.

వ....మురువు పెంపుబొంగరములంటోని పెట్టు
దామరగొనుగడలును. యయా. ౪. ౧౪.

గీ. బొట్టగీరవగించలు బొంగరములు, గచ్చ
కాయలు దాఁగిలిమ్రుచ్చులాట . .
ప్రబంధ ౧౬౩.

బొంగు. వి. కీచకము లావుగలిగి బోలుగ నుండు వెదురు పల్లకిలోనగువానిని మోయుటకుపయోగించు వెదురు

సీ. కీచకసంజ్ఞ రైయి తోఁచు బొంగన
ఆం భా ౨ ౪౮

రగడ. వాలుబొందు గందలపు బొంగులును గడేలు
హంస ౫ ౩౫౬

జా. బొంగువెదురు

బొంగువెదురు=బొంగు. వి. (బొంగు + వెదురు) లావుగలిగి బోలుగానుండు వెదురు కీచకము

క. విదితముగ బొంగువెదురున నొదవినమౌక్తికము తారకోజ్జ్వలము
రత్న ౩౬

బొండ. వి. (సం బంధః ప్రా బందో) తప్పుచేసినవారి కాలుసేతులకుఁ దగిల్చెడు దారుయంత్రవిశేషము. ద్రుపదము (దీనిని బొండకొయ్య బొండ్రమ్రాను అనియు నందురు)

గీ. భోగములకండ యులవేల్పుబువ్వదండ ఎఱితులకు బొండ పేదలపైఁడికుండ
రా వి ౧ ౩౧

క. విన వచ్చి దొంగగా యని యెవరిఁగనిట బొండకొయ్య నుంచిరి శుక ౩ ౨౦౪

సీ. బొండయనంగను బో నవఁగూటయంత్రాభిధానంబగాఁ దనరుచుండు
ఆం భా ౨ ౨౬౩

బొండము=బొండలము వి. ఒలవని కొబ్బరకాయ

సీ. కడుశ్రమై లేనారికేడపుబొండము లట్ల బెట్టి దంబుగఁ దల లీప్పుచ్చికొనుచు
అచ్చ రా యు ౨౪౫

సీ. నారికేరంపుబొండాలు మీఁగడయును వర దధి పిండఖండాల్గుడుములు హర ౬ ౫౫

బొం(డ్ల)డలము=బొండము. వి. ఒలవని కొబ్బరకాయ

శా. సారె న్నారికేడంపుబొంగలము లీష్మాఁ ద్రెల్లి లో ద్రిలుటన్ నీరైక్కై తోఁగన్
చంద్ర ౨ ౧౦౩

సీ. ఎలనీటిబొండలంబులుకోరె పెదదెల్ల దాళ్లి దైచిన డొల్లుపుల్లెగములు ఆము ౬ ౧౩౪

చ. పగడపుఁజాయచెందిరము ప్రామినపొండ్య వసూకుచంబులన్ వగునరుణంపుబొండ్లములవారికెడంబలు వజ్రకుట్టిమంబగు పథముం చెలంగు ఆము ౧ ౫౪

సీ. తాళాదికళలాటు తవరు బొండ్లమువంగ
ఆం భా ౨ ౪౭

బొండాము=బొండలము. (శ ర)

బొండిగ. వి. ఈనె మొదలు తొడిమ (శ ర)

బొండు. విణ. గుండ్రనైనది వర్తులము (ఉదా బొండుగంటలు చి ని శ ర ప్రా)

జ. బొండుమల్లె

బొండుగ(వ)=బొండుగు వి. కంఠము (కంఠనాళము అని శ ర

ద్వి. బొండుగ లుచ్చి యూపొట్టలు చీరి గుండెలు ఛేదించి కోఱలు నులిమి
నవ ౧ ౫౧ పా ౨౪ పం

సీ. మొగిసి రక్కసునిబొండుగఁ జించు నీ గోళ్లు చిటిలెనో పిరికుచశిఖరి దాఁకి
సిం నార ౬

క. బాలద్విరదకరంబులఁ బోలెడుకరములను దమజాబొండుగ విగియం గింప బ్రేలఁబడి యెను బాలకుఁ డొకకొండభంగి బరుస్త యధిపా భాగ ౧౦ పూ ౨౪౩

బొండుగు(వు)=బొండుగ వి. కంఠము

గీ. గొంతు గొంతుక కుత్తుక కొలికి బొండు గవఁగఁ గంఠంబు చెలఁగును
ఆం భా ౨ ౧౪౧

ఉ. కొండలబొండుగుల్ వగుల ద్రుళ్ళియుఁ గొండలనోళ్లు ప్రచ్చియున్
అచ్చ రా. యు ౧౩౪

(బొండుగల్ వగుల ద్రుద్దియు శ ర పా)

గీ. ఊడ్చి బొండువు ద్రవ్చి ప్రేవులివి నంజా డంతయును బుచ్చి పొదుకగా నమరఁగట్టి

కొనుచు వేగుంబో కగుట చూఁ జవిరొ
భార. శాం ౩. ౪౯౯ (బొండుమల్లి శ. ర. పా)

బొండుమల్లె (ల్లియ). వి. (బొండు + మల్లె.) మల్లికావిశేషము, ఒకజాతిమల్లె, గుండుమల్లె. ‡

గీ. బొండుమీఁదిన పగటిపేరెండ దాఁకి, యొల్లఁ
గోయిన లేబొండుమల్లెపొదల
ఆము ౨ ౫౬.

సీ. బొండుమల్లె లశోకములు మంకెనలు నంది
వర్ధనంబులు విరవాదివిరులు.
ఉ. రా. ౩ ౨౦౧

గీ. బొండుమల్లె యనఁగ మహామల్లి మను
ఆం భా ౨. ౫౧

గీ. బొండుమల్లియవిరిచంపు ఖండపరశు
పూజించె నలుఁడు హైమ ౮ ౧౦౪

సీ. బొండుమల్లియలపైఁ బొరలాడుఁ బొరలాడి
పుష్పంధయంబుల బోవఁ దోపు నప్పుగం
బునఁ బ్రమదవనానిలుండు విక్ర ౧ ౯౫

బొండెము. వి. జెముడుమున్నగువానితోఁ జెప్పించిన యావరణము, ద్వారమునకు ముండ్లకంపతో ల్లి యమర్చిన తడక. (ముండ్లకంపతో అల్లి తెట్టునకు అమర్చెడు తడుకు శ. ర.)

బొంత. వి (సం. ప్రోథః కొంత) కప్పుకొనుటను పఱచుకొనుటకును దట్టముగా కుట్టిన గంత

గ్య. బొంతకు గంతకుఁ బ్రోగిడిపోవు,నంతకు
విత్తియం బార్చి తెప్పించి
బస పు. ౪ ౨౭౦ పం

యోగి యొక నిడుఁబలపంబును గాతము
బొంతయు గ్రక్కున నాతని కిచ్చి వాని
గుణములు చెప్పెన్. హ్యా ౮. ౧౧౨.

క. ఇప్పుడు శకవిభుఁ జెనకుట, యొప్పదు కూ
ర్మిన్ బొంతయును లాతమును, గప్పెర
యును బాదుకలును, జొప్పడినది బ్రతుకు
టొప్పు జోగియుఁ బోలెన్ విక్ర. ౪ ౯౨

విశే. పెద్ద (చూ. బొంతకాకి, బొంతరఁటి మొ॥)

జ. బొంతకాకి, బొంతజెముడు, బొంతమడమలు, బొంతరఁటి, బొంతఱాయి, బొందడము, బొందడీఁడు, బొందడీలు.

బొంతకాకి. వి (బొంత + కాకి.) కాకోలము, మాలకాకి (శ. ర., బ్రౌ, వా)

బొంతజెముడు. వి (బొంత + జెముడు.) ఒకజాతి జెముడు ‡

గీ. బొంతజెముడుల్లియును సదాముస్తె మొదలు,
గాఁ గలుగునట్టి చిలుచెట్లఁ గాంచి యంత
హంస ౪ ౧౦

బొంతమడమలు. వి. బ. ధాన్యభేదము, ఒకవిధమగు ధాన్యము.

వ. రాయమెచ్చు లేఖమల్లెలు మునిమనోహ
రాలు కెండిగుండ్లు బొంతమడమలు కూటి
కుప్పలు కాఱుసంపెఁగలు .
ప్రబంధ ౧౧౨.

బొంతరఁటి. వి (బొంత + అరఁటి.) పెద్దకాయలు కాచెడు ఒకజాతి అరఁటి (శ. ర., బ్రౌ.)

బొంతఱాయి. వి. (బొంత + ఱాయి.) శిలాభేదము, ఒకవిధమగుఱాయి. (శ. ర., బ్రౌ.)

బొంతు. వి. జొన్నలులోనగువాని గింజలయడుగున నుండు కుదురువంటి పొట్టు (చి. ని., శ. ర.)
బ. పొట్టుతోనున్న జొన్నలు (బ్రౌ.)

బొంద¹. వి (సం. బృందమ్) ౧. గుంపు, సమూహము.

చ. వనికి గురూక్తి దోఁచు పరివారపుబొందపయి
న్నిరీహుఁడై, తనపినతల్లి యానతిని దాల్చెఁ
గటిస్థలి రాఘవుండు . వల్కలచేల
మత్తలిన్ చం. రా. ౮. ౫౮.
మూ.. సపరిచ్ఛద ఏవ గచ్ఛ ...
సం. చం. రా. అయో. ౩౩౮

బొంద². వి. గోతి, గుంట, గత్తు, చిన్నగోయి.

ఉ. ... మిహిరుండు దా వసుమతీగర్భంబు
భేదింప నాఁటిన యుల్లాయములో యనంగఁ
గనుపట్టె నన్న బొంద ల్తరన్.
చంద్రా. ౨. ౨౫

ద్వి. పుద్భవశస్త్రులబొందల మున్ను, వచ్చు
కీలాలప్రవాహంబు నడిగి
పండితా మహిమ ౨౫౧ పా
గీ. లాఁగ బొతియ బొంద యనఁగఁబొలుచు
గర్తంబు ఆం భా ౧ ౧౮౫

బొంద³. వి ౧ అరఁటలోనగువాని ప్రకాండము
ఉ. బొంద దూఁట వే,దండము దాఁకనట్లు
దశా ౩ ౨౦౧
(వ్యవ) ఈ అరఁటబొంగ విస్తళ్లకు చాలా
బాగుండును
౨ బాలకాశము, రేఁతికాడ
సీ. బాలకాశాఖ్య బొంద నాఁ బరఁగు
ఆం భా ౨ ౪౪
౩ బొందకోల, బొందపక్కి

బొంద⁴. వి ఒకానొక శాకము, ఒకవిధమగుకూర.
వ. ..కందయుఁ బొందయుఁ జారులుఁ దియ్య
కూరలు. కాశీ ౪ ౧౭౫

బొందకోల. వి (బొంద³ + కోల) మల్లసాధ
నాయుధవిశేషము (చి ని, శ ర)
సీ. సాధనాయుధములు సానకత్తి యనంగ
బొందకోల యనంగఁ బొలుపుఁ గాంచు
ఆం భా ౨ ౨౦౬
క. బిరుదుగలకులుల బిరుపురు కొఱమట్టి
మెఱుంగుదట్టు రెగుచల్లడముల్, బరగంగ
బొందకోలల హరిగలు కాటించి త్రొ
క్కాయారము మీఱెన్. ప్రబంధ. ౭౯

బొందడ(శ)ము. వి (బొంత + దడము) కంచు
కము, చొక్కాయ, కవచము.
సీ పాతకంబులు నీలిపట్టుబొందడములు పగ
లింటినిద్రలు పచ్చడములు. హైమ ౪ ౬౧.
గీ. చొచ్చి చెడుగు లోరుల కొంపఁజూతు
రట్లు, బొందళము లేమి వాఁడికూపులును
బోరె అచ్చు భా. ౧. ౮౨
ము. . . కొందమిత్రబొంద,దళపుష్ రాతును ప్రాసి
నట్టి పడకింటన్ మించునాఁకొన్నదన్.
ఉ. రా. ౪. ౨౨౨.
సీ శేరణ మనఁగను చేరణి యన, హైమణు
వనఁగను బొంగళిం బనంగ, జో డనఁ
గవచంబు కోళలు ఆం. భా. ౨. ౨౦౮

బొందడీ = బొందడము. వి (√బొంత) కవ
చము
ఉ వలపులలంజపీపు గళితాం యలజాబిలి చిల్క
తేజీ తూఁపులు నన లెంచ విల్ చెఱకు
పొంకుగఁ దేఁటులు నారి బొందడీ, తిలి
రలమాపి యి పపాది తారకుతెమ్మెర
చుట్టు మిట్టి నీ, కలవడు కొట్లు మొక్కలపు
టంచము లబ్బుర మెంచి చూచినన్
యయా ౫ ౭౦.

బొందడేఁడు. వి. (బొందడము + ఈఁడు)కంచుకి
(కవచముతొడగినవాఁడు వర్మితుఁడు శ ర)
గీ కంచుకి యొసఁగుచుండు, బొందడీఁ
డెవ ఆం భా. ౨ ౧౭౩.

బొందడీలు. వి బ. (√బొందడము) ధాన్య
విశేషము, ఒకవిధమగుధాన్యము.
వ బొందడీలు పునుఁగుఁదావులు కేసా
తొలలు మోసనాలు ప్రబంధ. ౧౧౨.

బొందపక్కి. వి (బొంద + పక్కి) మత్స్య
విశేషము, ఒకజాతిచేఁప (శ. ౬)

బొందపువ్వు. వి (బొంద³ + పువ్వు) కాటి
కెంపువ్వునుబట్టియుండెడు నూఁగుఁబ్రావు.(శ ర.)

బొంది. వి (ప్రా. బోది, బుది ఎ బొఁది.
క. పొంది) దేహము, మేను.
గీ. చిఱువు లేకని వడిమి ఁచ్చినఫలమున,
బొందితోడన దివిశేఁగు పొలుపు పోరె.
కు. సఁ ౧౧. ౪౩౦.
ద్వి బొందితోడను కూడఁ బోయి స్వర్గంబు,
నందుము పొమ్మన్న నాత్రిశంకుండు.
రం. రా. బాల ౫౭. పా ౧౧. పం.
గీ అబ్బలియము రింక, నిన్నుఁ గనుఁగొన్న
బొందితో నిల్వనీరు.
అచ్చు. రా యు. ౧౧౨.

బొందిలీ. వి భారతీయులలో నొకజాతి (బొందిలి. అని శ. ర)

గీ ఎనుఁగులు వేయి బొందిలీ లెంచి చూడ
లక్ష పెండారులొక లక్ష కృష్ణ ౩ ౨౫

బొందివేఁట. వి గూండ్లలో నుంచి పెంచెడు కౌఁజులుమొదలగు పక్షులసహాయమున నాడెడు వేఁట

ఆ కారుకోడి కౌఁజు కొండలుగాఁగ
బొందివేఁటకు మీఱు నెట్టు లెల్ల గూండ్ల
బిట్టు చెలఁగ యయా ౧ ౧౧౩

బొందు. వి (సం బంధః) ౧ దారము

సీ ఎవ్వఁడు రవణిల్లు సెల్లకీవులయందుఁ బూస
లలోనున్న బొందువోలె కాశీ ౫ ౯౭

సీ గీఱువాఱుము చిన్నికోరమీసలు చెంపఁ
బనిమట్టుసికి బొందు ఎట్టునూలు
శుక ౨ ౨౪౧

౨ పూవుపొత్తు

గీ నియమమునఁ బుష్పములు గోసి నేర్పు
మీఱఁ బలుతెఱంగుల వివిధములుగ మాలి
కలును బొందులు కందుకమ్ములు రచించి
కళా ౪ ౭౨

౩ చొక్కాయ ముడివేసెడు సన్నని నాడా

ఉదా బొందులచొక్కా పరికిణీబొందు మొ॥

౪ శుష్కసస్యము పెన్ను దీయుటకు యోగ్యముగాని వరి లోనగునవి

సీ బొం దవఁగాను శుష్కసస్యము చెలంగు
ఆం భా ౨ ౨౩౪

వ్యవ ఈసంవత్సరము నీరు చాలక చేనంతయు బొం దయిపోయినది

విణ స్థూలము, లావైనది

ఉ చాల దళంబుగాఁ బృథులచంపకకీలనఁ
బొల్చు బొందుఁ దోఁపూ తెలవంగఁ గల
ల్పుగంధకదళీవనపంక్తుల నొప్పు నప్పురిన్
ఆము ౧ ౨౯

౬ బొందుపోవు

బొందుపోవు. అ క్రి (బొందు+పోవు) వరి మున్నగునవి పెన్ను తీయుటకు యోగ్యముగాక పోవు

వ్యవ ఈయేఁడు రసంగిచేలు బొందుపోయినవి

బొందె. వి కదళీత్వగంతర్గతశ్వేతకాండము గల చెవిన అరఁటిచెట్టు లోపలనుండు తెల్లని భాగము ఊఁచ (దీనికే దూఁట దవ్వ అని వ్యవహరింతురు)

సీ బొందె యంచనఁగను బొల్చును గదళీత్వ
గంతర్గతశ్వేతకాండసంజ్ఞ
ఆం భా ౨ ౫౭

బొక్క. వి (సం భూకః శ బొక్క త పొక్క) ౧ కలుగు కన్నము బిలము

ఆ చాటినేలమన్న కాచకే పుమన్నఁ బుట్ట
మన్న సెలుకబొక్క మన్నఁ దక్క నొండు
చోటఁ దామున్న గని కాచ మాచరింప
వలయు నంద్రు బుధులు విజ్ఞా ౧ ౩౭

క ఒక్కరొడం దమలో నొక బొక్కకు
వాదడిచి శశకముఁ గపింజలమున్
కేయూర ౨ ౯౧

గీ లాఁగ బొఱియ బొక్క కలుఁగు బొక్క
బొంద యనఁగఁ బొలుచు గర్తంబు
ఆం భా ౧ ౧౪౫

౨ గోయి గర్తము

ద్వి ఎడనెడ బొక్కలనిడినపాలకుల కడ
లించి భక్షించు కేశాశకులు
ద్వి హరిశ్చ ఉ ౧౨౯ పం

౩ హాని అఁడుగంటి (వా) ౪ కారాగారము ఖైదు

(వ్యవ) వానిని బొక్కలో పెట్టినారు

౫ నష్టము దండువు

(వ్యవ) వానికి బేరములో నాలుగువందల బొక్క వచ్చినది

౬ బొక్కచెరడు బొక్కలాఁడు

బొక్కెన(ము). వి (శ బొక్కెన త పొక్కెనం ను పొక్కెనం) విభూతి పోసికొనుసంచి

ద్వి. కడఁగి పెరడవ్రుఁ గాయ పం డేరి, కుడిచి
వర్తించు పెక్కురుతాపసులకుఁ, బొడలకళా
కంతో బూదిబొక్కణము, జడలో రుద్రా
క్షలో సంపదకేల.
ద్వి. హరిశ్చ పూ ౧౪౭_౨. పం

సీ. బూదిబొక్కణ లాతిమును గమండలువును
బులికళాసముఁ గరంబున వహించి.
హర ౨. ౭౮

బొక్కనియ=బొక్కెన. వి గుఱ్ఱములకు దాణా పెట్టుసంచి.

సీ పాదంబుతో నశ్వముఖుల లాయంబులఁ
గట్టి బొక్కనియలఁ గవణ పెత్తు
నృసిం. ౨ ౧౨౮.

బొక్కబెరడు. వి. సర్పవిశేషము, ఒకజాతి పాము (శ. ర., బ్రౌ.)

బొక్కలాఁడు. వి. (బొక్కలు + ఆఁడు) ౧ సర్పము ౨. కన్నగాఁడు

ద్వి ‘శ్రుతిబాహ్యుఁ డిలఁ బుట్టుగ్రుడ్డి తాను
సుఁడు, గతిచెడ్డచెడుగు తెక్కలి బొక్క
లాఁడు, పదవిహీనుఁడు జగత్ప్రాణభక్ష
కుఁడు, కడకి యీవిసపాలవిత్తు నేమందు’
ద్వి. హరిశ్చ ఉ. ౨౦౩౬. పం

(ఇది పైరెండర్థములకును లక్ష్యము)

బొక్కసపి(పుటి)ల్లు. వి. (బొక్కసము + ఇల్లు) ధనాగారము.

సీ. సరకులుండు,మిద్దె చిల్లరులు నమ్మెడు
దుకాణము బచ్చుమళిగ బొక్కసపిల్లు
మచ్చులు .. హంస ౨ ౨౨౬.

గీ. బొక్కసపుటిండ్లు సుగ్రాణములసెలవులుఁ,
పాకశాలలు మరమ్ము లనేకభోజనార్హ
శాలలుఁ .గట్టఁ బనుపు. ఉ. రా. ౭. ౧౪

బొక్కసము. వి. (క. బొక్కస. త. పొక్కసం) ౧. ధనాగారము, బండారము.

గీ. పూర్వ మే మున్నదో మీదు బొక్కసముల,
బొక్కములు మీరి యది మే మెఱుంగ
మనఘ. ఉ. హరిశ్చ. ౧. ౮౨.

గీ సలిలపతి బొక్కసము వడిసరుల పెల్ల, వర్మ
సీమంబు గిరులకు వర్మ మవిల,తాండవిత
పాండుడిండీరఖండధార, ధళ్యసాంద్రంబు
పాలసంద్రంబు మించు. వాల్మీకి. ౧. ౬౧.

సీ. బండరు వంచన బండారమంచన,
బొసఁగుచుండు, వల్లభాండాగారము
౬౦. భా. ౨ ౧౫.

౨ పెట్టె.

సీ. తతి నిండుజాబిల్లి తళుకుబొక్కసములోపల
మించు వలిమంచు వలువఁ బూని.
చంద్ర. ౪. ౮౮.

గీ తండులాదికతామ్రపాత్రములతోడ, పెసఁగు
సంచియు నగలబొక్కసముఁ దాల్చి, వెంట
శిష్యుఁడు చనుదేర . ఇందు. ౨. ౧౧౫.

౩ మూట.

గీ అస్థిగర్భితతామ్రపేట్యన్వితముగు, బొక్కసం
బెత్తుకొనిపోయె బోయ యనుచు
శాకు. ౫ ౬౮.

ద్వి చంక బొక్కసమును సడలియున్నదియు,
శంకింప కొం పెట్టు సరియించెదయ్యె.
బస. పు ౩ ౬౫౬.

౪. ధనము, కోశము. (చూ బొక్కసపిల్లు.)

బొక్కి. విశ ౧ మాంసములేనిది, గుంటలుపడినది.

సీ. నొక్కుఁబ్రక్కలు బొక్కిఱొమ్ములు
కలగు నెఱకుముసుఁడిఁ గనిరి సతులు.
కు. సం. ౬. ౬౭౪.

సీ బొక్కిఱొమ్ములు లోతుఁబొట్టలు మిడి
గ్రుడ్లు గూనివీఁపులు నిడుఁగొంకికేళ్లు.
ఉ. హరి ౨. ౧౨౨.

సీ కొంగమెడయు నిడుగూనివీఁపు సొఱుగు
పోయినరొండియు బొక్కిఱొమ్ము.
హరిశ్చ ౪. ౧౬౭.

౨ బోసివాఁడు,పండ్లులేనివాఁడు, పండ్లులేనిది.

ఆ. చీకు పెలుఁగు బొక్కి చెఱకునఁ గలయది,
మూఁగ కల్లవిశరములు గ్రహింప,లేనిపనిది ...
వెన్న ౪. ౪౭.

చేఁదబొక్కి = పొఁతచేఁద.

ఆ. చేఁదబొక్కెఁ బొదను జేర్చి ఖాండంబుల, లోకుసీళ్లమడుఁగులోన ముంచి. వై.జ. ౩.౬౩

జ బొక్కిపడు.

బొక్కిపడు. అ. క్రి. శిథిలమగు.

మ కోట బొక్కిపడంగా యవనోగ్రసైన్యము ఫిరంగిల్ గుప్పి రొక్కుమ్మడిన్
రంగా ౩ ౪౨

బొక్కిస. వి. వస్త్రములుపెట్టెడి పెట్టె, కరోటకము. (శ ర.)

బొక్కిసా. వి చిన్నమూట, అల్పభారము.

(వ్యవ) బొక్కిసాలో కొఱకచ్చువరె వీఁడు సిద్ధమైనాఁడు

బొక్కు. స క్రి ౧ ఏదేని వస్తువును నోటినిండ జేసికొని తిను

సీ. జాలినారసాగడు జొన్నెలకాఁడలఁ ద్రొక్కి మొక్కునఁ ద్రెంచి బొక్కి బొక్కి.
ద్వా ౮ ౧౧౮

క. రక్కసుఁడై సెపం బిడి, యొక్కొక యపరాధమునకు నొక్కొక్కఁడు గా, బొక్కఁగ లోకము పురపురఁ బొక్కఁగఁ జాదర్యో నంతిపురముం బురమున్.
మనుచ. ౫. ౨౫

క. తనవారు వారివా రనక దొరకినవారిపెల్లం దునకలు చేసి బొక్కుచుం ద్రొక్కుచు
రామా ౭. ౧౫౦

వి. బొక్కుట.

జ. బొక్కులాడు.

బొక్కులాడు. స క్రి (బొక్కులు + అడు) నోటి నిండ జేసికొని తిను, బొక్కు.

చ. కలమపుకొండుగల్ ద్రవిడకన్యలు ముంగిటఁ గాచుచుండి తజ్జలరుహనాథగేహరుచి కాబము సొరెకు బొక్కులాడ చెంగలువ దండలఁ దోలుదు రప్పురంబునన్
ఆము. ౧. ౪౫

బొక్కెన¹. వి నీరుపిప్పలి. ‡.

సీ. నీరుపిప్పలి యంచనిన బొక్కెన యనంగఁ దోయపిప్పలిసంజ్ఞ దోఁచుచుండు.
ఆం. భా. ౨. ౫౪.

బొక్కెన²=బొక్కెనియ. ౧ ఉలవలు మున్నగు దాణా ఉంచి గుఱ్ఱమునోటికి తగిలించుసంచి.

సీ అశ్వఖాదనసాధకాస్యలంబి,థస్త్రి బొక్కెన యనఁ బరగు... ఆం.భా ౨.౨౦౦.

౨ చేఁద, నీళ్లుతోడుసాధనము.

గీ చేఁద, బొక్కెన యనంగఁ దద్భేద మొప్పుచుండు. ఆం. భా. ౨. ౨౯౩.

బొగడ. వి ౧ మంచపుఁగోడు మొదలగువాని తలయందును గందపట్టెమీఁదను ఉండుగుబ్బ.

చ పగడపుఁజాదవట్టియలు బన్ను మెఱుంగు కిరీటిపచ్చబొగడ కడానిక్రొంబసిమి పుత్తడివట్రువకోళ్లసంతనం, దగుమగజాతి పట్టెయలు పెంపగుమంచమునన్ మహోన్నతిన్
చంద్రా ౬. ౨౩౨.

౨ చూచుకము, చన్మొన

చ చనుబొగడల్ శిఖాకలనఁ జిక్కిలిగింతలు నొవ లోఁగుచున్ కళా. ౧. ౨౪.

సీ తెలిముత్తియపుసరుల్ దిద్దుచెపంబున గుబ్బచన్బొగడలఁ గోరఁ జెనకి. నీలా ౩. ౧౦౩.

౩ ఆఁడువారు కొనచెవిని ధరించెడు భూషావిశేషము, బుగడ

సీ. చెవులపువ్వు బొగడ బవిరె రారేక ... క
భూషావిశేషములు ఆం.భా. ౨.౧౮

సీ కెలన మించుధరాజకెంపుబొబొగడల జి
చెవిజవ్వాదిచెల్మి కలర. ఉ. రా. ౬ ౧౧

ద్వి. మగబాలతకుకుఁగమ్మలును గట్టాణి,బొగడలు చుఱుకుఁగొంప్రలబవిరెలును.
రం రా. బాల. ౪౫. పా. ౬.

౪. చెఱువుకట్ట లోనగువానియందు నీళ్లు దూఱి వచ్చెడు రంధ్రము. (శ. ర.)

జ బొగడపచ్చులు, బొగడసరులు.

బొగడపచ్చేలు. వి బ. (బొగడ + పచ్చలు. వస్త్రవిశేషములు, ఒకదినుసువస్త్రములు.

సీ. నిండుచన్నెలు మంచినిగనిగోచరుల సామంతవీథులు ప్రతిఫలింప బొగడ. గీ.వచ్చ లుపు.. మొదలుగా వల్వలు ధరించి మందిర లకుఁడు.
ప్రబంధ. ౨౪౨

బొగడసరులు. వి.బ.(√ బొగడ) భూషణవిశేషము.
సీ. ఏడుకట్లలు దండ లిడుకరాజనములు పులి
గోళ్లదండలు బొగడసరులు.
హంస. ౪. ౧౨౭.

బొగ్గు. వి. మండి చల్లారిన కట్టెతునుక, కాలిక
గీ. బొగ్గులకుఁబోలె నొందలంటఁబొదువఁజనదు
భార. ఉద్యో. ౨. ౫౪
క . . బొగ్గులవై కల్పతరువుఁ బొడుచుట
సుమతీ. సు. శ. ౫౭.
గీ. . బొగ్గు, నల్లి అనఁగను గాలికానామములగు.
ఆం. భా. ౨. ౨౪౨.
విశే. నల్లనిది.
మ. తలిరుంగేల మరుత్కిశోరగమితాత్యచ్ఛ
ప్రసూనాంతరో,జ్జ్వలకింజల్కసమాఖ్యలో
ద్రవము లెంచన్నించి లేఁదేఁటిపిల్కల
పేరం దగు బొగ్గుతేమలకోల్లన్ బట్టి
యాడించె . చంద్రా. ౪ ౭౧
జ. బొగ్గుపడు, బొగ్గులుసేయు.

బొగ్గుపడు. అ. క్రి. (బొగ్గు + పడు.) నల్లనిదగు.
సీ. కనకవర్ణంబైన కైటభాసురవైరి పొగచూరి
నల్లనై బొగ్గుపడిరొ భీమ. ౪ ౬౧
శ్లో॥ కాలకూటాగ్నిసంపర్కా న్నీలవర్ణ స్తదా౽
భవత్.

బొగ్గులుసేయు. స. క్రి. (బొగ్గులు + చేయు) బొగ్గులుగాఁ జేయు, పాడుచేయు
ఉ. పిగ్గాకయుంతలేక నెలచేడియపైఁబడి ధర్మ
కీర్తులన్, బొగ్గులుసేసి జారుశశిఁబొందితటా
కడుపేలతెచ్చుకొంటి. . భాగ. ౯ ౩౪౭.

బొచ్చె. వి. సోమము, చంద్రుఁడు.
సీ. సోమము బొచ్చున ద్రుమ్మడు నామీఁటు...
ఆం. భా. ౨. ౧౪౬.

బొచ్చు. వి. కర్కోటిభేదము; తలకెంపు.
గీ. తనరుమ కర్కోటి కొప్పెర వృసుక ... బొచ్చు
బొచ్చు నా ... ఆం. భా. ౨. ౧౩౩.

బొజంగు. (సం. భుజంగః) ౧ విటుఁడు, వేశ్యాపతి
క. పడిపడి నెలనెలఁదుల నెంబడి సద్దెంచిరి
పోరిఁబోరిఁ బ్రాయపుఁ బొజంగుల్.
అచ్చ. రా. అయో. ౧౩.
క. నాథుఁడు బొజంగు విడుము న్యాపా! కటు
విటునై యున్న దర్పపతి యనువాతం,డు...
దశకు. ౬. ౯౯.
సీ. విటనామధేయము విటకాఁడు చేడుకకాఁడు
బొజంగు నన్నుకాఁడు అంటె,కాఁదనఁగ ..
ఆం. భా. ౨. ౧౧౬.
౨ ప్రభువు, అధిపతి
మాలిని జగములరయుకిమీఁదా జాఁడువానింటి
వాఁడా, తిగకొటికలగొంగా దిట్టకేకే
బొజంగా. అచ్చ. రా. కిష్కిం. ౧౦౯.
జ. బొజంగులాఁడి

బొజంగులాఁడి. వి. (బొజంగులు + ఆఁడి) స్వైరిణి, అంకటాలు
సీ. బొజంగులాఁడి లోడారిబుచ్చి పల్లాకి
జాదరి రొమ్బైరాని గాతలకొటారు.
చెన్న. ౨. ౨౪.

బొజ్జ. వి (క. బొజ్జె) పొట్ట, కడుపు.
సీ బొజ్జిన బొజ్జనఁ బొట్టన డొక్కనఁ గడు
పనఁ గుక్షియాఖ్యలు చెలంగు.
ఆం. భా. ౨. ౧౩౪.
గీ. అమృతమధురంబు లగుగాదుప్ప లానియాని,
బొజ్జపెంచినపెనుపాఁపపెజ్జమీఁద . శౌరి
పవ్వళించు నైష ౫. ౪౪.
గీ తెక్కలిడరానిరాయంచజక్కి బోదు,గ్రుడ్డుఁ
బసఁటులు నిండారు గప్పబొజ్జఁ బూను
పెనుదంట .. నీలా. ౧ ౪౪.
జ. బొజ్జదేవర, బొజ్జవాఁడు

బొజ్జదేవర. వి. (బొజ్జ + దేవర) వినాయకుఁడు.
గీ. గుజ్జుకేలుంపు పిల్లారి కొమ్ముకొమ్ము బొజ్జ
దేవర ... వినాయకుఁడనఁ గోర్కులీలు ...
ఆం. భా. ౧. ౪౩.

బొజ్జవాఁడు. వి. (√ బొజ్జ) తుందిలుఁడు, పెద్ద పొట్ట గలవాఁడు.

సీ. బొజ్జతోఁ డనరఁగను బొజ్జవాఁ డనరఁగను
తుందిలవాహుస్సై తోఁచుచుండు.
ఆం భా. ౨ ౧౨౦.

బొటనవ్రేలు = బొటమనవ్రేలు, బొటవ్రేలు, బొట్టనవ్రేలు, బొట్టవ్రేలు. వి జా అంగుష్ఠము, పెద్దవ్రేలు

గీ నాగకన్యలతోడికలహ,మునకుఁ గాల్ద్రిప్ప
దవో లేక బొటనవ్రేలఁ బుడమి వ్రాసెద వది
యేల పువ్వుఁబోణి దశా ౨ ౩౨౪

సీ. పొసఁగు నంగుష్ఠంబు బొటనవ్రే ల్బొట్టనవ్రే
ల్బొటవ్రే ల్బొట్టవ్రేలు పెద్దవ్రేలు
నాఁగను ఆం భా ౨ ౧౩౯.

బొటబొట. వి పొక్కుట కారుట మున్నగు వానియందగుధ్వని కనుకరణము

చ. .తీవకోటులున్, బొటబొటఁబొక్కభూమిఁ
గల భూజములందు మహోగ్రవృత్తిపై
చిత్రభా. ౨ ౯

ప. . . క్రొవ్వుచమురు బొటబొటన వడియం
గలసిన మెదడుఁ జిగురెముక యూరుఁగాయ
నంజి నంజి మెక్కు కాకినులును
చంద్రా ౬ ౯౩

గీ అడలెఁ గన్నుల బొటబొట నశ్రు లొలుక
కళా ౩ ౨౪౧

ఇక్టీః బొటబొటబొట

క చిఁపొటిచినుకులు మిగిలన్, బొట ట
బొట యనుచుఁ ఒడెఁగి విప్ర ౩ ౫౫

బొటమంచి. వి. గొల్లనిపరికరములలో నొకటి

సీ బొప్పి మజ్జిగముంత బొటమంచి ఎల్లలగూఁడు
దామెనత్రాడు కోఁతికత్తి హంస ౨ ౬౫

బొటమనవ్రేలు = బొటనవ్రేలు.

క. ఝల్లన బొటమనవ్రేలిని, పెల్లన కాకి కంట
నట్టి పొడుచుచు నొక్కెన్.
సత్యా. పం. ౪. ౧౯౬. (శ. ర, బ్రా. పా. అల్లలనబొటవ్రేలను, ము. ద్రి. పా.)

బొటవ్రేలు = బొటనవ్రేలు.

ఉ. పెన్నునిమించుఁ గాలిబొటవ్రేలితిఁ
గూఁతురు ... రామా. ౫. ౧౯.

క. భటుఁడొకఁడు పందిపోటున, బొటవ్రేలికి
నూటిపెట్టి పూని యదల్పన్.
సారంగ ౧. ౧౦౫.

చ తద్దయు నొప్పె విహారకయ్యపై, విలసిత
లీల బాల బొటవ్రేల నిలాతలమున్ లిఖించు
చున్ విక్ర. ౪ ౨౨౦.

బొటిమ. వి యౌవనమందు మొగమున లేచెడు చిన్నపొక్కు, ఆవగండము (శ. ర)

బొటుకురు. వి. వృక్షవిశేషము. ఒకానొకచెట్టు.

ద్వి బొటుకురు నుపిరిక పోఁక నారంజి, కటు
కురు గుమ్మడి కస్తూరి తుమ్మ.
ద్వి. శ సా ౨ ౬౫౬ పం.

బొట్టు¹. వి ౧ గానవిశేషము.

వ విరించిపట్టి విపంచి పట్టి బెట్టుగా బొట్టు
గీతంబులం దలపెట్టె ఉ. రా. ౨. ౬౧

బొట్టు². వి ధాన్యాదు లుంచుకొనుటకు పెదురు బద్దలతో నల్లిన పెద్దబుట్ట, పాణక.

గీ. తద్విశేషసమాఖ్యలు దనరుచుండు, కొట్టు
కూఁటు పాడక కుమి బొట్టు యనఁగ.
ఆం భా ౨. ౨౪౦

బొట్టడి. వి బెస్తలు సవారి మోయునపుడు నడచు నడకలలో నొకటి

వ బెస్తలు నీస్తుగా మోచి నిబ్బడుగు
మోరడి ఒలిమికం బొద్దిక బొట్టడి చిట్టడి
మోపన ఒదిలము ప్రబంధ. ౬౦౫.
(దొర్లించెదునల్లరాయి అని శ. ర.)

బొట్టనగోలలు. వి. బ. బాలక్రీడావిశేషము.

సీ. చీకటిమొటికిల్లు చిమ్ముబిల్లలు పెట్లు బొట్టన
గోలలు బొమ్మరాలు. గీ. అదిగా నైకక్రీడ
లాడి రచట. వి. పు. ౧. ౨౦౨.

బొట్టనవ్రేలు = బొటనవ్రేలు.

బొట్టము. వి. కౌపీనము, గోఁచి.

గీ. బొట్ట మం చనఁ గాటుకను దనరారు
ఆం. భా. ౨. ౧౫౩.

బొట్టువ్రేలు = బొటనవ్రేలు. (శ. బొట్టు = కాలిబొటనవ్రేలు.)

బొట్టియ¹ = బొట్టె¹. వి (త పొడియాన్) ౧. పుత్రుఁడు.

చ. తన్కుఁ గురానిబీరమున్, బొనరఁగ నేల్పు
గొంగతోలిబొట్టియ యింద్రజితుండు బంపి
లన్. అచ్చ రా యు. ౬౦.

చ విను తోఁడ నీకు బొట్టియ, లోనగూడు
తెఱంగు నిక్క మొందవఁ దలిపెదన్
అచ్చ. రా బాల ౫౩

౨. పుత్త్రిక, కూఁతురు

గీ పుడమిబొట్టియ యత్తల కడర మ్రొక్కి.
అచ్చ రా. యు. ౫౭౬.

బొట్టియ² = బొట్టె².

బొట్టియఁడు = బొట్టెఁడు. వి పుత్రుఁడు

గీ. ప్రౌఢునికువును గాడుపుబొట్టియఁడును
పెనుగట్టు లెత్తుకొనిరి.
అచ్చ రా యు ౭౭

బొట్టు. వి (సం పుండ్రమ్. క బొట్టు త పొట్టి మ పొట్టి) తిలకము

ఆ. ఇద్దబొట్టువోలె నింటిలో నుండక
కు. సం. ౭. ౭౬౩.

ఆ బోడతలయు నిడుదబొట్టుఁ జూచి.
ఉ. హరి ౪. ౪౨

సీ. పశ్చిమదిక్కుంభిఫాలభాగంబునఁ బోలు
పొందు కేగుఱుబొట్టునంగ విక్ర. ౩. ౭౫.

౨. జలాది బిందువు, చుక్క.

సీ. గోఖురోద్ధతరేణుకుంఠితం బగు మోము
చెమటబొట్టుల జాలఁ జెన్నుమిగుల.
హరి. పూ. ౫. ౧౬౭.

సీ. అలోలబొట్టున కచట నీఁగలు ముసిరిన
జాడఁ బట్టంగ నని తలంచి.
కేయూర. ౨ ౧౧౪.

౩ అంకెలలో శూన్యస్థానము, సున్న, బిందువు.

చ. పొరిఁ బదిసున్నలు న్నెలయు బొట్టు
మృగాంకుఁడు నేడుమిమిన్నలున్, ధర
జెయు. భా. రా. యు. ౬౭౫.

సీ. బొట్టన సున్నవఁ బోలుపొందు బిందువు...
ఆం. భా. ౨. ౧౭౭.

౪ లెక్కించునపుడు గుర్తుగా పెట్టిన చుక్క.

క. వనచరనాయకసంఖ్యకు, వనజభవుఁడు బొట్టు
లిడుచువచ్చినో నాఁ, గనదురుదీప్తుల
గగనంబున చొక్కఁ జొక్కెడలోఁచెఁ
బొరిఁ దారకముల్. భా. రా. యు. ౬౭.

౫ మంగళసూత్రమున గ్రుచ్చెడిసువర్ణాభరణము.

గీ. తనయులను ధారవోసెను దత్తుఁ దప్రము,
బొట్టు గట్టెను చంద్రుఁ దప్పుత్త్రికలకు.
శ్రీరం. మా. ౪. ౬.

గీ పుట్టుటకు మున్న లేమకు బొట్టు గట్టి, చెట్ట
పట్టుట కొకరుండు పుట్టెఁ జూడె.
కృ. శకుం. ౨. ౬౪.

గీ పుస్తె, యనఁగ మాంగళసూత్రాఖ్య యలరు
చుండు, బొట్టనఁ దదంతర సువర్ణభూష
యొకటి ఆం. భా. ౨. ౧౪౭.

౭ బొట్టుదారము, బొట్టానర్చు.

బొట్టుగు(వు). వి తిలకవృక్షము ‡.

సీ బొట్టుగు లేమావిఁ బొదలించె నొక్కర్తు
చూడియుఁ జే నంటి సొబగుమీఱ.
యయా. ౪. ౧౯.

మ లలనా యూతిఁ దశోకవృక్షము రసాలం
బున్ బ్రియాళంబు వావిలియుం బొన్నయు
బొట్టుగున్ బొగడత్రోవి న్గోఁగు సంపెంగ
నిం,దులఁ బోషింపఁడు వైజ. ౨. ౧౪.

సీ. పొన్న బొట్టుగు పోఁక పొగడ దాడిమ
మిప్ప గుము జిందగురుగంద గోనుకేను.
కేం. పంచ. ౪. ౫౨౨.

బొట్టుదారము. వి. (√ బొట్టు) బొట్టుగ్రుచ్చెడు మంగళసూత్రము. (శ. ర.)

బొట్టె¹ = బొట్టియ¹. వి. ౧. పుత్రకుఁడు, పిల్లవాఁడు.

ఉ. కాకటిబొట్టి లెండుసార కాయలబుఱ్ఱలు
కంట్లపెద్దలున్, మాఁదగ తెక్కసంబయిన
మాటలు మున్నగువానిఁ గొంచు మీ, రీవిధి
నెంచు బోరయెదరో . చెన్న ౩. ౩౩.

ఆ. పాప బుడుత చిఱుత పట్టి పిసువు కందు,
మాన నిసువు బిడ్డ కుఱ్ఱ బొట్టె, యనఁగ శిశు
సమాఖ్య లగు ఆం. సం. మాన ౧౨

౨ పుత్త్రిక, కూఁతురు.

వ. అప్పు డప్పుడమిదాల్పుదొరబొట్టె యిట్టట్టవరానిసొగసులుట్టిపడ దండంబు బెట్టిన
మృ వి. ౩. ౧౨

బొట్టి² = బొట్టియ². వి. కోడికాలివెనుకప్రక్కనుండు వాఁడియైనగోరు, అట్టి యాకారముగల బాణాగ్రము, ములికి.

సీ. . . వారి బొట్టె యనఁ దదంఘ్రిజన్య,
కంటకాతినిశాంగం బొప్పు
ఆం. భా. ౨ ౯౨

గీ. కాల కుసుమూవటీఁడు బింకంబుతోడ, సరకు
సేయక భీకరతరతమిస్రవారణముఁ గూల్పఁ
జాచు కటారికోల, వెండిబొట్టియుఁబలెఁ
దోఁచె వేఁగుఁజుక్క. పరమ ౩. ౨౪౪.

జ. బొట్టికోల.

బొట్టెఁడు = బొట్టియఁడు. వి. కొడుకు, పుత్త్రుఁడు, పిల్లవాఁడు, బాలుఁడు.

క. బొట్టెఁడ యీ పెట్టు నిలిచి పోరెదు
చెపుమా అచ్చ రా బాల ౨౦౨

బొట్టెకోల. వి. (బొట్టి² + కోల) కోడికాలి వెనుక ప్రక్కనుండు వాఁడిగోరువంటి ములికిగల బాణవిశేషము

గీ. ఒప్పుచున్న వియమని చెప్ప నార, కామునకు
బొట్టెకోలలు గావె నాళ,ములఁ బ్రకాశించు
తామరమొగ్గ లరయ. కళా. ౪. ౧౩౩.

(తామరమొగ్గవంటి ములికిగల బాణవిశేషము. అని శ. ర.)

బొట్టెవర్చు. స. క్రి. (√ బొట్టు) లేకుండఁజేయు, నశింపఁజేయు.

సీ. కమ్మల దోషార్తిఁ గ్రమ్మి మాసికట్టు
నయకాలలను బొట్టెవర్చుకొంటి.
బిల్హ. ౧. ౩౪.

(బొట్టెయొనర్చు అని యర్థాంతరము. కాలిబొట్టెలతో జంఘులకు సాదృశ్యము ప్రసిద్ధము.)

బొడబొడ. వి. కక్కుట కాఱుట ప్రాయుట మున్నగువానియందలిధ్వని కనుకరణము.

క. బొడబొడ నెత్తురు గ్రక్కుచుఁ, బడిరొఁ
బ్రలంబుండు గోపబాలురు చెలఁగన్.
దశ. ౯. ౨౨

వ. బొడబొడను వెడలెడు నుడుకునెత్తుట
న్నడలి మనుచ. ౪. ౬౦.

ద్వి. పుటియమాఁగలు బొడబొడమని క్రోయ.
ద్వి. హరిశ్చ. పూ. ౨౦౬౦.

బొడిగ. వి. బాలకుఁడు

సీ. బాలకసంజ్ఞ నలువు వినాఱు,. .బుడుత
కుఱ్ఱ కొడుకు బొడిగ . ఆం. భా. ౨. ౧౧౭.

బొడిప. వి. చెట్లయందలిబుడిపి. (శ. ర.)

బొడిబొడి. వి. దుఃఖించుటయందగు ననుకరణము

ద్వి. బొడిబొడిఁ బొక్కుచుఁ బోవుచున్నంతఁ,
దొడరంగఁ బతియు బంధులు వేఁగుచెంది.
పండితా. మహిమ. ౨౭౪. పా.

బొడిమ. వి. పాశకోళ్లబిరడ (శ. ర., ప్రా.)

బొడియ. వి. కుటుపము, చేతిపిడ్డ.

సీ. బొడియ యం చనఁగను బొలుచును గుడు
పంబు ఆం. భా. ౨. ౨౪౩ (రెండు
పిడ్డలకు వేసెడు పెన అని శ. ర.)

బొడ్డ. వి. వృక్షవిశేషము, అత్తిచెట్టు. (శ. ర., ప్రా.)

బొడ్డనబావి. వి. నడుమచిన్న నూయిగల కోనేఱు.

క. మణి బొడ్డనబావులలో, ననుదినముఁ జరించు
నంచలం జోకొంపాం,గన యేమి చెప్పఁ
దంత్రీ, కని చిని చె చెండు చెఱుఁగ గని
చిద్యలమున్. ప్రభా. ౪. ౫౬.

వ... మజ్జపురంబునం గల కొలంకులం దటా
కంబులం గేళాకూళుల బొడ్డనబావుల నడు

పెట్టు లేక విహరించుటకు వ్రజనాథు మదల యడిగి ... ప్రభా. ౧. ౧౨౧.

బొడ్డసరము=బోడసరము. వి. ఓషధివిశేషము, పైరులలో మొలచు ఒకవిధమగు చిన్నచెట్టు. (బ్రౌ., శ. ర.)

బొడ్డి. విశ. ౧. మూర్ఖురాలు, వివేకములేనిది

క. ఒడ్డారంబునఁ దులువై, యడ్డిడ శారెడ్డి
సాము మఱచి మనమునన్, జడ్డనఁ గులముఁ
జెఱచునా,బొడ్డిని రా జంత యంతిపురమున
కనిచెన్. ఉ. హరి. ౪. ౫౮.

౨. లోతైనది

ద్వి. పొట్టయు నెడగొంతువోయినవీఁపు, బొడ్డి
కన్నులు ముడిబొమలు బ్రేల్ జడలు
పండితా. దీక్షా. ౪౦. పా.

బొడ్డిగము. వి అవివేకము. (చూ. బొడ్డిగీఁడు)
జ: బొడ్డిగీఁడు.

బొడ్డిగీఁడు. విశ. (√ బొడ్డిగము) మూర్ఖుఁడు, అవివేకి.

గీ. రెడ్డికొడుకైన యొకయొడ్డె బొడ్డిగీఁడు
ఉ. హరి. ౪ ౧౨

బొడ్డు. వి (త. పొట్టు) ౧ నాభి, పొక్కిలి.

సీ. . బొడ్డు పొక్కిలి యనఁ బొసఁగు నాభి
ఆం భా ౨ ౧౩౭.

౨. నాభినాళము.

గీ. . మరునకుం గుసుమర్తు ష్వన్మంత్రసాని, బొడ్డు
గోసినకొడవలివోలె అము. ౫ ౧౧౨

౩. గిన్నె మీసా మొకి వానికిఁ గ్రిందుభాగమున
లోపలికి మొఱకగానుండు ప్రదేశము

చ. దేవతలపుట్ట మొసంగుచు బొడ్డుగిన్నెలో,
సుసుకురు రాగిసంకటి తలోదరులు
శుక. ౨. ౩౩౫.

౪. నూతిచుట్టును ఎత్తుగా కట్టినగోడ. (శ. ర.)

జ: బొడ్డుఁజవిక, బొడ్డుకొంగు, బొడ్డుగంట, బొడ్డుపుడక, బొడ్డుమల్లె, బొడ్డువంచు, బొడ్డారు, బొడ్రత్నము.

బొడ్డుఁజవిక. వి. (బొడ్డు + చవిక) చుట్టుకొల్లారము వడిమిచావడి (శ. ర.)

బొడ్డుకొంగు. వి (బొడ్డు + కొంగు) బొడ్డుకడ చెక్కుకొనుకట్టు ఒట్టుకొన

(వ్యవ) వాఁడు డబ్బు బొడ్డుకొంగున గట్టిగా
కట్టికొనివాఁడు

బొడ్డుగంట. వి అలంకారవిశేషము, మొలగంట.

గీ భూరితారావళులు మొలపూసలయ్యెఁ,
గమలినీనాయకుఁడు బొడ్డుగంట యయ్యె.
సీతా వి. ౨. ౧౩౦.

బొడ్డుపుడక. వి (బొడ్డు + పుడక) కట్టెతోఁ జేసిన యొకవిధమగు పనిముట్టు, దూదేకులవాండ్రుపయోగించు కొయ్యముట్టు (శ ర., బ్రౌ.)

బొడ్డుమ(ల్లియ)ల్లె = బొండుమల్లె. వి. (√ బొడ్డు) ఒకజాతిమల్లె ‡ లతావిశేషము, దానిపుష్పము

ద్వి కన్నె గేదంగులు గరవీరములును, పొన్నలుఁ
బొగడులు బొడ్డుమల్లియలు
ప్రభులిం. ౨ ౧౭. ౩. పం.

గీ. పొగడలును బొడ్డుమల్లెలుఁ బొన్నవిరులుఁ
బాన్పునను నాల్గుదిక్కులఁ బఱచినైచి
పి. శకుం ౩ ౪౧.

బొడ్డువంచు. అ క్రి. (బొడ్డు + వంచు) ఓపిక గలిగి యుండు.

ఉ ఏపనికైనను బొడ్డువంపకే, దండునఁ
దోడు చీమ చిటుకన్నను వాదుకు వచ్చు
చుండు ఘోషరా. ౫. ౧౪౨.

బొడ్డారు(రిక). వి. (√ బొడ్డు) పశురోగవిశేషము.

క తొ్రక్కుపడు రేచుఁ బలుమరు, నిట్టల పడి
చూచి కాళ్లు నీల్గుచునుండుం, బొట్టను
మెయ్యదు బొడ్డారు పుట్టిన పసరము చికిత్స
పొందరుగంగా.

సహదేవపశువైద్యశాస్త్రము. ౧౧. పా. ౩౪. ప.

బొడ్రత్నము. వి. (బొడ్డు + రత్నము) [illegible] దుండు మణి, భాగ్యవిశేషము.

శా. సాధుస్తుత్యవంశంబునం, బొడ్రత్నంబునఁ
దేజిల్లుజననంబుం బొందినన్ ..
హై జ. ౧. ౬౩.

బొణిగ. వి ౧ సరకుతోనున్న చేతిసిద్ద. ౨. కొయ్యగంట. ౩. భక్ష్యవిశేషము. ౪ ౧ పొట్టువీడి బ్రద్దలుకాని కాయధాన్యము. ౨. బొంకు వీడని జొన్నలు లోనగునవి. (శ. ర.)

బొణుగు. వి చిప్పలు మొదలగున వొకదాని కొకటి తగులునపుడు పుట్టుధ్వని కనుకరణము. (దీనియామ్రేడితరూపము బొణ్బొణుగు)

సీ మెడఁదన్ను పునుకలనిడుపేరు లాండొండెఁ
బొరిఁబొరి దాఁకి బొణ్బొణుగు రవఁగ.

బొత్త. వి తామ్రాదిపాత్రములరంధ్రము, చిల్లి (శ ర)
(వ్యా) కొత్తచెంబు బొత్త పడినది.

బొత్తి. వి దొంతి, దొంతర, పంక్తి
(వ్యవ) ఆకాగితములు బొత్తి పెట్టుము

బొత్తిగా=పూర్తిగా.

సీ వలు వందఁ దొలఁగించ వలదను వనితకే
ల్విడిపించి బొత్తిగా సుపలఁజేసి
శృ. వి. ౧ ౧౭ పా ౧౫. పం.

బొద. వి బల్బజము, తృణవిశేషము

సీ బొద యన బల్బజం బొనరుచుండు.
ఆం భా ౨ ౬౭

బొది. వి ఓడలు చేసెడువాటు (శ. ర, గ్రా)

బొద్ది. వి. (క బొద్ది) ౧. వృద్ధదారకము ॥ ఒక జాతిమారాకుచెట్టు

సీ. బొద్దిమారయుఁ దక్రమును సంతకును మేలు
నీఁతగింజలు నీర్లు సెనయు మేలు
(చి కి., చి వి.)

౨. వృక్షవిశేషము.

ద్వి. మద్ది పొలకొడిసె మారేడు మొలఁగ బొద్ది
పొవర జమ్మి పులగుడు మేడి
ద్వి. క సా. ౨. ౫౪౬ పం

గీ. బొద్ది యనఁగ, వృద్ధదారక మలరును
ఆం. భా. ౨. ౫౨

బొద్దీఁక. వి. (బొద్దు + ఈఁక) ఒకజాతి కీటకము, బరిగెపురుగు (శ. ర.)

బొద్దు. వి. ౧. శిశువుల హస్తాభరణవిశేషము, హస్తాభరణవిశేషము.

చ పైఁడియుంగరం,బులుఁ బులిగోరు సంకు
లును బొద్దులు గాజాలు రావిరేకయుం,
కెలుపలరంగ. కళా ౬ ౧౯౯

గీ కడెము కడియము బొద్దొత్తుగాజు నూడి
గంబు హస్తభూషావిశేషంబు లలరు
చుండు ఆం. భా. ౧. ౧౪౯

౨. కొన్ని పొఁపులు చేర్చి కట్టిన ప్రత్తి, గడ్డి మొ॥ వాని సమూహము.

వ దేవులకుం బుణ్యంబుగా విడియాన కుని
చిరి ప్రత్తిబొద్దునకొ దశా ౪ ౯౩౯

ప కొలుచుభండివీసాల. ౨ ప్రత్తిబొద్దునం
గేసరిపాక. ౧. ద. కా. ౪ ౯౩౭

(చూ. గడ్డిబొద్దు.)

౩. గోడలు లోనగువానియంచులయం దేర్పతి చెడు తదవయవవిశేషము, టాకు. (శ ర)
జ॰ బొద్దుకీటు

బొద్దుకీటు. వి (బొద్దు + కీటు) గోడపై బొద్దేర్ప ఱచి పెట్టెడు కీటు (శ. ర)

బొద్దుగ. వి వృక్షవిశేషము

వ మద్ది బొద్దుగ వావిలి యిందుగు మొదలగు
తరుల ఇందు. ౨. ౬౦.

బొనము. వి. మెఱుఁగు, తళుకు
ఉదా: మేడిపండుబొనము. శ. ర. (ఇతర వ్యవహారము కాని ప్రయోగాన్తరము గాని కానరాదు)

బొప్ప(డు). వి. బాలుఁడు, పిల్లవాఁడు.

ద్వి. పొంగడఁ గడుభ్రమవ్వడు బొప్పనికి,
వంగటిమ్ముల్లరొయ్య నని వరు లనఁగ.
బస. పు. ౩. ౩౫౭. పం.

విణ మూఢుఁడు.

ద్వి. పోతకు నిలు నిలు బొప్ప యూఁగొటియు,
దేవాలయమునఁ గొబ్బఁ జావున కోడి.
ఒస పు. ౫. ౨౬. ౭౦.

క. ఏడ నవ్వి బొప్పఁ జెప్పడు, జడుఁడై
యీకిన్నరయ్యసన్నిధిఁ బలికెన్
బస పు. ౫. అ. ౪. ర (కాని యిట ప్రకరణముం బట్టి చూడ సంజ్ఞావాచకముగాఁ గనఁబడుచున్నది)

బొప్పాయ. వి. ఒకజాతి పండ్లచెట్టు
(వ్యవ) ౧. బొప్పాయిపండ్లు దేహకాంతిని గలిగించును ౨. బొప్పాయి కాయలకూర బాలెంతలకు స్తన్యవృద్ధిని జేయును.

బొప్పి. వి. ౧ గొల్లనికడ నుండెడి యొకానొక వస్తువు

సీ. కావడియుట్లు చిక్కము సంచికడియంబు
నూకలతోఁపపాగాకుతిత్తి, బొప్పి మజ్జిగ
ముంత బొటమించి పిల్లలగూఁడు దాపెన
త్రాడు కోఁతకత్తి ...స ౨ ౩౫

౨ కదుము, దెబ్బ తగులఁ గలుగు బుడిపి.

సీ. తాను దచ్చిన త్రోవఁ గానక తల బొప్పి,
గట్టఁగాఁ గుర్రొగొబ్బులఁ దాఁకి
ఏకా ౧ ౨౩౨.

వ్యవ ఇంటెనిండ నిట్రాళ్లు, తలనిండ బొప్పులు

బొబ్బ. వి. (కి. బొ) ౧. వీరుల పెద్దఅఱపు, సింహనాదము

క. మహా,గ్నీరధ్వని రోదోంతర,పూరిత మగు
నట్లు గాఁగ బొబ్బిడి యార్చెన్
భార ఆది ౬ ౨౦౯.

సీ. వారటుమ నర్ధచంద్రాకృతిఁ నొడ్డు
సంఘటించి,కొని యుండి యాతనిఁ గని
క్రీడి వార్పులు బొబ్బలుఁ జెలఁగఁగఁ
బొంగుటయును. భార. ద్రో. ౧ ౨౩౫.

సీ. ఆర్పు బొబ్బ యనఁగ నగు సింహ
నాదంబు అం. భా. ౨. ౨౨౩.

౨. పెద్ద అఱపు, కే

సీ. పొలుచు బ్రణాదంబు బొబ్బరింత, యనఁగ
బొబ్బట్టు నాఁగను బొబ్బ యనఁగను.
అం. భా. ౧. ౧౧౪.

మ. బొబ్బలు వార్పుల్ పటుసింహనాద
ములు నుత్పాదిల్ల ధాత్రిస్థలిన్
భీమ ౪ ౧౯౧

౩ పొక్కు, విస్ఫోటము

చ. తెలుఁగుల కొనిచె తెలుఁగు వేఁడిమి నుత్తుంగ
ప్రుక్కు నాపగా, కలశసముస్తనీమ్యాదుల
కాయముల నృబలినీరు గ్రమ్మబొబ్బలగతిఁ
గూపకప్రతతి భాసిలె
...ద్రా ౨ ౨౨

సీ. బొకలు మొగ్గలగము లగ్గిబొబ్బలట్లు.
అము. ౭. ౫౬.

సీ. బొబ్బ పొక్కనఁగ విస్ఫోటము లెలసిల్లు
అం. భా. ౨ ౧౩౦.

జ. బొబ్బట్టు, బొబ్బమొకము, బొబ్బరించు,
బొబ్బరింత, బొబ్బరిల్లు, బొబ్బవోడుచు,
బొబ్బాటము, బొబ్బొట్టు

బొబ్బట్టు = ఒబ్బట్టు. వి. (బొబ్బ + అట్టు) భక్ష్యవిశేషము

సీ. గారెలరిసెలు బొబ్బట్టు గరిజెకాయ, లట్టు
బూరెలు. చెన్న. ౪. ౩౫౯.

బొబ్బమొకము. వి (బొబ్బ + మొకము) సింహము

క. బెబ్బులుల నంటవచ్చున్, బొబ్బమొకం బు
లను జేరి ముద్దిడవచ్చున్ పార్వ ౨ ౧౩౫.

క. గబ్బిమొకముల నిమ్మన్నె,నబ్బురపడి చెప్ప
నట్టి యాపార్గిటిలో బొబ్బమొకము లెదకు
మ్మది. కళ ౪ ౧౦౦.

క. మొకముల కోడనఁ దెలిపా, మొకమన సింగ
మున బొబ్బమొకమనఁ జనుఁ బొమ్ము కరి
రిపునామధేయములు అం. భా. ౨ ౭౧.

బొబ్బర. వి. (సం. బర్బరః, ప్రా. బబ్బరో.)
౧. సస్యవిశేషము, అలసంద. కి.

గీ. పరగు బొబ్బర యనఁగను బర్బరమ్ము.
అం. భా. ౨. ౨౫౫.

వ. . ప్రత్తిసంపత్తియు, బొబ్బరయుబ్బరం
బును ... భీమ. ౩. ౫౩

౨. చెట్టుబెరడు, గఱుకైనపట్టపైభాగము.
(బ్రౌ., శ ర)

౩ ధాన్యవిశేషము, అలసందలు.

వ్యవ. అలసందలనే కొందఱు బొబ్బర లందురు.

బొబ్బరించు. అ క్రి (√బొబ్బ) అఱచు.

చ.. .రక్కసులు నిశ్వాసయూనుచు బొబ్బ
రించుచు, వెలవెలఁబోవుచుం గడలు
నింగియుఁ జూచుచు అచ్చ రా. యు ౯౯.

బొబ్బరింత. వి (బొబ్బరించు) పెద్దయఱపు, బొబ్బ.

ఉ.. .కార్మొగిల్లరొదతోఁ బురణించెడు బొబ్బ
రింతగా, దుబ్బి విసంజ్ఞ గాఁగ
అము. ౩. ౨౦. (బొబ్బరింత. శ. ర. ఒబ్బరింత
వ్రాఁతప్రతిపా)

సీ. పొలుచుఁ బ్రణాదంబు బొబ్బరింత,
యనఁగ అం భా ౧ ౧౧౪

బొబ్బరిల్లు. అ క్రి (√బొబ్బ) వాపోవు

సీ బొబ్బెట్టి వాపోయి బొబ్బరిల్ల ననఁగ
నేకార్థములు అం భా. ౩ ౯౯

బొబ్బలి. వి ఒద్దరము, వృక్షవిశేషము.

సీ ఒద్దిర మలసి బొబ్బలి యనంగ
అం భా ౨ ౬౪.

బొబ్బవొడుచు. స క్రి. (బొబ్బ + పొడుచు)
బొబ్బరించు

వ. దొరలును భయంబునం దిరిగి సురిఁగి
పోవం గుమారుం డుబ్బి బొబ్బవొడిచి
యార్చి హరి ఉ ౩ ౨౧౧

బొబ్బాటము. వి (√బొబ్బ) బొబ్బరింత.

సీ. పాటింప కోరిబొబ్బాటమే వడి గాని
ఘోరాజిలో బుసకొట్టుచుంట
నరస. ౫. ౭౯.

బొబ్బెట్టు. అ క్రి. (√బొబ్బ) వాపోవు, బొబ్బ
రిల్లు.

వి. బొబ్బ, పెద్దఅఱపు. (చూ బొబ్బ.)

బొమ¹=బొమ్మ¹. వి కనుబొమ, భ్రూవు

గీ . . అమ్మహీనాథుఁ డయ్యెడవాస కెంజిఁగి
బొమలు ముడివడఁ గనుఁగవఁ గొడమఁ
గెంపు భార కల్య. ౨. ౯౭

గీ బొమలు సింగిణు లమ్ముంచుఁబోఁడి కరయు
నీలా. ౧ ౫౬

గీ బొమలు కన్నులమీఁదఁ బొదివి వ్రాలక
యున్న కాశీ. ౩. ౭౪

గీ భ్రూవు, బొమ యనంబడు . .
అం. భా. ౨. ౧౪౩

౨ బొమముడి, బొమముడిపాటు, బొమముడి
ముడుచు, బొమలుగొను

బొమ²=బొమ్మ². వి. సాలభంజిక, పుత్తలిక.

వ చిత్రకారకల్పితచిత్రనేత్రాంచలంబులఁ
దొగరు నింపుచు, సూత్రధారునిత్రిప్పిన బొమ
లాడించుచు ఫలాహారిదారిం బండ్లుఁగొను
చు చంద్రా. ౬. ౯౩

చ ఎప్పటట్టుల బొమఁ గొంచు నే చెనఁ
గడునుమ్మద మందుచు చెన్న. ౫. ౨౦

జ బొమరిల్లు

బొమముడి. వి. (బొమ¹ + ముడి) భ్రుకుటి
కోపము వచ్చినపుడు కలిగెడు బొమలముడి

సీ దండవత్ప్రణవద్వారితోఁ ణ మన, మొగ
మునఁ దెనుబొమముడి దలిర్ప
భా రా. యు. ౧౫౨౬

ద్వి. బొమముడి గదురఁ జూపులనిప్పు లుఱుల,
భ్రమితాత్ముఁడై రోషపల్లవం బదుర
ద్వి పరమ ౨ ౧౧౧. బా

బొమముడిపాటు. వి (√బొమముడి) బొమముడి
పడుట, భ్రుకుటి.

చ బొమముడిపాటు జంకెనయుఁ బూని
పురంధ్రులు నరస. ౨. ౩౬

వ. బొమముడిపాటుతో ముగిడి ముగిడి
చూచుచు మనుచ. ౨. ౬౧

బొమముడిముడుచు. అ. క్రి. (బొమముడి +
ముడుచు) కనుబొమలు ముడుచు.

క. తుది నసురకత్తి త్రెంచినఁ, గదనధురంధరుఁడు
కోఁడు గైకొని పైపైఁ, బ్రదరసహస్రము
విడిచెం, బొది నడిచెఁ గటారిఁ బొడిచెఁ,
బొమముడిముడిచెన్. కళ. ౧ ౧౪౩

బొమరిల్లు. వి (బొమ + ఇల్లు²) బాలికలు బొమ్మల నుంచి యాడుకొను చిన్నయిల్లు (దీని బహువచనరూపములు బొమరిల్లులు, బొమరిండులు, బొమరిండ్లు)

చ తరుణులు చిల్కబొమ్మలను దంతపు
బొమ్మలు ఓలిన పేర్చి లీలఁ జేసుకు
బొమరిండ్లఁ జేయ ప సం ౩ ౨౮౯

(చూ. బొమ్మరిలు.)

బొమలుగొను. అ క్రి (√బొమ¹) బొమముడి పూను, కోపసూచకముగ బొమలు ముడుచు

వ అమ్ముద్దుసల్లి మందటికి నూఁకి
'చుక్కచెక్క' ప్రక్కవే మనపాలివేలు
పని బుజ్జగించియు బొమలుగొని జంకించియు
సెట్టికేలకు నొంపజాలిన అము ౪ ౩౫

బొమిక(మ్మ). వి ఎముక

సీ ముంగాళ్ళపైఁ జాఁగి ముచ్చుఁజాఫ్రలు పర్వ
బొమికలెత్తుచుఁ బాఁజిపోవుశునుల.
అము ౬ ౧౫

సీ. బొమిక, సెర కొమ్మిక యన నెగడు
నస్థ్యభిధానము ఆం. భా ౨. ౧౩౩

మ . తొల్లి యొక్కపులి . కాఁ,రనుబోతుం
దినునాఁడు మాంసకబళాన్వితంబుగా
నొక్కబొమ్మ నిజాస్యంబున నొక్క
పాడయెడి వీఁకం బొచ్చినన్ నొచ్చుచున్.
ద్వా ౧. ౨౩౦.

బొమికము = బొమ్మికము. (శ ర)

బొమిడిక(ము)=బొమిడీకము, బొమ్మిడికము, బొమ్మిడీకము. వి ౧ శిరస్త్రాణము

ద్వి అడిదము ఖళిపించి యంగముల్ ద్రుంచి,
కడిఁదిబొమిడికలు గదలచేఁ బదిపి
రం. రా ఉ. ౧౪. పా. ౧౦. పం.

క. ములుకులఁ ద్రుంచినశిరములు, ఫలములం
బొమిడికలు పడదపాత్రములు ..
రఘు. ౪. ౧౧౨.

గీ చను శిరస్త్రంబు గొగ్గి వీసకము బొమిడికం
బనంగను ఆం. భా ౨. ౨౦౪.

గీ బొమిడికంబులు పట్టి తోళ్ల మరఁ దాల్చి,
చల్లడంబులు దొడిగి కాసలు బిగించి
కవిరా. ౨ ౭౧.

సీ తలబొమిడికము కత్తళము కేడెము కత్తి,
యాదిగాఁగలవి ముక్తి దొనర్పు.
ఉ రా ౪. ౨౩౭.

౨ కిరీటము

ద్వి పొలుపలె తల నున్న బొమిడిక మూడి,
కలభూషణము లుర్విఁ గనుకనిఁ బెదర
రం రా యు ౨౬౬ పా ౬. పం.

బొమిడీకము = బొమిడికము. (చి. వి., శ. ర)

బొమ్మ¹=బొమ¹. వి (సం భ్రూః ప్రా భుమఅ.)

ఉ జ కాలు తేజిచూపు తెకసక్కములన్ సెల
వ కిబొమ్మలన్ భాగ ౧౦. ఉ. ౨౬౫.

వ ఎకిఁటుటునుంబోలె నిలువక బొమ్మలు
వదలిలఁ బెతల్లి పెక్కండ్లు బ్రతుకుట
వింటలపాప కారణంబు కవిక ౪. ౧౧౩.
(లంకెతల్లిపక్షమున.)

౫ బొమ్మముడి

బొమ్మ². వి (క బొంబె త బొమ్మై) ౧ పాంచాలిక, వస్త్రదంతాదులచేఁ జేయఁబడిన ఆటవస్తువు

మ బెండుబొమ్మగతి నుండె స్పందిటం
పిల్కసై అము. ౫. ౬౩.

క. బొమ్మను మేధావిధిచేఁ, బొమ్మను భోగ
మున నిద్రఁ బొమ్మను యశమునొప్పెమ్మను
నటింపఁ జేయును, బొమ్మనకో త్తముఁడు
బుధులఁ బొమ్మనఁ జెపుడున్ కళా. ౧. ౩౬.

ద్వి. మానికపు బొమ్మను మనిపాఁతఁ బొది
వినమాడ్కి. ద్వి. హరిశ్చ. ఉ. ౨౦౭౯.

సీ. . .బొమ్మ యంచు దనఁగను బుద్రిక తగు .
ఆం. భా. ౨. ౨౯౪.

౨. అవమానచిహ్నము. (చూ. బొమ్మకట్టు.)

జ: బొమ్మంచులు, బొమ్మంచువన్నియలు, బొమ్మకట్టు, బొమ్మపీఁట, బొమ్మపెండిలి, బొమ్మరిల్లు, బొమ్మలాయి, బొమ్మలఁబెట్టు, బొమ్మపెట్టు

బొమ్మ². వి. (సం. బ్రహ్మ ప్రా. బొమ్మ.) బ్రహ్మ, నలువ

క. బొమ్మను మేధావిధిచేఁ, బొమ్మను
శకు. ౧. ౩౭.

గీ. బొమ్మ యనుపేరయగ సాలె పుట్టఁటచెలిని,
...రి యలరించుటకుఁ జదల్గుదుటఁ గాచి,
నీట...ంచిన మేటివన్నియపసిఁడి, ...
యనఁ గ్రుంకఁగఁ బెలిలోఁ బ్రొద్దు...
నీల. ౨. ౩

జ. బొమ్మగుడ్డు, బొమ్మచారి, బొమ్మచుక్క, బొమ్మజెముడు, బొమ్మజేఁడి, బొమ్మరక్కసి, బొమ్మరాకాసి, బొమ్మాచారి

బొమ్మ⁴. వి. బిరుదము

వ. ...తెక్కిబంటునుంబోలె నిలుచు బొమ్మలు వదలి కవిక ౪. ౧౧౩ (పిఱికిబంటు పక్షమున)

బొమ్మంచు(లు). వి. (బొమ్మ² + అంచు) చిత్రవర్ణవస్త్రభేదము

గీ. మాగళంబులు వన్నె బొమ్మంచు లుడుత,
చాల లేనుఁగడుగు లన వీరు నిట్లు, చిత్ర
వస్త్రవిశేషముల్ ఆం. భా. ౨. ౧౫౪

సీ. బొమ్మంచు ముయ్యంచు పొప్పళి పోఁబట్టు
నుదయరాగము కందు లురతవన్నె.
మొదలుగా వల్వలు ధరించి మదిత లపుడు.
ప్రబంధ. ౨౩౨.

వి. ౧ అందులందు బొమ్మలు చిత్రించినది (వస్త్రము.)

సీ. నిండారుప్రాఁతవన్నియఁ దాల్చు కోకకేల
జగిపట్టుబొమ్మంచుచీరఁ గట్టు
ఉ. హరి. ౪. ౧౯.

౨ ఎట్టినిది.

ద్వి. పులకండ మొలికెడు బొమ్మంచుమోవి
ద్వి. హరి. ఉ. ౩౪౭. పం.

క. మంచిది యటువలెనాఁ బొమ్మంచును
బొమ్మంచుమోవి హాసాంకురముల్,
మించఁగ గిరిసుత పంచినఁ జంచలలోచనల
గొల్వఁ జనె నిలయమునకున్. ఉ. రా. ౩. ౪౪౧

బొమ్మంచువన్నియలు. వి. బ. (బొమ్మంచు + వన్నియలు) స్త్రీలు ధరించెడి యొకవిధమయిన రెంటుపురంగుచీరః

గీ. చిన్నికస్తూరిమల్లెను జెలులకిచ్చె వన్నియలు
మంచిబొమ్మంచువన్నియలును, మొదలుగాఁ
గల చీరలు ధనా. ౩. ౩౦

బొమ్మఁడు. వి. (సం. బ్రాహ్మణః. ప్రా. బమ్హణో) బ్రాహ్మణుఁడు, పాఱుఁడు

క. ఎఱుకవటు దెలిసి పాఱుఁ, బొదువఁడు గాసి
నిరెు మాఱుభూమికి నట సంగడి
బొమ్మఁడు పెండ్లాడెడు, వదువునఁ గసుఁ
గాపుఁబూపవయసుమిటారిన్
పాండు. ౩. ౮౦

బొమ్మక(లఁగ)ట్టు. అ. క్రి. (బొమ్మ(లన్) + కట్టు) అవమానముచేయు (మా కట్టు వాడుకలోని ప్రయోగవిశేషము.)

సీ. శిరశామయుంబు నాక్షేపించు జఘనంబు
గగనంబునకు బొమ్మకట్టు నడుము. (ఇట
ఔపమ్యద్యోతకము) హ. వరాహ. ౨. ౨౩

ద్వి. కంతుసంతున బొమ్మగట్టినగళము, దంతి
కుంభముల నదల్చుపాలిండ్లు.
ద్వి. హరి. ఉ. ౩౪౯. పం.

చ. గ్రక్కున నేమికి బొమ్మగట్టఁడే, హరుఁడు
పశేరుచి ...దలియాడట మాసఖుఁడైన
విప్ర. ౧. ౬౩.

శా. కట్టెన్ మంగళసూత్రముఁ గరధిశంఖ
శ్రీలకున్ బొమ్మలన్ గట్టంజాలెదు కంఠ
పీఠి నిఖిలబ్రహ్మాండకర్త. మను చ. ౫ ౭౭.

దీనికి వ్యస్తప్రయోగమును గలదు.

శా. ఈరీతిన్ హరిదేవదానవులతో హేలాగతిన్
ధీరుండై, క్షీరాంబోధి మథింపఁ గాంచన
కటిచేలప్రథల్ హేమకే, యూరోన్నోన్య
విఘూర్ణనోద్ధితరజం బుద్వేలసౌవర్ణకోటీర
చ్ఛాయలు పర్వఁ బర్వతము కట్టా బొమ్మ
హేమాద్రికిన్. దశ. ౨ ౨౦౨

క. ఆయ్యమకింకరాళికిం, గట్టితిబొమ్మ మీ
దరణకంజములందుఁ దలఁపు పెట్ట
౭ ౪ ౧౦౨

బొమ్మగుడ్డు. వి. (బొమ్మ³ + గుడ్డు) ఒకపక్షి పేరు.

ఆ. పరగ బొమ్మగుడ్డు పరికించి చూచిన కులము
లన్నియు దుఁ గూడఁబెట్టు, నంద ఱొకటఁ
గలయఁ దమ్మరేకిదా వేమ ౩ ౨౧౭

బొమ్మచారి = బ్రహ్మచారి. వి. (√ బ్రహ్మ³ సం. బ్రహ్మచారీ) వటువు, బ్రహ్మచారి (శ. ర.)

బొమ్మచెక్క. వి. (√ బొమ్మ³) అక్షిజిన్నకు భ్రమ. (శ. ర.)

బొమ్మజెముడు. వి. (√ బొమ్మ³) సింహాంసము, ఒకజాతిజెముడు క్షీ.

బొమ్మడాయి. వి. నేల నణఁగియుండు మత్స్యవిశే. ము, వ్యగ్రము, ఒకవిధమగు చేఁప

సీ. ఉలగ నాఁదిరిక నామంటఁ గసంగి,
బొమ్మిడాయయనఁగఁ బొలుపారుచుండు
నుమత్స్యభేదంబులు. ఆం. భా. ౧ ౧౫౦

గీ. మోర పశ్చార దొండును గూరముక్కు,
పుల్లసొగచ్చు గండెయు బొమ్మడాయ
. పరిగ రొయ్యాదియగు మీలఁ బట్టు
నతఁడు. హంస. ౪. ౧౭౭

ఉ. మచ్చుఁగి బొమ్మడాయములో, డొల్లి
తేలమీను రొయ్య పరికాదిగఁ జేపలఁ
బట్టి కెట్టుగన్. ప్రబంధ. ౧౯౫.

ఉ. . బొమ్మడాయ భూమటుకలంబులుకైన
ఒకోటుకులం ఒజులప్రాదంబులన్.
అము ౨ ౫౪. (చూ. భూమటము)

బొమ్మపీట. వి. (బొమ్మ³ + పీట.) పిల్లలాడుకొనుబొమ్మ లుంచెడు చిన్నపీట.

సీ. గొనకొని యొకమాటు కంభినిచక్కి బు
నలవడ బొమ్మపీఁటని తలంచు.
భాగ. ౭ ౨౪౫

బొమ్మ(ల)పెండిలి(డ్లి). వి. (బొమ్మ³ + పెండిలి, - ౨ బొమ్మపెండ్లిండ్లు, బొమ్మలపెండ్లిండ్లు) బాలికాక్రీడావిశేషము

సీ. బొమ్మపెండిలిపాటఁ బ్రొద్దుపుచ్చు చెలంగు
నీలకంఠస్తోత్రనియతిఁ గూర్చి. హర. ౪. ౧౧

సీ. తనయాడువారైన తలిరాకుబోండ్లతో చిరి
బొమ్మపెడ్లిండ్లు సేయుకడలి
యయా. ౩ ౧౪౯

ప. దినములో కొన్ని చనంగ నంతఁ గడుఁ
బ్రీతి నొక్కబొమ్మపెండ్లిండ్లు గజ్జవగూర్చిన
గండ్లు కళా. ౬ ౨౦౬

సీ. పేర్వెర బొమ్మలపెండ్లిండ్లు సేయుచు
నచెలులతోడ వియ్యంబు లందు
నాగ. ౧౦ వ్రా ౧౫౭౭

సీ. బొమ్మలపెండ్లిండ్లు బువ్వంపుబంతులు వ్రతి
కిళ్లు హంస. ౫ ౧౫౫.

బొమ్మముడి = బొమముడి. (శ. ర.)

బొమ్మమేడి. వి. (బొమ్మ³ + మేడి) కాకిమేడి క్షీ.

సీ. కాకోదుంబరంబు మీఁఱును గాకిమేడి
యం చన బొమ్మమేడి యనఁగ.
ఆం. భా. ౨. ౪౨

బొమ్మరక్కసి = బొమ్మరాకాసి. వి. (బొమ్మ³ + రక్కసి - సం. బ్రహ్మరక్షః. ప్రా. బ్రహ్మరక్ఖో) బ్రహ్మరాక్షసుఁడు.

గీ. బొమ్మరక్కసి యొక్కటి భూతలమున,
శరణతతి బ్రమంగ కర్తచేష మని పేరు, ఉరు

గావిలచుకొనువారిఁ దినుచునుండఁ,బోలఁ
గాకున్న నిట్టియుద్భుతము గలదె
చెన్న ౪ ౨౦౨

గీ. బొమ్మరక్కసి యనఁగను బొలుచు బ్రహ్మ,
రాక్షసుని పేరుగా ఆం భా ౧. ౬౪

బొమ్మరము. వి (సం భ్రమరః) ౧ తిరుగుట (చూ బొమ్మరవోవు, బొమ్మరిలు²) ౨ బొంగరము

క గిరిసుతతపఃప్రఖ్యాతికిఁ దరతరము చలించి
రజతధరణీధర మచ్చెరువుగ బెట్టునఁ
దిరిగెఁ, బురవాంఛతోఁ గూడ వెండి
బొమ్మరముక్రియన్ కు సం ౬ ౨౧౫

చ కనకనగంబు బొమ్మరముగాఁ భుజగేం
ద్రుఁడు జాలెగా నమర్చిన గిరిపుత్రి గాంచె
విక్ర. ౧ ౨

ద్వి దివి నంతరముజాలఁ దిరుగుబొమ్మరపుఁ,
గతిఁ దరి దిర్వఁగాఁ గన్ను లదరి
అ మ క ౧ ౩ ప్ర ౧౪ పం

ద్వి వనవిల్లు నునుఁగెంద నవు బొమ్మరము ల,
కొనల నీలపుమలుకులు దాఁచినట్లు
ద్వి. పరమ ౩ ౧౪౮ పా

సీ బొంగర మనఁగను బొమ్మర మ్మనఁగను
భ్రమరాభిధానమ్ము పరగుచుండ
ఆం భా ౨ ౩౦౬

౨ బొంగరములయాట

సీ చీకటిమొటికిళ్ల చిమ్మబిల్లలు సెట్లు బొట్టనఁ
గోలలు బొమ్మరములు, గీ అదిగా శైశవ
క్రీడ లాడిరపుడు, రామకృష్ణులు గోపదార
కులఁ గూడి. వి పు ౩. ౨౦౨

చూ బొమ్మరవోవు, బొమ్మరిలు²

బొమ్మరవోవు. అ క్రి. (బొమ్మరము + పోవు) భ్రమించు, తలక్రిందగు

వ.. దిగ్గజంబులు బెదర స్భుజంగపతి బొమ్మర
వోయెఁ ఒరొూధు లన్నియుఁ, గలఁగె
భా రా బాల ౬౨౪.

ద్వి బొమ్మరవోయి వేల్పులమూఁక వేల్పుఁ,
గమ్మరిఁ బిలిచి యక్కజము చూచితిమి.
ద్వి పరమ. ౧. ౨౩. పా.

బొమ్మరాకాసి=బొమ్మరక్కసి. వి.(బొమ్మ³ + రాకాసి) బ్రహ్మరాక్షసుఁడు

ద్వి బొమ్మరాకాసులభోజనమ్ములకు, రమ్మని
ప్రార్థింప రాఁ డొక్కరుండు
ద్వి హరిశ్చ ౪. ౫౧౬. పం.

బొమ్మరిలు(ల్లు¹). వి. (బొమ్మ³ + ఇల్లు బ. బొమ్మరిండులు, బొమ్మరిండ్లు) అఁడుపిల్లలు బొమ్మలుంచి ఆడుకొను చిన్నయిల్లు

చ గురుసవిధప్రదేశమునఁ గోమలకల్పక పుష్ప
మూలచే ధరసుత బొమ్మరిల్ నిలిపి
వసు ౩. ౩౦.

సీ భాషించి యొకమాటు బ్రహ్మాండ మంతయు
నాటల బొమ్మరిల్లని తలంచు.
భాగ ౨ ౨౬౫.

క ఘటిఘటిన మించు నంచుం, గలితసుధాఫేన
పిండంబులు శ్రీలలితనామణియాటలకై,
యొలమి దమ వెండిబొమ్మరిండు లనంగన్.
వాల్మీ ౧. ౬౨.

ఉ శ్రీవనజాక్షికి జ్జనవసింధువు తల్పురి బొమ్మ
రిండ్లు నా, నావసథంబు లాత్మసఖు లంబుజ
లోచన లాటపట్లు ధా,త్రీవరమార్గముల్
కాశీ. ౪. ౪

గీ అమ్మవాకిట్టి రత్నపుబొమ్మరిండ్లఁ, జేర్చుఁ
బన్నారు దొంతుల విసరువాసనాండ
భాండంబు లీరీతి నుండ దొంతి, పేర్తు నని
లోకములకుఁ జూపెడువడువున.
వరాహ. ౬. ౩.

౨ బాలికాక్రీడావిశేషము.

సీ. బొమ్మలపెండ్లిండ్లు బువ్వపుబంతులు ఘటి
కిల్లు నిట్టుక్క బొమ్మరిండ్లు.
హంస. ౫. ౧౫౫.

బొమ్మరిలు(ల్లు²). అ క్రి. (√బొమ్మరము.) భ్రమించు, దొరలు.

ద్వి ఇల బొమ్మశిలఁబడి రేఁడ్చుచు నొడలి,
పలుపున వడలుచు జడిగొని లొరుఁగు,
కన్నీరు పోనలకాల్వలై పారలు.
ద్వి. తి పా. ౨ ౩౬ పా ౧౯ పం

బొమ్మతాయి. వి దే (√బొమ్మ౨) శిలా విశేషము, ఒకవిధమగు శిల

(వ్యవ.) ఈ బెల్లపుగడ్డ బొమ్మతాయివలె ఎంత కొట్టినను పగులకున్నది

బొమ్మలఁబెట్టు=బొమ్మపెట్టు. అ క్రి (బొమ్మల. ౨+పెట్టు) అవమానముగూర్చు

సీ విని గౌతముండును మునులధాత్ర్యంబు
నిశ్చయించి చాకుండె గాంచిన మిఱప
కుండంగ బొమ్మలఁబెట్టుభంగిఁ దపస్త్ర
గఱవు కాలంబునఁ గాచినన నిట్టి గా నిట్టు
గోహత్యగానిఁ జేసి, రనుచు
వరాహ ౧౦ ౬౫

చ ,అతాంతసాయకుఁడు నిక్కముగా సవ
తించు వింటికిన్, బొమ్మలఁబెట్టసట్లు కను
బొమ్మల చూడఁగ నొప్పె బాపురే
చిత్రగా ౨ ౮౪

బొమ్మపెట్టు = బొమ్మలఁబెట్టు. అ క్రి (√బొమ్మ౨) అవమానముగూర్చు, వంకపెట్టు

గీ. అత్రినందన నీగ గార్హస్థ్య మెన్న, గరు
వునకు బొమ్మపెట్టి చేకొంటి కీర్తి
శశాం ౫ ౯౬

గీ. యోయుత్పలాక్షి, గురువులకు బొమ్మ
పెట్టుట యరయనైతి కువల ౫ ౪౫.

చ. అణునిభమధ్య లాక్రియలు నాపరిభాగ్యలు
నొప్పఁ జెందు జక్కిణి కొరవంజి మేళ
ములఁ గేళిక సల్పిరి దేవతానటీ,మణులకు
బొమ్మపెట్టుక్రియ రామా ౨ ౧౩౧

మ. వారికార్యుండగు రామరాజవిభుకృష్ణాధీశు
సత్కీర్తి యా,సురనాథేభము చెంపఁగొట్టి
. .తా, మరిఁ బొమ్మంచను బొమ్మపెట్టు
గాదు. ౨౯౪ (ఇట ఔపమ్యద్యోతకము)

బొమ్మాచారి=బొమ్మచారి. వి (√బొమ్మ౨) వటువు

సీ వటుఁ డొప్పు వడుగు బొమ్మాచారి
తిడుపుదాల్ప ఆం. భా. ౨. ౧౬౬.

బొమ్మించువాఁడు. విణ హింసించువాఁడు.

సీ మేనిదువ్వలువ(గొమ్మించువాఁ డమరుల
మిఁచుకాఁ డసుర బొమ్మించువాఁడు
ముకుంద ౨. ౨౦౭.

బొమ్మికము = బొమిడిక. వి శిరస్త్రాణము

చ మేరుశృంగమున్, దొరయుపసిండి బొమ్మి
కముతో డిశిరంబు వసుంధరం బడన్
భా రా యు ౧౦౫౬.

ద్వి తళుకుఁగల్వలజోడు తమ్మిబొమ్మికము,
చెలికువింగిణియు గొజ్జంగికేవడము
ద్వి పరమ ౫ ౪౧౭. బా

సీ తనతలమీఁ దొకింతయు లేనిచెలికోడు కతి
గొ[illegible] బొమ్మికంబుఁ బూని
చిత్రభా ౨. ౧౦౭.

బొమ్మిడికము = బొమిడిక. వి కిరీటము

వ మురిసినశస్త్రంబులును, విరిసినడోళ్లును,
గ్రుమ్మఁజిల్లిన బొమ్మిడికమ్ములును గుంపులు
గొనుపడగలును పద్మ ౧౦. ౨౯.

బొమ్మిడేకము=బొమిడికము. (శ.ర., చి ని)

బొరగ. వి గడ్డి పెల్లగించెడు గుద్దలి (శ.ర.)

బొరుగు(వు)లు. వి బ ౧ వేఁపుడుయవలు, ఒకవిధమగు వేఁపుడుబియ్యము

సీ బోర లనంగను బొరుగు లనంగను ధానా
సమాఖ్యలై తనరుచుండుఁ, బొరుగులు మొద
లుగాఁ బోచిల్లులటను ఒహువచనాలుగాఁ
బరగుచుండు ఆం భా ౨ ౨౫౩

౨ వేఁపుడులు

క గుఱ్ఱపుటటుకులు మెకములు, క్రొత్తపుబొరుగు
లును . నివ్వరిపూడును వింటం, బువ్వంబునఁ
గుడువ కిట్లు పొక్కుండగునే
వాల్మీ. ౨. ౧౨౬.

బొరుసు. వి. ౧ కంతి, గడువు
గీ బొరుసునొసటను జంద్రంపుబొట్టు పెట్టి
రా వి. ౩. ౪౧.
సీ. బొరుసుపాములబిట్టువోఁ జొచ్చి పసపున
పొందించి సూనచే మెఱుఁగు పెట్టి
వైజ ౪ ౪౦.
౨ వేఁపుడుచట్టి (శ ర)
౩. కాఁచేలు మొ॥ వీఁపుచిప్ప
(వ్యవ) కాఁచేటిబొరుసు

బొఱిక. వి బొఱియ, బిలము
చ క్రన్ననఁ బొంచి పొంచి బొఱికన్ పెక
ముండుట గాంచి యింకుఁ పొ, మున్నది
కట్టెఁ గొమ్మనుచు చంద్రా. ౨ ౯౭
ఉ పెల్లపుఁబాగున న్దడిసి పిట్టితి నా గ్లొక
గొన్నినాళ్లు గొన్నాళ్లు మెకంబులై బొఱిక
వంజాడు చేసితి చంద్రా ౨ ౪౪
(బొఱికవంజాడు = రంధ్రములందలి మాంసము, సారమైన మాంస మని భావము)

బొఱియ = బొక్కె. వి ౧ కలుఁగు, కన్నము
సీ. చొటించుకయు లేక కోటరంబులలోని
యురవుపాములు పెంటబొఱియఁ దూరఁగ
కుమార ౩ ౧౯
బొఱియ వెస వేఁపు లాకకిటిఁ, గంచికజచి
దూల్చె నపుడు శక ౧ ౯౭
ద్వి. కాకము ల్వ్యైట్టుకు గాకి ఘూకములు,
చేకొన్న బొఱియలఁ జొచ్చుచున్నాడు
అ మ క. ౧ ౪౫ పా ౫. ౫౧
౨ బిలము, రంధ్రము, పర్వతబిలము.
గీ...తన కగ్గమైనవారి, నేంచి కుత్తుక బొఱియలో
వైచికొనుచు అచ్చ. రా. యు ౨౪౫
గీ వణుజారూ పూని కుస్తక బొఱియఁ జొచ్చి
అచ్చ రా యు ౪౧౭.
సీ పలుచి వాఁ దొక్కగు బిలెను బొఱియలోఁ
దూతిన వరఁడును దాన కూడి
అచ్చ రా కిష్కిం. ౨౭.
౩. గోయి, గర్తము.
సీ. భూదారములు పెలబొఱియలలో డాఁగు
హరిదంతముల దేఁగు హరిణచయము.
భాగ ౭ ౨౯.
౪. ఎండిన కొబ్బెరికాయ పైపెచ్చు, కొబ్బెర దొక్క
చ గగనము ఏటిబుగ్గ కనగా జడికట్టినవాళ్లు
భార్య ల,న్నొగ బొరకుంచె నారికేపపు
బొఱియల్ దవిలించి ఆము ౧ ౭౦
౫ పుట్ట,వల్మీకము (మా బొఱియ క ముక,మొ)
౬ బొఱియకానుపు, బొఱియచూలి

బొఱియకానుపు. వి (బొఱియ + కానుపు) వాల్మీకి
సీ. విను మబ్బొఱియకానుపునకుఁ గయ్యపుఁ
దిండిజడదారి యిట్లని నుడివి నట్టు, గాడుపు
చూలి లంకకు వేఁగె. అచ్చ రా యు ౨

బొఱియచూలి. వి (బొఱియ + చూలి) వాల్మీకి
క ఇటుల,య్యనిరామకథఁ దండిదాసరయ్య
లిఖిపన్, విని బొఱియచూలి రొదలోఁ,
దసిపిసనక యచలితయుఁ దమి నడుగఁటే
యున్ అచ్చ రా ఆరా ౧౧౧

బొక్కి. వి బొజ్జ, కడుపు
సీ బొక్కి నా బొజ్జ నాఁ బొట్ట నా దొక్క
నాఁ గడుపునకు పేళ్లు
ఆం భా ౨ ౧౩౪
సీ. పలపగ్గములు త్రెంచి కలఁచు
బొక్కలు
సీ రాజుల వంచు బొక్కిలు బిదిరినఁ గాద యని
మొనలో నరు కావలయు. వేను. ౫౪౪

బొక్కిజిట్ట. వి. (√బొక్కి) ఒకజాతిపక్షి. (శ. ర)

బొక్కె = బొఱియ. వి. కన్నము.
గీ ... లాఁగ, బొఱియ బొక్కె కలుఁగు బొక్క,
బొంద యనఁగఁ, బొలుచు గర్తంబు
ఆం. భా. ౧. ౧౪౫

బొల్లఁడు. వి ౧. వాహనవిశేషము. (బొల్లిగుఱ్ఱము అని శ. ర)

సీ. కమనీయభుజచతుష్కంబు దాల్పనివారుఁ
బులుఁగుబొల్లని నెక్క పోనివారు.
వాల్మీ. ౧. ౪౮.

ఉ. నల్లనిమేను నిల్వుతిరునామము పచ్చనిపట్టు
శాళిపైఁ, దెల్లనితమ్మియుం గలుగుదేవుఁడు
కుంకుమవన్నె పుల్గురా, బొల్లని నెక్కి .
హైజ. ౧. ౬౫.

క. ఒసరించినసీలని నడ, గని బొల్లనిఁ గత్తలాని
గైరని సారం, గని జారని జన్నని నిమ్మని
మొదలుగఁ దెచ్చి నిలిపె వాహకుఁడెదురన్.
ద్వా. ౩. ౧౪౧

బొల్లావణి. వి. నాట్యబంధవిశేషము.

ద్వి. మలపంబు ముఖవాద్య మిల బల్లణంబు,
బొల్లావణియు మలపుసు విమర్ద్వణము
పండితా. పర్వ. ౩౪౩ పా.

బొల్లి. విణ. (క. బొల్లి) తెల్లనిది.

సీ. పరికింప మీరాక పక్షపాతధురీణ మర
యుంగ సెలబొల్లు లకటమీరు.
చంద్రా. ౪. ౬౧.

వ...మృగాంకమండలంబు సగము కబళించిన
రాహుగ్రహాభూమికలచందంబున నందంద
తిరుగు బొల్లిమోర భల్లూకంబులును . .
పారి. ౨. ౭౩.

క. ఈపురిమున్న కిరాతుని యీపందికి నద్భ
వించువర్భకములలో, రూపింప బొల్లిపోసరై,
కేపారినపిల్లఁ జూచి రొమ్ముఁ గుమ్మ
నమ్మన్. భోజ. రా. ౪. ౧౩౦.

సీ. భద్రశాలీభర్తృపదకలాపాతి బొల్లిపరపోలె
సెప పూరఁద్రాసు దయ్యె.
పి. శతం. ౩. ౧౭౪.

ఇ : బొల్లికోడి, బొల్లిగ్రద్ద, బొల్లిసొమ్ముగము
పిట్ట, బొల్లిపులుఁగు, బొల్లిపూస, బొల్లి
మొకముమెకము, బొల్లిమోరమెకము.

బొల్లికోడి. (√ బొల్లి) ఒకజాతి నీటిపిట్ట, నీటికోడి.

సీ. మునుఁగుకోడియు డాబ ముక్కుకోడియు
బోద పొన్నంగి కల్లెడు బొల్లికోడి.
హంస. ౩. ౧౨.

సీ. బొల్లికోడి నీరు,కోడి యనఁగ జలకుక్కు
టంబు సాం. ని. తిర్య. ౭౩.

బొల్లిగ్రద్ద. వి. (బొల్లి + గ్రద్ద) గరుడపక్షి.

(వా.) బొల్లిగ్రద్ద కుడినుండి యెడమకు పోవుట
మంచిశకునము.

బొల్లిసొమ్ముగముపిట్ట. వి. (బొల్లి + సొమ్ముగము + పిట్ట) గరుత్మంతుఁడు

క. గరుటాలమంతుఁ డనఁగను, గరుడి యనన్
బొల్లిసొమ్ముగముపిట్ట యనన్, గరుటా
మంతుం డనఁగను, గరుఁడునిపే ళ్లొప్పు..
ఆం. భా. ౧. ౫౩.

బొల్లిపులుఁగు. వి (బొల్లి+పులుఁగు) గరుత్మంతుఁడు, గరుడపక్షి.

గీ. పోసరించిన రొమ్ముకబొల్లిపులుఁగు నెక్కి . .
సుద. ౫. ౬౦.

బొల్లిపూస. వి. (√ బొల్లి) ఇంద్రవల్లి, పెద్ద పాఁపర. స్త్రీ. (శ. ర.)

బొల్లిమొకముమెకము. వి. (√ బొల్లి) ఎలుఁగుబంటి, భల్లూకము.

వ ..అటునిటు ద్రిమ్మరుబల్లిదంపు బొల్లిమొకము
మెకంబులును .. ప్రబంధ. ౧౭౬.

బొల్లిమోరమెకము. వి. (బొల్లి + మోర + మెకము) ఎలుఁగు, భల్లూకము. (శ. ర.)

బొల్లు. అ. క్రి. అసత్యమాడు.

క. పుల్లైయు లంజెయు గద్దియు, బొల్లైయు
నసుపగిదిపలుకు లొప్ప నటించున్, బొల్లైసు
మారయకేతన, తెల్లంబుగ నవియుఁ గబ్బ
త్రిపురారాతీ.
సర్వలక్షణసారసంగ్రహము. ౧. ౯.

వి. అసత్యము. (శ. ర., బ్రౌ.)

బొల్లాతి. వి. పశురోగవిశేషము.

ద్వి. కప్పుసాగురు గాలి గజ్జెపల్ తిక్క, పుష్పి
పంపర యాఁడుబొట్టు బొల్లాత.
పల. ౧. ౩౦. పొ. ౨౧. పం.

బొళుకుబొళుకు. వి. క్రక్కుట లోనగువానియం దగుధ్వని యనుకరణము.

గీ. వచ్చి శ్రీరాముఁడడుగుల వ్రాలె నద్ధి, తేలఁ
గవ పట్టి నిజసఖుల్ వ్రాల పంప, నవని
సుర మౌని పీల్చిన నమ్ము తెక్కి, బొళుకు
బొళుకుమనఁ గ్రొన్నెత్తు రొలుక నపుడు.
రామా. ౩. ౧౧౫.

బొసబొస. వి. వెడలుటయందగు ధ్వని యనుకరణము.

చ... కడుపులనుండి బొసబొస వెడలు ప్రేవుల
ప్రోవు లదిమి ... ఉ. రా. ౪. ౨౯౧.

బొసిక. వి. టెంకాయ మొ॥వాని పైతోలు.(శ.ర.)

బొసుక. విణ. బలిసినవాఁడు.

సీ. పనిలేనిపని బక్క బలిసిన బొసుకు చిక్కిన
వాఁడు దగు నెల లెనిమిదింట.
హై. భా. ౭. ౯౭.

బో

బోకి. వి. (క. బోకి.) ౧. చెడినపాత్రము, పగిలిన పాత్రము.

(వ్యవ.) వానికంతు నాలుగు ప్రాఁతబోఁకులు వచ్చినవి.

౨. బలగడుగుదోసె. (శ ర.) ౩. ఒకవిధమైన తలపువ్వు, కరోటిభేదము.

గీ. తవరుసు గరోటి కప్పెర పునుక పుఱ్ఱె పుచ్చ
యనఁగను దగు బోకి బొచ్చె బోఁకి,
చెంచు చెంచిక చెంచి చెంకంచనంగఁ,
దద్విశేషాఖ్యలు. ఆం భా ౨. ౧౩౩.

బోఁకె. వి. ఎముక, అస్థి. (శ. ర)

బోఁటి¹ = బోఁటికత్తియ. వి. ౧. ఆఁడుది, స్త్రీ, భార్య. (బ. బోఁటులు, బోంట్లు - ఇది సానుస్వారమని చి. వి. నిరనుస్వారమని, శ. ర. ఉదహరించి రంగనాథభాగవతాదిప్రయోగములు సానుస్వారమనుటకు నిర్ధారకములు, నిరనుస్వారమనుటకును గొన్ని నిర్ధారకప్రయోగములు గానవచ్చుచున్నవి. అయినను 'బోంట్లు' అను బహువచనరూపమునుబట్టి సానుస్వారమనుట యుక్తమని తోఁచెడిని. ఇంకను విచార్యము.)

ద్వి కేఁటి యిచ్చుటఁ దమ్మి కేలు గ్రోల్కరణి,
బోఁటి కేవిన్నాని చెప్పుడు గ్రోలువాఁడ.
రం రా. కిష్కిం. ౧౯౭. పొ. ౧౬. పం.

క. కేఁటి యొకటి యొయ్యఁబ్రియకును, మాటికి
మాటికిని నాగమదజలగంధం, బేఁటి కని
తన్నుఁ బొందెడి, బోఁటికి నందిచ్చు నిందు
బోఁటుఁదనమునన్. భాగ. ౭. ౩౧.

ఆ కేఁటిదాఁటు మీఁటు బోఁటిమరులు.
నీలా. ౨. ౧౭.

ఉ. చెక్కుల ఘర్మబిందువులు చిందఁగ విం
దొనరించు బోంట్ల మేల్పక్కపుకోవి
తేరు . భర్తృ. ౨. ౨౫.

గీ. బోఁటిమది కింపు గాదయ్యె నాటపాట.
వైష. ౨. ౧౧౩.

గీ. బోఁటి నిట్టూర్పుగాడ్పుతో సాటి గాదటం
చును ... కవిజ. ౨. ౧౫.

గీ. నాఁటిసాహసమున నిట్టి బోఁటి గలిగె.
ద్వా ౨. ౧౪౪.

౨. చెలికత్తె.

సీ బోఁటికిఁ దోఁచినఁ బాలియుఁ దేఁపయును
జాగడుఁనఁ జెయ్యుల వీడుపడఁగ
భార. విరా. ౨. ౪౦

చ... మేలములాడెడుసత్యబోంట్ల, వన్నెల పెస
కొల్పుచుం గలన వవ్వేరి ధర్మజభీమఫల్గు
నుల్. పారి ౫. ౭౧

౩. దూతి, బోఁటికత్తియ.

ఉ. ఇంతవిచార మేల తరళేక్షణ యొంకట
దానిదైన నీ, కాంతునిఁ జేయఁజాల రతి
కాంతునిపోఁడిము లాన నీకు, నా యంతటి
బోఁటి గల్గఁ దగవా వగఁ జెందఁగ ...
విప్ర. ౪. ౧౪౩.

చూ: బోఁటికత్తియ, బోఁటికొమ్మ.

బోఁటి. విశే. ౧. సదృశార్థకము, వంటిది, వంటివాఁడు మొ॥ (ఇది షష్ఠీద్వితీయలలో నొకదానితోఁ గూడియుండును. ఉదా: నను బోఁటి, నా బోఁటి మొ॥)

మ. ..నా,బోఁటి భీరుని నీకుఁ దోడనఁబోలునె దశకంధరా. భా. రా. అర. ౨ ౮

ఉ.. తత్సహాయులం, బోవరు గాద రేల నిను బోఁటికిఁ గ్రూరత నాదు సన్నిధిన్.
భార. అను ౧. ౧౨.

ఉ. బోఁటుఁదనాలు చన్నె మిము బోంట్లకుఁ దక్కినవారికిం బలెన్. కళా. ౪. ౨౨౧.

బోఁటికత్తియ(త్తె)=బోఁటి. (బోఁటి+కత్తియ-స్వార్థమున) దూఁతి.

సీ తెలియనీకుమదుపు చేతికిఁ దాచ్చి యిడు బోఁటికత్తియ వదలించి కసరదేమి.
రవిశ. ౫. ౧౬౪.

ఉ. చెంగటి బోఁటికత్తియలు సిగ్గులు రేచఁగ.
వి పు. ౧. ౪౩

క .. చను దెంచెద బోఁటికత్తె చందము తోడన్.
దశకు. ౩. ౪౩.

సీ బోఁటి నా బోఁటికత్తియ యనఁ బోలు దూతి ఆం. భా. ౨. ౧౦౪.

బోఁటికొమ్మ. వి. (బోఁటి+కొమ్మ) చెలికత్తె

సీ. ఉర్వీశుకడ కేఁగ నొకబోఁటికొమ్మంచుఁ గొమ్మంచు వతఁడును గుఱుతొసంగి.
వసు. ౪. ౧౨౪.

బోకడి. సం వి. స్త్రీ వృద్ధదారువు, సముద్రపాలతీఁగ

బోక్కాణము. సం. వి. అ. పుం. ౧. గుఱ్ఱములకు ఉలవలు పెట్టెడు బొక్కెన. ౨. నీళ్ళుత్రోడెడు బొక్కెన.

బోగమాట. వి.(బోగము+ఆట) వేశ్యానృత్యము, బోగముదాని యాట. (శ. ర.)

బోగము. వి. (సం. భోగః.) ౧. సుఖము.

క. బోగాలవారియిండ్లను, బోగాలకు మించి యొఱచి బోఁగామించుచున్. హంస. ౫. ౧౧౬.

౨. అంకెకిచ్చుపని. (శ. ర.) ౩. పని, క్రయము.

మ. .. మంచిముత్యాల పేరులు మేల్ బోగపు రేఁబెముల్ పసిఁడి చేరల్ పట్టుల్ లోనుగా, నలుపా చేసె యయాతికిం దలఁపులో నుప్పొంగుచున్ గూర్మితోన్.
యయా. ౪. ౪౫.

౪. వేశ్యాజాతి.

వ.. . బెజవాడమల్లేశ్వర శ్రీమన్మహాదేవరగుడి బోగముపినక్కా సుతలాభక్తునికాంతుఁను.
ద. శా. ౪. ౪౪౨.

వ. బెజవాడమల్లేశ్వర శ్రీమన్మహాదేవర నగరు గొలిచి బోగంబత్తినొని పెరారికొడుకు.
ద. శా. ౪. ౪౪౬.

జః బోగమాట, బోగముది.

బోగముది. వి.(బోగము+అది) వెలయాలు, వేశ్య.

సీ...లంజె, లంజియ లంజ వెల్లాటకత్తె పడుపుది వెలయా లొప్పగముది యన వేశ్య.
ఆం. భా. ౨. ౧౧౦.

బోగి¹. వి. సంక్రాంతిపండుగకు ముందుదినము.

వ్యవ: బోగినాఁడు పొగడలు వేయుట యిచట యాచారము.

బోగి². విశే (సం. భోగీ. ప్రా. బోగి) భోగము గలవాఁడు, భోగము గలది.

క ఇది పుట్టుబోగి దీనికి, గొదవేమియు లేక యుండఁ గూర్పుక రమ్మా ...
యయా. ౪. ౧౩౪. (పుట్టుబోగి = పుట్టినది మొదలుకొని భోగము గలది.)

బోగరి. విశే. (బోగు+అరి³) పూనికగలవాఁడు, అభినివేశము గలవాఁడు.

ద్వి. మనమునద్భుతయుక్తి మంచి[illegible], నను గొంచఁ బెట్టుచు నవ్వులు [illegible], బోగరై క్రూరఁ బొదలక యుండవే, [illegible] తెలఁగుగిల్లుచుఁ [illegible]
నవనాథ. ౧. ౩౦. పా. ౧౧, పం.

బోగు. వి. పూనిక, అభినివేశము.

గీ. కలఁగి కన్నవారు కన్నుదిక్కులఁ జాతి,
బోయి రెల్లయతులు బోగు మిగులఁ గినుక
యడరి సన్నగిల్లినదొలంగుతో, నమ్మహేంద్రుఁ
డిట్టులనియె మఱియు. ఉ. హరి. ౪. ౮౮.
(భీకేళ. పా.)

క. కడు నిడుములఁ బడి వా రిప్పుడు మునుపటి
సొబగు వదలి బోగు మిగులఁగన్ ...
నీలా. ౧. ౮౫.(శ.ర.పా. బోఁకుమిగులఁగన్
ముద్రి. పా.)

జ: బోగరి, బోగుబడి.

బోగుబడి. విణ. (√బోగు) తేరతిండికాఁడు, అనాయాసముగా లభించిన కూఁడుతిని బ్రతుకు వాఁడు. (దూబరదిండి అని శ.ర.)

ఉ...యాగముం, గా దట చేయ మాంసదిభక్ష
ణాతిసాహసమారకు లంచు నా,బీదల కెల
బోగుబడి పెద్దతేకంబునుఁ బెట్టితిరముర్.
ఉ. హరి. ౪. ౧౮౦.

బోజా = బోదు. వి. సౌకుమార్యము, గోము.

ద్వి. కాఁపుగేస్తులబోజ గడితలకేజ, ధూప
వాసనమేలు తొడవులవీలు.
ద్వి. తి. పా. ౧. ౩. పా. ౭. పం.

బోటు¹. విణ. (సం. ప్రౌఢః.) ౧. ప్రౌఢుఁడు, ఘనుఁడు, గొప్పవాఁడు.

గీ. పాదపం బ్రేకెమినియుందటఁ బొడవు చూపఁ,
బాడువులందల్లఁ బాడుకైన బోటువేల్పు.
ఉ. హరి. ౨. ౧౪౧.

౨. ధూర్తుఁడు. (చూ. బోటుఁదనము)

జ బోటుఁదనము, బోటువాఁడు.

బోటు². వి. ౧. కొండ పెద్దలగు వానియందు దుబ్బుగా నుండుబోటు. (శ. ర.) ౨. ఏదేని వస్తువు క్రింద బలమునకుఁ బెట్టిన ఆధారము.
వ్యవ! ఆ కూలమునకు బోటుపెట్టినారు.

జ: బోటెత్తు.

బోటుఁదనము. వి. (√బోటు¹) ధూర్తత్వము.

ఉ....బోటుఁదనాలు చన్నె మిము బోంట్లకుఁ
దక్కినవారికిం బలెన్, కళా. ౪. ౨౨౧.

బోటువాఁడు. వి. (√బోటు) ఘనుఁడు, గొప్పవాఁడు.

గీ...బోరోగిరపుబడదారిమున్నె, పాట పాటావ
విని సొక్కె బోటువాఁడ. ప్రబంధ. ౨౧౪.

బోటెత్తు. అ. క్రి. (బోటు²+ఎత్తు) ఉబ్బుగా నుండు.

సీ. గూనిబిపులమీఁద గోడిర్రై బోటెత్తి, కటి
ఘట్టంకాకకందములును. కాశీ. ౩. ౧౩౭.

బోడ¹ = బోడి. వి. (క. బోడ.) సన్న్యాసి.

చ. తిరిపెనకూడు దెచ్చి నలందిక్కుల బోడలు
తిండి పెట్టఁగా, వెరిగినపొట్టతోఁడ నాక
పీఁటుకయుం దొరకోర పెవ్వరిక నరకు
గానందు. ఉ. హరి. ౪. ౪౮.

ద్వి. ఎట్టకోమారకు యింతకాలంబు, కట్టెఁడి
మాలలఁ గలిసి తిరుగ్యారు, చిక్కితి గాక
మాచేత నీవింక, పెక్కుడఁబోయెద విట్టు
బోడలకుఁ, బోడిగా నంబలిఁ బోసినఫలము.
పండితా. దీక్షా. ౪౧. పా.

చ...వీకరా,గుల మని విఱ్ఱవీఁగెదరు కొందఱు-
బోడలు నానగండలై. పాండు. ౫. ౧౭౨.

౨. క్రోడు.

మ. అలరుంగ్రొ దువ్వదారనీట జనితంబై పల్లవ
స్వాంతపుం,బులుచే రక్కని కొమ్మ
యూర్పులలిగాడ్పుం బ్రోది సవ్యాలి బోడ
లపై పెక్కు తపంపుటింధనముఁ గొంటక
మ్రత్సితా పాగ్ని దా, కలభబ్రాతము మాడ్చు
మాడ్కి మునిపాశ్రితేణి మాయించదే.
చంద్రా. ౩. ౮౧.

విణ. బోడిది, జుట్టు కొమ్ములు మొదలగు విశేషములులేనిది.

గీ. కానిచీరముకుఁగు కచ్చడంబును జూచి,
బోడతలయును నిమురజట్టుఁ జూచి.
ఉ. హరి. ౪. ౪౨.

గీ. జడలు పెడమీఁద బ్రేలెడుజల్లితోఁక, పేడఁ
వళరించుకొంటివి బోడకోడె యనుచు ...
హై. ఖా. ౩. ౨౪.

వ. ..చిత్రపటువిస్మితచలద్దళకదళి కాంతారంబులై కీలాలయసంఘటితప్రగ్రహగ్రంథిబంధురంబు లగుటవలన వలదిమ్మలం బొలయు జలరేఖల నంకితంబు లగు నంబరంబుడంబు విడంబించు బోడచప్పరంబులునుం గలిగి .. విప్ర. ౨. ౧౮.

మ. . బోడబావికమందండలొప్పెరెం గెళ్లింతికిన్. అము. ౫. ౨౦.

జ: బోడతనము,

బోడ². వి ఇకారప్రగుణుకు.

క. తలకట్లు బోడలుం గొమ్ములు గలవర్ణముల
తోడి ముఖ్యపదములను, గలకబ్బము
హ్రస్వస్వరకలితం బగుఁగృతుల వరయఁ
గవియనుసుకులన్. కావ్యా. ౬. ౫౬.

బోడఁడు. విణ. ముండితుఁడు, బోడివాఁడు.

క.. ..ఓ,చేడియ యిన్నాళ్ళుఁగను,బోడఁడు
బంగారుపెట్టెబో పరికింపన్. హైజ.౪.౨౮.

గీ. బోడ యన బోడి యనఁగను బోడఁడనఁగ,
బోడు నా బోడివాఁడు నా ముండుఁ
డొప్పు.

బోడతనము. వి. (√బోడ) ముండితత్వము, పూర్తిగా తలగొఱిగించుకొనుట.

గీ. పండ్లతెలుపును నింద్రియప్రతతిగలుపు, దలల
బోడతనంబుఁ గావులచెడంగు, గలుగు
ధర్మంబు శూద్రులతలన నిలుచు, శాక్త
బౌద్ధాదిదుర్మతశ్లాఘ లెసఁగు
హరి. ఉ. ౯. ౩౭.

బోడతరము. వి. వృక్షవిశేషము, ముండిని. స్త్రీ. (శ. ర.)

బోడసరము = బొడ్డసరము. వి. పైరులలో మొలచు ఒకజాతి చిన్నచెట్టు. (శ. ర.)

బోడి = బోడ¹. (క. బోడి) వి. ౧. సన్న్యాసి.

గీ. ఏ నపుడు శోధగించుకొం చిల్లు వెడలి,పొ
మ్మనిన నట్లు దాసరిబోడి పోయి, కోఁటలో
నున్న కాఁపేట ... హైజ. ౪. ౩౨.

౨. ముండ, విధవ. (నిందార్థకము.)

సీ. ఏబోడి గావించెకో యింతవింతబోటు తల్లి నీ
కనుని త్రపతిబోడ. ప్రబోధ. ౩. ౩.

విశే. జుట్టు, కొమ్ములు, మొదలగు విశేషములు లేనిది.

ఉదా: బోడితల, బోడెద్దు, బోడిముద్ద. మొ॥

సీ. భక్తిగానక వృథా బోడులై సన్న్యాసు
లకట దాల్చెదరు వేదాంతములు.
ప్రబోధ. ౨. ౪.

జ: బోడించు, బోడింపు.

బోడించు. స. క్రి. (√బోడి) బోడిచేయు. (శ. ర., చి. వి.)

బోడింపు. వి. (√బోడి) బోడిచేయుట, ముండనము.

సీ. ముండనసంజ్ఞ యలరుచు నుండును, గోఁగుట
బోడింపు గొలుగుట యన
ఆం. భా. ౨. ౧౪౪.

బోడిక. వి. ౧. మిత్రుఁడు, చెలికాఁడు.

గీ. బోడికలఁ గూడి శైశవక్రీడఁ దగిలి ధరణి
ధవనందనుండు ... సుధ. ౨. ౧౨౬.

ద్వి. బొంగరా లాడుచు బోడికల్ దాను,
సంగతిఁ బాయక చరియింపుచున్న.
ద్వి.శ.సా.౧.౩.పా.౪౭.పం.(ప్రా.పా.)

౨. బాలకుఁడు.

ద్వి. చని పాపురముల వేసరక యుండవిన, విని
రాచబోడికల్ వేగంబ కదలి.
ద్వి. శ. సా. ౧. ౧౦. పా. ౧౯. పం.

ద్వి. కాలిలాగులును బంగరుమొలత్రాళ్లు, రావి
రేకలు గల రాచబోడికలు.
ద్వి. శ. సా. ౧. ౧౧. పా. ౨. పం,

౩, సేవకుఁడు. (చి. వి.)

చ. మొఱకుమపరాయి దూతియును చిన్నపుపోగర
క్రోవిచెంబులు,త్తర నగిపోఁదపోతె మూరఁ
బోసినగంటము నూరక తుష్టు [illegible]
వ్రయవంబుపోరబోసినసంచెక నున్న [illegible]
వి,ద్భుకముగఁ బూని బోడికలు పోను
మద్భులందుట్టి యుయ్యగన్.
పర్య. సాం. ౪. ౪౫.

చ. ...బోడికల్ సఖుల్, హితులును బంధువర్గములు నిగ్రముతోడుతఁ జుట్టి కొల్వ ..

భల్లా. ౩. ఆ. (శ. ర.)

ద్వి. ఎనుము దన్ను నటంచు నెంచి గుబ్బలింబు,
వెనుకకుఁ బోయినవిధ మయ్యె నకట, అని
యొగ్గు లాడఁగ నతనిబోడికలు, వినివిని
వేసారి వేగంబె లేచి. (బ్రౌ. పా) ప్రభులిం ౩ ౬౩. పా. ౧౦. పం. (అతని సేవకులు ముద్రి. పా.)

బోడు¹. వి. కొంచె మెత్తైనప్రదేశము, దిబ్బ. (చి.వి.)

బోడు² = బోడ¹. విశే. బోడియైనది, ముండికము, ముండికుఁడు

గీ. బోడ యన బోడి యనఁగను బోడఁడనఁగ,
బోడు నా బోడివాఁడన ముండుఁ డొప్పు..

ఆం. భా. ౨. ౧౧౯.

బోణి. వి. (క. బోణి. హిం. బోహినీ.) మొట్టమొదట సరుకు అమ్మగా వచ్చినసొమ్ము.

వ్యవ: మీచేతిబోణి మంచిది.

బోద¹. వి. (సం. పోతః.) ౧. పక్షి, మొ॥వాని పిల్ల.

తరువోజ. ఎలరార రెక్కల నెగయ నుంకించు
నెలమిజక్కవబోద లివి నాఁగఁ జాలు.

కు. సం ౫. ౫౭౭.

సీ. నెఱికేణి నొయ్యించి నెమ్మిబోదను రేఁచి
వడిఁ గేకవేయించు వనిత యొక తె.

చంద్రా. ౩. ౯౨

సీ. బోఁకా యంచనఁగను బోద నాఁగ నిను
వనఁగను బిల్ల నా నీను గనంగఁ గూన
యనఁ గండు నాఁగను గొదను యనఁగఁ
బిర్యగర్భకములు గాను జెలియబలయు.

ఆం. భా. ౨౯౯. (బోదయంచనఁగను బోదనాఁగ. అని ప్రాఁత ప్రాఁత ప్రతి. (బ్రౌ. పా.)

సీ. పదిగ లద్దుఁగఁ బట్టి పాఁపచేడియపిందు,
లెలుకబోదల నండఁ దొలఁగఁజేయ ...

అచ్చ. రా. బాల. ౧. ౨౨.

సీ. నాకాంటి జటాపుంజ నమరంభ్రలఁగీలించెం,
బ్రువఁ జిన్నిప్రొన్న బోద లనఁగ ...

రాఘవ. ౨. ౩. (ప్రొన్నబోదలు = బాలచంద్రరేఖలు.)

౨. పక్షివిశేషము.

సీ. మునుఁగుకోడియు డాబ ముక్కుకోడియు
బోద పొన్నంగి కల్లెడు బొల్లికోడి ..

హంస. ౩. ౧౨.

బోద². విశే. ఉబ్బినది, స్థూలము. (చూ. బోదకాలు. మొ॥ బ్రౌ.)

జ· బోదకాలు.

బోదఁడు. వి. పిల్లఁడు, చిన్నవాఁడు.

ఉ. వచ్చి తదీయమందిరము వర్తన లెల్ల నెఱింగి
యక్కటా, సచ్చరితంబుగల్గు సతిచొక్కున
నుద్ధతికంబుఁ జూపుచున్, ప్రచ్చిలిరాత్రు
లిజ్జిబి మూఁడుజగంబులు ద్రింగుచుండె
నెల్వెచ్చకయున్న నా కొడుకు బోదఁ
డెఱుంగునె దీనిచెయ్దముల్.

కేయూర. ౩. ౨౨౩.

బోదకాలు. (బోద + కాలు) శ్లీపదము, ఏనుఁగుకాలు.

వ్యవ· బోదకాలికిఁ జికిత్స లేదు. (దీనికే బూరకాలనియు నందురు.)

బోదన. వి. (సం. బోధన.) తెలివి

ఉ.. బాలికా,కోదనముఁ విసంబడిన కోయు
చుఁ దాఁకురపాశుపాత్రికం, బోదన లేకయ
ట్టొరలుపూపమిటారిని జూచి యార్తుఁడై.

కృ. శకుం. ౨. ౧౮౪.

బోదించు. స. క్రి. బోధచేయు, బోధించు.

ద్వి. దాదులు వదలుచు దగ్గఱఁ జేరి, బోదింప
నంతట ప్రొద్దు జామాయె.

ద్వి. క. పా. ౨. ౩౩. పా. ౪. పం.

బోదియ(దె). వి. (క. బోదిగె.) ౧. స్తంభము మీఁది యలంకారవిశేషము.

సీ. పిల్లిక్రక్కంపు బిగిరాడుబిళ్లలు, పులుంగు
దాపచ్చుకోల్పోదియలును ...
అచ్చ. రా. అరా. ౪.

ఉ. ...ధూర్తుఁ జూచి మిద్దెలో, బోదియమీఁద
నున్నతుఱు పొందుగ నేకొనిరమ్మటంచు. .
హంస. ౨ ౨౦౫.

ద్వి. శష్పతాజగతికైఁ బసిఁడికంబములు, పెంచ్చు
గా నిల్పి యామీఁదనీలంపు,బోదెలు గురు
విందమలదూలములను, పొదుగా నిడి
రం. రా. బాల. ౪౩. పా. ౪. పం

మ. కరుతుందంతపుబొమ్మచెక్కడపుబల్లంబంపు
సోలొప్పెదలం, దళము.. దశ. ౪. ౪౬.

౨. ప్రకాండము, చెట్టుమొదటనుండి కొమ్మల
వఱకుఁ గలభాగము

ఉ. పూచినచెట్టుపోకనను బోదియఁ జేరి
మనుచ. ౨ ౨౯.

ద్వి. పారిజాతాంబులఁ బోకబోదియలు, సుర
గలఁ బొన్నలఁ జాతపోతములు.
రం. రా. ఉ. ౧౧౬. పా. ౮. పం.

౩. తోఁటలు మొదలగువానిలో నీరు ప్రవహింపఁ
జేయుటకై యేర్పఱచిన చిన్న కాలువ.

వ్యవ. ఈ బోదెలో నీరు సరిగా పాఱుచున్నది
(మిరపచేను మొ॥ వానియం దీవలావల కాలువ
లేర్పఱచిన కట్ట. శ. ర.)

౪. తిర్యగర్భకము, పక్షి మొ॥ వానిపిల్ల.
(చూ బోద¹.)

౫. శిశువు, పిల్ల (ప్రా.)

౬. బోదకొయ్య.

బోదు¹ = బోజె. వి. గోము, గారాబము.

క. ఏదియు నెఱుఁగదు ప్రోదిగ, బోదునఁ
బెరిగినది కోఁడ మొన్నటిదినుమీ, ప్రైఁదలి
కోరము గలిగినఁ, గాదని తెలుపుదుర్ గాని
కడు నలుగకుమీ.   యయా. ౪. ౧౪౬.

శ. మెఱయోటిదరుల వఱలుచలువలబోదున జేదిన
బోడెదెనవచ్చికల ...   ప్రబంధ. ౧౪౬.

బోదెలు. వి. మొలక, సూత్రి, మొ॥ వింపినవిత్తుల
బోడుదుడ బాటెడి మొక్కగుంత (శ. ర.)

బోదకొయ్య. వి. (బోద + కొయ్య) కదప
క్రిందికమ్మి (శ. ర.)

బోధకరుఁడు. స.వి.అ.పుం. మేలుకొలుపువాఁడు,
వైతాళికుఁడు. విణ. బోధచేయువాఁడు.

బోధకుఁడు. సం. వి. అ. పుం. ఉపాధ్యాయుఁడు.
విణ బోధించువాడు.

బోధచేయు. మి. స. క్రి. బోధించు (శ. ర.)

బోధనము. సం వి. అ న. ౧. జ్ఞానము.

క. వ్యాకరణధర్మశాస్త్రవివేకములఁ బురాణ
జాతవేదిత్వము బ్రహ్మైకత్వబోధనము
నధిపా కలిగినవారు పంక్తిపావనులగుదుర్.
భార. అను. ౩. ౧౮౦.

౨. బోధించుట, కఱపుట.

బోధనీయము. సం. విణ. (అ. ఆ. అ.) బోధింపఁ
దగినది.

బోధపడు. మి అ. క్రి. అకళింతకువచ్చు (శ. ర.)

బోధము. సం. వి. అ. పుం. తెలివి, జ్ఞానము.

ఆ. నిర్మలజ్ఞానంబు, ముట్ట నడిగి బోధమూఱిఁ
బోయె   .   భాగ. ౬. ౧౩౫.

గీ. బోధ మల్పంబు గర్వ మత్యున్నతంబు ...
పండితమ్మన్యులైనవైతండికులకు.
భీమ ౧ ౧౩.

బోధానుఁడు. సం. వి అ పుం. గీర్పతి, బృహస్పతి.
విణ. (అ. ఆ. అ) విజ్ఞుఁడు

బోధాయనుఁడు. సం. వి. అ పుం ఒకానొక
కల్పసూత్రకారుఁడు, ఒకఋషి.

బోధి. సం. వి. ఇ పుం. ౧. సమాధివిశేషము.
౨. రావి. ౩.

బోధించు. సం. స. క్రి. (సం. బుధ) ౧. తెలుపు;
ఉపదేశించు.

క. అని యమ్మునిపలుకులు గులఁ, దను బోధిం
చినఁ గృతార్థతం బొందు ...
భార. శాం. ౪. ౩౩౨.

ఆ. సాంఖ్యయోగ మతములనొప్పునాతం డెట్లు,మున్ను
వింటి యతిస్మృతములఁ గోరక, కడునాత్మ్యతఁ

శైవగాండీవి బోధింప గృష్ణుఁడుచెప్పినట్టు గీత
యందు. భార. శాం. ఉ. ౪౯౪.

సీ. శిశిరోదయం బౌటని శివిధముల బోధించి
దండంబు .. హరి. పూ. ౩. ౧౨౪.
(ద్వికర్మకము.)

౨. విద్రఁజుండి లేపు, మేల్కొలుపు.

సీ. బోధింపశైశవి భూసురప్రవరుండు పదరుచో
బోధింపఁబడి యున్న, దగు నా కిట్లు
విద్రాభంగ మొనరింప వని యల్గుచో
భార. ఆది ౨. ౧౫౭.

క. ఏకై మేల్కొలుపునంతకు, భూసాయకవర్య
నన్ను బోధింపకుండీ. భార. అను. ౨.౩౦౧.

౩. అగ్ని విరాఁజఁబెట్టు.

మ. జలజాప్తోగ్రమయూఖపుంజమునకీ స్వస్తా
శ్వకాంతోపల,మ్ముల సోకించి తదుగ్ధతాగ్ని
లవముం బోధించి వాత్యానసా,నిలవేగం
బునఁ గాలుకొల్పి పతగానీకంబు పాకం
బుగా, వలరించెక్ సమయాఖ్యాపాచకుఁడు
భూతావళిసంప్రాప్తికిన్. శుక. ౩.౪౪౯.

౫ బోధపఱచు.

క. జనకుండు తన్ను బ్రేమం,బున నెక్కువిధ
ముల మఱియు బోధించిన నా,జనకునిఁ
గనుఁగొని . . మార్క. ౨. ౨౪.

బోధితరువు. సం. వి. ఉ. పుం. బోధిద్రుమము,
రావిచెట్టు.

బోధితుఁడు. సం. విణ. (అ. అ. అ.) బోధింపఁ
బడినవాఁడు.

బోధిద్రుమము. సం. వి. అ. పుం. రావిచెట్టు.

బోధిల్లు. సం అ. క్రి. బోధపడు, తెలియు.

శా. నానాహాసంబున శుద్ధి మీర వినవే నాపూర్వ
జన్మంబులన్, లేమా సోములు సోమచో
నకట శాలించితటిన్ శేటుకై, భూమిం
బుట్టెద నంతుఁ గోరఁదగదే బోధిల్లి యు
ద్దైన నీ,శాఖం బిప్పుడు మాధవాధరసుధా
పానంబు గల్గుంగటే.
భాగ. ౧౦. పూ. ౮౭౨.

ధ్యము. సం. విణ. (అ. అ ఆ) ౧. తెలియఁ
దగినది. ౨. మేలుకొ ౧.

బోనకత్తియ(త్తె)=బోన బోనము
+ కత్తియ. - క. బోనగత్తె గత్తి
వృత్తిని వర్గలోపము.) వంటలక్క ము.

సీ. ప్రొద్దుపట్టికి నిది బోనక ది
లోకుల నడుపుడువుగాని. ౫.

ఉ....బాంబా మ్మసుకొప్పులు న్నడలచొప్పులు
కొప్పఁగ నారగింపఁగా, రమ్మని పిల్వవచ్చి
రుడురాణ్ముఖుఁ గొందఱు బోనకత్తియల్
కళా. ౩. ౭౧

ఉ. ఎందఱు బోనకత్తెలు మహిం దలచూపరు
పాంచాలీ. ౪ ౬౦

సీ ప్రొద్దునకె పను లన్ని చేయుద మంచు
బోనకత్తెలు వేగిరాన రాఁగ. హంస ౫.౭౫

బోనకాఁడు. వి.(బోనము + కాఁడు) పాచకుఁడు,
వంటవాఁడు. (శ. ర.)

బోనకావడి. వి. (బోనము + కావడి) భోజన
పదార్థము లుంచుఁగంపలు గల కావడి.

వ. అతం డరిగి పరికించుచు నప్పురంబున రాజ
సదనాభ్యంతరంబున ఘృతపాయసాపూ
పాది వివిధపోరథంబులం గల బోనకావడి
యొక్కటిం గని . . భోజరా. ౫. ౩౩౯.

బోనపుటి(ట్టి)క. వి. (బోనము + పుటిక-వృత్తి
యందు వర్ణలోపము) అన్నము నుంచెడి గంప.

గీ. బోనపుటిక చెలువఁ బుష్పవృష్టిపాదిలోని,
మోహనాస్త్రమునఁగ ముద్గరయుక్తె, యందు
లోనసుండి ... భోజరా. ౫. ౩౪౦.

సీ. మఖపురోడాశంపు మను బోనపుటికందు
మేఁకపోతుసు మేఁచు నాఁకఁగొంచు ...
చంద్రా. ౩. ౮౧.

ద్వి. పొసఁగ నించిన బోనపుట్టిక గొనుచు, తన
వచ్చి కుడిచిన మెమురుకొంటంబు (కవి) ...
రం. రా. అ. ౪. (ఉ. వి.)

గీ. సముచితోత్సాహములు మించ శౌరి
సుతుఁడు, శివిఁ బురినుండి బోనపుట్టికలు
రా ని,జాప్తపరిజనయుతుఁడయి యారగించె
చంద్ర. ౨. ౫౦

బోనము=బోనాము. వి (సం భోజనమ్. క బోన.) ౧ భోజనము, భుక్తి, తినుట

క బోనఁబు ప్రజకు జక్కుల, బోనంబులె
యయ్యెఁ బ్రొయ్యి పొగయమి కృష్టిన్.
ఆము ౪ ౧౨౬

రగడ తరుశాఖసంగతపల్లవవితానముల నూనములఁ
బలియుఁ బికమధుపములఁ బోనములఁ
బానములఁ జవిగొనిరి గఱువలు .
రాఘవ. ౨. ౬

క రాగంబు నోడించి ముక్తి,శ్రీగౌరవముల
కపేక్ష చేయుమునులకున్, నాగేంద్రయూవ
శాయిహిత, భోగంబిది మేఁడికాయ బోనము
సుమ్మీ. విప్ర. ౨. ౭౦

సీ ఏయమ్మ బోనపుటిండ్లనఁ జెలువొందుఁ దల
పోయఁగా సప్తజలనిధులును
సీతా. వి ౨. ౧౦౧

౨. అన్నము, ఆహారపదార్థము

సీ. ఎల్లవంటకములు నేర్పడ బోనాలు, వేర్పింప
నెంతయుఁ బ్రీతి భార ఉద్యో ౩ ౨౨౯

సీ వలిమావిపండ్లపానకముల దగ మాన్చి నా
డెంపుదుంపబోనములు పెట్టి
అచ్చ రా అయో. ౧౦౪

ఆ ఇంచుకంతబోన మీశ్వరార్పణ మన్నఁ,
బుణ్యలోకమునకుఁ బోవు నతఁడు, అన్న
దానమునకు నధికదానము లేదు
వేమ ౨ ౪౭.

౩. దేవతలకు నైవేద్యముచేయు అన్నము, బల్యన్నము.

మ.. .ఆ గంగకున్, కొలయన్ వేఁటలు బోన
ముల్ పిడులు గావించెన్ సుతోత్పత్తికై.
హంస. ౨. ౯౧.

సీ. వరుసతోఁ గుక్క దేవరబోన మెఱుఁగదు
ముసలికిఁ బడికెంబు మొదలలేదు. నీతి.౩౪.

౪. మద్దెలరొడమునకైన చర్మమునకు మనిచెడి
మసిపొందిచిన అన్నము.

సీ. మసిబొట్టుబోనాన ససలుకొల్పినకన్న కొదు
వుచేఁ దాటించు నెడపఁదడప. క్రీడా.౧౩౬.

౫. భోజనపాత్రము, వంటపాత్రము.

సీ నిగనిగంగాఁ దోమి నిండుబోనముదొంతి
భోజనశాలలోఁ బొసఁగఁజేర్చి.
హర ౨. ౧౨౩.

ఎండి బోనపుజంటు = రాక్షసయోధుఁడు,
పొలదిండి వీరుఁడు

రగడ పెచ్చుమీరిన మంచిజబ్బల రేఁచి
బోనపుబంటు దేఁటిచి అచ్చ రా.యు. ౬౪

జ. బోనకత్తె, బోనకాఁడు, బోనకావడి, బోన
పుట్టిక, బోనముకత్తె, బోనముపెట్టె, బోన
వెచ్చము

బోనముకత్తె=బోనకత్తె. వి (√బోనము)
వంటలక్క.

ఉ ఈనిసువు బోనముకత్తెలకైనఁ బట్టఁగా,
ముట్టఁగ నీమ కృష్ణా ౩ (క ర)

బోనముపెట్టె. వి (బోనము + పెట్టె) తోలు
గప్పిన గుండ్రనిపెట్టె (క ర.)

బోనవెచ్చము. వి (బోనము+వెచ్చము) ఆహార
పదార్థమునిమిత్తమైనవ్యయము.

సీ బోనవెచ్చముఁ గొంచుఁ బోవుకచీదెవిదాదు
లకును బరిధాన మిచ్చి కువల.౪ ౬౧.

బోనాము=బోనము. (ఆహారము, ఆహారపదా
ర్థములుంచెడి పాత్రము)

క. నానావిధపాకములుగ, నానాలుఁగఁ జేసి
నాలుగైదట్టుకలన్, బోనాముదొంతిఁ జేర్చిరి,
మానాత్రసమానుఁడైనకుతు సిరియాలున్.
హర. ౨. ౧౨౨.

బోను. వి (క బోను త. పోన్.) ౧. క్రూర
మృగములుండుటకై చుట్టుకమ్ము లమర్చి చేసిన
ఒకవిధమగుపెట్టె కట్టడము మొదలగునవి.

కగడ ఒకటఁ గస్తురిమెకము లుండుట కొప్పు
నీదంతంపుబోనలు   శుక ౧ ౧౨౩

ఉ బోనున నున్నమత్తహరిపోలిక బ్రాహ్మణ
శాపయుక్తినై తేఁగుచు నొంటఁ జెం
దితఁడు   ఉ ర ౫ ౧౨౩

౨ మృగములు మున్నగవానిని చుట్టి యో
గించు కిపటయ ద్రిమ

క ముచ్చు లిడి యురులు బోనులు నచ్చుట నా
నొగ్గి చనిన నది యెఱుఁగక
ద్వి క ౫ ౨౧౨

౩ బోనపాయ్యి

బోనపాయ్యి. వి (√బోను) టని తీసి
కొనఁ బోఁదగినవి. టిపాయ్యి (శ ర)

బోము. వి బలాత్కారము (శ ర)

బోయ¹ = బోయఁడు, బో(యి)యీ వి
౧ కిరాతుఁడు

సీ సరిబాలవాల్దంటకల లాని పాఱువేసము
గొన్న బోయ మజాలపెద్ద ౦థ ౧౬౦

వ మీ రెక్కడి బ్రాహ్మణులు జన్మాంతరంబుల
బోయలనువారును బోయలైనం దమం రి
దెగఁజూతురే యనువారును
దశ ౬ ౧౨

చ చలనవిహీనవృత్తి నడిగొన్న ర శ డాది
రైనయ య్యలయలర యివ ట దయం
బులు సిగ్గుగఁ జేయుబోయ లటు
కొంతదొడ్డవని వెన్నెల బట్టని కాసినంత
లోపలన కిరంగి పొంగు పసిబాలురచిత్తము
మెత్తచేయఁగన   సౌంద ౨ ౨౧౨
(ఇట కిరాతునివంటివాఁడు క్రూరుఁడు అని
భావము)

౨ మృగయుఁడు వేఁటకాఁడు

క ధర్మనందనుఁ డొక్కబోయం బొడఁగని
దుర్యోధనుండు దొలఁగెం జెట్టుచేమల
వడంగియుండునో మీరు వెలంగునెల
వరయుఁడయు   భార కల్య ౨ ౩౬

క పులుఁగుల వేఁటలు గని పిట్టలు గుల్కఁగ,
మరలఁ దెనుచు బోయలు దెలుపన్
ఉ రా ౪ ౩౭౩

= బోయి పేఁపలుపట్టియు పల్లకిమోసియు
బ్రతుకు నొకజాతివాఁడు. జెస్త

క ఇమ్మేలన మ్మను మీ రమ్మకొనుఁడు
సేయుగాలల కినుటయుఁ గదు కీర్ముమ్మన
హానుకనికిఁ జని యమ్మని కెఱఁగ్గల
జె రలకున బోయల్
భార అను ౨ ౨౬౫

క వలవిఁరి పెలఁదగి గబోయల కేవలదయ్యీ
య నర్సరపతి   భార అను ౨ ౨౭౧

ఉ భూరిజలప్రవాహులగు బోయలఁ బంపెన
శుక ౧ ౩౭౯

గీ గాని రండల మెంతయు బోయలంత
రవి వి ౨ ౪౩

జ బోయతనము బోయనామము బోయనీఁడు
బోయవాంకులు

బోయ². వి బ్రాహ్మణుఁడు (ఇది శాసనముల
కానవచ్చుచున్నది)

ఏ గ్రామో స్మై బ్రాహ్మణేభ్యః
గేభ్యః కౌండిన్యగోత్రేభ్యః ఋట్కార్య
నిరతేభ్యః వచ్చిన్న ంచమహా
యజ్ఞక్రియేభ్యః కటూరవాస్తవ్యాయ గే
అంశే వంగ్రబోయాయ ద్వే కౌశిక
బోయాయ ద్వే న బోయాయ ద్వే
కాశ్యపగోత్రాయ ద్వే కాశ్యపగోత్రాం
కొండిం బోయాయ ద్వే అంశే ఏ
మే తేభ్యః బ్రహ్మదేయమర్యాదయా
సంప్రత్తః కొండలూరు శా A D ౬౭
Ep Ind ౬

అల్లిబోయ ౫-౨ (వృత్తి) చే శా ౪ ౧౧౩
Ep Ind ౫
(ఈ క్రిందిశాసనములందు బోయఁ
అని కన్పడుచున్నది) బ్రాహ్మణు
(బ బోయులు, బోలు)

శ. పినింకకొని వాదిండ్ల చిట్టకొమ్మనబోయని కొడుక్కు-మాలెంప బోయుండు తనపుత్రపౌత్రిక మాచంద్రార్కము నిత్యమాను యుఖండవర్తిదీపంబునకుం బోయంగలవాండు ద. శా. ౪. ౬౯ ౨.

శ వల్లూరి పెదపోతనబోయుని పెండ్లము . కొమ్మనబోయునితల్లి పెదపోతమబోయుసాని శ్రీదాక్షారామ శ్రీభీమేశ్వర శ్రీమహాదేవరకు బెట్టిన అఖండదీపంబునకుం బోయంగలవాండు పందిరపోతబోయుని(వశమున) బెట్టితిమి ద శా ౪ ౧౨౪౯

శ కదువలు పెట్టుకుమ్మరి ఒక్కనికి జీ౧(ము) వడ్లు ఖ ౯. బోయునికి జీతమునకు నెల ఖ ౩ నా చంద్రార్కముగా బోయుణ్డుదేవ, నాయకునితోంట పఱచునేల
ద శా ౪ ౧౨౪౭

శ నానబోల భీమయయుఁ గొమ్మబోల కాటయయుం బెరసినబోలవస(ము)న నిచ్చిన ఎడ్లు ౫౦ ద శా ౧౦౧౦

బోయఁడు. వి బోయ¹
మ. ఈపట్టిఁ డిగ్గినయాయూడ్చఁ బ్రాఁకి కాదె మన కొగ్గంబోయఁ డీ జాలకున్
కేయూ ౩ ౪౭

బోయత=బోయెత(బోయ + త). గ బోయది, కిరాతజాతి స్త్రీ
ద్వి కాయజుమదదంతిగతి నొప్పు నొక్క, బోయత యాయతంబుగ నెలంగ గత్తి
అ మ క ౧ ౪౩ పా ౭ పం
ద్వి తనువు జొమ్మన బోయతను బిట్టుగదిసి, కనుకనిఁ దమకించి కాఁగిటఁ జేర్చి.
విష్ణు పు. ౩. ఆ (శ. ర.)

బోయతనము. వి. (√బోయ) కిరాతత్వము
చ. ఇటువలెనుండి పూర్వకృత మెట్టిదిరో సదయాదయత్వవి,స్ఫుటహృదయంబు వోయి చెనుబోయతనంబున బంధు కోటులన్ ఘటులఁ దొరంగి. ఘటి కా. ౧. ౧౪౫.
(ఇట క్రూరత్వము అని భావము.)

బోయనామము. వి (బోయ + నామము) తిలక విశేషము, కిరాతులు నుదుటనుంచుకొను బొట్టు.
సీ. కొనముక్కు-కడనుండి కొనకెంద్రుకలదాఁకఁ బొందుగా దిద్దినబోయనామము... గి కల చెంచుచేరుబకాఁ డొకండు వచ్చి ...
చంద్రా ౨. ౩౯.

బోయనీఁడు. వి (√బోయ) ౧. కిరాతశ్రేష్ఠుడు, బోయలనాయకుండు (చి ని)
౨ కొమ్మకాఁడు, మాతంగసదృశుఁడగు మనువాఁడు
సీ మాతగసదృశుఁడౌ మనుజుండు తగు బోయనీఁ డనంగిను గమ్మకాఁ డనంగ.
ఆం భా. ౨. ౨౭౯ (క్రొత్త, ప్రాఁత, వ్రాఁతప్రతులపా తగు బోయఁడనఁగను. శ ర., బ్రౌ పా)

బోయబొంకులు. వి బ. (బోయ + బొంకులు) మిక్కిలి అసత్యములు
సీ సత్యభాగము లెచ్చుటఁ గట్టిపెట్టునో బోయుబొంకులె నోరఁ బొదలుచుండు.
వేం. పంచ. ౧. ౪౫౬

బో(యి)యీ=బోయ.(క బోయి మహా., హిం. భోఈ) చేఁపలుపట్టియు, పల్లకిమోసియు జీవించు నొకజాతివాఁడు, బెస్త (శ ర., బ్రౌ) వ్యవ పెండ్లిలో బోయీలకు బత్తెము లిచ్చుట వాడుక.
జ బోయీఁడు

బోయీఁడు. వి (బోయి+ఈఁడు, స్వార్థమున) పల్లకిమోచువాఁడు, బెస్త.
ద్వి మాయావి ఒక్లేకు మల్లయ్య కొట్టు, బోయీఁడు కాచయ్య భూరికోటారి.
ఒస పు ౨. ౪౯-౨. పం.

బోయెత=బోయత. వి. (బోయ + త) బోయది, కిరాతజాతిస్త్రీ.

చ అతినవపల్లవోజ్జ్వలతిరాంబరయా తెలుసంజ
గబ్బిబో,రయెఱ తఱి లేచి వింటఁ గదియించిన
వేఁగురుఁజొక్కుయుంట   హ. స. ౪. ౩౦

బోర. వి. ఱొమ్ము, వక్షము, కడుపు, కుక్షి

చ. పలుకులనేర్పులన్ జిలుగుపయ్యెదజార్పులు
వింతమోడినవ్వులు నలయింపులున్ బెళుకు
బోర యొయారపుఁజూపుసొంపులున్.
కళా. ౧౦౪

సీ ఎడ్డయక్కురవు ఱొమ్మెద బోర యెడఁద
నా వెలయు వక్షము   ఆం భా ౨ ౧౩౪

సీ ఇట్లు గన్పట్టుచు నేతెంచి యంచలు
సరిగడవఁగ బాతి మరలిఁ బోరలు బెట్టగిల
నొక్కకడ వంచి మలపు తిరిగి .
ప్రభా ౨ ౪౨

చ. కనుఁగవ మ్రాన్పడంగ వెఱక ల్విరియంబడి
బోర మోవ నెం,డిన వదనంబులం దెఱచి
పారి ౪ ౨౧

జ బోరగించు, బోరగిఁ, బోరఁ బ్రాఁకుడు

బోరగించు. స క్రి (√బోర) బోరగిలఁజేయు

ఆ కడుపు బోరగించి కన్నులు ముకుళించి, బిఱ్ఱ
బిగిసికొన్న బీదయోగి   వేమ ౩ ౧౯౯.

బోరగిలు(ల్లు). అ క్రి (√బోర) ౧ ఱొమ్ము భూమి మొదలగువానిని అను

ఆ. భూమిమీఁద నిట్లు బోరగిలంబడి, మద్ర
నాథుఁ డొప్పె మానవేంద్ర.
భార శల్య. ౧. ౨౭౬

గీ. స్కంధపీఠంబుమీఁద నాఁగలి దగిల్చి, కిట్టి
పగతుని నిల బోరగిలఁబడంగఁ, గ్రుమ్మి
హరి ఉ ౧. ౧౩౪.

రగడ. వెలఁదులెల్ల నీఁదులెల్ల వెడల నొల్లదాయె
నొకతె, పొలది ప్రల్లదములఁ జల్ల బోరగిల్ల
మోఁద నొకతె   రా వి ౩. ౧౨౧.

ఆ బాల్యమునను దల్లిపజ్జకుఁ జనుదెంచి, ఫలము
మొదలు దృష్టిఁబడ్డ వేడ్కఁ, దమ్మటంచు
వగచి తేకున్నఁ బుడమిపైఁ, బొరలుచుండు
జగము బోరగిల్ల. శేష. ౩. ౧౦౫. (ఇట
వ్యత్యస్తముగు అని అర్థము)

౨. ఱొమ్ము భూమి మొదలగువాని తాఁకు
కొనునట్లు పరుండు.

సీ. బాలుపోరఁగా బోరగిలి పాన్పుబాల్గంటాల
లకున వచ్చుచు మెలఁగి మెలఁగి.
హరి పూ. ౫. ౧౯౦

ఉ. భూరమణాత్మజుండు నునుఁబొత్తులలోఁ
దలయెత్తి యాడుమన్, బోరగిలంగ నేర్చుఁ
బువుఁబోణులు లోలలు పాడ .
చంద్ర. ౧ ౧౦౪

గీ ధాతగంధామోదశీతలస్తనములు వొందఁ
గౌఁగిళ్లతో బోరగిల్లి   అమ. ౨ ౬౧

బోరన. అవ్య (ద్రు శీఘ)ముగా (రూ, భోరన)

క ఈరథికులు తన నిమ్మెయిఁ, బోరికిఁ దఱ
మంగఁ దాను బురికొన కీచటం, గౌరవపతి
డాఁగినగతి, బోరనఁ జని చెప్పవలయు
భూనాథునకున్.   భార. శల్య. ౨ ౩౪.

క మనుకేశ్వరులెల్లను బో,రన దమయంతీ
స్వయంవరమునకు నొప్పం, జనుదెంచిరి
భార అర ౨ ౨౯,

చ . నోర మంటలుం, బొగలును గ్రమ్మ దేర
మును బోరన మృత్యువు వచ్చి తాఁకినన్.
భా. రా యు ౧౪౭౨

౨ వెంటనే, తత్క్షణము

క. బృం,దారకమునిబృందస్తుతి, బోరన తా
నగ్నిసూక్తములతో నెసఁగెన్.
భార. ఆది. ౨. ౩౭.

ఉ లంకఁ గాల్చి తా,బోరన వార్ధిఁ గ్రుంకి తెసఁ
బోరు వియద్గతి రాము పాలికిన్.
పద్మ. ౭. ౧౯౭.

3 అధికముగా, ఎక్కువగా.

మ .ఆస్తీకమునీంద్రు నందులసదస్యుల్ సంతసం
బంది బో,రన గీర్తించిరి సంతతస్తుతిపదారా
వంబు రమ్యంబుగన్ భార.ఆది.౨ ౨౩౫.

క. బో,రన నయ్యుత్సవమునఁ బొగడెడి
జనముల్.   హరి. ఉ. ౩. ౨౧౯

౪ సంపూర్ణముగా.

ఉ.. వారకింపాంచరిత బోరన వినిపింతు,
విసుము చిత్తగించి వనజనయన.
పద్మ. ౩. ౨౯.

బోరప్రాఁకుడు. వి. (√బోర) ఉరగము, పాము.

గీ. పడలు పడనికడింది దొసఁగుగయాళి, బోర
ప్రాఁకుడుఁగొలముల పులుఁగుఱేఁడ
అచ్చ రా. బాల ౬౩.

బోరు. వి. ౧. రక్తము వెం॥ స్రవించుటయందగు ధ్వని, అట్టిధ్వని కనుకరణము

సీ కొండఱేఁ గల్లుగాన్గులఁ బెట్టి రక్తము
లోఁ్బోరున వెడలంగఁ బొంకమణఁచి
పానందో. ౩ ౧౫౪.

సీ. తనుఁ దలంచినవేళ ధరణీధరకుమారివాలిఁద్లు
బోరునఁ బాలు గురియు శుక ౩, ౪౪౩.

౨. భేరి మున్నగువాద్యముల ధ్వని, అధ్వని కనుకరణము.

గీ తంచునిస్సాణములు బోరుకలిగి మ్రోఁచు
రుక్మా ౫ ౮౭

౩. పంది వెం॥ రొప్పుటయందగుధ్వని కనుకరణము

ఉ కోఁజఁబచర్చి చి కనుగొల్కుల నివ్వెర
లొల్లి నల్కఁపై, బోరన రొప్పపైఁబడిన ,
శుక ౧ ౧౭౯

విణ పెద్ద (ఇది తలుపుపదముతోఁ గూడియే కానవచ్చుచున్నది. (చూ. బోరుతలుపు)

జ బోరుకలఁగు, బోరుకోను, బోరుకొలుపు, బోరుతలుపు

బోరుకలఁగు (బోర్కల్గు.) అ క్రి (√బోరు) శబ్దించు.

క ఓడుగులచప్పుడు పడువునఁ, గడు రొప్పెడు
కొంకపుగద్దికల కలఁగక రయ్యే,కడల వెడలంగ
నీయక, పొడువఁగ నారవలి నింగి బోరు
కలంగెన్ యయా ౨ ౨౭.

గీ. బధిరతావృత్తి పెనపిరి మధువిరోధి,విధు
కళాధరవేధ లక్ష్వేళలందు, రఘుమహారాజ
చైత్రయాత్రా విచిత్ర,భూరి,భేరీనినాదంబు
బోరుకలఁగ ఇందు. ౧. ౧౯౭

సీ తోరపై మంగళతూర్యఘోషంబులు భూన
భోంతరముల బోరుకలఁగ. దశా. ౬. ౨౯.

మ పారి నంభోనిధి గుబ్బుగుబ్బు రనుచున్
బోర్కల్గ దేవాసురుల్, ఖరశారోన్నతి
గల్గి దర్బిరి సుధాకల్లోలినీవల్లభున్
వీర. ౩ ౨౧౦

బోరుకా(ర్కా)డించు. స క్రి (√బోరుకాడు) బోరుకాడఁజేయు, శిశువులను స్నానము చేయించు

ద్వి ఆకాంతాలలామ, యనువొందగా బోరు
కాడించి కూర్మి, యునుమడింపంగఁ జ
న్నిచ్చె ద్వి పగమ ౨ ౬౭ పా.

శా ఆశా నాతో లిచూలుబిడ్డనికి బోర్కాడించి
నే నూఁకా,కాలామధ్యవికాంతల్పగతనై చ
న్నిచ్చి నిద్రింప భాగ ౧౦ ఉ ౩౧

క పలుపలుంద ళయుంటే తగ, న్నలుఁగిడిదోయుక్ల
జలమునన్ బోర్కాడించి లలిం జన్ని
చ్చుచు కవా ౬ ౧౯౩.

బోరుకా(ర్కా)డు. అ క్రి (బోరుకు + ఆడు) (శిశువులు) స్నానముచేయు
(చూ. బోరుకాడించు)

బోరుకు(ర్కు). వి (శిశువులను చేయించు) స్నానము

సీ . నందు,బాలఁతి వేడుక బోర్కుఁ బోయు
ప్రేఁతలఁ జేరి వాదిత్రగీతారవంబు పెలఁగ .
భాగ ౧౦ పూ ౨౪౮.

జ బోరుకాడించు, బోరుకాడు

బోరుకోను. అ క్రి. (√బోరు) బోరుకలఁగు, మ్రోఁగు.

చ. తరుణులు చేరి అనివారితమంగళవాద్యని
స్వనో,త్కరములు చాల బోరుకొనఁ
గ్రక్కున నారతు లెత్తి రయ్యెడన్.
చంద్రి. ౬. ౩౨.

చ. శంఖమర్దళమురజాదివాద్యనినదంబులు
బోరుకొనంగఁ జారణుల్ ఎలుమలుకొంచ
గాఁ దనికిఁ బాశహరుం డెరుడెంచుచున్న
డన్ ఉ రా ౪ ౩౨౨

గీ. భేరి మొదలగువాద్యము ల్బోరుకొనఁగ
రాధి ౧ ౨౯ (శ ర పా భోరుకలఁగ
మద్రి పా)

బోరుకొ(లుఫు)ల్పు స క్రి (√ బోరుకొను) గొప్పధ్వనిచేయు
సుగంధి భూరిభేరికా వం బ బోరుకొల్పి టు
లోం కారినాద మొప్పా ౨ తగఁ గుమార
యంతటన్ నతారా ౧ ౧౨౩

బోరుత(ర్త)లుపు వి (బోరు+తలుపు) రా
గృహాము మన్న లాాటిట ఎగ
జైక్కుతలుపు

సీ. పవడ ప్రఁజవు ంల కి లా ్పది చి తెమ్మ
కేం ల బోరుత ప్ర లె్త గ విమ గ ధప్ప
ల వనిజే ల వ వా గా కి
యారం మరే ఁబూా చేసిరి ఁ రభూరు
వాముల ను ౨ ౧ ౦

శ. వాటు తమాలవాకత బోరుతలుపు పెట్టి
నవయ ల ఒవకి తా ర రని ఎడిలము
సేయుచు నాయ డనిరి వ చి ర న ధ
ములోన్ శ ౬ ౧౪౧

౨ న తంబు కి్ల వగ బు ని బో
ర్తలుఁ వలంబ సేయు ను ని బు బు
వరిను రి ంగన్ ఁవ —

సీ. ఒలుకి చుగుల బోర్త ల తీసె వ కలి
డవ చావడియు వ క శమిత్ప్రత్ర
ములు పెట్టు గ ప్రయు ౨ కి యమరఁ గాపుర
ముండ నయ్యగ్ర ండు వాంస ౨ ౧౩౪

బోరున=బోరన అవ్య్య (ద్రు శీఘ్రముగ

శ. ఈరెండ ను నావడిక బోరందగినయవి
సత్రకోణములఁ గృపా ర బు దొర గ
నీవె బోరున నన భర్తకల్పభూరుహ మ బ
టన్ కాశీ ౧ ౨౫

ఉ. నిద్దుర రాక యక్కపిమరీచి ప్రౌఢద
యింపఁ గాల్యవిధి బోరునఁ దీర్చి వివాహా
కాంక్షిరై సమీర ౨ ౫౧

చ. ఇట్లను మదిలోఁ గరంగి రవిశాగ్రణి
యాశరభోరు బోరునన్ విజ వి ౧ ౧౦౩

బోరులు వి బ (త పారివాల్) బోరుగులు
(బొమురలు)
సీ. బోరు లనంగను బొరుగు లనంగను ధానా
సమ త్వరై తనరుచుండు
ఆం భా ౨ ౨౭

బోరువ వి (బోరు+వ) ౧ ధ్రవిశేషము ఒక
ఒ తిద్దె ద్ద (శ క బ్రా)
రెయు వి దూది మొగ చాని మూట
తము త్న రెం కు బోంము లాత
రా ణ క ర్లై వెలయు
వాం ౫ ౯౪
ఒ బోరవ పా

బోరెముతోకు (+ పోతు) బోర
వ వె గా ప కొ్వవవఁడు
ము
(ర్యగ) గు బోరెముపాతు (బోరం
గొ బ డివ బ న శ ర)

బోర్లం బ లక్రీడావిశే ము

బోలు ణ (కి పా్ త పోల్) లో ల
కుమివి మ లే గిల్లగ నుండునది
ఉదా బోలుపెదుబ బోలుగావాలు బోలుకడి
యములు మొ॥
ద్వి. బోలసొమ్ములు లక్క పాదువులు గా
జాలమాయ పసిండి జలపోనములు
ద్వి గారిశ్చ ఉ ఇ ౨౧ పం
జ బోలుపోవు

బోలుపోవు అ క్రి (బోలు+పోవు) ఛేదింప
శక్యమగు
గీ. అనఘ యాగవంశ మత్యంతవృద్ధిఁ బొంది
యింద్రాదిసురులచే బోలుపోక యున్న
వి పు రా ౨౨౪

బోలె. వి. ౧. కుండబొచ్చె.

క. మ, మ్మేలాగున రక్షించెదో బోలెఁడు
సుడిగలుగువారు పుణ్యముచేతన్
చంద్ర వి. ౩ ౪౭. ('బోలెఁడు = మిగుల నధికము' అను నర్థమున తఱచుగా వాడఁబడును)

గీ. తనరును గరోటి కప్పెర పుఱ్ఱె పుట్టిపుచ్చె
యనఁగను దగు బోలె గొచ్చె బోఁకి, పెంచు
పెంచిక పెంచి పెంకం చనంగఁ, దద్విశే
షాఖ్య అం భా ౨ ౨౩౩

౨ ఓటికుండ (శ ర) ౩ కత్తి పాల, కక పాల, సన్న్యాసుల చంకను ధరించు పెంచి

సీ బోలె నాఁగను గకపాల నాఁగను భిక్ష
పాలాహ్వయంబుగాఁ బరగు
అం భా ౨ ౧౪౪

బోలెము¹. వి వేగము

క అలోనఁ జంద్రహాసుఁడు, మేలుకనుచు
నపుడు తత్సమీపసరఃప్రక్షాళితముఖుఁడై
చనఁగని, బోలెమునఁ గదిల్చి సారముఁ బ్రవే
శించెన్ జై భా. ౮ ౪౯

బోలెము². వి వేఁటకుపయోగించుసాధనవిశేషము.

మ గళభాగమ్ముల బోలెము లో దలఁ ఒక్క
మ్ముల్ వలగ్నస్థలంబుల నెంలే గడి తోళ్ల
నంట మెఱయన్ చంద్రా ౨ ౧౦౪

బోళము. వి (సం బోలః) ౧ వృక్షవిశేషము

సీ భూతాంకుశ మశోకభూర్జపత్రమ్ములు బోళము
మంకెన పులుసు గొంగ, రేఁగు
వాఁస ౮ ౧౧

౨ గంధరసము

ఉదా. బోలెంతబోళము.

సీ. అన్నభేదియు వస యక్కలకఱ పంచలవణ
చవ్యములు బోళము మణిశిల
హంస. ౨ ౨౨౪.

బోళా. విశే. (హిం భోలా) అమాయకుఁడు, కపటములేనివాఁడు. (శ. ర.)

వ్యవ. అతఁడు పట్టిబోళావాఁడు.

బోసి. విశే ౧. దంతములులేనిది.

గీ బోసినోటను దమలంబు బూని యిటుల,
విటులఁ బలుమాఱు నగఁజేయు వృద్ధవేశ్య.
రా. వి. ౩. ౪౧.

౨ అలంకారశూన్యము, నగలులేనిది

ఉదా బోసిచెవులు, బోసిమెడ మొ॥

ఆ ముక్కులేని బోసిమొగమున వాడలెడి, నిడుద
యూర్పుతోడ నెత్తురొలుక విక్ర ౪ ౧౭౦
(ఇట నాసారూపమగు భూషణములేనిది అని భావము)

బోసిపులి = పండ్లులేనిపులి, చడిచప్పుడు కాకుండ పరధనము నపహరించువాఁడు.

(వ్యవ) అయ్యో! అతఁడా! బోసిపులి

బోసిపుచ్చు, బోసిపడు, బోసిపోవు

బోసిపుచ్చు. స క్రి (√బోసిపోవు) బోసియగునట్లుచేయు

సీ పటుచపేటంబునఁ బండ్లు డుల్లఁగ మొత్తి
యాహార్యవదనంబు బోసిపుచ్చె
కాశీ. ౨ ౭౮

బోసిపడు. అ క్రి (బోసి + పడు) పండ్లులేనిదియగు, దంతశూన్యమగు

సీ ఎగ్గోటన వేఁడియొండఁ బండులు రాలి
యాహార్యవదనంబు బోసిపడియె
భీమ ౩ ౩౪

బోసిపోవు. అ క్రి (బోసి + పోవు) దంతాది శూన్యమగు, పండ్లు మొ॥ లేనిదియగు.

సీ యాహార్యవదనంబు బోసిపోయినయట్లు
విఘ్నునిచక్రంబు విఱిగినపుడు భీమ. ౬.౪౪.

ద్వి పుటములతో ముక్కు బోసిపోఁ గఱచి,
పటుగతి మీఁదికి భానుజుం డెగయ.
రం. రా యు. ౮౧౨. పా. ౪. పం.

బోసేయు. స క్రి (బోనము + చేయు) భుజించు, తిను (వృత్తిని వర్ణలోపము.)

ద్వి సిరి గల్గితేని బోసేయుట గాక, [illegible]
గంతులపెట్ట నొప్పునే యిట్లు.
అ. మ ౯. ౧. ౩౫. పా. ౨౫. పం.

గీ. తెచ్చి సుఖమతి యను నామధేయమునను, బఁగుఁబ్రియురాలిచేతి కేర్పడఁగనీయ, నాఁటి పెన్నఁబు సంకటి యంబలియును, జేయ సవరేయివేళ బోసిపోవు హంస. ౪. ౩౨.

బౌ

బౌద్ధము. సం. వి. అ. న. బుద్ధునిచే రచింపఁబడిన నిరీశ్వరశాస్త్రము.

బౌద్ధుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) బుద్ధునిమతము నవలంబించినవాఁడు.

బౌద్ధులు మాధ్యమికులు, యోగాచారులు, సౌత్రాంతికులు, వైభాషికులని నాలుగుతెఱఁగులు. వీరలు క్రమమున సర్వశూన్యత్వము, బాహ్యశూన్యత్వము, బాహ్యార్థానుమేయత్వము, బాహ్యార్థప్రత్యక్షత్వమును నవలంబించువారు (కల్ప.)

బౌధుఁడు. సం. వి. అ. పుం. బుధునిపుత్త్రుఁడు, పురూరవుఁడు.

బ్ర

బ్రఁచు. అ. క్రి. లేనినిందమోపు.

ద్వి. ఎందున నిది పాప మీపాపఫలము, బ్రఁచిన జనులకో పార్థివేంద్రునకో
రం. రా. ఉ. ౧౨౪ పా. ౧౧ పం.

బ్రక్క = బక్క. విణ. ౧. కృశుఁడు, చిక్కినవాఁడు. ౨. దీనుఁడు.

సీ. అబ్రహ్మణ్యములోన వైచికొని సవ్యాయంబున నృత్యుస్తతన్, ఈబ్రక్కన్ ద్విజుఁ జూడరయ్య పథవా రీరంగధర్తంచు. ఆము. ౬. ౧౦౭.

బ్రతతి. సం. = వ్రతతి, లత.

బ్రతికించు = బ్రదికించు. స. క్రి. (√బ్రతుకు) జీవింపఁజేయు, బ్రతుకునట్లుచేయు.

చ. అ, చతురత్వం బిటఁ గొంత గానఁబడె నీ చంద్రాననం జూర్చి వన్, బ్రతికింపంగదె ముద్దుఁగీరమ .. విజ. వి. ౨. ౧౪౪.

క. పితరదొర కేటఁ గ్రాటన్, జతనంబునఁ దివిజు మిగుల జడుపున నొదలన్, ఘతగుడుచు తపసిబిడ్డని, బ్రతికించి యసంబు గన్న బల్లిదు నకోగిన్ నీలా. ౧. ౨౨.

బ్రతుకు = బ్రదుకు. అ. క్రి. జీవించు, సుఖజీవనముచేయు.

గీ. ఎవ్విధంబైన నేమి నీవిపుడు తిరుగ, బ్రతికివచ్చితివి ఇందు. ౪. ౪౯.

క. గాండీవము నీచేతిది, పాండవునిన్ జేరఁబట్టి బ్రతికితిమి మనుచ. ౩. ౪౪.

గీ. వాద కేమాయె నన్న భూవరునిపక్ష, పాతపాదాసరికిఁ గల్గి బ్రతికె ననెడు, వారు ఆము. ౪. ౭.

వి. ౧. జీవనము, సుఖజీవనము.

క. ఇటువెట్టుదువే యిఁక నీ బ్రతుకు ఒయల్లాను నాలిపయ్యెరకుత్తా నీలా. ౩. ౨౪

గీ. మానుపిల్లలజన్మంబు మేలనంగఁబడును పరికింప విషములో బ్రతుకుగాదె దశా. ౧. ౧౩౭

గీ. తోఁచు జీవమ్ముగను మనుట, మనికి బ్రతుకు బ్రదిమి యన అం. భా. ౨. ౨౨౭.

క. తనబ్రతుకు భూమిసురులకుఁ, దనబిరుదులు పంటవంశధరణీశులకున్, దననయము భూమిప్రజలకు ననవేమన యిచ్చెఁ గీర్తి నధికుండగుచున్ వి. పు. ౧. ౩౦.

౨. జీవనోపాయము, బ్రతుకుఁదెరువు.

క. పెలఁకువ లధమాధమములు, పలుకు లసత్యములు లేవు పౌరుషములు నేర్పులు రిక్త బ్రతుకులు తఱుచు గలవని చెప్పంగ రాదు కలియుగ వేళన్. వి. పు. ౬. ౩౯౭

సా: మెతుకువోయిన బ్రతుకువోవు ననుకొనుట. (పరమలుబ్ధుఁ డనుట.)

౩. స్థితి, ఉనికి.

చ. ఈ జగములపుట్టువుం బ్రతుకుఁ జావును నీవలనన్ స్వభావమై, తగడినరాజితాదిక మనీయగుణత్రయి చేష్టితంబులు ... వి. పు. ౨. ౬౯.

జ: బ్రతికించు, బ్రతుకుమందు.

బ్రతుకుమందు. వి. (బ్రతుకు + మందు) సంజీవనౌషధము.

సీ. అనిలజాండు .బ్రతుకుమందులనగమును
దెచ్చి . . (రామయశార్థమున.)
రాఘవ. ౪. ౨౩౯.

బ్రదికించు = బ్రతికించు. స. క్రి. (√ బ్రదుకు) జీవింపఁజేయు.

మ. హృదయాహ్లాదకరుండు విక్రముని నిన్నే
కాంతదుర్గంబులో, బ్రదికింప న్మదిగోర
ధర్త . దశకు. ౨. ౪౧.

ద్వి. పదముల వ్రాలి భూపాలబాలకుని, బ్రది
కించి నానిందఁ బాపి రక్షింపు.
ద్వి. హరిశ్చ ౨౬౮౫

ద్వి అదిగాన మమ్ముదయామతిఁ జూచిఁ బ్రది
కింపవే యని ప్రస్తుతింపంగ.
బస. పు ౫ ౬౭౩. పం.

బ్రదిమి. వి. (బ్రదుకు) జీవనము.

గీ...తోఁచు జీవనమ్ము వనుమనుట, మనికి
బ్రతుకు బ్రదిమి యన . .
ఆం. భా ౨ ౨౨౬.

గీ. అరయఁ గారణ మించుకన్తైన లేక, వలము
గలవాఁడుబడుగైన వలము లేనివాఁడు వల
మైనఁ దెలియంగవలయు వాని, బ్రదిమి
యెనిమిదినెల లోట భవ్యమతులు.
శివయోగసారము. ఉ ౨. ఆ (శ. ర)

బ్రదుకు = బ్రతుకు. అ. క్రి. జీవించు, మను, సుఖజీవనము చేయు.

చ...మానినికిం దనుఁదాన కాచితో, వొదవిన
దానఁజేసి సభ నొచ్చెము దక్కినఁ బాండు
నందనులో, బ్రదికిరి గాకయర్యోడరు రాచ
కొమారులు కోర్చునట్టిదే.
భార. ఉద్యో. ౧. ౩౪౭.

సీ. [illegible] నైన బ్రదికిపోవఁగ నీని
కార్యంబు ... దశకు. ౧. ౬౬.

ద్వి. బ్రదుక నొల్లకయున్నఁ [illegible] నీవు, కద
నంబు నాతోడఁ గావింతుఁగాక.
రం. రా. ఉ. ౬౧. పా. ౨౭. పం.

శా.. రోఁలా వాలాయము సేయఁగా బ్రదుకు
నీ వాచారవంతుండవై. మనుచ. ౩. ౯౪.

చ. బ్రదుకుము విక్రమార్కనరపాలక దిగ్విజ
యంబు చేసి .. విక్ర. ౧. ౨౦౩.

సా బ్రదుకు జీవుఁడా! (కష్టములు తీఱినవి అను
భావమున నిది వాడఁబడుచున్నది.)

బ్రదుకుజీవనమని బ్రాహ్మణుఁ డట్టిమొద
వులఁ గొన్న రాముఁడు చోద్యమంది.
రం. రా. అయో. ౧౦౭. పా. ౮ పం.

వి జీవనలు, మనికి, సుఖజీవనము.

గీ మనుబు నజాఁడు మున్నుగ మహామూర్తి
విష్ణు, నుదరదేశంబు సొత్తురు బ్రదుకఁ గోరి.
హరి. పూ ౧. ౧౬౧.

ఆ బ్రదుకు చేటు పొగడుపడుట దూఱొందుట,
యీఁగి వేఁడుకొనుట.
భార. ఉద్యో. ౨. ౮౯.

క....లక్ష్మీహృదయేశుఁడు నిను కేడఁగ
బ్రదికితి నీబ్రదుకు బ్రదుకుబలిభూపాలా.
విక్ర. ౨. ౧౫౦.

౨. జీవనోపాయము, బ్రతుకుఁదెరువు.

సీ. పాపాత్ముఁడొకబోయ పక్షుల వధియించి,
తినియును వెక్కమ్మికొనియు నదియు,
బ్రదుకుగా. భార. శాం ౩. ౩౦౮.

క. ఏ పెతిఁగినబ్రదుకేగద, యీనడుమడి యుల్లు
గలిగ నింతటిలోఁ గాం,తా నిక్షేపము
గంటివో .. శుక. ౩. ౨౬౫.

౩. ఆయువు, జీవితకాలము.

సీ. కాకిపిట్టకుఁ జాలఁ గడలేనిబ్రదు కిడి.
సీలా. ౧. ౧౧౧.

జ : బ్రదికించు, బ్రదిమి, బ్రదుకుఁదెరువు.

బ్రదు(తు)కుఁదెరువు. వి. (బ్రదుకు + తెరువు)

౧. ప్రాణరక్షణోపాయము, వృత్తి.

గీ. పాండవులయట్ల రాధాసుతుండును గాదు,
బలుబలిమి నియ్యకొను నీవు బ్రదుకుఁదెరువు,
పట్టు ... భార. కర్ణ. ౩. ౨౮౨.

సీ. బ్రదుకుఁదెరు విది నీకు నీబద్దకైర, ముడిగి నా
మాట వినుము ... రామా. ౬. ౧౬౫.

క. మన కెల్ల బ్రదుకుఁదెరువును, మనమున
కెంతయుఁ బ్రియంబు . .
భా. రా. కిష్కి. ౫౫౧.

(వ్యవ.) వానికేదియు బ్రదుకుఁదెరువుగన్పడలేదు.

బ్రద్ద¹ = ద్రబ్బ, బద్ద. వి. (సం. భిత్తకః.) ౧. శకలము, తునుక.

ఆ. తోఁచు శకలసంజ్ఞ . బ్రయ్య బ్రక్క
బ్రప్పు బ్రద్ద బ్రద్దర పక్షియన
అం. భా. ౧. ౪౯.

౨. చీలిక. (శ. ర.) విణ. పలుచనిది.

ద్వి. వద్దు మొగంబును పలుద చేతులును, బ్రద్ద
చిఱుతొడలు బరదుప్రక్కలును.
పండితా. దీక్షా. ౪౦. పా.

ద్వి. బ్రాయుకట్టినపండ్లు బ్రద్ద చేతులును.
బస. పు. ౩. ౧౧౧౪.

జ. బ్రద్దరి, బ్రద్దలుసేయు.

బ్రద్ద². వి. (సం. క్షేత్రమ్.) క్షేత్రము. (చూ. బ్రద్దలవారు.)

జ: బ్రద్దపరి, బ్రద్దలవారు.

బ్రద్దపరి. వి (√బ్రద్ద²) పేముతోనల్లిన కేడెము.

గీ. వాలెము ల్వెట్టి క్రొంతలు బ్రద్దపరులఁ, గత్తి
గొంతంబు వాడివెట్టఁ గత్తళములు.
ఉ. హరి. ౨. ౯౨.

ద్వి. బరవసంబున వాలుఁబడియున్న బ్రద్ద,పరి
యును గొని శతబలియుఁ దో డెగసి.
రం. రా. యు. ౩౪౫. పా. ౨౭. పం.

బ్రద్దర = బ్రద్ద. వి. (బ్రద్ద¹ + అర. స్వార్థమున) ౧. శకలము, తునుక. (చూ. బ్రద్ద.) ౨. చీలిక. (శ. ర.)

బ్రద్దలవారు. వి. బ. (√బ్రద్ద²) క్షేత్రపాలురు, కట్టికవారు.

ఉ. బ్రద్దలవారిఁ గన్గొని పురంబున వారవి కుంత్ర
పిద్దురా, పెద్దలవెల్ల విచ్చుటికిఁ విల్వఁడు
పొందము ... చెన్న. ౫. ౨౩౫.

ద్వి. తనచేవఁ గూర్పు బ్రద్దలవారిఁ బనిచె.
రం. రా. యు. ౩౩౫. పా. ౩౦. పం.
(ప్రధానులఁబనిచె. ప్రా. ముద్రి. పా.)

చ. సిరులఁదనర్పుదివ్యసభఁ జేరఁగవచ్చి పరాకు
జెయ్య రొ,చ్చురిక యవలోయటంచు సరస
ధ్వనితో నిరుకంకలన్ బరా,బరు లొన
రించుచుం బసిఁడిబ్రద్దలవారలు దెల్పుచేలు
పున్, దొర లిరుగేలు ఖడ్గములతో మకుటం
బుల నుంచి కొల్వఁగన్ చంద్ర. ౨. ౬౪.

(పసిఁడిబ్రద్దలవారు = కనకవేత్రధరులు.)

బ్రద్దలుసేయు. స. క్రి. (బ్రద్ద¹) పగులఁగొట్టు

చ. అటుల మరుత్తభూవిభునియజ్ఞధరాస్థలిఁ
బావి యార్పుచున్, బటువాకువార్పుటుల్
దిశలు బ్రద్దలుసేయ నజయ్యుఁడై.
ఉ. రా. ౩. ౧౫౩.

బ్రధ్నచక్రము. సం. వి. అ. న. సూర్యచక్రము, రాశిచక్రము. (విల్యమ్సు.)

బ్రధ్నత్వము. సం. వి అ. న. ౧. గొప్పతనము. ౨. బలిష్ఠత.

బ్రధ్నబింబము. సం వి. అ. న. సూర్యబింబము.

బ్రధ్నము. సం. వి. అ పుం ౧. జిల్లేడు. స్త్రీ. ౨. దినము, పగలు. ౩ గుఱ్ఱము. ౪. వృక్షమూలము. ౫. సెరు, బుధ్నము. (శబ్ద.) న. రోగభేదము.

బ్రధ్నుఁడు. సం. వి అ. పుం. ౧. సూర్యుఁడు ౨. శివుఁడు.

బ్రమ. వి. (సం. భ్రమః) మోహము. (చూ. బ్రమపెట్టు.)

జ, బ్రమయించు, బ్రమయు, బ్రమపెట్టు.

బ్రమయించు. స క్రి. (√బ్రమయు) భ్రాంతి నొందఁజేయు, మోసగించు; మోహింపఁజేయు.

సీ. పగలెల్ల పాటల బ్రమయించుచును సందు,
గొందు లెల్ల వెతింగిపోవుచు రేలు, కన్న
గాండ్రగుచు నగళ్ల ప్రవేశించి ...
ప్రభా. ౧. ౧౦౭.

ఉ....కలకంఠి దీని నిం,ద్రజాలము చూపి
బ్రమయించెద నందు. ఉ. శా. ౬. ౪౯.

చ. . . వెల్పుల బ్రమయించు నీచిగురుఁబోఁడి
మనోహరమూర్తిరేఖమున్, వెలితియగుంగదా
యనక ... కాశీ. ౧. ౪౭.

బ్రమయు. అ. క్రి. (√బ్రమ.-సం. భ్రమ్.) ౧. భ్రాంతిపడు.

క. కలగంటినొ బ్రమసితినో, జలకేతనుమాయ
రౌ నిజంబో యని .. వరాహ. ౯. ౧౦౪.

సీ. . ప్రతిబింబ మీక్షించి బ్రమసి యుఱికి.
మనుచ. ౩. ౧౭.

౨. దిగ్భ్రమచెందు, దిక్కు తోఁచకుండు.

క. హిమకరుఁడు గురియుచుండున బ్రమసి
యుడుఁగుదైత్యకోటిఁ బాకాభిహతిన్, సమ
యించె వరుణుఁడు .. హరి.పూ. ౪ ౧౨౪

చ. ఒకకిరివిగాక నీవు నొకప్రెగ్గడవై సభ లుండు
భంగి మా, కొనఁగనివాఁడవై బ్రమసి
యెవ్వరిముందఱ నేమిమాటలో, యిటుచిరి...
ఉ. హరి. ౪. ౧౭౯.

గీ. అమ్మహాకాయుఁ డెదురుగా నరుగుదేర,
బ్రమసి చూచిరి వాసవాద్యమరవరులు.
నైష. ౪. ౫౯

౩ మోహపడు, వలపుచెందు

క ఓమనివర మీదీవన,చే మాఁసైఁ బ్రేమ కొంత
చెడక నిలుచునో, యేకాకాని యింకన్
వర,భామలపోడుముల కితఁడు బ్రమయక
యున్నే. కళా. ౧. ౫౨.

గీ. అందఱను బ్రమపెట్టుచు నవ్వధూటి, యెవ్వ
రికిఁ దాను బ్రమయక యుండనయుండె.
హర. ౬. ౧౦౪.

౪. (కన్ను) చెదరు, మిఱుమిట్లుగొను.

క. కను బ్రమసిక తెరువరి తన, కనపొయింటైన
మార్గమునకు తగ చెంతం,గనవారు చెప్పఁగాఁ
గై,కొనవిరకఁ దగిన చెంటమం కోర
పోటా. భార. ఉద్యో. ౨. ౨౮౦.

౫. మోసపోవు.

ము. మదుజాలిన్ సుతిదప్పి కార్పణ్యము వల్మి
ఱట్టు నిర్లజ్జుఁడై, గతికన్ నీటుగుచేటియుద్ద
రులమున్ గాంక్షించుచునాఁ జెయ్యనై పుర ని
యుద్ధమసుద్ధమన్ బ్రమసి రా రా పోక
గాదించె... పం. రా. ౫. ౩౯.

బ్రమరి¹. వి. ప్రదక్షిణము.

క. ఉన్న నది బాపుగాఁ గాని, యన్నరభోజ
నుఁడు దుర్మదాంధుండై కా,ర్యోన్నతి
వార్చి బ్రమరిగాఁ జన్నరుండం దలిసి కోప
సంరంభమునన్. నిర్వ. ౧౦ ౩౦.

జ: బ్రమరితిరుగు, బ్రమరివాఱు.

బ్రమరి². వి. మూర్ఛ.

సీ. సొరుగు సొలపు సొమ్మ సొలిమిడి సోలు
సు,మూరకము బవిరి మైమఱపు బ్రమరి,
యనఁగ మూర్ఛాహ్వయం బలరారు
చుండును .. ఆం భా. ౨. ౨౨౩.

బ్రమరితిరుగు. అ. క్రి. (బ్రమరి¹ + తిరుగు) చుట్టి
వచ్చు, చుట్టితిరుగు

అ. అర్వురను గడంగి హయముల డిగి, పటు,
ఖడ్గదీప్తు లడరఁ గదియుటయును, బ్రమరితిరిగి
వారిఁ బంట్రెండుదునియలు, సేసి క్రీడికొడుకు
చెలఁగి యార్చె. భార. భీష్మ. ౩. ౯౪.

౬ ఎత్తినగద లంకించియు, మత్తించియు బ్రమరి
దిరిగి యడిచియుఁ బయిపైఁ, నొత్తియు .
ఉ. హరి. ౩. ౬౨.

సీ. మరుఁడు ప్రైచినప్పైఁడిమారుపు బొంగరమట్లు
బలుఁదిడి గిఱ్ఱున బ్రమరిదిరుగు.
మల్లుపు. ౪. ౬౫.

బ్రమరి(రులు)వాఱు. అ. క్రి. (బ్రమరి¹ + పాఱు)
చుట్టుతిరుగు, బ్రమరిదిరుగు.

అ. అర్చి చెత్తురుట్ట నమ్మస్తకము నట్టి,కొని
యుతం డుదాత్తఘోరభంగి, బ్రమరివాఱి
మరుస్త పొలప వరదంబు,నంతు వైచి యుట్టు
లనిరొ నభవ. భార. ద్రో. ౫. ౨౦౫.

చ. కెలంకుల మింక లంక నని కేళ్బులు బింప్రముల
దిక్కులార్పులం జెలఁగఁ జేయుచున్
బ్రమరివాఱుచుఁ గేరుచుఁ గ్రొవ్వు చూపుచున్.
భా. రా. యు. ౨౭౪.

చ. ఘుమఘుమలఁగ నింగికిన్ జెగడి కన్నెని
ప్రాంతములఁ గూలఁద్రోచుచున్, బ్రమరలు
వాఱుచున్ దెసలు భ్రమ్యఁగ నార్చుచు...
భా. రా. సుం. ౫౫౩.

బ్రమపెట్టు. స. క్రి. (బ్రమ + పెట్టు) మోహింపఁజేయు, మోహపెట్టు.

గీ. అందఱను బ్రమపెట్టుచు నవ్వధూటి ...
హర. ఉ. ౧౦౪.

బ్రమ్మి. వి. (సం. బ్రాహ్మి.) ఒకవిధమగు కూరాకు మొక్క, పొన్నగంటికూర. (పామిదచెట్టు అని శ. ర.)

బ్రల్లు. వి. విఱుగుటయం దగు ధ్వని, అధ్వని కనుకరణము.

ఉ. రావి కడిందికొమ్మయును బ్రల్లునఁ గూల్చెద
వేసు బోవుచున్. పరమ. ౫. ౨౨౮.
(బ్రల్లన. శ. ర. పా.)

బ్రసి. సం. వి. ఈ. స్త్రీ. = బృసి. (వై. ని.)

బ్రహ్మ. సం. వి. న్. పుం ౧ హిరణ్యగర్భుఁడు (నవబ్రహ్మలు - భృగువు, పులస్త్యుఁడు, పులహుఁడు, అంగిరసుఁడు, అత్రి, క్రతువు, దక్షుఁడు, మరీచి) ౨. బ్రాహ్మణుఁడు ౩ ఋత్విగ్భేదము. ౪ బృహస్పతి ౫ (జ్యోతి) విష్కంభాది యోగములలో నిరువదియైదవది

బ్రహ్మకన్యక. సం. వి అ స్త్రీ ౧. సరస్వతి (త్రి ని.) ౨. బ్రహ్మిలత

బ్రహ్మకమ్మి. మి. వి ఉత్తరపుకట్టు, రెండు మూఁడు గుడ్డముక్కల నొకటిగాచేర్చి అడ్డముగా కుట్టినపట్టి పెద్దకట్టు.

సీ. తడిదోవతి తిమ్మన్న నడిమికి నడఁచుంపఁ
గట్టుకోఁబడె బ్రహ్మకమ్మి వైచి.
వై. భా. ౪. ౭౪.

సీ. క్రొక్క త్రేలావెలుకుంటై బ్రహ్మకమ్మల
చించి దోవతి ముడికిరలత. వరాహ. ఉ. ౧౪.

బ్రహ్మకళ. సం వి అ. స్త్రీ. (మనుష్యుల హృదయమందు వసించెడు) చైతన్యశక్తి.

బ్రహ్మకాష్ఠము. సం. వి. అ. పుం. పట్టాపురుగ
చెట్టు (విల్యమ్సు., ఆ. ని.)

బ్రహ్మకుండము. సం. వి. అ. న. బ్రహ్మచే
నిర్మింపఁబడిన ఒకానొక సరస్సు.

బ్రహ్మకుశ. సం. వి. అ. స్త్రీ. జీలకఱ్ఱ.

బ్రహ్మకూటము. సం. వి. అ. పుం. ౧. ఒకా
నొకపర్వతము. ౨. బ్రాహ్మణులసమూహము

బ్రహ్మకూర్చము. సం. వి. అ. న. ౧. ఒకానొక
వ్రతము

శ్లో. అహోరాత్రోషితో భూత్వా పౌ
మాస్యాం విశేషతః, పంచగవ్యం పిబే
త్ప్రాతః బ్రహ్మకూర్చ మితి స్మృతమ్.

౨. కుశోదకము.

బ్రహ్మకైవర్తము. సం. వి. అ. న. అష్టాద
పురాణములలో నొకటి.

బ్రహ్మకోశము. సం వి. అ. పుం. వేదభాగము
(విల్యమ్సు.)

బ్రహ్మకోశి. సం. వి. ఈ. స్త్రీ. అజమోద, ఒ
విధమగు ఓమము. ‡. (రా. ని.)

బ్రహ్మగంధము. సం. వి. అ. పుం. బ్రహ్మకు

బ్రహ్మగర్భ. సం. వి అ. స్త్రీ. అజగంధ
వాయింట. ‡ (రా. ని.)

బ్రహ్మగర్భుఁడు. సం. వి. అ పుం ౧. కుమా
స్వామి. (వై. ని) ౨. న్యాయాధికారి
(విల్యమ్సు)

బ్రహ్మగాయత్రి. సం. వి ఈ. స్త్రీ గాయ
భేదము.

బ్రహ్మగిరి. సం. వి. ఇ. పుం. ఒకానొకపర్వతమ

బ్రహ్మగోళము. సం. వి. అ. పుం. బ్రహ్మాండమ
ప్రపంచము.

బ్రహ్మఘాతకుఁడు. సం. విశే. (అ. ఆ. అ
బ్రహ్మహత్యచేయువాఁడు.

బ్రహ్మఘాతిక. సం. వి. అ. స్త్రీ. పూతిక, నెవి
యడుగుచెట్టు.

బ్రహ్మఘాతిని. సం. వి. ఈ. స్త్రీ. రెండవనాఁటి రజస్వలా స్త్రీపేరు.

శ్లో. ప్రథమేఽహని చండాలీ ద్వితీయే బ్రహ్మ
ఘాతినీ.

బ్రహ్మఘోషము. సం. వి. అ. పుం. ౧. విషము (వై. ని.) ౨. వేదము. (విల్సను)

బ్రహ్మఘ్నుఁడు. సం. విశ. (అ. ఆ. అ) బ్రహ్మఘాతకుఁడు.

బ్రహ్మచక్రము. సం. వి. అ. న ౧. సంసారచక్రము. ౨. డోలాచక్రము.

బ్రహ్మచర్యము. సం. వి. అ. న ౧ వేదాధ్యయనముకయిన నియమము. ౨. నాలుగాశ్రమములలో మొదటియాశ్రమము

బ్రహ్మచారి. సం. విశ. (న. ణీ. న.) ౧. వేదాధ్యయనమునకయి వ్రతమాచరించువాఁడు. ౨ బ్రహ్మచర్యాశ్రమమును స్వీకరించినవాఁడు. వి. న. పుం. కుమారస్వామి. (వై. ని.)

బ్రహ్మచారిణి. సం. వి. ఈ. స్త్రీ. ౧. దుర్గ ౨ భార్గి, బారంగి. ౩. బ్రాహ్మీశాకము ౪ వారుణీవృక్షము.

బ్రహ్మజము. సం. వి. అ. న ౧. మోక్షము పుం. దేవతలలో నొకతెగ (విల్సను)

బ్రహ్మజజ్ఞుఁడు. సం. వి అ. పుం సమష్టిస్థూలదేహాభిమాని, విరాట్టు. (కల్ప.)

బ్రహ్మజట. సం వి. ఆ. స్త్రీ దమనకము కి

బ్రహ్మజామలము. సం. వి. అ. న. = బ్రహ్మయామలము.

బ్రహ్మజీవి. సం. విశ. (న్. నీ. న్.) వేదముచే జీవించువాఁడు.

బ్రహ్మజుఁడు. సం. వి. అ. పుం. హిరణ్యగర్భుఁడు.

బ్రహ్మజ్ఞానము. సం. వి. అ. న. బ్రహ్మవిషయమగు జ్ఞానము.

బ్రహ్మజ్ఞాని. సం. విశ. (న్. నీ. న్.) = బ్రహ్మజ్ఞుఁడు.

బ్రహ్మజ్ఞుఁడు. సం. విశ. (అ. ఆ. అ.) బ్రహ్మమును దెలిసినవాఁడు.

బ్రహ్మజ్యము. సం. విశ. (అ. ఆ. అ.) బ్రాహ్మణులను బాధించునది.

బ్రహ్మణ్యము. సం. విశ. (అ. ఆ. అ.) బ్రాహ్మణులకు హితమైనది. వి. అ. పుం. ౧ బ్రహ్మదారువు, తూలము. కి. ౨. ముంజతృణము

బ్రహ్మణ్యుఁడు. సం. వి. అ. పుం శనైశ్చరుఁడు. (వై. ని.)

బ్రహ్మత. సం. వి ఆ స్త్రీ. ౧. బ్రహ్మత్వము, బ్రహ్మధర్మము ౨. బ్రాహ్మణసమూహము

బ్రహ్మతంత్రము. సం. వి. అ. న. వేదబోధితమగు విషయము.

బ్రహ్మతాళము. సం. వి. అ పుం. (సంగీ) ఒకానొక తాళభేదము.

శ్లో చతుర్మఖాభిధే తాళే జగణానుతరం
ప్లుతః (కల్ప.)

బ్రహ్మతీర్థము. సం. వి. అ పుం. ౧. పుష్కరతీర్థము, తీర్థభేదము. ౨. అంగుష్ఠమూలతీర్థము. ౩. చెంగల్వకోష్టువంటి ఒకతినుసుమూలము, ఇది కాశ్మీరదేశమున పుట్టును. (రా. ని)

బ్రహ్మతుంగము. సం వి అ పుం. ఒకానొక పర్వతము

శ్లో స్నిగ్ధాంజనచయాకారం సంప్రాప్తః కాల
పర్వతమ్, బ్రహ్మతుంగం నదీ శ్చాన్యాః
తథా జనపదానపి సం భార ద్రో ౮౦ ౩౧.

బ్రహ్మతేజము(స్సు). సం వి స్.న. ౧ బ్రాహ్మణవర్చస్సు ౨. బ్రహ్మవర్చసము.

బ్రహ్మత్వము. సం వి. అ. న. బ్రహ్మభావము.

బ్రహ్మదండము. సం. వి. అ. పుం. ౧. ఒకానొక ఆయుధము. ౨. శాపము, బ్రాహ్మణశాపము. ౩. వసిష్ఠుని సిద్ధదండము. ౪. బ్రాహ్మయష్టిక, భార్గి. కి. ౫. కేతువు (వాచ.)

బ్రహ్మదండి. సం వి ఈ. స్త్రీ. కంటకపత్రఫల. కి. ఒకానొకకుప్ప. (రా. ని.)

బ్రహ్మదర్భ. సం. వి. ఆ. స్త్రీ. ఓమభేదము. ‡.

బ్రహ్మదారువు. సం. వి. ఉ. పుం. = బ్రహ్మణ్యము. ‡.

బ్రహ్మదైత్యుఁడు. సం. వి. అ. పుం. బ్రహ్మరక్షస్సు.

బ్రహ్మద్విట్టు. సం విణ. (ష. కి. ష.) ౧. వేదనిందకుఁడు. ౨. బ్రాహ్మణులను నిందించువాఁడు

బ్రహ్మద్వేషము. సం. వి అ. పుం. ౧. వేదనింద ౨ బ్రాహ్మణనింద.

బ్రహ్మధార. సం. వి ఆ స్త్రీ సీమ, పొలిమేర (హై. ని)

బ్రహ్మధ్వజము. సం. వి అ. పుం. ఒకానొక ఉపనిషత్తు.

బ్రహ్మధ్వజుఁడు. సం. వి. అ పుం బుద్ధుఁడు.

బ్రహ్మనది. సం. వి. ఈ స్త్రీ ౧. సరస్వతి ౨. ఒకానొకనది.

బ్రహ్మనాభుఁడు. సం వి. అ. పుం. విష్ణువు

బ్రహ్మనాలము. సం. వి. అ. న. తీర్థభేదము, ఒకానొకతీర్థము.

బ్రహ్మనిర్వాణము. సం. వి. అ న. మోక్షము, బ్రహ్మభావము లభింపఁగా సకలానర్థనివృత్తిరూపమగు పరమానందము.

బ్రహ్మనిష్ఠ. సం వి ఆ స్త్రీ పూతిక, కంబళిచెట్టు

బ్రహ్మపత్త్రము. సం. వి. అ న. పలాశపత్త్రము, మోదుగాకు

బ్రహ్మపన్నగము. సం వి అ. పుం. సర్పభేదము, ఒకజాతిపాము.

బ్రహ్మపవిత్రము. సం. వి. అ. పుం. తెల్లదర్భ, కుశభేదము. ‡.

బ్రహ్మపాదపము. సం. వి. అ. పుం. మోదుగు ‡.

బ్రహ్మపాశము. సం. వి. అ. పుం. ఆయుధవిశేషము, అస్త్రభేదము.

బ్రహ్మపిశాచము. సం. వి. అ. పుం. బ్రహ్మరక్షస్సు.

బ్రహ్మపుత్ర. సం. వి. ఆ. స్త్రీ నదీభేదము, ఒకానొకనది.

బ్రహ్మపుత్రము. సం. వి. అ. పుం. ౧. విషభేదము ౨. క్షేత్రభేదము. ౩. నదీభేదము. ౪. దేశభేదము. (విల్యమ్స్.)

బ్రహ్మపుత్రి. సం. వి ఈ. స్త్రీ. ౧. సరస్వతీనది. ౨, వారాహీకంద. (రా. ని)

బ్రహ్మపురము. సం. వి. అ. న. ౧. బ్రహ్మోపాసనకనుకూలైనది, హృదయము. ౨. శరీరము. ౩ హిమాలయశిఖరము. ౪. ఒకానొకదేశము, బర్మా-(వాచ.)

బ్రహ్మపురాణము. సం. వి అ. న. అష్టాదశమహాపురాణములలో నొకటి.

బ్రహ్మపురి. సం. వి ఈ. స్త్రీ. ఒకానొకపట్టణము.

బ్రహ్మబంధువు. సం. వి. ఉ. పుం. ౧ నీచమయిన బ్రాహ్మణుఁడు, నిందితుఁడయిన బ్రాహ్మణుఁడు ౨. (ద్వేషముచే) గ్రహింపతగని పేరు కలవాఁడు. ౩. గుతింపఁబడువాఁడు, ఉద్దేశింపఁబడువాఁడు, (శ ర)

బ్రహ్మబాంధవము. సం వి అ. న. బ్రహ్మబంధుని ధర్మము

బ్రహ్మబిందువు. సం వి. ఉ పుం. వేదోచ్చారణసమయమున ఉమ్ముతుంపురులు.

బ్రహ్మబీజము. సం. వి అ. పుం. ౧. వేదమూలము ౨. కంబళిచెట్టు. ‡ (విల్యమ్స్)

బ్రహ్మబ్రువాణుఁడు. సం విణ. (అ. ఆ. అ) తన్ను బ్రాహ్మణుఁడని చాటుకొనువాఁడు. వి. అ. పుం. పేరుఁకైన బ్రాహ్మణుఁడు.

బ్రహ్మబ్రువుఁడు. సం. విణ. = బ్రహ్మబ్రువాణుఁడు.

బ్రహ్మభద్ర. సం. వి. ఆ. స్త్రీ. ఒకానొక ఓషధి. రక్షించునోషధి. ‡.

బ్రహ్మభావము. సం. వి. అ. పుం. ౧. బ్రాహ్మణుఁడగుట ౨. బ్రహ్మయగుట. (శై. ని)

బ్రహ్మభూతి. సం. వి ఇ. స్త్రీ. సంధ్య.

బ్రహ్మభూమిజ. సం. వి. ఆ. స్త్రీ. సైంహాళి, సింహాలదేశపు పిప్పలి. కై.

బ్రహ్మభూయము. సం వి అ. న బ్రహ్మత్వము.

బ్రహ్మమండూకి. సం వి. ఈ. స్త్రీ. ౧. అధ్యండ, జొట్టుపుచెట్టు. ౨. భూమ్యామలకి. కై

బ్రహ్మమహము. సం వి స. న బ్రహ్మోత్సవము.

బ్రహ్మమీమాంస. సం. వి ఆ. స్త్రీ బ్రహ్మప్రతిపాదకమగు శాస్త్రము, వేదాంతశాస్త్రము (ఇది వ్యాసప్రణీతము. దీనిని ఉత్తరమీమాంస యందురు.)

బ్రహ్మము. సం వి న. న ౧. వేదము. ౨. తపస్సు. ౩. సత్యము ౪. తత్త్వము. ౫. చిత్స్వరూపము.

బ్రహ్మముఁజేయు = పరమాత్మస్వరూపమువలెఁ దెలియరానిదిగాఁజేయు, రహస్యముచేయు

చ. అనవుడు నింతకాలము ప్రయాస మదేఁటికి
నాఁడె చెప్పినన్, బని వినవే యడంచి యొక
బ్రహ్మముఁజేసితి వేఁడు నీవు చెప్పినసమ
యంబు తప్పక యభీష్టము నీకొనఁగూడు
ద్వా ౧౨. ౧౩

బ్రహ్మముడి. ని. వి. వివాహమందు వధూవరుల వస్త్రాంచలములుచేర్చి పురోహితుఁడు వేయు ముడి, బ్రహ్మగ్రంథి. (వా.)

బ్రహ్మమేఖలము. సం. వి. అ. పుం. ముంజగడ్డి.

బ్రహ్మమేడి. ని. వి. వృక్షవిశేషము, కాకోదుంబరము. కై. దీనికి నూగుగల వెడల్పయిన ఆకులుండును.

సీ. రావి మామిడి కొండరావి మేడియు బ్రహ్మ
మేడియు చిటిమామిడియుఁ జంత.
హంస. ౪. ౧౧.

బ్రహ్మమేధ్య. సం. వి. ఆ. స్త్రీ. ఒకానొకనది. (విల్యమ్సు.)

బ్రహ్మయజ్ఞము. సం. వి. అ పుం. ౧. పంచయజ్ఞములలో నొకటి, వేదాధ్యయనము. (బ్రహ్మ, దేవ, పిత్రు, మనుష్య, భూత యజ్ఞము లయిదు.) ౨. అధ్యాపనము, వేదమును చెప్పుట.

బ్రహ్మయష్టి. సం. వి. ఇ స్త్రీ ౧. భార్గి కై. ౨ ఒకానొక వృక్షము. (కల్ప)

బ్రహ్మయాగము. సం. వి అ. పుం. బ్రహ్మయజ్ఞము

బ్రహ్మయాతువు. సం వి ఉ. పుం. బ్రహ్మరక్షస్సు.

బ్రహ్మయామలము. సం వి. అ. న. తంత్రభేదము, ఒకవిధమగు తంత్రము.

బ్రహ్మయోగము. సం వి అ. పుం. ౧. బ్రహ్మప్రాప్తిసాధనము, సమాధి ౨. విష్కంభాది యోగములలో ఇరువదియైదవది.

బ్రహ్మయోని. సం. విణ (ఇ.) బ్రహ్మకారణముగా గలది. వి ఇ. పుం. ౧. బ్రహ్మగిరి ౨. జ్ఞాననిష్ఠ, ౩ తీర్థభేదము. ఈ. స్త్రీ. సరస్వతీనదీతీరము.

బ్రహ్మరంధ్రము. సం. వి. అ. న. శిరోరంధ్రము, నడునెత్తి, బ్రహ్మప్రాపకమగు రంధ్రము.

బ్రహ్మరథము. సం. వి. అ. న. ౧. బ్రాహ్మణులు మోయురథము, పాలకి మొ॥ ౨. మృతినొందిన సన్యాసులను తీసికొనిపోయెడు వాహనము. (శ. ర.)

బ్రహ్మరసము. సం. వి. అ. పుం. అమృతము. (విల్యమ్సు.)

బ్రహ్మరాక్షసము. సం. వి. అ. పుం. ఒకానొక చెట్టు (విల్యమ్సు.)

బ్రహ్మరాక్షసుఁడు. సం. వి. అ. పుం. ౧. బ్రాహ్మణుఁడయి దుష్టకర్మలచే రాక్షసుఁ డైనవాఁడు. ౨. శివానుచరుఁడు.

బ్రహ్మరాతుఁడు. సం. వి. అ. పుం. ౧. శుకుఁడు. ౨. యాజ్ఞవల్క్యుఁడు.

బ్రహ్మరాత్రము. సం వి. అ. న. బ్రాహ్మముహూర్తము.

బ్రహ్మరాత్రికుఁడు. సం. వి. అ. పుం యాజ్ఞవల్క్యఋషి. (శై. ని)

బ్రహ్మరాశి. సం వి ఇ పుం ౧ వేదసమూహము. ౨. పరశురాముఁడు.

బ్రహ్మరీతి. సం వి. ఇ స్త్రీ పిత్తలము, ఒకదినుసు ఇత్తడి (రా. ని)

బ్రహ్మరూపిణి. సం వి. ఈ. స్త్రీ. వస (విల్యమ్స్.)

బ్రహ్మరేఖ. సం వి ఆ స్త్రీ బ్రహ్మలిపి, బ్రహ్మవ్రాసినవ్రాఁత

బ్రహ్మర్షి(ఋషి). సం వి ఇ పుం. వేదమును స్మరించిన ఋషి. (వసిష్ఠాది) బ్రహ్మవేత్తఅయిన ఋషి

బ్రహ్మలిఖితము. సం వి అ న. బ్రహ్మవ్రాసిన వ్రాఁత.

బ్రహ్మలోకము. సం. వి అ పుం ౧ సత్యలోకము. ౨ తురీయబ్రహ్మస్వరూపము.

బ్రహ్మవధము. సం. వి అ పుం = బ్రహ్మహత్య.

బ్రహ్మవధ్య. సం వి ఆ స్త్రీ బ్రహ్మహత్య

బ్రహ్మవర్చసము. సం. వి అ న ౧. వేదాధ్యయనమువలన కలుగు తేజస్సు

శ్లో తపస్స్వాధ్యాయజం యచ్చ తేజస్తు బ్రహ్మ
వర్చసమ్. (వాచ.)

౨. సదాచారాధ్యయనసమృద్ధి

శ్లో. స్యాద్బ్రహ్మవర్చసం వృత్తాధ్యయనర్ధిః...
(అమరకోశము)

బ్రహ్మవర్తము. సం వి. అ పుం. = బ్రహ్మావర్తము.

బ్రహ్మవర్ధనము. సం. వి. అ. న తామ్రము, రాగి.

బ్రహ్మవర్మము. సం. వి. న్. న. ఒకవిధమగు బలి (విల్యమ్స్.)

బ్రహ్మవాది. సం. వి. న్. పుం. వేదాంతి. (శ. ర.)

బ్రహ్మవాలుకము. సం. వి. అ. న. ఒకానొక విషము.

బ్రహ్మవిద్య. సం. వి. ఆ స్త్రీ. ౧. బ్రహ్మజ్ఞానము, ౨. దుర్గ. (కల్ప.)

బ్రహ్మవృక్షము. సం. వి. అ. పుం ౧. పలాశవృక్షము, మోదుగు. ‡. ౨. ఉదుంబరము, మేడి. ‡.

బ్రహ్మవేది. సం వి. ఇ స్త్రీ. దేశవిశేషము.

శ్లో. బ్రహ్మవేదిః కురుక్షేత్రే పంచారామ
హ్రదాంతరమ్. (కల్ప.)

బ్రహ్మవైవర్తము. సం. వి. అ న. అష్టాదశమహాపురాణములలో నొకటి.

బ్రహ్మవ్రతము. సం వి. అ. న. వేయిసంవత్సరములచే సాధింపఁదగిన బ్రహ్మప్రాప్తికి సాధనమయిన వ్రతవిశేషము.

బ్రహ్మశల్యము. సం. వి. అ. పుం. సోమవల్కము, నల్లతుమ్మ. ‡.

బ్రహ్మశిరము. సం. వి. స్. న. ఒకానొక అస్త్రము.

బ్రహ్మసంజ్ఞము. సం. వి. అ. పుం. నాలుగుముఖములుకల రుద్రాక్ష. (శై. ని.)

బ్రహ్మసంభవుఁడు. సం. వి. అ. పుం. ౧. జైనులలో నొకఁడు. (వాచ) ౨. బ్రహ్మపుత్త్రుఁడు, (వసిష్ఠాది.)

బ్రహ్మసంహిత. సం. వి. ఆ. స్త్రీ. నాలుగధ్యాయములుకల వైష్ణవాచారభేదమును తెలుపు గ్రంథవిశేషము.

బ్రహ్మసతి. సం. వి. ఇ. స్త్రీ. ౧. సరస్వతి. ౨. సరస్వతీనది. (విల్యమ్స్.)

బ్రహ్మసత్రము. సం. వి అ. న. = బ్రహ్మయజ్ఞము.

బ్రహ్మసభ. సం. వి. ఆ. స్త్రీ. పద్మసరస్సు. (విల్యమ్స్.)

బ్రహ్మసరస్సు. సం. వి. స్. న. ఒకానొక తీర్థము

బ్రహ్మసర్పము. సం. వి. అ. పుం. సర్పభేదము. (త్రి. ని.)

బ్రహ్మసవము. సం. వి. అ. పుం. ౧. బ్రహ్మస్తోత్రము. ౨. ఒకానొక యజ్ఞము.

బ్రహ్మసాయుజ్యము. సం. వి. అ. న. బ్రహ్మత్వము, బ్రహ్మీభావము, పరబ్రహ్మముతో నైక్యమునొందుట

బ్రహ్మసావర్ణి. సం. వి. ఇ. పుం. పదియవమనువు.

బ్రహ్మసుతుఁడు. సం. వి. అ. పుం. ౧. కేతుభేదము. ౨. బ్రహ్మపుత్త్రుఁడు, మరీచి మొ॥

బ్రహ్మసువర్చల. సం. వి. ఆ. స్త్రీ. ౧. ఒకానొక ఓషధి, సూర్యకాంతపుతీఁగలో నొకభేదము ౨. అతీఁగరసము

బ్రహ్మసువు. సం. వి. ఊ. పుం. ౧. ప్రద్యుమ్నుఁడు. ౨. విష్ణుమూర్త్యవతారభేదము, అనిరుద్ధుఁడు ౩. కామదేవుఁడు, కామాధిష్ఠానదేవత.

బ్రహ్మసూత్రము. సం. వి. అ. న. ౧. యజ్ఞోపవీతము, జందియము. ౨. వ్యాసప్రోక్తమయిన బ్రహ్మప్రతిపాదకమగు సూత్రము.

బ్రహ్మస్తేయము. సం. వి. అ. న. అనుజ్ఞ లేకయే వేదమును చదువుట.

బ్రహ్మస్థలి. సం. వి. ఈ. స్త్రీ. గ్రామమధ్యప్రదేశము (శై. ని.)

బ్రహ్మస్థానము. సం. వి. అ. న. తీర్థభేదము.

బ్రహ్మస్వము. సం. వి. అ. న. బ్రాహ్మణధనము

బ్రహ్మహత్య. సం. వి. ఆ. స్త్రీ. బ్రాహ్మణవధము, బ్రాహ్మణుని జంపుట

బ్రహ్మహుఁడు. సం. విశే. (న్. ఘ్నీ. న్.) బ్రాహ్మణహత్యచేసినవాఁడు.

బ్రహ్మహ్రదము. సం. వి. అ. న. ఒకానొక సరస్సు.

బ్రహ్మాంజలి. సం. వి. ఇ. పుం. వేదపాఠము చేయునపుడు చేయుదోయిలి.

బ్రహ్మాండము. సం. వి. అ. న. భువనగోళము.

బ్రహ్మాక్షరము. సం. వి. అ. న. ఓంకారము.

బ్రహ్మాగ్రభువు. సం. వి. ఊ. పుం. ఘోటకము, గుఱ్ఱము.

బ్రహ్మాణి. సం. వి. ఈ. స్త్రీ. ౧. బ్రహ్మశక్తి, ౨. రాజరీతి ఇత్తడిలో నొకభేదము. ౩. రేణుకయను గంధద్రవ్యము, (రా. ని.)

బ్రహ్మాత్మభువు. సం. వి. ఊ. పుం. అశ్వము, గుఱ్ఱము.

బ్రహ్మాదని. సం. వి. ఈ. స్త్రీ. హంసపది, ఎఱ్ఱ అత్తపత్తి ? (రా. ని.)

బ్రహ్మాద్రిజాత. సం. వి. ఆ. స్త్రీ. గోదావరి (నది.) (రా. ని. విల్సను. బ్రహ్మాదిజాత, బ్రహ్మాధిజాత, అని పాఠాంతరములు. వాచ. కల్ప.)

బ్రహ్మాపేతుఁడు. సం. వి. అ. పుం. మాఘమాసమునందు సూర్యసమీపస్థుఁడగు నొక రాక్షసుఁడు

బ్రహ్మారణ్యము. సం. వి. అ. న. వేదపాఠభూమి. (త్రి. ని.)

బ్రహ్మావర్తము. సం. వి. అ. పుం. ౧. దేశవిశేషము.

శ్లో॥ సరస్వతీదృషద్వత్యో ర్దేవనద్యో ర్యదంతరమ్
తం దేవనిర్మితం దేశం బ్రహ్మావర్తం ప్రచక్షతే

౨. ఒకానొక తీర్థము.

బ్రహ్మాసనము. సం. వి. అ. న. ౧. ఆసనవిశేషము.

శ్లో॥ ఏకపాద మురా దత్వా తిష్ఠే ద్దండాకృతి ర్భవేత్ (వాచ.)

౨. ధ్యానాసనము, ధ్యాననిష్ఠ. ౩. యోగాసనము, యోగనిష్ఠ. (అమర)

బ్రహ్మాస్త్రము. సం. వి. అ. న. అస్త్రములలో నొకటి.

బ్రహ్మి. సం. వి. ఈ. స్త్రీ. ౧. పంకగండక మత్స్యము, బురదలోనుండు చేఁపపిల్ల. ౨. శాకభేదము. ౩. ఒకానొకలత. ([illegible])

బ్రహ్మీభూతము. సం. వి. అ. న. = బ్రాహ్మీభూతము. (కల్ప.)

బ్రహ్మీభవించు. సం. అ. క్రి. బ్రహ్మతో నైక్యము బొందు.

గీ. కుంభజ గౌతము వ్యాస భృగువు లుండ
బ్రహ్మభవించి యఖండగరిమ దనరు చే
నండ...నీశెల పెనఁగ. హరిశ్చ. ౧. ౧౫౩.

బ్రహ్మేశయుఁడు. సం. వి. అ. పుం. ౧. కుమారస్వామి. ౨. విష్ణువు

బ్రహ్మోజ్ఝుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) వేదనిందకుఁడు.

బ్రహ్మోదుంబరము. సం. వి. అ. న. ౧. ఒకా శాక తీర్థము.

బ్రహ్మోపనేత. సం. వి. ఋ. పుం పలాశవృక్షము, మోదుగుచెట్టు. (రా. ని.)

బ్రహ్మౌదనము. సం వి. అ న. (యజ్ఞమునందలి) ఓదనభేదము.

బ్రహ్మౌదనాగ్ని. సం. వి ఇ. పుం. (యజ్ఞమునందు) బ్రహ్మౌదనము వండుటకయినయగ్ని

బ్రా

బ్రాతి. వి. ౧ ప్రీతి, ప్రేమ. (ఇది సానుస్వారమని క ర. కాని నిరనుస్వారమనుటకు భారతాది ప్రయోగములు నిర్ధారకములు. మధ్యకవులు కొందఱుమాత్రము దీనిని సానుస్వారముగా వాడియున్నారు ౨౦ రా. యు. లో సానుస్వారముగా నున్నది చూ. విణ ౩ అర్థము)

ఉ. జాతర సేయఁగావలయు సర్వజనంబుల
నంబురాశికిన్, బ్రాతిగ భక్తితోడ నని
బంధులకెల్లను జెప్పి   భార శా. ౨౪

ద్వి. మాతండ్రి ధర్మాత్మకమతి కుశధ్వజుఁడు
బ్రాతిగా నియతి నాబ్రహ్మర్షి వరుఁడు
వేదంబు చదువఁ జాలక నేఁ బుట్టి, వేదవతి
[illegible]
రా. ఉ. ౩౪. టీ. ౩. ౪౦.

ఉ. భారఁదదంచి బ్రొక్కి యుదధారతసరోజ
దళాక్షుఁగాంచి లో, బ్రాతి పెనంచి ...
పాండు. ౪. ౬౩.

వ. పలువురయందు శౌక్కనికి బ్రాతియు
శౌక్కనియందు జాడ నగ్గలముగు ప్రేమ
పల్వురకుఁ గల్గుట యద్భుతము ...
మనుచ. ౬. ౪౦.

౨. ఆసక్తి, వాంఛ, కోరిక

క. నూతులదరులను లోఁతగు, పాతటికసవులను
పెట్టి పచ్చికయున్నన్, బ్రాతిపడి మేయఁ
బోకుము, మూతి యిడకు ముగ్రసత్త్వములు
గల నీటన్.   భోజరా. ౬. ౩౫.

ఉ. ప్రాఁతలు మీఁదఁగప్పినఁ గృపామతి
నోర్చితి నీచుపొత్తునన్ బ్రాఁతి మెసంగి
తివు   కళా. ౩ ౧౦౦

విణ ౧ ప్రియము, ఇష్టమైనది

ఉ. ప్రాణసఖీరహస్యముల బ్రాఁతియుఁ
గ్రీడలు కానివాని యూ,రేణవిలోలలోచనకు
హెచ్చినమన్మథచేష్ట నయ్యెడన్
కళా ౬. ౨౧౭.

క. నీతోడ నియ్యకుందం, జేతోగతి నాఁడేని
చెచ్చెర నిక్కె, జేసెంచితి మత్ప్రార్థన,
బ్రాతిగఁ జేకొనకయునికి పాడియె నీకున్.
భార. అర. ౪. ౧౯౪.

గీ. పగళు రెలతోఁటనీడలు బ్రాతియయ్యెఁ,
బగళులును రేలు దనుగాలి బ్రాతియయ్యె .
నృసిం. ౩. ౪౩.

గీ. భక్తిగాని నీకేమియు బ్రాతిగాదు.
ఉ. హరి. ౨. ౧౯౪.

౨ దుర్లభము

చ పాండవమనోరథసిద్ధి భవద్దయాసమృద్ధి
నగుట వింతయే భవదధీనులకున్ విజయంబు
బ్రాతే   భార. ద్రో. ౫. ౯.

శా. ఏలా యిందును నందుఁ బోయెదవు నీకే
బ్రాతియే కన్నులు, కాలుం జాలక ...
హరి. పూ. ౫. ౨౩౪.

మ. గణుతింపంగ నితంబు పాల్కడలికిం
గారాబుఁ బుత్రుండు బ్రాహ్మణరాజౌషధి
భర్త పెట్టుకొని సంపాదించిరన్ బ్రాతియౌ
మణిమంత్రౌషధముల్.   హైమ. ౭. ౧౭౫.

౩. ఘనము, గొప్పది.

ఉ. వాసవుఁ డక్కట నన్నడుగవచ్చుఁ బ్రియంపడి
నాకు నొక్కబ్రాఁతే సురలోకవందిత మదిం
గవచంబును గుండలంబులున్.
భార అర. ౭ ౨౪౯

ద్వి క్రోఁతి బొందులు సొచ్చి క్రోఁతులై వచ్చి
బ్రాఁతైనకరటికబంధముల్ దెచ్చి
రం రా యు ౫౩౭ పా. ౧౯. పం

ఉ నిన్నుబుట్టి తాఁ జెన్నఁడు బ్రాఁతియయ్యె
మతి యెన్నఁడు నేర్చెను వెక్కిరింపఁగా
కు సం ౧౦. ౫౧౦

౪. అధికము, ఎక్కువ

దండకము రక్తంబునం బొట్ట మైపూఁతయున్
బ్రాఁతిగాఁ జూసి పారి ౩ ౩౮

ద్వి. ప్రేతవాహకునిఁగా బిలువ రెవ్వరును,
బ్రాఁతిగా నెడలింప బడుగులు లేవు
ద్వి హరిశ్చ ఉ ౫౧౪ పం

౫. అపురూపము, అపూర్వము

సీ. పాండునందనులకు బ్రాతెరత్నంబులు కౌరవ
నాథుభండారమెల్లఁ, గైకొన్నవారు
భార. సౌ. ౨ ౪౫

౬. అనుకూలము.

వ పుత్త్రికా యిట్టిగట్టి తెలివి గలిగిన సంసార
యోగికిఁ దన కనుకూలలైన వనితఁగూడి
మెలంగుట ప్రబోధోదయంబునకుం బ్రాఁతి
గాని హానిగాదు ప్రబోధ ౫ ౪౨

౭. పృథువు, గొప్పది.

ద్వి. లాఁతిమించులచూపు లలితేక్షణములు, బ్రాఁతి
చన్నులుఁ దోఁప బయ్యెద దొలఁగ
రం. రా ఉ. ౭౧. పా. ౨౪ పం

బ్రామిక. వి. (సం. భ్రమః) అపేక్ష, కోరిక.

ఉ. కామితవస్తుసంపదలు గల్గుఫలం బొరులాస
పడ్డచో, నేమియుఁ బెట్టఁడేని సిరియేఁటికి
నిష్ఫల మున్నఁబోయినన్, బ్రామిక పడ్డ
లోకులకుఁ బండగనే మది యెండిపోవఁగా
నేమిఫలంబు చేఁడు విడదన్నటినైన ముసిండి
భాస్కరా. భా. శ. ౩౨.

గీ. బ్రామికలు దీర నన్యోన్యభాషణార...
హంస. ౨. ౧౧౯.

బ్రాహ్మగుప్తము. సం వి. అ. న. ఆయుధజీవు
లగువారి సంఘము.

బ్రాహ్మణకము. సం. వి. అ. న. ఆయుధజీవు
లైన బ్రాహ్మణులు కల దేశము.

బ్రాహ్మణబ్రువుఁడు. సం. విశే. (అ. ఆ. అ.)
బ్రాహ్మణాధముఁడు, బ్రాహ్మణుఁడని చెప్పు
కొనువాఁడు

బ్రాహ్మణము. సం వి అ. న మంత్రేతరమయిన
వేదభాగము.

బ్రాహ్మణయష్టిక. సం. వి ఆ. స్త్రీ. భార్గి. కీ.
(అమర. రా. ని)

బ్రాహ్మణాచ్ఛంసి. సం వి న్.పుం యజ్ఞములో
బ్రహ్మకు సహాయముచేయు నొకఋత్విజుఁడు.

బ్రాహ్మణాయనుఁడు. సం. వి. అ. పుం. శుద్ధ
వంశమునందు పుట్టిన బ్రాహ్మణుఁడు. (శ్రీ. ని.)

బ్రాహ్మణార్థము. సం. విశే. (అ ఆ. అ.)
బ్రాహ్మణునికొఱకైనది. వి. అ. న. నిమంత్ర
ణము, పితృకార్యము, పితృకార్యములయందు
దేవపితృస్థానములయందు భోజనమునకై
బ్రాహ్మణుల నియమించుట

గీ తిథులయందైన మఱి యపత్నీకుఁ డనుచు,
బ్రాహ్మణార్థంబుఁ జెప్ప రేపాటివారు.
శుక. ౩. ౩౪౫.

బ్రాహ్మణి. సం. వి. ఈ. స్త్రీ ౧. బ్రాహ్మణస్త్రీ.
౨. ఘంటిక, భార్గి కీ. ౩. చీమ. ౪. వరటి,
కందురీఁగ ౫. పృక్క, స్పృక్కయను గంధ
ద్రవ్యము ౬. నలికిండ్లపాము. (శ. ర.)

బ్రాహ్మణుఁడు. సం. వి అ. పుం. అగ్రజన్ముఁడు.
బ్రాహ్మణజాతివాఁడు.

బ్రాహ్మణ్యము. సం. వి. అ. న. ౧. బ్రాహ్మణ
సమూహము. ౨. బ్రాహ్మణత్వము, బ్రాహ్మణ
ధర్మము. పుం. శనిగ్రహము.

బ్రాహ్మలింగ. సం.వి.అ.స్త్రీ.కాండి.(బిల్వము.)

బ్రాహ్మపురాణము. సం. వి. అ. న. అష్టాదశ మహాపురాణములలో నొకటి.

బ్రాహ్మము. సం వి. అ. న ౧ ౧ అంగుష్ఠమూలతీర్థము. ౨ వివాహభేదము. ౩ అష్టాదశ పురాణములలో నొకటి. ౪. బ్రహ్మ అధిదేవతగాఁగల నక్షత్రభేదము, రోహిణీనక్షత్రము, అభిజిన్నక్షత్రము. పుం. ౧. పాదరసము. ౨. బ్రహ్మదినము, బ్రహ్మమానము. ౩. ధర్మభేదము ౪. కాలవిశేషము, అరుణోదయమునకు పూర్వము దండద్వయాత్మకమగు కాలము.

బ్రాహ్మముహూర్తము. సం.వి అ పుం., న. అరుణోదయమునకు పూర్వము ఘటీకాయాత్మకమగు కాలము, అభిజిన్ముహూర్తమని కొందఱు

బ్రాహ్మహోరాత్రము. సం. వి. అ. న బ్రహ్మయొక్క దినరాత్రులు. (ఇది మనుష్యులకు కల్పద్వయకాలము.)

బ్రాహ్మి. సం. వి. ఈ. స్త్రీ. ౧. సరస్వతి ౨. వాక్కు. ౩. సోమవల్లరి, పొన్నగంటికూర. ‡ ౪. భార్గి ‡. ౫.బ్రహ్మదండి,వారాహీకందము. ౬. హిలమోచిక, మల్లంగి. ‡. ౭. రోహిణీనక్షత్రము. ౮. సప్తమాతృకలలో నొకతె.

బ్రాహ్మిక. సం. వి అ స్త్రీ భార్గి ‡

బ్రాహ్మీకందము. సం వి అ. పుం. ౧.వారాహీకందము, బ్రహ్మదండి ‡. ౨. భార్గి ‡

బ్రాహ్ముఁడు. సం వి. అ పుం. నారదుఁడు.

బ్రాహ్మ్యము. సం విణ (అ. ఈ. అ) బ్రహ్మసంబంధమైనది. వి. అ. న. ౧ ఆశ్చర్యము ౨. దృశ్యము. ౩. బ్రాహ్మముహూర్తము.

బ్రి

బ్రిందము. వి. ఇఱుకువోటు.

క...సైన్యపతి కానన ధరణక్రాంతుఁడై డిగ్గి
తొలంగి యత్యంతరగహ్వరాంబునకుం బఱచి
కొలుచఁబడి సందులు బ్రిందులు గొందులు
దూఱియుండె నృసిం. ౫. ౩౧.

బ్రు

బ్రుంగు. అ క్రి. ౧ మునుఁగు, మగ్నమగు.

ఉ. ప్రోయనివార్ధి నెత్తురుల బ్రుంగనిరాముఁడు
వంకవిల్లుగాఁ జేయని సైఁడికొండ ..
కావ్యా. ౩. ౬.

సీ ఏమహామాయచే నెట్టివిద్వాంసుల బుద్ధి
తెఱుంగమి బ్రుంగుచుండు
మార్క. ౬. ౩౨.

మ మనుజుల్ తత్త్వజ్ఞులయ్యుఁ విషాదము
నన్ బ్రుంగుదు రింతెకాని విషయత్యా
గోత్సుకుల్ గారు మల్ల. ౩. ౧౭.

౨ క్రుఁగు, దిగఁబడు.

ఆ అశ్వసుభటతతులయంగఖండంబులు, రుధిర
కర్దమమున బ్రుంగియున్న,పెల్లు చూడ
భార. ద్రో. ౧ ౨౪౯.

క పెనురొంపిలోపలను బ్రుంగినధేనువు నెత్తి
పోలికని భార శల్య ౧. ౧౫౩.

౩ కప్పఁబడు, అచ్ఛాదితమగు

చ. విరిసినయజ్జటాభరము విన్ననిశాము
దురంతవేదనం, బొరల ధరాపరాగమున
బ్రుంగినయంగము గల్గి యమ్మహీశ్వర మటు
దూఱ. భా. రా. అయో. ౧౨౪.

చ. పొగలఁ గావిరి బ్రుంగెడుపుల్గుపొంబు
రె,ల్లెడఁ గనుపట్టె ఆము. ౪. ౧౨౭.

శా. క్రొవ్వుల్ గాఱుచు నీచుకంపుఁ గలుచుఁ
గోఁక్రై కతిం జాసి పెన్,దువ్వన్ బ్రుంగిన
గర్దభాస్థి దినుచున్ సుప్రీతమై జాగిలం,
బచ్చెల్పుండొరఁ జూచి కొంకదు.
మల్ల. ౧. ౯.

౪. చాటగు, మఱుఁగుపడు.

చ....గాడ్పు సమానధూతతన్ వాడికి సభావ
కాలియగుతోయ మదంపుఁగ రత్నకాంచిచోఁ
బాదమునన్ యుగ్గి తొల్లిదుల బ్రుంగునో
నీరము తత్తరాగతిన్. చంద్రా. ౨. ౧౯.

౫. చెడు, నశించు.

సీ. ...భగ్నహృదయుఁ, డగుచు వివిక్తశరవిశే
షాభిహతిని, ప్రదర్శితసాధుసులసద్వృత్తి
నియతి, బ్రుంగఁ గేవలసారంగబుద్ధిఁ జేసి
రాఘవ ౧ ౨౦.

౬. చచ్చు, మరణించు

సీ. మడిసె బ్రుంగె సమసెఁ గడచె మునిగె నీల్గెఁ
దరలెను చచ్చె ననుమాట కాఖ్యలయ్యె
ఆం. భా. ౩ ౮౪.

జ బ్రుంగుడు, బ్రుంగుడువంగుడు, బ్రుంగుడుపడు, బ్రుంగుడువఱచు, బ్రుంగుడువాటు, బ్రుంగువడు, బ్రుంచు

బ్రుంగుడు. విశే. (√బ్రుంగు.) ౧. అవృతము, కప్పబడినది.

(ప్రహ్లాదుఁడు) ఉ దనుజవీరులమాయలచేత
బ్రుంగుడై, భస్మములోపలన్ మెఱయు
పావకమూర్తియుఁ బోలె ...
వి. పు ౨. ౨౯౯.

౨. పూఁడినది, దిగఁబడినది.

సీ. లీల నాకోమలిపాలిండ్ల కస్తూరిరొంపిలో
నెన్నండు బ్రుంగుడౌదు వరాహ. ౧ ౫౬.

౩. మునిఁగినది, మగ్నమైనది

గీ ఏమి సేయుదునని యాత్మ నేమమునకుఁ,
బోయి తినలోనఁ దలపోఁత బ్రుంగుడయ్యె,
నెపుడు పడమటికొండపై నెక్కె భానుఁ,
డెప్పు డుదయించు . కాశీ ౨. ౧౨౫

ద్వి. రంగత్తరంగల రాలుపుప్పొళ్లు, బ్రుంగుడై
జెలయంగఁ బొలుపారుదాని
రం. రా ఉ. ౯౯ పా ౧౯ పం

౪ మఱుఁగుపడినది.

ద్వి పుట్టి కానసముల బ్రుంగుడై పొరలు,
పొట్టయయ్యె జపతపంబులఁ గానలేని,యట్టి
శ్రీకృష్ణుని వనితంబుఁ దలఁచి,నట్టి మీపుణ్య
మేమనిరొంద మనుచు.
అ. ను. క. ౩. ౧౨౭. పా. ౪. పం.

బ్రుంగుడువంగుడు. విశే. (√బ్రుంగు.) నిమగ్నము, ఆత్యాసక్తము.

క. ధనమును సత్యము శౌచం,బును సాదిగఁ
గోలుపోవు భువి దుర్వ్యసనం,బని యెఱుఁగఁ
బడ్డ జూద,మ్మున బ్రుంగుడువంగుడౌటఁ
బొందిది యుగునే. ద్వా ౧౦. ౯౪.

బ్రుంగుడువడు. అ క్రి (బ్రుంగుడు + పడు.)

౧ మఱుఁగుపడు, చాటగు

సీ ఎడనెడ బ్రుంగుడువడియున్న రాజాలు సమ
దించి కనునవసరము వేచి
భార శాం ౧ ౧౪౬

క అవిభుఁడు రాజ్యసుఖలీ,లావిముఖత వెడలి
బంధులం దొఱఁగి యతిక్లేశావాసత బ్రుంగుడు
వడిపోవుట నెచ్చోటఁ గడుపుఁ బ్రోతుకొ
యనుచున్ భార విరా ౧. ౧౬౮.

౨ కప్పఁబడు, అచ్ఛాదితమగు

చ కడ యిడరానివంత యెడగాంచనిచిక్కులి
కేలు ధూళి బ్రుం,గుడువడు మేనునున్ గలిగి
కుందెడి జానకిఁ గాంచి కూరిమిన్.
ఉ. రా. ౬. ౩౦౯.

సీ పూఁదేనెగందాన బ్రుంగుడువడియున్న
గండుఁదుమ్మెద లెంకగములతోడ
విక్ర ౮. ౫౪.

బ్రుంగుడువఱచు. స క్రి (√బ్రుంగుడువడు) మఱుఁగుపఱచు, కప్పిపుచ్చు

గీ కర్ణుఁ దొలుచూలుగా నేల కంటి తల్లి, నీదు
మంత్రంబు పరమవిపాదకారి,యయ్యో మా
కెల్ల నట్టిమహాబలైక,గణ్యు బ్రుంగుడువఱ
చుట కారణముగ. భార స్త్రీ ౨ ౧౮౦

బ్రుంగుడువాటు. వి (√బ్రుంగుడువడు) మఱుఁగుపడుట.

ఉ అట్టిమహాత్ముఁ డొక్కనికి సాత్రికుఁడై..
యిప్పు డిటు బ్రుంగుడువాటునఁ బొంద
చూచి నా,కెట్టు మనంబుపట్టు..
భార. విరా. ౨. ౯౨.

బ్రుంగువడు. అ. క్రి (బ్రుంగు + పడు. - క్వార్థమున.) మగ్నమగు, మునుఁగు.

గీ. సురతకళత్రాదిసకలవస్తువులు వగల, బ్రుంగు
వడనిసుఖంబు చేయంగ జాలవు
కవిక ౫. ౧౧౭

బ్రుంచే. స క్రి. (√బ్రుంగు) బ్రుంగఁజేయు
(శ ర)

బ్రుయ్యు. అ. క్రి నశించు
ఆ. దానఁజేసి మీరు నేనును బ్రుయ్యఁ బా,పంబు
లేక వడలఁబడితిమి భార. మా. ౨౦౧.
శ. ర. పా (బ్రయ్యుఁ బాపంబు లేక
ముద్రి పా.)

బ్రువత్. సం శత్ర. చెప్పుచున్న.

బ్రువాణుఁడు. సం విణ (అ. ఆ అ) చెప్పుచున్నవాఁడు

బ్రువుఁడు. సం విణ (అ ఆ ఆ) చెప్పువాఁడు (దీనికి వృత్తియందు నిందావాచకత్వ ముండును ఉత్తరపదముగ బ్రయోగింపఁబడును. ఉదా: బ్రాహ్మణబ్రువుఁడు మొ॥)

శ్లేష్మకము. సం వి. అ పుం వల. (విల్యమ్స)

భ

భ. సం ఒకానొక యక్షరము

భ. సం వి. అ. పుం ౧ ఈశ్వరుఁడు ౨ తుమ్మెద. ౩ భావము ౪ శుక్రుఁడు ౫ అంశువు, కిరణము ౬. మేఘము (శా. ని దీనికిఁ దెనుఁగున వ్యస్తప్రయోగము కన్పడదు)

భంకా(గా)రి. సం. వి ఇ పుం కోరిఁగ. (ఆ ని)

భంక్తి. సం. వి ఇ. స్త్రీ. పగులుట, బ్రక్కలగుట

భంగ. సం వి ఆ స్త్రీ. ౧ జనుము, మాతులాని కీ ౨. భంగిచెట్టు (గంజాయి)నుండి సిద్ధముచేసిన మత్తుగల ద్రవపదార్థము. ౩ త్రివృత్తు, తెగడ. కీ.

భంగపడు. మి. అ. క్రి. (భంగము + పడు) అవమానపడు
ఆ. మనము గాఁచిపట్టి కొనలేర్చికొల్లి పోఁడ,
పాండురాజసుతుల బలము గడిసి, గాసి
చేయునదియుఁ గాక నీముందటఁ, ఒకవ
తనయుచేత భంగపడితి భార భీష్మ ౩ ౫.

భంగపఱుచు. మి. స క్రి (√భంగపడు) అవమానఱుచు, భంగపెట్టు.
గీ హంసపరమహంసు లగునీయతీంద్రుల, పేరు
పైఁపలేక పెచ్చుపెరిఁగి, హంసుఁ డాత్మ
నామహరు లని కానోపుఁ ఒట్ట మమ్ముఁ జాల
భంగపఱిచె ఉ హరి ౪ ౯౮
సీ. కేలికతో మేలమెప్పుడు వినమించుఁ పడు
చుతో నవ్వినగ పఱుచు నీతి ౫_౨

భంగపాటు. మి వి అవమానము
తే సర్వజనవంద్యయైన పాంచాలి సింహ,బల
నిచే నివ్విధంబున భంగపాటు దనకువచ్చిన
నెంతయు దైన్యమొంది, యవ్విరాటునిసభఁ
జేర నరిగి నిలిచి విర. విరా ౨ ౧౩౪
శా ఈనిర్భాగ్యు నికేల చూచితిని నాకీభంగ
పాటొందె నేఁలా దశా ౬. ౪౯

భంగపెట్టు. మి స క్రి (భంగము + పెట్టు)భంగపఱుచు
క శూర్పణఖనట్లు పోడిమిచెడ నుద్ధురభంగి
భంగపెట్టినదురితాత్మునితోడ పెట్లు దొడ
రక పోదుక్ భా రా అర ౨ ౨౧
గీ ప్రజలఁ గెఱఁబెట్టి దొరలను భంగపెట్టి,
తఱిమి యిబ్బంగిఁ బెక్కుబాధల నలంచి
భాగ ౧౦. ఉ ౮౩౮

భంగము. సం వి అ పుం ౧ చీలికయగుట, తునియుట ౨ గండి ౩. కోయుట, కోఁత. ౪ విడఁదీయుట ౫. ముక్క, తునియ. ౬. భ్రష్టత (రాజ్యభంగము, సత్యభంగము మొ॥) ౭. విఘాతమగుట, ఆటంకమగుట (యాత్రాభంగము మొ॥) ౮. ఓడిపోవుట. ౯. చెల్లాచెదరగుట. ౧౦. తరంగము, అల. ౧౧. కౌటిల్యము. ౧౨. భయము ౧౩. జలనిర్గమము. ౧౪. రోగము, రోగవిశేషము. ౧౫. అవమానము.
ఉ. భంగముతోడ నున్న వనుఁ బంపు విరాటుని
మీఁద ... భార. విరా. ౩. ౧౨౯.

చ అలవృజలంబుఁ బోవిడిచి యాసభనిందుక
తంతకేక నీ పలికిన యన్నియు న్మఱచి
భంగపుటచ్చుపట దచ్చుకొంటి
భార ద్రో ౩ ౫౨

భంగవాస. సం వి ఆ స్త్రీ హరిద్ర పసుపు

భంగసార్థుఁడు. సం విణ (అ ఆ అ) కపటి, ధూర్తుఁడు (వాచ)

భంగాకటము. సం వి అ న జనపవిత్తులనూఁగు భంగారజస్సు

భంగి. సం వి ఇ ఈ స్త్రీ ౧ పగులు విచ్ఛేదము ౨ కౌటిల్యము ౩ తరంగము ౪ వ్యాజము భలము ౫ విన్యాసము రచన ౬ ఒప్పు

క భంగిగఁ దనప్పైఁ దేరువ తంగజాకరశీకరముల
దావజలములన్ గంగాయమునాతతజల
సంగమదేశంబువోలె శరవణ మొప్పెన్
కు సం ౧౦ ౩౮౮

ద్వి అనయంబు నేఁడు నాఁ డనక ముప్పొద్దు
భంగిగా సద్గురుభావంబునందు జంగమ
కోటికర్చనలు సేయుచును
బస పు ౫ ౫౮౭ పం

౭ రీతి విధము

సీ అకట మాతో మీరు నడవుల నిడుమలఁ
బొందితి రొకభంగిఁ బోయెఁ గాలము
భార విరా ౧ ౪౭

సీ వేయిభంగులను గావించె దాలోచనక్రమము
స్వాస్థ్యము లేదె ఖచరనాథ దశా ౨ ౭౫

౮ ఉపాయము

ఆ చంద్రవదన యింక సైరంధ్రి నిఁ గొల్పుటు బాప
వలయు నేమిభంగినైన భార విరా ౩ ౩౦,

౯ గతి.

ఉ. ఇట్టుగు బెట్టుఁగరవచ్చితి, మెట్టుకొ మున
భంగి బిర లిందఱును గడున్, వెట్టిదములు
మునుకు మార్కొను నట్టికొలఁది గాదు ధీతి
యుడకడుఁ దొర్లోన్ భార విరా ౪ ౫౪.

భంగించు. సం స క్రి మందలించు

వ వారలకుల నీదురాగ్రహం బుడుగుటను
గొడుకును భంగించి సకలబాంధవహితంబు
సేయందలంచి ద్రౌపదిని రావించి కాంత
వచనంబుల నిట్లనియె
భార సభా ౨ ౨౫౬

౨ ఎదుర్కొను

వ పాండవులు ప్రచ్ఛన్నవేషంబున విరటు
ప్రోల వసియించినవారు గావలయు నతం
డును బ్రతిభటుండయి భంగించుచుండు
భార విరా ౩ ౧౧౭

౩ భంగపఱుచు అవమానపఱుచు

సీ భంగించినట్లుండుఁ బకతి మఱి కిమాటి
యూర్ధ్వకంపంబు సేయుటకతమున
కాశీ ౬ ౧౯

భంగిభక్తి. సం వి ఇ స్త్రీ పంక్తిగా నేర్పఱుచుట సోపానపరంపరగా నేర్పఱుచుట

భంగిమ. సం వి న్ పుం = భంగి

భంగురము. సం విణ (అ ఆ అ) ౧ పెళుసైనది పగులుటకుఁ దగినది ౨ నశ్వరము నశించునది ౩ మార్పుగలది ౪ వంకరదైనది, వక్రము వి ఆ స్త్రీ ౧ ప్రియంగువు ‡ ౨ అతివస ‡

భంగ్యము. సం వి అ న జనముపండెడుభూమి

భంజ. సం వి ఆ స్త్రీ దుర్గ

భంజకము. సం విణ (అ జికా అ) చీల్చునది విడఁదీయునది

భంజనము. సం వి అ న విఱుపు (శ ర)

భంజరువు. సం వి ఉ పుం దేవాలయ సమీపమున మొలచు వృక్షము

భంజళి. సం వి ఈ స్త్రీ అల్పగతిభేదము.

గీ. తనరుఁ బ్రతిదేవుఁ దెండు రేఁడుగుడు మెఱుఁగ,
పగిడి దగనల్లరేకొను లుబ్బి మతియు,
భంజళి మురళి ఝంఝళి ఝంపయును సుధాల,
మును గతు లెసఁగఁ జూపుచు వాలిమీఱ
ప్రబంధ. ౧౮౫

ద్వి. పరిపరివిధములఁ బాదరసంబు,కరణి భంజళ్లఁ
ద్రొక్కు-నిచోట్లు ద్రొక్కు, తురగరత్నము
చెక్కు ... నవనాథ. ౪. ౧౭౨. పా.
గీ. బయలు గుఱ్ఱంబు భంజళ్లఁ బఱపె నొక్కఁడు.
క్రీడా. ౧౧౭.

భంజళిక. సం. వి. ఆ. స్త్రీ. = భంజళి.
చ. పతగవిభుండు మింటిపయి భంజళి త్రాముర త్రి
సుధాలవల్గితముల రా . పారి. ౨.౧౦౧.

భంజించు. సం. స. క్రి. ౧. భంగపఱచు
సీ. ఉగ్రాహవంబున, చేసిన నమరులఁ జెచ్చెరఁ
బార్థుఁడు భంజించెఁ దనదివ్యబాణశక్తి
భార. ఆది. ౮. ౨౩౮.
౨. సంహరించు.
వ. శుంభనిశుంభాదిదుష్టజనుల భంజింపను
జగంబుల రక్షింపను. మార్క. ౬.౧౨౩.

భంజిక. సం. వి. ఆ. స్త్రీ. చిలుంతాకు. తె. (శ. ర.)

భంటాకి. సం. వి. ఈ. స్త్రీ. ములకచెట్టు దుష్ప్రధర్షణి. తె.

భండకము. సం. వి. అ. పుం. ఖంజనపక్షి, కాటుకపిట్ట.

భండనము. సం. వి. అ. న. ౧. కవచము ౨. యుద్ధము ౩. మోసము, ప్రతారణము (వాచ.)

భండహాసిని. సం. వి. ఈ. స్త్రీ. గణిక, వేశ్య.

భండారము. సం. వి. అ. పుం. బొక్కసము (శ. ర.)

భండి. సం. వి. ఇ., ఈ. స్త్రీ. ౧. వీచి, తరంగము, అల ౨. మంజిష్ఠ. తె.

భండించు. సం. అ. క్రి. బండాటలాడు
క. ఖండింపుము సుతునటు గా, కుండిన ప్రత
మైన మానియుండుము నీవిం, దొండైనఁ
జేయ కూరక, భండించినఁ గలదె పరమపదవి
క్ష్మపాలా. దుశ్శాం ౫.౧౧౬.(శ. ర. పా.)

భండిలము. సం. వి. అ. పుం. శిరీషవృక్షము, దిరిసెనచెట్టు. తె.

భండిలుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) ౧. అదృష్టవంతుఁడు, అభివృద్ధిగలవాఁడు. ౨. వార్తాహరుఁడు. ౩. పనివాఁడు, శిల్పి.

భండీరము. సం. వి. అ. పుం. ౧. దిరిసెనము. తె. ౨. చిఱ్ఱిమార. తె. (శ. ర.)

భండీరి. సం. వి. ఈ. స్త్రీ. మంజిటి. తె. (శ. ర.)

భండుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) ౧. అశ్లీలసంభాషణచేయువాఁడు. ౨. సంకరజాతివిశేషము. (భండజాతి.)

భందిలము. సం. వి. అ. న. ౧. శుభము. ౨. దడ, వణకు, కంపము.

భందిలుఁడు. సం. వి. అ. పుం. దూత. (వాచ.)

భంభము. సం. వి. అ. పుం. ౧. దంశము, అడవియీఁగ. ౨. పొగ

భంభరాళి. సం. వి. ఈ. స్త్రీ. జోరీఁగ (త్రి. వి.)

భక్తకరము. సం. వి. అ. పుం. కృత్రిమధూపము, వేఱు వేఱు సుగంధద్రవ్యములు కలిపిచేసిన ధూపము.

భక్తజ. సం. వి. ఆ. స్త్రీ. అమృతము.

భక్తదాసుఁడు. సం. వి. అ. పుం. అన్నమాత్ర లాభమునకు దాస్యముచేయువాఁడు. (పదిహేను విధములుగల దాసజనములలో నొకఁడు)

భక్తపత్త్రి. సం. వి. ఈ. స్త్రీ. నాగవల్లి, తమలపాకుతీఁగ.

భక్తము. సం. విశే. (అ. ఆ. అ.) ౧. విభజింపఁబడినది, భాగింపఁబడినది ౨. భక్తిగలది, విశ్వాసముగలది. వి. అ. న. ౧. భాగము ౨. అన్నము ౩. ఆరాధనము, పూజ

భక్తసిక్థము. సం. వి. అ. న. అన్నపుమెతుకు.

భక్తి. సం. వి. ఇ. స్త్రీ. ౧. విడఁదీయుట, విభాగించుట ౨. భాగము. ౩. దైవభక్తి, తత్పరత, ౪. సేవ, ఆరాధన ౫. రచన. ౬. గుణవృత్తి. ౭. సంబంధించుట, చెందుట.

భక్తిలము. సం. వి. అ. పుం. మంచిగుఱ్ఱము, సాధుఘోటకము.

భక్షకము. సం. విశే. (అ.ఆ.అ.) భోజనము చేయునది.

భక్షకారుఁడు. సం. విణ (అ ఆ అ) వంటవాఁడు, పాచకుఁడు

భక్షకుఁడు. సం. విణ. (అ క్షి కా అ) ౧ తినువాఁడు ౨ తిండిపోతు, తెగఁదినువాఁడు

భక్షణము. సం. వి అ. న తినుట

భక్షణీయము. సం విణ. (అ.ఆ.అ.) భక్ష్యము, తినఁదగినది

భక్షించు. సం. స క్రి ౧. భుజించు.

గీ యోగబల మూఁది దేహంబు నుజ్జగింపు, జీవుఁ
డొడలిలోనున్న భక్షింపననిన, నాక్షణము
యోగసంయుక్తుఁడయ్యె మునితదీయనిశ్చయ
మెఱిఁగి యద్దేవవిభుఁడు మార్క ౧. ౮౦

౨ పాడుచేయు. ౩ కఱచు, కాటువేయు

భక్షితము. సం. విణ (అ ఆ అ) ౧ తినఁబడినది, తినివేయఁబడినది వి అ న భోజనము

భక్ష్యకారుఁడు. సం. విణ. (అ ఈ అ) ౧ పిండివంటలుచేయువాఁడు, ఆపూపికుఁడు. ౨ పిండివంట లమ్మికొని జీవించువాఁడు

భక్ష్యము. సం విణ. (అ. ఆ అ) తినఁదగినవి, భోజనార్హము వి అ న ౧ అపూపసామాన్యము, పిండివంట. ౨. తినుబండము. (పంచభక్ష్యములు = భక్ష్యము, భోజ్యము, లేహ్యము, చోష్యము, పానీయము)

భగందరము. సం వి. అ పుం గుహ్యస్థానమందలి వ్రణము

భగఘ్నుఁడు. సం. వి అ పుం (భగునిచంపినవాఁడు) శివుఁడు

భగణము. సం. వి అ పుం ౧. నక్షత్రసమూహము, అశ్విన్యాది నక్షత్రసమూహము, రాశిచక్రము

భగదేవత. సం వి. అ. స్త్రీ వివాహాధిష్ఠానదేవత.

భగదేవుఁడు. సం. వి. అ. పుం. చాలపోకిరి, ముండలమారి, మిక్కిలి దుర్నీతిపరుఁడు.

భగదైవతము. సం విణ. (అ. ఆ అ.) ౧. దాంపత్యసుఖమును స్థిరపఱచునది. వి. అ న. పూర్వఫల్గునీనక్షత్రము.

భగభక్షకుఁడు. సం వి. అ. పుం కుంటెనకాఁడు, తార్చువాఁడు. (వాచ)

భగభగ. వి కాలుటయందగుధ్వని, ఆ ధ్వని కనుకరణము.

ద్వి విషాగ్ని,పటలంబుచే భగభగఁ గాలిపడిన
నవనాథ ౨. ౧౬౫. పా. ౧౦. పం

క. మేపూతన్, భగభగ యనిపించె నతఁడు
నాహృదయంబున్. కళా. ౨ ౭౮.

భగము. సం వి అ. పుం, న ౧. అదృష్టము, సుఖస్థితి, సౌఖ్యము ౨ ఐశ్వర్యాది. (శ్లో. ఐశ్వర్యస్య సమగ్రస్య వీర్యస్య యశసశ్శ్రియః, జ్ఞానవైరాగ్యయోశ్చైవ షణ్ణాంవర్గో భగ స్స్మృతః) ౩ ఘనత, ఎన్నిక, గణ్యత ౪ కీర్తి ౫ మనోజ్ఞత, అందము ౬ మాహాత్మ్యము, ప్రాశస్త్యము ౭ కామము, ప్రేమము. ౮. యోని, స్త్రీగుహ్యము ౯. సుగుణము, నీతి, ధర్మము ౧౦. యత్నము, ఉద్యమము ౧౧. సర్వశక్తిమత్త్వము, సర్వశక్తులు కలిగియుండుట. ౧౨. కోరిక, ఇచ్ఛ ౧౩ శివునియష్టసిద్ధులలో నొకటియగు అణిమ, పరమాణువంతటి చిన్నరూపము దాల్చు దైవికశక్తి ౧౪ పూర్వఫల్గునీనక్షత్రము. ౧౫. కాంతి ౧౬ తపస్సు. ౧౭ ఆకాశము. ౧౮ స్వర్గము ౧౯ పురుషుల గుదమునకు నండములకు మధ్యభాగము

భగవంతుఁడు. సం విణ (త్. వతీ త్) ౧. మహాత్తరుఁడు, మాహాత్మ్యము గలవాఁడు. వి త్ పుం ౧ దేవుఁడు ౨. దేవత. ౩ విష్ణువు ౪ శివుఁడు ౫ బుద్ధుఁడు

భగవతి. సం వి ఈ స్త్రీ ౧. దుర్గ, పార్వతి. ౨ లక్ష్మి ౩ పూజ్యురాలగు స్త్రీ ౪. గంగ. ౫ సరస్వతి. (శ. ర.)

భగాయించు. అ క్రి. (హిం భాగ్ = పరుగెత్తు) పాఱిపోవు, పరుగెత్తు.

వ గభీరనీరకాసారంబు గండ్లుపడినపడువునం
బటాపంచలై చాంచల్యంబు నొంది పులిం
దులవాజా భగాయించి చనుటయు.
రంగా. ౩. ౧౯౬.

భగాలము. సం. వి. అ. న. ౧. పుఱ్ఱె, నరకపాలము. ౨. నరమస్తకము.

భగాలి. సం. వి. ఇ. పుం. శివుఁడు (త్రి. ని)

భగిని. సం. వి. ఈ. స్త్రీ. ౧ తోఁబుట్టువు, సోదరి. ౨. భాగ్యవంతురాలగు స్త్రీ ౩. స్త్రీ, ఆఁడుది.

భగీరథప్రయత్నము. సం. వి. అ. పుం. భగీరథుని యొక్క యత్నమువంటి గొప్పప్రయత్నము (ఇదిగొప్ప-అమానుషమైన-యత్నమును దెలుప నాలంకారికపద్ధతి నుపయుక్తమగును.)

భగీరథసుత. సం. వి. ఆ. స్త్రీ. భగీరథుని పుత్రిక, గంగ.

భగీరథుఁడు. సం. వి అ. పుం సూర్యవంశపు రాజులలో నొకఁడు, సగరుని మునిమనుమఁడు. (స్వర్గమునుండి భూమికి గంగానదిని దీసికొని వచ్చినవాఁడు.)

భగుఁడు. సం. వి. అ పుం. ౧ ద్వాదశాదిత్యులలో నొకఁడు, సూర్యుఁడు. ౨. చంద్రుఁడు. ౩. శివుఁడు.

భగోలము. సం వి అ. పుం. నక్షత్రగోలము, నక్షత్రమండలము.

భగ్గు=బగ్గు. వి మండుటయం దగుధ్వని, అట్టి ధ్వని కనుకరణము.

శా. అగ్నేయాస్త్రము దేవతాధిపతి యొనర్ప
దానిచే భగ్గునన్, భగ్నంబయ్యె మహా
రథంబు . .   దశ. ౨ ౩౯౭.

సీ. తపనకరములు సోఁక భగ్గనమండురవి
రత్నము లతను జ్వాలిక లాలసినపుడె.
ఉ. రా. ౨ ౧౫౧.

ద్వి. అవిషవహ్ని భగ్గని పేర్చి మేన, నాకహింపక
ముక్కె హా మాత యనుచుఁ, జాగ్రుతో నరి
పోల్పఁజను మూర్ఛ నొంది.
ద్వి. హరిశ్చ. ఉ. ౧౭౧౩.

౨. బ్రద్దలగుటయం దగు ధ్వనికనుకరణము

గీ. ఇవ్విధంబున సైన్యంబు లెల్లఁ జెల్లఁబిఱిగి
దిక్పతులపఙ్క్తి వెంటవెంటఁ, దగిలివచ్చిన
చందానఁ దలలు వీడఁబాఱిరి బలారిగుండియ
భగ్గుమనఁగ.   వరాహ ౩ ౫౦౪

౩ తల్లడపాటునం దగు ధ్వని కనుకరణము, తల్లడపాటునం దగు ధ్వని .

౪ ఇది యేమె యని యొదవడి, యదవదయ్యె
గుండె భగ్గుమని తల్లడపాటొదవఁగఁ బలు
కుల దీనత, గదురఁగ నదియేమి తెల్పఁగద
రయ్య యనన్   సారంగ. ౨. ౨౬౯

శా. ఆవార్తల్విని గుండె భగ్గురన మూర్ఛా
క్రాంతయై తల్లి   దశ. ౮ ౧౩౮.

క. వాలంపతాఁకునకు ధృతి, ప్రేలఁగ హా తాత
యనుచు పలుకడు తన్మృత్యాలాపమునకు నా
జన, పాలకులోత్తంసుగుండె భగ్గునఁ గలఁ
గన్.   రాఘవ ౧. ౨౨

౮ తాఁకుటయం దగు ధ్వని, ఆ ధ్వని కనుకరణము.

మ అని మత్తేభము చిత్రవాహకుని దిక్కై
క్రొమ్మొక్క యొక్కాకకేఁ, గనుమం బోవుచో
యుంచుఁ దుంప మిఱియంగాఁబట్టి వక్త్ర
స్థలం, బునఁగిలించి పిఱిందికిన్ జని శిరంబున్
వంచి యక్కొండ భగ్గునఁ దాఁకెన్ . . .
కాశి. ౨. ౧౮౯

భగ్నపృష్ఠుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) ౧ నడుము విఱిగినవాఁడు. ౨. ఎదుటకు వచ్చినవాఁడు, సమ్ముఖుఁడు.

భగ్నము. సం విశే (అ. ఆ. అ.) ౧. పగిలినది చీల్పఁబడినది, ముక్కలైనది. ౨. విఫలమైనది ౩. వశింపఁజేయఁబడినది.

భగ్నసంధికము. సం. వి. అ. న తక్రము, మజ్జిగ

భగ్నాత్మ. సం.వి.న్.పుం. చంద్రుఁడు. (వాచ

భచక్రము. సం. వి. అ. న. నక్షత్రమండలము.

భజన. సం. వి. ఆ. ౧. శౌర్యము.

క. గజము మదముడిగి తిరుగుచు, గుజగుజ్జు
గీఁక పెట్టఁ గులిశము తోన్ భజనచేసి విబు
ధేంద్రుఁడు, గజబిజలో తెగడె దనుజకటి.
జగంబుల్.   భాగ. ౬. ౪౦

౨. శక్తి, సత్త్వము.

క. భజనసెడి వాఁడుగూలిన, విజయుఁడు వని
ఘోరబాణవితతుల సేయన్, భుజసత్త్వ
మొప్పఁ బాటలముజమొక్కటి దాల్చె
బ్లవగకుంజరుఁ డంతన్. భాగ. ౯. ౪౦౩.

భజనము. సం. వి. అ. న. ౧. విభజించుట, విడఁదీయుట ౨. సేవ, పూజ, ఆరాధనము.

భజమానము. సం. విణ (అ ఆ. అ) ౧. విభజించునది. ౨. అనుభవించునది

భజవణి. వి. ఒకస్వరస్థాయి

ద్వి. భజవణి శవణియు భరణిమిరాయి ఆదిగా
సాగయుతాయములు. బస.పు ౩.౯౩౮ పం.

భజావళి. వి. సంగీతములోని స్వరస్థాయిభేదము

ద్వి. వరుసఁ జేర్పడ నిజావళి భజావళియు, వరవి
పాళిగము తాయము లేర్పరించి.
అ. మ ౪. ౨ ౧౯౯. పా ౧౦ పం.

క. క్రమమొంద నా భజావళి మీఁటన్ .
సమీర ౬. ౨౦౫

భజి(యి)ంచు. సం స. క్రి ౧. సేవించు.

చ వైష్ణవమాయ భజించు గ్రక్కునన్.
మార్క ౨. ౫౯

వ. కావున మహానుభావుండగు నద్దేవు నీవును
భజియింపుము వరాహ ౯. ౫౨

౨ ఆవేశించు

భట. సం. వి ఆ. స్త్రీ. ఇంద్రవారుణి, పెద్దపాఁపర కి.

భటము. సం. వి. అ. పుం దినముయొక్క పదునైదవభాగము. (శ. ర)

భటిత్రము. సం. విణ (అ. ఆ. అ) శూలాకృతము, శలపట్టు, శూలముతోఁ గాల్చినది.

భటుఁడు. సం. వి. అ. పుం. ౧. యోధుఁడు. ౨. కూలికి పోవు, వేతనము పుచ్చుకొను యోధుఁడు. ౩. కిరాతుఁడు, అటవికుఁడు. ౪. రాక్షసుఁడు. ౫. మ్లేచ్ఛుఁడు ౬. ఒక సంకీర్ణజాతివాఁడు.

భట్టవృత్తి. సం. వి. ఇ. స్త్రీ. పండితులగు బ్రాహ్మణులకు సత్కారపూర్వకము రాజులొసంగు మాన్యము.

సీ. అమితమా దేవదాయ బ్రహ్మదాయములో
భట్టవృత్తు లుచితకట్టుబళ్లు.
ఉ. హరి(వ). ౧. ౭౩.

భట్టారకుఁడు. సం. విణ. (అ రికా. అ.) పూజ్యుఁడు. వి. అ. పుం ౧. ముని. ౨. సూర్యుఁడు. ౩ (నాటోక్తియందు రాజు. ౪. పండితోత్తముఁడు.

భట్టారుఁడు. సం విణ. (అ ఆ అ.) = భట్టారకుఁడు వి అ పుం. ముని.

శా ఇంక నొక్కమా టేర్పాటుగాఁ జెప్పుమా,
భట్టారా! యని నందికేశ్వరుఁడు .
కాశీ. ౭. ౧౦౩.

భట్టిని. సం వి. ఈ. స్త్రీ. ౧ (నాట్య) పట్టాభిషిక్తరాలుగాని రాజభార్య ౨. బ్రాహ్మణభార్య.

భట్టుఁడు. సం. వి అ పుం. ౧. ప్రభువు. (ఇది రాజులను సంబోధించునపుడు బిరుదుగా నుపయుక్తమగునది.) ౨. విద్యావంతులగు బ్రాహ్మణులవానముతోఁ జేర్చెడి బిరుదము. భట్టనారాయణుఁడు, భట్టగోపాలుఁడు మొ॥ కుమారిల భట్టుఁడు.

భడిలుఁడు. సం. వి. అ పుం. ౧. యోధుఁడు, యుద్ధభటుఁడు. ౨. సేవకుఁడు, పరిచారకుఁడు ౩ బాలుఁడు. ౪. ఋషులలో నొకఁడు.

భదంతుఁడు. సం విణ. (అ.అ అ.) పూజ్యుఁడు వి.అ పుం. ౧.మాయాదేవీపుత్రుఁ డగు బుద్ధుఁడు ౨. బౌద్ధుఁడు మొ॥లగువారికి గౌరవసూచకముగా నుపయుక్తమగును. ౩ సన్న్యాసి.

భదాకము. సం. వి. అ. పుం. సౌభాగ్యము, సంపత్తు.

భద్ర. సం. వి. ఆ. స్త్రీ. ౧. గోవు. ౨. విదియ, సప్తమి ద్వాదశి యను తిథులలో నొకటి. ౩. పవిత్రమగు గంగ ౪ రాస్న (ఓషధివిశేషము.)

౫ శ్రీకృష్ణబలరాముల సోదరియగు సుభద్ర. ౬. శ్రీకృష్ణుని అష్టమహిషులలో నొకతె. ౭ కట్ఫలము, గుమ్మడు. ‡ ౮. కృష్ణపిప్పలి ‡, అనంత, సుగంధిపాల. ‡.

భద్రంకరము. సం. విణ. (అ. ఈ. అ.) శుభము చేయునది, శుభకరము.

భద్రకము. సం. విణ. (అ ఆ అ) ౧ శుభప్రదము. ౨ అందమైనది, సుందరము ౩ దేవదారువృక్షము. ౪. ఒకజాతిచిక్కుడు. ‡. ౫ భద్రజాతిముస్తకము ‡ ౬.(ఛంద) ఒకానొకవృత్తము.

భద్రకంటము. సం వి అ పుం. గోక్షురము, పల్లేరు. ‡.

భద్రకాలి. సం. వి ఈ. స్త్రీ దుర్గాదేవి.

భద్రకాశి. సం. వి ఈ. స్త్రీ భద్రముస్త ‡

భద్రకాష్ఠము. సం. వి అ న. దేవదారువృక్షము

భద్రకుంభము. సం. వి అ. పుం. రాజద్వారమందుంచఁబడు జలకుంభము

భద్రజము. సం. వి అ పుం ఇంద్రయవము, కొడిసెవిత్తు

భద్రదారువు. సం వి ఉ పుం, న దేవదారువృక్షము

భద్రనామము. సం వి న్ పుం ఖంజనము, కాటుకపట్టు (త్రి ని)

భద్రపీఠము. సం వి అ న ౧ భద్రాసనము, రాజుకూర్చుండు పీఠము ౨ రెక్కలుగల పురుగులలో నొకజాతిపురుగు

భద్రబల. సం. వి. అ. స్త్రీ. ప్రసారణి, గొంతెరుగోరు. ‡.

భద్రబలనుఁడు. సం. వి. అ. పుం. బలరాముఁడు.

భద్రము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. శుభప్రదము. ౨. శ్రేష్ఠము. ౩. సాధువు, మంచిది. ౪ వంచకము, మోసము చేయునది. వి. అ. న. ౧ మంగళము. ౨. స్వర్ణము, బంగారము. ౩. ముస్తకము. ‡. ౪. ఇనుము, ఉక్కు. ౫. (జ్యోతి) కరణములలో నేడవది. పుం. ౧. ఎద్దు. ౨. ఖంజనము. ౩. గజజాతివిశేషము ౪. మేరుపర్వతము. ౫. దేవదారువృక్షము. ౬. కదంబవృక్షభేదము, ఒకజాతికడిమి ‡ ౭. స్నుహి, జెముడుచెట్టు ౮ జాగ్రత్త, జాగరూకత (ఈ యర్థము తెలుఁగునందే కలదు)

గీ మణిఖచితహేమపంజరమధ్యమమునఁ, బ్రేమ
నాబాల్యముగఁ దాను బెంచినట్టి, హంస
రాజంబుఁ గదియంగ నరిగి తనదు,పయన
మెఱిఁగించి యింటిలో భద్ర మనుచు.
హంస ౧ ౧౧౦

భద్రముంజము. సం వి అ పుం ఒకవిధమగు ముంజము ‡

భద్రముఖుఁడు. సం విణ. (అ ఈ. అ) సువక్త, చక్కఁగా మాటలాడువాఁడు.

భద్రముస్తకము. సం వి. అ. న నాగరముస్తకము, ఒకజాతితుంగ. ‡

భద్రమృగము. సం వి అ. పుం. గజజాతివిశేషము

భద్రయవము. సం వి అ న కొడిసెకాయ

భద్రరేణువు. సం వి ఉ పుం ఐరావతము, ఇంద్రునియేనుఁగు (త్రి ని)

భద్రరోహిణి. సం వి ఈ స్త్రీ కటకరోహిణి. ‡

భద్రవర్మము. సం వి న్ న నవమల్లిక. ‡.

భద్రశాఖుఁడు. సం వి అ. పుం. కుమారస్వామి, కార్తికేయుఁడు.

భద్రశ్రయము. సం. వి. అ. న. చందనవృక్షము.

భద్రశ్రీ. సం. వి. ఈ. స్త్రీ. చందనవృక్షము, భద్రశ్రయము.

భద్రసోమ. సం. వి. అ. స్త్రీ. గంగ.

భద్రాంగుఁడు. సం. వి అ. పుం. బలరాముఁడు.

భద్రాకరణము. సం. వి. అ న క్షౌరము, వపనము.

భద్రాత్మజము. సం వి అ. పుం. ఖడ్గము. (త్రి.వి.)

భద్రాశ్రయము. సం.వి.అ పుం. చందనవృక్షము, మంచిగంధపుఁ జెట్టు

భద్రాశ్వము. సం వి. అ పుం. జంబూద్వీప మందలి నవవర్షములలో నొకటి

భద్రాసనము. సం. వి. అ న ౧. సింహాసనము, రాజు కూర్చుండు పీఠము. ౨ యోగశాస్త్ర ప్రసిద్ధమగు నాసనములలో నొకటి

భద్రుఁడు. సం వి. అ పుం. ౧. సజ్జనుఁడు. ౨ శివుఁడు ౩ రామభద్రుఁడు ౪ బలరాముఁడు.

భద్రేశుఁడు. సం. వి. అ పుం. శివుఁడు

భద్రశిల. సం వి అ స్త్రీ స్థూలశిల, పెద్దరాయి.

భపంజరము. సం వి అ న రాశిచక్రము, నక్షత్ర మండలము.

భము. సం. వి అ పుం ౧ పొరపాటు, భ్రాంతి ౨ (వ్యాక) ద్వితీయావిభక్తి బహువచనము మొదలగు నజాదిప్రత్యయములు పరమగునపుడు ప్రకృతిరూపమునకు నేర్పఱుపఁబడిన సంజ్ఞ, (భసంజ్ఞ) అ న. ౧ చుక్క, సామాన్య నక్షత్రము. ౨ అశ్విన్యాది నక్షత్రము. ౩. గ్రహము ౪. రాశి, లగ్నము. ౫ ఇరువదియేడవ సంఖ్యకు సంకేతము ౬ తుమ్మెద ౭. ఆకాశము. ౮ కిరణము ౯ మేఘము ౧౦ గణభేదము. (ఛందస్సున ఆదియందు గురువు, నంత్యమున లఘుద్వయముగల గణము.)

భయంకరము. సం. విణ (అ. ఈ. అ.) ౧. భయము గలిగించునది. ౨. అపాయకరము.
వి. అ, పుం. గుడ్లగూబ, ఉలూకము.

భయంపడు. ని. అ. క్రి. భయముకొను.

చ...తద్దయు భయంపడుచున్నది లోకమింత యుఁన్. కు. సం ౩. ౭౫౪.

చ...అనిమిషు లెల్లవానికి భయంపడుచుందురు. భార. ఆది. ౪. ౩౨.

భయకృత్తు. సం. విణ. (క.) భయంకరము, భయము గలిగించునది.

భయడిండిమము. సం వి అ పుం ౧. యుద్ధమం దుపయోగించెడివాద్యము, సంగ్రామపటహము.

భయద్రుతము. సం. విణ (అ ఆ అ) భయముచేఁ బాఱిపోయినది

భయబ్రాహ్మణుఁడు. సం. వి అ. పుం. అపాయమునుండి తొలఁగించుకొనుటకై యథార్థమగు తన బ్రాహ్మణజాతినిఁ దెలుపుకొను బ్రాహ్మణుఁడు

భయభ్రష్టుఁడు. సం విణ (అ ఆ అ.) భయముచేఁ బలాయితుఁడు, పాఱిపోయినవాఁడు.

భయము. సం. వి అ. న ౧. భీతి, వెఱపు. ౨ భయానకరసము (ఇది నవరసములలో నొకటి.) పుం రోగము

భయవ్యూహము. సం వి. అ. పుం అపాయసమయమున భయపడిన సేనలు నిలుచుట కేర్పఱిచిన వ్యూహము

భయానకము. సం విణ. (అ నిత్యా. అ.) భయంకరము. వి అ పుం. ౧ పెద్దపులి, వ్యాఘ్రము. ౨ రాహువు ౩ నవరసములలో నొకటి.

భరండుఁడు. సం వి. అ. పుం. ౧ భూస్వామి. ౨ రాజు

భరటీకుఁడు. సం విణ (అ. ఈ. అ.) హరించువాఁడు. హర్త

భరటుఁడు. సం వి. అ పుం. ౧. కుమ్మరవాఁడు, కుంభకారుఁడు.

భరణము. సం విణ. (అ. ఈ. అ) వహించునది. వహనసాధనము, పోషించునది, పోషణసాధనము. వి. అ. న. ౧. పోషణము, పోషించుట, ౨ మోయుట, తీసికొనిపోవుట. ౩. ధరించుట, తాల్చుట, ౪. భోజనము. ౫. కూలి, జీతము.

భరణి. వి. ఒక స్వరస్థాయి.

ద్వి॥ భరణి కృత్తికయు భరణి మిరాయి ఆదిగా సొగయు రాయములు బసవ 3 ౯౩౭.

భరణి. సం. వి. ఈ. స్త్రీ. ౧ ఇరువదియేడునక్షత్రములలో రెండవదియగు మూఁడుచుక్కలుగల నక్షత్రము, భరణీనక్షత్రము ౨. భూమి. (శ. ర)

భరణీభువు. సం. వి. ఉ. పుం. రాహువు

భరణ్యా. సం. వి. ఆ. స్త్రీ. ౧ జీతము, కూలి. ౨. పోషింపఁదగిన స్త్రీ

భరణ్యభుక్కు. సం. వి. జ్. పుం. కూలివలన జీవించు సేవకుఁడు

భరణ్యము. సం. వి. అ. న. ౧ పోషించుట. పోషణము ౨ వేతనము, జీతము, కూలి

భరణ్యువు. సం. వి. ఉ. పుం. ౧ ప్రభువు, అధిపతి ౨ రక్షకుఁడు ౩ మిత్త్రుఁడు ౪ అగ్ని. ౫. చంద్రుఁడు

భరతఖండము. సం. వి. అ. న. హిందూదేశము

భరతపుత్త్రకుఁడు. సం. వి. అ. పుం. ౧. నటుఁడు, నాటకమాడువాఁడు.

భరతము. సం. వి. అ. పుం. ౧ క్షేత్రము ౨ ఆయుధముచే జీవించు నొకనొకసంఘము

భరతర్షభుఁడు. సం. వి. అ. పుం. భరతవంశస్థులలో శ్రేష్ఠుఁడు

భరతవర్షము. సం. వి. అ. పుం. భరతుఁడు పరిపాలించిన దేశము, హిందూదేశము

భరతవాక్యము. సం. వి. అ. న. భరతుని వాక్యము (నాటకాంతమున నాట్యశాస్త్రకర్తయగు భరతుని కంకితముగా రచింపఁబడు పద్యము)

భరతాగ్రజుఁడు. సం. వి. అ. పుం. శ్రీరాముఁడు, భరతునియన్న.

భరతుఁడు. సం. వి. అ. పుం. ౧. శకుంతలాదుష్యంతుల పుత్త్రుఁడు. ౨ కైకేయీదశరథుల పుత్త్రుఁడు ౩ ఋషభదేవుని పుత్త్రుఁడు ఇతఁడే మూఁడవజన్మమున జడభరతుఁడని పేరొందినవాఁడు. ౪. నాట్యశాస్త్రమును, అలంకారశాస్త్రమును రచించిన ముని. ౫. అరణ్యకుఁడు, అడవిమనుష్యుఁడు. ౬. అగ్నిపుత్త్రుఁడు. ౭. నేతగాఁడు, సాలెవాఁడు.

భరథుఁడు. సం. వి. అ. పుం. లోకపాలుఁడు. (కల్ప)

భరద్వాజము. సం. వి. అ. పుం. పక్షివిశేషము. ఏట్రింత.

భరద్వాజుఁడు. సం. వి. అ. పుం. సప్తర్షులలో నొకఁడు

భర(ం)పడు. వి. అ. క్రి. (భరము + పడు) ౧. కష్టపడు

క. భరపడి యుపవాసంబులఁ, జిరతపములఁ బొరలిపొరలి. హరి. పూ. ౨. ౧౯౮.

౨. భయపడు ౩. భారముచే వంగు.

చ. అనయము యంత్రమత్స్యము నొకమ్మున శ్రీనరసింహుఁ డేయఁగా, వెనుకకుఁబాతి పుల్గుఁబడి శేషముమార్చి విలంబుదూతి కానవముసకేఁగి నిగ్గునదనంగి భరంపడి వీఁగి కావిషం, బెవని వతిన్నజించి నదులీఁది భ్రమించెను రాసులన్నియున్. నరస ౪ ౭౧

(ఇది రెండుమూఁడర్థములకు నుదాహరణము)

౪ అంగీకరించు

ఉ. దరికొను నాఁకఁగొం దనువిదాహముఁబుట్టినఁ బ్రాణహానికిం, బరిహరణంబుసేఁత కిది పాపముఁదైనను గుక్కినంబడే, భరపడి ద్రుచ్చిలించెద భార. శాం 3 ౨౭౯.

౫ పూను, ప్రయత్నించు

క. గురుకర్ణులయస్త్రాగ్నుల, గెలిచినయది మున్ను దీని నిటుగాకుండన్, భరపడి రక్షించితి సంగరమున దెగినఁ దొలఁగి యిబ్బడు గాల నడిచితిన్. భార. శల్య. ౨. ౩౩౪.

వ...నిరాకిద్దఱు నొక్కటిగాఁ భరంపడి యున్నని సక్కించెనీ కాకమీలోన నిట్టియురభ్రమాట లేల యని పాదివి పలికె. .
భార ఉద్యో ౪. ౨౫౨.

౬ పూటుకడు ఒకడు చేయవలసినపని తాను చేసెదనని పూనికఁగొను

౭ గురుతుచరవానభరమ్మునఁ బొరిఁబొరి బేద
కవు వరిగిపోఁబోయినఁ దద్భరవహానమునకు
భరపడుకరణిం జక్షువంబు సతికిభునకైయయము
రుక్ కు సం ౩ ౨౯౨

౮ విశ్వసించు నమ్ము

౯ ప్రజ యేన కాన నన్నుం బ్రజ సుగతికిఁ
బుచ్చునని భరంపడి కోరక్
భార శాం ౫ ౩౪౮

భరము. సం వి అ పుం ౧ అతిశయము ౨ ఆసక్తి

అ బాలకేళిమీఁదిభరము గ్రవంబున విడుఁచఁ
గళలయందు కేడ్క-సానిపి నయముతోడ
వర్తనంబుల శిక్షింపు సెలఁత కేడుగడయు
నీవకాద భార విరా ౧ ౨౫౧

ద్వి తియనాళ్లఁ జాతు నప్పురమున నుండ
పండితా దీక్షా ౫౦

విణ (అ ఆ అ) భరించునది

భరి(యి)ంచు. సం స క్రి పోషించు

సీ పతిప్రయత్నంబుతో భార్య భరియించుచుఁ
గీడొందకుండ రక్షింపవలయు
మార్క ౨ ౩౨౫

వ అశేషలోకంబు నస్మచ్ఛరీరసంభూత
శాకాహారంబుల భరియించి శాకంభరియను
పేరం బరగుదు మార్క ౬ ౧౩౦

భరితము. సం విణ (అ ఆ అ) ౧ పోషితము పోషింపఁబడినది ౨ నిండినది పూర్ణమైనది ౩ పచ్చనిది హరితవర్ణముగలది
వి అ పుం పచ్చనిరంగు హరితవర్ణము

భరిమ. సం వి న్ పుం ౧ విష్ణువు ౨ కుటుంబము ౩ పోషణము ప్రోచుట

భరుజము. సం వి అ పుం నక్క (వాచ)

భరుటకము. సం వి అ న భృష్టామిషము, వేఁచినమాంసము

భరువు. సం వి ఉ పుం ౧ భర్త ౨ ప్రభువు ౩ శివుఁడు ౪ బంగారము

భర్గము. సం వి అ పుం ౧ కాంతి, దీప్తి జిగి ౨ సూర్యునియందలి తేజస్సు ౩ వేఁచుట, కాల్చుట

భర్గుఁడు. సం వి అ పుం శివుఁడు

భర్గ్యుఁడు. సం వి అ పుం శివుఁడు

భర్జనము. సం వి అ న ౧ వేఁచుట కాల్చుట ౨ బాణలి పెనము విణ (అ ఆ అ) వేఁచునది కాల్చునది

భర్త. సం వి ఋ పుం ౧ పతి మగఁడు ౨ ప్రభువు పైయధికారి యజమానుఁడు
ఉదా గణభర్త భూతభర్త ఇం॥
విణ (ఋ ర్త్రీ ఋ) ౧ ముఖ్యుఁడు సేత నడిపించువాఁడు ౨ పోషించువాఁడు రక్షించువాఁడు ౩ సృజించువాఁడు

భర్తృఘ్ని సం వి ఈ స్త్రీ భర్తనుజంపుస్త్రీ

భర్తృదారకుఁడు సం వి అ పుం (నాట్య) రాజకుమారుఁడు

భర్తృదారిక. సం వి ఆ స్త్రీ (నాట్య) రాజకుమారిక

భర్తృమతి. స వి ఈ స్త్రీ భర్తగలది సువాసిని

భర్తృవ్రత సం వి ఆ స్త్రీ పతివ్రత భర్తను దైవముగా నెంచెడిస్త్రీ

భర్తృవ్రతము. సం వి అ న పాతివ్రత్యము

భర్తృసాత్కృత. సం వి ఆ స్త్రీ భర్తకధీనముచేయఁబడిన స్త్రీ వివాహిత

భర్త్రి. సం వి ఈ స్త్రీ పోషించుస్త్రీ

భర్త్సకుఁడు. సం వి అ పుం ౧ భయపెట్టువాఁడు బెదరించువాఁడు ౨ నిందించువాఁడు

భర్త్సనము. సం విణ (అ ఈ అ) ౧ భయపెట్టునది బెదరించునది ౨ నిందించునది, తిట్టునది వి అ న ౧ బెదరింపు భయపెట్టుట ౨. నిందించుట, తిట్టుట

భర్త్సించు. సం. స. క్రి. భయపెట్టు, వెఱపించు.

ము.అని భర్త్సించినఁ బుల్లవిల్లి విముఖుండైపోరా
విద్యుత్ప్రభాఖ్యనిశాటాధముఁడు .
శరాహ. ౧౧ ౭౨ (భర్జించు–ముద్రి).

భర్త్సితము. సం విణ (అ ఆ అ) ౧ నిందితము, తిట్టఁబడినది. ౨. బెదరింపఁబడినది
వి అ. న ౧ నిందించుట, బెదరింపు

భర్త్సిపత్త్రిక. సం. వి ఆ స్త్రీ. మహానీలి ‡. (రా. ని , వాచ)

భర్మణ్యా. సం వి ఆ స్త్రీ అద్దమూలి

భర్మము. సం వి న్ న ౧ పోషణము, ప్రోచుట, రక్షించుట. ౨ బంగారము ౩ బొడ్డు, నాభి ౪ దుత్తూరము, ఉమ్మెత్త ‡

భలత. సం. వి. ఆ. స్త్రీ రాజబలాలత ‡ (వాచ)

భల్లకము. సం వి అ పుం ౧. శ్యోనాకము, దుండిగపుఁజెట్టు. (రా ని) ౨ ఎలుఁగుగొడ్డు.

భల్లము. సం వి అ. పుం , న అస్త్రభేదము, బల్లెము. పుం. ఎలుఁగుగొడ్డు.

భల్లాతకము. సం వి. అ. పుం , న జీడి ‡

భల్లాతకి. సం వి. ఈ స్త్రీ. ౧. జీడి ‡ ౨. ఇరువదినాలుగు స్త్రీరాగములలో నొకటి

సీ. సలలి,తబిలహరి కురంజి ధన్యాసి పూర్వ
గౌళ వరాళి నాట భల్లాతకి
హంస ౫ ౧-౨౩

గీ. కన్నడయు చాయయును గౌళ కడునపూర్వ,
మైన భల్లాతకియును నారాయణియును,
గ్రమత నిరువదినాల్గుం స్త్రీరాగములును.
ప్రబంధ. ౭౫.

భల్లాతము. సం = భల్లాతకము.

భల్లి. సం. వి. ఈ. స్త్రీ. = భల్లాతకము.

భల్లు = ఒల్లు. (విఱుగుటయం దగుధ్వని కను కరణము.)

చ...ఈ,యఱుముఱుకార్ముకం బిట్టు రయంబునఁ
గేల ధరించెనందు నే, మఱయును విస్మ
యఁబుసడునంతటిలోఁ దిగిచె న్నరేంద్ర
భల్లన విఱుగంగఁ జెప్పఁ దడ వమ్మయి
నెప్పెడుమాత్రయింతయున్
హరి పూ ౭ ౪౬

భల్లుకము. సం వి అ పుం ౧ భల్లూకము ౨ కోఁతి (శ ర)

భల్లూకము. సం వి అ పుం ఎలుఁగుగొడ్డు

భళభళ. వి భుజించునపు డగుధ్వని, ఆధ్వనికను కరణము.

క జలసేచన ఘుళఘుళ లప్పులములపళి పళలు
భోక్త్రుల ఫళి ఫళ లచలా,వళిపట బెళ బెళ
లంగద ఝుళఝుళ లేకీభవిఁచె జనము నుతిం
పన్. ఒహు ౪ ౨౪

భవకుఁడు. సం విణ (అ విశా అ) ౧ బ్రదుకువాఁడు, జీవించువాఁడు ౨ ఆశీర్వాదము పొందువాఁడు

భవఘస్మరము. సం వి అ పుం దావానలము, కార్చిచ్చు.

భవచ్ఛిత్తు. సం. విణ సంసారసంబంధమును ద్రెంచినవాఁడు (రూ భవచ్ఛిదుఁడు)

భవచ్ఛేదము. సం. వి. అ. పుం సంసారమును ద్రెంచుట, పునర్జన్మము లేకుండఁజేయుట.

భవతి. సం వి. ఈ స్త్రీ ౧ దీప్తిమతియగుస్త్రీ, దేవి. ౨. విషముతోఁ బూయఁబడిన బాణము, విషాక్తబాణము.

భవదారువు. సం. వి ఉ. న. దేవదారువు. ‡.

భవదీయము. సం. విణ. (అ. ఆ. అ) మీసంబంధమైనది, మీది, నీది.

భవనము. సం వి. అ. న ౧. ఉనికి. ౨. జన్మము, పుట్టుక. ౩ నివాసస్థానము ౪ స్థానము, ఉనికిపట్టు (ఉదా: అవినయభవనము = అవినయస్థానము.) ౫ గృహము.

భవభూతము. సం. వి అ. న. ప్రపంచకారణము, బ్రహ్మము.

భవభూతి సం. వి. ఇ. పుం. ఒకానొక సుప్రసిద్ధ సంస్కృతకవి.

భవము సం. విణ. (అ. ఆ. అ.) బయలుదేఱినది పుట్టినది (ఇది సమాసాంతములయందు ప్రయుక్తమగును) వి. అ. పుం. ౧ సత్త ఉనికి సద్భావము ౨ పుట్టుక జన్మము ౩ మూలకారణము నిధానము ౪ ప్రాపించిన జీవనము బ్రదుకు సంసారము ఉదా. భవార్ణవము భవసాగరము మొ॥ ౫ ప్రపంచము ౬ బాగుగా నుండుట ఆరోగ్యము శుభము ౭ ప్రాశస్త్యము శ్రేష్ఠత్వము గొప్పతనము ౮ ప్రాప్తి పొందుట.

భవరుత్తు వి. చ్. స్త్రీ. ప్రేతపటహము దహనక్రియాదులు జరుగునప్పుడు వాయించు వాద్యవిశేషము (రూ. భవరుదము).

భవాంతకృత్తు సం. వి. త్. పుం. ౧ బుద్ధుడు ౨ బ్రహ్మ.

భవాత్మజుడు ం. వి. అ. పుం. ౧ ఈశ్వరపుత్రుడు గణపతి ౨ కుమారస్వామి.

భవాదృక్కు సం. విణ. (క్. క్. క్.) నీ(మీ)వంటివాడు (రూ. భవాదృశుడు).

భవాదృక్షుడు సం. విణ. (అ. ఆ. అ.) మీవంటివాడు నీవంటివాడు.

భవాదృశుడు ం. విణ. (అ. ఈ. అ.) మీవంటివాడు నీవంటివాడు.

భవాని ం. వి. ఈ. స్త్రీ. పార్వతి భవునిభార్య.

భవాభీష్టము సం. వి. అ. న. ఈశ్వరున కభీష్టమైనది గుగ్గిలము †.

భవాయని సం. వి. ఈ. స్త్రీ. గంగ (వాచ.)

భవి. సం. వి. న్. పుం. సంసారి గృహస్థు అశైవుఁడు శివభక్తుఁడు గానివాఁడు (అశైవునకు సంసారబద్ధతయేకాని ముక్తిలేదని శైవసిద్ధాంతము).

ద్వి. భవిజనసంసర్గపథపరిత్యాగి
బస. పు. ౪. ౫. పం.

ద్వి. పురవీథిభవులు శరణులక్షత్రముల్ సంధిల్లి
రేని రోడఁజాఱఁబోదుతుఁ జంకోయని
గంట వాడఁబ్రేయుచుఁ గూడఁ జాటు
చును మఠమునకేతెంచి
బస. పు. ౪. ౧౭. పం.

ద్వి. అసత్యంబుచేత సత్యంబు భవిచేతభక్తుండు
ఎదపడిపెఱయు
పండితా. మహిమా. ౨౯౪ పా.

భవికము సం. విణ. (అ. ఆ. అ.) శుభయుతము మంగళము వి. అ. న. శుభము మంగళము.

భవిత సం. విణ. (ఋ. త్రీ. ఋ.) కాఁగలస్వభావముకలవాఁడు (క. ర.)

భవితవ్యత సం. వి. ఆ. స్త్రీ. ౧ అవశ్యంభావము తప్పక కాఁదగుట ౨ భాగ్యము అదృష్టము.

భవితవ్యము సం. విణ. (అ. ఆ. అ.) కాఁదగినది వి. అ. న. ౧ శుభము ౨ భాగ్యము.

భవిలుడు సం. వి. అ. పుం. విటుఁడు జారుఁడు (శ్రీ. ని.)

భవిష్ణువు సం. విణ. (ఉ.) కాదగినది.

భవిష్యత్తు సం. విణ. (త్. న్తీ. త్.) ౧ వర్తమానప్రాగభావప్రతియోగి ముందు కాఁబోవునది ౨ ఆసన్నమైనది సమీపించినది.

భవిష్యపురాణము సం. వి. అ. న. పదునెనిమిది పురాణములలో నొకటి.

భవుఁడు సం. వి. అ. పుం. శివుఁడు.

భవ్య సం. వి. ఆ. స్త్రీ. గజపిప్పలి † ౨ అతసి అగిసె †.

భవ్యము. సం. వి. అ. న. ౧ ఉనికి, స్థితి ౨ భవిష్యత్కాలము ౩ సత్యము ౪ శుభము ౫ యోగ్యత ౬ ఎముక.

సం. విశే. (అ. ఆ. అ.) ౧. ఉండునది. ౨. కాఁబోవునది, భవిష్యత్తు ౩. అనుకూలమైనది, తగినది. ౪. శుభకరము, సుఖకరము. ౫. మనోహరము, అందమైనది. ౬. సౌమ్యమైనది, శాంతమైనది. ౭. సత్యమైనది. ౮. భాగ్యము

భషణము. సం. వి అ. పుం. శునకము, కుక్క న. కుక్కమొఱుఁగు, శ్వరవము, కుక్కకూఁత

భష(క)ము. సం వి అ పుం. శునకము, కుక్క.

భసలము. సం వి. అ పుం. తుమ్మెద, భృంగము.

భసితము. సం. వి అ న. భస్మము, బూది.

భస్త్ర. సం వి. ఆ స్త్రీ కమ్మరి కొలిమితిత్తి.

భస్త్రాక. సం వి ఆ. స్త్రీ. = భస్త్ర.

భస్త్రీక. సం. వి. ఆ స్త్రీ. = భస్త్ర

భస్మకము. సం. వి అ. న ౧ కలధౌతము, వెండి ౨. రోగవిశేషము, అన్నమెక్కువగా జీర్ణమగుటవలన నధికమగు రోగసంబంధమైన యాఁకలి. ౩. విడంగము, తండులము. ‡. (వై. ని., వి. ని)

భస్మగంధ. సం. వి. ఆ. స్త్రీ రేణుకయనుగంధద్రవ్యము. ‡.

భస్మగంధిని. సం. వి ఈ. స్త్రీ రేణుకయనెడి గంధద్రవ్యము. ‡

భస్మగర్భ. సం. వి. ఆ స్త్రీ ౧ తినిశము. ‡. ౨. కపిలశింశుప ‡ ౩. రేణుక ‡

భస్మతూలము. సం వి అ న ౧. మంచు హిమము. ౨. పాంసువర్షము, దుమ్మువాన ౩. గ్రామకూటము, గ్రామముల సమూహము, (వై. ని.)

భస్మవేధకము. సం. వి. అ. పుం. కాకరి కర్పూరము.

భస్మస్నానము. సం. వి. అ. న. బూడిదతోఁ బవిత్రము చేయుట, బూడిదతో స్నానము చేయుట.

భస్మీకరించు. సం. స. క్రి. భస్మముచేయు.

క. విను వంశవృద్ధు లఖిపూ,జనములకును భాజనములు . అనలముల యట్లు వారల,కనలుట
భస్మీకరించు ఘనుమైన వెసన్.

హరి పూ ౮. ౯౦.

ద్వి. కలశసంభవుఁడు హుంకారమాత్రమున,
బలియు నిల్వలుఁ జూచి భస్మీకరించి

రం. రా అర. ౧౫౧. పా ౨౮ పం.

భా

భా. సం. వి. ఆ స్త్రీ. ౧. భూమి. ౨. అలంకృతి ౩ దీప్తి. (శా. ని దీనికి తెనుఁగున వ్యస్తప్రయోగము కన్పడదు)

భాంగకము. సం. వి అ పుం గుడ్డపేలిక, వస్త్రఖండము (విల్యమ్సు)

భాంగము. సం విశే (అ ఈ అ) ౧ జనపనారతోఁ జేయఁబడినది ౨. గంజాయితోఁ జేయఁబడినది

భాంగీనము. సం. వి అ. న. ౧. జనపచేను. ౨ గంజాయిచేను.

భాండపతి. సం. వి ఇ పుం వర్తకుఁడు, వ్యాపారము చేయువాఁడు

భాండపుటుఁడు. సం వి. అ. పుం. మంగలివాఁడు

భాండపుష్పము. సం వి అ పుం సర్పవిశేషము, ఒకజాతిపాము (త్రి ని)

భాండప్రతిభాండకము. సం వి అ న సరకునకు సరకు బదులుగానిచ్చిపుచ్చుకొనుట, వినిమయము చేసికొనుట, మార్చుకొనుట, కుండమార్పుడు

భాండము. సం. వి అ న. ౧. పాత్ర, కుండ ౨. వర్తకుని మూలధనము. ౩. నదీమధ్యభాగము, ౪. గుఱ్ఱపుసొమ్ము. (శబ్ద. రెం.) ౫. అలంకారము, నగ. బ. పుం. వ్యాపారసామగ్రి, వర్తకుని సరకులు.

భాండవాదనము. సం. వి. అ న. భాండమను వాద్యవిశేషము వాయించుట.

భాండాగారము. సం వి అ పుం న సామానుల గది సరకులు నిలువచేయుగది

భాండాగారికుఁడు. సం వి అ పుం భాండాగారాధికారి

భాండారము. సం వి అ న సామానుకొట్టు

భాండారి. సం వి న్ పుం భాండారాధ్యక్షుఁడు

భాండారికుఁడు. సం వి అ పుం భాండాగారికుఁడు

భాండి. సం వి ఇ స్త్రీ మంగలిపొది మంగలి కత్తులపొది (వాచ)

భాండీరము సం వి అ పుం వటవృక్షము

భాకూటము. సం వి అ పుం ౧ మత్స్యవిశేషము ఒకజాతిచేప (హేమ ని హే ని విశ్వ)

ఉ మీఁటగు మీల నెల్లమును మ్రింగిక్రమంబున
నానె కొండ పెన్నీటిక కెంటఁ దోఁచుతోఁగ
వేరుబడిన్ గొడుపై చెలంగఁగాఁ ద్రోటెకఁ
గర్దమద్రవముతో నెనయించిన బొమ్మడాయ
భాకూటకులంపులేకెన బకోటకులం బజల
ప్రాదంబునన్ ఆము ౨ ౫౮

('డాతూ్క్టకులంబు' అని అన్న పాఠములును అన్ని వ్యాఖ్యానములును వ్యాఖ్యానములందు 'బొమ్మడాయనూ్తత్స్మతోస్వ డాతూ్క్టస్త్రిక్తమత్స్యకః ఇతి విశ్వః' అని చూపఁబడినది ఈయుదాహరణము విశ్వమునఁగాని మఱి యేసంస్కృతనిఘంటువు నందుఁగాని కానరాదు దీనితో నిచ్చిన 'బొమ్మడాయ' తెలుఁగుపదముగా నున్నది)

౨ పర్వతభేదము (హే ని)

భాక్కు. సం విశ (జ్) (ఇది తఱచు సమాసాంతమున నుండును. పాపభాక్కు దోషభాక్కు మొ) ౧ అస్పదమైనది ౨ అనుభవించునది

భాక్తము. సం విశ (అ ఆ అ) ౧ ఎల్లపుడు నితరులచేఁ బోషింపఁబడినది పరపోష్యము పరాన్నముచే జీవించునది ౨ అముఖ్యము అప్రధానము, గౌణము (అర్థము)

భాక్షుఁడు. సం. విశ (అ ఆ అ) తిండిస్వభావముగలవాఁడు తిండిపోతు, భోజనశీలుఁడు

భాగజాతి. సం వి ఇ స్త్రీ పూర్ణాంకములోని భాగములను దెలుపు భిన్నాంకము (వ్యతి ప్రభాగజాతి)

భాగధేయము. సం వి అ న ౧ భాగము అంశము ౨ అదృష్టము దైవము మంచి యదృష్టము భాగ్యము పుం పన్ను, రాజులకుఁ జెల్లించెడు పన్ను

భాగము. సం వి అ పుం ౧ అంశము ౨ అదృష్టము భాగ్యము ౩ (జ్యోతి) పరిధిలో మున్నూటయఱువదవవంతు ౪ రాశిలో ముప్పదవవంతు ౫ స్థలము చోటు

భాగలక్షణ. సం వి అ స్త్రీ జహదజహల్లక్షణ

భాగవతము. సం విశ (అ ఈ అ) భగవంతునికి సంబంధించినది వి అ న పదునెనిమిది పురాణములలో నొకటి

భాగవతుఁడు. సం విశ (అ ఆ అ) ౧ భగవద్భక్తుఁడు

గీ అర్చఁగావింతు రెపుడు నిట్టితఱైన భాగ
వతులకు నప్పురి భాగవతులు ఆము ౧ ౩౬

౨ కృష్ణుఁడు మొదలగువారివేషము వేసికొని యాడి జీవించువాఁడు

సీ అఁడు భాగవతునిజాడ గడ్డము మాఱి
నన్నగాఁ గొఱిగించుకొన్నవాఁడు
చంద్ర వి ౧ ౮౨

భాగహారము. సం వి అ పుం (గణిత) విభజనము భాగించుట

భాగించు సం స క్రి భాగముచేయు, పంచు (శ ర)

భాగినేయి. సం వి ఈ స్త్రీ మేనకోడలు సోదరీపుత్త్రి

భాగినేయుఁడు. సం వి. అ పుం, మేనల్లుఁడు, సోదరీపుత్త్రుఁడు

భాగీరథి. సం. వి. ఈ. స్త్రీ. భగీరథుఁడు తీసికొనివచ్చినది, గంగానది

భాగ్యము. సం. విణ. (అ. ఆ అ) ౧. విభజింపఁదగినది. ౨. అదృష్టముగలది. వి అ న ౧ అదృష్టము, విధి. ౨ మంచియదృష్టము ౩ శుభము, క్షేమము.

భాజకము. సం విణ (అ జకా అ) విభజించునది, విడదీయునది వి అ పుం, న (గణిత) విభాగకల్పకమగు సంఖ్య.

భాజనము. సం. వి. అ న ౧ పాత్రము ౨ స్థానము, ఉనికిపట్టు. ౩. అఱువదినాలుగుపలముల తూనిక.

భాజము. సం. = భాక్కు.

భాజి. సం వి. న్ పుం సేవకుఁడు ఈ స్త్రీ ౧ గంజి. ౨ వ్యంజనవిశేషము

భాజితము. సం. విణ. (అ. ఆ అ) ౧ పంచఁబడినది, విడదీయఁబడినది వి. అ న. భాగము.

భాజ్యము. సం విణ. (అ ఆ. అ.) ౧. విడఁదీయఁదగినది. వి. అ న ౧ భాగము. ౨. (గణిత) భాగింపఁబడుసంఖ్య, హార్యము

భాట(క)ము. సం. వి. అ. న. అవక్రయము
(హాలా ని)

భాట్టుఁడు. సం విణ. (అ ఈ అ.) భాట్టమతానుసారి, కుమారిలభట్టు స్థాపించిన మీమాంసమతమనుసరించువాఁడు

భాణము. సం వి అ. పుం పదివిధములు గల రూపకములలో నొకటి

శ్లో భారతీవంశభూయిష్ఠం కార్యసౌభాగ్య
సంస్తుతః, సూచ్యేత వీరశృంగారౌ విటేన
విభుణోక్తినా, కల్పితేనేతివృత్తేనధూర్తచారిత్ర
వర్ణనమ్, ఏకాంకో ముఖనిర్వాహకో యత్ర
భాణస్ససమ్మతః

భాతి. సం. వి. ఇ. స్త్రీ. ౧. ప్రకాశము, తళతళమనుకాంతి.

గీ. సన్నుతంబుగ నాహిమవన్నగంబు, గాంచనా
ద్రీంద్రు మెచ్చఁడు కంపులేని, కనకరుచి రే
లని చంపకప్రసూన, పరిమళాకీర్ణ సాకీర్ణభాతి
మిగిలి. కు. సం ౩ ౨౧౨.

౨ విధము, పోలిక (ఈ యర్థము తెనుఁగుననే కానవచ్చుచున్నది)

ఉ మత్స్యమూర్తియైన మధుకైటభారాతి, భాతి
నీవు భువనపావనుఁడవు హై. ౨. ౬౨

సీ చెలఁగుచిలుకవ్వ కన్నెలన్ జిలుకుచుండఁ,
గలికితెలిడాలుచూపులఁ గలయఁబర్వఁ,
గాండివము దోఁచి భారతిభాతి నాతి పసిఁడి
గద్దియపైఁ బాట పాడుచుండె
బిల్హ ౧ ౫౬

భాతువు. సం వి. ఉ పుం సూర్యుఁడు

భాద్రపద. సం వి ఆ స్త్రీ ఉత్తరభాద్రపదానక్షత్రము (శ ర.)

భాద్రపదము. సం వి. అ పుం. ఒకానొక మాసము.

భాద్రపది. సం. వి ఈ స్త్రీ. భాద్రపదమాసమందలి పౌర్ణమాసి

భాద్రమాతురుఁడు. సం వి అ పుం. భద్రమాతృసుతుఁడు, గుణవతియొక్క కొడుకు.

భాద్రము. సం వి అ. పుం భాద్రపదమాసము.

భాద్రలు. సం వి ఆ స్త్రీ. పూర్వాభాద్ర, ఉత్తరభాద్ర నక్షత్రములు.

భాద్రి. సం వి ఈ స్త్రీ భాద్రపదమాసమందలి పౌర్ణమాసి

భానము. సం వి. అ న. ౧. కనుపించుట, గోచరమగుట. ౨. కాంతి, వెలుఁగు. ౩. జ్ఞానము, ప్రతీతి.

భానుకేసరుఁడు. సం వి. అ. పుం. సూర్యుఁడు.

భానుజుఁడు. సం వి. అ. పుం. ౧. శని. ౨. యముఁడు ౩. కర్ణుఁడు. ౪. సుగ్రీవుఁడు.

భానుమంతము. సం విణ (త్ మతీ త్) ౧ కాంతిగలది, ప్రకాశవంతము ౨ అందమైనది సుందరము

భానుమంతుఁడు. సం వి త్ పుం సూర్యుఁడు

భానుమతి. సం వి ఈ స్త్రీ దుర్యోధనునిభార్య

భానువు. సం వి ఉ పుం ౧ కాంతి వెలుఁగు ప్రకాశము ౨ కిరణము ౩ సూర్యుఁడు ౪ అందము ౫ దినము పగలు ౬ రాజా పట్టాభిషిక్తుఁడు ౭ శివుఁడు ౮ జిల్లేడు ‡ స్త్రీ సౌందర్యముగల భార్య (విల్యమ్సు)

భానేమి. సం వి ఇ పుం ౧ సూర్యుఁడు ౨ జిల్లేడు ‡

భామ. సం వి అ స్త్రీ ౧ సులభముగా కోపము వచ్చెడి స్త్రీ ౨ స్త్రీ వనిత ౩ కృష్ణుని భార్యయగు సత్యభామ

భామము. సం వి అ పుం ౧ ప్రకాశము తళతళమను కాంతి ౨ క్రోధము పగ ౩ జిల్లేడు ‡

భామి. సం విణ (న్ నీ న్) ౧ కోపముగలది ౨ ప్రకాశించునది

భామిని. సం వి ఈ స్త్రీ ౧ సుందరమైన యువతి ౨ సులభముగా కోపమును బొందు స్త్రీ

భాముఁడు. వి అ పుం ౧ సూర్యుఁడు ౨ సోదరియొక్కపతి బావ

భాయి వి (హిం భాఈ) సోదరుఁడు

క భాయీ యిది రొక్కసుడిలో మా యనిపించె
దను జాడుమా యనికరిపై చాయఁగని
యొమ్ము గ్రుద్దినఁ జాయఁగ గ్రుద్దుటను పెట్లు
సరిగాఁ దాఁకెన్ ప్రబంధ ౨౫

భారంగి. సం వి ఈ స్త్రీ పోషించుస్త్రీ

భారంగి. వి ఖలీనవిశేషము (ఇది అన్యదేశ్యమని తోఁచెడిని)

వ స్ఫురితమతంబు భారంగి లంగిణి మొదలగు ఖలీనంబుల నిరీలంబులై ఫేనంబుల దొరుగు వారువంబులంచు ఉ హరి ౪ ౨౧౩

(ప్రతులందు మహాప్రాణఘటితముగా నుంటచే నట్లు గ్రహింపఁబడినది)

భారండము. సం వి అ పుం కృత్రిమపక్షి (ఉత్తరకురుదేశజ శకునపక్షియని కొందఱు)

భారకుఁడు. సం విణ (అ రికా అ) బరువు మోయువాఁడు

భారతము. సం విణ (అ ఈ అ) ౧ భరతుని సంబంధమైనది ౨ భరతుని వంశస్థమైనది వి అ న ౧ భరతుఁడు పాలించినదేశము, హిందూదేశమనఁబడు దేశము ౨ భారత గ్రంథము (ఇది భరతుని వంశస్థులగు కౌరవ పాండవాదుల చరిత్రమును దెలుపు మహా గ్రంథము దీనిని ప్రథమమున సంస్కృత భాషలో వ్యాసుఁడు రచించెను) ౩ సంగీతము అభినయము (నాట్యశాస్త్రమును) దెలుపు శాస్త్రము

భారతి. సం వి ఈ స్త్రీ ౧ మాట పదము ౨ సరస్వతీదేవి ౩ కైశిక్యాది వృత్తులలో నొకటియగు భారతీవృత్తి ౪ పక్షివిశేషము ౫ యతిసంప్రదాయమును దెలుపు బిరుద చిహ్నము (నృసింహభారతీస్వామి మొ॥)

భారతిసేసలు. మి వి బ ధాన్యవిశేషము

నీ లత్తుకబొత్తులు లక్ష్మమనోహరాల్భారతి
సేసలు శాహపురులు హంస ౪ ౧౨౭

భారతుఁడు. సం వి అ పుం ౧ భరతవంశస్థుఁడు భరతునిసంతతివాఁడు ౨ భరతవర్షవాసి (హిందూదేశస్థుడు) అనఁగాహిమాచలమధ్యవాసి ౩ నటుఁడు నాటకమాడి జీవించువాఁడు ౪ మేరుపర్వతమునకు దక్షిణభాగమున బ్రకాశించు సూర్యుఁడు

భారద్వాజము. సం వి అ పుం భరద్వాజపక్షి ఏట్రింత

భారద్వాజి. సం వి ఈ స్త్రీ అడవిప్రత్తిచెట్టు

భారద్వాజుఁడు. సం వి అ పుం ౧ ద్రోణాచార్యుఁడు (ఇతఁడు కౌరవపాండవులకు ధను

ర్విద్య నేర్పిన గురువు.) ౨. అగస్త్యుఁడు ౩. భరద్వాజుని గోత్రమునఁ బుట్టినవాఁడు.

భారము. సం వి అ. పుం ౧ బరువు. ౨ యుద్ధములలో దీక్షమైన భాగము. ౩ రెండువేలపలముల బంగారుయొక్క పరిమాణము (తూనిక.) ౪. కావడి, పర్యాహారము (పే ని,, హాలా. ని) (ఈ క్రిందియర్థములందు తెనుఁగునసే ప్రయోగము కన్పడుచున్నది) ౫. పూచీ.

మ. అని యక్కన్యలఁ జేరఁగాఁ బిలిచి యేలా
తల్లితోఁ బోరఁగాఁ బనిలేదా తిరుకాళహస్తి
పతిఁ జూపన్ మాది భారంబు మా,కెను
కెంటన్ జనుదెందు కాళ. ౪. ౫౩

౬ మల్లబంధవిశేషము.

౭ కన్నాతయును భారంబును బాంగణయు
ప్రబంధ కవా

భారయష్టి. సం వి ఇ స్త్రీ కావడిబ్రద్ద

భారవాహకుఁడు. సం. విణ (అ హీ కా అ) బరువుమోయువాఁడు

భారవాహనము. సం వి. అ పుం బరువుమోయు జంతువు. ౨ బండి, సామానుచేయు బండి

భారవి. సం వి. ఇ పుం కిరాతార్జునీయ మను స్త్రీ కావ్యమును రచించిన ప్రసిద్ధుఁడగు కవి

భారి. స వి ఇ పుం సింహము ౨ పుం బరువుమోయు కూలివాఁడు

భారూపము. సం వి అ న బ్రహ్మము

భారూపుఁడు. సం. వి. అ పుం జీవుఁడు. చైతన్యరూపుఁడు

భారోపజీవనము. సం. వి అ. న బరువుమోసి జీవించుట బరువుమోయువాని బ్రదుకు.

భార్గవప్రియము. సం. వి. అ పుం వజ్రము.

భార్గవము. సం వి. అ. పుం. ౧ ఏనుఁగు ౨ తూర్పుదేశము, భరతవర్షమందు తూర్పుదేశమందలి దేశవిశేషము. భార్గవదేశము.

భార్గవి. సం వి. ఈ స్త్రీ. ౧. దూర్వాతృణము † ౨ లక్ష్మి ౩. పార్వతి. ౪ దేవయాని, శుక్రాచార్యునికూఁతురు.

భార్గవుఁడు. సం. వి అ పుం. ౧ రాక్షసగురువును శుక్రమండలాధిపతియు నగు శుక్రాచార్యుఁడు ౨. పరశురాముఁడు. ౩ శివుఁడు. ౪ ధనుర్ధారి, విలువిద్య నేర్చినవాఁడు. ౫. జమదగ్ని

భార్గుఁడు. సం. వి. అ పుం. భర్గులకురాజు.

భార్ఙి. సం. వి ఈ స్త్రీ. చిఱుతేకు, గంటుబారంగి †.

భార్య. సం వి ఆ స్త్రీ పత్ని, శాస్త్రీయముగా, పెండ్లాడిన స్త్రీ, పాణిగృహీతి

భార్యము. సం విణ (అ ఆ అ.) ౧ పోషింపఁదగినది, భరింపఁదగినది

భార్యాజితము. సం. వి అ. పుం హరిణవిశేషము.

భార్యాటికము. సం వి అ. పుం హరిణవిశేషము, కణుజు.

భార్యాటికుఁడు. సం విణ (అ ఆ. అ.) భార్యకు లొంగినవాఁడు, పెండ్లాము చెప్పినట్లు వినువాఁడు

భార్యాటుఁడు. సం విణ (అ ఈ. అ) భార్యయొక్క వ్యభిచారవృత్తిచే బ్రదుకువాఁడు (త్రి ని)

భార్యారువు. సం వి ఉ పుం. ౧. పరభార్యను పొందువాఁడు ౨ హరిణవిశేషము

భార్యుఁడు. సం వి అ పుం. సేవకుఁడు

భాలచంద్ర. సం వి ఆ. స్త్రీ. దుర్గాదేవి.

భాలచంద్రుఁడు. సం. వి అ. పుం. ౧. శివుఁడు ౨ గణపతి.

భాలదర్శనము. సం. వి. అ. న. సిందూరము.

భాలదర్శనుఁడు. సం. వి. అ. పుం శివుఁడు, ఫాలనేత్రుఁడు.

భాలము. సం వి అ న ౧ లలాటము అలికము ౨ తేజస్సు కాంతి ౩ కాలస్కంధము చీకటిచెట్టు

భాలాంకము. సం వి అ పుం ౧ అంపము ౨ కూర్మము,తాఁబేలు ౩ రోహితమత్స్యము ౪ శాకభేదము ‡

భాలాంకుఁడు. సం వి అ పుం ౧ లలాటముపై నదృష్ట(భాగ్య)చిహ్నములైనరేఖలతోఁ బుట్టిన మనుష్యుఁడు ౨ శివుఁడు (వీనికి లలాటమం దగ్నిచిహ్నము గలదు)

భాలుఁడు. సం వి అ పుం శైశ్యునివలన నటియందు పుట్టినవాఁడు

భాలువు. సం వి ఉ పుం సూర్యుఁడు

భాలూకము. సం వి అ పుం ఎలుఁగుగొడ్డు

భావ. సం వి అ పుం ఒకానొక సంవత్సరము

భావకము. సం విణ (అ వి ఆ అ) ౧ నెఱవేర్చునది సాగించునది ౨ ఒకనిక్షేమము వృద్ధిపఱచునది ౩ ఊహించునది ౪ కవిత్వాభిరుచి వి అ పుం ౧ రసము ౨ రాగము

భావజుఁడు. సం వి అ పుం మన్మథుఁడు మనోభవుఁడు

భావతము. ం విణ (అ ఈ అ) తమసంబంధమైనది యుష్మదీయము

భావత్కము సం విణ (అ ఈ అ) భవదీయము

భావదర్శి. వి న్ పుం యాజమానుని యాజ్ఞను గ్రహించుటకై వానిభావము కనుపెట్టువాఁడు సేవకుఁడు

భావన. సం వి అ స్త్రీ (తర్క) సంస్కారవిశేషము (మీమాంస) లిఙర్థవిశేషము

భావనము. సం వి అ న ౧ ఒకని శ్రేయస్సు నభివృద్ధిపఱచుట ౨ తలఁపు అభిప్రాయము ౩ విశ్వాసము నమ్మకము ౪ ధ్యానించుట ౫ ఊహ ౬ జ్ఞప్తి జ్ఞాపకముంచుకొనుట ౭ (తర్క) ప్రత్యక్షజ్ఞానము

భావనుఁడు. సం వి అ పుం విష్ణువు

భావము సం వి అ పుం ౧ రీతి విధము

చ విమలసుధాంశుకాంతమణివేదికపై నవహంస
తూలతల్పమున సుఖప్రసుప్తి పరిపాకము
నొంది విశాలనేత్రపద్మములు మొగిడ్చి
శేషఫణిపైఁ బవళించిన యంబుజాక్షుభావ
మున గిరంబుఁ బొల్పమరువానిఁ గనుం
గొనె నింతి పార్థునిన్ హర ౭ ౧౨౦

సీ అంగునిరేఖ యయాతిభావంబునఁ బృథు
విధంబు భగీరథునిమాడ్కి విక్ర ౨౬౯

౨ సత్త ఉండుట ౩ తటస్థమగుట ౪ స్వాభావికగుణము ప్రకృతి ౫ ఉద్దేశము ఆలోచన ఊహ ౬ రత్యాదిస్థాయిభావము ౭ ప్రేమము అనురాగము ౮ నిశ్చయము ౯ హృదయము ఆత్మ ౧౦ ప్రాణి ౧౧ భావన ధ్యానము ౧౨ నడవడి ప్రవర్తనము ౧౩ చేష్ట ౧౪ జన్మము పుట్టువు ౧౫ ప్రపంచకము ౧౬ ఇష్టము ఉపదేశము ౧౭ (వ్యాక) ప్రకృత్యర్థమువందు ప్రకారీభూతార్థము ౧౮ సిద్ధసాధ్యాన్యతరావస్థాపన్న ధాత్వర్థము ౧౯ జ్ఞానేంద్రియము ౨౦ (జ్యోతి)తన్వాదిభావము ౨౧ విభూతి ౨౨ యోని ౨౩ సంసారము ౨౪ (తర్క) ద్రవ్యాది పదార్థషట్కము

భావరూపము సం విణ (అ ఆ అ) నిజమైనది యథార్థమైనది

భావాటము. సం వి అ పుం ఉత్తముని గృహము

భావాటుఁడు. సం వి అ పుం ౧ పవిత్రుఁడైన మనుష్యుఁడు ౨ కాముకుఁడు ౩ నటుఁడు, నాటకమాడి జీవించువాఁడు

భావాలీన. సం వి అ స్త్రీ ఛాయ నీడ (రా.వి)

భావి. సం విణ (న్ నీ న) ౧ అగునది, కాఁబోవునది జరుగఁబోవునది ౨ అ, అకాశ

మిగిలిన యచ్చులకు సంజ్ఞ (వాజసనేయ ప్రాతిశాఖ్య విల్యమ్సు)

భావించికొను. సం స క్రి (స్వార్థమునఁగొను)
వ. నీవుం గ్రమంబున నొడంబడుట భావించికొని వానికి నర్తనశాల సంకేతప్రదేశంబుగాఁ జెప్పి భార విరా ౨ ౨౧౪

భావించు. సం స క్రి ౧ తలఁచు ఎంచు
మ. ఎరికిష్టంబగు సొమ్ము నాకు వెలగా భావింపు
మంచున్ మునీశ్వరుపాదంబులు వట్టెఁజేతుల
వారిశ్చంద్రుండు దైన్యంబునన్
మార్క ౧ ౨౨౭

౨ ఊహించు ఆలోచించు
సీ. ప్రజ్ఞ నక్కడులు భావించి సద్గోష్ఠిఁ బర
గంగ విషయతత్పరత మాను
భార శాం ౫ ౩౬౫

౩ నటించు
గీ. అనిన నాతనిమాటకు నడ్డమాడ వెఱచినట్టి
తెఱంగు భావించి యల్లనియ్యకొనుటయు
మనుజేంద్రసుతుఁడు దృఢతనుత్రాణ మత
నికిఁ దేఁబనిచె భార విరా ౪౩౭

భావికము. సం విణ (అ ఈ అ) ౧ స్వాభావికము స్వతస్సిద్ధము ౨ మనోవికారసంబంధమైనది భావసంబంధమైనది వి అ న ౧ రాగముతో నిండినభాష శృంగారముతో నిండిన భాష ౨ కావ్యాలంకారములలో నొకటి భావికాలంకారము
శ్లో. అతీతానాగతే యత్రప్రత్యక్షత్వేన లక్షితే
అతద్భుతార్థకథ నా ద్భావికం తదుదాహృతమ్

భావితము. సం విణ (అ ఆ అ) ౧ పొందఁబడినది ౨ ధ్యానింపఁబడినది ఆలోచింపఁబడినది ౩ తెలిసికొనఁబడినది ౪ (గణిత) ఒకానొక సమీకరణము

భావితాత్మ. సం విణ (న్ ఈ న్) ౧ దైవధ్యానముచేఁ బవిత్రమైన ఆత్మగలవాఁడు బ్రహ్మమును దెలిసికొనినవాఁడు బ్రహ్మజ్ఞుఁడు ౨ పవిత్రుఁడు వి న్ పుం సన్న్యాసి యోగి

భావిత్వము. సం వి అ న అనివార్యత

భావిత్రము. సం వి అ న ముల్లోకములు, లోకత్రయి (వాచ)

భావిని. సం వి ఈ స్త్రీ అందకత్తె సౌందర్యము గలస్త్రీ

భావుఁడు. సం వి అ పుం (నాట్య) విద్వాంసుఁడు

భావుకము. సం విణ (అ ఆ అ) ౧ మాంగల్యయుక్తము ౨ భావనాయుతము

భావుకుఁడు. సం వి అ పుం సోదరియొక్క మగఁడు బావ

భావ్యము. సం విణ (అ ఆ అ) ౧ కాఁదగినది సంభవింపఁదగినది ౨ ఊహ్యము ఊహింపఁదగినది వి అ న ౧ నిర్ణయింపఁబడినవిషయము ముందుతప్పక జరుగువిషయము ౨ భవిష్యత్తు

భాష. సం వి ఆ స్త్రీ ౧ పలుకు మాట ౨ నుడి బాస ౩ స్వరూపనిరూపణము వివరణము ౪ సరస్వతీదేవి

భాషకము. సం విణ (అ కీ కా అ) ౧ సంభాషించునది చెప్పునది

భాషణము. సం వి అ న ౧ పలుకుట, మాటలాడుట చెప్పుట ౨ పలుకుమాట

భాషాసమము. సం వి అ పుం కావ్యాలంకారవిశేషము సంస్కృతప్రాకృతభాషలలో నేకరూపముగా నుండునట్లు పదముల నేర్పఱచిన వాక్యరచన (అది సంస్కృతమనియుఁ బ్రాకృతమనియుఁగూడ నెంచుటకు వీలుపడును)

భాషించు. సం అ క్రి వచించు
క. అనిన మునీంద్రుఁడు వనితా,వనితురపౌత్ర
కము చేయువానిని రక్షించిన భాషించినఁ
గాదని చూడక మాఱుమాటలాడకపోవన్
వరాహ ౩ ౩౭

భాషిక. సం వి ఆ స్త్రీ భాష, నుడి.

భాషితపుంస్కము. సం విణ (అ ఆ అ) ఉక్తపుంస్కము (ప్రవృత్తినిమిత్తైక్యము కలుగగా పుంలింగమందును స్త్రీలింగ నపుంసకలింగములలో నొకదానియందు వర్తించుశబ్దము)

భాషితము సం విణ (అ ఆ అ) చెప్పఁబడినది పలుకఁబడినది వి అ న పలుకు వాక్కు

భాష్యము సం వి అ న ౧ మాట పలుకు ౨ వ్యాఖ్యానవిశేషము వివరణము

శ్లో॥ సూత్రార్థో వర్ణ్యతే యత్ర పదైస్సూత్రానుసారిభిః స్వపదాని చ వర్ణ్యంతే భాష్యం భాష్యవిదో విదుః

భాస్ సం వి స్ స్త్రీ (దీనికిఁ దెనుఁగున వ్యస్తప్రయోగము లేదు) ౧ కిరణము ౨ కాంతి

భాసంతము. విణ (అ ఆ అ) ౧ ప్రకాశించునది ౨ అందమైనది వి అ పుం ౧ అశ్విన్యాదినక్షత్రము ౨ భాసపక్షి

భాసంతి సం వి ఈ స్త్రీ నక్షత్రము (అశ్విన్యాది)

భాసంతుఁడు సం వి అ పుం ౧ సూర్యుఁడు ౨ చంద్రుఁడు

భాసకము సం విణ (అ సికా అ) ౧ ప్రకాశించునది వెలుఁగునది ౨ స్ఫుటపఱచునది విశదపఱచునది

భాసనము. సం వి అ న ప్రకాశము ద్యుతి

భాసము సం వి అ పుం ౧ కాంతి ప్రకాశము ౨ కిరణము ౩ ఇచ్ఛ ౪ కోడి ౫ గృధ్రము గ్రద్ద ౬ గోశాల గోష్ఠము ఎద్దుల దొడ్డి ౭ కెముడుకాకి (చూ శాలామృతము)

భాసస్సు. సం వి స్ న దీప్తి కాంతి

భాసిల్లు(లు). సం అ క్రి ప్రకాశించు

దండకము ధూత్యస్త్రశాసర్గశౌసర్గసంధూతిక్ష్మన్నున్ తత్త్వంబులే సేనలన్ బాసి భాసిల్లు చెప్పద్వితీయుండవై
వరాహ ౬ ౯౧

ఉ॥ ఆసమయంబున న్మదనుఁ డగ్గలికం గలికాముఖంబులై బాసిలు తూపులన్ హృదయపద్మము లక్ష్యముసేసి రేఁచినన్
కృ కకుం ౨ ౧౨౫

భాసుఁడు సం వి అ పుం భాసకవి

భాసురము. సం విణ (ర ఆ అ) ప్రకాశించునది దివ్యమైనది వి ర పుం ౧ స్ఫటికము (త్రి ని) ౨ చెంగల్వకోష్టు

భాసురుఁడు. సం వి అ పుం వరుఁడు శూరుఁడు

భాస్కరప్రియము సం వి అ పుం కెంపు పద్మరాగము

భాస్కరము సం వి అ న బంగారము (రా ని)

భాస్కరుఁడు. సం వి అ పుం ౧ సూర్యుఁడు ౨ వీరుఁడు శూరుఁడు ౩ అగ్ని ౪ శివుఁడు ౫ భరతవర్షమందుఁ బ్రసిద్ధుఁడగు జ్యోతిశ్శాస్త్రగ్రంథకర్త

భాస్కరోదయము. సం వి అ పుం సుగంధద్రవ్యవిశేషము

వ॥ అగరుచందన హరిచందన ఘనసారోదయ భాస్కరోదయ మృగమద ప్రముఖనిజవాసనల నాశావకాశంబుల వాసించుచు నృపరత్నంబుఁ జేరునంత ద్వా ౩ ౨౦౭ (ప్రాఁతప్రతిపా ఘనసారోదయభాస్కరమృగమద ముద్రి పా)

భాస్వంతము సం విణ (త్ తీ త్) ప్రకాశమానమైనది ప్రకాశించునది మిగులప్రకాశించునది దేదీప్యమానము వి త్ పుం జిల్లేడు †

భాస్వంతుఁడు. సం వి త్ పుం ౧ సూర్యుఁడు, ౨ వీరుఁడు శూరుఁడు

భాస్వతి. సం వి ఈ స్త్రీ సూర్యునిపట్టణము.

భాస్వరము. సం విణ (అ ఆ అ) ప్రకాశమానమైనది దివ్యమైనది వి అ పుం ౧ దివాభాగము పగలు ౨ అగ్ని ౩ జిల్లేడు † ౪ చెంగల్వకోష్టు

భి

భిందిపాలము. సం వి అ పుం నాళికాస్త్రము, వడిసెలవలెనుండు శస్త్రవిశేషము

భిక్ష. సం వి ఆ స్త్రీ ౧ అడుగుట, యాచించుట ౨ భిక్షగాఁబెట్టిన వస్తువు, దానము ౩ సేవ (మే ని)

భిక్షణము. సం వి అ న యాచన

భిక్షాటనము. సం వి అ న భిక్షకై తిరుగుట, ముష్టికై తిరుగుట, యాచింప సంచరించుట

భిక్షాశి. సం విణ (న్ నీ న్) భిక్షాన్నము తినువాఁడు, భిక్షచే బ్రదుకువాఁడు

భిక్షించు. సం స క్రి యాచించు

మ మఱిఁ గుంతీసుతపక్షపాతి యగుచుఁ
మాయాస్వరూపంబుతో, జితదైత్యుండు శత
క్రతుండు నను భిక్షింపంగ నేతెంచె
భార విరా ౪ ౨౯౧

గీ వాడవాడల భిక్షించుకూడుగాని, యిట్టిదివ్యాన్నములు మెచ్చునే శివుండు హర ౫ ౧౬

భిక్షితము. సం విణ (అ ఆ అ) యాచింపఁబడినది

భిక్షుకుఁడు. సం విణ ([illegible]) యాచకుఁడు, బిచ్చగాఁడు

భిక్షువు. సం విణ (ఉ) ౧ యాచకుఁడు, బిచ్చగాఁడు ౨ సన్న్యాసి, యతి

భిక్షుసూత్రము. సం వి అ న ౧ యతిధర్మముల దెలుపు గ్రంథము ౨ వేదాంతసూత్రములు.

భిత్తము. సం. వి. అ. న తునుక, ఖండము.

భిత్తి. సం. వి. ఇ. స్త్రీ) ౧. విభాగము. ౨. గోడ

భిత్తిక. సం వి. ఆ స్త్రీ) ౧ గోడ ౨ ఒల్లి (వాచ)

భిత్తిచోరుఁడు. సం. [illegible] పుం కన్నగాఁడు

భిత్తిపాతనము. సం. వి అ. పుం. - గోడపడఁగొట్టు- పందికొక్కు-, మహామూషికము.

భిద. సం వి ఆ స్త్రీ) ౧. పగులుట ౨ భేదము ౩ విశేషీకరణము, విశేషింపఁజేయుట.

భిది. సం వి ఇ పుం వజ్రాయుధము

భిదురము. సం విణ (అ ఆ అ) బ్రద్దలగునది, పగులునది వి అ పుం. ౧ ప్లక్షవృక్షము, జమ్మిచెట్టు ౨ వజ్రాయుధము.

భిదువు. సం వి ఉ పుం ఇంద్రునివజ్రాయుధము

భిదేళిమము. సం విణ (అ ఆ అ) భేదింపఁదగినది (బ్రద్దలగునది అని కొందఱు)

భిద్రము. సం వి అ న వజ్రాయుధము (త్రి ని)

భిన్నకుఁడు. సం వి. అ. పుం బౌద్ధమతస్థుఁడు (త్రి ని)

భిన్నక్రమము. సం. విణ (అ ఆ అ) క్రమస్థితిలోలేనిది, ఉండఁదగినట్లు లేనిది (కావ్యదోషము మొ॥)

భిన్నగాత్రిక. సం వి ఆ స్త్రీ) కర్కాటకము, ఎంద్రకాయ

భిన్నగుణనము. సం వి అ న (గణిత) అంశములను (భాగములను) గుణించుట

భిన్నదర్శి. సం విణ (న్ నీ న్) భేదము చేయువాఁడు, భేదముగాఁజూచువాఁడు, పక్షపాతము గలిగియుండువాఁడు

భిన్నము. సం విణ (అ ఆ అ) ౧ పగులఁగొట్టఁబడినది, చింపఁబడినది, చీల్పఁబడినది ౨ వదులైనది, శిథిలముగాఁ జేయఁబడినది ౩. (ఒకదానికంటె) ఇతరమైనది. ౪. కలుపఁబడినది, మిశ్రముగాఁ జేయఁబడినది. ౫. ఫుల్లము, వికసించినది. వి. అ పుం రత్నమందలి దోషము.

సీ తునుకబోయినరీతిఁ దోఁచు భిన్నంబది
వయ్యన బంధుపక్షంబుఁజెఱచు
రత్నపరీక్ష ౧౪ ప

న. ౧ ముక్క, భాగము ౨ వికాసము, విరియుట ౩ దెబ్బ క్షతము ౪ భాగహారము, భాగించుట ౫ ఒకానొకరోగము

భిన్నయోజని. సం వి ఈ స్త్రీ పాషాణభేదిక వృక్షము

భిన్నవిట్కా. సం వి ఆ స్త్రీ అలాబూలత, అనుగము ‡

భిన్నాంకము. సం వి అ పుం భాగములను దెల్పు సంఖ్య (వ్యతి-పూర్ణాంకము) ఉదా $\frac{1}{3}$, $\frac{1}{4}$

భిన్నోదరుఁడు. సం వి అ పుం సవతితల్లికొడుకు

భిరింటిక. సం వి ఆ స్త్రీ తెల్లగురివిందతీఁగ, శ్వేతగుంజ. ‡ (రా ని)

భిల్లగది. సం వి ఈ స్త్రీ గవయి, గవయమృగములలో ఆడుది

భిల్లతరువు. సం వి ఉ పుం లోధ్రవృక్షము, లొద్దుగుచెట్టు (రా ని)

భిల్లభూషణ. సం వి అ న గుంజావృక్షము, గురివెంద ‡

భిల్లి. సం. వి ఈ స్త్రీ ౧ లోధ్రవృక్షము లొద్దుగుచెట్టు ౨ భిల్లజాతి స్త్రీ

భిల్లుఁడు. సం వి అ పుం అరణ్యకులలో నొక తెగవాఁడు, బ్రాహ్మణస్త్రీయందు ధీవరుని వలనఁ బుట్టినవాఁడు

భిల్లోటము. సం వి అ పుం లోధ్రవృక్షము, లొద్దుగుచెట్టు

భిషక్కు. సం వి జ్ పుం వైద్యుఁడు

భిషక్ప్రియ. సం వి ఆ. స్త్రీ గుడూచి,తిప్పతీఁగ

భిషగ్జితము. సం వి అ న. ఔషధము

భిషగ్భద్ర. సం వి ఆ స్త్రీ భద్రదంతిక, ఒకజాతి నేపాళము. ‡

భిషఙ్మాత. సం వి ఋ స్త్రీ వాసకము, అడ్డసరము. ‡.

భిషజుఁడు. సం వి జ్ పుం. వైద్యుఁడు

భిస్స. సం వి ఆ స్త్రీ. అన్నము.

భిస్సట(ము). సం వి. ఆ. స్త్రీ (ఇది కంధరాదులలోనిది) మాడన్నము

గీ చూడు మీసారి భాండమో శోభగాంగి,
బిస్సటంబొంచెఁ దాఁటితప్పినది యొండెఁ
గలుగు పాండు ౪ ౧౮౩

భీ

భీ. సం వి ఈ స్త్రీ భయము

భీతము. సం విణ (అ ఆ అ) భయపడినది
వి అ న భయము పుం మాత్రభేదము

భీతి. సం వి ఇ స్త్రీ ౧ భయము ౨ వడఁకుట

భీతినాటితకము. సం వి అ న భయాభినయము, భయమును నటించుట

భీతిల్లు(లు.) సం అ క్రి భయపడు.

గీ ఏను గంధర్వకన్నరదానవాది, దివ్యభుజగబ
లకును భీతిల్లను భార ఉద్యో ౪ ౨౧౫

సీ మొగములు దెల్లఁగా మునులు దేవతలును
భీతిల్లి చేతులు మొగిచికొనిరి కాశీ ౮ ౩౬

ఉ దుశ్శకునంబులతోడ లంకకున్, భీతిల కేఁగి
వాఁడును ఉ రా ౨ ౩౦౦

భీమ. సం వి ఆ స్త్రీ ౧ దుర్గాదేవి ౨ రోచనమను గంధద్రవ్యము ౩ కళ, కొరడా ౪ నదీవిశేషము

భీమగుదెలు. మి వి ధాన్యవిశేషము.

వ తేటచలములు ఊదుఘటికలు గాజుకడియ
ములు జాజికుసుమలు దూసరులు భీమగుదెలు
ఏడాకుమొలకలు గుజ్జరులు. ప్రబంధ ౧౧౨.

భీమనాదము. సం విణ (అ ఆ అ) భయంకరమైనధ్వనికలది, భయంకరముగా ధ్వనిచేయునది వి అ పుం ౧ భయంకరమగుధ్వని. ౨. సింహము ౩. మహాప్రళయమందు వచ్చు సప్తమేఘములలో నొకటి.

భీమము. సం విణ (అ. ఆ. అ) భయంకరము, భయమును పుట్టించునది.

వి అ పుం ౧ భయానకరసము ౨ అమ్లవేతినము ‡ (మే ని) ౩ ఈశ్వరుని అష్టమూర్తులలో నొకటి ఆకాశము ౪ మంత్రభేదము

భీమరథి. సం వి ఈ స్త్రీ ౧ మనుష్యుని జీవితములో డెబ్బదియేడవయేట ఏడవనెలలో ఏడవ రాత్రి (ఇది చాల నపాయకరమని చెప్పఁబడినది) ౨ ఒకానొకనది

భీమరము. సం వి అ న యుద్ధము పోరు (విల్యమ్సు)

భీమవిక్రాంతము. సం విణ (అ ఆ అ) భయంకరమైనశక్తిగలది వి అ పుం సింహము (త్రి ని)

భీమశాసనుఁడు. సం వి అ పుం భయంకరమైనశాసనము కలవాఁడు యముఁడు

భీమసేనము. సం వి అ పుం కర్పూరభేదము

భీమసేనుఁడు సం వి అ పుం భీముఁడు పాండవులలో రెండవవాఁడు

భీముఁడు. సం వి అ పుం ౧ శివుఁడు ౨ పరమేశ్వరుఁడు ౩ పంచపాండవులలో రెండవ వాఁడు కుంతీపుత్రుఁడు

భీరుకము. సం విణ (అ ఆ అ) భయముకలది వి అ పుం ౧ పెద్దపులి ౨ నక్క ౩ ఎలుఁగుగొడ్డు ౪ గుడ్లగూబ ౫ ఇక్షుభేదము చెఱకులలో నొకరకము న అరణ్యము అడవి

భీరుచేతస్సు. సం వి స్ పుం దుప్ప (విల్యమ్సు) ఇట్లే భీరుచేతసము

భీరురంధ్రము. సం వి అ పుం పొయ్యి (విల్యమ్సు)

భీరువు. సం వి ఈ ఊ స్త్రీ ఆఁడుది స్త్రీ ఈ ౧ అజ ఆఁడుజాతి మేఁక ౨ ఛాయ నీడ ౩ శతపాదిక కాళ్లజెఱ్ఱి ౪ శతావరి పిల్లపీఁచర ‡ ౫ కంటకారి ‡ పుం ౧ నక్క ౨ పెద్దపులి ౩ ఇక్షుభేదము ఒక జాతిచెఱకు ‡

భీరుహృదయము. సం వి అ పుం లేడి

భీలుకము. సం = భీరుకము

భీలూకము. సం వి అ పుం ఎలుఁగుగొడ్డు

భీష. సం వి ఆ స్త్రీ ౧ భయపెట్టుట ౨ భయము

భీషణము సం విణ (అ ఈ అ) ౧ దారుణము ౨ గాఢము వి అ పుం ౧ భయానకరసము ౨ కపోతము పావురము ౩ కుందురకము సీమసాంబ్రాణిచెట్టు ౪ హింతాలము గిఱకతాడు ‡ ఆ స్త్రీ ఎల్లకి ‡

భీషణుఁడు సం వి అ పుం శివుఁడు

భీషితము. సం విణ (అ ఆ అ) భయపెట్టఁబడినది బెదరింపఁబడినది

భీష్మపంచకము. సం వి అ న ౧ కార్తిక శుక్లైకాదశి మొదలు పౌర్ణమివఱకుఁగల అయిదు తిథులు ౨ పై తిథులలోఁ జేయు వ్రతము

భీష్మము. సం వి అ పుం భయానకరసము విణ (అ ఆ అ) ౧ భయంకరము ౨ భయానకరసము కలది

భీష్మసువు. సం వి ఊ స్త్రీ గంగానది

భీష్ముఁడు. సం వి అ పుం గంగాశంతనుల పుత్త్రుఁడు గాంగేయుఁడు

భు

భుంభుం. వి శంఖధ్వన్యనుకృతి

దండకము శంఖభుంభుంనినాదంబులున్
దశా ౪ ౨౩౨

భుక్కు. సం విణ (జ్) అనుభవించువాఁడు తినువాఁడు పాలించువాఁడు (హుతభుక్కు పాపభుక్కు మహీభుక్కు మొ॥)

భుక్తము. సం విణ (అ ఆ అ) ౧ తినఁబడినది ౨ అనుభవింపఁబడినది వి అ న ౧ తినుట ౨ అనుభవించుట

భుక్తి. సం వి ఇ స్త్రీ ౧ తినుట, తిండి ౨ అనుభవించుట భోగము ౩ గ్రహములయొక్క ప్రతిదిన సంచారము

భుక్తిప్రదము. సం. వి. అ. పుం. ముద్గము పెసర ‡

భుగ్నము. సం. విణ. (అ. ఆ. అ.) ౧. వంగినది వక్రమైనది. ౨. భగ్నమైనది పగిలినది.

భుజ. సం. వి. ఆ. స్త్రీ. ౧. బాహువు. ౨. చేయి.

భుజంగఘాతిని. సం. వి. ఈ. స్త్రీ. సర్పాక్షీలత (వాచ.)

భుజంగపర్ణిని. సం. వి. ఈ. స్త్రీ. నాగదమని ఈశ్వరి ‡

భుజంగప్రయాతము. సం. వి. అ. న. (ఛంద.) ఒకానొక సమవృత్తము.

భుజంగప్రయాతము భుజంగప్రయాతాఖ్యమ
ల్లుయాల న్గజవ్రాత కాంతిగాఁ జెప్ప
నొప్పున్ అప్ప. ౪. ౨౧౪. పా.

భుజంగభము. సం. వి. అ. న. ఆశ్లేషానక్షత్రము.

భుజంగభుక్కు. సం. వి. క్. పుం. నెమలి పాఁప మేఁపరి (శ. ర.)

భుజంగమము. సం. = భుజంగము.

భుజంగము. సం. వి. అ. పుం. ౧. పాము. ౨. రాహువు. ౩. ఆశ్లేషానక్షత్రము. ౪. సీసము త్రపువు.

భుజంగలత. సం. వి. ఆ. స్త్రీ. నాగవల్లి తమలపాకులతీఁగ.

భుజంగాక్షి. సం. వి. ఈ. స్త్రీ. సర్పాక్షి ‡ (శ. ర.)

భుజంగుఁడు. సం. వి. అ. పుం. విటుఁడు మిండగాఁడు.

భుజంగేశుఁడు. సం. వి. అ. పుం. ౧. వాసుకి. ౨. శేషాహి. ౩. పతంజలి. ౪. పింగళుఁడను ఋషి.

భుజకీర్తి. సం. వి. ఇ. స్త్రీ. బాహుపురి కేయూరము (శ. ర.)

భుజకోటరము. సం. వి. అ. పుం. కక్షభాగము చంక (వాచ.)

భుజగదారణము. సం. వి. అ. పుం. పామును జీల్చునది ౧. గరుడపక్షి. ౨. నెమలి. ౩. ముంగిస నకులము.

భుజగభోజి. సం. వి. న్. పుం. పామునుదినునది ౧. గరుత్మంతుఁడు గరుడపక్షి. ౨. నెమలి. ౩. ముంగిస.

భుజగము. సం. వి. అ. పుం. పాము సర్పము.

భుజగాంతకము. సం. వి. అ. పుం. ౧. గరుడపక్షి. ౨. నెమలి మయూరము. ౩. నకులము ముంగిస.

భుజగాశనము. సం. వి. అ. పుం. పాములనుదినునది ౧. గరుడపక్షి. ౨. మయూరము నెమలి. ౩. నకులము ముంగిస.

భుజజ్యా. సం. వి. ఆ. స్త్రీ. (జ్యో.) త్రికోణక్షేత్రముయొక్క భుజజ్య.

భుజదలము. సం. వి. అ. పుం. చేయి హస్తము.

భుజపత్త్రిము. సం. వి. అ. పుం. బుజపత్త్రిరి ‡ (శ. ర.)

భుజబంధనము. సం. వి. అ. న. కౌఁగిలింత ఆలింగనము.

భుజము. సం. వి. అ. పుం. ౧. బాహువు కరము. ౨. (జ్యోతి.) త్రికోణాది క్షేత్రాంశభాగము. ౩. భుజపత్త్రివృక్షము (వై. ని.) ౪. గరుడుఁడు. ౫. సూర్యుఁడు. ౬. అగ్ని (కే. ని.)

భుజశాలి. సం. విణ. (న్. నీ. న్.) బాహుబలము గలవాఁడు బలముగల బాహువులుగలవాఁడు.

భుజశిరస్సు(ము). సం. వి. స. న. మూఁపు స్కంధము.

భుజాంతరము. సం. వి. అ. న. ఱొమ్ము వక్షస్థలము.

భుజాగ్రము. సం. వి. అ. న. హస్తము చేయి.

భుజాదలము. సం. వి. అ. పుం. చేయి హస్తము. (త్రి. ని.)

భుజి. సం. వి. అ. పుం. అగ్ని (వై. ని.)

భుజి(యి)ంచు. సం. స. క్రి. ౧. తిను.

గీ. అస్తమింపఁగఁ జేరినాఁ డహిమకరుఁడు,
శిష్యులేశాక యయుతంబు జిగురుఁ జోడి,

వ్రతపముదప్పి భుజింపంగ వలనుగాదు, నేఁడు
నిన్నటిమఱునాఁడు నిక్కువంబు
కాశీ ౭ ౧౮౧

చ అలకలు దువ్వరాదు సరసాన్నములన్భుజి
యింపరాదు నలినదళాయతాక్షికిని
నాథుఁడు చెంగటలేకయుండినన్
శశాం ౨ ౧౨౪

సీ తల్లి భుజియించు గురుతరభోజ్యనిచయము,
మెల్ల జీర్ణంబుగా నెట్లు గ్రాఁగఁడు
మార్క ౨ ౨౨

౨. అనుభవించు

ఉ ఎల్లభోగముల్, వారలఁ జూచి క్రమ్మఱఁగ
వచ్చి సుఖస్థితిమై భుజించెదన్
భార మహా ౭౫

క ఇదియొకపనిగా దేవర,మదిలోఁ జింతింప
వలదు మాకెదురుగ నీ, యుదధి వృతిధాత్ర
మల్లుల, వెదకియుఁ గానము భుజంపు విశ్వ
శ్రీలన్ వార పూ ౮౫౯

భుజిష్య. సం. వి అ స్త్రీ ౧ వేశ్య, లంజ (కే ని) ౨ దాసి

భుజిష్యము. సం వి అ న ౧ హస్తసూత్రము, ముంజేతికిఁ గట్టుకొనుత్రాఁడు ౨ రోగము

భుజిష్యుఁడు. సం విశే (అ ఆ అ) స్వతంత్రుఁడు (శై ని) వి.అ.పుం ౧ సేవకుఁడు, భృత్యుఁడు

భుజ్యువు. సం వి ఉ పుం ౧ అన్నము, ఆహారపదార్థము ౨ పాత్ర, భాజనము ౩ అగ్ని ౪ యజ్ఞము. (వాచ)

భురణ్యువు. సం వి ఉ పుం ౧ విష్ణువు ౨ సూర్యుఁడు

భురణ్యువులు. సం వి ఉ పుం. ద్వి. అశ్వినీదేవతలు

భురిక్కు. సం వి జ్ స్త్రీ ౧ బాహువు. ౨ కందగడ్డ ౩ ఛందోభేదము. ౪. వస ౫ భూమి (కే. ని.) పుం. రాజు.

భువనకోశము. సం వి అ పుం భూగోళము. (వాచ)

భువనత్రయము. సం వి అ న స్వర్గమర్త్యపాతాళములను ముల్లోకములు, భూలోక భువర్లోక సువర్లోకములు మూఁడు

భువనపావని. సం వి ఈ స్త్రీ ౧ గంగ

భువనము. సం వి అ న ౧ ప్రపంచము, లోకము (పదునాలుగులోకములు) ౨ భూమి ౩ స్వర్గము ౪ ప్రాణి, చైతన్యముగలజంతువు ౫ మనుష్యజాతి ౬ నీరు, జలము ౭ పదునాలుగనుసంఖ్య ౮ స్థానము, నివాసస్థానము ౯ ఆకాశము (వాచ) ౧౦ రంధ్రము (శై ని)

భువనేశ్వరము. సం వి అ న గృహవిశేషము, చుట్టుబవంతి (శ ర)

భువనేశ్వరుఁడు. సం వి అ పుం ౧ రాజు, భూపతి ౨ శివుఁడు

భువన్యుఁడు. సం వి అ పుం ౧. అగ్ని ౨ సూర్యుఁడు ౩ ప్రభువు (శై ని. ఇది ఉకారాంతమని వాచ)

భువర్. సం వి ర్ అవ్య ౧ లోకవిశేషము ౨ ఒకానొక వ్యాహృతి

భువస్సు. సం వి స్ న ౧ సూర్యుఁడు ౨ ఒకానొకలోకము

భువి. సం వి ఊ స్త్రీ ౧ భూమి, భూలోకము ౨ నవపదార్థములలో నొకటి, నవద్రవ్యములలో నొకటి ౩ ప్రపంచకము, మండలము ౪ ప్రదేశము, స్థానమాత్రము (కే ని) స్థలము, తావు ౫ భూమి, భూరూపమైనయాస్తి ౬. ఒకటి యనుసంఖ్య ౭ (గణిత) క్షేత్రగణితసంబంధమైన లెక్కకు ఆధారము ౮ అగ్నిహోత్రము, యజ్ఞసంబంధమైన యగ్ని ౯. కలుగుట, సంభవించుట, ఉద్భవము (పృథివి యనునర్థము కాక మిగిలిన యర్థములలో వ్యస్తప్రయోగము లేదని తోఁచెడిని.)

భువిస్సు. సం వి స్ పుం సముద్రము

భువు. సం విణ (ఊ) (భూ యనుదానియొక్క తత్సమరూపము ఇది సమాసాంతమునందే వచ్చును ఆత్మభువు చిత్తభువు కమలభువు మనోభువు మొ॥) ఉండునది పుట్టునది

భుశుంఠి. సం వి ఈ స్త్రీ తుదిని ఇనుపగుండు అమర్చినదుడ్డుకఱ్ఱ (శై ని)

భుశండి. సం వి ఇ ఈ స్త్రీ తాలము చిమ్ము ర్మమయమగు నాయుధవిశేషము

భూ

భూకదంబము సం వి అ పుం నేలకడిమి కదంబవృక్షభేదము ‡

భూకము. సం వి అ పుం న ౧ రంధ్రము ౨ కాలము వేళ

భూకలము. సం వి అ పుం లాంగనిగుఱ్ఱము పెంకిగుఱ్ఱము దుర్వినీతాశ్వము

భూకశ్యపుఁడు. సం వి అ పుం కృష్ణునితండ్రియగు వసుదేవుఁడు (త్రి ని)

భూకాకము. సం వి అ పుం ౧ నారాయణపక్షి ౨ కొంగపక్షి ౩ పారావతవిశేషము నీలకపోతము

భూకేశ. సం వి ఆ స్త్రీ ౧ పిశాచి ఆఁడుపిశాచము

భూకేశము. సం వి అ పుం ౧ వటము మఱ్ఱిచెట్టు ౨ శైవలము నాచు

భూక్షిత్తు సం వి త్ పుం పంది సూకరము (త్రి ని)

భూగరము. సం వి అ న ఒకవిధమగు విషము

భూగర్తము. సం వి అ పుం గుహ

భూగర్భుఁడు. సం వి అ పుం భవభూతికవి (త్రి ని)

భూగృహము సం వి అ న నేలమాలియ (శర)

భూగోలము. సం వి అ పుం భూమండలము

భూఘనము. సం వి అ పుం శరీరము (శై ని)

భూచ్ఛాయ(ము). సం వి ఆ న ౧ భూమియొక్కనీడ (ఇదియే రాహువు అనఁబడినది) ౨ చీకటి

భూజ. సం వి ఆ స్త్రీ సీత భూపుత్త్రి)

భూజంతువు. సం వి ఉ పుం ఏనుఁగు

భూజంబువు. సం వి ఉ ఊ పుం గోధూమము ‡

భూజము. సం విణ (అ ఆ అ) భూమియందు బుట్టినది భూమినుండి బయలుదేఱినది
వి అ పుం చెట్టు వృక్షము

భూజాని. సం వి ఇ పుం ౧ విష్ణువు ౨ రాజు

భూజుఁడు. సం వి అ పుం ౧ అంగారకుఁడు భూపుత్త్రుఁడు ౨ నరకాసురుఁడు

భూత. సం వి ఆ స్త్రీ కృష్ణపక్షచతుర్దశి

భూతకేశము. సం వి అ పుం జటామాంసి ‡

భూతకేశి. సం వి ఈ స్త్రీ నల్లవావిలి ‡

భూతగెనుసు. మి వి ఒకానొకదుంప

ఆ చేమ కంద గెనుసు చిటిగోసు పెండ్లము
పెనఁగు తెల్లగెనుసు భూతగనుసు అల్లముల్లి
ఖ మల్లగిపెల్లుల్లి గాఁజరయును పొంద
లుగా గఁగలవు వాం౨ ౪ ౧౩౧

భూతఘ్నము సం వి అ పుం ౧ భూర్జవృక్షము ౨ ఉష్ట్రము ఒంటె ౩ వెల్లుల్లి ‡

భూతఘ్ని. సం వి ఈ స్త్రీ తులసి ‡

భూతచతుర్దశి. సం వి ఈ స్త్రీ పూర్ణిమాంతపక్షమున కార్తికబహుళ (కృష్ణపక్ష) చతుర్దశి. (దీనినే యమచతుర్దశి యందురు)

భూతధాత్రి. సం వి ఈ స్త్రీ భూమి

భూతధారిణి. సం వి ఈ స్త్రీ భూమి

భూతనాథుఁడు. సం వి అ పుం శివుఁడు

భూతనాశనము. సం. వి. అ. పుం, ౧ జీడిచెట్టు, భల్లాతకము ‡ ౨ ఆవాలు న. రుద్రాక్షము.

భూతనెరిద. మి. వి. వృక్షవిశేషము

సీ. బూరుగు కలిగొట్టు భూతపాదిరి కుక్క-
బూరుగ చిటిగొట్టె భూతనెరిద
హంస ౪ ౧౧

భూతపక్షము. సం. వి. అ. పుం. కృష్ణపక్షము, భూతములకు అంధకారావృతము గాన ప్రియమగుపక్షము

భూతపత్త్రి. సం. వి. ఈ. స్త్రీ. కృష్ణతులసి ‡

భూతపాదిరి. మి. వి. వృక్షవిశేషము.

సీ. బూరుగు కలిగొట్టు భూతపాదిరి కుక్క-
బూరుగ చిటిగొట్టె భూతనెరిద
హంస ౪ ౧౧

భూతపుష్పము. సం. వి. అ. పుం. దుండిగము ‡ (వై. ని)

భూతపూర్ణిమ. సం. వి. ఆ. స్త్రీ. ఆశ్వయుజమాసమునందలి పూర్ణిమ, ఆశ్వినశుద్ధపూర్ణిమ

భూతపూర్వము. సం. విణ. (అ. ఆ. అ.) పూర్వమున నున్నది, వెనుకటిది

భూతబలి. సం. వి. ఇ. పుం. భూతయజ్ఞము

భూతమాత. సం. వి. ఋ. స్త్రీ. గౌరి, పార్వతి

భూతము. సం. వి. అ. పుం., న. ౧ చేతనాచేతనవస్తువు, సజీవనిర్జీవపదార్థము ౨ ప్రాణి, జంతువు, ౩ పంచభూతము న. ౧ పృథివి, జలము, తేజస్సు, వాయువు, ఆకాశము అను పంచభూతములు, పృథివ్యాదిభూతము ౨ నిజము, యాథార్థ్యము ౩ గతకాలము, గడచిన కాలము ౪ ప్రపంచము ౫ క్షేమము, బాగుగానుండుట ౬ అయిదు అనుసంఖ్య. ౭. తగుట, యోగ్యత. పుం. కృష్ణపక్షచతుర్దశి. విణ. (అ. ఆ. అ.) ౧. అయినది, ఉన్నది ౨ నిజము, సత్యము. ౩ తగినది, యుక్తము. ౪ గడచినది, గతము ౫ ప్రాప్తము, పొందఁబడినది ౬. సమానముగా నుండునది, సరియగునది

భూతయజ్ఞము. సం. వి. అ. పుం. భూతములకు బలులువేయుయజ్ఞము, గృహస్థు ప్రతిదినము నాచరింపవలసిన పంచయజ్ఞములలో నొకటి

భూతరాట్టు. సం. వి. జ్. పుం. శివుఁడు.

భూతలోద్భవము. సం. వి. అ. న. సీసము, త్రపువు.

భూతవాసము. సం. వి. అ. పుం. విభీతకవృక్షము, తాఁడిచెట్టు

భూతవిక్రియ. సం. వి. ఆ. స్త్రీ. ౧ అపస్మారరోగము ౨ భూతావేశము, దయ్యముసోఁకుట

భూతవేశి. సం. వి. ఇ. స్త్రీ. తెల్లవావిలి ‡ (శర

భూతసంచారి. సం. వి. న్. పుం. దావానలము కార్చిచ్చు.

భూతసంప్లవము. సం. వి. అ. పుం. మహాప్ర యము

భూతసారి. సం. వి. ఈ. స్త్రీ. త్రిఫల, కరకతాఁ యుసిరికలు (వై. ని)

భూతహరము. వి. అ. పుం. గుగ్గిలము ‡.

భూతాత్మ(ము). సం. వి. న్. పుం. ౧ గా వాయువు. ౨ శరీరము (వై. ని) ౩ బ్రహ (క

భూతాత్ముఁడు. సం. వి. న్. పుం. బ్రహ్మ

భూతారి. సం. వి. ఇ. పుం. హింగువు, ఇంగు

భూతార్థము. సం. వి. అ. పుం. నిజము, సత్య

భూతావాసము. సం. వి. అ. పుం. విభీతక తాఁడి ‡

భూతి. సం. వి. ఇ. స్త్రీ. ౧ అగుట, ఉండ ౨ పుట్టుక ౩ క్షేమము, సుఖము, అభివ ౪. ఐశ్వర్యము, సంపత్తు ౫ విభూతి, భస్మ ౬. రంగుగీత. (రేఖ) లతో నేనుఁగునకుఁ యలంకారము. ౭. తపస్సుచేతఁగాని తత విధుల (ఐంద్రజాలికర్మ) చేతఁగాని సంపా దగిన యమానుషశక్తి ౮ కాల్చిన మాం (వై. ని) పుం. వృద్ధియను నోషధి.

భూతికము. సం వి అ న ౧ కర్పూరము ౨ చందనము ౩ కత్తృణము కామంచి గడ్డి సువాసనగలగడ్డి ౪ కట్ఫలము ౫ చిత్రమూలము ‡ ౬ భూకంబము ‡ ౭ యవాని ఓమము ‡

భూతికేలము. సం వి అ పుం గొయ్యి

భూతుఁడు. సం వి అ పుం పుత్త్రుఁడు కొడుకు (శ ర)

భూతులసి. సం వి ఈ స్త్రీ నేలతొళసి

సీ. తంగేడుఁ బెట్టబందారి దుండుగ బ్రహ్మ
దండి భూతుల సెబ్బదండి వాం. ౪ ౧౦

భూతేశుఁడు. సం వి అ పుం శివుఁడు

భూతేష్ట. సం వి అ స్త్రీ శుక్లపక్ష చతుర్దశి తిథి (శై ని) అశ్వినికృష్ణచతుర్దశి (వాచ)

భూత్తమము. సం వి అ న బంగారము సువర్ణము

భూదారము. సం వి అ పుం పంది వరాహము

భూదేవుఁడు. సం వి అ పుం బ్రాహ్మణుఁడు పుడమివేల్పు

భూధనుఁడు. సం వి అ పుం భూమి ధనముగా గలవాడు రాజు

భూధరము. సం వి అ పుం భూమినిధరించునది ౧ పర్వతము ౨ ఏడు అనుసంఖ్య

భూధరుఁడు. సం వి అ పుం రాజు

భూధ్రము. సం వి అ పుం పర్వతము

భూనాగము. సం వి అ పుం వానపాము

భూనామ. సం వి న్ స్త్రీ బాలెంతబోళము వలె నెబ్బునగు నొకానొకవిధమగు పరిమళించు మన్ను (శై ని)

భూనింబము. సం వి అ పుం నేలవేము ‡ (శ ర)

భూపతి. సం. వి ఇ పుం ౧ రాజు ౨ క్షత్త్రియుఁడు

భూపదము. సం వి అ పుం వృక్షము చెట్టు

భూపది. సం వి స్త్రీ మల్లె ‡

భూపాటలి. సం వి ఈ స్త్రీ కెంకలిగొట్టు ‡ (శ ర)

భూపాల(ళ,ము). సం వి అ పుం ఎనిమిది పురుష రాగములలో నొకటి

సీ. భైరవి మాళవి బందాళ హిందోళ రాగ
మంజరియు శ్రీరాగ గౌళ భూపాల లెన్మిది
పురుషరాగంబులు హంస ౫ ౧౨౩

సీ. భూపాళ గౌళులన్ బురుషరాగాష్టకం
బాహిరి లలిత బిలాహరులును ప్రబంధ ౯౫

భూపుఁడు. సం వి అ పుం రాజు, ఱేఁడు

భూపుత్త్రి. సం వి ఈ స్త్రీ సీత (శ్రీరాముని భార్య)

భూపుత్త్రుఁడు. సం వి అ పుం ౧ అంగారకుఁడు ౨ నరకాసురుఁడు

భూపూగము. సం వి అ పుం తోఁటపోఁక, ఒకజాతిపోఁక ‡ (శ ర)

భూబదరి. సం వి ఈ స్త్రీ నేలరేను ‡ (శ ర)

భూభుక్కు. సం వి జ్ పుం రాజు, ఱేఁడు

భూభుజుఁడు. సం = భూభుక్కు

భూభృత్తు. సం వి త్ పుం నేలతాల్పు ౧ పర్వతము ౨ రాజు ౩ విష్ణువు

భూమ(ము.) సం వి న్ పుం ౧ సమృద్ధి బాహుళ్యము ౨ ఐశ్వర్యము ధనసంపత్తి న ౧ భూమి ౨ ప్రదేశము (మండలము అని ప్రకృతవ్యవహారము)

భూమి. సం వి ఇ స్త్రీ (కృష్ణోదకాండు సంఖ్యాపూర్వక భూమి శబ్దమునకు 'భూమ' అని అకారాంతరూపమగును ఉదా కృష్ణభూమము ద్విభూమము) ౧ పృథివి, పుడమి, ౨ స్థానము ప్రదేశము ౩ నాటక, జిహ్వా. ౪ యోగుల మనోవస్థాభేదము. ౫ ఒకటి, యను సంఖ్య ౬ (నాటక) నేపథ్యము, వేషము. (అ ని)

భూమిక. సం వి అ స్త్రీ ౧ మాఱువేషము ౨ రచన (శ ర)

భూమికర్కారువు. సం వి ఉ పుం నేల గుమ్మడి ‡ (శ ర)

భూమికూశ్మాండము. సం వి అ పుం విదారి నేలగుమ్మడి ‡

భూమిచంపకము. సం వి అ పుం నేల సంపెంగ ‡ (శ ర)

భూమిజ. సం వి ఆ స్త్రీ సీత

భూమిజంబుక. సం వి ఆ స్త్రీ ౧ శాకినేరేడు ‡ ౨ నేలనేరేడు ‡ (శ ర)

భూమిజుఁడు. సం వి అ పుం ౧ అంగారకుఁడు ౨ నరకాసురుఁడు (శ ర)

భూమిమయి. సం వి ఈ స్త్రీ యాదేవి (వై ని)

భూమిలాభము. సం వి అ పుం ౧ మగణము (వై ని) ౨ భూప్రాప్తి

భూమిస్పృక్కు. సం వి శ్ పుం ౧ వైశ్యుడు కోమటి ౨ మానవుఁడు మర్త్యుఁడు

భూమ్యామలకి. సం వి ఈ స్త్రీ నేలయుసిరిక ‡ (శ ర)

భూయశన్. సం అవ్య తఱచు

భూయస్సు. సం విశే (స్ సీ స్) ౧ బహుళము విస్తారమైనది ౨ పెద్దది ౩ చాల ముఖ్యమైనది ౪ అత్యధికము చాలఁబెద్దది ౫ పెక్కు అనేకము ౬ సంపన్నము నిండియుండునది ౭ తీక్ష్ణమైనది ప్రచండమైనది

భూయిష్ఠము. సం విశే (అ ఆ అ) బహుతరము

భూర్. సం అవ్య ౧ మూఁడు వ్యాహృతులలో నొకటి ౨ క్రిందులోకములలో నొకలోకము

భూరి. సం విశే (ఇ) ౧ అధికము ౨ పెద్దది గొప్పది వి ఇ పుం ౧ విష్ణువు ౨ శివుఁడు ౩ ఇంద్రుఁడు ౪ బంగారము

భూరిక్కు. సం = భూరిజము

భూరిగంధ. సం వి ఆ స్త్రీ ఒకానొక గంధద్రవ్యము ‡

భూరిగమము. సం వి అ. పుం గాడిద గార్దభము

భూరిజము. సం వి క్ స్త్రీ భూమి

భూరిఫేన. సం వి ఆ స్త్రీ సంబరేను ‡ (శ ర)

భూరిభాగము. సం విశే (అ ఆ అ) అధికైశ్వర్యము గలది

భూరిమాయము. సం వి అ పుం నక్క సృగాలము

భూరిమాయువు. సం వి ఉ పుం భూరిమాయము

భూరిరసము. సం వి అ పుం చెఱకు ఇక్షువు ‡

భూరిలోహము. సం వి అ పుం కాంస్యము కంచు

భూరిశ్రవసుఁడు. సం = భూరిశ్రవస్సు (శ ర)

భూరిశ్రవస్సు. సం వి స్ పుం ౧ సాత్యకిచేఁ జంపఁబడిన కౌరవపక్షపాతి యగు నొక యోధుఁడు ౨ ఇంద్రుఁడు

భూరుండి. సం వి ఇ స్త్రీ గురుగుచెట్టు

భూరుట్టు. సం వి హ్ పుం వృక్షము చెట్టు

భూరుహము. సం వి అ పుం వృక్షము చెట్టు

భూర్జకంటకుఁడు. సం వి అ పుం ఒకానొక సంకరజాతివాఁడు

శ్లో॥ వ్రాత్యాత్తు జాయతే విప్రాత్ పాపాత్మా
భూర్జకంటకః

భూర్జపత్త్రము. సం వి అ పుం వృక్షవిశేషము

భూర్జము సం వి అ పుం ఒకజాతిచెట్టు [illegible] రావిచెట్టువంటి చెట్టు మృదుత్వక్కు ‡

భూర్ణి. సం వి ఇ స్త్రీ ౧ భూమి ౨ కూలి (ని)

భూలత. సం వి ఆ స్త్రీ మహీలత కించుకము ఎఱ్ఱవానపాము

భూలవణము. సం వి అ న బిడలవణము. (వై ని)

భూవల్లభుఁడు. సం వి అ పుం రాజు, భూపతి

భూవరుఁడు సం వి అ పుం రాజు పుడమిఱేఁడు

భూవల్లూరము. సం వి అ న అహిచ్ఛత్త్రము ఒకానొక విషము

భూశక్రుఁడు. సం. వి అ పుం క్షత్త్రియుఁడు (శై ని)

భూశయము. సం. వి అ పుం నేలఁబరుండెడి జంతువు, నకులము మొ॥)

భూశ్రవసము. సం వి స్. న వల్మీకము, పుట్ట

భూశ్రవస్సు. సం = భూశ్రవసము

భూష. సం వి ఆ స్త్రీ ౧ అలంకరించుట ౨ అలంకారము, నగ (ఉదా కర్ణభూష మొ॥)

భూషణచేయు. మి స క్రి స్తోత్రముచేయు

క ఆటుమీఁదట మాయాంగన, తటుకున హరునకును మ్రొక్కి తత్పార్థివుముం,దట నల్లమఘను నిడి ప్ర,స్ఫుటముగ నిట్లనుచు మాయ భూషణచేసెన్ ప్రభు ౧ ౯౯

భూషణము. సం వి అ న ౧ అలంకరించుట ౨ అలంకారము, నగ

భూషించు. సం స క్రి ౧ అలంకరించు

శా తను కాంతిశ్రీలు దిగ్భాములన్, భూషింపంగ వరాహ ౧ ౧౪౧

మ ఁగుణా గ్వాగవతీసమాఖ్య నఖిలవ్యాఖ్యాతిమై నొప్పునే,ర్పరి మత్స్యాధినివాస మప్పరమహి న్భూషించు నామోన్నతిన్ హరి ఉ ౫ ౧౯ ౨ (ఉండెనని భావము)

౨ స్తుతించు, పొగడు

శా పోలు న్స్వర్గపురాముతో ననుచు న్భూషింప వేఁగాఁక, తేలామండలము ఏలు న్పావ నాగసేఁహుఁడు వరాహా ౧౨౩

భూషితము. సం విశ (అ ఆ అ) అలంకరింపఁబడినది

భూష్ణువు. సం విశ (ఉ) ౧ అగునట్టివాఁడు (ఉదా అలంభూష్ణువు = సమర్థుఁ డగునట్టివాఁడు) ౨ ఐశ్వర్యము గోరునట్టివాఁడు

భూసంభవుఁడు. సం వి అ పుం ౧ అంగారకుఁడు ౨ నరకాసురుఁడు

భూసుత. సం వి ఆ స్త్రీ సీత, భూపుత్త్రి

భూసుతుఁడు. సం వి. అ పుం. ౧. అంగారకుఁడు ౨ నరకాసురుఁడు

భూసురుఁడు. సం. వి. అ పుం. బ్రాహ్మణుఁడు, నేలవేలుపు.

భూస్తృణము. సం వి అ పుం. సువాసన గల ఒకజాతిగడ్డి = (చిప్పగడ్డి అనికర)

భూస్పృక్కు. సం వి శ్ పుం ౧ మర్త్యుఁడు, మనుష్యుఁడు ౨ వైశ్యుఁడు, కోమటి

భూస్పృశుఁడు. సం వి శ్ పుం = భూస్పృక్కు

భూస్వర్గము. సం వి అ పుం మేరుపర్వతము

భృ

భృంగకము. సం వి అ పుం ౧ తుమ్మెద ౨ దూడేకులపిట్ట, రాజవాసనపక్షి

భృంగజ. సం వి. ఆ స్త్రీ భార్గియనులత

భృంగజము. సం వి అ న ౧. అగరు ౨ అభ్రకము

భృంగపర్ణిక. సం.వి.ఆ స్త్రీ చిన్నయేలకులచెట్టు

భృంగప్రియ. సం. వి. ఆ స్త్రీ మాధవి, పువ్వులగురివెంద. ‡

భృంగము. సం వి అ పుం ౧ తుమ్మెద. ౨ పక్షివిశేషము, కూఁకటిమూఁగపట్టె ౩ బంగారపుఁ బొత్తి ౪ గుంటగలిజేరు. ‡ న ౧ అభ్రకము ౨ త్వక్పత్త్రము, ఆకుపత్త్రి

భృంగరాజము. సం వి అ పుం ౧ మార్కవము, గుంటగలిజేరు ‡ ౨ కూఁకటిమూఁగ ౩ గండుతుమ్మెద (శ ర)

భృంగరాట్టు. సం వి ట్ పుం ౧. గండుతుమ్మెద, పెద్దతుమ్మెద ౨ గుంటగలిజేరు ‡. ౩ ఒకానొకరంగు (కే ని)

భృంగరిటి. సం వి ఇ పుం శివునిపరిచారకులలో నొకఁడు (అంగవికారముగలవాఁడని ప్రసిద్ధి)

భృంగరీటి. సం = భృంగరిటి

భృంగరీటుఁడు. సం. వి అ పుం భృంగి, శివపరిచారకుఁడు (శై ని)

భృంగరోలము. సం వి అ పుం ఒకానొకజాతి కందురీఁగ

భృంగవల్లభము. సం వి అ పుం ఒకజాతి కదంబము ‡

భృంగాణము. సం వి అ పుం నల్లని పెద్ద తేనెటీఁగ (వై ని)

భృంగానందా. సం వి ఆ స్త్రీ యూథిక మొల్ల ‡

భృంగాభీష్టము. సం వి అ పుం మామిడిచెట్టు

భృంగారము సం వి అ పుం న ౧ బంగారపుఁ బాత్ర బంగారుకుండ ౨ ఒకమాదిరిపాత్ర జారీ న ౧ బంగారము ౨ లవంగములు

భృంగారి. సం వి ఈ స్త్రీ ఝల్లిక ఇలకోడి కీఁచురాయి

భృంగి. సం వి ఈ స్త్రీ ౧ ఆఁడుతుమ్మెద ౨ అతివిష అతివస న్ పుం ౧ వత్తిచెటు ౨ శివునిపరిచారకులలో నొకఁడు

భృంగిదండ. మి వి మల్లవిద్యాసంబంధమగు పదిరెండుదండలలో నొకట

వ. అవ్వీరుండు సమదండ భృంగిదండ కుక్కుటపుదండ మొదలుగాఁ గల పదిరెండు దండల యఖండపాండిత్యంబు దెలిసి

హంస ౧ ౨౦౬

వ. గజదండ భృగిదండ వామపార్శ్వభృంగి దక్షిణపార్శ్వభృంగి మల్లుపు ౩ ౬౯

భృంగిరిటి. సం = భృంగరిటి

భృంగిరీటి. సం = భృంగరిటి

భృంగీశుఁడు. సం వి అ పుం శివుఁడు

భృంగుఁడు. సం వి అ పుం విటుఁడు జారుఁడు

భృంటిక. సం వి ఆ స్త్రీ లతావిశేషము శ్వేతగుంజ ‡

భృండి. సం వి ఇ స్త్రీ తరంగము అల

భృకుంసుఁడు. సం వి అ పుం స్త్రీవేషము వేయుపురుషనటుఁడు భ్రూకుంసుఁడు

భృకుటి. సం వి ఈ స్త్రీ కనుబొమముడి భ్రూభంగము

భృగుజుఁడు సం వి అ పుం శుక్రుఁడు

భృగుతనయుఁడు. సం వి అ పుం శుక్రుఁడు

భృంగునందనుఁడు. సం వి అ పుం ౧ పరశురాముఁడు ౨ శుక్రుఁడు

భృగుపతి సం వి ఇ పుం పరశురాముఁడు

భృగుపాతము. సం వి అ పుం ప్రాయశ్చిత్తవిశేషము (కొండ మీఁదనుండి క్రిందికిపడుట)

వ. రజస్వలాంభోజినీ దివాసంగమ క్రీడాసంప్రాప్తదురిత ప్రాయశ్చిత్తార్థంబు భృగుపాతం బొనర్చినవిధంబునఁ దపనుం డపరగిరిఁ దిరోహితుం డయ్యె

వేం పంచ ౩ ౧౭౪

భృగువాసరము సం వి అ పుం శుక్రవారము

భృగువు సం వి అ పుం ౧ భృగుమహర్షి (ఇతఁడు భృగువంశకర్త) ౨ జమదగ్నిమహర్షి ౩ శుక్రుఁడు ౪ కొండచఱియ పర్వతముపైనుండు చదునైననేల ౫ శివుఁడు

భృజ్జకంఠుఁడు సం వి అ పుం బ్రాహ్మణస్త్రీయందు వ్రాత్యబ్రాహ్మణునివలనఁ బుట్టినవాఁడు (వై ని)

భృతకుఁడు సం విణ (అ తికా అ) కూలిచేఁ జీవించువాఁడు కూలివాఁడు

భృతము సం విణ (ఈ అ అ) ౧ వహింపఁబడినది ౨ పోషింపఁబడినది ౩ నిండినది పూర్ణమైనది

భృతి సం ఇ స్త్రీ ౧ వహించుట మోయుట ౨ పోషించుట ౩ కూలి జీతము ౪ మూల్యము వెల

భృతిభుక్కు సం వి క్ పుం కూలికిఁ బనిచేయువాఁడు కూలివాఁడు

భృతిభుజుఁడు. సం = భృతిభుక్కు

భృతుఁడు సం వి అ పుం కూలివాఁడు కూలికై పనిచేయువాఁడు

భృత్తు సం విణ (త్) ౧ వహించునది మోయునది ౨ పోషించునది ప్రోచునది

భృత్రిమము. సం విణ (అ ఆ అ) పోషింపఁబడినది

భృత్యా. సం వి ఆ స్త్రీ ౧ పెంచుట పోషించుట ౨ సేవ ౩ కూలివానికిచ్చుసొమ్ము కూలి

భృత్యుఁడు. సం విణ (అ ఆ అ) ౧ పోషింపఁదగినవాఁడు పోషింపఁబడవలసినవాఁడు పోష్యుఁడు ౨ బంటు

భృథము. సం వి అ పుం తాఁబేలు (వై ని)

భృమలము. సం వి అ న చక్రము పుం ౧ వాయువు ౨ ఒకానొకజాతిపురుగు

భృశము. సం విణ (అ ఆ అ) అతివేలము అత్యర్థము

భృష్టము. సం విణ (అ ఆ అ) వేపఁబడినది కాల్పఁబడినది

భృష్టి. సం వి ఇ స్త్రీ ౧ వేపుడు ౨ పాడడవి (శ ర)

భే

భేకభుక్కు. సం వి జ్ పుం సర్పము పాము (త్రి ని)

భేకభుజము. సం = భేకభుక్కు

భేకము. సం వి అ పుం ౧ కప్ప ౨ మేఘము మబ్బు

భేకి. సం వి ఈ స్త్రీ ౧ ఆఁడుకప్ప వర్షాభ్వ ౨ మండూకపర్ణి ‡

భేరుఁడు. సం వి అ పుం బ్రాహ్మణస్త్రీయందు నిషాదునివలన పుట్టిన సంకరుఁడు (వై ని) విణ (అ ఆ అ) కాతరుఁడు (కే ని)

భేటకము. సం వి అ పుం కొనుట (వై ని)

భేడము. సం వి అ పుం పొట్టేలు

భేడ్రము. సం వి అ పుం పొట్టేలు

భేత్తృ. సం విణ (ఋ త్రీ ఋ) ౧ విడఁగొట్టువాఁడు పగులఁగొట్టువాఁడు

భేదకము. సం విణ (అ ది కా అ) ౧ పగులఁగొట్టునది చీల్చునది విడఁదీయునది ౨ అంతరము చూపునది ౩ వివరించునది స్వరూపము నిరూపించునది ౪ మలశుద్ధిచేయునది విరేచనకారి వి అ పుం విశేషణము

భేదకరుఁడు. సం విణ (అ ఈ అ) విరోధములు పుట్టించువాఁడు కలఁతలుపుట్టించువాఁడు

భేదదర్శి. సం విణ (న్ నీ న్) పరమాత్మకంటె ప్రపంచకము భిన్నముగా (వేఱుగా) నున్నదని యనుకొనువాఁడు

భేదనము. సం వి అ న ౧ చీల్చుట పగులఁగొట్టుట చింపుట ౨ విడఁదీయుట వేర్పఱుచుట ౩ తారతమ్యము (అంతరము) ఎంచుట ౪ విరోధములు పుట్టించుట కలఁతలు గలిగించుట ౫ ఇంగువు పుం ౧ పంది ౨ పుల్లబచ్చలి ‡ (శ ర) విణ (అ ఆ అ) ౧ పగులఁగొట్టునది విడఁదీయునది ౨ సంభ్రమము చేయునది గ్రుచ్చునది ౩ నశింపఁజేయునది చెఱచునది ౪ పరిచ్ఛేదము చేయునది అంతరము చూపునది ౫ వివరించునది స్వరూపము నిరూపించునది ౬ విరేచనముచేయునది మలము విడువఁజేయునది

భేదము. సం వి అ పుం ౧ పగులఁగొట్టుట, చీల్చుట ౨ విఱుగుట పగులుట ౩ పగిలిపోవుట బలవంతముగాఁ బగులుట ౪ విభజనము విభాగము ౫ అంతరము తారతమ్యము ౬ విశేషము (రసభేదము కాలభేదము) ౭ మార్పు ౮ సామదానభేదదండములను చతురుపాయములలో మూఁడవయుపాయము, శత్రుపక్షమునందుఁ బరస్పరవిరోధము పెట్టుట ౯ (వైద్య) మలముపోవుట విరేచనము ౧౦ (న్యాయ) అన్యోన్యాభావము

భేదించు. సం స క్రి ౧ బ్రద్దలుచేయు

క అవిరళవిషఫణిదంష్ట్రలు పవనజా[illegible]
తనువుపైతోలును నోపవ భేదింపఁగ
భార ఆది ౫ ౧౪౬.

నీ సాత్యకినిటులంబు సాయకం బొకట భేదించి
నెత్తురుజల్లిఁదేల్ప నరఁడు హరి ౩ ౫౩.

౨ భేదోపాయముచేత వైరియుక్తుని చేయు, వేఱుచేయు

వ. ఈయవసరంబున ద్రుపదు భేదించి పాండవుల నుత్సాహింపవలయు
భార ఆది. ౭. ౧౨

వ. ద్రుపదుండు పాండవుల విడుచునట్లుగ భేదింత మెండె భార ఆది ౭. ౨౨

క. అలుకం బిత్రునాత్రుతనూజాల భార్యాపతుల సఖులఁ బాట్టలఁ గురుశిష్యుల భ్రాతల భేదించిన,ఖలులను గోపెదరు ప్రయ్యేఁ గరపత్రములన్ మార్క ౨. ౯౨

౩ విశేషాకారముతో తెలియు

వ. కావున మదీయపరిభవాతిరేకంబునకు నీవుద్రేకించిన జనంబులు మనల భేదింతురు నీకుం బోలినభంగి రహస్యము గాకుండ నరిభంగమ్ము సేయుము భార విరా ౨ ౨౦౨

క. తనసుతులు పాండుసుతులని, మనమున భేదింప కతిసమంజసభావంబున
భార ఆది ౫ ౧౬౨

భేదిక. సం. వి ఆ స్త్రీ నాశనము

భేదితము. సం విణ (అ ఆ ౦) భేదింపఁబడినది

భేదిల్లు. సం ౼ క్రి ౧ బ్రద్దలగు

క. పాదంబులు మెట్టుటఁ బత్త్రాదిపఘనశాఖ విఱిగి బల్లన నుచ్చైచ్ఛాంద్రదమున దిక్కులద్రువఁగ, భేదిల్లె విహంగకులము భీతిల్లన్ భార ఆది ౨ ౨౨

క. వినుమా భూతం బిట్టిది, యని కలకూపేర్పరి పనమునులకు వశం,బె నరేంద్ర తదాకృతిగనుఁ, గానివన్ భేదిల్లవలయుఁ గొంకుమైనన్
భార శాం ౧ ౯౫

ఉ. రోదసి భేదిలన్ నుగవగుల్ మెగడన్
ఉ రా. ౨ ౨౧౭

౨. పెల్లగిల్లు

క. రెండుచేతులఁ, జెకలింపఁగఁ బూనుటయును భేదిలకున్నన్ కా౯ ౪ ౬౩

౩ వైరముగలవారగు.

సీ. మఱి పాండునందను లెకపల్నియ కరమనురక్తులు గావునఁ దమలోన నెప్డు భేదిల్లుదురు భార ఆది. ౭ ౨౫

భేదురము. సం వి అ న వజ్రాయుధము.

భేద్యము. సం వి అ న విశేష్యము విణ (అ ఆ అ) భేదింపఁదగినది

భేనుఁడు. సం వి అ పుం – నక్షత్రరాజు ౧ సూర్యుఁడు ౨. చంద్రుఁడు (వై ని)

భేరము. సం విణ (అ ఆ అ) కాతరము, పినది వి అ పుం ఏనుఁగు (కే ని)

భేరి. సం వి ఈ స్త్రీ వాద్యవిశేషము

భేరుండ. సం వి ఆ స్త్రీ యక్షిణీభేదము

భేరుండము. సం విణ (అ ఆ అ) భయంకరమైనది. వి పుం పక్షివిశేషము (చూ భేరుండము) న మూలు, గర్భము దాల్చుట

భేలనము. సం వి అ న ఈఁదుట (వై ని

భేల(క)ము. సం వి. అ పుం ౧ పడవ, తెప్ప ౨. చిఱుతపులి (వై ని)

భేలుఁడు. సం విణ (అ ఆ అ) ౧ పిఱికివాఁ ౨ అవివేకి, తెలివిలేనివాఁడు ౩ అస్థి ౪ చంచలుఁడు

భేలుకుఁడు. సం వి అ పుం శివునిసేవకుఁడు (వై ని

భేషజము. సం విణ (అ ఆ అ) ఆరో కరము, రోగఘ్నము వి అ న మందు, ౨ రోగనివారకమగు మంత్రము ౩ సుఖ ౪. జలము (కే ని)

భేషజాంగము. సం వి అ న మందు వె కొనినతరువాతఁ దినెడువస్తువు, అనుపానవస్తు

భై

భైక్షజీవిక. సం వి ఆ స్త్రీ భిక్షమెత్తుకొని బ్రదుకుట

భైక్షము. సం వి అ పుం భిక్షాన్నము, భి దొరకినయన్నము (వై ని)

క్షవము. సం వి అ న ౧ భిక్షుసమూహము యాచకసమూహము ౨ సన్న్యాసిసమూహము

క్షుకము. సం వి అ న ౧ భిక్షుసమూహము యాచకులసమూహము ౨ సన్న్యాసిసమూహము

క్ష్యము. సం వి అ న భిక్షాన్నము భిక్షచే దొరకినయన్నము

మరథి. సం వి ఈ స్త్రీ ప్రాణులకు భయమును కలుగఁజేయు డెబ్బదియేడవ సంవత్సరన ఏడవమాసమునాఁటి ఏడవరాత్రి

శ్లో॥ యా సప్తసప్తతితమే వర్షే మాసి చ సప్తమే
సప్తమీ ప్రాణినాం ఘోరా రాత్రిర్భైమరథీహి సా (శ ని)

మి. సం వి ఈ స్త్రీ ౧ దమయంతి (ఈమె భీమునికూఁతురు నలునిభార్య దమయన్తికిఁ దండ్రి ననుసరించి వచ్చినపేరు)

రవమతము. సం వి అ న ఖలీనవిశేషము

వ॥ భైరవమతంబు భారంగి లంగిణి మొదలగు ఖలీనంబులు ఉ హరి ౪ ౨౧౩

రవము. సం విణ (అ ఈ అ) ౧ భయంకరమైనది వెఱపు పుట్టించునది ౨ దుఃఖకరము విచారకరము ౩ భైరవసంబంధమైనది ౪ భయానకరసము గలది వి అ పుం శివావతారము (ఈ యవతారమున కెనిమిదివిధముల రూపములు గణింపఁబడినవి అష్టభైరవులు) ౨ భయానకరసము ౩ భయము వెఱపు ౪ (సంగీత) రాగవిశేషము (ఇది భైరవరాగము భయానకరసము నుద్రేకింపఁజేయును)

సీ॥ భైరవ శ్రీరాగ బంగాళ హిందోళ మాళవులును రాగమంజరియును ప్రబంధ ౯౫

౫ ఒకానొకపర్వతము (శ ని)

వి అ న భయము, వెఱపు

రవయాతన. సం వి అ స్త్రీ కాశిలో మృతులగువారు పరమాత్మలో నైక్యమగుటకై (ముక్తిఁబొందుటకై) భైరవుఁడు చనిపోయినవారికిఁ గలిగించు శుద్ధిహేతువు పవిత్రతాదాయకమగు బాధావిశేషము భైరవుఁడు పెట్టు యాతన

భైరవి. సం వి ఈ స్త్రీ ౧ దుర్గాదేవి (దుర్గయొక్క యవతారభేదము) ౨ దుర్గామహోత్సవములయందు దుర్గాదేవికిఁ బ్రతినిధిగానుండు పండ్రెండేండ్లబాలిక

౩ ఎనిమిది పురుషరాగములలో నొకటి

సీ॥ భైరవి మాళవి బంగాళ హిందోళ రాగమంజరియు శ్రీరాగ గౌళ భూపాళ లెన్మిది పురుషరాగంబులు హంస ౫ ౧౨౩

భైరవుఁడు. సం వి అ పుం ౧ శివుఁడు ౨ శివగణాధిపులలో నొకఁడు

విణ భయానకరసము గలవాఁడు (శ ర)

భైషజము. సం వి అ న మందు ఔషధము

పుం లావకపక్షి పూరెడుపిట్ట

భైషజ్యము. సం వి అ న ౧ మందు ఔషధము ౨ (రోగము) మాన్పుట కుదుర్చుట

భైష్మకి. సం వి ఈ స్త్రీ రుక్మిణి విదర్భదేశాధిపతి యగు భీష్మకుని కూఁతురు

భో

భోక్తృ సం విణ (బు త్రీ బు) ౧ భుజించువాఁడు తినువాఁడు ౨ ఉపయోగపఱచువాఁడు ౩ అనుభవించువాఁడు ౪ రక్షించువాఁడు శాసించువాఁడు పాలించువాఁడు

భోగకరము. సం విణ (అ ఈ అ) భోగము గలిగించునది ఆనందకరము

భోగగృహము సం వి అ న వాసగృహము పడకిల్లు (శ ర)

భోగదేహము. సం వి అ పుం చనిపోయినవాఁడు తత్కర్మానుసారముగా ననుభవింపవలసిన సుఖదుఃఖములను అనుభవింపఁ దాల్చిన సూక్ష్మశరీరము, స్వర్గనరకభోగార్థమై యేర్పడిన సూక్ష్మశరీరము

భోగపాలుఁడు. సం వి అ పుం అశ్వరక్షకుఁడు, గుఱ్ఱములఁ గాచువాఁడు

భోగపిశాచిక. సం వి అ స్త్రీ ఆఁకలి

భోగభూమి. సం. వి. ఇ. స్త్రీ. భారతవర్షాతిరిక్తవర్షము.

భోగము. సం. వి. అ. పుం. ౧ తినుట తిండి ౨ సుఖదుఃఖాదుల భుక్తి ఫలము చెందుట ౩ సుఖము ౪ దుఃఖము ౫ పరిపాలన ఏలుట ౬ భోజనము ౭ రవ్యాదుల రాశిగతి కాలము ౮ ఫణము పడగ ౯ ధనము ౧౦ రక్షణము ౧౧ వెలయాలికిచ్చెడి ధనము ౧౨ సర్పశరీరము ౧౩ రాజ్యము ౧౪ కౌటిల్యము (శే. ని. వై. ని.)

భోగవతి. సం. వి. ఈ. స్త్రీ. ౧ పాతాళగంగ ౨ పాతాళలోకములోని సర్పనగరి. విణ. భోగముకలది.

భోగావలి. సం. వి. ఈ. స్త్రీ. ౧ స్తోత్రపాఠకులస్తుతిగ్రంథము ౨ నాగపురి.

భోగి. సం. విణ. (న్. నీ. న్.) ౧ (ఫలము) అనుభవించువాఁడు సుఖమనుభవించువాఁడు ౨ వంపులుగలది ౩ పడగలుగలది ౪ భోగాయత్తమైనది ౫ ధనవంతము. వి. న్. పుం. ౧ సర్పము పాము ౨ రాజు ౩ భోగనిరతుఁడు ౪ మంగలి ౫ గ్రామాధికారి ౬ ఆశ్లేషానక్షత్రము.

భోగించు. సం. క్రి. అనుభవించు.
మ. భరతుఁ డొటము గట రిత్తియగు భూభా
గంబు భోగింపఁగన్ భార అయో ...
గీ ఇ కఁ ... భోగి ... నేఁగు రెమ్మ
మర్క ౨ ౭౨

భోగికాంతుఁడు. సం. వి. అ. పుం. వాయువు.

భోగికుఁడు. సం. వి. అ. పుం. గుఱ్ఱపువాఁడు అశ్వరక్షకుఁడు.

భోగిని. సం. వి. ఈ. స్త్రీ. ౧ మహిషి కాని (పట్టాభిషిక్తురాలు కాని) రాజభార్య ౨ భోగముది ౩ ఆఁడుఁబాము (శ. ర.)

భోగిభు(జము)క్కు. సం. వి. క్. పుం. ౧ నకులము ముంగిస ౨ నెమలి, మయూరము.

భోగివల్లభము. సం. వి. అ. పుం. చందనవృక్షము.

భోగీంద్రుఁడు. సం. వి. అ. పుం. ౧ శేషుఁడు ౨ వాసుకి.

భోగీశుఁడు. సం. వి. అ. పుం. ౧ శేషుఁడు ౨ వాసుకి.

భోగ్యము. సం. విణ. (అ. ఆ. అ.) అనుభవింపఁదగినది. వి. అ. న. ౧ ధనము ౨ ధాన్యము.

భోజకుఁడు. సం. విణ. (అ. కా. అ.) ౧ తినిపించువాఁడు భోజనముపెట్టువాఁడు పోషించువాఁడు ౨ తినువాఁడు భుజించువాఁడు.

భోజనము. సం. వి. అ. న. ౧ తినుట అన్నము తినుట ౨ అన్నము ఆహారము ౩ అన్నము పెట్టుట ౪ అనుభవించుట ౫ ఐశ్వర్యము కలిమి ధనము.

భోజనీయము. సం. విణ. (అ. ఆ. అ.) ౧ తినఁదగినది భక్ష్యము ౨ అన్నము. వి. అ. న. అక్షీబము సముద్రపుటుప్పు (శే. ని. వై. ని.)

భోజనుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) భోజనము పెట్టువాఁడు పోషించువాఁడు తినుటకిచ్చువాఁడు.

భోజపతి. సం. వి. అ. పుం. ౧ భోజమహారాజు (చూ. భోజుఁడు) ౨ కంసుఁడు.

భోజపురము. సం. వి. అ. న. మథురానగరము.
వ. భోజపురయాత్రాదంభసంరంభయై
ఆము ౫ ౫౨

భోజము. సం. వి. అ. పుం. దేశవిశేషము భోజదేశము.

భోజయిత. సం. విణ. (ఋ. త్రీ. ఋ.) భుజింపఁజేయువాఁడు తిండిపెట్టువాఁడు.

భోజరాజు. సం. వి. అ. పుం. భోజుఁడనురాజు భోజదేశాధిపతి.

భోజుఁడు. సం. వి. అ. పుం. ౧ ధారానగరాధిపతి యగు భోజుఁడు, మాళవాధీశ్వరుఁడగు భోజరాజు (ఇతఁడు సంస్కృతవిద్యాభిమానియు సరస్వతీకంఠాభరణాది బహుగ్రంథకర్తయు ననికూడ నూహింపఁబడినది) ౨ విదర్భరాజు ౩ విధవయగు క్షత్రియస్త్రీకి పుట్టినవాఁడు క్షత్రియగోళకుఁడు.

భోజ్యము. సం. విణ. (అ ఆ అ) ౧ తినఁదగినది (మా. వా. భోజ్యము) ౨ భక్తపఱచుకొనఁదగినది ఫల మనుభవింపఁదగినది ౩ భోగింపఁదగినది

భోజ్యసంభవము. సం. వి. ఉ. పుం. శరీరము యొక్క భోజ్యముచేఁ బుట్టిన ప్రధానరసధాతువు

భోటము. సం. వి. అ. పుం. భోటదేశము

భోలము. సం. వి. అ. పుం. పెద్దపులి (శే. ని.)

భోలి. సం. వి. అ. పుం. ఉష్ట్రము ఒంటె

భోషాణము. వి. పెద్దపెట్టె (శ. ర.)

భౌ

భౌతి. సం. వి. ఈ. స్త్రీ. రాత్రి

భౌతికము. సం. వి. అ. న. ముత్యము
విణ. భూతసంబంధమైనది

భౌమదినము. సం. వి. అ. న. మంగళవారము

భౌమనుఁడు. సం. వి. ఉ. పుం. విశ్వకర్మ దేవతాశిల్పి

భౌమము. సం. విణ. (అ ఈ అ) ౧ భూసంబంధమైనది ౨ భూమియందున్నది భూప్రదేశమునందున్నది ౩ పార్థివము మంటితోఁ జేయఁబడినది

భౌమరత్నము. సం. వి. అ. న. ప్రవాళము పగడము

భౌముఁడు. సం. వి. అ. పుం. ౧ అంగారకుఁడు ౨ నరకాసురుఁడు

భౌరికుఁడు. సం. వి. అ. పుం. రాజధనాగారమునందు బంగారముపై నేర్పఱుపఁబడిన యధికారి ౨ సమతిలమను పేరుగల ఒకానొక దేశము (కే. ని.)

భౌవాదికము. సం. విణ. (అ ఈ అ) భూ మొదలుగాఁగల ధాతువులగణమునకుఁ జెందినది భ్వాదిగణసంబంధమైనది

భ్ర

భ్రంశనము. సం. విణ. (అ ఈ అ) జాఱునది క్రిందునకుఁ బడునది
వి. అ. న. ౧ జాఱుట పడుట పతనము

భ్రంశము. సం. వి. అ. పుం. ౧ తగ్గిపోవుట, వీడుట క్రిందునకు జాఱుట పతనము, పడుట ౨ క్షీణించుట తగ్గుట ౩ పాటు నాశము, చెడుట ౪ పాఱిపోవుట, పలాయనము

భ్రంశి. సం. విణ. (న్ నీ న్) ౧ జాఱునది, క్రిందునకుఁ బడునది కూలునది ౨ క్షీణించునది తగ్గునది ౩ నశింపఁజేయునది ధ్వంసము చేయునది చెఱచునది

భ్రంశితము. సం. విణ. (అ ఆ అ) త్రోపివేయఁబడినది

భ్రకుంచుఁడు. సం. వి. అ. పుం. క్షత్రియుని వలన ఝల్లియను సంకరజాతి స్త్రీయందు పుట్టినవాఁడు (శై. ని.)

భ్రకుంసుఁడు. సం. వి. అ. పుం. స్త్రీవేషము ధరించు నటుఁడు

భ్రక్షము. సం. వి. అ. పుం. తినతప్పును మఱుఁగుపుచ్చుట (శ. ర.)

భ్రజ్జనము. సం. వి. అ. న. ౧ వేఁచుట ౨ కాల్చుట

భ్రమంతము. సం. వి. అ. పుం. చిన్నయిల్లు గుడిసె (శై. ని.)

భ్రమ(ము). సం. వి. అ. పుం. (ఇది చరిత్రాదుల లోనిది) ౧ తిరుగుట చలనము

క. తనరె బలిభుక్తతులు నిండిన గ్రామశ్రీల
కటితటినీలము లగుటం గనియోద్ధృణగ్రాహిత
నవఁ గొనుకవులఁ జైత్యతరుల కూండ్లిడు
భ్రమలన్ ఆము ౪ ౧౩౨ ('భ్రమలన్,'
వావిళ్లప్రతిపా 'భ్రమణన్' వేదము, ప్రాతఁ
ప్రతిపా)

శా. చేరం బోటొకచెందుఁ గానక భ్రమం జె
ద్యోద్యుభృంగావళిన్ హరి పూ ౬ ౧౧౪

౨ చుట్టుదిరుగుట గుండ్రముగా దిరుగుట. ౩ సుడి ౪ తిరుగలి ౫ భ్రాంతి భిన్నముగా గ్రహించుట

గీ. ఎంచఁబడు లేక విరియు నాకాశవర్ణ భాతి
సజాగరభ్రాంతి భ్రమలఁ బెట్టు
వా. రా. ౧ ౫౯

౬. నీరుపోవుత్రోవ ౭ కామవిషయకమగు కోరిక, వాంఛ

ఉ. నీటఁ జూచినన్, బువ్విలుకానికైన
భ్రమపుట్టుఁగదే భువనైకమోహినీ.

ఉ. రా. ౪. ౧౯౬

భ్రమణము. సం. వి. అ. న. ౧. తిరుగుట, తిరుగుడు ౨. చలనము, కదలిక, స్థైర్యములేమి, వడఁకు

భ్రమణి. సం. వి. ఈ. స్త్రీ. ౧. జలగ ౨. క్రీడావిశేషము ౩. (ప్రభువుయొక్క) ఒకవిధమగు ఆట (చుట్టు తిరుగునది)

భ్రమత్. సం. శత్ర. తిరుగుచున్న, సంచరించుచున్న

భ్రమత్కుటి. సం. వి. ఈ. స్త్రీ. ౧. ఒకరకము గొడుగు, తృణాదినిర్మిత చ్ఛత్త్రము (వాచ)

భ్రమరకము. సం. వి. అ. పుం. ౧. తుమ్మెద ౨. సుడి పుం. న. ౧. ముంగురులు, అలకము, ౨. ధ్వనిచేయు బొంగరము

భ్రమరప్రియము. సం. వి. అ. పుం. ఒకరకము కడిమిచెట్టు

భ్రమరము. సం. వి. అ. పుం. ౧. తుమ్మెద, గండుతుమ్మెద ౨. కులాలచక్రము, కుమ్మరిసారె ౩. (నాట్య) అభినయ హస్తభేదము విణ. (అ. అ. అ.) కాముకము (శై. ని.)

భ్రమరవిలసిత. సం. వి. అ. న., స్త్రీ. (ఛంద) వృత్తభేదము

భ్రమరవిలసిత. సం. వి. అ. న. (ఛంద) వృత్తభేదము

శ్లో. మోగో నాగో భ్రమరవిలసితా (వాచ)

భ్రమరవిలసితము ఏయఁగ్రేం బారయి మగణ
భనల్యా యొక్కం డవ్వలను వెలకొనన్,
మాయాతీతా భ్రమరవిలసితం, బై యొప్పం
దక్కయతుల నిలుమన్

అప్ప. ౪. ౨౧౫ పొ

భ్రమరాతిథి. సం. వి. ఇ. పుం. చంపకవృక్షము, సంపెంగచెట్టు

భ్రమరానందము. సం. వి. అ. పుం. ౧. వకుళవృక్షము, పొగడచెట్టు ౨. అతిముక్తలతా పువ్వులగురివెంద *

భ్రమరి. సం. వి. ఈ. స్త్రీ. ౧. ఆఁడుతుమ్మెద ౨. లక్క

భ్రమరించు. సం. అ. క్రి. భ్రమణముచేయు, తిరుగు

చ. షట్పదములు పుష్పగుచ్ఛములపై భ్రమరింపవు
హరిశ్చ ౧. ౬౯

భ్రమరుఁడు. సం. విణ. (అ. అ. అ.) కాముకుఁడు, విటుఁడు

భ్రమరేష్టము. సం. వి. అ. పుం. ౧. శ్యోనాకము * ౨. భార్గి, గంటుబారంగి * ౩. మా[illegible] చెట్టు ౪. [illegible] * (శై. ని.)

భ్రమరోత్సవ. సం. వి. అ. స్త్రీ. మాధవి, పువ్వుఁగురివెంద *

భ్రమాసక్తుఁడు. సం. విణ. (అ. అ. అ.) కత్తుఁ బాగుచేయువాఁడు, కత్తులు సానపట్టువాఁడు

భ్రమి. సం. విణ. (న్. నీ. న్.) తిరుగు[illegible] వి. ఇ. స్త్రీ. తిరుగుడు

భ్రమి(యి)ంచు. [illegible] క్రి. ౧. తిరుగు, ౨. భ్రమించు

మ. సకలక్షేత్ర[illegible] నీటు [illegible]సంసా
[illegible] వికలస్వాంతుఁడనై భ్రమి
[illegible] న్విగ్రామితన్

వా[illegible] ౨. ౨

సీ. [illegible] నెలను
[illegible] లనఁగ

ఉ. రా. ౧. ౧౬౬

చ. [illegible] కులటలు మ భ్రమించి ప[illegible]
[illegible]నను [illegible] వసు ౨. ౪

౨. స. క్రి. ఆశపెట్టు, భ్రమపెట్టు

ఉ. చన్నుల నిక్కు దప్పఁ గచసంతతిపై నె
నూపెఁ గొక్కులం, జెన్ను దొలంగ మో
విగి చిన్నఁదనంబు వహించె మోమునం
బ్రన్నదనంబు జార రతిపైఁ దెనుమక్కు
వసుక్కు మిండలన్, మిన్నక మాటనేర్పుఁ
భ్రమించు నను గని నవ్వరే జనుల్.

జాహ్నవీ ౪. ౫౫

గీ నీకు నా నీకు నానంచు నెమకి నెమకి, ముగుద
లను వారి భ్రమయించి మోసపుచ్చుఁ, బళ్య
తోఁ హరుఁ డత్యంత పాపబుద్ధి, పట్టణములోఁ
దగుల్పిరిపంద కాఁడు క్రీడా ౯౯

ద్వి కూఁతు నిచ్చెద నని కోదండ మెుకటి,
భ్రాంతిగా నెప మిడి భ్రమియించె మనల
రం రా బాల ౭౩ పొ ౧౯ పం.

భ్రశిమ. సం వి న్ పుం తీవ్రత, ఉరవడి

భ్రష్టము. సం విణ (అ ఆ అ) జాఱినది.

భ్రష్టు(ఁడు). సం విణ (అ ఆ అ) (ఇది వృద్ధాది) ౧ చెడినవాఁడు

సీ ఎరికింపఁగా మతిభ్రష్టు గాక
భాగ ౩ ౪౩౭

౨ చెఱ చేయఁబడినవాఁడు

క తళ్కుము నిగులఁ గమ్మెత, పక్కణవర్తి
కులఁ దొల్లి భ్రష్టగు విప్రుఁడు
అము ౪ ౨౧౦

భ్రా

భ్రాంతము. సం విణ (అ ఆ అ) తిరిగినది, భ్రాంతి నొందినది వి అ పుం ౧ మత్తగజము మదపు టేనుఁగు ౨ ఉమ్మెత్త గుత్తూరము * న ౧ సంచరించుట, తిరుగుట ౨ అధరోష్ఠమునఁ జేయు చుంబనము

సీ చెవుల నివి త్తంబు చెక్కుల స్ఫుటతంబు
నఖరోగ్రమున భ్రాంతమొగి
పాంగస ౫ ౧౪౯

భ్రాంతి. సం వి ఇ స్త్రీ ౧ తిరుగుట ౨ పొరపాటు, భ్రాంతి, తప్పుదభిప్రాయము ౩ ఒకానొక అర్థాలంకారము, భ్రాంతిమదలంకారము ౪ కోరిక, వాంఛ

ఆ భ్రాంతి నడుగుచోటఁ బ్రాణంబు లేనిని,
నిచ్చువాఁడు దాఁపఁ డిచ్చుఁ గాని
భాగ ౬ ౩౫౯

భ్రాంతిపడు. మి అ క్రి భ్రమఁజెందు
(చూ భ్రాంతిపఱచు.)

భ్రాంతిపఱచు. మి స క్రి భ్రాంతిపడఁజేయు, భ్రమయించు

గీ. మృగులపవనాహతి నొకింత గదలియాడు,
పల్లవముమాటునను దోఁచు మొల్లమొగ్గ,
చాలఁగతిఁ బల్కుబడి మోవిచాటునఁ గనఁ,
బడుచు నింతిపల్వరుస కొ న్భ్రాంతిపఱచు,
ప్రభా. ౨ ౪౭.

భ్రాజకము. సం విణ (అ. జకా. అ) ప్రకాశించునది వి అ న. పైత్యము, పిత్తము

భ్రాజథువు. సం వి ఉ పుం ౧ ప్రకాశము, తళతళమను కాంతి ౨ అందము, సౌందర్యము.

భ్రాజనము. సం వి అ న. ప్రకాశించుట

భ్రాజము. సం. వి అ న (వేద) సామభేదము పుం బ భ్రాజము లను శ్లోకములు.

భ్రాజితము. సం విణ (అ ఆ. అ) ప్రకాశము నొందినది

భ్రాజిల్లు(ట). సం అ క్రి ప్రకాశించు.

ద్వి ఒసవని శరణన్న భ్రాజిల్లు బుద్ధి.
బస పు ౧ ౧౦౧ పం.

క తొమ్మిది గవనులు గల్గుపురమ్మున సతతంబు
నాత్మ భ్రాజిలుచుండున్ ప్రబోధ ౩ ౧౩.

భ్రాజిష్ణువు. సం విణ (ఉ) ప్రకాశించునది, దేదీప్యమానము, మిగులఁ బ్రకాశించునది.

భ్రాత. సం వి ఋ పుం తోఁబుట్టువు, సోదరుఁడు బ సోదరియును సోదరుఁడును, సోదరీసోదరులు

భ్రాతుష్పుత్రుఁడు. సం వి అ. పుం భ్రాతృపుత్త్రుఁడు, సోదరునికొడుకు

భ్రాతృగంధి. సం విణ (ఇ) సోదరనామమాత్రము గలవాఁడు, పేరునకు మాత్రము సోదరుఁడైనవాఁడు

భ్రాతృత్వము. సం వి అ న సోదరభావము.

భ్రాతృద్వితీయ. సం వి ఆ స్త్రీ. కార్తిక శుద్ధ ద్వితీయ, యమద్వితీయ (ఆదినమునఁ దోఁబుట్టువు లగు ఆఁడువాండ్రు తమ సోదరులను తమయింటికిఁ బిలిచి వారికి విందులు చేసి వారిచ్చిన కానుకలు గ్రహింతురు మున్ను యమున తన సోదరుఁడగు యముని ఆ తిథినాఁడు తన యింటికిఁ బిలిచి విందు చేసి యతఁ డిచ్చినబహుమానములు పుచ్చుకొనెనట ఆ సంప్రదాయము ననుసరించిరేమొ యాతిథికి భ్రాతృద్వితీయ యను పేరు గలిగెను దీనికి యమద్వితీయ యనియుఁ బేరుగలదు)

[illegible]ము. సం. వి. అ. పుం. సోదరుని కొడుకు

[illegible]ఁడు. సం. విణ. (భ్రా. అ. అ.) తోడఁబుట్టువులు గలవాఁడు సోదరులు గలవాఁడు

భ్రాతృవ్యుఁడు. సం. వి. అ. పుం. ౧ సోదరుని కొడుకు ౨ శత్రువు పగవాఁడు

భ్రాత్రీయుఁడు. సం. వి. అ. పుం. భ్రాతృజుఁడు సోదరుని కొడుకు

భ్రాత్రము. సం. వి. అ. పుం. తెల్లాకు ? (ప్రై. వి.)

భ్రామకము. సం. విణ. (అ. మి. కా. అ.) ౧ త్రిప్పునది చుట్టుత్రిప్పునది ౨ భ్రాంతిపెట్టునది వ్యాకులపఱచునది తప్పుత్రోవఁ దిప్పునది ౩ మోసపుచ్చునది మాయ చేయునది వి. అ. పుం. ౧ తిరుగుడుపువ్వు ౨ సూదంటుఱాయి అయస్కాంతము ౩ నక్క ౪ వంచకము

భ్రామరము. సం. విణ. (అ. ఈ. అ.) తుమ్మెద సంబంధమైనది వి. అ. పుం. న. సూదంటుఱాయి అయస్కాంతము న. ౧ అపస్మారరోగము మూర్ఛారోగము ౨ తేనె మధువు ౩ రతిసంబంధమగు బంధవిశేషము

భ్రామరి. సం. విణ. (ఇ. రా. ఇ.) అపస్మారరోగము గలది మూర్ఛగలది
వి. ఈ. స్త్రీ. దుర్గాదేవి

భ్రాష్ట్రమింధుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) వేఁచెడివాఁడు కాల్చెడివాఁడు

భ్రాష్ట్రము. సం. వి. అ. పుం. మంగలము వేఁపుడు చట్టి పుం. ౧ ద్యుతి కాంతి ౨ ఆకాశము

భ్రు

భ్రుకుంసుఁడు. సం. వి. అ. పుం. స్త్రీవేషముఁ ధరించునటుఁడు

భ్రుకుటము. సం. వి. అ. పుం. రాజాలు పరుండునప్పుడు వాయించువాద్యము. (ప్రై. వి.)

భ్రుకుటి. సం. [illegible] ఈ. స్త్రీ. (కను)బొమముడి

భ్రూ

[illegible]. సం. [illegible]ంసుఁడు.

[illegible]. సం. [illegible] భ్రుకుటి

భ్రూక్షేపము. సం. వి. [illegible] కనుబొమముడి

భ్రూచాపము. సం. వి. అ. న. భ్రూమధ్యము కనుబొమల నడిమిప్రదేశము

భ్రూణ. సం. వి. ఆ. స్త్రీ. [illegible] (శ. ర.)

భ్రూణఘ్నుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) గర్భము చెడఁగొట్టువాఁడు కడుపుదించువాఁడు

భ్రూణము. సం. వి. అ. పుం. ౧ గర్భము ౨ బిడ్డ

భ్రూణహా. సం. వి. న్. పుం. భ్రూణ(గర్భ)హత్య చేసినవాఁడు

క. గురుతల్పగు భ్రూణహాను నరేంద్రవిద్వేషిక
బ్రాహ్మణఘ్నునిఁ దెలుచన్
భార. శాం. ౨ ఆ.

భ్రూణహత్య. సం. వి. ఆ. స్త్రీ. భ్రూణమును జంపుట కడుపు దింపుట

భ్రూణి. సం. వి. ఇ. స్త్రీ. నీటికాలువ (ప్రై. వి.)

భ్రూణుఁడు. సం. వి. అ. పుం. ౧ శ్రోత్రియ బ్రాహ్మణుఁడు వేదాధ్యయనము చేసిన బ్రాహ్మణుఁడు (ప్రై. వి.) ౨ యతి ౩ బ్రాహ్మణమాత్రుఁడు ౪ అర్యుఁడు పూర్వ్యుఁడు (ప్రై. వి.

భ్రూబంధము. సం. వి. అ. పుం. [illegible] చేయుట

భ్రూభంగము. సం. వి. అ. పుం. కనుబొమముడి

భ్రూభేదము. సం. వి. అ. పుం. కనుబొమముడి

భ్రూమండలము. సం. వి. అ. న. ధనురాకారముగానుండు భ్రూలత విల్లువలెనుండు కనుబొమ

భ్రూవు. సం. వి. ఊ. స్త్రీ. కనుబొమ్మ

భ్రే

భ్రేణుఁడు. సం. వి. అ. పుం. ఒకానొక సంకరజాతివాఁడు (ప్రై. వి.

భ్రేషము. సం. వి. అ. పుం. తన కుదిరినధర్మమునుండి చలించుట, ధర్మ మతిక్రమించు

శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు

ఆరవ సంపుటము

పునర్ముద్రణ
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పక్షాన
ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి ప్రచురణ

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి
కళాభవన్ - సైఫాబాదు,
హైదరాబాదు-4

Reprint of 1944 edition
Copies - 5000
January 1982

© Government of Andhra Pradesh.

Price Rs. 15-00

Paper used for the printing of this book was made available by the Govt. of India at concessional Rate.

Published by :—
Andhra Pradesh Sahitya Akademi
on behalf of the Government of
Andhra Pradesh.

Printed at :—
NAGALAKSHMI ART PRINTERS
Basheer bagh, Hyderabad.
Phone. No. 220238

తొలిపలుకు

శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు పునర్ముద్రణ చేయవలెనని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నిశ్చయించి యీ బాధ్యతను ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీకి అప్పగించినది. మొత్తము ఎనిమిది సంపుటాలలో నాల్గు సంపుటాల పునర్ముద్రణ కార్యము 26-1-1979 నాటికి పూర్తియైనది. మిగిలిన నాల్గు సంపుటాలను ఈనాడు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, ఆంధ్రమహాజనులకు అర్పిస్తున్నది.

శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు మొదటి నాలుగు సంపుటాలు స్వర్గీయులైన శ్రీ రావుకుమార వేంకటమహీపతి సూర్యారావు బహద్దరుగారి అండదండలతో, సంపూర్ణ ఆర్థిక సహకారముతో, స్వర్గీయ జయంతి రామయ్య పంతులు గారి పర్యవేక్షణలో సిద్ధమై 1949 వ సంవత్సరములో కాకినాడ ఆంధ్ర సాహిత్య పరిషత్తు పక్షాన ప్రకటితమైనవి. తర్వాత 5, 6, 7 సంపుటాలు 1957 సంవత్సరములో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాయముతో ముద్రితమైనవి. ఏడవ సంపుటము అనుబంధము మాత్రము ముద్రణ కాకుండగా 1965 వ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, రూ.5000/- ఆర్థిక సహాయము గావించి దీని ముద్రణకు తోడ్పడినది. ఈ అనుబంధ సంపుటము 1974 సంవత్సరము హైదరాబాదు నగరములో, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వేదికపైన ఆవిష్కృతమైనది. ఆ సందర్భములో అకాడమీ అధ్యక్షులు డా. బెజవాడ గోపాలరెడ్డిగారు, శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు అన్ని సంపుటాలు మరొక పర్యాయము నిర్దుష్టంగా ప్రకటించవలసియున్నదని భావించి ఆ పని నిర్వహించవలసినదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమును కోరినారు. అప్పటి ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావుగారు ఈ కోరికను అంగీకరించి అందుకు కావలసిన ఏర్పాట్లు చేయగలనని వాగ్దానము చేసినారు.

ముఖ్యమంత్రిగారి వాగ్దానాన్ని అనుసరించి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఈ విషయాన్ని పరిశీలించవలెనని, ప్రభుత్వ పురావస్తుశాఖ డైరెక్టర్ డా. రమేశన్ గారి అధ్యక్షతన, డా. బి. రామరాజు, ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగు శాఖాధ్యక్షులు, శ్రీ దేవులపల్లి రామానుజరావు, అప్పుడు కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, శ్రీ ఎన్. వెంకటస్వామి, డైరెక్టర్, తెలుగు అకాడమీ, డా. పి.యస్.ఆర్. అప్పారావు, అప్పుడు ఆఫీసర్

ఆన్ స్పెషల్ డ్యూటీ, గార్లతో కూడిన ఒక సంఘాన్ని నియమించినది. ఈ సంఘము సమావేశమై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పక్షాన శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు అచ్చు కావలెననీ, అచ్చు పర్యవేక్షణ ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీకి అప్పగించవలెనని తొలి ముద్రణలోని అచ్చుతప్పులను సవరించవలెననీ, ఇందుకు కావలసిన పూర్తి డబ్బును ప్రభుత్వము యీయవలెనని సిఫారసు చేయగా, ఈ సిఫారసును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అంగీకరించినది. తత్ఫలితంగా ఈ సంపుటాల పునర్ముద్రణ కార్యక్రమము ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ చేపట్టినది. ఈ నిఘంటువులలోని అనుబంధాలను గ్రంథభాగములో చేర్చవలెనని కూడ పై సంఘము నిర్ణయించినది. ఈ నిర్ణయానుసారము ఆయా సంపుటాలలోని అచ్చుతప్పులను సవరించి అనుబంధభాగాన్ని గ్రంథములో చేర్చే బాధ్యత మొదటి నాలుగు సంపుటాల మట్టుకు శ్రీయుతులు ఎన్. సి. యస్. పార్థసారథి, బి.వి. శ్రీనివాసాచార్యులు చీమకుర్తి శేషగిరిరావు, ఎన్. యస్. సుందరేశ్వరరావు గార్లకు అప్పగించనైనది. మిగిలిన నాలుగు సంపుటాలు అనగా, 5, 6, 7, 8 సంపుటాలను సవరించే బాధ్యత డా. నిడదవోలు వెంకటరావుగారు, అకాడమీ కోరికపైన నిర్వహించినారు. వీరందరికి అకాడమీ పక్షాన కృతజ్ఞతలు.

ఈ సంపుటము అచ్చుపని నాగలక్ష్మి ఆర్ట్ ప్రింటర్స్, హైదరాబాదు వారికి అప్పగించి ముద్రణ పర్యవేక్షకులుగా శ్రీ చీమకుర్తి శేషగిరిరావు, శ్రీ సి. వి. శేషాచార్యులుగార్లను నియమించనైనది. వీరందరికీ అకాడమీ పక్షాన కృతజ్ఞతలు.

ఈ బాధ్యతను ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీకి అప్పగించి కావలసిన డబ్బును పూర్తిగా మంజూరు చేసి, అకాడమికి అందజేసి సాహిత్య అకాడమీ పట్ల విశ్వాసము ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమునకు అకాడమీ పక్షాన ధన్యవాదాలు.

హైదరాబాదు
8-1-1982

ఇరివెంటి కృష్ణమూర్తి
కార్యదర్శి
ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ

మహారాజా రావు వేంకట కుమార మహీపతి
సూర్యారావు బహద్దరు C.B.E గారు

శ్రీ

సూర్యరాయాంధ్రనిఘంటువు

ఆఱవ సంపుటము

మ — లౌ

పండితసాహాయ్యమున

కాకినాడ
ఆంధ్ర సాహిత్య పరిషత్తు
వారిచేఁ బ్రకటింపఁబడినది.

శంకర్ ప్రింటర్స్ ముద్రాక్షరశాలలో ముద్రితము
మద్రాసు.

1958

All Rights Reserved.

మనవి

శ్రీ సూర్యరాయాంధ్రనిఘంటు చతుర్థసంపుటము 1944లోఁ బ్రకటితమయినది. మఱి పదునాల్గు సంవత్సరములకుఁ గాని మిగిలిన మూఁడు సంపుటములును బ్రకటితము లు కాలేదు. ఈ యాలస్యమునకుఁ గారణము లనేకములు. 1947 సరికి అయిదవ సంపుటమును 1949 సరికి ఆఱవ సంపుటమును ముద్రణమునకు సిద్ధము అయినను గడపటి సంపుటము కూడ సిద్ధమయినఁ గాని యచ్చుపని ప్రారంభించుటకు సమ్మతింపనని శ్రీ పిఠాపురము మహారాజావారు తెలియఁజేసిరి. తరువాత కొన్ని రాజకీయములచే 1949 గడవగానే నిఘంటు కార్యాలయము నెత్తివేసిరి. పిమ్మట నా మూఁడు సంపుటముల గ్రంథమును మద్రాసునగరమునకుఁ దరలించి ముద్రణము పని డా॥ గిడుగు వేంకటసీతాపతిగారి కప్పగించిరి. శ్రీ సీతాపతిగారు ముద్రణముపని 1952 లోఁ బ్రారంభించి 'ప' యను నక్షరము మొదలుకొని 'మ' యను నక్షరమువఱకును గల గ్రంథ మయిదవ సంపుటముగాను 'మ' యను నక్షరము మొదలుకొని 'వ' యను నక్షరమువఱకును గల గ్రంథ మాఱవ సంపుటముగాను, విభజించి ముద్రణము వేగముగాఁ గావలయునను సంకల్పముతో వేర్వేఱు ముద్రణాలయములలో ముద్రణము సాగించిరి. అయిదవ సంపుటమును ముద్రించుచుండిన గార్డన్ ముద్రణాలయము కొంత గ్రంథము ముద్రించిన తర్వాత నెత్తివేయఁబడినది; మిగిలిన గ్రంథము మఱియొక ముద్రణాలయములో ముద్రింపవలసివచ్చినది. ఆఱవ సంపుటము సక్రమముగా ముద్రితమగుచుండుటవలన 1954 లోఁ గడపటి సంపుటముకూడ మఱియొక ముద్రణాలయములో ముద్రించుట కీయఁబడినది. కాని, తానొకటి దలఁచిన దైవ మింకొకటి దలఁచు నన్నట్లయినది. ప్రభుత్వమువారు జమీందారీవిధానమును రద్దుపఱచి యెస్టేటులను తీసికొనుటవలన శ్రీ మహారాజావారి కార్థికలోపము కలిగి 1954 పూర్తియగుసరికి ముద్రణముపని నిలిచిపోయినది. అయిదవ సంపుటములో 185 ఫారములును ఆఱవ సంపుటములో 112 ఫారములును ఏడవ సంపుటములో 42 ఫారములును ముద్రితములయినవి. మిగిలిన ముద్రణముపని యితరుల సాహాయ్యమర్థింపక తామే పూర్తిచేయుటకు శ్రీ మహారాజావా రుద్దేశించిరి. కాని, యాపని సాగలేదు. అప్పుడు శ్రీ సీతాపతిగారు శ్రీమహారాజావారి యనుజ్ఞాపత్రముఁ బడసి ప్రభుత్వమువారి ధన సాహాయ్యమునకయి 1957 జూన్ మాసములోఁ బ్రయత్నము ప్రారంభించి యధికారుల తోడ్పాటుతోఁ గృతార్థు లయినారు. అంధ్రప్రదేశప్రభుత్వమువారు రూ 5000 లును, ఇండియా

ప్రభుత్వమువారు రూ. 8000 లును నొసంగిరి. ఈ యార్థికసాహాయ్యముతోను, ఆంధ్ర సాహిత్యపరిషత్తు తోడ్పాటుతోను శ్రీ సీతాపతిగారు ముద్రణము పని సాగించిరి.

భగవంతుని కృపవలన ఈ నాటి కయిదవ సంపుటమును ఆఱవ సంపుటమును ప్రకటించి యాంధ్రుల కందఁజేయఁగలిగిరి. 1958 జూన్ 12వ తేదీని ఆంధ్రసాహిత్య పరిషద్వార్షిక మహాసభా సమావేశసమయమున మన యుపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ పండితవరేణ్యులు పరిషత్తువారి యాహ్వానమును మన్నించి యీ రెండు సంపుటముల యావిష్కరణము గావించినందులకుఁ బరిషత్తు ధన్యత నందినది. దైవబలముచే ఏడవ సంపుటముకూడఁ గొలఁది కాలములోఁ బ్రకటితమగును.

6వ సంపుట నిర్మాణము కావించిన పండితవర్యులు

1. సాహిత్యవిశారద కాశీభట్ట సుబ్బయ్యశాస్త్రిగారు (సంపాదకులు)
2. బ్రహ్మశ్రీ దర్భా సర్వేశ్వరశాస్త్రి ,,
3. ,, ప్రయాగ వేంకటరామశాస్త్రి ,,
4. ,, ఆకుండి వేంకటశాస్త్రి ,,
5. ,, బులుసు వేంకటేశ్వరులు ,,
6. ,, చిలుకూరి పాపయ్యశాస్త్రి ,,
7. ,, దువ్వూరి సూర్యనారాయణశాస్త్రి ,,
8. ,, చిలుకూరి వీరభద్రశాస్త్రి ,,
9. ,, చెఱుకుపల్లి అప్పారాయశాస్త్రి ,,
10. ,, సామవేదం శ్రీరామమూర్తిశాస్త్రి ,,
11. ,, వన్నాల వెంకటాద్రిభట్టశర్మ ,,
12. ,, ఇంద్రకంటి సూర్యనారాయణశాస్త్రి ,,

పీఠికాపురాధీశుల కోరిక ననుసరించి 1944-48లో నిఘంటు నిర్మాణ పర్యవేక్షణము సాగించి గ్రంథముద్రణాదికము కావించినవారు డాక్టరు గిడుగు వేంకటసీతాపతిగారు.

దంటు భాస్కరరావు.
ఆంధ్ర సాహిత్య పరిషత్కార్యదర్శి.

సంకేతములు.	వివరణము.
అ.	అకారాంతము—ఇట్లే — అ ఇ, ఈ, చ్ జ్. మొదలగునవి తత్తదంతములుగా గ్రహించునది.
అ.ఆ,ఈ.అ.	పుంలింగ విశేషణ మయినపుడు అకారాంతము స్త్రీలింగ విశేషణమయినపుడు ఆకారాంతము లేక ఈకారాంతము నపుంసక లింగవిశేషణ మయినపుడు అకారాంతము. స్త్రీలింగములలో విశేషము ఉన్నపుడు అవి సూచింపఁబడినవి. చివర యచ్చులనుబట్టి యవి తత్తదంతములుగా గ్రహించునది. ఉదా:— (1) అంతకుఁడు విశ. (అ. ఇకా అ) ఇట స్త్రీలింగరూపము ఆకారాంతమగు 'అంతికా, (2) అంతర్ధాత, విశ. (ఋ. త్రీ. ఋ). ఇట స్త్రీలింగరూపము ఈకారాంతమగు 'అంతర్ధాత్రీ.' (3) అంకి, విశ (న్. నీ. న్) ఇట స్త్రీలింగ రూపము ఈకారాంతమగు 'అంకినీ'. (4) అపటువు. విశ. (ఉ, ఉ. ట్వీ, ఉ,) ఇట ఉకారాంతమగు 'అపటువు'ను, ఈకారాంతమగు 'అపట్వీ'యును స్త్రీలింగరూపములు. (5) అనామము, విశ (న్. న్. మ్నీ. ఆన్). ఇట నకారాంతమగు 'అనామ'యును, ఈకారాంతమగు 'అనామ్నీ'యును, ఆకారాంతమగు 'అనామా'యును స్త్రీలింగరూపములుగా నెఱుంగునది.
అ. క్రి.	అకర్మకక్రియ.
అనౌ.	అనౌపవిభక్తికము.
అప.	అపదము. (ఆగమము మొదలగునవి)
అలం.	అలంకారశాస్త్రము.
అవ్య.	అవ్యయము.
ఆమ్రే.	ఆమ్రేడితము.
ఉదా.	ఉదాహరణము.
ఉప.	ఉపపదము. (చూ. అని— తెలుఁగు)
ఉభ.	ఉభయము. (సంస్కృతమును, తెనుఁగును)
ఏ.	ఏకవచనాంతము.
ఔ.	ఔపవిభక్తికము.
క.	కన్నడము.
కరాలపా.	కరాలపాటి రంగయ్యగారి భారతపాఠము.
కు.	కుయిభాష.
క్రి.	క్రియ
క్రి. విశ.	క్రియావిశేషణము.
క్షేత్రగ.	క్షేత్రగణితము.
గణిత.	గణితశాస్త్రము.
చూ.	చూడుఁడు.
ఛంద.	ఛందశ్శాస్త్రము
జా.	జాత్యము.

సంకేతములు.	వివరణము.
జ్యోతి.	జ్యోతిశ్శాస్త్రము.
త.	తమిళము.
తంత్ర.	తంత్రశాస్త్రము.
తర్క.	తర్కశాస్త్రము.
తు.	తులుభాష.
ద్రు.	ద్రుతాంతము.
ద్వి.	ద్వివచనాంతము. (తెనుఁగున బహువచనాంతములో అంతర్భూతము.)
ధర్మ.	ధర్మశాస్త్రము.
న.	నపుంసకలింగము.
నాటక.	నాటకపరిభాష.
నాట్య.	నాట్యశాస్త్రము.
పా.	పాళీభాష.
పీఠి.	పీఠిక.
పుం.	పుంలింగము.
పుం. న.	పుంనపుంసకలింగము.
పుం. స్త్రీ.	పుంస్త్రీలింగము.
ప్ర.	ప్రత్యయము.
ప్రా.	ప్రాకృతము.
బ.	బహువచనాంతము.
బీజగ.	బీజగణితము
భా.అ.వ్యా.	భారతములక్ష్మీపతిశాస్త్రిగారి ఆంధ్రభారత వ్యాఖ్య.
మంత్ర.	మంత్రశాస్త్రము.
మ.	మలయాళము.
మహా.	మహారాష్ట్రము.
మి.	మిశ్రము—సంస్కృతపదము సంస్కృతేతర పదముతోఁగాని, తెలుఁగు కృత్ప్రత్యయముతోఁగాని, తెలుఁగు తద్ధితప్రత్యయముతోఁగాని కలిసిన పదము.
మొ.	మొదలైనవి
యో.	యోగశాస్త్రము.
రూ.	రూపాంతరము.
వా.	వాడుక.
వి.	విశేష్యము.
విణ.	విశేషణము.
వీరేశ. పా.	కందుకూరి వీరేశలింగముగారి పాఠము.

సంకేతములు.	వివరణము.
వేదాంత.	వేదాంతశాస్త్రము.
వేదము. పా.	వేదము వేంకటరాయశాస్త్రి గారి పాఠము.
వైద్య.	వైద్యశాస్త్రము.
వ్యతి.	వ్యతిరేకార్థకపదము.
వ్యవ.	వ్యవహారము.
వ్యాక.	వ్యాకరణశాస్త్రము.
శత్రు.	శత్రంతము (దీనికి తెనుఁగున వ్యస్తప్రయోగము లేదు.)
శ. సం.	శకసంవత్సరములు.
శ్లో.	శ్లోకము.
స.	సర్వనామము
సం.	సంస్కృతము.
సంగీ.	సంగీతశాస్త్రము.
స. క్రి.	సకర్మకక్రియ.
సా.	సామెత.
స్త్రీ.	స్త్రీలింగము.
హిం.	హిందూస్థానీభాష.
√	(మూలచిహ్నము) ఇది జనకపదములకు ముందు ప్రయోగింపఁబడును.
=	(సామ్యచిహ్నము) ఇది రూపమందుఁ గాని, యర్థమందుఁ గాని సామ్యము గల పదములనడుమ నుపయోగింపఁబడును.
వృ. వి.	చెట్టు, లత మొదలగువానిగుర్తు.
;	ఇది విభిన్నార్థమును దెలుపును.
	సమానార్థమును దెలుపును.

(తక్కినవి స్పష్టము.)

సంఖ్య.	గ్రంథసంకేతములు	గ్రంథనామములు.	గ్రంథములయందలి ఆశ్వాసాదుల సంఖ్య.	గ్రంథకర్తల నామములు.
1.	అచలా.	ఆచలాత్మజాపరిణయము	ఆ 3.	వేంకటాచార్యకవి.
2.	అచ్చ. భా.	అచ్చతెలుఁగుభారవి.	ఆ ౬	శ్రీరామకవి
3	అచ్చ. రా.	అచ్చ తెనుఁగురామాయణము బాల. బాలకాండము. అయో. అయోధ్యాకాండము అర. అరణ్యకాండము కిష్కిం. కిష్కింధాకాండము. సుం. సుందరకాండము. యు. యుద్ధకాండము.	కాం. 6.	చిమంచితిమ్మకవి.
4.	అధ్యా.	అధ్యాత్మ రామాయణము. (బాలకాండాదులుఆఱును ఉత్తరకాండమును కలసి ఏడుకాండములు.) ఉ ఉత్తరకాండము.	కాం. 7.	కోటమరాజు నాగయామాత్యుఁడు
5.	అని.	అనిరుద్ధ చరిత్రము	ఆ. 5.	కనుపర్తి అబ్బయామాత్యుఁ
6.	అప్ప.	అప్పకవీయము. (లక్షణగ్రంథము)	ఆ. 5.	కాకునూరి అప్పకవి. [డు.
7.	అ. మ. క.	అష్టమహిషీకల్యాణము (ద్విపద)		తిరువేంగళనాథుఁడు.
8.	అహ.	అహల్యాసంక్రందనము.	ఆ 3.	సముఖము వేంకటకృష్ణప్ప నాయకుఁడు.
9.	ఆం. చం.	ఆంధ్రచంద్రాలోకము.		
10.	ఆం. భా.	ఆంధ్రభాషార్ణవము (నిఘంటువు)	కాం. 3.	అడిదము సూరకవి. నుదురుపాటి వేంకనార్యుఁడు.
11.	ఆం. శే	ఆంధ్రనామశేషము(నిఘంటువు)		అడిదము సూరకవి.
12.	ఆం. సం.	ఆంధ్రనామసంగ్రహము. (నిఘంటువు) దేవ దేవవర్గ. మాన. మానవ వర్గ. స్థా స్థానవర్గ తి తిర్యగ్వర్గ నా నానార్థ వర్గ	వర్గులు ౫.	పైడిపాటి లక్ష్మణకవి.
13.	ఆం. పద.	ఆంధ్రపదాకరము		
14.	ఆము.	ఆముక్తమాల్యద	ఆ 6	శ్రీకృష్ణదేవరాయలు.
15.	ఇందు.	ఇందుమతీపరిణయము.	ఆ. 6.	కుమారధూర్జటి.
16.	ఇందు. రా.	ఇందుమతీపరిణయము.	ఆ. 4.	తెనాలిరామభద్రకవి.

సంఖ్య.	గ్రంథసంకేతములు.	గ్రంథనామములు.	గ్రంథములయందలి ఆశ్వాసాదుల సంఖ్య	గ్రంథకర్తలనామములు.
17	ఉ. రా.	ఉత్తరరామాయణము	ఆ 8.	కంకంటి పాపరాజు.
18	ఉ. హరి.	ఉత్తరహరివంశము	ఆ. 5.	నాచన సోమనాథుఁడు.
19	ఉ. హరిశ్చ.	ఉత్తరహరిశ్చంద్రోపాఖ్యానము	ఆ. 4.	తక్కెళ్లపాటి లింగన.
20	కకు	కకుత్స్థవిజయము	ఆ. 5.	మల్లె అనంతభూపాలుఁడు.
21	కలు శ.	కలువాయిశతకము		డబ్బీరు వరసకవి.
22	కవిక.	కవికర్ణరసాయనము.	ఆ 6.	సంకుసాల నృసింహకవి
23	కవిచౌ శ.	కవిచౌడప్పశతకము.		కవిచౌడప్ప.
24	కవిజ.	కవిజనరంజనము	ఆ. 3.	అడిదము సూరకవి.
25	కవిజనా.	కవిజనాశ్రయము. (లక్షణగ్రంథము సంజ్ఞా సంజ్ఞాధికారము, వృత్తా వృత్తాధికారము. జాతి, జాత్యధికారము. దోషా. దోషాధికారము.	అధికారములు. 4.	వేములవాడ భీమకవి.
26	కవిరా.	కవిరాజమనోరంజనము.	ఆ. 5.	కనుపర్తి అబ్బయామాత్యుఁడు.
27	కవిస.	కవిసర్పగారుడము (లక్షణ గ్రంథము.	ఆ. 2.	కాచన బసవన్న.
28	కళా.	కళాపూర్ణోదయము.	ఆ. 8.	పింగళి సూరన్న.
29	కార్తిక.	కార్తికమాహాత్మ్యము.		కుందుర్తి వేంకటాచలపతి.
30	కావ్యా.	కావ్యాలంకారచూడామణి. (లక్షణగ్రంథము.)	ఉల్లాసములు. 9.	విన్నకోట పెద్దన్న.
31	కాశీ	కాశీఖండము.	ఆ. 7.	శ్రీనాథుఁడు.
32	కాళ.	శ్రీకాళహస్తీశ్వరమాహాత్మ్యము	ఆ. 8.	ధూర్జటి.
33	కాళ శ.	కాళహస్తీశ్వరశతకము.		ధూర్జటి.
34	కిరా.	కిరాతార్జునీయము.	ఆ 5.	గోపాలుని సింగయ.
35	కుచేల	కుచేలోపాఖ్యానము.	ఆ. 3.	ఘట్టుప్రభువు.
36	కువల.	కువలయాశ్వచరిత్రము.	ఆ. 5.	సవరము చిననారాయణకవి.
37	కు సం.	కుమారసంభవము	ఆ. 12.	నన్నెచోడుఁడు.
38	కృ క	కృష్ణకర్ణామృతము.	ఆ. 3.	వెలగపూఁడి వెంగన
39	కృ. శకుం.	శకుంతలాపరిణయము.	ఆ 3.	కృష్ణకవి.
40	కృష్ణ	కృష్ణరాయవిజయము.	ఆ. 4.	కుమార ధూర్జటి.
41	కృష్ణ. శ.	కృష్ణశతకము		నృసింహకవి.
42	కృష్ణా.	కృష్ణాభ్యుదయము	ఆ. 5.	గోంతేటి సూరన్న.
43	కేయూర.	కేయూరబాహుచరిత్రము.	ఆ 4.	మంచన.
44	క్రీడా.	క్రీడాభిరామము.	ఆ. 1.	వల్లభరాయకవి.

ఆంధ్రగ్రంథసంకేతపట్టిక

సంఖ్య	గ్రంథసంకేతములు	గ్రంథనామములు	గ్రంథముల యందలి ఆశ్వాసాదుల సంఖ్య	గ్రంథకర్తల నామములు
45	గంధ.	గంధవహము.	ఆ 1.	మంచళ్ల వాసుదేవకవి
46	గాథే.	గాథేయోపాఖ్యానము.		చిత్రకవి అనంతామాత్యుడు
47	గోపీ రా.	గోపీనాథరామాయణము.		గోపీనాథ వెంకటకవి.
48	ఘటి శా.	ఘటికాచలమాహాత్మ్యము.	ఆ. 3.	తెనాలి రామకృష్ణుఁడు.
49	చంద్ర.	చంద్రభానుచరిత్రము.	ఆ. 5.	తరిగొప్పుల మల్లన్న.
50	చంద్ర. వి.	చంద్రరేఖావిలాపము	ఆ 3.	కూచిమంచి జగ్గకవి
51	చంద్రా.	చంద్రాంగదచరిత్రము.	ఆ. 6.	పైడిమర్రి వేంకటపతి
52	చంద్రి.	చంద్రికాపరిణయము.	ఆ 6.	శ్రీసురభిమాధవరాయప్రభువు.
53	చం. రా.	చంపూరామాయణము.	ఆ. 8.	ఋగ్వేదికవి వేంకటాచలపతి.
54	చమ.	చమత్కారమంజరి.	ఆ 3.	సింహాద్రి వేంకటాచార్యుఁడు.
55	చిత్ర భా.	చిత్రభారతము.	ఆ. 8.	చరికొండ ధర్మన్న.
56	చి. ని.	చిన్నయసూరినిఘంటువు (వ్రాతప్రతి)		పరవస్తు చిన్నయసూరి.
57	చెన్న.	చెన్నబసవపురాణము.	ఆ. 5.	అత్తనూరి పాపకవి.
58	జాహ్నవి.	జాహ్నవీమాహాత్మ్యము	ఆ. 4.	ఏనుఁగు లక్ష్మణకవి.
59	జై. భా.	జైమినిభారతము. (అశ్వమేధపర్వము)	ఆ. 8.	పిల్లలమర్రి పినవీరభద్రుఁడు
60	తపతీ.	తపతీసంవరణోపాఖ్యానము	ఆ. 5	అద్దంకి గంగాధరకవి
61	దశకు.	దశకుమారచరిత్రము.	ఆ. 12.	కేతన
62	ద. శా.	దక్షిణహిందూస్థానశాసనములు	సంపుటములు 6	
63	దశా.	దశావతారచరిత్రము.	ఆ. 10.	ధరణిదేవుల రామయామాత్యుడు
64	దా శ.	దాశరథిశతకము		కంచెర్ల గోపన్న.
65	దిలీప	దిలీపచరిత్రము	ఆ. 4	కొటికలపూడి వేంకటకృష్ణకవి
66	ద్వా.	(సింహాసన)ద్వాత్రింశిక.	ఆ 12.	కొఱవి గోపరాజు
67	ద్వి. కో. భాగ.	ద్విపదభాగవతము.	స్కం. 12	కోనేరునాథుఁడు.
68	ద్వి తి. సా.	ద్విపదసారంగధరచరిత్రము	ఆ. 2	కూచిమంచి తిమ్మకవి.
69	ద్వి. నల.	ద్విపదనలచరిత్రము.	భా. 5.	చక్రపురి రాఘవాచార్యులు.
70	ద్వి. పరమ	ద్విపదపరమయోగివిలాసము.	ఆ. 8.	తాళ్లపాక తిరువేంగళనాథుఁడు.
71	ద్వి భార	ద్విపదభారతము. (విరాటపర్వము—వ్రాఁతప్రతి.	ఆ 5.	తిమ్మన.
72	ద్వి. శ సా.	ద్విపదసారంగధరచరిత్రము.	ఆ. 3.	బాణాల శంభుదాసుఁడు.
73	ద్వి. భాగ.	ద్విపదభాగవతము. (దశమస్కంధము.)	స్కం. 1.	మడికి సింగన్న.

సంఖ్య.	గ్రంథసంకేతములు.	గ్రంథనామములు.	గ్రంథములయందలి ఆశ్వాసాదుల సంఖ్య	గ్రంథకర్తలనామములు.
74	ద్వి. హరిశ్చ.	ద్విపదహరిశ్చంద్రచరితము.	భా. 2.	గౌరన.
75	ధనా	ధనాభిరామము. (వ్రాతప్రతి)	ఆ 3	సూరన.
76	ధర్మ.	ధర్మఖండము.	ఆ 9.	ఈదులపల్లి భవానీశంకరుఁడు.
77	ఆం. ధా.	ఆంధ్రధాతుమాల.		
78	నర స.	నరసభూపాలీయము (లక్షణగ్రంథము.)	ఆ. 5.	మూర్తికవి.
79	నవ (నాథ)	నవనాథచరిత్రము (ద్విపద—వ్రాతప్రతి)	భా 5.	గౌరన
80	నా. పంచ.	పంచతంత్రము.	ఆ. 5.	నారాయణకవి.
81	నార.	నారసింహపురాణము (ఉత్తరభాగము	ఆ 5.	హరిభట్టు.
82	నిరం.	నిరంకుశోపాఖ్యానము.	ఆ. 4	కందుకూరి రుద్రయ.
83	నిర్వ.	నిర్వచనోత్తరరామాయణము	ఆ. 10	తిక్కన సోమయాజి.
84	నీతి.	నీతిసీసపద్యశతకము.		తాళ్ళపాక తిమ్మయ.
85	నీలా.	నీలాసుందరీపరిణయము.	ఆ. 3	కూచిమంచి తిమ్మకవి.
86	నృసిం.	నృసింహపురాణము.	ఆ 5.	ఎఱ్ఱాప్రగ్గడ.
87	నైష.	శృంగారనైషధము.	ఆ 8,	శ్రీనాథుఁడు.
88	పండితా.	పండితారాధ్యచరిత్రము (ద్విపద) దీక్షా దీక్షాప్రకరణము. పురా పురాతనప్రకరణము. వాద వాదప్రకరణము. మహిమ. మహిమప్రకరణము. పర్వ. పర్వతప్రకరణము.	ప్రకరణములు. 5	పాలకురికి సోమనాథుఁడు.
89	పద్మ.	పద్మపురాణము (ఉత్తరఖండము)	ఆ. 10.	మడికి సింగన్న.
90	పరమ	పరమయోగివిలాసము.	ఆ. 5.	తిమ్మ నృపాలుఁడు.
91	పాంచా.	పాంచాలీపరిణయము	ఆ. 5.	తాకమాని మూర్తికవి
92	పాండు.	పాండురంగమాహాత్మ్యము	ఆ. 5.	తెనాలి రామకృష్ణుఁడు.
93	పారి	పారిజాతాపహరణము.	ఆ. 5.	నంది తిమ్మన.
94	పార్వ	పార్వతీపరిణయము.	ఆ 5.	కోట శ్రీరాయరఘునాథతొండమాన్‌మహీపాలుఁడు.
95	పి. శకుం	శకుంతలాపరిణయము.	ఆ. 4.	పిల్లలమఱ్ఱి పినవీరభద్రుఁడు
96	పె. శకుం	శకుంతలాపరిణయము.	ఆ. 3.	పెద్దాడ నాగరాజు.
97	ప్రబంధ	ప్రబంధరాజవేంకటేశ్వరవిజయవిలాసము.	ఆ. 1.	గణపవరపు వేంకటకవి.

సంఖ్య	గ్రంథసంకేతములు.	గ్రంథనామములు.	గ్రంథములయందలి ఆశ్వాసాదుల సంఖ్య	గ్రంథకర్తల నామములు
98	ప్రబోధ.	ప్రబంధచంద్రోదయము.	ఆ 5.	నందిమల్లయ్య. ఘంటసింగయ
99	ప్రభా.	ప్రభావతీప్రద్యుమ్నము	ఆ. 5	పింగళి సూరన
100	ప్రభు. (లిం)	ప్రభులింగలీల (ద్విపద).	ఆ 5. (ఒక్కొక్క ఆశ్వాసమునకు అయిదైదు గతులు గలవు)	పిడుపర్తి సోమయ.
101	ప్ర. మణి.	ప్రబంధమణిభూషణము.		
102	బస. పు.	బసవపురాణము (ద్విపద)	ఆ 7.	పాలకురికిసోమన.
103	బహు.	బహుళాశ్వచరిత్రము.	ఆ 5.	దామరల వేంగళనాయకుఁడు.
104	బిల్హ.	బిల్హణీయము	ఆ. 3	నంది పెద్ది కృష్ణస్వామి
105	బ్రహ్మో.	బ్రహ్మోత్తరఖండము	ఆ 5.	శ్రీధరమల్లె వేంకటరామ
106	బ్రౌ.	బ్రౌణ్యనిఘంటువు		బ్రౌనుదొర. [కవి.
107	భర్తృ.	భర్తృహరిసుభాషితము.	శతకములు. 3.	ఏనుఁగు లక్ష్మణకవి.
		నీతి. నీతిశతము.		
		శృం శృంగారశతకము.		
		వై. వైరాగ్యశతకము.		
108	భల్లా.	భల్లాణచరిత్రము	ఆ. 5.	వాలేశ్వరుఁడు.
109	భాగ.	భాగవతము	స్కం. 12.	బమ్మెర పోతరాజు.
110	భాను.	భానుమతీపరిణయము.	ఆ. 4.	రె. టూరి రంగరాజు.
111	భార.	భారతము	పర్వములు. 18	కవిత్రయము, (నన్నయ, తిక్కన, ఎఱ్ఱాప్రెగ్గడ.)
		ఆది. ఆదిపర్వము. ఆ. 8.		
		సభా. సభాపర్వము. ఆ. 2.		
		అర. అరణ్యపర్వము. ఆ. 7.		
		వి విరాటపర్వము ఆ 3.		
		ఉద్యో ఉద్యోగపర్వము ఆ 4		
		భీష్మ. భీష్మపర్వము. ఆ. 5.		
		ద్రో. ద్రోణపర్వము. ఆ. 5.		
		కర్ణ. కర్ణపర్వము. ఆ 3.		
		శల్య. శల్యపర్వము ఆ. 2.		
		సౌ. సౌప్తికపర్వము, ఆ. 2.		
		స్త్రీ. స్త్రీపర్వము ఆ 2.		
		శాం. శాంతిపర్వము. ఆ 6.		

సంఖ్య.	గ్రంథసంకేతములు	గ్రంథనామములు.	గ్రంథములయందలి ఆశ్వాసాదుల సంఖ్య	గ్రంథకర్తల నామములు
		అను అనుశాసనికపర్వము ఆ 5 అశ్వ. అశ్వమేధికపర్వము. ఆ.4 ఆశ్ర ఆశ్రమవాసపర్వము ఆ.2 మౌ మౌసలపర్వము. ఆ. 1. మహా మహాప్రస్థానికపర్వము. ఆ. 1. స్వ. స్వర్గారోహణపర్వము ఆ. 1		
112.	భా. రా.	భాస్కర రామాయణము. (అచ్చు తెనుఁగు రామాయణముకడనున్నట్టు దీనికి కాండము లెఱుంగునది.)	కాం. 6.	భాస్కరుఁడులోనగువారు.
113.	భా. శ.	భాస్కరశతకము		మారద వెంకయ్య.
114.	భీమ.	భీమేశ్వరపురాణము.	ఆ. 6,	శ్రీనాథుఁడు.
115.	భేష.	భేషజకల్పము,	ఆ. 4,	బహుపాద వేంకటాచార్యుఁడు
116.	భోజరా.	భోజరాజీయము	ఆ 7.	అనంతామాత్యుఁడు.
117.	భోజసుతా.	భోజసుతాపరిణయము.	ఆ. 5,	కోటీశ్వరకవి.
118.	మనుచ.	మనుచరిత్రము.	ఆ, 6.	అల్లసాని పెద్దన.
119.	మల్ల.	మల్లభూపాలీయము. భర్తృహరికడమన్నట్లే దీనికి శతకము లెఱుంగునది.)	శతకములు 3.	ఎలకూచి బాలసరస్వతి.
120	మల్లుపు.	మల్లుపురాణము. (దేవమల్లచరిత్రము—వ్రాఁతప్రతి)	ఆ. 4.	నుదురుపాటి వేంకనార్యుఁడు
121.	మల్హణ.	మల్హణచరిత్ర	ఆ. 3.	ఎడపాటి ఎఱ్ఱన్న.
122.	మార్క	మార్కండేయపురాణము.	ఆ 8.	మారన.
123.	ముకుంద.	ముకుందవిలాసము.	ఆ. 3.	కాణాచి పెద్దన.
124.	మృ. వి.	మృత్యుంజయవిలాసము.	ఆ. 3.	గోఁగులపాటి కూర్మనాథుఁడు
125.	మై.	మైరావణచరిత్రము.	ఆ. 3.	మాడయకవి.
126.	మొ రా	మొల్ల రామాయణము (అచ్చు తెనుఁగు రామాయణముకడనున్నట్లు దీనికి కాండము లెఱుంగునది.)	కాం. 6.	మొల్ల.
127.	యయా.	యయాతిచరిత్రము.	ఆ. 5.	పొన్నిగంటి తెలగనార్యుఁడు
128.	రంగా.	రంగారాయచరిత్రము.	ఆ. 3.	దిట్టకవి నారాయణకవి.
129.	రం. రా.	రంగనాథ రామాయణము (ద్విపద) (అచ్చు తెనుఁగు రామాయణముకడనున్నట్టు దీనికి కాండము లెఱుంగునది.)	కాం. 6.	రంగనాథుఁడు.

సంఖ్య.	గ్రంథసంకేతములు.	గ్రంథనామములు.	గ్రంథములయందలి ఆశ్వాసాదుల సంఖ్య.	గ్రంథకర్తల నామములు
130	రం. రా, ఉ	రంగనాథరామాయణము. ఉత్తరకాండము. (ద్విపద)	కాం. 1.	కాచభూపతి, విట్టలరాజు.
131	రఘు.	రఘువంశము.	ఆ. 10.	అవుడూరి కినయ్య.
132	రఘునా.	రఘునాథాభ్యుదయము. (వ్రాఁత		విజయరాఘవకవి.
133	రత్న.	రత్నపరీక్ష. (ప్రతి.)		భైరవకవి.
134	రస.	రసమంజరి, (లక్షణగ్రంథము)	గుచ్ఛములు 3.	సురతాని కోదండపతి.
135	రసా.	రసాభరణము. (లక్షణగ్రంథము)	ఆ. 4.	అనంతామాత్యుఁడు.
136	రసిక	రసికజనమనోభిరామము.	ఆ. 7.	కూచిమంచి తిమ్మకవి
137	రాఘవ.	రాఘవపాండవీయము	ఆ. 4.	పింగళి సూరన.
138	రాజగో.	రాజగోపాలవిలాసము.	ఆ, 5	కాళయ.
139	రాజ. చ.	రాజశేఖరచరిత్రము.	ఆ. 3.	మాదయగారి మల్లన్న.
140	రాజ. వి.	రాజశేఖరవిలాసము.	ఆ. 2.	కూచిమంచి తిమ్మకవి
141	రాధా.	రాధామాధవము.		చింతలపూడి ఎల్లనార్యుఁడు
142	రాధికా.	రాధికాసాంత్వనము.	ఆ. 4.	ముద్దుపళని.
143	రామ	రామరాజీయము.	ఆ. 1.	వెంకయ్య
144	రామలిం.	రామలింగేశ్వరశతకము.		అడిదము సూరన
145	రామా.	రామాభ్యుదయము.	ఆ. 8	అయ్యలరాజు రామభద్రుఁడు
146	రామే,	రామేశ్వరమాహాత్మ్యము.	ఆ. 5.	ఏమఁగు లక్ష్మణకవి.
147	రా. వి.	రాజవాహనవిజయము.	ఆ. 5.	కాకమాని మూర్తికవి.
148	రుక్మాం.	రుక్మాంగదచరిత్రము,	ఆ. 5.	ప్రౌఢకవి మల్లన్న.
149	రుక్మి.	రుక్మిణీపరిణయము.	ఆ. 5.	కూచిమంచి తిమ్మకవి.
150	లక్షణ.	లక్షణసారసంగ్రహము.		చిత్రకవి పెద్దన్న.
151	ల. వి.	లక్ష్మీవిలాసము.	ఆ. 5.	రాయసము వేంకటపతి.
152	వన. వి.	వనమాలివిలాసము.		నారన సూరన.
153	వరాహ.	వరాహపురాణము.	ఆ. 12.	నందిమల్లయ్య, ఘంట సింగన్న.
154	వసు.	వసుచరిత్రము.	ఆ. 6.	రామరాజభూషణుఁడు
155	వా. రా.	వాసిష్ఠరామాయణము.	ఆ. 5.	మడికి సింగన్న.
156	వాల్మీ.	వాల్మీకిచరిత్రము.	ఆ. 3.	రఘునాథభూపాలుఁడు.
157	విక్ర.	విక్రమార్కచరిత్రము.	ఆ 8.	జక్కన
158	విజ. వి.	విజయవిలాసము.	ఆ. 3.	చేమకూర వేంకటకవి.
159	విజ్ఞా.	విజ్ఞానేశ్వరీయము.	కాం. 3.	కేతన.
160	వి. న.	విజయనందనవిలాసము	ఆ. 3.	మరిఁగంటి [illegible] కవి.
161	వి. పు.	విష్ణుపురాణము.	ఆ. 3.	వెన్నెలకంటి సూరన.
162	విష్ణుమా.	విష్ణుమాయానాటకము.		చింతలపూడి ఎల్లనార్యుఁడు
163	విప్ర.	విప్రనారాయణచరిత్రము.	ఆ. 5.	చదలవాడ మల్లయ్య.

సంఖ్య	గ్రంథసంకేతములు	గ్రంథనామములు.	గ్రంథముల యందలి ఆశ్వాసాదుల సంఖ్య	గ్రంథకర్తల నామములు
164	వీథి.	వీథినాటకము		శ్రీనాథుఁడు.
165	వీర.	వీరభద్రవిజయము	ఆ. 4.	బమ్మెరపోతన్న.
166	వేంక.	వేంకటేశాంధ్రము (నిఘంటువు)	వర్గులు. 5.	గణపవరపు వేంకటకవి.
167	వేం. పంచ	పంచతంత్రము.	ఆ. 5.	వేంకటనాథుఁడు.
168	వేం. మా	వేంకటాచలమాహాత్మ్యము.	ఆ. 6.	తరిగొండ వెంకమ్మ
169	వేణు	వేణుగోపాలశతకము		
170	వేమన.	వేమనశతకము	భాగ. 3.	వేమనయోగి.
171	వైజ	వైజయంతీవిలాసము.	ఆ. 4.	సారంగుతమ్మయ్య
172	శ ర.	శబ్దరత్నాకరము. (నిఘంటువు)		బహుజనపల్లి సీతారామాచార్యులు.
173	శశాం.	శశాంకవిజయము.	ఆ 5.	శేషము వేంకటపతి
174	శా. ప. మ.	శాసనపద్యమంజరి.		
175	శివధ.	శివధర్మోత్తరము.	ఆ 8.	మల్లారెడ్డికవి.
176	శివర.	శివరహస్యఖండము.	ఆ. 10.	కోడూరి వేంకటాచలపతి.
177	శివరా.	శివరాత్రిమాహాత్మ్యము.	ఆ 4.	శ్రీనాథుఁడు.
178	శివ. సా.	శివతత్త్వసారము		మల్లికార్జునపండితారాధ్యుఁడు.
179	శుక.	శుకసప్తతి.	ఆ. 4.	కదిరీపతినాయకుఁడు.
180	శుక. చ.	శుకచరిత్రము	ఆ. 5.	పరశురామపంతుల రామమూర్తికవి.
181	శృంగా.	శృంగారరసమంజరి.		సురతాని కోదండపతి.
182	శేష.	శేషధర్మము.	ఆ. 5.	తామరపల్లి తిమ్మయ్య.
183	శ్రీరం	శ్రీరంగమహత్త్వము.	ఆ. 5.	భైరవకవి.
184	శ్రీరం. మా.	శ్రీరంగమాహాత్మ్యము.	ఆ. 10.	కట్టా వరదరాజేంద్రుఁడు.
185	ష. చ.	షట్చక్రవర్తిచరిత్రము.	ఆ. 8.	మల్లారెడ్డికవి.
186	షోడ.	షోడశకుమారచరిత్రము.	ఆ 8.	వెన్నెలకంటి అన్నయ్య.
187	సకల. స	సకలనీతిసమ్మతము.		మడికి సింగన్న.
188	సత్య. సాం.	సత్యభామాసాంత్వనము.		లింగనమఖి కామేశ్వరకవి.
189	సమీర.	సమీరకుమారవిజయము	ఆ 7.	పుష్పగిరి తిమ్మన్న.
190	సర్వ. సా.	సర్వలక్షణసారసంగ్రహము.		కూచిమంచి తిమ్మకవి.
191	సస్య	సస్యానందము.		దోనయామాత్యుఁడు.
192	సాం. ని.	సాంబనిఘంటువు.	వర్గులు. 5.	కస్తూరి రంగకవి.
193	సాంబో.	సాంబోపాఖ్యానము.	ఆ. 5.	రంగప్పరాజు.
194	సానందో.	సానందోపాఖ్యానము.	ఆ. 5.	శివరామకవి.
195	సారంగ.	సారంగధరచరిత్రము.	ఆ. 3.	చేమకూర వేంకటకవి.
196	సిం. నార.	సింహాద్రినారసింహశతకము.		గోఁగులపాటి కూర్మనాథుఁడు.

సంఖ్య	గ్రంథసంకేతములు	గ్రంథనామములు	గ్రంథముల యందలి ఆశ్వాసాదుల సంఖ్య	గ్రంథకర్తల నామములు.
197	సీతారా.	సీతారామాంజనేయసంవాదము	ఆ 3	పరశురామపంతుల గురు లింగమూర్తి
198	సీతావి.	సీతావిజయము. శతకంఠరామాయణము.	ఆ 4.	మద్దనకవి.
199	సీమం.	సీమంతినీకల్యాణము.	ఆ 5	పెనుమళ్ల సోమమంత్రి.
200	సుధ.	సుదక్షిణాపరిణయము	ఆ 5.	తెనాలి అన్నయ్య
201	సుదంతా.	సుదంతాపరిణయము (వ్రాతప్రతి)	ఆ. 4.	అళుఘరకవి.
202	సురా.	సురాభాండేశ్వరము.	ఆ. 2.	ఘట్టు ప్రభువు.
203	సు. శ	సుమతిశతకము.		బద్దెనకవి
204	సేతు.	సేతుఖండము.	ఆ. 6.	వక్కలంక వీరభద్రకవి.
205	హంస.	హంసవింశతి	ఆ. 5.	అయ్యలరాజు నారాయణామాత్యుడు.
206	హ. చ.	హరిశ్చంద్రోపాఖ్యానము.	ఆ. 5.	రామరాజభూషణుడు.
207	హర.	హరవిలాసము.	ఆ. 7.	శ్రీనాథుడు
208	హరి. వి.	హరిభక్తవిలాసము.		
219	హరి.	హరివంశము.		ఎఱ్ఱాప్రగడ.
		పూ = పూర్వభాగము	ఆ. 9.	
		ఉ = ఉత్తరభాగము.	ఆ. 10.	
210	హరిశ్చ.	హరిశ్చంద్రోపాఖ్యానము.	ఆ. 5.	శంకరకవి.
211	హ. వరాహ.	వరాహపురాణము	ఆ. 5.	హరిభట్టు.

(కడమవి స్పష్టము)

సంస్కృతగ్రంథసంకేతపట్టిక

సంఖ్య.	గ్రంథసంకేతములు	గ్రంథనామములు.	గ్రంథములయందలి ఆశ్వాసాదుల సంఖ్య	గ్రంథకర్తల నామములు
1	మురా.	అనర్ఘరాఘవము.	అంకములు 7	మురారి.
2	శాకుం.	అభిజ్ఞానశాకుంతలము.	అంకములు 7	కాళిదాసుఁడు
3	అమర.	అమరసుధ		భానుజీ దీక్షితులు
4	ఆ. ని.	ఆప్టివిసంస్కృతాంగ్లనిఘంటువు		వామనశివరామాప్టేఁడు
5	ఉ. చ.	ఉత్తరరామచరితము.	అంకములు 7	భవభూతి.
6	కల్ప	శబ్దకల్పద్రుమము (నిఘంటువు.)		సర్ రాజా రాధాకాంత దేవ బహదరు
7	కాదం.	కాదంబరీకావ్యము.	భాగములు 2,	బాణకవియు, తత్పుత్రుఁడు.
8	కావ్యాద	కావ్యాదర్శము,	పరిచ్ఛేదములు. 3.	దండికవి.
9	కే. ని.	నానార్థార్ణవసంక్షేప నిఘంటువు.	కాండములు 6.	కేశవమిశ్రుఁడు.
10	గీత	భగవద్గీత.	అధ్యాయములు 18.	వ్యాసమహర్షి.
11	గీతగో.	గీతగోవిందము	సర్గములు. 12	జయదేవుఁడు
12	త్రిని.	త్రికాండశేషము. (నిఘంటువు).	కాండములు. 3	పురుషోత్తముఁడు,
13	పరా	పరాశరస్మృతి	కాండములు. 2	పరాశరమహర్షి.
14	భట్టి.	భట్టికావ్యము	సర్గములు. 22,	భట్టి.
15	భామినీ.	భామినీవిలాసము	ఉల్లాసములు. 4.	జగన్నాథపండితరాయలు.
16	మను.	మనుస్మృతి.	అధ్యాయములు 12	మనువు.
17	మహా	మహావీరచరిత్రము.	అంకములు. 7.	భవభూతి
18	మాలతీ.	మాలతీమాధవము.	అంకములు. 10.	భవభూతి,
19	మాళవి.	మాళవికాగ్నిమిత్రము.	అంకములు. 5.	కాళిదాసుఁడు
20	ముద్రా.	ముద్రారాక్షసము.	అంకములు. 7.	విశాఖదత్తుఁడు.
21	మృచ్ఛ.	మృచ్ఛకటికము.	అంకములు. 10	శూద్రకుఁడు.
22	మే. ని.	మేదినినిఘంటువు.		మేదినికరుఁడు.
23	మేఘ.	మేఘదూతము	భాగములు. 2.	కాళిదాసుఁడు
24	యాజ్ఞ.	యాజ్ఞవల్క్యస్మృతి. ఆచా. ఆచారకాండము. ప్రా. ప్రాయశ్చిత్తకాండము. వ్యవ. వ్యవహారకాండము.	కాండములు. 3	యాజ్ఞవల్క్యమహర్షి.
25	రత్నా.	రత్నావళి	అంకములు 4	శ్రీహర్షదేవుఁడు.
26	రస.	రసగంగాధరము.		జగన్నాథపండితరాయలు.

సంఖ్య.	గ్రంథసంకేతములు.	గ్రంథనామములు.	గ్రంథములయందలి ఆశ్వాసాదుల సంఖ్య.	గ్రంథకర్తల నామములు
27	రా. ని.	రాజనిఘంటువు.	వర్గములు 21	నరహరిపండితుడు
28	వాచ.	వాచస్పత్యనిఘంటువు		తారానాథ తర్కవాచస్పతి
29	విక్ర మో.	విక్రమోర్వశీయము	అంకములు. 5	కాళిదాసుఁడు
30	వి. ని	విశ్వనిఘంటువు		మహేశ్వరసూరి
31	విల్యమ్సు.	విల్యమ్సు సంస్కృతాంగ్ల నిఘంటువు.		సర్. మోనియర్ విల్యమ్సు
32	వేణీ.	వేణీసంహారము.	అంకములు 6	భట్టనారాయణుఁడు
33	వై. వి.	వైజయంతీనిఘంటువు	కాండములు 8	యాదవప్రకాశుఁడు
34	శా. ని.	శాశ్వతనిఘంటువు		శాశ్వతుఁడు
35	శిశు.	శిశుపాలవధము	సర్గములు 20	మాఘకవి
36	సం. కిరా.	కిరాతార్జునీయము.	సర్గములు 18	భారవి.
37	సం. కు. సం.	కుమారసంభవము.	సర్గములు 17	కాళిదాసుఁడు
38	సం. చం. రా	చంపూరామాయణము.	కాండములు 6	భోజరాజు లక్ష్మణసూరి
39	సం. దశకు	దశకుమారచరితము,		దండికవి
40	సం. నైష.	నైషధీయచరితము.	సర్గములు 22	శ్రీహర్షకవి
41	సం. పంచ.	పంచతంత్రము.	తంత్రములు 6	విష్ణుశర్మ
42	సం. ప్రబోధ	ప్రబోధచంద్రోదయము.	అంకములు 6	కృష్ణమిశ్రకవి
43	సం. భర్తృ	భర్తృహరిసుభాషితము.	శతకములు 3	భర్తృహరి
44	సం. భాగ.	భాగవతము	స్కంధములు 12	వ్యాసమహర్షి
45	సం. భార.	భారతము.	పర్వములు 18	వ్యాసమహర్షి
46	సం, రఘు	రఘువంశము.	సర్గములు 19	కాళిదాసుఁడు
47	సం, రామా.	రామాయణము.	కాండములు 6	వాల్మీకిమహర్షి
48	సా. ద.	సాహిత్యదర్పణము.	పరిచ్ఛేదములు 10	విశ్వనాథకవిరాజు
49	హలా. ని.	అభిధానరత్నమాలానిఘంటువు	కాండములు 5	హలాయుధుఁడు
50	హితో	హితోపదేశము	భాగములు 4	నారాయణపండితుఁడు
51	హేమ. ని.	అనేకార్థసంగ్రహము. (నిఘంటువు)	కాండములు 7	హేమచంద్రుఁడు

(కడమవి స్పష్టము.)

శ్రీ

సూర్యరాయాంధ్ర నిఘంటువు

—0:o-o:0—

మ

మ ఊఫ ఒకానొక యక్షరము.

మ ప్ర. ఆశీశ్శ్యాపార్థకము లగు ఎడు, తవర్ణకములకు అచ్చు పరంబగునపు డాదేశముగాను చిట్టు, బుస్సు, మినుకు మున్నగు అనుకరణ శబ్దములకు 'అను' పరమగునప్పుడు ఆగమము గాను వచ్చు వర్ణము.

ఉదా: రక్షించెదు మెపుడు. (రక్షించెదు+ఎపుడు) చెచ్చేత మనెను. (చచ్చేతన్ + అనెను.) చిట్టు మంటివి, బుస్సుమన్నది, మినుకు మినుకు మనుచున్నది మొ.

మ సం. వి. అ పుం. 1. శివుఁడు. 2. చంద్రుఁడు. 3. బ్రహ్మ. 4. యముఁడు, 5. విష్ణువు. 6. సమయము. 7. విషము.

మంకిలము సం. వి. అ. పుం. దావానలము, కార్చిచ్చు.

మంకు విణ. (క. మంకు. త. మంగన్.) 1. అవివేకి, మూర్ఖుఁడు; మూర్ఖము.

ఆ. ఇంటిలోని ధనము నిది నాది యనుచును, మంటిలోన దాఁచు మంకుజీవి, కొంచుఁబోడు వెంట గుల్లకాసును రాదు, విశ్వ ... వేమ. వేమ. 1. 150.

ఉ. ఒప్పని మోముతో నను దురుక్తులఁ బల్కుచు మంకుబుద్ధి యే, తప్పును లేమి నిల్వెడలి తల్లి గృహంబున కేఁగె, ... వేం. పంచ. 4. 479.

మంకు బుద్ధి —మంకుబుద్ధి గలది, మూర్ఖురాలు.

2. మొండి, కూడని పట్టుదల కలది, చెప్పిన మాట విననిది.

కం. మంకులు మాయోపాయులు, బొంకుల పుట్ట లతిపాపపుం జగజంతల్, జంకెనలు సేయు యువతులు, శంకరుఁడుం దగఁడు వారి చర్యలు దెలియన్. హంస. 1. 37.

ద్వి. మంకు ద్రిమ్మరి మటుమాయల బండి.

సీ. .... పరుల బుద్ధులకుఁ జొప్పడని మంకు ... శుక. 3. 18.

3. చెడ్డది, దుష్టము.

ఉ. మంకుగుణంబు మానక సమంజస కీర్తి వహింప లేక మీ, నాంక ధనుర్విముక్త కుసుమాశుగ పఙ్క్తికిఁ దాఁ లేక ... సానందో. 2. 26.

సీ ... కఱపుట నేర్పాట కఱతలు పోకిళ్లు కఱదలు బుద్ధులు కఱటి మంకు ... అప్ప. 2. 197.
జ: మంకుఁబోతు, మంకుతనము,

మంకుఁబోతు విణ. (మంకు + పోతు) మిక్కిలి మూర్ఖుఁడు; మిక్కిలి మూర్ఖురాలు.

ద్వి. కొంకక తమనోరి కొలఁదులఁ బలుకు, మంకుఁబోతులకు గ్రామ్యంబు సామ్యంబు. అ. మ. క. 1. 9 పా. 3 పం.

మంకుతనము వి. (√మంకు. క. మంకుతన.) మొండితనము, మూర్ఖత్వము.

చం. మదిమది రాజ్యమున్ విడిచి మంకుతనంబునఁ జెందరాని మేల్, పదవులు గోరఁ గల్గునె... ఉ. హరిశ్చ. 4. 153.

(విశ్వామిత్రుఁడు త్రిశంకునితో నన్న మాటలు.)

సీ మాయామృగము వెంట మగఁడు పోవఁగ దంట మఱఁది నంపిన నాఁటి మంకుతనము...

గీ హావణిఁ దీర్పఁగఁ గ్రమ్మఱ నవతరించి, పైఁడి కుఱగోత్ర మిద్ధాత్రి పాత్రముగను తెలుఁగు రామ క్షమాపాలుఁ జెట్టపట్టె ధీర ధోరణి జానకీదేవి రివి. కృ. శకుం పీఠి. 1. 50.

మంకురము సం. వి. అ పుం. అద్దము

మంకువు సం. వి. ఉ పుం. మచ్చ. చెమటకాయ (వై. ని).

మంకుశుఁడు సం. వి. అ పుం. సంగీతమును నాట్యమును ఎఱుగునట్టి మాహిష్యజాతివాఁడు (వై. ని)

మంకెన¹ వి వృక్ష విశేషము. బంధూకము (వృ. వి.) (దీని పువ్వు లెఱ్ఱగా నుండును).

ఉ .. అరుణాధర పల్లవ నిర్గతంబులై, పంకరుహాయతాక్షి నునుపల్కులు ... మంకెనపూవుఁ జాపమున మన్మథుఁ డేసిన తూపులో యనన్. నైష. 4. 13.

ఉ ... మంకెనపూవు కేడె మన మండల మొప్పె మరీచిమాలికిన్ పి శకుం. 3. 204

కం. పగడము మంకెన విరియును, జిగురాకును దొండపండుఁ జెందిరమును సొం, పగు తమ్మి కెంపు గుంపును, ముగుదనిగారంపుఁ దొగరు మోవికి దొరయే. నీలా 2. 22., ఆం భా. 2 52

వి 2 ధాన్య విశేషము, ఒక జాతి వడ్లు.

సీ ... మణిసరు ల్మసరులు మంకెన ల్పగడంపు తీఁగెలు మడిప్రాలు దేవసరులు ...హంస 4. 128.

మంకెన² వి. ఎద్దులు మున్నగువాని మీఁదఁ గొనిపోవు జలతైలాది పాత్రములు కుదురుగా నుండుటకై క్రింద నమర్పఁబడు బెత్తపుబుట్ట.

సీ. తేనె లడ్డిగ మొత్త మూని యెల్గులకు నెత్తిన పగడంపు మంకెనల గుములు.

గీ అన్నపాలు, సముఖమునఁ బెట్టి చెంచులుసాఁగి మ్రొక్కి. చంద్రా. 2 41,

కం పరికరములు మంకెనలును. బరిచాఁకు లరిది పనుల పట్టు గుడారుల్, సరి బేరులైన గౌరలు, దొరయం జన విప్రుఁ డతనితో నిట్లనియెన్. శుక 1. 100.

జ. మంకెన గిత్త

మంకెనగిత్త వి. (మంకెన² + గిత్త) మంకెన మోచెడి యెద్దు.

ఉ నెన్నడఁ జూపె వెండిరపి నిండిన సందిటి బొందిభూతితో, నెన్నొస లానఁ బాల్పెరుఁగు నెయ్యని వాడెడు కోడెకాండ్రపై. వెన్నెల సోగ లీను జెలి వెన్కను గన్గవఁ గన్నపాయపుం, గన్నడ కన్నె లెక్కిన చౌకారపు మంకెన గిత్త లత్తరిన్. రా. వి. 2. 61.

ఉ. పైనము లైరి పాండు నరపాల తనూజులు యజ్ఞసేనభూ, జాని యనుజ్ఞ నశ్వములు సాగె రథ ప్రకరంబు వెళ్లె మత్తేనుఁగు తండముల్ గదలె నేఁగె భటచ్ఛటబోన పుట్టికల్, మైనపుఁ జీర పెట్టియలు మంకెనగిత్తలు గాంచె నెన్నడల్. పాంచా 5. 47.

మంక్షణము సం. వి అ. న. కాలి పిక్కలకుఁ దొడుగుకొను కవచము, జంఘాత్రాణము.

మంక్షు సం. అవ్య. 1. వెంటనే, వెంబడి, వేగముగా. (మఁక్షూదపాతి — వెంబడిని బడెడు) 2. అత్యధికముగా. 3 యథార్థముగా, నిజముగా (విలియమ్స్.).

మంఖ సం. వి. అ. స్త్రీ మాంగల్యము, శుభము (కే. ని.)

మంఖుఁడు సం. వి. అ. పుం. 1. బట్టు. స్తోత్రపాఠకుఁడు

మంఖణము సం. వి అ పుం. జంఘాత్రాణము, పిక్కలకుఁ దొడుగు కవచము.

మంగ — మ్రంగ వి. 1. వృక్షవిశేషము. పిండీతకము (వృ. వి.).

ద్వి. చెంగావి మొలదట్టి చెఱఁగులవాఁడు, మంగ

వృక్షములార మాసుతుఁ గనరె సారంగ. 3. 111 పే. 6 పం.

2 మదనము (వృ వి)

గీ. మంగ యనఁగను మదన నామంబు చెలఁగు, ఆం. భా 2. 48.

మంగము సం. వి. అ పుం 1. పడవ యొక్క శిరోభాగము (వై. ని).

మంగల వి. (క మంగల, త. మంగలి) క్షౌరము చేసి జీవించెడి జాతి.

(ఉదా. మంగలవాఁడు, మంగలది మొ.)

జ మంగల కత్తి, మంగల కత్తి రూపు, మంగల వాఁడు, మంగలి, మంగలి కోలు, మంగలి పని, మంగళ్ల తిప్ప, మంగల పిట్ట.

మంగల సం వి ఆ స్త్రీ. 1 పతివ్రత. 2. సిత దూర్వాతృణము (వృ. వి.). 3. దుర్గాదేవి. 4. పసుపు.

మంగలకత్తి వి (√ మంగల) మంగలవాని కత్తి, క్షురము.

సీ మంగలకత్తిపై నంగ ముంచినయట్లు కోడె త్రాఁచును ముద్దులాడినట్లు వేణు. శ 50.

సీ. మంగలకత్తి యనంగ క్షురము తగుఁ ... ఆం. భా 2. 301.

మంగలకత్తిరూపు (√మంగలకత్తి) కృత్తికా నక్షత్రము (శ. ర).

మంగలగ్రహము సం. వి. అ పుం కుజుఁడు (వై ని.).

మంగలచ్ఛాయము సం. వి. అ. పుం. ప్లక్షవృక్షము, జువ్వి (వృ. వి.) (రాజని.).

మంగల దేవత సం. వి. ఆ. స్త్రీ. 1. శుభ దేవత, కుల దేవత, ఇలువేల్పు, 2. లక్ష్మి.

మంగలధ్వని సం వి. అ. పుం వివాహ కాలము నందు వాయించు శుభ ధ్వని.

మంగలపక్కె వి. మత్స్యవిశేషము (శ. ర) ఒక జాతి చేఁప.

మంగలపత్త్రము సం. వి. అ న. తాయెతు (రక్ష రేఖ) గా నుపయోగించెడి యాకు (విలియమ్స్.).

మంగలపాఠకుడు సం. వి. అ పుం. స్తోత్ర పాఠకుఁడు, మాగధుఁడు.

మంగలపిట్ట వి. (మంగల + పిట్ట) ఏట్రింత, భరద్వాజ పక్షి (శ ర)

మంగలప్రదము సం. విశే. (అ ఆ అ) శుభము నిచ్చునది. సం. వి. ఆ. స్త్రీ. పసుపు హారిద్ర (కల్ప.)

మంగలప్రస్థము సం. వి అ పుం. ఒకానొక పర్వతము (విలియమ్స్.)

మాంగలమాలిక సం. వి. ఆ. స్త్రీ. వివాహ మందలి శుభ సంగీతము (వై. ని.).

మంగలము వి. వేఁపుడు చట్టి, భ్రాష్ట్రము. అంబరీషము.

గీ. ఉరునిదాఘ వాతాహతిఁ గరుల తలలు, ప్రస్సి లోపలి ముత్యముల్ వరుస విరిసి, మంగలములోని ప్రేలల భంగిఁ దూలి...కు. సం. 6. 795.

సీ .. మంగల మన భ్రాష్ట్రాభిధానంబు పరఁగుచు నుండును. ఆం భా. 2. 243.

ఉ. ఎండెఁ గొలంకు లెల్లను మహీధరముల్ దవవహ్ని కీలలన్, మండె ధరాతలం బినుప మంగలముంబలె మండె ... కాశ. 1. 123.

కం మండ జఠరాగ్నిఁ డనయులు, చండత మంగలమువంటి సంసారము నిం, కొందు గతి లేదు దిన దిన, గండం బే రీతి వడపఁగాఁ దగు నవఘా. రాజ. చ. 3. 19.

మంగలము సం. వి. అ పుం. న. 1. శుభము. 2. క్షేమము, లబ్ధార్థ రక్షము. 3. శుభ సమయము, మంచివేళ. 4. మల్లిపువ్వు వాసన. 5. శుభ ద్రవ్యము. 6. (వివాహాది) శుభకార్యము 7. కరంజము, కానుగు (వృ. వి.).

విశే. అ ఆ అ. శుభకరము, క్షేమంకరము.

మంగలవాఁడు వి. (మంగల + వాఁడు) క్షౌరికుఁడు అంబష్ఠుఁడు (వా.)

మంగలవారము సం. వి. అ. పుం. జయవారము, అంగారక వారము.

మంగలసూత్రము సం. వి. అ. న. శుభప్రదమగు తోరము, బొట్టు దారము 2 రక్షరేకు (తాయెతు) నకుఁ గట్టెడి దారము (వివాహితలగు స్త్రీలు భర్త బ్రదికియున్నంత కాలము మెడచుట్టు కట్టుకొనెడి (ధరించెడి) మాంగల్య తంతువు)

మంగలస్నానము సం. వి. అ. న. శుభ స్నానము, వివాహాది కాలమున స్నానము

మంగలాష్టకము సం. వి. అ. న. వివాహ కాలమున వధూవరుల యభివృద్ధికై పురోహితులు చదివెడి యాశీర్వచన శ్లోకములు ఎనిమిదిమంగలశ్లోకములు (విలియమ్స్.)

మంగలాహ్నికము సం. వి. అ. న. 1. శుభమునకై ప్రతిదినము నాచరించెడి వైదిక కర్మము. 2. పూర్ణకుంభము, శుభమునకై నీటితో నింపి ఉంచిన ఘటము

మంగలి వి. (మంగల + ఇ³. త. మంగలి బ. మంగలులు, మంగళులు, మంగళ్లు) మంగలజాతికి సంబంధించినవాఁడు క్షౌరికుఁడు, మంగి.

ఉ. విన్నప మాదరింపు పృథివీవర మంగలి మాయ లేమియుం, బన్నఁడు కాశీ. 1. 55.

16 . పుట్టి ఙ్టికిచి 3 (శ్రీ)మంగ్గలి పేరు 1 ఙ్టికిచి 6 పోడు 1 ఙ్టికిచి 6 పెరలు మిమ్మఅమ్మలో పైనవణ్డుగ్రినకు ...

19 ... పుట్టి 1 ఙ్టికిచి 10 కొండ మంగ్గలి పేరు 1 ఙ్టికిప్రయ్తుచి 6 పేరు 1 ఙ్టికిచి 10 చాకిపేరు 1 ఙ్టికిచి 8 గోదావరి పడ్మటి ... దా. శా. 1384., ఆం. భా. 2. 283.

మంగలి సం. వి. ఈ. స్త్రీ — మంగల.

మంగలి కోలు వి. (మంగలి + క్రోలు. వృత్తిని వర్ణలోపము) బ. మంగలి కోళ్లు మంగలి ఊదు గొట్టము సన్నాయి.

కం. మంగళ సూత్రముఁ గట్టెఁ గు, రంగాక్షికి నంత నగరాజేంద్రుఁడు పుణ్యాంగనల పెండ్లి పాటలు, మంగలికోళ్లు మృదుగీతి మధురము నెసయన్. కళా. 7. 75 (క్రొ ప్ర. పా)

మంగలిపని వి (√మంగలి.) క్షౌరము

గీ. వలయుఁ బ్రాఙ్ముఖోదఙ్ముఖత్వముల నొకటి, తారకంబులుఁ దిథులును వారములును, జోస్యు లెఱింగించినవి మేలు సువ్రతైక, లోల మంగలి పనికిని దైలమునకు భారం. అను 4. 121

మంగలీయము సం. విశే. (అ. ఆ అ.) శుభప్రదము

మంగలుఁడు సం. వి. అ. పుం 1 అంగారకుఁడు 2 అగ్ని.

మంగల్య సం. వి. ఆ స్త్రీ 1. శమి, జమ్మి (వృ. వి.). 2. సదాప (వృ. వి.). 3 మిసి, జటామాంసి (వృ. వి.) 4. వచ, వస (మే. ని.). 5 మల్లి గంధము గల కాలాగురువు (కే. ని.)

మంగల్యకము సం. వి. అ. పుం. మసూరము, చిఱు సెనగలు.

మంగల్యము సం. విశే. (అ. ఆ. అ.) 1. శివకరము, శుభము చేయునది. 2 సాధువు. 3 పవిత్రమైనది. 4 సుందరము

వి. అ. న. 1. దధి, పెరుఁగు 2 చందన భేదము. 3. స్వర్ణము, బంగారువు. 4. సిందూరము. 5. సర్వౌషధి స్నానము (కే. ని.).

అ. పుం. 1. త్రాయమాణము, కలుగానుగు (వృ. వి.) 2 అశ్వత్థము, రావి (వృ. వి.). 3 బిల్వము (వృ. వి.). 4. మసూరకము, చిఱు సెనగలు (వృ. వి.). 5. జీలకఱ్ఱ. 6. నారికేళము (వృ. వి.). 7. కపిత్థము, వెలఁగ (వృ. వి.).

మంగళకౌశికి¹ సం. వి. ఈ స్త్రీ వి. ఇరువది నాలుగు స్త్రీ రాగములలో నొకటి. రాగిణీ విశేషము.

గీ ... సారంగ మంగళకౌశికులును, కన్నడయుఁ జాయయును గౌళ కడు నపూర్వ, మైన భల్లాతకియును నారాయణియును, గ్రమత నిరువది నాల్గు స్త్రీరాగములును. ప్రబంధ. 95.

గీ. కన్నడ యనంగ మంగళకౌశికి యన, వెలయు నారాయణియుఁ జతుర్వింశతి విధ, ములను దనరారు స్త్రీ రాగములను మఱియు ... హంస. 5 123

వ ... నాదనామక్రియ, వరాళి, మంగ కౌశికి, గుండక్రియ, ఘూర్జరి ... మత్స్యపురాణము 5. 54.

మంగళము సం. వి. అ న. శుభకరము

మంగళసూత్రము సం వి అ. న. వివాహ సమయమందు వధువు మెడకుఁ గట్టెడు పుస్తెలతో నుండు పసుపు త్రాడు, తాళి.

చం. పనివడి నాథు పంపునఁ బ్రభావతి భామిను లర్థిఁ గొల్వఁగుం, దనపు మెఱుంగుఁ ఒళ్లెరము నన్ ఘనసారజ దీపికావళుల్, గొని మును భీముఁ గాంచి యనిలోఁ దన మంగళసూత్ర మూడఁగా, ననువున నిల్పె నేసదయుఁ డాతనికిన్ జయ మంగళం బనెన్. జై భా. 2. 98

మంగళహారతి — మంగళారతి వి. (సం మంగళారాత్రికము) మంగళకరమైన హారతి, నీరాజనము (శ ర.)

మంగళాగరువు సం వి ఉ. న. చందన విశేషము, అగురుభేదము (రా ని.)

మంగళారతి — మంగళ హారతి. (సం. మంగళారాత్రికము) మి. వి. శుభకరమైన హారతి, నీరాజనము

గీ. రహి వహింపంగ జానకీ రాఘవులకు, మంగళారతు లిచ్చిరి మమత నంత. దేశా. 7 275

ద్వి. మంగళారతు లిచ్చి మహి మ్రొక్కి చనఁగ, నంగళ్ల వీథుల నంతంత నిలిచి పండితా వాద. 175.

మంగళ్లతిప్ప వి. √మంగలి) క్షౌరికులు గొఱిగి పడవైచిన వెండ్రుకల కుప్ప

సీ. దూళ్లమక్కెక్కి మంగళ్ల తిప్పలు రేఁగు పడువున గాలి నాడెడు నెఱకలు. ఆము 6. 17

మంగి వి మంగలవాఁడు, క్షౌరికుఁడు.

గీ. మంగి యనఁగను మఁగ లెసంగుచుండు. ఆం భా 2. 283

మంగిచి సం. వి ఈ. స్త్రీ. పడవ, ఓడ (వై.ని).

మంగు — మంగుఁడు. వి ముఖసిధ్మము, ముఖము నందలిపొడ, (ముదిమిచే మొగమునం దేర్పడు ముడుత అని బ్రౌ. 'మూఁగు' యొక్క రూపాంతరము, ముఖము నందలి నల్లపొడ అని శ. ర.)

సీ. మంగుఁ డనంగను మంగనంగ, ముఖసిధ్మనామ మొప్పును ... ఆం భా. 2 129.

మంగుడు — మంగు వి. ముఖసిధ్మము.

మంచకము సం వి అ న 1. పర్యంకము, మంచము. 2. ఎత్తైన యాసనము. 3 ఎత్తైన కుంపటి (విలియమ్స్)

మంచకాశ్రియము సం. వి. అ పుం. మత్కుణము, వల్లి.

మంచము వి. (సం. మంచః, క మంచ.) పర్యంకము, ఖట్వ.

ఉ వీనుల చూపు పెండెముఁ దవిల్చిన మంచము కోడికైదువుం, బూనిన ప్రాంత వేల్పుఁ గని పోకులఁ బోయిన వెన్నుఁ డిట్లనున్. ఉ. హరి. 2 172

కం ఒకచోటఁ బువ్వుఁ బందిరి, యొకచోఁ జప్పరము దూగుటుయ్యేల యొకచో, నకినెల గిలిగిలి మంచం, బొకచోఁ గప్పురపుఁ బలుగు టోవరి యొకచోన్. నైష 7. 148.

మ ...మేఁ కెరువుం గుంపటి మంచ మెక్కిరి ప్రభుత్వైకాప్తి రెల్లజ్జడిన్. ఆము. 4. 134.

గీ కంకటియు మంచమును శెల్లు ఖట్వమునకు.
సాం ని స్థా 64

మంచము పట్టు — వ్యాధిగ్రస్తుఁ డగు

(వ్యవ.) మగఁడు మంచము పట్టినప్పటినుండియు ఆ యిల్లాలికి నిద్రాహారములు లేవు

మంచము సం వి అ. పుం 1. పర్యంకము, మంచము 2. ఉన్నతాసనము, సింహాసనము 3. అరవ, పొలములోఁ గాచువాఁడు కూర్చుండుటకై యెత్తుగాఁ గట్టిన చప్పరము వంటిది 4 ఆసనము, పీఠము. 5. (సంగీ.) ఒకానొక కొలత. 6. మేడమీఁది గది (వై. ని.)

మంచి వి. 1 మేలు, లగ్గు, శుభము.

ఉ మంచిగ మేనయత్తలు సమాదరణం బడరంగఁ బెట్టి పుత్తెంచిన మంచిభక్ష్యములు. హర. 2 102.
2. సామము, కలుపుఁగోలుతనము (చతురుపాయములలో నొకటి).

సీ. చతురుపాయంబుల సంజ్ఞలై మం చిగి వేలు క్రొట్టన నాల్గు వేలు వేఱ ... తవరుచుండు ... ఆం. భా. 2. 170.

3. సజ్జనుఁడు.

సీ ... మంచివాఁడు ససువు మంచి సాదు, వన సజ్జనుం డొప్పు ... ఆం. భా 2. 170.

విశే 1. యోగ్యము.

(క) మేలైనది, లెస్స.

గీ. గండెయును వల్లదాసరి గాఁడు శిరియు, హరి యునై పోవుటయ మంచి దను యుగంబు. ఆము. 5. 41.

(చ) మనోజ్ఞము, ఇంపైనది.

సీ. కందొగ ల్నిత్య విళాస మొందింపఁగా మంచి పున్నమ చందమామ రామ, దశా. 3. 35

(ట) అనుకూలము, ఫలకారి

సీ హాలజీవి సందోహములకు బలాకికా విసరంబులకు మంచి వెదలు దొరకె ... ఆము. 4. 123.

కం దేవాధిప మంచియుక్తి దెలిపితి విచటన్, దశా 2 143,

(త) ఇష్టము, ప్రియమైనది

గీ ఆత్మ నూహింపఁగా నుపాయములలోన, నెప్పటికి సామ ముచితంబు నృపవరేణ్య, మౌని చిత్తంబు రంజిల్ల మంచిమాట, లాడి మణిఁ దెత్తు నను బంపు మవధరింపు. వరాహ. 5. 8.

కం అన విని నీవా యెవరో, యని యుంటిని మంచికార్య మాయెను ... దశా 1. 295.

(ప) ప్రశస్తము, శ్రేష్ఠమైనది

కం నాకంబునయందును భూ, లోకంబున యందు ధనములు మణులు దైత్యా, నీకంబు దేర మంచివి, గైకొని యా చంద్రముఖికిఁ గానుక యిచ్చెన్. ఉ. హరి. 1. 83.

గీ .. మంచి పనస పండుల మెసంగు, జాణలకు మావి పండులు చవియ కావె. నీలా. 2. 31.

(గ) ఇతర పదార్థములు కలియనిది, స్వచ్ఛమైనది.

ఉదా. మంచిపాలు, మంచినెయ్యి మొ.

(జ) ఘనము, గొప్పది, అధికము, అత్యంతము, మిక్కిలి

ఆ. మనబలంబు నందు మంచిమగల్ పాలఁ, గలిగి యీ బలంబు గెలువ లేమి, దైవకృతము గాదె తలఁప జోద్యము మున్న, యెలుఁగఁ జెప్పె, విదురుఁ డిట్టు లగుట. భాం. భీష్మ. 2. 352.

(డ) సందర్భానుసారముగ నిది పెక్కితరార్థముల నిచ్చును

(చూ మంచిగందము, మంచినీళ్లు, మంచిముత్తెము మొ)

2 ఇది 'కనీ', 'కాసీ' పదములతోఁ గూడి విశే. హై లెస్సగా, బాగుగా, యథావిధిగా, సప్రేమముగా, జనప్రియముగా, మున్నగు నర్థముల నిచ్చును.

ఉదా. వాఁడు బ్రతికియున్న కాల మంతయు

మంచిగా వెళ్లఁ బుచ్చుకొన్నాఁడు

ఉ. మంచిగ భూరి భూసుర సమాజము నెల్లను భక్తితోడఁ బూ, జించి యభీష్టదానములు సేసి ... భార. సభా. 1. 16.

చం. నీ, మనమున ధర్మమున్ హితము మంచిగఁ జూచి విధించినట్లు చే, సి నెగడువారు గాక నిమఁ జేరిన నాపద లొంద నేర్చునే. భార. ఉద్యో 3. 207.

ఉ. మానస కృత్యములే సుర సమాజ మెఱుంగఁగఁ జాలుఁ గావునన్, మానస మెక్కడేనిఁ జన మంచిగఁ జేసిర యేని యజ్ఞమున్ ... భార అను. 5. 200.

ఉ. మంచిగ మేనయత్తలు సమాదరణం బడరంగఁ బెట్టి పు, త్తెంచిన మంచి భక్ష్యములు ... హర. 2. 105.

సీ. తగునాజ్ఞ సూయాణముగ నొనరించె మంచిగ నేల నాలుగు చెఱఁగులకును. భార. విరా. 5. 320.

మంచి కుక్క— వెఱ్ఱి యెత్తని కుక్క.

(వ్యావ.) వెఱ్ఱి కుక్కలను జంపుదురు గాని మంచి కుక్కలను జంపరు ఇట్లే మంచి నక్క మొ. (బ్రౌ.)

మంచినిద్ర — గాఢ సుషుప్తి (బ్రౌ.).

మంచి నీళ్లు — పానయోగ్య మగు తియ్యని జలము (శ. ర.).

మంచి నూనె — నువ్వుల తైలము (బ్రౌ.). తలంటుకొను తైలము అని (శ ర.)

మంచి పాము — నాగుఁబాము, త్రాఁచు (శ. ర., బ్రౌ.).

మంచి బంగారము — (చేత బంగారము, పూఁత బంగారము, కాకి బంగారము కాని) బంగారము, స్వర్ణము (బ్రౌ.).

మంచి బెల్లము—చెఱకు రసముతోఁ జేసిన బెల్లము.

మంచి ముట్టు — (మంచి + ముట్టు) శుభ ప్రదమైన పెద్దల స్పర్శము, శుభ ప్రదమైన నూలి పోఁగు.

సీ గవల భూసంబు సంఘటియించువారును మంచి ముట్టెడఁద యోజించువారు. శివరా. 2. 70.

మంచి ముత్తెము — శుక్తి మున్నగు వానిలో సహజముగాఁ బుట్టు ముత్యము (అకృత్రిమమైన మౌక్తికము).

(స. ర.) (ఇట్లే మంచి పగడము మొ)

మంచి వాన — అధిక వర్షము (బ్రౌ).

జ : మంచి గందము, మంచితనము, మంచిది, మంచిదె, మంచి నీళ్ళు, మంచి మాట, మంచి ముత్తెము, మంచివాఁడు, మంచి విరులు.

మంచిక సం. వి. అ. స్త్రీ. 1. ఉన్నతాసనము, కుర్చి 2. ద్రోణి.

మంచి కుందెన వి. (మంచి + కుందెన) వృక్ష విశేషము ఒక జాతి చిన్న చెట్టు

సీ. వెలఁగ విషమదారి వెఱ్ఱికుందెన మంచి కుందెన కలబంద గువ్వగుత్తి. హంస. 4. 10.

మంచి గందము వి. (మంచి + గందము) శ్రీచందనము (వృ.వి.). సానమీఁద తీసిన చందనము.

సీ మంచితావులు గ్రమ్ము మంచి గందమ్మున నటకలి యిడియెఁ దొయ్యలి యొకర్తు, యయా. 4. 88.

మంచి గందవొడి—శ్రీచందన చూర్ణము, మంచి గంధపు గుండ.

వ తట్టు పునుంగు నగురుసత్తును మంచి గందవొడి చా దుదయ భాస్కరంబు లోనుగాఁ గల పరిమళ ద్రవ్య సంభార పరంపరలును ... కూఁతునకు నరణంబుగా నిచ్చి ... మనుచ 5 101.

మంచితనము వి. (మంచి+తనము) 1. యోగ్యత, సౌజన్యము

ఉదా అతని మంచి తనమే అతనిని గాచుచున్నది.

2 కలుపుగోలుతనము, సామము.

గీ మంచితనమున నీతి బోధించు వాఁడ, పోలెఁ దన యుగ్ర తపమును శూలితోడి, చెలిమియును గల్మి బలిమియుఁ దెలుపఁ బంచినాఁడె మీదొర నాచెంత నానలేక ఉ. రా. 2. 320.

3 గొప్పతనము.

ఉ ... నేఁడు నా, మంచితనంబునం బిలుకు మాలిన నాథుని మగ్రశత్రులన్, మంచునిముందు వోలెఁ బరిమార్చు మహాబలుఁ జూచి భార అశ్వ. 4 78.

(ఇట. పరాక్రమాతిశయమని భా)

మంచిది — మంచిదె వి. (మంచి + అది) మేలు, క్షేమము, కుశలము, శుభము.

సీ. శౌనకా సుఖమె విశ్వామిత్ర లెస్సలా కణ్వ మంచిదయె భార్గవ శుభంబె ... వాల్మీ 1 43

విశే యోగ్యము, ప్రశస్తము మొ.

ఉదా. ఆమె మిక్కిలి మంచిది, ఈ పండు మంచిది. నీవు చేసికొనిన సంకల్పము మంచిది

అవ్య వల్లె, సరియే. (క.) అంగీకారమును దెల్పును.

కం మంచిది యటువలెఁ జేసెద, నం చానతి యిచ్చె దేని యది వినిపింతున్ దశా 3. 32. (చూ 3 31.)

కం. అని ప్రార్థించిన మంచిది, యని రాజకుమార కునకు సాంగంబుగ న, మ్మునిశేఖరుఁ డుపదేశం, బొనరించె సమస్త విద్య లుద్యత్ప్రీతిన్ కవిరా. 2 229

(చ) బిభీషికను (భయపెట్టుటను) దెల్పును.

సీ. ఎందాఁకఁ గొంచుఁ బోయెదవు మంచిది పొమ్ము నిను ద్రావనిత్తుమే యనెడివారు. దశా. 2. 292.

మంచిదె(దే) — మంచిది. అవ్య (మంచిది + ఎ) వల్లె, సరియె, అంగీకారార్థకము.

ఆ. మంచిదె యన వల్లె యంచనంగను నివి, రెండు సమము లగుచునుండు ... ఆం. భా. 3. 75

సీ మంత్రుల కెఱిఁగింప మంచిదే యనుటగా కెవ్వరుఁ దెల్ప రదేమొ కాని. దశా. 2. 97.

మంచినీళ్లు వి. బ (మంచి + నీళ్లు) పానయోగ్య మగు జలము (శ. ర.).

మంచిమాట వి (మంచి+మాట) 1. సుభాషితము, ప్రియభాషణము.

ఉదా. పెద్దలతో సంభాషించునప్పుడు నోటి నుండి మంచి మాటలను రానియ్య వలెను. గాని చెడ్డమాటలు రానీయఁ గూడదు.
అతనిలో నాలుగు మంచిమాట లాడి వాఁడు తన కార్యము నెఱవేర్చు కొన్నాఁడు

2 స్నేహము, పొత్తు, సంధి

ఆ మోము చందమామతో మంచి మాటకుఁ, దమ్ము లనుప నేకతమున కున్న కాయకారి కామం లనంగఁ జెవిచెంత, నల్లఁ జేరి కన్ను లమరెఁ జెలికి. కకు 3. 72.

వ్యవ ఏలాగుననో నీవు వానితో మంచి మాట చేసి కొనుము

మంచిమాటచేసికొను — భోజనము చేయు

వ్యవ. మంచిమాట చేసికొని మఱియూరికి వెళ్లు.

మంచిముత్తెము వి. (√మంచి) అకృత్రిమ మౌక్తికము (శ. ర).

మంచి(చె)య వి. (సం. మంచః. క. మంచికె) జొన్నచేలు మున్నగునవి కాచుట కొఱకుఁ గూర్చుండుటకై యెత్తుగా వేయుచేప్పరము, అరప

సీ. రథముపైఁ గనుపించు రతిదేవి యన జొన్నచేను గాచుటకు మంచియ వసించు ... శుక. 2. 410.

సీ అతను సాంధ్య కృద్రతిరేఖ మంచెపై నడిలించు రొదఁ జిల్కపదువు పర్వ ...అము. 4.163.

మంచివాఁడు. విశే. (√మంచి) సజ్జనుఁడు.

సీ ... మంచివాఁడు ననువు మంచిసాదు, వన, సజ్జనుం డొప్పు ... ఆం. భా. 2. 170.

మంచి విరులు వి. బ. (√మంచి) ధాన్యవిశేషము, ఒక జాతి వడ్లు.

వ సుఖభోగులు సన్నసూదులు గొండవంక రాజనాలు కాటుకరేకులు ముంగురుమొటికలు వసుపుముద్దలు మంచివిరులు రంభచెక్కుళ్లు. ప్రబంధ 112

మంచు¹ వి (క మంజు త మంజు) 1. హిమము, తుహినము (దీని భేదములు. గడ్డమంచు, నీటిమంచు, పొగమంచు)

సీ తోయజదళముల తుది మంచు దొరఁగెడు గతిఁ గన్నుఁగవ నశ్రుకణము లురుల ... భార విరా 2 138

సీ మంచుటప్పల మించు మండెంగమడుపులు పొరలి తెట్టువ గట్టునురువు లయ్యె .. నైష 6 124.

2 ఊష్మము, ఆవిరి. లలాటప్రసవద్ఘర్మతోయము

దండకము .. దంష్ట్రాస్ఫులింగంబులం జుయ్యుచుయ్యంచు మంచుఁబొగ ల్పుట్టఁగా ... దశా 4. 232

3 శీతకాలము, శిశిరఋతువు

చం చెట్లు వట్టి మనుప్రాంతదళమ్ములతోడఁ దోలెనా, మనిదొర మంచురాజు మడిమంచగఁ గోయిలగంట ప్రోఁయగన్ మనుచ 6 26.

గీ. తద్రతికిఁ గాఁగఁ జలికాలఁ దన్ని మంచు, పాండురాంగుండు విడిచి పో బ్రదికి మరుఁడు ... ఆము 5 141.

జ . మంచుఁగొండ, మంచుక, మంచుకారు, మంచుగుబ్బలి, మంచుగొను, మంచుజోదు, మంచుతటి, మంచువేల్పు. మంచైపోవు

మంచు²— మనుచు మన్చు, స.క్రి. (√మను) మనఁజేయు. 1. అన్నవస్త్రాదు లిచ్చి పోషించు

ఉ. మంచి తనేకయాగముల మానుగ దక్షిణ లిచ్చి విప్రులన్ ... భార ఆది 2 202.

2 రక్షించు, కాపాడు.

గీ. అంచు నను మంచు వేడుక నాన తిచ్చి ... దశా. 1. 175

3. ప్రోదిచేయు, పెంచు.

చం అలఘుమరందవర్ష మహిమాతిశయమ్మున సప్తలాద్యమం, దళతల మంచుపొన్నగమి దారొక్కను పందిరిక్రింద వేదికం, దళతల మంచు మించు సుమనవ్యారజంబులఁ దాల్చి తారలం, దళతలమంచు నొప్పెడు కనత్కలికాతతి ముగ్గు పెట్టుచున్. చంద్రి. 4. 80

4. మన్నించు, గౌరవించు

చం. ఇతనికిఁ గూర్తు దేని ధన మిత్తు నభీష్టములైన కార్యముల్, మతి నొనరింతు రిష్టుఁడని మంతురు గాక మహాత్ములైన భూ, పతుఁయు విప్రముఖ్యుల సభన్ . భార సభా 2. 10.

మంచుఁగొండ. వి (మంచు¹ + కొండ) హిమగిరి, హిమవత్పర్వతము.

శా మంచుంగొండ యనుంగుఁ బెండ్లికొడుకున్మధ్యాహ్నకాలంబు సేవించున్ ... హర 7 33

కం ..మంచుంగొండసుతం బూజసేయఁ గోర్కులు నిండున్. ... భీమ 6. 73

మ .. ఇమ్మంచుఁగొం, డకు రాఁ జెల్లునె బుద్ధి జాడ్యజనితోన్మాదు ల్గదా శ్రోత్రియుల్ మనుచ. 2 16

ఇట్లే మంచుగట్టు, మంచుగుబ్బలి, మంచుమల మొ.

గీ కనకకశిపుండు ధీరుఁడు గనుకఁ గడఁగి, తపము సేయంగఁ దొడఁగె నాతపము సేతు, మంచు నెంచక గలదని మంచుగట్టు, దారి జారితకుధర మదారిభిదుర. దశా. 4. 24

గీ. మంచు గుబ్బలిరాజుకుమారిఁ గూడి, వేలుపుల పెద్ద జముదెస వెండికొండఁ, దన్నుఁ దెలిసినవారికి వన్నిదెసలఁ, దాన యగురీతి బహువేషధారి యగుచు కాశ. 1 101.

మంచుఁగొండచూలి — పార్వతీదేవి.

ఆ. గొడుగు వట్టి వటువు కుఱ్ఱఁడై చనియెను, శూలి మంచుకొండ చూలికడకు ... వీర. 2. 249.

మంచుమలపట్టి—పార్వతి.

సీ. చెలికత్తె యగు మంచుమలపట్టి పొరామి గీలుకొల్పిన రాయగేస్తురాలు ... ప్రబంధ. 2.

మంచేక వి. (మంచు^{1}+ఉక – స్వార్థమున)

ఉ. మాలి శరంబు లొక్కమొగి మంచుక గప్పిన మాడ్కిఁ గప్పుడున్, గూలఁగనేసెవాని రథ ఘోటములన్ హరి ... నిర్వ. 3. 26.

మంచేకారు వి. (మంచు^{1} + కారు^{1}) హేమంత ఋతువు

సీ మంచుకా రనఁగ హేమంతర్తు వగు ... ఆం. భా. 1 86

మంచేగొను అ. క్రి. (మంచు^{1} + కొను) మంచు కప్పినది యగు.

చం. వనజము తెల్ల మంచుగొని వాడినచో నొక పువ్వు నిల్చినం ... కు. సం 6, 785.

మంచే(చుం)జోదు వి (మంచు^{1} + జోదు) చంద్రుఁడు.

మ. శుకమా పల్కు కళంకు గన్పడనిమంచుం జోదు నందంబె నె, మ్మొకమా ... ఉ. హరిశ్చ 2. 44.

మంచేతఱి వి (మంచు^{1}+తఱి) హేమంత ఋతువు (శ. ర).

మంచేవేల్పు వి. (మంచు^{1}+వేల్పు) హిమకరుఁడు, చంద్రుఁడు.

గీ ముంచె మంచుల మించుల మంచువేల్పు, కలిసె వికృతాకృతులను రాతనచయంబు. శ్రీరం. మా 4. 97.

మంచై(చేయి)పోవు అ. క్రి (మంచు^{1} + ఐ + పోవు) మంచువలె విరిసిపోవు, తొలఁగి పోవు.

శా. గాయత్రీజప మాచరింప శుభ సాకల్యంబు సిద్ధించు వా, క్కాయాది ప్రభవోగ్రపాప మడఁగుం గైవల్యమున్ వచ్చు దీ, ర్ఘాయుష్యంబు లభించు రోగములు మంచై పోవు నే మంత్రముల్, గాయత్రీ పరనాయుతాంశసమముల్ గా లేవు ధీరోత్తమా. జాహ్నవీ. 3. 59.

ద్వి. పండితారాధ్యులఁ బ్రస్తుతించినమ, మండెడి దావాగ్ని మంచయిపోవు పండితా దీక్షా 2 పా. 2 పం

మంజరము సం. వి. అ న. 1 పుష్పగుచ్ఛము, పూలగుత్తి. 2. మౌక్తికము, ముత్తెము. 3 తిలక వృక్షము.

మంజరి సం. వి, ఇ ఈ. స్త్రీ. 1. పల్లవాంకురము, లేఁత చిగురు, వేపరెమ్మ. 2. పూలగుత్తి. 3 మౌక్తికము, ముత్తెము 4. లత, తీఁగె. 5. తులసి (వృ.వి.).6 తిలకలత 7. (ఛంద)ఒకానొక వృత్తము. 8. తెల్లగగ్గెర (వృ.వి)(వై ని.)

మంజరిక సం. వి. ఆ. స్త్రీ. ఒకజాతి పరిమళించు తులసి (వృ వి)

మంజరీనమ్రము. సం. వి. అ పుం. వేతసము, నీటి ప్రబ్బలి (వృ. వి.)

మంజలి వి (కం. మంజళ త మంజళ్.) 1. పసుపు, హారిద్ర.

వ. అపరంజి నక్కులవలె రంజిల్లు మంజలికాపు రూపుచెక్కులు .. ప్రబం. 78

2 ఎఱ్ఱనిమన్ను, తిరుచూర్ణము

ద్వి అరచందురునికి విందైన నెన్నొసల, సన్నపు రేఖ మంజలికాపుతోడఁ, దిన్నని తెలిగీరు తిరు నామ మమరఁ ... ద్వి. పరమ. 3. 192 పా. 13 పం.

మంజెన — మందస (సం మంజూషా, ప్రా. మంజూసా.) మందసము, పెట్టె

ఆ. నూతుఁ డరుగుదెంచి చూచి రత్న, పుంజభరితమైన మంజసలో నున్న, కొడుకు దానితోన కొనుచు వచ్చి. భార. ఆది. 5. 31, 30

మంజాడి (ఱి) వి. (క మంజాడి. త. మంజాళి.) బంగారము రత్నములు మున్నగు వానిని దూఁచుట కుపయోగించు నెఱ్ఱగింజలు గల గురువెంద చెట్టు. వజ్రప్రమాణ విశేషము, వజ్రముల యెత్తు (బ్రౌ.). వజ్రముల తూనిక (శ. ర.).

సీ. తూలుచును వజ్రంబు మూలరా లవ ... మంజాడి నాఁదత్ప్రమాణమొప్పు... ఆం. భా. 2. 27[illegible].

మంజి సం. వి. ఇ. ఈ స్త్రీ. 1, పూలగుత్తి (త్రి ని.) 2. ఆఁడు మేక (వై.ని.).

మంజిక సం వి ఆ స్త్రీ. వేశ్య, లంజె.

మంజిటి వి మంజిష్ఠ (వ్యు. వి) (శ. ర.).

మంజిడి. వి (సం మాంజిష్ఠమ్, బ. మంజిడులు, మంజిళులు, మంజిళ్లు)

1. మాంజిష్ఠవర్ణము, ఎఱుపుమించిన పసుపు వన్నె.

గీ. మడతపసిమిడిగింజెముల్ మంజిడిజిగి, దోమ తెరమంచేములు హసంతులుజవాది, యగలుసిరులు చిన్నెలు గాఁగ నతఁడు గడపెఁ, జెలి నెలలు తద్వధూకుచశరణుఁ డగుచు. కళా. 7 181.

గీ . . అంబరంబు, తనకు దిక్పద్మనయన లెత్తిన మెఱుంగు, లడరు మంజిడివన్నె యుల్లడ యనంగఁ, దనర నొయ్యనఁ గుండినమునకుఁ జనియె. చంద్ర. 5. 20.

సీ. నడిముక్కు మీఁద సన్నపు నాభినామంబు వడుమ మంజిడి కాలి నిడుదరేక,

గీ పూని నిక్కంపు దాసరిసానివోలె, విప్రనారాయణారామవీథిఁ జొచ్చె. వైజ. 2 54.

2. చిత్రవర్ణవస్త్రము, వివిధవర్ణములు గల బట్ట (ఈశ్వరుని వర్ణనము)

సీ. బలుమంచుఁగంబాల బలిసి రాఁ జుట్టిన క్రొత్త మంజిడిశాగుఁ గొఱఁత సేసి ...

గీ. తొడలఁ బొడలతోలు ... ఉ. హరి. 2. 171.

సీ. మక్కళించిన శావు మంజిళ్ల పెందెర లుంగరంబులు బట్టి యొత్తువారు. నైష. 6. 108.

(మంజిళ్లు—చిత్రవస్త్రముల – అని వ్యాఖ్య..)

గీ. జిలుగు వన్నెలు మంజిళ్లు చిలుకచాలు, మొదలు గాఁగను జదివించి రదను వేచి, యనుఁగు లగు నేల తేండ్లు యయాతి కపుడు. యయా. 4. 120.

3. ఎఱుపు మించిన పసుపువన్నె గల వస్త్రము, మాంజిష్ఠము.

సీ ... మాంజిష్ఠము మెఱఁగును మంజిడి యన ... ఆం. భా. 2. 154.

4 నీలవర్ణవస్త్రము.

సీ వృష్టిగా శుద్ధాంబువేణి మజ్జన మార్చి శిఖరి మేఘముగ మంజిడి ఘటించి ... పాండు 2 109.

విశే. 1. చిత్రవర్ణము గలది

కం. అచ్చట నచ్చట నిడుపుగ, విచ్చినఁ గుసుమాస్త్ర శాస్త్ర వేదుల మనముల్, మెచ్చించుఁ దెరలమంజిడి. పచ్చడములు చతురశీతి బంధంబుల తోన్ నైష. 7 155.

2. ఎఱుపు మించిన పసుపువన్నె గలది

సీ. మంజిడి మొకమాలు మార్దావళంబులు ములుకపూవన్నెలు ముత్తెసరులు ధనా. 3 88

మంజి (జీ) ఫల సం. వి ఆ స్త్రీ కదళి, అరఁటిచెట్టు (త్రి. ని.)

మంజిమ సం. వి. న్ పుం. మనోజ్ఞత, అందము.

మంజిష్ఠ సం వి. ఆ. స్త్రీ మంజిడి, వికస (వ్యు. వి).

మంజిష్ఠామేహము సం. వి. అ పుం మూత్రరోగభేదము.

మంజిష్ఠారాగము సం వి అ పుం 1. మంజిష్ఠాలత నుండి తీయునెఱ్ఱనిరంగు (ఇది మిక్కిలి కాంతిమంతముగ నుఁడును. ఈ రంగువేసిన బట్టలు వెలిసిపోవు.).

2. మంజిష్ఠావర్ణమువలె స్థిరముగాను స్ఫుటముగాను నుండు పూర్వానురాగభేదము. శ్రవణదర్శనములవలన నాయికానాయకుల హృదయములలో జనించి కలయికకుఁ బూర్వమందు వారి కనుభూత మగు దశావిశేషము పూర్వానురాగ మనఁబడును. (ఇది నీలీరాగము, కుసుంభరాగము, మంజిష్ఠారాగము. అని త్రివిధము. చూ. కుసుంభరాగము).

మంజీరము సం. వి. అ. పుం. న. 1 నూపురము, అందె 2. దధిమథనదండబంధస్తంభము, చేల్లరాడు.

మంజుగమన సం. వి. ఆ. స్త్రీ. 1. హంసి, అంచె (రా. ని.).

మంజుఘోష సం. వి ఆ స్త్రీ. శ్రావ్యమైన ధ్వనిగలది. ఒకానొక యప్సరస.

మంజునాశి సం వి. ఈ. స్త్రీ 1. సుందరి యగుస్త్రీ. 2 దుర్గాదేవి. 3. ఇంద్రభార్యయగు శచీదేవి. (విలియమ్స్).

మంజుపాఠకుఁడు సం. విణ. (అ. తికా. అ.) స్తోత్ర పాఠకుఁడు

వి అ పుం శుకము (రా. ని.).

మంజుప్రాణుఁడు సం. వి. అ పుం బ్రహ్మ.

మంజుభాషి సం. విణ. (న్. జి. న్) శ్రావ్యముగా మాటాడువాఁడు.,

మంజుభాషిణి సం వి. ఈ. స్త్రీ. (ఛంద.) వృత్తభేదము.

మంజుభాషిణి. ఇరవొందుచుండు సజ లిబ్బడింపఁ బల్, మరు గాప్తి ధాతృయతి మంజుభాషిణుల్ ... అప్ప 220. పా.

మంజులము సం. విణ. (అ. ఆ అ.) మనోజ్ఞము, అందమైనది, శ్రావ్యమైనది వి అ పుం నీరుకోడి లోని యొకజాతి, దాత్యూహము

అ న. 1. పొదరిల్లు. 2. కూపము, నూయి. 3. చిత్రీకృత మగుట. 4. జలాంచలము (కే. ని.).

మంజువు సం విణ (ఉ.) మనోజ్ఞము. మనోహరమైనది అందమైనది

మంజూష సం. వి ఆ స్త్రీ. 1 పేటిక, పెట్టె. 2. మంజిష్ఠ, చిరువేరు వంటి చాయ వేరు. 3. శిల, రాయి. 4. పురము (వై. ని.).

మంట వి (√మండు) 1. జ్వాల, వహ్నిశిఖ,

ఉ. మంటయుఁబోని శాత్రవసమాజము నించుక యేని శంక లేకంటఁగఁ దాఁకి ... భార విరా. 3. 228.

చ. .. శార్ఙ్గితోఁ, బెనఁగుట మంటలో మిడుత బీరము నూవుట గాదె దుర్మతీ. ఉ. హరి. 3. 14.

చ. తొడఁబడఁ దాటి పై కుటికి ధూర్జటి కంటి కడిందిమంటలో, నదపొడ గానరాక తెగటాఱియు ...మనుచ. 3. 46.

2 ఈర్ష్యాదులచే తాపరూపముగా కలుగు చిత్తవికారము, ద్వేషము.

గీ పావకుండును గపటంపు భూవరుండుఁ, దమ్ముఁ గడుఁ జేరి మందెమేలమ్ము తోడ, నున్నవారికిఁ గీడు సేయుదురు వార, కంచిత స్నేహమున మంట లధికమగును వి. పు. 7. 105

పావకపక్షమున 'చేమురుచే జ్వాల లెక్కువగును' అని అర్థము కోపము అని శ ర.

3. కినుక, కోపము

సీ. తీర్థయాత్రా పరాధీనులఁ గనుఁగొన్న మరి నెన్నఁడును లేనిమంట పుట్టు...నిరం. 2. 25

ద్వి. ఈచేన లిచ్చన నినకులాధీశ, మాచిత్తమున నున్నమంట చల్లారు. ద్వి. హరిశ్చ. పూ. 1320 పం.

4. కాలుటవలనఁ గలుగు చుఱుక్కుమను నొప్పి, అట్టిబాధ.

(వ్యవ) 1. కుఱుపు మంట యెత్తుచున్నది 2 ఆ పిల్లకు ఒళ్లు కాలి మంట లెత్తుచున్నవి 3. దుర్మార్గునిఁ జూచిన నా కొళ్లు మంట.

మంటఁగలియు. అ క్రి. (మంటన్+కలియు) దగ్ధమగు, చెడు, నశించు

సీ. అగ్రహారములు నామావశిష్టము లయ్యె మాన్యంబు లన్నియు మంటఁగలిసె... రామలిం. 89.

మంటఁ(లఁ)గలుపు స క్రి (√మంట గలియు) దగ్ధముచేయు, నశింపఁజేయు, చెఱుచు.

సీ. మంటలఁగలుపుదు మన్మథుశరములు వేగ నచ్చేటి కేఁగి విభుని దెత్తు కలు. శ 58.

మంటకము సం వి. అ పుం భక్ష్యవిశేషము, మండెగ (శ. ర).

మంటచేమురు వి. (మంట+చమురు) ఎఱ్ఱగాఁ గాలిన గరిటెలోఁ బోయఁగా మండెడు చేమురు (శ.ర.). ఇక్లే, మంటనేయి మొ.

మంటపము వి (సం. మంటపః శ. మండప.) 1. దేవతావిగ్రహము లుంచుటకై చుట్టును దెఱపిగ నుండునట్లు స్తంభములమీఁదఁ గట్టిన కట్టడము. చవికె

గీ. మంటపం బన మండపాహ్వయ మగు భవ. అం. భా. 2. 16.

2. వ్రతాదిశుభకర్మలందు క్రొత్తబట్ట పఱచి బియ్యము పోసి నవగ్రహాదిదేవతల నారాధించు పట్టు

(వ్యవ.) ఋతువర్తి వ్రతమునకు మంటపములు పోసినారు.

3. చావడి, సభాభవనము.

(కొందఱు కవులు దీనిని సంస్కృతపదముగా వాడియున్నారు.)

సీ. చివురాకుదిండ్లపల్లవ మంట కెసఁగు పల్లవ మంటపమున నిల్వంగ నునిచి. ఛందో 4. 191.

మంటపి సం. వి. ఈ. స్త్రీ. క్షుద్రోపోదకి, చిన్నమట్టు బచ్చలి (వాచ.).

మంటమారి విశ. (మంట+మారి) 1. జ్వలనశీలుఁడు, మండెడుస్వభావముగలవాఁడు.

మ. రవిఁ దీవ్రద్యుతి యంద్రు పావకుని నేత్రామం టమా రంద్రు వా, రివిధంబుల్ పెనుపంజు క్రింది దివియల్ రేరాజనిన్నెన్నుచో. చంద్రా 5 73. (‘నౌరా మంటమారంద్రు’ వ్రాఁతముద్రిత ప్రతి పా)

2 కోపస్వభావము కలవాఁడు

ఉ. ... ఎన్నిచెప్పినం, జెప్పుము కమ్మక్రొవ్విరుల సెజ్జపయిన్ నినుఁగూడి యుండలే, నప్పుడె మంట మారి కుసుమాస్త్రుఁడు నన్ బ్రదుకంగనిచ్చునే వి పు. 2 229.

గీ అనుచు నసవింటి పెనుదంట సాడరాని, గెంట సము లాడి మఱియు నమ్మంటమారిఁ, గలయ నెక్కించుకొని వచ్చుమలయనగభు, జంగ విషదిగ్ధ పవనుపైఁ జిలము వొడమ. వసు. 4 44

మంటమారితనము వి. (√మంటమారి) కాల్చివేయు స్వభావము, కోపము.

ద్వి. ...నీకంటె, మంట నెందఱి మున్ను మడియించినావొ. మంటమారితనంబు మౌనికిం దగునె. ప్రభు. 3. 86 పొ. 11 పం.

సీ మంటమారితనంబు మౌనికిఁ దగ వౌనె యుర్విలో నీవంటియోగి కలఁడె ప్రభు. 3. 40 పొ. 27 పం.

మంటిగూండ్లు వి. బ. (మన్ను^{1}+గుళ్లు) బాల క్రీడా విశేషము.

సీ. గచ్చకాయలు కిఱ్ఱుగానుఁగత్రిప్పుళ్లు గుఱ్ఱ పెక్కుడు మంటిగూండ్లు ... హంస. 3 146

మంటితిండి వి (మన్ను^{1}+తిండి) తేలు, వృశ్చికము.

గీ. .. ములువుర్వు మంటితిండి, తే లనఁగ వృశ్చి కంబు వర్తిల్లు. ... సాం. ని నానా. 83.

మంటినూనె వి. (మన్ను^{1}+నూనె) మృత్తికనుండి తీసెడు ఒక విధమైన చేమురు (శ. ర. మట్టినూనె అని వాడుక.)

మంతము సం. వి అ. పుం. వండిన తీయని భక్ష్య విశేషము, పక్వముచేసిన భక్ష్యవిశేషము (రా.ని.).

మండ వి 1. విరివిగానుండు కొమ్మ, వితతశాఖ.

గీ ... మండ యనంగను వితతశాఖ, పరగును ... అం. భా. 2. 36

...తనకు నసము వెరుగ వెణ్డిమణ్డతో నఖణ్డ తతద్యుతిదీప మమరం నిచ్చె విమలకమల నేత్రి. దా. శా. 1007.

(వెండిమఁడ — వెండితోఁ జేసిన పెద్దకొమ్మ.) శాఖ అని(శ. ర).

2. శాఖనుండి బయలుదేఱుశాఖ, ఉపశాఖ.

వ. ... తమతమకట్టిన మోటుకత్తులనొండొండ ఖండితంబు లగు మండగల కంపమండలు ద్రోచి... మనుచ. 4 87

మండ^2 వి. (√మండు) 1. తప్తలోహము.

సీ. మనుఁ దప్తలోహాఖ్యమండనంగ ... ఆం భా. 2 275.

2. వేఁపుడుచెట్టి (గ్రా.). 3. వేఁపుడుకుమ్ము (శ. ర.).

మండ^3 వి. 1. చీలమండ, గుల్ఫము. (శ. ర.) 2. మణిబంధము, మనికట్టు.

(వ్యవ.) 1. వాఁడు మండ మునుగ మజ్జిగ పోసి

కొనును. 2. నా వస్తువులు తాఁకిన మండలు విఱుగఁగొట్టెదను

జ , మండవాయి, మండాటము, మండాడు.

మండ సం వి ఆ. స్త్రీ. 1. సారాయి, సుర, 2. ఆమలకి, ఉసిరికచెట్టు (మే. ని)

మండకంచేము వి. (మండ^2+కంచము) అంచుకట్టిన కంచము. (శ. ర , బ్రౌ.). అంచులేని కంచము. ఆకుకంచము. (వా.)

మండకము సం. వి అ. పుం. 1. పిష్టభేదము, ఒకరకపు వేఁచినపిండి, మండిగె.

2. పలుచనిరొట్టె లేక భక్ష్యము. 3. (సంగీ) గీతాంగ విశేషము. 4. మాధవీలత (కల్ప).

మండనము సం విణ (అ ఆ. అ) అలంకరించునది వి. అ. న. 1 అలంకరించుట 2. అలంకారము

మండపకము సం. వి. అ పుం. 1. చిన్నమండపము, చిన్నశాల. 2. చిన్నగుడారము, చిన్నడేరా

మండపప్పు వి. (మండ^2+పప్పు.) వేఁపుడు పప్పు. సీ. లడ్డువంబులు చక్కిలాలు మోరుండలు ఖండంబు చలిమిడి మండపప్పు. గీ. లు ... హార 6. 55.

మండపము సం. వి. అ. పుం. న. 1. వివాహాది కార్యములయందుఁ దాత్కాలికోపయోగమునకై వేయఁబడిన గోడలులేని చేవడి, చవికె (వివాహమండపము మొ.).

2. గుడారము, డేరా. 3. పొదరిల్లు (లతామండపము.). 4. దేవతా విగ్రహము లుంచుటకై చుట్టును దెఱపిగ నుండునట్లు స్తంభములమీదఁ గట్టిన కట్టడము.

మండపి సం. వి. ఈ. స్త్రీ చిన్నమండపము.

గీ. గర్భమండపిఁ కడిగిన కలఁకజలము ... ఆము. 6. 8.

మండపీఠిక సం. వి ఆ. స్త్రీ. దిగ్వ్యగ్మము, రెండు దిక్కుల సముదాయము (వై. ని.).

మండ (డా) ము వి. (శ మండా.) చేఁపలను లను బొడుచు చిల్లకోల (శ. ర.).

మండము సం. వి అ. పుం. న 1. ద్రవపదార్థముల పైఁ దేలిన మసటు, నేయి మొదలగుదాని పైఁ దేలిన తెట్టె, 2 గంజి, 3 పెరుగుమీఁది మీఁగడ. 4. పంచమాష పరిమితోర్ధ్వమానము

పుం 1. అలంకారము. భూష. 2. కప్ప (కల్ప.). 3 ఆముదపుఁజెట్టు 4. ఆమలకి, ఉసిరిక (వృ. వి.) (మే. ని.). 5 రశ్మి. కిరణము (కే. ని).

మండయంతము సం వి (అ పుం) అలంకారము, నగ.

2. ఆహారము, భోజనము (కల్ప.). 3 (స్త్రీ.) సమాజము (కల్ప)

మండయంతి సం వి ఈ స్త్రీ. ఆఁడుది. స్త్రీ.

మండయంతుఁడు సం. విణ. (అ. ఈ. అ)

1 నాటక మాడువాఁడు, నటుఁడు 2 విత్తపాలుఁడు, ధనమును రక్షించువాఁడు.

అ పుం. 1 అద్దము. 2 అన్నము.

మండలకము సం వి. అ. న. 1. వలయము. 2. బింబము. 3. జిల్లా, దేశభాగము. 4. సమూహము, గుంపు 5. వలయాకారమగు వ్యూహము, గుండ్రముగా సైనికుల నేర్పఱుచుట. 6. గుండ్రనిమచ్చలు గల తెల్ల కుష్ఠము 7. అద్దము. పుం. కుక్క

మండలపత్త్రిక సం. వి. ఆ. స్త్రీ రక్తపునర్నవ, ఎఱ్ఱగలిజేరు (వృ. వి.) (రా. ని.).

మండలపుచ్ఛకము సం. వి. అ పుం కీటవిశేషము

మండలము సం. వి. అ. న 1. పరివేషము 2. దేశము. 3. కుష్ఠము 4 విలుకాఁడు రెండుకాళ్లతో మండలాకారముగా నిల్చుట. 5 పన్నిద్దఱురాజులు. పుం. 1. సమూహము 2. వలయాకారముగా దీర్చిన యొక వ్యూహము. 3. కుక్క. పుం. స్త్రీ న సూర్యచంద్రాదుల బింబము (శ ర.).

మండలాగ్రము సం విణ (అ. ఆ. అ.) గుండ్రని తుదగలది.

వి. అ పుం ఖడ్గము, కత్తి.

మండలి సం విణ (న్ నీ. న్.) 1. వలయాకారముగా నేర్పడినది; చుట్టగాఁ జుట్టఁబడినది. 2. ఒక దేశమును నేలునది.

వి. న్ పుం. 1. సర్పవిశేషము, గోనసము. 2 సర్పము. 3 పిల్లి. 4. మంచము 5. కుక్క. 6. సూర్యుఁడు. 7. మఱ్ఱిచెట్టు, వటవృక్షము. 8. జిల్లా యొక్క లేక దేశభాగము యొక్క పాలకుఁడు, ఏలిక

ఈ స్త్రీ. 1. దూర్వ, గఱిక (వృ. వి). 2 సమూహము. 3. బింబము. 4. సర్పభేదము. 5. ఆవలి వరుస (కే. ని.).

మండలికుఁడు సం. వి అ. పుం. మండలము (దేశములోని కొంతభాగము)నకు అధిపతి (చూ కౌముదీ 5. 2. 115. సూత్రము మత్వర్థీయములో.)

సీ ద్రవిడమండలికు లందఱ దక్క గెలిచి... దశ. కు. 1. 16.

(దక్కనేలె. అని వావిళ్ల ప్రతి. ఆ ని., విలియమ్సులు “మాండలికః” అను రూపమే గ్రహించినారు ఇట “మాండలికు లందఱ” అన్నను ఛందోభంగము కాదు. ఐనను రెండు ముద్రితప్రతులందును పదము హ్రస్వాదిగానే యున్నది)

మండలితము సం. విశే. (అ ఆ. అ.) వలయాకారముగాఁ జేయఁబడినది. గుండ్రముగా జేయఁబడినద.

మండలేశ్వరుఁడు సం. వి. అ. పుం, అధీశ్వరసార్వభౌములకంటె నితరుఁడైన రాజు (శ. ర.).

మండవాయి వి, (మండ^{3}+వాయి.) గుల్ఫవాయువను రోగవిశేషము, చీలమండలయందు గలుగు వాతరోగము.

గీ మండవాయి యన గ్గుల్ఫమారుత మగు . . ఆం. భా. 2. 125

మండహారకుఁడు సం. వి. అ. పుం కల్లు అమ్మువాఁడు. శౌండికుఁడు.

మండాటము వి (√మండాడు. త. మన్ఱాట్టం.) బతిమాలుట, దైన్యముతో యాచించుట

వ. అమృతంబుపై నాశ మరలం ద్రిప్పుచు బెబ్బులులరీతి రొప్పుచు నొండొరులం దెప్పుచు నింక మండాటంబులు బండాటంబులు వృథా కొండాటంబులు మాని శౌర్యంబులు పూని...ల. వి.2 76.

మండాడు వ. క్రి. (మండ^{3}+అడు. త మన్ఱాడు.) అర్థించు కోరు.

(క) దైన్యముతో యాచించు. బతిమాలు.

క మగని యెడ రోసి తమి న,మ్మగువ యె నను వలచి వచ్చి మండాడినచోఁ, దగులువడితి. శశాం. 4. 183. (బ్రౌ పా.)

(చ) అతి ప్రార్థనలచేఁ బీడించు

క దండక మను కానకుఁ జేని, యుండఁగ రావణుని చెలియ లొగిఁ గలయికకై, దండకు రా లక్ష్మణుఁ డది, మండాడఁగ ముక్కుసెవుల మనుకువ మాన్పెన్. యయా. 3 16

మండి(డీ)వి (క. మండికీ. త. మండి) 1 యుద్ధసమయములయందు యోధులు నిలుచుండు విధముఃలో నొకటి.

(“ఒకకాలు నేల మోఁకరించుట” (శ. ర ‘ఆలీఢ పాదము’ బ్రౌ.)

2. మల్లబంధవిశేషము

వ. మండి దాఁకించియు.. ఉ. హరి. 3. 70.

3. మల్లవిద్యావిశేషము, ఒకవిధమైనసాము.

సీ. కన్నాతలు పుటము ల్గస్తాలు మండీలు దాశాలు డికీలు దంతెములును, లాఁగు లనంగమ రాజిల్లుఁ దద్భేద, నామధేయంబు లెన్నంగఁ గొన్ని ... ఆం. భా 2. 207.

జ: మండిగాలు, మండివెట్టు

మండి సం. వి. ఈ. స్త్రీ. – మంటిక

మండించు వ. క్రి. (√మండు.) 1. మండునట్లుచేయు. ప్రజ్వలింపఁజేయు.

(వ్యవ.) విసనకఱ్ఱతో విసరి నిప్పు చెక్కఁగా మండింపుము.

2 కాల్చు

సీ కడుపు మండించునాఁకటిచిచ్చు సెగ దాఁకి గవరనై యున్న కన్గవలవారు ... నైష. 7 53

3 మాఁడుచు, తపింపజేయు, మిక్కిల బాధించు.

వ. ... అతిఘోర జఠరక్షుధాగ్ని తాపంబునకుఁ దోడుగఁ దపన ప్రచండ కిరణకాండ ప్రకాండంబులు నెత్తి మండింప ... భీమ. 2. 101.

మండిక సం. వి. అ స్త్రీ. అన్నమునుండి తీసిన కల్లు. (వై. ని.)

మండిగండ్రలు వి. బ. ధాన్యవిశేషము, ఒకవిధ మగు వడ్లు (శ. ర).

మండిగము వి. (త మండాంగి) వాకిటక్రింద నడ్డుగా నమర్చినకొయ్య, గడపక్రింది ద్రొక్కుడుకమ్మి, అట్టిశిల (శ. ర).

మండిగాలు వి. (√మండి) మండి యేర్పడునట్లుగా నుంచినకాలు

వ. ... గెలుపుగాయంబులఁ బడియుండియు మండిగా లిడుకొని కైదువులు జడిపించుకొనుచు రౌద్రాకారంబున నున్నవారును కువల 2 148

సీ మండిగాలిడి దంతకుండాగ్రహతిఁ జించి జలధరాంభముఁ గరుల్ చేల్లులాడ... మనుచ. 5. 44

మండితము సం విణ (అ ఆ అ.) అలంకరింపఁబడినది.

మండిపడు అ క్రి (మండి+పడు, స్వార్థమున)

1. కాలిపోవు, ప్రజ్వలించు

క. కే లెరియు నొడలు దడివినఁ, గోలంబక మూర్వుతేశిఖుల మండిపడున్, చాళుక్య విభునిఁ జూచిన, బాలికపరితాప మెన్నఁ బని లే దింకన్, కావ్యా. 1 113.

('కోలంబము లూర్వుతేశిఖుల మండిపడున్' అని ముద్రి. పా.)

2. కనలు, మిక్కిలి కోపించు.

మ. మహిషుం డప్పుడు జన్యభూమిఁ దనకుఁ బ్రాపై నబల్వీరు యజ్ఞహరుం జంపినఁ జూచి మండిపడి దోస్తంభంబునం ద్రిప్పి దు, స్సహభంగిన్ గదవైవ ... వరాహ 11. 107.

కం. కొసరువగమాట లలుకలుఁ, గుసిగుంపులు తిట్లు మోరకొట్టులు జారుం, డసమసుఖంబుగఁ గైకొను, బసవెద్దగుమగఁడు మండిపడుఁ గుసుమాంగీ. శుక. 1. 441.

వ. ... మండిపడి చండి సకలవిద్యావిచక్షణులైన భూసురాధ్యక్షుల నిశాసమయంబు నందక్షణియించి ...జై. భా. 4. 97.

మండియ¹ వి. – మండె,

మండియ² వి (క మండి) దుకాణమునకై వేసినపాక

సీ గుళ్లు మండియలును గూడారములును బందిళ్లును గలయ నెత్తించువారు ... కు సం. 11 600

(మండియ – చోవడి. అని వ్యాఖ్య).

మండిలూటి వి. పైకి పొటమరింపక లోపల నణఁగి యుండు వ్రణము.

సీ మండిలూటి యనంగ మర్మవ్రణం బొప్పు. ఆం భా 2. 130.

మండివెట్టు అ. క్రి. (√మండి) 1 ఒక కాలు మోఁకటించియుండు, ఆలీఢపాదమున నుండు

వ ఇవ్విధంబున విసరి నేలతో వ్రేసి వీపున మండివెట్టిన .. భార విరా. 2. 18.

(ఇట మోఁకాలితో నొక్కు అని తాత్పర్యము.)

2. మండిమీఁద నుండు

వ. .. బిఱబిఱ గదాదండంబులు ద్రిప్పుచు మండలభ్రమణంబులఁ బరిభ్రమించుచు దిట్టతనంబు నెట్టుకొన మండివెట్టుచు బెట్టుగా వ్రేయువ్రేటుల కొగ్గినటువలె నుండి ... ఉ, రా 3. 246

మండు అ. క్రి (త. మండెరి) 1. ప్రజ్వలించు. ప్రకాశించు, వెలుఁగు

క. ఎండినయడవిన్ దరికొని, మండెడు కార్చిచ్చు మాడ్కి మ్మారిమసఁగిన, ట్లొండొండ నేచి హయవే, దండస్యందన పదాతితతిఁ బొడవడచెన్. భార. భీష్మ 1. 294.

గీ. అరుగుచుండువాఁ డొకచో దవానలంబు, గట్టెదిరికాననం బెల్లముట్టి మండ, సంప్రమోదితచిత్తుఁడై చక్కఁ జొచ్చి. భార. శాం. 3. 340.

క. తనపతిఁ జెట్టలు పలికిన, జనకుం గని కోపవహ్ని సలిదేహము భో, రన మండె భానుఁ గని కెం, పున మండెడు సూర్యకాంత పుత్రికవోలెన్. కు. సం 2. 178.

గీ. కడుపు నిండఁగఁ జన్నిచ్చి కొడుకు నిద్ర, వోవ దీవియ మండఁగఁ బ్రొద్దు వోవు, నంతదాఁక మేల్కని యుండి. హరి పూ. 5. 156.

చ పిటులుపిటిల్లునం బ్రిదిలి వ్రేలి పడం దొడగెం జతుర్దిశా, తటముల మండుచుం బిడుగుతండము . .హర. 2 21.

ద్వి తోరంపు దివియఁతో మారుమండు, హార మణి శోభితాభరణముల . ద్వి. హరిశ్చ. ఉ. 2291 పం.

2 (అగ్నిస్పర్శమువలె) గాయము మొదలగునవి చుఱుక్కుమని బాధ కలిగించు

కం అని యొడఁబడఁ బల్కుచుఁ దోడ్కొని వచ్చినఁ జాన్పుఁ జేరి గురకుచ దనపైఁ, గవకవఁ గనలెడు వెలుఁగులఁ, గనికరం మఱి మండుచంద్రుఁ గని కరమలుకన్ మనుచ 3. 35, 4. 37

(వ్యవ) కుఱుపు మండుచున్నది

3 తీక్ష్ణమగు.

(క.) వాఁడియగు

క మండెడు బలునారసమున, గుండియ వగులంగ నేసి కూల్చితి దీనిన్ . హర. 7 54.

(చ.) (చూ. మండువేసవి) వేఁడియగు.

4. కోపోద్దీపితుఁడగు మిక్కిలి కోపించు

గీ. రాముఁ డంత్యకాలానలోద్దామలీల, మండి నా యురస్థలి యొక్క మార్గణమున, నేసె. భార. ఉద్యో 4 327

కం ముడి పదాతులఁ గొందఱఁ, జెండాడిన నున్నవారు చెడి పాఱిరి బా, ణుం డున్న యెడకు నొడళుల, నిండను నెత్తురులు గ్రమ్మ నిట్టూర్పులతోన్. ఉ. హరి 5. 226

సీ కయ్యాలక్రచ్చయై కాలుద్రవ్వుచు సదా మండువాఁ డతిశాంతిమహితుఁ డయ్యె ... పాండు 4. 210, దశా. 4 91

5. (ఈర్ష్యాదులచే) తపించు, బాధనొందు.

కం కిగ్గాడికాండ్రె యెప్పుడుం, దగ్గని సంపదలఁ బొదలఁ దా మది యకటా, బగ్గున మండెడు . . శుక 3. 280

6. ఉద్రేకించు, విజృంభించు, చెలరేఁగు.

చం .. దంభుఁ డొక్కనిం, గనుఁగొని యాతఁడెవ్వఁడొకో గర్వభరంబున మండు కైవడిన్, బెనచి జగంబులెల్ల వడి మ్రింగెడులాగున వాక్యలీల భర్త్సన మొనరించు చందమునఁ బ్రాజ్ఞత నొప్పెడి రీతి నొప్పుచున్. ప్రబోధ 2. 4

శ్లో. జ్వలన్నివాభిమానేన .. సం. ప్రబోధ. 2. 2

జ : మంట, మంటఁగలియు. మంటఁగలపు, మంటచముఱు, మంటమారి, మండ^{2}, మండకంచము, మండపప్పు, మండించు, మండిపడు, మండుకొను, మండునెల, మండువేసవి.

మండు(డి)కొను అ. క్రి. (మండు+కొను – స్వార్థమున) మండు, కోపోద్దీపితుఁడగు, మిక్కిలి కోపించు.

ఆ. . . నికుంభుఁ డంతఁ, జండమైన కాల దండంబు దాల్చిన, దండధరుఁడపోలె మండికొనుచు. భా. రా యు 1218

(మెండుకొనుచు శ ర పా)

మండునెల వి. (మండు + నెల) యువజనులకుఁ దాపము పుట్టించునెల, వసంతఋతువు. ఆమని.

గీ. వలపుఁదూపులు కఁసాన వాఁడిసేసి, మండునెలతోడఁ దనమేనమామయైన, నిండునెలతోడ వలరాజు నిర్జరేంద్రు, సభకు నేతెంచె భుజబలోత్సాహ మెసఁగ ఉ. హరి. 2. 194.

మండువా వి (హిం. మండ్వా) 1. మూఁడువైపుల గోడలు కలిగి ఒకతట్టు గోడ లేకుండ(గుఱ్ఱములపై) ఎత్తుగాఁ గట్టిన కట్టడము, లాయము

మహాస్రగ్ధర ఎకరాలన్ మండువాసాహిణములఁ గలభద్రేభసందోహవాహా, ప్రకరంబుగొంచు ... మనుచ 1. 40

(మండువాసాహిణము – మండువాగాఁ గట్టఁబడిన గుఱ్ఱపుసాల.)

2 దుకాణమునకై కట్టినపాక, పాక.

చం. చదువులుచెప్పి చూచి మఱి సారెకుఁ గూలికి లెక్కవ్రాసి చూ, చదయతఁ గోలుకాఁడగుచు నన్నిట మండువల న్నటించి చూ, చి ... హంస. 4 30

3 నాలుగిండ్ల బవంతినడుమ ఖాళీగా నుండు ప్రదేశము

(వ్యవ.) వర్షమునకు మా మండువా నిండిపోయినది

మండువేసవి వి (√మండు) ఎండలు మిక్కుటముగా నుండు గ్రీష్మర్తుభాగము నడివేసఁగి.

గీ. మండువేసవిఁ బంచాగ్ని మధ్యమునను, గుంభకర్ణుఁడు గావించె ఘోరతపము ... ఉ రా. 2 161.

చం. అడుగడుగంద వేఁడిసుము లంటిన సుత్పతదంఘ్రియుగ్మమై, తడఁబడి మండువేసవిఁ బథంబుల నీఁము లేమిమై శ్రమం, బడఁగ మహోగ్రహారములకై చనుదెంచి గృహస్థవర్యు లిం, పడరఁగ భోజనంబు లిడ నర్థి నుతింపఁ దొడంగి రధ్వగుల్. ఇందు. 3. 103, ఆము. 2. 62.

మండూకపర్ణము సం. వి. అ. పుం. శ్యోనాకవృక్షము, దుండిగము (వృ వి)

మండూకపర్ణి సం. వి ఈ స్త్రీ మంజిడి. (వృ వి)

మండూకప్లుతి సం వి. ఇ స్త్రీ. కప్పదాఁటు, కప్పదుముకు

(వ్యాకరణశాస్త్రమునందు ఒక పద మొక సూత్రమునుండి మధ్యసూత్రములలోని కనువర్తింపక దూరముగా నున్నసూత్రములోని కనువర్తించి నపుడు మండూకప్లుతి యందురు).

మండూకము సం. వి. అ. పుం. 1. కప్ప. 2. ఋషి భేదము 3. రాజరథులచే పురబహిర్భాగమున నుంపఁబడిన యంత్రభేదము.

వి. అ న (రతియందలి) బంధవిశేషము.

విశే (అ ఆ. అ) గాఢతేజస్కము (వాచ).

మండూకానువృత్తి సం వి. ఇ. స్త్రీ (వ్యాక) కప్పదాఁటువంటి అనువృత్తి, ఒక పదము ఒకసూత్రమునుండి మధ్యసూత్రముల విడిచి దూరముగా నున్న సూత్రములలోని కనువర్తించుట.

మండూకి సం వి. ఈ. స్త్రీ. 1. ఆఁడుకప్ప. 2. ఏనుఁగు వెనుకకాలిమీఁది భాగము. (కే. ని.). 3 మండూకపర్ణి (వృ. వి). 4. లాంగలావయవభేదము (కే. ని.).

మండూరము సం. వి. అ. న లోహమలము, ఇనుము యొక్క కిట్టము.

మండె-మండియ వి. అదిమి పొదువుగా పేర్చి పెట్టిన జొన్నకంకులు, పొగాకు మున్నగు వాని యొక్క ప్రోగు.

గీ. .. మండె యనఁగను రాశిభేద, మలరుచుండు. ... ఆం. భా. 2. 101

మండెఁగ వి. (సం మండకః, క మండగె, మండిగె. త మండిపై) మెత్తని గోధుమ పిండి, నేయి మున్నగువానితోఁ జేసిన యొక విధమగు పిండివంట, భక్ష్యవిశేషము

(దీనిభేదములు · కండమండెగ, కట్టుమండెఁగ, పప్పుమండెఁగ, బెల్లమండెఁగ, 'పంచదారవేయని గోదుమపూరీ,' అని శ. ర)

సీ. వరుస మండెఁగలు వడ్డింప జపతిత్తిమడతలో యని విప్పఁ గడఁగువారు ... చమ 3 87.

సీ చింపివల్కలము లేమి చేసెడివవఁ గావు నెఱవైన కండమండెఁగలు గాని ... జై భా. 8 204.

చం. పొసఁగిన పప్పుమండెఁగలుఁ బుక్కిటి బంటిగ మెక్కి ... ద్వా. 2 172.

ద్వి. దవ్వులనైన శ్రాద్ధం బని విన్న, నవ్వాడి మున్ను నే నచ్చోటకిఁ బోయి, పప్పుమండెఁగలును బాయసాన్నంబు, లప్పాలుఁ గొసరి తృప్తాస్థగాఁ దిందు. నవ. 3. 154 పొ. 23 పం.

మ. ఇడి రమ్మాని కుపాయనంబులు మనోభీష్టంబుగా ... బెల్లమండెఁగలు .. రా. మా 2. 115.

మండెము – మాఁడెము వి. (సం. మండలమ్.) 1. మన్నెపుప్రదేశము, దుర్గమస్థలము

గీ మన్నె మన మండె మనఁగను మాఁడె మనఁగ, దుర్గమస్థలనామ మై తోఁచుచుండు ఆం. భా. 2. 7

2. మండలాధిపతుల భూమండలము (శ. ర.).

మండోదకము సం. వి. అ. న. 1. సారాయి మీఁది పొంగు, సురామండము. 2. ఉత్సవసమయములయందు నేల గోడలు అలంకరించుట 3. చిత్రవర్ణము.

మండ్ర వి ఒకానొక ముండ్లచెట్టు

గీ.మాడ్పుచిటికొక్క సీకాయ మండ్రతొట్టి, వెలఁగ వాఁకుడు ... మొదలుగా జగతిఁగల్గు, కంప లన్నియు...హంస. 4 9.

మండ్రగబ్బ వి. నల్లని పెద్దతేలు.

సీ. . మండ్ర, గబ్బనాఁ బృథువృశ్చికాఖ్య యొప్పు . ఆం.భా. 2. 88

మండ్రాటకాఁడు విశే (మండ్రాటము+కాఁడు.) పెనఁగులాడువాఁడు, ప్రతిస్పర్ధి.

గీ. అమ్మహోత్సవమందు సకలలోకైక వినుతుఁ, డౌర్వశేయునితోడి మండ్రాటకాఁడు, నిష్ఠతోడుత నాశ్చర్యనియమవృత్తిఁ, దపమునకు నుండె నంబికాధవునిగూర్చి. పి శకుం 2 110.

మండ్రాటము వి (√ మండ్రాడు) 1 పెనఁగులాట, మల్లాట

ద్వి మండ్రాటముగ నిఱ్ఱిమాంసంబు మెసవి, గాండ్రపెట్టెడు పెద్దగండుమెకాలు. ద్వి. శ సా 2 669 పం.

2. శ్రమము, బాధ

శా పండ్రెండేఁడులు నీగతిం జేనఁగ జంభద్వేషి ముఖ్యామరుల్, మండ్రాటం బిదియేల చెప్పుదము కామధ్వాంసికి న్నేమముల్ ఉ. హరి. 2. 167

(సంతాపము అని శ. ర)

మండ్రాడు అ. క్రి 1. పెనఁగులాడు, మల్లాడు (చూ, మండ్రాటము, మండ్రాటకాఁడు.)

2 శ్రమపడు, బాధనొందు, ('సంతాపించు' అని శ. ర.)

జ. మండ్రాటకాఁడు, మండ్రాటము.

మంతనం వి ఋ. పుం 1. ప్రజాపతి.

విశే. (ఋ. స్త్రీ. ఋ.) 1 ఏష్ట, కోరువాఁడు. 2. జ్ఞాత 3. విద్వాంసుఁడు (కే ని.).

మంతనము వి (సం మంత్రణమ్. క. మన్త్రణ)

1. ఆలోచన, రహస్యాలోచన. (రాక్షసులు).

సీ మంతనం బుండి యమర్త్యులతోడి పొత్తింతియ చాలు నింకేల యనుచు .. భార. ఆది. 2 21.

(మంతనముండు – మంతనమందుండు.)

సీ తగవు గా దనియొ మంతనముండి వృత్రారి యనుచితం బనియొ హుతాశనుండు ... కాశీ. 4 215.

గీ. చేని మునులతోడఁగూడి మంతన మొనర్చి, వారుఁదమరును జని హిమవన్నగేంద్రుఁ గాంచి... జాహ్నవి. 1. 83.

గీ. ఒకనితో మంతనముఁ గోరు నొకనిఁ జీరు, మోహినీకాంత యసురసమ్మోహనముగ దశా. 2. 303.

2. ఏకాంతము.

(క) రహస్యప్రదేశము

గీ. ఏమి చెప్పుదు మెకిమీఁద యిప్పు డొక్క, కోతి యొదుండియొ రాచేగోఁతి జేరి, మంతనంబున నేమేమొ మాటలాడి అచ్చె రా. ఘ 96.

కం అంతట నది యప్పుడె చేని, మంతనమున గోడఁ జేరి మందోదరితో, నంతయును దెలిపి క్రమ్మఱి. కాంతునికడ నుండె గుట్టుకలయఁ వోతన్ శుక 3 276

వ కంఠగతప్రాణంబు లగుజంతువులకుం గాలకంఠుండు గరుణావశంవదుండై కర్ణోపకంఠంబు జేరి యుపదేశించు తారకబ్రహ్మమంత్రరాజంబు మంతనంబున విని యెలుంగుటం జేపి మధుమదోల్లాసంబున నది వెల్లివిరి సేయుచున్నవియో యన నిందిందిరంబులు మంద్రస్వనఝుంకారంబు సేయు ... కాశీ, 2 44.

(చ) రహస్యవిషయము

కం దంతిపురనాథ వినుమొక, మంతన మెఱిఁగింతు శమదమంబులుసంహో,వంతు శుభవంతుఁ జేయవు, కంతునిగురుభక్తి ముక్తిఁ గలిగించుగతిన్. భాగ. 6. 54.

గీ. లీలఁ జేసన్న బరణిబాగాలు గులికి, యిద్దఱకుఁ బెట్టి చుట్టి యా కిచ్చి యిచ్చి, మగనిదిక్కు మొగంబుగా మంతనంబు, మాటగా నిట్టు లనియె సమ్మోయజోటి. విక్ర 8. 98.

(ట) రహస్యసంభాషణము.

ఉ. కొందఱు మంతనంబులను గొందఱు జెంకెవ వాఁడిచూపులన్, గొందఱుఁ జేతిసన్నలఁ దగుల్పడఁ జేయుచు ... పారి. 1. 108.

చం. ... వల్లభుఁడు నోసతి యాయితపాటు లెస్సయం,చు దయితతోఁ గపోలములు సోకఁగ మంతన మాడె నవ్వుచున్. కళా. 7. 155, కాశీ. 7. 185.

మంతరము – మంత్రము వి. (సం. మంత్రః)

1 ప్రసవోపాయము.

(చూ: మంతరసాని.)

2 ఇంద్రజాలము, కనికట్టువిద్య (శ. ర).
జ : మంతరసాని

మంతరసాని – మంత్రసాని (క. మంతరసాని మంతరము+సాని వృత్తిని వర్ణలోపము.) సుఖముగా ప్రసవింప నుపాయము చేసెడు చికిత్సకురాలు, సావిక.

సీ. ఉఱుము మంతరసానియునుబోలెఁ గనుపించెఁ దోరంపు మణుల విదూరభూమి. పాండు. 4 21

ఉ ... మైలసంతలో, గంతులు సాగ వంతయును గానఁగ నయ్యెడు తెస్సఁగోసెఁగా, మంతరసాని బొడ్డు క్షణమాత్రములో మిము గెల్వకుండినన్. ప్రబంధ. 776

సీ ప్రసవమంత్రజ్ఞ దాఁ బరఁగు మంతరసాని నా .. ఆం. భా 2. 110.

మంతవ్యము సం. విశ. (అ. ఆ అ.) 1. తలఁపఁదగినది, ఆలోచింపఁదగినది 2. ఊహ్యము
3 పోషింపఁదగినది, పోష్యము. 4. అంగీకరింపఁదగినది, సమ్మతింపదగినది.

మంతి వి. ప్రసంగము. ప్రస్తావము.

ఉ పంతతి లేనిదుఃఖమున సామజరాజ్య ఘటాంత వైభవం, బెంతయుఁ గల్గియున్ సరసిజేక్షణ చిన్నఁగఁ బోయియుండు నే, మంతిని బోటికత్తెలకు మానసవృత్తి యెఱుంగఁ జెప్ప కే, కాంతమ కేళిశయ్యపయిఁ గాంత గుణించు మనోరథార్థముల్ శివరా 2. 19

(వ్యవ) వారికి వీరికి నాలుగునెలలనుండి మాట మంతి లేదు.

మాట మంతిలేకుండ అలాగున కూర్చుంటివేమి?

మంతిరి వి. (సం మంత్రీ) ప్రధానుఁడు, సచివుఁడు.

సీ తరుణి మహాప్రసాదం బని నీ మాట మంతురుల్ శిరసా వహింతు రెప్పుడు ... సారంగ. 2, 2.
(రావణుఁడు.)

మ. .... మహేశ్వరపూజానియమంబు మానక కంధ్యానంబునన్ జెంతమం, తురులన్ బిల్చి ప్రవాహాకారణము దోడ్తో నారయన్ బంచినన్. ఉ. రా 8. 220.

కం. .. సా, ల్వునిమంతిరి ద్యుమనామ్నుఁడు, సునిశితగద చే నమర్చి సుమహితశక్తిన్. భాగ. 10 ఉ. 871.

మంతిరించు అ. క్రి (సం. మంత్ర్. న్.) మంత్రించు, మంత్రము వేయు, మంత్రోచ్చారణముచేయు
(వ్యవ.) అతఁడు మంతిరించి తేలువిషమును దింపినాఁడు
(స క్రి.) 1. మంత్రముచే శక్తికలదానినిగాఁ జేయు.
(వ్యవ) విభూతి మంతిరించి చల్లఁగానే ఆమెను పట్టినదయ్యము పాఱిపోయినది
2 మంత్రమువలె రహస్యముగా బోధించు.
'ఎన్నిమందు లిడితివో యేమి మంతిరించితివో.' క్షేత్రయ (శ. ర.)

మంతు వి. (సం మంత్రీ. క. మంతు) 1 అమాత్యుఁడు, ప్రెగ్గడ, మంత్రి.

కం. మంతుల బాంధవభటసా, మంతుల నాశ్రితుల నిలిపి ... మనుచ. 5 54.

కం. చింతించి తనదుకోరికి, మంతుల కెఱిఁగించి గురుసమానవయశ్రీ, మంతులగు నాగరకధీ, మంతులఁ బిలిపించి పలికె మధురతరోక్తిన్ ... చం రా. 4. 4., అచ్చ రా, కిష్కిం 6.

2. ద్యూతమంత్రి, రాజునకు జూదమున వినోదము చేయువాఁడు.

సీ . మంతు నాఁగను ద్యూతమంత్రి యొనఁగుఁ బ్రెగడ ప్రెగ్గడయనఁదగుఁ బ్రధానుండు ... ఆం. భా. 2 183

3. చదరంగమందలి కాయలలో మంత్రి యను కాయ(శ ర.).
4 మంత్రము.

చం మలగొను చిన్నికెంజడలు మంతుల పాత్రము నాగబెత్తమున్, ... చెలు వలరంగ నొప్పు నొక సిద్ధుఁడు .. కళా. 2 48.
(శ ర పా. మందులపాత్రము ముద్రి పా.)

5. ఇది యీ క్రింది యర్థములయం దొక్క 'రాధికాసాంత్వనము' నందక్క మిగిలిన తావులం దెల్ల 'ఎక్కు' అనుక్రియతోఁ గలసియే కానవచ్చుచున్నది.
ఉదా. మంతు కెక్కు, మంతున కెక్కు.
(క.) ప్రసిద్ధి: ఘనత, గొప్పతనము.

సీ. గబ్బిసిబ్బెపుటుబ్బు గుబ్బగుబ్బల వెంతొ మంతుగ న్వింతకుంభములు గాఁగ ... రాధికా. 1. 67

ద్వి. సంత జవసత్వ సంపద లెమ్మఅని, మంతుకెక్కిన హనుమంతుండుఁ దాము, చెదరక రవిజుండు చెప్పిన యట్ల, మొదల వింధ్యాచలంబున కేఁగుదెంచి .. రం. రా. కిష్కిం. 228పా 10పం

గీ. దండధర చండతర శౌర్యచండశత్రు. కాండ చతురంగ ఖండనోద్దండవిక్ర, మక్రమాఖండలుండన మంతు కెక్కు, నారసింహప్పరాయ భూనాథ మణికి ఇందు. 1. 125,

మ. భవతేజంబునఁ బుట్టి రామభజనాపారీణుఁ డై పద్మసం, భవసామ్రాజ్య రమాధురంధరతకై భాసిల్లియు న్నిత్యస, త్య విశేషస్థితి సద్విరోధి విషయ ధ్వాంతార్క బింబాకృతిన్, భువిలో మంతున కెక్కినట్టి హనుమంతుం గొల్తు నిష్టాప్తికిన్. దశా 1. 8. (చ.) ప్రశస్తి, పొగడ్త.

వ. ఆ లోకనాయకుని కిచ్చుటకన్న నెన్న భాగ్యమున్నదే యని యా ధీమంతులగు మంత్రులు మంతుకెక్కఁ బలికిన నానందతరంగితాంతరంగుండై ... ప్రబంధ. 561.

కం. అంతటఁ గాంత అనంతుని, వింతగఁ గైసేసి తెచ్చి వెల గల మగరా, సంతవల మంతుకెక్కిన, దంతపుపని చేవికెలోన దయ దనివారన్. రాధికా. 1. 86.

మంతువు సం. వి. ఉ. పుం 1. అపరాధము, తప్పు. 2. శోకము. 3. ప్రజాపతి. విశే (ఉ) 1. విజ్ఞుఁడు.

2 ప్రియవంతుడు (కే. ని).

మంత్రకాఁడు విశే (√మంత్రము) ఇంద్రజాలవిద్య నెఱిఁగినవాఁడు

కం. తెగుతలలు మొలచుతలలుం, దిగువం బడు తలలు మొగులు తెరువునకు వడి, న్నెగయు తల లప్పు డబ్బుర, మగుచున్ జగమంత్రగాని యాటయ పోలెన్. అచ్చ. రా. యు 549.

మంత్రకృత్తు సం. విశే (ఋ) — మంత్రదర్శి.

మంత్రజిహ్వుఁడు సం. వి అ పుం అగ్నిహోత్రుఁడు.

మంత్రజ్ఞుఁడు సం వి. అ. పుం. గూఢచారుఁడు, వేగులవాఁడు (వై. ని).

మంత్రణ సం. వి. ఆ. స్త్రీ. సలహాచెప్పుట, ఆలోచన చెప్పుట.

మంత్రణము సం. వి అ న. ఆలోచన.

మంత్రదర్శి సం. విశే. (న్ సీ న్.) మంత్రములఁ గని పెట్టినవాఁడు లేక చూచినవాఁడు.

మంత్రదాత సం. వి. ఋ. పుం. మంత్రమిచ్చిన గురువు, మంత్రోపదేశము చేసిన గురువు.

మంత్రదృక్కు సం. విశే. (శ్) ఇట్లే : మంత్రదృశుఁడు, — మంత్రదర్శి.

మంత్రము — మంతరము వి. (సం. మంత్రః — 'మంతరము'లోని తకారోత్తరవర్తియైన అకారము లోపింపఁగా 'ఉంగరము' 'ఉంగ్రము' వలె 'మంత్రము' అనురూపము సిద్ధించును.)

1. ప్రసవోపాయము.

(చూ మంత్రసాని.)

2 ఇంద్రజాలము. కనుకట్టు విద్య

(చూ మంత్రకాఁడు.)

జః మంత్రకాఁడు, మంత్రసాని.

మంత్రము సం. వి. అ. పుం. 1. వేదము. (ఇది ఋక్కు. యజుస్సు, సామము, అధర్వము, అను నాలుగువిధములు గలది). 2 వేదభాగము, (బ్రాహ్మణేతర వేదభాగము.)

3. (తంత్ర.) కొందఱుదేవతల అనుగ్రహమును సంపాదించుటకై జపింపఁదగిన మంత్రము.

4. గూఢభాషణము (కే. ని).

5. ఆలోచన

మంత్రవిదుఁడు సం. విశే. (దే.) — మంత్రదర్శి

మంత్రసాని — మంతరసాని వి. (√మంత్రము) ధాత్రిక.

గీ. అవని నపుడు నవోదితుం డైనయట్టి, మను
నకుం గుసుమర్తు వన్మంత్రసాని, బొడ్డుఁ గోసిన
కొడవలివోలె విరహి, దారకం బయ్యెఁ గింశుక
కోరకంబు. ఆ. ము, 5 112

గీ. అమరు నవ్వీట నన్నపూర్ణాభిధాన, మదన
మాయామహాస్థాని మంత్రసాని, దానితో మాట
లాడి చూతము విచార, మేల యని వేళ గని దాని
యింటికడకు. శుక. 1. 428,

మంత్రాంగము సం వి అ న మంత్రిత్వము, తంత్రము (శ ర.)

మంత్రి నం. విశ (న్. జీ. న్) 1 బుద్ధిమంతుఁడు, తెలివిగలవాఁడు 2. వేదములు బాగుగాఁ దెలిసినవాఁడు.

వి. న్. పుం 1 సచివుఁడు, ప్రెగడ, 2 మాంత్రికుఁడు, గారడివాఁడు.

మంత్రించు నం అ. క్రి. మంతిరించు, మంత్రోచ్చారణము సేయు.

సీ. మూలమంత్రాక్షరంబుల భూతి మంత్రించి
పుండ్రకములు ఫాలమున ధరించె... కాశీ 1. 39

కం. మంత్రపరీక్షార్థం బభి, మంత్రించితిఁ గాని దేవ
మదనక్రీడా, తంత్రంబుఁ గోరి చీరను మంత్రించిన
తప్పు సైఁచి మరలు దినేశా. భాగ. 9 718.

మంత్రితము నం. విశ. (అ. ఆ. అ.) 1 ఆలోచింపఁబడినది. 2 సలహాచెప్పఁబడినది. 3. చెప్పఁబడినది, పలుకఁబడినది. 4. మంత్రింపఁబడినది. మంత్రములచేఁ బవిత్రము చేయఁబడినది. 5. నిశ్చయింపబడినది.

వి. అ. న. సలహా.

మంథగిరి నం. వి. ఇ. పుం. మందరపర్వతము, కవ్వపుఁ గొండ.

మంథగుణము నం. వి. అ. పుం. మంథరజ్జువు, కవ్వపుఁద్రాడు.

మంథజము నం వి. అ. న. నవనీతము, వెన్న.

మంథదండ(క)ము నం. వి. అ పుం, కవ్వము

మంథనఘటి నం. వి. ఈ. స్త్రీ. మజ్జిగ చిలికెడి కుండ.

మంథనపర్వతము సం. వి. అ పుం. కవ్వముగా నుపయోగింపఁబడిన మందరపర్వతము.

మంథనము నం. వి. అ. పుం. కవ్వము. న 1. మథించుట, తరుచుట, చిలుకుట, 2. రాపిడిచేత నగ్నిని రాఁజవేయుట.

మంథని సం. వి ఈ. స్త్రీ. మజ్జిగ చిలికెడికుండ.

మంథము నం వి. అ. పుం. 1. మథించుట, తరుచుట, క్షోభపఱుచుట. 2. చంపుట, నశింపఁజేయుట. 3 పానకద్రవ్యవిశేషము. 4. కవ్వము, మంథదండము. 5 ఆతపము, ఎండ. 6. కిరణము 7 నేత్రమలము, కంటిపుసి 8. రాపిడివలన నగ్నిఁ బుట్టించెడు సాధనము 9 ఒకదినుసు జింక.

మంథర నం వి ఆ స్త్రీ. కైకేయియొక్క దాసి

మంథరము సం. విశ. (అ. ఆ. అ.) 1. మందమైనడి. 2 బుద్ధిలేనిది, జ్ఞానశూన్యము, జడము. 3 పెద్దది, విశాలమైనది. 4. వంగినది, వక్రమైనది.

వి అ. పుం 1. ధననిధి, ధనాగారము. 2 బలము. 3 క్రోధము. కోపము. 4 అప్పుడు చిలికిన వెన్న 5. కవ్వము 6. బాధము 7. ఫలము. న కుసుంభము, కుంకుమపువ్వు

మంథరుఁడు నం విశ. (అ. ఆ అ,) సూచకుఁడు

మంథరువు నం వి ఉ. పుం. చామరము వీచుటవలనఁ గలిగినగాలి.

మంథవిష్కంభము నం. వి. అ. పుం. తరికంబము, చల్లరాడు (వై ని.).

మంథానకము నం. వి. అ. పుం. తృణవిశేషము.

మంథానము సం. వి అ. పుం. 1. కవ్వము. 2. ఆరగ్వధము, రేల. (వృ. వి). 3. మందర పర్వతము (కల్ప).

మంథి నం. వి. న్ పుం. 1, సూర్యుఁడు· 2. చంద్రుఁడు. 3 రాహువు. 4. ఒకానొక సోమపాత్రము (కే. ని.).

మంథిని నం. వి. ఈ. స్త్రీ. మజ్జిగ చిలికెడి కుండ.

మంథోదధి సం. వి ఇ. పుం. క్షీరసముద్రము, పాలవెల్లి.

మంద వి. (క. మందె. త. మందై) 1 ఆవులు మున్నగు పశువుల సమూహము, కిలారము

ద్వి. నీవు నీచేముష్టి నిజశక్తి మెఱసి, యొంటఁగ వేసితి వీలోనిపసుల, మంద నీకె య టన్న మది సంతసిల్లి. రం. రా. అయో. 108 పా. 2 పం.

గీ. మందగతి గున్కె వృషభముల్ మందపిఱుఁద. ఆము 4. 169.

చం గొఱియలమంద యాఁబసులగుంపు కృషిక్రియ దుక్కి టెడ్లదొడ్డి... వేం. పంచ. 1 586

ఉ. గొల్లలనాయఁడై పరగు కుంభకుమంద నదేమి వింతయో... నీలా. 2. 54.

2. ఆవులు మున్నగు పశువులసమూహ ముండు గోష్ఠము.

ఆ తనియ మేసి నీరు ద్రావి మందకు వచ్చి, సౌఖ్య మెసఁగఁ బసులు శయన మొంది, యుండ... భార, అను. 3 5., 3. 8

ఆ. ఆలమందనుండి యది మఱునాఁడు ప్రత్యూష వేళఁ దాఁ గరిప పూర్ణ, వేణుపాత్ర మీఁద వెల యఁ బం డిడుకొని, యాత్మ గేహమునకు నరుగు నపుడు... విక్ర. 3. 18.

3. గొల్ల పల్లె, వ్రేపల్లె, ఘోషము.

సీ. కంసుపంపున బాలఘాతిని పూతన పల్లెల మందలఁ బట్టణముల...భాగ. 10 పూ, 212, 145.

ఇ మందకట్టు. మంగకాఁడు, మందగుది, మంద గొను. మందపట్టు, మందపిచ్చుక. మంద ప్రోయాలు, మందవాఁడు.

మందకట్టు అ. క్రి. (మంద+కట్టు) పేఁడ మున్నగు వానిచే సత్తువ కలిగించుటకై ఆవులు, మేఁకలు మొదలగు వాని మందలను రాత్రులందు పొలములలో నిలుపు.

(వ్యవ.) మందకట్టినందున ఆపొల మీయేఁడు బాగుగా పండినది.

వి. (త. మందై కట్టు.) గొల్లపల్లెలవారు చేసికొను కట్టడ, నియమము, ఏర్పాటు (శ. ర).

మందకాఁడు విశే. (√మంద) పశువుల మందను గాచువాఁడు

ద్వి ... సిద్ధ, రామునిబంటో చేరమమందకాఁడో. పండితా పురా 156. పా.

మందగరడ వి వన్యమృగవిశేషము (ఇది పిల్లిం బోలి పిల్లికంటె కొంత యొ మ్మయియుండు శునకశతం బులకఅపుల మిసిమింతముగాక మలఁగి మలఁగి వానిం గఱచుచుఁ బాఱుఁ గాని నేలం బడదు. వేఁటకాండ్రు కడు ప్రయాసమున బడియల నడిచి కూల్తురు) చి. ని

మందగామి సం. విశే. న్. నీ. న్ మెల్లగా నడచువాఁడు, నడకలో మందత్వము గలవాఁడు.

మందగించు-మందగిల్లు అ. క్రి. (సం. మందః, ఇది 'కోపగించు' వంటిది.) మందమగు, తగ్గు.

ఉ. ... యానముల్, వేమఱు మందగించెఁ గడు వృద్ధి భజించెను గొను ... హంస 2 93.

(వ్యవ.) ఆఁకలి మందగించినది. ఈ సంవత్సరము ధాన్యపుధర మందగించినది.

మందగిల్లు(లు)-మందగించు అ. క్రి (సం. మందః) మంద మగు తగ్గు.

(వ్యవ.) ఆయాసముచే ఎద్దునడక మందగిల్లినది. సరకులధర లన్నియు నిప్పుడు మందగిల్లుచున్నవి.

మందగుఁడు సం. వి. అ. పుం. శని.

మందగుది వి. (√మంద) పశువులు కాలీడ్చుకొనుచు నడచు నొకవిధమైన కుంటినడక.

(ఇది పశువుల దుర్లక్షణములలో నొకటి.)

గీ మందగుది తెప్పగొరిసెలు మక్కరోండ్లు, బర తుమురుకొమ్ములును మోటుబర్లు తడక, వాటు తెరడొక్క మిడితోఁక వేటుగాళ్లు, నేరుబాసిన యొక బీదయెద్దుఁ జేరె. హంస 5. 31. ముద్రి పా.

(పుప్పిగొరిసెలు. శ. ర. పా.)

మంద(లు)గొను అ. క్రి. (√మంద) మందగాఁ గూడు, గుంపుగూడు.

కం ఇచ్చోఁ బచ్చిక మేసిన, విచ్చోఁ ద్రావినవి తోయ మేఁగిన విచ్చో, నిచ్చోట మందగొన్నవి, యిచ్చోఁ బాసినవి జాడ యిదె యిదె యనుచున్. భాగ 10. పూ 504

కం. అందలములు గుఱ్ఱంబులు, స్యందనములు భటులు భద్రసామజములు బల్, మందగొని తొలఁగఁ ద్రోయుచు, సందెందును లేక దొడ్డ సందడి యయ్యెన్, కుచేల. 3. 7.

చం నలిఁ గమలాననల్ మృదునినాదములన్ వెడ దొక్కుఁ బల్కులన్, సొలవక చిల్కలన్ వెడలఁ జోఁపునెలుంగులుఁ దమ్ముడాయ రాఁ, బిలుచుట గాఁగ నాచిలుక పిం డనిశంబును జేలలోన మం, దలుగొని పాయకుండు మదిఁ దద్వచన శ్రవణాభిలాషులై, కు. సం. 7. 928., శుక 2. 342.

మందట వి. 1. వ్యవహారము.

సీ. మందట యనఁగను మందిలిం పనఁగను, వ్యవహారసంజ్ఞ లై పరఁగుచుండుఁ. ఆం భా 1. 113.

(క.) తగవు, వివాదము.

ఉ. ... మా, మందట మాన్పి యి ట్లనిరి మానుగఁ బా రనుకూలశత్రులై. దశకు 5. 45.

చం. మనముల సమ్మతించి తమమందట నాసభవారు తీర్చి చె, ప్పినగతిఁ జేసిరి .. నా పంచ. 1. 551.

(సమీపము అని శ. ర మఱుమాటన కాసభవారు ముద్రి. పా.) భార. అను. 2. 423

(చ.) కలహము, జగడము.

సీ. మనకు వేల్పులకును మందట లేకుండఁ బంచి పెట్టెద నని పడఁతి పూనె ... భాగ 8. 220

2 ఉడుకువ, ఊఱట, నిర్వ్యాపారత్వము. (అడఁకువ అని శ ర.)

మ. విను కుంభాండ యనేకకాలము మహావీరాహవప్రౌఢి పెం, పునఁ గ్రీడింపఁగ లేక నాదగు భుజంబుల్ మందటం బొందినన్ హరి. 7. 32

(శ. ర పా. భుజంబుల్ ముచ్చటం బొందినన్. ప్రాఁత ముద్రి. పా. భుజంబుల్ మూదటం బొందినన్. నూతన ముద్రి పా.)

జ మందటిల్లు.

మందటము సం వి అ పుం. పారిభద్రము (వృ వి.). (వాచ, కల్ప.).

మందటిల్లు(లు) అ. క్రి (√మందట.) 1. ఉడుగు, నిలిచిపోవు, క్షీణించు, తగ్గు

(కల్లుత్రాగిన స్త్రీలవర్ణనము)

సీ అసితోత్పలములపై .. కలహంస పదువులు గాళ్లందుఁ దొడరెనా మట్టంపు నడపులు మందటిల్లె కు. సం. 9. 332.

చం చెలియలియిల్లు మందటిలఁ జేసినదోషమునద్వసూత్కరం, బులు గిలుబాడ నైన యఘమున్ బహుచక్ర విమర్దనంబునం. గలిగిన దుష్కృతంబుఁ దొలఁగన్ భృగుపాత మొనర్చెనో యనన్ గలువల ఱేఁడు వ్రాలెఁ దుదిగట్టుననుండి కలావిహీనతన్ చంద్ర. 4. 140.

కం గందపు మ్రాఁకుల కురుఁజుల, సందులనుం బూల చేలువ చేప్పం ములుగాఁ, బొందింపఁ గ్రమ్ము చీకటి, మందటిలెన్ మేలుకట్టు మానికములచేన్. యయా. 4 81.

2 మిన్నకుండు, ఊరకుండు.

కం చేనుచో వాకిటి పెద్దలు, గని దిగ్గున లేచి రాజు గా రిట వేరే, యని కొదుకుచు నట లేకుం, డిన నే మాయె నని మందటిలఁ బల్కి తగన్. సారంగ 2 34

3. మెండుకొను, అతిశయించు

సీ. మే లుప్పరంబు తుమ్మెదమందరొద మందటిలు పొదల్ దూఱుచోఁ గలువకంటి ... చంద్ర. 3 148.

మందడి వి. (సం మందురా బ మందడులు, మందటులు, మందళ్లు, చూ. మందడీఁడు)

1 అశ్వశాల, లాయము.

ద్వి. ఈ రేయి మందడి యెల్ల మై మఱచి, తారు నిద్రించు నత్తఱిఁ జిచ్చు వెట్టు, మీ వాజిశాలల

సీ ఆపొలఁతియు దాఁచి యాపండు తనతోడ,
నూని కూడెడు మండడీని కిచ్చె ...

ద్వా 1. 88.

మందనము సం. వి అ న. 1 స్తుతి. 2 మోదము 3 గతి 4 మదము 5. స్వప్నము. (కే. ని.)

మందపట్టు వి (మంద + పట్టు) గోష్ఠము, పశువు లుండెడుచోటు.

ద్వి మడి తోఁట కళ్లంబు మందపట్టనెడి, యడి
యానఁ బోకార్చ యంతటఁ బోక

ద్వి హరిశ్చ. పూ 519

మందపఱుచు. మి స క్రి మందపడఁజేయు, క్షీణింపఁజేయు

గీ మానుషాకారరుచికోటి మందపఱిచి, య
నఘు యే మన నేర్తుఁ గృష్ణాభిధాన, లోకబాం
ధవుఁ డుత్తమ శ్లోకమూర్తి, మించుతేజంబుతో
నస్తమించె నయ్య

భాగ. 3 83.

మందపిచ్చుక. వి (మంద + పిచ్చుక) మందతోఁ గలిసి యుండుపిచ్చుక, చటకవిశేషము

(ఖంజరిటము శ. ర నల్లని తలయును తెల్లని రొమ్మును గల యొకవిధ మైన చిన్న పక్షి. (బ్రౌ)

మందప్రోయాలు వి. (మంద + ప్రోయాలు) గొల్లపల్లెలో నుండు స్త్రీ, గోపిక

గీ. మంద ప్రోయాండ్ర గూరిమి మ్రానిపండు...

పాండు. 2. 14.

మందభాగి సం విణ (న్ సీ న్.) మందమైన యదృష్టము గలవాఁడు, అదృష్ట హీనుఁడు, దురదృష్టవంతుడు.

మందభాగ్యుఁడు సం. విణ (అ. ఆ అ.) అదృష్ట హీనుఁడు, దురదృష్టవంతుఁడు.

మందము వి. పరిపుష్టి, బలుపు

చం ... గొరిసెలయందముం గుఱుచేకొమ్ముల
చేందము వెన్నుమందమున్, ... హరువగు
కామధేనువు .. దశా. 2 224.

విణ 1. స్థూలము, లావైనది

ద్వి. నడుము మందం బాయె నాభి గన్పడియె.

ద్వి. నల. 3 22.

2. దళసరి యైనది

(వ్యవ.) ఆ బల్ల మందమైనది. ఈ బల్ల పలుచనైనది

మందము సం వి. అ. పుం. 1. ఒకానొక హస్తి జాతి (మే ని). 2. ప్రలయము 3. తోడు పెట్టఁగాఁ గలుగు నొకవిధమగు వికారము గల దధివిశేషము (వై. ని.)

మందరమణి సం వి. ఇ. పుం. ఈశ్వరుఁడు. (వై ని).

మందరము సం విణ (అ. ఆ అ) 1 మందమైనది, మెల్లగాఁ బోవునది 2. పెద్దది, స్థూలమైనది.

వి అ పుం. 1. మందర పర్వతము. కవ్వపుఁ గొండ, అమృతమునకై క్షీరసముద్రము మథింప దేవదానవులచేఁ గవ్వముగాఁ నుపయోగింపబడిన కొండ.

2 ఎనిమిది పేఁటలుగల ముత్యాలహారభేదము (వై ని.).

3 స్వర్గము. 4. అద్దము. 5 ఇంద్రుని యుద్యాన మందలి మందార వృక్షము

మందల^{1} వి (మను^{1}+తల^{3} దీని మూలరూపము 'మనుదల') మనుగడ, జీవనము; ప్రాణము.

(ఇది విడుచు ధాతువుతోఁ గూడియే ప్రయోగములలోఁ గానవచ్చుచున్నది. చూ. మందల విడుచు)

మందల^{2} వి (మను + తల^{3}.) 1. మేర, హద్దు

కం. అందల మందల లేకిపు,డందల మందలయి
యున్న వయ్య మెకంబుల్ • చెందామర కొల
నివలెన్, డెందేప లవేమి సెప్ప దేవుఁ డెఱుంగున్.

సారంగ. 1. 67.

2. సమీపము

చం. చలిమిరి గాడ్పుచే నెగసి సన్నపు సుళ్ల గుఁ
చాకసంపు మం,దల వికసిల్లెఁ బుప్పొడులు దట్ట
ముగా ... యయా. 4. 10.

3. తెరువు, మార్గము, తెఱఁగు, విధము.

వ పెద్ద ప్రొద్దు దద్దయుం దలపోసి కర్జంబు మందల యెఱుంగక కొందలం పడుచు ... భాగ. 10 పూ. 532 ...

వ. వసుదేవుఁడును బ్రదుకు మందలఁ గంటి ననుచు సుందరియుం దానును మందిరంబునకుం బోయి డెందంబున నానందంబు నొంది యుండె. భాగ 10 పూ. 43

మందలవిడుచు స. క్రి. (మందల + విడుచు) జీవముతో వదలు, (ప్రాణములతో విడిచి పెట్టు.)

సీ... నాగాయుతప్రాణు ననిల నందనుని బాడు,
దలఁబట్టి సహదేవుఁ బులుకన మర్దించి మందల
విడువఁడే మాయలాని ...

భార. కర్ణ. 1. 42.

చం. పలుకులువేయు నేఁటికిఁ గృపాపరశాస్తి
దక్క వీని మం,దలవిడు నాకుఁ గాన్నృపతిధర్మ
విచక్షణ పుణ్యవీక్షణా ...'

నిర్వ. 7. 68.

సీ ... అమరవిభుని, కరుణ మందల విడిచి
విక్రమము మెఱసి. నృసిం. 2. 116.

కం శ్రీపతి యానతి యి,చ్చిన మందల విడిచె
నతని సిద్ధవిభుఁడు వాఁ,డును గులగులలై
లావగ, లిన మై విదిలించు కొనుచు లేచెఁ
గిదుకుచున్. పాండు. 4. 297

మందలించు స క్రి. (√మందల^2) 1. చెప్పు; నిర్ధారణ చేసి చెప్పు.

గీ ఇంత యలుకకుఁ గారణం బిది యటంచు,
మందలింపుము నాయాన మందయాన ...

రాధికా. 4. 48.

(శ. ర. పా 'మదిఁ దలంపుము' ముద్రి. పా)

కం. ఏ మంద మేమి సేయుద, మేమం దని
మందలింత మే మందమొ యిం, దేమందయాన
నడుగుద, మే మందఱ మనుచుఁ దరళ
హృదయాంబుజలై. వసు 3 181.

3. అజ్ఞాపించు

గీ. మంద గొందల మంద నమందవృష్టిఁ,
గ్రందుకొనుఁ డంచు నింద్రుండు మందలింపఁ...
జలధరములు భాగ. 2. 184.

ద్వి. మనసులోఁ దరయంగ మందలించినను,
చేను నెట్లు పట్టె మంచెము మీఁద నుండ.

పండితా. పురా 110 పా

3. చీవాట్లు పెట్టు, తర్జించి బోధించు

(వ్యవ.) నీ కొడుకును నీవు మందలించినఁ గాని వాఁడు పెంకెచేష్టలు మానఁడు.

4 హెచ్చరించు

ద్వి. నీవును దేవమునిశ్రేణిఁ గలసి, వే వచ్చి
నను జేరి వేఁడుచున్నపుడు, మందలించెదఁ గాక
... విష్ణు. పూ. 3 (శ. ర.)

5. మనవిచేయు, విన్నవించు.

గీ ఎన్ని యుపచారములు చేసి రిందు వదన
అన్నియును జూడ మునుపటికన్న మిగుల,
బాధకము లయ్యె దయలేని ప్రభువుతోడ,
మందలించిన మనవుల చెందమునను.

అని 3 25.

6. పృచ్ఛించు, అడుగు

వ నేఁడు పండువకు మీయక్కల బావలఁదోడి తెచ్చితివే యని మందలింత మని యందఱు గుమిగూడి వారి యింటి కరుగుదెంచి,

చెన్నబ 3. 188.

7. తలఁచు, పాటించు

సీ. ముక్తకంచుక మస్తముక్తా ఫలంబుల మంద
లింతురు గురివెంద లట్లు. కాశ. 3. 4.

మందలింపు వి. (√మందలించు) మందలించుట వా.) .

2. వ్యవహారము.

సీ. మందట యనఁగను మందలిం పనఁగను
వ్యవహార సంజ్ఞయై పరగుచుండు ...

ఆం. భా. 1. 113.

మందవాఁడు వి. (√మంద.) గొల్లవాఁడు, గోపాలకుఁడు.

సీ. వడిఁగూడి పాలకావళ్లు దేరఁగ మంద
వాండ్రను బోరిగొని వచ్చె నేఁడు ...

హరి. పూ. 6. 9.

మందవిసర్పి సం. వి. న్. పుం. మెల్లఁగా ప్రాకుఁనది — యూక, పేను (కే. ని.).

మందస(ము) — మంజస వి. (సం. మంజూషా. ప్రా. మంజూసా.) పెద్ద పెట్టె; పెట్టె.

మ ... మదీయపుత్రిఁ బ్రమదం బెసార నే
నిచ్చెద, నమ్మృడుబాణాసన మున్నమఁదస దగ
న్వేతెండు మీ రేఁగి యిక్కడకు ...

భా. రా. బాల. 675.

ద్వి. తటుకున నరిగి మందసఁ బట్టుఁ డనుచు.

నవ. 3. 147 పొ. 9 పం.

ద్వి. క్రతుశాల దున్న నాఁగటి చాలులోన,
నతులితంబుగఁ జ్వాలువం దొప్పు మిగిలి, మంద
సంబును రాఁగ మది నుబ్బి చూచి, మంద
సంబును నేను మమతఁ దీయంగ ... రం. రా.
బాల. 63 పొ. 7 పం., 65 పొ. 19 పం.

గీ. పదిలముగ మందసమువందు బరణిలోన,
నునిచి దాఁచిన దాన మీ యుంగరంబు ...

కాశీ. 4. 105.

కం. వ్రాయించి మందసమ్ముల, రాయల్ ధరి
యించు నాభరణ వస్త్రతతుల్ ధీయుత్తనుంచి
పంపె శు,భాయత్తత భటులఁ గూర్చి యప్పా
త్రులకున్ ...

కృష్ణ. 3. 105.

చం.... కన్యకామణిన్, వవధిపరీత యై పొదలు
వాహినిలో నొక మందసంబునం దునిచి రయం
బునన్ వెడల నొత్తుట నీతి యటంచుఁ దెల్పి
నన్ ...

శుక. 1. 371.

సీ ... మంజూష తవరారు మఁదస మన ...

ఆం. భా. 2. 297., నీలా. 3. 66.

మందసతి మి. వి. మందప్రోయాలు, గోపిక.

గీ మరులు గొలిపితె గోవింద మందసతుల ...

ఆము. 5. 67.

మందసానము సం. వి. అ. పుం. 1. అగ్ని. 2. ప్రాణము, 3. నిద్ర, 4. సూర్యుఁడు. 5. చంద్రుఁడు, 6. హంస, 7. జీవము. (కే. ని)

మందసానువు సం. వి. ఉ. పుం. 1. స్వప్నము, 2. జీవుఁడు.

మందహాసము సం. వి. అ. పుం. చిఱునవ్వు (శ. ర.).

మందాకము సం. వి. అ. పుం. 1. ప్రవాహము. 2. స్తోత్రము.

మందాకిని సం. వి. ఈ. స్త్రీ. 1. గంగానది. 2. ఒకానొక నది. 3. (ఛంద.) ఒకానొక వృత్తము.

శ్లో. ననరరఘటితా తు మందాకినీ. (కల్ప.)
4. అఱువదేండ్ల యాఁడుది.

(శ. ర. మాత్రము.)

మందాకు వి. (మందు + ఆకు) మందునకై యుపయోగించు ఆకు; ఓషధి.

గీ. బ్రహ్మ పిడిచిన మందాకు పసరవంగ ...

ఆము. 2. 8

మందాక్రాంత సం. వి. అ. స్త్రీ. (ఛంద.) వృత్తభేదము.

మందాక్రాంత. మందాక్రాంత న్గిరిశవిరతుల్
మభ్నతాగగాణంబుల్.

అప్ప. 4. 226 పొ.

మందాక్షము సం. వి. అ. న. లజ్జ, సిగ్గు.

మందాగ సం. వి. ఆ. స్త్రీ. శ్రవిష్ఠ, ధనిష్ఠర్క్షము. ధనిష్ఠా నక్షత్రము (వై. ని.).

మందాగ్ని సం. వి. ఇ పుం జఠరాగ్ని మందమగుట, అజీర్తి.

విణ. (ఇ.) అజీర్తి గలవాఁడు.

మందారము వి. మోడము, మేఘావరణము.

గీ ... మోడ, మనఁగ మందార మనఁగ మేఘా
వృత్తి దగు ... అం. భా. 1 71.

మందారము సం. వి. అ. పుం. 1 ఇంద్రుని నందనోద్యానమందలి యైదు వృక్షములలో నొకటి. భూలోకమందలి యొకానొక వృక్షము. 2. అర్కవృక్షము, జిల్లేడు, 3. దత్తూర వృక్షము, ఉమ్మెత్త

న. అరవిందము. (కే. ని)

మందారువు సం వి. అ పుం. కల్పవృక్షవిశేషము (విల్యమ్సు).

ఉ. మేరువు గాంచె ... నిత్య సేవనరసవ్యసన
భ్రమదజ్జబంధుమం, దారువు దివ్యధామ యుత
దారువు సౌరభవర్ణమేరువున్.

హరి, పూ 5 11.

మంది వి, (క మంది) 1. జనము, జనసమూహము

ఉదా వేయిమంది, కొంతమంది, అంతమంది మొ

ఉ అంతటఁ గొంతఁ బెందెరువునం దరుదెంచు
పిఱిందిమంది ... ఆము. 6 84,

సీ తెఱగంటి చెలిమంది నెఱచిత్తరులఁ జెంది
రహిఁజెందు మణి మందిరములయందు ...

ఉ. రా. 6. 173.

ద్వి నందడింపుచున్న జనుల వీక్షించి, మంద
స్మిత ముఖారవిందుఁడై యంత, నందంద తా
హస్తనయన సంజ్ఞలను, మందియు ల్వణఁచి
సమాధానపఱచి.

పండితా. మహిమ. 252 పు.

గీ ఇరులు గవియుచు నేరాళ మెట్ట యెదుర,
నల్లనల్లన నేతెంచె నల్ల మంది, గరిమ నానా
కపతుల కాకాళవీధి, గదిలి యెదురుగ వచ్చెనో
కాక యనఁగ.

నైష, 7. 39.

సీ .. మంది యం చన నగు మనుజవితతి ...
అం. భా 2 103.

సా మంది యెక్కువైన మజ్జిగ పలచేన

2. పరివారము, బలగము.

ఉ. తప్పుగణించి కా దొరలు దండన సేయుదు
రొద్దివారి వా, తప్పున కల్గిమంది గల దాన వటం
చును మారుతూపులం, గుప్పితి వీవు నీచెలులఁ
గూడి. ఉ. రా. 6. 105

సీ అంత కంతకు మంది నధికంబుగాఁ గూరుఁ
కొని తెరువులు గొట్టుచును ...

పరమ. 4 196

ఉ ... సిరిఁ గన్నతండ్రి దా, మన్ననఁ జేసి
పంపి తనమందిఁ గనుంగొని రాముఁ డిట్లనున్.

యయా. 3. 32,

3. కాలుబలము, పదాతిసేన, సేన.

(శ. ర , బ్రౌ.)

ఉ. మంది గుఱ్ఱాలు నేనుఁగులు మావతులున్
దొర లెన్నఁ బెక్కురై, క్రందుగఁ గూర్మితో
నెదురుగాఁ జని పౌజులు దీర్ప ....

యయా. 4. 155.

గీ ఎచేటఁ జూచిన బల్లెంబు లీఁటెగములు,
గలుగు రాయలదళ మెల్లఁ గలయ నెంచి,
యుదయగిరిచెంత నుదయించె నొక్క వింత,
యనుచు దుర్గములో మంది యళుకుఁ జెంది

కృష్ణ. 3. 55.

మందిగండ్రలు వి. బ ధాన్య విశేషము.

సీ. మందిగండ్రలు నాగమల్లెలు తీఁగెమల్లెలు
కృష్ణనీలాలు వెలువడాలు.

గీ. ఆది యగు పేర్లు గలుగు వడ్ల తని యుంట
నుండు శతకోటి బారుపు లొక్కదినుసు ...

హంస 4. 128.

మంద్రిమ సం. వి. న్. పుం 1. మాంద్యము. మెల్లఁదనము, 2. అవివేకము, తెలివితక్కువ.

మందిరపశువు సం. వి ఉ. పుం. మార్జాలము, పిల్లి. (కల్ప., విల్యమ్సు.)

మందిరము సం. వి. అ. న. 1. గృహము, ఇల్లు, 2. దేహము, శరీరము. 3. పట్టణము, పుం 1. సముద్రము 2. తొడ. 3. జాను పశ్చాద్భాగము.

మందీభవించు సం. అ. క్రి. మందగించు, తగ్గు

వ. అని యదృశ్యరూపం బైన భూతంబు రతీదేవి మరణవ్యవసాయబుద్ధి మందీభవింపం జేసె ... హార. 3. 97.

మందు వి. (క. మద్దు. త. మరుందు) 1 ఔషధము, వ్యాధినివారణ సాధనము సూర్యోదయ వర్ణనము.

సీ. చక్రవాకములకుఁ జల్లఁగా మందుఁ ద్రాగించిన చేంద్రంపు గిన్నె యనఁగ . ఉ. హరి. 3 86.

గీ వేల్పులకు మ్రొక్కి వెజ్జులవెంటఁ దిరిగి, మంత్రవాదుల రప్పించి మందు లరసి, కొడుకు వేఁడు జేమిటఁ దీర్పఁ గూడకున్నఁ. బుడుకు వేఁదులు గొన్నాఁడు పుడమిఱేఁడు. విక్ర. 3. 107., 1.138.

1. వశ్యౌషధము, వలపుమందు, వశీకరణ సాధనము.

చం మన కనురక్తి హెచ్చనిదె మందని కంఠముఁ గౌఁగిలించి నిక్కిన ఫణిరాజవల్లి యొటిఁగింపఁగనో యన ...ఆము. 1. 70.

మ. ... నేఁడు చింత్రాంగి మందులు నీకుం దలకెక్కె నాఁ బరవశాత్మల్ గారె కామాతురుల్ ... సారంగ. 3. 68. శుక 4. 40.

3. విషము, విషపదార్థము.

(వ్యావ.) మందులవాండ్రు మందు పెట్టి కాకులను జంపుదురు.

(వ్యావ.) ఆమె మందు పెట్టి సవతిబిడ్డను జంపినది.

4 దీనిషష్ఠ్యేకవచనమైన 'మందునకున్' అనునది కొన్నిపట్ల 'లేశ మైనను' 'ఎంత మాత్రము'ను అను నర్థమిచ్చును. ఈ యర్థమున దీనికి వ్యతిరేకార్థక క్రియ తోడనే ప్రయోగములు కానవచ్చు చున్నవి.

చే.... ఉ. మ్మలికయు నుబ్బు నాదు మది మందునకైనను లేదు వాసవా భార. శాం. 4. 395

గీ. అతఁడు దిరుగని యూరును నతనిచేత, నడుగఁబడని మానవుడును నతఁడు చొరని, తోఁటయును జూడ లేదు మందునకునైన, నగవు గాదిది నిక్కమానట్టునందు, భోజరా. 2. 5.
మ ... పంకేరుహా, ననఁ గీర్తింపని లేమ మందునకునైనం గాన మూహింపఁగన్. కాశ. 1. 32, కేయూర 3 161.

5 ఉపాయము. వెరవు

చం .. అవిమొన దేవదానవుల కైనను గెల్వనశక్య మిమ్మహాత్ముని నొకమందు సెప్పెద సుతున్ హతుఁడయ్యె ననంగ విన్నయం, తనయితఁ డాయుధంబు దిగఁద్రావి యచేష్టతఁ బొందు నప్పుడీ,తనిఁ బరిమార్చవచ్చు. భార. ద్రో. 5. 305.

దండకము... నీమౌళిమీఁదన్ సంధాబిందువుల్ బిందునానందకందంబు నీక్షించి సాక్షాత్పరిజ్ఞానముంగా విచారింపలేమిం జుమీకొంద ఱప్రాజ్ఞతం జందురుండందు రామందులందెల్ల నేమందులున్ లేవు ... వరాహ. 6. 91., భార. కర్ణ. 3. 140.

6. ప్రతిక్రియ, ప్రతీకారము.

ఉ మాయలు గల్గు దుష్టులకు మాయపుభంగులె మందు గాక ని,ర్మాయత నుల్లసిల్లెడు పరాక్రమలీలలు గొల్పునెట్లు ... భార. శల్య. 2 52.

కం. వినుము పురాతనజన్మం,బునఁ జేసినయట్టి కర్మములఫలములు ప్రాజ్ఞుని నైనఁ బొందు వానికి. మనుజేశ్వర మందు ధైర్యమహిమయ చుమ్మీ ... భార. శాం. 4 14.

7. నిదర్శనము, కారణము.

కం. ఇది నిక్కంబగు నేనియుఁ, దుది నీవుం
బాండవులును దురితరహితులై, ముదమందఁ
జూడఁ గనియెద, నది దీనికి మందు సువ్వె
యంబుజనాభా. భార. ఉద్యో. 3. 194.

శ్లో. తేన సత్యేన కృష్ణత్వాం,హతామిత్రంశ్రియా
వృతం, అస్మాద్విముక్తం సంగ్రామాత్,
త్పశ్యేయం పాండవైస్సహ. సం. భార.
ఉద్యో. 90 61.

8 సురేకారము గంధకము మున్నగువానితోఁ జేసి తుపాకులు బాణసంచు మొదలగువాని కుపయోగించు నొకవిధమైన చూర్ణము. ఆగ్నేయ చూర్ణము.

వ్యావ. మందు సరిగాఁ జేయక పోవుటచేత మతాబు బాగుగా కాలలేదు

వి. దుర్లభము, అరిది.

సీ .... కూడు దానఁ గలిగె, నేని కూరగుట
మందు ... ఆము. 4. 127.

నల్లమందు — నల్లగానుండు ఒక విధమైన మాదక ద్రవ్యము, అహిఫేనము

వ్యావ. చీనా దేశస్థులు నల్లమందెక్కువ వాడుదురఁట.

నీలిమందు — నీలి మొక్కలనుండి తీయు నీలిరంగు గల యొకానొక ద్రవ్యము

వ్యావ. చాకలి బట్టలకు నీలిమందు వాడును.

మందుతోఁగూడిన కొన్ని లోకోక్తులు '

సా. పెరటిచెట్టు మందునకు రాదు. (అతి పచితములగు వస్తువులయెడ ఆదర ముండ దనుట).

సా మందన్న మాయ మగును (ఎట్టి సులభ పదార్థమైనను గావలసినప్పుడు దొరక దనుట.)

సా. మనోవ్యాధికి మందు లేదు.

సా. మానినది మందు, బ్రతికినది యూరు.

సా. మందన్న మ్రా నెల్లఁ దెచ్చుట. (మందునకై వేరో, ఆకో, పువ్వో కొంచెము తేక చెట్టంతయుఁ బెఱికి తెచ్చుట; కొంచెము గావలసియుండఁగా నంతయుఁ గొనివచ్చుట .)

మ... మది నీర్ష్యాక్రోధముల్ సందడిం, ప
విరం బోక ద్రుమంబు కైకొని పతి న్మందన్న
మా నెల్లఁ దే, నవధిం బెట్టిన సత్య వీ వహహా!
కావా? భామినీ నావుడున్. ఆము. 5, 74

సా. మంచివానికి మాటాడమియే మందు (యోగ్యునకు మాటలాడకుండుటయే పెద్దశిక్ష.).

మందులగట్టు — మందుచెట్లుండు పర్వతము, ద్రోణపర్వతము

గీ. అప్పు డెలుఁగులరాయని యానతి గొని,
గాడ్పుకొమరుఁడు మందులగట్టు దెచ్చి, కోఁతి
మూఁకల మనిపె... అచ్చ. రా. యు. 272.

ఇట్లే మందులకొండ, మందులమల మొ.

సీ. లంకఁ గాల్చినవానికింక నెంతు రదేమొ
హెచ్చుమందుల కొండఁ దెచ్చు టరుదె శుక.
3. 23.

ఆ ఆకసమున వచ్చువవ్వు దమ్మందుల, మఱి
వెలుంగు ప్రొద్దువెలుఁ గటంచు, మదరి చూచి
కాముఁ డోఁఱలుచు సింగిణిఁ, దూపు గూర్చి
యేయఁ దొడరుటయును. అచ్చ. రా. యు.
430.

జ మందాకు, మందుపట్టడ, మందుమల, మందులమారి, మందులవాండ్రు, మందులాఁడి

మందుఁడు, సం విశే. (అ. అ. అ. (1. మూఢుఁడు. 2. అల్పుఁడు. 3. అపటువు, అసమర్థుఁడు. 4. నిర్భాగ్యుఁడు. 5 స్వైరుఁడు. 6. రోగి. 7. మృదువు, అతీక్ష్ణుఁడు 8, అలసుఁడు (వి. ని.). 9. కనిష్ఠుఁడు వి. అ పుం 1. శని 2. యముడు (త్రి ని.).

మందుపట్టడ, వి, (√మందు) బాణశాల, బాణసంచు చేసెడిసాల.

గీ. మందుపట్టడ పేరు చెన్నొందు బాణ, శాల
యనఁగను... ఆం. భా. 2, 25.

మందుపిచ్చిక, వి, మిథుని యమపక్షి (చి. ఖి.).

మందుమల. వి. (మందు + మల) మందు చెట్లుండు పర్వతము, ద్రోణపర్వతము.

గీ. ద్రోణపర్వత మొప్పు మందుమల యనఁగ, ఆం భా 2, 28

మందుర. సం. వి. అ. స్త్రీ. 1. గుఱ్ఱపుసాల. 2. పఱపుమంచము మొదలగు పండుకొనఁదగినవస్తువు (మే. ని.).

మందురకుఁడు. సం. వి. అ. పుం. గుఱ్ఱపువాఁడు, మందడీఁడు (శ. ర.).

మందులమారి. విశే. (మందులు + మారి.)

1 మరులుమందు పెట్టువాఁడు, పెట్టునది వశ్యక్రియావేది, వశ్యక్రియావేదిని

ద్వి పాపజాతులు విసపరులు వెడ్డరులు, మాటలమంచులు మందులమార్లు, పండితా పురా 116

సీ. వశ్యక్రియావేది వఱలు మందులమారి యన ఆం భా 3. 14.

మందులవాండ్రు వి. బ. (మందులు + వాండ్రు) మందులమ్ముకొని జీవించు నొక యాటవిక జాతివారు.

వ్యవ. ఊరివెలుపల మందులవాండ్రు గుడిసెలు వేసికొన్నారు.

మందులాఁడి విశే. (మందులు + ఆఁడి) మర్లు మందులు పెట్టునది.

ఆ. మందులాఁడి చెడుగుమానిసి బూతంబు, పిసిడి బిచ్చెగాండ్ల వెన్నుగుదియ .. చెన్న. 2. 24

మందెమేలము వి (క. మంది (దె) వాళ.)

1. చేనవ్వు, అతిపరిచయము, జంకుకొంకులు కుందుట.

కం. తనయింటిదీప మనుచును, విను ముద్దిడుకొనఁగఁ దలఁచువీఁడి గలఁడే, నను మార్కొనఁగఁ దలంచెదు, మును పెంచిన మందెమేలమున చాలమునన్. విక్ర. 6. 85.

ద్వి. చిన్న ప్రాయమునుండి చెలిమితోఁ గూడి, మన్నించుటం జేసి మందెమేలమున, బుద్ధి చెప్పెద నంచు భూమిలో లేని సుద్దులు చెప్పెడు చోద్యంబుగాను...ద్వి శ. సా 1, 18 పా 7 పం

కం. అని చెనకుచు నది తను డా, సిన ముని గోపించి యోసిచెడుగ వెఱపు మా, లి నను గదియంగ వచ్చెదు, మునుకొని యీ మందెమేలమున కోర్వఁ జుమీ. భోజ. 4. 157.

గీ. ఇందు రమ్మన్న వేగ ఱొ మ్మెక్కు మందె, మేలమున లోకమాతవు మేలటంచు, జోగడు లోకుల కిచ్చు మెప్పుగ ధనంబు, నెల్లఁ జపలత విహరించు నింట నిలదు. ఉ. హారిశ్చ 2. 69., ద్వి. హారిశ్చ. ఉ 894. పం

2. స్నేహము, చెలిమి.

గీ. పావకుండును గపటంపు భూవరుండుఁ, దమ్ముఁ గడుఁ జేరి మందె మేలమ్ముతోడ, నున్న వారికిఁ గీడు చేయుదురు వారి, కంచిత స్నేహమున మంట లధిక మగును. విపు 7. 105.

మ. తనకుం గూర్చువధూమణుల్ చనవుచేత న్మందె మేలంబువం, కను. వేసారియు నవ్వులాటలకుఁ బల్కం బల్కువాక్యంబు లె, ల్లను నిక్కంబులుగాఁ దలంచి తగ దల్గ న్నిర్నిమిత్తంబు ము, క్కునే యుండుఁ గదా మునీశ్వరులకుం గోపంబు సాటోపమై. విప్ర. 4. 71.

3. ఉపేక్ష, ఒప్పరికము.

సీ. మేనత్త యని మందెమేళంబు నేయక దేవకి మాటలోఁ దిరుగవమ్మ... ముకుంద. 3. 309.

వ సితచ్ఛత్త్ర చామరశంఖ కిరీటచిత్ర శయ్యా సౌధ సింహాసనంబులు గైకొనుట మనమందె మేలంబునం గాదె...భాగ. 10. ఉ. 578.

శ్లో. వృష్ణయ స్తుల్యతాం నీతా అస్మద్దత్తనృపాసనాః, చామరవ్యజనే శంఖమాతపత్రం చ పాండరం, కిరీటమాసనం శయ్యాం భుంజం త్యస్మదుపేక్షయా. సం. భాగ. 10. 68.

అధ్యా. 28 శ్లో.

4 గర్వము, అహంకారము.

ద్వి. మఱుపాట లిచ్చితో మందెమేలమున, వెఱపు సెడితో మాట వినవొ మార్పడితో. పండితా. పురా. 154 పొ.

ద్వి. మనమార విను పిల్చి మగఁడు నెయ్యమున, ననయంబుఁ జేరరమ్మని చేన వొసఁగి, మేల మిచ్చిన మందెమేలంబు మాని, తాలిమి తోడ నాతనిచిత్త మెఱిఁగి, సవతుగా నీతోడి సవతులు చూచి, యవునౌనె యని కొనియాడ నెల్లపుడుఁ, గనలక భూదేవిగతి నుండు మమ్మ.. ద్వి. పరమ. 5. 439. పొ. పండితా. వాద. 233. పొ.

5. గేలి, పరిహాసము.

గీ. క్రేణి యనఁ దచ్చన యనంగఁ గేరడ మన, గేలి యన మేల మన మందెమేల మనఁగ, నాట యనఁ దస్త్రి యనఁగ హాళి యనఁగ, బొలుచుఁ బరిహాసములు మాతృ భూతలింగ. ఆం· భా 1. 169.

మందోదరి సం. వి. ఈ. స్త్రీ. రావణాసురునిపత్ని. (అహల్యాది పంచకన్యలలోఁ జేరినది. అహల్య, ద్రౌపది, సీత, తార, మందోదరి, వీరైదుగురు పంచేకన్యలు.)

మందోష్ణము సం. విశే. (అ. ఆ అ) నులి వెచ్చనిది, కొంచెము వేడి యైనది.

వి. అ. న. కొంచెము వేఁడి, నులివెచ్చన.

మంద్రభద్రము సం వి. అ. పుం. మంద్రజాతి యేనుఁగు యొక్కయు భద్రజాతి యేనుఁగు యొక్కయు లక్షణములు గల యేనుఁగు. (వై. ని)

మంద్రము సం విశే. (అ. ఆ. అ) గంభీరమైనది (ధ్వని.)

వి. అ పుం. 1. వాద్యభేదము 2. గజభేదము. (వై. ని.)

మంపిల్లు(లు) అ క్రి (√మంపు.) 1. మత్తిల్లు, మదించు. క్రొవ్వు.

సీ క్రోల్బులుల్ మంపిల్లి గొటగొటమని రొప్పి బలుసింగముల నైనఁ బట్టఁజూచు. సారంగ. 1 68.

2 చొక్కు, పరవశత్వము నొందు.

ఉ. ముక్కున ముక్కుఁ గూర్చి రవముల్ నిగుడింపుచుఁ దోన పాయుచున్, ముక్కు వడాయుచున్ గలసి మంపిలు నౌఁ చకోర దంపతుల్. ప్రబంధ 114.

3 నిద్ర మబ్బుతో నుండు, తూగిపడుచుండు. (బ్రౌ.)

మంపు వి (త మవ్పు) 1 మత్తు

(క) నిద్రచేఁ గలుగు మైమఱపు, పారవశ్యము.
గీ కమ్మ కస్తురి గుళికలు తమి న్మరేమ, నిదుర మంపునఁ బక్కిట నించి మేలు, కాంచి వేకువ నమిసెనాఁ గమల ముకుళ, కోటరంబుల నెఱఁదేటికొవమ తెగనె. పారి. 2· 63.

సీ తెలిగన్ను దమ్ములఁ దేఱు నిద్దుర మంపు నపరు నెమ్మది భయం బావరింప ...ఘటికా, 2 214.

సీ. వాడిన తీఁగెకైవడి నున్న మేనితోఁ గెంపు కన్నుల నిద్రమంపుతోడ .... మృ. వి. 3. 91. యయా. 5 26.

(చ) కల్లు మున్నగు మాదక ద్రవ్యములు సేవించుటచేతను, సౌందర్య విలోకనాదులచేతను గల్గు మైకము.

గీ వానుఁగన్నుల కెంపుపై వ్రాలుమంపు ... దశా 9. 33.

ఉ. పేశలబంధకైశికయు భీతి ముతశ్రునిపాత ముఖ్య చే,ష్టాశబలత్వ సక్తతను శంపయునై కను మంపు దాల్చుచున్ ...పాండు. 5. 154.

ఉ మం పెసఁగ న్గటాక్ష లవమాత్రము చేతనె ముజ్జగంబు మో,హింపంగఁ జేయుభారమిఁక నీవు వహించితి గాన ...విజ. వి. 1. 81.

(ట) రూపయౌవన విత్తాదులచేఁ గల్గు మదము.

మత్తు.

సీ. ఎలజవ్వనపు మంపు గలిగి పెంపున మించు చిలుకలఁ బాన్పుపైఁ జేర్చి చేర్చి .. యయా. 4. 25.

2. ఉద్ధతి, మిడిసిపాటు.

గీ. జలధు లంతంతకును మంపు జాలి నింకె, ధరణి చక్రంబుకై వడిఁ దిరుగఁ జొచ్చెఁ, గౌర వేంద్రు ప్రయాణ భేరీరవమున .... చిత్ర. భా 7. 3.

3 ప్రకాశము.

గీ మంపు దులకించు ముత్తిగ మానికముల, మొలకనిద్దాక దాని సొమ్ముల మెఱుంగు, లుమ్మడిగఁ గ్రమ్మి నెమ్మేన నొఱపు చూప, రాజవరుఁ గాంచె లేచి యా రాజవదన రసిక. 3. 47

4. మత్తు గలిగించునది.

గీ. మంపు సాంబ్రాణి ధూపంబు పెంపు పెంపు, వంపు మరువంపు టిందీవరంపు టంపు, గుప్పు మృగమద వాసనల్ గుప్పురవఁగ, సాటి లేకొప్పు నీయింతి జాలుకొప్పు. కళాం 3. 49

జ. మంపిల్లు, మంపుగొను, మంపుగొలుపు.

మంపుగొను అ. క్రి. (మంపు+కొను) మత్తిల్లు, మదించు, క్రొవ్వు.

గీ. నల్ల సేనపు గుండులు వడచినట్లు, మఁపుగొని మే లెఱుంగక మలసి మలసి నెనరువారికి నుఱు కంగ నెగసి మున్నఁ, బోతు లెడచొచ్చె దాఁటెడు పొదలు వోలె. ఉ. హరి. 4. 26.

మంపుగొలుపు స. క్రి. (√మంపుగొను) మైకము కలిగించు, మత్తిల్లఁజేయు. (శ. ర.)

మంబరము వి. దహనము, కాల్చుట. (చూ మంబరము చేయు.)

జ. మంబరము చేయు.

మంబరముచే(సే)యు స. క్రి. (మంబరము + చేయు) దహించు, కాల్చు.

ఉ. ఆ పురుషోత్తమాయుధము నంతకు మున్గను గొన్న భీతిఁగా, శ్రీపతిఁ జేరి యుప్పతిలఁ జేసిన సిద్ధుఁడ వంచుఁ గౌఁగిటం, జేపడఁ బట్టి మంబరము చేసె దిగంబరవేష కృత్యా .. ఉ. హరి. 3. 153.

(శ. ర. వీరేశ.చి, ని. పా. మంబరము చేయు. వావిళ్ల పా.)

మకమక వి. (క. మంకు) 1. తేజోహీనత, కాంతి హీనత.

కం. అనఁ జిఱునవ్వు మొగంబునఁ, దనరఁ జకచ్చకితకర్ణ తాటంకరుచుల్, దనుకన్ మక మక చినుకన్, గనకాంగి హొయల్చెలంగఁగా నిట్లనియెన్. కళాం, 3 59

2. తేజోహీనతను దెలుపు అనుకరణము. (వ్యవ) దీపము మకమకలాడుచున్నది, కొంచె మెగసన ద్రోయుము

మకరందము సం. వి అ పుం 1. పూఁదేనె, పుష్పరసము. 2. కుందము, మొల్ల. (వ్య.వి.). వి అ న. కింజల్కము, కేసరము.

మకరందవతి సం. వి. ఈ. స్త్రీ. పాటలలత

మకరకంఠి సం. వి. ఈ. స్త్రీ. నడుమ మొసలి ముఖ మేర్పఱచిన కంఠ భూషా విశేషము. (శ. ర.)

మకరకుండలము సం. వి అ. న. మకరము వలె నుండు చెవులపోఁగులు, మకరమువలె నుండు కర్ణభూషణము.

మకరకేతనుఁడు సం. వి. అ పుం మన్మథుఁడు, మరుఁడు.

మకరకేతువు సం. వి. ఉ. పుం. మొసలి టెక్కెము వాఁడు, మన్మథుఁడు,

మకరతము సం. వి. అ. న గారుత్మకమణి.

(ఈ రూపమునకు ప్రమాణము లేదు. కాని ఈ క్రింది పద్యమున ప్రాసస్థానమందున్నది.)

చం. సకియకలంక తోయకణ సంగత పద్మపలాశ మధ్యమా, ల్లికరుచు లొప్పెడిన్ గొలఁకులచ్చి నిసున్గని చెల్మి పెంచ్చెగా, మకరతపాత్రలో

విమలమౌక్తికముల్ జతగూర్చి రత్నదీ, పకలన
నిచ్చనారతుల భావమునన్ గనుఁగొంచు
యిచ్చటన్. ఉ శా 6. 76.

మకరతోరణము సం వి. అ. పు న. మొసలి రూప మేర్పడఁ జేసిన తోరణము (శ ర.)

మకరధ్వజుఁడు సం వి. అ పుం (మొసలి టెక్కెము వాఁడు.) మన్మథుఁడు.

మకరబిబ్బి — మకరబ్బి మి. వి మకరతోరణము. దేవతలను గురువులను రాజులను ఊరేగించు నప్పుడును జయోత్సవములందును ముందు గొని పోవు గౌరవచిహ్నము

మ, జతనన్ దత్పురి జంఘబిన్నగరమున్ సాధిం
పఁగాఁ గోరి యా, ప్సితముల్ చేకుఱ నెత్తునా
మకరబిబ్బిలో యనన్ మించునం, చిత శక్రోపల
సౌధజాలములు ... చంద్రా 2. 16.

మకరబ్బి — మకరబిబ్బి మి. వి. మకరతోరణము.

మ. ... గొజ్జంగియున్, మకరబ్బి గురుజాపరుంజు
వెలయన్ మారుండు ధే యంచనన్, శుకఘోటిం
గుదెఁ దట్టి మీఁటె వడిగా సుత్రాము మోసాల
కున్. పార్వ 2 114

మకరము సం. వి అ. పుం. 1. మొసలి. 2, (జ్యోతి.) మకరలగ్నము. 3 మకరాకారముగా సేనలను పన్నుట, మకరవ్యూహము. 4. మొసలివలె నుండు చెవులపోఁగు, కర్ణభూషా విశేషము. 5 మకరముద్ర (మొసలివలె ముడిచిన చేతులు) 6. కుబేరుని నవనిధులలో నొకటి.

మకరవాహనుఁడు సం వి. అ పుం. వరుణుఁడు

మకరాంకుఁడు సం వి అ పుం 1. మన్మథుఁడు 2 సముద్రుఁడు.

మకరాకరము సం. — మకరాలయము

మకరాలయము సం వి. అ. పుం. 1 సముద్రము. 2. నాలుగు సంఖ్య.

మకరిక సం వి ఆ. స్త్రీ మకరికాపత్రము (శ ర.)

మకరికాపత్రము సం. వి. అ. న స్త్రీలకు చెక్కిళ్ల లోనగుతావులయందు లత్తుకతో వ్రాసెడు మకర రూప మగు రేఖ (శ. ర).

మకరివల వి మృగములను బట్టెడు ఒక విధమైన వల.

వ. తెరచీరకట్టలు ప్రోగుచుట్టలు దొడ్డివల
లేటివల కుందేటివల పందివల నవదండవల మకరి
వల యెలికవల మొదలుగా వలయు వలలను ..
కాశ. 3 46

గీ .. దొడ్డి, వలలుఁ బందిటివలలును బలుపు
మకరి, వలలు మొదలుగఁ గలిగిన వలలు
మఱియు. యయా. 1. 38.

మకిల వి (సం. మలినమ్) 1 మురికి, మాలిన్యము.
(వ్యవ) అద్దము మకిలపట్టినది
2. నలుపు (శ. ర).
విణ మలినము, మురికి యైనది (బ్రౌ.).
జ మకిలక్రోవి

మకిలక్రోవి (మకిల + క్రోవి.) నల్లనిక్రోవి. ఒక విధమైన సుషిరవాద్యము, ఊదెడు నొకానొక వాద్యము

సీ. .. బూరగొమ్ములు కంచువీరణములు,
మకిలక్రోవులు వీరమద్దెలల్ ... మొ. రా యు
3.26.

మకుఁడు సం వి అ. పుం మాలూకియందు వైశ్యుని వలన పుట్టిన సంకరజాతివాఁడు (వై. ని.).

మకుటము సం. వి అ న కిరీటము.

మకుతి సం. వి. ఇ స్త్రీ. శూద్రశాసనము (త్రి, ని.).

మకుర(ల)ము సం. వి అ. పుం. 1. అద్దము 2 వకుళవృక్షము, పొగడచెట్టు, 3. మొగ్గ, కళిక. 4 కులాలదండము, కుమ్మరిసారెఁ ద్రిప్పెడి కఱ్ఱ,

మకురు విణ (త. మక్కు) మూర్ఖుఁడు, మొండి వాఁడు. (చూ మకురుతనము.)
జ. మకురుతనము

మకురుతనము వి. (√మకురు) మూర్ఖత్వము, మొండితనము. (శ. ర.)

మకుష్ట(క)ము సం. వి. అ. పుం. వనముద్గము,

అడవి పెసలు.(వృ. వి).

మకుష్ఠము సం విణ. (అ. ఆ ఆ) మంథరము, మంద మైనది. వి. అ. పుం అడవి పెసలు (వృ వి) (త్రి ని.)

మకూలకము సం. వి. అ. పుం. 1. ముకుళము, మొగ్గ, 2. దంతివృక్షము, నాగదంతి చెట్టు.

మక్క — మక్కనగాయ (సం. మక్కలః. క. మక్క.) బిడ్డలను గన్నస్త్రీకిఁ బొత్తి కడుపునఁ బుట్టెడి యపాయకరమైన నెత్తురు గడ్డ (శ ర)

జ. మక్కనగాయ

మక్కనగాయ — మక్క వి. (మక్క + కాయ. వృత్తిని వర్ణాగమము) (శ. ర)

మక్కరాయి. వి. (సం, మరకతమ్) మరకతశిల.

వ. ... ఎక్కువవెల పెక్కువ గల మక్కరాల మిక్కుటంపుఁ దిన్నియల వన్నియలు. ఇందు 1 17.

మక్కల్లము సం. వి. అ పుం. మక్కనగాయ, ప్రసవించినస్త్రీకి ప్రసవరక్తావరోధమున గర్భమునఁ బుట్టెడి యపాయకర మగు నెత్తురుగడ్డ, ప్రసవ రక్తావరోధమున కలుగు శూల.

మక్కళించు స. క్రి. 1. పరిచేయు, సమానము చేయు.

గీ. తొడలు ననఁటికంబంబులు మెడలుఁ బోఁక, బోదెలు నెలుంగులును బరపుష్టరుతులు, మాట లును గీరభాషలు మక్కళించి, చిగురుఁబోఁడులు వనకేళి చేయఁజేయ... ఉ. హరి. 5 50

2 ఉబికించు, ఉబ్బునట్లుచేయు.

సీ. బిడేయ మైన యొడ్డాణంబులవణిచే నక్క ళించినపొట్ట మక్కళించి ... మనుచ 1. 59.

3. కూర్చు, అమర్చు.

సీ నేసకొప్పునఁ జుట్టు శిఖిపింఛరింఛోళి మక్క ళించిన జిల్గు మడుఁగుపాగ ... కాశీ 3. 118

సీ. మారేడుబుత్తిలో మక్కళించుక సందిఁగట్టిన చంద్రశేఖరుఁడు వెలయ ... హంస 1 182.

(సరిపఱచు అని శ. ర)

4. పెంపొందించు, వృద్ధిపొందించు.

సీ. కరికరశీకరకణములు విక్రాంతమకుటముక్తా రుచి మక్కళింప ...

గీ వరుణుఁ డరుదెంచె విక్రమోద్ధురత మెఱయ. ఉ హరి. 6. 252

(ఇట అ. క్రి. సరిపోలు అని. శ. ర)

అ క్రి. 1 జ్వరాదిరోగము తిరుగఁ బెట్టు,మాని మరల వచ్చు.

(వానికి జ్వరము మక్కళించుకొన్నది. శ. ర.)

2. మిళిత మగు, కలియు.

సీ శరధనినాద విసృత్వంబులై గమనించు కంఠీరవ నిక్వణంబుఁ, గంఠీరవవారవ స్ఖలితంబులై చను భీత వన్యకరీంద్ర బృంహితంబు, గీ. మక్క ళింప ...

(మక్కడింప, ముద్రి. పా) పి శకుం 2 5.

3. వ్యాపించు, ప్రసారితమగు.

సీ మక్కళించిన తావుమంజీర్ల పెందెర లుంగ రంబులఁబట్టి యొత్తువారు .. నైష. 6. 108. (సరిపడు అని శ. ర)

మక్కా వి (సం. మఘః మ్లేచ్ఛ, దేశభేదే అని వాచ క మక్కా.)

అరేబియా దేశములోని యొక పెద్దపట్టణము, యవనకాశి, మహమ్మదు జన్మస్థానము. చూ. మక్కాచెంబు

జ : మక్కాచెంబు.

మక్కాచెంబు వి. (మక్కా+ చెంబు.) మక్కాపట్టణమున చేయు నొకవిధమైన పాత్రము, కూజా

శా. మక్కాచెంబులఁ జిల్లఁ జేయ వడగండ్లం బోలు సాంభ్యాస, మ్యాక్స ద్వీపవతీ జలంబు జన మాహా యంచుఁ ద్రావెం దమిన్... పాంచా 4. 51

మక్కి¹ విణ ($\sqrt{}$మక్కు¹) నిర్మాంసము, కుషించి నది.

ద్వి. మిట్టనుదురు మక్కి మెడయును బ్రాఁకు, పట్టిన యరమిడిపండ్లు ... అమర ... శివుఁడు···

అంత్యజభావంబు దాల్చి. పండితా దీక్షా. 40 పా

గీ. మందగుడి రెప్పగొరిసెలు మక్కిరొండ్లు, బరతుమురుకొమ్మలును మోటుబర్లు ... యెు బీద యెద్దుఁ జేరి. హంస 5. 31

మక్కి² వి (సం. మక్షికా. హిం. మఖ్ఖి క. మక్కి — ప్రతి) ఈఁగ.

ఇది మక్కికి మక్కిగాన్' అను వ్యవహారమునందే కనఁబడుచున్నది.) మక్కికి మక్కిగా — యథాస్వరూపమున, ఉన్నది యున్నట్లుగా, సరిగా.

(వ్యవ) వాఁడు దానిని మక్కికి మక్కిగా వ్రాసి తెచ్చినాఁడు (ఇది లేఖకుని బుద్ధి మాంద్యమును సూచించును)

మక్కించు — మ్రక్కించు స క్రి (√మక్కు)
1. చంపు, వధించు.

కం. ఆకాంతఁ బుష్పకముపై, నెక్కించుకొని చేని చూపి యిదె రాఘవులన్, మక్కించె మేఘనాదుం, డొక్కఁడ యని యతని యాన యుడుపుఁ దటంచున్. రా. మా. 8. 28.

కం. నిక్కమగు పాపములచేఁ, జిక్కితివి నిశాత శూల శిఖరాగ్రమునన్, మక్కించి నీదు మాంసము, నక్కలుఁ గుక్కలును జేరి నమల నొనర్తున్ (శ. ర. పా మ్రక్కించి ముద్రి. పా.) భాగ. 6 394.

2. నశింపఁ జేయు, చెఱచు

ద్వి. ఒక్కొక్క జనుఁ డుర్వి నొదవు పాపముల మక్కించు వేణుగుల్మము నగ్నివోలె ద్వి భాగ 6 స్కం (శ. ర.)

3. నిర్జించు, జయించు, గెలుచు

కం. దిక్కుల రాజుల నెల్లను, మక్కించి ధనంబు గొనుట మయకృతసభ ము, న్నెక్కుట జన్నము సేయుట, నిక్కము వారి మనకు దండ నిలిచినఁ గాదే (శ.ర.పా. మ్రక్కించి. ముద్రి. పా.) భాగ. 1. 361.

మక్కిలు(ల్లు) — మక్కు¹ అ. క్రి. (√మక్కు¹) నశించు

కం. లక్క కషాయమ్మును బా, ల్చక్కెరయును నశ్వగంధి సతతము నియ్యన్, మొక్కలపు టక్షిగతములు, మిక్కిలి పెనుత్రోవఁ బునుము మండలమునకున్ (చి. శి, చి ని.)

మక్కు¹ — మ్రక్కు అ. క్రి (త. మక్కు)
1 కాంతి విహీన మగు.

సీ వెలవెలనై నభోవీథిఁ దారలు మక్క ... కన్యకా 8. 315. (శ ర, వ్రా.)

2 నవయు, కృశించు, చిక్కు.

ఉ ..విధాత నిర్దయుఁ, డక్కట నీరునుం దృణము నాని మహోగ్ర వనాంతరంబులన్, మక్కెడు నీకు నిట్టి యవమానము మానము దప్పఁ జేసెనే (శ ర పా మ్రక్కెడు ముద్రి.) నా. పంచ 2 179.

3. (రోగముచే) విరూప మగు, రూపుచెడు

కం. స్రుక్కిన యంగుళములు దళ, మెక్కిన దేహమును గాంతి యెడలిన మొగమున్, మక్కిన చెవులును ముడిఁగిన, ముక్కునునై వచ్చి మహుఁడు ముద్దియఁ గనియెన్. భోజరా. 1. 101

4 మగ్గు, ఉక్కచే నుడుకు.

వ ... మఱియు నొక్కయెడ నెడ మీని మానిసి యుక్కలఁ జిక్కి యుబ్బపాఁతరలను మక్కిన క్రియ నూర్పుగాడ్పుల కవకాశంబు లేకునికి తమలోఁ దారొకరి కొకరు పదిరిగొని... ప్రబంధ 78.

5. చెచ్చు, మృతినొందు

ప అక్కలుంగవప్రక్కం జిక్కి మక్కిన మర్కటులు రక్కసులు పెక్కండ్రు గలరు. రామా. 8. 154.

వ. ఇట్లు పెక్కువరుసలు రక్కసుల యుక్కవంబున మక్కినం బ్రతికింప నుండి వెండియు నొక్కనాఁడు ... యయా. 3. 121.

వి. (త. మక్కు — మాంద్యము.) 1. మాలిన్యము, మురికి.

సీ. దూళ్ల మక్కెక్కి మంగళ్ల తిప్పలు రేఁగు వడువున గాలి నాడెడు నెఱకలు.. ఆము. 6. 17.
విశ. మాసినది, మలిన మైనది,

సీ మక్కు మాసినది నా మలినంబు విలసిల్లు. ఆం భా 3. 15.

జ, మక్కు¹, మక్కించు, మక్కిలు, మక్కుడు.

మక్కు² వి. నితంబైకదేశము, తుంటి.

సీ .. మల్లు, మక్కు నాఁ జను నితంబైకదేశము. ఆం భా 2 136.

గీ. కదిసి కురువీరు లభిమన్యుఁ గక్కసింప, నిక్కు జిగి సొక్కు మొగిఁ బెక్కు కుక్క లెక్కి, పిక్క ప్రక్కయు డొక్క పేఁకుక్క బెక్కు, మక్కు చిక్కించుకొన స్రుక్కె నక్కటియును. రా. వి 3 67

మక్కు³ వి (త మక్కు) బల్లలు మొదలగు వాని యతుకులును సందులును కనఁబడకుండ రాచుట కుపయోగించు నొకవిధ మైన జిగురు పదార్థము, లప్పము

(వ్యవ.) వడ్రంగి పెట్టెలకు మక్కు పెట్టినాఁడు.

మక్కుడు¹ వి (√మక్కు¹) మురికి, మాలిన్యము.
గీ. త్రెంచి గురివెంద పేరు త్రొమ్మించు వడిన, మేఘ మనఁ దోఁచు నొక కఱ్ఱి మేని యెఱుకు, ప్రాఁత నెత్తుట మక్కుడువట్టి యున్న, యంపగమి ముందటం బెట్టి యడ్డుపడియె. కళు 4 49.

మక్కుడు² విశ. గుప్తము, దాఁచఁబడినది. (చూ. మక్కుడువేయు) జ, మక్కుడువేయు.

మక్కుడువేయు . క్రి (√మక్కుడు²) (సొమ్ము) ఇతరులకుఁ దెలియకుండ దాఁచు
(వ్యవ.) వాఁడు తన యన్నదమ్ములకుఁ దెలియకుండఁ జాలసొమ్ము మక్కుడు వేసినాఁడు

మక్కులము సం. వి. అ. పుం. శిలాజతువు.

మక్కువ వి. 1 ప్రేమ, కూరిమి.

సీ నెయ్యము నెయ్యమి నెమ్మి నేస్తము నెనరెలమి మే ల్కూరిమి చెలిమి యరితి.

గీ కాశి ప్రేముడి మచ్చిక మక్కువ యనఁ, ప్రేమ దోఁచును ... ఆం. భా 1. 136.

(క) వాత్సల్యము, పుత్రాదులయం దుండు ప్రేమ

కం అనిన నతఁ డేను సూర్యుఁడ, మనమున నీయందు గలుగు మక్కువఁ గర్ణం, బొనరంగ నుపదేశింపం, జనుదెంచితి ... భార ఆర. 7 267.

ఉ. మక్కువ రేఁగి నెయ్యపుఁ గుమారునిఁ బంపుట కంత రాయ మై, యక్కటికంబు పుట్టుటకు నల్లన వచ్చి భవాని ... హర 2. 94

చం. ... నన్, మమతను జేరఁగాఁ బిలిచి మక్కువచే నను నొక్కకేల మే, నిమురుచు నీకు నొక్కమగనిన్ ఘటియించితి నంచుఁ బల్కుచున్. ప్రభా 1. 125.

(చ) స్త్రీ పురుషుల పరస్పరానురాగము, వలపు.
ఉ. ఒక్కొకవేళఁ బద్మముఖు లొల్లమి నేయుదు రొక్కవేళఁ బె, న్మక్కువ నాదరింతురు. మనుచ. 3 69.

గీ. ఆ నితంబిని మక్కువ నవఁగి పెనఁగి, యింపు పొంపిరివోవ న న్నేలికొనఁగ, దలఁచి పొందిన నది జన్మఫలము గాదె భార. విరా. 2. 86.

ఉ. ... శిరస్థలంబుఁ జ, న్నుల నెదురొత్తి మక్కువ ననుం బిగికౌఁగిట జేర్ప వేఁటికే. పారి. 1. 117

(ట) స్నేహము, మై

ఉ రక్కసులార మీ ఱ సుర ల్సమయత్న బల ప్రయాసులై, యిక . కలిన్ మథింప జనియించిన యీసుధ మీరు వాఁ బె, న్మక్కువతో భుజింప నయమార్గము ... దశా. 2. 343.

ఉ. ఓ నృపపుత్ర మద్గురునియోగమునం జని యేము నిత్యమున్, గావనభూములన్ వలయు కాయలు పండ్లును దర్భ లిధ్మముల్, మానుగఁ గోసి తెత్తుము క్రమంబున నీవును మమ్ముఁ గూడి ర, మ్మా నిఖిలంబు చూపెదము మక్కువతోడుత వాని యిక్కువల్. హరిశ్చ. 5. 80.

2. కుతూహలము, వేడుక.

కం. రాచసిరి యుండియును మది, యాచవిభుం
డొరదు నాకు హరికి నిచటిభా, ల్యాచరణ
ముపై మక్కువ, యేచందంబులను మఱవ
నెన్నఁడు రామిన్, హరి. ఉ. 2 79.

ఉ. అక్కట తండ్రి యేల మరువయ్యెకుఁ బెండ్లి
యొనర్తు నంచుఁ బె, న్మక్కువ నుండుచోఁ
దెఱఁగు మాలిన టక్కరి యాలపోతు లి, క్కెక్కడ
ముండి కల్గె ... నీలా. 2. 72.

జ మక్కువకాఁడు

మక్కువకాఁడు విణ. (మక్కువ + కాఁడు)
ప్రేమగలవాఁడు, ప్రియుఁడు

వ పెక్కువిధంబులం జొక్కించి చిక్కక చక్కం
బోవు మక్కువకానికై పొక్కితమిం జిక్కె.
ప్రద్యుమ్నచరిత్ర. 3. 75

మక్కె వి అస్థి, ఎముక
(వ్యవ) ఇంకొకమారు తిట్టినచో మక్కె విఱుగును జాగ్రత్త. (నిత్యబహువచన మని శ, ర., బ్రౌ.)

మక్కోలము సం. వి. అ. పుం. ఖటిక, సుద్ద.

మక్వణము సం వి అ. పుం. యుక్తకాలము నందు దంతములు రాని పొట్టియేనుఁగు (వై. ని).

మక్షము సం వి అ. పుం. 1. కేశము 2. సమూహము, గుంపు.

మక్షవీర్యము సం. వి. అ పుం. ప్రియాలము, మోరటి (వృ వి).

మక్షిక సం. వి ఆ స్త్రీ. ఈఁగ.

మక్షికామలము సం. వి. అ. న. పుం. మయినము.

మక్షీక సం, వి. మక్షిక.

మక్షికాషులము సం. వి. — మక్షికామలము.

మక్షుణము సం. వి. అ. పుం. ఏడుమాసముల కొఱఁది (వై. ని).

మఖద్విషుఁడు సం. వి. ఉ పుం. రాక్షసుఁడు, పిశాచము.

మఖము సం వి అ. పుం యజ్ఞము

మగ ప్రాతిపాదికము. దీనికి మహద్వివక్షయందు మగఁడు మగలు అనియు నమహద్వివక్షయందు మగది మగవి అనియు రూపము లగును విణ (క. మగ త మగల్) పురుషజాతిది.

సీ మగమీల నగఁ జాలు తెగఁ గీలుకొను వాలు
కనుఁగవ కొకవింతకాంతి యొదవె .. పారి 1.
56

కం తొలుప్రాయపు మగకోదమ, తలఁపుల
తమకములు మిగులఁ దను నెదురుకొనన్, జలజాక్షి
జవ్వనముగడు, వెలసెఁ బ్రతిక్షణము వింతవింతగ
వంతన్ కళా 1 28

చం కలువలయమ్ములుం బ్రసవకార్ముకమున్.
విక్ర. 1 84

కం. ఏనుఁగు గుఱ్ఱముఁ బచ్చని, మ్రానును మేడ
యును మెట్టు మగపసరంబున్, బూని కలలోన
నెక్కువ, మానవునకు సుఖము రాజ్యమహిమయుఁ
గలుగున్ ద్వా. 9 69

(మగపసరము — వృషభము.)

2, శూరుఁడు

కం. నీ వొకత వేల యిలఁ బడి, వేవుర నే వలచి
పట్ట వెదకిన నడ్డంబై వచ్చి వలదు నా నిం,
దేవాఁడు మగండు దీని నెఱుఁగవకంటే భార.
విరా. 2 256

గీ. మెఱసి మూఁడులోకంబుల మేటిమగలు,
రాయ నేర్తురె యాదవరాముతోడ.. ఉ హరి.
1. 8,

సీ. అతిదుర్జయుండైన ప్రతివీరు నిట్లు రూపణఁచి
యుబ్బలుమగం డన్నకడకుఁ జని ... రాఘవ.
4 228

వి 1 పురుషుఁడు.

కం. మగ లడఁకువ నుండక తమ, తగులమ
పాటింతు రెట్టితగులంబైనన్, మగువల యెడలన
యడఁగుం, దగవు విడిచి యడిచిపడరు ధైర్యము
పేర్మిన్. భార. విరా. 2. 231., అం. భా. 2.
103.

సీ. మగ లాడువారికి మరిగి మ్రుచ్చిలి బండివట్టి కన్నంబులు వెట్టి తెరువు, ద్రెక్కొని చని ...కష్టముల్ వడి రాక గలదు గాక, ఆ. మగలఁ గోరి తొల్లి మగువలు తపములు సేసి వవసి రనినచెట్ట లెందుఁగలవె. కు సం 7. 867.

కం. మున్ను వివాహము సేయని, కన్నియ యొరుఁగలిసె నేని క్షతయగు మగవాం,డెన్నఁడు లేక విధవ యగు, కన్నియ యక్షతసమాఖ్య గలిగి చరించున్. విజ్ఞా 1 118.

గీ. మంజువాణిమనోవ్యథ మగకఅవునఁ బడిన గతి మాడఁదత్పుర ప్రాంతసీమ. శుక. 3 547. చంద్రా. 6 123

2. భర్త, పెనిమిటి

ఆ. మగఁడు లేనిమగువమాడ్కి గాకున్నె నా, సేన భీష్ములేమిఁ జేసి నేఁడు భార. భీష్మ 1. 62.

కం. ఈ వచ్చురథంబులవా, రేవురు నీమగలె యంబుజేక్షణ .. భార అర. 6. 203

సీ. .. పద్మనాభుఁ గానంగఁ జనుదెంచి కిటుఁ ప్రీతి నిట్లను ననఘ యే మీకు మేనత్త మగఁడ గీ. వినుము దమఘోషుఁడను వాఁడ .. హరి. ఉ 1 139, ఆం. భా. 2. 115

3. రాజు, ప్రభువు.

ద్వి. మన్నెరాజుల కెల్ల మగఁడనై యుండు. వన్నైనఁ దలఁపక నాముద్దుఁగూన, తిప్పకాయవు వలెఁ దిరిగి యిల్వరుసఁ దప్పఁగ వడుతవా. ప్రభులిం 8 56 పా. 4 వం.

4. ఇది కర్మధారయ సమాసమునం దుత్తర పదముగ నుండునపుడు శ్రేష్ఠవాచకము.

మ. అపుడాపక్షి మగండు రక్కసుల జియ్యండాఁకి యభ్రంగి నుగ్రపుఁగయ్యం బొనరించి మూర్ఛిల బలాత్కారంబువన్ వాఁడు లో,కపవిత్రన్ జనకక్షితీశతనయన్ గాకుత్స్థు వీరాంఘ్రిప, ద్మపటుధ్యానపరాయణన్, రథము మీద న్నిల్పి కొంచుం జనెన్ రామా. 5. 204.

మగపంద — పిరికిమానిసి

మ. అదె నాబిడ్డలఁ బట్టి దొంగలు మహాహంకారులై కొంచు ను, న్మదు లై పోయెద రడ్డుపాటునకు సామర్థ్యంబునన్ హీనుఁ డై, కదలం డీమగపంద కూరుకుగతిన్ గన్మూసి . భాగ. 9. 405.

మగలంజె (జియ) — విటుఁడు.

ద్వి. మలయుచు మురియుచు వగలాఁడవోలె, మానాతి వలపించియే నేఁడు నీవు, గావక తల క్రిందుగా నడచెదవు పండితా. పురా 123

చం. లలనలఁ దేర్పఁ జూచు మగలంజియలం గని వారిపొంతఁ బోవలవదు రొక్క మీఁగలుగువాఁడె, మనోజుఁడు గూలియాలికిన్. కు సం 8 143.

మగపీచము — మగపురుగు, పురుషవేషము.

కం. వినుము ధృతరాష్ట్రవంశం, బున మగపీచంబు నెల్లఁ బొలియించితిఁ గృ, ష్ణుని కారుణ్యము జిష్ణుని, పెనుబ్రాపును గలుగ నేను విగతభయుండనై.. భార. సౌ 2. 91

మగత్రాడు — మగతాటిచెట్టు.

కం. మగత్రాడునందు నుద్భవ, మగుమో పొకటొకటి గాల్చి యజదుగ్ధములన్, దగఁ ద్రిదినంబులు ద్రావఁగ, మగువకు ఋతువుదయమగును మాన్యులు మెచ్చన్. (చి. శి., చి. ని.).

మగపాలు. పురుషునిభాగము. భర్తృభాగము.

సీ. ఈనీరజాతాక్షి మేనిలో సగపాలు గణుతింప మగపాలు గాఁగ నున్నది ... హర. 3. 25.

మగలమగఁడు — శూరాగ్రేసరుడు.

కం. మగువ మగవారిముందఱ, మగతనములు సూప రణము మానుట నీకున్, మగతనము గాదు దనుజులు, మగువల దెసఁ జనరు మగలమగ లగుట హరి భాగ. 10 ఉ 190.

చం. గగనము మ్రోసె వీచె సుడిగాలి సముద్రము లింకె మేరువున్ డిగఁబడె భూమి చక్రముగతిం దిరిగెన్ రవి త్రోవఁ దప్పె న, మ్మగలమగండు వీఁక దశమం బగు మస్తక ముత్తరించి వే, ల్వఁగడఁగి హోమవహ్ని చటులంబుగఁ బ్రజ్వరిలంగఁ

చేసినన్. ఉ రా. 2. 173

లయవిభాతి. ... నయన యుగళి వెలిదామరల మగలమగలై డా, లెగయ . . గగనచరుఁ డయ్యెన్. మనుచ. 4 117.

(ఇట ఔపమ్య ద్యోతకము.)

ఇట్లే మగలరాజు.

గీ పరశురామునిశాపంబు బాణశక్తి, గ్రావఁ బ్రాహ్మణశాపంబు రథము సిక్కఁ, బఱుప గాండీవధరుచేతి మెఱుఁగుటము, మన్న గొనియెనె యోకర్ణ మగలరాజ భార. స్త్రీ 2 90.

గీ మాట లేఁటికి వేయు నోమగలరాజ, విశ్వమున నీవు లేకున్న వెలితివడియె ... హార. 3. 89.

సా మగఁ డొల్లని సతిని మారి యొల్లదు,

కం. ఇల్లీల నుండ నింటం, బల్లియు నను జౌక సేయుఁ బలుకులు వినరే, యెల్లెడ లోకములో మగఁ, డొల్లని యా సతిని మారి యొల్ల దనం గన్. శుక. 2 116.

జ మగఁటిమి, మగచెయ్వు, మగతనము, మగనాలు, మగనిల్వు, మగపంతము, మగపాడి, మగపోడిమి, మగపోల్కికూటమి, మగమాట, మగమానికము, మగరా, మగలాగు, మగవాఁడు.

మగఁటిమి వి (త మగన్మ √మగ.)

1 శౌర్యము, పౌరుషము, పరాక్రమము.

ఉ. ... చూచి ర, వ్వాఁడిమగంటిమిన్ వెలయువాని వృకోదరు నెల్లవారలున్ భార. ఆది 6. 306

ఉ పాండవ సైన్యముల్ గలఁగి పాఱెడు సిగ్గఱి పీఁదిలోన నొక్కండును భీష్ము మార్కొని మగంటిమి సూపఁగలేఁడ ... భార. భీష్మ. 2. 147.

2 మగతనము, పుంస్త్వము.

చం ... అరాతిభయంకరు హేమవర్మ నొగడమున గాసిచేసితి మగంటిమి నీ దెసనైనఁ జూపుమా. భార. ఉద్యో. 4. 376.

గీ. ... పౌరుషంబు మగతనము, మగఁటిమి యనంగఁ దిర్యక్పుమర్థమందు, నౌపచారికమైన గండ నెడివల్కు, భావకర్మంబులను గూడఁ బరఁగు నభవ. ఆం. భా. 2 103.

3. పురుషాయితము, ఉపరతి

గీ హెచ్చి మగఁటిమిఁ జూపుచో నొచ్చెనేమొ, యొత్తుదునె యంచు నంఘ్రిఁ గేలుంచునెనరు .. ఉ రా. 6. 169.

మగచెయ్వు వి (√మగ) సంభోగము, రతి

సీ మగలతో నిదురించు మగువల మఱపించి మగచెయ్వు లొనరింప మదిఁదలంచు ... నీలా. 1. 76

(నిత్యబహువచన మని శ. ర.)

మగతనము వి. (√మగ) 1 పరాక్రమము, మగటిమి. పౌరుషము.

కం. ప్రేలకు జీలుగు వెరిఁగిన, మాలెకుఁ గంబంబు గాదు మాటలు మిగులన్, నాలుగు గఱచినయంతనె, చాలునొ మగతనము జూప సాత్యకియెదురన్ ఉ హరి. 3 50.

గీ. ... పౌరుషంబు మగతనము, మగఁటిమి యనంగ ... భావకర్మంబులనుగూడఁ బరగు నభవ. ఆం. భా. 2. 103.

గీ. అరయఁ దీవంచ వార్వంపుటగ్గిపట్ల, వడుమ నడరొందు నాడెంపుఁ బుడమిఱేఁడు, తెల్లఁ గదలింప లేని యువ్విల్లు దునిమె, నిప్పు డీతని మగతనం బెన్నఁ దరమె అచ్చ. రా బాల 184

2. పురుషత్వము, పుంస్త్వము.

చం ... ఒదవుఁగాక భవత్కృత దుష్టచేష్టితం, బులకు ఫలంబునేఁ డొకటి పూర్ణముగా నుపభోగ్యమై కడున్, జలమున నెందు నీ మగతనంబు కడంకల రూపుమాలుటల్. (భారతార్థమున.) రాఘవ. 3. 75.

3. రతి, సంభోగము.

గీ. కువల, మధులహారి నబ్ధిపైఁ బెంది మగతనముల, నొక్కెడలఁ గూడుచు స్రవంతు లుబ్బు

పెనఁచె. ఆము 4 183

(ఉపంతి అని వ్యాఖ్య)

మగధ సం వి ఆ స్త్రీ పిప్పలి

మగధపురి సం వి ఈ స్త్రీ. మగధ దేశస్థుల పట్టణము

మగధము సం వి అ. పుం 1. మగధ దేశము. (బీహారునకు దక్షిణ భాగమున నుండు దేశము.) 2 మడ్డుక మను వాద్యభేదము. 3 ఫలకము మొ వాని పిడి (కే. ని.).

మగధుఁడు సం వి. అ. పుం. 1. మగధదేశ రాజు. 2 బట్టు, వంశావళి చేదువువాఁడు, స్తోత్రపాఠకుఁడు (కల్ప).

మగధోద్భవ సం వి. ఆ స్త్రీ పిప్పలి (వృ వి.).

మగనా(నియా)లు వి కౌ (మగని + ఆలు) మగఁడుగల యాఁడుది, భర్తృమతి, కులస్త్రీ

సీ ఓర్పుమై నుప్పిండి నుపవా ముండనీ మగనాలి సరివోల్పఁదగదు విధవ . కాశీ 2 83

గీ తగవుఁ జెప్పంగ నిన్నుఁ బ్రార్థన యొనర్చి, యెవ్వ రిచటికిఁ దెచ్చిరో చివ్వలాఁడి, నీవు చెప్పక యుండిన నే మెఱుఁగమె, పుడమి వర్తించు మగనాలి నడత లెల్ల హరిశ్చ 4. 177.

సీ పతివత్ని యనిపల్కఁబడు మగనాలు నానైదువరాలన నైదున యన ... ఆం. భా. 2. 107

గీ హాస్యకథలందు గీతవాద్యములయందుఁ, బ్రీతి నెఱపుట మగనాలి రీతి గాదు .. పి శకుం. 4. 75.

కం. కాఁగాని మాట లాడెదు, రాఁ గూడదునేఁ దపశ్చరణమై నుండం, గాఁ గోమలి యిటు నిల్వక యేఁగుము మగనాలి కేల యీ దుర్గుణముల్. భోజరా. 4 148

కం అభిమానవతులు ముగ్ధలు, సఖిజాతలునైన మగని యాంద్రురు కారే, వ్యభిచారమునన తనయుల, ఋషునిభులం గనిరి మున్న నేకుల నతివా. హరి. పూ 9. 76

మగనిల్వు వి. (√మగ) చేయిపైకెత్తి నిలుచున్న పురుషుని యెత్తు.

ద్వి ఇదె నూఱుమగనిల్వు లీయున్న బిలము. పండితా పర్వ. 386 | పా.

మగపంతము వి (√మగ) 1. మగఁటిమి, పౌరుషము, శౌర్యము.

మ. మగపంతంబున మానపారుఁ డనిలో మాకల్గి సైనెత్తినన్ .. దశకు 2. 31

ఉ నిందకనోర్చి యాజిమొన నిల్వఁగ నోపక వీఁగి పాఱు నీ. పందలవెంటఁ బడ్డ మగపతమె .. భాగ 3. 623 , భా. రా యు 2089

2 కూటమి, సురతము.

మ. మగువల్ సిగ్గఱె తొల్లి వల్లభులకున్ మన్నించి తద్వల్లభుల్, మగపంతంబు దలంపరే తగులముల్ మాపాలనే పుట్టెనే భాగ 10 పూ. 993.

మగపాడి — మగలాగు వి (√మగ.) 1. పురుషధర్మము, మగవాని మర్యాద.

ద్వి ... రఘువీరుఁ డెంతయును, ఇంతివోయిన జాడ నెఱిఁగిన పిదప, నంతరంగంబున నడలుచునునికి, మగపాడిగా దని మది నిశ్చయించి... రం. రా. కిష్కిం. 203 పా 10. పం.

చం పురుషులు లేరె లోకమునఁ బుట్టరు గాక భవత్సమాను లో,చిరతరపుణ్య నిన్ దగిలెఁ జిత్తము మిన్నక పోవఁడింక శం,బరరిపుఁడేమి సేతు మగపాడి దలంపవు భామ లేడ ని,ష్ఠుర వచనంబు లేడ దయఁజూఁడగదే యిదె నీకు మ్రొక్కెదన్. భోజరా. 4. 159

2 శూరధర్మము, మగఁటిమి, శౌర్యము

కం. అయ్యోడ మానము వదలక, డయ్యక మగపాడితో దృఢంబుగఁ బోరన్ ... భాగ. 10 ఉ. 870.

సీ మాన్యులఁ జంపుట మగపాడి గాదు భిక్షాశనంబైన నత్యంత సుఖము ... భార. భీష్మ 1-
-{: , సైరా 1 157

3 ఉపరతి, పురుషాయితము

గీ. వలపుఁ దెలుపుచు నరయరఁ బలికి పలికి, యలపు నొలపున నిలువక నిలిచి నిలిచి, మొనసి ప్రియుఁ గూడె మగపాడి ముద్దులాఁడి. శశాం 3 111.

మగపోఁడిమి వి. (√మగ). పురుషునివిధము, పురుషరూపము

చం కటకట కాశికాపురి నొకానొకనిద్దు రఁగన్న మోడ్పి యప్పటఁ గనువిచ్చునప్డు కుడిభాగముఁ గన్గొని చోద్యమందు దా, పటిదెసఁజూచి యచ్చెరువుపాటు వహించు మనస్సరోజనం, పుటమున నాఁడులాగు మగపోఁడిమియుం గల జంతుసంతతుల్ కాశీ. 3 99.

మ ఘనతన్ నీ మగపోఁడుముల్ పలుమఱుం గన్నారఁగన్నారము .. చూడ మెన్నఁడును నీయాఁడుచేందంబు ... భాగ. 8. 383.

శ్లో అవతారా మయా దృష్టా రమమాణస్య తే గుణైః, సోఽహం తద్ద్రష్టు మిచ్ఛామి యత్తే యోషిద్వపు ర్ధృతమ్ సం. భాగ 8. 12. 12.

2 మగతనము, పుంస్త్వము

సీ పోలిరెడ్డికి మగపోఁడిమి లేదుగా గాది కేలాగుసఁ గడుపువిక్కె. శుక 2. 422

3. సురతము, సంభోగము (బ. అని శ ర.)

ద్వి ధనధాన్యవస్తువుల్ దిగవిత్తు నను, మును కొని మగపోఁడుములఁ జేయఁబూను అ మ. క. 1. 34 పా. 21 పం

మగపోల్కికూటమి వి. (√మగ) ఉపరతి, పురుషాయితము

సీ ఉపరిసురతసంజ్ఞ యొప్పును మగపోల్కికూటమి యనఁగ .... ఆం. భా 2 180.

మగమ(మా) వి. (త. మఖమై) వణిజులుగాని సేద్యగాండ్రు గాని దేవాలయాదులకిచ్చు విరాళము, రుసుము.

వ ... అంగరంగభోగాలకిచ్చిన మగమక్రమం బెట్లన్నను .. మగమమీంద మరిన్ని రాగభోగాలకు ... దశా 4 935.

వ. ... రుద్రయ పెద్దింగారు ... సిద్ధేశ్వరమహాదేవరదీపంబునకు ఆశేఖాలం గలమగమాను సుంకమాను తలారికమును మఱని ఒండేమి ఆయ ... పేరను అడుగలేదు సర్వమాన్యము ధారాపూర్వము సేసి అచంద్రార్కముగా నిచ్చె దశా 4 1213

వ ... నెయిపూరిలోని మగమాను వెళ్లంబోయీ మగమాను వంకేశ్వర దేవరఁ కాచంద్రార్కన్ స్థాయిగా మారమరాజు ఇచ్చె ఈస్థలము మగను ఎవ్వరు గుత్తగొన్నాం జెల్లించి ఈ పుణ్యానం బొందువారు దశా 4 1180 గు జి

మగమాట వి (√మగ) పౌరుషవాక్యము, శూరవచనము

మ మగమాటల్ మనకేల నాఁడల హనూమంతుండు లంకాపురం, బెగువం గాల్పఁగ నెందుఁ బోయితిమి ... భా రా యు 1.3.

మగమానికము: వి. (√మగ) వజ్రము

సీ తగువేల్పు దొరరాణి మగమానికపు సొమ్ము సెగతేనిచాన గొజ్జఁగులబంతి . యయా 1. 52.

సీ మగమానికముల క్రొన్నిగనిగల్ దులకింప నీలా 2. 48

విశే. పురుషరత్నము, పురుషశ్రేష్ఠుఁడు, పురుషోత్తముఁడు.

ఉ అమ్మగమానికంబు దిట మూరఁగ నొక్కలకోరఁ జెడ్డరే, ద్రిమ్మరికొమ్మ నుక్కడఁచి తేటగ జన్నము గాచి చట్టుచం, దమ్మున నున్న పెందపసి తామరకంటిని బ్రోచి ... అచ్చె రా. బాల. 183

మగమానికపువాలు — వజ్రాయుధము నీలా 3. 8.

మగమానికపువాలు దాల్పు — వజ్రాయుధము ధరించినవాఁడు, ఇంద్రుఁడు

గీ. తనర మగమానికపువాలు దాల్పు జోదు.

వేడుకలుమీఁఱ నాడు మేల్మేడమీఁద, గొనబు మీఱెడు నపరంజికుండ యనఁగఁ, దూర్పుగుబ్బలిఁపై దోఁచెఁ దొగలఱేఁడు నీలా 3. 8.

మగరా (ఱా) (యి) — మగమాణికము. వి ఔ. (√మగ) వజ్రము, నవరత్నములలో నొకటి

ఉ. నాయకమైన కెంపుగమి నాఁటిన చోటులు సాంధ్యరాగమున్, జేయఁగ నింద్రనీలముల చెక్కఁడపుంబని చక్కి యంధకా, రాయితమై వెలుంగ మగరా ఁమరించినపట్లు వెన్నెలల్, గాయఁగ మువ్వెలుంగులకుఁ గందువయో యన మించె నఁదులన్. సాంగ 2 72

చం తెలిమగఱాతికంబములఁ దీఱిన బఁగరు కీలుబొమ్మ గుం,పులకు ఉ రా 1 317.
సీ మగరాలబిళ్లల నిగనిగఁ దగినట్టి వాలు కీల్జడ మొలనూలుఁ జొనిపి పార్వ. 5 188.

మ నెలఱా చొక్కపుమేడలోన మగఱానిద్దంపుఁ గిల్తూఁగుటు,య్యెలలో ... నలరుంబోఁడులు జోలఁ బాడుదు రమందావందసంధానవై ... చంద్రా 2 7.

సీ పొలుచును వజ్రంబు మూలరా లన మగరా లనంగను గురుజా లనంగ... ఆం భా 2. 278.
మగఱా(రా)తివాలు — వజ్రాయుధము.

సీ ... మగఱాతివాలు సత్తి గుదియ బల్లెము త్రాడు చెక్కెము కత్తి దండివిల్లు ... అచ్చ. రా యు 581

మగలాగు — మగపాడి వి. (√మగ) ఉపరతి (శ. ర.)

మగవాఁడు వి (√మగ) 1.పురుషుఁడు, పుంవ్యక్తి.
కం. తగవే కులకన్యలకును, మగవారలతోడ రూపమహనీయులతో, మిగులంగఁ దడవు లోపలి, వగళులలో మాట లాడ ... నైష. 4 61.

కం. అనవుడు శారిక కీరముఁ గనుఁగొని మగవారు పాపకర్ములు నమ్మం,జన దనినఁ జాపజాతులు, వనితలుగా కనుచుఁ జిలుక వాదము చేసెన్. విక్ర. 7. 86., మనుచ 3. 82.

2 మగఁడు, భర్త, ప్రియుఁడు

మ. పరగన్ మా మగవార లందఱును మున్ బాణప్రయోగోపసం. హరణాద్యాయుధ విద్య లన్నియును ద్రోణాచార్యుచే నభ్యసించిరి ... భాగ. 1. 160

ఉ ప్రేమ గనంబడం బలుకరించినవాఁడవు పోదువా యయ్యో, నామగవాఁడ తెప్ప నిను నమ్మితి రమ్మని పిల్చి . . శుక 3. 565.

విశే. పౌరుషవంతుఁడు

(వి శూరుఁడు అని శ. ర)

ఉ. ... లీలమై, వచ్చిన రుద్రుచేఁదమున ప్రాలుదు వీ వనిలోన నోర్వఁగా, వచ్చునె నిన్ను నెట్టిమగవారికి నీకృప నాశ్రయింపఁగా, వచ్చితిమి. భార భీష్మ 3. 300

మ. అలరుందూపుల మన్నెవాని మగవాఁ డన్పించుఁ దత్కాంత ... శుక. 4. 15 భార. ఉద్యో. 1. 247.

మగిడి వి. (త మగిడి) పాములవాఁ డూఁదెడివాద్య విశేషము నాగసరము (శ. ర.).

మగి(గు)డించు స. క్రి. (√మగుడు.)

1. మరలించు, త్రిప్పు

గీ అడుగఁ బూనినమాటయే యొడకు నెక్కొ, నంతనుండియ మగిడింపు మమరరాజ ... నైష. 3. 21.

ఉ. వామనదిగ్గజంబు మదవాసనకుం జన కోహటించుచు, న్ధామగతిన్ నభోమణిరథంబు హయంబు లనూరుఁ డుద్ధతుం, డై మగుడింపఁగా మగుడ కడ్డము దాఁకె ననంగ నుత్తరా, శాముఖ వీధి నేఁగె దివసంబులు దీర్ఘత పల్లవింపగన్. పి. శకుం. 2. 122.

సీ మొగము పార్శ్వములకు మగుడింపకుండ వాకట్టుమూలికవాగెఁ బట్టి పట్టి ... కళా 3. 79.

2. నివారించు, ఆఁపు

కం. వగవఁగ నేఁటికిఁ బార్థుఁడు, దెగువకుఁ

జొరకున్న భీష్ముఁ దెగఁ జూచి వెసం, బగ యడఁగించెద నన్నున్, మగిడింపక చూచుచుండు మనుజాధీశా. భార. భీష్మ 3. 283

వ. .... కుంఠితప్రబోధుం డగునాకుంరునిం గెంటి పలికియు నలుక మగిడించి యుదంచిత ప్రయోజన ఘటనాపారవశ్యంబున సామరస్యంబు మీఱ నిట్లనియె ... పాండు. 3. 37

మగుచే — మగుడుచే వ. క్రి (√మగుడు. క. మగుచు) మరలుచు, త్రిప్పు.

ద్వి జోడనఁ గొని పించె సొగసుగాఁ జుట్టి, వేడెంబు వడి వడ్డవేడెంబుఁ ద్రోలి, నిగుడంగఁ గుఱుచల నిడుపల నూకి, మగిచి వైచుచుఁ గేల మస్తరించుచును ... అ మ. క. 5. 242 పు. 14 పం.

మగుడఁబడు అ. క్రి. (మగుడన్ + పడు. స్వార్థమున) 1 మరలు, నివృత్త మగు.

కం. అసురులదెస నీతేజము, ప్రసారితముఁ జేసి మగుడఁబడు టొప్పునె యిం. క. సమాన శౌర్య క్రమ్మఱ, మసఁగుము రక్షింపు మమర మండలిఁ గరుణన్. హరి. ఉ. 10. 161.

2. తిరుగఁబడు.

వ ... పగవాఁడు బలవంతుం డింతన తెగిపోయెడివాఁడు గాఁ డిలోనన మగుడంబడి యెద్దియేనియుం గిల్బిష మాపాదించు నిది నాకుఁ దోచిన తెఱంగు ... హరి. ఉ 1. 140.

3 తిరుగు, తారుమా రగు.

కం. అనిన నలర్కుం డిట్లను, జనవరం మును నామనఁబుచందము నీచె, ప్పినయట్ల యిపుడు శాంతిం, దనరెడు మగుడఁబడి వినుము తత్కారణమున్ మార్క. 3. 369.

మగుడు అ క్రి (క. మగుచు, మగచు.)

1 మరలు.

(క) వెనుకకు మరలు.

గీ అనఘ యింద్రియముల విషయములమీఁద నిగుడనీక మనంబుతో మగుడఁ దిగిచి, యాత్మఁ గూర్చుట సాంఖ్యుల యనువు ... భార. శాం. 5. 97.

ద్వి మగిడి భూవిభుఁ డొక్క మరము పొంతకును, దగఁ జేరి యున్న యత్తఱి నిప్పులురుల. ద్వి. హరిశ్చ ఉ 148. పం., దశా. 1. 178.

(చ.) తిరిగివచ్చు

కం కనుకనిఁ బఱచిన నాతని, వెనుకొనుటయు వాఁడు శరణు వేఁడినమాత్రం, గినుక యుడిగి తొయ్యలి మదిఁ, గనికరము జనింప మగిడెఁ గాంతుని కడకున్. విక్ర 6. 93.

ద్వి. మనల నయోధ్యకు మగుడఁ బ్రార్థింపఁ, జనుదెంచుచున్నాఁడు సందేహ ముడుగు. రం రా అయో. 136 పు 28 పం., ఆము 1. 76.

(ట) అభిముఖ మగు.

కం. నీవే మంటివి రమ్మం, చావలివానికిని మగిడి యట్లనె వానిం, గావించి ... ఆము 3 7.

వ ...దక్షారంబునకు మగిడి పోదము లెమ్మని .. భీమ, 3.38.

2. (త. మక్కుడు) క్రమ్మఱు, తిరుగు.

(మరలు ధాతువునకువలె దీనికిని క్త్వార్థక మగు 'మగిడి' అను రూపమును, తుమున్నంతమగు 'మగుడన్' అను రూపమును పునరర్థకావ్యయము లై వెండి, మఱలన్, అనునర్థము నిచ్చును. కొన్నిపట్ల ప్రత్యుత్తరముగా, మాఱుగా, అను నర్థమును నిచ్చును)

గీ. చెలువ యింక నొక్కించుక సేపు నీ వ,నాదరంబున నెప్పటియట్ల యున్న. మన్మథుఁడు సమయించిన మగుడ నన్నుఁ, బడయ వచ్చునె యొన్ని యుపాయములను. భార విరా. 2 47

గీ. అప్పు డాశ్చర్య మంది వైశ్యప్రభుండు, మగిడి లోనికిఁ జనుదెంచి మంద్రఫణితి హార. 2. 39

కం. ధరియించిన మొద లొకవ, త్సరమాత్రము

తావకీన ధమ్మిల్లములో, నిరవుగాని మగుడ నివ్విరి, తరుణీ యల పారిజాత తరువున కరుగున్. పారి. 1. 67.

గీ. మగుడఁ గ్రమ్మఱఁ గ్రమ్మఱ మరల సారె, వెండి మాటికిఁ దిరుగ నా వెలయును బున,రర్థముగ...ఆం. భా. 3. 69.

3. పోవు, తొలఁగు

ద్వి. బడలినమేనును బగిలినమోము, మగిడిన చనుఁగవ్వు మాసినచీర. ద్వి. హరిశ్చ. ఉ. 2085 పం.

కం. తగుమాట లాడి కోడలి, వగ పుడుపుము నీవు ధైర్యవతి వి ట్లడరం, దగునె నిను జూచి కాదే,మగుడుం జిత్తముల వగలు మా కందఱకున్. భార. ద్రో. 2. 328.

4 బాగుపడు, చక్కనగు.

కం వగచినఁ బోయిన కార్యము, మగుడునె వగవంగ లోకమాన్యుం డగునే ... భార. స్త్రీ. 1. 20.

5. తిరుగుట, నివృత్తి.

కం గతికై ఫణి వసుధాయని, మతిఁ దలఁచిన సగణ మయ్యె మారుత మధిదై, వతమంద్రు సగణముఖమగు, కృతి పగఱకు మగుడులేని కీడొనరించున్. కావ్యా. 7. 14

జ. మగిడించు, మగుచు, మగుడఁబడు, మగుడుచు.

మగుడుచే(డ్చు)—మగుచే స.క్రి. (√మగుడు. త. మక్కడ సెయ్.) మరలించు, త్రిప్పు.

చం ... పద్మగర్భుకడకుం జనె నమ్మహితుండు మన్మథున్, గొడుకుగఁ బంచి వే తమ మగుడ్పఁగ వచ్చె. భార. అను 4 408.

ఆ. కడుఁ బ్రయాణవిఘ్నకరు లగుభరతము, ఖ్యులఁ బ్రయత్నమున మగుడ్చి వెసను. రాఘవ. 3. 27.

మ. గుని యెన్ గొప్పు సరుల్ నటింపఁ గుచేముల్ గుప్పింప ఘర్మాంబువుల్, మొనపన్ గౌను చలింప రత్నవలయంబుల్ సందడింప న్మగు,డ్చిన నెమ్మోము మఱగంటఁ జొక్కుఁ గన ... ఓర్తు తలయంచెన్. చంద్రా. 6. 5., కళా. 3. 19.

మగులు — మదురు వి. 1. కుడ్యపాలిక, గోడ మీఁది కప్పు.

సీ ... మదురు మగు లన కుడ్య, పాలికలై యొప్పు .. ఆం. భా. 2 13.

2. చుట్టుగోడ, ప్రాకారము.

సీ. ఆలగుంపులు గొఱియలదొడ్లు ... ఉలగరంబులు వాఱుపొలము వాకిటఁ బది కట్టుబండ్లింటికిఁ జుట్టుమగులు ... గీ ... గలిగి, కాఁపురము సేయు నవ్వీటఁ గాఁపుకొడుకు. వేం. పంచ. 4. 416.

సీ బలుకంచు గుబ్బదోర్తలుపులు తీనెలవాకిలి నడవ చావడియు, మగులు. హంస 2. 137.

జ. మగులుగోడ.

మగులుగోడ వి. (మగులు + గోడ) చుట్టు గోడ, ప్రాకారము.

ఆ మగులుగోడమీఁద మ్రాఁకులు చిగురుజొం, పములు వానిమీఁద బ్రచురదోహ, దముల ధూపములును దవకు మాటుగ గూఢ,గతిని గాంతఁ గొనుచు నతఁడు సనియె. కళా. 3. 66.

(ముద్రి పా మదురుగోడ. శ. ర. పా.)

సీ. గొడియ బిగము లావుగొలుసు లోపలియడ్డ మ్రాను బోర్తలుపులు మగులుగోడ ... హంస 2 226.

మగువ వి (క. మగువు. త. మగవు — బిడ్డ. మగువు + అ. ?) 1. స్త్రీ ఆఁడుది.

సీ. నవలా మగువ నాతి నాతుక యాఁడుది లేమ గోల యువిద చామ చాన.

గీ. ముద్దుగుమ్మ యన స్త్రీప్ర,మాఖ్య లంచనఁ గాను జెన్నలరుచుండు ... ఆం. భా 2. 104.

కం. మగ లడఁకువ నుండక తమ, తగులమ పాటింతు రెట్టి తగులం బైనన్, మగువల యెడ లన యడఁగుం. దగవు విడిచి యడిచి పడరు ధైర్యము పేర్మిన్. భార. విరా. 2. 261.

గీ. మదనరేఖకు సరియైన మగువ గలదె ·· విక్ర 1. 119

2. ప్రియురాలు, భార్య.

గీ. మగని మగువను ప్రాయించి మదిఁ దలంచు, నిషధరాజును దన్నుఁగా నీరజాక్షి. నైష. 1. 74.

'ప్రియం ప్రియాంచ'. సం· నైష 1. 38

సీ. మగలతో నిదురించు మగువల మఱపించి ·· నీలా 1. 78, పారి 1· 50.

జ. మగువతనము.

మగువతనము వి. (√మగువ) స్త్రీత్వము. ఆఁడుతనము

కం. జగదాత్మకుఁ డగు శంభుఁడు, మగిడెను హరి నెఱిఁగి తనదు మాహాత్మ్యమునన్, విగతత్రపుఁడై నిలిచెను మగువతనం బుడిగి హరియు మగవాఁడయ్యెన్. భాగ 8. 404.

మగ్గ — మొగ్గ వి. (క. మగ్గు) ముకుళము.

ఉ. వెగ్గల మైనవాసనలు విశ్వజగంబును గమ్మ వల్వఁ గా,గుగ్గులు ధూపధూమముఁలగోచరలీల వజాండగోళముం, దగ్గఱఁ జాతె వాని మిళనం బునఁ గాదె నభంబు గల్వపూ, మగ్గయుఁ బోలె నిప్పుడు సమంచిత నీలిమ మయ్యె జూడ్కికిన్. కాశీ 7. 221.

మగ్గపుగుంత వి (√మగ్గము) సాలెవాఁడు నేయుటకుఁ గూర్చుండునపుడు కాలు చాఁచుకొనెడి పల్లము.

సీ. కుంచె మగ్గపుగుంత గూటంబు పగ్గంబు పరఁకె ద్రొక్కుడుపట్టె పలక దోనె ...

గీ. వఱల నాకుభభద్రు నివాసభూమి, యప్పురంబున సంతతం బొప్పుచుండు ··· హంస 2 11

మగ్గము వి. (క మగ్గ, మక్క.) 1 వయనయంత్రము, సాలెవాఁడు బట్టలు నేయు యంత్రము.

సీ. ... నేఁత యంత్రము మగ్గమనఁగను దనరుచుండు ... అం భా. 2. 296

2 సాలెపురుగల్లు వల.

సీ. కలయ నంగమున మర్కట కీటకృతమైన మగ్గంబు నేత్ర సంపద వహింప .. ఆము. 1. 93.

సీ మైనిండుసాలీని మగ్గంపుఁజకచకల్ జూడి· పూఁతకు రెట్టి పుట్టసేయ .. చంద్రా. 3. 89.

జ మగ్గపుగుంత, మగ్గరి.

మగ్గరి వి (మగ్గము + అరి^{3}) తంతువాయుఁడు. సాలెవాఁడు.

సీ. తంతువాయాభిధ దనరు మగ్గరి యన నేఁత కాఁడనఁగను నేఁతరి యన ... ఆం. భా· 2. 283.

మగ్గించే — మ్రగ్గించే న క్రి. (√మగ్గు) చంపు.

సీ బెగ్గురుకడుపుల బెగ్గిల మగ్గించి కొంగల పొంగెల్ల గ్రుంగఁ ద్రొక్కి ... ద్వా. 1 219.

మగ్గు — మాఁగు అ క్రి 1 మిగులమగ్గు, కమియఁబండు

(వ్యవ) పనసపండ్లు మగ్గువఱ కుంచినచో రుచ్యముగా నుండవు.

2 ఉక్కచేఁ జెమ్మగిల్లి చెడు (శ. ర.)

3. ఆవిరిమీఁద చక్కఁగ నుడుకు.

(వ్యవ) కూర బాగుగ మగ్గనిమ్ము

4 మ్రగ్గు (క మగ్గు) చచ్చు. (చూ. మగ్గించు)

జ మగ్గించు, మగ్గుడు, మగ్గుడుపాఱు

మగ్గుడు వి. (√మగ్గు) మిగుల మగ్గుట, కమియఁబండుట (మగ్గుట. శ. ర).

మగ్గుడుపాఱు అ. క్రి· (√మగ్గుడు) మాఁగిపోవు. (మగ్గు శ. ర).

(వ్యవ.) అరటిపండ్లు మగ్గుడుపాఱినవి.

మగ్నము సం విణ (అ ఆ అ.) మునిఁగినది.

మఘ సం. వి. ఆ. స్త్రీ అశ్విన్యాదులయందు పదియవ నక్షత్రము (నిత్యబహువచనాంతమని వై. ని.).

శ్లో ఆషాఢాకృత్తికాశ్లేషా మఘా భూమ్ని స్త్రియశ్చ తాః. (వై. ని.)

మఘము సం వి. అ. పుం. 1. ఒకానొక ద్వీపము.

2 ఒకానొకదేశము, 3. యజ్ఞము, న 1 పుష్పభేదము. ఒకజాతిపువ్వు. 2 ధనము (కే. ని.).

మఘవంతుఁడు సం. వి. త్. పుం. ఇంద్రుఁడు,

మఘవానుఁడు సం. వి న్. పుం. (రూ. మఘవ) 1. ఇంద్రుఁడు. 2. వ్యాసుఁడు

విణ. (న్ నీ, న్) దాత.

మఘవుఁడు సం. వి. న్ పుం. ఇంద్రుఁడు (శ. ర.).

మఘాత్రయోదశి సం. వి. ఈ స్త్రీ మఘానక్షత్రముతోఁ గూడిన త్రయోదశి, భాద్రపద కృష్ణ త్రయోదశి.

మఘాభవుఁడు సం. వి. అ పుం శుక్రుఁడు

మఘాభువు సం. వి. ఊ. పుం. శుక్రుఁడు.

మఘి సం. వి. ఈ స్త్రీ. ధాన్యవిశేషము. (మే. ని, కల్ప, వాచ. భేషజ మని. వి. ని.)

మఘోని సం. వి. ఈ స్త్రీ. ఇంద్రుని భార్య. శచీదేవి.

మచర్చిక సం. విశే. అ. స్త్రీ. ప్రశస్తము, శ్రేష్ఠము (ఇది ఉద్ఘమువంటిది.).

మచ్చె-మచ్చెము వి. (క. మచ్చ. త. మచ్చె) 1. పుట్టుమచ్చ, పుట్టినప్పుడే దేహమునం దుండెడి నల్లనిగుర్తు.

చం. అని కొనియాడి దేవి రుచిరాకృతియం దొక మచ్చ పెందొడం, గనుఁగొన నొప్పు నీల మణి కాంతిబెడం గయి. విక్ర. 3. 56.

సీ. .... సిరి పొల్చుమచ్చ పేరురమువాని ... ఆము. 3. 85, అం. భా. 2. 124.

2 చిహ్నము, గుఱుతు, కళంకము, మాలిన్యము, మఱక.

సీ. ... గుఱి మచ్చ మచ్చము గుఱుతు చిన్నె. లక్కనం బాది కళం కానవా లడియాలము బచ్చెన యనఁగఁ జిహ్న, గీ. మలరు ఆం భా 1. 80.

గీ. ఉడుగణాధీశ బింబంబునడిమిమచ్చ .. భీమ 2 45

ద్వి. మచ్చలమచ్చల మట్టికాసెయును, ఒలువైనకేలి యంబటికుండ తనకు, నలవడ నడగొండ యన నొప్పుచున్న. ద్వి. పరమ. 7 531 పొ.

3. కుఱుపు గాయము మొ. మానినపిదప దేహమున నిలిచి యుండెడి యానవాలు.

(వ్యవ) అతని మొగమునిండ స్ఫోటకపుమచ్చలింకను గన్పించుచున్నవి

మచ్చనాలుకవాఁడు – రహస్యము దాఁపలేని వాఁడు.

గీ ప్రాణసఖుఁడవు నీకుఁ జెప్పక మదీయ, వృత్తగోపన మెట్లు గావింప నేర్తు, మచ్చనాలుకవాఁడవు మంతనంబుఁ, బొడమ నీకని రసనకు బుద్ధి చెప్పు. పి. శకుం. 2. 172

జ. మచ్చమాపు, మచ్చమాయు.

మచ్చెమాపు స క్రి (√మచ్చమాయు) నశింపఁజేయు, సంహరించు.

(వ్యవ.) వాఁడు తన్నెదిరించినవానిని మచ్చమాపక మానఁడు.

మచ్చెమాయు అ క్రి (మచ్చ + మాయు) జాడ లేకుండపోవు. నశించు.

(వ్యవ.) పాప మాకుటుంబ మంతయు మచ్చమాసి పోయినది.

నీమచ్చమాయ – ఇది యొక తిట్టుగా వాడఁబడును.

మచ్చెము-మచ్చె వి. (త. మచ్చమ్) 1. చిహ్నము, గుఱుతు, జాడ, ఆచూకి.

సి ... గుఱి మచ్చమచ్చము గుఱుతు చిన్నె, లక్కనం బాదికళం కానవా లడియాలము బచ్చెన యనఁగఁ జిహ్న, గీ. మలరు ... ఆం. భా. 1. 80

సీ. అంగీకృతాంగ చైత్రాదిదేవత లాత్మసమ చోరుమచ్చంబు చూపుకరణి ... వసు 6. 73.

2. నిదర్శనము, దృష్టాంతము.

ద్వి. మొదలితలారి సమ్ముఖమునఁ బెట్టి, తోడ
మచ్చంబుగాఁ దొడవులమూట, సూడిద పెట్టి
తా సురిగె నాచోరుఁ, డు...
ద్వి. హరిశ్చ ఉ. 2329. పం

ద్వి ...నాకల్ల నీమీఁద, విపరీతముగఁ జెప్పి విరస
మెక్కించి, తోడ మచ్చంబు నా దుప్పటిఁ
జూపి, వీడెల్లఁ గనుగొన పిలిచి కట్టించి నవ.
1. 70 పా 16 పం., హరిశ్చ. 5. 133.

3 నిదర్శన మైన దొంగిలించిన సొత్తు.

వ... అయ్యారెకులు చని పురంబు సర్వంబును
శోధించి విపణివీథిం దదీయాభరణమ్ము లమ్ము
నమ్మహీసురు మచ్చంబు తోడం బట్టి తెచ్చి..
విక్ర. 5. 145.

మచ్చరము వి (సం మత్సరః. ప్రా మచ్ఛర, క, మచ్చర.) 1. ఈర్ష్య, ఓర్వలేమి

గీ. బోధ మల్పంబు గర్వ మభ్యున్నతంబు, శాంతి
నివ్వచ్చరంబు మచ్చరము ఘనము.
భీమ. 1 13

ఉ ఆకుసుమంబుఁ దాల్చిన మహామహిమంబునఁ
దోడికామినీ, లోకము మచ్చరంబు మది లోనఁ
దొరంగి భజించుచుండ...
పారి 1 70., 1 50., కళా. పీఠి. 50

2. స్పర్ధ, పోటీ.

సీ పచ్చరానిగ్గుతో మచ్చరానకు పచ్చుమచ్చ
యద్యోదచక్కిఁ జెచ్చుమీఱ. సుద. 5 60,

3. ద్వేషము, వైరము, పగ

కం. హరిదిక్కున మునుగలమ, చ్చర మించుక
యాత్మ వదలి సంప్రీతిపుర, స్సరముగ నీ నొడఁ
బడియెను, హరిపౌత్రున కాత్మ పౌత్రి నన్నుర
పతియున్ హరి. ఉ. 3. 223.

కం పిచ్చుకపయి బ్రహ్మాస్త్రము, విచ్చలవిడి నిగుడఁ
జేయువిధ మింతెకదా మచ్చరము మనుజపతి
పయిఁ, దెచ్చుక పొలియింప నీవు దిరుగుట
లెల్లన్. ఉ. రా 3.302.

4. పట్టుదల, చలము.

గీ మచ్చరంబున నిద్దఱు మానవతులు, పెడ మరలి
చల్లులాడంగ...వరాహ. 3.101

జ, మచ్చరి, మచ్చరించు, మచ్చరికము, మచ్చరి
కించు, మచ్చరీఁడు

మచ్చరి విశే. (మచ్చరము + ఇ^{3}.) 1. పట్టిన పట్టు విడువనివాఁడు, చలపాది.

చం. మదమున దేవదానవులు మచ్చరు లై గడుఁ
బిచ్చలించి సం, పదలను గోరి పోరు నెడ...
భాగ. 6.273.

(శ. ర. పా. 'మచ్చరముల్ గడుఁ బిచ్చలింప
ముద్రి పా.)

2. ద్వేషి, విరోధి

సీ చఱులార లేటి మచ్చరులార కానరే మా
కుమారునిఁ బోలు మా కుమారు....సారంగ
3.237

(లేటి మచ్చరులు – మృగద్వేషులు, సివంగులు.)

మచ్చరించు అ క్రి. (√మచ్చరము.) 1. పోటీచేయు, స్పర్ధగొను

వ.. మఱియు సూతపుత్రుండైన రాధేయుడును
ధనుర్విద్యా కౌశలంబున నరునితోడ మచ్చ
రించుచు దుర్యోధన పక్షపాతి యై యుండె...
భార. ఆది. 5.225.

2 ద్వేషించు, పగగొను

క అంతం గుంతీనందన, కాంతా చింతా మహాంధ
కారముతోన, తద్ధ్వాంతంబు మచ్చరించెనో, సంత
మసం బనఁ బ్రభాత సమయం బయ్యెన్. భార.
విరా. 3.34.

గీ. సహజ మాత్సర్యమున దేవ సమితితోడ,
మనము దొడరిన హరి యేల మచ్చరించు...
ఉ రా. 2.21.

సీ. లంకాపురంబున శాంకరీదేవతా మకుటేందు
రేఖతో మచ్చరించి...కాశీ 1 130.

(ఇట ఔపమ్యద్యోతకము.)

3. చలపట్టు, పట్టినపట్టు విడువకుండు.

చం. ఇటువలె మచ్చరించు హృదయేశయుఁడైన

లతాంతధన్వికో, క్కటఁ గడు వెక్కసం
బడర. చంద్రా 5 12

మచ్చరికము వి (√మచ్చరము. ఇక, స్వార్థమున)
1 చలము, పట్టుదల

ఉ. తెచ్చెద మెల్లి నేఁడు మముఁ దెండని పంచిన
యప్పు డాకినుల్, మచ్చరికంబునం జవు
లమర్చుట్కై డిభకుండు నీవునుం, జొచ్చినచోటు
సొచ్చి గణశూరుఁడు శౌరి కరాసిధారచేఁ
బచ్చడిచేయఁగా జముని బానసముం బురుడించు
చోటకిన్ ఉ హరి. 4 196.

ఉ ఏఁటికి నోవసిష్ఠ తగ దీక్రియ సారెకు వట్టి
వాదముల్, మాటికిమాటికిం బెనఁచి మచ్చర
కంబున నాడ నీకు.. హరిశ్చ 1. 151, పి
శకుం 2 125

2 స్పర్ధ, పోటీ

కం. చీనాంబర మణిభూషణ, నానాగంధానులేప
నవమాల్యములన్, మానినులును వైదర్భియు,
మానుగఁ గై సేసికొనిరి మచ్చరికములన్ విక్ర
5 62.

3. ద్వేషము (శ ర)

మచ్చరికించు అ,క్రి (√మచ్చరికము.) 1 చలపట్టు, పట్టుపట్టు.

ఉ .. వసుధామర ముఖ్యులు వీతిహోత్రునా,
మంత్రణసేయలేరయిరి మచ్చరికించియుఁ గాశికా
పురిన్ కాశీ 5 304,

2. స్పర్ధవహించు, పోటీచేయు.

చం .. ఇద్దఱు ముద్దియ లొత్తి రవ్విభు, న్మద
గజరాజ కుంభముల మచ్చరికించు కుచద్వయంబు
లన్. నైష. 3 86 (ఇట ఔపమ్య ద్యోతకము)

సీ అలకాధిపతితోడ నైన మచ్చరికించి కొనసమ్మఁ
గల మేటికోమటులును ... భోజరా. 2. 47.

ఉ. ఇచ్చిన మ్రొక్కి పుచ్చుకొని యింపును సొంపును
బల్లవింపఁగా, నచ్చపలాయతేక్షణ శివార్పణ
మంచు సుధారసంబుతో, మచ్చరికింపఁ జాలు
రుచిమత్ఫల మాదట నారగించి ... రాజ. చ.
1 83., భీమ, 1. 91.

3 ద్వేషించు, కలహించు, పోరాడు

చం. పదములఁ దొట్రుపాటొదవఁ బ్రాణసఖీ జన
భాషణంబులన్, మదిఁ దమకంబు లజ్జయును
మచ్చరికింప వణంకుమేనితో, మదవతి మంద
మందగతి మార్దవ మొప్పఁగ వచ్చె . విక్ర.
216

మచ్చరీఁడు. విశే. (మచ్చరము + ఈ డు మచ్చరి
+ ఈఁడు స్వార్థమున అని శ. ర.) 1 మచ్చ
రము కలవాఁడు, ఈసు ఊనువాఁడు

ఆ. చిచ్చు లేక చిముడు మచ్చరీఁ డీసడ్డి, వజ్ర
నాథుఁ డోర్చువాఁడె యకట. ప్రభా. 1. 134.

2. వైరి, పగతుఁడు.

వ ... పచ్చవిల్కాని మచ్చరీఁ డానతిచ్చినఁ
దదీయ సన్నిధాన విశేష సుజ్ఞానోదయంబున
.. సానందో 5. 173.

మచ్చిక – మచ్చిగ. వి. (క. మచ్చికె) 1 వలపు,
మోహము

చం. విడువని కౌఁగిలింత పురివిచ్చని మచ్చికతన్వు
తేనిసం, దడి నొకవింత చూపు ... కువల.
5 31.

గీ. మైత్రియును నానుకూల్యంబు మచ్చికయును,
గలిగి యక్కాంతని స్నెప్డు గలసియుండ ...
మార్క. 5 200.

ద్వి అచ్చర తనదృష్టు లామిత్త్రి మీఁద, మచ్చిక
నాటించి మనసుపొం దెఱిఁగి రం, రా. ఉ.
128 పొ. 18 పం

2 ప్రేమ

కం. అని వారికి వారందఱు, మనమునఁ దోఁచి
నటు లాడు మచ్చికమాటల్, విని సిగ్గున
నయ్యెలజ, న్వని .... విజ. వి. 3 33.

ఉ క్రచ్చఱఁ బారిజాతలతికావనదేవత జంభ
వైరిపై, మచ్చికఁ గూర్పఁగా నవసుమ ప్రకరం
బుల వేల్పుఁబోటలో, విచ్చిన పైఁడిశామరల
వెంబడి వచ్చిన కమ్మగాడ్పులున్. మెచ్చులరీతిఁ

గోకిల సమీరణ దీవనలిచ్చె నొప్పుగన్. హర 6. 10.

దండకము. . . వేలుపుంబెద్దవై తద్దయు న్నేర్పుతో నిజ్జగంబెల్లఁ బుట్టించి వెన్నుండవై నిచ్చలు న్మచ్చికం బ్రోచి. . నీలా 2 41

సీ. ... నెయ్యము ... నేస్తము ...

గీ. జాళి ప్రేముడి మచ్చిక మక్కువ యనఁ, బ్రేమ దోఁచును .. అం. భా. 1 136.

శె. ఆసక్తి.

ఉ. మైత్రియుఁ బ్రేమయు న్మనసు మచ్చికయు న్మెఱయ న్వరాటరా, ట్సుత్రిక వల్కినన్ ... సైష 4 84.

వ ... మచ్చికతో నెదుట వచ్చి నిలుచున్న పుడమికన్నె చిన్నారి నగుముద్దు మొగంపు టద్దంబుం గనుంగొనుచు ... ఉ రా. 1 138

4. భ్రమ, భ్రాంతి

వ. ... పెచ్చు పెరుఁగు నచ్చపుఁ బచ్చలచాయలు మెచ్చులు సేయఁ బచ్చికల మచ్చికల విచ్చలవిడిఁ గ్రచ్చుకొని మెసవ నుంకించు నంకంపురాజింక జంకించి ... వసు. 2. 11

శ. చేనపు.

కం. ఎచ్చట శ్రోత్రియుఁడును ధన, మిచ్చునతఁడు నీరుగలుగు నేఱును వెజ్జు, న్మచ్చికయును లేకుండును, నచ్చట వసియింపవలవ దభినుత చరితా. మార్క. 3. 248.

జ. మచ్చికపడు.

మచ్చికపడు అ క్రి. (√మచ్చిక) మరులుకొను స క్రి మరగు. (శ ర)

మచ్చిగ– మచ్చిక. వి. ప్రీతి, ఆసక్తి.

మ. తగునే మాధవ యిట్టివాఁడిపలుకుల్ ధర్మంబులే మాయెడన్, మగలుం బిడ్డలు సోదరుల్ జనకులున్ మమ్ము న్నివారింప మ. చ్చిగ నీయంఘ్రులు సేరినారము ... భాగ. 10 పూ. 832.

చం తగిన వరేంద్రసూనుఁ డని తన్నుఁ బ్రియంబునఁ బిల్చి తెచ్చి మ, చ్చిగ సుత నిచ్చి మత్ప్రితిముఁ జేసిన సింహళరాజసూనుఁ డా, తగవు మదిం దలంపక . విక్ర. 6 76.

(దయ.)

కం. ముచ్చిరి యున్నది లోకము, నిచ్చలు గంసాది ఖలులు నిర్దయు లేఁచన్, మచ్చిగఁ గావఁగ వలయును, విచ్చేయుము తల్లికడుపు వెడలి ముకుందా. భాగ 10 పూ. 101.

మచ్చు¹. వి (క. త మచ్చు) 1 మీఁదికట్టడము, మిద్దె.

కం మచ్చెక్కింపుదు వానిని, నిచ్చెనయుడి తొలఁగఁ బుచ్చి నెమ్మదితో నే, మ్రుచ్చిలి ... కేయూర. 2 60.

కం అపు డిచ్ఛావతి యచ్చో, నుపవల్లభు నిలువఁ బనిచి యోడక యిలు సొ, చ్చి పొడవు గల మచ్చుపయిం, గపటవ్యాపార మమరఁ గాఁ గూర్చుండెన్. వేం పంచ 4 505.

2. మీఁదికట్టడము లేని మిద్దెటిల్లు, డాబా

ఉ ... అగేంద్రకన్య రాఁ, జూడఁ దలంచి నిల్చిరి వసుక్షితిపాలపురీ పురంధ్రికల్, మాడువులన్ హజారముల మచ్చుల సజ్జల గోపురంబులన్, మేడల నాట్యశాలికల మేరువులన్ భువనేశ్వరంబులన్. వసు 6. 64

3 అల్పహర్మ్యము

సీ .. అట్టిక యన మచ్చు నా నల్పహర్మ్యంబు వెలయు అం భా. 2 17.

ఉ మేరుతిరులా కురుఁజుమీఁదులఁ జెక్కిన టెక్కియంబులా, గారుడరత్నతోరణ ధగద్ధగలా తెలిగచ్చుమచ్చులా పాంచా 4 5

గీ. మేలిగొజ్జంగిపూనీట మెకపుటాము గలిపి బలు రాచతెరువులఁ గ్రంతలందుఁ, జిలికి మచ్చుల మేడల నెలవు లెల్లఁ, గ్రొత్త సింగారములఁ దళుకొత్తఁ జేసి .... అచ్చ. రా. అయో 10.

మచ్చు². అ క్రి. ఆకర్షించు.

ద్వి నచ్చినవాఁడవో నావారిలోన, మచ్చిన వాఁడవో మనసుకి లెఱిఁగి. పండితా పురా.

115 పా

వి 1. చొక్కమందు, మీఁదఁ జల్లినచోఁ బర వశము చేయు భస్మవిశేషము.

సీ. కనిచూపులనుమన్మథుని మోహనాస్త్రంబు లందుఁ గాటుకమచ్చు సందడింప .... వి. పు. 2. 196

ద్వి. వచ్చెఁబో యే నేల వనజాక్షి చూపు, మచ్చు వేసిన నిట్లు మరు లేలకొంటి
ద్వి పరిమ. 2 63 పా.

వ. గచ్చుకేడెంబులును మచ్చువీడెంబులును నిలువు మందుల కరాటంబులును .. ప్రబంధ 78

2 మృగాదులు వలలోఁ దగులుకొనుటకై వలకు సమీపమున నుంచెడు నాహారము, ప్రలోభనము.

మ. గగనారణ్య చరాంధకారం గజముం గాలా హ్వాయవ్యాఘ్రుఁ డ, చ్చుఁగ బట్టన్ గమకించి మచ్చిడుటకై చూతాంకురశ్రేణిచే, నొగిఁ గల్పించినకందుకం బనఁగ సూర్యుం డంత వీక్షిం పఁగా. భాగ. 10 పూ. 1287.

కం మచ్చు లిడి యురులు బోనులు, నచ్చట వెస నొగ్గిచనిన నది యెఱుఁగక యా, మచ్చుచ్చురు లను బడి వగ, నిచ్చను దురపిల్లుచున్న యెడ నచ్చటికిన్. విక్ర 5 212.

మచ్చు^{3}. వి 1. నికషోపలము, ఒరగల్లు బంగారు వన్నె పరీక్షింమట కుపయోగించు గీటురాయి.

సీ. సంచితాద్యఘ సమిత్సమితికిఁ గార్చిచ్చు హరి వైభవస్వర్ణ మొఱయవచ్చు ...
ఘటికా 1. 140.

2. మచ్చుముక్క, బంగారు లోనగువానివన్నె పరీక్షించుటకై అగసాలి మున్నగువారి యొద్ద నుంచుకొన్నకమ్మి.

ఉ. మైనపుటంటు పల్వగలమచ్చులచా లొరగల్లు కల్లెలున్ ... శుక 1 420.

3 వన్నె సరిగా మన్న దని చూచుకొనుటకై యగసాలివాఁ డిచ్చెడు వెండిబంగారములకమ్మి

ద్వి. మగుడ నిన్ గాంచఁగ మదిఁ దలఁపోసి, వచ్చితి నే ననిన వసుధాధిపతికి, నచ్చుగా నతి వియోగాగ్నికీలలకు, మచ్చిది యన నొప్పుమాణిక్య మిచ్చె. రం రా. సుం 276 పా. 14 పం.

4 బంగారము, (చూ. మచ్చుగుబ్బలి)

5. విధము, రీతి

వ ఇచ్చెలువునన్ దనయిచ్చకు వచ్చిన మచ్చున నచ్చోటచ్చట నచ్చపలుండు నిచ్చలు మెలంగుచు నొక్కనాఁడు ... ఉ రా. 3 102.

జ మచ్చుగుబ్బలి.

మచ్చు^{4} వి (క. త. మచ్చు) పొదలు మొ వానిని నఱకెడు ఒకవిధ మగు మోటుకత్తి.

సీ. సాధుసమాగమజ్ఞానవిద్యకు నచ్చు వివిధ జన్మార్ధముల్ వెరఁజుమచ్చు ... ఘటికా 1, 140.

మచ్చు^{5} వి మాలిన్యము, మురికి.

గీ సిగ్గుకతమున సవయలచేర్పు వాసి, చనును బరికించుఁ తొడవులయునికిమట్టు, మచ్చుమర లేక యుండ నేమఱక యోము, మిగుల మేగరకరిక నా మెఱుఁగుబోఁడి కళా. 7 100.

మచ్చుగుబ్బలి. వి. (మచ్చు^{3} + గుబ్బలి) బంగారు కొండ, మేరుపర్వతము.

సీ సిరిగట్టు నాకును పిరి గట్టు నేల వప్ప మచ్చు గుబ్బలి నాకు మచ్చు జియ్య ...
చంద్రా. 2 45.

మచ్చెకంటి వి (మచ్చెము + కన్ను) మీననేత్ర, చేఁపలవంటి కన్నులు గలస్త్రీ.

గీ. మెచ్చు గావించె మామది మచ్చెకంటి ...
హరి పూ. 2 5.

గీ అత్తెఱంగునఁ గొనిపోవునపుడు గన్ను. విచ్చి కడలెల్లఁ జూచి యమ్మచ్చెకంటి. యురక పలవింపఁ దొడఁగె. అచ్చ. రా. అర. 6.3.

ఉ. ... అ, య్యచ్చర మచ్చెకంటుల యొయార మయారె నుతింప శక్యమే.
దశా. 2. 240, ఉ. రా. 4 214.

మచ్చెము వి. (సం మత్స్యః, త. మచ్చము)

1. మత్స్యము, చేప.

కం. మచ్చెమయి సోమకుఁడు మును, మ్రుచ్చిలి వేదములు గొనుచు. భా రా. యు 615.

సీ. .. మీను మచ్చెము చేపఁ యనఁగ మత్స్యము తనరుచు. ఆం. భా. 1. 159.

2. మత్స్యాకార మగు కురణి.

ద్వి కాటుకమచ్చెం బగరుకరాటంబు ... ద్వి తి. సా 1. 11 పా. 14 పం

సీ. కాటుకమచ్చెము ల్కస్తూరివీణెలు గపురంపుఁ గ్రోవులు గందవొళ్లు ... కవిజ. 3. 51.

జ: మచ్చెకంటి

మచ్ఛము సం వి అ పుం చేప

మజె - మజా, మాజా, మజ్జె, మజ్జా, అవ్య ప్రశంసార్థకము (దీనికి 'బాపు' 'బాపురే' 'బళి' మొదలగునవి తఱచుగా ననుప్రయుక్తము లయియే కన్పడుచున్నవి)

ద్వి అడిగెడువారు లే కయ్యె నీ వింత, బడగవైతివి మజ బాపురే యనుచు. బస పు. 4. 285 పం.

ద్వి నల్లవో పండిత నతపండితౌఘ, నల్లవో పండిత నందితకీర్తి, మజ బాపు పండిత మత్కులాచార్య, మజ బాపు పండిత మల్లికార్జునుఁడ పండితా దీక్షా. 70 పా.

కం. .. మజ బాపురె వీనిఁ బోల మగలుం గలరే. ఉ. హరి. 5. 270.

కం ఆపశుపాల నృపాలభు, జాపాటవమును సమీకజయము మజ బళీ, బా పని తివర్ణ పురుషుం, డాపోవక పొగడె సవినయాలాపములన్. వరాహ. 9. 15.

మజా – మజె అవ్య ప్రశంసార్థకము.

మ అరరే బాపురె బాగురే బళిరె మేలాహా మజా యంచు నం, బరమార్గంబునఁ జేరువన్ నిలిచి సప్తర్షుల్ ... వరాహ. 10. 63.

చ చెలఁగి కటారిబిత్తరము చిమ్ము విశారపు నవ్వు నవ్వు మీ, సలు వడివెట్టు నూరక మజాయను .. విక్ర. 8. 19.

మజాలీసు. వి (హిం. మజాలీస్) సభ, దర్బారు.

ద్వి. వీర, తరులచేఁ గవులచేఁ దనరి పూవింటి, దొరమజాలీసుతో దొరయైనతోఁట ... మృ. వి 2. 5.

మజ్జె – మజా (శ.ర.)

మజ్జ. సం. వి. అ. స్త్రీ 1. ఎముకల యొక్కయు మాంసము యొక్కయు సారము. 2 వృక్షసారము, చెట్టుచేవ.

మజ్జనము. వి. (సం. మజ్జనమ్) స్నానము

సీ. స్నానంబు తనరును దానంబు మునుక మజ్జనమన ... ఆం. భా 2. 160

మజ్జనము సం. వి అ. న. 1 మునుగుట, అవగాహనము. 2 మజ్జ, అస్థిసారము

మజ్జకృత్తు సం. వి. త్. పుం. అస్థి, ఎముక

మజ్జము. సం. వి. న్. పుం. – మజ్జ.

మజ్జరి. వి. నైచికి, ఉత్తమమైన యావు

గీ చెలఁగు మజ్జరి యనఁగ నైచికి సమాఖ్య ... ఆం. భా 2. 263.

మజ్జసముద్భవము. సం వి. అ. న. పురుషుల వీర్యము, శుక్రము.

మజ్జా – మజ్జారె అవ్య. ప్రశంసాద్యర్థకము.

సీ. మజ్జా కృపీటసంభవ మహాదిక్పాల హేలా విహార వాహ్యాళివాహ క్రీడా 232.

కం. ఆతటి వెన్నెల దగె మ, జ్జా తా జాబిల్లి వెజ్జు జగమున కెల్లన్, రాతిరి సోఁకిన చీకటిబూతము విడువంగఁ బల్లుబూతియుఁ బోలెన్. యయా. 2. 81.

మజ్జాకరము సం. వి. అ న. ఎముక, అస్థి.

మజ్జాజము సం. వి అ న. 1. రేతస్సు, శుక్రము 2 భూమిజగుగ్గులువు, గుగ్గులు భేదము (వృ. వి),

మజ్జారసము. సం. వి. అ. పుం. పురుషుని వీర్యము, శుక్రము.

మజ్జారె– మజ్జా. అవ్య.

(ఆశ్చర్యార్థకము.)

మ. చనుదేరం గని మింటిమానికము నిచ్చల్ పోవు
మజ్జారె యా, వినుద్రోవన్ నడయాడ కేల
యిటకున్ విచ్చేసెనో యబ్బురం బన ...
యయా 4 65.

(ప్రశంసార్థకము.)

ఉ. ... అగ్రజునితావునఁ దమ్ముని దెచ్చి పూన్చు
వాఁ, డై రహి వాలి మున్ను కొని యంతటఁ
బోఁ కిటు వచ్చెనేమొ మ, జ్జారె కకుత్థ్సవంశ
సదృశం బౌనౌ యీదృశధర్మ్మ మక్కటా.
చం. రా. 8. 141.

మ బళిరే మైసిరితీరు నిల్కడలు సేబా సయ్యారె
పేరణీ, కలనం బౌర పదాళికాభినయ వైఖ
ర్యంబు మజ్జారె కో, పులవైచిత్రి యహో విని
ర్మలకరాంభోజాతవిన్యాస మం, చలివేణుల్
వినుతింప సల్పె నటనం బాకొమ్మ తత్సన్నిధిన్
చంద్రి 2. 97.

మజ్జాసారము.సం. వి. అ. పుం. జాతీఫలము, జాజికాయ.

మజ్జిగ. వి. (సం. మార్జికా. ప్రా. మజ్జిన్ క మజ్జిగె. త. మజ్జిగై.) దండాహతము, చల్ల

గీ మితి యెఱుంగక తుంపరుల్ మీఁదఁ బడఁగ,
జొన్నకూడును మజ్జిగ జుట్టి లేచి ...
శుక. 2. 411

గీ. ఆత్తయానతి మజ్జిగ లమ్మువేళ. దాని దారున
నీతుఁంచె నేని యింక ... శుక. 2 556

గీ వెలయ వేగురుచుక్కను వెన్నముద్ద, చెంతఁ
జాపట్టు కానుమజ్జిగ యనంగ ... తూర్పునఁ
దెలుపు దోఁచె, శశాం. 4. 125.

గీ. అడరు దండాహతము చల్ల యనఁగ మజ్జిగ
యన ... ఆం భా. 2.259.

మజ్ఝా –మజ్ఝారె అవ్య. ప్రశంసార్థకము

శా గాఢార్థ ప్రతిపాదనక్రమ కళాకౌశల్యముల్లేక
వా, చాథకాక్కర్ఫటితోడఁ దామ తము మజ్జా
యంచుఁ గై వారముల్, ప్రౌఢిం జేయుచు ...
సుద. 3.164.

గీ, సంభ్రమోత్థితనృపజూటచటుల ఘర్ష, సాదు
తా రౌర బళిర మజ్ఝా యనంగ . .
సుద, 3 164.

సీ .. ఆద్దిర యయ్యారె యౌర మేల్ సెగ్రిబాసు
మజ్ఝా బలారె సేబాసు నాఁగఁ నలరుచుండుఁ
ప్రశంసార్థములుగ ... ఆం. భా. 3. 66.

మజ్ఝారె – మజ్ఝా. అవ్య ప్రశంసార్థకము.

మ. అపురా వాతెఱతేట ఖూబు పిఱు, దౌయ్యార
రంబు మజ్ఝారె చ. న్గవతళుక్కుల్ భళి దంతకాంతు
లగెరే కన్నెళుక్కు లప్పప్ప కొ, ప్పు విలాసంబు.
ప్రబంధ. 484.

మటచి సం. వి. ఇ. ఈ. స్త్రీ. రాళ్లవాన

మటపల్లి. వి (త మటప్పళ్లి.) దేవాలయము నందలి వంటిల్లు.

సీ మటపల్లిచక్కిఁ దా నటు పరామరిసించి యందు
లందుల సందుగొందు లరసి ... విప్ర. 5.6.

మటమట – మలమల వి. మాడుట, మఱుఁగుటల యందగుధ్వని, ఆధ్వని కనుకరణము.

కం. ఆఁకట మటమట మాడుఁచు . .
భాగ. 9. 241.

(శ ర. పా. మలమల మాడుచు ముద్రి. పా.)

ఇ. మటమటలాడు.

మటమటలాడు అ. క్రి. (మటమటలు + ఆడు.) మండు, జ్వలించు (శ. ర.)

మటస్ఫటి సం. వి. ఇ. స్త్రీ. గర్వారంభము.
మటిక – మట్టక (వ్య. వి.). (శ.ర.)

మటుమాయ(ము.) విశే. (మాయము+మాయము.)
1. మాయావి, మిక్కిలిటక్కరి

ద్వి. ఇటువలెఁ జెలరేఁగి యెవ్వరి నిట్టు, మటు

మాయ విధి పట్టి మలకలఁ బెట్టు.
ద్వి. హరిశ్చ. పూ. 1709 పం.

చం. మఱఁది యటంచు బావ యని మామ యటం
చును నల్లుఁ డంచు నం, దఱకును వన్నివావు
లిడి తచ్చనల న్మటుమాయ సుద్దులన్, మురిపె
ముల న్విలాసముల మోహము లెంచి నిశాట
చిత్తము, ల్గరఁచె లతాంగి యంగనలు గారె
మనోధనపశ్యతోహరుల్. దశా. 2 366.

ఉ. ఎన్నఁడు నేర్చినాడవుర యీ మటుమాయపు
మాట లీవు నా, కిన్ని దలంప నేమిటికి నిప్పుడు
దోసము పెద్ద చేసి యా, దున్నవయాళికానిఁ
గడుదొడ్డఁగఁ జెప్పి భయంబు సూపి చ, క్క
న్నను దద్దువెట్టి యుఱుకంగఁ దలంచెదు మాను
మీవగల్. సారంగ. 2. 114.

2. నికృష్టము, అధమము.

కం. మటుమాయయాఁడుతన మొ, క్కటియు
నడఁచుపని య దెంత గల దతని కతం, డెటు
వలె వలసిన నటువలె, ఘటియింపన్ గలఁ
డటంచుఁ గర్దముఁ డనినన్.
ఉ. రా. 7. 497.

3. అదృశ్యము, కానరానిది.

సీ. హరుని చే మటుమాయ మై మే నెఱుంగని చిత్త
జాతునకు సంజీవకరణి ... చిత్రభా. 2. 95.

వి. మిక్కిలిమాయ, మోసము.

ఉ. మక్కువఁ దెల్పి యొక్క మటుమాయల
రాకొమరుండు వచ్చి తా, నెక్కువచుట్ట మంచు
వచియించి సఖీమణిఁ బెండ్లియాడినన్.
ఉ. హరిశ్చ. 2.97.

కం. నటలు దటవటలు నటనలు, మటుమాయలు
జాటువగలమాటల వింతల్, గుటిలతయుఁ
దెలిసి పాఱుఁడు విటవిద్యకు బిరుదు వేసి వికవిక
నగుచున్. ప్రబంధ. 614.

కం. వినమే తొల్లిటితపసుల, వనితలకున్ లోను
గానివారలు గలరే, మన మనఁగ నెంత గరఁగక,
మన మనఁగా నెంత కలికి మటుమాయ లకున్.
సారంగ. 2. 13, చంద్ర. వి. 1.52.

మటుమాయతనము. వి. (మటుమాయ + తనము)
మిక్కిలిమాయ.

ద్వి. కుటిల కుత్సితములు కూచిమారములు, మటు
మాయతనములు మందు ప్రాఁకులును, నట
మటంబులును మున్నైన చెయ్దములు.
ప్రభు. 2. 50 పు. 9 పం.

మటుమాయలబండి. విశే. — మటుమాయలాఁడి.

ద్వి. మంకు దిమ్మరి మటుమాయలబండి ...
ద్వి. పరమ. 4. 298 పు.

మటుయయలాఁడి. విశే. (మటుమాయలు + ఆఁడి)
మిక్కిలి మాయలుగలది.

వ. ... జటివరుండు నమ్మటుమాయలాఁడి పలు
కులు నిక్కువంబులుగా వగచి ...
విప్ర. 3. 20.

ద్వి. నాథ! యనాథను నను గావు మనుచు, మాటి
మాటికిఁ బల్కు మటుమాయలాడి, మాటలు
నిజ మని మది విచారించి.
ద్వి. పరమ. 4, 285 పు.

చ. ఆది మటుమాయలాడి యని యంటివిగా ...
సారంగ. 3. 70, దశా. 2. 375.

మటుమాయలాఁడు. విశే. (√ మటుమాయ.)
మాయావి, టక్కరి.

సీ. మటుమాయలాఁ డన మాయదారి యనంగ
మాయలాఁ డనఁగను మతకరి యన ...
గీ. ... మాయావిపొంక మగును ...
ఆం. భా. 2. 286.

(మటుమాయకాఁడు. క్రొత్తవ్రాఁత ప్రతుల పా.)

ద్వి. నటలు చూపకుము తచ్చనమాట లేల, మటు
మాయలాఁడ ముమ్మాటి కీవు.
ద్వి. పరమ. 4. 309. పు

ద్వి. ... మటుమాయలాఁడు, హరి మీర లాతని
యాఁడురూపంబు, చవ్వ సేయక కన్న జగము
లలోన, న వ్వగు విష్ణు. ఉ. 4. (శ. ర.)

మట్టు వి. (క. మట్టె.) 1. ఆవులు మున్నగువాని
తోఁక.

వ. ... ఒండొండ మట్ట లెత్తుకొని నేలమట్టవి
యుచు నద్రువం బసులు వెసం దిరిగి ...
భార. విరా. 4 265.

శ్లో. ఊర్ధ్వపుచ్ఛా న్విధున్వానా ధావమానా స్సమం
తతః. సం. భార. విరా. 55. 36

వ. ... మండుతద్వేదనకుం గాక మట్ట లెత్తుకొని
యెత్తు గలపొదరు టడవులు చొరంబాఱు
పిడికడితికడుపు ... మనుచ. 4 87.

2. పత్త్రివృంతము, ఆకుతొడిమ

గీ. పత్త్రివృంతంబు మట్ట నా వఱలు .
ఆం భా 2. 77

3 (త. మడల్) కొబ్బరచెట్టు తాటిచెట్టు మొ
వానికమ్మ.

చం. ... పూగముల్ భరం, బునఁ బడుమట్టచే
ఆము 1. 70

గీ. నారికేళంపు మట్టనెన్నడిమిచాయ, దళము
లందునబోలె సంతతముఁ బాఱు, వేణికా సార
ణులయందు విస్మయముగ, జగతి నెక్కడి వేలేటి
పాటి వదులః. భీమ. 2 58

4 తాడి మొదలగు చెట్టు, చిన్నచెట్టు.

సీ. మట్ట గీసెడుకత్తిఁ బట్టుబెట్టులిచేత బిసుకఁ
జేసెర దీనిబిగువుగుబ్బ, లు. సురా 59

(వ్యవ.) ఈతాటిమట్టలు ఇంక పదిసంవత్సరము
లకుఁ గాని చెట్లు కావు.

జ మట్టగించు, మట్టగింపు.

మట్టకము సం. వి. అ. న. నడికుప్ప.

మట్టగించే సం. క్రి. (√ మట్ట.) 1 పెకిలించు

ద్వి. సంచితం బగువస్తుసమితియుఁ జిల్లపెంచాదిగా
మట్టగించి తెప్పించి ..
బస. పు 3. 499 పం. 74 పా.

2 తొలగించు.

గీ. సందెఁ దల యంటుకొనుట వస్త్రంబు లేక,
మజ్జనము చేఁత విరి యాకు మట్టగించి, తాల్చు
టయు నిరుగేలను దల పుణుకుట, భర్త గల
భామినుల కశుభప్రదములు.
పి. శకుం 4. 79.

సీ. చెలి యేల తనకేలఁ జివురుఁ దీవియ వంచె వాని
సోయగ మేల గానుపించె, నది యేల ధృతిబ్రీల
మది జాలి పుట్టించె మరుఁ డేల తాలిమి మట్ట
గించె చంద్రా. 4 148.

మట్టగింపు వి (√ మట్టగించే) మట్టగించుట,
పెకిలించుట.

ఉ. . జలజంబులకుం దలవంపు కోకసం, సాఁము
మట్టగింపు నెలబాలునిరాకకు మోమునొంపు
శృం, గారరసంబు ముంపు కనఁగాఁదగెఁ జీకటి
గుంపు పెంపుగాన్. ల. వి. 4. 41.

(ఇందు రెండవపాదమున యతిభంగము)

మట్టగిడుసు వి. మత్స్యవిశేషము, ఒకజాతి చేఁప.
(శ ర మట్టగుడిసె బ్రౌ. మట్టగిడస అని వా.)

మట్టపలక వి (మట్టము+పలక) మట్టము చూచె
డిపలక. (శ. ర)

మట్టమధ్యాహ్నము మి వి. (మధ్యాహ్నము
+ మధ్యాహ్నము) కొంచె మైనను హెచ్చుతగ్గులు
లేని పగటి నడిమిభాగము.

గీ మట్టమధ్యాహ్న మిది సుధామధురవాణి.
యర్ఘ్య మిచ్చోఁ బధశ్రమం బపనయింప.
పాండు 1. 136

మట్టము వి.అ. (సం మరమ్, క. మట్ట, త మ.
మట్టమ్) 1. సమానము.

గీ మిట్టుఁ బల్లంబు గట్టును మెట్టు నొక్క, మట్ట
మై యది నునుపారు
భార. అను. 1 220.

సీ. కలహంసపదువులు గాళ్లందుఁ దొడరె నా
మట్టంపునడవులు మందటిల్లె ..
కు సం. 9. 332

2. వామనము, పొట్టిది.

సీ. కులుచ కొట్రు కురుఁజు కొటిక కుసుని మట్టు

మట్టసి మట్టము మట్టసము గొ, నను గొనప
గొనిసె గునిసె గిఱిక రింగణా యనఁగను వామ
నాఖ్య దవరు. ఆం. భా. 2. 123.

ద్వి మట్టంపుఁ జిగురురెమ్మలు తొంగలించి, దట్టంపు
నన లొత్తి తళతళ మించు.
నవ, 1. 9 పా. 7 పం.

ఉ. . . చూ, పట్టునిరల్ప కంకణవిభల్ నయనో
త్సవ మాచరింపఁగా, మట్టపుటూర్ముల నెమ్మి అయ
మంజుసరోరుహారాగపూగముల్, పట్టపురాణి
రీతిఁ గనుపట్టుసరోరమఁ జూచి యుబ్బుచున్
వేం పంచ. 4 134

(రాణిపక్షమున సమానము.)

3. అల్పము, తక్కువైనది.

కం. ఇవ్విధమున రుక్మిణిమదిఁ, బువ్వుం బరిమళ
ముఁబోలెఁ బొలుపుగ నెత్తం, బువ్వాయి గలిగె
శారికి, మవ్వము దిగఁ దొడఁగె గెలుపు మట్టం
బయ్యెన్ ఉ. హరి. 3. 125.

ద్వి. మట్టంపుఁ బొడవున మానైనమట్టి, చెట్టు
క్రిందటిపుట్ట చేకొనియుండె
ద్వి. హరిశ్చ. ఉ 1775 పం

వి. 1. శిల్పసాధనము.

(నీటిమట్టము, మూలమట్టము మొ.)

2. కొలఁది. మితి

ఉదా: సముద్రపుమట్టము, భూమిమట్టము మొ.

జ. మట్టపలక, మట్టముసేయు.

మట్టముసేయు. స క్రి (మట్టము+చేయు) నశింపఁ
జేయు

కం. ... స, ద్వ్రితుఁడైనవాఁడు నిర్మల, మతిచే
నఘరాశినెల్ల మట్టముసేయున్ ...
భాగ. 6. 49,

మట్టసము విశే. 1. వామనము, పొట్టిది

సీ కుఱుచ కొట్రా కురుఁజు కొటిక కుసుని మట్టు
మట్టసి మట్టము మట్టసము గొ, నను గొనప
గొనిసె గునిసె గిఱిక రింగణా యనఁ గను వామ
నాఖ్య దనరు ... ఆం. భా. 2. 123.

2 పరిమితము.

చం. పెనిమిటి దండుదాడి చని పెంపుఁన గ్రమ్మఱు
దాఁక వీడియం, బును సరిగందమున్ విరులు
ముట్టక యుండఁ దగున్ బొలంతి తే, జునఁ
గడు నొప్పు మట్టసపు సొమ్ములతోఁ గుఱు
మాపుచీరతోఁ, దనకలి కొప్పుతో మిగులఁ
దార్కొను ముత్తెపుసేస బొట్టుతోన్.
యయా. 4 134

మట్టసి విశే. వామనము. పొట్టిది, వామనుఁడు, పొట్టి
వాఁడు

సీ. పొట్టి మొట్టి గిటక పొదిటి పొదడు గున్న ..
కుఱుచ కొట్ర కురుఁజు కొటిక కుసుని మట్టు
మట్టసి మట్టము మట్టసము రింగణా యనఁగను
వామనాఖ్య దవరు ఆం. భా. 2. 123.

మట్టాడు – **మట్టు** స క్రి (మట్టు+అడు, స్వార్థ
మున) 1 త్రొక్కు

ద్వి మొగిఁ బులుల్ భల్లూకములు గజంబులును,
గట్టెండ తాఁకునఁ గదుపులై సొచ్చి, మట్టాడి
కలఁచిన మడుపులు గలిగి
రం. రా. ఉ. 42 పా. 13 పం.

ద్వి మలయానిలమువెంట నలి వచ్చి వచ్చి, యళి
పిండు మసలి మట్టాడునో యనుచు.
పండితా పురా 89 పా.

సీ బలిమి నెంతటియనిఁ బరసైన్యతతుల మట్టాడుట
తుంగలో నాడునట్లు ... కవిక. 1. 13.

సీ. ఖురముల సప్తసాగరముల రొంపిగా నుంకించి
మట్టాడు నొక్కమాటు ... భాగ. 3. 415.

2. మధించు, పీడించు.

మ. మలయాద్రిన్ నెలవై మెలంగెడు మరున్మ
త్తేభ ముత్తుంగతన్, వలరామాపుతుఁ డెచ్చ
రింపఁ ఒథికవ్రాతంబు లేదేఁటిశృం, ఖల మట్టా
డుచు శైత్యమాంద్య శరసౌగంధ్యంబుల న్దాన
ధా, రలతోఁ జేరెడు మన్మనోజలజ వప్రక్రీడ
కున్ లక్ష్మణా చం. రా. 6. 11.

శ్లో . మథిత పథికవర్గః
సం. చం రా కిష్కిం. 5

అ క్రి. వ్యాపించు

ద్వి మహనీయతర మైన మణికుండలముల, మహిమ దిక్కుల నెల్ల మట్టాడుచుండ .
రం. రా యు. 387 పొ. 5 పం

మట్టి వి (సం మృత్, ప్రా మట్టి, క మట్టి) మన్ను, మృత్తిక.

సీ అర్ధచంద్రుని తేట నవఘళించు లలాటపట్టిఁ దీర్చిన గంగమట్టితోడ ...
మనుచ 3. 71.

సీ మృత్తికాహ్వాయము లౌ మిత్తిక యంచవ మట్టి యంచనఁగను మన్ననంగ .
ఆం. భా 2 5

చం .. మట్టికాసెలన్, ఖిడియము లంటదోఁపి పృథుభీషణ బాహువుల సాళువంబులన్, దడవి కెరల్చుచున్ జనిరి నాధుని మ్రోల నృపాలనందనుల్ మనుచ. 4 30.

(మట్టికాసె — మట్టిరంగు గలదట్టి)

సీ చిప్పకూఁకటి తోడిశిరసునం దిడినట్టి జిగి మట్టి కుళ్ళాయ సొగసు మీఱ .
చం రా. 2. 61

సీ, గడిదంబు మట్టిచల్లడముపై బంగారు సాటి చెంగు లోకింత జాఱఁగట్టి ...
ఉ హరిశ్చ. 2. 52.

సీ తనుమేరు గిరిమీఁది తరుణాతపంబునాఁ బలుచని మట్టిదుప్పటి యొసంగ . శుక 2 358.

జ. మట్టితైలము.

మట్టించే న క్రి. (√ మట్టు) త్రొక్కించు

సీ. .. పృథులహస్త, తలములఁ జఱచియు దంతావళంబులఁ గొలిపి మట్టించియు ఘోటకముల, మేను ద్రొక్కించియు
భా రా యు 891.

సీ మట్టించెఁ గలన సాత్రాణి తేజీలచే మత్తారి రాజన్య మస్తకముల . చిత్రభా 1. 34.

కం ఇట్టికుమారులఁ గని చే, పట్టె జయేందిర నృసింహ పార్థివుఁ డాజి, న్మట్టించె వైరిశిరములు, ఘోట్టాణ కఠోర ఘో· ఖుర పుటపటలిన్ రామా 1. 105.

2 నడపించు

వ ... ఘోణారంధ్ర నిశ్శ్వాస గంధవాహ ప్రవాహంబు వెడలు వాహంబు దిగ మట్టువడ నిట్టట్టు మట్టించుచు మనుచ 4 115.

మట్టిక1 – మటిక వి. గోరుచిక్కుడు (వృ వి) (శ ర)

మట్టిక2 వి. (√ మట్టు) పాదపీఠము

ఉ కట్టికవారు సారె సముఖా యన వామపదంబు కెంపు రా, మట్టిక నిల్పి గద్దెపయి మార్పడ వేఱొక జాను పూఁది ... చంద్ర 2 79

మట్టితైలము మి. వి. (మట్టి+తైలము) మట్టి నుండి తీసెడు ధృతి

(వ్యావ) మట్టితైలము మందుగా నుపయోగించును

మట్టిమల్లాడు స క్రి (మట్టు+మల్లాడు) పాడుచేయు, ధ్వంసముచేయు

ద్వి మదపుటేనుఁగుభంగి మట్టిమల్లాడి, నదులు గోరాడుచు నవి రేఁగి మఱియు.
రం రా ఉ 29 పొ 29 పం.

వ .. మహోవక్రంబు సముద్ర క్రోడంబునుంబోలె విక్రమాభిక్రమంబున నుక్కు మిగిలి యాశక్రారి సేనానక్రాకరంబుఁ జొచ్చి శోధించి కలంచి కలగుండుసేసి మట్టిమల్లాడి వెరఁజి వెంపరులు వెట్టి వచ్చి పోయినతెరు వెఱుఁగరాక ....
పి శకుం. 3 126.

సీ మట్టి మల్లాడిరి మదసామజంబులఁ బురజన పదములు తురకబలము ... సిం. నార. 5.

మట్టియ1 – మట్టె వి 1 స్త్రీలు కాలి రెండవ వ్రేలికి ధరించు ఆభరణ విశేషము

సీ. లలితంబు లగు మట్టియలచప్పుడింపార నంచకై వడి నడ నల్లవచ్చి . . భార. విరా. 2 64.

సీ. నయకల వ్రేళ్ల మట్టియలుఁ బిల్లాండ్లిడి పాయ

వట్టముఁ బెట్టె బై నొకర్తు ...
ఆము. 6. 128

2 మగవాడు కాలిరెండవ్రేలికి ధరించు భూషణ విశేషము

సీ మట్టియ లొండొంటి బిట్టు దాఁకఁగ నేల నందంద మునిగాళ్ల నప్పళించు ..
భార విరా. 2. 250

మట్టియ² వి (సం. మృత్తికా. ప్రా. మట్టి ఆ) మృత్తు, మట్టి.

సీ కల్పింప నేర్చిరి గంగమట్టియమీఁదఁ గస్తూరికా పుండ్రకములు నొసల .
కాశీ. 1. 37., భీమ. 1. 40.

మట్టు స. క్రి. 1 త్రొక్కు.

చం కొడుకులపాటు సూచి కడుఁగోప మెలర్పఁగఁ దల్లు లొక్కయు, మ్మడి వనజాయతేక్షణుని మట్టఁ దలంచి మహోగ్రహుంకృతుల్, వడిగొనఁ గొమ్ము లొడ్డుకొని వాతులు విచ్చి ఖురాగ్రపాతనం, బుడమిఁ బగుల్చుచున్ ..
హరి. పూ. 6 87.

చం తనవెంటనె ద్వారపాలురన్, నెఱిచెడ మట్టికొంచుఁ జోర నిర్భర గర్వము నుబ్బు బింకమున్, మెఱయఁగవచ్చి యా యసుర మించె మదగ్ర మహాసనస్థితిన్ ప్రభా. 1. 81

గీ వెట్టదినముల మడుగుల మట్టి కలఁప, బుడబుడధ్వని వెడలు బుద్బుదములందుఁ, జిలుపచిలుపనినేతులు జిడ్డుదేలు
మనుచ 4. 17.

2 అణగద్రొక్కు.

మ. నను నాకశ్యప కామినీమణులలోనన్ ధన్యగాఁ జేయు మ, త్తనయవ్యాజము దాల్చి వామనుని చందాన న్బలి న్మట్టవే .. పారి. 3. 33

3. అధఃకరించు.

కం నెల మట్టు నెమ్మొగము వె, న్నెలమట్టు సడల్చునగవు నెత్తమ్ములకున్, దలకట్టులైన యడుగులు, దలచుట్టుఁ గనుంగవయు నితంబిని కొప్పున్ రా వి. 3. 87.

4. బాధించు

చం. కనుకనిఁ దోలి దాపిదెసఁ గన్నులఁ జూచిన వాని నేయు నా, మనసిజుఁ డంచుఁ గోయిలలు మట్టును ... కు సం. 8 153

5 చుట్టుముట్టు, ఆవరించు

చం . త్రిదశవల్లభసేవితు నాశ్రయింతు నా, మనమున ఘోరదుర్దశలు మట్టిన సంపద మిన్నుముట్టవన్ ఉ. హరి 2 60.

6. పడవేయు

ఉ ముట్టియ నింద్రనీలతట మూఁ మహిప్రభవంబులైనపె న్పుట్టలు గ్రుచ్చివైచుచును భూరుహషండముఁ జాఁపకట్టుగా, మట్టుచు .
హర 7. 44.

7 ప్రవేశించు.

వ. ఇవ్విధంబున వసుదేవనందనుండును నేమును ... మవల్లకంబు మట్టి, మ్లేచ్ఛంబు మెట్టి
ఉ. హరి. 2. 37.

8. క్రి ప్రసరించు

ఉ ఇచ్చకు వచ్చినట్లు చరియించుట దైన్యము లేని తిండియున్. నిచ్చలు సాధుసంగమును నిర్మల శాంతియు శాస్త్రబోధముల్, మచ్చికలోనఁ బూని వెలి మట్టనిచిత్తము నాఁగ నింతయు, న్వచ్చుట యేమహోన్నత తపంబు ఫలంబొ యెఱుంగ నేర్తుమే భర్తృ. 3. 82.

వి. 1. ప్రదేశము, చోటు.

ఉ .. పెలుచం జనించి యొకమట్టున నిల్వక యాక్రమించెఁ గాఁ, కంబరితాప మూన ననఁ గాలె మొగిల్విరియొండ లత్తఱిన్.
ఆము. 4. 160.

చం. ఒఱపరిఁ గన్న గూడఁ జను నూరక సన్నలు వాఱు నాడు పల్మఱుఁ బొరుగిండ్ల కేఁగు నొక మట్టున నిల్వదు చంటిమీఁదముఁ, జెఱఁ గెడలించు ... జారధారుణిన్ హై భా. 3 28.

గీ సిగ్గుకతమున నికియలచేరు, వాసి, చనును
బరికించుఁ దొడవుల యునికిమట్టు, మచ్చుమర
లేక యుండ నేమఱక యోము, మిగుల మేగర
గరిక నా మెఱుఁగుఁబోఁడి. కళా 7 100.

(ఉనికిమట్టు — నివాసస్థానము.)

2 అందము

సీ వాల్గంటి కీల్గంటు వైచి వచ్చిన చెల్వుజడ
యల్లుకొనునాఁటి సవురు జౌరు, నొయ్యారి
మెఱుఁగునొ మ్మూని వచ్చిన నీటు, మణిభూష
లిడునాఁటిమట్టు దిట్ట. విజ వి. 3. 13.

3. విధము

వ. కొండ్రముచ్చులబాగుగ గాడ్పుచేఁ బోవు
చొక్కాకులరేక బట్టివాయి వెడలువులుఁ గుల
మట్టున చట్టంబుల నెగయు నాకాశబాణంబుల
దురుసున ప్రబంధ. 788

4 అమరక, కుదరక.

సీ మగువ నీ వ్రేలికి మట్టాయెనా యని కడవ్రేలు
బట్టి యుంగరముఁ బెట్టు ... దశా 9 223.

5. కుదురు, మూలము.

చం. అనిశము గోసహస్రవిధి నందులకోమటులిచ్చు
ధేనువుల్. గొని చను భూసురోత్తముల గోవుల
పాదహతి న్మహీతలం, బవయము గ్రుంగి మ
ట్టవిసి .. కు. సం 7. 955.

6. (క త మట్టు) మితి, మేర.

ఉ. పట్టఁగరాని మోహమునఁ బైకొని తోఁచిన
వెల్లఁ బల్కితే, మట్టునఁ గట్టిపెట్టు మిదిమానవ
సమందె ధరిత్రిలోపలఁ, బుట్టని యట్టి బిడ్డలకుఁ
బూసలు గట్టుదురు .. అహ. 3 55.

కం. తనయుం డయ్యును గనుఁగొన, మనమున
శంకించి కొంతమట్టుకు ధైర్యం, బును దెచ్చుక,
కను విచ్చుక చూచి ప్రేమ కలితుం డగుచున్.
మల్లుపు. 2 78.

కం మట్టొకటి కలదె నీకుం, దొట్టినమదమునఁ
దపోధనుఁ బరాశరునిన్, నట్టేటఁ బుట్టి ముం
పవె, కట్టా కందర్ప కుసుమకాండములవడిన్.
కళు. 3. 114.

7 పరిమాణము, కొలఁది.

కం. పట్టపుదేవి న్నిమ్మగిరి, పట్టి న్నాయమ్మఁ
జూచి పదరినకతనన్, నెట్టవిసెనొ నే మందల,
మట్టెఱుఁగనొ కంటికిం బ్రమాదం బొదవెన్ .
కాఁ. 5 112.

సీ. మట్టెఱుఁగక యాకు మడుపు లొఁదుట
యొద్దఁ బవళింపఁ బక్కకు దివియకుంట.
దశా 7 70.

8. మర్యాద, కట్టుబాటు.

సీ గుట్టుతో సంసారిమట్టునఁ జట్టాలఁ దనియిం-తు
వని హారదత్తుతోడ .. శుక 1. 39.

ద్వి. అసక్తి యౌవరాజ్యాభిషిక్తునిగ, జేసెద
నని తండ్రి చెలఁగి యయోధ్యఁ, బట్టంబు గట్ట
భూపతి సమకట్ట, మట్టు మీఱిన యట్టి మందర
యపుడు రం రా. బాల 5 పా 26 పం.

9. ఆధారము.

సీ చరమాంగపీఠికా స్థాపితశేషుండు కితవకచ్ఛప
రాజు క్రిందిమట్టు. హం 6. 40.

10. పాఁతు.

కం. నెల మట్టు నెమ్మొగము వె, న్నెలమట్టు నడల్చు
వగవు నెత్తమ్మిరేకుం దలకట్టు లైవయడుగులుఁ,
దలచుట్టుఁ గనుంగవయు నితఁడిని కొప్పున్.
రా. వి. 3 87.

11. త్రొక్కుడు.

గీ. బలనికాయము కాలిమట్టుల నడంచుఁ, గట
కమును నింక ననుచు నుత్కలమహీశుఁ, డను
దినమ్మును వెఱచు పారి. పీఠి 23.

సీ. తనకాలిమట్లచే జనులకుఁ జొరరానికాంతార
ములు చాఁపకట్టు పడఁగ .. రా. వి 3. 49.

విఱ. 1. వామనము, పొట్టిది, తక్కువది, అల్పము.

సీ పొట్టి మొట్టి గిటక .. కుసుని మట్టు మట్టసి
మట్టము మట్టసము .. తిఁగణా యనఁగను
వామనాఖ్య దనరు ...
ఆం. భా. 2. 123.

ద్వి. మట్టుపాదంబులు మనలింపుమేను ..
పండితా దీక్షా· 40 పా.

సీ. కళపెంపు మట్టు గాఁగల దీక నయ్యె ముఖాబ్జంబు వెల వెల్లనై యొప్పంగె ..
కవిరా. 2. 173.

2 సుందరము

కం మట్టయినయట్టినతుని, పట్టనముర నక్షణంబు పార్శ్వపుగవనిన్. భీమ 1 101.

సీ .. జట్టి మీఱినపట్టుఁ బుట్టము మట్టుగాఁ గట్ట వేమి నీలా. 2. 88.

3. స్థిరము

కం. కట్టువడి వివిధయోనులఁ, బుట్టుచు, గిట్టుచును వెతలఁ బొందితిమహాహా, పుట్టువు చావును మాన్పుము, మట్టుగ రామేశలింగ మథితానంగా రామే 4. 112.

మట్టుకాఁకర వి (మట్టు+కాఁకర) ఒక దినుసు కాఁకర, కర్కోటము. (వృ వి) (శ ర.)

మట్టుకొను అ క్రి (√మట్టు) కుదురుకొను, నెలకొను

గీ. చిత్తజాతుండు కనుమాయ చేసినాఁడొ, మన మనంబుల విభ్రాంతి మట్టుకొనెను ..
విక్ర. 1. 139

వ ప్రదక్షిణ భ్రమణంబునఁ బరిభ్రమించి మగుడ నెట్టకేలకు మట్టుకొను నవియును.
మనుచ. 4 27.

మట్టుకొలుపు(ల్పు) స. క్రి. (√మట్టుకొను) మట్టుకొనఁజేయు

సీ సలలితసత్కీర్తిచంద్రికఁ బగతు మనముల తాపంబు మట్టుకొల్పి విక్ర. 2 73.

మట్టుచేయు స. క్రి. (మట్టు+చేయు.) చక్కఁజేయు సమాప్తముచేయు

ద్వి అంచితంబుగ దట్టి యపుడు చేజిక్కె, మంచిది నీపని మట్టుచేయుంతు, నని కడలేని కామాంధ కారమున, సొమ్ములు దీసి ముల్లెగాఁ గట్టి
ద్వి. శ. సా. 1 718 పం.

(పని – జీవితము.)

మట్టుపడు అ క్రి (√మట్టు త. మట్టుప్పడు.)

1 అడఁగు, నశించు

వ . అమ్మువ్వురును మూఁడగ్నుల తెఱంగున మహాతేజంబు సూపి మహాసేనుతేజంబు మట్టుపడం జేసినం గోపించి కుమారుండు.
హరి ఉ 8. 157.

ఆ చదువు చట్టుపడియె శాస్త్రంబు మన్నయ్యె, బుద్ధి పురువుమేసెఁ బుణ్య మడఁగె, నీతి మట్టువడియె నిర్మలజ్ఞానంబు, ముట్టముడిఁగె బోధ మూరిఁబోయె భాగ 6. 136.

2. చచ్చు.

గీ మఱియు దనుజుండు శాంబరీ మంత్ర మహిమఁ, బర్వతారణ్య జీమూత పటల భయద, మృగ సరీసృపవితతి నిర్మింప నరుఁడు, మట్టుపడ నేసె నాయాయి మార్గణముల
జై భా. 5 145.

గీ. వాతవిధ్వంస సరసాఖ్య వఱలు నౌషధంబు నాగేంద్ర మనుమంత్రితంబుఁ జేసి, వలయు నీపైఁ బ్రయోగింప మలయపవన, మందు మంత్రంబులను గాని మట్టుపడవు
కవిరా 3. 139.

3 కుదురుపడు, స్థిరపడు

సీ. తల్లి వేదాంతశాస్త్ర సరస్వతీదేవి మనసు నాకేమిట మట్టుపడక. ప్రబోధ. 5 32.

వ .. ఘోణారంధ్ర నిశ్శ్వాస గంధవాహ ప్రవాహంబు వెడలు వాహంబు దగ మట్టువడ నిట్టట్టు మట్టించుచు ...
మనుచ. 4. 115

మట్టుపఱుచు స క్రి. (√మట్టుపడు) కుదురుపఱుచు, బాగుచేయు

గీ గుండె నీఱుగ నలిపి కాకుత్స్థవర్యుఁ, డెట్టకేలకు ధైర్యంబు మట్టుపఱిచి ...
జై. భా 6. 30

సీ. తమతండ్రి చేసిన తరుతటాకాది ధర్మము

దృఢంబుగఁ జేసి మట్టుపఱిచె
జాహ్నవీ, 1. 116

సీ చిట్టాడుసిగ్గుతోఁ జేపట్టఁ బెనఁగుడెందము
మట్టుపఱిచె నాననము వంచి ...
సారంగ 3. 149.

2. తగ్గించు, చాలించు, విరమించు.

ద్వి. అవిరళగతి నాకు లల్లాడకుండఁ, బవన సంచార
మేర్పడ మట్టుపఱిచి ..
ద్వి హరిశ్చ. పూ. 1655 పం

గీ వెలయఁ గమలోద్భవునినారివేఁడి నీల, కంఠ
సతివేఁడియు వనూనగానలాస్య, మాధురీ
విభ్రమంబులు మట్టుపఱుప, నొనరి రతివలి
తాత్మజాత్యుచ్ఛ్రియమున
హ. న 2. 62

(నలపక్షమున)

కం, .. బోయలు వేఁటల్ మట్టుపఱచి యా
చెంతల, పొట్టెము లగుపొదలఁ జేరి పొద లెడు
వేడ్కన్. చంద్ర 2. 49.

3. అలంకరించు, ధరింపఁజేయు

సీ ... మణులసొమ్ములు మేన మట్టుపఱిచి
మనుచ. 6 5.

సీ. అంగుళీయకముల వటఁగొన్ని ఘటియించి
మౌక్తికహారముల్ మట్టుపఱిచి ...
దశా. 2, 183

మట్టుపె(వె)ట్టు స. క్రి. (మట్టు + పెట్టు)
1. అణఁచు

చం ... నిన్ను వంటికులభామలఁ గానవో వారి
కాత్మనాథులవయి జాళి లేదో తమి దొట్టిన
పట్టున మట్టుపెట్టరో.
కువల. 3. 43

ఉ గట్టుల మట్టుపెట్టుజలుకై దువుఁ బట్టిన యట్టి
ట్టఁడున్, దిట్టతనంబు వాసి పొలదిండికి
లోఁబడి గాని చెందఁగా, నెట్టు సహింపవచ్చు...
ఉ రా 5 11.

2 చంపు వధించు

వ ... మాతండ్రివలని పూర్వవైరంబుఁ దలంచి, మట్టుపెట్టున్గాని నన్నేల పట్టంబు గట్టును ...
భా. రా. కిష్కిం, 677,

వ ... తోఁబుట్టువుల మమ్ము మొదట మట్టుపెట్టి మీఁదట మాతృశిరంబు గొట్టి.
దశా. 6. 85

సీ. ప్రళయాబ్ధి మోఁకాలిబంటిగాఁ జరియించు
మధుకైటభులఁ బట్టి మట్టువెట్టె ...
ఉ, రా 2. 12.

3 తెగఁగొట్టు.

వ .. వడఁకుమెట్టకడఁ దోఁక వెట్టుకొని గట్టు చట్టుపల మట్టుపెట్టుదిట్ట దెస మొగంబుగాఁ జాఁగి ... చం రా. 3 25

4 సమాధానపఱుచు.

గీ. జగతి నావిప్రవరుఁ డయాచకుఁడు గాన, నింటి
లోపల ధాన్యంబు లెపుడులేవు కోమలికిఁ
బూటపూఁటకుఁ గుడువఁ గూటి, బిడ్డలను నేగ
తిని మట్టు పెట్టవచ్చు ... కుచేల. 1. 35

5 కుదురుపఱుచు

ఆ ఇదియ పర మటంచు నితరచింతలు వీడి
మనసుఁ జెదరనీక మట్టుబెట్టి, కొదువ లేక
నిలువఁ గోర్కులు ఫలియించు, మనసులోన
నుండుమహిమ వేమ. వేమ 3. 279.

మట్టుబచ్చలి వి (√మట్టు) దుంపబచ్చలి, ఉపోదక (వృ వి) (శ. ర.)

మట్టుబీఱ వి (√మట్టు) ఒకనుసుబీఱ (వృ వి.) (శ, ర)

మట్టుమిగులు అ క్రి (మట్టు + మిగులు) అతిక్రమించు (శ ర)

మట్టుమీఱు, అ. క్రి (మట్టు + మీఱు) మితి మీఱు, అతిశయించు,

సీ చెలువంబు నెగడఁ దీర్చిన క్రొత్తకస్తూరి పట్టెల
మేల్తావి మట్టుమీఱ ...
చంద్రి 1. 107.

గీ. మారుతమ్ములవాఁడికి మలయకూట, మారు
తమ్ములవేఁడికి మట్టుమీఱు, చంద్రకిరణమ్ములకు
శుకశారికాళి, చంద్రకిరణమ్ములకుఁ జాల జల
దరించు. విజ. వి. 3. 8.

వ. నెట్టన నాగట్టుదొరపట్టి యెట్టకేలకు మట్టుమీఱి గుట్టునం బట్టరానితమకంబునం దట్టువడి.. వసు. 2. 140.

మట్టె1 – మట్టియ1 వి. స్త్రీలు కాలి రెండవ వ్రేసికి ధరించి ఆభరణ విశేషము.

శా. మట్టె ల్మ్రోయఁగ గబ్బిచన్నుఁగవ కంపం
బంద ... మనుచ. 4. 68.

సీ. మట్టెలు పిల్లాండ్లు మఱి వీరమద్దియ తెలమిని
దొడిగెఁ దొయ్యలి యొకర్తు ....
యయా. 4. 89., ఆం. భా. 2. 151.

మట్టె^{2}–మట్టియ^2 వి. (సం. మృత్తికా. ప్రా. మట్టి. ఆ.) మట్టి. చూ. (మట్టెవన్నె.)

జ. మట్టెవన్నె.

ఉ. ... ఆనెగకంటివేల్పురా, పట్టపుదేవి తద్ధరణి
పాలకు ముంగలఁ దోఁప వేడుక ల్మట్టెగయ
న్మహీశ్వరులు మంచతలంబుల నిల్చి భక్తిఁ జే,
పట్టి లలాటవీథిఁ గరపంకరుహాంజలు లుంచి
రందఱున్. చంద్రి. 5. 33.

మట్టుదొరంగు – అతిశయించు.

ఉ. చిట్టుము లంకురించె జిగిచెక్కులఁ దెల్పు
వటించెఁ గోరికల్, మట్టుదొరంగె నెన్నడల
మాంద్యవిధంబు చెలంగె ...
ఇందు. 2. 185.

జ. మట్టాడు, మట్టించు, మట్టిక, మట్టిమల్లాడు, మట్టుకాఁకర, మట్టుకొను, మట్టుకొలుపు, మట్టుచేయు, మట్టుపడు, మట్టుపఱుచు, మట్టుపెట్టు, మట్టుబచ్చలి, మట్టుబీర, మట్టు మిగులు, మట్టుమీఱు.

మట్టెవన్నె. వి. (√మట్టె) మట్టిరంగు.

చం. తెఱవకు వల్లభుండు పరదేశము వోయినవన్నె
మానితో, నఱితికి నల్లబూసలును నచ్చుత
బొట్టును మట్టెవన్నెగాఁ, గుఱుమఱుఁ గైవ
పుట్టమును ... పి. శకుం. 4. 81.

మఠము సం. వి. అ. పుం. న. 1. ఎడ్లబండి. 2. విద్యార్థులు మొ. వారి నివాసము.

మఠరము సం. వి. అ. పుం. 1. కార్కశ్యము, కఠినత్వము (వై. ని). 2. ద్రవీభూతదధి. 3. ఒకానొక పురుగుజాతి. (కే. ని.)

మఠరుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. మత్తుఁడు, మత్తెక్కినవాఁడు. 2. కర్కశుఁడు. (వై. ని) 3. కంఠగతప్రాణుఁడు (కే. ని.).

మఠ్యము సం. వి. అ. పుం. తాళభేదము, పది యక్షరముల కాలము (శ. ర.).

మడ వి. (క. త. మడ.) ప్రవాహమార్గము.

ద్వి. మునుముగా మేపుచు ముందట మెకము, చవి
నజా డెఱఁగి క్రచ్చర నడ్డపెట్టి, మరలఁ గొల్పు
చు వాఁగుమడలఁ బల్లముల.
నవ. 1. 9 పా. 14 పం.

ద్వి. కొలఁకుల కెలఁకులఁ గోమరార నాను, తల
ముల (చలమల) చలువలఁ దలకొల్పు మడల,
యొడలను మెఱుగారు నిందు కాంతంపు, టరుఁ
గుల చెఱఁగుల నలరారు గుహల, తెరువుల
నొఱపుగాఁ దిరిగి క్రీడించి.
నవ. 1. 12 పా. 4 పం.

కం. వడకట్ట లిసుకతిప్పలు, మడలు దరులు వాఁక
లును గ్రమంబున నొకఁ దున్, గడవఁ బడకుండఁ
గృష్ణుఁడు, వడతులకును యమునయాటపట్టుగఁ
జేసెన్.
హరి. పూ. 8. 37.

జ. మడవ, మడవచేఁప.

మడ^2 వి. ఒకజాతి చెట్టు.

(వ్యవ.) మడకఱ్ఱలు వంటచెఱకుగా నుపయోగింతురు.

మడఁక^1 వి. (√ మడఁగు, క. మడకె.) మడుపుచలువబట్ట.

గీ కుబ్జవంశులు దీరిచి కోర్కె లొసఁగి, యబ్జనా
భుండు కంసునియంబరములు, మడఁ కలుగఁ
జేసి కొనివచ్చు చెడుగురజకు, నడిగె మా కిమ్ము
చేలంబు లనుచుఁ బ్రీతి ..
ధర్మ 6 150.

ద్వి. రమణకట్నంబు గిట్నము మాడ మడఁక
గమియంగ నిచ్చితో కళవాళించెదవు ...
పండితా. పురా 115 పా

మడఁక² వి. (క. మడకె) దున్నుటకై యెడ్లను గట్టి సిద్ధము చేసిననాగలి, అరక. (శ ర)

మడఁగు—మణఁగు అ క్రి. (క త మడంగు)
1. క్షీణించు, తగ్గు.

వ. ... కండలు వ్రాలియు గుండెలు గూలియు,
రూపు లడంగియు నేపులు మడంగియు .
మార్క 6 206.

2 అడఁగు, లొంగు. (మరలు అని శ ర)

సీ. మ్రాను పేరేటిచే మడఁగునో మడఁగదో
మడఁగుపేరేటిచేమ్రాను మడఁచె ...
ఉ. హరి. 2 176.

3. చెడు, నశించు.

గీ చూడు మటు నరవరజయస్ఫూర్తి నార్చె,
వైరిసేన భూరిశ్రవోదారుణరణ, మహిమ దను
జ బలశ్రీలు మడఁగ నింత, టను రిపుఁగరంబు
దెగవ్రేయకునికి గీడు
రాఘవ. 4 168

సీ భూరిదోషాగమస్ఫూర్తి వాటిల్లంగ నుదిత
ధర్మక్రియ లుడిగి మడఁగ భాగ. 3. 83

4. వంగు.

(వ్యవ) కంచరి ఇనుపరేకు మడఁగఁ గొట్టెను

జ. మడఁచు, మడఁత, మడఁపు, మడఁబెట్టు, మడ
త్రొక్కు

మడఁచు—మడఁపు స. క్రి. (√మడఁగు క మడుగు.)
1 మడఁగఁజేయు, మడఁతపెట్టు.

సీ. .. మడఁచి కట్టిన మేలినడిమికట్టు .
హర 2. 93

చం. పొలుపుగ నీరుకావిపటముం గటిఁ బింజెమ
డంచి కట్టి . విప్ర 2 28

సీ అడపంబు తొయ్యలి మడఁచి యిచ్చిన తెల
నాకుఁ జీలిక చేతియంద యుండ ..
కళా. 1. 17

2 అడఁచు, నశింపఁజేయు

సీ అజవంజవమున కనుచారి యై పర్వు నంతఃకరణ
తతియలవు మడఁచి ..
కు సం 12 999

3 మడఁగునట్లు చేయు, వంచు

గీ . వేలు, మడఁచి యెఱిఁగింపుఁ డెఱిఁగిన
మౌనివర్య. దశా. 1. 253.

4. అణఁచు, ఇముడ్చుకొను.

ఆ మనసు మనసునందె మడఁచి యాత్మని నాత్మ,
యందె కాంచునట్టి యతఁడు సర్వ, విదుఁడు...
భార. అశ్వ. 2. 153

సీ. మ్రాను పేరేటిచే మడఁగునో మడఁగదో
మడగు పేరేటిచే మ్రాను మడఁచె ...
ఉ. హరి. 2. 176.

మడఁతి—మడఁది వి. (క మడది త మడందై. మ. మడంద) 1 స్త్రీ, ఆఁడుది.

ద్వి మడఁతి యీతండె యిమ్మనుజేశుచేత, గడ
చన్న మన్ననఁ బడసిన యతఁడు ..
బసవ. 2. 91.. పం. ఆం. భా. 2. 104

రగడ పడఁతి వెనుకకొమ్మ చించెఁ బట్టిపట్టి.
మన్నచేల, మడఁతి పొగడ పొన్నతో సమా
నమా నగంగ నేల. వరాహ, 3. 92.

కం. బాలా వేలాగుల బతి, మాలిన విన తిగ్గయాళి
మడఁతుల వెంటన్, బేల వయిచనెదు ..
రసిక 3 91.

జ. మడఁతితనము, మడఁతుక.

మడఁతితనము వి (మడఁతి+ తనము) స్త్రీత్వము. ఆఁడుఁదనము.

కం కడు నరుదుగ నీయెడ నీ, యడుగుంగొన
యంత నోఁడినంతనె చెడుగుం, గొడిమెలు విడి

చని క్రమ్మఱ, మడఁతితనం బొదవె నాకు మానిసిమిన్నా.

అచ్చ. రా. బాల 149

మడఁతుక. వి. (మడఁతి + ఉక, స్వార్థమున) స్త్రీ. ఆఁడుది.

కం. మానుగ జగములయావడి, మానుపఁగాఁ
గోరి పుడమి మడఁతుకై వి, న్నాణికపు వంగ
డంబున, రానెలయై పొడమి, నట్టి రాముని
బంటన్. అచ్చ రా. సుం. 138.

ద్వి అడలి యా రత్నాంగి హాపుత్ర యనుచు,
మడఁతుక మూర్ఛిల్లి మహిమీఁద వ్రాలె
ద్వి. శ సా. 2. 246 పం

మడఁది — మడఁతి వి. 1. స్త్రీ. ఆఁడుది. (ఈరూపము శైవవాఙ్మయమునందే అనిర్ధారక స్థలమందే గన్పట్టుచున్నది.)

కం. కొడు కని చేకొని నిన్నున్, మడఁది యతి
ప్రీతి బెజ్జమహాదేవి మహిన్, గడుఁ గొనియా
డిన భక్తికి, నొడఁబడి యాయమకు ముక్తి
యొసఁగవె రుద్రా. శివ. సా. 436.

తరువోజ. కడుఁ దోరమై ... వేగ, నడవంగ
నేరక వయమున నంచనడలకు నందమై వడ
తెంచుచున్న, మడఁదిఁ జూచిన విటమండలి.
కు సం 8 67.

ద్వి. మడఁదియు దాను సమ్మదలీల నుండ ...
బస. పు. 6. 140 పం

2 భార్య.

కం మడఁదిగొడు కర్థ మిది యని, యొడనే
యరు భక్తి నిత్తు రేలిన పతికిన్. బడయుదురు
మగుడవానిన, మృడుభక్తులు వలచి రేని
మెచ్చించి శివున్, శివ. సా. 185

మడకము. సం. వి. అ పుం. సస్యవిశేషము (కల్ప.)

మడత. వి. (√మడఁగు. క. మడతె.) 1. (వస్త్రము మొ.) మడుపు.

గీ. మడత పసిమిడిగింజెముల్ మంజిడిజిగి, దోమ
తెరమంచములు హాసంతులు బవాది, యగలు
సిరులు చిన్నెలు గాఁగ నతఁడు గడపెఁ, జలి
నెలలు తద్వధూకుచశరణుఁ డగుచు
కళా. 7. 188.

ద్వి మడత విప్పక నడుమను గట్టుచాయ, జడిసిన
తోఁపు పచ్చడ మింతజాల ...
ద్వి పరమ 3 225.

2. కడుపుమీది మడుపు (శ. ర.).

వ్యవ. వానికి కడుపు మడతలు పడినది.

3 ధౌతవస్త్రము

గీ .. ధౌతవస్త్రంబు బరగు మడుఁగు, మడత
మడి చలువ .. ఆం. భా. 2 153.

4 భక్ష్యవిశేషము.

వ. .. నీరువత్తిగెలు మడతలు పప్పుబూరెలు...
పూరిలు గూళ్ళాపిడ లాదిగాఁ గలభక్ష్యంబులు
గూడల నించి జాతిసాతానులు గావళ్లం బూని
వెంట నంటిరానప్పుడు. హంస 1. 105.

మడత్రొక్కు. స. క్రి. (మడఁగన్ + త్రొక్కు, వృత్తిని వర్ణలోపము.) తాటాకులు మొ. విడదీసి దొంతిగా అణఁగఁద్రొక్కు (శ ర)

(వ్యవ) ఇల్లు నేయించుటకై తాటాకులు కొట్టించి మడత్రొక్కితిని.

మడపు — మడఁచు స క్రి. (√మడఁగు) పోఁగొట్టు.

సీ. బలిబంధవేళ సంధిలుననంతా చంక్రమణ భూరి
విశ్రాంతి మడపుకరణి .. చంద్ర, 1 2

(రెట్టించు. ద్విగుణీకరించు.)

గీ. ఛందమున నొక్కటను వృత్తసంఖ్య మడపి,
రెండు దివియ నుక్తాదిజవృత్తసంఖ్య, యటుల
నుత్కృతి వృత్తసంఖ్యయును జేయ, సర్వసమ
వృత్తసంఖ్య భుజంగశయన. అప్ప. 4. 139.

విశే. మడతపెట్టఁబడినది.

ద్వి. ఘనుఁడు సోమేశుఁ డాదినము తొల్నాడు,
మడపుతేఖయు నందిపడగయుఁ గొనుచు.
బస. పు. 6. 646 పం.

మడపెట్టు. స. క్రి (మడత + పెట్టు. వృత్తిని వర్ణలోపము) మడతపెట్టు, చుట్టపెట్టు.

ద్వి పెడమూట లన్నియుఁ బెనుమోపుగాఁగ,

మడపెట్టి యాచంద్రమతినెత్తి కెత్తి
ద్వి హరిశ్చ ఉ 903 పం

మడమ(డ్మ) వి (క మడ మ మడంబు)
1 పార్ష్ణి, చీలమండ క్రిందిభాగము

గీ మడమ లంటఁగ నిడుపాటి జడలు గట్టి
హర. 4 10

కం సిందూరపిండములో మరు, కందుకములో
సత్ప్రవాళకఫలంబులో నా, నందములై రాగ
లతా, కందము లన మడమ లచలకన్యక
కొప్పెన్ కు సం 3.289

సీ మడమ యంచనఁగను మనుఁ బార్ష్ణి . .
ఆం భా 2 136

సీ కదలిరి కొండలు ఘనతరస్కంధ భాగముల...

గీ చల్లడంబులు నొడదోళ్లుఁ జలిదికూళ్ల. చిక్క
ములు మడమబిళ్లల చెప్పుజోళ్లు, సెలసువిండ్లును
మొదలుగాఁ గలవి దాల్చి, నల్లచాయల మేను
ల భిల్లవరులు వరాహ 4 72.

2 వెదురుసోల మొ వాని యడుగు భాగము

(వ్యవ) 1. సోలమడమతో వారు కూలిని పంచుకొనుచున్నారు 2. వాఁడు గునపముమడమతో పాము నెత్తిపైని కొట్టినాఁడు

జ మడమలుద్రొక్కు

మడమలుద్రొక్కు స క్రి (మడమలు+త్రొక్కు) అడుగులో నడుగు పెట్టి తఱుము

చం . వడిఁ దనరారె నంగజననాథుగుణక్వణ
నంబు దానిఁ దా, మడమలు ద్రొక్కుచు
న్విశిఖమండలి వెన్కొనియెన్
కళా 8. 119.

మడవ వి (మడ¹+వా) మళ్లకు పాదులకు నీళ్లు పాఱెడు కాలువముఖము

సీ బడలినవార లిందమకఁ బాదులు ద్రవ్వియుఁ
గారె మెత్తియున్, మడవలు దీర్చియున్ బిదప
మార్చియుఁ గాలువ లేర్పఱించియున్ ...
విప్ర. 3. 84.

ద్వి. తడయక వచ్చి గుద్దలిఁ గొని తొంటి, మడవ
మార్చుచు మాఱుమడవఁ దీర్చుచును
ద్వి పరమ 4 281 , కళా 4. 96.

మడవచేఁప వి. (√మడవ?) మత్స్యవిశేషము. (శ ర , బ్రౌ)

మడవు – మడఁగు అ క్రి 1 నిష్ఫలమగు.

కం. చెడఁగఱపువార చెలులుం, గడుకొని నీయట్టి
వారికర్జంబులు నె, ప్పెడువారుఁ గాక నీకున్,
మడవక మాయట్టివారి మాటలు కొఱయే
భార సభా 2 190.

2 విముఖమగు.

కం కడవసములుఁ గోలలుఁ గ, ప్పడములు వీరల
ధనంబు పరికింపఁగ నె, క్కడిదేశికులని పగవక,
మడవక తనుమధ్య నిండుమనమున నుండెన్
భార ఆది. 7 225.

3 మరలు, వెనుదీయు, జంకు, కొంకు

చం మడవక భీమసేనుఁడును మాగధముఖ్యుఁ
గడంగి బెబ్బులుల్, విడివడులీల .
భాగ 10 ఉ 736.

కం కడగాలు వట్టి వానిని, మడపక పవనజుఁడు
నూఱుమాఱులు వీచెన్ ..
భార ఆది 6 24.

చం. .. ఏమి పంచినన్, మడవక చేయు మీ పని
సమర్పణసేసెఁ బ్రభుత్వ మేర్పడన్.
భార ఆది. 2. 42.

మడి¹ వి. (క మడి.) వరి మొ సస్యములకు నీరు నిలచుటకు నలుదిక్కుల గట్లు వేసి ఏర్పఱచిన పొలము, కేదారము, నదీప్రాంతము, (బ మడులు, మళ్లు.)

సీ. మడి యనఁ గయ్య నా నడరుఁ గేదా
రంబు ... ఆం. భా. 2. 230.

సీ. అడుసుదుక్కికై యామడి కరుగుదెంచె. హాలికుఁ
డొకండు దన్నగరాశ్రయుండు, చేత ముగ్గంపుఁ
గుండతోఁ జేర్లకోల, తోడ నాగంటికోశేరు
దోలుకొనుచు. పరమ. 5 28.

ఉ. ఝుమ్మన మ్రోయుతుమ్మెదల జొంపము
మళ్లకు నీళ్లుగట్టుచోఁ, బమ్మిన వేడ్కఁ బాడు వ
నపాలక బాలకదంబకంబు చం, దమ్మున నొప్పు

నప్పుడము నాలుగువంకలఁ బువ్వుతోఁటలన్
వరాహ 9 148.

గీ. .మడి యనఁగా నదీప్రాంత వ భవ ..
ఆం. భా 2. 6.

జ. మడికట్టు, మడిపెసలు.

మడి². వి (క. మడి.) మడుఁగు, ధౌతవస్త్రము, పవిత్రవస్త్రము

గీ. .. ధౌతవస్త్రంబు బఱిగు మడుఁగు, మడత
మడి చలువ యనఁగ ...
ఆం భా 2 158.

(వ్యవ) నేను మడి గట్టుకొంటిని, నన్ను ముట్టకుము

విశ పరిశుద్ధము

కం పొచ్చెంబు లేని కులమున, నచ్చపుమడిచీర
మైలయంటినరితిన్, జొచ్చె నపకీర్తి ...
ఉ. హరిశ్చ 2 98.

సీ. మద్యపానము చేయ మడివస్త్ర మేఁటికి
మొదలుఁ బోవఁగ వడ్డి ముట్టు సెట్టు ...
రామలిం. 60.

మడికూడు – ప్రసాదము, భగవన్నివేదితాన్నము.

ద్వి ... మా ప్రాణంబు లైన, విడుకుము గాక
మామడిగూటివృత్తి, విడుతుమే యిది యేమి
విపరీతవృత్తి. బస పు 7. 569.

పెద్దమడి – దిగంబరత్వము
(వ్యవ) నీవు పెద్దమడి గట్టకుము.
జ. మడివాలు. మడిసంచి, మడిసంది

మడి³ వి. (క త. మడి వృత్తియం దుత్తరపద మైన మడుఁగు శబ్దమున కాదేశముగా వచ్చిన రూపము.) గుణము, రెట్టి
ఉదా. ఇనుమడి, ముమ్మడి, నలుమడి మొ

మడికట్టు. వి (√మడి¹?) మాగిలిపొలము ? పల్లపుచేను (చి ని.).

మడికాసు. వి. (√మడి²?) వెండి, రజతము. (ఈశ్వరుఁడు)

సీ. ఒంటిగా మడికాసు గుంటిపైఁ గూర్చుండి నంజ
కెంజాయ పెన్‌జడలు దాల్చి. నరస 2 128.

ఉ దట్టపువన్నెగుడ్డ కటిదట్టిపొరన్ సవరించి
పట్టెపైఁ గట్టి కటారిజల్లి మడికాసుల కట్టుల
యొక్కువిండ్లు పె, న్నెట్టెపుఁగట్ట నెట్టుకొను
నిద్దపువీఁపుదొనల్ నటింప మైపుట్టున నల్లబెబ్బు
లులె పో యన బోయిని బోయబల్లిదుల్
రా వి. 2 55.

సీ. . రజతాఖ్య యొప్పు వెండి, మడికా
సనఁగను ... ఆం. భా 2 279.

జ· మడికాసుగట్టు, మడికాసుమల.

మడికాసుగట్టు – మడికాసుమల వి (√మడికాసు) వెండికొండ.

గీ తనరు మడికాసుగట్టనఁగను శివాద్రి
ఆం. భా. 2 28

మడికాసుమల – మడికాసుగట్టు వి (మడికాసు+మల), వెండికొండ, కైలాసము

సీ మడికాసుమల నొంటియడుగునిక్కన నిల్చి
బెడిదమౌ కెంజాయజడలు దాల్చి ...
ప్రబంధ. 388

మడికాసులఱేఁడు – కైలాసాధీశుఁడు, శివుఁడు

గీ. ... మడికాసుమలఱేనిపాలె మిదిగో, మన
చలికి వచ్చి దిగె నని మందలింప ..
పార్వ. 2 70.

సీ సాంధ్యనర్తనకేళి సవరించు మడికాసుమలఱేని
కుత్తుకతళుకు లనఁగ .
వి నం 2 111

మడిచేరు(లు) వి (త మడిచాలు మడిచిన+చేరు శ ర.) మడికచ్చ, ముందునుండి వెనుకకు దోఁపుకొనుకొంగు

కం కోడు మెత్తుకొలకు గుడికిన్, నడుచున్ వెల
పడుచు నాభినామమునుం గ్రొ, మ్ముడి సొరున్
మడిచేలున్, వడి జాఱున్ బైఁట వింతవగ
గనుపింపన్. శుక. 3. 17

సీ కామంబు బంధించుగతిఁ దోఁప మడిచేరుతో
నెఱ్ఱచేలంబు మేన మెఱయ
భార్గవ. పు. 5 55.

ద్వి మడిపేరు చెఱవి యామై నేర్పుతోడ, బిగి
చన్నుఁగవమీఁదఁ బెరయఁ బయ్యెదయు, దిగిచి
వెన్నడుమున దిండుగాఁ జుట్టి
ద్వి ప. మ 4 284

మడిపెసలు వి బ (√మడి^{1}) మడియందు పెరుఁగు నల్లపెసలు (శ ర.).

మడిప్రాలు వి బ ధాన్యవిశేషము

సీ మణిసరుల్ మసరులు మంకెనల్ పగడంపు
ఓఁగెలు మడిప్రాలు దేవసరులు ...
హంస 4 128

మడిమంచే(ము) విణ బలహీనుఁడు, సారహీనుడు.

చం. చెట్టుపట్టి మను ప్రాఁతదమ్ముంటితోడఁ
దోలెనా, మనిదొర మంచురాజు మడిమంచగఁ
గోయిలగంటె మ్రోయఁగన్.
మనుచ 6 26

ద్వి బలదేవుఁ డుద్ధతిఁ బరిఘంబుఁ బూని, మఱియు.
రుక్మిని మడిమంచంబుఁ జేసె
ద్వి. భాగ. 10 (శ ర).

మడియ(ఁడు) విణ 1 మోటువాఁడు, మోటుది

ఉ .. రెడ్డిమడియల్ ములుగోలలఁ బూని
యెడ్లకో, పేరులు వైచి దున్నుటకు నేఁగిరి
కొండ్రకుఁ జాలు వచ్చినన్.
వేం. పంచ. 1. 687,

కం. కడియం బిదో పుత్తడి, కడియం బడిగినను
దేనో కంటెయుఁ గొననో, మడియవగతొత్తు
వాకిట, గడియ బిగించెన్ ఫలించెఁ గదయను
వేఁన్. బహు. 5. 213.

2, మూఢుఁడు. జడుఁడు

గీ, బడియ దుర్బ్రిజమును భ్రష్టు మడియ చేట.
పెయ్య కల్మిచ్చు చెడుగు సాపెనలమారి.
హంస. 5. 113.

సీ పుక్కిటవిడె మీయఁ బోయి తిలోత్తమా వనజ
లోచన ముచ్చెవాట్లు పడియెఁ, బోలయల్కఁ
జుఱుకుఁ జూపులఁ జూచి యూర్వశీబిబ్బోకవతి
చౌకువేట్లు వడియెఁ

గీ. దిమ్మనరపాలుచికిలిదోదుమ్మిదాశి, ఒకిమిఁ దెగ
టార సురపురప్రాంగణమున. వఁలెడు కటారి
రాహుత్తవరుల చేతఁ, గీడు సేయదె మడియల
తోడి చెలిమి. క వం 1 39.

గీ త్రిమ్మరి గదా సదాగతి తెలిసిచూడ, మెఱి
యఁడు గదా యనంగుఁ డేతటి మఱి మడి,
యఁడు గదా యల్లవైవాత్ముకుఁడు దలంప.
నిట్టిచెడుగులచే బాధ కెట్టులోర్తు
సాంగ 2 137.

మడియఁబెట్టు స క్రి (మడియన్ + పెట్టు) బాధించు.

ఉ కిసిసి తన్నుచు వెన్ను చటలు వంచు గీ,
పెట్టఁగ వచ్చుచున్ మడియఁ బెట్టుచు నెట్టుచు
మూటకట్టుగాఁ, గట్టుచుఁ జేమ కెత్తుకొని
గట్టిగ మోదుదు రొక్క తట్టునన్
సాన.దో 2 16

మడియించే స క్రి (√మడియు) చంపు, కడతేర్చు, తునుఁగజేయు

కం. సామజము వడిన నశ్వ, త్థామ వడియె
ననఁడె ధర్మతనయుఁడు గురునిం, దా మడి
యించుటకై భార. కర్ణ 1. 40.

సీ మడియించె వజ్రాఖ్యు మాహిష్మతీనాథు
వరకాసురుని జంపె ఉ హరి 2. 64.

ఆ తొడరి వీని నిపుడు తునుముదునో కాక, మన్ను
కాన్పుఁ జూచి మాటలాడి, మరలి పోవునపుడు
మడియింతునో యంచుఁ, దత్తఁమున మదిని
దలఁచుచుండె ఆచ్చ. రా. సుం. 64

కం. ... తోమరము శక్తియు బె, ట్టిదముగ నతఁ
డడరించిన, మడమున నయ్యోధవరుఁడు
మడియించె నెడన్.
భార ద్రో. 4. 118.

మడియిల్లు. అ క్రి. (మడియు) మడియు, నశించు.

కం. మడియిల్లుతత్త్వములవెను, బడక నిజాజ్ఞా
ప్రశస్తి భావింపఁగఁ జొప్పడుసాత్త్వికగుణ

సంగతి, మృడుఁ డనునామంబు నీకు మేలిల్లు
శివా శివ. సా 82

మడియు అ. క్రి (క. త మడి) చచ్చు నశించు, చెడు

వ ఇట్లభిమన్యుండు మడిసెనకాఁ దలంచి దుర్యోధనుండు సంతోషింప ...
భార ద్రో. 2 84

వ .. కోలాహలమయంబు లగుచోట్లును జెడి తూలి యడఁగి మడఁగి క్రుగ్గి మడిసి యులివు లడఁగి పాడువాఱు ప్రదేశంబులును ...
హరి ఉ. 10 90

చం తడయక కుంభకర్ణుఁడు మొదల్గల నాడెవు జోదు లందఱున్, మడియుటఁ జేసి రావణుఁడు మారొక్కని యింక దురం బొనర్పఁగా వెడలఁడు . . అచ్చ. రా యు. 274.

గీ. విషముచేతన విషమును విఱిగినట్లు, శత్రుచేతన శత్రుండు సమయుపోల్కి, మనసు చేతన మనసును మడియుచుండు ...
వా రా 3. 61.

కం సహజఖలుం డుదయింపుచు, మహిఁ గులమును జెఱచి తాను మడియుఁ జుమీ ...
ప్రబోధ. 1 62,

2 తునుఁగు, ఖండితమగు.

చం. ... వర్మబంధముల్, మురియఁగఁ జాపముల్ దునియ ముద్గరతోమరశక్తులాదిగా, వరుస ననేకముల్ మడియ వావిరిఁ బోరి చలంబు పెంపునన్
హరి. ఉ. 2. 57.

కం. మడియుతల లొఱగుతనువులు, పొడి యగు తొడవులును మధురిపునిదెసఁ గలిగెన్ ...
భాగ. 10 పూ. 1556

సీ కలిగొట్టు చిన్న రెమ్మలఁ ... బెట్టెనో మడిసి యేకొమ్మలు బడలువడెనో .
విప్ర. 3 67.

ఇ మడియఁ బెట్టు, మడియించు, మడియిల్లు

మడివాలు వి (√మడి^{2})(క మడివాళ, త. మణ్ణాన్) చాకలి

ద్వి మడివాలు మడివాలు మాచిదేవయ్య కడ మలనంబి చొప్పడ దివ్వెటీఁడు ...
బస పు 2 496 పం.

కం మడివా లొసఁయనివస్త్రము, తడఁబఱిచిన నమ్మికొనినఁ దారోయిడినన్, బడిదియ వెట్టినఁ గట్టిన, నడరఁ బణత్రయము దండు వరువఁగ వలయున్ విజ్ఞా 2 61

ద్వి వరజంగమము మడివాలుమాచయ్య. హర గణంబుల కెల్ల నడ్డియఁడ నన్ను ...
ప్రభులిం. 118 పొ

కం ఏమి మడివాల యే మీ, భూమీశ్వరు నర్థిఁ గానఁబోయెదము సఖా, భూమికిఁ జనియెడు వారికి, శ్రీ మేటిల్లంగ మంచి చీరలు వలయున్ హరి పూ. 9. 13.

(మెడవాలు అపముద్రి.)

మడిస వి. మత్స్యవిశేషము.

సీ వాలువ ముకుదొమ్మ వల్లె గండెయు నల్లె గుజ్జు బేడిస జాతికొఱకు మడిస ...
వేం. పంచ 1. 294.

మడిసంచి వి (√మడి^{2}) మడుఁగువస్త్రము నుంచుకొను సంచి.

సీ మడిసంచి దోవతి మడతవ్రేల్దండెంబు ధమని కుండంబు బృదావనంబు.

గీ కుశసమిత్పత్త్రములు పెట్టు గొప్పయటుక, యమరఁ గాఁపుర ముండు నయ్యగ్రజుండు ..
హంస 2. 138.

మడిసంది. వి (√మడి$^{2?}$) చంక, కక్షము.

సీ . మడిసంది నునిచినతలుగులఁ ద్రాళ్లను దొలఁగ వైచి . . హరి. పూ 7 13.

వ. ... ఆపురాణదంపతులకుఁ బ్రణామంబు లాచరించి మడిసందులం జేతులిడి ...
భీమ 2. 151.

ఉ. రావణ యిప్పుడైన రఘురామునిముందఱ

నన్నుఁ బెట్టి వా. చావినయంబె చాలు మడి
సందులఁ గేలిడి నిల్వఁ గాచు ని, న్నావసు
ధేశమౌళికి దయారస శీతలముల్ కటాక్ష
ముల్. రామా. 6 164.

(చి. ని. శ. ర పా మణిసంధులు. ముద్రి పా)

మడుఁగు¹–మఱుఁగు¹, మడుపు1. అ. క్రి

1. ఆడఁగు.

చం కని కమలాక్షుఁ గాఁ దలఁచి కైకొన కేపునఁ
గాలఁ దన్ని చా, వునకుఁ దొలంగ నిట్టివొంపుం
దలపోసి మడింగి యున్నఁ బో, వునె వెస
లెమ్ము మ్ర యాదవ యవున్ భవదీయబలంబుఁ
గంటి నే, నని ప్రకటాట్టహాస కరినాక్కృతితోడ
నదల్చి నిల్చినన్. హరి. ఉ. 2. 137.

(అడఁగు. ముద్రి పా.)

సీ తేజోమయం బైనరూపంబు మత్ప్రకృతి
యందుఁ జరాచరంబు దోఁచు, మడుఁగు .
ఉ హరి. 2 58.

చం ఉడిగి మడింగి మై మఱచి యున్నతటిన్.
ఉ. హరి 6 103.

2 నమ్రతనొందు.

సీ. అడుగు లొత్తుచు నిష్ఠ మడుఁగుచు నీచత నను
సరించుచు ధర్మమున ..
భార. అను. 3. 291

3 వంగు.

కం. మిడికెడిఁ బెదవులు వ్రేళులు, మడఁగెడుఁ
గనుదోయి మొగిడె మా యెదురఁ గడున్
వెడవీఁక యొడలు చేసెదు, కడపల జపమునకు
నేఁడు గలదో లేదో ఉ హరి 4. 44

వి. ఆకుమడుపు.

చం సురటి యొకర్తు వీవ నొకసుందరి యాకు
మడుంగు లియ్య బం, భరనిభవేణి యొర్తు
నునుఁబయ్యెదఁ జక్కఁగ దిద్ద
రుక్మి 5. 57

(శ. ర. పా. ముద్రి. మణుంగు)

జ. మడుఁచు, మడుపు.

మడుఁగు² – మఱుఁగు². విశే (క మడు) పరి
శుద్ధము, ధౌతము, తెల్లనిది

గీ. పలుదెఱంగుల మడుఁగుఁజీరలు పొలుపుగ,
మడిఁచి మూటగఁ గట్టి ...
హరి పూ, 9 12.

సీ. గడితంపునీర్కావి మడుఁగుదోవతి కటీర
స్ఫురత్పీతాంబరంబు గాఁగ . .
వరాహ 9 46

సీ నిద్దమైనమడుంగు నీర్కావిదోవతి కనక మేఖల
తోడఁ గటి ఘటించి .. కాశీ. 1 39.

సీ కద్రూమహాదేవిగారాపుసంతతి మధుకైటభారా
తి మడుఁగుఁజాన్పు ... క్రీడా 1 221

ఉ ఒత్తుగ మాంసమున్ మడుఁగుటోగిరమున్
ఘృతశర్కరాదులున్, కుత్తుకబంటిగా మెసఁగి
క్రొవ్వి వధూరతితంత్రలీలలన్, మత్తిలి
దేహముల్ మఱచి మాటికి బొంకు నృపాల
కోటికిన్, సత్తు దలంప నెక్కడిది సంయమి నీ
కిటుఁ బల్కఁ జాడియే
హరిశ్చ. 1 1

వి 1 పరిశుద్ధవస్త్రము.

గీ మజ్జనం బార్చి చెంగావిమడుఁగు లిచ్చి.
వై జ. 4. 60.

ద్వి. మహితభక్తాళికి మడుఁగులు సేఁత, మహి
నిప్డు మడివాలుమాచయ్య యనఁగ ....
బస. పు 4. 74 పం.

కం. ... మడుఁగులు గట్టుచుఁ గడంగి మగువలు
ప్రీతిన్ దశకు. 10. 7.

2. తెల్లని వస్త్రము, వస్త్రము

సీ వెన్నెలనిగ్గులు వెదచల్లెడుమడుంగు లందిచ్చె
నొక్క పూర్ణేందువదన ... పారి. 2. 12.

గీ. ధౌతవస్త్రంబు పరగు మడుఁగు, మడత మడి
చలువ యనఁగ ... అం. భా 2. 158.

సీ మడుఁగు మాసినదైన మగువపిఱుందు
సోయగము జూపఱచిత్త మాఁక గొలుపు
ఉ. హరి 1 57.

సీ. యామినీప్రాణనాయకు రాక విని వాని యడుగుల కిడినట్టి మడుఁగనంగ.
ఉ. రా. 4 160

3. పరిశుభ్రత

చం. .. కదళీవ్రజంబు మడుఁగుల్ మడుఁగుల్ హిమవాలుకాప్తి వ, ర్తిలె
అచలా 2 10

మడుఁగు³ – మడువు² వి (క. త మడు)

1. కొలను, సరస్సు.

గీ. వెట్టదివసముల మడుఁగుల మట్టి గలఁప, బుడబుడధ్వని వెడలు బుద్బుదములందుఁ, జిలుపచిలుపని నేతులు జిడ్డుదేఱు, నేమిచెప్పుదుఁ గ్రొవ్విన యేకలములు.
మనుచ 4 17.

2. నదీమధ్యము నందలి యగాధతలము, హ్రదము

చం. .. రఘుప్రవీరు చెవులారఁగ నింతయుఁ దెల్పు నాదుమే, నున్నది చెంత గంగమడుఁగున్నది వైనటు లయ్యెడున్ దుదిన్.
ఉ. రా. 6 282.

గీ. అడరును హ్రాదసంజ్ఞ మడుఁగనంగ ...
ఆం. భా. 1 162.

జ. మడుఁగులువాఱు

మడుఁగు⁴ – మణుఁగు³ వి 1. గుణము, రెట్టి

కం. నలిరేఁగి కలఁగి తద్బల, ములు విశ్వామిత్రుసైన్యముల కేనుమడుం, గులు పెరిఁగి ...
భార. ఆది 7 107

చం. కొడుకులకంటె నయ్యనుఁగుఁ గోడలికెక్కుడు గూర్తుఁ గోడలుం, గొడుకులు సేయుభక్తి కట కోటిమడుంగులు భక్తి నాకు నె, ప్పుడుఁ దగఁ జేయుచుండు .. భార. ఉద్యో 3. 137.

కం .. ఆ, దరణ మొనర్చిన జనులకు, నరయఁగ నది కోటిమడుఁగులై ఫల మొసఁగున్.
బ్రహ్మో 4. 5.

2. మణుఁగు, ఎనిమిదివీసెల కొలఁది

కం. పెరుమాళ్లకు నాగిన్నియ, యిరుమడుఁగుల పసిఁడి గాన్కయిడి తన కిదియే, తిరువారాధనగాఁ గొని, సిరివరు రంగేశ్వరుని భజించుచు నుండెన్. వైజ. 4. 187.

మడుఁగులువాఱు అ. క్రి. (మడుఁగులుఁ + పాఱు.) మడుఁగుగట్టు, మడుఁగులుగా నేర్పడు.

చ. అడరు నవాంబుధారలు ... ముత్తెరంగులన్ మడుఁగులువాఱి నాభికెడ మానక చొచ్చె ననుక్రమంబునన్ కు. సం. 6. 767.

మడుఁచు(డ్చు) స. క్రి. (√మడుఁగు¹)

1 (తమలపాకులు మొ.) మడఁతఁబెట్టు, చుట్టచుట్టు

గీ. తరుణి యొఱుఁగవె వీటికాదానవేళ, గురుజనప్రాంతమునయందు గూఢవృత్తి, నాగవల్లీదళంబు నెన్నడుమఁ జీఱి, మడఁచి యందిచ్చినపుడు గోరిడుదుఁ గేల నైష. 8. 84.

కం. నోఁగ లగు వెండితేకుల, లాగునఁ దెలనాకు మడిఁచి యలవ యొసంగన్, బాగాలుచేసి కొని. సారంగ. 2. 194.

గీ. పలుదెఱంగుల మడుఁగుఁజీరలు పొలుపుగ, మడఁచి మూటఁగఁ గట్టి యుం పడరఁ గొనుచు, నరిగి .. హరి పూ 9 12.

ద్వి. జడలు వీడఁగఁ గళాసములు విదిల్చి, మడిఁచి చంకల నిడి మరలి చూచుచును
ద్వి. హరిశ్చ. పూ. 420 పం

సీ. ఒకట వేనలి మడ్చి యొక్క కేల ఘృతాదిగాజుటెక్కలతల్పు గడియ పుచ్చి ...
హార 7 157.

గీ. వస్త్రములు మడ్చి సూర్యమావాహయామి, యనుచుఁ గలశంబు ధూపగంధాక్షతోప, హారములఁ గొల్చి .. శ్రీరం. మా. 8. 112.

2. అణఁచు, నొక్కు

కం. .. ఆఖూదరి, నోరు మడఁచి తద్జ్ఞజనవిమతి చెలఁగంగన్ దశకు. 5 69.

3. మణుఁచు, వంచు.

చం. మడవక ముష్టియోగ్య మగు మధ్యముతో

నెలవంక యైనయ, ప్పడతుక భ్రూలతా ధనువు
పట్టి మనోభవుఁడు ... నైష 5 12

మడు(ఱు)పు స క్రి (√మడుఁగు¹) 1. మడఁగఁ జేయు, చంపు.

గీ . . మ్రాన్మైకవులిరుదు, లొక్కమొగి వాండ్రఁ
బోనీక చిక్కఁబట్టి, పొడిచి యడిచియు ..
మడిపి రపుడు ... అచ్చ. రా యు 180

సీ .. మడిపెఁ దునిమె ...

గీ. అడఁచెఁ జెండె ననంగఁ బొం దగు వధించె,
ననుటకు సమాఖ్యలై .. ఆం భా. ? 123

వి 1 చలువచేసి మడఁతఁ బెట్టినది

సీ. మితి లేనికూలి చాకిత కిచ్చి కైకొను గడియ
కొక్కటి గాఁగ మడుపుఁ జీర..
శుక 2 434

2. చుట్ట, చుట్టినది.

సీ కొఱికిన మడుపుటాకులు మోవి కందిచ్చి యధ
రాధరము పంట నంటనొక్కి ...
శుక 1. 214

వి. మడఁచిన తమలపాకు చుట్ట.

సీ. కడువేగ మడుపులు గైకొనియుడిగంపు రాజీవ
ముఖి హజారమున నిల్పి . .
కువల. 3. 70

సీ. మొనపంట మడుపు వేఁడిన నీ యొసఁగ
నందుచుఁ జుఱుక్కన మోవి నొక్కువాని
ఉ రా 1 319

వ .. కెమ్మోవుల పచ్చిగంటు మాటులకు హావ
ణించిన రవికసరవి మఱుఁచుమడుపులు సగము
ముని పంటఁ గొఱికి నొక్కుచెక్కులును ..
ప్రబంధ. 78

.2 మడత.

సీ. మంచులప్పల మించు మండెంగ మడుపులు
పొరలి తెట్టువ గట్టునురువు లయ్యె ..'
నైష. 6 124,

వి. ధౌతవస్త్రము, మడత.

కం. ..., వలిపెపు, మడుఁగులు గట్టంగ నిచ్చె మఱి
యొక్కతె అని 5 21

ఆ. చాకివాఁడు కోక చీకాకు పడఁజేసి, మయిలఁ
ఉచ్చి మంచిమడుపుఁ జేయు, బుద్ధి చెప్పు
వాఁడు గుద్దిన నే మయా, విశ్వ
వేమన 2 72

మడువ వి పుట్ట

సీ. మడువ నాఁ బుట్టిన వల్మీక మొప్పు
చుండు ఆం భా 2 8

మడువు¹ – మడుఁగు¹ అ. క్రి అడఁగు.

ద్వి పడియున్న పునుకలు పానపాత్రములు, మడు
వని రుధిరంబు మధురాసవంబు, శరవహ్ని
మఱుఁగు మాంసంబు కూరలును
ద్వి. భార. విరా. 4 73 పా

వి ఉపశాంతి

ఆ ఆవులించు, తలయు నడరెడు నట్టయుఁ, జూచి
ప్రీతుఁ డగుచు సురవిరోధి, యచటి డింభతతికి
నాఁకలి మడువుగా, నిచ్చె యాగ్రహమున
నిట్టు లనియె. నిర్వ. 4. 40.

మడువు² – మడుఁగు³ హ్రదము, ఏటినడుమ
లోఁతు గలచోటు, కొలను.

కం ఆపవనజు నతిఘనలతి, కాపాశావలుల నంటఁ
గట్టించి మహా, కోపమున గంగ మడువునఁ,
ద్రోపించె సుయోధనుండు దురితకరుం డై.
భార. ఆది. 5 171.

వ నేను గంగకుఁ జని యొక్క మడువున
నీరాడుచున్నంత .. మార్క 8 179.

చం. కొడుకులుఁ దమ్ములుం గలన ఘోరపుఁ
జావులు సావఁ జూచి యె, ట్లోడఁబడె నీదు
బుద్ధి యొడ లోముటకై నిను రాజరాజ యి,
మ్మడువున కీడ్చి తెచ్చె విధి . .
భార శల్య 2 57

కం అని చెప్పి యేళ్లరాయఁడు, మునుపటిరూ
పూని యుండె మురియుచు దొరయున్. దవము
లికి దృశ్యగుల్మం, బనుమడుపునయి న్నిగుడ్చి
యట నింకించెన్. అచ్చ రా. యు. 80.

సీ. . మండువేసవి నీఁడుమడువుబోలె
కాశీ 5. 49.

జ. మడువుకొను, మడువులు గట్టు.

మడువుకొను అ. క్రి. (మడువు^{2} + కొను) మడుఁగుగా నేర్పడు, మడుఁగగు.

సీ. ఆసారవర్షంబులై స్వేదములు గ్రమ్మ మణికుట్టిమస్థలి మడువుకొనియె
కవిక 2. 126

మడువులుగట్టు అ క్రి (√మడువు^{2}) మడువులుగా నేర్పడు, కొలఁకులుగా నేర్పడు.

వ. .. తొట్టితొట్టి యెడనెడ మడువులు గట్టిన సజ్జకపు గొజ్జంగ నీరునందుఁ బ్రతిబింబించు నప్సరఃకాంతల వదనారవిందంబులలోపలం బడి , , భీమ. 5 120.

చం. ... నెత్తురుల్, మడువులుగట్టఁ జేసి బలు మచ్చర మెచ్చఁగ నుచ్చరింపఁగన్.
ఉ. రా. 4. 349.

మడ్డి వి. (క., త. మట్టి) 1. ఏదేని పదార్థము మఱిఁగింపఁగా నిలుచు చిక్కని సారము.

వ. . . మోలుగు మడ్డిం దోఁచి మూర కొక్కుండును జేన కొక్కుండునుగాఁ గుట్టిన దొల్లుటుల్లారు ఉల్లసిల్లం బల్లించిన పల్లంబులపైఁ జిల్లితైలంబును వాసనకొడుపులం బూసిన మణుంగుఁ జంద్రిక చేలలె రవణంబులు గా నెదురుగా వేడుకం జూడ వచ్చివ . ఆము. 4 35.

2. నూనె మొదలగువానిలోఁ దేరఁగా నడుగున నిలుచు పదార్థము

ఉదా నూనెమడ్డి, ఆముదపుమడ్డి మొ

విశే. 1. మూఢుఁడు (శ ర).

ఉదా : వాఁడు వట్టి మడ్డి మనుష్యుఁడు

2. మొద్దు (బ్రౌ.)

జ. మడ్డితనము.

మడ్డితనము వి. (√మడ్డి) మూర్ఖత, మొఱకుతనము (బ్రౌ.)

మడ్డు వి 1. ఒకవిధ మగు ఇనుపగుండు

కం ఇనుమున నేఁబది పలముల, నెనిమిదివ్రేళ్లాయతముగ నేర్పడ గుండై, నునుపై యుండఁగఁ జేసిన, మనమున నిది మడ్డునకుఁ బ్రమాణం బయ్యెన్. విజ్ఞా 3 118

2 ఇనుపగుండు, ఎఱ్ఱగా కాఁగిన యినుప గుండు

ఉ ఏఁ గలలోన నొం డెఱుఁగ నీవె విభుండవు సందియంబు నా, పైఁ గలదేని చూడు మని ప్రాగ్దిశ గౌతమదారజారునిన్, దాఁ గడు నమ్మఁ జేయుటకుఁ దక్కక యెత్తెడునట్టి యెఱ్ఱగాఁ, గాఁగిన మడ్డుచంద మెసఁగం గను పట్టె నినుండు నుష్ణతన్ ప్రభా 5 60

(శ. ర పా 'త్రాగఁగ నెత్తెడు' ముద్రి పా)

వ అగ్ని స్తంభనంబు వట్టుకొని మడ్డు దివిచిన ట్లయ్యె . . భోజరా 6 181,

ద్వి తమ్ముర్రే యెడసిన తమకంబుతోడ, నమ్మునిపతులకు నమ్మికల్ పుట్ట, వనదేవతలు మెచ్చ వనములఁ గ్రుంకి, కనలి మడ్డులు నాలికల నెత్తె ననఁగఁ, దుండాంతరములఁ జెందొవల బిట్టగల ఖండించు వరచక్ర కాంతులదాని.
అ. మ. క. 2 73 పా.

కం. తనయుదయమె మదిఁ గోరెడు, నను విడిచె నినుండు కల్ల నాయెడ లేకుం, డ నెఱుఁగఁడని పూర్వాశాం, గన జగమున మడ్డువట్టుగతి శశి మెఱసెన్. ద్వా. 4. 103

3 కాఁక, అత్యుష్ణము (చి. ని., బ్రౌ.)

జ. మడ్డుకత్తి.

మడ్డుకత్తి వి. (మడ్డు) మోటకత్తి, మచ్చుకత్తి (శ. ర., బ్రౌ.)

మడ్డువు సం. వి ఈ పుం. వాద్యభేదము

మణఁగు – మడఁగు అ. క్రి. వంగు నమ్రమగు

సీ. అడుగున కొకగుణం బన హెచ్చుతగ్గులై వతినొప్పు పృథ్వి యేనాఁటి సాధ్వి.

గీ. యనుచు ననిచిన కూరిమి నణఁగిమణఁగి, కలిమి లేమిని భర్తతోఁ గలసిమెలసి, హెచ్చుతగ్గుల నొకరీతి నెసకమెసఁగ, వెలసె విలసిత

కీర్తుల వెంగమాంబ.

కృ శకుం 1 78.

(వ్యవ । నాచేయి మణఁగినది రేకు మణఁగ గొట్టినాఁడు.

జ మణత

మణత వి. (√మణఁగు) భక్ష్యవిశేషము

ఏ చంద్రకాంతంబులు మణతలు పారె సత్తులు చలువమజ్జిగ వెళనీరు శొంఠికషాయంబు మొదలుగాఁ గల నిఖిలభక్ష్య భోజ్య లేహ్యచూష్య పానీయాదులు ...

ప్రబంధ. 112

మణి సం వి. ఇ పుం ఇ ఈ. స్త్రీ. 1. రత్నము 2 సామాన్యభూషణము, నగ 3 రత్నము, తజ్జాతియందు శ్రేష్ఠమగు వస్తువు 4 ప్రకోష్ఠము, ముంజేయి 5 నీటి కుండ, జలకుంభము 6, మృన్మయపాత్రము 7 లింగాగ్రము 8. యోన్యగ్రము 9 అజాగళస్తనము, మేఁకలకంఠమున వ్రేలాడెడి చన్ను 10 మౌక్తికము మొదలగునవి 11 కాష్ఠలోహాది నిష్పాద్యగులిక. 12 ఘంట (కే ని.)

మణికంఠము సం. వి అ పుం చిత్రవాజము, పాలపిట్ట (వై. ని.)

మణికట్టు — **మణికట్టు** మి వి. (మణి + కట్టు) క త మణికట్టు) మణిబంధము.

ద్వి పట్టఁ జూచిన మణికట్టు ఖండించి ..

బస పు. 4. 544. పం.

మణికము సం వి అ. పుం. అలింజరము, మృన్మయ పాత్ర కుండ మొ. (అమరసింహుఁడు)

మణికర్ణి సం వి. ఈ స్త్రీ. కాశిలో నున్న తీర్థవిశేషము

మణికాననము సం వి. అ న. కంఠము

మణికారుఁడు సం విజ (అ ఈ అ) మణుల పని చేయువాఁడు.

వి. అ పుం, 1. తత్త్వచింతామణికర్త యగు గంగేశోపాధ్యాయుఁడు (వాచ. కల్ప)

2 వైశ్యకుండుఁడు, భర్త జీవించియుండఁగా వైశ్యస్త్రీయందు జారునివలనఁ బుట్టిన సంకర జాతి వాఁడు. (వై ని.)

మణిగము - **మణివము** (శ ర.)

మణిగాసనము వి. (త మణియానవమ్) సన్న నున్నపుపూఁత.

సీ ... మణిగాసనములు ప్రేమ నొనర్చి గోడలఁ జెలువారఁ గృష్టలీలలు లిఖించి

గీ పురము రాజ్యంబు శృంగారముగ నొనర్చి,
యవనినాథుండు నదిఁ దీర్థమాడి వచ్చె.

రుక్మాం. 1 118.

మణితము సం, వి అ న. రతికాలమందు స్త్రీ చేయు నవ్యక్త ధ్వనిభేదము, రతికూజితము

మణితారకము సం వి అ. పుం. సారసపక్షి, బెగ్గురుపక్షి.

మణిదర్పణము సం వి అ పుం మణులతోఁ గట్టఁబడిన యద్దము, మణులు తాపడము చేసిన యద్దము

మణిదీపము సం వి అ. పుం. దీపముగ నుపయోగపడు మణి.

మణిద్వీపము సం వి. అ. పుం. అమృత సముద్రమునందలి ద్వీపవిశేషము.

మణిపతి సం వి. ఇ పుం బభ్రువాహనుఁడు.

మణిపుష్పకము సం. వి. అ. పుం సహదేవుని శంఖము.

మణిపూరము సం. వి. అ. పుం. (యోగ,) నాభిస్థానమం దుండు నొకనొక చక్రము.

మణిప్రవాళము సం. వి అ. పుం న. రెండు భాషలు కలిసిన కవిత్వము (శ ర)

మణిబంధము సం. వి. అ. పుం. 1 ప్రకోష్ఠము, ముంజేయి 2. మణులు కూర్చుట, తాపటము చేయుట 3. సైంధవ లవణము పుట్టు నొకానొక పర్వతము (వాచ)

మణిబీజము సం వి ఇ. పుం. దాడిమచెట్టు.

మణిభూమి సం. వి. ఇ. ఈ స్త్రీ 1. రత్నములగని.

2. రత్నములతోఁ గట్టిన నేల.

మణిమంథము సం. వి. అ. పుం. సైంధవలవణము పుట్టు ఒకానొక పర్వతము, మణిబంధము. (ఈ రూపము కొందఱి మతమునఁ గలదు.)

మణిమాల సం. వి. అ. స్త్రీ. 1 రత్నహారము, మణులసరము, 2. ప్రకాశము, వెలుఁగు, 3. (రతియందలి) దంతక్షతభేదము, 4 లక్ష్మీదేవి. 5 జగతీ ఛందస్సునందలి వృత్తవిశేషము.

మణిమాల .. స్వామీ తయకారద్వయలద్వయముక్త
ప్రాసంగున్, వేమారు మహీభృద్విశ్రాంతుల
తోడన్, భూమండలిఁ గూర్పన్ బొల్చు న్మణి
మాలల్ ... అప్ప. 4 219 పా.,

6. ప్రకృతి ఛందస్సు నందలి వృత్తవిశేషము

మణిమాల అజహ్నాత యోదధిఘృతంబు అమ్మచు మురారిఁ బాడి రెలమిన్.

వ. ... మణిమాలయందుఁ బొసఁగ, న్సజముల్త్రి
వారము సముం బినాకివిరమంబు పొందు దన
రన్. అప్ప. 4. 232. పా.,

మణియకాఁడు (మణియము + కాఁడు, క. మణియగార, త. మణియకారన్) గ్రామాధికారి.

గీ. మరిగి తీరుగునశాదికి మణియ కాండ్ర. కవని
బడికాపు నా వింత వలరుసంత ...
హంస. 2 48.

మణియము — మణివము వి. (త. మణియం క. మణియ) గ్రామాధికారము: అధికారము.

సీ త్యాగ మించుక యున్నఁ దను దాఁ బొగడఁ
జూచు మణియ మచ్చిన నూరు మాపఁ జూచు
రామలిం 25.

సీ. కొలుచువారలనోరు గొట్టి లెక్కలు వ్రాసి
హరువు మీఱఁగ మణియములు చేసి ...
శుక 3 372

కం. పాపాత్ములైనపురుషుల, కేపున మణియంబు
లిచ్చునీకష్టుఁడు దు, ర్వ్యాపారం బున మది
సం, తాపింపఁ దొడంగు సంతతము వీఁ
డనఘా .. పానందో. 4. 432.

జ మణియకాఁడు.

మణియారవెల్లలు వి. బ. వస్త్రవిశేషములు

వ. జప్పడింపట్లు పచ్చపట్లు 2 చంద్వాలు 2.
పట్టుగొడుగులు 2 మణియారవెల్లలు 6 వెన్నె
చీరలు 12 బృందావ ద. శా 4 975.

మణిరంజనము సం. వి. అ. న. వన్నెపురేకు (శ. క.)

మణిరాగము సం. వి. అ. పుం. రత్నముల కాంతి. న ఇంగిలికము. (రా. ని.)

మణిరాజము సం. వి. అ. పుం. వజ్రము.

మణివకాఁడు వి (√మణివము.) అధికారి (శ. ర.)

మణివము — మణియము వి ఉద్యోగము, అధికారము, పూనిక, ఉద్యమము

సీ మఱి ధనాఢ్యులకును మణివంబు లీఁదగు
హితులవాకిలి గావ నిడఁగఁ దగును . .
నీతి. 55.

సీ మాగాని రాజ్యంబు మణివముద్యోగంబు
చిట్టలు చిత్రముల్ చిలుకు శరము .
ఆం. కే. 56.

కం ఏఁగె మణివంబు మాని మ, హాగహనంబు
నకు ధర్ముఁ డవమానముతో, వేగమ ధర్మసత్త్వ
రి, తాగతి యనువచన మివ్విధం బయ్యె
ననన్. నరాహ. 7. 29.

(మణిహాము, ముద్రి)
జ. మణివకాఁడు

మణిశిల సం. వి. ఆ. స్త్రీ. రత్నఫలకము రత్నశిల.

మణిసరులు వి. బ. ధాన్యవిశేషము.

సీ. మణిసరుల్ మసరులు మంకెన ల్పగడంపుఁ
దీఁగెలు మడిప్రాలు దేవసరులు ..
హంస. 4. 128.

మణిసానువు సం. వి. అ. పుం. మేరుపర్వతము (వై. వి)

మణిసిల మి. వి. (మణి + సిల) పర్వతధాతు విశేషము (శ. ర.)

మణిసోపానము సం. వి. అ. న. బంగారు పూసలు గ్రుచ్చినహారము, చాటుకారము. (వై. ని)

మణిహాము వి. వాణిజ్యస్థానము, అపణము, బజారు.

చం . వెలిచవిఁ గోరుదుండగవు వేడుకకత్తెల
నోమునోఁత గూ, బల మణిహంబు జారులకుఁ
బండువు చీఁటి పర్వె నుర్వరన్.
కవిక. 4 86.

మణీంద్రము సం. వి అ పుం. వజ్రము.

మణీచకము సం వి అ పుం మత్స్యరంగ పక్షి, న, చంద్రకాంతమణి (త్రి వి)

మణీచము సం వి అ న. 1 ముంజేయి, 2 పూవు 3 మౌక్తికము, (కే ని)

మణీవకము సం వి అ న పుష్పము, పూవు.

మణుఁగు^{1} – **మడుఁగు**^{1}, అ. క్రి. అడఁగు.

జ: మణుఁగుఁబువ్వులు

మణుఁగు2 – **మడుఁగు**^{2} వి. 1 పరిశుద్ధ వస్త్రము

కం తను వగుతడి యొత్తుమణుం, గుర నొయ్యన
మేనితడి యిగుర్పుఁగ నొత్తున్ .
నైష 6. 42.

సీ ఒడిసి యొత్తినమణుఁ, గొందక మేన నిగ్గులు
దేఱఁ బసుపాడి జలక మాడ ఆము 1 60.

ద్వి మరమున కేతెంచి మణుఁగు లన్నియును,
గరినము ల్గాకుండ గట్టించి మడువ ..
బస పు. 4 18 పం

సీ, మణుఁ గనఁగాను బ్రమాణభేదంబును ధౌత
వస్త్రంబును దనరుచుండు
అం. భా. 3. 58

2 పరిశుద్ధి.

కం. మమకారమారునకు మి, త్రములుఁ గళత్ర
ములు నన్నదమ్ములు ననుబం, ధముల పరి
ష్వంగము ధ, ర్మమె మైకొన మణుఁగు సగము
మైలయు సగమే. పాండు. 5. 220

విణ పరిశుద్ధము

చం . మట్టెవన్నెగాఁ, గురుమణుఁ గైన పుట్ట
మును గూడఁగ దువ్వని మైల కొప్పునై,
మఱుఁగిడి యింటిలోఁ బతి సమాగమమున్
మతియింపు టొప్పగున్. పి శకుం. 4 81.

వ. .... పల్లవంబులపైఁ జిల్లతైలంబును వాసన
కొడుపులం బూసిన మణుంగుఁ జంద్రికచే లతె
దవణంబుగా ... ఆము 4 35.

సీ చెలువ మెచ్చఁగ నిందుచలువమణుంగు మేల్
వలువ యాచెలి కొక్క చెలువ యొసఁగె
ఇందు 6 23.

మణుఁగు3 – **మడుఁగు4** వి రెట్టి

ఉ ... రాజుకుం, గొంచక దీని కేడుమణుఁ గుల్
గొని వచ్చితి మంచు నిచ్చునన్ ..
జై భా. 8. 67

గీ. నీవు జగదేకదాన దీక్షావిధాన గరుఁడ వటు
గాక వేదోక్త సరణి కంటెఁ, బది మణుఁగులు
దక్షిణ లొదవ నిచ్చి, మేదనీ నాథ దాశాశ్వ
మేధి వగుము విక్ర 5 120.

సీ. పాతకంబులఁ బంచ బంగారముగఁ జేయుఁ
గనుగొన్నమాత్ర మోక్షంబు నొసఁగుము
మ్మణ్గు పుష్కరంబునకు నల్మణ్గు పంకు సిది
యనఁ దగుఁ బ్రకట మహిమ ...
పాఁడు, 3. 137. (మడ్గు శ ర పా)

2. (త. మణుంగు) ఎనిమిది వీసెల కొలఁది.

సీ మణుఁ గనఁగాను బ్రమాణ భేదంబును ధౌత
వస్త్రంబును దనరుచుండు. ఆం. భా 3. 58.

మణుఁగుఁబువ్వు (బూ)లు వి· (√మణుఁగు త. మణుగుప్పు.) భక్ష్యవిశేషము.

వ . మోరుండలు మనోహరంబులు గారెలు
బూరెలు మండెఁగ లంగరొల్లెలు మణుఁగుఁ
బువ్వులు పేణీ లొబ్బట్టు కడియపు టట్లు.
ప్రబంధ. 112.

గీ. గారె లటిసెలు బొబ్బట్లు గరిజెకాయ, లట్లు
బూరెలు జంతికెచుట్లు మణుఁగుఁ, బూలు
వెన్నప్పములు. చెన్న. 4 358.

సీ .. మణుఁగుఁ, బూవు నాఁ గుబేర మూలము
తనరును. అం. భా. 2. 256.

మణ్ణాస. వి. (మణ్ణు + ఆస. త. మణ్ణాసై.) భూరూపమైన ఆస్తిపై ఆశ.

కం. ఉణ్ణాముల జగదంబిక, పణ్ణాముల విశ్వనాథు
నారాధించెన్, మణ్ణాసయుఁ బొన్నా సయుఁ,

జెణ్ణాసయు లేనివారి పెన్నిధు లగుటన్ ...
కాళ 3 185.

మణ్ణు వి. (క. మణ్. త మణ్, మణ్ణు) మన్ను, భూమి (మూ మణ్ణాస)
జ. మణ్ణాస.

మతంగజము నం వి అ. పుం. ఏనుఁగు

మతంగము నం. వి. అ పుం. మేఘము (కల్వ.)

మతంగుఁడు నం వి అ. పుం 1, ఒకానొక ముని.
2. ఒకానొక రాక్షసుఁడు.

మతకము[1] విణ 1. కపటము, కుత్సితము.

సీ పంతకాన్యాయప్రచార మాచారఁబు మత
కంపు మాయలమనువు తనువు .. వైజ. 2. 75.

2. మాయకలది,

చం కుతుకలు కోయు దొంగలకు ఘోరవికార
తురుష్క జాతికిన్, మతకపులంజ తొత్తులకు ...
ఇత్తురు చత్తు రంతె పో మెతుకుదొరల్ ...
(చాటు. ప్రౌ.)

1 వి. కపటము.

ద్వి మునిమ్రుచ్చువలె నోరు మూసుకయున్నఁ
దనవారలకుఁ బ్రమాదము వచ్చు ననుచు, నున
సులోపల నొక్కమతకంబుఁ దలఁచి, వనితల
తోడ నవ్వనిత యి ట్లనియె.
ప్రభు లిం. 2 27. పొ., 3 పం.

కం ఆఁణభోజుని మతకము, లారుక్మిణినటన
లామురాంతకు చెయ్యుల్, చేరి కనుంగొనుచో
నె, వ్వారికిఁ గోపంబు రాదు వారిజనేత్రా.
పారి. 1.81.

2 మాయ

సీ మంథర గత వేది మతకంబు లూహించి కైక
కుఁ జెడుబుద్ధి గఱపె నకట ...
భా. రా అయో. 114.

చం మతకము లేల చాలు నిఁక మాటకొనంగ
నలుఁడ నే మహో, వ్వని నిను వేఁడెదన్ ...
హ. న. 2. 100. భార. అను. 2. 178.

(మతకము – తమకము, అని. భా అ. ద్యా.

3. మర్మము, గుట్టు

ద్వి ఆఁసి మీరే నాకు నానతిం డనిన, మనమున
నామాయమతక మంతయును, కనుఁగొన్న
ధన్యుండు గాన ని ట్లనియె.
ప్రభు లిం. 2. 24. 6 పం.

జ మతకరి1

మతకము2 వి. సద్బుద్ధి. (చూ మతకరి2)
జ. మతకరి2.

మతకరి[1] విణ (మతకము + అరి2) మాయకల వాఁడు మాయకలది, మాయలాఁడి

చం ఆ, మతకరి వేలుపుందపసి మమ్ముఁ దలం
పఁగ నేల యచ్చటన్. పారి 1 48.

ద్వి. మతకరి చిత్రాంగి మచ్చరంబునను సుతువిపైఁ
గపటంపుబుద్ధి గల్పింప
ద్వి. శ. సా 63 పొ. 3. వం.

చం సతతము బ్రహ్మశర్వ సురసంయమ
ముఖ్యుల నాత్మమాయ మో, హితులుగఁ
జేయుసామి వెలయింతిని మోహితఁ జేయ
లేక ప్రా. కృతజనునట్లు తాను దనగిన్నె
నొసంగెను బంటుకోసమై మతకరి వేశ్యమాత
వెడమాయ లజయ్యలు విష్ణుమాయకున్.
వైజ 4 5 అం భా 2 286.

మతకరి2 విణ (మతకము + అరి2) మంచిబుద్ధి కలవాఁడు.

కం. మదిమున నామాట నమ్మి మతకరి వగుచున్.
శా. జనకకన్య న్వేగ దెప్పించి లోకైక త్రాణు
ని రామునిం గనుము ...
భా. రా. సుం 447 448.

మతము నం విణ. (అ ఆ అ.)
1 తలఁపడినది, విశ్వసింపఁబడినది 2 అభిప్రేతము వి. అ న 1 అకూతము, ఆశయము 2. ఇచ్ఛ. 3. జ్ఞానము. (కే. ని.) 4 (తెనుఁగున నీక్రింది యర్థములఁ బ్రయోగములు గానవచ్చు చున్నవి. వృత్తాంతము, సమాచారము.

కం కృతవర్మాక్రూరులయను, మతమునఁ దను
తండ్రిఁ జంపి మణిరత్నం బా, శతధన్వుఁ
డపహరించినమత మంతయు సత్యభామమది
నెఱిఁగి వెసన్. వి. పు. 6. 280.

5 విధము, లాగు.

సీ ... పురూరవ, పునిలీల సగరులాగునఁ గార్తవీర్యు
మర్యాదను గయుక్రియ నంబరీషు, మతమున
శశిబిందుమహిమ నంగుని రేవఁ బృథునిమాడ్కి
మరుత్తవృత్తి ధాత్రిఁ బాలించు నవిభుండు
దద్విభుండు. హంస 2 42.

6 ఉపాయము

ద్వి అనుచు సారథిఁ జూచి యాపైఁడి మృగము,
మనకు లోఁబడునట్టి మతముఁ జింతించి
ద్వి. హరిశ్చ పూ 694

ఆ లోభి వానిఁ జంప లోకంబులోపల మందు
వలదు వేఱె మతము గలదు, పైక మడుగఁ
జాల భగ్గునఁ బడి చచ్చు ... వేమ 1. 38

మతల్లిక సం. విణ అ. స్త్రీ ప్రశస్తము, శ్రేష్ఠము. జాతివాచక పదములోఁ గూడి సమానోత్తర పదముగానే ప్రయుక్తము
ఉదా. లతామతల్లిక.

మతాబు — మత్తాబు వి ని (శ ర)

మతి సం. వి. ఇ. స్త్రీ 1 బుద్ధి, జ్ఞానము. 2 ఇచ్ఛ కోరిక. 3. స్మృతి. (వి ని మే. ని) 4. శాకభేదము 5 విధము, రీతి తెనుఁగున నే యర్థము కావచ్చుచున్నది,

ద్వి. రోహిణిసరణి నరుంధతికరణిఁ, స్వాహాఁగనా
గతి సావిత్రిమతిని, రతిచందనముఁ బతివ్రతనిష్ఠఁ
బొదలి, పతి యైన రఘురాము భజియించు
దాన రం. రా. సుం. 253. పా 16 పం

మతించు సం. స. క్రి. తలఁచు, ఊహించు.

చం దిరిసెపుఁబువ్వుకంటెను మతింపఁగ మెత్తన
జాలఁజిత్తముల్. పి శకుం 2. 38.

సీ. చెప్పంగఁ జూచుఁ జూచిముఖాంబుజము దెసఁద
ప్పక చూచును జెప్పనోడుఁ, బోకనిల్చు నుపా
యములు మతించు మతించి నేర్పుఁదేలక
నిట్టూర్పు వుచ్చు ... పి శకుం 3. 237.

మతిభ్రమము సం. వి అ పుం. 1 మానసికభ్రాంతి, మనస్సు తడఁబడుట 2. పొరపాటు

మతిమంతుఁడు సం. విణ (త్ తీ. త్) తెలివిగలవాఁడు, బుద్ధిమంతుఁడు

మతియించు సం. స క్రి. తలఁచు, ఊహించు

కం వ్రతములు నుపవాసంబులు, మతియింప నిరర్థ
కములు మానవతులకున్. . పి శకుం, 4 80.

చం. తెఱవకు వల్లభుండు పరదేశము వోయిన .
ఇంటిలోఁ బతిసమాగమమున్ మతియింపు టొ
ప్పగున్. పి శకుం 4 81

మత్కము సం విణ (అ. ఆ అ) మదీయము నాసంబంధమైనది వి. అ పుం నల్లి

మత్కుణ సం. వి ఆ స్త్రీ అజాతరోమయోని. (కల్ప.) (అజాతరోమభగము గల స్త్రీ (వాచ).

మత్కుణము సం వి. అ పుం. 1 నల్లి 2 దంతములు లేనియేనుఁగు. 3, మహిషము, దున్నపోతు 4. నారికేళవృక్షము, కొబ్బరిచెట్టు న. జంఘాకవచము పిక్కమఱువు (వై ని.)

మత్కుణారి సం. వి. ఇ. పుం. భంగ, గంజాయి. (వృ ని)

మత్కుణుఁడు సం వి అ పుం గడ్డము మీసములేని పురుషుఁడు.

మత్త సం వి. ఆ స్త్రీ. సుర. కల్లు

మత్తకాసిని సం వి ఈ. స్త్రీ ఉత్తమ స్త్రీ, ఆఁడుది స్త్రీ.

మత్తకాశని సం — మత్తకాశిని

మత్తకీశము సం వి. అ పుం గజము, ఏనుఁగు.

మత్తగిల్లు అ క్రి (√మత్తు.) మదించు

ఆ. మత్తగిల్లు సత్తుగిత్తతత్తడి నెక్కి, మిత్తి మొత్తి
సత్తి నత్తి బత్తిఁ, బత్తి రిడిన ముత్తిబుత్తులు
రెండును, నొత్తి గుత్తగట్టు చుండుఁ బేఁడ
నీలా. 1. 118.

మత్తమయూరము సం వి. అ పుం 1. మదించిన

నెమలి. 2 మేఘము. అ. న. (ఛంద) వృత్తభేదము, ఒకానొకవృత్తము
మత్తమయూరము. మత్తమయూరంబున కొప్పున్.
నాగక్రాంతుల్ మత్యగణంబుల్ నగమొందన్
అప్ప 4 219 పా.

మత్తము సం విణ. (అ. ఆ అ) 1. మత్తెక్కినది, మదించినది

ఉదా ఐశ్వర్యమత్తము' ధనమత్తము, బలమత్తము ఇత్యాది.) 2. పిచ్చిపట్టినది, వెఱ్ఱిది 3 మదమెక్కినది. (ఏనుఁగు.) 4 గర్వించినది, 5 సంతోషపూరితము, అధిక సంతోషముగలది.

వి. అ. పుం 1 పికము, కోకిల. 2. మహిషము, దున్నపోతు 3 దుత్తూరము, ఉమ్మెత్తచెట్టు

మత్తవారణము సం వి అ న 1. మంచము, ఖట్వ, (వై ని.) 2 నిర్యూహము, గోడనుండి వెలికి ఏనుఁగుదంతమువలె ముందు క్రమానిచీల 3. మేడమీఁద కటకటాలవసారా పుం, మదించిన యేనుఁగు (కే ని). 4. ఇంటి ముంగిటి యావరణము, ప్రాంగణావరణము, 5. వక్కపొడి.

మత్తా – మత్తు వి. సం (మత్తతా.) మదము, కైపు.

గీ. నవమధూక ప్రసూన సంభవ మధువు, దలము
దప్పంగఁ ద్రావి మత్తా వహించి
శివరా 3 15

ద్వి త్రాగినరోఁజుమత్తా గొని యున్న, లాగుల
నల్లనల్లన నృపుఁ గదిసి ..
ద్వి హరిశ్చ. ఉ 1399 పం.

సీ మదము రాజిలు మస్తు మత్తు మత్తా యన.
ఆం భా. 2 195,

జ. మత్తాగొను.

మత్తాగొను అ. క్రి (మత్తా + కొను) మదించు.

మ . . కహ్లారనీరేరుహా, త్పలధారాళమరంద
పానమున మత్తా గొన్నరోలంబపం, క్తులసౌభా
గ్యముతో ... వరాహ. 4. 115.

మ. అణుమధ్యాతతిమీఁద నంత విరసం బౌ చాప
మున్ సీధుపా, రణ మత్తాఁగొని సోలునారి
శిఖిమిత్రంబైనతేరున్ వసాం, గణలుబ్ధానుగకోటిఁ
బూని వెడలంగా నిట్టిదే ధర్మమే, గుణమే
యెక్కుడిదే బలంబు సుమనఃకోదండ నీ కెంత
యున్ వసు. 4. 41.

మత్తాబు వి (హిం మహాతాబ్. మిశ్ర. బ్రౌ.) ఒక విధమగు బాణసంచు, (శ ర. మతాబు. వ్యవ.)

మత్తాలంబము సం. వి. అ. పుం. ప్రాంగణావరణము (కల్ప ప్రాసాదావరణము అని వాడ)

మత్తి వి 1 కామము, మరులు.

సీ మత్తికాటుకపొత్తు మరగిననునుఁ గెంపుఁ
జూపులఁ గలికిమించులు నటింప ...
విక్ర 7 14.

2 అవివేకము, (చూ మత్తికాఁడు)

జ. మత్తికాఁడు.

మత్తికా(గా)ఁడు విణ. (మత్తి + కాఁడు) అజ్ఞాని, అవివేకి.

ద్వి. చిక్కెఁ బో నేఁడు నాచే మత్తికాఁడు, చిక్కుఁ
బెట్టి కౌశికుని మెప్పింతు.
ద్వి హరిశ్చ ఉ, 525 పం.

గీ శక్తిలో నీవు సీలోన శక్తి యెప్పుడు, బాయ
కుందురు భాస్కర ప్రభలువోలె, నీరహస్యంబు
మదిలోన నెఱుఁగ లేక, మొత్తులాడుదు రూరక
మత్తిగాండ్రు. వరాహ. 11. 16.

2. కాముకుఁడు.

గీ. మనసు ప్రుచ్చిలి చొచ్చిన మత్తికాఁడు, వీఁడు
గొమ్మని చే సాఁచె వెలఁది యపుడు ...
ఉ హరి. 5. 149

ద్వి మలహరుకృప లేని మత్తిగాండ్రకును, కలుగు
నే లంజెఱికం బిట్లు సేయ.
బస. పు 3. 219. పం.

ద్వి. ధరణీశ వింటి గదా మత్తిగాఁడు, శంకింప
కెంతయుఁ జప్పుడు గాఁగఁ, గొంకక యింటి
లోఁ గుడుచుచున్నాఁడు
పండితా. దీక్షా. 42 పా.

మత్తిల్లు(లు.) అ క్రి. (√మత్తు.) 1. మదించు

ఉ .. కలవా తరువాత వసుంధరాధిపో. త్రిన
విజృంభమాణ భుజదర్ప నిరంకుశ సాహస
క్రియా, మాంసల చిత్తవృత్తులయి మత్తిలి
యుండు నరాతి భూపతుల్
నై ష. 1. 10 7

కి గ్రీష్మకాలంబు మత్తిలి కేకు లాడె, నింద్రగో
పంబు లిలమీఁద నెల్లఁ బొడమెఁ, జాఁగెఁ బ్రథ
మాంబువులకునై చాతకంబు, లనఁగఁ గాల
విరుద్ధ సమాఖ్య మయ్యె. కావ్యా 6. 131.

మ. మధు దైత్యాంతకు మీఁది మత్సరమునన్
మత్తిల్లి జన్మత్ర, యా, వధియే ప్రొద్దుఁ దదీయ
రూపగుణ దివ్యధ్యాన పారీణధీ, నిధి యాటన్
శిశుపాల భూవిభుఁడు దా నిర్ధూత సర్వాఘుఁ
డై, విధిరుద్రాదుల కందరాని పదవిన్ వే
పొందె నుర్వీశ్వరా. భాగ. 10 ఉ 799,

సీ. దర మైన లేఁబోకఁ దటిపివెన్నెలఁ గ్రోలి
దివిఁ జకోరములు మత్తిల్లి యాడ .
హర. 7 30.

2. పరవశుఁడగు.

చం తన కోకకీడు వచ్చుతఱిఁ దద్దయు సౌఖ్యము
నొందువేళలన్, మనుజుఁడు ఖేదమోదముల
మత్తిలుశే యవివేకము.
ఉ. హరిశ్చ. 1 62

మత్తు – మత్తా వి. (సం. మదః) 1. మదము
సీ మదము రాజిలు మస్తు మత్తు మత్తా యన
ఆం భా. 2. 195.

2. మంపు, మైకము

ఉదా. నిద్దురమత్తు

జ. మత్తగిల్లు, మత్తిల్లు, మత్తైన

మత్తుఁడు నం. విఖ (అ. ఆ అ) మదించినవాఁడు,
(శ ర.)

మత్తైన – మత్తిగాఁడు విఖ (√మత్తు.) కాముకుఁడు.
ద్వి. ఓరోరి బలభద్ర యోరిమైలార, మత్తైన లోఁ
బడె మన విప్రసహిత, మత్తలారులఁ బిల్వుఁ
డనునంతలోన. పండితా దీక్షా. 41

మత్యము నం వి అ న. 1 పాపటము, దున్ని విత్తులు చల్లిన భూమిని చదునుచేసెడి సాధనము. 2. దాత్రముష్టి, కొడవలి పిడి. (కే ని.)

మత్సర నం వి. ఆ. స్త్రీ మక్షిక, ఈఁగ.

మత్సరము నం. వి ఆ. పుం 1 అసూయ ఓర్వలేమి 2. విరోధము, ద్వేషము. 3. గర్వము 4 లోభము, పిసినారి తనము. 5 క్రోధము. రోషము, 6 ఆత్మధిక్కారము.

శ్లో నిందంతి మాం సదా లోకా ధిగస్తు మమ జీవనం
ఇత్యాత్మని భవే ద్యస్తు ధిక్కార స్స చ మత్సరః
7. నిష్క్రియము. (కే. ని.)

మత్సరుఁడు నం. విఖ. (అ ఆ. అ) 1. అసూయ. గలవాఁడు. పరుల సంపత్తిచూచి యోర్వనివాఁడు 2 పిసినారి యైనవాఁడు, లోభి.

మత్స్యండి(ది) నం. వి. ఈ. స్త్రీ. సారభూతమై ఘుటికయగు నట్లుకాఁచిన చక్కెర, కండచక్కెర.

మత్స్యకరండిక నం. వి. అ స్త్రీ. చేఁపల బుట్ట.

మత్స్యగంధ నం. వి. అ. స్త్రీ 1. సత్యవతి: వ్యాసుని తల్లి. 2. నీటిపిప్పలి. 3 మత్స్యాక్షి, పొన్నగంటికూర, 1. (వాచ కల్ప) 4 బోడతరము (వ్య. వి) (కల్ప.)

మత్స్యగుఁడు నం వి ఉ పుం. చ్యవన మహర్షి (వై. ని.)

మత్స్యఘంటము నం వి అ. పుం. ఒక దినుసు చేఁపలకూర

మత్స్యఘాతి నం. వి న్. పుం జాలరి, చేఁపలను చంపువాఁడు

మత్స్యఘాతుఁడు నం. వి. అ. పుం చేఁపలను జంపువాఁడు, జాలరి.

మత్స్యజీవి నం. వి న్. పుం. జాలరి. చేఁపలను బట్టి బ్రతుకువాఁడు.

మత్స్యదేశము నం. వి. అ. పుం. మత్స్య నామక దేశము. ఒకానొకదేశము.

మత్స్యధాని నం వి. ఈ. స్త్రీ చేఁపల బుట్ట.

మత్స్యనాశకము నం. వి. అ పుం కురరము ఒక

విధమగు పక్షి

మత్స్యపిత్త సం. వి. అ. స్త్రీ. కటుకరోహిణి. (వృ వి.)

మత్స్యపురాణము సం. వి అ. న పదునెనిమిది పురాణములలో నొకటి. మత్స్యావతారకథను ముఖ్యముగాఁ బ్రతిపాదించు పురాణము.

మత్స్యబంధనము సం. వి. అ. న చేఁపలను బట్టుకొనెడి గాలము

మత్స్యబంధని సం. వి ఈ. స్త్రీ. చేఁపల బుట్ట

మత్స్యబంధి సం. వి. న్. పుం చేఁపలను బట్టువాఁడు, జాలరి

మత్స్యబంధిని సం. వి. ఈ స్త్రీ. చేఁపల బుట్ట.

మత్స్యబంధుఁడు సం వి. అ పుం చేఁపలను బట్టువాఁడు, జాలరి.

మత్స్యము సం. వి అ పుం. 1 చేఁప మీనరాశి 3. ఒకానొక పురాణము.

మత్స్యరంక(గ)ము సం. వి. అ. పుం. జలమద్గువు, ఒక జాతి నీటిపిట్ట, మీనవల్లంకి పిట్ట.

మత్స్యరాజము సం. వి. అ. పుం. 1. రోహితమత్స్యము, ఎఱ్ఱచేఁప.

మత్స్యవేధనము సం. వి. అ. న. బడిశము. చేఁపల గాలము.

మత్స్యవేధని సం వి. ఈ. స్త్రీ బడిశము, చేఁపల గాలము. 2 జలమద్గువు.

మత్స్యాక్షీ సం. వి. ఈ. స్త్రీ. 1. గండదూర్వ. (వృ వి.) 2. పొన్నగంటికూర. (వృ. వి) సోమెదకూర. (వృ. వి.) (శ. ర.)

మత్స్యాధాని సం వి. ఈ స్త్రీ. చేఁపలను బట్టువాఁడు చేఁపలను వేయుట కుపయోగించు కొనెడి బుట్ట, చేఁపలబుట్ట.

మత్స్యావతారము సం. వి. అ పుం. శ్రీ విష్ణుని దశావతారములలోను మొదటియవతారము

మత్స్యాశనము సం వి. అ పుం. చేఁపలను దినునది, మీనవల్లంకి పిట్ట.

మత్స్యోదరి సం వి. ఈ. స్త్రీ. 1. సత్యవతి. 2 కాశి యందుఁగల తీర్థ విశేషము.

మత్స్యోదరీయుఁడు సం వి అ. పుం వ్యాసుఁడు సత్యవతీపుత్త్రుఁడు.

మథనము సం. విశ. (అ ఆ అ.) 1 త్రచ్చునది 2 నశింపఁజేయునది (సాధనము) వి అ. న త్రచ్చుట, చిలుకుట. 2. ధ్వంసము చేయుట. చం పుట పుం గణికారికా వృక్షము నెల్లిచెట్టు

మథి సం వి న్. పుం కవ్వము

మథించు సం. స క్రి మథనముచేయు, త్రచ్చు

(విష్ణువు) శా .. గృహీతాహీంద్రపుచ్ఛాననుండై చేనేత మథింపగాఁ దొడఁగె దుగ్ధాంభోనిధిన్ భూవరా
వరాహ. 7. 60

మథితము సం విశ (అ. ఆ. అ.) 1. మథింపఁబడినది 2. పీడింపఁబడినది, బాధింపఁబడినది, నశింపఁజేయఁబడినది వి అ న. నిర్జలతక్రము, నీరు కలియని మజ్జిఁగ

మథియించు సం. స. క్రి. మథించు, త్రచ్చు

ఎ. ... సౌమ్యంబు సూక్ష్మంబునైన తేజంబు
గానం బడియె నదియు మథియింపఁ దదనంత
రంబ ... వరాహ 9. 22.

మథుర సం. వి. అ స్త్రీ యమునానదీ తీరమునందు శ్రీకృష్ణుని జన్మస్థానమగు పట్టనము. (ఇది మోక్షదాయకములగు నేడు పట్టనములలో నొకటి. ఇది శత్రుఘ్నునిచేఁ గట్టింపఁ బడినది.

మథురానాథుఁడు సం వి. అ పుం. శ్రీకృష్ణుఁడు

మథురేశుఁడు సం వి అ. పుం శ్రీకృష్ణుఁడు.

మదకటుఁడు సం. వి అ పుం. షండుఁడు, నపుంసకుఁడు.

మదకరము సం విశ (అ. ఆ. అ.) మత్తు (కైపు) కలిగించునది

మదకలము సం విశ. (అ. ఆ. అ.) మదము చేత అవ్యక్తమధురమైనది. (వాక్కు.) వి. అ పుం మదపుటేనుఁగు

మదకోహలము సం. వి. అ. పుం. మదము పట్టిన యెద్దు. (వై. ని.)

మదగంధ సం. వి. అ. స్త్రీ. 1 మదిర, కల్లు. 2.

2 అతసి, అగిసె (వృ వి)

మదగంధము సం వి అ పుం సప్తచ్ఛదము, ఏడాకులయరఁటి (వృ వి).

మదజలము సం వి. అ. న. మదపుటేనుఁగు యొక్క గండస్థలములు మొ నుండి స్రవించెడి క్రొవ్వు, మదోదకము.

శ్లో కరాత్కటాభ్యాం మేఢ్రాచ్చ నేత్రాభ్యాం చ మదస్రుతిః

మదటు విశే (సం మదః క మదట)

1. మదించినది, మత్తుఁడు.

సీ. మదటగాలివయాళిమాన మాయనికుమారికలు పుష్పాడు లాదరించుకొనిరి ..
వేం పంచ 4. 129.

2. మూర్ఖుఁడు. మూర్ఖము

గీ ధర్మమున కొడుకడ కేగుదము దురాత్మ మగుడు మనుజయుఁ గనలి యమ్మదట శశము వేం పంచ 3 122

3 సోమరి, అలసుఁడు

సీ మదటతొండురు తొండు మదల మాలుగుఁ బోతు చండి సోమరి నలితిండికాఁడు, దుండు బలి యనంగఁదోఁచుఁ బ్రాల్మానిన వానిపేరై.
ఆం. భా, 3. 6

వి మత్తత (చూ మదటగొను.)

జ మదటగొను, మదటతనము

మదటుగొను అ. క్రి (మదట + కొను) మత్తతగొను

సీ . కుదురుచన్గుబ్బల మదటఁగొనుచు
సాంబో 1. 164.

మదటుతనము వి (√మదట) మూర్ఖత్వము.

సీ. అత్యుదారుని రాజు నాత్మీయకళ లిచ్చి మదిఁ గృశింపఁగఁజేయు మదటతనము
ష. చ 2. 32.

కం ఇది నాయది నాకేళీ, పదనము నీ కిందు నిల్వఁ జనునె దురాత్మా, మదటతన ముడిగి యెంతేఁ గదలుము లెమ్మనిన దీర్ఘకర్ణుం డనియెన్.
వేం. పంచ. 3. 110.

మదన సం. వి, ఆ స్త్రీ 1 సుర, కల్లు.

మదనకంటకము సం వి అ పుం 1 మన్మథ వికారముచేఁ బుట్టిన గగుర్పాటు,

మదనకము సం. వి. అ పుం 1 దమనక వృక్షము 2 మదనము న. సిక్థకము, మైనము.

మదనకాతురవము సం. వి. అ. పుం కపోతము, పావురము

మదనకామధేనువు వి మన్మథసుఖముల నొసఁగు కామధేనువు

కం . అ, వ్వనితబిగియారు కొ..రి నదిన ముని మదనకామధేనువు గాదే
ఉ. హరి. 2 80.

మదనగంధులు సం వి ఇ న బ ధాన్యవిశేషము, ఒకజాతివడ్లు

సీ ఇప్పపూరాజనా లేనుఁగుకొమ్ములు మల్లె శ్రీగంధులు మదనగంధులు .
హంస 4 128.

మదనగృహము సం. వి అ న 1 యోని, ఉపస్థ. 2 (జ్యోతి) లగ్నమునుండి యేడవ స్థానము

మదనచతుర్దశి సం. వి. ఈ స్త్రీ. చైత్రశుక్ల చతుర్దశి

(ఈ దినమున మన్మథోత్సవము చేయుదురు.)

మదనచేయి మి వి. 1 మిద్దెకడ్డీ

సీ. పగడంపుముక్కులఁ బచ్చఱెక్కల నిక్కు చిలుకల మదనచేతుల ఘటిల్లు
రా. వి. 4. 85.

సీ. తను వెల్లజల్లఁ గాఁ దనయుని వక్కువఁ బొదువనిచేతులు మదనచేతులు ...
చంద్రా. 1. 53.

2 కురుజులమీఁద నుంచెడుపట్టె.

చం రవియనుదివ్వెఁ గేతువుచెఱంగున మూసి ధుతోర్ధ్వయంత్రవా, రవిరళఘర్మ మై కలరవాప్పరవోక్తుల వాంతధూపరా, జివరనిశ న్గన న్మదనచేతులఁ జాతురి నెయ్యపుం గురుం, జువిదలు దార్చిపిష్టపద మొత్తుఁబురీగృహలక్ష్మి నూత్న

నాన్ ఆము. 2 17

మదనత్రయోదశి సం వి ఈ. స్త్రీ చైత్ర శుక్లత్రయోదశి

మదనపక్షి సం వి. న్. పుం ఖంజనపక్షి, కాటుకపిట్ట.

మదనపాఠకము సం వి. అ. పుం కోకిలము, కోవెల (రా. ని)

మదనము సం వి అ పుం 1. కస్తూరిమృగ వృషణము (కే ని). 2 ఆమని, వసంత కాలము, 3 తేనెటీఁగ, 4 మయినము, 5. ఆశ్లేషవిశేషము, కౌగిలింతలలో నొకభేదము 6. మంగచెట్టు, 7. దుత్తూర వృక్షము, ఉమ్మెత్తచెట్టు, 8 ఖదిరవృక్షము, చండ్రచెట్టు, 9 వకుళవృక్షము, పొగడచెట్టు 10 పక్షి (వై. ని.). వ మత్తు కలుగఁజేయుట, సంతోష పఱచుట

విశే (అ ఆ. అ) 1 మత్తెక్కించునది 2. సంతోషపఱచునది, ఉల్లాసపఱచునది

మదనరిపువు సం వి. ఉ. పుం శివుఁడు

మదనలేఖ(ము) సం వి అ. పుం. శృంగార నాయికానాయకులు పరస్పరము వ్రాసికొను జాబు.

మదనశలాక సం. వి. ఆ. స్త్రీ. 1 శారిక, గోరువంక 2 కామోద్దీపకౌషధము (మే ని.)

మదనసరులు మి వి బ. ధాన్యభేదము

వ .. గంధసరులు మద్దిగంద్రలు రేఖాములు
కాంబోదులు మదనవరులు జిలమబుడుతలు.
ప్రబంధ 112,

మదనాంకుశము సం. వి అ పుం 1. లింగము, శిశ్నము. మగగుఱి (త్రి. ని.). 2. వ్రేలిగోరు

మదనాంతకుఁడు. సం. వి అ పుం. శివుఁడు.

మదనాగ్రకము సం వి. అ. పుం. వ్రీహిభేదము, కోద్రవము. అళ్లు.

మదనాయుధము సం. వి. అ. న 1 యోని, ఉపస్థ. 2. మన్మథుని యాయుధము (అందకత్తెను వర్ణించునపుడు ఇట్లు చెప్పఁబడును)

మదని సం. వి. ఈ. స్త్రీ 1. సుర, మద్యము (కే ని). 2 కస్తూరి. 3 అతిముక్తలత, బండిగురివెంద (వృ. వి). 3 (రా ని) 4. జవ్వాది పిల్లి (శ. ర)

మదను వి. గర్వము, పొగరు.

కం మదనా నీదాడికి మే, మదనా మదనాగ
యాన నలయింతురె మ, న్మదనాళీకాంబక
ముల మదనారతభక్తిశక్తి మద నాఅదనా
రా. వి 4 58

మదనుఁడు సం వి. అ పుం మన్మథుఁడు, మరుఁడు.

మదనేచ్ఛాఫలము సం వి అ న చూతవిశేషము, ఒకజాతి మామిడి (వృ. వి)

మదనోత్సవ సం. వి. ఆ స్త్రీ అప్సరస

మదబృందము సం వి. అ పుం ఏనుఁగు, కరి (వై ని).

మదమడఁగించు – మదమడఁచే మి. స క్రి. (√ మదమడఁగు.) చంపు

కం ... పాండుకుమారో, త్కరముఁ దత్సేవలన్
మదం బడఁగింతున్. భార భీష్మ. 3. 167

మదమడఁగు మి అ క్రి. (మదము + అడఁగు) బలహీనుఁడగు,

కం. మదమడఁగి యొక్కరుండును, గద చేకొని
రాజరాజు కాల్నడ నెటవో, మదిఁ దలఁచి తొలఁ
గెనుకో. భార. శల్య 2. 3.

మదమడఁచే – మదమడగించే మి స క్రి. (√. మదమడఁగు.) చంపు.

కం విమత సైన్యముల నీరీతిన్, మదమడఁచి కృష్ణ
పార్థుల, నెదురం బోడగాంచి సుయోధనుఁ డిట్లని
పలికెన్ జై భా 5 58

మదమత్తకము సం వి అ. పుం ఉమ్మెత్త (వృ వి) (వై. ని).

మదము సం. వి. అ పుం. 1. ఉన్మాదము యొక్క ప్రథమావస్థ, మత్తు, మత్తత, 2. ఏనుఁగు గండస్థలమునుండి స్రవించెడిక్రొవ్వు. 3. గర్వము, దురహంకారము 4 పరమానందము, అమితసంతోషము 5. మద్యము. సుర. 6. కస్తూరి 7. శుక్రము, పురుష వీర్యము. 8. అందమగువస్తువు.

సుందరపదార్థము 9 గంధము.

మదముమీఱు వి అ క్రి. మదించు, క్రొవ్వు

కం. పెకలిచి యిచ్చినఁ జాలుం, బ్రకటిత దోశ్శక్తి
బెండువలెఁ దెచ్చెద మే, మొకరొకర మె యని
దైత్య, ప్రకరమ్ములు మదము మీఱి పలుకఁగ
వించున్ . దశా 2 138.

మదమెత్తు వి అ క్రి (√. మదము) మదించు, గర్వించు

కం. తన్ను నెదిరిని, మది నెఱుఁగక నిగ్ర
హించి మద మెత్తుట యొ, వృథహంకారం
బొనరిం, పదె పౌరుషహానిఁ దొల్లి పక్షీంద్రున
కున్. భార ఉద్యో. 3. 289.

మదయంతి సం వి ఈ స్త్రీ, ఒకజాతి మల్లె (వృ వి)

మదయిత్నువు సం విశే (ఉ.) 1. మత్తు గలిగించునది 2. సంతోషపఱుచునది. ఉల్లాసకరము. 3 శౌండికుఁడు, సారాయి మొదలగునవి కాఁచువాఁడు. 4. త్రాగుబోతు, మద్యపుఁడు వి. ఉ పుం. 1. కామదేవుఁడు, మన్మథుఁడు. 2 మేఘము. న మద్యము

మదరాగము సం. వి. అ పుం. కోడి (విల్యమ్సు.)

మదరాగుఁడు సం వి అ పుం. మన్మథుఁడు (విల్యమ్సు)

మదల — మదట విశే, సోమరి

సీ మదట తోఁడొరు తొండు మదల మాలు
గుఁబోతు. అం. భా. 3. 6

మదలేఖ సం. వి. ఆ. స్త్రీ. 1. ఏనుఁగు గండస్థలములనుండి మదము కారుటవలన నేర్పడిన చాఱ. 2. (ఛంద.) ఒకానొక వృత్తము.

శ్లో. వక్సాగ స్సాన్య స్మదలేఖా

మదళి వి. (త. మదళై క మదళిగ) బాలుఁడు, బాలిక.

ద్వి. మనికులు మనికులు మ్రాన్పడి తగుల, మద
ళిలు మదళిలు మత్సరింపంగ.
పండితా. పర్వ 35. పా.

మదవారి సం వి ఇ. న. మదజలము. మదపు టేనుఁగు గండస్థలములనుండి స్రవించెడి క్రొవ్వు

మధశాకము సం వి అ. పుం ఉపోదకి, పెద్దబచ్చలి (వృ. వి.)

మదశౌండికము సం వి అ. న. జాజికాయ.

మదసారము సం వి అ. పుం తూల వృక్షము. ప్రత్తిచెట్టు

మదస్థానము సం వి అ న. కల్లుపాక

మదహత్తి సం వి (సం మదహస్తి) (ప్రా. మదహత్థి) మదపుటేనుఁగు.

గీ అచటి యొక పాటిదొర మదహత్తులకును,
నెత్తుగున్నలు దిక్కుల మత్తకరులు ...
పాంచా. 1 39.

(శ ఁ. పా మదహస్తులకును ముద్రి. పా)

విశే. శ్రేష్ఠుఁడు, శ్రేష్ఠము (ఈ యర్థమున తఱచు సమాసోత్తర పదముగా నుండును)

గీ. .. మదహత్తి యనఁగఁ, బైకడను నిల్చి
శ్రేష్ఠ మై పరగుచుండు. అం భా 3 15.

మదహస్తిని సం వి ఈ స్త్రీ మహాకరంజము, పెద్దకానుగు (వృ వి)

మదహేతువు సం. వి ఉ పుం. ధాతకి, ఆరె (వృ. వి.).

మదాంబరము సం. వి. అ పుం. ఐరావతము, ఇంద్రుని యేనుఁగు (త్రి. ని.)

మదాఢ్య సం. వి. ఆ స్త్రీ. రక్తఝుంటి, ఎఱ్ఱగోరంట (వృ వి.).

మదాఢ్యము సం. వి. అ. పుం తాఁటిచెట్టు.

మదాత్యయము సం వి. అ. పుం ఎక్కుడుగాఁ ద్రాఁగుడువలనఁ గలుగురోగము

మదామ్నాతము సం. వి. అ పుం ఏనుఁగు వీఁపుపై నుండెడి డిండిమమను వాద్యవిశేషము.

మదారము సం వి అ పుం. 1. మదపు టేనుఁగు. 2 వరాహము, అడవిపంది. 3. సుగంధద్రవ్యవిశేషము.

మదారుఁడు సం. విశే (అ. ఆ అ.) 1 కాముకుఁడు, జారుఁడు. 2. మోసగాఁడు, వంచకుఁడు. 3.

అలసుఁడు, సోమరి (కే. ని).

మదాలాపి సం. వి న్. పుం. కోయిల, కోకిలము.

మదాళించు అ క్రి (త మదాళి.) పుష్పించు.

సీ. సంపెంగల్ వికసించె జాదుల్ మదాళించె
గోరంట తిలకంబు గుత్తులెత్తె.
వాల్మీ 3. 110.

మదావళము సం. వి అ. పుం ఏనుఁగు, గజము (శ ర)

మదాహ్వము సం వి అ. పుం కస్తూరి (త్రి. ని)

మది వి (సం. మతిః - త మది) 1. బుద్ధి.

కం. .. ఆమిష మని దానిం, గొనఁగా మదిసమ
కట్టి ... భార. ఆది 3. 29.

చ. ముని మదిఁ వప్పి తోయి మునిముఖ్య ...
ఆము. 6. 113

2 మనస్సు.

శా. జేజే యంచు భజింతు నిష్టఫలసంసిద్ధుల్
మదిం గోరి ... నైష. 1 4

కం. గారవమున సకలకళా, పారీణుఁడ నైతిఁ
బసిఁడిపళ్లెం మైనన్, బేరువగఁ జోటు వలె నని,
చేరితి నిను నాదుకోర్కి చింతింపు మదిన్.
విక్ర. 1. 111, మనుచ. 1 5.

ఆ. ఒప్పు హృదయసంజ్ఞ యుల్లంబు మది డెంద,
మెడఁద . మన సన .
ఆం భా. 1. 100.

3. ఇచ్ఛ, కోరిక

గీ. అమ్మ విను మీఁక నొకయించు కంతతడవు,
నీచెలువుఁ జూడ నీ పేరు నీ తెఱంగు, నడిగి పరి
కింప మది నున్నదైన వాఁడు, రాకమును నీవు
తొలఁగుట నాకుఁ బ్రియము.
కళా. 3. 87.

కం. కూరిమితనూజునకు శా, స్త్రారూఢిన్ నామ
కరణ మమరించుమదిన్. ఇందు. 2 12.

జ మదికొలంకుపులుగు, మదిమది.

మది సం. వి. ఇ. ఈ. స్త్రీ. 1. చషకము (త్రాగెడి గిన్నె. పానపాత్రము.) 2. కృషి సాధనము. కృషికుపయోగించు పనిముట్టు (నాఁగలి మొ) మత్తావస్థ (కే. ని)

మదించు అ. క్రి తలఁచు.

కం. వేఁటాడ దొంలసన్నిధి, మాటాడ మదించు
చెంచు మన్నీలకరం, బూటాడఁ జేయు నన్నిట
జూటాడనె యుఁడు నతఁడు చూచెదరె కదా.
రా. వి 3 53.

స. క్రి మదింపువేయు (ఈ యర్థమునందు కొన్ని చోట్ల మతించు అని వాడెదరు శ ర.)

మదించు సం. స. క్రి క్రొవ్వు, గర్వించు

ఉ. ఈ వొకపోటుబంటువలె నెన్ని దురుక్తులు
ప్రేలెదోరి దు, ర్భావ మదించి మున్నటిన్నృపా
లుర యట్లనె నన్దలంచితో.
ఉ రా. 7. 126

మానిని అంత మదింపకువే యని పల్కిన నంత
మదింపకువే యనుచున్. కళా 3. 195.

మదింపు వి (√. మదించు క మదిపు. త, మ, మడిప్పు) ఇంత యని వెల మొదలగువాని నూహించుట (శ ర.).

మదికొలంకుపులుగు వి (√ మది) మానస సరోవరపక్షి, హంస. సాం ని తిర్య. 77.

మదిమది వి. (మది + మది) 1. నెమ్మది, శాంతి, నిశ్చింత

చ. మద మడగించి భూపతిసమాజము నెల్లను
నిన్నుఁ గొల్వఁ జే, యుదు నని పూని దిగ్వి
జయ మున్నతిఁ జేసి మహావిభూతితో, మదిమది
నుండ నీసుతుఁడు మంత్రులు సౌబలు జూద
మార్చి సం, పద గొని యంతఁ బోవక సభఁ
ద్రుపదాత్మజు భంగపెట్టరే.
భార. ఉద్యో. 3. 280.

చం. త్రిదశులు వెట్టిసేయ నిటు దివ్యపదంబుగ
లంక నేలుచున్, మదిమది నుండలేక యొక
మానుషసత్వము గాఁ దలంచి దు, ర్మదమున
రాముపై నలిగి మాయల నమ్మహిమాత్ము
దేవిఁ దె, చ్చెద నని చూచెదే ...

భా. రా, అర 2 12

చం త్రిదశపతిం జయించి జగతీతల మంతయు
నేలుచుండఁడే, మదిమది మండి దానవ సమా
జము చేటునకై త్రిలోచనున్ గదనము వేఁడె
ఉ హరి. 5 42

2. అనాలోచనము, దూరదృష్టి లేకుండుట
కం ఎదిరికి వచ్చిన రాజ్యము, మదిమది నటు గోలు
పోయి మానము దూలం, జదు రేచి కాననము
నకు, ముదమునఁ జనుదెంచుకంటె మోసము
గలదే భా. రా యు 1292.

మదియించే సం అ. క్రి. మదించు, క్రొవ్వు
సీ. అద్దిరామడియించిరాడంగు లందఱఁ గదెయఁ
గొట్టెదనంచు గద ధరించి ..
వరాహ 11 102.

మదిర సం. వి అ. స్త్రీ. 1 మద్యము, మత్తు గలిగించు సుర. 2 ఒకదినుసు కాటుకపిట్ట 3 దుర్గ

మదిరనయన సం వి ఆ స్త్రీ మోహింపఁ జేయు కన్నులుగల స్త్రీ. స్త్రీ

మదిరము సం విశ (అ. ఆ అ) 1. మత్తు గలిగించునది. 2. సంతోషపఱుచునది, ఉల్లాస పఱుచునది. వి అ పుం. రక్తఖదిరవృక్ష భేదము, ఎఱ్ఱపువ్వులు గల చండ్ర (వృ. వి)

మదిరాక్షి సం. వి ఈ. స్త్రీ మదము కప్పిన కన్నులు గలయాడుది, ఆఁడుది (శ ర.).

మదిరాసఖము సం వి అ పుం చూతము, మామిడిచెట్టు

మదిరిణి వి. మణివిశేషము, పుష్యరాగము
సీ నిగరంపుఁ బగడంపు జిగి దొట్టు మొగముట్టు
రంగారుమదిరిణి సింగిణీలు .
ఉ. రా. 7 397

మదిష్ఠ సం వి ఆ స్త్రీ. మద్యము.

మదీయము సం. విశ. (అ. ఆ అ) నాసంబంధమైనది.

మదుగు(వు) వి. (క. త. మదగు.) చెఱువు మొ. వానినుండి నీరుపోవుమార్గము, జలస్రుతి
(వ్యవ) చెఱువులోని నీరుమదుగునుండి పాఱుచున్నది
ప .. శీకరపరంపరల చొదుగులు మదుగులు
గొనినఁ జిదపనగుచుఁ జిదుకుచిదుకుమను
చొంపులును .. భాగ 10 పూ 7. 56.

మదుపు^{1} వి ఆకుపచ్చరంగు
సగడ కంటికిగుజ్జరిమదుపులు మొదలుగఁ, గలిగిన
పలువన్నెల పుట్టజమ్ములు
కళిక. 7 195.

మదుపు^{2} వి పెట్టుబడి.
(వ్యవ) వ్యాపారము మదుపులేకున్న సాగదు

మదుము – మదుగు. వి చెఱువు మొ వాని నుండి నీరుపాఱెడి మార్గము.
(వ్యవ) మదుము లెక్కువగుటచే మాయూరి చెఱువులో నిలువ నీరులేకున్నది.

మదురు^{1} అ. క్రి కమియు, మాఁగు, మిగులఁ బండు.
స మదురంగఁ బండిన మాయారఫలములు చెంచు
కన్యలకుచశ్రీలఁ జెనయు ...
కాశీ 1. 91.

కం ఇది చిత్రమచటిపనసల, మదిరినమద్రసఫలాళి
మధురససేవన్, ముదిమియుఁ దెవులును
నెఱుఁగక పదివేల్ సంవత్సరములు బ్రతుకుదురు
ప్రజల్. వరాహ. 10. 152.

గీ, మదురఁ బండిన దానిమ్మ ప్రమానిపండ్లు, కుక్షి
కై వడి విరిసినఁ జూచి విభుఁడు ..
తపతీ 1 86.

మదురు^{2} — మదుఱు వి గోడమీఁదికప్పు.
సీ పటికంపుఁ గంబముల్ పవడంపు బట్టెలు మఱక
తరచితముల్ మదురు లమర .
భాగ 10 ఉ. 602.

ద్వి. మందసంబులచెంత మదురులపొంత.
పండితా దీక్షా. 44 పొ

సీ. ... మదురు మగు లనఁ గుడ్యపాలిక లై
యొప్పు ... ఆం. భా. 2. 13

మదురుగోడ — పైకప్పుగలగోడ
గీ. మదురుగోడల మెఱుపు వాల్మగల యొఱపుఁ.

దవర వెలుఁగొందు సాప్రోలు ధరణి యందు.
రసిక 1 36

ద్వి జాలి నాతోడ నొజ్జలు సెప్పియున్న, మాట
నీ కెఱింగించి మదురుగో డైన, దాఁటి పోయెద
నింక దాపుర మేల
ద్వి హరిశ్చ 1040 పం

మదురువు వి. (సం మదిరా.) 1. మద్యము

కం. మదురువు గొని యొడ లెఱుఁగక, మదాకుల
మనస్కులైన మానవులకు, నిం, పొదవియుఁ
బిడికిళ్లం గొని, చదియఁ బొడుచునేని యదియు
సౌఖ్యం బగునే. నృసిం. 4 68

2. మత్తు, మదము

సీ. మదురువు గొని మాఱుమలయు కారెనుఁబోతు
నొడిసి కొమ్ములు వట్టి మడఁగఁ ద్రోచి .
హరి. పూ. 4 155 , నృసిం 2 119

మదులు — మదురు వి (క. త మదిర్) గోడ మీఁదికప్పు.

ఆ. పాలె మున్నవారిపై నొల్కిబూసిద, ముందు
చల్లి పెద్దమదులు కొంత, కూలఁద్రవ్వి రాచ
కూఁతు రుండెడిమేడ, కత్తిరించినట్లు గంటు
వెట్టి. ద్వా. 10. 122. ,ఆం భా 2 13

మదోత్కట సం వి. ఆ స్త్రీ పార్వతి

మదోత్కటము సం వి. అ. పుం. 1 మత్తగజము మదపుటేనుఁగు 2. పారావతము, పావురము న., మధుమద్యము (వై ని.).

విశ (అ. ఆ అ) 1. మత్తెక్కినది, అవశ్యమైనది.

మద్గురము సం వి. అ పుం. 1 మత్స్యవిశేషము, 2. బొమ్మిడాయ 3. ఖగము, పిట్ట (వై ని.) 3. వైతాలిక స్త్రీ యందు బ్రాహ్మణునకుఁ బుట్టిన సంకీర్ణ జాతి.

మద్గువు సం. వి. ఉ పుం. 1. మద్గురము, బొమ్మిడాయ 2 జలపక్షివిశేషము, నీటికాకి. 3 వృక్షములందు చరించు జంతువిశేషము,

మద్దత్తు వి (క మద్దత్తు, హిం. మదద్.) సాహాయ్యము, తోడ్పాటు

కం అని యతఁడు వల్కఁగా నింద్రుని మొగమును
జూచి నారదుఁడు మే లింకన్, మొన
గాఁడ్రకు మద్దత్తుగ వని చేయఁగ వేల్పుటొజ్జ
నంపఁగ వలయున్ మల్లుపు 2 10.

సీ .. మద్దత్తు వెన్నాస తోడు
గీ. పాటు ... అన రాజిలు సహాయమునకు .
సాం. ని మాన. 31.

మద్ది వి (క మద్ది త మరుదు) వృక్షవిశేషము, సాలము, అర్జునము (వృ. వి.). (దీనిభేదము తెల్ల మద్ది, ఇనుమద్ది, ఏఱుమద్ది, మొ.)

సీ . నిజోదరంబున దామయుతనిబద్ధ. మగునులూఖలము రయం బెసఁగంగ నాకర్షించి చని మంద
గవనికెలని, జమిలి మద్దులతోడ సంరంభమునఁ
దగిలించి తాఁ దగులక లీలరెంటినడుము గడచి
నీల్గుటయును బుడమి వగులఁ బెల్లగిలి కూలెఁ
దరువులు . . హరి. పూ. 5 243.

కం. ముద్దుల తక్కరి బిడ్డఁడు, మద్దులఁ గూల్పంగఁ
దలఁచి మసలక తా నా, మద్దికవ యున్నచో
టికి, గ్రద్దన ఱో లీడ్చు కొనుచుఁ గడఁకం జని
యెన్
భాగ. 10 పూ. 400 , పి. శకుం. 2 14.

(సా) మద్దులు మునిఁగిపాఱ వెంపళ్లు తమకెంత బాటియనుట (గొప్పవారి కసాధ్యమైనపని కొద్దివారికెట్లు సాధ్యమగు ననుట)

గీ. పిరంద సారసాకార విహరణంబు, విఘ్ననకు
నొప్పు నతనితో విగ్రహింప, దొర కొనిన వచ్చు,
మనకు మద్దులు మునింగి, పాఱ వెంపళ్లు తమ
కెంతబంటి యనుట. ఉ. హరి. 4. 124.

జ మద్దికాయలు, మద్దిగంద్రలు.

మద్దికాయలు వి. ఐ మద్ది + కాయలు. (వృత్తి యందు బహువచనలోపము కూడనగు.) బాఘరు చెవితమ్మియందు ధరించు నొకనగ (ఇది మద్దిచెట్టు కాయనుబోలి యుండు)

సీ. వెలిదామరలఁ బోలువెడఁద గ్రాల్గన్నులు మద్ది

కాయలతోడ నుద్దివడయ ...
కాశీ 3 240

చం. తొకతొక మాటలు నొ్నసల దుంపెసలాడెడు
నుంగరంపు వెండ్రుకలును మద్దికాయలు కదుం
గదులాడఁగ ... ఇంపొదవుఁ గా సుతుభాగ్యము
తండ్రి కెంతయున్ కవిరా 2 47

చం. విడి గలమద్దికాయకద వీనుల సొంపుఘటింపఁ
దప్పుత, ప్పడుగులు వెట్టురాకొమరుఁ డాదట
దాదులు కేలువట్టఁగన్
చంద్రా 2 8

మద్దిగంద్రలు వి బ (√మద్ది) ధాన్య విశేషము

వ ... కటకసరులు రత్నసరులు జీనిసరులు రాయసరులు పచ్చదినసరులు గంధసరులు మద్దిగంద్రలు ... ప్రబంధ 112

మద్దిలియ — మద్దెలవాఁడు

వ ... పౌరాణికులకు అధ్యక్ష ఈందనకు (7) అవజీండు దాడపోజు జామెకు 6. వీరి మద్దిలియ మందెకు 4 వీరిమద్దిలియ కేదికు ... ద శా. 4 677.

మద్దిలియకారుఁడు వి మద్దెల వాయించు వాఁడు

వ. ... ఈ దేవర పూజారికు 3. పౌరాణికులుకు 4, నట్టవోజుకు 6, మద్దిలియకారుల కుకు 6. వంశకారు .. ద శా 4 663

మద్దెల వి (సం, మర్దలః ప్రా. మద్దలో. క. మద్దళె.) వాద్యవిశేషము, మృదంగము

ద్వి దిమిదిమి యనుచు మద్దెల మ్రోయుపాట,
లమర నారీమణు లాడుచందమున.
రం రా. కిష్కిం. 219 పా 17 పం

మ. అల పర్జన్యుఁడు కేకిపాత్రములగుం పాడించుచో
మేఘమండలపున్ మద్దెల గ్రుంగలేవను మరున్మా
ర్గంగికుం డర్థి నొ, త్తలలిన్ నేలకు వ్రాలుచు
న్నెగయుచుం దారాడు వత్తెల్లజ, ల్లులుఁ గెంగు
చ్చులు నయ్యె ధారలును దల్లోలేంద్ర గోపం
బులున్. ఆము. 4. 92

సీ. ... మద్దెల యనఁ దగు మర్దళంబు
ఆం. భా, 1. 128.

జ. మద్దెలకాఁడు, మద్దెలకొక్కు. మద్దెలరూపు
రిక్క. మద్దెలీఁడు

మద్దెలకాఁడు వి. (√మద్దెల) మద్దెలవాయించు వాఁడు, మార్దంగికుఁడు.

వ. ... మద్దెలకానికి 2, (వృత్తి)చే ...శా 1165
ద్వి మరుఁడు గాఁబోలు నీమద్దెలకాఁడు
ప్రభు. 2. 28 పా. 16 పం

మద్దెలకొక్కు విబ (√మద్దెల) మద్దెల వాద్యము ననుసరించి చిందులుద్రొక్కు సామాన్య నటుఁడు

ఉ మౌరజిక ప్రయత్నమున మద్దెలకొక్కులు
ద్రొక్క నాట్యముల్ ... గంధ. 9.

మద్దెలరూపురిక్క వి (√మద్దెల) ధనిష్ఠా నక్షత్రము (శ ర.).

మద్దెలీఁడు వి. (మద్దెల) మృదంగము వాయించు వాఁడు, మార్దంగికుఁడు, మద్దెలవాఁడు.
నె. శా, 3. 1264.

మద్దెళసంచు వి. మల్లయుద్ధ విశేషము, పది రెండు దండలలో నొకటి.

వ. .. పొదలికదండ కుక్కుటపుదండ మద్దెళసంచు మొదలగు దండలును .
మల్లపు. 3. 68.

గీ దండ యనఁగను ముష్టి యుద్ధాదిమగణి,
మించు నందున మద్దెళసంచు మొదట, కొన్ని
భేదంబులు చెలంగు నన్ని దెలుప, గ్రంథవి
స్తర భయముచేఁ గాలకంర
ఆం భా 2 209 , ప్రబంధ 78

మద్యకీటము సం వి అ పుం కల్లునందు పుట్టు ఒక జాతి పురుగు

మద్యద్రుమము సం వి అ. పుం వృక్షవిశేషము, జీలుక (వృ వి.).

మద్యపుష్ప సం. వి. ఆ స్త్రీ ధాతకి, ఆరె చెట్టు. (వృ వి.).

మద్యమండము సం. వి, అ పుం సారాయి మీఁది పొంగు.

మద్యము సం. వి. అ. న. సుర, కల్లు.

మద్యలాలసము సం. వి అ. పుం. వకుళము, పొగడ (వృ వి.)

మద్యవాసిని సం వి ఈ స్త్రీ ధాతకి, ఆరెచెట్టు (వృ వి).

మద్యామోదము సం వి అ పుం వకుళ వృక్షము, పొగడచెట్టు.

మద్రంకరుఁడు సం విశే. (అ. ఆ. అ.) సంతోషము గలిగించువాఁడు శుభమును కలిగించువాఁడు

మద్రకారుఁడు సం. విశే. (అ ఆ అ) సంతోషము గలిగించువాఁడు, శుభమును కలిగించువాఁడు

మద్రకుఁడు సం. విశే. (అ. ఆ అ.) మద్రదేశ నివాసి.

మద్రము సం వి. అ పుం 1 ఒకానొక దేశము 2 సుఖము, ఆనందము. 3. మంగళము, శుభము విశే (అ ఆ అ) 1. సుఖముగలది 2. శుభము గలది (శే ని)

మద్రసుత సం వి ఆ. స్త్రీ. మాద్రి, పాండురాజు రెండవభార్య

మద్రాకరణము సం వి. అ న. గొఱుగుట, భద్రాకరణము.

మద్రుఁడు సం. వి. అ. పుం మద్రదేశాధిపతి బ. మద్రదేశపుఁ బ్రజలు.

మధుక సం. వి ఆ. స్త్రీ. తిప్పతీఁగ. (శ ర)

మధుకంఠము సం. వి అ పుం కోకిలము, కోయి" .

మధుకము సం. వి అ పుం. 1. ఇప్ప (వృ వి) 2 పక్షివిశేషము, నెమిలి 3 యష్టిమధుకము (వృ. వి.). న 1. తగరము. 2. అతిమధురము, యష్టిమదుకము (వృ వి.)

మధుకరము సం. వి అ. పుం. 1. తుమ్మెద. 2 తియ్యనిమ్మ. (వృ వి) 3 గుంటగలిజేరు (వృ. వి.).

మధుకరుఁడు సం వి అ పుం. కాముకుఁడు, జారుఁడు.

మధుకరటి సం. వి. ఈ స్త్రీ 1 తియ్యనిమ్మ (వృ. వి) 2. ఒకజాతి ఖర్జూరవృక్షము.

మధుకుఁడు సం వి అ పుం వంశావళి చదువు నొకజాతివాఁడు (వై ని)

మధుకుక్కుటి సం. వి ఈ. స్త్రీ ఉమ్మెత్త (వృ. వి)

మధుకృత్తు సం వి త్. పు. తుమ్మెద

మధుకేశటము సం. వి అ. పుం మధుకరము, తుమ్మెద (త్రి. ని.).

మధుకోశము సం వి అ పుం తేనెపట్టు.

మధుక్రమము సం వి. అ పుం పలుమాఱులు కల్లు త్రాగుట,

మధుక్షీర(క)ము సం వి. అ పుం ఖర్జూర వృక్షము.

మధుగాయనము సం. వి. అ. పుం పికము, కోకిలము,

మధుగ్రహము సం. వి అ పుం. దేవత యెదుట బలి యిచ్చిన దానిమీఁదగాని క్రిందఁగాని తేనెపోయుట.

మధుఘోషము సం వి. అ. పుం. పికము, కోకిలము

మధుచ్ఛందము సం వి. అ పుం. వ్యాఘ్రపాత్తు, పుల్లవెలఁగ (వృ వి) (వై. ని).

మధుజ సం వి అ. స్త్రీ 1 కలకండము, శర్కరాభేదము 1 భూమి.

మధుజంబీరము సం వి అ పుం ఒకదినుసు నిమ్మచెట్టు, తియ్యనిమ్మ (వృ వి). బత్తాయి నారింజ (వృ వి)

మధుజము సం వి అ న. మయినము.

మధుజిత్తు సం. వి. త్ పుం. మధు వను రాక్షసుని జయించినవాఁడు, విష్ణువు

మధుతృణము సం. వి. అ. పుం. న. చెఱకు, ఇక్షువు (వృ. వి) (త్రి. ని., వై. ని).

మధుత్రయము సం వి అ. న నేయి, తేనె, పంచదార అను మూఁడు పదార్థములు.

మధుదూతము సం. వి. అ. పుం. మామిడి చెట్టు

మధుద్రుమము సం. వి. అ. పుం. 1. మామిడి చెట్టు 2. ఇప్ప (వృ. వి).

మధుద్విట్టు సం. వి. ష్ పుం. విష్ణువు

మధుద్విషుఁడు సం — మధుద్విట్టు.

మధుసూదనుఁడు సం వి అ పుం మధువను రాక్షసుని జంపినవాఁడు విష్ణువు

మధుపటలము సం వి అ న తేనెపట్టు

మధుపము సం వి అ పుం 1 భ్రమరము తుమ్మెద. 2 తేనెటీఁగ

మధుపర్కము సం వి అ పుం పెరుగు, నేయి, నీరు, తేనె పంచదార యనునైదు వస్తువుల సముదాయము (కన్యాదాత యింటికిఁ బెండ్లికుమారుఁడు వచ్చినప్పుడు ఆ వరునకును, గృహస్థులు అతిథికి నిచ్చెడి గౌరవ పూర్వకమగు నుపహారము

మధుపర్ణి సం వి ఈ స్త్రీ 1 నీలిచెట్టు 2 తిప్పతీఁగ 3 గంభారి, గుమ్ముడు (వృ వి)

మధుపుఁడు సం విశే (అ ఆ అ) త్రాగుబోతు, మద్యపుఁడు

మధుపుష్పము సం వి అ పుం 1 అశోకము 2 వకులవృక్షము పొగడచెట్టు, 3. దంతివృక్షము 4 శిరీషవృక్షము, దిరిసెనచెట్టు (వృ వి).

మధుప్రియుఁడు సం వి అ పుం బలరాముఁడు (త్రి. ని)

మధుఫలము సం వి అ పుం ఒక విధమగు కొబ్బరిచెట్టు (వృ. వి)

మధుఫలిక సం వి. అ స్త్రీ ఒక దినుసు ఖర్జూరపుఁజెట్టు (వృ వి)

మధుబహుల సం వి. అ. స్త్రీ మాధవీలత, పూవుగురువెంద (వృ వి)

మధుబోలము సం. వి అ. పుం మాధుర్యము, పులుపు, ఉప్పు అను రసత్రయము కలియఁగా నేర్పడిన రసము (వై ని)

మధుమక్షిక సం. వి అ స్త్రీ తేనెటీఁగ (ఇది కంధరాదులలోనిది) పాండు. 4. 257

మధుమజ్జనము సం వి అ పుం అఖోటము కొండగోఁగు

మధుమల్లి సం వి ఇ ఈ స్త్రీ మాలతీలత, జాజి (వృ వి)

మధుమస్తకము సం వి అ న తేనె గోధుమ పిండి, నూనె, నెయ్యి యను పదార్థములు కలిపి చేయఁబడిన మిఠాయివస్తువు

మధుమాలకము సం — మధుబోలము (వై ని).

మధుమేహము సం వి. అ పుం. మూత్రరోగవిశేషము (శ ర)

మధుయష్టి సం వి ఇ, ఈ స్త్రీ 1 చెఱకు (వృ. వి), 2 యష్టిమధుకము (వృ వి).

మధుయష్టిక సం. వి. అ స్త్రీ అతిమధురము, యష్టిమధుకము

మధుర సం వి అ స్త్రీ 1 అతిమధురము, యష్టిమధుకము 2. పులికడుగు 3. పాండ్యదేశపు రాజధాని మధురా నగరము 4 సదాప (వృ వి). 5 అడవి సదాప (వృ. వి) 6. ఒకజాతి మాదీఫలము 7 మేద (వృ. వి) (కై ని)

మధురకంటకము సం వి. అ పుం మత్స్యభేదము, ఒకజాతిచేఁప

మధురజంబీరము సం వి అ పుం ఒక దినుసు నిమ్మచెట్టు (వృ వి.)

మధురత్రయము సం వి అ న మధుత్రయము. తేనె, పంచదార, నేయి, యను మూఁడు మధుర పదార్థములు.

మధురఫలము సం వి. అ పుం. ఒక దినుసు రేఁగు, రాజబదరము (వృ వి)

మధురము సం. విశే. (అ. ఆ అ) 1 తియ్యనిది. 2. ఇంపైనది, మనోహరమైనది 3 శోభనము వి అ పుం 1 ఎఱ్ఱచెఱకు (వృ వి) 2. శాలి, వరి (వృ. వి.) 3 శర్కరలో నొకవిధము 4 జీలకఱ్ఱ, జీరకము. న. 1 విషము. 2. తగరము. 3. కాంజికము, పులికడుగు (కే. ని). 4. యష్టిమధుకము (వై. ని).

మధురములు సం. వి. అ. పుం. బ. ధాన్యవిశేషము.
వ. పసుపుముద్దలు, మంచివిరులు రంభచెక్కిళ్లు
చిలుకముక్కులు మధురములు చామరాలు ..
ప్రబంధ 112.

మధురస సం. వి. ఆ. స్త్రీ. 1 ద్రాక్షలత 2 చాఁగ (వృ. వి.) 3 పిన్నపాల (వృ. వి.). (శ. ర.). 4 మృగతృష్ణ, ఎండమావులు (కే.ని.).

మధురసము సం. విణ. అ. అ. తియ్యనిది వి. అ. పుం. 1 ద్రాక్షలత, 2 ఇక్షువు, చెఱకు (వృ. వి.) 3 మాధుర్యము

మధురస్రవ సం. వి. ఆ. స్త్రీ. పిండఖర్జూరి, ముద్దఖర్జూరము (వృ. వి.).

మధురస్వనము సం. వి. అ. పుం. శంఖము.

మధురామ్లకము సం. వి. అ. పుం. 1 ఆమ్రాతకము, అంబాళము (వృ. వి.) ఒక జాతి తేనె (వై. ని.)

మధురించే సం. అ. క్రి. మధురమగు.

సీ. మదసౌరభంబులు మధురింప నెడఁజేయు గంధ
వాసనలకు గర్వమొసఁగ
భా. రా. యు. 972
(ఇట ప్రపూర్ణతర్పణమగు అని భావము.)

మధురిక సం. వి. ఆ. స్త్రీ. 1 మంజటి (వృ. వి.) అడవిసదాప (వృ. వి.) (శ. ర.)

మధురికము సం. వి. అ. పుం. 1. పీతసాలము, వేఁగిస (వృ. వి.).

మధురిపు(ఁడు) సం. వి. ఉ. పుం. మధువను రాక్షసునకు శత్రువు, విష్ణువు

మధురిమ(ము) సం. వి. న్. పుం. మాధుర్యము.

మధులగ్నము సం. వి. అ. పుం. మధుశిగ్రువు, ఎఱ్ఱమునగ (వృ. వి.).

మధులిక సం. వి. ఆ. స్త్రీ. నల్లయావాల చెట్టు (వృ. వి.).

మధులిహము సం. వి. హ్. పుం. మధుపము, తుమ్మెద (రూ. మధులిట్టు).

మధువనము సం. వి. అ. న. 1 మధువను రాక్షసుఁడు నివసించిన వనము (ఇచ్చటనే శత్రుఘ్నుఁడు మధురానగరము స్థాపించిన వాఁడు) 2 తేనెపట్టు హెచ్చుగా నుండెడు, సుగ్రీవుని వనము పుం. కోకిలము, కోయిల.

మధువల్లి సం. వి. ఈ. స్త్రీ. అతిమధుము యష్టిమధుకము (వృ. వి.).

మధువాక్కు సం. వి. చ్. పుం. స్త్రీ. మధురవాక్కులుగలది కోయిల, పికము (కె. ని. వై. ని.).

మధువారము సం. వి. అ. పుం. తఱచు త్రాగుట, అతిపానము

మధువీ(బీ)జము సం. వి. అ. పుం. దాడిమవృక్షము, దానిమ్మచెట్టు.

మధువు సం. విణ. ఉ. 1. మధురము, మనోహరము, ఇంపైనది వి. అ. న. 1 తేనె, 2 పుష్పరసము, మకరందము, పూఁదేనె 3. ఒక విధమగు మద్యము 4 జలము 5 పంచదార 6 మాధుర్యము, తీపి 7 పాలు పుం. 1 వసంతకాలము, వసంతఋతువు. 2. చైత్రమాసము 3. విష్ణువిచేఁ జంపఁబడిన యొకానొక రాక్షసుఁడు 4. ఇప్ప (వృ. వి.) (వై. ని.) 5 జీవంతి. (వృ. వి.).

మధువ్రత సం. వి. ఆ. స్త్రీ. శ్వేతగుంజ, తెల్లగురువెంద (వృ. వి.)

మధువ్రతము సం. వి. అ. పుం. 1 మధుపము, తుమ్మెద. 2 ఫలాధ్యక్షము, పాలచెట్టు.

మధుశిగ్రువు సం. వి. ఉ. పుం. ఎఱ్ఱమునగ (వృ. వి.)

మధుశిష్టము సం. వి. అ. న. మయినము.

మధుశేషము సం. వి. అ. న. మయినము

మధుశ్రవ సం. వి. ఆ. స్త్రీ. తెల్లగురిజ (వృ. వి.). (శ. ర.).

మధుశ్రేణి సం. వి. ఈ. స్త్రీ. మూర్వా, చాఁగ (వృ. వి.).

మధుష్ఠీలము సం వి అ పుం ఇప్ప (వృ వి)

మధుసఖుఁడు సం వి అ. పుం మన్మదుఁడు. (వై. ని)

మధుసారధి సం. వి అ పుం. మన్మదుడు (వై ని)

మధుసూదనము సం వి అ పు మధుపము తుమ్మెద

మధుసూదనుఁడు సం వి అ పుం విష్ణువు

మధుస్రవ సం వి ఆ స్త్రీ యష్టిమధుకము, అతిమధురము (వృ వి) 2 జీవంతి (వృ వి.) పాలకూర 3 చాగ (వృ వి)

మధుస్వరము సం. వి. అ పుం కోకిలము, కోయిల

మధూహనుఁడు సం వి. న్ పుం విష్ణువు

మధూకము సం. వి అ పుం. ఇప్ప (వృ వి) 2 అతిమధురము, యష్టిమధుకము (వృ వి.)

మధూచ్ఛిష్టము సం వి అ న. మైనము

మధూత్థము సం వి అ. న. మైనము.

మధూత్థితము సం. వి అ న. మయినము.

మధూపఘ్నము సం. వి అ. న మధువను రాక్షసుని నివాసము, మధురానగరము.

మధూలకము సం వి అ పుం. 1. నీటి యిప్ప (వృ వి). 2. మాధుర్యము తియ్యఁదనము. 3 మద్యము, కల్లు (వై. ని.).

మధూలము సం వి అ పుం 1. మధూకము ఇప్ప (వృ వి). 2 తేనె. 3. మాధుర్యము. మధురరసము విశ (అ. ఆ అ) మధురము. తియ్యనిది (కే. ని).

మధూలి సం. వి. ఈ స్త్రీ మామిడిచెట్టు, ఆమ్రవృక్షము (వృ. వి) 2. యష్టిమధుకము. 3. ఒకదినుసు దబ్బచెట్టు (వృ వి)

మధూలిక సం. వి ఆ స్త్రీ 1. మూర్వ, చాఁగ. 2 యష్టిమధుకము (వృ. వి) (కే ని.).

మధూలికము సం వి అ పుం తీపి, కారము కలిసిన రుచి (వై ని.)

మధూళి సం వి ఈ. స్త్రీ 1 కల్లు. 2 పూఁదేనె (శ ర).

మధ్య సం. వి. ఆ స్త్రీ. 1. నడిమిప్రేలు 2. లజ్జామన్మథ మధ్యస్థయు, ఉదితయౌవనయునగు స్వీయనాయిక 3 ఒకానొక ఛందస్సు

మధ్యందినము సం వి అ న 1 మధ్యాహ్నము, పట్టపగలు

మ వినుమా మధ్యమునందుఁ బ్రొద్దున ధరో
విన్యస్త పీఠాంకమై, కనక స్తంభము పుట్టుఁ
బుట్టి యినుఁడాకాశంబుఁ బ్రాకెఁ గదా, నను
నాచొప్పునఁ జక్కఁగాఁ బెరిగి భానుం జేరె
మధ్యందినంబునఁ దచ్ఛాయము ముట్టి క్రమ్మరు
నటుం బ్రొద్దున్ దిగన్ జాఱఁగన్

ద్వా 7 118.

వ మీకు మధ్యందినకృత్యంబు లాచరింపవలయు విజయంజేయుం డనిన.

భా ఆశ్ర 2, ఆ 6[illegible].

పుం బందూకము, మంకెన (వృ వి)

మధ్యందినీయము సం విశ (అ ఆ అ.) మధ్యాహ్నసంబంధి, పట్టపగటిది

మధ్యగంధము సం వి, అ పుం. మామిడిచెట్టు.

మధ్యదేశము సం వి అ పుం నడిమిప్రదేశము. నడిమిచోటు 2 నడిమిదేశము, హిమవత్పర్వతమునకును వింధ్యపర్వతమునకును నడిమి నున్న దేశము

మధ్యమ సం. వి. ఆ స్త్రీ 1 నడిమిప్రేలు. మధ్యాంగుళి. 2 సమర్తయాడినపిల్ల. 3 తామరదుద్దు కర్ణిక. 4. మధ్యమనాయిక (కావ్యములయందు వర్ణింపఁబడు నాయికలలో నొకనాయిక), నడిప్రాయమున నున్న స్త్రీ 5. ఒకజాతి నేరేడు (వృ.వి) 6. వాగ్భేదము. పర, పశ్యంతి, మధ్యమ, వైఖరి అనునవి వాగ్భేదములు)

మధ్యమపదము సం వి అ. న. సమాసమున రెండు పదములకు నడుమనుండు పదము.

మధ్యమపదలోపి సం వి. న్ పుం తత్పురుషసమాసభేదము (ఇందు మధ్యమ పదము లోపం

చును శాకప్రియపార్థివుఁ డనుచోట మధ్యమపదమగు ప్రియపదములోపించి శాకపార్థివుఁడు అను రూపమగును ఛాయాప్రధాన తరువు ఛాయా తరువగును)

మధ్యమపాండవుఁడు సం వి అ పుం. పాండవులలో నడిమివాఁడు, అర్జునుఁడు

మధ్యమపురుషము సం వి అ. పుం (వ్యాక) ప్రథమ మధ్యమోత్తమ పురుషములలో నడిమిది (నీవు, మీరు కర్తలుగాఁ గలది)

మధ్యమభృతకుఁడు సం వి అ పుం వ్యవసాయము చేయువాఁడు, కృషీవలుఁడు

శ్లో ఉత్తమ స్త్వాయుధీయో త్ర మధ్యమస్తు కృషీవలః, అధమో భారవాహీ స్యా దిత్యేష త్రివిధో భృతః

మధ్యమము సం విణ (అ అ అ) 1. నడుమనున్నది. ఉదా మధ్యమ లోకపాలుఁడు, మధ్యమరేఖ మొ. 2 పక్షపాతము లేనిది వి. అ పుం 1. (సంగీ) సప్తస్వరములలో నైదవ స్వరము. 2 (సంగీ) ఒకానొక రాగము. 3. మృగవిశేషము. 4 మధ్యదేశము 5. (వ్యాక) మధ్యమ పురుషము న . నడుము, కౌను.

మధ్యమరాత్రము సం. వి. అ. పుం. నిశీథము, అర్ధరాత్రము, నడిరేయి.

మధ్యమలోకపాలుఁడు సం వి అ. పుం భూపాలుఁడు, రాజు

మధ్యమలోకము సం వి అ పుం భూలోకము

మధ్యమసంగ్రహము సం వి. అ పుం పరస్త్రీకిఁ బువ్వులు మొదలగు కానుకలు పంపుటయను స్త్రీసంగ్రహరూపమని వాద భేదము. లేక, కూటయుక్తి

శ్లో ప్రేషణం గంధమాల్యానాం ధూపభూషణవాససాం. ప్రలోభనం చాన్నపానై ర్మధ్యమ స్సంగ్రహ స్స్మృతః.

మధ్యమాంగులి సం. వి. ఇ స్త్రీ. 1. నడిమి ప్రేలు

మధ్యమాహరణము సం వి. అ న. (గణిత) సమీకరణ భేదము

మధ్యమిక సం. వి ఆ. స్త్రీ సమర్తాడిన పిల్ల

మధ్యము సం విణ (అ ఆ అ) 1 మధ్యస్థమైనది నడుమనున్నది. నడిమిది. 2 పక్షమును జెందనిది, పక్షపాతము లేనిది వి అ పుం న 1 నడుము, మధ్యభాగము 2 (సంగీ) లయవిశేషము. 3. ఒకవస్తువు యొక్క లోపలి భాగము 4 విరామము, వ్యవధానము. అవకాశము న 1 ఖర్వము పదివేల లక్షల కోట్లు. 2 మంచు కురియు సూర్యుని మూఁడువందల కిరణములయందు హ్లాదిని యను కిరణశతకము (కే ని) 3 మానమున అంత్య ప్రమాణము తగ్గిన యేనుఁగు

మధ్యముఁడు సం విణ (అ ఆ అ) 1 సామాన్యుఁడు, ఉత్తముఁడును అధముఁడును గానివాఁడు. (ఉత్తమాధమ మధ్యములు.) 2 నడుమఁ బుట్టినవాఁడును, పెద్దవాఁడును చిన్నవాఁడును గానివాఁడు 3 పక్షపాతము లేని వాఁడు, నిష్పక్షపాతి. పుం నాయిక కోపించునపుడు కోపానురాగముల వెల్లడింపని నాయకుఁడు

మధ్యయవము సం వి అ పుం ఉన్మాన విశేషము, ఆఱు తెల్లయావాల యెత్తు (కల్ప)

మధ్యరాత్రము సం వి అ పుం నిశీథము, అర్ధరాత్రము, నడిరేయి.

మధ్యవర్తి సం విణ (న్ నీ న్) 1 మధ్యస్థము. నడుమ నున్నది 2. రెండు పక్షములవారు చెప్పెడి వాదము విని తీర్పు చెప్పి కార్యము నెఱవేర్చువాఁడు

మధ్యాహ్నము సం. వి అ పుం మధ్యందినము, దివా భాగము యొక్క మధ్యకాలము, పట్టపగలు.

మధ్వ సం వి న్ పుం 1. ఒకానొక ఋషి 2 క్రీడ 3. కాంతి. 4. శిరస్సు. 5 తృప్తి (కే ని)

మధ్వాధారము సం వి ఆ పుం మైనము

మధ్వామ్రము సం వి అ పుం ఒకదినుసు మామిడి, తియ్యమామిడి (వృ వి.)

మధ్వాలువు సం వి. ఉ. న, ఒకజాతి దుంప. (చూ-

ఆలుకము)

మధ్వాసవము సం వి అ పుం తేనెతోఁ జేయఁబడిన తియ్యని మద్యము

మధ్విజ సం. వి అ స్త్రీ మద్యము, మత్తుగలిగించు త్రాగుడు పదార్థము

మధ్వుఁడు సం. వి అ. పుం, మధ్వాచార్యుఁడు బ్రహ్మ సూత్రములకు ద్వైతపరముగ భాష్యము చేసినవాఁడు. ద్వైత మత స్థాపకుఁడు

న స. ఐ (దీనికి ప్రథమా విభక్తిలో మనము, ద్వితీయావిభక్తిలో మనలన్, తృతీయాది విభక్తులలో మనచేతన్, మనలచేతన్ మొదలగు రూపములు నగును) యుష్మదస్మ దుభయార్థము. నీవును, నేనును, మీరును, మేమును నర్థమిచ్చును

ఉ. ఎన్నఁడు లావు గూడు మన కెన్నఁ డగున్ డటీ
అము 9 57

గీ అచట హితుఁ జూచి హరిసుతుం డనియె మనల,
ఇచట మ్రొక్కంగఁ జన దేవుఁ డెదురువచ్చె, మునివ
చనభంగి రెండొకపనియ గాఁగఁ, దెలిపెఁ గుండిన
మునకుఁ బోవలయు మనము

ద్వి. తనమదిలోన నెంతయు సంతసించి, తనయిష్టఁ
దప్పక తరవాత మనల, ధనము చెల్లించె నెంత
టిఘనుం డనుచు . .
ద్వి పరమ. 6 481 పా

ఒకప్పుడు 'నేను' నకు మాఱుగా వాడఁబడి యహంభావమును సూచించును

వ్యవ మనకంటె ధనవంతుఁ డెవ్వఁడు

మనఃప్రభువుఁడు సం వి అ పుం తలఁపుచూలి మన్మథుఁడు

మనఆపము సం విశే (అ. ఆ. అ.) మనస్సున కింపైనది.

మననము సం. వి. అ న. 1. ఆలోచన, తలపోయుట 2. ధ్యానము. యోచన. 3 తెలివి, జ్ఞానము. 4. యుక్తులచేఁ బొందఁబడిన సిద్ధాంతము.

మనమాసు అ. క్రి (√మనము) ఒప్పారు

సీ కాలభైరవ యోగికంర కీలితము లై మన
మారు నవశంఖమణు లవఁగ
శివవిలాసము 1

మనము వి. (సం, మనః) హృదయము రగడ
అనుచు నెమ్మది దాల్మి యలంకరించు కొని చేర
ననపిల్తు దూఱ నందఱు మనంబునఁ గోర
ఞయా. 5. 77.

ద్వి ఒడ లెల్ల మన సెకా నొగిఁ జేయవయ్య,
నృదుఁడ యంచుఁ దలంచు వడిమనంబాః.
పండితా దీక్ష 63 పా

క. సునమున నున్నది మొగమున, గనుపట్టుం
గాన గట్టిగా మదిలోన, ఝనభావ మునికినపుడ,
స్తనభావము, మొగమునందు సుదతికి నిల్చెన్
విజ వి. 3 2.

జ మనమారు

మనము సం వి అ పుం. జటామాంసి (వృ వి)

మనము చూ మన.

మనవి వి విన్నపము, విజ్ఞప్తి

ద్వి అనుచు భయంబున నాతనితోడ, మనవిగాఁ
జెప్పిన మటి వినకున్న ...
రం రా శాల 81 పా. 16 పం.

సీ సిరికిఁ బుట్టింటి నెచ్చెలు లౌట మనవికి డాసె
నా మకరకుండలములమర ..
అము. 4 11

గీ మనవి యుక్తితెఱంగు మీ కనిన దడని నవయ
నేఁటికి రాఘవ 1 29,

(రామాయణార్థమున)

మనశ్శిల సం వి అ. స్త్రీ. 1 మణిశిల 2 పనుపు (వై ని).

మనశ్శిలము సం. వి. అ పుం. మణిసిల.

మనస సం. వి అ. స్త్రీ. మనసాదేవి కశ్యపుని పుత్రికయు సర్పరాజైన వాసుకియొక్క తోఁబుట్టువును జరుత్కారు వను మహర్షి యొక్క భార్యయు నగు మనసాదేవి.

మనసగు అ. క్రి (√మనసు) కోరిక గలుగు, అపేక్షించు.

సీ విను మేము ప్రాలుమాలిన దీవెసుడి గాక కని
సిన రెండు గుగ్గిళ్లు గాక, తక్కిన నింత గంధ
ప్రసాదము గాక మనసైన నొకవడ తునుక
గాక ... విప్ర 5. 19

చం. కులమణియైన యన్నెలతకున్ .. మించె
నూర్పులు మనసయ్యె వెల్మిడికిఁ బుట్టెను జాల
నరోచకంబు రామా 3 94

మనసరి వి. (మనసు + అరి³) మనస్వి, అభిమాన
వంతుఁడు.

కం అనయము నిజప్రచారం, బనయము గాకుండ
నచట నతిశౌర్యమునన్, మనసరి యే కేసరి
యని, మనసరి రాశౌమరుమూఁక మను మను
రీతిన్ రామా. 1 186

మనసించు అ క్రి. (√మనసు) మనస్కరించు, ఇష్ట
మగు

ద్వి మనసింప నాస్థానమండపంబునకుఁ, జనుదెంచి
యన్నకు సద్భక్తి మ్రొక్కి. యెలమి నాతఁడు
చూప వర్ణ్యపీఠమున, నెలమితోఁ గూర్చుండి
యేకాంత మెఱిఁగి ...
రం రా. యు 290 పా 14 పం

కం వంచినతల యెత్తుట మన, సించక కర్పూర
తిలకయింటికిఁ బోయెన్
కకు 1. 206

మనసిచ్చు అ. క్రి (√మనసు) గుట్టు చెప్పు, రహస్య
మెఱిఁగించు.

కం. మనసిచ్చిన దన కోడరు, చన విచ్చినఁ బ్రజలు
వెక్కసముచేయుదు రౌ, ట నృపతి మనసీయక
కడుఁ జన వీయక మెలఁపవలయు సమ్ముఖచ
రులన్. కవిక 2 18

మనసిజుఁడు సం. వి అ. పుం 1. మనోభవుఁడు,
మన్మథుఁడు.

మనసిడు అ. క్రి (√మనసు) వలపుగొను, ప్రేమించు

కం. ... రుచిగొని సతి దన్, జైపడనిచోట మన
సిడు, పాపువిటుకంటె లంజబందయుఁ గలఁడే
కవిక 4 115

మనసిశయుఁడు సం. వి అ. పుం. 1 మన్మథుఁడు.

మనసు వి (సం మనః) 1 చిత్తము, ఉల్లము.

కం. సాయవడి విభుని విడిచిప, లాయనపరులైరి
మనసులందుఁ దలఁకుచున్ ...
హరి ఉ. 4. 31.

సీ. ఇంత నేఁము చేయ నేరితి మన సొగ్గె మేటివస్తు
వుల నేమిట గొఱంత ..
వి ప్ర 5 46

ఆ ఒప్పు హృదయసంజ్ఞ యుల్లంబు మదిడెంద,
మెడఁద యెడ్డ యాద యెద మనసన ..
ఆం భా 1 100.

2 అనురాగము, వలపు

సీ అమ్మక చెల్ల చోద్యము గాక నామీఁద మనసు
పుట్టెనె వాని కనుమ్మృగాతి
కువల 5 10.

కం నెట్టుకొని నరునిఁ గనుచోఁ, బట్టనమునఁ గల
సమస్తభామల కహహా, యెట్టి విచిత్రమొ మన
సువఁ, బుట్టినవాఁ డపుడు మనసుఁ బుట్టించెఁ
జుమీ విజ. వి. 1 156

కం. ప్రీతిని హేమావతిపయి. నాతిరున మనసు
నిలిపి యతివిరహార్తిం, జేతోజాతధనుర్భవ,
శాతశరవ్రాతసార చకితాత్మకుఁ డై
హంస 1 70

ద్వి. దినమణి దనపూర్వదిక్పతిమీఁద, మనసెత్తి
పదపాళి మఱవక మున్న ..
పండితా పురా 88 పా.

3 కోర్కి, అభిలాషము

కం నాకుఁ గడన్నంబులపై, నేకాలము మనసు
పట్టె దిపుడు పదార్థా, నీకము లెక్కెట్టివి పరి.
పాకము సేయించి తనినఁ బౌలస్త్యుండున్ ...
వి పు. 3. 347.

4 తలంపు, అభిప్రాయము, ఉద్దేశము.

కం మన సెఱిఁగి హృషీకేశుఁడు, దన మనమున
నిద్దురాత్మతలఁ బొప్పదిసీ, యనుచుం బవనజు
నద్దెఁ, జనకుండఁగఁ బట్టి పీత సంభ్రమ

లీలన్ ... భార. స్త్రీ. 1. 158

విశే. ఇష్టము.

చం. జనవర నందను ల్గనఁగ సంతస మందిన వారుఁ జూడ నీ, ధనువును వీరిముచ్చట విశ్రావిత సేయకు మన్న మౌని మీ, మన సనుచు న్విదేహ నృపమౌళి యనేకులఁ బంప వారలున్ దశా. 7. 199.

గీ. చదువుకొంటివి నీతిశాస్త్రంబు లెల్ల, నీ వెఱుంగని మేరలు లేవు జగతి, నైనఁ దెలిపితి నీ మన సయ్యె యింక, ధాత వ్రాసిన వ్రాఁతకుఁ దప్పఁ గలదె. సారంగ. 2. 29.

మనసుపట్టు — మిన్నకుండు, ఊఱక యుండు.

గీ. మనసు పట్ట లేక యనిమిషకోటితో, నరిగి యతనిఁ దాఁకి యని యొనర్చి హరి. ఉ. 4. 204

మనసువచ్చు — నచ్చు, సమ్మతమగు.

ఆ. ... మీకు, మనసువచ్చి నన్ని దినములు నిలుపుఁ డి, చోటు నదియె మాకు శోభనంబు ... భార. విరా. 1. 206

ఆ. ఎల్లభువనములను నేలుటకైనను, నిట్టిక్రూర కర్మ మెట్లు సేయ, వచ్చుఁ గడఁగి యెదిరి వా రేమి సేసిన, మాఱుసేయ నాకు మనసు రాదు ... భార. భీష్మ. 1. 185

గీ. తనదు చిన్నెలకై యానఁ దడవు సేయ, నడుగ వచ్చిన మనసు రానట్టివారి, రట్టు గావించి .. శుక. 2. 105.

మనసువిఱుగు — విముఖత నొందు, విరక్తిఁ జెందు.

వ. అని, వివారించిన నతండు మనసువిఱిగి యా శాపజలంబులు భూనభంబులఁ జల్లిన లోకంబుల కుపద్రవం బగు నని . వి. పు. 5. 289

మనసుసొచ్చు — ప్రేమాస్పదుఁడగు.

ఉ. చుట్టఱికంబునన్ మనసుసొచ్చి ననుం గరఁగించి వేఁడినన్, దిట్టతనంబు వో విడిచి తీవ్రరణంబు కడంక దక్కనే, బట్టిన యాయుధంబు పెడఁ బాసినఁ గాని వధింపఁ బోలదు .

భార. భీష్మ. 1. 159.

చూ. మనసగు, మనసరి, మనసించు, మనసిచ్చు, మనసిడు, మనసుపెట్టు, మనసు పేద

మనసుపె(వె)ట్టు అ. క్రి. (√మనసు.) వాంఛించు, కోరు, ఇష్టపడు.

కం. కనుగొని చిత్రగ్రీవుఁ, డనఁ గరగు కపోతభర్త యాధాన్యములం, దిన మనసు పెట్టి తన బల, మును దానును వ్రాలి జాలమునఁ దగులుకొనియున్ నా. పంచ. 2. 7

గీ. ఊరుసంవాహనమునకు నుత్సహించు, ఘనవితంబముపై నుండ మనసువెట్టు, నిమ్ననాభి డిగ్గంగ నెమ్మి సేయుఁ, బద్మలోచన మఱి భూపాలుకరము. నైష. 7. 172.

ద్వి. మలయానిలములకు మనసు వెట్టుచును . బస. పు. 4. 500.

ఆ. పిడికెఁడడుకు లపుడు ప్రియమున భక్షించి, యాకుచేలునకు మహామహునకు, సకల లోక విభవ సామ్రాజ్యము లొసంగ, మనసు వెట్టె నఁట రమాధవుండు. కుచేల. 2. 98.

మనసుపేద విశే. (√మనసు) ధైర్యము లేనిది, ధైర్యము లేనివాఁడు, పిఱికి.

కం. వల పెక్కడ లేదా యీ, యలికుంతల తలనె వేగెనా యేఁచ కిఁకం, జలికాలఁ ద్రోచి విడువుము, చెలి మిక్కిలి మనసుపేద శీతలపాదా విజ. వి. 3. 50.

మనస్కరించు సం. స. క్రి. మనస్సు నందుంచు.

గీ. విస్తరింతు నైమిత్తికవిధులు మఱియు, నాదు వాక్యము లెల్ల మనస్కరింపు. మార్క. 3. 170

వ. .. దివిజులపల్కులు మనస్కరించి మఘ మదనుండు . నృసిం. 3. 51

వ. . అవ్విరించి పల్కులు మనస్కరించి మహాదేవుండు నిజప్రభావంబుఁ దండంబుఁ గాఁ గల్పించి దండనీతిశాస్త్రయుం డై పరగుచుండె. భార. శాం. 3. 118.

అ. క్రి. ఇష్టమగు
(వ్యవ.) పెద్దవారిమాటలు చిన్నవారికి మనస్కరించవు

2 సమ్మతించు, ఇష్టపడు
(వ్యవ.) వాడు మనస్కరించి ఆ పని చేసినాడు (శ. ర.).

మనస్కారము సం. వి. అ. పుం. చిత్తాభోగము, చిత్తపరిపూర్ణత, సుఖదుఃఖాదులందు మనస్సున కుండు నిబ్బరము

మనస్తాపము సం. వి. అ. పుం. 1 మానసిక బాధ 2 అనుతాపము, పశ్చాత్తాపము

మనస్తాలము సం. వి. అ. పుం. దుర్గాదేవి వాహనమగు సింహము (త్రి. ని.).

మనస్తోక సం. వి. అ. స్త్రీ. దుర్గాదేవి

మనస్వి సం. విశే. (న్. సి. న్.) 1 ప్రశస్తమైన మనస్సుగలవాడు.
2. విద్వాంసుడు వి. న్. పుం. శరభ మృగము

మనస్విని సం. వి. ఈ. స్త్రీ. 1. దుర్గాదేవి 2 సోముడను వసువు తల్లి

మనస్సంగము సం. వి. అ. పుం. మనస్సాంగత్యము మనస్సు యొక్క యనుబంధము (ఇది మన్మథావస్థలలో నొకటి)

మనస్సు సం. వి. స్. న. 1. హృదయము, ఉల్లము 2 (వేదాంత.) లింగశరీరావయవ విశేషము. 3. జీవాత్మకంటె భిన్నమగు జ్ఞాన జనక ద్రవ్యము (ఇది పరమాణువు.)
4. మణిశిల. (రూ. మనసు, మనము.)

మనాక సం. వి. ఆ. స్త్రీ. 1 కరిణి ఆడేనుగు. 2 కాముకురాలు, కామిని, (వై. ని.). 3 అర్ధశ్లోకము (కే. ని.).

మనాక్కరము సం. వి. అ. న. మల్లికా గంధముగల అగరువు.

మనాయి సం. వి. ఈ. స్త్రీ. మనువు యొక్క భార్య

మనాయించు సం. క్రి. (గా) హిం. (మనా) అడ్డు పెట్టు 2. విను. 3 లోబడు (శ. ర.).

మనావి సం. వి. ఈ. స్త్రీ. మనువు యొక్క భార్య

మనికట్టు — మణికట్టు వి. మణిబంధము.

ద్వి. మనసారం నూకించి మఱి ద్రోయం దడవు
మనికట్టులకుం దెగి మఱి మిట్టిపడియె
పండితా. పురా. 96

ద్వి. మనికట్ల విఱిచియుం బఱిచియు ...
ఉ. హరి. 6. 108

మనికి(న్కి) వి. (తె. మన్ను హై.) బ్రతుకు, జీవనము సుఖజీవనము

సీ. ఏ నతిదీనత నేకాకి నై మను, మనికియుం దా
నొక మనికి యగునె ... మార్క. 7. 169.

చం. అన విని దాని కిట్టు లను నమ్మహితాత్మకుం
డెంత లెస్సనీ, మనికి దలంప ..
భాగ. అను. 4. 321

కం. విను గర్భిణి ప్రజ బ్రతుకున, కనురూపములైన
యట్టి యాహారంబుల్, గొనుగతిం బతి ధరణి
ప్రజ, మనికికిం దగ నడచునది తమకి గాం కెప్పు
డున్. భార. శాం. 2. 179.

గీ. తోంచు జీవనమ్మగను మన్కి మనికి బ్రతుకు
బ్రదిమి యన మాతృభూత ...
ఆం. భా. 2. 226.

సీ. పెద్దకాలము మన్కి ప్రేతాత్మకత భుక్తిం గలు
గంగా జముండు కాకమున కొసంగె ..
ఉ. రా. 3. 152.

చం. ఓ సితమయూఖ నినుం దెలియంగం గోరి
యూ, దక యటు చేరినంతం దలప్రాణము
దోంకకువచ్చె లెక్కసే, యక దిగమ్రింగెనేని
యకటా యలరాహువు మన్కి గాంచునే
సారంగ. 2. 174.

2 ఉనికి, వర్తించుట.

తం. క్షీరోదకగతిం బాండవ, కౌరవు లొడంగూడ
మనికి కార్యం బది నీ, వారసి నడపుము ..
భార. ఉద్యో. 3. 258.

(వసించుట అని శ. ర.)

3 స్థలము, చోటు

చ. ... ల, వృద్ధనికి మహీశముల్ చదలు
బ్రోఁకు లటంచు భ్రమించి పల్కెదు .
వసు. 2. 4.

సీ. ఒప్పారు గౌతమి యుత్తరతటమున మహనీయ
మగు పెద్ద మనికియందు.

గీ. స్థిరతరారామతతులు సుక్షేత్రములును, బెక్కు
లార్జించి సితకీర్తిఁ బెంపుమిగిలి యఖిలజగ
దన్నదాత నా నవనిఁ బరగె.
వా రా 1 33

4 ′, ప.నె వాసస్థానము, నెలవు

చం. వినయముగ నీ నివాసమున కే నరుదెంచెద
నంచు నాపయిం, గనుగొన నిక్కవుం బ్రియము
గలిగిన వాఁడును బోలెఁ బల్కె యీ, మనికికి
రాకకిక్కినను మానెడుఁ గాక .
నరస 2 45

జ. మనికిపట్టు

మనికితపడు అ. క్రి. (మనికితము + పడు) దుఃఖపడు

ద్వి. మనికితపడక నీశ్రేలుఁడ వై యుంక, నని
మిష రాజ్యసౌఖ్యము బొందుదు మీవు
రం. రా. కిష్కిం 214 పొ 1 పం.

కం. తనపతి, గానక యెంతయు, మనికితపడ వచ్చి
కామమంజరి చూడఁగాఁ, గనికరమున నక్కాం
తుం, డనలశిఖలలోనఁ జొచ్చె నవ్విధమునకున్
విక్ర 6 142.

మనికితపాటు వి. (మనికితపడు) దుఃఖపడుట, చింతిల్లుట

ద్వి. మనికితపాటుతో మఱి కుందికుంది ..
విష్ణు పూ. 2 ఆ. (శ ర)

మనికి(క్కి)తము వి 1 దుఃఖము, మనోవ్యథ.

కం. . మీగో, ధనమును మిమ్మును గాచెద,
మనికితములు మానుఁ డనుచు మదిఁ గృప
మెఱయన్. వి పు. 250.

చ. వనజముఖి కుచోపరినివాస సుఖోన్నతి నున్కి
మాని నా,మనికిత మార్ప వచ్చితివి. మౌక్తిక
హారమ. వసు 4. 102.

సీ. నెంజలి యనఁగ మనికితంబనఁగ దందడు ననం
దగు మనోవ్యథకు నామాఖ్య
ఆం. భా 1 1-7.

చం. అతఁడును బుత్త్రపౌత్త్ర వియోగంబునఁ
బుట్టిన శోకవహ్నిచే, వెత[illegible] ప్రాణముల్
విడువ వేడుచు నుండె నన్న వానికిన్, మఱి
నిజమయ్యో నేని మన మన్కిత మంతయు దీఱు
నాత్మకున్, గతిఁయము మాను నా ఖలునకున్
సన్మతి గల్గదు గాన నేమిటన్
ప్రబోధ చం.

2 సందేహము

కం. చదువులకు నొజ్జ యయి కడఁ, బోలిన
నాయయ్య పౌత్త్రపుఁ గూఁతుచే, నిది సగపని
పించెద నె, వృద్ధిలోపల నీకు నేఁత మనికిత
మున్నన్ యయా. [illegible]. 61

చం. ... జడు చెల్లెమ, తున్నిశిత బాహువిక్ర
మము చూచుతలంపున గాదె తీర్తు నీ, మనికిత
మిప్పు డందుకొనుమా నిరాకార క్రమ మంచుఁ
బల్కినన్. జై. భా 5 179.

3 జాలి, కరుణ,

గీ. వింటికొప్పువఁ జే యూఁది విన్నబోయి,యును
రుసు గటంచుఁ గలఁగుచు నున్న వాని, చంద
మీక్షించి యిప్పు డాశాంతమతులు, మునులు
పలికిరి చే సాఁచి మనికితమున
వాల్మీకి 2. 96

జ. మనికితపడు, మనికితపాటు.

మనికి(క్కి)పట్టు వి (√మనికి) నివాసస్థానము. నెలవు, ఉండుచోటు

గీ. (గోవు) .. అత్యంతదురిత, జలనిధికి నోడ
నిర్జర సద్మమునకు, ననఘ నిచ్చెద సురలకు
మనికిపట్టు. భార అను. 3. 28.

గీ. మఱియు మేరువు పడమట నున్న నిషధాద్రి
మధ్యకూటము హరి మనికిపట్టు...
వరాహ. 10 148.

ఉ దో, స్సత్వ విజృంభితుఁడు రణ శౌర్యధు
రీణుఁ డకలఙ్కషుండు ధీ, రత్వము మన్కిపట్టు
ళా 1. 36

గీ అట్టి తెలిగట్టు మన్కిప ట్టైనదిట్ట .
నీలా 1. 12,

మనికుఁడు విణ. పరవశుఁడు (ఇది యొక్క పండితారాధ్య చరిత్రమునందే గానవచ్చుచున్నది.)

ద్వి మనికుఁ బిల్చుచు మతుఁ గల్పుచును,
వినుతులు సేయుచు విరతి పాయుచును ..
పండితా. పర్వ 327 పొ.

ద్వి అనుచు వెండియు మల్లికార్జునగురుఁడు
మనికుఁ డై పర్వతమహిమ నుతింప ..
పండితా పర్వ 327.

ద్వి పొనరు నిజాంతర పూజానురక్తి మనికుఁ డై
తనుఁ దాన మఱచియున్నాఁడొ .
పండితా. దీక్షా 26 పొ

ద్వి. మనికలు మనికులు ప్రమాన్పని తగుల మనశీలు
మనశీలు మక్సరింపంగ ...
పండితా. పర్వ 358 పొ.

మనితము సం విణ (అ. ఆ అ) బుద్ధము, తెలియఁబడినది

మనిసి – మానిసి వి (సం. మానుషః) మనుష్యుఁడు, మనుష్యస్త్రీ

సీ. పలువు రూ పెఱుఁగదు వసుధ మర్త్యులకు సూక
రమైన మనిసిగాఁ గానుపించు ... వేణు 60.
సీ. మానిసి మనిసి నా మనుజు సామాన్యంబు.
ఆం. భా 2 103.

మనిసిల వి ఔషధములలో నుపయోగించునట్టి శిలాభేదము మణిశిల

చం మనిసిలయుం గటుత్రయము మా నగు నింగు
వయున్ విళంగముల్, పనవడి నూఱి పొట్ల
ముగఁ బట్టను గట్టిగఁ గట్టి పంతతం, బును నవి
మూతిఁ జూడఁగను బోవు నిరంతర మైన పీన
సల్ ... (చి. కి., చి. ని.)

మనీకము సం. వి అ న. అంజనము, కాటుక.

మనీష సం వి ఆ. స్త్రీ తెలివి, బుద్ధి

మనీషి సం విణ. (న్ శి. న్) 1 తెలివిగలవాఁడు. 2 విద్యావంతుడు. పండితుఁడు

మనీషితము సం విణ (అ. ఆ అ) 1. ఇష్టమైనది 2 మనోహరమైనది, ఇంపైనది. 3. ఇచ్ఛ, కోరిక.

మను¹, అ. క్రి (దీనికి మనితివి, మంటివి, మనుదురు, మందురు, మంగ్రు, మండ్రు, మనిన, మన్న మొదలగు విశేష రూపములును హల్లు పరంబగునపుడు వికల్పముగ నుత్వలోపమును జూపట్టెడి)

1 (క) జీవించు బ్రతుకు

ఉ ఆహవ భూమిలోనఁ బరిమార్థము పార్థుఁడు
వైరివాహినీ, వ్యూహము వచ్చుచోట మఘ
వుండును వానికి మార్కొనంగ ను, త్సాహము
సేయఁ డన్న లఘుసారు లధీరు లసాహసుల్
సిరు, త్సాహులు ద్రోహులై యెదిరిచత్తురొ
మందురొ మానవేశ్వరా . .
భాం. ఆది. 8 46.

ఉ తండ్రికి సూడుపట్టక వృథాస్థితి నుండితి నింట
నిందతో, మండ్రె ..
భా రా యు 1238.

గీ ఇట్లుగా కాత్మధర్మంబు వెడల విడిచి, వర్ణ
ములు నాలుగింట నెవ్వార లైనఁ, దొలఁగఁ
ద్రొక్కినఁ బాటిల్లు దుష్టగతులు, నున్న కాలంబు
వదవడి చన్నయపుడు ..
భాం అను 3 274.

(చ) జీవనముచేయు, సుఖజీవనము చేయు, హాయిగా బ్రతుకు

చం నరసురసిద్ధకింపురుష నాగనభశ్చర ముఖ్యులెల్ల
నీ, కరుణను వేచి మండ్రు
భాం. ఆది. 2. 46.

గీ. నిలిచి యాతని మననీక యలఁచువాఁడ ...
నైష 7. 118.

చం. తగిన సుపుత్త్రులం బడసి ధర్మువు దప్పక తమ్ము
నుత్తముల్, పొగడఁగ మన్మహామతులు
పొందుగతుల్ గడుఘోరనిష్ఠతోఁ, దగిలి తపంబు

సేసియును దక్షిణ లిమ్ముగ నిచ్చి యజ్ఞముల్,
నెగడఁగఁ జేసియుం బడయ నేర రపుత్త్రకు
లైన దుర్మతుల్ భార ఆది 2 149.

గీ ... అమరులింద్రు ననిశము ముపజీవించునట్లు
బంధుజనులు నిన్ను నుపజీవింప మనుము పేర్మి
భార సభా. 2 29

శా మా పెద్దల్ హరసంశ్రయంబునన మున్
మన్నారు . హరి ఉ 5 46

శా . నీ, రాజత్వంబునఁ జక్రముల్ మనియెనో
ఁజిల్లి సత్సంతతుల్, తేజం బందెనో డిందెనో
యహిభయోద్రేకంబు తాఁ జెల్లరె .
వసు 4 27

ఉ. కాలునిదన్న నంది నయి గంటలు దన్నక
మంటి నా మహా, కాలునినంది దున్న నయి
కర్దమ మగ్నత లేక మంటి నా, హాలికు
లెన్నఁడు దెగని యౌరుల చేలును జౌకుమళ్లు
నుం, గా లలి నేరు సాఁగి రిలఁ గల్గుపసి గొని
పేద మున్నుగన్ . ఆము 4. 124.

2 వృద్ధినొందు, పెరుఁగు

చం. . . హాలాం, కపదోత్థితంబులై మనునుడవోని
గర్భకలమంబులు గావె లతాంగి జంఘికల్ .
వసు 2 74.

సీ హిత బహుశ్రుత ధర్మరత శూరశాస్త్ర పూర్వ
తల మన్ద్విజుల దుర్గముల నిలిపి ...
ఆము 4. 261.

3 వర్తిల్లు, నడుచుకొను

కం విను తొల్లి కృతయుగమున, మనుజుల యెడ
దండనీతిమంతుండై రా, జన నొకఁడు గలిగి
యరయుట, మనుజేశ్వర లేదు ధర్మమతి
మంద్రుతగన్ .. భార. శాం. 2. 199.

చం. ముని మనుజాసురాహిసుర ముఖ్యులు మున్న
గ సర్వజీవులం, దనవశ మర్ధిఁ జేసి మనుదర్పకు
నోర్చిన వీతరాగి ... కు. సం. 1 10.

కం జనకుఁడు తాతయు భ్రాతయుఁ, దనకుల
జుఁడు తల్లియును యథాక్రమమున నీఁ,జనవరు
ఁగుదుర కన్యకు, మనమున దోషంబు లేక
మనువారైనన్ .. విజ్ఞా 1 102.

4 వర్తించు, ఉండు

కం తనధన మిది యని యూఅడి, మనఁ బరిణయ
మాదియైన మహితోత్సవముల్. గొనియాడ
నెవ్వఁరికి వ, చ్చునె జనపాలుఁడు లేనిచో నిర్భ
యతన్ .. భార. శాం 2 267.

సీ కలిమితొయ్యలి దాల్చు బలునామి పొక్కిటు
మనుతమ్మి యొవేల్పుఁ గనిన తల్లి
చంద్రి 2. 34.

సీ పన్నగతల్ప సీభక్తుఁతోఁ బొత్తుమని కాని
దుఃఖంబు మఱవ రాదు పరాహ 7 68.

(పొత్తుమని – పొత్తునుండి అని భావము

5 పుట్టు, జనించు

గీ. మనుమలును మనుమరాండ్రును మనఁగ వారి
పొంగు కొన్నేండ్లు కొన్నేండ్లు సుతులసుతుల,
తరతరంబును దామరతంపరైనఁ జూచి సంసా
రసుఖముఁ జొక్కె నతఁడు ..
వి. పు. 5 187

6. ఒప్పు, శోభిల్లు

సీ. భీమశాణాసనస్థేమ వార్తాప్రవర్తన మనుభవ్య
సుధన్వి .. రాఘవ 2. 29.

(భారతార్థమున)

సీ. కొండొకసవతియు గురుతర ధర్మరక్షణ శీలత
నమ్రనుగుణవిధేయ రాఘవ. 1. 74.

(రామాయణార్థమున.)

7. కృతకృత్యుఁడగు, ధన్యుఁడగు

గీ. మీరు వినుచుండఁ జెప్పెడు మేటిపదము, గంటి
మంటి మీ దయ పెంపుకతన ...
భార. స్వర్గా 83.

గీ. అలరువిల్కానితల్లికిఁ బ్రార్థితార్థ, కల్పవల్లికి
మ్రొక్కంగఁ గంటి మంటి ..
కాశీ. 3. 41.

ద్వి. కంటిని శ్రీపాదకమలంబు లేను, మంటి నిం
కేటికి మగుడుదు ననిన ...

ద్వి భాగ 10 3 2220.

ఇ మందల, మందలిడుచు, మనుకుప, మనుగడ, మనుగడుపు. మనువు, మనువుప్పు. మన్ని, మన్నిగొలిపించు, మన్నిగొను

మను² – మన్ను¹ వి (త మణి) 1 మృత్తిక, మట్టి
(హల్లు పరమగునపుడు వైకల్పికముగా నుత్వ లోపము)

క. తనమనములోన నెంతట, ననుమానము తీఱి
శుద్ధి యగు నందాకన్, మనుశౌచము చేయుట
దగు, నెపుడయు. గొందియును వెదక రెన్నఁ
డుఁ బెద్దల్.

విజ్ఞా. 1 40

శా. ఆకర్ణింపుము మత్స్యమాగమనకార్యంబ్రో బష్ట
దిక్పాలకీ, లోకంబుల్ విదళించి వచ్చితివి
గళ్లుం బాళ్లు చిక్కుంగ నా, లోకంబుల్ మను
పోతె నుండ మది నాలోకించి ...

వరాహ 3. 67.

మ. అసిధారాపథితాత్మ బంధుభుజమధ్య స్వైర
నిర్వ్యాపనన్, మనసైపుట్టినయమ్మహా దురిత
మున్ మన్నిట్టియున్ వాజిమే, ధనమిద్ధావల
భూతిచే నుసమియున్ దప్పింపలేనైతి ...

పాండు 5. 41.

(మన్నిట్టి భూదానముచేసి యని యర్థము)
2. భూమి, నేల

సీ. అదనుతోఁ జేఁపి చన్నవిసి యోషధుల మన్నొ
దవు కొండల కెల్ల బిదుక నెఱిఁగె.

మనుచ 2. 11.

(సముద్రవర్ణనము)

సీ. మనుముద్దరాలికి మగఱాలమొలనూలు కల
వాలి చెలికాని కెఱుఁదోఁట ...

చం. రా. 3 2.

జ మందల, మందలించు, మందలింపు, మనుఁబెల్లి, మనుదింగ

మను³ – మన్ను² వి (వృత్తియందు హల్లు పరంబగునపుడు ఉత్వలోపము వైకల్పికము. ఋష్యమృగము, ఒక జాతి జింక

ఉదా మనుఁబోతు, మను బెంటి, మనుఁబిడి మొ.

జ మనుఁబిడి, మనుఁబెంటి, మనుఁబోతు మనుగొఱ్ఱె

మనుఁగు – మనువు అ క్రి చచ్చు, మడియు.

చం. నేఁడు పై, కొనియొక ఘూర్తము వతని
ఘోరశరాళి ననేక రాక్షసుల్, మనిఁగిరి వారి
మార్గ్యను మర్థులు లేరు జగత్త్రయంబునన్.

అధ్యా యు 18 ఖా (శ ర పా)

మనుఁబి(ప్పి)డి వి (మను³ - బిడ²) స్త్రీ ఋశ్య మృగము. ఒక జాతి ఆఁడుజింక (బ మనుఁబిడులు మనుఁబిళ్లు)

ద్వి. ఒఱగు జింకలును బిట్టొఱలు మన్పిళ్లు

ద్వి హరిశ్చ పూ 605.

మ. .. సింగముల్, కడగొట్టైన్ మనుఁబిళ్లు గంతు
గొనె జింకల్ బిద్దె

సారంగ 1. 107.

సీ. కనుమఱుం గొనగూర్చ మనుఁబిళ్లకై దిద్దునెడ
బండపులికూన యిది నృపాల ..

చంద్రా 3 42.

సీ. .. మనుఁబోతు మనుఁబిళ్లు మన్ననంగ
ఋశ్యము దగు · ఆం భా 2 65.

(మనుఁబిళ్లు అనునది నిత్యబహువచనాంత మని ఆం భా. మతము స్త్రీ పురుషవాచకములగు మనుఁబిళ్లు, మనుఁబోతు అనువానిని ఋశ్యశబ్ద సామాన్య మనుగతముగా నుండుటంబట్టియు, పిడిపోతు శబ్దము స్త్రీపుం వాచకములగుట ప్రసిద్ధం బగుటంబట్టియు, ఆం భా కారుఁడు అట్టి భేదమును వివక్షింపక పర్యాయములుగఁ జెప్పెనని తోఁచుచున్నది)

మనుఁబెంటి వి. (మను³ + పెంటి) స్త్రీ. ఋశ్య మృగము, ఒక జాతి ఆఁడుజింక. (శ ర., బ్రౌ.)

మనుఁబెల్లి వి. (మను² + పెల్లి) మట్టిబెత్తిక. కదళీ గర్భవర్ణనము.

సీ వల పాని వ్రాలిన యొఱందేటి వాచవి కందిన
మనుఁబెల్లయంద మొంద ..
కకు ౨. 62

మనుఁబో(న్బో)తు వి (మను³ + పోతు) పురుష
ఋశ్యమృగము, ఒకజాతి మగ జింక

సీ. . మనుఁబోతు మనుఁబిల్ల మన్ననంగ ఋశ్య
మునగు ఉం భా 2 [illegible]

మ పులులున్ సింగములున్ . శశ, బులు
మన్బోతులు భల్లుకంబులును దుప్పుల్ ..
ఇందు 2 57

సీ. కారుపుల్ దిని యాము గదిసి మన్బోతులు,
కారుపోతులనైనఁ గదుమఁ జూచు ..
సారంగ 1 68

మనుకంద వి. (√మను, త మన్నుకై)
1 జీవము, ప్రాణము.

చం . సింగరా, యనికడ కేగి మాఱలనె యాయ
నఁదేఱిచి తెచ్చి మల్కకున్, మనుకువనంటు చేసి
యొరిమం గడు మెచ్చులు గొన్నమేటి నే,
మని పొగడంగ వచ్చు .. యయా. 1. 51.

మనుకువనంటు – ప్రాణస్నేహితుఁడు
(వాసస్థానము అని శ ర)
2 ఉనికి, సత్త, ఉండుట.

కం దండక మనుకానకుఁ జని, యుండఁగ రావ
ణునిచెలియ లొగిఁ గలయికకై, దంటకు రా
లక్ష్మణుఁ డది, మండాడఁగ ముక్కుచెవుల మన
కువ మాన్చెన్ . యయా 2. 16

మనగ(గ్గ)డ వి (√మను) 1. బ్రదుకు. జీవనము

చం. మనుగడ దప్పు నొక్కొ మునిమాటలు గైకొ
ననైతి ... భార. శాం 6 394

కం. అరుగుఁడు పొడువుఁడు పట్టుఁడు, పొరిగొనుఁ
డాదుర్వినీతుఁ బోనీకుడు మ, త్పరిభవకారి
నజరా, మరదేవునకైనఁ గలదె మనుగడ
యెట్లున్ .. హరి. ఉ 7 187

సీ. .... పాంతఱఁ బడినఁ ద న్నెగయకుండఁ, గప్పి
ఠని మానవుఁడు గలఁ గని యొనేఠి, యదియ
తువ వాఠి మనుగడ కగు నరేంద్ర
మార్క 6 354.

2 సుఖజీవనము

కం వినుము విశేషించి జనన, జనితోన్నతి విప్రుఁ
డతని జనపతి వినయం, బున నడపవలయు
దానను, మనుగడ యిరువురికుఁ బ్రజకు మహా
నీయ మగున్ భార. శాం 2. 617

చం ఆచ్చెనఁటి నక్కఁ గాటాలనఁ డక్కఁ
బెట్టి యే, మఱక వనశ్వరం బయిన మన్గడఁ
గాంచెద నీరు సొచ్చెదన్
వేం పంచ 4 542

కం ఉడుపులకై యద్రులకై, యడుగడుగున వలఁతి
వొడమ నడలుచుఁ జని రీ, పడఁతుకలు పతు
లు మనుగడ, నడరఁగఁ గఁ వాలభైర వాచ్చలు
సేయన్ .. కావ్యా. 1. 64

3 జీవనోపాయము, జీవిక, జీతము మొ

కం ఎనుల యొడమేలు గాంచిన, మనుగడ యగ్గ
ఱము సేసి మన్నింపుము రా, జనయజ్ఞ భృత్య
కోటిన్. భార. ఆశ్ర. 1. 64.

కం .. మనుగడ దొరకును గ్రమక్రమంబున మన
కున్ . . దశకు. 91 6.

మనుగుడుపు వి (మనువు¹ + కుడుపు (వృత్తిని వర్ణ
లోపము) పెండ్లియైనపిమ్మట అల్లునకు తొలిసారి
అత్తవారింటఁ జేసెడి విందు
ఆల్లెము (శ ర).

వ్యాప వారు మనుగుడుపునకు అల్లుని తీసికొని
రాలేదు

సా లంఘనాలలో మనుగుడుపు - అసమయములో
కార్యమునకై కడంగుటను దెల్పును.

సా. మనుగుడుపులలో లంఘనాలు – తా నొకటి
తలఁచిన దైవమొకటి తలఁచె ననుటను
దెల్పును.

మనుగొ(న్గొ)ఱ్ఱ వి (మను³ + గొఱ్ఱె) ఒక జాతి
గొఱ్ఱె, కొండగొఱ్ఱె, రోహిషము

మ. పెసరుంగాయకు మెత్తగన్నులకు నై పేటాడు

మన్గొత్తెలన్, నుసలం జూచుచు .
రా వి. 2. 65

మనుచు(న్చు) – మంచు² స క్రి. (√మను¹.)

1 బ్రతికించు, జీవింపఁజేయు

ఆ మేలియాశ్రితు లిట్లు, మనుతు రధిపుఁ గురు
కుమారవర్య భార. అను 1 158,

సీ మనుప లేఁడాయెనే మనుజాశనుని జేరఁ
యనఘ నిష్ఠాయుక్తు నాత్మభక్తు .
వసు 4 43

గీ లక్ష్మణుని మన్చి యనము దెల్లముగఁ
గనుము . అచ్చ రా యు 403

2. అన్నవస్త్రాదు లిచ్చి కాపాడు, పోషించు

కం. మును పదివేవురఁ జంపుదు, నని యిచ్చిన బాస
వచ్చె నవనీశ్వర నీ, మనిచినఋణంబు తీర్చితి,
విను లా విటమీఁదఁ దఋగువిధమై తోఁచెన్
భార భీష్మ 3. 420

సీ. అనిఁ బ్రాణ మిచ్చిన యట్టివారలవారి కెల్ల
తేజంబులు నిచ్చి మనుతె విక్ర. 4 7

3. రక్షించు, బ్రోచు

గీ అనుచుఁ బలికిన జనపతి మనుచువేడ్క.
దశా. 1. 146

చం. .. అచ్యుతుం, డనఘుఁ డపేతదోషుఁ డన
పాస్తగుణుం డతివాఙ్మనఃప్రవర్తనుఁడు నితాం
తభక్తికలితస్థితిఁ దన్భజియించు పుణ్యులన్,
మనుచు సమస్తసంపద సమానులఁ గాఁ బరి
కించు సత్కృపన్. హరి ఉ 4 249,

గీ శరణువొందిన రక్షింపఁ జాలి యుండి, మనుప
కుండినకంటెఁ గల్మషము గలదె
విక్ర 4 93

4 పెంచు, అభివృద్ధినొందించు.

మ. ... ఆమేనక డించి పోయె నడవిన్ గణ్వుఁడు
నన్నింత గా, మనిచెన్ సర్వము నామునీంద్రుఁ
డెఋగున్ మద్భాగధేయంబునన్, నినుఁ గం
టిన్ భాగ 9 617.

గీ బ్రహ్మ పుట్టించు మనుచు నారాయణుండు,
హరుఁడు హరియించు భువనంబు లవసర
మున కాశీ 3 44.

మ వంశంబు మ, న్చునుపాయం బొక చేగణిం
తువిను మంచున్ గూర్మితో నిట్లనున్ ...
ఉ రా 2 117

5 వర్తిలఁజేయు, ఉంచు, నిలుపు.

మ. చెలువం బుట్టఁగఁ బ్రోచి యర్థిజనులన్ శ్రీమం
తులన్ జేసి విప్రుల భవ్యస్థితి మన్చి యాగములు
పేరుం బెంపు శోభిల్ల ని, ట్టలపుం ద్యాగము
దానమున్ నడపి నిష్ఠం బెక్కు సెల్లించి . .
భార. శల్య 2 390

మ ప్ర. . ఈ ద్రు, గ్గలవస్త్రాలాంగరాగాభర
ణవసన సౌభాగ్యలక్ష్మీక లై కాం, తలగత్సం
సేవలందుం దలఁపు మనుచు నుత్కంఠ
ప్రాపించి రందున్ ...
రాఘవ 2. 63

మనుజ సం వి ఆ. స్త్రీ మనుష్య స్త్రీ.

మనుజాతుఁడు సం వి. అ. పుం మనుష్యుఁడు.

మనుజాశనుఁడు సం. వి అ పుం. రాక్షసుఁడు మానిసిదిండి.

మనుజుఁడు సం వి అ పుం మనుష్యుఁడు. మానిసి.

మనుజ్యేష్ఠము సం. వి అ. పుం ఖడ్గము పట్టాకత్తి (వైని).

మనుది(న్ది)ండి వి. (మను² + తిండి) ఒకజాతి పాము, మాలుధానము, (ఉమ్మెత్తలో నుండు ముళ్ళుఁ బాము.) (శ. ర.) డుండుభము, ఇరుదల పాము, అని ఆం భా

సీ ... మను. దిండి యం చనఁగను డుండుభం
బగు ... ఆం. భా. 1. 147.

సీ ఎఱ్ఱరోఁకటిబండ జెఱ్ఱి మన్దిండి మున్నగు సరీసృ
పములం దంతకంటె ...
అము. 4. 80

మనుపరి (విశే) (మనుపు + అరి³) (త. మన్చి పోవన్.) కాపరి, రక్షకుఁడు (శ. ర.).

మనుపాల వి (త. మణ్పారై) జీవంతిక, పాలకూర (వృ వి)

సీ. ... పరగు మనుపాల యనఁ బిన్నపాల యనఁ
చ, టన్న జీవంతిక ...
అం భా 2 63.

మనుపీనుఁగు వి (√మను) జీవచ్ఛవము, బ్రతికి యుండియుఁ బ్రయోజనములేని మనుజుఁడు.

కం తన యొడలం గలనెత్తురు, ధనహీనుని విడిచి
పోవు దారాదిసుహృ, జ్జనములు విడుచుట
యరుదే మనుపీనుఁగు నిర్ధనుండు మఱిఁ బరికిం
పన్. విక్ర 2 172

మనుపు(న్పు) – మనుచు స క్రి (√మను1) (త మన్నిప్పు.) 1. బ్రతికించు, జీవింపఁ జేయు.

గీ. అప్పు డెలుఁగులరాయనియానతిఁ గొని, గాడ్పు
కొమరుఁడు మందుఁగట్టు దెచ్చి, కోఁతిమూఁ
కల మనిపె రాకొదమసింగ, మఱును లేజాము
గా సొమ్మ దెలిసి రంత.
అచ్చ రా యు. 27

ద్వి నీవు నన్నిప్పుడు దీవించుమాత్ర, మావంత
యును నాయు వది యెక్కు వగునె, మనని
వారల నీవు మనిపెదవయ్య ..
పండితా. పురా 147 పొ.

2 పోషించు, అన్నవస్త్రాదు లిచ్చి కాపాడు.

గీ ప్రకృతిభిన్నగుణంబులఁ బ్రభువుఁ బోలి, మమ్ము
దౌవారికులఁ జేసి మనుపుచోట
దశా. 3 133

3 జరుపు, సాఁగించు, ప్రవర్తిలఁ జేయు

గీ. నిండు వేడుకఁ గాంచు నీనీలవేణి, కొమ్మ
యేనుంగుమొగ మైనకొడుకుఁగుఱ్ఱ, నత్త యును
మామయును లేనిరిత్తయింట, మనువు మని
పెడు నీయింతి మగనితోఁడ .
హం 3 25

మ. అనివం గృష్ణుని మోముఁ జూచి దరహాసాంచ
న్ముఖాంభోజుఁడై, మునినాథాగ్రణి పల్కె
సర్వమునకు న్మూలంబ వై సాక్షివై, పెనుపన్
మన్పఁగ గర్తవై పరుఁడ వై పెంపొందియున్.
అని. 4. 1

వి రక్షణము, పోషణము శ ర).

మనుషువు సం వి శో. పుం మనుష్యుఁడు, మనుష్యజాతి.

మనుమ(న్మ) – మనుమఁడు

ద్వి. . పరమారాధ్యదేవు, మనుమశిష్యుండ శ్రీ
మహారులింగ, ఘనకరుణాహస్తగర్భ సంభవుఁడ,
పండితా. దీక్షా. 14 పొ. (క్రొత్తప్రతి పా.).

సీ. దంతిదానవుమన్మసంతాన మక్కాననంబున
మెలఁగు దంతావళములు .
ఉదయనోదయము. 3. 53

జ మనుమరాలు.

మనుమ(న్మ)ఁడు – మనుమ వి 1 పౌత్రుఁడు, కొడుకుకొడుకు

చం మనుమల నెల్లఁ జూపి మతిమంతుఁడు శాంత
నవుఁడు. భార ఆది 5. 222.

ఆ సుభద్రగా, రాబుపట్టి మగలరాజు మాన,
ధనుఁడు దివిజరాజు మనుమఁడు నా చెలి,
కాఁడు ముద్దులాఁడు లేఁడు నేఁడు.
భార. ద్రో 2 239.

గీ .. మనుమఁ డనఁగనత్త చెలంగును ...
ఆం. భా 2. 111.

మ మతి లోకోత్తరుఁ డైన యంగిరసు మన్మం డా
శ్రితుండు . భార. ఆది 3, 118

చం విరథత్వము నొందియు నీదుమన్మఁడు, ద్ధుర
గతి శక్తి వైన ..
భార భీష్మ. 2. 321.

మ . నీ, తనయుల్ మన్మలు లోను గా వరుస
సంతానం బవిచ్ఛిన్న మై, ధనవంతం బగు
హరి పూ. 9, 24.

2. దౌహిత్రుడు, కూఁతుకొడుకు

గీ. ఆ మహేంద్రకుమారు మాతామహుండు, మను
మఁ డలయుటఁ గని తనమాయవలన, నెత్తి

మన్గొత్తెలన్, నుపలం జూచుచు .
రా వి. 2 65

మనుచు(న్చు) – మంచే^{2} స. క్రి (√మను^{1})

1 బ్రతికించు, జీవింపఁజేయు

ఆ. మేలియాశ్రితు లిట్లు, మనుతు రధిపుఁ గురు
కుమారవర్య   భార. అను 1 158,

సీ మనుప లేఁడాయెనే మనుజాశనుని జీరఁ
యనఘ నిష్ఠాయుక్తు నాత్మభక్తు ..
వసు 4. 43.

గీ లక్ష్మణుని మన్చి యనము దెల్లముగఁ
గనుము .   అచ్చ రా యు 403

2. అన్నవస్త్రాదు లిచ్చి కాపాడు, పోషించు

కం. మును పదివేవురఁ జంపుదు, నని యిచ్చిన బాస
వచ్చె నవనీశ్వర నీ, మనిచినఋణంబు తీర్చితి,
విను లా వెటమీఁదఁ దఱుగువిధమై తోఁచెన్
భార భీష్మ 3 320.

సీ. అనిఁ బ్రాణ మిచ్చిన యట్టివారలవారి కెల్ల
తేజంబులు నిచ్చి మనుతె.   విక్ర 4 7

3. రక్షించు, బ్రోచు

గీ. అనుచుఁ బలికిన జనపతి మనుచువేడ్క.
దశా. 1. 126

చం ... అచ్యుతుం, డనఘుఁ డపేతదోషుఁ డన
పాస్తగుణుం డతివాఙ్మనఃప్రవర్తనుఁడు నితాం
తభక్తికలితస్థితిఁ దన్ భజియించు పుణ్యులన్,
మనుచు సమస్తసంపద సమానులఁ గాఁ బరి
కించు సత్కృపన్.   హరి ఉ 4. 249,

గీ. శరణువొందిన రక్షింపఁ జాలి యుండి, మనుప
కుండినకంటెఁ గల్మషము గలదె.
విక్ర. 2 93

4. పెంచే, అభివృద్ధినొందించు.

మ ... ఆమేనక ఓంచి పోయె నడవిన్ గణ్వుండు
న న్నింత గా, మనిచెన్ సర్వము నామునీంద్రుఁ
డెఱుగున్ మద్భాగధేయంబునన్, నినుఁ గం
టిన్.   భాగ. 9. 617.

గీ. బ్రహ్మ పుట్టించు మనుచు నారాయణుండు,
హరుఁడు హరియించు భువనంబు లవసర
మున   కాశీ 3. 44.

మ వంశంబు మ, న్చనుపాయం బొక చేగణిం
తువిను మంచున్ గూర్మితో ని ట్లనున్ ...
ఉ రా 2 117

5 వర్తిలఁజేయు, ఉంచు, నిలుపు.

మ చెలువం బుట్టఁ బ్రోచి యగ్రజనులన్ శ్రీమం
తులన్ జేసి వి,ప్రుల భవ్యస్థితి మన్చి యాగములు
పేర్చి పెంపు శోభిల్ల ని, ట్లలపుం ద్యాగము
దానమున్ నడపి నిష్ఠం బెక్కు సెల్లించి . .
భారం. శల్య 2 390

మ ప్ర. .. ఈ దృ, గ్మలవన్మాల్యాంగరాగాభర
ణవసన సౌభాగ్యలక్ష్మీక లై కాం, తలగత్సం
సేపలందుం దలఁపు మనుచు నుత్కంఠ
ప్రాపించి రందున్ ...
రాఘవ 2. 63

మనుజ సం వి ఆ స్త్రీ. మనుష్య స్త్రీ.

మనుజాతుఁడు సం వి అ. పుం మనుష్యుఁడు

మనుజాశనుఁడు సం. వి. అ. పుం రాక్షసుఁడు మానిసిదిండి.

మనుజుఁడు సం వి. అ పుం మనుష్యుఁడు. మానిసి.

మనుజ్యేష్ఠము సం. వి అ. పుం. ఖడ్గము. పట్టాకత్తి (వై ని).

మనుది(న్డి)ండి వి. (మను^{2} + తిండి) ఒకజాతి పాము, మాలుధానము, (ఉమ్మెత్తలో నుండు ముట్టుఁ బాము.) (శ. ర.) డుండుభము, ఇరుదల పాము, అని ఆం భా

సీ. ... మను. దిండి యం చనఁగను డుండుభం
బగు ...   ఆం. భా. 1 147.

సీ ఎఱ్ఱరోఁకటిబండ జెఱ్ఱి మన్దిండి మున్నగు సరీసృ
పములం దంతకంబె ...
ఆము. 6. 80.

మనుపరి (విశే) (మనుపు + అరి^{3}) (త. మన్చి ప్పోన్.) కాపరి, రక్షకుఁడు (శ. ర.).

మనుపాల వి (త మణ్చార్రై) జీవంతి, పాఁకూః (వృ వి)

సీ. ... పరగు మనుపాల యనఁ బిన్నపాల యంచ, టన్న జీవంతిక ..
అం భా 2 63

మనుపీనుఁగు వి. (√మను) జీవచ్ఛవము, బ్రతికియుండియుఁ బ్రయోజనములేని మనుజుఁడు.

కం తనయొడలం గలనెత్తురు, ధనహీనుని విఁచి
పోవు దారాదిసుహృ, జ్జనములు విడుచుట
యరుదే. మనుపీనుఁగు నిర్ధనుండు మఱిఁ బరికిం
పన్ విక్ర 2 172

మనుపు(న్పు) – మనుచు స. క్రి. (√మను1 (త మన్నిప్పు) 1. బ్రతికించు, జీవింపఁ జేయు.

గీ. అప్పు డెలుఁగులరాయనియానతిఁ గొని, గాడ్పు
కొమరుఁడు మందుఁగట్టు దెచ్చి, కోఁతిమూఁ
కల మనిపె రాకొదమసింగ, ములును లేజాము
గా సౌమిత్రి దెలిసి రంత.
అచ్చ రా యు 273

ద్వి. నీవు నన్నిప్పుడు దీవించుమాత్ర, మావంత
యును నాయు వది యెక్క వగునె, మనని
వాఁగల నీవు మనిపెదవయ్య
పండితా. పురా 147 పొ

2 పోషించు, అన్నవస్త్రాదు లిచ్చి కాపాడు.

గీ ప్రకృతిభిన్నగుణంబులఁ బ్రభువుఁ బోలి, మమ్ము
దౌవారికులఁ జేసి మనుపుచోట
దశా 3 133

3 జరుపు, సాఁగించు, ప్రవర్తిలఁ జేయు

గీ. నిండు వేడుకఁ గాంచు నీనీలవేణి, కొమ్మ
లేనుంగుమొగ మైనకొడుకుఁగుఱ్ఱ, నత్త యును
మామయును లేనిరిత్తయింట, మనువు మని
పెడు నీయింతి మగనితోఁడ ..
హం 3 25

మ. అనినం గృష్ణునిమోముఁ జూచి దరహాసాంచ
న్ముఖాంభోజుఁడై, మునినాథాగ్రణి పల్కె
సర్వమునకు న్మూలంబ వై సాక్షివై, పెనుపన్
మన్పగ గర్తవై పరుఁడవై పెంపొందియున్.
అని. 4. 17

వి . క్షణము, పోషణము శ ర).

మనుష్యు సం వి ఈ. పుం మనుష్యుఁడు, మనుష్యజాతి.

మనుమ(న్మ) – మనుమఁడు

ద్వి . పరమారాధ్యదేవు, మనుమశిష్యుండ శ్రీ
మసురులింగ, ఘనకరుణాహస్తగర్భ సంభవుఁడ,
పండితా. దీక్షా. 14 పొ (క్రొత్తప్రతి పా.).

సీ దంతిదానవుమన్మ సంతాన మత్కానవనంబున
మెలఁగు దంతావళములు
ఉదయనోదయము. 3. 53.

జ మనుమరాలు.

మనుమ(న్మ)ఁడు – మనుమ వి 1 పౌత్రుఁడు, కొడుకుకొడుకు

చం మనుమల నెల్లఁ జూపి మతిమంతుఁడు శాంత
నవుండు. భార. ఆది 5. 222.

ఆ సుభద్రగా, రాబుపట్టి మగలరాజు మాన,
ధనుఁడు దివిజరాజు మనుమఁడు నా చెలి,
కాఁడు ముద్దులాఁడు లేఁడు నేఁడు.
భార. ద్రో. 2 239

గీ . మనుమఁ డనఁగన ప్త చెలంగును ...
అం భా. 2 111.

మ మతి లోకోత్తరుఁ డైన యంగిరసు మన్మం డా
శ్రితుండు . భార. ఆది 3, 118.

చం విరథత్వము నొందియు నీదుమన్మఁ డు, ధ్వర
గతి శక్తి వైవ ...
భార భీష్మ. 2. 321.

మ ... నీ, తనయుల్ మన్మలు లోను గా వరుస
సంతానం బవిచ్ఛిన్న మై, ధనవం తం బగు
హరి. పూ. 9, 24.

2. దౌహిత్రుడు, కూఁతుకొడుకు

గీ. ఆ మహేంద్రకుమారు మాతామహుండు, మను
మఁ డలయుటఁ గని తనమాయువలన, నెత్తి

కొనిపోయె జలరాశి కెవ్వఁ డతనిపోక తెలియక
యద్భుతాంబుధి మునుఁగ ...
ఉ రా 4 213

2. పుత్త్రసంతతిలోనివాఁడు, ముని మనుమఁడు, ఇను మనుమఁడు మొదలగువాఁడు.

కం అని తనుఁ బొగడిన మనుమని, వినయమునకు
మెచ్చి నలువ వేఁడుము వత్సా, నిను మెచ్చితి
ఏఁమిచ్చెద, నని వచ్చితి ననఁ బుంస్త్వజాత్మ
జుఁ డనియెన్ ఉ రా 1. 424

గీ సుకవిసంస్తుత్యు శంభుదాసుని నుతింప, నేర్తురే
యైన నేను వర్ణింతు నతని, చిన్ని మనుమఁడఁ
గావునఁ జిఱుతవాండ్ర, కొడుల పలుకులు
ముద్దుసేయుదురు గాదె.
విప్ర. 1 12., బస. పు 4 162 పం

మనుమ(న్మ)రాలు వి. (మనుమ + అలు.) (బ మనుమరాండ్రు.) 1. దౌహిత్రి, కూఁతు కూఁతురు

కం. అని చని యాయమ జననీ, జనకులకుం
దెలుప సంతసంబున వారల్, విని మనుమరాలు
గావున, వనువారము దాని జాఁదయని పిలుచు
టయున్ .. శుక. 2 151

2. పుత్త్రిని పుత్త్రిక, పౌత్త్రి.

ద్వి. బలిమనమ్మరాలైన పద్మాయతాక్షి, యలరు
వహ్నిజ్వాల యనుదానిఁ దెచ్చి, వర్ణింపఁదగిన
వివాహంబు కుంభ, కర్ణున కొనరించెఁ గడు
సమ్మదమున .
రం. రా ఉ. 26 పొ 3 పం

గీ. మనుమరాలు, నాఁగఁ దనరారు నప్త్రి .
అం. భా. 2 111.

మనువు¹ వి (√మను1) 1 బ్రతుకు, జీవనము, మనుగడ.

గీ. ఇం పొసంగు సీయర్మిలి యెల్ల పమ్మ, గాఁగఁ
దుదివోయి నిన్నిట్లు గానపాలు, సేసి యాఁఱ
డిఁ బుచ్చితిఁ జెప్పఁ జిట్ట, లయ్యొ నామను వే
మన నంబజాతి .. నిర్వ. 9. 88

వ .. అప్సరవోత్తముండు నవ్వుచు మన మను
వులు సాలు నని పలికి సర్వాభరణంబులు
నూడ్చి .. భా మహా 18

గీ. కలు వోరిన మనవచ్చునయ్యొ దుఃఖమునకొ
సుఖమునకొ నరుఁడమనువు చెపుమ
మార్క. 5 199.

2. జీవనోపాయము, వృత్తి

ద్వి తిరుపంబె మనువు గాఁ దిరియు చోడులను .
పండితా దీక్షా 40 పొ

3 ప్రవర్తన, నడత.

శా సం, సారానుక్రమ మూర్ణనాభి పగిదిన్
సాఁగించె దొక్కప్పుడుం, భారం బెన్నఁడు లేదు
సమనువు దుష్ప్రాపంబు వాణీశ్వరా ..
భాగ. 2 74.

సీ .. సంతతాన్యాయ ప్రచార మాచారంబు
మతకంపు మాయఁ మనువు తనువు ..

గీ వేశ్యజన్మంబు జన్మమే విప్రవర్య ...
వై జ. 2. 75

4 కాపురము

సీ .. అనురక్తి నినుఁ గూడి మనఁ గంటి మంటి
సే ననుఁ తి మనువు మాయంబు గాఁగ ..
కు సం. 5. 553.

గీ. అత్తయును మామయును లేని రిత్తయింట,
మనువు మనిపెడు నీయింతి మగనితోడ.
హర. 3. 25.

కం ఓ మధురవాణి నీమను, వేమిటనుం గడమగాక
యొంతయు నొప్పెం, దామసుఁ డగు వాగ్వ
నితా, కాముం డొక కొంతకొదవ గల్పించెఁ
గదా ... శుక. 1. 41.

సా మంటలోఁ బడియైన మనువు దక్కించు కొన
వలెను.

5 వివాహసంబంధము, పెండ్లి.

చం. . ఈ, మను విది యేల లక్ష్మణ కుమారు
వినిర్జితమారుఁ బొందు వే చను సుఖమందు.
భా. రా. అర. 1 143.

ఉ వచ్చెదఁ జూడ సారెకును వత వహింపకు మమ్ము మ్రొందితా, నొచ్చెము లేని మేన్మనువు నుర్వి నిదే ఉ హరిశ్చ 3 156.

(మగని వరించుట యని శ ర)

(వ్యవ) ఆతని కూఁతునకుఁ దగిన మనువు దొరకినది.

6. పెండ్లియైన పిమ్మటఁ దొలిసారి అల్లునికి అత్తవారింటఁ జేసెడివిందు

గీ మంచుగుబ్బలియింట సమ్మదము మీఱ, మనువుఁ గుడువంగ నున్నప్డు మదనవైరి. హార ౬ 5

7 మగఁడు (శ ర)

మనువు² – మనుఁగు అ క్రి మడియు, చచ్చు (శ ర.).

మనువు సం వి ఉ పుం 1. ఒకానొక ప్రజాపతి 2 స్వాయంభువాదు లగు పదునలువురిలో నొకఁడు

శ్లో స్వాయంభువో మనుస్తాత మనుస్స్వారోచిషస్తథా, ఉత్తమస్తామసశ్చైవ రైవతశ్చాక్షుషస్తథా, వైవస్వతశ్చ కౌంవ్య సాంప్రతో మనురుచ్యతే, సావర్ణిశ్చ మనుస్తాత భౌత్యో రౌచ్యస్తథైవ చ, తథైవ మేరుసావర్ణాశ్చత్వారో మనవస్స్మృతాః. హారివంశము 1. 7 4

(మేరుసావర్ణాశ్చత్వారో మనవః – బ్రహ్మసావర్ణిః, రుద్రసావర్ణిః, మేరుసావర్ణిః, దక్షసావర్ణిశ్చ, ఏతే మేరౌ తపః కృత్వా సిద్ధిం ప్రాప్తాః ఇతి సర్వేపి మేరుసావర్ణా ఇత్యుచ్యంతే. అనిటీక.).

3. మంత్రము 4. మనుష్యుఁడు. 5. ఒకానొక జినుఁడు 6 (గణిత.) పదునాలుగనుసంఖ్య.

స్త్రీ

1. పృక్క. (వృ. వి) 2 మనుభార్య.

మనువుమను అ క్రి (√మనువు.) కాపురము చేయు

ఆ పరమకోపుఁ డైనభార్గవుఁ బతిఁ జేరి, మిగులఁ బనుల యెడల మెచ్చఁ దిరిగి, యతని పర్ణశాల నాసుకన్యక యను, మగువ గొన్ని యేండ్లు మనువుమనియె ..

భాగ 9 66.

మనుష్యధర్మ సం వి న్ పుం కుబేరుడు (రూ. మనుష్యధర్ముఁడు.)

మనుష్యయజ్ఞము సం వి. అ పుం ఆతిథ్యము, అతిథిసత్కారము (గృహస్థులకు నిత్యకృత్యములగు పంచయజ్ఞములలో నొకటి).

మనుష్యుఁడు సం వి అ పుం 1. మానిసి, మనుజుఁడు.

మనుసంహిత సం వి ఆ స్త్రీ మొదటి మనువు రచించినస్మృతి మనుధర్మశాస్త్రము

మనేదారు వి (హిం మనేదార్) సామంతరాజు

సీ హెచ్చుమాటల కేమి యింక నొక్కటి మనేదారులు దానఁ దాఁకసిలినఁ, బంపు చేతనె పాఱఁ బట్టించినప్పుడుగదా స్వామివారి చిత్తంబు వచ్చు ... రా వి 5 42.

మనోగుప్త సం వి. ఆ స్త్రీ మనశ్శిల, మణిసిల.

మనోజన్మ సం వి న్ పుం. మన్మథుఁడు

మనోజవ సం వి ఆ. స్త్రీ. 1. అగ్నిదేవుని సప్తజిహ్వలలో నొకటి (వై. ని) 2 దుర్గాశక్తి భేదము,

శ్లో మనోజవా కంటకినీ ప్రఘసా పూతనా తథా. సం భార భీష్మ 46 16. కల్ప.

మనోజవసుఁడు సం విశే (అ ఆ అ.) తండ్రిని బోలినవాఁడు.

మనోజవుఁడు సం విశే (అ. ఆ. అ.) 1. మనస్సువలె మిక్కిలి వేగముగలవాఁడు. 2 తండ్రినిబోలినవాఁడు

మనోజుఁడు సం. వి. అ పుం. మనమునఁ బుట్టినవాఁడు, మన్మథుఁడు, మనోభవుఁడు.

మనోజ్ఞ సం. వి ఆ స్త్రీ. 1. మణిసిల. మనశ్శిల. 2 మద్యము, మత్తుగలిగించు త్రాగుడు పదార్థము. 3 రాచకొమార్తె, రాజపుత్రిక. 4. వంధ్యాకర్కోటకి, గొడ్డు అంగాకర (వృ. వి) 5. జ్యోతిష్మతి, మెఱుఁగుడు (వృ వి.) 6. పెద్ద జీలకఱ్ఱ.

7 జాతి, జాజి (వృ వి)

మనోజ్ఞము సం విశే (అ ఆ అ) మనోహరమైనది ఇంపైనది, అందమైనది

మనోజ్ఞ్వల సం వి ఆ స్త్రీ. మల్లె (వృ వి) (వై ని)

మనోభవము సం విశే (అ ఆ. అ) మనమునఁ బుట్టినది తలంపులచే సృజింపఁబడినది వి అ. పుం కామము, వలపు.

మనోభవుఁడు సం. వి. అ. పుం 1 మనోజుఁడు, మన్మథుఁడు. తలఁపుచూలి.

మనోఖిద సం వి ఆ. స్త్రీ మణిసిల (వై ని).

మనోభువు సం వి ఊ పుం 1 మనోజుఁడు, మన్మథుఁడు 2 కామము. వలపు.

మనోమయకోశము సం వి. అ పుం. అన్నమయాది పంచకోశములలో మూఁడవది (1, అన్నమయము 2 ప్రాణమయము, 3 మనోమయము 4 విజ్ఞానమయము, 5 ఆనందమయము అని కోశములైదు ఇవి జీవాత్మకు వస్త్రప్రాయములుగా నూహింపఁబడినవి)

మనోయోని సం వి. ఇ పుం మన్మథుఁడు, తలఁపుచూలి.

మనోరథదాయకము సం విశే (అ. ఆ అ) కోరికల నిచ్చునది వి అ. పుం కల్పవృక్షము.

మనోరథము సం. వి. అ పుం 1. కోరిక, ఇచ్ఛ.

మనోరమ సం వి ఆ స్త్రీ గోరోచనము.

మనోరమము సం. విశే (అ ఆ. అ) మనోహరమైనది. అందమైనది.

మనోరాజ్యము సం వి అ న. మనస్సంకల్పములను బెంచుకొనుట, వ్యర్థసంకల్పములను గల్పించుట

మనోలయము సం. వి. అ. పుం మనోనాశము చైతన్యము తప్పుట

మనో(ను)వర్తి మి. వి. 1. ఇంటివారి భోజనాదులకై యగువెచ్చము.

గీ ఊడిగంబులకును వినియోగములకు వర్తనలకు
నగరమనోవర్తులకును, జిల్లరల ముద్రకర్తల
జీతములకు, వివిధమైనట్టి వ్యయములు నివి
యటంచు. .. ఉ హరిశ్చ 1 68.

2. భర్త చనిపోయిన స్త్రీలకు జీవనార్థమిచ్చు ధనాదికము, భరణము, (జీవనమునకై యిచ్చు సొమ్ము అని శ ర)

(వ్యవ) ఆమె మనోవర్తికై మఱఁదిపై వ్యాజ్యెము వేసినది

మనోహతము సం విశే (అ ఆ అ) ఆశాభంగము నొందినది

మనోహతుఁడు సం విశే (అ ఆ అ) మనస్సు చెడినవాఁడు (శ. ర).

మనోహర సం వి ఆ స్త్రీ 1 జాతి, జాజి (వృ వి). 2 స్వర్ణయూథిక, నంద్యావర్తము (వృ వి)

మనోహరము సం. విశే (అ ఆ అ) ఇంపైనది, అందమైనది వి. అ పుం ఒక జాతి మల్లె (వృ వి) న. బంగారము.

మనోహరములు సం వి అ న బ భక్ష్యవిశేషము, ఒకవిధమగు పిండివంట

గీ. గారె లరిసెలు బొబ్బట్లు గరిజెకాయ, లట్లు
బూరెలు జంతికెచుట్లు మణుగు, బూలు వెన్న
ప్పములు చిటిబూరె లిడ్డె, నలు మనోహరములు
వంటచలిమిడియును. చెన్నబ 4 358.

వ .. తిమ్మనంబులు పాలకాయలు చక్కిలం
బులు మోరుండలు మనోహరంబులు గారెలు
బూరెలు మండెగలు .. ప్రబంధ. 112

మనోహారి సం వి. ఈ స్త్రీ. పిప్పలి (వృ వి) (వై ని)

మనోహారి సం విశే. (న్ జీ. న్.) మనస్సునాకర్షించునది, ఇంపైనది.

మనోహ్వా సం వి ఆ స్త్రీ మణిసిల

మన్నా(న్నా) వి (క మన్నా హిం. మనా) అడ్డగింపు, నిరోధము శ ర).

(వ్యవ.) పాపము ! అతనికి దేవిడీమన్నా అయినది

మన్నంగొఱఁడు వి. (మన్నన + కొఱఁడు) గౌ
వములేనివాఁడు.

కం తఱుసంటి తమ్ము నెదిరిని, నెఱుఁగఁడు తన
కొలఁదిపుడుక లేఁడు మొండిఁ, డఱ జాతి
మ్రుక్కు మన్నఁ, గొఱఁ డెక్కడ నిట్టిప్రేలు
గొండులు గలరే కు సం. 2 880

మన్నన వి (సం మాననమ్. క మన్నణె)

1 గౌరవము సమ్మానము

కం. మన్నన కుబ్జక యవమతి, ద నొ్నందిన
స్రుక్కఁబడక ధరణీశుకడన్, ము న్నున్న
యట్ల మెలఁగిన, యన్నరునకు శుభము
లొదవు నాపద లడఁగున్ .
భారా విరా 1. 133

శ్లో మానం ప్రాప్తో న హృష్యేత న వ్యథేచ్చ విమా
నతః . సం భార 5 36.

చం నను భవదీయదాసుని మనంబున నెయ్యెఁ పుఁ
గిన్కఁ బూని తాఁ, చినయది నాకు మన్న
నయ . పారి. 1 123

గీ తా నవంబుగ దొరఁ జేయువాని మంత్రి, ము
నకు వేగమె లోఁ జేయఁజనదు వాఁడు, క్రొత్త
మన్ననదహి ననుఁగులకుఁ జెప్పి, నయిననవి
చెడు మఱి వాఁడు నడఁగుఁ గాన .
ఆము 4. 260.

కం నగుమొగమున ననుఁ గనుఁగొని, జగతీసుర
వంశమణివి సత్కవి వగుటన్, దగుదువు మామ
న్ననకుఁ బొ, సఁగంగ నందుఁ గులసూరసచివుని
వెంగా ... రామ 91.

2. ఆదరము.

కం. భూకాంతుమన్ననలు గడుఁ, జేకుఱునా ముదిత
బుధరచితనుతి భరతుం, గైకమహా వీరత్వా,
స్తోకుని నర్జునసమాఖ్యు సుతుఁ గని యలరెన్.
రాఘవ. 1. 73.

ఉ. చెన్నగునన్న దీవులినసీమల దాఁగిలిమూఁత
లాడుచున్, వెన్నెలరేలఁ గప్పురపు విప్పుటనం
టులనీడ నీఁగురా, కన్నెలరోయు నన్నలకుఁ
గన్నులుమూయుఁ దదీయ వాసనల్, మన్ననఁ
గాఁచి కప్రపుదుమాఁము రేఁచుసమీరడింభ
ముల్ .. వసు 1 111.

కం రమణుని మన్ననవలనన్ రమణీమణి రమణ
మొందు . దశా 3. 50.

3. దయ, అనుగ్రహము.

మ. . సంతోషముఁ జేయు పూర్వచరితంబుల్
సృష్టిలో మీరు చూ, చిన వైనన్ మఱి విన్న
వైన జలరాశిప్రాశనా చెప్పుమ, న్నన నన్నన్
మునిరాజశేఖరుఁడు నానావైఖరీ మౌఖరిన్...
వరాహ 9 94.

చం. కొల్వున కేఁగుదెంచి మ, న్నన ప్రజ విన్న
పంబులు వినంగదవయ్య నృపాల వేఁడెదన్ ..
విక్ర 3 44.

మ. జనవంశోత్తమ వింటె పంక్తిరథునం డీ లాగు
కైలాసవా, సునిచే మన్ననఁ గాంచి పొం
గుచు . ఉ రా 3. 98

మన్ననమానిసి — గౌరవముఁగల మనుష్యుఁడు, గౌరవింపఁదగిన జనుఁడు.

కం. మున్ను గలగోపవర్గము, సిన్నుం గని కొలిచి
భక్తి నీపని సేయన్, మన్ననమానిసి వై నీ,
వున్నం గడుమేల కాక యొప్పమి గలదే ...
భార. విరా 1. 128.

జ మన్నంగొఱఁడు, మన్ననచేయు.

మన్ననచే (సే)యు. స క్రి. (√ మన్నన) ఆదరించు

మత్తకోకిలము. .. మా, యన్న యీతఁడు నేఁడు
చేసెమహాపరాధము నీయెడన్, నన్ను మన్నన
చేసి కావు మనాథ నాథదయానిధీ.
భాగ 10 పూ. 1766.

కం. విన లే నిట్టివి మానుఁడు, నను మన్ననచేసి
యనుచు నాతుఁక మ్రొక్కెన్ .
కళా. 1. 61.

ఉ ... సిరిఁ గన్నతండ్రిఁ దా, మన్ననచేసి పంపి
తనముందిఁ గనుంగొని రాముఁ డిట్లనున్ ...
యయా. 8. 82.

ఉ. ... సాధుఁడు నిచ్చలు నింగితజ్ఞుఁడై మన్నన
సేయునే ... దశా. 6. 37.

మన్ననారు. వి పాండ్యమండలమున విల్లుపుత్తూరిలో వేంచేసియుండు దేవుఁడు మన్నారు

గీ. విల్లిపుత్తూరిలో నల్లవిష్ణుచిత్తుఁ డతులతులసీ సుగంధమాల్యమును మూల, మంత్రమున నక్కు సేర్చుచో మన్ననారు, దాఁ మధురోక్తి నిట్లని యానతిచె .

ఆము 2 87.

మన్నాస వి (మన్ను + ఆస) భూమిపై నాస, భూమిపై నుండవలయుననెడి యాశ

గీ . దివిజుల చెలులు వేగ, విడువు మొఁదేని మన్నాస విడువు మొండె ...

కు. సం. 10. 507

(జీవితాశ యని తాత్పర్యము)

మన్ని¹ వి (మను¹. త. మన్నుదల్) జీవము, ప్రాణము

సీ కడిదిమ్మృత్యువు పుష్పగంధియై చనుదెంచి నీమన్నిగొనియెనే నృపతనూజ ...

భోజరా. 6 109.

ద్వి. రాముని నని గెల్వ రా దని యంటి, నామాట వినవైతి నామన్ని గొంటి ... రం రా. కిష్కిం. 215 పొ. 11 పం.

గీ మనఁగ నాబుద్ధి వినక నామన్ని గొంటి, వింక నీశోకవారాశి నెట్లు గడతు ..

భా రా. కిష్కిం. 339.

మన్ని² (సం మన్యా ప్రా. మన్నా) పెడతలయందుండు నరము. గ్రీవాపశ్చాద్భాగమందలి సిర.

గీ మన్ని యనఁగను విలసిల్లు మద్య ..

ఆం భా 2 132.

మన్నించు. స క్రి. (√మన్నన) (సం. మాన్ క. మన్నిసు.) సన్మానించు, బహూకరించు.

మ. ... తన్ మన్నించినన్ గీడునే, సివ హర్షంబు సమస్తమున్ హృదయముం జెందింప కక్షోభ్యుఁడై .

భార శాం 5. 121.

గీ. ద్రోణుల సదావరైకధురీణుఁ డగుచుఁ బ్రౌఢి మన్నించె మేదినీపతి . రాఘవ 2. 29.

ఉ. కాంచినఁ బొంగి వా రొసఁగుకానుక లర్థిఁ బరిగ్రహించి మ, న్నించి పురప్రయాణరతి నిక్కు నరేంద్రుఁడు

మనుచ. 5. 42.

2 గౌరవించు

కం. అన్న ! యిది ధర్మ వని మీ, యన్నను నన్నును నతిప్రియంబున నెవలో, మన్నించి యేమి వనిచినఁ, గ్రన్నన మాపనుపు సేయఁ గడఁగుము బుద్ధిన్ . భార ఆది 6 222.

గీ మించుమందస్మితమున మన్నించె శక్రు, హరుఁడు . భీమ 5 38.

ద్వి. సమ్మదంబునఁ గరజలజముల్ మొగిచి, యున్న నారాజేంద్రు నుచితసత్కృతుల, మన్నించి మునిశిఖామణి యిట్టు లనియె

ద్వి హరిశ్చ. పూ 6. 50.

3. ఆదరించు

గీ. ప్రణయకోప ప్రశాంతికై పాదపతితు, నిన్ను నేపువుఁబోఁడి మన్నింపదయ్యె హార 3. 46.

సీ. పరమేశుఁ డిబింబఫలపాటలాధర నను మీఱ మన్నించినాఁడు మేలె .

కాశీ. 4. 148., శివరా. 4. 70.

4 (నేరము) క్షమించు, ఓర్చు, సహించు

కం. వినుము బృహస్పతి యుఁకనై, నను భక్తిని నన్నుఁ గొలిచినను మన్నింతున్, దననేరము...

దశా. 2 110.

5 ఇచ్చు, ఒసఁగు

మ నినుఁ బోల్పం దగు సత్కుమారకుల మన్నింపంగదే నావుడున్ . ఉ రా. 2 133.

కం ఆనలినాక్షికి వేనలి, చే నలిరుచి గెలువఁజాలు చెలువకు వలుపల్, చే నిచ్చి వెనుక వచ్చిన, మానిని కుడుగరలు కొన్ని మన్నించి తగఁ...

రా. వి 2. 15.

6. రక్షించు, కాపాడు.

సీ. బ్రహ్మాదులార నాపల్కులు మఱికొన్ని యాలకింపుఁడు వేంకటాద్రియందు, ధరణీసురుల

కన్యాదానంబు చేసిన నేఁ దృప్తిఁబొంది మన్నింతు
వారి . . వేం. మా. 2 158

7. కరుణించు, అనుగ్రహించు

గీ. ఆనతిమ్ము మహాదేవ యభవ నీదు, [illegible]
మూలంబు వలుపైన కారణంబు, నన్ను
మన్నించి యీకారణంబు నాకు, నానతీఁదగు
నీకు లోకాభివంద్య. హర 6 6.

జ. మన్నింపు, మన్నిక

మన్నింపు వి 1. (√మన్నించు) మన్నించుట

సీ మన్నన మన్నిక మన్నింపనంగను బహుమాన
సంజ్ఞ యై పరగుచుండు ...
ఆం భా. 1 184

2 అపరాధక్షమ (శ ర.).

మన్నిక^{1} వి (√మన్నించు) మన్నన, సన్మానము

సీ. మన్నన మన్నిక మన్నింపనంగను బహుమాన
సంజ్ఞ యై పరగుచుండు .
ఆం భా 1. 184

మన్నిక^{2} వి. (√మన్ను^{1}.) ఎక్కువకాల ముండుట. (వ్యవ.) బొమ్మనేతబట్టకు మన్నిక తక్కువ

మన్నిగొనిపించు స. క్రి. (√మన్నిగొను) చంపించు. (విశ్వామిత్త్రుఁడు.)

సీ అలుక శక్త్యాదిపుత్త్రుల మన్నిగొనిపించెఁ
బలువగు ద్విజపుత్త్రి బ్రతుకఁ జేసె .
దశా 7. 25

మన్నిగొను స. క్రి. (మన్ని + కొను)

1 చంపు. వధించు

గీ. ... గాండీవధరుచేతి మెఱుఁగుటమ్ము, మన్ని
గొనియెనె యోకర్ణ మగలరాజ ...
భార స్త్రీ 2 90

(ఇట నిన్నున్ అనుకర్మపద మధ్యాహార్యము)

కం. కన్నుండఁ గంటిపావం, గొన్నట్లు మొఱంగి
బాలుఁ గొనిపోవుటకై, యన్నిచు బంధుయు
తముగ మన్నిగొనకయున్న నేఁటి మాటలు
మనకున్. ఉ. హరి. 5. 288.

చం. మఱి యొకయుక్తి రక్కసుల మన్నిగొనం
గను వాఁలోన నొం,డొరులకుఁ గచ్చ పుట్టుఁటకు
నొక్కని చెడియ నొక్కఁ డొందవ, క్కఱ
జనియింపఁజేయవలె వాద్వి 2 128.

2 (ప్రాణములుతీయు) మిక్కిలి బాధపెట్టు

ఉ . నా, యావులఁ గ్రేపులఁ గలపి యాం
వెలార్చినఁ బోయి ఘోరదు, ర్భావళి నొంచె
నింట మగఁ డాత్మజు లెవ్వరు లేరు ప్రల్లదుం,
డీవిధి మమ్ము మన్నిగొనియెన్ భవదీయ
సుతుఁడు గోపికా ... హరి పూ 5. 225

మ పుణ్యాత్ము మమ్ము నెడన్, మరణోపాయ
భయంబు మన్నిగొనియెన్ మాతప్పు సైరిం
పవే . మార్క 1 84.

కం ... స్వభావమున దుర్జనుఁడై. యొనపఁ
బ్రజాపాలనమున, కును బాల్పడి ప్రజల మన్ని
గొనఁ జొచ్చెంగదే ... భాగ. 4 418

మన్నియ(ఁడు) – మన్నె వి (స. మాననీయః, క మన్నెయ) ప్రభువు

ఉ సొన్నపు సన్నచేలఁ గటిఁ జుట్టి కిరీటము మౌళిఁ
దాల్చి రే, మన్నియతోడఁబుట్టు పెనుమానిక
మక్కునఁ జేర్చి వచ్చి ... విజ. వి. 2. 84.

సీ. రక్కసుల్ గెంటింపరాకుండ మన్నియ పౌజు
కాపరికొల్చుబలిమి యబ్బె ...
అచ్చ భా. 1. 4 పా.

ఉ తన్నిన నాతఁ డల్లి బెడిదమ్ముగ ముమ్మొ
నవాలు వానిపైఁ, గ్రన్నన నేయ నప్పులుఁగు
రాయఁడు ముక్కునఁ జక్కసేసి యా, మన్ని
యతేరి యక్కజంపు మావులఁ గూల్చి కడంగు
చున్నచోఁ, గన్నెఱఁజేసి చాలువు మొగంబుల
రక్కసుఁ డుక్కుమీఱఁగన్ ..
అచ్చ. రా. ఆర. 78

విజ శ్రేష్ఠుఁడు

కం. బవరమున కీవు రమ్మని, తవిలిన మీవంటి పుడ
మిదయ్యంబులతోఁ, దివిరి యెదుర్కొనఁగా
దగ, వవునే నెఱరాచమన్నియల కెందైనన్...
అచ్చ. రా బాల. 204.

మన్నియమ్రుచ్చు వి (మన్నియము + మ్రుచ్చు) కొండలయందుండు దొంగ, పర్వత ప్రాంతమున వసించుచోరుఁడు

వ ... పనులకొమ్ముల కాఁకుల వడవిక్రంప యేట్ల
మన్నియమ్రుచ్చులపోట్లం బెరసిన గంట్లం గఱి
కెక్కిన యవయవంబులును.

హరి పూ. 5 142

మన్నిల్లు వి. ఔ (మన్ను + ఇల్లు) భూమిలోపల నిర్మింపఁబడినయిల్లు, నేలమాళె, భూగృహము.

కం. పన్నగకాంతల కెన యగు, నిన్నారులు గొలువ
నున్నయిది యెవ్వతె యీ, మన్నింట నేమికత
మున, నున్నది యెఱిఁగింపు మింతయును దెలి
యంగన్ .. దశకు. 8. 83 (చే. 8. 79.)

మన్నీఁడు వి (మన్ను + ఈఁడు) భూస్వామి, సామంతరాజు, మండలాధిపతి, ప్రభువు, దొర

మ. ... కృచ్ఛల, బ్ధమనాగ్వృత్త మదానిలాప్తి
బొమ లుత్కంపించు మన్నీలఁ గొ, ల్వ ముదం
బేమి జనాళికిన్ .. మల్లభూ. 3 25.

సీ. .. నల్ దిక్కుల మన్నీలుఁ దక్కుఁ గలుగు,
నరనాయకులును వచ్చిరి ...

భార. శల్య 1. 9.

కం. మన్నీలబలిమి గల దని, యున్నమహీపాలు
కడిమి యుండదు రాజ్యా, భ్యున్నతికి మూలబల
మా, సన్నం బై యుండవలయు సమధిక మగు
చున్ ... రుక్మాం. 3. 46

గీ నగరు వెలువడి వేఁటసన్నాహమునకు, హితులు
మన్నీలు దుర్గాధిపతులు దొరలు, వేత్రహస్తులు
రౌతులు వీరభటులు, బలసి యిరువంకలను
జేరి కొలిచి రాఁగ ...

సారంగ 1 80.

శా. లోలత్వంబున మత్తకాశినుల కిల్లుం బొల్లునుం
జెల్లఁగా, నేలా వెచ్చము సేయ నెవ్వలన మన్నీ
లాఢ్యులుం జాలరే .. పాండు 3. 42

గీ. నింగి నొరయు రాకాసిమన్నీని మేని, నీడఁ
జీకటిఁ గొనె నవనీతలంబు ...

మనుచ 4 97

కం వేఁటాడ దొరలసన్నిధి, మాటాడ మదించు
చెంచుమన్నీలఁ గరం, బూటాడఁ జేయు నన్నిట,
జూటాడనె యుండు నతఁడు చూచెదరెకదా..

రా. వి 3 52.

విశ శ్రేష్ఠము, శ్రేష్ఠుఁడు.

ద్వి. వాటంపుమీపేరు వానిపే రొకటి, తేఁటి మన్నీ
లార తేరె మాసుతుని .

ద్వి శ సా 3. 111 పు, 20 పం

మన్ను¹ – మను² వి. ఔ అనౌ (సం మృత్స్నా, క. మణ్ణు త మణ్.)

1 మృత్తిక, మట్టి.

గీ వినయమున ద్రోణురూపు మన్నున నమర్చి.

భార. ఆది. 5. 232.

గీ ధూళి యడఁగిన మఱి మింటఁ దోఁచె శంప,
జలధరద్రోణి మన్ను పర్జన్యుఁ డెత్తి, ఖనదిఁ
దచ్ఛ్రీవిభూషేచ్ఛఁ గడుగ మెఱయు, మృదు
మహీగత వసురజో రేఖ యనఁగ ..

అము. 4 110.

2 భూమి, నేల.

సీ అగసి మింటికి మంటి కైక్యసందేహంబుఁ
బరిహరింపంగఁ జాల్పడ్డ యవధి ..

గీ అరుణుఁ డుదయించెఁ బ్రాగ్దిశాభ్యంతర
మున . కాశీ 1. 121.

చం. మంటికై, పోఁల ఁధీశుఁ డీ కమలబుద్ధి,
ఖశూరకఁ దక్క. అము. 2. 34.

గీ. పంకమున గొరిజ దిగఁబడఁ బఱవ లేవు, మన్ను
లివ్వేళ రేగటిమన్నులందు ...

మనుచ. 4. 20

మంటిపాలు సేయు – నేలఁగలుపు, నాశము చేయు

సీ బహుకాలసాధ్యతపస్స్వ మేఁటికి మంటిపాలు
సేసెద వని పలికె నత్రి .. చంద్ర. ౨. 19

మన్నుమిన్ను గానకుండుట – క్రిందుమీఁదు తెలియఁగకుండుట, మిక్కిలి గర్వితుఁడై యుండుట.

శా. చేతోవీథి భవన్మహామహిమముల్ చింతింపఁగా

లేక యీ, రీతి నమ్మన్నును మిన్నుఁ గానక
మదోద్రేకంబువం ద్రుల్లితిన్

చంద్ర 3 83

జ: మంటిగూండ్లు, మంటితిండి, మంటినూనె మశ్నాస, మన్నిక^{2}, మన్నిల్లు, మన్నీఁడు, మన్నుచూలి, మన్నుతాల్పు, మన్నుఱేఁడు

మన్ను^{2} - మను^{3} ఒకజాతిజింక, ఋశ్యమృగము

సీ. కొఱప్రాణములఁ జేసి కూల్చె దుప్పులఁ గొన్ని
చెండె మన్నులఁ గొన్ని గుండె లవియ .

పి శకుం 2. 15

ద్వి. కన్నుల మసరులు గప్పి యాఁబోతు, లున్న
చందంబున నున్నమన్నులును ..

నవనాథ 1. 34 పా 31 పం

సీ .. మ న్ననంగ ఋశ్యము తగు ...

ఆం. భా. 2. 85

జ మన్నుఁబిడి. మన్నుఁబెంటి, మన్నుఁబోతు

మన్ను^{3} వి. యుద్ధసాధనవిశేషము.

వ ... కొంకి మన్ను దగరు మొదలుగాఁ గలసాధ
నంబులచేఁ జీకాకుపఱిచియు.

ఉ. హరి. 3. 36.

(శ ర. పా కొంకిక్రుమ్ముడు దగరు వావిళ్ల. వీరేశ. పా.)

మన్ను^{4} – మను^{1} అ క్రి ఉండు, ఎక్కువ కాల ముండు.

వృషభగతి రగడ. మదిర మది రహిఁ బూని వకు
ళము మన్న మన్నన మధుపకోటికి.

వసు. 3. 146.

(వ్యవ.) చేనేఁతబట్ట మన్నినట్లు బొమ్మనేఁత బట్ట మన్నదు.

మన్నుఁబిడి – మనుబిఁడి వి. (మన్ను + పిడి) ఆఁడు ఋశ్యమృగము. ఒకజాతియాఁడుజింక.

మ. పులికూనల్ సవరాలు కస్తురిమెకంబుల్ లేళ్లు
కుందేళ్లు పం, దులు కారోతు లెలుంగు లేదు
లును మన్నుంబిళ్లు సివ్వంగి పి, ల్లిలమొత్తంబు.

యయా. 1 104

మన్నుఁబెంటి వి. (మన్ను^{2} + పెంటి) ఆఁడు ఋశ్యమృగము

సీ ఒకచేతఁ బో తొంట నొకమన్నుఁబెంటి గా
నొక్కఁ దార్చినయాట లొప్పి చెల్లె

కకు. 4 93.

మన్నుఁబోతు వి (మన్ను^{2} + పోతు) పురుష ఋశ్యమృగము., ఒకజాతి మగజింక.

గీ. నల్ల సేనపుగుండులు నడచినట్లు, మఁపు గొని
మే మెఱుంగక మలసిమలసి, నెనడు వాతికి
నులుకంగ నెగసి మన్నుఁ,బోతు వెడచొచ్చె
దాఁటెడు పొదలువోలె . . ఉ హరి 4. 28

ద్వి మఱచి మల్లడిగొను మన్నుఁబోతులును

నవనాథ. 2 102 పా 8 పం

మన్నుచూలి వి (√మన్ను 1) భూపుత్రి, సీతాదేవి

ఉ. ఏఁగుదెంచి సొగసు లేర్పడ నమన్ను, చూలి
మ్రోల నిలిచి సొరిదిఁ బలికె ...

అచ్చ. రా. సుం. 38.

(ఇట్లే మన్నుకానుపు మొ.)

గీ అని తలంచుచు నున్నచో నంతలోనె, మన్ను
కానుపుసొగ సెల్ల మదిని నిలిపి ...

అచ్చ. రా. సుం. 43.

మన్నుతాలు(ల్ప)పు వి. (మన్ను^{1}) భూధరము. పర్వతము.

గీ తెరువుబడలిక లన్నియుఁ దీర్చి వారిఁ, దనిపె
నెద నెన్న నమ్మన్నుతాల్పు మిన్న ...

అచ్చ. రా. అయో 104.

మన్నుఱేఁడు వి. (√మన్ను^{1}) భూపతి, రాజు.

ఉ. కైటభదైత్యవైరి యధికం బగునేర్పున మన్ను
ఱేని కు, చ్చాటన మాచరించి తనబంటు ఖగేం
ద్రునిఁ బంచెఁ గ్రమ్మఱన్ కాశీ. 6. 141.

గీ. మున్నరకతోడఁ గొందఱు మన్నుఱేండ్లు, గోరి
సింగాణి గొనయంబుఁ గూర్పఁబూని, పొదివి
చేతులఁ బొరలించి పుడమి పైని, నెగయ
నెత్తఁగ నింతయు నేరరైరి.

అచ్చ రా బాల 175.

మన్నె(ఁడు) – మన్నియ వి. రాజు, సామంతరాజు

సీ సకలాప్తబాంధవసంబంధు లోకవంక నుదుటు
మన్నెకొమారు లోక్కవంక ,,
వి పు. పీఠి 17

సీ. జన్న మన్నము గాఁగ మన్నమన్నెలవాఁక
వెన్నఁటి రాఁ జన్న విభుతవంబు
అచలా 3 41

సీ మేరుమందిరముల మించఁ గల్గిన మన్నె
యుద్దండనాథు లోకైక వంశ
తపతి. 1. 14

జ. మన్నెఱికము

మన్నెకాఁడు వి (మన్నెము + కాఁడు) ప్రభువు

సీ శిరసుపై జాబిల్లి చెండు దండలరీతి మణిజాల
ముల నించుమన్నె కాఁడు ... తపతీ. 1 4

మన్నెదొర వి. (మన్నెము + దొర) అధిపతి, ప్రభువు

చం ముదిపాలదిండి చేటు తమమూఁకల కొండల
పాటు వేల్పుమ, న్నెదొరల గెల్చునీటుఁగని ...
ఉ. రా. 4 306.

ఉ. మావుల నేలుమన్నెదొర మందసమీరుని సంగ
డంబు నె, త్తావులతావు తామరల తంపర జాజి
తోలంగుఁజావ లేఁ, దీవమిటారి జవ్వనపుదీము
పికాళుల మెట్టపంట క్రొం, బూవిలుకాని
సాహిణపుఁ బ్రోపరి యామని వచ్చె నత్తఱిన్...
కృ శకుం 1. 70 , శుక. 1. 271.

మన్నె(న్నియ)ము వి. (సం. మాన్యమ్ – కొన్ని యెడల వృత్తిని మువర్ణలోపము.

ఉదా. మన్నెదొర, మన్నెముల్లు మొ.)

1. సన్మానించి యిచ్చిన భూభాగము.

ద్వి. అనయంబు రజతాద్రి యట్టిదుర్గంబు, మనకుఁ
గల్గఁగ వేఱె మన్నెముల్ చేసి, కొనియుండ,
నేల యీ వనదుర్గమందు ...
బస. పు 3. 548 పం.

2. పర్వతప్రాంతప్రదేశము

చ తమమఁ గురుమన్నెపుం గహనచారిజనంబెడ
దోషదృష్టి కు, డ్యము గడుగంగఁ బూన్కి ...
ఆము 4 257

(చూ మన్నియప్రముచ్చు)

3 దుర్గమప్రదేశము

గీ మన్నె మన మండె మనఁగను మాడె మనఁగ
దుర్గమస్థలనామ మై తోఁచుచుండు ..
ఆ భా 2 7.

4 నివాసస్థానము.

కం మున్నింటికటికిచీకటి, మన్నెమునకు పిడుకోలు
మందిరె యనఁగా, నున్నని చెక్కుల ధవళిమ
వెన్నొందెం గప్పురంబు చిలికిన జాడన్ ...
సుద 2 92.

మన్నెముదన్ను – నివాస మేర్పఱచుకొను,

ఉ ఈసునఁ బుప్పసాయకుని యేటునకుం గడు
దూఁకమైన దు, ర్వాసుని నెమ్మనంబునఁ దిరం
బుగ మన్నెముదన్ని రాజ్యసింహాసన మెక్క
కుండఁ దను నాఁగిన క్రోధముఁ జూచి భీతిమైఁ,
వాసవుఁ డొయ్యనొయ్య నలవ్రాలిచె ఱెప్పలు
వేయుఁ గన్నులన్ నైష 7. 48

జ. మన్నియప్రముచ్చు, మన్నెకాఁడు, మన్నెదొర,
మన్నెముల్లు, మన్నెరాజు, మన్నెవాఁడు

మన్నెముల్లు వి. (√మన్నెము.) మేఁకల కాలిగిట్టల లోనిముల్లు తీసెడు పెద్దసూది.

గీ. పాలబుడిగెలు నొడిసెల ప్రాఁత మెట్లు, మలప
మందుల పొడి బుట్టి మన్నెముల్లు, తోలుకు
ళ్లాయి తొడుపును దొడ్డికంప, చుట్టు చవిరెయుఁ
గొమరొప్ప పొలయు నతఁడు ...
హంస 2 75.

మన్నెరాజు వి. (√మన్నెము.) మండలాధిపతి, సామంతరాజు.

వ. ... సమీపంబునం గూర్చున్నమన్నెరాజుల
భూషణరత్నకిరణరాజులచే విరాజితం బగు
కొలువుకూటంబు చొచ్చి ...
ప్రబోధ. 1. 25.

మన్నెరి వి ఒకానొక జాతిమనుష్యుఁడు.

ప. మైలార మన్నెరి తలారి తురుక పింజారి విప్ర
వినోదులును హంస 4 29

మన్నెఱికము వి (మన్నె + ఱికము) ప్రభుత్వము, అధికారము

ఉ. కన్నులవింటివాఁడ తిగకన్నులదేవరతోడఁ
బోరము, నృపన్పము నొంది మే దొలఁగుపట్టున
నెక్కడ డాఁగిపోయె నీ, మన్నెఱికంబు ..
నీలా 3 19.

కం. క్రొన్నెనకల్తుఁడు నాకను, సన్నల వర్తిల్లు సురత
సామ్రాజ్యగతిన్, గన్నెఱికంబుల వలపుల.
మన్నెఱికం బెఱిగి విటుల మహి నేఁ గోఁదున్
వైజ 2 70., కువల 5 94, అం భా. 2.183

మన్నెవాఁడు వి (మన్నెము + వాఁడు) రాజు, సామంతరాజు.

సీ. తెలగాణభూములఁ గల మన్నెవారిచే బలవం
తమునను గప్పములు గొనియె.
వి. పు 1 41,

ఆ. పదరి కృష్ణ దాటి పదపడ మనివచ్చి, యెక్క
మన్నెవాని కోర్వ లేక, తిరిగినట్టు లయ్యెఁ దెలి
యంగ రాయల, యెదుటఁ బడినరిపులు బ్రదు
కఁ గలరె ... కృష్ణ 3 44

గీ. మనవిసనవుల కేతెంచి మన్నెవారు, వేఁ యొప్పు
డొనొకో యని వేఁడుచుండ.
సారంగ 1 62.

మన్మథ సం వి అ పుం అఱువది సంవత్సరములలో నొకటి.

మన్మథబాణాలు సం వి. అ. పుం బ ధాన్యవిశేషము, ఒకదినుసు వడ్లు

సీ. మన్మథబాణాలు మరువంపు మొలకలు సన్న
మణింగెలు జున్నుఁ బ్రాలు ...
హంస 4. 128

మన్మథము సం. వి అ పుం. 1. కామచింత (కే ని) 2 కపిత్థము, వెలఁగ (వృ. వి.)

మన్మథయుద్ధము సం వి అ న రతి, సురతము

మన్మథలేఖము సం వి అ పుం వలపుకమ్మ, నాయికానాయకులు పరస్పరము వ్రాసికొనెడి యుత్తరము

మన్మథానందము సం వి అ పుం 1 ఒక దినుసు మామిడి (వృ వి). 2. సురతసౌఖ్యము

మన్మథాలయము సం వి అ పుం 1 మామిడిచెట్టు. 2 యోని భగము

మన్మథుఁడు సం వి అ పుం కామదేవుఁడు, మారుఁడు

మన్మనము 1. రహస్యమైన గుసగుసలు, రహస్యముగా గుసగుసలాడుట 2. గద్గదధ్వని (త్రి ని).

మన్య సం వి. ఆ స్త్రీ 1. మెడయెముక, కంఠమునకు వెనుకయెముక. 2. తెలివి, జ్ఞానము

మన్యుఁడు సం విణ (అ ఆ అ) (ఇది సమాసాంతమునందే యుండును) 1 తన్ను గుఱించి యనుకొనువాఁడు, పండితంమన్యుఁడు, తన్ను పండితునిగాఁ దలఁచి కొనువాఁడు (ఇట్లె ధన్యంమన్యుఁడు, మొ.) 2. అట్లు కనిపించెడివాఁడు.

మన్యుమంతుఁడు సం. విణ (త్ మత్ త్.) 1 కోపి, కోపము గలవాఁడు 2. విచారవంతుఁడు, దుఃఖి. 3 ప్రచండమైనవాఁడు, ఉగ్రుఁడు

మన్యువు సం వి ఉ పుం 1. కృప, దయ 2. కోపము, క్రోధము 3. దైన్యము 4 దుఃఖము. 5. యజ్ఞము విణ (ఉ) మేధావి (కే. ని.).

మన్వంతరము సం వి అ న డెబ్బదియొక్క దివ్యయుగముల కాలము

మపుష్టకము సం. — మకుష్టకము, వనముద్గ. అడవి పెసర (వృ వి.)

మప్పితము విణ. (√మప్పు) మితము, పరిమితము (శ. ర.)

(వ్యవ.) అతఁడెల్లప్పుడును మప్పితముఁగా సొమ్ము వెచ్చించును.

మప్పు – మరపు స క్రి నేర్పు, అభ్యసింపఁజేయు (శ ర)

(వ్యవ) తండ్రి కొడుకునకు మ చిబుద్ధులు మప్పినాఁడు.

జ మప్పితము.

మబ్బు వి (క మబ్బు త మప్పు) 1. మేఘము, మొయిలు.

చం పెళ పెళ మబ్బు బిట్టుఱుము భీతి విదూర
శిలాంకురచ్ఛటో, త్పులకిని యై .
ఆము. 4 101.

సీ మలతాల్పు మెయి చాయమబ్బులు గ్రమ్మఁగ
యొపకాఁక పెన్నెండ వదలఁ గలదె ..
నీలా 1. 103.

2. చీఁకటి, అంధకారము

శం అల్లదె కంటే పొనపొన, దెల్లనిగట్టుఱుత మబ్బు
దేఱెడుపాలమం, దెల్లెడఁ జూచిన ధరణీవల్లభ
శ్రీరాము నేవ వాలు మెకంబుల్
మనుచ. 4. 16

శం. కట్టి తనమూఁఱు గాన, ద్దిట్ట గృహస్తంభ మునఁ
బ్రతిష్ఠించి వరుల్, మిట్టాడనియా బెడిదవు నట్టక
నడురేయి మబ్బునం జెలి చనియెన్.
వేం. పంచ. 1 259.

చం. దినమునిదాఘ మేఁగ జగతిన్ నిశనాఁగ ఘనా
గమంబు దార్కొన సాంధ్య రాగపు మెఱుంగు
మెఱుంగుగ మబ్బు మబ్బుగాఁ, దనరఁ దదంబు
దాంతరగత స్ఫుటమౌక్తికముల్ గ్రహించి య,
య్యనిమిషరాశి రాశి నిడిరా దివినాఁ దనరా
రెఁ దారకల్ ... ముకుంద 3 43.

3 మత్తు, మాంద్యము, మగత.

ద్వి ఆకుంభకర్ణుఁడు నమ్మందిరమునఁ, బెక్కు
వేలేండ్లును బెనుమబ్బు గవిసి, నిదుర వోవఁగ
లంక నిచ్చలు పంక్తి, వదనుండు వెలువడి
వసుధఁ గ్రమ్మరుచు ...
రం. రా. ఉ 29 పొ. 24 పంక్తి.

సీ మదిరాసముగబ్బు మాటలతబ్బిబ్బు కొదమ
గుబ్బలయుబ్బు నిదురమబ్బు ...
దశా. 9. 33.

గీ. .. మవసంజ్ఞ యుల్లసిల్లు, మబ్బు లాహిరి
యనఁగను మాతృభూత . ఆం భా 2 303

4 అజ్ఞానము

మ అని ప్రార్థించి మనంబులోఁ దెలిసి యాహా
తెల్వి లేదయ్యె మబ్బునకున్ లోనయినాఁడ .
చంద్రా. 4 26.

మబ్బుత్రోపరి – వాయువు

సీ మబ్బుత్రోవరికూన గొబ్బున వానిసింగాణి
ముత్తునియలు గా నడంప.. అచ్చ రా సుం.
119

(మబ్బుమేసరి శ ర పా)

మబ్బురవు (రా)తు — మేఘవాహనుఁడు, ఇంద్రుఁడు

కం . తూరుపుదొర మ, బ్బురవుతు వేగంటి
యనన్, సురనాథుని పేళ్లు చెల్లు...ఆం భా
1. 46

మబ్బు తత్తడిరౌతు — మేఘవాహనుఁడు, ఇంద్రుఁడు.

సీ తఱిపేరిమబ్బు తత్తడిరౌతు శామసావళి నొంప
నెత్తినవజ్ర మనఁగ. చంద్రా. 5 54

మబ్బు నీరానుపిట్ట – వానకోయిల.

గీ వానకోయిల మబ్బునీరానుపిట్ట, యనఁగ,
సాం ని తిర్య 82

మబ్బులపగదాయ – గాలి సాం. ని. దేవ 13

జ : మబ్బుకొను. మబ్బుచేయు, మబ్బుత్రోవ, మబ్బుపూ, మబ్బుపూనిసువు, మబ్బుపూపుట్టువు, మబ్బుపూవిడుపు, మబ్బురాయుంట, మబ్బుజా, మబ్బువొడుచు.

మబ్బుకొను అ క్రి (√మబ్బు) మత్తిల్లు.

ఉ గబ్బిపిసాళివాలుఁ దెలికన్నుల తేటమిటారిచూపు
లన్, మబ్బుకొనంగఁ జేసి విటమానసముల్
దమివెల్లి ముంపుచున్. రాజ చ 1 48

వ.. మబ్బుకొనువయసుగుబ్బల నిబ్బరంబుగ నివుడు
తివుటలన్ . పారి 2. 52

మబ్బుచేయు స. క్రి. (√మబ్బు) తగ్గించు, ఆఱు

(దీపము మొ.)

(వ్యవ) చాకలి కాగడా మబ్బుచేసినాఁడు.

మబ్బుత్రోవ వి (√మబ్బు) ఆకాశము

ఆ చదలు నింగి యాకసము మబ్బుత్రోవ,యు
వ్యోమము అన నభంబై తగు. ఆం భా 1.69

మబ్బుపూ(వు) వి (√మబ్బు) నీరు, జలము (చూ మబ్బుపూపుట్టువు)

మబ్బుపూవుల వెల్లి — సముద్రము
సాం ని దేవ 17

మబ్బుపూనిసువు (మబ్బుపూవు+నిసువు) అగ్ని.

కం . మబ్బుపూనిసు వనఁగాఁ, దగు నగ్నిదేవ
తాఖ్యలు . ఆం భా 1 47

మబ్బుపూపుట్టువు వి. (√మబ్బుపూ) తామరపూవు.

సీ మబ్బుపూపుట్టువుమాశిగలోనుండు గుబ్బెత వెదఁ
జేర్చ యుబ్బుజెజె ప్రబంధ 153.

మబ్బుపూవిడుపు (√మబ్బు) జలముచము, మేఘము

వ మబ్బుపూవిడుపు నిద్దాకప్పు కప్పు నెమ్మేని
వాఁడ . . ప్రబంధ. 216.

మబ్బురాయుంట వి మబ్బు+రాయి + ఉంట) మత్తువస్తువులుకలిపి చేసినమందు

వ. . మచ్చువగలుచేయు మబ్బురాయుంటల
మేపులును ప్రబంధ 78.

సీ లాహిరీవస్తువు లక్కలయఁ జేర్చినమందు మబ్బు
రాయుంటన మనుచునుండు . .
ఆం. భా 2. 304.

మబ్బుఱా వి (√మబ్బు) వడగల్లు, వర్షోపలము.

సీ గుడుగువాల్ మబ్బుఱాపిడుగు వానకుగట్టు
గొడుగు వాటము దాల్చువడుగువాఁడు.
ప్రబంధ. 217. (3)

మబ్బువోడుచే స క్రి (√మబ్బు) మగతఁ గొలుపు. చేష్టారహితముగఁ జేయు. చంపు.

సీ మదమబ్బుబలుగబ్బు మయిబెబ్బులిని నుబ్బువడి
గొబ్బునను మబ్బువోడిచె నొకఁడు.
రా వి. 3. 64.

మభ్యపెట్టు స క్రి మోసముచేయు, ఉపాయముగా దాఁటువేయు (శ. ర)

మమకారము సం వి అ పుం నాది యను నభిమానము

మమత సం వి అ స్త్రీ 1. తనదియనుకొనుట, నాది యనుకొనుట 2 గర్వము, స్వాభిమానము. 3 అహంకారము

మమత్వము సం వి అ న. — మమత

మమాపతాలము సం వి. అ పుం. విషయము, ఇంద్రియార్థము.

మమ్మ (మ్మా) అవ్య ప్రశంసార్థకము

మ .జాం, పురె యాలాపము స్థాయి యార
గమకంబుల్ మమ్మ గీతంబుల ద్దిర సమీర.
6 201

ద్వి మమ్మ నీ కెనయైనమగువ లే దెందు, మమ్మర
సేయక మక్కువఁ జూడు .
ద్వి తి సా 22 పా 6 పం.

శా ఓహోచమ, త్కారం బద్దిః జాతి వార్తలు
పురే ధారాసమారూఢిమ, మ్మా రారాజదలం
క్రియల్ కవులలో మాన్యు ... పన్నిటన్..
ప్రబంధ 39

సీ భళిర నితంబబింబంబు సౌందర్యంబు మమ్మా
కృశావలగ్నమ్మ చెలువు . శ్రీరంగ. 4 962.

మమ్మటుఁడు సం వి అ. పుం కావ్యప్రకాశిక యను గ్రంథమును రచించిన యొక యాలంకారికుఁడు.

మమ్మరే — మమ్మారె అవ్య ప్రశంసార్థకము

గీ ఆలయశోదాకిశోరకం బా సుభద్ర, కలికి సై
దోడు నాపాలఁ గలిగె నేఁడు, మమ్మరే యని
పులకించి ముందయాన, తుందిలానంద కందళి
కంద మయ్యె రా. వి 1 82.

మమ్మాయి వి. ఒకవిధమగు లేహము (శ. ర).

మమ్మారె (రే) — మమ్మరే అవ్య. ప్రశంసార్థకము.

శా. మాయాసింహము కైవడిం గడువడి న్మమ్మారె
చించెన్ నిజ, చ్ఛాయాగ్రాహిణియైన సింహికఁ
జకాసన్మూర్తి నత్యుగ్రుఁడై . చం. రా.
7.14.

ద్వి. ఉల్లాఘముగఁ బట్టి యూరుల నొక్క,
మల్లుఁడు మెచ్చి మమ్మార్రే యటంచు.
అ మ క 3. 15¹ పా 18 పం

మమ్మ్ర వి. సముద్రముమీఁద ఓడలకు విఘాతముగా వీచెడు సుడిగాలి విశేషము (శ ర.).

మయటము సం. వి. అ పుం తృణకుటీరము, గడ్డియిల్లు (విశ్వము.).

మయము ప్ర. వికారప్రాచుర్యాద్యర్థములం దు సంస్కృతపదములపై వచ్చు తద్ధిత ప్రత్యయము
1 వికారార్థకము
ఉదా కనకమయము.)
2 రూపము, తదాత్మకము అను నర్థమును దెలుపును.
(ఉదా కాష్ఠమయము)
3 బాహుళ్యార్థకము.
(ఉదా. తేజోమయము, జలమయము మొ)
(కొందఱు మహాకవులు తెలుఁగుశబ్దములపై సయితము ప్రాచుర్యార్థమున ఈ ప్రత్యయమును వాడిరి.)

ఆ కేలిసలిపెఁజకోరచ, యంబు సదలు దమమ
యంబుగాఁగ నిర్వ. 6 48.

గీ పడినదివిజకాయంబులఁ బ్రథనభూమి, మెదడు
ప్రోవులమయ మయ్యె మిక్కుటముగ హరి. ఉ 10. 55.

ఉ. పెల్లై నిఖిలంబునుం దనమయంబుగ సంతమ
సంబు వచ్చినన్ .. దశకు 5 71., హరి ఉ. 6 165.

వి అ పుం 1 ఉష్ట్రము, ఒంటె. 2. వేసడము కంచరగాడిద 3. హింసనము. 4. ప్రక్షేపణము (కే ని.)

మయము వి మధ్యము, నడిమిభాగము.
(వ్యవ.) ఆ చెఱువుమయమున స్తంభము కలదు.

మయుష్టకము సం. వి అ పుం. వనముద్గము, అడవిపెసర (వృ వి.) (వై. ని.).

మయష్టము సం వి –మయుష్టకము (రా. ని).

మయి^{1}–మెయి^{1}.
1 శరీరము

గీ మేను మెయ్మేను మై మయి మే మెయి యొడ,
లన శరీరంబు దగు ఆం భా 2 124.

కం ఏపుణ్యంబులు చేసితి మాపదముల కెఱఁగినంత
మయితో నేఁగన్. బ్రాపించు నొకొ
స్వర్గము, ఐపొమ్ము నృపాల వెట్టిపోకలి
వేలా .. ఉ హరిశ్చ. 4 152.

మ పడగాలి న్మయి గంద స్రుక్కఁబడు రేవన్
సాలమూలంబులన్, ముడుఁగంబాఱినసీడలన్
ధరణి సంభూతోష్మచేతన్ బడిన్, బడిఁ గన్పట్టిన
యగ్గిబొబ్బలగతిన్ భాసిల్లి పాదయొండ
ల్పొలుపారె చంద్రా 2 30

2 మార్గము.

కం. నీతిమయిఁ దనకు భూమిజ, నాతత పరివారభర
నిరాతంకాత్ముఁ-, డై తిరుగ విడువ కాజికిఁ,
గౌతూహాలి యగు విపతుగర్వము విని యెన్ ...
రాఘవ. 4. 82.

జ మయికొను, మయికోలు, మయిచాయ, మయిజాఱు, మయిజాఱుచీర, మయితాలుపు, మయితెంచు, మయిపూఁత, మయిమఱచు, మయిమఱపు, మయిమఱువు, మయివడి.

మయి^{2}–మై^{2}

మయికము–మైకము వి మదము, మత్తు (చి ని.)

మయికొను–మైకొను స క్రి సమ్మతించు. (చూ. మయికోలు)

మయికోలు–మైకోలు వి. సమ్మతి (శ ర).

మయిచాయ–మైచాయ వి. (మయి^{1} + చాయ) దేహకాంతి

మయిజాఱు–మైజాఱు వి. (√మయి^{1}) కొంత యొక మెడముగా నద్దకమ్మలు వాటించిన స్త్రీల చీరకొంగు (శ. ర.).

మయిజాఱుచీర–మైజాఱుచీర వి (మయిజాఱు + చీర) మయిజాఱుగలచీర

మయితాలుపు–మైతాలుపు వి (√మయి^{1}) ప్రాణి.

శరీరి, జంతువు (శ ర.).

మయితెంచే-మైతెంచే స క్రి సమ్మతించు.

మయిద¹-మైద¹ వి. (సం మాంద్యమ్) మత్తత, మైకము (శ ర.).

మయిద²-మైద² వి గోరంట (వృ. వి శ. ర)

మయిదు-మైదు
వి మాయ.

సీ మయిదులకుప్ప నేమములు నిల్వఁగ నీఁ యిరు
నాల్గుమేనుల పెరువ యొడలు. . శివలీలా

జ· మయిదుపడు

మయిదుపడు-మైదుపడు అ క్రి. (శ్రమపడు.)

మయినము-మైనము వి సిక్థకము, తేనెపట్టులోని తేనె తీసివేయఁగా మిగులు మెత్తని పదార్థము

ఉ శ్రీపతిమీఁదిగీతముల ప్రేమ విపంచిక నంటుఁ
బాణిసం, తాపము సోఁకి మెట్ల మయినంబు
గరంగిన. ఆము. 5 152

మయిపూఁత-మైపూఁత వి (మయి¹+పూఁత) అంగరాగము, మేనికిఁ బూసికొను చందనాదిద్రవ్యము, కలపము

చం. కర మనురక్తి భూవిభుఁడు కంజదళాయత
చారునేత్రపైఁ, బోరిఁబోరిఁ జల్లునీట మయి
పూఁత గరంగిన ... విక్ర. 5. 55.

మయిమయి-మైమై

మయిమఱచే-మైమఱచే అ క్రి (మయి¹+మఱచు) పారవశ్యము నందు, ఒడలెఱుఁగకుండు.

మయిమఱపు-మైమఱపు వి. (మయి¹+మఱపు) ఒడలెఱుఁగమి, పారవశ్యము.

మయిమఱువు-మైమఱువు వి (మయి¹+మఱువు) కవచము.

మయిల-మైల వి (సం మలినమ్) ధూళి

ద్వి మయిల వచ్చది యొ దురాత్మసదోషంబొ,
అయిరయొ వెండియు నతిదోషంబొ ..బస.
పు. 5. 790 పం

జ. మయిలపడు.

మయిలక్రోలు-మైలక్రోలు వి. ముఖరి. (బ మయిల క్రోళ్లు).

గీ మధురగానవినాదముల్ మయిలక్రోళ్లు,
వెలయఁ బూరించు నాదముల్ గలయఁ బడఁగ
వందిమాగధజనసూత బృంద వివిధ, ఘోషణం
బులు నిరుగెలంకులఁ జెలఁగ .. భా. రా
బాల. 637

మయిలపడు-మైలపడు అ. క్రి మలినమగు, ధూళి కలదియగు.

మయిలారి-మైలారి వి. ఒకానొక క్షుద్ర దేవతను పూజించువాఁడు

మయిలారు-మైలారు వి ఒకానొక క్షుద్ర దేవత.

మయిలుతుత్తము-మైలుతుత్తము

మయివడి-మైవడి

మయిసరి-మైసరి వి నాట్యభేదము

మయుఁడు సం. వి అ పుం. అసురశిల్పి (ఇతఁడు ధర్మరాజునకు సభ నిర్మించి యిచ్చెను).

మయువు సం వి ఉ పుం. 1. కిన్నరుఁడు. దేవతాగాయకుడు 2 దుప్పి, జింక 3 ప్రక్షేపము (శే ని).

మయూకము సం. వి. అ. పుం. నెమిలి, మయూరము (వై ని)

మయూఖము సం. వి. అ. పుం. 1 కిరణము 2 అందము 3. మంట, జ్వాలము. 4. కీల, చీల, 5 కాంతి, వెలుఁగు

మయూరకము సం. వి. అ. పుం. 1. నెమిలి 2. నెమిలి జుటు (వృ వి). 3 ఉత్తరేను (వృ వి) న మయిలుతుత్తము

మయూరకేతువు సం వి ఉ పుం. కార్తికేయుఁడు, కుమారస్వామి.

మయూరగ్రీవకము సం వి. అ పుం. మయిలుతుత్తము (రా ని.).

మయూరచూడ సం. వి ఆ. స్త్రీ. మయూరశిఖ, క్షుపభేదము (వృ వి).

మయూరతుత్థము సం వి అ న. మయిలుతుత్తము (రా ని).

మయూరము సం వి అ పుం 1 నెమిలి 2. నెమిలి జుట్టు (వృ వి.). 3. కాలపరిమితిని తెలిసికొనుట కుపయోగించు సాధన విశేషము (విల్యమ్సు) 4. ఉత్తరేను (వృ. వి.) 5 ఓమము 6. మైలతుత్తము. 7. కోడి (వై ని.). 8 ఒకజాతి చర్మాసనము. 9. తులసీభేదము (వృ వి.)

మయూరవిదళ సం వి ఆ స్త్రీ నల్ల తెగడ (వృ వి) (శ. ర.).

మయూరవ్యంసకము సం. వి అ పుం ధూర్తవయూరము, పెంకి నెమిలి (కౌముది)

మయూరారి సం వి ఇ పుం ఊసరవెల్లి

మయూరి సం వి ఈ స్త్రీ ఆఁడునెమిలి

మయ్యెర వి. (సం. శ్మశ్రు) ముఖరోమము, మీఁసపు వెంట్రుక, రోమము, వెంట్రుక

ఉ. తియ్యనివింటిజోదు రతిదేవిచనుంగవ నొత్తి
గిల్లెయొ, యొయ్యయ్యన వంక చక్కఁబడ
నొత్తెడుఁ జూచితె పుష్పబాణముల్, మయ్యెర
వ్రాసెఁ జిత్తరువు మాఁగిలి మాఁగిలి చిత్ర
కారుఁడా, దయ్యము గాక నీలిపసదానము
టిట్టిభ వీని కీఁ దగున్... క్రీడా. 192

(చిత్తరువు కడుసున్నితముగా నున్న దనుట.)

మర వి. 1. తిరుగుడుచీల.
2. కీలు.
(చూ మరగాలు మొ.)
3 తిరుగుడు నొక్కు (శ. ర.).

జ. మరకాఁడు, మరకాలు, మరగొమ్ము, మరచుట్టు, మరమేకు, మరసాన.

మరందకము సం. వి. అ. పుం. మరందము

మరందము సం వి. అ పుం. పుష్పరసము, పూఁదేనె

మరకటము వి (సం మర్కటః) మర్కటము, కోఁతి.

గీ. కలికి నినువంటితెలిగంటిఁ గరుణ లేక, మర
కటపు గూట మేలీల దొరయఁ జేసెఁ, దగిన
మగువకుఁ దగ వైనమగని గూర్ప, కజుఁడు
దననేర్పు నడి నేల నడరఁ జేసె. సమీర 26.

మరకతపత్త్రి సం. వి ఈ స్త్రీ. పాఁచి, ఒకానొక ఓషధి (వృ వి.)

మరకతము సం. వి. అ న. పచ్చ, నవరత్నములలో నొకటి.

మరకము సం. వి అ. పుం. మారి. అంటు రోగము

మరకాఁడు వి. (√మర) కర్ణధారుఁడు, ఓడచుక్కాని పట్టువాఁడు.

సీ మైరావణుం డను మరకాఁడు చనుదెంచి
యొఱపైన మాయలయోడ నెక్కి..
మై. 2 51.

2 మందటము

సీ సురరాజునకుఁ బాండుకరిఁ జేర్చుమరకాఁడు..
మనుచ 5 47

మరకా(గా)లు వి. (√మర) కృత్రిమ పాదము

సీ. శౌరిగేహమునకుఁ జనఁగఁ జాలనికాలు కాలు
గా దది మరకాలు గాని
ఘటికా. 1. 144

ద్వి. మరగాల నడచుచు మట్టగా లగుచు, నొరుగాళ్ల
నడచుచు ధర గంతుగొనుచు.
పండితా. పర్వ. 372 పొ.

ఆ ఆలు మగనిమాట కడ్డంబు వచ్చెనా, యాలు
గా దది మరగాలు గాని, యట్టి యాలు విడిచి
యడవి నుండుట మేలు... వేమన. 2. 15

మర(రి)గించు స. క్రి. (√మరగు) 1. మరగఁ జేయు, మప్పు, అలవఱచు, పరిచితము గావించు

కం. సురలు గొనిరి కాంచనవి, స్ఫురదజపాత్రమున
బలరిపుని వత్సముగా, మరగించి సవిత దోగ్ధగ,
నరు దగు తేజంబు దుగ్ధమై సిద్ధింపన్...
హరి పూ. 1. 134

గీ. వీటఁ గలకోడెకాం డ్రెల్ల వింతరతులఁ, జవుల
మరిగించి భయము లజ్జయును దీర్చి,
శుక. 2 101.

రగడ. మనమునకును మీచినమ్మెయరూపము, మర
గింపక యణిమాదులు డాయవు...
కాళ. 2. 152.

గీ. యోగి యొయ్యొయ్య మఱగించియుఁ బ
వలయుఁ గుఱిగోళంబులో గాలి కుంభకమున,
బలిమి నిలిపిన రోమకూపముల వెడలి, యది
ప్రకల్పించుఁ గుష్ఠాదు లయిన రుజల .
కాశీ. 5 225.

2. ఆసఁగొలుపు, అభిలషింపఁజేయు

ద్వి మదగంధములఁ బెక్కు మఱగించుకరులు
వదలక చరియించువనవీథు లొప్ప
రం రా ఉ. 42 పు 4 పం

వ అంత మాతల్లి జాణ లగు విప్రపుత్రుల వైశ్య
కుమారులం దోడ్కొని తెచ్చి నన్ను మఱగించి
వలపుఁ బొరయకుండ నల్లనఁ బడయం బురి
కొలిపె. జాహ్నవీ. 4 35

గీ. పలలమును జూపి డేగను బట్టురీతి, నమృత
సమనాదబిందుకళానుభూతి సుఖము నొందించి
మరగించి చొక్కఁజేసి, యింద్రియమనంబు లవి
నిగ్రహింప వచ్చు సీతారా. 1 116.

3 అనువర్తింపఁజేయు.

ద్వి చెనఁటి యై నిన్నింత చేసినగాధి, తనయుని
మత్కోపదావాగ్నిశిఖల, సురసుర నెరియించి
స్రుక్కించి నిన్ను, మరగించి నీపంపుమానిసిఁ
జేసి.. ద్వి హరిశ్చ. పూ 1884 పం

-మర(రు)గు అ. క్రి 1. పరిచితమగు, మచ్చిక పడు

కం మరగినసింహము మృగములఁ, బొరిగొనుచును
నరులఁ గాచుపోలిక నంతః, పరిచిత పవనుఁడు
నఘములఁ, బొరిగొనుచును నసులదేహములు
రక్షించున్ ... మార్క 3 319.

-చం. మరగిన కామధేనువులమందలు సిద్ధరస ప్రవా
హముల్, దొరకిన కల్పవృక్షముల తోఁటలు
ప్రబోధ 1 15

2. ఆసఁగొను, ఆసక్తమగు.

-గీ మరగి నీమూర్తిపైఁ గన్ను మనముఁ దగిలి
భార. విరా. 2 202

-సీ. మగ లాఁడువారికి మరిగి ప్రముచ్చిలి బంది వట్టి
కన్నంబులు వెట్టి తెరువు. ద్రెక్కొని.

కు. సం. 7. 267

గీ ఏను భక్తితో మనసున నెంతయేని, మఱగి వెద
కంగఁ దోఁచినమాడ్కి రూపు, వెలపలను
దోఁచె నీతనివెనుక నింకఁ, దగిలి విడువక బంట
నై నెగడువాఁడ .. హరి ఉ 6. 220.

చం. ... అంతకు నెక్కు డైనచో, మఱిగి వసించుఁ
గాని మఱి మానుషభావముఁ బొందఁ డెన్నఁ
డున్ .. వి. పు 6 137.

3. అలవాటుపడు

కం నెచ్చెలులతోడ నెంతయు. మచ్చిగఁ దనయిచ్చ
నాడ మరగినయది యై, విచ్చలవిడి నింతకు
ము, న్నిచ్చోఁడియ మెలఁగు శిశు వెఱుఁగదు
సుమ్మీ ... భార విరా 1. 250.

కం. మానిని కరపాశంబుల, చే నీగతిఁ గట్టి వైచి
జిగిదొలఁకెడు పూఁ, బానుపునఁ బెట్ట వలదా,
మానధనం బపహరింప మఱగినదొంగన్ ...
విక్ర. 8. 108.

గీ. వ్రజనివాసుల నెల్లను వరుసతోడ, వీడుకొని
తన్ను వందఱు వేడ్క ననుప, మధుర కేతెంచె
వ్రజములో మరిగి తాల్చి, యున్న వేషంబ
యెంతయు నొప్పు నొసఁగ.
హరి. ఉ. 2. 93.

4 వశపడు, స్వాధీనమగు.

కం దేవర గౌరవమహిమన, మావలసినకవిత మరిగి
మాకు నధీశా ... కళా. 6. 171.

ద్వి, మరగినగతిఁ జేరి మలయు నంతంత ...
ద్వి హరిశ్చ పూ 704 పం

స క్రి 1. మోహించు, వలచు.

చం .. అన్యునిన్, మరగినకాంత కాంతులకు
మానుగఁ బళ్ళిమగణ్యయేకదా ...
భా. రా యు. 2635.

కం. గురుపత్నిఁ జంద్రుఁ డమ్ముని, వరపత్నిఁ ద్రివిష్ట
పైకవల్లభుఁడు పరా, శరుఁ డోడ రేవుపడఁ
తినిఁ మరుగుటఁ గనువేఁదు ఇతర మర్త్యుల
వశమే ... భోజరా. 4. 230.

2. అలవాటు చేసికొను, నేర్చుకొను, అభ్యసించు

కం. అనఘా వీవాక్యంబుల, మనంబు తెలివొందె
శాంతి మఱగెడి నింకన్ .
భార శాం 5. 254

గీ. కోరి రాజన్యలోకంబు గొల్చురాజ, మౌళిమణి
నేఁడు మునిసేవ మరగినాఁడు .
భా రా అయో 256

సీ. ... క్రౌర్యంబునఁ బుడమిజనులఁ, బీడించి
ధర్మంబుఁ బెడవాయఁగాఁ ద్రోచి వేద విరుద్ధ
దుఃప్రవృత్తి మఱగి .. హరి పూ. 1 98

గీ కన్యలావణ్యరససుధాగాహనమున, విభు వినయ
నము లస్వప్నవృత్తిఁ జెంద, మనసు తదురోజ
హేమాద్రి మనికి మఱగి, మహిత సురతాను
భూతికై మఱయుచుండు .
వసు 3 96

3 గ్రహించు.

(కం.) చవిగొను, రుచిచూచు.

సీ. వారణాసీ పురావాససౌఖ్యంబున మఱగి
వాక్పతి మమ్ము మరచెనొక్కొ ...
కాశీ. 6. 55.

గీ తిరుగు హరిపురి సురతరుసురల మరఁగి .
యవన ప్స్రతన . ఆము 1 41.

(చ) అనుభవించు.

సీ. అతనికి నతఁడిట్టు లను మాంసముఁజవి మఱ
గినవానికి మానవశమె ...
భాఁ. అను 4 304.

ద్వి పరమసౌఖ్యంబైన భామలపొందు, మరుగని
వానిజన్మంబు జన్మంబె ..
ద్వి పరమ. 2 62 పా.

కం. మధురసగుంభనములు గల, మధుర పదార్థముల
చవుల మఱగి రసన త, న్మధురిమ సారెకుఁ
బొగడఁగ, వధిపతి సుఖలీల నలరె. నశనము
వేళన్. ఉ. రా. 6. 128.

4. ఆశించు, అపేక్షించు

కం. కేవలతాయకరంబును; భావలతావాటి మలయ
పవనాగము మౌ, కేవలతాలీలావతి, కేవల తా
కాళి మఱగు కృతమతి మనసా
భీమ 4. 8

రగడ. మెఱమెఱనికొలనిదరి మీ లంచు లకుముకు
లు, మఱగె నీకనుదోయి పాయింపు చక
చకలు,
మనుచ. 2 84, నైష 7 172

5 ఆశ్రయించు

గీ ద్వారకాపురి మరగి యెంతయును గాల,
మిట్టు లుండఁగ నొకతఱి నెసఁగు పేర్మి, నచ్యు
తుఁడు దీక్షితుఁ డయ్యె నధ్వరార్థ, మనుష
మద్విజముఖ్యసాహాయ్య మమర.
హరి ఉ 5 51

గీ జీవతతి రచియించునీచిత్త మిపుడు, మత్పదాంబు
జయుగంబు మఱగి యున్న, కతన రాజసగు
ణమునఁ గలుగ దఘము . .
భాగ 3. 320

6. మఱగించు, మఱపు.

మఱగొమ్మ వి. (√మఱ) గుఱ్ఱముమీఁదిజీనునకు ముందు వెనుకలయందు ఆనుకొనుటకై యెత్తుగా నేర్పఱచిన భాగము.

గీ పఱలు నేనికదిండి వార్వమ్ముఁ దొలుతఁ, గాఁ
గఁ దా నెక్కినన్ను దాఁకకయ దీని, కటివి
భాగంబు నెక్కి రాఁగలవెయబల, వెనుకమఱ
గొమ్మ నూఁతగాఁ గొనుచు ననియె
కళా. 3. 63., 3 81..

మరచెట్టు వి (√మఱ) తిరుగుడుచీల, మఱచీల.

చం కుదిసిన క్రిందిపుప్పొడులఁ గొంచు వగంబుల
మీఁదికై పిశం, గరుచులఁ గొన్ని పెల్లగసె
గాడ్పులసుళ్ పతి మాధవుండు రా, నెఱవుగఁ
బూవుసొమ్మిడి వనేందిర భూమికి వెండి మెట్ట
దా, మఱపఱంబు తాఁ గొన భ్రమద్గత
తామఱచుట్టులో యనన్ ...
ఆము. 5. 124.

(శ. ర. పా 'ములుచుట్టు' ముద్రి, వ్రాఁత

(ప్రతిహా)

మరణము సం. వి. అ. న. 1. చావు, ప్రాణోత్క్రమణము. 2. వత్సనాభము ఒకజాతి విషము.

మరణాలసము సం. వి. అ. న. (యోగ) ఒకానొక ఆసనము.

శ్లో. పహిత్రకస్తి స్వంయుజ్య జంఘాయుగ్మ
ప్రసారగాత్, ఏష పాదప్రసారో ఒపి స్యా దథో
మరణాలసమ్ (వై. ని.).

మరణించు సం. అ. క్రి. చచ్చు, మృతినొందు (శ. ర.)

మరతకము సం.—మరకతము (శ. ర.)

మరతము సం. వి. అ. పుం. 1. చావు, మృత్యువు (వాచ.) 2. అగ్ని. 3. జంతువు (కే. ని.)

మర(రు)పు స. క్రి. (√మఱగు) 1. మఱఁగఁజేయు, మఱపు, అలవఱుచు.

కం. విమలాత్మ యహింసయు దా, నము సత్యముఁ
గ్రోధవర్జనంబును విను ము, త్తమ ధర్మరాశి
యిది ధ, ర్మమునహిమసీమ దీని మరుపుము
మదికిన్ భార. అను. 5. 421.

కం. . కూరఁతుఁ బడపు మరపఁగ వలయున్
దశకు. 5. 16.

గీ. దండి లోభాదిగుణములఁ దరపినాఁడు, మంచి
గుణములు తనయందు మరపినాఁడు
భాగ. 6. 89.

ద్వి. తెరలఁ దియ్యనిపండ్లతీపులు మరపి, చరణ
సేవలు సేపి చ లు మెఱసి..
ద్వి. హరిశ్చ. ఉ. 615 పం.

2. అసఁగొలుపు, అభిలషింపఁజేయు.

కం. సిరిఁ జూపి నన్ను లోఁబడ, మరపెద నని
చూచె దేల మనుజేశునిపైఁ, దిర మగు నామది
వాయదు భా. రా. సుం. 194.

ద్వి. హృదయంబు గరుగఁగ నిరుచన్నుఁగవలు,
గదియించి బిగియారఁ గౌఁగిళ్ల మరపి
రం. రా. బాల. 13 పొ. 15 పం.

3. వశపఱుచు.

గీ. కాళి యొక్క కరాళసింగంబు నైన మర
పుకోఁ గల మొకయింత మందు నెట్టి, మాట
లేక వేయు నేఁటికి నమ్ముఁ జూడు, మనుము
బంటంబులాడి కారడవిఁ జొచ్చి.
వరాహ. 4. 75.

గీ. తన కసాధ్య మైనతరుణి సాధించుట, దొంక
నేనిఁ దన్నుఁ మరపికొనుట.
కళాశాస్త్రము. 1. [illegible].

మరమేకు వి. (√మర) తిరుగుడుచీల (శ. ర., బ్రౌ.).

మరల అవ్య. (దు.) (√మఱలు) పునర్వారము,

కం. నరపతుల నెల్ల భీష్ముఁడన, కెంగా నొప్పి పఁజాల
నే నడవులకున్, మరలం బోయెద నచటం,
దిరిగెదఁ గూరాకు గోసి తినియెద ననఘా.
భార. భీష్మ. 2. 8.

ఆ. మరల నొక్కసాల మిరుగేలఁ బెటికియు, దీనఁ
దెగితి నంచుఁ దిగిచి వైవ, నలిగి రేడుభల్లములఁ
ద్రుంచి వేవేగ, మంగకముల వేయు నంట
నేసె. భా. రా. అర. 1. 240.

సీ. మరలఁ బుట్టెడుచందమామ యో యది గాదు
మొలకనవ్వులముద్దుమోము గాని
దశా. 2. 244.

మ. .. కేశవితతుల్ గప్పారె వృద్ధాలికిన్, మరలం
బ్రాయము వచ్చెఁ దత్తరుచల న్మందానిలా
సంగతిన్. పారి. 5. 46.

గీ. మగుడ క్రమ్మఱ క్రమ్మటి మరల సారె,...
తిరుగ నా వెలయును బున, రర్థముగ...
ఆం. భా. 3. 69.

మరలఁబడు అ. క్రి. (మరలన్ + పడు, స్వార్థమున)

1. నివర్తిల్లు, వెనుకకు దిరుగు, విముఖుఁడగు.

కం. వననిధి పురంబు ముంపఁగ, మనుజేశ్వర యెల్ల
జనులు మరలఁబడి కనుఁ, గొనిరి ...
భార. మౌ. 178.

ఆ. జిహ్వ మరలఁ బడఁగఁ జిలుకల వగ్గి శ,
పించె... భార. అను. 147.

సీ. తనయ నొక్కని కిచ్చి మనసు మరలఁబడిఁ

యన్యున కిచ్చిన యట్టివాఁడు, క్రిమియగు...
భార అను. 4. 263.

సీ దండపారుష్యంబు గొండెంబున నతర్క మరి
సంధి కెడ యీక మరలఁబడుట...
ఆము 4 252.

2 మాఱుపడు

సీ రాయంచనడపులరాయడిఁ దాల్మి తామర
తూఁడు దుమురుగా మరలఁబడునో...
కాశ 2 10.

మరలఁబాటు వి (√మరలఁబడు) మరలఁబడుట, తిరుగఁబాటు (చూ. మరలఁబాటుతనము.)

మరలఁబాటుతనము వి (√మరలఁబాటు) ప్రతిఘటన

సీ సరికారుపట్టున దురహంకృతి వహించి మరలఁ
బాటుతనాన మసవినామొ... రంగా. 2. 171.

మరలించు స. క్రి. (√మరలు) మరలునట్లు చేయు, వెనుకకు రావించు

గీ. ధనువుఁ దెగ నేసి యొక్కపాతకుఁడు సుతునిఁ,
బట్టుకొని పోయెనఁట చేటుపాటు దెలియ,
రాక పొగిలెద నీవు శాత్రవు జయించి, యనుజు
మఁరలించి నా దుఃఖ మార్పు మనిన....
జై భా. 1 132.

మరలు అ క్రి. 1. నివర్తిల్లు

(క) వెనుకకుఁబోవు, పోవు.

చం. పసు లటు పోవఁగా మరలఁ బాడియె నీకు
నరేంద్రనందనా.. భార విరా. 4. 57.

చం విని మిము నాజిలోఁ దొడరి విక్రమ శౌండత
నూవు టొక్కఁడున్, బనియుగ నేను వచ్చితిని
బద్ధసముద్యము లై కడంగుఁ డిం, క నిహత
శత్రుఁ డై మరలుఁ గాక జరాసుతుఁ దూర
కేఁగునే... హరి. ఉ. 1. 29.

(చ) తిరిగివచ్చు, తిరుగు.

కం సురపురి మధురకు నెక్కుడె, సురకాంతలు
మాకు దొరయె సురభంజన నీ, వరుగుట
యొప్పునిపని వే, మరలుము మామాట వినుము
మము గావఁదగున్ .. హరి. పూ 9 159.

గీ. ప్రాణబాంధవుఁ డై నయస్ఫూర్తి రాజు, నభ్రమార్గ
మునం దొయ్య ననుచరింప, నశ్రుధారాప్రవా
హంబ యవధి గాఁగ, దైన్య మందుచు మరలె
వైదర్భిచూడ్కి నైష. 2 100.

గీ తెంద మంతయుఁ గటివేల్పునందుఁ దగిలి,
మరలఁగా నేర దిఁక .. నీలా. 2. 96.

వ. వేల్పులు పలాయనపరాయణు లై వెనుక మర
లియుం జూడక పోవం దొడంగిన...
హర 6. 65.

(ట.) వెనుకకుఁ దిరుగు.

గీ గిలుకు టందెలు ఘల్లనఁ గిరవాణి, మరలి సుర
పంక్తి కరుగుచోఁ బిరుదు చక్కఁ, దవము నెఱి
వేణి చెలువుఁ గన్గొని బలీంద్రుఁ, డాదికన్నను
మిగుల మోహంబుఁ గాంచె... దశా. 2 355.

సీ బాణాదిహేతిసంపాతజాతము లగుమంట
లర్కాంశు మరలఁ ద్రోవ ..
భార ద్రో 1 139 , ఆం భా 3. 114.

(త.) చల్లారు, శాంతి చు

చం వెరవులు దక్కు మీయబల వేగమ పెండిలి
సేయు మంతతోఁ, మరలు మక్రీయ కోపశిఖ
మానదు వేఱొకవేయుఁ జేసినన్
భార. ఉద్యో. 4. 307.

(ప.) విముఖమగు.

వ .. "జ్యోతిష్టోమేన స్వర్గకామో యజేత"
యనుమాటలఁ దెలుపంబడు నుత్తమధర్మంబు
లకు మరలి తమతమజన్మాంతరకృత కర్మంబు
లాధారంబులుగాఁ బర్ణకీటంబులం బోలెఁ
దనువులెత్తుదురు ... కుచేల. 1. 58.

2 తిరుగు, సుడివడు

గీ. అరసి పెదవులు దడుపుచు నరిగి యరిగి,
దొరఁగు నశ్రులు కన్నుఁ దామరల మరలఁ,
గుసుమబాణుని నగఁ జాలుకొమరు కొమరు,
విభుఁడు మదిలోనఁ బాయని వెతకు వెతకు
సారంగ 3. 232.

జ: మరల, మరలఁబడు మరలఁబాటు, మరలఁబాటుతనము. మరలించు, మరలుచు

మరలుచే(ల్చు) స క్రి (√మరలు.) 1 మరలఁజేయు, నివర్తింపఁజేయు

కం గురుఁ డెన్నిశరము లేసిన, వెరవున నన్నింటి
నన్ని విశిఖంబులఁ దా, మరలిచి బ్రహ్మాస్త్రపరి,
స్ఫురణము సూపినఁ దదస్త్రమునన యడం
చెన్ .. భార ద్రో. 4 113

2 విముఖము గావించు

కం అనవుడు నయ్యంగన యితఁ, డనంగశర దళిత
హృదయుఁ డయ్యె నకట యీ, తనిచిత్తవృత్తి
మరలుప, ననురూపం బగు నుపాయ మది
యెయ్యదియో .. భార. విరా 2 41

కం శాపభయంబున నెఱయఁగ, నీపైకోరిక మరల్చి
నిధిపతిసుతు నే, పాపపువేళను జూచితి, నో
పరుసొబ గేను మఱి కనుంగొన గుఱిగాన్ ....
కళా. 4 21

చం అలుకఁ బ్రలంబదానవుని ప్రాణముఁ గొంటి
కళిందనందనా, సలిల భరప్రవాహ రభసంబు
మరల్చితి. పారి 3 56., నీలా 1. 43

మరవ వి ఒకజాతి మనుష్యుఁడు.

సీ. ఆంధ్రులు నావికు లాభీరకులుఁ గిరాతులుఁ
బుల్కసులుఁ బుళిందులు నరవలు, మరవలు
మొద లైనమనుజులు కర్మశేషముల జనించి
దుష్కర్మములను. శేష. 3 87.

మరవలి వి మనుఁగుడుపు (శ. ర).

మరపాన వి. జాళ్లపనివాని సాధనవిశేషము. (శ. ర.)

మరాకాలి సం వి ఈ స్త్రీ. తేలుమణి చెట్టు

మరాటము వి. వృక్షవిశేషము, లాంగలి, ఒకానొక చెట్టు (శ ర.,

మరాటీ వి. (సం. మహారాష్ట్రః) మహారాష్ట్ర దేశస్థుఁడు. (శ. ర , బ్రౌ).

మరాటీమొగ్గ వి. ఒకానొక యంగడిదినుసు. (శ. ర). వీర్యవృద్ధికర మగునొకయోషధి (బ్రౌ.).

మరాయము సం వి అ పుం 1 ఏకాహక్రతు భేదము. 2 మూత్రము. 3 కుసూలము (కే ని.)

మరారము సం వి. అ పుం ధాన్యపుకొట్టు. (విల్యమ్సు.).

మరాలకము సం వి అ పుం. హంస విశేషము, మగపెద్దబాతు

మరాలము సం విణ (అ ఆ అ.) 1 నున్నగా నున్నది 2 అల్పపీతరక్తము (కే ని , వి . అ. పుం. 1. హంస. 2 ఎఱ్ఱగన్నేరు (వృ. ని) 3. గుఱ్ఱము. 4 మేఘము. 5 కాటుక, అంజనము 6. దాడింబవనము, దానిమతోఁపు, 7 కొంచెము పసుపు ఎఱుపును గలిసిన రంగు (కే. ని).

మరి వి 1 తడవ, పర్యాయము (ఇది యీ యర్థమున ఒక, ఒక్కొక్క ఈశబ్దములు పూర్వమందు కలిగియే ప్రయోగములఁ గనఁబడుచున్నది
ఉదా · ఒకమరి, ఒక్కొకమరి, ఈమరి మొ)

కం. ... జగద్ధితవా, కృరులై రొక్కెడ వా రొక,
మరి గోష్ఠీనిరతినుండి మనుజాధీశా
భాగ. అను. 2 38.

చం. ఒకమఱి బుద్దగింప విలయోదకముల్ వయి
కుబ్బి చిప్ప గ్రవ, చ్చుకొని మహాభ్రవీథిఁ జన ...
ఆము. 4. 21.

సీ ఒక్కొక్కమరి నొప్పి నొందకున్న ...
నైష. 3. 182.

(ఒక్కొక్క పరి వేదం పా.).

సీ. ఒకమరి గెల్పొందు మరులీలఁ దనరుచుఁ
గొమలతో నోమనగుంట లాడు ...
ఇందు. 2. 143.

కం. ఆతనితో నొక్కొకమరి, కౌతూహల వృత్తిఁ గిం
దగందొడఁగి మృదు, ద్యూతంబునఁ గ్రీడింతుం,
జేతోముద మొదవ నక్షశిల్పప్రౌఢిన్ ...
భార. విరా. 1 71.

ద్వి. మతిఁ జేర్చి యొక్కొక్కమరి బసవనికి, నుత
భక్తిరసము కన్నుల కెక్క నొక్క.

పండితా దీక్షా 83 పా.

కం ఇమ్మెయి నలంగి యొకవ్వ, తమ్మున క్రీడ
నిలిచి చనుదెంచుట నా, కిమ్మరి దడయ వలసె
నని .. భార అను 3. 258

ఉ ఈమరి యింక నొక్కమరి యింకొక మాటిక
నొక్క మాఱు నా, నోముల పంటగా
యనుచు . క్రీడా 89.

2 వాక్యాలంకారము

కం కప్పకు నొరగాలైనను, సప్పమునకు రోగ
మైన సతి తులువైనన్, ముప్పున దరిద్రుఁడై
నను, దప్పదు మఱి దుఃఖమగుట తథ్యము
సుమతీ ... సు. శ 27.

అవ్య యుగపదర్థకము ఏకకాలమున

కం. తమబంధులుఁ దారును నొ, క్కమరయు తెగ
టాఱువారు కరుణారహిత, త్వమునఁ దొలు
మేన .. భాగ. అను 5 109.

చం. ఒకటి పరోపఘాతకర మొక్కటి పంకజ కాంతి
తస్కరం, బొకమఱి యేల కట్టువడకుండు
మహీపతియాజ్ఞ గల్గినన్ ...
నైష 6. 89.

మరించే నం మరణించే. (శ. ర.).

మరిగొమ్ము వి చెఱువు లోనగువానిలోని నీరు బైటికిఁ బోవుటకై ఱాలతోఁ గట్టిన మార్గము (శ. ర. బ్రౌ)

మరిచపత్త్రిము నం వి. అ పుం. సరస వృక్షము. (రా ని)

మరిచము నం. వి అ. పుం మిరియపు పొద (వృ వి.) న మిరియము

మరిడి వి ఒకానొక దేవత.

మరిడిమహాలక్ష్మి వి ఒకదేవత (శ. ర).

మరిడివ్యాధి వి కలరాజాడ్యము, వాంతిభేది రోగము (శ ర)

మరిమ నం. వి. న్. పుం. చావు, మృత్యువు. (విశ్వము)

మరియాద వి. (సం. మర్యాదా.) మేర, హరమేద్దు, మర్యాద, కట్టుబాటు, న్యాయబుద్ధి

కం నరనాథుఁ గొలిచి యల్పవడఁ, దిరిగితి నాకేమి
యనుచుఁ దేఁకువ లేమిన్, మఱియాద దప్ప
మెలఁగినఁ, బురుషార్థంబునకు హాని పుట్టక
యున్నే .. భార విరా. 1 122.

ద్వి రావణుండైన గర్వము దక్కి వచ్చి, శర
ణన్నఁ గాతు నేచందంబునైన, మరియాద
లిట్టివి మాకులంబునకు ..
రం రా యు 201 పా 12 పం.

కం జడుఁడైన రోగి యైనను, విడుచుట మరియాద
గాదు విభు నంగనకున్
భాగ 10 పూ 979.

కం ఓతరుణి నేను నెత్తము, నీతో నాడునెడ రుక్మిణి
గనుంగొను ని, న్నాతిమరియాద నీవుం,
జూతు ... ఉ హరి. 3 110.

మరిష్టకము నం వి. అ పుం రాజముద్గము. (వృ వి) (వై. ని).

మరిష్ణువు నం విణ (ఉ.) చచ్చెడుస్వభావము కల వాఁడు, మర్త్యుఁడైనవాఁడు.

మరీచము నం వి. అ పుం. 1 మిరియపు పొద, (వృ వి). 2. కక్కోలకము, చలువమిరియము (రా ని) వ. మిరియము

మరీచి నం. వి ఇ పుం. స్త్రీ 1 కిరణము 2 వెలుఁగ, కాంతి. 3 మృగతృష్ణిక, ఎండమావులు (కే ని). ఇ పుం 1 ప్రజాపతి (ఇతఁడు మొదటి మనువుచేత సృజింపఁబడిన పదిమంది మూలపురుషులలో నొకఁడు.) 2. ఒక ధర్మశాస్త్ర కర్త పేరు. 3 లోభి, కృపణుఁడు 4 సప్తర్షులలో నొకఁడు. బ్రహ్మ మానస పుత్రులలో నొకఁడు న్ పుం. సూర్యుఁడు

మరీచిక నం. వి ఆ స్త్రీ 1. మృగతృష్ణ, ఎండ మావులు. 2 ఎనిమిది త్రసరేణువులు. (వై. ని).

మరీచిమాలి నం. విణ (న్. నీ న్) కిరణముల మాలగలవాఁడు

వి న్ పుం సూర్యుఁడు

మరుండ సం. వి. ఆ స్త్రీ. ఎత్తైనలలాటము గల స్త్రీ (విల్యమ్సు.).

మరుంధనము సం వి అ పుం తెల్లచంద్ర (వృ వి)

మరుఁడు వి (సం. స్మరః) మన్మథుఁడు

మ. మరువాలారుశరంబులం దొరఁగు కమ్మం
దేనెతోఁ గూడి .. నైష 2 99

గీ కవలు లుంకించి వ్రేయఁ గొప్పవియ నవలి,
కరమున నమర్పఁ బైఁటలో మరునిబటువు,
బిల్లక్రియఁ బట్టు, గంచెల బిగువుఁ జన్ను,
నిక్కఁ దిన్నెలఁ జాత్రాళి నెత్త మాడు
ఆము 1 59

చం తొగచెలి తున్కలో మరునితూపులో
నీలా. 1 10

మరుమేపుకన్దొర - మన్మథు వాహనముగాఁ గొన్న కన్ను గలప్రభువు

మత్తకోకిల. నీటిపుట్టుగుపట్టి యెన్నఁడు నెమ్మిఁ
గానఁగలేనియ, మేమ్నటివేలుపు రాయఁ డామరు
మేపుకన్దొరమామ గా, నేటినీటుతపంబు చేసెనొ
యీవడంకుమ లంచుఁ దా, మాటికిన్ గొని
యాడుచుం జని మన్నుఁ జేఁ డట ముందటన్ ..
యయా 2 41

జ మరుగొంగ, మరుతల్లి, మరుతేజీ, మరుదేవేరి, మరునయ్య, మరునిల్లు, మరుపని, మరుపిచ్చి, మరుపోరు, మరుమామ, మరుమావు.

మరుకము సం. వి. అ పుం 1. నెమిలి. 2 లేడి, జింక (విల్యమ్సు.).

మరుగొంగ వి (√మరుఁడు) శివుఁడు

సీ. ... పెనునీటఁ దేలాడు పిన్నపాప, మరుగొంగ
తలపుఁ దామరమీఁది యెలఁదేఁటి కలిమి
యొయ్యారి నోముల ఫలంబు ..
ఉ. రా 1. 80

మరుజ సం. వి ఆ. స్త్రీ 1 మృగకర్కోటి. వెట్టిపుచ్చ (వృ.వి).(వాచ.), 2 ఒకానొక మృగము

శ్లో. యథోక్తం మరుజా తూచ్చమృదుపాండరరో
మికా, రోమరాజిమతీ మధ్యే ద్వాదశాంగుల
సమిశ్రితా (కే. ని.)

మరుజము సం. వి. అ. పుం. పరిమళద్రవ్య విశేషము.

మరుతల్లి వి (మరుఁడు + తల్లి) మన్మథునితల్లి, లక్ష్మి.

సీ. పెనిమిటి యెదనుండు ననబోడి మరుతల్లి సెల
చెలియలు

గీ యనఁగ లక్ష్మి సమాఖ్యతా .
పాం ని. దేవ 5

మరుతేజి వి (మరుఁడు) చిలుక, మన్మథ వాహనము (శ ర)

మరుత్కరము సం వి అ పుం రాజమాషము, అలసందెలు

మరుత్కర్మ సం, వి న్ న. వాయురోగము, కడుపుబ్బు (విల్యమ్సు).

మరుత్కోణము సం. వి. అ పుం. వాయవ్య దిక్కు, పశ్చిమోత్తర దిక్కుల మధ్య దిక్కు.

మరుత్తకము సం వి అ. పుం. మరువక వృక్షము.

మరుత్తనయుఁడు సం. వి అ. పుం. 1. హనుమంతుఁడు. 2. భీముఁడు.

ఇట్లే, మరుత్సుతుఁడు, మరుత్సూనుఁడు, మొ.

మరుత్తు సం. వి. త్. పుం. 1. వాయువు, గాలి. 2 పర్వత శిఖరము. 3 రూపము (కే. ని) 4 దేవత, వేలుపు, దేవవిశేషము 5. మరువకము, మరువము, వృక్షవిశేషము. న. 1. గ్రంథిపర్ణమనువృక్షవిశేషము 2 పృక్క, శాకభేదము (వృ వి). 3. బంగారు

మరుత్పటము సం వి అ పుం. తెరచాప. (విల్యమ్సు.)

మరుత్పతి సం. వి అ. పుం. ఇంద్రుఁడు, వేల్పుఱేఁడు

మరుత్పథము సం. వి. అ. పుం. వాయుమార్గము, ఆకాశము,

మరుత్పాలుఁడు సం. వి. అ పుం — మరుత్పతి

మరుత్ప్లవము సం. వి అ. పుం. సింహము (త్రి ని)

మరుత్ఫలము సం. వి. అ. న. శిలావృష్టి. వడగండ్ల

వాన (విల్యమ్సు)

మరుత్వంతుఁడు సం. వి. త్. పుం. 1 ఇంద్రుఁడు 2. హనుమంతుఁడు 3. మేఘుఁడు.

మరుదాందోలము సం. వి. అ. పుం. వ్యసనవిశేషము ఒకమాదిరి విసనకఱ్ఱ

మరుద్దిష్టము సం. వి. అ. న. గుగ్గులువు, గుగ్గిలము. (వాచ.).

మరుదేవేరి వి. (√మరుఁడు) రతిదేవి.

కం. కారు మెఱుంగన మరుదే, వేరియుఁ దా ననఁ
గఁ బైఁడివిరిదండన బం, గారపు బొ మ్మనఁ
గా సిం, గారంబున దేవయాని కడుఁ జెలు
వొందెన్ ... యయా. 4 92

మరుద్భవ సం. వి. అ. స్త్రీ. తామ్రమూలీ క్షుపము (వృ. వి.)

మరుద్రథము సం. వి. అ. పుం. గుఱ్ఱము (త్రి. ని.)

మరుద్రుమము సం. వి. అ. పుం. విటఖదిరము ఒకానొక చంద్ర (వృ. వి.)

మరుద్వాహము సం. వి. అ. పుం. 1. ధూమము, పొగ (త్రి. ని.) 2. అగ్ని 3 చిత్రకము చిత్రమూలము (వృ. వి.)

మరుద్వీపము సం. వి. అ. పుం. ఉష్ట్రము, ఒంటె (త్రి. ని.)

మరునయ్య వి. (మరుఁడు + అయ్య) విష్ణువు.

ఉ. అక్కట తండ్రి యేల మరునయ్యకుఁ బెండ్లి
యొనర్తు నంచుఁ బె, న్మక్కువ నుండుచో
నీలా. 2. 72.

చం. ఆరుదుగ వేల్పుఱేఁడు మరునయ్యయు నల్వ
యుఁ గొల్వఁ జల్వడాల్, దొర రతనంపుటు
ప్పరిగలో వలిగుబ్బలి రాచకూఁతుఁ దా, నిరు
వుగఁ గూడి ముజ్జగము లేలెడు లేనెలదాల్పుఁ
గొల్చెదన్ .. అచ్చ. రా. బాల. 1.

మరునిల్లు వి. దే. (√మరుఁడు.) ఆఁడుగుఱి, మదనగృహము

ఉ. మంచెలమీఁద నెక్కి కటిమండలిఁ జుట్టినపాఱు
టాకు లించించుక చంచలించి మరునిల్లు బయ
ల్పడఁ జేయఁ బిట్టలన్, జెంచెత లార్చి త్రేయఁ
దురు చిత్రముగా నొడిసెళ్ల ...
కాళ. 3 10.

గీ. కూటి కియ్యని విటకానిపోటు మెండు, మాచ
కమ్మకు మరునింట నాచు మెండు
వేణు. 17, రసిక. 1. 90

మరున్మాల సం. వి. ఆ. స్త్రీ. పృక్క, శాకభేదము. (వృ. వి.)

మరుపని వి. (మరుఁడు + పని) సురతము.

గీ. మంటమిద్దెలవారికి మరుపనులకు, నెలఁతఁ
బాసినవారికి నిదుర చెడియె ..
ఆము. 4. 123.

రగడ. పనసలపైఁ బూఁబనసల్ గనుగొను, పను
పడ్డవి మరుపనులకు నవి మును .
యయా. 4. 26

మరుపిచ్చి వి. (√మరుఁడు) మన్మథావేశము, కామోద్రేకము.

ఉ. నిక్కము రెడ్డిబిడ్డ వని నిన్ మది నమ్మి గృహం
బుఁ జేరి యీ, దిక్కున నున్న శూద్రసుదతిన్
మరుపిచ్చి రమించినాఁడ వి, త్తెక్కలిఅంకు
నాకుఁ గలదే యని ముందలఁ బట్టి యీడ్చి
యీ, రక్కసిదన్నె ..
వేం. పంచ. 4 510.

మరుపృష్ఠము సం. వి. అ. న. ఎడారి, నిర్జలప్రదేశము.

మరుపోరు వి. దే. (మరుఁడు + పోరు) సురతము.

గీ. చెలువ మరుపోరువెనుక సొమ్ములు నలర్చి
చెలు వమరురక్తి నెన్నఁడో కలిసి యుండు
టనుచుఁ దలపోయుచుండుఁ దా నాత్త చంద్రి
కాభిలాషాను గుంభితస్వాంతుఁ డగుచు ...
చంద్రి. 4. 3.

మరుప్రియము సం. వి. అ. పుం. ఉష్ట్రము. ఒంటె (విల్యమ్సు.).

మరుభూరుహము సం. వి. అ. పుం. కరవీరము (వృ. వి.).

మరుమామ వి (మరుఁడు + మామ) చంద్రుఁడు

సీ . . జాబిల్లి మరుమామ చందమామ

గీ. ... అమరుచుండుఁ, గుముదమిత్రుని నామ
ధేయములు సాంబ సాం. ని. దేవ. 10

మరుమావు వి. (√మరుఁడు) చిలుక

రగడ. మావులు దగు మరు మావుల కిరవులు
యయా 4 25

మరులము సం వి. అ పుం. 1 హంస విశేషము 2. ఉదకము (విల్యమ్సు) 3 వ్యాఘ్రాదిఘాతుకజంతువు (వై. ని.)

మరులు – మర్లు² వి. 1 మోహము, వలపు, ప్రేమ, అత్యధికప్రేమ.

కం. పరమపతివ్రత లై సుర, పురములు సాధింప
నున్న పుణ్యస్త్రీ లె, వ్వరు గలరు చూపు
చూతాం, కురశరహతిఁ దిరులు మరులు గొలి
పెద వారిన్. కు. సం 4. 398.

చం. . భువనత్రయ భీకర రాక్షసత్రయిన్, మరులున
ముంప నంపెనో యనన్ దగు నజ్జవరాంధ్ర
ముప్వురన్, బరిణయ మై యమర్త్యులక్రమం
బున వారు సుఖించి రెంతయున్
ఉ. రా. 1. 285

మ. మరు లెచ్చం గడు నొచ్చి నెచ్చెలియ నీమా
పెల్లఁ బ్రోవన్. చంద్రా. 5. 111.
(చంద్రమతి లోహితాస్యునిఁగూర్చి విలపించుట)

ద్వి. మది నీకు నామీఁద మరు లెందుఁ బోయె.
ద్వి. హరిశ్చ. ఉ. 2006 పం

గీ తీరనిప్రేమ లైన, మరు లనఁగఁ జెల్లు
ఆం. భా 1. 136

2. అజ్ఞానము.

సీ మఘవుండు నీకంటె మరు లయ్యె క్రతుతతి
వర్జించి దేవేంద్రుఁ డై వెలింగె .
కు. సం. 2. 164

కం. మరియుదు రెవ్వనిబిడ్డలు, మరు లిఁతిరె కాక
సుతులు మఱి యతిహితులే, పెరిమెను బుట్టిన
పుత్రులు, పెరుగఁగ శత్రులనుశ్రుతులు పెక్కు-
లు వినవే . కుచేల. 1. 69.

3 (త మరళ్) పిశాచము, దయ్యము.

గీ. నీవు నీపోవుదెసఁ బొమ్ము నీకు మాకు, మాట
లేఁటికి ననుచు నమ్మరులుతోఁడు, నచటఁ బ్రేవు
లా దర్భలు నాసనంబు, చేసి తనమానసంబునఁ
జేర్చెఁ గృష్ణు . ఉ హరి. 2 141.

గీ అడియుఁ గా కిరుసంజల నాఁడుమరులు, గొర
గఁ గలువుఁ గా కాతనిఁ గోరి తపము సేసె
దఁట గౌరి నీ కెంత చెల్లపురలో.
కు. సం. 7 869.

4. పిచ్చి, ఉన్మాదము

ఉ మరు లెత్తి తనూజుఁడు పాఱుచున్నవాఁ,
డక్కట వానిఁ బట్టుకొనుఁ డన్న కృపాపరు
లార మ్రొక్కెదవ్ ... దశకు. 6. 159

ఉ. ఎక్కడినుండి వచ్చెనొకో యీ ముదిజంగము
వాని మాయలోఁ, జిక్కి తరాల నుండి
యొక చీమకుఁ బోవఁగనీక దాచు నా, చక్కని
పిండి నగ్గదిమి సర్వము బెట్టఁగఁ బంచె నింక
నే, నెక్కరణిన్ వసింతు మరు లెత్తి వ్యయం
బొనరించు వీనితోన్ .. చెన్న. 2. 51.

జ: మరులుఁ దీఁగ, మరులుకొను, మరులు కొలుపు, మరులుజడ, మరులుమాతంగి, మరులు మెన్మత, మరులుతోఁడు, మరుల్కొను, మరుల్కొలుపు.

మరులుఁదీఁగ వి. (మరులు + తీఁగ) త్రొక్కినతోడనె అజ్ఞానము పుట్టించు నొకానొక యోషధి, భూతకేశము.

ఆ మరులుఁదీఁగ మెట్టి యిరు లన్న నో యని,
యొడుత మిత్రుఁ గాడుపడి పొలంబు, లెల్లఁ
దిరిగి తూర్పు తెల్ల నౌతఱి నొక్క, శూన్య
గహనవాటిఁ జొచ్చి చనుచు ..
ఆము. 6. 12.

మరులుకొ(గొ)ను – మరుల్కొను. అ. క్రి (√మరులు.) 1. వలపుచెందు, మోహము నొందు.

గీ సొలపు వలపును దలకించుచూడ్కిఁ జూచు,
నాటుఁజూపున మరులుకొనంగఁ జూచుఁ, దారి
తారామనోహరు దశవిధావ, లోకనంబుల
మోహవిలోల యగుచు ... కవిరా 2 15

కం అది యెఱిఁగి లాలికల ని, ల్పుద మని పఱ
తెంచి నెచ్చెలులు రత్నవతీ, కదళికలు విన్న
వించిర, మృదులోక్తుల మరులుగొన్న మెలఁ
తలతోడన్ . వరాహ 3 128

గీ ఆసరోజాక్షి లీలావిలాసములకు, మరులు కొని
దానవేంద్రుండు మనసిజాత, మత్త వేదండదో
దూయమానమాన, సాజ్జుఁ డై
దశా 2 318

2. ఆసపడు, ఆసక్తుఁడగు

సీ. బహులదూర్వాశంకఁ బ్రణతదేవ కిరీటమరక
తద్యుతులకై మరులుకొన్న. కాశీ 3 12

వగడ. మరులుకొని చేయఁ డభిమానమును మాన
మును, మఱచియును మానఁ డతి మానమును
జ్ఞానమును ... సీతారా, 3 111.

3. ఉన్మత్తుఁడగు, పిచ్చివాఁడగు.

గీ అద్భుతం శౌర కేళీవనాంతరమున, మదనతా
పాగ్ని వేదన మరులుకొనుచు, జనవరకుమార
మౌళి యాతనివిరాళి, యే మని వచింప ఁతిప
తియే యెఱుంగు . ఇందు. 2 219

మరులుకొ(గొ)లుపు(ల్పు) స. క్రి. (√మరులు
కొను) మోహింపఁజేయు, మోహపెట్టు, వలపిం
పఁజేయు.

గీ. మరులుకొలిపితె గోవింద మందసుతుల
ఆము, 5 67.

గీ అరులు గెలిచిన యంతఃపురేందుముఖుల,
కురులు మరుఁ డనువేఁటకాఁ డురులు సేసి,
మరులుగొలుపంగ తేఁ డయ్యె మనుజవిభుని,
సరులు లేనిద్వక్షంజనశాబకములు
నైష. 3. 90

కం తారు గనుఁగొన్న రాచకు, మారుని సౌందర్య
రేఖ మరులుగొలుపఁగా, మార శరపీడితా
త్మక, తై రాయిడిఁ బడుచు నాలతాంగులు
మదిలోన్ ... వరాహ 4 15.

గీ విరుల్ నామ్చకరణిఁ జల్లు, సరసపుజలంజె
జాణల మరులుకొల్పు . ఆము 2 21.

కం గోఁపయి న్వాలారుం, గోలలఁ బరగించి మరు
లుగొల్పుచు మిగులన్ నీలా. 3. 41.

మరులు(ర్లు)జడ వి. (మరులు – జడ) 1 మరులు
దీఁగ, భూతకేశము (వృ వి) (శ ం)
2 ఉన్మాదమును పుట్టించు (జోగులు మున్నగు
వారి) జడ

సీ కావిగోణంబు లాకాశసన్యాసి కంబళిక పాదకు
నకు మర్లుజడలు

గీ అనెడు సందేహచింతనం బావహిల్ల ఆకస
మునఁ బ్రాఁకెఁ దూర్పున నరుణరుచులు
పి. శకుం 3 201

మరులు(ర్లు)మాతంగి వి (√మరులు) మర్లుఁ దీఁగ,
మదనము (వృ వి.)

సీ జాజికాయయుఁ గురసానియోమము వసచెఁ
గల్వ మర్లుమాతంగి పచ్చ, యెన్నులు.
ప్రబంధ. 640 , అం. భా, 2. 53.

మరులుమ్మెత్త వి మదనము (వృ వి)

గీ మర్లుమాతంగి నాఁగను మరు, లుమ్మెత్త
య నంగ మదనాఖ్య యొనరు ...
అం. భా. 2 59

మరులుతేఁడు వి. (√మరులు) పిశాచవల్లభుఁడు

గీ. నీవు నీపోవుదెసఁ బొమ్ము నీకు మాకు, మాట
లేఁటికి ననుచు నమ్మరులుతేఁడు.
ఉ. హరి. 2 141

మరుల్కొను – మరులుకొను అ క్రి. (√మరులు)
మోహపడు, వలపు జెందు.

సీ. .. ఆద్విజరాజు గురువధూటికి మరుల్కొ
నియె ననఁగ ... విప్ర 2. 72.

చం. కలకల నవ్వుమోవి పలుగంటుల దీఁటుఁ
గుచంబు లొరగా, వెలువడఁ బైఁట వేయు
నెఱవింతగఁ గేరు మరుల్కొనంగ బె, ళ్కులు

గన జూచు తేనిఁగలుంగొని మాటికిఁ గుల్కు
గోటిచి, ముఖ్యలు నొనరించు నవ్వెలఁది
మోహపుఁబ్రాయమువానిఁ జూచినన్.
హంస 1 217.

మరల్కొ (గొ) లుపు (ల్పు) – మరులు కొలుపు (వలపించు, ఆసక్తి నొందించు.)

చం కరువలి వారిమేనులను గౌనులుఁ గీల్జడలుం
దొడల్, నడల్, తలులుఁ గురుల్ మరుల్
కొలుపఁగదా నిపు డెక్కడ సంతరించెనో, శర
శశ మైదుకైదువలజంత యటంచు విరాళి
క్రాఁగి చం రా 3. 99.

సీ పొగడను దగువిధంబులను బెక్కులు గల్లనల
రించి నిను మరులొల్కులుపఁ గలను
విప్ర 3 19

సీ ఇంద్రనీలపుడాలు నేలువర్ణమువాని సిరి మరు
ల్గొలుపుమైచెలువువాని కళా 2 142

మ ఈ, యమరుల్ నీకెదురే జయింపఁ గద
వయ్యా యన్న లేనవ్వుడా, య మరులొల్కు
ల్పుచు వారి వీడ్కొలిపి ..
ఉ రా 1. 78.

మరువంపుమొలకలు వి. బ ధాన్యవిశేషము

సీ మన్మథబాణాలు మరువంపుమొలకలు సన్న
మణింగెలు జున్నుబ్రాలు హ. స. 4 128.

మరువకము నం. విణ. (అ ఆ. అ.) భయంకరమైనది

వి. అ పుం 1. మదనము, వృక్షవిశేషము 2 మరువము (వృ వి.) (అమరకోశము) 3 పెద్దపులి 4. బకవిశేషము, ఓదెకొంగ.

మరువకుఁడు నం. వి అ. పుం రాహువు

మరువము వి. (సం. మరువకః) సువాసనగల యొక జాతిమొక్క.

కం మరువము మొలవఁగఁ దోడనె, పరిమళ ముద
యించినట్లు .. విక్ర 1. 191

రగడ మరువము చెలి నా మరువము లోయను..
యయా. 4 25

ద్వి కలయంగ మరువంబుకల పేర్పరించి, యలవి
మీఱినమల్లియల కంటు లొత్తి
ద్వి పరమ 5 170 పా.

మరువము నం వి అ పుం వృక్షవిశేషము, వాసన గల చిన్న చెట్టు.

మరువలు వి పశురోగవిశేషము

ద్వి మరువలు దిగకుండ మందు వాడి, నేయు
చరణములు నించినతిత్తి.
నవ 1 27 పా 16 పం.

మరువు నం వి. ఉ పుం 1 ఎడారి, నిర్జన ప్రదేశము. నీరులేనిచోటు. 2 పర్వతము. 3 కురువకము, ఎఱ్ఱగోరంట (వృ వి) 4 ఒకానొక దేశము (వై ని.)

మరుసంభవ నం వి ఆ స్త్రీ 1 మహేంద్రవారుణి, పెద్దచేఁదుపుచ్చ (వృ వి) (విల్యమ్సు). 2. ఒకవిధమగు తీఁటకసింద (వృ వి. (వాచ).

మరుసంభవము నం. వి అ పుం ఒకవిధమగు మునగచెట్టు (విల్యమ్సు).

మరూకము నం వి అ పుం. 1. నెమిలి 2. లేడి. 3. కప్ప (వై ని.).

మరూద్భవ నం. వి. ఆ. స్త్రీ 1. ప్రత్తి చెట్టు. 2. ఒకవిధమగుచంద్ర (వృ వి). 3 తీఁటకసింద (వృ వి.). 4 దోస (వృ. వి.) (ఆ. ని).

మరూద్భవము నం. వి అ. పుం. చంద్ర (వృ. వి.) (వై ని).

మరోలి నం. వి ఇ పుం. మకరము, మొసలి. (త్రి. ని).

మర్కటకము నం వి. అ పుం 1 వానరము, కోఁతి. 2. సాలెపురుగు 3. మత్స్యభేదము, ఒకవిధమగుచేఁప 4 ధాన్యభేదము (విల్యమ్సు).

మర్కటతిందుకము నం. వి అ. పుం కాకేందువు, కాకితుమికి (వృ. వి).

మర్కటపిప్పలి నం. వి ఈ. స్త్రీ అపామార్గము, ఉత్తరేను (వృ వి.).

మర్కటము నం. వి. అ పుం 1. కోఁతి, వానరము. (ఈయర్థమునఁ గొన్నిపట్ల మహాద్వివక్షయును

గలదు)

సీ ఫలమూలములు దిని బ్రతుకు మర్కటులకు
మేలోగిరంబులు మెక్కఁ గలిగె ...
ఉ. రా 5 273

2 సాలెపురుగు 3. ఓడెకొంగ, బకవిశేషము 4 రతియందలి బంధవిశేషము. 5. విషవిశేషము. 6. ముద్గభేదము (వృ వి.) 7. తురుష్క మనుగంధద్రవ్యము. న. కవాటబంధనార్థ సూచీవిష్కంభ యంత్రకము (కే ని.)

మర్కటవాసస్సు సం వి స్ న. లూతా సూత్రము, సాలెపురుగుపట్టు (వాచ.)

మర్కటశీర్షము సం. వి అ న హింగులము, ఇంగిలీకము.

మర్కటాస్యము సం విశే. (అ ఆ అ.) కోఁతిముఖమువంటి ముఖముగలది. వి అ న తామ్రము, రాగి.

మర్కటి సం. వి ఈ. స్త్రీ 1. అపామార్గము, ఉత్తరేను (వృ. వి) 2. అజమోద, ఓమము (వృ వి). 3 కరంజము, కానుగు (వృ. వి.).

మర్కటీజాలము సం వి అ న. (ఛంద) లఘు గురువులస్థానమును దెలిసికొనుట కుపయోగించు చక్రము (వాచ).

మర్కటేందువు సం వి ఉ. పుం. పెద్ద తుమికి (వృ. వి.) (విల్యమ్సు)

మర్కము సం. వి అ. పుం. 1. గాలి. 2 మనస్సు. 3 గుదము (వై. ని) 4. దేవదారువు (వృ వి. . 5 అభ్రకము. 6. సర్పము, పాము

మర్కర సం వి. ఆ. స్త్రీ. 1. భాండము, కుండ. 2 సురఁగ, సొరంగము, గుహ. 3. వంధ్యయగు స్త్రీ, గొడ్రాలు. 4. భృంగరాజము, గుంటకలగర (వృ. వి.).

మర్కసము సం. వి. అ. పుం. జగలమునుండి మద్యము తీయఁగా మిగిలిన నిస్సారపు ముద్ద (వై. ని.)

మర్కుడు సం. వి. అ. పుం. 1. బ్రహ్మ. 2. చంద్రుఁడు. 3. సూర్యుఁడు.

విశే (అ ఆ అ) విఘ్నకర్త (కే ని)

మర్కోటపిపీలిక సం వి ఆ స్త్రీ. నల్లని చిన్న చీమ (వై ని.).

మర్గడము వి మలవిసర్జనము

ద్వి మనసిజహారుఁడు లేఁడని పల్కు నధమ,
మనుజులనోళ్లు మా మర్గడంబులకు ..
బస. పు 6 394 పం.

(తావులు అధ్యాహారము)

మర్గించు — మ్రగ్గించు స క్రి నశింపఁ జేయు (ఇట వర్ణవ్యత్యయము)

శా. భర్గుం డంతకవాహినుల్ శరహతిన్ భంజించు
నట్లైమ్మెయిన్, దర్గంగా రథపత్త్రిముల్
విఱుగ వేదండాంకురానీకముల్, నుర్గాడన్
భటకోరకంబు లడఁచన్ నూత్నాశ్వపుష్పౌఘ
ముల్, మర్గింతున్ బరిసైన్య పద్మవనమున్
మద్బాణవర్షంబునన్
కు. సం. 11 604

మర్గు — మరుగు అ. క్రి. ఆసక్తమగు, ఆసగొను

ఉ. మక్కువతోఁ గుమారులకు మర్గుచుఁ దల్లులు
ప్రేముడింపగాఁ, జిక్కఁగఁ జేసి క్రేపులకుఁ జేరిన
యావులు దట్టుముట్టఁగన్ ...
పద్మ. 9 157

మర్చు — మఱచు స క్రి. విస్మరించు, మఱచిపోవు.

ఉ నాపయిఁ బ్రేమ యుంచు సురనాయక మర్చకు
నన్నొకప్పుడున్ ... దశా. 7 158.

మర్జువు సం వి ఉ పుం 1. చాకలివాఁడు, రజకుఁడు. 2 పీరమర్దుఁడు

ఊ స్త్రీ. 1. తుడుచుట, శుద్ధిచేయుట. 2 పవిత్రము చేయుట. 3. చీపురు, సంమార్జని. 4. నదీతీరము 5. శిల, ఱాయి (కే. ని)

మర్తము సం వి అ పుం మర్త్యలోకము, భూమి (కే, ని)

మర్తుఁడు సం. వి. అ పుం మర్త్యుఁడు, నరుఁడు.

మర్త్యము సం. విశే (అ ఆ. అ.) మరణించు స్వభావముగలది, మరణశీలము.

వి అ పుం మనుష్యలోకము, భూలోకము. న. శరీరము, ఒడలు (విల్యమ్సు).

మర్త్యముఖుఁడు సం వి అ. పుం. కిన్నరుఁడు

మర్త్యలోకము సం వి. అ పుం భూలోకము, మనుష్యలోకము (వై ని).

మర్త్యుఁడు సం వి అ పుం మనుష్యుఁడు

మర్దకము సం విణ (అ ఈ అ) 1. నలఁగఁగొట్టునది 2 పీడించునది, రాచునది

వి. అ న 1 నలఁగఁగొట్టుట, పిండిగాఁ జేయుట. 2 రాచుట, ఒడలుపట్టుట, అంగమర్దనము చేయుట

మర్దని సం వి. ఈ స్త్రీ పాదములను రక్షించు కవచము (వై. ని).

మర్దము సం విణ (అ ఆ అ) నలఁగఁగొట్టునది, గుండచేయునది, వి అ పుం 1 పిండిగాఁజేయుట, గుండచేయుట 2 కఠిన మైనదెబ్బ, గట్టిదెబ్బ 3. వైరాగ్యము (వై. ని.

మర్దలము సం వి అ పుం వాద్యవిశేషము, మద్దెల

మర్దించు సం స క్రి మర్దనముచేయు, నూఱు.

మ మతికాలుష్య మడంచి యింద్రియములన్
మర్దించి కామారిశ, త్రుతతిం ద్రుంచి...
మార్క 3 147.

(ఇట జయించు అని భావము)

మర్దితము సం. విణ. (అ ఆ అ) 1. నలఁగఁగొట్టఁబడినది, గుండగాఁ జేయఁబడినది, 2. రాచఁబడినది రుద్దఁబడినది 3. చేర్చికట్టఁబడినది, గ్రుచ్చఁబడినది.

మర్నాఁడు—మఱునాఁడు వి (√మఱు^{2}) పరదినము, మఱుసటిదినము

ద్వి. అమ్మని పూజింప నారాత్రి యందు నెమ్మి
దీపింపఁగ నిల్చి మర్నాఁడు, ఘన నిష్ఠ సంధ్యాది
కర్మముల్ దీర్చి..
రం. రా అయో 120 పొ 20 పం.

మర్మకీలుఁడు సం. వి. అ పుం. భర్త (విల్యమ్సు.).

మర్మత్రము సం వి. అ. న కవచము

మర్మభేదనము సం వి అ పుం బాణము, అమ్ము (వై. ని).

మర్మభేది సం వి న్. పుం. బాణము అమ్ము

మర్మము సం వి న్. న 1 జీవస్థానము. ఆయువుపట్టు, మెత్తనిచోటు 2 అవయవముల సంధి. 3 గూఢార్థము, తాత్పర్యము 4 రహస్యము

మర్మర సం వి ఆ. స్త్రీ భత్స్యభేదము (వై ని).

మర్మరము సం. విణ (అ ఆ అ) ధ్వనిచేయునది వి అ పుం ఆకులు బట్టలు మొ వానిధ్వని

మర్మరి సం వి. ఈ స్త్రీ 1. ఒక జాతి దేవదారు వృక్షము 2. పసుపు

మర్మరీకము సం వి. అ పుం. 1 అగ్ని. 2. డేగ (కే. ని .

మర్మరీకుఁడు సం వి. అ. పుం 1. నిస్స్వుఁడు, దరిద్రుఁడు. 2 దుర్మార్గుఁడు, దుష్టజనుఁడు. (విల్యమ్సు, 3 క్రూరుఁడు (కే. ని)

మర్మస్పృక్కు సం—మర్మస్పృశము.

మర్మస్పృశము సం విణ. (శ్) మర్మము తాఁకునది, హింసించునది (మాట మొ)

మర్మావరణము సం. వి. అ. న. శరీరమును రక్షించునది. కవచము (విల్యమ్సు)

మర్మావిధము సం. విణ. (ధ్) హృదయ మర్మములఁ బొడుచునది (బాణము మొ).

మర్య సం. వి. ఆ స్త్రీ మర్యాద, హద్దు. (కల్ప).

మర్యాద సం వి ఆ స్త్రీ 1. పొలిమేర, సీమ. 2. సముద్రతీరము, ఒడ్డు. 3. హద్దుగుర్తుఱాయి. సరిహద్దుఱాయి 4 నీతియొక్క కట్టుపాటు, నీతిపద్ధతి 5 పద్ధతి, న్యాయ మార్గమం దుండుట 6. ఒప్పుదల, ఒడంబడిక 7. ఆత్మయందు మనస్సును స్థిరముగా నుంచుట. 8 సన్మానము, గౌరవము.

శా. ఆదిన్ శ్రీసతికొప్పుపైఁ దనువుపై నంసో
త్తరీయంబుపైఁ, బాదాబ్జంబులపైఁ గపోల
తటిపైఁ బాలిండ్లపై నూత్నమ, ర్యాదన్
జెందుకరంబు క్రిం దగుట మీఁ దై నాకరం
బుంట మేల్, గాదే రాజ్యము గీజ్యమున్ సత

తమే కాయంబు నాపాయమే.
భాగ. 8 592.

3 విధము, పోలిక.

మ. ఘను లాత్మీయతమోనివృత్తికొఱకై గౌరీశు
మర్యాద నె, వ్వనిపాదాంబుజతోయమందు
మునుఁగన్ వాంఛింతురు...
భాగ 10 పూ. 1708.

సీ పచ్చకప్పుఁ బుఁగుప్పలు నింగియంగడి నించు
మర్యాద రాయంచ లెల్ల, గుంపు గూడిన గతి
గొప్పగంద పుఁబప్పలు విప్పుగా నుంచు పగిది. .
ఘటికా 2 145

సీ వెలయ హరిశ్చంద్రువిధమున నలునివీఁకను
బురుకుత్సు చొప్పునఁ బురూరవుని లీల సగరు
లాగునఁ గార్తవీర్యుమర్యాదను గయు క్రియ
నంబరీషు, మతమున...
హంస 1 42.

మర్యాధాగిరి సం. వి ఇ పుం సరిహద్దు కొండ, కుల
పర్వతములలో నొకటి.

మర్యాదాచలము సం వి అ. పుం. -మర్యాదాగిరి

మర్లు¹—మరలు అ. క్రి. మళ్లు, వెనుకఁ దిరుగు.

సీ అవల మాటాడువా రదిరిపాటున మర్లి
యొఱపు వీక్షించి నివ్వెఱబడంగ
కువల 2. 29.

మ కొలు వౌ డిగ్గున గద్దె డిగ్గు వని కేఁగు న్మర్లు
గేహ బులోఁ, దలిరుంబాన్పున మర్లునంబొరలు
దశా. 7.71.

జ, మర్లుఁబాము.

మర్లు²—మరులు వి వలపు, మోహము

మ గేహంబులోఁ, దలిరుం బాన్పున మర్లునం
బొరలు .. దశా. 7. 71.

జః మర్లుకొను

మర్లు³ వి. వైపు, ప్రక్క.

చం. చిలుకలు గోయిలల్ చెవులు చిందర వందర
సేయ నూరెలన్, మలయసమీరమున్ వెనుక
మర్లున నుల్కిపడం బయింబడన్, గళవళ మంది
చుట్టుకొనెఁ గఁతునిమంతి యటంచు నాత్మ
లోన్. సారంగ 2 155.

మర్లుఁబాము వి (మర్లు¹+పాము) మనుదిండి, ఒక
విధమగు పాము (శ గ)

మర్లుకొను—మరులుకొను స క్రి (√మర్లు²) వలచు,
మోహించు

సీ కోడెకాండ్రను మర్లుకొని విభుఁ గికురించి
తిరిగెడుబోంట్ల నేమంక కూడు
ఉ హరిశ్చ 4 18.

మర్వు — మఱువు వి చాటు, ఓము

ఉ. కీశులు భీతిఁబొంది తమకించుచు రాఘవు మర్వు
సొచ్చినన్ .. భా. రా యు 1440

చం వినుతనంపు వంగడపు వెన్నెలరాయని మర్వు
సేరనన్ ... అచ్చ రా యు. 233.

మ . దివిజుల్ భంగించినన్ దైత్యులా, తురు
లై మున్ భృగుపత్నిమర్వు సొరనెంతో కూర్మి
నకాంతయున్. ఉ. రా. 6. 334.

మర్శనము సం. వి. అ. న 1 రాచుట, రుద్దుట.
2. పరీక్షించుట, పరిశీలించుట 3 ఆలోచన.
4. సలహా, ఉపదేశము. 5 తొలఁగించుట, తుడిచి
వేయుట 6 వివరించుట, విప్పి చెప్పుట

మర్శము సం వి అ పుం 1. ఆలోచన, యోచన
2. సలహా, ఉపదేశము, ఆలోచన చెప్పుట 3 తు
మ్ములు గలిగించు మందు (వైద్యము.)

మర్షణము సం వి. అ న. సహనము, ఓర్పు

మర్షము సం. వి. అ పుం. సహనము, ఓర్పు.

మర్షి సం విశ (న్.జీ.న్.) సహనము గలవాఁడు
ఓర్పు గలవాఁడు, సహించువాఁడు.

మర్షితము సం. విశ. (అ. ఆ అ.) 1 ఓర్చుకొనఁ
బడినది సహింపబడినది. 2. క్షమింపఁ బడినది,
మన్నింపఁబడినది
వి అ న సహనము, ఓర్పు

మఱ ఁ 1 మర్మము, గుట్టు

కం ఏమగువ పట్టుకొనెనో, యేమిటికిఁ దెచ్చెనో
యి దెక్కడిపాటో, యేమో యెఱుఁగఁడు

మది మఱ, తామసి యనువిద్య తొలుతఁ దనుఁ
బొందుటయున్ ... ఉ. హరి. 5. 195.
(ప్రాఁతప్రతి పా. వావిళ్ల పా. 'మఱిమఱి'
వీరేశ పా)

2. అఱమఱ, భేదము.

మ. మఱ లేకర్థుల దాసులన్ సుజనులన్ మన్నిం
పుదే పైదలీ ... భాగ. 8. 467.

3. దైన్యము, దుఃఖము. (చూ. మఱగొను.)

జ. మఱగొను.

మఱఁదలు వి. స్త్రీ. (మఱఁది + ఆలు, పు. మఱఁదండ్రు) 1. తమ్ముని భార్య.

గీ. మఱఁదలికి నాపడి లోలమతిఁ జరించి ...
దశకు. 11. 134

వ. మఱియు నత్యంతశోకార్ణవంబున మునింగిన
తల్లిని మఱదండ్రను నాశ్వాసించి ..
భార. ఆది. 4. 217.

ఉ. లెమ్ము సురేంద్ర నీవలన లే దొకతప్పును
నీమఱంద లీ, కొమ్మ వదాన్యభూరుహము
గోరినఁ దెచ్చితిఁ గాని ... పారి. 5. 39.

2. భార్య చెలియలు.

3. మగని చెలియలు.

సీ. ... జాయాపతులకు ... మఱఁద లంచనఁగను
మంద్రుత దనుజులు ... ఆం. భా. 2. 114.
(రెండు, మూఁడర్థములకు నిదియే యుదాహరణము.)

4. తనకంటె చిన్నదగు మేనత్త కూఁతురు; తనకంటె చిన్నదగు మేనమామ కూఁతురు (శ. ర.).

మఱఁది వి. చెల్లెలి మగఁడు.

కం. చెలియలు మఱందియుమని, మ్ముల నింద్ర
ప్రస్థనగరమున వభిమతబం, ధుల యొద్ద నున్న
వారని ... భార. ఆది. 8. 214.

గీ. తనదు సామ్రాజ్యమహిమకుఁ దగినయట్ల, మఱి
మఱి సకలవస్తు సంపదలు వెలయ, మఱఁదికి
విశేషగతిని సన్మానగరిమఁ, జాల నొనరించె
నప్పు డా జనవరుండు ... ఇందు. 6. 73.

2. భార్య తమ్ముఁడు, స్యాలకుఁడు.

కం. అని పలికి వాలుటమ్ములు, తనువున నినుచు
టయుఁ గలఁగి ధైర్యము మానం, బున వీటిం
బోవఁ బాఱెను, జననాయక నీమఱంది సరి
వారు నగన్. భార. ద్రో. 1. 363.

కం. వాలిక మెఱుఁగుఁదూపులు, నాళీకోదరుని
మఱఁది నవి దైత్యులమైఁ, గీలించె ...
హర. 7. 160, ఆము. 1. 13.

3. మగని తమ్ముఁడు.

సీ. మధుకైటభారాతి మఱఁది తమ్ముని పిల్చి
పనిగొంట నీకుఁ బ్రాభవము గాదె ...
నైష. 3. 126.

ఉ. అంబుజగంధి యయ్యెడ మహర్షుల పత్నులఁ
గంచు కొన్ని హే, మాంబర రత్నభూషణ
చయంబులు గైకొని యమ్మఱంధియున్, వెం
బడి నెక్కఁగా రథము వేడుక నెక్కె చిరత్న
రత్నపీ, ఠంబుల నుండె ...
ఉ. రా. 6. 232.

4. మేనత్త కొడుకు.

చం. ...శరతాడన పీడితు లైరి నీమఱం, దులు నమ
రాపగా తనయుతోడి రణంబునకున్ దిశాధినా,
ధులు నఱుమంగఁ జాలరు ...
భార, భీష్మ. 2. 6., భార. ద్రో. 4. 141.

5 మేనమామ కొడుకు.

సీ. శ్రీమన్మహా గుణస్తోమాభిరాముఁ డై తేజరి
ల్లెడు ధర్మరాజునకును, దమ మఱంది గిరీంద్ర
ధరుఁడు దండంబు గావించి చేయం గల విన్నప
ములు ... భాను. 4. 10.

6. పరియాచకపువావి, సరసోక్తు లాడుటకై కల్పితమైన వరుస.

చం. మఱఁది యటంచు బావ యని మామ యటం
చును వల్లుఁ డంచు నం, దఱకును నన్నివావు
లిడి ... దశా. 2. 366.

జ మఱఁదలు.

మఱక¹ వి పాలు విడిచిన యాఁడు మేకపిల్ల

చ. కఱ వరుదెంచినన్ ఘటము గర్భమునం గల
సత్త్వ వంతయున్, దఱుఁగక యమ్మి మేకఁ
గొన దానికిఁ జిల్లలు రెండు గల్గిన, మ్మఱకలు
రెంటికిం గలుగు మానుగ దూడలు నాల్గు వాని
కి, ట్లఱిమఱి నెన్న నెన్మిదిఁ బదాఱును
ముప్పది రెఁడుఁ బుట్టఁగన్ ...
నా. పంచ 5 11.

మఱక² వి. డాగు, కఱ.

సీ. దొడ్డపుట్టంబుఁ దొత్తుకుఁ గట్టఁబెట్టిననవి పేఁడ
మఱకల కగ్గపఱుచు ..., రామలిం. 34

మఱకువ వి. (√మఱచే) అజ్ఞానము, తెలివిలేమి.

కం ఎఱు కని యెఱుఁగక నిన్నున్, మఱకువ నెదిరి
తిని దీని మఱపుము నన్నుం, గఱకంఠా
క్షమియింపుము .. భా౦ అం. 1. 327.

చం. మఱకువఁ గత్తిరించి మదమానములం జుఱ
వుచ్చి మెచ్చు జాఁ, గఱగొని
ఉ. హరి. 4. 87.

2 విస్మృతి, పరాకు

సీ. .. మరపు, మఱకువ యనంగ విస్మృతి పరగు
చుండు ... అం భా. 1. 137.

మఱగొను అ. క్రి (మఱ + కొను) దైన్యము
నందు

చం. ఇది దగ దంచు నడ్డుపడు నింతకు నేరక సభ్యు
లందఱున్, మది మఱగొన్న యట్టి యెడ
మానినికిన్ దనుఁ దాన కాచికో, లోదవిన
భార. ఉద్యో 1 348.

శ్లో. కార్పణ్యాదేవ సహితా స్తత్ర భూ పానాశక్ను
వన్ప్రతివక్తుమ్ సభాయామ్
సం. భార. ఉద్యో. 29. 40.

మఱచే స. క్రి. 1. విస్మరించు, తలంపకుండు

కం. ఎఱుఁగమి చీకటి నీపె, ద్దటికంబు దలంప
నేమితప్పు గలిగినన్, మఱచి దయఁ జూడు మి
ట్లం, దఱు నీకుం బనులు సేయఁ దగుదురు
వీరల్ .. భార విరా. 5. 357.

కం. రాచసిరి యుండియును మది, యాచవికిం
బొందు నాకు హరికి నిచటిజా, ల్యాచరణము
పై మక్కువ, యే చందంబును మఱవ నెన్న
ఁడు రామిన్ .. హరి ఉ. 2 78.

గీ తపసిరూపుఁ బ్రోల్లకుఁ దవిలి రాఁగ మాకుఁ
బొసఁగదు పొమ్ము మఱాకరమ్ము ..
అచ్చ. రా కిష్కిం 54.

(మఱాక - మఱవక.)

ఉ నీ, బాంధవ మెల్లబ్రొద్దుఁ దలఁపందగు
నాత్మ మఱాకు మింకఁ గి, ష్కింధకుఁ
బొమ్ము భానుసుత ...
భా. రా. యు. 1770.

(మఱాకుము - మఱవకుము.)

2 మాను, విడుచు

గీ మధుమదోన్మత్తలై యల్క మఱచి సఖులు,
సూరెలకుఁ దాఁటఁ బతులపై సోలునట్టి, చేడి
యల మన్మథుఁడు వెట్టి చెఱకువింట, నేసె
నుమ్మెత్తవిరులచే నేసరేఁగి ..
కవిక 4 166

గీ. మగువకనుదమ్ము లరమోడ్పు మఱవ వయ్యె.
వసు 3 110

అ క్రి ప్రమాదము నొందు, పొరపడు.

కం. గుఱుకొని కార్యాకార్యము, లెఱుఁగక దుశ్చ
రితుఁ డై యహితుఁ డగు నేనిన్, మఱపక
గురు నైనను జను, లెఱుఁగఁగ శాసించునది
మహీశుఁడు బుద్ధిన్ ..
భార ఆది 6. 102.

కం. మానుషశక్తి జయింపఁగ, రాని మహావీరులైన
రణశూరు లపై, దీనిఁ బ్రయోగింపుము బల,
హీనులపై మఱచియైన నేయకు మధిపా ..
విక్ర. 2. 38.

జ. మఱకువ, మఱపించు, మఱపు.

మఱపించే స క్రి. (√మఱచు.) 1. మఱచు నట్లు
చేయు, విస్మరింపఁజేయు

ఉ అంతట నద్భుతంబు గరుడాగమనంబు నిరాకృ

శాహితా, త్యంతసమార్జితోర్జిత జయాభ్యు
దయం బయి భీష్మపాతనం, క్రాంతఘనవ్యథన్
నెఱయఁగా మఱపింపఁ బునర్మహాజివి, క్రాంతి
కుపక్రమించు విభుఁ గాంచి దినేశ సుతాదు
లుబ్బుచున్ . రాఘవ 4 137

సీ పట్టి చెప్పుదు రతిప్రాణేశమంత్రముల్ మఱ
పింతు మఱి యన్యమంత్రకలన .
చంద్రా 2 82

సీ కందర్పు మఱపించి యిందుని నిందించి నలకూ
బరు హసించి నలుని మించి ...
కళా 1 66.

(ఇట అతిశయించి అని భావము)

2. భ్రాంతి నొందించు, భ్రమింపఁజేయు.

సీ మగలతో నిద్రించు మగువల మఱపించి మగ
చెయ్వు లొనరింప మదిఁ దలఁచు
నీలా 1 76

మఱపు వి. (√మఱచు) 1. విస్మృతి

కం. పతిఁ జూచి రతి నిజాంత, ర్గతఖేదం బెఱమి
మఱపుగా నిడి శాలో, చితవచనాంతరముల
నుర, పతి గడువెస నిన్ను నేమిపని రాఁ బని
చెన్ ... కు. సం 4. 418

గీ. తమకమును సిగ్గుఁ దమలోనఁ దడఁబడఁగ,
మఱపుఁ జెయ్వులుఁ దమలోన మాఱు
మలయ ... విక్ర 1 122.

సీ. పిఱికితనంబును గుఱి దప్పి చనుటయు వెఱ
పును మఱపును గొఱకొఱయును ...

గీ ... ఎఱ్యెడ నెఱుఁగఁ డతఁడు ..
అచ్చ. రా. బాల. 45., ఆం భా 1. 127

2. పారవశ్యము, ఒడలెఱుంగమి, మత్తత

సీ మఱపు మున్నీటిలో మానంబు లూటాడ బిగి
యారుకౌఁగిట బెరయువారు ..
ఉ హరి 5 78.

సీ. తనపదంబునఁ జేర దనుచు వెల్వెలఁ బోవుఁ
జెఱఁగు ముట్ట దనుచుఁ జెందు మఱపు . .
చంద్రి 1. 65.

శా భీతుం డై తమతండ్రి మాజనకునిన్ భిక్షించి
నన్ దన్ను నం, రక్షింపం దువవింత యై మఱ
పుతో రాజప్రసూనాకృతి, వ్రతోరాజతనూ
జతో సుగుణతో నాతో సమం బాడెడిన్.
భాగ. 9. 521.

3. మూర్ఛ

ద్వి మనుజేంద్రతనయుఁ డా మఱపటు దెలిసి,
మునివరుల్ దీవింప మొగి డవ్వు లలరఁ, తన
రఁగ విలుగుణధ్వని చేసి నిలిచి ...
రం రా ఉ 146 పు. 18 పం.

ద్వి అమ్మేఘనాదుండు నతనిమర్మముల, నమ్ములఁ
గీలించి యతని సూతుండు, మాతలినొగలపై
మఱపుతో నొరఁగ, నాతేరు విఱుగంగ నలు
గతో నేసె
రం రా. ఉ. 79 పు. 5 పం

4. ప్రమాదము, పొరపాటు

సీ. .. తేరు విఱిగెనో సూతుండు వడియెనో
యేమఱి యలసత నెదిరి సరకు, సేయమి మఱ
పాటునఁ జెందెనో హీనాత్ముఁ డైన ధృష్టద్యు
మ్నుఁ డతనిఁ జంపె ... భార. ద్రో 1 80

శ్లో రథః పర్యపత ద్వాస్య ధను ర్వా శీర్య తాస్య
తం, ప్రమత్తో వా భవద్ద్రోణో యథా మృత్యు
ముపేయివాన్ ..
సం. భార. ద్రో 9. 2.

5 అజ్ఞానము

ఉ . నీ, ప్రేమకు వచ్చు దాసులకుఁ గ్రించు
తనంబున నెగ్గు సేసితిన్, నామఱపున్ సహింపు
మట నారకుఁ డైన మనంబులో భవ, న్నామ
ము చింత సేసిన ననంతసుఖస్థితి నొందకుండునే
భాగ 9. 116.

గీ. సగము గొఱికినయాకును సఖులు పిలువ, సగ
మొసఁగు నుత్తరముఁ దెల్పి సగము మఱపు,
సగము నయి చింతచే సగ మగుచు నరిగె ...
మనుచ. 3 66.

న క్రి. ప్రమాదపఱుచు పొరపెట్టు.

కం. నను మఱపి యెందుఁ బోయితి, గనుఁగొంటిని
బట్టువడితి కైతవ మిటు నే, నినుఁ బోనిత్తు నె
యనుచును, దవమదిఁ బలుకు గతిఁ గొంతతడ
వీక్షించెన్ . హరి. ఉ 7 129.

మఱలు స. క్రి 1 వెనుకకుఁ దిరుగు, వెనుక మొగమగు

ద్వి మఱలు కెంజడలును మణికుండలములుఁ,
జిఱుగజ్జె మొలనూలు సింగినాదంబు ...
ద్వి హరిశ్చ ఉ 129 పం

గీ మొఱలు పెట్టుచు శరనిధి మఱలి మఱలి,
కాంచుచో దశా 1 180.

2. నివర్తిలు, వెనుకకువచ్చు

శా... విక్రమకళా సంలబ్ధతత్ప్రియసీ,సంధా సిద్ధిఁ
గృతార్థుఁ డై మఱలె నిచ్చన్ వేశ్యలు ప్రాం
గఁగన్. పారి 5 41

మఱి[1] అవ్య 1 పిమ్మట, అనంతరము.

గీ. ఇప్పురంబున బ్రాహ్మణుం డింధనార్థ, మేఁగి
మున్న యావృక్షంబు నెక్కి దాని, తోన దగ్ధుఁ
డై మఱి దానితోన లబ్ధ, జీవుఁ డై వచ్చి జను
లకుఁ జెప్పె దీని ... భార. ఆది. 6 193.

సీ. ఎవ్వరో యెఱుఁగ నిన్నెఱిఁగించి మఱి వర మి
మ్మంటి దానికి నెలమి నగుచు.
భార అను 1. 351.

సీ. మఱి కొండవీ డెక్కి మార్కొని నలిమైనయల
కసవాపాత్రు నంటి రాఁజె .
మనుచ 1. 37.

2 పునరర్థకము, వెండియు, ఇంకను.
(కొన్ని యెడల సముచ్చయార్థకముతోఁ గూడి
యుండును, దీని ద్విరుక్తరూపములు మఱిమఱి
మఱిన్మఱి)

చం. ... ఓ దివిజశంభశి యిం కిటఁ బట్టి నీకు మీ,
యనిమిషరాజుపాదముల యానసుమీ మఱి
యేమివల్కినన్. నైష. 3. 144.

కం. విడువక మీగానము పొగ్గ, సిడుటయు మఱి
పాడుఁ డనుట యెగ్గే ... ఆము. 5. 58

శా. ధేనుగ్రాసము మాన్ప దోస మని సందేహించి
నన్ సత్య మెం, తే నష్టం బగు నైన నేమిఁ
మఱియున్ విత్తంగ యామంబులో, నొ నన్న
న్ మును లెల్ల మిక్కిలియు నేఁ డాఁకొందురు.
వరాహ. 10. 39

మ ధన మార్జింపుదు నార్జితం బయినతద్ద్రవ్యంబు
జేంబుచేఁ, గొనసాగింపుదు వడ్డి వాసివలవన్
గూర్తున్ మఱిం గొంత . ప్రబోధ 4 33.

వ ఈ దేవరకు మఱియు నొక్క దీపంబున కిచ్చిన
గొఱియలు 55 వీనిం జేకొని .
ద. శా. 4 677..

(ఈ క్రిందిప్రయోగమున లఘురేఫయుక్తమై కన్పడుచున్నది)

ఆ మరియు నొక్కసాల మిరుగేలఁ బెఱికియు,
దీనఁ దెగితి వంచుఁ దిగిచి వైవ, నలిగి యేడు
శల్లములఁ ద్రుంచి ..
భా రా అర 1. 240.

(శ ర పా. మఁల ముద్రి. పా.)

3. నిశ్చయముగా.

కం. నాకు మఱి నీవు పతివి గు, ణాకర యిజ్జన్మ
మున మహాస్నేహమునన్ ..
భార. ఆది. 6. 193.

సీ. అతివయానముఁ గాంచి యప్రియస్థితి నున్న
యది గాదె మఱి రాజహంసకులము ..
కవిరా 3 93

4. ఇదిగాక.

చం. జననుత సర్వధర్మవులు సర్వజగత్పరివర్తన
క్రమం, బును మఱి సర్వవంశములఁ బుట్టిన
మార్గము నీవ నిక్కువం, బనఘ యెఱుంగు
దున్నతగుణాఢ్యుఁడవున్ భరతాన్వయాపలం
బనుఁడవు నీవ .. భార. ఆది. 4 219.

గీ. తాను గర్భభరాలసత్వంబుకతనఁ, జేయఁ
జాలదు మఱి వేఱ చెప్ప నేల ...
కాశీ. 4, 212. కళా 3. 53.

5 తడవ, పర్యాయము

(ఈ యర్థమున నేకార్థకశబ్దపూర్వముగానే ప్రయోగము గనఁబడుచున్నది).

కం. ఆగన యొక్కొక్కమఱి యు, త్తుంగమణి
స్తంభయష్టితో నొత్తగిలున్
కాశీ 4 209.

ఉ. సర్గమె నర్తు బ్రహ్మ యన సత్కృపఁ జేతు
జనార్దనుండు నా, భర్గుఁ డనంగఁ గ్రమ్మఱఁగఁ
జావణ సేయుచు విజ్జగంబు నై, సర్గికలీల
నొక్కమఱి సౌఖ్యము నొందుదు కేవలంబు
దో, సర్గవిభూషణీ కృతరథాంగ నినుం గొని
యాడ నేర్తునే పార 9 26 అ మ క
5. 263 పా 4, పం

6 అట్లుకానిచో, [illegible] మున

ఉ దానవులైన నేమి మఱి దైత్యసమూహము
లైన నేమి భాగ 10 ఉ 155

7 పూర్వోత్తరవాక్యార్థములకుఁ గల భేదమును దెల్పును

కం. మఱచినఁ దలపింపఁగ నగు, నెఱుఁగనినాఁ
డెల్లపాటు నెఱిఁగింప నగున్, మఱి యెఱిఁగి
యెఱుఁగ నొల్లని, కఱటిం దెలుపఁగఁ గమల
గర్భుని వశమే . భాగ ఆది 4 71

కం. వర్గత్రయపరత ముహు, స్స్వర్గత్వాత్మమధ్య మాధ్వ
జంఘాలకతా, దుర్గతియు నొల్ల మఱి యవ,
వర్గదుఁ డేవే ల్పెఱిఁగి వాని భజింతున్.
ఆము 2 82.

8 మఱిమఱి, పలుమాఱు.

కం. స్నేహార్ద్రహృదయయై యతి, సాహస కృత్య
ములు మాన్ప సమకొల్పుటకై, యూహాపోహ
విచారస, మాహితగతిఁ దల్లి సుతుని మఱి
బోధించున్ .. కాశీ. 4. 89.

9 అన్యము, వేఱు

ఉ మామిడిమంత్రిఁ బోల మఱి మంత్రులు లేరు
వసుంధరాస్థలిన్ ... నైష 1 24.

వ ద్రోణుం డొక్క బాణం బభిమంత్రించి దృష్టి
ముష్టి సౌష్ఠవంబు లొప్ప నక్కందుకంబు నాఁట
నేసి దానిపుంఖంబు మఱియొకబాణంబున
నేసి . భా ఆది 5 211

కం మీవంటి భాగవతులం, బావనులఁగఁ జేయరేని
మఱి గతి యేది, మావంటివారి కిల
ఉము 6 55.

10 అట్లు, ఆవిధమున

కం ఆతనువుల వేరు గదా, నాతులు వరికింపఁ గలిగి
నన్ వగఁ దివ్య, గ్జాతికి నిజాతికిఁ గల, యాతి
వ్రత గలదె యెఱుఁగ కిట్లే లంటెన్
ఆము 5 42.

11 కొన్నియెడల నర్థవిశేషము లేకయే వాక్యాలంకారముగాఁ బ్రయోగింపఁబడును

చం నుతజలపూరితంబు లగ నూతుల నూఱిటికంటె
సూనృత, వ్రత యొక బావి మేలు మఱి
బావులు నూఱిటికంటె నొక్కస, త్క్రతువు
వదిమేలు . భా ఆది 4 93.

సీ మఱి జరాసుతునికై మధురం డించుటఁ జేసి వర
వర్గదుర్గముల్ బలిమిఁ గొనఁగ
పారి 1 17 భాగ ఆది. 3 159.

మఱి² — **మఱ్ఱి** వి వటవృక్షము, మఱ్ఱిచెట్టు

కం తాతయుఁ దండ్రియు నగ, భ్రాతయునుం
దాను భువనభాసురకృతిని, ర్మాతలు పిల్లల
మఱిపి, ఖ్యాతునిఁ బినవీరుఁ బోలఁ గలరే
సుకవుల్ శై భా 1 21.

మఱిగ వి (క. మంగె.) జాచిప్ప, పులుసు మున్నగునవి వండుట కుపయోగించు జాతితోఁ జేసిన పాత్రము.

(జొత్త పెలవలె బలపపు జాతితోఁ జేసిన పాత్రము. శ ర)

మఱిన్మఱి — **మఱిమఱి** అవ్య. అత్యంతము, మిక్కిలి.

ఉ. రాజకుమారశేఖరుఁడు ... ప్రత్యహము న్జరి
యింపుచుండె నీ, రేజదళాక్షి నెంతయు మఱి
న్మఱి నెమ్మదిలోన నెన్నుచున్ ...
ఇందు 2 213.

కం సరియె కద పిఱుదుబరువునఁ, దరుణినడక

మంద మగుట తరువాత మఱిన్, మఱి విట్టు వీఁగుకుచకచ, భరమునఁ జెలి దాళి యుంట ప్రౌఢిమ మె కదా ...   ముకుంద. 2· 74

మఱిమఱి — మఱిన్మఱి అవ్య. 1. మఱియు మఱియు పౌనఃపున్యముగ (శ. ర)
2. అత్యంతము

కం. .... ప్రాణముకన్నను. మానం బధికం బటంచు
మఱి మఱి ఃభుక్య, ల్యూనాథ పల్క వినవే
భల్లా. 5. ఆ. (శ ర)

మఱు¹ విశే (వృత్తియందుఁ బూర్వపద మగు మాఱు శబ్దమునకు వికల్పముగా ఆదేశమై వచ్చు రూపము) 1 అన్యము, వేఱొకటి

గీ గంధవస్తువులు గొన్నట్టివాఁడు, వినుము
మఱుపుట్టువునఁ జుంచుతనము నొందు .
భార. అను 4. 267.

గీ. అతని మఱుమేన నైన నీప్రతిన దప్పు, కుండ
వరియింపవచ్చు నీ కుచితవిధిని ...
కళా 6. 56.

2 ప్రతి, బదులు

కం. అని పలుకుచున్న నృపవరు, దనునకు మఱు
మాట యీక.   భార. ఆది 7 76.

సీ .. ర మ్మనుచును గడఁకఁ బిల్వ, మఱుమాట
లాడదో మఱి చూడకుండునో చనుఁగవఁ గప్పు
నో చాలు ననుచు ...   భాగ. 8 320.

వి (వృత్తియందు ఉత్తరపద మగుమాఱుశబ్దమునకు వికల్పముగా ఆదేశమై వచ్చు రూపము) తడవ, పర్యాయము
(చూ. పలుమఱు, వేమఱు.)
జ మఱుగుజ్జు, మఱుమాట, మఱుప్రోఁత.

మఱు² విశే (వృత్తియందు పూర్వపద మైన మరున శబ్దమునకు వికల్పముగా ఆదేశమై వచ్చురూపము.) అనంతరము, పిమ్మటిది. (చూ. మఱునాఁడు.)
జ, మఱునాఁడు, మఱుమేమ.

మఱు³ వి. వృత్తియందు పూర్వపద మైన మఱుగు శబ్దమునకు వికల్పముగా ఆదేశ మగురూపము (చూ. మఱుపడు).

మఱుఁగిడు స. క్రి. (మఱుఁగు + ఇడు) దాఁచు, గోపనముచేయు.

కం కొంత మఱుఁగిడక కలిగిన, యంతయు నిక్క
ముగఁ జెప్పఁ డనుటయు వారల్
కళా 6 160.

మఱుఁగు—మఱువు అ క్రి (త మఱె) చాటగు, తిరోహితమగు, దాఁగు (శ. ర)

ద్వి. ఒఱుఁగుజింకలును బిట్టొఱలుమన్నెళ్లు, మఱుఁ
గు గవయములు మడియు నేఁదులును.
ద్వి. హరిశ్చ పూ 606 పం.

మధురగతి రగడ. వరువపువనకా సరు వని దిరుగుచుఁ
గురివెందలపొద గుఱు వని మఱుఁగుచు...
ప్రబంధ 253.

2 (శ మఱుగు) నీళ్లు, మొ. సలసలకాఁగు.
(వ్యవ) నూనె మఱిగినది
3. సంతాపించు, మిక్కిలి దుఃఖించు.

సీ. ఇమ్మేని కక్కట యిట్టిది సేసెనే మాయ దైవం
బని మఱుఁగువారు.   భార. విరా 2 146.

ద్వి. అఱిముఱిఁ గోపించి యాధర్మశీల, మఱుఁ
గుచు శపియించె మఱచితే తొల్లి...
రం. రా. యు. 322 పా. 23 పం.

కం అఱువదివే లబ్దంబులు, నెఱయఁగ మని సుతులఁ
గనని నెవ్వగ చేతన్, మఱుఁగుచు జర మేనం గ్రి,
క్కఱియఁగఁ దఱి దప్పి సుతుల నిట్లేఁ గంటిన్.
బా. రా. బాల. 185, కు సం 5. 580.

వి. 1. బాటు, వ్యవధానము

చం అవికయుఁ బట్టుపుట్టముచెఱంగు మఱుంగయి
యున్కిఁ జేసి,   నైష. 6. 131.

కం. జడనిధి యను తెరమఱుఁ గటు, వెడలి నిలిచి
నట్టి యాటవెలఁదియపోలెన్. ..
ప్రభా 1. 57.

ద్వి. ఇరికిళ్ల గుమ్మలయొడలను దలుపు, మఱుఁగున
బన్నార్లమాటువ....
పండితా. దీక్షా. 44 పా., అం. భా. 1. 76.

2 దాఁపఱికము

ఉ వట్టిమఱుంగు పెట్టి నుడువం బని లేదు.
ప్రభా 3. 72.

ఉ. . ఓ, హేమలతాంగి యింక మఱుఁ గేఁటికి
న మ్మొకమాట పల్కెదన్, గాముఁడు సాక్షి
గాఁగఁ గలకాలము కూడి సుఖింత మింపుగన్.
కవిరా 5. 150

3 చాటుకవులు తఱచుగాఁ బ్రయోగింపని మాఱు మూలమాట, అప్రతీతము.
(కవిత్వదోషములలో నొకటి)

సీ. .. ఈచ, లును ప్రాలుమాలికలును సదియము
వేమఱపులు మఱుఁగులు వ్యర్థపదములును...
ప్రబంధ 16

4 మిష, నెపము, సాకు

మ. తమలోన న్మధురాపురాంగనలు చోద్యం బంది
శ్రీకాళహ, స్తిమహాదేవుఁడు జంగమాకృతిని
భూతిన్ భృత్యులం గూడి వ, చ్చి మదీయవ్యథఁ
దీర్చి యాత్మనగరీసీమోపకంఠంబు జే, ర్చి
మఱుం గొక్కటి పెట్టి పోయె నిఁక నేరీతిం
గనుం గొందుమో... కాళ. 4. 109

జ: మఱుఁగిడు, మఱుఁగుఁజొచ్చు, మఱుఁగుడు, మఱుఁగుదొడ్డి, మఱుఁగుపడు, మఱుఁగు పెట్టు, మఱుఁగుపెరడు, మఱుఁగువెట్టు, మఱుకువ, మఱుపడు, మఱుపెట్టు, మఱువ

మఱుఁగుడు వి. (√మఱుఁగు) తాపము

గీ. . కాఁక మఱుఁగు, డుడుకు సెగ తెల్ల నాఁగఁ
జెన్నొందుఁ దా , మునకు నామంబులై . .
అం భా. 1. 46.

మఱుఁగుఁజొచ్చు స క్రి (మఱుఁగు+చొచ్చు) శరణము పొందు

సీ. సెగ కుల్కి మఱుఁగుఁజొచ్చినజహ్నురవిజల
సరణి మల్లెలతోడి జడలు మెఱయ.
ఆము. 2 58.

ద్వి మఱుఁగుఁజొచ్చినవాని మదిలోనఁ గరుణ,
నెఱయఁ బ్రోచుట నాకు నియమవ్రతంబు.
ద్వి హరిశ్చ ఉ. 2461.

మఱుఁగుదొడ్డి వి (మఱుఁగు+దొడ్డి) మలవిసర్జన స్థానము (శ. ర.).

మఱుఁగుపడు అ. క్రి (√మఱుఁగు) దాఁగు, చాటగు, తిరోహితమగు

వ. ...ఆయాటవికుండు పెట్టెఁ దెఱచి యస్థిశక
లంబులు చూచి తనవృథావస్థకుఁ జిన్నఁబోయి
యవి యచ్చోటన పారం జల్లి తన పల్లెకుం
బోయి మఱుఁగుపడి యుండె.. కాశీ 5 70.

సీ ఒరుదలగా వచ్చి యొగి మఱుఁగుపడఁగఁ జెవి
నిల్లు గట్టుక చెప్పిరేని... విప్ర 5. 40.

వ . . ఓ డొంటికిన్ బేరెంబులు వాఱి కుప్పించి
తప్పించుకొనుచుప్పులు ఖురజ రజశ్ఛటల నెనక
మెసంగు మసమసకల మఱుఁగువడియుండు
గండోపలంబులును మనుచ 4 56.

మఱుఁగు (వె) పెట్టు – మఱువెట్టు స క్రి (√మఱుఁగు) దాఁచు, గోపనము చేయు, కప్పిపుచ్చు

ఉ. ... పరికి నెట్లు దోఁచిన సహిఁచుటగాని నిజంబు
చెప్పకే, నేం మఱుంగు పెట్టి ధరణీవర...
కళా 7. 196.

ద్వి. మఱుఁగు పెట్టక చెప్పుమా నీకు నిట్టి, నెగు
లింతయును నేమి నెపమున వచ్చె.
ద్వి హరిశ్చ ఉ. 2103 పం.

సీ. మఱుఁగువెట్టక డెంద మెఱిఁగించుకై వడి
గొబ్బునఁ బయ్యెదకొంగు సడల...
విక్ర. 1. 122.

మఱుఁగుపెరడు వి (√మఱుఁగు) మఱుఁగు దొడ్డి. (శ. ర)

మఱుకువ వి. (√మఱుఁగు) సంతాపము.

తరువోజ. మానితబలుఁ డభిమన్యుండు పోర,
మడిసినప్పుడు నిట్టి మఱుకువ నాత్మ, యూ
నదు... భార. స్త్రీ 2. 182.

గీ. అనిన ధర్మజుఁ డిట్లను వద్దురాత్ముఁ, బొలియఁ
జేయుట దగదు దుస్సలఁ దలంచి, వాని నొక

తప్పునకు సైఁపవలదె యాంబి, కేయమహిషికి
మఱుకువ సేయఁ జనునె. .
భాగ ఆర 6 142

కం మండఁగ మండఁగ నార్చిన, ఖండితబిదలములుఁ
త్రుటితకౌపీనములున్, దండముఁ తుండములు
నుగ, మండలశకలములుఁ జూచి మఱుకువ
దోఁపన్ .. ఉ హరి 4. 75.

మఱుగుజ్జు విశే (మాఱు-ప్రతి+గుజ్జు) గూనివాఁడు, గూనిది

సీ జాహ్నవీస్నానఫలము లీఁజాలుపరమపావనుం
డొకమఱుగుజ్జుబ్రాహ్మణుండు
వరాహ 9 43.

చం. .. మఱుగుజ్జు ప్రేష్యకై, ధృతి సెడి యుగ్ర
సేనునకుఁ బ్రేష్యత నొందియు దిద్ది యేలఁడే .
ఆము 5 53.

సీ. మఱుగుజ్జు రాఁగ నమరుఁ గుబ్జనామంబు
ఆం భా. 2 123.

మఱుతు(త్రు)రు వి భూపరిమాణవిశేషము, ఒకవిధమగుభూమికొలత

వ .. రుద్రేశ్వర శ్రీమహాదేవరం బ్రతిష్ఠ సేసి
నివేద్యానకు పెట్టినది నీరునేల మఱుతురు.
1 చెవిసేను... ద శా 4. 933.

వ క్రా(ంజ) కల్యాణకేశవదేవర అచ్చ (వల)
మదుపడలకు 5తె ఎట్టంజెఱువువెనక నీరునేల
మఱుతురులు 4... ద. శా. 4.704.

వ. . శ్రీమన్మహా మండలేశ్వరమండెరాజు
శ్రీకేశవదేవరకు (నై) వేద్యార్థముగా నా(ం)
డిండ్ల వాయవ్యమునం దన కట్టించిన మల్లసము
ద్రము వెనక నిచ్చిన నీరినేల మర్తురు ఒక్కటి...
ద శా. 4. 685.

వ. .. ఓంపిచెర్ల శ్రీ అనంతగోపినాథ దేవరకు
అమావాస్యకొలుపులకు ఓంపిచెర్ల అంనగద
చెఱువు వెనకను నీర్నేల మఱ్తురు, 1. గు. జి.
ఓంపిచెర్ల శాసనము 1242.

మఱునాఁడు వి ఔ. (మఱుస+నాఁడు) మఱుసటి దినము, పరదినము

మ మఱునాఁ డంధక వృష్ణిభోజయదుసామం
తాగ్రణీసేనగం, దెలుగా సాత్యకి రాముఁ
డుద్ధవుఁడు హార్దిక్యుడు లోనైన కొం, ద
అమాత్యుల్ దను జుట్టిరా
ఉ హరి 2. 84.

గీ అనిన విని యెల్లవారును నధికహర్ష, మెసఁగ
నున్నంత మఱునాఁడ యేఁగుదెంచె, భార్గవుం
డమ్మునీంద్రులు పరమభక్తి, నర్చ లిచ్చిరి
హోత్రవాహనుఁడు గనియె
భార ఉద్యో 4 293.
రం రా. అర. 192 పా 12. పం.

మఱుప(వ)డు అ. క్రి (మఱుఁగు+పడు) చాటగు. తిరోహితమగు. డాఁగు

కం. తఱిమి హాలి హలము విసరుచు, నెఱిఁ గదిసిన
బెగడి విమతనికరము వెడ వై, వెఱఁగుపడు
నొదుఁగు నడఁగును, మఱుపడుఁ జెడు మఱియుఁ
బోరలు మరలుం దెఃలున్
భాగ 10 పూ. 1534.

కం మిడిగడుపుబ్రేఁకమున నొక, యడుగే నిడ లేక
యున్నయర్థాధిపతిం, బుడమిఁ బడఁద్రోచి పై
మఱు, పడ శవములతిట్ట పేర్చి పరజన మరగెన్.
కవిక 2 121.

కం. సోమాన్వయప్రదీపకు, డీమెయిఁ దేజో విశేష
మెసకం బెసఁగఁ, గా మెఱయుట గనుఁగొని
సి, గ్గై మఱుపడుమాడ్కిఁ గ్రుంకె నర్కుం
డంతన్ భార. భీష్మ 1 299

ద్వి ఇల మఱువడ్డ నిర్మలశివభక్తి, తల యెత్తువడు
వునఁ దాఁ దల యెత్తు
బస. పు. 1. 416 , సం. భార. ఉద్యో. 4.572.

మఱుపె(వె)ట్టు స క్రి. (మఱుఁగు + పెట్టు)
1. డాఁచు, మఱుఁగుపఱుచు

వ. ...మఱుం బొనర్పఁ గలకోత్తలకుం దివురుతమ
కపు ముంగలిపోఁడులు నిగిడించు క్రొవ్వాఁడి
తూపుల రూపున నొండొరువుల మఱుపెట్టి

చూచు నెలఁగోలు చూపుల   పారి. 2. 71

సీ. వాదింప నొల్లరు వశమైనపనికైన మఱుపెట్ట
నొల్లరు మర్మమైన   కవిక. 6. 103.

వ. ... గోపాలాదిశుద్రజనంబులకు న్మఱువెట్టం
దలంచి వారల కభిముఖులై పాండునందను
లిట్లనిరి   భార. విరా. 1. 177

చం. అనయము రాగ మొప్ప సహజానన చంద్ర
కటాక్షపంక్తి ప, గ్వినవఘుశంకఁ గన్న మనుశ్రీ
మఱువెట్టు ఆము 5. 15.

2 వంచించు, మోసపుచ్చు, మిషపెట్టు

సీ. అరగంటిచూపున నలసరీతిని జూచు మఱుపెట్టు
చూపున మరలి చూచు.   కవిరా. 2. 13

సీ. మఱువెట్టి చనుదోయి మదనాంకములు సూపుఁ
దను నవ్వువిభుఁ జూపులన యదల్చు
నైష. 7. 191

చం. తలఁపున నాథునిం గలసి తా నది నిక్కముగాఁ
దలంచి మిం, చులఁ దులకించు మోవిపయి
నోఁకిన కెంపులు గప్పిపుచ్చె నె, చ్చెలి మఱువెట్ట
గాఁ దలఁచి...   రాజ. చ. 3. 100

కం. తుమ్మెదవలె నున్నది యిటు, రమ్మని వెఱి
కొప్పు నివిరి భ్రమసితిఁ దరుణీ, కమ్మనివిరి నల్ల
గలు వని, క్రమ్మఱ మఱువెట్టు గట్టు కన
రాకుండన్ విజ. 2. 148

మఱుమాట వి. (మాఱు+మాట) ప్రతివచనము

సీ. మాఱుమా టనఁగను మఱుమాట ననఁ గను
బదులు మాటనఁ బ్రతివాక్య మొప్పు.
ఆం. భా. 1. 114.

మఱుమేను వి. (మఱుప+మేను) పరజన్మము, ఉత్తరజన్మము.

చం. పనివడి సేవ సేసి పరిపాకము వొందక యెవ్వఁ
డేనిఁ జ, చ్చిన మఱుమేన నైన నది సిద్ధి వహించు.
భాగ. 1. 100.

మఱుమ్రోఁత వి. (మాఱు+మ్రోఁత) ప్రతిధ్వని.

గీ. ... ప్రతిధ్వని మఱుమ్రోఁత యనఁ దగు భవ
ఆం. భా. 1. 122.

మఱువ వి. (మఱుఁగు+వా) కుండ. (చూ. మఱువ
కందు

విశే. మూఁగ.

గీ. కెరలి కికిలించె షణ్ముఖు మఱువమాపు, ఏం
మఱుము చూచెఁ గరి శుష్కపల్వలంబు.
పాండు. 4. 21

జ. మఱువకందు.

మఱువకందు వి. (మఱువ+కందు) అగస్త్యుఁడు

ఆ. మఱువకందుఁ బోగి తెఱవాయి మెఱమున్న, చెంత
కఁగి యతనిచేత విండ్లుఁ, గత్తులును దూఁగ
ములును దద్దయుఁ, గొంచు నతఁ డనిరి పంచ
వటికి   అచ్చ. రా. అర. 7

మఱువు-మఱుఁగు అ. క్రి. చాటగు, తిరోహితమగు.

చం. వెఱపు లలంతికంపమును వీడని వ్రీడయు మాఱు
సేయఁగా, నెఱుఁగమి యేపులేమి పరియొత్తెడు
చొక్కులకోలు ముందుగా, మఱువు మొగంబు
నోరయును మాటుగ నిప్పలఁ గప్పుచూ
డ్కయుం, దెఱవ నవాగ్రసంగతి బ్రతిక్రియలై
యలరించె భూవిభున్   కవిక. 3. 221.

వి. 1 చాటు, ఓలము, అడ్డు

గీ. అంధకారంబునందును వణఁగిపోదు, దీప తేజంబు
నందును దిరిగిరాదు, ఎట్టిమఱు లైనఁ గన్పించు
నెదురు లేక, చారుతర మైనయట్టి విచారదృష్టి.
వాసిష్ఠ 1. 170.

కం. వెఱచి వెఱచి యడిగెద మే, మెఱిఁగింపఁగ
వలయు నొకటి యీ వెప్వఁడ వీ, కొఱమాలి
నగొల్లతనము, మఱువున విహరించె దిట్లు మహి
నాత్మేచ్ఛన్.   హరి. పూ. 7. 284

కం. విఱిగి నిశాటులు రావణు, మఱువున కేతేరఁ
జూచి మనమునఁ గోపం, బెఱుకపడ సుపా
ర్శ్వుఁడు వడిఁ, బఱపెన్ వానరులమీఁదఁ
బటువిశిఖంబుల్.
భా. రా. యు. 1509.

వ. ...మొదలం గదనంబునకుం దెచ్చుకొన్న మహా

చలశృంగాదులు బలువిడిం బడుబాణ జాలంబు
లకు మఱువుగా నొడ్డువారును..
భా. రా యు 554.

2 కవచము.

గీ మానుసులువోలె నున్నార లేను లేని, తఱి
మహాగుణశాలి నాతనయుఁ గాచి, కొనఁ గడం
గర సింగారమునకుఁ గాక, మఱువులను
గైదువులు మీకు మానమునకె
భార. ద్రో 2 268

ఆ అతనిహరులఁ గొంద ఱఱదంబుఁ గొందఱుఁ
మఱువుఁగొంద ఱేచి నఱకి రపుడు.
మార్క 8. 107.

చం. మఱువులు సించుచుం బెలుచ మస్త్రము
లూడ్చుచు నోలిఁ గైదువు, ల్విఱుచుచుఁ గేలు
దోయి విదళించుచు . భా. రా. అర. 2 197.

జ: మఱువుకొను, మఱువుసొచ్చు, మఱువెట్టు.

మఱువుకొను అ. క్రి. (మఱువు+కొను స్వార్థమున)
దాఁగుకొను, మఱుఁగుపడు

కం త్రినయన పుత్త్రుఁ డట వెను, కొన సురపతి
వఱచె మఱువుకొన నజుని హరిం, గని యెందు
శరణు గానక, చనియె మహాదేవ నీవ శరణ మను
భాతిన్... కు. సం 10. 438.

మఱువుసొచ్చు-మఱుఁగుఁజొచ్చు స క్రి శరణు
పొందు

ఆ. అనుజఁ జూచి కష్టమనుజులఁ గూడి నా, పనుపు
సేయకుండఁ జనునె నీకు, ననుచు నుదరి పలుక
విని హిడింబయుఁ గడు, వెఱచి భీమ సేనుమఱువు
సొచ్చె... భార. ఆది. 6. 201.

కం. ఆరథనివహంబులు న, వ్వారణములుఁ దెరలి
మరలి వడిఁ బఱచుటయుం, గౌరవ బల మెల్లను
రణ, శూరుడు గాంగేయు మఱువు సొచ్చె
వికలమై . భార. భీష్మ 2. 294

మఱువెట్టు-మఱుఁగుపెట్టు

గీ. .. మఱువెట్టె ననఁ దగు, మఱుఁగుపెట్టె
ననుట.. ఆం. భా. 3 135.

మఱుస విణ. ఔ. అనౌ. అనంతరము, తరువాతిది.

కం. విను ప్రద్యుమ్నుని దక్కన్, మనమున నే
నొరు వరించుమాట విడువు మా, ఘనుఁ డొల్ల
కున్నఁ జెందుదు, మనసిజశిఖిఁ దనువు వేల్చి
మఱుసటిమేనన్... ప్రభా 3. 102

కం ఆటు కిఁ గఱటవిభుఁ డొక. కోటర గర్భమున
నణఁగికొని యుండుట నా, చేటొదవ దయ్యె
వానికి, నాఁటికి నది పోయె మఱుసనాఁ డుద
యమునన్ వేం పంచ 3. 9.

కం ఈరీతిఁ బడకయింటికిఁ, జేరంజని మఱుసనాఁడు
చీకటి జేజే, రారాకళ రారాఁగల, యారజనీ
వేళ విరహ మగ్గల మయ్యెన్.
హంస. 5. 198.

జ మఱునాఁడు, మఱుసంజ

మఱుసంజ వి (మఱుస+సంజ) సాయంసంధ్య

సీ ఒకదీవిఁ దొలుసంజ యున్మేషమునఁ బొందు
నుదయించు మఱుసంజ యొందుదీవి.
కాశీ. 1. 129.

(మలుసంజ. శ. ర పా.)

మఱ్ఱి-మఱి వి. వటవృక్షము

సీ. అభ్రంకషాభోగ మగుమఱ్ఱికొమ్మను గట్టిన
ప్రేలెడినుట్టి యెక్కి.. విక్ర. 2. 44

వ. మఱ్ఱిపండులవడువు గలమడమల బెడంగుపడి...
ఆము. 6. 98., ఆం. భా. 2. 44

మఱ్ఱెత వి. (క. మఱ్ఱె-పిచ్చి, బుద్ధిహీనత) మూర్ఖు
రాలు, అవివేకిని.

ఉ. మఱ్ఱెతవోలె మాపడుచు మాంత్రసలన్ జళికింపఁ
బూని నీ, వెఱ్ఱితనాలు మాన వని వేడ్క ని
టాడఁగ నింటనుండి తాఁ, జిఱ్ఱునఁ గోపగించు
కొని చెప్పఁడు చేయఁడు లేచిపోయె మీ, వెఱ్ఱి
యగారు మంచిగురువే దొరికెన్ జదు వెట్లు
చెప్పునో.. వైజ. 4. 12.

మల వి (క. మలె. త. మలై.) పర్వతము, కొండ.

సీ తూఁగాడుపయ్యెద దోదూయమాన మై మలఁ
వైజయంతికామహిమఁ బడయ...

చూచు నెలగోలు చూపుల పారి. 2 71

సీ. వాదింప నొల్లరు వశమైనపనికైన మఱుపెట్ట
నొల్లరు మన్మమైన కవిక. 6 103.

వ ... గోపాలాదిక్షుద్రజనంబులకు న్మఱువెట్టం
దలంచి వారల కభిముఖులై పాండునందను
లిట్లనిరి భార. విరా. 1 177

చం అనయము రాగ మొప్ప సహజానన చంద్ర
కటాక్షపంక్తి ప, ద్మవనఘళంకఁ గన్గ మనుశ్రీ
మఱువెట్టు ఆము 5. 15.

2 వంచించు, మోసపుచ్చు, మిషపెట్టు

సీ అరగంటిచూపున నలసరీతిని జూచు మఱుపెట్టు
చూపున మరలి చూచు. కవిరా 2 13

సీ. మఱువెట్టి చనుదోయి మదనాంకములు సూచుఁ
దను నవ్వువిభుఁ జూపులన యదల్చు
నైష 7 191

చం తలఁపున నాథునిం గలసి తా నది నిక్కముగాఁ
దలంచి మిం, చులఁ దులకించు మోవిపయి
సోఁకిన కెంపులు గప్పిపుచ్చె నె, చ్చెలి మఱువెట్ట
గాఁ దలఁచి... రాజ చ 3. 100

కం. తుమ్మెదవలె నున్నది యిటు, రిమ్మని వెఱి
కొప్పు నివిరి భ్రమసితిఁ దరుణీ, కమ్మవిరి నల్ల
గలు వని, క్రమ్మఱు మఱువెట్టు గట్టు కన
రాకుండన్ విజ. 2, 143

మాఱుమాట వి. (మాఱు+మాట) ప్రతివచనము

సీ. మాఱుమా టనఁగను మఱుమాట ననఁ గను
బదులు మాటనఁ బ్రతివాక్య మొప్పు.
ఆం భా 1. 114.

మఱుమేను వి. (మఱుప+మేను) పరజన్మము, ఉత్తరజన్మము.

చం పనివడి సేవ సేసి పరిపాకము వొందక యొవ్వఁ
డేనిఁ జ, చ్చిన మఱుమేన నైన నది సిద్ధి వహించు.
భాగ. 1. 100.

మాఱుమ్రోఁత వి. (మాఱు+మ్రోఁత) ప్రతిధ్వని.

గీ. ... ప్రతిధ్వని మఱుమ్రోఁత యనఁ దగు భవ
ఆం భా 1. 122.

మఱువ వి (మఱుఁగు+వా) కుండ. (చూ. మఱువకందు

విణ. మూఁగ.

గీ. కెరలి కికిలించె షణ్ముఖు మఱువమాపు, [illegible]
మఱి ము చూచెఁ గరి శుష్కపల్వలంబు.
పాండు, 4 21

జ. మఱువకందు.

మఱువకందు వి (మఱువ+కందు) అగస్త్యుఁడు

ఆ మఱువకందుఁ జోఁగి తెఱవాయి మెఱమున్న, చెంత
కఁగి యతనిచేత వింధ్యుఁ, గత్తెఱములు దూఁగ
ములును దద్దయుఁ, గొంచు నతఁ జనిరి పంచ
వటికి అచ్చ రా. అర. 7

మఱువు-మఱుఁగు అ క్రి. చాటగు, తిరోహితమగు.

చం వెఱపు లలంతికంపమును వీఁని వ్రీడయుఁ మాఱు
సేయఁగా, నెఱుఁగమి యేపులేమి పరియొత్తెడు
చొక్కులకోలు ముందుగా, మఱువు మొగంబు
నోరయును మాటుగ ఱెప్పలఁ గప్పుచూ
డ్కియుం, దెఱవ నవాగ్రసంగతి బ్రతిక్రియలై
యలరించె భూవిభున్ కవిక. 3. 221.

వి. 1 చాటు, ఓలము, అడ్డు

గీ. అంధకారంబునందును వణఁగిపోదు, దీప తేజంబు
నందును దిరిగిరాదు, ఎట్టిమఱు లైనఁ గన్పించు
నెదురు లేక, చారుతర మైనయట్టి విచారదృష్టి.
వాసిష్ఠ 1 170.

కం. వెఱచి వెఱచి యడిగెద మే, మెఱిఁగింపఁగ
వలయు నొకటి యా వెవ్వఁడ వీ, కొఱమాలి
నగొల్లతనము, మఱువున విహరించె దిట్లు మహి
నాత్మేచ్ఛన్. హరి పూ. 7 234

కం విఱిగి నిశాటులు రావణు, మఱువున కేతేరఁ
జూచి మనమునఁ గోపం, బెఱుకపడ సుపా
ర్శ్వుఁడు వడిఁ, బఱపెన్ వానరులమీఁదఁ
బటువిశిఖంబుల్.

భా రా యు. 1509.

వ. ...మొదలం గదనంబునకుం దెచ్చుకొన్న మహా

ధాన్యము పండును.

మఱఁక మెఱుపు వి. (మఱఁక1 + మెఱుపు) ధమరాకారమగు మెఱుపు (శ ర).

మఱఁగ వి. (√మఱఁగు) ఎద్దుపై గంతతోడ సరకు గోనె (శ ర). సరకు నింపనిగోనెల తోడి యెద్దుల గాడిదలగుంపు (బ్రౌ.).

మఱఁగించు స. క్రి (√మఱఁగు) 1 వెనుకకుఁ ద్రిప్పు

ద్వి పార్థవేశ్వర వీరిపైఁ గోప మింక, వలదని
చెప్పి మావంతుఁ డేనుఁగును. మఱఁగించుగతి
మంత్రి మరలించె విభుని
ద్వి హరిశ్చ పూ 1112 పం

2 ప్రసరింపఁజేయు, వ్యాపింపఁజేయు

ఉ .. సాం, ద్రామలకీర్తి గౌతమమహాముని సల్లని
చిత్తవృత్తి నీ, పై మలగించెఁ గావలయుఁ బార్థి
వసత్తమ పొందు మున్నతిన్
భార, అశ్వ 3. 102.

మఱఁగు అ. క్రి. (క మలంగు. త. మలఙ్కు.)

1. వివర్తిల్లు, వెనుకకు మరలు; వెనుకమొగమగు.

వ. ఇట్లు భానుమంతు నంతకపురికిం బనిచి.

గీ. మఱఁగి గజకంధరము ద్రుంచి తొలఁగ నుఱికి,
కెంపుదళు కొత్తువాలుతోఁ గ్రేళ్లు వాఱు,
నావృకోదరుపైఁ గవియంగఁ జేయి, వీచె
భార భీష్మ 2 70.

కం. తలఁగవు కొండల కైనను, మఱఁగవు సింగముల
కైన మార్కొనుకడిమిఁ, గలఁగవు పిడుగుల
కైనను, నిల బలసంపన్నవృత్తి నేనుగు
గున్నల్ ... భాగ 8. 28

కం. మెలఁగున్ దలఁగున్ భయమునఁ, గలఁగున్
మఱఁగున్ లతాంగి కపటాటభటిన్, జెలఁగున్ .
కృ శకుం. 2. 156.

చం. అలుకఁ దుషారశైలసుత యవ్వలిమోమయి
నాలుగేన్పదం, బులు సని భ్రూకుటీకుటిల
ముగ్ధలలాటముఖేందుబింబ యై, మఱఁగి కనుం
గొనె న్భుజగమండను నక్కపటద్విజోత్తమున్ .
హర. 4 34

చం. .. ఘుటఘుటధ్వని సారె మఱంగి చూచు
చున్... ఆము. 3 22.

2 ప్రక్కకుఁ దిరుగు.

సీ. మఱఁగినదెసఁ బడమరమొగం బై కొంతదవ్వేఁగి
పున్నాగతరువు గాంచి... దశకు. 7. 103.

ప . నందికంఠాననుండి కొంతమేర వచ్చి మఱంగి పశ్చిమముఖమై కొంతమేర వచ్చి. కొంకుదురు శాసనము. (1352) Ep. Ind V.

వ వేళవాటంబునడుమ నొయ్యన నడచి యట
మఱంగి ... నైష. 7 141.

3. వంకరగు, వంకరగా తిరుగు.

కం వలపలిదిక్కున కించుక, మఱఁగంగాఁదుఱు మిడి
కుఱుమాపుడుఁబుట్టం, బలవడఁ గట్టి ..
భార. విరా 1 291

చ తలఁ బ్రతిబింబభానుమణిఁ దాల్చి విహార
వనాంతరంబున, నమ్రలఁగి మలంగి పెంజిలుము
నాగువుభంగి. వైష. 8. 154

4 తొలఁగు, అపసరిల్లు.

మ. మఱఁగు నెమ్మల్లనిగాలికి న్బటుఁటన్మత్తద్విరేఫా
ళికిం, దలఁగున్ .. భాగ. 10 పూ 1732

ఆ కురుల తెలుపు చూచి కొఱగాఁడు వీఁడని,
ముసలివాని విడిచి ముదిత లెల్ల, దూరముగఁ
దొలంగుదురు సాస్థికకల మౌ, మాలనూతి విడిచి
మఱఁగుభంగి. భర్తృ 3. 74.

5 చుట్టుకొనియుండు, పరివేష్టించియుండు.

సీ మొలకచ్చకట్టుపై మఱఁగిన పచ్చనినునుగొంగు
దిండుగా నులిచి చుట్టి... హరి పూ. 7. 13.

6. సంచరించు, తిరుగు.

ఆ. చెలఁగి చెలఁగి మఱఁగి మఱఁగి యల్లల్లన, క్రాలి
క్రాలి ఒట్టుతూలి తూలి . . నిర్వ. 6. 48.

ద్వి. హారమణీ శోభితాభరణములఁ గళవళం బందక
కైకొని పోయి, మఱఁగుచు నా చంద్రమతి సమ
దెంచు, తెరువున కడ్డంబు దిగ్గున వచ్చి...
ద్వి. హరిశ్చ. ఉ. 2298.

7. వర్తిల్లు, ఉండు

చం మలఁగఁగదే త్రికోణమణి మండపదీపికపై
మహేశ్వరా .. ఉ హరి 5 10

గీ మృగవిభుండిట్టు విన్నని మొగముతోడ, మలఁ
గుచుండంగ మఱియు నమ్మంత్రి సుతుఁడు .
వేం పంచ 1 670

8 క్షీణించు, తగ్గు, నశించు, చెడు

ద్వి మలఁగనివగల సుమంత్రుండు చాల, నల
యుచుఁ జని యయోధ్యాపురిఁ జొచ్చి
రం రా అయో. 131 పు. 24 పం.

సీ పౌండరీకసమృద్ధిఁ జాపఁగా శశికీర్తి మలఁగె
నా వెన్నెల కూలఁగఁ జాఱె
ఉ రా 4 242

కం వినుమజ్ఞానమ్మునఁ గర్మనిరూఢత గలుగు దాన
మలఁగవు జననం, బును మరణము
భార. శాం 6 166

8 కలఁగు, క్షోభపడు

ద్వి ఓ గురులార యే నుత్తమలోక, భోగ
భాగ్యంబు లైతి, పుణ్యుండ నైతి, కట మర్త్తి
మిము గొల్చుఁ గతమున నాదు, మరణంబునకు
మీరు మలఁగకు డిక
రం రా అయో 129 పు 31 పం.

సీ అతిశోకరోషాకులాత్మ్యంత దోదూయమానమై
హృదయంబు మలఁగుచుండ ..
భాగ 4. 77

10 ప్రజ్వలించు, మండు

ఆ మూన కగ్నిలోన మలఁగ నేవోసిన, మూడ్కఁ
గోపవహ్ని మండి యెగసె కు. సం 2. 177.

వ అపసానంబున మలఁగుదీపం బధికంబుగ
వెలుఁగుఁ జూపిన చందంబున .
వేం. మా. 4. 28.

11 వెనుదీయు, సంకోచించు.

ద్వి మలఁగక నాపన్నమాయ లన్నియును,
గొలుపవు వీనిపై .
ద్వి హరిశ్చ. పూ. 2168 పం.

వ తాలిమి దిగవక మోలిపిఁ జెందక తలఁగక
మలఁగక విఱుగక సురుగక .. విక్ర 1 [illegible]
మలఁగుటొడుగు — గుంట్రనిదిండు

ద్వి నెలయఁ గుంకుమపువ్వు నించిన మలఁగు,
టొడఁగుపై నొయ్యార మొలయంగ నొరగి
ద్వి. పదమ [illegible] పా

జ. మలఁక, మలఁగ, మలఁగించు, మలఁచు, మల
పించు, మలఁపు

మలఁచు స క్రి (√మలఁగు, 1 మలఁగఁ జేయు,
వెనుకకు త్రిప్పు

గీ నరుఁడు సుఖదుఃఖముల వెట్టఁ బోఁడయేనిక,
మలఁచి యాత్మనిఁ జేర్చునమానసుండ, ఔన
మగు నల్ల జలములలోన నిలిచిన, లవణకణము
చందమ్మున నవనినాధ ..
భా. శాం 4 87.

(రాజహంసలు

చం లలితగతి న్గణంబులు మలంచి తనూరుహ జాల
మధ్యమం, బులనిచి .
భార రా యు 2641.

చం . చిల్కకుఁ బార్శ్వ లతాంచలంబులన్,
ఫలము దెమల్చురీతి నశిపంక్తికి మోము మలంచు
కైవడిన్. వసు 3. 78.

2. ప్రక్కకు త్రిప్పు

సీ ప్రాణేశునొసలిలాంఛనాంకంబు వోడగాంచి ముసి
ముసి నవ్వుతో మోము మలఁచు ..
నైష 7, 191.

గీ వదనములు నాలుగింటికి వరుస గలియ,
మెలపుతోఁ దనకంఠంబు మలఁచి మలఁచి,
యొసఁగెఁ దదధఃపానమహోత్సవంబు
కళా. 5 26.

మ. పలుకుందొయ్యలితోడి కూటములు పెంపం
దమ్మికూటంబులో, నలు మోము ల్సమకాల
స్థాఖ్యములఁ జెందన్ రామి నొయ్యారపుం,
బోలయల్క న్ముఖమండలి న్మలఁచు నంభోజాస
నుండిచ్చు న్దీర్ఘాయువున్. జై భా 1.3

3. (విగ్రహాదులను) చెక్కు.

చం ఎలుఁగులు వేయి పూనిన సితేతరలోహ
రథంబు మీఁద గ్రొ, న్నలు పగ మేను నీలమణి
నవ్యవిభూషల నొప్పురూపుగా, మలఁచిన కొండ
భంగి నమం బగు చీకటిప్రోవుకై వడిన్.
హరి. ఉ. 10. 21.

చం మలఁచినఁ జాలుఁ గాక మగమానిసి రూపులు
ఱాలకైనఁ జె, క్కులు పులకింపఁ జేసి యదిగో
వఱపింతు మనన్ ... రామా. 2 88

చం మలఁచి పయోజకోశములమాడ్కి నొనర్చిన
పద్మరాగపుం, గలశపు టెత్తిడాల్పొమిడికం
బులతో .. ఆము. 1. 52.

కం మాటల మలఁచినరూపై, మింట నడరిచూపు
చూపు ద్రిమింగెద ఉ హరి. 2. 132.

(ఇటు నిర్మించిన యని భావము.)

4. తొలుచు (చూ మలపించు)

5 వంచు, ఒఱఁగఁ జేయు.

గీ ఉగ్రతపమున నెంతయు నొడలు డస్సి, యడరు
నాఁకట మలయుచు మెడ మలంచి, చాలఁ
గన్నులఁ గుస్సి తేజం బడంగి, యున్న మునిఁ
గని నవ్విన నన్నుఁ జూచి. మార్క. 5. 27.

చం. జడలు మలంచి బొల్లెముగ సన్నపుఁబాగ
లడంగఁ జుట్టి ... మనుచ. 4 30.

6 కదల్చు, చలింపఁ జేయు.

చం అనుచు నొకింత మై మలఁచి యత్యధికోగ్ర
శరౌఘవృష్టిచే, మునుఁగఁగఁ జేయ ...
కళా 6 23.

7. అడఁచు. నశింపజేయు.

సీ సమిదున్ముఖుని తేజము మలంపఁ బాదంబు
లంటిన వెలయింప నతఁడె నేర్చు ...
వసు. 1. 118.

8 పరివేష్టించు.

గీ. .. మలంచెఁ జుట్టై, గిరికొనెను బ్రహ్మ బరికొనె
గ్రిక్కొనె నవ, వెలయు వేష్టించె ననుటకు వేద
వేద్య ఆం. భా 3 171

అ. క్రి. పుష్పించు

చం మలఁపఁగ నున్నకల్పలత మన్మథునారి నమర్చు
నున్నకో, మలతరపుష్పబాణ మహిమద్యుతిఁ
జూడఁగ నున్న పద్మకు, కొమ్మల మలఁగంగ నున్న
మధుమంజరి నా మదజృంభితాంగదో, హాలరుచి
నొప్పె గౌరి నవయౌవనసంగమలీల డాయఁ
గాన్ .. కు సం 3. 283.

మలఁపించే స క్రి (√మలఁచే) త్రవ్వించు, తొలువఁ జేయు

సీ శ్రీకుబేరాన్వయశేఖరుం డనఘుండు వాసయ
సెట్టికి వనజపత్ర, నేత్రి దండ్యమకు సుపుత్రుండు
గొనయసెట్టి గొట్టియదొనం జెఱువు గుడి
యుఁ, గట్టించి పరివారగణ సహితముగ సోమే
శ్వరదేవర శాశ్వతముగ, నిలిపి తటాకంబు మల
పించి త్రిత్తులు మానులకును గుడిసానులకును ...
శా ప మ. 23. 1 41 సొ.

మలఁపు స. క్రి. (√మలఁగు) 1. పోఁజేయు, తొలఁగఁజేయు.

సీ. ... ఐదుమూలు కేల్గవలును గలబల్లిదుని
యాము మలఁపినాఁడ ..
అచ్చ. రా. బాల 201.

కం. మదిమఱపునఁ బాపము దన, కొదువుటయును
బిదప వగచి యొకసగమును నే, నిది నేయ
నిఁక నని యెడు, మదిఁ జెఱిసగముగ నరుండు
మలఁపు నఘంబున్ . . భార. అర. 5. 41.
(శ. ర. పా. మలుగునఘంబుల్. ముద్రి. పా.)

2. ఆర్పివేయు.

చం. పొలుపుగ నత్తకున్ నిదుర పుట్టఁగఁ జేయును
గూండ్ల దీపముల్, మలఁపును బారువంబులకు
మక్కువ ముద్దులఁ జూపు రీతులన్ బలుకుచు
సంజ్ఞచేయు . గంధ 130.

ఆ. ... అంతఁ బనిదీర్చి దీపంబు, మలఁపి యడ్డ
గోడ మఱుఁగు గాఁగ, వైదికుని సుధాంశువద
నయు శయనించె ... శుక. 4. 116.

3. తొలుచు, రంధ్రము చేయు

ద్వి కలఁతునా సప్తసాగరములు సొచ్చి, మలఁపు
దునా మేరుమందరంబులను ..
రం రా యు 294 పొ 18 పం.

4 చెక్కు

సీ మలదాయబూ నున్న మలఁపు కీల్పులుదిండి
పెఱరాపతిమ కాలి పెండె మమర ..
చంద్రా 2 36.

వి నర్తనము, నాట్యము (చూ మలఁపుగొను)

జ మలంపుకొను

మలఁపుఁకొ(గొ)ను స. క్రి. (మలఁపు+కొను)

1 తొలఁగించుకొను పోఁగొట్టుకొను

సీ తమ్మికెంపులకు నెత్తావి గూర్చనితప్పు చిరువులు
కార్కొనఁ జేయుఅవ్వ

గీ మలఁపుకొనఁబోలునలువ యత్తలిరుఁబోఁడి,
మోవియును గేలు. . ఒనర్చి ...
అచ్చ రా అర 21.

గీ వలువ విడుపఁగ నొకకేల మలఁపుకొంటి
గంధ 135.

2. నర్తించు, నాట్యముచేయు

వ ... ఎడనెడఁ బడఁతుకలు మలఁపుగొన
ఆము. 4. 35.

మలక¹ వి మూఁకుడు

కం మలినాకృతితోఁ గాటుక, మలకక్రియన్నభము
తిమిరమయమై పొలిచెన్ ... ద్వా. 5 263.

మలక²(ల్క) వి. తురక, తురుష్కుఁడు.

చం. కని తను రాజు లెన్నుకొనఁగాఁ బెను పోఁటు
లతో సిరఁగరా, యనికడ కేఁగి మాటలనె
యాయనఁ దేటిచి తెచ్చి మల్కకున్, మనుకువ
నంటుచేసి యొకిమం గడు మెచ్చులు గన్నమేటి
నే మని పొగడంగ వచ్చు. యయా 1 51

సీ. ఘనభేరికాధ్వాను ల్వని గుండియలు ప్రీల ప్రాలు
మల్కలకు గోరీలు చేసె .. వసు 4 46

మలకడము వి పాదరక్ష.

సీ వెలివాడఁ బనిక్రొత్తమలకడా లోని నూనె
యుడి తంగెడాకు గట్టెడు తహతహ .
ఉము 7. 7.

సీ పాదరక్షాభిధ పరగున జెప్పన మలకడ మ్మనఁగ
సమ్మాళి యనఁగ . . ఆం. భా. 2 298.

మలకా-మలాక వి. శ్రీఖండము

మ. కొలకుందామరతావి తెమ్మెరల సోఁకు ల్దెచ్చు
ముత్యాలత, ల్పుల బల్సోఁ బగండ చాయఁ
గపురంపుంగుంపు సొంపూను మే, ల్మలకాగందవు
తేఁటతోడ జిలుగుం బన్నీటి ధూమ్రము పు ది,
త్తులచేఁ బ్రొద్దులు పుత్తురిత్తఱిని గా తుల్ గాం
తలు నేర్పెలర్. కుప్ల 1 99

మలగొంగ వి మల+గొంగ) గోత్రభేది,ఇంద్రుఁడు.

కం మలగొంగ మొదలుగలవే, ల్పుల వంశజుఁ
బాఱఁదటిమి లోఁగనికఁటిమిన్, దఱరు కొడు
కింద్రజిత్తుఁడు, వాలిసినచో రాచరికిపాలు
పేమిటికిన్ ..
అచ్చ. రా యు 472., అచ్చ రా సు. 41.

మలగొను అ. క్రి (మలఁక+కొను) 1. పెనగొను,
మెలిగొను

ద్వి. మలగొన్న యురుమాన మకరోరగాది, జల
చరంబులు చిక్క జలమెల్ల నింక
రం. రా యు. 356 పొ 24 పం.

చం. లలితపు భూతిపూఁతయును లాతపుఁ గోలయుఁ
గఱపాలయున్, మలగొను చిన్ని కెంజడలు
మందుల పొత్తము నాగబెత్తమున్
కళా 2 48.

2. వ్యాపించు.

కం. మలయసమీరము మలసెను, మలగొని యోఁ
బటీరశైలమారుత మనుచున్, బలికిన యర్థము
క్రమమ్మెఱఁ బలుకుట యేకార్థమంద్రు ప్రతిభా
వంతుల్ ... కావ్యా 9. 119

మలఘ్నము సం. విశే. (అ. ఈ అ) మలమును
పోఁగొట్టునది, శుద్ధిచేయునది. వి. అ పుం.
శాల్మలీ కందము, బూరుగు దుంప

మలఘ్ని సం వి. ఈ స్త్రీ ఈశ్వరి, నాగదమని యను

పృథువు

మలచేము విణ. 1 గొప్పది పృథువు

చం. ...అంక దొలంగ వేదవతి గ్రక్కున బెత్తలి యెత్తి
 వ్రేయుచు, నమ్రించవృవేణి, నట్టనడుమన్ దెగి
 చేతికిం దున్క చిక్క ... ఉ. రా. 3. 123.

2 ఆధిక్యము (శ ర).

మలజువ్వి వి (√మల) ప్లక్షవిశేషము, ఒక జాతి జువ్వి (వ్యా. క.)

ద్వి. మాలజువ్వియును నెమ్మి మామిడి జీడి, బలు
 దక్కసియు రేగు పాలగోరంట. ...
 ద్వి శ. సా. 79 పా 19 వం.

మలత విణ గర్వించినది

సీ .. మలత తన ముదిగొనునది.
గీ యగను .. ఆం భా 3. 26

మలదము సం వి ఆ పుం మాషము, మినుము (వృ వి)

మలదాయ వి వి (√మల) పర్వతవిరోధి, ఇంద్రుడు (చూ. మలదాయజా)

జ: మలదాయజా.

మలదాయజా వి (√మలదాయ) ఇంద్రనీలము

సీ మలదాయజానున్న మలఁపు కీల్పులు దిండి
 పెఱరాహితిమకాలి పెండె మమర ...
 చంద్రా 2. 36.

మలద్రవము సం వి అ. పుం. అతివిరేచనము, అతిసారము.

మలద్రావి సం విణ. (న్ జీ. న్) అతిసారము గలవాఁడు.

వి అ క పుం జయపాలవృక్షము (దీనిఫలములు విరేచనములు సేయించును).

మలద్రిమ్మరి వి. (√మల) వానరము, కోఁతి.

కం. మలద్రిమ్మరిరాయఁడ దిట మలరఁగ నీపగతు
 పీఁచ మడఁచి పుడమికి, ముల్ల నొడయనిఁ
 జేసెద నినుఁ, దలఁపున మా మాట నమ్ము
 డిందెకు మింకన్ ...
 అచ్చ. రా. కిష్కిం. 24.

మలన సం వి ఆ స్త్రీ పెద్దదోస (వృ వి)

మలనము సం విణ (అ ఆ అ) నలఁగఁగొట్టినది, గుండ చేయునది వి అ పుం దోసకాయ

మలప వి దూడ చచ్చిన ఆవు, గేదె మొదలైనది.

గీ పాలబుడిగలు నొంసెఁ ప్రాంతమెట్ల, మలప
 మందుల పొడిబుఱ్ఱ మన్నెముల్లు
 హంస 2 75

మలపము వి (పికిలిపిట్టల) కూఁత

గీ మలపములు కే కొట్టుటల్ చెలము గలిగి
 ప్రబంధ 160, ప్రబంధ 788

మలపు స క్రి. (√మలయు త మలైపు)

1 వెనుకకు త్రిప్పు, మరలించు

కం వలదని యెన్ని తెఱగుల, మలపిన వినవొల్లఁ
 బోక మక్కువతోఁ గా, నలకున్నాతో వచ్చితి,
 వెలనాఁగరో నిన్నుఁ బాసి యుఁక నెటులోర్తున్
 అచ్చ రా అర. 100.

గీ కుంజరము వాఁడికొమ్ముల గ్రుచ్చి యెత్త,
 జడియ కసిధార మావంతుఁ బుడమిఁ గూల,
 వ్రేసి రావుత్తుఁ డామదద్విపము నెక్కి, మలపి
 డీకొల్పి శాత్రవబలముఁ బఱపె
 కవిక 2 183

2 కదిలించు.

గీ ఇవ్విధంబున నాన తీ నవ్వకీలు, కీలు మలపిన
 త్రాణిమనుబోలి మసలి, రాచబిడ్డకు విన్నపం
 బాచరించెఁ, బెనచి హైదరుజంగు వల్కిన
 తెలుఁగు రంగా 2. 11.

వి 1. మలయఁజేయుట, వ్యాపనము

సీ. కమలభవాండంబు గదలించి సలిలంబు మన
 మీఁద ముంచినమలపు లేదు .
 ఉ. హరి. 6. 29.

(ఆధిక్యము అని శ ర)

2. మార్గము మొదలగునవి ప్రక్కకు తిరిగెడు చోటు, తిరుగుడు

ద్వి అలవి చెందనిపజ్జ న ది 'వేలొక్క, మలపున
 నేకాంతమణిగృహాంతరిని ... మృ వి 3 75.

మలపువు నం. వి. ఉ. పుం. కాకోదుంబరిక, బొమ్మమేడి (వృ. వి.).

మలభుక్కు నం. వి. క్. పుం. కాకి [illegible]

మలభుజము నం. వి. — మలభుక్కు.

మలమన్కి వి. (మల+మన్కి) కోఁతి.

గీ. అత్తెఱంగున మలమన్కి మొత్తములు గ, [illegible]
దైవారఁ జెట్లు గొండలును దెచ్చి, వైవ
నాలుగునాళ్ల కివ్వలఁ తీరయైన, నలుఁడు గడలికి
నిండారు నడపఁ గట్టె.
అచ్చ. రా. యు. 68

మలమల వి. మఱుఁగుట, మాడుట, వేగుట మున్నగువానియందగు ననుకరణము.

ఆ. మగఁడు లేక యింట మఱమల మఱుగుచు,
సీలతాఁగి యుండెనేని. మార్క. 29

వ. ... హోమధేనువు లింటికి వచ్చిన వాని తోడన కచుండు రాకున్న దేవయాని దిన మసంబున మలమల మఱుఁగుచుం బోయి తండ్రికి ట్లనియె భార. ఆది [illegible] 111

కం. ఆఁకట మలమల మాడుచుఁ, దేఁకువ చెడి సుతు
లొగ్గి దీనత్వమునన్ .. బ్రహ్మో. 2. 64.

గీ. విప్రు లాఁకట మలమల వ్రేఁగుచున్న, వారు
ప్రొద్దెల్లబోయె నీవంటివార, లున్న యింటను
బేదల కుండఁ దరమె ... శేష. 1. 168

చం. జలజలమంచు నీ రొలుకఁ జల్లనిగాడ్పులు వీవఁ
దారకల్, మలమల మగ్గ, జీకటి క్రమంబుగ
డిగ్గ ... ద్వా. 5. 73

మలమల్లకము నం. వి. అ. పుం. కౌపీనము, గోఁచిపాఁత (విల్యమ్సు).

మలమాసము నం. వి. అ. పుం. అధికమాసము

మలము నం. విణ. (అ. ఆ. అ.) 1. మఱికియైనది, మాసినది, 2. దుష్టమైనది, చెడ్డది

వి. అ. పుం. న. 1. మఱికి, దుమ్ము. 2. మష్టు, మడ్డి, పనికిరానిపదార్థము. 3. పురీషము, పేడ, రెట్ట మొ. 4. శరీరము నుండి వెడలెడి యపరిశుద్ధమైనపదార్థము. పండ్రెండు.

శ్లో. వసాశుక్రమసృజ్మజ్జా మూత్రవిట్ కర్ణవిట్
నఖాః శ్లేష్మాశ్రుదూషికా స్వేదో ద్వాదశైతే
నృణాం మలాః
వాచ. ఘ్రాణకర్ణవిట్ ఆ. విసా.

5. వాతాది (కే. ని.) (వాతము, పిత్తము, కఫము.) 6. కిట్టము, లోహమలము. 7. దోషము. 8. పాపము. 9. కాంస్యము. 10. తేలుకొండెము (వై. ని.). 11. కర్పూరము.

మలయ నం. వి. ఆ. స్త్రీ. త్రివృత, తెగడ (వృ. ని.).

మలయజము నం. వి. అ. పుం. 1. చందనవృక్షము 2. మలయజపవనము పుం. న. గంధపుఁజెక్క.

మలయద్వీపము నం. వి. అ. పుం. స. ఒకానొక ద్వీపము (వై. ని.).

మలయమారుతము నం. వి. అ. పుం. 1. మలయపర్వతమునుండి బయలుదేరు చల్లనిగాలి 2. (సంగీ.) ఒకానొకరాగము.

మలయము నం. వి. అ. పుం. 1. భరతఖండము (హిందూదేశము) యొక్క దక్షిణభాగమున నున్న యొక పర్వతము. 2. మలబారుదేశము, మలయపర్వతమునకుఁ దూర్పుగా నుండు దేశవిశేషము 3. ఉద్యానవనము, ఉపవనము. 4. నందనవనము, ఇంద్రుని యుద్యానము 5. పర్వతభాగము, పర్వతపార్శ్వము.

మలయమ్మ—మలలమ్మ వి. ఒక కొండదేవత

సీ. మలయమ్మ వేఁటాడ మాపాలఁ గల్గుమీ సింగం
పుఁగొదమఁ దెచ్చెదము నీకు ...
యయా. 2. 3

మలయవాసిని నం. వి. ఈ. స్త్రీ. దుర్గ (వై. ని.).

మలయాడు అ. క్రి. (మలయు+ఆడు స్వార్థమున) సంచరించు.

సీ. ఘనత కెక్కిన వసంతునితోడి చెలికాఁడు
మనసుల మలయాడు మావటీఁడు ...
ధనా. 1. 34.

మలయానిలము సం వి అ పుం మలయపర్వతము నుండి వీచుగాలి, దక్షిణపుగాలి

మలయించు స క్రి. (√మలయు) మలయఁజేయు, తొలఁగించు

కం. మలయవతిమీఁదిప్రేమము, మలయించెనె దైవ
మిట్లు మమ్మెడచేసెం, బలు కొకటి బ్రాఁతి
చిలుకల, కొలికి నాచందమామకూనా నీకున్..
ద్వా 5 238

మలయిక వి. (√మలయు) విహారము.
(సందర్భమునుబట్టి తక్కినయర్థముల నూహించు వది. శ. ర., బ్రౌ)

మలయు అ క్రి (త మలై) 1 సంచరించు, తిరుగు

గీ. నల్ల సేనపుగుండులు నడచినట్లు, మంపుగొని మే
ఘులుంగక మలసి మలసి ... మన్నుఁ, బోతు
లెడచొచ్చి దాఁటెడు పొదలు వోలె ...
ఉ. హరి. 4. 26.

గీ. మలయుఁ గాశీపురంబులో మాఱు లేక,
యహితజయభాసురుఁడు సింధురాసురుండు
కాశీ. 6, 178., భాగ. 10 పూ 1321

2. వ్యాపించు.

సీ. మణిభూషణద్యుతుల్ మలసి వెలుఁగ.
కు సం. 12 982

సీ బ్రామఁకులక్రిందిసోమరు లెంత యని కాక మలసి
నీడల రూపు మాపలేదె ... వసు 4. 22.

గీ. మలసి చూపట్టెఁ బథి నొక్క మఱ్ఱిచెట్టు.
హంస 2 116

3. వీచు, విసురు.

గీ. మలయపవనుండు పలుమాఱు మలయకుండ
నలరుటింటిగవాక్షంబు లరసి యరసి ...
విక్ర 4 162

గీ అంగజునిగంధసింధురం బనఁగఁ బరగు, మలయజ
సుగంధి మలయాద్రి మారుతంబు, మలయ
దెందాక నందాక మానవతుల. మానసంబుల
నెలకొని మానమమరు ...
భర్తృ. 2 85, ప్రబంధ. 257.

4 వర్తించు. ఉండు

కం గెలువుము బాణుని వానిఁ, గలవారిని విజయ
లక్ష్మిఁ గయికొను టరుదే, కలనఁ బదాఱు
మొగంబుల, మలయుదు నీ వనుచుఁ జెలఁగె
మాగధరవముల్ .. ఉ హరి 6. 16.

సీ మలయద్రుమంబున మలయుభుజంగికి బర్వాం
తరువుపై పలపు గలదె ...
భా రా యు 2405, దశకు. 8 66.

5 ఒప్పు

మ రటదంభోధరమాలికల్ మలసె ఘర్మద్రు
ద్విపేంద్రంబులై . రామా. 6. 5

గీ. మరకతనిబద్ధభూముల మలయు రేవె, లుంగు
ఱాతిన్నియలచె న్నెసంగు .
ఉ. రా. 3. 66, దశా. 2. 73.

6. యత్నించు, ఉత్సహించు,

గీ కన్యలావణ్యరససుధాగాహనమున, విభుని నయ
నము లస్వప్నవృత్తిఁ జెంద, మనసు తదురోజ
హేమాద్రి మనికి మరిగి, మహిత సురతాను
భూతికై మలయుచుండు ... వసు 3. 96.

గీ. పర్వములయందు రాహువు భానుచంద్ర, మం
డలగ్రసనమునకు మలయుచుండు ...
వి. పు. 3. 232., ఉ రా 6 73.

7 విజృంభించు, చెలరేఁగు.

గీ మలసి అంకెలు వైచుచు మాఱుకొనిన, వృషభ
ములభంగి నక్కురువృషభు లిట్లు
భార. విరా 5. 165.

సీ. మలసి దర్పంబున మార్కొనువృషములా
నార్చుచు రేఁచి పోరాటఁ బెనుచు ..
హరి. పూ. 8. 3, బస. పు. 4. 137.

8 పోరాడు, పెనఁగు, మార్కొను, ప్రతిఘటించు.

కం. ఎత్తినగద లంకించియు, హత్తించియు బ్రమరి
దిరిగె వడఁచియుఁ బయిపై, నొత్తియుఁ
దట్టియుఁ బట్టియు, మత్తగజద్వయముఁబోలె
మలసి రిరువురున్ ... ఉ. హరి. 3. 62.

చం. నెలకొని కృష్ణరాయధరణీవిభుఁ డుత్కలా

భూమిపాలుతోఁ గలన నెదిర్చి హస్తికరకాండ
తతు ల్మసకంపుఁ బాములై, మలసినచోటఁ
గూడిన సమగ్రయశోవసనంబుఁ గప్పి
పారి పీఠి 22,

ద్వి మదచకోరములతో మలయు నేత్రములు,
కొదమలేళ్లకు సిగ్గుగొలిపెడి చూపు.
ద్వి. హరిశ్చ ఉ 341

(ఇట నౌపమ్యవాచకము.)

9. కదలు, చలించు.

సీ మలయుచుఁ బొలుపారు మకరకేతనముతో
నెలరారుకెందలిరెల్లి గ్రాల ..
కు. సం 9 245

చం. తొలుతటిదిక్కుదీవు లటఁ దోడనె భూధవు
నాజ్ఞ చేకొన, న్మలయక నిల్చుతద్ధవళిమంబను
తెల్లనిశానిచేరువన్, వెలిఁగెడు పద్మరాగయుత
విశ్రుత కాంచన కుంభమో యనన్, జలరుహ
బాంధవుండుదయశైలముపైఁ గనుపట్టె నయ్యె
డన్ ఉ. హరిశ్చ. 1 53.

10 తడయు, ఆలసించు.

చం. మలయక వేగ మేఁగి హనుమంతుఁడు మందుల
గట్టు దెచ్చి ... దశా 7 2. 133

11. తొలఁగు, అపసరిల్లు

ద్వి. . . అక్కపట మృగంబు, బెదరి పట్టిక
తుప్పించి బిట్టెగసి, ... మరిగిన గతిఁ జేరి
మలయు నంతంత ...
ద్వి. హరిశ్చ. పూ. 704

12 తపించు, బాధపడు

గీ ఉగ్రతపమున నెంతయు నొడలు ఒస్సి, యడరు
నాఁకట మలయుచు మెడ మలంచి.
మార్క 5 27

గీ. తెరలుచున్నది తొంటిముత్తెములు దిగిచి,
క్రొత్తలుగఁ దెచ్చి పాలిండ్లఁ గూర్పరమ్మ,
మరుని వేఁడిమి కెంతయు మలసె నమ్మ, వెలఁది
వడు సోలె నేమి గావింత మమ్మ.
యయా 1. 115., ఘటికా 1. 49.

జ మలఁపు, మలయాడు, మలయించు, మలయిక,
మలసియాఁడు.

మలయువు సం. వి. ఉ. స్త్రీ. కుక్కమేడి (వృ వి.).
(శ ర.)

మలరు అ. క్రి. యత్నించు. కడఁగు

కం. మునమున సత్కవికావ్యము నదఁగ విలుకాని
పట్టినమ్మును బరిహృ, దృఢమై తల యూపిం
పనియది కావ్యమె మలర పట్టినదియున్
శ.మే కు సం 1 41

మలలమ్మ – మలయమ్మ వి ఒకానొక కొండ
దేవత

ఉ పత్తినినిబ్బరంపుఁబరు విఁచుక తగ్గక బత్మెకఁబు
లన్, హత్తఁగఁ దాఁకుగాయముల నాసి
కట్టెవ మన్న లజ్జ గో, రొత్తుల కేళ పొత్తు లని
యెల్లఁడు మా మలలమ్మమీఁది మాబత్తియె
మానె వీని కివి పాటవియే నృప యెన్ని చూడఁ
గన్ ... చంద్రా 2. 51

మలవ(ల్వ)తీ వి (హిం మల్వతీ) అధికముగా
విధించిన పన్ను.

సీ వర్షాశనంబులు వఱదపాలై పోయె మలవ
తీలను బ్రజల్ మాని చనిరి. ...
రామలిం. 89

సీ మల్వతీలను బ్రజన్ మాపంగవచ్చును వర్షంబు
గురిపింప వశము గాదు .. రామలిం 5

మలవాససు సం వి స్. స్త్రీ. ఋతుమతియగుస్త్రీ,
ముట్టైనయాఁడుది .... (అ ని.)

మలసాల – మల్లసాల వి. కూటము, చావడి.

సీ నారికేళపుమట్టతీరుగా నలికిన ముంగలి
మలసాల ముద్దు గులుక ...
హంస. 1 151.

మలసియాడు అ. క్రి. (మలయు + ఆడు. స్వార్థమున)
వీచు, విసురు.

గీ మారుతంబులు నామీఁద మలసియాడ, గలుగు
నొకో నాకు నొకనాఁడు కన్నులారఁ, శివునిఁ
జూచుపుణ్యం బనుచింత నెఱయ, మొదలివేలుపుఁ

బోడఁగంటి మ్రొక్కఁ గంటి
ఉ హరి. 2 176

మలహాజారపుజోదు (మల + హాజారము + జోదు) వానరయోధుఁడు

చం చలమున. బోరుచో మలహజారపు జోదులు
నోఁకు మూఁకలన్, బోలుపఱఁ జేసి యా
జమునిప్రోలికిఁ గావలి యన్న నత్తఱిన్ ..
అచ్చ. రా యు 199.

మలహారి వి. 1 రాగవిశేషము, ఇరువది నాలుకు స్త్రీరాగములలో నొకటి.

సీ. సలలి, త బిలహరి కురంజి ధన్యాసి పూర్వ
గౌళవరాళి నాట భల్లాతకి మల, గీ హారులు
సారంగ రామక్రియలు ననంగ.
హంస 5 125.

వ ... మేఘరంజి, వేళావళి మలహరి, జాళి,
హిందోళము .. మత్స్యపు. 5 54.

2. చర్మవాద్యవిశేషము

గీ. ఒనర సింధుసముద్భవాశ్వోత్తమంబు, బిరుద
హంసకింకిణీస్ఫురణ మలర, డవిణ మలహారి
మొఱయునందమగులీల, మ్రోలనటునిల్పి సాహిణి
మ్రొక్కుటయును
ఇందు 2 54

గీ డవిణ మలహర్లు జేగంటరవళితోడ, టటట
టంటం టటంచుఁ జెంగటను మ్రోవ .
మల్లుపు 1. 18

మలహరుఁడు సం వి అ పుం శివుఁడు

ద్వి మలహరుజడలలో మలయు నీగగ
నవ 4. 201 పా 2 24 రం.

మలాక – మలకా వి (త మలాక్కా) శ్రీఖండము, చందనము.

సీ. సుంకంబు లుడిగె మెచ్చులు రా గుబాళించు
చేవ యెక్కు మలాకచెక్కలకును ..
కువల 1 98.

గీ. ... మలాక నాఁగను దనర్చు, చుండు శ్రీఖం
డము ... అం భా. 2 162.

మలాక సం వి అ స్త్రీ 1 కాముకురాలు, కామము గలస్త్రీ
2 దూతి 3 కరిణి, ఆఁడేనుఁగు

మలాకర్షి సం వి న్ పుం హడ్డికజాతివాఁడు (చూ హడ్డికుఁడు)

మలాకీ వి శ్రీఖండము

సీ బాగుగా మెయి మలాకీగంధ మలఁదక యుఁపు
ష్టట్టదు కదా యెప్పటికిని . సిం. నాం 18

మలాము – మొలామ వి. బంగారు లోనగు వాని పూఁత

వ ... బ్రహ్మాండకరండంబు వెండిమలాము చేసిన
చందంబున దిక్కోణంబులు సంకు దోమిన
పోలిక .. సానందో. 5 136.

మలారము – మల్లారము వి (క. మలార, త మలారమ్) 1 గాజులగుది
2 నిడుపుకొయ్యకొనను రెల్లలు కట్టి వీధి మున్నగువాని నూడ్చుసాధనము.
(శ. ర, బ్రౌ)

మలారి సం వి. ఇ పుం సర్వక్షారము, మలధావన ద్రవ్యము, సబ్బు.

మలి సం వి ఇ. స్త్రీ అనుభవము, భుక్తము
(ఆ ని)

మలికితము వి. (త మలక్కిడి) సంశయము.

కం చదువులకు నొజ్జ యయి కడుఁ, బొదలిన
నాయయ్య పొత్తపుంగూర్పరిచే, నిది తగ
వనిపించెద నె, మ్మదిలోపల నీకు నింత మలికిత
మున్నన్ యయా 4 63

జః మలికితపడు.

మలికితపడు అ క్రి. (మలికితము + పడు) సందేహించు.

ద్వి శర్వభక్తులు మనశరణులు నగరె, యనుచుఁ
గొగ్గయ్య నన్యాపదేశముల, మనసుఁ గెల్లఁగ
నాడ మలికితపడుచు. . . ప్రభులిం. 8. 22.

మలికుఁడు సం. వి అ పుం. రాజు (విల్యమ్సు).

మలిగ వి. (త. మశిహై) అంగడి.

సీ. అంగడి మలిగ నానాపణసంజ్ఞలౌ.
అం. భా. 2. 12

మలిగండ్లు వి. బ. (మలి + కండ్లు) (బియ్యము మొ. బాగుచేయునపుడు మలిచి తీయఁదగిన ఱాలు)

ద్వి. విషయపంక్తులంబు వికసనవిరియు, మలిగండ్లు
దివిసిన మంచి బియ్యంబు, నిలుచు విధంబున
నిసాని దుష్టవాసనలన్నియు వడిఁ జెడునంత
ప్రభులిం. 5 157 18 పం.

ఆ. అలయఁ జేసి మలిచి యడిగండ్లు మలిగండ్లు,
తీసిపె మిడెడు కటిక దేజరిల్ల, నెలమి మన్ను
దినెడు నెత్తురై పుట్టును వేమ. 3 34.

మలిన సం. వి. ఆ. స్త్రీ. ఋతుమతి యగుస్త్రీ ముట్టైనయాఁడుది (వి. వ్యమ్ము.).

మలినము వి. రత్నదోషవిశేషము

కం. తనజాలు మెఱుఁగు వెలుఁగును, దనరక మలి
నంబు రత్న. 63.

మలినము సం. వి. (అ. ఆ. అ.) 1. మురికియైనది, అపరిశుద్ధము 2 నల్లనిది, కృష్ణవర్ణము గలది, 3 పాపముగలది, దుష్టమైనది. వి. అ. న. 1 పాపము 2 తక్రము, చల్ల. 3 వెలిగారము 4 దోషము, తప్పు 5 జలము, నీరు (వై. ని.)

మలినముఖము సం. వి. అ. పుం. 1 అగ్ని 2 పిశాచము, దయ్యము 3 గోలాంగూలము, కొండముచ్చు 4 చిత్రకము, చిత్రమూలము (వ్య. వి.) 5. ప్రేత.

మలినముఖుఁడు సం. విణ. (అ. ఈ. అ.) 1. మలినమైనముఖము గలవాఁడు 2 నీచుఁడు, మోటైనవాఁడు 3. క్రూరుఁడు, కఠినుఁడు. ఇట్లే మలినాస్యుఁడు మొ.

మలినాంబువు సం. వి. అ. న. నిరా. మషీజలము. (వై. ని.).

మలిని సం. వి. ఈ. స్త్రీ. ముట్టుది. ఋతుమతి. (శ. ర.)

మలిమ సం. వి. న్. పుం. — మాలిన్యము.

మలిపించు సక్రి. (√మలుచు) మలుచఁజేయు. చెక్కించు

సీ. మలిపించె బంగారముల శోభనగృహములు
కూర్పించె నట్టిండ్లు కుదనమున
క్షేమ. 5 57.

(ఇట నిర్మించు అని భా.)

మలిమిడి వి. పశుపార్ష్ణిరోగము పశువుల మడమలకు వచ్చురోగము

కం. మలిమిడికిఁ జిత్రమూలము, తెలుప స్నానము
దము గల్పి పెట్టుము రిట్టల్, నులివెచ్చ త్రికటు
కముతోఁ, బోలుపగఁ బెట్టంగ బ్రాంతవుడును
మానున్. పశువైద్యశాస్త్రము 27.

సీ. అంటరను మలిమిడి యనఁగను బశు, పార్ష్ణి
రోగము అం. భా. 125.

మలిమ్లుచము సం. వి. అ. పుం. 1 మశకము, దోమ. 2 అధికమాసము, మలమాసము. 3 వాయువు 4 అగ్ని. 5 చిత్రకవృక్షము, చిత్రమూలము (వ్య. వి.). 6 హిమము, మంచు. 7 చాతకము (కే. ని.)

మలిమ్లుచుఁడు సం. వి. అ. పుం. 1 చోరుఁడు, దొంగ 2 రాక్షసుఁడు, పిశాచము 3 నిత్యము లగు పంచయజ్ఞములను విడిచిన బ్రాహ్మణుఁడు, భ్రష్టబ్రాహ్మణుఁడు 4. పిల్లవాఁడు 5 రజకుఁడు, చాకలివాఁడు (కే. ని.)

మలీకము సం. వి. అ. న. అంజనము, కాటుక (కే. ని.).

మలీకుఁడు సం. వి. అ. పుం. శత్రువు, పగతుఁడు. (కే. ని.)

మలీమసము సం. విణ. (అ. ఆ. అ.) మురికియైనది, మలినమైనది, పరిశుద్ధము కానిది. 2. నల్లనిది, నల్లనిరంగు గలది 3 దుష్టము, పాపముగలది. వి. అ. పుం. 1 ఇనుము. 2 కాసీసభేదము

మలు విణ. 1. రెండవది

కం. వెలయొనిమిదియగు పాలును, వెలనాలవ

పాలునోలి విడువఁగ వలయున్, తొలు రేవున
మలు రేవునఁ, జెలువేదఁగఁ జాకిచీర చెఱిచిన
చోటన్. విజ్ఞా. 2 62.

ఉత్సాహ మలుసమర్త నంట కుండి మాలదాన
నగుట నేఁ, గలయ నీళ్ల నాడి కడవ గ్రంత
యంటుకొనుటకై, కొలనఁ గ్రుంకి పోవుచుండి
కుసుమబాణనిభుని ని, న్నలఘు... లోచనంబు
లలరఁ జూచి వలచితిన్ .. వివరా. 3 84.

సీ గమనింపుచున మ్రోయుకటకముల్ కేలూడ్ప
మలుచుట్టు బిగియించు మందగమన
దశా 4 45.

2 అల్పము, కొంచెమైనది (చూ మలుపచ్చి)

మలుఁగు(ల్గు) వి పాఁపమీను. శృంగి, ఒకజాతి యాఁడుచేఁప

గీ. మలుఁగు మీ నొఱియఁ దూఱె ...
ఆము. 2. 53, ద్వి పరమ 1 46

సీ. గొంగ, కొరదయుఁ గడిసె పాఁపర మల్గు
ముచ్చంగి బుంటముక్కును లొంపి, గ్రుచ్చు
కొనిరొ

గీ. కెరలి వర్తిలునమ్మహాగ్రీష్మమునను ...
వేం. పంచ. 1 294., ప్రబంధ. 195.

సీ ఉలుచనాఁ దిఱికి నా మలుఁ, గనంగ,
బొమ్మిడాయ యనంగఁ బొలుపారుచుండును
మత్స్యభేదంబులు .. ఆం. భా. 1. 160

మలుకము సం. వి. అ. పుం. 1. కడుపు 2. పశువు (వై. ని.).

మలుకారు వి (మలు+కారు) 1. ముక్కారు పంటలో రెండవకారు (శ. ర) రెండవసారి పండించిన పంట (బ్రౌ)
2 శీతకాలము. (శ. ర., బ్రౌ)

మలుకు(ల్కు) వి॥ నకిషీచెక్కినది. (వి. దారము మొదలగువాని నెదురెదురుగా తగిలించి మరల పెడమర్ల త్రిప్పినది. అని. శ. ర., బ్రౌ)

ఉ మోమున లేఁతన వ్వొసఁగ ముత్యపుటొంట్లసి
యాడ మల్కుతోడా మెలివెట్టి కట్టిన కడాని
జగాజగిపాగ మీఁద .. శశాం 5. 7

ద్వి మలుకుటుంగరములు మణికంకణములు.
ద్వి. పరమ 3 160.

మలుకువ వి. (త. మలంకల్) ముఱికి, మాలిన్యము. (శ. ర)

మలుగు¹ అ. క్రి (త. మళుంగు) 1. నశించు.

గీ ధర్మసూతుమాటచొ ప్పెవ్విధంబొ యెఱుఁగ,
కునికిఁ జేసి చిత్తిల్లితి నోపు దీపు, దెలియకజెప్పి
నాయలమట మలుగఁజేయ
భార. ఉద్యో 2. 23

కం వల నగునంతకుఁ బగతుం దల నిడుకొని తిరుగు
నీతితత్త్వజ్ఞుఁడు మున్, జిలువ యొకం డట్టి
దయై, మలుగం దినదే యనేక మండూకము
లన్ వేం. పంచ 3 344.
భార. అను 1 139

2 (దీపాదులు) ఆఱిపోవు.

కం. ఆకృష్ణుఁడు నిజసౌమ్యా, లోకనమున నాశిఖి
మలుగఁజేసెం బూ, ర్వాకారత నవ్వనము నిరా
కులతం బొలిచె ... భార అను 4 399.

3. ఉపశమిల్లు, తగ్గు, క్షీణించు

ద్వి. మలుగక తనలోన మండెడువాఁడు, కులగోత్ర
మైనఁ జేకొని మ్రింగువాఁడు ...
రం రా. ఉ. 307 పా 14 పం.

ద్వి మఱి యొచ్చి యాఁకలి మలుగంగ నితని,
యొగ్రమింగెద నటంచు నింటి కేతెంచి
రం. రా ఉ 146 పా. 12 పం.

జ మలుపు. మల్పు

మలుగు² వి. తుంటి.

కం ఎలుగులమలుగుల నలుగుల, గులగులలుగఁ జేసి
పట్టుకొని బిట్టటశం, బలుగుల సలుగుల ములు
గులఁ, గలఁగంగాఁ జేసి రట్టి గట్టికిరాతుల్ ...
రా. వి. 3 60.

మలుచు(ల్చు) స క్రి. 1 చేయు, కల్పించు.

గీ మంటి నైనను లింగంబు మలిచి కొలుఁడు
ఇసుక నైనను లింగంబు నేర్చి కొలుఁడు

భీమ 3 102.

2 చెక్కు, తరిమెనఁబట్టు.

కం బలవంతులబలమఱఁగా, మలువక మ్రాన్మ్రాని
పాటు మాయాధను వి, మ్ములఁజేసిన.
భార ఆది 7 176

గీ మలిచి యేకాండముగ నొక్కమానికమున
వేడ్క నెద్దాని నిర్మించె విశ్వకర్మ .
నైష 6 98

ఉ తీరుగ మల్చి వేసినగతిన్ దొడ లున్నవి
యొమ్ములోనివిస్తారము చెప్పరాదు .
సారంగ 2 43

ద్వి గోమేదకంబులకొణిగెలు బవిరి, గా మల్చిపై
వజ్రగారె యొసఁగి
రం రా బాల. 73 పా 8 పం

3 బియ్యము మొదలగునవి జాలు పోవునట్లు చేటతో చక్కచేయు (శ ర)

జ మలిపించు

మలుపక్కము వి (మలు + పక్కము) మాసము రెండవపక్షము, కృష్ణపక్షము (చి. ని., శ ర, బ్రౌ) శుక్లపక్షము – తొలుపక్కము.

మలుపచ్చి విశే. (మలు + పచ్చి) కొంచెము తడియాఱినది

సీ. సూత్రవతీదేవి సొబగుపాలిండ్లపై మలు పచ్చి
గంధంపు వలపుతోడ .. పాండు. 1 9.

సీ. ... తాఁకిన మలుపచ్చి కసమసవల రాచమసల
తోడ విక్ర 8. 82

మలుపు(ల్పు) స. క్రి. (√మలుఁగు^{1} త. మళుప్పు)

మ పరినారీహరణం బొనర్చు వివిధోపాయంబులన్
మేదినీ, సురవర్గంబుల నొంచు దేవగృహసంశో
భాభిఘాతంబు సే, యు రవీందుద్యుతిజాల
ముల్ మలుపు మాయోపాయకేళీకృతా, దరుఁ
డై సర్జరకోటిఁ గష్టపఱుచు న్ధర్మంబు నష్టంబు
గాన్ ..
నిర్వ 2. 86.

2. ఆర్చు, ఆర్పివేయు.

సీ తన జయధ్వజ మారుతములు వైరికిరీటఖచిత
సన్మణిదీపకళల మలుప .. నః స 1 42.

3 నశింపజేయు

చం. పొగయక రాఁజ కొక్కమొగి భోరన మంటలు
విస్ఫులింగముల్, నెగసి . పురారినేత్రశిఖి
మల్పె మహాశనిపాతభీమమై ..
కు సం. 5. 528.

వి మలుచుట, చెక్కుట.

సీ నీలంపుటిరుసుటందిక వమర్పఁ దలిర్చ కెంపు
రామలుపఁ డెక్కెంబుతోడ ...
కృ శకు. 1 55.

మలుసంజె వి (మలు + సంజ) సాయంసంధ్య. (శ. ర)

మలూకము సం వి అ పుం 1 పక్షి. పిట్ట. 2. ఒకజాతిపిట్ట (కే. ని.).

మల్ల – మల్లె వి. మంటికంచము

సీ సిబ్బి మూఁకు డనంగఁ జెలఁగు శరావంబు,
పంగు దడ్డెము సావ బల్లె మల్ల యనఁగను
దద్విశేషాభిధ ... ఆం. భా. 2. 248.

జ. మల్లసాల

మల్ల సం. వి ఆ. స్త్రీ. 1. స్త్రీ, ఆఁడుది. 2. (అరేబియాదేశ సంబంధమైన) మల్లి (వృ.వి). మల్లి (వృ. వి.) 3. అంగరాగము 4. పురుషుని నలంకరించుట (విల్యమ్సు.).

మల్లకము సం. వి. అ. పుం 1. దీపస్తంభము, శమ్య, సెమ్మె. 2. ప్రదీపము. 3. కొబ్బరిచిప్పతోఁ జేసినపాత్ర 4. దంతము, పల్లు. 5. రావులుఁగు, కంకము (వై. ని.).

మల్లకుఁడు విశే. కఠినుఁడు, గడుసరి.

కం. తల్లికిఁ దండ్రికి సుతులకు, నెల్లవిధంబులను
వలయుహితములు సెప్పన్. మల్లకుఁడు గాక
కర్జము, సల్లభ్యముగాఁగఁ జూచి సౌజన్యనిధీ .
భార. అను. 4. 123.

మల్లగల్లము వి. జగ్గులాడుట (చి. ని.).

మల్లగుల్లము వి వాదులాడుట (శ. ర., బ్రౌ.).

మల్లఘటి సం. వి. ఈ. స్త్రీ. నృత్యభేదము,

నృత్యవిశేషము (విశ్యమ్ము)

మల్లచే(స)అచు అ క్రి. (మల్లట + చఱచు) భుజాస్ఫాలనము చెయు, దండపై అఱచేతితోఁ గొట్టుకొను

సీ. గొల్ల లచటనచట

గీ మల్లచఱచుచు నార్చుచు మఱిసి క్రమరి, పాఱు
చును బెక్కు బిరుదులు పలికిపలికి
హరి. పూ. 6 139.

క. కోపఁడు హింసను గని దు. స్సాధాటోపమున
మల్లచఱచుచు వినుమా, యో ధర్మపత్ని నీ
పెను, సాధనమున నెట్టి వారిఁ జంపుదుఁ గొం
చెన్ ప్రబోధ 2 66.

వ అంతకు ముందఱ భీమసేనుం డంతకూడుమం
గుఱించి యనంతబలసమేతుం డై యంతకాకారం
బున మల్లసఱచుకొనియార్చుచు
భార ఆది 6 292, ఆం. భా 3 108.

జ. మల్లచఱపు.

మల్లచేఱపు వి (√మల్లచేఱచు) భుజాస్ఫాలనము.

సీ మల్లచఱు పనంగ మల్లచఱచు టన భుజసమా
స్ఫాలనం బొప్పుచుండు.
ఆం. భా 2. 208

మల్లజము సం వి అ న (మల్లదేశమునఁ బుట్టినది) మరిచము, మిరియము

మల్లట వి 1. నిర్బంధము

గీ బలిమమును గత్తియును బూని ప్రజలయిండ్లఁ,
గన్నవెట్టని దొక్కలే కాని కొదువ, కడమ
దు వృత్తు లన్నియుఁ గఱచె నతఁడు, లంజ
తల్లుల చేతిమల్లటకుఁగాఁగ ..
నిరం. 2. 26.

2. మల్లాట. పెనఁగులాడుట. (శ. ర.)

మల్లడి వి మిక్కుటము, అతిశయము.

చం. పెళపెళ నార్చి మల్లడిగఁ బేర్చి జవంబునఁ
జెట్టచెట్టునన్, శిలశిలఁ బ్రాకి పూఁబొదలు
చించి హాలాహాళిగా ఫలావళుల్, జలజల రాల్చి
వజ్రమణిజాలము లూడ్చుచు వానరుల్ దిగం,
చఱములు మ్రోయ రాయిడులు సల్పఁగ
మారుతి పల్కు రామునిన్
రామా 7 152

2. పెనకువ (చూ మల్లడిగొను.).

3. సంతాపము

గీ వడుమ జాజఱ కాఁడు మన్మథుఁడు వచ్చి, రాత్రి
మల్లడిగాఁ జేయురాయి డొకటి, యెంత
నొప్పించెనో కదా యింతి ననుచుఁ. గఱయుగం
బున బిగియాఁగఁ గౌఁగిలించి
పి శకు 3. 215.

జ. మల్లడించు, మల్లడిగొట్టు, మల్లడిగొను, మల్లడిగొలుపు, మల్లడిసేయు, మల్లడుల్గొను

మల్లడించు అ క్రి (√మల్లడి) అతిశయించు

గీ. మనములోపల రోషంబు మల్లడింప.
భాగ 4 515.

2. పెనఁగొను

గీ మనములో దుఃఖతాపముల్ మల్లడింప
భాగ 4 784.

స క్రి పరితపింపఁజేయు.

మత్తకోకిల తల్లిదండ్రుల నన్నదమ్ములఁ దల్ల
డించినవారలన్, మల్లడించియు మీరలిప్పుడు
మాటిమాటికి నెప్పుడున్, భల్లపంక్తుల పాలు
సేయుఁడు పాలుమాలక చోరులన్, రాళ్ల
ఱువ్వుఁడు ఱివ్వుఱివ్వున నాఁడునాఁటికిఁ
జూడఁగన్. సాన.దో 2 119.

మల్లడిగొట్టు – మల్లడిగొను అ క్రి (√మల్లడి) పెనఁగొను.

చం. . నెమ్మనమున హర్ష చిత్రములు మల్లడి
గొట్టుచు నుండ నొక్కచో, వనితరవాస మైన
విమలావనియందు వసించె నత్తఱిన్ ...
చంద్ర 5. 25.

మల్లడిగొను – మల్లడిగొట్టు అ క్రి. (మల్లడి+కొను) 1. పెనఁగొను, ఒకటితో నొకటి చుట్టుకొను

కం తనపూజ త్రోవపడుటకు, మనమునఁ గోపమును
సిగు మల్లడిగొనఁగా, ననిమిషపతి ...

హరి. పూ. 56

కం. వెల్లగ భయమును బ్రేమయు, మల్లడిగొన మౌనిఁ జూచి మనుజేశుఁ డనున్ ..
భా. రా బాల. 181, జై భా. 2 42

2 ఒండొంటితోఁ గలియు

వ. .. సామజంబు లశరి రథ్యసారథిరథిక సహితంబుగా మల్లడిగొనం ద్రొక్కిన నేలం గలసిన రథంబులును భార. ద్రో 1 277

గీ అకుఁదోటలు నుగ్గాడి యంటితోఁట, తెల్ల మల్లడిగొనఁ ద్రొక్కి యుల్లికంద, పసుపుఁదోఁటలు జంగిలి కసవుబీళ్లు, చెఱకుఁదోఁటలు పండినచేలు దీర్చె ... సీలా 2 57.

3. వ్యాపించు.

కం తనలోచనదీప్తుల న, మ్మనుజపతి మొగంబునందు మల్లడిగొనఁ జే, సిన ...
భాగ. భా. 8 17.

వ. ... అనఘహిమసలిలములు నెలచలువఁదొనలఁ దొట్టి జలజలన జాలుకొని వెల్లువలై మల్లడిగొని ... వసు. 2. 11.

4. గుంపుకూడు.

చం. అడుగునఁ బండి ప్రీలి యసలై మధువుట్టఁగఁ ద్రావఁ దేంట్లు మ, ల్లడిగొని చుట్టిరా ...
ఆము 1. 69.

సీ. గుంపుగూడె వనం బల్క నొప్పుచుండు, మల్లడిగొనె వనంగను మాతృభూత .
ఆం భా. 2 103

5. చెలరేఁగు, విజృంభించు.

వ. ఇట్లు బల్లిదుం డయి మల్లడిగొని మార్కొన మగలు లేక మందంబునం బొంగి గాంగేయుండు పాండవేయులు వెఱఁగువడ ...
భార. భీష్మ 2 248

కం. క్రేళ్లుఱికి మసలె లేఁగలు మల్లడిగొని యంకెలిడియె మదవృషభంబుల్ ...
భాగ. 10 పూ. 178, రసిక. 5. 161.

6. అతిశయించు, అధికమగు.

ఆ భూనభోంతరప్రపూరితం బై చెల, దిశల నడుమ నెఱయఁ దీటుకట్టి, జగము తెల్లనిమ్ము సాలక మల్లడి, గొనియె గుహాబలంబు కోలంది మిగిలి కు సం 11. 582.

ద్వి ముద్దులేఁగలు వచ్చి మొదవులఁ గలసె, కవమున మోహంబు మల్లడిగొనఁగ ..
ద్వి హరిశ్చ ఉ. 1365 పం.
సీతా 2 122.

7 సంతపించు

కం అనవుడు నమ్మాటలు దన, మనమునకు సహింప రామి మల్లడిగొనుచున్, మనసిజ పరతంత్రత ని, ట్లని కిచ్చ సుధేష్ణతోడ నతం డుద్ధతుడై.
భా. విరా 2. 74.

క. కూలెన్, మకరాక్షుండు దనుజసేన మల్లడిగొనఁగా .
దశా 8. 167, మనుచ. 3. 9.

మల్లడిగొలుపు(ల్పు) స క్రి (√మల్లడిగొను) పరితపింపఁజేయు.

ఉ మానవినోద మిట్లు మది మల్లడిగొల్పఁగ మింటికి నమ్రహా, శ్యేనము పోలె బిట్టెగసి
పాండు. 4. 298

మల్లడిసేయు స. క్రి. (మల్లడి + చేయు) పరితాపము గలిగించు, పరితపింపఁ జేయు.

ఉ కేళిగృహంబు శూన్యముగఁ గిరమనోహరవాణి చూచి దు, శ్శీలుండు మన్మథుండు తనచిత్తము మల్లడిసేయ బోంట్లతో, మాలిమిదప్పి యోమ దనమారణదక్ష లలాటికాక్ష యో, శూలకపాలధారి యని శోకముతో నతిసేయు నీశ్వరున్ ..
గంధ. 116

మల్లడుల్గొను అ క్రి. (√మల్లడి, మల్లడిగొను, అతిశయించు

మ గొనబుంబ్రాయము రూపసంపదయుఁ జేరొప్పఁ గల్గుటన్ మాటికిన్, దను వీక్షించుట గర్గభూసురునిమీఁదం గోరికల్ మల్లడుల్గొనఁగా ...
శుక. 4 117.

మల్లనాగము సం. వి. అ. పుం. ఇంద్రుని యేనుఁగు (విల్యమ్సు.)

మల్లనాగుఁడు సం. వి. అ. పుం. వార్తాహరుఁడు, వేఁగులవాఁడు (విల్యమ్సు).

మల్లభువి సం. వి. ఈ. స్త్రీ. 1 కసరత్తు చేయు చోటు, గరడిసాల 2 దేశవిశేషము, ఒకానొక దేశము

మల్లభూమి సం. వి. ఇ. స్త్రీ. – మల్లభువి

మల్లము సం. వి. అ. పుం. 1. పాత్రవిశేషము, ప్రమిదె, గిన్నె 2. గండస్థలము 3 కణత. 4. ఒకసంకరజాతి, భ్రష్ట (చెడిపోయిన) క్షత్రియునకు క్షత్త్రియస్త్రీయందుఁ బుట్టినజాతి 5 ఒకానొకదేశము 6 మత్స్యభేదము. 7 వేటునివలన శ్రీధరకన్యయందు పుట్టిన సంకరజాతి 9 దంతము, పల్లు (వై. ని.).

మల్లయుద్ధము సం. వి. అ. న. మల్లులుచేయు యుద్ధము. ద్వంద్వయుద్ధము, బాహుయుద్ధము

మల్లరము వి. 1. గర్వము.

సీ. గరువము పొగరు కావరము గెబ్బ
గీ. త్రుళ్లు క్రొవ్వు తిమురు త్రుళ్కు మల్లఁమ్ము.
పోతరం బేపు నా గర్వ మొప్పుచుండు ..
ఆం. భా 1. 133.

2. బలిసినయెద్దు

ద్వి. చటులమృగాళిపై శార్దూల ముఱుకు, ఘటన
నాఁబోఁతులఁ గడిమి వేడించి, మల్లడగొన
నొక్కమఱి మల్లరముల, . త్రెల్లింగవైన.
అ. మ, క. 5. 262 పొ 4 పం

వి. మదించినది

ద్వి. బలిమి శంకరుగిబ్బఁ బడ గెబ్బఁ జాలు, లలి
మీఱు నేడుమల్లఁ పుఁగోడియల . .
అ. మక 5 259 పొ. 1 పం.

వ. .. ఆత్మసాదృశ్య సంభావనాగర్వంబు పెల్లునం ద్రుళ్లుమల్లరపు శల్లరిశేఁటితండంబుల కండక్రొవ్వుఁ సైరింపక .. కళా 6. 224.

ఉ. కిట్టున నొండొకళ్లు తమకే తమకే పిలుపంచుఁ
బైపయిన్, గొత్తెలు పాఁడి పైరములు కోకలు
రూకలు ముందుముందుగా, వట్టుగ నిచ్చి వచ్చి
తలవాకిలి గాతురు రేతిరిం బగల్. గుఱ్ఱవయస్సు
మల్లరఁ గోడెలు సైరికదాట్కుమారకుల్. .
వై జ. 2 72

మల్లరి వి. (√మల్లు) జెట్టి, మల్లుఁడు

రగడ మఱియు గుణముఖ్యులగు మల్లురులు
నొంటరులు, నెఱ బిరుదుశూరులును నెనడెనయు
గెంటరులు . పి శకుం 3. 225.

మల్లవిద్య సం. వి. ఆ. స్త్రీ. బాహుయుద్ధసంబంధమైనవిద్య, మల్లుల విద్య

మల్లశాల సం. వి. ఆ. స్త్రీ. – మల్లభువి.

మల్లసాల – మలసాల వి. (మల్ల+సాల) చావడి, కూటము (చి ని). భోజనశాల (శ ర.),

కం. ఎల్లెడఁ బరదేసులకును, గుళ్లుం బంచలును రచ్చ,
కొట్టంబులు నం, గళ్లను గాక తలంపఁగఁ,
జల్లనిసున్నంపు మల్లసాలలు గలవే.
హరిశ్చ. 4 193.

సీ విడిముడిపట్టులు ప్రేలిమి గావించి మల్లసాలలు
బిట్టు మండఁజే. . . అచ్చ రా సుం 172.
(మల్లెసాల ముద్రి)

సీ. అచ్చమై వాకిట రచ్చఱాయి మెఱుంగు పంచ
తిన్నెలు గొప్పపారిగోడ, కంపతెట్టులును
రాకట్టు ముంగిలి మల్లసాల దేవర యఱచవికె
యొకటి (మల్లసాల. ముద్రి)
శుక. 2. 408

మల్లాట – మల్లట వి. (మల్లు+ఆట) మల్లాడుట (శ. ర.).

మల్లాడు అ. క్రి. (మల్లు+ఆడు) పెనఁగు, మల్లుపోరాడు

దండకము . అంత దుర్దాంతదోశ్శక్తి మల్లాడి...
దశా. 4. 232

2. పెనఁగులాడు

ద్వి అల్లాడఁ గౌనసియాడంగ సరులు, మల్లాడ
నలకలు మలసి చెర్లాడ, దధి మథియించు

నత్తటిఁ దగిలాఁడు ...
అ. మ. క 1. 36 పా. 23 పం.

సీ. బుధుల కీ వేఁడినఁ బ్రొద్దువో దను నీకు, నతిథి
పూజలకు మల్లాడఁ దిట్టు ...
విప్ర 3 15.

వ. ... కురువేరు గొల్లలాడుచు గంధఁబులకు మల్లాడుచుఁ బొగడలకు జరుగుచు ...
కళా. 6. 224.

3. అతిశయించు, అధికమగు.

శా. ... మునీంద్ర మాకు నెపుడుం జేతోభవుం
గన్నయెు, య్యారిన్ శౌరి వరించు వేడుకలు
మల్లాడున్ మనోవీథులన్ .
వరాహ 9 28

4 క్రీడించు, విహరించు

సీ వల్లవీతతిఁ గూడి మల్లాడు మాయగొల్లనికిది
చూడాకలాప మయ్యె ... వసు 4. 12.

మల్లామడి విశే పీడితము, అదుమఁబడినది

కం వెల్లి యగు వగలఁ ద్రొక్కన, నిల్లిగ్గులు గాన
వచ్చు హృదయములోనన్, మల్లామడి యగు
మదనుఁడు, మెల్లనఁ గూర్చుండెఁ దాల్మి మిను
మినుకనఁగన్ .. ఉ హరి. 5 166.

మల్లారము – మలారము వి గాజులగుది

గీ గాజులను గూర్చుచేరులుగాఁ జెలంగు, చుండు
మల్లార మనఁగను సోమభూష ...
ఆం భా 3 36

మల్లారము నం. వి. అ పుం. (సంగీ.) ఒక రాగము

మల్లారి నం. వి. ఇ. పుం 1. కృష్ణుడు 2 శివుఁడు ఈ. స్త్రీ. వసంతరాగమునందలి రాగిణీభేదము (వాచ).

మల్లి నం. వి ఇ, ఈ. స్త్రీ. 1 కుందము, మొల్ల జాతిలో నొకటి. 2. మత్స్యభేదము. 3 కపాలము. 4. కొబ్బరికాయ మొ వాని చిప్ప

మల్లిక నం. వి. ఆ స్త్రీ 1, దీపాధారపాత్ర. 2. మల్లె. (వృ వి) (కే. ని.).

మల్లికము నం. వి అ. పుం. 1 గోధుమ వర్ణముగల పాదములును ముట్టెయును గల హంస. 2. మాఘ మాసము 3. నాడె, సాలెవాఁడు పడుగులో నిటు నటు వేయుసాధనము (విల్యమ్సు). 4. పానపాత్ర దీపాధార పాత్రము (కే. ని.)

మల్లికాక్షము నం. వి. ఆ పుం. 1. హంస. 2. తెల్లని నేత్రములు గల అశ్వము. (హలా. ని , కే. ని.)

మల్లికాపుష్పము నం. వి అ పుం. 1. కుటజము, కొండమల్లె (వృ వి.) 2. కరుణవృక్షము, జంబీరము (వృ. వి.). 3 మల్లికాసుమము

మల్లిగంధి నం. వి. న్ న. అగురువు, చందన విశేషము (కల్ప.).

మల్లిగాఁడు వి క్షుద్రజనుఁడు, అల్పుఁ డగు మానవుఁడు.

ద్వి మల్లీదళముఖాలి మసలి మిన్నేలు, మల్లి
గాండ్రకు నెందు మాళిపైఁ గలదె ..
పండితా. పురా 95 పా.

మల్లినాథుఁడు సం వి. అ. పుం. ఒక ప్రసిద్ధ పండితుఁడు రఘువంశాది బహుమహాకావ్య వ్యాఖ్యానకర్త. ఆంధ్రుఁడు, ఇంటిపేరు "కోలచల."

మల్లిపత్త్రము సం వి. అ. న. ఛత్రికము, కుక్కగొడుగు.

మల్లియ – మల్లె వి. (సం. మల్లి) 1. మల్లెతీఁగ.

కం మరుఁడు దెరువరుల నెల్ల, న్వైరవునఁ దీర్పంగఁ
గోరి విరివిగఁ గఱదే, వరయడుగున నిడుమల్లి
యవిరులఁగా రిక్క లెసఁగె వేలుపుఁద్రోవన్...
నీలా. 3. 6.

2 మల్లెపూవు.

సీ పాటలీసుమసౌరభము చూఁగొని మల్లియల
సుగంధశ్రీల నపహరించి ...
ఉ రా 4 167.

వ ఇతర సౌరభలోలుభద్విరేఫంబులకు వల్లియ
అగుమల్లియలును ... విప్ర. 2 25

మల్లియకరివేల వి. అల్పతృణవిశేషము.

సీ ముల్లూప చెంగాయ మల్లియకరివేల యెఱ
గొయ్యి వెణుతురు మెఱుఁగుగడ్డి ...

హంస 5 45

మల్లీకరుఁడు సం వి అ పుం. చోరుఁడు, దొంగ (కల్ప)

మల్లు^{1} వి కోఁతి

గీ వెదకి మఱి కల్లుమల తెల్లఁ గదియఁ జేర్చి,
కట్టగట్టినఁ గౌసల్యపట్టి మల్లు, వెల్లువలముమ్న
నడిపించి వెనుఁక గదలి, తమ్ముఁడును దాను
మున్నీరు దాఁటి యవల .

యయా 3 55

మల్లు^{2} వి 1 మల్లుఁడు, జెట్టి (బ్రౌ.) (చూ మల్లుతనము.)

2 మల్లయుద్ధము, జెట్టిపెనఁకువ (శ ర)

జ మల్లరి, మల్లాట మల్లాడు, మల్లుకట్టు, మల్లుతనము, మల్లుపెనఁగు, మల్లుపోరు

మల్లుఁడు సం వి. అ. పుం. 1 బలముగలమానిసి 2 జెట్టి, మల్లయుద్ధము చేయువాఁడు, ముష్టి యుద్ధము చేయువాఁడు పుం స్త్రీ పాత్ర భేదము (కే. ని).

మల్లుకట్టు వి (√మల్లు^{2}) అడ్డగించు, నిరోధించు (శ. ర).

మల్లుతనము వి (√మల్లు^{2}) జెట్టితనము, మల్లత్వము

గీ జెట్టితండంబుతోడఁ జేపట్టి హొంత, కారి
విఱిచినయట్టు లగ్గలిక విఱుతు, లాఁగు వేగంబు
మెఱసి బలంబు నెఱపి, మల్లుతనమున
మెప్పింతు మనుజవిభుని ..

భార విరా 1. 81.

ఉ మల్లుతనంబునన్ భువనమండలి వీరపతాక మీక
హై, చెల్లుఁ బ్రియంబుతోడ ననుఁ జేరినకోలెము
నే నొనర్చు మే తెల్లను మీ రెఱుంగుదుర.

హరి. పూ. 9 55.

మల్లుపెనంగు అ క్రి (√మల్లు^{2}) మల్లయుద్ధము చేయు

ఉ. బల్లిదులైన బుఱుయదుభర్త లుదగ్ర పరా
క్రమంబునన్, మల్లుపెనంగునంత మురమర్దను
ముష్టిహతాఖిలాంగుఁడై, తల్లడపాటు చిత్త
మునఁ దార్కొన బీరము గట్టిపెట్టి యా, భల్ల
విపుండు కృష్ణునకు భక్తిమెయిం బ్రణమిల్లి యి
ట్లనున్

వి. పు 6 268.

మల్లుపోరు వి. (జా అనా. √మల్లు^{2}) మల్లయుద్ధము, జెట్టిపెనఁకువ

చ. ఉడుగునమ్మఁయు నృపిలమై చదలంటె
డుకొన్న నొప్పు బ్రహ్మ, ల్పెడనికడంక దంచనపుఁ
జేతుఁ గంగనుసాసెఁ దూఱఁగా, నడుమన
యున్కిఁ జేసి యల నాకపుఁన్ సరకై పెనంగి
లా, వెపలఁగఁ బట్టి వ్రేయుటకు నెత్తె నన న్జను
మల్లుపోరునన్ ఆము 2 9.

మల్లువు సం వి ఉ పుం ఎలుఁగుగొడ్డు, ఎలుఁగుబంటి

మల్లూరము సం. వి అ పుం. ఇనుము యొక్క కిట్టము, ఇనుపత్రుప్పు (ఆ ని)

మల్లె^{1} – మల్లియ వి. (సం మల్లీ) 1 మల్లితీఁగ

సి ...క్కలో యివి గావు రేచామతులుముపైఁ
జెఁవిన మల్లెక్రొవ్విరులు గాని ...

నైష 8. 161.

గీ . మల్లె నాఁ దనరు మల్లి

అం భా. 2. 51.

2 ఱ మల్లిపువ్వులు మల్లికాపుష్పములు

సీ మొల్లలు మల్లెలు మొదలైనశబ్దముల్ బహు
తను దమదు పుష్పములఁ దెలుపు.

అం భా. 2. 41

సీ సన్నజాజులు సురపొన్నలు గలిగొట్లు మల్లెలు
సంపెంగల్ మొల్లవిరులు ...

ఉ శా. 3. 201.

సీ. సెగ కుల్కి మఱుఁగుఁ దొచ్చివజహ్నురవిజల
సరణి మల్లెలతోడజడలు మెఱయ.

ఆము 2. 58., యయా. 4. 25.

జః మల్లె శ్రీగ్రంథులు.

మల్లె^{2} వి ఒకవిధమైన సస్యరోగము, సస్యములకు గలుగు తెవుళ్లలో నొకటి.

గీ తీఱఁ గతిపయదినముల దేశ మెల్ల, మల్లెపట్టిన

చేని క్రమంబు గాఁగ . మనుచ ౬ 26

కం అలవడు గంటి తవిందియ, లలువదిదినము౯ కుఁ
బండు నని ద్రొదుకాసన్, దలచుగ నేతా లెత్తఁ
గఁ బటిపటిమై యవియు మల్లె పడి చెడిపో
యెన్ . కాశీ 2 152

కం ఈనెటికేసరి ఒరరా, ధీనత దిన మొకటి లెక్కఁ
దినఁగా మృగసం, తానఁబు మల్లె పట్టినచేని
క్రియం జెప్ప నేమి శివ పాడయ్యెన్.
వేం. ప చ 1 347

మల్లె³ వి నిప్పు, అంగారము

సీ అవలవ మడునెజ్జనిచంద్ర మల్లెలచోదిత్యం
ఫగుఁడాలు చొచ్చువారు. క్రీడా. 142

సీ నిప్పింగలము మల్లె నిప్పుక వైరాలు వైరవు
లనఁగ నగారం మొప్పు
అం భా 2. 242

మల్లె⁴ వి రెమ్మ, ఉపశాఖ

సీ రెమ్మ రెబ్బ రివట రివ్వ సెలగ చివ్వ చివక
మల్లె జబఁ చివఁ సురిగ, బలుగు గోల బరిగు
సెల [illegible] నుపశాఖ చెలఁగు
అం భా 2. 37.

మల్లె – మల్ల వి మంటికంచము (శ. ర.)

మల్లెజేగురు వి. రావులుఁగు, లోహపృష్ఠము (శ ర).

మల్లెలు వి బ స్ఫోటకపు బొబ్బలయందుఁ గలుగు పురువులు (శ ర).

మల్లెశ్రీగంధులు మి వి బ. (√మల్లె¹) ధాన్యవిశేషము, ఒకజాతిపడ్లు

సీ ఇప్పపురాజనా లేనుంగుకొమ్ములు మల్లెశ్రీగం
ధులు మదనగంధులు . . హంస 4. 128.

వ. .. మదనసరులు జిలమబుడుతలు వెలవడాలు
మల్లెశ్రీగంధులు కుసుమపూరాజనాలు ...
ప్రబంధ 112

మళిగ వి (క మళిగె) ఆపణము, అంగడి

చం. వెలయుఁ గిరాటకోటి గృహవీథుల మేటి కిరీటి
పచ్చరా, మళిగలకంబముల్ కుభరమారమణీ
యసమాగమఁబున, బోలుపుగ [illegible]
ఁన . చంద్రా 1 72

కం. తడవగ వసమా యడఁల, [illegible] ఐన
నెలుఁగగ వచ్చున్ నొడువక కోటికి నెత్తిన పడ
గలవేఁ గోమటిండ్ల జగరు మళిగల్ .
యయా 1 16, హంస 1. 51.

మళ్లించు స. క్రి (√మళ్లు) మరలించు, [illegible] చేయు

శా తే తెమ్మఁగన [illegible] మళ్లింపఁగ
రాదు . ఉ [illegible] 146.

మళ్లిక వి (√మళ్లు) త్రిప్పుకొనుట

మ. కుకుఁ డక్షేఁగిన మాల్యవంతు [illegible] సం
శుద్ధుఁడు మాతామహుం, డొలక స్థితిఁ జెంది
రావణ భవద్వ్యాపారముల్ క్రూరముల్,
స్వకులం బెల్ల నశించుకాల మిపు డాసన్నించె
నింకైన మ, ళ్లిక గావింపవు మానసం బోరుల
యాలిం దేం [illegible]
అధ్యా యు. 170.

మళ్లు – మరలు

ఉ . ఎన్నఁడుం దిరిగి చూడక త్రోవ విశేష
పద్ధతిం, దప్పక పోయి రయ్యె గుణధాములు
నేఁడును మళ్లి రేమి ... భాగ 6. 247.

శా మీలె న్నానుజుఁ డుగ్రుఁడై యెగసి పేర్మి
నైశ్వర్యయూథాధిరా, ట్కోటింబుఁ దటానఁ
దోడనె కుదుర్కొఁజేసె వైభీషణం, బాటో
పంబునఁ బోగి మాయి యగు లంకాధీశుతో
మళ్లెఁ దత్, కౌటిల్యంబు నెఱింగి రాము
సుగుణ గ్రామాభిరాముం గనన్
చం రా. 8 57

అ మళ్లె మరలెఁ దిరిగె మగిడె ననంగను గ్రమ్మ
ఱిలె నటంచుఁ గానఁబడును ...
అం. భా. 3 114.

జ. మళ్లించు, మళ్లిక

మవ్వమారు అ క్రి (మవ్వము + ఆరు¹) కోమలమగు

సీ. మధుసమాకలిత మై మవ్వమారినమారు నవలత
నా మేను నవక మెక్కె . .
కు. సం. 3. 317.

మవ్వము విశే. 1. కోమలము, మృదువైనది

కం. నెవ్వలి చన్నులఁ ద్రేఁగునఁ, జివ్వంకలు వంగఁ
గౌను సేసాపను తే, మవ్వంపుఁ బోరల
మామిడి క్రొవ్విరు లందొక్క కుసుమ కోమలి
కోసెన్. కు సం. 9. 312.

సీ. తన్నఁగి మవ్వంపుఁ దనులత నెనఁగెడు నునుఁ
గాంతి వెల్లువ మునుఁగఁజాలు ..
భార విరా 2. 37.

కం ఎవ్వనివంకఁ గనుంగొను, నవ్వనితామణి విలో
చనాంచలమున వాఁడవ్వేళనఁ గిలించు, వ్మవ్వం
బగు కేలుదోయి మకుటాగ్రమునన్.
హరి 6. 109 , ఆం. భా. 3. 24.

2. మనోజ్ఞము, సుందరమైనది.

సీ. క్రొవ్వాఁడికోఱల మవ్వంపు మెఱుఁగుల విఱి
యాంధకారంబు వెలుకఁజాలు ...
హరి. పూ 4. 16.

సీ. మవ్వంపుఁ జిరునవ్వు జవ్వ నివ్వటిలంగఁ
బోదలు వాల్చూపుఁ దుమ్మెదలు మెదల ...
దశా. 7. 309.

దండకము ... మేటి తామేటిమై యొత్తి
మవ్వంపుఁ గవ్వంపుగ ట్టేపున న్వీఁపునం
దాల్పవా ... నీలా. 2. 41.

3 చక్కఁదనము గూర్చునది, శోభాకరము

ఉ కాముక హృద్ధధిం గలఁచుకవ్వము బువ్వము
దేవకోటికిన్, వ్యోమపథంబు తేనెపెర కొప్పె
డుపవ్వము మవ్వ ముత్పల, శ్రీమతికిన్ . . .
యామవతీశబింబ ముదయాచల మెక్కెఁ
బ్రభాళి పెక్కువన్ కాళ. 4. 92.

4 సూక్ష్మము, సన్ననిది.

సీ. వరుణుండు వైచు మవ్వపు విల్లగోల నాఁదరఁగ
తూరుపు గట్టుదాఁక నిగుడ ...
శుక. 3. 323.

సీ పిడుకకుంపటు లాకు తడికలు ప్రోఁగుఁద్రాళ్ళఁ
డిగొడ్డండ్లు మవ్వఁపు టురులు .
శుక 1 165

వి 1. కోమలత్వము, మార్దవము

సీ. సోలంబు నెఱ నూర సొగయు నుంజెముట
పైవదలి మేఁదీఁగ మవ్వ బు మిగుల .
కు సం 5 520

సీ, పులకాంకురములకుఁ దలతాఁకు డై యిరు
మేనను మవ్వఁబు మిగిలి పొదల
భార విరా 5 402
పండితా దీక్షా 61 పొ1.

2. సౌందర్యము, చక్కఁదనము

గీ మవ్వ మెసఁగువనంబులు మావు లెంత యైనఁ
జెలువార సొగసి యున్నట్లు పోలె
భార. ద్రో 1. 136.

సీ. మవ్వంబు దళుకొత్త నవ్వ నేర్చిననాఁడె నయ
మార్గహీనుల నవ్వనేర్చె విక్ర. 1. 49.

కం మవ్వములఁ బ్రోఁక యతనుని, క్రొవ్వాఁడి లకోరి
పూఁతగొజ్జఁగి వలపుం, బువ్వులచెండహహా
యీ, జవ్వని యొప్పని యనుంగుఁ జానయొ
కదరా! రసిక. 3. 54.

3. విధము, రీతి.

ఉ ఎవ్వరదాన వీవు జలజేక్షణ నీదగువాలు చూపు
లున్, నవ్వు దొలంకు మోము .. నీ, మవ్వముఁ
జూడ వారసతిమార్గము దోఁచుచునున్న దెంత
యున్. వి పు. 6. 71.
వ మున్నీరుఁ గలఁచుకవ్వంపుఁ గొండమవ్వం
బునఁ జతురంగబలంబులఁ జక్కడఁచి
ధర్మ. 1 197.

4. ఉత్సాహము.

కం. ఇవ్విధమున రుక్మిణిమదిఁ, బువ్వం బరిమళముఁ
బోలెఁ బొలుపుగ నెత్తం, బువ్వాయి గలిగె
శౌరికి, మవ్వము దిగఁదొడఁగె గెలుపు మట్టం
బయ్యెన్ ఉ హరి 3 125.

ఉ ఇవ్వసుధం గవీప్రవరు లెచ్చటనుండియుఁ జెంద

కుఁడిన నమ్రవ మెలర్ప విశ్వనృప మన్మథుఁ డిచ్చు నభీష్టసంపదల్ ... కన్యా 5 92.

జ మవ్వమారు, మవ్వమెక్కు.

మవ్వమెక్కు అ క్రి (మవ్వము + ఎక్కు) కోమలమగు

సీ వేసవివడగాలి నోసిన లేఁదీఁగ క్రొక్కారు గని
మవ్వ మెక్కునట్లు కు సం. 7 197.

మశకము సం వి అ పుం 1 దోమ. 2 చర్మరోగభేదము 3 తోలుతోఁ జేసిన నీటిపంచి, నీటితిత్తి 4 శకద్వీపమున క్షత్రియులు నివసించు నొక దేశభాగము

మశకహరి సం వి ఈ స్త్రీ చతుష్కి, దోమతెర. ఇక్లే మశహార (వై ని)

మశకి సం వి న్ పుం ఉదుంబరవృక్షము, మేడిచెట్టు

మశకుఁడు సం. వి అ పుం 1 ఒకానొక ఋషి. 2 దొంగ (కే ని)

మశనము సం వి అ న ధ్వని (వై ని.)

మశము సం వి అ పుం 1. దోమ 2 ఝుంకారము, తేనెటీఁగల ధ్వని 3 కోపము (విల్యమ్సు.)

మశాకము సం వి అ పుం. పక్షి (వై ని.)

మశి సం వి, ఈ స్త్రీ 1 మసి, సిరా. 2. నీలవేఫాలిక, నల్లవావిలి (వృ. వి).

మశునము సం. వి. అ. పుం. కుక్క (విల్యమ్సు).

మషి సం వి. ఇ, ఈ స్త్రీ — మసి

మషి(సి)ఘటి సం. వి ఈ స్త్రీ సిరాబుడ్డి.

మస వి విలాసము, శృంగారచేష్ట.

సీ. ... మలుపచ్చికసమసవలరాచమసలతోడ.
విక్ర. 8 82.

కం. చన్నులపస యటమీఁదటఁ, గన్నులపస ముద్దు
గులకఁగల మఖమువ మే, ల్కొన్నెల మిస
జిగిబిగివగ, చిన్నెలమస చూచి వలచుఁ జిత్తజుఁ
డయినన్. హంస. 2. 98.

జ మసలాఁడి.

మసఁగు అ క్రి విజృంభించు, చెలరేఁగు

కం. ..తేరులు మరలన్, వెల్చుచుఁ గాల్కేములఁ
బోరి, మాల్చుచు రౌద్రముగ మారి మసఁగిన
భంగిన్ .. భార ద్రో 1. 141.

చం. కుసుమ శరాసనుం డధికకోమల పుష్పము
వేయునాఁగ ము, న్నెసఁగిన చుల్కపాటు మది
నేమియు నోర్వఁగలేక యిమ్మెయిన్, మసఁగె
ననంగఁ గృష్ణుని కుమారుఁడు .
హరి ఉ 8 98.

గీ. మొనసి మొలనూలి మువ్వలమొఱప మమర,
మసఁగు విపరీత రవయను మలయపవను, వేగ
మున సోలి యాడు లేఁదీఁగ యవఁగ, నమరి
కౌఁదీఁగ వెస నసియాడుచుండ .
కు సం. 8. 179., దశకు. 6 532.

మసక వి. (సం మేచకః, క. మసక) 1 ఇఁచుక నలుపు (దీని యామ్రేడితరూపము మసమసక, మసకమసక)

సీ మసకతిత్తులు తుఁగకసవు చాఁపలు వసి
గొయ్యలు జనపమోకులును వలలు ..
చెన్న 2 204

వ. ...పారద స్ఫటికపటీర పాండురుచి పుండరీకంబుల పసకు మసమసక లెసకొల్పు మిసిమిగుల భోగిభోగ భాగంబునకు .
ఆము. 7. 34.

కం. పినపిన మెఱపులు పాటిపాటి, చినుకులు మస
మసక లెసఁగు చీకట్లుం దోఁ, చిన నొకరి నొకరు
గానక ... వేం. పంచ. 1. 481.

వ ... సంధ్యాకాలంబున మసకమసక చీకటింగుఱుమాపుడుం బుట్టంబు మునుంగు వెట్టుకొని ... నైష. 7. 141.

2. మునిచీకటి

వ. ... ఒఁడొంటికిన్ బేరెంబులు వాఱ కుప్పించి తప్పించుకొను దుప్పుల ఖురజరజశ్ఛటల వెసక మెసంగు మసకమసకల మఱుఁగువడి యుండు గండోపలంబులును ... మనుచ. 4. 37.

సీ. . . చిమ్మఁజీకటి మునిచీకటి ముఱి,

గీ చీకటి మసక ముఱముఱి చీఁకటి యన, నవ
తమస నామధేయ మై యలరుచుండు ..
ఆం. భా. 1. 146.

గీ మసమసక సంజకెంజాయ మఱుఁగు వెట్టి,
మిసిమి కెంపులకాంతిఁ దా మెఱయు నేమి,
మొదల నే గంగతటి నున్నయదియు లేదొ,
మాయయొ కాక యిది యంచు మఱలి
చూడ . విజ వి 1. 75

(మసమసక సంజకెంజాయ – మునిచీకటితోఁ
గూడిన సంధ్యారుణిమ.)

విశే. ఇంచుక నల్లనిది (చూ మసమసక)

జ. మసకఁబడు, మసకన, మసకతిత్తి, మసమస,
మసమసక, మసమసకన, మసమసకలువాఱు

మసకఁబడు అ క్రి (మసకన్ + పడు) కాంతి హీనమగు.

చం. ... తాను గులకాంతయుఁ గూడి మయూర
కేతుఁడే, గతి వెతఁ బొందఁ బ్రొద్దు మస
కంబడె .. జై భా 7. 193.

మసకన వి (√మసక క. మసకనె.) 1. ఇంచుక నలుపు.

2 మునిచీకటి (శ. ర).

మసక(గ)తిత్తి వి. 1. సుతిపట్టు తోలుతిత్తి.

కం గాంధర్వవేళ సంగతి, గంధర్వవరుండు వీణఁ
గైకొని దివిష, ద్గంధేభగామినీమణి, సంధించిన
మసకతిత్తిజత రాణింపన్ . .
శ్రీరం మా. 4 154.

2 పన్నీరు మున్నగునవి నింపెడు తోలుతిత్తి.

గీ మసగతిత్తుల నించిపన్నీరును జిమ్మ, సార
పన్నీర నీరాతిశైత్య మెసఁగె ...
నార. 2. 98.

మసకము వి 1 అహిరతి, సర్పసురతము.

సీ ప్రాణనాయికతోడఁ బర్యంకసీమల మసకానఁ
బెనఁగుసంభ్రమము విడిచి ... కాళ. 2 118.

సీ పాతాళభువనాధిపతికి శేషాహికిఁ బ్రియలతో
మసకానఁ బెనఁగఁ గలిగె. భీమ. 1. 34.

చం నెలకొని కృష్ణరాయధరణీవిభుఁ డుత్కల
భూమిపాలుతోఁ, గలన నెదిర్చి హస్తికర కాండ
తతు ల్మసకంపుఁబాము లై, మలసిన చోటఁ
గూడినసమగ్రయశోవసనంబుఁ గప్పి తా, వల
వఁగఁ జేసె భూసతిని వశ్యవిధిజ్ఞుఁడు గాన
నేర్పునన్ పార. పీఠి 23.

(మసకపుఁబాము – రతిలోనున్న పాము అని
భావము.) ఆం భా 2. 178.

2 సర్పసంభోగేచ్ఛ

వ ... పులినతలంబుల నెసక మెసఁగ మసకంబులఁ
జెలంగుచు క్రీడించు చిలువ తండంబులు ...
విప్ర 2 14

3 (త ముయక్కమ్) రతి, సురతము

రగడ కాకాంబులు మసకపుఁబ్రతిమలు మేల్,
కట్టులు నేకాండపుఁ దెరచీరలు . .
కవిక. 3 195.

4 మక్కువ, ఆసక్తి (చూ. మసకొను)

జ. మసకొను, మసకొలుపు.

మస(గొ)కొను అ. క్రి (మసకము + కొను)
1. ఆసక్తిగొను, మక్కువపడు.

ఉ. మసకొని రేఁగుబండ్లకును మౌక్తికము ల్వెల
పోసినట్లు దు, ర్వ్యసనముఁ జెంది కావ్యము
దురాత్ముల కిచ్చితి మోస మయ్యె ...
దా శ. 7.

2 సంభోగేచ్ఛగొను (శ ర)

మసకొలుపు(ల్పు) స క్రి (√మసగొను)
1 ఆసగొలుపు, ఆసక్తిపడఁజేయు

ఉ చల్లనిబెల్లిమాటలపస న్మసకొల్పుచు నెల్ల
వారలన్, మెల్లనఁ జేరదీసి ..
అచ్చ రా. అయో. 34.

2 సంభోగేచ్ఛ కలుగఁజేయు.

మ అసిధారావధితాత్మ బంధుభుజమధ్యస్వైర
నిర్యద్వ్యసన్, మస సైపుట్టిన యమ్మహాదురిత
మున్ మ న్పెట్టియున్ వాజిమే, ధసమిద్ధానల

భూతిచే మసిమియున్ దప్పింప లేనైతి.
పాండు 5 41.

ద్వి వలుదలై చనుకట్టు వదలఁ జాలిండ్లు, తొంటఁ
కెడుపాలతోఁ దుంపిళ్లుగునియ, మిసిమిమై తన
గబ్బు మెఱయించుమసటు, వసతాయెతులు
సంది వల నొప్పఁ గట్టి.
అ మ క 1. 26 బా. 16 పం.

సీ. మలవాచకం బగు మసలు నింపిరి మస్తు ...
ఆం భా. 2 134

మసడు – మసటు వి మాలిన్యము, ముఱికి. (శ. ర, బ్రౌ. వ్రాఁతప్రతి, ఆం. భా)

మసనము సం. వి. అ. న. 1. పరిణామము, మార్పు. 2 సోమరాజి యను నోషధి

మసనము వి. (సం శ్మశానమ్, ప్రా. మసాణము, క మసణ. త. మయానం) పితృవనము, వల్లకాడు

సీ .. మసనంబులోఁ బడ్డమహితపుష్ప, మాలిక
యను బోలె మదిరాక్షి దుర్జనుశతమున
దూషిత గాకమున్న, చనరయ్య వేగంబ..
భార. ఆర. 6 201.

సీ. పుట్టలో వేదిపై బొక్కలో బూదిపై మసనం
బులో నాలమందలోన.

గీ. మలము విడుచుట శిష్టధర్మంబు గాదు ..
విజ్ఞా 1. 55.

ద్వి మసనంబు గా దిది మఖశాల గాని, యొసఁగు
శల్యములుగా విధ్మముల్ గాని . .
ద్వి హరిశ్చ ఉ. 2685 పం.

మసమస వి. (మసక + మసక. వృత్తినివర్ణలోపము) ఇంచుకమసక

ద్వి చెడ్డకన్నును మూఁతబడ్డట్టికన్ను, మయిల
కన్నును మసమస గొనుకన్ను . .
పండితా. మహిమ. 273 పొ.

మసమసక వి. (మసక + మసక) ఇంచించుక నలుపు.

విశే. ఇంచించుక నల్లనిది (దీనికి వృత్తిని నిగాగమంబు వైకల్పికంబు.)

కం. పసిపాప యొండకొనలును, మసమసకని యిరు
లుఁ గలసి మన మలరించెన్, దెసలనలుగడల
గుంజా, విసరంబులసరులు వ్రేల విడిచిన
భంగిన్. నైష. 8 12.

మసమసకన విశే (మసకన + మసకన) కొంచెము నల్లనైనది

వ. . కిసలయముకుళకుసుమశలాటు ఫలభరితంబై
బిసరుహబాంధవుని కిరణ విసరంబుల సోగయ
నీయక మసమసకనై యిరు లసలుకొనుచు.
కాశీ 1. 92.

కం మసమసనయ్యె దిక్కులు, పసి గ్రేపుఁదలంచి
తిరుగఁబడె గూండ్ల శకుం, తసమాజము కల
కలము లె, గసె వెడవెడ కన్ను మొగిచెఁ గమల
వనంబుల్ . జై. భా. 2. 101

మసమసకలువాఱు అ. క్రి.వి. ఇంచుకనలుపు. (శ. ర) మసమసకలు + పాఱు) ఇంచుక చీకటిగొను, కొంచెము చూపుచెడు

సీ మసమసకలువాఱుముసలికన్నులు విచ్చి నేల
నేర్పరయంగ నిలువఁబడుచు ..
కళ. 1. 199

మసర వి ధూసరవర్ణము.

కం క్రొవ్వి కటు మసర కవిసిన, నవ్విపినంబులను
మృగము లవనీనాథా. పద్మ. 1. 91.

విశే ధూసరవర్ణము గలది (శ. ర., బ్రౌ.)

మసర సం. వి ఆ స్త్రీ చిఱుసెనగ. (వృ. వి.).

మసరు అ క్రి. పొగరెక్కు, మదించు. వ... ఒడళ్లు
జాడించుచు మసరుచుఁ గొసరుచుఁ దిట్టుచుఁ గొట్టు
చు బాయుచు డాయుచు ...
ప్రబంధ. 788.

వి మదము, పొగరు. (ఆవేశము అని శ. ర, తలచుగా నిది కవియు ధాతువుతోఁ గూడియే ప్రయోగములఁ గనఁబడుచున్నది).

ఆ ఇట్లు భుజగదానవేంద్రుల నిర్జించి, యసుర
మసరు కవిసి యంతఁ బోక, కంధివిభుని పురము
కందువ యారసి యుద్ధవిడిని బురమునొద్ద

కేఁగి   నిర్వ. 5 80.

కం. అసితఫణిభీషణం బగు, వసి చేకొని యాయత
మగునంసమున నమ, ర్చి సముద్ధతి నరదముడిగి,
మసరు కవిసి కదిసె మారి మసఁగిన భంగిన్ ..
హరి ఉ 10. 97.

గీ ... బలోదారుఁడైన, మహిషుఁ డెప్పుడు మద
మున మసరు కవిసి, కలఁచుచున్నాఁడు త్రిభువన
కమలవనము   మార్క. 6. 67.
భాగ 10. పూ. 765.

జ. మసరిడు , మసరుకొను.

మసరిడు అ క్రి. (√మసరు) పొగరెక్కు, క్రొవ్వు.

చం. అసమసుగంధబంధురములై చెలువొందెడు
షడ్రసాన్నముల్, బసవనియింట నిత్యము నపా
రముగా భుజియింపుచుండు నీ, కుసుమ శరారి
భక్తులను గూరిచి పెట్టఁదలంచి నాఁడవో, మస
రిడి మత్స్యమాంస మనుమానము లేక భవద్గృ
హంబునన్.   చెన్న. 4. 343.

మసరుకొను అ క్రి. (మసరు + కొను స్వార్థమున)
మదించు, పొగరెక్కు.

వ. ... చటులవాల ఘాతంబుల నుద్ధూతంబులై
మసరుకొని విసవిస విసరుగాడ్పులఁదూలి
(మసరుకొని – తీవ్రమయి అని భావము)
శ్రీరం 1. 182.

మసరులు వి. బ. ధాన్యవిశేషము, ఒక జాతివడ్లు

సీ. మణిసరుల్ మసరులు మంకెనల్ పగడంపు తీఁగె
లు మడిప్రాలు దేవసరులు.   హంస 4. 128

మసలు అ. క్రి. (క మసలు) 1. ఆలస్యముచేయు,
జాగుచేయు.

సీ. ఉత్సవ సందర్శనోత్సుకులై పోయి కడుఁబెద్దప్రొ
ద్దయ్యె, గొడుకు లేల, మసలిరో కాఁపుల్
విసువక వైరంబు గావించు పాపస్వభావు
లెఱిఁగి ...   భార. ఆది. 7 207.

ఆ ఎలమిఁ దేరిమీఁద నిలుచుండి పడమర, ఔత్తి
చూచుచున్న యుద్ధురాత్ముఁ, మస్తకంబు
దునుము మసలక యని యర్జు, నునకుఁ జూపె
సైంధవుని మురారి.
భార. ద్రో 4. 318.

కం పతి పరదేశాంతరపరి, గతుఁడై క్రమ్మఱక
యచటఁ గడు మసలుటయున్, మతి దుందుడు
కుం జెందెడు, సతిఁ ప్రోషిత భర్తృకయనఁ జను
నంద్రు బుధుల్.
కావ్యా 8. 62 , ఆం భా. 3 97.

2 తప్పు, (చూ నెలమసలు)

3 వర్తించు, ఉండు

కం బిసబిస నెప్పుడు నుడుగక, విసరెడి వలిచేతఁ
వడఁకు నిడువక మనముం, బస చెడి మార్గము
గానక, మసలితి మఁతటను నంకుమంతుఁడు
వాడిచెన్   భాగ 10 ఉ. 1001.

ఆ మదనుఁ గన్నతల్లి మాధవు నిల్లాలు, బ్రదుకు
లెల్లఁ దానె పట్టిచూడ, ముఖ్యమైన లక్ష్మి
ముమ్మయ్యె శాంతాత్మ, మందిరంబునందు
మసలుఁగాఁత   శివరా 1 5

4 కలుగు

ద్వి. మగుదయేరాలికి మసలె గర్భంబు ...
పండితా మహిమ. 287 పా.

5. విహరించు

కం క్రేళ్లుఱికి మసలె లేఁగలు మల్లడిగొని యంకె
లిడియె మద వృషభంబుల్ .
భాగ. 10 పూ 178.

రగడ. తగ మసలు భసల సంతానముల గాన
ముల ...   రాఘవ. 2 6.

కం. తనుఁ దాఁ గానని మనుజుని, మనము నిరోధింపఁ
బడక మసలుచుఁ దిరుగున్ ...
సీతారా. 3. 56.

6. మరలు, వెనుదిరుగు.

సీ. వసులాభ సంపత్తి మసలెనే జాహ్నవిఁ జేకొన్న
శంతను క్షితిపమణికి ...   వసు. 2 137.

గీ. పెఱుగ జముకీలు గీల్కొన్న పృథివి మూరు,
కొని మసలి పోక యొకభంగిఁ జనియెఁ
గరులు ....   రా. వి. 2. 50.

సీ. అమ్మ యెవ్వరిఁ బెండ్లియాడెదవే యన్న ముసి
ముసి నగవుతో మసలుటయును ..

దశా. 8 82

7. పరాజితమగు, ఓడు.

సీ. అదితి యింటఁ బయోవ్రత మాచరించి, భర్తృ
సంగతి సౌఖ్యసంపదలఁ బొదల, నెలమసలె
వెల్లజిగి గల్లముల నెదుర్చ, నెల మసలె నెల్లు
తొమ్మిది నిండె నంత. దశా 5 58

8 కడఁగు, యత్నించు.

ద్వి అందును మధ్యదేశానీక మర్త్య, సందోహ
మట్టుల సహజభాషలను మసలి యొఁడొరు
లతో మాటలాడుచును.

పండితా. పర్వ. 356 పూ.

9. మలమల గ్రాఁగు, మఱఁగు

వ్యవ. నీళ్లు మసలుచున్నవి.

10. నీళ్లు మొ. గ్రాఁగునపుడు కళకళమను

చం. కనుమలు గుట్టలు న్మసలఁ గ్రాఁగిన సైకత
ముక్కు గుజ్జుముల్, గనగనలాడు కుంప
టులు . సానందో. 2. 6.

మసలిక, మసలుకొను

మసలాఁడి వి. (మసలు + ఆఁడి) విలాసవతి, శృంగారచేష్టలుకల యాఁడుది.

ద్వి మసలాఁడి యిది చెప్పుమాటలు విన్న, వసు
ధేశ్వరుం డెంతవాఁ డనువారు .

ద్వి. శ సా 3 183 పం.

మసలిక వి. (√మసలు) మాంద్యము, మెల్లన.

చం. బిసబిసఁ బోక యొయ్య నడపింపుఁ డరుంగు
మెఱుంగు మెట్టికల్, మసలిక నెక్కుఁ డెచ్చరిక
మచ్చిక నిల్పుఁడు భద్రపీఠికన్ .

పాంచా. 4 21.

మసలుకొను అ క్రి. (మసలు+కొను) వెనుదీయు.

సీ. సిగమీఁది విరవాది చేర్పుకప్పసఁ గాంచి మఱి
వసంతుఁడు కొంత మసలుకొనఁగ ..

పాంచా 4. 15

మసారము సం వి అ పుం. ఇంద్రనీలమణి

మసాలా వి (హిం. మసాలా) మిరియము, జీలకఱ్ఱ, మెంతులు మున్నగు తాలింపు సామాను, సం భారము

వ్యవ. మసాలా గారెలు చాల రుచిగా నుండును.

మసి వి. (సం మషీ. ప్రా మసీ) 1 నల్లని చూర్ణము, నల్లనిగుండ.

సీ. రమణి డెందంబువేఁడిమి మాఁడి మసియైన
పుష్పొడి మెయినిండఁ బూసికొనుచు . .

పి శకుం. 3. 20).

సీ తలఁ బడ్డగుదియ దెబ్బలఁ బాఁతమసి యిడి
యంబలి గం జండ్ల నడుగువారు ...

ఆము. 6 85.

సీ భస్మవిశేషఁబు పరగను గఱు కన మసి యన...

ఆం భా 2. 242.

2. భస్మము, బూడిద.

గీ మాఁడుగులు వేల్పె నొడ్డాది మసి యొనర్చె .

ఆము. 1. 36

వ. . పెనుమంట మండి మసులై పడిన యట్టాలక
చిత్రయంత్ర వ్రాతంబులును . .

భా. రా. సుం. 488 , మనుచ 1. 27.

3. నలుపు, మాలిన్యము.

ఆ. మడుఁగుఁ జీరయందు మసి తాకినట్లు మీ,
సత్కులమునఁ గల్మషంబు కొర, వేంద్రు
కతనఁ బొందె . . భార. ఉద్యో 1. 295.

4 సిరా, వ్రాయుట కుపయోగించు నల్లని
ద్రవము (గ్రా.).

విశే. నల్లనైనది. మురికియైనది.

సీ మసిబూడి దయ్యె నిర్మలకేలిదీర్ఘికాకమలి
నీకహ్లారకైరవములు ... భీమ 4. 143.

సీ. మసీమంగలముచాయ మైమొగంబు బెడంగు
నినుప కడెంబులు ..

ఉ. హరిశ్చ. 4. 157.

కం... తత్తనుసాం, గత్యము మసిపాఁత మానికంబై
యొదుఁగన్ .. ఆము. 6 5.

ద్వి. పలుచని మొగిలులోపలఁ దోఁచుచంద్ర, కళ

భంగి మూఁగుడు గవిసి మానికపు, బొమ్మను
మసిపాఁతఁ బొదిగిన మాడ్కి, నెమ్మేని
క్రొమ్మించు నిగుడక మాసి
ద్వి పారిశ్ర ఉ. 2089

సా. మసిపూసి మారేడుకాయ చేయుట – వంచించుట, మోసగించుట

వ్యావ వాఁడు నన్ను మసిపూసి మారేడుకాయ చేసినాఁడు

జ మసికట్టు, మసికోఁతి, మసిబుడ్డి, మసిముట్టు, మసిమోఁచు

మసి సం. వి ఇ పుం. స్త్రీ 1 సిరా 2 దీపపుమసి, కాటుక. 3 నీలశేఫాలిక (వృ. వి) 4. శస్త్రి 5 కృపణతృష్ణ (కే. ని.)

మసిక సం. వి. ఆ. స్త్రీ నీలశేఫాలిక (వృ. వి).

మసికట్టు వి. (మసి + కట్టు, బ మసికట్లు.) కమసాలి దుకాణమందలి కుంపటి బూడిదకుప్ప (బంగారు లోనగువాని చిలుము అని శ ర., బ్రౌ.)

గీ. కాన భవదీయవిరహయోగమున నాకుఁ, గల
హారిత్తులు మసికట్లుగాఁ దనర్చుఁ, గాంచి
నమ్ముడ నైనసత్కవిని నన్ను రాగ మిటనూని
ప్రోవవే రాజపుత్త్రి. బిల్హ. 2. 148.

మసికము సం. వి. అ. పుం. పాముకన్నము, సర్ప బిలము (విల్యమ్సు.)

మసికోఁతి వి. (మసి + కోఁతి) నల్లని మొగము గలకోఁతి, కొండముచ్చు (శ. ర.)

మసి(సీ)జలము సం వి. అ న సిరా (త్రి ని.).

మసిధానము సం. వి. అ న. మసిబుడ్డి, సిరాబుడ్డి.

మసిధాని సం వి. ఈ స్త్రీ. – మసిధానము.

మసిపణ్యుఁడు సం వి. అ. పుం. లేఖకుఁడు, వ్రాయసకాఁడు (త్రి. ని)

మసిప్రసువు సం. వి ఉ. స్త్రీ. 1 లేఖని, కలము. 2. మసిబుడ్డి, సిరాబుడ్డి

మసిబుడ్డి వి. (మసి + బుడ్డి) సిరా పోసికొను బుడ్డి (శ ర.).

మసిమణి సం. వి. ఇ. పుం. మసిధానము (త్రి.ని.).

మసిముట్టు అ. క్రి. (మసి + ముట్టు) వ్యర్థమగు.

కం. ఇంతింత పౌరుషము లొ, క్కింతయు మసి
ముట్టకుండ నిటు సేయఁగ నై, త్ర్యాంతక
త్రిపురాంతకుఁ డొకఁ, డంతియ నీయంత వార
లన్యులు గలరే .. హరి పూ. 8. 117.

మసిమోఁచు అ. క్రి (మసి + మోఁచు) మాయు, ధూళి లోనగునవి పడి వివర్ణత కలుగు

చం ముగురును నాకుఁ జూడఁగఁ ద్రిమూర్తులు
తప్పదు లేక వాహమున్, బొగరున నొక్కఁ
డెత్తుక నభోగతి నేఁగుట యెట్లు లెక్కకున్,
మిగిలిన సేన నొక్క డహమించి వధించుట
యెట్లు వారిలో, మొగఁ దగువాని కింత మసి
మోవక త్రుంగుట యెట్లు సైన్యముల్
జై. భా. 2 43.

మసివర్ధనము సం వి అ. న. రసగంధము,గంధకము.

మసీదు వి. (హిం మసీద్) తురుష్కుల దేవాలయము.

సీ అదె పాండవులగుడి యట దక్షిణంబునఁ
గర్తారుఁ డుండుతురుష్కుల మసీదు .
క్రీడా 149.

మసీన సం. వి అ స్త్రీ. తెల్లయవిసి (వృ. వి.).

మసుర సం. వి ఆ. స్త్రీ 1. కాయధాన్యము, కలాయము (బటాని).
2. వేశ్య (శ ర, ఆ. ని).

మసురము సం వి అ పుం 1 ఒకజాతి కాయధాన్యము 2. చర్మముతోఁ జేసిన యాసనము

మసురి సం వి. ఈ. స్త్రీ. వేశ్య, లంజె (కే ని).

మసూర సం వి ఆ. స్త్రీ. 1. వేశ్య (శ. ర). పుం, స్త్రీ చిఱుసెనగలు (శ. ర.).

మసూరము సం. వి అ పుం. 1. ఒకజాతి కాయ ధాన్యము. తలగడ, దిండు. (మే ని.)

మసూరకము సం. వి. అ. పుం. 1. తలగడ, దిండు. 2 కాయధాన్యము, చిఱుసెనగ

మసూరవిదళ సం. వి. ఆ. స్త్రీ. 1. నల్లతెగడ.. వృ. వి.). 2. శ్యామలత.

మసూరి సం. వి. ఈ. స్త్రీ 1 స్ఫోటము, అమ్మవారిజబ్బు 2 ఎఱ్ఱతెగడ (వృ. వి.) 3 వేశ్య, భోగముది (కే. ని.).

మసూరిక సం. వి. అ. స్త్రీ 1 వసంతరోగము, స్ఫోటకము 2 దోమతెర 3. కుంటెనకత్తె, కుట్టెని 4 కాయధాన్యము, చిఱుసెనగలు.

మసృణము సం. విణ. (అ. ఆ. అ.) 1 స్నిగ్ధము. చిక్కనిది 2 మృదువైనది, మెత్తనిది 3 మనోహరమైనది, ఇంపైనది, శ్రావ్యమైనది వి. అ. పుం. మసృణత్వము (వై. ని.)

మసృణి సం. వి. ఈ. స్త్రీ అతసి, నల్లగిసె (వృ. వి.) (వై. ని.).

మసృణితము సం. విణ. (అ. ఆ. అ.) మృదువుగాఁ జేయఁబడినది, మెత్తనిదిగాఁ జేయబడినది.

మసెల వి. అటుక (శ. ర.)

మస్కరము సం. వి. అ. పుం. 1 వెదురు (వృ. వి.). 2 గతి, గమనము, నడచుట 3 జ్ఞానము

మస్కరి సం. వి. న్. పుం. 1 పరివ్రాజకుఁడు, సన్యాసి 2. చంద్రుఁడు (వాచ.).

మష్టు – మసటు వి. (క. మసటు, త. మష్టు) మాలిన్యము, ముఱికి (మష్టు శ. ర.)

సీ. మలవాచకం బగు మసటు నింపిరి మష్టు .
ఆం. భా. 2. 134

ఉ. కాలసమాఖ్యచే నలరు కంచరవాఁ డొక తామ్ర
పాత్రము, ద్వేషసుధారుచిం దనరు వెన్నెల
సీసము జేతు నంచుఁ బ్రా, ల్మాలక తోమఁగా
వెడలు మష్టన సర్వదిశాంతరంబులన్, మూల
తమస్సమూహములు ముంచుకొనె న్మఱియు
న్సమగ్రతన్ సానందో. 5 133.

ద్వి. గొలకఁ దొలంగిన కమలినివోలె, బలుమష్టు
గడిగిన బంగారువోలె .
రం. రా. బాల 51 పు. 5 పం.

మస్తకము సం. వి. అ. పుం. న. శిరస్సు

మస్తకస్నేహము సం. వి. అ. పుం. మెదడు, మేదస్సు

మస్తదారువు సం. వి. ఉ. పుం. దేవదారు వృక్షము.

మస్తము సం. వి. అ. న. శిరస్సు, తల విణ. (అ. ఆ. అ.) ఎత్తైనది.

మస్త(క)మూలకము సం. వి. అ. న. కంధరము, మెడ

మస్తరించు స. క్రి. (√మస్తర.) 1 ఆకళపఱచుకొను

ఉ. ఎంతయు ఘోరమైన విపినేశము మెల్లన మస్త
రించి మా, వంతుఁడు గంరశీర గుదెవైచి
సుఖంబున నెక్కునట్టులు కాశీ 5 236

గీ. మనసు గరఁగించి భ్రమయించి మస్తరించి,
మిగులఁ జొక్కించి యెంతయుఁ దగులు
వఱచి, పాసి యెడఁబాసి తమబటు చేసి
కొనరె, వామలోచన లెంతటివారి నైన
ప్రబోధ 1 75, రా. వి. 2. 50.

2. ఆస్ఫాలనముచేయు, తట్టు, చేతు లప్పళించు

చం. కనఁదగు తెల్లమానికపుఁ గప్పుల నొప్పెడు
చప్పరాలలోఁ, దనపాడవైన నీడఁ గని తాళిక
యేనుఁ గటంచుఁ గొమ్ములన్, జెనకఁగ వచ్చి
కోటపయిఁ జేసిన ముత్తెపు సింగపుంగమిన్,
గనుగొని పాఱువేల్పుదొర గౌఁతఁ డౌదల
మస్తరింపగన్ యయా. 1. 5.

గీ. హస్తమున హస్తి మస్తంబు మస్తరించి,
వెలయు శ్రీహరి శుభము గావించు మాకు . .
వాల్మీకి 1 106.
అ. మ. క. 5. 242 పొ 145.

మస్తరించె ననఁగను మనను జేతు, లప్పళించె
నటంచు ... ఆం. భా. 3. 106.

3. ప్రవేశింపఁజేయు.

సీ. మునుమిన్న చనిరైన తన ప్రజ్ఞయంతయు
మతివిశేషమునందు మస్తరించి ..
పాండు. 1. 9.

4. హెచ్చరించు, ప్రోత్సాహపఱచు.

గీ. ఫణిహార తురంగసుతుఁడు పాహెణులు సారె,

ధీరె యని మస్తరింపఁగఁ దేటినెక్కె ...
చంద్ర. 2. 17.

మస్తరు వి. లోఁబడుట, అధీనమగుట (చూ. మస్తరించే)
జ మస్తరించు.

మస్తికము సం వి అ. పుం తల, శిరస్సు (వై. ని).

మస్తిష్కము సం వి. అ. న తలలో నుండు మజ్జ. మేదస్సు, మెదడు

మస్తీ వి మదించిన యేనుఁగు

మ తెలిపూఁగద్దియ గాడుపుం గొడమ మస్తీనెక్కి, లేఁదేఁటి గం, టల సంధిల్లు రొదాళము ల్పరవ మింట న్వెంటఁ జంద్రాముల, గ్గలికన్ ముంగల శారుదీర నడువంగాలార్చుచు న్నూకి కెం, దలిరుం బెద్ద హజారపు న్నడిమిచెంతిస్ డిగ్గి తా వచ్చటన్.
చంద్రా 3. 51.

మస్తు వి (క. మస్తు త. మస్తు) 1. మదము, మత్తు

గీ మస్తు మీఱిన సురహస్తి మస్తకంబు, కుస్తరించిన మామక హస్తములకు, హాయిగా నీని తంబంబు లంట నీవె, కంట నామీఁద నేల వాల్గంట నీకు. అహల్యా 3 94.

సీ మదము రాజులు మస్తు మత్తు మత్తా యన
ఆం భా 2 195.

సీ కొమ్ముకత్తుల మెఱుంగుల వెల్లపావటల్ గొను నది మస్తేనుఁగులచయంబు ...
కువల. 2. 127.

2 సమృద్ధి (శ ర)
విణ సమృద్ధము, అధికము (బ్రౌ.).
జ. మస్తునాఁడు

మస్తువాఁడు విణ (√మస్తు) మత్తుఁడు, మదించినవాఁడు

సీ ... మస్తువాఁడన మత్తుఁడు పరగుచుండు.
ఆం. భా. 3. 7.

మస్తులుం(గ)కము సం. వి. అ. పుం. న. 1. మేదస్సు, మెదడు (వై ని.). న. వస్తువు రధిమండము (కే. ని)

మస్తువు సం. వి ఉ. న తోడు పెట్టఁబడిన పాలలోఁ బెరుఁగు కాఁగా నిలిచిన నీరు పుం స్త్రీ ముష్టి. పిడికిలి (కే ని.)

మహ సం వి. ఆ. స్త్రీ గోవు, ఆవు

మహాక్కము సం వి అ పుం. అంతటను వ్యాపించు పరమళము, సుగంధము (కల్ప)

మహతి సం. వి ఈ స్త్రీ 1. వీణాభేదము, ఒకరకము వీణ 2 నారదునివీణ 3 వార్తాకి, వంగచెట్టు 4 బృహతి, వాఁకుడు (వృ వి). 5 శ్యామ, నల్లతెగడ (వృ వి) 5 (ఆంధ్ర వ్యాక.) తిర్యగ్జడేతర స్త్రీవాచకశబ్దము.

మహత్తరుఁడు సం. వి. అ పుం 1. ప్రధాన పురుషుఁడు, ముఖ్యమనుష్యుఁడు 2 రాజపురుషుఁడు, ఆస్థానోద్యోగి, రాజసేవకుఁడు 3. ఊరిపెద్ద, పల్లెపెద్ద. 4. శూద్రుఁడు విణ (అ ఆ అ.) గొప్పవాఁడు మొ

(దీనికి వృత్తిని సమాసాధికరణము పరము కాఁగా ఆకారం మంతాదేశముగా వచ్చును)

మహత్తు సం. విణ (త్. తీ. త్) 1 గొప్పది, పెద్దది. 2. సమృద్ధమైనది, అధికమైనది 3. పొడవైనది, వ్యాపించినది 4. పవిత్రమైనది, పూజ్యమైనది

వి త్ పుం 1 ఒంటె, లొట్టియ 2 మహత్తత్త్వము (సాంఖ్యవేదాంతమున సాంఖ్యులచే నంగీకరింపఁబడిన పంచవింశతి తత్త్వములలో రెండవది యగు తత్త్వము) 3 మహర్లోకము. 4 బుద్ధి (కే ని.)

త్. న 1. రాజ్యము. 2. సమూహము (కే.ని). 3 ఉదకము (వై ని.) 4 (ఆంధ్రవ్యాక.) స్త్రీ తిర్యగ్జడభిన్నంబులు, వాని విశేషణంబులు.
ఉదా. రాముఁడు గుణవంతుఁడు, రాముఁడు మొ.

మహత్త్వము సం. వి. అ న. 1. గొప్పతనము, పెద్దతనము (తీర్పు.) 2. పెద్దపరిమాణము. 3. సామర్థ్యము, బలము. 4 ఉన్నతస్థితి, ఔన్న

త్వము 5 తీవ్రత, మిక్కుటమగుట (విల్యమ్సు)

మహనీయుఁడు సం విణ (అ ఆ అ.) ఘనుఁడు, గొప్పవాఁడు

మహము సం వి. అ పుం ఉత్సవము (అమరకోశము)

మహముదులు వి బ వస్త్రవిశేషములు

ఁగడ బుడుతకాసేలు మహముదుల విరాసీలు
హంస 5 356.

మహర్ సం అవ్య ర్ భూలోకాదు లగునేడు లోకములలోను నాల్గవది యగులోకము (సువర్లోక జనోలోకముల మధ్యమున నుండు లోకము. దీనికి తెనుఁగన వ్యస్తప్రయోగము లేదు ఉదా మహర్లోకము)

మహాలు వి (హిం మహల్) మేడ హార్మ్యము.

గీ మహాలు మేడ యనఁగ హార్మ్యమగు . .
సాం. ని స్థా 67.

మహల్లకము సం వి అ. పుం మహాభవనము, రాజమందిరము (ఆ. ని.).

మహల్లి(ల్ల)కుఁడు సం విణ (అ ఆ అ) 1. బలము లేనివాఁడు, దుర్బలుఁడు, ముసలివాఁడు వి అ పుం. కంచుకి, రాణివాసపుఁ గావలివాఁడు.

మహల్లుఁడు సం వి అ పుం కంచుకి, రాణివాసపుఁ గావలివాఁడు (ఆ ని).

మహస్వంతము సం. విణ. (త్ సృతీ త్) ప్రకాశమానమైనది జ్యోతిస్సుగలది.

మహస్వి సం విణ. (న్. ఈ న్) ప్రకాశమానమైనది, జ్యోతిస్సు గలది.

మహస్సు సం. వి న్ న 1. ఉత్సవము, ఉత్సవకార్యము. 2. యజ్ఞము 3. జ్యోతిస్సు, కాంతి 4. మహిమము 5. సంతోషము. ఆనందము. 6. శక్తి, మహత్త్వము 7. సమృద్ధి, విస్తారము. 8. జలము, నీరు (కే ని)

మహాంగము సం వి. (అ ఆ ఈ. అ) స్థూలమైనది, లావైనది
వి అ పుం. 1 ఉష్ట్రము, ఒంటె. 2 మూషికావిశేషము. ఒకజాతి యెలుక, పందికొక్కు. 3 ఆవుగోరిజ 4 రక్తచిత్రకము, ఎఱ్ఱచిత్రమూలము (వృ వి).

మహాంబుజము సం వి అ. న ఒకానొక పెద్దసంఖ్య. లక్షపద్మములు (వై ని)

మహాకంటకిని సం వి ఈ స్త్రీ విశ్వపాకము, విదర వృక్షము,

మహాకందము సం వి అ పుం 1 వెల్లుల్లి (వృ వి) 2 మూలకము, ముల్లంగి (వృ వి.). 3 విశ్వభేషజము. సొంటి (వై ని)

మహాకచ్ఛము సం వి. అ పుం 1 సముద్రము (మే ని) 2 పర్వతము. (కల్ప)

మహాకచ్ఛుడు సం వి అ పుం వరుణుఁడు (మే ని)

మహాకపర్దము సం వి అ పుం శంఖము. (విల్యమ్సు)

మహాకపిత్థము సం. వి అ పుం 1 బిల్వవృక్షము, మారేడు చెట్టు 2 నీరుల్లి, రక్తలశునము (వృ. వి). 3 చాణాఖ్య మూలకము, చిన్నముల్లంగి (వృ. వి).

మహాకరంజము సం వి అ పుం. ఒకానొక వృక్షము, కరంజభేదము (వృ. వి).

మహాకర్ణికారము సం. వి అ పుం. ఆరగ్వధము, ఱేల (వృ వి.).

మహాకాయము సం. వి అ పుం 1. ఏనుఁగు. (వై ని.)

మహాకాయుఁడు సం విణ (అ ఆ అ.) పెద్దశరీరము గలవాఁడు, స్థూలకాయుఁడు. వి అ. పుం. శివపరిచారకుఁ డగు నంది.

మహాకాలము సం వి. అ. పుం. 1. కాకిదొండ, కింపాకము (వృ. వి). (హలాని.) 2. ఉజ్జయినీపురమం దున్న మహాకాళేశ్వరుని యాలయము.

మహాకాళి సం. వి. ఈ. స్త్రీ. దుర్గాదేవి.

మహాకాలుఁడు సం. వి. అ. పుం. 1 శాణానుఁడు (వై. ని.) ప్రమథులలో నొకఁడు ఉజ్జయినీపురమందలి దేవుఁడు (మే. ని.) విణ. (అ. ఆ. అ.) మూర్ఖుఁడు.

మహాకావ్యము సం. వి. అ. న. గొప్పకావ్యము (అష్టాదశవర్ణనలు కలిగినది.)

మహాకీర్తనము సం. వి. అ. న. గృహము (వై. ని.)

మహాకుంభి సం. వి. ఈ. స్త్రీ. కట్ఫలము, చేఁకు (వృ. వి.)

మహాకోశఫల సం. వి. ఆ. స్త్రీ. దేవదాళి, డావరడంగి (వృ. వి.)

మహాకోశాతకి సం. వి. ఈ. స్త్రీ. హస్తిఘోష, పెనుఁగుబీర (వృ. వి.)

మహాక్షీరము సం. వి. అ. న. చెఱకు (వృ. వి.) (విల్యమ్సు.)

మహాఖర్వము సం. వి. అ. పుం. న. గొప్ప సంఖ్య. పదిలక్షలకోట్లు

మహాగంధ సం. వి. ఆ. స్త్రీ. 1 చాముండ, దుర్గ 2 నాగబల, తీఁగ (వృ. వి.) 3 కవిక మొగలి (వృ. వి.)

మహాగంధము సం. విణ. (అ. ఆ. అ.) మిగుల సువాసనగలది. వి. అ. న. 1. హరిచందనము. 2 బోళము, బాలెంతబోళము

పుం. 1. జలవేతసము, నీటిప్రబ్బలి (వృ. వి.) 2 కుటజము, కొండమల్లె (వృ. వి.).

మహాగణము సం. వి. అ. పుం. ఒకానొక పెద్ద సంఖ్య (100,00,00,00,00,00,00.)

మహాగణులు సం. వి. అ. పుం. బ. జంగాల గురువుల బిరుదు.

మహాగవము సం. వి. అ. పుం. గవయమృగము. (కల్ప.)

మహాగురువు సం. వి. ఉ. పుం. 1. చాలగౌరవింపదగిన పురుషుడు (పిత్రాది.).

శ్లో. మాతా పితా తథాచార్యా మహాగురురితి స్మృతః 2. భర్త (వాచ.)

మహాగుల్మ సం. వి. ఆ. స్త్రీ. సోమవల్లి (వృ. వి.) (రా. ని.).

మహాగుహ సం. వి. ఆ. స్త్రీ. పృశ్నిపర్ణి. కోలపొన్న (వృ. వి.)

మహాగ్రీవము సం. వి. అ. పుం. ఉష్ట్రము, ఒంటె

మహాగ్రీవి సం. వి. న్. పుం. — మహాగ్రీవము.

మహాగ్రీవుఁడు సం. వి. అ. పుం. ప్రమథగణములలో నొకఁడు (విల్యమ్సు.)

మహాఘూర్ణ సం. వి. ఆ. స్త్రీ. మద్యము, సారాయి. (కల్ప.)

మహాఘోంట సం. వి. ఆ. స్త్రీ. హస్తికోలపెద్దరేఁగు (వృ. వి.)

మహాఘోష సం. వి. ఆ. స్త్రీ. 1 కర్కటశృంగి (వృ. వి.) 2 కుందురికి, అందుగు

మహాఘోషము సం. విణ. (అ. ఆ. అ.) పెద్దధ్వని చేయునది. వి. అ. న. అంగడివీథి, బజారు (మే. ని.)

మహాచండి సం. వి. ఆ. స్త్రీ. దుర్గాపరిచారిక (వై. ని.)

మహాచారి సం. వి. న్. పుం. నాంది నడపువాఁడు (వై. ని.)

మహాచ్ఛదము సం. వి. అ. పుం. దేవతాళము (వృ. వి.).

మహాచ్ఛాయము సం. వి. అ. పుం. వటము, మఱ్ఱిచెట్టు (రా. ని.).

మహాచ్ఛిద్ర సం. వి. ఆ. స్త్రీ. మహామేద (వృ. వి.).

మహాజంబువు సం. వి. ఉ. ఊ. స్త్రీ. రాజజంబువు. పెద్దనేరేడు (వృ. వి.).

మహాజట సం. వి. ఆ. స్త్రీ. 1. పెద్దజడ, మహావేణి 2 రుద్రజట, రుద్రజడ (వృ. వి.).

మహాజనుఁడు సం. వి. అ. పుం. గొప్పవాఁడు, ప్రఖ్యాతిగల మనుష్యుఁడు

మహాజాలి సం. వి. అ. న్. పుం. 1. పచ్చపూవుల

యావడ (వృ. వి) 2 రాజకోశాతకి, పనుగుంటిం (వృ వి).

మహాజ్యోతిష్మతి సం వి ఈ స్త్రీ. పెద్దమానేరు. ఒకానొక తీఁగ.

మహాఢ్యము సం. విశే (అ ఆ. అ.) మిగుల భాగ్యవంతమైనది

వి. అ. పుం. కదంబవృక్షము, కడిమిచెట్టు (వృ వి.)

మహాతరువు సం, వి ఉ పుం. స్నుహి, జెముడు (వృ వి.)

మహాతలము సం వి అ. న. సప్తపాతాళములలో నైదవ లోకము.

మహాతిక్త సం. వి. ఆ. స్త్రీ 1. యవతిక్త, నాగదొండ (వృ వి) 2 పార, చిఱుబొద్దు (వృ వి)

మహాతిక్తము సం. వి. అ పుం. నింబవృక్షము, వేఁపచెట్టు

మహాతీక్ష్ణ సం. వి ఆ. స్త్రీ. నల్ల జీడిచెట్టు.

మహాతేజస్సు సం వి. స్. పుం. 1. పాదరసము. 2. అగ్ని. 3 ఛత్రకము, చిత్రమూలము (వృ. వి.). 4. సుబ్రహ్మణ్యేశ్వరుఁడు (వై ని.)

మహాత్ముఁడు సం. విశే. (న్ ఆ న్ న్.) (మహాత్మురాలు స్త్రీ) రూ.

1 ఘనుఁడైన జీవాత్మ గలవాఁడు, ఉదారస్వభావము గలవాఁడు 2. కీర్తిగలవాఁడు, ఘనత చెందినవాఁడు. 3 సుకృతి, పుణ్యము కలవాఁడు

మహాదంష్ట్రము సం. వి. అ పుం ఒకజాతి పులి (కే ని.).

మహాదానము సం. వి. అ పుం కామ్యదానము, ప్రవారణము (హలా ని.)

మహాదారువు సం. వి. ఉ. పుం దేవదారు వృక్షము (వృ వి)

మహాదేవి సం. వి. ఈ. స్త్రీ. 1. పార్వతి. 2 పట్టపురాణి, మహిషి (వై. ని).

మహాదేవుఁడు సం. వి అ పుం శివుఁడు

మహాద్రుమము సం వి. అ పుం. అశ్వత్థవృక్షము, రావి

మహాధనము సం. విశే (అ. అ అ.) 1 చాల ధనముగలది, ధనవంతము 2 ఎక్కువ వెలగలది, పెద్ద ఖరీదుగలది.

వి అ న 1. బంగారము 2. ధూపద్రవ్యము 3. విలువగల వస్త్రాదికము (వై. ని.) 4 కృషి వ్యవసాయము 5. గొప్ప మూల్యము 6 యుద్ధము (కే ని)

మహాధన్వుఁడు సం విశే (న్ పుం) గొప్ప విలుకాఁడు

మహాధాతువు సం వి. ఉ పుం. 1 బంగారము. 2 శివుఁడు 3. మేదస్సు, వస (విల్యమ్సు.).

మహానంద సం వి ఆ. స్త్రీ 1 సుర, మద్యము. 2 ఒకానొక నది. 3 మాఘ శుక్ల నవమి

మహానందము సం వి అ. పుం. 1. మహా సంతోషము, గొప్ప సంతసము 2 మోక్షము (హలా. ని)

మహానటుఁడు సం. వి అ. పుం. శివుఁడు.

మహానదము సం వి. అ. పుం. గొప్పనదము.

మహానది సం వి ఈ. స్త్రీ 1. గొప్పనది (గంగ, గోదావరి మొ.) 2 నదివిశేషము, ఒకానొకనది (ఇది ఓడ్రదేశమునఁ గలదు) (వాచ.).

మహానర్ముఁడు సం. వి. న్. పుం. వైద్యము నెఱిఁగిన అంబష్ఠుఁడు (వై. ని.).

మహానలము సం. వి. ఉ. పుం 1. దేవనలము, ఒకజాతి కిక్కస (వృ వి.) 2. పెద్ద యగ్ని (కల్ప.).

మహానవమి సం వి. ఈ స్త్రీ ఆశ్వీన శుక్ల నవమి.

మహానసము సం. వి. అ న వంటయిల్లు.

మహానాటకము సం. వి. అ. న. 1. దృశ్యకావ్యభేదము

శ్లో. ఏత దేవ యదా సర్వైః పతాకాస్థానకైర్యుతమ్,
అంకైశ్చ దశభిర్ధీరా మహానాటక మూచిరే.

(సా. ద).

2 హనుమన్నాటకము.

మహానాదము సం. వి. అ. పుం. 1. పెద్ద ధ్వని. కోలాహలధ్వని 2. పెద్ద వాద్యము (గొప్పధ్వని గలది) 3. ఉఱుముచున్న మేఘము 4 శంఖము (విల్యమ్సు). 5 ఏనుఁగు 6 సింహము (కే. ని.) 7. శ్రవణము, చెవి.

మహానింబము సం. వి. అ. పుం. పెద్దమ్రాను, పెదివేము (వృ. వి.) (వాచ.)

మహానిద్ర సం. వి. ఆ. స్త్రీ. పెద్దనిద్ర, మరణము, చావు

మహానిరయము సం. వి. అ. పుం. ఇరువది యొక్క నరకములలో నొక నరకము (విల్యమ్సు).

మహానిశ సం. వి. ఆ. స్త్రీ. అర్ధరాత్రము

మహానీచుఁడు సం. వి. అ. పుం. చాఁకలివాఁడు. (కల్ప)

మహానీలము సం. వి. అ. పుం. 1. ఒక దినుసు ఇంద్రనీలమణి 2 భృంగరాజము, గుంటకలగర (వృ. వి.) 3 ఒకానొక సర్పము. 4. మహాజంబువు, పెద్దినేరేడు (వృ. వి.) 5. నీలాపరాజిత, వల్లదింటెన (వృ. వి.).

మహానుభావుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. గొప్పబుద్ధి గలవాఁడు, ఔదార్యము గలవాఁడు. 2. గొప్పసామర్థ్యము కలవాఁడు.

మహానేమి సం. వి. ఇ. పుం. వాయసము, కాకి (వై. ని.).

మహాపంచమూలము సం. వి. అ. న. అయిదు గొప్ప మూలికలు కలది.

(1. బిల్వము. 2. అగ్నిమంథము. 3. శ్యోనాకము. 4. కాశ్మరి. 5. పాటల.)

శ్లో. బిల్వోఽగ్నిమంథ శ్శ్యోనాకః కాశ్మర్య్యః
పాటలా తథా, సర్వైస్తు మిళితై రేతైః
స్యాన్మహా పంచమూలకమ్ (వాచ.).

మహాపంచవిషము సం. వి. అ. న. అయిదు గొప్ప విషములు కలది.

శ్లో. శృంగీ చ కాలకూటశ్చ ముస్తకో వత్సనాభకః.
శంఖకర్ణీ తుయోగోఽయం మహాపంచ విషాభిధః (వాచ.).

మహాపక్షము సం. వి. అ. పుం. 1. కారండవము, కన్నెలేడిపిట్ట (కే. ని.) 2. గరుడపక్షి 3. ఉటాకము, గుడ్లగూబ (విల్యమ్సు).

మహాపక్షి సం. వి. ఈ. స్త్రీ. ఉటాకము, గుడ్లగూబ (వై. ని.).

మహాపత్ర సం. వి. ఆ. స్త్రీ. మహాజంబువు, పెద్ద నేరెడు (వృ. వి.).

మహాపత్త్రము సం. వి. అ. పుం. తాడిచెట్టు

మహాపథము సం. వి. అ. పుం. 1. రాజమార్గము, పెద్ద బాట 2 మరణము, చావు 3. స్వర్గమార్గము. 4 సుషుమ్నానాడి (కల్ప)

మహాపద్మము సం. వి. అ. పుం. 1 ఒకానొక పెద్దసంఖ్య 2. కుబేరుని నవనిధులలో నొకటి. 3. ప్రపంచభారమును వహించెడి మహాసర్పములలో నొకటి 4 నాగకంద (వై. ని.). అ. న. ఎఱ్ఱతామరపూవు (కే. ని.).

మహాపాతకము సం. వి. అ. పుం. 1. గొప్ప పాపము (ఇది అయిదు భేదములు కలది బ్రహ్మహత్య, స్వర్ణస్తేయము, సురాపానము, గురుపత్నీగమనము, ఇవి చేయువారితోడి సహవాసము)

గీ. కల్లు ద్రావుట గురుపత్నిఁ గవయుటయును,
విప్రుఁ జంపుట బ్రహ్మస్వవిషయమైన, ప్రుచ్చి
లుటయును నివి గల క్రూరజనులఁ, బ్రీతిఁ
బొందుటయును మహాపాతకములు.

భార. శాం 1. 168.

(మతాంతరమున తొమ్మిది విధములు. స్త్రీగోవృషలవైశ్యక్షత్రియఘాతము, సోమవిక్రయము, శూద్రునితోడసహభోజనము, కన్యాదూషణము,. గృహదాహిత్వము, వృషలీపతిత్వము, అగ్న్యుత్సాదిత్వము.)

2. మహాపరాధము. పెద్దతప్పు

మహాపిండీతకము సం. వి. అ. పుం. ఒకానొక జాతిమంగ (వృ. వి.).

మహాపిలువు సం. వి. ఉ. పుం. బృహత్పీలువు, పెద్ద

గోలుగు (వృ. వి.).

మహాపురాణము సం. వి. అ. న. పురాణభేదము.

శ్లో. సృష్టిశ్చాపి విసృష్టిశ్చ స్థితి స్తేషాం చ పాలనం, కర్మణాం వాసనా వార్తా మనూనాం చ క్రమేణ చ, వర్ణనం ప్రలయానాం చ మోక్షస్య చ నిరూపణం, ఉత్కీర్తనం హరేరేవ దేవానాం చ పృథక్పృథక్, మహాపురాణం విజ్ఞేయ మేకాదశ లక్షణమ్ (వాచ.).

మహాపురుషుఁడు సం. వి. అ. పుం. 1 గొప్ప పురుషుఁడు, ప్రసిద్ధుఁ డైన మనుజుఁడు. 2 విష్ణుఁడు

మహాపుష్ప సం. వి. ఈ. స్త్రీ. అపరాజిత

మహాపుష్పము సం. వి. అ. పుం. క్రిమివిశేషము (విల్యమ్సు)

మహాపృష్ఠము సం. వి. అ. పుం. ఉష్ట్రము, ఒంటె (రా. ని.).

మహాప్రళయము సం. వి. అ. పుం. బ్రహ్మప్రలయము, కల్పాంతము. (బ్రహ్మకుఁ దన మానము చేత నూఱుసంవత్సరములు గడచినతర్వాత బ్రహ్మయు సమస్తదేవతలు ఋషులు లోకములు నశించును. అట్టి సర్వనాశకాలము.)

మహాప్రసాదము సం. వి. అ. పుం. 1. మహాప్రసన్నత, గొప్పదయ. 2. దేవ నైవేద్యాదికము, దేవతలకు నివేదింపఁబడిన యన్నము మొదలగునది

శ్లో. పాదోదకం చ నిర్మాల్యం నైవేద్యం చ విశేషతః, మహాప్రసాద ఇత్యుక్త్వా గ్రాహ్యం విష్ణోః ప్రయత్నతః (వాచ.).

మహాప్రస్థానము సం. వి. అ. న. మరణము, చావు, లోకాంతర యాత్ర (విల్యమ్సు.).

మహాప్రాణము సం. వి. అ. పుం. 1. పెద్దశ్వాసము. 2. వర్ణోచ్చారణయందు మహాప్రాణ ప్రయత్నము గలవర్ణము (ఖ, ఘ, ఛ, ఝ, ఠ, ఢ, థ, ధ, ఫ, భ, శ, ష, స, హ,) 3 ద్రోణకాకము, మాలకాకి (రా. ని.).

మహాఫల సం. వి. ఆ. స్త్రీ. 1. ఇంద్రదారుణి, పెద్దపాఁపర (వృ. వి.) 2. రాజజంబువు, పెద్దనేరేడు (వృ. వి.). 3 మహాకోశాతకి, ఏనుఁగుబీర (వృ. వి.). (కల.). 4 పెద్దరేఁగు (వృ. వి.) (వై. ని. 5. కూశ్మాండము (వృ. వి.)(కే. ని.)

మహాఫలము సం. వి. అ. న. 1. గొప్పఫలము. 2 బిల్వము, మారేడు (వృ. వి.).
విణ. (అ. ఆ. అ.) అధికఫలము గలది

మహాబల సం. వి. ఆ. స్త్రీ. ముత్తవ పులగము (వృ. వి.).

మహాబలము సం. వి. అ. పుం. టంకణము, వెలిగారము (వై. ని.)

మహాబలుఁడు సం. వి. అ. పుం. 1. బుద్ధుఁడు 2 వాయువు. విణ. (అ. ఆ. అ.) చాలబలము గలవాఁడు.

మహాబిలము సం. వి. అ. న. 1 ఆకాశము. 2. గుహ.

మహాబుసము సం. వి. అ. పుం. 1 ఒక సంవత్సరమునకుఁ బండు ధాన్యము. 2 యవలు (వై. ని.).

మహాబోధి సం. వి. ఇ. పుం. బుద్ధుఁడు (త్రి. ని.).

మహాబ్రహ్మము సం. వి. న్. న. పరబ్రహ్మము.

మహాభాగవతము సం. వి. అ. న. ఒకానొక పురాణగ్రంథము.

మహాభాగీ సం. విణ. (న్. నీ. న్.) మిక్కిలి యదృష్టము గలవాఁడు, మిగుల శుభాతిశయము గలవాఁడు.

మహాభాగుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. మిక్కిలి యదృష్టముగలవాఁడు చాలభాగ్యము గలవాఁడు 2 మిక్కిలి ప్రసిద్ధుఁడు, కీర్తిమంతుఁడు. 3. అత్యంత పవిత్ర మైనవాఁడు.

మహాభాగ్యము సం. వి. అ. న. 1 గొప్పయదృష్టము, గొప్పభాగ్యము 2. మిక్కిలి ప్రాశస్త్యము. అత్యంత శ్రేష్ఠత.

మహాభారతము సం. వి. అ. న. ప్రసిద్ధమగు నొకానొక యితిహాసము, భారతము.
(వ్యాసప్రోక్త మైనట్టియు పదునెనిమిది పర్వములు కలిగి కౌరవపాండవుల యుద్ధాదికము వర్ణింపఁ

ఒడినట్టి సంస్కృత భాషయందలి గొప్పగ్రంథము.)

మహాభాష్యము నం. వి. అ. న. పతంజలి మహర్షి రచించిన వ్యాకరణభాష్యము

(ఈ భాష్యము మూలము అగు సూత్రవార్తికములకంటె ప్రమాణతమము గావున మహాభాష్యమని చెప్పఁబడును. శంకరభాష్యాదులు మూలాధీన ప్రామాణ్యకములు గాన భాష్యములే గాని మహాభాష్యములు కావు.)

మహాభీత నం. వి. ఆ. స్త్రీ. సోఁకుడుముణుఁగు చెట్టు, అత్తపత్తిచెట్టు (వృ. వి.)

మహాభీముఁడు నం. వి. అ. పుం. శంతనువు

మహాభీరువు నం. వి. పుం. ఉ. ఒకజాతి పురుగు

మహామణి నం. వి. ఇ. పుం. 1. విలువగల (అమూల్యమైన) రత్నము 2. శివుఁడు (విల్యమ్సు).

మహామతి నం. విశ. (ఇ) 1 ఉదారమనస్సు కలవాఁడు. 2. బుద్ధిమంతుఁడు, వి. ఇ. పుం బృహస్పతి (విల్యమ్సు)

మహామత్స్యము నం. వి. అ. పు. 1. పెద్దచేఁప. 2 మొసలి (ఆ. ని.)

మహామదము నం. విశ. (అ. ఆ. అ) మిక్కిలి మత్తెక్కినది. వి. అ. పుం, మదపుటేనుఁగు (విల్యమ్సు).

మహామనస్కము నం. వి. అ. పుం. శరభమృగము. (విల్యమ్సు).

మహామనస్సు నం. వి. స్. పుం. శరభమృగము.

మహామాత్రుఁడు నం. వి. అ. పుం. 1. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి 2. మావటివారిలో ప్రధానుఁడు. 3 సంపన్నుఁడు. (వై. ని.).

మహామారి నం. వి. ఈ. స్త్రీ 1 విశూచి, వమనవిరేచనములను గలిగించు అంటురోగము 2 దుర్గ

మహాముఖము నం. వి. అ. పుం. మకరము, మొసలి (కే. ని.).

మహాముని నం. వి. ఇ. పుం. 1. మహర్షి, గొప్పముని 2 కుస్తుంబరి, కొత్తిమిరి (వృ. వి.)

మహామూలము నం. వి. అ. పుం. ఒకజాతి పెద్ద నీరుల్లి (వృ. వి.).

మహామృగము నం. వి. అ. పుం (పెద్ద జంతువు) 1. గజము, ఏనుగు 2 శరభమృగము.

మహామ్లము నం. వి. అ. న. చింతపండు

మహాయవము నం. వి. అ. పుం. ఒకజాతి పెద్ద యవము (వృ. వి.). (వై. ని.).

మహాయుగము నం. వి. అ. న. మనుష్యమానమున కృతత్రేతాద్వాపరకలు అను నాలుగు యుగములు గలకాలము దీని ప్రమాణము 4,320,000 సంవత్సరములు.

మహాయోగి నం. వి. న్. పుం. కోడిపుంజు (విల్యమ్సు).

మహారంభ నం. వి. ఆ. స్త్రీ. పచ్చయరఁటి (వృ. వి.). (శ. ర.)

మహారంఖము నం. వి. అ. న. గడలవణము, లవణభేదము

మహారజతము నం. వి. అ. న. 1. బంగారము. 2. ఉమ్మెత్తచెట్టు (వృ. వి.)

మహారజనము నం. వి. అ. న. 1. కుసుంభపుష్పము, కుసుంభపువ్వు 2. బంగారము.

మహారథుఁడు నం. వి. అ. పుం. పదివేలమంది విలుకాండ్రతో నసహాయుఁడై పోరెడు మహాయోధుఁడు

శ్లో. ఏకో దశసహస్రాణి యోధయేద్యస్తు ధన్వినాం, శస్త్రశాస్త్ర ప్రవీణశ్చ విజ్ఞేయ స్స మహారథః (వాచ.).

మహారన నం. వి. ఆ. స్త్రీ విష్ణుక్రాంత (వృ. వి.). 2. నీలి (వృ. వి.). (వై. ని.) 3. ద్రోణపుష్పి, ఏనుఁగు తుమ్మి (వృ. వి.). (కే. ని.).

మహారసము నం. వి. అ. పుం, 1. ఒకజాతి చెఱకు. 2 పాదరసము 3. ఖర్జూరము (వృ. వి.). పులిగంజి. కాంజకము.

మహారాజము నం. వి. అ. పుం. వ్రేలిగోరు (వై. ని.).

మహారాజకుఁడు నం. వి. అ. పుం. విష్ణువు. 2. దేవయోనులలో నొకజాతివారు.

(వీరిసంఖ్య 220 లేక 236 అని చెప్పబడినది)

మహారాత్రి సం వి ఈ స్త్రీ 1 మహాప్రలయము. 2. నిశీథము, అర్ధరాత్రి.

శ్లో॥ అర్ధరాత్రాత్పరం యచ్చ ముహూర్తద్వయ ముచ్యతే, సా మహారాత్రి రుదితా తద్దత్తం హ్యక్షయం భవేత్ (కల్ప).

3 పార్వతి (వై ని)

మహారాష్ట్రి సం వి అ పుం జలపిప్పలి, నీరుపిప్పలి (వృ వి)

మహారాష్ట్రము సం వి అ పుం (హిందూదేశమున భరతఖండమున పశ్చిమదేశభాగము, మహారాష్ట్రదేశము

మహారాష్ట్రి సం వి ఈ స్త్రీ. మహారాష్ట్రభాష (ప్రాకృతభాషలలో ప్రధానమైనది)

మహారిష్టము సం వి అ పుం. కొండలపై బయలుదేఱు వేఁపచెట్టు (వృ. వి)

మహారోగము సం వి అ పుం అపాయకరమగు తెగులు, మహావ్యాధి

(ఉన్మాదము, రాజయక్ష్మము, శ్వాసము, చర్మదోషము, మధుమేహము, అశ్మరి, ఉదరరోగము, భగందర రోగము. ఇవి మహా రోగములు.)

మహారౌరవము సం. వి. అ. పుం ఇరువదియొక్క నరకములలో నొకటి.

మహార్ఘము సం. విశే. (అ ఆ అ.) చాల వెలగలది. హెచ్చుమూల్యము కలది.

వి అ పుం. లావకము, లావుకపిట్ట

మహార్బుదము సం వి. అ. న. శతకోటి (కల్ప.)

మహార్హము సం. వి అ న, తెల్లచందనము, మంచిగంధపుచెట్టు (వృ వి.)

మహాలక్ష్మి సం వి ఈ స్త్రీ విష్ణుపత్ని, పరదేవత, నారాయణశక్తి.

మహాలయము సం వి. అ పుం 1. గొప్ప నివాసస్థానము, పెద్దయిల్లు 2 తీర్థము, పుణ్యక్షేత్రము. 3. పరబ్రహ్మము, పరమాత్మ

మహాలోధ్రము సం. వి. అ. పుం. తెల్లలొద్దుగు (వృ వి) (వై ని.)

మహాలోలము సం వి అ. పుం వాయసము, కాకి.

మహాలోహము సం వి. అ న. అయస్కాంతము, సూదంటురాయి

మహావర సం వి ఆ స్త్రీ దూర్వము (వృ వి)

మహావరోహము సం వి అ పుం ప్లక్షము, జువ్వి. (వృ. వి) (రా ని)

మహావల్లి సం వి. ఈ. స్త్రీ మాధవీలత

మహావనము సం వి అ పుం శిశుపము, ఉలూపి యనుచేఁప

మహావాక్యము సం వి అ న 1. పెద్దవాక్యము 2 శ్రుతి, గ్రంథము. 3. తత్త్వమసి మొదలగు ఉపనిషద్వాక్యము

మహావిదేహ సం వి అ స్త్రీ (యోగ) ఒకానొక మానసికవృత్తి, మనోవ్యాపారము

మహావిషము సం. వి అ పుం రెండుముఖములు గలపాము, రెండుతలలు గలపాము

మహావిషువసంక్రాంతి సం వి ఇ స్త్రీ. సూర్యుఁడు మేషరాశియందు ప్రవేశించుట, మేషసంక్రమణము

మహావీచి సం. వి. ఇ పుం. నరక విశేషము.

మహావీరచరితము సం వి. అ న. భవభూతి రచించిన ప్రసిద్ధ నాటకము.

మహావీరము సం. వి. అ. పుం 1 సింహము. 2 ఇంద్రుని వజ్రాయుధము. 3 గరుత్మంతుఁడు. 4 పికము, కోకిల. 5. తెల్లగుఱ్ఱము, శ్వేతాశ్వము 6 అగ్ని. 7 యజ్ఞపాత్ర. 8. ఒకజాతి డేగ. 9 క్షీరకాకోలి (వృ వి.). 10 ఏకవీరము, గన్నేరు (వృ. వి.).

మహావీరుఁడు సం వి అ. పుం. 1. గొప్పశూరుఁడు. 2. కొడుకు, తనయుఁడు 3. విష్ణువు (వై ని.). 4. మహాదేవుఁడు, శివుఁడు (కే ని).

మహావీర్య సం వి. ఆ స్త్రీ 1 అడవిప్రత్తిచెట్టు (వృ. వి). 2. సూర్యునిభార్య, సంజ్ఞ 3. మహాశతవరి (వృ. వి).

మహావేగము సం. వి. అ. పుం. క్రోఁతి, వానరము (వై. ని.)

మహావృషము సం. వి. అ. పుం. పెద్దయెద్దు, ఆఁబోతు

మహావ్యాధి సం. వి. అ. పుం. 1 పెద్దరోగము, మహారోగము 2 మిక్కిలి పాడుజాతికుష్ఠము (నల్లకుష్ఠము).

మహావ్యాహృతి సం. వి. ఇ. స్త్రీ. "భూర్భువస్సువః" అను వైదిక మంత్రము

మహావ్రతము సం. విణ. (అ. ఆ. అ.) పెద్ద నియమముగలది, కఠినమైన నియమములతో నాచరింపఁబడినది

వి. అ. న. 1 దీక్ష, నియమము 2. గొప్పపని, ప్రధానమైన కృత్యము

మహావ్రతుఁడు సం. వి. అ. పుం. ఈశ్వరుఁడు (వై. ని.)

మహాశంఖము సం. వి. అ. న. 1 సంఖ్యావిశేషము 2. నొసలు. 3. మనుష్యుని యెముక (శ. ర.).

మహాశరము సం. వి. అ. పుం. రాజదుత్తూరము, ఒకజాతి యుమ్మెత్త చెట్టు

విణ. (అ. ఆ. అ.) అవధూర్తము

మహాశనుఁడు సం. విణ. (అ. ఆ. అ.) తిండిపోతు, తిండికాఁడు

మహాశయుఁడు సం. వి. అ. పుం. సముద్రుఁడు

విణ. (అ. ఆ. అ.) గొప్ప అభిప్రాయము కలవాఁడు (శ. ర.).

మహాశల్క సం. వి. ఆ. స్త్రీ. దేవిక, ఒకజాతి మాదీఫలము (కే. ని.)

మహాశల్కము సం. వి. అ. పుం. ఒకజాతి రొయ్య చేఁప.

మహాశాలి సం. వి. ఇ. పుం. పెద్ద వరిబియ్యము, స్థూలశాలి.

మహాశిరస్సు సం. వి. స్. పుం. సర్పవిశేషము

మహాశిల సం. వి. ఆ. స్త్రీ. ఇనుపకంటకములతోఁ గూడిన శతఘ్ని (వై. ని.)

మహాశుక్తి సం. వి. ఇ. స్త్రీ. ముత్యపుచిప్ప

మహాశుక్ల సం. వి. ఆ. స్త్రీ. సరస్వతి

మహాశుభ్రము సం. వి. అ. న. వెండి, రజతము

మహాశూద్ర సం. వి. ఆ. స్త్రీ. గొప్పస్థితిలో నున్న శూద్రస్త్రీ

మహాశూద్రి సం. వి. ఆ. స్త్రీ. 1. ఆభీరజాతి స్త్రీ. 2 అభీరుని భార్య

మహాశూద్రుఁడు సం. వి. అ. పుం. ఆభీరుఁడు.

మహాశ్మము సం. వి. అ. పుం. మాణిక్యము, కెంపు

మహాశ్మశానము సం. వి. అ. న. వారణాసీపురము, కాశి.

మహాశ్రమణుఁడు సం. వి. అ. పుం. బుద్ధుఁడు.

మహాశ్రావణిక సం. వి. ఆ. స్త్రీ. వృద్ధియను గంధద్రవ్యము (వృ. వి.)

మహాశ్వాసము సం. వి. అ. పుం. ఒకజాతి యుబ్బసపు రోగము

మహాశ్వేత సం. వి. ఆ. స్త్రీ. 1 సరస్వతి (త్రి. ని.) 2. దుర్గాదేవి. 3. శ్వేతశర్కర, తెల్లపంచదార. 4. కృష్ణభూమకూశ్మాండము, నల్లనేలగుమ్మడు (వృ. వి.)

మహాసంధ సం. వి. ఆ. స్త్రీ. వాఁకుడు

మహాసన్నుఁడు సం. వి. అ. పుం. కుబేరుఁడు

మహాసర్జము సం. వి. అ. పుం. 1 పనసచెట్టు. అసనము, వేఁగిస (వృ. వి.).

మహాసహ సం. వి. ఆ. స్త్రీ. 1 కాఱుమినుము 2. పెద్దగోరంట (వృ. వి.)

మహాసాంతపనము సం. వి. అ. పుం. కఠినమైన వ్రతవిశేషము.

శ్లో॥ పృథక్సాంతపనైర్ద్రవ్యైష్షడహం సోపవాసః
సప్తాహేనైవ కృచ్ఛ్రోఽయం మహాసాంతపనః
స్మృతః.

మహాసారథి సం. వి. ఇ. పుం. అరుణుఁడు

మహాసారము సం. వి. అ. పుం. ఖదిరవృక్షము, చంద్రచెట్టు

మహాసాహసికుఁడు సం. వి. అ. పుం. బందిపోటు దొంగ, దోఁపుడు దొంగ, సాహసముగల దొంగ

మహాసింహము సం. వి. అ. పుం. శరభమృగము.

మహాసిద్ధి సం. వి. ఇ. స్త్రీ. మంత్రశాస్త్ర సంబంధమైన సిద్ధివిశేషము

మహాసుఖము సం. వి. అ. న. 1. పెద్ద సంతోషము, మహానందము. 2. సురతము, రతి (త్రి. ని.)

మహాసుఖుఁడు సం. వి. అ. పుం. బుద్ధుఁడు

మహాసుగంధి సం. వి. ఇ. పుం. విషము పోఁగొట్టెడి ఓషధి విశేషము

మహాసుప్తి సం. వి. ఇ. స్త్రీ. బ్రహ్మదేవుని నిద్ర

మహాసూక్ష్మ సం. వి. ఆ. స్త్రీ. సికత, ఇసుక

మహాసేనుఁడు సం. వి. అ. పుం. కార్తికేయుఁడు, కుమారస్వామి

మహాస్కంధ సం. వి. ఆ. స్త్రీ. జంబూవృక్షము, నేరేడు (వృ. వి.)

మహాస్థలి సం. వి. ఈ. స్త్రీ. భూమి

మహాస్నాయువు సం. వి. ఉ. స్త్రీ. కంధర, కంఠము (వై. ని.)

మహాస్వనము సం. వి. అ. పుం. వాద్యభేదము (త్రి. ని.)

మహాహవిస్సు సం. వి. స్. న. గోఘృతము, ఆవునెయ్యి.

మహి సం. విశే. (ఇ) గొప్పది. వి. ఇ. ఈ. స్త్రీ. భూమి. ఈ. స్త్రీ.
1. మాళవదేశమందలి యొకానొక నది. 2. వాక్కు. 3. గోవు (కే. ని.). ద్వి. ద్యావాపృథివులు, భూమ్యాకాశములు (కే. ని.).

మహిక సం. వి. ఆ. స్త్రీ. హిమము, మంచు

మహితము సం. విశే. (అ. ఆ. అ.) గౌరవింపఁబడినది, పూజింపఁబడినది.
వి. అ. పుం. కైలాస పర్వతము.

మహినము సం. వి. అ. న. 1. రాజ్యము. 2. శయ్య, సెజ్జ.

మహిపతి – మహీపతి

మహిమ(ము) సం. వి. న్. పుం. 1. గొప్పతనము 2. అష్టసిద్ధులలో నొకటి 3. విధము 4. మావాచకము

వ. మాసంబులందు మార్గశీర్షంబు మహిమ యుగంబులందుఁ గృతయుగంబు నోజ .
భాగ. 12. 49.

మహిమత్తు సం. వి. త్. పుం. వివాహము (వై. ని.).

మహిల సం. వి. ఆ. స్త్రీ. 1. స్త్రీ 2. మత్తురాలగు స్త్రీ 3. ప్రియంగు వృక్షము. ప్రేంకణము (వృ. వి.) 4. రేణుక యను సుగంధద్రవ్యము (వృ. వి.)

మహిలాహ్వయ సం. వి. ఆ. స్త్రీ. స్త్రీపర్యాయములు గలది ప్రేంకణపు చెట్టు, ప్రియంగువు (వృ. వి.)

మహిషఘ్ని సం. వి. ఈ. స్త్రీ. మహిషాసురునిఁ జంపినది, దుర్గాదేవి

మహిషధ్వజుఁడు సం. వి. అ. పుం. యముఁడు.

మహిషము సం. వి. అ. పుం. 1. ఎనుఁబోతు, దున్న

మహిషవాహనుఁడు సం. వి. అ. పుం. యముఁడు, పోతురాతు.

మహిషాక్షకము సం. వి. అ. పుం. ఒకజాతి గుగ్గిలము, మైసాక్షి యను మందుదినుసు తీసెడి చెట్టు (వృ. వి.).

మహిషాక్షము సం. – మహిషాక్షకము

మహిషాసురమర్దని సం. వి. ఈ. స్త్రీ. మహిషాసురునిఁ జంపినది, దుర్గాదేవి.

మహిషి సం. వి. ఈ. స్త్రీ. 1. పట్టపుదేవి 2. ఎనుము, బఱ్ఱె. 3. ఆఁడుపక్షి 4. సైరంధ్రి 5. నీతిబాహ్యురాలు, నీతిలేని యాఁడుది. పౌషపూర్ణిమ.

మహిషుఁడు సం. వి. అ. పుం. 1. దుర్గచేఁ జంపఁబడిన యొకానొక రాక్షసుఁడు. 2 తీవరియందు క్షత్రియునివలనఁ బుట్టిన సంకరజాతివాఁడు.

మహిష్ఠము సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి గొప్పది, చాలఁ బెద్దది.

మహిషాక్షి వి. ధూపద్రవ్యవిశేషము, ధూపము వేయు [illegible] గుగ్గులు సువాసనద్రవ్యము

ఉ. మహి ప్రోక్షయై యున్న మహిషాక్షి గూడ.
దేవానాంటకునకు వెంకయ ధూపమిచ్చి.
పం. శా. పురా 127 పొ.

మహిక్షితుఁడు సం. వి. త్. పుం. రాజు చక్రవర్తి

మహిజ సం. వి. ఆ. స్త్రీ. భూపుత్రి, సీత.

మహిజము సం. వి. అ. పుం. వృక్షము, చెట్టు. అ. న. అల్లము

మహిజుఁడు సం. వి. అ. పుం. 1 అంగారకుఁడు. 2 నరకాసురుఁడు

మహీతలము సం. వి. అ. న. భూప్రదేశము.

మహీధరము సం. వి. అ. పుం. పర్వతము, కొండ.

మహీధ్రము సం. వి. అ. పుం. 1. పుడమితాలుపు, కొండ 2. ఏడవసంఖ్యకు సంకేతపదము.

మహీధ్రుఁడు సం. వి. అ. పుం. రాజు

మహీపతి సం. వి. ఇ. పుం. 1. నేలఱేఁడు, రాజు 2. ఒకజాతి నిమ్మ (వృ. వి.).

మహీప్రాచీరము సం. వి. అ. న. సముద్రము. (త్రి. ని.).

మహీభృతము సం. వి. త్. పుం. పర్వతము, కొండ.

మహీభృతుఁడు సం. వి. త్. పుం. రాజు, భూపాలుఁడు

మహీమహేంద్రుఁడు సం. వి. అ. పుం. భూదేవేంద్రుఁడు. రాజు.

మహీయసము సం. విణ. (స్. యసీ. స్.) ఒకదానికంటె గొప్పది, అధికతరము.

మహీరుట్టు సం. వి. హ్. పుం. వృక్షము, చెట్టు.

మహీరుహము సం. వి. అ. పుం. చెట్టు.

మహీలత సం. వి. ఆ. స్త్రీ. ఎఱ్ఱ, వానపాము.

మహీశ్వరుఁడు సం. వి. అ. పుం. రాజు.

మహీసుత సం. వి. ఆ. స్త్రీ. పుడమికూఁతురు, సీత.

మహీసుతుఁడు సం. వి. అ. పుం. 1. అంగారకుఁడు. 2 నరకాసురుఁడు

మహీసురుఁడు సం. వి. అ. పుం. పుడమివేలుపు, బ్రాహ్మణుఁడు

మహేంద్రజిత్తు సం. వి. త్. పుం. గరుడుఁడు (వై. ని.)

మహేంద్రము సం. వి. అ. పుం. ఒకానొక పర్వతము

మహేంద్రి సం. వి. ఈ. స్త్రీ. బొంతరఁటి (వృ. వి.). (శ. ర.).

మహేంద్రుఁడు సం. వి. అ. పుం. 1. ఇంద్రుఁడు 2. నాయకుఁడు, నేత.

మహేచ్ఛుఁడు సం. విణ. (అ. ఆ. అ.) ఉదారబుద్ధి గలవాఁడు ఘనమైన యాలోచన గలవాఁడు

మహేరణ సం. వి. ఆ. స్త్రీ. అందుగు, సల్లకి (శ. ర.).

మహేల సం. వి. ఆ. స్త్రీ. ఆఁడుది, స్త్రీ

మహేశబంధువు సం. వి. ఉ. పుం. బిల్వవృక్షము, మారేడుచెట్టు.

మహేశానుఁడు సం. వి. అ. పుం. శివుఁడు.

మహేశుఁడు సం. వి. అ. పుం. శివుఁడు.

మహేశ్వరి సం. వి. ఈ. స్త్రీ. 1 దుర్గాదేవి. 2. ఒకదినుసు ఇత్తడి, బ్రహ్మరీతి (కే. ని.).

మహేశ్వరుఁడు సం. వి. అ. పుం. 1 గొప్ప ప్రభువు; చక్రవర్తి 2. శివుఁడు 3. గుగ్గులువు (వృ. వి.).

మహేష్వాసుఁడు సం. వి. అ. పుం. గొప్పవిలుకాఁడు. మహాధన్వి

మహోక్షము సం. వి. అ. పుం. బలసిన యెద్దు, పెద్ద యెద్దు

మహోగ్ర సం. వి. ఆ. స్త్రీ. త్రయోదశీతిథి (కే. ని.).

మహోత్పలము సం. వి. అ. న. పద్మము. పుం. సారసపక్షి

మహోత్సాహుఁడు సం. విణ. (అ. ఆ. అ.) అభినివేశము కలవాఁడు, పట్టుదల గలవాఁడు.

మహోదధి స. వి. ఇ. పుం. 1. మహాసముద్రము, గొప్పసాగరము 2 దక్షిణసముద్రము 3. ఇంద్రుఁడు,

మహోదయ సం వి ఆ స్త్రీ. కించిత్ప్రౌఢయగు కన్య (వై ని.).

మహోదయము సం. వి అ పుం 1. గొప్ప యభివృద్ధి, చాల శ్రేయస్సు 2. మోక్షము. 3 కాన్యకుబ్జదేశమున నొకపట్టణము. 5 (ధర్మశాస్త్ర) యోగభేదము

(కించిన్న్యూనమైన అర్ధోదయము మహోదయ మనఁబడును.)

మహోదయుఁడు సం విణ. (అ ఆ అ గొప్ప యభివృద్ధి గలవాఁడు

మహోదరము సం. విణ (అ ఆ అ) పెద్ద కడుపు గలది. వి అ. న. 1. పెద్దకడుపు 2 రోగ విశేషము

మహోదరి సం. వి. ఈ స్త్రీ. శతమూలి, పిల్లిపీఁచర (వృ. వి).

మహోద్యముఁడు సం. విణ (అ. ఆ అ) మహోత్సాహుఁడు, పెద్దయుద్యమము గలవాఁడు

మహోద్రేకము సం వి. అ. పుం. నాలుగు ప్రస్థములు (వై ని).

మహోన్నతము సం విణ. (అ ఆ అ.). మిక్కిలి యున్నతమైనది, చాల ఎత్తైనది వి అ పుం. తాడు (వృ. వి.).

మహోరగము సం. వి అ. పుం. 1 గొప్పపాము, పెద్దపాము. 2. తగరువృక్షము యొక్క వేరు

మహౌజస్సు సం. వి. స్ పుం సుబ్రహ్మణ్యస్వామి.

మహౌషధము సం. వి అ న 1 గొప్ప మందు. 2. అల్లము 3. వెల్లుల్లి. 4 వత్సనాభ మను విషము 5 వారాహీకందము. 6. శుంఠి, సొంటి. 7 అతివస (వృ వి).

పుం. 1. పిప్పలి (వృ.వి.). 2. యూథిక, మొల్ల (వృ. వి.)

మహౌషధి సం.వి.ఇ.ఈ.స్త్రీ. మంచి (గుణము చేసెడి) ఓషధి, శ్రేష్ఠమైన మందుచెట్టు. 2.దూర్వాతృణము, గటిక(వృ.వి.). 3.అత్తపత్తి(వృ.వి.) 4 స్నానీయ ద్రవ్యభేదము, సంజీవిని లత. 5. శ్వేతకంటకారి (వృ. వి. 6. కటుకరోహిణి వృ వి) 7. అతివస (వృ వి.) 8. హిలమోచిక (వృ. వి).

మహౌషధీగణము స వి అ. పుం గొప్ప మందుచెట్ల సమూహము

శ్లో పృశ్నిపర్ణీ శ్యామలతా భృంగరాజశ్శతావరీ,
గుడూచీ సహదేవీ చ మహౌషధిగణః స్మృతః
(వాచ)

మా

మా^{1} – అమ్మ అవ్య. (త. క. మా) ప్రశంసాద్యర్థములను దెల్పును.

గీ వీఁ మాహేశ్వరాచారపాఁగునకుఁ, దనకు శశి
మౌళి యిచ్చిన కనకరథము, కామగమనంబు
నైషధక్ష్మావరునకు, మామ యిచ్చెను మా
యని మహి నుతింప. వై ష. 6. 85.

చం మతుకులరా జనిం గెడపె మాపడె వెన్నుని
రూపుతూపునన్ ... కుకు. 5 16^7

మా^{2} అవ్య (సం. మహా) మిక్కిలి. మాబాగాయె. క్షేత్రయ (శ ర.).

మా సం. వి. ఆ. స్త్రీ. లక్ష్మి, శ్రీదేవి.

కం. శుకమా ముఖరుచి జితకిం, శుకమా సుకుమార
దేహ శోభిత దూర్వాం, శుక మారకమేల రతీ,
శు(క?)కు మా యిచ్చిన హాయమ వనూయ
గనకుమా. అ వి. 4. 77.

(టీ. దూర్వాంశుక – దూర్వల కాంతివంటి కాంతి గలదానా, మారకము – మారకత్వము భావప్రధాన నిర్దేశము. యద్వా మారః డిజంతాద్భావే ఘఞ్ తత స్స్వార్థే కః రతీశుక+ అ– రతీశుక నగాగ మాభావము చింత్యము. అకారము పాదపూరకము. సూ. ని. మా – లక్ష్మి. హాయమవు – గుఱ్ఱమవు. ఈ పద్యము లక్ష్మి విరహావర్ణనము లోనిది)

2. జనని, తల్లి. 3 పరిమాణము, కొలత

అవ్య నిషేధార్థకము, వలను అను వర్థము నిచ్చును.

(దీని యామ్రేడితరూపము మామా)

కం. మామా వలువలు ముట్టకు, మామా కొని

పోకు పోకు మన్నింపు తగన్, మామావ మేల
కొనియెదు, మామానసహంస మేల మానుము
కృష్ణా భాగ 10 పూ. 820

కం. మామా నాపైఁ గోపము, మామా నీపుత్త్రి
యందు మానవు నాకుం, గామోపభోగ వాం
ఛలు, ప్రేమ క్రమియించి ముదిమి పిదపం
దాల్తున్ భాగ 9 547

మాంగలికము సం విశ (అ ఆ అ) శుభప్రదము, శుభసూచకము.

మాంగల్యము సం విశ (అ ఆ అ) శుభప్రదము, శుభసూచకము

వి. అ న 1. శుభము, అభివృద్ధి 2. క్షేమకరమగువస్తువు. తాయెత్తు 3 తాళిబొట్టు (శ ర)

మాంజిష్ఠము సం. విశ (అ ఆ అ) 1 మంజిష్ఠము (చిరువేరువంటి చాయవేరు)తో రంగు వేయఁబడినది.

వి అ. న ఎఱుపురంగు.

మాండలికుఁడు సం వి. అ. పుం. మండలము నేలువాఁడు, మండలాధికారి.

విశ. మండలసంబంధమైనవాఁడు.

మాంత్రికుఁడు సం. వి అ పుం 1.మంత్రములు తెలిసినవాఁడు 2 గారడివాఁడు

మాందాళి వి 1 పచ్చ పట్టుచీర

సీ జిలుగుఁ బావడమీఁదఁ జికురధిక్కృత మిళిం
దాళి యొక్కతివ మాందాళి గట్టె ...
వేం. పంచ. 4. 242.

2, కృత్రిమ మరకతభేదము, కృత్రిమ మగుపేరోజము.

సీ. పచ్చ యనఁగను బరుగు మరకతంబు గారుత్మ
తం బొప్పు గరుడపచ్చ, యనఁ దద్విశేషాఖ్య
యగును బేరోదనం బన నది కృత్రిమం బయిన
వెలయు, మాందాళి యఁచన ..
ఆం భా. 2. 276.

మాంద్యము సం. వి. అ న. 1, మెల్లన, సోమరితనము 2 తెలివితక్కువ, బుద్ధిహీనత. 3. దౌర్బల్యము 4. ఔదాసీన్యము, ఉదాసీనుఁడుగా నుండుట. 5 అనారోగ్యము, తెగులు, జబ్బు

మాంధాత(తృఁడు) సం వి. ఋ. పుం సూర్యవంశపురాజు (ఇతఁడు యువనాశ్వుని కొడుకు, షోడశ మహారాజులలో నొకఁడు)

గీ విష్ణుతినిరతుండు యువనాశ్వ విభుసుతుండు,
మనుఁడు మాంధాత నృపుఁ డైనకాలము
నను .. కవిక. 2 58.

గీ తరమె నమఁ గెల్వ నీకని దశముఖాసు, రాగ్ర
గణ్యుని మాంధాత యప్పుడు పొదివి ..
ఉ. రా 4 66, 4 64.

కం. అని వసుహోముఁడు సెప్పిన, విని మాంధా
తృఁడు దండ విభవజ్ఞుండై ...
భార. శాం. 3 121

ఉ ... శయనమొంది, యుండ నచట నియతి
నుండి మాంధాతృఁడు, పరమభక్తి నమర
గురునిఁ దలఁచి .... భార. అను 3. 5.

కం. ఇది యమున యను మహానదిత్రిదశనదీనిభము
దీని తీరమున జగ, ద్విదితుఁడు మాంధాతృఁ
డు సం, పదఁ గ్రతువులఁ జేసెఁ గొల్లి బహు
వత్సరముల్. భార. అర 3. 198.

విశ. (మాంధాత వంటివాఁడు) గొప్పవాఁడు

శా మాహాత్మ్యంబులు తేజముల్ విభవసం
పత్తుల్ విమర్శింపఁగా, నోహో భేదములేదు
నిండుసభలో నొక్కింతమాత్రంబు హే, మా హే
మీలు ఘటాఘటీ లతిరథుల్ మాంధాత
లీసాము తే,లా హీనాధిక భావముం దడవ రా
దంచున్ విశాకుండనై. వరాహ 10. 8.

మాందీర్ణము సం వి. అ పుం ఒకజాతి గబ్బిలము. (వై ని)

మాంధీలవము సం. వి అ. పుం పెద్దజాతి గబ్బిలము (వై. ని.).

మాంసకరము సం. వి. అ. న. రక్తము (వై.ని).

మాంసకారి సం. వి. న్. పుం రక్తము (మాంసము చేయునది)

మాంసకీల సం. వి. అ. పుం. అర్బుదము, రోగభేదము (వై. ని.)

మాంసగంధి సం. వి. ఇ. పుం. కెంపులో దోష భేదము

సీ. మండితశశిమాంసఖండంబుగతి నున్న మంద
తేజం బగు మాంసగంధి .. రత్న 11.

మాంసజము సం. వి. అ. న. క్రొవ్వు, మదము.

మాంసతానము సం. వి. అ. పుం. కొండ నాలుక (విలియమ్సు.).

మాంసద్రావి సం. వి. న్. పుం. పుల్లప్రబ్బలి (వృ. వి.) (రా. ని.)

మాంసనిష్క్వాథము సం. వి. అ. పుం. మాంసము వేసి కాఁచిన చేరు (వై. ని.)

మాంసపిత్తము సం. వి. అ. న. ఎముక (విలియమ్సు).

మాంసపేశి సం. వి. ఈ. స్త్రీ. గర్భము కలిగిన తరువాత ఎనిమిదవదినము మొదలు పదునాల్గవ దినము వఱకు గర్భమునందలి పిండమునకు పేరు (కల్ప.).

మాంసఫల సం. వి. ఆ. స్త్రీ. ఒకజాతివార్తాకము, ఒకజాతివంగ (వృ. వి.).

మాంసమాస సం. వి. ఆ. స్త్రీ. మాంసపర్ణి, కారుమినుము (వృ. వి.).

మాంసము సం. వి. అ. న. నంజుడు, పలలము. పుం. 1 పురుగు, క్రిమి. 2. మాంస మమ్మెడిజాతి. 3. కాలము (కల్ప).

మాంసరోహిణి సం. వి. ఈ. స్త్రీ. చర్మకష, సంబరేను (వృ. వి.).

మాంసలము సం. విశే. (అ. అ. అ.) 1 బలము గలది 2. లావైనది

మాంసస్నేహము సం. వి. అ. పుం. మదము, క్రొవ్వు, ఒడలిచమురు.

మాంసహాస సం. వి. ఆ. స్త్రీ. చర్మము

మాంసాది సం. విశే. (న్. నీ. న్.) మాంసము తినునది.

మాంసాష్టక సం. వి. ఆ. స్త్రీ. మాఘబహుళాష్టమీ తిథి (ఈ దినమున అష్టకాశ్రాద్ధము చేయుదురు)

మాంసి సం. వి. ఆ. స్త్రీ. 1. జటామాంసి. 2. కక్కోలము 3. మాంసచ్ఛద, సంబరేను (వృ. వి.).
ఇ. పుం. శుక్రగంధము, ఒకవిధమగు దుర్వాసన.
విశే. (ఇ.) శుక్రగంధము కలది (వై. ని.)

మాంసికుఁడు సం. విశే. (అ. ఆ. అ.) కటికివాఁడు, కసాయివాఁడు, మాంస మమ్మువాఁడు

మాంసిని సం. వి. ఈ. స్త్రీ. జటామాంసి (వృ. వి.). (రా. ని.)

మాంసేష్ట సం. వి. ఈ. స్త్రీ. పక్షివిశేషము, పల్గులి యనెడుపక్షి (రా. ని.)

మాఁకు — మ్రాఁకు, మాను వి. వృక్షము, చెట్టు

ఁగడ తలఁప బలుమాఁకుగేదఁగికి రాగిల్లకుము
ఉ. రా 6 61

ఁగడ. మాకు లేదు సమాకులత ర మ్మాకుఱుచ
విరమాఁకు డాయఁగ ...
చంద్రా. 4. 283, వేణు శ. 73.

2. దిమ్మిస

ద్వి ఇసుము జల్లియ వైచి యొనయఁ గట్టించి,వసి
జారి మాఁకున వడిఁ గూరుకొనుచు, జప్పట
గావించి ... ద్వి పరమ. 7 516 పొ.

మాఁగఁబాఱు అ. క్రి (√మాఁగు) మాఁగుటకు ప్రారంభమగు (చూ. పాఱు.).

ఎ. ... గొంతుక్రొన్నెత్తురులె క్రోలి విడిచి చవ
మాన్నెడలువడి మళకవనదంశమ్ములు మూఁగ
మాఁగంబాఱిన కొండగోఱియ ముఱుగుడు
బొందులకు .. మనుచ 4 37.

మాఁగాయ వి (మావి + కాయ) ఇది మామిడికాయలతో నొకవిధముగా తయారుచేసిన ఊరుగాయ.

(వ్యవ) మాఁగాయ ఆవకాయ-ల అపభ్రంశము కాదు.

2 మామిడికాయ (శ. ర.).

మాఁగిలి వి. పొలము. (నిరనుస్వార మనియు మాగాణి అర్థ మనియును. శ. ర.).

కం. మాఁగిలిమాఁగిలివృక్షము, పూఁగొమ్మనుండె

పటలము ప్రకాశింపన్, లేఁగొండమ నెమిలి
పక్షేడు . క్రీడా. 51.

మాఁగిలు అ క్రి. అఁచు.

ఉ తియ్యనివింటిజోదుఁ దిరిదేవిచమంగవ నొత్తిగిల్లె
యొ, యొ్యయ్యన వంక చక్కఁబడ నొత్తెడుఁ
జూచితె పుష్పబాణముల్, మఱొ్యార వ్రాసెఁ
జిత్తరువు మాఁగిలి మాఁగిలి చిత్రకారుఁడా,
దయ్యము గాక నీవిపుఁడానము టిట్టిభ వీని కేఁ
డగున్ .. క్రీడా. 192.

(మాఁగిలిమాఁగిలి – సావధానముగా)

మాఁగు అ క్రి (క. మాగిసు, త. మంగు) మిగులఁ
బండు, కమయు

(వ్యవ ఈ మామిడిపండ్లు మాఁగినవి.

చం. ఈవనలక్ష్మి వేఁడియూ, ర్పులు వెడలించెఁ
జంపకపుఁబువ్వుల మాఁగినగాడ్పుచాలునన్
చంద్రి. 2 15.

(ఇట తడవుండు అని భావము.)

ద్వి. వాఁగువంతల నోర్చి వఱలునీరంబు, కేఁగు
నేఁదులఁ బట్టె నెడనెడ వెదకి, మాఁగు దుప్పులఁ
బట్టె మార్కొన లేక, తూఁగు కాకుల మెడఁ
దునుమ నొండొండ, మూఁగు మలూకసమూహ
భాగమున. నన. 2. 74 పు. 12 పం.

(శ్రమచెందు అని భావము)

వి. 1 మాలిన్యము, వలువు.

అ. ... తొడవుల విలసిల్లు, మణులఘృణుల దెసఁ
మాఁగు విఱియ .. భా రా. యు 650.

2 శరీరమందలి నల్లపొడ.

మ. కఱయు న్మాఁగును లేక పుట్టిన శుభాంగం
బద్భుతాపాదియై, నెఱయన్ ..
హరి. పూ. 5. 119.

జ. మాఁగఁబాఱు, మాఁగుడు, మాఁగుడుపడు,
మాఁగుడువాఱు మాఁగుపాఱు, మాఁగుపడు.

మాఁగుడు వి (√మాఁగు) మాలిన్యము.

కం. మెండుకొన భయము ధరణీ, మండల మదితల్లి
డిల్లె మాఁగుడు దిశలన్, నిండుకొనె నిర్జరేం
ద్రుఁడు, గుండియ జల్లనఁగఁ జేతి కులిశము
వైచెన్ సీతావి 1. 94.

ద్వి కలుచని మొగిలులోపలఁ దోఁచుచంద్ర, కళ
కంగి మాఁగుడు గవిసి ...
ద్వి. హరిశ్చ. ఉ 2088 పం.

2 కమియుట, మిగుల నలఁగుట

మత్తకోకిల. . రథదంతి వాజిభటావళిన్, బుండు
మాఁగుడు గాఁగ నేసిరి భూ వీరధనుర్ధరుల్ .
కు సం 11. 716.

మాఁగుడుపడు – మాఁగుపడు అ క్రి (మాఁగుడు+
పడు) మాఁగువాఱు, మలినమగు

సీ తన శౌర్యదీప్తిచే నినబింబ మనయంబుఁ బగ
లెల మాఁగుడు పడఁగఁ జేసె ...
మొ. రా బాల 19.

సీ చిఱుతకూఁకటి మన్న చిగురు వెంట్రుకలతో
మెఱసి మాఁగుడుపడి మిళ్లువ్రేల, ముచ్చుట్టు
ముడిచిన ముంజితోఁగట్టిన చెలువంపు గోచి ముఁ
జెఱఁగు దూఁగ ... హరి. ఉ. 10 233

ద్వి. మగ్నత సడలక మాఁగుడుపడక, భగ్నంబు
గాక ఱెప్పలు మాఱుపడక ...
పండితా దీక్షా. 61 పు

(శ్రమఁ జెందు అని భావము.)

మాఁగుడువాఱు అ. క్రి. (మాఁగుడు + పాఱు
మాయు, మలినమగు.

వ .. విక్రమవిహారంబు ముగియించి గవుసెన
బోదివిన కుసుమకోదండు వెండిజలపోఁత దళ
కుటరెగ తెఱంగున మెఱుం గడఁగి యుడురా
మండలంబు మాఁగుడువాఱి కానిపించె
ప్రభా 5. 5

మాఁగుపా(వా)ఱు అ. క్రి (మాఁగు + పాఱు
మాఁగుపడు, మాయు, మలినమగు.

సీ. మాఁగుపాఱిన చంద్రమండలంబునుబోలె వ
నారవిందంబు వన్నె దఱుఁగ ...
ఉ. హరి. 1. 17

సీ. దనుజతేజము గని దైన్య మొందినమాడి

మార్తాండుఁ డెంతయు మాఁగువాఱె ..
నృసిం. 2 107

మాఁగువడు — మాఁగుడువడు అ. క్రి. (మాఁగు+పడు త. మంగప్పడు), మాఁగుడువాఱు, మలినమగు

సీ. సురుచిర కిరణ విస్ఫురణ బు డింది యెంతయు
మాఁగువడిన మార్తాండు పగిది ..
మార్క. 1 168.

మాఁటినంగ వి. (మాఁటిన + నంగ త. మాదునంగై) 1 కాముకి

గీ. భోగదాన వ్రతంబులు పూని యెప్డు, మకర
కేతను నర్చించు మాఁటినంగ .
కాశీ 6. 171

2 ముగ్ధ, అవిదగ్ధ

సీ. మాటాడ నేరని మాఁటినంగవు నీవు సకల
కాలంబు నో సరసిజాక్షి .. కాశీ 3. 62.

మాఁతు అ. క్రి. (త. మాదు.) తగులముగొను

ఉ. కూఁతురి నీవు వట్టి చెడుఁగూఁతలు గీఁతలు
నేర్చి కష్టులన్ మూఁతులు నాకఁ గాని ధన
మూల విటాళినిఁ జేరవైతి వీ, రోఁతకు నిన్ను
నెల్లరును రోయఁగ నీసరివారు నవ్వ నీ, కోఁతి
విటుండు సల్పువెడకోడిగముల్ గని మాఁటి
పత్తురే ఛల్లా 5. (శ. ర.).

వి. 1 తగులము (శ. ర.)

2 మాఁతు, చదరంగపు ఆటయందు బంటుతోఁ గాక తక్కినవానితో రాజును గట్టుట (శ. ర.).

మాడించు — మాడ్చు స. క్రి. (√మాఁడు) మాఁడఁ జేయు, దగ్ధముచేయు.

కం. మూఁడుదినంబులు తద్దయు, వాఁడి యగు
రణంబు సేసి వంశానాగ్నిన్, మాఁడించితి
నయ్యాధమునిఁ, బోఁడిమి చెడ తద్బకాఘములు
వెస విచ్చెన్. హరి. పూ 2. 180.

ద్వి. .. ఆఁటవియు వీక్షించి, బాలుండు గావునఁ
బలితెంచెఁ గాని, పోల నీతఁడు దుష్టబుద్ధిఁ రా
డనుచు, నార విచారించి యంశుజాలముల
మారుతసుతుమేను మాఁడఁ డెయ్యె.
రం రా ఉ 91 పొ 2 పం.

ద్వి. ఎఱిఁగెద గాకేమి యెదఁ బోయెదవు,
మూఁడులోకంబులు ముట్టిగర్వమున, మాఁ
డించు నిన్నె నవమ్రనుజస్లిపుఁడు, తుని
మెడిన్
రం రా యు 344 పొ. 2 పం.

మాఁడు¹ అ. క్రి. (త. మాట్టు) 1 దగ్ధమగు.

ఆ. కాననంబు లెల్లఁ గాలిన నవిమిషేం, ద్రాస్త్ర
వహ్ని చెఱఁకు లంతపట్టు. మాఁడి మోడు
వడినమాడ్కి రూపఱెను గో, మంత పర్వతంబు
మనుజనాథ హరి ఉ 191.

ఉ. నేఁడు బలంబు లెల్లఁ గొని నీవు మహార్భులఁ
జేర్చి చిచ్చుచే, మాఁడిన కాననంబుగతి మర్కట
సైన్యము నొంప దూల ...
భా రా యు 733., భా రా సుం. 509.

2. (ఆఁకలి మొదలగువానిచే) బాధపడు

గీ. మలమల మాఁడుచు మానసం బెరియంగఁ, బట్టె
డోరెము మాకుఁ బెట్టు మనుచు ..
భాగ. 10 ఉ. 966.

3 శుష్కించు, ఎండు.

సీ. పొలసులే కాలి ప్రేగులు మాఁడి యున్న
ప్రేతవ్రాతముల బీదతనము వాసె ...
ఉ. రా. 8 178.

సీ. సస్యముల్ మాఁడె శీర్షములఁ గాకము లాడెఁ
గండలు గురిసెఁ జీకటులు బెరసె ...
చెన్న. 5 27.

4 పాడగు, చెడు.

ఉ. నేఁడు ప్రసూతికాలమున నీవు గదాధర మద్గృ
హంబునన్, వాఁడిమితోడ నుండి యమువాకిలి
గట్టి మదీయసంతతిన్, బోఁడిమితోడగాచి వసుఁ
బుణ్యునిఁ జేసినఁ గాక యింతలో, మాఁడిన
నేమి చేసెదవు మంత్రపునీళులు చల్లి వచ్చునే.
ఉ. హరి. 219.

కం. జడనిధిచందంబున ని, మ్మడు వొప్పఁగ నిప్పు
డేమి మాఁడెనె. శార శాం. 3. 189.

వి అడుగంటిన యన్నము, దగ్ధిక.

గీ వేఁడి యకుడాక నోరువ మాఁడు గలిగెఁ,
బలిసినది గత్తె నన్నంబు పోఁకయంత,
యొసఁగి తుత్తాప్పు వెసఁ జల్లి మెసవ నైన,
పాప ముడిపించుకొందుఁ దవ బలిమి

పాండు. 4 153

గీ అఱరు మాఁడనఁగ దగ్ధి, కాహ్వాయము.

ఆం భా. 2. 257.

జ మాఁడించు, మాఁడుచు

మాఁడు² వి ఇంటి యొకభాగపుకప్పు (శ. ర)

మాఁడుచు(డ్చు) స క్రి (√మాఁడు¹) మాడించు, దగ్ధముచేయు

కం. పిండా వెఱపక యుండెడు, వాఁ డిక్కడ
రాముఁ డున్నవాఁ డని వినియున్, నేఁ డీ
దిక్కునుపోఁడమి, మాఁడుతు నని యాడుగఅచి
మచ్చరి మెచ్చన్ ..

రామా 7 246. (ర. ర. పా)

సీ లోనగ శ్రల్ల జెల్లుగ నగ్గి కెర చేసి నెఱిమించు
సరకు లన్నియును మాఁడ్చి ...

అచ్చ. రా. సుం. 172.

గీ. వారివెనువెంట శౌర్యదుర్వారుఁ డగుచు,
నపుడు నృపబాణవితతిప్రత్యస్తహతుఁడు, గూల్చి
మాడ్చుచు వచ్చెఁబో గూర్మిశిరుఁడు, వెలికి
లోనికి చెనఁ బాకుతలయుఁ దాను

కళా. 2114.

మాఁతు వి చదరంగపు ఆటయందు బంటుతోఁ గాక తక్కినవానితో రాజును గట్టుట (శ. ర.).

మాకందము సం. వి. అ పుం. ఆమ్రవృక్షము, మామిడిచెట్టు.

మాకంది సం వి. ఈ. స్త్రీ. 1. ఉసిరిక, ఆమలకి (వృ వి) 2. పీతగంధము, పచ్చగంధము. 3. గంగాతీరమం దుండెడి పట్టణభేదము.

మాక్షికజము సం వి. అ. న. మయినము (రా.ని.).

మాక్షికఫలము సం వి. అ పుం నారికేళవిశేషము, ఒకజాతి కొబ్బరిచెట్టు (రా. ని.).

మాక్షికము సం విశే (అ ఈ. అ) తేనెటీఁగ నుండి వచ్చినది, తేనె పుట్టినది

వి అ న 1 తేనె 2. ధాతువిశేషము, తేనెవలె నుండెడి యొకానొక జాతిగనిలోఁ బుట్టెడి ధాతువు.

(ఇవి స్వర్ణమాక్షికము అని ద్వివిధము రా ని).

మాక్షికశర్కర సం వి ఆ స్త్రీ పాకము పట్టిన పంచదార (రా ని)

మాక్షికాశ్రయము సం. వి అ పుం 1. మయినము (రా ని).

మాగధ సం. వి ఆ స్త్రీ పిప్పలి (వృ వి)

మాగధము సం వి అ ఈ అ) మగధదేశసంబంధమైనది, మగధదేశమున నివసించునది, మగధదేశపుఁ బ్రజలసంబంధమైనది

వి. అ పుం. 1 సంకీర్ణజాతిభేదము, వైశ్యపురుషునకు క్షత్రియ స్త్రీయందు జనించినవారి జాతి ఈ జాతివారికి స్తోత్రపాఠము చేయుట వృత్తిగా నేర్పడినది.) 2. జీలకఱ్ఱ (వై. ని).

మాగధి సం వి ఈ. స్త్రీ 1. మగధదేశపు రాజు కూఁతురు. 2. మగధదేశపువారిభాష (ఇది ప్రధాన ప్రాకృత భాషలు నాలుగింటిలో నొకటి) 3 పిప్పలి (వృ వి) 4. తెల్లజీలకఱ్ఱ 5. శర్కర, పంచదార 6 మల్లివిశేషము (వృ వి). 7 ఏలాభేదము, ఒకజాతియేలకులచెట్టు

మాగధిక సం వి ఆ. స్త్రీ పిప్పలి (వృ. వి.)

మాగధుఁడు సం వి అ. పుం. 1 మగధదేశపురాజు. 2 స్తోత్రపాఠకుఁడు బ మగధదేశపు ప్రజలు

మాగవి సం వి. ఈ స్త్రీ. పీతకంగువు, పచ్చకొఱ్ఱ (వృ.వి.). (వై ని)

మాగాణి వి వరిపంట పెట్టెడుభూమి, పల్లపుభూమి (శ ర.).

మాగాని వి. దేశము, విలాతి (శ ర.).

మాఘము సం. వి అ పుం. 1. (చాంద్రమానమున) ఒకనెల. 2 మాఘకవి రచించిన శిశుపాలవధ కావ్యము.

మాఘవనము సం. విశే. (అ. ఈ. అ.) ఇంద్రసంబంధమైనది.

మాఘి సం. వి. ఈ. స్త్రీ. మాఘశుక్లపౌర్ణమాసి.

మాఘుఁడు సం. వి. అ. పుం. శిశుపాలవధకావ్యము రచించిన మహాకవి.

మాఘ్యము సం. వి. అ. న. కుందము, మొల్ల (వృ. వి.).

మాచేకమ్మ వి. (సం. ఆమాసకర్మ మాచ + అక + కమ్మ శ.ర., బ్రౌ.) స్త్రీసాజాత్యముగల నపుంసక ప్రకృతి, పోట, మగరొమ్మయి మీసములు గలిగిన ఆఁడుది శ.ర.

సీ. యతి మాచకమ్మ గోత్రాలు దీక్షాశక్తి
మగనిఁ బాసినయింతి మరునిపాలు, తీర్థవాసు
లను మాంత్రికులు దాయాదులుఁ దక్కువాదు
లను క్రోధంబుపాలు నైష. 7 158.

సీ. మాచకమ్మకు నేల మౌక్తికహారంబు క్రూర
చిత్తునకు సద్గోష్ఠియేల రామలిం. 33.

సీ. మాచకమ్మ యనంగ మనుఁ బోట ...
ఆం. భా. 2 109.

మాచము సం. వి. అ. పుం. మార్గము, రాజమార్గము, బాట.

మాచలము సం. వి. అ. పుం. 1. మకరము, మొసలి 2. రోగము (మే. ని.).

మాచలుఁడు సం. వి. అ. పుం. 1. దొంగ, చోరుఁడు, దోపుడుచేయువాఁడు. 2. వంది.

మాచి — మాచిపత్త్రి.

గీ. దళములందును మారేడు తొళసి జమ్మి, మాచి
నేరేడు వావిలి మంచివెలఁగ, దవనమును జేల
పత్త్రి చూతంబు నారె, శస్తములు సుమ్మ
పత్త్రికి జనవరేణ్య భల్లా. 3. (శ. ర.).

మాచిక సం. వి. ఆ. స్త్రీ. మక్షిక (త్రి. ని.)

మాచిప(త్తిరి)త్త్రి వి. (సం. మాచీపత్త్రమ్. క. మాచిపత్త్రి, త. మాసిప్పత్తిరి) ఒకానొకచెట్టు, దానియాకు.

గీ. మాచిపత్త్రియుఁ గురువేరు మరువకంబు, దవన
మును దగ్గరయు బిల్వదళము లాది, యైన
పూజార్హవస్తువు లప్పుడు దెచ్చి, పతులకుఁ
గొండపాడవుగా వైచుటయను.
ఉ. ఉ. రా. 6 201.

మాచీపత్త్రము సం. వి. అ. న. మాచిపత్త్రి (వృ. వి.).

(సాహెబు నిఘంటువులోను విశ్వేశ్వరవ్రతకల్పములోను ఈ పదము కలదు. పూర్వ నిఘంటువులందు ఈ పదము కన్పడదు. ఇంకను విశాల్యము శ.ర. లో మాచిపత్త్రి — ధ్యాత్రేయము (వృ. వి.) అని కలదు. ధ్యాత్రేయశబ్దమునకె యర్థము కన్పడదు కాని వెంకటాద్రీయమునందు కలదు.)

మాచెనపక్కె వి. మత్స్యవిశేషము (శ.ర., బ్రౌ.).

మాజలము సం. వి. అ. పుం. వి. పక్షివిశేషము.

మాజుము వి. (హిం. మాజూన్) బెల్లము మొదలగువానితోఁ జేసిన మత్తుపదార్థము.

కం. మును నల్లమందు మాజుము, తిని యున్నదిగాన
మేను తిమ్మిరగొని ...
చంద్ర. వి. 3 128.

మాటుంకము సం. వి. అ. పుం. లవణాపణము, ఉప్పుదుకాణము (వై. ని.).

మాట వి. (త. మాట్రమ్. మా. మాతు తు. మాత్తం.)
1. వాక్యము

కం. పడమటియది సాగర మనియెడు తజ్జ్ఞులమాటఁ
దక్క నేతత్పురి నగ్గడలందుఁ బరిఖ లెవ్వియొ,
జడనిధి యెయ్యదియొ తెలియశక్యమె ప్రజ
కున్ ప్రఖా. 1 65.

కం. ధరఁ దమరు సత్కవుల మని, పరులు కుకవుల
నుచుఁ గృతులఁ బరిహాసమొనర్తురు గర్వమతు
లయోగ్యః పురుషో నాస్తి యనుమాట బుద్ధిఁ
దెలిసియున్. అప్ప. 1, 154.

సీ. .. మాటవ వాక్యమై యొసఁగు ...
ఆం. భా. 1 111.

చం. పలుకులపొందు లేక రసభంగము సేయుచుఁ
బ్రాంతవర్ణమా, టలఁ దమ నేర్పు చూపి యొక
టన్ హృదయం బలరింప లేక సే, పాటమును
గానియతిక్రమముం దమ మెచ్చుగలోక మెల్ల
న, వ్వఁగఁ బోరయం జరచు కుకవు ల్ధరఁ దుర్వి
టులట్ల చూడఁగాన్ ... నిర్వ. 1 6.

గీ చులుకఁగా గ్రామ్యజనములు పలుకునట్టి, తెనుఁ
గుమాటలు గ్రామ్యంబు లనఁగఁబడియె, వర్ణ
లోపంబు నొంది కావ్యములఁ జొరవుపరులఁ
దెగడెడచో నొప్పుఁ బాలదొంగ

అప్ప 1. 225,

సీ. మధురాక్షరము లైన మామాటలు వినంగ
నమృతాశనులు యోగ్యు లనుకవాంగి

నైష. 2. 49·

గీ. విజితకాముల మనుమాట విడువుఁ డనుచుఁ,
బల్కుగతిఁ బల్కెఁ దోఁటలఁ జిల్కగములు

విక్ర. 5. 11.

3. సందేశము, వార్త

గీ. ... కృష్ణుఁ జూచి నన్నమరవిభుఁడు, పనిచె నీ
కొక్క మాట చెప్పంగ ననియె ...

ప్రభా. 2. 16.

4, విషయము, సంగతి.

వ. ... ఏ నాప్తుఁడఁ గావున నొక్కమాట యడి
గిన బ్రాహ్మణజాతి స్వభావసులభం బైన చాప
లంబుఁ జూచి హెచ్చుగుందాడం బనిలేదు రహ
స్యంబు కాకు డేనేనిం జెప్పుము ...

హర 4. 22.

గీ. కినిసి వాకిటివా రడ్డగి చుకతన, నేను విచ్చిన
మాట దేవేంద్రుతోడఁ, దెలుపు మని యొత
వేఁడినఁ దెలుపరైరి ...

కువల. 4. 61, కళా. 3. 38.

5. హితోక్తి

ఉ ఓట యొకింతయేనియు సుబోధనుచిత్తము
నందు లేమ నీ, మాటలఁ బోవునే దుఃఖి

మానమ యెక్కుడు పూనుఁ గాక...

భా. ఉద్యో. 3. 104.

కం. ఈ మెయి వెచ్చము సేసిన, నామేరుమహాద్రి
యంత యర్థం బైనన్, వే మొదలికి మోసం
బగు, మామాటలు విని తదుద్యము బుడుగు
మనన్ .. విక్ర. 2. 167.

వ. అని యనేక ప్రకారంబుల బోధించిన తల్లి
మాటలు చెవులు సోఁకనీక . కాశీ. 4. 98.

6 చరిత్ర, కథ

కం జీమూతవాహనుం డొక, పామునకై విహగ
పతికిఁ బ్రాణము లిడే, యామాట సూర్యచం
ద్రులు, భూమియుఁ గలకాల మెల్ల బుధులు
వొగడఁగన్, చిత్రభా 5. 204.

సీ. చాటక పోఁజమీ చాలఁ బ్రోవక యున్న
నాఁటి వ్రేపల్లెలో ఆఁటిమాట

సిం నార 43

గీ అవని మర్యాద దప్పని యతనిపత్ని, యనక
మతి మోహ మెనఁగఁగ నభ్రగంగ, వెడలనీక
మహాజటావిపినమునను, మాట లేదొ ధరిత్రి
నీ మాట లేదొ శశాం. 5. 100.

7 నింద, నిందావాక్యము.

ఉ .... ఆ నృపతిపాలికిఁ బోయెదవేమొ పొమ్ము
నీ, యిచ్చకు వచ్చినట్లు రమియింపు మొకా
నొకమాట పుట్టినన్, నెచ్చెలి లేదు బంతియను
నేర్పున దిద్దుకొనఁగఁ జాలినన్

శుక 2. 97.

ఉ ఇంత ప్రయోజనంబు తను నేలిన యేలిక చోళ
ధారుణీ, కాంతునకున్ సవిస్తరముగా వినిపింపక
నే నహంక్రియా, వంతుఁడ నై గణించి తగునై
పువఁ దీర్చ నతండు విన్న నా, కెంతయు మాట
వచ్చు నని యెన్నిక నయ్యధికారి గ్రక్కునన్.

విప్ర 5. 48.

గీ చిన్నవాఁడును బ్రియు నొక చిన్నమంతమాట
యాడిన విని తాపమగ్న నగుచు ..

కళా. 4. 128.

8. వాగ్దండము, తిట్టు

ఉ. .. ఆతఁ డర్జును డీమె సుభద్ర వీరఁ బో,
నిచ్చినమాట వచ్చు బల కృష్ణులచేత నటంచుఁ
దారు తా, రెవ్వరికై పృథుశ్రవసుఁ డేలిక గాఁ
గల ప్రోలికాపరుల్. విజ. వి 3 140

ఆ మాట బడఁగ వలదు మౌనివ్రతంబున, నుసికి
దక్క నీతి యొండు లేదు ...
దశకు. 11 105.

చం అల ధరణీసురేశ్వరుఁడు నవ్విట కంటకి నేతఁ
బెక్కుఁ ఘంగుల నిట-మాటలం బడి దిగుల్పడిఁ
దోఁపఁగ ... విప్ర 4 62

9. వివాదము

రగడ. మనము మనమునఁ గోరి చెలులకు మాట
మాటలు వచ్చు గోఁగువ ... వసు. 3. 149,

సీ కలికికోయిల గళగ్రహము సేయకమున్న రా
చిల్క మాటకు రాకమున్న ...
వసు 4 25

రగడ మాటకు మారక మాటకు వత్తురె . .
యయా. 4 25

10. లోకోక్తి.

గీ. మొనసి హిత మాచరించిన ముండముక్కు,
కోఁత పడె ననుమాట యొ గోచరించె .
కాశీ 6 225

కం. మానవతీ మగవాఁడో, మానో యను మాట
నేఁటి మాటయె చెపుమా హార. 3. 100

11. సూక్తి, ఆర్యోక్తి.

చం .... అయ్యవస్థ యుచితమే కదా విపది ధైర్య
మనం బనుమాట యింతకున్.. ఆము. 5 99.

12. శాస్త్రయుక్తి

ఆ మనసు చల్లఁబడక మాట వెన్నాడిన, ముక్తి
గాదు వాదశక్తి గాని, మనసె కారణంబు మఱి
బంధమునకు మో, క్షమున కనుచుఁ దెలుపుఁ
జదువు వినుము. కవిరా 1. 157,

13. ఆజ్ఞ.

ది. చెలువ చిలుకలు నీమాట సేయుఁగాక . .
కవిక 3 164.

14. ప్రతిజ్ఞ; ప్రతిజ్ఞావచనము

కం మఱుతురె యాడినమాటలు, పిఱుసని పోఁడగు
నె మీకు బెదక యెదురై, తఱుముఁడు
భీష్ముని గీష్మని, నెఱుఁగరె మున్నేను గలుగ
నేలా వెఱవన్. భార భీష్మ. 2. 150

గీ. అనుచుఁ దా నన్నమాటఁ జేకొని తడయక,
ఘనభుజుండు సుమిత్రానందనుఁడు జిష్ణుఁ, డరిఁ
గణము గుటువడ సేయన్
రాఘవ 4. 163

15 ప్రార్థన.

సీ . జన్నంపుఁగూటి దొంతి, మాటకయి మేను
పూనినమేటి వేల్పు ... సీలా. 3. 51

మాటమాత్ర 1 నిమేషము, రెప్పపాటు కాలము

చం. సురల జయించి దేవపురి చూఱలు పట్టి సమస్త
లోకముల్, పొరిఁబోరి నేర్పు నయ్యసుర
పుంగవకోటుల మాటమాత్రలో, శరముల
పాలుచేసి దివిషద్వరు లెల్ల నుతింపఁ బొల్చునా,
హరికిని మీకు హస్తిమశకాంతర మారసి చూడ
నెమ్మెయిన్ చిత్రభా 6 63.

2 అనాయాసము,

గీ. తోయజాతుండు బాహా చతుష్టయమున, మాట
మాత్రనె మోయఁడే మందరాద్రి ...
హార 6 48.

మాటయిచ్చు – వాగ్దానముచేయు.

మ. కనుఁగొన్నంతనె యాదరించి తను లంకా
రాజ్యపట్టాభిషిక్తునిఁ గావింపఁగ మాట యిచ్చి
కృపఁ గాకుత్స్థుండు మన్నింపఁగా .
రామా 7 201

మాటలమంచి – మాటలయందు మాత్రమే మంచితనము గలది, పనులందు చెడ్డది.

ద్వి. పాపజాతులు విసపరులు వెడ్డరులు. మాటల
మంచులు మంచులమార్లు ... వన్నెకత్తెలు వార
వనితలు ... పండితా. పురా 116 పా.

మాటలో – రెప్పపాటు కాలములో, నిమిషములో.

గీ ... తొవలుసూడు, తత్తడుల కని మాటలో
దచ్చికడలఁ, బఱచి క్రమ్మఱు నచటి బాజా
తుటుములు ... నీలా 1 34.

మాటలోనివాఁడు – చెప్పినట్లు చేయువాఁడు

గీ. ఇంక నేణాంకవదన, మంజువాణియు నేను
నీమాటలోని, వారి మైత్రిమి మాకు నేదారి నడు
వవలయునో యట్లు నడిపింపు పలుకు లేల
కువల. 4. 46

(వ్యవహారములోని ప్రయోగవిశేషములు)

1 వాఁడు మాటలో వచ్చెను
2 బ్రహ్మవిద్య తెలిసికొనుట మాటలా
3 ఎంతమాట
4 చాలకాలమునుండి వారిద్దఱకును మాటలు లేవు.
5 మన యిద్దఱకును నొకబండి మాటాడుము
6 వాఁడు నన్నడ్డమైన మాట లాడెను
7 ఈ యూరిలో వానిమాట కెదురు లేదు.
8. ఈ పద్యమున కర్థము చెప్పితివా నీవు పండితుఁడ వన్నమాటే.
9. అదే మన్నమాట?
10 నీకు పెండ్లికూఁతును మాటాడెదను.
11. నేను మాటవరుస కట్లంటిని.
12. అనవసరముగ మాటలు మిగులకుము
13. అబ్బాయీ! మాట.
14. ఇంక నాలస్యము చేసితివా మాట దక్కదు
15. మాట జారిన తరువాత ఏమనుకొనిన ఏమి లాభము!
16. నిన్నటిసభలో వారిద్దఱకును మాట మాట వచ్చినది.
17. నే నిప్పుడే వానికి మాటయిచ్చితిని.
18. మాటలు ముదరనీయకుము.

జ మాటకాఁడు, మాటకారి, మాటపట్టు, మాటపడు, మాటమోచు, మాటమోపరి, మాటలబోటి, మాటలమారి, మాటలమిటారి, మాటలాట, మాటవాసి, మాటవెట్టు, మాటాడు.

మాటకాఁడు విశే. (మాట + కాఁడు. త. మాట్టిక్కారన్, క. మాతుగార) సభయందు భయము లేక మాటలాడువాఁడు. వక్త (శ. ర.)

మాటకారి విశే. (మాట + కారి, క. మాతాళి) వాగ్మి, చక్కఁగా మాటలాడువాఁడు.

వ .. ఘటపుటనైనకూలంకషచాటువుల మాటకారితనంబు మెఱసి. మనుచ. 5. 101.

చ. నగవరి మాటకారి నయధన్య పదార్థముపట్ల
మిక్కిలి, నైగుపరి కంతుకేళి గడిదేఱినజాణ
నిరం. 2. 34

మాటపట్టు వి. (మాట+పట్టు) 1 మాటలయందు పట్టుదల, వాక్కునందభినివేశము.

కం. బలహానికిఁ జిత్తమునం, గలఁగంబడి మాటపట్టు
గలరా జయ్యుం, దలవంచి యుండెఁ గేసరి
బలుల కసాధ్యములు లేవుగద లోకమునన్
వేం. పంచ. 1. 528.

2 వాగవలంబనము, మాట ఆసరా

మ. అపనీనాయకః వీని దుష్టమృగచోరాద్యాపద
లొప్పిందనీక విమర్శింపుచు నెల్లప్రొద్దుదయతోఁ
గాపాడుచుండన్ వివ, స్త్రవికార స్థితి లేక
నాకడ వసించన్ మాటపట్టిచ్చె దే,ని వినోదం
బుల జోడు వాయకవుడు న్నీతోడఁ గ్రీడింపె
దన్. కవిరా. 5. 154.

3, ఒట్టు. శపథము

ఆ. బిగియఁ బట్టి యొందు బెణఁకినీ కడిగె నే,
యర్థ మిందుఁ గలదొ యనుతలఁపున, జడియఁ
కదియఁ జత్తు సరిపోదు మాటపట్టీక చెప్ప
ననుచు వీఁక నుండె ...
ప్రభా. 4. 9., ప్రభా. 4. 31.

మాటపడు అ క్రి. (మాట+పడు) నిందపొందు.

కం. నీమాట నమ్మి పోయిన, నామోసముఁ జెప్ప
నేల నత్కిరునిచే, నే మాటపడ్డదుఃఖము, శామ
వ్యథ కొలఁదిగాదు సద్భక్తనిధీ ..
కాశ. 3. 163.

మాటమోచే అ క్రి. (మాట+మోచు) నిందపాలగు.

సీ. వాణియే మితసూక్తి వదలదు తలవాకిలి నిజేశు
మాట మోచె ననఁ జేసె ... వసు. 1. 36.

సీ. అప్పుపాలైనశుభ్రాబ్జంబురుచి యొంత మాట

మోచినహంసతేట యొంత. నరస 1. 67

మాటమోపరి విశే. (√మాట.) 1. అపవాదములు పుట్టించువాఁడు వార్తాహరుఁడు

సీ మాటమోపరు లౌట మది నెన్నఁగా నైతి నిల
విజాతుల రౌట నెఱుఁగ నైతి, మందవర్తను
లౌట మది గనుఁగొననైతి మానసోన్నతు
లౌటఁ గాన నైతి . చంద్రా 4 53.

(రెండర్థముల కిదియే యుదాహరణము)

మాటలబోటి వి (√మాట) సరస్వతి

ఉ .. మాటలబోటికి నవ్విరించికిన్ బొందికలం
దెడాటములు బుట్టిన మాన్తును వారు మెచ్చఁ
గన్ .... అహ 3 7

మాటలమారి విశే (√మాట) వాచాటుఁడు, వదరుఁబోతు

గీ వెలయు మాటలమారి నాఁ బ్రేలువాఁడు, వాఁగ
నాచాటుఁ డై యొప్పు నాగభూష.
ఆం భా 3 11.

మాటలమిటారి వి (√మాట) సరస్వతి

గీ. మాటలమిటారి గారాపుమనుమరాలు, చిన్ని
పాయానఁ జెన్నొందు చున్నవేళ ...
సమీం. 1 190

మాటలాట వి (√మాటలాడు) ముచ్చటింపు, ప్రసంగము

ఆ నేలఁ గూలి ప్రామానువోలె నిట్టున్నయి, ప్నాప
కర్మగుఱిచి పాడితెఱఁగు, తేటపడఁగ మాట
లాట చా నేల మీ, రెక్కుఁ దరదముల మహే
శులార భార. శల్య 2 323.

మాటవాసి వి. (√మాట) కీర్త్యాధిక్యము ?

సీ. నెఱిజీవనము లేక నింగిపై భ్రమయించు
మత్స్యంబు దునుముచే మాటవాసి ..
నరస 5 172.

మ. రతికి న్నారతికి న్వినోదకథలం బ్రాగల్భ్యమున్
జూపి త, త్పతులం గూరిచి మాటవాసి గనుబెద్ద
ల్గారె మీవారలు ... విజ. వి 2. 184

మాటవెట్టు స. క్రి (మాట+పెట్టు) సంభాషించు, మాటాడు

సీ ఉష్ట్రఖరగోహయంబులయందులో నొకఁటి
చందమొందిని

గీ . యడఁగి యున్నాఁడు వధియించు టను
చితంబు వాని నని పల్కె నటు సేయువాఁడ
గాను, మాటవెట్టుదుఁ గన్పచో మానవీయ,
వాక్య యని వీడుకొనియె నవ్వానరుండు
భా: శాం. 4. 267.

మా(టలా)టాడు స క్రి. మాట + ఆడు త మట్లమాడు. క. మాతాడు. పలుకు, వచించు.) (వ్యవ) చూడు ' వాఁ డెన్నిమాటలు మాటాడెనో '

సీ. కర్ణికారముఁ బొడగన్న మాటాడదు పిందు
వారముమీఁదు జేర్చ దూర్చు .
విక్ర 1. 133

సీ. కొసరి వావిలిఁ గొండగోఁగును ననిపించె
మూర్కొని మాటాడి ముదిత యొర్తు ..
యయా. 4 19.

గీ మదవతీమణి రాలతో మాటలాడుఁ, గదవె
నివ్వట్రువ మెఱుంగు గబ్బికులుకు, టెఱుకు
సిబ్బెపు గుబ్బపాలిండ్లు దెలియ, నీవు మాటాడ
కుండెడి దేమి చెపుమ సారంగ 2. 209.

(ఇట రాలతో మాటలాడు అనునది ఔపమ్య ద్యోతకము)

గీ అమరు నవ్వీట నన్నపూర్ణాభిధాన, మదన
మాయా మహాస్థాన మంత్రసాని, దానితో
మాటలాడి చూతము విచార, మేల యని.
శుక. 1 429.

2 ప్రసంగించు

శా. .... విశి, ష్టాద్వైతంబును దేటగాఁ దెలుప
మాటాడెన్ బ్రమాణంబులన్ ...
ఆము. 3 9.

3 నిష్ఠురములాడు.

గీ. వెనుక నిటువలె నటువలె ననుచు నన్ను, మాట
లాడిన విననుముమ్మాటి కిదిగో, యొఱుఁగఁ
జెప్పితి ... దశా. 2 344.

4 (కార్యములను) ఆలోచనము చేయు

గీ. జిష్ణుతో మాటలాడ హేజీబు వనుతు, రౌం
తిప్పనృపాల జాహాని నిహాతు, తైవ యలి
హిందుఖాన సేనాధిపతులు, సింకి సురపట్టణము
చెంత దండువిడిసి . . కుమా. 1. 63

5 వ్యతిరేకముగాఁ జెప్పు.

(ఈ యర్థమందు తఱచు వ్యతిరేకరూపములే కన్పట్టుచున్నవి.)

వ .. తగవు దప్పక చెప్పెదేని గొన్నిమాటలడిగెదము. మాటలాడక విచారించి యుత్తరం బిమ్ము నైష 8. 55

(వ్యవ.) పెద్దలు చెప్పినదానికి నీవు మాటాడకు. దీనిని వారు కా దన్న నేను మాటాడెదను

మాటికి అవ్య. (దు (దీని యామ్రేడితరూపము మాటిమాటికి, మాటికిమాటికి) ముహురర్థకము, అడుగడుగునకు.

కం వీటి పటుఘోటకనిరా, ఘాటత్వం కోడిపూరి
గఱచు హారిణముల్, మాటికినిఁ దదారోహకుఁ
డౌడం బవమానుఁ డోడు టబ్బురమగునే ..
కవిజ 1 8.

చం బడలిక నూడు నచ్చిలువ ప్రగ్గముల న్రవి
యాజ్ఞ,మాటికిన్ ముడియిడఁ బిచ్చుకుంటు
రథము న్నిలువన్ ... ఆము. 2. 49.

గీ వెండి మాటికి దిరుగ నా వెలయును బున.
రర్థముగ ... ఆం. భా 2. 69.

ఉ. .. పాఁపజందెములమేటికి బత్తిని మాటి
మాటికిన్ .. నీలా. 1. 7.

సీ. మాటిమాటికిఁ గూర్మి మాటు నేసెద నన్నఁ
బై కొన్న వలవంత బయలువఱచు ..
విక్ర 1. 129.

ఉ. .. ఘూరహామండము జాజకట్టుగా, మట్టుచు
ఘుర్ఘురధ్వనుల మాటికిమాటికి దిక్కులంబులన్,
ఘట్టన చేయుచున్ వెడదకన్నుల నిప్పులు వెళ్లఁ
గ్రాయుచున్ ...

హా. 7. 44., నీలా 1. 28.

మాటు¹ వి జౌ. తూరి, తడవ.

ఉదా ఒకమాటికి, ముమ్మాటికి, మాటికి, (దీనికి కొన్ని విభక్తులయందే ప్రయోగము కన్పడుచున్నది)

కం ఘనతరనైశతమం బొకో, యనఁగ ఘనాఘన
తమిస్ర మవిరళమై కప్పిన జనులకు వస్తువిభా
గన మొకొ్కకమాటు కలిగె వైద్యుతరుచులన్.
భార అర. 4. 136

ఉ మాటలు పెక్కు లాడి యనుమానము లేక
సభం గడంగి ప్రల్మాటుఁ బరాభవించితిఁ జలం
బునఁ బాండవకోటి కెప్పుడుం జేటుదలంచి ...
భార భీష్మ 3 449.

గీ మందరాద్రులు రెండొకమాటు పడిన, కొలఁది
కగ్గమగు బిట్టు గలఁగు జలధి, పోల్కి రామ
కృష్ణాపాతభూరివేగ, సంక్షుభిత మయ్యెఁ బార్థి
వసైన్య మెల్ల. హరి. ఉ. 1 96

(ఒకమాటు — ఒకసమయమున అని భావము)

కం ప్రల్మాటును చెడమరి చూచుచు . .
వశకు. 3. 120.

దండకము. ... సత్యంబు సత్యంబు సత్యంబు
ముమ్మాటికిన్ ... కాశీ. 7 202.

మ . నీళ్ల మ్మంచివం బాల ముం, చిన నీవేమఱి
యొం డెఱుంగ నిదియే సిద్ధంబు ముమ్మాటి
కిన్ ... దశా. 2 340.

మాటు² స (క్రి. (త. మాట్ఱు) మఱుఁగుపఱుచు.

శా. ఆ లీలావతిమానసం బెఱిఁగి యాహారిద్ర
వర్ణంబు స్వాలోకంబున మాటు శంకరుఁడు
కావ్యస్వామినిం బ్రోవుతన్ ...
ఘటికా. 1 3.

గీ. రూపకాతిశయోక్తి పేర్పునుపమాన, మాత్ర
ము పచించి వర్ణ్యంబు మాటి రేని, నల్లదౌడ
కవఁ గ్రొవ్వాఁడి నారసములు, వెలువడు
నవంగ లక్ష్య మౌనలికనేత్ర ...
చంద్రాలోకము 33

5 పతి చన్నదిక్కు తప్పక చూచి యఱచుఁ గాం

తుని మాటి తేలని దూఱుకరణి
హ న. 4 7, నీలా 1 60.

2. అణఁగఁద్రొక్కు

చం జలనిధిలోన దూఁటి రక్కసునియంగము
గీటి బలీంద్రునిన్ రసా, తలమున మాటి పార్థి
వకదంబముఁ గూల్చినమేటి రాము నా, తలఁ
పున పాఁటి రాఁగదవె దా. శ. 33

3. అంటించు

చం. జలనిధిలోన దూఁటి కులశైలము మీటి ధరిత్రిఁ
గొమ్మునం, దలవడ మాటి ..
దా. శ 33

4 (కన్నములు) లేకుండ బాగుచేయు

(వ్యవ) ఈ పనివాఁడు చెంబులు గిన్నెలు చక్కఁగ మాటును

5 పాడుచేయు

సీ మకరందముల నేల మాటెదరే సదాళి నిరా
కరణవృత్తిఁ జెనుపరాదు
బిల్హ 2 17

6. కలిగించు.

ఉ పచ్చి వసంతకాలము రువారింపుఁ దేనె పసిండి
నీరునన్, బచ్చెన మాటి తేఁటి నిసుపోజులఁ
దీరుగ వ్రాసి యున్నయా, పచ్చని విల్లు వంచి
సుమబాణుఁడు . సుద 2 45.

అ. క్రి మఱుఁగుపడు
(చూ మాటుకొను అ క్రి)

వి. 1. మఱుఁగు, చాటు.

సీ . గుప్తనివాస మొండె, మాడువుమీఁ దొండె
మాటు లేని యరణ్యతల మొండె మంత్ర విధా
నమునకు, నర్హ ముల్ .
భార. ఆశ్ర 1. 58.

ఉ మానుష భావ మిట్లొకఁడు మా టిడి లోక
హితం బొనర్పఁగా, బూనిన నీమహామహిమ
బుద్ధిఁ దలంపక .. హరి. పూ. 7 44.

(మాటిడు — మఱుఁగుపఱుచు)

సీ. మాటుగా వైచిన మాంజిష్ఠతెర యెత్తి పఁజు
మంచము డిగ్గె మంజుఘోష ..
హం. 7. 137., విక్ర. 2 135.

2 వేటకాఁడు దాగకొనుటకు ఏర్పఱచిన పల్లము,
తె: మొ.

ద్వి ఉరుశక్తి మాటున నుండి వేయుదురు, పరికింప
దీనఁ బాపము లేదు నాకు ..
రం రా కిష్కిం 21 - పా 6 పం

వ. .. ఎదురుమాటులు గాకుండ నుండి చెవరి
పొరిదెసవులం బలుకుచు .
మనుచ 4 .7.

3 ఛత్రము.

గీ నవకములు దేసు తొలిజవ్వనంబు మాటు, కమ
లనాభుంబు జోగరి గంటిమిందు, వేయ
నెవ్వాఁడు విలసిల్లు విశ్వైకనుత, శౌర్య డగు
నట్టి మదనుని సన్నుతింతు. గంధ 1.6

4 అతుకు

(వ్యవ) వ్రాఁతచెంబులకు మాటు వేసి క్రొత్త
వని యమ్ముచున్నారు

గీ. కడఁగి కోదండధరుఁ డేయఁ గదనభూమిఁ, గరి
హయానీక భటకోటి దరతరంబ, నెరియ సాయ
కములు దాఁకి గఱులు దోఁచె, మద్దికాయలు
మా టిడ్డమాడ్కి వోలె. కు సం 11. 728.

5. రక్షణస్థానము

సీ. దాతలకును జోటు ధర్మాత్ములకుఁ జాటు దళు
క్కొత్తు వారకాంతలకు మాటు ..

గీ. .. బిక్కనవోలు పట్టణవరంబు ..
శివధ 1, 16.

విశే. 1. రక్షకము, రక్షకుఁడు

ఉ. ఎప్పుడు నెయ్యెడం బొదివి యుందఱకుం దగ
కంటకిన్, జెప్పయుఁ బోలె మాటయి
నెఱిం బను లాఁసి యొజ్జ చాడ్పునం, జెప్పు
చు .. భార. ఉదో. 114.

2. అడ్డగించునది, నిరోధకము.

ద్వి వస మించు సన్నపుఁ బట్టెనామముఱు,
మఱియు నూరువులకు మాటుగా ననలఁ, జెలు
వారఁ జుట్టిన జిలుఁగు పాగయును ...
ద్వి పరమ. 4. 317.

జ. మాటుకొను, మాటుచేయు, మాటుపడు, మాటుపఱుచు, మాటుమడఁగు, మాటువెట్టు.

మాటుకొను స. క్రి. (√మాటు²) మఱుఁగు వెట్టుకొను, తిరోహితము గావించు.

వ ... కొందఱు కఱిముమ్మల వాతెఱలు మాటు
కొని తగ్గి .. ప్రబంధ. 605.

మ. .. కెందమ్ములన్, ఘనపక్షోరుహపాళి మాటు
కొనుచున్ గాసారమున్ జొచ్చినన్ ..
ఉ రా. 6 78.

సీ అలరారుసిరిఁ దవయదుగునఁ గూర్చి గట్టిగ నీగి
చేయి మాటి కొనఁడేని ... వసు. 1. 84.

(ఇట ముడుచుకొను అని భావము)

ఉ. .. రాచసొ,మ్మెచ్చుటనైన నిత్యశుచి వృత్తులు
మాటికొనంగ నేర్తురే ... వసు 6. 76.

అ క్రి అణఁగియుండు.

సీ శైల వక్షోజముల్ ఝరిఘర్మమునఁ దోఁగి
మబ్బువన్నియపైటఁ మాటుకొనఁగ ...
దశా 3. 204.

మాటు(సే)చేయు స క్రి (మాటు² + చేయు) మఱుఁగుపఱచు.

గీ మఱి కులాచారవర్తన మాటుచేసి, పరగు పిత్ర
ర్థములు దాని పాలుచేసి,సాధులక్షణ గుణవృత్తిఁ
జాలు చేసి, లోల లోచనవసఁ జెంది లోలుఁ
డయ్యె భాగ. 6 105.

సీ మాటిమాటికిఁ గూర్మి మాటుసేసెద నన్నఁ
బైకొన్న వలవంత బయలుపఱచు ..
విక్ర. 1 129.

మాడుప(వ)డు అ. క్రి (మాటు² + పడు. త. మాఱ్ఱప్పడు.) మఱుగుఁపడు.

గీ. గాదమున మాటుపడి యున్న కాయవోలె ...
విక్ర. 4. 60.

మాటుపఱుచు స క్రి. (√మాటుపడు) మఱుఁగు పఱచు.

వ. ... గంధకారులు ... పిష్టాతకంబు నభోమండ
లికిఁ జండాతకంబై చండకిరణంబుల మాటు
పఱుప ... ఆము. 4. 65.

మాటుమడ(ణ)ఁగు అ. క్రి (√మాటు². త. మాఱ్ఱమడంగు) మాటునమడఁగు, గృహాదులలో నణఁగియుండు.

కం చిటుకనక మాటుమడఁగిన పుటభేదనవీథివరసి
పొలఁతుక తలవా, కిటికడ నోవిటకంటకి,
విటకంటకి తలవు తీయవే యని పలుకన్ ..
విప్ర. 4. 57.

(జనసంచారము లేకుండు అని భావము)

గీ అంతటను గేళవుం డూరియలబలంబు, బట్టు
పడఁ జూచుకొని మాటుమణిగె ననుచుఁ, గటిక
చీకటి నెఱనేస్తకాఁడు దాను,ధృతి యొసంగఁగ
దాని మందిరముఁ జేరె. శుక. 2 189

మాటువెట్టు స. క్రి (మాట² + పెట్టు) దాఁచు, మఱుఁగుపఱచు.

గీ కొంతయును మాటువెట్టక కోమలాంగి మునికి
విన్నప మొనరించె మునికి మునికి ...
పి. శకుం. 4 15.

మారరుఁడు సం. వి అ పుం 1. వ్యాసుఁడు. 2. బ్రాహ్మణుఁడు. 3 శౌండికుఁడు, కల్లమ్ము వాఁడు. 4. సూర్యునిపరివారగణములో నొకఁడు.

మాఠి సం. వి. ఈ. స్త్రీ కవచము (హాలా. ని, వై ని.).

మాడ వి. (త. మాడై) 1 అరవరా, అర్ధదీనారము.

కం జనపతి గిరాతులకు నిం, డని పనిచెను వేయు
మాడ లాత్మసచివులన్ ...
భార. అను 2. 268.

సీ. అర్ధదీనారాఖ్య యడరు మాడ యనన్వరా యన
దీనార మై యొసఁగు ..
ఆం. భా. 2. 273.

గీ పసిఁడిమాడలు పదివేలు పణము గాఁగ, నొడ్డె
నొడ్డిన నాడి యత్యుద్ధతుండు, గెలిచె వైదర్భుఁ
డతని నయ్యాలముచిత్తుఁ, డోడె నంతపసిండియ
యొడ్డె మఱియు .. హరి. ఉ. 8. 231.

గీ. కోడలా యింక బంగరుగోడ లేల, మేడ లేఁటికి

రతనంపులాడ లేల, మాడ లేటికి బలు రాచజాడ
లేల, వాడలో నీవు ద్రిమ్మర నోడి చనిన
అచ్చరా. అయో 97.

(ఈ క్రింది ప్రయోగములందు దీని బహువచన రూపము "మాళ్లు" గాఁ గానవచ్చుచున్నది)

కం. విలసితబహువైభవముల, నలరుచు నాగవలిఁ
జేసి యఖిలార్థజనంబులకు వరహాలు మాళ్లు,
చ్చెలవిడిఁ బచ్చడము లిచ్చె జనవరుఁ డంతన్
కృష్ణ 4 127.

కం. కనుఁగొంటి నిదె నిధానము, గనుఁగొన నొక
మాళ్లబిందె గలిగెఁ గదా యే, మనవచ్చు దైవ
యత్నం, బని తలఁచుచు మోహవశత నవ్యగ్ర
మతిన్ ... శుక. 1 406

2 పణదశకము, పదిరూకలు

గీ . పణము రూక, యనఁగఁ జెన్నొందుఁ బణ
దశకాఖ్య చెల్లు, మాడ యనినట్టి పేరుచే ...
ఆం భా 2 272.

కం. మాడెత్తుమాట యెవ్వరి, నాడఁడు సత్యంబు
వీడనాడఁడు ... సారంగ. 1. 56

(మాడెత్తు — కొంచెము.)

మాడపట్టు వి. బ్రహ్మరంధ్రము, నోడు (శ ర).
(వ్యవ) వానికి మాడపట్టున పెద్దదెబ్బ తగిలినది

మాడము సం వి అ. పుం ఒకజాతిచెట్టు.

మాడి¹ వి కారుకొల్లి, కలిగొట్టు (వృ.వి).
(బ మాడులు, మాళులు, మాళ్లు)

వ .. తాళ్ల మాళ్లఁ జంద్రల నుంద్రల వెలఁగల
ముగల . పి. శకుం. 2. 14

మాడి² వి వనకుళుత్థము, అడవిఉలవ (వృ.వి)

గీ. ... తప్పెట కారుకొల్లి, మాడి యనఁగ వనకుళుత్థ
మగు .. ఆం భా 2 58.

సీ తలుపుదూలము కొట్టములు సోగరాగాఁడి
మచ్చు ముంగిట రెండు రచ్చమ్రాఁకు, లీను
గొడిగె వేగు రింటిబిడ్డలు మాళ్ల తార్పులు నూబ
పాఁతఅలఁ గొలుచు ..
వేం. పంచ. 4. 416

మాడి³ వి. (క. మాడి, బ. మాడులు, మాళులు, మాళ్లు) వాహనము.

ఉ ఉంగరముల్ దుకూలములు నొత్తెలుఁ జీరలు
మాళ్లు జాలువా, పొంగళ్లు చెప్పు చౌకటుల
పోగులు కుండలముల్ మురుఁగులున్, ఒంగరు
వ్రాఁతపట్టికలఁ బాటిలురా మొలకట్టుదాయె
తుల్, సంగడి విప్రకోటులకు నిమ్మనివాటుల
కిచ్చె నచ్చటన్ ... శ్రీరం మా 9 6.

మాడికి — మాడిక్కి

(ఇది దేనితోనైనఁ జేరి ప్రయోగింపఁబడును గాని వేఱుగాఁ బ్రయోగింపఁబడదు శ ర)

మాడుపు(డుప్పు) వి. వృక్షవిశేషము
(పంగలకఱ్ఱవంటి దీనియాకులతో విస్తళ్లు కట్టుదురు.

గీ. మాడుప్పు చిటికొక్కి సీకాయ మద్ది తొట్టి,
వెలఁగ వాఁకుడు పల్లేరు ములక వేము ..
హంస 4 9.

మాడువిల్లు వి (మాడువు + ఇల్లు) మేడ డాబా.

కం. ఆమాడువిండ్లతుదిఁ గల, కామలమణు లభ్ర
మార్గ మడరి ... కు సం 7. 945.

మాడు(గు)వు వి. (త. మాళిగై)

1 హర్మ్యము

గీ కడురయంబునఁ జనునొక కాంతఁ గాంచి, తన్వి
యెటఁ బోయె దెవ్వరిదాన వనిన, మగువ
యూరక చని యొక్కమాడు వెక్కెఁ
టయును.. మార్క. 2. 298.

చం. ... వియచ్చరాంగనల్, మగుడుట చూచి
నవ్వుదురు మాడువులందు రమించు దంపతుల్..
కు. సం. 7. 948.

2. సౌధభేదము, ఒకవిధమగుమేడ, డాబా.

సీ. ... గుప్తనివాస మొండె, మాడువుమీఁ దొండె
మాటు లేనియరణ్యతల మొండె మంత్రవిధాన
మునకు, నర్హముల్ ...
భార. అశ్వ. 1. 58.

సీ. మాడుగు మాడువు మాలె యం చనఁగను
బ్రాసాదభేద మై పరగుచుండు ...
ఆం. భా. 2. 19.

మత్తకోకిల. వేడుకన్ దగఁ గన్యకల్ దమ వీథు
లం బోవ నైనయా, మేడమాడువు లెక్కి
చూచుచు .. పాడుచున్ దవలోన నిట్లని
పల్కి రప్పుడు ప్రీతితోన్, వీర. 6 156.

ద్వి. మాడువుల్ పరికించి మణిమయం బైన, మేడ
లవాడల మిగులఁ జెన్నైన, మంత్రుల యిండ్లు
సామంతుల యిండ్లు ..
రం రా సుం. 242 పు. 17 పం

2 సౌధము, మేడ.

గీ. కల్లుపొల్లు నొకపర్య మల్లుఁ గాని, తవిలి కృతి
చెప్పఁ గలఁడె కాకవి తృణాంకు, దములు
వైకొని యొకకులాయము ఘటించుఁ, గాని
గిజిగాఁడు మాడువు గట్టఁ గలదె.
వి. న 1. 13.

మ త్రిదశోద్యానము దాయ మాడువులపైఁ
క్రీడించుపూఁబోండ్లకున్ . ఉ రా. 1. 62.

చం. ... అలవై జయంతముఁ జలంబున గెల్వఁగ
దలఁచితంబులై, నిలిచినయట్లు మాడువు లనే
కము లుల్లసిలుం బురంబునన్ ...
ఆము. 1 52.

మాడెము వి 1. (ఇప్పుడు మాడుగు అని వ్యవహరింపఁబడు) సంస్థానవిశేషము.

సీ . అవల నాపాట్నూర రవులుకొనియె.

గీ. మాడెముల పేర్చె నొడ్డాదిమని యొనర్చెఁ,
గటకుపురిఁ గాల్చె ...
ఆము. 1 66., మనుచ 1. 37.

2. దుర్గమస్థలము, మన్నెము.

గీ, మన్నె మన మండె మనఁగను మాడె మనఁగ,
దుర్గమస్థలనామమై తోఁచుచుండు ...
ఆం. భా 2. 7.

(మండలాధిపతుల భూమండలము అని శ. ర.)

మాడ్కి — మాడికి వి. 1. రీతి, విధము, ఉపమావాచకము.

(ఇది సమాసోత్తరపదముగానే యుండును.)

గీ. మాలకర పుష్పములు గోయుమాడ్కిఁ దేఁటి,
పువ్వుఁదేనియఁ గొనియెడుపోల్కి నెదురు.
గండకుండఁగ గొనుసది కార్యఫలము
భార ఉద్యో 1. 57.

చం. ... సి, రమ్మలపమాణు యుగమ్మకము మాడ్కిని
దైవ మనోనుకూలతన్ నైష 2. 65.

చం. మలఁచి పయోముకోశముల మాడ్కి నొనర్చిన.
ఆము. 1 52.

సీ. మాదిరి పోలికి మాడ్కి పురుడు . . పోలిక
యనఁగఁ బో ల్పొందు నుపమపేరు.
ఆం భా. 2 302.

2 కారణము

ఆ వాల్మృగము ఘోరవన మని వగపక, మఱచి
యుండి రేమి మాడ్కి యొకొ ...
భార ఆది. 6 178.

మాఢి సం. వి. ఈ స్త్రీ 1. విడనియాకు, మొవ్వు. ముదుత వీడని లేఁతయాఁకు, మొలక. 2. విచారము, ఖిన్నత. 3. జంటపల్లు

మాణకము సం. వి అ పుం 1. ఒకానొక దుంప చెట్టు. 2. స్థలపద్మము.

మాణవకము సం వి అ పుం. ఇరువదిపేటల మణిహారము.

మాణవకుఁడు సం వి. అ పుం. 1. బాలకుఁడు. 2 కుపురుషుఁడు (మే. ని)

మాణవము సం. వి అ పుం. పదియాఱు (లేక ఇరువది) పేటల ముత్యములహారము

మాణవిక సం. వి ఆ స్త్రీ పడుచు, బాలిక

మాణవీనము సం. విణ (అ ఆ అ) బాల్య సంబంధమైనది, పసితనముచేత వచ్చినది.

మాణవుఁడు సం. వి అ. పుం. 1. బాలకుఁడు, పిన్నవాఁడు.

మాణవ్యము సం. వి. అ న బిడ్డలసంఘము, పిల్లలసమూహము.

మాణిక సం. వి. ఆ స్త్రీ. ఎనిమిదిపలములకు సరియగు తూనిక (కల్ప.).

మాణిక్య సం. వి. ఆ. స్త్రీ. ఇంటిబల్లి (వై. ని).

మాణిక్యము సం. వి. అ. న. కెంపు

మాణిబంధము సం. వి. అ. న. సైంధవలవణము

మాణిమంథము సం. వి. అ. న. సైంధవలవణము (వై. ని.)

మాత సం. వి. ఋ. స్త్రీ. 1. జనని తల్లి. 2 గోవు, ఆవు. 3 భూమి 4. విభూతి 5. లక్ష్మి. 6 సన్నికల్లు (వై. ని.). 7. రేవతి 8. ఆఖుకర్ణి, ఎలుకచెవిచెట్టు. 9. ఇంద్రవారుణి, పెద్దపాపర (వృ. వి.). 10. జటామాంసి (వృ. వి.)
బ. శివపరిచారికలు.

పుం. 1. ఆకాశము 2. జీవుఁడు

విశ. (ఋ. / త ఋ.) 1. పరిమాణకర్త. 2. ప్రమాత, తత్త్వజ్ఞుఁడు.

మాతంగము సం. వి. అ. పుం. ఏనుఁగు.

మాతంగి సం. వి. ఈ. స్త్రీ. 1 పార్వతి (వై. ని.) 2. వసిష్ఠునిభార్య (శ. ర.)

మాతంగుఁడు సం. వి. అ. పుం. చండాలుఁడు, హీనజాతివాఁడు (వై. ని.).

మాతగౌరక వి. మత్స్యవిశేషము (శ. ర., బ్రౌ.).

మాతరపితలు సం. వి. ఋ. పుం. బ. తలిదండ్రులు.

మాతరిపురుషుఁడు సం. వి. అ. పుం. తల్లియొద్దనే పౌరుషము చూపువాఁడు, పౌరుషహీనుఁడు, పిఱికివాఁడు

మాతరిశ్వుఁడు సం. వి. న్. పుం. వాయువు, గాలి (వై. ని.).

మాతలి సం. వి. ఇ. పుం. ఇంద్రసారథి (వై. ని.).

మాతాపితలు సం. వి. ఋ. పుం. బ. తలిదండ్రులు.

గీ. మాతృపితృహీన యైనను భాతృరహిత, భావ
మొందిన ... భార. అను 2 227.

(మాతృపితృహీన - తలిదండ్రులు లేనిది. ఇది మాతాపితృహీన అని యుండఁదగును)

మాతాపుత్త్రులు సం. వి. అ. పుం. బ. తల్లియును పిల్లయును.

మాతాళి వి. (హిం. మాహ్తాబీ. మాతాబీ. మి. బ్రౌ.) జలతారు (శ. ర.).

మాతామహి సం. వి. ఈ. స్త్రీ. తల్లితల్లి, అమ్మమ్మ.

మాతామహుఁడు సం. వి. అ. పుం. తల్లితండ్రి, తాత

మాతామహులు సం. వి. అ. పుం. బ. తాతయు, అమ్మమ్మయును

మాతులకము సం. వి. అ. పుం. ఉమ్మెత్తకాయ, ఉమ్మెత్తపండు

మాతులపుత్త్రికము సం. వి. అ. పుం. ఉమ్మెత్తపండు.

మాతులపుత్త్రికుఁడు సం. వి. అ. పుం. మేనమామకొడుకు

మాతులము సం. వి. అ. పుం. 1 ధుత్తూరవృక్షము, ఉమ్మెత్తచెట్టు. 2. ఒకదినుసు బియ్యము. 3. ఒకజాతిపాము, మాలుధానము (వై. ని.)

మాతులాని సం. వి. ఈ. స్త్రీ. 1. మేనమామ భార్య 2 జనుము (వృ. వి.).

మాతులాహి సం. వి. అ. పుం. సర్పవిశేషము (వై. ని.).

మాతులి సం. వి. ఈ. స్త్రీ. మేనమామ భార్య.

మాతులింగము సం. వి. అ. పుం. మాదిఫలపుచెట్టు.

మాతులుంగము సం. వి. అ. పుం. మాదిఫలపుచెట్టు.

మాతులుంగి సం. వి. ఈ. స్త్రీ. అత్యమ్ల, ఒకజాతిదబ్బ (వృ. వి.). (వై. ని.).

మాతులుఁడు సం. వి. అ. పుం. మేనమామ.

మాతుస్స్వస న సం. వి. ఋ. స్త్రీ. తల్లితోఁబుట్టినది. 1 పినతల్లి. 2. పెద్దతల్లి.

మాతృక సం. వి. ఆ. స్త్రీ 1 జనని, తల్లి. 2. అమ్మమ్మ. 3. దాది. 4. మూలము, మొదలు; నిదానము, ఆదికారణము. 5. దేవమాత. 6 మంత్రశక్తిగల దని యెంచఁబడిన బీజాక్షరములతో వ్రాయఁబడిన చిత్రవిశేషము, 7. వర్ణమాల. 8. పురంధ్రి, పతి పుత్త్రులుగల స్త్రీ (వై. ని.).

మాతృకేశటుఁడు సం. వి. అ. పుం. మేనమామ (త్రి. ని.).

మాతృగంధిని సం. వి. ఈ. స్త్రీ. పెంపుడు తల్లి,

పెంచినతల్లి

మాతృగణము సం. వి. అ. పుం. దేవతామాతల సమూహము

మాతృనందనుఁడు సం. వి. అ. పుం. కార్తికేయుఁడు, కుమారస్వామి

మాతృభోగీణము సం. విణ. (అ. ఆ. అ.) తల్లిచేత ననుభవింపఁ దగినది, తల్లికి భుక్తపడఁదగినది

మాతృమాత సం. వి. ఋ. స్త్రీ. రేవతి

మాతృముఖుఁడు సం. విణ. (అ. ఈ. అ.) అవివేకి, తెలివిలేనివాఁడు, చేల, వెఱ్ఱివాఁడు.

మాతృవత్సలుఁడు సం. వి. అ. పుం. కార్తికేయుఁడు కుమారస్వామి (త్రి ని.).

మాతృశిష్టుఁడు సం. విణ. (అ. ఆ. అ.) అవివేకి, అజ్ఞుఁడు

మాతృష్వస సం. వి. ఋ. స్త్రీ. తల్లితోఁ బుట్టినది 1. పినతల్లి. 2. పెదతల్లి.

మాతృష్వసేయి సం. వి. ఈ. స్త్రీ. తల్లితోడఁ బుట్టినదాని కూఁతురు.

మాతృష్వసేయుఁడు సం. వి. అ. పుం. తల్లితోడఁ బుట్టినదాని కొడుకు.

మాతృష్వస్రీయ సం. వి. ఆ. స్త్రీ. తల్లితోడఁ బుట్టినదాని కూఁతురు.

మాతృష్వస్రీయుఁడు సం. వి. అ. పుం. తల్లితల్లి తోడఁ బుట్టినదాని కొడుకు

మాత్ర — మాత్రసంచి వి. అపిమి. గోనెవలెఁ గోఁగాఁ గుట్టినసంచి, బాటసారుల సామానుసంచి.

గీ. బ్రహ్మచారి భుజంబుమాత్రకు సడింపుఁ, బ్రాలు
వాకిలి మేలుచీరలు గొనియెడు, సంభ్రమం
బును... ఆము 6. 71.

మాత్ర సం. వి. ఆ. స్త్రీ. 1. పరిమాణార్థకము.
(క.) కాలపరిమాణము.

చం. ... నేఁటిమాత్ర నిలువుఁ డెల్లి పైకొని
యరాతుల గెల్తుము లావు వచ్చినన్ ...
భార. కల్య. 2. 33.

(నేఁటి మాత్ర — ఏతద్దివస పరిమాణకాలము.)

ఉ. మున్ను రటియట్లు యింకఁ బదుమూఁడు దినంబుల
మాత్రకున్ భవ, న్మందిరవాస మియ్యకొని
నం గడిశేలు మదీయవాంఛ ...
భార విరా. 3 62.

(ఖ) దేశ పరిమాణము.

చ. మును పొడ నైనయమ్మదిత ముద్దుగ వల్లభు
నంత మాత్రయై, తనరె. దశా 8 99.

2 అల్పార్థమును బోధించును.

(ఉదా:- శాకమాత్ర.)

శ్లో మాత్రాశీ నైవ రోగభాక్.

గీ ఏను గంధర్వకిన్నరదానవాది, దివ్యభూతం
బులకును భీతిల్ల ననివఁ, బాండుపుత్త్రుల
మాత్రకు భయము నాకు, నెక్కడిది ప్రేల్మెడిన
వారి యుక్కుమడఁతు . .
భార ఉద్యో అ 216.

(పాండుపుత్త్రులమాత్రకు — అల్పులగు పాండుపుత్త్రులకు)

మత్తకోకిల. ... వేడ్కతోఁ జని సోమకున్, వేఁడి
నన్ ధన మోపఁ డేనియు దీనిమాత్రకు నాలు
గేన్, పాఁడి కుఱ్ఱుల నీఁడెవనికి ...
భార. ఆది. 5. 218.

(దీనిమాత్రకు — దీనిమట్టుకు)

3 అవధారణమును బోధించును, ఏవకారార్థము.

చం. ...వసుంధరా, తలమునఁ ద్రెళ్లె సారథియుఁ
దత్క్షణమాత్రన ముక్తజీవుఁ డై.
భార. ఆది. 5. 177

గీ ఎత్తగా భిత యెవ్వార లెట్టు లేమి, యిడినఁ
గైకొని నాలుగే నెడలమాత్రఁ, గన్నదానఁ
దృప్తుండ నై యున్న మేలు ...
భార. శాం. 1. 58.

గీ. ఇతఁడు రాజగు రాజనునింతమాత్ర, గాదు
మూర్ధాభిషిక్త వర్గంబుఁ దనదు, చరణ
యుగ్మంబు గొలిపింపఁ జాలు ...
భార. విరా. 1. 186.

4. క్షణము.

చం. ... మదిర సుదేష్ణపాలి కొకమాత్రన పుచ్చెద

నొల్లడచేత ... భార విరా 2. 121.

శా ... సంపద లోగిం బుట్టుం జెడు న్మాత్ర
లోన్ ... దశకు 2. 54

5. పరివారము (హస్త్యశ్వాది)

6 కర్ణభూష 7. విత్తము, ధనము. 8 అక్షరావయవము 9. హ్రస్వోచ్చారణకాలము 10. ఇంద్రియవృత్తి, 11. తత్తత్కాలమున సేవింపఁదగిన యౌషధపు గులిక.

శ్లో. అల్పా చ మాత్రా బహులో గుణశ్చ.

మాత్రము సం. వి. అ. న. — మాత్ర

1. కార్త్స్న్యము 2. అవధారణము

చం .. కొమ్మమాత్రమా, యలరెడు ముద్దుగుమ్మ
నడయాడెడు బంగరు బొమ్మగాక ..
దశా 2 305

(కొమ్మమాత్రమా — సామాన్య స్త్రీయే?)

3, అప్యర్థకము, పని.

చం. ... ఇతర భోగ్యవస్తువులు సూడ సహింపదు
మాటమాత్ర మాఁడను మది పుట్టదు ...
దశా. 2. 135.

ప్ర. ప్రమాణ సామాన్యమును దెలుపు ప్రత్యయము.

ఉదా:— ఊరు మాత్రము.

శా. .. మాద్రి పిన్నకొడు కేతన్మాత్రుఁడే
చూడఁగన్ .. భార. విరా. 2. 209.

(ఏతన్మాత్రుఁడే? — సామాన్యుఁడా?)

మాత్రసంచి — మాత్ర వి. అసిమి.

గీ. మాత్రసంచి తలాడగా మార్గవేది, ... పరున్న
వేళ .. ఆము 2. 74

సీ. సరకు లుంచిన మాత్రసంచితో నంటఁ గట్టిన
యట్టినేతి లడ్డిగ దవర్చ .
శుక. 3. 453

మాత్రాచ్ఛందస్సు(ము) సం. వి. స్ న. ఆర్యాది వృత్తము, మాత్రల సంఖ్యచే నేర్పఱుపఁబడిన వృత్తము.

మాత్రాచ్యుతకము సం. వి. అ. న. చిత్రకవిత్వ విశేషము.

(శ్లోకమున నొకమాత్ర తీసివేయుటచేత భిన్నార్థము కలుగును)

మాత్సర్యము సం వి. అ న 1 అసూయ, ఒర్వలేనితనము 2 అనిష్టము, కోపము.

మాత్స్యికుఁడు సం. విశే. (అ. ఈ. అ.) చేపలవాఁడు

మాథము సం వి అ పుం. 1 మంథనము, తఱచుట, చిలుకుట. 2. చంపుట, హింసించుట, నశింపఁజేయుట. 3 మార్గము, బాట (త్రి. ని.). 4 రోగము (వై. ని).

మాథికము సం వి. అ. పుం. నింబము, వేము (వృ వి)

మాద వి. (త. మాందం, క మాద) ఒకజాతి రోగము, వ్రణములు కలిగించు రోగ విశేషము.

ద్వి. నొవ్వి యాపఁ గప్పెనో మాదతెవులో .
బస పు 5. 789 పం.

ఆ. మాద గుంటపుండు మానక యుండెడి, పుండు
లెన్ని యైనఁ బొలిసిపోవు, సందియంబు లేదు
చల్లనై యుండు గా,నింతయైన కరక రెవయ
దెపుడు. (చికి., చిని)

ద్వి. మందకన్నును బెక్కు మాదలకన్ను ...
పండితా. మహిమ. 273 పా.

మాదకము సం. విశే. (అ దితా. అ) మత్తు గలిగించినది, పిచ్చి యెత్తించునది.

వి. అ. పుం. నీరుకోడి.

మాదనము సం. విశే. (అ. ఈ, అ.) మత్తు గలిగించునది

వి అ. పుం. దుత్తూరవృక్షము, ఉమ్మెత్తచెట్టు.

న 1. మత్తత, మత్తు. 3. లవంగము.

మాదము సం. వి. అ పుం 1. మత్తత, మత్తెక్కుట. 2. సంతోషము, ఆనందము. 3. గర్వము.

మాధళము — మాదావళము (క. మాదళము.)

1. కపిలవర్ణము.

సీ. ఎలమాదళపుమేలి జిలుగుపావడ చూచి వలదని
చలువపావడ ధరించి ... ఉ. రా 4. 176.

2. కపిలవర్ణము గలవస్త్రము; వస్త్రవిశేషము

వ. ... చందురు కావులు గంధకావులు మాదళంబులు తో, పులు మేఘవర్ణంబులు పచ్చపట్టులు చీనీలు .. ప్రబంధ 505

గీ మాదళంబులు దళ్లు బొమ్మంచు లడుత, చాలు వేమఁగడుగు లన మీలు విట్లు, చిత్ర పత్త్రవిశేషము ల్చిత్స్వరూప .. ఆం భా 2 154.

మాదవళము – మాదావళము వి ని., క ర. (బ్రా.)

మాదావళి వి – మాదావళము

ద్వి మిన్న దేరెడుదొడ్డమెడనూలు మిగుల, వన్నె యగలమాదవళిపచ్చడంబు ...
ద్వి. పరమ 6. 475 సా

మాదావళము – మాదళము, మాదవళము, మాదవళి, మాదావళి

వి. 1 కపిలవర్ణము.

లయవిభాతి జలక మపుడాపె యొకచెలువ మనుఁగావి జిగివలువ వెసఁ గట్టుకొని జిలుఁగుచవ మాదా, వళపుఁదడియొత్తు కచములఁ బెనఁచి చుట్టుకొని ... కళా. 8 141.

2. కపిలవర్ణము గలచీర.

సీ. మంజిడి మొకనూలు మాదావళంబులు, ములుకపూవన్నెలు ముత్తెసరులు ...
ధనా. 3. 53

సీ. మీఁగాళ్లమీఁద గ్రమ్మినపింజ మాదావళము సేయు నఖలాక్ష దమిఁ గదల్ప ..
రా. వి. 2. 104

మాదావళి – మాదావళము వి 1 కపిలవర్ణము.

ఉ. పూవులవిల్లు నమ్ములును బొల్పగు బంగరు వ్రాఁత నిండుమా,దావళిదట్టి గట్టి యెఱదాఁకినకెంజిగురాకుబాకు తో,భావృతిగా నమర్చి వలిపంబులఁ బైవలెవాటు వైచి ల,క్ష్మీశ్రవనితా కుమారకుఁడు మేనిమెఱుంగు జగంబు నిండగన్. చిత్రభా. 2 61.

2 కపిలవర్ణముగల చీర

రగడ. దెలిపట్టులు మంజిడులును దోఁపులు వెల్లులుఁ జెంగావులు సకలాతులు, వలిపంబులు దుప్పట్లును మాదావళులును జీబులు జిలిబిలి జాతులు. కవిక. 3. 195.

మాదిఁగ – మాదిఁగి వి (సం. మాతంగః, క మాదిఁగ.) చండాలుఁడు

ఆ. మాదిగచెయివుల మనసులోఁ బెట్టుక, మాదిఁగ లను డెగడు మాదిఁ గెవుడు, మంచి గుణము లేక మఱి ద్విజుఁ డెట్టగు ..
వేమ 3 164.

సీ గోసఁగి మాఁదిగ గూబరి యన, మాతంగుఁడగు . ఆం. భా. 2 289

మాదిఁగి – మాదిఁగ వి. చండాలుఁడు, అంత్యజుఁడు

ద్వి లింగసన్నిహితులయంగణంబులును, లింగులె గాక మాదింగు లున్నారె ...
పండితా. దీక్షా. 44 పు.

మాదిపలము వి. మాతులుంగము (వృ.వి.)

తోటకము మావులు జిన్నలు మాదిపలంబుల్, క్రోవులుఁ బొన్నలు గోఁగులు నిమ్మల్, మోవులు రోవులు మోదుగు లొద్దుల్, రావులు నివ్వలు రాణ దలిర్పన్. యయా. 2 48.

రగడ మావి ముసు చేరితిమి మగువ మాదిపలంబు, కావలెనెనేని గొను కాన్క మాదిపలంబు.
ఉ. రా 6. 61

సీ. .. మాదిపలం బన మాతులుంగ, మొప్పును
ఆం. భా 2 53

(శ. ర మాదిఫలము అనుపాఠమును గ్రహించి, మి వి అని చెప్పి ఉ. రా. 6. 61 ఉదాహరించెను. కాని ఆం భా. యయా లయం దిట్టి మిశ్రపదములు ప్రయుక్తములు కాకుండుటచే మాదిపలము అనురూపమే గ్రహించుటయైనది.)

మాదిరి – మాద్రి విశే. (త. క. మాదిరి) సదృశము, పాటి.

కం. సుడిపడి కలఁగుచు ద్రుక్కెడు, మడుఁగులు చెలినాభి పోల్ప మాదిరి యగునే ....
రసిక. 2. 97.

కం పేదఱికముడుపునఁ హలా, గాదిలిసైదోడుతోడఁ గనుఁగొన నెపుడున్, మాదిరి యగుని నెమ్మొగ, మీదెస సోం పెడలి యుంట కెటు లోర్వ నగున్. అచ్చ రా యు 395.

గీ పరిమళము లేక యుంట బంగరుసలాక, కలికి నెమ్మేనితో నుద్ది గాకపోయెఁ, జంపకంబు శిరీష ప్రసవమ్మృదుత్వ, గౌరవము లేమి మాదిరి గాక పోయె కవిజ 1 69

వి 1. పద్ధతి

సీ పగటిగాసంబు తప్పక యుండ దిసరోజు మాదిరి నొంటరిజోడుమూఁక

గీ. మొదలు గాఁగలజారులు మొనకు నిల్చి ...
రా. వి. 5 13

2. ఔపమ్యము, సాదృశ్యము, పోలిక

సీ కయిదడి కైవశి కైవడి కాడువు మాదిరి పోలిక మాడ్కి వురుడు. .. పోలిక యనఁగఁ బోల్పొందు నుపమపేరు ...
ఆం. భా 2. 302.

మాదిరిసేయు — పోల్చు, ఉపమించు

ఉ. ఆదరిహాసచంద్రికల యందము నాప్తుల మీఁదఁ జిల్కిన, తాద్యదం శీతవీక్షణ సుధారసధార యుఁ జూడఁజూడ నా, హ్లాదముఁ గొల్పఁ గాఁ గలకలాడు మహిమంబుఁ దలంచి చూచినన్, మాదిరసేయ వచ్చు జననాథు మొగంబును జంద్రబింబమున్. విజ వి. 1 68

మాదృక్కుఁ(శుఁ)డు సం విశే. (శ) నావంటి వాఁడు, నన్నుఁ బోలినవాఁడు

మాదృక్షుఁడు సం విశే. (అ. ఆ అ) మాదృశుఁడు.

మాద్రి — మాదిరి విశే. (క. మాద్రి) సమానము.

సీ ద్విజరాజ ఫణిరాజ దిగిభరాజులతోడ విశద కీర్తులమాద్రి వేంకటాద్రి ..
శృ శకుం. పీఠి. 1. 17

కం. ఘటికాద్రి కరుగుఁడచ్చట, ఘటికామాత్రమున మీఁకు గాంక్షిత మెల్లన్, ఘటియిల్లు నెంచఁదగన్, ఘటికాద్రిఁ మాద్రి యద్రి గలదే జగతిన్ ఘటికా 2. 1[illegible].

వి సాదృశ్యము, పోలిక

ఉ మాద్రికి పీఱు నంచ వెలిమావుపయిన్ ముదు వైనఱోదుచే, భద్రమయాత్మచే [illegible] జేలనుచే సరస్వతీ, ముద్రిత వక్త్రకేతి నలుమో ములవేలుపుచే విరూరివే, దాద్రిచమూవిభుఁడు గను నాయువు శ్రీయు నిరంతరాంశమున్
పాండు 1 3.

మాద్రి సం వి ఈ స్త్రీ పాండురాజు రెండవ భార్య

మాద్రీనందనుఁడు సం వి అ. పుం 1 నకులుఁడు. సహదేవుఁడు

మాద్రీపతి సం వి ఇ పుం పాండురాజు, మాద్రి మగడు

మాద్రేయుఁడు సం వి అ పుం 1 నకులుఁడు. సహదేవుఁడు.

మాధవకము సం వి అ. పుం ఇప్పపూవుకల్లు. మధూకమధువు (శ. ర)

మాధవము సం విశే (అ. ఈ అ) 1 వసంత ఋతు సంబంధమైనది 2. మధుసంతతి వారికి సంబంధించినది. వి అ పుం. 1 వైశాఖమాసము. 2. నల్లపెసర (వృ. వి). పుం. న. మధ్వాసము, ఒక తేనెను మద్యము (వై ని)

మాధవి సం న. ఈ స్త్రీ 1 పాకముపట్టిన శర్కర. 2 తేనెతోఁ జేసిన యొకజాతి మద్యము, తేనెతోఁ జేసిన యొకజాతి త్రాగుడు పదార్థము 3. బండిగురవెంద (వృ వి.) 4. తులసి (వృ వి.). 5 కుంకెనకత్తె 6. లక్ష్మి. 7 యదుజ్యేష్ఠ పుత్రుం డగు మధువు యొక్క గోత్రాపత్య. స్త్రీ కుంతి

సీ. దేవతామూర్తి యిద్దేవి మాధవి యేల తానెఱుఁగక యనృతంబు పలుకు ...
భార ఆది, 7. 254.

మాధవుఁడు సం వి. అ పుం 1. కృష్ణుఁడు.

2 వసంతుఁడు, మన్మథమిత్రుఁడు 3. ప్రఖ్యాతిగల యొకానొక గ్రంథకర్త (మాధవాచార్యుఁడనియుఁ బేరు గలదు ఇతఁడు మాయనునిపుత్రుఁడు, సాయన భోగనాథులకు సోదరుఁడు).

మాధవోచితము సం వి అ పుం గంధద్రవ్యవిశేషము కక్కోలము.

మాధుకరము సం విశ. (అ ఈ అ.) మధుకర సంబంధమైనది, తేనెటీఁగనుబోలినది

మాధురము సం. వి. అ. పుం 1 మాధుర్య లవణ తిక్తరసముల మిశ్రణమువలనఁ గలిగిన రసవిశేషము. 2 పదునేడుఅరత్నులు ప్రమాణము గల యూపస్తంభము యొక్క మొదటినుండి పదునాఅవ యరత్నిభాగము (వై. ని)
విశ. (అ ఆ అ.) మాధుర్యరసము గలది

మాధురి సం వి ఈ స్త్రీ 1 తీఁపు, మాధుర్యము. 2 మద్యము, కల్లు.

మాధుర్యము సం. వి. అ న 1. తీఁపు, మాధుర్యము. 2 ఆకర్షకమైనయందము. శ్రేష్ఠమైనసౌందర్యము. 3 (అలం.)కావ్యగుణములలో నొకటి, మాధుర్యగుణము. 4. దయ. 5 సుశీలము, మంచితనము.

మాధ్యందినము సం. విశ (అ ఈ. అ) 1. మధ్యాహ్నసంబంధమైనది, దినమధ్యభాగమునందున్నది 2 నడిమిది, నడుమ నున్నది
వి. అ పుం. 1. వాజసనేయులలో నొకశాఖ, 2 శుక్లయజుర్వేదము యొక్క ఒకశాఖ

మాధ్యస్థ్యము సం వి. అ న 1. నిష్పక్షపాతము, పక్షపాతములేమి 2. తాటస్థ్యము, సంబంధము లేకపోవుట 3 మధ్యవర్తిత్వము, నడుమ నడ్డుపడుట

మాధ్యాహ్నికము సం విశ (అ ఈ. అ) మధ్యాహ్నమందైనది

మాధ్వి సం వి. ఈ. స్త్రీ మద్యవిశేషము (తేనెతోఁ జేయఁబడినది)
వి వేడి కలిగించు మాఘ సూర్యకిరణములు (వై. ని.)

మాధ్వీకఫలము సం వి అ న 1 ఒకజాతి కొబ్బెర, నారికేళవిశేషము (వృ వి.). 2 ఇప్పపూవుకల్లు (శ. ర)

మాధ్వుఁడు సం వి. అ పుం. మధ్వాచార్యుని మతము ననుసరించువాఁడు, మధ్వమతస్థుఁడు, ద్వైతి.

మాన – మానిక వి (సం మానమ్) రెండు తవ్వల పరిమాణము, ఆ పరిమాణము గల పాత్రము

వ .. నెఱియమువసమును బెట్టినవడ్లు 50 నిత్య
పడి ఓయంగల త్రిభువనాంకుశమునవే మాన .
1 ద శా 4. 1009.

వ .. మానున్డునెయును నిత్యపడిగాన చంద్ర
క్కళము నడపంగలవడ్లు నేతిమాన ..
1. ద. శా 4. 1050.

చం. కరమునఁ బట్టి భిక్షగొను కప్పెరఁ గొప్పది గాదు
మానెఁడో, టరుదది చెన్న 5 289.

సీ కుడపాభిధానమై యడరు నవని, మాన నా
మంత నా మానిక యనఁగను .
ఆం. భా. 2 270.

మానగ్రంథి సం వి. ఇ స్త్రీ అపరాధము.

మానద సం వి. ఆ. స్త్రీ చంద్రుని రెండవకళ.

మానధానిక సం. వి ఆ స్త్రీ కర్కటి, దోస (వృ వి.).

మానన సం వి. ఆ స్త్రీ. 1. మన్నన, గౌరవము.

కం మానార్హు లగుట వారికి, మానన లేకున్న
నలుఁగు మనుజాధీశా
భార. అను. 2. 140.

2 చంపుట.

మాననీయము సం విశ. (అ ఆ. అ) మన్నింపదగినది, గౌరవింపఁదగినది.

మాననీయుఁడు సం విశ (అ ఆ అ) గౌరవమునకర్హుఁడు, మన్నింపఁ దగినవాఁడు

మానమంద(ది)రుఁడు సం. వి. అ. పుం రావణాసురుడు (వై. ని).

మానము సం. వి. అ. పుం. 1. సమ్మానము, గౌరవము 2. ఆత్మాభిమానము 3 పౌరుషము, రోషము. 4 (అలం.) స్త్రీలకు నసూయచేఁ బురుషుని యెడ గలిగిన కోపము.

న. 1. కొలుచుట. 2 త్రాసు, మూల, తూము మొదలయినవి 3. లెక్కించుట, గణించుట. 4 కొలకట్టు, కొలపాత్రము 5 ప్రమాణము.

(ఈ క్రింది యర్థములకు తెలుఁగుననే వాడుక గన్పడుచున్నది)

6 పద్ధతి, ప్రకారము.

ఉ. భానుఁడు కాఁడు చూడు నరపాలక మండల
కొండదీప్తులీ, మానము దోఁచెఁ గాని యను
మానము లేదు వినుండు ..

మొ రా. యు 2 90.

7 సమయము

కం అని యిట్లు పెక్కువిధముల, మనమునఁ దల
పోసి వేగుమానం బయ్యెన్, జనకజకావలి రాక్ష
స, వనితలు మేల్కొన్నకతన వసుధాసుతతోన్.

గీ. వెలసి భాషింప నిప్పుడు వేళ గాదు ..

భా. రా సుం. 163.

8 సమానము ?

ద్వి. శుక్రశాపంబున స్రుక్కి యయాతి, వక్రుఁడై
మా రల్గ వార్ధకువ్వఁ డయ్యెఁ, గాన నైరణ
యందుఁ గలరె యయాతి, మానమై రాజులు
మనుజేంద్రతనయ.

రం. రా ఉ. 133 పా. 9 పం.

విశే శక్యము ?

ఉ ఒక్కశరాసనంబు దగ మున్నది యెక్కుడు
లావు చూడ్కికిన్, వెక్కస మైనరూపమును
వ్రేఁకదనంబును గల్గి చేవమై, నెక్కడ దివ్వె
నెవ్వరికి నేగతి మానము గాక లీల నీ, వక్కరి
నోగ్రకార్ముకము నక్కడఁ జూఁడగరమ్మె
రాఘవా. భార. రా. బాల. 300.

మ. యదువంశైకవివర్ధనుం డలఘుసత్త్వాకల్పుఁడీ
కృష్ణుఁడ, త్యుదయోదగ్రుఁ డొనర్చినట్టి పను
లీభూతప్రపంచంబులో, మది నెవ్వారికిఁ జేయఁ
జూడఁ దలపన్ మానంబులే ...

హరి. ఉ. 8. 287.

మానముగొను మి. స క్రి. (మానము + కొను) అవమానపఱుచు

కం నిను మానముగొనుహీనుని, ననుమానము మాని
సూనుఁ డనుమోహముచే,తను మానక తును
మాడుదు .. సారంగ 2 2-6.

మానయుత సం విశే (ఋ. త్రి. ఋ, గౌరవించువాఁడు.

మానరంధ్ర సం. వి ఆ స్త్రీ. ఒకరకము నీటి కుండగడియారము

[ఒక కుండకు నడుగునఁ జిన్నబొక్క పొడిచి నీటిలో నుంచిన నది క్రమక్రమముగా నిండుచుండును. దానినిబట్టి కాలపరిమాణము తెలిసికొన బడును (త్రి. ని)

మానవంతము సం విశే (త్ తీ త్.) మానము గలయపత్యము, పౌరుషము గలసంతానము

మానవంతుఁడు సం విశే. (త్. తీ త్) మానము గలవాఁడు, ఎక్కువ గర్వించినవాఁడు.

మానవతి సం వి ఈ స్త్రీ. మానిని, అసూయచేఁ గలిగిన కోపము గలయాఁడుది

మానవదేవుఁడు సం. వి. అ. పుం 1 మనుష్యాధిపతి, చక్రవర్తి.

మానవము సం. విశే (అ. ఈ. అ.) 1, మనువు సంబంధమైనది. 2 మనుష్యసంబంధమైనది.

మానవి సం. వి. ఈ. స్త్రీ. 1. ఆఁడుది, స్త్రీ. 2 పచ్చపువ్వులయడవి మొల్ల (వ్య.వి.) (వై.ని.).

మానవుఁడు సం. వి. అ. పుం 1. మనుష్యుఁడు, మానిసి 2. శిశువు, పిల్లవాఁడు.

మానసజన్మము సం. వి. న్. పుం. హంసము, అంచ

మానసజన్ముఁడు సం. వి. న్. పుం. మన్మథుఁడు. మనోభవుఁడు.

మానసము సం. విశే. (అ. ఈ. అ.) 1 మనస్సునకు సంబంధించినది, మానసికము. 2. లోపలనున్నది, గూఢముగా నున్నది, భావగర్భితమైనది. 3. మానససరస్సులో నివసించునది.

వి. అ. పుం. విష్ణుని యాకారము.

వి. 1. మది, మనస్సు. 2. కైలాసశిఖరమున నున్న సరస్సు, మానససరస్సు

(ఇందు హంసలు నివసించును)

3 ఒకదినుసు లవణము, ఉప్పు.

మానసాలయము సం. వి. అ. పుం. హంసము, అంచ

మానసించు సం. స. క్రి. 1 తలఁచు, ధ్యానించు

ఆ. ఆ నగము పండె ననుచుఁ దత్పదాంభోజముల్,
మానసించుకొనుచు మందకడకు .
భాగ. 10 పూ 848.

2. కోరు, ఇష్టపడు

(హేమ తద్వర్ణనము).

సీ. ముద్దుగుమ్మల మొగంబులఁ జూడనే కాని
మానసింపరు చందమామఁ జూడ ...
ఉ రా. 5. 281.

మానసికము సం. విశే. (అ ఈ. అ.) మనస్సంబంధమైనది

మానసూత్రము సం. వి. అ న. 1 కొలత త్రాడు, కొలత్రాడు. 2. బంగారపు మొలగొలుసు, బంగరు మొలత్రాడు

మానసీకము సం వి స్. పుం. హంసము అంచ.

మాని సం వి న్. పుం సింహము (ఆ. ని).

మానించు స క్రి (√మాను) 1 ఆఁపు, అడ్డుకొను

మ. సింధుం డై యభిమన్యు తేరిపయికిన్ వేగంబ
వా చాలభూ, వసుసూనుం డరుగం దదీయ బల
మోర్వం జాల కొక్కుమ్మడిన్, మరలంబాఱె
నతఁడు వాయుసుతుఁడున్ మానింప మానింప
న, ప్పుడు రథానీకముతోడ భీముఁ బొదివెన్
భూమీశ్వరుం డుద్ధతిన్.
భార భీష్మ. 2. 384.

కం. దీన నమఁ జిక్కువడియెడు, వానిం గాఁదలఁచె
నిపుడు వాసవునట్ల, జ్ఞాని యొరుఁ డెవ్వఁ డిం
తయు మానింపఁగ నేరనేని మఱివగనిమ్మా.
హరి. పూ. 7 173.

మ మనుజుం డెంతటివాఁడు దైవకృతముల్
మానింపఁగాలేఁడు దశకు 6 106

2 పోఁజేయు. నశింపఁజేయు

కం. ఐనను నిప్పటిదుఃఖము, మానింపఁగ మనకు
నొండుమం దెయ్యది .
భార కర్ణ 3 140.

కం ధ్యానం బింద్రియవృత్తుల, మానించుటహింస
గురుసమ్యగ్వనవిధి ని, త్యానుష్ఠానము దపమును,
వీనఁ బరమ సేవ్య మెద్ది వినఁగా వలతున్
భార. అను. 4 277.

మానించు సం స. క్రి రక్షించు, కాపాడు

మ తుది నే నిన్ను వివాహమయ్యెద మదాంధుం
గ్రూరకర్మోన్ముఖుం, బ్రిదులం బోవఁగ నీక
చంపుటయ తా వీరంబు ధర్మంబు ని, ట్టిద
కార్యస్థితి నిత్తఱంగునన నీడెందంబునుం గన్న
న, మ్మదపాత్రం బగు నంబుజాక్షి యనియే
మానంబు మానించితిన్. దశకు 3. 75.

మానిక – మాన వి. (సం. మానకమ్. క. మానికై, మానిక. సం. వి. ఆ. స్త్రీ. అని శ. ర.). నాలుగు సోలల కొలఁది, ఆ కొలఁది కలపాత్ర.

సీ ... కుడపాభిధానమై యడరు నవని, మాన
నా ముంత నా మానిక యనఁగను ...
ఆం. భా, 2. 270.

చం ... కలువుకాల మెఱుంగక పూసబొట్టులం,
బలి కలినీళ్లఁ జందనపు మానికఁ గొల్చిన మాళ్లు
గల్గి ... శుక. 2. 406.

మానిక సం. వి. ఆ, స్త్రీ 1 ఒకవిధమైన సారాయి సంబంధమైన ద్రవము, మద్య విశేషము

2, తూనికలోని భేదము. 3 పరిమాణ విశేషము, సేరు

మానికదారి వి (మానికము + దారి సం. మాణిక్యధారిణి) భోగముది,

గీ. ధనము లార్జించు మానికదారులిండ్లఁ, జేరు
నరులకు నిడుమలు చెప్పఁ దరమె (శ. ర.)

మానికము వి. (సం. మాణిక్యమ్ క. మాణిక.)

1. కెంపు, పద్మరాగము

సీ. బహుదివ్య ఫలపరిపాక సౌభాగ్యంబు కెంపు
కమ్మోవి మానికముతోడ. వసు . 2

2 రత్నము, మణి.

గీ మానికము రతన మనంగ మణి చెలంగు
ఆం. భా. 2 275

గీ కొండవీ డేలువేలుపుఁ గూడి పాం, కలి నడు
చక్కి బలు మానికములదివిఁ, బడుకు ప్రాఁ
కులు మారేళ్లు వాదలి పొదలు, కడిమి పూఁ
దోఁటలో నాడుగరితఁ దలఁతు.
అచ్చ. రా. బాల 2

చం. మకర ముఖాంతరస్థ మగుమానికమున్ పెక
లింప వచ్చు ... భర్తృ 1 4

విశ. శ్రేష్ఠము

గీ మానికంబవు గద కూచిమంచికోలము,వఁదు..
నీలా 1. 15.

వేలుపు మానికము — చింతామణి

కం. దానసమగ్రత వేలుపు, మానికముఁ బోలు
ననుచు మహనీయమణిం, గానుక యిచ్చి ..
విక్ర 2 257

జ. మానికడారి.

మానితము సం. విశ. (అ. ఆ .అ.) గౌరవింపఁబడినది, మన్నింపఁబడినది.

మానిని సం. ఈ స్త్రీ. 1. ఆత్మాభిమానము గల స్త్రీ, స్వగౌరవము గలస్త్రీ, దృఢసంకల్పము గలస్త్రీ. 2. ఈర్ష్యా జనితకోపము గలస్త్రీ, భర్తపైఁ గోపించిన స్త్రీ. 3. పరిమళము గలచెట్టు

మానిపుక్కిటిగాఁడు వి పక్షి విశేషము.

సీ మానిపుక్కిటిగాఁడు జీనువ యెల్లఁకి డాంబ
తీతువు వెన్నడాయి ... పాండ్య. 6. 77.

మానిసి వి. (సం. మానుషః, క. మానిస)

1. మనుష్యుఁడు.

కం. నానాదేశంబులబలు, మానుసులం గూర్చి నీవు
మగధేశ్వర యే, పూనిక నిట వచ్చితి చెపు, మా
నిక్కము నిర్వహింతు మప్పనియేమున్.
హరి. ఉ. 1 28.

కం. ఏనుఁగులాగు పంపికి, మానిసిఁ చందంబు నీరుమాని
సికి నగుఁ, గాని గుణంబులు గలుగవు
ఉ హం 3 16, ఆం. భా. 2. 106

(క్రింది ప్రయోగమందు "మాన్సి" అను
రూపము కానవచ్చు చున్నది)

సీ హనుమంత మాన్సివంగసము బాలల కిన్నెరల
మోఁతలకు మారు పలుఁకు గవ్వలు ...
ప్రబంధ 155.

2 సం మానుషి, మనుష్య స్త్రీ, స్త్రీ

కం. మనయింట నిచ్చ టచ్చోఁ, టన కెచ్చటనైన
నీబృహన్నల మెలఁగఁ, జనియెడు మానిసి,
భార. విరా 1 254

కం సగవాఁ డంట దేవేంద్రుఁడు, మగువా నీ పతిని
కొలువు మానిసి వంట విన్, దగవుచెడ పిలువఁ
బనుచుట, మగతనమే యిట్టి లంజమాటలు
గలవే. ఉ హరి 1 70.

ఉ. ఈతఁడు నాకు ప్రాణవిభుఁ డీతనికిం బ్రియు
రాల నన్నుము, న్నీతఁడు చూచె నీతనికి నిల్లి
డమానిసి నేను నాకుఁ గా, నీతఁడు వచ్చెఁ
దండ్రి నను నీతని కిచ్చె నటంచు నొక్కమై,
నాతరుణీమణుల్ జగడ మాడిరి మారవికార
చిత్తలై. వి. పు. 5. 151.

3. సేవకుఁడు

కం ము న్నాపని మానుసులం, గ్రన్నన పతి సంఘ
టింపఁగాఁ బనిచిన నం, పన్నంబుగ వాడ
గూర్చిన ... భార. ద్రో. 5. 143.

ఉ. ... ఁసావిభుఁడుం బరకాలుఁ బిల్వఁ డా,
మానిసిఁ బంచె . పం. దు. 5. 62

4. యోధుఁడు.

కం. నీయందు వారియందుం, జేయం గలమానుసుల
విశేషంబుల జీ, త్తాయత్తంబుగఁ జెప్పుము...
భార. ఉద్యో 4. 208.

గీ. మానుసులువోలె నున్నార లేను లేని, తఱి
మహాగుణశాలి నాతనయుఁ గాచి, కొనఁ గడం

గర సింగారమునకుఁ గాక, మఱువులును గైదువులు మీకు మానమునకె

భార. ద్రో 2. 264

విశ. శూరుఁడు, పౌరుషవంతుఁడు.

కం నిను నమ్మి యుండువలనికిఁ, జనక జయద్రథుఁడు నిలిచె సైన్యములో నా,తనిఁ జంపెదు దేనియవ్వా,సినకత్తివి గాక మానిసివె యూహింపన్ భార ద్రో 3 108

జ. మానిసికోఁతి, మానిసితనము, మానిసిదిండి, మానిసిదిండికాఁడు, మానిసిబూతము, మానిసిరౌతు, మానిసిఱేఁడు, మానిసిసింగము.

మానిసికో(క్రో)ఁతి వి. (మానిసి + కోఁతి) మర్కట విశేషము, మనుష్యాకారము గల కోఁతి

గీ గసగసలు వీఁకవిండ్లు సోగచిలుకలును, సింగములు పులిపిల్లలు జింక లేదు,గములు మానిసి కోఁతులు కాఱుపోఁతు, లేడికదుపులు పులిజున్ను పాఁడిపసులు. ప్రబంధ. 135.

గీ. కొచ్చివేఁపులు మానిసిక్రోఁతు లాదియైన వన్నియు ... శుక. 1. 108.

మానిసితనము వి (√మానిసి) 1. పౌరుషము.

వ. గాంధారరాజు లగువృషకుండును నచలుండును సమరథులు మానిసితనంబును మానుసులుం గలవారు ... భార. ఉద్యో. 4. 233.

2. మనుష్యత్వము.

గీ. అకట జాతికిఁ బాసిన యనుఁగుఁజెలికి, నెపఁగె మఱి వేళవేళ మానిసితనంబు ..

వేం. పంచ. 4. 161.

(ఇది రెండర్థములకు నుదాహరణము).

మానిసిదిండి వి. (మానిసి+తిండి) రాక్షసుఁడు. నరభోజి.

చం. మద మఱి పాఱి రాన్నృపులు మానిసిదిండికిఁ గాక భీతితోన్ .. ఉ. హరి. 4. 263.

గీ. పెండ్లికొడుకవు మాకు నీబిసరువాఁడ, గూర్మినందన యొకమౌనిఘోరశాప. వికృతి మానిసిదిండివై యకట దీని, ప్రాణముల కల్గిఁ దలఁచితి పాపబుద్ధి. మనుచ. 5. 4.

కం కొండలయంరున్ జేరుక, పండులు గాయలను నమలి బ్రతికెదు మీకున్, దండులు గూడుక మానిసి, దిండులపై నడువ నెట్టితెం పొదవెనొకో. అచ్చ రా. సుం. 153

మానిసిదిండికాఁడు వి (√మానిసిదిండి) రాక్షసుఁడు, నరభోజి.

గీ తివిరి జేజేలు మానిసి దిండికాండ్ర, దండులును గూడి ప్రాయేలు ద్రచ్చుతఱిని, మేటికామేటిమే యెత్తి మెట్టుక్రింద, నిలిచియుండిన ప్రోడవు నీవె కావె అచ్చ. రా బాల. 152

మానిసిబూతము వి. (√మానిసి) మనుష్య రూపము గల పిశాచము

గీ. మందులాఁడి చెడుగు మానిసి బూతంబు, పిసిఁడి బిచ్చగాండ్ల వెన్నుగుదియ ..

చెన్న. 2. 24.

మానిసిరౌతు వి. (√మానిసి) కుబేరుఁడు నరవాహనుఁడు (శ. ర.).

మానిసిఱేఁడు వి. (మానిసి + ఱేఁడు) రాజు, నరపాలుఁడు.

గీ పెనుతపసిఱేఁడ నీ వడిగినతెఱఁగున, దనరు మానిసిఱేని చందంబు నీకుఁ, దెలియ నెఱిఁగింతు నిఁకఁ బెఱతలఁపు మాని, వినుము.

అచ్చ రా. బాల. 29.

మానిసిసింగము వి. (మానిసి + సింగము) నరసింహమూర్తి.

సీ. మానిసిసింగమై పూని బత్తునివెతల్ తలఁగఁ ద్రోచినవాఁ డితండె కాఁడె ..

అచ్చ. రా. యు. 465.

మాను¹ స. క్రి (త మాన్. క. మాణు.)

1. వదలు, విడుచు.

సీ. అనవుడు వతనితో నతఁడు సుస్నిగ్ధంబులైన సయాహారముల్ మానువాఁడు ...

భార. శాం. 5. 571.

చం. చలమున సింగిణీతరకసంబులఁ గట్టక మానరు.

ఆము. 2. 27.

మ. ... నీమౌనంబు చిత్తంబు న, చ్చినచో

మానుదు గాని నిన్నిపుడు కస్తిం బెట్ట నా
కేటికిన్ ... కాశీ. . 72.

2 విరమించు, చాలించు

కం నాకొడుకుపోటుమాటలు, నీ కేటికిఁ బొసఁగ
నాడనేరవు మౌర్ఖ్యో, ద్రేకమునఁ బలుకుచుం
డుట, మాకు సహింపంగరాదు మానుము
విప్రా .. భార. విరా 5. 255

సీ చూచి వల దన్న మానక సురటి విసరు
దశా 2 129

అ క్రి. 1. క్షీణించు, తగ్గు.

ఆ. అక్కుమారు లరిగి రావల మానని, గాఢ
ధృతిని మౌని కథలు వినుచు .
రాఘవ 2. 15

ఉ అంబుజమిత్రుఁ డంత నపరాంబుధి శేరఁగఁ
బోయె నాత్మబింబం బపు డంతకంతకుఁ గ్రమ
ప్రభవన్నికటత్వతారత,మ్యంబున సంక్రమించు
తదుదంచిత విద్రుమరాగ వీచికై, త్యంబులఁ
బోలె రక్తిమము తద్దయుఁ బూనఁగ వేఁడి
మానఁగన్. కళా 8 7

2. పోవు, నశించు

కం. మితభోజియై వివిక్త, శుచి సావిత్రీజపంబు సేయు
నది యహ, స్థ్సితియు నిశాసీనత్వము మతి
నేమటు కట్టులైన మానునఘంబుల్ .
భార. శాం. 1 317

ఉ ... ఇప్పుడు దీనికి బ్రత్యుపాయముం, జాలఁగ
నెంచి చేయఁ దగుసంశయ మంతయు మాను
నట్లుగన్ ... కళా 2 169

సీ ప్రాణుల భుజించునాతుఁ గ్రౌర్యంబు మాని,
ప్రియము గదిరెడు నీరూపురేఖ చూడ ..
జాహ్నవి 4. 24.

3. ఆగు. నిలిచిపోవు.

కం ఏను వల దన్న వాదము, మానదె ...
భార. అర 4. 229.

మ. సనెకల్ దాఁచినఁ బెండ్లి మానునొకో దుశ్చా
రిత్రమున్ గంటిరే ... కాశీ. 6. 311.

శా. వేనుం డీగతిఁ బాపకర్మములు గావింపంగ నాకి
డునన్, వానల్ గల్గక మానె నారబము లెండం
జొచ్చె ...
వి. పు. 2 107., ఆము. 5. 101

4 కలుగకుండు, పుట్టకుండు.

కం. . అక్కడ రో, గారిష్ట సర్వమాయిక, మారీ
దుర్భిక్షభయము మాను నరేంద్రా
భాగ 10 ఉ. 52

5 సమాప్తమగు, ముగియు.

ఉ తనభార మంతయున్, మాని సుఖంచు
నివ్వసుధ మానుఁ దృతీయయుగంబు
సంతటన్ హరి. పూ 5. 48

మానిపోవు — అణగిపోవు, దాఁగిపోవు.

ఆ పాకశాసనుండు నాకంబు విడిచి యెం, దేని
మానిపోయె మానవేంద్రు, తనయు లమరవు
రముఁ దామ కైకొనియజ్ఞ, భాగములు నిలిం
పపతుల కిక. వి. పు. 6. 162.

జ మానించు, మానుచు, మానుపు, మాన్పించు

మాను2 విశే. 1 మనోహరము.

శా. .. జనుల కర్థాంశుప్రకాశంబుతో, మానై
సాత్యవతేయ దీవనధి జన్మశ్రీ మహాభారతా,
ఖ్యానాఖ్యామృతసూతి యొప్పు నిఖిలాఘ
ధ్వాంత విధ్వంసియై ...
భార. ఆది. 8. 21

ద్వి మాయావి కడిమిమై మడసిన మెచ్చి పూనిన
వేడ్కతోఁ బురుహూతుఁ డిచ్చె, మానైన
యీహోమమాలికఁ దొల్లి యిది నీవు ధరియింపు
మికపిరాజ్య, పదమున కిది నీకుఁ బరఁగు
చిహ్నంబు.
రం. రా. కిష్కిం. 216 పొ. 21 పం.

మ మము రక్షింపుము దేవి నీకరమునన్ మానై
వెలుంగుదు చ, క్రమునన్ ...
మార్క. 6. 128.

సీ నాణెమైన దన విన్నాణెమైనది యన మానైన
దనఁగ లెస్సైన దనఁగ ...

గీ. మంజులంబైన దమటకు మదనదమన ...
ఆ. సం మా న. 54

2. యుక్తము

ఉ. మంచి తనేకయాగములఁ మానుగ దక్షిణ లిచ్చి
విప్రులన్ భా. ఆది. 2. 202

ద్వి. మనుజేశ దనుజుఁ మర్మజ్ఞుఁ డితఁడు, మనదెస
నుండుట మానైనరీతి...
రం రా యు. 01 పా 2 పం

(కొన్ని యెడల విశేషార్థము లేకయే వాక్యాలంకారముగా ప్రయోగింపఁబడును.)

కం. అనవుడు ధృతరాష్ట్రుఁడు దన, మనమున
సంతోష మంది మానుగ వీనుల్, గనినఫల
మునకు నిప్పుడు, వినఁ గంటిని పాండుసుతుల
విద్యాశక్తుల్. భా. ఆది 623

కం. మానుగఁ గించిచ్ఛేషము, లైనమహీరుహము
లందు నతులితకరుణా, మానమతితోడ నాసిత,
భానుఁడు చమదెంచి వృక్షపతి దానగుటన్.
వి. పు. 2. 194.

కం. మానుగ బుతుపర్ణుఁడు భీ, మానుజ్ఞాతుఁ డయి
చొచ్చె నాప్రోలు ... భార. అర. 2 181

3 ఒప్పిదము, మనోజ్ఞత.

కం. ఏనున్ మనుమఁడు దీక్షితు, లైనారము యజ్ఞ
మిచ్చు దళిమంత్రిత మై, మా నోఁదెదు నే
మిచటను బూనిక నెఱపంగవలయుఁ బుత్రులు
మీరల్. భా. రా. బాల 401.

సీ. మానవతి పగ లెల్ల మాయు దీపని పండు
వెన్నెల నగునట్లు వెలఁది నవ్వు ...
కు సం. 8. 6

మాను³ – ప్రమాను వి. శౌ. వృక్షము, చెట్టు.

మ. హరి శౌర్యం బగు రామభూవిభునితీవ్రాజో
పవద్వాహినీ, శరవేగంబున నాత్మమూల బల
ముల్ జాలం దళాడంబరం, బరుగన్ గొమ్మలు
వోవ లావటి నిజామాదుల్ వజీరుల్ భజిం,
తురు వక్రమత్వము, గానలో ముసలిమానుల్ గాని
తర్కింపఁగన్ వసు 1. 44.

సా, మగవాఁడో, మానో. (కరినాత్ముఁ డనుట)

విణ. నిశ్చలము, కదలనిది.

ద్వి. లగ్నమై భక్తికళాయుక్తమై నిమగ్నమై
లీనమై మానౌటఁ జేసి ...
పండితా. దీక్షా. 63 పా.

మానుచు(న్చు) – మానించు, మానుపు

స. క్రి. (√మాను¹) 1 మానునట్లు చేయు, పోఁగొట్టు.

కం. .. భవ, త్సూనునిమతి యతిలోభము, మానిచి
పాండవులఁ దెమ్ము మనుజాధీశా.
భా. ఉద్యో 3, 283

చం. వినుము నిజాస్త్రమంబు లన విశ్రుతమైన గుణద్వ
యంబు మా, తనువులు గాన విశ్వవిదితం బగు
పేర్మి దనర్తు మేము ధ, ర్మనిరతులం దమాన
రుచి మానుతు మర్మముఁ గామమున్ సుఖం,
బను నింతంబు భూతతతిఁ బొందుట లెల్లను
మానికారముల్. హరి. ఉ. 9. 132.

ఉ. అన్నలు నేయురాయిడి భయాతురులై పరు
వెత్తుమౌనులన్, గన్నులఁ జూచె నేనిఁ దను
కంపము మానిచి నానిమిత్త మా, పన్నుల వీరిఁ
బ్రోవుఁడని ప్రార్థన సేయునతండు వారలన్,
బిన్నతనానమండియు విభీషణుఁ డెంత పరోప
కారియో. ఉ. రా. 2. 150.

మ. .. ఈవచ్చును, నమ్రదవీరావళికిన్, భుజావిభవ
విన్యాసంబు గాన్పించి మా, న్పెద గర్వంబు...
భార. విరా. 4. 263.

ద్వి. ఇనకులాధిపు శోక మేత్రోవ మాంతు.
రం. రా. అర. 186 పా. 8 ప.
కాశీ. 4. 89.

2. విరమింపఁజేయు

కం. ... అ, ఘనుఁ జూచి యధమకులుఁ డను, మన
మున శిష్యతతిచదువు మానిచె నంతన్.
పరమ. 2 111.

సీ. అచటినాలవజాతి హాలముఖాత్తవిభూతి నాది
క్షితువుభైక్షమైన మాన్పు... మనుచ. 1. 50.

ఉ నా విని సత్యభామ వదనంబున లేనగ వంకు
రంప నే. మే వచియింపఁ బూను హృదయేశ్వ
రునిం గనుంగొని మానిపి ..
పారి. 4 57, కళా 4. 43.

క్షీణింపఁ జేయు, తగ్గించు

చ వినుము నరేంద్ర విప్రుఁ డలిగెన్ జమదగ్ని
సుతుండు శాప మిచ్చె నమరభర్త వంచనము
నేసె వరం బని కోరె కుంతి మాన్చె నలుక
భీష్ముఁ డర్ధరథుఁ జేసి యడంచెఁ గంచె
మంత్రిరా. ఒనుచిత మాడి శౌరి విధియయ్యె
నసుండనిఁ జంపెఁ గర్ణునిన్
భార. శాం 1 55

గీ. అర్ధచంద్రబాణంబున యాదవేంద్రు,నేసి తోడన
బలుదూపు లేదు వఱపి,యతని వేగంబు మాన్చె
ఉ హరి 8 59

బ్రతుకుమాన్చు — చంపు

ఆ అధిపుఁ డల్ల నవ్వి యర్ధాయఁడక్కసి బ్రతుకు
మాన్చె దివ్యబాణ మేసి కకు 2. 117

మానుపు(న్పు) — **మానుచే** — **మానించే** స. క్రి. (√మాను¹) 1 పోఁగొట్టు, నశింపఁజేయు.

క. ఈనదు లన్నియు నా గంగానదిసరి పూర్వ
జన్మకలుషములెల్లన్, మానుపు నంట సంస్మర
ణస్నానతటస్థానదర్శనస్పర్శములన్ ..
వరాహ 10. 155.

2 నివారించు, అడంచు.

మ జగతీనాథవతంస మానత శిరస్సమ్మోళవన్
నెయ్యభవన్, జగడంబుల్ ప్రియ మొప్ప మాన్పె
డుతటిన్ ... మనుచ 5 93.

మ. . అస్వేదతావృత్తి మాన్పె నవస్వేద
సమృద్ధి బోధకళ మాన్పెన్ మోహవిభ్రాంతి
తోఁచెను గీర్వాణవధూటికిన్ ..
మనుచ 2 33

మానుషము సం విణ (అ. ఈ. అ.) 1 మనుష్య సంబంధ మైనది.

వి అ పుం. (రాశిచక్రమున) 1 మిథునరాశి.

2 తులారాశి 3 కన్యారాశి

(ఈ క్రింది యర్థములయందుఁ దెలుఁగున దే వ్యవహారము కనఁబడుచున్నది)

4. అభిమానము

క .. సాధ్వసమును సిగ్గును మానుష ము ముప్పిరి
గొనఁగన్. నిరం 2 98.

5 గౌరవము

లగప సూనగండి వెంకు తావిఁ జొక్కుఁ జొక్కు
మైనదిక్కు, మాదవతి గయాళిపొత్తు మాను
షంబె దక్కు. వరాహ 3 92

సీ జనులు గాంచిన మానుషము దూలుఁ దన మను
పుయిలోటమున మోము పల్లగింపఁగ.
భార విరా. 2, 70.

6 పరాక్రమము

సీ ప్రాభవంబులు మాలి బాహుశక్తులు దూలి
పాటువారును విధి దూఱువారు, మానుషం
బులు గ్రాఁగి మత్సరంబులు వేఁగి వెచ్చు
వారును మూఁక విచ్చువారు ...
వరాహ 8 47.

కం ఇరువురుసయు మానుషముం,గల రాజులయిండ్ల
గన్నెకలు పుట్టునెడన్, దెలిసిన వరించి.
శుక 3. 525.

మానుషాదుఁడు(త్తు) సం. వి. త్ పుం. రాక్షసుఁడు

సీ .. పరుషకేశ, జాలంబు గాడ్పునఁ దూలంగఁ
గాలోపమానుఁ డై చనుదెంచి మానుషాదుఁడు.
భార. ఆది 6. 201.

మానుషి సం. వి. ఈ. స్త్రీ మనుష్యస్త్రీ, మానిసి.

మానుషుఁడు సం. వి అ పుం. మనుష్యుఁడు.

మానుష్యకము సం. వి అ. న మనుష్యుల సమూహము.

మానే(నె)డు వి. జ్యోతిష్మతి, ఎక్కుడుతీఁగ. (శ. ర)

మానోజ్ఞకము సం. వి. అ. న మనోహరత, ఇంపు, అందము.

మాన్పించు స. క్రి. (√మాను – ఇంచు స్వార్థమున) పోఁగొట్టు.

శా .. వే యేల ధృష్టద్యుమ్నుం డొకరుండ
విద్విషదవష్టంభంబు మాన్పింపడే ...
భా. భీష్మ 2 13

మాన్మథము సం విశే. (అ ఈ అ.) మన్మథ సంబంధమైనది.

మాన్యము సం వి. అ న క్రమ-తులు పన్ను లేక గౌరవార్థము పూజ్యులకు నిచ్చిన భూమి

సీ మాన్యంబు లీయ సమర్థుఁ డొక్కఁడు లేడు
మాన్యముల్ చెఱుప సామంతు లంద, ఱు ...
రామలిం. 4.

శా సాలగ్రామము మున్నుగాఁ గొనఁడు మాన్య
క్షేత్రముల్ పెక్కుచం, దాలం బండు నొకప్పు
డుం దఱుగ దింటం బాడియున్ బంటయున్.
మనుచ. 1. 55.

గీ. అగ్రహారాళి నఖిలమాన్యంబు లొసఁగి ...
భీమ. 1. 41.

మాన్యుఁడు సం. విశే. (అ. ఆ అ.) 1. గౌరవింపఁబడవలసినవాఁడు. 2. గౌరవార్హుఁడు, గౌరవింపదగినవాఁడు

మాపటించు ?

తే అగ్నిహోత్రసమయమందు భోజనవేళ, మధ్య
దివసమందు మాపటించి, సదనమునకు నర్థి చను
దేరఁ దద్వాఛి, శ్రాద్ధ మీయవలయు నతిముద
మున. భాగ. 6 (చి.ని).

మాపతి సం. వి ఇ. పుం. శ్రీపతి, విష్ణువు

మానము సం వి అ. న. కొలుచుట

వి అ పుం త్రాసు, తక్కెడ.

మాపు స క్రి. (√మాయు త మాయుపు)
1. నశింపఁజేయు, లేకుండఁజేయు.

కం ఓపి యతనిరణభారము, వాపెదఁ గౌరవ్యసేన
బడలువడిచి సాటోపతఁ గర్ణునిఁ దునిమెద,
వాపెదఁ గురురాజుదురభిమానము బలమున్.
భార. కర్ణ. 3. 95.

వ ఇట్లు మధుసూదనుం డేయుసాయకంబులు ...
చమత్కారంబులు మాపియు ...
ఉ. హరి 1. 148.

2 బాధించు, పీడించు.

సీ. మల్వాతిలను బ్రజన్ మాపంగ వచ్చును వర్షంబు
గురిపింప వశము గాదు ... రామలిం. 5.

3 మాయఁజేయు, మలినము గావించు.

ఉ. ... నిజతేజము పెంపున నన్యతేజముల్, మాపు
చుఁ గౌస్తుభాంశమున మాఖపువన్నెను తారన్ .
పరమ. 3. 5

వి దే. 1. సాయంకాలము

ఉ మాపటివేళ నీవు వనమధ్యము వెల్వడి వచ్చి
గోష్పద, ప్రాపితధూళిధూసరితభాసురకుంతల
మై సరోరుహో, ద్దీపితమైన నీ మొగము ధీరజ
నోత్తమ మాకు వేడ్కతోఁ, జూపి మనంబులన్
మరునిఁ జూపుదు గాదె ...
భాగ. 10 పూ 47.

మ తరుణీ రేపును మాపు హవ్యములచేతం దృప్తుఁ
డౌవహ్ని .. మనుచ. 2. 65.

సీ. సాయంసమాఖ్య యై చనుచుండు మాపునా.
ఆం. భా. 1. 94.

కం. ఏను జటాయువు నెంతయు, మానసమున మద
ము లొదవ మత్సరముతో, భానుని మనలో
నెవ్వఁడు, మానుగ మును గదియ నోపు మాపటి
లోనన్ భా రా కిష్కిం. 788.

కం మదిఁ దహతహ విడిచి యిఁకన్, ముదమున
సతులారం కొంగు ముడివేసికొనుం,డిదె నేఁటిమా
పటికిఁ గూ, ర్పెద వాలాయముగ నేను బ్రియు
లను మిమ్మున్ ప్రభా 5 85.

2. రేయి, రాత్రి.

ఉ. ... భూమిభృ,న్మౌళికిఁ గేలు మోడ్చి చని
మాపటికొల్వున నావిలాసినుల్ . .
వై జ. 1 121.

కం. ఈమా పేయింతిని నా, కామాతురతెల్లఁదీఱ .
చంద్ర. వి. 1. 82

గీ ఎసఁగుకట్టావిక్రియ నావి రెగయఁ బగటి,
యొండయుఁడు కాఱకుఁడు భూమండలమునఁ,
గొలిచె మాపటఁ బండువెన్నెల చకోర, పోత
వితతికి జాఁపట్టు వోసినట్టు   ఆము. 2 60.

3 మాలిన్యము, ముఱికి.

(వ్యవ) రంగుబట్ట మాపున కాఁగును

(ఈ యర్థమున అనౌ.గా వ్యవహారమందుఁ గన్పట్టుచున్నది.)

4 లేకుండఁ జేయు (చూ మాపుచేయు)

విశ మలినము, ముఱికియైనది.

సీ కురుమాపుదడిమంపుఁగోకలోఁ దొలఁకెడు కంప
మానవితంబకాంతిసొంపు ..
కళా 4 105

సీ. కట్టినవెఱమాపుగడితంపు పుట్టంబు సెన్ను
మీఱెడునారచీర గాఁగ ..
అచ్చ రా. సుం 28

మాపుచేయు స. క్రి. (√మాపు) పోఁగొట్టు, నశింపఁజేయు.

ఆ. తెలుపు మాపుచేసి దిట్టతనంబునఁ, దెలుపు భస్మ
ముగను దేటపఱచు, విధముకన్నఁ బరున
వేదియు లేదురా ...   వేమ. 3. 148.

మాపుడు విశ. (√మాయు) మాసినది, మలినమైనది.

గీ. .... ఒరులు, గట్టి విడిచినవస్త్రంబు గట్టఁగాదు,
మడత మార్చు టొప్పదు కడుమాపుడైన ..
భార. అను 4 107.

మాఖీదము సం. వి. అ. పుం. ఏకముఖరుద్రాక్షము (వై ని.).

మామ వి. (సం. మామకః, త. మామన్, క. మావ) 1. తల్లికిఁ దోడఁబుట్టినవాఁడు, మేనమామ, మాతులుఁడు.

గీ. అనఘ మా మామ శకుని నాకై కడంగి, జూద
మాడెడి నాతోడఁ గాదు నాశ, యీతఁ డోడ్డిన
ధనరాసు లెవ్వియైనఁ, గోఁడిగా నీకు నీ గల
వాఁడ నేను.   భార. సభా. 2. 174.

ఉ శ్రీరుచిరత్వ భూతిమతిజిత్వరశాక్వతి శక్తి
కాంతులన్, దైత సాంభోగముల ధీరధి
యీశ్వరనారసింహుఁ డా,వాజినాథశంకరులా
వారికుమారుల వారితమ్ముఁలన్. వారి యనుం
గుమామలను వారివిరోధులఁ బోలు నిమ్మహిన్.
మనుచ 1. 29.

2 శ్వశురుఁడు

(క) భర్తతండ్రి

కం. ఆ మెఱుఁత నేయుసవినయ, సామకథల మృదుగ
భీరసంభావనలన్, మామయు నత్తయు సంతో,
షామృతమునఁ దేలి రంతరంగముఁ దగన్
భా. ఆ 7 197.

ఉ ... నీదుపట్టి న న్నెంతయుఁ బ్రేమఁ బట్టి
రమియించినయప్పుడె మామ వైతి సీ, యింతటి
నుండి కోడలఁ జుమీ నను ముట్టకు రాజశేఖరా.
సారంగ 2 232.

(చ.) భార్యతండ్రి.

ఉ పారణ చేసె రాజు మధుపర్కముఁ దేనియమామ
భీమధాత్రీరమణుండు మంత్రసముదీరణపూర్వ
ము గాఁగ నీయగన్ ...   నైష. 6 88.

సీ. విను సామి నీతండ్రిపనుపున నీమామ యగు
కుంభకుని యింటి కరుగుదెంచి ...
నీలా. 2. 12.

చం. .. మామగా, రనుటయె కాని మమ్ముఁ గని
నయ్యకు మీకును భేద మున్నదే ..
ఉ. రా. 5. 252.

వ. .. శ్రీమన్మహామండలేశ్వర కులోత్తుంగ్గ చోడ
గొంక్క రాజులమామ దణ్డనా (య) కపణ్డి
నాయకుని గొడ్డు చోడపనాయకు.
ద. శా. 4. 1066.

3 మామక సంజ్ఞకుఁడు, మామవావినాఁడు.

చం. మఱఁది యటంచు బావ యని మామ యటం
చును నల్లుఁ డంచు నం,దఱకును నన్నివావు
లిడి ...   దశా. 2. 366.

జ. మామతనము, మామమామ.

మామకము సం. విణ. (అ. ఆ. అ.) నాసంబంధమైనది

మామకీనము సం. విణ. (అ. ఆ. అ.) నాసంబంధమైనది, మదీయము.

మామకుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. నాసంబంధమైనవాఁడు
2. స్వార్థపరుఁడు, లోభి, అత్యాశ గలవాఁడు
3. వి. అ. పుం. మాతులుఁడు, మేనమామ (మే. పి).

మామతనము వి. (మామ+తనము) శ్వశురత్వము, మామయగుట.

ఉ. భూమితలేంద్ర నీ కిఘడు పుత్త్రిక యై తనరారు
కన్య నీ, కామహితాంశజాత యఖిలప్రపంచము
గన్నప్రపంచుఁబిలన్, మామకు పాణిపీడనసమాచర
ణం బొనర్ప గాన శ్రీమామతనంబు మిక్కిలిగ
మామదికి వగు చున్న దిత్తజిన్
పరమ 3. 93.

మామమామ వి. (మామ + మామ. త. మామ మామ) విష్ణువు (సరస్వతి)

సీ. పారోగిరపునిరాజారి, కూరిమిపట్టి మామమామ
యనుంగు మామగారు, అచ్చ రా. బాల 6.

గీ. మామమామ మన హరి యొప్ప శ్రీమహేశ.
ఆం. దేవ. 7

మామము సం. విణ. (అ ఈ అ) నాసంబంధమైనది, మామకము

మామిడి – మావిడి వి. (త. మామరం) చూతము, మావి (వృ. వి)

చం. అల్లయది కెంపులమేడలతోడి విస్ఫుర,
న్మాకతకుట్టిమస్థలియొ మవ్వపు లేఁజిగురాకు
కెంపుము, మ్మార్గమునఁ దేజరిల్లునెఱమామిడి
మ్రాకులతోడి తోఁటయో ప్రభా. 1. 62.

సీ. చానమామిడి వంటి సంపెంగకును మోము
చక్కఁ జూపవదేమి తక్కువయ్యె ...
ఉ. రా. 6. 38.

సీ. ... మామిడి మామి యనంగ నామ్రమునకు.
ఆం. భా. 145.

మామిడిక్రిందిసోమరి మామిడిచెట్టుక్రింద అపండు రాలి తననోట పడు నని ఆశించి వేచుకొని యుండునట్టి సోమరి.

ద్వి. ఒక పిచారము మాకు నొదవె నీరాజు, సుక
వాసి, పసిపండ చూపుగుజ్జంబు, మామిడి
క్రింది సోమరి మేఁదకుఁడు.
ద్వి. హరిశ్చ. ఉ. 1497 పం.

ఆ. అహిరణ్యకశిపునందు సీమామిడి, క్రిందిసోమ
రెట్లు బొందె యెత్తెఁ, బులికి మేఁకమఱక పుట్టిన
యట్లయ్యె నా. 2. 59.

త్రొక్కుఁడు మామిడికాయ – మామిడికాయలు త్రొక్కి చేసిన యొకవిధ మగుపచ్చడి

క. .. త్రొక్కుఁడు మామిడికాయయు నూరుఁ
బిండు మెచ్చిరలంతుల్
పాంచ. 4. 55.

జ. మామిడిగుత్తులు

మామిడిగుత్తులు వి. బ. (√మామిడి) ధాన్యవిశేషము.

మ. సొరిదిం బేర్చినతీఁగమల్లియలు ఖర్జూరంబులుం
బుష్పమం, జరులు న్మామిడిగుత్తులున్ గుసుమ
ముల్ సంపెంగలున్ బచ్చగ, న్నెరపూఁబాళలు
గల్గి రాజనపుఁగాంతిందారు ము ల్వ్యాపి చే,
లరుదార న్నగుఁ బూవుఁదోఁటల బలాకానీక
దంభంబునన్ ఆము. 1. 66.

మామెన వి. 1. ఉత్పలశారిబ, నల్లసుగంధిపాల (వృ. వి).

సీ. మామెనయును నేలమామెన యటకమామిడి
దూలగోవెల. హంస 4. 10.

గీ. .. మామెన యన నుత్పలశారిబాహ్వయ
మగు భవ. ఆం. భా. 57

2. మామెనకాయలతో పెట్టిన యూరుఁగాయ

కం. వడపిందెయు మామెన మాఁ, గెడుగాయయు
నల్లమున్ మిరియపుఁగాయల్, కడనుండఁగఁ
ద్రొక్కుఁడు మామిడికాయయు నూరుఁబిండ్లు
మెచ్చి రలంతుల్. పాంచా. 4

ఉ ఆరికకూడు పుచ్చవరు గావులవెన్నయు దోసి
గింజనం, బాఁడుపుటాంబురంబు తనిమజ్జిగ సామె
వగుంపుతోడఁ దం,పారఁగఁ ఒట్టి రొట్టెముఁయ
ల్మలుగోలఁ బూని యొడ్లకో, శేరులు వైచి
దున్నుటకు నేఁగిన కొండ్రకు పాలు పట్టి నన్
వేం ప.చ. 637

(ప్రాఁత ప్రతిపా. మాకొనకంపు ముద్రి పా)

మాయ సం వి ఈ స్త్రీ. 1 దంభము

2. వంచన, మోసము

3. గారడివిద్య, మంత్రవిద్య, ఇంద్రజాలము మొ వలనఁ గలిగిన భ్రాంతి

4. యథార్థము కానిరూపము, అసత్యము (సమాసము యొక్క మొదటిపదముగా నుండునపుడు అసత్యము, కల్పితరూపము గలది, యథార్థము గానిది అనునర్థముల నుపయోగింపఁబడును)

(ఉదా.– మాయావచనము – అసత్యవచనము మాయామృగము మొ)

5 కపటోపాయము, రాజకీయతంత్రము

6. (వేదాంత.) అవిద్య

(అవిద్యవలనఁ గలిగిన భ్రాంతిచేత నసత్య మగు జగత్తును సత్యముగాను బ్రహ్మముకంటె భిన్న మైనదిగాను జనులు గ్రహింతురు)

7. (సాంఖ్య.) ప్రధానము, ప్రకృతి

8 బుద్ధునితల్లి యగు మాయాదేవి

9. (శైవమతమున) జీవుని బంధించెడి నాలుగు పాశములలో నొకటి.

10. ఒకానొక పట్టణము, గయ.

11 లక్ష్మి

12 కృప.

13. ఒకానొక విష్ణుశక్తి

14 తెగడ (వ్య. వి.). (వై. ని).

మాయరవి – దయలేని సూర్యుఁడు

కం. మాయరవి యేల క్రుంకఁడొ,కో యను నిట్టిల
తడసెనో ... భార. విరా 2. 312

మాయఁజేయు స. క్రి. (మాయు) నశింపఁజేయు

ఉ చంద్రసూర్యుల ప్రకాశము మాయఁజేయని
కటిం చీఁటిమీఁద మెటిక పిలుచు ..
శుక 2 584.

ఉ. కా నొకమాయఁ జేసి యమృతంబు సురాళికిఁ
బంచిపెట్టఁగా, నే నిఁక మాయఁ జేసి త్రిది
వేశుల నందఱ మాయఁ జేసెదన్ ..
దశా. 2. 883.

మాయఁబాఱు అ. క్రి (మాయు) కాంతి హీన మగుట కున్ముఖ మగు, మాయుట కున్ముఖమగు.

కం తెలతెల నయ్యెను దిక్కులు, పెలపెల మఁడు
గణము మాయఁబాఱెను బతుల్, కలకలనఁ
గూయఁజొచ్చెన్, దులదులఁ దమ్మిమొగ్గలు దమ్మి
తుటుముల వెడలెన్ హంస. 1 165

మాయకాఁడు వి విశే. (మాయ + కాఁడు) మాయావి

సీ . నీవు .

గీ. మానుషంబులు నడపంగ మాయకానిఁ, గాఁగఁ
జెలులు గాంచుట వగ కలిమిపేర్మి, దాని వెలి
పుచ్చు నోపమి వీన నొకటఁ, గాఢ్య పాండు
రత్వంబులు గలుగు ననఘ
భార అను. 4. 365.

మాయదారి వి. విశే. (మాయ + దారి) (సం. మాయాధారీ. మాయావి) మాయకాఁడు; మాయావిని, మాయలాఁడి.

ఉ వచ్చుటయున్ ఫలందముఁడు వారిజనాథుఁడె
మాయదారి యై, యిచ్చటి కేఁగుదెంచె నని
యిచ్చఁ దలంచి నమస్కరింప ...
వరాహ. 9. 44.

గీ నిలిచె జిలిబిలిజడదారి చెలువఁ జేరి, మచ్చు
కప్పెడుదార నమ్మాయదారి ...
కువల. 2 29.

చం హరిహయ కంటకాన్వయుల యావహావైఖరి
కెల్ల యైనక,ల్లరి మదిరీతి మేను కుటిలమ్ముగఁ
ద్రిమ్మరు మాయదారి మం.దర యనుజంత ...
చం. రా. 4. 18.
ఆం భా. 2 266.

మాయపోతు వి. విశే. (మాయ + పోతు – మాయము + పోతు శ. ర.). మాయలమారి (శ. ర.).

మాయము విశే. (సం. మాయా, క మాయవు

1. అదృశ్యము, కానరానిది.

ఆ. మడుగుసొచ్చి మునిఁగి మాయమై పోయిన,
నదృశాత్ముఁ డగుచు వనవిభుఁడు ..
భార అర 4 330

శా ... ఇతఁ డెవ్వాఁ డొక్కొ నేత్రోత్సవ . బై
డాయం జనుదెంచె నంతటను మాయం
బయ్యె . నైష 3 32

కం. ఉఱికిన నడుమనె తల దెగ, నఱికినఁ బులి
మాయమైన నభమున సుర లత్తఱి మెచ్చి
పుష్పవర్షము, తఱచుగఁ గురియించి రభయ
దాయకు మీఁదన్. ద్వా 10 57

2 మోసపుచ్చునది, వంచకము

కం మాయపుఁ జీకటి విరియుఁడుఁ, దోయజ
మిత్త్రుండు మగుడఁ దోఁచెఁ బ్రజకుఁ గో,
పాయత్తులై బలంబులుఁ, జేయంగలవారు
గడఁగి శితబాణములన్.
భార. ద్రో. 4. 624

కం. మాయఁ బ్రకటించుచును వెడ, మాయపు మం
త్రములు రిత్త మంత్రించుచు భూ, నాయకనం
దన గనుఁగొను, మా యామదిరాక్షి నీమదా
లస యగునే. మార్క 2. 91

3. కృత్రిమము, తెచ్చి పెట్టుకొన్నది

చం. మదవతి ... చెంబుతో, నుదకముఁ గొంచు
ధూర్తమణి యుండెడిచోటికి నేఁగి మాయపు,
న్నిదుర వహించి యున్నయతనిం గరసంజ్ఞల
లేపి యిట్లనున్. శుక. 2 525.

4 చెడిపోవునది, నశించునది

కం. కానియటు లుండి నెఱిఁబడు, నైన తెఱఁగు
దోఁచి మాయ మగు నిబ్భంగిన్, మానసమున
కుబ్బు వగయుఁ, దే నోపం బనులు బుధుఁడు
దేలఁడు రెంటన్. భార. శాం 2. 28.

సీ. అనురక్తి నినుఁ గూడి మనఁ గంటి మంటి నే
ననురతిమనువు మాయంబు గాఁగ ..
కు. సం. 5. 552.

గీ. అస్త్రశిక్షయు నేర్పంగి నఱిగిపోయె, మాయ-
లన్నియు నెచ్చోట మాయ మయ్యె ..
భా రా. యు 1390.

చం అడ రెడుచిచ్చుఁ జొచ్చుతఱి నాదట నూరక
చూచు నాఁటిని, లక్కడయును గానఁ ద్రోచి చిర
కాలము దాశినబెట్టిదంబు నా, యెడఁ గని వంత
లన్ విసివి యీతని కెక్కడి మోహ మంచు-
ని,ప్పుడమి నడంగి మాయమయి పోయితి వే మె
పతివ్రతామణీ ఉ రా 8 99

5 వంచనాసాధనము, మాయోపాయము

కం ఈవెడమాయము లేఁటికి, దేవీ యొనరించెదిట్టు
దీనికి నెడగా, నీ వొకటి యొద్ది చూపినఁ,
బోవఁగనిత్తునె విరోధిఁ బోరిగొన కెట్లున్.
హరి. ఉ. 8. 201.

గీ. మాయములు పన్ని యాలీల మహిపు బ్రోలఁ,
జాల నిడి పేల నరిగిరి ప్రాణసఖులు ...
కృ. శకుం. 3. 33.

మాయపుఁబుర్వు – ఘాతుకక్రిమి, నశింపఁజేయు క్రిమి.

కం నాయిష్టవనిత బ్రమింగిన, మాయపుఁబుర్వు లివి
వీని మడియింతు మునీంద్రా యరుగుము నీ
వనుటయు, నాయన యత్యంతదుఃఖితాత్ముం
డగుచున్. భార అర 4. 334.

సా. కుంచెన్న కూడఁబెట్టిన మంచెన్న మాయంబు
చేయును (పెద్దల కష్టార్జిత మగుసొమ్మును వమ్ము
చేయునప్పు డీ లోకోక్తిని వాడుదురు).

కం. ఇంచుకయు నే వ్యయింపక, సంచితముగ
ధనము విభుఁడు సాముల కొనఁగెన్, "గుం
చెన్న కూడఁ బెట్టఁగ, మంచెన మాయంబు చేసె-
మర్త్యా దలరన్. రుక్మాం 4. 104.

జః మటుమాయ, మటుమాయతనము, మటుమాయ-
లబండి, మటుమాయలాఁడి, మటుమాయలాఁడు.

మాయల చెంచురాయఁడు మి. వి (√మాయ) ఈశ్వరుఁడు, శివుఁడు

కం ఒకతలమానిసి లేఁ డిం, టికి మాయఁ చెంచు
రాయనికి నని వెనకయ్యకు నాతనివెనకయ్య
కుఁ, దుకతుకఁ బుట్టించి నవ్వుదురు మన
చెంచుల్. చంద్రా 2. 56.

మాయలబెల్లి మి విఱ. (√మాయ) మాయలు గలది.

సీ. తచ్చనగొండి పోతరకత్తె కల్లరి పల్లింత
మాయలబెల్లి కటికి .. చెన్న 2 84

మాయలమారి మి. విఱ. (√మాయ త. మాయ మాఱి) మాయలు గలవాఁడు మాయావి, మాయావిని, మాయలాఁడి.

ఉ ... సుఖో, పాయత నున్నవాఁడు శ్రుతిపారము
సేయుచుఁ దోఁటలోననే, మాయయగా రటంచు
నల మాయలమారి చనెం దటాలునన్.
వైజ 4. 16.

మాయలమెకము మి వి.(మాయలు + మెకము) మాయామృగము.

కం. మాయలమెకంబు నేసిన, మాయన వన్నెలుఁగ
వలయు నటకాదె నరుం, డేయకమును గిటిఁ
బొరిగొను నాయకుఁ డావెన్క మీరె న
న్నెలుఁగుటకున్. రా వి 3. 47.

మాయలాఁడి మి విఱ (మాయలు + ఆఁడి, త మాయైయాడి క. మాయలాడి) మాయలు గల ఆఁడుది

దండకము. ... గుణం బేఁటికే మాయలాఁడీ
విభుండైనఁ బోఁడే నిమగ్నుండు గాఁడే ..
భోగినీదండకము 9 పా

మాయలాఁడు మి విఱ. (√మాయ త మాయై యాడి) మాయావంతుఁడు మాయలమారి.

సీ, ... సహదేవుఁ బలుకన మర్దించి మందల విడు
వఁడే మాయలాని ...
గీ మేటిమగనిఘటోత్కచుఁ గీటడఁపఁడె
భార. కర్ణ. 1 42

సీ . మాయలాఁ డని తిట్టె మంజుఘోష.
మమచ 1. 42

కం. అనుడు దరహాసరసమునఁ. దనవదనజద్వి
ఘుండు తారుణ్యము గై, కొన మందాందోళన
మే,కనమున శిర మమర మాయలాఁ డిట్లని
యెన్ . పాండు 5. 209.
భా రా. యు. 1718., ఆం. భా. 2. 256.

మాయసాగు మి వ క్రి. (మాయ + సాఁగు) మాయచేయు

గీ సీనియోగులు సీమలో లేనిసుద్దులం గదిసి
మాయసాగి రనంగ వలదు, మా టొకటి సేఁ
తొకటి గా ద దేఁటి కిఁక, నాఁటినాఁటికిఁ దెలి
యుఁగా నసతలోన. రా వి 5. 41.

మాయాకారుఁడు నం. వి. అ పుం. గారడివాఁడు.

మాయాచణుఁడు నం విఱ (అ ఆ అ.) 1. గారడి చేయుటకుఁ బ్రసిద్ధుఁడు, 2 మోసపుచ్చువాఁడు, దగాచేయువాఁడు

మాయాజీవి నం వి న్ పుం గారడివాఁడు.

మాయాదము నం. వి. అ. పుం మొసలి, మకరము (త్రి. ని.).

మాయాదేవి నం. వి. ఈ. స్త్రీ. బుద్ధునితల్లి.

మాయాధరుఁడు నం. విఱ (అ ఆ. అ.) మోసగాఁడు, మోసము చేయువాఁడు.

మాయాఫలము నం. వి అ న. మాచికాయ.

మాయాయంత్రము నం. వి. అ న మంత్రశాస్త్రప్రకారము వేసిన యంత్రము.

మాయావంతుఁడు నం. విఱ. (త్. వతీ. త్) 1 మోసము చేయువాఁడు, వంచకుఁడు. 2 ఇంద్రజాలవిద్యయందు నేర్పరి, ఇంద్రజాలవిద్య నుపయోగించువాఁడు

వి త్ పుం కంసుఁడు.

మాయావతి నం. వి. ఈ. స్త్రీ. ప్రద్యుమ్నుని భార్య.

మాయావి నం. విఱ. (న్. నీ. న్.) మోసము చేయువాఁడు, మోసపుచ్చువాఁడు, యుక్తి వన్నువాఁడు.

వి. న్. పుం. 1. ఇంద్రజాలికుఁడు, గారడివాఁడు 2. పిల్లి (శా. ని.) 3. మాచికాయ.

మాయావిదుఁడు సం. విణ. (ద్) - మాయ నెఱిఁగినవాఁడు

1 మోసము చేయుటయందు నేర్పరి. 2 ఇంద్రజాలవిద్యయందు నేర్పరి

మాయి సం. వి. న్. పుం. 1 గారడివాఁడు 2 బ్రహ్మ 3. కాముఁడు, మన్మథుఁడు. 4 అగ్ని 5 శివుఁడు

విణ (న్. నీ. న్.) మాయావి

మాయించు స. క్రి. (√మాయు) 1. చంపు, సంహరించు

కం. ఆయుధము విడిచి యుండఁగ, సాయకగుణ
మీరు సూడఁ జంపినకష్టో, పాయుని దృష్టద్యు
మ్నుని, మాయించియ కాని తొడిన మఖు వే
నూడ్చన్. భార. కర్ణ. 2 150

సీ. ఈతేరఁ గాదె మాయించె సుత్రాముఁడు పాక
దైతేయు నిర్భరసహాయు ...
హరి. 7 154

కం మాయావి వీఁడు దుర్మతి, మాయఁడు సంగ
రముల దమర్త్యుల గెలుచున్, మాయికరణ
మున వీనిన్, మాయింపుము మోహనాది
మాయలచేతన్. భాగ. 10 ఉ 14.

2. నశింపఁజేయు. అడఁచు.

ఉ. ...మాన్వి ప్రమోయించుట గర్జచందముగ నేచి
విరోధవవానలంబు మాయించు శితాస్త్రవర్ష
మున నిట్టిది భీష్మమహాభ్రము ..
భార. భీష్మ. 1 52.

శా. ఆరాజన్యుఁ డుదగ్రుడై పొదివి సింహవ్యాఘ్ర
భల్లూక భూ, దాంతతాదికదుష్టసత్త్వ సతతోత్థా
నంబు చాపస్ఫురన్నారాచ ప్రముఖాంబకంబుల
జడిన్ మాయించుచున్ గ్రక్కునన్, ఘోరా
రణ్యపదాశ్రమంబులఁ బరిశోభంబు మాన్పెన్
గృపన్. కృ. శకుం 1. 62.

క. వంచనయును మాయయు మా, యించి పరా
క్రాంతి నయ్యుమేశాస్త్రమునం, గ్రించఱ నంత
కుష్ఠం కేఁ, గించితిఁ బౌలోమకాలకేయాసురు
లన్. భార. అర. 4. 86

క. చెయించుఁ జెవులపండువు, మాయించు నఘౌఘ
నిట్టిమితి మఱి గలఁదే .. భాగ. 1. 134.

3. మాపు, కాంతిహీనము చేయు

శా. . ఆరి, త్వద్దానస్థిర కీర్తితారకములన్
మాయించు చేతత్ప్రతా, పాదిత్యుండు
వెలుంగు ... నైష. 5. 133.

సీ. చిఱునవ్వు వెలయించి చెలువయనవెన్నెలల్
మాయించు మిప్పుడు మచ్చకంటి . .
బిల్హ. 2. 137

సీ. నీలధారాదిస నిర్మలకాంతుల గడియలో
మాయించుఁ గలికివేణి హంస 5. 210.

మాయికుఁడు సం. వి. అ. పుం. ఇంద్రజాలికుఁడు .(వై. ని.)

మాయు అ. క్రి. (త. మాయ్.) 1 కాంతిహీనమగు, తిరోహితమగు.

కం. మాసె నభోమణి నక్కలు, గూసెం గలయంగ
దెసలకుం బలుసాయల్. నేసెం బలుమొయిళు
లడర ... భార. విరా. 4 86.

గీ కరము భానుబింబము మాయఁ గప్పె నభము,
నంబకములరాగమునఁ బెం, పారుచూడ్కిఁ
బ్రతిపటుఁడు సూచి నరుఁ డింక ప్రమ్మగ్గకెట్టుఁ
బూన్కి విడఁడని సంరంభమును వహింప.
రాఘవ. 4 176.

2. మలినమగు, మాఁగుడువాఱు

కం మాసినచందముఁ దనుఁ గని రోసినడెందంబుఁ
గలతరుణి సెఱుఁగఁడ బి, ట్టేసినమదనునిచే
ధృతి వాసినబెగ డొందు సింహబలుఁ డట్టె
యెన్. భార. విరా. 2. 82.

ఉ మాసినదీర్ఘవేణి కుఱుమాసినచేలచెఱంగు · గలం
క్రియా, వాసముగానిమేను వసివాఁడినముద్దు
మొగంబు గాంచి ... శుక. 1. 125.

కం. తల మాసిన నొలు మాసిన, వలువలు మాసినను
బ్రాణవల్లభుసైనన్, గులకాంతలైన రోయరె,
తిలకింపఁగ భూమిలోన దిటముగ సుమతీ
సు. శ 56

సీ. మానవతి పగలెల్ల మాయు దీపని పండు
వెన్నెల నగునట్లు వెలఁది నవ్వు ...
కు సం 8. 6.

గీ. భ్రమరగీతిః మాయ విపంచి మీటఁ,దాన శ్రుతిఁ
గూడి మిగులఁ దద్రక్తి పెంచ్చ, వే నివారించి
లేచి దైవికము నెదుట, యుక్తులు ఫలింప
ననుమ ఖిట్టూర్చు నవ్వు ఆము. 5. 147

చం. చీకటులు గొబ్బున మాసె మరుండు తుంట
విల్, బలువడి నెక్కుఁ దీసె ..
నీలా 2 44

3. చచ్చు

కం మాయావి వీఁడు దుర్మతి, మాయఁడు సంగర
ముఁ దమర్త్యుల గెలుచున్ ...
భాగ 10 ఉ. 14

కం మాయారణమున దివిజుల, మాయఁగఁ జేయు
టకు నైకమత్యము మెరయన్ .
శశాం 5. 41.

4 క్షీణించు, తగ్గు

సీ. జపములు గాయత్రిసహితంబుగా మాసె
వేదంబు పేరును వినఁగలేద ..
హరి పూ 1. 100

సీ. మనసుఁ గామక్రోధమదలోభముల కిచ్చి సడ
లింతు రన్వయాచారసరణి, నన్వయాచారంబు
లట్లు మాసి చనంగ వర్తింతు రన్యాయవర్తన
మున. భీమ 5. 173.

(మాసిచను — చెడిపోవు)

ఉ . అశ్వమే, ధీయహయంబు మారుతగతిన్
బహుదేశములం దరించుచున్, మాయనివేడుకన్
యువతిమండలమున్ గదిసెన్ సమున్నతిన్
జై. భా 5. 105.

5. మఱువఁబడు, విస్మృతమగు

సీ రాజాశ్రయమునకు రాకపోకలు సేయు, మాసి
న చదువులు మఱలఁ జదువు
పాండు 3 43.

6. నశించు

సీ. మాసె నఘస్ఫూర్తి మనుభూముఁ దనరె నెల
మూఁడువానలు నిండఁ గురిసె
మారుచ 1 34.

సి కను మాయఁ జని సీతఁ జెనకు కాకాసురుకు
మాయఁగాఁ జాటు కొనినచోటు ...
సా. క. 1 9.

7 దరిద్రుఁడగు, ధనహీనుఁడగు

(వ్యవ) పాపము అతఁడు వ్యాపారము చేసి మాసి
పోయెను.

జ మాపు, మాపుచేయు, మాపుడు, మాయఁజేయు,
మాయఁజాలు, మాయించు, మాసి, మాసిక,

మాయుకము సం వి అ పుం గజవిశేషము.
(వల్లనిశరీరము వల్లనినాలుకయు కుఱుచదేహ
మును అల్పములైన గర్ణవాలమేహనములను దీర్ఘ
మగుతొండమును కృశమగుగ్రీవయును దుర్గంధ
మును గలది. ఇది సేనాపతికిని రాష్ట్రమునకును
నాశము గలుగఁ జేయును.) (శ ర)

మాయురె — మాయురే అవ్య 1. ప్రశంసార్థకము.

కం మాయురె హరిహరివరద య, మేయగుణా
యనుచు నాత్మ మెచ్చి ..
భాగ. 10 ఉ 860.

2. సంతాపార్థకము

ఉ. మాయలు మాయ మైనఁ గని మాయురె యం
చను శోషకాఖ్య మౌ, వాయువు నంపఁగా ...
దశా 4. 214.

మాయురే — మాయురె మాయొరె, అవ్య. 1. ఆశ్చ
ర్యార్థకము.

చం. పురుషమహీజ మయ్యెగురుఁబోఁడి పయంట
చెఱఁగు పట్టి త, ద్గురుకుచముల్ బయల్
పడఁగఁ ద్రోఁచె నచేతన మయ్యు మాయురే.
కవిరా. 4. 76.

గీ మాయురే భూరిమహనీయమణి కాయ, హాటక
విశంకటనివాటపాటవంబు, అని మనంబున
వెఱఁ గంది హర్ష మంది, రఘునృపకుమార
వరు హజారమునఁ జేరి ఇందు. 2 118

2 ప్రశంసార్థకము

ద్వి వేయ భంగుల సావేశంబు దాల్చి, మాయురే
యని పలుమాఱును మెచ్చి ...
ద్వి. హరిశ్చ. పూ 976 పం.

సీ మాయురే స్వామి చాగు భళా యటంచు,
మాగధులు చేరి సముఖంబు వేగ విప్ప, నలువు
మీఱంగ నిజవాహనంబు డిగ్గి ...
ప్రబంధ. 79.

3. సంతాపార్థకము

ద్వి. మాయురే కౌశికుమాయఁ గాఁబోలు,...
పనిగొని బహుమహోత్పాతంబు లొదవె...
ద్వి. హరిశ్చ. పూ. 1122 పం

ద్వి. హా యని యెలుఁ గెత్తి యఱచి హానాథ,
మాయజూదం బింతమట్టుకుఁ దెచ్చి, మాయత్రో
వలఁ జూపె మాయురే నాథ ...
ద్వి నల 4 158 పం.

మాయువు సం. వి ఉ. పుం. పిత్తము.

మాయూరము సం. విణ. (అ. ఈ. అ) మయూర సంబంధమైనది, నెమిలిసంబంధమైనది.
వి అ న మయూరముల సమూహము

మాయూరి సం వి. ఈ. స్త్రీ. 1. అజమోద, ఒక జాతి యోమము (వృ వి.). 2 మృదంగాది వాదనమునందు వ్రేళ్ళ యొక్క ఒకవిధ మగు వ్యాపారము (వై. ని.)

మాయొరె – మాయురే అవ్య ప్రశంసార్థకము

మ. అరెరే దాంతి బళారె శాంతి గుణ మయ్యారే
ప్రసాదంబు మా, యొరె దాక్షిణ్యము బాపురే
తెలివి మే లెంతేతపం బౌర యా,దర మాహా
మహిమం బహో కలితమేధాశక్తి మజ్ఝారె
సత్కారుణ్యాలోకన మంచు నాత్మ ముని
రాట్కంఠీరవున్ మెచ్చుచున్.
చంద్రా. 3. 125.

మాయ్యము సం వి అ న త్రాసు, మూర, తూము లోనగు మానము (శ ర)

మారకము సం వి అ పుం. అంటుకొనెడి పెద్ద వ్యాధి 2 డేగ, శ్యేనము

మారకమ్మ వి. ఒకానొక దేవత.

ఆ. వారకాంత లెల్ల వలచి యేతెంతురా, పొందుఁ
జేసి ధనము పుచ్చుకొఱకు, మారకమ్మ చొచ్చి
మఱి యిల్లు వెళ్లురా .
వేమ. 2. 176.

గీ మారకమ్మపులి యచట మఱియుమన్న, పెద్ద
మోములు పెంచినపిల్ల యొక్కొ, యనఁగ
వాలు మృగంబుల కదియ యెపుడు, నాటపట్టు
గుజాడలు తేటపడఁగ. ద్వా 8 15.

మారకుఁడు సం విణ (అ రికా అ.). చంపెడివాఁడు, నశింపఁజేయువాఁడు
వి అ పుం. మన్మథుఁడు, మరుఁడు.

మారజిత్తు సం. వి. త్. పుం (మన్మథుని జయించినవాఁడు)
1. శివుఁడు 2. బుద్ధుఁడు.

మారణము సం. వి. అ న. 1 చంపుట, నశింపఁజేయుట. 2. శత్రువును నశింపజేయుటకై చేయఁబడిన మంత్రశాస్త్రకర్మ, ఆభిచారిక కర్మ. 3. ఒక దినుసు విషము.

మారము సం. వి అ. పుం 1. చంపుట, నశింపఁజేయుట 2. విఘాతము, విఘ్నము. 3 కామవికారము, మన్మథ వికారము 4 ఉమ్మెత్తచెట్టు. 5. మృత్యువు, చావు.

మారరిపువు సం. వి. ఉ. పుం శివుఁడు.

మారవము సం. విణ (అ.ఈ.అ.) మరుదేశసంబంధమైనది.

మారాటము – మాఱాటము (శ. ర.).

మారాము వి. పెంకెపట్టు.
(వ్యావ.) ఆ పిల్లవాఁడు చాల మారాము చేయుచున్నాఁడు

మారాముళ్లు వి. బ. మర్మములు, తంటాలు, చిక్కులు

క. ఓ రామచిలుక మా కీ, మారాముళ్లు తెలియు మగవారమె నీ. దాఁచెఁ బలుపోకలంగడి, దేలన్ శుక. 2 60

(ముద్రి పా "మారాములు తెలియుటకును" శ. పా) మారాముడ్లు (వ్రా పా)

మారి¹ వి (సం మారీ) మృత్యుదేవత.

వ. మారి మసఁగిన తెఱంగునం బారిసమరి యొక్కఁడం దానయై యొక్కొక్క మెఱుం గుటమ్మునఁ బెక్కండ్ర నుక్కడించి ...
అచ్చ రా. యు 364.

సీ. మనకీచకుల కెల్ల మారి యై పుట్టినసుదతి వోయెడు నని చూచువారు . .
భార విరా 3. 66

గీ. ఊరు పాడైనఁ గోవుల యాళ్ల కుటికి, మెసవ దొరకొంటఁ బ్రజ మారి మసఁగినట్లు, తీఱఁ గతిపయ దినముల దేశ మెల్ల, మల్లెవట్టినచేని క్రమంబు గాఁగ
మనుచ. 5. 26, భార. ద్రో. 1. 141.

జ. మారి మసఁగు.

మారి² అవ. తాచ్ఛీల్యార్థమున వచ్చు నొకానొక ప్రత్యయము

ఉ. ... నీ కొడుకు మూఢత మానవ వేల వాఁడు రో, తొత్తులమారి యై గృహము ద్రొక్కక యొక్కొకదాని పూనికన్, గుత్తకు నంచు నుంచుకొని కోకలు రూకలు లోకనీయఁగన్.
నిరం. 2. 48.

గీ. అతఁడు దాని నెగాదిగ నరసి చూచి, దుడ్డె గట్టిద పని లేక తొత్తుఁ దానె, పిలిచె నిది పాట్ల మారి గావలె నటంచుఁ, జేరి తనపేరు పురిపేరు చెప్పి నిలిచె. హంస 5. 69.

మారి సం. వి. ఈ. స్త్రీ. 1. అంటుకొనెడి ఒకానొక చెడ్డవ్యాధి, మసూరికా రోగము. 2. చంపుట. 3 దుర్గాశక్తి భేదము.

మారిచము సం విణ. (అ ఈ అ) మిరియములతోఁ జేయఁబడినది.

మారితము సం విణ (అ ఆ అ) నశింపఁ జేయఁబడినది

మారిమసఁగు అ క్రి. (మారి + మసఁగు) మిక్కిలి విజృంభించు, మిగులఁ జెలరేఁగు.

గీ. కాలపక్వంబు లైన లోకములఁ జముఁడు, బారి సమరెడు చాడ్పున మారిమసఁగి, యుగ్రరూపుఁ డై శౌర్య సమగ్రబాహు, సంపద ద్దాముఁ డగు క్రీడి సంపె రిపుల భార విరా 5 59.

క. ఈరీతి నెదుర లేక కు, మారక లుగ్రాహవమున మారిమసఁగుచో, వీరంబు విడిచిపాఱె సు, రారాతిబలంబు లెల్ల హాహా యనుచున్.
వరాహ. 11 102.

గీ. దుర్ముఖు నిశితాస్త్రంబున ద్రుంచె నిట్లు, మారి మసఁగి దైత్యుల బారిసమరె . .
మార్కం 6. 103.

స. క్రి సంహరించు, చంపు

క. వల్లియలు ద్రెంచుకొని బల, మెల్లను బెల్లగిలఁ జొచ్చి యెంతయు వలుకన్, గెల్లువడి సురభి హుంకృతి, మల్లడిగొనఁ బ్రజల మారిమసఁగం దొడఁగెన్. పద్మ. 7. 238.

గీ. ఉత్తమౌజు యుధామన్యు నుర్విఁ గూల్చి, మఱియుఁ దక్కినశూరుల మారిమసఁగి ...
చిత్రభా. 8. 81.

మారిషము సం వి. అ. పుం. తోఁటకూర (వృ.వి.).

మారిషుఁడు సం. వి. అ. పుం. గౌరవము గల మనుష్యుఁడు.

(నాట్యోక్తియందు సూత్రధారుఁడు ప్రధాన నటునిఁ బిలుచునపుడు గౌరవపద్ధతిని సంబోధింప నుపయుక్త మగుపదము.)

మారీచము సం. విణ. (అ. ఈ. అ.) మిరియముల సంబంధమైనది.

వి. అ. పుం. 1. పెద్ద యేనుఁగు, గజరాజము. కక్కోలకము (వృ. వి.) (మే. ని.).

మారీచి సం వి ఈ స్త్రీ శాక్యముని యొక్క తల్లి (త్రి ని)

మారీచుఁడు సం. వి అ. పుం 1. బంగరులేడి రూపమున రాముని మోసపుచ్చిన రావణ భృత్యుఁడైన రాక్షసుడు, తాటకాసుందుల తనయుఁడు. 2 కశ్యపుఁడను ఋషి. 3 ఋత్విక్కు, యజ్ఞ పురోహితుఁడు.

మారు¹ స క్రి (హిం. మార్) కొట్టు. ప్రహరించు

చ. విరహుల మారుమారు ఘనవీరబలం బని పొం
దకుఁడ, ల్దఱుగుఁ దమాకుమారు వడిదాలని
రాగవియోగజాతకా, తరగుణదాత్ర మన్మథ
పతాకని తేఁట్ల వదల్చి కమ్మదా, మరలఁ
గదల్చి వారిచరమండలిసొంపు వదల్చి రంగ
నల్. వేం పంచ. 4. 150.

గీ మారు నిను శంకరుఁడు పలుమారు మారు,
పలసి క్రమ్మర బ్రతికించఁ దలఁచె నకట,
యట్టి యవివేకమునఁ జామీ గట్టు బట్టి, చెట్టు
జట గట్టి భైక్షంబు బట్టఁ గడఁగె
కృష్ణ 4 90.

సీ కొనె మారెఁ జదిపె నాఁగను గొట్టె నని
తోఁచు ...
ఆం. భా 3. 132., వైజ. 4 65

మారు² వి. (క. త. మోర్) మజ్జిగ, తక్రము (గ్రా).

సా. మఱచిపోయి మజ్జిగలో మారుబొట్టు వేసినారు

మారుంగము సం వి. అ. పుం. మసృణత్వము (వై ని).

మారుండము సం వి అ. పుం 1. పాఁపగ్రుడ్డు 2 ఆవుపేడ, గోమయము. 3. బాట, మార్గము 4 గోమయముతో నిండినచోటు

మారుఁడు సం. వి. అ. పుం. కామదేవుడు, మన్మథుఁడు

మారు(ఱు)గాళ్లు వి కృత్రిమ పాదములు.
చెన్న 2 20.

మారుతము సం విశే. (అ. ఈ. అ) 1. మరుత్తుల సంబంధమైనది 2 గాలిసంబంధమైనది, వాయుసంబంధమైనది.

వి. అ. పుం. 1. గాలి, వాయువు 2 శరీరము యొక్క ప్రధానరసము లగు వాతపైత్యశ్లేష్మములలో నొకటి యగువాతము. 3. స్వాతి నక్షత్రము

మారుతవ్రతము సం వి అ న వాయువువలె నంతటను జొచ్చుట వాయు వంతటను బ్రవేశించు నటుల రాజు చారులమూలమున నంతటను జొచ్చుట యనెడి రాజధర్మము

మారుతసుతుఁడు సం. వి అ. పుం. 1. హనుమంతుఁడు. 2 భీముఁడు

మారుతాశనము సం. వి అ. పుం. గాలిమేపరి, పాము.

మారుతి సం. వి. ఇ. పుం 1. హనుమంతుఁడు 2. భీముఁడు.

మారుపు వి మత్స్యవిశేషము, ఒకజాతి చేఁప.

సీ. కొఱ్ఱమీలను దండ్రికొలువులెంకల కిచ్చె వాలు
గలను సంగడీల కిచ్చెఁ, బాఁపరలను బిన్నపడ
వాళ్లకును నిచ్చె మారుపులను జన్వు వారి కిచ్చె
ద్వా. 1 240.

మారువము వి మత్స్యవిశేషము, ఒకజాతిచేఁప.

ఉ వల్లికతట్ట మారువము వాలుగ బేడిస కొఱ్ఱ
మీను పెన్, జెల్లయు పక్కె పారయును నీచును
మచ్చ్యఁగి బొమ్మిడాయముల్,... రొయ్య పర
కారెగఁ జేఁపలఁ బట్టి బెట్టుగన్.
ప్రబంధ. 195.

మారువా వి. రాగవిశేషము, ఒకానొక రాగము.

భైరవి నాట తోడి సిరిపాళి దిశాదిశి దేశి
మారువా. గౌర బిలాహరి లలితకన్నడ గౌళ
ముఖారి దేవగాం, ధారి వరాళి కన్నడ ధనాసిరి
ఘూర్జరి పూరి బేగడా, యారభి రామఖల్లి

మొదలై తగురాగము లింపు మీఱఁగన్.
చెన్న 2 286

మారువాడి వి. ఒకానొకజాతి, మార్వాడ దేశీయుఁడు

సీ. ఆఁడుబిడ్డను కాపి యల్లుఁడు పింజారి మఱఁ
దలు కోడలు మారువాడి ... వేణు. 69

మారువెల్లి వి. తృణవిశేషము, ఒకజాతిగడ్డి మొక్క.

గీ. వేరు తొణ్ణంగి తొండును మారువెల్లి, తొప్ప
రంట్రింత యెద్దుకొ ముత్రప్పగడ్డి
హంస 5 47

చం. పొని కెడ పేరి తోఁణఁగియుఁ బొత్తర మ్లావ
మారువెల్లియున్ .. ప్రబంధ 200

మారె(రే)డు వి. పొ. అనొ. బిల్వవృక్షము

కం. మారెడు మోదుగు విప్రుఁడు, భూరమణుఁడు
వటము ఖదిరమును వైశ్యుఁడు పెం, పారఁగ
రావియు మేడియు గౌరవమున దండములుగఁ
గైకొనవలయున్. విజ్ఞా. 1. 21.

సీ. ... ఇన్నూఱు యోజనములనిడుపు యోజన
శతంబు, వెడలుపు గలుగుమారెడుతోఁట విల
సిల్లు శ్రీవనం బనఁగఁ బ్రసిద్ధ మగుచు ...
వరాహ 10. 125.

రగడ. మారేటికిఁ బలుమాఱేటికిఁ జన, గోరంట
ల కొనగోరంటవె నన ...
యయా. 4 66.

రగడ మారేడుపంటికై మగువ కడుగోరెల, చేర
రాఁగదె యుప్పచెంత నదిగోరెల
ఉ. రా. 6 61

సీ .... బిల్వసంజ్ఞ గీ. పరగు మారే డనంగను
ఆం భా 2 44.

మారెడుగాయ బిల్వశలాటువు, దీనితోఁ జేయఁబడు ఒకవిధమైన ఊరుఁగాయ.

కం. వడపిందెయు మామెన మా,రెడుగాయయు
నల్లమున్ మిరియపుగ్గాయల్, కడనుండఁగఁ
దొక్కుడు మా,మిడికాయయు నూరుఁబిండ్లు
మెచ్చిరలంతుల్. పా చా 4 66

మార్కండేయపురాణము సం. వి. అ. న. ఒకానొక పురాణము.

ఇది పదునెనిమిది పురాణములలో నొకటి.

మార్కండేయుఁడు సం. వి. అ. పుం. ఒకానొక ఋషి (శివుని వరమున మృత్యువులేనివాఁడు)

మార్కవము సం. వి. అ. పుం. భృంగరాజము, గుంటగలగర (వ్యా. వి.)

మా(ఱుకొ)ర్కొను స. క్రి. అ. క్రి. (మాఱు+కొను ప్రతిఘటించు, ఎదుర్కొను

ఉ. విశిష్టుఁడున్ యుధా, మన్యుఁడు నేపి
యొండొరుల మార్కొని రౌద్రరసం బలో
కసా, మాన్యము గాఁగ నస్ఖలితమత్సరముల్
మెఱయంగఁ బోరిరి
జార పద్మ 1 261.

కం. ... శమి పలికె నతని మార్కొని కినుక,
న్నిడుదమొన వాఁడికొమ్ములఁ, బుడమిం బడ
వైచి పొడిచి పొరిపొరి మట్టెన్ ..
నీలా. 3. 65

కం. కొంచక యేమీ మనము సమాసముదాంక్రి,
డకు నొండొరు మార్కొనుట దొ,రకునని
వచ్చితి ... రాఘ. 2. 81.

కం. సకలక్షత్రభయంకరు,నకు జాహ్నద్రథిక నని
మొనన్ మార్కొన నో,పక వలియంబాఱఁడె
యీ, ముకుందుఁడు. భార. పథా 2 46.

కం. వీనికి మార్కొనఁ జాలెడు, వానికిఁ దగువాని
ధర్మతనయునిపురిలో, నానానియుద్ధలంపటు,
నే నొక్కనిఁ గంటి భార. విరా 2 9.

చం. ఇల నెలదోఁటలందుఁ జరయింపఁగ సౌధము
లెక్కఁ జిత్రపం, క్తుల మృగరాజిఁ జూడ సమ
కొల్పుదు రొఁ దమకూర్పు నెయ్యపుం, జెలు
లకు సాళ్వమాశనృపశేఖరు తిమ్మనృపాల
చంద్రుతోఁ, గలవను మార్కొనఁ గడఁగు గర్వి
విరోధు ల దేమి చిత్రమో.
విప్ర 1 51., కు సం. 11. 660.

మా(ఱుకొ)ర్కొలు (√మార్కొను) మార్కొనుట, ఎదిరించుట.

మ. మునుపే యాతఁడు కృష్ణుపే ర్నిడివినన్
మోసంబునుం జెందకే, మనదుం దద్వీపతో
రణాంగణమున న్మార్కొలుఁ గల్పించె నే,
మనుదున్ దైవము మాఱు నెల్లఁదనువున్
బ్రాణంబులున్ రక్షకుం,డును నెయ్యుండును
దేశికుండు నలకృష్ణుండే కదా చూచినన్ .

చిత్రభా. 5. 198

మార్గ సం. వి. ఆ. స్త్రీ సంస్కృతభాష

కం మార్గ కుమార్గము దేశి య,మార్గము వదలంగఁ
దమకు మది వదలక దు, రామ్మార్గపదవర్తులనఁ
దగు, మార్గవుఁడం దలఁప నలఁతి మహి సుక
వులకున్ ... కు సం 1 28.

మార్గకవిత సం వి. ఆ. స్త్రీ సంస్కృతకవిత్వము

కం. మును మార్గకవిత లోకం, బున వెలయఁగ దేశి
కవితఁ బుట్టించి తెలుం,గున నిలిపిరి ..

కు. సం. 1. 23.

మార్గణ సం. వి. ఆ. స్త్రీ. 1. యాచన, యాచించుట, ప్రార్థించుట. 2. వెదకుట, కనుపట్టుట

మార్గణము సం. వి. అ. న. 1. యాచించుట, ప్రార్థించుట 2 వెదకుట 3. బాణము, అమ్ము 4. అయిదుసంఖ్యకు సంకేతము 5 ఒకవిధమగు ధనుస్సు (వై.ని).

మార్గణుఁడు సం విశే. (అ. ఈ. అ.) 1. వెదకువాఁడు. 2 అడుగువాఁడు, యాచించువాఁడు.
వి. అ. పుం యాచకుఁడు, వేఁడెడివాఁడు

మార్గతి మి వి (మాఱు+గతి) వేఱుమార్గము.

సీ. తటి వేచి చనఁబోయి తడఁబడి మార్గతి వడి
చూపు లాదట బయలుపఱుప ...

భార. విరా. 5. 402.

మార్గతోరణము సం వి. అ న రాజమార్గమునఁ గట్టిన విజయసూచక మగుతోరణము

మార్గద్రంగము సం. వి. అ పుం రాజమార్గములో నున్నపట్టణము.

మార్గధేనుకము సం వి. అ. న. నాలుగుకోసుల దూరము (త్రి. ని).

మార్గధేనువు సం వి ఉ. పుం నాలుగుకోసుల దూరము

మార్గబంధనము సం వి అ. న కాట్రగడ, కంపకోట

మార్గము సం. వి. అ. పుం. 1. త్రోవ, పద్య. 2 పరిశోధనము, పరిశీలన 3. సాధనము, ఉపాయము 4 కార్యము నడుపురీతి. 5. పద్ధతి. విధము. 6 (కవిత్వ) శైలి. 7. వెదకుట. 8. నృత్త గీత నాట్యముల యొక్క యున్నతశైలి. 9. (నాట్య) తటస్థింపబోవుదానిని సూచించుట. 10 గుదస్థానము (త్రి ని.) 11. కస్తూరి 12 మృగశీర్ష నక్షత్రము 13. మార్గశీర్షమాసము. 14 సంగీతమునందు ఒకానొక భేదము, బ్రహ్మాదులచే మహేశ్వరునుండి తేఁబడి భరతాదులఁచే ప్రయోగింపఁబడు సంగీతవిశేషము (వ్యతి. దేశి)

ద్వి. లాలితశుద్ధసాళగములుఁ బెరయఁ, గ్రాలుచు
దేశిమార్గంబుల వెలయ ...

బస పు. 71 పొ. 6 పం.

15. మృగసంబంధ మైనది.

ద్వి మంగళధ్వను లొప్ప మార్గరావముల, సంగత
శ్రుతికూడి సరివీణ లొప్ప, వీనుల కింపుగా విను
పింప నపుడు ...

రం. రా. ఉ. 149 పొ. 6 పం

మార్గరుఁడు సం వి. అ. పుం. నావికుఁడు, పడవ నడిపి జీవించువాఁడు

మార్గవటి సం వి. ఈ. స్త్రీ. మార్గస్థుల రక్షించెడి దేవత (విల్యమ్సు.).

మార్గశిరము సం వి. అ. పుం. మార్గశీర్షమాసము.

మార్గశిరి సం. వి. ఈ. స్త్రీ. మార్గశీర్షశుక్ల పూర్ణిమ.

మార్గశీర్షము సం వి. అ. పుం. మార్గశీర్షమాసము.

మార్గశీర్షి సం వి. ఈ స్త్రీ. మార్గశీర్షశుక్ల పూర్ణిమ

మార్గస్థుఁడు సం విశే (అ. ఆ. అ.) దారి ప్రయాణము చేయువాఁడు, బాటసారి.

మార్గాయణి సం. వి. ఈ. స్త్రీ. మార్గశీర్ష మాసము (వై ని.)

మార్గికుఁడు సం. విశే. (అ ఈ. అ) 1 వేఁటగాఁడు 2. బాటసారి

మార్గితము సం విశే. (అ ఆ. అ.) 1. వెదకఁబడినది, పరిశోధింపఁబడినది 2 ప్రార్థింపఁబడినది, వేఁడికొనఁ బడినది

మార్గ్యము సం విశే. (అ ఆ అ.) 1 వెదకఁదగినది. 2 తుడువఁదగినది (శ ర)

మార్చు^{1} స. క్రి. (√మారు^{1}) నశింపఁజేయు

ఉ తూర్పరుణంబు గాఁదొడఁగె దుష్టనిశాచరవేళ
యయ్యెడున్. మార్చుము కాలయాపన మొన
ర్పక యప్పిశితాశిఁ బట్టి పా, లార్పఁగనేల...
భార ఆది. 6 219

మార్చు^{2} – మాఱుచు స క్రి (√మాఱు).

1 వినిమయము చేయు, ఒకవస్తువు నిచ్చి మఱియొకవస్తువును పుచ్చుకొను

చం. ఇతరులదానమేనిఁ దమయింగియయేనిని నన్ను
మార్తురే, మతి నరకాధివాసగతి మాన్పఁ దలం
చుట గల్గినన్ సమం, చితముగ భక్తి నిచ్చుట
కుశీలత మార్చుట నాకు హర్షభా,సితయుఁ
బరాభవవ్యథయుఁ జేఁతసుఁడీ యిదె చాటి
చెప్పెదన్ భార అను. 2. 359.

మ ....నెలంతల్ వణిగాకృతిన్ సరకుమార్చన్..
ఆము 2 12.

2. పరివర్తనము నొందించు

సీ. ... వగచినఁ దాపంబు వొందుట దక్క నొండు,
గలుగునే సుఖము దుఃఖంబును దోడివ యవి
మార్చి వచ్చును నరుగుచుండు ...
భార. అను. 5 230.

సీ సాలములతోంటిదళములు జర వహింప,
మధుఁడు క్రొత్తదళంబుల మార్చనేమొ, పైక
మలరెడి తనకల్మి ప్రబల నాఁటి, కొమ్మలఁ
బ్రవాళతతులు గీల్కొల్పె నపుడు.
ఇందు 2 37.

గీ వేణువుపై ప్రేళ్లు మార్చి మార్చి, మరులుగొలి
పితె గోవింద మందసతుల ..
ఆము. 5. 67.

3. మాఱుపఱచు, రూపాంతరము నొందించు.

సీ. కమలషండము నున్నగాఁ జేసి యురుసుగాఁ
గావించి కెందమ్మికండ్లు మార్చి ...
వీర. 2. 94

మ ఇనుఁ డస్త్రాద్రికిఁ బోవఁ గొల్లగొని నేఁ డేతేఁ
దద్దీప్తి నం,జనసంబంధజలాంఛనంబునఁ దత్క్రాం
తాఁగనానేత్రకో,ణనికాయంబుల డాఁచి సిద్ధ
వశిమన్ దాఁ బూనెనో చొప్పుమా,ర్పవన్
వెల్వెలఁబాఱె దీపకలికా వ్రాతంబు శాతోదరీ.
మనుచ. 3 63.

4 వడ్డించు.

ద్వి అడ్డిసేయక యిట్టు లమరులఁబంతి, వడ్డించుచును
వచ్చి వచ్చి యచ్చెలువ, తనమహాకీర్తి ప్రతాప
సంపదల, యనువున వెలుఁగుచు నక్కడఁ బంతిఁ,
గూర్చున్న శశధరార్కుల కమృతంబు, మార్చి..
విష్ణు. ఉ. 4. (శ. ర).

మార్జ సం. వి ఆ స్త్రీ. త్రిస్నేహము, మూఁడు చమురుల కలయిక

మార్జకము సం విశే. (అ ర్జికా. అ) శుభ్రము చేయునది, పవిత్రము చేయునది.

మార్జన సం వి ఆ. స్త్రీ 1. శుభ్రము చేయుట, పవిత్రము చేయుట 2 వాద్యవిశేషము యొక్క ధ్వని, మురజధ్వని.

మార్జనము సం విశే (అ ఈ అ) పరిశుభ్రము చెయునది, బాగు చేయునది: పవిత్రము చేయునది (సాధనము)

వి అ న. 1 శుభ్రము చేయుట, పవిత్రము చేయుట 2 చేతితోఁ గాని కుశతోఁ గాని మనుష్యునిపై నీరు చల్లుట

పుం 1. లోధ్రము, లొద్దుగు (వృ వి). 2 స్నేహము, చమురు (వై ని)

మార్జని సం వి ఈ స్త్రీ. సమ్మార్జని, చీపురుకట్ట·

మార్జారకంఠము సం. వి. అ. పుం. మయూరము, నెమలి.

మార్జారకము సం. వి. అ. పుం. 1. పిల్లి 2. మయూరము, నెమలి (వాచ.)

మార్జారకర్ణిక సం. వి. ఆ. స్త్రీ. పార్వతీపరిచారిక

మార్జార(ల)ము సం. వి. అ. పుం. 1. పిల్లి 2. ఇంగుదవృక్షము, గారచెట్టు 3. అగస్త్యవృక్షము, అగిసిచెట్టు

మార్జారి సం. వి. ఈ. స్త్రీ. 1. ఆఁడుపిల్లి 2. పునుఁగుపిల్లి, ఖట్టాశము 3. కస్తూరి 4. చమరీమృగముఁ బోలిన ఒకానొకమృగము వై. ని.

మార్జారిక సం. వి. ఆ. స్త్రీ. పునుఁగుపిల్లి (వై. ని.)

మార్జారీయము సం. వి. అ. పుం. పిల్లి (వాచ.) (విశ్వము)

మార్జారీయుఁడు సం. వి. అ. పుం. 1. శూద్రుఁడు 2. కాయశోధన చేయువాఁడు, శరీరశుద్ధి చేయువాఁడు

మార్జాలకంఠము సం. వి. అ. పుం. మయూరము, మగనెమలి

మార్జాలకరణము సం. వి. అ. న. రతియందలి బంధవిశేషము.

శ్లో. ప్రసారితే పాణిపాదే శయ్యాస్పృశి ముఖోరసి,
ఉన్నతాయాః స్త్రియాః కట్యాం మార్జాలకరణం విదుః.

మార్జాలకర్ణి సం. వి. ఈ. స్త్రీ. చాముండ, దేవతలలో నొకతె

మార్జాలీయము సం. వి. అ. పుం. 1. పిల్లి. 2. యజ్ఞపాత్రలను పరిశుద్ధి చేసెడి వేదిసమీపస్థలము 3. అంగశోధనము, అవయవములను శుద్ధి పఱచుట (వై. ని.)

మార్జిత సం. వి. ఆ. స్త్రీ. పంచదారయుఁ గొన్ని సంబారువస్తువులును వేసిన పెరుఁగు, రసాల.

మార్జితము సం. విణ. (అ. ఆ. అ.) 1. శుభ్రము చేయఁబడినది, తుడువఁబడినది. 2. రాపుడుచేయఁబడినది.

మార్ష్టుఁడు సం. వి. అ. పుం. చాకలివాఁడు, రజకుఁడు

మార్తండము సం. వి. అ. పుం. 1. జిల్లేడుచెట్టు. 2. సూకరము, పంది (మే. ని.). 3. పన్రెండు సంఖ్యకు సంకేతపదము.

మార్తండుఁడు సం. వి. అ. పుం. సూర్యుఁడు

మార్త్తికము సం. విణ. (అ. ఈ. అ.) మృణ్మయము, మట్టితోఁ జేయఁబడినది వి. అ. పుం. కుండమూఁత, మూకుడు, శరావము.

మా(ఱ)ర్తుఁడు వి. (√మాఱు ఐ. మార్తురు) వై., శత్రువు, పగతుఁడు

గీ. మెఱసి బ్రహ్మాండ మెల్లను మ్రింగ నట్టు, హాస
మొనరించి వక్త్రగహ్వరముఁ దెఱచెఁ, దెఱవ
నుఱుపడి నర్కుండు తెరువు దప్పి, మార్తుఁ
డనఁ బోక మేఘునిమఱువుఁ జొచ్చె.

సీతావి. 1. 20.

చం. పెఱచి దవాగ్నిఁ బడ్డశలభంబులకై వడిఁ బార్థుఁ
దాఁకి రూపఱి సుతులున్ సహోదరులు నాల
మునం దెగటారఁ జూచి నీ, మఱఁది భయంబు
నన్ గలఁగి మార్తునకున్ శరణంబు చొచ్చె నే,
తెఱఁగుననైన నా నెగులు తీర్పఁగ నెవ్వరు నీవు
దక్కఁగన్. జై. భా. 4. 64.

మ. ... కర్ణాది దుర్జనసంఘంబుల మార్తురం దును
ముదున్ సంగ్రామరంగంబునన్ ...

భార. సభా. 2. 296.

కం. తనుఁ దావఁ దొలుత గెలువన్, మనుజపతికి
నలయుఁ బిదప మార్తుర గెలువన్, మనమునఁ
దలంచువది మును, దను గెలువనిపతికి గెలువఁ
దఱమే పగఱన్. భార. శాం. 2. 276

కం. కీర్తిధనుఁ డైనయాతని, మార్తుర కని కరుగ
నరిది మగువ ... నైష. 5. 125.

గీ. అపుడు సరమమగం డెద నలుక నిగుడ, గట్ల
మాఱుతుపగతుని గాంచి పలికె . .

అచ్చ. రా. యు. 40.

మార్దంగము సం. వి. అ. న. పట్టణము.

మార్దంగికుఁడు సం. విణ. (అ. ఈ. అ.) మద్దెల వాయించువాఁడు.

మార్దవము సం. వి. అ. న. 1 మృదుత్వము, మెత్తతనము, బలములేమి 2 సాధుత్వము, నెమ్మది

మార్ద్వీకము సం. విణ. అ. ఈ. అ., ద్రాక్షపండ్లతో చేయఁబడినది వి. అ. న. ద్రాక్షసారాయి

మార్పడు అ. క్రి. (మాఱు + పడు) 1 ప్రతిఘటించు

శా. నన్నుం గార్యము లేక మేలకనుచున్ నర్తించ
రేంద్రుండును, స్నిగ్ధుండుం బనుపండు మార్ప
డఁగ నయ్యె ద్రాడు లుద్వృత్తిమై నున్నారో
భా. రా. యు. 865

సీ. బలహీనమార్గుఁ మార్పడ లేడ యమ్మూర్ఖుఁ
డని తలంచెద వేని భాగ. 3 71

ద్వి. ప్రవిమలాత్మదర్పణ తోరణములఁ, దవిదీప్తి
కురుమ మార్పడ నమర్చి ..
ద్వి. హరిశ్చ. ఉ. 2868 పం

2 భేదపడు, వ్యతిరేకముగా వర్తించు

కం. చచ్చిన సాందీపునిసుతుఁ, దెచ్చె జముని నోడించి
యంచు దితిజధ్వంసున్, మెచ్చుట యాటది
యాతని, యిచ్చకు మార్పడఁగ వశమె యే
వేల్పులకున్ హరి. ఉ. 244

ద్వి. మాఱుమాట లిచ్చితో మందెమేలమున, వెఱవు
సెడితో మాట వినవో మార్పడితో
పండితా. పురా. 154.పా.
కాశ. 3. 22.

3 వ్యత్యస్తమగు, తాఱుమాఱగు.

సీ. త్రిజగంబు మార్పడ, ద్రిప్పి ముందటియట్ల
యలవడఁ జేయంగ నతఁడె చాలు .
భా. రా. అర. 1. 248

గీ. వాని గలలోనఁ గానని వనజముఖియు, వాని
మార్పడఁ జేరొకని మానవతియు.
నైష. 1. 62.

శ్లో. న కా నిశి స్వప్నగతం దదర్శ తం, జగాద
గోత్రస్ఖలితే చ కా న తమ్ .
సం. నైష. 1. 30.

వ. [illegible] మననానందంబున సహవాసంబు లగు
నగ బల నగదట్టించుట [illegible] వైచు
కొని [illegible]

4 పర్యాయము నొందు, వంతులు, మాఱువు
నొందు.

చం. మనసుండు రెండుచేతులను మార్పుచేయుచుం గం
జూపు లైదును, ఒది యయి.
నైష. 90.

మార్పలుకు అ. క్రి. (మాఱు + పలుకు) 1. ప్రతిఘటించి మాటాడు, ఎదిరించి పలుకు

చం. పలికిన నేమి యన్నియును పల్కినగున్ మఱి
రాజనొద్ద మార్పలికెడువాడు లేడు ..
భా. ఉద్యో. 4 4[illegible].

2 మాఱాడు, బదులుచెప్పు

కం. అని దగ్గఱ మాటాడిన, విని మార్పలుకంగలేక
విఘటితకార్యుండును విగతోపాయుండు నై,
చనియె నతండు సతుల్ గెలువ శక్యమె
యొందున్. భోజరా. 5 253.

వి. ప్రతివచనము, జవాబు.

మ. తెలివిన్ విశ్రవసుం దలంచుకొని యాతి
థ్యంబుం గావించి మార్పలుకుల్ పల్కిన నింత
యున్ గలిగె నోట్వెన్ గూడునే యింకిటన్
ఉ. రా. 3. 124.

మార్పు వి. (√మాఱు) అ. వికృతి, రూపాంతరము గాని అవస్థాంతరము గాని పొందుట

చం. .. వాతెఱమార్పులో ప్రక్కమార్పులో రసి
కత లేపగేస్తురతి రామకు నేమి సుఖంబు
దెల్పుమా . అహ. 3. 19.

2. వినిమయము, ఒకవస్తువు నిచ్చి మఱియొకటి పుచ్చుకొనుట (శ. ర.).

మార్పెట్టు – మాఱుపెట్టు స. క్రి. (మాఱు + పెట్టు) ఎదుర్కొను, తిరుగుబాటు సేయు.

కం. అట్టన నేల మహాబలు, పట్టికి సురఖచరదనుజ
పన్నగులును మార్పెట్ట రనినఁ గర్ణాదుల.

కెట్టు నిలుచు వచ్చు వాని యెదురం దిరమై
భార. ద్రో. 4. 205.

మ. మదనాగ బలు కేతు లెత్తి పఱువన్ మార్బల్వు
కాపన్నలై, యెదురం గాల్కొని నిల్వకు
క్రుడఁగి . .

కు. స. 1' 600, కు సం. 10 528

మార్బలము వి. (మాఱు + బలము) ఎదిరి సైన్యము, శత్రుబలము

సీ. మార్బలంబులు సొచ్చి మాతంగములఁ గూల్చి,
రథరాజి గలఁచి తురంగములఁ ద్రుంచి
భార. ద్రో. 2 156.

కం. నిబ్బరము దుర్మానము, దుర్బుద్ధికిఁ గాక తగునె
దుర్యోధన నీ, మార్బలమె పాండవేయులు,
దౌర్బల్యము వాయు శుభము దలకొను
సంధిన్. భార. ఉద్యో. 3 323
(భా. అ వ్యా. పా)

మార్బలయు అ. క్రి. (మాఱు + బలయు) ప్రతిఘటించు, ఎదుర్కొను

శా. .. నాకేశబృందారక, స్తోమం బెన్నఁడుఁ
దొల్లి మార్బలసి రెచ్చోటఁ దొల్లి పో టొగ్గి సం,
గ్రామోద్యోగము సేసిర
కు సం. 10. 503.

మార్మగఁడు వి. (మాఱు + మగఁడు) ఉపపతి, అంకుమగఁడు

ఆ. పడుగుఁ జేయువేళఁ బటము బల్లెడువేళఁ,
గూడు దినెడువేళఁ గూర్కువేళ, మగనిఁ
గన్గొను నొకమార్మగలను గూడు, నింటి పొరుగు
సఖులయిండ్లలోన హంస 2. 24.

చం. .. అసమాస్త్రకేళిలోఁ, జలుమొన లాని మార్మ
గల పగ్గెలు ఒగ్గులు చేసి ప్రోలునన్ గలసి
చరింతు రవ్విలువకత్తెలు మాఱి కత్తులో
యనన్ ప్రబంధ. 17.

మార్మలఁగు అ. క్రి. (మాఱు + మలఁగు) వెనుకకు మఱలు.

సీ. ముగుదరమ్మని చాయ మగఁడు చీరినయప్డు
కదియక మార్మలంగెదవు సుమ్మి .
నిలా. 5 94

మార్మలయు అ. క్రి. మార్కొను (మాఱు + మలయు), ప్రతిఘటించు

కం. .. వారు వారిదిరి వృషభం, బుల క్రియ నొం
డొరులకు మార్మలయుచుఁ దాకుచు నుదాత్త
రభసోజ్జ్వలులై . భార. ద్రో. 4 191.

సీ. పులికైనఁ జెలఁగి మార్మలయఁ జాలెడుమేటి
యాఁబోతుఁ గిట్టి యుక్కడఁచె నేఁడు.
హరి. పూ. 6 9, శుక 1 213

మార్మసలు అ. క్రి. (మాఱు + మసలు) అపమార్గమున వర్తించు, తప్పదిరుగు

ఉ. మత్తిలపోలె నూపడుచు మార్మసలన్ జతికింపఁ
బూని నీ, వెట్టితనాలు మాన వవి వేడ్కని
టాడఁగ నింటనుండి రాఁ, జిట్టునఁ గోపగించు
కొని చెప్పఁడు చేయఁడు లేచిపోయె మీ, వెట్టి
యగారు మంచిగురువే దొరికెం జదు వెట్లు
చెప్పునో. వైజ. 4. 12.

మా(ఱుమా)ర్మాట వి. (మాఱు + మాట) ప్రతివచనము, జవాబు.

కం. తమనిగమంబులు గ్రమ్మరఁ, దమకుం దయ
సేయుటకును దగ వేడుకొనం, గమలాక్షు పద
ధ్యానవ, శమున నార్మార్మాట లాడ సైఁపక
యనికిన్ పరమ 2 118

మా(ఱుమె)ర్మెడ వి. (మాఱు + మెడ) పెడఁబడినమెడ, ప్రక్కకు తిరిగినమెడ.

ఉ. బెబ్బులి గొంతు క్రొల్లఱచి పెల్లున మార్మెడ
ద్రెళ్ళ దాఁటుచున్ .. ఆము. 3. 20

వ. .. అవి గొంతు క్రొన్నెత్తురుల క్రోలి విడి
చిన మార్మెడలు వడి మశకవన దంశమ్ముల
మూఁగ .. మనుచ. 4 37

మార్మొగమిడు అ. క్రి. (మార్మొగము + ఇడు) విముఖత్వము నొందు.

చం గిరివర ఘోరకందరలఁ గేసరి వన్యగజైక
వృత్తిచేఁ, దాలక యున్న సత్కృతము తప్పునె
యప్పుడుఁ గేసరుల్ నృకేసరు లయి పూర్ణ
పౌరుషవిశాలత మించె మహానృకేసరిం, బరు
నకు మార్మొగంబిడమి జక్కునిఁ బ్రోవ నటల్
ఘటింపమిన్. వసు 5 45.

మార్మొగము వి (మాఱు + మొగము) పరాఙ్ముఖము, పెడమొగము

గీ. ఆ ప్రభావతి కొంతసే పవ్విధమున, మాన
దుఃఖవిచేష్టిత యైనవెనుక, నుస్సు రనుచును
వేఁడి నిట్టూర్పు నిగుడ, వగలఁ బొగులుచుఁ
బోఁతె మార్మొగము గాఁగ

ప్రభా 5 112.

చం. అనుచుఁ యు రామరామ యని యాయన కర్ణ
యుగంబు మూసికొంచు నకట యెంతపాతకపు
సుద్దులు వింటి మటంచుఁ జాలుఁ జాలును మిము
నాప్తులంచు మదిలోఁ గడు నమ్ముట నింత
వాటిలెం, జను మని మార్మొగం బిడిన సాధ్వస
మందుచు వారలందఱున్ పదమ 3.66

సీ అటకి మార్మొగము గానట్టి పూరుషసింహు లన
యంబు మూల నుండని మహేశులు ...

బిల్హ. 1 30.

మార్మొగముపెట్టు అ క్రి. (మార్మొగము+పెట్టు) పెడమొగము పెట్టు

చం పుడమి హిరణ్య శూన్యదశఁ బొందఁగఁ
జేయక విక్రమంబుఁ జూఁ, పెడు సమయాన
మార్మొగము పెట్టక పట్టక దేవతార్థ మె, య్యెడ
దయ మాలి పుణ్యజనహింసకుఁ బోవక సంచ
రించినం, గడిమి నృసింహమూర్తి సరిగాఁ దగు
నీశ్వర నారసింహుతోన్.

వరాహ. 1. 42.

మార్మొన వి. (మాఱు + మొన) ప్రాతికూల్యము, వ్యతిరేకభావము.

చం అలుగఁగ నేల మీరు వసుధాధిపు లెన్న
స్వతంత్రులై మమున్, వల దనవచ్చు మీ
మనసు వచ్చిన చోటికి నేగుఁ డేఁగినన్, నెల
కొని సీ ప్రియాంగవకు సీకును మార్మొనలేక
యుండ న, ర్మిలి సు[illegible] నాగఁ నొన [illegible].
న[illegible]. 5 170.

మా(ఱుమొ)ర్మొరయు అ క్రి (మాఱు + మొరయు) మాఱు మ్రోఁగు, ప్రతిధ్వని చెయు

కం చనుదెంచి రహితవీరులు, వను నాగుహా లాక్ర
మించి న[illegible] మొఱయో, య[illegible]మిషం
బకు మొఱచే, సినగతి మార్మ్రోసె నద్రి సేనా
ధ్వనికిన్ [illegible] 91

ద్వి ఘుమ్మని ఘనగిరిగుహలు మార్మ్రోయ, హు
మ్మని మ్రోయుచు నుర్వికిఁ జూచి
ద్వి హరిశ్చ. పూ [illegible]
ఉ రా 2 78.

మా(ఱుమ్రో)ర్మ్రోయు అ క్రి (మాఱు + మ్రోయు) ప్రతిధ్వని చేయు, మాఱుమ్రోఁగు

మ అవనీభాగము కంప మొందఁగ ననేకాక్షౌహి
ణుల్ గొల్వఁగా, జవనాశ్వ ద్విరదాది ఘోష
ముల దిక్చక్రంబు మార్మ్రోయ భూధవు లెల్లన్
జని రాత్మధామములకు ...

ఉ రా. 5. 265.

మాఱు(పె)ర్వెట్టు స. క్రి. (మాఱు + పెట్టు) ప్రతిఘటించు, ఎదుర్కొను.

మ అతులోత్సాహముతోడ దానవబలం బార్వంగ
దోర్వీర్యదర్పితుఁడై భోరన వచ్చి తాఁకె
నమరుల్ భేదిల్లి భీతిన్ హాహా, హాతి మార్వె
ట్టక పాఱఁ దారకుఁడు గోపాసక్తి వీరాసురా,
న్వితుఁడై యొక్కడి దంచు రోయుచు మహా
వీరుం గుమారు న్వడిన్

కు సం. 12. 910.

మార్ష్టి సం. వి ఇ స్త్రీ. శుభ్రము చేయుట, పవిత్రము చేయుట (రూ. మార్ష్ణి శ ర.).

మాఱకము వి. (√మాఱు) 1. వినిమయము, ఒకవస్తువు నిచ్చి వేఱొక వస్తువును పుచ్చుకొనుట.

సీ. మాఱక మనఁగను మాఱుగడ యనంగ విని
మయనాభిధ వెలయుచుండు ...

ఆం. భా. 2 267.

2 వినిమయము చేయఁగోరువాఁడు వినిమయము నంగీకరించుట కిచ్చు లాభము

(వ్యవ. ఇప్పుడు రూపాయకు అణా మాఱక పెట్టినను చిల్లర దొరకుట లేదు.

మాఱట వి॰ (√మాఱు) ప్రతిరూపము, ప్రతి

గీ ధర్మదేవత మాఱటతనువు నూవె, యాయుధిష్ఠి
రునుజ్జ్వలకాయ మింత, యెఱిఁగి కాదె యమ్మ
హిత యోగీశ్వరుండు సమీద్ధ్యయోగబలంబున
నితని గలసె   భార. ఆశ్ర. 2 77

ఉ నవ్వక నవ్వునెమ్మొగమున న్నిగుడారెడు
వింతకాంతియున్, మవ్వపుఁ గ్రొమ్మెఱుంగులకు
మాఱటలై నటించు రోచులుం, జిహ్వలు చేసి
చే   ఉ హరి 5 159.

ఆ. అపుడు కోఁతిమిన్న యచ్చదూపునఁ జని,
ప్రోలిచాగ గాలిమూలఁగవను, మాఱి యచటఁ
గాంచె మాఱటమిత్తియో, యనఁగ బరగు లంకి
ణిని తెలఁగి   అచ్చ రా సుం 4.

మాఱటనోరిది వి॰ (మాఱట + నోరు + అది) ఆడినమాటలనే ఆడునది, చెప్పినదానినే మరల చెప్పునది

ఉ అబుడిఁ జోకయున్ ఘనము నందుటయుం గని
పల్కెనే మిన్, మాఱటనోరిదాన నయి
మాటలు చిత్తమునందు నిల్పకేఁ, గాఱులు
ప్రేలెదన్ .   భా. ఉద్యో. 8 107.

మాఱమ్ము(ము) వి (మాఱు+అమ్ము) వేఁట కుపయోగించు సాధనవిశేషము.

సీ పకులు గుదియలు వలత్రాళ్లు ప్రోకులు
బిసలు మాఱమ్ములు పెద్దదిండ్లు ...
శుక 1 165.

సీ తెరలు నుగ్గంబులు దీమముల్ మాఱము ల్మేక
దాఁకత్తులు మెకముబోను, లోఱపైన
గొడ్డండ్లు మెఱుఁగుబల్లెంబులు ...
రుక్మాం 3. 70.

మాఱాకెత్తు అ. క్రి. (మాఱాకు + ఎత్తు) మాఱాకు వేయు.

కఁ అని నగుచు మగుడ అరదము, పని సెపమున
నొక్కట రోసెగు పఱచిన యజ్ఞాపనతాప్య
లయించెను నగన, మనమున నునుసిగ్గు దేఱి
మాఱాకెత్తన్   పం. పంచ 4 599.

ఇట అతిశయించు అని భావము)

మాఱాకు వి (మాఱు+ఆకు) రెండవయాకు ఉపఘ్నము అని శ ర.).

శా. పాదద్వంద్వము నేల మోపి పవనున్ బంధించి
పంచేంద్రియో, న్మాదవ్యూహము మాన్చి బుద్ధిల
తకు న్మాఱాకు హత్తించి నిష్ఫేదబ్రహ్మపదా
వలంబనరతిం గ్రీడించు యోగీంద్రు మర్యాదన్
నక్రము విక్రమించెఁ గరిపాదాక్రాంతి నిర్వ
క్రమై   భాగ 8 65.

(బుద్ధిలతకున్ మాఱాకుహత్తించి – బుద్ధిలతను పల్లవింపఁ జేసి అని భావము).

గీ. చతురఁ బోలయించె నాశ (రా)జవదన, నతి
శయప్రీతిలతిక మాఱాకు లిడఁగ

(మాఱాకులిడు – చిగురొత్తు, పల్లవించు)

శా. విత్తజ్ఞానము పాదు చిత్తము భవావేశంబు
రక్షాంబువుల్, మత్తత్వంబు తదంకురం బన్యత
ముల్ మాఱాకు లత్యంతదుర్వృత్తుల్
పండ్లు ....   కా॰ శ 85

మాఱాట వి (√మాఱు) ఎదురాడుట, ప్రతికూలముగా మాటలాడుట.

గీ కర్ణనకుఁ జేయవలసిన గారవమున, గొంతి
యుంకను శ్రాద్ధ మత్యంతవిభవ, ముల్లసిల్లంగఁ
జేయఁగా నుచితవిరతి, యావిధమునకు మాఱా
టనూనె యెగ్గు   భార. ఆశ్ర. 1. 116.

మాఱా(రా)టము వి. (√మాఱు) కలహము.

సీ. మనకు వేల్పులకు మాఱాటములు రాక పంచి
పెట్టెద నని పడఁతి పూనె ...
భాగ. 8, 320.

(శ ర పా. 'మంపటలేకుండ' ముద్రి పా.).

మాఱాడు అ. క్రి (మాఱు+ఆడు) 1. బదులు చెప్పు, మాఱుపలుకు.

కం. వేఱయొకసఖిని వామది, మీఱినచో
చెడదు మీనేక్షణ నన్, దేటి కృష్ణ గను[illegible]
మి క, మాఱాడకు మనినఁ గుపిత మానస
యగుచున్ జైన్య [illegible]

2. ఎదురు చెప్పు, ప్రతికూలముగ మాటలాడు.

కం. వేఱొక తెఱఁగున నొరులకు, మాఱాడక
యునికి లెస్స మనుజేంద్రుకడన్
భార విరా. 1 [illegible]

కం. సాగర సుబుద్ధితోడను, మా గురుపుత్రకుని
దెమ్ము మాఱాడిన నీ, వాగక మపుడుపు .
భాగ 10 పూ 1416.

కం. ... మనుపటివలెఁ, జదివిన మాఱాడ నీకు
జనునే మాతో, నిది యేమి యనిన .
దశా 4 140

మాఱు స. (క్రి [illegible] మాఱు [illegible], వాట్టు)

1 ఎదుర్కొను, ప్రతిఘటించు

సీ. .... బలరూఢి నెందు, మా ఱుద్ది లే కొప్పు
మాఱుఖీమోద్ధతి ప్రబలంగఁ దా రాసటణి
మెలంగ .. రాఘవ 2 19.

(భారతార్థమున).

ఆ బౌర ! వీని మోహనాకార రేఖలే, మారు
మాఱు హరికుమారు మాఱు,వెల్లదమ్మి తొగల
వీనికర్దోయితీ, రేపుమాపు బాపు రేపు మాపు.
సాంగ 2 41.

2. చంపు

సీ. బలరూఢి నెందు, మాఱుద్ది లే కొప్పు మాఱు
ఖీమోద్ధతి ప్రబలంగఁ దారాసటణి మెలఁగ ..
రాఘవ 2 19.

(రామాయణార్థమున)

౩. క్రి. వేఱురూపమునొందు

గీ ప్రబలగర్వదుర్వారబహుసుపర్వ, పూర్వగీర్వాణ
భుజదండభూరిసార, వితతమందర మంథాన
విచలనముల, సలిలనిధి మాఱె సంరంభసంభ్రమ
మున. హర. 6. 60.

క్రి. విశ. ప్రతికూలముగా, ఎదురుగా

కం. బిడ్డలు వెఱతురె నీ కలు, గొడ్డఁబులు సేయ
[illegible]కోడ్రుదుసు మా, [illegible] వతురె,
యొక్డమ నా కున్నదే మృగేక్షణ యింటన్
భాగ. 8 43[illegible]

వి. దీని హల్లు పై మగునపు డుత్వలోపము వైక
ల్పికముగా నగును .. ఎదురుమాట ప్రతి
కూల వాక్యము

ఆ అనిన మాఱుపలుక నలికి యయ్యాళువా,
[illegible]కొనియెఁ బోప [illegible]లోనఁ, బడ
వయనుఁ తనిపయనంబుఁ దూఱింపు, మనుము
నంటితోడ నానతిచ్చె ము 2 [illegible]

2 ప్రతిక్రియ

చం . అకుటిలవిభుండును మాఱు దలంప లేని
కొంc, దలమునుc బొందుటెంబమునc దానును
రూపటి యుండె వెక్కసై
భార భీష్మ 2. 57.

మ. అనివార్యస్థితిఁ జంపునట్టి నిరపాయం బైన
కాలంబు వచ్చె మపాంతకంబున మాఱు దీనికి
మదిఁ జింతింపు ధాత్రీశ్వరా .
భాగ 1. 810.

సీ . దేవనదీసూనుc, దియ్యస్త్రమునకు మాఱె
ఱుఁగుఁగాన ... భార విరా. 5. 210.

3 ఎదిరి, ప్రతిపక్షుఁడు

కం తనమాఱె యని గంగా, తనయు శిఖండియ
వధించె . భార ద్రో 5 366

ఉ . ఒక్కరొకట్టివాఁ, డుక్కునఁ దీరనట్లు కరి
నోగ్రశరీరముతోడ మీఱు నే, దిక్కున మాఱు
లేక బలదేవుఁ డనం బలుపేరు దాల్చుచున్.
శుక. 2. 357.

గీ అవనియందును యుద్ధవిహారమునకు, మాఱు
లేకయ విహరించె మనుజవిభుఁడు ....
రాఘవ 1. 8.

(హిరణ్యాక్షుఁడు) మ. సమరాకాంక్షఁ గృశాను
ముఖ్యపదము ల్పర్చించి మా ర్లేమికిన్ ...
దశా. 3 190.

4 పర్యాయము, తడవ.

కం కటిగాలు వట్టి వానిని, మడవక పసవఱఁడు
మాఱుమాఱులు వీఁచెన్ ..
భా. ఆది. 6 214.

చం జగమెఱుఁగంగ ద్రోణు ననిఁ జంపుటకై సృజి
యించె జాత న, న్మగఁటిమి — గ డిసి ఒలు
మాఱు ననం ఒని లేదు ...
భా. భీష్మ 2 17.

చ- ఇరువదియొక్కమాఱు ధరణీశ్వరులం బరి
మార్చె . ఉ హరి 4 122

మ ... కంజాతాతుపేఁ బెక్కుమా, ర్లనిలో
గొల్చి రసాతలస్థు లయి రయ్యా దానవుల్
రాఘవా ... ఉ రా 2. 06

5. రెండవతూరి పెట్టఁదగిన భోజ్యపదార్థము,
రెండవసారి వడ్డించునాహారము

ఉ. మీఱిన యన్నశైలములమీఁద సమగ్రఘృత
ప్రవాహముల్,పాఱఁగ యానపాత్రముల భంగి
నపూపము లొప్పె నెవ్వరున్, మా ఱిడనీక క
స్దనియుమాత్రఁగఁ బాత్రలయందు నిండి దై,
వాఱఁ బదార్థసంఘములు ...
భోజరా 4. 102.

ఉ. వంచన వేల్పుశెంకి కిటు వచ్చి యుపాంతము
వందు ముందటం, గంచముఁ బెట్టుకొన్నయది
కర్పురయుగ్మము మాఱు వెట్ట నే, తెంచుచు
నున్నవాఁడు మనదేవర విష్ణుఁడు
హం 6. 125.

సీ. అడుగకమున్న మా ఱిడఁ దెచ్చి యాతఁ డే,
మాత్రంబు వల దన మగుడు సిగ్గు ...
దశా. 6. 33.

ఉ ...ఏణవిలోచన బంతివట్టి మా, ర్వెట్టఁగ
దానివక్త్ర శశిబింబముఁ జూడఁగ నోడి ..
నైష. 6. 132.

విణ. 1. ప్రతి, బదులు.

సీ. మదిఁ దల్లితండ్రులమాఱుగాఁ గొని జను, లని
శంబు భక్తి సేయంగ నెగడి ..
భార. విరా 2. 216

ఆ ఫుష్టిసంటి కేను బోయి యెక్కించుక, యూఱ
డిల్లి వత్తు నవిద నీవు, వింతదనము లేక విభు
నకుఁ బ్రియము నా, మాఱుగా నొనర్చి
మనుము నెమ్మి హరి. పూ 1 170.

ద్వి వేఱుదేవతలఁ గావింప నింద్రునకు,మాఱింద్రుఁ
గల్పింప మదిఁ దలంచుటయు
రం రా బాల. 58 పు 19 పం.

క- తనకు గార్యము గలిగిన, దనమాఱుగ ధర్మ
శాస్త్రత త్త్వార్థవిధి,జ్ఞునిఁ బ్రాడ్వివాకు నుత్తము
జనవాథుఁడు పనుపవలయు సభ్యులకడకున్ ....
విజ్ఞా 3. 4

2. మఱియొకటి, అన్యము.

గీ మాఱుమానిసి లేకుండ మడిసి రెల్ల, వారు ..
భార శల్య 2 11

క.. వేఱొక్కవిలుఁ గొని విమతుఁడు, దూఱఁగ
వాఁడమేన నారాచం దొమ్మిది యమ్ముల్,
మాఱుసు బదింటఁ బొదివెం, గాఱియగా
మఱియుఁ బఱపె గమిగొనఁ దూపుల్.
హరి. ఉ 1. 157.

చ:. కలికిపిసాళినవ్వు లెసఁగ న్వటుధూర్తులు గొంద
ఱొండొరుఁ, దలకొన నెచ్చరించి తమదండపుఁ
గోలల నున్న మాఱుగోఁచులు వెసఁ బుచ్చి
వైచి ప్రభా. 1 102.

గీ మాఱు యిచ్చెద నన్నచోఁ గూడు వెట్ట, రింత
పచనస్థలంబైన నీయ రిట్టి, మాలకొంపకు వచ్చి
తి మాఱు లేక, గంజి వోయుదురే యిందుఁ
గలుగువారు
శుక. 3. 182., భార. శల్య. 2. 259..

3. సమానము, సాటి.

ఉ. పాఱినఁ జూచి కౌరవనృపాలుఁడు సూత
తనూజుతోడ నీ, కాఱియ మద్బలంబునకుఁ
గాఁ దగునే వివిధాస్త్ర సంపదన్, మీఱిన నీవె
సూడఁగ నమేయపరాక్రమ నీకుఁ బాండవుల్,
మాఱె తలంప నీదగుబలంబును జేవయుఁ జూపు
మి త్తఱిన్. భార. కర్ణ. 3 .10..

మ. .. భూరిస,మగ్రదలీల న్వ్యాలసిల్లి [illegible] ప్రభృతి జగ
న్మాన్య ప్రభావంబునన్, మదనాగంబు కు
బోలెం గ్రాలవలదా మా టెందు లే కున్నతిన్
కు [illegible] 46

సీ. ఒప్పులే వేటి మాఱు లేకుండ బ్రహ్మ, యుంగ
కంబులు చేసె ... విక్ర 6 46

చూ. మాఱాటము, మాఱ(ఱు)గాళ్లు, మాఱ్కొను, మాఱ్కొలు, మాఱు², మాఱ్తుఁడు, మాఱ్పడు, మాఱ్పలుకు, మాఱ్పు, మాఱ్పెట్టు, మాఱ్బలము, మాఱ్పలయు, మాఱ్మగఁడు, మాఱ్మలఁగు, మాఱ్మలయు, మాఱ్మసలు, మాఱ్మాట, మాఱ్మెడ, మాఱ్మొగమిడు, మాఱ్మొగము, మాఱ్మొగముపెట్టు, మాఱ్మొన, మాఱ్మొరయు, మాఱ్మ్రోయు, మాఱ్వెట్టు, మాఱకము, మాఱట, మాఱటనోరిది, మాఱమ్ము, మాఱాకు, మాఱాకెత్తు, మాఱాట, మాఱాటము, మాఱాడు, మాఱుఁగాలు, మాఱుఁదల్లి, మాఱుకొను, మాఱుగడ, మాఱుచు, మాఱుదల, మాఱునీళ్లు, మాఱుపడు, మాఱుపఱుచు, మాఱుపలుకు, మాఱుపాట, మాఱుపు, మాఱుపెట్టు, మాఱుబేరగాఁడు, మాఱుబేరము, మాఱుమగఁడు, మాఱుమనువు, మాఱుమనువుది, మాఱుమలయు, మాఱుమసలు, మాఱుమాట, మాఱుమూల, మాఱుమొగమిడు, మాఱుమొగముపెట్టు, మాఱుమొగమువడు, మాఱుమొగము సేయు, మాఱుమ్రోత, మాఱుమ్రోయు, మాఱురూపు, మాఱురూపువడు, మాఱుపీడు, మాఱుసేత, మాఱుసేయు, మాఱొడ్డనము, మాఱొడ్డాడు, మాఱొడ్డు.

మాఱుఁగాలు వి. (మాఱు+కాలు) కృత్రిమ పాదము, కాలికి ప్రతియగు సువర్ణాది నిర్మిత పాదము.

గీ. కాంత యొక్కర్తు మూఁపునఁ గండ లిచ్చె,
మాఱుఁగా లిచ్చె నొకసుధామధురవాణి, లలన
యొకర్తు నోరఁతాంబు లిచ్చె, క[illegible]జాతర
సద్మ[illegible]క్తు తెంగ పాండు 3. 77.

మాఱుఁదల్లి వి. (మాఱు+తల్లి) సవతితల్లి.

సీ. పట్టలుదొరపట్టి పట్టపురాణి యే, మానినీమణు
లకు మాఱుఁదల్లి .. చంద్రా 3. 101.

గీ. ముప్పూటను గేరడము సేయు నవ్విధంబు, సైఁప
లేక యొకప్పుడు శమనుఁ [illegible]ఁగి, చ[illegible]
మమ్మాఱుఁదల్లిపైఁ జూచెఁ దన్న ..
హరి. పూ. 1. 177.

గీ. మాఱుకడ దాసి సైరంధ్రి మాఱుఁదల్లి, మగఁడు
విడిచిన సతి దూతి మంత్రసాని, జోగురాలొఁకు
ఱమ్మెడిబోటి విడవఁ,గలసి వర్తించు నవిజారగా
నెఱుంగు.
జై. భా. 3. 30, హరి. పూ. 2 170.

మాఱుకొను – మాఱ్కొను అ. క్రి., స. క్రి. ఎదుర్కొను.

ఆ. నాదు బాహుబలమునకు మాఱుకొనఁ జాలు,
భుజబలంబు గలిగి పోక చిక్కఁ, బెనఁగి ..
భార. విరా 2. 283.

ఉ. ఊఱట చెయ్యు[illegible] దివుట లూరఁగ దర్పము
లొండొకంటికిన్, మాఱుకొనంగ ముగ్గనివ
మంజులసౌఖ్యరసంబు నిక్కలం, దాఱుచు.
హరి. ఉ. 7. 182.

కం. దురమున నీ కా రాచూ,లురతోడ న్మాఱు
కొని గెలువరాదు సుమీ ...
అచ్చ రా. యు. 463

కం. అరదంబురవము సెలఁగగ, శరములు వాయు
జునిమీఁద సాంద్రముగ వెసం, గురియుచు నడ
రెడు భీష్ముని, సరభసముగ మాఱుకొనియె
సాత్యకి గడిమిన్ భార. భీష్మ. 2 224.

గీ. పాండవులసైన్యమును సముద్దండలీల, మాఱు
కొనె .. భార. శల్య. 1. 385.

గీ. మలసి అంకెలు వైచుచు మాఱుకొనిన, వృష
భములభంగి నక్కురువృషభు లిట్లు, సమదగతిఁ
జేరునెడఁ జూచి రమరులు ...
భార. విరా. 5. 165.

గీ. మాఱుకొన్న విపర్యేశుఁ జాఱఁబోలె ..
విక్ర. 4. 112., నైష. 3. 15

మాఱుగడ వి. (√మాఱు) మాఱకము, వినిమయము.

సీ. మాఱక మనఁగను మాఱుగా యనఁగ, వినిమయశాఖ వెలయుచుండు ...
ఆ. భా. 2. 167.

మాఱుచు – మార్చు² స. క్రి. (√మాఱు) వినిమయము చేయు

మాఱుదల వి. (√మాఱు) మాఱుట, మాఱుపాటు (శ. ర.)

మాఱునీళ్లు వి. బ. (మాఱు + నీళ్లు) స్త్రీలు ఋతుస్నాన మైనమఱునాఁడు చేయుస్నానము (శ. ర., వా.).

మాఱుపడు అ. క్రి. (మాఱు + పడు స్వార్థమున.) 1. ఎదిరించు, మాఱుకొను.

ఉ. మాఱుపడంగ లేని యసమర్థుల సుప్తుల నస్త్రవిద్యలం, దేఱనిపిన్నపాపల వధించె నిశీథమునందుఁ గ్రూరుఁడై ... భాగ. 1. 154.

ద్వి. మగఁడు నాలును నభిమానంబు విడిచి, మొగములు వగులఁగ మొత్తులాడుదురె, పతితోడ సతి మాఱుపడెనేని పుణ్య, గతి కేఁగ కది నరకంబునఁ గూలు.
ద్వి. హరిశ్చ. ఉ. 1140 పం.

2. తాఱుమాఱగు. వ్యత్యస్తమగు,

గీ. ఆఁడుబిడ్డ సహోదరుఁ డఖిలగుణుఁడు, మగఁడుగఁ గోరుఁ గావునమదిఁ దలంచి, మనము చరువులు రెండును మాఱుపడఁగ. నారగింతము మంచిది యట్టులైన ... వి. పు. 6129.

3. భేదపడు. వ్యతిరేకభావము కలిగియుండు.

కం. ఓకోఁడ నీకు మది వే, మాఱును గుందంగ నేల మానసికినుకన్, దేఱి కనుంగొనుచో మఱి. మాఱుపడం గలరె యొట్టిమన్నీలైనన్.
అచ్చ. రా. అర. 107.

4. ప్రమాదపడు. పొరపడు

సీ. [illegible] నీవ కావె మహాత్మ నేఁడు, మాఱుపడి యొగ్గు సేసితి మఱవ వలయు ...
భాగ. 10 ఉ. 68.

మాఱుపఱుచు స. క్రి. (√మాఱుపడు) తాఱుమాఱు చేయు

ద్వి. [illegible] మాఱుపఱుచుపాలిండ్లు ....
అ. మ. క. 5. 247 పొ. 3 పం.

([illegible] అని భావము.)

మాఱుప(వ)లుకు అ. క్రి. (మాఱు + పలుకు) ఎదురు చెప్పు, ప్రతికూలముగా మాటలాడు.

సీ. ... పతికి నెప్పుడు మాఱుపలుక వీవు.
కాశీ. 2. 72.

మాఱుపాటు వి. (మాఱు + పాటు) మాఱుపడుట. వ్యత్యాసము (శ. ర.).

మాఱుపు – మార్పు వి. (√మాఱు) 1. వర్తనము. మాఱుట.

చ. ... విలాసముల్. మనసు వకున్ సుఖాస్పదము మాఱుపు లందినమేను లందు రజ్జనులకుఁ గామభోగముల జన్మఫలంబునఁ బొల్తు రంగనల్ ..
కు. సం. 7. 959.

2. వినిమయము. ఒకవస్తువు నిచ్చి మఱియొకటి పుచ్చుకొనుట (శ. ర.).

మాఱుపెట్టు – మార్పెట్టు అ. క్రి. (మాఱు + పెట్టు) ప్రతిఘటించు, ఎదిరించు (శ. ర.).

మాఱుబేరగాఁడు వి. (మాఱుబేరము + కాఁడు) మాఱుబేరము చేయువాఁడు.

(వ్యవ.) నే నీయావును మాఱుబేరగాని యొద్ద నాలుగురూపాయలు లాభ మిచ్చి కొంటిని,

మాఱుబేరము వి. (మాఱు + బేరము) ఒకవస్తువును గొని దానిని దిరిగి లాభమునకై విక్రయించుట.

సీ. గుట్టెఱుంగు ది దేల గురులతో గుటగుటల్, బిగియక చనఁగదే బిసరుహాక్షి. కుసిగింపులిడ కేఁగు కొన్నయంగడిలోన, మాఱుబేరము లేల మంజువాణి
చంద్రా. 6. 185

మాఱుమగఁడు వి. (మాఱు + మగఁడు) ఉపపతి, ఱంకుమగఁడు

సీ. [illegible] క్రొమ్ముడి [illegible] వాన గురియ, [illegible]
[illegible] యుగ్మ [illegible], మగువయుఁ
[illegible] మాఱుమగని [illegible]
[illegible]. [illegible]

గీ. [illegible] పక్షికి, [illegible]
[illegible] ముద్రసర లోన, [illegible]
[illegible] తుడు దేల,ము దీమునకుఁ
[illegible] మాఱుమగఁడు. శుక. 2. [illegible]

మాఱుమనువు వి. (మాఱు + మనువు) ఆఁడుది రెండవసారి చేసికొను వివాహము (శ. ర.).

మాఱుమనువుపోవు – భర్తను విడిచి పరుని వరించి పోవు

చ.. అమలగుణుఁడు [illegible]యాగము సాంగముగా
[illegible] క్రమమున నెల్లవారు బహు
మానము సేయఁగ [illegible] నిజాశ్రమమున
కేఁగుదెంచి [illegible] బుద్ధి వెంట
[illegible], ఆ మనువు [illegible] పోవుటయు రోసి నిరం
తరదుఃఖితాత్ముఁడై. వి. పు 6. 34.

మాఱుమనువుది వి. (మాఱుమనువు + అది) రెండవసారి వివాహము చేసికొనినస్త్రీ.

గీ. మనును విధిషువుగా మాఱుమనువుది యన.
ఆం. భా. 2. 110.

మాఱుమలయు అ. క్రి. (మాఱు + మలయు) ఎదిరించు, ఢీకొను, ప్రతిఘటించు

సీ. మదురువు గొని మాఱుమలయుకా రెనుఁబోతు,
నొడిపి కొమ్ములఁ బట్టి మడఁగఁ ద్రోచి ...
హరి. పూ. 4. 155.

సీ. నిండుపున్నమవాఁడు గండరించినచంద్ర,మండల
శ్రీలతో మాఱుమలయ, భద్రవిద్యోతాత
పత్రంబు గ్రాలుచు .. భాగ 6. 260.

గీ. సరసిజాయతలోచన జఘనయుగము, మరుని
రథచక్రములతోడ మాఱుమలయు ...
వి. పు. 2. 296.

(శ. [illegible]వాచకము .

2. ఎదురాడు, ప్రతికూలముగా మాటాడు సాకూతముగా మాటాడు.

ఆ. పరులఁ గన్న చక్కపొనసి ముద్దాడు. గోడ
నిక్కి చూచు గొప్ప దీర్చు, మాఱుమసలు యు
నత్తమామలతో లేసి, కిటుకు వెట్టి యింటికి
వధూటి. [illegible] భా. [illegible]

వ .. వెలయఁడుగవిటులతో [illegible] మాఱు
మలఁగు ... [illegible] 4. 57.

మాఱుమసలు అ. క్రి. (మాఱు + మసలు)
1. తప్పు[illegible]గు, అపమార్గమున నడచు

గీ. మగఁడు [illegible] మాఱుమసలిం
వలదు దుర్మార్గులైన నెవ్వారికైన ...
దశా. [illegible]. 53.

2. ఎదిరించు

గీ. సరిగ నెదిరించె ననుమాట చనుకు మాఱు,
మసలె ననఁగను ... ఆం. భా. 3 112.

3. ప్రతికూలించు.

గీ. వారికే లాఘవము వచ్చె వనిత యొంత,
మాఱుమసలెదు పట్టినేమములు చాలు ...
ఘసు. 2. 187.

మాఱుమాట వి. (మాఱు + మాట) ప్రతివచనము, జవాబు.

సీ. అదలించి యే మించనాడిన నెంత లే, దనుగాని
మాఱుమాటాడ వెఱచు ...
విప్ర. 4. 67.

గీ. హర్ష మెసఁగుచు మఱుమాటాడ వెఱచి.
దశా. 1. 54.

సీ. మాఱు మాటనఁగను మాఱుమాటనఁగను,
బదులుమాటనఁ బ్రతివాక్య మొప్పు ...
ఆం. భా. 1. 114.

మాఱుమూల వి. (మాఱు + మూల) 1. విదిక్కు, రెండుదిక్కులనడిమి భాగము (చి. ని. ఎదురుమూల. శ. ర.).

2 ఎక్కువవాడుక లేనితావు, అప్రతిహత మైన ప్రదేశము.

(వ్యవ) 1. అతనియిల్లు సందులో ఒకమాఱు మూల నున్నది. 2 ఆకవి మాఱుమూల పదములు ప్రయోగించును

మాఱుమొగమిడు అ. క్రి (మాఱుమొగము + ఇడు) పరాఙ్ముఖుఁడగు, పెడమొగము పెట్టు

కం. అపగుణగణసేవధులఁగు, నృపశాత్రులఁ గీడుదలఁచి
దారాధిపుఁ డపహ్నుతికి మాఱుమొగమిడి,
యావృపుఁ గని కొన్ని మాటలాడిన నతనిన్
పాండు 5. 203

మాఱుమొగముపెట్టు అ. క్రి (మాఱుమొగము + పెట్టు) పరాఙ్ముఖుఁడగు, పెడమొగముపెట్టు, అనాదరముచేయు.

(వ్యవ) అతఁడు నాయెడ మాఱుమొగముపెట్టి నాఁడు

మాఱుమొగముపడు అ క్రి (మాఱుమొగము + పడు) పరాఙ్ముఖమగు, పెడమొగము పెట్టు.

గీ బీఱువోయి రథ్యంబులు మాఱుమొగము,
పడిన దానొచ్చియుండియుఁ దడవి శౌరి,
మూలకొనఁ జేసి తఱిమిన ..
భార భీష్మ 3. 257.

ఆ ఒక్కతఱికి మొగములు రెండైన, పగిదిఁ
దలలు మాఱుమొగముపడఁగ, గిఱి మేను మేను
మాఱ గాఢాలింగ, నంబు సేసి రంగనయుఁ
బ్రియుఁడు. కు. సం. 9. 148.

మాఱుమొగముసేయు అ క్రి. (మాఱుమొగము + చేయు) వెనుమొగమగు, పరాఙ్ముఖమగు.

ఉ రాకసుధాంశు మండలము రాకకు మాఱు
మొగంబుసేయుచో . . నైష 2. 137.

మాఱుమ్రోఁత వి (మాఱు + మ్రోఁత) ప్రతిధ్వని (శ ం, ప్రా)

మాఱుమ్రోయు అ క్రి. (మాఱు + మ్రోయు) ప్రతిధ్వనిచేయు.

సీ మముఁ జొచ్చినా రెఱుంగుము సుమ్ము రిపు
లసి, మొఱయిడుచుగతి మాఱుమ్రోసె గిరులు.
కవిక 2 83.

మాఱురూపు వి. (మాఱు + రూపు) రూపాంతరము, వేఱొక రూపము

(చూ మాఱురూపుపడు)

మాఱురూపుపడు అ క్రి. (మాఱురూపు + పడు) రూపాంతరము నొందు, వేఱొక రూపము దాల్చు

చం. అది యటు లుండె సీతను వనస్థలశాఖ్యము
ఒక్కటిక్కయు, నది యిది మాఱురూపువడి
యద్దిర యిద్దఱవస్థ యేక్రియ, గడిచెనొ ..
శుక. 3 400

మాఱువీడు వి. దే. (మాఱు + వీడు) శత్రుసైన్యము.

సీ. ... మాఱువీట మిగిలి వచ్చు, మగలనెల్ల నేను
మగిడింతు . కు. సం. 11 610.

మాఱుసేఁత వి. (√మాఱుసేయు) ప్రతిక్రియ

కం. మనరాజు విదూషకుఁ గొని, మనమేఖల మోచ
పుచ్చె మన మిపు డాబాఁ, పని మాఱుసేఁత
యిది యొక, పనియే వెల్పెట్ట వలదె పార్థివ
తిలకున్. కేయూరం. 4 165

మాఱుసేయు అ. క్రి (మాఱు + చేయు) ప్రతిచేయు, ఒకరు చేసినపనికి బదులుగా దానికి తగినపని చేయు

గీ మన్మథావేశవిలసనమహిమ నెఱపు, తపసిఁగని
సాదురేఁగినఁ దలపోలాన, నిలువ దనుమాట
నిఁకమఱ్యో నేఁడటంచు, మగుడ నవ్వుచుఁ
జేఁతకు మాఱుసేసె ... కళా 3 37

మాఱొడ్డనము వి (మాఱు + ఒడ్డనము) ప్రతివ్యూహము, శత్రువులు పన్నిన మొగ్గరమునకు ప్రతిగా పన్నినమొగ్గరము.

కం అనురూపము లగుమాఱొడ్డనముల్ ప్రస్ఫురిత
ములు దృఢంబులుగాఁ దీర్పనఁ గాక తెలంగ
గనే, యని మొన లేర్పఱిచె గౌరవాన్వయ
ముఖ్యా. భార భీష్మ. 2. 26.

మాఱొడ్డాడు అ. క్రి. (మాఱొడ్డు + ఆడు స్వార్థమున) ప్రతిఘటించు, ఎదిరించు.

కం. ఇస్సపు గనుఁ గూడు దెమ్మని, కసరఁదు బరువిడిన మోయు, గ్రాసమునకున్, విసువదు మాఱొడ్డాడదు, పసరమునకు సరియె మనుజపశు వెప్పటికిన్. వేం. పంచ 1. 189.

మాఱొడ్డు అ. క్రి. (మాఱు + ఒడ్డు) ప్రతిఘటించు, ఎదురుచెప్పు.

కం. బిడ్డలు మగలను భ్రాతలు, నడ్డము చని పలుకఁగ నటుదిరుగఁ జని మాఱొడ్డుచు జగదీశ్వరునకు, జడ్డన నన్నంబు గొనుచుఁ జని రాసుదతుల్. భాగ. 10 పూ. 859.

సీ. ఉద్దండరీతి మాఱొడ్డి నిలిచె హం. 3. 44

కం. బిడ్డలపైఁ దరికంబున, నడ్డంబై పెంచుకొనుచు నధిపునకును మాఱొడ్డక సద్గుణ గావున, నొడ్డారము సేయ కెలమి నుండెను నృపాలా .. కుచేల 1. 37.

వి. ప్రతిఘటనము, అడ్డుపాటు.

మ. పరిహాసంబున నేఁ దేలి భృత్యులయెడం బ్రహ్లాదముం బొందుచున్, పరు నాజ్ఞం జన రీతి మెచ్చరు పని న్వంచింతు రెగ్గాడఁ బొత్తురు కౌతూహలవేషభాషణములం దుల్యత్వముం బొంది రేని, తురు వారెల్ల పదంబు వేఁడుదురు సింతుర్ భూమి మాఱొడ్డులన్. కాశీ. ఖం. 3 190

మాల వి. (సం. మాలః కిత మాల.) 1. చండాలుఁడు, చండాలి.

కం. మాలలఁ గుఱుజులఁ జేయును, బోలఁగ శివభక్తులైన భువి నెఱుఁగరె .. శివ. సా. 471

చం. క్రతువు లొనర్చినో యిపు డకారణ మెట్లు విమానన మెక్క సమ్మతముగ న్వహితయ్యె కిస మాలపుమాలకు దుష్టశీలకున్. బ్రహ్మో. 2 80.

సీ. పరగుఁ జండాలుండు సురియాళు వనఁగను, మాలఁ బనఁగను మాల యనఁగ ... ఆం. భా. 2. 289., వేమన 2. 25.

2. (సమాసపూర్వపదముగా ప్రయుక్తమై, నిందాద్యోతకము).

ఉ. మారుతికిన్ జయం బొసఁగె మాలపిధాత్ముఁడు వానిగెల్చెనో, తేఁకి సమ్మతుఁ జగుణె యిట్టిది దీనను జెప్పు గల్గునే ... భా. సా. 1 213.

ద్వి. వడనాబుఃము వంచి వసుధఁ జెక్కొల్లు, బ్రతికెడియామాలబ్రతుకేటిబ్రతుకు. ద్వి. హరి. ఉ. 224 పం.

గీ. మాట యిచ్చెద నన్నచోఁ గూడువెట్టి, కంతప చనస్థలం బైన నీయ ఱట్టి, మాఱికొంపకు వచ్చితి మాఱు లేక శుక. 3 162, దశకు. 3 10.

సా. మాలలకు మంచములు బాఁపలకు పీఁటలు — అనర్హులకు కానపము, అర్హులకు కనాదరము చేయుట ...

కం. లలిఁ గొప్పెక్కించితి మధు, ఫలతుకల నడుగుపఱచితి పుష్పాస్త్రా మా, లలకును మంచంబులు బాఁ, పలకును పీఁట లనుమాట బళి నిజమయ్యెన్. చంద్రా. 5. 91.

జ. మాలఁడు, మాలకాకి, మాలతనము, మాలర్క్రము, మాలఱికము

మాల సం. వి. ఆ. స్త్రీ. 1. దండ, మాలిక. 2. పంక్తి, శ్రేణి, వరుస, పరంపర. 3. కంఠాభరణము (రత్నమాల).

మాలఁడు వి. (మాల + వాఁడు) చండాలుఁడు.

కం. అని యమ్మాలఁడు దొలుజా, మున నేనొక విప్రుకొడుక మునులు నుతింపన్ ... భా. అను. 4. 47.

ఉ. మాలఁడు సోమయాజియగు మాలకు రాజగు యాజకుండు చం, డాలముఖంబునం గుడువ నల్వురఁ బాయులు వత్తురట్టె ... భా. రా. బాల. 601.

ఉ. మాలఁడు వొంగి [illegible] మానుగఁ [illegible] మిప్పి పట్టి భూ, వాలుని నట గట్టి ...
హరి. ఉ. 1. 2[illegible], వాసిష్ఠ. 4. 1[illegible]. ఆం. భా. 2. 239.

మాలకము సం. వి. అ. పుం. 1. నింబవృక్షము. వేపచెట్టు 2 కొబ్బరికాయతో జేసినపాత్ర.

న. మాల, పూలదండ.

మాలకరి వి. (సం. మాలాకారః) 1. దండలు గ్రుచ్చువాఁడు, పువ్వుదండ లమ్మువాఁడు.

గీ. మాలకరి పుష్పములు గోయుమాడ్కిఁ జేటి, పువ్వుఁ జేయు గొని యొడిపోల్కి నెదురు, గంధకుండి గఁ గొనునది కార్యఫలము ...
భార. ఉద్యో. 2. 57.

సీ. వరియు నొక్కఁడు బ్రాహ్మణవిటుఁడు ... సురపొన్న లసుఁ గట్టి, మూఁడెత్తులుగఁ జేర ముసు మాలకరివోలె, నేతెంచి నాచేతి కిచ్చి నత ...
ద్వా. 11. 47.

2. వనపాలకుఁడు, తోఁటమాలి.

ఉ. పోవఁగఁ జూచి మాలకరి భూపతనూభవుఁ జేరి పత్త్ర నీ, కావలి నెప్పుడున్ వెలితి గావు ప్రసూనములు ...
భోజరా. 5. 192.

మాలకాకి వి. (మాల + కాకి) ద్రోణకాకము, బొంతకాకి

అ. గగనమండలమునఁ గాలాయసంబుఁ దేరి, మాలకాకిపిండుగ దూఁటియాడ.
నైష. 7. 82.

మత్తకోకిల. ... మాలకాకులమూఁకలు, య్యెడఁ జేరి యదల్చె ....
మనుచ. 4. 61.

సీ ... మాలకాకి నాఁగను ద్రోణకాకంబు విలసిల్లు ...
ఆం. భా. 2. 93.

మాలతనము వి. (మాల + తనము) చండాలత్వము.

గీ. మఱి త్రిశంకునకా పచ్చిమాలతనము ...
వేం. పంచ. 3. 383.

మాలతి సం. వి. ఇ, ఈ. స్త్రీ. 1. జాజి, జాజిపువ్వు 2 ముకుళము, మొగ్గ. 3. కన్యక, కన్నె. 4. రాత్రి. 5. వెన్నెల, చంద్రిక.

మాలతీమాధవము సం. వి. అ. న. భవభూతి రచించిన యొకనాటకము

మాలతీరసము సం. వి. అ. న. వెలిగారము.

మాలము సం. వి. అ. పుం. 1. వంగదేశమునకుఁ బశ్చిమదిక్కునున్న యొకదేశభాగము 2. పార్వతులజాతి, అరణ్యకులజాతి

అ. న. 1. పొలము. 2. ఎత్తైననేల, ఉన్నతస్థలము 3. అడవి. 4. వంచన, మోసము.

మాలయము సం. విశే. (అ. ఆ. అ) మలయపర్వతసంబంధమైనది

వి. అ. పుం. చందనవృక్షము, మంచిగంధపు చెట్టు.

మాలఱ్కము — మాలఱికము వి. (√మాల) చండాలత్వము, మాలతనము.

శా. ఆ లంచమున్ మెడఁ గట్టి దానికి నపత్యశ్రేణిఁ గల్పించి తద్వ్యాప్రాతము నిచ్చి పుచ్చుకొను సంబంధంబు గావించి యా, మాలఱ్కంబున బాంధవం బనెడి ప్రేమం గొందలం ద్రిప్ప.
కాశ. 4. 56.

మాలఱికము — మాలఱ్కము వి. (మాల + ఱికము) చండాలత్వము.

ఉ. మాలఱికంబు సూచక సమస్తబుధుల్ తనుఁ గూర్చి వచ్చిన, వ్వేళ వసిష్ఠసూను లొఁదవెంగడ రాజక యాజకుఁడు చండాలపు సోమయాజికిని నవ్విన.
చం. రా. 3. 37.

క. మఱిపడి చూచి యోరీ, చండాలుఁడ వగుమటంచు శపియించెను ను, ద్దండత మాలఱికంబును, దండిగ ననుఁ జెందె నిట్లు తత్క్షణమాత్రన్.
ఉ. హరిశ్చ. 4. 160.

మాలవకుఁడు సం. వి. అ. పుం. మాలవదేశ నివాసి.

మాలవము సం. వి. అ. పుం. 1. ఒకానొక దేశము. 2. (సంగీ.) రాగవిశేషము.

మాలసి సం. వి. ఈ. స్త్రీ. 1. లతావిశేషము. 2. (సంగీ.) ఒకానొక స్త్రీరాగము.

మాలాకంటము సం. వి. అ. పుం. అపామార్గము. ఉత్తరేను (రా. ని.)

మాలాకారుఁడు సం. విణ. (అ. ఈ. ఆ.) పూదండలు గూర్చువాఁడు. పూలవర్తకుఁడు.

మాలాతృణము సం. వి. అ. న. సువాసనగల గడ్డి, చిప్పగసవు.

మాలి సం. విణ. (న్. నీ. న్.) 1. తోఁటకాచువాఁడు. 2. పూలదండలు కూర్చువాఁడు. పూలవర్తకుఁడు. 3. పూదండలు చుట్టుకొనినవాఁడు.

మాలిక సం. వి. ఆ. స్త్రీ. 1. పూదండ. 2. పంక్తి, వరుస, పరంపర. 3. హారము. 4 నల్లయవిసి, అతసి 5 పుత్రిక, కూఁతురు. 6 పక్షివిశేషము 7. మద్యము. 8. పిఁజాజి, సప్తల. 9. గ్రీవాలంకారము. 10. ఒకానొకనది. 11. ముర (వృ. వి).

మాలికము సం. వి. అ. పుం. 1. పక్షివిశేషము.

మాలికుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1 పూలతోఁటపని చేయువాఁడు. 2. రంగులు వేయువాఁడు. ముచ్చి, చిత్రకారుఁడు. 3. పూదండలు చేయువాఁడు.

మాలిని సం. వి. ఈ. స్త్రీ. 1. పూలవర్తకురాలు; పూలవర్తకునిభార్య; మాలాకారుని భార్య. 2. చంపారపురము. 3. దుర్గాదేవి మహోత్సవములయందు దుర్గాప్రతినిధిగా నుండెడి యేడేండ్ల కన్యక. 4. దుర్గ. 5. మందాకిని, స్వర్గంగ. 6. (ఛంద.) వృత్తభేదము. 7. విభీషణునితల్లి 7 విరాటునిసభలో నున్నప్పుడు ద్రౌపది పెట్టుకొనిన పేరు.

మాలిన్యము సం. వి. అ. న. 1. మలినత, మురికి. 2. మైల. 3. పాపము. 4. నలుపు. 5. బాధ, నొప్పి.

మాలిమి¹ వి. 1. చనవు, ఎక్కువ పరిచయము.

ఉ. మాలిమి లేదు గాన ననుమానము నామదిఁ
దోఁచె నప్పుడే, బాలిక సేవ సేయఁ జనుపన్నుల
దంటిని గాదె దాని కే, మీలువు గల్గు మేన
మఱఁదింతియ యాతఁడు నైన నైన దే,
లోఁత నింక నాగవలిలోపల నిష్ఠుర మేల
పల్కఁగన్. విజ. వి 3. 170.

క· వెస నైనదాని కిటువలె, గన నైనను కీడుఁ
జూపె గడువాఁడిమిచే· దనరఁగ శత్రృతులు
నెయ్యెంచి, యకటా యతిధిప్రియా నిక్షా
సాసనఁగన్ ... కుమా. 4. 193.

గీ తనకు ననుకూల యగు నొక్క దాసితోడ,
మాలిమి యొనర్చుకొని యంచిమంచి పెట్టి,
దానితో నొక్కనాఁడు మంతనమునఁడు,
నింటివాండ్రకనిపికోతెల్ల నుడివె.

శుక. 3. 297., కుమా. 1. 98

2. వాత్సల్యము. (పుత్రాదులయం దుండు) ప్రేమ.

గీ ప్రాలి తెప్పించి నడపొంతమౌళి దాన, సత్యవయ
శీలి గావున జాలిగొలుపు, నానిలీలిత నాన కౌన
నఁగఁ జాలి, సోలి సుతుమాలిమికి నాగయాలిఁ
జూచి. చం. రా. 4. 22.

కం. తాలిమి మీఱఁగనెప్పటి, మాలిమితో దేవ
గురుఁడు మంత్రము దెలుపన్. పశా. 5 75.

జ. మాలిమికాఁడు.

మాలిమి² వి. (త. మాలిమి) ఓడనడపు శాస్త్రము నెఱిగినవాఁడు.

సీ శీలంబు నడిపించుమాలిమి సంచలిం, పనిమానసం
బది బరువు గాఁగఁ ...

గీ. జేసిన మురారి చరణరాజీవభక్తి, గౌరవంబను
పేరోడ గలిగెనేని ... వరాహ 5. 76.

జ. మాలిమికాఁడు².

మాలిమికాఁడు¹ విణ. (మాలిమి¹ + కాఁడు.) వాత్సల్యపాత్రుఁడు, ప్రేమపాత్రుఁడు.

కం. ఫలకుసుమబిసాదులు గంపలకొలఁదులు దెచ్చు
కతన మాలిమికాఁడై, నిలుకడఁగ మాతపోవని,
మెలఁగుచు వాఁ డుండి యుండి మెల్లనఁ
బిపపన్. ప్రవల. 2. 21.

గీ. ఓడ కిటువలె నీ వింతవాఁడ వేని, మించి తగి
నట్టిబుద్ధి చెప్పించ వచ్చు, గ్రామమున కెల్లి
మాలిమికాఁడ వగుట, బ్రతికిపోతివి పోరకాఁపన
గరాన. శుక. 2. 474.

మాలిమికాఁడు² వి. (మాలిమి² + కాఁడు) ఓడ నడుపువాఁడు, నావికుఁడు.

సీ. మాలిమికాఁ డనఁ జీలికాఁ డన నోడవాఁ
డన నావికాహ్వయము చెలఁగు
ఆ. భా. 1. 159

మాలు అ. క్రి. 1. నశించు.

సీ. ఇరువదేనమ్ములఁ దునిగ చతుష్కంబు మిడుకు
మాలఁగ నేసె మిన్ను ముట్టి.
ఉ. హరి. 3. 53

సీ. ప్రాభవంబులు మాలి బాహుశక్తులు దూలి
పాటువారును పిధి దూలువారు.
వరాహ. 3. 47.

చం. విలయకృశాను కీలములవేఁడిమిఁ బోడిమి
మాలి వెల్మిడిన్, గలిసినభూతధాత్రి . .
మను. 2. 10.

2 లేకుండు, శూన్యమగు.

చం. ఏనగజ మంబుజాకరం మవారణఁ జొచ్చి
కలంచి యాడఁగా, మనమునఁ గొంకు లేక
కృప మాలినబోయలు ముట్టి చంపుచాడ్పున.
భార. ద్రో. 2. 124.

గీ. వాలి మాలినపకుమార్గవర్తనంబు, నూనుకరి
దియె యిది యేల యుగ్గడింప ..
హరి. ఉ. 3. 108.

సీ. కటకటా యేఁట నొక్కటి సహస్రంబులై
ఫలియించుజీవులఁ బ్రతిదినంబు, సంఖ్య మాలిన
వానిఁ జంపి పొట్టలు నిండ నాలుబిడ్డలు నీవు
సాకగింతు.
వరాహ. 2. 146., ఉ. రా. 1. 309.

3 తప్పు, తొలఁగు.

గీ. మగుడ నడవికి నడచినఁ దగిలి యతని,తోడఁ
దమ్ములుఁ బో వంతతోన యెల్ల,దొసఁగు
మాలు నప్రతిహత దోర్వ్విభూతిఁ, బెద్దకాలమే
నేలుదుఁ బృథివి యెల్ల
భార. ద్రోణ. 1. 111.

కం. అంతటఁ జెఱరాణువహను,మంతుం డనుపేరఁ
బరఁగుమాస్టిని మదా, క్రాంతుని గెలిచెద నని
రాజ,కాతుఁడు చనఁ దొడుసు మాలెఁగద
యిపు పంచున్. శుక. 3. 164.

స. క్రి. విడుచు, త్యజించు.

సీ. ధర్మపథంబున ధరణి సేకుఱినఁ బాలింపక
సత్వంబు మెంపు మాలి, విడుచుట యొప్పునే.
భార. శాం. 1. 48

కం. గాలుఁడు వోలెం దాలిమి, మాలితి విది యేమి
యకట మఱిఁగెద వింకన్.
భా. రా. కిష్కిం. 556.

ద్వి. మదనారికిని ధృతి మాలంగఁదగునె ...
బస. పు. 4. 6250., వరాహ. 9. 81.

సా. తన్నుమాలిన ధర్మము — తనకు లేకుండఁ జేసి
కొని యితరుల కిచ్చుట.

ద్వి. అమ్మెదఁ గడమకై యాలిఁ గొం డనెడుఁ,
దమ్ముమాలినయట్టి ధర్మంబు గలదె ...
ద్వి. హరిశ్చం. ఉ. 414 పం.

జ. మాలుకొను, మాలుచు

మాలు(లి)కొను స. క్రి. (మాలు + కొను స్వార్థమున) విడుచు, త్యజించు.

గీ. చెలుల కాత్మీయవిరహంబు తెలియనీక, మఱి
మాటికి నిలిచినచోట నిలువ, కాలకాతన్వి మది
జాలి మాలికొనుచు, నతనికడ కేఁగుతమి నున్న
యవసరమున. కువల. 5. 39.

మాలుగు(ల్గు) అ. క్రి. సోమరితనమును బొందు.

శా. .. ఈమహిష మాహా మార్గి చండించెనా,
ప్రావృట్కాల పయోదకాంతికరమై భాసిల్లి
నీమేను . శేష. 4 ఆ. (శ. ర.)

వి. 1. సోమరితనము (శ. ర.).

2. పల్లకీ మోయు బెస్తల భుజముమీఁదితడి
మడతపాత్తి.

గీ. బెస్తలు భుజంబులందును బెట్టుకొనెడి, యార్ద్ర
పటములు మాలుగు లనఁగ వెలయు
ఆం. భా. 3. 40.

జ. మాలుగుఁబోతు.

మాలుగుఁబోతు వి. (మాలుగు+పోతు) సోమరి, అలసుఁడు.

ఉ. కూలికి వచ్చి యీడ వరి గోయుచుఁ బోరుకు
చెందఁ వచ్చెనే, మాలుగుఁబోతు వీని కనుమా
నము లేదిఁక చేని పెద్దచేఁ, దోలుఁడి యీదినంబు
మనతోఁ సరిగాఁ బడి ముట్టఁబోదు
చెన్న. 417

సీ. ..మదల మాలుగుఁబోతు చండి సోమరినలి .
అనంగఁ దోఁచుఁ బ్రాల్మాలినవాని పేరు ..
ఆం భా. 6.

మాలుచే(ల్చు) స. క్రి. (√మాలు) మాలఁ జేయు, పోఁగొట్టు, నశింపజేయు.

గీ. తగనియది యెద్దియైన వ్రతంబు పూని, మాన
నోపిన నాయువు మాల్పకుండు
భార అను. 4 96.

ద్వి. దీనుల మనియు మాధృతి మాలిచెదవు .
పండితా. మహిమ. 292 పు.

చం. అతిశితచక్రధార నరకాసురు వ్రక్కలు చేసి
డాసి దై, వతపతి కింతరక్కసులవాఁడిమి
పోఁడిమి మాల్చి ... ఉ. హరి. 1. 177.
బస. పు. 4 313 పం.

మాలుధానము సం. వి అ పుం. ఒకజాతి పాము, ఉమ్మెత్తలో నుండెడిపాము.

మాలువు సం. వి. ఉ. స్త్రీ. 1 లతావిశేషము ఆఁడుది, స్త్రీ.

మాలూరము సం. వి. అ. పుం. 1. మారేడుచెట్టు. 2. వెలఁగచెట్టు.

మాలె(లియ) వి (ప్రా మాలి.ఆ) 1. హర్మ్యము, మాడుగు.

కం. ప్రేలకు జీలుగు వెరిఁగిన, మాలెకుఁ గంబంబు
గాదు మాటలు మిగులన్, నాలుక గఱచిన
యంతనె, చాలునొ మగతనముఁ జూప సాత్యకి
యెదురన్. ఉ. హరి. 3. 50.

వ. ... చెంగటఁ జెలంగు చెంగలువమాలెపై నం
కించి పాడుచెక్కులతేఁటిజక్కులవారి యాలా
పించుకు . ఉత్సాహంబుఁ బొందచు . .
కువ. 3. 121.

సీ. మాడుగు మాడువు మాలె యఁ జనఁగను
ప్రాసాదభేదమై పరగుచుండు
ఆం భా 2 17.

2. (క మాలె) పుష్పమాలి, పూఁదండ (శ ర.).
3. వరుస, పంక్తి
(చూ. మలెగట్టు)
జ. మాలెగట్టు, మాలెగొలుపు

మాలెగట్టు అ. క్రి. (మాలె + కట్టు) వరుసగా నిలుచు, పంక్తిగా నేర్పడు.

చం. కిటిగణ మేఁగుదేఁ గని క్రేవలఁ బట్టిన
వేఁటకుక్కలో, క్కట గొలుసుల్ వదిన్
విడువఁగాఁ బఱచెన్ బవమానవేగులై ..

చం. పఱచుచుఁ గొంకులున్ దోఁకలు బట్టి విము
ర్చుచు మాలెగట్టినన్, మొఱుఁగుచుఁ గ్రమ్మ
ఱన్ దొడఁగి మోరలు ద్రిప్పినఁ బోటుదప్పఁ
గ్రేళ్లుఱుకుచు సింగముల్ గరుల నొక్కటఁ
బట్టెడుభంగి దాఁటుచోఁ, గఱచుచుఁ జాగసీక
యరకట్టుచు బెట్టుగ నేఁచెఁ బందులన్.
ద్వా. 8. 27.

మాలెగొలుపు(ల్పు) అ. క్రి. (మాలె+కొలుపు) మాలెకట్టు, పంక్తిగాఁ నేర్పడు.

ఉ. కుక్కలు గొన్ని చుట్టుకొని క్రోడములన్ ధరఁ
గూల్చి కొన్నిటిం, ద్రొక్కి లులాయపోతముల
ముండగిలంబడ నీడ్చి కొన్ని పే, రుక్కున మాలె
గొల్పి యెదురుండి యెలుంగులఁ గొన్ని
మన్నులం, జిక్కులు జీరుగాఁ గఱచి చిందఱ
వందఱచేసె మాంసముల్ . ఉదయనోదయము.

మాలెత వి. (మాల+త వ్యుత్పత్తిని వర్ణవికారము) చండాలస్త్రీ, మాలది

కం. త్రోయక విప్రుఁడు మాలెతఁ, గాయజసుఖకేలిఁ
గవిసి కష్టాత్ముఁడగున్, ప్రాయశ్చిత్తముఁ
జేయక, పోయినఁ జండాలజాతిఁ బొందు నిజ
ముగన్ విజ్ఞా. 2. 125.

క.. అనుచు [illegible] సామాతెలంగ, గనుంగొని
యుత్సాహ ముడిగి ఘనకోపముతో, మనుజా
ధీశ్వరుం [illegible] క్లిను. గనుంగొనియుం [illegible]
[illegible]కొనంగన్ హరిశ్చ. 5. 115.

సీ. చంద్రాళికాళిధ వను మాలిత [illegible] గ .
ఆం. భా. 2 105.

మాలేయము సం. వి. అ. స్త్రీ. పెద్దయేలకులు. ([illegible])

మాల్యపుష్పము సం. వి అ పుం జనము
(వ్య. వి.

మాల్యము సం. విశ. (అ. ఆ. అ.) మాలకుఁ దగినది, మాలాసంబంధమైనది
వి. అ. న. 1 పూలదండ. 2 పువ్వు. [illegible]
సుపైపంపినమాల.

మాల్యవంతము సం. వి త్ పుం. ఒకానొక పర్వతము, సప్తకులగిరులలో నొకటి.

మాల్యవంతుఁడు సం. విశ. (త్ వతీ త్.) పుష్పమాల ధరించువాఁడు.
వి. త్ పుం. సుకేతునిపుత్రుఁ డగు ఒకానొక రాక్షసుఁడు

మాల్లము సం. వి అ. పుం ఒకానొక సంకర జాతి.

మాల్లవి సం వి. ఈ. స్త్రీ. మల్లయుద్ధము, ముష్టియుద్ధము.

మాళవశ్రీ సం. వి. ఈ. స్త్రీ. ఒకానొక రాగము.
గీ మాళవశ్రీయు ... మిశ్రములు లక్ష్మి మరికి,
వరిదిఁ గన్పట్ట వినికిసేయంగఁ దెలిసి ..
ప్రబంధ. 98.

మాళవి వి ఒకానొక రాగము.
సీ. భైరవ శ్రీరాగ బంగాళహిందోళ మాళవు
లును రాగమంజరియును ... ప్రబంధ. 95.
సీ. భైరవి మాళవి బంగాళ హిందోళ రాగముం
బరియ శ్రీరాగ గౌళ, భూపాల లెన్మిది పురు
షరాగంబులు ... హంస. 5. 128.
వ. .... వసంతంబు మాళవి బంగాళి నాట దేవ
క్రియ మేఘరంజ ... మత్స్యపు. 5. 53

మాళిగ వి. (సం. మాలికా, క. **మాళిగె.** త. మాళిగై. 1. మాడుగు, మేడ.
సీ. ఈడు జోడును లేని యింద్రనీలముల, నోడు
[illegible] కొప్పుమాళిగల ...
అ. మ. క. శి. 173 పా. 13 పం.
[illegible]. [illegible] **పూవుట్టుపుమాళిగలో** నుండుగుజ్యోత
[illegible] జేర్చి యుబ్బుజేజె ... ప్రబంధ. 185.
ద్వి. చలువనెత్తావులు సారెకు మలయ, మలయ
మారుతముల మలయుమాళిగల ....
ద్వి. పరమ. 34 పా.
2 కట్టు; మిద్దెటిల్లు.
ద్వి. [illegible]మై వైష్ణవ సాహస్రమునకుఁ గం మొద
[illegible] మాళిగలు ఘటింపించి ...
ద్వి. పరమ. 6. 486 పా.
ఉ. .. మేలిమాళిగల్, మేడలు ...
ప్రభు. 1. (శ. ర.)

మావంతుఁడు వి. (క. మావంత, త. **మావుత్తన్,** మహా. మాహుత) మావటివాఁడు.
సీ మేదినీపతి యతిమ్మదు వైన మావంతుఁ
డేనుగు నెక్కినట్ల యెక్కి యాడఁ. జూచుఁ
దెక్కువ నెడి నీచపుఁ బ్రజ ...
భారం. శాం. 2. 178
ఉ. [illegible]దయు ఘోర మైన విపినేభము మెల్లన
మస్తరించి మావంతుఁడు గండపీఠి గుదెవైచి
సుఖంబున నెక్కునట్లు ... కాశీ. 5. 286.
సీ. గాంచించుచుఁ బిల్పుకమలలోఁచన తెల్లమా
వంతు బలగంబు మాడ్కి దనరి ...
కకు. 4. 10.
సీ మావటీఁ డనఁగను మావంతుఁ డనఁగను
నాధోరణుని సంజ్ఞ యలరుచుండు ...
ఆం. భా. 2. 203.

మావటము వి. (తములపాకుల) కట్ట, మోద.
సీ బంగారు చలపులపస మించు తమలపాకుల
మావటాలు కొండలుగ వైచి ...
కళా. 7. 60

మావ(టి)టీ – మావటీఁడు వి. (శ. ర. మావటిగ) ఆధోరణుఁడు, మావంతుఁడు

గీ. ఎగసి ప్రాలెడు జలజంతు లెక్క నెక్కఁ,
గూల విరిసినఁ బడుమావటీలు గాఁగ, నూర్మి
రేఖాకరంబు లిట్టూచికొనుచు, గంధగజలీలఁ
గ్రాలుసాగరముఁ గాంచి ...

రామా. 7. 36.

ఉ. మావటు లోలి డీకొలుప మత్తగజంబులు
పోవఁ ద్రోవఁగ్, బ్రోవులు గట్టుచున్ గప్పులు ...

భా. రా. యు. 640.

(శ. ర. పా. మావఁతులోలి డీకొలుప. ముద్రి. పా.)

చం. తనువున సంధకారిపుమదం బలమి న్నను
భద్రదంతికిన్, మొనసినఁ జెంద రేఁగి తపనుం
డను మావటిఁ గ్రుంకు బొట్టులో, య నుపుల
వైచినన్ నొగిలి యచ్చట నెత్తురు గ్రక్కెనో
యనన్, గనుఁగవ కోఁగింపఁ బొడకట్టె
సముజ్జ్వల సాంధ్యరాగముల్

పార. 2. 31.

(శ. ర. పా. మావతుఁ గ్రుంకుమెట్టులో ముద్రి. పా.)

మావటీఁడు – మావటీ వి. (మావటి + ఈఁడు. స్వార్థమున) మావటివాఁడు, ఆధోరణుఁడు

గీ. మావటీఁ డల్లనల్లన మదగజంబు, నిచ్చతోఁ
గూడ నోజకుఁ దెచ్చునట్లు ...

మార్క. 3 318.

కం. పన్నుగ నందగి యేనుఁగు, గున్నలపై మావ
టీంద్రు లోరిక లడరన్ .. నీలా. 1. 33.

సీ. ఓదంబు తేనిచో నొగి మావటీనిచే గజరాజ
ములు సరికట్టు వడునె

సీతారా. 1. 114.

సీ. మావటీఁ డనఁగను మావంతుఁ డనఁగను
నాధోరణునిసంజ్ఞ యలరుచుండు ...

ఆం. భా. 2. 203.

మావలి వి. సుగంధమాల (వ్య. వి.). (శ. ర.).

మావి1 వి. (క. మావు. త. మా) మామిడి, చూతవృక్షము

శా. తావుల్ గ్రేవలఁ జల్లుచెంగలువ కేదారంబు
తీరంబునన్, మావుల్ క్రోవులు నల్లిబిల్లి
గొను కాంతారంబునందు .

మనుచ. 2. 22.

చం. అలరుఁ బురంబునన్ .. మావితోఁ, బులి
విరులన్ బయిన్ నడుపఁబోలు పురాతన
తీర్థకుండముల్ .. ము 1. 71.

సీ. మరుమావులరివం బమరుమావ్ర లరు దైన
తావిక్రొన్ననపట్లు గ్రేవ వనఁ .

సారంగ. 1 111, బహు 2. 12.

సీ. .. మామిడి మావి యనఁగ నామ్రమగు

ఆ. భా. 246.

మావి2 (క. మావి. త. మా) మనుష్యాదుల గర్భస్థపిండము నావరించి యుండు మాంసపుపొర, జరాయువు

గీ. .. జరాయు వలరు మావి, నాఁగ ...

ఆం. భా. 2. 109.

మావిడి – మామిడి వి. ఆమ్రము, చూతవృక్షము.

ఉ. మావిడి మోఁక లేఁదలిరుమంటకుఁ గోర్కులు
గోసి తింటకున్, భావగతుల్ కరం బలరఁ
బల్విగలన్ దురపిల్లు చుండితిన్ ...

దశకు 6 33.

కం. మావిడిచె ట్టొక్కటి పెన్,లా వడరఁగఁ
జెటికి యాచెనంటి యరదమ్మున్, మావులు
విల్లును దుము రై, పోవఁగ వైచిన నతండు
పొలివోనిబిగిన్, అచ్చ. రా. యు. 193.

ఉ. మావిడిమోఁకక్రింద నిగమత్రితయార్థ సమృద్ధి
పార్వతీ, దేవికుచంబులం బదను దీర్పని
కస్తురిముద్ర గా జగ,జ్జీవనకారణం బయిన
శ్రీనిధి కంచిపురీశ్వరుండు మా, దేవయసెట్టి
నందనుని దిప్పఁ గృతార్థునిఁ జేయుగావుతన్.

హర. 1. 2.

మావు[1] వి. (త మా.) 1 పురుషాశ్వము, మగ గుఱ్ఱము, అశ్వము, గుఱ్ఱము.

సీ గోడిగజాతిలోఁ గొదమపెంటుల నేర్చి మావుల
హత్తించు మార్దవంబు ...
భార. విరా. 1. 95

కం. ... అర్జునుండు భాసుర మగున,మ్మావగ్రే
సరముగ యజ్ఞావాసమ్మునకు వచ్చె సంచిత
లీలన్ .. భార. అశ్వ. 4. 166

దండకము .. మావవై కావవైతే జగం బుద్ధ
తమ్మేమ్ములం జంపి ... వరాహ. 9. 110.

చం ...భూసురు లన్నదిలోన వార్చి బ్రమాఁ,
కుంతుర లెక్కి చప్పటలు గొట్టి యదల్పఁగ
సాహిణీల మావుతుఁ జఱపఁగ వైచి సెలవు
ల్వెస నాకుచుఁ బోయె ..
ఆము 3 22.

సీ. పరగు నశ్వంబు జాబా వాపురము వారువము
జక్కి తత్తడి మావు గుఱ్ఱ, మన ...
ఆం. భా. 2. 196.

2. అశ్వసంగమము, స్త్రీపురుషతురగముల కలయిక (శ ర).

జ. మావు మోమువాఁడు.

మావు[2] వి మత్స్యగ్రహణసాధనవిశేషము, క్రింది భాగము సన్నగా మీఁదిభాగము వాటవు విరివిగా అడుగు మీఁదిచివరలు చేరునట్లు లోన చొప్పించి ఊఁతవలె చువ్వలతో నేర్పఱుపఁబడిన చేపలనుపట్టుసాధనము (శ ర).

మావుతుఁడు వి. (క. మావుత, త మావుత్తన్. మహా. మాహుత) మావటీఁడు, గజసాది.

లయగ్రాహి. రావుతులతుండములు మావుతులమగ్గుఁ
దురగావళిశవంబులు గజాసయవరాశీ, బావ
భయదస్థలులు ...
భార స్త్రీ 2. 5. (మావతులు శ. ర పా)

ఉ మంది గుఱాలు నేనుఁగులు మావుతులున్
దొం తెన్నఁ బెక్కులై, క్రందుగఁ గూర్మితో
నెదురుగాఁ జని పౌఁజులు దీర్పఁ జూచుచున్,
గొందలు ముందరన్ బయిఁడి కోలల పెగ్గలు
తెచ్చరింపఁగా, నిందని యాముచేఁ బొదలు
నేనుఁగు నెక్కి మదిం జెలంగుచున్
యయా. 4. 154.

ద్వి, కూలెడుమావుతుల్ గ్రుంకురావుతులు, తూలె
డుగొడుగులు త్రుంగుపడగలు .
రం రా, సుం. 265 పొ. 3 పం.

మావుమోమువాఁడు వి. (√మావు[1]) కింపురుషుఁడు, తురంగవదనుఁడు (శ. ర.).

మావురము వి మత్స్యవిశేషము.

సీ ... జాతి, కొఱుకు మావురమును గుంట
ముక్కు ...

గీ ... పరిగె రొయ్యాదియగుమీలఁ బట్టు
నతఁడు ... హంస. 4. 187.

(బ్రౌ. క్రొత్తప్రతిపా మావురము ప్రాఁత
ప్రతిపా)

మావెలఁగ వి. ఉలిమిరి, వరుణము (వృ వి). (శ ర.)

మాషము సం. వి. అ. పుం. 1. చిక్కుడు (వృ. వి.). 2 ఒకానొక బంగారుతూనిక (పణములో నిరువదవవంతు ఎనిమిది గురివెందగింజల యెత్తు) 3. కాయధాన్యవిశేషము, మినుములు. 4. చిక్కుడుగింజలవలె బొబ్బలు గల చర్మరోగము.

మాషవర్ధకుఁడు సం. వి. అ పుం. స్వర్ణకారుఁడు బంగారుపనివాఁడు

మాషాదము సం. వి అ పుం కూర్మము, తాఁబేలు.

మాషాశము సం. వి. అ పుం గుఱ్ఱము.

మాషికము సం. విశే. (అ. ఈ అ) మాషము విలువ గలది.

మాషీణము సం విశే (అ ఆ అ) మాషములు పండుచేను.

మాషుఁడు సం. వి అ. పుం. మూర్ఖుఁడు, అవివేకి.

మాషోనము సం. విశే. (అ. ఆ. అ.) మాషప్రమాణము తక్కువైనది.

మాసజాతుఁడు సం. విణ. (అ. ఆ. అ.) వయసు గలవాఁడు, నెలక్రిందఁ బుట్టినవాఁడు.

మాసజ్ఞము సం. వి. అ. పుం. కూకురుగుండఁగి పిట్ట.

మాసటి – మాసటీఁడు (చి. ని. శ., ర.)

జ. మాసటీఁడు

మాసటీఁడు – మాసటి, మాస్టీఁడు వి. (మాసటి + ఈఁడు. స్వార్థమున) శూరుఁడు.

మాసటీఁడికిని మైమఱపరా దెప్పుడు నలయంగఁ
గూడదు యాచకునకు ... నీతి. 38

గీ. కలయఁ బన్నీరు చిలికి శ్రీగంధ మలఁది,
విరులు పైఁ దార్చ నపు డొప్పెఁ దరుణిమేటి
మగని ఏరు గెల్వ వలరాచమాసటీఁడు, పూజ
చేసినయగ్గజరాజ మనఁగ. విజ. వి 3. 40.

2 మల్లుఁడు.

ద్వి కేసరివోలె లంఘించి పట్టుచును. మాసటీఁడు
నుబోలె మండివెట్టుచును ...
పండితా. పర్వ. 372 పు.

సీ ... మైనాకు నోరసిన మాసటీఁడు ...
మనుచ 5. 47.

విణ. 1. ప్రతిమల్లుఁడు, ప్రతిభటుఁడు

ఉ. ఆ యెలనాఁగవేణి మెఱుఁగారు కటారికి
మాసటీఁ డగున్, బో యనవచ్చు నమ్మె
ఱుఁగుఁబోఁడి పిఱుందు సమస్తభూమికిన్,
రాయ లనంగవచ్చు నలరాజనిభాస్య యెలుంగు
గట్టివా, కోయిలకంచుకుత్తికలకున్ బయకాఁ
డనవచ్చు నెచ్చెలీ ... విజ. వి 1. 119.

2. శ్రేష్ఠుఁడు (శ. ర.).

3. శస్త్రదతుఁడు.

సీ. మాసటీఁ డనఁగను మాస్టీఁ డనంగను సాదకాఁ
డనఁగను శస్త్రదతుఁ, డలరు ...
ఆం. భా. 2. 205.

మాసమాలనము సం. వి. అ. పుం. సంవత్సరము ఏఁడు (త్రి. ని.).

నెలమాసము వి. సం. మాషః. ప్రా. మాస.) రెండున్నర చిన్నమెత్తు (శ. ర.).

మాసము సం. వి. అ. పుం. 1. నెల 2. చంద్రగ్రహము. (వైదికోపయోగము. తెనుఁగున నెల శబ్దమునకుఁ జంద్రుఁడర్థ మున్నటుల మాసశబ్దమునకుఁ గూడఁ జంద్రుఁడనునర్థము గలదు.)

3. పండ్రెండు సంఖ్యకు సంకేతపదము

మాసరము విణ. 1. వ్యాపించునది

సీ. .. ఆరణ్యసంచరమునఁ, దరువుల రాలు
కేసరముల నత్యంతధూసరం బై కడుమాసర
ముగ, గోఖురోద్ధత రేణుకుంఠిత మగు
మోము ... హరి పూ. 5 178.

గీ ప్రేమ సంప్రీతివివయమిశ్రితవిగలోక, నంబు
కృష్ణునిముఖకమలంబునందు, మాసరం బగు
వికసనమధువునకు మ, ధువ్రతం బయి నిగుడ
నాసువ్రతుండు. భార శాం. 1 379.

2. మనోజ్ఞము, అందమైనది.

కం. తరుణప్రదేశముల మా, సరముగ వారలు
యయాతిశర్మిష్ఠలఁ జూ, పిర తండ్రియుఁ
దల్లియు నని .... భార. ఆది. 3. 184.

సీ. లలితాంబరములు మేఖలలు లేకయు హారి
జఘనంబు లింత మాసరము లగునె ...
కు. సం. 6. 709.

3. దీర్ఘము, పొడవైనది

మాసరఁపుటరఁటిమోసుల నొకకొన్ని గొమ
రారు కర్ణికారములు నించి ...
కు. సం. 5. 502.

గీ. అధ్వలీనులగుండియ లవియ వాఁడి, చూపె
మల్లీలతావల్లరిపరాగ, ధూసరంబులు దత్త
ముక్తాసరములు, మాసరంబులు నైదాఘ
వాసరములు. వరాహ. 2. 64.
నైష. 1. 73.

4. విస్తరము, అతిశయము.

కం. ఈసూచితవృత్తాంతము, మాసరముగఁ జెప్పఁ
బడియె మమహేశ్వర నీ, కు ...
వాసిష్ఠ. 2. 147.

వి. ఒప్పిదము, చక్కఁదనము.

కం. భాసురుఁడై పతి నగరికి మాసరమున వచ్చు
చెఱఁగి మణిమండలవి, న్యాసాలంకృత యగు
రతి, వాలుకసజ్జికయనంగ వలనై యొప్పెన్.
కావ్యా. 3 . 72.

మాసరము సం. వి అ పుం. 1. వార్పుగంజి. 2. వేయించిన యవలబియ్యముతో పుల్లనిపెరుగు కలిపి చేసినయాహారము.

మాసలము సం వి అ. పుం. సంవత్సరము.

మాసి¹ – మానిసి వి (సం. మానుషః) 1. మనుష్యుడు (శ ం., గ్రా.)

2 శపథాయుధనిషేవి, వెనుకకుఁ దిరుగ నని యొట్టు పెట్టుకొని యుద్ధము చేయువాఁడు· సంశప్తకుఁడు

సీ శపథాయుధనిషేవి చనును సైజీత మం చనఁ
గను మాసి యం చనఁగ ...
ఆం. భా. 2. 185.

మాసి² వి (√మాయు. క. త. మాసు.) మాలిన్యము (శ ర.)

గీ. మాసికను గట్టుటకు నాత్మ రోసి రోసి ...
కవిక. 5. 19.

(ఇది మాయు ధాతుక్త్వార్థకరూపముగా గ్రహించి నను సరిపోవును)

మాసిక వి (√మాయు) అతుకు,

ఉ. మాసిక వైచి కుట్టినరుమాలును జాలనిదట్టి
బట్టయున్, మాసినయెడ్డె దుప్పటి ...
శుక. 2. 362.

సీ. చినిగి మాసికలు వేసినకోక బంగారు చెఱఁగుల
చెంగావిచీర యయ్యె . . దశా. 8. 427.

మాసికము సం విణ (అ ఈ. అ.) 1. మాస సంబంధమైనది 2. ప్రతిమాసమునను దటస్థించు నది నెలనెలకుఁ దటస్థించునది.

3 నెలకు సరిపడునది, నెలకు వచ్చునది. 4. నెలలో నీయఁదగినది 5 ఒకఁడు చనిపోయిన సంవత్సరమున నెలనెలకు పెట్టఁబడు (జరుపఁబడు) శ్రాద్ధము.

మాసురి సం వి. ఈ స్త్రీ. శ్మశ్రువు

మాస్టీఁడు – మాసటీఁడు వి మాస్టీంద్రుఁడు, మాస్టీలు.

1. శూరుఁడు

ఉ. పైఁడిరథంబుతోఁ బ్రళయపావకపట్టము నేఁడు
కట్టుకొ,న్నాఁడొ యితం డనం గనలునం గను
గ్రుడ్లు గదల్చి కాయుక్రొ,వ్వేఁడిమిచే దిగంత
ములు వెచ్చపడన్ బలభేదిమీఁది మా,స్టీఁడతఁ
డొక్కఁడున్ గడువడిన్ గదియం గపిరా
జుదగ్రుఁడై రామా. 8 91.

మ. బలియుం డొక్కఁపటాని రౌతుతనబాహా నూకు
చున్ రెండుపీ, ధులమాస్టీలతలల్ కరాసిల
తికం దుండించుచుం జుట్టి రా, వలరెం దత్తను
పుల్ ధరం బడుట భూతాజ్ఞప్తిచే వెట్టిమో,
పులు నేలం బడవైచి కూలఁబడు కాఁపుల్వోలె
నప్పట్టునన్ కువల. 2. 141.

2. మల్లుఁడు, జెట్టి.

ఉ ఈడన సన్నపన్నకు భ్రమింప ధరన్ శకటాలిఁ
దోలి పో,రాడఁగనీ కిలం దునుకలై పడఁద్రో
యుచు మారుసామునం, దోడక శూధి గాంచి
బిరు దొందినపానొమ్మల నూలి ఘంటమా,స్టీఁ
డన మేటిరైయి పటుకటీతటి నీటగు నవ్వధూటి
కిన్ ఉ హరిశ్చ. 3. 60.

సీ. తగినట్టిమాస్టీని దండపోల్కి మెఱుంగు మెఱ
యుకై వడి బిసమీటినగతి ...

గీ. ... ఆడగలజత్రపత్తమునకు ...
ప్రబంధ 181.

3. శస్త్రదతుఁడు.

సీ. మానటీఁ డనఁగను మాస్టీఁ డనంగను సాదకాఁ
డనఁగను శస్త్రదతుఁ డలరు ....
ఆం. భా 2. 205.

మాహాకులీనుఁడు సం. విణ. (అ. ఆ అ) గొప్ప వంశమునఁ బుట్టినవాఁడు.

మాహాకులుఁడు సం. విణ. (అ ఈ అ) గొప్ప వంశమునఁ బుట్టినవాఁడు ప్రఖ్యాతవంశజాతుఁడు.

మాహాత్మ్యము సం. వి అ న గొప్పతనము, ఘనత

మాహానసము సం. విణ (అ. ఈ. అ) వంటయింటిసంబంధమైనది

మాహినము సం. వి. అ న. రాజ్యము

మాహిషము సం విణ. (అ. ఈ, అ) మహిష సంబంధమైనది, దున్నపోతు సంబంధమైనది.

మాహిషికుఁడు సం. వి అ. పుం 1 దున్నలను గాచువాఁడు, పశువులఁ గాచువాఁడు 2. వ్యభిచారిణిని గామించు విటకాఁడు.

మాహిష్మతి సం. వి. ఈ. స్త్రీ. హైహయరాజులకు వంశపరంపరగా నుండెడి రాజధాని, పురివిశేషము.

మాహిష్యము సం వి. అ. పుం క్షత్రియునకు వైశ్య స్త్రీయందు జన్మించిన సంకరజాతి

మాహేయి సం. వి. ఈ. స్త్రీ. గోవు, ఆవు.

మాహేయుఁడు సం వి. అ పుం. 1 అంగారకుఁడు. 2. నరకాసురుఁడు.

మాహేశ్వరి సం. వి. ఈ. స్త్రీ. పార్వతి.

మాహేశ్వరుఁడు సం. విణ (అ. ఈ. అ) 1. గొప్పరాజునకు సంబంధించినవాఁడు. 2. శివుని సంబంధమైనవాఁడు 3 శివుని పూజించువాఁడు.

మి

మి ప్ర. వ్యతిరేకభావార్థమున ధాతువునకు వచ్చు ప్రత్యయము.

ఉదా: అనమి, కనమి, చూడమి, రామి మొ

శా. ... తీ, పార న్నేఁ జన నీమియున్ మఱి
నీవా రామియు నెల్లము ...
ఆము. 6 41.

మింగడ వి. – మీఁగడ (శ. ర.).

మించేడుగు వి. (√మించు¹) బోయీలు పల్లకి మోయునపుడు పలుకు హెచ్చరికపదము

పెద్దలు పదిలము మించడుగు దువాళి ..
అన విని .. ప్రబంధ 605.

మించేనాడు స. క్రి. (మించక్¹ + ఆడు) దూషించు, తూలనాడు.

ఉ. అవ్వను దాతనుం గలుకు లాడఁగ నేఁటికి వాకు
లైన మి, మ్మివ్విధి మించనాడ నగు పేయ
వివర్జితుఁ దాతకశ్యపున్, బ్రువ్వఁగ దూరఁగాఁ
దగదు .. క్ష్మా. శకుం. 2 22

సీ అవలించి యే మించనాడిన నెంత లేదము గాని
మాఱు మాటాడ రాదు ... విప్ర. 4 67.

మించారు అ క్రి (√మించు¹) మెఱయు, ప్రకాశించు.

సీ. జాలపల్లవములలీలలు పాలిపోవ మించారు
కెంగేలిమేలిమియును . .

గీ. మనము సొక్కింపఁ జాల నింపెసయు బోఁటి
హారి ఉ. 7 47,

మించిలి వి. నిశాంకుశ, ఒకజాతిబీజ (వృ వి). (శ ర)

మించు¹ అ. క్రి (క. మించు) 1. ప్రకాశించు, తళతళ మెఱయు,

సీ. అంబుజాంబకు పూన్కి వతినిర్మలస్థాణుపున
మించువామార్ధతను వనంగ ...
వసు 6. 78.

గీ. నరసవిభుకృష్ణరాయ భూనాథచంద్రు, చేత
ననిలోన మించు కౌక్షేయకంబు ...
పారి 1. 24

2. ఒప్పు, శోభిల్లు.

సీ మించు నెవ్వనిమూర్తి మీనచిహ్నజయంత నల
నలకూబరాదుల జయించి ... కాశీ. 1. 51.

కం. శ్రీ మించునతనిపదముల, ధామామణి యొత్తు
పయిఁడిపావలు దొడిగెన్ .. పారి. 2. 7

ఉ ... అవి యొాలిని గ్రోలినతేటవెన్నెలల్,
చిప్పిలినట్లు మించుపతిలేనగవున్ దెలినిగ్గుఁ
జూపులున్ ... ప్రభా. 2. 78.

3. అతిశయించు.

(క.) అధికమగు, హెచ్చగు

గీ విఘ్నరాజమదోల్లాస విభ్రమములు, మించి
విఘ్నోపశాంతిఁ గావించుఁగాత .
హర. పీఠి. 5.

చం. తనమృదుగీతికా పరిణతధ్వనిపై ఖరిఁ బల్కు
మంచు మించినరహిఁ జేతివీణియకుఁ జెక్కులు
గీటుచు మీఁటు చున్నదో, యన నఖరాంకు
రంబుల నయమ్మునఁ దంత్రులు మీఁటి గాన
మిం, పొనరఁగఁ జేయువాణి   పారి 1. 5

గీ మృగమదము మించుతములంపుటిరులు మోవి
దళముగా సాగరుహసంతి వెలుఁగ ...
ఆము. 4. 135

(చ.) పృథులమగు, పెద్దదగు.

ఉ. ... వ్రాసె నొక్కెలల, జ్జావతి మించుగుబ్బ
వలిచన్నులపై మకరికలాపమున్ ...
నైష. 3. 102.

. ... మిన్నేటిపెన్నిటివఱ్ఱుర ముసుంగకుండ
సవరించినమించుకుంభప్లవం బన ...
మనుచ. 3. 9 , హర. 5. 44.

(ట) సర్వోత్కృష్టుఁడగు

శా... అ. శ్రీరంగేంద్రుఁ డశేషరాజ్యపదవీ సింహా
సనాసీనల,క్ష్మీరాజన్నిజ సంతతి ప్రథితుఁడై
మించెన్ ధరామండలిన్ .   వసు 1 62

సీ. కులములోఁ దరితీపు గలిగి మించినమేటి ..
మనుచ 5. 47.

4. పెరుఁగు, వృద్ధిపొందు.

గీ. సారమున మించుమాయావిసారమూర్తి ...
దశా. 1. 204.

మ. వలరాచెక్కెవుమీనమో సురలఁ ద్రోవ
న్నించు మీనంబవో ..   దశా. 1. 156.

గీ. మీఱె హెచ్చరికెను మించె రెక్కొనె హెచ్చె,
నెచ్చెఁ బెరిగె ననఁగ వృద్ధిఁజెందె, ననుట శాఖ్య
లగుచు నలరారుచుండు ...
అం ఖా. 3. 89.

5. విజృంభించు, చెలరేగు.

ద్వి పండసితిక్రియల్ దానధర్మములు, మెం డోడి
చెడిపోవు మింతురు రిపులు, జారులు చోరులు
సందడింపుదురు ...
రం. రా. అయో. 129 పు. 23 పం.

చం కనుఁగవఁ జీకటుల్ గవియుఁ గర్ణపుటంబుల
దిమ్ము గ్రమ్మఁ మించును జఠరాగ్ని దర్పలత
చొప్పడు నంగములన్ శిరంబు నొచ్చు నితర
భోగ్యవస్తువులు సూడ సహింపదు మాటమాత్ర
మాడను మది వుట్ట దాఁకటఁ బడ న్వశమే
క్షణమైన నేరికిన్.
దశా. 2 135., దశా. 8. 94.

6. వ్యాపించు.

ద్వి. నీకేటి తప్పులు నిఖిలలోకముల, నీకతంబున
మించె నేఁడు నాకీర్తి ..
ద్వి. హరిశ్చ. ఉ. 2783 పం.

మ. ... శశి రేవతీరమణుఁ డున్మాదంబు మీఱం
దమో, యమునన్ భంగము నొంది పాఱఁ
గరసీరాలోడితం జేయ వచ్చె మరుద్వాహిని
దానిఁ దేర్ప నన మించెం జంద్రికాపూరముల్.
పారి. 2. 46.

మ. ... ఉద్యద్ధర్మ శాస్త్రక్రియన్, మనుకాత్యా
యనదక్షగౌతములసామర్థ్యంబునన్ మించె
విక్ర. 1 31..

7 సొంతమగు, ముగియు, సమాప్తమగు.

గీ మంచి దని నాగవల్లిట మించినపుడె, యాలిఁ
దోడ్కొని తనయగ్రహారమునకుఁ, బోయి ...
శుక. 2. 169.

న. క్రి. — ముంచు³ (క త. మింజు.) 1. అతి
క్రమించు, దాఁటిపోవు.

సీ. నలువ యేతెంచి యున్నాఁడు లేనియింత కోప
పుఁబలుకిది యేమి పడఁతి యనుచుఁ, దన
భార్యఁ బలికె నవ్వనితయుఁ గోపంబు మించి
శోభిలు మృదుస్మితముతోడ ...
కళా. 5. 52.

శా ఘంటాకర్ణుని మించుకర్ణమొకో నాకర్ణంబు.
అము. 6 58

సీ గోళముల్ వచ్చాకు కచ్చూరములు చాల
నించిన కొట్టడీల్ మించి యేఁగి ...

గీ. చూచె నొక దివ్యరత్ననిస్తుల గృహంబు ...
హంస. 1. 81.

గీ మీఱె ననఁ గడచె ననఁగ మించె ననుట, పోలిచి
యుండును .. ఆ. భా. 3 .23.

2. జయించు

కం. తారలు గనుఁగొని రతివి, స్త్రారాద్భుత మత్స్య
రాజధానిని లవణాం, భోరాశిఁ గాళిమగుణో,
దారతచే మించు వనచయము గలదాసిన్ ..
రాఘవ. 3. 156.

(భారతార్థమున.)

కం. భీమార్జున బాహుబలో, ద్దామత నీ వెఱిఁగి
నదియ తజ్జయశాలిన్, దా మిక్కిలి శార్యో
న్నతి, చే మించినమేటి యతనిఁ జెనకి బ్రతికెదే
రాఘవ. 4. 88.

(రామాయణార్థమున.)

సీ. కందర్పు మఱపించి యింద్రుని నిందించి నల
కూబరు హసించి నలుని మించి ...
కళా. 1 76.

3. తీర్చుకొను, సఫలము చేయు.

సీ వాని కౌఁగిట, జిక్కి వలపు మించినఁ గాని
కొంత నెమ్మది గాదు కొమ్మలార ...
ఇందు. 3 15.

చేమించు — చేయిదాఁటు, కడచిపోవు.

కం. చనునే యిటువలెఁ జింతి, ల్లి నృపాలక నింద
రావలసి నా పలుకుల్, వినవై తివి చేమించిన,
పనులకు నీ వింకఁ గస్తి పడవచ్చు నొకో.
సారంగ 3. 225.

వి. 1. తళతళకాంతి, కాంతి, ప్రకాశము.

గీ. మేటిజమ్మెట యసటఁ గ్రొమ్మించుమించుఁ,
బోదివి మదనప్రతాపాగ్నిఁ బుటముపెట్టి.
తమిస్త్ర గద్దియదాఁటఁ గ్రమ్మి యట్టి, కొమ్మఁ
గావింపఁబోలు నెత్తమ్మిచూలి.
వసు. 2. 32.

ద్వి మెఱుఁగు లేవడి యైన మించు సడలిన, నెఱి
జందనమునకుఁ గొఱఁత దోఁచినను.
బస. పు. 4. 868 పం.

సీ. మెఱుఁగారుకోఱల మించులు గదుఁరంగ నతి
భీషణంబుగా నవుడు గఱచి ..
భా. రా. యు. 1325.

సీ. అచ్చవెన్నెలమించు నపహసించు విభూతి
యంగరాగంబు గా నలవరించి ..
విక్ర. 2. 97.

2 మెఱపు, విద్యుత్తు.

గీ అలుక వహియించి కార్తవీర్యార్జునుండు
బాహుగదఁ బూన్చి గర్జించు పంక్తిముఖుని,
యుర మొరయ నేయ నది యొప్పె నుఱు
ముకాల, మేఘమును మించఁ గనుపించు
మించుఁబోలె. ఉ. రా. 3. 247.

మ. తనతోయం బినరశ్మి లెత్త నిల వాత్యాశేణు
మూర్తి నమ్రహేం, ధ్రువకుం జెప్పఁగ బ్రముచ్చుఁ
బట్టి దివమందున్ విప్పటింపం భయం, బునఁ
దద్రశ్మిసహస్రము న్వెసడిగెం బో డాఁగి వే
గ్రుమ్మరిం,ప నవం ధారలు దోఁచె మించు వెలి
గింప నమ్రబ్బు లన్వెల్లిపై.
ఆము 4. 83., శుక. 2 199

3. కిరణము.

సీ మినుకు తళుకు నిగ్గు మించు కళు కనఁగఁ
గిరణనామంబులై కెరలుచుండు .
అం. భా. 1. 82.

4 ఆధిక్యము.

కం ఆశోభయ రంజనగుణ, పేశలయై మించు గలిగి
పెరసిన విద్యా, కౌశలులు కాంతి యంద్రు ....
కావ్యా 2. 28.

సీ. దానగుణంబునఁ ద గ్గొనర్చుచు కాదు ధనవృద్ధి
నిరసించు ధనదుమించు ... చెన్న. పీఠి, 95.

చం. అమలినతేజ మెన్నఁ దరుణారుణకోటికి
మించుఁ జూపెడున్ ... పద్మ 1. 190

5. మట్టియ, స్త్రీలు కాలిరెండవవ్రేలికి పెట్టుకొను ఆభరణవిశేషము, పురుషులు కుడికాలి రెండవ వ్రేలికి పెట్టుకొను ఆభరణవిశేషము

రగడ సరిపెణలు మించులును సాటిలేనితురాలు,
రంగుగల ముంగాముర్రాలు నాభరణములు.
హంస. 5. 656.

వ. అప్పురంధిజనకునకు నరణంబుగా మించులు గండపెండెరంబులు రాకట్టుమొలకట్టు లుంగరంబులు ముంగ్రై మురారు లంగదంబులు.
ప్రబంధ 905

విశే 1. తళతళ కాంతిగలది.

ఉ. వాలికమించుఁగన్గొనలవాకిట నల్లన సంచరింపనుం, జాలక ... నైష 2. 112.

సీ. తనమోముసొగసుఁ గన్గొన నెప్పు డంధుండు
మించుటద్దంబు చే నుంచుకొన్న ...
సీతా. 3. 45.

2. అధికము. గొప్పది

ఉ. కాంచి కటీతటీఘటితకాంచనచేలములన్ దృఢస్థితిన్, గాంచికలన్ బిగించి మణికల్పిత భూషణపంక్తి చక్కఁగా, నుంచి కరారవిందముల నొప్పుగుచిమ్మనగ్రోవి మించు లౌ, మించులసంచు నొంచ నెలమిన్ బలిమిన్ చెలిమిం జెలఁగుచున్ ఇందు. 3. 54.

(మించు లౌ – అధికము లగు, మించులసంచు – కాంతుల విధము.)

సీ. పైమీఁది దుప్పటి బరువనువారిచే మించైన మూట మోయించినావు ...
సిం. నార. 47.

ద్వి ముల్లోకముల సమమును మించు లేని, మల్లాపురం బనుమహనీయపురిని ...
ద్వి. పరమ 1. 40.

ఇ. మించేడుగు, మించేనాడు, మించారు, మించేఁగంటి, మించేఁగన్ను, మించేఁగాలు, మించేఁబోఁడి, మించేదల.

మించే² వి ఒకజాతిడేగ.

గీ. వాద్రణంబును జలకట్టె బైరి గిద్ద, చంచడము
సాళువము శనిశరము మించు, వేష్ట్రిమును తళు
కాదిగ వేర వేర, నొప్పుడేగల జత గూర్చు
కుండుటయును ప్రబంధ. 191.

మించేఁగంటి వి (√మించే) చంచలాక్షి, మెఱుపువలె చలించుకన్నులు గల ఆఁడుది, స్త్రీ

ద్వి. తొంటిచందమున నాతొలిమించుఁగంటి, చంటి
డాపలఁ జేర్చ జలజనేత్రుండు ...
ఆ మ క. 1. 37 పు. 16 పం.

మించేఁగన్ను వి (√మించే¹) పిల్లి.

సీ పొసఁగు రాజావర్తవుం జారువములకుఁ
బొంచువైడూర్యంబు మించుఁగన్ను ...
రా. వి. 5 85.

మించేఁగాలు వి (మించే¹ + కాలు) దక్షిణపాదము.

ఉ. క్రొన్నెలతాల్పు నింగిసిగకుం గనుగందని పూలదండయున్, వెన్నునిమించుఁగాలిబొటవ్రేలికిఁ గూఁతురు .. రామా 5 19

మించేఁబోఁడి(ణి) వి (√మించే¹) మెఱుపువలె మనోజ్ఞమైన ఆఁడుది, స్త్రీ

గీ ... అడుగులు చెంగలువలు, బొమలు సింగిణు
లమ్మిన్నంచుఁబోఁడి కరయ ... నీలా. 1. 56.

వ ... గండోపలంబులపై వసియించు చెంచు
మించుఁబోఁడుల ... దశా. 5. 115

గీ మేటిరంతులకు సురతాణి మించుబోణి, దాని
కెనయైనచాన జగాన గాన ...
శశాం. 4. 50.

మించేదల వి. (√మించే¹) 1. ఆధిక్యము. 2. అతిక్రమణము (శ. ర.).

మింటిముక్కిడివల వి. (√మిన్ను) జాల విశేషము, ఒక విధమైన వల.

కం. మెడవల సన్నపువల త్రోఁ, పుడువల డొంక
వల మింట ముక్కిడివల దాఁ, టుడువల ...

ఆదు తెసఁగెడి వలలున్ ..
హంస 4 185

మింటికాఁపరులు వి. బ. (√మిన్ను) దివిషదులు (సముద్ర వర్ణనము) సీ. మింటి కాఁపరులకు మృష్టాన్నపాత్రంబు సకల దివ్యపదార్థ జన్మ భూమి .. చం. రా. 2. 3.

మింటికాఁపురంబులవారు వి. బ. (√మిన్ను) దివిషదులు, దేవతలు.

ద్వి. బంగారు బోఁడుల పాలిండ్లబోలు, బంగారు
కుండలవన మించి మింటి, కాఁపురంబుల
వారు కని సన్నుతించు, గోపురంబులు
ద్వి. పరమ. 1 33 పా.

మింటితెరువరి వి. (√మిన్ను) 1 ఖేచరుఁడు, సూర్యుఁడు (శ. ర.)
2 బ. దేవతలు.

కం. ఆడిరి వేలుపుచానలు, పాడిరి గంధర్వసతులు
ప్రమదం బెసఁగన్, బ్రోడ లగు మింటితెరువరు,
చేడియ లటు చల్లి రలరుసేసలు వేడ్కన్
జాహ్నవి 1. 138.

గీ. ముదము దైవాఱ ముప్పది మూఁడుకోట్ల,
మింటి తెరువరిమూఁకలు నంటి కొలువ ...
చంద్రా. (శ. ర.).

మింటిమానికము వి. (√మిన్ను) అంబరమణి, సూర్యుఁడు

వ. .. వేఱొండు దివసంబున జనకతనయ
పగలింటి మింటిమానికంపుఁగాఁక తగులు
సోఁకులకు నులుకుచు ... రామా 5. 33.

మింటిమ్రాను వి. (√మిన్ను) కల్పవృక్షము.

సీ. మింటిమ్రాఁకులవంటి యంటిమ్రాఁకులు ప్రాఁకి
జుంటితేనెలు గ్రాలుసోంపు మాని ....
వాల్మీ 2. 129

మింటిసికవేల్పు వి. (మిన్ను + సిక + వేల్పు) వ్యోమకేశుఁడు, శివుఁడు

కం. మింటిసికవేల్పు మిక్కిలి, కంటిసెకన్ నోఁచి
పుట్టు గానక సోఁకున్, వెంటఁబడి మరుఁడు
వాలుం,గంటి రాఁదగునె యొంతగఁడము గడ
చెన్ .. యయా 5 138.

మింరుఁడు సం. వి. అ. పుం. విటుఁడు

కం. మింరజనదత్తమేషీ, కంబళము ద్వ్యాకరము
కడునెమ్మదిఁ మృత్కుంర సరిపె వేశ్యాళి,
కంరుల కత్తటిగమ్రహోపకరముండెడున్ ..
వైజ. 3 83.

మిండ వి. రక్తపుచ్ఛిక, నలికండ్లపాము.

సీ. .. నల్లికం చన నలికితె యన, మిండ యం
చనఁగను మీఱు రక్తపుచ్ఛి ..
ఆం. భా. 2 87

మిండఁడు వి. (సం. మిరః, క. విడ్డ) 1. విటుఁడు

కం. తిండికతంబునఁ గండలు, మెండుగఁ దాఁ
బెంచి మగఁడు మెదలఁ డనుచు ను, ద్దండత
నది మిండనికిన్, పండినకుడు మనఁగ దద్దు
వైఖరి నుండున్. శుక 2. 102.

కం. పుడమి నిఁక లంజెతల్లిన్, గడుమీఱిన యట్టికీడు
గలదే యది యొ, య్యెడఁ జూచినఁ గూఁతున
కున్, మెడకోణము ద్రోపుగుదియ మిండల
కెల్లన్. ద్వా. 4. 228.

గీ. కోఁఅసిగ వేయుచోటనే కొమ్ము పుట్టి, చెఱ
చినది గాని యొంతైనఁ జేయవచ్చు, కడపట
భుజంగవేషంబు వడసినప్పు, డుఁడుఁబో గండు
మీఱి యిమ్మిండతపసి. రా. సూ 2 110.

గీ. అంగజారాతి యొక మిండజంగ మగుచు ....
కాశ. 1 30.

గీ. జారుపేరు మేలు, వాఁ డనఁగ మిండఁ డన
మిండగీఁ డనఁ దగు. ఆం. భా. 2. 115.

2 పురుషుఁడు

సీ. ధంలోవ గలుగు నొప్పర మిండలకు నెల్ల
మొదలు నాఁ జాలినమూర్తివాని ...
దశ. కు. 5. 40.

గీ. పుండరీకుని మానసాంభోజపీఠి, మిండతుమ్మెద
యై యుండు నిండుకొలువు ...
పాండు. 2. 11., నైష. 7. 17

విశే. (క. మిణ్డ త. మిణ్ణన్) 1. అధికుఁడు, శ్రేష్ఠుఁడు, అధికము, పెద్ద.

ఆ. పేర్మి నదురుగుండె పిక్క చెదురు లేక, యుండ
పచ్చుఁ బేదయులకు దక్క, రమణ గోఁచి
పాఁతరాయఁడు దొంగల, మిండఁ డనెడి
మాటమేలు దెలిసి. కుచేల. 3. 47.

సీ. సరళసౌదామనీ సల్లాపముల మేను గలుపాఱు
మిండ మేఘంబువోలె ..

గీ. నాతకాంతకుఁ జిట్టంటు లంటి యంటి, చెలువ
ఁకు యౌవనము విందు చేయ నున్న, మాన
గుణసిద్ధు మన్మథమంత్రసిద్ధు, రుచిరరసవృద్ధు
నా యనిరుద్ధుఁ జూచి
ఉ. హరి. 5. 182. (వీరేశ. పా)

కం. కిమ్మీరాంతక బలునకు, ధమ్మిల్ల నవప్రసూన ధరు
నకు. దరుణీ, సమ్మోహపంచశరునకు, దమ్మయ
బసవనికి నుభయదళమిండనికిన్ ....
నా. పంచ. 1 46.

2 తరుణము, లేఁతది.

(చూ. మిండప్రాయము)

ఇ. మిండగము, మిండగాఁడు, మిండగీఁడు, మిండత, మిండప్రాయము, మిండఱికము, మిండలకోరి, మిండాటము.

మిండగము వి (√మిండఁడు) జారత్వము. (చూ. మిండగీఁడు)

మిండగాఁడు – మిండగీఁడు వి (మిండఁడు + కాఁడు. స్వార్థమున.) విటుఁడు.

ఉ. ఓ మునిసార్వభౌమ సరసోక్తుల గాఁపని మిండ
గానితో, నేమని నిందసేసె ...
నిరం. 4. 36.

మిండగీఁడు – మిండగాఁడు వి. (మిండగము + ఈఁడు. బ. మిండగిండ్రు) విటుఁడు.

సీ. కామిని యూతఁడే ఘనజటావళిలోన మిన్నేఱు
దాఁచిన మిండగీఁడు ... వీర. 3. 157.

ఆ. కడిమికత్తు లమ్మి నిడువాలుఁగన్నులు, గండ
మీల నడఁచుమిండగీఁడు
క్రీడా. 243., ఆం. భా 2 115.

మిండత వి. (మిండఁడు + త) జారిణి, అంకుటాలు.

ద్వి. బిడ్డల కొసఁగక పెండ్లాని కిడక, వడ్డి కిచ్చుచుఁ
జీమవలెఁ గూడఁబెట్టి, ధనమంతయును మిండ
తల కిచ్చె ...
ద్వి. హరిశ్చం. ఉ. 1063 పం.

వ. అట్లదత్తప్రతివచనుం డై యుండ నమ్మిండత
వెండియుఁ దెరువరి నీక్షించి ..
వేం పంచ. 4. 424.

మిండప్రాయము మి. వి. (మిండఁడు + ప్రాయము) యౌవనము.

ద్వి. దండిగుండము ముంపఁ దక్షణమాత్ర, మిండ
ప్రాయంబున మీఁదికి నెగయ ..
ద్వి భాగ. 4. 2009. (బ్రౌ.)

మిండఱికము వి. (మిండఁడు + ఱికము) అంకు. జారత్వము.

ఉ. .. ఏను మీ, దేవత యున్నవీటి కరుదెంతునె
మిండఱికంబుచేఁతకై, లావున రాక వేఱొక
తలంపున వచ్చినఁ గీడు పుట్టదే ...
ఉ. హరి. 1. 67.

గీ. మనుపఁ బుట్టింపఁ ద్రుంప సమర్థుఁ డీవి, ఖుండు
పదియాఱు వేలాఁడుపిండునిండు, మిండరిక
మునఁ గడముట్టకుండు మనసు, వాఁడు వీఁ
డమ్మ యదువంశవల్లభుండు.
పాంచ. 2. 16.

మిండలకోరి వి. (√మిండఁడు) మిండత, జారిణి (శ. ర., బ్రౌ.)

మిండాటము వి. (√మిండఁడు) జారత్వము, అంకుతనము.

కం. మిండాట మాడి పొలిసిన, మిండలకును దైన
వృత్తి మే లని ....
దశకు. 5. 58., 6 95.

మిక్కటము – మిక్కుటము విశే. (త మిక్కుటు.

క మెక్కళ) మిక్కిలి, అధికము (శ. ర., బ్రౌ.).

మిక్కిలి విశే (√మిక్కులు త మిక్కు) 1 అధికము, ఎక్కువ

కం అక్కొడుకు నజ్జనాభుం, డక్కజముగ నెత్తి
కొనుడు నందఱుఁ జూడన్, గ్రక్కున నొక్కట
నడఁగెను, మిక్కిలిచెతులును వాని మిక్కిలి
కన్నున్ భార. సభా 2 57.

చం. ... సుమనోవిభుతుల్యుఁడ వైననిన్ను మి
క్కిలియగు భక్తిఁ గొల్చి కృతకృత్యతఁ బొం
దుదు మట్టు చేయవే
భార విరా 1 205

ఉ నిక్కము బంట వై యప్పుడు నీరజనాభుని ముం
దటన్ గడున్, మిక్కిలిమాఁట లాడి యిటు
మేకొని వచ్చితి కాఁర్యభారం మీ. వక్కట నీవ
శంబె భువనైకధురీణుఁడు దానవాంతకుఁ
డెక్కటి చేయునేఁత. హరి ఉ. 5. 69.

సీ. ఎచ్చు పెల్లదనము హెచ్చు మిగత మిక్కిలి
యెక్కువ మెం డగ్గలము పెచ్చెదుగు నాఁగ
నధికంబు తోఁచుచుండు ...
ఆం. భా. 3. 24., పరమ. 3. 272 పొ

2. శ్రేష్ఠము, సర్వోత్కృష్టము.

కం. కావున సత్యము మిక్కిలి, గా విమల ప్రతిభఁ
దలఁచి .. భార. ఆది. 4. 96.

సీ. సత్యంబు పలుకుట సర్వధర్మములకు మిక్కిలి
యన్నృతంబు మేటిపాతకము ...
భార. శాం. 3 45.

క్రి. విశే. అధికముగా, ఎక్కువగా.

ఉ. ... విదర్భజా స్తవనశీలుర మిక్కిలి గార
వించుచున్ ... నైష. 6. 31

కం. రక్కసులు వేడబంబుల, మిక్కిలి నాముకొని
కొట్టుమిట్టాడంగా, నక్కట యొక మెక
ముపకై, యిక్కానల నొంటి దిరుగు టిది తగ
వగునే ... యయా. 2. 57.

సీ. మోపోట మంత్రంబుచో మిక్కి లిడుకొంట
మంత్రభేత్తకు నాజ్ఞ వఱచి యుంట ..
ఆము 4. 252.

మిక్కిలికంటివేల్పు వి (మిక్కిలి + కన్ను + వేల్పు) శివుఁడు, ముక్కంటి.

గీ. కన్ను దెఱమానికము ఒండికల్లు ఒగిలె, కాఁడు
నై యొప్పి మిక్కిలికంటివేల్పు, నలరఁజేయు
వలంతి యగ్గలపుఁబల్లి, దవము నెఱపుచు నంత
కంతకు వెలిఁగె. అచ్చ. రా అయో. 19.

మిక్కిలికంటిసామి వి. (మిక్కిలి + కన్ను + సామి) మిక్కిలి కంటివేల్పు, శివుఁడు.

ద్వి మ్రొక్కి యిట్లనెఁ జిత్తమునఁ దలపోసి,
మిక్కిలి కంటిసామికిని నామీఁద. నెన్నఁడు
దయ వచ్చు నెపుడు పెడ్లాడు ..
మృ వి. 2. 43.

మిక్కిలిక(న్ను)ను వి. (మిక్కిలి + కన్ను) మూఁడవకన్ను, ఫాలనేత్రము

కం. విను మఱక వొడమి మిక్కిలి, కను దెఱచిన
త్రిపురవైరి వడి యీయర్జునునందు దోఁచు
చున్నది ... భార. భీష్మ. 3. 63.

కం. ... ఈతటినిం, గనుగొనుపుణ్యుఁడు మిక్కిలి,
కనుఁ గొను నెన్నుదుట నెన్నఁగాఁ దర
మగునే .. దశా. 1. 123.

సీ. గుజ్జువేలుపు ముద్దుఁగుఱ్ఱ మిక్కిలికన్ను పునుక
కంచంబును భూతిపూఁత ... రామలిం. 1.

ద్వి కర మర్థి మిక్కిలి కన్నిచ్చుటయును ...
ద్వి. భాగ. 8. 614. (బ్రౌ.)

మిక్కిలిచూపు వి. (మిక్కిలి+చూపు) మూఁడవ కన్ను, ఫాలనేత్రము.

సీ. పునుక తమ్మంటులఁ బొలుచుపీనులవారు
నొసల మిక్కిలిచూపు లెసఁగువార ...
పాండు. 1. 95.

మిక్కిలివాఁడు విశే. (√మిక్కిలి) అధికుఁడు.

ఉ. .. పాండవుల్, మిక్కిలివారు నీతలఁపుమే
గెలువన్ వశమే మహేశ్వరా ...
భార. ద్రో. 5. 124.

మిక్కిలు అ. క్రి. (క. మిగు. త మికు.) 1 అతిశయించు

కం. తల దలతోఁ దాఁకించిన, దల మీఁగాలు గాలఁ దాఁకించిన మిక్కిలుఁ గాలు గేలు సేతుల, గులికినఁ దనచేయి మీఁ దగున్ ప్రేటున కున్. ఉ. హరి. 6. 106.

2. విజృంభించు, చెలరేఁగు.

సీ. ఆదిత్యుఁ డుదయింప నభిముఖం బై నక్క వాపోయె మంటలు వాతఁ గలుగ, మిక్కిలుచున్నవి మెఱసి గృధ్రాదులు గర్దభాదులు దీర్చి క్రందుకొనియె .. భాగ. 1 337.

వి. మిగులు, విశేషము (బ. మిక్కిలులు, మిక్కిళులు, మిక్కిళ్లు.)

వ్యా. బలుదెక్క చిఱుదెక్క పాళ్లమిక్కిళ్లు. పరదేశి విద్యార్థిపా లంచు ...
బస. పు. 7. 39 పం. (చి. ని. పా)

జ. మిక్కిలి, మిక్కిలి కంటివేల్పు, మిక్కిలి కంటిసామి, మిక్కిలికను, మిక్కిలిచూపు. మిక్కిలివాఁడు

మిక్కుటము – మిక్కటము విశే. అధికము,

మ. . అం, తటిలో నీపని సక్కనయ్యెడు నపేతప్రాణుఁగా వింతు మిక్కుటపుం గ్రొవ్వడఁగంగఁ గుందు నెద మీఁగోపుండునుం బాలికా... హరి. ఉ. 6. 143.

ద్వి. కోపించి యపుడు మిక్కుట మైనకడిమి, దీపించి దూషణత్రిశిరులు మొదలు ...
రం. రా. అర. 160 పు. 28 పం.

కం. . . కోపదహనుం డత్యుద్భటమూర్తిఁ దాల్చె నన మిక్కుట మై కడకంటికెంపు గొమరారంగన్ ... భార. అశ్వ. 4. 16

మ .. పొల్పొందుశూలంబు మిక్కుటపుం దెంపునఁ బూని కేశవుని వక్షోదేశమున్ గ్రుమ్మె ..
ఉ. రా. 2. 202., నీలా. 1. 14.

మిగత విశే. 1. మిగిలినది, శేషించినది.

(వ్యవ.) రైతుకిన్ననే మిగతసొమ్ము యిచ్చినాఁడు (వి అని శ. ర).

2. అధికము.

సీ. ... ఎచ్చు పెల్లదనము హెచ్చు మిగత మిక్కిలి యెక్కువ మెండగ్గలము పెచ్చెదుగు నాఁగ నధికంబు దోఁచుచుండు ...
ఆం. భా. 3. 24

వి లాభము.

గీ. మిగత మిగు లన లాభంబు మీఱుచుండు . .
ఆం. భా. 2. 267

(ప్రాఁతప్రతి పా. మిగితి క్రొత్తప్రతి పా మిగిలి తాళప్రతిపా.)

మిగులు –మివులు అ. క్రి. (క మిగు. త మికు.)
1. సంఖ్యయందు అధికమగు, ఎక్కుడగు, అధికముగా కలుగు, ఎక్కువగా పుట్టు.

ఆ. వీని నొరులు సంపగా నోప రెవ్వరు, నెవ్వరేని వీని నెత్తికొనుడు, మిగిలి యున్నబాహు యుగళంబుఁ గన్నును, నడఁగు వీని కతఁడ యంతకుండు . . భార. సభా. 2. 43.

క మాయందు లేనిగుణములు, మీయనురాగమునఁ జేసి మిగిలి వెలింగెన్ ... భార. అర. 1. 8.

2 అతిశయించు, ఎక్కుడగు.

సీ బెగ డంత కంతకు మిగిలిన నింతికిఁ బదము నటఁ దొట్రుపాటు బెరసె ...
భార విరా. 2. 106.

చ. ... సురాంగనాలికిన్, మిగిలినపేర్మిమైఁ దనరుమేనక దల్లి ... కు. సం 7. 252.

క. నారాయణు భూప్రభృతిక, గౌరవదద్వస్తువితతికంటె మిగిలి పెంపారుగరిష్ఠత గలపర, పూరుషు శరణంబు వేఁడి పొగడెద నిన్నున్.
ఆము. 6. 101.

3. మీరు, తలకడచు, నడచిపోవు, దాటు.

కం కురుసేనఁ జూచి యప్పుడు, నరనారాయణులు
దమమొనకు మిగిలి సముద్ధతలీల సూర్య
చంద్ర, స్ఫురణము లొక్కెడవ మెఱయు
పోలిక నమరన్. భార. భీష్మ 2. 170

కం నిజఘటకు మిగిలి యుత్తరు, గజ మమ్మద్రేశు
రథము గదిసి తురంగ, వ్రజముపయి కడచె .
భా. భీష్మ. 1 182.

గీ. ధరణి మొదలైన పంచభూతములకంటె,
మనసుకంటెను బుద్ధికంటెను మహత్తరంబు
గాలంబు గాలతత్త్వంబు మిగిలి, యుండు పెపుఁ
డిజ్జగంబుల కొడయఁ డతఁడు.
భార. శాం. 4. 197

4, మట్టుమీఱు.

గీ పరుషవాక్కులఁ గ్రూరంపుఁ జరితములను,
మిగిలి వర్తించువారు నా మెచ్చు గారు .
భార. శాం. 5 11.

తరలము. ... అన్యులసంపదల్, మిగిలి చేకొన
నిట్లు చేసిన మెత్తురే మది నుత్తముల్ ...
భార. సభా. 2. 314.

5. విజృంభించు, చెలరేఁగు.

ఉ. ఏపున దానవుల్ మిగిలి యొందును వేలుపు
మూఁకఁ గ్రూరమా, యాపరికీర్ణపాశనిచయం
బులఁ గట్టిన ... హరి. పూ 4. 100.

6. అతిశయించు, ఉత్కృష్టమగు

ద్వి మిగిలినబాసకు మెచ్చి ప్రాయంబు, మగుడఁగ
నీఁడె కుమ్మరగుండయకును ..
బస. పు. 6 954 పం.

7. అతిరిక్తమగు, వేఱగు.

గీ. అర్జునుఁడు ప్రాణతుల్యుండు హరికి నట్లు, గాన
జలపూర్ణమంగళకలశమునకుఁ, బాద్యమునకును
గుశల సంప్రశ్నమునకు, మిగుల నొండు
జనార్దను మెచ్చు గాదు
భార. ఉద్యో 3 160.
భార. శాం. 6 600.

8 శేషించు.

వ్యవ.) పెండ్లికి తెచ్చిన సంభారములలో చాల
భాగము మిగిలినది.

9. నిగుడు, మీఁది కుబుకు

చం కవవలు డించి యే గుమకఁగా సురెఁ గొం
కులఁ దార్చి కూలుడు, న్నివిడినబొజ్జపై
మిగులు నిద్దపుదోవతి దట్టి డొల్లి రాఁ, దివిచి
పెనఁగ వల్లువముఁ ద్రెంచి. ఆము. 6 81.

స క్రి అతిశయింపజేయు, పెంపొందించు.

సీ నిడువాలుకనుదోయినినుపారుకాంతికిఁ గతికి
క్రిఁగన్నులనలువు మిగుల ... నిర్వ 1 55

ఆ క్రి, స క్రి, 1 అతిక్రమించు, మీఱు.

కం నగుచు బృహన్నల యిట్లను, జగదీశ్వర పుత్రి
నాకు సారథ్యము నేర్పు గలదె నీ మాటకు నే,
మిగులంగా వెఱతుఁ గోదము మీఁద
ట్లుండెన్, భార. విరా. 4. 60.

కం. రావించి తగవుమై సంభావింపవ లెక నాఁడ
పాండవు లలుకం, గో విడువరె మిగులుదురే,
నీవచనంబులకుఁ బిలిచి నిలుపుము వారిన్.
భార. ఉద్యో. 2. 206.

మ .. భుజబలాటోపంబుమై నొండొరున్, మిగులం
జాలక కొంతసేపు వడి మేమే కోరి రుగ్రా
కృతిన్ ... భార విరా. 2 348.

కం. ఇనశశితేజంబుల జగ, మనిశము విధి నడపు
టెంత యని వాని మహిం, జననీకతారక ప్రభ,
జన నడపెడి మిమ్ము మిగిలి సామర్థ్యమునన్ . .
కు. సం, 4. 380.

కం నను మిగిలి జగతి కల్పించినవాఁ డెవ్వఁడు
నిత్యాంతచిత్తాహమికన్, నను మిగిలి యజ్ఞ
ఫలముం, గొని యొడువాఁ డెవ్వఁ డనుచుఁ
గోపించుటయున్. వరాహ. 5. 105.

ఉ. ... పురసంహారుఁడైనఁ బురాకృతంబులన్,
దా మిగులంగ నేర్చునె వృథారుదితంబులు
తక్కు మిక్కుడన్ ... దశకు. 5. 100.

(దీని తుమున్నాద్యర్థకరూపము క్రి. విశే. గా. ప్రయోగింపబడి మిక్కిలి, ఎక్కువగా, అధికముగా, అత్యంతము. అనునర్థముల నిచ్చుచున్నది.)

చం. జగడఁపుఁగూటి సత్తరువు సారెకుఁ గోరుచు వీరి వారినిన్, దగిలెడుతందనాలజడదారి పొరింబొరిఁ గుంచె వీచుచున్, మిగులఁగ వీణె మీఁటుచు. కళా. 3. 197

సీ పవలెల్ల దీర్ఘికాంబువుచల్లుపోరాట నలసి మృణాలికాజడము లైన,బాహువు ల్తమదు కూర్పరముల కెదురుగా మలఁచి శాపులఁ గర తలము లునిచి, ప్రాల్మలి మిగుల నార్పనికమ్మ క్రొమ్ముడిఁ దనిమొగ్గవిరవాది దండ విరియ, ధౌతగంధామోది శీతలస్తవములు పొందఁ గౌఁగిళ్లతో బోరగిల్లి.

గీ. ... ప్రియల వేఁకువఁ దొడ వెచ్చరించికలసి, రెలమి ధమ్మిల్లు దఱపివెన్నెలబయళ్ల .., ఆము. 2. 61.

కం. ... భోజజనపాలసుతం, దరుణీమణిసాత్రాజితి, నిరువుర మన్నించి మిగుల నిచ్చుం జవవుల్ ... పారి 1. 41.

మ ఇది మీనం బగు నైన నేమి ... నిశితమౌ కుంతంబునం గ్రుచ్చి యెత్తుదునో మీఁదికి నివ్వ డంచు మిగులం దుర్వార గర్వాంధుఁడై కదియం జూచి. దశా. 1. 293.

వి 1 శేషము.

సీ. ఏవీట సతులపాలిండ్లపై గంబూర నవహారము లచిప్పకవుచు మాన్చు, మలయజం బేవీటఁ దొలుఁజెక్క దులిచి మేడల కిడ్డమిగులు భూములకు డిగ్గు.

గీ. తనరు దక్షిణమధుర సాంద్రద్రుమధుర .., ఆము. 2. 3.

2. లాభము.

సీ. ... మిగతమిగులన లాభంబుమీఱుచుండు. అం. భా. 2. 267. (ప్రాంతప్రతిపా)

జ మిగుల్చు.

మిగుల్చు(లుచే) స. క్రి. (√మిగులు) మిగులఁ జేయు, శేషింపఁ జేయు

ఉ ... నెయ్యి చాలునుం, ద్రావుచు నొక్కనాఁడు శిశురత్నము గొన్ని మిగిల్చి యిచ్చినన్ ...

మిటమిట వి. 1 ఎండ వెన్నెల కాయుటయం దగు ననుకరణము

కం ఈసాధ్వి యెట్లు నడచెనొ, మీసంగడిఁ గటికి యెండ మిటమిటఁ గాయన్ .. సుద. 2. 25.

కం . వెన్నెల, మిటమిటఁ గాయంగ మేను మిగుల నెఱియదే ... కళా 6 267.

వ. . . పండువెన్నెల నెట్టుకొని పట్టపగటి వగిదిఁ గనుపట్టి మిటమిటఁ గాయునప్పుడు .. భాను. 3 20.

2. మండుటయం దగునకరణము

చం మిటమిట మండువేసవిని మించుదివాకరుఁబోలి యుగ్రతన్ ... భాగ. 10 ఉ. 915.

3. చూచుటయం దగునకరణము.

కం. పులి వట్టినవృషభముగతి, మెలఁగఁగ మిడుకంగ వెఱచి మిటమిటఁ జూడఁగ, బలుదైత్యుఁ దిగిచి యూరుస్థలమున నిడి మోము జూచి దగ నిట్లనియెన్. పద్మ. 7. 117.

(కర్మధారయంబున నిగాగమము వచ్చి మిటమిట కలది యను. విశే. యర్థ మిచ్చుచున్నది.)

కం మిటమిటని కటికియెండన్, బటపటపటఁ బగిలి పాయవడిన వెదురులన్ ... చంద్ర. 1. 152

కం మిటమిటనియెండ గాయఁగఁ, దటతటమని గుండె లదరఁ దల్లడపడి ... పద్మ. 4. 53.

జ. మిటమిటన.

మిటమిటన వి. (√మిటమిట) మిటమిట యనుట (శ ర.).

మిటా(రా)యి వి (క. మిటాయి, త మిట్టాయి, హిం మిఠాయ్) మధుర మైన భక్ష్యవిశేషము

(వ్యవ) ఈకఱవు దినములలో మిఠాయితో సమారాధనము చేయుట చాల కష్టము.

మిటారకత్తె(త్తియ) విశే. (√మిటారము) యౌవనగర్వము గలస్త్రీ; ఆఁడుది.

చం కలికి మిటారికత్తె యనఁ గారుచొకాఁటపు మేలుబంతి ...
దశా 8 677.

మిటారము వి. 1. విలాసము, శోభ

సీ. నిక్కు మిటారంపు నీటు మిటారము తెక్కు తెక్కర ... వహ్వాయ అనఁగ విలాస మొప్పుచుండు.
ఆం భా. 1. 139.

చం అలజడ యందమున్ మెఱుఁగుటారు మిటారము నాకు ముందుగాఁ, జిలువకొలం బటంచుఁ జెలి చెప్పక తొల్తనె చెప్ప ...
విజ వి. 1. 121.

కం. కా కుండిన నీగోమును, నీకళుకున్ మైమిటార మీతేటకళల్, లోకమునఁ గలవె చెలువల, కాకమలజునేర్పు పొగడఁగాఁ దరమగునే.
ఉ. హరిశ్చ. 3. 46.

2. యౌవనగర్వము.

సీ. సొగసు మిటారంబు సొంపు సొయ్యారంబు నీటు బగ్గుతనంబు వెఱతనంబు ..
హంస. 5. 86.

వ. ... కెందలిరుటాకుల మిటారంబులు గల మహీరుహంబు లన్నియు ..
ఇందు. 4 37.

విశే. 1. విలాసము గలది.

ఉ. ... ఎక్కడనుండి వచ్చునో, పక్కన వచ్చి నమ్ముచలపాది మిటారపునవ్వు లొక్కటన్ ....
కువల. 5 33.

చం. ... మిటారపుఁ గల్కిచూపులం, దొరసిన సిగ్గుతో నళుకుతో సతతంబును గ్రొత్తపెండ్లి కూఁతురు పరిచర్య సేయ ...
దశా. 6 32.

2. సిక్కు కలది, ఉన్నతము.

ఉ. ... మేలి పసిండిగిండ్లు నిం, కెట్టుగ నీ డనం బొసగు నింతి మిటారపు గుబ్బదోయికిన్ ...
నీలా. 2. 23.

3. ఒప్పిద మైనది, మనోజ్ఞమైనది.

సీ. ఈ మిటారపుఁజందమామ రాతిన్నెపైఁ గొమ్మ యుంచుక సేపు గూరుచుండె
రసిక. 4. 43.

4. అధికమైనది, అతిశయించునది.

ఉ. .. పెంగొమ్మల కిమ్మిటారపుం, జా నొక యింతయున్ గలుగఁ జాలునె ..
అచ్చ. రా. బాల. 144.

ఇ: మిటారకత్తె, మిటారి, మిటారించు, మిటారింపు, మిటారికత్తియ, మిటారికాఁడు.

మిటారి వి. (మిటారము + ఇ³) 1. యౌవనగర్వము గలయాఁడుది.

ఉ జవ్వని యెవ్వనిం దలఁచి చయ్యనఁ బోయెదవే మిటారి నీ, జవ్వనమున్ విలాసమును చక్కఁదనంబును నీటుఁ జూచినన్, బువ్విలుకానికైన భ్రమ పుట్టుఁ గదే భువనైక మోహినీ.
ఉ. రా. 4. 196.
ఆం. భా. 2. 105.

2. విలాసవతి, ఆఁడుది

కం. పగడంబుల జగడంబుల, జగడంబు లిడున్మిటారి చవిమోవిరుచుల్ ...
ప్రబంధ. 403.

గీ. పెక్కువగ జక్కిణీకొప్పు ద్రొక్కి నొక్క, చక్కనిమిటారి నరపతుల్ సొక్కి చూడ ....
దశా. 7. 287

సీ. వనవింటిదంటఁ గన్నమిటారి నూఁగారు తీరులా యీ నాచుతీవె చాలు ...
దశా. 1. 164.

కం. మున్నొక్క పట్టణంబున, సొన్నారిమిటారి నేర్పు శూరత్వము గై,కొన్నది యై నడచిన

కథ, చెన్నుగ వినిపొమ్ము కడువిచిత్రము
కొమ్మా హంస 2. 177.

విశ. 1. మనోజ్ఞము, ఒప్పిదమైనది

ఉ. కమ్మనివింటిజోదు నెఱకైదువులైన మిటారి
తమ్మికే కమ్మని నెట్లు వోలు
వసు. 5. 101

2. విలాసము గలది.

ఉ జాఱెడు పైఁటతోఁ గులుకుఁ జక్కవ
గుబ్బలతో మిటారిన, వ్రాలెడు మోముతో
గిలుకు టందెలతో . దశా. 2. 350

ఉ. గొల్ల మిటారి గుబ్బెతల కోర్కులపంట తదీయ
మానముల్, గొల్లలు బెట్టుదంట మరుగూరిమి
గాంచినమేటి . .
ముకుంద. 1. 51 పొ 3 పం

చం. ... అనంగుని మామవెలుంగుసానఁ దీఱిన
కలువాఁడితూపుఁ గికురించిన యోరమిటారి
చూపునన్ ... సారంగ. 2. 113

3. శ్రేష్ఠురాలు, శ్రేష్ఠము.

ద్వి. చెలులలోన మిటారి చికిలికటారి ..
ద్వి. నల. 1 573

గీ. ఒరపులకు నెల్ల నొజ్జయై యుండె నపుడు,
భుజగగజగామిని మిటారి పొలుపు మీఱి ...
విజ. వి. 1. 76

4 వాఁడి గలది.

గీ. వారిలో వారిలోలకహారకముల, వనరుట
ద్భృంగగంగఁ జేకొనిరి సురలు, మారుని
మిటారిచికటారి గౌరి యనెడు, హొంతకారి
వరించె నయ్యంతకారి. చం. రా. 3 4.

ఉ. ... మరుఁడు . . గడిదేఱినదారి మిటారి
కల్వపూ, నేజను వైచె నద్దనుజనేతలచిత్తము
లుచ్చి పారఁగన్ ... దశా. 2. 300.

5. ఉన్నతి గలది, నిక్కు గలది.

చం. కులుకుమిటారి గుబ్బలును గ్రొమ్ముడులున్
బిగికొనులుం బిఱుందులు గదలంగ ...
నీలా. 1. 39.

ఉ కోడెమిటారిగుబ్బగవ గుబ్బెత గ్రుమ్మిన
మున్ను చల్లువో, రాడినక్రాంతి దీఱఁ బుల
కాంకురముల్ చెలువారఁ గుంజరి, క్రీడల
నుబ్బ, హస్తిపతికిన్ బ్రతియై జలకేళిఁ దేలి
యున్ . ఉ. రా. 6. 106

మిటారించు అ. క్రి (√మిటారము.)

1 నిక్కు, పైకుబుకు.

ఉ . మించునొయారమున్ గులుకు నెన్నడ
యున్ విటఁజాలుకొప్పునొ, క్కించుక జాఱు
పయ్యెదయు నిట్టట్టు దూలెడు హారముల్
మిటా,రించు కుచంబులున్ జలదరించు
వలగ్నముఁ బొల్పు మీఱఁగన్ కళా 3. 17.

మ. .. జిల్గుపయ్యెంటలోన్, గులుకున్నిబ్బెపుగబ్బి,
నిబ్బరపుఁ జన్నుల్ బల్ మిటారింపగా .
దశా 2. 351.

2 వ్యాపించు, ప్రసరించు

మ. పొడువుందిప్ప తటాకునం డిగినయంభో
జాప్తబింబంబు సం, గడమై రత్నమరీచి వీచి
కలు దిగ్వాటిన్ మిటారింపగా .
సుద 5. 27.

3 అతిశయించు.

మ కనుగొన్నంతనె కన్యకామణికి లేఁగౌ నింత
గాన్పించెఁ జ, న్మొత్తలన్ నీలిమ యావరించెఁ
ముఖపాండుశ్రీ మిటారించె ...
ఉ రా. 1. 181.

మ . . చెక్కుటద్దముల వర్ణస్వర్ణతాటంకదీ, ప్తి
మిటారింపగ నవ్వువెన్నెలలు గల్పింపన్ బుఱి
న్నాట్యాస, ద్మములం జేరు ...
సావందో. 3. 60.

శా .. కోలుకోఅన్నకో, లాలాపంబుల దండలాస్య
ముల నాట్యంబుల్ మిటారింపగన్.
శ్రీ. రం. మా. 6. 108.

4. విజృంభించు, చెలరేఁగు.

కం. బలు వైనవేసడంబులు, జలకట్టెలు నోరణ
ములు సాళ్వంబులు గి, డ్డులు మొదలుగఁ

గలవిడివేఁ, టఁపులుగులు పదముతో మిటారిం
పఁగన్. యయా. 1. 112.

5. ప్రకాశించు, ఒప్పు

మ. స్తనశృంగారరసంబు చూచుకసముద్యన్నీలి
మన్ గానిపిం, చి నవీనం బగుపూఁతకస్తురిరు
చిన్ జెల్వొందిపై నిండి జా, ఱినతద్ధారయొ
నాఁ గఁ దార్కొని మిటారించెన్ భవద్రోమ
రా. జి. ఉ రా. 6 182

న. క్రి అతిక్రమించు, మించు.

కం పోఁగ మెఱుంగు కనుంగవ, రాగలపంబులకుఁ
బెంపు రాగిలసొంపున్, బాగుగల మోవిబంగరు,
తీఁగె మిటారించుమేను తెఱవకుఁ బొల్చెన్
ముకుంద. 2 90

మిటారింపు వి (√మిటారించు) మిటారము, విలాసము.

సీ. నిక్కుమిటారింపు సీటు మిటారము ..
హొయ లనఁగ విలాస మొప్పుచుండు
ఆం భా. 1 139.

మిటారికత్తియ(త్తె) వి. (మిటారి + కత్తియ– స్వార్థమున) యౌవనగర్వము గలయాఁడుది, విలాసము గలయాఁడుది

గీ. మించు క్రొమ్మిన్నుంచుగమికి వన్నెంచుఘనము,
కులుకు సిబ్బెంపు గబ్బిగుబ్బల మిటారి, కత్తి
యల చూపుతేంట్లకుఁ గమలవనము, జవ్వనము
సెందె వసుమతీజాని సుతుని.
చంద్రా 2. 10

ఉ. మేరులతీరులా కురుఁజుమీఁదులఁ జెక్కిన
చెక్కియంబులా, గారుడ రత్నతోరణ ధగ
ద్ధగలా తెలిగచ్చుమచ్చులా, జేరిమిటారికత్తి
యలు పెట్టిన ముత్తెపుముగ్గునిగ్గులా. యారతి
నాతి ప్రాఁతపను లంగడిముంగిట లాపురం
బునన్. పాంచా. 4 5.

ఉ. పెట్టెడుసొమ్ముచే సొగసు పెట్టెడు నిట్టి
మిటారికత్తెతో, నట్టడవిం జరించెదరు నాయ
పదానము లాలకింపరో .
చం రా 5 5.

చం పిలిచిన నేమి పల్కదఁట పేర్చితటాన మిటారి
కత్తియల్, పిలిచినఁ గూర్మిఁ జిల్కదు
ముకుంద 2 128.

మిటారికాఁడు వి. (మిటారి + కాఁడు – స్వార్థమున) విలాసవంతుఁడు.

చం మినుకులు పుట్టినిల్లు మిడిమేలపుఁదావపుఁ
గన్నతండ్రిచక్కనివనపిల్లతోడు మడికాఁపు
జోటిమిటారికాఁడు .. తపతి 1 3.

మిటిమిటిపడు – మిట్టిమిట్టిపడు అ క్రి (√మిట్టిపడు) ఎగిరిపడు

ద్వి. పలుమఱు మునివేళ్లఁ బనస లెన్నుచును,
మెలిగొన్నశిఖ లింత మిటిమిటిపడఁగ, నిడు
సాఁగిలఁగ మెడల్ నిక్కించి బిగువు, సడలి ..
వల నొప్ప సారెకు వల్లించు గొనుచు.
ద్వి. పంమ 2. 126 పా.

మిటుకు వి. యౌవనగర్వముచే గలుగుత్రుళ్లు. (చూ మిటుకులాఁడి)

మిటుకులాఁడి వి. (మిటుకులు + ఆఁడి) యౌవనగర్వముచే నైనత్రుళ్లు గలయాఁడుది.

వ జోడులకోలాటంబులు వేయుకైలాటపు మిటు
కులాండ్ర జాలుజడలనల్లినమల్లెపూసరుల వలఱు
గమగమవలపుల విటులకుఁ దలదిమ్ము పుట్టించు
నట్టి వెట్టదివంబులయ్యెను. ప్రబంధ. 5. 2.

మిట్ట వి. 1 ఉన్నతభూమి.

గీ. గట్టిపుప్పొడి మిట్టలు మెట్టిమెట్టి, యలసి
చెమటలు వాయ నోలాడఁదలఁచి, యందఱును
గూడి కొంతద వ్వరిగి యచట ...
యయా. 3. 53.

ఉ మీఁటిన విచ్చుగుబ్బచనమిట్టల నక్రులు చిందు
వందగన్ .. మనుచ. 2. 70.

కం. కట్టుము రతిసౌఖ్యములకుఁ, బట్టము గాకున్న
ననిచివేయుము నన్నున్, మిట్టకు చెట్టుకుఁ

గాదను, నట్టివిధము సేయవలవ దవనీనాథా.
రుక్మాం 5 108, ద్వా 10 45.

2. రచ్చపావడి.

ఉ. ... వాఁడు రేఁగి మఱి పెటుదుఁ బెట్ట నవఁగ
మిట్టఁ గూర్చుచు నిట్టు పోరఁ గనిపెటుచు
నొక్కరుఁ డుండి వెఁడియున్
ఆము. 6. 70.

3. తీక్ష్ణమగుబాణము

ద్వి వెడవెడ తూణంబు వెడలినయట్టి, వెడవిల్తు
మిట్టంబవింత లై యొప్ప
ద్వి పరమ. 4. 266 పు.

విశే. 1 ఎత్తైనది, ఉన్నతమైనది

గీ మిట్టయురమున నిడుయోగపట్టె మెఱయ.
మనుచ. 1. 59

మ నిడుమోముం గుఱుగేలుఁ గుందగడుపు
న్నీలత్వము న్మిట్టలు, న్నడుదీర్ఘంబులు నైన
దంతములు ... మార్క. 1. 224.

ద్వి మట్టుపాదంబులు మలినంపుమేను, మిట్టనుదురు
మక్కిమెడయును ...
పండితా దీక్షా 40 పు.
చిత్రభా 3. 128.

2. తీక్ష్ణమైనది, వాఁడియైనది

ద్వి సరసుఁ డై గురుకృపాచార్యభీష్ములకుఁ,
బరగ నమస్కారబాణంబు లేసి, యొకమిట్ట
కోల నయ్యుగ్రకేతనుని, మహితరత్నాం
కపు మహిఁ డొల్ల నేసె.
ద్వి. భార. విరా. 4. 81

ఉ సందియ మింత లేదు పెలుచ న్నునుమొగ్గలి
మిట్టకోలలన్, గందనకాయ నేసె సుమ
కార్ముకుఁ డేమని చెప్పవాఁడ ...
రాజ. చ. 3. 147.

చూ మిట్టపండ్లవాఁడు, మిట్టపండ్లు

మిట్టపండ్లవాఁడు – మిసిపండ్లవాఁడు విశే.
(మి + పండు + వాఁడు) ఎత్తైనపండ్లు గల
వాఁడు, దంతురుఁడు.

గీ. ... దంతురాఖ్య మిట్ట పండ్లవాఁ డనఁ
దగు ... ఆం. భా 2 121.

మిట్టపండ్లు – మిసిపండ్లు వి. బ. (మిట్ట + పండు) ఎత్తైనపండ్లు, పైకుబికినపండ్లు
(చూ. మిట్టపండ్లవాఁడు)

మిట్టమిట్టు వి (మిట్టు + మిట్టు) మిక్కిలి మెఱకతావు, అత్యున్నత ప్రదేశము.

ద్వి. మేటికాల్వల మిట్టమిట్టుగాఁ ద్రవ్వి ..
ద్వి హరిశ్చ పూ. 495 పం.

విశే అత్యున్నతము, మిక్కిలి యెత్తైనది.

(శ ర)

మిట్టాడు అ క్రి. (√మిట్టు) సంచరించు, తిరుగు.

సీ. అంగళ్లయందు మిట్టాడ మానిసి లేక గుడియుఁ
బాడును జిక్కఁ డిడియె ...
కాశీ. 5 267.

శా మిట్టాడంగ నరుండు లేనియడవిన్ మీనాక్షి
దీనాకృతిన్ ... మనుచ. 4. 68.

కం. కట్టి తనమాఱుగా న, ట్టట్ట గృహస్తంభమునఁ
బ్రతిష్ఠించి నరుల్, మిట్టాడనియా బెడిదపు,
నట్టకనడురేయి మబ్బునం జెలిచనియెన్.
వేం. పంచ. 1 259.

మిట్టించు అ క్రి (మిట్టు + ఇంచు, స్వార్థమున) మీఁది కెగయు, పై కెగురు

సీ. ఎడనెడ మిట్టించి పడుమీలబెళుకుల కులికిపా
టొవవఁగ నోసరిలుచు ...
కళా 6 228.

వ ఒక్కచక్కి శుక్తికబరోదరంబులు నయణో
సలపణంబులం బొట్ట వెంచుచు నిట్టలంబుగ
మిట్టించు కీలానిలసముద్ధూత నూతనశీకర
నికరంబువలన నలినభవాండంబునకుఁ గర్పూర
కరండభావంబు నుత్పాదించుచు ...
పాండు. 3 150.

2 ఉబుకు, నిగుడు.

కం. దట్టపుఁదుఱుము మీఁదికి, మిట్టించిన చన్నుఁ

గవయు మిఱుమిఱు చూడ్కుల్ ...
భాగ. 9 608.

3. అతిశయించు, అధికమగు.

ద్వి. మిట్టించి వేడిమి మీఱంటఁ గాయఁ, గట్టెండ
తాఁకునఁ గమలె దేహంబు ...
ద్వి. హరిశ్చ. పూ. 693 పం.

మిట్టిపడు అ. క్రి. (మిట్టు + పడు. ఇది కొన్ని యెడల పదాంతరవ్యవధానముతోఁ గానవచ్చుచున్నది.)

1 ఎగిరిపడు

కం. కరిఘోటకంబులఁ గొని వడిఁ, బొడిచిరి
కుంతధరు లుగ్రఘోరబలంబఁ జేర్చెడ హయగ
జభటతతి పాల్పడి వడి మ్రొగ్గఁ బడి మిట్టిపడ
రథసమువన్ కు. సం. 11. 718

చం. .. నిజాంతరోదకముల వేఁడిమిఁ దెరలి పద్దయు
మిట్టిపడంగ మీనముల్ .
చంద్రా. 2 24

సీ. పనిలేనిపని మిట్టిపడు మనోజపతాక ప్రల్ల
దంబునఁ దన్ను వెల్లిఁ బోవ ..
వరాహ. 4. 21.

సీ. అర్జునుఁడను నేనె యని తెల్పినంతనే మిట్టి
మీనై పడె మెలఁత చూపు ...
విజ. వి. 3. 12.

2. అదరిపడు ఉలికిపడు, — భయాదులచే చలించు

కం. ఉట్టిపడునట్టివర మీఁకట్టఁడిన నెన్నెట్టువేఁడెఁ
గటకట యనుచున్, మిట్టిపడి యఁతడు
మదిలోఁ, బుట్టినతల్లడముతోడఁ బొక్కుచు
నుండెన్. భాగ. 6. 516.

గీ. అనుచు నక్కునఁ జేర్చు బట్టలఁత నూర్చుఁ,
గన్నుగవ నద్దుకొని కుందు గాసినొందుఁ, గలవ
రించును దల వంచుఁ బలవరించు, మిట్టిపడు
నుత్తరీయంబు ముట్టి పలుకు.
రామా. 5. 281.

ఉ. పెట్టిగ మందమారుతము వీవఁగఁ దోడనె
రాలెఁ దైవి పిరల్, మిట్టిపడఁగ పీఁడెదపిలెం
ఒధికుం డడకొత్తలోనిపోఁకట్టిఁ నడచు ..
సారంగ. 2 169.

3 గర్వముచే త్రుళ్లు, ఎగసిపడు

ఆ. జయము లపజయములు సంపద లాపద,
లనిలచలిత పిచికాంచలములు, చంద్రకళలు
మేఘచయములు దరఁగలు, మెఱుఁగు
లదుఁ వచ్చి మిట్టిపడకు. భాగ. 8 163

సీ. తల కులుపా చాల దని మిట్టిపడఁగ ననామ
ధేయపుదైత్యునకు నడంగి ..
ప్రభా. 1. 79.

కం. మిట్టిపడి లేచి వన మొగి, బట్టబయలుగాఁగఁ
జెఱుకుపవనతనూజున్, గట్టలుకఁ జూచి రక్కసు
లిట్టట్టుగఁ బాఱి సీత కిట్లనిరి ...
భా. రా. సుం. 336.

గీ. అనుము నాకేలు పట్టినయప్పు డధిప, యేమి
చెప్పుదు నానెగు లీశ్వరుండ, యెఱుఁగు
నాసిగ్గుఁ గాఁచువా రెవరు లేక, మిట్టి మీనై
పడుచెనంటి నిట్టులంటి.
సారంగ. 2. 227.

గీ. మెల్లనె కళావతీసతి మేలుకాంచి, ప్రక్క
వేఱొక్కమగఁడున్న బాగుఁ దెలసి, యక్క
యిది యేమిచోద్యమో యనుచు మిట్టిపడి
కాలిక యై యొండుకడకుఁ జేరి.
శుక. 1. 223.

సీ. మిట్టిపడుచెు కాని మీనము ల్సమములా
కువలయంబుమఱుంగుఁ గోరియున్న ...
బహు. 5. 53.

(ఇది మొదటి యర్థమునకుఁ గూడ నుదాహరణము.)

మిట్టిపాటు వి. (√మిట్టిపడు) మిట్టిపడుట.

ద్వి. నీమిట్టిపాటును నీరాజసంబు, నీమదంబును
నుబ్బు నేలతోఁ గలయ ...
ద్వి. హరిశ్చ. పూ. 1280 పం.

సీ మత్స్యవల్లభుఁ బట్టి మాన్పించె మిట్టిపాటం
గేకుఁ దనుబలాఢ్యతుఁ జేసి ...
రా. వి. 275.

వ. ... తద్విలాసదిదృక్షాగరిమంబు పతీకరించి యతు్రస్యదంబున నెగసి తద్విభవంబునకు వెఱచి మరలం దాఁటుతీరున నుద్వర్తనాపవర్తనంబులం బరఁగుబేడిసమీలమిట్టిపాటు లతికౌతుకంబు పుట్టింప ... చంద్రి. 4. 68.

మిట్టిమిట్టిపడు – మిటిమిటిపడు అ.క్రి. (√మిట్టిపడు) ఎగిరెగిరిపడు.

వ. ... తెగిపడియు వంకుళంబులు విడువక మిట్టిమిట్టిపడుబాహువులు ...
భార. ద్రో. 1. 377.

చం ... జాలరిచేవలఁ జాసి ధాత్రిపై, నటునిటు
మిట్టిమిట్టిపడు నంబుచరంబులువోలె వత్తఱిన్.
మనుచ. 5. 81.

మిట్టు అ క్రి. ఎగురు, ఉత్పతితమగు.

చం. ఇరువురునీలనీరజనిభేక్షణ లించినవేడ్క తోఁ
బర,స్పర మెసిరించి కాంచనపుబంతులఁ దచ్చన
వాటు లాడఁగా, ధరణిపుఁ డడ్డ మై చనుడుఁ
దద్భుజదండముఁ దాఁకి మిట్టి బి,ట్టురవడిఁ
జెండు క్రమ్మఱిన నుబ్బర పోయిరి కామినీ
జనుల్. నైష. 3 95.

కం ... వే,ఱొక్కఁడు మిట్టితటాలున, నొక్కని
కనుదోయి మూయు నొక్కఁడు నగఁగన్ ...
భాగ. 10 457.

వి (బ మిట్టులు,మిట్లు) 1. ఉత్పతనము, ఎగిరి పడుట. చూ (మిడిమిట్లు)

2. చలనము. (చూ. మిఱుమిట్లు)

జ. మిటిమిట్టిపడు, మిట్టాడు, మిట్టించు, మిట్టిపడు, మిట్టిపాటు, మిట్టిమిట్టిపడు, మిడిమిట్లు, మిఱుమిట్లు, మిఱుమిట్లుగొను, మిఱుమిట్లుగొలుపు, మిఱుమిట్లుపోవు.

మిరాయి వి. (సంగీత.) ఒకస్వరస్థాయి.

ద్వి ఖజవణి రవణియు భరణి మిఠాయి ... ఆది
గానొగయు ఠాయములు, దళుకొత్త ...
బస. పు 3. 938 పం.

మిడమిడ వి కోపముతో చూచుటయందలి యను కరణము.

ద్వి మిడమిడ మిడికెదు మేలువో కడవఁ, గుడిచి
నారమె వఁడుగలఁ బ్రబ్బములను ..
పండితా. పురా. 115 పొ.

ద్వి. మిడమిడ మిడుకుచు మిఱుమిండఁ డనియె...
బస. పు. 4. 729 పం.

మిడి¹ వి. (క. మిడి) 1. గర్వము, మిడిసిపాటు.

సీ. పరివారశూన్యత వాటిల్లుటను బంధుమిత్ర
సహాయులు మిడి యడంగఁ, బచ్చుట ...
భార. శల్య. 2. 64.

గీ. మఱియుఁ గొందఱు నీచేత మడిసి రందు, మిడి
యడఁగఁ జొచ్చి తమసూడు దడవ లేరు ...
ఉ హరి. 5. 295.

2. కాంతి, జిగి.

చం. మిడిగలవజ్రపున్‌రవలమిన్కులకమ్మలు జాతి
కెంపుజా, కడియములున్ ... సొగ సొనఁ
దాల్చి నృపాలుకేశికిన్, నడచె వధూలలాను ...
హంస. 3. 4, హంస. 4. 79.

విశే. గర్వితుఁడు. మిడిసిపాటుగలవాఁడు.

కం. ఒప్పర మిడి సతికిం గల,డెయొ ప్పెఱుఁగఁడు...
దశకు. 7. 71.

2 ఉన్నతము, ఎత్తైనది, గొప్పది, పెద్దది.

ఉ ... గందపుఁగొండగాడ్పుచే, నల్లికబిల్లికన్
దనరునామిడి మామిడిక్రింద భూమిభృ,త్తల్లజుఁ
డల్లజాలరివిధంబునఁ బొంచి హరించె డెంద
మున్ .. కృ శకుం. 2 220.

చం ....పో,గులు మిడివిండ్లు బండగులుఁ గొమ్ములుఁ
బాదులు వల్లెత్రాళ్లు ... చంద్రి 2. 21.

సీ. భావజుమిడివింటఁ బాఱునీలపుగుండ్లభంగిఁ
జలించు పుష్పంధయములు ...
ప్రభా 3. 35.

సీ. ... నల్లమెఱుఁగు, వన్నెలు పింగాణి
కన్నులు తిరిబొమల్ మిడిదేగచాఱలు మిద్దె
జుట్లు ... ప్రబంధ 132

3. పై కుబికినది.

ద్వి. నిడుదకోఱలు మేఘనీలదేహంబు, పిడుగు
ఱుల్ రాలెడిమిడి కన్నుఁగవయు ...
రం. రా. ఉ. 30 పా. 21 పం

ద్వి మిడిపండ్లు చెక్కుటమీఁదిపులిపిరియు, ఒడి
వ్రేలుచన్నులు బడఁబాఱినోరు ... గలిగి . .
ద్వి. హరిశ్చ. ఉ. 1085 పం.

4. తీక్ష్ణమైనది, వేడి యైనది.

సీ మిడియెండవలె నుండువడినిండ మైఁ జెందు
నుడుకువెన్నెలకాఁక యోర్వరాడు ..
ఇందు 3. 12.

జ. మిడికాఁడు, మిడిగ్రుడ్లవాఁడు, మిడిగ్రుడ్లు, మిడిదల, మిడినాగు, మిడిపండ్లవాఁడు, మిడిపండ్లు, మిడిమిడిమేలము.

మిడి² వి వేఁటసాధనము.

ఆ. ఉరులు జిగురుఁగండె దెరలును బోనులు,
వాఱువాఱెనలును వసులు గనులు, మిడ్లు
వలలు పేట్లు గోళ్లు దిమంబులు, నాదిగాఁగఁ
దెచ్చి రాటవికులు.
పి. శకుం. 1. 116

జ. మిడిబద్ద, మిడిబోను.

మిడికాఁడు వి.జ (మిడి²+కాఁడు, స్వార్థమున) గర్వితుఁడు, మిడిసిపాటుగలవాఁడు.

సీ విప్పగుబొమ్మతో వెడవిల్లుబూనిన మిడి
కాఁడు ముక్కంటి మిగుల వెలిఁగె
అచ్చ. భా. 4 71 పా

మిడికించు స. క్రి. (√మిడుకు) 1. త్రిప్పు, చలింపఁజేయు.

సీ గ్రుడ్డులు మిడికించుకొని దప్పి కిమ్మను దమ
వారి నొక్క బేతాళమాళి ....

శీ. నొసలు స్రుక్కించు నావుర్న నోరు దెఱచు,
గ్రుడ్లు మిడికించు రాగంబు గుమ్మడి(రి?)ంచు.
పాడుగతులకుఁ దనుదానె పరగి యాడు,
నల్లయాతండె పో తూర్పు నాఁటిగడిఁదు
క్రీడా. 226., శుక. 3 30.

2 మండించు, కాలుచు

సీ మేన వెంటులు చుట్టి పై నగ్ని తగిలించి మిడి
కింపఁ దగు నని మిడుకువారు ...
ద్వా 3 58.

మిడికిపడు అ. క్రి. (మిడుకు+పడు, స్వార్థమున) పరితపించు, పరితాపము నొందు.

ఆ. వివిధమహిమ ననుభవించుచునుండియు, మండు
జరరవహ్ని మాన్ప కాని, దప్పితోడఁ గూడి
నొప్పింపఁ గన్నులు, మేను దిమ్ముఁ దిరిగి మిడికి
పడుచు వరాహ. 12 64.

మిడిగ్రుడ్లవాఁడు వి.జ. (మిడిగ్రుడ్లు + వాఁడు) ఉన్నేత్రుఁడు, మిట్టగ్రుడ్లవాఁడు.

సీ. మిడిగ్రుడ్లవాఁ డన మీఱు నున్నేత్రుఁడు ...
అం. భా. 2 121.

మిడిగ్రుడ్లు వి. బ. (మిడి¹+గ్రుడ్లు) మిట్టగ్రుడ్లు, పైకుబికిన కంటిగ్రుడ్లు.

సీ కుఱుచచేతులు మిడిగ్రుడ్లును గడుకొన్నతల
టులు మఱి చెంచుదలలు నమరఁ, దడలిండ్లు
నేపట్టి దడయక యొఱుకులై యార్చుచు ...
భార. అర. 1. 300.

సీ. పండులు గొఱుకుచుఁ బదరి హుమ్మని మిడి
గ్రుడ్లుల నిప్పులు గ్రుమ్మరిలఁగ ...
హరి. పూ. 5. 149.

సీ పిల్లికన్నులఁ బోలు పింగళాక్షములందుఁ
గ్రూరంబులగు మిడిగ్రుడ్లతోడ ...
కాశీ 5. 110.

మిడిదల వి. (మిడి¹+తల) పెద్దతల, శిరస్సు, తల.

కం. ఈ మెఱుగుగండకత్తెర,చే మిడిదల యిచ్చు
సాహసికుఁడు శిరం బ,ల్లే మగుడఁగ నతుకు
కొనం,గా మని చంపుఁ దనుఁ జంపఁ గడఁ
గినవానిన్. కళా. 6. 43.

కం. గుడి సొచ్చి నాకు సాఁగిలఁ, బడి మ్రొక్కుచుఁ
బలికె నెన్నిభంగుల నైనన్, బడఁతుక యిది నా
కబ్బిన. మిడివల యొప్పించి నిన్ను మెప్పింతుఁ
జుమీ. ద్వా 4. 51.

మిడినాగు – మిణ్ణాగు వి (మిడి¹ + నాగు) ఎగిరియెగిరి పడు సర్పవిశేషము

మ అకటా తమ్ముఁడఁ గాలివేగమున పాయస్లేసి
పక్షీంద్రుకాలికి లోనై మిడినాగుకూనలకు
జాలి నొందుగాలి స్గకాపికలై విచ్చుమనోజ్ఞ
ఖల్లముఁకు స్నీతిల్లుచిత్తంబు సాఁటికి రాఁ
గేఁవె పేషపేఁరఁ ఖరఘోటీఘోటకవ్రాత
ముల్. చంద్రా. 1 29

మిడిపండ్లవాఁడు – మిట్టపండ్లవాఁడు (మిడి¹ + వాఁడు) (శ. ర.)

మిడిపండ్లు – మిట్టపండ్లు వి. బ. (మిడి¹+పండ్లు) ఎత్తైనపండ్లు

సీ బొక్కరొమ్మును నూఁదబొడ్డును మిడిపండ్లుఁ
దెల్లనోరును బాఁచి దేలుమొగము ...
ఖల్లా. 4 (శ. ర)

మిడిబద్ద వి. (మిడి²) వేఁట కుపయోగించుసాధనవిశేషము.

తరళము. వలలు బోనులు చిక్కముల్ పెను వాతి
కత్తులు బల్లెముల్, బలుతుపాకులు వాగురుల్
మిడిబద్ద లీఁటెలు దీములం,బుల పొదుల్ ..
రామేశ్వరమాహాత్మ్యము. ౬ 79.

మిడిబోను వి. (మిడి¹ + బోను) మృగములు లోనగువానిం బట్టెడు కపటయంత్రము.

కం. మిడిబోనులఁ గాలుచ్చులఁ, బడఁదోలియుఁ
బోగు లోనుపఱచియు తేళ్లన్, వడిగలజింకల
నెల్లన్, బొడిచిరి కడుఁజెంచు లాఱుపులఁ బద
లదరన్ యయా. ౨ 19.

మిడిమిట్లు వి. బ. (మిట్లు + మిట్లు) మిక్కిలి మిట్టుటలు.

గీ. పసుపుతేగురుకొఱకచ్చుమిసిమి దేలు, మిట్ట
కనుగ్రుడ్లు మిడిమిట్లు మిడిసిపడఁగ ..
వేం. పంచ 3 134.

మిడిమిడి వి (మిడి¹) పరితపించుటయం దనుకరణము

కం కడుపునకుఁ గూడు గానక, పడి మిడిమిడి
మిడుకునట్టిబరుగున కీ యా,అడి యమరత్వం
వేఁటికిఁ, గడు పిటు గాలంగఁ గంటఁ గాటుక
యేలా. ద్వా. 1 86

విశే 1 మిక్కిలితీక్ష్ణము

చం మిడిమిడియెండకొట్టునను మేనులు పెట్లుచు
నుండ .. వాల్మీ 2. 90.

2 మిక్కిలి అల్పము.

(వ్యవ.) వానికి సాహిత్యమున మిడిమిడిజ్ఞానమే గాని పాండిత్యము లేదు.

మిడిమేలము వి. (మిడి¹+మేలము) 1. గర్వము, మిడిసిపాటు

సీ మిడిమేల మేమి మామిడి నెక్కఁ గలవశే ...
ఉ. హరిశ్చ. 3 31.

2 ఉపద్రవము, కీడు.

కం ఈలీల నుండి మన మిటు, మేలము లాడంగ
నేమి మిడిమేలమె యం, చాలో సత్య సుభ
ద్రహి,తాళుల కిసుమంత యారహస్యముఁ
దెల్పెన్ విజ. వి. 3. 36.

విశే 1. మిడిసిపాటుగలది, గర్వితము.

కం.. మిడిమేలపుదొరను గొల్చి మిడుకుటకంటెన్,
వడి గలయెద్దులఁ గట్టుక, మడి దున్నుక బ్రతుక
వచ్చు .. సుమతీ 4.

గీ. వీటిలో మిడిమేలపువిటునివిధము, సాఁగఁ
గొన్నాళ్లు నిజపితృసంచితంబు, బొల్లుఁగాఁ
జల్లి యది యెల్ల సర్లుటయును, దల్లడిల్లుచు
దుర్మార్గతల్లజుండు. ప్రబంధ. 675.

2. ఉపద్రవకరము, బాధకము.

ఉ. గామిడిదైన మీవితముగా మిడిమేలపు సేఁత నిర్ద
యన్, సీమలు గానిసీమలకుఁ జెల్వఁడ
యేఁగఁగఁ దెచ్చె నక్కటా ...
శశాం. 2. 133.

గీ మితి లేనియీమిడిసిమేలంపు మెకములు సకియలు
ఒలగమే జనని నీకు ...
ఉ. రా. 6 273.

వి. మిడిసిపాటు (శ. ర).

మిడియ వి వేదవాక్యము.

కం. తలఁచి యవు డందొ కింతయుఁ, దొలుతటి
తరవాతిమిడియఁ దోఁచక మఱి యెవ్వాఁ
డనిసిన శ్రుతిశబ్దము, పలుకుచుకున్ రాక వెగడు
పఱచినఁ గలఁకన్ ... పదమ. 2 112

(శ ర. పా తరువాయి మఱియు ముద్రిపా

మిడియు అ క్రి 1 తీక్ష్ణమగు

గీ మిడియనెండ గాయ జడివాన గురియఁగ, సీతు
గదుర వృక్ష జాతు లలర, నగ్నిలోన బయలు
నప్పుల నప్సరో గణముల్రమోలఁ జేసెఁ గడుఁది
తపము. కకు. 1 104

2. పైకుబుకు

సీ పఱచుంచుఁదలలును బరిడులు డబ్బర మిడిసిన
గ్రుడ్డులుఁ బడఁకు చెవులు ...
కు. సం. 6 694

కం . వడి నెగసి హస్తతలమునఁ, బిడుగుగతిన్ జరువ
నెత్తు పెల్లై గ్రుడ్డుల్, మిడిసి తల పగిలి తుర
గము, నడునాలుక గఱచికొని రణస్థలిఁ
బడియెన్. భా. శా. యు. 989.

3 భయాదులచే నెగసిపడు, అదరిపడు.

చం. . భూతముల్ మిడిసె భైరవుఁ డుల్కె
విధాత బెగ్గిలెన్, జనివడిఁ దేర్పఁ దేర్ప నల
భర్గుని కౌఁగిట దుర్గ మూర్ఛిలెన్ ...
కకు. 2. 133

4. మిట్టు, పై కెగయు

కం. ఆ పిసినినక్క చాపము, కోఁ పంగిట నిఱికి
నరముఁ గొరికిన రభసం, బేపార మిడిసి మస్మని,
రూపణ మొనరింప నక్క రోఁజుచుఁ గూలెన్.
వేం. పంచ. 2. 109.

సీ. చూపి వేసినదేగ చోపి లేసినపుల్గు మీఁదుగా
మీఁదనే మిడిసి పడఁగ .. కకు. 4. 68.

వ కేళికుతూహలంబున రేణుకశిరంబుఁ గఱు
కుపఱన దెగనఱికినఁ దల మిడిసి యల్లంతటం
బడియె ... దశా. 6. 85

5 తూలు.

క: అవి యాతనిపై తోలును, నవియింపగ లేక
మిడిసి యల్లలు పడఁ జూచి వనేచరు లేచిన
వెఱ. దవిలినమతి నద్దిరయ్యా దయ్యాఁ బనుచున్.
మనుచ 4. 102.

జ. మిడివోవు, మిడిసిపడు, మిడిసిపాటు

మిడివోవు అ క్రి (√మిడియు) తక్కు, తప్పి
పోవు, లోపించు

సీ అదుష్టవర్తను డప్పటితుదకు విజాతిపుత్ర
మిత్రాదు లొకఁడు, మిడివోక కలిలో మడి
యుట యూహించి నగచుచు ...
రాఘవ. 4 287.

గీ. వనము గాచెడిరాక్షసవర్గములను, దండి నొకనిని
మిడివోవకుండఁ బట్టి, మేటిభుజ శక్తి నందఱగీ
టడంచి, వాలి యన్నాఁడు సాహసవంతుఁ
డగుచు. మొ. రా. సుం. 128.

2. క్షీణించు, తగ్గు.

ద్వి మిగుల మెచ్చియు వాఁడు మిడివోని కడిమి,
బెగడొందఁ బెడచేతఁ బెనుజూల రువ్వె ...
ద్వి. హరిశ్చ. పూ 2120 పం

మిడిసిపడు అ క్రి. (√మిడియు) 1. మీఁది
కెగయు, ఉత్పతితమగు

కం బెడిదపు మదనజ్వరమున, మిడిసిపడున్ హార
లతలు మృగలోచనకున్ ... నరస. 3. 60.

వ ... మిడిసిపడుమీనుకరణి నీట ముంచి విడిచిన
సొరకాయ యెగసిన సిక్కున ...
ప్రబంధ. 788.

2 (కోపము గర్వము మొ. చే) త్రుళ్లు, మిట్టిపడు.

సీ పదము లొత్తెద నంచుఁ బతిజంఘికలు దన
తొడలపై వ్రేసికో మిడిసిపడుమ ...
హంస. 3. 201.

అదనుచు నహం, కారంబున మిడిసి
పడితి గ్రమ్మనఁ జని బం, గాఁ ముఁ బోలెడు
కొడుకున, కేరూపున నైనఁ బాపు మీసంకట
మున్. హరి పూ 5 245

మిడిసిపాటు వి. (√ మిడిసిపడు) మిట్టిపాటు, గర్వాదులచేఁ గలుగుత్రుళ్లు.

(వ్యావ) ఈచిగిరెంత యైశ్వర్యమునకే యింత మిడిసిపాటా.

– మిణుఁగు వి డుఁగుఱు.

మ .. కృష్ణుఁడు .. ఉద్ధతశక్తి న్వడి ద్రిప్పి
మింట మిడుఁగు ల్దట్టంబుగాఁ బర్వను, న్నతచం
చద్గద వైచి త్రుంచె ..
భాగ. 10 ఉ. 909. (చి ని. పా.)

జ. మిడుఁగుఱు, మిడుఁగుఱుఁబురువు.

మిడుఁగుఱు – మిణుఁగుఱు వి (√మిడుఁగు)

1. విస్ఫులింగము, అగ్నికణము.

కం. మిడుఁగు అని తలఁచు బాలుఁడు, మిడుఁగుఱుఁ
బుర్వుఁ గని ... నృసిం 4. 159.

చం. మెఱయుచు నుశ్నవజ్రహతి మేరుతటంబున
రాలువమ్మిడుం, గుఱు లన విస్ఫులింగములు
కుంభునిముష్టి విఘట్టనంబులన్, వఱలుచు వాన
రోత్తముని వక్షమునన్ వెసతె న్సముద్ధతిన్,
మెఱయు ప్రతాపపావకవినిస్సృతహేతికణం
బులో యనన్. భా. రా యు 1216.

చం. .. అం, దఱును గడంగి పట్టుకొనఁ దద్దయు
డాసిన జూడ్కులన్ మిడుం, గుఱు లెస'గంగ
వక్త్రమున' గోపము చండిక దాల్చె .
మార్క. 6. 162.

2. (క. మిణుకు. త. మిన్మిని) ఖద్యోతము. మిణుఁగుఱుఁబురుగు.

గీ మిన్నమిడుఁగుఱు లై రెండు మెఱచుచున్న,
మెఱుఁగు లోకపుట్టలో నున్న నెఱుఁగ కేను,
బుట్టఁ గ్రొప్పించి యారెంటిపొడవు గాన,
కుడిగి వచ్చితి విస్మయపడి మనమున.
భార. అర 3. 179.

మిడుఁగుఱుఁబురువు – మిణుఁగుఱుఁబురువు వి. (మిడుఁగుఱు+పురువు) చీకటివేళ తళతళ మెఱయుచు నెగుఱు ఒకజాతిపురుగు, ఖద్యోతము

ఉ. ...వజ్రపంక్తిఁ బో,ల్పారు మిడుంగుఱుంబురువు.
లంచు వెసం గొనిపోయి పొంతళ్ళం, గారవన
ద్రుమాళి గిజిగాఁడులు గూడులఁ జేర్చు దీపికల్
గా. మనుచ. 1. 36.

మిడుకు అ త్రి (క. మిడుకు త. ముడుక్కు.) త్రుళ్లు, ఎగిరెపడు, గర్వముచే మిడిసిపడు.

గీ అదియుఁ గాక విశేషించి యరయ బుద్ధి,
గలుగునట్టి సాధవములు గారె మీరు, మృత్యు
వున కట్లు గావున మెలఁగ మిడుక, నీక పొర
గొన వలయు మి మ్మెల్లభంగి.
భార. అను. 1 19.

చం. మిడికెడు వాసుదేవుఁ డన మీఁదు దలంపక
యాదవుం డొకం, డుడుగఁడు ..
ఉ. హరి. 3 47.

2. కదలు, చలించు

కం. మిడికెడిఁ బెదవులు వ్రేళులు, మడిఁగెడుఁ గను
దోయి మొగిడె మా యెదురఁ గడున్, వెడవీఁక
యొడలు చేసెదు, కడపల జపమునకు నేఁడు
గలదో లేదో. ఉ హరి 4. 44.

ఆ. అమ్మహీరుహంబు నదరంటఁ దాకిన, నొచ్చి
పంక్తిరథ తనూభవుండు, మూర్ఛవచ్చి యంగ
ములు శిథిలంబు లై మిడుకలేక పుడమిమీఁదఁ
బడియె నిర్వ. 10. 28.

3 సంచరించు.

గీ పొలుచుసౌవర్ణపురి గని భూపసుతుఁడు, మెచ్చి
వర్ణించుచును దానిఁ జొచ్చి యందు, మిడుక
మానిసిఁ గానఁ గప్పుడు మనంబు, గరము
విస్మయ మందంగఁ దిరిగి తిరిగి.
మార్కం. 2. 261.

శా ఏ నేదిక్కునఁ బోతునో యనుచు నెంతేభీతి
వారాసిలో, మీనం బై మిడుకంగఁ జొచ్చితి
వయో మేలే హరి ... దశా. 1. 297.

4 పైకుబుకు

కం. విడునాఁడ మనిహరిఁ గృష్ణునిన్ వడిజంక నిడికి వాయుతనూజుఁ, బిడికిటఁ బొడిచిన గ్రుడ్డులు, మిడుకఁ గెడసి కాలు చెయ్యి మెదలుకున్నన్ జై. భా. [illegible] 26.

5 సంతపించు

కం. కడు బెట్టిదుఁడు కాలుఁడు, మిడుకుచు మిడుక నపహరించు మీ రీయాసల్, విడువుఁడు బాలునికి సుగతిఁ, బడయుఁడు దానాదులైన బహు ధర్మములన్ భార. శాం. 4. 370.

కం. తడవాయె నేమి సేయుదు, నెడవాయని సఖులతోడ నెందున్నాఁడో, కొడుకు కాఁకలి గొనెనంచున్, మిడుకు దయోపేత మాత మృదువాగ్జాతన్. విం. 2. 80.

కం. విడనాడఁ జూచి మను పిడు, గడిచినతనిఁ గొలవిఁ జూఁడి నట్లగుటయు నక్కడ నుండ కేఁగె మదిలో, మిడుకుచు భాగీరథీసమీపంబునకున్ జై. భా. 4. 70.

6. మండు

ఆ. అచట భూమిపాలుఁ డాక్రియ నిచ్చుట, మిడుకునగ్నిలోనఁ బడకమున్న, యతని యొండు లెప్పు దర్భంబులను నిండి, యుండునట్లు వరము లిండు చాలు ద్వా. 7. 105.

7 ఎండు, శుష్కించు

ద్వి. మునినాథ నేఁ బోయి ముద మొప్పు జలము, గొని వచ్చునీలోనఁ గత్తుక మిడికి, మునికుమారుఁడు దాహమునఁ జచ్చె నేని, యనఘాత్మ మటి బ్రహ్మహత్య సిద్ధించు. ద్వి. హరిశ్చ. పూ. 1810 పం.

8. కోపముతోఁ జూచు.

ద్వి. మిడమిడ మిడికెదు మేలువో కడవఁ, గుడిచి నారమె పండుగులఁ బ్రబ్బములను ... పండితా. పురా. 115 పొ.

ద్వి. మిడమిడ మిడుకుచు మిరుమిండఁ డనియె ... బస. పు. 4. 729 పం.

9. బ్రదుకు, జీవించు

తే. మఱియు పిఱిఁది కేతుమంతుఁడు గాంతేయు, పైకిఁ గవిసి యతనిబాణశిఖల, బ్రమసిపోయెఁ గసిఁగి మంటలో నుఱికిన మిడుతవోలె మెలఁగ మిడుకలేక భా. భీష్మ 2. 62.

వ. .. ఇట్లు హాలాహలదహనంబు జగంబుల గోలాహలంబు సేయుచున్న సమయంబున మెలకు సెగల మిడుకంజాలక నీకైన దేవతలును భాగ. 8. 216.

10. తూలు.

ద్వి. కాలానిలావర్తగతి కానఁబడఁగఁ, గాలచక్రాకృతి గలచక్ర మెత్తి, పెడచేతివాటునఁ బృథుమస్తకము, మిడుకుచుఁ బడ వాని మెడ ద్రుంచివైచె. రం. రా. ఉ. 16 పొ. 2 పం.

వి. 1. జీవము. (చూ. మిడుకమాలు).

2. మిడిసిపాటు, మిట్టిపడుట.

వ. ... కడలిరాముద్దుకొడుకు మేనల్లుని దుడుకు నడకల మిడుకలకు వెగులుపడి ... ఇందు. 4. 87.

జ. మిడికించు, మిడికిపడు, మిడుకుమాలు, మిడుమిడుకను, మిడుమిడుకు.

మిడుకుమాలు అ. క్రి. (మిడుకు + మాలు) చచ్చు.

సీ. .. సూతు, నిరువదేనమ్ములఁ దురగచతుష్కంబు మిడుకుమాలఁగ నేసి మిన్ను ముట్ట, నార్చిన ... ఉ. హరి. 3. 53.

మిడుగు వి. చీలమండ, గుల్ఫము.

ద్వి. ... శ్రీరంగనిలయార్చకుండు, మిడుగుల నొరయుచు మించుపింజియల, బెడఁగుల నెఱులు గాన్పించుదోవతియు, నుత్తరీయంబుగా నొక కొంత వైచి. ద్వి. పరమ. 4. 317 పొ.

ద్వి. గన్నేరుపూఛాయ గలసిరుకావి, పన్నియ పుట్టంబు వదులుగాఁ గట్టి, మిడుగుల నొరయ నామీఁద జింజియల, మడిచేరు చెఱివి. ద్వి. పరమ. 4. 284 పొ.

జ. మిడుగుఱాయి.

మిడుగుఱాయి వి. (మిడుగు+ఱాయి) కఠినశిల.

సీ. మిడుగుఱా యన నూదిఱాయి యనఁగను
గఠినశిలాఖ్యయా ... ఆం. భా. 2 59

మిడుచు స. క్రి. 1. (వ్రేళ్లు) విఱుచు, (నెటిక) విఱుచు

ఉ. చూచుచుఁ జేరి వ్రేళ్ళు మిడుచుచుం దల యూ
విలుచిత్తయై యా చపలాక్షి ముక్కుపయి
నంగుళము న్గదియించి .
భా. విరా 3 356

కం. కడుభక్తి నంబి పిలిచిన, నొడఁబడి యో
యనినభంగి నొండొకవిభులన్, నొడువులు
సెప్పిన వ్రేళులు,మిడిచిన శివుఁ డట్టివాఁ
మెచ్చునె చెపుఁడా. శివ సా. 484.

కం. చట్టలు చరుచుచుఁ బలుమఱు, జిట్టలు మిడు
చుచు దివంబు చేతుల విరియఁ,దట్టుచుఁ గాటుక
కన్నులఁ, జుట్టివ్రజ నెల్ల నతఁడు సూచెన్
గలయన్. దశకు 4. 48.

2. ద్రవద్రవ్యమును బొట్టుబొట్టుగా నిచ్చు, కొంచెముకొంచెముగాఁ బెట్టు.

గీ. పెరువుపా లింట నేడ్చినబిడ్డ కైన,మిడువ లే
దెల్ల దానను జెడితిమి ...
హరి పూ 5. 219.

మిడుత వి. (క. మిడత, మిడిత) శలభము, ఒక విధమగు ఎగిరెడు పురుగు

గీ. ... మిడుతన శలభంబు చను ..
ఆం. భా. 2. 95.

ఆ. ... మంటలో నుఱికి, మిడుతవోలె మెలఁగ
తుడుక లేక .. భార భీష్మ. 2. 62

చం. మిడుతలపిండువోలెఁ గడు నిక్కిలిగాఁ బలు
మూఁకఁ గూర్చ యొ,ట్లడరితి నీవు దావదహ
నాకృతి హరి ఉ 2 127.

చం. శార్ఙ్గితోఁ, బెనఁగుట మంటలో మిడుత బీఁకము
సూపుటగాదె దుర్మతీ ... ఉ హరి. 3. 14.

మిడు(కు)మిడుక(కుమ)ను అ. క్రి. (మిడుకు+మిడుకు+అను) తేజోహీన మగు, (దీపము చిన్న దగుటచే) కొంచెముకొంచెముగా కన్పడు

కం. పాలేటిరాచకన్నియ, మేలారెడు చూపు లేక
మిడుమిడుకంచున్, జాలిం బురపురఁ బొక్కు
చుఁ, దూలిరి రక్కసులు కీడుదోఁచిన నధిపా
భాగ 8. 290.

(పరితపించు అని శ. ర.)

(వ్యవ.) దీపము మిడుకుమిడుకు మనుచున్నది.

మిడు(కు)మిడుకు వి. (మిడుకు + మిడుకు) కాంతి సన్నగిలుటయం దగుననుకరణము (చూ. మిడుమిడుకను)

మిణకరము వి. ఏమియుఁ దోఁచక భ్రమించుట (శ. ర.)

జ. మిణకరించు

మిణకరించు అ. క్రి. (√మిణకరము) ఏమియుఁ దోఁచక భ్రమించు (శ. ర.).

మిణుఁగు – మిడుఁగు (శ. ర.).

జ. మిణుఁగుఱు, మిణుఁగుఱుఁ బురుగు.

మిణుఁగు(ఙ్గు)ఱు–మిడుఁగుఱు వి. (√మిణుఁగు) స్ఫులింగము, అగ్నికణము.

గీ. శతముఖుం డను రాజచక్రవర్తి, నెట్లు
సాధింతు నని విచారింప నేల, తూలికాపర్వ
తంబును ధూళిచేయ, మిణుఁగుఱు లింతైనఁ
జాలదే మేదినీశ. సీతావి. 1. 96

వ. . గిరికటకపాషాణసంఘట్టనంబున నెగయు
మిణుంగుఱులుబోలె నంతఃశ్రేణి శిలాకాశ
కలంబులు మీఁదికెగయ నంభోనిధానంబు మధ్య
మానం బయ్యె మఱియును
హర 6 59

చం. . మిఙ్గుఱుల్, చదలునఁ బర్వ నాతని
భుజద్వయమధ్యము గాఁడ దుస్సి
భోజసుతా. 4. 110.

చం. ఎద్రిచిన కాలపాకమున నీగతి నీమదిఁ గ్రోధ
వల్లికం, బద్రిచినవారు మన్నిశిత బాణపరం

పఱలై మిణుంగురుల్, విద్రుపఁగఁ దత్ఫలం
బులచవిం బరితార్థులు గా శరీరపుం, జీద్రుపలు
చేరుఁ దత్సుతులచేతులఁ జగా [illegible] పాతులన్.
ఉ. హరి. 4. 109.

మిణుఁగుఱుఁబుర్వు — మిడుఁగుఱుఁబుర్వు వి. (మిణుగుఱు) చీకటిలోఁ దళతళ మెఱయుచు నెగురు నొకజాతి కీటకము, ఖద్యోతము.

చం. పడువడగండ్లపెల్లు గనుపట్టు మిణుంగుఱుఁ
బుర్వులంచు సంబడిగొను నింద్రగోపములు ...
విప్ర. 3. 62.

గీ. మిణుఁగుఱుఁబుర్వనంగను ఖద్యోత మొనరు...
ఆం. భా. 2. 95.

మితంగమము సం. విశే. (అ. ఆ. అ.) మెల్లఁగా నడచునది, మందగామి.

మితంపచము సం. విశే. (అ. ఆ. అ.) కొంచెము వండునది.

మితద్రువు సం. వి. ఉ. పుం. సముద్రము.

మితము సం. విశే. (అ. ఆ. అ.) 1. పరిమితి గలది. 2. శబ్దితము. 3. త్రోసివేయఁబడినది.

మితాక్షర సం. వి. ఆ. స్త్రీ. యాజ్ఞవల్క్య స్మృతిపై విజ్ఞానేశ్వరుఁడు రచించిన ప్రసిద్ధ వ్యాఖ్యానము.

మితి సం. వి. ఇ. స్త్రీ. 1. గడువు, కాలపరిమితి.

చం. జనకుఁడు సేసినట్టిమితిఁ జక్కఁగఁ దీర్చి
కడంక సేను వచ్చినగుఱిదాఁక భూతలముఁ
జేకొని రాజ్యము చేయు ...
మొ. రా. అయో. 41.

ద్వి. కొంకు గాకుండ నాపూనిన మితికి, నింకఁ
గౌశికుఋణ మేమిటఁ దీర్తు ...
ద్వి. హరిశ్చ. ఉ. 1309 పం.

2. పరిమాణము, కొలత, తూనిక. 3. సరియైన తెలివి, తత్వజ్ఞానము. 4. నిశ్చయము. 5 విశేషము.

మిత్తి^{1} వి. (సం. మృత్యుః, ప్రా. మిచ్చూ, క. మిత్తు.) 1. మృత్యుదేవత, మరణాధిదేవత.

ఉ. ఇత్తఱిఁ బన్ని పోయి పయి నెత్తి రణంబొన
రించి వారలన్, మిత్తికి నంపి ధాత్రి నిర
మిత్రముఁ జేయుదము ....
భార. అర. 1. 74.

ఆ. మత్తగిల్లు సత్తుగిత్తతత్తడి నెక్కి, మిత్తి మొత్తి
సత్తి నత్తి బత్తిఁ, బత్తి రిడిన ...
నీలా. 1. 118.

సీ. జముదాడి గెల్చుపాజముదాడి యప్పమే సిగ
పుమిత్తి నాచేతికత్తి .. రామా. 2. 24.

2. మరణము.

కం. రత్తయుపచారముల నే, నుత్తముఁ డగుధర్మ
తనయు నుడికించితి దుర్వృత్తు లగుమత్సుతుల
కును, మిత్తియగుం బోరం బగలు మిగులక.
యున్నె. భార. ఉద్యో 2. 82.

సీ. మిత్తి పెన్నిదుర నా మీఱును మరణంబు ...
ఆం. భా. 2. 225.

ఉ. నిన్నిటు పాఱవైచి తగ నిద్దుర వోయెదుఁ
బాపఁ డంచు నే, మిన్నక నీక్లనాట యను
మిత్తికి నేఁటికిఁ బోయితిన్ ...
హరి. పూ. 5. 175.

జ. మిత్తికూడు, మిత్తికూళ్లదొంగ, మిత్తిగొంగ, మిత్తిచూలు.

మిత్తి^{2} వి. లతావిశేషము, ఒకజాతితీఁగ.

సీ. శంఖపుష్పికపేరు చను మిత్తి యంచన ...
ఆం. భా. 2. 67.

మిత్తిక. వి. (సం. మృత్తికా) మన్ను.

సీ. మృత్తికాహ్వయము తా మిత్తిక యంచన
మట్టియం చనఁగను మన్ననంగ ...
ఆం. భా. 2. 5.

మిత్తికూడు. వి. (√మిత్తి^{1}) ప్రేతల నుద్దేశించి యిచ్చునాహారము; చచ్చినవారి నుద్దేశించి పెట్టెడి యన్నము. (చూ. మిత్తికూళ్లదొంగ.)

మిత్తికూళ్లదొంగ. వి. (మిత్తి^{1} + కూళ్లు + దొంగ) ప్రేతల నుద్దేశించి యిచ్చిన యన్నమును అపహరించువాఁడు.

ఆ. తొత్తు తొత్తె గాని దొరసాని గాఁబోదు,
హత్త దెవ్వడు దాని కైనగుణము, మిత్తి
కూళ్లదొఁగ మే లెగ్గ నేర్చునా . .
వేమ. 3. 249.

మిత్తిగొంగ. వి. (మిత్తి^{1} + గొంగ) మృత్యుంజయుఁడు, శివుఁడు.

సీ. ముక్కంటి యరపడి మోములవేలుపు మినుసిగ
దయ్యంబు మిత్తిగొంగ ...
ఆః సం. దేవ. 9.

ఇక్లై మిత్తివేఁటకాఁడు = శివుఁడు.

ఆ దండుతోడఁ గూడి తరలి గొబ్బునఁ దమ,
నేల కరిగి మొదలిప్రోలు సొరక, మిత్తివేఁట
కానితత్తఁడి యూర నిం, పెసఁగ నిలచి
ప్రజల నేలుచుండె ....
అచ్చ. రా అయో 115.

మిత్తుచూలు. వి. (మిత్తి^{1} + చూలు) కేతుగ్రహము. (శ. ర.)

మిత్తు. విణ. మిక్కుటము, అధికము.

ఉ. కుత్తుక లెత్తి బిట్టులికి క్రుంకురవిం గని
దీనవృత్తితో నొత్తినఖావిదుర్భరవియోగ
భరంబున నొం డొకంటిమో, మత్తమిలం
గను గొనుఁఘాంగయుగంబుల దృష్టిఁ గప్పుఁ
బో,మిత్తుగఁ గన్నునీ రొదవి మించిన చీకటి
కఁచె మున్నుగన్, కవిక. 4 72.

మిత్తురుఁడు వి (సం. మిత్రం. ప్రా. మిత్త) స్నేహితుఁడు, చెలికాఁడు.

కం. అత్తెఱఁగున సైదోడని నత్తమిలినఁ జూచి
రాముఁ డలుక నిగుడఁగా, నత్తొలి వేలుపుఁ
గలువల, మిత్తురుఁ డాకొని కడంక
మీఱఁగ బలికెన్.
అచ్చ రా. యు. 219.

(మిత్త్రఁడాకొని. శ. ర పా.)

మిత్రఘ్నుఁడు. సం. విణ. (అ అ అ) మిత్త్రిద్రోహి.

మిత్రత సం. వి. అ. స్త్రీ. మైత్రి, స్నేహము

మిత్రత్వము. సం వి అ. న స్నేహము మైత్రి

మిత్రభేదము సం. వి అ పుం స్నేహము చెడగొట్టుట.

మిత్రము. సం. వి. అ న. 1. స్నేహితుఁడు.

మిత్రయువు సం విణ (ఉ.) 1 స్నేహము గల మనస్సుగలవాఁడు. 2. స్నేహితు వశము చేసికొనువాఁడు.

వి ఉ పుం. 1. మిత్రుఁడు, స్నేహితుఁడు.

2. లోకయాత్రికుఁడు.

మిత్రలాభము. సం. వి అ. పుం స్నేహితులను సంపాదించుట, మైత్రికూర్చుట.

మిత్రవిందుఁడు సం వి. అ పుం, అగ్ని

మిత్రసప్తమి సం. వి ఈ. స్త్రీ. రథసప్తమి, మాఘశుద్ధ సప్తమి

మిత్రావరుణులు. సం. వి అ పుం ద్వి మిత్త్రుఁడును వరుణుఁడును.

మిత్రుఁడు. సం. వి. అ. పుం. సూర్యుఁడు స. స్నేహితుఁడు.

ఉ. నీఁ జమిత్రుఁడేల ధరణీగతుఁ డయ్యెడు
నొక్కొ ... భార 1 22.

చం . ఏ, జనుఁడు విపత్తిసౌఖ్య సదృశక్రియుఁ
డాతఁడు మిత్రుఁడు ..
వేం. పం, నీ. ఆ. 60.

మిథము సం. అవ్య. స్. (ఇది సమాసపూర్వపదముగా నుపయుక్తమగును).

ఉదా : మిథస్సమము మిథోనురాగము

1. పరస్పరము. అన్యోన్యము 2. రహస్యముగా.

మిథిల. సం. వి. అ స్త్రీ విదేహదేశపు రాజధానియగు మిథిలానగరము

మిథిలుఁడు సం వి అ పుం ఒకానొకరాజు. విదేహాధిపతి. బ. విదేహదేశపుజనులు

మిథునము సం. వి అ న ఆలుమగలజత, దాంపత్యము. 2. కవలు, యమళులు. 3 మిథునరాశి.

మిథ్య సం. అవ్య. 1. అసత్యమైనది, మోసమైనది; తప్పుడిది.

వ. ... లోకంబులం గృతాకృత్యంబులు గల వనుట మిథ్య ..
ప్రబోధ. 2 ఆ, 5 95.

గీ. ... వారి మూఁటిని బద, మద్యయా అని
చెప్పె నమ్రట మిథ్య ...
అప్ప 2 185,

శా. అంతా మిథ్య తలంచి చూచిన నగుం డ
ప్లా పెటింగిన్ సదా, కాంత ల్పుత్రులు వర్ధ
మున్ దనువు నిక్కం బంచు మోహార్ణవ,
భ్రాంతిం జెంది చరించు ... కాశ శ. 3.

మిథ్యాచారము, సం. వి. అ. పుం (వైద్యమున) తప్పుగా మందిచ్చుట, తప్పువైద్యము చేయుట. 2. చెడునడవడి, అయోగ్యమైన నడత.

మిథ్యాచారుఁడు. సం. విశే. (ఆ. అ. అ.) 1. తప్పుగా నడచువాఁడు. 2. మోసగాఁడు, వంచనచేయువాఁడు.

మిథ్యాదృష్టి. సం వి. ఇ. స్త్రీ నాస్తికత్వము

మిథ్యానిరసనము. సం. వి. అ. నం. శపథము.

మిథ్యాభియోగము. సం. వి. అ పుం. అసత్యాభియోగము.

మిథ్యాభిశంసనము. సం. వి అ న. లేనినింద, అసత్యాపవాదము.

మిథ్యామతి. సం వి. ఇ స్త్రీ. భ్రాంతి, పొరపాటు.

మిథ్యావచనము. సం. వి. అ. న అసత్యవాక్యము, కల్లమాట.

మిథ్యాసాక్షి సం. వి. న్, పుం. అసత్యపు సాక్ష్యమిచ్చువాఁడు,

మిథ్యోత్తరము. సం వి అ. న అసత్యపు సమాధానము, నిజము చెప్పక తప్పించుకొనుటకు యేదియో తోఁచినది చెప్పుట.

మిథ్యోపచారము సం వి. అ పుం అసత్యదయ, మనసున లేకుండగఁ బైకిఁ దెచ్చిపెట్టికొనినదయ.

మిదిల. వి (సం మిథిలా. ప్రా. మిహిలా) జనకుని రాజధాని, విదేహనగరి.

జ చూ. మిదిలదొర

మిదిలదొర. వి. (మిదిల + దొర) జనకమహారాజు.

కం పతిమోములరిక్కసు నిఁక, పదమద మొన
రించి కొలుపంతసమున న, మ్మిదిలదొర
బోవఁ జేకొని, యెద వెదలో దిటము విడకు
మింతయుఁ దండ్రీ
అచ్చ. రా కిష్కిం. 51.

మిద్దియ(ద్దె)వి (త మెత్తై) 1. సౌధము, మేడ హర్మ్యము.

చం దళముఁజాలు మిద్దియలతండము మేలువిచిత్ర
పత్త్రిముల్, చెలఁగెడతీఁగ నీరములు
చెందినసౌరును గాక రాజు శాకల విలసిల్లు
నంచుఁ బురకంజము చేరె రమావధూటి
తజ్జలజగృహంబులం దళిమిషంబున లక్కను
ముద్రవెట్టుచున్. కువల. 1. 71.

సీ. హర్మ్యాట్టమిద్దె నా నలరు నట్టిక యన.
ఆం. భా. 2. 17.

సీ. డాబా, దద్దళము.

(మాడువుమీఁద చదునుగాపలకలుగప్పి గచ్చు పూసిన కప్పు, అని శ, ర.)

గీ మట్టిమిద్దెలవారికి మరుపనుఁకు, నెలఁతఁబాసిన
వారికి నిదుర చెడియె ..
అము. 4. 127

సీ. గద్దియ లుయ్యెల లిమ్మిద్దియల్ మేడలు చప్ప
రంబులు మొగసాల లిండ్లు ...
అచ్చ. రా. యు. 280. సుం 9.

8 తామరపువ్వు లోనగువానిలోని దుద్దు దిమ్మె.

గీ. తమ్మిపూమిద్దెగద్దెపైఁ గమ్మవిల్తు, నిమ్ముగా
నిల్పి యెమ్మెను గొమ్మ లెల్లఁ, గ్రమ్ముకొని
పెక్కులాగుల దొమ్మిగూడి, పూజలొనరించి

యిట్లని పొగడ నపుడు.
నీలా 3 37.

4. ఉంగరము.

(ఉంగరముమీఁది పద్మమువలె చెక్కఁబడెడి తరవ యవవిశేషము అని శ. ర.)

కం. పూసి నాసి విరిచి యష్టమహాభాగ్యము లను
మిద్దియలుగా వ్రేల్చన్, మానుగఁ గొందఱు
దాల్తురు, వానిఫణామణులరుచులు పట్టుగఁ
బ్రమథుల్. శివ. సా 3 483.

చూ. మిద్దెజుట్టు.

మిద్దెజుట్టు. వి. (మిద్దె + జుట్టు) తామరపువ్వు లోని దుద్దువలె నుండుజుట్టు,

సీ. వన్నెలు పింగాణికన్నులు తిలిబొమల్ మిడి
దేఁగచాఁలు మిద్దెజుట్లు ... ప్రబంధ 132

మినమిన వి. 1. తళతళకాంతి.

సీ. మృదుభుజాయుగళంపు మినమినల్ రాయంచ
తెగలకు రిత్తపంతుగ రచింప ...
చంద్రా. 3 53.

చం. మినమిన లీనుమేను నెఱమించుల కొంచెపు
టంచుఁగమ్మలున్ . శుక. 3. 105.

2. మిక్కిలి మెఱయుటయం దగు ననుకరణము.

ద్వి. మినమిన మెఱచుచు మును వెండిపూస,
యును బోలె నుండె నయ్యుగ్గిచివచోన ..
పండితా. పురా 162 పొ.

3. చూచుటయం దగు ననుకరణము

చం అనవుడు నల్ల నవ్వి విభుఁ డానకదుందుభిఁ
జూచి దివ్యమై. తనరివరూపు మాన్పి విది
తంబుగ నప్పుడు చిన్నిబాలుఁడై, మినమినఁ
జూచుకన్నులను మెల్లనియేడ్పును ముద్దు
మోముసొంపును మఱి దీర్ఘబాహుయుగ
మున్ గొమరారఁగఁ దండ్రిముందటన్.
పద్మ. 9. 88.

చూ. మినమిననివాఁడు, మినమినమను, మినమిన లాఁడు.

మినమిననివాఁడు వి. (మినమిన + వాఁడు) చక్కనై నున్ననైనవాఁడు, మేదురుఁడు.

గీ మేదురసమాఖ్య యా మినమిననివాఁడు ...
ఆం భా 3. 10.

మినమినమను అ క్రి (మినమిన + అను తళతళప్రకాశించు

ద్వి అని యెత్తుకొని చంకఁ నలమి ముద్దాడి
మినమినమనుచెక్కు మీఁటి యాబోఁటి ...
అ. మ. క 1. 40 పొ. 19 పం.

కం. మినమినమనుపావలు గని, కనలున నిట వింత
పాదుకలు రా నేలా ...
సారంగ 3. 157.

కం అని యాపేరును గడుపున, మినమినమన
మించి రాచ మెచ్చులపేరుం, గనఁ దగు
వావుఁ జేర్కొని, మునివనసౌభాగ్యమహిమ
మును గని మఱియున్, కళు. 3 60.

మినమినలాడు. అ క్రి. (మినమినలు + ఆడు) మినమినమని మెఱయు (శ. ర.).

మిను – మిన్ను. వి. ఆకాశము (హల్లు పర మగునపుడు దీని తుదియుకారము వికల్పముగ లోపించును.)

కం మిను కల్లము తారలు చి, క్కనగింజలు
పూర్ణతుహినకిరణుఁడు తూర్పె, త్రిన
కొలుచురాసిగా లాం, ఛనము మషీసంచిత
ముద్రచందము దాల్చెన్
వరాహ. 4 148.

మ ... మిన్దన్ని వే. ఘననీలాంగుఁడు గాంచెఁ
జాదపతితాఘుంబున్ మరుత్సృష్టమున్ ...
ఆము. 4. 105.

కం మినుకొలఁకునఁ బూచినచ, క్కనిచెందొవ
యనఁగఁ దనరెఁ గలువలదొర ...
నీలా. 3 9.

సా మిను విఱిగి పైఁబడుట = గొప్పయాపద సంభవించుట

చం. భ్రమ గొనినట్లు మి న్విఱిగి పైఁబడినట్లు
గ్రహంబు సోకిన,ట్లు ... శశాం 4 47

జ. మినుచూలు, మినుసిసువు, మినుబావి, మిను
రతనము, మినువాఁక, మినుసికదయ్యము,
మినుసిగదేవర

మినుకు(న్కు). అ. క్రి. 1 మినమిన ప్రకాశించు, తళతళ ప్రకాశించు,

సీ. కెమ్మోవి నొక్కఁ జంకించి యుంచిర మీఁట
గొనగోరు సోఁకిన మినుకువెక్కు ...
దశా. 8 145.

2 గొణుఁగుకొను.

ద్వి. పనిచిన నే మైనఁ బని సేయ తో, మిని
కితో పిలిచినఁ బని యేమి యనవా .
పండితా. పురా. 154 పొ.

వి. 1. (క. మినుగు) తళతళకాంతి, కాంతి.

కం. కని వలిగనిదొరల దొరల, ననుపమగతి
మదనుఁ డనుప నాలోనాలోఁ, జన నున్న
వారిం గనుఁగొని, మిను కెనయన్ బొగరు
మేన మేనఁ బలికెన్. చంద్రా 3. 80.

చం. జాళువా, మినుకుపసిండిమేలిపని ...
ఉ. రా 1. 61. సుద 5. 29.

సీ. ఉడివోనిమిన్కు లీనెడుపేరు లిరుదెస నిరు
దెసఁ గమల బంధురకరంబు ...
వసు 1. 6.

(ఇది మూఁడవ యర్థమునకును నుదాహరణము.)

2. కిరణము

వ. ఇత్తెఱంగున మధ్యాహ్నంబుగా నచ్చటుకు
మినుకుఁజేని కొడుకుకడకుం జని నయభయ
రసంబు లొలుకఁ బలుకు రామా. 6 42

సి. మినుకు తళుకు నిగ్గు మించు కళు కనంగఁ
గిరణనామంబు లై కెరలుచుండు ...
ఆం. భా, 1 82

చం. మిడిగల వజ్రపున్రవల మిన్కుల కమ్మలు
జాతి కెంపుఱా, కడియములున్ ...
హంస. 3 4.

3 వాక్కు, పలుకు, వేదవాక్కు.

సీ. ననవిల్తుశాస్త్రంపు మినుకు లావర్తించుచు నె
వెన్నతోడఁ బెట్టినది మాకు ...
మనుచ. 2 43.

సీ. మినుకు నాగమ సూక్తి దనరును . .
ఆం. భా 1. 111.

సీ. మినుకుటల్ జెట్టి సాదనశింక నెవ్వానిలాలిత
రసనవిలాసఖురళి ... విప్ర 1 40.

సీ. మొనలు కైదువవాఁడు మినుకుకైవాఁడుముల్
మెచ్చువాఁడని బీర మెచ్చువాఁడు
అచ్చ. రా బాల 1 3
ద్వి. హరిశ్చ. పూ 752 పం.

చం. . . బంగరుపీఁటెయు మిన్కుటందెలున్ ...
సీలా 1. 6.

4. పుస్తె, తాలిబొట్టు.

కం. గురుజను తెలుఁగక యుండను, వెడవిఁడి యై
మినుకు గట్టి వెళ్లి చనవునన్, వరియింపఁ
దగినపురుషుఁడు, పరిణయ మగునేని నదియ
పైకాచ మగున్ .. విజ్ఞా. ఆచా. 101.

ద్వి. కాటిపావని కేల కరుణ నీమీఁద, తేకున్న
నా కిచ్చు లెక్కకుఁ జెల్లు, గైకొందు నిమ్ము
నీకట్టినమినుకు ..
ద్వి. హరిశ్చ. ఉ. 2126 పం.

గీ. మెలత మంగళసూత్రంబు మినుకు దక్క
భాగ 9. 42

5 ఒకవిధమగు బంగారునాణెము.

సీ. మిను కొక్క టిచ్చి పొ మ్మనినఁ బోవునొ
పోవఁ డర్థప్రయాస విహ్వలుఁ డితండు ..
పాండు. 4. 166

శా. .... ఏ, నాఁటన్ మిన్కులు గల్గువారి కగు
జన్మస్థానసౌఖ్యోన్నతుల్ .

గీ. వచ్చుతెరవరు లంచము వంటపనికి, నమ్మ
మెత్తు రటంచు నందములు సూపి, బాకి
పుట్టించుదాని కప్పథికు లెల్ల, నొడబడిక

మీఁదనే మిన్కు లొసఁగి రవుడు.
శుక. 4. 7.

విశే. 1. మినమినకాంతి గలది.

మ. అని వర్ణింపఁగ నంత జానకి వయస్యల్
రత్నపున్ సొమ్ములున్, మినకుంబంగరుజల్లు
ప్రాఁతపసుఁజన్ మేలై నవల్వల్ సడల్చి ...
ఉ. రా. 6. 78.

చం. మినుకు టొయారిపాదుకలు మెట్టి నివాళి
మిటారి తెత్తు శో, ఘనపువితర్దిఁ జెంది మధు
పర్కము నంది వసించు నయ్యెడన్ ...
చం. రా. 3. 123.

సీ. కంటి కింపగు రేఖ గల్గియుండుటఁ జేసి
మినుకుఁగాటుక కొంత దినుసువచ్చు ....
విజ. వి. 1. 35.

మినుకుఁగొమ్మ – సరస్వతి.

సీ. తారలసౌరులఁ గేరుఁ దరుణిపాదనఖాళి
మినుకుకొమ్మను మీఱు మెలతభుజము ...
అచలా. 2. 41.

(మినుకుకొమ్మ = తళతళకాంతి గలవృక్షశాఖ
యని యర్థాంతరము.)

మినుకుఁజేడియ = సరస్వతి.

సీ. శశిరేఖఁ గై కొన్న సౌవర్ణగిరిపోలె మినుకుఁ
జేడియఁ గూడి మెఱయువాని ...

గీ. సచ్చిదానంద కందమై హెచ్చువాని, నలువఁ
జులుకితపాథోధి తెలచె నుతుల ....
పాండు. 5. 174.

మినుకుటూర్పులవాఁడు = వేదము నిశ్వాసముగా గలవాఁడు, విష్ణువు.

సీ. మినుకుటూర్పులవాని మిసిమిమేఁతల వాని
మెఱుఁగుఁజామనిచాయ మేనివాని ...
పాండు. 1. 213

జ. మినుకుమినుకను, మినుకుమినుకుమను, మినుకుల మినుక్కు, మినుకురను, మినుకురు, మినుకుల బరణి, మినుకులయిక్క, మినుమినుకను, మినుమినుకుమను, మినుమినుకు, మినుకుమను, మినుమినుక్కు.

మినుకుమినుకను–మినుకుమినుకుమను.

అ. క్రి. (మినుకు + మినుకు + అను) మినుక్కు మినుక్కని మెఱయు.

కం. మినుకుమినుక నెడిమింటన్, బొనపొన నల తెల్ల
మబ్బుపొంటన దిగువా, టున నదె కలదో లేదో,
యనుమాత్రము గాఁగఁ గంటివా నృపతనయా.
సారంగ. 1. 124.

మినుకుమినుకుమను = **మినుకుమినుకను.**

అ. క్రి. (మినుకు + మినుకు + అను) మినుక్కు మినుక్కుమని మెఱయు.

వ. ... దినాంతంబున మినుకుమినుకుమని మెఱ
యు ఖద్యోతంబులును ...
భాగ. 10 పూ. 756.

మినుకుమినుక్కు. వి. (√మినుకు) మినమినమను కాంతి.

వ. ... అఖండవిరహచండిమపాండుతరగండంబుల గండమరి నిండుకొనిన కన్నీటిచినుకులు మినుకుమినుక్కన బెళుకుబేడిసలు సుధాకరకాంత ఫలకంబులఁ గ్రిక్కిన చొక్కపు ముక్తాఫలంబులపైఁ జలంబులు సూప ....
రా. వి. 4. 26.

మినుకు(క్కు)రను. అ. వి. (మినుక్కురు + అను) తళతళ ప్రకాశించు.

మ. అమృతాంశుండు నిశాపతిం గదిసి శీఁవ్రచ్చం
ద్రికాగంధళి, ల్పముతోఁ బుష్కరళయ్యఁ బాసి
చన వేళాదూతి తత్కాలసంభ్రమ సంకీర్ణత
రోడుహారమణివారం బేర తా నొక్కచో,
గుమిగాఁ బోసెనొ నా మినుక్కురను వేగుంజు
క్కఁ గంటే చెలీ.
వసు. 4. 128.

మినుకు(క్కు)రు. వి (√మినుకు) మెఱయుటయందగు ననుకరణము, (చూ. మినుక్కురను.)

మినుకులబరణి. వి. (మినుకులు + బరణి) సూర్యుఁడు.

కం. మినుకుమినుకు మినుమని యొన్, బెనుమినుకు
లఁ బరణి దరణి బిట్టూటాడెన్, వననిధులు
విరిసెఁ గురిసెన్ గనగనగనమనుచు నిప్పుకలు
గుప్పలుగన్, పాండు 5 188

మినుకులయిక్క. వి. (మినుకులు + ఇక్క) సూర్యుఁడు.

చ. ఆ,మిన్నునుకుఁ యిక్క కుఱ్ఱఁ డెమినిఁ
గనుంగొని పత్కెం వెండియున్ ..
అచ్చ రా కిష్కిం. 51

మినుచూలు. వి. (మిను + చూలు) నభస్వంతుఁడు, వాయువు (శ. ర)

మినునిసు(గు)వు వి (మిను + నిసువు) నభస్వంతుఁడు. వాయువు

చం. మినునిసువుల్ వడిం దెగడి మీఱడిమావులు
లొజ్జు గానిబ,ల్డొనలును దొడ్డసింగిణులు
దూకొని వెన్కకు రానిబింమున్, బొనరంగ
వేల్పుగొంగ తొలుబొట్టియ యింద్రజితుండు
అంపిలున్. అచ్చ. రా యు 70

మినుపపోఁక. వి (మినుము + పోఁక) భక్ష్యవిశేషము, ఒకవిధమగు పిండివంట.

వ. ... మినుపపోఁకలు మనోహరంబులు గారెలు
బూరెలు . . . ఆదిగాఁ గలభక్ష్యంబులు ...
హంస 1, 105.

మినుబావి (మిను + బావి) ఆకాశగంగ, సురదీర్ఘిక.

ద్వి. కటిశైల కందరగరిమఁ జెన్నొందెఁ, గుటిల
కుంతలనాభి కుచసురాలయము, నందుండి
పొక్కిలి యనుమినుబావి, యందు గ్రీడకు
వచ్చునలనాకభామ, ఖచరమార్గం బనఁ గొను
రాజిల్లె. మృ వి 1 11

మినుమినుక(క్క)ను అ. క్రి. (మినుమినుకు + అను) మినుకుమినుకుమను

కం వెల్లి యగువగలత్రొక్కున, నిల్లిగ్గులు గావ
వచ్చుహృదయములోనన్, మల్లామడి యగు
మదనుఁడు, మెల్లనఁ గూర్చుండెఁ దాల్మి
మినుమినుకనఁగన్ ఉ. హరి 5 168.

కం. చనుఁగవబంగరుపనఁటుల మినుకులవలెఁ గఱ
రుచులు మినుమినుకనఁగన్ ..
సుగ, 3 29

సీ. కను దృష్టి నెయ్యది మినుమినుక్కనుచుండు
ఘనత ప్రేక్షింపడినది గానంబడఁగ ..
పి. శకు. 1 118.

చం. కలకల నవ్వువక్త్రువమొగంబు దరాననుఁ
జేరెఁ డేసిక, న్నులు పిడికింటిలో మినుమిను
క్కను కౌనును ముద్దుగారు న.లు లుఁ జెలి
కమ్మచేఁ దళుతళుక్కనుచెక్కులు పట్టెఁ డేసి
గు,బ్బలుఁ గనుచూపుమేఁకు గుభాలను
తావులు దీనికే తగున్ కువల 3 52.

మినుమినుకుమను = మినుకుమినుకుమను

అ. క్రి (మినుకుమినుకు + అను) నక్షత్రములు మున్నగునవి స్వల్పకాంతితో మెఱయు

కం చక్కనిప్రకోష్ఠపీడన, మిక్కిలికనువేఁకి నుఱిచె
మినుమినుకుమనన్ ... హర. 7. 84.

మినుమినుకుమినుకుమను. అ. క్రి (√మినుకు. ఇట ననుకరణము త్రిరుక్తము) నక్షత్రములు లోనగునవి స్వల్పకాంతితోఁ బ్రకాశించు.

క మినుమినుకుమినుకుమని యొన్, బెనుమినుకుల
బరణి ధరణి బిట్టూటాడెన్, వననిధులు విరిసెఁ
గురిసెన్, గనగనగనమనుచు నిప్పుకలు
గుప్పలుగాన్. పాండు. 5. 188.

మినుమినుక్కు. వి. (√మినుకు) మెఱయుటయందగు ననుకరణము.

సీ. మినుమినుక్కను సీతమేనికాంతిఁ గడాని
వలువతళుక్కులయు వల్కలమువాని ...
చం. రా. 4 104.

మినుము(న్ము) వి మాషసస్యము, ఒకవిధమగు పైరు.

(సమాసమున దీనియంతిమాక్షరమునకు పవర్ణాదేశము, ఉదా : మినుపచేను, మినుపపిండి మొ.).

వ. .. కందియుందంబును పెసరసిరియును మినుము నలువును ... భీమ ౬ 57.

సీ .. మిను మనఁగ మాషము దనర్చు ..
అం. భా 2. 235.

ని ధాన్యవిశేషము, మాషములు, ఉద్దులు.

కం. అనములు గోధూమంబులు, మినుములు సెన
గలును బండుమేదిని భూదేవున కిచ్చు నెవ్వఁ
డతనికి,ననపాయస్వర్గసౌఖ్య మబ్బు మహేంద్రా.
భీమ ౫. 67

వ .. పెసలు మిన్ము అన్ము లోపైన ఎంద్రునకు బట్టి. 1. ణ్డికి చి. 6 ...
ద. శా. 4. 1584.

సీ చమురు పట్టించి యంగములు మర్దవచేయు
మేదించు మేనిపై మినుపపిండి ..
వైజ ౭. 51

జ. మినుపపోక.

మినురతనము వి (మిను+రతనము) నభోమణి, సూర్యుఁడు.

గీ. తమ్మిచుట్టము మినురతనమ్ము ప్రొద్దు, వేవెలుం
గవ సూర్యుఁడౌ ... అం. భా. 1. 81.

మినువాక వి (మిను+వాఁక) ఆకాశగంగ.

సీ మినువాఁక వలగొన్నగొనబులిగ్గొప్పుపై గలికి
క్రొన్నెలవంక వెలయువాఁడు ...
పె శకుం. 1 13.

మినుసికదయ్యము వి (మిను+సిక+దయ్యము) వ్యోమకేశుఁడు, ఈశ్వరుఁడు.

గీ. తడయఁ బని లేదు మినుసికదయ్య మింక, నెట్టు
గావింప మన్నాఁడో యెవ్వఁ డెఱుఁగు ...
నీలా. 2 69.

సీ. ... మినుసికదయ్యంబు మిత్తిగొంగ, ...
ముమ్మొనవాలుదాల్పు నాఁగ భవదాఖ్యలొప్పు
నంధకవిపక్షు ... అం. సు దేవ 6.

ఇట్లే : మినుసికదేవర. మొ.

వ . అయ్యా యెన్నఁడు లేని దిట్లు చిన్నబోయినయునికి కేమిహేతువు నాతో సెలవీయ వలయు ననిన మినుసికదేవర యిట్లనియె
మృ. వి 2. 32.

మినుసికగలాఁడు = శివుఁడు

గీ మినుసికగలాఁడు ముక్కంటి యనంగ నిట్లు,
యౌగికంబులు భవదాఖ్య లలరుచుండు .
అం భా 1. 97.

మినుసికవాఁడు = శివుఁడు

కం నీతెఱఁ గరయఁగ దెమ్మొగ, మేతరివందడపు
ఱేఁడు మినుసికవాఁడున్, దాతయు నాతని
నాతియు, నేతురె యొక్కించుకైన నిక్కువ
మొనవన్. అచ్చ. రా. యు. 527.

మినుసికవలంతి = శివుఁడు

సీ. జక్కులకొలములోఁ జిక్కి రొక్కపుదొర బికిర
ముల్ గొను మినుసికవలంతి ...
అచ్చ రా. బాల. 68.

మినుసిగదేవర వి. (మిను+సిగ+దేవర) వ్యోమకేశుఁడు, శివుఁడు.

సీ. మెలఁగితి మెకిమీఁద మినుసిగదేవర మామ
గుబ్బలిసల్లసీమ లెల్ల ... ఇందు. 2. 50.

ఇట్లే మినుసిగవేల్పు. (శ. ర)

మిన్కుఁగొన వి. (మిన్కు+కొన) వేదాంతము, ఉపనిషత్తు.

సీ. పెనుమిన్కుఁ గొనత్రోవలను మెలంగెడు
ఱేఁడు .. నీలా. 1 77.

మిన్న = మిన్నా. 1 మణి, రత్నము

ఇది సమాసోత్తరపద మగునపుడు చంద్రసింహాది శబ్దములవలె శ్రేష్ఠవాచక మగును

ఉదా : అన్ను మిన్న మొ

సీ. కడలిరాయఁడు మిన్న గల మిన్నగమి దాఁవ
ఘటియించు బంగారుకణఁజ మనఁగ ...
ఉ. రా. 1. 316.

సీ. తళుకు బంగరు చెఱంగుల యోరతలపాగ

తలఁకుచౌ పంచమిన్నల తురాయి ...
దశా 10. 112.

2 (త మిణ్ణాల్) కాంతి.

కం. మిన్నలకుం దెలిజాళికి, మిన్నలకుం దలఁకుఁ
జిలుక మేలిమిపలుకుల్, విన్ననగున్ విన్న
నగున్ గ్రొన్నన కుప్పలకు నిగులుకొని మదిఁ
బొగులున్ కువల. 3. 83

మ. నవలం గూర్చిన కొప్పుతోఁ బసపుమిన్నల్
దోఁచు నెమ్మోముతోఁ, గరిమన్ నాగమసాని
ప్రోలు దిరుగంగా జంతులై తూర్యముల్,
మొరయంగా గడు నొప్పె నాకబలి.
వేం. పంచ 4. 370.

సీ వలిపె బంగారుపావడ కలసి మెఱయఁ,
గొమరు చివురాకు టెంగదట్టములు పెట్టి, చెఱు
దొడల మిన్న లెంతేని చికిలిసేయఁ, దెరవ
లెనసిరి విరులయోవరుల వరుస ...
భోజసుతా 3. 37.

3. (త మిణ్ణాల్) ధనము, నాణెము

ఉ అట్టి మహావిహీనభవ మయ్యును నీలువుమాట
వాసియుం, బుట్టరికంబుఁ బుణ్యమును సున్నగ
మిన్నలఁ గూడఁబెట్టుచోఁ, గుట్టుదొఱంగుచుం
బడుపుఁగూటికి నోఁచినవారి జాతినిం, బుట్టి
క్రమక్రమంబునఁ దపోధన యౌవన మావ
హిల్లఁగన్. విప్ర. 3. 13

ద్వి. ఎన్న నేఁటికి లంజకిలలోనఁ గ్రొత్త, మిన్న
లిచ్చినవాఁడె మీనకేతనుఁడు ...
ద్వి. పరమ. 4. 298. పం.

4. పాంచాలిక, (దంతములు మున్నగువానితో
నిర్మించిన) బొమ్మ.

కం. కన్నె రతనంపుమిన్నా, మిన్నా నడు మనఁటి
యాకు మేకొను వెన్నా, వెన్నా పలుకులు ...
శశా. 7. 1. 214.

5. భూషణము, నగ.

సీ అడరు భూషణాఖ్యతొడుగు తొడవు మిన్న...
ఆం. భా. 2. 147.

గీ. మిన్న వడ్డించు మందుమె యన్నమిన్న ...
హం. 6. 113.

సీ వనసమాగమమునఁ జవులు వక్కాణించి
మించఁ జాలువెలందిమిన్నగములు ...
పరు 6. 72.

విణ. 1. శ్రేష్ఠము, ప్రశస్తము

గీ. మిన్నపిడుఁగులు తైరెండు మెఱుపువన్నె,
మెఱుఁగు లోకపట్టిలో సున్న నెఱుగ నెను,
పుట్టి గ్రొప్పించి యారెంటిపొడవు గాన, కుడిగి
వచ్చితి విస్మయపడి మనమున
భా. ఆ. 2. 179.

సీ. నునువెడందయురంబునను జీనిసరిపెణల్ మిన్న
జిగ్నిదముతో మేలగొనఁగ ... దశా. 1. 27.

కం. మిన్నా నడుమఱికలువఁ, మిన్నా నెఱిచూపు
మేలిమిన్నలు వెన్నన్, వెన్నా పలుకులు
చక్కిన్ని, వెన్నాయవటాకుకళిమి వెలఁదికి గనఁ
గన్ ప్రబంధ 300.

2 అధికము

సీ. చిఱునవ్వు నవ్వెనా నెఱచందమామవెన్నెల
కన్న మిన్నవన్నెలు చెలంగు ...
అహల్యా. 1. 34.

ఉ విండ్లకు మేత్తరంబు ఘనవేణికనుంబొమదోయి
బంగరుం,గిండ్లకు మేటిసాటి తులకించుచనుంగవ
లేఁతతమ్మిపూ,దూండ్లకు మిన్న యన్న జిగి
దొల్కెడుచేతులు లోకమందుఁ బూ,బోండ్ల నుఁ
గాన మో వినమొ పోలరు తత్సతి కాలిగోరునన్.
హంస. 1. 61.

మిన్నందు అ. క్రి. (మిన్ను + అందు) 1. ఆకస
మునంటు, అతిశయించు.

గీ. నేను నీబంటనై యుండ నెఱుఁగనేర, కకట
యెవ్వాఁడు నీకు నెగ్గాచరించె, మిగిలి మిన్నంది
పెనఁగొనుమేఁటికైన, నాయువును శ్రీయు
నెవ్వాని కవశమయ్యె. హరి. ఉ 8. 41.

కం. నన్నిం తలయించినఖలు, నిమ్మన్ బుజువిధి
వధింతునే యని యార్పుల్, మిన్నందఁగ బుస

కొట్టుచు, నన్నిచుఁడు వాగరు వెడలు నవ్యక్రోత్తన్. ఆము. 6 26

2 సంతోషముచే నుప్పొంగు.

కం మిన్నంది వేగఁ గై కొని కన్నుల నొత్తుకొని మ్రొక్కి గారవ మెసఁగన్, వెన్నుఁడు రుక్మిణి కొసఁగెను ... పారి. 1. 77.

ఉ నందసుఁ డుప్పొంగె ననిన న్విని యొంతయు సంతసించి మిన్నందుచు సూతికాగృహము నందుల కేఁగి తనూజువక్త్ర మానంద మెలర్పఁ జూచి . రుక్మాం. 1 144.

మిన్నందికొండఁదాఁకు = మిక్కిలి యానందించు

గీ. కలదు లేదన ననియాడుకౌనుతీరుఁ, దళుకు మొగమున కెగయు గుబ్బలబెడంగుఁ, జూచి యాతని నిడువాలుచూపు లపుడు, నిండువేడుక మిన్నందికొండఁదాకెఁ.
విజ వి 2. 20.

మిన్నక అవ్య. (యత్నము, కారణము, ప్రయోజనము, ప్రతిక్రియ మున్నగువాని యభావమును దెలుపును.)

1. అప్రయత్నముగ, ప్రయత్నము లేక.

కం శత్రుజనులు చెఱుచుటయును, మిత్త్రులు బ్రతికించుటయును, మిన్నక యాపత్పాత్రతయును సంపదయు విధాతృఁడు సంధించుఁజూవె తరితోఁ బురుషున్, భార శాం. 4. 374.

2 కారణములేక, నిష్కారణముగ.

ఉ. పిన్నటనాఁటనుండి నను బెద్దగఁ జూచిన వంశవృద్ధులన్, మిన్నక చంపి చేకొనిన మేదిని నాకిది యేల. జై. భా. 1. 59.

3 నిష్ప్రయోజనముగా. వ్యర్థముగా.

కం మున్నెన్నఁడు నివ్విధ మేఁ, గన్నది గాదమ్ముల్ వెడలె గాండీవము లావున్నిభుజముల శక్తియు, మిన్నక పోఁ జిత్రమిది యమిత్త్రధ్వంసీ.
భార ద్రో. 3. 197.

ఉ. ... దీనికిన్, మిత్త్రనిధీ యొడంబడుము మిన్నక సంశయ మంద నేఁటికిన్ ...
భార. సభా. 2. 133.

ఉ మీరును సేవిచాములు మిన్నక చేయక పెంపు మీఱ నా చేరువ గండు ...
హరి. ఉ. 10 123, కాశీ. 4. 50.

4 ఏమియు చేయక, ప్రతిక్రియ లేక.

శా ... సురేంద్ర బాధపడి మీ రిబ్భంగి దుఃఖంపఁగాఁ, గట్టాపో యిటు మిన్న కుండుమనె ..
భీమ 6 61.

కం. ... ఇంతకు మిన్నక యుండుట, పంతముగాదనుచు వీరవర్మనితోడన్, గాంతామణి సంతాపముఁ, గంతుప్రతాపంబు లువియఁగాఁ జెప్పుటయున్. విక్ర 1 140.

5. అనాయాసముగా, సులభముగా.

గీ. ఆలు మగఁడును నొకకుత్తుకైనఁ గాక, యిట్టి ధర్మంబు మిన్నక యేల కలుగు ...
హర. 2. 60.

గీ పూర్వసఖుఁ డైనయాదవ పుంగవుండు, మిమ్ముఁ బొడఁగన్న సిరు లెల్ల మిన్న కొసఁగు ... కుచేల. 1. 46.

6 మాటాడక, ప్రతివచనమీయక.

ఉ. మిన్నక చేర వచ్చి యొకమేలపు మైపడి పువ్వుఁబోఁడి క్రొగ్గన్నులు మూసెఁ బాణి కమలంబుల భూపతి ... నైష 8. 39.

కం అన్నవలామిన్నయు నతఁ, డున్నతెఱఁగు దుశ్శకునము లుడుగక కన నౌ,చున్న తెఱంగును గనియును, మిన్నక చనె దైవగతిఁ గ్రమింపఁగఁ దరమే ... ఉ రా. 6 242

ఉ విన్నన వేఁగుఁజామరల విందుకిలాతపునీడ లెప్పుడున్, వెన్నెలరాచఱాలఁ గని వెళ్ళక నీళ్ళ మునింగి యున్న వీ, మన్నులటంచుఁ జెంచెతలు మాటికి నమ్ముల నేసి నాటమిన్, మిన్నక సిగ్గునం గదలి మెల్లనఁ బోవుదు రిండ్ల పట్లకున్. యయా. 2. 39

వ. అనివ విని యక్కన్నియ మిన్న కుండె ..
నైష 3. 128.

కం. నీయిచ్చరయె మిన్నక్రిపోవోయి మునిప్రవర.
ఆము. 2. 93.

మిన్నతి వి. 1. గౌరవము.

చం. ... జని గూడి యో, మెలఁతుక మూర్తుచేఁ
దగినమిన్నతి గొంట గదమ్మ నేరుపుల్ ...
యయా. 5. 143.

2 ని ప్రగల్భవచనములు, డంబములు.

ఆ వండువంటివయసు బలుకాఁపురము సేయ, జప
తపంబులకను జాల వేఁడు, మీఁదిదినములనుచు
మిన్నతుల్ పలికెడి, భ్రాంతజనుఁ దగదు
పాటిసేయ. కుచేల. 3. 57

మిన్నము. సం విశ. (అ. ఆ. అ.) 1. క్రొవ్వినది.
2. జిడ్డైనది, స్నిగ్ధము. 3. ఇష్టముగలది,
స్నేహముగలది, స్నిగ్ధము.

మిన్నా = మిన్న. వి. రత్నము.

సీ. మేలైన హురుమంజి మిన్నాల కుళ్లాయి చాక
చక్యంబుల సందడింప ... భాను. 4. 38

విశ. శ్రేష్ఠము.

శా. ... ఉద్యోగసం, ప్రీతిం జేయుచునుండు
నాశ్రమమునన్ మిన్నాతపం జేర్పడన్ ...
అచలా. 3. 31

శా. ... కెం, పున్నాడెంపుఁదురాయి క్రేవఁ బవ
డంపున్ వాగెయున్ బన్నుచున్, మిన్నా తేజిని
దెచ్చినన్ విభుఁడు నెమ్మిన్ గాంచి యెక్కెన్
వెసన్ .. ఉ హరిశ్చ. 4 20.

మిన్నీరు. వి (మిన్ను + నీరు) ఆకాశగంగ.

గీ శింసు మిన్నీటఁ దడియఁగ శింశుమార, చక్ర
గతుఁ డైన ధృవుపెంపు సన్నుతింపు ...
కకు. 3 5.

మిన్ను — మిను. వి. టా. అనౌ. ఆకాశము.
(ఇది ఉవర్ణకాంత మయ్యును ఏకవచనార్థమునఁ
బెక్కుప్రయోగములందుఁ గానవచ్చు చున్నది.)

గీ ఆమరు లమృతాంబునిధిలోని యమృతరసము,
వెండిచేరులఁ బటికంపుఁగుండ కట్టి, చేఁదు కొని
యెదరో నాఁగ శీతరోచి, మెఱుఁగు మెయి
తోన యల్లిన మిన్ను ప్రాఁకె ...
పారి. 2. 69

కం. వే మింటిదాఁకఁ జెరిఁగిన, డిమసమున వతల
మునకు దిగఁబడి చనివన్, భూమి గలయఁత
దిరిగినఁ, దా మును పెట్టనిదికి త్తదనకేలబ్బున్.
విక్ర. 2. 182

శా. దానత్యాగపత త్రి మై తొలుపత త్రిం బంబు
ధార న్సదా, నానన్, దత్త్రితకీర్తిహంసి చను
మింటన్ ... ఆము. 2. 43.

కం మిన్నున కూరక యెగయదు, తన్న సమర్థుండు
గాఁడు తల్పగతుం డీ, చిన్నికుమారుఁడు దే
రేవిన్ననుపుగ నెగసె దీనివిధ మెట్టిదియో.
భాగ. 10 పూ. 253.

ఉ. మేడ్పడి రాజ్యగర్వమున మీఁదు తలంపవు
గాక చిచ్చులుం, గాడ్పులుఁ గూడినట్టు ముర
ఘస్మరు చేతుల శంఖశార్ఙ్గముల్, వీడ్పడి
మ్రోయ డాయఁ బదివేవురుతోడుల సింహనాద
ముల్, వోడ్పడవే రసాతలము దూఱియు
మిన్నులమీఁదఁ బాఱియున్ ..
ఉ. హరి. 4. 198

సీ మిన్నులపైఁ బాఱుచున్నయే ఱలఁ దెచ్చి
వారాశి నించె భగీరథుండు ...
కు సం. 1. 52.

ద్వి. చెన్ను మించిన మంచిచెఱకుతోఁటలును
మిన్నులతో రాయుమేటికోటలును ...
ద్వి. హరిశ్చ. పూ. 106 పం.

సా. మింటికి నేలకు సూత్రపట్టు = మిక్కిలి
దుష్కరమగు పనులు జేయు.

సీ. కొలిచి మింటికి నేలకును సూత్రపట్టంగ నే నేర్తు
మఱియును నేనె నేర్తు .. విప్ర. 4. 28

మిన్నుదన్ను = సంతోషముచే నుప్పొంగు.

చం. నరులకు గుండెగూడు దిగె నాగకులంబులు
నిద్రవోయె ని, ర్జరులును మిన్నుదన్నిరి ధరా
మరకోటియుఁ దృప్తిఁ బొందె. ...
కాళ. 2. 61.

మిన్నుదాఁకు = సంతోషముచే నుప్పొంగు

కం. చనుదెంచి వేఁడుము వరం, బని పలికిన మిన్ను
దాఁకి సాష్టాంగముగా, వినతి యొనరించి .
హ. పూ. ౪. 90.
హరి. ఉ. 10. 12.

జ. మింటిముక్కెడపటి, మింటికాఁపరులు, మింటి
కాఁపురంబువారు, మింటితెరువరి, మింటి
మానికము, మింటిమ్రాను, మింటిసికవేల్పు,
మిన్నందు, మిన్నీరు, మిన్నుకొలఁకు, మిన్ను
మానికము, మిన్నుముట్టు, మిన్నులువడ్డచోటు,
మిన్నువాఁక. మిన్నువాఁకతాలుపు, మిన్ను
ద్రేయు, మిన్నెక్కు, మిన్నేఱు, మిన్వాఁక.

మిన్నుకొల(ను)ఁకు. వి. (మిన్ను + కొలఁకు) సురదీర్ఘిక, ఆకాశగంగ.

ఉ. వెన్నునిమించుఁ గాలిబోటవ్రేలికిఁ గూతురు
వేల్పుటాటకున్, మిన్నుకొలంకు పంటచెలి
నిద్దపుఁబయ్యెద పాలవెల్లికిన్, మన్ననయన్ను
నైతపసి మంతనపుందెర యైనతొయ్యలిన్.
రామా. 5. 19.

మిన్నుమానికము వి (మిన్ను + మానికము) నభోమణి, సూర్యుఁడు.

చం. ... మిన్నుమానికపు వంగడపుందొరఁ దెన్నఁ
డేనిఁ బాములయెడ వల్గ బోదురె యెఱుంగమి
నైన బెడంగుడాల్ గనీ ..
అచ్చ. రా. బాల. 205

మిన్ను(లు)ముట్టు అ. క్రి. (మిన్ను + ముట్టు)

1. అతిశయించు.

2 ఆకాశమునంటు, సంతోషముతో నుప్పొంగు.

మ. అసక్యత్తేజము మిన్నుముట్టి రిపుభార్యానేత్ర
నీలోత్పల, ప్రసవంబుల్ వలఁగించి యాశ్రిత
ముఖాబ్జశ్రేణికిన్ సంతసం, బెసఁగం జేసి విరోధి
గర్వతమసం బింకించి దీపించుఁ బో, బసవణ్ణా
విభుతమ్మయ ప్రభుప్రతాప ద్వాదశాత్మ
ప్రభల్ వి. పు. 1. 70

(ఇది రెండర్థములకు నుదాహరణము.)

చ. ...ఁనభాగధేయ మహిమంబునమిన్నులుముట్టి
పమ్ము ధన్యుని నతనిన్ భజించి నదియున్
వినయంబున నోరయై చనన్ ...
వసు. 2. 109.

మిన్నులవడ్డచోటు వి (మిన్నులు + పడ్డచోటు) ఆకాశము వాలినచోటు, భూమియు నాకాశము గలిసినట్లు కనుపడుచోటు, అతిదూరప్రదేశము

చం. కరినిభయానతో నిదె పొకాలెద మిన్నులు
వడ్డచోటికిన్ .. కాశీ. 2. 156.

గీ. ... దైవంబ కినుక నిట్లు, పాఱవైచితె
మిన్నులు వడ్డచోట ... మనుచ. 2. 17.

మిన్నువాఁక — మిన్వాఁక, వి. (మిన్ను + వాఁక) ఆకాశగంగ, స్వర్ణది.

ఆ. వెన్నునడుగుపాప మిన్నువాఁక ...
ఆం. సం. దేవ. 33.

మిన్నువాఁకతాలుపు వి (మిన్నువాఁక + తాలుపు) గంగాధరుఁడు, ఈశ్వరుఁడు

సీ. వలిమలల్లుఁడు మిన్నువాఁక తాలుపు కొండ
విటిజంగము గుజ్జువేల్పుతండ్రి ...
ఆం. సం. దేవ. 6

మిన్నుద్రేయు అ. క్రి. (మిన్ను + ద్రేయు) బయలిప్పళించు

చం. కరముఁ బ్రియంబునన్ దనయుఁ గౌఁగిటఁ
జేర్చి త్రిలోకరాజ్యవి, స్ఫురణము నాకుఁ
దక్కెనని పొంగి దశాస్యుఁడు మిన్ను
ద్రేయుచున్ నిర్వ. 6 145.

మిన్నెక్కు. అ. క్రి. (మిన్ను + ఎక్కు) ఆకాశము నంటు

కం. ఇక్కరణి జోదు లేర్పడి పెక్కెడలం బోరఁ
బెరుఁగు పెనుచివ్వలు మి, న్నెక్కి కలహాశి
కన్నులఁ దెక్కొట్టిన విడక కఱవుదీర
న్మెక్కెన్. రామా. 8. 3.

మిన్నేఱు. వి. పొ. (మిన్ను + ఏఱు) ఆకాశగంగ.

సీ. ఈ నగాగ్రంబున నీవ గాఁడినయంత శిలనైన

మిన్నేఱు సెలవకున్నె ... ఉ హరి 2. 161.

ఉ కైటభదైత్యవైరి పదకంజమునం దుదయంబు
నొందె మి, న్నేటికి భూతధాత్రికిని నెంతయు
నచ్చినతోడఁబుట్టువై ... భీమ 1. 30.

సీ. మిన్నేటిజలము సుమ్మీ తొలంకెడు నని డాకేత
మణికమండలు నొసంగి ... పారి. 5. 86.

మిన్వాఁక = మిన్నువాఁక (మిను + వాఁక)
ఆకాశగంగ

సీ దట్టంపుమిన్వాఁక తరఁగచాల్పునఁ దేలు తెలి
పుల్గు బురదగోతులకుఁ జనునె ...
నీలా 2. 96.

మిమ్మటము. విణ. మిక్కుటము, ముమ్మరము.

ఉ మిమ్మట మైనవాఁడిఁ బవిమిత్రము లై వెలుఁ
గొందుసీనఖా, గ్రమ్ములకున్ మృదుప్రకృతి
గల్గుట క్రొత్త ... పాండు. 5. 278.

కం ..భావజునిప్రోపు మిమ్మట మయ్యెన్.
దశకు 3 95.
ఉదయనోదయము. 1 112.

మిరాశి వి (హిం. మీరాస్. క. మిరాసి. త. మిరాసు) 1. పారంపర్యముగా వచ్చు సొత్తు, హక్కు (శ. ర. బ్రౌ.).

2. వంశపారంపర్యముగా వచ్చు గ్రామోద్యోగము.

(వ్యవ) మాయూరిమిరాసి కలుగొట్లవారిది

జ మిరాసిదారు.

మిరాసిదారు విణ. (√మిరాసి) వంశపారంపర్యముగా వచ్చు గ్రామోద్యోగము గలవాఁడు.

సీ. కాసరపూడి మిరాసిదారుల వెళ్ల గొట్టి.
కొంపలఁ బసుల్ గట్టినావు ...
చంద్ర. వి 1 32.

మిరి(రె)యము.. వి. (సం. మరీచమ్. ప్రా. మిరిఅం త. మిరియం.)

1 మరీచము, ఒకవిధ మగు సంబారువస్తువు.

కం. అంజెదవు గాక నమఁజెం, తం జేరఁగనీక
యెంత తఱిగిన మిరియా,లుం గొన్నల సరి
వోవే, లంజెతనములఁ జుఁ గొమిరెలన్ గెలువ
వశే. ఉ హరి. 1. 75.

సీ మిరియంబుతోఁ గూడ మేళవించినతేనెఁ దోఁపం
పుటజ్వాలు దోఁచి తోఁచి ..

గీ వలచి భుజియించి రొగిఁ బిండివంటకములు.
నైష. 6. 120

మ. పునుఁగుం దావినవోదనంబు మిరియంపుం
బొళ్లతో ... ఆహారం బిడున్ సీతునన్.
ఆము. 1. 82.

ఆ మిరెపుగింజ చూడ మీఁద నల్లగ నుండుఁ,
గొఱికి చూడ లోనఁ జుఱుకుమనును, సజ్జ
నగువారిసార మిట్టుల నుండు ...
వేమ. 1. 152

2 మరీచలత, మిరియపుఁదీఁగె.

ష. ... మిరియపుఁబొదలతుదలన్ బొనంగు
లనంగలతాకుడుంగములతో ...
ఉ. రా. 6. 24.

జ. మిరియాలపేరు, మిరెపకాండ్ర, మిరెపకాయ.

మిరియాలపేరు. వి. (మిరియాలు + పేరు) మిరియములవంటి బంగరుగుండ్లతో నేర్పఱచిన హారము, ఆభరణవిశేషము.

(వ్యవ.) ఆమె కంటె చెఱిపించి మిరియాలపేరు
చేయించికొనినది.

మిరెపకాండ్ర. వి. (మిరెము + కాండ్ర) కంటక వృక్షవిశేషము, ఒకవిధమగు ముండ్లచెట్టు (శ. ర).

(వ్యవ.) ఎఱ్ఱ మిరపకాయకంటె పచ్చ మిరెప
కాయకుఁ గార మెక్కువ.

మిఱిమిడి. వి దురవలోకప్రభ, చూడ శక్యము గాని వెలుఁగు

సీ తగు దురవలోకప్రభ మిఱిమిడి యన ...
అం. భా. 1. 82.

మిఱు^{1} = మిట్టు. వి. ఉన్నతభూమి, మెట్ట.

కం. పాటిగ మిఱుఁ బల్లిం జేర్పా శేమియు
లేక కానఁబడి నీలశిలా. పేటిక నిండంగా నిడు,
కాటుకయుం బోలె నై జగంబులఁ దమమున్
పి. శకుం. 3 150.

మిఱు² విశే. చలించునది.

(మిఱుమిట్లు కలది యని శ. ర. దీనియామ్రేడిత రూపము మిఱుమిఱు.)

కం. ఘుఱుగఱులు వలుదపిసలు, చిఱుదోఁ
కయుఁ బిసిఁడి యొడలు సిరిగలవాడలున్, నెఱి
మొగము నొక్కకొమ్మును, మిఱిచూపులుఁ
గలిగి విభుఁడు మీనంబయ్యెన్
భాగ 8. 717

చూ. మిఱుమిఱు

మిఱుమి(ర్మి) ట్లు (ట్టులు) వి. వి (మిట్లు + మిట్లు) 1. కన్నులు మిక్కిలి చలించుటలు.

సీ. ఉఱుముచుఁ దళతళ మెఱచుచందంబున
గర్జతో మిఱుమిట్లు కడలఁ దోఁప ..
భోజరా 4 287.

2 మెఱపు మున్నగువానిం జూచుటచేఁ గలుగు దృష్టిచలనము. (చూ మిఱుమిట్లుగొను)

మిఱుమి(ర్మి)ట్లుగొను. అ. క్రి. (మిఱుమిట్లు+ కొను) మెఱుపు మున్నగునధిక తేజస్సును జూచుటచే దృష్టి మిక్కిలి చెదరు, కన్నులు చీకట్లు క్రమ్ము.

కం. మెఱసి యుదయించుగ్రహముల, తఱచు
ప్రభలఁ గ్రేణిసేసి దశదిశలం గ్రిక్కిఱిసి
వెడల నావిండ్లన్, మెఱుఁగులు నృపతనయు
దృష్టి మిఱుమిట్లుగొనన్.
భార. విరా. 4. 114

గీ. మిక్కుటంబుగ దృష్టి మిర్మిట్లుగొనఁగఁ, జెదల
వెలుఁగొందు దివ్యతేజంబు చూచి ...
భాగ. 10. ఉ 1306

ఉ. చంచలనేత్ర పోవునెడ సన్నపుఁ బయ్యెద
కొంగు జాఱఁ గాంచుచుచె గాని చన్నుఁ
గవ। కేవలఁ బ్రోవులు గట్టియున్న క్రొమ్మిం
చుఁ జాదుచూడ్కి మిఱుమిట్లుగొనం గన రాక
పోయె రాజ. చ. 3 38.

వ ... అపు డవ్వీరభద్రతేజోవిశేషంబును గనుఁ
గొనఁ గన్నులు మిఱుమిట్లుగొన వెఱచఱచి
యెలుఁగు డించి తొలంగితి ... భీమ 6. 60

గీ. కనులు చెదరంగఁ జీకట్లు గ్రమ్మె ననుట, కలరు
మిఱుమిట్లు గొనె నన నద్రినిలయ ...
అం భా 3. 109.

మిఱుమి (ర్మి) ట్లు (ట్టులు) గొలుపు (ల్పు) స. క్రి (√మిఱుమిట్లుగొను) దృష్టిని చెదరఁజేయు.

సీ. మెఱుఁగులు చూడ్కుల మిఱుమిట్లుగొలుప
పంగఁ జేకతారుల బయల్ చిమ్మువారు ...
కళా. 8 41

సీ కమ్మ దీసినలీలఁ గనుపట్టునెమ్మోని మిసమిసల్
గడు మిఱుమిట్లుగొలుప ...
సారంగ. 2. 42.

ఉ మిక్కిలి తేఱిచూడ మిఱుమిట్టులుగొల్పుఁ
జరించునప్పు డమ్మక్క దళుక్కనన్ మెఱసిన
ట్లగు . . విజ. వి 3. 14.

సీ. మించి దృష్టికి మిఱుమిట్లుగొల్పెడి నిది తెలియఁ
గారు మెఱుంగుఁ దీఁగె యేమొ ...
ఉ. రా 4. 189.

చం. .... చన్నులజిగి రేఁగి చూపఱకనుంగవకున్
మిఱుమిట్లుగొల్పఁగన్ ...
దశా. 2. 317

సీ. బెరసి మొగిళ్లు నెత్తురువాన గురిసెను మెఱుఁ
గులు దెసల మిర్మిట్లుగొలిపె ...
భాగ 3. 604.

గీ. కఱకుటడిదంపు బెడిదంపు మెఱుఁగుగములు,
మిగులఁ జూపఱచూడ్కి మిర్మిట్లుగొలుపఁ,
బొసఁగఁ బదినూర్లతత్తడుల్ పూనినట్టి,
పసిఁడితేరెక్కి పోరికి బయలువెడలె.
అచ్చ. రా. యు 184.

మిఱుమిట్లుపోవు అ. క్రి (మిఱుమిట్లు + పోవు) మిఱుమిట్లుగొను.

సీ మెఱుఁగులఁ గన్నులు మిరుమిట్లువోవఁగ .
కుప 1.

ద్వి మిఱుమిట్లువోవఁ మీఱక సందు, వెదకి
కంటనీ చదువఁగనీక .
పండితా ద్వా. 6. పా

మిఱుమిఱు విశే (√మిఱు²) మిక్కిలి చంచలమైనది, మిగుల చలించునది. (మిక్కిలి మిఱుమిట్లు గలది అని శ ర)

కం దట్టపుదురుమును మీఁదికి, విట్టించిన చన్నుఁ
గవయు మిఱుమిఱుచూడ్కుల్, నట్టాడు
నడుముఁ దేసయు, లుట్టెడు మోవియును
మనము నూరింపంగన్ భాగ 9 608.

మిఱ్ఱు = మిఱు¹ వి దే అనౌ మిట్ట, ఉన్నత భూమి

కం పెనుమిఱ్ఱిది పల్లం బిది, యనకుండఁగ నోల
మును బయలు నొక్కటిగాఁ గనువిచ్చుటయును
మోడ్చుటయును సరిగాఁ దమము పర్వె
నుర్విం దోడ్తోన్ భార విరా 2 321

ఉ పల్లము మిఱ్ఱు వేఱుపఱుపన్ వెఱ వేదెడు
నట్లుగాఁ దమం, బెల్లెడ నిండఁ బర్వుటయు ...
దశకు. 9. 3

సీ. ... అన్నరాధముండు

గీ వేగ వఱ్ఱోడి యెల్లను వెడలి మిఱుత, నొక
వనస్పతి జొంప మైయున్న దానిఁ, జెంది ...
భార శాం. 3. 307.

కం ముసివసి నవ్వులు నవ్వుచు, మిసిమింతుఁడు
గాక యొక్క మిఱుత నిలిచి య, క్కుసుమ
శరంహరుఁడు తపసులు, కసమసఁ దనుఁ బట్టు
కొనఁగఁ గడఁగినఁ బెలుచన్. హర 5. 57

కం. గుఱ్ఱముఁగొనిపో బుద్ధుల, కుఱ్ఱఁడ మీతాత
యెద్దకున్, నీతండ్రుల్, వెఱ్ఱులు నీకైరదె
యీ, మిఱ్ఱున గంగాజలంబు మెలఁగ శుభ
మగున్ భాగ 9 215.

గీ. మెట్ట యన మిఱ్ఱు నాఁగఁ దోఁచు నుత్తాన
నామంబు .. అం భా. 1 158.

జ మిట్టమిఱ్ఱు

మిలనము సం వి అ న 1. కలియుట, సమావేశమగుట

మిలమిల వి. 1 మృదువస్తువులు మెరయుట, మెఱుఁగుట, మొ. వానియం దగుస్ఫూర్తి కనుకరణము

సీ. తెలిచెందలములో మిలమిల మెఱసెడు కర
దీపంబుల నవరత్నములను . .
భా ద్వి. 558.

వ. పుట్టపట్టుల గొట్టి గడ్డుచీమలజారు జాముల
మిలమిల మెఱసెదరు . ప్ర బ ధ 156

వ .. చాపకట్టువడిన ఘోట కంబుల క్రింద
మిలమిల మెఱసెడు రావుతులను ..
ఉ హరి 3 27.

2. తళతళ మెఱయుటయం దగుననుకరణము

చం. మిలమిలమంచు మించు చలిమించుల ముద్దుల
చందమామకాఁ, తులఁ దులఁదూఁగు .
శ్రీ ౧ . 254.

3 తళతళ కాంతి.

(దీనికి కర్మధారయమునందు నిగాగమము)

సీ మిసిమి గుల్కుమెఱుంగు మిలమిలల్
చెక్కులఁ గాశ్మీర పత్రభంగముల మనిచి ...
చంద్రా. 6 124.

వ ... మీమొగంబుల మిలమిలలు గిలుబాడ
వచ్చెఁ జమీవెన్నెల బచ్చుముచ్చు .
వసు 4 28

వ మిలమిలని జిలుఁగు వలిపెంపు వలువలతెరల
యొడల వెలువడి ... భీమ 1 117.

కం. మిలమిలని ప్రొద్దుపొడుపున, ధళధళమను
మెఱుఁగు దిగ్వితానము నిండెన్ ...
భాగ 10 ఉ. 1002. హంస, 4 221.

జ మిలమిలన, మిలమిలమను, మిలమిలలాడు.

మిలమిలన. వి. (√మిలమిల) మిలమిలమను కాంతి విశేషము

కం. తళతళమను మల్లికలం, గలకల నిడి తమ్మి
పూలఁ గలకల నగుచున్, మిలమిల నై తళ
తళ నై, కలగలమాన్నముక్క నిడిరి కలగలలల
నల్. బహు. 4. 19.

మిలమిలమను అ క్రి. (మిలమిల+అను) మిల
మిలలాడు, మిలమిలప్రకాశించు

వ ... హారివాణంబుల మిలమిలమను ధవళకల
మాన్నంబులు గిన్నియల నించి ...
వరాహ. 4 165

మిలమిలలాడు అ క్రి. (మిలమిలలు+ఆడు) తళ
తళ ప్రకాశించు.

చం మిలమిలలాడుచుం దవిలి మింట వెలింగెడు
చుక్క లన్నియున్, జలజల రాలఁ దన్ను
దునో ... అప్ప. రా సుం 22.

మిళిందము. సం. వి అ పుం. తుమ్మెద,భ్రమరము

మిళితము. సం. విశే. (అ. ఆ. అ.) 1. కలిసినది, కూడినది.

మిల్లి. వి. (క మిల్లి) అల్పకంబి, చిన్నగరిటె.

గీ. మిల్లి యన నల్పకంబి, యౌ మిహిరభూష ...
అ ఖా 2 243

మిళిగె వి. (క. మిళి) కొరడా, చేబుకోల, కళ

ద్వి కల్లగుఱ్ఱమునకుఁ గంకటిం బట్టి, ముల్లును
మిళిగెయు మోపుట గాక, యుత్తమాశ్వములు
వాగెత్తిన రౌతు. చిత్తానఁ గలయట్లు చెలరేఁగి
దాఁటు. ప్రభు. 3 92. పా. 20 పం.

మివులు — మిగులు. (దీనితుమున్నాద్యర్థక రూపము క్రి విశే. గా ప్రయోగింపఁబడి యెక్కువగా, అత్యంతము అనునర్థములనిచ్చును.)

చం తివిరి త్రియామకు న్నొసగ దిద్దుకొనంగఁ
బురోదశాశి డా, గవిసెన వెల్వరించుమణి
కల్పితదర్పణమో యనంగఁ గై, రవకుల
బంధుమండలము రాశిలెనోలిని నూలీయమాన
మై, మివులఁ గళంకలక్ష్మ్యతఁ దమిప్రతిబింబము
నంత నేర్పడన్. ప్రభా. 4. 122

ఆ. మొగిలుద్రిప్పు పూటిముద్దులపట్టి డా, నరిగి
నేలకాన్పు వంసి వచ్చు, తెలిమిఁ దెలిపి
యాపెతఁమానికము రాగ, వుల కొసంగుట యు
మివులఁ జెలంగి. అప్ప. రా. సుం 178.

మిశి. సం. వి ఇ. స్త్రీ. 1. పెద్దసదాప (వృ.వి.) 2 జటామాంసి (వృ వి).

మిశ్రకము సం. విశే (అ ఆ అ) 1 కలసినది సంకరమైనది

వి అ. న 1 ఉప్పునేల (ఊసరక్షేత్రము) మొ. నుండి తీయఁబడినయుప్పు 2 ఇంద్రోద్యానము, నందనవనము

మిశ్రజము. సం వి అ పుం కంచరగాడిద.

మిశ్రణము సం వి అ న. 1. కలుపుట. 2. (గణిత) మొత్తము చేయుట. కూడిక

మిశ్రము సం. విశే. (అ. ఆ అ) కలిసినది.

వి అ పుం 1 ఒకజాతి యేనుఁగు.

2. కృత్తికావిశాఖా నక్షత్రములగుంపు.

న 1. మూలకభేదము, ఒకజాతి ముల్లంగి.

2. ఊసరలవణము.

మిశ్రవర్ణము. సం. విశే. (అ. ఆ. అ) మిశ్రమైనరంగుగలది.

వి. అ. న కృష్ణాగురువు.

మిశ్రశబ్దము. సం. వి. అ. పుం. కంచరగాడిద.

మిశ్రితము సం. విశే. (అ. ఆ. ఆ.) 1. కలుపఁబడినది 2 చేర్పఁబడినది. 3. గౌరవార్హమైనది, పూజ్యమైనది.

మిశ్రుఁడు. సం వి. అ. పుం. 1. గౌరవార్హుఁడు, పూజ్యుఁడు.

(ఇది గొప్పవారల యొక్కయుఁ బండితుల యొక్కయుఁ బేరుతర్వాతఁ జేర్పఁబడును.)

ఉదా : వసిష్ఠమిశ్రుఁడు, మండనమిశ్రుఁడు, మొ

మిశ్రేయ సం వి ఆ స్త్రీ సదాప (వృవి.)

మిషము సం. వి అ పుం స్పర్థ, విరోధము, చలము

వ వ్యాజము, సాకు, నెపము   నైష. 1. 56.

మిష్టము సం విణ (అ ఆ అ.) 1. మధురము. 2 తడిసినది, చెమ్మగిల్లినది

వి అ ఘం మాధుర్యము

మిష్టాన్నము సం వి అ న తియ్యనియన్నము' రుచిగలపదార్థము

మిస వి. కాంతివిశేషము, ఒకవిధ మగుకాంతి (దీని యామ్రేడిత రూపము మిసమిస)

కం చన్నులపస యటుమీఁదట, గన్నులపస ముద్దు
గుల్కఁగ ముఖమున వేల్, క్రొన్నెల మిస
జిగిబిగివగ, చిన్నెలమసఁ జూచి వలచుఁ జిత్తజుఁ
డయినన్   హంస 2. 98

జ మిసమిస, మిసమిసమను.

మిసమిస. వి (మిస + మిస) 1. అధికకాంతి, విశేషకాంతి

సీ కమ్మఁదీసినలీలఁ గనుపట్టునెమ్మోనిమిసమిసల్
గడు మిరుమిట్లు గొలుప ... సాంగ 2. 42.

సీ. వినుమానికముచాలు గొనఁ జాలుతనడాలు
వలుదెస మిసమిసల్ గలయ వెలయ ...
సమీర 3 98

సీ. ధగధగప్రత్యగ్రజ్వలత్పటుతటిల్లతికాళి మిసమిసన్
మెఱసి యాకసము నిండ ... శుక. 1 187.

2 మెఱయుట యందలి యనుకరణము

కం. .. కోమలతనువుల్, మిసమిస మెఱవఁగ
వేశ్యావిసరము ... భాగ 10. ఉ. 636.

వ . మిసమిస మెఱయుసస్యంబు లాస్యంబులం
జర్వించి గర్వించి అంకెలు వేయుజింకలును. ...
చిత్ర. భా. 3. 135

(కర్మధారయమునందు నిగాగమము.)

లయవిభాతి మిసమిసనిచన్నుగవపసకు వెస
మార్మసలునసమకళికల్ చిదుమ నెసఁగుతటి
శాఖా, విసరములుగ్రమ్మఁ గరబిసనటనఁ
ద్రోచి ... రా. వి 8 107.

వ ... విలసితగ్రైవేయక ముక్తాఫల హారనిచ
యంబుల కిమ్ముశ్రీ చూపక మిసమిసనిపసఁ గల
మెఱుంగులు గిఱికొన ...
భాగ 10 ఉ 821.

మిసమిసమను. అ క్రి (మిసమిస + అను) మిసమిస ప్రకాశించు

సీ గిఱికొన్న పల్లజంజులు వెద్రుకలవాఁడు
మిసమిసమను మిట్టనొసలివాఁడు ....
వరాహ 2. 45.

కం మిసమిసమనుసిరు లెసఁగెడి, కిసలయవిసరము
హసించు కేలన్ సకియ, య్యసమశరుఁ గన్న
గన్నసామికి, గుసుమములసరమ్ము లఱుతఁ
గూరిచి యంతన్. ముకుంద. 3 244.

ద్వి మిసమిసమను వీకి మెఱుఁగుఁ జెండొకలు
గసిమసఁగెడు వైరికరటి తుండముతె
ద్వి హరిశ్చ పూ. 1103. పం

మిసి^{1} వి కాంతివిశేషము.

(దీని యామ్రేడితరూపము మిసిమిసి)

గీ. ఇట్టిపస మిసిజిగి బిగి యీవిధంబు, ప్రణుతి
సేయంగఁ దరమె యాబ్రహ్మకైన ...
హంస. 1. 85.

జ మిసిమి, మిసిమిసి.

మిసి^{2} వి మత్స్యవిశేషము.

సీ. మిసి శల్లరుజు తేలుమీను ... హంస 4. 187.

మిసి సం. వి ఇ. స్త్రీ 1. సదాప (వృ. వి.) 2. జటామాంసి (వృ. వి.).

మిసిమి. వి. (మిసి^{1}) 1. కాంతివిశేషము, లావణ్యము

మ. నవలావణ్యరసంబు పళ్లెంములోనం బోసి
యగ్రంబునన్, భవదీయాస్య మొనర్చి యార్చి
పిదపం బ్రాలేయరుఙ్మండలం,బు వినిర్మించె
విరించి యచ్చిలుము వోఁ బూఁబోఁడి
యాచిహ్నమం, బువులం దాతఁడు చేఁదొ
లంచుమిసిమిన్ బుట్టెన్ సరోజాతముల్.
నైష. 8. 193.

గీ పసిఁడిగట్టున కొక వింతమిసిమి నించి, నెఱసెఁ గసావి మసుపలి తెఱపయొండ .. పారి. 4 43.

సీ మెఱసి నిల్కడచూపు మెఱపులో యొఱపు బిత్తరువు లోతరము నిద్రాపసిండి, పసిమిలో మిసిమి నిబ్బరపు సంపఁగిపూతావిలో తావి ... ఘటికా. 2 87

2 నవనీతము, వెన్న.

సీ పాలముచ్చిలిటి లో పలిమీఁది మీఁగడ మిసిమి జిడ్డునఁ జేసి మేను వడసి. భాగ. 3 268.

సీ మినుకు టాక్కులవాని మిసిమిమేఁతలవాని మెఱుఁగుజామనిచాయమేనివాని ... పాండు 1. 213.

గీ మిసిమి గలపుల్ల పెరుఁగుతో మిళిత మైన యావ పచ్చళ్లు చవిచూచి రాదఁమున ... నైష. 6. 130.

3 భాగ్యము, సంపద.

సీ గుట్టు పోనిచ్చినఁ గిట్టుఁ బెద్దతికంబు దుర్వృత్తి యపరుఁడైనఁ దొలఁగు మిసిమి ... రామలిం. 48.

4 (హిం మిస్సి) పండ్లకప్పు.

(అంధకార వర్ణనము)

సీ బ్రహ్మరై యుదయించి భానుఁడు లయ మొంద వెంసినచతురబ్ధినీర మనఁగ, సమయంపు యపనుఁడు జాబిల్లి కుపహార మొసఁగఁ దెచ్చిన చెక్కమిసిమి యనఁగ చంద్రా. 5 49.

(వ్రాఁత ప్రతిపా. మిసిరి. ముద్రిపా.

విశ. 1 లావణ్యముగలది, తళతళలాడునది

సీ ఒసపరి మిసిమి నెన్నొసలిపసల్ గాంచ మొలక క్రొన్నెల జనుల్ మ్రొక్క నయ్యె దశా. 8. 151.

కం ఉరముల మణిహారంబులు, కరములఁ గటకాంగుళీయకప్రముఖములున్, శిరమున మిసిమికుళాయుల, ధరియించి చెలంగి రఖిలతరుచముఖ్యుల్ ఉరా 5 270

కం. తనుఁ దునుమఁ దలఁచుతత్పూ, మినికన్నను మున్నె యతఁడు మిసిమికటారిన్, దునిమి ఒలి యొసఁగె సాహస మెనయం దల మొత్తి బాస యిచ్చెర ననుచున్ శుక 2 77.

2. స్నిగ్ధము, నున్ననిది

గీ. దండజము కాణమునఁ జేర్చుదండెయును బ, సిండిబురుసా మిసిమిగవిసెన సడలుచు, నిద్దపువిపంచియును నిల్వుటద్ద మమరఁ, బడకయిలు పొచ్చె నప్పు డప్పుడమిఁ జేను. రా. వి. 5. 86

గీ. చిక్కన మిసిమి మిహా జిడ్డు జిగుసు జిగట, ... అన, స్నిగ్ధనామములు చెలఁగును .. ఆం భా. 2. 252.

మిసిమింతుఁడు. విశ. శ్రమనొందినవాఁడు, అలసినవాఁడు.

గీ. ... శిఖండి నటుమార్గణంబులఁ గడఁగి యేయ, నతఁడు మిసిమింతుఁడును గామి కల్లనవ్వి, పఱపెఁ దనయమ్ము లతనిపై ఫల్గునుఁడు .. భార భీష్మ 3 398.

కం. అంతఁ దెలిసి యసురద్విషుఁ, డెంతయు రథసమున శత్రు నెదిరి కదిసి దు, ర్దాంతగతి వ్రేయఁగా మిసి, మింతుఁడు గా కాతఁడొక సమిద్ధపు శక్తిన్. హరి. ఉ 1 130.

సీ మిసిమింతుఁడును గాక పసియించుఁ గుత్తుక బంటినీరము బుండువ టి చలిని.... పాండు 2 29, భీమ 1 110.

మిసిమింతురాలు విశ. శ్రమనొందినది, అలసినది.

ఉ చక్కనివారిలోన నెఱజాణలలో విటరాజకోటిలోఁ, జిక్కనివారిలోఁ గడుఁ బ్రసిద్ధి వహించిన నీవు ప్రాణముం, దకి, నచోట నీ మనసు ధైర్యమున మిసిమింతురాలు గా, నక్కట పుష్పసాయక మహాకరినాత్మలువో మృగేక్షణల్. హర. 3. 85

గీ లోలలోచన మిసిమింతురాలు గాక, వహ్ని

కీలలలో నిట్లు వన్నె చెడక, యున్న రీతి చా-
చిత్ర మోహాలో తలంప, వినియుం గనియు
నెఱుంగ మివ్విధము నెచట.
హరిశ్చ 5 140.

మిసిమిసి¹. వి. (మిసి¹ + మిసి¹) అధిక కాంతి
ద్వి. బిట్టుదాఁటుచు జిగిబిగి నేసరించు, పుట్టచెం
డ్లారితిఁ బొదలుదుప్పులును, మిసిమిసిలంపులు
మేసి తాఁ గ్రొవ్వి, దుముకులువాఱి గంతులు
గొనుతేళ్లు. నవ 146 పా. 26 పం.

మిసిమిసి² వి. మేఁక చేయుధ్వని కనుకరణము.
వ. .. అయ్యజవల్లభుండు సురతసంతంత్రుఁడై
మిసిమిసి యనుశబ్దంబు సేయుచుఁ దచ్ఛాగి
వెంటం జని .. భాగ [illegible]

మిసుకు(గు). అ. క్రి. (క. మిసుకు) 1 కదలు, చలించు.
గీ. అకట యే మందు చెల్లియిల్లాలి కైన, నెన
గలదు గాని వానిలో నడచుదాని, కుబుసు
పోకకు నేని వేఱొక్క దారి, మిసుకఁ గూడదు
మేరకు మేరగాదు. కువల 4 183.
గీ. ఎన్నివిధముల మాటాడ కున్నయట్టి, గట్టి
పూనిక నీయందుఁ గలిగెనేని దాని కొక
యుక్తి మునుమున్నె తలఁచినాఁడ, మిసుగ
వచ్చునె విటశిఖాకుసుమ మెసుట.
నిరం. 3.17

2 వడఁకుఁ, భయపడు.
గీ. .. ఒకరి కొకటి, యొసఁగఁ బొసఁగునో
మిసుక రాదో పరులకుఁ, బుట్టినిల్లలె నత్తయి
ల్లెట్టు లగును .. పాంచాలీ 5. 52.

మిహి. విశే. 1. ప్రశస్తము, చొక్కము
సీ. మిహిపసిండిపరుంజు మొహదా కెలంకులరావు
గుజ్జరినేఁత కేవడంబు ... మనుచ. 4 28.
కం. నునుగఱులు తళుకుమీసలు, మినుమినుకను
కన్నుదోయి మిహికుందవపుం, దనువుం గల
యొకమీనము .... దశా 1. 131.
ఉ. ఈ మధురాధరంబుజిగి యీబిగిచోరపుఁ జన్ను
దోయితీ. రిముఱిపంపు లేనగవు లీమిహి బంగరు

దోయితీ రిముఱిపంపు లేనగవు లీమిహి బంగరు
రంగారంగుమేను ... మీర. 2. 48

2. స్నిగ్ధము, నున్ననిది
గీ. చిక్కన మీమి మిహి జిడ్డు జిగురు జిగట
.. అన, స్నిగ్ధనామంబు లెలఁగును ..
ఆ. భా. 2. 252.

3 క్రొత్త, నూతనము,
గీ. క్రొత్తమిహి పొంప యనఁగ మీఱును
నవంబు ... ఆం. భా. [illegible]

మిహిమల = మేరుపర్వతము.
క. తుహినాంశుని గెల్చెద నని, మిహిరోడ్రి లోక
ములు ప్రమించి యయమునన్, బహుయోజన
ముల పొడ వగు, మిహిమలతుదిఁ జేరి విశ్ర
మించిన యంతన్ ఉ. రా 4. 36

మిహిక సం వి. ఆ. స్త్రీ. మంచు, హిమము.

మిహిరము. సం. వి. అ. పుం. జిల్లేడుచెట్టు, అర్క
వృక్షము
2 జలము, నీరు (కే ని.)

మిహిరాణుఁడు. సం. వి. అ. పుం. శివుఁడు. (త్రి ని.).

మిహిరుఁడు సం వి. అ. పుం. 1. సూర్యుఁడు 2. చంద్రుఁడు. 3 వాయువు. 4. వృద్ధుఁడు. 5. మేఘుఁడు

మీ

మీ¹. స. నీ శబ్దబహువచన రూపము. (చూ. నీ)
కం మాయందు లేనిగుణములు, మీయనురాగ
మునఁ జేసి మిగిలివెలింగెన్ భార. ఆర. 1.3.

మీ². విశే. (త. మీ. క. మే.) వ్యుత్పత్తియందు మీఁదిశబ్దమునఁ దొలియచ్చుమీఁదివర్ణములు లోపింపఁగా మిగిలినరూపము.

(దీనికిఁ బరుషవర్ణము పరమగునపుడు నుగాగమం బగు.)

ఉదా : మీఁగడ, మీఁగాలు, మీఁజేయి మొ.

మీఁగండ్లమెకము. వి. (మీఁదు + కన్నులు + మెకము) శరభము, ఊర్ధ్వలోచనము. (శ. ర.)

మీఁగడ = మీఁవడ. వి. (మీఁదు + కడ. త. మీక్కాడై, మిఁగడ) కాఁగిన పాలమీఁదితెట్టె. మండము; పెరుఁగుమీఁదితెట్టె, మస్తువు.

సీ. తొలఁకి మింటికిఁ బొంగుదుగ్ధపాథోరాశికర
డులమీఁది మీఁగడల మెఱుఁగు ...
మనుచ. 5. 38.

సీ. కనరు వోకుండఁ గాఁచినయానవాలతోఁ గడి
నేయ వచ్చుమీఁగడలతోడ ...
పి. శకుం. 1. 135.

సీ. మీఁగడ యంచన మీఱు మండాభిధ ...
ఆం. భా. 2. 256.

చం. ... పేరినమీఁగడతో మనఁబులన్, పసిఁగోవఁ
శేయువాహరిపులమ్క్యణీవధిపిండ ఖండ
ముల్, మెసవిరి కంఠదఘ్నముగ ...
నైష. 6. 129.

సీ. నేరంబు లోమెడునియతికానికి గట్టిమీఁగడ
కానుక గాఁగ నిచ్చు ... శుక. 2. 557.

మీఁగడతెర. వి. (మీఁగడ + తెర) భక్ష్యవిశేషము.

వ. ... పొంగలి పులియోగిరము దధ్యోదనంబు
తిరువీసంబు పరమాన్నం బావవాలు జున్నులు
మీఁగడతెరలు నవనీతంపుఘుటికలు ..
ప్రబంధ. 112.

మీఁగాలు. వి. ఔ. (మీఁదు + కాలు) పాదోపరిభాగము.

మ. ... ఆ, హరిశ్రీపాదతలంబుఁ దూఱుకొని
యయ్యస్త్రంబు మీఁగాలని ,ష్ఠుర వేగంబుననుచ్చి
పోయె ... భార. మౌ. 83.

మ. ... అందము లై మీఱెడు తెల్లచాలు గమి
లోనన్ గొమ్మమీఁగాళ్లు చూచి మదిన్
జూడఁగ వీనిపాటి గలదే చెప్పంగ నెచ్చోఁ
గవన్ ... యయా. 4. 50

గీ. కచ్ఛపంబులఁ బోలి మీఁగాళ్లు దనరు ...
ప్ర. భా. 2. 86. ఆం. భా. 2. 185.

మీఁచే(జె)యి. వి. (మీఁదు + చేయి) చేతిపై భాగము.

సీ. మీఁజేయి నాఁగను మీఱుఁ గరోపరి
భాగంబు ... ఆం. భా. 2. 189.

మీఁటగు. అ. క్రి. (మీఁటు + అగు) ఒప్పు.

చం. ధర యనుకొల్మిలోఁ మొలచుతామరపూవనఁ
గోట మీఁటగున్ ... పాండు. 1. 106.

కం. తులీలఁ ఖురములోపల, మేలౌ ప్రాయంపు
రూపు మీఁటగువారిం, జాలి భయలజ్జ
లన్నియుఁ దూలి చనన్ వెన్నుఁ బఱచి
తొలఁగక కలయున్. హంస. 1. 221.

మీఁటు. స. క్రి. (క. మీంటు, త. మిట్టు) ఇది సానుస్వార మని చి. ని. నిరనుస్వార మని శ. ర. నిరనుస్వార మనుటకు మనుచ 2. 70. ఆము. 2. 54. బహు. 3. 68. వసు. 2. 156. నిర్ధారకము లున్నను. భార. ఉద్యో. 4. 407. ను బట్టియు. కన్నడమునుబట్టియు సానుస్వారముగా గ్రహింపఁబడినది.)

1. వీణె మొ. వాయించు, ప్రయోగించు.

ఉ. ... సురాంగన లాడఁ గిన్నరుల్, కిన్నరమీఁటఁ
పాడఁ దిలకించుచు నిద్యోడ కేలరాఁ డోకో...
వసు. 5. 58.

చం. విపంచి మీఁటగతి ప్రమోసి యళుల్ వెడలెం
గొలంకులన్ .... మనుచ. 3. 60.

చం. నఖరాంకురమ్ముల నయమ్మునఁ దంత్రులు
మీఁటి గాన మిం, పొనరఁగఁ జేయువాణి ప్రతి
భోన్నతుఁ జేయుతఁ గృష్ణరాయనిన్ ...
పారి. 1. 5

2. ఎగఁజిమ్ము.

ఉ. ఆతతలీలఁ గోమలనవాంశుకపాళి మహాంధ
కారసం, ఘాతము మీఁటి నద్భుతముగా
శశలాంఛనుఁడభ్రవీథికిన్ ... భీమ. 2. 59.

రగడ. తెఱవ యొచటనుండి పాఱుతెంచి తెంచితే
సరాలు, మెఱుఁగుబోఁడి చెక్కు చెమటచిట్టు
మీఁటుమిగులఁ జాలు ... వరాహ. 3. 92.

ఉ. పోటున బంతి మీఁటుగతి భూవరుఁ డంఘ్రిన
ఖాంచలంబులన్, మీఁటిన గట్టు బిట్టెగసి
మేదిని వ్రాలు ఘనస్వనంబునన్, హాటక శైల
కూటకటకాళిఁ బ్రతిధ్వని బర్వె ...
వసు 2. 166, మనుచ 3 28

3. త్రోయు, తట్టు, వ్రేలితోఁగొట్టు

కం. ఏటు వడి ధర్మ మనుబరి, దాఁటిననామనసు
లోని దర్పము వెడలన్, మీఁటి కరాంజలి మణి
మయ, కోటీరాగ్రమునఁ బెట్టికొని యిట్లంటిన్.
వరాహ 7. 86.

మత్తకోకిల. మేటివెల్గు దగన్ త్రికూటము మీఁదఁ
జూడుము దృశ్యమున్, దాఁటి మాయను
మాటిమాటికిఁ దాల్మిచే నటు మీఁటుచున్.
సీతారా. 1. 156.

సీ. చల్ల నమ్మఁగఁ బోవుసతులకొంగులు వట్టి
మెఱుఁగుచెక్కిళ్లను మీఁటిమీఁటి ..
భాగ. 10. 692.

సీ. పడకటింటికిఁ జెలుల్ ప్రార్థించి యనుపుచోఁ
దలుపు మీఁటితిఁ జుమీ తతనితంబ ....
శుక. 3 500.

ద్వి. శిశువులు వాపోవఁ జెక్కిలి మీఁటి, విశదాత్మ
పాలు డ్రావించుచందమున ...
ద్వి హరిశ్చ. ఉ. 196 పం.

ఉ .. అ, ప్పాటలగంధి వేదననెపం బిడి యేడ్చెఁ
గలస్వనంబుతో, మీఁటిన విచ్చు గుబ్బచనుగుబ్బలి
నశ్రులు చిందువందగన్ ... మనుచ 3. 70.

4. పోఁగొట్టు, తేలికగాఁ బోఁగొట్టు

సీ. ... తులువలబలుక్రొవ్వు దొలఁగ మీఁటె.
సీలా. 1. 12.

సీ. మిత్రాధికారంబు మీఁటి వేయఁగ వచ్చు
మహితోపకారంబు మఱవ వచ్చు ...
రామలిం 7.

5 ఏయు, (బాణాములను) ప్రయోగించు.

ఉ. ... మరుండును జిల్కతత్తళా, మీఁదఁ జివు
క్కునం బడి తమిన్ మగతుమ్మెదనారి సింగిణిం,
బాదుకొసంగఁ జేసి యొకపారియ మీఁటెను
బువ్వుఁదూపులన్. మఘుసేనము 1 145.

2. పెఱకు, ఊడదీయు.

ఉ ఎవ్వఁడొకో లయాంతకుని నే నని మార్కొని
కోఱ మీఁటె వాఁ, డెవ్వఁడొకో పురాంతకుని
యొక్కుడుకన్నరకాఁదన్నె.
భా రా అర 1 158.

7 (తేలు) కుట్టు

కం. దరఁ దేలు మీఁట కున్నను, గర మపుడుగ
లెక్కఁ గొనరు గదరా ... సుమతి. 31.

కం తే లనుచు బిగియఁ బట్టిన, మే లెఱుఁగునె
మీఁటుగాక ..(శ. ర.)

8 తీసివేయు, పోఁగొట్టు.

సీ. కర్ణాభరణహల్లకము వోవ మీఁటెడుతెఱఁగున
గొబ్బున దీపమార్పి ... విక్ర. 8 96

మ పొలయుం గాడ్పు ఉదజ్మహాలయపదంబో
జాతువతుస్తుల, స్వలఘుప్రసజ్మకరందబిందువుల ...
తాపత్రయి మీఁటి ... ఆము. 1. 73.

9 విడుచు, త్యజించు.

గీ. వీని వెడలఁగ ద్రోయుఁడీ వీటికోట, దాఁటు
నందాక ననుమాట నోట నుండ, నీటు వో
మీఁటి గరువంబు మాటి యిటకుఁ, బెద్దపర్వున
వచ్చితి బెదరు పుట్టి కువల. 4. 71

వి.ఱ. (వీణ. మొ వానిని) మీఁటుట

శా ఔరా రాగము బాపురే యొదుకు తాయం
బుల్ బళి స్థాయిపం, చారిప్రాపులు లెస్స
కంపితము మైచా గోహా మే లమ్మయ,
య్యారే మీఁటు... వాల్మీ. 3. 129.

సీ. మేటిదైయె మజ్జారె మీఁటు వహించె నింపయ్యో
నయ్యారె కంపితంబు ... సమీ. 6. 213

శా ఔరా మీఁటు బళీరె కంపిత మహో యాందో

శితస్ఫూర్తి . చంద్ర. 1 127.

2 ఎదురుపాటు. (ఉద్రేకము అని శ. ర.

కం. మీఁటు గలరాజకీకుల, నాఁటికి వేపుఁ బడింతు
నరుశరములు నో, నాఁటి పదవైచునంతకు.
భా. ఉద్యో. 4. 407.

3 సొగసు

సీ. మీఁటేరుపడి మంచికోటేరు వెట్టినమురుపు
చూపట్టెడు ముక్కుచెక్కు .
వాల్మీ 3 119

చం. చూ, చెద విపుడన్నియున్ నృపతిచెంతఁ జెలీ
యనుమాట మీఁటుగన్ ... కకు. 3. 143

సీ. మేటరై మజ్జారె మీఁటు మీఁటు వహించె నిం
పయ్యె నయ్యారె కంపితంబు . .
సమీర 6 213

సీ. కోటగోడల నైన మీఁటుగా నెగఁ బ్రాఁకి దాఁట
నేరని దేఁటి తలిరుఁబోఁడి .

హంస. 1. 102. (ఇట వాక్యాలంకారము.)
హంస. 1. 193.

4 మల్లవిద్యావిశేషము.

క. ఇది మెన యిది వలు కిది పో, టిది మి టిది
చూ టిది దుము కిదె యిదె యని తా, రుదిరి
పడి పండ్లు గీఁటుచు, సదమదముగఁ గాలుఁ
గేలు జంటఁ బెవంగన్. ప్రబంధ 786

విశే. 1 శ్రేష్ఠము.

శా. వీట న్మీఁ టగుజోటు లేటివందన్ వేమాఱు
గ్రీడింప . . వసు. 1 111.

ఉ. పాటలగంధి నీపెదవి పైకొనునాపలు మోపఁ
గాఁజుమీ, మీఁటమృతంబుకంటె . .

బహు. 3. 68 ద్వి పరమ. 7. 531 పం

2, పెద్దది, గొప్పది.

ఉ. మీఁ టగుమీల నెల్ల మును మ్రింగి క్రమంబున
నానె నెండ పై, నీటికవెంటఁ దోఁచు .
బొమ్మడాయ డా, తూకటకులంపులె జెన బకోట
కులం బజల హ్రదంబులన్ ఆము 2. 54

5 అందమైనది, ఒప్పైనది

చ. [illegible] సిజసంభవుండు పురసారసగేహినికిన్
[illegible]వించున, చ్చెరు వగుసీలపుంగుళుపు జెక్కన
మేళవించి ముద్దుటుం, గరమున మింటితో
నొరయికన్ గనుపట్టెడు గోపురస్ఫురద్గురుతర
శాతకుంభరుచి గుంభితసాలము వీట మీఁటు
గన్ చంద్రా 1 8.

6 (తత్కాలమునకు) ఉచితము, తగినది.

వ. . రెండుతెఱంగులవారును బోరాడు
వేడుకను మీఁటగుమాటల సందడించుచున్న
సమయంబున . . . భాగ 8 331.

7 మీఁటగు, మీఁటుకొను, మీఁటుమిగులు

మీఁటుకొను స. క్రి. (√మీఁటు) చిమ్ము, విక్షేపించు

సీ. కొనగోళ్లు నుసుట. గ్రమ్మిన పెంజెమట
మాటిమాటికిఁ దిగిచి పో మీఁటికొనుచు . . .
వైజ 1. 131.

మీఁటుమిగులు అ. క్రి (మీఁటు + మిగులు)
మిక్కుటమగు, అధికమగు, అతిశయించు

గీ. తురంగమేధమఖసహస్రములఁ గల్గు
కమ్మనిహవ్యతతులు, మీఁటుమిగులంగ మెసఁ
గిననోటనుండి . . . వరాహ 12. 61.

గీ. అపదృశం బగు తనగతి నొసలఁ గన్ను, గలుగు
నంతటిబలు వేఁటకానిసార, మేయములకై నఁ
బట్టిక మీఁటుమిగిలి, చనదె యీఘోరఘూదార
మనఁగ నపుడు. వరాహ. 12 31.

మీఁదఁజూచు = గర్వించు, ఔద్ధత్యమునొందు.

కం. సిరిపెంపునఁ గడు నొప్పెదు, సురనాయక
యిప్పుడు మీఁదఁ జూచెదు . . .
భార. శాం. 4. 435.

మీఁదమీఁద = ఉత్తరోత్తరమున, ఒకదాని వెంట
నొకటిగా.

ఆ. మీఁదమీఁద సుఖనిమిత్తంబు లొదవుచో
నడుమఁ జెందు నిజజనంబుపీడ . .
కళా. 5. 32.

మీఁదవచ్చు = దండెత్తు, యుద్ధమునకు వచ్చు

సీ తనమీఁద వచ్చినఘను లగుదొరలను నూటికై
నొక్కని గీటడంచి , రంగా. 1. 112

జ. మీఁగండ్ల మెకము, మీఁగడ, మీఁగడతెర'
మీఁగాలు, మీఁజేయి, మీఁదిమిక్కిలి, మీఁదిసాకిరి'
మీఁదుమిగులు

మీఁదికిమీఁద = వెంటనే, శీఘ్రముగ

ఉ ఆయవనీసురంచయం బురుసత్వుల నుగ్రులన్
మహాకాయులఁ దగ్గణాధిపులఁ గాంచుచు
మీఁదికి మీఁద జీవముల్, వోయిరి . . .
కు సం 2 201

మీఁదిసాకిరి వి (మీఁదు + సాకిరి) ఉత్తరసాక్షి.
(శ ర)

మీఁది(దు)మిక్కిలి విశే (√మీఁదు) పలు
పెచ్చు అధికము.

కం. నను విడిచినఁ గొంపోయినఁ బనికొదవలు లేమి
సరియె పత్త్రిక చేఁ జిక్కినయది నీ వింక
నీఁగి, లిన నొచ్చుట మీఁదిమిక్కిలి వివేకింపవ్.
ప్రభా 3 145.

కం అలుఁగులపోకడలను మై, యలయికలును
మీఁదుమిక్కిలై కడు లోనై, బలములు తమ
తమబాహా, బలములు నటఁ బనికి రాక భయ
విహ్వలులై. విజ. వి 3 156.

మీఁదు. వి శౌ (త. మీదు) 1. ఉపరిభాగము, పై.

కం. మోఁద మెడ ద్రొక్కి నెక్కను, మీఁదికి
నెగయించు పంచు మెయి సారించున్ . .
ఉ హరి 6 103.

ఉ మేరుమహామహీధరము మీఁదికి నందఁ
బోయి యేత్రియన్ . భార. ఆది. 2 9.

చం . . కలమము లుండు . . . దృష్ణ లోఁ,
దలకొన వంగి మున్ జలము ద్రావెడు క్రిందటి
వేళ్ల మీఁదటన్, నిలిపి మరంద మానుకరిణిన్
నికటోపవనానిలాహతిన్. ఆము 1. 67.

2. అంతస్తు, మేడపై భాగము, నిలువు.

ఉ మేడలమీఁదు లెక్కి యలమేనకఁ గ్రేఁకి
యొనర్పు ప్రాయపుం, జేడియ లబ్బురంబయిన
చెంగలువల్ తగఁ జల్లి రందఱున్
యయా. 4 156.

3 ఉత్తరకాలము

సీ పైతృకం బగుటకు . ధర్మజుఁ డిప్పుడు
దాల్చిన నాతనితనయుండు మఱి దానిఁ
దాల్చు మీఁద . భార ఆది 6 127.

చం. . . . ఏటికిఁ దత్తరపాటు మీఁది చే,
తెలియఁగవు నీవివేక మిపు డెక్కడఁ
బోయె . సారంగ 2. 14.

చం. తలకొని యున్నతొంటిసుకృతంబు కతంబున
వచ్చి మీఁదటన్, గలిగెడు శోకనంబులకుఁ
గారణమై . . . విక్ర 4. 5.

మ అనుచున్ జెప్పలు తేలవైచుచు విశుద్ధ
త్కరమై రుక్మిణీతనయా మీఁదట నైన
నీవ పతివై తద్ధర్మ మీడేర్పుమీ . . .
ప్రభా. 5. 6.

(ఇట నుత్తరజన్మ మని భావము)

4 ఉత్తరకాలఫలము, ఉదర్కము.

గీ కురుకుమారులు దమయంతఁ గుడిచి క్రొవ్వి,
మీఁ దెఱుంగరు మా కేమి మేలు కాక, నాలు
కలు గోయు నర్జునావలము దలఁచి, యొక గొనం
గని సంతృప్తి యొసఁగ మెసఁగు
భార. ఉద్యో. 4 12.

కం పోఁ దడవు లేదొ క్రమ్మఱి, రాఁ దడవది
లేదొ యీసురభి యడకించెన్, మీఁ దెఱుఁగ
నైతి నటమట, నీఁదించి యథేచ్ఛఁ జనియె
నిం కేమందున్. భోజ రా 6. 57.

5. దేవతాదులకై నియమించిన ముడుపు.

గీ. కాటితేనికి మీఁదుగాఁ గట్టియున్న, గట్టి వర
హాని వరహాని గాఁగఁ జూడ, కాడఁబోఁ గూడ
కొక్క మాటాడకుండ, గుండనికి రంగుబంగారు
గోరు సేసె. శుక. 3. 50.

6. తృతీయార్థక ప్రత్యయము, కరణార్థకము

గీ. తడవులకుఁ గల్గె మనుజయూథప్రచండ, పలల
పారణతద్రక్తపానకేళి, లాలానామోద మీసు
మాళంబుమీఁద, వరుస నందలు గతులు
వైవుఁడుఁక. కువల 2 102.

ఉ. లేవడిమీఁద వాలిసలు లేనికతంబున నూరకుండి
నన్, బోవమి నప్పుసప్పుడకుఁ బోవుట వేఱుగఁ
దోఁచె నేమొకో. శుక 2 375.

7. పంచమ్యర్థకప్రత్యయము, కంటె

ద్వి కావున నేనును గౌరీశుమీఁద, దైవంబు లేఁడని
తల యిచ్చి వడయు, దు . . .
పండితా. వాద 241.

8 ప్రస్తావార్థకము, ఎడల.

గీ బాలుఁ డితండు మీమీఁద భక్తి గలఁడెఁ,
చెయునా వీఁడు సులభుఁడై చెప్పినట్లు . .
కాశీ. 4. 16.

సీ . విహితసదాచార విధులమీఁది, శ్రద్ధమతి
యనంగఁ బ్రస్తుతి కెక్కను . . .
కళా. 5. 146.

గీ. తపసిడెందంబు వెన్నచందమునఁ గరఁగెఁ, గల
యికలమీఁదితిమురునఁ దొలఁగుచుండఁ, జిత్తజుని
సేన లెంగోలు చేసినట్లు, కులుకుఁ బలుకులఁ
జిలుకలకొలికి పలికె. విప్ర. 3. 87.

9 వశము, ఆధీనత.

కం కాపురుషులమీఁద నిడకు కార్యభరంబుల్ ...
ఆము 4. 214.

10 పయి, పైకి,

ద్వి ఇచ్చలో భరతేశుఁ డిట రామమీఁద, వచ్చు
చున్నాఁడని వడి నిశ్చయించి . . .
రం రా అయో. 119 పా. 16 పం.

విశే 1. పైది, మీఁద నున్నది.

శా. . . . పాలిండ్లపై నూత్నమ,ర్యాదన్ జెందు
కరంబు క్రిందగుటమీఁదై నాటకం బుంట
వేల్,గాదే రాజ్యము గీజ్యమున్ సతతమే
కాయంబు నాపాయమే. భాగ. 8 592

సీ. విరించి మెప్పించి సప్తమునులకంటె మీదై
యొప్పు ననుపమానసుస్థిరజ్యోతిరాత్మకస్ఫురిత
పదవి, వడసె . . హరి. పూ 1. 57.

2 అధికుఁడు, గొప్పవాఁడు

ఉ ఒప్పిద మైనసీకరుణ నున్నతుఁడై మఱి
మీఁదుగాఁ జగఁ, బిప్పళితాళి యేఁచు . . .
ఉ. రా 2. 176.

వ. అని మనసిజుండు మీఁదు లేక పలికిన విని రతి
పరమేశ్వరమాహాత్మ్యంబుఁ దలంచి వెఱచియు
నిట్లనియె . . . కు. సం 4 427.

మీఁదుగట్టు — దేవతాదులకు సమర్పించుటకై సిద్ధ
పఱచి యుంచు

ఆ తవకు మీఁదుగట్టి తగ నియ్యఁ బాటినాఁ
డనుచు సీ పాణి యాసనేసె . 6 341.

మీఁదుగా — గుండా, ద్వారమున.

వ. అందుండి ప్రభాసతీర్థంబుమీఁదుగాఁ జని
కాశీ. 3. 111.

మీఁదుపోవు — దేవతాదులకై కట్టియుండు ముడుపు
సాగు

గీ. వేళ గాకున్నఁ గడపనివేలుపులకుఁ, మీఁదువో
కున్నఁ గడపని మిన్న కైట్లు,గడపె నింటింట
నీకాళికాపురంబునఁ, బుణ్యగేహిని యిది మహా
ద్భుతము గాదె కాశీ. 7 129.

మీఁదులుచూచు = సిగ్గు మొ వానిచే ఆకసమువై
చూచు.

గీ. తిరిగి చూచినయంత నాద్రిమ్మరిఁడు, సిద్ధ
మొక్కటి యేనియుఁ జిక్క నీక,మ్రింగి
మీఁదలు సూచుచు మృదులఫణితిఁ, బిలిచి యి
ట్లను శరదిందుబింబముఖిని. పాండు 4 171.

మీఁ(దుల)దెత్తు = దేవతాదులకు సమర్పించుటకై
నియమించి యుంచు.

సీ. తొలుచూలుకాన్పుట దురుసొనె ప్రసవార్తి
యిలువేల్పులకును మీఁదెత్తి రారె .
ఇందు 3.

సీ శుద్ధవేళ సుఖప్రసూతి గావలెనంచు నిలువేల్పు
లకు మీఁదు లెత్తఁదమ్ము . కువల 2 26.

సీ కొడుకు గుఱ్ఱఁడు చన్నుఁ గుడువక ట్లుంట విచా
రించి మేదరిసానియప్పుడు,.. ఇలువేలుపులకు
మీ దెత్తియునుం గవ్వములు గట్టియును భక్తి
పూర్వకముగ పం.మ. 1 129

వాడుకలోని ప్రయోగ విశేషములు

1 వాడు జీవనమునకై దేశము మీఁద పడెను

2 ఆ తప్పు నామీఁద పడెను

3 ఈ కవి రాజుమీఁద రెండు పద్యములు చెప్పెను.

4 నేను నా పనిమీఁదనే యున్నాను

5 ఈ మందు నెమ్మదిమీఁద పనిచేయును.

6 ఈ సంవత్సరము పొగాకుమీఁద హెచ్చు పన్ను వేసిరి

7 మాటమీఁద మాటవచ్చి యీవిషయము చెప్పివేసితిని.

8 నీ మీఁద నాకు కోపమా ?

9 వానిపని గడియలమీఁద నున్నది.

10 పిల్లమీఁద పిల్లనిత్తురా ?

మీఁదుమిగులు, అ. క్రి (మీఁదు + మిగులు)

1 పై పెచ్చగు

గీ నీపరిగ్రహములును మున్నివుడు మీఁద, మేలు
చేయంగఁ గోలు గావు మీఁదుమిగుల, నధిక
దుఃఖంబు పుట్టించు .. ప్రబోధ. 5. 21.

2 మించియుండు, మట్టుమీఱు

సీ మఱి సాటి లేని నైర్మల్యంపుమేడలు మిన్నుల
కేవీట మీఁదుమిగులు .. ప్రబోధ. 1. 39.

3 విజృంభించు, చెలరేఁగు.

కం. యాదవవిరహిత యగుఁ బో, మేదిని నాచేత
నేఁడు మీఁదుమిగిలి సం, పాదితబలులై
హరిరుద్రాదులు నింద్రాదు లెవ్వ రడ్డం
బైనన్ భాగ. 10 పూ. 1525

మీటు. వి. ఏతపుమ్రాను క్రిందికి మీఁదికి నాడుట కాఁడాని మగుడ్చిల

సీ మీట నా బిస యన మీ ఉత్పాతనకేళము ...
ఆం భా. 2. 293.

(ఏతపుమ్రానిక్రింది యఃభాగము. అని శ ర.)

మీఢము సం విణ. (అ. ఆ. అ.) 1 నీటితోఁ దడుపఁబడినది 2. మూత్రితము

మీనకేతనుఁడు. సం వి. అ. పుం. మన్మథుడు.

మీనఘాతి సం. విణ (న్. సి. న్) చేపలఁ బట్టువాఁడు. వి. న్. పుం. కొంగ.

మీనము. సం వి అ. పుం 1. మత్స్యము, చేప. 2 మీనరాశి

మీనమేషములు లెక్కయిడు — సోమరితనమున వృథాకాలక్షేపము చేయు.

గీ పరబలం బిదె నీప్రజ్ఞ పసికి రాదు, లె మ్మిఁకను
మీనమేషము లెక్కయిడక ...
సిం. నార. 23.

మీనరంకుఁడు సం వి. అ. పుం. చేపలు తిను నొకానొకపక్షి (త్రి. ని.)

మీనరము. సం. వి అ. పుం. మకరము, మొసలి.

మీనవల్లఁకి. వి (సం. మీనవల్లికా) మీలముచ్చు, పక్షివిశేషము (శ ర).

మీనవల్లికా సం వి ఆ. స్త్రీ. వర్త్రిక, పక్షివిశేషము (శ. ర)

మీనాండి. సం. వి. ఈ. స్త్రీ శర్కర, పంచదార. (రా. ని.).

మీనాఘ్రిణము. సం. వి. అ న. 1. చేఁపలపులుసు, 2. కాటుకపిట్ట

మీనాలయము సం వి. అ పుం. సముద్రము.

మీను. వి. (సం. మీనః క. మీను. త మీన్. బ. మీలు. దీనికివాల్లు పరమైనపు డుత్వలోపము. ఉదా. మీన్వాల మొ)

1. మత్స్యము, చేప.

గీ. నమ్మి యిల్లడ వెట్టినసొమ్ము గొనిన, మీను

లోనగు నీచపుయోనులందుఁ, బుట్టు ...
భార. అను 4. 267.

తరలము. తనువు మీనొప్పల సల్పుజాలరి
దానను ... భార. ఆది. 3. 40.

గీ. మీనుపిల్లలజన్మంబు మే లనంగఁ, బడునె ...
దశా. 1 138

కం. జాలరులు వలల నచ్చటి, మీలఁ దిగుచుచుండి
యయ్యమేయోగ్రతపశ్శీలునిఁ గూడఁగఁ
దిగిచి ... భార. అను 2. 259.
ఆం భా. 1. 159

2 జలజంతువు (ఈయర్థమున నిత్యబహువచనము)

కం. జలరాశిఁ దిమితిమింగిలములు నాఁ దగు మీల
సత్త్వములు వినలేదే ... దశా. 1. 153.

జ. మీనుటెక్కెమువాఁడు, మీనురూపురిక్క

మీనుటెక్కెమువాఁడు. వి. (√ మీను) మీనకేతనుఁడు, మన్మథుఁడు.

ఆ. మేలుబలమువాఁడు మీనుటెక్కెమువాఁడు,
నిఖిల మెల్లఁ గలఁచు నేర్పువాఁడు, పచ్చవింటి
వాఁడు పంగ బల్పువుటమ్ము, గలుగువాఁడు
ప్రౌఢగతులవాఁడు. వీర 2. 91.

మీనురూపురిక్క. వి. (√మీను) రేవతీనక్షత్రము (శ. ర.).

మీమాంస. సం. వి ఆ స్త్రీ 1. లోతుగాఁ దెలిసికొనుట, పరిశీలన, పరిశోధనము.

2. షడ్దర్శనములలో నొకానొక దర్శనము.

(ఇది పూర్వమీమాంస, యుత్తరమీమాంస యని ద్వివిధము)

మీమాంసకుఁడు. సం. వి. అ. పుం. 1. విమర్శించువాఁడు, పరిశోధించువాఁడు.

2 మీమాంసాదర్శనము ననుసరించువాఁడు, మీమాంసా మతస్థుడు.

మీమాంసనము. సం. వి. అ. న. పరిశోధనము; విమర్శనము

మీమాంసనుఁడు సం. వి అ పుం. మీమాంసకుఁడు, పరిశోధించువాడు

మీరము. సం. వి అ పుం 1. సముద్రము.

2 హద్దు, సీమ. 3 పానకము, పానయోగ్యపదార్థము, 4. పర్వతభాగము

మీరు = ఈరు. (చూ ఈవు.)

దీనికి హల్లు పరంబగునపు డుత్వలోపంబగు.)

ఉ. నామదిలోన నెంతయు ఘనం బగుచున్నది
యద్భుతంబు మీ, రేమహిమన్ యథార్థముగ
నిట్లిది సర్వము గంటిరో .. కళా. 2. 58.

మ. బలియుం డాధృతరాష్ట్రసూనుఁడు మహా
బాహుండు దుర్యోధనుం, డలఘుం డీకమలా
కరంబునకుఁ గ్రీడార్థంబు కౌతూహలం, బెల
యంగాఁ బ్రియకామినీసహితుఁడై యేతెంచు
చున్నాఁడు మీ, రవ్వల దిం దుండఁ దొలంగి పొం
డనవుడున్ వా రుద్ధత క్రోధులై.
భార అర 6 383.

ఉ. పాఱెడుఁద్రోవ మీకు నలవాటుగఁ జేసిన వీరుఁ
డెవ్వఁడో, మీఱి యనేకయుద్ధముల మీరు
జయించుట లెల్ల నీతతోఁ, దీఱె ననుం గనుం
గొనుఁడు .. ఉ. హరి 5. 229.

మీరలు = ఈరలు

గీ మీర లమృతాంశు లమృతంబు మిమ్ముఁ జూడ ..
నైష. 3. 59.

కం. మీరలు నా పితృదేవత, లారాధ్యులరు...
భార. ఆది. 2. 146.

మీర్జాకుళాయి వి (మీర్జా + కుళాయి) రాజకుమారులు ధరించుటోపి

సీ లత్తుకరంగు చల్లడము మిటారంపు చౌకట్లు
తగటు మీర్జాకుళాయి ... వేణు. 58.

మీఱు న. క్రి. (క. త మీఱు) 1, ఉల్లంఘించు దాఁటు.

సీ కొలఁది మీఱిన బాణకోటులు కై నేయుపై

నేసి పడవై చెంబడఁగ .... ఉ హరి 2 57.

సీ. ఱాగయై మేఱ మీఱ దొరకప్పుడును ఘనశ్రీలఁ
బొంగియును నీసింధుకన్య ... వసు. 6 56.

గీ. అమ్మ నీమాట మీఱ రా దనుచు నదిగొ, నిలిపి
వచ్చితి నొకనిందు నీటుకాని ... శుక. 2. 201

2. నిరసించు

మ. తనసౌందర్యము చెప్పఁగాఁ గఱఁగి పద్మా
కాంత రప్పించి మోహాన కంజుంబున వైచి
తియ్య మిడునెయ్యం బొప్పఁ బైకొన్న మీఱి
నృశంసత్వమునం దొఱంగి చని వెట్టిం జేసెఁ
గాకుత్స్థుఁడై, న నిలింపారి విదారి చందములు
డెందాన న్విచారింపుఁడా. ఆము. 5 48.

సీ. వారిపూరంబు వెల్వడి వచ్చి రుద్రుండు యజ్ఞ
కోలాహలం బాలకించి, నను మీఱి యీ భువ
నంబు లెవ్వండు రా సృజియించి మఖము
చేయించువాఁడు ... వరాహ. 7 39.

3 అతిక్రమించు, మించు

చం. ... వా, పనుపున మీరు చే సఱచి పాఱుఁడు
మీఱిన యట్టివాఁడ యీ, ధనమున కెల్లఁ
గర్తయగు ... విక్ర 2. 11.

ఉ. ఆఱురసంబులం జవులయందుల క్రొత్తలు పుట్ట
నిచ్చలున్, వేఱొకభంగిఁ బాకములు విన్నను
వొప్పఁగఁ జేసిచేసి వ, స్నిఱఁగ బానసీని నొకనిం
బురిఁగానని యట్లుగాఁగఁ మేన్, గాఱియ వెట్టి
యైన నొడికంబుగ వండుదు నెల్లగూరలున్
భార. విరా 1 77.

సీ. పరమేశుఁ డీ బింబఫలపాటలాధరి నను మీఱ
మన్నించినాఁడు మేలె ... కాశీ 4 148

గీ. మీఱె ననఁ గడచె ననఁగ మించె ననుఁ, బొలిచి
యుండును ... ఆం. భా 2 128.

అ. క్రి. 1. అతిశయించు.

గీ. ఆసుధాధాము విభవ మహాంబురాశి, కుబ్బు
మీఱంగ నందనుం డుదయమయ్యె . .
మనుచ 1. 19.

కం. ... అడవికిఁ గాపురము వచ్చి కలజడి మీఱన్

గీ. మీఱె హెచ్చరిలెను ... పెరిఁగె ననఁగ వృద్ధిఁ
జెందె ననుఁ గావ్యలు . ఆం. భా. 2 129.

2 ఒప్పు.

ఉ. శ్రీకరుఁ డానకం బొరుచు వెన్నెలరాసెడు
వెండికొండపై, మేలికపానికాల్ హాయలు
మీఱెడు జాబిలి ఱాలమేడలో .. శిలా 1. .

3. జనించు, కలుగు.

సీ. ఎఁతు మెమ్మెదల దిమ్ము వెలిఁ జిమ్ము చెలువమ్ము
గఁవేణి కొకవింతనలువు మీఱె .
హరి 1. 56

శా. శ్రుతులు హాహాకారముల్ మీఱఁగా, నబ్ర
హ్మణ్యము వెట్టినన్ . ప్రభా. 1 224

4 విజృంభించు, చెలరేఁగు

ఉ. వేఱొకచాప మెత్తి యదువీరుఁడు డెబ్బది
రెండు బాణముల్, మీఱిన పౌండ్రభూవిభుని
మేను కలంతట నాఁటె ..,
ఉ హరి. 2 58, 5. 228

5 గతించు, కడచిపోవు.

కం. ఏమైన నయ్యెనిఁక నే, లా మీఱినపనికి నిట్టి
యంతిపురములో, నోముద్దరాల యేగతి నీ
మహిమ గడించుకొంటి విది వెఱఁగు కడున్.
ప్రభా. 5. 72.

6 కొనసాగు, సఫలమగు.

మ. కలలోఁ గన్న నృపాలశేఖరుని వేడ్కం జూచు
చున్నండొకో, యిలఁ జేఁ డన్నదినావవర్యునకు
నన్నియంగఁ బెండ్లాడి నా, తలఁపుల్ మీఱఁగ
సూనసాయకుని బందాగా వితర్కించుమన్,
చెలువుం డెన్నఁడు గౌఁగలించునొ సుఖశ్రీ
గాంచు చున్నండొకో ఇందు. 3. 14.

మీఱఁబెట్టు = గర్వింపఁజేయు

గీ. మీసుతుని మట్టువెట్టక మీఱఁబెట్టి, యెవరి బెద
రింప వచ్చినా రెవ్వరిండ్లు, బుచ్చుకొ నెంచి
నారు... సానందో. 5. 16.

మీలమ్రుచ్చు. వి. (మీలు + మ్రుచ్చు) మీల దొంగ, మీనవల్లంకి, నీటికుఱికి చేఁపలంబట్టు పక్షివిశేషము, వర్తిక.

సీ ... మీఁబ్రముచ్చులు బ్రముచ్చు లేలి విడుచు
దశా 1 137.

సీ. పట్టు జీనుపు కొంగ పాశేరు పిచ్చుక పోలుగ
పిక్కిలి మీఁబ్రముచ్చు. హంస. 3 12.

సీ మీలవల్లఁకి యన మీఁబ్రముచ్చు, నాఁగఁ ద్రిక
చెఁగు ఆం. భా 2 97.

మీలవల్లఁకి వి మీఁబ్రముచ్చు
ఆం. భా 2. 96.

మీలితము నం విశే. (అ. ఆ అ) 1. మూయఁ
బడినది.

వి. అ న (కావ్యాలంకారవిశేషము) మీల
నాలంకారము

మీవ. నం వి. అ స్త్రీ. 1. ఉదరకృమి.
2. గాలి

మీవర = మీఁగడ

ఉ. వేవిన నిద్ర మేలుకని వేఱొకచానకు నేర్పు
తోడఁ బై, మీవడఁ బుచ్చి కవ్వ మిడిమిట్ట
చనుంగవ రాయిడింప. . వేం. పంచ 1 590.

మీవరము. నం. విశే. (అ. అ అ) హింస్రము,
ఘాతుకము.

మీవరుఁడు. నం వి అ. పుం సేనానాయకుఁడు.

మీస = మీఁసము వి (నం శ్మశ్రుః, క. మీసె,
త మీసై) పై పెదవిపైఁ బుట్టువెండ్రుకల వరుస

కం కలకంఠుభక్తి వెలిగాఁ, గొఱగా వెవ్వియును
నవియుఁ గొన్నిఁటి నాళ్లుల్, మఱి పిండ
కూడు వెట్టిన, మెఱియలక్రియ మెఱచు మీస
మెదుకుల మెఱుపుల్. శివ. సా 197

ఉ. ... ఔడులు దీడికొంచు నే, మీనరు తిట్లు
క్రొవ్విఁ పులిమీసల నుయ్యేలలూ గఁజూచిరే.
భా రా. యు 867

మ. వలచే వజ్రము ఱొమ్ముతో బిగువు గర్వంబుం
బ్రమోదంబు మీ, నలలో నవ్వు నొయారమున్
తెలఁగ ... దశా. 4 43.

సీ. శ్మశ్రుసమాఖ్య రాజిలు మీస మీసము
నాఁగ ఆం. భా 2. 146.

జ మీఁసకట్టు.

మీసకట్టు. వి (మీస + కట్టు) మీసముయొక్క
యేర్పాటు.

గీ మఱియు నాసాగ్రమున నొప్పు మౌక్తికమునఁ
కిరుకెలంకులఁ గాంతుల నెనసి సొగసు, దన
రఁగ మీఁసకట్టు నందంబు చూఁప, జెక్కు
టద్దము లొఱపు రంజిల్లుచుండ.
వేం. మా. 1. 185.

చం అలనలినారి పాల్చె నిజయౌవనవేళ స్వకీయ
బింబలీ,లలు దన నెమ్మొగంబునఁ గళంక
రుచుల్ మనుమీసకట్టునన్, ... పూనెను నాఁగ
మనోహరాంగుఁడై శశాం 2 60

మీసము = మీస వి. (బ మీసములు,
మీసాలు) పై పెదవి మీఁది వెండ్రుకల వరుస

కం. ఇయ్యఁగ నిప్పింపంగల, యయ్యల కేశాక మీస
మందఱ కేలా .. కవి చౌ. శ. 18

మ. .. చెప్పరు మిట్టితుచ్ఛసుఖముల్ మీసాలపై
తేనియల్ .. మనుచ 2 65.

గీ. కటము లద్రువంగ మీసాలు గత్తరిల్ల ...
నేతెంచెఁ గ్రోధంబు గగనవీధి ...
నైష. 7 46, ఆం. భా. 2. 146.

మీసరము విశే శ్రేష్ఠము.

ప .. మొకంబులు వంచి రెండిమ్మడి ధకాధకిఁ దాకి
సెలఁగ భంగంబు లై నయుత్తుంగ శృంగంబుల.
మీసరంబు లగుకాసరంబులును ...
ప్రబంధ. 186.

సీ సిబ్బెంపు గబ్బిబల్గుబ్బ చన్గవను మీసరము లౌ నీ
లంపు సరము లమర ... శశాం 4 119.

ఉ. శ్రీ సొంపగొందు నిందుసరసీ సరసీరుహకేసర
ద్యుతిన్, వీసరపోక మీసరపు నిగ్గులజగ్గుల
దుప్పటిన్ దటి, ద్భాసిత నీలమేఘమున భాసిలు
రంగనివాసు .... అ. హ. 1. 1.

సీ మేల్బంతి కన్నాకు మీసరంబు, తలకట్టు నాఁగ

భాసిలు శ్రేష్ఠనామంబు,లు ..

సాం. ని మాన 48.

ము

ము¹. అవ. 1. ప్రార్థనాశీరాద్యర్థములందు వచ్చు మధ్యమ పురుషైకవచన ప్రత్యయము.

ఉదా వినుము, చేయుము. ఇది హలవసానంబులు పరంబు లగునపుడు వికల్పముగ లోపించును.)

చం. వినుము నరేంద్ర పాండవులు విక్రమదుర్దముఁ
డైనపార్థునం, దనునకుఁ దోడ్పడం గడఁగి
భార. ద్రో° 2 ఆ 63 పం.

గీ. . . కృతి వినిర్మింపు మిఁక మాకుఁ బ్రియము
కాఁగ .. ఆము. 1 13

చం. నిలునిలు కర్ణ యోకృపుఁడ
భార ద్రో° 2. 59

కం వినిపించెద ముగివిధము విను తెలియంగన్
భార. ఆశ్వ. 4. 275 .

2. ఉత్తమపురుష బహువచన ప్రత్యయము. (ఇకారము మీఁది దీనియుకార మికారమగును)

ఉదా చేయుచున్నాము, చేయుదుము.

ఉ చేయుదు మేము కయ్య మొకచీరియు సంపదఁ
బంచి యిత్తుమే ... భార. ఉద్యో 4. 201.

కం అడవులఁ బెద్దయుఁగాలం, బిడుములఁ గుడిచి
తిమి మాకు నిది తఱి యని యి,ప్పుడ వచ్చి
తిమి ... భార. విరా 5 123

3 అదంతము లైన యమహాన్నపుంసకములకును, బల్లి దాదులకును వచ్చు ప్రథమైక వచన ప్రత్యయము.

(ఉదా వృక్షము. ధనము.)

ఉ. ఖాండవ మేర్చునప్పుడు ...
భార. విరా. 4. 37.

4. ప్రథమైకవచనేతరవిభక్తి ప్రత్యయము పర మగునపుడు అదంతము లయిన యమహాన్న పుంసకములకును బల్లి దాదులకును వచ్చెడి యాగమము

ఉదా వనములు, వనములను, వృక్షమును

కం హయములఁ బూన్చుము రథమున ..
భార విరా 4. 42.

5 కొన్ని తెనుఁగు సర్వనామములకు వచ్చు ప్రథమా బహువచన ప్రత్యయము

ఉదా మేము, మనము మొ.

6. ప్రథమాంత మగు నస్మచ్ఛబ్ద విశేషణంబులకు బహుత్వమున తఱచుగ వచ్చు నాగమము.

ఉదా మేము వృద్ధులము, పేదలము

గీ ... అజ్ఞాతవాస, వత్సరంబు భవదనుగ్రహా
గుప్తి, వలనఁ గడిపితిమి .. ఏము నిశ్చయు
లమై విందులట్ల . భార విరా. 5. 244

ము² న. మూఁడు² శబ్దమునకు వృత్తియందు ఆదేశముగా వచ్చురూపము.

ఉదా. ముజ్జగము, ముచ్చిచ్చు మొ

ము³ విశే. ముందుశబ్దమునకు వృత్తిని మీఁది వర్ణము లోపింపఁగా మిగిలిన రూపము.

ఉదా ముంగురులు, ముంజేయి మొ.

ముంగ¹ వి. ఎన్నుల మోపు.

సీ కణిశైకదేశంబు కనుపట్టు రెల్లు నాఁ గణి
శభారముశ్రి ముంగ యనఁదనరు
ఆం. భా 2. 237.

ముంగ² = మూఁగ¹ విశే. (సం మూకః) మూఁగవాఁడు, మూకుఁడు, వాగ్వ్యాపారము లేని వాఁడు (శ. ర)

జ. ముంగతనము.

ముంగడ. వి. (ముందు + కడ ముగడ, త మున్గడై.) 1 ముంగల, ముందుచోటు.

చం. ... చిల్కకుఁ బాలు పోసి ముం,గడ వసియింపఁ
జేసి చిరకాలము పెంచిన మే లెఱుంగునే, కపఁగి
ఒడల్పడన్ గఱచుఁగాక .
వేం. పంచ. 1 765.

2 ముందు (శ ర)

ముంగతనము వి. (ముంగ² + తనము మూఁగ తనము ఒండతనము

ద్వి ఈవేగ, మునుఁబోదు ముట్టకు ముట్టకు కాలు,
మును ముట్టినవె యేల ముంగతనంబు ..
పండితా. పురా 124 పు

[illegible] = ముంగమురాము, ముంగమురారి, ముంగయిమురారి, ముంగామురము, ముంగై మురారి, ముంగైమురుగు వి
(ముందు + కయి + మురము శ ర.) మురుగు, హస్తకంకణము

ఉ బంగరురావిరేక పటుఫాలముమీఁద నటింపఁ
బచ్చరా, ముంగమురంబు లింపలర ముందర
వాడుచు నుండు ముద్దుప,ట్టింగని తల్లిదండ్రులు.
భాను. 1. 36

(శ ర పా. ముద్రి పా)

పచ్చరాముంగర తొంగలింప.

ముంగమురాము = ముంగమురము (శ. ర.).

ముంగమురారి = ముంగమురము. (శ. ర)

ముంగయి = ముంగై వి. (ముందు + కయి) ముంజేయి.

ఉ. బంగరుపట్టుగోఁచి మునుపచ్చని ముంజియు
నొంటిజందెమున్, ముంగయికంకణంబు జిగి
మోహనహారము .. సమీర 3. 22

ముంగయిమురారి = ముంగమురము. (శ ర)

ముంగ(ఱ) = ముక్కర. వి (ముక్కు + రాయి) అడ్డబాస, నాసికాభూషణవిశేషము.

గీ. చేరుచుక్కయు ముంగఱ చెవులపువ్వులు, బవి
రెలును గొప్పవలయును బడఁతి యోర్తు,దిద్దె ..
యయా 4 89

మ. కళుకుమ్ముంగర ముత్తియంపురుచి సింగారంపుఁ
గెమ్మోవిపై, దులకింపన్ .. దశా. 2. 264

సీ. ... నాసి, కావిభూషణము ముక్కర ముంగర
యనంగఁ జనుచుండు. .
ఆం. భా. 2 148 , అము 4 21.

ముంగల = ముంగడ వి (ముందు + కలను.) పురోభాగము, ముందుకాలము, తొల్లి

కం లలితకమనీయ మహిమల, నెలనాఁగయుఁ
సఖులుఁ గలసి యేతేరఁగ ముం, గల నడచి
కంచుకులునుం, దలతల మనఁ బతియఁ జతు
రంతనముగ నడచెన్ ... నిర్వ. 8.68.

ద్వి . నవరత్న కాంతుల మించు, తొంగలించెడి
బాలు తొడవులమూట, ముంగల నిడివ ...
ద్వి హరిశ్చ. ఉ 2342 పం.

సీ మున్ మున్ను మును ముందు మొగి ముంగల
యనంగఁ దగును బురఃపురార్థములుగాను
ఆం భా. 3. 73 , విజ. వి. 1. 42

ముంగలి. విశే. (√ముంగల) ముందున్నవాఁడు; ముందున్నది.

కం. కెలఁకులఁ బిఱింది దెసయుం, గలయం బరి
కించి తనయఖండిత బాహా,బలగర్వమ యచ్చట
ముం,గలిగా మదమత్త భద్రగజ సదృశగతిన్.
భార. విరా 2 326, 331

కం. . దివ్యవాహనలీలో, త్కృష్టగతిన్ ముంగలి
యై, ధృష్టద్యుమ్నుండు వొలిచెఁ దేజో మహి
మన్ ... భా. ఉద్యో 4. 129.

చం. ఎలమిఁ గుమారుముంగలి సురేంద్రుఁడు రా
కు, సం. 11. 587 , హరి. ఉ. 8 42.

ముంగాము. వి. 1. పొట్లముగా మడిచిన తాటాకు మట్ట (ముంగము అని వాడుక)

2. బెల్లము మొ వాని నించినబరుపులో సగము (శ ర.)

ముంగాముచీర. వి. (√ముంగాము) ఆఁడువారు కట్టుకొనెడి యొకవిధమగు నారకోక (శ. ర.).

ముంగామురము = ముంగమురము. వి. హస్తకంకణము.

సీ. ... తళుకు ముంగామురంబులు చలింప, గంటలఁ
మొలకట్టు ఘణఘణ ధ్వనిచేయ ..
దశా. 8 185.

గీ. మేలి మొలత్రాళ్ళ ముంగాముఱాలతోడ,
నిరుగుపొరుగుల చిన్నవాండ్రటకు వచ్చి
ముయ్యఁగాఁ జూచి తనకు నీముద్దుబాలుఁ
డడుగ నీనులు చూఁడిన ట్లయ్యె నాకు
శేష. 1 (శ ర)

ద్వి. ముత్తెపుఁ జేసలు ముంగాముఱములు,
నొత్తులు గాజులు నొద్దినపనులు, గవదసరాలు
బంగారుకడెములు
ప్రభులిం 4 143 పౌ 15 పం
ధనా 3 37

ముంగాముఱారి = ముంగముఱము (శ ర).

ముంగాముఱుగు(వు)—ముంగముఱము.

గీ. కడెము కడియము బొద్దొత్తు గాజు సూడిగంబు
చేకట్టు గోఁడు ముంగాముఱు వన, హస్తభూషా
విశేషంబు లమరుచుండు ఆం. భా 2. 149

ముంగాలు వి జౌ. (ముందు + కాలు. క. ముంగాలు త ముకగాల్) పాదాగ్రము, ప్రపాదము

సీ. మును నవల్ దమిఁ బట్టి ముంగాళ్ల ముక్కు-
జోడవలఁ బీలిచి పసరొ్కనిన విడిచి .
ఆము 5 117 , 6 28

కం. చేఁ పొడిచి అంకె లిడుచును, పలుమఱు
ముంగాళ్లఁ ద్రవ్వి బలువిడిఁ బసికాఁపులఁ
గ్రుమ్మి విడుచు .. నీలా 2. 56.

వ. వాగెఁ గుదియింప ముంగాళ్లు గగనంబున రా
మగిడించి ... మనుచ. 4. 115.

ముంగి – ముంగిస. వి. (క. ముంగి, త. ముంగా)
1 ముంగిస, నకులము.

కం. వినిపించెద ముంగివిధము విను తెలియంగన్ ..
భార. అశ్వ. 4. 275

సీ. ముంగైముఱారి నాముంగైని నిడు మన్నముం
గై పలుకవే కురంగనయన ... బహు 2. 65.

గీ. పేరు నకులము ముంగి ముంగిస యనంగ ...
ఆం భా. 2. 86.

2. నకులాకారము గలభూషణ విశేషము
పుంజాలపంచలు పూదెలకడియాలు ముంగులు
రాకట్టు లుంగరములు .. ధనా. 3 37.

ముంగిలి వి జౌ (ముంగల + ఇల్లు త మున్‌గట్టు)
1 మునివాకిలి, గృహద్వారమున కెదురుగా నుండుప్రదేశము, అంగణము, ఎదుటిభాగము.

సీ. వింగడం బైనట్టిముంగిట నెంకొన్న బృందా
వనికి ముగ్గు పెట్టుదాన ... ఆము 4 53

చం. బలవదసహ్యసింహశరభప్రముఖోగ్ర వనాంత
భూమిని,ముమ్మల నిను డించి పోయెదమె ముంగి
లెఱుంగనిముద్దరాల విక్ర 7. 103.

కం. ... అంగణ, మెఱుఁగం దగు ముంగిలి యన
నిందుపతంసా ... ఆం. భా 3. 19.

కం. ముంగిటను సప్తసింధువు, చెంగటఁ గ్రతుసాసి
వడువు శ్రీభీమమహాలింగము దక్షారా
మము ... భీమ. 3 126

శ్లో పురోభాగే సప్తసింధుః పార్శ్వే యజ్ఞసరో
మహాన్. సం భీమ.

ఉ. అంగన నాకుఁ గొంగుముడి యై తగునీ విపు
డిచ్చు నీవి తన్వంగి భవన్మనోజ్ఞమధురాధర
కాంచన కాంచికాస్థలుల్, తంగెటిజున్ను
ముంగిటినిధానము నౌ, నటుగానఁ జాయలే,
నంగజునాన నాదుహృదయం బెఱుఁగున్ వల
పంబుజాననా! రామా. 4. 162.

ముంగిటనిధానము – కావలసినపుడు దొరకునది)
2. బయలు.

వ ... నంగనాచు లగుతంగనలయంగంబుల పస
ముంగిటం బడ ... మనుచ 3 28.

ముంగిటిముత్యము = ఎదుట నున్నముత్యము వంటిది.

ఆ. ఎల్లబంధువులకు నల్లారుజెల్ల మై,యరిది గార
వంబు నతిశయిలఁగఁ, దల్లిప్రేమఁగరము దన
రారె ముంగిటి, ముత్య మగుచుఁ గ్రొత్త
గ్రొత్తసిసుల. కళా. 6 197.

ముంగిస—ముంగి. వి (క. ముంగిసి, త. ముంగా) ముంగి, నకులము.

సీ ఏమి ముంగిసపిల్ల లెంతఁ దాఁకక యుండఁ
బడగ లడ్డము పట్టుపాఁపగములు ...
యయా. 2 49.

వ. ...కొనసాఁగి పోగ ___ ముంగిస మోరలుం
బోని మోరలు సారెసారెకు నెత్తి బయలు పసి
పట్టుచు ... మనుచ. 4. 27.

గీ. కేరు నకులము ముంగి ముంగిస యనంగ ...
ఆం భా. 2 86, కాళ. తె. 46.

చూ ముంగిసమ్రాను.

ముంగిసమ్రాను. వి ఔ (ముంగిస + మ్రాను) ముంగిసరూపు కలమునసచివర

గీ ఏమి మణికొన్నిచెట్టుల కెత్తియెత్తి, యలసి
ముంగిసమ్రానితో నాని యుండఁ, గొండ నిండా
రఁగా ముంచి కూడు దినఁగ, నింటి కేఁగెను బడ
లిక లంటి పెనఁగ. హంస 1 187.

ముంగురుమొటికలు వి. బ (ముంగురులు + మొటికలు) ధాన్యభేదము.

వ. ... చౌటవరులు తీఁగెమల్లెలు సుఖభోగులు
సన్నసూదులు గౌరవంకరాజనాలు కాటుక
రేకులు ముంగురుమొటికలు పసుపుముద్దలు ..
ప్రబంధ 112.

ముంగురులు. వి బ. (ముందు + కురులు క ముంగురుళు.) అలకలు, నొసటపై నాడెడు ఉంగరపు వెంట్రుకలు

ఉ అంగము జాళువాపసిఁడియంగము క్రొన్నెల
వంక నెన్నొసల్, ముంగురు లింద్రనీలముల
ముంగురు లంగజుడాలు వాలుఁజూ, పుంగవ
యేమి చెప్ప నృపపుంగవ ... విజ. 1. 40.

సీ నగుముద్దుమోమున మృగనాభితిలకంబు కులుకు
డాల్ సిరులు ముంగురుల నొరయ ..
దశా 1. 71.

సీ. అలకలు కురులన నలరును బహుతవే వఱలు
ముంగురులన భ్రమరకములు ...
ఆం భా. 2. 144, నీలా. 1. 85.

ముంగేలు వి. ఔ అనౌ. (ముందు + కేలు. త ముఁగైవాళ్ , ము జేయి ప్రకోష్ఠము.

సీ ముంగేల వంచినమొగ మెగయించుచో మెయి
కొను నేత్రనిమీలనంబు .. కవిక 3 212.

సీ కొసరి వాతెఱ నొక్కి కనుఁగందెనో యంచు,
నిఁతుఁడై ముంగేల నిమిరి నిమిరి .
కృ శకు. 3 50

ముంగై = ముంగయి వి (ముందు + కై త మున్కై) హస్తాగ్రము

సీ. ముంగై మురారి నాము గైని నిడు మన్నముం
గై వలుకవే కుడఁగనయ .
బహు. 2 67.

కం అంగాంగసంగతిని దన,ముం గై చెమరింపఁ
గంరమున పశికిన్ రా, జాంగజుఁడు కట్టె మణి
మయ, మంగళసూత్రంబు జాయమానోత్సు
కుఁడై కువల. 5. 68

ముంగై మురారి వి. ముంగమురము.

గీ కొలుతుఁ దాన్నృగ్భవద్బాహుకులిశయష్టి, నెద్ది
గిరివోలెఁ గడుపులో వృద్ధిఁ బొంద, బగిలి
రాకాసిదేహంబు మొగపుముత్య, మయ్యె
ముంగైమురారిరంగై మురారి
మనుచ. 6 115.

వ అవ్విరించిజనకునకు నరణంబుగా మించులు.
గండపెండెరంబులు రాకట్టుమొలకట్టు లుంగ
రంబులు ముంగైమురారు లంగదంబులు ..
ప్రబంధ. 605, బహు. 2 67

ముంగైమురుగు (వు) – ముంగమురము

వి (ముందు + కై + మురువు) ముంజేతిమురుగు.

ద్వి ముంగైమురువుల కిమ్ములఁ గంకణముల,
చెంగట ముత్యంపుఁజేకట్లు పూని ...
ద్వి పరమ 4 274 పొ.

ముంగొంగు – మునికొంగు వి. (ముందు + కొంగు) చెఱఁగుకొన, మునికొంగు

సీ ముంగొంగును ప్రేలుముత్యాలకుచ్చుల నల

రెడు చెంగావివలిపెములును .
యయా 4 120.

దండకము చెంగావిమంజీర ముంగొంగున
స్వర్ణ రాగ క్రొత్తగా ఒంటి ముత్తెంబులఁ గూర్చు
చెల్వొనకంబు లొల్లలోకించువారల్ ...
దశా 4 232., రా వి 2. 44.

ముంగొంగుపసిఁడి – తనచేలాంచలమున ముడియిడిన బంగారువలె సులభ మగుపదార్థము

గీ భక్తజనులకు ముంగొంగు పసిఁడి గాఁడె, దేవతా
రత్న మీవాసుదేవుఁ డనఘ ..
జై భా. 1. 116

కం ముంగొంగుపసిఁడి చెంగటి, తంగెటిజున్నంక
సహితధనరాశి నివా, సాంగణకల్పమహీరుహ,
మంగనకధినాయకుఁడ సుమా చపలాంగీ.
పె శకుం 3 132.

ముంగొన వి (ముందు + కొన త మున్‌గొనై) ముందటికొన

మ అరవిందానన లెల్ల .. ఒక సందోహం
బుగా వచ్చి క్రొమ్మెఱుంగు పయ్యెంటచెఱంగు
ముంగొనలతోఁ గెంగేలుదో యెత్తుచున్ ...
రామా. 2 80.

ముంగోపము – ముక్కోపము వి వి. (ముందు + కోపము క ముంగోపవు త. మున్ + గోపం) ఓర్పులేక తటాలున వచ్చు కోపము

ఆ. మొగముఁ జూడుడ లేనిముంగోప మిఁక నెప్పు,
డలఁక చొచ్చెనేని జులక వగుదు, మటులు చేయ
నీయ కాఁగి ఖండన మాచరింపుఁడనుచు వారిఁ
బంపుటయును. ఉ రా 3. 7.

ముంగోపి – ముక్కోపి వి. విణ. (ముందు + కోపి, క. ముంగోపు. త. మున్‌గోపి) ఓర్పులేక తటాలునఁ గోపముపడువాడు.

శా. ముల్లోకంబులుఁ దల్లడిల్లు నిపు డీముంగోపి
కేనుంగుతోఁ, జెల్లాడం జనుబాలుతీల నితనిం
జేష్టించినం గీడు వాటిల్లున్ ..
చ రా. 3 142.

సీ దుర్జనావళిఁ గన్న భర్జించుముంగోపి, గుణ
గౌరవంబులు గూర్చుపెద్ద
చంద్రా 6. 150, పా చా 2 59

ముంగోరు వి ఔ (ముందు + గోరు) నఖాగ్రము, కొనగోరు

దండకము .. కైతేయు ముంగోరులన్ జేరు
రమ్మున్ వడిం జీరి గారించి ప్రహ్లాదు సాహాయ్యముం
గావింపవా . కృ శకు. 6 157

ముంగోలు, వి (ముందు + కోలు, ముసిపలు.

సీ. సింగంబు పలితెంచె ముంగోలులఁ దెమల్చి
నమలి కార్పొతుల నుమిసికొనుచు ...
కకు 4 105.

ముంగోలు విణ. (ముందు + కోలు. క. ముంగోల్, త. మున్‌గోళ్) మొదటిది

కం ముంగోలు మొలకవెన్నెల, లుం గలఁగంబడు
తమంబులుం గల గగనోత్సంగము గంగా
యమునా, సంగమముం దలఁపువేసె సజలా
కృతియై . . కవిక 4 128.

ముంచు – మునుచు[1] స. క్రి (√ మునుఁగు)

1. మునుఁగఁజేయు, నీరు నేయి మున్నగు వానిలో దూర్చు

సీ క్రౌంచఅసీరిలో ముంచుచు నెత్తుచుఁ గారించి
తీరంబు చేరఁ బెట్టు ... భార. ఆది 5 166.

సీ అందంద దొరఁగుడు వక్రోపలంబుల పెంపున
మోములు ముంపఁబడఁగ ...
భార స్త్రీ 1 98.

ఉ. మంచిగ మేనయత్తలు సమాదరణం బడరంగఁ
బెట్టి, పుత్తెంచిన మంచిభక్ష్యములు తేనియ
నేతను ముంచి ముంచి ... హర. 2 105.

కం. ఏసిన వరుణుఁడు దనుజుల, నాసారములోన
ముంచె ... ఉ. హరి 1. 29.

2. కప్పివేయు. ఆచ్ఛాదించు.

సీ ... హరికేశుఁ డతఁడు శ్రీయానందకాన
నాభ్యంతరమునఁ, దప మాచరింప నాతని శరీ
రము ముంచి పుట్టె వల్మీకంబు పొదలు పొదలె.
కాశి 5 127.

కం. ఈ కరణి దానవుం డతి. భీకరముగ రణము
సేయఁ బిఱుతివియకద్రై, భాకర సేనలు శస్త్రా
నీకంబుల ముంచి రాతనిశరీరంబున్ . .
జై భా. 2 34

కం కలయ జగమెల్ల ముంచిన, బలు వగు నమ్మం
చలోన భావింపఁబడున్, వెలుఁగుల ఱేఁడు
కవిక. 6. 27.

3. నశింపఁజేయు,

చం కడుఁ దొడు సైనయిద్దురితకర్మము నిన్గొని
ముంచుఁగాక యొక్కడఁ జననిచ్చుఁ బుట్ట
పురుగా కొఱగా కెపు డస్వతంత్రతన్, మడుగు
భజించి భేకముల మస్తమునన్ భరియించి
క్రొల్చి ... వేం పంచ. 3. 355.

అ. క్రి. 1. క్రమ్ము, వ్యాపించు.

రగడ. ఓమి యోమితమధ్య నీపద ముంచు ముంచు
నశోకశాసన ... వసు. 3. 349.

ఉ. మ్రొగ్గెడుపావముల్ మనుల ముంచిన ఖేవము
తెండసోఁకుడున్, వెగ్గల మైనయూర్పులును
విన్నని మోములు గానిపింపఁగన్ ...
విప్ర. 2 53.

2 అతిశయించు.

సీ ముంచి చీకటులు కల్పించునీడలు పోవఁ బద్మా
కరంబులపాఁచి విఱుగ ...
కువల. 7. 10 , సారంగ 3 34.

3. పుట్టు, కలుగు.

ద్వి. ... నిజదేహాభాసురప్రభలు, ముంచి దిక్కులఁ
బర్వ మురియుచు నేఁగి ...
ద్వి. హరిశ్చ. పూ 684. పం.

మ జర ప్రాప్తింపకమున్నె యతిబల ముత్స
న్నంబు దాఁ గాకమున్నె రుజల్ ముంపక
మున్నె యాత్మహిత మన్వేషింప కజ్ఞుండు ...
మల్లభూ. 3 75.

గీ తిండి మే దొలఁగినఁ దెవులు ముంచు ..
రామలిం 50.

4 పూను, యత్నించు.

ఉ. పాకము మీఱు పెద్దపెదపాకము లై బలి
తఁపుఁగాఁగులన్, మూలుగుచున్న ప్రాఁజిసిఁడి
ముంచి ధనార్థుల కిచ్చు .. పాండు 4. 211

సీ శశిబింబమణి హేమహారదామనీ చయోత్కర
కాంతు లన్నియు నరసి తెచ్చి, కర్పూర చందన
కాశ్మీర మృగమదామోదంబులన్నియు ముంచి
తెచ్చు ... కు. సం. 3. 321.

5. విజృంభించు.

గీ. మొనలు దెరలినఁ గర్ణుండు ముంచి తాఁక ..
భార. విరా. 5. 292.

కం. దంచున్ జరణాంచలముల, గించుదనం బంచు
మునలకించున్ ముంచున్, నొంచున్ విద
ళనచుంచూ, దంచచ్చంచూపుటస్ఫుటాఘాత
ములన్ .. రామా. 5. 198.

6. నెఱవేఱు.

కం. అని యొల్లఁబోవఁ దాపము, కనుకనిఁ
బోఁదేర్చి పాపకర్మపుటోడయా, నమఁ బంచిన
మన కిచ్చిన, పని ముంచదె యంచు నతనిఁ
బలుకుఁ బ్రలాపిన్. కకు. 5 118.

ముంచే²—**ముణుఁచే.** స. క్రి ముడుఁచు,
ముణుగఁజేయు.

ద్వి. కోనులు వంచి యంగము లెల్ల ముంచి, నాన
వాటించి లేనగవులతోడ ...
అ. మ క 2 24 పా 22 పం.

ముంచే³—**మించే¹** స క్రి. అతిక్రమించు,
దాఁటిపోవు.

సీ ముంచి పోవుపిమానములు కూడఁ గోరికఁ
గేలెత్తి ధేయని తోలకున్న ... కకు. 2. 42

ముంచేకొను స. క్రి. (ముంచు¹ + కొను

స్వార్థమున.) 1 ముసుఁగఁజేయు

కం. వే, గమ్మున ముంచుకొనియె నగ, దమ్ము
పయోరాశి భరతరాజవరేణ్యా' ...
ప్రభార. మా 177

సీ. దుర్దమకర్దమ స్తోమసంఛన్నభూములు సోన
వానలు ముంచుకొనిన ... పాండు. 4. 28.

2 (నిద్ర) ఆవేశించు, ఆవరించు, ఆక్రమించు.

ఆ కన్యకాకరోదకరవాలధారలు, రంధ్రమూలము
లకుఁ గత్తరింప, గణధరత్రిఁ ద్రెళ్లి శ్వాసాసితల
లావరించె దీర్ఘనిద్ర ముంచుకొనఁగ
వరాహ. 11 99

కం. ఊచ్చపడి వెల్లవాఱుచు. ముచ్చముడిఁగి
మూర్ఛ తన్ను ముంచికొనంగా, వచ్చిన
ధైర్యం బూఁతగ నచ్చేడియ నిలుచి యప్పు
డద్భుత మయ్యెన్, కెయూరా. 4 199

వ ఇట్లు చెట్లు వెడలి త్రెవిండ్లు వంచుకొని ముంచుకొను వన్నెల్ల ప్రజం జూచి ... ఆము. 6. 76.

కం వల విచ్చినట్లు జగముల, కల విప్పును గలయ
నొక్కకవిఁ జని కోలా, హలముగ సురా
సురోరగ, కులముల నాగణము ముంచికొని
వచ్చి పడిన్ కు పం. 2. 210.

అ క్రి 1. గుంపుగూడు.

వ. అచ్చటికిం జేరి ముంచుకొను కొంచెపుఁగాండ్రు పెడమోము వెట్టిన ... కువల 4. 209

2 అతిశయించు.

సీ. ఇరుగడఁ బొడి విచ్చి విరియువేసవితోడ
మోహాంధతమసంబు ముంచునొనఁగ ...
కు. స 5. 549.

వ. నిజకులస్థానపౌరుషంబులు దలంచుకొని ముంచుకొను నభిమానంబుతోఁ గ్రమ్మఱన్ దొడరివచ్చు వియచ్చరులు ప్రమందిన ... ఉ. రా. 4. 291.

స. క్రి., అ. క్రి. వ్యాపించు.

సీ. మణివిభూషణ దేదీప్యమాన ఘృణులు, దశ
దిశల్ ముంచుకొనఁగ నెత్తమ్మియడుగు, లత్తుక
రసంబు భూమిపైఁ గ్రొత్త లైన, మెట్ట
తామరలై జిగి మించి తనరె. ఇందు. 5. 101

ఉ .. తాం, బూలముతావి భుగ్గు రని ముంచు
కొనం జెవిదండఁ బల్కెనన్. కళా. 4 108

ముంజకేశుఁడు సం. వి అ పుం 1. శివుఁడు 2. విష్ణువు.

ముంజము సం. వి. అ. పుం. తృణవిశేషము ప్రశ విధదర్భలలోనిది.

ముంజరము సం. వి. అ. న. తామర మొదలకు వానిదుంప, శాలూకము.

ముంజాతము. సం వి. అ పుం పుష్పశాక భేదము, ఒక జాతి చెట్టు.

ముంజి వి. (సం. మౌంజీ, క ముంజ,) బ్రహ్మచారి ధరించెడి యొకవిధ మగుదర్భల మొలత్రాడు

సీ ముంజిపైఁ గనుపట్టు ముద్దుగాఁ గట్టిన యంగ
వస్త్రపు గుడ్డ చెంగు లలర ...

గీ. చనియె గడిదేటి యాబ్రహ్మచారి మీటి ..
హంస. 1. 157.

గీ పసిఁడిముంజియు హొంబట్టుపంచె హేమ, కంక
ణంబులు వరుణముఖంబు దీర్ప, వాలమును
గల్గు నొకమహా వానరుండు, వచ్చి పొడగన్న
రఘువంశవర్యుఁ డలరి. ఉ. రా. 1. 99.

జ ముంజికాఁడు.

ముంజికాఁడు వి. (ముంజి + కాఁడు క. ముంజిగను.) బ్రహ్మచారి.

ద్వి తులువ నీమది నింతదురభిమానంబు, గలవాఁడ
వీ ముంజిగానిచే నిట్లు, దొసఁగులఁబడి చిక్కి
దొంగచందమున, వెస కట్టువడి నీచవృత్తి
రానేల. ద్వి. హరిశ్చ ఉ. 1438 పం

ముంజు. వి మెదుక, పిడక.

ద్వి. కేలు కేలున బిగ్గఁ గీలించి పట్టి, సోలికి నిలు
చుండె సోలియాడుచును, ముంజుగబ్బుల తుట్ట
ముదుక వెండ్రుకలు, జుంజురింపఁగ విదుర్చుచుఁ
జుట్టుమనుచు
అ మ. క. 2 85 పా. 17 పం.

ముంజుఁడు. సం వి. అ పుం భోజమహారాజునకుఁ బినతండ్రి యగు ధారానగరరాజు.

ముంజూరు వి (ముందు+చూరు) చూరు ముందటి భాగము, వాచూరు.

తే. ఏమఱిన వేళఁ గాఁ జూచి యెలుక యొకటి,
దిగదిగన వచ్చి ప్రమిదలోఁ దీపకలిక, కఱచి కొని
పోయి ముంజూరు కాలఁబెట్టె, నట్లయైనది యైన
నే మయ్యె నోరి. రామా 3 102.

గీ. ఇంటి ముంజూరు పెండెలో నిడుకొ కాని,
పువ్వు లిచ్చిన ముదువ దప్పాగరు మగువ.
వేం. పంచ. 3 183.

ముంజె(జియ). వి లేఁత తాటికాయలోని గిజురు.
ద్వి నంజు డించినయట్టి నంజుడుల్ తాటి ముంజెల
మిసిమి బల్ ముద్దలపైఁడి...
రం. రా. సుం (చి. ని)

కం. లంజెయును బీరకాయయు, ముంజెయు బాల్య
మునఁ బాల మోహమ్ముఁ గొలుపున్.
చంద్ర వి 2 32.

ద్వి. బ్రదు కెల్ల ముదిమిచేఁ బడకుండ నాఁడె
ముదిసినఁ గొఱ యౌనె ముంజె లంజెయును.
ద్వి. పరమ. 4. 299 పా

ముంజెయి-ముంజేయి వి. (ముందు+చేయి) మనికట్టువఱకుఁగల మోచేతిక్రింది భాగము, ప్రకోష్ఠము
సీ తగుఁ బ్రకోష్ఠంబు ముంజెయి యన ...
ఆం. భా 2 138

ముంజెఱఁగు. వి. (ముందు + చెఱఁగు) మునిచెఱఁగు, వస్త్రము యొక్క ముందటి చెఱుఁగు.

సీ ముచ్చుట్టు ముడిచిన ముంజితోఁ గట్టిన చెలు
వంపుగోచి ముంజెఱఁగు దూఁగ ...

ముంజెర(ఱ)ము. వి. (ముక్కు+చెరము) ముకుఁజెఱమ, నాసాపుటము.

సీ. ... ముంచెరమ జెరమ యన నాసాపుటము
చెలంగు ... ఆం భా 2. 142.

ముంజే-ముంజేయి వి. (ముందు+చే) ప్రకోష్ఠము
ఉ శ్రీరఘువంశశేఖరుఁడు చిత్తము రంజిలఁబల్కి
యొక్క ముంజే ఁహియింప సీతఁ గని ..
ఉ. రా. 6. 50.

ఉ పూవిలుకాఁడు కీరహయమున్ మునివంటఁగఁ
జోలి నిల్పి తాఁ, బావడ లూఁది త్రొక్కి పరి
పాటిగ ముందఱ సాఁగి నిక్కి ముంజే వడిఁ
జూపి యాఘనుని చిత్తము లక్ష్యము చేసి
వైచె చంద్ర 2 159., విజ వి. 2. 183.

(చూ ముంజేయి)

ముంజేకోక. వి. (ముంజే+కోక) వేఁటకాఁడు డేగ మొ ప్రాలునపుడు దెబ్బ తగులకుండఁగ ముంజేతియందు గట్టిన వస్త్రము
వ . మెలివెట్టి చుట్టిన ముంజేకోకలును ...
ప్రబంధ. 38

ముంజేయి-ముంజెయి ముంజే వి. ఔ (ముందు+చేయి) మణికట్టు వఱకును గల మోచేతి క్రింది భాగము. ప్రకోష్ఠము.

కం నాకొఱఁది విచారింపక, నీ కిట్లనఁ దగునె
మిన్ను నేలయు నిమ్మెఁ, గాక తిరుగంగఁ
బడినం. బోకే ముంజేతు లొడ్డి పోవఁగఁ
ద్రోతున్. భార. ఉద్యోగ. 3 60.

సీ ప్రేలివలంబున ప్రేలెడు మెడనూళ్లు జాళువాముం
జేతిజతుల త్రాళ్లు.

తే. భాంతిదేవి ముంజేతి పలుకుఁజిలుక, సమదగ
జయాన సబ్రహ్మచారి మాటు నైష 2 49

సా. 1. ముంజే యాడిన మోచే యాడును.

కం రంజిలి తాము ను మున్నుగ, నంజలిపడ కిచ్చెనేని
నయముగ వారున్, గొంజక యిత్తురు క్రమ్మఱ
ముంజేయియు నాడె నేని మోఁచేయాడున్.
కుచేల. 1. 108.

2. ముంజేతి కంకణంబున కద్దమేఁటికి ?

గీ. కమలలోచన ముంజేతి కంకణమున, కద్దమేఁటికిఁ
నీ సొమ్ము లరయరాదె... ఉ. హరి. 4. 100.

ఇక్లే, ముంజే కంకణమున కద్ద మేల ?

కం. ఆవినం గామవికారము, నను బలిమిం గౌఁగి
లించి నఖముల వ్రచ్చెన్, జనుఁగన ముంజే
కంకణ, మున కద్దం బేల చూడుము మహీపాలా.
సారంగ 2. 228.

ముండ. వి. (క. ముండె. త ముండై.) 1. విధవ, విశ్వస్త.

సీ సిరి గల ఘనసువాసినికొప్పునకుఁ గాక, బొండు
మల్లెలు బోడిముండ కేల ?. వేణు. 64

2. దాసి

గీ. మొనసి హిత మాచరించిన ముండ ముక్కుఁ
కోతఁపడె ననుమాటయే గోచరించె .
కాశీ. 9 225.

3. ఉంపుడుకత్తె

సీ ముండకై వలపున రెం డెఱుఁగక మోవి
యానఁగానే బొల్లు తేనె గాడు. వేణు. 5.

కం. తలిదండ్రులు గడియించిన, ములుగుఁ లో విత్త
మెల్ల ముండల కొఱకై, వలపునను సరిసి
పెట్టుచు, నెలమి మెయిన్ మఁగె నొక్క
యూడిగదానిన్. కల్లా. 1 (శ. ర)

4. వంచకురాలు, ధూర్తురాలు.

సీ ఏజంత బోధించెనే నిన్ను వాదల్లి కాన పాషండ
సంగతుల మెలఁగ, ఏబోఁడి గావించెనే యింత
విరిపోటు తల్లి నీ కుపనిషత్తరుణితోడ, నేముండ
యెడఁబాపె నే నిన్నుఁదల్లి మామీఁద హత్తిన
కూరిమియును గృపయు, నేరండ భ్రమయించె
నే నిన్నుఁదల్లి ధర్మంబు మోక్ష బబద్ధంబు
లనుచు. ప్రబోధ 3 3.

సీ పెట్ట నేరనిరండ పెక్కు నీతులఁ బెద్ద గొడ్రాలి
ముండకు గొంతు పెద్ద ... వేణు 20.

(ఇట నిందాద్యోతకము.)

విణ. 1. పనికి మాలినవాఁడు, పనికిమాలినది.

మ. .. ఈ, ముగురం గూర్చిన ముండదైవమున
కున్ మోమోట లేదోసుమీ ! ... భీమ. 3. 6.

2 వంచకము, మోసపుచ్చునది.

గీ అతని తాకఁ దలంపక యధికభీతి, బోవుటయు
జిచ్చపడి ముండవులుఁగు లకట, మోసపుచ్చెర
నన్నని పాసి బోయ, యలిగి మతిమంతు
మెఱ కొగ్గ నులిమి చంపె. కేయూర. 2 74

వి. ఇది యుత్తర పదముగా నుండి నింద్యార్థమును బోధించును.

సీ తన తల్లి శిశువుల తలఁ ద్రుంచి వైచినఁ జెడు
ముండ యనుచు వచింప రాదె .. వేణు 67

గీ అవని నిఁక మీఁదనైన . లంజెముండ కాఁ బుట్ట
వలయు వేణు 102.

జ ముండమోపి, ముండమోయు, ముండరి, ముండల మారి

ముండ. సం వి. ఆ స్త్రీ 1 ముండీరిక యను వృక్ష విశేషము, బోడతరము (వృ వి.) 2. కొన్ని నియమములు గల భిక్షుకురాలు

ముండకుఁడు. సం. వి. అ. పుం. మంగలివాడు.

ముండకోపనిషత్తు సం. వి. ద్. స్త్రీ. ఆథర్వవేద సంబంధ మైన యుపనిషత్తు.

ముండచణకము. సం వి. అ. పుం. కాయధాన్య విశేషము

ముండజము సం వి అ. న. ఇనుము, లోహము

ముండనము సం. వి అ. న వపనము,గొఱుగుట

ముండఫలము. సం. వి. అ. న. కొబ్బరికాయ

ముండము సం. విణ (అ ఆ అ) 1. గొఱగఁబడినది.

2 నీచమైనది, తక్కువది

వి అ పుం పైయాకులు గొట్టివేయఁగా మిగిలిన చెట్టు మొదలు.

న. 1. గోపరసము, బాలెంతబోలము 2. ముండకోపనిషత్తు, పుం. న తల. శిరస్సు (మే ని.).

ముండమోపి. వి. (√ముండ. క. ముండమోపి.

త. ముండై మోప్పి) విధవ, ముండమోసినది

ద్వి. వాపోవుదురె ముండమోవుబడగిది ...
పండితా. దీక్షా 82 పొ

ముండమోయు అ. క్రి. (√ముండ క ముండ మోసు), 1 వైధవ్యము నొందు

2. వ్యర్థమగు (శ. ర.).

ముండరి. విశే. (ముండ + అరి³) ముండమారి. విటుఁడు.

గీ. జాఱకుండు వృద్ధ పగవాఁడు చుట్టంబు, బూతు
సూనగాఁడు పాతకుండు, దొంకులాఁడు
త్రుచ్చు ముండిరి కొండీఁడు, కల్లు త్రాగు
వాఁడు గాఁడు సాక్షి విజ్ఞా. వ్యవ. 104

ముండలమారి. విశే. (ముండలు + మారి.) జారుఁడు, వైశికుఁడు (శ. ర.)

ముండశాలి సం. వి. ఇ. పుం. నిశ్శూక శాలి, వ్రీహి భేదము (వృ. వి)

ముండాయసము. సం. వి. అ. న. ఇనుము. (రా. ని.)

ముండి. సం. విశే. (న్. పీ. న్.) 1 గొఱుగఁబడినవాఁడు. 2 కొమ్ములు లేనిది.

వి. న్. పుం. 1. మంగలవాఁడు. 2. బోడతంము (వృ. వి) (శ. ర.).

ముండితము సం. విశే. (ఇ. అ. అ) గొఱుగఁబడినది, కొమ్ములు నఱుకఁబడినది

ముండుఁడు. సం. వి. అ. పుం. 1. తురకుఁడు, మంగలి, 2 రాహువు.

ముండ్రము వి. ఒకానొక రత్నదోషము.

ఆ. ...కోణములును ధారలు లేకున్న, ముండ్ర
మండ్రు దాని ముట్ట రాదు ... రత్న. 25.

ముండ్లకంచె(చియ) వి. (ముండ్లు + కంచె) ముండ్లకంప వెలుగు, ఆవేష్టకము.

ముండ్లపంది. వి. (ముండ్లుపంది. త. ముళ్ళంపన్ఱి) పదుపంది. శల్యము (శ. ర.).

ముండ్లములుచింత. వి. (√ముల్లు) ఒకానొక కూరాకుచెట్టు.

ద్వి. అలరి మిక్కిలి ప్రియం బయినది ముండ్ల.
ములుచింతకూర నామోదించి యతఁడు ..
ద్వి. పరమ 8 ఏకి¹ పొ (చి. ని పా)

ముంత వి. (త. మొంతై.) దార్వాదికలశము మానిక, కలశము

సీ. దార్వాది కలశముల్ దనరుముంతయనఁగ ..
ఆం. భా. 2 245.

గీ. చక్రి పొడమంగఁ బాత్రివస్థాన మయ్యె, వోరి
మీవంశమందుఁ దాఁ గోర్వఁ జాలు, వారిఁ
జూపుము కుమ్మరావమున రాఁగి, ముంత
తేఱంగఁ గలవె నీ కింత యేల ?
ఉ. హరి 3. 48.

కం. చెప్పెద ముంతెడుముత్యము, లిప్పింపుము నాకు
ననుచు నెఱుకత తనతోఁ, జెప్పఁగ నావృపసతి
విని, యప్పుడ ముత్యములొసంగె నానంద
మునన్. వేం. మా. 5. 22

సీ. కుడుపాభిధానమై యడరు నవని, మాన నా
ముంతనా మానిక యనఁగను ...
ఆం. భా. 2 270

సా. చల్లకు వచ్చి ముంత దాఁచు — కార్యము నిమిత్తము వచ్చి యాకార్యమును మఱుఁగు పెట్టియుంచు అనునర్థమున నుపయోగించు సామెత.

ఆ. నిన్ను నొరసి చూడ నున్నదే పదియాఱు.
వన్నెపసిఁడికొదువలెన్నఁగలదె, మాయభీష్టమైన
మాట చల్లకు వచ్చి, ముంతదాఁచ నేల యింతి
వినుము. వై. జ. 3. 7.

చం. జలజదళాక్షి యేమిటికిఁ జల్లకు వచ్చియు
ముంత దాఁపఁగన్ .. విక్ర. 7. 38.

జ. ముంతపొగ, ముంతమామిడి, ముంతవాటు

ముంతపొగ. వి. (ముంత + పొగ) పిశాచబాధ తొలగుటకై ముంతలో వేసిన మిరెపకాయలపొగ. (క్రమముగా నిది యొక శిక్షగా నేర్పడినది.)

సీ. పతిపత్ని నని మేనఁ బసుపు పూసికొనంగ బొగ
సులా యని ముంతపొగ ఘటించు ..
శుక 2 115

ముంతమామిడి వి. (ముంత + మామిడి, త ముందిర) అగ్రకీటము, జీడమామిడి (వృ వి)
సీ. మొన్న నాఁటితి మొక్క ముంతమామిడి
మొక్కఁ, దోయ మెత్తెర నతుఁ దొలఁగె
నోర్తు .. కృ శకుం 3 83

ముంతపాటు వి (ముంత + పాటు) ముంతలోఁ వైచి దాఁచుట

సీ. మోసపోయితి దీని ముంతపాటునకైనఁ జేకూ
ర్చలే నైతి రూకరుద్రు ... నిరం 2. 123.

ముందటపంది వి (ముందు + పంది) ఆదివరాహము

చం .. బగరున్, మెఱుఁగుల కొమ్ముచేఁ బుడమి
మీఁటిన ముందటిపందిపోఁడికన్ ..
అచ్చ భా 3 45 పు.

ముందటేఁడు వి (ముందు + ఏఁడు,) కడచిన సంవత్సరమునకుఁ బూర్వసంవత్సరము, పరారి.
ఆ. కన్నులందు మదము గప్పి కానరు గాని,
నిరుడు ముందటేఁడు నిన్న మొన్న, దగ్ధులైన
వారు దమకంటెఁ దక్కువా ...
వేమన 1. 169.

ముందర (రు)—ముందఱ. వి ఔ ముందు. (అదంత మని శ. ర.) వ్యవ. ప్రయోగములందు లోపవిభక్తికముగాఁ గానవచ్చుటచేతను, కు. సం లో నుదంతముగా నుండుటచేతను, పై రెండురూపములు గ్రహింపఁబడినవి. నిర్ధారక ప్రయోగములు లేవు)

క. ముందుభాగము, పురోభాగము.

సీ. శ్రీనాయకుండు రక్షించు నీముందర వేధ
రక్షించు నీవెనుకదిక్కు ..
హరి. పూ. 5. 160.

సీ. దండధరుండు ముందర బరాబరి సేయఁ బరుఁడై
చరింప నిశాచరుండు ... దశా. 2 128.

సీ. వెనుక ముందఱ లేక సెవసైన చుట్టాలు ...
నైష. 1 107.

(చ) వెనుక
చం ... వేడ్కలవెల్లిఁ దెల్లి—, మునుంగుచు వేల
వేల్పుతల ముందఱిపల్లియ కేగ .
సీలా 1 100.

(ట.) మొదటికాలము
కం దరణి గడుఁ జేసివారును, బురిటికి వ్రత
శైలధాన్యములఁ జెచ్చెర ముందర సంగ్ర
హింతురు ... భార అను. 3 241

మ .. అహా యిట్టినివార్త ముందఱగానే విని
ఘోణియై చనియెఁ బాతాళంబునన్ డాఁగఁ
గాన్ .. దశా 3 171.

(త.) భవిష్యత్కాలము, ఆగామికాలము
చం మొఱచు వచఃప్రసంగములు ముందఱఁగాఁ గల
కార్యరేఖ పెం,పెలయ ... రాఘవ 3. 64
చం . పిలిచితో, మఱక పెనఁగ మాకుఁ జలమో
ఫలమో తగ నీవు చిట్టు లి, మొఱకుదనంబు
దక్కమిటముందర నీఁగుద మంతభంగమున్....
భా. రా యు. 716.

(వ) ఉదర్కము, ఉత్తరకాలఫలము
చం వెఱవనివారలుం గలరె వీరలు ముంద
ఱెఱుఁగ రక్కటా! భార. ఆది. 6 174.

ముందఱ(ఱు)—ముందర వి ఔ
(ముందుకాలము, పూర్వకాలము.)

చం. చిఱుతఁదనంబునం దగవు చిత్తమునం దల
పోయ లేక ముం,దఱ వటు పోవనిచ్చితి ...
భార. ఉద్యో. 3. 361

చం. పరముకపర్దసంగమునఁ బావన మైన సురా
పగాంబువుల్, శిరమునఁ దాల్చి ముందఱ
ప్రసిద్ధియుఁ సిద్ధియుఁ గన్నకంటె నీ,పరమ తపః
ప్రభావమునఁ బర్వతవల్లభుఁ డిప్పు
డెంతయున్. కు. సం. 7. 844.

కం ఎన్నితెఱఁగుల ముందఱ, విన్నను మురవైరి
మహిమ విన నింపగు .. ఉ హరి. 2. 67.

(మొదటికాలము)

ఉ. ... ఎల్లవారుఁ దనవారిఁ దోకొని కడున్
రభసంబునఁ గూడి వార్తకున్, ముందఱఁ
బోయి గోధనము ముట్టుకొనన్ వలయున్
మహోగ్రతన్ ... భా. విరా. 2. 126.

కం ముందఱ వచ్చితిఁ దావక, సందర్శన మర్థిఁ
గోరి సకలంబును గాళిందిని విడియుంచితి వా,
రందఱకుం గదలి వత్తు రెల్లిటి కనిన్.
జై. భా 3 85.

(ఆగామికాలము)

వ అట్లగుట నింక ముందటి భవంబునకు నిట్టి
యైశ్వర్యం బొకం డేల ధర్మార్థ కామ
మోక్షంబులం దేది గోరిన నట్టి చతుర్విధ ఫలం
బులకు భగవత్సేవాకరణం బొకండు సాధనంబు.
కవిక. 5. 27.

సీ కడివోడు నా కిమ్ము పడఁతి యీ గేదంగి నవఁ
గడవోమి ముందటికిఁ జూడు ...
ఆము. 2. 19.

(ఎదుటి ప్రదేశము)

చం. నడు మన దింతిచన్నులతనర్పున ముందఱు
గానరాదు .. కు. సం. 8. 16.

సీ. కనుఁగవ మెఱుఁగులు గదిరిన ముందఱఁ
బుష్పోపహారంబు పోలువు దాల్ప ...
భార. విరా 1 108.

గీ తలవరులు కొంద ఱొలని ముందఱఁ జనంగ
ఆము 2. 75.

జ ముందటి మ్రాను.

ముందఱిమ్రాను వి (ముందఱ + మ్రాను) అరిణ నిలుపుటకై యడ్డముగాఁగట్టఁబడినమ్రాను. (శ. ర)

ముందల వి. (ముందు + తల త మున్దలై.)
కం ముందలె.

1 శిరఃపురోభాగము, తల ముందటిభాగము

కం మొగిచినచేతులు ముందల, నిగిడించి నితాంత
వినయనియతిం జారుల్, దగ విన్నవించి రి
ట్లని, జగతీశ్వరునకు నిజప్రచారం బెల్లన్.
భార. విరా. 3. 79.

సీ కొదల ముందల యన శిరోగ్రము [illegible] ...
అం భా 2 145.

2. తలముందటి జుట్టు.

ఉ. అట్టుల దుస్ససేనుఁ డదయాకృతి ముందల పట్టి
యీడ్వఁగా నెట్టు సహించెమామ సతియేడ్పు
యెలుంగున కెట్టు లోర్చె ...
భార. ఉద్యో. 1 347.

ఉ ముందల వట్టినట్టు తన ముఖ్యతరాస్త్రము
గొన్న దేవకీ, నందనుఁ జూచి సాధ్వసము
నానయుఁ గ్రమ్మఁ గరీంద్రు డగ్గి సంక్రంద
నుఁడు ... పారి. 5. 18.

ముందలకట్టులు—తలముం దున్న జుట్టు.

చం మునిమనుజాసురాహిసురముఖ్యుల వీఁపుల
తోళు లెత్తఁగా, మును గుది గట్టి మోఁది
యును ముందలకట్టులు గట్టి కొట్టియున్ ...
కు. సం. 2. 211.

ముందలపట్టు—తలముం దున్న జుట్టుఁ బట్టు కొని చేయుపోరు.

శా. ... ఇంటికడ నేరితిన్ విజృంభింతువే, నా కి
విచ్చట నంచు నిర్దయుసతుల్ వాక్యోపవాక్యం
బులన్, గాకే ముందలపట్లకుం దొడఁగి రా
కల్యాణ వేదిస్థలిన్ పాంచా. 4 24.

ముందలచీర. వి (ముందల + చీర) తలపాగా. ఉష్ణీషము.

ఉ మోహనబాణపాతమున ముందలచీర లెఱుంగ
కున్నయీ, బాహుబలంబుతోఁ గడఁగి పార్థునిఁ
దాఁకెడుబుద్ధి గ్రమ్మఱన్, సాహసవృత్తిఁ
జేసి యవిచారతఁ బోయితిమేని వాఁడు
పూర్ణాహుతి సేయఁడే మనలనందఱ నొక్కట
మార్గణాగ్నికిన్. భా. విరా. 5 278.

ముందు వి ఔ. (క త. ముందు) 1. పూర్వకాలము

ఉ ముందటియట్ల యింకఁ బదుమూఁడు దినం
బుల మాత్రకున్ భవ, న్మందిరవాస మియ్య
కొనినం గద తీఱు మదీయవాంఛ ...
భార విరా. 3, 62.

కం. ముం, దెన్నఁడు లేని యోటమిఁ మూయుచు
నుండెన్ .. నీలా. 3. 54 2 64.

2 ఆగామి కాలము, భవిష్యత్కాలము

వ. అటమీఁదఁ గ్రిందటి బదితరంబులవారను
ముందటి బదితరంబుల వారును ...
భాగ. 10 ఉ 481.

ఉ. ఇన్నియు నీకుఁ దేటపడ నే నెఱిఁగించితి నింక
ముందటన్, జెన్నము సేయఁగా వలయు
శౌరి వెసం బిలిపింపు నీకు న,భ్యున్నతిహేతు
వయ్యెడుకులోత్తముఁ డన్న మహావిభుండు
ని,ర్భిన్న విరోధిసైన్యుఁ డగు భీముని జేఁగఁ
బిల్చి యిట్లనున్ జై. భా. 3. 45.

3. ఉదర్కము, ఉత్తరకాలఫలము.

సీ. ముదిమి యెవ్వరికైన ముందు దోఁపఁగనీదు
బాల్య ముద్దండతఁ బ్రబలఁ జేయు ... నీతి. 43.

4 పురోభాగము.

కం. ఎటువోవ వచ్చు నిను ముం,దట నిడుకొని పోర
నున్నతగు రాజుల నె,క్కటిఁ దోలెడి సాత్యకి
నీ, వటఁ దరుముదుగాక యెదుగ వగునే
నీకున్. భాం. ద్రో. 4. 94.

కం. లలనకు నుదోయి ముందట, వలవడ నలినంబు
మలిన మయ్యెను ... శైష. 2. 12.

ఉ. మువ్వలు గంటలున్ మొరయ ముందటి
కూఁకటి రావిరేకతో, నవ్వనజాతుఁ డాడు ...
హరి. పూ. 5. 191.

5. ముంగల, సమ్ముఖము

చం. విరటుఁడు నిన్ను నెప్డు పదివేవురముందటఁ
జెప్పు బాహువి, స్ఫురితుఁడు శౌర్యశాలి కుల
భూతివిశేషవిధాయకుండు భూ,భరణవిశార
దుండు జనభవ్యతపఃఫలసంభవుండు గా, తర
పరిరక్షకుం డనుచు దానికి నీడుగఁ జేయు మిత్త
జిన్. భార. విరా. 4. 7.

ఇ. ముంగడ, ముంగమురము, ముంగమురాము,
ముంగమురారి, ముంగయి, ముంగయిమురారి,
ముంగల, ముంగలి, ముంగామురము, ముంగా
మురారి, ముంగాముసుగు, ముంగాలు,
ముంగిలి, ముంగురుమొటికలు, ముంగురులు,
ముంగేలు, ముంగై, ముంగైమురారి, ముంగై
మురువు, ముంగొంగు, ముంగొన, ముంగో
పము, ముంగోపి, ముంగోరు, ముంగోఱు,
ముంగోలు, ముంజూరు, ముంజెయి, ముంజె
ఱఁగు, ముంజే, ముంజేకోక, ముంజేయి,
ముందటిపంది, ముందరేఁడు, ముందల
ముందలకట్టులు, ముందలచీర, ముందుకొను,
ముందుపడు, ముక్కొమ్ముమెకము, ముగ్గొయ్య,
ముచ్చిక, ముచ్చికకొడి, మునిముంగల.

ముందుకొను అ. క్రి. (√ముందు) వ్యాపించు.

గీ. మురజపణవాది ఘోషముల్ ముందుకొనియె
ఉదా. 3. 165.

ముందుపడు. అ. క్రి. (√ముందు) మునుకొను,
ముందగు.

(వ్యావ.) ఏపనికిని వాఁడు ముందుపడును(శ. ర.).

ముంపించు. స. క్రి. (√ ముంచు) మునుఁగఁ
జేయించు.

ద్వి. ... వారి నందఱ నాపుట్టిమీఁద, ఘనమైన
యొకమూఁక గాఁగ నెక్కించి, తామున్న
యవలికి డాఁటి కాసీల, నామహా సింధుమధ్య
మున ముంపించి. ద్వి. పరమ, 7. 541 పొ.

ముంపిరి. విశే. (√ముంపు) ప్రవృద్ధమైనది

ఉ. ముంపిరి రాజ్యగర్వమున ముందర గానవు
గాక ధాత్రిఁ బా,లింపరొ తొంటిరాజులు దిలీప
ముఖుల్ మునికోటికూఁత లా,లింపరొ
నొంపరో మదవిలీఢకరోఁ నిశాట ఝాటమున్,
నింపరొ దిక్తటావహముల నిర్మల కీర్తి సుధాంశు
చంద్రికల్. రాజ. చ. 2. 17

ముంపు. వి. (ముంచు) 1. ముంచుట.

చం. .. తచ్ఛరణ బు నిర్ఝరో, దకములముంపు
నన్ దడియ ... రామా. 6. 86.

2. వృద్ధి, పెంపు.

సీ. వివిధసింహకిశోరవిహృతివిభ్రమలీలఁ బై కొను
బహువీరభటుల ముంపు ... కవిక. 2. 67
(కావేరీవర్ణనము)

వ ... నయసంపన్నసంపదయుంబోలె ముంపు
దప్పక వసంతసమయతరుసంతతియుంబోలె
బలుమోసులెత్తుచు ... శ్రీరం. 1. 132.

3. వెల్లువ, ప్రవాహము.

ఉ. మారునిమాయపంపు దినమానముమేల్ సడ
లింపు జారిణీ, జారులకుత్తరింపు జలజంబులకుం
డలపంపు కోకసం, సారము మట్ట
గింపు నెలబాలునిరాకకు మోముపొంపు
శృం,గార రసంబుముంపు కనఁగాఁ దగెఁ జీకటి
గుంపు పెంపుగాన్. ఉ. వి. 4. 41.

4 గుంపు.

కం. జలదములముంపు దప్పినఁ, గలితప్రభఁ బొల్చె
దిశలు గర్దమ మింకెన్, జలి యింతకుఁ గడు
మించెన్, గొలఁది తఱిగ్గినదము లెల్లఁ గొంచెము
లయ్యెన్ చిత్రభా 2. 26.

వ, దట్టం బగునెయ్యంబున వెదురు బియ్యంబు
లొండొంటి గొసంగఁ గరివరక రేణువులు వంప
ముంపు చెడి యిట్టట్టు వడి తిట్ట లగు జిట్టల సంక
టంబు లగ శొంకల వీక్షించి. మనుచ. 4. 37

5 అతిశయము

మ. వేసటలముంపున్ మాటపైఁ గంటగిం,
ఫుమ వర్ణ్యక్షితిపాలపాశిపయి నింపున్ నింపమిం
దెల్పినన్ .. భోజరా. 4. 280,

6, లక్ష్యము గుఱి.
(కావేరీ వర్ణనము)

వ. ... అతిరథ పటిష్ఠనిష్ఠుర బాణశ్రేణియుంబోలె
ముంపు దప్పక యొడ్ల భేదించుచు ...
శ్రీరం. 132.

7. ప్రియమైనది, ఇష్టము.
(ఈ యర్థమునకుఁ బ్రయోగాంతరము లేదు. ఇంకను
విచార్యము.)

చం. అనునెడఁ గ్రమ్మఱం గినిసి హంసుఁడు నాడి
భకుఁడు దోడిదు, ర్మనుజులఁ గూడి దండము
కమండలువుం బిరరంబుఁ జిక్కముక్, ముకుకొని
వెండియున్ యతులము-పగు సొమ్ములఁ గాల్చి
కాల్చి క్రొవ్వునఁ గఱకుట్టుఁ జెయ్యెడఁ
జివుల్గొని పోయిరి వేడ్కనూరికిన్.
ఉ. హరి. 4. 71.

ముంపుగొను. అ. క్రి. (ముంపు+కొను) 1. గుంపు
గూడు.

కం. ముంపుగొని విసుఁ వానల, జొంపంబులు గురియ
సుఁలు సుమనోమధుపల్, తుంపర సెగయఁ
బరాగపు,రొంపుల భూభాగ మతినిరూషిత
మయ్యెన్. భాగ. 8. 510.

2. నిండు, పూర్ణమగు

వ. (వెన్నెలలు) రథాంగ కంఠగుహాకుహరంబుల
ముంపుకొని మెఱయుచు... పారి. 2. 52.

ముకాము. వి. (హిం. ముకామ్) నివాసము,
మకాము.

కం. కుండినపురిని ముకామిగ, నుండునమాత్యుండు
ప్రకటితోత్సవవార్తా, మండితరేఖ యొసంగ
న,ఖండితమతి రయము మెఱయఁగాఁ బని
వింటిన్. భోజసుతా. 1. 109.

ముకు—ముక్కు^{1}. వి. (క. ముక్. త. మూక్కు)
నాసిక.

కం. పఱచునొకకడితిఁ బతి ముకుఁ, జెఱమలకై
యేయఁ జిప్ప చినుఁగఁగ నది యుక్కఱఁ
గాఁడి డుస్సి పాఱిన, నఱముఱఁ జోపిరువు
వాఱి యల్లటు పడియెన్.. మనుచ 4 45.

గీ. కోప మిటు తానో కాదో యోఘాపవర్గ్య,
తుది యపుడు వచ్చి నామీఁద నావహించి,
కటము లదరించె మొగ మెఱ్ఱఁగా నొనర్చె,
బొమలు ముడివెట్టె ముకుపుటంబులు గదల్చె.
కువల. 2. 33.

ముకుచాయన్ — ముక్కునకుఁ దిన్నఁగా

మ. ... మూఁడవయామంబున నొక్క నాఁడు
ముకుచాయన్ దివ్వెటీల్గొల్చి రా, నవధానం

బున నింటిత్రోవఁ గలహంసానూనయానం
బునన్ ... వేం. పంచ. 1. 115.

చ. సరసిజబాంధవుండు ముకుచాయ ననూరుఁడు
తేరు గోల సుస్థిరతర తన్నిబద్ధపంజిహ్మగ
పాశము లొలి వ్రేల నప్పురికరు లజ్జనాకముల
పో యని తుండము లెత్తి దడిసోస్తముల
నేఁగు భీతిమెయిఁ దత్ప్రహితేక్షణుఁ డై నయం
బునన్ శృం. 1. 69

జ. ముంజెరమ, ముకుఁద్రోలు, ముకుఁజెఱము, ముకుఁద్రాడు, ముకుదూలము, ముకుబొమ్మ, ముకుబంతి, ముకు మందు, ముకుమచ్చ

ముకుందకము సం. వి. అ. పుం. 1. ధాన్యవిశేషము, షష్టికలు 2 ఉల్లి (వృ. వి.).

ముకుందము సం. వి. అ. పుం. 1 పాదరసము 2 మణివిశేషము, ఒకజాతిమాణిక్యము. 3 కుబేరుని నవనిధులలో నొకటి

ముకుందుఁడు సం. వి. అ. పుం. విష్ణువు

ముకుందుబల్లెము. మి. వి. (ముకుందుఁడు + బల్లెము) ఒకవిధమైనబల్లెము.

చం. వలలును బోటుకోలలు సివంగులబండ్లు
ముకుందుబల్లెముల్, .. చిలుకులు చిల్ల
కోలలు విచిత్రగదాధనురాదిసాధనం, బులు
దనరఁగ వెంబడిని బొంగి చెలఁగుచు నేఁగి
రొండొరుల్ ... ఇందు. 2. 58.

పంచచామరము ముకుంద సత్కృపాకటాక్షము
న్విరాజిలన్ నృపా, ముకుందుబల్లెముం గరంబు
పూని ... కృష్ణ 3. 87.

(ముకుందబల్లెము. ముద్రి పా.)

ముకుఁద్రోలు—ముక్కుద్రోలు, వి. (ముక్కు + ద్రోలు) ముక్కురంధ్రము
(బ. ముకుఁద్రోళులు)

సీ. శ్వాసమారుతవేగవశమున ముకుఁద్రోళ్ల, వెలికి
లోనికి జంతువితతి వాఱ ...
భా. రా. యు. 857.

ఉ. పండువె దీనివాలిక సుధాంశుకళాకరకంబె
దీనియా, కుండపొడుంగు దీనిముకుఁద్రోళులు
భూమిబిలాంతరంబులే .. పాండు. 5. 244

క. వైవస్వతుండు తుమ్మిన, నావిధ ముకుఁద్రోళ్లఁ
బుట్టెవతులై శర్యాత్యః శ్రీపకుఁడు సామజనసే,
నావిభుఁ డిక్ష్వాకుఁ డిర్కువంశవిభుండై.
భా. పు. 5. 68.

ముకుఁజెఱము. వి. (ముకు + చెఱము) నాసాపుటము
(చూ. ముకు)

ముకుఁద్రాడు. వి. దే. (ముకు + త్రాడు) నాథము, ఎద్దుకు ముక్కున గ్రుచ్చెడుదారము,

సీ. ముక్కుగిట్టఁ బట్టి ముకుఁద్రాళ్లు గుట్టించి,
గంతగోనెకు వాని సంతపఱిచి ...
నా. పంచ. 3. 19.

అ. వేగపడుట మేలె వినుము కార్యము దీఱుఁ,
దీఱకుండు దాని తెఱఁగు దగిన, యప్పు డాడ
రాదె యిప్పుడు ముకుఁద్రాటఁ, గాలు గ్రువ్వ
నేల కమలనాథ ... భార. ఉద్యో. 3. 220

ద్వి. తెలిమించు ముకుఁద్రాడు తిన్ననిమోము,
గలిగి తేజీకూనగతి నొప్పు మీఱి ... వెరిగిబ్బ
నెక్కి యవ్విధుఖండమౌళి ...
ద్వి. పరమ. 2. 76 పూ.

ముకుటము సం. వి. అ. న. 1. కిరీటము. 2. తురాయి. 3. పర్వతశిఖరము, కొండకొన (వాచ.)

ముకుటి. సం. వి. ఈ. స్త్రీ. వ్రేళ్లు విఱుచుట, మెటికలు విఱుచుట, అంగుళీమోటనము.

ముకుదూలము. వి. (ముకు + దూలము.) ముక్కునడిమియెముక (శ. ర.).

ముకుబొమ్మ. వి. (ముకు + బొమ్మ) మత్స్యవిశేషము.

సీ. వాలుగ ముకుబొమ్మ వల్లికతట్ట పుత్తడికాసు
పూమేను కడిసెలంబు .... హంస 4. 187.

సీ వాలుప ముకుదొమ్మ పల్లిక గఁడె.
వేం. పంచ 1. 284

ముకుబంతి. వి (ముకు + బంతి) పశువులకు శైత్యముచే నాసారంధ్రములయందుఁ గలిగెడు కేశావృతపిండరూపవ్యాధివిశేషము.
(దీనిని సేకరించి యుంచుకొని, మఱియొకదాని కావ్యాధి కలిగినప్పుడు తన్నివారణార్థము దీనిఁ గొని బడిపివేయుదురు)

వ. ... చూఁడుఁగొడుపులను వాదొల్లు ముకుబంతులు మొదలుగాఁ గలసాధనంబులు గొని వచ్చి తెవులఁగొంటులఁ జికిత్సించు వారును ..
హరి. పూ. 6. 143.

ద్వి. మొలవిడి సెలతెవుల్ ముకుబంతి కపట, ... ఆదిగా నెన్నఁ, గలపసరాలరోగములకు నెల్ల.
వవసాథ. 1. 41 పా 6 పం.

కం. ముకుబంతి తలకు నెక్కిన, నొకకాలము నందుఁ బసర ముదుగక దగ్గున్, ఒకపిల్లిగడ్డ యాసురభికి నస్యము సేయ దగ్గు పేర్కొని మామన్ ... గో. 1. (చి ని.)

ముకుమందు వి (ముకు + మందు) నాసారోగముఁ బోఁగొట్టు నస్యవిశేషము.
మ ... ముకుమందై యెర్పునావం జిగు, తొక్కను పచ్చళ్లను ... ఆము. 1. 82.

ముకుమచ్చ. వి. (ముకు + మచ్చ) నాసికాచిహ్నము, ముక్కునందలిమచ్చ.
సీ. మూపురంపుగజికిమేఘరి ముకుమచ్చతత్తడి వడి దుముదారు చూప ... ఉ హరిశ్చ 3. 121
(ముకుమచ్చతత్తడి—ముక్కునందు వలుపు గల వాహనము, వృషభవాహనము).

ముకురము సం. వి. అ పుం 1. అద్దము. 2. ముకులము, అరవిరిమొగ్గ 3. కులాలదండము, కుమ్మరిసారె త్రిప్పెడికఱ్ఱ. 4. వకులవృక్షము, పొగడచెట్టు. 5. మల్లికాలత.

ముకులము, సం. వి. అ. పుం. న. 1. అరవిరి మొగ్గ. 2. శరీరము.

ముకులితము. సం విశే (అ అ అ) 1. ముకులములు (మొగ్గలు) గలది. వికసించుచున్నది. 2 సగము మూసికొనఁబడినది. 3 మూయఁబడినది

ముకుళించు. సం అ క్రి. మోడ్చు.
వ .. నవ్వువెన్నెలల ముకుళించినకెందమ్మి మొగ్గలన. ఉ రా. 1. 138.

ముకుళీభవించు సం. అ. క్రి ముకుళించు మోడ్చు
చ .. నయనంబులు మూయుచు నిద్రఁ జెందెనో, యన ముకుళీభవించె దివసాంతమునందుఁ బయోజషండముల్ ... అని. 3 5.

ముకువు. సం. వి. ఉ. పుం 1. విముక్తి, విడుదల 2 ముక్తి, మోక్షము

ముకూలకము. సం వి. అ. పుం. దంతిచెట్టు. (శ ర)

ముక్క—మ్రుక్క వి. 1. ఖండము, తునుక.
ఆ తోఁచు శకలసంజ్ఞ తునుక తుండెము తుండె... తునియ ముక్క ... అం. భా. 1. 79.
చ. ... కాదని తప్పు పట్టినన్, మొక మటు క్రిందుగాఁ దిగిచి ముక్కలు వోనియినుంప కత్తితో, సిక మొద లంటఁ గోతు ..
(చాటువు)

2 చిన్నమాట
సీ సంధ్యముక్క పఠింపఁ జాలనియతఁ డెట్లు క్రత్వమస్థానసంగతికి నోవు ... రామలిం. 57

ముక్కంటి. వి. (మూఁడు + కన్ను. క. ముక్కణ్ణ, త. ముక్కణ్ణన్) త్రిలోచనుఁడు, శివుఁడు

శా. ఘంటాకర్ణుఁడ నేను నాయనుజుఁ డీకాలాంతకుం డేము ముక్కంటిం గొల్తుము ...
ఉ. హరి 2. 140.

సీ. ముక్కంటితలపువ్వు మున్నీటిలోఁబట్టి కైటభారాతి డాకన్నుదమ్మి ... నైష. 8. 201.

ముక్కంటిచుక్క వి (ముక్కంటి + చుక్క) ఆర్ద్రానక్షత్రము.

(ఉత్తరాభాద్రపదానక్షత్రము అని శ. ర.)

ముక్కంటిచెలి వి (ముక్కంటి + చెలి) కుబేరుఁడు, త్ర్యంబకసఖుఁడు.

ముక్కంటిపండు. వి (√ముక్కంటి) కొబ్బరికాయ (బ్రౌ., శ. ర.)

సీ. దం బెచ్చుతపసికన్నుం బావపేఁకున్నందలి
కుంచేటికందు నొకఁడు, చాయజక్కవచంటి
సాహెబుపాపని తుటికిమానిక మగుదుంత
యొకటి, ముక్కంటిపండుల మొక్క
లీచేర్చు నాయంకుని తంత్రిచేజంక యొకటి,
జాళువాపరపయ్యెఁ జంపి యాపట్టికి మేలిచ్చు
సామేని మెకము నొకటి.

గీ. నీటియొకిమీని మొలనూలు బోఁటిమిన్న,
యొంటిపంటను గలిటి యొకటి దక్క,
కలను నెమకిన మెకములపాలవుఁ గాన, మేము
జేజేలఁ గాచినసామిసంద. ప్రబంధ 123.

ముక్కంటిమల. వి. (ముక్కంటి + మల) కైలాసము.

ఉ. వింటి నపూర్వ ముర్వి నొకవింటినరుండె
జయించువాఁడు ముక్కంటిమలం దెమల్చిన
మగంటిమికో దిడుతాణెము ...
చం రా. 5. 56

ఇట్లే, ముక్కంటికొండ, మొ.

ముక్కంటివాల్గంటి = పార్వతి, భవాని

వ. అని రహస్యఁబుగా నవ్విద్య నాకు నుపదేశించి,
ముక్కంటివాల్గంటి మింటిచొప్పునం జనియె...
మనుచ. 6. 58.

ముక్కాఁడి వి (మూఁగు + కాఁడి) 1. దుక్కి చాలించి యాహారమునకై పోవునపుడు అరకలన్నిటి నొక్కచో బ్రోగుచేసి యొక్కటిగాఁ జేర్చి నిలిపినట్టి యాయరకల కాండ్ల మొత్తము (శ. ర.). 2. అనేకులకు ఏకకాలమున తగిలెడివ్యాధి (శ.ర.)

చం. విరహులఁ జంపసాగితివి వేయన నేమిటికూరు
ముక్కాఁడిన్, బొగినఁ గోఁడుఁబోతులరంగం
బనుమాటనిజంబె పోశకీ.

ముక్కటము వి. (√మూఁడు) ఆముదము, అవునేయి, నువ్వులనూనె పెట్టి శిశువులకుఁ బెట్టెడి యాహారము.

వ్యవ. మూఁడునెలలు వచ్చువఱకు శిశువులకు ముక్కటము పెట్టుట యాదేశమున నాచారము.

ముక్కటించు అ, క్రి. (ముక్కు¹) ముక్కు, శ్వాసము బిగఁబట్టు

ద్వి. కూఁకటి గిలుపుచుఁ గొక్కరించుచును,
మూఁతులు నుదుపుచు ముక్కటించుచును.
పండితా. ప్ర. 471 పా.

ముక్కర్ధము. వి (ముక్కు + అర్ధము) సులోచనము.

ముక్కనుసామి. వి. (మూఁడు + కను + సామి) ముక్కంటి, శివుఁడు.

తరు. తివిరి ముక్కనుసామిఁ గొల్చినఁ దెల్వి
నొందరె వేలుపుల్ ...
అచ్చ. భా. 4. 59 పా.

ముక్కన్ను. వి. (√మూఁడు) మూఁడవకన్ను మూఁడుకన్నులు.

ద్వి. గ్రక్కునఁ దనమహోగ్రత తేటపడఁగ,
ముక్కన్నుఁ దెఱచి కామునిఁ జూచుమాత్ర,
భస్మీకృతుండయి పడియుండె మారుఁడు.
మ్య. వి. 2. 22.

సీ. ఎప్డు విజృంభించి యొఱమఁట తెగయంగ,
ముక్కన్ను తెఱచెనో ముదుకతపసి ...
వీర. 2. 128.

ద్వి. ముకురంబు నెక్కొల్పి ముక్కన్నుఁ జూపి.
పండితా. దీక్షా. 73 పా.

ద్వి. పొందారఁ దత్స్వయంభువు లింగమూర్తి,
యందు ముక్కన్ను నొప్పగు చతుర్భుజము.
పండితా. వాద. 201 పా.

ముక్కపడు. అ. క్రి. భంగపడు. (చూ. ముక్కపఱచు)

జ. ముక్కపఱచు.

ముక్కపఱ(ఱు)చు. స. క్రి. (√ముక్కపడు) భంగపఱచు.

కం. ఇక్కడ గాదే మనలన్, ముక్కపఱచె
నొక్కఁడోయి మును మునుకొని వాఁ,
డెక్కడఁ బోయెనో యిపు డనఁ, గ్రక్కున
నాకాశవాణి గంభీరముగన్
వాల్మీ. 6. 143

ముక్కపురుగు. వి. (ముక్కు+పురుగు) తవుడు ముక్కినయపుడు దానియందుఁ బుట్టుపురుగు, తవుటిపురుగు. (శ. ర., బ్రౌ.)

ముక్కర(ఱ) = ముంగర వి. (ముక్కు + రాయి) నాసికాభూషావిశేషము.

సీ. నెలఁత ముక్కరయందు నీలంబు గాదుసూ,
తెలిదళుకొత్తు ముత్తియము గాని...
ప్రభా. 8. 87.

ద్వి. చెక్కుల మకరికల్ చిత్రించి గొప్ప,
ముక్కరల్ నాసాగ్రములఁ గీలుకొల్పి...
రం. రా. బాల. 75 పొ. 5 పం.

సీ. .. వాసి, శావిభూషణము ముక్కఱ ముం
గర యనంగ ... ఆం భా. 2. 148.

కం. దక్కినదింబలె మాయవు, ముక్కువ శూర్పణఖ
మించు మచ్చికలకు రా, నక్కఱకు జంత
రక్కసి, ముక్కరకున్ నోఁచకుండ ముక్కఱఁ
జేసెన్ రామా. 5 1[illegible]8.

ముక్కరమాను. వి. పుల్లిరిసు తిరుగుచట్టము. (శ. ర., బ్రౌ.)

ముక్కరము. వి. (ముక్కు+కారెము సంధిని వర్ణవికారము.) నాసారంధ్రము, ముకుఁద్రోళ్లు (శ. ర.)

ముక్కలి = ముక్కలిపీఁట. వి. (√మూఁడు)

కం. అక్కడఁ దగఁ గుందనపుం, జెక్కడములఁ
జాల నుల్లసిల్లుచు మిగులం, జొక్క మగుచున్న
రత్నపు, ముక్కలిపై మౌనిచంద్రముని నుంచి
తగన్. విప్ర. 4. 82.

ముక్కలిపీఁట = ముక్కలి, ముక్కాలిపీఁట. వి. (మూఁడు + కాళ్లు + పీఁట. త. ముక్కాలి.) మూఁడుకాళ్లమర్చిన యెత్తుబల్ల, త్రిపాత్పీఠి.

సీ. పచ్చఁపని నొప్పుపైఁడిముక్కలిపీఁటనిడి యా
వేడుకతోడ నింతి యొకతె...
యయా 4. 93

ఉ. ముద్దులగుల్కు కుందనపు ముక్కలిపీఁట
వసించె దమ్మిపూ, ముద్దియగద్దియంబోలుచు
ముద్దియ యుద్దియనన్ శుభోన్నతిన్...
విజ. వి. 3. 72., నీలా. 1. 61.

ముక్కాఁక. వి. (మూఁడు + కాఁకలు) గొప్ప తాపము

ద్వి. బావికడను బిడ్డఁ బట్టినయట్లు, సూవె.
మీకును గతి చూపక యున్న, ననుచు
మౌనులఁ జూచి యల్లమ పలికె, మునులార
మీ కింత ముక్కాఁక యేల, సులభంబునను
ముక్తి చొప్పడువిధము, తెలిపెద...
ప్రభు. 4. 135 పొ 13 పం

ముక్కాఁకలఁదేఱు — మిక్కిలి సమర్థుఁడగు

ఉ. నీఁకకు మెచ్చి నవ్వి రఘువీరుఁడు తమ్మునిఁ
జూచి వత్స వేఁ, దాఁకు దశాస్యు నేమఱకు,
తచ్ఛరమార్గము లస్త్రసంపదం, దేఁకువఁ బెద్ద
యై యతఁడు దేవగణాదులతోడఁ బోరి
ము,క్కాఁకలఁ దేఱినాఁడు బలుగయ్యములం
దని పల్కి వెండియున్.
భా రా యు. 817

కం ధీరుఁడు తనముక్కాకలఁ, దేఱినదః వాయి
యొకఁ డతిస్థిరబలుఁడై ....
శుక. 1. 257.

ముక్కాకలఁనాఱితేఱు — మిక్కిలి సమర్థుఁడగు అత్యంతప్రవీణుఁడగు.

మ. బలియుం దుర్గ్రుఁడు యౌవనాశ్వధరణీ
పాలుండు తత్సైన్యు లాఁ,జుల ముక్కాఁకలఁ
నారితేఱిన మహాశూరుల్ ...
జై. భా. 1. 87.

ముక్కాని. వి. (మూఁడు + కానులు) మూఁడు కానులు.

సీ. కాని యనఁగను గాకణి వీసిల్లు .. ముక్కాని యనఁగను బొల్లుఁ దత్త్రయ సంజ్ఞ... ఆం భా 2. 272

ముక్కారు. వి. (మూఁడు + కారులు¹) మూఁడు కాలములు. (చూ. కారు.)

శా. ముక్కారుం బండును రాజనంబుఁ జెఱకుం గవ్వారుపూఁదేనియల్ .. విక్ర 1. 90

శా. ఉద్యద్రామామణివాటిఁ బల్లవ ఘనాకుల్య లేపారఁ ముక్కారుం బండుఁ బ్రకల్య సస్యములు దశా 1. 88, కాశీ 7. 16.

ముక్కాలిపీఁట—ముక్కాలిపీఁట వి. (మూఁడు + కాళులు + పీఁట.)

సీ. గొడుగుఁజావలు గందవొడిపెట్టె నునుసాన గడియారం మంచ ముక్కాలిపీఁట వైజ 3. 74.

సీ. చిఱుత ముక్కాలిపీఁట రాచిలుకపంజ, రములు చిత్రంపు దివ్వెగంబములు గలిగి, జాను దులకించు కొలువుహజారమునకు. . రసిక 1, 61.

సీ. ముక్కాలిపీఁ టనఁ బోలుఁ ద్రిపాత్పరి... ఆం భా. 2. 166

ముక్కాలు వి. (మూఁడు + కాళులు) ముప్పాతిక.

వ. రాహువు ముక్కాలు గ్రాసంబుగా మెక్కినం జిక్కినరిక్క దొరప్రక్కం దొరఁగు సుధాధారలం గేరడం బాడ .. రా వి 3. 65.

ముక్కిఁడి. విశే. (ముక్కు + ఇఁడి. క. ముక్కడి త. మూక్కిలి) ముక్కు లేనివాఁడు, ముక్కు లేనిది.

ఉ ... ఈ, ముక్కిఁడి జంతకుం దగినమొండి విటుండు నిశాటజాతియం, దొక్కఁడు లేక తక్కఁడు ... చం. రా 5. 41.

సీ. ముక్కిఁడితొత్తుకు ముత్యంపుసరుల యత్న మేఁటికని జాత్య ఘనకుసుము రామలిం 66.

సీ ముక్కిడి యన విగ్రహుండు . ఆం భా 2. 12

ముక్కిడి వి ఒకచెట్టు (శ ర.)

ముక్కు¹ వి (క. ముక్ త మూక్కు.)

1 నాసిక, చంచువు.

సీ ముక్కన నాసిక పొల్చు . ఆం భా 2. 142

సీ పతుఁడు పొట్టేలితల ధరించినయప్డు, భాతి ముక్కు గోల్పడిన యపుడు . భీమ 6 44

కం. కటతాడన గళరవములఁ, బరిరంభణచుంబన ములఁ బైఁబడి పెనఁగన్, ధరణీసురశవ భూతము, కదిగమనం బట్టి ముక్కుఁ గఱచె మొదలికిన్ విక్ర. 7 157.

మ . ఇక్కాలు ముక్కుల్ తుది నప్పళించు పరిసిన్ గానిపించు నాత్మాంగమే, తిలకించున్ బతి యంచుఁ గోకి యొక కొంతేఁ గంతు సంతప్తయై ఉ రా. 4. 158.

గీ ... తొగరు, ముక్కుబల్పక్కి జక్కపై నెక్కి ... నీలా. 3 38.

2 అగ్రభాగము.

క. నెలమసలె నిందువదనకు, జలజాతికి నల్ల నయ్యెఁ జన్నులముక్కుల్ . కాశీ 4. 3

(ఇటఁ జూచుకము అనిభావము)

ఆ మిక్కిలి చిన్నమూకలు. (శ. ర., బ్రౌ., వా

అ క్రి. ముక్కటించు, శ్వాసమును బిగఁబట్టు.

సీ ధిక్కరింపకుఁ డంచు ద్రుక్కి పుట్టల డుక్కి ముక్కువారికి భీతి మొక్కువారు ... చంద్రా 6 84.

ముక్కుననుండుఁగోపము = శీఘ్రముగాఁ గోపము వచ్చు ననుట

ద్వి చారకు మెన్నఁడు గాధిసుతుతపోవనము జడలు గట్టుట వృథా శాంతి యాతనికి,

నడుగక ముక్కున నుండుఁ గోపంబు
ద్వి పారిశ్చ పూ. 6 94.

గీ ...ముక్కునవె యుండుఁ గోపంబు మూర్ఖ
మునికి .. దశా. 2. 47, విప్ర. 4 71.

ముక్కుమొగమేడ = మంచిచెడ్డల విచారణ యనావశ్యకము

ద్వి. ముండగోష్ఠికి ముక్కుమొగమేడఁ దనకు ...
ద్వి పారిశ్చ ఉ 1061 పం.

ముక్కునవ్రేలిడు = ఆశ్చర్యపడు

చం. పదురుకుమారులుం బదురుబ్రహ్మలరూపులు
దాల్చి యెల్లెడన్, విదితముగాఁగ సృష్టులను
వేఱ యొనర్చి సుఖించుచుండఁగా, మొదలిటి
బ్రహ్మ వారిఁ గని ముక్కునవ్రేలిడి యాత్మ
నద్భుతం, బొదవ శిరంబు లూఁచి వెఱ పొందె
ఁ ఘూర్తమ యేమి సెప్పుదున్.
వాసిష్ఠ. 2. 162.

ఇట్లే ముక్కుపై వ్రేలు నిలుపు మొ

గీ. వనికి దిగ్గున లేచి పూపాన్పుమీఁద వ్రాలి
కూర్చుండి ముక్కుపై వ్రేలు నిలిపి, యొక్క
చెలికత్తె యూరార్పఁ బెక్కుతలఁపు లున్న
కొన నున్న యొక వన్నెలాడిఁ గాంచి ...
కువల. 3. 27.

ఉ. ఆచపలాక్షి ముక్కుపయి నంగుళముం గది
యించి దీనికై కీచక యింత సేసితి సుఖత్వముఁ
బొందఁదుగాక ... భార. విరా 2. 356

ముక్కుననూర్పుగల్గు = బ్రదికియుండు.

ఉ. ఒక్కన మూఁడులోకములు నొక్కటఁ
దాఁకెనయేనిఁ బోర మీ, రొక్కఁ డొకండ
గెల్చుటకు నోపుదు రక్రమవృత్తి నిట్టిమీ,
ముక్కున నూర్పు గల్గి మనమోహర మీదు
ఁ వస్థ బొందునే. భార. భీష్మ. 2 116
విరా. 2. 226.

ముక్కు పట్టుకొని కూర్చుండు = జపము చేసికొనుచుండు.

మ. అతఁడుం బోయి నికుంభిలాటవి నిశాటానీకి
నీఁతుఁడై, హుతవహ్నిసన్నిధి ముక్కు పట్టుకొని
కూర్చున్నట్టియయ్యింద్రజిత్, ద్దితిజుం బోరికిఁ
జీరి చంపి మఱలెన్ ... రామా 8 18[illegible].

ముక్కు మొగము చూడక — 1. మొగమోటము లేక

ఉ ముక్కు మొగంబు చూడక కొకమోసము
మ టకు విశ్వనాయకుం, డెక్కడికైనఁ బొ
మ్మనుచు నెట్టని చూపులఁ జూచి యల్కతో...
భీమ. 3 8.

ఉ. అక్కఱఁ జూడ వేటి కలయచ్చకబుచ్చిక
సేయునంచలం, జెక్కిలి గొట్టె దేమిటికిఁ
జేరఁగ వచ్చిన ముద్దుఁజిల్కన్, ముక్కు
మొగంబుఁ జూడక టు ముట్టను బొమ్మనె దేల
బోఁట్ల నో, చక్కంబొమ్మ నీ వెగటు జాడలఁ
జూచిన వింత లయ్యెడున్ విజ వి 3 30.

2 మంచిచెడ్డ లాలోచింపక

సీ అలయమాత్యులు నిల్చు టరసి పాఱుటను
గంచుకి ముక్కుమొకము చూడక యె
తఱుమ ... కువల. 4. 164.

ముక్కున నీరెత్తు = శిక్షార్హము ముక్కులో నీరు పోయు.

కం. ఓరీ కోమటి ముక్కున, నీ రెత్తుదు మేము కినియ
నేరక యున్నన్, నోరికి వచ్చిన యట్టులు,
వారణ యొకింత లేక వదరు లఱచెడిన్
కేయూర 3 201.

ఇ. ముక్కటించు, ముక్కద్దము, ముక్కర, ముక్కఱము, ముక్కిఁడి. ముక్కుఁగమ్మి, ముక్కుఁగ్రోలు, ముక్కుఁజెరము, ముక్కుదాడిమ, ముక్కునబంటి, ముక్కుపూరెడు, ముక్కుపోఁగు, ముక్కుముంగర, ముక్కుముల్లు ముక్కువిఱుచు, ముక్కోపము.

ముక్కు^{2}. అ క్రి (తడిచేత) చెడు.

కం. చక్కెర గలుపుక తింటే, ముక్కినతపుడైన
తెప్ప మోహము గలచో, వెక్కురుబానిస
యైనన్. ముక్కువతో దివ్యభామ మహిలో

వేమా ' వేమన 2. 35

చూ. ముక్కుపుడుగు, ముక్కుఁగొయ్య

ముక్కు³ వి. భక్ష్యవిశేషము

సీ. .. మోదకంబులు, గుడోదకంబులు
ముక్కులు కాశీ. 7. 185

ముక్కుఁగమ్మి వి. (ముక్కు¹ + కమ్మి) నాసాభరణవిశేషము

చం. గమకపు[illegible] సిరిగంధపుబొట్టును
ముక్కుఁగమ్మియు, త్తెము మెడగంధమున్ ...
చమ. 1. 53.

ముక్కుఁగొయ్య వి.ణ. (ముక్కు² + కొయ్య) నాశకుఁడు, నాశకము.

సీ. కడిఁదివాల్మగఁడ బగరుదీవిరాయఁడ, టక్కరి
యొకిమీంద్ర ముక్కుఁగొయ్య
అచ్చ. రా. యు. 264.

ద్వి. పాలు పొందు నిజభోగముల వీడుకోలు,
నగుఁబాటుగని జవ్వనపు ముక్కుఁగొయ్య,
యగునట్టిముదిమి వాయఁగఁ జేసి నన్ను ..
ద్వి. పంమ. 2. 101 పా

ముక్కుఁగ్రోలు = ముకుఁగ్రోలు. వి. (ముక్కు¹ + క్రోలు) నాసాపుటము, ముక్కుఁజెరమ

శా. శుండాలంబు కరంబు సాఁప శివరాజున్
మెచ్చి నాపూజ భర్గుం డీవేళ ననుగ్రహించె
నని ముక్కుంగ్రోళ్ళలో నెక్కి యుద్దండ క్రీడఁ
దదీయకుంభకువాఁ స్థానంబునం [illegible]మ్మరన్,
గొండల్గూలఁగ నెత్తిమొత్తుకొని దిక్కుల్మ్రొట్ట
గీఁపెట్టుచున్. కాళ. 2. 146

ముక్కుఁజెర (అ) మ = ముకుఁజెఱమ

వి. (ముక్కు¹ + చెరమ) నాసాపుటము.

వ. ప్రక్కున ముక్కుంజెఱమ అదర నదరి వడిం
జనుదేర నేపున మూఁపు లెక్కింపరాని తెగువం
దిగిచి .. రాజ. చ. 2. 74

ముక్కుటము వి. స్వారమడి, తామము. (శ. ర. దశిలిపట్టు, బ్రౌ)

ముక్కుటమూపుప. స. ఇ (మూపు — మూపురు) [illegible] ముగ్గుప

ఉ. ముక్కుటమూపు [illegible] మొక్కలు లై
యడరెడి [illegible] జేసి[illegible] యాదవ
[illegible] లై పటు[illegible]న్
ఉ. హం. 8. 67

ముక్కుదాడిమ. వి. (√ముకు, ఒకచెట్టు

సీ. కోల ముక్కుదాడిమ బీజ ..
హంస. 4. 11.

ముక్కునబంటి. వి.ణ. (ముక్కు¹ + బంటి. వృత్తిని వర్ణాగమము) ముక్కువఱకు నుండు వాఁడు, సమానుఁడు

ఉ. ...ప్పనాఁడు దశాస్యుఁ డితని నచ్చి నుద్ధత
వృత్తి నుండు నెవ్వాఁడును నింత చెల్లుబడి
వాఁడు నరేశ్వర లంకలోపలన్, లేఁ డితఁ
డెక్కుడున్ సమలీల ముక్కున బంటి వజ్రికిన్.
భా. రా. యు. 746.

చం. ముఁహారపద్మజాదులకు ముక్కునబంటిగఁ
గేరులోకభీకరు వజితప్రతాపు సుకంటకు నేఁ
డొకజాలఁ డట్టె సంగరమున నోర్చె' ...
కు. సం. 12. 877.

ముక్కుపూరెడు వి. (ముక్కు¹ + పూరెడు) ఒక జాతి పూరేడుపిట్ట.
(శ. ర. ముక్కుపుడిడి. బ్రౌ)

ముక్కుపోఁగు వి. (ముక్కు¹ + పోఁగు.) ముక్కుఁగమ్మి, నత్తు (శ. ర.)

ముక్కుముంగర. వి. (√ముక్కు¹) ఒకానొక యడవిచెట్టు. (శ. ర.)

ముక్కుముల్లు. వి.ణ. (ముక్కు¹ + ముల్లు) ముక్కునందు గ్రుచ్చుకొన్నముల్లు, బాధకుఁడు; బాధకమైనది.

ద్వి. ఎక్కుడుమదమున నెల్లలోకులకు, ముక్కుము
ల్లై యున్నమూర్ఖు రావణునిఁ, దృణలీలఁ

జంపితి దివ్యాస్త్రమహిమ . .
రం. రా. ఉ. 1-3 పా 13 ప.

ముక్కువిఱుచు. స. క్రి (ముక్కు¹+విఱుచు) నిరసించు

వ భృత్యు లవమానింపం బరిజను లుపహసింప బాంధవులు ముక్కువిఱువం బుత్త్రులు వేసరం గళత్రం బోకిలింప నిది మొదలుగా వార్ధక దుఃఖంబు లనేకంబు లనుభవించి
కవిక. 5 110.

ముక్కుస. వి (మూఁడు+కుంచములు) మూఁడు కుంచములు

గీ చనును ముక్కుస నాఁగఁ బ్రస్థత్రయంబు ...
అం భా 2. 270

ద్వి. నిత్యనేమం బిది నేఁటిముగ్గునకు, ముత్యాల పొడి మాకు ముక్కుస వలయు . .
బస పు. 2. 488 పం

ముక్కూరు. అ క్రి అజ్ఞానమును బొందు

వ. ఈ యొక్కువతక్కువలు విచారింపక వలవని వెఱపు గట్టికొని ముక్కూరి వగచుచున్న వాఁడవు .. భార ఉద్యో. 2. 222

(ఇది యీ యొక్కచోటనే యున్నది అని శ. ర. కొన్నిప్రతులందు లేదు. ఇంకను విచార్యము)

ముక్కొంకులు. వి. బ. (మూఁడు+కొంకులు.) మూఁడువంకరలు

ద్వి. ముక్కొంకులును బోయి మోచిన మోవ, కొక్క పాదం బట్టు లున్నది శివునకు...
బస. పు 3. 564 పం.

ముక్కొటిక వి. (మూఁడు+కొటికలు) త్రిపురములు. (శ ర.)

ముక్కొటిక గెలుపరి. వి. (మూఁడు+కొటికలు+గెలుపరి.) త్రిపురారి, శివుఁడు.

వ మూఁడవకన్ను దోఁపని ముక్కొటికగెలుపరి నెరవునం జూచిరి ... అచ్చ. భా. 4 61. పా

ముక్కొమ్ముమెకము. వి (ముందు+కొమ్ము+మెకము) మనుబోతు. ఋశ్యమృగము (శ. ర.)

ముక్కొయ్యలు వి బ. (మూఁడు+కొయ్యలు) మూఁడుతునుకలు

సీ. ఎంక నుర్వుడుపేయునేనికకాని ముక్కొయ్యలు పడద్రెయుగ నటుకాని ..
కు. సం. 11 610.

ముక్కోటి వి (మూఁడు+కోటులు) వైకుంఠైకాదశి, ధనుర్మాసశుక్లైకాదశి

గీ చక్రికుధరోత్తమము నడుచక్కి కెక్కి, చక్క ముక్కోటి కరుదెంచు సౌరసతులు ...
రా. వి 1. 35.

ముక్కోణము. మి. వి. (మూఁడు+కోణములు. క. ముక్కోణపు త. ముక్కోణమ్) త్రికోణము. (శ. ర, త్రి)

విశ. మూఁడుకోణములు గలది

ఉదా ముక్కోణపుబద్ద.

ముక్కోపము = ముంగోపము మి వి. (ముక్కు¹ + కోపము) శీఘ్రముగా వచ్చుకోపము. (శ. ర.)

ముక్కోల వి (మూఁడు + కోలలు. త. ముక్కోల్) త్రిదండము

సీ కావిగోఁచియుఁ గుశగ్రంథులుఁ బెనచిన ముక్కోల వలపలముష్టి నమర ...
భా. రా. అర. 2 82.

ముక్త. సం. వి ఆ స్త్రీ. 1 ముత్తెము 2. రాస్న యనుమొక్క

ముక్తకంచుకము సం. వి అ పుం కుబుసము విడిచినపాము, నిర్ముక్తము.

ముక్తకంఠుఁడు. సం. విశ. (అ. ఆ. అ.) విడిచిన కంఠము గలవాఁడు, పైకి గట్టిగా నేడ్చువాఁడు.

ముక్తకంఠముగా = బిగ్గరగ, గట్టిగా.

ముక్తకచ్ఛుఁడు. సం. వి. అ. పుం. బౌద్ధుఁడు.

ముక్తకము సం. వి. అ. న. 1. అస్త్రము.

ఆయుధవిశేషము 2 వృత్తగంధి, గద్యము. 3 ఏకశ్లోకరూపమగు చిన్నకావ్యము.

ముక్తకరుఁడు సం. విశ. (అ. ఆ. అ.) దాత, ఔదార్యము గలవాఁడు

ఇట్లే ముక్తహస్తుడు మొ.

ముక్తకేశుఁడు. సం. విశ. (అ. ఆ. ఈ. అ.) విరియఁ బోసికొనినజుట్టు గలవాఁడు. తల విరియఁ బోసికొన్నవాఁడు

ముక్తచక్షుస్సు. సం. వి. స. పుం. సింహము

ముక్తము సం. విశ. (అ. ఆ. అ.) 1. విడిచివేయఁబడినది, త్యక్తము 2. ముక్తిపొందింపఁబడినది. 3 అనర్గళము 4 ఈయఁబడినది, దత్తము

ముక్తముక్తము. సం. వి. అ. పుం. అందుగు చెట్టుబంక

ముక్తవసనుఁడు. సం. వి. అ. పుం. ముక్తాంబరుఁడు, దిగంబరశాఖలోఁ జేరిన జైనసన్యాసి, ఇట్లే ముక్తాంబరుఁడు మొ

ముక్తసంగుఁడు సం. వి. అ. పుం. సంసారసంబంధము విడిచినవాఁడు పరివ్రాజకుఁడు, సన్యాసి

ముక్తాగారము సం. వి. అ. పుం. ముత్తెపుఁజిప్ప, శుక్తి

ముక్తాపుష్పము సం. వి. అ. న. మొల, కుందము.

ముక్తాఫలము. సం. వి. అ. న. 1. ముత్తెము. 2 లవలీఫలము 3 కర్పూరము.

ముక్తామణి సం. వి. ఇ. పుం. ముత్తెము

ముక్తాయము. వి. (క. ముక్తాయ) (సంగీత) ముక్తాయింపు

మ .. గీతంబు లద్దిర ముక్తాయము చాగుఁ రే
యని మరుద్దేవాత్మజన్ముఁడు తుంబుర
దేవర్షుల మెచ్చె గానరస మింపున్ సొంపు
గావింపఁగన్.... సమీర. 6. 201

'ముక్తాయింపు' అనుపదము దేశ్య మగుటవలన నీపదము కూడ కన్నడ మూలమైన దేశ్యమే యని తోఁచుచున్నది

చూ. ముక్తాయింపు

ముక్తాయింపు వి ('ముక్తాయము') ముగింపు. (శ. ర.)

ముక్తాలత. సం. వి. ఆ. స్త్రీ. ముత్తెముల హారము.

ముక్తావలి సం. వి. ఇ. ఈ. స్త్రీ. ముత్యాలహారము

ముక్తాశుక్తి సం. వి. ఇ. స్త్రీ. ముత్తెపుఁజిప్ప.

ముక్తాస్ఫోటము. సం. వి. అ. పుం. ముత్తెపుఁజిప్ప, శుక్తి

ముక్తి సం. వి. ఇ. స్త్రీ. 1 విడుపు, విడుదల. 2 మోక్షము.

ముక్తిక్షేత్రము. సం. వి. అ. న. కాశి, వారణాసి.

ముఖగంధకము సం. వి. అ. పుం. పలాండువు, ఉల్లి (వ్యు. వి.)

ముఖచపల సం. వి. ఆ. స్త్రీ. ఆర్యావృత్తభేదము.

ముఖచాళిక మి వి. మల్లబంధవిశేషము

వ .. వాసుదేవుఁడు ... పరిచాళిక చేసిన, శైనేయుండు తైజసికి నాస చేయక ముఖచాళిక చేసి .. ఉ. హరి. 3. 64.

ముఖచీరి. సం. వి. ఇ. స్త్రీ. నాలుక, జిహ్వ

ముఖచూర్ణము సం. వి. అ. న. ముఖముపైఁ బూసికొను సువాసన గలచూర్ణము

ముఖజాహము సం. వి. అ. న. ముఖమూలము.

ముఖజుఁడు సం. వి. అ. పుం. బ్రాహ్మణుఁడు.

ముఖదూషణము. సం. వి. అ. పుం. పలాండువు, ఉల్లి.

ముఖదూషిక. సం. వి. ఆ. స్త్రీ. ముఖాకారముఁ జెఱచెడుబొబ్బ, అట్టిపొక్కు.

ముఖనిరీక్షకుఁడు. సం. విశ. (అ. ఇకా. అ.)

అలసుఁడు. సోమరి

ముఖనివాసిని సం. వి. ఈ. స్త్రీ. సరస్వతి.

ముఖప్రియము. సం.వి. అ పుం. నారింజ. (వృ. వి) న. లవంగము

ముఖబంధనము. సం. వి. అ న. 1. ఉపోద్ఘాతము, భూమిక, మూఁత, కప్పు.

ముఖభూషణము. సం వి. అ. న తాంబూలము

ముఖమండనకము సం. వి అ పుం తిలకవృక్షము

ముఖము సం వి. అ. న. 1. నోరు, మూతి, 2. మోము, ముఖాకృతి. 3. పురోభాగము. ముందుచోటు 4 బాణము మొదలగువాని కొన. 5 తొట్టియొక్క పైకిఁ గనఁబడు రంధ్రము, తొట్టిలోఁ బ్రవేశించెడిదారి, తొట్టినుండి పైకి వచ్చెడి త్రోవ

6. గృహద్వారము, ఇంటిగుమ్మము 7. ప్రారంభము, మొదలు. 8. ముఖ్యమైనది, ప్రధానము, మొదటిది. 9. ఉపాయము, సాధనము. 10. ఒకనాటకసంధి. 11. లకుచము, గజనిమ్మ (వృ వి.)

నాముఖమున = నామీఁదుగా

గీ. మీరు సెప్పినబుద్ధులు గారవమునఁ, జేయఁ
గాంచినపుణ్యంబు సేయనెట్లు, నాముఖంబునఁ
గార్యంబు నడవ దేమి, సేయువాఁడ నొం
డెద్దియుఁ జెప్పలేను
భార. ఉద్యో 3 326 (నావలన నని భావము)

ముఖయంత్రణము. సం. వి. అ. న ఖలీనము గుఱ్ఱపుఁగళ్లెము.

ముఖరము. సం. విశ. (అ. ఆ. అ.) ధ్వనిచేయునది, ఎడతెగనిచప్పుడుచేయునది, ఘల్లుఘల్లు మని మ్రోగునది. (అందె మొ.).

వి. అ. పుం. 1 కాకి 2 శంఖము

ముఖరితము. సం. విశ. (అ ఆ అ) ధ్వనిగలదిగాఁ జేయఁబడినది, మాఱుమ్రోగునట్లు చేయఁబడినది.

ముఖరుఁడు. సం. విశ (అ. ఆ. అ) 1 వదరుఁబోతు, అధికముగా మాటలాడువాఁడు, వాచాటుఁడు, 2. దూషణము లాడువాఁడు.

వి. అ పుం వాయకుఁడు, ముఖ్యపురుషుఁడు

ముఖలాంగలము. సం. వి. అ పుం. లాంగలమువలె భూమిని జీల్చెడి ముఖము గలది సూకరము, పంది

ముఖవల్లభము. సం వి. అ. పు దాడిమచెట్టు.

ముఖవాద్యము సం. వి. అ న. నోటితో వాయించు వాద్యము,
(మురలి. పిల్లనగ్రోవి మొ)

ముఖవాసన సం. వి. ఆ స్త్రీ కర్పూరాదివాసన. అ పుం న కర్పూరాదివాసన (శ. ర.)

ముఖవిలుంఠిక సం. వి. ఆ స్త్రీ. అజ, ఆఁడుమేఁక

ముఖవీణె(ణియ) మి వి వాద్యవిశేషము, వీణాభేదము

వ మీఁటుసురతానులు కామాతులు ముఖవీణెలు
పిల్లఁగ్రోవులు దండెలు ఢక్కీలు చంద్రవల
యంబులు ... ప్రబంధ. 605.

కం. సంగీతపుమేళపుజత, సంగతితాళములు నాగ
సరములు ఢక్కీల్, చెంగులు ముఖవీణియలును,
పాంగము తప్పెటలు గజ్జె లందుక చేరన్
ప్రబంధ 83.

ముఖశుద్ధి. సం వి. ఇ స్త్రీ. ముఖము కడుగుట, ముఖము పవిత్రముచేయుట.

ముఖశేషుఁడు. సం. వి. అ. పుం. రాహువు.

ముఖశోధనము. సం. విశ (అ. ఆ. అ)

1. ముఖము శుభ్రముచేయునది. 2. తీక్ష్ణమైనది, కారమైనది.

వి. అ పుం కారము, తీక్ష్ణత.

న. 1. ముఖము శుభ్రపఱుచుట 2 లవంగపట్ట. దాల్చినచెక్క

ముఖశోధి సం. వి. న్. పుం. జంబీరము, నిమ్మ

చెట్టు. (వాచ.)

ముఖసంభవుఁడు. సం. వి అ. పుం. బ్రాహ్మణుఁడు.

ముఖసుఖము. సం వి అ. న ఉచ్చారణసౌకర్యము, పలుకుబడిలో సౌకర్యము

ముఖస్రావము, సం. వి అ. పుం. లాలాజలము. చొంగ

ముఖాగ్ని సం. వి అ. పుం. 1 కార్చిచ్చు, దావాగ్ని.

2 అగ్ని ముఖమందుఁ గల దయ్యము, కొఱవి దయ్యము

3, శవమును దహనము చేయునప్పుడు ముఖమందుంచినయగ్ని.

ముఖాము. వి. (హిం. ముఖాదిమ్) ముసద్ది, లేఖకుఁడు

ఉ గౌరవ మొప్ప నచ్చటిముఖాములు వ్రాయఁ
దొణఁగి రెంతయున్ .. కృష్ణ. 2 113

ఉ. జిబ్బు మెఱుంగుఁజల్వలు విచిత్రగతిం దొడిపె
నుమ్మఖా మహో, జిబ్బిలువేళఁ గాంచి హరిసేవకు
రా సమయం బఁటంచుఁ బై, పబ్బటు చీట్లు
వ్రాసి నిజభర్తలపాలికిఁ బంచి రంతలో, నబ్బలి
బంధనుండును భవాబ్జభవాదులఁ బిల్వఁబంచినన్.
అ వి 5 5.

చం వలసినబేరముల్ దెలియ వచ్చినవారలు వాదు
గల్గువారలు తెగ గుత్తగొల్లలును రత్నపరీక్షల
వారు కార్యముల్, గలిగిన యింగిలీషులముఖా
ములు చెంగట నుల్లసిల్లఁగాఁ, గొలు వొసఁగు
న్మహీశుగతిఁ గోమటి యాత్మగృహాంగణంబు
నన్. శుక 3. 10.

ముఖాముఖి. సం. అవ్య. సమ్ముఖమున, సమక్షమున.

ఉ చేకుఱె నొంటిపా టిచటఁ జేసినపుణ్యము చేత
నింక నన్, గాఁకలఁ బెట్టకే విను ముఖాముఖిఁ
బల్కెద దాఁచ నేఁటికిన్ ... శశాం. 3. 61.

ముఖారి. సం. వి. ఇ. పుం. ముప్పదిరెండు నపుంసక రాగములలో నొకటి.

సీ. ... మధ్య, మావతియు ముఖారి మలహరి
సామంత వసంతపరాళియు ...
హం. 5. 154.

ఉ భైరవి నాట తోడి . .. ముఖారి
దేవగాంధారి .. మొదలై తగురాగము లింపు
మీఱఁగన్ ... చెన్న. 2 236.

సీ సామంతమలహరులును జెంచు మల
హరియు ముఖారి మాళవియును ...
ప్రబంధ. 96.

ముఖాసా. వి (హిం మొఖాసా. మి వ్రా.) తీరువ లేనిభూమి, మాన్యము.

కం గడి దుర్గంబులకోటల, నిడురాణపు దొరల కెల్ల
నెప్పుడుఁ జెల్లే, పుడమియు మన్నెవజీర్లకు,
నడుచుముఖాసాలు గాఁగ నగరి ధరిత్రిన్.
ఉ. హరిశ్చ. 1 66.

ముఖాగ్రము సం. వి అ పుం కర్కటకము, ఎండ్రకాయ, పీఁత.

ముఖాస్రావము. సం. వి. అ. పుం. లాలాజలము, చొంగ.

ముఖోల్క సం. వి. ఆ. స్త్రీ. దావాగ్ని, కార్చిచ్చు

ముఖ్యయ సం విశే (అ. ఆ. అ.) 1. ముఖసంబంధమైనది.

2. ప్రధానమైనది, మొట్టమొదటిది

3 శక్యము, అభిధాజన్యము (అర్థము.)

వి, అ పుం ప్రథమకల్పము.

ముగింపు. వి (√ముగించు) సమాప్తి. (శ. ర

ముగితి. వి. (సం. ముక్తి.) ముక్తి, మోక్షము.

సీ. ... సగరు లేఁగిననాఁటి ముగితిత్రోవ
యయా. 2 44.

ముగియించు. స క్రి. (√ముగియు) 1. సమాప్తము గావించు

కం. కావించి యనుష్ఠానము ముగియించి యనఘు
నట్టివేళ నెదుట నిలిచి యా, చంచలలోచన
లతవికిఁ, గాంచిద్భూషమునఁ దేమొగిచి ప్రొక్కు
టయున్. నైష 2 7

2 త్యజించు, విడుచు

సీ. ... నీ వజ్ఞాతవాస మునిత, మగునీతి ముగి
యించి యాజికి నటిమెన వాఖీవరణతేజుఁ
డాతఁడు .. రాఘవ. 4 58.

(ఇది పై రెండర్థములకు నుదాహరణము)

3 ఖండించు, నఱకు

సీ ఒకమాటు గదలను నూరుతలంబులు ముగి
యించి మృగసంఘములకు నిచ్చు ..
వీర 4. 182. ఆం భా. 3 123.

ముగియిక. వి. (√ముగించు) ముగింపు, సమాప్తి. (శ. ర).

ముగియు. అ. క్రి. (క. ముగిసు. త. ముగి.) 1. పూర్తియగు

గీ మూఁడులక్షలపదివేలు ముగిసి పోవఁ, దాఁ
బ్రవర్తిల్లు లక్షగ్రంథములతోడ, సమధికస్ఫూర్తి
నేపురాణములు పాటి, గనెను కందంబునకు
మహాస్కాందమునకు కాశీ. 1. 71.

2. చచ్చు. మరణించు.

సీ మడిసె బ్రుంగె నమసెఁ గెడసె ముగిసె నీల్గె,
...గ్రమగ్గె, నరఁ జచ్చె ననుమాట కాఖ్య
లయ్యె. ఆం. భా. 3. 87.

సీ నొంఁబడ్డ మునిగిన యుగివడ్డగరిమికి, ముసు
పుగా గొల్లున ముగిసి పోవ.. కకు 4. 88.

జ. ముగింపు, ముగియించు, ముగియక, ముగిసి
వచ్చు

ముగిసివచ్చు అ. క్రి. (√ ముగియవచ్చు. స్వార్థమున) ముగియు, సమాప్తమగు.

తే తత్సహోదర సంప్రవర్తనము జరిగె. నవ్వ
నములోన గూఢమై యంత నేఁడు, ముగిసివచ్చె
దానవరాజు మోదకాల, మనుచు సంతసమందె
వాకాత్మజుండు రాఘవ 3 42.

ముగుద వి (సం ముగ్ధా) ముద్దరాలు. ముగ్ధ. ఆఁడుది

సీ ముద్దరా లుమ్మద్దియ ముగుద యనఁగ ముగ్ధ
యొప్పును .. ఆం. భా 2. 106

గీ తెగడు చెలుఁగన యిది యొంతముగుద
యనుచు... చంద్రా. 3. 87.

కం ముగుద యెఱుంగక పంచినఁ, దగునే యి
ట్లేగుదెంఁ దమ్ముండ . రాఘవ. 3 96.

రగడ .. ముగుద! పోదు పుశోకములు
వెలయుతావులకు .. ఉ. రా. 6 61

కం. . నొం. పగుతమ్మి కెంపుగుంపును, ముగు
దనిగారంపుఁ దొగరుమోవికి దొఁడయే .
నీలా. 2 23

జ. ముగుదతనము.

ముగుదతనము వి (ముగుద + తనము) మౌగ్ధ్యము, గోలతనము

వ. మానికంపుఁ గంబంబులదండ నుండు వికిలి
దంతపుంబొమ్మ లూడిగంపుఁ జక్కెరబొమ్మ
లని యోసరిలు ద్వీపాంతరజనంబుల ముగుద
తనంబునకు నగు. దశా 1 14.

ముగూహము సం. వి అ పుం. దాత్యూహపక్షి

ముగ్గు¹ = య్రగ్గు. వి. (క. ముగ్గు. త. మొగ్గు) రంగవల్లి.

సీ. పలువన్నె లలరఁ గప్రపుముగ్గులను బెట్టి...
నీలా. 3. 33.

ముగ్గు². అ. క్రి (క. ముగ్గు) మాగు. పండు.

(వ్యవ.) ఈ మామిడిపండ్లు చక్కఁగా ముగ్గినవి

ముగ్గు(గు)రు = ముప్వురు. స. బ (√మూడు. క. మూవరు. త మూవర్.) మూఁడునకు మహన్మహత్యర్థక రూపము

కం. ముగ్గురువేల్పుల ముంచిన, ప్రెగ్గడ యగు
మరుని దనుకరింపం దరమే? తపతీ 4. 72.

ఉ అక్కట చొక్కటంపు టిగురుమ్మల
బొమ్మలు నజ్జనజ్జుగాఁ, జెక్కొద వంచుఁగా
చకితచిత్తత ముగ్గురువేల్పు లక్కనం, బిక్కట
నొక్కత్రొక్క నొకపూఁట వధూటుల డించఁ
బోవు రా. వి. 4 65

ముగ్గురువేల్పులు = త్రిమూర్తులు)

గీ ఉరికొనుచున్నవా రార్తనున్న ముగురుఁ,
గాలయాపన సేయఁగాఁ గాదు నీకు
నైష. 4 64

సీ ముకురుగూతులు జగన్మోహనాకార, లనంగ
శాస్త్రవిదగ్ధ లతివినీల

గీ కుటిలకుంతల లమ్మదకుంభి కుంభయుగళ, గురు
కుచలు వారిఁ దగినట్టి వరుల కొసఁగి, వరుస
మూఁడూళ్లు నిలిపె నావిసుమతీశుఁ డంత..
విక్ర 8 5

ముగ్గొయ్య వి (ముందు + కొయ్య) అగ్ర దండము

విశ అసాధ్యము (శ ర).

ముగ్ధ నం వి ఆ స్త్రీ ఒకానొక శృంగార నాయిక.

శ్లో. ఉదయద్యౌవనా ముగ్ధా లజ్జావిజితమన్మథా

ముగ్ధము నం విశ. (అ. ఆ. అ.) 1. మూర్ఛ పడినది. సొమ్మసిల్లినది 2. వివేకము లేనిది, మూఢము 3 పొంపడినది 4 చక్కనిది, సుందర మైనది

ముచకము నం వి. అ పుం లాక్ష, లత్తుక.

ముచ(చు)కుందము. నం వి అ పుం ఒక పువ్వుల చెట్టు.

ముచిరము నం వి అ పుం 1. ధర్మము 2 గాలి.

ముచిరుఁడు నం విశ (అ. ఆ అ) దాతృత్వము గలవాఁడు, ఔదార్యము గలవాఁడు.

వి అ పుం దేవత

ముచుండ. నం.వి.ఆ.స్త్రీ. ఎఱ్ఱమల్లె (వృ.వి.) (శ.ర.)

ముచు(చ)కుందుఁడు నం వి అ. పుం. మాంధాతకొడుకగు రాజు

ముచుటి నం వి ఈ. స్త్రీ 1 వ్రేళ్ల విఱుచు (కోపమున.) 2. పిడికిలి 3 పట్టుకాఱులుజత.

ముచ్చె న త్రికము, తిగ

సీ తిగ ముచ్చె యనఁగను త్రికమునాఁ దగు ..
ఆం భా 2 203.

వి 1 నితంబపార్శ్వము.

సీ .. అలికటన ముచ్చ యనఁగ నితంబ
పార్శ్వవిధ దగు... ఆం భా. 2 1 8.

(పై ని ముద్రి పా ముచ్చె శ ర. (ము.జె.) త్రో ము.జె వ్రాఁతప్రాఁతప్రతుల. పా. ఆంధ్రశబ్దాకరమున మంచి యసికలదు.)

2 తి ము, ముడ్డిపూస

గీ . త్రికాభిధాన, మలరుఁ దిక మన ముచ్చ
నా వశికనయన .. ఆం. భా 2. 138.

ముచ్చెంగి వి మత్స్యవిశేషము.

సీ. కొండ దాసరికొయ్య కొఱ్ఱమీనులస ముచ్చెంగి
బేడిస జెల్ల చాఅమీను.. ఆది యగుమీలఁ బట్టు
వతఁడు... హంస. 4. 187.

ఉ .. పెన్, జెల్లయుఁ బక్కెపారయును
నీమను ముచ్చెంగి బొమ్మడాయముల్ ...
పరికాదిగఁ జేపలఁ బట్టి పెట్టుగన్ ...
ప్రబంధ. 185.

సీ కొరదయుఁ గడిసె పావర ముల్లు ముచ్చెంగి
కుంటముక్కు లొంపిఁ గ్రుచ్చుకొనిరి ..
వేం. పంచ. 1 294.

ముచ్చెట. వి (క. ముచ్చట త. ముచ్చట్టై.)
1. సల్లాపము

ఉ .... మగనిన్ జగనీలి పిసాళి జంత యు,
ముద్దియ సేవ సేయ దొకముచ్చట యాడదు
మూఁగఁబోలె ... పాండు. 3. 71.

సీ ... ముసగెస గుసగుస ముచ్చట యన,

సల్లాపసంజ్ఞలై యుల్లసిల్లుచునుండు ...
ఆం. భా. 1 117

ఉ. అవ్వలితిక్కమోమయి ప్రియంబున నొండులతోడ ముచ్చటల్, ద్రవ్వుచు నొక్క కోమలి పరాకున నుండఁగ ...
నైష 6. 113, ఉ. రా. 4. 48.

2. కోరిక

ఉ. గ్రుచ్చి కవుంగిలించికొనెఁ గూర్మియు భక్తియుఁ బొత్తుసేయఁగా, ముచ్చట వాయఁ గొంతవడి మూర్ధము మూర్కొని లోచనంబులం, బిచ్చిలి రాలు బాష్పజలబిందులు మౌళి నలంకరింపఁగన్ జై. భా 1 111

సీ కీలాలనదులలోఁ గేళిసల్పఁ దలంచు శాకినీ సమితిముచ్చటలు దీఱ ...
ఉదా 8 178.

గీ. ముచ్చటలు దెల్పు రతికేళి కెచ్చరించు, సన్న దెలిసి విలాసప్రసన్నవదన, యగుచు వర్తించు
శుక 1. 301.

3. ప్రేమము.

చం మొగము మొగంబు గూర్చి బలుముచ్చటఁ బతుపుటాంతరంబులన్, బిగియఁ గవుంగిలించి...
వసు 4. 9.

4 వృత్తాంతము.

కం వచ్చిన మునిపతితోఁ దన, ముచ్చట దనుజుండు దెల్పె. దశా. 1. 249.

మ. కినుకం బుట్టినయట్టి మౌనిహృదయక్లేశంబు శాంతంబుగా, మునిశిష్యప్రకరంబుతోడ గమనౌన్ముఖ్యంబునన్ ముచ్చటల్, తనియం జెప్పుచు వేల్పుపేటి నికటస్థానంబునం దుండఁగా, వనజాతాప్తునిమండలంబు దిగియెన్ వారాశిదిక్సీమకున్. భీమ. 2 23.

జ. ముచ్చటకాఁడు, ముచ్చటకాపు, ముచ్చటపడు, ముచ్చటలాడు, ముచ్చటించు

ముచ్చటకాఁడు. విశే. (ముచ్చట+కాఁడు) కోరిక కలవాఁడు వేం. పంచ 4. ఆ. (శ. ర)

ముచ్చటకాపు విశే ముచ్చట + కాపు) సల్లాపము లాడువాఁడు, ఇష్టగోష్ఠి సలుపువాఁడు.

ఉ అచ్చపులాతు లిద్దఱును నర్మిలిఁ బెంచియుఁ బల్కనేర్పియున్, ముచ్చటకాపుగాఁ దమ వినోదపునెచ్చెలిగా ననుం గడున్, మచ్చికఁ జూతురు ... ప్రభా. 4. 19

ముచ్చటపడు. అ క్రి. (ముచ్చట + పడు) మిక్కిలి అభిలషించు, తహతహపడు.

కం. విచ్చేయు మదితిగర్భము, చెచ్చెర వెలువడి మహాత్మ చిరకాలంబున్, విచ్చలవిడి తేకమరులు, ముచ్చటపడి యున్నవారు ముద మందిరవన్. భాగ. 8. 504.

ద్వి. ఇచ్చట నే నున్న నెల్ల పౌరులును, ముచ్చటపడి దినంబును వత్తు రనియు ...
రం. రా. అర. 145. పు. 3. పం.

ముచ్చటా(టలా)డు. అ. క్రి. (ముచ్చట+ఆడు) ముచ్చటించు. సల్లాపము చేయు.

ఉ. ...త, త్పాత్రింత లతాగృహంబున వయస్యయుఁ దానును ముచ్చటాడఁగన్ ... ప్రభా. 2. 62.

సీ నెఱిగొప్పు విరిదండ మెఱుఁగుపున్నాగంపు ముత్తెలకుచ్చుతో ముచ్చటాడ ...
ఇందు. 5. 173.

(ఇట మిశ్రిత మగు అనిభావము.)

సీ సఖి గోగుతోడ ముచ్చటలాడి సురపొన్న నవ్వితి విదియే గుణంబు దప్పె.
ఉ. రా 6. 38

సీ. ముసుకుచు వెలుగుతో ముచ్చటలాడుచు.
దశకు. 6, 157

ముచ్చటించు. అ. క్రి. (√ముచ్చట.) ముచ్చటలాడు.

ఉ. ...ఈ, యెబ్బెరికం బెఱింగి జను లీవల నావల ముచ్చటింపఁగన్ ..
భల్లా 2. (శ గ)

ముచ్చోట్లు(టులు). వి. బ. (మూఁడు+ చోట్లు) మూఁడు ప్రదేశములు.

గీ. చరణములు కేలు గడిగి ముచ్చెట్లు చఱచి,
పీఠముననుండి కాళ్లు దాఁ బృథివి మోపి, యర్థి
నాపోశనమును బ్రాణాహుతులును, గొని
గృహస్థుఁడు మౌని యై కుడువవలయు.
విజ్ఞా. ఆచా 67.

ముచ్చెముడుఁగు = ముచ్చముణుఁగు.

అ. క్రి. (ముడుఁగు + ముడుఁగు) 1 మిక్కిలి ముడుఁగు

గీ. ఇంక నేమి సేతు సేగతిఁ బోదు నా, కీడురంత
దురంత మెట్టు వాయు, ననుచు గంగ నీట
నవగాహనము చేసి, వెడలి వచ్చి ముచ్చముడిఁగి
యుండె. భోజరా. 4 165.

సీ. పలుకులు మైదీఁగఁ బోలయు నొక్కొక్కమాటు,
ముచ్చటి యప్పుడ ముచ్చముడుఁగు.
కు. సం 5 589

ఉ. పెంచిన బొమ్మరిండ్లఁ గదియించిన చూపుల
కోరికోరలన్, ముచ్చముడుఁగ నేయుచుఁ
జనుఁగవదుర్గముక్రింది సీమలన్.
చంద్రా 1. 63.

2. మిక్కిలి చేష్టలు తప్పియుండు

గీ. వెస నురంబు గాఁడి వీఁపున వెడలె న,య్యా
శుగంబు నెత్తు రంగమెల్లఁ, దొప్పఁదోఁగ
మూర్ఛ దొడరి రథంబుపై, ముచ్చముడిఁగి
పడియె మునివరుండు. హరి. ఉ. 8. 81.

గీ బిట్టువెసఁ దాఁకు చిచ్చఱపిడుగువోలె, నడలు
రతిఁ దాఁకుమెయి ముచ్చముడిఁగి పడఁగ...
కు. సం. 5 549

ముచ్చెముణుఁగు = ముచ్చముడుఁగు. అ. క్రి. (మణుఁగు + ముణుఁగు) మిక్కిలి ముడుఁగు

సీ మోహపతుమువారి మొగములపగిది నంభో
రుహవ్రాతంబు ముచ్చముణిఁగె ...
ప్రబోధ. 4. 49

కం. శీతోపచారముల నా,శాతోదరి ముచ్చముణిఁగి
సంతాపముదే, నాతతమిహికావర్ష. ప్రాతః
కాలికవిపన్నపద్మిని బోలెన్ ...
తపతి. 3 109.

ఉ. ఇచ్చట నుండిఁ గూడ దిఁక నేగుము శీవన
సాపలుకాడి మీ, యిచ్చకొలంది చేకుఱకు
హీనపువస్త్రపు లేల యన్న న,న్నచ్చికఁ గాంచి
ర మ్మనెడుమాత్రనె పైఁబడి మొత్తి త్రోచినన్,
ముచ్చముడింగి వచ్చి తినముద్దయు కంతయుఁ
జెప్పఁ జెప్పినన్
వెస్న 4 644, పాండు. 4 28.

ముచ్చవలము వి. (మూఁడు + చవలములు) మూఁడు చవలములు (శ. ర.).

ముచ్చోటులు = ముచ్చెట్లు. వి. బ. (మూఁడు + చోటులు) మూఁడు ప్రదేశములు, పాదములు హస్తములు ముఖములు.

కం కూటమిఁ బడి మోహనాతఁడు, పాటింపక చేసె
నేని ప్రస్థానం బా,కూటమిఁ బడియు డించక
ము,చ్చోటులు చఱవఁగ వలయు సద్ధర్మ
గతిన్ . విజ్ఞా ' 79.

ముచ్చాయలు. వి. బ. (మూఁడు + చాయలు) మూఁడురంగులు, త్రివర్ణములు

సీ వరదానములకునై వచ్చువాక్ప్రియకారి
ముచ్చాయ లెఱిఁగించు మొగము దెల్ప ...
కువల. 2. 42.

(కోరికెలకు సూచకము అగు రంగు అని భావము.)

ముచ్చి వి. (హిం. మోచీ) రంగులు వేయు వాఁడు, చిత్రకారుఁడు.

సీ. కౌసల్య మొదలైన గరితలు ముచ్చిపన్నందంపుఁ
బల్లకీల్ముందు నడువ ... దశా. 7 227.

ముచ్చిక వి. (ముందు + సిక. వృత్తియందు వర్ణవికారము) టెంకాయ, తాటికాయ మున్నగువాని తొడిమక్రిందిబిళ్ల. (శ. ర., వా. ముచిక.)

ముచ్చికకొడి. వి. (√ముచ్చిక) కార్యనిర్వహణ కాలము.

వ్యావ.) ఆ వివాహసంబంధము ముచ్చికకొడికి వచ్చి చెడిపోయినది.

ముచ్చిచ్చు. వి. (మూఁడు + చిచ్చులు) 1. గార్హపత్యము, ఆహవనీయము, దక్షిణాగ్నియను

యజ్ఞమందలి యగ్నిత్రయము.

ఉ. ఆతఁడుం, జిచ్చున నేయి వోసిన విశేషము దోఁపఁగ భీము నొంచి, ముచ్చిచ్చును నేర్చు నట్టులుగఁ జేసె .. భార భీష్మ 2 277.

గీ. తపసియిల్లాండ్రచెలువంబు దలఁచి తలఁచి, మున్న ముచ్చిచ్చును విరాళి గొన్నచోటు ... మనుచ 2 9.

2 ముక్కాఁక.

కం పచ్చవిలుకానియమ్ముల, ముచ్చిచ్చున వెచ్చి పొందె మోహాతురయై ... భాగ. 9. 47,

ముచ్చిరి = మ్రుచ్చిరి. విశే (√ముచ్చిరు) దుఃఖితురాలు, దుఃఖితుఁడు

రగడ. మోఁదు మోదుగుపువ్వు రెచ్చెను మున్న మున్నలకైక ముచ్చిరి, లేదులే దుండగము దీనికి లేమ లేమఉపాట వచ్చిరి ... వాల్మీ. 3. 114.

ముచ్చిరితనము. వి (√ముచ్చిరి.) దుఃఖము. ద్వి ... "ముచ్చిరితనము." ద్వి. భాగ 10. (శ. ర)

ముచ్చిరు = మ్రుచ్చిరు. అ. క్రి. (త ముచ్చెలి).
1. దుఃఖించు.

చం మునిజన మెల్ల దుర్దశల ముచ్చిరి యుండుటఁ జూచి యప్సరో, వనితలయార్తిఁ జూచి క్రతు వర్గము దైన్యముఁ జూచి నామనం, బనయముఁ దల్లడిల్లెడు . నిర్వ 4 29

సీ. పులకలు మైఁదీఁగఁ బొలయు నొక్కొక మాటు, ముచ్చిరి యప్పుడ ముచ్చముడుఁగు. కు. సం. 5. 589

కం. ముచ్చిరి యున్నది లోకము, నిచ్చలుఁ గంసాదిఖలులు నిర్దయు లేఁచన్, మచ్చిగఁ గావఁగ వలయును. విచ్చేయుము తల్లికడుపు వెడలి ముకుందా! భాగ 10 పూ. 101.

2 పరితపించు, ఉడుకు.

చం మును మనచేత భంగపడి ముచ్చిరి యుండుటఁ జేసి పాఁడునం, దనులును నెత్తివత్తురు ... భార ఉద్యో 4. 135.

చం. అవికయుఁ బట్టుపుట్టము చెఱంగు మఱుంగయి యున్కిఁ జేసి గౌరవపరిమాణముం దెలియ రామికి ముచ్చిరుచున్న యొక్క పల్లవునకుఁ జూపె నొక్కతె విలాసముతోఁ దనతోరపుం జనుం, గవపొడ వింత పొమ్మనినకై వడిఁ బానక హేమకుంభముల్ నైష 6. 131.

3 అసహనపడు.

గీ పాటిగాఁ గొన కాపద్మభవునినైన, నీరసము సేయువాఁడు వినీతుఁ డయ్యె, నొరుల లచ్చికి మ్రుచ్చిరి యుడుకువాఁడు, సర్వసముఁ డయ్యె విష్ణుప్రసాదమహిమ పాండు. 4 210.

జ ముచ్చిరి, ముచ్చిరితనము

ముచ్చిలి వి. పెడతలయందలి గుంత అవటువు. (శ ర.)

ముచ్చిలించు. స. క్రి. (√ముచ్చిలు) దొంగిలించు. (శ ర.)

ముచ్చిలిగుంట వి. ముచ్చిలి (శ. ర.).

ముచ్చిలిక. వి. (హిం. ముచల్కా) 1. వాది ప్రతివాదులు మధ్యస్థులకు మీరు తీర్పు చేసిన ప్రకార మొప్పుకొనియెద మని వ్రాసి యిచ్చెడి యొడంబడిక.

2. సేద్యము చేయువారు భూస్వాములకు వ్రాసి యిచ్చెడి యొడంబడిక ... (శ. ర., మి. బ్రౌ)

ముచ్చిలిపాటు. వి. కునికిపాటు (శ. ర).

ముచ్చిలు. స. క్రి. ముచ్చిలించు, దొంగిలించు (శ ర)

జ ముచ్చిలించు

ముచ్చివుక. వి. (మూఁడు + చివుకలు) ముద్దుగులము. (శ. ర ముచ్చివక. బ్రౌ.)

ముచ్చుట్లు వి (మూఁడు + చుట్టులు) మూఁడు చుట్టులు.

గీ. వచ్చి కోటచుట్టు ముచ్చట్టు వాఱంగ
దశకు. 6 192

సీ. ముచ్చట్టు ముడిచిన ముంజితోఁ గట్టిన,
చెలువంపు గోచిముం జెఱఁగు దూఁగ ...
హరి. ఉ 10 288

సీ. గ్రుచ్చి చేతుల మేను ముచ్చట్టు రాఁ జుట్టి,
దొమ్మిఁ యూర్పులతావి గుమ్మరించి ..
కవిక. 4 166, విక్ర 6 106,

ముచ్చు=మ్రుచ్చు. అ. క్రి. (క. ముచ్చ్) పోవు, నష్టమగు.

ఉ. చచ్చిన నేమి మూర్ఛ.. నేమి ప్రహార
వేదనన్, నొచ్చిన నేమి పండ్లు చెవి నోరు
కరాంగుళి నేత్రగోళముల్, ముచ్చిన నేమి
పట్టపతి మొక్కలి బంధనశాలలోనికిన్,
వచ్చిన నేమి భృత్యునకు వచ్చినయేలిక
యాజ్ఞపట్టునన్. శివరా. 4. 68.

స. క్రి. ముడుచుకొను, సంకోచపఱుచు.

కం. అని పలుక జళుకు మదిఁ దెవఁ, గొనఁగా
మే నెల్ల ముచ్చికొనుచుం బులి మెల్లనె
యవలికిఁ జని వెసఁ జెంగున నచ్చటిలతలు
ద్రెంచుకొనుచుం జనియెన్. శుక. 2. 261.

వి. దొంగ, చోరుఁడు.

చం. పనిచినఁ గాలకింకరులభంగి రయంబున నేఁగి
ముచ్చుఁ బట్టినక్రియఁ జుట్టుముట్టి చెనఁటీ!
చెడుకాలము వచ్చె నీకు ర, మ్మని వెసఁ బట్టి
తెచ్చిన, నరాధిపుఁ డాతనిఁ జూచి చెల్లురా,
కనికర మేది యీ ప్రభువు కాళులుఁ జేతులు
నిట్లు సేయుదే. భోజరా. 5 311.

ద్వి. అనవు దయ్యధికారి ..., అనియె వారికి
నిశ్చయంబుగా మీర, లచ్చులైనది ముచ్చు
లైనది తెలిసి, చెచ్చెఱ నన్నియుఁ జెప్పెద ...
ద్వి. పరమ. 4. 322 పా. ఆం. భా. 2. 291.

విశే. ఘాతుకము.

సీ. ... మీలముచ్చులు-ముచ్చు లేల విడుచు.
దశా 1. 137.

జ ముచ్చుపొద్దు

ముచ్చుప్రొద్దు. వి (ముచ్చు+ప్రొద్దు) దొంగలు తిరుగువేళ, నిశీథసమయము.

చం .. చేర్పన నేఁగితి మ్రుచ్చుప్రొద్దువన్ ...
దశకు. 5. 72.

ముచ్చె. వి. (సం. మోచకా హిం. మోజా) మీఁగాలు గుడిగాలు సైతము కప్పుకొని యుండెడు పాపోసు, పార్ష్ణిత్రము

సీ ప్రత్యక్షీకృతవియద్యక్షాఙ్గనాలుకాలిఁగసమితి ము
చ్చెలకాళ్లఁ జమరి చమరి. . ఆము 1 41.

చం. మణిముద్రికల్ వలపు గుత్తెడువీడ్యము
చంకపత్రము, ముచ్చెలున్ వెలయ
గుప్తగుణుం డనువైద్యుఁ డొప్పుగన్ ..
హంస 1. 222.

సీ ఇచ్చిన దీవెన లియ్యక యత్యాళతో నేఁగు
యాచకుం డైనవాని.

గీ గట్టిముచ్చెలతోఁ బట్టికొట్టి విఱుగఁ, గట్టి
వంపించ వలయును గాలుపురికి ...
వేణు. 89, ఆం. భా. 2 293

జ ముచ్చెవాఁడు, ముచ్చెవాటు.

ముచ్చెబంగారు. వి. కాకిబంగారు. (శ. ర. ముచ్చెబంగారము=ఇత్తడిలోని భేదము అని వ్రా.)

ముచ్చెవాఁడు వి (√ముచ్చె) చర్మకారుఁడు, మాదిగవాఁడు

సీ . చర్మకారాఖ్య వరగు గోదరి ముచ్చెవాఁ
డనంగ ... ఆం భా 2. 288.

ముచ్చెపాటు. వి. (ముచ్చె+వాటు) చెప్పుదెబ్బ.

సీ. పుక్కిటివిడె మీయఁ బోయి తిలోత్తమా
వనజలోచన ముచ్చెవాట్లు పడియె . .
కువల. 1. 89.

ముచ్చౌకము. న. మూఁడు + చౌకములు) పండ్రెండు.

కం ముచ్చౌకపురూపులుపూ, న్వెచ్చని జేజేయ
ను గునిసుగుం గని లోలా చౌకయుంతయు

నొదవని, మచ్చిక నవ్వాసిరాచమానికి పలికెన్.
అచ్చ. రా. కిష్కిం. 23

ముజుందారు. వి. (హిం ముజుమ్‌దార్) లెక్కలు పరిచూచువాఁడు.

(ముజుముదార. అని శ. ర.)

సీ. మునిషీ యొకఁడు చెప్పు మొవని బఖీ చెప్పుఁ,
దరువాత నాముజుందారుచెప్పు.. వేణు 16.

ముజ్జగము(లు). వి వి. (మూఁడు+జగములు) మూఁడులోకములు,

గీ. సాయకంబులు మూఁట ముజ్జగము గెలువ ...
నైష 3. 161.

మ. ... ప్రత్యక్షంబు గాకుండితే,ని శిఖజ్వాలలఁ
గ్రాఁగు ముజ్జగములున్ నిక్కంబు వాణీ
శ్వరా! ... ఉ. రా 2 175.

ఉ. అక్కట కల్ల గాదు నిజ మౌ జనవాక్యము
ముజ్జగంబులన్ .. దశా. 2. 332

ముటము = మూటము. వి. 1. ముద్దపిడుక (శ. ర.) (వ్యవ) ఔపాసనాగ్నిలో ముటాలు దాఁపవలయును.

2. జ. ఎంటచెఱకు, కట్టెలు (శ. ర.)

ముట్టఁబడు అ. క్రి. (ముట్టన్+పడు) ఉద్రేకించు

వ. .. ముట్టంబడినరోగంబునుంబోలెఁ గౌరవ
యాక .... కవిక. 4 113.

2. డయ్యు, బలహీనమగు.

కం. భుజవాక్సంస్తంభంబునఁ, బ్రజనితభయుఁ డగుచు
ముట్టఁబడి మదిఁ దలఁచెన్, గజరాజవరదుఁ
గరుడ,ధ్వజుఁ డప్పుడ యేఁగుదెంచె వ్యాసుని
కడకున్ . .. కాశీ. 7 108.

సీ. పాఱఁ జాలక ముట్టఁబడి జాడ దప్పంగ దొలఁగి
పెన్గొందులఁ దూఱఁబడియు ...
నిర్వ. 4 76.

3. సమీపించు

గీ. ముట్టఁబడి మేనఁ గంపంబు పుట్ట నొదిగి,
యుండువారుఁ గరంబున నుదర మప్పళించి
యమ్మరో రక్కెస యంచు నుల్ల, ములుకు
వారు నై పురజనంబులు దలంకి.
భార. విరా. 3 36.

ముట్టడము = ముట్టణము. వి (√ముట్టు. త ముట్టిడై) ముట్టడి, ఆవరణము, నిర్బంధము

ఉ. ఏనును నన్నయుం దడయ కిప్పురి వెల్వడి
పోయి యాజరా, సూనుఁడు దత్సహాయులను
జూడఁగ దక్షిణదిక్కుఁ బోవఁగాఁ, బూనెద
మేము లేకునికి పొల్పుగఁ గాంచి యతండు
సేనయుం, దానును గోటముట్టడముఁ దక్క
వెసం జనుదెంచు మాబడిన్. హరి ఉ. 24

ముట్టడువు. (ప్రాఁతప్రతిపా.)

(అగ్నిదేవుఁడు)

గీ. మొదలఁ గాశీపురమునకు ముట్టడముగ, సకల
గ్రహములఁ దనమూర్తి సంగ్రహించె ...
కాశీ. 5. 301.

ముట్టడి వి. (√ముట్టు త. ముట్టడి) ముట్టడించుట, కోట మొదలగువానిని జనులు, పదార్థములు బయటికిఁ బోకయుండ, బయటివి లోనికి రాకయుండ నిర్బంధించుట.

కం ముట్టడి మాన్పి విదర్భకుఁ, బట్టము గట్టితి
విదర్భపతిని ... విక్ర. 4 164.

సీ. పట్టనం బన రాదు కిట్టాయితంబుగా నట్టె
ముట్టడి చేసి చుట్ట విడియు ...
ఉ. రా. 3. 101.

ముట్టడివ్రేయు. స క్రి. (ముట్టడి + వ్రేయు) కోట లోనగుదానిని చుట్టుకొని నిర్బంధించు, ముట్టడించు

వ రఘువరుండును పట్టణంబు నెట్టన ముట్టడి
వ్రేయ నూహించి, విభీషణసుగ్రీవాంగద
జాంబవన్మరున్నందనానుజానుమతంబున ..
సీతా. వి. 3. 29.

ముట్టణము = ముట్టడము.

వ. ... పట్టణంబునకు ముట్టణంబు చేసి చుట్టును
విడిసిన ... భాగ. 10 పూ. 1529.

ముట్టనాడు స. క్రి (ముట్టన్+ఆడు) మర్మము నాటునట్లు పలుకు, నోనాడు

వ. గోత్రవధపాతకనివారణార్థం బశ్వమేధంబు సేయ సమకట్టి మమ్ము నెల్ల పినిగొలియలం జేసి తిందు నేఫలంబు గట్టుకొంటివని ముట్టనాడినం గ్రీడి యోడకుండుం డని వారి నూఱడించి జై. భా 7 175

ముట్టముడుఁగు అ. క్రి (ముడుఁగు+ముడుఁగు) పూర్తిగా తగ్గు, మిక్కిలి క్షీణించు.

ఆ చదువు చట్టుపడియె శాస్త్రంబు మన్నయ్యె, బుద్ధి పురువుమేసెఁ బుణ్య మడఁగె, నీతి మట్టువడియె నిర్మలజ్ఞానంబు, ముట్టముడిఁగె బోధ మూఁకఁబోయె భాగ 6 185

ముట్టముదలించే స. క్రి (ముదలించు+ముదలించు) తలచి తలచి యడుగు, గ్రుచ్చి గ్రుచ్చి యడుగు

ద్వి గతియును మఱియు నేడ్గడ నీవ యనఁగఁ, బ్రతినఁ జూపమి భక్తి పాడియే దేవ, యనుచుఁ బ్రార్థించుచు నడుగుల కెఱఁగు, చును ముట్టముదలించుచును గుణస్తుతులు, దనరి సేయుచు .... పండితా పురా 150 పా

ముట్టి. వి. (సం ముష్టిః) పిడికిలి (చూ ముట్టిపాటు)

ఇ. ముట్టిపాటు.

ముట్టించే స. క్రి. (√ముట్టు) 1 అంటించు, (దీపము) వెలిఁగించు.

కం. తనధర్మపత్నివలనను, మునుకొని తాఁ బుత్త్రి రూపమున నుదయించున్, విను దీపమందు ముట్టిం, చినదీపము రెండుగావె శిఖ యొకటయ్యున్. భాగ. 3. 454.

2. నిప్పు తగిల్చి మండించు.

వ. ... భేరీమృదంగతమ్మటప్రముఖ తూర్యంబులు గొట్టించి, శంఖకాహళంబులు పట్టించి వహ్నియంత్రంబులు ముట్టించి చంచదాఖేటకక్రీడాచుంచు లగునచ్చెంచు లందఱు నవ్వనంబును ఘూర్ణిల్లఁ జేసిన ఱందు 2. 60.

వ .. అగ్నియంత్రంబులు ముట్టించియు ... మనుచ. 4. 57.

ముట్టింపించే, స. క్రి (√ముట్టించే) ముట్టింపఁ జేయు, నిప్పుతగిల్చి మండఁ జేయించు

వ .. వాద్యంబులు చఱపించియు, నగ్నిత్రయంబులు ముట్టింపించియుఁ గోలాహలంబుగాఁ జోవువెట్టించిన .. చంద్రా. 2 84.

ముట్టికాళ్లవాడు వి. (√ముట్టు) ముట్టు మోఁకాళ్లు గలవాఁడు, పంజువు, ఒండొంటిని దాఁకు మోఁకాళ్లు గలవాడు (శ. ర.)

ముట్టి(ట్టు)కొను. స. క్రి. (ముట్టు + కొను స్వార్థమున త ముట్టికొళ్)

1 ముట్టడించు, ఆవరించు.

మ ఇదె గంధర్వులు వచ్చి ముట్టికొని రింకెట్లొకొ? ... భాం. విరా 3. 27.

గీ నకులు సహదేవుఁ గొని ధర్మనందనుండు, మొనసి కౌరవబలముల ముట్టికొనఁగఁ, దలఁచి తఱి వేచి వచ్చుట ధరణినాథ, సింగములఁ బట్టి వేఁటాడుభంగి గాదె. భార. ఉద్యో. 2. 175.

ఉ. అంగదనాథు బ్రమింగిన మృకావళి దన్వైన ముట్టికొన్న సర్వాంగములుం జలింప వెగడందుచు దిక్కులు సూచుచున్నసా, రంగియ పోలె .. భార. ద్రో 1. 17.

చం అరదము చుట్టుముట్టుకొని యాఁగి దశాస్యుని బిట్టదల్చి పై, కుఱికి తెమల్చి పట్టుకొని యుద్ధవిడిన్ దవతేరమీఁదికిన్, సురపతిఁ గొంచుఁ బోవుటలు సూచి ... ఉ రా 4 347

2. పట్టుకొను.

ఆ. వాసవాత్మజుండు వసుధేశనందను, ముట్టికొనిన నొకటి పుట్టెనేని, మనప్రయోజనంబు మఱి యేమి ... భార. విరా 4 261

3 అలముకొను.

కం వగ ముట్టికొనినఁ జిత్తము, వెగ డొందఁగ
మేను గలయ వెమ్మఁగ ధృతిపోఁ, తగల
నొకతీగయుంటికిఁ, దగి యుండెడు చంద్ర
కాంతతల్పము సేరెన్ ....
భార. విరా 2. 30

శా అన్నా లక్ష్మణ నిన్నుఁ బుణ్యనిధి నే నజ్ఞాని
నై పల్కితిన్, నన్నాపాపము వచ్చి ముట్టు
కొనియెన్ .. భా రా అర 1 111.

4 వ్యాపించు.

సీ. కమలాస్య ముద్దుమొగంబు లేమెఱుఁగుల
మొత్తంబుపరి చుట్టు ముట్టికొనఁగ ...
భార విరా 2 87

4 ఆక్రమించు

మ అని బృందారకవందిబృందము లమందానంద
ముం బొంది కీర్తనసేయం ద్రిదివంబు ముట్టి
కొన నుద్దామప్రతాపంబునన్, దనుజానీకము
చేరకుండ నడుమ న్వారింపఁగాఁ బూని చ,
య్యన నేఁగెన్ ఖగేంద్రపక్షపవనవ్యాధూత
దిక్భిత్తియై. నిర్వ. 3 6.

ఉ ... ఎల్లవాఁ, డుం దనవారిఁ దోకొని కడున్
రభసంబునఁ గూడి వార్తకున్, ముందటఁ
బోయి గోధనము ముట్టుకొన న్వలయున్
మహోగ్రతన్. భార విరా 3. 126

ముట్టిపాటు. వి. (√ముట్టి) పిడికిలిదెబ్బ.

కం. ఒకయే టొకపో టొకవే, టొకయా టొక
ముట్టిపాటు నొంద కతండు ..
కకు. 2. 104

ముట్టు. స. క్రి. (త. ముట్టు) 1. తాఁకు, స్పృశించు.

చం. ...న్ననుఁ గే,వలమున ముట్ట నెవ్వరికి వచ్చు
ననున్ గలఁగు న్వైనుంబడున్ ...
భార విరా. 2. 104.

కం. వనజాతుఁడు మున్నరిగిక, మునుపడఁగా
నతని నేనె ముట్టెద నంచున్, జని మును
ముట్టనివానిన్, మును ముట్టినవాఁడు నవ్వు
మొనసి నరేంద్రా. భాగ 10 పూ 459.

సీ రథములఁ గట్ట సారథులు ముట్టినమిన్ను
దన్నెడిరథవితానములును .. విక్ర. 4 78.

సీ, చెనకె నంటెను సోఁకెఁ జెనసె ముట్టె ననంగఁ
దాఁకె నంటంచని తనరుచుండు ...
అం. భా 3 132.

2. పట్టుకొను, గ్రహించు

సీ అద్దంబుపిడి ముట్ట వలయు పాణితలంబు
లత్తకం బిఱియించు లావుకలిమి ...
ఉ హరి. 1. 181.

ఉ. తుమ్మెద త్రిమ్మరీఁడు పయిఁ దోఁచు పిశం
గిమ పద్మినీనిశాం, కమ్మది తాఁ బరాగపటిఁ
గప్పి మధువ్రతిఁ జేరఁ బోవుచున్, నమ్మిక కంగ
జప్రహారణమ్ములు ముట్టెడుఁ జూడ నమ్మ
ప్రగ్లొమ్మలఁ జెందువారలు తగుల్వరి యాటలు
నేరకుందురే. వసు. 3 188.

3 తీసికొను, పరిగ్రహించు

సీ తరుణులార చివుళ్లు దడవినఁ గలకంఠరదంః తులకు
వట్టు దలఁచినారు, రాజాస్యలార మరందంబు
ముట్టినఁ జంచరీకంబులఁ జంపినారు.
వరాహ. 3. 95.

4. పొందు

ఆ. .. ఎట్టి తీఱములను ముట్టఁబడిన, వంత తెల్లఁ
బాయు నింతులఁ బ్రజలను, నొనరఁ జూడఁ
గనిన జనుల కెందు ... భార. ఆది 4. 84.

దండకము ... ఈశానవాణీశముఖ్యుల్ సువిఖ్యాత
మైనట్టి నీదివ్యచారిత్ర చారుప్రచారంబు
పారంబు ముట్ట న్నుతింపఁగలేరు....
కళా. 1 77.

5. (వీణ) మీటు, వాయించు

కం కుందనపుఁ గమ్మిఁ దిగిచిన, యందంబున జవ
రఁదనము నలరుందేనెల్, చిందినగతి మాధు
ర్యముఁ, బొందుపడన్ వీణెముట్టి పొలఁతుక
పాడెన్. కళా. 2. 32.

సీ. తనకంఠరవములు వినవచ్చునట్లుగాఁ బరి

వాదినులు ముట్టి పాడుచుండు ,
వి పు. 2. 214

6 ఉపయోగించు

సీ. మధుసేన సేయఁడు మాంసంబు ముట్టఁడు
నిద్రయొన్నఁడుఁ బోఁడు .
భా. రా సుం. 302

ఆ. నెలలు నాలుగింట నిష్క్రమణము చేసి,
యాఱు నెలలు చన్ను నన్నరసము, ముట్టునట్లు
చేసి మూఁడవయేఁట జౌలమ్ము నేయ
వలయు నెమ్మితోడ   శిక్షా. 1 17.

సీ. చిలుక ముట్టిన ఫలంబులు గోసికొని వచ్చి,
పరికించి యారగింపఁగఁ బెట్టు ..
శివరా ౨. ౬౫.

7 మార్కొను, ప్రతిఘటించు

ఉ. మువ్వురుఁ బూని వచ్చినను ముట్టెదఁ గర్ణుని
నేలఁ బెట్టెదన్ ...   భార కర్ణ. 3 262.

చం. అనిమొన ముట్టి శాత్రవచయంబులు దారుణ
దివ్యబాణముల్, ఘనముగ నేయఁగాఁ దనువు
గాఁడిన నొవ్వఁడు .   వి పు 2 34

8 క్రమ్ము, వ్యాపించు

మ. బలవద్వైరి నిదాఘమేఘుఁ డగునా పద్మాక్షు
మీఁదన్ సము, జ్జ్వలులై చైద్యుఁడు దంత
వక్త్రుఁడు జరాసంధుండు సాళ్వుండు పేరలుకం
దాఁకి రణంబు సేసిరి యవశ్యాయాంబుద
వ్రాతముల్, జలజాప్తుం గని బిట్టు ముట్టిన
గతిన్ సన్నద్ధులై యుద్ధతిన్   వి పు. 8 58.

గీ. అరుగుచుండువాఁ డొకచో దవానలంబు, గట్టె
దిరి కాననం బెల్ల ముట్టి మండ ...
భార. శాం. 3. 340.

9. కఱచు

చం. ఉరగము ముట్టెనా నరుల కుర్విని వెజ్జులు
ధర్మశీలురై, గరళము నెక్కుడింతురు ...
భర్తృ. 2. 54.

10 బాధించు.

ఉ. క్రూరపు భూతముల్ జనుల ఘోరవిధంబుల
ముట్టి యెప్పుడున్, మారణ మావరింపఁగ
సమస్తజనంబులు నాశమొందఁగా .
భా. అను 4 435

11 ఆవరించు, చుట్టుకొను

చం. మఱి పని లేదె వేఁడవు మాటికి నిక్కుచు నుండ
నోయి చే, తెలుఁగఁగఁ గూన దుర్జయ వక్త్ర
శిఖామణి పీఁడె వచ్చెనే, వెఱవను లేఁ పేలు
పుల వెంపరలాడుచు నాలికి పు మా, మొఱలు
తదీయధాటి నిను ముట్టుఁ జుమీ రిపులంబు
నిల్చివన్   వరాహ 3 54.

శా. నేమాఱు న్మలయానిలుం డడర యాపీఠన్
ప్రసూనాన్వితా, రామంబుల్ త్వర ముట్టి
యందలియలివ్రాతంబుఁ బోఁజోపి తా,
నామోదంబులు చూఱపట్టి ... విక్ర 1 68.

అ క్రి 1 కడముట్టు, పూర్ణమగు

క. శివదేవు ముట్టఁ గొల్వఁగ, నపసీళ్వఁ యతని
పేళ్ల యర్థ మెఱిఁగి సం, స్తవనాకృతిఁ గూర్చి
నాకైన విధాతకునైన నరది నామదిఁ జూడన్.
భార. అను 5 593.

శా. పట్టం గైదువు లేక విన్ననయి నానావార్గళు
ల్మాఁడుఁడా, యిట్టుం గాక నరేంద్ర బాధ
పడి మీ రిబ్బంగి దుఃఖింపఁగాఁ, గట్టాపో యిటు
మిన్నకుండుదునె శీఘ్రం బిష్టు భీమేశ్వరున్,
ముట్టం గొల్చెదఁ జక్రలాభమునకై ముగ్ధేందు
చూడామణిన్.   భీమ 6. 61.

ద్వి. అట్టిద కాని గుర్వంఘ్రియుగంబు, ముట్టఁగఁ
గొల్చినయట్టి భక్తాళి .
బస పు. 7 1011 పం.

2. మొదలంటు.

ఉ. .. గొడికాండ్రు దృపన్ వలకాలిపిల్ల ద్రేల్,
ముట్టఁగఁగొని మంత్రివరుముందటఁ బెట్టి
కృతప్రణాములై ...   జై. భా 8. 41.

3, సంభవించు, కలుగు.

కం. అట్టియెడ మాద్రి పిదపటి, పట్టి కురునృపాలు

రెండుపదులమ్ములు దా, బెట్టుగ నేసిన వేదన,
ముట్టుడుఁ జేడ్పడియె నతఁడు మొనయును
దలఁకెన్ భా. కర్ణ 2 378

గీ. ఎంతవేసవి ముట్టిన నెండఁ గమరు, వను
వసంతుఁడు దగుసహాయంబు గాఁగ ...
కు. సం. 4. 481.

కం. నావుఁడు ముట్టినజగడం, బీవేళనె తీర్చవేని
యేండ్లున్ బూండ్లున్, నీవేమి తీర్చె దనుటయు,
నావెలఁదుకఁ జూచి పలికె నాగ్రహ మెసఁగన్.
జై. భా 6 68

4 అంటు, వ్యాపించు

సీ. మునిశాపదోషంబు ముట్టి యుండుటఁ జేసి,
దానధర్మములు భూస్థలిఁ దొరంగె.
వి. పు 1. 149.

5. నాటు, గట్టిగా హత్తు

ఉ. మ్రొక్కి, నఁ గౌఁగిలించి మది ముట్టిన
మోహము ద్రెంప లేక లోఁ బొక్కుచు
భా. రా. అయో. 89.

శా. పాదన్యాసములన్ ధరిత్రి పరికంపం బొంద
నత్యూర్జతన, మ్మోదంబున్ భయభక్తులు న్మన
మునన్ ముట్టఁగ శైలేంద్రుఁడు
హ. 4 53.

6. చెడ, ప్రాప్తమగు.

(వ్యవ) నాకు మీరు పంపించిన సొమ్ము ముట్టినది.

వి 1. సాధనము, ఉపకరణము

అ. వాహనములు వానివానిముట్టులు నొక్క,
పంకగా నొనర్చి వలసినపుడ. కట్టి వెడలి ...
భార. మౌ. 133.

సీ. దామెనలును వల్లెత్రాళ్లును దలుగులు గవ్వము
గ్రొడవలి కత్తి సూఁడు ...

గీ. గొడుపు వాదోళ్లు మొదలుగాఁ జెడక యుండ,
పలయు ముట్లెల్లఁ దెమ్ము ...
హరి. పూ. 6. 21.

ద్వి. కమ్మరంపుముట్లెల్లఁ గర మర్థిఁ గొనుచు ...
బస. పు. 5. 353 పం.

సీ. తడవి గ్లోకప్పను విడుపనిచేతుః గోమును
చూపెడునట్టి ముట్టు గనెనె
వాల్మీ. 2 121.

(గోముమూపెడునట్టిముట్టు = జపముచేసికొను
పనిముట్టగు గోముఖము)

2. పదార్థము

కం. పారావతములు శుకములు, శారికలును బుష్ప
ఋతలు జనవర పసిడిం, దారమున నైన
ముట్టులు, నారయ గృహమంగళంబు లాద
ర్శములున్ భార. అను 4. 118

3 ఎగుమతి.

గీ. తురగమునకుఁ బణము పురుషున కరపణ.
మూఁడుదానికైన నందు సగము, ద్రేఁగు ముట్టు
నదు ద్రేఁగువిడుపునను, నోడకూలి గొనుట
యుచిత మండ్రు విజ్ఞా 2 66

4. ఆఁడుదాని రజస్సు, ఆర్తవము.

సీ. ... ముట్టిన నార్తవం బొప్పుచుండు ...
ఆం. భా. 2. 108.

5 (ఆఁడుదాని) రజస్సు వర్తిలు సమయము.

గీ. ముట్టునను భార్యఁ గవయుట మూత్రమును
బురీషమును నీరు విడుపు విద్వేషయుక్తి
యోషిదుపజీవనము మృణాలోత్కరంబు,
ద్రుంచ్చిలుటఁ బోలు కల్మషము లెతలంప.
భార. అను 3. 257.

6 తాఁకుఁడు

వ. మీరు కోర్తుఁ సేయుం డేను వెస ముట్టునఁ
దాఁకి ధర్మనందనాదులను సమయించెద ..
భా. శల్య 1 367.

7 విధము, పద్ధతి

శా. ఎట్టెట్టో శివుఁ గల్చె నాఁటి వికట మీయా తవి
త్త నగ్గలంగా, నట్టు ల్మెచ్చక యున్న వే తపము
నేయం జొచ్చె మున్నాతఁడే, ముట్టుం బోలిన
వాఁడుగాఁ దలఁచి తా మోహించె దేశం
బులోఁ, బుట్టం బట్టులు మాలెనే నగజ యా

భూతేశ్వరంగ బల్వఁగాన్ కు. సం. 7. 351.

ఉత్తరము ముట్టినతూర్పు = ఈశాన్య దిక్కు

సీ. .. ఏకాకి యై పోయె నచటికి ననతిదూర మై
యుత్తరము ముట్టినట్టి తూర్పున నొక్క మడు
వున్న దానిలో నడఁగి యుండు, వాఁడుగా..
భా. శల్య. 2 [illegible].

పాదముముట్టు = తుదముట్టు, కొనసాఁగు.

ఉ. ...తాను జేపట్టిన నిర్జరేంద్రుడసి పాదము
ముట్టుఁ జాత్మ నుబ్బుచున్ ..
పరమ 1 120.

పోరుముట్టు = యుద్ధముచేయు.

గీ. పోరుముట్టినచాయఁ బేరువెట్టినచాయఁ గర
హేతి వరభూతి గడలుకొల్పె
రా. పి. 6 12.

మొదలు ముట్టఁగఁ బోవు = సంపూర్ణముగాఁ జెడు

ద్వి. చదువును సంధ్యయు జపమును వేల్మి,
మొదలు ముట్టఁగఁ బోయి మోట నై బడలి..
ద్వి. హరిశ్చ. ఉ. 1252 పం.

జ. ముట్టఁబడు, ముట్టడము, ముట్టడి, ముట్టడివేయు, ముట్టణము, ముట్టవాడు, ముట్టించు, ముట్టింపించు, ముట్టికాళ్లవాఁడు, ముట్టికొను, ముట్టుకొల్పు, ముట్టుకోలు, ముట్టుకోలుగొను, ముట్టుకోలుపఱచు, ముట్టుకోల్పట్టు, ముట్టుత, ముట్టునీళ్లు, ముట్టుపడు, ముట్టుపాటు

ముట్టుకొ(లుపు)ల్పు. వి. (ముట్టు + కొలుపు.) హింసనము, బాధించుట

చం. కుముదవనంబుకోరక చకోరికపండుగ భోగి
భాగధేయము ననవిల్తుకాఁక కడియాలము
చీకటి ముట్టుకొల్పు పున్నమ కొకవన్నె
చేకుఱ నొనర్చిన యొప్పులకుప్ప యామినీ,
రమణుఁడు దోఁచె నొయ్యనఁ గరంబులు
చాఁచి దిశాముఖంబులన్ ...
రామా. 6. 124.

ముట్టుకోలు. వి. (ముట్టు + కోలు) ముట్టడింపు, ముట్టడి. (చూ. ముట్టుకోలుగొను.)

ముట్టుకో(ల్గొ)లుగొను. స. క్రి. (ముట్టు + కోలు + కొను) 1. చూఱగొను

ద్వి. ..ఱ్ఱదామముల, యొఱపు సెల్లిన మాడు
[illegible] పాదములు, [illegible] కాళియ [illegible]
ముట్టుకోలు, గొన్న [illegible]
తే[illegible]లు ద్వి. పర. 1. 16 పా

2. ముట్టడించు

ఉ. పల్లవజాలు[illegible]న్ నగరివాకిటికిన్ వెడలఁగ
ద్రొబ్బుఁడీ, గొల్లల ముట్టుకోలొనుఁడు
క్రూరుని నందుని గట్టుఁడు ..
భాగ. 10 పూ. 19[illegible].

చం. క్రమముగ రాణివాసమున ద్రోహ మొనర్చిన
వాని కాక్ష తద్వనము ముట్టుకొన్నని
శిక్షాపరుఁ గాళ్లను జేతులు నృహా, టవిఁ
దరిమింపఁ జెల్లను. సారంగ 1. 168

ముట్టుకోలుపఱచు. స. క్రి. (√ముట్టుకోలు) ముట్టడించు, ఆవరించు.

సీ. .. రారాజు నొక్కరునిఁ జాఁడు, తనయులు
తమవారుఁ దారును జెక్కుఁడ్రు గూడిచుట్టును
ముట్టుకోలు పఱచి(ర) ...
భార. [illegible] 1 27.

(శ ర పా కూడి చుట్టును ముట్టి గుల్లపఱచిరి. ముద్రి పా)

ముట్టుకో(లుప)ల్పట్టు. స. క్రి. (√ముట్టుకోలు) ముట్టుకోలుగొను, ముట్టడించు.

ఉ. గట్టిగ నాతనిన్ విఱిచి కట్టిరి తన్నిలయంబు
ముట్టుకోల్పట్టిరి చుట్టుపట్లఁ బదిలంబుగఁ
గావలి వెట్టిరి ... సారంగ. 1. 168.

వ. ... హట్టంబులు ముట్టుకోలుపట్టి ...
రామ. 6. 248.

ముట్టుత. వి. (√ముట్టు) రజస్వల.

సీ. ... ముట్టుత యనఁగ నుదక్యయై తనరు ...
ఆం. భా. 2 110.

ముట్టునీళ్లు వి. బ. (ముట్టు+నీళ్లు) బహిష్ఠయైన యాఁడుది నాల్గవనాఁడు చేయుస్నానము, ఋతు

స్నానము. (శ. ర., వా)

ముట్టుపడు. అ. క్రి. (√ముట్టు) క్షోభముగలుగు, కలఁతపట్టు.

చూ. ముట్టుపాటు

ముట్టుపాటు వి. (ముట్టు+పాటు) 1 క్షోభము, కలఁత.

గీ. తలఁకు పుట్టెఁ గొంకు కొలఁదికి మీఱె వె,
న్నాటు దోఁచె ముట్టుపాటు దొడరె ...
భార. విరా. 2. 106

2 తాకుడు స్పర్శము

ద్వి పఱతెంచుచో ముట్టుపాటైన నొకని, నరి
మురిఁ జంపి మాచయ్య యున్నెడను ...
బస. పు. 4. 26 పం.

3. ముట్టడింపు.

సీ మిగులంగ ముట్టుపాటగుటఁజేసి కలంక,
నెఱిఁగి యెఱిఁగింప నెఱుఁగ కిట్లు ...
శశా. 8. 157.

ముట్టె(ట్టియ) వి. 1. పశ్వాదులమూతి.

సీ నట్టులనైనను వలువైనవెంపున, ముట్టె
యంటఁగఁ బట్టి కట్టి విడువ ...
భార. విరా. 1. 101.

సీ .. మోరచా ముట్టె నా వెలయును ముఖ
విశేషములు . ..   ఆం. భా. 2. 142.

2 పందిముక్కు, పోత్రము.

సీ. ఎగుచుకూఁతలు ముట్టె యెత్తి బిట్టాలించి
గమికిఁ గన్నాకయి గాలి యంయు ....
మనుచ. 4. 42.

ఉ. ముట్టియ నింద్రకీలతట మూలమహీ ప్రభవంబు
లైనపె, న్పుట్టలు గ్రుచ్చి వైచుచును భూరుహా
షండము చాపకట్టుగా, మట్టుచు ఘర్ఘరధ్వనుల
మాటికి మాటికి దిక్పుటంబులన్, ఘట్టన
చేయుచు స్వేదఁద కన్నుల నిప్పులు వెళ్ల
గ్ర యుచున్.   హరిం. 7. 44.

ముట్టియతోడి జీవములు = ముట్టె జీవనాధారముగాఁ గల ప్రాణులు; వరాహములు.

ఉ పుట్టుగు చెట్లకు న్మొలవఁ బోసినవిత్తులు శాంతి
ముస్తకున్, ముట్టియతోడి జీవముల... . కోరిక
లెవ్వరి నొంప కుండునే?   కవిక. 5. 120.

జ. ముట్టెకోడి, ముట్టెచేఁప, ముట్టెమొకము. ముట్టెమోపు

ముట్టెకోడి వి (√ముట్టె) పక్షివిశేషము.

సీ . డాబ ముట్టెకోడియు జోద పొన్నంగి·
కల్లేడు బొల్లికోడి   హంస 3. 12

ముట్టెచేఁప వి (√ముట్టె) మత్స్యవిశేషము (శ ర)

ముట్టెమొకము వి (√ముట్టె) పంది, పోత్రి.

ముట్టెమోపు వి (√ముట్టె) కార్యనిర్వాహక సమయము

(వాఁడు ఇన్ని దివములు కానిమ్మని ముట్టెమోపున నాచేత కాదన్నాఁడు.) (శ ర)

మురా వి (హిం. మురా.) 1 గ్రామ సమూహము

ఉదా. పోలవరము మురా

2 జనసమూహము. (శ. ర.)

ముడాసము = ముడాసు

ద్వి. వాలారుచంద్రిక వన్నియచుంగు, డాలు
వాటిల్లు ముడాసంబుఁ జుట్టి, తరుణారు
ణోద్దామ ధామసంతతులఁ, బురణించు కెంపుల
ప్రోగులు వెట్టి
అ మ. క. 5. 259 పా 15 పం

ముడాసు = ముడాసము వి (హిం ముడాసా. క. ముణ్డాసు) ఉష్ణీషము, తలపాగ

సీ మెలిపెట్టి చుట్టిన తెలిపరంగి ముడాసు . .

గీ. . . బెడఁగు సూప . అరుగుదెంచె, దాయణా
కారుఁడైన యుద్దారుఁ డొకఁడు . .
శుక 2 426.

ద్వి. పరదేశముగ నెట్లపగిది దిండుగను, బెల్లు
చుట్టిన పెద పెద ముడాసులును .
ద్వి పరమ 6. 407 పా.

ముడి¹ వి. (క. త ముడి) 1. మూట.

వ. .. నానావిధంబులగు నక్షతంబుల ముడి కట్టం
బున నిడికొని ... భాం వీరా 1 134

ఉ మాకు మ్రాఁ మందలలోనఁ గట్టికొన మంచి
పటంబులు లేవు నీముడిన్, సుందర ధౌత చేల
ములు శోభిలుచున్నవి తెమ్ము ..
భాగ 10 పూ 1255.

ద్వి పన్నుగాఁ దనచేతిపసిబిడ్డతొడవు, లన్నియు
ముడి గట్టి గట్టి యందివచ్చునంత
ద్వి. హరిశ్చ ఉ 280 పం.

2. గ్రంథి, దారములోనగువానిముడి.

ఉ . ఈ, రెండపకీర్తులం దల ధరించిన వాఁడు
ప్రదానశీలుఁ డా,తం డిరుపాయగా ముడిచిఁ
దార్చినవెంద్రుక లన్నిమషంబునన్ ..
నైష. 1 51

సీ వాలాగ్రముల ముళ్లు వైచి లంకెలుగ శార్దూల
పోతకముఁ దోలి తెచ్చి ...
పి శకుం. 4. 69.

కం. విడువనితగు లిరువుర కి,వ్వడువున ననుకరణి
నుభయవస్త్రాంచలముల్, విడిదేలు నతతలతో,
ముడిఁబెట్టిరి పంచశరుఁడు ముడి వెట్టఁగన్.
వేం. పంచ. 4. 335, అము. 2. 30.

3. కోపాదులచేఁ గలుగుకనుబొమలమెలి.

సీ కనుబొమల్ ముడి నొందుకంటె ముదుగఁ
గరంబున నున్నచాపంబు గొనయ మెనయ ...
ఉ రా 4. 62.

4. ముడివడె వ్రాయు కొన్నిహల్లుల మాఱు
రూపము.

ఉదా : మాముడి. నాముడి మొ

సీ. పట్టె వట్రువయును బరిపుష్టితలకట్టు గుడి సున్న
కియ్యము సుడియు ముడియు ....
పా. డు. 1 71.

5 (ఎద్దు) మూపురము
చూ. ముడిగిబ్బ.)

6 చెట్టులోనగువాని బుడిపి 'శ :)

7. సంధి, పొందు
చూ. ముడికాఁడు)

ముడిదిన్నసక్క = చివరవఱకు విడువక బాధించు
వాఁడు

ద్వి. గడుసు తుంటరి జోగి గ్రక్కునముడుసు, ముడి
దిన్నసక్క ముమ్మోటు పిసాళి ...
ద్వి హరిశ్చ ఉ 650 పం.

మూఁడుముళ్లుపడుట = వివాహమగుట.

సీ ఒక్కకన్నియకును ముక్కు వెల్లను బెట్టి వడి
మూఁడుముళ్లును బడకమున్నె, యంతకాలంపు
మున కరిగినవాతనితమ్ముని వక్కన్యఁ ఫు
దోఁప వరియింప నీఁదగు . . వి°

జ. ముడికాఁడు, ముడికాళ్లవాఁడు, ముడిగొను,
ముడిగొల్పు, ముడిపాటు, ముడిబొమ్మ, ముడి
పడు, ముడివిడు ముడివిడుపు, ముడివెట్టు,
ముళ్లపేరు, ముళ్లమారి, ముళ్లువేయు.

ముడి². వి. (క. ముడి.) కిరీటము.

సీ శృంగారరాజ్యలక్ష్మికి ముడి గలసినగతి హంస
తిలకంబు కబరిఁ బూన్చి ...
కు సం 9. 212

ముడి³ విశే (క. ముడి) 1 ముడిసినది. ముస
లిది

కం తొడవులు చివికినయెమ్ములు, గుడిముట్టు
కపాల మిల్లు గుడి ముడియొద్దె,క్కుడు గట్టు
వలువ దోలగు, బడరునకై నవయ నేమి
ప్రలయము వచ్చెన్. కు సం 7 870

సీ పెళపెళ విదళించి బెబ్బులిముడితోలు వన్నె
దుప్పటి వల్లెవాటు వైచి . . పాండ్వ. 4. 126.

2. వికసింపనిది

సీ. అడిగినపైఁడి యీముడిపువ్వుల కొసంగ నగు

నని వేనగు మొగ మెఱఁగి

రా. వి. 1. 57

ఉ. ఈవిరివంద కొప్పి మణి యిచ్చిన నీ విది యేమి యిచ్చినం. బోవు గదా బళీ తెలిసెఁ బో వెలి దంఁడకు నేను నాఁట నా, పూవుల పూవుఁబోఁడి ముడిపూవులదండలదానిఁ జేర రా, దా వెల యాలినా యనుచు దద్వట లీలకుఁ బుష్పలావి యున్, కకు 1 156

చం. ముడివిరు, లద్దముల్ సురటులుం దెలిదంతపు సువ్వెనల్ ముదం, బడర ధరించి యూడిగపు టబ్బురపున్ వలిగుబ్బెతల్ తగన్ .

కువల 5. 137

3. పొట్టుపోనిది.

ఉదా ముడిసెలు, ముడిజొన్నలు మొ.

4 అసంస్కృతము

ఉదా. ముడిసరకులు ముడిబియ్యము.

5. అంచు, కమ్ములులేనిది

ఉదా. ముడిబట్ట, ముడిగుడ్డ మొ (శ. ర.)

జ. ముడిగిబ్బ, ముడిబట్ట

ముడి^{4}. వి. సేన

సీ. పొడుపుప్రొద్దులు రాజుదడ మొర యనఁ బావమొగములు రాకాసిముడులఁ దోఁచె

కకు. 5 172.

ముడి^{5} ముడ్డి. వి గుదము.

ద్వి. వెడమతులైన యావిప్రులఁ జూడ, వడి ముడిగాఁ జొచ్చి వాత వెళ్లుదురు ...

ద్వి. హరిశ్చ. ఉ 434 పం.

ముడికాఁడు. వి. (ముడి^{1} + కాఁడు) ముడియ విడుపు, దొంగ.

కం. వలదుముడికాఁడ రాముని కలికిందిగ నాడి చనుము కాకుండినన, బ్బలుమగనితూపుటగ్గిం, దొలివేలుపువంగడంబు ద్రుంగెడుఁ జుమ్మీ.

అచ్చ రా. అర. 71.

విశ. సంఘాత, దూత.

చ.. . రేవు గుబ్బలై, తులుకక పోవు దళముకొన్న నునుంజమఁబూప లంద్రు ద్రుప్పె, మలముడికాంద్రు పండిపడు మావిడితోఁపుల గాపు గూఁతులన్ .. కకు. 1. 180.

గీ అనుడు వంజుడు దిండిరాయండువాని, కిట్టులని పల్కి పిన రోరి, చెట్టువట్టు, మెకపు ముడికాఁడు రాముని మేటితనము, సెప్పెదవు వేనవేలు నాచెంత నిలిచి. అచ్చ రా. యు 117.

ముడికాళ్లవాఁడు. విశ. (√ముడి^{1}) ముట్టికాళ్లవాఁడు, సంజ్ఞువు

సి .. ముడికాళ్లవాఁడన సంజ్ఞుండు మీఱుచునుండును .. ఆం. భా 2 122.

ముడికొక్కు వి ఒకానొకపురుగు, క్రిమివిశేషము (శ ర.)

ముడిఁగించు స క్రి. (√ముడుఁగు) ముడుఁగఁజేయు.

వ. . నీడోద్భవంబును .. చేయాక యాఁకలు ముడిఁగించుకొని యాఅంబైన యొక్క లతాగేహంబు దూఱె ... నైష 2. 46.

ముడిగిబ్బ. వి (ముడి^{3} + గిబ్బ) ముసలియెద్దు. (ఆఁబోతు అని శ. ర)

ద్వి ఎక్కుడు ముడిగిబ్బ యెమ్ములు బొమ్మ, కక్కురం బగుతోలు కట్టెడువలువ ..

ద్వి. భాగ. 4 స్కం. (శ ర)

ముడిగొను. స. క్రి. (√ముడి^{1}) 1. ముడివేయు, బంధించు

కం. మెడమన్ననలఁచి యలకలు, ముడిగొనినిజ పాణిపద్మములు గరగరగాఁ, గడుగుకొని తనకు మఱఁదలు, విడెమొసఁగుచుఁ బసిమి పసిఁడి వీవన వీవన్, పాండు. 3. 31.

ద్వి ముడిగొన్న సంసారమోహాబంధములు, విడఁదన్ని సుజ్ఞాని వెడలినమాడ్కి ...

రం. రా, కిష్కిం. 256 పా 8 పం

2. అలముకొను.

ద్వి. ముడిగొన్నవగలతో మొదలంటఁ ద్రవ్వి, పడి

యున్నలతఁబోలెఁ బడి మూర్ఛపోయె
రం. రా. అయో. 96 పు. [illegible] పం.

అ. క్రి. 1 పెనఁగొను, ముడిపడు

ద్వి. దశకంఠ నిన్ను నన్నుఁ దక్కినవారిఁ, ముడి
గొన సంసార మోహపాశముల, బడి నాటఁ
గట్టినవాఁడె యాఘనుఁడు ...
రం. రా. ఉ. [illegible] పు. [illegible] పం.

గీ. బండిగురివెందతీఁగెచప్పరము లెనసి, ముడి
గొనినద్రాక్షపందిళ్ల నడుమ .. వసు 2 [illegible]

చం. [illegible] బొమల్, ముడిగొనఁ [illegible]డు గిటుచు
సముద్ధతిచేఁ జెయి వోఁక మీటుచున్ .
[illegible]

ముడిగొల్పు(లుపు) స. క్రి. [illegible]ను ముడివేయు

చం. కనుఁగవకెంపుకొప్పువిడఁగా ముడిగొల్పెడు
పొందు మీఁదిజం, కెవనెఱిచూపు నెవ్వపు నగిం
చనినవ్వు బయల్ గుఱించి ప్రల్కుము గఁదేఱు
మేనుగనుఁగొన్నను జక్కొరబొమ్మ యొక్క
చక్కనిమగవానికి న్వలచెఁ గావలయుం
గలయం దలంపఁగన్. కువల 3 86

సీ. మఱుఁగునా నవ్వుల మరల వీడిన నీవి ముడి
గొల్పి పయ్యెద యిడినసొబగు ..
కవిరా. 5 231.

ముడిచె వి. సాంక్రామికరోగము (శ. ర.).

ముడిపా(వా)టు. వి. (ముడి¹ + పాటు) ముడి పడుట
ద్వి. ముఱముఱమని బొమ ల్ముడిపాటు గదుర.
ద్వి. హరిశ్చ. పూ. 1149 పం.

ముడిబట్ట వి. (ముడి³ + బట్ట) అంచులు లేని వస్త్రము (శ. ర., బ్రౌ.).

ముడిబొమ్మ(మ). వి. (ముడి¹ + బొమ్మ) ముడి వడ్డకనుబొమ.

సీ. పల్లవింపిఱితల ఫాలంబు ముడియును, ముడి
బొమ్మలును జిప్పిముక్కుదొప్ప, చెవులు ...
హరిశ్చ. 4. 168.

చ. చలమొ మిటారిచూపొ వెఱజాకెనయో ముడి
బొమ్మొ తక్కరిచె, య్యవ్వలు గలవో తలం
[illegible]తియున్ [illegible]తియే వెత [illegible]క కామినీ.
[illegible]. 7 [illegible]4

ద్వి. బొడ్డికన్నులు ముడిబొమలు ప్రేల్ జడలు ..
పండితా. దీక్షా 40 [illegible]

ముడియ వి. (ముడియు + అ ముడుపు)

1 మూట

గీ. వెండియును మేఘనాదుండు బెండుమోకు.
మెడకుఁ గాళ్లకుఁ దగిలించి ముడియ గట్టి
కీపిచక్షుణు నష్టీరుఁ దేఁమీఁద, బెట్టుకొని వచ్చి
తనప్రమోదుఁ బెట్టుటయును రామా 6 [illegible]

2 ఒకవిధ మగుమూట

ద్వి. మునికొని మూటలు ముడియలు పీఁపు. నను
గట్టుకొంచుఁ దల ల్ముడికొంచు ..
పండితా. పర్వ. 3 [illegible]

ముడియవేయు = ముడియవైచు

సీ. మౌనముద్రయె కాని మాటాడువేడుక కడు
వని ముఖకాంతి ముడియవేయ ..
కవి. 2. 212

ముడియ = పందెము (శ. ర.)

ముడియవైచు పదియేనివిషయము నిరూపించి, దానిని స్థిరీకరించుటకై వస్త్రమును ముడివేసి ప్రమాణము చేయు.

గీ. కాపు విచ్చివిచ్చికప్పంగమఱచి చే, బొడిచి
పట్టుకొనుమఁ బోలఁతి వచ్చె, నెల్ల సమయ
ములకు నీకుండు చేల్పని, ముడియవైవ వచ్చి
పడుపుపోలె కు. సం. 8 64

'ముడియవేయవచ్చు', వ్రాఁతప్రతిపా.

సీ. ముడియవైవఁగ వచ్చు మొన దారసించిన.
శూరత్వమున వెన్ను చూపఁ డనుచు ....
పాండు 1. 63.

ఉ. సాదరుతాపకారుచిధనంబు హరించినకన్న

గాఁడు వీఁడే దివసాహ్వయుం డగుకడింది
మలిమ్లుచుఁ డంచుఁ జళ్ళిమా, శాదయితుండు
చూడఁ గడసాలివవారుణచేలమున్ వియ, ద్వాది
కడంకతో ముడియవైచె ననన్ రవి గ్రుంకె
నెంతయున్ విక్ర 3. 22.

జ ముడియకట్టు, ముడియవిడుపు.

ముడియకట్టు వి. (ముడియ+కట్టు) ఒక విధమగు మూట

గీ. ముడియకట్టులక్రియఁ గట్టువైచినవారు ...
దశకు 3. 16

చం .. కై, ఘటిలినడేగలున్ ముడియకట్టులఁ
గట్టువ లేద్భుతట్టువల్ చిటిలినగంద మొప్పఁ
గయిజీతపురాజులు వచ్చి రంతటన్ ...
రా వి 2. 52.

ముడియవిడుపు = ముడివిడుపు వి. (ముడియ+ విడుపు) దొంగ.

సీ. సుంకరి జూదరి జూటు నచారి మునిముచ్చుఁ
జలపాది ముడియవిడుపు ...

గీ చేర వలపదు మటి పొందు సేయఁ దగదు
నీతి 9.

సీ. ... ముచ్చెత్తు బడికాఁడు ముడియవిడుపు
ఆం సం మాన 11.

ముడివడు • క్రి (ముడి^{1}+పడు) 1. బద్ధమగు, ముడి గలది యగు.

సీ. మోహపాశంబున ముడివడ్డకతమునఁ దిరుగుదు
రెప్పుడు దెలివి మాలి ... వరాహ. 9 124.

మ. బొమ లల్కన్ ముడివడ్డ రౌద్రరస
ముప్పొంగం దవర్పన్ భుజాగ్రము లిం దెవ్వ డు
నాకు మా అనుచు .. భార. ఉద్యో. 2 188.

గీ. అనుచుఁ గటమర లదరంగ నౌడుగఱచి,
బొమలు ముడివడ లోచనాంతములు జేగు,
రింపఁ గోపంబు చెమట వర్షింప ..
వరాహ. 10 65.

గీ. వ్రేలుపెదవులు దీర్ఘకరాళ జిహ్వ, కయును
ముడివడ్డ బొమలును గలుగువాని ...
భాగ 10 ఉ. 939

2. సంధిల్లు

చం కొడుకులవేణునాదములు గొబ్బున వీనులకుం
బ్రియంబులై, ముడివడ లేచి యెత్తికొని
మూర్కొని తల్లులు కౌఁగిలించుచున్, జడి
గొనఁ జేఁపు వచ్చి తమ చన్నులయందు సుధా
సమంబులై, వెడలెడిపాలు ...
భాగ 10 పూ 515.

చ ఉడుపతి కాఁకిన్ వెఱచి యూఱట యౌనని
పేరుటామనిన్, ముడివడు కంతుసేనలకు
ముయ్యెలగుట్టయినట్టియిందు రా, నడఁగునె
తాపవహ్ని ... మనుచ. 3. 34.

గీ . మోవిపవడంబుఁ దమలోన ముడివడంగఁ,
దెఱవ యొయ్యారమున వాని దిక్కు
చూచె . విక్ర. 8 51.

(ఇట సాదృశ్య వాచకము.)

కం అత్తఱిఁ బైపై జాతెడు, ముత్తెపుఁదలఁ
బ్రాలలీల ముడివడునారా, జోత్తమునకు
నెమ్మోమునఁ, జిత్తజుతమి పొడమఁ జెమట
చినుకులు దనరెన్ పంమ. 2. 41.

3 ముడిచికొను.

కం అడవిఁ దనయిరు గెలంకుల, నడలుచుఁ గను
పట్టుబలునిశాటుల హితులం, గడు మంత్రుల
నొగి మొగములు, ముడివడఁగాఁ జూచి సభయ
ముగ నిట్లనియెన్. సీతావి 3 75.

4 పెనఁగొను.

సీ గొడుగులుం బడగలు ముడివడ గాయక వంది
పాఠకుల రవంబు లెసఁగ ...
భార. అను. 4. 333.

కం తొడిగిన పాముల విసమును, మెడవిసమును
నొసలిచిచ్చు మెట్టుల వడయున్, ముడివడఁగా
వడకాలము, గడపుట కడుఁ గడిఁది యయ్యెఁ
గఱకంఠునకున్. ద్వా. 9 13.

కం. .. మదిలో, ముడివడు సంభ్రమము హర్ష
మును లజ్జయు ... దశకు. 5. 108
ద్వి హరిశ్చ. పూ 588 పం.

5 కలుగు, జనించు

క. అని కాంతాజనములలోఁ, దను నగ్గించుటయుఁ బొంపె దర్పోద్ధతిని, ట్లను నుత్తరుండు తన మది ముదమంది రకౌతుకంబు ముడివడుచుండన్
భా. విరా. 4 8.

సీ. నా [illegible] ముగా నడచ నేరకయును నడవ [illegible] ముడివడగ
కా. 4 12.

6 అతిశయించు, మిగులు

క. పుడమి ప్రజయెల్ల గాచిన, ముడివడి రాజ్యంబు దీప్తముగ నున్నెడన, బ్లైవరై వచ్చిన నచవతిఁ, గడు గ్రూరతఁ బొదివి పట్టి పట్టం బంచెన్.
దశకు 7. 21

సీ. ఘోటకగ్రాంబకోద్భాసితంబునకు మున్న ముడివడి తనరెఁ గెంజడలచాయ .. కు సం 7. 86.

7 వ్యాపించు

గీ. మొగముపైఁ జిమ్మచీకటి ముడివడంగ, మాటిమాటికి మీసాలు దీటుకొనుచుఁ, జనియె సంబళి సంబళి యనుచుఁ బరిఁ, జాత్రుల పుంగవుఁడు వచ్చు నగుంకిని
హరిశ్చ. 4. 215

ద్వి. పెన్నలుపు, మించి కందెన నూనె మేఁగిన ట్టున్న మొగమునఁ జీకట్లు ముడివడ ...
ద్వి. హరిశ్చ ఉ 1891 పం.

ముడివిడు అ. క్రి. (ముడి¹+విడు) హెచ్చు

రగడ. పడఁతి రాకు నాపాలిటి పొన్నకు, ముడివిడె రోషము మొన్నటి చిన్నకు ..
కువల. 3 127.

ముడివిడుపు(డ్పు) = ముడియ విడుపు

వి. (ముడి¹+విడుపు) దొంగ.

ద్వి. గొడవగొట్టులు ముడివిడుపులు చాల, గడుసరుల్ కయ్యంపు గచ్చులు ... వన్నె కత్తెలు వారవనితలు మఱియు .
పండితా. పురా. 116 పా

చం. వెలయఁగ సొమ్ముతోడ ముడివిడ్పులఁ బట్టిన జట్టిప్రేతతోఁ, గలయఁగఁ జెక్కె [illegible] క్రమమెఱ పీక్చినఁ గాలఁ జేయును, [illegible] మఱఁ దుస్తి
శిక్షా 2 .5.

ముడిపెట్టు స. క్రి. ముడి¹—పెట్టు ముడివేయు

కం. [illegible] నప్పించుచు జెఱఁగున, ముడిపెట్టన్ జేటాండ్రు మునుకను బొమల్, ముడిపెట్టె నాలిసిగ్గుచు, ముడిపెట్టెన్ నాది చెఱకు మోసిన ముసుఁడున్
వసుచ [illegible] 91

ముడుఁగు—ముణుగు అ. క్రి. (ముడు)

1 ముకుళించు, మూఁతపడు.

చం. ... వగ జక్కవల్ మొగమొగ బలు సూచుచుఁ గుందె మూర్ఛఁ జెం, దినపెఁ ఱాఁత లేక జఁదేవత హా యని కన్ను మోడ్చె, నా వనరుహము లమ్మెడ— .
పారి 2 22.

క. తామరలు ముడిఁగె జక్కవ, బామలకు న్వేలు పర్వె .
సీలా. 3, 7.

ఉ .. చకోరం చంద్రికా, పానము సేసెఁ జీకటులు వాసెఁ గుశేశయము ల్ముడింగె ..
జహ్ను. 1. 7.

. ముడుతలుపడు.

చం తనువుముడుఁగఁ బాదగతి దప్పిన దంతము లూడు .. వృద్ధ దేహికిన్ ..
భర్తృ. 3 73.

3 సంకోచించు

ద్వి. ఉమ్మల దన్నుఁ, గడఁగి పంపుచున్న కష్టంపు బనులు, .. మొగము ప్రుక్కింపక ముడుఁగక సేయుఁ, బగ లన కమ్మహీపాలుఁ డొనర్ప
ద్వి. హరిశ్చ. ఉ. 1591 పం.

చం. విలసిత మౌక్తికంబులు సవిభ్రమరేఖలు నుల్కపాట రాఁ దలఁచి మహోద్ధతిన్ మొఁనసి తన్మృతునాద విలాసకౌశలం, బలవడమిన్ ముడింగి దరమై తనలో వివరం బెఱింగి యా, వలమురి దాఁ బ్రదక్షిణము వచ్చెనొ యాసతి కంఠ లక్ష్మికిన్
వసు 2. 43., ప్రబంధ. 78.

4 చాపచుట్టగఁ జుట్టుకొను

కం. హిమకరుఁడు గుదియ మంచున, భ్రమసి
ముడుఁగు దైత్యకోటిఁ, బాశాభిహతిన్, సమ
యించె వరుణుఁడు ..
హరి పూ. 4. 127.

కం. తొలుతఁ గొనుగంటి సుట్టుట, వలనం జోపవలె
ముడుఁగు వసుధాస్థలిపైఁ, గులగిరులఁ జేసి
యొల్లెడ నిలిపె నజుఁడు.. నేరుపు మెఱయన్.
దశా. 3 212.

5 చేష్టలుడుగు, విరమించు, ఉడుగు

వ. ..నందగోపాలాదులగు ఘోషజనంబులందఱుం
దల్లడంబున నందంద మేనులు వడంక నొక్క
దెస నుడిగి ముడిఁగి యుండిరి .
హరి. పూ 9. 127

కం. అని చుఱచుఱఁ గొఱవిం జూడినక్రియఁ బతి
వలుకుటయును డెంద మవిసి యజ్ఞపతి
పిడుగడఁచిన విధమున మేదిని ముడిఁగి పడియె
మూర్ఛాగతుఁడై. మార్క. 1. 198.

కం. మొదల విచారింపక చేయుచు రది తుది
నొప్పకున్న నుక్కడఁగి ముడుంగుదురు విను
తులువ లప్పను,లొదవక చెడుబుద్ధి నిడిన
హితములకరణిన్. భా. రా యు 101.

6. తగ్గు, క్షీణించు.

సీ. వెడ బీఁట వాతె నెవ్వడ వడుమోవితో ముడిఁగి
వాడినయొగ్గు వడఁకు చూప ...
కు సం 5. 549

గీ. గర్వములు తెండువడఁ గౌతుకములు ముడుఁగ,
నదటు లాఱిపోవఁ బ్రల్లదము లడఁగ, వసుర
చిత్తఁబు గావంగ వలవి గాక, సిగ్గుపోయిరి
యచ్చర చెలువ లెల్ల. నృసిం. 2. 90.

"ముడిఁగె గౌరవంబు." చంద్ర. 3. (శ. ర.)

7. చచ్చు, నశించు.

ఉ. డొల్లవు బల్లకోలల ముడుఁగవు మేటి కటారి
పోటులన్, ... ఖల్లము లచ్చటన్ హృదయ
ఖల్లము లై తగుభిల్లకోటికిన్.
చంద్ర 2. 10.

ముచ్చెముడుఁగు=అలసిపోవు

ఉ. ముచ్చముడింగి యింటిపని ముమ్మర మెల్లను
దీర్చి పక్కకున్, వచ్చి ... కవిరా. 4. 29.

ముడుఁగఁబాఱు = ముడుఁగుటకు సిద్ధమగు.

వ. నిద్దనవుముద్దుమొగంబులను దొరగాని
సిగ్గునం బోలె ముడుంగం బాఱినవెత్తమ్ము
లును ... నీలా. 3 10

సీ. అనిశారోమాళి నాఙ్మలోపల నుంచి మోహాత
మోవృత్తి ముడుఁగఁబాఱు ...
చంద్రా. 4. 74

ఇ. ముడుఁగుఁదామర, ముడుఁగుడు, ముడుఁగుపడు
ముడుఁగుబొమ్మంచులు. ముడుఁగుళ్లుఁ బోవు,
ముడుఁచు, ముడుత, ముడుపరి, ముడుపు.

ముడుఁ(ఋఁ)గుఁదామర. వి. (ముడుఁగు +
తామర) పొత్తిదామర, నమస్కారి (వ్య. వి.)
(శ. ర.)

ముడుఁగుడు వి. (బ. ముడుఁగుడులు, ముడుఁ
గుళ్లు.) ముఖము ముడుచుకొనుట (చూ. ముడుఁ
గుళ్లుఁబోవు.)

ముడుఁగుపడు. అ. క్రి. (ముడుఁగు + పడు)
చేష్టలుడుగు; చచ్చు.

గీ. మోహముఖదుష్టవర్గంబు ముడుఁగుపడియె
శమదమాదిక శిష్టరక్షణము కలిగె, వశ్యపరి
వారుఁడై జగత్స్వామి యలరె, నింకఁ గంటెను
సంతోష మేమి కలదు ప్రబోధ. 5. 49

ముడుఁగుబొమ్మంచులు. వి. బ. (ముడుఁగు +
బొమ్మ + అంచులు) వస్త్రవిశేషము

వ. ...కరకంచులును బొమ్మంచులును ముడుఁగు
బొమ్మంచులును అను పేళ్లు గల పుట్టంబులు
గట్టుకొని ... హ్వా. 3. 188.

ముడుఁగుళ్లుబోవు. అ. క్రి. (ముడుఁగుళ్లు + పోవు)
ముఖము ముడుచుకొను, అసహించుకొను.

గీ. అమ్మునీంద్రుండు కడుఁ బేద యగుటఁ జూచి,

తల్లి పేసాఁకొనెడు చందంబుఁ జూచి, సఖులు
ముడుఁగఁ బెట్టఁ బోయెడు సరణిఁ జూచి ..
విప్ర 4 16.

ముడుఁచు=ముడుచు స. క్రి (√ముడుఁగు)

1 ముడుఁగ జేయు

చం. వలికయి పిల్లువాఁకఁ గని ప్రాసెడు నొక్కటి
లెక్క యక్కునన్ దల యిడి రెంటి లెక్క
యిడినాఁడు ముడిఁచిన కాళ్ల సొంపుచే,
నిలిపెడి మూఁటిలెక్క బళి నిద్దుఁ బోవుచు
లెక్కమానఁ డీబలకరత్నం దవుల్గలుగు బక్క
నియోగి యఁటంచు తద్భటుల్
రా. వి 2 71.

ఉ పెంపునఁ జందమాను ప్రతిబింబముఖంబునఁ
జుంబనంబు గావింపను రాయఁ దత్కరన
వీనరుచు ల్వలితభ్రమంబు వుట్టింపఁగ రోసి
పద్మిని ముడించెను మోమునఁ దమ్మి మోడ్చె
నా, యిం పటు సూచి నవ్వె నన నెంతయును
న్వికసించెఁ గల్వయున్. విప్ర 3 ?6.

సీ మెండు మీఱెడు బండికండుల యొఱపునఁ
జిలువల యొకిమీఁదు దలలు ముడువ ...
అచ్చ. రా యు. 184, భీమ 4 60.

2. మూటకట్టు.

గీ ప్రాంతపై చీరతెఱఁగున బడుగువాఁడు, హేమ
శైలంబు చిదిపి ఆ తెన్ని ముడుఁచు ...
నైష. 8 148.

కం నెఱవుగఁ గొన్ని దినంబులు, నిరతంబుగ నువవ
సించి నివ్వరియ డుకుల్, దొరకినయట్లు వధూ
మణి, వరుని కుచేలమున ముడిఁచి పనిచిన
యంతన్.
కుచేల. 1 113., హర. 1. 19.

3. నిలువచేయు

గీ అధికభక్తితోడ నమృతేశ్వరిదేవి, సిద్ధలక్ష్మి
సంభజించి నరుఁడు, నిడివిగాఁగ బ్రదుకు విడు
వంగ ముడువంగ, ప్రేంకమైన కలిమి వృద్ధిఁ
బొందు కాశీ 6. 199.

ద్వి కటకటఁ తల నమ్మకొన్న ధనంబు, వ్యయము
గాకుండ సర్వంబును ముడిఁచినయ మొప్ప
నిప్పువ సత్రకుండు ..
ద్వి హరిశ్చ ఉ 1211 పం.

4. అపహరించు.

కం నడుపక మీ తెరవాకట, గడుపక మీ శత్రు
నింటఁ గూఁకమితోడన్, ముడువక మీ వంధన
ములఁ, నుడుపక మీ యొరులమనసు నొవ్వఁగ
సుమతీ! సుమతి 61.

5 ముడివేయు.

సీ వడికొల్పి యొకకేల ముడిఁచినక్రొమ్ముడి,
గొబ్బునఁ గటిఁ జుట్టుకొన్న చేలము ..
కా 1 47.

సీ జడముడుల్ పీడిన సవరగా ముడుచుచు,
జిలుగువన్నియల బొంతలు దులుపుచు ....
చెన్న 5 328.

2. తుఱుము, తలలోఁ బెట్టుకొను

కం. మృడ నీతోఁటల పువ్వులు, ముడిఁచినమఱి
గాని కోసి మూర్కొన్న నరుల్, కడుఁ గాఁగిన
సూదులతో, వడవఁగఁ జడి నరకబాధ నందు
దురు శివా! శివ సా. 295.

ఉ పువ్వులు వేడుకైనఁ గడిపోయినవే న్ముడువఁగ
వచ్చునే .. ఉ హర. 1 73.

కం తొడవులు తొడుగుచుఁ బువ్వులు, ముడుఁ
చుచు .. దశకు 10. 7.

7 (కొప్పు) పెట్టు

సీ. ముడువంగ నేర్తురు మూల దాపటికి రాఁ జికుర
బంధము తీఁగ జీరువాఱ ... కాశీ. 3. 109.

సీ. ... పల్మ్రలు కొప్పు విడిచి ముడుఁచు ...
నీలా 2. 85.

సీ. కలదు లేదనుపాటి గారమానె యొకింత
పంకించి, తలచిక్కుఁ జావి ముడిఁచి...
జై. భా. 6. 85

8. (కోపాదులచేతఁ గనుబొమ్మలను) ముడివేయు.

కం కుటిలముగ బొమలు ముడిచెను, గటకటఁ
ఒకఁ డొడఁగెనప్పుడు కడిమి చెమర్చెన్
హర 7. 77.

9. బంధించు, కట్టు

ద్వి అంగంకుఁ దగుబాలు నాత్మదేహమున, నొక
చోటఁ జెనుబోల నుద్రాటఁ బెనఁచి, కట్టఁ
బూనిన నింతగడమైనవింటఁ, గట్టిగాఁ గలుగు
పగ్గముల నుగ్గముల, ముడువ లేమి దయా
మూర్తుఁడు గట్టు, ఒడిచె నేమిటఁ బట్టువడని
బ్రహ్మాండంబు. అమ క 1. 41 పా. 1 పం.

ముడుగు వి అవయవ సంధి

ద్వి పిడుకలు ముడుగులు మెకలు లేఁదొడలు,
దొకలును నొడలును దొనలు కన్గొనలు ..
ద్వి. పరమ 6. 465 పొఁ

ముడుత వి (√ముడుచు) 1. వస్త్రపు నెఱి
(శ. ర.)

2 కడుపుమీఁది వళి.

(వ్యవ.) కడుపు ముడుతలు పడినది.

ముడుపరి విశే (ముడుపు + అరి³) ముడుపు పట్టిన
వాఁడు (వి అ౦ శ ర.)

ముడుపు. వి. (√ ముడుచే, కం. త ముడుపు)
1 ధనము

వ గిరీంద్రునకు నుంకువ ముడు పిచ్చి, సంయ
మీంద్రులు పరమానందంబున .. వీర. 3 54.

చ. చే, విడిముడి గల్గువాఁడొ దలవెండ్రుక
లుఁడఁబు రాకుమారకుల్, ముడుపులు నానగాఁ
గురియ ముట్టవు కారణ మేమి కూతురా!
ప్రబంధ 634.

2 ధనము గట్టినమూట

ద్వి ముడుపులు కతిరింప మొగి సొక్కుఁ జల్లి,
నడుగు దాఁచుక పోయి యావల నడవ,
నాయంత పొలపరి నలినాయతాక్షి, బోయ
రాజులలోనఁ బొడఁగాన మెందు,
ద్వి నల. 4. 261.

కం నాముద్దుతమ్ముఁ డెన్నం డేపియఁ దా
మూఁట గట్టె నెఱుఁగఁడి దేమో, యీ
ముడుపుఁ జూడవలెనని, ప్రామిన కుతుకమున
ముల్లె వదలిచి కాంచెన్. చెన్న 1 115

మ తళుకు న్నెమ్మకలమీఁది చేడియలచేఁత ల్లేట
మిన్నేటిలోఁ, గలయం గానఁబడన్ దదంబు
విహంగ్గఁదర్వ్వ లీక్షింపఁ ద్వల్లలన ల్గన్గొని
యద్దపు మ్ముడుపు లేలా చూడఁగా నంచు
వాఁరలు చూపు ల్మాలింతురు
క వల 1 77.

(అద్దపు మ్ముడుపు = అద్దములో ప్రతిఫలించిన
ధనముమూట, పొందశక్యము కానివని
భావము)

ముడుపుఁగేలు = ముకుళితహస్తము, అంజలి

చం ఉజగక యిట్లు నానఖ మూఁది జడ ల్వెడ
జాటి మౌళిపై, గిటికొని తోఁచఁగా ముడుపు
గేలఁ దపం బొనరించె భూవరుండు ...
కకు 1. 163

ముడుము. వి మోఁకాలు, జానువు (శ. ర).

ముడుసు(డ్సు) వి 1 ఎముక, అస్థి.

చం .. అమ్మహారథుఁడు నవ్వుచు భూతపిశాచ
కోటిఁ జూచుడుఁ జని వేయఁ జొచ్చెఁ దివ
సుల్ ధరణిం బడి పాతళింపఁగా, ముడుసులు
గుండ్లు దుండ్లు శవముల్ పుఱియల్ నటియల్
మహాస్థలిన్ ప రామా. 5 112

ద్వి పెనఁచి వెండ్రుకలతోఁ బెను పెద్ద తలలు,
ముడిపడ నేసిన ముడుసులపేర్లు, మెడ్రవేల

గీ. కువిటుఁ దవిశినమదిఁ జాటుకొనదు గాని,
వెలసతికిఁ గూర్మి రసికుపై విఱుగుఁదఱుచు,
హేయ మగ ముడ్సు మెక్కిన నిదుఁ గాక,
యొందు శునకంబునకు నెయ్యి యిందు నెట్లు?
కవిక 4 118.

ద్వి. జేగురుబొట్టిడి చెవి సంకుఁగొమ్ము, బాగుగా వ్రేలఁ దెల్లనిముద్దు నిల్పి
ద్వి. హరిశ్చ. ఉ. 1[illegible] పం.

2. ముడ్డిపూస

(యుద్ధవర్ణనము)

వ. బేతాళంబులసందడిఁ దొడికిన మామిడి పండ్లవడువునఁ దత్తడి ముకును బెముక మూలుగలఁ బీల్చి కూశ్మాండంబులను
చంద్రా. 6. 93

చం. ఆతఁడున్, ముడునులు రేఁగ గొప్పఁ బడి మూర్ఛకు మున్నెగయంగఁ బుంఖముల్, గడవ
భా. రా. యు. 379.

ముడేకము. వి. పగాని (చి. ని., శ. ర.)

ముడ్డి = ముడి5 వి. గుదము

సీ. ముడ్డి మూడి యనంగఁ బొలుచు గుదము
అం. భా. 2. 156

ముడ్డిపూస వి. (ముడ్డి + పూస) వెన్నెముక క్రింది చివరిపూస, త్రికము (శ. ర.)

ముణుఁగు = ముడుఁగు (ముకుళించు)

గీ. ప్రొద్దు వాసినవంతలోఁ బొదలుచుండు, ముణుఁగు కెందమ్మిరేకులమూఁక యనఁగ. విరియు చెందొవననలకు వెన్న పెట్టి. నిండె నెఱసంజ కన్నులపండు వగుచు
యయా. 2. 70

కం. జలజాతము నగుమొగమునఁ, జెలరేఁగినఁ గలువ ముణిఁగె సిరిగలవారల్, పిలిపిల్లిన దిన గండంబులఁ బొరలెడువారు మొగము ముడుఁచుట యరుదే?
రా. వి. [illegible] 81

ద్వి. కమలము లికసించెఁ గలువలు ముణిఁగె..
ద్వి. శ. సా. 3. 88 పా. [illegible]పం.

జ. ముణుఁగుపడు, ముణుఁగుపఱచు.

ముణుఁగుపడు అ. క్రి. (√ముణుఁగు) తగ్గు, క్షీణించు (చూ. ముణుఁగుపఱచు)

ముణుఁగుపఱచు స. క్రి. (√ముణుఁగుపడు) తగ్గించు, క్షీణపజేయు

సీ. పైతృకావరణంబు ఖావకుక్షియుఁ గామ మోహలోభాదుల ముణుఁగుపఱచు..
మత్స్యపు. 3. 122

ముణుఁచు = ముంచు2, ముడుఁచు స. క్రి. ముణుఁగఁజేయు, చూ. ముడుఁగు, ముణుఁగు

ముతంగి సం. వి. ఈ. స్త్రీ. తెప్పగిసె (వ్య. వి.) (శ. ర.

ముతరాచే–ముత్తరాచే వి. కిరాతభేదము, బోయలలో నొకతెగవాఁడు

సీ. పరాసురాయ నీ కీర్తనలో ముమ్మ ముతరాచ నీ వల్లి బొఁడను నిలువు
ప్రబంధ. 193

(ఒక శూద్రజాతి అని శ. ర., బ్రౌ.)

ముతుక = ముదుక విశే. ముదుగు.

సి. అట్ట లెత్తినప్రాంత మెట్టులు కడుగుటంబటి చాటికలతోడి వరువకాళ్లు, నడిప్రాంత ముతుక గోణముమించు దుఃకించు ములుగత్తి ...
వేం. పంచ. 1. 588

ముత్త. విశే. (క. ముత్తు) 1. ముసలి, వృద్ధ వృద్ధుఁడు (చూ. ముత్తైదువ; ముత్తాత)

2. ముదిరినది. (చూ. ముత్తాకు.)

జ. ముత్తవ, ముత్తవ్వ, ముత్తాకు, ముత్తాత; ముత్తైదువ, ముత్తో, ముత్తో2

ముత్తరము విశే. (మూఁడు + తరములు)

1. మూఁడు వరుసలు.

ఉ. అత్తఱి వేఁపికాండ్రు యమునాంబుతరంగ పరంపరాకృతిన్, ముత్తర మైనసూకర సముత్కరముంగని.
మనుచ. 4. 40

2. మూఁడు విధములు.

సీ. వలకారిదొమ్మిశేఁటుల నల్గడలరేఁపు మనుచ కందిచ్చు ముత్తరము తూపు .. ప్రబంధ. 27.

3. మూఁడుపురుషాంతరములు

సీ అలుకఁగీల్కొన్నముత్తరములధావళి, యంసా
గ్రమున గోసెలకుసిమినంచి ... శుక. 2 442

ముత్తరాచే = **ముత్తరాజె** వి ఒకశూద్రజాతి. (శ. ర.)

ముత్తటి^{1}. వి. (మూఁడు + తటులు^{1}) కాలత్రయము (చూ తటి^{1})

గీ పండ్లు గాయలు చిగుళ్లు, పిందియలు
పూలు ముత్తటులం దసర్చు, వెల్లచెట్టులు వలర
నబ్బల్లిదంపు, తానిరాకార నెలమక్కిగోన
మెఱయు అచ్చ రా. బాల. 117.

ముత్తటి^{2} వి (మూఁడు + తటులు^{3}) స్త్రీల కడుపుపైనుండుమూఁడుముడుతలు, వళిత్రయము (చూ, తటి)

సీ లావణ్యవతులముత్తటులయందముకరంగా
వళితోడ సయ్యాటలాడ .. అని 2 56.

ముత్తవ^{1} = **ముత్తవ్వ.** వి ప్రపితామహి,పితామహునితల్లి.

ద్వి ముల్లోకముల కెల్ల ముత్తవన్నాకుఁ, దల్లివి
గాగ నాతల్లి నీయట్టి, తల్లివి గలుగంగఁ దనకు
రోగంబు, లెల్లెడఁ బొదవఁగ నెట్లుండ వచ్చు ?
బస. పు. 3. 402 పం.

2. మాతామహునితల్లి ; తల్లి మాతామహి. (వా.)

ముత్తవ^{2} = **ముత్తవపులగము** వి. బల, చిట్టాముదపుఁజెట్టు.

సీ. ... ముత్తవ యంచనఁ బోలును బల .
ఆం. భా 2. 56

ముత్తవపులగము. వి. చిట్టాముదపుఁ జెట్టు, బల. (వృ. వి.) (శ. ర , బ్రౌ.)

ముత్తవ్వ = **ముత్తవ** వి (ముత్త + అవ్వ)

1. వృద్ధపితామహి, పితామహియత్త,

సీ, వరలు ముత్తవ్వ నాఁ బ్రపితామహీసంజ్ఞ ...
ఆం భా 2. 112.

2 వృద్ధమాతామహితల్లి (వా)

ముత్తాకు. వి (ముత్త + ఆకు) ముదురాకు

శా ... ముత్తాకు కుంజముల్
విక్రమ సేనము.

ముత్తాడు వి. (మూఁడు + తాడులు) తాను నాఁటినతాటిటెంకనుండి మొలచిన తాటిటెంక నుండి పుట్టి పెరిగిన తాళవృక్షము

గీ అఖిల కల్యాణగుణశీల యాసుశీల. పెట్టెఁ
జేమీఁదుగా నెల్ల చుట్టములకు, భర్తతోఁ గూడ
ముత్తాటిపండు దినియె. నెత్తెమున్నన్నగుబ్బల
నెందజేసి పాండు. 4 267

(ముత్తాటి పండుదినియె = పెద్దకాలము జీవించె నని భావము)

ముత్తాత. వి (ముత్త + తాత) 1. ప్రపితామహుఁడు, పితామహుని తండ్రి.

ద్వి. మునుల ముత్తాతలై మూఁడులోకముల,
వినుతి కెక్కిన తపోవృద్ధులు మీరు ...
ద్వి. హరిశ్చ పూ. 813 పం.

మ. మును నారాయణుఁ డేడ మందు నని మా
ముత్తాత యాత్మీయపుత్త్రుని వేధింపఁగ
నాతఁ డెల్ల యెడలందున్ బూర్ణుఁ డై యుండు
నంచన .. ఉ. రా 4 20.

సీ. పరఁగు ముత్తాతనఁ బ్రపితామహాభిధ ...
ఆం. భా 2. 112

2 మాతామహునితండ్రి , తల్లితాత.

(వ్యవ.) ఈ చెఱువు మాముత్తాత త్రవ్వించినాఁడు.

ముత్తి. వి. (సం. ముక్తిః, ప్రా. ముత్తి) మోక్షము, నిర్వాణము.

సీ ఏబల్లిదుఁడు చెవి నిడునక్కరములు చెల్వపు
ముత్తిమేడకు వరుసమెట్లు, లు ....
అచ్చ. రా. బాల. 11.

గీ. ... బత్తిఁ, బత్తి రడిన బుత్తి ముత్తులఁ
రెండును .. నీలా. 1. 118.

ముత్తిక. వి. ముట్టడి (చి. ని.).

కం. ముత్తిక వేయించినదితి, జొత్తముఁ డించుకయు
బెదర కుక్కుటధీరో, దాత్తమతి నగరుసాంక వి,
యత్తటి నటు నూకుగవనియందె పసించెన్ ...
కువల. ౬. ౮.

ముత్తిగ వి (మూఁడు + తిగలు) తొమ్మిది

గీ. మంపుదులకించుముత్తిగమానికముల, మొలక
నిద్దాకడానిసొమ్ముల మెఱుంగు, లమ్ముత్తిడిగఁ
గ్రమ్మి నెమ్మెన నొఱపు చూప, రాజవరుఁ
గాంచె లేచి యా రాజవదన. రసిక. ౯ 47.

గీ. మఱియు వెలలేనిముత్తిగమానికముల, యంద
లంబులు నుయ్యాల లరదములును, గవని
కట్టులుఁ బెండియల్ గద్దియలును, జాఱఁ
జూచుచు నంగ లోపలికిఁ దూఱె.
అచ్చ. రా సుం 9

ముత్తియపుఁగమ్మ వి (ముత్తియము + కమ్మ)
స్త్రీభూషణవిశేషము, స్త్రీలుధరించు నొకవిధమగు
వగ

సీ. .. చెవులను బవిరెలు కమ్మలును ముక్కు-
ముక్కెర లడ్డకమ్మలు ముత్తియంపుఁ
గమ్మలు ... చెన్న. 2. 207.

ముత్తియము — ముత్తెము, ముత్యము. వి.
(సం. మౌక్తికమ్, ప్రా. మోత్తిఅం, క. ముత్తు)
ముత్యము.

గీ. చందనమునఁ, భరిణయాగార మలుకంగఁ
జాణ యాణి, గలుగుముత్తియముల ముగ్గుగా
నొనర్పఁ, జతుఃపుణ్యాంగనాజనతతిఁ
బొనర్చె .. భార. విరా 5 386.

కం. కరవాఁడినూదితుద మొన, వఁదలువంబడిన
ముత్తియంబును బోలెన్ ... ష 8 6

గీ పడుచుపనిచేసితివి రేఁగుపండ్లకొఱకు, ముత్తి
యంబులు వెలవోయు మిలుచ గలఁడె ...
జై. భా 5. 59.

జ ముత్తియపుఁగమ్మ.

ముత్తు 1 ప్ర. మువర్ణకము, అదంతము అయిన
అమహన్నపుంసకములకుఁ ప్రథమైకవచనమున వచ్చు ప్రత్యయము.

(ఉ. వనము, ధనము మొ.)

కం. అమ్మమ్మ యెంతసాహస, మమ్మాటకముత్తు
రాదె యమహత్తాటన్, మమ్మును లక్ష్యము
సేయక, బమ్మెః గొల్పెద పఁటంచు వాఁలు
వల్కన్. వాక్య. 4 163

(ఈ యర్థమున నీకవి యొక్కఁడే వాడి
యున్నాఁడు)

2 ప్రార్థనాద్యర్థక మధ్యమపురుషైక వచనబహు
వచనములకు ముజీ, కుజీ, వడుజీ మున్నగు
ప్రత్యయములకు ఆంధ్రవ్యాకర్త లేర్పఱచిన
సంకేతము.

ఉదా. చేయుము, చేయన్ మొ.

ముత్తునియ(లు). వి. (మూఁడు + తునియలు)
మూఁడు ఖండములు.

సీ. .. శక్తి, గొని భగదత్తుండు దనుజభంజను
పైన నడుమ ముత్తునియగా నఱకి పార్థుఁ
డాతపత్రంబు దునిమిన ...
భార. ద్రో. 1. 353

కం. నరుచేతివిల్లుఁ బలుకయు, మురహరుఁ డొక
శరముచేత ముత్తునియలుగా, ధరఁ బడ
నేసిన .... గయోపాఖ్యానము 2 ఆ.
భార. భీష్మ. 2. 79.

ముత్తుము. వి (మూడు + తూములు) పండ్రెండు
కుంచముల ధాన్యప్రమాణము, అఢకత్రయము

వ. . డాకరేమి అయ్యపాలమున ఊరి దక్షిణ
దిక్కున గొల్లపల్లి తూర్పున సీలమవేవి .
యినపరెకాస్యతోట నేలఒకపుట్టిముత్తుము వడ్ల
పట్టు వేయిగ్రామాంకులతోడం గూడం గుఱ్ఱోత్తుం
(గ్గచోడ)శత్రమునకు నాచాంద్రార్కమునకు
నిచ్చిరి ... ద. భా. 4. 1016.

సీ. ... తాళ్ళధకి ముత్తుమం చనఁగఁ జెల్లు.
అం. భా. 2. 271.

ముత్తెపుఁజిప్ప. వి. ముత్తెము + చిప్ప)

1 శుక్తి, ముత్తెములు పుట్టునట్టి యొకవిధమగు (ఆలిచిప్పవంటి) గుల్ల

చ. తామ్రపర్ణికన్, బొగడతకెక్కు క్రొత్త
తెలిముత్తెపుఁజిప్పలు చేతుఁబంధనా, ద్యగణిత
తావకీనవరతాన్వితకీర్తిగఁ జిన్ వెలి గాఁడిన్
ఉ రా. 7 164

ద్వి ముత్తెపుఁజిప్పల ముద్రించుమోము, క్రొత్త
సీలపుఁ రంగు గులుకున్నదోయి
ద్వి హరిశ్చ పూ 666 పం.

2. ముత్తెపుఁజిప్పవలెనుండు భక్ష్యవిశేషము

వ వెన్నమెఱుఁగులు నిడికుడుకలు లడ్డుకుడుకలు
ముత్తెపుఁజిప్పలుఁ జంద్రకాంతలు .. ఉదిగాఁ
గల భక్ష్యంబులు .. హంస 1 105

వ ఇడ్డెనలు తేనెతొలలు గురుగు తేఁకికాయలు
వెన్నమెఱుఁగులు నిడికుడుకలు లడ్వాలు
ముత్తెపుఁజిప్పలు చంద్రకాంతఁబులు ..
ప్రబంధ 116.

ముత్తెపుఁబంట వి (ముత్తెము + పంట) ముత్యములు పండునది, చెఱకు

మ వనితాముత్తెపుఁబంటవింటి మొగలీపత్రీ డు
సత్యా. సాం 3 54.

ముత్తెపురిక్క. వి. (ముత్తెము + రిక్క) చిత్రానక్షత్రము, చిత్త (చూ ముత్తెపురిక్క నెల.)

ముత్తెపురిక్కనెల వి (ముత్తెపురిక్క + నెల) చైత్రమాసము, చాంద్రమానమాసములలో మొదటిది (శ. ర.)

ముత్తెపుసవతు వి (ముత్తెము + సవతు) ముత్యమువలె నుండుచుక్క, చిత్రానక్షత్రము· (శ. ర)

ముత్తెము = ముత్తియము వి (సం ముక్తా, ప్రా ముత్తా, క. త. ముత్తు; బ ముత్తెములు, ముత్తెలు) ముత్యము.

సీ. అఱుతఁ దగిల్చినయాణిముత్తెపుఁబేర్లు హరినీల
హారంబులై తనర్చె .... విక్ర 1, 139·

సీ తీఁయచ్ఛిన్నసూత్రమునఁ జిక్కక ముత్తె
ములు రాల గంగరికలు వహింప ..
ఆము 1 60

సీ ...సన్నాణి ముత్తెముమోముముట్టను శ్రీక
ర బం హాటక వెలయ ఇందు 2 54

సీ, సముద్ఘ...శిపార్శ్వ స్థిత విమలతారా కాగ
ణము ...ముత్తెలమ్మ ...మ, నతి కుతు
... దాల్చెఁ దదంతిస్థ, పరిధిరేఖా
...శ్రీ ...ఖా మమ ల వి 5 50
అం భా 2 276

విణ ముక్తామయము

మ శశుకున్ముత్తెపు మోదకంబు దగ శృంగారం
బుగాఁ జేసి దశా. 1. 7.

జ. ముత్తెపుఁజిప్ప ముత్తెపుఁబంట, ముత్తెపురిక్క ముత్తెపురిక్కనెల, ముత్తెపుసవతు, ముత్తెసరులు·

ముత్తెలపందిళ్లు వి. బ ఒకమాదిరివస్త్రములు, వస్త్రములలో నొక భేదము

సీ ముత్తెలపందిళ్లు సుత్తరిగోగ్రహణంబులు కర
కంచు నాచువన్నె ప్రబంధ. 272

ముత్తెసరులు. వి బ. (ముత్తెము + సరులు) 1 ముత్యాలహారములు. 2 ధాన్యవిశేషము ఒక దినుసు వడ్లు.

సీ సరి లేని తెలిముత్తెసరులకొటారు కల్యాణ
పరంపరలతోలుదీవి . వసు. 1 93

(పై రెండర్థములకు నుదాహరణములు.)

వ .. బంగారుతీగ లిప్పపూ రాజనాలు పుష్ప
మంజరులు కస్తూరి నిగరాలు ముత్తెసరులు ...
అను నూటనాలుగువగల పైరుల చేరుడు
బియ్యంపు ప్రసాదంబులు ... ప్రబంధ. 112

గీ అంగడులఁ జేరి దద్దయు రంగెసంగి, ముత్తె
సరులును బరువంపు ముత్తెసరులు, వఱలఁ
దరణి సిరులఁ బల్మఱును మెఱసి, కీడులరు
వేల్పురానెల వీడు గాఁగ
అచ్చ. రా. బాల. 3.

(ఇది 1 వ యర్థమునకును ఉదాహరణము)

2 ఒకమాదిరి వస్త్రములు

సీ మంజిడి మొకమాలు మాదావళంబులు ముఱుక
పూవన్నెలు ముత్తెంపులు .. దశాభి 3 87.

ముత్తైదువ వి ముత్తి + ఐదువ, వృద్ధ సువా
సి. (చూ. అయిదువ

ఉ ఆదిశక్తి యైనతహిమాచల రాజతనూజ
వాతెము, ముత్తైదువనై నిజేశ్వరునియ్యెడ శరీరము
పాలుగొమ్మతె .. నైష 6 14.

ఉ నను సోదరింబిలిచి ముత్తైదువఁ జేయ
నింపొందవ నట్టియునన్ మముఁ గావు మంచు
నా, గాదిలితోడు నేడ దశకంధరుండు నవ్వుచుఁ
బల్కెఁ గ్రమ్మఱన్ ఉ రా 4 159

సీ. ముత్తైదువపన ముచు, బత్తిబొట్టు వహింపఁ,
జిన్నెలాయని కాంత చేతఁ బొడుము .
శుక 2 215

ముత్తో¹ వి ముత్త + అవ్వ) వృద్ధపితామహి.
శా. .. పురూరవుండు ప్రచలదోర్యగుండు మాతా
తగా, ఉత్తోయాకరమేఖలాపతికి నిల్లాలైతివా
కావునన్, ముత్తోవీ విది లెస్స మన్ననిపయిన్
మోహంబు వాటింపఁగన్ హం 7 125

ముత్తో². వి. (ముత్తి + తోయలి) వృద్ధస్త్రీ,
ముదుసలియాఁడుది

కం తలవాకిటను మెలంగెడు, పొలఁతుక పలుకుల
వెలంది పొత్తముముత్తో .
అం సం, దేశ 11

ముత్యము = ముత్తియము వి (బ ముత్యములు,
ముత్యాలు) మౌక్తికము

చం కరిముఖదైనముత్యములు గల్గుట నూతన
తామ్రపర్ణియై ... విక్ర. 1, 99

సీ. తరుణిలోచనబాష్పధారలవంబులు ముత్యాల
వరుసతో ముద్దుగుంపె .. నైష. 2 113.

రగడ. కాదల్లయది పుల్లకంకేళి పన్నిదము,
మోదు గోడిన నీడుముత్యాల జన్నిదము
మనుచ ౮. 84.

సీ ముత్యాలచేరలు మొగపుదీరఁగయు ఒన్న
...ములు సిలుగు బాణ యోపు .
ఐయా. 1 39.

2 ముత్యాలపత్తి

ముద్రము సం. వి అ స ముద్రము (అని,
సిద్ధము ... లోలేదు)

ముత్యాలమ్మ వి (ముత్యాలు + అమ్మ ఒకా
నొక గ్రామదేవత (శ ర)

ముత్తోవద్రిమ్మరి వి (మూడు + త్రోవలు
+ త్రిమ్మరి, త్రిపథగ, గంగానది

ఆ వేల్పుటేటు గడలి వెలఁదక మత్తోవ, ద్రిమ్మరి
యనగ నొప్పు విభజగంగ .
ఆ ౭. వెప ౭1.

ముదము సం వి. వ్ స్త్రీ సంతోషము

ముదముద వి (త ముదముద కొత్తుకు, సంకో
చము (శ. ర.)

ముదముదములు విశే. చెడినవాడు, చెడినది,
దుర్దశ నొందినవాఁడు, దుర్దశ నొందినది.

వ వాకల తెల్పుకాష్ట్ల హితాలాపంబు లదిమి
దివిజుల యెడ మాత్సర్యంబులం జడిమి బుద్ధిఁ
బ్రాప్తించిన ముదిమిఁగడపట ముదముదము
లైన యీ దనుజాధముల ననపలెఁ గాక
ల. వి 2. 76.

ముదల. వి (త ముదల్) 1 ఆజ్ఞ, ఉత్తరువు.
కం పదపద దశముఖదేవీ, పదవికి నింద్రాది దివి
జపాలకు లిఁక నీ,ముదల న్నిజరాజ్యామా,
పదవులు మనఁ దలఁచినారు పల్లవపాణీ
రామా 6 157.

సీ. చెవిదండఁ జేరి నిల్చినప్రాయపుమువారిదముల
కమ్మల కొప్పములు లిఖించి .. కుపలి 2, 9.

వ కేళాకూళుల జొడ్డనబావుల వడ్డుపెట్ట లేక
విహరించుటకు వ్రజనాథుని ముదల యడిగి.
ప్రభా. 1 121.

2. ఉత్యము, గుటి

ఉ. పోటున వేటునం దిరిగి బోరగిలం బడి యున్న దానవుం, గాటుకకొండ నెత్తు వెలిగొరు తెఱంగున నెత్తి త్రిప్పి చె, ల్లాటము చూపి వీఁడు మొదలా మన కంచు బలుండు సంగరా, ఘాటము దాఁట వైచిన దిగంబడెఁ గ్రోళ యుగంబు చక్కటిన్ ... ఉ. హరి. 4 269.

(వీఁడు మొదలా, వావిళ్ల పా.)

3 గనిమ చేరక నేల (శ. ర.)

జ. ముట్టముదలించు, ముదలకించు, ముదలపెట్టు, ముదలించు

ముదలకించు స. క్రి. (√ముదల) 1 ఎత్తిపొడుచు

కం. దంచుం జరణాంచలములఁ, గించుఁదనం బంచు ముదలకించున్ ముంచున్, నొంచున్ విదళన చుంచూ, దంచచ్చంచూపుటస్ఫుటాఘాతములన్ రామా. 5. 198

(మార్కొను అని శ. ర.)

వ. అని ముదలకించి యవ్వీరభద్రుండు రౌద్రోద్రేకంబునఁ బ్రళయకాలరుద్రుండై ... వీర 4. 109.

2 ఎదురుకొను, మార్కొను

వ. ... తలచుటూర్పుల పెంపున నుత్కంపమానంబు లగుచుఁ జెన్నొందు చన్నుఁజక్కవ కవలకెలంకులఁ జొక్కపుఁజెక్కులకదలిక పొదలికల ముదలకింపుచు నిగుడు నిగనిగల తరఁగలయ దంబుసందిదండలతళుకుటకుఁ జెలిశాటంబు నెఱప ... కళా 6. 224.

3 వర్ణించు, ప్రశంసించు.

ద్వి. .. నాకులస్వామి, మొదలైన దివిజులు మునులు వేదములు, ముదలకింపఁగ రాని మూర్తివి నాకుఁ, బ్రత్యక్ష మైతివి పరమ కళ్యాణ, మూర్తి ... ద్వి. పరమ 3. 220 పా.

ముదలపెట్టు స. క్రి. (ముదల + పెట్టు) ఆజ్ఞాపించు

గీ. . రుద్రుండు వచ్చి తనకు, మ్రొక్కి [illegible] గూర్చుండ ముదలవెట్టి ... వరాహ 10 5

సీ. ముదలవెట్టక కోపమును వ్యయింపఁగ రాదు కోపించె నని మదిఁ గుంద రాదు ... రుక్మాం. 4. 83.

గీ. కరుణ నంతమాత్రపుచూడిగంబు నాకు, ముదలవెట్టుఁ డఁటంచుఁ గేల్మోడ్చి మిగుల, వినయ మొప్పఁగ నాయింతి వేఁడుకొనియె .. కళా. 1 84.

ముదలించు. స. క్రి (√ముదల) 1 ఆజ్ఞాపించు, శాసించు.

ద్వి. ఇది యేమి రఘురామ యెల్లలోకములు, ముదలింపఁ బురుషోత్తముఁడ వైననీవు, ఈ మోహశోకంబు లేల తాల్చెదవు ... రం. రా. కిష్కిం. 198 పా. 20 పం.

2. ఎదురాడు, వ్యతిరేకముగాఁ జెప్పు, మార్కొను ప్రతిఘటించు.

ద్వి. మోసపోయితి నిన్ను ముదలింపలేక. నీసత్య సంపద నిన్నింత చేసె .. రం. రా. అయో 128 పా 2 పం.

కం. ఎదురెదురను ముదలింపఁగ, మదిఁ గొంకి పిఱిందివలన మందగతిం జే, రెద నేమటి యున్నెడఁ బ, ట్టెదననుచుఁ గఁ బుష్పకంబు డిగి వచ్చుతటిన్ ... నిర్వ 7. 78.

ద్వి. ముదలించి తేకరాముని డాగురంచి సుమతి నీళ్ళఁగిఁ దెచ్చుట బంటుతనమె .. రం రా ఆర 181 పా 16 పం.

కం. తనకొఱకుఁ గఱకుఁరిపులం, గని యని ముదలించి పొలియుఁగన నర్శద్ధన్, గనుఁగొనక మనుజపతికిం, దనమేనిం బోలెఁ బ్రోవఁదగు భటపంక్తిన్ వేం. పంచ 1. 520.

3. ప్రశ్నించు, అడుగు

ద్వి. అని తన్ను ముదలించుచును నెట్టయెదురఁ, దనతొంటిభావంబు దాల్చినఁ జూచి ... బస. పు 3 1147 పం, బస పు 5 319 పం.

4. (బాణాదులు) ప్రయోగించు వేయు.

ఆ. త్రిశిరుఁ డంతరు గనలి దివ్యాస్త్రసంపద
రాముమీఁదఁ జూపెఁ దన మొనర్చె, మూఁడు
శరము లతఁడు ముదలించి యట వాని,
మూఁడుతలలఁ ద్రుంచె మొగ్గరమున ...
మొల్ల. రా. అ. 13.

5 సంతోషపెట్టు. సంతసింపఁజేయు.

సీ. .. ఒకఁడు పదప్రౌఢిమకు నిచ్చలో మెచ్చు,
నొకఁడు జాతిశ్లాఘ కుబ్బుచుండు

గీ. .. పంగువై ఖరఁ గుజాతి, జాడ నిందలిముద
లింపఁ జాలు నట్లు ... వేం పంచ. 1. 14.

ముది విశే. (√ముదియు. క. ముదు, త. ముదియన్) వృద్ధు, ముదుసలివాఁడు. వృద్ధ, ముదుసలిది, వృద్ధము, ముదుసలిది, ముదిరినది.

ఉ. ఇమ్ముదివెట్టి వీనిఁ బరమేశ్వరుగాఁ గొని
యాడె ... భార. సభా. 2 39.

చం. అనుటయు శాంతుఁ డిట్లను జనార్దనుతో ముది
జోదు భీష్ము నొడ్డనఁ జని లేదు ...
ఉ హరి 4. 131.

గీ. ... తాఁ బోనిచో సారె పిలువ నంపు, మచ్చిక
యొనర్చె నమ్ముదిమాయలాఁడి ....
శుక. 1. 39

సీ. చుట్ట చుట్టుకొని శేషుఁడు నిద్రపోవును,
ముదిపన్నగములలో మొదటివాఁడు ...
వసు 1. 82

గీ. అహహా ముదిగొట్టు నెక్కి భిక్షాటనంబుఁ
జేయఁ బోవుట యదియు మేల్చాయ
చువ్వె .. హర. 4. 28

వి. ముదిమి, వార్ధకము.

చం. ముది మది దప్పి తోయి మునిముఖ్య! ...
ఆము. 6. 113.

సీ. అచటివిప్రులు మెచ్చ నఖిలవిద్యాప్రౌఢి ముది
మదిదప్పిన మొదటి వేల్పు.
వసుచ 1 50.

ముదిగారము. వి. మాధుర్యము, మొలకతనము. (శ. ర.).

ముదిత. వి. 1. స్త్రీ. ఆఁడుది.

కం. గద విసరి వైచె నాకుఁడు, వదలక సతి
దునిమె శక్తి వైచెను దితిజుం, డది ముదిత
దుమురు సేసెను .. ఉ హరి. 1 166.

గీ. మేపుదము వీనిలో నున్న మృగశిశువున, కది
ప్రవర్ధన మందెనే ముదితలార!, మండలం
బెల్లఁ దానయై యుండు ... నైష 1. 126.

కం. కడు నవ్వించుచుఁ జెలఁగులు, ముడివెట్టం
జేటాఁడు ముదిత కనుబొమలన్, ముడి వెట్టె
నాలిసిగ్గున .. మనుచ. 5 94

2. భార్య

సీ. ముదితకై యఁటమేని నొదవినకామారి యాత్రి
తనులఘుఁ డైనట్టియుగ్రుఁడు ..
దశా 3. 61.

ముదిత. సం. వి. ఆ. స్త్రీ. ఆనందము, సంతోషము (వాచ.)

ముదితము. సం. విశే. (అ. ఆ. అ.) సంతోషించినది, ఆనందించినది

వి. అ. న. 1. సంతోషము, ఆనందము, సుఖము.

2 ఆలింగన విశేషము, రత్యాలింగనభేదము.

ముదిమి. వి. (√ముదియు, త. ముదుమై) ముసలితనము, వార్ధకము.

ఆ. యదువు దొట్టి సుతులు ముదిమికి నోపక ...
భార. ఆది. 3 95.

చం. ... నా, ముదిమియు నీకుమారుతవమున్
వరుసన్ విజయుం డెఱింగెడున్ ...
భార. ఉద్యో. 4. 246.

ఆ. రసరసాయనాఖ్య రత్నద్వయము దెచ్చి.

యందు ముదిమి నొకటి యపనయించు, నొకటి
చాల సిరుల నొందించు నని చెప్పి, యిచ్చి
యమృత నీకు వచ్చె నృపతి .. విక్ర. 2. 163.

సీ. ముదిమి ముప్పునఁ దగు ముసలితనము ...
ఆం భా. 2. 118

ముదియ = **ముద్దియ** వి (ప్రా. ముదిఆ, ముదియా స్త్రీ) ఆఁడుది

కం. రేయుం బవలును మెఱయును, బ్రోయుచు
నాపకులకలిమి ముదియలు దమ్ముం, బాయక
యుండఁగఁ బరిచెం, బాయతభోగరుచు లొదవె
నాత్మేశులకున్. హరి. పూ. 6 112.

కం. ఓముదియ నీవు గొట్టిన, నే మగు నెవ్వారి
కైన .. విక్ర. 4 61.

ముదియు అ క్రి (క ముదు త. ముదిర్.)
1. ముదిమి నొందు, వార్ధకము నొందు

గీ. ముదియ మతి దప్పి నోరికి నొదవినట్లు, పలుకు
వెడఁగుఁ మాటలు పాటి యగునె ....
భార. ఉద్యో. 4. 248.

సీ. వాని, పాలు ద్రావినవారు బలము సత్యము
నెక్కుడై యెన్నఁడును ముదియక సుఖింతు,
రని వింటి నతనిఁ గయ్యంబున నోడించి వైళఁ
దే వలయు నా కవి ప్రియమున ..
హరి ఉ 8 250.

ద్వి. ముదిసితి భూభారమునకంటె ఘనతఁ, బొదలు
జరాభారము నుదాల్చుకతన ..
రం. రా. అయో 86పు 7 పం.

గీ. ముదిసి ముప్పునఁ బెండ్లికై మొగము వేల్పు,
దగవు గాదని రాఁ డయ్యె దాతవేల్పు ....
నైష 4. 129.

2 శిథిలమగు, జీర్ణమగు.

గీ. విడువ రాదు దుర్మతులకు నొడలు ముదియఁ,
దాను ముదియదు ప్రాణాంత మైనరోగ.
మనఘ తృష్ణ ... భార. శాం. 5. 377.

కం. అది యట్టిద సంసారము మొదలుఁ దుదియు
నొక్కరూప మోహం బెచ్చోఁ గదలదు
తృష్ణయు నెన్నఁడు, ముదియదు, సదువులను
నిట్లు మును గని రార్యుల్ హరి ఉ 5 189.

కం. ముదిమి సుమీ రోఁత యారస ముదియక
యున్నన్ . సుద. 2 196.

జ ముది ముదిమి. ముదివాఁడు, ముదుక, ముదుకఁడు, ముదుసలి, ముద్ది

ముదిర నం వి అ స్త్రీ. కాముకి, స్త్రీ

కం. ఆకదురునఁ బికరనమును, నాకదురున భృంగరవము నాత్మంగవంబున్, పికీకృతముగ నేకుల, నేకులు వినవడికె ముదిర యేకులముదిరా? పీథి. 34.

ముదిరము నం వి అ పుం 1 మేఘము, మబ్బు. 2 కప్ప

ముదిరుఁడు. నం వి. అ పుం కాముకుఁడు. (మే వి, ఆ ని).

ముదివాఁడు. విశే (ముది + వాఁడు) వృద్ధుఁడు, ముదిమినొందినవాఁడు

శా. అన్నా నే ముదివాఁడ లేవ పడితే డెందెందో
నీ వేగఁగా సన్నాహంబున వచ్చినాఁడవు ..
సమీర. 7 65

సీ. ముదివాఁడు ముదుసలి ... అలరు వృద్ధాభిధ ..
ఆం భా. 2 119

ముదిసెలి వి. కార్యకర్త

వ. ... కులోత్తుంగచోడ గొంకరాజుల ముదిసెలి
తలయుంట్ట ముద్దనాయకుఁడు శ్రీ భీమేశ్వర
మహాదేవరకుం బెట్టిన అఖండవర్తి ..
ద శా. 4 1165.

వ. .. శ్రీమన్మహామండలేశ్వర కులోత్తుంగ
చోడగొంకరాజుల ముదిసెడ్లు దారపనాయ
కుఁడును జామెన పెగ్గడయును
ద. శా. 4 996

వ. .. కన్యసంక్రాన్తి నిమిత్తమున స్థానపతులు
నా రుద్రదేవర ముదిసెలి సుప్పనాయకుండు
శ్రీభీమేశ్వర మహాదేవరకు నిచ్చిన అఖండవర్తి
లోహదివియ 1 కి ... ద. శా 4. 1013.

ముదుక = ముదుకఁడు. విశే. (ముదియు) వృద్ధుఁడు, ముసలివాఁడు.

కం. పదునాల్గు మహాయుగముల, ముదుకఁడగు
భీమేశ్వరునకు మొగచాలై యుండెడ సాని
పెండ్లి యెప్పుడు, నది దశారామమహిమ
మగునో కాదో ... భీమ 1 112.

కం. ... దశాననుని ముదుకఁ గాన మఱఁదోఁ,
చినచందం బగునో కాదో చెప్పితి నీకున్
భా. రా. యు 4 [illegible].

సీ .. నంపగోపుఁడు, మొదలుగాఁ గల్గొల్ల
ముదుక తెల్లఁ, గడుఁ బ్రోవి .
హరి పూ. 7 137.

2 దళసరియైనది, మోటయినది

ద్వి ముదుకకుప్పసములు ముదముతోఁ దొడిగి,
ముదిసిన రాక్షసముగ్ధలు నడువ .
రం రా. యు [illegible]16 పొ [illegible]1 పం

ఉ వేసరి యే మటన్న నిలు వెల్వఁడఁ జాలఁడు
చేత నంటిమా, దాసరి బుట్టయున్ ముదుక దా
వళి దట్టియుఁ గాని కాన మో, కేసరమధ్య
నీప్రతిన గెల్చె ... వైజ 3 94.

గీ పంకతలగుడ్డ యొకపాటి పచ్చడంబు, ముదుక
నీర్కావిదోవతి మొలను సంచి, తిత్తి వెండుం
గరము ప్రేలహత్తి యొప్ప, నుండు శరుఁ
డను పేరనియోగి యొకఁడు.
హంస. 4. [illegible]6

3 సాంద్రమైనది, చిక్కనిది

వ ... ముదుకవెన్న లంటుకొని మొదుక నయి
పిడిచినం బోలవలచు చుంచుతలలును ...
హరి. పూ. 5 143

సీ ముదుక గాకుండఁ బయ్యెదలోనె కేలార్చి
కలయఁ జంటను నొంటఁ గలప మలఁద ...
ఆము. 1. 60.

4 లావు, స్థూలము, పృథులము.

(దీనికి నిగాగమము నొక్కచోఁ గానవచ్చు
చున్నది.)

సీ. [illegible] ఆ [illegible], [illegible] ఐలకేళి
వలపి నెన్నొక్క, గడియఁ గాంచన కుంభకుంభి
నంబు శైన, ముదుకని చన్నుఁగొన లొత్త
దిగిచి, ఒలువిడి నచ్చఁల్ పరిరంభణముల.
మోఁపుచు జనముఁ మేల్కొల్ప దెలిసి ..
రం రా ఉ 86 పొం. 25 రం.

వ్యవ సన్నబియ్యముకన్న ముదుకబియ్యము
వెల తక్కువ

ముదుకఁడు = ముదుక విశే ముసలివాఁడు,
వృద్ధుఁడు

చం ముదుకఁడ నైన నాదు బలము జేవయున్
వివిధాస్త్రశస్త్రసంపదయును బోయి నీ
గుఱుఁడు భార్గవుచే విను ...
భా. ఉద్యో 4 246.

సీ ముదుకని మస్తకంబునకు దాపున నూఱు
కాండముల్ దలగడగా నమర్చి
జై భా. 2 89.

కం ఇది గాంధర్వవివాహము, సుదతీ మనకిపుడు
సాక్షి సూర్యుఁడె యనవో, ముదుకఁడ నీకొద
దీఱిన, వదలెద వే నొల్ల ననుఁ బ్రవాళాధర
యున్ ... భోజ. 7. 115., శాగ. 10.
పూ. 1236.

ముదుకసరులు. వి. బ. ధాన్యవిశేషము

సీ గరుడసరు లొప్పతుగంటరాజనములు మోఁదుగ
తొడిమలు ముదుకసరులు హంస 4 128.

ముదుగు విశే ముదుక, దళసరి

రగడ. మూల కొదిగెఁ దుది ముదుగుఁగోకల్,
సాలిఁ దాఁచెను సన్నపుఁ జేకల్ ...
బహు. 2 13.

2 మోటుమాట, కఠినోక్తి.

ఆ తొత్తుపేరఁ బెట్టి దొడుకుపేరను బెట్టి, పిల్లి
కూనపేరఁ బెట్టి యిల్లు వెళ్ల తే దటంచు
మెల్లన ముదుగులు, పాఱవిడుచుచుండుఁ బాటఁ
బాట. వైజ 3. 93.

సీ. ఉపబర్హ మెగఁద్రోయ నుంకించి మోముపై

మోముఁ జేర్చినఁ జూచి ముదుగు లాఁడు ...
హంస. 3. 201

ముదుటుంగరము = ముద్దుటుంగరము.

ఉ. కానకుఁ గొంచుఁ బో యిపుడు గాళ్లను
జేతులు గోయుఁ డంచు లోఁ, నూనినకిన్క
రాజు ముదుటుంగర మిచ్చెను ..
సారంగ. 3. 26 , 2. 22

ముదురు. అ. క్రి. 1. లేతదనము వీడి పరిణతి నొందు

సీ. సడలిన నిడుదకెంజడలను ముదురఁ బండిన
నాఁచుదీఁగలుఁ బెనఁగొనంగ ...
హరి ఉ 7 74

కం. ముదిరిన రేయొండలచే. నెద వడ దాఁకంగఁ
గొమ్మ యొడ వడఁ జొచ్చెన్ ..
కళా 3 107.

2. హెచ్చు. అధికమగు.

కం. అని యా రాజకుమారుఁడు, కినిసి పలికెనపుడు
వారికిని మాకును నీ, వనితకు వాదము ముది
రినఁ; జని చెప్పితి మప్పురంబుసభవారలకున్.
భోజరా. 7. 79

సీ. అనఘ మహోదరవ్యాధి నాతనువున, నొదవి
యంతంతకు ముదురఁ జొచ్చె ..
నా పంచ. 4 81.

గీ. వీరశైవంబు ముదిరి యేవేళనైన, హరహర
శివా మహాదేవ యనుచుఁ బల్కు ..
హంస. 3 189.

3. పెరుఁగు, వృద్ధిపొందు.

గీ ధనమదంబును వేదవిద్యామదంబు, మోతు
లక్ష్మీమదంబును ముదిరి కాదె, కాశికా
పట్టణంబునఁ గరుణ లేక, బ్రాహ్మణులు నన్ను
నిటు భంగపఱిచి రకట ! కాశీ. 7. 155

గీ. వెఱ్ఱిశైవంబు ముదిరి మద్విమతి వినుఁడు ...
ఆము. 4. 42. మనుచ. 5. 27.

4. ఒదుగు, ముడిఁగియుండు

కం. అదురుదురే పగదాయకుఁ, బెదురుదురే ధైర్యశ్రీ;
మెదలి జీవితవాంఛన్, ముదురుదురే మూలల
నరి, కెదురుదురే కాక శూరు లెచ్చో నైనన్.
చంద్రా. 6 96.

విశే. 1. లేఁతతనము వీడినది.

గీ. ముదురుఁదీవెలఁ బిగువుగా మోపుఁ గట్టి ...
హర 1 21.

సీ. కంబు సౌందర్యంబుఁ గబళించు కంఠంబు
ముదురు చందురుఁబోలు ముద్దుమోము ..
హ. వరాహ 2. 27.

గీ ముదురు మంకెనపూవు కెమ్మోవి గాఁగఁ,
దములు చూపఱఁ గొలిపెడు కొమరుఁ దవవు,
జోగురాలును బోలెను బాగు మీఱు, కొలను
గాంచిరి మదిలోనికోర్కు లలర ...
యయా. 3 55.

వ. భిల్లపల్లవాధరలు భల్లపరంపరలన్ బగిలించిన
ముదురు వెదుళ్లనుండి జల్లున రాలి ..
ఉ రా 4. 163.

2. మిక్కుటము. ప్రబలినది, అతిశయించినది.

గీ. ముదురుటూర్పులు గెమ్మోవిపదను దివియఁ,
జెమటచిత్తడి చెక్కులఁ జిప్పిలంగ, నున్న
తన్వంగి భయ మేద నుపచరించి, యింపు
రెట్టింపఁ దెరువరు లిట్టు లనిరి. విక్ర. 7. 102.

ఆ. ఎదురు లేనిభక్తి చిదురుపగానీక, యదరు
బెదరు మదిని గదురనీక, ముదురుకరుణ
నన్నుఁ జదురుగాఁ బెనిచెడు గదుర మద్వ్రతంబు
గాచుకుదుర, చెన్న 4. 129.

3. చిక్కనిది, సాంద్రము.

సీ. చంద్రకాంతపునీటజాలైనవెన్నెల, ముదురు
వెన్నెల జుఱ్ఱఁ బదనుఁ జేసి .. పారి. 2. 48

సీ. గదురుకంపు గడించు ముదురు క్రొంజెమటలఁ
జొనుపు పుక్కిటిలోనిజొల్లు విడెము ...
చంద్రా. 2. 40.

4. ముదిమిఁ జెందినది , వృద్ధము.

సీ హిమవన్నగము నందుఁ, గల దొడ్డ బూరువు
గడుఁ బెద్దకాలంబు ముదురు శాఖోత్థ మూల
దృఢము ... భార. శాం ౩ ౩౩౩

జ ముదురుఁ జదువులు, ముదురుతనము, ముదురు
ప్రాయము, ముదురుమానిసి

ముదురుఁజదువులు వి బ (ముదురు + చదువులు) వేదములు, ప్రాఁజదువులు.

మధురగతిరగడ. ముదురుఁ జదువులకు మొదలో
యూయిలు, కుదురై తుది కోడలు రాజిలు..
కు. 1 222

ముదురుఁజదువుల బాపన = బ్రహ్మ

గీ నాల్కపై నువ్వుగింజైన నానవట్టి, యూరె
వేరంపుఁదపసి కయ్యంబుగడుపుఁ గూడుగాఁ
జేసి మెలఁగెడు కోడిగీఁడు, ముదురుఁ జదు
వులు బాపని ముద్దుపట్టి. చిత్రభా 5. 43

ముదురుఁతనము వి. (ముదురు + తనము వార్ధకము, ముసలితనము

వ ఇట్లు వారించి యిది శాపంబున ముదురుఁ
దనంబు నొందిన బృందారకసుందరి గావ
లయు ... భార. అను 2. 21.

ముదురుప్రాయము వి (ముదురు + ప్రాయము) వార్ధకము, ముసలితనము.

గీ. ముదురు ప్రాయంపుఁ బడతుల మదనకథలు,
బొడమచో సిగ్గుపడి పాఱిపోఁవ జొచ్చె
భా 6 203

ముదురుమానిసి. వి (ముదురు + మానిసి) వృద్ధుఁడు

వ తొలఁగ కక్కడక్కడ భద్రపఱచి ముసురు
మానుసుల కతంబునఁ బోఁ గూడక నమో
నమో యనుచున్న వారను ..
కువల. 2 148

ముదుసలి.. విఱ. (√ ముదియు. బ ముదుసలులు, ముసుసళులు, ముదుసళ్లు,) వృద్ధుఁడు, ముసిలి వాఁడు , వృద్ధురాలు, వృద్ధము.

చం మొదల నుపేంద్రుఁ డై యతఁ డమోఘ
పాతక్ భృగుపత్నిఁ ద్రుంచి యు,ముత్రదుసలి
గేహినివిరహము నయశ్శ్రీన పొందు
మన్న . ఆము ౬. 48.

గీ ముదుసళ్లు దపు కిమ్ముఁ జదివికొండ్రు,
నాక పితులకు హిత మగుఁగ మేలె, యొలసి
చెప్పెదరు . భా ఆది ౩. ౩౪

గీ .. కడలప్పు శెక్కు, వాయితము సేయు
ముదుసళ్లు వాఁడువాఁడె, గడమోపుల
ముందటఁ గదలుఁ దనుము .
హం పూ 6 21

కం ఆదిగా కే లిటు పట్టిన, యది మొదలుగఁ
జింతచె నహర్నిశమును నా, కెమరెడు రెచూసు
నొక్కలు, ముదుసళ్లును ఒత్తమోహమున నను
నా త్రిన్. మనుచ. ౩. 1౬౦.

సీ నొవ్వులు దఱు చయ్యె నిప్పుడె చని వేగ
పెద్ద తౌముదుసళ్లఁ బిలిచి రారె ...
ఇందు. 2. ౬౦

వ ముదుసలిచక్రవాకంబులతో నెకసక్కెం బాడు
వీఁగుచున్నులప్రేఁగుఁదనంబునఁ దనతనూపల్లి
జలదరింప .. భీమ 2 11౦.

2 పండుటఁ జెందినది.

గీ పసిఁడిగట్టున కొకవింత మిసిమి యించి, నెరసెఁ
గడసారి ముదుసలి తెలుపు యొండ . .
పారి 4. 43

ముద్గపర్ణి. సం. వి. ఈ. స్త్రీ అడవిపెసర (వృ వి)

ముద్గభుజము. సం వి. జ్. పుం. గుఱ్ఱము.

ముద్గభోజి. సం. వి. న్. పుం గుఱ్ఱము

ముద్గము సం. వి అ. పుం. 1 పెసర (వృ వి ,
2. మూఁత, కప్పు. 3. పక్షివిశేషము.

ముద్గరము సం. వి. అ పుం. . ప్రుఘణము, అస్త్రవిశేషము.

౨. సుత్తి, సమ్మెట. ౩ వేత్రము, న్యాయాధిపతి
యెద్ద నుండుభటునిచేతిలో నుండెడి వెండికఱ్ఱ
4 మంటిగడ్డలు పగులఁ గొట్టెడి కొయ్య.
౫ ముకుళితము, మొగ్గ. ౬. స్వర్ణగారము,సత్త్ర

లింగము (వృ. వి)

పుం న ఒకజాతిమల్లి (వృ. వి),

ముద్గలము. సం. వి. అ. న. రోహిషతృణము, ఒకచనుసుగడ్డి (వృ. వి).

ముద్గలుఁడు సం. వి. అ. పుం. ఒకానొక ఋషి

ముద్గష్టము సం. వి. అ. పుం. వనముద్గము, అడవి పెసర (వృ. వి.) (వాచ.).

ముద్ద¹ వి. (త. ముత్తై) కబళము, కడి.

కం. . గొబ్బున నొకముద్దఁ జేసి కొని మ్రింగుఁ జుమీ! .. సీలా. 2 ౯౫.

గీ. మెసవడు ముద్దలు గావించి మెసవి మెసవి .. దశా 2 4౭౯, ఆం. భా 2 260.

2 పిండము, ఉండ

కం. లోహమయదైత్యనగరీ, గేహంబులు హరశ
రాగ్నికీలాజ్వాలా, దాహమునఁ గరఁగి
మూఁడుస,మూహము లై పెద్ద పెద్దముద్దలు
నయ్యెన్ ... భీమ. 4 141.

కం. మానక నిను దూషింపుచు, మానిని విను ముద్ద
జేసి మన్ను గొనంగా, నానాఁటికి నాలీచుల,
చే నది యంతయును బోపుఁ జెడి పుడికిళ్లన్
భోజరా. 8 90.

జ. ముద్దకమ్మరి, ముద్దకవ్వము, ముద్దకూడు, ముద్దకొలిమి, ముద్దగించు, ముద్దీఁజె

ముద్ద² విశే. (సం. ముగ్ధా, ప్రా. ముద్ధ) ముగ్ధ, అమాయకురాలు, గోల. (చూ. ముద్దరాలు.)

జ. ముద్దరాలు, ముద్దఱికము, ముద్దియ,

ముద్దకమ్మర. వి. (ముద్ద¹ + కమ్మరి.) ఱాయి కరఁగి యినుము చేసెడియొక్కజాతి (ముద్ద కమ్మరివాఁడు. శ. ర.)

ముద్దకవ్వము. వి. (ముద్ద¹ + కవ్వము) మ్రాని బిళ్ల తగిలించినకవ్వము (శ. ర).

ముద్దకూడు. వి. కబళాన్నము, మాధుకరాన్నము.

సీ. హీనవృత్తిని బిచ్చ మెత్తి గోడలు దాఁటి
ముద్దకూళ్లకుఁ బోయి మొత్తులఁ బడి ..
వేణు. 41.

ముద్దకొలిమి వి. (ముద్ద¹ + కొలిమి) ఱాయి యినుముగా కరిగెడికొలిమి (శ. ర.).

ముద్దగించు. అ. క్రి. (√ ముద్ద¹) ఘనీభవించు, గడ్డకట్టు

ద్వి. ధృతి ముద్దగించిన దివ్యామృతంబు, లత
గరిగొన్నమూలస్తంభ మనఁగ .
పండితా. దీక్షా. ౭ పా.

ముద్దట వి. పిడుక

కం. గుడిలో ముద్దట లణఁచిన, గుడిలో వెంట్రు
కలు వాచికొనినను నెప్పుడుం, గడు వెఱవక
వర్తించిన, గడుసరి నరకాగ్నిశిఖలఁ గ్రాలు
మహేశా .. శివ. సా. 293.

ముద్దయ్య. వి. (ముద్దు + అయ్య) కుమారస్వామి (శ. ర.)

ముద్దరాలు. విశే. (ముద్ద² + అలు బ. ముద్దరాండ్రు) ముగ్ధ, గోల.

చం. ఇది గడు ముద్దరాలు పను లేమియుఁ జేయఁగ
నేరదెంతయున్, మృదు వొకకీడుపాటునకు
మేకొనఁ జాలదు ... భార. విరా. 1. 103.

ఆ. చాల ముద్దరాలు జవరాలు గోమరాలు,
నీకుభాత్మురాలి కెవ్వఁ డొక్కొ, మగఁడు
సెప్పు మనిన
భాగ. 9. 72 ఆం. భా. 2 105.

(ముద్దురాలు = మనోజ్ఞురాలు శ. ర. పా.)

వి. స్త్రీ. ఆఁడుది

కం. మీలుం దామరపూలున్, మే లగునమ్ముద్ద
రాలిమినుకుఁ గనుఁగవన్, బోలక నీట ము
నింగెన్, మూఁకు దొర గాక యిర్లు మూలకుఁ
జేరెన్ అచ్చ. రా. బాల. 181

మ. సరసిం దోఁచినముద్దరాండ్ర మొగముల్
సత్యంబుగా మించుటా,మర లంచున్ బరువెత్తఁ
బోవుదు మదోన్మత్తద్విరేఫంబులు ...
ఉ. రా. 6. 84.

సీ. . . ముద్దాడుఁ బలి కేఁటిముద్దరాలి .
కాశీ 2. 48, దశా. 9. 84

ముద్దఱికము వి (ముద్ద² + ఱికము) ముగ్ధత్వము ముద్దరాలితనము.

ఉ వచ్చి తదీయమందిరముపవర్తన లెల్ల నెఱింగి
యక్కటా. సచ్చరితంబు గల్గుసతిచాద్భువ
ముద్దఱికంబు చూపుచున్, ప్రముచ్చిలి రాత్రు
లీజంబి మూఁడుజగంబులు మ్రింగుచుండె
కేయూర. 8 228

ముద్దాడు సం క్రి (ముద్దు + ఆడు) ముద్దుపెట్టుకొను, చుంబనము చేయు

ఆ ఆంతి చెక్కు నొక్కి యక్కునఁ జేర్చి ము,
ద్దాడి నీకు ఫలము లారగింప, పెంచినన్ని
దెత్తు .... ఉ రా 5 96

మ . జిగిలాళ్వా చెప్పపున్ ముద్దుచెక్కిలి
ముద్దాడుచు దశా 8. 77

సి ముద్దాడ వలదె యీ మోహనా గునిమోము
గండచక్కెర మోవి గలఫలంబు ...
విజ వి 1 71

(ముద్దిడు. శ ర పా.)

2. చుంబనాది పూర్వకముగా లాలించు, బుజ్జగించు.

కం .. మగువయుఁ బతియుం, బొదలెడి విస్మ
యము మనో, ముదముందఱుకొత్తఁ గొడుకు
ముద్దాడి తగన్ . హరి పూ. 5 188.

సీ. బలితనూజుం డైన బాణాసురుఁడు దొల్లి కార్తి
కేయుని శూలి గారవించి, ముద్దాడు నెడ నూచి
మోదంబు ఖేదంబుఁ బొడమ నెమ్మనములోఁ
గొడుకు నిట్లు పాటింపఁడేఁ దండ్రి
ఉ. హరి. 5 9

మ. ... మఖశాలాగ్రంబునన్ శ్రాద్ధదేవుని
గట్టించెను వీరభద్రుఁడు భటవ్యూహంబుచే
నాగ్రహంబున ధూమోర్ణపయోధరద్వితయ
మున్ ముద్దాడుహస్తాబ్జముల్ .. కాశీ. 7.89.

(ఇట పుణుకు అని భావము. ఆదరించు అని శ. ర).

ముద్ది¹ విశే. (? ముదియు ము లా పె. వృద్ధాంగన

గీ. అసిన నమ్ముద్ది మంచి దకైన నేమి నా తనూ
జననదాన నవనకాక్య, మద్దిగన నీకు
నిదియు లే దన్న నందు, నర్ధ మిచ్చిన యవ్వారి
నడుగువెట్టు . శుక 3 49.

గీ ముద్ది యన రాదు గ్రద్దన నయ్యొద్దు వెస్
శుక. 3 21.

ముద్ది² వి ఇడుము, ఆపద (శ ర)

ముద్దిడు, స క్రి. (ముద్దు¹ + ఇడు ముద్దుపెట్టు
కొను, చుంబించు

ఉ నద్దంకకన్నె కన్నుఁగవ చొక్కపుఁ జెక్కులు
మోవి నొక్కమై, ముద్దిడునేఁ మోవికిని మోవి
కొలంతఁ గలంచి వెలపు, జెక్కు బంచ
నత్తుఁ గని పెంచిన మేటికిఁ బ చవత్తిరో,
దద్దిర యంచు నవ్వు చతురాస్యుఁడు మాకుఁ
జిరాయు లీవుతన్ రా వి 1 8.

ఉ ముంగిట నాడుపుత్త్రుఁ డతిమోదము నందను
దొలఁ గాంచి వేడ్కం గరయుగ్మ మెత్తి చిఱు
గంతులతో నెడయేడ్పుతోడ డాయఁగఁ జెలఁగి
యెత్తుకొని యక్కునఁ జిక్కఁగఁజేర్చిముద్దుమో,
ముం గమియాఁ ముద్దిడుట ముజ్జగ మేలుట
గాక యుండునే కవిక 1 40.

ముద్దిడుకొను స క్రి (ముద్దు¹ + ఇడు +
కొను. స్వార్థమున) ముద్దుపెట్టుకొను

కం. విద్దెములు సేయరాదో, ముద్దులపట్టీ యటంచు
ముచ్చటదీఱన్, దద్దయుఁ దలిదండ్రులు తను,
ముద్దిడుకొన నజుఁడు వెలయు మోహనలీలన్.
ఇందు. 2. 17.

ముద్దియ¹ వి (√ముద్ద²) (స్త్రీ), ఆఁడుది

కం. అనుటయు దరహసితము మో,మునకుఁ దొడవు
గాఁగఁ బలుకు ముద్దియ ...
భార. విరా 1. 815.

ఉ గద్దియ డిగ్గి కౌశికుఁడు గాదిలిసూనుఁడు గొండ

పట్టినన్, ముద్దియ దతుహూఁతుసు విమూఢత
రెండవపుత్త్రుఁడైననుం, దద్దయు వేడ్కఁ జూతు
నని . కాశీ 6 21.

ఉ ముద్దులు గుల్కుకుందనపుముక్కలిపీట వసించెఁ
దమ్మిపూ, ముద్దియగద్దియం దొలుచు ముద్దియ
యుద్ది యనన్ శుభోన్నతిన్ ..
విజ వి. 3. 92.

2 ముగ్ధ, గోల.

సీ ... ముద్దరా ల్ముద్దియ ముగుద యనఁగ, ముగ్ధ
యొప్పను ... ఆం. భా. 2. 105

ముద్దియ(ద్దె)^2 వి (సం. ముద్రికా, ప్రా. ముద్దిఅ) తామరపువ్వులోని దుద్దు, కర్ణిక

ఉ అద్దము చూచి చంద్రముఖి యందముగాఁ
దిలకంబు కస్తురిన్, దిద్ది యనేకరత్నమయదివ్య
విభూషలు దాల్చి యొయ్యెడన్, ముద్దులు
గుల్కుకుందనపు ముక్కలిపీట వసించెఁ
దమ్మిపూ, ముద్దియగద్దియం దొలుచు ముద్దియ
యుద్ది యనన్ శుభోన్నతిన్ విజ. వి. 3. 62.

ఉ పొద్దెపుఁదేఁటి ఱెక్కకొన సోఁకులచే రవళించు
తమ్మిపూ, ముద్దెడుమామిస, ద్దడర మోదుగు
నేజయుఁ నల్వకేడెమున్ . ప్రబంధ 5. 14.

గీ పొలుచుఁ గర్ణిక దుద్దు నా ముద్దె యనఁగ.
ఆం. భా 1. 165.

ముద్దీఁటె వి ముద్దు + ఈఁటె) ఏనుఁగును బోడిచెడి ఒరగోల (శ. ర.).

ముద్దు వి (క ముద్దు త ముత్తు) 1. చుంబనము,

(చూ. ముద్దాడు, ముద్దుగైకొను, ముద్దుగొను,)

గీ. ముద్దు నాఁగను జుంబనం బొప్పుచుంతు ...
ఆం భా. 2. 180.

2 ముద్దు వచ్చుపని, ఇంపు గలిగించు పని.

ఉ సందిలి పట్టి యాడు మన నాట్యము లాడుచు
ముదు-న్ మహా, నంద మొనర్చె బాలిక
దిన-బును జుట్టపుఁ బూవుఁబోండ్లకున్.
కళా 6 200.

3 ఆదరము

(చూ ముద్దుగావించు)

4. సొంపు, చక్కఁదనము, ఇంపు, మనోహరత్వము

సీ, పలుకుల ముద్దును గలికి క్రాల్గన్నుల తెలివును
పలుకు చన్నుల బెడంగు .
భార. ఆది 8 27

గీ ముద్దు, చిలుకు నచ్చు చిలుకల కొలుఁకు
లపుడు ... దశా 2 268

సీ తరుణాంగుళీధూతతంత్రీస్వనంబుతోఁ జిలిబిలి
పాట ముద్దులు నటింప ... మనుచ. 2. 27.

5. ప్రేమము

చం. వలిమలయల్లువాఁడు తలవాఁక ధరించిన పూవు
గుత్తి వేఁల్పుఁగమిజీవగఱ్ఱ యుడివోవని
చేఁవ్వల వెంకి వెన్నెల ల్మొలచినపాదు పాల్కడలి
ముద్దులపట్టి నృసింహకృష్ణరా, యలఁ గరుణా
రసంబు నినుపారెడిచూపులఁ జూచుఁగావుతన్.
పారి. 1. 6

వ. ... అద్దేవదేవునకు ముద్దులమనుమలు
గావున దశా 3. 125.

చం . క్రుసు, కన్నక పలుమాఱుఁ జూపఁ జెలి
కత్తెలు ముద్దులపాప పొమ్మనన్, మొకము
సగంబు వాఁచె మణిముద్రికలం జిఱునవ్వు
గప్పుచున్. ఉ హరి 5 54.

(ముగులపాప = ప్రేమాస్పదమైనది, అమాయకురాలు)

విశే. 1 మనోజ్ఞము, సుందరమైనది

కం. అద్దేవుఁడు బైపడ, గద్దింపుగ శైల న్య కనుఁ
గీటంగాఁ, బెద్దవడి నటించుచు న,ముద్దియ
చిఱునగవుతోడ మ్రొక్కుచు నిలిచెన్.
ఉ హరి 5. 59.

చ తెలికనువోయిమిం ములును దిన్న నినవ్వులు
ముద్దుమోములున్ . విక్ర 1. 79.

కం. వలనుగ నపుమ్రద్దుంబై, దలి వలి నిట్టూర్పు

కమ్మతావులకే వా,విలి సవిచె ననఁగ ని వే,
ల్పుల ముస్నె వ్వారి నెట్లు పూజించెకో
రసిక. ౨ 127

2. ప్రేమాస్పదము, అనుఁగు

శా. క్షోణీవల్లభు ముద్దుగన్నెనునుఁబల్కుల్ గ్రోలు
కోలేపి సి, ర్వాణానందము త్రైనపీనులకుఁ
ఁత్పాప్తయిబు గంధర్వరాడ్వీణానాద మొకింత
సమ్మోదము గావింపంగ నింద్రాదిగీ,ర్వాణాధీశ
చతుష్టయం బరగెఁ దారావీథి దూరంబునన్
శైవ. 7 35

ఉ. ద్వారకముద్దుఁజెల్లెలఁట తన్నగరీమణి సృష్టి
యన్నిటం, దిరుగ దైవచో నిదియ నేర్పులమే
లని మెచ్చి చెసెఁబో, ధారుణి విశ్వకర్మ ...
విజ వి 1. 20

ద్వి ప్రొద్దు నేఁ డిదె గ్రుంకెఁ బోలమునుండి,
ముద్దులేగలు వచ్చి మొవలఁ గలసె ...
ద్వి హరిశ్చ. ఉ 1684 పం.

ముద్దుఁడు విశ. ముగ్ధుఁడు, గోల, బేల.

గీ. తేరపని మానిపిన వాసుదేవుఁ డిలకు,దాఁటి
శాతాసివైచె మాధవునిమీఁదఁ, బదిశరంబులఁ
ద్రుంచి గోపాలవిభుఁడు, ముద్దుఁడును బోలె
కన్నులు మూసికొనియె. ఉ, హ 3 100.

ముద్దుగలకాళ్ళపురువు. వి. (మూఁడు + దుగల + .) జంటముక్కాలి, షట్పదము, తుమ్మెద.

ముదుగల తల్లుల బిడ్డఁడు వి కుమారస్వామి.

ముద్దుగలము వి (మూఁడు+దుగలము) ఆఱు బేడలు

ముద్దుగా అవ్య అందముగా, మనోజ్ఞముగా.

ముద్దుగుమ్మ వి (రూ. ముద్దులగుమ్మ)) మనోజ్ఞురాలు, స్త్రీ.

సీ ముద్దుగుమ్మకు శిలీముఖమయ్యెఁ దుమ్మెద
రసిక. 4. 39.

ముద్దుగురియు అ క్రి. మనోజ్ఞముగా నుండు.

సీ ముత్యాలసరులతో ముద్దుగురిసె ..
శైవ ౩ 13.

ముద్దుగులము వి. రూ ముద్దుగంము

ముద్దుగొను అ క్రి చుంబనము చేయు

ముద్దుగైకొను. అ క్రి. చుంబనము చేయు

ముద్దుటుంగరము వి రూ. ముద్రటుంగరము.

ముద్దుటుంగ్రము వి రూ ముద్రటుంగరము

ముద్దుపెట్టుకొను. అ క్రి చుంబనము చేయు.

ముద్దుప్రాలు వి ధాన్యవిశేషము

ముద్దుముద్దు విశ జిలిబిలి

ముద్దురాలు వి ముద్దుగత్తె

ముద్దులగుమ్మ వి ముద్దుగత్తె

ముద్దులాఁడి వి విశ ముద్దుగత్తె

ముద్దులాఁడు వి మనోజ్ఞుఁడు.

సీ పిఁడిచే నదుని వెలఁదికి జగమెల్ల ముఖ
మందుఁజూపిన ముద్దులాఁడు .
భాగ 10 పూ. 1253.

ముద్దులుగుల్కు. అ క్రి మనోజ్ఞముగానుండు.

ఉ. ముద్దులుగుల్కు నీ భువనమోహన కుండల
రత్నదీధితుల్ .. కవిక. 6 207.

ముద్దులుమూటగట్టు అ క్రి. మనోజ్ఞముగానుండు.

ముద్దె వి. 1 పద్మబీజకోశము, కర్ణిక.

ఉ కొమ్మలతోడి హస్తములు గుత్తపు ముద్దెల
ముద్దుగుల్కు పొందమ్ముల ..
పంచ 24 154. (ప్రా.)

పొలుచుకర్ణిక దద్దునా ముద్దెయనఁగ ..
ఆం భా 1. 224

2. ముద్దియ

ముద్ర. సం వి ఆ స్త్రీ. 1. ముద్దర, సీలు.

2 అంగుళీయకము లోనగువాని యందుండు సంజ్ఞాక్షరములు

3 సంజ్ఞాక్షరములుగల యంగుళీయకము

4 బంగడ, ధాన్యపురాశిపై వైచు సీలు

5 భుజములపై వైచుశంఖము చక్రము లోనగు ముద్ర

6 నృత్తహస్తములలో నొకటి

7 జపము సేయు సమయమందుఁ బెట్టుకొను అంగుళీ విన్యాస విశేషము.

8 నాణెము

9 కావ్యాలంకారశాస్త్రమ దొక యలంకారము. సరియైన పదములతోను నామములతోను వస్తువర్ణనము గావించుట ముద్రాలంకారము.

10 బిరుదు వర్ణములగల పతకము

ముద్రణము. వి అచ్చుపని, ముద్రితప్రతి.

ముద్రణపత్రము వి ఆచ్చు నిర్దుష్టముగా పడినదో లేదో చూచుటకు మొదట ముద్రించిన కాగితము, (ప్రూఫ్సు విల్యమ్స్)

ముద్రాంకము, ముద్రాంకితము విణ ముద్రితము

ముద్రాక్షరము వి ముద్రవైచిన అక్షరము.

ముద్రాకారుఁడు వి ముద్దరలు చేయువాఁడు.

ముద్రామార్గము వి. బ్రహ్మరంధ్రము

ముద్రాయంత్రము వి. అచ్చుయంత్రము

ముద్రారక్షకుఁడు వి. ముద్రలను భద్రముగా నుంచువాఁడు

ముద్రారాక్షసము. వి విశాఖదత్తుఁడు సంస్కృత భాషలో రచించిన యొక నాటకము పేరు.

ముద్రించు సం స క్రి. (గొండ్లెము) 1. వేయు, బిగించు, తాళమువేయు

కం కలువలకు వన్నెలిందిర, తలుపులు ముద్రించి
యున్న తామరసగృహంబులు పొడగుటన్
మూల్గుచు, నలిభూతము లందులోన నధివసి
యించెన్ కవిక. 4. 79.

2 ముద్రవేయు, సీలువేయు.

ఉ పంచశిలీముఖుండు తుషబాణమునన్ జగమెల్ల
గెల్చియ, భక్త్యంచిత పుష్పవృష్టి మకరందావళి
నింపఁగ నిప్పు డల్లుముద్రించినజాడ దెల్పె
సువతీ మధుపంబు పరిచ్ఛదచ్ఛటాకంచుకితో
త్పలంబుతుదకమ్మనఁ జిక్కి యచంచలా
కృతిన్. వసు 4 133

ముద్రితము సం విణ (అ ఆ అ) 1 ముద్ర వేయఁబడినది. 2 మూసివేయఁబడినది, ముద్దర వేయఁబడినది 3 వికసించినది, ముకుళితము 4. అచ్చువేయబడినది.

ముధా సం అవ్య. అ 1 వ్యర్థము, ప్రయోజనము మాలినది

ఇది ముధాప్రయాసము మొదలగుచోట సమాస పూర్వపదముగామాత్ర ముండును)

మునగ వి (త మురుంగై.) 1. శిగ్రువు, ఒకానొకచెట్టు.

గీ ఇఱుకుమ్రాను పెరంటిలో నెక్కుఁగావి, మున
గలును జొప్పపెనువామి ... తనర నిరతంబు
వెలయు నాతనిగృహంబు ...
శుక 2 408. (మునుఁగు అని చి. ని పా.)
ఆం. భా. 2. 44.

2 శిగ్రుఫలాటువు, మునగకాయ.

ఆ. మునగ యుల్లి యడవిమునగ దుర్మాంసము,
లానుగమ్మ మలిన మైనయుప్పు, గటియజీల
కఱ్ఱగలివేము గురుజ యిఁగువ ప్రవర్జనీయ
కోటి. భా॰ అను 8 189.

మునగపూజిట్టువ వి. పక్షివిశేషము

సీ జిట్టున మునగపూజిట్టువ గిజిగాఁడు వల్లడ
పొడిపిట్ట వంగపండు.

ఆ. అవి రాయెనపక్షు లతఁడు దీర్పు .
హంస. 3 12.

మునన వి. పతఘ్నమానిమీఁది యరభాగము మీఁట (శ ర)

ముని. విణ. మునుశబ్దమునకు వృత్తియం దుత్తర పదము పరమగునపుడు వికల్పముగా నగు రూపము.

ఉదా : మునికాళ్లు, మునిపండ్లు, మునిమాపు మొ.

ముని సం. వి. అ. పుం. 1. ఋషి. 2. దమనకము (వృ. వి) 3. బుద్ధుడు. 4. ప్రియాలువృక్షవిశేషము 5. మామిడిచెట్టు. 6. ఏడు సంఖ్యకు సంకేతపదము.

మునిగించు. సం. క్రి. (√మునుఁగు) మునుఁగునట్లుచేయు. ముంచు, నశింపఁజేయు

చం. వనవిలుకాఁడ మన్మథ యనాథవధూవధపాత
కంబు నిన్, గొని మునిగించెఁ గ్రూరహరకోప
కటాక్ష శిఖిస్వరూప మై ... నైష. 2. 135

మునికా(గా)లు. వి. దే. (మును¹ + కాలు)

1. పాదాగ్రము, కాలికొన

సీ. మునికాళ్లు మోపి నిక్కినఁ బదచ్ఛవి వేల
యును బల్లవించిన యొప్పు మెఱయ ...
నృసిం. 2. 81

సీ. మట్టియ లొండొంటి బిట్టుదాఁకఁగ నేల నందంద
మునిగాళ్ల నప్పళించు ...
భార. విరా. 2. 250.

కం. అని చిందరేఁగిన ట్ల,చ్చెనఁటి ధరాసురుఁడు
చెంతఁ దేపడిననిధిన్, మునిగాలఁ దన్ని చను
గతి ఘనజఘనం బూని యబ్బగాఁ డయి
పోయెన్. వేం. పంచ 4. 292.

2. అగ్రపాదము, ముందరికాలు.

సీ. కదిసితో మునిగాలు గఱచి వెంబడి దీయఁ
దిగిచి తోడనె లేవఁ దెరువుఁ గట్టు ...
చంద్రా 2. 91.

సీ. చెవులు ఱిక్కించి చూచి మునిగాల్వ్రాకి నెత్తి
కొట్టుఁ దేఱులఁ జూపకట్టువడఁగ .
రాజ. చ. 2. 75

మునికోల = ములుకోల. వి. 1. తోత్రము, కొరడా.

చం. .. సత్వసేనుఁ డు,క్కున నిగిడింపఁ జేతి ముని
కోలయుఁ బగ్గములున్ మహీతలం,బున నొగ
లందునుం బడిన భూవర పార్థుఁడు క్రోధదీప్తుడై.
భార. కర్ణ. 1 069.

మ ... అ,స్పునపాదక్ష్యముఁ బూని కగ్గములచేఁ
జోదిత్యంబుగాఁ బట్టుచున్, మునికోలన్ వడిఁ
బూన్చి ఘోటకములన్ మోదించి తాడించు
చున్ ... భాగ. 1. 228

2. ఆరెగోలు, వృషభాదులను నడుపుటకై పొడిచెడి కఱ్ఱ.

గీ. ఎక్కి వారలు నాయంయమీశ్వరుండు, నిశితతర
మగు మునికోల నెత్తు రోలుక, మోపుమను ...
భార. అను. 2. 810

వ. ఇట్లు తాఁ దెచ్చినయెద్దు నెనుపోతును మెడఁ
గాఁడి గీలించి ప్రచ్ఛన్నరూపంబునం జాదరతులు
తోలు మోకు మునికోలయు నంటఁగట్టి పెద్ద
యేఁడికోల యమర్చిననాఁగలి భుజాగ్రంబునం
దాల్చి . శేష. 3 199.

మునిగొంగు = ముంగొంగు. వి. (మును¹ + కొంగు) చెఱఁగుకొన.

చం. . . కుంచికాం,గ్రముల వలిపంపుఁజేలమునిగొం
గొకయించుక యెత్తి ... శుక. 1. 281

మునిచీకటి వి (మును¹ + చీఁకటి దీనియామ్రేడితరూపము మునిమునిచీకటి.) పొద్దుగ్రుంకినతోడనే పర్వెడుపలుచని చీకటి.

గీ. . మునిచీకటి ముఱిచీకటి. మసక ... యనెడి
నవతమసనామధేయ మై యలరుచుండ ...
ఆం. భా. 1. 148.

మునిమునిచీకటి = అపసంజవేళఁ బర్వెడిమిక్కిలి పలుచనైన చీకటి.

చం. మునిమునిచీకటి న్నడువ ముంగిటవాకిటనైన
నొంటి,బాటున నడయాడుఁ జవ్వనుల డొంకక
పయ్యెదనైనఁ జెట్టనై,నను బెడనైనఁ
బట్టు . . దశా. 8. 223.

మునిచెఱుఁగు = ముంజెఱుఁగు. (వి. మును¹ + చెఱుఁగు) ముంగొంగు.

గీ. చేరి రవ్వెలఁ దమమునిచెఱుఁగులందు, గాసు
దుడ్డును బంగారుపూస వెండి,తునుక మొదలింటి

చిలువాఁడు గొనిన దెల్లఁ, గొనుచు మగనాండ్రు తమకల్లగుట్టు మెఱయ ... శుక. 2 117.

మునిత్రయము సం. వి. అ. న. పాణినికాత్యాయనపతంజలు లనుముగ్గురుమునులు.

మునిద్రుమము సం. వి. అ. పుం. స్యోనాక వృక్షము

మునిపల్లు వి. దే. (మును¹ + పల్లు) ముందు భాగమునం దుండుపల్లు.

(బ. మునిపండులు, మునిపండ్లు, మునిపల్లులు)

చం. .... తద్గణాధిపుల్, ఒలువిడిఁ జుట్టి పూషు
మునిపండులు డుల్లఁగ వ్రేసి కిసునన్ .
కు. సం. 2 212

గీ. నాటుకొని శ్రీమహాశ్మశానమున నున్న, యణు
కవగ్నాళ్ళలవటుఁ డైన నాగ్రహమున, గర్వి
తోద్ధతి నేతెంచుకాళరాత్రి, మృత్యుదేవత
మునిపండ్లు మెఱుకఁ జాలు. కాశీ. 2 47

సీ. మొసవాడఁ ద్రిప్పి తోమినమునిపండ్లపైఁ
దళుకుతళ్కు నెడు కుందనపురవలు ...
రా. వి. 2 57

మునిపిత్తలము సం. వి. అ. న. రాగి, తామ్రము (త్రి. ని.).

మునిపుత్రకము సం. వి. అ. పుం. 1. కాటుకపిట్ట. 2. దమనకవృక్షము.

మునిభేషజము. సం. వి. అ. న. 1. హారీతకి. ఉసిరిక (వృ. వి.) 2. ఉపవాసము, పస్తు.

మునిమనుమఁడు. వి. (మును + మనుమఁడు.)

వ. ప్రపౌత్త్రుఁడు, పౌత్రునిపుత్రుఁడు.

1. రుద్రపవనేంద్రాదులు మనుమ లై ముని మనుమ లై వృద్ధినొందుచుండఁగ నందఱకు నాధారభూత మై కూటస్థబ్రహ్మం బైన నీకు విచారం బేల యని సాభిప్రాయంబుగఁ బల్కిన విని హరి యిట్లనియె. వేం. మా. 4. 137.

2. పౌత్త్రీపుత్రుఁడు, దౌహిత్రునిపుత్త్రుఁడు; దౌహిత్రీపుత్త్రుఁడు.

మునిమనుమరాలు వి. (మును¹ + మనుమ + ఆలు) 1. పౌత్త్రునిపుత్త్రిక. 2. పౌత్త్రీపుత్త్రిక, దౌహిత్రునిపుత్రిక, దౌహిత్రీపుత్త్రిక.

మునిమనోహరాలు వి. సం. వి. బ. ధాన్యవిశేషము.

వ. ... రాచవన్నెలు తులసివనమాలికలు సింధుకర్పూరాలు రాయమెచ్చులు నేఱుమల్లెలు మునిమనోహరాలు వెండిగుండ్లు .. అను నూటనాలుగువగల పైరులచేరుడుబియ్యంపు పట్టి పసాదంబులు ... ప్రబంధ. 112.

ముని(ను)మాపు వి. (మును¹ + మాపు) ప్రదోషకాలము, సంజ.

ఉ. అచ్చటు వాసి యల్లఁ జని యాహ్నిక వర్తన
మాచరించి రా, లచ్చివికాస మందఁగ నలం
కృతుఁ డై మునిమాపుదర్శనం బిచ్చిన మంత్రి
భృత్యసుకవీశ్వరు లాదిగ నెల్లవారలున్, వచ్చి
మహీశుఁ గొల్చి రనివారణఁ జిత్తము లంకు
రింపగాన్. నిర్వ. 9. 84.

సీ. మునిమాపుజిగిఁ దొలంగిన తమ్మిరేకులరీతిఁ
గన్నులదైన్యరేఖ దోఁచె ... అని. 3 121.

కం.... అమ్మర,మున నొక్కెడ విశ్రమింప మునుమా
పగుడున్ ... దశకు. 7 65.

సీ. చామనిచాయదాసరి ముత్తె మిచ్చినకల మొన్న
మునుమాపు దెలుపవలెనె ...
రా. వి. 2. 11, పారి. 1. 49
ఆం. భా. 1. 94

మునిమీసము వి. (మును¹ + మీసము) అప్పుడే మొలచుచున్న మీసము.

(దీని యామ్రేడితరూపము మునిమునిమీసము చూ. మునిమీసము.)

మునిముంగల. వి. (ముంగల + ముంగల.) మొట్టమొదట. (శ. ర.)

మునిముచ్చు. వి. (మును¹ + ముచ్చు) పశ్యతోహరుఁడు, పచ్చెకాఁడు చూచుచుండఁగా దొంగిలించువాఁడు; పశ్యతోహరురాలు, పచ్చెకత్తె.

కం. మునిముచ్చులారా మీచేసినపని యటు గట్టిపెట్టి
చేకొని యేలా, నను దళిమితి రిక నేయ,
వవకుఁడు నాతోడిదొంగ లైతిరి మీరున్.

ప్రభా 5 70

గీ. వైచి సరగునఁ గ్రమ్మఱ వచ్చి తలుపు, మూసి
గడెపెట్టి యింక మునిముచ్చు కాన, యిటు
మొగం బైన నాకొద్ది యెటఁగె ననుచు, నిటి
కిపి వచ్చె నవ్విటకంటకియును.

వి. ప్ర 4 50

(ఇట దొంగముని యని యర్థాంతరము.)

వ. . వాదులు ప్రౌఢులు చేయుమునిముచ్చు
బోధలు వినం బనిలేదు. వరాహ. 11 57.

కం. పెను వల్లభ కన్నుండం, గను పాపం దవియ
నేర్పు గలమునిముచ్చి, వనిత తగదిచట
నుండన్, వెనుకను దిద్దుకొనవచ్చునే యొక
లైవన్. కళా. 6. 196.

మునిముద్ర సం. వి. అ. స్త్రీ. మౌనవ్రతమును సూచించు ముఖాంగుళి విన్యాసవిశేషము

(సంగీత పారవశ్యవర్ణనము)

సీ. చెలి యని కొమ్మపై చేతు లూఁదనికొమ్మ
మునిముద్ర దాల్చనిముద్దుగుమ్మ. యాసఖాస్థలి
లే దయ్యో ... సమీర. 6. 210.

మునిమునిమీసము. వి. (√మునిమీసము) నూనూఁగుమీసము.

సీ. మునిమునిమీసంబు మొనయునేఁటనె యమళ
తళ మొనర్చె కౌశలముగన్న .. ప్రబంధ. 29.

మునిము(ము)చ్చు. మి వి. (ముని+ముచ్చు) దొంగవేషము వేయుమునులు, వంచకు లగు మునులు.

గీ. పవనపర్ణాంబుభక్షకు లై వపసి యనుచు, కచ్చడా
ల్కట్టుకొన్న మునిముచ్చులెల్లఁ, దామరస
నేత్రలిండ్ల బందాలు కారె ...

మనుచ. 2 73

మునియేఁడు వి. ఔ. (మును¹+ఏఁడు) నిరుటికి పూర్వపువత్సరము, ముందటేఁడు

క్షి మునియేఁ నే వైరము [illegible], తను
గుఱ్ఱ గోత్రాత్తి చను గల్పివాఁడు .

అ. మ క. . 4 హా 11. కం

మునివ్రేలు. వి. ఔ. మును¹+వ్రేలు జ. ముని (వ్రేలులు, మునివ్రేళులు, మునివ్రేళ్లు.) వ్రేలికొన, అంగుళ్యగ్రము.

సీ. [illegible] మునివ్రేల మృదు
కిసలం బై తీగె వెలుఁగుసేయు ...

వైజ. 1 [illegible]

కం. అని యడిగిన హేమావతి, కని దీర్ఘోచ్ఛ్వాస
మొనర విడిచి [illegible], గనుదృష్టి [illegible]
మెల్లన, మునివ్రేలన్ నేల గీరి మునుకొని
[illegible] లిరెన్ ... [illegible]

కం. ఉన్న యెడన్ మునివ్రేళులఁ, దిన్ననివడ వసు
రపతి వడిలుఁ డై చేరి, గొన్నియడుగు [illegible]
యడరి, యన్నగచరనాథుఁ డై యంబునఁ బడి
యెన్ ... నిర్వ 7. 82

కం. మన పొందై నజపంబును, మునివ్రేళ్లనె యెన్ను
జపము మునుమేర విలం, ఘన మొవరించు
జపంబును మునుకొని లెక్కడనిజపము ముఖ్యం
బగుచే ... విక్ర. 5 86

మునిషీ. వి. (హిం. మున్షీ) చదువు చెప్పువాఁడు, బోధకుఁడు, లేఖకుఁడు, వ్రాయసకాఁడు (మి. ప్రా.)

సీ. మునిషీ యొకఁడు చెప్పు మొనసి బతీచెప్పు ...

వేణు. 19

మునీంద్రుఁడు. సం. వి. అ. పుం. 1. మునిరాజు, మునిశ్రేష్ఠుఁడు. 2 శాక్యముని. 3. భరతుడు

4 ఒకానొక రాక్షసుఁడు

మును¹=మున్ను వి. (క. మున్. హల్లు పరమగుచో దీనితుదియుకారమునకు లోపము వైకల్పికము. దీనియామ్రేడితరూపము మును మును)

2 ముందు, పూర్వము.

కం. తనువానిచేయు కార్యం, బున కడ్డము సొచ్చి

నేరుపున మెఱుఁగుచుఁ దా,మును బయిఁ బూసు
కొనుటఁ దవ,మును మెఱుఁగిన మెఱుఁగువకును
ముప్పగుఁ బిదపన్ భార. విరా. 1 125.

కం. మును రుక్మిణి త న్నడిగిన, దనుజాంతకుఁడే
వరంబుఁ దప్పక యిచ్చున్ ..
ఉ. హరి. 2 77.

సీ. ప్రాణేశ పతికి మున్ పరలోక మరిగెడు చెలువ
లేతపములు చేసిరొక్కొ ...
భా రా యు 392

మ మహి ము న్వాగనుశాసనుఁడు సృజి
యింపన్ .. వసు 1. 10

2. మొదలు, ప్రారంభము

కం. మును వెఱతు నేయ మీఁటలు, నను నేసినఁ
గాని . . భార విరా 5 124.

మ. అమరారాతు లనేకు లీరణమునం దస్మన్మహా
చక్రవిక్రమగర్వంబునఁ గాలనేమిమునుగాఁ
గాలాంతముం బొందిరి ...
హరి. పూ 4. 183

సీ. అచటిమేటికిరాటు లలకాధిపతి నైన మును
సంచిమొద లిచ్చి మనుప దక్షులు ...
మనుచ. 1. 51.

కం. దనుజాతఖండనోద్ధతిఁ, జనుమనుజాధిపు
ప్రతాపజాతము మునుముం, గనిపించె ననుచు
జనముల్ , గనుఁగొన మార్తాండమండలం
బుదయించెన్ కువల 2 60

మ మునుము న్దెల్పును దూఱఁ దూఱ మఱి
కెంపు న్వెండియుం దూఱఁ గుందనగాయం గల
నల్పు దోప నఖకోణశ్రేణిచే విక్రమంబున వాఁ
డుగ్రతఁగొన్నయట్టి విలసన్మూర్తి త్రయీ
తేజముం, గొనులీల న్విదళింపవే యసురవ
క్షోభిత్తి మిథ్యాహరి ...
ఆము. 4 28 మనుచ 2. 30.

3. పురోభాగము, ముందువైపు

మ. ... లచ్చిని, బట్టలవుంజన్గవఁ బోలుమున్నా
గమున్ డా చేసి యుల్లాసి యై ...
పాండు. 3. 160.

చ. అరదము నెక్కి . . ... తాల్మితోన్, దుఁగ
జవంబు మున్గవనఁ ద్రోచికడంగెడు తత్తరం
బుతో, హరి సనుదెంచె . . పారి 1. 104.

4. తుద, అగ్రము

సీ మును మించినిడుమోర ముంచి దూఁటిన
మహాజడధిపూరము తలకెడవు గాఁగ ...
హరి. పూ 4. 16.

జ మునికాలు, మునిగొంగు, మునిచీకటి, మునిచెఱఁగు, మునిపల్లు, మునిమనుమఁడు, మునిమనుమరాలు, మునిమాపు, మునిమీసము, మునిముచ్చు మునిమునిమీసము, మునియేఁడు మునివ్రేలు. మునుకడ, మునుకొనిపోవు. మునుకొను, మునుకోలు, మునుగట్టు. మునుచు², మునుపడు మునుపు¹, మునుపు², మునుపట్టు మున్కాలి, మున్నీరు, మున్మున్నకట్టు. మున్మాపు, మున్వెనుకలు, మున్మనుమఁడు, మున్మనుమరాలు

మును². సం. మూఁడుశబ్దమునకు వృత్తిని పూర్వపద మగునపుడు వికల్పముగా వచ్చునాదేశము. (చూ మునుమాటు.)

మునుఁగఁబడు అ క్రి (మునుఁగ9 + పడు స్వార్థమున) 1. మునుఁగు, మగ్నమగు.

కం . సారరహిత విరహదశా, పారావారమున
మునుఁగఁబడి యున్నయెడన్ .
కువల. 3. 84.

ఉ. ఇక్కవు తెల్ల నిత్తఱి మహీధరసన్నిభ మైన
వీనిమే, నొక్కటఁ బ్రాఁకి నొంప బహుయూధ
భరంబునఁ జిక్కఁబోలు నా, గ్రక్కున వారు
పాఱి మునుగంబడ నెక్కిన బిట్టుదూఱి వర్ధి,
కుఱ్ఱలఁ గూల గాత్రము విదిర్చె నతండు మదద్వి
పాకృతిన్. భా. రా యు. 9. 40.

మునుఁగు(స్గు) అ. క్రి (క. ముణుగు) 1. స్నానముచేయు , మునకవేయు.

గీ దక్షవాటి సప్త గోదావరమున, మునిఁగి
భీమేశ్వరునిఁ గాంచె మునివరుండు .
కాశీ 3 16.

ఉ. అంచి వేమె పుష్పనది యాంతకూర నశ్రైన
నం నన్నంటకు మునుదాఁక ..
ఉ రా. 6 57

చం. పనిచినఁ దద్దయుం బొదలి పాఱెడు వేడ్కల
వెల్లిఁ జెల్లగా, మునుఁగుచు నేలపెల్లుతల
మందటిపల్లియ కేఁగె .. నీలా. 1 100.

(ఒక యాదృచ్ఛికకవి దీనిని 'ములుఁగు' గాఁ
ప్రయోగించియున్నాఁడు)

కం. శిల వెంటఁ బడిన నిలువక యిలరక్కసి పాఱె
దక్షిణాంబుధికడకున్, మునిగెను కపిశ్రేష్ఠుఁడును
దలకొని శిల వెంటఁ దగిలి దానిన్ దాకెన్ ...
సేతు 5. 154.

2 (జలాదులఁదు) మగ్నమగు.

కం. వననిధి నడునీటఁ గలము, మునిఁగిన బెగడం
దుచిత్తములు గలిగినత,జ్జనుఁ ప్రియ మున్న
సేనలు, గనుగొన దివిగతిఁ దోఁచెఁ గర్ణుం
డంతన్ భార ద్రో 1. 26

కం. వారుణదిగ్వారాశం,వారి వరుణుఁ డస్తమింప
వహ్నితతీర్థో,దార మఘపావనాశన, పూరములో
మునుఁగుఁ గంబమును దినదినమున్.
విక్ర 2 104.

కం విని యావిప్రవరేణ్యాం, డనయంబును శోక
విస్మయపాదములన్, మునుఁగుచు ..
కళా. 5 54.

చం. అటిమి విభావరీచరులు నమ్ముశ్రలనుమర్మము
లాడునేటులన్, గఱులు మునుంగఁ దూలు నెల
కట్టియవాటులఁ గుంతశూలముల్ ...
భా రా. యు. 977.

సీ ... అంత్యకాలమ్మునయం దుర్వితోఁ గూడ
నుదధిలోపల మున్గకున్నవారి ...
హర. 4. 41.

3. అడఁగు, క్రుంగు.

గీ మొసలిచెక్కువయును బోయి మునిఁగె
నక్రి .. కాశీ .. 3.

కం. సత్క్రియనయగుణములు దలఁ, మెలఁకువదేహ
మును ఁటి యొరసినమొగమున్, సత్క్రియ
చెవులను ము గన,ము
వహుఁడు ము ిరుఁ గరిఁయెన్
భోజరా. 1 [illegible]

(ముడిఁగిన పిరేం పా.)

4. క్రుంకు, అస్తమించు.

ఆ మఱలి వచ్చు నెడల మార్గం వెలుఁగం, వశ్రై
పోయి యడవినిట్టనడుమ, ప్రొద్దు మునిఁగి
వాన భోరన గురియంగ, దనసి వచ్చితిమి
కదా మహాత్మ కుచేల 2 80.

5. కప్పఁబడు, ఛన్నమగు, ఆవృతమగు.

కం అనుమం దొరగెడునశ్రుల మునిఁగినమో మతని
వక్షమునఁ జేర్చి .. భాగ. విరా 2 222.

సీ. విస్మయదపరిమళ ప్రసవమాల్యంబులు ఘనజటా
జూటంబు మునుఁగఁ జుట్టి ..
పారి. 5. 70. భాగ ద్రో 1 344.

6 లగ్నమగు, సక్తమగు.

సీ ... అలంతిలేఁజెమటచే వసలుకొన్నలలాట ;
కుంకుమంబునఁ జిన్నికురులు మునుఁగ ...
కాశీ 1. 3.

7. నశించు, చెడు.

ద్వి. మోటుకన్నును పాప మునిఁగినకన్ను ...
పండితా మహిమా. 273. పా.

ద్వి. మును శంకరునిచేత మునిఁగినమరుఁడు, జని
యించె ... ద్వి భాగ. 10 స్కం. (శ. ర)
ద్వి మినుము మున్ను మునింగె. విష్ణు. పూ 3. అ.
(శ ర.)

8 శీలు, ఉపశమిల్లు

గీ. గుండియలు ద్రిమింగి దిగకున్న గ్రుడ్లు మిడిచి,
ధరణిఁ బొరలాఁడుపెనుమృది దయ్యములును,
ముడుసునఁజుల్లు ముచ్చట మునుఁగ మెసఁగిఁ

చొక్కి సుకియు చులితఁపు రక్కసులును.
మైరా. 3 143.

9 గ్రుచ్చుకొను, నాటు.

చం చనుమఱలందు వక్షమునఁ జఘనప్రాంతము
లందు నెప్పలన్. మునిఁగినబాణజాలముల
ముప్పిరిగొన్న భయంబు ఖేదమున్. మనమున
నిండఁగాఁ దొడఁగి మార్గ్మన లేక కుబేరుఁ
డేఁగె నద్దనుజుల నింత చేసినవిధాతకు గోడనఁ
జోవుచాడ్పునన్. ఉ. హరి. 1. 42

10. పూర్ణమగు.

తే తన్వి సాత్త్వికరాజసతామసాత్ము, లైన వారలఁ
బుణ్యలోకానుభవము, మనుజభావంబు
నియపీడనముఁ బొందు, మోక్షలక్ష్మి నిర్గుణు
నకు మునుఁగ మునరు ...
భార. అను 5. 142.

ఆ. అన్యదైవవితతి నర్చించికొలువు తాడిడి
ఫలంబు గొనుట వడయఁగనెడి, సద్యమిష్ట
ఫలదు జంగమ మల్లికార్జునుని గొలువు మొసరు
మునుఁగఁ గొనుట. కు. సం. 1. 12.

వి. స్నానము, మునుఁగుట

కం. క్రీఁగన్నుల మగలఁ గనుచు, నాఁగిన వడఁకు
చను మునుఁగు లాడఁగ నూత్పల్.
అచ్చ. భా 3. 44 బా

సీ అనిమిషాక్షి మునుంగుడాట లాడెద వేమె
పడు తుక నేఁ జోఱబుడుతఁ గానె ...
చంద్రా 4. 347

మునుఁగ(ంగ)బాఱు = మునుఁగుటకు సిద్ధముగా నుండు.

మ అచిరద్రాక్షకృతిమీఁదఁ జిక్కువడి యయ్య
జ్ఞాతిచూ పంగముల్, ఘనరోమాంచమువం
ఁనర్చెఁ బ్రియు నిక్కం బిట్లు గన్నట్లు పై,
కొని పూర్వానుభవంబు తియ్యమగు కోర్కుల్
చిత్రరూపంబులై, మునుఁగం బాఱుట దెల్పె
డున్ వివశతాముగ్ధంబులై భావముల్.
హరి ఉ 7. 130.

చం. మగువముఖేందువం దమృత మధ్యమునన్
మునుఁగంగఁ బాఱిరో

జ ముంచు, ముంచుకొను ముంపించు, ముంపిరి,
ముంపు, ముంపుగొను, మునిఁగించు, మునుఁ
గఁబడు, మునుఁగుకోడి, మునుక, మునుచు.

మునుఁగుకోడి వి (√మునుఁగు) పక్షివిశేషము.

సీ. మునుఁగుకోడియు డాబ ముట్టెకోడియు బోద
పొన్నఁగి కల్లేడు బొల్లికోడి .

గీ ఆది యైనపక్షు లతఁడు దీర్చు . .
హంస 3 12.

మునుక వి. (√మునుఁగు) 1. మునుఁగుట, స్నానము.

కం ... భాగ్యశాలికిం గలుగుం దుష్కృత మాలిక
వడపం గల, కృతమాలిక మునుక దొరకునే
యన్యులకున్ ... దశా 1, 124.

కం మునుకలు గంగానదిలో, నొనరించుటకన్న
భాగ్య మున్నదె యనుచు, న్మునకలుగంగా
దిగి పరి, జనములు కైలా గొసంగ స్నానో
న్ముఖుఁడై. విజ వి. 1. 55.

సీ. స్నానంబు వెలయును దానంబు మునుక బుడుక
మజ్జన మన . ఆం. భా 2. 160

2 మునుకవేయుట (శ ర).

మునుక(గ)ఁడ వి (మును¹+కడ) 1 ప్రథమ సమయము, మొదటివేళ, తొలుదొల్త.

కం. మఱునాటిరాత్రి మునుకడఁ దఱి యెఱిఁగిఁ
యవంతివిభుఁడు దయ దైవాఱం, గొఱత వడ
కుండ వెరవుగ, నెఱమంటకుండ మున్న యొక
కరుదెంచెన్ ద్వా 7 107

ఉ. వెగ్గల మైనకూర్మి నరవిందదళాయతనేత్ర
కొండకా, రగ్గి పటీరకాష్ఠములయందు రవు
ల్కొనఁ జేసి కమ్మిరవూ, మొగ్గలదండ దా
మద మున్కడఁ గాశిని విశ్వనాయకు న్దిగ్గన
సంస్మరించి జననిం జనకుం దలఁచె. గ్రమంబు
నన్. కాశీ 5. 158.

2 పురోభాగము, ముందువైపు.

కం. అడలు నలముద్దుపెట్టం, బడియకు మని వీఁపుఁ
బఱచి జనకుం డురమం, దిడుకొని మునుగ
పుడమిం, గుడునడఁకాఁ నున్న నన్నుఁ గని
కోపమునన్ వేం. పంచ. ౨ ౩౨౪.

మునుక(న్క-,న్గ)లుగు(ల్గు) అ. క్రి. మును^{1}+ కలుగు) తొలుతటివాఁడగు, ముందువాఁడగు

కం. అని తలఁచి యవ్విలాసిని, యనిశము క్రీడించు
పుష్పితారామంబున్, మునుకలుగఁ బొచ్చి
యొకచం, దనభూజముపీడ నిచ్చి దంభం
బమరన్. మను. ౪ 70.

కం. మునుకలు గంగానదిలో, నొనరించుటకన్న
భాగ్యమున్నదె యనుచున్, మునుకలు గంగా
దిగి పరి. జనములు కైలా గొనసంగ స్నానోన్ము
ఖుఁడై విజ. వి 1 55

మ. నలినాప్తుండు మదీయబంధు ఁడని తా నక్షత్ర
సంఘంబులం, గొంచ న్వచ్చుచునున్నవాఁ
డనుచు ముగ్గ్లంగ నాత్మీయశిష్యుల మందే
హులఁ బో రొనర్పఁ జనుఁ డంచుం బంప
నేతెంచె నాఁ, బొడమె న్వేగురుఁజుక్క కాల
ఫణభృద్భోగోల్లసద్రత్నమై. పారి. 2 53.

మునుకు(న్కు) అ. క్రి. 1. సంతాపించు

తలపోయుచుఁ దమలో, మునుకుచుఁ దిక
మకలు గొనుచు మురరిపుకడకుం, గునుకుచుఁ
గునుకుచు నేఁగిరి ఘనరాత్రసుఁ గన్న కన్నుఁగవ
బెగ్గిలగన్ . భాగ. 6. 525.

సీ. కాంతానుచితనియోగవిషమహావ్యాప్తి మూ
ర్ఛిల్లి యొంతయు మునికి మునికి ..
భా. రా. యు 2345.
పి. శకు. 4. 15.

2. ప్రతివచనమిచ్చు, మాఱుపలుకు.

కం. అని యతఁడు వెదకఁ దొడఁగినఁ, గని కుంభియు
నిఁతవంతఁ గాళ్లీడ్చుచుఁ బిల్చినఁ బదియొ
లుఁగుల శోకమరి, మునుకుచు వలచియును
నొల్లములఁ జనుదెంచున్. భోజరా. 5.66

ద్వి. కలకఁరములచాయ గలతవకూర్మి, కలకంఠి
పికకై కపికఁటిచూపు, గిరిక చుఱియు [illegible]
నెక్కొంచి విభుఁడు, మొగము వ్రాఁగ కైచి
మునుకక యున్న, పాలితలంపు భావజుని
నెఱిఁగి ద్వి. హరిశ్చ. ఉ 2825 పం.

3 సంలాపించు, పలుకు, వచించు

మ. అతఁడే కైవసమౌచుఁ గోరికలతో నేకాంత
మొయ్యొయ్య వా, శతమన్యుప్రముఖామ
రుల్ మునుకుచున్ జర్చించి పట్టి రతోన్ ..
నైష. 3 42.

ద్వి. మునినాథుతో మున్ను మునికినమికిని, ధన
మిచ్చువానికి దాపునిఁ గాఁగఁ, గొనిపోయి
వన్నమ్ముత్రిగొ మ్మంటి ..
ద్వి. హరిశ్చ. ఉ. [illegible] పం.

ఉ. చిత్రపరేణి యాకొనమచిలుకకు విష్ణుసహ
స్రనామముల్, ముద్రతి మోము మోపి నిడి
మున్నుగుచు గోరను మేను దువ్వుచున్, భద్ర
నిధానమై వెలయుపర్వతకన్య పిరూరి
మంత్రిపే, బాల్యదికి విష్ణుభక్తిమహిమాతిశయం
బతయంబు సేపుతన్ పాండు 1. 6.

4. ఎదుటివానికి వినఁబడకుండ నుచ్చరించు· గొణఁగు

మ. అనుకూలుం డయి సంచరింప మది నయ్యా
జ్ఞాతి యొకిన్నింత గై, కొని తద్భూపతి నాద
రింపదు గడుం గోపించుఁ దా నాతఁ
డిచ్చినమాల్యాభరణంబు లొల్లదు దనుం
జేపట్టి బల్మిన్ భుజింప నియోగించిన
మున్కుచున్ గుడుచు నల్పంబైన యాహార
మున్. మార్క. 5. 127.

ద్వి మనసిజమంత్రంబు మఱవక లోన, మునికిన
ట్లందియల్ మొగి నొయ్యమొఱయ ...
రం. రా. ఉ. 70 పా 14 పం.

వి. సంతాపము

ఉ. రాయిడికత్తె లైనపెనుబ్రాయిడి యత్తల
యిండ్లఁ గోత్రముల్, సేయువిలాసినుల్
మునుకు పెందఁగ ... విక్ర. 6. 73.

(మొనపు శ. ర. పా.)

మునుకొనిపోవు అ. క్రి. (మునుకొను¹ + పోవు)
ముందుకుపోవు

చం. మునుకొనిపోవ కెంతయును ముట్టక నిల్పక
భావమున్ దనంబును వెలయం దగుల్పడక
పొందుగ వాక్యవిభాగ మొప్పఁగా, నెవిమిది
తానకంబులను నేర్పడి వర్ణము లుల్లసిల్ల నే,
ర్పెనయఁగ వాచకుండు కడునిం పగురీతిఁ
బఠింపగాఁ దగున్. హరి. ఉ 10. 282.

మునుకొ(న్కొ)ను¹ అ. క్రి. (మును¹ + కొను)

1 ముందుపడు, ఎదుఁబడు

చ. మునుకొని యేను గాంతలను మ్రొక్కుచు
నడ్డపడంగ నందఱం, గనుఁగొని ...
భా. రా. కిష్కిం. 119.

కం. కనుగొని మణిమందిరమున, మునుకొని కల
ధౌతభిత్తిముకురతలబహి, ర్జనితానుబింబన
మ్ములు, వనితారత్నములు, మెలఁగువల నెఱిఁ
గింపన్. వసు. 2. 24.

మ. ... వచ్చె మున్కొని తాత్పర్యముతోడఁ
గశ్యపుఁడు దక్షుంగాన సద్వృత్తితోన్ ...
కు. సం. 1. 118.

చం. వనిత యొకర్తు మున్కొని గవాక్షతలంబున
నిల్తు లుండుటం, గనుఁగొనఁ జోటు లేమి
నొక కార్యము పేరిట వాల నోర్తు వంచనం
దొలఁగంగఁ బిల్చి రభసంబునఁ దత్సఖీజాల
కంబుచే, కొనిహరిఁ జూచెఁ గేకిసలుగొట్టుచు
బోఁటులు దాని నవ్వఁగన్. పారి. 3. 18.

2. ముందగు, తలకడచు.

చం. అనుపమ సర్వసాధనసమగ్రతతో శుభవేళ
వాస్తుపూజనబలిహోమతంత్రములు సద్విధిఁ
జెల్లఁగ సూత్రహస్తులై, మునుకొని కోవి
దస్థపతిముఖ్యులు శిల్పము లుద్యమింపన ప్పని
నవేగింపుఁబ్రియభావనకుం దగి యుండకుండి
నన్ హరి ఉ. 2 150.

సీ. అమృతంబు వెల్లువ యని నిలింపాదులు మును
కొని దోసిళ్ల ముంచి క్రోల.

గీ. ఇట్టలంబుగ వెన్నెల నిట్టవొడిచె.
విక్ర. 6, 69

3. పూను, ఉద్యమించు.

కం. అనిలజభీష్ములు దమతమ, మొనలకుఁ గన్నాకు
లగుచు మునుకొని వడి న్వర్జనకుంభసంభవుల
ప్రాపునఁ జూపిరి విక్రమంబు భూరిబలంబున్.
భార. భీష్మ. 2. 291.

సీ. మున్ను వీఁ డిచ్చోన మునుకొని హోమంబు
సలిపి భూతములకు బలులు నొసఁగి
భా. రా. యు. 1329, భాగ. 9. 398.

4. హెచ్చరికతో నుండు, జాగరూకుఁడై యుండు.

కం. హా మిమ్మింకను గోకుల, మున నుత్పాతములు
దోఁచె మునుకొనవలయున్ ..
భాగ. 10 పూ. 210

5. ప్రారంభించు, మొదలుపెట్టు.

కం. అని యిట్లు రంభ యూర్వశి, దను నాడిన
పలుకు లెల్లఁ దప్పక యుండన్, మునుకొని
చెప్పినవంతయు, విని వెడవెడ నవ్వి యమర
విభుఁ డవ్వేళన్. వాల్మి 3. 27.

ఉ. మోక్షము సర్వధర్మముల మున్కొని కన్గొను
దృష్టి తానయై యక్షయ మైన యీజగము
లన్నియుఁ, దాన సృజించి ..
వాసిష్ఠ 2 208.

చం. అని యుచితప్రసంగముల నచ్చటఁ గొండొక
సేపు నిల్చి యో, మునివర యీమహాగిరిని
మున్కొని పాఱెడురక్తధారయేఁ, గనుఁ
గొని తన్నిమిత్త మడుగం జనుదెంచి భవత్క
టాక్షమున్, గని కృతకృత్యతం బొరయఁ
గంటిఁ బురాకృత పుణ్యసంపదన్
భోజరా. 5 218.

న. క్రి. ముందుఁ బెట్టుకొను, పురస్కరించుకొను.

చం. ... విశ్వవేది విలసిల్లుచు సాతనిభ్రాతృపుత్త్రిల,
న్మునుకొని తత్పురోహితుల మువ్వురనుం బిలి
పించి యేసత, మ్మునన నిరుకార్య మంతయును

బొచ్చెము లే కెలిగించి పెచ్చెఁ న్

మార్క. 6 28

కం. అని సంస్తుతించి యందఱు, మునిగణములు
మంకణముని మునుకొని . . భీమ 3 29.

మునుకొను¹ అ. క్రి. (మునుము + కొను)

1. వరుసపెట్టు.

క. తనకుఁ గలయమ్ములన్నియు, మునుకొని
యేయుటయుఁ బూని మున్నన్న తెఱఁగున
నచల మొప్ప నిలిచిన, ఘనుఁడు మనోభవుఁ డు
నాకుఁ గానఁగఁబడియెన్. హ. ఉ. 3 63

(ప్రాఁతప్రతిపా. తెఱంగున నచ్చముగను అని క్రొత్తప్రతిపా.)

కం. మును తోరణమునఁ బెట్టిన, ఘనతరపరిఘంబు
లీలఁ గ్రాలఁగఁ గేలం, గొని యనుఁబట్టినదను
జుల, మునుకొని వడి నేలఁ గూలమోది
వధించెన్. భా. రా. సుం 470

చం. ... ఘోరపరాక్రమసంపదన్ మదిం, జిరన్నృప
సార్వభౌముల శచీపతిముఖ్యదిగీశవర్గమున్,
మునుకొని గెల్చి పోవుచుఁ బ్రమోదము
సల్పఁగ నిందు వచ్చితిన్ ... వరాహ. 4. 51.

2. అతిశయించు.

చం. మొనసె ఘనాఘనంబులు తమోనికరంబులు
మచ్చరించి .... మునుకొని కాఱుక్రమ్ముకొని
ముంచె నజాండకరండమండలిన్ ...
విప్ర. 3 53.

3. వాక్యాలంకారముగాఁ గొన్ని యెడల నుపయోగింపఁబడును.

సీ. క్రూరార్ధచంద్రాస్త్రకృత్తోరుబాహులై మును
కొని మురమురమూల్గువారు. ...
భా. రా. యు 1446.

మునుకోల = మునికోల వి. కొరడా. కశ

సీ. పంకరుహంబులు బండికన్నులు ...

గీ. ... కైరవములు మునుకోల ...
కు. సం. 4. 459.

ప్రయోగాంతరము కానరాదు

మునుకోలు. వి. (√మునుకొను¹ మునుకొనుట
శ. ప్ర.)

మునుగట్టు వి. (మును¹ + కట్టు ఉపయాత్రి.
పూర్వప్రవృత్తము

సీ. మునుఁగట్టుసులు తాను మోఁదఁ బట్టినయింద్ర
గోపంపుఁ జెప్పి కెంగుచ్చు లనఁగ ...
హ. న. న. 4 6.

మునుచే¹ = ముంచే స. క్రి. (√మునుఁగు.
మునుఁగఁజేయు, మగ్నముగావించు. శ. ర.

మునుచే² అ. క్రి. (√మును¹ మునుకొను.
ముందిడు

సీ. మునుచ తేఁజాయెనే మోహకల్పాహవాగ్ర
సామజపరిత్రాణమునకు .. వసు. 4 4.

మునుపడు. అ. క్రి. (మును¹ + పడు) మునుకొను,
ముందగు

కం. వనజాతుఁడు మున్నరిగిన, మునుపడఁగా నతని
నేనె ముట్టెద ననుచున్, జని మును ముట్టని
వానిన్, మును ముట్టినవాఁడు నవ్వు మొనసి
నరేంద్రా. భాగ. 10 పూ. 459.

ద్వి. మనసులు చల్లనై మదమత్సరములు, మునుపడ
దిగనాడ మోహంబు విడిచి ...
ద్వి. హరిశ్చ. పూ 818 పం.

ఆ .. వచ్చుచున్నవాఁడు వనజాక్షి మారాజు,
మునుపడంగ నన్నుఁ బనిచె నిటకు .
రసిక. 8 28

మునుపు¹. స. క్రి. (√మునుచే²) మునుకొనఁ
జేయు, పొడచూపఁజేయు.

ద్వి. వలుగడఁ జొరనేయ నలినాస్త్రుపువ్వు, ములు
కులు వెలికింత మునుపుచందమున, నల మోహ
నాంగిచే యంటుకవలన, నిలు వెల్లి పుల
కింప ... ద్వి. పద్మ. 4 225 పా.

మునుపు(న్ను)² వి. కా. (√మును) (త.
మున్బు.) 1. పూర్వము, ముందు.

కం. .. కల్పసహస్రములకు మునుపట నేఁ జేసిన
యీసువ్రతము దలంపఁ బడియె భవత్ప్రసా
దమున జగదీశా .. వరాహ. 9. 3.

గీ. అంగి సుఖ మైన వంగంబు లటకు మునుపె
చాల సుఖులౌట మనకు దృష్టంబు గాదె ..
అము 3 34.

కం. మగవానికంటె మునుపుగ, మగువ కెడలుఁ,
బ్రాయ మండ్రు మానవతీ .. కళా 4 47

2. మొదలు, ప్రారంభము.

గీ. మునుపు మధురాన్నములు చవిగొనియె నేని,
నడుమ లవణామ్లతిక్తముల్ నంజె నేని, పిదపఁ
గటుకార్ద్రభోజనం బొదవె నేని, బలము
నారోగ్యమును జాలఁ గలిగియుండు
వి. పు 4 211'

గీ. మునుపు గోసినయది యంటుకొనుచు నుండు,
ననుచు విన్నార మట్టిచోద్యములు గనవె.
విక్ర. 2. 46.

సీ. మునుపుగాఁ జొచ్చినవనితలు చల్లెడియుద
కంబునకుఁ జేతు లొడ్డుకొనుచు ....
కళా. 2 228.

విశే 1. తొల్లిటిది, పూర్వపుది.

కం మునుపటిభవమున నేఁ జేసిన పుణ్యము వలన
మిమ్ముఁ సేవింపఁగఁ గంటిని ...
దశా 1 166.

ద్వి పటుతరభక్తి మున్పటియట్ల నడిచె ...
పండితా. పురా 160 పా.

2. అతిశయిల్లినది. బలవత్తరమైనది.

సీ. శుభముహూర్తంబున నిభరాజగామిని శివ
భక్తి మునుపైన శిశువుఁ గనియె ...
కాశ. 3. 27.

ద్వి. ధనధాన్యవస్తుసద్భటసమేతముగ, మునుపుగా
గడిదుర్గముల నుంచినావె...
రం. రా అయో. 138 పా. 8 పం.

3. దట్టమైనది, సాంద్రము.

ద్వి వడి మూర్ఛమునిఁగినపావనిం జూచి, యడ
రుచుఁ దలవరు లాచావుచేటు, గని పోదమనుచు
నక్కడఁ జేరువందు, మునుపైన పొదలలో
ముని గుండి రంత ...
నవ 2. 165 పా. 2 పం.

మునుమాటు వి. (మూఁడు + మాటలు.
మూఁడుపర్యాయములు, ముమ్మాఱు

కం అని శమనుఁడు మామూఁకకు, మునుమాటికిఁ
జెప్పెఁ గాన మురరిపుభజనం, బునకంటె నితర
మగుసాధన మున్నదె నరకజలధి దాఁటగఁ
బ్రజకున్. జాహ్నవీ. 3 86

మునుమాడు స. క్రి. (మునుము + ఆడు) వరుస
పెట్టు

సీ. మోహనాకృతి యేల మునుమాడి కొనియాడఁ
బుష్పచాపునివింటఁ బుట్టి రవఁగ ...
భీమ 1 88.

మునుమి(న్మి)డు. అ. క్రి. (మునుము + ఇడు)
వరుసపెట్టు

చం. .. అనలం బయి నీదగునల్క లోకమున్,
మునుమిడ కాల్పఁ జొచ్చినఁ గనుంగొని యేఁ
గృప పుట్టి చెప్పెదం, జనునె మహోగ్ర కోప
వివశత్వము నీకుఁ ద్రిలోకనాయకా.
పార. ద్రో 2. 164.

కం. పుష్కరషండములోఁ గల, పుష్కరమూల
ములు గబళములఁ గొనుచున్ స,త్పుష్కర
తలముల మున్మిడి, పుష్కరములఁ బెఱికి వైచుఁ
బుష్కరమునకున్. కు. సం 1. 94.

సీ. చండగదాదండసారణోద్ధతి యొప్ప మును
మిడి దనుజుల మోది మోది ....
మార్క. 6. 94.

ద్వి. ఎమ్ములుఁ దక్క మున్మిడి తొల్చి తొల్చి,
క్రమమైన భక్షింపఁగా లెక్కగొనక ...
పండితా. దీక్షా. 326 పా.

స. క్రి. ఎదిరించు, మార్కొను.

ద్వి. మున్ను వృత్రాసురు మునుమిడి చంపి, సన్ను

తీర్పంగ దేవసంఘంబుఁ గూడి, వెలుఁగొందు
దేవతావిభుని చందమున ...
రం. రా. బాల. 61 పా 31 పం

మునుము(న్మ). వి. 1. ఎదురు

కం. వీఁ డొకఁడు కురుబలంబున, వాఁడిమగఁ
డనఁగఁ జాలువాఁ డిల్పంగిన్, గోఁడిమి చెడి
యెను ద్రోణుల, వేఁడిమి యిట మనకు
మునుము విక్రమమునకున్.
భార విరా. 5 110.

2 పురోభాగము, ఎదుటిచోటు.

కం ద్విరదము లొఱగెడివియు నెత్తురు గ్రక్కుచుఁ
గూలెడివి గదుపులై కలయం దిగుడుపడి
యెడివియు భువిఁ, బొరలెడివియు నయ్యెఁ
బవనపుత్త్రిమునుమునన్.
భార. భీష్మ. 2 218.

కం. అని పలికి రామచంద్రుఁడు, వినయం బలరంగ
లేచి వెలఁదియుఁ దాసున్, మునుమున నిలిచిన
మౌనులు కనుఁదనియఁగఁ జూచి చూచి గౌరవ
మెసఁగన్. శేష 4. 122.

వ. ... మునుములన్ గనుమ లొనరించుకొనం
బంచి ... మనుచ 4 37.

3. సేనాముఖము.

వ . అట్టియెడ నాచార్యుండు గయ్యంబు
సేయుమునుమున ధృష్టద్యుమ్నుఁడు దొలంగిన
తెఱపిం గదియఁ బాంచాలపతి దఱిమిన వచ్చు
డగ్గరుండు నవ్వుచు. భార. భీష్మ 2. 278

4 వరుస, పంక్తి

సీ బాడుదల నొండెఁ బట్టుము పాండుతనయ,
ముఖ్యు వీరు వారన నేల మునుము వట్టి,
వైరివర్గంబు నెల్లను బారిసమరి, సైన్యయుత
ముగ నద్భుతజయము గొనుము
భార. కర్ణ 2 6.

ద్వి. కదుపులఁ గదలించి కసవును నీరు, ముద మారఁ
గలిగిన పొలముకుఁ దోలి, మునుముగా మేపుచు
ముందట .... నవ. 1 39 పా 12 పం.

5 వస్తుసమూహము.

ద్వి తాంబూలగంధ మాల్యాంబరాదులు ముదం
బున నర్పించి తనయుంటఁ గలుగు, ధనధాన్య
ములు జీవితము మొదలైన, మును మంతయును
దెచ్చి ముందటఁ బెట్టి
పండితా పురా. 82 పా

6 వార్ధకము, ముదిమి

చ. మునుమునఁ బుట్టె నాకు నొకముద్దుపట్టి
భోజరా. 4 164.

(ప్రయోగాంతరము లభింపలేదు

7 తలచుఁదనము.

ద్వి మినుముమున్మ మునింగె ...
విష్ణు. పూ. 3 (క క

8 కోసెడు పైరునకు ముందున్న పైరు.

సీ మునుమునా నలరు కోయు, పయిరుకును
ముందుపైరుగాఁ బార్వతీశ ..
ఆం. భా. 3. 22

విశే. తలచు, అధికము,

కం అడిగెడువారలు మును మయి, పుడికెడువాఁ
డొకఁడు లేక పురుషాల్పతయై, పడఁతులు తఱ
చై కులములు, సెడి యన్యులు ప్రబలి జగము
శిథిలత నొందున్. హరి ఉ. 9. 41

చం అనిన త్రివిక్రముండు మొదలైనపురోహితు
లన్ గ్రహాళిపూ, జనములు సేయఁ బంచి
మృదుశాలిమయాన్నముఁ బాయసంబులన్,
మునుముగఁ బిండివంటలు సమూహముగా
నొనగూర్చి యిష్టభో, జనముల భూసురుల్
దనియ శాంతి దలంబుగఁ జేసె రక్తితోన్.
ద్వా 10 22

జ. మునుమాడు, మునుమిడు, మునుముకొను

మునుముకొను. అ. క్రి (మునుము + కొను,
వరుసపెట్టు.

సీ. హరుఁడు బెట్టుగ నవ్వి పెల్లాస్ఫుటయును, విని
సముద్ధతజయమున దనుజకోటి, మునుగఁ బఱ

తెచ్చి తాఁకిన మునుముకొని వధించి యిల
యెల్ల నెత్తుట ముంచె నతఁడు.
భార శాం. 3. 447.

కం వనముల వనములభంగిన. కొనివత్తుము కొండ
లెల్లఁ గుంభిని ద్రవయ్యన్, మును ముకొని పెఱికి
తెత్తుము, వనరాశికి మిగిలె నేని వైతుము
లంకన్. భా రా యు 729

మునుముట్టు అ క్రి (మును¹ + ముట్టు)
1 మొదలు తాఁకు, మొదలంటు.

కం మునుముట్ట నెఱిఁగి శ్రాద్ధం,బునకుం గై కొనుట
మేలు భూసురునిం గై,కొని యరసి కాఁడనిన
నా, తనియమ్మలిఁ ంబు నెఱచు ధార్మికు
నైనన్ భార. అను 3 182.

(తొలుదొల్త, ప్రప్రథమమున అని భావము)

కం. అనుటయు వారందఱు హం,సనితో నిట్లనిరి
రాజసూయమునకు మీ,జనకుఁడు దొడఁగినఁ
జాలును, మునుముట్టన వత్తు మిందు మోసము
గలదే. ఉ హరి 4. 40.

2. మూలమంటునట్లుగ, సమూలముగా.

మ. ఘన మైనట్టి తపోధనంబు నెఱయంగాఁ
బోయినన్ బోవనీ, మునుముట్టంగఁ బ్రబోధ
వాసనల పెంపు ల్మాసినన్ మాయనీ, వనితా
రత్నముఁ గూడ కెట్లును దమిన్ వారింప లే
విద్యోడన్. కళా 3 28

3 సాంతమగు, తుదదాఁకు

ద్వి మునుపు పల్కులతుదల్ మునుముట్టఁ జదువు,
జనుల దుర్జ్ఞములు నిచ్చలుబాధ సేయ ..
ఆ. మ క 1. 10 పా 21 పం.

ద్వి .. అపరాత్పరుఁడు, మూఁడుకాలంబులు
మునుముట్ట నెఱిఁగి ..
ద్వి. పరమ 1 20 పా

వ. .. లలాటేక్షణ జ్వాలాజాలంబు మునుముట్ట
నిగుడించి ... భీమ. 4. 139.

మున్క(నుక)లి. వి. (√మును¹) ముందు.
అగ్రభాగము.

గీ. పొసఁగఁ దెలిజీబుముసుఁగుతో నెసఁగి చెలులు.
బొదవి నడిపింప మున్కలి మది వికాస, మమర
విభవంబుచే రమాభ్రమర వేణి, మెఱసి వర
లెడుతెరఁ జొర నరుగుటయును
ల. వి 5. 80

మున్నడి విణ (మున్ను + అడుగు. వృత్తినివర్ణ
వికారము ; అగ్రేసరుఁడు, ముందునడచువాఁడు
ఉ సాంద్రలసత్సహస్రకరశాఖలతో నిముఁ డుగ్ర
మూర్తియై, ఘోరతమమ్ములం దొరఁగఁ గోరిన
మున్నడి యై యనూరుఁడున్, ధీరత మీర
నయ్యరులతేఁకువ మాన్చె ...
కృ శతం 3 56.

క్రి విణ ముందుగా

ద్వి. నగరివాకిటనె మున్నడి తేరు డిగ్గి ...
రం రా అయో. 129 పా 16 పం.
(శ ర. పా)

నగరవాకిట సమున్నతి రథంబు డిగి ముద్రిపా.

మున్నరక. వి (మున్ను + అరక.) 1. తొలి
దుక్కి

గీ మున్నరక యనఁ దొలిదుక్కి బొదలు
చుండు అం భా 2 233

2. కష్టస్థితి, (ఇది యుభయయతులలోనిది
కావచ్చును).

చ సరకుగొనండు నన్నుఁ దనచాయల హాతి
నసంచె మత్సరం, దరవిభు సద్దసేయక యితం
డని రాఘవునాలిజాలి మున్నరకకుఁ దెచ్చు
పోలిక ఘనాఘనమాలిక తత్ప్రియాసమా,
హరణజయాళ లాళలను నాఁగె సగర్జిత సింహ
నాదయై. చం. రా. 6 52.

గీ. తేరు గఁ పఁగ మాయన్న దిగ్గె నన్ను, నేయ
నేరిపె వింట నొక్కింత నాకు, నావదినె సత్య
భామ మున్నరక యైన, నిలిచి మున్నర
కాసురుఁ గెలిచెఁ గాదె. విజ వి. వ 143.

3. ధైర్యము,

కం. ఇందుండ పోఁగువాఱుం, డందఁడున్ వలల

నొడ్డుఁ దవ్వలి యోడా,లం దుండి కావు
గప్పుడు, ముందటఁ గెరఁకులను నిలిచి మున్న
టకమెయిన్. కకు 4. 71.

గీ నాస్మి పాపటఁ గూర్చి జలప్లైన్నఁగికల, నన్నిగీ
ముల నన్నకనిన్న దూటక్ ..
నీలా 1. 73, కుచల 2 148.

మున్నాడి క్రి విశే (తె మున్నాడి) ముందుగా. (ఇది మున్నాడు ధాతువుక్త్వార్థకరూప మని కొందఱు. మతిస్న్యయమంద నుభయయతుల లోనిది.)

సీ ప్రణయమాను లావసంపత్తిలోఁ గొంకక ము
న్నాడి యె తెంచు మొక్కలంబు .
కావ్యా ? 41.

శా క్రోమసెన్ ఖమ్మృంగ వేణువముల్
మున్నాడి పెంజీకటుల్, నాసెన్ .
భాగ 8 289,

ద్వి. పూని నీ వెంతయుఁ బ్రోసి యుఁబోలె నాకేశు
తోడ మున్నాడ నిక్కితివి
ద్వి పారిశ్రి పూ 311పం

స్రగ్ధ. అనిర్ఘోషంబులన్ జెన్ వాఁడురగతి
మున్నాడి రెక్కి తయాత్రఁ ధ్వానంబుల్
మోసి రాజీవదినధనము లై వచ్చె .
పి. కుం. 3 94

మున్నాడు అ. క్రి (మున్ను + ఆడు) ముందు పోవు

శా. భూమీశా రెండునాఁడు నీవు మృగయుల్
మున్నాడి నే టూట విశ్వామిత్రాశ్రమవాటి
కేగి .. ఘటికా. 1 158

రగడ పోవఁ బిదప మున్నడిగి వేమున్నాడకు,
మది జెదరించిన నేల నన్నాడకు ...
రాజ. చ. 2. 149

వ ... వనును విశాలాపలుందును మున్నాడి పాల
మున్నీటి దరికిం జేరయాడు వారము ...
హరి. 9. 41.

మున్నీరు వి. ఏ. అనా. (మును¹ + నీరు.)
మొదటినీరు, సముద్రము

సీ మున్ను జీర్ణం బయ్యె మున్నీటినీరు నాకదుపు
నందు . భార అర 3 46

కం నడవడియను మున్నీటం, గడపం బెట్టఁగ నోడ
కరణిం దగి . భార ఉద్యో 2 39.

కం. చనుదెంచెఁ గలహాలోచన, ముని రుక్మిణిపెండ్లి
కొల్ప మున్నీటిజలంబున మజ్జనాదిమాధ్యం,
దినకృత్యము నాచరించి నిష్ఠాపరుఁడై ..
పారి 2 16.

దండకము మన్నీనుమే నూని మున్నీరు
సొత్తించి ..
నీలా 2 41, ఆం భా. 1 152.

మున్నీటికన్నె = లక్ష్మి

సీ. మున్నీటికన్నెయన్ పెన్నిధానంబు దూఁగు
టకు వైచినయట్టిగోలు సనగ ...
రా వి 1. 4.

మున్నీటిగరిత = సముద్రునియిల్లాలు, గంగ.

సీ మూఁడుత్రోవలఁ బాటి మున్నీటిగరితగాఁ
బరగు నేదేవునిపాదతటిని ..
ఉ హరి, 2 144.

మున్నీటిపట్టి = సాగరకన్యక, లక్ష్మి, సాగరపుత్త్రుఁడు, చంద్రుఁడు (శ. ర).

సీ వెన్ను నెడమకన్ను వెన్నెలరాయఁడు నెల
తమ్మిదాయ మున్నీటిపట్టి

గీ ... చందన నమరుచుండుఁ, గుముదమిత్త్రుని
నామధేయములు సొంబ .
సా. ని దేవ. 10.

ఇట్లే · మున్నీటిచూలు = కడలికూఁతురు, లక్ష్మి దేవి, కడలికొడుకు, చంద్రుఁడు (శ ర).

మున్నీటిమొలనూలిమగువ = సముద్రరశన. భూకాంత.

మున్నీటిమొలనూలిమగువచూలి = భూపుత్త్రి. సీత.

గీ అట్టివాసంతవేళ రామావనీశ, మౌళి మున్నీటి

మోనూలిమగువచూలి, జాళితోఁగూడి వన
పాళికేళి సలుప, నుల్లము జనింప గహించి
యొక్కనాఁడు .. ఉ రా 6 19.

మున్నీటిరాచూలి = 1 చంద్రుఁడు

సీ మున్నీటి రాచూలిముక్కఁ గెంజడలోనఁ
గ్రొవ్వొరిగాఁ జాల్చుకొన్న మేటి ..
ఆ భా. 1 37

2 శ్రీ, సాగరకన్యక, లక్ష్మి

మున్నీటిరాణి = సముద్రకాంత గంగ.

వ అని యమ్మున్నీటి రాణి చెన్ను మాటికిం గొని
యాడుచు, గొంతదవ్వాగి యచ్చట.
యయా 2 47.

మున్ను = మును¹ వి. శౌ 1. ముందు, పూర్వము

ఆ అన్నరేంద్రుచేత మున్న గృహీత మై.యున్న
నాకరంబు గ్రస్ననిం, నౌరున కర్హ మగునె
పరిణయ విషయమై, ధరిఁ బరిగ్రహింపఁ
బరమమూర్తి భార. ఆది. 3. 168

కం. మున్ను గలగోపవర్గము, నిన్నుం గని కొలిచి
భక్తి నీపని సేయన్ ... భా. విరా. 1 288.

వ . ఏకార్ణవమగ్నంబు లైన బ్రహ్మాండంబుల
నారాయణుండు వరాహరూపంబున రసాతలం
బువలన నుద్ధరించి మున్నటియట్ల నిలుపుచుండు.
వరాహ 10 178.

2. పూర్వజన్మము

సీ నే శుకకీటంబ నేఁ బుండరీకంబ నే ఖంజరీటంబ
నేను దోమ ..

గీ. నేను మానిసి మున్నంచు నేకతమున, నొం
డొరుల తోడుతను జెప్పుకొం డురుబుసుఁ,
దాక బ్రహ్మమణి పేటి దత్తవాటి సంభవిం
చిన ప్రత్యగ్ర చంద్రధరులు. క్రీను. 4 83.

3. తొలి, మొదలు.

ఆ ఇట్టులగుటఁ జేసి యెవ్వరిచెనకు శోకంబుఁ
బొందఁగ రణంబు లేదు, జీవుఁ డెల్ల భంగిఁ
జెడియెడు వాడుగ, దలఁచి నేగి వగవ
వలదు మున్న భా. భీష్మ 1 197

మ మనువాలాను శరంబులం దొరంగు కమ్మ్రు
దేశతోఁగూడి య్య,య్యావి దానిశిఁ బతి పుంగ
వగవి హైయ గతిన బు నిర్గర వార్షంబు
నొనర్చె మున్ను రుచిసౌఖ్య బులం బిమ్మ
టన్, మురియం ద్రోయుమ నించె నెమ్మ ముమ్
మూరాప్నసముచ్ఛాయముల్ నైష 3 93

చం వెఱయఁగ బెట్టుభోజనము వేసవిఁ జందన
చర్చ మును గన్ ఆము 1 81

(దీని యామ్రేడితరూపము మున్మున్న, మును
మున్ను మున్ను మున్ను)

కం. విప్పి చనకుండఁ బసులం, జెప్పుట మును
మున్న వఱయు తెఱఁగానికిన్ . .
భా విరా 4 248
మ. క. 1, 12 పా 7 పం

చం. నరుఁడని లెక్క సేయఁడు మనంబున శాత్రవు
నమ్మహాత్ముచే, యమ్మణముఁ జెక్కుచోట్లఁ
గనియున్ మననాయకుఁ డేమిచెప్ప నిద్ధురు
మునుమున్నుగాఁ దేనిసి తోడుగ నిన్నెటులైనఁ
దేర యిట్లరిగ్రత భీష్మహాని వనయంబును
దుర్బలుఁడయ్యె నాఁ డటా రాఘవ 4 193
(రామాయణార్థమున)

వి 1. తొలుతటిది, తొలిజన్మము నందలిది

ఉ మున్నిటికంటెఁ గన్గఁ గడు మోహనమై తన
కన్ను వచ్చినన్ కా 5 116.

సీ మొత్తునాతని జూచి మున్నిటి దుష్కృతములు
పోయె నను మనుసలంపగోయు
ప్రబోధ 4 27.

ద్వి మున్నిటి ఘోరాఘములు పెరుఁ ద్రెవ్వ,
నన్నింటిఁ దనస్పృశ యనుమత్తిఁ జెలఁగి
ద్వి పరమ 3 261 పా.

3. ముందువాఁడు, అగ్రేసరుఁడు, ముందున్నది.

ఉ పాండునృపాలనందనులు పావని మున్నుగ
నేని యప్డు భీష్ముఁడు గడఁకమై నడుమ

చోటికి జొచ్చి టెంకాగ్రాచె.

భార. భీష్మ 1 234

చ. అటు పిమ్మట విస్మయవారిరాశిలో, మునిం
గితి నప్పుడు సోమ్నుడు మున్నుగ సేను నృపాల
పుంగవా . హరి ౫ 5 84

మ . ఇచ్చని, ప్రోలపు నగ్గరం బోలుమున్నాగు
మున్ చూచి జేసి యుల్లాసి యై ..

పాండు 3 160

జ మున్నడి, మున్నటి, మున్నాడి. మున్నాడు
మున్నటి

మున్నూర్వురు స (మూఁడు + నూర్వురు)
మూఁడువందమంది, త్రిశతసంఖ్యాకులు

వ బి ద్యసాని మున్నూ(ర్వ) రివారమున నా
చంద్రతారకముగ నిచ్చె

ద కా గ 4 989

వ . దీని మున్నూ(ర్వ)రుసానులు మనూ
(ర్వ)రు (య)య్యనుల మాలును బ్రతిపాలిం
పగలవారు . ద శా 6 101

మున్నూరు స బొ. (మూఁడు + నూఱులు)
మూఁడువందలు, త్రిశతి

గీ ఏడునూఱురథములు నేఘమూపె, నతులు,
డప్పుడు మున్నూటినామ మడఁచె, నతని
యనుజుండు .. భార. విరా 3 214

సీ ఇన్నూఱు మున్నూఱు నేనూఱు గన్నులు
గలవేలు పవ్వానిం గన్నతండ్రి ..

శైవ 8 71

సీ మున్నూఱు జవనాశ్వములును గప్పంబుగాఁ
జం ద్యభూపాలుండు పంపె నీకు ...

ద్వా 11. 122.

మున్నూలు విశ (మూఁడు + నూలులు)
మూఁడునూలులు గలది, మూఁడుపోఁగులు
చేర్చి నేసినది

మ ముసుపై పేర్చుక డానినన్ని యజరీ మున్నూలు
పుస్తుగు బంగరు పల్లంబు ...

రంగా 2 210.

సీ పాలుపొందను బ్రాసూత్రి మున్నూలనగను
ముప్పేటయనఁగను ముప్పిం యన

ఆం శా 2 294

మున్నెఱిక. వి మున్ను + ఎఱుక ప్రత్తిని
వర్ణవికారము) పూర్వానురాగము , పూర్వాను
రాగమువలనఁ గలిగిన సంతానము

క . నిన్నె మీయనఁగఁ గలమీ, మున్నెఱికలు
వినుట లేదు మున్నెచోటన్ .

నీలా. 2 101

గీ ఎన్నవారెల్ల నగఁదము గన్నవారు, మిన్న
కెంపయిఁ బోనాడి యెన్నరాసి, మున్నెఱి
కల మెలంగుట చన్నె యెదుఁ, జిన్ని
పాయంపు ముద్దురాకన్నియలకు . సిక. 67.

మున్మన్మకుఱ్ఱ వి (ముసు¹ + మనుమఁడు +
కుఱ్ఱ) చిన్నవయసువాఁడైన మునిమనుమఁడు.

గీ అఖిల కల్యాణగుణశీల యానతీ , వైభ్రం
జేమిఁడుగా నెల్లచుట్టములకు, భర్తతోఁ గూడ
ముత్తాటిపఁడు దినియె, నెత్తె మున్మన్మకుఱ్ఱల
నెందఱేని. పాండు 4 267

మున్మాపు వి (మును + మాపు) మునిమాపు,
సాయంసంధ్య

దండకము. . అనినె మున్మాపు కంబంబునం
బుట్టి గుబ్బెల్లఁ బో రక్కసుం బట్టి యుట్టట్టుఁ
గాఁ గొట్టి ప్రహ్లాదు నాహ్లాదదృష్టిన్ నిరీక్షింపవే.

శేష. 4. 182.

మున్నెనుకలు వి. (మును1 + వెనుక) పూర్వా
పరములు, గతకాలమును వచ్చుకాలమును,

కం తనసొమ్ము కాదె మాకల, ధన మెల్లను నేఁట
నేమి తా మది నిండ ము,న్వెనుకలకు మమ్ము
నెట్లున్, మునుపుండాఁ గాక మాకు మఱియుం
గలదే. విప్ర. 4. 74.

ముప్పండ్రు స బ. (√మూఁడు ముప్పదికి
మహాన్మహింట్య్త్కరూపము.)
ముప్పదిమంది, ముప్పదుగురు

సీ. .. బ్రహ్మవిదుల, వెలయంగ నల్లిండ్ల నిలిపి

ప్రత్యేకంబ ముప్పండ్రు దాసుల నొప్ప నిచ్చి.
భార. సభా 2. 121

వ , నానాదేశియాగతులై నతపసులు బ్రాహ్మణులుఁగా ముప్పణ్డ్రికులం బేరొక్కనికం పదియిర్వది-యైనడఁగ్గ్రాలకు . . ద శా 4 1248

ముప్పటి(ల్లు)లు. అ క్రి. క్రాఁగి కొంచెము చల్లారు, కవోష్ణమగు

సీ. క్రమముగ దాదు లక్కడను ముప్పటిలినజల
కంబు దేర్చి యా చెలువసుతుని, కొనరఁగాఁ
గ టుఃయును జుక్కబొట్టును జాటించి—
ద్వా 3 42

ముప్పదా(దియా)ఱుగు(గ్గు)రు న. (ముప్పది + ఆఱుగురు) ముప్పదియాఱుమంది, షట్త్రింశత్సంఖ్యాకులు

సీ ఉరులీల ముప్పదార్గురు తుషితులతోడ నెన
మండ్రు వసువులు నెనసి కొలువ .
ఉ రా. 4. 289.

ముప్పది న. ఔ (మూఁడు + పదులు) మూఁడు పదులు,

ఉ తొయ్యలి వీరె వేలుపులు తూర్పున ముప్పది
మూఁడుకోటులు ., నైష. 5. 21.

కం. ఎప్పుడు హానిఁగని దమరులు, ముప్పదియును
మూఁడుకోట్లు ... ఉము. 4.12

వ .. శుంఠటూరి దత్తనామున చెఱువు దత్త
నాతాన ముప్పదిపుట్లు విత్తుపట్టు ...
ద శా. 4. 1015

మ . కరి రారాజచ్ఛత్రాసనంబు ముప్పది వాల్తూ
షలఁ గ్రమించి ...
ఉ రా 4 302., ఆం భా 2 168.

ముప్పదిరెంటిగుంపు. వి (ముప్పదిరెండు + గుంపు) ముప్పదిరెండుచుక్కలుగల నక్షత్రము రేవతీనక్షత్రము (శ..ర.)

ముప్పదివా(పా)ట. వి. (ముప్పది + పాటలు) మూఁడుపదుల సంఖ్యగల పాటలు.

ద్వి. అందు ముప్పదివాట నారంగనిలయు, వంది
తామరుని గైవాంఁబు సేయు .
ద్వి. పరమ. 3. 231 పా

ముప్పర్వునేల. వి (√ మూఁడు.) మూఁడు కోసుల దూరము

సీ, ఇరువర్వునేల ముప్పర్వునేల, యనినఁ
గ్రోశద్వయత్రయాఖ్యలు చెలఁగు . .
ఆం భా. 2 9

ముప్పాతిక వి (మూఁడు + పాతికలు) ఒక వస్తువునందలి నాలుగు భాగములలో మూఁడు భాగములు మూఁడు పాతికలు.

గీ . నాదోనవణము, వఱలు ముప్పాతిక
యనఁగ . ఆం భా. 2 272.

కం. ఒప్పునది వెన్న వెదురక, పుప్పము వన్నియకుఁ
దెచ్చు భువి నిదియన్నన్, ముప్పాతికరంగం
బున, నొప్పు మహోర్మి మతిశుభోన్నతి నిచ్చున్.
రత్న 54.

ముప్పావు వి. (మూఁడు + పావులు) ఒక వస్తువు నందలి నాలుగువంతులలో మూఁడు వంతులు, మూఁడుపావులు (శ. ర , వా.)

ముప్పావులా. వి. (మూఁడు + పావులాలు) ఒకరూపాయలో నాలుగువంతులలో మూఁడు వంతులు, మూఁడుపావులాలు (శ. ర.)

ముప్పిడి వి (మూఁడు + పిడులు) బాఁకు, కటారి

సీ మృదుపదాంబుజములు మెఱుఁగుటందెలు
బైఁడిదుప్పటియును మొనముప్పిడియును .
కళా. 2. 123,

చం సెలవులు వెట్టఁ గోల్పులికిఁ జేయిడి ముప్పి
గుప్పుశౌర్యవం, తులఁగని ...
ప రాహ 4 86., పారిజా 2. 8.

విశ. దీర్ఘము, పెద్దది,

ద్వి. మొగపుల మొనలు ముత్యాలకుచ్చు, విడిసి
చూపట్టుముప్పిడికటారంబు .
ద్వి పరమ 2 91 పా.

ద్వి విన్నాణమైనముప్పిడిహాడపంబు, కన్నులకలికి
యొక్కతె దాల్చి యొప్ప ..
ద్వి పరమ 3 19 పొ

ముప్పిర. వి (మూఁడు + పిరలు) మూఁడు పిరలు, కానిలో మూఁడువంతులు. (శ ం.)

ముప్పిరి వి (మూఁడు + పిరులు) ముప్పేట, త్రిసూత్రి

ద్వి ముడి విస్తరిల్లె భూసుతకుఁ జిట్టుములు, బెడిదంబుగాఁగ ముప్పిరిఁజేనినట్టు, నాఁచు నీల
చ్ఛాయ నమరె ...
రం రా. ఉ. 118 పొ 17 పం

మ .. ఆశ్చర్యకౌ, తుకవిభ్రాంతులు ముప్పిరిం
బెనఁగఁ జేతోవాంఛాజాతంబునన్
పె. శకుం 7. 116, ఆం. భా 2 295.

విశ. మూఁడుపేఁటలు గలది, మూఁడుపిరులు గలది

ఉ. ... ఏను మనంబున నద్భుతంబుతో, ముప్పిరియైన కౌతుకము మోదము నెక్కొన నాకు సత్కృపం, జెప్పెదుఁ గాక యెట్లునని చేరతి...
భార. అను. 1. 376.

గీ. తళుకు బంగరు ముప్పిరి తగటువోలె, నున్న
యది మేను ... వాల్మీకి 3 119.

ముప్పిరిగొను = ముప్పురిగొను అ క్రి (ముప్పిరి + కొను) 1. మూఁడు పిరులుగాఁ బెనఁగొను

కం ఆదరము సంభ్రమంబును, మోదంబును దన మనమున ముప్పిరిగొన నా, భూదయితుఁడు వివిధప్రియ, వాదంబుల గారవించె వాని నెల్లన్. పిరా 1 21

కం. తనపాలి మృత్యుదేవత. యనుకోలెడు వచ్చి యిట్టు లున్నమహాత్ముం, గని దైత్యేంద్రుఁడు విస్మయమును భయమును గౌతుకంబు ముప్పిరి గొనఁగన్. హరి. ఉ. 9. 200, నైష. 1. 76.

2. పెనఁగొను, చుట్టుకొను.

కం అనవుడు జనపతి నెమ్మన, మునవచ్చెరుపాటు ముదము ముప్పిరిగొనఁగా ..
నిర్వ. 10. 140.

కం. ఎప్పుడు నీసందేహము, ముప్పిరిగొను నాదు చిత్తమున నిది దెలియం, జెప్పు మన . .
వరాహ 11. 4

కం అప్పుడు మునివరులందఱు, నప్పాపాత్మకుని వలన నవమానితులై, కప్పినకోపాగ్నిశిఖల్, ముప్పిరిగొనఁ గలుషవాక్యములు దమలోనన్
వి పు. 2. 118, కాశీ 4. 101,

3 అతిశయించు

కం. అప్పుడు మదిసానందము, ముప్పిరిగొన నమక చమకముఖమంత్రంబుల్, చెప్పుచు మ్రొక్కుడు భూవరు, నప్పరమేశ్వరుఁడు వరము లడుగు మటన్నన్ . వరాహ. 9 69

ద్వి అప్పుడు విజయుఁడై యయ్యింద్రజిత్తు, ముప్పిరిగొను ముదంబునఁ దన్నుఁగొలుచు, వారును దానును వడి లంక కరిగి, యారావణుని గాంచి యప్పు డిట్లనిరి.
రం. రా యు. 261 పొ. 15 పం,
వసు. 6. 93.

ముప్పిరిగొల్పు స. క్రి (√ముప్పిరిగొను) మూఁడుపిరులు గలుగునట్లుచేయు. త్రిగుణితము చేయు.

ద్వి దివ్యాంబరావలును, పేని ముప్పిరి గొల్పి పేఁగనేతి,లో నుంచి యాయగ్నిలో దరిక్రొల్ప .. బస. పు. 7. 319 పం.

ముప్పు. వి (క తు ముప్పు. త మ. మూప్పు) 1. ముదిమి, వార్ధకము

గీ ముప్పునకు నోమదయ్యెనె ముగ్ధ యీయ, శోద నందగోపునకుగ్రశోకజలధి, యీఁడఁ గొలఁదిగా గయ్యెనె యిట్టి దైన, యడరు వెట్టెనె పెన్నిధియనుఁగుబిడ్డ.
హరి. పూ. 7 42.

ముదిసి ముప్పునఁ బెండ్లికై మొగమువేల్పు.

జగవు గాదని రాఁ దయ్యె దాశవేల్పు.
నైష. 4. 129

ఆ. శీతము నొవ్వఁ దొడఁగెఁ జెవరె మనం బంతఁ,
గడచి దైయెన ముప్పుకాలమునకు
భాగ 6 61

సీ .. ముదిమి ముప్పునఁ దగు ముసలితనము
ఆం భా 2. 118.

2 హాని, చేటు, ఆపద

కం. చనువాని చేయుకార్యం,బున కడ్డము సొచ్చి
నేరుపున మెలఁగుచుఁ దా, నును బయిఁ బూసి
కొనుచుఁ దన, మును మెఱఁగిన మెలఁకువకును
ముప్పగుఁ బిదపన్. భార విరా. 1 125.

ఆ. తప్పఁ జూడఁ దగునె ముప్పున కయ్యెద,
వనుచు నాదికాలముననె నమ్మి, నిన్ను నింట
నిలిపి నే నీకు నాబిడ్డఁ, బెండ్లిచేసినాఁడఁ బెద్ద
వాఁడ రామా. 7 119

గీ. ముదిసి పెండ్లాడఁ జూచిన ముప్పు గల్గు ...
రామ. శ. 50

ముప్పుత్రిప్పలు = శ్రమలును, చిక్కులును.

సీ. ముప్పుత్రిప్పలులేక ముప్పదిమూఁడుకోటులు
సుధాంధసులు నీవలన బ్రతుక ..
వరాహ 7 26.

(వ్యావ) అతఁడు నన్ను ముప్పుత్రిప్పులఁ బెట్టి
మూఁడుచెఱువులనీళ్లు త్రాగించినాఁడు

ముప్పుడు వి ఓషధివిశేషము, ఒకజాతిచిన్న మొక్క

సీ కుప్పి సూర్యక్రాంత ముప్పుడు నరివెండు
గాడిదగడపం ... న్నె కొమరు .
హంస 4 10

ముప్పురి = ముప్పిరి వి. (మూఁడు + పురులు
తు ముప్పురి మూఁడు మెలికలు)
(చూ, ముప్పురిగొను)

విశే మూఁడుపేటలు గలది, త్రిసూత్రము

మ. అరవిందంబులరీతిఁ జెన్నలరునీహస్తంబులె
ట్లో రెండు ముప్పురిగాఁ బెన్చినకాలపాశములకున్
మూర్ధాంగనాగావళి, వ్యానోత్కర్షములైన
నీ త్రుటియుగం బత్యర్థతోర్వీపతీ, కరం వాదా
... కెట్లు దాశె మదనాకారా మనో
నాయకా బిల్హ 3 73

ముప్పురిగొను = ముప్పిరిగొను అ క్రి
(ముప్పురి + కొను) మూఁడు మెలికలు కలదగు

వ. చెప్పరాని వేడుక ముప్పురిగొన విచ్చలవిడి
డాఁగి ముచ్చులాడునెడ ..
చంద్రి 2. 18.

ముప్పుపటాలు వి (బౌ మూఁడు + పురుడు
+ అలు) పురుటి మూఁడవనాఁటిబాలింతరాలు

సీ చాగింపి రంచితోత్సవము ముప్పురుటాలి
వైభవంబు తృతీయవాసరమున
పి శకుం 4 62

ముప్పూటు వి (మూఁడు + పూఁటలు,)
మూఁడు పూఁటలు,

శా ఆ రాజున్ దేవియు మంత్రపూతముగ
హోరాత్రంపుఁ బూగుత్తులన్, బూజల్ సేయుదు
రచ్చలం దెలఁగి ముప్పూఁటంబు రారాతి
కిన్ రాజ చ. 1 74.

ద్వి ముప్పూఁట నోగిరంబులుఁ బదార్థములుఁ
దప్పక కావళ్ల నెప్పుడుఁ బంపు ..
బస. పు 2. 186 పం

ముప్పెట్టు వి. (మూఁడు + పెట్టులు.) మూఁడు
చుట్లు (చూ, ముప్పెట్టు వెట్టు)

ముప్పెట్టువెట్టు అ క్రి. స క్రి (ముప్పెట్టు +
పెట్టు, మూఁడుచుట్లు తిరుగు.

మ విని వేగంబునఁ జాలుతెంచి యమునావేగం
బునన్ .., మునిఁగెన్ వెంటఁ హలాయుధుండు
దఱుమన్ మోహాంధకారంబులోఁ మునిఁగెన్
దజ్జల మెల్లఁ దల్లడపడన్ ముప్పెట్టు వట్టన్
పడిన్ ఉ. హరి 4 298.

మ భవదన్వేషణ తత్పరత్వమున భూభాగంబు
ముప్పెట్టు వెట్టి ... దశకు. 7 3.

ద్వి వెనువెంట మును పొంచికొని యున్నవిప్రునిను
నెఱింగియు నెఱుంగని యట్లు గూడ, నప్పాట
నూరెల్ల ముప్పేట్లువెట్టు, చొప్పేరు పడ
యుండు .. పండితా దీక్షా 4. పా

ముప్పేటం¹ విశ. (మూఁడు + పేఁటలు²) మూఁడుపేఁటలు గలది

సీ. ముప్పేఁటఁ బెనఁగొన్నముంజిఁబచ్చనికోఁచి
వెలిపట్టు పంచయు మొలఁ దనర్ప
దశా 5 81

సీ ముప్పేఁట ముంజితో మొనయు మేఖలరేఖ
ధరియించి వలయభూధరము వెలయు
సమీ: 2, 12

వి. త్రిసూత్రి ఆం భా 2 295.

ముప్పేట². విశ కొ తపలకు ముదిరిన. కొబ్బెర కాయ)

(వ్యవ) ఈ కొబ్బెరకాయ తీఁకను ముప్పేఁట గానే యున్నవి

ముప్పేఁటలాడు అ క్రి (ముప్పేటలు1 + ఆడు) సంతోషముచే నుప్పొంగు

వ. అభీష్టప్రాప్తి రూపప్రీతిసముచ్చయం
బునకు ముప్పేఁటలాడుచు నొక్క సుము
హూర్తదినంబున . మృ వి 3 19

ముప్పొంగు అ క్రి. (మూఁడు + పొంగు) ఉప్పొంగు, మూఁడుపొంగులు పొంగు

ద్వి మునుపటివలె మేను ముప్పొంగుచున్న, మునిపతి
చూచి సమ్మోదంబుఁ బొంది
ద్వి శ పా. [illegible] సం

ముప్పొత్తులు వి. బ (మూఁడు + పొత్తులు) త్రిరావృత్తమగుసంబంధము, మూఁడుకలయికలు, (అశ్రద్ధ. అని శ. ర.)

ముప్పోకలాఁడు. విశ. ముప్పోకల + వాఁడు) త్రిగుణాత్మకుఁడు, (భగవంతుఁడు.), మూఁడు త్రోవలు త్రొక్కినవాఁడు

క. జారుఁడు జన్మావధియును, చోరుఁడు ముప్పోక
లాఁడు మనుహితపూజా, చారక్రియలకు
నర్హుఁడె, వాఁక యితఁడనుచు నశుభవాక్య
స్ఫూర్తిన్ భాగ 10 ఉ 7[illegible]1

(అనియమప్రవర్తకుఁడని భావము)

ముప్పోకలు. వి. (మూఁడు + పోకలు) పెక్కుత్రోవలు.

సీ ఈనడవడి యని యెట్లు వక్కాణింతుఁ బూని
ముప్పోకలఁ బోవనేర్తు . భాగ 8. 552

ముప్రొద్దు వి (మూడు + ప్రొద్దులు) మూఁడు పూఁటలు

మ. మృదుమృష్టాన్నము శీతకాలమున నెమ్మిన్
వారు ముప్రొద్దుఁ గొన్నిదినంబుల్ భుజి
యించిరి వైష 6 142.

ద్వి ముప్రొద్దు ప్రాణలింగప్రసాదంబు, సుప్ర
సన్నత జంగమప్రసాదంబు ..
బ. స పు. 5 609 పం

ముప్రోళ్లు వి. బ. (మూఁడు + ప్రోలులు) త్రిపురములు

ద్వి. ముక్కంటిచిచ్చున ముప్రోళ్ల నేర్చు
మిక్కుటం బగుటఁ దొమ్మిదియవలీల ..
పండితా వాద. 225 పా.

ముబ్బడి = ముమ్మడి విశ. (మూఁడు + బడులు) మూఁడురెట్లు గలది, త్రిగుణితము

(చూ. ముబ్బడించు)

ముబ్బడించు = ముమ్మడించు. అ. క్రి. (√ముబ్బడి, మూఁడురెట్లు కలదియగు)

ముబ్బాములు వి బ (మూఁడు + బాములు) పెక్కుకష్టములు

మ మునుబృందారకదానవోరగముఖుల్ ముబ్బా
ముం బడ్డవా, రని నాచే నని యుండు
దోరకుటిలవ్యాపార ...
భా. రా యు. 820.

ముముక్ష. సం వి. అ. స్త్రీ. 1. మోక్షేచ్ఛ. ముక్తినిఁ గోరుట. 2. విడువ నిశ్చయించుట.

ముముక్షువు. సం విణ (ఉ) 1. విడువ నిచ్ఛ గలవాఁడు విడిచిపెట్ట నిచ్ఛ గలవాఁడు. 2 సంసారసంఘము విడువ నిచ్ఛ గలవాఁడు ముక్తికై ఇచ్ఛ గలవాఁడు.

ముముచానము సం వి అ పుం. మేఘము మబ్బు.

ముముషిషువు సం.విణ (ఉ) దొంగిలింప నిచ్ఛ గలవాఁడు.

ముమూర్ష సం వి అ స్త్రీ. చావనిచ్ఛ, మరణము పొందఁ గోరిక

ముమూర్షువు సం విణ (ఉ.) చావనిచ్ఛ గలవాఁడు

ముమ్మడి = **ముప్పడి.** విణ (మూఁడు + ముడుఁగులు^{4}) మూఁడురెట్లు గలది త్రిగుణితము

కం. ఇమ్మడి మనుమని తమ్ముఁడు, ముమ్మడి దాన
మునఁ గర్ణుమ్మడి నా శౌర్యమ్మున సుర
పతి సుతునకు, ముమ్మడి నా వినుతికెక్కె
ముల్లోకములన్. దశకు 1 78.

చం. .. ఉగ్రుఁడు వసుధీంతన్ సురవరప్రవరుం డనఁ
త్రోజమాంబము, మమ్మఁడు బెడఁ గొందె రూప
మహిమ నమ్మరుముమ్మడి యై జగంబునన్
భోజరా 1 33

కం. విశ్వప్రియులఁ గుమారుల, శాశ్వతులను నల్గు
రన్ ప్రసన్నులఁ గని య,య్యైశ్వరునికంటె
ముమ్మడి, యైశ్వర్యము గాంచి దశరథాధిపుఁ
డలరెన్ రామా 3 122.

వి మూఁడురెట్టులు, త్రిగుణము.

(చూ. ముమ్మడిగొను)

ముమ్మడించు = **ముప్పడించు** అ క్రి (√ముమ్మడి) ముమ్మడిగొను (ముమ్మడియగు శ. ర.)

ముమ్మడిగొను. అ. క్రి. (ముమ్మడి + కొను) మూఁడురెట్టులు కలది యగు, మూఁడుమడుంగులు కలది యగు

ద్వి. రమ్మని నీవిటకుఁ బుత్రస్నేహ మాత్మ
ముమ్మడిగొన దదేమో కాని నీకు ...
నవ 1 26 పా 10 పం.

ముమ్మడుఁగు వి (మూఁడు + మడుగులు) మూఁడురెట్లు

సీ తత్ప్రతన మూట, గుణిత మైనఁ జము
వగున్ మఱి దానిముమ్మడుఁ గనికిని మాఖ్య
నొనరు .. భార ఆది. 1 80

ముమ్మనుమఁడు. వి (మును^{1} + మనుమఁడు) మునిమనుమఁడు.

సీ నిడుదపెన్నిఱిగుంపు జడగట్ట సగరుముమ్మను
మండు తపము గైకొనినచోటు .
మనుచ 2. 9

ముమ్మనుమరాలు వి (మును^{1} + మనుమరాలు) మునిమనుమరాలు (శ ర.).

ముమ్మరము విణ (త. ముమ్మరం) అధికము, మిక్కుటము, తీవ్రము.

సీ చిలుకు రాగరసంబు చిత్తడిచే ముమ్మరముగాఁ
బులకాంకురములు మొలవ ..
వరాహ 3. 10.

ఉ నిద్దుర వోవుచున్న యెడ నిశ్చయమైనవిధంబు
దోఁపన, న్నొద్దికఁ జేరి కూడి సుఖ మొందఁగఁ
జేసి భ్రమించినట్టియా, ముద్దులు గుల్కుజవ్వ
నపు ముమ్మరపుం దెఱవాణ యెవ్వఁడో
ఆని. 2 67

సీ మాపు కండూతి ముమ్మరమైనఁ గట్ట దుదావ
సించి వేఱొక్కవల్కలంబు ...
పి శకుం 4. 121

ఉ .. నన్ను నీ, కొమ్మలు నమ్మినారు మరు
కోలల నుగ్గము సేసి పోవఁగా, ముమ్మరమైన
తాపమున మ్రొగ్గెదరో
భాగ 10 పూ. 1214.

గీ, ముమ్మరమ్ముగ నన్నేఁచ మోడి దగునె,
చేమ జాలించు పరిపూర్ణ చంద్రవదన ...
ప్రబంధ. 7:6.

వి సాంద్రత, చిక్కన, కలుచు.

వ మవ్వంపుదుప్పటంబుం దెరలముసువు లనం
గ్రమ్మినపూదుమ్ములముమ్మరంబులం గొమ్మలం
గానక .. యయా 4 18

ఞ ముమ్మరించు

ముమ్మరించే అ క్రి (√ముమ్మరము) అతిశయించు.

సీ ఘనవేణివేణిశృంగారం మూరిసినంత మోహాంధ
కారంబు ముమ్మరించె .... శశాం 4 53

గీ మోదభయభక్తు లాత్మలో ముమ్మరింప, వద
నాలింగనాదుల వారిం గూర్చి, చిలుక
యానందరసములు చిలుకం బలికె ...
తపతీ 3 24.

ముమ్మఱు = ముమ్మాఱు. వి (మూఁడు + మాఱులు) మూఁడు పర్యాయములు.

గీ ధాన్యముష్టి గులా మెత్తి దాన నిత్య, మేక
తంబునం దా స్వయంపాక మాచరించి సాపాటు
సేయుదు నంచు నతని, మొఱఁగి తనయింటి
కేఁగి ముమ్మఱు భుజించు. వైజ 2 122.

ముమ్మాఱు = ముమ్మఱు వి. (మూఁడు + మాఱులు) మూఁడుపర్యాయములు, మూఁడు తడవలు,

మ విను మంభోజభవుండు మున్ను మదిలో వేదంబు
ముమ్మాఱు నెమ్మనమందుం దలపోసె ..
భాగ 2. 35.

కం అమ్మదనాగేంద్రంబును, గుమ్మరసారెగతిం
జుట్టుకొని పడి దిరుగన్, ముమ్మాఱె
యనుచుం జూపఱు, ముమ్మాఱుం బొగడి
రొక్కుమొగి నవ్వేళన్, శశాం. 5. 29.

ద్వి కిసరు దాఁకక యుండఁ గించిత్తు నొసల,
మసిబొట్టుఁ బెట్టి ముమ్మాఱు దూపొడువ.
ప్రభు 2 43 పా. 24 పం

ముమ్మాఱె అవ్య ఆశ్చర్యప్రశంసాదులను దెలుపును

కం. అమ్మదనాగేంద్రంబును, గుమ్మరసారెగతిం
జుట్టుకొనివడి దిరుగన్, ముమ్మాఱె యనుచుం
జూపఱు, ముమ్మాఱుం బొగడి రొక్కుమొగి
నవ్వేళన్ శశాం 5 29

ముమ్మాసములు వి. వి బ (మూఁడు + మాసములు) మూఁడునెలలు

కం. ఘనహితమైనమెఱపు జమునిదెసఁ గను
వాఁడు దెల్ల ముమ్మాసములన్ ...
జై. భా, 8 99.

ముమ్మూఁడు స (మూఁడు + మూఁడులు) మూఁడుమూళ్లు, తొమ్మిది, త్రిరావృత్తమైన త్రిసంఖ్య

ఆ. మూఁడు మస్తకముల ముమ్మూఁడు గన్నులు,
మూఁడు కాళ్లు రెండు మూఁడుకేల్లు, గల
మహాజ్వరంబు ప్రళయాగ్నియునుబోలె, నెదు
రుపడియె నార్పు లెలుఁగుతోడ.
హరి ఉ 8. 105.

ఉ. వాఁడిమితోడ వెండియు నవారణ నెంతయు
నాగ్రహించి ముమ్మూఁడు శరంబు లేయ...
జై భా 5 19.

ముమ్మూల విశే. (మూఁడు + మూల) మూఁడుకోణములు గలది.

సీ. ముడివడ్డబొమలను ముమ్మూలముక్కులు ...
ఉ. హరి. 2. 122.

ద్వి పన్నినదైన్య మేర్పడఁగఁ బల్కుచును,
మున్నుగా మొల నున్న ముమ్మూలకావి
పిన్నలి వడి మెడం బెనచి తగిల్చి ...
ద్వి. పరమ. 4. 321 పా.

ముమ్మూలజా వి (ముమ్మూలజా) మూఁడు మూలలు గలరత్నము.

సీ. నిలువుటద్దములతోఁ దళతళ న్వెలిఁగ్రమ్ము
ముమ్మూలజా మొత్తముల నెసంగు, బలు
గోడలన్ . ఉ రా 6 127

ముమ్మొంగి వి. ద్వీపవిశేషము, ఒకానొక దీవి.

కం. ఈళయు ముమ్మొంగియు బంగాళము పైగోవ
మొదలుగాఁ బోదవెడుద్వీపాళిఁ గలసరకు
లాతని, కౌలున దిగు మాట నిజము గలవాఁ
డగుటన్ శుక 3 8

ముమ్మొన విశే (మూఁడు+మొనలు) మూఁడు మొనలు కలది.

ద్వి ముమ్మొనల్ గాఁడె ఆముమ్మొనఁ జిత్ర
మనగ, ముమ్మొనవుండు ఆముమ్మొనఁ
బుట్టె ... పండితా మహిమ 259 పొ.

వి 1 మూఁడుమొనలు ...
పండితా. మహి 259. పొ.

2. మల్లవిద్యావిశేషము.

వ. ... లోమొన వెలిమొన యుసిమొన ముమ్మొన
చతురంమొన పుణ్యమొన పాపమొన చాటు
డుగుమొన దాటడగుమొన కదలుమొన అర
మీటుమొన నెఱమీటుమొన సరితాళంపుమొన
యాఁదగాఁ గలపదిరెండుమొనల నాఱితేఱి
హంస. 1. 206.

ముమ్మొనకైదువు = మూఁడుకొనలుగల యాయుధము. త్రిశూలము

చ. మధుఁ డను సమ్మతించి స్మరమర్దికిఁ గ్రమ్మఱి
మ్రొక్కి వత్కులంబు ధరఁ గలంత
కాలము ముమ్మొనకైదువు నిల్పవే దయా,
నిధి గున.. ఉ. రా. 7 58.

ఇట్లే. ముమ్మొనవాలు

సీ . కేలి ముమ్మొనవాలు గీలుకొలిపి . .
నీలా 1 13.

తోటకము ఇలపై లవణాసురుఁ డిట్లొలుగన్,
గలకాలము వానియగాంమునన్, వల
నొప్పెడు ముమ్మొనవాల్ శివుచే, నలు వొం
దెడుశూలమునన్ గలసెన్ ..
ఉ రా 7 143.

ముమ్మొనవాలుదాల్పు (పు) = త్రిశూలధరుఁడు, శివుఁడు.

గీ తోలుదాలుపు ముమ్మొనవాలుదాల్పు నాఁగ
భవదాఖ్య లొప్పు నంధకవిపత ..
ఆం సం దేవ. 6

ముమ్మోటు. విశే. (ముసు¹ + మోటు) మూర్ఖులలో మొదటివాఁడు, మూర్ఖాగ్రేసరుఁడు

ద్వి గడుసు తుటరి జోగి గ్రక్కివముడుసు, ముడి
దిన్ననక్క ముమ్మోటు పిసాళి ..
ద్వి హరిశ్చ ఉ 650 పం.

ముయ్యంచే వి (మూఁడు + అంచులు,) 1 వస్త్రవిశేషము

సీ బొమ్మంచు ముయ్యంచు పొప్పళి వోం
బట్టు ... ... మొదలుగావల్వలు ధరించి
ముదిత లపుడు .. ప్రబంధ. 272.

వ .. కరకంచులును బొమ్మంచులును ముగుడు,
బొమ్మంచులును ముయ్యంచులును వెంట
పాళ్లను ... ద్వా. 3. 206.

2. మూఁడు అంచులు మూఁడు మూలలు
శ ర చూ. ముయ్యంచుతుంగ

ముయ్యంచేతుంగ. వి (ముయ్యంచు + తుంగ) మూడంచుల తుంగ (వృ. వి)

కం అయ్యైరు దెలుఁగున కప్పుడు, వయ్యమునకుఁ
బరమసాధకంబుగఁ గలిగెన్, ముయ్యంచు
తుంగ యచ్చటి, దఁగ్యము నేర్ప విను
పెన్పెదం గురునాథా. భాఁ మా. 54.

ముయ్యందము. విశే (మూఁడు + అందములు. మూఁడు అందములు గలది

సీ చెదొవఱేకు ముయ్యందఁబుఁగాఁ దీర్చ
కమనీయముగ తిలకంబు వెట్టు ...
నిర్వ. 8 62.

ముయ్యడ వి (మూఁడు + అడ్డలు) అఱు మానికలు

సీ. . . కుడపషట్కంబు ముయ్యడ యనఁ
దగు . ఆం భా 2. 270.

ముయ్య(ె)లికుట్రు(ట్టు) వి. మూఁడుఎల్లలు కలిసినతావు

వ నాగణ్ణముకత్తి మహేశ్వరదేవకుమారి
[ప్ప] లియచ్చిన్నేకుంగా . . ... ఇచ్చిన
[క్షణ్ణు] కవది [పు] టులవిత్తుపట్టును సర్వ
కరపరిహారముగా యూరి ఆగ్నేయమున
ముయ్యనికట్టునవి [డ్డి] సి . .
ద. భా 4 1255.

౧. అస్య గ్రామస్య క్షేత్రసీమానః పూర్వతః
పొందుర, కొమ్మరి. యుడియూరి ముయ్యనికు
ట్రగుంట

౨ నిరృతితః కొక్కులిపూణ్డిపాటి పడమటి
ముయ్యని కుట్రగుంట

౩ వాయవ్యతః ఉండందొత్తిపాసు. దోవగోపమి
ముయ్యనికుట్ర చిత్తూరిశాసనము Ind. IV.
551.

వ ఆగ్నేయతః ఇయ్యూరియుం విల్లెమపెద్ద
పూణ్డియు నెరవులయుం బోఁగరుసున
ముయ్యలికుట్రసీమా ...
నందంపూడిశాసనము 976.
(ఆం సా. ప. వ 1.)

వ. . ఆగ్నేయతః బ్రొంతుకత్తియుం బాలూ
రియుఁ ఱ్ఱస్తిపూణ్డి ముయ్యలికుట్టు(వ వెలంగ
గుణపఱుమటికట్టు
రణస్తిపూడిశాసనము. Ep ind. 6.

ముయ్యాకుపొన్న. వి (మూఁడు + ఆకులు + పొన్న) త్రిపర్ణక, ఒకవిధమగు చిన్నచెట్టు.

సీ ముయ్యాకుపొన్నయు మొగలీలు తుత్తెర
బంకతుత్తెలు హంసపాది ... హంస 4 10.

సీ .. త్రిపర్ణాఖ్య తెలియఁ బడుచునుండు
ముయ్యాకుపొన్నన . ఆం. భా 2 58.

ముయ్యాఱు వ (మూఁడు + ఆఱులు) పదునెనిమిది.

సీ. అని కడుఁ జింతింప నతఁడు వెండియు గంధ
మాదను ముయ్యాఱు మార్గణముల
భా. రా. యు 1076.

శా. వ్యాసప్రోక్త మహాపురాణములు ముయ్యా
ఱందులోఁ జిత్రమై, శ్రీసౌభాగ్య విలాసదం
బయి బహుశ్రేయస్కరంబై కడున్, భాసిల్లున్
సుపురాణ మొక్కటి ధరన్ బ్రహ్మాండ
మన్పేర ... చిత్రభా 1. 75 కాశీ. 7 190.

ముయ్యీడు. విశే. (మూఁడు + ఈడులు) మూఁడు వయస్సులు గలవాఁడు

కం. గోమునఁ బెరుఁగుచు ముయ్యీడై మెలఁగుచు
గర్భవైష్ణవాగ్రేసరుఁడౌ, నా ముద్దు కొమరు
లం గని, కామిని దీపించె దొండ గాచిన భాతిన్.
పాండు 4 261.

ముయ్యూరు. వి. (మూఁడు + ఊరులు) గ్రామత్రయము. మూఁడు ఊరులు.

గీ, కర్ణకంఠోదరాధారకంబు లగుచు, నమరు
ముయ్యూరు పిడుఁదు తండములతోడ, వచ్చు
టకి వచ్చె నొకయశ్వమల్ల ... శుక. 3 398.

(ఇట మూఁడుతావులని భావము.)

ముయ్యేలగుట్ట. వి. (మూఁడు + ఎల్లలు + గుట్ట) మూఁడుగ్రామముల హద్దులు కలియు చోటు.

1 దేవంపల్లి పలవెల దొడ్డవరపు పొలిమెర
ముయ్యేలగుట్ట నందికంభానకు వెళ్లి

2 పశ్చిమముఖమై గట్టేపట్టె పలెవెల ముమ్మడి
వరపు దొడ్డవరపు పొలిమెర ముయ్యేలగుట్ట
నంది కంభానకు వచ్చెను. కొండుదారు
శాసనము. శ. 1352

2. మూఁడుదారులు కలియుచోటు.

చం. ఉడుపతి బాగికిన్ వెలచి యూఅట యూవని
పేరుటామనిన్, ముడివడు కంతుసేనలకు
ముయ్యేలగుట్టయినట్టి యుందు రా నడఁగునె

శాపవహ్ని ... మనుచ. 3. 34.

ముయ్యేడు. న. (మూఁడు + ఏడులు) ఇరువది యొకటి.

శా. ... విద్వేషిజీ, మూతోగ్రశ్వసనుఁడు రాముఁ
డలుకన్ ముయ్యేఁడుమాఱుల్ రణ, ప్రీతిన్
వైరిధరాతలేశ్వరులఁ జంపెన్ బల్విరన్ ....
భార. ఆది. 1. 78

ద్వి. మొనకు వేకోట్లుగా ముయ్యేడుమొనలు,
తనరఁ గల్గినవాఁడు దధిముఖుం డతఁడు ...
రం రా యు 331. పొ. 9 పం

సీ. ముయ్యేడువాసరంబు లకాలవర్షంబు, లిడి పట్టి
కురియఁ బర్జన్యు బనిచి ...
హరి 1 14, భా రా యు 654.

ముయ్యేఱు వి. (మూఁడు + ఏఱులు.) మూఁడు మార్గములను ప్రవహించినది, త్రిపథగ, గంగ

ద్వి. ముందఱ నున్నది ముయ్యేఱు నేల, అందున్న
జనులు మహాత్మను అనిన ..
ద్వి హరిశ్చ ఉ. 4 పం.

ముర నం. వి. ఆ. స్త్రీ గంధద్రవ్యవిశేషము (వృ. వి)

మురంగి నం వి ఈ. స్త్రీ. కారుమునగ (వృ. వి) (శ. ర)

మురండము సం వి. అ. పుం. భరతఖండమునకు వాయవ్యదిక్కున నున్నదేశవిశేషము, లంపకము

మురందల సం వి. ఆ. స్త్రీ. మురలానది (త్రి సి)

మురగండము. సం. వి. అ. పుం. ముఖముమీఁది పొక్కు, ముఖముమీఁదిబొబ్బ.

మురడించు అ. క్రి. అతిశయించు

ద్వి. శృంగార మలవడఁ జెలువొందు మంచి, చెంగల్వ
పువ్వులు చేర్చినవాని, రివిగా జిగి మురడింప
నెమ్మేన, గోవజవ్వాజి నిగుడ్చిన వాని ...
వవ. 1. 52 పొ. 20 పం.

మురజము. సం. వి అ పుం. 1 మృదంగము, మద్దెల.

మురజఫలము. సం. వి. అ. పుం. పనసచెట్టు.

మురద్విషుఁడు సం వి ష్ పుం. మురద్విట్టు, మురారి, కృష్ణుఁడు.

మురభిదుఁడు. సం. వి త్. పుం. మురభిత్తు, కృష్ణుఁడు. (రూ మురారి.)

మురమర్దనుఁడు సం వి అ పుం మురారి, కృష్ణుఁడు

మురమలి. సం వి అ న. వేష్టనము, చుట్టు వాలుట

మురమర. వి. 1 మూల్గుటయందగుధ్వని కనుకరణము

ఆ. మురమర మూల్గుచు బొరలుచున్నఁ
జూచి కరుణతోడ. ద. శకు. 10 81.

సీ. క్రూరార్ధచంద్రాస్త్రకృత్తోరుబాహులై ముసు
కొని మురమర మూల్గువారు ...
భా రా యు 1449.

2 మొరయుటయందగు ననుకరణము.

సీ. మురమర ఱెక్కలు మొరయ నుద్భ్రాంతుఁ
డై గిరగిర చక్రంబుక్రియఁ దిరుగుచు .
సమీర. 6, 189.

మురరిపువు సం వి ఉ పుం మురారి, కృష్ణుఁడు.

మురల సం వి ఆ స్త్రీ. కేరళదేశమున బయలు దేఱిన నదీవిశేషము నర్మద యని వాచ)

మురలము సం వి అ పుం ఒకజాతి మంచి నీటిచేఁప

2 ఒకానొకదేశము

మురలి సం వి. ఈ. స్త్రీ పిల్లనగ్రోవి.

మురలీధరుఁడు. సం. వి అ పుం శ్రీకృష్ణుఁడు.

మురళి. సం వి. ఇ ఈ. స్త్రీ అశ్వగతిభేదము.

గీ. తనకుఁ బ్రతిదేవుఁ డెందు లేఁ డనుచు నెమకు,

పగిదిఁ దగునడ్డవేడెము ల్బఱపి మఱియు,
ఖంజళి ముఱళి ఝళిపి ఝంపయు సుధాళి,
మన గతు లెసఁగఁ జూపుచు వాళి మీఱ.
ప్రబంధ 185

చం. పతగవిభుండు మింటిపయి ఖంజలికాముఱళీ
సుధాలవల్గితముల రా సెదుర్పడినఖేచర
వర్గము లోసరించి యద్భుతముగ ద్రొక్క.
పాం 2 101

ముఱళించు స క్రి 1 (బట్టలు) నీరు పోవునట్లు పిడుచు

సీ చీరలు ముఱళింప నీరంబు తేలకో యిల వాల
కటునిట్టు తొలఁకఁ బాఱె ..
శ్రీరం మా 10 32

2 ఆడుము, నొక్కు

వ. .. పెద్దగోతమ్ము ముఱళించుటకు తన నోడు
గ్రమ్మముం మ్ముఱమీఁద వలపు వెలలుచు
మోదుగమొగ్గచాయ నిగ్గెడికురువఁపు మొన
వాఁడిగోరంటగోరంట నొత్తు లత్తుక కెంపు
నెఁసినయలఁతిగాయములు మాయుటకు.
ప్రబంధ 78.

3 తిరస్కరించు.

దీ ముత్తెపుఁజిప్పల ముఱళించుమోము, క్రొత్త
నీలపురంగు గులుకుకన్దోయి ...
ద్విపా హరిశ్చ. పూ 666 పం.

మురాయించు. అ. క్రి అతిశయించు

వ మంగళతూర్యనాదంబులు మురాయింప .
హం. 4. 59.

మురారి. సం వి శ. పుం. 1 శ్రీకృష్ణుఁడు. మురునిఁజంపినవాఁడు. 2. అనర్ఘరాఘవనాటకము రచించిన యొకకవి.

(ఇతఁడు పూర్వమీమాంసయందు భాట్టప్రాభాకరమతములకంటె తృతీయమతమును నిరూపించెను)

మురాళము. వి. దిగఁదుడుపు, మురాళించుట. (శ. ర.).

జ మురాళించు

మురాళించు స క్రి (√మురాళము) దిగఁదుడుచుట. (శ ర)

మురించు = మురియించు స క్రి త్రిప్పు

(ఇది యొక యాధునికగ్రంథమం దొక్కచోఁ గానఁబడుచున్నది అని (శ. ర)

చం వికటప్రకటాననముల్ మురించుచున్ .
వేం. పంచ 3 159

(ప్రా పా ముడించుచున్ ముద్రి పా)

మురికొను స క్రి (మురియ + కొను) ఖండించు

కం గరుడునిఁ దలఁపుము పగతునిగ .
యును విజయముం గొను మనుడున్ ...
ఉ, రా 6 10

(శ ర పా 'పొరిగొను', ముద్రి వ్రాఁత ప్రతి పా.)

మురిడీగొలుసు వి హస్తభూషావిశేషము, ముంజేత ధరించెడు బంగారు మెలికగొలుసు.

సీ మురుగులు నవరంజిమురిడీగొలుసు లొక్క
వినులాంగి హస్తపద్మముల నిడితె ...
రసిక 1. 75

ముఱిప(పె)ము. వి (√ముఱియు) 1 నవక యందలి కులుకు.

మ ముఱిపం బొప్పఁగ మందమందగమనంబుల్
నేర్పుదు స్నేదినీ, శ్వరశుద్ధాంతనితంబినీజనుల
కున్ సంపూర్ణచంద్రాననా . నైష 2. 56

సీ సనకాదులకు తేనిచనవుతోఁ దెలిదీవిదార
చె గట మెలంగుముఱిప మెల్ల ..
చం రా. 2. 60

2 విలాసము ; చక్కఁదనము, సౌందర్యము.

సీ నునుఁదీవఁ జీరికిఁగొనని సీమైఁదీవముఱిపంబు
డెందఁబు మరులుకొలిపె
భా. అను 1 50.

సీ. వెడవెడనై చాలవెడనవ్వు వహియించి ముఱి
పెంబు దఱిగిన మోమువాని ..

ఉ. రా 6. 205

ద్వి. అద్దంబు తెఁవుచ్చిన ట్లుండుదీని, ముద్దుల
నెమ్మోము మురిపెంబు దూలె .

ద్వి హరిశ్చ. పూ. 169 పం

సీ చిఱుతనవ్వులడాలు చేనున్న వలముఱిఁ గవ
మురిపెమునకుఁ గళుకు నింప ...

ఘటికా 1. 128.

3. శృంగార గర్వము.

ఉ ఆతరుణీశిరోమణియు నర్జును చారుకీర్తి నర్జున
విఖ్యాతుని నింద్రనందను నకల్మషమానసుఁ
గామినీమనో, జాతునిఁ జూచి పుష్పశర సాయక
జర్జరి తాంతరంగయై, ఖీతిలి యుండె సిగ్గు మురి
పెంబును మోహముఁ దేలు చూపులన్.

భాగ. 10 పూ. 1171.

గీ. ప్రొద్దుపోకకుఁ గస్తూరిబొట్టు వెట్టు, కీలుజడ
యిల్లి సురఁటావిపూలు చుట్టి, సొగసుఁ జేసి
యెగాదిగఁ జూచి సిగ్గు, మురిపెమును బొందు
వనుఁ జూచి ముద్దుపెట్టి.

కువల. 4 177. దశా. 2 366.

4. సంతోషము.

ఉ. పట్టపువేల్పు గొంతమురిపంబున నించుక లేచి
కంతుఁ జే,పట్టిటు రమ్మటంచుఁ దనపార్శ్వ
మునన్ వసియింపఁజేయుచున్.

చంద్ర. 2. 79.

చం పరధనముల్ హరించి పరభామల నంటి
పరాన్న మబ్బినన్, ముఱిపము కాని మీఁద
నగుమోస మెఱుంగదు మానసంబు ...

దా. శ. 48.

విణ 1 కులుకుగలది.

గీ. మొలకనగవులు మురిపంపు జిలుగునడలు,
ముద్దుఁబలుకులు గులుకంగ మ్రోల నాఁడు
కొమరులను జూచి మది నుబ్బుకొనుచు నుండె.

అచ్చ. రా. బాల 87

కం అత్తఱి ముఱిపవునడఁ జెలి, కత్తియగమిగొలుప
మృదులకలభాషలఁ ద,శ్చిత్తెడువెడనగవులతోఁ
జిత్తభవుం డార్చె నవలు చిదుము నెపమునన్.

మనుచ. 6. 20.

2 విలాసముగలది, చక్కఁదనముగలది

సీ మొలక నవ్వులవాఁడు మురిపెంపు సిరిపెంపు
ముఁయింపఁ గులుకు నెమ్మొగమువాఁడు .

శృం. శకు 3. 113

సీ రమణీయ శృంగార రసమునఁ బసనారు మురి
పంపువలపుల మొలకవోలె ... విక్ర. 6. 44

సీ ముద్దుపల్కులదాని నిద్దంపుటద్దంపు మురి
పంపునోము నెమ్మోముదాని ...

దశా. 2 10.

మురిపి విణ వక్రమైనది.

సీ మురిపి మోకాళులు ...

ఆ కలుగు నెఱుకుమునుఁడి గనిరి సతులు ....

కు. సం. 6 694.

మురియ = ముఱియ. వి (√ మురియు^{2})
ఖండము, ముక్క.

మణిగణనికరము ... పెం,దడిగలుఁ బడగలు
దఱచు మురియ వై, పుడమిఁ గలయుటకుఁ
బొగు లొలయ మదిన్ ...

భార స్త్రీ 2 3

కం ఇరుమూఁడు నెలలశిశు వై, చరణచలనకేళిఁ
గపటశకటముఁ దాఁకెన్, బురుషోత్తముఁ
డింతంతలు, మురియలుగా నిట్టిసత్వములు
మహిఁగలవే ... హరి. ఉ 4 234.

చం ఉరవడి రాఘవాస్త్రతతులు ... శిరములు
మగ్నముల్ బరులుఁ జించుచుఁ ద్రుంచుచు
నుచ్చిపారుచున్, మురియలు సేయుచున్
నిగుడ మూఁడుజగంబులు నాఁప నోపునే

భా రా. సుం. 442,

మురియఁబడు. అ. క్రి. (మురియన్ + పడు —
స్వార్థమున.) అతిశయించు

సీ. తనరు ప్రక్కందవనితాది సుఖములఁ మోహ
మంతంతకు మురియఁబడఁగ ..
నా. పంచ 1 174

మురియించు = **మురించు** స. క్రి. (√ మురియు¹) 1 మురియఁజేయు, త్రిప్పు

సీ. కర ముగ్రమగుమొగ మిరుదెస మురియించి
యామిషంబులయిక్క లరసికొనుచు
భా. సౌ 1. 16

కం. వలమురిజిగి నగుమెడ కలు, వలమురిపెముఁ
జూపుచూపు వనజాతము నా,వల మురి
యించుమొగము శై,వలమురి విహసించువేణి
వనితకుఁ దనరున్ చంద్రా 4 144

2 మురియఁజేయు, సంతోషపఱచు

సీ. మొలకనవ్వులవాఁడు మురిపెంపు సిరిపెంపు
మురియింతఁ గలుగు నెమ్మొగమువాఁడు
కృ. శకుం. 3 118.

మురియు¹ = **ముఱియు.** అ. క్రి. 1 నడచునపుడు కులుకు, కులుకు

ఆ. ... నేచి తిరుగు నీఁక లీఁకలతో రాయు,
నొరయుఁ జిత్రగతుల మురియు నవ్వు ..
భార. కర్ణ 2. 66

సీ. మురియంగ నేర్తురు మోహనాస్పద మైన
మొగలివాకిటిచాయనగరవీథి
భీమ 1 94

ద్వి. ముందఱ నాఁబోతు మురియుచు నడువ
బస పు 4. 90

2. సంతోషించు, సంతోషముచే నుప్పొంగు

కం. ముద్దుల నిడి పడకిండ్లన్, ముద్దియ లాత్మీయ
లెనసి మురియుచు నిద్దా,సుద్దుల నెత్తుచు నం
దొగి, విద్దెము విద్దె మని కాళీద్రొం బనుచున్
రా. వి 2. 20

కం. కరములరెంటను దాల్చిన, పరికరములు చూచి
యతనిఁ బరమేశునిఁగాఁ, బరికించి లేచి
వలగొని, మురియుచు సాష్టాంగదండము
లొసఁగి వెసన్. అప్ప. 1. 221

గీ. అట్లు ఖండసుఖామృతావాప్తిఁ జెంది, చిత్త
విశ్రాంతి తాంబూలసిద్ధి గాంచి, మురిసి
యజమానమూర్తి యై ముక్తికాంత,తో వినో
దింపు మయ్యె వాతూలతనయ.
సీతారా. 1. 148,

కం. అందఱకును బోనమ్ములు, గందమ్ములుఁ
దమ్ములములుఁ గడువడి నిడి తా, నందం
బుగ డెందంబున, ముందెన్నఁడు లేని పొలమి
మురియుచు నుండెన్. నీలా. 3 54,

3 గర్వించు.

ద్వి. మురియుచు గునియుచు మురకటింపుచును.
బస పు 7. 898 పం

సీ. పాటిసేయఁగ వచ్చు భాగీరథి నఖంబు ముట్టి
పెన్ఱాగ యై మురియకున్న ...
సంస 1, 90.

4 తిరుగుడుపడు; తిరుగు.

(చూ. మురియించు.)

మ ... పతిపుంగవగవీహైయంగవీనంబు ని,
ర్భరహర్షంబు నొనర్చె మున్ను రుచి
సౌరభ్యంబుల న్విమ్మటన్, మురియం
ద్రోయుచు నించె నెమ్మనమువన్ మూర్ఛా
సముచ్ఛ్రాయమున్. నైష. 2. 99.

5. ఒప్పు, ప్రకాశించు.

గీ. పగము కౌశేయమధ్యము బాగుమీఱ, ముద్దు
టుంగరములు వ్రేళ్ళ మురియుచుండ ...
వేం. మా. 1, 124.

ఙ. మురిపము, మురించు, మురియఁబడు, మురియించు.

మురియు². అ. క్రి. 1. తెగు, ఖండితమగు

చ. .. పతాకలు ద్రెగ్గఁగ వర్మబంధముల్,
మురియఁగఁ జాపముల్ దునియ .
హరి ఉ. 2. 52.

చం. మురిసెడురూపులున్ మురిసి ద్రెగ్గెడి

రూపులు మ్రొగ్గి జిట్టినఁ, దిరిగెడురూపులుం
దిరిగి త్రెళ్లెడురూపులుఁ ద్రెళ్ళి నేలపైఁ.
జారెడురూపులుం జారలి పోయెడి
రూపులుఁ బోయి క్రమ్మఱన్, మఱలెడు
రూపులున్ మఱలి మ్రగ్గెడిరూపులు నయ్యె
నయ్యనిన్. కు సం 11 698.

ఆ ముఱిసి ముఱిసి రాలె మునివ్రేళ్లు నడుముక్కు
చదకుఁబడియెఁ జీము జాలుకొనియె
వరాహ 8 79.

2. ఊఁడు, సడలు

సీ కర్ణావతంసంబు కలువలు కన్నీళ్ల ముసిసి
ఱేకులు పట్టు మురిసి పడియె ...
పి. శకుం. 3 176

3. భగ్నమగు, విఱుగు.

కం ధనువు దునిమి కొమ్ములు మురిసినవృషభము
చంద మగుడు ... భార కర్ణ. 1. 162.

శా. విరు సింతగాక వడిమికి, ముఱియక నన్నుఁ
బ్రాయివడి చిముడఁ బాఱక యే, బెరకింతయును
లేక మిక్కిలి, గరగర నగునేఖప్రాలకల
మాన్నంబుల్ జై. భా 8. 198

సీ. శూలంబుఁ దిగిచి వక్షోవీథిఁ బొడిచిన ముమ్మొన
లొక్కెట మురిసి పడియె ..
దశా. 4. 177.

ఇ. మురికొను, మురియు, మురిసిపోవు.

మురిసిపోవు అ. క్రి. (√ మురియు^{2}) భిన్నమగు,
వ్రక్కలగు

వ .. ప్రచండ సమీరప్రసారంబు ఘోరంబుగాఁ
గల్పింపఁ గల్పాంతకాలంబునఁ గాలాంబుదంబు
లడరి కురిసిన మురిసిపోవుపగిదిఁ బృథివి
యెయ్యెడలను వ్రయ్యంజొచ్చె ..
హరి. ఉ. 9. 214

మురుండము వి క్షుద్రజలజంతువిశేషము.

సీ ... వత్త.గుల్ల చుట్టుడుగుల్ల కురిమింద నాఁ
చుడుగవ్వ మురుండము కాకిచిప్ప ...
హంస 4 186

మురుఁడు. సం వి అ పుం. కృష్ణునిచేఁ జంపఁ
బడిన యొక రాక్షసుఁడు, మురాసుఁడు

మురుగు = మురువు^{2} వి. 1. బంగారుకడియము,
ముంజేత ధరించెడి ఆభరణ విశేషము

సీ కేలుదామరల మేల్జాళువామురుగులు కెంపు
లుంగరములు సొంపు వెలయ ....
అచ్చ శా బాల 87

(ఒక యాధునికకవి దీనిని సానుస్వారముగఁ
బ్రయోగించినాడు.

ఉ కుండలముల్ మురుంగులున్, బంగరు
వ్రాతపట్టికలఁ బాటలు రామొలకట్లుదాయె
తుల్ . శ్రీరం మా 9 5.

2. అల్లికవేసిన బంగారుకమ్మి (శ. ర)

మురుదారసింగి వి ఒకవిధ మగుగైరికాది
ధాతువు

సీ రెండేసి నేపాళ మొండుపా ల్మురుదారసింగి.
బదంశముల్ హింగుళీబు, మన్నిటి ...
(చి. కి. చి. ని.)

మురువు(ర్వు^{1}) వి. (త మురుగు) 1. సౌంద
ర్యము, చక్కఁదనము.

సీ. ముత్యాలమొలనూలు మురువు సూపెడునట్టి
జఘనంబుపై మొలబి నవదరించె ..
హం. 4 11.

సీ మురు వేది వాడినమోముఁ దామరలును గడు
నొప్పి పొందిన కాయములును .
హరిశ్చ. 2. 139.

కం. పరువున మురు వైయుండును, సురపురమునఁ
గల్పతరులు చూపఱ కింపై, పరువున మురు
వైయుండును. దురగంబు లయోధ్యఁ గల
ప్రతోళిఁ నందున్
మొ. రా. బాల. 5, ఆం. భా. [illegible] 41.

2. విలాసము

సీ. వడ నౌడు గఱచుచో వాతెఱ వంటిన

మొనపంటివగ గంటి మురువు నెఱప ..
దశా 1 47

ద్వి మురువును బరువును మురమును నగము,
ముదుఁగాఁ నొఱపును ముద్దును వింత ...
ద్వి వాదశ్వ పూ 678 పం

సీ ధాగద నడుము దొర దుప్పి ముడిచిన
మురువులా యెరు ముద్దు మూతి నులియఁ
శుక. 2 115.

3 శోభ కాంతి

కం కలువలమురు వెదలఁగఁ జుక్కలు దివి నం
తంత నొక్కొకటి దోఁపఁగ వెన్నెల పడమటి
దిక్కునకున్, బలపల నై యొద్దగిలఁగఁ బల
పల వేగన్ జై. భా 1. 186

ద్వి కలఁగి విటిక్కంటి కలిపురుషుండు, మొగమునఁ
జేవురు మురువు నటింప
ద్వి నల 2 634 పం

4 గరువము, సౌందర్యగర్వము

కం. అతివైరము లాయుద్ధము, లతివిషమము లతి
మరుత్తు లత్యర్జులు ప్రస్తుతి నొందించు మను
ష్యుల, ధృతియును లజ్జయును మురువుఁ దేఁకు
వయుఁ జెడున్ హరి. ఉ 9 55.

(ప్రాఁత ప్రతి పా)

గీ వారవారువులు మురువులు వారికళలు, వారి
వలపులు సొలపులు వళమె పొగడ ..
ఉ. రా. 6. 166

5 విధము, రీతి

(ఆదివరాహవర్ణనము)

సీ ఖురపుటంబునఁ గీలుకొని మేరుధరంబు
మువ్వలోపలి జాతిమురువు వడయ ..
శివ. రా. 1 61.

సీ ఈశ్వరోహమ్మను సింహాస్యముఁ దెల్పు
మురువున సుజ్ఞానముద్ర మెఱయ ...
కాళ 1 86.

సీ ముక్కున వసియాడు ముత్తెపుఁ దామరతూఁడు
ముత్యాలకెంపు మురువు నెఱప ..
దశా 2 66

6 నాట్యాంగవిశేషము

కం. లయ శోభ దృష్టియును నభినయ మురులు
దురమ్ము మోహనయు మున్గాఁగె శైలియును
ప్రమాణము హావున్, మెయిసిరి యపఘనము
మురువు మెఱుగు యనఁదగున్
ప్రబంధ 108

వి 1 సుందరము, చక్కనిది

సీ మురు వైనవాలువంజి ముత్యాలకెంపుచొ
ఫాలభాగమున నుయ్యాల లూఁగ ..
రసిక 5 134.

గీ. మురువునెమ్మోనివిగువు కెమ్మోవినగవు, నలర
నిట్లనియె . దశా 8 23.

సీ. కరుపలియొరసెజ్జ మురువుఁదామరబొజ్జ నెసఁగు
వాఁడు శుభంబు లొసఁగువాఁడు . .
ప్రబంధ 220.

2. అతిశయించినది

కం సౌరిది ననాచారంబుల, మురువగచుం బ్రథమ
పాదమునఁ గలిమహిమం, బెరుగును వడ్లను
గలిపిన, కరణిన్ వర్ణాశ్రమములు కత్తరిగల
యున్ . జై. భా. 8. 213.

మురువు(ద్వి)^2 = మురుగు వి 1. బంగారు కడియము, ముంజేఁత ధరించెడి యాభరణ విశేషము.

సీ. చేతుల రతనంపు జిలుగుటుంగరములు మురు
వులు నెనలేనిమురువు నూవ .. నీలా. 1 75.

సీ. మెడనున్నపాదాలు విడిచి యెన్వరిగన్న
మొరుగు తలారికి మురువుసేసె ...
శుక 3. 50, ఆం భా. 8. 57.

2 (క. మురువు. త. మురుగు.) కర్ణాభరణ విశేషము.

గీ కర్ణపూరోత్పలసుగంధకలన నలరి, ప్రాంత
మున నిల్చుభ్రమరశాబం బనంగ, వామకర్ణా

్రమున నిండువదన కపుడు, హార్వు మీఱంగ
నీలంపు ముర్వు దనరె ఇందు 5 32.

ముర్మురము సం. వి అ. పుం 1 తుషాగ్ని, ఊకనిప్పు, కుమ్ము. 2. ఒకానొక సూర్యుని గుఱ్ఱము,

ముర్మురుఁడు సం. వి అ. పుం కామదేవుఁడు, మన్మథుఁడు

ముర్మణి సం వి ఈ స్త్రీ. అంగారధానిక, కుంపటి.

ముఱకటము వి త్రిప్పుట, ముఱకటించుట (శ ర)

జ ముఱకటించు.

ముఱ(ర)కటించు. స క్రి. (√ముఱకటము) త్రిప్పు

వ అనిన విని మొగంబు ముఱకటించుకొనుచుఁ
గద్రువ గరుత్మంతున కిట్లనియె
భార. అను. 1. 211.

అ. క్రి. (నడచునపుడు) చలించు, కదలు, ఊఁగాడు.

ద్వి తనుదానఁ జూచుచుఁ దలయుఁ ద్రిప్పుచును,
మునుమిడి మ్రోయుచు ముఱకటించుచును ...
పండితా. పురా 101 పొ.

ముఱకము వి అతిశయము, హెచ్చు. (ఉదతి, నిక్కు అని (శ . ర.).

వ విటపిషండంబుల మెండును జెఱకు ముఱకంబును, ప్రాసంగు మిసిమియు ..
భీమ. 3. 57.

ముఱముఱ వి (సం. మర్మరః.) 1 పట్టుబట్ట మున్నగువానివలనఁ గలుగుధ్వని కనుకరణము.

ద్వి ముఱముఱయను పట్టుపట్టంబు విడిచి, కుఱు
మాసియున్నట్టి కోకను గట్టి ..
ద్వి శ సా 1. 35 పొ. 6 పం.

ద్వి ముఱముఱమని బొమల్ ముడిపాటుగదురఁ ..
ద్వి. హరిశ్చ. పూ. 1149 పం.

2 కోపము వెలువఱచుటయం దగు ననుకరణము.

ద్వి. ముఱముఱమని బొమల్ ముడిపాటు గదురఁ.
జుఱచుఱనిప్పు లెత్తుచు నుప్పతిల్ల ..
ద్వి హరిశ్చ. పూ 1149.

జ ముఱముఱలాడు

ముఱముఱలాడు అ క్రి (ముఱముఱలు + ఆడు) కోపవికారము చూపు. ముఱముఱమను. (శ ర)

ముఱి(రి) వి 1 గర్వము, మదము

సీ. అఱచేతఁ గొండఁ జూపలు నొగడఁ గఁ బూని
నెఱిఁ గిబ్బతోలి వేల్పు ముఱి యడంచి, చిఱుత
పాయపుఁ గొల్ల తెఱవల వలపించి మఱవక
పనులఁ బెన్నెఱును గాచి నీలా 1. 3.

కం. విను దేవర మును దుందుభి, యనురక్కసుఁ
డొకఁడు దుంతయై వేల్పులరా, యనికొమ
రునిఁ దనతో దుర, మునకుం బిలిచినఁ గడింది
ముఱితో నతఁడున్ .
అచ్చ. రా. కిష్కిం. 32

ద్వి మొగము వెల్వెలఁబాఱ ముఱి యెల్ల సడలి,
పొగులుచు వేఁడియూర్పులు సందడింప ..
ద్వి. తి సా. 1 17 పొ. 21 పం.

2. నడకయందలి కులుకు

కం. అత్తఱిఁ బుత్తడికీముపఁ, బిత్తరిఁ గానక
కరంబు బెగ్గిలి యనుగుం, గత్తియ దలఁబు
నొకచో, మొత్తములై తత్తరలుచు ముడి
సడలఁగన్ . (సిక 4. 40

విశే 1 (క ముఱి) అంత్యము.

(చూ. ముఱిప్రోపు)

దీని యామ్రేడిత రూపము ముఱిముఱి

ముఱిచీకటి = చిమ్మచీకటి

సీ. ... జిమ్మచీకటి మునిచీకటి ముఱి

గీ. చీకటి మసక ముఱిముఱిచీకటి యన, నవ
తమసనామధేయమై యెఱుచుండు
ఆం. భా. 1 146.

కం. ముఱిముఱిచీఁకటి యప్పుడు, నఱిముఱి భటు
లుడుగ కడగ యని సేయంగా. నెఱసి తమ

మెల్ల రెయిఁ గ్రిక్కిఱిసిన మఱిపాసి నిలిచిరింతను
నంతన్ భార విరా 3 195

కం ముఱిముఱిచీఁకటితో నందఱురాజులు సమర
ముఁగి [illegible]గ నెల్లెడల, గొఱగలకల నగు
నడుప్పుఁడు, నెఱవగు గోవర్ధనాదినేలకు నను
చన్ ఉ హరి 4 272

చం ముఱిముఱిచీకటిన్ గణసమూహముతో నిటుఁ
దెల్పఁబోక నందఱు మఱుగన్ వఱెన్
మరవితాన నుతాంబ్ర్వక పెన్నఁ జేరఁగన్.
చెన్న వ 362, ఆం. భా 1. 146

2. కుత్సితము

కం. మఱి యాఱఘుపీరులు నీముఱిమొండెము
వేగ దగ్ధముగఁ జేయఁగ జేకుఱుఁ బూర్వా
కారము నీ, కుఱపుగ శాపమున కవధియును
నప్పు డగున్ భా. రా అర 2. 400

వి శౌర్యము,

సీ. ముఱి చెడి దుఃముల విఱుగుటయును వీఁగి
పిఱుఁద చేరినవారిఁ జెఱచుటయును
అచ్చ. రా బాల 45.

జ ముఱికాఁడు, ముఱిప్రోవు

ముఱికాఁడు విశే (ముఱి + కాఁడు. బ. ముఱి
కాండ్రు, ముఱికాఱు) గర్వితుఁడు.

గీ అనుడు నగుజుడు దిండిరాయండు వాని, కిట్టు
లని పల్కె విన దొర చెట్టునట్టు, మెకపు
ముఱికాఁడ రామునిమేటితనము, సెప్పె
దవు వేనవేలు నాచెంత నిలిచి.
అచ్చ. రా యు. 17, బాల 200.

ఉ సన్నబలంబులైన నిజసైన్యములం గని రావ
ణుఁడు శౌర్యోన్నతుఁడైన నందముని నొప్పరి
కించితిఁ గుంభకర్ణుఁడుం, గన్నది లేదు మెల్ల
ముఱికాఱు దగిలులు వచ్చిరేను బో, కున్న
భరంబు గాదె యని యుద్ధతిఁ బేర్చి రథాధి
రూఢుఁడై. నిర్వ. 6. 127.

ముఱికి వి (√ముఱుగు క ముఱికిశ) 1.
మాలిన్యము, మెదుక, మూర్ధమేఃము,

సీ త్రోళ్లు ప్రేలాడెడు తుంటిపై బ్రహ్మాకమ్మల
చింపి దోవతి ముఱికివలువ
వరాహ 6. 17.

సీ ... ముఱికి యనంగను మూర్ధమలము,
వెలయుచుండును ...
ఆం భా 2 134.

2. కశ్మలోదకము.

ఆ. గంగ పాఱుచుండుఁ గదలనిగతితోడ
ముఱికి పాఱుచుండు ప్రోఁతతోడ, దాత
యోర్చిన ట్లధముఁ డోర్వఁగా లేడు.
విశ్వ వేమ 1. 64.

ముఱికినాఁడు = ములికినాఁడు వి ఔ ఒకానొక
దేశము

(ఇఁదుండి వచ్చిన బ్రాహ్మణులను ముఱికినాంటి
వా రందురు.)

ఆ. ముఱికినాఁటివారు మెఱకులు పెనుపరు, లఱవ
వారు ద్విజుల కాన సెద్ద, యనుచు దేశ
భాషలను గులంబును దిట్టు, నతఁడు దండు
వచ్చు శతపణములు విజ్ఞా. 2 59.

ముఱిప్రోవు. వి. (ముఱి + ప్రోవు) అల్పుల
గుంపు

కం. ఇడుసులఁ బదమూఁడేండ్లుం, బడి కడుఁ
గోపించి వచ్చె బలువిడి నీక,వ్వడి దఱియ
నుఱికి వడిని, ఎవ్వడ యుమ్మలిప్రోవు నెల్లఁ
బోరిగొనెడు బలే.
భార. విరా. 4. 253.

ముఱియ = మురియ. వి. (√ ముఱియు^{2})
ఖండము.

కం. రెండు మొనవాఁడికోలల, రెండు బుజంబు
లును వావిరిం గూల్చి కడుం, గొండవలె
నున్న యుబ్బలు, మొండెపు రక్కసునిమేను
ముఱియలు చేసెన్.
అచ్చ రా. అర. 118, యు. 301.

గీ. ఎఱచిమేపరానెత్తురుతేఱు లిట్లు, పఱచు నని
తెల్పఁబడువు వఱదలెనఁగె, వాని నంజుడు
ముఱియ శివ్వయసఁ బుడమిఁ, బొంలు
నంచనఁ జేవురుపుర్వు లడరె ..

అచ్చ. రా. కిష్కిం. 65

ముఱియించు స. క్రి. (√ ముఱియు²) ముఱియఁ జేయు, ఖండించు, నఱకు.

లయవిఘాతి హారుల హరియించుచును గరుల
విరియించుచును గిరుల ముఱియించుచును
నురుల బొరిగొంచున్ .. ఉ. రా. 7. 87

ద్వి. వెల్లి వోవనిపండువెదురులు చూచి, నఱికి
కుప్పలు వైచి వయముగాఁ జివ్వి, ముఱి
యించి కురియించి మోపులు గట్టి,
యూరికి మఱల మదోద్యోగించుతఱిని

ద్వి. పం. మ. 2. 66 పొ.

ముఱియు¹ = మురియు¹.

(సంతోషించు)

గీ. రసికజనముఖ్యుఁ బుష్పకరండకాఖ్యుఁ డెఱవ
కనుతెప్పవెట్టక ముఱిసి చూచె ..

విక్ర. 882

కం. అఱిముఱిన వాట్లమునసను, గిఱికొని కోలు
పంగ నరిగి కెరలెడిబత్తిన్, ముఱియుచు
నడుగుల కెరఁగిన, నఱుతఁ బెట్టుకొని
రాముఁ డాతని కనియెన్

అచ్చ. రా. కిష్కిం. 72

(గర్వించు అని శ. ర.)

(గర్వించు)

కం. అఱిముఱి ప్రవేశింపఁ బలుకం, గఱచినసైంధ
వుని యలుఁగు గని నరసుతుఁ డేత్తెఱ ముఱి
సిన నరి రూపఱి, విఱుగుటయును వెస
నతఁడు వెనుకకు విఱిగెన్.

భార. ద్రో. 1. 173.

జ. ముఱియించు

ముఱియు² = మురియు².

(తెగు, ఖండితమగు)

ద్వి. ముఱిసినశక్తులు ముద్గరంబులును, పఱిసిన
పరిఘలు పట్టసంబులును ..

రం. రా. యు. 356 పొ. 17 పం.

కం. అఱిముఱి సాంద్రతోషన్, ముఱియుపడగ
తోడ వాయసమూహముతోడన్, చిఱుచిఱునఁ
ద్రుప్పి యరదము, పఱిపఱిగాఁ గొట్టి భీముఁ
డైకొనెఁ గినుకన్. చిత్రభా. 8. 22

(విఱుగు)

వ. ... వివిధ వినిపాతంబులం దెగిన మోరల నొగి
లినకంధరంబులన్ గునిసిన తొడంబులం ముఱి
సినకొమ్ముల [illegible] విరిసిన
కేతువుల ... హరి. ఉ. 2. 54

జ. ముఱియ

ముఱు = ముఱ్ఱు. చి. ముఱ్ఱుఁబాలు (శ. ర.)

ముఱుగు. అ. క్రి. క్రుళ్లు.

చం. కరిచరణాంగులుల్ ముఱిగి గాత్రము దద్దయు
ద్రవ్వి పీము నెత్తురు దొరఁగంగ

మార్క. 2. 155.

కం. గచ్చపొదల ఉచ్చకాలువ, లచ్చెరువ కునికి
మలము హాయిమూత్రములున్, వెచ్చనిగాడిద
లద్దెలు, చచ్చి ముఱిగి విరియు జంతునానం
బుల్ . సౌన. ద్వి. 3. 7.

2. ముఱికియగు, మలినమగు

ద్వి. ముట్టనఁ జీరలు ముఱుగునే చెప్పుము

బస. పు. 1. 42

3. చదియు, నలఁగు

సీ. [illegible] తథయుపంబు ఘనిన్నగురులల నఱ
పఁగ నోడ లెల్ల ముఱుగ మోఁది

మార్క. 3. 41

జ. ముఱికి, ముఱుగుడు, ముఱుగ్రొంపి, ముఱు
మొండెము

ముఱుగుడు వి. (√ ముఱుగు) ముఱిగినది.
క్రుళ్లినది.

వ. కొండగొటియల ముఱుగుకుబో ముకు సందడించు కంకగృధ్రావళుల మొల్లంబుల ముసుంగుపడుపల్లంబులును .
మనుచ. 4. 37

ముఱుత్రోవ. వి. (ముఱుగు + త్రోవ) దుర్గంధపుమార్గము

గీ. పదహారి ప్రవస్సి వలఁచు, వసగుదఱ చగు
ముఱుత్రోవ నరిగి యొకట ..
అము. 6. 17.

సీ. ప్రజలు ముఱుత్రోవ నాఁగ దుర్గంధపడి ..
ఆం. భా. 2. 63

ముఱుమొండెము. వి. (ముఱుగు + మొండెము) దుర్గంధపు మొండెము

ద్వి. పొరడులు విఱిగినభుజములు నంటు. మెడలను
బోడిగపొడ వైనమక్కి, మెడలను గడుగడు
నిడుదమూఁపులును, ముడుఁగు మోములు
ముఱుమొండెముల్ బండి, బెడగు రూపంబులు
పండితా. పర్వ. 844 పొ.

ముఱ్ఱి(ఱ్ఱా)ట. వి. చిమ్మనగొట్టముతో నీరుచల్లుకొనెడియాట.

(చూ. ముఱ్ఱిటలాడు)

జ. ముఱ్ఱిటలాడు.

ముఱ్ఱి(ఱ్ఱా)టలాడు. అ. క్రి. (ముఱ్ఱాట + ఆడు) చిమ్మనగొట్టముతో నీరుచల్లుకొను క్రీడలాడు

చం. పురజను లర్థిమైఁ జెలఁగి భోఁగిన ముఱ్ఱాట
లాడ రెల్లెడన్ .. కు. సం. 9. 51

గీ. అనుచు రాగిల్లి జయజయధ్వనులు సెలఁగఁ
జొంగి ముఱ్ఱాటలాడిరి కు. సం. 10. 469.

కం. నగచందిన పంకంబునఁ, ముగ ముఱ్ఱాట
లాడి తెలుపెసఁగిరి .. కు. సం. 9. 261.

ముఱ్ఱుఁ = ముఱు. వి. క్రొవ్వు.

కం. ముఱ్ఱుఁగఁ గాగినలోహపు, గుజ్జముసై నెక్కు
మనుచుఁ గొట్టుడు రోఁకిన్, గిజ్జునఁ దెఱుగఁ
గఁ గజ్జల, ముఱ్ఱుంతయు వెళ్లిపోవ మొత్తుడు
రోఁకిన్ .. సానందో. 2. 41

2. ముఱ్ఱుఁబాలు ఆవులు మున్నగునవి యీనిన తరువాత మూఁడుదినములవఱకు నిచ్చుపాలు, పీయూషము

సీ. ముఱ్ఱు, దాగఁ బీయూషనామంబు నాగ
భూష .. ఆం. భా. 2. 258

జ. ముఱ్ఱుఁబాము, ముఱ్ఱుఁబాలు.

ముఱ్ఱుఁబాము. వి. (ముఱ్ఱు + పాము) మాతులాహి సర్పవిశేషము ఒకజాతిపాము. (శ. ర.)

ముఱ్ఱుఁబాలు = ముఱ్ఱు. వి. బ. (ముఱ్ఱు + పాలు) ఆవు మున్నగునవి యీనినతరువాత మూఁడుదినముల వఱకు నిచ్చుపాలు.

(వ్యవ.) మాయావు ముఱ్ఱుఁబా లీయలేదు.

ములక = ములుక² వి. ఒకవిధమగు వాఁకుడు వంటి అల్పవృక్షము

ఆ. పల్లపు తీఱువెనుక పనజాతియధరంబు, ములక
పంటగిజరు ముప్పిరసము, చింత లేని వేళ
జీడిసమాన మౌ .. వేమ 3. 268

గీ. వెలఁగ వాఁకుడు పల్లేరు ములక వేము, నగిరె
నిర్గొల్వి మొదలుగా జగతిఁ గల్గు, కంప
లన్నియు వేవేగఁ గడచి కడచి ..
హంస. 4. 9.

ములగ(ల్గ) వి. అర్బుదఫలి.

చం. ముల్గ వెల్గ చెవిపావిలి దొగ్గలి పొన్న
గటి . హంస. 4. 193

(ముగ్గ ముద్రి. పా.)

సీ. ములగపించ వనఁగ నర్బుదఫలి మనును డు
ఆం. భా. 2. 64. (ములుగ ముద్రి. పా.)

ములముల. వి. (పుష్పములు) వికసించుట యందున ణము.

ద్వి ... యోగనిద్రఁ, జాలించి శ్రీరంగశాయి
మేల్కనవె, ముకుళముల వికసించు మొల్ల క్రొన్న
నల, వలపులఁ దూర్పుపీవలు వెచ్చరింప
ద్వి పరమ. 5. 434 పా

ములాసాపాగ వి ఒకవిధమైన తలపాగ

సీ. బిగిమూలాసాపాగఁ బెనఁచి హారమతల్లి
శేషాహిఁ జుట్టిన శివుఁ డనంగ...
సుద 3. 164.

ముఱికి(ల్కి) వి 1. బాణము

చం ... తద్విలాసమున్, ముఱికిగఁ జేసి మన్మ
థుఁడు ముద్దియ నేయఁ దొడంగె నెవ్వడిన్
నైష 2 109.

గీ పొగడఁ బుక్కిటిమధువునఁ బ్రోవి సేయ,
దిఁదుముఖ దోహదక్రీడ లీడ విడిచె, నలరు
విలుకాని ములుకుల కాత్మ నులికి ..
విక్ర. 1. 138.

మహాస్రగ్ధర. .. పొడు పొడు మన్నుల్కులు
న్ముల్కులున్ రాన్ . అము 6. 75.

మ. ... అపూముల్కు తెగ్గించి క్రొన్ననవిల్కాఁడు
నవాంబుజోత్పలవితానం బీను మీనాంకులో,
చనముల్ వింట ఘటింపఁ బొల్చె నవి నిస్తం
ద్రాంబకఖ్యాతులన్.
వసు, 2, 48, మనుచ. 3. 45.

2. బాణపుటలుగు.

గీ. గంధవాహంబు తేడును గఱులు గాఁగ, విలయ
కాలానలజ్వాల ముఱికి గాఁగ లచ్చి. చను
దోయి కుంకుమ బచ్చెనయుగఁ, బాల మున్నీటి
యల్లుండు బాణ మయ్యె. భీమ 4. 127

గీ. అవుర మెచ్చితి నోబాఁపనయ్య నిన్నుఁ, దిరుగ
కీమాట నీమదిఁ దిరము సేయు, హీనకులుఁ డని
యితఁడు న న్నేఁగించి, పలికె నాయాత్మ కది
యంపముఱికి యయ్యె హరిశ్చ 4 229.

సీ. .. చిలుక వనఁగ ముల్కి యనఁగను ఘనము
దనరు ... అం భా. 2 213

3 బొంగఁరపుమొనను గ్రుచ్చఁబడి యుండు ఇనుప
ముక్క, బొంగరపుముల్లు

ద్వి నవవిల్తు నునుగుండవపుబొమ్మ ముల, కోతల
సీలపుములుకులు దాచినట్లు ..
ద్వి పరమ. 3. 148 పా.

ముఱికి ల్కి)నాఁడు = ముఱికినాఁడు వి.
దే. ఒకానొక దేశము.

గీ పలికినప్పుడు తేనియ లొలికపడెడు, జళుకుఁ
జూపులఁ గ్రొమ్మించు లులికిపడెడు, ముఱికి
నాఁటిది కాఁబోలుఁ జెలికిరాట, కలికి చిలుకల
కొలికి యీతెలికెకోటి. క్రీడా 102.

గీ. ముఱికినాఁ డనుపేమఁ గోమలులచూపు, ముఱికి
నాఁటిన మరుఁడు దా మూర్ఛనొందు ..
శుక 1 258

సీ మూఁడుగ్రామగ్రాసములతోడఁ గూడంగ
మోపూరు పాలించె ముల్కినాఁట ...
క్రీడా. 22.

ములు = ముల్లు. వి దే (క. ముళ్ బ
ముండులు, ముండ్లు. హల్లు పర మగునపుడు దీని
యంతిమోకారమునకు లోపము వైకల్పికము)

1. కంటకము, కొన్నివృక్షములకును లతలకును
గల్గువాఁడియైన సూక్ష్మావయవవిశేషము

మ, కలహంబుల్ దమలోనఁ జేసిన నుపేక్షా నైపుణం
బొప్ప శత్రులఁ జూడం దగు భూతదానవుల
పోరుం జూచిన ట్లెమ్మెయిన్, ములు ముంటం
దగఁ బుచ్చు భంగి భార శాం 2. 418

చం అనవుడు నింతి యీ యెడఁ బ్రయాసపడం
బనియేమి యంచు వేగన ములు ముంటఁ
బుచ్చుట యె కార్యముగాఁ దలపోసి ..
విక్ర 1. 145.

కం. ఆఱకాలున విఱిగినములు. కుఱు చైనను
బిదపఁ జీము కూరిచెడుగతిన్ ...
ప్రబోధ. 2. 49.

సీ ము లు వసి యనఁగను తెలఁగుఁ గంటక

సంజ్ఞ ఆం భా 3 88

2. త్రాసుముల్లు. తూనికలో బరువుల తారతమ్యమును సూచించుటకై త్రాసునడుమనుండు అవయవ విశేషము

కం తుల విడి తూఁపఁగ సత్యము, వలనన ములు సూపు గౌరవంబునఁ జేర్మిన్ ..
భార ఆది 4 94

సీ ధనముకలిమియు లేమియుఁ ద్రాసునందు, నిలిపి యెత్తంగ ములు సూపె నిర్ధనత్వ మెక్కుడై దానిదిక్కున ..
భార శాం 4 38.

3. నివ్వరి మున్నగుధాన్యపుగింజలకొన నుండు సూక్ష్మావయవము, శూకము.

మ సొరిదం జేర్చనతీఁగమల్లియలు కర్ణూరంబులున్ బుష్పముం, జరులు న్మామిడిగుత్తులు న్గుసుమము ల్సంపెంగలు న్బచ్చగ, న్నెదువూఁ బాళులు గల్గి రాజనపుఁగాంతిన్ దారు ములూ్సపి చే, లరుదార న్నగుఁ బూవుఁ దోఁటల బలాకానీకదంధంబునన్. .. ఆము 1 36.

4 బాణాగ్రము, అలుగు,

ఉ .. నెమ్మదిన్, వచ్చిరె కర్ణనందనుఁడు నా మనుమందును నంచు మేనిముల్ వ్రచ్చి వెడందగాయములు పాణితలంబుననంటి చూచుచున్ జై. భా. 8 7.

5 ఒక వస్తువుయొక్క వాఁడియైన యగ్రము

ఉ కోలలసంది నెంపములు గ్రుఁకిన నంత దిన క్రమంబునన్, మీటిననొవ్వి భుక్తిఁ గొన నేరక
కేయూర 3 115

6 నఖాగ్రము

సీ. ములు పడి ప్రాఁబడ్డవలరాజు డాగుమీఁద గంధపుఁబూఁత మేళవించి ... విక్ర 8. 7

విశే సన్ననిమొన గలది

ద్వి. ననవిల్తునునుగుందనపు బొమ్మగములు, కొనల నీలపుములుకులు దాచినట్లు, ములుగుబ్బ పాలిండ్లమొనలక ప్పొదవె ..
ద్వి పరమ 3. 148 పొ.

జ ములుకోల, ములుగంప, ములుగత్తి, ములుగొలిమిడి, ములుగోరంట, ములుచంద్ర, ములుచింత, ములుచుట్టు, ములుచూపు, ములుజెముడు, ములుతారు, ములుదోఁణము, ములుదోస, ములుబంతి, ములుబూర్గు, ములుమోదుగు, ములుమ్రోఁతువు, ములువాలుగ, ములువెంపలి, ములువెలఁగ, ములువెలమ, ములువేగి, ముల్లుత్తి, ముల్త్రొల్లిక

ములుక² వి నిర్దయత

కం. అళు కేల లేదు మదిలోఁ, బలుకానలనడుమ డాఁగి పలుకవు మరువూ, ములికి కలికి చిలుకల, కొలికి చెలి కిట్టిములుక గూడునె యొందుక్ అచ్చ రా అర 9

ములుక² = ములక.

(కంటకి, వార్తాకము, ముండ్లవంగ. (వృ వి)

గీ దొండకాయ ములుకకాయ తొట్లకాయ.
హంస. 4 129.

సీ. ములుక ద్రాఁకుడు నీలి గలిజెరు పొడపత్ర దుష్టువు పెన్నేరు తొట్ల ద్రమంగ ...
(చికి. చిపి.)

సీ. వంగ యనంగను వార్తాక మై యొప్పు కంటకి చను ములుక యన .
ఆం. భా. 2 59

జ ములుకపూవన్నెలు.

ములుకపూవన్నెలు వి బ. (ములుక² + పూ + వన్నెలు) వస్త్రవిశేషము.

సీ మంజడిమొగమాలు మాదానళంబులు ములుకపూవన్నెలు ముత్తెసరులు .. ధనా. 3. 36

ములుకు. విశే. (క. ములుకు) 1 తీక్ష్ణమైనది, వాఁడియైనది.

గీ. అనుచుఁ బ్రతికూలవాక్యంబు లతివ పలుకఁ, జిలుకశాబావజీరుఁడు చిలుకుములుకు. టలరు

ఱంపఱతాఁకున నలసి సొలసి ధీవర్తిన
మెఱలి ప్రార్థింపఁ దొడఁగె.
కృ. శకుం 1 192

2 ప్రకాశమానము

ద్వి ములుకుగెంపులపంకముక్కులచ్చు. చిలి
కలగములు రంజిలి చుట్టువాఁ ...
ద్వి సా మ 6 101

ములుకో(గో)ల = ములికోల వి (ములు + కోల) 1 గుఱ్ఱములను దోలుట కుపయోగించు సాధనము, తోత్త్రము

వ. ... కండరీకుండు కేల నున్నములుకోలయుం
బగ్గంబులు విడిచి ...
హరి. పూ. 2. 224.

సీ ములుకోల యనఁగను బొల్చుమ దోత్త్రంబు
ఆం. భా 2. 201

2 వృషభాదుల నడపుట కుపయోగపడు (కొనను) ముల్లు గలకఱ్ఱ, ఎద్దును బొడిచెడి మునుకోల.

ఉ. రెడ్డమఱియల్ ములుగోలలఁ బూని
యొడ్లకో, చేరులు వైచి దున్నుటకు నేఁగిరి
కొండ్రకుఁ జాలు వచ్చినన్ .
వేం. పంచ, 1 687.

ములుగంప. వి. (ములు + కంప) ముళ్ళకంప. (వా)

ములుగత్తి. వి (ములు+కత్తి) ముల్లుతీసికొనుట కుపయోగించు చిన్నకత్తి.

సీ వడిప్రాఁత ముతుకగోణము మించుదుటకించు
ములుగత్తి ... వేం పంచ 1 598

ములుగు¹. అ. క్రి 1. మూలుగు

కం. బలదేవుమేను సోఁకిన వెలిమిడిచే వేఁకి
సలచి విటతాటముగా, నిలుగుటతో ములు
గుటతో, నలమటతో నావులింత లంతంతకుఁ
గాన్ . ఉ. హరి 6. 77

సీ. తుయపీనసశ్వాసకామల లోకవేళ బలిమిమైఁ
గుదియింప ములిగిములిగి ..
రుక్మాం. 5 183.

సీ. సెనగాలి యింతసోఁకిన జాలువిగ్గజంబుల
మోప గని శేషభోగి ములుగ ...
రా వి 3. 48.

2. మొఱయు, ధ్వనించు.

సి. అలుకనై మీఁజేత నటనయాక్రొత్తముప్పి
ఁత్తెమ్ము సారె ములుగుచుండ ..
క్రీడా 226

వి. మూలుగుట, ఖేదధ్వని

సీ. వెలయు ఖేదధ్వని ములుగు నాఁగ.
ఆం. భా. 1 122.

ములుగు² వి (సం మూలకమ్) భాండారము, బొక్కసము

కం తలిదండ్రులు గడియించిన. ములుగులలోవిత్త
మెల్ల ముండలకొఱకై, వలపునను సరసి
పెట్టుచు, నెలమి మెయిన్ మఱగె నొక్క
యూడగదానిన్.
ఖల్లా 1. 1 ఆ (శ స)

ములుగొలిమిడి వి (ములు + గొలిమిడి) ఇతుడము, ఒకజాతిగొబ్బి (వృ వి)

సీ. .. నేతిబీఱ పేరాముటి పీచర ములుగొలి
మిడ చెతిపొట్ల యుమ్మెత్త తిప్ప .
హంస. 4, 10.

ములుగోరంట వి (ములు + గోరంట) ఝింటి, పచ్చనిపువ్వులు గలిగి ముండ్లు గల ఒక జాతి పూలమొక్క.

సీ. . కొండ, గోఁగు పొగడ ములుగోరంట
గోరంట వెలమ . హంస. 4 11.

ములుచే(ల్చె). విశే 1. మూర్ఖుఁడు.

కం నెఱకొనుమట్టతికంబును, జెలికాఁము మునువు
దనకుఁ జేసినమేలున్, దలఁపక యొగ్గులు

వలికెడు, ములుచలకడ నుండిరేని మోసము
వచ్చున్ యయా 3 89

కం ఇలు సొచ్చి వెడల నేర్వు, మఱయుచు నేనాఁటి
చుట్టమవురా యోరీ, ములుద యిటు నాగ్ర
హ బున, గలిగిన సొమ్మెల్లి గల్లగట్టి తినం
గన్ విప్ర 4 26

కం మొగమున మీసము గల్గిన, మగవాఁ డైతేఁ
గడిందిమగటిమి మీఱున్, దెగఁబడి పోట్లాడ
వలెన్, బిగువేమిర రాచములుచ విడుతునె
నిన్నున్ ఆహా 1 98.

2 మూఢుఁడు

గీ పడుచుపని చేసితివి గేఁగుఁబండ్లకొఱకు, ముత్తి
యంబులు వెలపోయు ములుచ కలఁడె.
ఛా 5 59.

ఉ. ఒక్కతె యాతపు [illegible] నొయ్యన నవ్వుచుఁ
జేరఁ బోవ వే, ఱొక్కతె యేఁటికి జనియె
దోచెలి యాపెనుముల్ [illegible] యక్కఱ
పాటు దా నెఱుఁగు నాపువుగుత్తులతోఁడి తీఁగె
యం, దొక్కపలాశి గట్టినను యుక్తమ యా
నని నవ్వేఁ గేలిమై. పం 3 198.

3 ధూర్తుఁడు

సీ. చెడుగు గాపని సీచు చెఱికీడ ములుచ బేరజ
మన ధూర్తు పేరువోయు .. అం ఛా 3 7.

4 మోటయినది.

కం. అమ్మా నీవు సెవులఁ దిరమ్ముగ విన్నావొ
లేదొ [illegible] కసిబంటుల్, గ్రమ్మకొని వానిఁ
జేసిన, యమ్ములుచనుల్ దలంప నచ్చెరువు
గదా అచ్చ రా యు. 103.

సీ నలుపు మీఱినకాయిములుచ యొడళ్ళ జుంజురు
గడ్డములు .. రసిక. 1. 63.

5 ములుచందనము.

ములుచేండ్ర. వి (ములు + చేండ్ర) వృక్షవిశే
షము.

మోదగ ఎచ్చారె యారె, పలి
చేండ్రములుచేండ్ర వాడగన్నేరు
ద్వి శ సా 2 682 పం.

ములుచేందనము వి. (ములుచ + చందనము)
మూర్ఖత్వము

సీ కులగోత్రములవారి [illegible] [illegible] [illegible]
మోయించుచుండెడు ములుచ [illegible]నము
హంస 2 [illegible]

ములు(ల్లు)చింత వి (ముల్లు + చింత ఒక
జాతికూరాకుమొక్క (వృ వి).

ఆ .. ఇది, యేమి నేఁడు వండిరా ములు చింత
కూర, యనిన సూపకారు లతనితోడ.
పా మ 5 165.

వ మీ యేలికకుఁ గూరలలో నెద్ది ప్రియంబని
యడిగి వారనిన ముల్లుచింతకూర ప్రియం
బగుట విని సంతసించుచున ..
పా మ 5 181, ద్వి పా మ 8 531.

ములుచెట్టు వి (ములు + చెట్టు) సన్నని
మొనగల తిరుగుడుచీల.

ద్వి. మేలిమిబంగారు మీఁది మూఁతలకు, నీలాల ములు
చెట్లు నిలిపినయట్లు, సొగసైననీల చూచు
కములచేత, జిగిగలుక్కచద్దోయి చెన్నొందు
చుండె మృ వి 1. 6.

ములుచూ(మూ)పు = ముల్లుచూవు అ క్రి.
(ములు + చూపు) 6 అతిశయించు

సీ విషమాస్త్రుశరమీన విద్యుల్లతలపోయగ ములకు
ములుచూపుకలికిచూపు ...
పరాహ 4. 159, ఆము 1. 63.

2 పూను, యత్నించు

గీ లజ్జ వాటించు దాలిమి యుజ్జగించు, నింద
కొడిగట్టు శీలంబు చిందఁజేయు. బ్రహ్మహత్యకు
ములుచూపుఁ బాపవితతి, పానగోష్ఠివిధంబు
భూపాలపుత్రి. పి. శకుం. 4. 166.

ములుజెముడు వి. (√ములు సిహుండ
భేదము, ఒకజాతిజెముడు. (శ. ర).

ములుతాఁకు వి. (√ములు) ముండ్లకంపలతో నేర్పఱచిన యావరణము, ముండ్లకోడి (మూ. తారు.)

(మృగములను పట్టెడి యొకదిమసువల అని (శ. ర.)

వ .. అరణ్యంబు దరిసి మృగంబులు పసరించు తావు గని ములుతాఁకు వేయించి ప్రోఁగు వారించి వలలు బలపించి తెరలెత్తించి బోను లొడ్డించి దీములు ఘటించి రామే. 5 81.

ములుతోరణము వి (ములు + తోరణము) తోరణమువలె నమర్చిన ముండ్లపరుస, చోరసాధన విశేషము.

సీ భవనదిపాహితత్రభమగ పేటిక వలుకాభత్రీ తఁముళ్లు గద్దగోళ్లు, ములుదోరణము ...
వేం పంచ 3 199.

ములుదోస వి (ములు + దోస) రోమశి, ముండ్లుగలదోస

సీ ... ములుదోస నాఁగను వెలయుఁ గంట।
కోర్వారుకమ్ము .. ఆం భా 1. 71

ములుబంతి వి (ములు + బంతి) చెండువలె ముండ్లతో నేర్పఱచిన దొంగవానిపసిముట్టు

కం మొల నీలికాసెయును బద, ముల నోర
చ్చులు ధరించి మునము దలిర్పన్, సెల
గోలయు ములుబంతియు, బలపముఁ గత్తి
యును బూని పటుసాహసి యై
హరిశ్చ. 5. 111.

గీ కావు ములుబంతి సికముళ్లు గద్దగోరు, నల్ల
దట్టిసబిల్ల కన్నంపుఁగత్తి, బూది దివ్వార్పు
పురు విసు మూఁదుగ్రోవి, తోలువిచ్చెన
మొదలు ముందుగ ధరించి. ప్రబంధ. 759.

కం ఒలసముఁ గన్నపుఁగత్తియుఁ, ముళ్ళను
జొక్కు నీలిదట్టి యుసుముఁ జీమలక్రోలు
గ్రద్దగోరును, ములుబంతియుఁ గత్తెరయును
ముదఁగువానిన్ వరమ. 4 184.

ములుబూర్గ(రుగు) వి (√ములు) శాల్మలీభేదము, ఒకజాతి బూరుగుచెట్టు.

గీ. వెదురు ములుబూర్గు ములురేఁగు వెలఁగ
వేము వాల్మీ. 2 82

ములుము వి. బావులనీరు పాఱించి పండించెడు పొలము (శ ర)

ములుమోదుగు. వి (ములు + మోదుగు) రోహితకవృక్షము

వ హనుమంతు నిరువదిగటికట్టియల గవాతులం బదిములుకుల నొప్పించి ననిచిన ములుమోదుగుల చంపెఁబు నొందించె ..
అచ్చ రా యు 64

ద్వి బలుసు ముల్ మోదుగు పచ్చారె యారె
వలిచేంద్ర ములుచే వాకగన్నేరు .
ద్వి క సా 2. 661. పం
హంస. 4. 11.

ములుమ్రోంతువు. వి (ములు + మ్రోంతువు) ములుమోదుగు

వ దీనికి దక్షిణమున ములుమ్రోంతువును దీనికి దక్షిణమున దారెకియం బోలుకుం బట్టిపొలమునం గూడిన
పిఠాపురము శాసనము 1024
Ep Ind 5. 90 పొ.

ములువాలుగ. వి. (√ములు) మత్స్యవిశేషము, ఒకజాతి చేప (శ ర)

ములువెంపలి వి. (ములు + వెంపలి) కంటకపుంజి, ఒకజాతి చిన్నమొక్క

సీ ములువెంపలి ములుస్తె గరికె గుంట
గల్జేరును దంతి బందారి ... హంస 4 10

ములువెలఁగ, వి (√ములు) కపిత్థకము, ఒకజాతి గడ్డిదుంప. (శ ర, బ్రౌ)

ములువెలమ వి. (√ములు) వికంకతము, స్వాదుకంటకము (వ్య. వి).

సీ. ములువేఁప యనఁగఁ జెలఁగును స్వాదు
కంటకనామధేయము ... ఆం శా. 2. 46

ములువేగి. వి (ములు + వేగి) వృక్షవిశేషము.
సీ రేఁగు తక్కోలి ములువేగి భూచక్రము
మొక్కస కొక్కెస ముల్లుమ్రాను .
హంస. 4. 11

ములుస్తె వి (ములు + ఉస్తె) ఒక విధమగు ఉచ్చింత (వృ వి).
సీ ములువెంపలి ములుస్తె గలిజేరు గుంటగల్జేరును
దంతి బందారి హంస 4 10.

ములాక్కాసు వి అల్లిక
సీ చలిదికిక్కపుజిల్గుసాలుములాక్కాసుపై నొయ్యార
ఠముగఁ బింఛ మొయ్యఁ దెరివి .
పాండు 229

ము(లుగు)ల్గుత్తి వి (ములు + గుత్తి ఒక విషమైన చోరసాధనము, దొంగవాని పనిముట్టు
ఉ కత్తియు నీలిచీరయును గ-కట్టెజువ్వు నా
సంబు ముల్గుత్తియు వాటురా లినుము
గొంకియు నక్షతలొల్క బూదియున్
చెన్న. 3 294.

ముల్తొల్లిక వి (√ములు) మత్స్యవిశేషము, ఒక జాతి చేప ప్రబంధ 195.

ముల్లంగి. వి (సం మూలకమ్) ఒకజాతిదుంప.
ఆ చేమ కంద గెనుసు చిటిగోరు పెండ్లము,
పొనఁగు తెల్లగెనుసు బూతగెనుసు, అల్లముల్లి
పెంపు ముల్లంగి వెల్లుల్లి, గాఁజరయును మొదలు
గాఁగఁ గలవు హంస 4. 131

ముల్లంగి నాఁగను రీతిఁ గాంచు మూల
కాభిధ . ఆం శా. 2 72.

ముల్లడఁచు అ. క్రి. (ముల్లు + అడఁచు) ముండ్లు గ్రుచ్చి ఆనవాలు చేయు.
సీ. మూసి ముల్లడఁచి గుమ్మలకొల్చుపై మెత్తు
లూడ్వఁడు పస్తైన నుండుఁగాని
పాండు 4 149

ముల్లాకుఱాయి వి (ముల్లు + ఆకురాయి) ఒక విధమగుఱాయి, పత్త్రిపంటకు భేదము (శ ర)

ముల్లిడు. అ క్రి. (ముల్లు + ఇడు) కంచెవేయు, పొలముచుట్టును ముండ్లకంచెలనుపాతు
చం మును దవనీమ చేసికొని ముల్లిడి గుద్దట వెండి
చేనిమెత్తనకయి వేరు వెల్లకియుఁ ద్రిప్పెడు
కర్షకునట్లు .. ఆము 4 219.

ముల్లియ(ల్లె) వి (సం. మూలమ్) 1. మూట.
ద్వి. ఉప్పుముల్లియ నీర ముంచినయట్లు, కప్పురం
బున నగ్ని గప్పినయట్లు ..
బస పు 2 384 పం.

కం నాముద్దుతమ్ముఁ డెన్నఁ, డేమియుఁ దా
మూటఁ గట్ట నెఱుఁగఁ డిదేమో, యీము
డుపుఁ జూడవలె నని, ప్రామినకుతుకమున
ముల్లె వదలిచి కాంచెన్ .. చెన్న 1 115

ద్వి మంచిది నీపని మట్టుచేయంతు. నని కడ తేని
కాషాయధరాముని, ముడిఁగి సొమ్ములుదీసి
ముల్లెగాఁ గట్టి
ద్వి శ. సా 1 720 పం.

సీ. .. సొమ్ములు ముడుపులు దె మ్మటంచుఁ,
బలుకుచు వారివెంబడి నంటి ముల్లెలు
దెప్పించుకొనచను ధీరుఁ డగుచు ..
వేం మా. 3. 60.

ఆ. ముచ్చు తీర్థ మేఁగి ముల్లె విడుచుఁగాని,
మ్రొక్కఁ బ్రొద్దు లేదు మొనసి యెపుడు.
కుక్క యిల్లు సొచ్చి కుండలు వెదకదా ..
వేమన 2 19.

ముల్లు = ములు. వి జా (బ ముల్లులు, ముండులు, ముండ్లు)
1 కంటకము, కొన్ని వృక్షలతాదులకుఁ గల్గు వాఁడియైన సూక్ష్మావయవ విశేషము
ఆ. ఒక్కఘట్టిలోన నొప్పారుకోర్యతుల, రెంటిఁ
గాంచి వాఁడిముంటఁ బొడిచె ..
భాగ. 9 51.

కం ముల్లు విఱిగొనని దసఁపుఁ బల్లవములతోడ
ముక్తిభామచెవులకు, బల్లేరుఁబువ్వు లగు
షవు, లుల్లసిలువలక్కశాక మొదుగుగఁ
గొనుచున్ ఆము 4 195

[illegible] కన్నెవంటి ముంట గీఁచి గన్నఁ గన్న
తల్లి దిట్టు, నన్ను సకియ నిట్టు లేటి కంటి
కంటి కెల్లి పుట్టు
రాహా 4 195, భో. రా 3 249

2 కంటకుడు (క్షుద్రశత్రువు)

ద్వి ముల్లో ముల్లును ముల్లైనయట్టి, బల్లిదు
మడుగుత్తు బన్నెబులోన, నేడు శత్రు
విభుండు పిల్లుచు వాలి
రం రా ఉ 146 పొ 28 పం.

3. ముండ్లపంది మెడమీఁద నుండు బలిష్ఠమై
వాఁడియైనరోమము శలలము.

గీ .. బలితపుటినుపకట్లమర నొప్పు, వెండి
గునపంబులో కాక వెండికట్ల యినుపగున
పంబులో యనఁ దనరి కురిసె, నెంతయును
జిత్రములుగ నెడముండ్లు [illegible] శా 6 8

గీ పాండుపరుశిత్వపాపరంపరలు వెడల, కింటి
లో నేనుముల్లయ్యె నిందుముఖికి ..
ఆము 5. 84

4 త్రాసుముల్లు, తూనికలో బరువుల తారతమ్య
మును సూచించు త్రాసునడుమునుండు అవ
యవ విశేషము (వా)

5 శూకము, నివ్వరి, మొ. ధాన్యపుగింజలకొన
నుండు సూక్ష్మావయవము.

చం. బలసినవాల్లకచ్ఛటలపైఁ దమజుంజుటుముండ్లు
రాయఁగాఁ, గలమములుండుఁ బండి
యొఱుగంబండి నీ రెడలింపఁ దృష్ణలోఁ,
వఁకొన వంగి ముక్ జలముఁ ద్రావెడు
క్రిందటిత్రేళ్ళు మీఁదటన్, నిలిపి మరంద
మానుకరణిన్ నిఃట్టోపవనానిలావలిన్
ఆము 1 67.

సీ .. ముల్లు నా శూకంబు పొలుపుగాంచు.
ఆం. శా 2. 226

6 ఒక వస్తువుయొక్క వాఁడియైన యగ్ర
భాగము

ద్వి కల్లగుట్టమునకుఁ గంకటిం బట్టి, ముల్లును
మిళిగెయు మోపుట గాక, యుత్తమాశ్వ
ములు వాగెత్తిన రౌతు, చిత్తానఁ గల
యట్లు చెలరేఁగి దాఁటు
ప్రభులిం. 3 9 పొ 2 పం.

నీళ్లలోనిముల్లు = కనిపెట్టుటకు సాధ్యము
కానిది

గీ ఉన్నదైతేయు లంపటుఁ గన్నవారు, గన్న
దిక్కులఁ బోయి సంగరములోన, నడఁగి
రటు నీళ్లలోనిముల్లైరి గాని, నేడు దుదిగా
ధరిత్రికి నెగయి లేరు ఉ. హరి 4. 24.

ఆ అట్టినీళ్లలోనిముల్లయినది యిది, యట్టు
లనుచు నిశ్చయింప రాదు
సారంగ 2. 254

సా ముల్లు పుచ్చి కొఱ్ఱడఁచినట్లు = కాలిలో
గ్రుచ్చుకొన్నముల్లు తీసి దానికి మాఱుగా
గసి గిగఁగొట్టినట్లు. చిన్నబాధ తీర్చి పెద్ద
బాధ కలిగించుట అని తాత్పర్యము

చం. ఉడుపతిబాంకిన్ సెలచి యయా [illegible] యయా
నని పేరుటామనిన్, ముంపడు [illegible]
ముయ్యెఁగుట్టయినట్టియ [illegible] రా, [illegible]
గునె తాపవహ్ని మనమై వా [illegible] ముల్లు
పుచ్చి కొ, ఱ్ఱడఁచిన చందముయ్యెఁ [illegible]
యొలదోఁటఁ జరింప కిటికిన్
మనుచ [illegible]

జ. ముండ్లకంచె, ముండ్లపంది, ముండ్లముల
చింత, ముల్లాకు, ముల్లిడు, ముల్లుగుంట,
ముల్లాచ.

ముల్లుచూ(నూ)పు = ములుచూపు. అ. క్రి. (ముల్లు + చూపు) 1 త్రాసునందుంచినవస్తువులతగ్గుమొగ్గులను సూచించు, మ్రొగ్గును చూపు.

గీ. మునుబతాల్మికి నెవ్వఁడు ముల్లుసూపు మగల
మగువల నెవ్వఁడు మరులుగొలుపు
భాగ 10 ఉ 10

ఆ సత్య మశ్వమేధశతముఁ ద్రాసునఁ బెట్టి,
తూన్ప ముల్లుసూపెఁ దుదకు సత్య. మట్టిసత్య
మునకు సకలవేదంబులు, సకలధర్మములును
సాటిరావు. కృ. శకుం 3 128

2 అతిశయించు.

సీ ధీరంభాగణమున మేరువుతో నెత్తుజూచిన
యెడ ముల్లుసూపువాఁడు ..
దశకు 1 75.

సీ. ఎవ్వఁ డేయవధాన మెఱుగు నయ్యవధాన
మున వాని కించుక ముల్లుసూప
విక్ర 1 20

ముల్లూచే. వి. (ముల్లు + ఊచే) తృణవిశేషము హా స 5 45

ముల్లూచి వి తృణవిశేషము. ఒకవిధమగు గడ్డి .. ప్రబంధ 01

ముళ్ళపేరు. వి (√ ముడి) స్త్రీల కంఠాభరణవిశేషము.

సీ [illegible]పుఁబయ్యెదలోనఁ బిక్కటిల్లుచుఁ జాలఁ
గ్రుళ్ళు చన్నుల నొప్పుముళ్ళపేరు ..
[illegible] 1 102

ముళ్ళమారి. విశ (√ముడి^{1}) ఒండొరులకు విరోధమును గల్పించునది, దుశ్శీల, చెనటి; దుశ్శీలుఁడు

సీ ఇక్కళమ్ములు దెచ్చుముళ్లమారి ...
శ్రీరం. మా. 5 34.

ముళ్లువేయు స. క్రి (√ముడి^{1}) 1 ముళ్లు పెట్టు, ఒండొంటితో బంధించు.

వ. .. శేషవాసుకిముఖ్యమహానాగంబుల ముళ్లు
వేసి చుట్టినం గాని దీనిమొదలివలము
కొలపెట్టరాదు .. వరాహ 12. 43

2 ఒండొరులకు విరోధము కల్పించు

(వ్యవ.) వాఁడు ముళ్ళువేయుటలో చాల గట్టి వాఁడు.

మువ్వ^1. వి (మూఁడు + వ) మొనను మూఁడు సందులుగల పెద్దగజ్జె, కింకిణి.

ఉ మువ్వలు గంటలు న్మొరయ ముందటికూఁ
కటి రావిరేకతో, నవ్వసజాతుఁడాడు ..
హరి పూ. 5. 191

సీ పచ్చియేనికతోలుపచ్చడంబు ధరించి గిలుకు
మువ్వలకోలఁ గేలఁ బట్టి ...
హర 5 56.

చం మలయపుగాలి రేలు వనమాలివిమానపతాక
ఘల్లుమం, చులియఁ బసిండిమువ్వగమి
యొక్కొకమాటు గదల్ప
ఆము. 1 74, అం. భా. 2. 151

వ్యవహారమునందలి కొన్ని విశేషప్రయోగములు.

మొన్న కొన్నబిందె మువ్వలాగున నున్నది
(అనఁగా తెలిక యై యింపుగనున్న దనుట.)

ఈదినము లంఘనము చేసినచో రేపటికి శరీరము మువ్వలాగున నుండును. (అనఁగా తేలికగా నుండు ననుట.)

చూ మువ్వకోడియ, మువ్వవోనె, మువ్వపసరము

మువ్వ^2. వి. ఒకానొక పట్టణము.

('మువ్వపురి' క్షేత్రయ [illegible])

మువ్వంక. వి.వి (మూఁడు + వంకలు) మూఁడు వంకలు గలది

సీ. మువ్వంకమురువుతో మురళి యొక్కొకవేళ
మ్రోయించు భువనైకమోహనముగ ...
పాండు. 4. 134.

సీ. మువ్వంకమురువుతో మురళి యూఁదెడునిండు
సొగసు గోవులఁ జక్కఁ జొక్కఁజేయు ..
ఘటికా. 1 123.

మువ్వంకపట్టిస వి (మువ్వంక + పట్టిస) త్రిశూలము

సీ బిరుదురాకాసులఁ బరిమార్చు మువ్వంకపట్టి
సకా మనోభవవిరామ ... నిరం 3. 12.

మువ్వంచే.. వి. (మూఁడు + పంచలు-వృత్తిని వర్ణలోపాదులు) మూఁడుపంచలు.

సీ. పొడ వైనమువ్వంచఁ బొలుచునట్లుగ నేనుఁ
గులకు గుట్టములకుఁ గొట్టములును ...
భార ఉద్యో. 1 93

విశే. మూఁడుపంచలు గలది (శ. ర.).

మువ్వంచాకు. వి. (మూఁడు + పంచేలు + ఆకు) ముయ్యాకుపొన్న (వృ వి) (శ. ర.)

మువ్వంచే. వి వృక్షవిశేషము.

ద్వి దేవదారువు కల్వె దేవకాంచనము, నావిరి రేల
మువ్వంచు పంచాది ..
ద్వి శ సా 2. 656 పం.

మువ్వంటులు. వి. బ. (మూఁడు + అంటులు) నెలపురుడు.

సీ. తనరి మువ్వంటుల దినముల యందు పూతన
చనుబాలతోఁ ద్రావె నుసుర, నెఱి బోరగిలి
యాడనేఱనినాఁడ పాదమునఁ దుత్తుమురుగాఁ
దాఁచె బండి. హరి పూ 8 58

ఉ. చంట విషంబు మెత్తుకొని చంపుదు నన్నిక
నంచు వచ్చు ము,వ్వంటులనాఁడు పూతన
యవారణ నెత్తికొనంగఁ జన్నుఁజాల్గొం
టయుఁ బ్రాణముల్ దిగివికొలును..
హరి ఉ 4 235.

మువ్వకోడియ(డె) వి. (మువ్వ^{1} + కోడియ) కాఁడికిని గంతకును క్రొత్తగా నలవటిచెడి యెద్దు (శ. ర.).

మువ్వదోనె. వి. (√మువ్వ^{1}) అడుగున ఒంటి పలక గలదోనె. (శ ర.)

మువ్వన్నియవేల్పు వి (మూఁడు + వన్నియలు + వేల్పు) సూర్యుఁడు

కం పువ్వులుఁ బూఁతలు గైకొని, యవ్వల
యావనజభానసానము లలరన్, జవ్వనులు
మెలఁగ నత్తిటి, మువ్వన్నియవేల్పు చరమ
భూధర మెక్కెన్ ఘటికా 2 134.

మువ్వన్నె విశే. (మూఁడు + వన్నెలు) మూఁడురంగులు గలది.

సీ మువ్వన్నెపులితోలు మొలదిండుగాఁ గట్టి
కర్కోటకాహిఁ బాగ గ బిగించి ..
హర. 5 55

సీ. తనుభృశత్రాస్త వేష్టనలగ్నబర్హిబర్హంబు
మువ్వన్నెంచుం గై చెలంగ .. ఆము. 1. 58

మువ్వన్నెమెక(గ)ము వి (మువ్వన్నె + మెకము) పులి, చిత్రకాయము

సీ కటిభాగమునయందుఁ గట్టు రంగులు నాఁల
వె లుఁగారు మువ్వన్నెమెకముతోలు ..
కాశీ 2 146.

సీ కమ్మల నిప్పుకల్ గ్రమ్ముచు మువ్వన్నె మెక
మిర్లఁ గదియుపోలికల మొసలి, కన్నుల
రాకాసిమిన్న కోన మెకంపుగుంపులఁ, దార్కొని
యంపవాన గురని . అచ్చ రా యు 311

సీ మువ్వన్నెమెకముతోల్మన్నవపు నడికట్టు గాయ
చక్రాయుధచ్ఛవిని దెగడ .. రంగా 1

సీ ముడిచినయొంటికెంజడ మూయ మువ్వన్నె
మెగముతోలు కిరీటముగ ధరించి ...
మనుచ 1. 59

మువ్వన్నెవిల్లు వి. (మువ్వన్నె + విల్లు) ఇంద్రధనుస్సు

గీ. వర్షధారావశేషాన్వవాయయుక్తి, వాయువశ
మునఁ దెరలుమువ్వన్నెవిల్లు, వేడ్కఁ వెన్నాడు
శశివోలె వెలఁది చాపలమున సంమాహరించు

శుకము దవులుచు పాండు 4 235

మువ్వపసరము = మువ్వకోడియ (శ. ర).

మువ్వీసము వి. (మూఁడు + వీసములు) 1. రూకలో పదాఱింట మూఁడు భాగములు.

సీ. ... పణషోడశాసంబు పరగు వీస, మనఁగ .
మువ్వీస మంచనఁ బొల్చుఁ దత్త్వ)
యాఖ్యయై ... ఆం. భా 2 272

2. ఒకవస్తువున పదునాఱు భాగములలో మూఁడు భాగములు (శ. ర)

మువ్వ(వు)రు = ముగ్గురు స. బ. (√మూఁడు) ముగ్గురు.

(మూఁడు శబ్దమునకు మహన్మహత్త్వార్థకరూపము)

కం అవ్వారాంగనజానిస మువ్వురు సిల్కుటకుఁ
దాన మూలం బనుచున్, నెవ్వగలు వగల నీనం.
గ్రొవ్వఱి వెసఁ జొచ్చె నగ్నికుండము లోనన్.
విక్ర 6 150

కం ఇవ్విధమున నధ్వశ్రమ మవ్వనమునఁ దీర్చు
కొని వనాటప్రవరుల్, నవ్వుమొగంబుం తోఁ
జని, మువ్వురుదొరలకును జాఁగి మ్రొక్కిన
పిదపన్ రామా 7 11.

శా స్త్రీలన్ మువ్వుర నిచ్చె నాఁ మ్రసుతన్
జ్యేష్ఠానుపూర్వంబుగాన్ ...
ఉ. రా. 1 293. భాగ ఆది 5 34.

కం అనఘా మతీనాఁ సంజ్ఞఁ దతనికి మువురుం,
దనయులు సుమతియుఁ బృథుఁడును, ఘనుఁ
డప్రతిరథుఁడు ననఁ బ్రకాశితతేజుల్.
హరి పూ 3 82

కం అమ్మువ్వురకు గానము హరి, యిమ్మెయి నఖి
లంబు నేర్పె .. కళా 2, 37.

సీ అనఘతఁ దాని తుగుమల్లికార్జునుండు, కూర్మి
ముదగొండశరభన్నకూఁతు సుందరీసతీమణిఁ
బెండ్లియై భాసురశ్రీ,మూర్తులను బోలుతన
యుల మువురఁ గనియె. చెన్న. పీఠి 41

మువ్వెట్టి. వి. (మూఁడు + వెట్టులు) త్రివిధమగుకూలి లేని సేవలు.

మ .. అసురాధిపు మువ్వెట్టియుఁ గొన్న
రాక్షసకులాధీశుండ .. భా. రా యు 200

ఉ ఇట్టివిధంబునన్ విబుధు లెప్పుడునుం గను
గాపులట్లు ము,వ్వెట్టియుఁ జేసి చేసి .
హర. 3 11.

శా లీలం గొంటి కుబేరపుష్పకము బల్మిం గిట్టి
మువ్వెట్టులం, దూలం దోలితి వాసవాదిసుర
లన్ ... భా. రా యు. 54

గీ అష్టదిగ్రాజులను దవ కరియుఁ గోరు, వెట్టు
కాపులఁ జేసి మువ్వెట్టి గొనిరయొ ...
తపతీ. 1. 25.

మువ్వెత. వి (మూఁడు + వెతలు) త్రివిధమగు బాధలు.

ద్వి తలలిపోవఁగనీక ధ: గిటి 1చి, మొఱలు
వెట్టఁగఁ గట్టి మువ్వెతఁ బెట్టి ...
ద్వి. హరిశ్చ ఉ 1264 పం

మువ్వెలుఁగు వి. (మూఁడు + వెలుఁగులు) 1 త్రేతాగ్నులు, మూఁడగ్నులు.

గీ కెడల బలరామకృష్ణులు నడుమఁ దాను
భద్రదంతావళము నెక్కి పాండవేయ
ముఖ్యుఁ డతిరాజసంబున మువ్వెలుంగు,
పోలికఁ బొసఁగ వచ్చెను బ్రోలికడకు ...
విజ. వి. 3. 177

2 సూర్యుఁడు.

గీ మువ్వెలుఁగులోని పరతత్త్వమో యనంగ,
శుద్ధనాట్యంపుఁదెరువునఁ జూడఁ బొలిచె
శకు. 3. 85.

మువ్వెల్పుతిక్క = మువ్వెలుపులయిక్క. వి ముకుంద 1. 34. పా 2. పం.

మువ్వెలుపులయిక్క = మువ్వెల్పుతిక్క వి. (మువ్వెలుపులు + ఇక్క) సూర్యుఁడు.

గీ. కోరి మువ్వేలుపులయుక్క కాలమునందు,
జమిలిచావంచతేర్లరాచలివెలుఁగున, కేపుతోఁ
బుట్టె నెడరులు వాపి పజలఁ, బ్రోవ నరుదుగ
నిరుదుగభూపులూని అచ్చ రా. బాల. 132

మువ్వేలుపులు వి. బ మూఁడు + వేలుపులు త్రిమూర్తులు, బ్రహ్మవిష్ణుమహేశ్వరులు

(చూ మువ్వేలుపులయుక్క)

మునటి. సం వి ఈ స్త్రీ ధాన్యవిశేషము, ఒకజాతిధాన్యము

ముష సం వి అ స్త్రీ లోహములను కరగించెడి మూస, మూష.

ముషితము. సం విశే. (అ అ అ) 1 దొంగిలింపఁబడినది అపహరింపఁబడినది. 2 మోసపుచ్చఁబడినది వంచింపఁబడినది.

ముష్కము. సం వి అ పుం 1 అండము, వృషణము. 2. అండకోశము, అండములుండు సంచివంటితోలు. 3. సమూహము, రాశి, ప్రోగు, మొత్తము 4. మొక్కపుచెట్టు, మోఖము (వృ వి.)

ముష్కరుఁడు సం విశే (అ ఆ అ) 1 పెద్ద వృషణములు కలవాఁడు 2 దుష్టుఁడు

క. ముష్కరు హితవృత్తిని బఁ, పుష్కర
పత్త్రాక్షుఁ బట్టి భోగించుటచే, ముష్కరహి
తుఁడవు గమ్మని, నిష్కరుణ శపించి మౌని
నిలయముఁ జేరున్. దశ 7 1 164

3 కృపణుఁడు, దీనుఁడు

మ. ధరణీరాజ్యము గోలుపోయి .. ముష్కరుల
న్నార్థులఁ గొల్చిన న్గలదె సౌఖ్యం బెంత
యున్ .. భార అర 6 165

శ్లో గతశ్రీకాన్ హృతరాజ్యాన్ కృపణాన్ గత
చేతసః, అరణ్యవాసినః పార్థా న్నానురోద్ధుం
త్వ మర్హసి .. సం భార వన 268 16

4 మూర్ఖుడు

మ. . ఆధర్మపుత్త్రుఁడు జూదరి వెంటం దమకించి
సౌబలునిచేతన్ భూమి గోల్పోయి ముష్క
రుఁడై వెండియు నొడ్డఁగా నతఁడు వత
ప్రౌఢిమై గెల్చె ....
భార ఉద్యో 3. 358 4 81.

క గురుఁ దల్లిని దండ్రిని సోదరుని నకారణము
ద్రోల్లదముఁ బల్కన ము, ష్కరుచేత సూఱు
పణములు, ధరణీశుఁడు గొనుట నీతి గాఁ దుదప
పేఁన్ విజ్ఞా ప్రా 43.

ముష్కుఁడు సం. వి అ పుం 1 మాంసలుఁడు బలవంతుఁడైన మనుష్యుఁడు 2 చోరుఁడు దొంగ.

ముష్టి సం వి ఇ స్త్రీ 1. పిడికిలి 2 పిడికెఁడు బియ్యము మొ

గీ. ఇంట నెవ్వాఁడయిన బిచ్చ మిడిన ముష్టి,
వెట్టినఁ గరాళికేళి యొప్పిదము దోఁప,
నెగిరిపడి యిందులకు మీర లెవ్వరనుచుఁ,
బెద్దపులిఁ బోలె దొప్పు నాబిసరుహాక్షి.
శుక. 3 346

3 బిచ్చము. (ఈయర్థము తెనుఁగునందుమాత్రమే కానవచ్చుచున్నది)

సీ మిన్నంతసంపదఁ జెన్నారయుండియు ముష్టికి
లోనయ్యె ముదితనడుము .
చంద్రా 2 [illegible]

(ఇట పిడికిలియని రెండవ యర్థము.)

4 పిడి, కత్తిపిడి 5 పలపరిమాణము 6 అపహరించుట, దొంగిలించుట.

ముష్టింధయుఁడు సం వి అ పుం. పిడికిలి నోట నుంచుకొని చప్పరించువాఁడు, శిశువు, చంటి పిల్లవాఁడు

ముష్టింపచుఁడు సం. విశే (అ ఆ అ దరిద్రుఁడు (శ ర)

ముష్టికాంతకుఁడు. సం వి అ పుం ముష్టికుఁ జంపినవాఁడు, బలరాముఁడు.

ముష్టికుఁడు సం. వి. అ. పుం. 1 స్వర్ణకారుఁడు, బంగారుపనివాఁడు 2 ముష్టికాసురుఁడు

(కంసుని మల్లురలోని వాఁడు)

ముష్టిదేశము సం. వి. అ. పుం. పిడికిటఁ బట్టు చోటు, ఇంటినడిమి ప్రదేశము

ముష్టిద్యూతము. సం. వి. అ. న. ఒక రకపు జూదము, గవ్వల ముష్టితో నాడుజూదము

ముష్టిబంధము సం. వి. అ. పుం. 1 పిడికిలి పట్టుట, సంగ్రామము. 2 పిడికెఁడువస్తువు.

ముష్టిమేయము సం. విశే. (అ ఆ అ) పిడికిటఁ గొలువఁ దగినది.

ముష్టియుద్ధము సం. వి. అ. న. గుద్దులాట.

ముష్టీముష్టి సం. అవ్య. ఒండొరులు పిడికిళ్ళచే గ్రుద్దుకొని చేయునట్టి యుద్ధము

(ఈ క్రింది భాగవతపద్యమునందు ముష్టాముష్టి అని యతియం దాకారము ప్రయోగింపఁబడినది కాని 'ముష్టాముష్టి, బాహాబాహి' మొదలగు ప్రయోగము లసాధువు లని 'అన్యేషామపి దృశ్యతే' సూత్ర మనోరమయందు సిద్ధాంతము చేయఁబడినది

కం. భీమాసురవీరులము, ష్టాముష్టి రణచ్ఛటచ్ఛటా
శబ్ద బుద్ధామం బై తత్త్వపినమ, హమ్మృగ
పతులకు నతిభయానకమయ్యెన్ ...

భాగ, అం 3 395.

ముసగస వి. కోపమున గలుగు చిఱచిఱ

కం. అసమంజుని వెడలించిన, వసుధేశ్వరుఁ
డేఁ జూపవాడముఁ జెడెన్, దెస లెఱిఁగినవర
ములా ముసగసలని కైక నోరుమూయించెఁ
గటిన్ చం. రా. 4. 56

గీ. ముసగసలఁ బోరుగురుభీష్మముఖుల సఖుల,
నాత్మసైన్య శ్రేష్ఠు లైనవారిఁ, జూచి
యధిపతి యొక్కఁడసుద్ధు లనుచు, నడిగివా
రందులోఁ దగినంతఁ జెప్పె. రాఘవ. 4 49.

2 గుసగుస, రహస్యసల్లాపము

కం. రాచిలుక రాణివాసము, లోచెలి యొఱపూవి
చిన్నియుప్పరిగలపైఁ, జూచితె ముసగస
లాడుచుఁ, జూచెద రాతలిరుబోడపసోరణ
గండ్లన్, శు. 3 91

సీ. ... ముసగస గుసగుస ముచ్చటలయను సల్లాప
సంజ్ఞ లై యుల్లసిల్లు ...

ఆం. భా. 1 117.

ముసజ్జీ. వి. వస్త్రవిశేషము

రగడ. మాదళంబులు వెన్నమణుగులు ముసజ్జీలు
చాదతలు పైరిణీ ల్చక్కనిబాయీలు

హంస. 5 356.

ముస(ర)ద్ది వి. లేఖకుఁడు, వ్రాయసకాఁడు

సీ. దేశపాండ్యా తాను దినవలె నని చెప్పు ముస
రద్ది దెవిలోన మొఱఁగి చెప్పు.

వేణు 16.

చం. అనుకూలవార్త తెల్ల సమయ పుముసద్ది
లిఖించి పంపునా, దినచరకమ్మ

ల. వి. 4 119.

(ముఖాది అపముద్రి.)

ముసనాఖు వి. అందమగు ప్రక్కతెర.

సీ. అలరారుకురువేఱుతళుకుబల్ముసనాఖుఁ బరు
వంపుఁ బొగడపూబటువుదిండ్లు ...

చంద్రా. 3. 69.

సీ. ఉదిరికంకణము లింపొసఁగు దంతపుగోడెల్
నయము మించిన ముసనాఖుసడము ...

రా. వి. 2 43.

సీ. . ముసనాఖుకుచ్ఛలు పసిఁడిసరిగె కుట్టు
తాపెత బటువులు ... అందలం బెక్కి ...

దశా. 7 129.

ముసపు. వి. ముచ్చట, కోరిక, అభిలాషము

సీ. కేవ సాజపరాలిలావణ్యసరసిలో మునుఁగుదు
నెన్నఁడు ముసపు దీఱ.

వరాహ. 11 56.

ముసముస వి. 1. పంది మూర్కొనుటయందలి ధ్వని కనుకరణము

గీ. ముట్టె బిగియించు ముసముస మూర్కొనుచు వడరు సంచలితఘోణి యజ్ఞఘోణి ...

భాగ 3. 418.

2 ముసరుట క్రమ్ముటయం దగుననుకరణము

వ .. చెరలు కదుపులెస్సగా బుస్సుబుస్సనఁ గూర్కి యొగలీర్చుచు ముసముసన ముసరు కటికచీకటితుటుములఁ నందంద క్రందుకొని బొల్లిమొకంబు మెకంబులును ....

ప్రబంధ. 186

3 పడిసెము పట్టినప్పుడు బిడ్డలు విడుచు శ్వాసముల ధ్వని కనుకరణము

(చూ ముసముసలాడు.)

4 కోపమున గలుగు చిఱచిఱ

సీ. ముసముసఁ జుంకించు మొకరితుమ్మెదబారు పూఁబోఁడిపాలపు వేర్పున హరించె

భాను 3. 24.

(శ ర పా ముసరి ఱంకింపుచు ముద్రి పా.)

ఱ ముసముసమను, ముసముసయను, ముసముస లాడు,

ముసముసమను అ క్రి (ముసముస + అను)
1. ముసముసమని ధ్వనిచేయు

సీ ముసముసమనఁ జుట్టి కొసవెంద్రుకలు పట్టి పాముమ్మని యందియ లులియఁ దాఁచి ...

కవిక. 4. 166 (శ. ర. పా.)

2 కోపమున చిఱచిఱలాడు

ద్వి ముసలి రోషంబున ముసముసమనుచు, ముసలలాంగలముల మునుకొని విసరె.

అభిమన్యుచరిత్ర (శ. ర)

ముసముసయను. అ క్రి. (ముసముస + అను) కోపమున చిఱచిఱలాడు.

కం జలరుహాసంజాత సభాస్థలమున కొగి నేఁగి యతని సత్త్వగుణంబున్, దెలియుటకై నతి వందనములు సేయక యున్న నజుఁడు ముసముసయనుచున్

భాగ 10 ఉ 1269.

ముసముసలాడు అ క్రి. (ముసముసలు + ఆడు) బిడ్డలు, పడిసెముచే ముసముసయని శ్వాసము విడుచు

(వ్యవ) ఆ పిల్లవాఁడు మూన్నాళ్ళనుండి ముసముసలాడుచున్నాఁడు

ముసరికొను అ క్రి. (ముసరు + కొను, స్వార్థమున) కలియు, పర్వు, వ్యాపించు.

కం ఇదె ప్రేఁపయడలి ప్రమథులు, ముసముస శతకోటిసంఖ్య ముసరికొని ప్రియంబు దలిర్ప దీనఁ గోలలు, గుదియలు గైకొంద్రు తమకుఁ గోరి ధరింపన్,

హరి ఉ 6 14.

స. క్రి. చుట్టుకొను, పరివేష్టించు

వ. అనుచుం గనుంగొనుచు ముసరికొని చనుచుండం బాయాలరాజనందన రాజమందిరంబు చక్కటికి నరుగునవసరంబున .

భార. విరా. 1. 300.

ముసరు. అ. క్రి (క. ముసఱు. త. మూసు)
1. పర్వు, వ్యాపించు.

సీ. మోహాంబువలనఁ బై ముసరు లోభంబు లోభావేశమువఁ గాను మగ్గలించు ...

భార అర. 4. 288.

గీ వాసితాననరుచిరనిశ్వాసములకు. ముసరి కారించు నెలదేఁటి మునురుఁ జోపి ...

కు. సం. 9. 318.

సీ. సంయమీంద్రులు శివార్చనలు చెల్లింపక ప్రసవంబునకుఁ దేఁటి ముసరి వెఱచు ...

పి. శకుం. 2. 45.

2. పైఁబడు.

కం. ...ఏను నివ్వెఱపడితిన్, జివ్వన ముసరి కిరాతులు, క్రొవ్వెసకంబెసఁగఁ జూఁజిగొని దుర్జనులన్ .. భార మౌ 13.

కం వాసవనందనుఁ డెంతయు, గాసిలి యున్నాఁడు మనలఁ గని యించుకయుం, దా సైరణ సేయఁడు గనుఁ మోసము లేకొక్కమొగిన మునరఁగ వలయున్ ...
భార. విరా 4 231

కం. తృణావర్తుఁ డవని కవచాటముగా, సుడికరువలియై విసవిస, వరు దరు దవ మునరి విసరి వారిఁ గొనిపోయెన్ ..
భాగ. 10 పూ 264

బ ముసరికొను

ముసలము సం. వి అ. పుం న. 1. దుడ్డుకఱ్ఱ 2 రోఁకలి 3 శస్త్రవైద్యమునందలి సాధన విశేషము

ముసలాముసలి సం అవ్య. రోఁకళ్లతో జరుగు నది (యుద్ధము)

ముసలాయుధుడు సం వి అ. పుం. బలరాముడు

ముసలి = ముదుసలి. విశే. వృద్ధుడు ; వృద్ధ

కం . ముసలిగదా పుట్టినిల్లు ముఖ్యోత్కృష్టతకున్.
మనుచ 6. 47

కం. ఏకి నెద్దులు తే కూ,రూరికి మోచుకొని తిరుగునొకముసలియు నేఁ డేలు గలిగి యొక యెద్దున బోరదిగఁబరుఁడు సరియె పురికాఁపుఁ కున్
రా. వి. 1 56.

సీ ముదివాఁడు ముదుసలి ముసలి పెద్ద ముదుకు .. అంగడం బనఁగను నలరు వృద్ధాభిధ .
ఆం భా. 2. 119, ఆము 5. 58

జ ముసలితనము

ముస(ష)లి వి సం వి న్ పుం. 1. బలరాముఁడు 2. శివుఁడు. ఈ. స్త్రీ. బల్లి, గృహగోధిక

ముసలితనము వి (ముసలి + తనము) వృద్ధత్వము, ముదిమి

కం. ఘోరసనేనంబునం దన, ముసలితనం బుడిగి తరుణమూర్తియుతుండై, వసుధావరుఁ డఁటికిఁ జనె.
విక్ర 2. 157.

సీ. ముదిమి ము ప్పనఁ దగు ముసలితనము ..
ఆం భా. 2. 118.

ముసల్యుఁడు. సం. విశే. (అ ఆ అ) రోఁకటిచేఁ జంపఁదగినవాఁడు.

ముసాంబ్రము వి. (హిం ముసాంబర్ మి. బ్రౌ.) ఒక విధమగు మందుపస్తువు. (శ ర)

ముసాపు. వి. నానుడువాన. ముసాబు (శ ర).

ముసాబు. వి నానుడువాన.

ఆ. తన్నుఁ దెలియ కున్నఁ దగ వేదములు వెట్టి. సస్యసంపదకు ముసాబు వెట్టి వేమన 2 482.

ముసానమ్మ వి. ఒకానొక గ్రామదేవత.

గీ మోసపోక ముసానమ్మ ముదరాలు, దారె నడినప్పు లేక పాతాళమునకు
కాశీ. 5 269.

ముసి. విశే. 1. అసత్యము, బొంకు.

కం. గతజీవుఁడు వ్రేఁ గనియెడు, కత యది ముసి యయ్యెఁ బంక్తికంఠుని యెడఁ దా, నతఁడు మను బ్రతికి వ్రేఁ గై, బతిమాలిచె జగముఁ, జచ్చి భారము వాపెన్
రామా. 8. 230.

2 వి. బాధ.

(చూ. ముసిముట్టు)

జ ముసిముట్టు

ముసించు. అ. క్రి చెడు.

ద్వి. బుద్ధి గల్గినయానుబుద్ధియుఁ జూటి, బుద్ధి చెప్పి నను నాబుద్ధి ముసిఁచె ...
ద్వి శ. సా 1. 692 పం.

ముసిఁడి. వి ముష్టిచెట్టు, వృక్షవిశేషము, ముష్టి పండు.

(దీనిపండ్లు మిక్కిలి చేదై ప్రాణాపాయకరములై యుండును).

సీ. పూతాఫలపవంబు పూరించుపుక్కిళ్లు ముసిఁడికుంటు తోడ ముద్దుగుఁటియ ... క్రీడా 224

సీ. ముసిఁడిమ్రాఁకునఁ బండ్లు పసమీఱఁ గలిగించి
యించున కేలఁ బుట్టించఁడయ్యె ...
నీలా. 1 111.

సీ. ముసిఁడిమ్రాఁకున నైతమును బండ్లు గల్పించి
చెఱకున కేల సృజింపఁడాయె ...
వైజ 3. 121.

ఆ విను మర్త్యలోకమున సిరి యగునె యాఁకొని
ముసిండి దినినఁ గ్రొవ్వు లావుఁ, గలుగునయ్య
కుటిలకర్ణమశ్మాసన మంత్రితంబు గావ్యతంత్ర
మగునె భార ఉద్యో 3 333.

ముసిమి వి ప్రేమానుబంధము

ఆ ప్రపవభాగ్యమహిమఁ బ్రబలియు నెటువంటి
ముసిమియో యెఱుంగ విసువు లేక,
తారసించి ముద్దుతమ్ములఁ జివురాకుఁ బోండ్లు
కొలను సొచ్చి పుచ్చికొనిరి
వేం. పంచ 4 153.

ముసిముట్టు అ క్రి. (√ముసి) బాధపడు

వ. ఇట్లు బహుభంగులఁ దవకావించు కల్మషంబుల
ముసిముట్టుక మెఱయు నాజగజెట్టి చందంబు
విని ... నృసిం. 5 4.

ముసిముసి. విశే మందము, అలఁతి (నవ్వు).

సీ. ప్రాణేశునొసలిలాతాంకంబు వొడగాంచి ముసి
ముసినవ్వుతో మోము మలఁచు ...
నైష. 7. 191.

చం ముసిముసినవ్వు మోముపయి ముచ్చట లాడ
రివంచెమ్రోఁతతో, గుసగుస లాడ వంచగమి
గూడఁ జనెన్ జెలి శారిమ్రోలకున్ ...
ముకుంద. 3. 202.

కం. ఒసఁగినఁ గైకొని సంతస, మెసఁగ సదస్యులు
ఫలించె నృప నీసుకృతం,బు సమస్తం బని పలు
కన్, ముసిముసిలేనగవు తనదు మోమునఁ
దొలఁకన్ ... చం. రా. 2. 41.

క్రి. విశే మందముగ, మెల్లఁగ (నవ్వు).

కం. పనిలేనిపని ముఖాంబుజ, ముపకుం జెన్నగ్గలింప
ముసిముసి నగినన్, వనరుహగేహిని విభునిం,
గను గొని యిట్లనియె నన్నగఁభము గఁగన్.
విప్ర. 4. 37

ముసుఁగు = ముసుపు వి (క. ముసుకు)
కప్పుడు, అవగుంఠనము.

గీ ముసుఁగుఁ దొలఁగించి తనులత మోద మలరఁ
బద్మమధ్యంబునం దున్నపద్మవోలె, హంస
తూలికాతల్పంబునందు నుండి, యాకళావతి
మనుజనాయకునిఁ జూచి ... విక్ర 6 140

గీ కొస దిగఁగ నీలిపుట్టంబు ముసు గు వెట్టి, గాజు
లెగఁద్రోసి చప్పుడు గాక యుండ, వచ్చె
నూర్వశి యర్జునావాసమునకు ..
హంస 7 119

మ ... సంసారంపుఁద్రోవ న్సదా, చనుచుండున్
ఘనమోహాఖేద మంబమున్ సంసారి పాంథుండు
వ్యాపించ లన్ ధూళి ముసుఁగు గాఁగ ..
ఆము 3 70

చ సతు లిరువంక నిర్వురును శయ్యపయి న్నిదు
రింప నాథుఁ డొక్కతెకు ముసుంగు మోము
పయిఁ గాంచుచు మెల్లన నొత్తగిల్లి ...
గంథ 58.

జ. ముసుఁగుకొను, ముసుఁగుడు, ముసుఁగుడుపడు,
ముసుఁగుదన్ను, ముసుఁగుబొంద, ముసుఁగు
ముసుఁగుదన్ను, ముసుఁగుబొంద, ముసుఁగు
పడు, ముసుఁగువాఱు, ముసుఁగువేయు

ముసుఁగుకొను అ. క్రి (ముసుఁగు + కొను)
క్రమ్ముకొను.

కం. తోరము లగునవ్వర్షా, వారములం దొక్కనాఁ
డవారితధారా, సారంబు పయోధరముల్,
ఘోరంబుగఁ గురిసె ముసుఁగుకొని నిశదాఁకన్
వైజ 2 148.

ముసుఁగుడు. వి. (√ముసుఁగు) అవగుంఠనము.
కప్పుడు.

(జ. ముసుఁగుడుపడు.)

ముసుఁగుడుపడు అ క్రి. (ముసుఁగుడు+పడు)
కప్పుడుపడు, ఆచ్ఛాదితమగు.

కం విచ్చవడి యుభయబలములు నచ్చెరువుగఁ జిత్రరూపుల ట్లుండ శర ప్రోచ్ఛలితచండ దీప్తిన, ముచ్చయములు వెలుచఁ బరగె ముసుఁగుదువడఁగాన్ ..

భార. భీష్మ 1 240.

(శ ర పా ముసుఁగువడంగాన్ ముద్రి. తాళ ప్రతి పా.)

ముసుఁగుదన్ను. స. క్రి (ముసుఁగు + తన్ను)

1 మఱుఁగుపఱుచు

సీ కడ లేనివీడ్యంపుఁగప్పు చందురకావిమోవి పల్లొత్తుల ముసుఁగుదన్న ...

పాండు 3 10

2 ఆచ్ఛాదించు, కప్పుకొను

(వ్యవ) వాఁడు దుప్పటి ముసుఁగుదన్ని పండుకొన్నాఁడు.

ముసుఁగుబొంద. వి (ముసుఁగు + బొంద) మట్టలూడనితాడు లోనగు చిన్నచెట్టు (శ ర)

ముసుఁగువ(ప)డు అ క్రి. (ముసుఁగు + పడు)

1. వ్యాపించు, క్రమ్ము.

కం కడులజ్జయు దైన్యంబును, నడరు ముసుగు వడఁగ నాకు నాత్మగతమునం, బుద్ధి వివరంబు లేదే, యడఁగెద నన్నట్టి దయ్యె నప్పుడు కర్ణా ... భార. అర. 6. 14.

గీ. మొగముపై శోకదైన్యముల్ ముసుఁగు వడఁగ మార్క 8 11

సీ ఉడురాజబింబంబు నుల్లసమాడెడుముక్తాత పత్త్రిముల్ ముసుఁగువడఁగ ...

భా. రా యు 470.

2 ఆచ్ఛాదితమగు, కప్పఁబడు

వ చాతురీరీతి వేర్వేఱ సంగ్రహించి, వనిత యొక జీనిపావడ వానిమీఁద, ముసుఁగువడఁ జుట్టి పై లక్క ముద్రఁబెట్టి, యొరులు గన కుండ నలుదిక్కు లరసి చూచి ... విప్ర. 2.87.

వ. .. కొండగోటియ ముఱుగుడుబొందులకు నందడించుకలశగృధ్రావళుల మొల్లంబుల ముసుంగుపడుపల్లంబులను .

మనుచ 4. 57.

ముసుఁగువాఱు అ క్రి (ముసుఁగు + పాఱు) వ్యాపించు.

సీ చరణాబ్జనఖకాంతిచంద్రికల్ నతభూప ముకుటాగ్రమణులపై ముసుఁగువాఱ

కవిరా 1 101.

ముసుఁగువేయు సం క్రి (ముసుఁగు + వేయు) కప్పు, ఆచ్ఛాదించు

సీ పలుఁగుముంజిముత్యాల యొఱగుపాగ మెఱుఁగు నొసలివిత్తరిబొట్టు ముసుఁగువేయ ...

సారంగ. 1. 79

ముసుఁడి వి. (క. ముసుండి) సమూహము.

ఆ బలుకు వెత్తియున్నపరుసంపు టొడళులు, గలుగునెఱుకుముసిఁడిఁ గనిరి సతులు . .

కు సం. 6 684

ముసురు వి. నిరంతరవర్షము, ఎడతెగనివాన, వృష్టి, వర్షము

(బ ముసురులు, ముసుర్లు, ముసుళులు, ముసుళ్లు,)

కం చలిగాడ్పుల ముసురుల మెయి, వలిగొని ధాత్రీపురంధ్రి వలఁ బచ్చలికం,బలఁ గపిసి కొన్నవిధమునఁ, బోలుపుగఁ జిప్పరలు గవిసె భూతలమెల్లన్. కు సం. 6. 757.

చం ముసురుదినంబులందు మనమోసలఁ బంచట రంగు మీఁటటన్, ... గిరిశభక్తు లనేకులు నిండియుంద్రు ... హర 2. 40.

మ. ... ఎమ్మిగూడఁ బోల ముంబళ్ళోయుచుం బట్టి పెన్ముసురం దీఁగెడుకాఁపుగుబ్బెతల ...

ఆము 4 133.

సీ పసపస యను వడి ముసురనఁగను మీఱు ...

ఆం. భా. 1. 75.

గీ. వాసితాననరుచిరనిశ్వాసములకు, ముసరి కారించునెలదేఁటి ముసురు జోఁపి ...

కు. సం. 9. 318.

(ఇట సమూహము అని భావము.)

కం ... కురిసిరి ముదమున, నెగడుచుఁ గుసుమ
ముల ముసురు నిర్జరు లధిపా ....
భాగ. 10. ఉ. 29. భాగ. 4. 375.

జ. ముసురుకొను, ముసురుగవియు, ముసురు మూతి

ముసురుకొను. అ. క్రి. (ముసురు + కొను)

1. ఎడతెగక కురియు.

కం. దెసలు ప్రసన్నము లయ్యెను, ముసురు
కొనియెఁ బుష్పవృష్టి మురజధ్వని పెల్లెసఁగె
దివి శుభానిలము లొలసె వహ్ని ప్రదక్షిణా
ర్చులం గనుపట్టెన్. జై. భా. 6. 87.

గీ. ... పథికు, లుసురుమన ముసుర్కొన్న
యమ్ముసురులోన, రాఁడు పతి యంచు నిర్భర
రతులఁ దేల ... శుక. 2. 943.

2. కవియు, ఆవరించు.

కం. ముసురుకొనుజరఖరంబున నసురుసు రై
యున్న మమ్ము నడకించితివి, ట్లుసురుమనఁ
బట్టువడు మొకయసురకు నీ వనుచుఁ బలికె
నాగ్రహ మెసఁగన్. మనుచ. 4. 84.

వ .. బిసరుహదళనయనలు ముసురుకొని బలిసి
నిలిచి కొలువఁ బ్రతిసంక్రమణవారోత్సవాదుల
యందుఁ జేరోలగం బవధరింతువు ...
భీమ. 3. 211

ముసురుగవియు. అ క్రి, (ముసురు + కవియు) కవియు, వ్యాపించు ముసురుకొను.

గీ. వరుని పాశుపతాదిబాణముల పెంపు, భీము గద
సొంపు నమ్మి యుద్ధామలీలఁ, జెలఁగి వెలి
పేది యక్కఁడిబలము ముసురు, గవిసి యెపుడుఁ
గయ్యమునకుఁ గాలుద్రవ్వు.
భార ఉద్యో. 2. 226

(ముసురుకవియు అని శ. ర.)

ముసురుతేనె. వి. ఒక విధమగుతేనె, మధువిశేషము

వ ... ముసురుతేనె పూఁదేనె జుంటితేనె పుట్టతేనె
పెరతేనె కజ్జుతేనె కురుజుతేనె ...
ప్రబంధ. 112.

ముసురుమూతి. వి. (ముసురు + మూతి) కోప వికారము గలముఖము,

ఉదా : ముసురు మూతివాఁడు (శ ర. .

ముసువు = ముసుఁగు.

మ ముసువు న్మెచ్చటయు ప్రవహస్యమునను
న్ముద్రించి నానాదివౌకను లాస్థానముఁ గూడి
యాడుదురు శ్రీకాశీప్రదేశంబునన్, గన వై
పుట్టెడుభాగ్యమైన మనకున్ గల్పింప దా
దైవము . కాశీ. 7. 206.

ముష్టి. వి. ముసిఁడి, వృక్షవిశేషము.

సీ. పురుషుఁ డొల్లనియట్టి పొలఁతియౌవన మెల్ల
ముష్టిచెట్టది పూలఁ బూసినట్లు ..
కలు. శ 87.

ముస్త. సం వి. అ. స్త్రీ. నిడుముస్తె, తుంగ ముస్త. (వృ వి)

ముస్తము సం. వి ఆ పు న. ఒక దినుసుగడ్డి. నిడుముస్తె వృ. వి పుం. స్థావరవిషభేదము.

ముస్తాదము. సం వి. అ పుం. పంది, సూకరము.

ముస్తాదు = ముస్తీదు. విజ

(సంసిద్ధము)

సీ బిరుదువస్తాదులఁ జేర్వేల నాడాడ ముస్తాదుగా
నిల్వఁ గుస్తరించి ... రంగా. 2 199

ముస్తాబు = ముస్తీదు.

(విజ. సంసిద్ధము)

(వ్యవ.) అత్తవారింటికి వెళ్లుట కతఁడు ముస్తాబైనాఁడు

ముస్తీదు = ముస్తాదు, ముస్తాబు, ముస్తీబు, ముస్తైదు

విజ. (హిం ముస్తఇద్) సంసిద్ధము

సీ కంఠచక్కెర దండిఖాణాపుఠెక్కల జీని
ముస్తీదుతేజీలు నడువ ...
ఉ. హారిశ్చ 3 13.

సీ తలబొమిడికము కత్తళము కేడెము కత్తి
యానిగాఁ గలవి ముస్తీ దొనర్చ ..
ఉ. రా. 4 278.

వి. పరికరము, పనిముట్టు.

గీ ... రాజు, స్వారి వెడలెడివేడ్కతో సాదిఁ
బూచి, తెమ్మని ముస్తీదు ఘటియించి తేజీ
ననఁగ ... ఉ. హారిశ్చ 4 18.

వ. తమతమ ముస్తీదులతో సిస్తుగా దోస్తిరి చుట్టు
ముట్టి కోపాటోపంబున .. ప్రబంధ 788

ముస్తీబు = ముస్తీదు.

వి (సంసిద్ధము)

సీ. ఎంచేఁటిగమిమేటి యొంగోలుమూఁకల నెల్ల
ముస్తీబుగా నెచ్చరించి ... శశాం. 4 66

గీ. అనిన నీవంతనేస్వారి వగుదువమ్మ. లెమ్మ
ముస్తీబు గమ్ము శీఘ్రంబుగాను ...
చంద్ర. వి 5 84.

ము(స్తియ)స్తె. వి (సం ముస్తా) 1 తుంగ గడ్డ.

సీ సెలయేటియిసుకలంకల వరాహంబులు
మొత్తంబులై త్రవ్వి ముస్తె లెత్త .
మనుచ 2. 7.

2 తుంగ) వృ వి.

(దీనిభేదములు నిడుముస్తె, నాగముస్తె, వట్రువ
ముస్తె)

ముస్తైదు = ముస్తీదు

వి (సంసిద్ధము).

గీ అమరుముస్తైదుతేజితో వసుగుదెంచె, దారు
కాకారుఁ డైనయుద్దారుఁ డొకఁడు ...
శుక. 2. 426.

ముహిరుఁడు సం విశే. (అ. ఆ. అ.) తెలివి
తక్కువవాఁడు, అవివేకియైనవాఁడు. వి. అ.
పుం మన్మథుఁడు.

ముహుర్భాషః సం. వి అ. స్త్రీ. మాటిమాటికి
మాటలాడుట, అనావశ్యసంభాషణము.

ముహుస్పృక్కు సం = ముహుర్భుజము.

ముహుర్భుజము సం వి జ. పుం. గుఱ్ఱము,
అశ్వము

ముహుస్ సం అవ్య. (దీనికిఁ దెనుగున వ్యస్త
ప్రయోగము లేదు) తరుచు, మాటిమాటికి, విడువ
కుండఁగ.

ముహూర్తము సం వి అ న పుం. 1 నిమేష
కాలము. క్షిప్త, అల్పకాలము. నలుబది యెనిమిది
నిమిషముల కాలము

మూ

మూ. విశే. వృత్తియందు మూఁడుశబ్దమునకు మీఁది
వర్ణము లోపింపఁగా మిగిలినరూపము.

గీ నరవరోత్తమ నేఁడు మూనాళ్లనుండి
యనుఱుగొన వెంటఁ దిరిగెదు వసుర
యొకఁడు ... మనుచ. 4 73.

(మూనాళ్లనుండి శ. ర. పా.)

మూండు = మూఁడు. స. రెండునొకటి.

కం. పోండిగ వగజ తపశ్శిఖి, మూండుజగంబులను
దీవ్రముగఁ బర్విన బ్రహ్మాండము గాఁచిన
కాంచన, ఖాండముక్రియఁ దాల్పెఁ దత్ప్ర
భా భాసితమై. కు. సం. 6 814.

మూఁక. వి. (√మూఁగు.) 1. సేన, దండు

కం. వీఁకఁ బఱతెంచి నలుగడఁ, దాఁకినఁ గడు
నలిగి ఘోరతరశరహతి నమ్మూఁకలు విరి

యఁగ నర్జునుఁ, డాఁకరమున నేసె నుగ్రుఁ
డయి రణభూమిన్.

భార. ఆది 8 200.

సీ. మూఁకల విరియించి వీఁక నాచార్యాది
యోధుల నెల్లర నొక్కదెసకు, వెలిచి ...

భార. ద్రో. 2, 158,

కం. అఁకరముతోడ నప్పెను,మూఁకలపై కుటికి
కఠినముష్టినిహతులన్, మ్రాఁకుల శిలలను
భీముఁగు,ప్రోఁకలు గావించి రపుడు పాడవ
డక వడన్

భా. రా. యు. 534, భోజరా 4. 84

2. సమూహము.

చం. ... నిరవద్యకలారవామృతం, బులకలిమిం
బికాంగనలమూఁకకు మూకత సంఘటిం
చుచున్, చిలుకలకొల్కికంధర ఘుటింపఁగఁ
జెల్లదె కంధరాంకమున్ వసు. 2 71.

ఆ. కొన్ని పెంటియేనుఁగులుఁ దాను జోకయై,
మూఁక దప్పి దప్పి మోము లెండఁ, జల్లగాలి
జాడ మెల్లన యరిగి యా,సరసిదరని నింపు
బెరసి యంత.

వాల్మీ. 1 100, కవిజ. ర. 21
అం. భా. 2. 100.

మూఁకలుగట్టు = గుంపుగూడు

ద్వి అనశనవ్రతులుఁ బంచాగ్నిమధ్యగులు, మొద
లైనతాపసుల్ మూకలుగట్టి, సదయాత్ము
డగురామచంద్రునిఁ జేర

రం. రా అర. 148 పా 21 పం

మూఁకలుగొను = సమూహములుగా నుండు

వ. మూఁగ వేఁగిఁ మొదలుగఁ బెక్కు తెఱఁగుల
మ్రాఁకులు మూఁకలుగొని ..

పి శకుం 2 14

వ. వీరంబు బహుశరీరంబు లెత్తినచాడ్పున
మూఁకంగొని వేఁక నిడిమి నాఁకం గొనక
వీఁక నొక్కుఁకునం గరిపురాధీశ్వరుం
దాఁకి ... పి శకుం [illegible], 113

మూకవిప్పు. విశే. (మూఁక + విప్పు) చెదరఁ
గొట్టునది.

సీ .. మొనయు చింతాశ్రేణి మూఁకవిప్పు .

మనుచ 4 108.

మూఁకుడు వి శే (మూఁత + కుడుక.)

1 కుండమీఁద మూయుట కుపయోగించు
మృణ్మయపాత్రము, శరావము.

చం . పతి చెప్పిన సంతస మంది దాని
నొయ్యన దరిఁ జేరఁ బిల్చి పులియంబలి
యించుక వోసె మూఁకుటన్ ..

చెన్న. 2. 26

గీ వానిఁ దెలిరేకుమూఁకుటఁ గేసరాన్న,పుంజ
మపుడు బడిమిఁ ద్రిప్పి పోసె నొకతె .

చమ. 1 81

గీ చిఱుతవోయిన మూకుటిచెలువుఁ దాల్చి,
హత్తె నొకచో విశాఖ వింధ్యాద్రి
యందు .

కాశీ 1 186, అం. భా. 2. 248.

2 మూత.

గీ. దాది యటు పెట్టి పసుపాడఁ దలఁగి చనుడు,
బరణిమూఁకుట నెలకొన్న బన్నసరముఁ,గఱచి
కొనిపోయెఁ జిల్క ప్రగల్భవిటుఁడు, జాలి
కామానసముఁ గొనుపగిది నపుడు .

పాండు. 4 2[illegible]1

మూఁగ¹ = మూవ¹ విశే (సం. మూకః
త మూన్గై. క మూగ) మూఁగవాఁడు
మూగది

(ఇది సానుస్వార మని శబర నిరనుస్వారమని,
చి. ని)

సీ పెక్కుకాలపు మూఁగ కెక్కుడు వాక్ప్రౌఢి

వసు 3 134.

ఉ ఊరక మూఁగలో యనఁగ నుండి రగస్త్య
పులస్త్య గౌతముల్ ..

హరిశ్చ. 1. 180.

సీ. మూఁగ నా వెఱయు మూకుఁడు ...
ఆం. భా. 2 121, దశా 1. 10.

జ మూఁగదయ్యము.

మూఁగ² వి ఒకానొకచెట్టు

వ ... ఇప్ప కప్పురమద్ది గద్దగోరు గోరంట వెలమ యులిమిరి మూఁగ వేఁగిస మొదలుగఁ బెక్కుతెఱంగుల మ్రాఁకులు ...
పి. శకుం 2 14.

మూఁగ³ వి త (మూక్కాన్) 1 పక్షివిశేషము.

సీ, నామాలకేతఁడు నల్లాస కప్పెట కాకి యంబటిజోరిగాఁడు మూఁగ ..
హంస. 3. 12.

సీ. వంగపండును గోరువంక కప్పెట పొట్టిపిట్ట పావురము కన్నెంటి మూఁగ .
సుద. 3. 194.

2. దోమ (శ. ర).

ద్వి పుటియమూఁగలు బొడబొడమని మ్రోయ
ద్వి. హరిశ్చ పూ. 2060 పం

మూఁగ⁴ = మూవ వి 1. మువ్వ

ద్వి కనకఘంటలును మూఁగలును గజ్జెలును, దనరుమేఖల కటిస్థలి వలవడఁగ ..
(నవనాథ. 4 187, పొ 2 పం.

2 ఫలహారవిశేషము.

వ, .. చిమ్మిలుంటలు నటుకులు మూఁగలు లాజలుఁ బేలాలు ... ద్రాక్షలాది యైన ఫలహారంబులను . హంస. 1. 105.

మూఁగంబాఱు అ క్రి (మూఁగన్ + పాఱు, స్వార్థమున) మూఁగు.

శా ఏఁగాదే నడవం జతుర్ముఖునితో నింద్రాది దిక్పాలకుల్, మూఁగంబాఱి భవత్పదాబ్జములకున్ మ్రొక్కంగ తే కున్నచో, నాఁగన్ వచ్చియు నాఁగఁ జాలనిప్రతీహారన్ విడంబించుచున్. దాఁగన్ బోయి తలారివాని యెదుఁటన్ దాఁగఁగ నీ కేఁటికిన్.
ఉ హరి 4 92.

మూఁగఁబడు. అ. క్రి (మూఁగన్ + పడు స్వార్థమున) చుట్టుకొను

ఉ ... అయెలదేఁటిదాఁటు లో,నూనినడప్పి మూఁగఁబడి యున్నతచంచచ్చంచుకోటిచే నానెడుఁ జూడు మందగరుదంచలఝుంకృతు లుల్లసిల్లఁగన్
పాం 4, 5.

మూఁగఁతీట వి. (√మూఁగు) దట్టముగా పేలినతీఁట. (శ. ర)

మూఁగదయ్యము. వి. (మూఁగ¹ + దయ్యము) మూకపిశాచము

కం. గట్టిగను మూఁగదయ్యము, పట్టినదో కాక చెట్టో బలురాచట్టో, యిట్టులు మన మిందఱమును, జుట్టుం బిలువఁగ నొకింత చూడక యున్నే.
వాల్మీ 3. 118

మూఁగపోఁత వి. (√ మూఁగు) తుపసమేత ధాన్యము

గీ, .. తుపస, మేతధాన్యాభిధలు మూఁగపోఁతనంగ, మూన యనఁగాను ...
ఆం. భా. 2. 238.

మూఁగికొను. స. క్రి. (మూఁగు + కొను, స్వార్థమున) ముట్టుకొను, ఆవరించు.

కం. ఏఁగి పురద్వారము బిట్టాగి నిలిచి తమ్ముఁ జూడ నడవిదిరుగుడుల్, మూఁగికొన గగనమట్టిటు,గాఁగ లయాంబుదములీల గర్జించుటయున్
ఉ. రా 3. 269.

మూఁగు¹ స. క్రి ఆవరించు, చుట్టుకొను.

సీ. గోపాల నవపుష్పగుచ్ఛంబు మూఁగినపరిచారికాద్విరేఫములలోనఁ ..

గీ. గఱయఁ దొలుబామునోములు గఱపు ...
ఉ. హరి. 4. 137.

అ. క్రి. 1. కవియు, ముసరు.

ఉ ... ఒక్కతె కోయుగుత్తికిన్, మూఁగుచు ...
కళా. 3. 17.

2. గుంపుగూడు, సంఘీభవించు.

చం. మూఁకలో, మునుఁగఁగఁ జేసి యార్చె
దివి మూఁగిన వేల్పులు భీతినొందఁగన్ ...
హరి. ఉ. 1. 129.

3 అతిశయించు.

ఉ. మొత్తిరి సర్వదిక్పతులు మూఁగిన గర్వము
విచ్చి పాఱఁగా ... మొ. రా. సుం. 49.

మ. ..ఉగ్రకుఁడై కోర్కులు మూఁగె వస్తువులపైఁ
గన్గొనలం దంద్ర యెక్కుడుఁ దోఁచెం
గమనీయ దౌహృద పరితోషంబునం బొత్తి
కెన్, హరి ఉ 3 180.

కం. .. పురుషవర్గంబు జయ, శ్రీలోలత నేతెం
చుట, నేల యవిసి మూఁగినట్లు నెఱసె
బలంబుల్. భా. భీష్మ. 1 186.

4 వ్యాపించు

కం. హరియుం, గిరిని విశిఖంబు లేసిన, మొనపడె
గగనంబు మొయిలు మూఁగినమాడ్కిన్ ..
ఉ హరి 1, 147.

(మొనపడు ముద్రి, వ్రాతప్రతిపా)

జ. ముక్కుఁడమూఁక, మూఁకవిప్పు, మూఁగం
బాఱు, మూఁగఁబడు, మూఁగతీఁట,
మూఁగపోఁత, మూఁగికొను.

మూఁడవకంటివేల్పు. వి (మూఁడు + కన్ను
+ వేల్పు) శివుఁడు.

ఉ మూఁడవకంటివేల్పుఁ దనముందరఁ బెట్టుక
నిశ్చలస్థితిన్ .. కాశ. 4. 99.

మూఁడి వి. ముడ్డి, గుదము

గీ. వేఁడు తగవరి యొందును మూఁడి చొచ్చి,
వాత వెళ్లెడువాఁడె యెవ్వాఁడు నంచు ...
శశా. 2 79.

ద్వి. ఓడక తురులు బిట్టూడిసి రాఁ దిగిచి,
మూఁడివోఁ దాటించి మూతులు నులిమి,
యెగ్గులుఁ దప్పులు నెన్ని ...
ద్వి. హరిశ్చ. 1204 పం.

గీ. ముడ్డి మూఁడి యనఁగను బొలుచు
గుదము. ఆం భా 2 186.

మూఁడు = మూండు. స, బ (త. మూన్ఱు ·
క. మూఱు, మ. మూన్ను. తు. మూజి. దీనికి
ద్వితీయాది విభక్తులందు మూఁటిని, మూఁడి
టిని మూఁడింటిని మున్నగురూపము లగును)
రెండునొకటి

గీ. అనుదినంబును గొలువంగ నాత్మ మెచ్చి
మూఁడు నెలలకు వరదుఁడై వేఁడివెలుఁగు ..
మార్క. 7. 160

రగడ. మూఁడుమోముఁ బోటుముట్టుఁ బట్టెడు
శూర, వేఁడిమాపునఁ, దియ్యవిలుతుఁ
ద్రుంచినధీర !

(సంబోధనవిభక్తి)

త్రిపురాంతకోదాహరణము 20 పా.

ఉ. మూఁడుగుణంబులన్ వరుస మూర్తులు
మూఁడు ధరించి లోకముల్, మూఁడు
రచింపఁ బెంప లయముం బొరయింపఁగఁ
జాలుదేవుఁడ, న్వాఁడవు నీవకావె సుర
వర్గముఁ బ్రోవఁ బురందరుండవై, నాఁడవు
నీవ ధర్మజుఁడ వనం బితృవర్గము నేలువాఁ
డవున్. భా. రా యు. 6. 22.

కం. మూఁడుజగంబులలోపల, వాఁడిమగంటిమిఁ
గడంగి వడి వాలమునన్, వేఁడిమితో
మార్కొన నెవ్వాఁ, డోపును రామవిభుని
వాసవశౌర్యున్
భా రా. అర 239.

గీ. ఆయుపాయముల్ మూఁటికి ననువుగాని,
యట్టిపగతుని యెడ భేద మాచరింప,
వలయు ... భార. శాం. 2. 416.

సీ. ... తద్గణము త్రిగుణిత మైన, వాహిని యగు
దాని వడి మూఁట గుణియింపఁ బృతన
నాఁ బరఁగుఁ దత్పృతన మూఁట ...

ఆ గుణిత మైనఁ జము వగున్ ..
భార. ఆది 1 80, చిత్రభా. 7. 80.

మూఁడవతొలుపల్కు = సామవేదము.

సీ. తుహికించు మూఁడవతొలుపల్కుఁ రవలి కోవెల
కూఁతలకు నొక్కవింత నెఱప.
యయా. 2. 50.

మూఁడుజాలు = మూఁడు యామములు (చూ. జాలు.)

ఆ. తనిసి మూఁడుజాలతఱిఁ బ్రొద్దొకించుక,
ఒల్లఁబడిన నల్లనల్ల వెడలి ...
హరి. పూ. 6. 99.

మూఁడేమాటలు = సంగ్రహముగా నున్నది, లేక కొంచెమే యనుటను దెలుపును

కం. అన శుక మిట్లనుఁ గుతుకం,బునఁ గథ కొదవ
యని యెంత మూఁడే మాటల్,విని
పొమ్ము .. శు. 2. 207

మూఁడుకన్నులయయ్య వి. (మూఁడు + కన్నులు + అయ్య) శివుఁడు, ముక్కంటి

ఆ. మూఁడుకన్నులయ్య ముదముతో నిచ్చిన,
ప్రళయకాలఘోర భయదవహ్ని. చటులకీల
జాలసంయుక్త మైనట్టి,పాశుపతము. బూనె
ఫల్గునుండు ... గయో. 2. ఆ.

మూఁడుకన్నులవాఁడు. వి. (మూఁడు + కన్నులు + వాఁడు) శివుఁడు, త్రిలోచనుఁడు

వ. దుష్యంతుం డలంతులం బోవువాఁడు కాఁడు, వాఁడితూపులవేఁడిమిఁ జూపక మూఁడు,కన్నులవాఁడు వచ్చిన బిచ్చపడండు ..
పి. శకుం. 3. 31.

మూఁడుకన్నులవేల్పు. వి. (మూఁడు + కన్నులు + వేల్పు) శివుఁడు, త్రినేత్రుడు.

గీ. మూఁడు కన్నులవేల్పుతో మోహరించి,
నేఁడు దేహంబు లేక యున్నాఁడు
దాను ... నైష. 4. 23.

మూఁడుకా(గా)ళ్లముసలి. విశే. (మూఁడు + కాళ్లు + ముసలి) నడవ నోపిక లేనంతటి ముక్కాలిముసలి (చేతి నూతగ నుండు కఱ్ఱయే మూఁడవకాలు)

సీ. తల్లి మదేకపుత్త్రిక పెద్ద కన్నులు గాన
నిప్పుడు మూఁడుకాళ్లముసలి ..
నైష. 1. 109.

(కన్నులుగానదు వావిళ్ళప్రతిపా.)

మ. వరుసన్ మాతను మూఁడుగాళ్ళ ముసలిన్
వర్జించి తేజోధురం, ధరమిత్త్ర(ప్రియపుత్త్రి)
పుణ్యజనులన్ వర్జించి రత్నాకరం, స్ఫురదా
వాస మహాబలార్థవరవిస్ఫూర్తుల్ విసర్జించి.
చంద్రా. 6. 130.

మూఁడు². అ. క్రి. 1. (చేటుమొ) సంభవించు, కలుగు.

గీ. ఓజతాతన్వి శివయోగి యొకఁడు లేఁడు,
నేఁడు మొగసాల నిది యేమి మూఁడె
నొక్కొ! హం. 2. 89

ద్వి. ధనమును భార్యయుఁ దనయు లనంగఁ,
దనరిన యేషణత్రయమును మూఁడి, పదేక
బహుమోహవార్ధిలోఁ జిక్కి ..
ద్వి. శ. సా. 3. 116 పా. 18 పం.

కం. నాఁ డర్ధరాత్రి పూతన, పోఁడిమి చెడె
మొన్న బండ పొలిలఁగఁ బడియెన్, నేఁ
డిదె యీమద్దులకును, మూఁడెను నిష్కార
ణంబు మూలాగ్రముగన్. వి. పు. 7. 144.

(కీడు అని అధ్యాహారము)

గీ. అట్టిజెట్టికిఁ బోరఁ జా వెట్టితఁగి, వధ్యుఁ
డేటికి నూతన కంచితాస్త్రములకు దైవో
పహతిఁ జేటు మూఁడెనొక్కొ!
భార. కర్ణ. 1. 43.

కం. విదురుఁడుఁ దండ్రియుఁ దనకుం, బదివేల
విధములఁ జెప్పఁ బాటింపఁడు దుర్మదమునఁ
దగియెడుబుద్ధులు,పిదప మూఁడసమర్త్యుఁ డేల
విను నుచితోక్తుల్ ... భార. స్త్రీ. 2. 40.

ఉ. కోడలు మ్రొక్కినన్ మదిని గుందుచు
నక్కున నక్కుఁ జేర్చి ప్రీతినిన్, వేడుక నిచ్చె
నప్డు రఘువీరుఁడు రాముఁడు వార్ధి మేరగా,
నీడితకీర్తితోఁ బుడమి యేలెడు వంచ్ఛ

దలంచెఁ గైకచే, మూఁడఁగ నున్నదీని
మునుముట్ట భవజ్ఞనకుం డెఱుంగునే.
భా. రా. అయో. 91.

(ఇట ప్రాససాంకర్యము కన్పట్టుచున్నది.)

2. ముగియు.

ఉ. అంతటఁ గాళియాహివిభుఁడు ... సంతత
కాలకూట నిభ చండవిషోల్బణ ఫూత్కృతుల్
జగంబంతయు మూఁడఁజేయఁగ రయంబున
వచ్చె ... వి. పు. 7. 866.

జ మూఁడ్చు

మూఁడ్చు(డుచు) స. క్రి. (√మూఁడు².)
(చేటు మొ) కలిగించు. సంభవింపఁజేయు.

గీ. తాన యుత్పాతములు మూఁడ్చుఁ దరత
రంబ ... కాశీ. 6. 59.

మూఁత వి. √మూయు.) 1. మూయుట.

గీ. అటుల నడిగిన ప్రియభర్త యంబకముల,
మూఁత చాలించి యామించుముద్దుగుమ్మ,
సిగ్గు కడ్డంబుగాఁ బతిచేయి మఱిమి, కొనుచుఁ
నిలిచెను జిన్నెలు కొసరుచూప.
హంస. 2. 63.

2. మూయుటకు తగినమూఁకుడు లోనగునవి.
(శ. ర.)

3. అడ్డము, వ్యవధానము.

గీ. అడ్డి యడ్డము మూయి కప్పడ్డపాటు,
మఱుఁగు చాటోల మోలిమి మాటు
మూఁత, యనఁగ వ్యవధాన మౌ ...
ఆం. భా. 1. 79.

మూఁతపొడుపు. వి. (మూఁత + పొడుపు)
బాలక్రీడావిశేషము.

సీ. దాయాలు సొగటాలు దాఁగ్రాయి చదరంగ
ముసు జోడురాళ్లను మూఁతపొడుపు ...
హంస. 3. 146

మూఁతబల్ల. వి. (మూఁత + బల్ల) వాచూరు
పట్టె. (శ ర.)

మూఁపు. వి (త. మూరి. క. మ. తు. మురి)
భుజశిరస్సు

సీ. .. చండభానుని కధిష్ఠానమగుట, భారంబు
భరియింప బరువు పడ్డదివోలె మూఁపుమూఁ
పునను౦డి మొక్కలమున, ననిలంబు లేడును
నంచెలంచెలు గట్టి యాకాశవీథి నందంద
నడవ ...

గీ. నడచు రవితేరు ... కాశీ 1. 132.

సీ. ఉనుకు వేఁడ్కను గంధమును నాభిమండి మూఁపుల
దాఁక బంగారు పూఁతఁ బూసి ...
వైజ. 4. 67.

గీ. కొప్పుఁము మూ. పటంచన నొప్పు
నంసము ...
ఆం. భా 2 187. విక్ర. 8. 18.

మూఁపులు మూఁడగు = ఒడ లుప్పొంగు,
ఉత్సాహ మధిక మగు.

ఉ. ఆపురమర్దనుఁ డయిన నాతని నడ్డము దాఁకి
నిల్వఁగా, నోపఁడు మత్స్యయంత్రము
మహోద్ధతి నేసి స్వయంవరంబునన్,
ద్రౌపదిఁ గైకొనం జెనకు రాజకుమారులపా
టెఱుంగమే, మూఁపులు మూఁడగున్ రిపు
చమూపులఁ గన్నపుడే కిరీటికిన్.
విజ. వి. 3. 169.

ద్వి. మనమున నిటువంటి మనుమఁడు కలిగె. నని
సంతసించి మీయవ్వ తాతయును, బొదలుచు
వచ్చి మూఁపులు మూఁడు గాఁగ, నదె
పిల్చెదరు మాట లాడవే తండ్రి !
ద్వి. పరమ. 3. 153. పా.

కం. అని మూఁపులు మూఁడై లాలన రథకారు
నకు సంబళముఁ గంబళ మిచ్చి నిలిచి కుహూ
నార్తి గడల్కొన నప్పుడ నిలిచి పేరుకొని
పతి కనియెన్. వేం. పంచ. 3. 262.

మూఁపురము. వి. (త. మూపు. క. మ. తు.
మురి.) ఊఁపురము, కకుదము.

వ. మేయుతఱి వీఁ పెక్కి ఱేఁ చొక్కటి మూఁపురంబు గఱచి కఱచి యెఱచి పడ వైవన్ దోడియొక రెండుమూఁడు వెనుక ముందఱ వందంద కాళ్లఁ బెనంగుచు ..
మనుచ. 4. 37.

గీ దరుల తడివఁడు ఱొదువు మూఁపురము లంటు. ఝల్లుగంటల సాఁబోతు లల్లసిల్ల ...
అము 4. 156.

సీ మూఁపుర మంచన నూఁపుర మంచనఁ గకుదభిధాన మై క్రాలుచుండు ...
ఆం. భా. 2 262

మూకము సం. వి. అ. పుం. మత్స్యము, చేఁప

మూకాంబ. సం వి ఆ స్త్రీ దుర్గాదేవి యవతార భేదము.

మూకీభవించే. సం అ. క్రి మూకత్వము నొందు, మూఁగయై యుండు

వ. శరీరసహస్రంబు వెడనెడం బడిన వీర శంఖపణవ దుందుభికాంస్య కాహళాదులును సమానవ్యసనంబులయి మూకీభవించె నన నడఁగి యుండ .. హరి. ఉ 2 54

మూకుఁడు. సం. విశే. (అ ఆ అ) 1 మూఁగవాడు 2. దీనుఁడు, కనికరింపఁ దగినవాఁడు. చెడ్డస్థితిలో నున్నవాఁడు.

పుం. ఒకానొక రాక్షసుఁడు.

మూగురు = మూవ్వురు. న. ముగ్గురు. (మూఁడు ~~నకు మహన్మహత్త్వార్థక~~ రూపము.

మూగేలు. వి గంధమూషిక, ~~చుంచు~~ (శ. ర.).

మూచోచే, స. క్రి (మూర్కొను + చూచు, మూతి + చూచే. శ. ర.) మూర్కొను, ఆఘ్రాణించు.

కం. సీమ మొరు చూచినమూచూ, చినభోజ్యము నింద్యము ... భార. అను. 4. 109

మూట. వి. (త. మూటై. క. మూటె మ. మూడ.) సరకులు పోగుచేసి కట్టినముడియ.

సీ .. ద్రవిణంబుమూట వారలకు నిచ్చి ..
హర 1 20

సీ. వన్నెలగని చొకారపు మానికముల మూట ... నీలా. 2. 27.

జ. మూటకట్టు.

మూటకట్టు. వి. (మూట + కట్టు) మూటకట్టుట

సీ. శరభంబు నైనను సరభసంబునఁ గిట్టి మూట కట్టుగఁ గట్టు మొక్కలములు ...
విక్ర. 1 77.

(మూటకట్టుగన్ = మూటకట్టినట్లు గట్టిగా.)

కం వెఱవక నీగుడిలోపల, గుఱుకొని యాలావు పెట్టుకొని యుండెడిపా, దఱిజముదూతలు గుక్కలఁ, గఱపింతురు మూటకట్టు గట్టి మహేశా! శివ సా. 189.

మూటము = ముటము (శ ర.,

మూడమంచే వి హిమాని, దట్ట మగుమంచు. లోకమును మూఢముగా చేయుమంచు.

గీ అర్జునుఁడు గవియించిన యంపమూడ, మంచు దళముగఁ గప్పిన మార్గణాంశు, జాలముల వెస విరియించె శాంతనవప, తంగుఁ డుద్ద్యోతమాన ప్రతాపలీల.
భార. విరా. 5 169.

(అంపమూడుమంచు. భా. ల. వ్యా. పా)

కం. .. అంబర మెల్ల గప్పి వేసవిఁ, బరఁగుం బెనుమూడమంచు పౌరవముఖ్యా!
భార. మౌ. 4.

మూఢగర్భము సం. వి అ. పుం. నిరుద్ధగతిక మైన గర్భము.

శ్లో. సర్వావయవసంపూర్ణో, మనోబుద్ధ్యాది సంయుతః, విగుణాపానసం మూఢో,మూఢ గర్భోఽభిధీయతే ...
(సుశ్రుత వ్యాఖ్యానము.)

మూఢము సం. వి. అ. పుం. ఖ (సాంఖ్య) పంచభూతములు.

విణ. 1 మూర్ఛపడినది, సొమ్మసిల్లినది. 2 తెలివి లేనిది, మందబుద్ధి. 3. (జ్యోతి) సూర్యునకు సమీపించినది, అస్తమించినది (గ్రహము)

మూఢసత్త్వము. సం. విణ. (అ. ఆ. అ.) వెఱ్ఱి యెత్తినవాఁడు, మతి లేనివాఁడు

మూతము సం. విణ. (అ. ఆ. అ.) కట్టఁబడినది, బద్ధమైనది

మూతి. వి. (క. మూతి. త. మూంజి. మ. మూచ్చి)

1. పై పెదవియు క్రింది పెదవియును, మూతి వలెనుండు అగ్రభాగము.

సీ. ... అగు వా వాయి వో ర్మూతి నా
వక్త్రంబు ఆం. భా. ౬. 142

గీ. ప్రపపనందన పరభవదుఃఖమునకు, నుల్లమున
దుఃఖిల్లుచు నున్నసరసి, వేఁడికిట్టూర్పులో
యన వెడలెఁ గ్రొత్త తావి మూతులు విచ్చు
నెత్తమ్మిపిండు. భార. విరా. 2 2 6

గీ. . నవ్వునట్లల్ల విచ్చెఁ, గలయ మూతులు
కేతకీగగనతతులు ఆము. 4 84,

2. మీసమును గడ్డమును, శ్మశ్రువు.

కం. అలరుక్మి రుక్మిపసనుఁడు, తలయును మూతి
యును గొర్గి తను విడుచుటకున్, విల
పించుచు. భోజసుతా. 4. 145.

కం. తలయును మూతియు గొఱుగుట, తలఁ దఱు
గుటకంటెఁ దుచ్ఛతరము మహాత్మా.
భాగ. 10 పూ. 1770.

ఇ. మూతిముట్టు.

మూతిముట్టు స. క్రి. (మూతి + ముట్టు) 1. మూతితో ముట్టు, వాసనచూచు.

సీ. మొకరితుమ్మెద మూతిముట్ట నోడెడివేఁడి
నిశ్వాసపవనంబు నివ్వటిలఁగ.
శివరా. 2 107.

సీ. కోమలినిట్టూర్పుక్రొవ్వేఁడి నెత్తావి మొకరి
తేంట్లను మూతిముట్ట వెఱచె ..
నైష. 2. 108

2. తిను, భక్షించు.

గీ. మొకరతేఁటులు మూతిముట్టవు తేనియల్
శ్రీమధుశాసి కర్పించి దాని.
ఘటికా. 1. 74

సీ. ప్రాణ ఊర్ధ్వబు పర్ణాంబువులు గాని మూతి
ముట్టదు కందమూలఫలము.
పి. శకుం. 4 121

మూత్రకృచ్ఛ్రము సం. వి. అ. న. నీరుకట్టు, మూత్రము పడునపుడు నొప్పి గలుగు రోగవిశేషము

మూత్రగ్రంథి సం. వి. ఇ. పుం. మూత్రాశయము మీఁద గట్టిపడుట.

మూత్రపుటము సం. వి. అ. న. పొత్తికడుపు, వస్తి

మూత్రము సం. వి. అ. న. ప్రస్రావము, ఉచ్చ

మూత్రవర్ధకము సం. విణ. (అ. ఇకా. అ.) మూత్రవృద్ధి చేయునది

మూత్రశుక్రము. సం. వి. అ. న. మూత్రముతో శుక్రము పడిపోవునట్టి రోగము

మూత్రాశయము సం. వి. అ. పుం. వస్తి, పొత్తికడుపు, మూత్రస్థానము

మూత్రించు సం. అ. క్రి. మూత్రమువిడుచు, సిరువిడుచు

గీ. జనుఁడు కలు ద్రాగి అంకాణి నెఱచి
దినిరొ, నిలిచి మూత్రించెఁ బండాలలలనఁ
గూడె .. శివరా. 4 54.

మూదల విణ. (క. మూదలె. మూల + తలం) 1 ప్రమాణము, నిర్ణాయకము.

కం. వేదములకు నిఖిలస్మృతి, వాదములకు బహు
పురాణవర్గంబులకున్, వా దైనచోటులను

శా. మూదల ధర్మార్థకామమోక్షస్థితికిన్ ...
భార. విరా 1. 4

2. సంబంధించినది

ఆ. విశ్వరూపువలన నైశ్వర్యకర మైన, యిట్టి విద్యఁ దాల్చి యింద్రుఁ డపుడు, మూఁడు లోకములకు మూద లైనట్టిశ్రీ. ననుభవించి మించె నధికమహిమ భాగ. 6 913

చూ. మూదలించు, మూదలిక

మూదలించు. స. క్రి (√ మూదల. త మూదలి క మూదలిను.) 1 తాఁకు, స్పృశించు

ఉ. చూచె వనీవిభూతి యొక చోఁ జను సిద్ధుఁ కన్ను మూయను, న్నొచె మెఱుఁగు లెల్లెడల నిండఁ దళుక్కనఁ దోఁచి మాయమై, తోఁచె సఖీపకాశరుచిఁ దొయ్యలి యమ్ముని మూదలింపఁగా, మోచె పమీపవుం గదళి మోహనగర్భము మెచ్చ నచ్చెరల్
కళా 3 68

2. తాఁకు, కవియు.

వ. ఇట్లు దాఁకి మహాఘోరయుద్ధంబు సేయుచున్న త్రిశిరోసురేంద్రు నిజ్వాకునకేంద్రుఁడు గని కోపించి వాని కరచరణశిరంబులు లొఁ(త్ర)పెట్టఁ దెగ నేసి మేలువాడి జంభాసురేంద్రుం గిట్టి ముట్టి మూదలించిన నతనికవిగల కబ్బగింపక గూండ్రించి .
కు. సం 12 845

3 ఎచ్చరించు

ఉ. పాండునృపాగ్రనందనుఁడు భావనియుం గవలుం బలంబుమై, నొండొరు మూదలించు కొని యొక్కటఁ దాఁకినఁ దీవ్రవిస్ఫుర, త్కాండవిదారితాంగకులుఁగా నొనరించి ...
భార, కర్ణ. 2. 19.

4. స్మరింపఁజేయు.

ఉ ... మును సుయోధనుచందముఁ జూపి యప్పుడే, మంటి యుపేంద్ర నన్నని రణాగ్రమునన్ నిను మూదలించెదన్. .
భార ఉద్యో. 3. 56.

5 ఎత్తిపొడుచు, ముదలకించు

ఉ. పన్నినవాఁడ నింకఁ జెడి పాఱకుమీ యని మూదలించి చే,నున్ననిశాతబాణము మహోద్ధతిమై నరిఁ బోసి యేసినన్, గన్నులఁ నోరనెత్తు రొలుకంగ శతాంగముమీఁద ద్రాలె .. ఉ హరి. 3. 52.

ఉ. పాడియు సత్యముం గలుగుపాండవకోటికి నీవు దొల్లి యెప్పాడిమెయిన్ సభం గరము భంగ మొనర్చితి నాఁటియందఱుం, జూడఁగ నేఁడు తత్ఫలము చూపెద నీ కని మూదలించి మై, నాడఁగ నేసెఁ ..
భార భీష్మ 3. 112.

గీ నిన్నుఁ గన్నప్డ చక్రాగ్ని నీఱు సేయ, వచ్చు మూదలించుట కింత వలసెఁ జేయ ...
హరి. ఉ. 6 217

5 ఘట్టించు.

సీ కావున నయ బు .

గీ. కప్పకుండఁగ నే దేని తప్పుటొఱపు, మత్సరాహంకృతులను గామమునఁ గ్రోధ, మోహముం ప్రత్యవాయంబు మూదలించు, తప్పు లేకయ శిక్షింపఁ దగవు గాదు.
కాశీ. 5. 319.

మూదలిక. వి (√మూదల) తార్కాణము. (శ ర).

మూన^1. వి. 1. తుషసమేత ధాన్యము.

సీ. ... తుషసమేతధాన్యాభిధలు మూఁగపోతవంగ, మూన యనఁగాను ...
ఆం. భా. 2 288.

2. నాఁటెడు వరిమొక్క.

(వ్యవ.) ఈయేఁడు ఆచేనిలో ఒక్కమూన కూడ పెట్టలేదు.

మూనదిరుగు — నాఁటినవరిమొక్క వేళ్లుపాఱు.

నాఁటుకొను.

(వ్యాప ఈచే నప్పుడే మూన దిఁగినది

మూన² వి. వస్త్రగాలితము చేయఁగా రాలక నిలిచినది. (శ. ర.)

మూను. స. క్రి. వస్త్రగాలితము చేయు (శ. ర.).

మూన్నా(నా)ళ్లు. వి. బ. (మూఁడు + నాళ్లు) మూఁడు దినములు.

గీ. చెఱఁగు మాసిన మూన్నాళ్లు సిగ్గుతోడఁ, బతివి
లోకనమార్గంబుఁ బరిహరించి
కాశీ 2 72.

కం. శిరము దెగఁ గోసి నీపదసరసిజములఁ
మూన్ని నీప్రసాదంబున శంకర మూన్నా
ళ్లకుఁ గరుణాకర గోవిందుండు వడసె ..
శివ సా 403

గీ. అని వసిష్ఠుండు మఱియు నిట్లనియె నట్లు,
దానవునిఁ గూర్చుకొని రఘూద్వహుఁ
డతండు, దొలుత మూనాళ్ళు వార్థిఁ
బ్రార్థించి పిదప, నలవు గుందించి | మొక్కిన
నభయ మొసఁగె సమీర 8. 173.

సీ. వెసలలో మూనాళ్ల వెన్న లుండఁగ నాఁడు
కాఁచి డించిననెయ్యి గాఁగఁ బెట్టు
శుక. 2. 561.

మూన్నెలలు. వి. బ. (మూఁడు + నెలలు.) మూఁడునెలలు.

కం. వినుతగుణ హవిష్యాన్నంబున నొకనెల
మత్స్యమాంసమున రెండునెలల్, విను లేడి
మాంసమునఁ బిత,లొసఁగఁగ మూన్నెలలు
దృప్తిఁ బొందుదురు-గడున్.
మార్క. 3 199

కం. తెగ దివ్వుడు మూన్నెలలకుఁ దగ వడుగఁగ
రండు దీర్చెదను . జై భా 8. 209.

(ఈ క్రింది ప్రయోగమున మూన్నెల్లు అని కలదు సాధుత్వము చింత్యము.)

ఆ. మొదటిమాసమందుఁ బదనుగా బుద్బుద,
భాతి నుండు నాల్గుపక్షములకుఁ, బిండరూప
మగుచుఁ బెంపొంది మూన్నెల్ల, నవయవ
ములు పుట్టు ననఘచరిత
సానందో 4 58

మూయి వి. (√మూయు) కప్పు, మూఁత

గీ. అడ్డి యడ్డము మూయి కప్పడ్డపాము
మాటు మూఁతయనఁగ వ్యవధాన మౌ ..
ఆం భా 1 86.

మూయించు స. క్రి. (√మూయు) మూయఁ జేయు

కం. అసమంజు వెడల నడిచిన, వసుధేశ్వరుఁ
డజనాపవాదముఁ జెందెన్, దెస నెఱిఁగిన
పదములకా, మునగన లని కైక నోరు
మూయించెఁ బతిన్ చం రా. 4. 56

మూయు. స. క్రి. (త. మూడు మూయు క. ముచ్చు) కప్పు, అచ్ఛాదించు.

సీ. నునుబట్టతలలపైఁ గనకంపుఁ జెఱఁగులఁ
బట్టుఁజేరలు మూయఁ జుట్టినారు.
నైష 7 63

ఉ .. మటుమాయల నీలికాన నా,మూసిన
ముత్తెపై మెలఁగు ముద్దుఁగుమారునిమీఁద
నెట్టుగాఁ, జేసితి వింతమచ్చరము చెల్లునఁటే
మఱి యాఁడుదానికిన్ సారంగ. 3 53

కం. మఱి రైదువేలయేఁడులు,దెఱచినను మూయ
కినువిదెసఁ జూచుచు నేత్రాల నూర్ధ్వబా
హుఁడై మతిఁ,దలుమక శ్రుతి నొడివి
కొనుచుఁ దప మొనరించెన్ ..
ఉ రా. 2. 164.

(కనుమూయక = ఱెప్పవేయక.)

2 మూఁత పెట్టు.

గీ. ఇలఁ దెరవ మూయ మూఁకుడు గలదు
కాక, నోరు మూయఁగ మూఁకు డెందు లను
గలదె ... సారంగ. 2. 249

కం. అనఁ జెవులు మూసికొనుచుం,దవమదిలో
నలిగి కచుఁడు తలిరుఁబోఁడి, వినఁ దగని

పలుకు పలుకం, జనునే తలపోయ నిట్లు
చాలు నుడుగుమీ యయా. 3 154.

అ. క్రి. 1 ముకుళించు, మొగుడు

ద్వి. కలువలు మూయ నక్షత్రముల్ మాయ,
జలజముల్ వికసింప ... నెఱిఁ దూర్పు,
గొండపై నిలిచె నాదిత్యుఁ, డు ..
ద్వి. హరిశ్చ. పూ. 551, పం.

2 మూఁతపడు

కం. వినవయ్య కర్ణగర్వం, బని నాతఁ డభేద్యక
వచుఁ డగుటయు విలునే, ర్పును నతనిబాహు
విక్రమ, మును దలఁచిననాఁడు గన్ను
మూయదు నాకున్
భార. అర 1 270.

(కన్ను మూయదు = నిద్ర రాదని భా)

తలుపుమూయు = తలుపు దగ్గఱగా వేయు బంధించు

గీ. శాస్త్రపారక్రమానంతజాడ్యుఁ డైన, ధవుని
గని యుస్సు రంచును దలుపు మూసి, గుబ్బ
కవమీఁదిపయ్యెద కొంగు పఱచి, నేలఁ బవ
ళించు మగువ కన్నీరు దొరఁగ.
శుక. 3 483

జ. మూఁకుడు, మూఁత, మూఁతపొడువు, మూఁతబల్ల, మూయి, మూయించు, మూసికొను, మూసినముఱికి.

మూర. వి. (త. ముఃమ్, క. మొళ, మ. తు. ముఃమ్.) హస్తప్రమాణము, రెండుజేనలకొలఁది

వ. .. మూర కొక్కండును జేన కొక్కండు
నుగాఁ గుట్టినడొల్లుటుల్లారు లుల్లసిల్లఁ
బల్లించినపల్లంబులపై ఆము. 4 35

మ. ఇరువై నాలుగుమూళ్ల మేర యని గో సెక్కిం
పఁగా నేల .. కాశీ. 1. 53.

సీ. ... మూర నా హస్త మొప్పును ...
ఆం. భా 2. 141.

జ. మూరకోక, మూరకోల.

మూరకోక వి. (మూర + కోక) బాఁచేఁవు. (చి ని, శ ర)

మూరకోల (మూర + కోల) గజపుగోల వి. గజముబద్ద (శ ర మూరకొలతకోల చి ని.)

మూరటిల్లు అ. క్రి. మ్రోయు

సీ. రాజులు గొల్వ భద్రగజాధిరూఢుఁడై భేరి
మృదంగముల్ మూరటిల్లఁ ...
శ్రీరం. మా 10. 114.

(ప్రయోగాంతరము కనఁబడలేదు)

మూరి వి (√మూరు) 1. చిత్తవిభ్రమము, మోహము

చం. అనుపమదివ్యమూర్తి ... సుకుమారి తన్ను
విటవర్గము వల్గడ వచ్చి ప్రీతితోఁ, గనుఁ
గొని మూరిఁ జూడ నెడ గానక సూఱెలు
వాఱుచుండె మోహినియును బోలె నొక్క
శరదిందునిభానన నిల్చి ముంగిటన్.
కు సం. 8 124.

2 అతిశయము (చూ మూరిఁబోవు)

మూరిఁబుచ్చు. స. క్రి (√మూరిబోవు) 1. వర్ధిలఁజేయు.

సీ .. వెన్నుఁడు సొంపు రెట్టింపఁ గ్రమ్మఱఁ
బట్టి యొడఁదఁ ..

గీ దమక మినుమడిగాఁ గౌను దక్కఁ దొడిగి,
బిగువుఁ గౌఁగిటఁ గదియంగఁ దిగిచి తివుట,
మోవి గదియంగఁ గోర్కులు మూరిఁబుచ్చ,
కలిమి యాలిడచూడ్కులు గాచుఁగాత.
ద్వా 4 218.

2 సంతోషపెట్టు.

సీ మధురార్థదండకమంజరి మంజులబుధుల నిం
పుల మూరిఁబుచ్చదేని ...
కావ్యా 4. 44.

మూరిఁబోవు. అ. క్రి. (మూరి + పోవు.) 1. అతిశయించు.

గీ. లీల మూరిఁబో నచ్చరలేమపిండు, బలసి

యభివందనము సేయఁ బోలితె ...
భార శాం. 3. 337.

శా. దేవోత్తంసుఁడు భక్తవత్సలుఁడు చిత్తేశస్వభావుండు గౌరీవామాంగుఁడు శంకరుండు దయ మూరింబోవఁ గెంగేలుదన్, జావన్వచ్చినపుర్వుఁ బట్టి తగునీసద్భక్తికిన్ మెచ్చితిన్, నీ వేయర్థము నన్ను వేఁడెదవు దానిం జెప్పుమా నావుడున్.
కాశ. 2. 101, ఆము. 6 25.

2 వర్ధిల్లు.

ఉ. తొమ్మిదివెన్నిధానములు దూఁకొని యర్థవిభుం డనం బ్రశస్తమ్మగుపేర్మి నిందుధరుసఖ్యము గాంచినమేటి యొండుచో, టిమ్మెయి మెచ్చ కివ్వఁ డమహీధరుపాదము నాశ్రయించి సౌఖ్యమ్మున మూరిఁబోయెఁ బెఱయద్రుల కింతటిపేర్మి గల్గునే
హరి ఉ 6, 10

3. దృఢమగు.

గీ. తనయ బంధుకళత్ర మిత్రకులమీఁద, మూరిఁబోవఁగఁ బ్రాఁకినమోహలతను ...
పి శకుం 4. 86.

4 విజృంభించు

సీ వేలు యొకతె, విశ్వకర్మతనూజ విశదలావణ్యస, ముజ్జ్వలఁ జేకొని మూరిఁబోయి, ... త్రిదివభూమి వెల్వడియెను ...
హరి. ఉ. 4, 43.

4. సఫలముగు

మ. కడుభక్తిన్ మిముఁగొల్చి మీదయఁ ద్రిలోకఖ్యాతసత్పుత్రుఁ నేఁ, బడయం గోరఁగఁ గూఁతు రిప్పు డుదయింపం జాడియె యిప్పుడీ, పడఁతిం బుత్రునిఁ జేసి మీదగు కృపాప్రావీణ్యముం జెంపు నేఁ, గృప నాకోరిక మూరిఁబోవఁగఁ గృతార్థత్వంబు నొందింపరే.
మార్క. 7. 185.

6. సంతోషించు.

కం మదిలో నన్నుఁ దలంచుచు, బహిరీఫసూత్రహవ్యభాగ మనలునం, దొదవించితేనియును నభ్యుదయము నే నొందె మూరిఁబోవనె చెప్పమా
హరి పూ 3 45

గీ. గాడ్పు మురిపంబు నెందును గలిగె యెల్ల, వారి మనసులు వేడ్కల మూరిఁబోయె ..
హరి. పూ. 9. 68.

ఉ ఆరభసంబునప్డు కరినాదులచే ధల లేని బొందులం, జూరె కడంక లూరె నని చూపఱు మెచ్చుల మూరిఁబోయి రా, సూరెల మున్నె కన్నిడివసుంటన వామభుజా భుజాదులం, బీరము సూపి త్రెళ్లె నవి భీమ మహోత్కఖురాహతంబులై ...
కకు. 5 50.

7. సంకోచించు

సీ తొలిమ్రొక్కు చెలిచెవిఁ జిలికించుఁ జిలికించి మురిపెంపుసిగ్గున మూరిఁబోవు ...
కావ్యా. 3. 122.

8. నశించు, చెడు

ఆ. చదువు చట్టుపడియె శాస్త్రంబు మ వ్నయ్యె. బుద్ధి పురువుమేసెఁ బుణ్య మడఁగె, నీతి ముట్టుపడియె నిర్మలజ్ఞానంబు, ముట్టనుడిగె బోధ మూరిఁబోయె
భాగ. 6 135 6 240.

మూరు. అ. క్రి. (సం మూర్ఛ) అతిశయించు,

ఆ. ఇతనిఁ జూచి మీకు నెతమోహము గల, దంతకంటె మాకు నధిక మైన, మోహరసము మూరి మోచి యున్నది యూకు, మారుఁ డొక్కరూప మాకు మీకు .. వి పు 7. 100.

సీ ఊరువులు వేఁడి మూంగఁగ మలినకరగతాబ్జము చురచురలు దెల్ప, నంతంతకును హెచ్చు నతను, తాపస్ఫూర్తి ననిశంబు నెదఁ బర్వ నదరు దెల్ప
భోజసుతా 3 90

ఇ. మూరి, మూఁబుచ్చు, మూరిఁబోవు.

మూరుకొండ వి రూపగంధ, ఒక విధమగు ఓషధి (శ. ర.).

మూరుకొ(ర్కొ)ను. సం క్రి. ఆఘ్రాణించు, మూచూచు

గీ. కరి సెలంగి నీమీఁద బుష్కరము సాఁచి,
మూరుకొనియెడు డుగులమ్రోల నిల్చి,
ముద్దుగురియుచుఁ బలుమఱు మ్రొక్కు నిట్టి,
దాని నిన్నేల పాపుదు మానినీయ
భార అను. 4. 77.

ఆ కావరంబుతోడి కందర్ప విక్రియ, మోర మోర
మోపి మూరుకొనియె ... కాశీ 4. 271.

శా పూవుంబోణి విశాలలక్ష్మిఁ గనుచుం బుష్పంబు
మూర్కొఁచు వీ,ణావాద్యంబులు వించు ...
భీమ. 5 191.

కం. గజ మంటినట్లు యడఁచున్, భుజగము
మూర్కొనినయట్లు పొరిగొను ధరణీ, భుజుఁడు
వగినట్లు చంపుం, గుజనుఁడు మన్నించినట్లు కొనుఁ
బ్రాణంబుల్
వేం పంచ 3 78, యయా. 4 19.

జ మూచూచు.

మూరుతము. వి (సం, ముహూర్తః) శుభ కాలము

కం మూరుతము డాసె నిదిగో, వారులు కట్టుకొని
మేలిపని కగ్గొనఁగాఁ, గోర పజీ తెల్ల
నున్నా, రోరాయఁడ జాగు సేయుటొప్పునె
యిటులన్ . అచ్చ. రా. అయో. 47.
(మూరతము. ముద్రి. పా.)

గీ. . నీలకు, వెన్నునకును బెండ్లి వెన నొనర్ప,
వలయు నంచుఁ బూని వల నొప్ప మూరుత,
మొజ్జబాపనయ్య నొయ్య నడిగి ...
నీలా 3. 78.

మూర్ఖపండితుఁడు సం. వి. అ. పుం. చదివిన మూర్ఖుఁడు, చదివినవాఁడైనను దెలివిలేనివాఁడు.

మూర్ఖభ్రాతృకుఁడు. సం. విణ (అ. ఆ అ.) మూర్ఖుఁడు సోదరుఁడుగాఁ గలవాఁడు

మూర్ఖము. సం వి అ. పుం ఒకజాతి చిక్కుడు. (వృ. వి.).

మూర్ఖ(ఁడు) సం. విణ (అ ఆ. అ) అవివేకి.

గీ. ఏల యాశీవిషంబుల నెఱిఁగి యెఱిఁగి,
మూర్ఖవై యలిగించెదు ...
భార. సభా. 2. 204.

చం. అవినయబుద్ధివై హరికి నర్ఘ్యమయోగ్యమ
యంటి నీవు మూ,ర్ఖవు శిశుపాల యింకఁ బలు
కన్ వలసెన్ ... భార. సభా 2 24.

మూర్ఛ సం. వి. ఆ స్త్రీ. 1. మూర్ఛిల్లుట, సొమ్మసిల్లుట 2. ఆత్మనెఱుఁగమి ఆత్మవిషయకాజ్ఞానము 3. సంగీతమున సప్తసర్వముల యొక్క క్రమమైన యారోహణావరోహణములు. 4. పెరుగుట. అభివృద్ధి

మూర్ఛన సం. వి. అ. స్త్రీ. 1. సొమ్మసిల్లుట, మూర్ఛపడుట 2 అభివృద్ధి, పెరుగుట 3 గంధకముతోఁ బాదరసమును భస్మము చేయుట. 4. సంగీతమునందుఁ గ్రమముగా సప్తస్వరముల యొక్క యారోహణావరోహణములు.

మూర్ఛనము. సం. విణ. (అ ఈ అ) 1. మూర్ఛ గలిగించునది. మూర్ఛిల్లఁ జేయునది. (సాధనము)

. వృద్ధిపఱుచునది చేర్చునది, బలపఱచునది.

మూర్ఛపు(వు)చ్చు. మి స. క్రి. (√మూర్ఛ పోవు.) మూర్ఛనొందఁజేయు.

గీ. రామ! యాశక్తిఁ గొని కాదె రావణుండు,
మున్ను మనలక్ష్మణుని నొంచి మూర్ఛపుచ్చె.
ఉ రా 2. 285.

కం. .. నాఁసంబు పృథుతరవతు, న్యూస్యతంబు సేసి
విజయుఁడు, నీతనయుని మూర్ఛపుచ్చె నిష్ఠుర
వృత్తిన్ .. భార. భీష్మ. 3 343.

మూర్ఛాలుఁడు. సం విణ. (అ. ఆ అ.) సొమ్మసిల్లినవాఁడు, స్మృతితప్పినవాఁడు.

మూర్ఛితము సం విణ (అ. ఆ. అ) 1. మూర్ఛపడినది, సొమ్మసిల్లినది. స్మృతితప్పినది. 2, పెంపు

చేయఁబడినది హెచ్చింపఁబడినది. 3 ఉన్నతమైనది

మూర్ఛిల్లు(లు). సం. అ. క్రి. మూర్ఛపోవు, సొమ్మసిల్లు

స్రగ్ధర ... కవలు మూర్ఛాగతిం దాఁకినం జా,
కుండం బోకుండఁ గౌరవ్యులకు వశమె బి
ట్టులికి మూర్ఛిల్లకుండన్.
భార. ఉద్యో. 1. 323.

వ. అట్లు శ్రుతాయువు మూర్ఛిల్లిన ...
భార. భీష్మ. 2. 75.

చం. గతుఁకుఁ బాసె నశ్వములు గంధగజంబులు
మూర్ఛలెన్ రథ, ప్రతతులత్రోవ గట్టువడె ...
కేశవుఁడు .. శార్ఙ్గగుణంబు దీటినన్ ...
ఉ. రా. 2. 60.

మూర్తమాడు అ. క్రి. (శ. మూర్తమూను.) విశ్రమించు.

సీ. నాకు మీపాదార్చనము సేయ నడలింగ మూర్తి
చేకుఱె వచ్చి మూర్తమూడి ...
కాశ. 1. 35.

మూర్తము. సం. విణ. (అ. ఆ. అ.) 1 మూర్ఛిల్లినది, స్మృతితప్పినది, స్మారకములేనిది. 2. తెలివిలేనిది. 3. మూర్తీభవించునది. శరీరము దాల్చినది. 4 కఠినమైనది, గట్టిది. 5. (వేదాంత) పరిచ్ఛిన్న పరిమాణముగలది. (క్రియ గలదని తార్కికులు)

మూర్తి. సం. వి. ఇ. స్త్రీ 1. గొప్పతనము, మహత్త్వము.

చం. నునుసెలగోల సేకొని మనోహర యౌవన మేను
రాజుచూ, పును బ్రజచూడ్కులం దిగువఁ
బుష్కరపత్త్రనిభంబులైనలో, చనములు
మూర్తి దెల్పఁగ ససంభ్రమతం జనుదెంచె నల్లన
ల్లన వెడభీతి దోఁప జనులన్ వెగడయ్యెడు
దృష్టిఁ జూచుచున్ ... భార. విరా. 1. 276.

2 స్వరూపము 3. దేహము, శరీరము 4 ప్రతిమ విగ్రహము 5. కాఠిన్యము, గట్టితనము

మూర్తిపుఁడు సం. వి. అ. పుం. విగ్రహములఁ బూజించువాఁడు. దేవలకుఁడు పూజారి

మూర్తీభవించు సం. అ. క్రి. దేహముధరించు. ఆకృతిదాల్చు.

గీ. ... మూర్తీభవించు మంచు, నలువమును
వల్కుటయుఁ గారణములుగాఁగ ..
వరాహ. 6. 53.

మూర్ధకర్ణి సం. వి. ఈ. స్త్రీ ఛత్త్రము, గొడుగు.

మూర్ధజము సం. వి. అ. పుం. తలవెండ్రుక (గుఱ్ఱము సింహము మొదలగువాని) జూలు

మూర్ధన్యము. సం. విణ. (అ. ఆ. అ.) 1. తలనున్నది. 2. మూర్ధస్థానమునఁ బుట్టినది. (ఋ, ౠ, ట, డ, ఢ, ణ, ర, ష యను నక్షరములకు పేరు.) 3. ముఖ్యమైనది. శ్రేష్ఠమైనది.

మూర్ధపుష్పము. సం. వి. అ. పుం. శిరీష వృక్షముఁ దిరిసెనచెట్టు.

మూర్ధము సం. వి. న్. పు. 1 తల, శిరము. 2. అలికము, నొసలు 3 శిఖరము, ఎత్తయిన భాగము, శిరోభాగము 4 ముఖ్యమైనది. ప్రధానమైనది.

మూర్ధరసము. సం. వి. అ. పుం. భక్తఫేనము, వార్పుమీఁదిగంజి.

మూర్ధవేష్టనము. సం. వి. అ. న. తలపాఁగ.

మూర్ధాభిషిక్తము. సం. విణ. (అ. ఆ. అ.). అసాధారణమైనది (ఉదాహరణము)

మూర్ధాభిషిక్తుఁడు సం. విణ. (అ. ఆ. అ.). 1. పట్టాభిషేకము చేయఁబడినవాఁడు.

వి. అ. పుం. 1 పట్టాభిషేకము నొందినరాజు. 2. క్షత్త్రియుఁడు, రాచవాఁడు. 3 మంత్రి.

మూర్ధాభిషేకము. సం. వి. అ. పుం. పట్టాభిషేకము.

మూర్ధావసిక్తుఁడు సం. వి. అ. పుం

1 పట్టాభిషేకము నొందినరాజు. 2 బ్రాహ్మణునకు క్షత్రియస్త్రీయందుఁ బుట్టినవాఁడు

మూర్వ. సం. వి. ఆ స్త్రీ లతావిశేషము చాఁగ (వృ వి). (దీనినార వింటినారికిని, క్షత్రియుల మౌంజికిని ఉపయోగించును)

మూల[1] వి. కొప్పు.

సీ ముడువంగ నేర్తురు మూలఁ గమ్మనితావి,
గలుగుక్రొవ్విరులు లోఁ గందకుండ ..
మూల ... భీమ 1 94

ంగడ తళుకు బంగరువిరులు దాఁచినాఁడెసె
మూల,నళు కేళి తాల రుద్రాక్షతరువుల
ఉ. రా 6 61.

సీ. ముడువంగ నేర్తురు మూల దాపటికి రాఁ
జికురబంధము లీఁగ జీరువాఱ ...
కాశీ 3 109.

సీ .. కబరికిఁ దురుము. కొప్పు క్రొవ్వెద మూల
నా నొప్పుఁ బేళ్లు.
ఆం భా. 2 145., కవిక 3 109

మూల[2]. వి. (త. మూలై. క మూలె. మ. మూల).

1 విదిక్కు, దిఙ్మధ్యము.

సీ .. తొలుదాలువు నొక్కమూల కనిచి .
సీలా. 1. 42

కం. ఉఱు ముఱిమి మూలగాడ్పులు, చఱచి విసరఁ
జొచ్చె ... హర 2 17.

2. కోణము.

గీ అచటఁ దిగమూల లేర్పడ నరుఁగు నిలిపి ..
అచ్చ. బా. యు. 3 22

(త్రిగమూలలు = మూఁడు కోణములు.)

గీ మూల యన రోళ యనఁ గోణ మొప్పు .
ఆం. భా 1 71.

గీ తనగృహంబున గూఁటిలోఁ దలుపుమూలఁ,
ఓడుతతో నాయకుఁడు దాఁచి పెట్టివట్టి, మాఱ
అర్పించి వానితోఁ గూడి మెలఁగె ..
శుక. 3. 131.

(తలుపుమూల = తలుపునొద్ద కోణము)

3 గొంది, చాటైన ప్రదేశము.

సీ నవఁబోడి మునుఁగొప్పునకు దీటు గాక నిచ్చ
లును జీకటులు మూలలను డాఁగె ...
నీలా 2 20.

వ . ఏపట్టున నిలువం జాలక మూలమూల
కరుగు మకర కర్కటకాది జంతుసంతానంబుల
కగుబడతానల సంతాపంబునకుఁ గొంత
చింతించుచు .. దశా. 1 261.

గీ. కడిఁది నిట్టూర్పుగాడ్పుల గ్రహగణంబు,
లొక్కమూలకుఁ జిక్క నత్యుగ్రదృష్టి,నిగు
డుచో సెల్లి నిగుడులై తొగయును . .
దశా 3. 171.

సీ మునుఁ గేసికొని మూలమూల డాఁగినదిశాధి
పుల కిప్పుడు బయల్ దేఱఁ గలిగె .
ఉ. రా. 1 105.

4. చోటు, ప్రదేశము

సీ. ఒకమూల మకరాలయ (
చారవిందముల్ వేడ్కఁగొనుచు ...
కృష్ణ. 4. 49.

5. లోకము.

సీ. తన కన్యములు లేక తనరారి ముమ్మూలల
విభుఁ డయ్యుఁ గ్రేపుల వెదకువాని ...
భాగ. 10 పూ 544.

మూల సం. వి. అ. స్త్రీ శతమూలి, చల్లగడ్డ, ఓషధి విశేషము,

మూలఁద్రోచు = నిరసించు, పరిత్యజించు

గీ అతనిఁ దనసొమ్ముఁ జేసిము న్నాఁగి యున్న,
మోహముఖులైన నజ్ఞాతుల మూలఁ ద్రోచి,
సంహృతాసురులైన నిర్జరులకరణి, మది వివే
కాదివర్గ మభ్యుదయ మొందె
పాండు. 4 208.

మూలఁబడవైచుట = నిష్ప్రయోజనముగ నుంచుట.

సీ. రతిరాజు శాణసంతతి మూలఁ బడవైచి,
చాపంపు గడపటఁ జప్పఁ జేసె
చిత్రభా. 3. 103.

మూలఁబడు = 1 అడఁగు, అస్తమించు

గీ. పరఁగఁ గలకొద్ది మరలకుఁ బంచి యొసఁగఁ
జాలువృత్రారి యనురాజు మూలఁబడిన,
బలిత మయ్యె విరోచనప్రభవతేజ, మమర
గాఢతమస్స్ఫూర్తి నపనయించి ...
దశా 5 27.

(పై రెండర్థములకు నిదియే యుదాహరణము)

2. చెడు, నశించు.

ఉ. ... క్రమ్మఱి యిల్లు సొచ్చి పేరక్కునఁ
జేర్చి వార్త గలదా యన దూతిక యేడ
వార్త నా ముక్కుకు వచ్చె నీచెలిమి మూలఁ
బడన్ విడు మిల్లు సేరెదన్.
వేం. పంచ 1. 262

మూలకము. సం. వి. అ. పుం న. ముల్లంగి (వృ వి) పుం. ఒకదినుసు విషము .

మూలకర్మము. సం. వి. న్. న కార్మణము, ఓషధ్యాదులచేత చేసెడి యుచ్చాటనాదిక్రియ.

మూలకారిక సం. వి. అ. స్త్రీ. పొయ్యి, ఛుల్లి

మూలకుఁజొనుపు = అప్రయోజక మగునట్లు చేయు, పనికిమాలిన వానిఁగాఁ జేయు

వ. ... ప్రబలతమస్ఫార దురహంకార వీర
భట కృపాణికా చాకచక్యంబులు రాత్రిం
చరకరాళ కరవాలకాళిమంబులు మూలకుం
జొనుప ...
వసు. 6. 9.

మూలకృచ్ఛ్రము సం. వి. అ. పుం. న. తపో విశేషము (దీనియందు దుంపలుమాత్రము తిని బ్రదుకుదురు.)

మూలకొత్తడ(ళ)ము. వి (మూల¹ + కొత్తడము.) బురుజు,

గీ. మూలకొత్తళములు చెల్లు బురుజు లనఁగ ...
ఆం. భా. 3. 18.

మూలకొత్తు = పరాభవించు

సీ. క్రమజలాభివ్యక్తసహజసాంకవముదా మోదఁబు
చిలుకల మూలకొత్త ....
వసు. 3, 132.

మూలగ = మూలుగు². వి (త. మూళై. మ. మూల.) మజ్జ.

ఉ. ... డేగ వడిం జని గిట్ట పట్టి మేన్
చించిన, గాలిమూలగయుఁ జెక్కుముఁ
జక్కెర నద్ది యిచ్చి యే, తెంచె నొకండు
దా లవిటి దీటుచు లావులు గూడ దువ్వు
చున్
చంద్రా. 2. 105

(చి. ని, శ ర. పా మూలుగ. ముద్రి. వ్రాఁత. ప్రతి. పా)

మూలజము. సం. వి. అ న. అల్లము (వృ వి).

మూలటిక్క మి. వి. (మూలము + టిక్క). ప్రధానస్థానము.

గీ. చంద్రబింబాస్యకుచశైల జన్మభూమి, గాన
రారూపుఁబోలె నక్కడిఁ దిచలికి, నించుకం
తయుఁ గంపింప దివముకొనుచు, ముజ్జగం
బులు పచరింప మూలటిక్క.
పాండు, 4. 6.

(మూలెటిక్క, ముద్రి. ప్రతి. పా.)

మూలత్రికోణము. సం. వి. అ. న. సూర్యాది గ్రహముల గృహరూపరాశి విశేషము.

శ్లో. సింహో వృషశ్చ మేషశ్చ కన్యా ధన్వీ
ధటో ఘటః. అర్కాదీనాం త్రికోణాని
మూలాని రాశయః క్రమాత్

మూలదుంప. మి. వి. (మూలము + దుంప) మూలకందము, ప్రధానకారణము.

గీ గంగ మనుజులపాలింటికల్పవల్లి, సన్నిధి

గన్న పెన్నిధి జహ్నుకన్య, యమరనది భవ
రోగ దివ్యౌషధంబు, ముక్తిలతకు భాగీరథి
మూలదుంప . . జహ్నవి. 1. 35

సీ. బలువిడిఁ దమ్ముల నలరించురసికుఁడు,
మూఁడు మూర్తులకును మూలదుంప ...
సీతా. 2. 127 ,భీమ 5 157.

మూలదేవుఁడు. సం. వి. అ పుం కంసుఁడు (త్రి ని)

మూలపాల్పఱచు = మూలపాఱవైచు. నిండుగ విడిచిపెట్టు.

మ అఱరుందూపుల మూలపాల్పఱచి సొం
పొనిచ్చుచాపంబునం, దలపెంపెల్లఁ దృణీ
కరించి మకరాంకం బవ్వలం ద్రోచి
యచ్చల మేపారఁగఁ జిన్నిబాకులచేఁ
జప్పట్లు వెట్టింతు ... కవిక. 3 109.

జ మూలకొత్తడము, మూలమట్టము, మూలవసము.

మూలప్రకృతి సం. వి. ఇ స్త్రీ. 1 ప్రకృతి, మాయ (సాంఖ్యమతమున). 2. ప్రధానము.

మూలఫల సం. వి. ఆ స్త్రీ. కొమ్మన గొలిమిడి (వ్య వి). (శ ర.).

మూలఫలదము. సం వి. అ పుం. పనస (వ్య. వి.).

మూలబంధము. సం. వి. అ పుం. పునాది. (శ ర.)

మూలబర్హణము. సం. వి. అ. న. ఉన్మూలించుట, పెకలించుట.

మూలబలము. సం. వి. అ. న. ప్రధానసేన. (మన్మథవర్ణనము)

సీ. అబలలు సోపిన నాకాశమునఁ బాఱునళి
శుకములు మూలబలము గాఁగ ...
కు. సం 4. 431.

మూలభద్రుఁడు. సం. వి. అ పుం. కంసుఁడు (త్రి ని).

మూలభృత్యుఁడు. సం. వి. అ. పుం. వృద్ధభటుఁడు, వంశపరంపరగా వచ్చుభటుఁడు.

మూలమట్టము. వి. (మూల¹+మట్టము.) గోడ మూల మొదలగువానిని సమకోణములుగాఁ జేయుట కుపయోగించు శిల్పసాధనము (శ. ర.).

మూలము. సం. వి అ. న. పుం.

1 వేరు. (వృక్షాది) మూలము. 2. మొదలు (అంగుష్ఠమూలము మొ) 3. ఆధారము. మఱొకదానితో నతికికొనెడిచోటు.

ఉదా . బాహుమూలము, పాదమూలము, ఊరుమూలము, కర్ణమూలము మొ.

4 ప్రారంభము, ఆది. 5 మూలాధారము; పునాది; మొదటికారణము 6. మట్టు, అడుగు, క్రింది భాగము. 7. మూలగ్రంథము (వ్యాఖ్యానము కానిది) 8. పొరుగు, ఇరు ప్రక్కలు, మూలధనము, పెట్టుబడిసొమ్ము, మొదటి 9. సొమ్ము, 10. (గణిత) వర్గమూలము, పదము. 11. ఒక రాజుయొక్క స్వీయదేశము (సొంతనాడు).12. చెట్ల గుంపు, చిట్టడవి, తుప్పడవి. 13. పిప్పలీమూలము. 14. ఒకవిధ మయిన యంగుళీసన్నివేశము, వ్రేళ్ళనొకమాదిరిగా నుంచుట, (అభినయహస్తము). 15. రాజధాని, ముఖ్యపట్టణము, 16. నికుంజము, పొదరిల్లు. 17.పిప్పలి, పుష్కరము, శూరణము మొదలగు చెట్లమూలము. 18. మూల యనునక్షత్రము. (ఈయర్థమున నిది దర్భాది.)

వ. ... దక్షిణవామలోచనంబుల ధనిష్ఠామూల
లును ... భాగ. 5. 2. 87.

వ నిమిత్తము, కారణము.

కం. నరవరనుత నీ కిదు,ర్మరణమునకుఁ బూన నేల
మదిలోపల నే,పరభేదము గల దది యె,వ్వరి
మూలము చెప్పు మనిన వాఁ డవనతుఁడై ..
ద్వా. 3. 117.

మూలముట్టుగన్ ఆమూలము, ఆరంభము మొదలు

కొని.

గీ మూలమట్టుగఁ దెల్పె నమ్మునివరుండు, ప్రాప్తి
తుండయి నాకు నప్పురమవిద్య ..
మనుచ. 3. 189

కం. అనవుఁడుఁ బసివడి వెదకం, బన వలసినసొమ్ము
డావ చనుదెంచినచో, త్పున విన నట్టె నితని
ముఖముఖవనికాన్కేంబు మూలమట్టుగ నను
చున్ .. భోజ 3 242.

సీ అది యనన్ద గీ. మూల మని దాని
నిప్పుడు మూలముట్టుగాఁగఁ జెఱిచెద నంచు
నాగ్రహముచేయు ... ప్రబోధ 5. 51

మూలజా(రా). మి వి. (మూలము + జాయి) వజ్రము.

సీ ఆ మూల నునుమూలజామొత్తముఁ జలులా
మూలముగఁ దీవతంటి నలయు .
వసు. 2. 57.

సీ. మూలజాశాకంబములు పెక్కు జత సేసి
జాళువాప్రతిమలచా లమర్చి ....
చంద్రా. 2. 86., ఉ. రా. 2. 292.

సీ. పొలుచును వజ్రంబు మూలరా అన, మగరా
లవంగను,గురుజా లనంగ ....
అం భా. 2. 278.

మూలతేఁడు. వి (మూల^2 + తేఁడు) నిర్ఋతి, కోణపుఁడు

సీ. వాలు మోచుకయుండు మూలతేఁడు ....
అచ్చ రా సు. 41

మూలవసము. వి. (మూల^1 + వసము.) పట్టములోని కమ్మకము నిమిత్తము వచ్చు సరకులపైఁ బుచ్చుకొను సుంకము ...
కొండవీటిశా. శ 1142

మూలవ్రతి. సం. విశే. (స్. సీ. స్) దుంపలు మాత్రమే తిని బ్రదికెడివాఁడు.

మూలాధారము సం వి. అ. పుం.) (యోగ.) గుహ్యలింగస్థానములకు మధ్య నుండు మూలాధార చక్రము

మూలాహ్వము. సం వి. అ. న. ముల్లంగి, మూలకము (వృ వి)

మూలి సం. వి. ఈ స్త్రీ. ఇల్లి న్. పుం. చెట్టు వృక్షము.

మూలిక. సం. వి. అ స్త్రీ. వేఱు, దుంప

మూలుగ. వి. వృక్షవిశేషము

సి నారువ సుఁబొన్న వారిజమును బొన్న నెల్లి
మూలుగ బిల్లు నెమిలియడుగు .
హంస 4. 11.

మూలుగు^{1}(ల్గు) అ క్రి (త. ముణంగు. కం. ములుగు.) 1. ధనదేవత మొ. వ్యర్థముగానున్న నన్ను పరిగ్రహింపుఁడని సూచించుచు కూయు

ఉ. వాలినవేడుకన్ బహుసువర్ణముఖంబున ము
న్మరుత్తభూ. పాలునిచే మహీసురు లపారసు
దక్షిణ లంది తెప్పలం, దేలి యథేచ్ఛఁ గొం
చరుగ నిల్చినవిత్తము వెక్కసంబుగా, మూలుగు
చున్న దిప్పుడు సముద్రితమై తుహినాద్రి చేరు
వన్ . జై భా. 1 66.

ఉ. పాళము మీఱు పెద్ద పెదపాళములై బలితం
పుఁగాఁగులన్, మూలుగు చున్న ప్రాఁబసిఁడి
ముంచి ధనార్థుల కిచ్చు .... పాండు. 4. 211.

2. (బాధచే) ఒకవిధముగా రోదన ధ్వనిచేయు.

కం. తలనొప్పి కడుపుకుట్టుం, బలుగుఱుపుం గాళ్ళ
తీపు పాటించుచు వచ్చెలి మూల్గు శాన్పుమీఁదం
జెలువుఁడు దత్తచ్చికిత్స సేయ న్నగుచున్ ...
శుక. 2. 205,

ద్వి బాలిక పువ్వులపానుపు విడిచి, మూలను బవళించి
మూల్గుచు నుండె ...
ద్వి. శ. సా. 1 35 పా. 11 పం.

వి అట్టిధ్వని.

(వ్యవ.) వాని మూలుగుచేత నాకు నిద్రపట్టలేదు.

మూలుగు(ల్గు) = మూలగ. వి. ఎముకలమధ్య

నుండు మాంససారము, మజ్జ

సీ. మూల్గులెముకలతోడ ముదుక గా కుడఁగఁ
జాఁదు సేసినవల్ల జారుఁ గాంచి ..
హరి 2 121

సీ. .. మూలుగు నా మజ్జ పొలుచు ..
ఆం భా 2. 188

మూలేరము సం. వి. అ. పుం. జటామాంసి (వృ. వి.)

మూలేరుఁడు. సం. వి. అ. పుం. రాజు, ప్రభువు

మూల్యము సం. వి. అ. న. 1 వెల, క్రయము, విలువ 2 లబ్ధి, లాభము 3. మూలధనము, మొదటిసొమ్ము, పెట్టుఁబడిసొమ్ము

మూవ¹ = మూఁగ¹

గీ. కణఁగి వడ్లను జెరుఁగును గలుపుకొంగి,
నకటవికటంబు లగుప్రశ్న లడిగె నదియు,
మూవలమువోలె దీనుచేఁ జావ నేల, యూడు
జోడుగఁ జెప్పెద నెఱిఁగినంత ..
వాసిష్ఠ 3 182.

మూవ² = మువ్వ.

ద్వి. మూవలగంటల మ్రోఁతకు వెఱచి, దేవి
యున్నసగంబు ధృతిఁ దన్నుఁ గలయ ...
బస. పు 3 604 పం

మూవు = మూఁగు అ. క్రి. ముసరు.

గీ. తమముఖంబులు దళితాంబుజములు సావి,
మూవుతేఁటులఁ గని .
కు సం 8 286

చం. అలు లోపడఁగూడు ... సుగంధము మీఱుఁ
బువ్వుఁగుత్తులపయి మూవు, బుప్పొళులఁ
ద్రావు కు సం. 4. 461

మూవురు = మూఁగురు స. ముగ్గురు (మూఁడు నకు మహన్మహత్వార్థక రూపము.)

కం. ఆవిప్రు లేడ్వు రైనను, నేవురు మువ్వురును
నైన నిమ్మహిలోనన్, భావితసభ యగుఁ
గావున. మూవు రవశ్యంబు వలయు ముఖ్యులు
సభకున్ విజ్ఞా వ్యవ 3.

కం. ఈవిధమున గర్భిణు లగు, మూవురలో రాజ
సతులు మునుమును సుతులన్. కైవాత్ములఁ
గని రిద్దఱు ఉ హరి 4 10.

మూష సం. వి. ఆ. స్త్రీ 1 మూస 2 గాలి రంధ్రము, గవాక్షము

మూషకపర్ణి సం. వి. ఈ. స్త్రీ ఎలుకజీడి (వృ. వి.)

మూషకము సం. వి. అ. పుం. ఎలుక

మూషకవాహనుఁడు సం. వి. అ. పుం. ఎలుక వాహనముగాఁ గలవాఁడు, గణేశుఁడు, విఘ్నేశ్వరుఁడు

మూషకారాతి. సం. వి. ఇ. పుం. పిల్లి, మార్జాలము

మూషకుఁడు సం. విణ. (అ. షికా అ.) దొంగతనము చేయువాఁడు.

మూషణము. సం. వి. అ. న. దొంగిలించుట. చౌర్యము

మూషము సం. వి. అ. పుం. 1 ఎలుక; చుంచెలుక 2. గుండ్రనికిటికి, గాలిరంధ్రము. 3. మూస.

మూషికము. సం. వి. అ. పుం. 1. ఎలుక. 2. ఎలుకచెవిచెట్టు. 3 ఒకానొక దేశము.

మూషికరథుఁడు సం. వి. అ. పుం. మూషిక వాహనుఁడు, గణేశుఁడు

మూషికారాతి. సం. వి. ఇ. పుం. మార్జాలము, పిల్లి

మూషితము. సం. విణ. (అ. ఆ. అ.) దొంగిలింపఁబడినది.

మూస. వి. బంగారు లోనగువానిని గరఁగెడి పాత్రవిశేషము.

చం. ధమనియు శ్రావణంబు మొలత్రాసును
బట్టెడ నీరుకాఱు శాణము పటకారు మూస
బలునాణె రీకులమచ్చు లాదిగా, నమరఁగ
భద్రకారక సమాహ్వయుఁ డైదొం డొకఁ

ఘుము వచ్చునెన్. హంస. 2 181

మూసిక వి (సం. మూషికా.) నాయుక్రోవి.

గీ. ..శాలి,బొట్టు క్రమూసికతోఁ గూర్చ
పొసఁగ నలుతఁ, ద్రాడు గట్టక ...
నీలా 1. 103

మూసికొను స. క్రి. (√మూయు) చుట్టుకొను

ఉ. .. పెఱవట్టుల వీయ లుదగ్రవృత్తిమై
మూసికొనంగ వత్తు ..
భార. విరా. 5. 250.

మూసికముసికి. విశే. (√మూయు) అప్రయోజకుఁడు.

సీ మూసినముఱికి నిర్భాహి స్వామిద్రోహి
దుష్టురోఁతమారి కోసకారి ...
హంస. 5. 113.

మృ

మృగగామిని. సం వి. ఈ. స్త్రీ వాయువిడంగము (వృ. వి) (రా. వి).

మృగజీవనుఁడు. సం. విశే. (అ ఆ. అ) వేఁటకాఁడు, బోయవాఁడు.

మృగణ సం వి ఆ. స్త్రీ. వెదకుట పరిశీలించుట.

మృగతృషము. (తృట్టు) ష్ స్త్రీ. ఎండమావులు, మరీచిక.

మృగతృష్ణ సం. వి ఆ. స్త్రీ. మరీచిక, ఎండమావులు

మృగదంశకము. సం. వి. అ. పుం. శునకము, కుక్క.

మృగదంశము. సం. వి. అ. పుం. శునకము, కుక్క.

మృగదృశ + (దృక్కు). సం. వి శ. స్త్రీ. మృగాక్షి, లేడిచూపులుగల స్త్రీ

మృగధరుఁడు. సం. వి. అ. పుం. చంద్రుఁడు.

మృగధూర్తము. సం. వి. అ పుం నక్క

మృగనయన. సం. వి ఆ. స్త్రీ. మృగాక్షి, లేడికన్నులుగల స్త్రీ

మృగనాభి. సం. వి. ఇ. స్త్రీ. కస్తూరి.

మృగనాభిజ సం. వి. ఆ. స్త్రీ. కస్తూరి.

మృగపతి సం. వి. ఇ. పుం. సింహము.

మృగపాలిక. సం. వి. ఆ. స్త్రీ. కస్తూరిమృగము.

మృగపిప్లువు సం. వి. ఉ పుం చంద్రుఁడు, మృగలాంఛనుఁడు. (శ్రీ. వి)

మృగప్రియము. సం. వి. అ న కొండలమీఁదఁ బెరుగు గడ్డి.

మృగబంధిని సం. వి ఈ స్త్రీ జంతువులను బట్టుకొనెడి వల

మృగభక్ష. సం. వి. ఆ. స్త్రీ. జటామాంసి (వృ.వి).

మృగమదము. సం. వి అ పుం. కస్తూరి.

మృగమదవాస. సం వి ఆ. స్త్రీ. కస్తూరిమల్లిక, ఒకజాతి యడవిమల్లె.

మృగము. సం వి అ. పుం 1 (అ)చతుష్పాజ్జంతువు, నాలుగుకాళ్ల జంతువు 2. లేడి. 3 వేఁటాడఁ దగినజంతువు. 4. కస్తూరి. 5 అన్వేషణము, వెదకుట. 6 విమర్శనము, పరిశోధించుట 7. అడుగుట, వేఁడుట. 8 ఒకజాతి యేనుఁగు. 9 పురుషులలో నొకజాతి. 10. మృగశీర్ష నక్షత్రము 11. శాకద్వీపమున నొక దేశభాగము

మృగయ. సం. వి. ఆ స్త్రీ. వేఁట

మృగయువు. సం వి. ఉ. పుం 1. నక్క, జంబుకము 2. బ్రహ్మ, 3. బోయ, వేఁటకాఁడు,

మృగరాజము సం. వి. అ. పుం. 1 సింహము, 2 సింహరాశి 3. పెద్దపులి.

మృగరిపువు సం. వి. ఉ. పుం. సింహము.

శ్లో॥ తులాల్యర్థాః కథితా హరిర్మృగపతిః పంచా
ననః కేసరీ. హర్యక్షో నఖరాయుధో మృగ
రిపుః సింహశ్చ కంఠీరవః ..
హలా ని 2 59.

మృగరోమజము. సం. వి. అ. న. ఉన్నిబట్ట, రాంకవము.

మృగరోమము సం. వి. అ. న. ఉన్ని

మృగలక్ష్మజుఁడు. సం. వి. అ. పుం. బుధుఁడు, గ్రహములలో నొకఁడు

మృగలాంఛనుఁడు సం. వి. అ. పుం. చంద్రుడు

మృగలోచన. సం. వి. ఆ. స్త్రీ. లేడికన్నులవంటి కన్నులు గల స్త్రీ.

మృగవధాజీవుఁడు సం. వి. అ. పుం. వేఁటకాఁడు

మృగవల్లభము. సం. వి. అ. న. కుందురుతృణము, కుందురు (వ్య. వి.).

మృగవాహనుఁడు. సం. వి. అ. పుం. జింకరౌతు, వాయువు

మృగవ్యము. సం. వి. అ. న, వేఁట, ఆఖేటము

మృగవ్యాధము. సం. వి. అ. పుం. ఒకానొక నక్షత్రము

మృగశిరము. సం. వి. అ. న. మృగశీర్ష నక్షత్రము.

మృగశీర్షకము. సం. వి. అ. పుం. అభినయ హస్త విశేషము (శ. ర)

మృగశీర్షము సం. వి. అ. న. ఒకానొక నక్షత్రము.

మృగశ్రేష్ఠము. సం. వి. అ. పుం. పెద్దపులి

మృగాంకము సం. వి. అ. పుం. కర్పూరము.

మృగాంకుఁడు సం. వి. అ. పుం. 1. మృగలాంఛనుఁడు, చంద్రుఁడు. 2. మృగవాహనుఁడు, వాయువు

మృగాంగన. సం. వి. ఆ. స్త్రీ. ఆఁడుజింక

మృగాండజ. సం. వి. ఆ. స్త్రీ. కస్తూరి

మృగాంతకము సం. = మృగాదము

మృగాక్షి సం. వి. ఈ. స్త్రీ. లేడికన్నులవంటి కన్నులు గల స్త్రీ

మృగాజినము సం. వి. అ. న. కృష్ణాజినము, లేడిచర్మము

మృగాజీవము సం. వి. అ. పుం. సివంగి, తరతువు (శ. ర).

మృగాజీవుఁడు సం. వి. అ. పుం. బోయవాఁడు (శ. ర).

మృగాదనము. సం. వి. అ. పుం. తరతువు సివంగి.

మృగారాతి. సం. వి. ఇ. పుం. 1 సింహము. 2. కుక్క

మృగావిత్తు. సం. విఋ. (ధ్) వేఁటకాఁడు.

మృగాశనము. సం. వి. అ. పుం. సింహము.

మృగాస్యము. సం. వి. అ. పుం. సింహరాశి.

మృగి. సం. వి. ఈ. స్త్రీ. ఆఁడులేడి

మృగితము సం. విఋ. (అ. ఆ. అ) 1. వెదకఁబడినది 2. యాచింపఁబడినది.

మృగీదృక్కు. సం. వి. క్. స్త్రీ. ఆఁడులేడి చూపులు గల స్త్రీ

మృగేంద్రచటకము. సం. వి. అ. పుం. డేగ, శ్యేనము.

మృగేంద్రము. సం. వి. అ. పుం. 1. సింహము 2. పెద్దపులి. 3. సింహరాశి.

మృగేంద్రాసనము. సం. వి. అ. న. సింహాసనము.

మృగేష్టము. సం. వి. అ. పుం. ఒకజాతిమల్లె, ముద్గరము (వ్య. వి.) (రా. ని.).

మృగోర్వారువు సం. వి. ఉ. పుం. బుడమ (వృ. వి.) (శ. ర.).

మృగ్యము సం. విశే. (అ. ఆ. అ) వెదకఁదగినది, పరిశీలింపఁదగినది, విమర్శింపఁదగినది.

మృచ్ఛకటిక సం. వి. ఆ. స్త్రీ. శూద్రకకవి రచించిన యొక నాటకము.

మృజ సం. వి. ఆ. స్త్రీ 1. శుభ్రపఱుచుట, పవిత్రముచేయుట 2 శుద్ధి, శుభ్రత, పవిత్రత.

మృజము సం. వి. అ. పుం. వాద్యవిశేషము

మృడాని సం. వి. ఈ. స్త్రీ. పార్వతి.

మృడీకము సం. వి. అ. పుం. లేడి.

మృడుఁడు సం. వి. అ. పుం. శివుఁడు.

మృణాలము సం. వి. అ. పుం. న. తామర తూఁడు, బిసము.

న. వీరణమూలము, వట్టివేరు. (మే. ని.)

మృణాలసూత్రము. సం. వి. అ. న. తామర కాడలోని దారము

మృణాలి సం. వి. ఈ. స్త్రీ. మృణాలము.

మృణాలిని సం. వి. ఈ. స్త్రీ 1. పద్మలత, తామరతీగ 2 పద్మసమూహము. 3. పద్మములతో నిండినచోటు, పద్మముల ప్రదేశము.

మృతండుఁడు సం. వి. అ. పుం. సూర్యుఁడు.

మృతకము. సం. వి. అ. పుం. న. శవము, పీనుఁగు. వి. అ. న. 1. మృతాశౌచము. 2. మృతి. చావు.

మృతకల్పుఁడు సం. విశే. (అ. ఆ. అ) మృతప్రాయుఁడు, చచ్చినవాని వంటివాఁడు.

మృతకాంతకము సం. వి. అ. పుం. జంబుకము. నక్క.

మృతజీవము. సం. వి. అ. పుం. తిలకవృక్షము. (రా. ని.).

మృతపుఁడు. సం. వి. అ. పుం. మాదిఁగవాఁడు.

మృతప్రాయుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) చచ్చినవానితోఁ దుల్యుఁడు.

మృతమత్తము. సం. వి. అ. పుం. జంబుకము, నక్క (త్రి. ని.).

మృతము సం. విశే. (అ. ఆ. అ) 1 చచ్చినది, మృతిఁబొందినది 2 మృతతుల్యము. చచ్చిన దానితో సమానమైనది, నిరుపయోగమైనది. 3 భస్మము చేయఁబడినది,

వి. అ. న. 1. మృతి, చావు. 2 భిక్ష, యాచనవలన సంపాదింపఁబడిన యాహారము (చూ — అమృతము)

మృతసంజీవనము. సం. విశే. (అ. ఈ. అ.), చచ్చినవానిని బ్రదికించునది (కరణము)

వి. అ. న. చేచ్చినవానిని మరల బ్రదికించుట.

మృతసంజీవని సం. వి. ఈ. స్త్రీ. 1. చచ్చిన వానిని బ్రదికించుట. 2 చచ్చినవానిని బ్రదికించెడి యమృతము 3 ఒకానొక విద్య (దీనిని శుక్రుఁడు కచున కుపదేశించెను.)

మృతాంగము. సం. వి. అ. న. శవము,

మృణాలకము సం. వి. అ. న. ఒకజాతి రేగడి మన్ను, తొగరిమన్ను

మృతి. సం. వి. ఇ. స్త్రీ మరణము చావు

మృత్కాంస్యము. సం. వి. అ. న. మంటిపాత్ర. (త్రి. వి.)

మృత్కిర సం. వి. అ. స్త్రీ. వానపాము, ఎఱ్ఱి.

మృత్తాలకము సం. వి. అ. పుం 1 తొగరి (వృ. వి.) 2. తొగరమన్ను. 3. అడవితొగరి తీగ (శ. ర.).

మృత్తిక. సం. వి. ఆ. స్త్రీ. మన్ను.

మృత్తు. సం. వి. ద్. స్త్రీ. మన్ను. మృత్తిక.

మత్యుంజయుఁడు. సం. వి. అ. పుం. శివుఁడు.

మృత్యునాశకము. సం. వి. అ. పుం. పాదరసము.

మృత్యునాశనము. సం. వి. అ. న. అమృతము.

మృత్యుపాశము. సం. వి. అ. పుం. యమపాశము.

మృత్యుపుష్పము సం. వి. అ. పుం. చెఱకు, ఇక్షువు (వృ. వి.).

మృత్యుఫలము. సం. వి. అ. న. ఒకదినుసు ఓషధివృక్షము

మృత్యుఫలి. సం. వి. ఈ. స్త్రీ. కదళీవృక్షము. అరఁటిచెట్టు

మృత్యుబీజము సం. వి. అ. పుం. వెదురు (వృ. వి.)

మృత్యుభృత్యము, సం. వి. అ. పుం. రోగము, జబ్బు

మృత్యులోకము. సం. వి. అ. పుం. యమలోకము పితృలోకము.

మృత్యువంచనము. సం. వి. అ. పుం. 1 కాకోలము. మాలకాకి. 2 బిల్వము, మారేడు (వృ. వి.).

మృత్యువంచనుఁడు. సం. వి. అ. పుం. శివుఁడు.

మృత్యువు సం. వి. ఉ. పుం. 1. యముఁడు 2. బ్రహ్మ 3. విష్ణువు. 4. మాయ. 5 మన్మథుఁడు కామదేవుఁడు.

స్త్రీ వు. మరణము. చావు.

మృత్యుసూతి. సం. వి. ఇ. స్త్రీ. ఆఁడుపీత

మృత్స. సం. వి. అ. స్త్రీ. మంచిమన్ను.

మృత్స్న సం. మృత్స

మృద సం. వి. ఆ స్త్రీ. మృత్తు.

మృదంకురము. సం. వి. అ పుం. హారీతపక్షి, పచ్చపిట్ట.

మృదంగఫలము. సం. వి. అ. పుం. పనసచెట్టు.

మృదంగము. 1. మద్దెల. 2. వెదురు (వృ. వి.) 3 ధ్వని, శబ్దము.

మృదాకరము. సం. వి. అ. పుం. అశని, పిడుగు.

మృదితము సం. విశే. (అ. ఆ. అ.) 1. నొక్కఁబడినది 2. చూర్ణముగాఁ జేయఁబడినది.

మృదిని సం. వి. ఈ. స్త్రీ. మంచిమన్ను

మృదుకర్ణాయసము సం. వి. అ. న. సీసము

మృదుగమన. సం. వి. అ. స్త్రీ హంసాంగన ఆఁడుహంస

మృదుచర్మి. సం. వి. న్. పుం. భూర్జవృక్షము, బుజపత్తిరి (వాచ.).

మృదుచ్ఛదము. సం. వి. అ. పుం. మృదుచర్మి.

మృదుత్వక్కు. సం. వి. చ్. పుం. మృదుచర్మి

మృదుస్నకము సం. వి. అ. న. బంగారము.

మృదుపత్రము సం. వి. అ. పుం. నలదము (వృ. వి.)

మృదుపర్వకము. సం. వి. అ. పుం. పేము, వేత్రము (వృ. వి.).

మృదుపుష్పము సం. వి. అ. పుం. శిరీషవృక్షము, దిరిసెనచెట్టు

మృదుఫలము. సం. వి. అ. న. 1 వికంకతమనుచెట్టు, 2. మధునారికేలము (వృ. వి.)

మృదుభాషి. సం. విశే. (న్. నీ. న్.) 1. నెమ్మదిగా మాటలాఁడువాఁడు 2. తియ్యని మాటలు చెప్పువాఁడు.

మృదురోమము. సం. వి. న్ పుం. శశము, కుందేలు

మృదులము. సం. విశే. (అ. ఆ. అ.) మృదువైనది, సన్నది, లేఁతది, సుకుమారమైనది, వి. అ. న. జలము, నీరు.

మృదువర్గము. సం. వి. అ. పుం. అనూరాధా మృగశీర్షా చిత్రా రేవతీ నక్షత్రముల సమూహము.

మృదువు సం. విశే. (ఉ. ద్వీ. ఉ. ఉ.)

1. మెత్తనిది 2. సౌమ్యమైనది. మంచిది.

వి. ఉ. పుం. శనిగ్రహము, మందుఁడు.

మృద్గము సం. వి. అ. పుం. ఒకజాతి చేప

మృద్గర్భము సం. వి. అ. పుం. ఇంద్రనీల రత్న దోషము.

ఉ. విదితముగ నీలమణిలో, మృదు పగుమ న్నున్న నదియు మృద్గర్భ మగున్, ముదమునఁ బూనిన మానవుఁ, డుకర ప్రాణంబుబాధ నొందుచు నుండున్ .. రత్న. 60.

మృద్వి సం. వి. ఈ. స్త్రీ. ద్రాక్ష.

మృద్వీక సం. వి. అ. స్త్రీ. మృద్వి (వ్యు. వి)

మృధము సం. వి. అ. న. యుద్ధము, పోరు.

మృష సం. అవ్య. అసత్యము.

శా. బాతల్ సెప్పుట సేవ సేయుట మృషల్
సంధించు టన్యాయ విఖ్యాతిం బొందుట
కొండెకాఁడవుట .. కాళ. శ. 100.

మృషాధ్యాయి. సం. వి. న్. పుం. ఒక విశేషము, ఒకజాతి కొంగ.

మృషాలకము సం. వి. అ. పుం. మామిడిచెట్టు.

మృషోద్యము. సం. వి. అ. న. అసత్యము చెప్పుట, కల్లలాడుట, అసత్యకథనము.

మృష్టము సం. విశే. (అ. ఆ. అ.) పవిత్రమైనది. శుభ్రమైనది.

వి. అ. న. మిరియము

మృష్టేరుకుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1 భోగ్యపదార్థములు తినెడివాఁడు. భోగియైన వాఁడు, విలాస యుక్తుఁడైనవాఁడు. 2 అతిథి ద్వేష్టి. 3 దాత, ఈవి గలవాఁడు.

మె

మెంచె. వి. (సం. మ్లేచ్ఛః. ప్రా. మిలిచ్ఛో.) మ్లేచ్ఛుఁడు.

సీ. . . మెంచ యనంగను మ్లేచ్ఛుఁ డొప్పు ....
ఆం. భా. 2. 290.

మెండాడు అ. క్రి. (మెండు + ఆడు) సంచరించు, త్రిమ్మరు.

సీ. విటుఁడై మెండాడు వీధుల జంతల పెనుగాటు
కలకవ్వు తెరసెఁ గాక . కవిక. 4. 90.

మెండియ(డె)ము. వి. చూపుడువ్రేలను ధరించెడి యుంగరము, తర్జన్యాభరణము.

కం. మెండియపువ్రేల వెండియు, మెండినికిఁ బోరుగు
వ్రేల మేలిమిపసిఁడిన్, గొండొకవ్రేల జలం
బును, నుండంగా వలయు బ్రాహ్మణోత్తము
చేతన్ . విజ్ఞా 1 77.

జ. మెండీఁడు

మెండీఁడు. వి. (మెండెము+ఈఁడు) చూపుడు వ్రేలు. తర్జని, ప్రదేశిని

కం. మెండియపువ్రేల వెండియు, మెండినికిఁ బోరుగు
వ్రేల మేలిమిపసిఁడిన్, గొండొకవ్రేల జలంబును
నుండంగా వలయు బ్రాహ్మణోత్తముచేతన్
విజ్ఞా 1. 77.

వి. మార్గదర్శకుఁడు

ద్వి. మిండలు మిండలు మెలఁతలు వరయ,
మెండీలు మొండీలు దుండగింపంగ ..
పండితా. పర్వ. 858 పు

మెండు. వి. 1 ఆధిక్యము

సీ. కొట్టువై చినతల ల్గుట్టలై కాటుకకొండల
దండిని మెండుసూప .. దశా. 6 137

ఎ. కోమలతరతమాల మాలాకార శాఖోట విట
పిషండంబుల మెండును ... భీమ. 3 57
లా. 2. 64, ఆం. భా 3. 24.

2 అతిశయము.

వ. మిటిమిటం గాయుదట్టంపుఁ బండువెన్నెల
మెండున బెండువడి డెందంబు గంది తాలిమి
చిందువందై కెందలిరు పాన్పునందమువొందక..
మనుచ 3. 28

వ ... ఎండ మెండునం బెండుపడకుండ గడితంపు
పచ్చడంబు లుల్లెడల వడువునం బట్టువాఁడను...
శుక 2. 10.

3. ఉద్ధతి. మిడిసిపాటు

ద్వి. దండకాటవిఁ జొచ్చి దశకంధరుండు, మెండు
వం గొనిపోయె మేదినీసుతను ...
రం. రా. ఉ 120 పా. 18 పం.

4. విధము, రీతి.

గీ. చండవాతోద్ధూరజో హిండనమునఁ, గొండ
మెండునఁ గదలక యుండుదైత్య, మండ
లేంద్రునిదేహము ... దశా. 4. 26.

వ. ... పుట్టచెండు మెండున మిక్కుటంబుగఁ
బుటంబు లెగయ నిశేచ్ఛం జనుహాయంబులు...
చంద్ర. 3. 64

వ. ఇత్తెఱంగున నక్కార్తవీర్య దైత్యవర్యులు ..
అభంగురప్రళయకాల మార్తాండ మండల ద్వితయంబు మెండున ... ఉ. రా. 3. 246.

5. మిట్టు, ఉన్నతభూమి.

గీ. మెట్ట యన మిట్టు నాఁగను మెండు నాఁగఁ
దోఁచు నుత్తాననామంబు ...
అం. భా. 1. 158

6. మెఱి. (చూ. మెండువెట్టు.) విశే. అధికము, మిక్కుటము, అధికుఁడు, గొప్పవాఁడు.

వ. ... గగనమణి గాయునీరెండ మెండగునం
బరగు ... ఆము. 6. 98.

కం. మండలపతి సముఖంబున, మెండైనప్రధాని
లేక మెలఁగుట యొల్లన్, గొండంతమదపుటేను
ఁగు, తొండము లేకుండినట్లు దోఁచుం సుమతీ...
సు. శ. 88.

సీ. మిక్కిలి యెక్కువ మెండగ్గలము పెచ్చెదుగు
నాఁగ నధికంబు దోఁచుచుండు ..
అం. భా. 3. 24.

క్రి. విశే. అధికముగ, మిక్కుటముగ ...

సీ. వడిగొండచఱిదండ నడదండమున మెండ
శరుగండకముగం డడంచె నొకఁడు ...
రా. వి. 3. 65.

ఇ. మెండాడు, మెండుకొను, మెండుమీఱు, మెండువెట్టు, మెండొగ్గు, మెండొడ్డు, మెండోడు.

మెండుకొను. అ. క్రి. (√మెండు) 1. అతిశయించు.

వ. వెండియు మెండుకొనుశబ్దంబువలన శరదబ్ద
రుచిస్ఫూర్తియు నగుపురుషుండు సంభవించె...
వరాహ. 9. 115

కం. వెండియు దినదినమును దన, దండను వేదండ
యాన తరితీపునగల్, మెండుకొన నుండఁ
గన్నుల, పండువుగాఁ జూచి కామపరవశుఁ
డగుచున్. శశా. 2. 91

వ. భగ్నున నెగయునిజావయవతాపానలంబు డం
బున విడంబించు దగద్ధగితమార్తాండోపల కలిత
కీలికీలామాలికల చాయలపగిది మెండుకొని ..
చంద్రా. 2. 84

2. విజృంభించు.

ఆ. నికుంభుఁ డంతఁ, బండమైనకాలదం
డంబుఁ దాల్చిన, దండధరుఁడపోలె మెండు
కొనుచు .. భా. రా. యు. 1218.

3. (దిగ్భ్రమచెంది) ప్రోగుపడు.

సీ. బహుళకపిధ్వజప్రభలు లోచనములు మిఱు
మిట్లుగొనఁ బర్వ మెండుకొనుచు ...

గీ. నడచు కౌరవరాజసైన్యంబుఁ గదిసె ...
అర్జునుండు ... భార. విరా. 4. 248

4. నిండుకొను, సమృద్ధమగు.

కం. రెండవప్రబంధము యశుః, కాండము లేడింటి
యందుఁ గలయర్థములన్, మెండుకొని సభల
నొప్పుచు, నుండఁ గలదు ...
పంమ. 2. 233.

శా. ఆద్రైతేయతనూజ నింగి వడఁగా హాస్యోక్తంబు
పై నొక్కనాఁ, డేదిక్కుం జెలిపించు
మెండుకొనఁగా నేకాంతనిద్రారతిన్,
మోదింపన్ ... ఉ. హరి. 5. 84

5. అధికమగు, దళమెక్కు, చిక్కఁబడు

(వెన్నెల) వ. కుముదకాండ ప్రకాండకాండవిత పాండుపరాగమండలంబున మెండుకొనుచు.
వసు 4 23.

మెండుమీఱు అ. క్రి. (√మెండు) అతిశయించు, మెండుకొను

గీ మెండుమీఱిన పగటిపేరెండ దాఁకి
ఆము 2. 56.

మెండువెట్టు స. క్రి (√మెండు) మెలివెట్టు, పెనవేయు.

గీ. పండచేలాపుగల గట్టిపండువెదురు, తండ
ములఁ గొమ్ముపంగల మెండువెట్టి, బెండు
ఱిచినకైవడిఁ బెనచి నిలుచుఁ, బోతరించిన
దుప్పులప్పాళములోన ..
చంద్రా. 2. 61.

మెండొగ్గు అ క్రి. (√మెండు) ఎదిరించు

ద్వి. కండక్రొవ్వున నమ్మఁ గైకొని రాక, మెం
డొగ్గెదవు మందెమేలముల్ మాను ...
ద్వి. హరిశ్చ. ఉ. 894 పం

మెండొడ్డు. అ. క్రి. (√మెండు.) 1. ఎదిరించు.

గీ. మించి మెండొడ్డ సాగె నమిత్త్రకులము ...
దశా. 2 51

సీ మాటికిమాటికి మగనితో మెండొడ్డి చల
పాదితనమున నలిగి యుండు ..
శశాం. 4. 62

2. చెప్పినదానికి వ్యతిరేకముగా వర్తించు

సీ తనమేధ చక్రభాదంభసంభ్రమమున మెండొడ్డు
కుండలిఁ గుండలించు ... బహు. 1 60.

గీ ఒరులు చెప్పినవెనుకఁ దా నొకటి చేసె,
ననెడిమాటకు మెండొడ్డె ననఁగఁ దోఁచు ..
అం. భా. 4 108.

మెండోడు అ క్రి. (√ మెండు.) పాటిదప్పు.

ద్వి. దండనీతిక్రియల్ దానధర్మములు, మెం
డోడి చెడిపోవు మింతురు రిపులు ...
రం. రా. అయో. 128 పా. 22 పం.

మెంతి వి (సం మేథిః, క. మెంతె, త. మెంతి యమ్) 1 సస్యవిశేషము

ఉదా మెంతికూర.

సీ. మెంతి యనంగను మేంథినామము తగు . .
ఆం. భా. 2. 276.

2. మెంతులతోఁ జేయఁబడిన యొకవిధ మగు తాలింపు వస్తువు

ఉదా, మెంతిపెరుఁగు, మెంతికాయ మొ.

3 మెంతులు ధాన్యవిశేషము

మెంపు. అ. క్రి. ఎదురేఁగు, ఎదురుగా వచ్చు.

వ. .. లేఁగదూడలకు మెంపుచు గుంపులై
యఱ్ఱులెత్తి యంబే యని యఱచుచు జిఱ్ఱ
జిఱ్ఱున నఱ్ఱాడుధేనువులఁ బేరుపేరం బిలుచు
వారును. వి. పు 7. 147.

మెకపుటాము వి (మెకము + ఆము) మృగమదము, కస్తూరి

గీ. మేలిగొజ్జంగిపూనీట మెకపుటాము, గలిపి
బలురాచతెరువులఁ గ్రంతలందుఁ, జిలికి ..
అచ్చ. రా అయో

మెకము = మెగము వి. (సం. మృగః. ప్రా మిడీ) 1. నాలుగుకాళ్ళ జంతువు చతుష్పాజ్జంతువు.

కం. చెఱువునడు మనిసివను బెను, వెఱ మెకములు
బెదరినను వివేకనిధీ యుక్కటి బహుళ
సైన్యమఱిముఱిఁ, బఱచిన నాఁగంగ రాదు
బలియుఁడైనన్. భార. శాం. 3. 16.

కం కానమెకా అని యమగతితో వావేఁట
మునియుగము ద్రుంగించెఁ దుదన్ ...
రాఘవ 1 25

2 జింక, కురంగము

ఆ కాంతలారఁ మెకము గన్నదిమొఱగా,
నాఁడువారి నెఱుఁగఁ డడవిలోన, గోఁచి
బిగియఁ గట్టుకొనిన యావడుగని, మత్తికాని

ంతికి మగప వలయు భాగ 9. 688

మ. అనణుస్వర్ణమయాంగచిత్రరుచి నా కయ్యో
మెకం బేటికిఁ, గనుపట్టెం గనుపట్టెం బో
వనకు రాగ భ్రాంతిమై నెప్పుడట్లనె యే
మునుపు పట్టితే నధిప నేలా వేఁడితిన్
రామా 5 167

౨ పులి, వ్యాఘ్రము, అట్టి క్రూరజంతువు

గీ. అనుదినమ్ము గానిత్యసేవలనెయు, జడల
తో గెంపు విమలతఁ గడు మెఱయఁగ, మెక
ముతోలు విభూతి సమిద్ధతనువు నొందొకటి
కడి మై యొప్పు నొప్పువాని.
రాఘవ 5. 45.

(భాగవతార్థమునఁ బలి యనియు రామాయణార్థ
మున ...క యనియు నన్వయింపవలెను.)

సీ. పసిగ్రేపుఁ బెనుచునే పాఁడిమొల్లం బెట్లు
మెకము దాఁటదు గదా మేపు గలదె ..
ఉ హరి. 4 308

గీ. తోలుఁగువోకుండ మెకములు గఱపకుండఁ
బాఁడి గలుఁగక యుండ నాపాల్
లిచ్చు మెచ్చు నీదృష్టికి నెక్కుఁ గదుపు
సరయ నేర్తు నన్నేలుము ధరణినాథ
భార విరా 1. 279

మెకంబునెక్కుదొర. = జింక వాహనముగాఁ
గలవాఁడు, వాయువు

ఉ. ... రసాల కేసరసమూహసుగంధము దిక్క
టంబులం, బూనె మెకంబునెక్కుదొరం
మున్మును పై కొనుకాంక్షచే ధృతిం బూనె
వియోగి యోగివనపాళిక వామని యాత్రక
మిగుఁగన్ .. చంద్రి 2 74.

జ. మెకపుటాము, మెకములతిండి, మెకముల
ఱేఁడు,

మెకములతిండి వి (మెకములు + తిండి)
మృగాశనము. సింగి (శ. ర)

మెకములఱేఁడు. వి. (మెకములు + ఱేఁడు)
మృగరాజు, సింహము.

కం. చని రాముని మూఁకలఁ బై కొని మెకముల
ఱేఁడు తేఁడిగుంపులపై డాకొని జాంబవమరు
తెఱుఁగున, మునుకొని పోసీక పోవి మోఁదఁ
దొడఁగెన్ అప్ప రా యు 663.

కం మెకముల ఱేఁ డన దెఱవా, మెక మన
సగ మన కరిరిపునామధేయము, ఉ
ఆం భా 3 61

మెకమెకపడు అ క్రి ఉద్ధతినొందు

కం ఒకనాఁ డజుఁడు సిస్కృకు దజ్జు ఓరగు
దెంచుటయు నమ్మోలొక్కకు త్రాప్రై
వస్త్రంచిన, మెకమెకగ ... కుమి
తగ రేపున్. భా ... 3 33

౨ మెకమెకపాటు

మెకమెకపాటు వి (మెకమెకపడు)

1 ఉద్ధతి

చం ఒక పెనుఁ బాఁపఱేఁడు చల మొప్ప రసా
తల సీమకుఁ జకోరకములు భూతధాత్రికి
సు...ల్ దివికిన్ బగ దీఱునట్లుగా, మెక
మెకపాటుతోడ నిను ద్రిమ్మఁగ పో రెపు
డున్ త్రిలోకకంటకుఁడవు గాన నీ యొడలు
నజ్జుగఁ జేసి కురంగలాంఛనా.
మనుచ 3. 38.

౨ ఓర్వఁజాలని యాఁకటిబాధ

గీ ... మెకమెకపాటునంగ, నాఁకలిబ
నోర్వఁజాలనియార్తి చెల్లు, ..
ఆం భా. 3. 39.

మెక్కు స క్రి. తిను భక్షించు, అధికముగా
భక్షించు,

సీ ... మొకిచుక మెక్కి తలంకక పెక్కేండ్లు
జపము సేసిన క్షమాశాలి యితఁడు
ఉ. రా 4. 50.

ఉ పాటలగంధి సిపెదవి పై కొను నాపలు
మోపఁగాఁ జుమీ, మీ టమృతంబుకంటె
నని మెక్కు మఘాన్నము వజ్రి ..
ఒహ 3. 68.

మ . ...ట్టావికుట్టాసుగో, గిము త్మైకి ...
అము 4 134.

ఆ. మెంవెం దినియెః గుడచె మెక్కొ బో
సేసెను, వమలె నాఁగించె నా భుజించె,
ననుఁ గాశ్యగుచు నలరారుచుండును ...
అం. భా. 3. 118.

కం. అనయంబు నవటి వెలిది, య్యెలిపండులు మెక్కి
చొక్కి యక్కజపు జిగి, న్నెచుమినుకులు
నక్కొనలుం, గొనకొని యెలుఁగించు మరుని
గుజ్జుఘుఁ దుటుముల్
అచ్చ రా. బాల. 118

సీ. ఫలమూలములు దిని బ్రదుకు మర్కటులకు
మేలోగింబులు మెక్కఁ గలిగె ...
ఉ రా 5 278.

మెక్కొను అ. క్రి కలుగు, సంభవించు

చం. కని హృదయంబు ఝల్లుమన ఘల్లుమనంగఁ
బదాంగదంబు దిగ్గన వెస లేచి లేనడ యె
యారముతోఁ దెరచాటుఁ జేరెఁ గా, మిని
చెలికత్తె తత్తరము మెక్కొన గద్దియఁ
దెచ్చి యుంచ సుం, చినతమి వందుమీఁద
నివసించె ధరావరుఁ డాదరాత్ముఁడై.
కువల. 3 58.

మెగము = మెకము. వి (సం. మృగః, ప్రా. మిడీ) (లేడి)

గీ ... రఘురాముఁ డచట మాయ, మెగము
వధియించి కైకొని వగలు వొదువ, నంత
రంగంబుతో నేఁగె ....
భా రా. అర. 2 63.

(క్రూర జంతువు)

సీ కానరే యే మైనఁ గని మెగాల్ దినియెనో
కానరే యని వేటకాండ్ర నడుగు ...
సారంగ. 3. 231.

సీ అది నీఁడు చలివెలుంగా కాదు మబ్బు
చేనుఁగుఁ దోలు తెలినోటి మెగము గాని.
వే. పంచ. 4. 223.

(తెలినోటి మెగము = సింహము)

మెచ్చించు స. క్రి. (√మెచ్చు.) 1 మెచ్చునట్లు చేయు, శ్లాఘింపఁజేయు

ద్వి చెచ్చెర దేవరచిత్తంబు వడసి, మెచ్చించు
వాఁడ నమ్మికఁ బాపు మనుఁడు ...
రం రా యు. 312 పు 11 పం,

కం. . సంగ్రామాచలమున నిదె నను మె,
చ్చించెద వే నఘడు నిన్ను నేజా సందున్.
హం. 7.64

ద్వి. మెచ్చించె శివదేవు మీ రొక్కమాటి.
కిచ్చు నవ్వుట పాలదే నన్ను మనువ .
బస. పు. ౭. 208 పం

2 సంతోషపెట్టు

సీ. వ్రేల్మిడిఁ జాణూరు విఱిచి లోకముల
మెచ్చించినట్టి యా జగజెట్టి యితఁడె ..
భార. ఉద్యో. 3. 175

శా నీతోడ్పాటున నేఁ ద్రివిష్టపముల న్గెల్వంగ
నూఁకింతు నా, చేతం గర్ణుఁడు రూపుమాలి
చను మెచ్చింతున్ నినుం జూడుమీ ...
భార. కర్ణ. 3. 130

సీ. ... ఇటమీఁద బరమేశ్వరుఁడు తండ్రి
గాకున్న జన్మంబు కసటు వోదు ..

గీ. తగవు మెచ్చ కద్దేవుండు తండ్రి గాఁడు.
గాన మెచ్చింతుఁ దపముచేఁ గానలోన ...
ఉ. హరి 5 6.

శా . . దైవత, శ్రేష్ఠున్ విష్ణుని బ్రహ్మపార
నుతి మెచ్చించెన్ సముద్యత్తపో, నిష్ఠాత్మ
ప్రవరుం డితఁడు వరాహ 1 1 7.

మెచ్చు స. క్రి. (క. త మెచ్చు) 1 శ్లాఘించు. పొగడు.

మ. రమణీ! పుత్రుల కర్థి నే నిడనవిక్రాంతాది
నామంబు లెల్ల మదెన్ మెచ్చవు నీవు రాజ
తనయాలంకారముల్ గ వాకో
మార్క. 3. 107.

గీ. దిట్టతనమున బిచ్చము దేహి యనుచు,
వాడవాడల భిక్షించెకూడుగాని. యిట్టి
దివ్యాన్నములు మెచ్చునే శివుండు ..
హర. 5. 16

మ .. భావోదయ, స్ఫుటభేదంబు లెఱింగి
తద్రసగతుల్ శోధించి యచ్చంపు మె,
చ్చుటకున్ దావలమై చళుక్యపతి సంతో
షిల్లు నెల్లప్పుడున్ ...
కావ్యా 3 138

2 గారవించు

వ కల్మాషపాదుండు శక్తి యనుమహామునిం
గని తెరువు దొలంగు మని రాజాభిమానం
బున మెచ్చక పలికిన
భార. ఆది 7 110.

ఉ. ఎక్కుడుమోహదృష్టి తిర నిచ్చఁ దలంపక
వచ్చి వేఁడినం, జక్కనివాఁడు కాఁ డనుచు
జక్కెరవిల్తుని మెచ్చ రన్నచో
దశా 1 90.

3, లక్ష్యపెట్టు, సరకుసేయు

ఆ. ప్రొద్దు నేఁడు పెద్ద వోయె నిత్యము నిట
తెచ్చి యిచ్చుబలియుఁ దెచ్చి యీఁగ,
నొల్ల కెలుఁగు లిచ్చుచున్నవాఁ డమ్మను.
బాధముండు మెచ్చఁ డయ్యె ననుచు.
భార. ఆది 6. 390

సీ. మెచ్చక యెదురైనమృత్యువు మెడ ద్రొక్కి
క్రొవ్వాఁడి కోఱలు ద్రెవ్వ వ్రాచి .
నృసిం. 2. 119.

కం. గుజ్జుములపరువు మెచ్చని,నజ్జలఁ గట్టిన
రథంబు . భాగ. 10. పూ 894.
మనుచ 1 50.

4 గణించు, లెక్క వేసి చెప్పు.

మ, కనియెం బ్రస్ఫుటసర్వ లక్షణశుభాకారుం
గుమారాగ్రణిన్, జనిలగ్నగ్రహచార సంప
దలు మెచ్చం బంచె దైవజ్ఞులన్ ...
కళ 4 35.

౨ క్రి. సంతోషించు, ప్రియపడు

ఉ. దుర్యోధనుఁ డర్థిఁ జూపఁగ సహో
దరవీరులుఁ దానుఁ జూచి లక్ష్మీధరమూర్తి
యెంతయును మెచ్చె మనంబునఁ దద్వి
భూతికిన్ ... భార సభా. 2 162.

గీ ధర్మపరులు వరాటికా దానమాత్ర, లాభమున
కైన మెత్తు రుల్లములోన ..
నైష 2. 77.

గీ వదలి శౌర్యంబు విద్యుల్లవానికరణి, నింద్ర
జాలంబు పన్నెదవే బలీంద్ర, యిదిగో
వజ్రంబు మెచ్చి యిచ్చెదను గొనుము .
దశా 2. 408

వి. 1 శ్లాఘ, పొగడ్త.

కం. నొచ్చియుఁ బెనఁగినఁ గృపయును, మెచ్చఁ
గదిరి విప్రుతోడ మెయికొని పోరి, ట్లచ్చు
పడ నేఁటి కని బీభత్సుఁడు గ్రేడించి
యొండువలనికి నడచెన్
భార. భీష్మ 2. 307.

మ. ... దేవి యగ్గలికం బెద్ద పెనంగి డస్సి
తిటు లింకం జాలు నిల్మంచు మెచ్చులు
దోడ్తోడ మనంబునం బ్రియములై సొంపారఁ
బ్రేమంబునన్ హరి. ఉ 4. 159.

చం. పలు పగునారికేళవనపంక్తులు మామిడి
తోఁపులుం గడున్, మెఱయుచు నాత్మకు
నున్మదము మెచ్చును నచ్చెరువున్ ఘటింపఁ
గన్ .. కళా. 2 134.

సీ. కాంతిసంపద నిశాకరుతోడ నొరసిన మెచ్చు
మీఱఁగ నొర వచ్చువాఁడు ...
దశకు 1 75.

సీ. ఇచ్చ నెచ్చినకోర్కు లిచ్చు మెచ్చులపెట్టు...
సమీర. 6. 80. ఆం భా, 1. 111.

2. శ్లాఘించువాడు. ఒట్టు,

ఉ. క్రచ్చఱఁ బారిజాతలతికావనదేవత జంభ
వైరిపై, మచ్చికఁ గూర్చఁగా నవసుమప్రకరం
బుల వేల్పుశేటిలో, విచ్చినపైఁడితామరల

వాడి వచ్చిన కమ్మగాడ్పులన్, మెచ్చుల
రతి. గోకిలకమీకుల డీకన లిచ్చె నొప్పుగన్.
హర. 6 10.

3. బహుమానము

ఉ. అంత. దకి నిర్మించి యర్థిఁ దెచ్చుటయు,
నతనికి మెచ్చు ప్రియంబున నొసఁగి ...
రం. రా. యు ద్ధ కా. 18. పం.

చ. .. కద్దళిందీ నొండు వెన్ను చే, యద
లక ముప్పిడిం బొడిచి యంటఁగఁ బట్టుచుఁ
గోలఁ గొట్టినన్, మెచ్చఁగనీక తెచ్చినను
మెచ్చు లొసంగెను రాజు వానికిన్ .
యయా. 2 11.

సీ. మెచ్చులు వేయును వచ్చె నొం డొల్లి,
నిచ్చమై విస్మయం బేర్పడ వినుము .
బసవపు. 3 545 పం.

4 సంతోషము.

ఉ. ప్రముచ్చిర నేల యేఁ గలుగ ముద్దియ నాకు
వృకోదరుండు వివ్వచ్చుఁడుఁ దోడుగాఁగ
జనవంద్యుఁడు ధర్మసుతుండు పంప నీ,
మెచ్చుగ శత్రుసంక్షయము మేకొని చేసెద.
భార. ఉద్యో 3 120.

ఆ తనుం జూచి భవదుదారవాగ్వ్రజికి, మెచ్చు
వచ్చె నాత్మ నిచ్చువాఁడ, వేఁడు మొక్క
వరము విభునిజీవిత మొక్కటియును దక్క
నేదియయిన నొండు ..
భార. అర 7. 223.

ఆ . . మహిమధన, యిష్టపూర్తఫలము లెల్ల
గాంచుము, మెచ్చుతోడఁ దమకు నిచ్చుచుండ్డ.

ఉర్లాసిశాసనము. (S 997,) Ep. Ind. 4.45.

5 అనురాగము, ప్రీతి.

గీ. వెండిగుబ్బలిపై వేడ్క వీడుకొల్పి, మేరునగ
రాజుపై జాల మెచ్చు వదలి .
భీమ. 6 11.

కం. వచ్చినయకౌశికునకు, మెచ్చుగఁ బూజలిడి
బత్తి మీఱగ మఱియాల్. గ్రుచ్చిన సింగపు
పీఁట నిచ్చలముగ నిల్పి పత్కె నేర్పవలిపున్.
అచ్చ రా బాల 89

గీ మిగులఁ ప్రేఁకనితోఁ కవుల మెచ్చు సడల, గర్వ
సంపద నొప్పి రక్కమేఁముఖులు
విక్ర 1 168

6 అద్భుతము

కం అందములు నందంబులఁ, గదులు గరుల
హరులు హరులఁ గాల్వుర మఱిగా, లవ్వరఁ
బాఁకి గెనఁగె గశుపై, ... మెచ్చె
దేవ గగనచరఁకున్. భార శల్య 1 120

వి. i శ్లాఘాపాత్రము

కం. చచ్చిన మఱి గెల్వ గోరన్, మెచ్చునె తన
యొడలు గలుగ వైరుల గెలువన్, వచ్చుం
దఱి వచ్చిన నగ, మెచ్చు జయార్థులకు మరుద
మిత్రోత్థ్వంసీ. భా. కర్ణ 3 17.

గీ. అకట సర్వలోకంబుల కభయ మిచ్చి, కావఁ
జాలినవాఁడవు కన్న తల్లి, పుత్రు లిట్లార్తిఁ
దరలఁగఁ దలఁపకునికి, మెచ్చు గాదు నావాక్యం
బు లిచ్చగింపు ... హరి పూ 8 157

గీ పొందు గానిపొందు పొసఁగ దెక్కడయేల,
యోకతమున నెవ్వఁడేని యొరుని, ధనము కాని
దాని దాను పిల్చుట యది, మెచ్చుగాదు
వాఁడు ప్రముచ్చుగాని .. [illegible] 4.

వ పిన్న వాచ్చుకు దాఁడు ... గృహి
ణులకు మెచ్చు గాదు ... శాం 7 165

జ. మెచ్చికొను, మెచ్చుకొను, మెచ్చుకొల్పు,
మెచ్చులాడి, మెచ్చులాఁడు, మెచ్చు సేయు,
మెచ్చువచ్చు, మెచ్చుకాడు, మెప్పించు, మెప్పు
మెఱ మెచ్చు

మెచ్చు². వి. పడయ, చెలమ, స్వాంము.

సీ ... వెలయును మెచ్చు నాఁ బరగు మచనఁ
గను బడె యనఁగ, ...
ఆం భా 1. 168.

మెచ్చుకొను స క్రి. (మెచ్చు+కొను. స్వార్థ

మున) శ్లాఘించు.

గీ. అట్టు లరుగుదెంచినట్టియచ్యుతునకు, సతుల
గతుల నతులు నుతులుచేసి, యతివినీత నున్న
క్షితితలపతిధృతి, మతిని మెచ్చికొనుచు మౌను
లనిరి

దశా. 1 171

మెచ్చుగోల్పు. స. క్రి. (√మెచ్చుకొను) మెచ్చు కొనఁజేయు, మెప్పించు

శా. సందర్భంబు నవార్థగర్భ మగుచుం జాటు
క్రియన్ మించఁగాఁ, జిందుల్ ద్రొక్కుచు
నిండి యంతట రసశ్రీ మెచ్చుగోల్పఁగ నా,
నందాంభోధి తరంగముల్ వలెఁ బ్రబంధంబుల్
భువి న్నిల్పి వాల్మీ 1 12

మెచ్చులాఁడి వి. (మెచ్చులు + ఆఁడి) మెచ్చు కొనఁదగిన స్త్రీ.

సీ. ఒఱపుఁజూపులఁ [illegible] గాంచనోత్తరీయమునకు
మీనంచు వ్రాయునే మెచ్చులాఁడి.

కకు 1. 2.

వ. నిలింపపతికొలువు వెలచెలువల చెలువంబులు
మెచ్చని మెచ్చులాఁడులు.

ఉ. రా. 5 249.

విణ. మెచ్చుకొనఁదగినది (శ. ర.)

మెచ్చులాఁడు. విణ. (మెచ్చులు¹ + ఆఁడు) మెచ్చుకొనఁ దగినవాఁడు (శ. ర.)

మెచ్చులుసేయు అ. క్రి. (మెచ్చులు¹ + చేయు) సంతోషము కలిగించు

వ. పెచ్చుపెరుగు నచ్చుపుఁబచ్చని చాయలు
మెచ్చులుసేయఁ బచ్చికల మ[illegible] విచ్చల
విడిఁ గ్రచ్చుకొని మెసవ [illegible] వంకవు
రాజిలక. సు. 3 11.

మెచ్చువచ్చు. అ. క్రి. (√మెచ్చు¹) స్తుత్య మగు, శ్లాఘాపాత్రమగు.

గీ. అంత నద్దశకంధరుం డంతలోనఁ, దెలిసి హను
మంతుఁ జూచి నీబలము మెచ్చు, వచ్చె నీదు
ప్రేటునఁ బంక్తివదనుఁ డమరఁ, వైరి ప్రేత
లోకముఁ జూచి వచ్చె నౌర

భా. రా. యు. 623.

మత్తకోకిల. మెచ్చువచ్చుకడాని బంగరు మేలి
మంచముమీఁదటన్, హెచ్చుపువ్వులపాన్పు పైఁ
బడి యొంతయున్ విరహార్తితోన్

[illegible]

మెచ్చుపడు అ. క్రి. (మెచ్చు¹ + పడు) మెచ్చు పడు శ్లాఘనొందు.

చం. ... పర్ణపూర్ణవిలాసము లద్భుతంబుగా, సు-
నుల కెల్ల మెచ్చుపడఁ జూపి వరంబు లొసంగి
విత్తమున్, నిజముగ సంగ్రహించి యట నేను
కుబేరునకప్పుడిచ్చెదన్. హే. మా. 5 [illegible]

మెటిక¹ (కె) వి. అంగుళిపర్వము, వ్రేలిగనుపు

కం. చెలువుఁడు మాటాడిన మెటికలు పెళ్లున విఱిచి
తిట్టి కనలుచు నింతింతలు గాకుండం బోడిచిన
కలహప్రియురాలు దీనిఁ గంటె సుధీంద్రా.

సానందో. 5. 199

సీ. పినతల్లి మెటికలు పెళ్లున విఱుచును నన్న
దమ్ములు చూడ రతులకరణ ...

హంస 3 150

జ. మెటికవిఱుచు

మెటిక² = మెట్టిక వి. సోపానము

సీ. మెటిక మెట్టనఁగను మెఱయు సోపా
నంబు... ఆ. భా. 2. 22

మెటికవిఱుచు. స. క్రి. (మెటిక¹ + విఱుచు) ఏవగించు.

కం. అని మగని మెటికవిఱుచుచుఁ, జనుదెంచిన
యతిథికోటి సంబంధిజనుల్, వినఁ దిట్టి శాపె
కుడుచుచు, ననయంబును తిట్టినింద కలుకక
యుండెన్. శేష. 1 95

మెట్ట. వి. (క. మిట్టు) 1 కొండ, పర్వతము.

ద్వి. వట్టియాకులు గాలివడిఁ దూలుఁ గాక,
మెట్టలు దూలునే మేటిగాడ్పునకు

బస. పు. 7.571 పం.

చం. జలవిధులైన మెట్టలగు శైలములైన నడఁగు
నవ్వియ, త్తలమయినం దలంబ యగు ..
హరి పూ 1. 117.

సీ. చిన్నారిజాబిల్లి సేసఁ గ్రొవ్వెదపువ్వు మెట్ట రాచ
బిడారు పట్టెకిల్లు . రసిక. 1. 2
ఆ. భా 2 27

2 నీరులేనిభూమి

గీ. మెట్ట మెరక గనఁగను మెఱయుచుండు.
స్థలికి సంజ్ఞలు . ఆం. భా 2 5.

సీ. విషరాశివిష మానువిషధరంబుల రోసి మెట్టకు
నరుగుఁ గ్రొమ్మొలుఁగు లనఁగ .
దశా 2. 238.

3 పాదము, కాలు

గీ. చుట్టువాలును నెవ్వ పోఁగొట్టువాలు, బిట్టు
గాలుపసిండిఁ గ్రొంబట్టు పేలు, మెట్ట జాలు
మొగిల్చిన మెట్టఁజాలు, నట్టిడాలును గల జెగ
జెట్టిఁ దలఁతు. అచ్చ. రా. బాల 3

గీ. మెట్టదమ్ముల వందియల్ బిట్టు మొరయ,
దిట్టతనమునఁ జెలరేఁగి పట్టపగలె, నెట్టుకొని
యొల్లఁ బ్రేతలనట్టులందు, గుట్టు లరయుచు
మెలఁగు నప్పట్టి మఱియు. నీరా. 1. 75.

విశే. ఉన్నతము, ఉత్తానము (జలప్రదేశము).

గీ. మెట్ట యన మిట్ట నాఁగను మెండు నాఁగఁ
దోఁచు నుత్తాననామంబు ..
ఆం. భా. 1 150.

జ మెట్టకెందమ్మి, మెట్టచెంగల్వ, మెట్టజీలుగు,
మెట్టతమ్మి, మెట్టతామర, మెట్టపంట, మెట్ట
వాల్పిట్ట . మెట్టాడు

మెట్టకెందమ్మి వి (మెట్ట + కెందమ్మి) మెట్ట నేలఁ బుట్టెడి యెఱ్ఱదామర (వృ. వి.), దాని పూవు

వ. .. కలిగొట్టుచెట్టులపట్టున నిట్టలంబుగాఁ
బుట్టు మెట్టకెందమ్ములకు .. ఉ. రా. 6 24.

మెట్టచెంగల్వ వి. (√మెట్ట) మెట్టనేల మొలచెడి యెఱ్ఱగలువ

గీ. మెట్టచెంగల్వపుప్పొడుల్ మెట్టి మెలఁగు,
చలువతెమ్మెర యమ్మేటి శ్రమము మాన్చె
ఉ. రా. 4 167

మెట్టజీలుఁగు. వి (√మెట్ట) సస్యవిశేషము.
ద్వి. మెట్టజీలుగుమేలు మెట్టపాలయ్యె ..
(విష్ణు. పూ 8 ౪ ౨.

మెట్టత(ద)మ్మి వి. (√మెట్ట) మెట్టనేలఁ బుట్టెడి తామర (వృ వి), స్థలపద్మము.

గీ. నిలుతు రొకచోట మెట్టతమ్ములు జనింప
ఉ రా 1. 170

సీ. ఇది చెల్వ చెల్వంబు గదిసి పైఁబడ మూఁడి
మేను తేప్పనకమ్మ మెట్టదమ్మి ..
రా. వి. 4 14.

గీ. తెలిమెట్టదమ్ముల వెలిఁబెట్టఁగాఁ జాలు శ్రవ
ణాంతకాంత నేత్రములవాని .. దశా 3 27.

మెట్టతా(దా)మర స్త్రీ. (√మెట్ట) స్థలపద్మిని (వృ వి.), స్థలపద్మము

సీ. ... జీలుగు మెట్టదామర వెట్టిసెనగ జంబీరము
కాఁచి నల్లకాఁచి .. హంస 4. 10

చం. కుసినఁ గ్రిందిపుప్పొడులఁ గొంచు నగంబుల
మీఁదికై పిశం, గరుచులఁ గొన్ని పెల్లగనె
గాడ్పుఁ సుశ్రుతి మాధవుండు రా, నెఱవుగఁ
బూవునో మ్మిడి వనేందిర భూమికి వెండి
మెట్టదా, మఱవణంబు తాఁగొన భ్రమద్గతు
లౌమలుచుట్టులో యనన్ ఆము. 5. 124.

సీ. స్థలపద్మ మగు మెట్టతామర యనఁ బైఁడి
తామరయనఁ బచ్చతామర యన, నేల
తామర యన ... ఆం. భా 2 69

సీ. జనకకన్యపిసాళి జళుకుకందోయితో సరిదైన
మెట్టదామరలు కొన్ని .. ఉ. రా. 6. 29.

మెట్టపంట. వి. (√మెట్ట). 1. జలమక్కఱ లేకయే పండుపంట.

సీ. సకలదైవతబుభుక్షాపూర్తి కెవ్వాఁడు పుట్టు

గానని మేరి మెట్టపంట ... మనుచ 1 'ర

2 వర్షాధారము వలనఁ బండుపంట

(వ్యవ.) ఈయేఁడు వర్షములు లేక మెట్టపంటలు పోయినవి

మెట్టబందారి. వి వృక్షవిశేషము (వృ వి).

సి నేల, తంగేడు మెట్టబందారి దుండుగ
బ్రహ్మదండి భూతుల సెట్టుదండి
హం స 4 10

మెట్టవా(లుపి)ల్పిట్ట. వి. (మెట్ట + వాలు + పిట్ట) కోడి. చరణాయుధము.

గీ మెట్టవాల్పిట్ట రామేరిదిట్టవేల్పు, క్రచ్చులోడఁ
గూర్చ మము నిచ్చఁ గాచుఁగాత ..
విచ్చి రా బాల. 8.

మెట్టాడు అ. క్రి. (మెట్ట + ఆడు) త్రొక్కుడు లాడు (మిట్టాడు. శ ర.).

వ అనుచుఁ దలంగిపోక యిట్టునట్టుం జుట్టు
మెట్టాడు చిట్టిపడుగుల నానట్టు నగవునుం
గోపంబుఁ గదురం నదలించుచుం దనమేళగాండ్ర
నాలోకించి .. ప్రభా 1. 107

మెట్టించు. స క్రి (√మెట్టు^{1}) 1. ఆయత్తపఱుచు, సిద్ధపఱుచు.

సీ. బండ్ల మెట్టింపు పై బరువులెక్కింపుమీ దళ్లను
బూన్పు కాళ్లవ నునుపు .. హరి పూ. 6. 21

2 త్రొక్కించు.

కం . కాంతల యిడుగు లెత్తి చేతుల, మెఁ
కువ శశి సన్నెకల్లు మెట్టించె సఁన్ .
శశాం 5 141.

కం త్రిపదంబులచే సురలను, విపదంబుధిఁ దేల్చి
నట్టి విష్ణుని చే స, ప్తపదంబులు మెట్టించిరి. ..
ముకుంద 3 295

మెట్టిక–మెటిక^2. (మెట్టు^{1} + ఇక. స్వార్థమున) సోపానము, తాప

శా. పన్నిటిమున్నిటిబల్, త్రోవ గట్టిన
పచ్చమెట్టికలపైఁ దోడ్తోడఁ గ్రీడింపఁగాన్.
రా వి 3 79.

చం అని జననేత తత్ప్రియనఖాగ్రణికే ల్కయిదండఁ
బూని చ,క్కనితెలిమిన్న మెట్టికలుగట్టినత్రోవ
నగేంద్ర మెక్కె . చంద్రి 2. 5.

సీ పైఁడిమెటిక లెక్కి పై కేఁగి చేఁతగట్లందు
దాఁగురుమూఁత లాడి యాడి .
యయా 3. 53

సీ మెటిక మెట్టనఁగను మెఱయు సోపానంబు.
అం ఖా. 2. ౬౭, పాంచా. 4 21.

మెట్టికొను. స. క్రి. (మెట్టు^{1} + కొను, సార మున) తొడిగికొను.

గీ విటునివలె హరి సొగసుగ వేస మెసఁగఁ, దాల్చి
విటకత్తెవలె నుండుతరుణిఁ గూడి పాదుకల
మెట్టికొంచు నాప్రథిత యిజ్ఞ. వాటిఁ జేరంగఁ
జూచుచు వచ్చుచుండె ... వేం మా 1. 156.

మెట్టినయిల్లు, వి. (√మెట్టు^{1}) అత్తవారియిల్లు.

గీ ఆవిభునిదేవి శ్రీవెంగళాంబ పుట్టి, నిల్లు మెట్టిన
యిల్లు వర్ధిల్లఁజేసె ... వసు. 1. 63

ఉ. పుట్టినయింటి కెంతయు సమున్నతి చల్లఁ
దనంబు మీఱఁగా, మెట్టినయిల్లు గహ్వరము
మీఱియు వెండిఁ బ్రసిద్ధికెక్క ...
శశాం. 1 14.

మెట్టియ(ట్టె) = మట్టియ, మట్టె వి (త మెట్టి) స్త్రీలు కాలివ్రేండవ్రేల ధరించుభూషణ విశేషము.

సీ అరగింపుఁడు మీర ని ప్రియంబాడెడు పోలు
పున మెట్టియ లులకరి ప పారి 2 19.

గీ భువన సమ్మోహనాకాంక్షఁ బుష్పధన్వి,
పొన్నుమెట్టియ నెత్తమిశ్ర పూవునడుమఁ,
ద్రాణమై డాఁచె ననఁగఁ గట్టాణిముత్తి.
యంపుముంగరం విలసిల్లె నబ్జముఖికి
సుద 5. 144

సీ గిలుకమెట్టెలడాలు చలువకుచ్చెలపై జాళు
నాబంగారుసరిగఁ గూర్చ .. ఉశా 2. 151.

గీ . మెట్టెలు పిల్లాండ్లు మొదలుగాను,

బంగరుమెట్టెలు నవరత్నభూషణములు
దశా 3 57

మెట్టు¹ స. క్రి. (దే. మెట్టు) 1 త్రొక్కు. -
సీ. గడచె నెవ్వియు ప్రాణపదంబులా, దలచి తీవ తీవ
ఉలుగ మెట్టకు పాం 4. 16

గీ మెట్టచెంగల్వపుప్వాడల్ మెట్టి మెఱుగు,
నెలుకతె మెట్టె యమ్మెట్టక్రమము మానె
ఉ రా 4 167

ఆ పసులఁ దీగ మెట్టి యిరు ఇన్న నో యని
యెడుతమిట్టెఁ గాడుపడి .
ఆము. 6 12 వాల్మీ ౦ 149

2. అణగఁద్రొక్కు -

మ .. పెట్టినపాదంబున దైత్యభేది బలిమెట్టెన్
వామనాకారుఁడై .. వరాహ ౦. 25

గీ దివిజు మెట్టినయాపొట్టిదిట్ట వీవ, .
పారి 1 49

గీ. జుట్టువాలును నెవ్వ పోఁగొట్టువాలు, బట్టు
గ్రాలుపసిండి క్రొంబట్టునేలు, మెట్టజాలు
మొగిల్పస మెట్టఁ జాలు, నట్టిడాలును గల
జగజెట్టిఁ దలఁతు. అచ్చ రా జాల 3

(ఇట నౌపమ్యవాచకము.) ఉ. రా 1 107.

3. (అడుగు) పెట్టు, మోపు.

గీ. విభుఁడు ప్రాహ్ణేతనక్రియావిధికలాప, మీవి
ధంబునఁ దీర్చి సద్భావ మొప్ప, భామినీ
భావబిజ్ఞాపఁ బావపద్మ, యుగము నిశ్శబ్ద
ముగ మెట్టు చొయ్య వచ్చె. నైష 8. 33

4. తిరుగు, సంచరించు.

క. పట్టె ననేకవ్రతములు, పెట్టె మహీదేవులకు
నభీష్టాన్నంబుల్, కట్టె నుపవాసముచే,
మెట్టెం బుణ్యస్థలములు మెలఁతలు దానున్.
వరాహ 3 176.

గీ గట్టిపుప్పొడిమిట్టలు మెట్టి మెట్టి, యలసి
చెమటలు వాయ సోలాడఁ దలఁచి, యంద
ఱును గూడి కొంతద వ్వరిగి యచట.
యయా 3 53

5 చొచ్చు, ప్రవేశించు

వ ఇవ్విధంబున వసుదేవనందనుండును నేమును
ద్వగమనోచితం బగుపథంబున . మ్లేచ్ఛంబు
మెట్టి ఉ హరి 2. 37.

గీ జలధిఁ జొరంబాఱు హరియును జడధి
యగుచు, గట్టు మెట్టును బులితోలు గట్టు
దంట ... దశా. 1 238.

సీ. పంచవనిపైని మెవ్వరితోడఁ గొలగాదు మెలఁగి
ధూర్తుఁ యిండ్లు మెట్టఁ జనదు .
నీతి. 11.

6 (పాదుకలు) తొడుగుకొను

శా. ఈలాతంబున వ్రాయఁ బట్టణము తా సిపా
దుకల్ మెట్టగా, నేలోకంబునకైన నేఁగ సుల
భంబు .. విక్ర 2 7.

గీ గౌరి శ్రీవిశ్వనాథుండు కనకరత్న, పాదుకలు
మెట్టి చెట్టలు పట్టుకొనుచు
భీమ 2. 147.

గీ మినుకు దంతంబుపానలు మెట్టిగట్టి, విల్లు
నమ్ములు చేపట్టి .. దశా, 8 16
అచ్చ రా సుం 34.

అ క్రి 1 నటించు

లయవిభాతి. తాండవ గీతిరుతి మేలితతివాద్యరుతి
సాలరసవంతమయి యోలి నులియ బ్రో,
త్తాలగతి మెట్టుచును ..
కు సం 2 234

2. ఏతెంచు, వచ్చు

కం పే రెయ్యది, యూ రెయ్యది. మీ రెయ్యెడ
కేఁగఁ దలఁచి మెట్టితి రిట కం, చారసి
యడిగిన బాడబ. సారసలోచనకు వేడ్కఁ
బతురుం డనియెన్ ... హంస. 3 149

వి. 1 త్రొక్కుడు. (చూ మెట్టాడు.)

2 కొండ. పర్వతము.

గీ. ఇన్నగంబునఁ బ్రవహించు సన్నపాటి, నిర్ఝ
రమువోలె మందాకినీస్రవంతి, గాన నీ మెట్టు
మోక్షంబుకట్టుమట్టు, కనుడు గీర్వాణవరు
లార కన్నులార వరాహ. 6. 87.

గీ. మరుని వాశికసాయకోత్కరము కరము,
ధరముఁ దరవిడి మెఱము చేయకిది సోకిది,
నుఱిగి నవి మెట్లు తెగఁగోయునురునదీఝు,
రంబుల జనింపవో శతారములు గావొ .
వసు. 2 114.

కం. తొడిగినపాముల విసమును, మెడవిసమును
నొసలిచిచ్చు మెట్టులవడయున్, ముడివడఁగా
పడికాలము, గడపుట కడుఁగడిఁది యయ్యెఁ
గఱకంఠునకున్ . ద్వా. 9 12.

3. తిప్ప.

గీ. మిట్టుఁ బల్లంబు గట్టును మెట్టు నొక్క, మిట్ట
మై యది నునుపారు మహిత మైన, యక్కో
లన ... భార అను 1. 220.

4. సోపానము.

సీ. తనశోణ కమలాంఘ్రితలరుచుల్ మగఱాల
తెలిమెట్లఁ గెంపుమెట్టుల నొనర్ప ..
ఉ రా 5 154.

సీ. పుడమివింతలు చూడ నడరుకోరిక గన్న
మిన్నేగు దిగుటకు మెట్టు దొంకె ...
కళాం. 1, 10.

సీ మెటిక మెట్టనఁగను మెఱయు సోపా
నంబు ఆం భా 2. 22.

5 ఆశ్రయము, ప్రాపు.

సీ కంబాలు మెట్టు గ్రక్కునఁ గదల్చె...
పారి. 1 23

సీ. శూద్రులకును మెట్టు శూరులవిడపట్టు మంత్రి
వర్గములకు మనికిపట్టు ... శివధ. 1. 16.

6 సుంకము తీసికొనెడిచోటు, ఘట్టము(శ. ర.).

7 శిరస్సు, తల

చూ మెట్టుఁద్రాలు.

8 మొత్తము, వెఁసి.

గీ. నీవిచార మే నెఱఁగితి గారవమునఁ, దొడరి
నన్నుఁ బంపించి నీకొడుకు రాజుఁ, జేసి మధుర
యేలింపఁ జూచెదవు జాల్మ, మెట్టునకుఁ జన్నె
తరములు మెట్టి చూడ. హరి పూ 8. 70.

సీ. నిగరంపుఁజనుకట్టు నగరంపురవికెమేల్ సరిగ
కుట్టుల మెట్టు సడల నిక్క ....
రా. వి 8 125.

9 బండి యిటు నటు గదలకుండ బండిక్రిందఁ
గట్టెడుకఱ్ఱ

సీ పంకరుహంబులు బండికన్నులు చంపకంబులు
నొగలుత్పలంబు లిరుసు, .. కేతకుల్
మెట్టులు .. కు. స . 4 489.

10. కాలు

సీ నిండు బంగరుపట్టు కొండ వంచినమెట్టు
వెలయువాని శుకాత్మ నొఱయువాని ..
చంద్ర 5. 57.

11 వీణసరకట్టు, వీణాదండమున నుండు మెట్టు.

గీ .. నార, దుండు వీణగవుసెనను దొలఁగఁ
జేసి, మెట్లు తడఁబడ దుడుకుగా మేళ
వించి, ... కువల. 5. 59

ఉ ... దంతపుమెట్లవెంబడిం, జేవడి వీణ మీటు
టయు .. ఆము. 1. 62.

సీ మేళవించినవి సుమ్మీ దీని మెట్లని మూసలాఁ
సంబున మహతిఁ జేర్చి ... పారి. 5. 86.

గీ. పారె మెట్టన సోపానసంజ్ఞ దనరు
ఆం. భా. 1 126

12. చెప్పు, పాదరక్ష.

సీ అట్ట లెత్తినప్రాంత మెట్టులు కడగుటంబటి
చాలికలతోడి వరువకాళ్లు, ..
వేం. పంచ. 1. 598

సీ పచ్చిట్టితో ల్కట్టుచుచ్చాలమెట్లుందికొనఁ దాన
యూరెల్ల గుత్తవట్టి ... ఆము. 6. 69

సీ. నడుసెత్తిసికలు గీర్వాణమంబు లెకవాఱ

మెట్టులు క్రొవ్వాఁడి మెఱుఁగుసురెలు ....
రసిక. 1. 68.

సాం. వి. మాన. 44., ఆం. భా 2. 298.

13. పాదుక.

గీ. సింహాగతి మీఱువసురాజుచెంత నొక్క, తోయ
ధరవేణి పాదము ల్దుడిచి మెట్లు, వెట్ట నొక
కన్య హస్త మర్పింప వచ్చె, సలిల భవనంబు
నకుఁ బ్రజోత్సవము మెఱయ ...
వసు. 5. 77.

విశ. ఉన్నతమైనది, ఎత్తైనది.

(చూ. మెట్టువేల.

జ. మెట్టించు, మెట్టిక, మెట్టికొను, మెట్టినయిల్లు, మెట్టుఁబ్రాలు, మెట్టుగుదె, మెట్టునేల, మెట్టులుగొను, మెట్టువరి, మెట్టువిల్వేలుపు, మెట్లగుంటక.

మెట్టు². వి. పులికడుగు, అభిషుతము. (పులి, మజ్జిగ' అని క ర)

గీ. .. మెట్టనఁగ మెడ దనంగఁ బులిమెట్టనంగఁ
జెలఁగుచుండు నభిషుతాఖ్య ...
ఆం. భా. 2. 250.

మెట్టుఁబ్రాలు. వి. బ. (మెట్టు¹ + ప్రాలు) తలఁబ్రాలు,

కం. తదనంతరంబ హర్షము, పొదలుమదిన్ మెట్టుఁ
బ్రాలపుట్టికల యెడన్, గదియన్ బట్టిన పెంజెరఁ,
గదియించిరి బంధుజనులు కన్యావరులన్ ..
మనుచ. 5. 79.

ఉ ... వధూవరులం గడానిబం,గారపు మెట్టుఁ
బ్రాలపుటికల్ గదియించిరి గొందఱై
దువల్ ... విజ వి. 3 112.

మెట్టుగుదె. వి. (మెట్టు¹ + గుదె.) ఒకవిధమగు శకటావయవము.

సీ. సింధువారంబులు సీలలు గేతకుల్ మెట్టులు
మొల్లలు మెట్టుగుదెలు ... కు సం, 4 439.

మెట్టునేల వి. (√మెట్టు¹) మెట్టభూమి, మెరక నేల ... ద. శా. 4. 1243.

మెట్టులుగొను. అ క్రి. (మెట్టులు¹ + కొను.) మెట్లవలె నేర్పడు, సోపానము లగు.

లయగ్రాహి. బిట్టడరి కేల మెడ సుట్టి తెగ నెత్తు
వడు నట్టలు శిరంబులును మెట్టులుగొనం ద్రో,
వెట్టు ... కు. సం 12. 953.

మెట్టువరి. వి. (మెట్టు¹ + వరి) బుడుమ, జిలమ మున్నగు వర్షాధారమునఁ బండెడు వరిసస్యము.
ద. శా. 4. 1384.

మెట్టువిల్వేలుపు, వి. (మెట్టు¹ + విల్లు + వేలుపు.) శివుఁడు, గిరిధన్వుఁడు.

దండకము. అరిదిబిరుదా నీవు రాయంచతేజీ
వజీరుండ వై చుట్టు వాల్దాల్పవై మెట్టు విల్వే
ల్పవై ... అచ్చ. రా. యు. 161.

మెత్రిలు. అ. క్రి. ప్రసరించు, తొలఁకు.

చం తొలఁకెడు తత్తరంబు పగతోఁ దొడినిగ్గు
హజారుమీఁద మె.త్రిలవడి నొంటికట్టున ఘటిం
చినచీర సగంబు మూఁపుపై, నలవడ బోఁటి
దట్టి మొద లైనవి తేఁ దిరుమంజ నంపువే.
కలు దరితప్పె నంచు నవలా భయమందుచు నిల్లు
వెల్వడున్ శుక. 3. 16,

(ప్రయోగాంతరము గానరాదు.)

మెట్లగుంటక. వి. (మెట్టులు¹ + గుంటక) ఒక విధమగు గుంటక ఒకానొక సేద్యపుఁ బనిముట్టు (శ. ర.).

మెడ వి. (త. మిడఱు.) 1. కంధరము, గ్రీవము. అఱ్ఱు.

గీ త్రుంచి తోడన ముప్పదితూపు లతని, యొడల
నాఁటుడు హయముల మెడలు సూతు, గళము
నజ్జనపతికుత్తుకయును దునిమె, ఘోర భల్ల
షట్కముత్రనఁ గుంభభవుఁడు.
భార. ద్రో 5. 59.

చం .. సిరుకో, క్కొ్కొఁమ.చు గ్రుంకు మెడ
కుఁపులవంపులు దోఁప . . ..ము. 1 71.

సీ. మెడ యెత్తి కలయంగ మింట నరయు ..
మనుచ. 3 16. ఆం. భా. 2 141.

2 ఉత్తుక గళము,

ద్వి మృడునకు నరమాంసమే కాని యొండు.
మెడకుఁ జోదయ్యెనే మే లయ్యె ననుచు.
బస. పు. 4 635 పం

సీ. ఎండెండ నపలందు వెండి మీ ల్మెవలంగ గ్రుంగి
మెడ ల్పాంబు కొంగగుంపు ...
అందు 3 94.

మెడగట్టు = తప్పించుకొన శక్యముగాకుండునట్లు కూర్చు

శా. ఆలుఁ బిడ్డలుఁ దల్లిదండ్రులు ధనం బంచు
న్మహాబంధనం, బేలా నామెడఁ గట్టినాఁ
డవు . కాళ. 4, 9

మెడఁజుట్టుకొను = తప్పించుకొన శక్యము గాకుండ నేముకొను

గీ ఆస లన్నియు మొదలంటఁ గోసి యున్న,
గోఁచికట్టునకటువంటిగొడవ గడన, రాక మెడఁ
జుట్టికొనియె నూరక యకార్య, కరణ శీలుర
కెప్పాటఁ గలదె సుఖము. పాండు 5. 288.

జ మెడకాయ, మెడతెరువులు, మెడనూలు, మెడవంపు, మెడవల.

మెడకాయ = మెడ (శ [illegible].)

మెడతెరువులు. వి (మెడ + తెరువులు) పికిలి పిట్టలు మున్నగువాని మెడలమీఁది చాఱలు.

సీ మెడతెరువులు వల్లిపాడలు కాలీఁగలు సోగ
లాగలు నిక్కుఁ రాగికాళ్లు ... ప్రబంధ. 130.

మెడద. వి. వనము, అడవి.

సీ మెడద వాటిలుకిత్తు వెడదవా వడిఁ గ్రోలి
బెడద వాపెడు గొత్పయెడద వాఁడు ...
ప్రబంధ. 217.

మె(ణ్ణా)డనూలు. వి. ఔ. (మెడ + నూలు.) కంఠాభరణ విశేషము. (బ. మెడనూలులు, మెడనూళులు, మెడనూళ్లు.)

సీ. వ్రేలివలంబున వ్రేలెడు మెడనూళ్లు జాళువా
ముంజేతి జతులప్రాళ్లు .. రా వి. 2 44.

సీ. కమ్మల పచ్చల కడియాలబొట్లును పతకాలు
మెడనూళ్లు బాహుపురులు .. ధనా 6. 87.

లయవిభాతి చిలువ మెడనూలు పనిమలపు తాలి
చూలు మొల నెఱునునువాలు మెక మెలయు
వలకేలున్ .. అచ్చ రా బాల. 216.

సీ మెఱుఁగఁచు కమ్మలు మెణ్ణూలు గెజ్జెల
ముక్కర యడ్డబుడగలు కట్లసరులు ...
హంస. 4. 168., ఆం. భా. 2 148.

మెడవంపు వి (మెడ + వంపు.) గ్రీవాగ్ర భాగము, మెడ కొనభాగము

సీ మెడవంపు నాఁగను మిఱు గ్రీవాగ్ర
భాగము ... ఆం. భా 2. 142.

మెడవల వి (మెడ + వల) జాలభేదము, ఒక విధమగు వల

కం మెడవల సన్నపువల త్రోపుడువల డొంక వల
మిట్టముక్కిడివల దాఁటుడువల సింగితమను
కువ, తెడవల కుండెవల మొదలయిన బలువల
లన్. హంస 4. 185.

మెడిదము. వి ధ్వని, చప్పుడు

గీ. గొరగొరం జనుపందుల ఘుర్ఘురంపు, మెడిద
ములఁ బుడమియు వడవడ వడంక, నెపుడు
నెడయూని చీకట్ల నివము గొనుచు, నొంటిఁ
జొర రానియట్లుగా నుండె మఱియు.
యయా 1. 118.

(శ ర. పా., బెడిదము. ముద్రి. పా.)

మెడుకు అ. క్రి త్రుళ్లు, ఎగిరిపడు

వ. ... జడియుచు నొడియుచుఁ గదలుచుఁ బొద
లుచు మిడుకుచు మెడుకుచు వ్రేయుచు
రోయుచు ... ప్రబంధ. 788.

మెడుద. వి. పులికడుగు, అభిషుతము

గీ, ... మెట్టపఁగ మెడుద, వంగఁ బులిమెట్టవంగఁ

తెలుంగుచుండు, నభిషుతాఖ్య ...
ఆం భా. 2. 250.

పులిమజ్జిగయని శ. ర.)

మెణకరి. వి. (మెణకు + అరి^{3}) నేర్పరి, చతురుఁడు, ('బ్రహ్మచారి' అని శ. ర.)

సీ. మీసఁద్రిచే గుజ్జుమెణకరి గొన్న భూగగనంబు
తెలుఁగఁ గలిగె నొక్కొ ... ఉ. హరి. 5. 26.

మెణకు. వి. నేర్పు, చాతుర్యము

ద్వి. తొడిమతోఁ దొడిమ పొందుపడంగఁ జుట్టి,
మిడ్రవ్రేళ్లనందుమై మెణకుగా వైచి ....
ద్వి పరమ 4 268 పా.

చూ. మెణఁకరి.

మెణ(ద)త. వి. ఈఁతబద్దలు వెదురుబద్దలు మొదలగువానితో నల్లిన యావరణము, మెల్లె.

ద్వి. మెండుగా నసులకు మెణత గావించి ...
పల్నాటివీరచరిత్ర (శ. ర.).

మెతుక = మెదుక. విశే. (సం. మృదు, త. మెదు) 1 మృదువైనది

ఉ: మెతుకనేల

2 మందము

ఉ. మెతుకయెద్దు (శ. ర.)

వి తలవెండ్రుకలయందుఁ జెమట మున్నగువానిచే నేర్పడు మురికి (వా.)

మెతుకు = మెదుకు. వి. (త. మెదుక్కు) అన్నకణము, సిక్థకము

గీ. మీఁదియన్నంబులోఁ గొన్ని మెతుకు లెత్తి,
ధర్మరాజాయ చిత్రగుప్తాయ యనుచు,
భూమిపై నిల్పి పిదప నాపోశనంబు, గొనుట
ధర్మంబు విప్రుండు గుడుచునపుడు.
విజ్ఞా. 1 68.

గీ. .. మెతుకన సిక్థకమ్మన మీఱు ...
అం. భా. 2. 257.

మెత్త. వి. (సం. మృదుః. త. మెత్తై.) 1. తల్పము, పఱుపు

గీ. కారుక్రొమ్మెఱుఁగులవంటి కాంత లాయు,
వింబు చేసిరి నవలతాంతముల మెత్త ...
వరాహ. 4 156.

చం. . నవభూరుహపల్లవరాజి మెత్తగా, ధనదసఖుండు దేవవనితాతతిచేఁ బఱపించు మున్దటన్ ... కాశీ. 1 99

గీ. ... శయ్యాఖ్య చెల్లు సెజ్జ, పఱుపు తలిపము
దడబము పాన్పు మెత్త, యన
అం. భా. 2. 163.

2. గుఱ్ఱపుఁబల్లము క్రింది పఱుపు

వ. .. పట్టుపక్కెరలు విడిచి పల్లంబుల వలయు నెలవులం గట్టి మెత్తలార్చి కళ్లెంబులతోన తురంగంబుల మందురాగారంబులకుఁ దివియు వాహకుల పరస్పరభాషణంబులు .
వరాహ. 4. 120.

3 గుఱ్ఱపుఁబల్లము.

సీ. పసిఁడిపక్కెర జరిజాజు మెత్తయు ముత్తియంపు
జొంపములు చొక్కంపుఁగెంపు .
రసిక. 1. 85 (శ. ర. పా.)

(మెత్తాముత్తియంపు ముద్రి. పా.)

4 సాగరము మోసెడియెద్దులగంతమీఁదిపఱుపు. (శ. ర.)

విశే. (క. మెత్తన్న.) 1 మృదువు, సుకుమారము

(కర్మధారయమందు దీనికి నిగాగమము వైకల్పికము)

కం. చని తద్వృత్తాంతము మెత్తనివాలుకులఁ జెప్పి
చంద్రతనయునితోడన్ ..
భా. విరా. 4 13

లయగ్రాహి. బిత్తరముంగ దిగిచి మెత్తమెదడు
ల్మ్రానసి గుత్తగొనుచుఁడ భయవృత్తిఁ గల
నొక్కెన్ .. భాగ. 6 373.

వ. ...కాల్గట్టి విడువ వెత్తంబున మెత్తని గఱిక

మేసి పోసరించి .. ఆము. 4 35.

సీ మెత్తనివిద్యలు మేలుగా నెఱిఁగించి ..
దశకు 5 14.

చం. పలుచనిచెక్కులుం జిలుకపల్కులు మెత్తని
మేనుదీఁగలున్ ... విక్ర. 1. 79.

2. సరసము, రసార్ద్రము.

ఉ రాతిరిఁ దోడువోయినది రాసుతుడెందము
మెత్తగాదు ... సారంగ 2 87

3 అల్పము, కొంచెము.

శా అత్యుగ్రక్రోధుఁ డప్పు డాగ్రహసహావ్య
గ్రాత్ముఁడై దానవున్, మొత్తెన్ మెత్తని వీఁక
దక్షిణకరాంభోజంబునన్
పాండు 5 109

క్రి. విశ ద్రు మందముగా

మ .. కెందమ్మిపూమొగ్గచేఁ, దను వైవంగని
భర్తగుబ్బ యని మెత్త న్గోర నొత్త న్నితం,
బిని సీత్కారముతోడఁ బొక్కుచును గప్పెం
బైఁట నున్నిగ్గునన్. దశా. 4 21

జ మెత్తఁజేయు, మెత్తఁదనము, మెత్తఁబడు,
మెత్తఁబాటు, మెత్తఁబాఱు, మెత్తకన్ను,
మెత్తగిల్లు, మెత్తన

మెత్తఁజేయు స. క్రి (మెత్తన్ + చేయు)
రసార్ద్రము గావించు.

చం పూ, విలుతున కెంతదొడ్డపని వెన్నెల బిట్టని
కాయునంతలో, వలన దిరిఁగి పొంగు పసి
బాలురచిత్తము మెత్తఁజేయఁగన్
పాండు 5 212

వ. అని సర్వాంబునకు సర్వేశ్వరుఁడు గలఁడు
ప్రజల రక్షింప నేను సమర్థుఁడనే యని విర
క్తుండై పలికిన నతనిచిత్తంబు మెత్తంజేయం
జాలక వెచ్చనూర్చుచు నచ్చెలువ వెండియు
నిట్లనియె. కుచే. 1 85

మెత్తఁదనము. వి. (మెత్త + తనము) మృదు
త్వము, మార్దవము.

సీ. నెత్తమ్మి రేకులమెత్తఁదనము దెచ్చి యచ్చు
నఁ బెట్టినట్లుండ మొంది ...
భార. విరా. 2. 52.

సీ. వనరాశిఁ దగుమెత్తఁదన మెఱిఁగియేచు చేఁబల
మని బాడబానలముఁ దెగడు ..
కు సం. 10 526.

మెత్తఁబడు అ క్రి. (మెత్తన + పడు)

1. మృదువగు, బింకము విడుచు.

సీ. గోగ్రహణంబునఁ గోల్తె నెంతయు మెత్తఁ
బడకుండుదురె వారు పద్మనాభ ..
భార ఉద్యో. 3 92.

గీ. .. మహేంద్రుని ధైర్యాతిశరిన మైన,
చిత్తము తెక తెక నుడికి మెత్తఁబడియె .
వరమ 1 114

వ వెన్నెలపులుఁగుల మొత్తంబుల బిత్తరంపుం
బనులకు మెత్తంబడి .. నీలా 3 10.

2. లొంగు, వశమగు

కం. అను నప్పలుకుల కయ్యం, గన కోపము గదిరి
నీచుగావున జంకిం,చినఁ గాని మెత్తఁ బడి పోఁ,
డని మనమునఁ దలఁచి యిట్టు లనియెం జెలు
చన్. భార. విరా. 2 54.

గీ మఱియు నెన్నియొ బిసబిసమాట లమరఁ,
బ్రియము చెప్పియు బెదరవైచియు హితాను,
వృత్తిఁ దెలిపియు నొకకొంత మెత్తఁ బడఁగఁ,
జేసి కేల్పట్టి తిగిచె నాచెలువఁ గదల.
ప్రభా. 5 27.

3. తగ్గు, క్షీణించు

కం. మెత్తుము గదె మన మెప్పుడుఁ దీ,లోత్తమ
చక్కఁదన మీశలోవరియెదుటన్, మెత్తఁ
బడె దానిచెలు వని, యత్తఱి గునగుసలఁ
బోయి రచ్చర లెల్లన్. విజ. వి. 3 107,

4. రసార్ద్రమగు.

కం. అత్తఱి బిత్తరిఁ గని భూ,భృత్తనయోత్తముఁడు
దత్తరిలు చిత్తమునన్, మెత్తఁబడి క్రొత్తవల
పులు,హత్తఁగ నత్తెఱవ కిట్టు లనియెం బ్రేమన్.
రసిక 3 76.

మెత్తఁబాటు వి. (√మెత్తఁబడు) 1 మృదుత్వము, మార్దవము, బింకములేమి.

గీ. పిఱికితనము నేమఱుటయు నోఱవతనము,
మెత్తఁబాటునఁ గార్యంబు వత్తెఱంగు, నేర
మియు విషయంబులఁ గూరుటయును, గలుగు
పతికి నుండదు సిరి దొలఁగి పోవు.
భార. ఆను. 6. 34.

మత్త వానరోత్తము లెత్తటిన్, మెత్తఁ బా
టొకయింత లేక క్రమింపఁగాఁ దమ పాటు
పే,చెత్తి పోవక త్రోవకున్ ఫలియించు
కాలము వచ్చినన్ . రామా 6 69.

వ. యాజ్ఞవల్క్యుయు ననేక ప్రకారంబులం
బ్రార్థించి యతనివలన మెత్తఁబాటు గానక
మున్ను తననేర్చిన వేదంబులు రుధిరరూపం
బుగా ఛర్ది చేసి. వి. పు 4. 88

కం అత్తఱి నీల్గక చిక్కన, నెత్తురు ద్రావుడుల
వలన నెవ్వడిఁ జాల్పున్, గుత్తుకల రక్కసుఁడు
విని, మెత్తంబాటూని లోన మిగుల నడలు
చున్. అచ్చ. రా. యు. 196.

2. మాంద్యము.

సీ మొన మెత్తఁబడు కల్వమొగడలు బరికించుఁ
బరికించి కడుమెత్తఁబాటుఁ గాంచు ..
చంద్రా. 5 42.

మెత్తఁబాటు. ● క్రి. (మెత్తన + పాటు) మెత్తఁబడు

మ .. సత్త్వగరిమన్ మధ్యంబు గన్పట్టఁగాఁ,
వడఁ జన్నుంగవ మెత్తఁబాటెఁ గరిన వ్యాపాం
మల్లే కదా .. చంద్రా 5. 42.

మెత్తకన్ను. వి. (మెత్త + కన్ను) చేనుకోసిన తరువాత నిలిచియుండు చొప్పదంటు.

మ పెసరుంగాయకు మెత్తకన్నులకునై పేఁ టాడు
మన్ గొఱ్ఱెలన్, నుసలం జూచుచు దోసచేల్
చెఱకుచాల్ నుగ్గాడుచున్ ..
రా. వి 2. 65.

మెత్తగిలు(ల్లు). అ. క్రి. (√మెత్త) మృదువగు, మెత్తనగు

కం అని యదరవైచి వ న్నడిగిన వానిం జూచి
మెత్తగిలఁబడఁ గంటిన్, నిను నెవ్వఁ డెఱుఁగు
నెటు పో,యినవాఁడో నీకుమారు నెవ్వం డెఱుఁ
గున్. వేం. పంచ. 1 609

మెత్తడము. వి (√మెత్తు) మెత్తుట. ('మంటి మెత్తడము' శ. ర.)

గీ. మృత్తికాగేహములు మంటి మెత్తడముల,
దృఢము లగుగతి పార్థివ దేహచయము, పార్థి
వము లైన గోధూమ ఫలయవాఖ్య, పోష్య
మాణంబులై దార్ఢ్యమునఁ జెలంగు.
వి. పు. 3. 362.

మెత్తడి. వి. (త. మెత్తంపారై.) ఒకజాతి చిన్న చేప (శ. ర., బ్రౌ.).

మెత్తన. వి. (√మెత్త. త. మెత్తణవు.) మృదుత్వము, మెత్తఁదనము.

చం మును దనసీమ చేసికొని ముల్లిడి గుద్దట వెండి
చేని మెత్తనకయి వేరు వెల్లఁకియుఁ ద్రవ్వెడు
కర్షకునట్లు ... ఆము 4. 219.

విశ. మృదువు

చం. . గొంతి ముద్దునే,యుకొడుకు మేను లేఁత
దనయుల్లము మెత్తన యిట్టియాఁతఁ డె
ట్లొకొ యొరు నాశ్రయించు ...
భా విరా. 1. 98.

కం. ఒత్తికొనుమ రానీఁ జన, దెత్తినరోగముల
రిపుల నింద్రియముల నుత్పత్తి సమయములఁ
జెఱుపక, మెత్తనగా రాదురాదు మీఁద జయిం
పన్ భాగ. 10. పూ 167

క్రి. విశ. ద్ర మెల్లగా, ఒయ్యన

కం ఆమూర్తియట్టితేజం, బామహిమ నిజాంతరంగ
మద్భుతభీతి, వ్యామోహితంబు సేయం,గా
మెత్తనఁ గొంత సేపు కనుఁగొని యలుకన్.
హరి. పూ. 5. 146. 4. 217.

కం. అత్తఱి గంధర్వవిభుం, డత్తామరస సాక్షివదన
మక్కునఁ గృపతో, నొత్తి మొగ మెత్తి.

యశ్రులు, మెత్తనఁ గొనగోరఁ బాఱమీటుచుఁ జిలికెన్. మనుచ. 3. 137.

(దీనియామ్రేడితరూపము మెత్తమెత్తన.)

గీ. మెత్తమెత్తన నఱచేత నొత్తుకొనుచు ... హర. 2. 95

గీ. బెద రుడిపి వ్రీడజాడ్యంబు వదలఁ జేసి, కాంత నొగి మెత్తమెత్తనఁ గౌఁగిలించె .. ప్రభా. 5. 44

వ. అప్పురిటిపట్టి నల్లనల్లన పట్టుకొని పోయి మాలినీనదీ సైకతంబున నేకతంబునఁ బద్మపత్రంబులు పొత్తులుగా నమర్చి మెత్తమెత్తన నునిచి దివంబున కరిగె. పి. శకుం. 2. 146.

మెత్తినగోడ. వి. (మెత్తిన + గోడ.) లోపల నెముక లుంచిపెట్టినగోడ (శ. ర.)

మెత్తు. స. క్రి. (క. త. మెత్తు. మ. మెత్తుగ) దట్టముగఁ బూయు, లేపనము చేయు.

సీ. బండికందెన చాయదైసి మాలిన మేన మెదడు గందపురొంపి మెత్తినాఁడు ... మనుచ. 4. 73.

సీ కరముల మెత్తిన కర్పూరరేణువుల్ కస్తూరికాగురుకణము లయ్యె .. విక్ర 1 139.

సీ నెత్తిఁ దంగేడాకు మెత్తి రేచకి నిమ్మపంటి పుల్సున మాటి పట్టు వెట్టి . కాల. 3 110.

(ఇటఁ గట్టి యని భావము)

ఉ చారుపటీరపంకమునఁ జాలఁగఁ బన్నీరు పోసి మంచికస్తూరిని మేళవించి తమ చొక్కపు మేనుల మెత్తుకొన్న నొ,య్యారపుబాగు మించెఁ గుసుమాయుధుఁ డుర్వి సువర్ణకారుఁడై, మిఱుదువన్నెకై పటిక మెత్తిన హేమశలాకలో యనన్ చిత్ర. భా 3 18.

వి 1 పూఁత, మన్ను లోనగువానితో దట్టముగాఁ బూసినపూఁత

సీ. మూసి ముల్లడఁచి గుమ్మలకొల్చు పైమెత్తు లూడ్వఁడు పస్తైన మండుఁ గాని ... పాండు. 4. 149.

సీ తండుల మాషముద్గముల గాదెల నించి మీఁద బిళ్ల లమర్చి మెత్తువెట్టు .. శుక. 3 348.

2 ప్రాపు, ఆశ్రయము

గీ. ఎడమచేతను బాతాళ మణఁగఁ బట్టి, మీఁద దక్షిణహస్తంబు మెత్తుఁ జేసి, ధరణి యుల్లూఁత లూఁచె నాదైత్యవిభుఁడు, కల్ప విసరంబువేళ దిగ్గజమువోలె. శేష 4. 95.

జ మెత్తడము, మెత్తినగోడ. మెత్తుకొను.

మెత్తుకొను. స. క్రి (మెత్తు + కొను, స్వార్థమున.) దట్టముగాఁ బూసికొను

ఉ చంట విషంబు మెత్తుకొని చంపుదు నర్భకు నంచు వచ్చి ము, న్వెంటులనాఁడు, పూతన యవారణ నెత్తికొనంగఁ జన్నుఁబా,ల్గొంటయుఁ బ్రాణముల్ దిగిచికోలును ... హరి 4. ఉ. 233. చిత్రభా. 3. 21.

మెదడు. వి (సం మేదః, క. మెదడు) మస్తిష్కము, తలయందుండుక్రొవ్వు.

గీ .. ప్రథనభూమి, మెదడుప్రోవులమయమయ్యె మిక్కుటముగ ... హరి. ఉ 10 55.

చం కఱచినపీనుఁగు న్విడఁదకప్పెరయు న్మొలఁ బచ్చితోళులున్, బుఱియలపేరులున్ మెదడుపూఁతకు ఝుమ్మని మూఁగునీఁగలున్ ... ఉ హరి. 2 126.

సీ మస్తిష్కనామంబు మను మెదడం చవ ... ఆం భా 2. 133.

సీ. ఎలనీటిబొండలంబులువోలె మెదడెల్ల జుఱ్ఱి వైచిన డొల్లుపుఱ్ఱెగములు ... ఆము. 6 17, భార. భీష్మ 2. 71.

జ. మెదడుపట్టు.

మెదడుపట్టు. అ. క్రి. (మెదడు + పట్టు) క్రొవ్వుపట్టు, మస్తిష్కపూరితమగు.

ఉ తొట్టినరోషవిస్ఫురణతో ధరణిం గల పక్కఱ

స్థలుల్, బట్టబయల్లుగా మెదడు వట్టినపాండు
కపాలఖండముల్, గట్టిన వెండి నాళములకై
వడి నెఱట ఖురాంచలంబులన్, మట్టె నిషాద
మస్తములు మూఁక మణిఁకమణుండు కల్కియై ·
వరాహా. 8 75

మెదపు. స. క్రి (√ మెదలు.) కదల్చు, చలింపఁ జేయు.

సీ. ఎపు డింది ముప మొంది గడ నంది రొదఁ జెంది
జొడనంది పెదపంది మెదపు నొక్కఁడు
చంద్రా 2 58

వ్యవ. వాఁడు సభలో నోరు మెదపలేఁడు

మెదలాడు అ. క్రి (మెదలు + ఆడు, స్వార్థమున.) మెదలు, సంచరించు.

సీ. చెలఁగె దిక్తటులఁ గోయిలరావముల సొరు
మెదలాడె గండుతుమ్మెదల బారు ..
కృష్ణ. 4 42.

మెదలించు. స. క్రి (√ మెదలు.) కదల్చు, మెదలఁజేయు.

కం. వదనము విదుర్చుకొను చది తుదినాలుక
యెత్తుచేతఁ దూపొడుచు క్రియన్, కదలించు
దౌడ లొరగన్, మెదలించున్ దగ్గు క్రమ్మొగ్గు
మేదినిఁ బొరలున్ .. ద్వా. 1. 271.

చం. .. అతిసాధు మునీంద్రుఁడువోలె వేత్రముల్,
తెలవక తాకినోరు మెదలింపక వైనుక పట్టె
నంచు . . భాగ. 9. 207

చం. నగవులకుం బ్రసాదవచనం బొక టాడఁడు
మ్రోల నిల్చినన్, మొగ మటుపెట్టుఁ గేల్మొ
గిచి మ్రొక్కినఁ జే మెదలింపఁడు ...
వేం. పంచ. 1. 434

మెదలిక. వి. (√ మెదలు.) మెదలుట. (శ. ర)

మెదలు. అ. క్రి. 1. కొంచెము కదలు, కదలు

ఆ. ఎత్తికొని చన గని మ్మగునట్లుగా, మెదలు
చున్నద్రవ్యము లదిమి రెంటి ...
భార. సభా. 1. 147.

సీ. తలల పెంచలుచులో మిలమిల మెదలెడుకర
పదంబుల నవఖండములును ...
భార. ద్రో. 1. 386.

గీ. మీనశృంగంబునను నావ మెదలకుండ
గట్టిగాఁ గట్టివైచి యుత్కంఠ మెఱయ ...
దశా. 1. 208.

ఉ. గాడ్పువా, నీఁ దన వచ్చునే మెదలనీ
దనలాకృతి వేఁడి నూపుచున్ ..
సారంగ. 2. 125.

2. సంచరించు, తిరుగు.

చం. ఇది కడుఘోర మైనపన మిక్కడ నక్కడఁ
దాపసోత్తముల్. మెదలరు దుష్టరాక్షస సమీ
పము గావున .... భా రా. అర. 1. 40.

మ. అదె వర్తంచరు లిందు నందును మహోగ్రా
కారులై క్రందుగా, మెదలం జొచ్చిరి ..
భార అర. 7. 254.

సీ సంచారమూ చెంత నించుకంతయు లేమిఁ
జెదలుఁ బ్రుబ్వులు నేల మెదలఁ దొడఁగె ...
వాల్మీ 3 140.

3. వీచు.

రగడ. మెదలె మలయాచలసమీరములు సార
ములు . రాఘవ. ౭ 6.

4. వర్తించు, ఉండు.

చం అదియును గాక పూర్వకృత మైనయఘం
బులు వ్యాధిరూప మై, పొతివినఁ దాను
గైకొనక పోవునె చచ్చినఁ గర్మశేష మై,
వదలక క్రమ్మఱం దగిలి వచ్చుట సిద్ధము
పాపయుక్తిమై, మెదలినఁ గీడు తప్పఁ దుదిమే
లొదవున్ విను నిక్కమింతయున్.
భోజరా. 1. 106.

ద్వి. మసలి పల్లెలఁ జొచ్చి మనుజులఁ బట్టి,
మెసఁగఁ జొచ్చిన నిండ్ల మెదలంగ వెఱచి,
వెసఁ గాపురంబులు విడిచి వచ్చితిమి ...
ద్వి. హరిశ్చ. పూ. 522 పం

జ. మెదవు, మెదలాడు, మెదలించు, మెదలిక, మెదలుచు

మెదలుచే(ల్చు) స. క్రి. (√ మెదలు) మెదలించు, కదలుచు

కం. . వాయుతనూజుం, డిడికిటఁ బొడిచిన గ్రుద్దులు, మిడుకఁ గొడసి కాలు చెయ్యి మెదలుపకున్నన్ . జై. భా. 8. 26

ఉ. వీరలు గంగలోఁ బులినవేదులమీఁద బృసీనివిష్టులై, నోరు వృథా మెదల్చుచుఁ గనుంగవ మోడ్పడ నక్షమాలికల్, సారెకుఁ ద్రిప్పుచున్ ప్రబోధ 2. 8

మెది(యి)ంచే = మెదుచే స. క్రి. (√ మెదుగు) మేదించు, కలియఁగలపు

సీ. విరిదేనెలోనఁ గప్పురము వోసి మెదించి తడయకొక్కుమ్మడిఁ ద్రావుదావ . రసిక. 4. 35.

గీ. కూర్మి జిల్లేడుదూదిని గోళఫలరసమునను మెదిగిన వత్తిగాఁ జక్కఁ జేసి, కుసుమనూనెను దీపంబు పొసఁగఁ బెట్టి, చూపలోనౌదు రెటువంటి సుదతులైన హంస 5. 130.

సీ. మేనఁ బొక్కులు పొక్క మెదియించి సున్నంబు మెత్తఁ జెల్లునె మీకు మెలఁతలారి ... సీలా. 3. 34.

మెదుక = మెతుక వి. (సం. మృదుః, త. మెదు) మందుఁడు

సీ. మెచ్చ మన్నించెనా మెదుకపాలసుఁడైన దొంతనంబున నిల్చి పరిభవించు పాండు. 1. 74, 5. 63

వి. తలవెంట్రుకలయందుఁ జెమట మున్నగువానిచే నేర్పడు మురికి, పిరక ..

సీ. పలుపేది మెదుకకంపును నీనుసిగయును బల్లిమీసములును బిల్లికనులు ... హరిశ్చ. 4. 103

ద్వి. మెదుక పట్టినతల మెడ గండమాల, నుదుటిమీఁదటి సుడి నులిగొన్న బొమలు .. ద్వి. హరిశ్చ ఉ. 1081 పం.

జ. మెదుకగొను.

మెదుకగొను. అ. క్రి. (మెదుక + కొను) చెమట మున్నగువానిచే జడకట్టు.

వ. ... ముదుక వెన్నలంటికొనుట మెదుకగొని మొదుకనయి పిడిచినం బోల పలుచుచుండు తలలును. హరి. పూ. 5. 142.

మెదుకు వి. మెతుకు (వా. శ. ర.)

మెదుగు. అ. క్రి. 1. నలఁగు

గీ. కాంచి యీగాని యగుఁ దురంగములు నీరు ద్రావునది గాక యున్న నుదగ్రఖురప్రకాండముద్రిలచేత సంకలిత మగుచు, మృదురజోరాజి మెదుగ నేరదు పథంబు జై. భా. 2. 8.

కం. ఇది మార్గమిందుఁ జన నున్నది పలుందట నర్ధయోజనంబునఁ జాలన్, మెదిగిన తెరువం దరుగుము, ముద మొదవ నిరంతరాయముగ శీఘ్రమునన్ .... శ్రీరం. 3. 518.

2. ధాన్యము పొట్టుపోవునట్లు నలఁగు.

(వ్యవ.) వడ్లు బాగుగ దంచినఁ గాని మెదుగవు.

3. బలహీనుఁడగు

కం. వచ్చినయమ్ముగ్గి నూఱక, పుష్టినఁ గోషించుఁ గాని .. పోవిడువఁడు దా, నిచ్చెద ననినను గన్యలు, మెచ్చరు వార్ధకముచేత మెదిగిన వానిన్. వి. పు. 5. 137.

జ. మెదించు, మెదుగుడు, మెదుచు, మెదుపు

మెదుగుడు వి. (√ మెదుగు) మెత్తనిగుడ్డ ('పాఁతగుడ్డ' అని శ. ర.)

సీ. జలకమార్చు నఖంపచస్వచ్ఛజలములఁ దడియొత్తుఁ గడు మెదుగుడులఁ బొదివి .. పాండు. 2. 19.

మెదుచే. స. క్రి. (మెదుగు) 1. నలఁగఁ

గొట్టు.

ఉ. కాఁడేని సప్తసాగరములు గలఁచి, మేదినీ
ధరముల మెదిచి నుగ్గాడి, యూరసంబున దిగ్గ
జేంద్రకుంభములు. దాటించి మేదినీతనయ
గాడేతు
రం. రా. అర 169 పా. 17 పం.

2 మేదించు, మర్దించు

సీ. తేటి ముట్టనిపువ్వుఁదేసియఁబుప్పొడి మెదిచి
పాదంబుల మెత్తి మెత్తి. విక్ర 4 162.

గీ. ... అడవిపసపులు మెదిచి పై నలఁదుతలిసి,
కన్నియలపిండు లెంతయుఁ గలుగుదాని ...
యయా 2. 43.

సీ. మదను మైపూఁతకు మెదిపినకస్తూరితో నొప్పు
క్రొవంపుసాన యనఁగ ... పరమ. 3. 231.

3. కాటుక మొదలగువాని నొకచేతివ్రేలిపైనుంచి వేఱొకవ్రేలితో రాచు ...

గీ చీరి నేతితోఁ గాటుక చిక్కమెదిచి ...
కు. సం. 3. 99.

మెదుపు. స క్రి (√ మెదుగు.) 1. నలఁగఁ గొట్టు.

కం. వేగ నరేంద్రుఁడు రాకే, కాఁగా యిటు
చనఁగ వాఁడిపలుమొనసోఁకన్, భోగంబుల
నిను మెదుపదె, భోగిని రైయినపుడు చేరఁ
బోరాదనుమీ సారంగ. 2. 27.

2. మేదించు, మర్దించు, కలయఁగలుపు.

గీ. ... నీరజాప్తు, సానఁబట్టినరాపొడి చల్లి
మెదిపి ... మనుచ. 2. 36.

గీ. ... రాలినట్టి, పొడుము నూతనఘటములో
నిడి ప్రభాత, సమయమునఁ బ్రత్యహంబు
నాజ్యమున మెదిపి, వేసరక చిన్నమెత్తు సేవిం
చునరుని, నాలుకను గాపురంబుండు నలువ
చెలువ. అప్ప 2. 431.

మెదువు. విశే. (సం. మృదుః, త. మెదు.) మెత్తనిది.

వ .. ఇసుకమెదువు నెలవులం బన్నినపసపు
టాకుంజప్పరంబులలోనం గుప్పళించిన కప్పు
రంబుతోడి కురువేరు పరిమళంబులును ...
పాండు. 4. 16.

2. మందము (శ. ర.).

మెనుపు. స. క్రి. (కవ్వముతో) ఎనుచు, కలియఁజేయు (శ. ర.).

మెప్పించు = మెచ్చించు స క్రి. (√ మెచ్చు^{1})
1. మెచ్చునట్లుచేయు, శ్లాఘింపఁజేయు.

గీ. ... పంత మలరంగ నిన్ను మెప్పింతుఁగాన ..
పారి. 1. 131.

సీ మఱియు రసమంజరీముఖ్యమధురకావ్యరచన
మెప్పించికొంటి గీర్వాణభాష,ను ...
ఆము. 1. 13

గీ. ... అగజ నీవు, నింత మెప్పించుకొంటి నీ
కెవ్వరీడు ... ప్రభా. 1. 132.

2. రంజించు, సంతోషపెట్టు.

సీ. ఏరాజునకుఁ జెల్లు నింద్రుని మెప్పించి నవరత్న
సింహాసనంబు వడయ, .. విక్ర. 4 44.

సీ. ... భ్రమరికావళుల వర్తనగతులను, ...

గీ. నాఁడి మెప్పించు నెట్టిచోద్యంబొ తరుణి, ...
కాశీ. 6 169.

మెప్పు^{1}. అ. క్రి. ఎగురు, దుముకు,

సీ. ఒకపరి యానంద ముప్పొంగఁ జెలరేఁగి
మెప్పుచు వెన్నెలకుప్ప లాడు . .
ఇందు. 2 143.

మెప్పు^{2} వి. (√ మెచ్చు^{1}) 1. శ్లాఘ, పొగడ్త

కం. తలఁకక మెలఁగెడి మెకములఁ, నలుఁగుల
పాల్సేసి మృగయు తౌ నని పొంగఁన్, బులుఁ
గుఁ వేఁటలు గని మెప్పులు గులుకఁగ
మరలుఁ డనుచు బోయలు దెలుపన్ ..
ఉ రా. 7. 93.

2. సంతోషము.

ఉ అచ్చటి రత్నమందిరము లాస్మకు మెప్పొనఁ

గూర్చునే కదా .. ఉ రా 2. 251.

3 వరము

సీ. నీ వొసంగెద నన్న నెఱమెప్పు లిప్పుడు మఱచినాఁడవు లోన నెఱుక మాలి ..
అచ్చ. రా అయో. 31.

విశే. శ్లాఘాపాత్రము, మెచ్చఁదగినది.

ఉ. ... ఆ యొయ్యప్పులకుప్ప మెప్పగుశుభోదయ వైభవలీల దంజిలన్ . ఇందు. 5. 98.

మెయి¹ = మయి¹, మై¹. వి. (క త మెయ్)

1. దేహము, ఒడలు.

గీ మేను నెమ్మేను మై మఱి మే మెయి యొడ, లన శరీరంబు దగు .. ఆం. భా. 2. 134.

సీ. అతఁడు పంద్రెండు వాలమ్ము లాభీభత్సు మెయిఁ గ్రుచ్చి ... భార. శల్య 1. 122.

కం. కాంచనపాంచాలికవలె, మించిన యశోకాంచ నాంగి మెయిజిగి వెలి వ్యాపించం గాంచిన తరుపులు, కాంచనతరుపుల తెఱంగుఁ గైకొన నవటన్ ... ఉ రా 2 125.

సీ ఘనసారకాశ్మీర గంధసారోదార మృగమద పంకంబు మెయిఁ దనర్ప . విక్ర 1. 6.

2. పార్శ్వము, ప్రక్క.

వ. . . నిత్రరాజ్యాదులుఁ గాఁ దనంగు సైన్యద్వితయంబు మందరమథితాంబుధిచందం బగుట కుఱంగి యుచ్చిపోయెడు శరంబులు సిరుమెయిని గెలిచిన కుంతురకాదులును ...
భార భీష్మ. 1. 267.

ఉ .. శిష్యపంక్తి యత్నాంతరీల నిరుమెయిల యుండుఁ దనుం గొలువన్ మహోన్నతిన్ ...
విక్ర 6. 5

3 వెంబడ

కం అక్షరసమయక్షేత్రము, నేకౌషధిరసమయంబయి నయట్లు సుమీ. యేకవిధమైనబుద్ధియ, నేకము లగుకర్మముల మెయిం బోకన్నృపా ..
భార. శాం. 4. 195.

శ్లో. యథా హ్యేకరసా భూమిరోషధ్యర్థానుసారిణీ, తథా కర్మగతా బుద్ధిరంతరాత్మానుదర్శినీ .. సం. భార. శాం 204. 17.

గీ. మేఁతకై పోవుకదుపుల మెయి వడిన క్రమంబ కన్యాతటంబుల నిందునందు, నాడుచును బాడుచును వల్లవాన్వితముగ, నరిగె బలదేవుఁడును దోన యరుగుదేర .. హరి పూ 7 8.

4. విధము, రీతి

కం. మనలోన నెప్పుఁ డెమ్మెయి, వనిపెంటను వింటు మనము పడయుదము . .
భార. విరా 1. 65.

సీ. హిమరుచి కీమెయి యొందుండి వచ్చె నిశాంత సుధాపూర్ణకాంతి దనర ... కు సం 5. 600.

గీ చంద్రబింబమ్మటు నివి యేముతగిన భంగిఁ, బంచుకొన నేర కిమ్మెయిఁ బ్రతిదినంబుఁ, బోరుచున్నారము ... విక్ర 2 8, నైష 1 45.

ఇ. మెయికాను, మెయికోలు, మెయితాలుపు, మెయిపాలు, మెయిమఱపు, మెయిమఱువు, మెయివడి, మెయివెట్టు, మెయిసిరి

మెయి² = మయి² మై². ప్ర. ప్ర. 1 కొన్నియెడలఁ దృతీయావిభక్తియందు వచ్చును

చం. . . సంజయుం, డనిచె మహారణంబు పంపాటి మెయిన్ సకలంబుఁ జెప్పఁగన్
భారం. భీష్మ. 1. 7.

ఉ. ఏల దురంత వేదన మెయిన్ బొరలాడెదు తాల్మి దక్కి మే,లే లలితాంగి ..
మనుచ 3. 64.

ద్వి. మేఘవాహనుఁ డొంటిమెయి సూడఁ జూచి, మేఘనాదుఁడు మాయ మిగులఁ గావించె ...
రం రా ఉ 79 పొ 7 పం.
కు సం. 4. 441.

2. కొన్నియెడల సప్తమీవిభక్తియందు వచ్చును.

చ. ... అప్పని మెయి నగ్నిచేత నగుఁజాటగు నన్నెలతో భవద్దయా, వనవిధి నాశ్రయించు

టకు వచ్చితి. భార. అను 1. 251

మెయి³ వి. (సం. మహీ) భూమి.

కం. ఆ యమునాద్వీపమున న, వేయుఁడు
కృష్ణుఁడు పుట్టె మెయిఁ గృష్ణద్వైపాయనుఁ
డనఁ బరఁగ. భార. ఆది 3. 45

కం. వీ రైలులుఁ గౌరవులును, భారతులును
గౌరవులను బాండవులు ననన్, విను లయి
పరఁగి రిది నయ, వారిఁగ భవదీయవంశపరపాటి
మెయిన్ భార. ఆది. 4. 118.

గీ. నరుఁడు నారాయణుండు ననంగఁ బరగు,
నిత్యపురుషులు నీవును నేను జిష్ణు, భువనహిత
మాచరింపఁగాఁ బూని వేడ్క, వచ్చి యిమ్మె
యిఁ బుట్టినవార మనఘ
భార. శాం. 6. 419.

మెయికొను = మయికొను, మైకొను. స. క్రి.
(మెయి¹ + కొను) 1 కలుగు. పుట్టు

గీ. మెఱయుచెయ్వుల రాగంబు మెయికొనంగ,
నెడఁద సొగయించుమాటల నెలమి మిగుల,
నిన్ను ననురక్తిఁ గొలుచు నన్నెలంత యుండ.
నీరసాకార సైరంధ్రిఁ గోరఁదగునె
భార. విరా. 2. 64

కం. సోలినచిత్తము వనలో, మేలుకనం దోన తెలివి
మెయికొనునట్లు, న్మీలితనయనసరోరుహుఁ,
డై లక్ష్మణుఁ జూచి దుఃఖితాత్ముం డగుచున్.
భా. రా. యు. 592.

సీ. ముంగేల వంచినమొగ మెగయించుచో మెయి
కొను నేత్రనిమీలనంబు .. కవిక. 3. 212.

2 సమ్మతించు, కష్టపడు

కం. అరయ విస్మృతస్వర్గ, ద్వారము రాజులకు
నాహవం బందుమహో, దారులు దొల్లియు
నరిగిరి, మీరీమార్గమున నడవ మెయికొను
టొప్పున్. భార. భీష్మ 1. 98.

వ. అయ్యుమామహేశ్వరుల తపోభంగంబు
సేయు మనిన దానికి మెయికొని వచ్చితి . .
కు. సం. 4. 416.

కం. .. నే నొక వనితారత్నంబుఁ జూచి వలచితిఁ
దనుఁ బట్టిన బ్రహ్మరాక్షసుని కర,మున
మెయికొన దదియు సంగమున కెబ్భంగిన్
దశకు. 11. 50.

3. పూను, ఉద్యమించు

కం. నానావిధభూతమయము, మే నశిచాచలము
మనము మెయికొని నిక్కం, బేవరునకుఁ
జెల్లింపం, గా వగు సత్యంబు నవప్రమ మ
టుండెన్ భార. విరా. 1. 193.

సీ. జగము లన్నియు నొక్కమొగి సమయింపంగ
మెయికొని గమకించు మృత్యు వొక్కొ ...
భా. రా. యు. 1467.

సీ. మెట్లకుఁ దగమిక మెయికొంట యాయింతి
కుచములప్రతిఁ జూపఁ గోరు చెల్ల ...
కవిక. ?. 49.

4. లభించు.

కం. అది బెట్టిదంపువెరవున, మృదుభూతోపాయ
మునను మెయికొనద ప్రభం, జొదువ వలయు
నాజ్ఞాసంపద గలసాకతముతోడఁ బతి యవ
హితుఁడై ... భార. శాం. 3. 170.

5. ఇష్టమగు, రుచించు.

కం. కాలము సేరినరోగికి, మే లగుటౌషధము లెందు
మెయికొనునె మదిన్, జేల చెడ నున్నతఱిఁ
విన, జోలునె దగుబుద్ధు లల్పబుద్ధుల
కెందున్. భా. రా. అర. 2. 13.

స. క్రి 1. అంగీకరించు. ఒప్పుకొను.

కం. తగ విదురుఁ బంచి యాతని, మగుడఁగఁ బిలి
పించె నాయమయుఁ దనయునకున్. వగయును
గూర్మియు వెంపును, మిగిలినవచనముల సంధి
మెయికొనఁజెప్పెన్ భార. ఉద్యో. 4. 82.

గీ. ఇట్టివానిఁగ నన్ను మీ రెఱిఁగి యిచటి, కింద
ఱును వచ్చి యక్కటా యిట్లు లడుగ, మీకుఁ
బ్రియ మైనకార్యంబు మెయికొనంగఁ, గనుట
కంటెను సుకృత బు గలదె నాకు
భార. భీష్మ. 3. 502.

2. పొందు.

కం. వేఱుగఁ గనినం బ్రకృతికిఁ, జూఱవిడిచినట్లు తనదుసుజ్ఞానము నకార్యము విడిచి తన కంటెను, మీఱ నొకటి లేమిగాను మెయికొన వలయున్. భార. అను. 4 202

('అంగీకరించు' అని శ. ర.)

మెయికోలు = మయికోలు, మేకోలు, మైకోలు వి. (√ మెయికొను)

(పూనిక, ఉద్యమము.)

కం. తమతమదేశంబులకై, మిముఁ గొని పాండవుల గెలుచు మెయికోలున భూ, రమణులు గొందఱు వచ్చిరి. భార. భీష్మ 1. 91

మెయితాలుపు. వి (మెయి^{1} + తాలుపు) శరీరధారి, ప్రాణి.

రగడ. తవిలి యొన్నఁడు నేని నిమ్మెయితాలుపు లకును గీడు సేయక ...
అచ్చ. రా. యు. 64

మెయిపాలు. వి. ఔ (మెయి^{1} + పాలు) సమభాగము.

(బ. మెయిపాలులు, మెయిపాళ్లు.)

కం. పెక్కండ్రు పూఁటవారలు, తక్కొని మెయిపాళ్ల నరువఁ దగు నొకచాయం, జెక్కండ్రు పూఁటయగుచో, నొక్కనిచే నైన నర్థ మొడయండు గొనున్ విజ్ఞా. 3. 66

శ్లో. బహవః స్యుర్యది స్వాంశై ర్దద్యుః ప్రతిభువో ధనమ్, ఏకచ్ఛాయాశ్రితే ష్వేషు ధనికస్య యథారుచి. సం. విజ్ఞా. వ్య. (శ. ర.).

గీ. పెండ్లిచేసిన నిలుచెడి పేద లైన, కూఁతులకుఁ దల్లిధనమైనఁ గొనుట యుచిత, మందఱును నొక్కభంగివా రగుదు రేనిఁ, దారు మెయిపాలు గొనుటయ ధర్మ మెందు ... విజ్ఞా 3 127.

మెయిమఱుపు = మయిమఱుపు, మైమఱుపు వి. (మెయి^{1} + మఱుపు) పారవశ్యము, ఒడలెఱుంగమి (శ. ర.).

మెయిమఱువు = మయిమఱువు, మేమఱుగు, మైమఱువు. వి (మెయి^{1} + మఱువు) కవచము. (శ ర).

మెయిమెయి. మయిమయి, మైమై. క్రి. విశ. ద్రు. 1 అనాయాసముగా.

ఆ. మెయిమెయిం బెరంగి మెప్పించి ముక్కంటి. చే వరంబు గొని విశిష్టదివ్య, శస్త్రదీప్తుఁ డైన గాండీవి నోరుఁ డాజిఁ, జెనయఁ జాలకునికి సెప్ప నేల. భార. ద్రో. 1. 45

గీ మతరహస్యంబు చెప్పక మగుపచంద, మెల్ల నేర్పడ మెయిమెయి నెఱిఁగి ఏమ్మ...
దశకు. 6. 167.

2. నిరుపద్రవముగా

కం. ఏ నపుడు ధర్మపాశా, దీనుఁడ నై కోపమునకు దీకొనరింపంగా నేరకున్న మెయి మ్మెయిఁ, జో నయ్యెంగాక యింకఁ జొమ్మా యుచ టన్ ... భార విరా. 5. 91.

కం నాకన్నుల యెదురం బడి, యేక్రియ మెయి మెయిన బ్రదికి యేఁగెదు నింకన్ ...
భా. రా. యు. 1558.

వ అమ్మొనసలి .. యక్కుమారు నుక్కుఁదండ సంబులు వోలెఁ దనరెండుకోఱలం బిట్టూఁది కఱపక మెయిమెయిం గబళించి కనుగంద కుండ జలాధిదేవతాసమీపంబునకుం దెచ్చి టయు .. కాశీ. 4 68.

మెయివడి = మయివడి, మైవడి వి. (√మెయి^{1}) 1. సమ్మతి, ఒప్పుదల.

గీ పలుకు తేర్పడ విని మెత్తబడినయట్లు, సుభగ మెయివడి చూపుగాఁ జూచి తనదు, హృదయ మెఱిఁగించుతెఱఁగున నిట్టు లనియె ...
భార. విరా. 2. 259.

2. విధము.

సీ. భావించి నీముద్దుఁబలుకుల మెయివడి బలపడఁ గఱచు రాచిలుక లివియు ...
కు సం 6 687.

ఆ కయ్యమునకు వలదు కాల్ద్రివ్వ నధిప సామమున భేదమునను మార్తు మనము, మెత్తఁ జేసి చెఱుచు మెయివడిఁ దప్పించు,కొనుతెఱం గెఱింగికొనుట మేలు ..

భార. శాం. 2. 282.

3 సౌమ్యత

మ. ... ధర్మనందనుం డతనియుద్ధతికిం బులి తోడి మెయివడి గలనడవడిం బ్రవర్తిల్లు చుండియు జూదంబువెంట మోసపోయి తొడరి చిక్కనం బడియె ... భార. ఉద్యో. 1. 22.

మెయివెట్టు. అ. క్రి. (మెయి^{1}+ పెట్టు) మేను పెంచు, పుష్టిఁజెందు.

గీ. హర్షమందస్మితముతోడ నమ్మురారి, యపుడ హయముల మెయివెట్టునట్లు సేసి, తఱిమి నీళులఁ ద్రావించి తడవి మగుడఁ, దెచ్చె ..

భార. ద్రో. 3. 163.

మెయిసిరి. వి. (మెయి^{1} + సిరి) నాట్యగతి భేదము.

కం. లయకొప్పు దృష్టియును వళి,నయ ముదుటు దురమ్ము మోడి నయ మున్నతిరే, కయును బ్రమాణము హరువున్, మెయిసిరి యపఘంశము మురువు మెలఁకువ యమరున్. ప్రబంధ. [illegible]

మె(యిదు)ద్దు. అ. క్రి. పరవశమగు

శా. సారాచారవిచారదక్షులు . అత్మ నిన్ను నెనయన్ భావించి దుర్వాసనా, సారాంభోనిధి నీఁది మెద్దు సుమహాసౌఖ్యాత్ములై మర్త్యులా, భారాధేయవిముక్తి యుక్తు లగు దుర్ దారిద్ర్యవిద్రావణా ..

కు. సం. 10. 46

మెర. వి. 1. సంశయము.

చం. వెఱ మెర లేనియట్టి బలువీరుఁడు కృష్ణకుమారుఁడొక్కచేఁ, జఱచి ...

భాగ. 10. పూ. 682.

2. విధము.

కం. రోమలతారాహు వదన, యామవతినేతఁ బోదువు దమచను బాఁగాఁ, గామాహితుఁ డీకుండెడు, నామెర వెలఁదికిని ద్రివళు లతిశయ మయ్యెన్ ... ప్రబంధ. 295

మెరక. విణ. మెట్ట. (వి. మెట్టనేల. శ. ర.)

గీ. మెట్ట మెరక యనంగను మెఱయుచుండు. స్థలికి సంజ్ఞలు ... ఆం. భా. 2. 5.

మెరకు స. క్రి. త్రిప్పు.

ద్వి. దండియై యామ్యహస్తంబున గోరు, గొండి వల్పుటికంటి కొల్కిలో నునిచి, యల్లనఁ గంటి గ్రుడ్డనియక యుండ, మెల్లనఁబట్టుచు మెరకి పెకల్చి. పండితా. మహి. 251 పు

మెరమెర^1. వి. 1. వ్యథ, దుఃఖము

సీ. అమ్మహాత్ముని హృదయమునకు మెర మెర పుట్టింప నేటికిఁ బోయి కాంచి ...

భార. మౌ. 157.

కం. మురముర దివిజుల హృదయము, మెరమెర యిదె యడఁగు ననుచు మెఱసెన్ హరియున్ ... భాగ. 10 ఉ. 161.

చం. మెర మెర యేల నీకు హరిమిత్ర సుతుండు సుమిత్రుఁ డుత్తమ, స్థిరమతిఁ బొల్చు నొక్క[illegible]టుఁడు ... [illegible]

2 సంశయము; సంభావన.

కం. అరివధము పాప మని మది, మెర మెర గలిగినను దగిన మెయిఁజేయుము భూప ప్రాయశ్చిత్తము .. భార. శాం. 1. 2[illegible].

భార. అశ్వ. 4. 171.

3. భేదము.

కం. పురుషుఁడన వేఱొకండే, పురుషోత్తముఁ డైన యేన పురుషోత్తమతా, స్ఫురణకుఁ బు పత్వం బను, మెర మెర గల దదియకాదె మెయికొనుఁ గ్రియకున్. భార. భీష్మ. 1. 199

4. మాలిన్యము.

ద్వి. పరమ మాహేశ్వర పట్టభద్రుండు, మృడుని భక్తులలోని మెర మెర వోవఁ, గడిగి నిర్మల

ములు గావించుకతన ...
ప్రభు. 2. 60 పా. 22. పం.

5. క్రౌర్యము.

సీ. మీనాక్షిపై నింత మెరమెర సేతువే చేరి
మీనాంక రక్షింతుఁగాక ... తపతీ. 4. 26.

జ. మెరమెరపడు, మెరమెరపాటు, మెరమెర
లాడు.

మెరమెర². వి. తళతళ మనుకాంతి.

రగడ. మెరమెరని కొలనిదరి మీ లంచు లకు
ముకులు, మరగె నీకనుదోయి మాయింపు చక
చకలు ... మనుచ. 3. 84.

మెరమెరపడు. అ. క్రి. (మెరమెర¹ + పడు) సంశయపడు.

వ. అని చిత్తమోహంబు దిరస్కరించుచు నిజాశ్ర
మంబునకు వచ్చి తనమనంబున మెరమెర
పడుచుండును ... వా. రా. 4. 110.

మెరమెరపాటు. వి. (√ మెరమెరపడు) సంశయపడుట, మెరమెరపడుట.

ద్వి. సరకుసేయుదువె యీ సామ్రాజ్యపదవి, మెర
మెరపాటేల మీకుఁ జిత్తముల ....
ద్వి. హరిశ్చ. పూ. 1515 పం.

మెరమెరలాడు. అ. క్రి. (మెరమెర¹) వ్యథనొందు, బాధపడు.

వ్యవ. ఎదుటివాని సంపద చూచిన మనస్సు మెర
మెరలాడును, కన్ను మెర మెరలాడు
చున్నది.

మెర్వు = మెర్గు, మెఱుఁగు, (చూ. మెర్వుడు
పుర్వు.)

జ. మెర్వుడుఁబుర్వు.

మెర్వు(ఱువు)డుఁబుర్వు. వి. (√ మెర్వు.) మెఱుఁగుడుఁబురుగు, ఖద్యోతము.

సీ. కమలబాంధవునితోఁగదలు మెర్వుడుఁబుర్వు
దేవతాకుజముతోఁ దెల్లదుమ్మ ...

గీ. పాటిరానట్టిపగిది ... చెన్న. 5. 71.

మెఱచే = మెఱయు. అ. క్రి. తళుక్కునఁ ప్రకాశించు.

సీ. ఘనతటిల్లతలయ క్రొవ్విమిసి దంష్ట్రలు మెఱ
వంగఁ బండులు గొఱికి పెలుచ ...
భార. ఆది. 6. 201.

గీ. పలకయును వాలునుం గొని యలఘుజవము,
మెఱయ నేలకు లంఘించి మెఱుఁగుమెఱచి,
నట్లు సని . భార. ద్రో. 4. 101.

గీ. చిలుకమావులు గట్టిన చిగురుతేరి, పసిఁడిబలు
మీనుపడగ యెద్దెసలమెఱవఁ, జెఱకు విల్లు
పూవమ్ము లేర్పడ ధరించి, గట్టి బిగిసి యే
తెంచె నక్కడిమిమగఁడు .
హరి. ఉ. 6. 58., భీమ. 6. 2. 9

జ. మెఱపు, మెఱపుఁదీఁగ.

మెఱపు. వి. (√మెఱచే. క. మెరహు.)
1. విద్యుత్తు, మించు.

సీ. మదచకోరమరాళమండలి చెలరేఁగఁ బఱచు
చేడియ లను మెఱపు ఒడఁగ ..
పారి. 2. 49.

సీ. ఒఱపుదేఁ వాలుకారుమెఱపుచేవ సదల్పఁ గల
కంఠి కంటిచూపులబెడంగు ...
పరమ. 3. 125.

2. ప్రకాశము, తళుకు.

సీ. జింకతాలుపరియు జింకతాలుపరియు మఱఁ
దియు ననుఁగునై మెఱపుఁ జూత.
అచ్చ. రా. బాల. 3.

ద్వి. నెఱవైన కవిత వర్ణింప నం దెసఁగు, మెఱ
పుల చందాన మెఱపులు బొదవె.
ఆ. మ. క. 2. 72 పా. 2 పం

మెఱపుఁదీఁగ వి. (మెఱపు+తీఁగ) తీఁగవలె సో
యైన మెఱపు (శ. ర.).
2. జ్యోతిష్మతీలత (శ. ర.).

మెఱ(ద)ము. అ. క్రి. 1. (నాఁటివలల్యాదికము) ఇటునటు మెదలు.

వ. నెఱఁకుల మెఱుఁగుటమ్ముల మెఱమిన తెఱంగున నతని చరిత్రస్మరణంబులు చిత్తోత్కంపంబు నొనరింప ... నృ.సిం. 5. 4.

సీ. మొనసి మేనులు చుఱుక్కని పొక్కఁగాఁ దూఁకి మెఱముచు విసరు తెమ్మెరకుఁ దోడు. యయా. 5. 81.

చం.. జ్ఝాజను లాడెడిమాడ్కి ఉమ్మలై యురు వడిగుండెలో మెఱముచున్నవి సోదరులార యిట్యోడవ్ .. ఉ. రా. 6 211, ఆము [illegible]. 40

2. చెలరేఁగు, విజృంభించు.

గీ. హరిహరబ్రహ్మగాఢ మానాపహారి, త్రిభువన జనుర్విహారి పరిశుకుండు, కమ్మవిలుకాఁడు మెఱమశృంగారవనము, లోనిగురివెందపొద క్రిందవాని మనిచి. విక్ర. 8. 57.

వి. క్రి. 1. మెదల్చు, కదల్చు.

శా. కంఠోపాంతము దౌడలున్ మెఱముచుం గాలాగ్నిచందంబునన్, గుంఠీభూతుఁడుగాక. భాగ. 10. పూ. 449.

మ. గవిలో బెబ్బులి డాఁగి గ్రుడ్లు మెఱమంగాఁ గాంచి రా జేసె మనుచ. 4. 46.

2. ఇటునటుఁ ద్రిప్పు, (కత్తితోఁ బొడిచి, ఇటునటుఁ ద్రిప్పు.

సీ. శితిమెన సంధించి మెఱమినక్రియ, నవద్రుమకోటు లున్మూలితములు గాఁగ .. భోజరా 7. 44

ద్వి. మెఱుఁగుఁగైదువ గ్రుచ్చి మెఱమినట్లుండ, మలికి భూపాలుఁ డాయుగ్మలిఁ జూచి .. ద్వి. హరిశ్చ. ఉ. 2[illegible] పం.

వ. చక్రంబులఁ ద్రుంచుచు సబళంబుల నొంచుచు నురయల మెఱముచు శూలంబులఁ దుఱుముచు ... భాగ. 6. 370.

3. భేదించు.

కం. సురవీరుఁ డొక్కశరమునఁ, గంఘాలము గ్రుచ్చెఁ జక్కఁగా వాలమునన్, గరి దుస్సియవలఁ దురగం, బురగముక్రియఁ ద్రెళ్లి డొల్ల నుఱము నెమ్మెఱమెన్. ల. వి. 2. 84.

4. బాధించు.

గీ. మరునినాళీకసాయకోత్కరము కరము, ధరముఁ దరమిడి మెఱము చేయరిది సొరిది నుఱిది నవి మెట్లు తెగఁ గోయునుం నదీర్ఘు, రంబుల జనింపవో శతారములు గావొ. వసు. 2. 114.

వి. 1. తలక్రిందుగా వేసెడుదుముకు, పిల్లమెఱము.

చం. పెఱుకుదు మింక లంక నని పేర్చి కపీంద్రులు దిక్కు లార్వ్పలం, బటియలు సేయుచున్ భ్రమరి పాఱుచుఁ గేరుచుఁ గ్రేళ్లు దాఁటుచున్, మెఱములు వైచుచు న్నెగసి మేఘము లంటుచు .. భా. రా. య. 283.

సీ. కడలిసీటను చెంటి కరడు పొర్లువిధాన కుఱుచగా ముంగలి మెఱము వైచి .. ప్రబంధ 109.

కం .. వనజాతుని యెదుర మెఱము వైచిన భంగిన్ . జై. భా 3. 103.

2. గంతు.

* మెఱములు వైచుచు మింటికి నెగయుచు తప్పెటల్ చఱచుచుఁ గుప్పిగుడుచు .. అచ్చ. రా. యు. 70.

రగడ. పాటుమాలి నృపాలసుర వనపాలు [illegible] లు డాఁచెను, రాలుపూలలరాలు చెప మెరాలు తేజవరాలు వైచెను చంద్రా. 4. 334.

మెఱమెచ్చు. అ. క్రి. (మెచ్చు[1] + మెచ్చు[1]) మిక్కిలి మెచ్చు

సీ . పోయి వచ్చెద నని మెఱమెచ్చుఁ బలికి. వేం. మా. 5. 149.

వి. 1. ఇచ్చకమునకైన పొగడ్త.

చం. మనమున నూటలం గ్రియల మన్నన లీనొక
నాఁడు నెట్టికా, మిమలకు గారవంబు మెఱ
మెచ్చులకై పచరింతుఁ గాని పొ,యని యను
రక్తి నీయెడన వగ్గలమై కనుపట్టు నాకు .
పారి. 1. 118.

('మిక్కిలి మెచ్చు, అని శ. ర.)

2. మిక్కిలి మెచ్చు.

వ. [illegible]ర్వాహంబు సేయం జాలమి భావించి మెఱ
మెచ్చుల కిట్లంటి ... [illegible]శకు. 3. 72.

కం. నిరుపేదల రక్షించెడు, సరసుఁడు నెఱదాత
గాక సంపన్నులఁ దా, భరియించువాఁడు
దాతయె, మెఱమెచ్చులదాత యతఁడు మేదిని
వేమా. వేమన. 2. 198.

విశే. ముఖప్రీతి కొఱకైనది.

కం. నయగారపుఁదమిఁ గపట, ప్రియముల మెఱ
మెచ్చుఁ బల్కరింతల మిథ్యా, చయములను
వైపచారవు, నయమున మునిఁగూడి కొన్ని
నాళ్లు రమింపన్. విప్ర. 4. 18.

సీ. ఆగుణార్ణవుని యిల్లాలికి మెఱమెచ్చుఁగూర్మితో
వండినకూర వెట్టు ... శుక. 2 557.

మెఱయించు. స. క్రి. (√ మెఱయు) ప్రక
టించు, బయలుపఱచు.

కం. ఉఱు ముఱిమినట్లు భరముఁ, దరితీపుమిటారి
పలుకువారినయంబున్, మెఱయింప నేర్తు
రిప్పుడు, నెఱమద్దెలకాండ్రు వాద్యనినద
ప్రౌఢిన్. చం. రా. 3 66.

సీ. [illegible] దొంగఁ దెల్గుటిన ట్టిని డాఁచి
కొంచుఁ బోపక మెఱయించు చెట్లు ...
కళా. 2. 79.

గీ. [illegible]ద్రునితోడినెయ్యంబు గోరి, తని
యారిని సేవకవృత్తిగాని, దొరతనంబులు
మెఱయింప దొరక వింక, నీకు నెటువలెఁ
దోఁచు నోనిర్జరేంద్ర. దశా. 2. 112.

మెఱయు అ. క్రి. 1. (మెఱపు) తళుక్కుమఁ
బ్రకాశించు, ప్రకాశించు.

సీ. పొలపంబు మెఱసి దిక్కులఁ గాంతి పూరించు
క్రొక్కారు మెఱుఁగుల నుక్కడంచి.
భా. [illegible]. 2. 88.

కం. మెఱయంగ మొసురు గురియఁగ, నుఱుముం
బురపీదులం బయోధరవేళం, బెఱపల రమ
ణుల యొద్దకు, నిఱుపేటి [illegible] [illegible]
శనుపున్ .. [illegible]. 3. 88.

గీ. వశితచే వంత ధారా[illegible] [illegible] మెఱుఁగు
మెఱసినరీతి భ్రమించుచుండి, [illegible] దిక్కులఁ
దానయై యనుపమాన, మానమున నిట్టు లనియె
నమ్మానిఁ గాంచి .... దశా. 6. 116.

సీ. కాంచనాంచలదివ్యకౌశేయచేలంబు మనకటీ
తటమునఁ గరము మెఱయ ... విక్ర. 1. 8.

2. ఒప్పు, శోభిల్లు.

ఆ. ఇందువంశవిభుఁ డుపేంద్రుఁ డింద్రప్రస్థ,
పురము సొచ్చె నతివిభూతి మెఱసి ...
భార. ఆది. 8. 215.

సీ. సమరనృత్త్యోచిత చమరవాలంబును గజ
పోలయు భుజాగ్రమున మెఱయ ...
పారి. 1. 44.

చం. పఱపగునారికేళవనపంక్తులు మామిడితోపులుం
గడున్, మెఱయుచు నాఁడ్రకు న్ముదము
మెచ్చును నచ్చెరువున్ ఘటింపఁగన్ ...
కళా. 2. 121. [illegible]. 3. 93.

3. ప్రకటితమగు, వెల్లడియగు.

గీ. [illegible] దిక్ప్రసిద్ధముగ మెఱయ .
హర. 2. 119.

సీ. ప్రవాసకప్ర[illegible] [illegible] కం బుల
యం[illegible] [illegible] మెఱయ .. [illegible]. 1. 20.

4. విఖ్యాతిగను, చెలఁగు.

కం. మురము [illegible] [illegible], [illegible] మెర
[illegible] [illegible] [illegible] మెఱ[illegible] [illegible]యమునే.
భా. 10. ఉ. 161.

గీ. తక్కుఁగలసైనికుల నెల్ల నుక్కడంచి, మిగుల సంగ్రామభూమిలో మెఱసినట్టి, రిపుయముని తీవ్రతకును సైరింపలేక, వెఱచి చోళావనీభర్త విఱిగి చనియె. పరమ. 4. 159.

ఉ. ఎఱుఁగుదు మున్ సుకేశుఁడు మహేశు కృపన్ విభవాభిరాముఁడౌ, నెఱుఁగుదు వానిపుత్రకు లహీనవరంబులు బ్రహ్మ యీయఁగా, మెఱసి జగత్త్రయంబునకు మీకును బాధకు లౌట ... ఉ. రా 1. 327.

5. పూను, ఉద్యమించు.

గీ. మెఱసి యుపకార మొనరింప మేలు వచ్చుఁ, గీడు వచ్చు మనంబులో నోడ వలదు ... కాశీ. 2. 107.

6. అతిశయించు.

కం. ప్రాకటనవరసకలనా, సాకల్యము మెఱయ మధురసమధుద్రాక్షా, పాకప్రబంధరచనన్, జోకం దగుతిక్కయాయజూకుం దలతున్. విప్ర. 1. 11.

ద్వి. చిఱునవ్వు నవ్వి వసిష్ఠుఁ డాగ్రహము, మెఱయఁ గౌశికసంయమి కిట్టు లనియె ... ద్వి. హరిశ్చ. పూ. 352 పం.

7. ప్రసరించు.

గీ. ఆకసంబు నుండి విహంగరాజు, భక్తి నెఱ కల నీడ నప్పద్మశాఖ, మీఁదఁ బచరించె బీఱెండ మెఱయకుండ .... హరి. పూ. 7. 189.

స. క్రి 1. మెఱయునట్లు చేయు, మెఱపు మెఱయించు.

సీ. మఱి మూఁడవది నిల్పి మెఱసి బిట్టుఱిమి, శీకరవారి సృష్టిఁ జీకటిగ నలమ ... ఆము. 4 61.

2. ప్రకటించు, బయలుపఱుచు.

ఆ. రాజసుతుఁ దోడ రమణఁ బాండవధృత, రాష్ట్రసుతులు వృద్ధరాజులొద్దఁ, దద్దయును ముదమునఁ దమతమవిద్యలు, మెఱసి రెల్ల జనులు మెచ్చి పొగడ. భార. ఆది. 6. 11.

ఆ. అరులగుణములైన నగ్గింతు రెప్పుడుఁ, గలయఁ జెరసినపుడు గలితనంబు, మెఱయుగురు మహాత్ము లెఱుఁగఁడు తుదిమొద, లెట్టివారి నితఁడు బెట్టు పలుకు
భార. విరా. 4. 228.

ద్వి. వలనైన తనవైభవంబెల్ల మెఱసి, కొలువుండె నుత్తరగోపురంబందు ... రం. రా. యు. 350 పా. 1 పం.

కం. అని యిట్లు గురుపుసన్నిధిఁ, దనగర్వము మెఱసి విప్రతతులను నిందించిన నావైశంపాయన, ముని మండుచు యాజ్ఞవల్క్యముని కిట్లనియెన్ ... వి. పు. 4. 84.

జ. మెఱయించు, మెఱవడి.

మెఱవడి(ఱి). వి. (√ మెఱయు. బ. మెఱవడులు, మెఱవళులు, మెఱవళ్లు.) 1. అతిశయము.

సీ. మిత్రప్రతాపంబు మెఱవడిఁ గుదియించి యతితపఃస్ఫూర్తిఁ జయ్యన హరించి ... చంద్రా. 4. 27.

కం. వడి వేయువేఱుశిరసులు, గడిగి బెడం గయిరి కుంతి కాంచినకొడుకుల్, వెడవింటిజోదు మెఱవడిఁ, గడిగిన నారాచపంచకంబో యనఁగన్. పాంచా. 4. 14.

గీ. జిగిబిగి మెఱవడియు వడిసొగసులందఁ, చాదములు నందచందము ల్సాదులు దెలియక వితాకవితల రాజహంసకవులఁ, గదిసి కావు కావనెడి కాకవులు కవులె. ప్రబంధ. 16.

2. ధైర్యము.

ద్వి. కాళ్లను రెండు నఱుణమ గుత్తుకకుఁ, గడికండలుగఁగొట్టి కలుషంబు వుట్టి, మృడుని ముందఱఁ బెట్టి మెఱవడిఁ బట్టి ... పండితా. పురా. 90 పా.

ద్వి. మిఱుమిండ వయనారు మెఱవణి మెచ్చి ...
బస. పు. 4. 1025 పం.

3. నేర్పు.

సీ. మెప్పించినాఁడవు మెఱవడిఁ గర్ణాటనరనాయ
కుని వీరనారసింహు .... మై. 1. 18.

కం. పని మెఱవడి వలరుశరుడపచ్చలచవికెన్ ..
యయా. 4. 86.

చం. కరచరణాదు లందఱికిఁ గల్గినయంతటనే
సమర్థతన్, మెఱవడిఁ గాంచనేర్తురె మనీషి
వరుల్ ...
కృష్ణ. 2. 104., ఉ. రా. 4. 291.

4. ప్రకాశము, శోభ.

గీ. మంచిగుణములు గలయట్టి మనుజునందు,
స్వల్పగుణ మైన నది ప్రకాశంబు నొందు, శ్వేత
గిరిశిఖరంబుపై శీతకరుని, కిరణజాలంబు మెఱ
వడిఁ బొరయుకరణి. నా. పంచ. 1. 351.

5. విధము.

వ. ... తగరుల నన్నుల దాఁకొన్నవీఁక, తుల
వలపోట్లాటమాడ్కి రక్కుము పుంజులు కఱచి
కాట్లజట్లు గఱచుక నారెలు దుస్సి పాఱు
వరుస వ్రేటిలువేసిన మెఱవిడిని ...
ప్రబంధ. 788.

6. ఉద్రేకము, విజృంభణము.

వ. అని వఱియుం జెఱకువిలుతుని మెఱవడిఁ దర
పిన నెఱబిరుదు లెఱుంగుపడన్ ...
భాగ. 8. 396.

(ముద్రిపా. మెఱవడి నెఱసిన. శ. ర. పా.)

7. గౌరవము.

కం. వెఱవకు నీవు సురేశ్వర, యెఱుఁగుదు నే
నాదురాత్ము నిప్పుడ వానిన్, మెఱవడి
యొనర్చి బుద్ధులు, గఱపి వరం బిచ్చి శాంతుఁ
గావింతు రహిన్. శేష. 4.

(శ. ర. మెఱవడి యొనర్చు = గౌరవించు.)

8. ఊరేగింపు (శ. ర.).

విశే. ప్రకాశించునది, శోభిల్లునది.

కం. నెఱ వగ్గలింపఁ జుక్కలు, తఱచై పొడము
టయు గగనతల మొప్పారెన్, మెఱుఁగారు
ముత్యములచే, మెఱవడి యగుసల్లవట్టు
మేల్కట్టు గతిన్. విక్ర. 6. 64.

సీ. బంగారు మెఱవడిపల్లనంబులతోడఁ గెంబట్టు
కీలు పక్కెరలతోడ ... పి శకుం 1. 111.

ద్వి. కుఱుచ కెంజడలు బాగుగ నెత్తి చుట్టి, మెఱ
వడిగా భూతిమెయినిండ నలఁది ...
ద్వి. హారిశ్చ. పూ. 64 పం.

మెఱికలు. వి. బ. ఇంచుకపొట్టు వీడినబియ్యము.

గీ. అమరికలఁ గల్గి సంకటి తమిదరొట్టె, వేఁట
పొట్ట జెన మినుపపిండి మెఱిక, లొడికముగ
బొక్కి దగఁ దీరఁబడ్డకోళ్లఁ, గఱచికాటుల
గెల్చు రక్కాముకోళ్లు. ప్రబంధ. 132.

మెఱియ. వి. గుండ్రాయి.

కం. కఱకంఠుభక్తివెలిగాఁ, గొఱగా వెవ్వియును
నవియుఁ గొన్నిటినాళ్లల్, మఱి పిండకూడు
వెట్టిన, మెఱియలక్రియ మెఱచు మీసమెదు
కుల మెఱపుల్. శివ. సా. 197.

చం. మెఱియలవంటిరక్కసులు మిక్కిలి లెక్కకు
మీఱి క్రొవ్వు నేత్రైరయుఁ దలిర్పఁగా ...
ప్రభా. 1. 81.

బ. మెఱియఁడు, మెఱియత.

మెఱియఁడు. విశే. (√ మెఱియ) గుండ్రాతి వంటివాఁడు, కఠినుఁడు. (‘చలింపనివాఁడు’ అని శ. ర.)

గీ. త్రిమ్మరి గదా సదాగతి తెలిసిచూడ, మెఱి
యఁడుగదా యనఁగుఁడేతఱి మఱి మడి,యఁడు
గదా యల్లనైవాల్మీకుఁడు దలంప, నిట్టి చెడు
గులచే బాధ కెట్టులోర్తు. సారంగ. 2. 127.

మెఱియత. విశే. (√ మెఱియ) గుండ్రాయి వంటిది, కఠినాత్మురాలు.

కం. నీ విచ్చో మెఱియత వై, శావరమున వలపి

నట్లు గయ్యాళింపంగా వెఱచి పేద మొఱగా,
నే వీని వాతిఁ దగిలి యేల వచింతున్.
కళా. 3. 222.

మెఱుఁగంచుకమ్మ. వి. (మెఱుఁగు + అంచు + కమ్మ) ఒకవిధ మగు కర్ణాభరణము.

సీ. మెఱుఁగంచుకమ్మలు మెణ్ణూలు గెఱల
ముక్కర యడ్డబుడగలు కట్లసరులు . .
హంస. 4. 188.

మెఱుఁగారు. అ. క్రి. (మెఱుఁగు + అరు1) మిక్కిలి ప్రకాశించు.

కం. స్మరమందిరమ్ము శోభాకరముగ మెఱుఁగారు
పసిఁడికంబము లనఁగాఁ, గరమొప్పు నగతనూ
జకుఁ, గరభోరులు వొలుచు మదనకరికర
లీలన్. కు. సం. 3. 291.

వ. మెఱుఁగారు తమతమసిడంబు లుల్లసిల్లం
జెలువు మిగిలి చనుదేరన్ ...
భార. భీష్మ. 1. 95.

మెఱుఁగారుఁబోఁడి(ణి). వి. (మెఱుఁగారు + బోఁడి) మిక్కిలి సౌందర్యము గల స్త్రీ.

ఉ. ఆమెఱుఁగారుఁ బోఁడిజిగి యబ్బెడుగుబ్బల
చాకచక్యమా, యేమని చెప్పవచ్చు జగతీశ్వర
శాశ్వతరూపసంపదల్ ... హంస 1. 58.

ద్వి. ... తెలిగన్నులనీరు, మీఁటుగు వేడు నామెఱుఁ
గఁ బోఁడి ... నవ. 1. 70 పా. 3 పం.

మెఱుఁగిచ్చు. అ. క్రి. (మెఱుఁగు + ఇచ్చు) వన్నెపెట్టు.

చం. గొనకొని సామగానమునకున్ మెఱుఁగిచ్చు
చతుస్స్వరంబులం, దెనకొని మ్రోయ వీణె
మొరయించుచు ... కు. సం. 3. 325.

మెఱుఁగిడు. అ. క్రి. (మెఱుఁగు + ఇడు) వన్నెపెట్టు.

చం. ... వేదవా, క్యవిహితవృత్తిమై నభినవా
భ్యుదయం బొనరించి రర్థి మాధవుఁగొని
యాటలం దమకృతంబులకున్ మెఱుఁగిడ
యట్లుగన్. భా. అశ్వ. 4. 174.

మెఱుఁగీఁటె. వి. మెఱుఁగు + ఈఁటె) ఒక విధమగు వేఁటసాధనము, వాఁడియగునీఁటె.

చం .. ముకుందుబల్లెముల్, తలముడు లుర్లు
బోనులు తెరల్ మెఱుఁగీఁటెలు బ్రోఁగు చుట్ట
లున్, ... దనరంగ వెంబడిని బోంగి చెలం
గుచు నేఁగి రొండొరుల్ ... ఇందు. 2. 58.

మెఱుఁగు(ర్గు). వి (త. మెరుకు) 1. మెఱుపు, విద్యుత్తు.

ఆ. మెఱుఁగు మొగిలు సొచ్చు తెఱఁగున నాట్య
మం, దిరము సొచ్చి తనదుగురువుకడకు,
వరిగి నెమ్మి నిట్టులను నిఁతి ..
భార. విరా. 4. 27

కం. మెఱుఁగుల కచిరత శశికిం, గఱయును మణి
కనకములకుఁ గాఠిన్యము లేఁ, బొఱకుం
గాఢ్యము దక్కఁగ, మెఱుఁగెల్లను వచ్చి గిరిజ
మేనన నిల్చెన్ .... కు. సం. 3. 318.

ఉ. కన్నులు గండుమీలుఁ దొలుకాతు మెఱుం
గులుఁ గాముబాణముల్ ..
విక్ర. 3. 49., నీలా. 1. 56.

2. తళతళమనుకాంతి ; కాంతి, ప్రకాశము.

గీ. మిన్నమిడుఁగురులై రెండు మెఱచుచున్న,
మెఱుఁగు లొకపుట్టలో నున్న నెఱుగ కేను,
బుట్ట గ్రొప్పించి యారెంటిపొడవు గాన, కుడిగి
వచ్చితి విస్మయపడి మనమున ...
భార. అ. 3. 179.

సీ. మెఱుఁగులు దూఁగెడుమృదుకర పల్లిక లల్లాడఁ
జల్లుపోరాడి యాడి . నిర్వ. 3. 49.

సీ. మెఱుఁతమేనిమెఱుంగు మెఱయును కారు
మెఱుంగు .. [illegible]. 1. 119.

3. నెయ్యి మొదలైనవానిజిడ్డు

సీ తొలఁకి మింటికిఁ బొంగుశుద్ధపాథోరాశికర
డుమీఁది మీఁగడల మెఱుఁగు ...
మనుచ. 5. 38., అం. భా. 2. 259.

4. వన్నె, ఉత్కర్షము.

ఆ. కానఁ గవితాభిముఖుఁడైన కవివరునకు, మిశ్ర కావ్యంబె కావ్యమై మెఱుఁగుఁ దెచ్చు ...
కవిక. 1. 10.

5. వాఁడి, తీక్ష్ణత. (చూ. మెఱుఁగుసాన.)

విశే. 1. తళతళమను కాంతి గలది, కాంతి గలది.

సీ. భావింపనరుదైన భావమర్మంబులు మెఱుఁగుఁ జూపులలోన మేళవించి ... విక్ర. 2. 81.

సీ. నీలమేఘముడాలు డీలుసేయఁగఁ జాలు మెఱుఁగుఁ జామనచాయమేనితోడ ...
ఆము. 1. 12.

కం. హాటకకలశంబులకును, బాటియగు వధూటి మెఱుఁగుఁ జాలిండ్లు .... నైష. 2 17.

గీ. .. నీలత్వమున సరిగావు తెలియ, నెఱిగలిగి యొక్కమొత్తమై నిడుదలై దట్టమ్ములై మెర్గులై కారుక్రమ్ముచున్న, వికచకమలాక్షి నునుసోగవెండ్రుకలకు ...
విజ. వి. 1. 35., పారి 1. 37.

2. తీక్ష్ణము, వాఁడియైనది.

కం. నూతనమొకమణియుసము, ద్ద్యోతితశార్ఙ్గము మెఱుంగుఁదూపులుఁ బడసెన్. కళా. 5. 20.

ద్వి. మెఱుఁగుఁగోఱలతోడి మృత్యువునోరు, తఱలక డాకాలఁ దన్ని దట్టించి ...
హారిశ్చ. పూ. 82 పం.
ద్వి. హారిశ్చ. ఉ. 214 పం.

స. మెఱుఁగంచుకమ్మ, మెఱుఁగారు, మెఱుఁగారుఁబోఁడి, మెఱుఁగిచ్చు. మెఱుఁగిడు, మెఱుఁగీఁకె. మెఱుఁగుఁగంచము, మెఱుఁగుఁబోఁడి, మెఱుఁగుగడ్డి, మెఱుఁగుజెట్టి, మెఱుఁగుడుఁబురువు. మెఱుఁగుడునూనె, మెఱుఁగునల్లలు, మెఱుఁగురిక్క, మెఱుఁగువెట్టు, మెఱుఁగుసాన, మెఱుఁగెక్కు.

మెఱుఁగుఁగంచేము. వి. (మెఱుఁగు + కంచేము) దొమ్మరివిద్య కుపయోగించునొక విధమైన కంచేము.

చం. ... మెఱుఁగుఁగంచేము లభ్రితలోన్నతంబు లౌఁగదలు గుడార్లుపగ్గములు కత్తులబోనులు గడ్డపాఱలున్, వడిఁ గొని మేటిదొమ్మరులు వచ్చిరి బిల్లమహేశుపాలికిన్.
చెన్న. 2. 209.

మెఱుఁగుఁబోఁడి(ణి). వి. (మెఱుఁగు+పోఁడి

బ. మెఱుఁగుఁబోఁడులు, మెఱుఁగుఁబోఁడ్లు) మెఱుపువలె మనోజ్ఞురాలగు వాఁడుది; ఆఁడుది.

కం. చలదింద్రనీలగోళా, మలకోమలతారతార మండలములుప, ద్మలములు ప్రాంశుశ్వేతం, బులు చపలము లౌర మెఱుఁగుఁబోఁడి నయనముల్ .. నైష. 3. 164.

చం. ... మేడలనోరణగండ్లవెంట రేల్, చని యుడురిక్కమొత్తమును జక్కఁగఁ జూచి మెఱుంగుఁబోఁడులిచ్చనులిడికిళ్లఁ బట్టి ...
నీలా. 1. 29.

గీ. మిగులభయమునఁదమతమమెఱుఁగుఁబోఁడ్లు, చేరి తముఁదామె కౌఁగిటఁ జేర్ప ...
దశా. 1. 191.

మెఱుఁగుగడ్డి. వి. (మెఱుఁగు + గడ్డి) తృణవిశేషము, ఒకవిధమగు గడ్డి (వ్య. వి.)

సీ. .... ఎఱగొయ్యి వెణుతురు మెఱుఁగుగడ్డి.
హంస. 5. 45.

మెఱుఁగుజెట్టి. వి. (మెఱుఁగు + జెట్టి) ఒక విధమగు జెట్టి (శ. ర.)

మెఱుఁగుడుఁబురు(గు, ద్గు, ర్వు)వు. వి. (√ మెఱుఁగు. త. మిన్మినిప్పుచ్చి) మిడుఁగుఱుఁబురుగు, ఖద్యోతము.

వ. ... మొకరితుమ్మెదలు రొదలు గల మెఱుఁగుడుంబురువులట్లు మిసమిసని మెఱవ ...
మనుచ. 3. 28.

చం. సురవరవర్ణినీమణులు శోభిలుమిట నటించు
వేళఁ దత్పురిహారనీలహర్మ్యరుచిం బొల్చిన
చోటులం ద్రోవ గానమిన్, గరమరు దంది
తత్తఱిని గాఢతమఃపటలప్రచారులై, యుగుతర
దీప్తులన్ మెలఁగుచుంద్రు మెఱుంగుడుం
బుర్వులో యనన్ భల్లా. 1. ఆ. (శ. ర.).

మెఱుగుఁడునూనె. వి. (√మెఱుఁగు) పెట్టెలు మొదలగు వానికి మెఱుఁగుఁ దెచ్చుటకై పూయునట్టి యొక విధమైననూనె, కఱ్ఱనూనె. (శ. ర.).

మెఱుఁగుడునల్లలు వి. బ. (√ మెఱుఁగు) ఎడనెడ బంగారుకట్లు గ్రుచ్చిన నల్లపూసలు (శ. ర.).

మెఱుఁగురిక్క. వి. (మెఱుఁగు + రిక్క.) 1. పగడము. 2. తళతళయనుకాంతి గలనక్షత్రము (బ్రౌ. శ. ర.).

మెఱుఁగు(ఁబె)వెట్టు. అ. క్రి. (మెఱుఁగు + పెట్టు) ప్రకాశమును గలిగించు.

ఉ. పాండురియగ్రనందనుఁడు పాలడుగం దగ
నీఁడయేని మా, కొం డన నేల మేలది సుయో
ధనుఁ డింతకు మున్ను పెక్కులు, ద్దండతఁ
దాను జేసినవిధంబుల కెల్లమెఱుంగు వెట్టిన,
ట్లుండెడు .... భార. ఉద్యో. 2. 184.

క. నును జాత మెఱుఁగువెట్టిన, కనకప్రతిమయును
బోలెఁ గన్నియ యొప్పెన్ ...
నైష. 6. 42.

క. రవిశశిముకురములు శరద్ద్యువతి మెఱుఁగుఁ
బెట్టుభూతియో యనఁ బర్వెన్ .... ఆము. 4. 142.

మెఱుఁగుసాన. వి. (మెఱుఁగు + సాన) ఆయుధాదులకు వాఁడి గలిగించుఱాయి.

గీ. చెఱకువిలుకాఁ డురం బను మెఱుఁగుసాన,
పైని మొనయిడు కాంచనాంబకము రేఖ ...
దశా. 2. 282.

(నిదాఘవర్ణనము.)
సీ. మదనవిస్ఫూర్తికి మాఱటముక్కంటి మిహిర
బింబమునకు మెఱుఁగుసాన...చంద్రా. 2. 16.

మెఱుఁగెక్కు. అ. క్రి. (మెఱుఁగు + ఎక్కు) వన్నెగాంచు. ఉత్కర్ష వహించు, పెంపొందు.

క. ... అతనియున్న యెడ గోధనమున్, మెఱుఁ
గెక్కి పాఁడి నేమిం, గొఱఁత వడక యుండఁ
జేఁపి కురియుచునుఁడున్ ...
భార. విరా. 1. 108.

ఉ. మానుగఁ దప్పులున్న ననుమానము సేయక
మోదమానస, న్మానసులైనవారు పలుమాఱు,
పరీక్షలొనర్చి తీర్చినన్, హీనకవిత్వమైన,
మెఱుఁగెక్కదె ... ద్వా. 1. 15.

సీ. ఒఱగంట మెఱుఁగెక్కు నొరయంగఁ గల
ఱెక్క హొన్నంచుపకెక్కర యుదుటు
సూప .. దశా. 2. 66.

మెఱుకు. స. క్రి. పెఱుకు, ఉత్పాటించు.

సీ. మెడ మెట్టి గోర్గ్గొండి మెఱికి పుచ్చుఁడు వీని
గ్రుడ్లు చెక్కుల నెత్తురులు స్రవింప ..
కాశీ. 3. 152.

శ్లో. ఉత్పాటయాస్య నేత్రే త్వం నిధాయ చరణౌ
గళే .. సం. కాశీ. 3.

గీ. మృత్యుదేవత మునిపండ్లు మెఱుకఁ జాలు.
కాశీ. 2. 47.

మెఱుము^{1} అ. క్రి మెఱచు, తళుక్కని ప్రకాశించు.

క. ఉఱుముచు మెఱుముచుఁ బిడుగులు, వఱఁగ
వలుగడలఁ బడ నవారితవృష్టుల్, గుఱుకొని
కుఱియుఁగఁ బంచెను, మఱియును నయ్యనలు
మీఁద మఘవుం డలుకన్.
భార. ఆది. 2. 270.

క. మెఱుమ ధనుర్దండము గుణ, ముఱుమఁగ
విశిఖతతి దొరుఁగ నొక్కటఁ దఱచై, పఱవ
రుధిరంపుఁగాలువ, లఱిముఱి ఘనపుంజుఁడు
ద్రోణుఁ డడరె నరేంద్రా.
భార. ద్రో. . . 234.

వి. మెఱపు, విద్యుత్తు.

(వ్యావ.) నట్టి యుఱుములు మెఱుముతే గాని వాన లేదు.

మెఱుము² స. క్రి. 1. కొట్టు, ప్రహరించు.

వ. .. ప్రతిపతులం దఱిమియు వాలంబుల మెఱిమియు ముష్టిఘాతులం గ్రుమ్మియు... సీతావి. 3. 106.

2. పొడుచు.

వ. ... ఇరువురు మెయి మలంచి పాసియు డాసియు ... లాసియు వ్రేసియుఁ దఱిమియు మెఱిమియు నొండొరుల దేహంబులు రుధిరాసారంబునం దడిసి ... ఉ. హరి. 3. 64.

మెలఁకువ. వి. (√ మెలఁగు) 1. వర్తనము.

కం. చనువాని చేయు కార్యం, బున కడ్డము సొచ్చి నేరుపున మెలఁగుచుఁ దా, నును బయిఁ బూసికొనుట దన, మును మెలఁగిన మెలఁకువకును ముప్పగుఁ బిదపన్. భార. విరా. 1. 125.

చం. అలరుచుఁ గేళివేళఁ బ్రియునాస్యముఁ గన్గొని సిగ్గుచే మదిం, గళవళ మందఁగాఁ జివర కన్నులు రెండును మూసికొన్న నా, మెలఁకువకుం గవుంగిలిడి మెచ్చును ... శివధ. 1. 5., సుద. 2. 94.

2. భద్రముగా వర్తించుట.

బంధురవృత్తము. ... ఏనికపోఁ జనియెడు వఱ వగునల తఱిమలచేతం దగఁ ద్రచ్చి మెలంకువ సంతనగలిగిన గెలుపుల సిరి నెలఁతన్ దక్కం గైకొని ... యయా. 4. 165.

కం. జలతైలబిందు వయి నా, మెలఁకువ వెల్లివిరియైన మేలగునే ... ఉ. హరి. 5. 198.

3. జీవనము.

చం. చలనము లేక యీనృపతి శయ్య నహర్నిశమున్ సుఖించునా, మెలఁకువ హానిచేయుటకు మేకొని రాఁ దగునయ్య ... నా. పంచ. 1. 315.

4. సంచారము, స్వేచ్ఛాసంచారము.

కం. మెలఁకువ లగుచోటుల మను, కుఱ కందువలను జలంబుఁ గొనునెడలను మేఁ, తల పట్టుల మృగముకును, వల లొడ్డుచు వేఁటకాఁడ్రు వలనుగఁ జనఁగాన్. ద్వా. 3. 24

కం. మెలఁకువలు చాలి తమతమ, నిలయంబుల కెగసి వచ్చునెమళుల పింఛో, జ్జ్వల రుచులు ... కవిక. 4. 80.

5. ధైర్యము, దిట్టతనము.

ద్వి. మెలఁకువ చెడి తోఁక మెడమీఁద వైచి, సొలసి కెలంకులఁ జూచుచుఁ బాఱి .. రం. రా. కిష్కిం. 209 పు. 3 పం.

6. స్థలము, చోటు.

కం. తగువాఁలు దానును నా, మృగములు విహరించునట్టి మెలఁకువ గని లో, నిగురొత్తెడు వేడుక న, జ్జగతీశుఁడు సన్నఁ జేసి చంచుల కనియెన్ ... చిత్రభా. 8. 131.

7. ప్రౌఢత్వము, నేర్పు.

కం. చిలుకల పిలుకలపలుకుల, కులుకులు గల మెలఁకువలకుఁ గొఱత ఘటించుం, జిలిబిలి పలుకులు వలుకుచు, జలకము కలికికి నొనర్పఁ జనిరి పొలంతుల్ ... అచలా. 2. 31.

చం. తెలుఁగునఁ జెప్ప నేర్చిన సుధీజనులెల్ల సెబాసు ధూర్జటీ, బళీ యనఁ దళుక్కు గుళుక్కువగ జాఱిలు తేట మెఱుంగుమాటలన్, మెలఁకువ గాంచు బెళుకుజిగిమించు ప్రబంధతతుల్ ఘటింతువౌ ... కృష్ణ. 1. 27.

8. నాట్యగతిభేదము.

కం. .. మెయిసిరి యవఘళము మురువు మెలఁకువ యమరున్ ... ప్రబంధ. 108.

9. తెలివి, జ్ఞానము ; ప్రబోధము, అవబోధము.

ఆ. మోడ్పుకేలు ఫాలమునఁ జేర్చుకొని యున్నఁ, గరుణ నతఁడు నన్నుఁ గాంచి పలికె, నన్నెఱింగి వందనం బొనర్చితి నాత్మ, మెప్పువుట్టె నీదు మెలఁకువకును. అప్ప. 1. 39.

సీ. ... మేలుకొంట యనఁగ మేలుకంట యనఁగ, మేలుకాంచుట యనఁగను మెలఁకువ యన ...

అవబోధ మొప్ప ... ఆం. భా. 1. 142.

(వ్యవ.) దొంగ యిల్లు దాఁటి పోవువఱకు వారికి మెలఁకువ రాలేదు.

10. మల్లవిద్యా సంబంధమగు పదునాఱు ఉపవీతములలో నొకటి.

వ. అప్పీరుండు దండనిల్కడ కదలు మెలఁకువ [illegible] ఘనంబు లాదియగు షోడశోపవీతంబుల రీతులు నేర్పి ... హంస. 1. 206.

మెలఁకువకాఁడు. విశే. (√ మెలఁకువ) జాగరూకత కలవాఁడు.

సీ. ... జాగరూకాభిధాన, మలరు మెలఁకువకాఁడన ... ఆం. భా. 3. 11.

మెలఁకువపడు. అ. క్రి. (మెలఁకువ + పడు) జాగరూకత వహించు, దూరదృష్టి కలిగియుండు (వ్యవ.) మీ రావనిలో ముందే మెలఁకువ పడితిరి కనుక నెఱవేఱినది.

మెలఁగాడు. అ. క్రి. (మెలఁగు + ఆడు స్వార్థమున) సంచరించు.

ద్వి. వెలుఁగొందు నవరత్న విమల శృంగముల,
మెలఁగాడు కస్తూరి మృగములగముల ...
నవ. 4. 206 పు. 13 పం.

మెలఁగించు. స. క్రి. (మెలఁగు) 1. వర్తింపఁజేయు, నడపు.

కం. ... వీరిన్, సరిఁ దనకొడుకుల మెలఁపిన, తెరువున మెలఁగింప వలదె ధృతరాష్ట్రవిభున్ ...
భార. ఉద్యో. 1. 359

ద్వి. కాంచనభూమి పై కర్మజాలముల, మేరల సకలంబు మెలఁగించువాఁడు ..
రం. రా. ఉ. 89. 32 పం.

కం. సంగడి లోకము లన్నియు, మ్రింగుచుఁ గ్రక్కుచును బయఁ మెలఁగించుచు ను, ప్పొంగెడు వేడుకకాఁ డటు, మ్రింగుడువడె బకునిచేత మీఁదెఱిఁగి నృపా. భాగ. 10. పూ. 446.

2. త్రిప్పు, తిరుగఁజేయు.

కం. ... నీకోమలిక మెలుఁగుటకునై, రాముఁడు మెలఁగించి చూచె రమణీ నిన్నున్ ...
భా. రా. అర. 1. 148

మెలఁగు = మెలవు. అ. క్రి. 1. ప్రవర్తించు, నడచుకొను, అనుకూల్యముతోఁ బ్రవర్తించు.

కం. ఆరయ నెన్నండైనను, మీరలు నా కెగ్గు గాఁగ మెలఁగుట లేదో, పాండవులార భార. ఆశ్ర. 1. 94.

కం. పతికనుసన్నల మెలఁగుము . విక్ర 4. 98

కం. ఇల్లాలు మెలఁగకున్నను, గుల్లా సౌఖ్యంబు పతికిఁ గొండంతైనన్, ఇల్లాలు మెలఁగుచున్నను, గొల్లా సౌఖ్యంబు పతికి గోరంతయినన్. శేష. 1. 139.

2. వర్తించు, ఉండు.

చం. కలిమికి నొప్పుగాఁగ బలగంబయి నీకడ నాతనూభవుల్, మెలఁగఁగ జూడఁ గావన యమేయభుజాబలశాలి విక్రమోజ్జ్వలుఁడు సుభద్ర పట్టియును వమ్మయిపోయె .. భార. సౌ. 2. 29.

గీ. మీనరాశిని సూర్యుండు మెలఁగుచుండ ...
భీమ. 6. 38.

కం. మెలఁగుదురు గాక కడుపునఁ, గలకాలము జఠరాగ్నిఁ గమలి బలీంద్రా ...
దశా. 2. 385., ఇందు. 3. 72.

3. సంచరించు, తిరుగు.

సీ. మిఱ్ఱుఁ బల్లంబునై మెలఁగంగఁ దనరథప్రముఖ వాహనములఁ బఱప నపుడు, గాఁపున్న మేదినిఁ గడునమస్థలిఁ గాఁగ వెరపున నొనరించి ... భార. ద్రో. 2. 211.

ఆ. కుడిచినపుడు నిద్ర గూరినయప్పుడు, మేలుకొనినయపుడు, విష్ణుకీర్తనంబు మెలఁగినప్పుడు విష్ణుచింతయుఁగాని, పలుకఁ డొం డుబుద్ధిఁ దలఁపఁ డొండు. నృసిం. 3. 150.

కం. మెలఁగక మృగములు విహగము, లులియక లేఁబొదలఁ జిగురు లొత్తక ... నెలవుల, సం వా వన మమరెఁ జిత్రాటవివోలెన్.

కు. సం. 5. 468.

4. (పొట్టతో మెల్ల మెల్లన) జరగు, ప్రాకు.

సీ. పొలుపారఁగా తోరగిలి పాన్పువాల్గు మూల
లకును వచ్చును మెలఁగి మెలఁగి
హరి. పూ. 5 190.

5. ప్రసరించు, వ్యాపించు.

సీ. పతివిలోకనములు పడఁతుకమైఁదీవఁ గల
యఁగాఁ బలుమఱు మెలఁగుచుండు..
భార. విరా. 5. 395.

6. ప్రవహించు, పాఱు

కం. గుఱ్ఱముఁ గొనిపో బుద్ధుల, కుఱ్ఱఁడ మీతాత
యొద్దకున్ నీతండ్రుల్, వెఱ్ఱులు నీకై రదె
యా, మిఱ్ఱున గంగాజలంబు మెలఁగ శుభ
మగున్. భాగ 9- 215.

7. వీఁచు.

కం. తలిరుఁటతుదఁ జినుకులు జల, జల వడియఁగఁ
దడిసి మెలఁగు చలికరువలిను, న్ప్రాలపమున
విరియు పరువపుఁ, దొలుమొగడలవలపుఁ
దెలుపు తోఁటలలోనన్. పార. 5 103.

సీ కమనీయ తపనీయ కదళికాపవనంబు కదళికా
పవనంబుఁ గలసి మెలఁగె ...
వసు 1 149.

జ. మెలఁకువ, మెలఁకువకాఁడు, మెలఁకువపడు,
మెలఁగాడు, మెలఁగించు, మెలపు, మెలన.

మెలఁత వి. (√మెలయు) స్త్రీ, ఆఁడుది

సీ. ఎలమి నమ్మెలఁతి న స్నెలయింపఁ దివిరిన
[illegible] గాదె . .
భార. విరా. 2. 86.

గీ. అలక తిమిరాభిదృశ్య ఫాలార్ధచంద్ర, మెలఁత
యిది కృష్ణపక్షాష్టమీరాత్రియామ.

ఉ. అపురిమించుటోవరుల నాడు మెలంతలగాన
మాధురిన్, ప్రాపితజీవ లయ్యును దదగ్రమణి
ప్రతిమల్ ...
హ. వ. 1. 8., సుమచ. 6. 66.

సీ ... మెలఁతుక వెలఁది మెలఁత ....

గీ .. ముద్దుగుమ్మ యన స్త్రీ, సమాఖ్యలు ...
ఆం. భా. 2. 104.

మెలఁతుక. వి (మెలఁత + ఉక. స్వార్థమున.)
ఆఁడుది, స్త్రీ

చం. మెలఁతుక లప్పురిన్ నిడుదమేడలఁ గ్రీడలు
సల్పుచుండి మించులు జళిపించు కన్గవల
పొరణగండ్లమంజూడ నీ దగున్ ....
పి. శకుం. 1. 73.

గీ మెలఁతుకలమిన్న నిద్దంపుమేల్పసిఁడి, గలుగ
కుఁడిన .. నిప్పచ్చరంబు, పిడుచు కెటులు...
నీలా. 2. 36.

సీ. ... మెలఁతుక వెలఁది మెలఁత ..

గీ. .. ముద్దుగుమ్మ యన స్త్రీస, మాఖ్యలు ...
ఆం భా. 2. 104.

మెలఁ(చే)పు స. క్రి. (√మెలఁగు) మెలఁగఁ
జేయు, నడపు.

కం. పంచాకులై యుండుదు, చిరపెద్దప్రతికర
మున కగుదురు వీరిన్, సరిఁ దనకొడుకుల
మెలఁపిన, తెరువున మెలఁగింపఁ దగదె ధృత
రాష్ట్రునకున్ .. భార. ఉద్యో. 1. 359.

(చి. ని., భా. ల. వ్యా పా "తనకొడుకులు
మెలఁగిన తెరువున" ముద్రి. పా.)

వ. దప్పుచేరువు లనిర్ధార్యంబులుగా మెలఁగన్
దేశికాశ్వంబు మెలఁపుచు ...
మనుచ. 4 115.

మెలకు. అ. క్రి జ్వలించు, మండు.

వ. .. హాలాహలదహనంబు జగంబులం గోలా
హలంబు సేయుచున్నసమయంబున మెలకు
సెగల మిడుకం జాలక నీ తైన దేవ
తలును. .. భాగ. 8. 216.

మెలన. వి. (√మెలఁగు) నడక, ప్రవర్తన.

గీ. నాతి మగవాని నమ్ముట రోత గాదె, వాని
మెలన తా వద్దంబులోని ముడుపు.
Miscell. 1. 557. Line 9. (తా.)

మెలపాడు. అ. క్రి (√మెలపు) నర్తించు, నృత్యము చేయు.

సీ. రంభాదిహరిణనేత్రలు మెలపాడిరి పాడిరి కిన్నరాబ్జాతముఖులు ..

హ. న. 2. 114.

మెలపారు. అ. క్రి. (మెలపు+ఆరు) మృదు వగు, మెత్తనగు.

సీ. తలిరాకుకంటెను మెలపారునడుగులు ధర మీఁద మోపుడుఁ దెరలి పోవు ...

కు. సం. 6. 670., కు. సం. 5.502.

మెలపు. స. క్రి. (√మెలయు) మెలయఁజేయు, ప్రవర్తింపఁజేయు, నడపు.

కం. మును సరసీరుహగర్భుఁడు, తనమదిలో మత్కృ నిర్మితప్రజ ధర్మంబున మెలపఁ జాలుపురుషుం, డనవద్యుం డొకఁడు వలయు నని చింతింపన్.

వరాహ. 7. 14.

కం. ... వృషలి మన సీయక కడుఁ, జను వీయక మెలపవలయు సమ్ముఖచరులన్ ...

కవిక. 2. 18.

సీ. సింధుజ నెద నుంచి సిరుల మించినఁ గాని మిహికాంశుఁ గనుసన్న మెలపరాదు ...

వసు. 3. 94.

కం. పగవాని పక్షమునవాఁ, డగపడినం గాచెనేని నత్యాసన్నుం, డుగ మెలపఁ దగదు మెలపినఁ, దెగు నుపమర్దుండపోలె ధీరహితుండై.

వా. పంచ. 3.308.

వి. = మెలుపు, మెల్పు. 1. జాగ్రత్త, అప్రమత్తత.

గీ. ఇట్లు దమతమవర్తించు నెడల సకల, జనములకు హృదయానురంజన మొనర్చ, తాల్మి పుయితోట యడఁకువ తగవు మెలపు, నెఱిదెఱంగును జాటింప నేర్పు గలిగి.

భార. విరా. 2. 3.

ఆ. మీరు నిదుర దక్కి మెలపున నాచర, ణంబులొత్తుచునికి నాకుఁ బ్రియము ...

భార. అను 2. 300, పారి 2. 12.

2. చాతుర్యము, నేర్పు.

గీ. అలరునెత్తావి పొలివోని యలరు తేఱి, మెలపు వలవాటు నెడఁదల మేకొనంగఁ, బ్రణయ సఖులకుఁ గన్నులపండు వగుచుఁ, జతురముగ నోర్తు పుష్పాపచయము చేసె.

నిర్వ. 8. 38.

ఆ. రాజకీరములకు రసవంతముగఁ బల్కు, మెలపు దెలుపుకరణిఁ బలుకఁగఱచె ...

కు. సం. 3. 275., రాఘవ. 2. 6.

3. సౌందర్యము, చక్కఁదనము.

సీ. ఒఱపుమించినవాని నెఱమించు నెఱమించు మెలపుఁ గందించు నెమ్మేనివాని ...

చంద్రి. 3.79.

గీ కడిఁది జడదారిసిగపూవు కళలప్రోవు, మెలపులకు సీమ కామునిమేనమామ, కట్టివేల్పు మఱంది భోగములగొంది, రిక్కగమిమక్కువ తొఱంగు రేవెలుంగు

కృ. కథం. 1. 22., గంధ. 1. 74.

4. మార్దవము, మెత్తదనము.

సీ. ఆజగన్నాధుల వఱవోకవోలెఁ గన్గొని దక్షిణ మునకుఁ జన నజుండు, మెలపుతో మృత్యువ మృత్యువ రమ్మట వోరమ్మ దని పలుమాఱు సాంత్వనము దోఁప

భార ద్రో 2. 166.

ద్వి. పాలిండ్లపయ్యెద బయలుపర్చితినొ, మేలపు మాటల మెలపు దప్పితినొ ..

పండితా. పురా. 125.

5. ఉల్లాసము, ప్రమోదము.

చం. చలువులపుట్టినిండ్లు నవసౌరభలక్ష్ముల కంతరంగముల్, మెలపులకు న్నివాసములు మెచ్చులచేరుగడల్ విరక్తతా, కలనల కెత్తుకోళ్లు తమకంబులకుం గయిదండ లామనిన్,

మలయుచు వచ్చె గంధగిరి మంథర బంధురగంధ
వాహముల్. కవిక 4. 12.

6. నడక, సంచారము

ఉ. కాలుమెఱుంగులో మెలపుఁ గైకొననేర్చిన
పైఁడిబొమ్మలో, మారునిదీముతో కలికి
మాటలచంద్రికలో చెలంగుశృం, గారరసాధి
దేవతలో కమ్మనిక్రొవ్విరి తీఁగెలో యనన్,
వారిజపత్త్రిలోచనలు వచ్చిరి మోహవిలాస
మూర్తులై. వి. పు. 5. 146.

7. చాంచల్యము, కదలిక.

సీ. మృగమదంబును మదమృగమును హసియించు
గాయంపువలపు కన్దోయి మెలపు ...
అని 2. 26.

8. స్థైర్యము

సీ కడుఁబేద యగుకౌను గమనవేగంబున మెల
పేది జవజవ జలదరింప ...
కవిక. 3. 151.

9 మాంద్యము, మెల్లఁదనము.

సీ పూఁదీఁగఁబోఁడిచూపులు చంచలము లని
మెలపు నెన్నడపున మేళవించె ....
విక్ర. 4. 17.

10 విధము, రీతి.

వ తనయందు నివి మొదలయిన తీర్థంబులు గల
వని యవనీజనంబులకుఁ దెలుపు మెలపున
వెలుంగుచు .. కాళ. 1. 142.

మెలయు = మెలియు. అ. క్రి. 1. వర్తించు, ఉండు,
(చూ కలయు. ఇది కలయు ధాతుపూర్వకము
గానే ప్రయోగములయందుఁ గానవచ్చు
చున్నది.)

గీ. కాంతలిద్దఱు నచ్చటఁ గలసి మెలసి, సంభ్ర
మంబునఁ బుష్పావచయ మొనర్చి ...
రాజ. చ. 3. 42.

గీ. మాటలాడుచుఁ బాడుచు మంద మంద, గమన
ములఁ గామినీమణుల్ గలసి మెలసి, వన
విహారంబు గావింప వారిఁ గూడి, యలరె
వనమన్మథునిలీల నర్జునుండు
ఉ. రా. 3. 209.

గీ. అనుచు ననిచినకూరిమి నణఁగి మణఁగి, కలిమి
తేమిని భర్తతోఁ గలసి మెలసి, హెచ్చు తగ్గుల
నొకరీతి నెసక మెసఁగ, వెలసె విలసితకీర్తుల
వెంగమాంబ.
కృ. శకుం పీఠి. 1. 78.

2. జాగరూకతతోనుండు (శ. ర.).

3. పెనఁగు (శ. ర.).

జ. మెలఁత, మెలఁతుక, మెలపాడు, మెలపారు, మెలపు.

మెలరారు అ. క్రి. 1. మనోహరమగు, ఒప్పిదమగు.
(ఈ రూప మొక్క కు సం. నందే గానవచ్చు
చున్నది)

సీ. మెలరారు క్రేఁగంటి మెఱుఁగు దీఁగల ఝల్లు
కారాకు లొక్కొక్క క్రొక్కారు మెఱుఁగు,లు...
కు. సం. 7. 903.

సీ తెలిమోముపైఁ బర్వి తొలఁకాడుచాయతో
మెలరారు కనుఁగవ మెఱుఁగు లడరు...
కు. సం 8. 9.

2. చలించు. త్రుళ్ళు

కం ఎలమెడు జలజాతంబులు, మెలరారెడు జల
చరములు మేలిల్లెడుని,క్కాల మండ...
కు, సం. 10. 391.

మెలవు = మెలఁగు. అ. క్రి.
(మరలు, తిరుగు.)

వ ... దీనిపడుమట వడగొండియేలు ఉత్తర
మించి మెలవిన మెలవంక కొల్లిప్రోలును మల్లి
ప్రోలును గూడినచోటి పుట్టయసీమము...
పి. శా. శ. 1024. Ep. Ind. 5.

మెలి వి. (√ మెలియు సం. మిళితం) మెలిక, పెన.

శా. శైలాంచత్కచపాశిఁగూర్చి మెలు లొందం

జుట్టి మేల్వాగలన్.. రా వి. 2 51.

2. చిక్కు.

సీ. జన్నిదంబులు ముత్తెసరులు జిక్కులుపడ్డ
పేరులు విప్పుచుఁ గొంత మేలమాడి...

మృ వి. 2. 88.

మెలిక వి (మెలి + ఇక, స్వార్థమున, మెలి, పెన వ్యయన) పాఁములు మెలికలు పడినవి.

మెలికించు స క్రి. (√ మెలిక) మెలిపెట్టు, పెనవేయు.

సీ. బహుమార్గముల నందిపడగలు గట్టిరి మెలి
కించి కట్టిరి మేలుకట్లు...

వీర. 3. 118.

మెలిగొను అ. క్రి. (మెలి + కొను) 1. పెనగొను, చిక్కువడు.

సీ. నవమైనకృష్ణాజినముతునక మెలిగొన్న ధవళ
యజ్ఞోపవీతంబు మెఱయ....

దశా. 5. 81.

చం. ... కాళగతి బంగరుగాజులు మ్రోయ హార
ముల్, మెలిగొన నూర్పు లుప్పతిల ...
అలికులవేణి యొత్తుకర సంకెమ కెంజిగు
రాకుఁబోఁడికిన్. కవిజ. 3. 26.

2 వంకర దిరుగు.

సీ. ... ఇనుపకడెంబులు నింగలంబు, గురిసెడు
మిడిగ్రుడ్లు నెఱచూపులను నేపుమీఱెడు మెలి
గొన్న కోఱమీసలు ...

ఉ హరిశ్చం. 4. 157.

మెలిదారము వి (√ మెలి) జాతిపనివాండ్రు దిండు ప్రక్క కొయ్యలకుఁ గట్టెడు బిగిదారము.

(శ. ర.).

మెలిపె(వె)ట్టు స. క్రి. (మెలి + పెట్టు) పెనవేయు.

సీ. మెలిపెట్టి చుట్టిన తెలిపసంగిముడాసు పైల
పేటాశుబ్బుపనుపుఁ జెలఁగు, బంగరుబ్రాఁతల
కట్టుహిజారు ... శుక. 2. 426.

మెలియు = మెలయు అ. క్రి. పెనఁగు (శ. ర.).

జ మెలి, మెలిక, మెలికించు, మెలిగొను, మెలిదారము, మెలిపెట్టు, మెలివడు, మెలుచు, మెలుపు.

మెలివడు అ క్రి. (మెలి + పడు) మెలిగొను.

(శ. ర.).

మెలుత = మెలఁత మెల్త, వి నెలఁత, స్త్రీ.

కం. ... అమ్మౌని, లోకము సేరుటయు నమ్మె
లుఁత యొలుఁ గెసఁగన్ . .

భార. అను 3. 221.

ద్వి. మెచ్చ దింద్రాదుల మెలుఁత యానంబి
మెచ్చునే యొలుఁగమే మీఁదాసికొలఁది ...

పండితా మహిమ 281 పు.

(క్రొత్త ప్రతిపా. మెలఁత ప్రాఁత ముద్రి పా.)

మెలుచు స. క్రి (√ మెలియు) మెలివేయు, పెనవైచు.

ద్వి. అనుమాన మేల రమ్మని చెట్టఁబట్టి, మెలు
చుచు బంగారు మేడలోపలికిఁ. దోలఁగనీయక
వెంటఁ దోడ్కొని పోయి . .

ద్వి. శ. పా. 1 509 పం.

(మెలఁచుచు అపముద్రి.)

చం. ... కేలఁ గేల్, మెలిచిన బెళ్కుజేడినల
మిన్నలచిన్నెల వెన్నుదన్నులల్, సొలపుల
చూలపుత్తుకలఁ జొత్తిలఁ జూచె అతాంగి
నాథునిన్. ర. స. 1. 2.

మెలుపు = మెలపు, మెల్పు వి (√ మెలియు)
(మార్దవము, సౌకుమార్యము)

సీ. అజసభావంబున పొలుపును మెలుపును
గలుగు నగ్గిరి [illegible] న [illegible] లఁది [illegible] చి ...

[illegible] 7.

కం. మెలుపును గొప్పును నుద్ధ [illegible] దేని
లేదు తను కుసుమపవన్, [illegible] నని
తప్పక, తలముల నెలసె [illegible] లు
పొల్పున్. కు. [illegible] 85

కం వనితలు మేలుపుమెయి [illegible] నఁ [illegible] చిన

నొప్పువాఁడములు మొదలగు ప్రశ్నలి తొడ
వుఖ గ్రద్దలు దివి, య వరేంద్రులు గొంద
ఖునికి యచ్యుత కంచే.

భార. స్త్రీ. 2. 17., కు సం. 6 13.

(మెల్లఁదనము.)

సీ. ... గౌరి వచ్చి, వెనుకదిక్కున మెలుప్పనఁ
జేరి మోమున కలఁతిన విస్మమడచెలువు
నొసఁగఁ, దమ్మిరేకుల నుల్లసమ్మాడు తన
మృదుకర యుగ్మమునను శంకరునినేత్ర,
యుగ్మమల్ల మూసి ...

భార అను. 4 419

(చాతుర్యము, నేర్పు.)

సీ. ఆసీనుఁ డయి తదీయాంఘ్రి పద్మంబులు తన
చారుపాణి పద్మముల మెత్త, మెత్తన
యొత్తుచు మెల్లు పొందఁ గర్ణంపుఁబలు
కులఁ జిత్తవిభ్రమము మాన్చి.

భార. మౌ. 1. 73.

చం. చెలువను గౌఁగిలించుకొని చెక్కును జెక్కున
నంఘటిల్లఁ దొ, ట్రిలుచుఁ బదంబు లొక్కొ
టొకటిం బెనఁగన్ మెల పొప్పఁ దార్చె తేఁ,
దలిరుల సొంపముల్ గలుగు దట్టపుఁ
బూఁబొదరింటి లోనికిన్.

కళా. 3. 84.

(చక్కఁదనము, సౌందర్యము.)

సీ. భద్రవిద్యోతాతపత్రంబు గ్రాలుచు మిన్నేటి
ఒరఁగల మెలువు గొలుప ...

భాగ. 6. 260.

మెలుసు వి (సం. మిశితమ్?) మెలిక, పెన.

గీ. బిఱుగు మెలుసులకలఁకలు గలిగకొనుచు,
మెఁచెట్రేక్కలిని దగులక మిాలివెడఁగు,
వెలుఁగు వెలుఁగఁగఁ జేయుచుఁ గఱయ
వెలుఁగుఁ, బరమపరిపూర్ణ నిర్గుణబ్రహ్మమునఘు.

సీతారా. 2 6.

వ. అప్పుడు నప్పుడు గాకుండఁ దప్పటడుగు
లిడుచు నినుపగొలుసుల మెలుసులు పిడినఁ
జాలఁబులు మహోత్తాలుం డయిన బిడ్డనిఁ
నడ్డంబు గాక కీ లూడి పీడిపడ ...

భాగ 10 పూ. 142

మెల్కువ. వి. జాగరూకత, మెలఁకువ.

ఉ ...తద్గుణ, స్తోమము గాంచి భక్తి మదిఁ
దొల్కఁగ సంగయ పల్కె మెల్కువన్ ...

చెన్న 3. 274.

మెత్త = మెలుఁత వి. ఆఁడుది, స్త్రీ

ఉ . సా, రంగముఁ బాయఁ డీయవసరంబున
మే లని మెచ్చితియో సుమీ, భ్రమింగియుఁ
గ్రాయు నచ్చిలువ మెత్త విధుం గసుగంద
కుండఁగన్. నైష. 8. 178.

చూ: మెల్తుక.

మెల్తుక వి (మెత్త+ఉక. స్వార్థమున) ఆఁడుది, స్త్రీ.

ఉ. .. మేదినీ, పుత్రి మదాశ్రమ స్థలము పొంత
వనంబునఁ ద్రోచి వచ్చె సౌ, మిత్రి) తపస్వి
బాలకులు మెల్తుకఁ గన్గొని వచ్చి నాకుఁ
దస్మాత్ర నెఱుంగఁ జెప్పుటయు.

నిర్వ. 10. 131.

చం. మెలఁగుచు నున్నవానిఁ గని మెల్తుక యొక్కతె
భూసురుండ కాఁ, దలఁచి ...

మార్క. 5. 18.

మెల్పు = మెలుపు.

సౌకుమార్యము, మార్దవము.)

చ. .. విదురాది సజ్జనులబుద్ధికి రా మచితంబు
తోడి మెల్పునఁ బరుసందనంబునను భూతతు
లెల్ల నెఱుంగ నాడుమీ ...

భార. ఉద్యో. 3. 23

సీ. భాంతి డపాదు పదగతు బవ మెల్పు దల
కొని క్రాలు పదక్రమములు ...

కు. సం. 6. 713.

(మాంద్యము, మెల్లఁదనము.)

ఉ. అప్పు డొకర్తు కొంచె మగు నాభరణంబులు

సన్నపూఁతయున్, గొప్పిడి ద్రిప్పి లోఁ జెరివి
కొన్న నడంగిన పూవులుం బయిం, గప్పిన
చేలకొంగు నునుఁగప్పును మెల్పున నేఁగు
మెట్టెలేఁ, బవ్వడు చెన్నుఁజేయు గతి చందము
వింతఁగఁ జొప్ప నయ్యెడన్.

నిర్వ. 6. 58.

శా. ధేనుగ్రాసము మాన్పు దోస మని సందేహిం
చినన్ సస్య మెం,తే నష్టం బగు నైన నేమి
మఱియున్ విత్తంగ యామంబులో, నా
నన్నన్ మునులెల్ల మిక్కిలియు నేఁ డాఁ
కొందు రిధేనువుం, బానో మానము దప్పి
మేసినది యింతం దోలెదన్ మెల్పునన్

వరాహ. 10 40.

ఉ. గంధవహుండు వీచె వెనకంబున నాత్మజు
మీఁద మెల్పునన్ ....

భా రా యు 1718.

(నేర్పు)

సీ. కాఁడిన విషకంటకములు మెల్పునఁ బుచ్చి
తన పెచ్చు పాదపద్మములు గాఁచి ...

జై. భా 6, 85.

(రీతి, విధము,)

చం. నిలువక మెల్లఁ దాటు నట్లు నిల్చిన మెల్పు
నటించుఁ బట్టఁ జే,యలఁతికిఁ జేరినం జిదిమి
నట్టులు దూరము దాఁటు ...

భా రా ఆర. 2. 46.

మ. .. మాయఁ బన్ని పెలుచం గోళంబులో
వాలు మె,ల్పున రాజిల్లుచు మాట మెత్తఁ
దనమున్ లో వాఁడియు న్నేర్పడన్ ...

భాగ. 10. పూ. 223.

మెల్ల¹. విశే. కొంచెము వంకరైనది (కన్ను. చూపు)
కేకరము.

(వ్యవ) ఆ పెండ్లి కుమారునిది మెల్లకన్ను. అట్లు
మెల్లచూపు చూడకు.

చూ, మెల్లకంటి, మెల్లకంటివాఁడు.

మెల్ల² విశే. (త. మెల్. కర్మధారయమున నిగా
గమము.) 1. మందము, వేగము లేనిది.

ద్వి మెల్లనినడపులు మృదుభాషణములు, వల్ల
భత్వములు చిత్తోల్లాసములును .

పండితా. పర్వ. 225 పు

2. శాంతము, ప్రసన్నము.

ఉ .. మెండుగ మ్రోయుగజ్జెలును మెల్లనిచూపులు
మందహాసముల్. చాటువు

3 మెత్తనిది.

(వానిపని యిప్పుడు మెల్ల శ. ర.)

క్రి విశే. ద్రు. 1. మందముగా, త్వరపడక
(దీని యామ్రేడితరూపము మెల్లమెల్లన్, మెల
మెల్లన్, మెమ్మెల్లన్.)

శా. ఏమే చెల్లె ఖిజీన రాఁగదవె యేలే జాగు
యోసక్క లోఁ, తేమోనే వెలతున్ భళా
యెఱుఁగమే యీబూటకా లమ్మలా, రా
మెల్లం దిగరమ్మ .. ఉ హరిశ్చ. 3. 37

ఆ నల్లగ్రోల నిచ్చి మెల్లనె చివ్వంగి నోరి జీ-కఁ
దివియునేరు పొదవు, వేటకాఁడు పోలె ...

ఆము. 4 193.

మ. కర మొప్పారు నిశానవోఢకు నిశాకాంతుండు
మెల్మెల్లనే, కరముల్ సాఁచి తమోవినీలపట
ముత్కంఠం దొలంగింప ...

కవిజ 3 77

గీ అలరు మెల్లఁగ వన శైర్థ్య మగుచు ...

అం. భా. 3 76

2. బిగ్గరకాకుండ, ఉచ్చైర్ధ్వని లేకుండ.

(వ్యవ) మామకు నిద్రాభంగము గలుగును,
మెల్లఁగాఁ జదువుకొనుము. పెద్దలతో మెల్లఁగా
మాటాడ వలయును

చూ, మెల్లన.

మెల్ల³. వి. ఊరబయలు.

సీ. ...మెల్లన నికర్షణ మొప్పు ...

అం. భా. 2. 23.

మెల్లకంటి. విశే. (మెల్ల¹+కన్ను) కేకరాక్షుఁడు, కొంచెము వంకర యైనచూపు గలవాఁడు, కడకంటి కొంగిన కనుపాపగలవాఁడు, కలది వి వాయసము, కాకి. (గ్రా.)

మెల్లకంటివాడు. విశే. (√మెల్లకంటి) కేకరుఁడు,

గీ ... మెల్ల, ంటివాఁ డనఁ గేకరాఖ్య
యగు .. ఆం భా 2 120.

మెల్లన. వి. (√మెల్ల²) 1. అల్లన, మాంద్యము. మందస్వరము.

సీ భోగించువారలఁ బుల్కుపుల్కునఁ జూచి
మెల్లన గ్రుక్కిళ్లుమ్రింగువారు ..
నైష 7 53.

సీ మనసుకక్కుఱితి మెల్లన లేచి చేతులఁ గాంతుని
జబ్బుగాఁ గౌఁగిలించు ...
మనుచ. 3. 123

కం. తనరెడు లజ్జాభయవా, సన లుద్బోధమునఁ
దనర సతి గనుఁగొని మెల్లన నిలుఁ డని
యాన లిడన్, జనిరొక్కొకనెపముఁ జెప్పి
సకియ లిరువురున్.
ప్రభా. 5. 37.. నీలా. 2. 11

2 శైథిల్యము, సడలు.

సీ అంగంబు మెల్లన వక్కుఁ దేర్పనె గాని మించి
బిగ్గరఁ గాగిలింప రాదు ...
దశా. 2. 311.

మెల్లము. విశే. ఉపశమిల్లినది, తగ్గినది.

ద్వి: మీఱినతాపంబు మెల్లంబు చేసి ...
ద్వి. పరమ. 5. 41 పా.

మెల్లా. వి. చవిక. (క ర., గ్రా)
(వ్యవ.) వా రామెల్లాలోఁ గూర్చుండి మాటలాడుచున్నారు.

మెల్లె. వి. చివక, చువ్వ.

సీ. పెండె గట్టెడుచోటఁ బెనుపగడుపుఁదీఁగ లీత
మెల్లెలు దుల్య మెపుడు నృపతి ...
రా. వి. 3. 41.

మెళవ. వి. ఒంటిపాటు, ఏకాకిత్వము.

గీ. ఒంటిమైనేఁగు చలముల నుడుగరమ్మ, మెళవ
లిడరమ్మ కవగూడి మెలఁగరమ్మ, తగినజత
గూడి తలఁపులు దలఁచరమ్మ, యేను దెలిపిన
చందమే యున్నరమ్మ.
చంద్రా. 4. 197.

మెసఁగు=మెసవు. స. క్రి. 1. తిను, భుజించు, మ్రింగు, కబళించు.

సీ. తివుటఁ జుక్కలతేని దినగోరు మెసఁగిరి ...
నైష. 7. 82.

గీ ఎంగిలికి రోఁత పడక మెసంగువారు, గాన
విద్యలపైఁ బ్రేమ గలుగువారు, విష్ణునామ
త్రయజపంబు విడుచువారు, నియమార్గాను
వర్తులు నిశ్చయంబు. శేష. 3. 44.

గీ ...మంచిపనసపండుల మెసంగు, జాణలకు
మావిపండులు చవియ కావె ..
నీలా. 2. 31.

వ. పంచతన్మాత్రసహితం బైన యమ్మహామాత
సంబు నిత్రాసమతంబుఁ గబళించుచాడ్పున
నహంకారంబు గబళించు, నయ్యహంకృతి
మహాబుద్ధి మెసంగు. సీతారా. 2. 158.

2. అనుభవించు.

కం. శివయోగినింద విని యోడి, యవివేకులు తనువు
వెడల నంతమునందున్, దవిలి నరకంబు
మెసఁగుచు, భువి చనునంతాఁక యమునిపురి
ముందు రోగిన్. శివధ. 3. 39

మెసవు=మెసఁగు. స. క్రి. తిను, భుజించు; కబళించు, మ్రింగు.

గీ. వేఁడి యగుదాఁక నోరువ మాఁడు గలిగెఁ,
బలిసినది గల్గె నన్నంబు పోఁకయంత,
యొసఁగి తుత్తార్పు వెసఁ జల్ది మెసవనైన,
పాప ముడిపించుకొందుఁ దపంబుకలిమి.
పాండు. 4. 153.

కం. ... నిలింపవిరోధీ, నామెయిమేదోమయదృ.

ప్రామిషములు మెసవు మన్న నతఁడును
వా ర్తిన్ . . అము 6. 53.

కం. ఫాలాతుఁడు కబళింపఁగ, హాలాహల విషము
గొంత యవశిష్టం బై, తూలగ నది వృశ్చి
కములు, వ్యాళంబులు మెసవి విషవ దాఖ్యల
వెలసెన్. దశా. 2. 222.

గీ. కలువపికితంబు మెసవురాకాని కాకి...
కాశి 2.49., అం. భా. 3.118.

మే

మే = మేను వి 1. దేహము ఒడలు

ఉ ... పరిశ్రమ పారవశ్యముం, గూడి ప్రమాణ
కోటి వనఘుండు సమీరణనందనుండు మే,
యాడక నిద్రవోయె ...
భార. ఆది. 5 170.

శా. విధి నామేఁ బ్రాణముల్ నిల్పె .
భార. శల్య. 2. 21.

కం. మే నిమిరి శిరముమూర్కొని, దానవపరిపంథి
యొంతధన్యునో నియత ధ్యానసురు అయిన
మునులుం, గానని నినుఁ గంటి మఁటి గత
కల్మష నై పారి. 3.26
అం. భా. 2. 134.

2. విధము, ప్రకారము.

ఉ .. పాండవుల్, మిక్కిలివారు నీతలఁపుమే
[illegible] వశమే మహీశ్వరా ..
భార. ద్రో. 6 124.

3. తెగ, సంఘము.

చం. అనువిననూనుమాట విని యందఱుఁ గన్గొని
పెద్దలెల్లని, న్ననుమతి సేయ సైన్యముల
వన్నిటఁ బన్నఁగఁ బంపు రెండుమే,ల నడత
మిత్రిగర్తులబలంబుల ముందటఁ బంచి
వానిపో,యిన మఱునాఁడు పోద మని యొం
గురునాథుఁడు దుస్ససేనుతోన్ ...
భార. విరా. 3. 123.

(రెండుమైల శ. ర పా.)

4. పార్శ్వము

శా. ... ఇ,ర్మెలం బాయనివేల్పుచాలు గల
సామిన్ వెన్నునిం గొల్చెదన్ ...
చంద్ర 6 58.

శా. .... ఇర్మేలన్ జేర్కొనువేల్పుచాలు నెద
నెమ్మి న్నిల్వఁ బూఁజాలు నే,వేళం బూతల
మేలుమేలును గలావెన్నున్ నిమం గొల్చె
దన్.. ప్రబంధ. 154.

జ: మేకాను, మేకాలువు, మేకోలు, మేగలి,
మేతాలువు, మేపుట్టువు, మేమఱుఁగు,
మేవడి, మేవడికాఁడు.

మేండుఁడు సం వి అ. పుం. మేతుఁడు, మాపటి
వాఁడు (త్రి వి.).

మేంద్రించు. స క్రి. పోఁగొట్టు, నశింపఁజేయు
(భేదించు అని శ. ర)

శా. మింటన్ మ్రోసినమ్రోఁత వాలిమిని లో
మేంద్రింప మున్ నీవు నా,యింటం బుట్టెద
వంచుఁ గంసుఁడు దౌడిన్ హింసించె నీ
యన్నలన్... భాగ. 10 పూ. 124.

మేంధి, సం. వి. ఈ స్త్రీ మేంధిః, మేంతి (వ్య. వి.).

మేఁక వి. (సం మేకః) 1. భాగము, అంశము

గీ ఓమె యెమే యి దే మేమే లేమ యేమే.
మేఘపుష్పంబు దే వంచు మేలమాడ,
మెమెమెమేలు దఱ చయ్యె మేలుమేలు,
మేఁక మేఁకన సభవారు మిగుల నగిరి.
సైష. [illegible] 11.

మ. ... మేఁ, కెరువుం గుంపటమంచ మెక్కురి
ప్రభుత్వైకాప్తి రెడ్లజడిన్ ...
అము 4. 134.

2. చింబు, భాగి, ఆఁడుమేఁక.

సీ. .... మేఁక చుచ్చును జింబు మీఱు భాగి.
అం. భా. 2. 165.

మేకవన్నెపులి = మేఁకవలె పైకి సాధువుగాఁ
గనఁబడుచు లోపల పులివలె క్రూరస్వభావము
కలవాఁడు, కపటి.

ఉ. అక్కట మేఁకవన్నెపులు లంగన లెన్నిట నిన్నె చూచినన్... కవిరా. 1. 134.

జ, మేఁకతిండి, మేఁకపోతు, మేఁకసారము.

మేఁకతిండి వి. (మేఁక + తిండి) అజాదనము. తోఁడేలు (శ. ర.)

మేఁకపోతు వి. (మేఁక + పోతు) ఛాగము, మగమేఁక.

(వ్యవ.) వానిది వట్టిమేఁకపోతు గాంభీర్యము.

మేఁకసారము వి. (మేఁక + సారము) స్వరవిశేషము, గాంధారము (శ.ర.).

మేఁగు = మ్రేఁగు స. క్రి. పూయు, లేపనము చేయు.

సీ. కమ్మగొజ్జఁగినీటఁ గలయఁపి చల్లిరి మేఁగి
మెత్తిరి క్రొత్త మృగమదంబు .
శివరా. 2. 55.

ద్వి. . పెన్నలుపు, మించి కందెననూనె
మేఁగిన ట్లున్న, మొగమునఁ జీకట్లు ముడి
పడఁ గల్గు .
ద్వి. హరిశ్చ ఉ 1390 పం.

సీ. . సమూంబువులు పైనఁ జిలికి కప్పురము
వీనుల నూఁది మేలిచందన మెద మేఁగి తాళ,
వృత్తంబు చేఁబూని .
చెన్న. 4. 21.

మేఁడి. వి (సం. మేధీ, ప్రా. మేఢీ. ఇది శ. ర. ననుసరించి సానుస్వారముగా గ్రహింపఁబడినది కాని నిర్ధారకప్రయోగము లేదు) మేఁడితోఁక.
సీ. కి .. ముష్టి సంగ్రాహ్యదారువు పొలుచు
మేఁడి, యనఁగ ... ఆం. భా 2. 232.

ఉ. మేఁడియు సీరమున్ భుజము మీఁద ధరించుచుఁ బోతునెద్దుతోఁ, గూడఁగఁ గాఁడిఁ
బూన్చి మునికోల కరంబునఁ బట్టి పగ్గపుం,
ద్రాడును మోఁకు వాతెనయు దాలిచి
ముందటవెన్కఁ జుంగు వ్రేలాడఁగఁ గాసె
కట్టుకొని యకుటిలాత్మకుఁ డేఁగెఁ జేనికిన్.
శేష 4. (శ. ర.)

జ: మేఁడికోరు, మేఁడిచీల, మేఁడితోఁక, మేఁడిపాలు, మేఁడిసోగ.

మేఁడికోరు. వి. (√మేఁడి) సేద్యగానికి వచ్చు ధాన్యభాగము.

మేఁడిచీల. వి. (√మేఁడి) మేఁడి జాఱి రాకుండ వేసిన చీల (శ ర)

మేఁడితోఁక, వి. (√మేఁడి) దున్నువాఁడు పట్టుకొనుటకు మేఁడిచివర అడ్డముగాఁ జెక్కిన చిన్నకొయ్య (శ.ర.).

మేఁడిపాలు వి. (√మేఁడి) సేద్యగానికి వచ్చు ధాన్యభాగము (శ. ర.).

మేఁడిసోగ వి. మేఁడితోఁక (శ. ర.).

మేఁత, వి (√మేయు) పశుపక్ష్యాదుల యాహారము

(ఇది మనుష్యుల విషయమునఁ గూడ నుపయోగింపఁబడును)

సీ తనసంతతికి మేఁతఁ గొన్ని వచ్చురీతి దిక్కరి
కరీరంబుల గఱుల వాను ...
దశా 1. 289.

గీ. మఱియుఁ గలదివ్యసరసులు నెఱయఁ జెఱిచి,
తనదు కేళీ దీర్ఘికలందుఁ గనకనళిన, జాతులెల్ల
నాఁటించినాఁ డాతఁ డింద్ర, యటు చవక
మేఁత వడచునే హంసములకు.
ప్రభా 1. 120.

చం. కొంకొలమంచు మేఁతలకు గూఁడులు వెల్వడు
పక్షిరాజముల్ .. పారి. 2. 69.

సీ. మినుకుటూర్పులవాని మిసిమిమేఁతలవాని
మెఱుఁగుఁజామని చాయమేనివాని ...
పాండు. 1. 213.

సా: పంటియూఁతకు లంక మేఁతకు సరి.

మేఁతకాఁడు. విశే. (మేఁత + కాఁడు) తిండిపోతు, మేఁతరి.

సీ. కోలాహలాభీలహాలాహలజ్వాల మెడబంటి
మెసఁగిన మేఁతకాఁడు... వరాహ. 11. 14.

మేఁతరి = మేఁతరీఁడు. విశే. (మేఁత + అరి.)

1. తిండిపోతు, ఘస్మరుఁడు.

కం. ... అ, బ్బాలమేఁతరిచెలి ద్రిమ్మరు, పాల
మేతటిసైన వేలుపులు సొరరసుమీ ...
అచ్చ రా. బాల 113.

2. ముఖ్యుఁడు.

సీ. అంతట చామయ్య యనుదొమ్మరిలమేఁతరి
తనవీఁడును దాను గదలి ..
చెన్న. 2. 204.

మేఁతరీఁడు = మేఁతరి. విశే. (మేఁతరి + ఈఁడు స్వార్థమున) (ముఖ్యుఁడు.)

మ. కనిరొం దొమ్మరిమేఁతరీఁడు ... ఉద్యాన
మున్ .... చెన్న 2 214.

మేఁ(తా)తలాడు = మేపాడు. అ. క్రి. (మేఁతలు + ఆడు.) మేఁతమేయు.

సీ. మిన్నేటిదరులందు మేఁతలాడుచు నున్నయు
దుటురాయంచతేఁగోదమ యనఁగ ...
పారంగ. 1. 122.

కం. ఆకాశ నాకపథమున, నేకాకిత మేఁతలాడ
నీరముగములం, గీశామండల మగుసర, యూ
కాననమునకుఁ బోవ మన్నెడ నటకున్ ...
వేం, పంచ. 2. 7.

మేకము. సం వి, అ. పుం. – మే అని కూయునది, మేఁక, ఛాగము.

(కల్పద్రుమాది కోశములం దీపదము రా. ని. లో నున్న దని కలదు, కాని రా. ని. లో లేదు. వ్యుత్పత్తినిబట్టి వ్యాకరణముచే సాధువు గాన గ్రహింపఁబడినది).

మేకలకన్య. సం. వి. అ. స్త్రీ. నర్మదానది,

మేకలము. సం. వి. అ. పుం. ఒకానొక పర్వతము,

మేకు. వి. ఇనుము మున్నగువానితో చేసిన చీల (శ. ర)

ద్వి మొన చూపి నన లొత్తుమొగడల దనరి,
మినుకుఁదేఁటులతోడ మేకులు చేసి, యూని
వగలి నాకు నిగురుఁబక్కొమ్మ, గానరాకుండ
వల్గడ విఱ్ఱవీఁగి ...
ద్వి. పరమ. 4. 266 పా.

సీ. .. మేఁకన నెసఁగు శంకు ...
ఆం. భా. 2. 218.

మేకొను = మైకొను. స క్రి. అ. క్రి. (మే + కొను) అంగీకరించు, ఒప్పుకొను.

కం. ఉన్నారు మంచి యేర్పన, మిన్నలవలె రాజు
పంపు మేకొన కిఁక మీఁ, రెన్నఁటికి మీవిలా
సము, లిన్నియు నెన్నటికిఁ జెప్పరే చెలు
లాళా ... రామా. 2.83.

ద్వి. ధారుణిపై నవతారంబు సేయ, మీరును
దోడ్పాటు మేకొనవలయు ...
రం రా బాల. 18 పా, 30 పం.

ఉ. అక్కట కౌరవాన్వయ మహార్ణవ మింకెడు
నట్లు పుట్టె నిం, దొక్కరుఁ డైనఁ గేశవు
హితోక్తికి మేకొనఁ డయ్యె ...
భార. ఉద్యో. 4. 54.

ఉ. పె, తల్లి తినవేడ్క నవ్వారమహీరుహముం
దవనొమ్ము సేఁతకై, మెత్తన వేడెఁ జిత్తవిభు
మేకొని యచ్చతురుఁడుఁ దెచ్చెఁగన్ ...
హరి. ఉ. 4 204

స. క్రి. 1. పొందు.

కం. మృతుఁ డంట పుట్టుఁ బెరుఁగును, మృతుఁడంట
వేఱొకఁడు గుడువ మేకొనుఁ దృప్తిన్
నైష. 7. 75.

కం. ఇనుమంతగాని లేఁడీ, పసిగాలుఁడు గాఁడు
గూటిప్రాయమువాఁ డీ, శ్లైపల [illegible]
రాసులు, మెసఁగెడి విసుపఁడు ప్రీతిష్టి
మేకొనఁడు గదే పాండు. 4. 190.

ఉ. ఘూర్జటిల్ ప్రవాళములు పొల్పుఁ గనన్
ఘనబాహుశాఖలన్, మీఱి సుపర్ణ పర్ణదిచి

మేకొనఁ గ్రొన్నెలరేక కోరకా, కారముఁ బూన నీలగళకాంతులు తేఁటులనీటుఁ జెందమం, దారములీల కూలి ధననాథునకున్ గనుపించి యిట్లనున్ ... ఉ. రా. 2. 315.

2. చేయు, ఒనర్చు.

ఉ. మించి ముఖాబ్జ చుంబనము, మేకొని నవ్వ విభుండు నేర్పునన్ ... నైష. 7. 183.

అ. క్రి. 1. పూను, ప్రయత్నించు.

ఉ. మ్రుచ్చిర నేల యేఁ గలుగ ముద్దియ నాకు వృకోదరుండు వివ్వచ్చుఁడుఁ దోడు గాఁగ జనవంద్యుఁడు ధర్మసుతుండు పంప నీ, మెచ్చుగ శత్రుసంక్షయము మేకొని చేసెదఁ గాక . భార. ఉద్యో. 3. 120

ఉ . . మీ, మీనిపుణత్వముల్ దెలియ మేకొని యమ్ముని లోను చేసినన్ ...

వాల్మీ. 3. 69

చం. చలనము లేక యీనృపతి శయ్య నహర్నిశమున్ సుఖించు నా, మెలఁకువ హాని చేయుటకు మేకొని రాఁదగునయ్య ...

నా పంచ. 1. 315.

2. ఓర్చు, తాళు, సహించు.

చం. ఇది గడుముద్దరాలు పను లేమియుఁ చేయఁగ నేర దెంతయున్, మృదు వాకకీడుపాటునకు మేకొనఁ జాల దుదాత్తచిత్త ...

భార. విరా. 1. 103.

3. కలుగు, సంభవించు.

ఉ మిత్రులచెయ్దులన్ సుఖము మేకొనువంటయుఁ జెందు దుఃఖముల్, శత్రులచెయ్దు వంటయును సన్మతి దా ధనమూల మంటయున్ ....

భార. శాం. 2. 207.

దండకము. ... మేకొన్న పేరల్కతోఁ బుష్కలావర్తకాబ్దంబులం బంపఁగా ...

పారి. 3. 33.

4. తహతహపడు.

క. ఇనుఁ డెడఁగె ననుచు సమయాం, గన నీల పటంబు దాల్చి కలయాశల మే, కొని యెడు జారిణికై వడి, నవఁ జీకటి పుడమిఁ జెలఁగె నతిబహుళంబై ... బిల్హ 2. 22.

(ఇది కొన్ని యెడల పాదపూరణమునకై ప్రయోగింపఁబడును)

ఉ. మేలున సంతసిల్లునెడ మేకొని యాపద లొందు నాపదల్, తూలఁగఁ బూని సౌఖ్యములు దోఁచు ... భార. ఆర 5. 341.

ఉ. మేకొని నీదుభక్తి కుది మెచ్చితి దక్షిణలిచ్చి వట్లు కా. త్వా కనుఁగొంటి నీదగు కృతజ్ఞత యింతియ చాలు ...

ఇందు 1. 177.

మేకొలుపు. స. క్రి (√మేకొను) 1. మేకొనఁ జేయు, అంగీకరింపఁజేయు,

చం మెయివడి గౌరి నీశ్వరుఁడు మేకొలిపెన్ రతికిం గ్రమంబునన్ ...

కు. సం. 9. 345.

కం. అని ప్రియము గడల్కొనఁ బల్కిన నెంతయు హావభావలీలాగతులన్, దనచతురోక్తులచే నా,యనమది మేకొలుప లేక వ్యాకుల మతియై . . సారంగ 2. 85.

2. కలిగించు.

ఉ. ... కర, ల్లాడఁగనీక మంథనగ మాడిన నాఁటి పరిశ్రమక్రమా, మ్రేడితవేగవాసనలు మేకొలిపెన్ బళిరే తదస్త్రముల్ ...

రామా. 7. 108.

3. పొందించు.

సీ. పులితోలు విడిపించి జిలుగుదువ్వటపురింగులవల్లెవాటు మేకొలుప వచ్చు ...

రామా. 2. 110. (ధరింపఁ జేయవచ్చునని భావము.)

మేకోలు = మయికోలు. మెయికోలు, మైకోలు. వి. (√మేకొను) 1. సమ్మతి, అంగీకారము.

మ. అని యామాత్తికవార మిచ్చుటయు సాంద్రా
నంగముం బొంది మా,నిని మేకోలునఁ
గుండలావదనమున్ వీక్షింప వయ్యంబుజా,నన
కాని మ్మని పల్కఁ గృత్రిమ విమానం
బెక్కఁగాఁ జేసి య,ద్దనుజాధీశుఁడు తా
నదృశ్యుఁడయి చెంతం బోయె సంతుష్టుఁడై ...
కువల. 4. 91.

మ. .. పూ దోఁటలోఁ, దనమేకోలున వచ్చి
యున్న యుపనాథప్రౌఢు సాధ్వీకమా,నని
బూఢప్రడిమానురాగ మిగురొందం గూడి
క్రీడింపఁగన్. శుక. 2, 389

సీ ఇయ్యకో లొప్పికో లీకోలు మైకోలు మేకోలు
సమకోలు మేము దొడఁబడిక యొడఁబా
టనుట కనుపట్టుచునుండు సమ్మతి పేరు ...
ఆం భా. 1. 104.

2. కోరిక, అభీష్టార్థము.

గీ తగులు గానిచ్చు పీఠమర్దవిటచేట, కులకును
విదూషకులకు మేకోలు వదపి, తండ్రి గడి
యించినట్టి విత్తంబు వోవ, లొల్లగాఁ దయ్యె
నవ్విప్రవల్లభుండు. శుక. 4 111

3. పూనిక, ప్రయత్నము.

మేఖల సం. వి ఆ స్త్రీ. 1. నడికట్టు, మొలనూలు మొలత్రాడు. 2. ద్విజులు ధరించెడి మౌంజి, ఉపనయనమందు ధరించెడు తృణవిశేషముతోఁ జేసిననడికట్టుకట్టు 3 పర్వతనితంబము, కొండనడుము 4. కత్తి పట్టుకొనుటకై కట్టిన త్రాడు 5. గుఱ్ఱము కడుపుక్రిందనుండి జీను మొదలగునవి కట్టెడితోలుపట్టె, టంగువారు. 6 నర్మదానది. 8 వృశ్నిపర్ణి, ఉమ్మెత్త. (వృ.వి.)

మేఖలము సం. వి. అ. పుం. ఒకానొకకొండ.

మేగలి = మైగలి. విశే (మే+కలి) శూరుఁడు (వి. పూనిక అని శ. ర.)

కం. ఆటోప మడఁగి యచ్చటి, మేటిమగలు
బిచ్చపడిరి మేగలి కర్ణుం,డే టలవికిఁ గవిసె ధను
ర్జ్యాటంకృతి సెలఁగఁ బాండవాగ్రజుఁ
గెలుచన్. భాం. కర్ణ. 2 136.

(శ ర. కరాలప్రతిపా. మొయిగలి. ఆనంద ప్రతిపా. మేగ జ. పా అని అనంతప్రతి. మేగల భా. ల. వ్యా)

మేఘంకరము సం. విశే (అ. ఈ. అ) మేఘములఁ గలిగించునది.

మేఘకఫము సం. వి. అ. పుం. కరక, వడగల్లు.

మేఘచింతకము. సం. వి. అ. పుం. చాతకపక్షి.

మేఘజాలము. సం. వి అ న. 1 మేఘసముదాయము, మబ్బులగుంపు. 2 అభ్రకము

మేఘజీవనము. సం. వి అ. పుం. చాతకపక్షి

మేఘజ్యోతిస్సు. సం వి. . న. మెఱపు, విద్యుత్తు.

మేఘడంబరము. సం. వి. అ పుం. ఉఱుము, గర్జితము

మేఘదీపము. సం. వి. అ పుం. మెఱపు, విద్యుత్తు.

మేఘద్వారము. సం. వి. అ. న. మొగులుదారి, ఆకాశము.

మేఘనాదము సం వి. అ పుం. 1. మేఘధ్వని, ఉఱుము 2. పలాశవృక్షము. 3. తండులీయము, చిట్టికూర (వృ. వి).

మేఘనాదానులాసకము. సం. వి అ పుం. మయూరము, నెమలి

మేఘనాదానులాసి సం వి. న్ పుం మయూరము. నెమలి.

మేఘనాదుఁడు. సం వి. అ. పుం. 1. వరుణుఁడు. 2 రావణునికొడుకైన యింద్రజిత్తు.

మేఘనామ సం. వి. న్. పుం. ముస్తకము, ముస్తె (వృ. వి.).

మేఘనిర్ఘోషము సం. వి. అ పుం ఉఱుము

మేఘపథము సం. వి అ. పుం. మేఘమార్గము. ఆకాశము.

మేఘపుష్పము సం. వి. అ. న. జలము, నీరు

మేఘభూతి సం. వి. ఈ. స్త్రీ. పిడుగు, అశని.

మేఘమార్గము. సం. వి. అ. పుం. ఆకాశము,

మేఘము. సం. వి. అ. పుం. 1. మబ్బు 2. (సంగీ.) రాగభేదము 3 ముస్తె (వృ. వి.) 4 అభ్రకము,

మేఘయోని. సం. వి. ఇ. పుం. పొగ, ధూమము

మేఘరంజి సం. వి. న్. న. ఒకానొక రాగము

గీ. అనిలసుతుఁడు త్రిలోకమోహనము గాఁగ,
మేఘరంజి యొనర్చి యమేయతాన, లహరిఁ
జెంగటిగండోపలంబు గరఁచె ..

సమీర. 6. 213

గీ. ... శంక, రాభరణమును శోకవిరాళి మేఘ,
రంజి గుజ్జరి పంతువరాళి నాట

ప్రబంధ. 97, హంస. 5 124

మేఘవన్నె. మి. వి. ఒకవిధమగు వస్త్రము, మబ్బురంగుబట్ట.

గీ. .. మేఘవన్నెలు పచ్చపట్టు, గరుడపచ్చలు
నేత్రముల్ తురగవళ్ళు, హంసవళ్ళును
బదాశ్రలు పాతిణవళ్లు, మొదలుగా వల్వలు
ధరించి ముదిత లపుడు ...

ప్రబంధ. 272.

మేఘవర్ణ సం. వి. అ. స్త్రీ.. నీలిమందుచెట్టు

మేఘవర్ణము. సం. వి. అ. పుం. న. వస్త్రవిశేషము

వ. తోఁపులు మేఘవర్ణంబులు పచ్చపట్టులు చీనీలు సాలువులు కళ్యాయులు నడికట్లు చాదరులు హాసావళులు తగటిపాగలు ...

ప్రబంధ. 605.

మేఘవహ్ని. సం. వి. ఇ. పుం. మెఱుపు. విద్యుత్తు.

మేఘవాహనుఁడు. సం. వి. అ. పుం. ఇంద్రుడు, మబ్బురౌతు.

మేఘవిస్ఫూర్జితము. సం. వి. అ. న. 1 మేఘధ్వని, ఉఱుము. 2 (ఛంద.) వృత్తభేదము.

మేఘవేశ్మము సం. వి. న్. న. ఆకాశము, మొగులుపట్టు.

మేఘసారము. సం. వి. అ. పుం. ఒక దినుసు కర్పూరము, చీనకర్పూరము (వాచ.).

మేఘసుహృదము. సం. వి. ద్. పుం. మయూరము, నెమలి.

మేఘాఖ్యము సం. వి. అ. న. అభ్రకము.

మేఘాగమము. సం. వి. అ. పుం. మబ్బులరాక, వర్షర్తువు, వర్షాకాలము.

మేఘానంద సం. వి. అ. స్త్రీ. ఒకజాతికొంగ, ఒక విశేషము

మేఘానంది సం. వి. న్. పుం. మయూరము, నెమలి.

మేఘాస్థి. సం. వి. ఇ. న. కరక, వడగల్లు.

మేచకము, సం. విశే. (అ. చికా. అ.) నల్లనిది. నలుపురంగు గలది.

వి. అ. పుం. 1. నలుపు. 2. నెమలికన్ను. 3. మేఘము. 4. పొగ. 5. చనుమొన.

న. 1. చీకటి 2. స్రోతోంజనము.

మేట. వి. ప్రవాహముచే కొట్టుకొనివచ్చి కమ్ముకొనిన యిసుక (శ. ర.).

మేటరి విశే (మేటి + అరి³. స్వార్థమున) మేటి, శ్రేష్ఠుఁడు

శా. జ్యోతిశ్శాస్త్రములకెల్ల మేటరివి ...

భాగ. 10 పూ. 285.

మేటి విశే (క. మేటి) 1. గొప్పవాడు.

(క) పరాక్రమమున.

కం. గురుపుత్త్రుఁడు తేజోనిధి, సురాసురుల కైనఁ
జేరిచూడ నరిది సంగరమున నీతని నీశ్వర,
వరజనితుఁడు మేటి శాగవవ్యూహమునన్.

భార. విరా. 5. 8.

(చ) ధనమున.

సీ. అచటిమేటికిరాటు లలకాధిపతిసైన మును

సంచి మొనలిచ్చి మనుప దఱు,లు ..
మనుచ. 1 50.

(ట) పరిమాణమున.

గీ. మేటివక్రంబు సందిటఁ బ్రాటఁ బట్టి ...
కాశీ. 4 69.

కం. పోటరియై రణములోన భుజబల మెల్లం,
దేటపడఁ జూపి కుండిన, మేటియశం బెల
కలుగు మీరాజునకున్ . విక్ర. 4. 69.

గీ. పెటిలె బ్రహ్మాండభాండంబు చిటిలె దిక్కు,
లుఱిలె పాతాళభువనంబు లుదిలె నభము,
మేటి ధాటీజనిత కాలకూటవిషము. చిమ్ము
వెలువడి యంతంతఁ బెచ్చుపెరుఁగ
భీమ. 4 61.

(త) విద్యలయందు.

కం. చాటు ప్రబంధరచనా, పాటవకలితుఁడవు
శబ్దపరిచితియందున్, మేటివి దీనిం దెనుఁ
గునఁ, బాటించి రచింప నీవ ప్రౌఢుఁడ వర
యన్, రాఘవ. 1. 12.

(వ) కులాచారములయందు.

శా. ... దుఃశీలాగారము వారయోషితము నిస్సీ
మేటి వాటించునే ..
పాండు. 3. 42.

2. అధిపుఁడు, ప్రభువు.

గీ. అంబురాశి వదంబుల కచలములకు, నాహి
మాద్రి పతులకుఁ గళ్యాపసుతుండు, మేటియై
యొప్పత్రియ సురకోటి కెల్లఁ, బ్రభుఁడ వీ
వొక్కరుఁడ కావె పద్మనాభ
హరి. పూ. 7. 206

3. శ్రేష్ఠుఁడు

మ. ...ఖం కేల చిం,తిల నీపుత్త్రిలయందు మేటి
యనఁగా దీపించు విద్యాగరిష్ఠులలో శ్రేష్ఠుఁడు
బ్రహ్మనిష్ఠుఁడు గనిష్ఠుం డిందుబింబాననా ·
ఉ. రా. 2. 184.

సీ. ... కన్నాకు మేల్పంతి నికరము మేటి మేలు,
. తనరు శ్రేష్ఠము .. ఆం. భా. 3. 15.

వి. (క. మేద) (కసపు, వామి, (గడ్డి) కుప్ప,
(శ. ర).

జ. మేటరి, మేటితనము, మేటిల్లు.

మేటితనము వి. (మేటి + తనము) గొప్పతనము
కం. తనువు గలయాత్మ లెల్లన్, దనవశముగఁ
దనరుదండధరుఁ డట్లు వివే,తనుఁ డయ్యో.
మద్భుజాభూ,తన కింతియు చాలు మేటితనమని.
యొలమిన్ హరి. ఉ 10. 141

మేటిల్లు అ. క్రి. (√ మేటి) అతిశయించు
కం. ఏమి మడివాల యే మీ,భూమీశ్వరు నర్థి గానఁ
బోయెదము సభా,భూమికిఁ జని యొడు వారికి -
శ్రీ మేటిల్లంగ మంచిచీరలు వలయున్. హరి
పూ. 9, 18.

మేటుల సం. వి. ఆ. స్త్రీ ఆమలకి, ఉసిరికచెట్టు
(వృ. వి)

మేథి సం వి అ. పుం 1. స్తంభము, 2 కళ్లము
మధ్యమున నెడ్లను గట్టెడిరాడు. (స్తంభము)

మేఠుఁడు సం వి అ. పుం. మావటివాఁడు, ఏనుఁగును
నడుపువాఁడు.

మేడ వి, 1 సౌధము

సీ. మేడల ముత్యాల మేలుకట్టులు గట్టి రత్న
దీపిక లగారుముల మంచి .. విక్ర. 4 136·

సీ. మేడన సజ్జన మేలుమచ్చునఁగను నుప్పరి గవ
సౌధ మొప్పుచుండు ... ఆం. భా. 2. 17

సీ. మలయజం బేపీటఁ దొలుఁదెక్క డులిచి మేడల
కిడ్డమిగులు భూములకు డిగ్గ ... ఆము, 2. 3.

2 దేవళము, దేవగృహము.

సీ. అదె కుక్కుటేశ్వరం బయ్యుపాంతముమేడ
హుంకారిణీ దేవి యోలగంబు .... భీమ 3.58.

మేడి వి. అత్తి, ఉదుంబరము (వృ. వి.)

గీ మేడిపండ్లును మొదలుగాఁ గూడిమాడి, చెంచె
తలు దెత్తురిత్తు విచ్చేయవయ్య....కాశ. 3.69.

దండకము ... నీమెయి వన్నెల్వగ్రుడ్డుంగముల్

మేడిపండ్లున్ వలెం బ్రోవులై యుండు...నీలా 2 41.

సీ. . అత్తిమేడి యనంగ నవు నుదుంబ, రంబు. . ఆం భా. 2. 42

మేడికాయబోనము = సారహీనము.

కం. రాగంబు నొడిచి ముక్తి, శ్రీ గౌరవముల కపేక్ష చేయుమునులకున్, నాగేంద్రయాన యైహిక, భోగం బిది మేడికాయబోనము సుమీ. విప్ర. 2. 80.

మేడించు=**మేదించు** స క్రి. (సం. మృడ్) మర్దించు.

సీ పూఁదేనెఁ జిలికి కెంబుప్పొడి మేడించి చుక్క బొట్టుగ దిద్ద నొక్క చెలికి .. చమ 1 77.

మేడు వి. 1. అజ్ఞానము.

(చూ. మేడుపడు.)

2. వంచన. మోసము.

(చూ మేడ్పెట్టు).

జ మేడుపడు, మేడ్పఱచు, మేడ్పెట్టు.

మేడుప(డ్ప)డు అ. క్రి. (√ మేడు) అజ్ఞతనొందు.

కం. ఈగికిఁ గలుచు హారిద్రా, రాగం బది నిల్వదె యది రతి మేడ్పడి సం, భోగగతిఁ గలుచు విటు నివి, రాగం బది నిల్చు భావంస జనసంబై. కు. సం 8 163.

గీ చదరుఁ డై మేడ్పడి యడుగువాఁడు... దశకు. 6 133.

ఉ. మేడ్పడి రాజ్యగర్వమున మీఁదు తలంపవు గాక . . ఉ హరి 5. 198

ద్వి ప్రామిడి యై మేడుపడియెడుదానఁ, గామి నీ వెఱుఁగవే కడయింటిపొడువ ... బస పు 4. 503 సం.

(ప్రామిడిమై మైదుబడియెడు దానఁ, గామి ... ప్రాఁతప్రతి పా)

మేడెము^{1} వి (క. మేదె) 1. గుంపు, సంఘము

సి. రథికవాహిస్తిపకతౌరంగికుల్ వలగొని మేడెమై కనఁజూపుమేర నడవ ...

ఉ. రా. 3. 196. (మేడమై శ. ర. పా).

2 యుద్ధము,

కం ఓరోరి వంకముకుక్కన, నూరుపు దెల్ల డిఁక నేల యోడితి నన్నన్, వాకః మేడెముఁ బొడుతురె .. బస. పు 6. 25 (ప్రా).

(మేడము పొడతురె శ. ర. పా.)

ద్వి ఓడితి నన్నను మేడెము వొడువఁ, బాడితే బస. పు. 6 58 పం.

మేడెము^{2} వి. చెక్కడపు జుమికీయంచు పనితనము (శ. ర, ప్రా.).

మేడెము^{3} వి. గుదస్థానము

సీ. వాఁడికొఱ్ఱుల నాఁటవైచి మేడెముతోన . . వి పు. 8. 471.

మేడ్పఱచు–**మేడ్పెట్టు** స క్రి. (√ మేడుపడు) వంచించు.

సీ. ... దవాశ్యంతరమున. కరిగి మేడ్పఱచి కామాతురుఁ జేసి యిమ్మునినాథు నిట దెచ్చె ముదముతోడ ... దశకు. 5 35.

మేడ్పెట్టు–**మేడ్పఱచు** స. క్రి. (మేడు+పెట్టు) వంచించు.

సీ. మును వసుపాలితుధవము వెద్దువఁ గొన్న తరుణి మేడ్పెట్టెడు మెఱపు గొఱలి ..దశకు. 5.88..

మేఢ్రము నం. వి. అ. పుం. పొట్టేలు, గొఱ్ఱెపోతు.

వ శిశ్నము, పురుషుని గుహ్యావయవము

మేణత వి. ముట్టడి.

మ . కృష్ణరాయమహారాయలు వుదయగిరి దుగన్ంమీద విడిశి ప్రతాపరుద్రగజపతిని కొండ వీడు పర్యంతం విరుగంబొడిచి వుదయగిరిదుర్గానకు మేణత చేయించి దుర్గం పుచ్చుకొని ... నె, శా. 3. 1886.

మేతాలుపు(ల్పు) వి (మే+తాలుపు) శరీరధారి

సీ పార యూని మేతాలుపులఁ జిఱ్ఱుమని వెఱ కొలుపుచు రెండునాల్కలు దనర్ప ... అచ్చ. రా బాల. 106.

కం తల లేక నిరుపు లగుచేతులు గ్రాలఁగ నడవి లోన దొరకినమేతాల్పుల. నెల్లఁ బట్టి

మ్రింగెడు, పాలమేపరి నొకనిఁ జూచి పొది
లిన కినుకన్. అచ్చ. రా. అర. 117

మేథి. సం. వి. ఇ. పుం. కళ్లమునందు పశువులను కట్టుటకు పాఁతినరాడు.

మేథిక. సం. వి. ఆ. స్త్రీ. తృణవిశేషము. మెంతి (వృ. వి.)

మేథిని. సం. వి. ఈ. స్త్రీ. = మేథిక, తృణవిశేషము (వృ. వి.).

మేద. సం. వి. ఆ. స్త్రీ. ఒకానొక ఓషధి.

మేదకము. సం. వి. అ. పుం. 1 పిండితో చేసినకల్లు. మద్యపిష్టము.

మేదకుఁడు వి. వెట్టికాగులవాఁడు.

గీ. ... మతి లేనిమేదకుండు, మౌనివర్యులఁ జది
వించుమట్టినీడఁ, బంచముఖుపీఁట మే నోస
రించెనేని .. పాండు. 1. 101

ద్వి. ఒకవిచారము మాకు నొదవె నీరాజు, సుక
వాసి పనిపంద చూపుగుట్టంబు, మామిడిక్రింది
సోమరి మేదకుండు ...
ద్వి. హరిశ్చ. ఉ. 1497 పం

సీ. మితభాషి యగువాని మేదకుండని పల్కు
జడుఁడంచు వచియించు శాంతిపరుని
రామలిం. 32.

మేదజము. సం. వి. అ. న. ఒకజాతి గుగ్గిలము.

మేదము. సం. వి. అ. పుం. 1 ఒకానొక సంకరజాతి 2. అలంబుష యనెడి యోషధి (వృ. వి.)

మేదర. వి. వెదురుతడకలు, చాపలు మున్నగునవి అల్లుకొని జీవించు ఒకజాతి (శ. ర.)
జ. మేదరి, మేదరిసాని.

మేదరి. వి. (మేదర + ఇ³) మేదరవాఁడు, వెదురు బద్దలతో చాపలు లోనగునవి యల్లెడి యొకజాతి వాఁడు.

ద్వి. పీఁగుచుఁ జేటలవేమయ్యభువిని, దాఁ గాక
మఱియు మేదరులు గొందఱకు, జీవితంబులు
చేసి చేటలు చాలఁ, గావించి ...
పండితా. పురా. 162 పు.

ద్వి. తనతోడిజోడుమేదరులు సోదరులు ...
ద్వి. పరమ. 2. 1‹7 పు.

మేదరిసాని. వి. (మేదర + సాని) మేదరవాని భార్య.

సీ. కొడుకుఁగుఱ్ఱఁడు చన్నుఁ గుడువ కట్లుంట
విచారించి మేదరిసాని యపుడు ...
పం. మ. 1. 1‘9.

మేదస్తేజస్సు. సం. వి. స. న్. అస్థి, ఎముక.

మేదస్సు. సం. వి. స్. న. వప (సప్తధాతువులలో నొకటి.)

మేదావి వి. 1. బ్రహ్మచారులు మేధావీభూయాసమ్ అను మంత్రమును చెప్పుచు అగ్నికార్యాంతమందు ధరించుబొట్టు.

గీ. దబ్బవ్రేలియుంగరము మేదావిబొట్టు, మడుఁగు
పేటిక పిరచుట్టు బెడఁగుఁ గాఁగ, వడుగు
చందంబు హర. ఉ. 10. 338.

సీ. మూర్తిత్రయీమధ్య మునివర్ణ మిదియ నాఁ
ద్వైపుండ్రమధ్య మేదావి యొనర ...
రా. వి. 2. 36

2. అగ్నికార్యభస్మము.

వ. .. బొట్టునకు మేదావి మేషినలవాటునఁ గందిన యంగుళీద్వితయంబు దేఁటి గుట్టినం బృథగ్వర్ణమూర్తు లగుసంపత్త్రికలు గల జలరుహంబనఁ బ్రశస్తం బగు హస్తం బెత్తి స్వస్త్యస్తుతే యని యాశీర్వదించుట.
పాండు. 4. 150

మేదించు = మేడించు. స. క్రి. (సం. మృద్.)
1 మర్దించు.

సీ. మంచిపన్నీట మేదించినసారంగనాభి పంకం
బున నాభిదీర్చి ... వరాహ. 3. 109

సీ. గోడలు పూయింగఁ గుమ్మగంధంబున మేదిం
చినట్టి జవ్వాదియడుసు ... యయా. 1. 119.

సీ. గొజ్జంగిపూఁదేనె కులికి మేదించిన కమ్మ
కస్తూరి మేనఁ గలయ నలదు ..
కాశీ 3 118

2. నేర్చు, అభ్యసింపఁజేయు, మప్పు

సీ కోడె లన్నింటిని గూడంగఁ దోలించి
మేదింప దుక్కికి మెదుకలైన, ముచ్చ
గిత్తలఁ బట్టి ముకుదాళ్లు గుట్టించి ..
నా పంచ. 5 13

మేదిని సం. వి ఈ స్త్రీ 1. భూమి. 2 ఒకానొక సంస్కృత నిఘంటువు. 3 మేద (వ్యు.వి.)

మేదినీద్రవము. సం. వి అ పుం దుమ్ము, ధూళి. (త్రి ని)

మేదినీపతి సం వి ఇ పుం భూపతి, నేలఱేఁడు.

మేదిరము. వి. (సం. మేదస్) మెదడు

సీ హరునిచే మడిసిన యంధకాసురు నాఁడు
మెసఁగనే కడుపార మేదిరములు ..
మైరా. 3. 145

మేదు. స క్రి. 1. పూయు

సీ లోకపాలోన్నత ప్రాకారములయందు మృగ
మదపంకంబు మేదిరొక్క . భోజరా. 2 101.

2 మెదుపు.

వ ... బొట్టునకు మేదావి మేదునలవాటువం
గందినయంగుళీద్వితయంబు దేఁటి గుట్టినం
బృథగ్వర్ణమూర్తు లగుసంవర్తికలు గలజల
ఱుహంబను .. పాండు 4 152.

మేదుఁడు. సం. వి అ. పుం. ఒకానొక రాక్షసుఁడు

మేదురము సం విశే (అ. ఆ. అ.) సాంద్రము. దట్టమైనది.

మేదురితము. సం విశే (అ. ఆ. అ.) దట్టమైనదిగాఁ జేయఁబడినది, సాంద్రీకృతము.

మేదోజము. సం. వి అ. న. అస్థి, ఎముక.

మేదోర్బుదము. సం వి. అ. న. మేదోధాతువు.

మేధ సం. వి ఆ. స్త్రీ (సు, దుర్, వ్యతిరేకార్థకమగు నఞ్ అ, పూర్వపదముగా నుండిన బహువ్రీహిసమాసమున మేధస్ అని మారును
ఉ సుమేధస్, దుర్మేధస్, అమేధస్ .

1 ధారణశక్తిగలబుద్ధి. 2 తెలివి, బుద్ధి.

మేధము. సం వి అ. పుం. 1 యజ్ఞము.
2. హవిస్సు (కల్ప)

మేధాజిత్తు. సం. వి. త్. పుం. కాత్యాయనుఁడు (త్రి. ఐ.).

మేధాతిథి. సం వి ఇ. పుం మనుస్మృతిపై వ్యాఖ్యానము రచించిన యొక పండితుఁడు

మేధారుద్రుఁడు. సం వి అ. పుం. కాళిదాసుడు (త్రి. వి)

మేధావంతుఁడు. సం విశే (త్. వతీ, త్) తెలివిగలవాఁడు, బుద్ధిమంతుఁడు.

మేధావి సం విశే (న్. నీ న్.) 1. చాలబుద్ధిమంతుఁడు, మంచిజ్ఞాపకశక్తి (ధారణ) గలవాఁడు. 2. తెలివి గలవాఁడు, బుద్ధిమంతుఁడు
వి న్. పుం 1 శుకము, రామచిలుక. 2. మద్యము, సారాయి.

మేధావిని. సం. వి. ఈ. స్త్రీ. బ్రహ్మభార్య, సరస్వతి.

మేధి. సం వి. ఇ స్త్రీ = మేథి.

మేధ్య. సం. వి ఆ. స్త్రీ మండూకాద్యది

శ్లో మండూకీ బ్రహ్మజా శంఖపుష్పీ జ్యోతి
ష్మతీ మునిః, విష్ణుక్రాంతా వచా శ్వేతా
మేధ్యాయాం సప్త సమ్మతాః (రా. ని.)

మేధ్యము. సం విశే. (అ. ఆ. అ) 1. యజ్ఞమునకుఁ దగినది. 2 పవిత్రమైనది.

వి అ. పుం. 1. ఛాగము, మేఁక. 2. ఖదిరవృక్షము, సండ్రచెట్టు. 3. యవధాన్యము.

మేన. విశే. (√మేను) స్త్రీకి తోడఁబుట్టినవాని యొక్కయు పురుషునకు తోడబుట్టిన దాని యొక్కయు స్త్రీ పురుషులకు తండ్రి తోడఁ

బుట్టిన దాని యొక్కయు తల్లితోఁబుట్టిన వాని యొక్కయు దేహసంబంధము కలవాఁడు: కలది.

(దీనికి వ్యస్తప్రయోగము లేదు.)

ఉదా: మేనల్లుఁడు, మేనత్త, మేనమామ

మేన. సం. వి. అ. స్త్రీ. హిమవంతునిభార్యయగు మేనక.

మేనక. సం. వి ఆ. స్త్రీ. 1. ఒకానొక యప్సర స్త్రీ. 2. హిమవంతుని భార్య.

మేనకాత్మజ సం వి. ఆ. స్త్రీ పార్వతి.

మేనకోడలు వి. ఔ. (మేన + కోడలు) పురుషునకు తోఁడఁబుట్టినదాని కూఁతురు: స్త్రీకి తోడబుట్టిన వాని కూతుఁరు

(వ్యావ) ఆమె తనమేనకోడలినే కొడుకునకు చేసికొనవలె నని గట్టిపట్టు పట్టినది.

మేన(య)త్త. వి. (మేన + అత్త) తండ్రితోడఁబుట్టినది

సీ. ... పద్మనాభుఁ, గావఁగఁ జనుదెంచి కడుఁ
బ్రీతి ని ట్లను నవఘ యే మీకు మేనత్త
మగఁడ... హరి. 1 136

ఛ. అతివికృతస్వరూపధరుఁ డైన కుమారకుఁ
బ్రీతితోఁడ సాత్వతిఁ దమమేనయత్తను
ముదంబునఁ జూడఁగఁ గోరి యద్భుత,
ప్రతిభులు రామకేశవులు పన్నుగ నేఁగిరి...
భార. సభా. 2 55.

మేనబావ. వి. (మేన + బావ) తనకంటె పెద్దవాఁ డగుమేనమామకొడుకు, మాతులేయుఁడు, తనకంటె పెద్దవాఁ డగు మేనత్త కొడుకు.

కం నిను నెఱుఁగ కుండి యాదవుఁ, డని సఖుఁ
డని మేనబావ యని యే సహాభో, జనములు
సల్లాపంబులు, నొనరించుచు మేలమాడు
చుండుదు నెప్పుఁడున్.. భార. భీష్మ. 1. 217.

ద్వి. కురునాయకుని కొఱకొఱమాటలకును, హరి
మేనబావను నాత్మఁ గై కొనక ..
అ. మ. క. 5. 255 పు. 2 పం.

సీ. మేనబా వని మేర మాని యుండక బుద్ధి
బలదేవునెడ భక్తి మెలఁగవమ్మ ...
ముకుంద. 3 309.

మేనమఱఁదలు. వి ఔ. (మేన + మఱఁదలు) తనకంటె చిన్న దగుమేనమామ కూఁతురు, మేనత్తకూఁతురు.

సీ భరతకులాగ్రణి పాండవసింహంబు సర్వ
ధర్మజ్ఞుఁ డాసవ్యసాచి, తనమేనమఱఁదలి
భవశాక్షిఁ దోడ్కొని చనియె నాతని కది
చనదె చెప్పఁడ ..
భార అది. 8. 209.

శా. ఇదె వీరభవద్భుజ వీర్యశుల్కయే, మిన్నక
కాదు నీదయినమేనమఱందలు నీక చేరె నీ,
యన్నుఁ బరిగ్రహింపుము ..
హరి. పూ. 6. 168.

మ. ... సందర్శనశోణపా, ద్యనుజన్ మేన
మఱందలిన్ విమలలోలాపాంగన్ ... వన
జాక్షుఁడు పెడ్లియాడె సహితవ్రాతంబు
భీతంబుగన్ ... భాగ 10 ఉ 145.

మేనమఱఁది వి. (మేన + మఱఁది) తన కంటెఁ చిన్నవాఁడగు మేనమామకొడుకు, మేనత్తకొడుకు

చం భువనము లొక్కపెట్టు మృతిఁ బొందిన
జీవము లావహిఁ నేర్తు వలచినట్టులైన
గుణరూఢుఁడు మేనమఱంది పౌత్రుఁ జా,
వవిడుతె ... భార అశ్వ 3. 177.

మేనమామ. వి. (మేన + మామ) తల్లితోడఁ బుట్టినవాఁడు, మాతులుఁడు

కం. మదుమథనుఁ డాతణంబున, మధుర గుఱిచి
కదలి మేనమామఁ దగఁ దడీ, యఘరిత్రికి
వీడుకొలిపి యధికప్రమదంబుతోడ వన్నయుఁ
డామన్... హరి. ఉ. 1. 169.

గీ. మిసిమిపఁసీమ వలరాజు మేనమామ ...
మనుచ 1. 18.

కం. కంచికిఁ జని బహువిభవస, ముంచిత మగు మేనమామమందిరము ప్రవేశించి తనవనితఁ గనుఁగొని, సంచలత వహించి గుండె జల్లన నున్నన్ ... విక్ర 7 126.

మేనఱికము వి (మేన + ఱికము) 1. మేనమామకూఁతురు మేనత్తకొడుకున కిచ్చి చేయు పెండ్లిసంబంధము

(తోడఁబుట్టిన దానియొక్కయు తండ్రితోడ బుట్టిన దానియొక్కయు, దేహసంబంధ భావము. శ ర)

(వ్యావ.) వారిపిల్లవానికి మేనఱికమే కాని పై సంబంధము చేయరు.

2. పరిహాసము.

ఉ . గిరిశ గళమూలహాలాహల కాలకాంతితో, మేనఱికంబు లాడుతనమేటి త్రిశూలముఁ బూని యుద్ధతిన్
మనుచ 4 96.

మేన(య)ల్లుఁడు. వి (మేన + అల్లుఁడు బ. మేనల్లురు, మేనయల్లురు) పురుషునకుఁ దోఁడఁబుట్టిన దానికొడుకు, భాగినేయుఁడు, స్త్రీకి తోడఁబుట్టిన వానికొడుకు.

మ. హరిమేనల్లుఁడు గొంతికూర్చుమనుమం డస్మత్తనూజుండు ...
భార. ద్రో. 2. 236.

సీ. అమ్మహాసురుని మేనల్లుఁడు లవణుండు మధుదైత్యతనయుఁ డున్మాదబలుఁడు ...
హరి. పూ. 5 59.

కం. నిముఁ బట్టి పాండుపుత్రులఁ, మేనల్లురఁ దొఱంగె ధరణీశ్వర . .
భార. కల్యా. 1. 79.

శా. నా మేనల్లురు బాహుసత్త్వవికసన్మాహాత్మ్యవిఖ్యాతు లా, రాముం గృష్ణునిఁ జూచువేడుక మనోరంగంబునం దాడెడున్ ...
హరి పూ. 8 75.

మేవాదము సం. వి. అ. పుం 1. మయూరము, నెమలి. 2. పిల్లి 3 మేఁక

మేని వి కాంతి (శ. ర.)

మేను = మే. వి దే 1. శరీరము.

(కొన్ని యెడల దీనికి హల్లు పరమగునపు డుత్వలోపము

సీ అతఁడు పంద్రెండు వాలమ్ము లాబీభత్సు మెయిఁ గ్రుచ్చి కృష్ణుని మేనియందుఁ. బది వాలు తూపులు వఱపిన మదిలోన నగ్గించి ...
భార. కల్యా 1. 212.

సీ. మెలఁత మేనిమెఱుఁగు మెఱయు కారుమెఱుంగు చిగురు కెంపులక్రోవి చిన్నిమోవి.
విక్ర 1. 119.

ఉ .. న, న్మెఱఁగ జానిసీని నొకనిం బురిఁ గాననియట్లు గాఁగ మేన్, గాఱియ వెట్టియైన నొడికంబుగ వండుదు నెల్ల గూరలున్ . భార విరా. 1. 77.
ఆం భా. 2. 134.

2. జన్మము, పుట్టువు.

సీ. ఏమిటఁ జూచిన నీయింతి తొలుమేన సుకృతంబు సేయుట ప్రకటమయ్యె ...
విక్ర 4. 198.

కం. విను ప్రద్యుమ్నునిఁ దక్కన్, మనము నే నొరు వరించ మాట విడువు మా, ఘనుఁ దొల్లకున్నఁ జెందుదు, మనసిజ శిఖిఁ దనువు వ్రేల్చి మఱునటి మేనన్ ...
ప్రభా. 3. 102.

గీ. కోరి తొలుమేనఁ దన కైన కొదవలెల్లఁ మాన్పుకొన వచ్చి ... పారి. 1. 17.

3. పార్శ్వము, ప్రక్క.

(ఇరుమేను = రెండుప్రక్కలు.)

గీ. తఱిమి సాత్యకి కృతవర్మ దాఁక నతఁడు,

నేచి మార్కొన నిరుమేను పూచి యొప్పు,
మిగులు మోదుగుమ్రాఁకులపగిది గాఁగ
నడరె, మార్కొన్న రెండు వాలంపగముల.
భార భీష్మ. 1. 251.

కం పెంజో తద్దాసరి యప్పుం ఒదవాతులను
గపోణిపోటుల నిరుమే,నం బొడుముచుఁ
బెనగుచు బో,నం బట్టి వటఁబుఁ జెర్చి వాఁ
డిట్లని యెన్. ఆము 6. 24

మేనుపూను = జన్మమెత్తు, అవతరించు

మేనుమఱచు = ఒడ లెఱుంగకుండు. పరవశమగు.

సీ మరువంపువలపుఁ బల్మఱు క్రోలి క్రోలి కన్
మ్రాల్చి యూఱక మేనుమఱచుఁ గొన్ని . .
పాండు 1. 181.

మేనువైచు = పండుకొను, శయనించు.

వ ఆయ్యింతి ... ఏకాంత భవనంబున విరహ
శయ్యపై మేనువైచి చింతాక్రాంతయై
యుండె శివరా. 2 22

గీ. జన్నెఁపుఁ గూటిదొరల, మాటకయి మేను
పూనిన మేటివేల్పు .. నీలా 3. 51.

జ; మేన, మేనకోడలు, మేనత్త, మేనబావ, మేనమఱఁదలు, మేనమఱఁది, మేనమామ, మేనటికము, మేనల్లుఁడు.

మేపరి విశే (మేపు + అరి³) తినువాఁడు.
(చూ పాలమేపరి.)

మేపాడు. అ క్రి (మేపు + ఆడు) ఆహారము గొను.

కం. పోఁడిముని మేపాడి కపింజల మత్తటి మఱలి
వచ్చి శశము నివాస, స్థలిఁ గనుఁగొని ...
వేం. పంచ. 3. 108

(మేఁతాడు, శ ర సా)

మేపు. స. క్రి (√మేయు) పశుపక్ష్యాదులను ఆహారము తినునట్లు చేయు.

(ఇది మనుష్యాహారవిషయమున నిందాద్యోతకముగా నుపయోగింపఁబడును.)

సీ. ... వత్సముల్ మేఁచు వత్సన్నృపుడు ...
దశా. 6. 155.

కం. ... తృప తృప, చాలుం గారాకు మేసి
చంపకు ప్రజలన్ . ఆము. 2. 32.

(వ్యవ.) చిన్నతనమునుండియు వీరి కుటుంబము నంతయు శెగమేపఁగాఁ తుదకు విశ్వాసఘాతుకులైనారు వానిని అత్తవారు చాలాకాలము మేపినారు

వి 1 (పశుపక్ష్యాదుల) ఆహారము, తిండి.

కం. రేపకడ నీరు ద్రావక, మేపు గొనక మున్న
గోవు మిక్కిలి భక్తిన్ .
భార. అను. 2. 18.

కం గోపకుమారకశేఖరు, నేపున సొంపంబు గఱచు
టీక్షించి వగన్, మేపులకు దొలఁగి గోవులు,
వాపోవుచు నుండె వృషభ వత్సంబులతోన్.
భాగ. 10 పూ 647.

చం కనుకని తెల్లవారునను క్రతి గోరెడు పల్ల
వాళిమే, ల్గనుఁగొని వెడెము, గలుపు లాహిరి
మేపుల నిద్రబుచ్చి చెం,దన చిఱునవ్వుతో
నపుడె నిద్దురలా యని వింతపైఁడి పట్టిన
వెలముద్దుగుమ్మలు పడన్ శయనించిరి చప్ప
రంబులన్ కువల 2 112.

2. దోసె పిండి మొదలైనవానికి నూఁటి కూడఁ జేర్చెడు మినపపప్పు లోనగునది (శ. ర)

మేపుట్టువు వి. (మే + పుట్టువు) 1. కుమారుఁడు, ఆత్మజుడు

ఆ అనిచి సోఁకు జూని యనుఁగు మేపుట్టువుఁ,
బొదివికొనిన వాఁడు నుదరి తేచి, వ్రేల్మి
పోవఁబెట్టి వ్రేల్మిడిఁ దె రెక్క కడిఁది మగ
తనంబుఁ గడలుకొనఁగ ...
అచ్చ. రా. యు. 340.

2. కూతురు, తనూజ (శ. ర).

మేపుఁడు. విశే. (√మేయు) మేయునది.

కం. గాలికవణంబు మేపుడు. చాలుపులంబోలి

తరకసంబున నొఅపూ, స్మౌళి యపరంజిపింజల, వాలారుందూపు లుఱక వామిగ చేసెన్. అచ్చ. రా. యు. 293.

మేమఱుఁగు వి (మే + మఱుఁగు) మైమఱువు కవచము.

సీ మైమఱు వనఁగను మేమఱుఁ గనఁ గత్తళమ్మనఁగా బొందళం బనంగ. జో డనఁ గవచంబు శోభిల్లు .. ఆం. భా. 2. 204.

మేము. అ క్రి. స క్రి. అంగీకరించు, ఒప్పుకొను. (చూ. మేముడు.)
జ· మేముడు)

మేముడు వి. (√మేము) అంగీకారము, ఒప్పుదల

సీ. ఇయ్యకో లొప్పుకో లీకోలు మైకోలు మేకోలు సమకోలు మేము శొడఁబడిక యొడఁబాటనుట కనుపట్టుచునుండు సమ్మతి పేరు .. ఆం. భా. 1. 104.

మేమెయి = మయిమయి, మేమే, మైమై వి అనాయాసము.

"క్రి విశ అనాయాసముగా" అని (శ. ర.)

ఉ. వాలి యెలుంగు సూపి కృతవర్మఁడు సైన్యము నివ్వరించి యు, న్మీలితవిక్రముండగుడు మేమెయి నాతనిఁ దాఁకె నస్త్రవి, ద్యాలసితుండు సాత్యకి ... భార. శల్య 1. 322.

గీ వారి మేమెయిఁ గొనియాడువారికోర్కు, లొనర జంగమమల్లికార్జునుఁడు నొసఁగు ... కు. సం. 12. 1004

ఉ. ఆటున మూర్ఛవోయిన బ్రహస్తుఁ గనుంగొని యింకఁ దాఁకినన్, గీ టడఁగించు నర్జునుఁడు గేనలుఁడే యని భీతచిత్తులై, మేటిమగల్ సలం బెడలి మేమెయి మార్కొన లేక పాఱినం, గాటుకకొండ వోలె దశకంఠుఁ డెదిర్చె మహీమహేంద్రునిన్. నిర్వ. 7 52

మేమే¹ = మేమెయి.

మ. ... ఇద్దరున్ భుజబలాటోపంబుమై నొండొరున్, మిగులం జాలక కొంతసేపువడి మేమేఁ బోరి రుగ్రాకృతిన్ భార. విరా. 2. 348.

మేమే² వి. బాడవాదులయందు దుఃఖమువలన కలుగుధ్వని కనుకరణము.

కం. సామీ యల్లదరాసురు, సామి ప్రతదేహుఁ గా వచఃకశచేతన్, మేమే శిక్షించుతఱి, న్మేమే యన విడిచినాము మిము దూరుటచేన్. పార్వ. 5. 128.

మేయము సం విశ (అ ఆ. అ.) 1. కొలువఁ దగినది 2 జ్ఞేయము, తెలియఁ దగినది.

మేయించు. సం స క్రి. ఊహించు, అనుమానము సేయు.

కం ఆయెడ నిద్దఱుమిండలఁ, బాయక రతిసల్పు కాఁపడఁతుక యెటులన్, మేయించి బొంక వలెఁ జెపు, మా యని చక్రాంగవంశ మండన మనినన్ హంస. 4 161.

మేయు స క్రి. (పశ్వాదులు) తిను, భక్షించు.

చం. నునుఁజిగురాకు మేయుతఱి నోరి కెలంకులఁ దేఁటి గుట్టినన్, వనతరుశాఖలన్ గువకువ ధ్వనిఁ జాఱుపికాంగనన్ ... మనుచ. 3. 82.

సీ. ... ఎల్లకడల, మెలఁగుచు నసి నెల్లి మేయుచు గోడలు వెలుగులు పెండెముల్ విఱుగఁ ద్రొక్కి ... నీలా. 2 43.

వ. తియ్యనివోరం తేదు మేయుట న్యాయంబు గాదు ... ప్రభా. 1. 90.

2. అనుభవించు.

కం. మౌని నయినాఁడ రాముని, చే నొగచేపట్టు మేసి చిత్తంబున ను, ద్యానారామపదం బవ, సానవిరామాహ్వయంబు జరుగగు ననినన్. చం. రా. 5. 60

కి నోటనుంచు.

మ. కలుచం గోళబిలంబు వెళ్వడి యదఃఖడ్గా
హిపై వచ్చుచోఁ, జలనం బించుక లేక
యాతనిరిపుక్ష్మాపాలసంఘాత మో, చెల
హస్తాంబురుహాంగుళీమయమహాసిద్ధౌషధీ పల్ల
వాం, చలము ల్మేసి భజించుజాఁగుకతన్
సంగ్రామరంగంబునన్. నైష. 6 157.

జ మేఁత, మేఁతకాఁడు, మేఁతరి, మేఁతరీఁడు, మేఁతలాడు, మేపరి, మేపాడు, మేపు, మేపుడు.

మేర వి 1 ప్రదేశము, చోటు. (సం మిరా, ప్రా. మేరా, క మేరె.)

సీ నిట్టలు ద్రోమచు నెరవులకలమేర లెల్లను
బిగిరొక్కి యేర్పడంగ ...
భాం. విరా. 1 245.

చం. మదగజరాజకుంభముల మచ్చరికించు నురోజ
కుంభముల్, గదిసి కలంతమేరయునుఁగైకొని
యున్నవి యెల్లవారికిన్, విదితముగాఁగ ...
నైష. 8. 65.

సీ ఒకమేర సుకుమారసకుమార కరవీరవరవీర
తరుసముత్కర మెసంగ....
ఇందు. 3. 30.

2 క్రమము, విధము

సీ. సూకరపతిమేర నేకపద్ధతిఁ బోని యలరు విల్తు
నిభంగి యతనుతఁ గని ...
ప్రబంధ 6.

మ. ఆమలాత్ముం డగునట్టిధీరునకు సింగాధీశతి
మ్మావనీ, రమణీనాథకుమార తిమ్మమనుజేంద్ర
స్వామిరంగతమా, రమణు ల్గల్గి ధరిత్రి దాళ
రథిమేర ల్దాల్చినారు. భామ. 1. 23.

సీ. భయభక్తియుక్తి నెప్పటిమేరఁ దనయాజ్ఞఁ
జాలింప దయ్యెను జారకులము . .
దశా. 2. 51.

3. ధర్మము, న్యాయము.

చం .. అమృతంబు సురాళికిఁ బంచిపెట్టె నిం
కెటువలె నమ్మ వచ్చు జగదీశ్వరుఁడే యొక
యింత మేర లే, కిటువలెఁ జేయఁ జూచె మన
కెయ్యది తప్పు గణించి చూడఁగన్ . .
దశా 2 382.

గీ. అప్పుడట నుండ మేర గా దనుచు మేము
విడిది కీమెను దోడ్కొని వెడలి రాఁగ, నతఁడు
చనవలదం చని యడ్డగింప.. పాండ్వ 4 160.

శా. చేఁన్ బోవఁ బ్రధాను లడ్డమయి యాక్షే
పించి యన్లేఁగఁగా, మేరా నీ వెటఁ బోయె
దెవ్వఁడవు . ఉ రా 3 250

4. ఏర్పాటు

కం ఏమిట నీకేఁ దక్కువ, నామేరకు నడ్డపడితివి
... భార. ఉద్యో. 3 296.

గి. ఆమేర లెల్లను వజ్జుం డెఱిఁగి, నామీఁద
గోపించి నయ మింత లేక ...
రం రా యు. 293 పొ 5. పం

గీ. వెఱచి పలుమాఱుఁ బాఱెడివిష్ణుభటులు,
విమ్ము నెగచుట దైవంబుమేర గాదె, మనకు
నెప్పుడు దైవంబు మంచి దదును, నాఁడు
గెలుతము పగవారి నేఁడు వలదు.
భాగ 3 6:6

5 మర్యాద, హద్దు.

ఉ. అంబుధి మేర తూర్పునకు నబ్ధియ పీ మటు
యామ్యదిగ్విభా, గంబునకుం బ్రతీచికిని
గౌతమి సీమ ... భీమ 5. 76.

శా. .. ఔ, రౌరా యాసకు మేర లే దనుట
సత్యంబే కదా ధారుణిన్..
దశా. 2. 246., అం. భా 2. 191.

(తుద, అంతము అని భావము)

6. దూరము

వ. మహానుభావులం గొంతమేర యైనం గొలిచి
వచ్చుట భాగ్యంబు కాదే..
కళా. 1. 53.

మ. ఇరువై నాలుగుమూళ్ల మేర యని గోసెక్కి-
పఁగా నేల ... 1, 53.

7. పద్ధతి

కం. మీ రరయని ధర్మంబుల, మేరలు నెఱుకలును
గలవె మీకుం దగవే, నారాయణభక్తి పరత,
వారించెద ననుట యిట్లు వైదికవర్యా...
నృ సిం. 5 17.

-**మేరకంబము** — సరిహద్దు దెలుపుటకు పాతిన కంబము.

మ స్వగతక్షోణికి మేరకంబములు ప్రాకార్యంబు
వస్త్రాద్రియున్. కవిక. 3 146.

-**మేరమానిసి** = మర్యాదగల మనుజుఁడు, పెద్ద మనిషి.

గీ మేరమానిసి సా దుపకారి గోల, నిర్మ
లుండు .. సారంగ. 2. 264.

-**మేఁ(లు)మీఱు** = అధికమగు.

సీ. వారాశిగర్వంబు మేఁమీఱె ...
మనుచ 3. 23.

ఉ. ... విషాదహర్షము మేరలుమీఱుట లేర్పడన్
బడన్. జొచ్చె వక్షస్సఁతుస్ నిషూదను
చూడ్కుల నీఱు నిప్పులన్ ...
కఱు. 2 128.

-**మేరవెట్టు** = కట్టడసేయు

ఆ. శిఖలు చూపకుండ శిక్షింప పాలితికినై, నోరు
దెరవకుండ మేరవెట్టి, వేఁడి యెల్ల నుడిపి
విబుధారి కినుకమై, భీతిపాత్రుఁ జేసె వీతి
హోత్రు నృసిం 2 118.

జ మేంగట్టు.

మేరకుఁడు సం వి. అ. పుం విష్ణుశత్రువు

మేరగట్టు వి. (మేర + గట్టు) చక్రవాళ పర్వతము

సీ. చుట్టుకొం డన మేరగ ట్టనఁ జక్రవాళాచల
సంజ్ఞలై యలరు ... ఆం. భా, 2. 28.

-**మేరు(వు)**, సం వి. ఉ. పుం. హేమాద్రి, సుమేరు పర్వతము.

మ, బలవన్మేరుశరాసనంబును బర బ్రహ్మాస్త్రము.
గల్గుబ, ల్వీలుకానిం ద్రుణ మైన చాపమున
గాలిం బోవువేయల్గులం, జలమానించి సగంబు
చేసి తవు నౌ సంకల్ప సిద్ధుల్ గొనం, బలుమేరు
న్నిరసింప లేఁజిగురుఁగొమ్మం జేవ గాకుండునే
వసు. 3. 173.

ఉ. అక్కట దిక్కులేమి రజతాచల మొక్కఁడు
పెల్లగించె వేఁ, ఒక్కఁడు వంచె మేరు మఱి
యొక్కఁడు వింధ్యము నేల ఱాచె ...
చంద్రా. 1. 15

మేరుకమ. సం. వి అ. పుం ధూపము, యక్ష ధూపము (వాచ).

మేరుధాముఁడు. సం. వి న్ పుం శివుఁడు.

మేరుపృష్ఠము. సం. వి. అ న. 1. స్వర్గము.

2. ఆకాశము.

మేరువు వి. 1. వీణాగ్రము.

ఉ. .. పచ్చలం. బన్నినయట్టి మేరువును బాగగు
తంత్రులు మించ నొప్పమే, ల్కిన్నర జెంతఁ
జేరి యొకకిన్నరకంఠి యొసంగ నయ్యెడన్.
చంద్రి. 2. 95 ఆం. భా. 1 126.

2. ఎక్కుటకును బరువెక్కించుటకు పొడుగుగా కట్టవలె వేయించెడియిసుక లోనగు వానిదిబ్బ. సారుప

కం మేరువః తీరు కురుఁజుల, సౌరు వితానప్రతాన
చతురపతాకా, చారువిపణి గారుడమణి,
తోరణఘృణి యేమి చెప్పదుం బురిలోనన్.
రా. వి. 5. 49.

ఉ. వేడుక నిట్లగణ్యరుచివిభ్రమధన్యయగేంద్ర
కన్య రాఁ, జూడఁ దలంచి నిల్చిరి వసుక్షితి
పాలపురీపురంధ్రికల్, మాడువులన్ హజార
ముల మచ్చుల సజ్జల గోపురంబులన్, మేడల
నాట్యశాలికల మేరువలన్ భువనేశ్వరంబు
లన్, వసు. 6. 64.

గీ. ఎచటఁ జూచిన వాణిగా నేర్పరించి, పెద్ద

ముత్యాల ముగ్గులు పెట్టువారు, నెదు
జగపెంపుమేగుపు లెత్తువారు, నైరి వీటను
గలిగినవార లెల్ల
యయా. 4 81., విజ. వి 2 89.

7. హారము మధ్యమందు వ్రేలెడుమణి (శ. ర.)

మేల సం. వి. ఆ. స్త్రీ 1. సంగమము, కూడిక 2. సభ, పెక్కండ్రు కలిసినసంఘము 3. సుర్మా, కాటుక. 4. నీలిమందుచెట్టు. 5. మసి, సిరా 6. రాగానుగుణముగ స్వరస్థానముల యందు మెట్లు కుదుర్చుట, శ్రుతి సరిపెట్టుట.

మేలగొను. అ. క్రి. (మేలము + కొను) పరియాచకములాడు, మేలమాడు.

సీ. నునువెడంద యురంబునను జీనిసరిపెణలిమ్మన్న
జన్నిదముతో మేలగొనంగ .
దశా. 1 27

మేలనము. సం. వి. అ. న. 1. కూడిక, సంగమము కలయిక, 2. సభ పెక్కండ్రు కలిసిన 3. కలుపుట 4. యుద్ధము, తాఁకుట.

మేలమాట. వి. (√మేలమాడు) పరిహాసముచేయుట.

చం. గురుతర సుందరాననము కోమలికంబులు
ముద్దుమాటలు, వన్నెరంపు లతిప్రసంగములు
నప్పుట నప్పుట మేలమాట లంతరత కళా
నిధానములఁ దాడనపీడన భాషణంబులున్,
బరువడి నొందనేర్పు ప్రియభాషలు గల్గు
నరేంద్రభామకున్
విధి. 6

మేలమాడు. అ. క్రి. (మేలము + ఆడు) పరిహసించు, గేలిసేయు.

క. నిను నెఱుఁగకుండి యాదవుఁ, డని సఖుఁ
డని మేనబావ యని యే సహాభో, జనములు
సల్లాపంబులు, నొనరించుచు మేలమాడు
చుండుదు నెపుడున్.
భాగ. భీష్మ. 1. 217.

గీ. ఓమె యేమె యిదే మేమె లేను యేమె
మేఘపుష్పంబు దే వంచు మేలమాడ.
మేమెమే మెలు దలుచయ్యో మేలు మేలుం
మేఁక మేఁ కన సభవారు మిగుల నగిరి.
నైష. 6 114.

క. కలహంసగమనల కన్నులబెళుకులు మీన
పజ్జలతోడ మేలమాడ అని. 2 56.
(ఇట నుపమాద్యోతకము)

మ. ... తమలముం బుష్పంబులున్ లోనుగా
లలితద్రవ్యము లెల్ల నా కొసఁగె మేలం
బాడుచున్ ప్రీతితోన్ ... దశకు. 4. 20.

మేలము. వి. 1 పరిహాసము.

క. వనితలు మేలుపుమెయి మెలు, పునఁ దిగిచిన
నొప్పహారములు మొదలగు ప్రసన్ననితోడవులు
గ్రద్దలు తివి, యనరేంద్రులు కొంద ఱుసిరి
యచ్యుత కంటే. భాగ. స్త్రీ. 2 17

ఉ. అన్నాకినివహంబును మేలపుమాటలకై పడి
హంసగమన హంసాభిముఖి యైన యాత్రఁ
[illegible] ..
నైష. 2. 46.

గీ. మేల మన మందె మేల మనఁగఁ, బొలుచుఁ
బరిహాసములు .
ఆం భా. 1. 1[illegible]9

2 పరిహాసోక్తి

కం రాజునకుఁ దియ్య మెసంగెడు, పూజావచన
ముల నెయ్యపుంబలుకులఁ జేరోషమెయి
ఒంఘమిత్రసమాజములకు మే ములఁ గుమా
రులకుఁ దగన్ ...
భార. ఉద్యో. 3 179.

చం. బలిదనుజేంద్రుఁ గట్టి తిని పల్కఁగ వింటిమి
గాని నేఁడు మా, చెలి యదె పుష్పదామక
ముచే నినుఁ గట్టగఁ గంటి మింక నె, మ్మెలు
పచరింప రా దనుచు మేలము లాడెడు సత్య
బోట్ల సన్నల నెసకొల్పుచుం గెలన
నవ్విర ధర్మజభీమ ఫల్గునుల్.
పారి. 5. 81.

3 జాగరూకత

కం. కలలోనన తా మేల్కని, బాలారత్నంబు భూమిపతి కౌఁగిటిలో, నాలీఢ యగుటఁ గదలక, మేలమ్మున నుండె విభుఁడు మేల్కను ననుచున్. కృ. శకుం. 3.59.

4 మేలగోను, మేలమాట, మేలమాడు.

మేలము సం. వి. అ. పుం. కలయిక, మేలనము.

కం. అమ్రేడిత రత్నకటకచ,య మ్మ్రేడితనినాద మయ్యె నయ్యెడఁ జల మేలమ్మని పతితోఁ దగు మేలమ్మని సహజానురక్తి లాలించు క్రియన్ . ఎను 6. 80

సీ. పొలుపొంది నలగుణంబులపై క్రుతు ల్గూర్చి సారెఁ దన్మేళప్రకార మరసి... హ. న. 2. 63.

2 నివాసము

సీ. రమణ లక్ష్మీమందిరమ్ము మేలమ్ముగాఁ గని సదాశి గుణమ్ముగా గ్రహించి . బిల్హ. 1. 44.

మేల(క)ము సం. వి. అ. పుం. 1. సమావేశము, కలయిక. 2. ఐకమత్యము 3. అంగడి, బజారు, సంత 4 సంఘము 5. సభ

మేలాంధుకము. సం. వి. అ. పుం. మసిబుడ్డి, సిరాబుడ్డి

మేలాంబువు. సం. వి. ఉ. పుం. మసిబుడ్డి, సిరాబుడ్డి (వై. ని.).

మేలానందము సం. వి. అ. పుం. మసిబుడ్డి, సిరాబుడ్డి (వై. వి.).

మేలిగాఁడు. వి. (మేలిమి+కాఁడు) శ్రేష్ఠుఁడు.

సీ. నలువతూ పరివోసి బలిమిమై నద్దోసకారి రక్కసు మేలిగానిమీఁద, నేసిన .. అచ్చ. రా. యు 267.

మేలిమి (ల్మి). వి. (మేలు+ఇమి) 1. శ్రేష్ఠత; ఆధిక్యము.

చం. ... ఏ,మిగతిఁ దలంచినం బగకు మేలిమి లేమి ధ్రువంబు కేశవా ... భార. ఉద్యో 3. 21.

ఉ. .... ఆజికిఁ, బూనితి నిల్వు మింక నెటఁ బోవఁగ వచ్చు భవద్దిగీశుల, శ్మీనితవద్య భోగముల మేలిమికిం దుది యయ్యె నియ్యెడన్ ... హరి. ఉ. 3.261.

కం. వేలిమి సేసె మృగాంకుని, మేలిమి గను గత యిడె సుమేధుఁడు మదుటన్ .. దశా. 5. 75.

చం. చదువుఁ మేలు సాముపస చక్కఁదనంబు తెలుంగు సంపదం, బొదలెడుమేల్మి పేర్మిగల భూరిభుజాబల శౌర్యధైర్యముల్, సద యతయు స్వివేకసఁస్థితు లాకృతిఁ జెందెనో యనన్ శుక 1 263.

2. అపరంజి ప్రశస్తమైన బంగారము.

ఉ. చొక్కపు రత్నపుందళుకు పోయగపున్నెర మేల్మితొట్లలో, మక్కువ నుంచి తేట వగ మాటలు నీ కెనయన్ సువర్ణస, మ్యక్కర కింకణధ్వనులు మ్రోయలయం గొలుసుల్ గదల్చుచున్, జొక్కుచు రాజనందనకు జోలలు పాడుదు రంగనామణుల్ .. ఇందు. 2. 140.

సీ. ... అతిశుద్ధచామీకరాఖ్యలు చనఁ గడాని, మేలిమి యపరంజి జాళువా కుందనం బుదిరి నా .... ఆం. భా 2. 279

3 వలపు, ప్రేమ

గీ. అనిన విని యావిశాల యాకార యనుచు, మెచ్చి తనమదిలోఁ గలమేలి మెల్లఁ, దెలిసితివి జాణ వౌ దని పలికి ... హంస 3. 228

విశే. 1. శ్రేష్ఠము, ఉత్కృష్టము.
(దీనికి వృత్తియం దంత్యవర్ణము వికల్పముగా లోపించును.)

వ. ... కయ్యంబు గజిబిజిగాఁ దలంచుచు వాని పిన్నతమ్ముండు మేలిమిరథంబునం దగు తురంగంబులం బూన్చికొని... భార. ద్రో. 4 285.

ద్వి మీ రానతిచ్చిన మేలిమిమాట, వారు వీరనమేకెల్లవారికి హితము ...
రం. రా. అయో. 86 పొ. 16 పం.

సీ ... సభాపర్వంబు విని హావిష్ట్య, మిడువది యారణ్య మింపార విని తనిపండ్లును మేలి దుంపలును శీత, జలకుంభములు గలసర్వకామ సమృద్ధి గలిగించుననన్న మిం పొలయ నొసఁగఁ, గీడగు ... హరి ఉ. 10. 300.

గీ . పాలఁ బుట్టినమాత్రాన మేలిగుణము, నేఁడు నీ కేల గల్గు నో నీరజారి ..
మనుచ. 3. 41.

2 శుభప్రదము, మేలుకలిగించునది.

ద్వి మేదినీవిభుఁ గాంచి మేల్మియక్షతలు, వేద మంత్రముల దీవించి యిచ్చుటయు ...
ద్వి. హరిశ్చ. పూ. 444 పం.

మేలిమిగట్టు వి (మేలిమి+గట్టు) మేరుపర్వతము, బంగారుకొండ

సీ జగముల దిగుల నిచ్చలపు మేలిమిగట్ట ...
అచ్చ రా. యు 204.

మేలిల్లు అ. క్రి (√మేలు) శ్రేష్ఠమగు, ఒప్పు.

కం. ఎలమెడు జలజాతంబులు, మెలరారెడి జలచరములు మేలిల్లెడుని, కొక్కెల మంద నెందుఁ బోయెనో జల మనునాశంక శేయు జలమ మలరుచిన్ ... కు సం 10. 391.

సీ. మేలిల్లునీలతమాలమేల్ ధూమసంహతు లనఁ దనరు నత్యసితభాతి ...
కు. సం. 5. 561., 1.36.

కం. మడియిల్లు తత్వముల వెను,బడక నిజాజ్ఞా ప్రశస్తి భావింపఁగఁ జొ,ప్పడు సాత్వికగుణ సంగతి, మృడుఁ డనునామంబు నీకు మేలిల్లు శివా ... శివ పా. 82.

వి. ఒప్పు, పొగను.

గీ. ... చెల్లుఁబై మేడ యొప్పు మేలిల్లనంగ ...
ఆం. భా. 3. 48.

మేలిల్లు². వి (మేలు+ఇల్లు) చంద్రశాల, పైమేడ.

గీ ... చెల్లుఁ బై మేడ యొప్పు మేలిల్లనంగ ...
ఆం. భా. 3 48.

మేలు వి ఔ. అనౌ. (క. మేలు.) 1. శ్రేష్ఠత. గొప్పతనము, ఆధిక్యము

(బ. మేలులు. మేళులు, మేళ్లు, దీనికి కొన్ని పట్ల హల్లు పర మగునపు డుత్వలోప మగును.)

వ. ... కొదమతామేళ్ల మేళ్ల నగుమీఁగాళ్లతో ... ఆము. 6. 98.

చం. అనిన సువందపల్కు విని యాయెలనాగ మఱొక్కరాజుమేల్, వినగఁ దలంచి వేడ్కఁ బదవే పదవేగలి చిత్రలీలతోఁ ..
ఇందు. 5. 130.

శా. ఏయేభూములు చూచినావె కొరవంజీ రూపలావణ్యరే, భాయుక్తిం దగుకొమ్మలెందుఁ గల రీక్ష్మామండలిన్ హావభా, వాయత్తైక విలాసవైఖరులమేలం దెవ్వరిం జెందు ... శుక. 1. 17

2. వరము, దేవతలవలన నగులాభము.

మ. ... సరోజాక్షా తపస్సిద్ధికిం, దగుమేలిచ్చుటఁ గాదు పూర్వవిహితార్థం బింతకిం జేటికిన్ ... ఉ. హరి. 2 200

3. ఉపకారము.

కం. తను లోకము గొనియాడఁగ, విని యుబ్బఁడు సజ్జనుండు వెండియు గడుమే, లొనరించుఁ గీడొకించుక, యును దనదెసఁ దోఁపనీక యుడుపుచు వచ్చున్.
భార. ఉద్యో. 2.48.

గీ. మీకులముశేటఁ జేపట్టి మీవిరోధి, యైనపులిఁ జెంది మైచెఱ్ఱ మూనెఁ గాదె, యట్టిమేలైన నెఱిఁగి యాహరుని పేర నెసఁగుసొంగధరుఁ జూపుఁ డేణులార. సారంగ. 3 235.

4 సుకృతము, పుణ్యము.

ఉ .. శరీరధారులకు నాపద వచ్చిన వారి
యాపదల్, గ్రన్నన మాన్చి వారికి సుఖం
బులు సేయుటకన్న నొండుమే, లున్నదె ..
భాగ 9 647

5 సుఖము

కం గ్రక్కునఁ జని యక్కలతోఁ, జక్కెరవిలు
కానికేళిఁ జతురుఁడవై నేఁ, డక్కాంతల
నిద్దఱ నిరు. ప్రక్కల నునిచికొని మేలు వడ
సెద ననుచున్ .. శుక 2, 346

ఉ. . ఎలఁ బ్రాయపుముద్దుగూఁతుమే లెన్నక
యిచ్చితిం జడునకే వని నీజనకుండు చింతి
లున్ .. దశా 6 37.

గీ కామసుఖదివ్య సుఖములు కాంతు డొఱఁగు,
మేలిషోడశాంశంబునఁ బోలలేవు, గాన
కామము నిను శత్రుఁ గరణిఁ జంపి, బ్రహ్మ
పురమున నుండెద రాజుఁబోలె
భార. శాం 4 53

శాంతి పర్వణి శ్లో. యచ్చ కామసుఖం లోకే
యచ్చ దివ్యం మహత్సుఖం, తృష్ణాక్షయ
సుఖస్యైతే నార్హతః షోడశీం కలాం. అని
గీతయు దున్నందున మూలభూతభారతాను
సారమున మేలుశబ్దమున కిట సుఖమర్థము.

6 లాభము.

గీ సింధురమహాశ్వ ముఖ్యముల్ చేర్పుదాల, దీవి
వణిజుల కూళ్లు సద్గృహములు పురిఁ.
గొలువుఁ దేశంబు వెల మేలు గలుగఁ
బ్రాఁత, వారిఁగాఁ జేయు నరి నవి చేరకుండ.
ఆము. 4 258.

సీ. మేలు చేరిన మహీపాలున కెఱిఁగించి
యనుభవించుట నీతి .. దశకు. 6. 17.

7. శుభము.

ఉ. మేలున సంతసిల్లునెడ మేకొని యాపద
లొందు ... భార అర. 5. 341.

ఉ ... వి, శ్వేశ్వర మేలుకుప్ప నిను నెవ్వఁడు
గోరి భజించు వాఁడపో, శాశ్వతలక్ష్మి
మృత్యుంజయ సౌఖ్యయుతుండు ..
భాగ 10 పూ 127.

వ. ఇంతనుండియు మీకు మే లయ్యెడు ...
హార. 3 19

8. శ్రేయస్సు, క్షేమము.

శా. ఈ యర్థంబు ఘటింపవన్న నృప నీ కెంతేని
మే లయ్యెడున్ ... నైష 3. 70.

కం. ఓవెఱ్ఱులార యేఁటికి, నీవెడఁగు విచారములు
సహింపఁగ రాదా, యేవారి కైన మేలా,
చావులు తర్కితము లుగ్ర సంగ్రామములన్.
భీమ. 4 52,

9 హితవచనము, మంచిమాట.

వ. నాకు నీవు సుయోధనునట్ల కావున మే
లాడెద ... భార ద్రో. 1.51.

10. న్యాయము, పాడి

ఉ. మంచికుమారులం గుసుమ మంజుశరీరులఁ దెచ్చి
చెల్లరే, యంచితవజ్రసారులు మహాద్రి కరో
రులు నైనమల్లురం, గ్రించుఁ బెట్టి రాజు
పెనఁగించుచుఁ జూచుచు నున్నవాఁడు మే
లించుక లేదు ...
భాగ 10. పూ. 135

11. అందము, చక్కఁదనము.

సీ. కేళిమై నొక్కట లీలఁ గ్రేళ్లనఁగెడువాలు
గు నోగలమేలు డించి ...
భార విరా. 2 83.

సీ. అడుగుఁదమ్ములకాంతి విడివడి పగడంపు జిగురు
టాకులమేలు చిందు సేయు ...
జాహ్నవీ. 4. 2 1

12. మదము.

ఉ. ... మస్తకమంటుచు దృష్టిదండగ, వ్పట్టిన
కర్ణచామర మపారపుమేలును మేలు మేలనం
బట్టపుదంతి నిల్చె నరపాలుని చెంగట మావటీఁ
డొగిన్. రా వి. 2. 45.

మ. తలిరుంబోఁడి ఫుడాలు పూరజపునిద్రాజాలు
నత్తేఁటిగం, టలచాలున్ విరితేనెమేలు తరు
ణంటం ద్రాఁకు లేఁదీఁగ చేఁకుల జారీలు ...
వలరాచంతుల కైవడిన్ పవము ద్రోవన్
ద్రిమ్మరున్ దెమ్మెరల్. చంద్రా. 4. 33.

13. వలపు, మోహము.

గీ. మీకు నామీఁద మిక్కిలిమేలు గలిగె, నేని
దేవరయాడిగం బిచ్చవచ్చి, నట్టు గాలింప
కుండె నేనంతకుమతి, నయ్య.. వి.పు. 2.219.

ఉ. చెప్పెడి దేమి నాకుఁ గలజీవన మంతయు నీక
కూర్చి యెల్లప్పుడు నిన్నుఁ బాయక ప్రియా
చరణం బొనరింప నేర్తు నీ,చొప్పున కీవు నియ్య
కొని చొక్కపుజక్కవగుబ్బలాడి మేల్, దప్పక
యంతరంగమునఁ దారిచి నన్ను నదీనుఁ జేయవే.
వసు 2. 130.

గీ. వలపు కూరిమి మేలు నా నలరుఁ బేళ్లు
మోహమునకును శారదాంబుదనిభాంగ ...
అం. సం. మాన. 47

14. సారము, నిగ్గు.

శా . . ఈసభామండప, శ్రీవిస్ఫూర్తికతంబున
న్నిగ్గులనాచిత్తంబు నానందము, ద్రావైచిత్రిఁ
గరంచుచున్న యది యేతద్ద్వారకా పట్టణం,
బీవిశ్వంబునఁ గల్గుమే లిదియపో యెందు
న్వివేకించినన్. కళా. 2. 12.

కం, నటనాహంకృతిఁ దమలోఁ, జిటిపొటిజగడంబు
లూర్వశిరంభలకుం, బొటమిన మే లేర్పఱుపఁగ,
నిట నిను రప్పించె నిర్జరేశ్వరుఁ డధిపా.
విక్ర. 2. 87.

15. పై భాగము, ఉపరిదేశము.
చూ. మేలిల్లు, మేలుకట్టు.

16. భద్రము, జాగ్రత్త.

సీ. మే లుప్పరంబు తుమ్మెదమొదరొద మందటిలు
పొదల్ దూలుచోఁ గలువకంటి ...
చంద్ర. 3. 148.

విణ. 1. మంచిది, ఉచితము.

శా ... ఏ, మేమీ కృష్ణుఁడు మందలో బలెనె తా
నింద్రద్రుమోత్పాటనం. బీమై నిచ్చటఁ జూప
వచ్చె నిది మేలే ... పారి. 4. 60.

ఉ. ఏల దురంతవేదన మెయిన్ బొరలాడెదు తాల్మి
దక్కి మేలే లలితాంగి యెంతపని లెమ్ము. ...
మనుచ. 3 64.

గీ. తాము చేసినయవి యెల్ల ధర్మములఁట, మేము
చేసిన విధుమఁట మేలు గాదె, యుకరణి వచ్చె
వారల కింతయుగ్ర, గణ్యతయు మాకు నింత
లాఘవము జగతి దశా. 1 254.

(ఇందు వ్యతిరేకలక్షణచే అనుచితమును దెల్పును)

1. శ్రేష్ఠము.

చం. నుతజలపూరితంబులగు నూతులు నూటి
కంటె నూన్పృత, వ్రత యొక బావి మేలు....
భార. ఆది. 4. 96.

కం. అతిసంభ్రమమునఁ ద్రిజగ,త్పతి నర్చన సేయఁ
దలఁచి పరిమళమంద. స్మితకుసుమ మృదుల
పల్లవ, తతిలో మే లేఱికొని ముదం బొదవ
మదిన్ . . కు సం 5. 501.

గీ. దీవులం దెల్ల నేరేటిదీవి లెస్స, భరతఖండంబు
మేల్తదంతరమునందు . . హం 2. 3.

3. శుభప్రదము, క్షేమంకరము.

ఆ. మంచివారి కెల్ల మంగళప్రదలయ్యుఁ గల్లరు
లకు మేలు గానియట్టి, తనువు లెన్నియైనఁ
దాల్చి లోకములకు, నేమ మెల్లప్రొద్దుఁ జేయు
దీవు ... భాగ. 10. 93.

కం. దానవనాయక నీకుం, గానుకగా మేలువార్త
గలిగినఁ జెప్పం,గా నరుదెంచితి ... వరాహ.
11. 39., ఆము. 5. 120.

4. అధికము; ఎక్కుడు; అధికురాలు.

శా. శైలోత్తుంగ శరీరుఁడైన రిపుమస్తం బుగ్రదం
భోళికిన్, మేలై పేర్చుకఠోర ముష్టినిహతి న్నిర్భి
న్నముం జేయఁగా ... హరి. పూ. 7. 104.

మ. పరిహాసాస్పదవాద మోహమదిరాపానంబుచే మత్తులై, హరి మేలంచు హరుండు మేలనుచు నాహా కొందఱీపొం దెఱుం,గరు కైలాసనగంబునందు మును లేకత్వంబు భావించిరి. ... ఉ హరి 2. 68. ఆము 6. 80.

ఉ. ఆరయ సెజ్జప్రోలని కులాంగ్గన గొమ్మమ మేలు సీతకున్, వారిజబంధు కాంత్తకును వాసవు కాంత్తకు లక్ష్మిదేవికి ... కా ప మ. 5 47 పా.

3 బాగు, లెస్సయైనది.

సీ మా ... ఆంధ్రకవిత్వంబు నందుఁ బ్రబంధంబు మేలుగాఁ దజ్ఞులు మెచ్చఁ జెప్ప...విక్ర 1 20

క్రి. విశే. సంపూర్ణముగా.

సీ పరశురామునకు మేల్పరియైన తనయందుఁ గలిగె భంగంబు శిఖండిచేత .
భార. భీష్మ 1 47

అవ్య. 1. ప్రశంసను దెలుపును
(దీనియామ్రేడిత రూపము మేలుమేలు.)

ద్వి. మేలు నీమాటలు మెచ్చితిరందఱును జాలుఁ బురేరిత్తసంవాద మేల. . ద్వి. హరిశ్చ పూ, 840 పం.

ఉ శృం.గారము బాపురే బవరగడ్డము మేలు నుదస్థలోరుని, స్త్రారముచాఁగురే... శుక.1 268

కం. .. వీరులు సూచి మేలు మే లని పొగడన్... భార. ఆది. 6, 32.

2. పరిహాసమును దెలుపును.

గీ. ఓమె యేమె యిదే మేమె లేను యేమె మేఘపుష్టంబుఁదే వంచు మేలమాడ, మేమె మేమెలు దలు చయ్యోమేలుమేలు. మేఁక మే కవ సభవారు మిగుల నగిరి ... నైష. 6 114

మ. ... యా,మికుఁడో నాఁ దిరిగెన్ గొలంకుర మకు న్నేమెంత హీనంబొకో ...

చు. మేలిమి, మేలిమిగట్టు, మేలిల్లు^{1}, మేలిల్లు^{2}. మేలుకట్టు, మేలుకను, మేలుకనుపు, మేలుకమ్మి చీర, మేలుకాంచు, మేలుకొను మొ.

మేలుక(ల్క)ట్టు వి. (మేలు + కట్టు) 1. ఉల్లెడ, వితానము

సీ అరుదార మేలుకట్లాయితం బై చూడ నొప్పారి తను పగుచప్పరములు .భార ఉద్యో. 1.95.

కం. సరోవరలక్ష్మికిఁ, గట్టిన కెంబట్టు మేలుకట్టుం బోలెన్ .. కు. సం. 10. 286

సీ మృదులాంబరంబుల మేలుకట్టులచేత సరిలేని ధూపవాసనల చేత . జై భా 5 157.

ఉ ... పచ్చలజా పలక పీటలు మేలిన కాసు కుట్టు మేల్. కట్టులు గ్రొత్తనెత్త పలకల్ తెరలుం బిక దారిజారువా, బిట్టలగూండ్లు .. వాల్మీ 3 84.,

సీ పట్టుఁబుట్టముల మేల్కట్టు లమర్చి కెంపిని బయశులను గొల్లెనలు వన్ని .. నీలా 3 48. ఆం భా 2. 158

2. మెట్టు

ద్వి. స్ఫటికంపు మేల్కట్లపై నెక్కవేని, కుటిల కుంతల యొట్లు గుట్ట లెక్కెదవు . . ద్విపద. 2 భా. (శ ర).

మేలుక(ల్క)ను = మేలుకొను అ. క్రి. (మేలు+ కను) నిద్రనుండి లేచు, మెలకువ నొందు

కం. . ప్రస్ఫదిత పారకనవముల, క్రందున ధర్మజుఁడు మేలుకనియె నరేంద్రా. భార ద్రో. 3. 6.

సీ. తాఁకినవాఁడు దత్తఁపాటుతో మేలుకని ప్రముచ్చుప్రము చ్చంచుఁ గళవళించె . . కాశీ. 4. 124.

కం. అనిలసుతుం డంతన మే,ల్కొని నీల్గుడు నతని వజ్రఘనకాయముఁబొం, దినలతికాజాలము తె,ల్లను ద్రెస్సె ... భార. ఆది. 5. 172.

మ. అనఘా యింత తదీయసుప్తిదశ కర్హంబైన కాలంబు మే,ల్కనుచందం బిది నా నెఱుంగఁ డొకఁడుం ... హరి. ఉ. 9. 92.

మేల్కనినిద్దుర = పెద్దనిద్ర, చావు

ఉ. వాలుమగం డితం డనఁగ వాసికి నెక్కు దశాస్యు
శక్తిచే, నేలకు వ్రాలి మేల్కనని నిద్దుర నొందితి
వయ్య తమ్ముఁడా. భా. రా. యు 1587

మేలుక(ల్క)నుపు స. క్రి. (√ మేలుకను) మేలుకనఁజేయు, మేలుకొలుపు

గీ. ఇట్టిదురవస్థఁ బొందితి నేమి సెప్పఁ, గలదు
కుంభకర్ణుని మేలుకనుపుఁ డింక .. భా. రా.
యు. 854.

సీ. దుగ్ధాబ్ధి లోపలితోయజాతుల మేలుకనిపి తీరం
బున కనుపకున్న ... భోజరా 1. 29.

సీ కాంచీపురోపాంత కంపాతరంగిణీ నాళీకావన
రాజి మేలుకనిపి . . కాశీ 1. 130
(ఇట వికసింపజేయు అని భావము)

కం అని తనుఁ గౌశికముని మేల్కనుపంగా లేచి
ప్రథమకాలవిధులు దీర్చి .
భా. రా. బాల 338

మేలుకమ్మిచీర. వి. (మేలు+కమ్మి+చీర) ఒం మూఁడంగుళముల వెడల్పు చాయనూలితో నేసిన అంచులు గలకోక (శ. ర.).

మేలుకా(ల్కా)ంచు = మేలుకొను. అ. క్రి. (మేలు+కాంచు) నిద్రనుండిలేచు.

గీ. మంజుపాఠకరవమును మధురమాగ, ధస్వనం
బును వినుచు మాధవుఁడు మేలు కాంచి ...
భాగ. కాం. 2. 128.

గీ. మృదులతల్పాంచితశయ్య మేలుకాంచి, యమల
రుద్రాక్షధారణం బాచరించి.
హర. 7. 30.

సీ ఏను వడ్డింపంగ నింపారఁ గుడిచి మెత్త
నిశయ్య నిద్రించి వినుతభద్ర, గీ. గావకరిబృం
హితముల మేల్కాన్చునట్టివారు ...
భార. ఉద్యో. 3. 183.

గీ. వెన్నెలలు గాసెఁ గన్నులవిల్తునయ్య, నిదుర
మేల్కాంచెఁ గడలి నయ్యాదమునందు ...
అచ్చ. రా. కిష్కి. 69.

మేలుకొ(ల్కొ)ను = మేలుకను, మేల్కాంచు. అ. క్రి. (మేలు+కొను) నిద్రనుండి తెలివినొందు, జాగ్రదవస్థనందు.

గీ, మేలుకొనఁగదె రాజన్యమీనలక్ష్మ, కాలకంఠ
సమర్చనాకాల మయ్యె.
నైష. 8. 12.

మ. అనినం బెబ్బులి చిన్నవోయి మఱి యొండా
లాపము లాత్మని యుండె నరేంద్రాత్మజుఁ
డంత మేలుకొనియెన్ డెందంబునన్ . .
విక్ర. 3. 94.

గీ. నిదుర మేల్కొని వేదము ల్నెమకి కానఁ
జాల కంభోజభవుఁడు ... దశా. 1. 202.

మ. జయ శీతాంశుకులావతంస నిషధస్వామీ
మహారాజ యవ్యయధైర్యాకర నిద్ర
మేల్కొనుము సంధ్యావేళ యేతెంచె ..
నైష. 8. 3.

2. రాఁబోవుకష్టము తప్పించుకొను, జాగ్రత్తపడు.

ఉ. . . అవసానపు వేళల దండధారచే, జడ్డలె
గాని మేలుకొన సాగ దయో తలపోసి
చూచినన్, బిడ్డలు లేనివాని కడవిన్ మృగ
జన్మము రోఁత పుట్టదే ...
వి. పు. 5. 102.

(వ్యవ.) అతఁ డావిషయమున ముందే మేల్కొన్నాడు.

స. క్రి. మోహించు.

ఉ. రా. 4. ఆ. (శ. ర.)

మేలుకొ(ల్కొ)లుపు(ల్పు) స. క్రి. (√మేలుకొను) 1. మేలుకొనఁజేయు.

గీ. ఎందు ద్విజరాజు నామించు చందమామ,
మనల నిద్రాంధకారాబ్ధి మునుఁగఁ జేసె,
మేలుకొలిపె నినుండు . . ఉ. రా 4. 248.

వ. చని తదీయగేహదేహళీ ప్రదేశంబున నిలిచి
పరిచారికల మేలుకొలిపి ... విక్ర. 7. 159.

గీ. మేల్కొలిపి యుంద బింబోష్ఠి మెల్ల మెల్ల
హర. 7. 121.

సీ. నిలుచుండి వీణచేతులఁ బూని తెఱగంటి
బయకాఁడు మేల్కొల్పుపదముఁ బాడ . .
కువల. 2 125

2. వ్యక్తీకరించు, స్పష్టపఱుచు.

గీ. అతివ పీతావదాతారుణాసితమణి, దీప్తికల్పిత
దేహోపదేహ యగుచు, పాంగోరోచనా
గంధసారఘుసృణ, మృగమదాలేపపునరుక్తి
మేలుకొలిపె ... నైష. 5. 6

మేలుకోలు. వి. (√మేలుకొను) 1. మేలుకొనుట.

సీ. మేలుకోలును జగ మేలుకీలును కల్మిఁజాలు
నాలఁను గలలీలవాఁడ ...
ప్రబంధ. 224.

2 మేలుకొనుట, అవబోధము (శ. ర.).

మేలుచే(యి) వి. (మేలు+చే) హెచ్చు

చం. అనితల నీవ పాండుతనయావళి కెప్పుడు
మేలుచేయు నా,తనయులకుం బరాక్రమము
తక్కువయుం బ్రకటింప విందు . .
భార భీష్మ. 2. 258.

(మేలుచేయి. శ ర. పా.)

విశే. హెచ్చైనవాఁడు.

సీ. త్రిదశేంద్రుఁ డాత్మీయపదపరిభ్రష్టుఁ డై
యదితిఁ గానఁగఁ బోయి యాహవమున,
బలి మేలుగే యైనభంగియు వజ్రంబు గై
కొన్న తన్ను లాకాశవాణి, వలదన్న లె
ఱుఁగును వరుసతోఁ జెప్పిన ...
హరి. ఉ 10. 191

ఉ. హేమధరాధతేంద్రమున కెక్కటి పెద్ద
ధృతిన్ భుజంగమ, స్వామికి మేలుచేయు
పటువాగ్విభవంబున ... నైష 1. 28.

గీ. అట్లు దనవారు మేలుచేయైనభంగి, వినినధృత
రాష్ట్రుఁడు ... భార. భీష్మ. 23.

గీ. భండనంబునఁ బార్థుచేఁ బడక నేఁడు
మేలుచేయైతినేనియు మృత్యువునకు, నెన్నఁ
డును నగపడ ..
భార కర్ణ. 2. 107.

(గెలుపుకలవాఁడు. అని. శ. ర.).

మేలుప(ల్ప)డు = **మేలువడు.** అ. క్రి. (మేలు+పడు) వలపుగొను, మోహమందు.

ఉ. ఎవ్వనిఁ జూచి మేలు పడితే యరవింద
దళాక్షి నీమనం, బెవ్వఁడు సొచ్చెఁ జెప్పఁ
గదవే మదకోకిలవాణి ... విజ వి. 3. 81.

గీ. ... మేలుపడినకోమలులచేష్ట, లట్టుకాఁగద
ప్రాణనాయకులయెడల ...
కవిరా. 5 37.

మ. ... సఖిహితోక్తులపరాకున్ మీఱనిక్కొమ్మ
యొ,క్కనిపై మేల్పడి యేఁగుచున్నపొలపుం
గాన్పించె నాచూడ్కికిన్ ...
ఉ రా. 4. 193.

సీ. పాలేటిచూలి యై యాలగాపరిపయి దద్దయు
మేల్పడుముద్దరాలు ...
అచ్చ భా. 1. 1 పా.

మేలుబ(ల్బ)ంతి. వి. (మేలు + బంతి)
1. విద్యార్థులు ఒరవడి వ్రాయు మాదిరికి మీఁద మొదట వ్రాసిన అక్షరములపంక్తి, ఒరవడి. ఒజ్జబంతి (శ. ర.).

ఉ. కన్నులు దీర్ఘముల్ నగుమొగం బవురా
తలకట్టు తమ్మిపూ, పున్నమచందమామలకుఁ
బొక్కిలిచక్కఁదనంబుఁ జెప్పగా, నున్నదె
మేలుబంతులు పయోధరముల్ మఱి కౌను
సున్న యా, నెన్నిక కెక్కు వ్రాఁతఫల
మివ్వరవర్ణినికి న్నిజంబుగన్ ...
విజ. వి. 2. 104.

(ప్రశస్తమైనచెండ్లని వాచ్యార్థము.)

2. ఒరవడివంటిది, ఒకపని ఇతరులు నేర్చుటకు మొదట చూపుమాదిరి.

గీ. తొంటిసీవంశకర్తలఁ బొందితనముఁ, బ్రబలు సచ్చరితంబులు బాపికాల, మేదినీనాథులకు నెల్ల మేలుబంతి, గాఁ బ్రవర్తింపకెల దుష్కర్మ వైతి. వి ష్ణు. 2 109.

గీ అతని యుత్తమ చారిత్ర మఖిలవిష్ణు, భక్తజన ముఖ్యులకు మేలుబంతి యగును దశా. 3. 152.

మ జననీ నీవు మహాపతివ్రతవు నీసౌశీల్య మిల్లాండ్ర కెల్లను మేల్బంతి రమాధవాంఘ్రి యుగళీలగ్నాత్మవై యుండుమీ. ఉ. రా. 6. 274.

ఆ. భట్టి నీకు హితుఁడు పరమవిశ్వాసియు, భట్టి బుద్ధి మేలుబంతి నీకు.. విక్ర. 3 135.

ఆ. హీనజన్మ మఱుట యెవ్వఁడే నొకప్రాణి, సంతసిలుట ముక్తిఁ బొంతగనుట, మేలె కాదె శిఖియ మేల్బంతి గాఁడె నశ్వరపు దేహ మమ్మి పరము గొనుట ... ఆము. 6. 29.

విశ. శ్రేష్ఠుఁడు, శ్రేష్ఠురాలు.

గీ. ...అవ్వలంతి, మన్ను వేలుపు మేల్బంతి మదికి మీఱు. .. నీలా. 2 45.

కం. సైకము నడుము విలాసర, సైకము నెమ్మొగము దీనిమృదుమధురోక్తుల్, సైకముఁ దెగడున్న సిలా, సైకములో నెల్ల మేలుబంతిది బళిరా.. విజ. వి. 2. 107

కం ఇంతీ మదనుని పట్టపు, దంతీ యొసపరిమిటారి తండములో మేల్బంతీ యేమే రతివూ, బంతీ దయఁజూచి నన్ను బ్రతికింపఁగదే... సారంగ. 2. 211.

మేలు(ల్మ)మచ్చు వి. (మేలు+మచ్చు) 1. ఉప్పరిగ, సౌధము.

సీ. అచ్చఁటల్ గొలువఁ గొల్వై చెల్వు గనువారి మేలు మచ్చులమీఁద మెలఁగువారి ... ఉ. రా. 3 326.

సీ. విష్ణుస్థలమణులవెలఁ దీర్చు బలుమచ్చు శ్రీల తాంగి వసించు మేలుమచ్చు .. ఘటికా 1. 140.

సీ. మేడ సజ్జ మేలు మచ్చువఁగను నుప్పరిగ సౌధ మొప్పుచుండు. ఆం. భా. 2. 17

కం. అచ్చటి యిరువంకల మేల్మచ్చులపై బారుదీరు మగువల మొగముల్, నిచ్చలపు మేలుకట్లం, గ్రుచ్చిన యద్దంబు లని తగుల్లడు జగముల్. రా. వి. 5. 66.

సీ. పచ్చడాల్ హెచ్చురాగచ్చు రాణించు డాల్మచ్చుటల్ మేచ మేల్మచ్చుగములు. కృష్ణ. 2 127.

2. బాలక్రీడావిశేషము.

కం. అచ్చనగ్గి చెలువ బాఁగన, గ్రుచ్చిళ్లను నాల్గుకంబముల యాటలు మేల్మచ్చులును గచ్చకాయలు, నచ్చనగండ్లాడు పరపయస్యలతోడన్. పాంచా. 1 57.

మేలుము(ల్ము)సుఁగు వి (మేలు + ముసుఁగు) సువాసినులు వేసికొను ముసుఁగు, అవకుంఠము,

చం. అనవరత ప్రయైధర యహీన సమీర విధూప శాల్మలీ, ఘనతరతూలరాశి పయిఁ గన్పడఁ బర్వమహాంబరోమిషంబునఁ బోలుపొందె నొక్క వెలిపట్టము మేలుముసుంగుఁ బూని యద్దినమణి కాంతిఁ దెల్పి సురదీర్ఘికఁ గ్రుంకిడఁ బోవుచాడ్పునన్.

పె. శకుం. 2. 234.

సీ. సలిలాబ్జపాణి యచ్చపు మేలుముసుఁగు నా ఫేనపంక్తులు దరిసాని యొసఁగ ...

శుక. 3. 320.

వ. .... బహ్గ్రంథంబులగు జటిమానుష కదంబంబులపయిం గముపట్టు మేల్ముసుంగుల తెఱంగున రంగుమిగిలి ఖరకరుం డురుకిరణ నికరంబులు పఱపి ... విప్ర. 2 14.

మేలురా. అవ్య. (√మేలు) ఆశ్చర్యార్థకము.

శా. ఔరా మైజిగి మేలురా నగుమొగంబన్నన్న కన్నుల్కుల, య్యారే చన్గవ సైక పుంగవునకే రఘ్వీరుకే యేలోకమం, దీ రామామణిపాటిఁ బోలఁగలదే యెవ్వానిఁ గాంచితిమో, వారిం

చెప్పవశంబె యిజ్జగతి దైవానుగ్రహం బెట్టిదో.
ఇందు. 5. 114.

మేలురాక. వి (మేలు + రాక) స్వాగతము

ఆ. ... సంప్రీత జనలోక, రాకవచ్చె మేలురాక
యగుచు. ..
భాగ. 10. పూ. 963.

మేలురాసి. వి (మేలు + రాసి) తూర్పెత్తిన ధాన్యపు ప్రోగు (శ. ర., చి. ని., బ్రౌ.).

మేలువడి విశే. (√. మేలు) ఋజువు.

వ. ఆతండును గొండరామాలి సేయు సత్కారం బంగీకరించి ముహూర్తమాత్రంబు విశ్రమించి మేలువడిచూపునం జూచి ప్రస్తావనోచితంబుగా నిట్లనియె,
హర. 4. 17.

శ్లో. ఉమాం స పశ్యన్నృజునైవ చక్షుషా.
సం. కు. సం. 5.32

మేలువడు = మేలుపడు. అ. క్రి. (మేలు + పడు) వలపుగొను

చం. కమలదళేక్షణా యమరకాంతు జయంతుఁడు
నేను గూడియుం,టిమి కద నాఁడు వాని నెఱ
నీటు ల వెక్కడ వాని వింతయా, దముఁకు
వాని యిచ్చకపుఁ దల్కులకున్ మఱి వానిమేని
డాల్, కొమరున కేను మేలువడి గుత్తకు
నిచ్చితి నేమి చెప్పుదున్.
కువల. 4 176.

మేలువాఁడు. వి. (మేలు + వాఁడు) 1. వల్లభుఁడు. వలపుకాఁడు.

గీ. . . అంబుదపుడంబు మీఱుగాత్రంబు వాని,
మేలు సమకూర్చు నలమేలు మేలువాని.
ఘటికా. 2. 195,.

గీ. .. భువనసుందరి యనియెడు భోగసతికి, మేలు
వాఁడు .. సారంగ, 3. 125

2. జారుఁడు.

కం. వలచివసతి కేచిన్నెలు, గలవో యచ్చిన్నెలెల్లఁ
గనుపించుచు న,వ్వెలవెలఁది సోమదత్తుని, వలకు
న్లోఁబఱిచి మేలువానిం జేసెన్.
శుక. 3. 52.

గీ. .. జారుపేరు మేలు,కాఁ డనఁగ మిండఁడన
మిండగీఁ డనఁదగు .. ఆం. భా. 3. 115.

విశే. 1. శ్రేష్ఠుఁడు.

గీ. మేదినీంద్రులలో నెల్ల మేలువాఁడు ....
సారంగ 3. 125.

2. శుభకరుఁడు.

సీ. మను మేలువాఁ డనఁగను శుభకరసంజ్ఞ...
ఆం. భా. 3. 3.

మేలైవచ్చు. అ. క్రి (మేలు + ఐ + వచ్చు.) అచ్చివచ్చు.

సీ. అచ్చివచ్చె ననంగ నైవచ్చె ననఁగ మేలైవచ్చె
ననుట యొా ...
ఆం. భా. 3. 94.

మే(లుక)ల్కత్తి వి. (మేలు + కత్తి) ఖడ్గము, అడిదము

సీ వాలు ఖండా కరవాలు మేల్కత్తి తరవారి
నరాజి పిరంగి యడిద, మన ఖడ్గనామ మై
యలరుచునుండును ..
ఆం. భా 2. 214.

మేల్తరము. విశే. (మేలు + తరము) శ్రేష్ఠము.

చం సరిగ మెఱుంగుఁ జంటకుబుసంబునఁ జన్గవ.
పిక్కటిల్లి మే, ల్తరమగు కావిపింజియ పదం
బులఁ జిందులుద్రొక్కఁ ...
వాల్మీ. 2. 130.

ఉ విండ్లకు మేల్తరంబు ఘనవేణి కనుంబొమ
దోయి బంగరుం, గిడ్డకు మేటిసాటి తులకించు
చనుంగవ ... హంస. 1. 61

మేల్దాపరి. వి (మేలు + దాపరి) వేశ్య

సీ. పడపుఁజాన గడించు పడఁతి మేల్దాపరి
భోగపుఁజేడియ బొత్తుటాలు ... నా వేశ్య
వెలయు ... సాం. ని. మాన. 13.

మేల్పని. వి. (మేలు + పని) శుభకార్యము.

ఆ. అప్పు డదను దెయ్యు దలంచి పత్తి యొబ్బయు
నుమం|తుఁ డనఁగఁ బరఁగు ప్రెగ్గడయును
మేళ్పనికిఁ గడఁగి కూరుపఁ దగు, నరకుతెల్లి
పంతపమునఁ గూర్చి. అచ్చ. రా. అయో. 44.

మేళ(ము). సం. వి. అ. పుం. వేశ్యాది జనసమూహము (ఈ యర్థమునకు సంస్కృత గ్రంథములయందుఁ బ్రయోగము కానఁబడదు.)

రగడ .. మిన్నులఁ దవనికి నించె మేళములుఁ
దాళములు. రాఘవ. 2 6.

గీ. మేళముఁ గూడివిటులతో మేళమాడి, కొమ్మ
నత్తురు వెలజాతికొమితె లెవుడు .. ప్రబంధ. 19.

వ. .. రామలింగసాని సర్వసాని సైతమైన మేళ
1 కి, కాకాండిని గ్రామం ...
తిరుమలలమంగారి చెన్నకిఁద వరిమడి. ఖం.
దశా 702.

మేళగాఁడు. మి. విశే. (మేళము+కాఁడు)

1, మేళము వాయించువాఁడు (శ. ర.).

2 వర్తకసంఘమున నుండువాఁడు.

వ. అనుమఁ దలంగిపోక యిట్టునట్టుం జుట్టు
మెట్టాడు చిట్టివడుగుల నానట్టు వగవునం
గోపంబుఁ గదుర నవలించుచుం దనమేళగాంద్ర
నాలోకించి ...
ప్రభా. 1. 107.

మేళగి(వి)ంచు. స. క్రి. (√మేళము) 1. జతపఱుచు.

చం. ప్రహారిచరింతు రెప్పుడును భైరవు లర్ధనిశా
గమంబులన్, గహాకహా నిష్ఠురాట్టహాస గర్విత
కంఠకఠోరహుంకృతుల్, బహుల భుజాడమడ్డ
మరుఘాంకృతినాదము మేళగించి డిక్కు
హారము లోర్చుహాటకపుఁగోటల మీఁదట దక్ష
వాటికన్. భీమ. 1. 108.

2. కలుపు, మిశ్రముచేయు.

ఉ. భావము పల్లవింప నొకపంకజలోచన ప్రాసె
నొక్కఁ ల, జ్ఞావతి మించుగుబ్బవలి చన్నుల పై
మకరికలాపమున్, ... వావిరిఁ గమ్మనీరు
మృగనాభిరసంబున మేళవించి ...
నైష. 3. 102.

గీ. తేనెయును గోఘృతంబును దిలలు మేళవించి
సౌభాగ్యపతయే యటంచు వేల్చి ...
వరాహ. 9. 59

వ. ... పరితుణ్ణకాశ్మీరకేసరాసారంబులు, పరి
మృదితశైలేయసారంబులఁ బసిమి యొసఁగ సగఁ
బాలు మేళవించి...
వసు. 2. 11.

తే. వీణ లోనగువాని తీగమున్న గునవి స్వరాను
కూలముగ నమర్చు

సీ. మేళవించినవి సుమ్మీ దీనిమెట్లని మానస
లాంసంబున మహతిఁ జేర్చి ...
పారి. 5. 86.

శా. ... ప్రభాతాయాతవాతాహతా, లోలత్తం
త్రుల మేళవింపఁగదవే లోలాక్షి దేశాక్షికిన్...
మనుచ. 3. 57.

సీ. వినికి వేళయి దంచు వీణె మెచ్చుగ మేళవించి
తెచ్చిన గానవిద్యదాని ..
ఉ. రా 4 223.

అ. క్రి. కలియు. మిశ్రమగు.

సీ. చూపుల నిగురొత్తుసోలంబుతోడన సోలంబు
తనువున మేళవింప ... విక్ర. 1. 166.

సీ. గిల్కు గిల్కునమ్రోయు కింకిణీపుఞ్జంబు తాళ
మానంబుతో మేళవింప ..
క్రీడా. 1. 136.

కం. పతత్త్రితయము నొకచో, భూతలమున మేళ
వించి పొగడొందుట మ, చ్చేతోగతి దోఁపదు
సము, పేశావృతి ముకురకుటీనిభమును లోలెన్.
పాండు. 1. 155.

మేళము. విశే. స్వరాద్యనుకూలముగా నమర్పఁబడినది.

శా. వాలారుం గొనగోళ్ల నీ వలసతన్ వాయించు
చో నాటకున్, మేళం బైనవిపంచి నిన్న

మొదలుగ్ సీ వంటమిం జేసి యా,యాలా
పంబె యపేఁ బల్కెడు ...
మనుచ. 3. 57.

వి 1 సన్నాయి మొదలగు వాద్యముల జత

ఉ. మేళము ఘుమ్మనన్ శ్రుతి సమేతముగన్ జత
గూర్చ మద్దెలన్, దాళము లావజంబులును
దండెలు జంగులు నొక్క మ్రోఁతగా.
శ్రీరం మా. 4. 153

2. రాగానుగుణముగ స్వరస్థానములయందు మెట్లు కుదుర్చుట.

సీ. పాలు పొంద నలగుణంబులపై కుత్రు ల్గూర్చి
సారెఁ దమేళ ప్రకార మరసి ...
హ స 2 63.

జ మేళగించు.

మేళరామక్రియ. సం. వి. ఆ. స్త్రీ. (సంగీ.) ఒకానొక రాగము, ముప్పదిరెండు నపుంసక రాగములలో నొకటి

సీ. . మేళరామక్రియ గౌళ నారాయణ
గౌళ ... హంస. 5. 124

సీ రామక్రియయు మేళరామక్రియ వసంత
సామంత శుద్ధవసంత మధ్య, మాదులు ...
ప్రబంధ. 96.

మేవ. వి. మత్స్యవిశేషము, ఒకవిధమగు చేఁప. (శ. ర., బ్రౌ.)

మేవడి వి. (√మే) నమ్రత.

ఆ. అతినృపాలు పెంపు నాత్మీయశక్తియు, నెఱిఁగి
మూర్ఖవృత్తి నెదురుపడక, యుచితవృత్తి నతని
యుద్ధతి మేవడిఁ, గడపి హీనబలుఁడు నెడక
నిలుచు... భార. శాం. 3. 90.

2. ఉపాయము.

ఆ. కయ్యమునకు వలదు కాల్ద్రివ్వ నధిప సా, మ
మున భేదమునను మార్తుమనము, మెత్తఁజేసి
చెఱుచుమేవడిఁ దప్పించి, కొనుతెఱం గెఱింగి
కొనుట మేలు. భా. శాం. 2. 282.

సీ. తెఁసిఁ మేవడిఁ సరుల గాయపు గని కన్నుల
చెమ్మన వన్నుఁ గాంచి ... నిర్వ. 8. 72.

విశే. ఉచితము.

చం. ప్రియ మెసఁగం దగం బిలిచి పెట్టెడికూడది
తిన్నకూడు ద, క్కయవయహీనతం దమకు
నాపద యైనెడ నిట్టు నట్టు నే, మియ నరలేనికూ
డదియు మేవడి యై చను ...
భార. ఉద్యో. 3. 222.

చం. తనమది లజ్జ వాపి వసుధాపతి మేవడియైన
మాటపొందు, వఁదగఁ జేరికోరికలు దోఁచుతెఱం
గెఱుఁగం దలంచి య,ల్లన యడుగంగ సమ్మద
విరాసము నేఁడైఱ నెమ్మొగంబు నూ, తనరుచి
నొప్పఁగా వికచతామరసానన వేడ్క ని
ట్లనున్. నిర్వ. 8 68.

మేవడికాఁడు విశే. మేవడి + కాఁడు) 1. నమ్రత కలవాఁడు (శ. ర.)
2. ఉపాయము కలవాఁడు (శ. ర.).

మేవీది. వి. (మేలు + వీది) రాజమార్గము.

ద్వి. మేవీది వడి బండ్ల మీఁది కెత్తుచును.
ద్వి. పరమ. 7. 516 పం.

మేవు = మేఁగు (శ. ర.).

మేష. సం వి ఆ. స్త్రీ. చిన్నయేలకులు.

మేషకంబలము. సం. వి. అ. పుం. రోమముతో నల్లిన గొంగళి, ఉన్నికంబళి.

మేషము. సం. వి అ. పుం 1. పొట్టేలు, గొఱ్ఱె. 2 మేషరాశి.

మేషాండుఁడు. సం. వి. అ. పుం. ఇంద్రుఁడు.

మేషి. సం. వి ఈ. స్త్రీ. 1. ఆఁడుగొఱ్ఱె. 2. తివిశము, నెమ్మి (వృ వి.). 3. జటామాంసి (వృ. వి.).

మేహఘ్ని. సం వి. ఈ. స్త్రీ. పసుపు

మేహనము సం. వి. అ. న. మూత్రవిసర్జనము, ఉచ్చపోయుట. 2. మూత్రము. 3. శిశ్నము.

మేహము. సం. వి. అ. పుం. 1. మూత్రమువిడుచుట. ఉచ్చపోయుట. 2. మూత్రము, ఉచ్చ. 3. ప్రమేహరోగము. 4. పొట్టేలు, గొఱ్ఱె.

మై

మై = మయి. వి 1 శరీరము.

సీ. సుదతి నీమై చక్కఁజూచుట కోడెదఁ గను
బాటు వారయునో యని తలంచి ...
భార. విరా. 2. 47.

చం. ..కాంతకు గొజ్జఁగినీటి తేటచే, జలకము లార్చి
మైఁ గలయఁ జందనపంక మలంది యొంత
యున్ ... విక్ర. 1. 136.

సీ. ఉత్సాహ మొదవ మై నుబ్బించె నేనియుఁ బచ్చి
గోడలజాడ విచ్చు దిశలు.
ఉ. రా. 2. 196. పారి. 2. 49.

2 జన్మము.

కం. ఇల నొఱగె నట్లు భుజగం, బులు పెనఁగొన
రాముఁ డాదిపురుషుం డయ్యున్, బలి ముని
బంధించినయా, ఫల మొకమైఁ గుడువ కేల
పాయు ననంగన్. భా. రా. యు. 567.

3. పార్శ్వము

మ. . . వీఁడె పతి చేర్పం జేరె నంచున్ మదిన్,
దొలఁగం గోరి యొకింత |యోరసిలి కాంతుం
డున్నయా మైకిఁ జే,రె లతాతన్వి విభుండు
తా నపుడు తార్చెన్ సెజ్జకున్ ....
చంద్రా. 6. 138.

ఉ. వేత్రముఁ గేలఁ బూని ... నిశ్చలు లై
యిరుమై మానాబ్జను, ద్గాత్రులదంతి వక్త్రిల
శతంబు వినీతి భజింప ...
ఆము. 6. 96.

4. విధము.

కం. తలకొని నీకుం బ్రాణం, బులు డావక మోపి
నట్లు పోరఁగ నిమ్మైఁ, బలుకఁ దగునె ...
భార. భీష్మ. 3. 175.

కం. ఒడ లెంతయుఁ బులకింపఁగఁ, బుడుకుచు
మేఁముల మోసపుచ్చుచు నమ్మై, నెడఁగు
సిలుగులం బెట్టిరి, పడఁతుక లాఋష్యశృంగుఁ
బార్థివముఖ్యా ..
భా. రా. బాల. 79.

శా. ... ఏ,మేమీ కృష్ణుఁడు మూఁదలోఁ బలెనె
తా నింద్రద్రుమోత్పాటనం, బీమై నిచ్చటఁ
జూప వచ్చె నది మేలే ... పారి 4 60

. । డవ

ఉ. చిత్తము లుల్లసిల్ల నలసింహకిశోరము
లొక్కమై మదో, న్మత్తగజావళిం బొదువు
మాడ్కి ... భార. ఉద్యో 2. 140.

6. మీఁదు.

ద్వి. అతనితోడిద లోక మరి కూడు నీళ్లు, మఱిఁ
దలంపక నేలమై శ యనించు ..
ద్వి పరమ. 4. 311.

ద్వి. పనుపడఁ గదళికాపత్రముల్ పఱచి, యం
దుమై వేర్వేఱ నావిదు లునిచి -
ద్వి. పరమ. 4. 267.

స. మైకొను, మైకోలు, మైగవి, మైజాఱు,
మైజాఱుచీర, మైతాలుపు, మైతెంచు,
మైపూఁత, మైమఱచు, మైమఱపు, మైమఱువు.

మై. ప్ర. 1. తృతీయావిభక్తియందు వచ్చెడి ప్రత్యయము.

ఆ. ఒంటిమైఁ గళింగు నరవడిఁ దలపడి, పుత్ర
సోదరాప్తభూరిసైన్య, హీనుఁ జేసి ...
భార. భీష్మ. 2. 84.
(ఒంటిమై = ఒంటిగా)

మ. అయకాలంబునఁ బ్రాణిజాతము ననాలస్యం
బుమై మ్రింగ వేఁ,డి యుదగ్రోద్ధతిఁ దోఁచు
దండధరుమాడ్కిన్ వచ్చుదుర్వారని, శ్చయు
నాశాత్రవుఁ గాంచి ...
హరి. ఉ. 1. 151.

మ. ... చెప్పెద సమాధానంబుమైఁ గార్యముం,
గనుఁగొ మ్మాహవభూమి రాముఁ డెనయంగా
రాదు ... భా రా. అర 1. 247.

2. చతుర్థీ విభక్తి ప్రత్యయము.

చం. అడవికి వేఁటమై నరిగి యాతఁ డొకానొక
నాఁడు ... పాండు 5. 14.

వ. మకరకేతనుతండ్రిమై నంకితముగ, నొక
కొన్నిపద్యంబు లొనరించి మఱియు ...
ద్వి. పరమ. 3 165 పు.

3. సప్తమీవిభక్తి ప్రత్యయము.

సీ. రాత్రిమైఁ దాఁకి క్రూరతఁ బోరి మగఁటిమి
వాసిన యంగారపర్ణుకంటె ...
భార. కర్ణ. 2. 24.

ఉ. అప్పుడు కర్ణసైన్యమమరాధిపనందనుఁ జుట్టు
ముట్టఁ దే, రుప్పరవీథిమై వలయ మొప్ప వెసం
బఱపించి క్రీడి ... భార. విరా 5. 98.

ఉ. ఎవ్వఁడు కోరి తాను నొకరెక్కుడు
వీరుఁడపోలె రాత్రిమైఁ, జివ్వకు వచ్చి మ్రుచ్చి
మిగఁ జేరినవాఁడు ... ఉ. హరి. 3. 48.

మైందహనుఁడు సం. వి న్. పుం. మైందుని జంపిన వాఁడు, కృష్ణుఁడు.

మైందుఁడు. సం. వి. అ. పుం. కృష్ణునిచేఁ జంపఁబడిన యొకానొక రాక్షసుఁడు.

మైతము = మయితము. వి. మత్తు.

ద్వి. ఉడుగనిమదముల నొలయు తుమ్మెదలు, కడు
నొప్పు నమ్మదకరు లెల్ల నిపుడు, కడు మేనుకిల్ల
మైకంబులతోడ, మెడ లెత్తుకొని క్రుక్కి
మెదలకున్నవియు ...
రం. రా. యు. 280 పు 22 పం.

మైకొను = మయికొను. మేకొను. స. క్రి. అ. క్రి. (√మై¹.)

1. సమ్మతించు, అంగీకరించు.

శా. .. విఖలస్త్రీరత్నమున్ నీకు నే. నావా
హించితి మీరు సన్మిథువచర్యాసక్తి మైకొన్న
నా, లోవిశ్వోదయ కార్యసిద్ధియగు ..
కు. సం. 1. 72

మ. ... ఉ, న్మదుఁ డై యింతి వధింపఁ గాదనక
యన్యాయంబు మైకొన్న నా, పద లేతెంచుట
కేమి సందియము... భా. రా. యు. 1413.

కం. మమకారదూరునకు మిత్రములు గళత్రములు
నన్నదమ్ములు నను బం, ధములపరిష్వంగము
ధర్మమె మైకొన మఱుఁగు సగము మైలయు
సగమే ...
పాండు. 5 220 కు. సం 410.

స. క్రి. పొందు.

సీ. అల్లదనంబున యసువు మైకొనఁ జూచునడపు
కాంతికి వింతతొడవు గాఁగ...
భార. విరా. 1. 245

అ. క్రి. కలుగు.

సీ. లలితమాణిక్యకళలాకలలాగు మైకొన స్తనమ
ధ్యన భంగిఁ గొమ్ము లొప్ప ...
భా. రా. అర. 2. 24.

మైకోలు = మయికోలు. వి. (√మైకొను) సమ్మతి, అంగీకారము.

శా. ... నీ, వాలేఖర్షభునాజ్ఞ నేయఁ దగదే
యజ్ఞాతి మైకోలు మైన్ ... నై ప. 3. 125.

సీ. అల్లయాచెలి మంచి దని మెచ్చుకోఁ గోపగించ
మైకోలు గాంచు నేర్పు .... కువల. 5. 35.

సీ. ఇయ్యకో లొప్పికో లీకోలు మైకోలు
మేకోలు ... ఒడబా టనుట కనుపట్టుచు నుండు
సమ్మతిపేరు... ఆం. భా. 1. 104.

మైగలి = మేగలి. విశే. (√మై¹) కూరుఁడు.

ఉ. ధీరజనోత్తముండు సహదేవుఁడు మైగలి
దుస్సేనుఁడున్, వీరులు పిచ్చలింపఁ బ్రజ
వి న్నద్రువం బోరి నార్వఁ బోరుచో ....
భార. కర్ణ 1. 116.

మైజాఱు = మయిజాఱు. వి. (మై¹ + జాఱు) ఒకవిధమగు పైఁటకొంగు. (కొంత యెడమెడముగా నడ్డకమ్ములు పాఱించిన యొఁడుదాని చీరకొంగు. శ. ర.) చూ. మైజాఱుచీర.

మైజాఱుచీర. వి. (మైజాఱు + చీర) ఒకరకమగు పైఁటకొంగు గలచీర.

సీ. గొంటుపూసలు రెండు గుండ్లముంగఱలు
మైజాలు చీరలు పెనసన్నగొలుసు ...
శుక. 2. 332.

సీ. కాసెకట్టిది యేల కప్పురుగా మైజాలుచీరఁ
దాల్చి మటంచుఁ జిమ్మరేఁగు..
శుక. 2. 456.

మైతాలుపు. వి. (మై^{1} + తాలుపు) ప్రాణి, శరీరి (శ. ర.).

మైతెంచు. స. క్రి. (√ మై^{1}) ధ్యానించు.

మ. శివు గౌరీసహితంబు సన్మనములం జింతించి
మైతెంచి భైరవు యోగీంద్రులఁ గొల్చి ...
కు. సం. 9. 327.

మైత్రము. సం. విణ. (అ. ఈ. అ.) మిత్రుని సంబంధమైనది. వి. అ. పుం. ఒకానొక సంకరజాతి. న. 1. మైత్రి, స్నేహము. 2 అనూరాధా నక్షత్రము. 3. ఆదిత్యలోకము (వాచ.). 4. పురీషోత్సర్గము. 5. ఉష్ణకాలము.

మైత్రావరుణి. సం. వి. ఇ. పుం. అగస్త్యుఁడు.

మైత్రావరుణుఁడు. సం. వి. అ. పుం. అగస్త్యుఁడు.

మైత్రి. సం. వి. ఈ. స్త్రీ. 1. దయ.

కం. మైత్రిం బోలెడు ధర్మము, ధాత్రీదివిజులకు
లేదు... భార. శాం. 5. 102

శ్లో. జప్యేనైవ తు సంసిధ్యే ద్బ్రాహ్మణో నాత్ర
సంశయః, కుర్యా దన్యన్న వా కుర్యా న్మైత్రో
బ్రాహ్మణ ఉచ్యతే.

2. స్నేహము, చెలిమి. 3. అనూరాధా నక్షత్రము.

మైత్రుఁడు. సం. వి. అ పుం. 1. గొప్ప బ్రాహ్మణుఁడు, బ్రాహ్మణశ్రేష్ఠుఁడు. 2. స్నేహితుఁడు

మైత్రేయము. సం, వి. అ. పుం ఒకసంకీర్ణ జాతి.

మైత్రేయిక. సం. వి. అ. స్త్రీ. మిత్రయుద్ధము, స్నేహితుల యుద్ధము (త్రి. ని.).

మైత్రేయుఁడు. సం. వి. అ. పుం. 1. ఒకానొక ముని, 2. బుద్ధదేవుఁడు .

మైత్ర్యము సం వి. అ. న. స్నేహము, చెలిమి.

మైథిలి. సం. వి ఈ. స్త్రీ. సీత.

మైథిలుఁడు. సం. వి. అ. పుం. మిథిలాధిపతి.

మైథిలులు = మిథిలాజనులు.

మైథునము సం. విణ (అ. ఈ అ) 1. దంపతులుగానైనది, జతయైనది.

2. వివాహముచేఁ గలిపినది. 3. రతిసంబంధమైనది వి. అ. న. రతి, సురతము, (దీనియంగము లెనిమిది.)

శ్లో. స్మరణం కీర్తనం కేళిః ప్రేక్షణం గుహ్య
భాషణం, సంకల్పోఽధ్యవసాయశ్చ క్రియా
నిష్పత్తిరేవ చ, ఏత న్మైథున మష్టాంగం
ప్రవదంతి మనీషిణః.

2 వివాహము. పెండ్లి, 3. పరస్పరము కలియుట, కలయిక, కూడిక. 4. అగ్న్యాధానము, దంపతులగ్నిని స్థాపించుట.

మైద^{1} వి (సం. మదః) మత్తు, మైకము.

చం. తనువునం నిత్యపుష్పితల తాతటిలోనన యుండి
నిద్రమైఁదను బడి రేప మేల్కను ముదాం
మధువ్రత నాథుభంగి .. హరి. పూ. 6 40.

మైద^{2} వి కురంటకము, గోరంట (వ్య.వి.).

సీ మైద గోరంట నా మనుఁగురంటక సంజ్ఞ ...
అం. భా. 3. 57.

మైదు. = మయిదు. వి. 1 మాయ.

2 మైకము.

3. చొక్కుపొడి (శ. ర.).

మైనపుజిడ్డి వి. (మైనము + జిడ్డి) మైనపుగుడ్డ (శ. ర.)

మైనపువత్తి వి (√మైనము) దీపము వెలిగించుటకు మైనముతోఁ జేసినవత్తి (శ.ర.).

మైనము = మయినము. వి. (సం. మదనః) సిక్థకము, మధూచ్ఛిష్టము.

సీ. బూది బ్రుంగిన మొగంబున గౌదకట్టు మైనపు
మైలప్రోఁ జౌతు నా వెలుంగ ...
అము. 6. 80.

చం. కలికి వరాటరా జవ్వడు గప్పఁ బీడెము పెట్టె
నవ్వుచు,నన్నలు నడపంబు వానికి ఘణాఘఁపల్లి
దశాంతరంబునన్, బలితపుఁజేలు మైనమునఁ
బన్ని యతం డది సూచి భీతిఁ ద,మ్ముల మిం
చైచిన న్నగిరి మూఁగిన రాజకుమారు లంద
ఱున్ నైష. 6 141

గీ. ... మైన మనఁగ, బొలుచు సిక్థంబు .
ఆం. శా. 2. 280.

జ: మైనపుబిడ్డి, మైనపువత్తి

మైనాకస్వస. సం. వి. ఆ. స్త్రీ. పార్వతి, మైనాకుని తోఁడఁబుట్టువు.

మైనాకుఁడు సం. వి. అ. పుం హిమవంతుని పుత్రుఁడు (పర్వతవిశేషము).

మైరిభుడు సం వి. అ పుం. జాలరి, కైవర్తుఁడు (శ. ర.).

మైపూఁత వి. (మై^{1} + పూఁత) కలపము, అంగరాగము.

గీ. చెమటచిత్తడి మైపూఁత దెమలి చనిన, నెమ్మ
నంబునఁ దమకంబు నివ్వటిల్ల ...
విక్ర. 4. 226.

సీ పుడమిపై నిచ్చలుఁ బొరలుచో మెదలిన
బూడిద మైపూఁతబూది గాఁగ...
అధ్యా. రా. సుం. 28.

మైపూఁత పసపు = చాయ పసపు.

సీ మైపూఁత పసపును మధుకంబు సైంధవ
లవణఁబు చిత్రమూలంబు బరడు . .
అప్ప. 2. 431,

మైపోఁక. వి.శే. తేలిక కాశీ. 6. (శ. ర.)

మైమయి = మయిమయి, మైమేయి, మైమై.

వి. అనాయాసము.

మ ప్రగుణోత్సాహులు యాదవోత్తములకుం
బ్రత్యర్థులై తొల్లి యే,మగలున్ మైమయిఁ
బోరొనర్చిరె వృథామానాతులుం డైనయీ,
పగతుం డెంతటివాఁడు...
హరి. ఉ. 6. 131.

ఉ . . ఆ భూపిబుదుండు నీవు ననుఁ బొందక
పోఁడెడు నన్న మైమయిన్, బోవఁగ నేఁ
యిత్తునని పూని నృపాత్మజ వంటఁబట్టి ...
భోజ. రా. 4 225.

మైమఱచు. అ క్రి. (మై^{1} + మఱచు) ఒడలెఱుఁగకుండు, పారవశ్యమునొందు.

ఉ. . ప్రాణసఖుఁ డిప్డు మైమఱచి నిదుర
వోవఁగ ... దశా. 1 275.

వ. ఇట్లు వారసీమంతినీకృతనిరంతరలతాంత
శరలీలాసంతోషితస్వాంతుం డై మైమఱచి
విక్ర. 6. 107.

2. మూర్ఛిల్లు.

గీ. మైమఱచెఁ గడపట్టె సొమ్మసిల్లె ననఁగ మూర్ఛ
కాన్ సాం. ని. మాన. 42.

మైమఱపు వి (√ మైమఱచు) 1. మూర్ఛ.

సీ. ... మైమఱపు భ్రమరి, యనఁగ మూర్ఛా
వ్యాయం బలరారుచుండును .
అం. శా. 2. 223.

2. పారవశ్యము (శ. ర.).

మైమఱువు = మేమఱుఁగు. వి. (మై^{1}+ మఱువు) కవచము, తనుత్రాణము.

గీ. ఖల్లముల గట్టిమైమఱువెల్లఁ జించి, యతని
నెత్తుటిలో ముంచె శితశరముల ...
భార. భీష్మ. 2. 54.

సీ ... మావుల రెంట మైమఱువు నొకట, నాత
పత్త్రము రెండు శాతశరంబుల ఘనరయం
బునఁ ద్రుంచి ... భా. రా. అర. 1. 221.

కం. తామసుఁడును దుర్నీలుఁడు, నై మైమఱువు
లును వాండ్లు నమ్ములు గదలున్ ...
మార్క. 5. 111.

ఆం. భా. 2. 204.

మైమెయి = మైమయి. వి. అనాయాసము.

చం. ... ఎంత భీకరబలు లయ్యు వహ్నిఁ బడి-
కాలక మైమెయిఁ బోవ నేర్తురే ..
కు. సం. 12. 838.

మైమై = మైమయి, వి. అనుపద్రవము.

కం. ధర్మాత్మతనూభవుఁడెస దుష్కర్మము రూపించి
సభ నొకండును మైమైఁ, బేర్మి సెడక పో నేర్చునె.
భార. ఉద్యో 1. 25.

మైరేయము. సం. వి. అ పుం. న. ఒకదినుసు మద్యము, ఆసవము.

మైల = మయిల విశే. (సం మలినమ్) 1. మలినము. మురికియైనది.

సీ. పరవధూటుల మైలపరిధానములు గట్టు
చూలాండ్రఁ గొందఱు నోఁకుఁడనియు.
వరాహ. 11. 131.

2. అశుచి (శ.ర.).

వి. . . మలినవస్త్రము, మురికిగుడ్డ.

కం. ... నేఁ బ్రాకట భూసుర కన్యక, నీ కట్టిన
మైలఁ గట్ట నేర్తునె యనినన్ ...
భార. ఆది. 8.155.

ఉ. ... చేబలు వొప్ప నోఁకుడుం, బట్టము కట్టు
కొన్న వృషపర్వుని కూఁతుర నట్టి నేను నీ,
కట్టినమైలఁ గట్టుదునె కావరమేఁటికి వచ్చె నీ
కనన్ ... యయా. 3, 75.

ద్వి. ఉడికించి విదిలించి యుదికి ఘట్టించి, మడ
చుట మైలలు మడుగు సేయఁగను.
పండితా. దీక్షా. 86 పు.

2. మాలిన్యము. మురికి.

ఉ. ... ఒక్కప్పుడు మైల దోఁప నడయాడదు
రాధ ముకుందు చెంగటన్ ... దశా. 8.220.

3. మడ్డి

సీ. బూది బ్రుంగిన మొగంబున గొదకట్టు మైనవు
మైల పాఁకౌత సా వెలుంగ ..
ఆము. 6.60.

4. చీకటి, అంధకారము.

చం. బిలిబిలిమైల నల్దెసలఁ జేకొని యొన్ జని యొన్
మరీచికల్ ... హంస. 4. 4.

5. ఎఱుపు తెలుపు పసుపు నలుపు కలిసిన రంగు.

ఉదా – మైలావు.

జ, మైలక్రోవి, మైలచాయ తొండ, మైలపడు., మైలసంత, మైలారి, మైలారు, మైలావు.

మైలక్రోవి. వి. (మైల+క్రోవి) మురళి (శ.ర.).

మైలచాయతొండ వి. (మైల+చాయ+తొండ) ఒక దినుసుతొండ (శ.ర.).

మైల(ప)పడు అ క్రి. (మైల+పడు.) 1. మాలిన్యమునొందు, కళంకితమగు

చ. ... నిజవంశము మైలపడంగఁ జేసి యింట
జగడ మింటిలోనె హావణింపక నీవిటులొంటి
వచ్చుటన్ . . జై భా. 6. 28.

2. కాంతి హీనమగు.

ఆ. అగ్ని సల్లనైన నబ్జమిత్రుఁడు మైలపడ్డ నుర్వి
వ్రాలఁబడిన మేరు, నగము సంచలించినను
బొంకు పొరయునే, సాదుపలుకు నెమ్మనమున
నమ్మ. భార. అశ్వ. 1.38.

మైలసంత. వి. (మైల+సంత) మత్స్య మాంసాదులు విక్రయించు సంత

గీ ఇంతులకుఁ బ్రీతిగా మైలసంతలోన...
క్రీడా 77

మైలారి = మయిలారి. వి. (మైలారు) ఒకానొక క్షుద్రదేవతను బూజించువాఁడు

వ మైలారి మన్నెరితలారి తురకపింజారి విప్ర
వినోదులును
హంస. 3 29.

మైలారు. వి. (√మైల) ఒకానొక క్షుద్రదేవత

గీ సందులను నారసంబులు నలుపువారు, నెడము
గుడిచేత నారతు లిచ్చువారు, సాహసము
మూర్తి గై కొన్న సరణివారు, ధీరహృదయులు
మైలారు పిరభటులు
క్రీడా 142.

సీ గొంగ మై మైలారుఁ గొనియాడు నొకవేళ
నొవలిపై బండారు పసుపు దాల్చి.
కాశీ. 7.230

మైలావు వి (మైల + ఆవు) ఎఱుపు+పసుపు+తెలుపు+నలుపు గలసినరంగు గల ఆవు. (పొగచాయ గల ఆవు అని శ.ర.)

మైలుతుత్తము = మయిలుతుత్తము. వి. (సం. మయూరతుత్థమ్) ఒకనొక మందు వస్తువు(శ.ర.).

మైవడి = మయివడి విశే. అనుకూలము.

వ. ... నెఱ సంగడీలకై వడి నెల్లనడవడికి మైవడి యై మెఱయు చిఱుఁదొడలును ..
వృసిం. 3. 14.

వి. 1. సమ్మతి

వ. అంత వసంతకుం డక్కుసుమకోమలి నూరార్చి కుసుమాయుధుపురవతారంబునకు నుద్యోగింపు మని మైవడి నూలుకొలిపి.
కు. సం 5. 581.

ద్వి వడ్డింపఁ దపసి మైవడి నారగింప.
బస. పు. 6. 499 పం.

గీ బెదరి చేరని బలియుని బిగియఁబట్ట, కతని మైవడినే వచ్చి హత్తఁ జేఁత, క్రమము పెనఁగెడు బలుమీను త్రాటఁ జేఁదు, నొడ్డుగాలంపు వేఁటకాఁ డుపమ గాఁడె.
ఆము. 4 251.

2. ఆనుకూల్యము

చం. వెలయు నుమామహేశ్వరులవీర్యమునం దుదయించునట్టి దోర్బల కలితుండు గాని సుర పాలకవిద్విషుఁ దారకాసురున్, గెలువఁడు పోరిలో మకరకేతనుఁ బంపుఁడు వారికిం దపశ్చలనము సేసి మైవడిఁ బ్రసంగము సేయు జగద్ధితంబుగాన్.
కు. సం. 4. 389.

3 నేర్పు.

చం. ... తగిన పల్కులమైవడిఁ గల్పసుందరిన్, జనపతియందుఁ జాల విరసం బగు చందముఁ బొందఁ జేసితిన్ ...
దశకు. 7. 52.

4 విధము, రీతి

కం. మేలవు మైవడి నగవున, మేలుపులం దోడి వారి పిఱుంచి ... నైష 3 67.

మైసరి = మయిసరి వి జక్కిణి యను నాట్యము నందలి యంగవిశేషము.

సీ. లాఁగు మైసరియుఁ బల్లటియుఁ గత్రియు బెళుకు విలసిల్లు జక్కిడివిధ మొకర్తు.
ఉ రా 6. 139.

మొం

మొంటె = మొరిటె.

సీ. ... మొంటె మొరిటె యనఁ బ్రహ్వాళూర్వాఖ్య యలరుచుండు ... అం భా. 2 240

మొండరి. విశే. (మొండి + అరి^{3}. స్వార్థమున) మొండివాఁడు, మూర్ఖుఁడు.

ద్వి. ఒకవిచారము మాకు నొదవె నీరాజు, సుకవాసి పనిపంద చూవుగుఱ్ఱంబు .. మొండరి చల్ల చప్పుడు గోడ చేర్పు, చండిపో తనునట్టి జాడ నున్నాఁడు.
ద్వి. హరిశ్చ. ఉ. 1466 పం.

ద్వి బండఁ దనక కడుమొండరి యనక, రెండు చేతులు లేని మొండి వీఁ డనక.
పండితా పురా, 101 పా.

మొండి = మొండు. విశే. (సం. ముండమ్. ప్రా. మొండం) 1. చేతులు కాళ్లు తెగిన వాఁడు, తెగినది, కాళ్లు చేతులు లేనివాఁడు.

ద్వి. మొండి యైనెత్తుట మునిఁగి యున్నాఁడ, దండించి బేతాళ తల ద్రుంచి పొమ్ము.
ద్వి. శ. సా. 2. 787 పం. (శ.ర.పా.)

ఉ. ... చీ కొఱమాలిన మొండివాని కే చొప్పునఁ జిక్కెనో తరుణి చుట్టలలోఁ దలవంపుచేసె.
భోజరా. 5.297.

సీ. ... మొండి నా నపదుఁ డెసఁగు ...
అం. భా. 2. 122.

2 కొంతతెగినది (కాలు, చేయి మొ.)

ఉ: తనమొండిచేతులు తలమీఁదఁ జేర్చి, కొని
సమస్కృతు లొసంగుటయు . .
ద్వి. తి. సా. 2.39 పా.

సీ . మొండి, మొఱ్ఱిన ఛిన్నత్వ మొనరును·
ఆం భా. 2. 124.

3 మొక్కపోయినది

ఉదా — మొండిగంటము, మొండికత్తి. మొ॥.

4. మూర్ఖుఁడు, మూర్ఖురాలు.

సీ. చక్కఁ జిక్కులమారి పెక్కుకురూపి దూబర
దిండి బొంకులబాన మొండి. చెన్న 2. 24.

5. బోసియైనది, వట్టిది, ఆభరణాదిశూన్యము.

ఉదా :— మొండిమెడ, మొండిచెవులు మొ.

జ: మొండరి, మొండికట్టె, మొండికెత్తు, మొండివాఁడు, మొండీఁడు.

మొండికట్టె. విశే. (మొండి) మొండితనము కలవాఁడు, కలది, మూర్ఖుఁడు; మూర్ఖురాలు.

సీ. ఆకతాయి బికారి యడిబండ గుండఁడు మొండి
కట్టె గులాము ముప్పెగోవు.
హంస. 5. 118.

గీ ....మొండి, కట్టె నాఁగను గుణనాఖ్యగాఁ
జెలంగు ...
ఆం. భా. 3. 7.

మొండికెత్తు. అ. క్రి. (√మొండి) బండతనము కలవాఁ డగు.

(వ్యవ.) వాఁడు ఎంతకొట్టినను మొండికెత్తి కదలకున్నాడు

మొండియము = మొండెము. వి. కబంధము, తలలేని దేహము.

ఉ. గం డొకపందితోఁక తొడుకం గడకం జెలం
పంది గొట్టిన, నొమ్మొండియ మూడి కుక్కతల ...
పడిన న్వరాహ మా, యండలఁ జెట్టు గుట్ట
యవ కన్నిటి కాచిన నూడ దయ్యొ ...
కకు. 4. 81.

మొండివాఁడు విశే (మొండి + వాఁడు)

1 చేతులు లేనివాఁడు

ద్వి. ఒం డేమి నీదుదోర్దండసంగతిచే, మొండివానికి
వచ్చె రెండు చేతులును
పండితా పురా. 10. 4 పా.

2. మొండితనము కలవాఁడు, మూర్ఖుఁడు

(వ్యవ.) మొండివాఁడు రాజుకంటె బలవంతుఁడు

మొండీఁడు వి. జ. (మొండి + ఈఁడు స్వార్థమున. మొండితనము కలవాఁడు, మూర్ఖుఁడు

కం. మొండీఁడు పాపకర్ముఁడు, చండాలుం డాడి
నీచజనుఁ డుత్తమవం, బు, దైవవాని వదచిన,
దండు పుడిగి చంపు టుచితధర్మము పతికిన్ ...
విజ్ఞా. 2 124(

కం తలుసంటి దన్ను నెదిరిని, నెఱుఁగఁడు దన
కొలఁది పుడుకలేలఁడు మొండీఁ, డలజాతి...
కు సం. 7.880.

మొండు = మొండి (శ. ర.) విశే. కొంత తెగినది (కాలు, ముక్కు మొ.)

ద్వి క్రుక్కక రామానుజుండు శూర్పణఖ,
ముక్కును జెవులను మొండు సేయుటయు...
రం. రా బాల. 6 పా 16 పం.

(చి.ని.పా. మోడుసేయుటయు ముద్రి. పా. మొండిసేయుటయు శ. శ. సా.)

మొండెపుగాము. వి. (మొండెము + గాము) కేతుగ్రహము. (రాహువు. అని. శ.ర..

మొండెపు రక్కసుఁడు. వి. (మొండెము + రక్కసుఁడు.) కబంధుఁడు.

కం. రెండు మొనవాఁడికోలల, రెండుబుజంబు
లును వానిరిం గూర్చి కడుం, గొండంత లెనున్న
యబ్బలు, మొండెపు రక్కసునిమేను మురియలు
చేసెన్. అచ్చ రా అర 118.

మొండెము = మొండియము. వి. (సం. ముండమ్, ప్రా. మొండం) తల లేని శరీరము.

కం. రెండమ్ములఁ గరయుగ్మము, ఖండించి సటు

ప్రచండకాండం బోకటన్, గుండెలదీప్తుల
తోడను, మొండెము భువి డొల్లఁ జేసి ముద
మున వార్చెన్ హరి. ఉ. 4 129

మ. అలకాధీశుచిదూత నిట్లతఁడు ప్రాణాంతంబు
నొందించి యా, తలయున్ మొండెముఁ
గొట్టులో మెలఁగుభృత్యశ్రేణి పాల్చెసె...
ఉ. శా. 2 822.

సీ. మొండెముల్ మొసళులు కండలు కప్పలు మెడ
డస లేనుంగుపదుపు దీవు, లు. .
ఆచ్చ. రా. యు 482
అం. భా. 2 225.

జ. మొండెపుగాము, మొండెపు రక్కసుఁడు.

మొకబంగము వి. (సం. ముఖభంగః) మొగము విఱుపు, కోపము.

ద్వి. మక్కువ వేమాఱు మామాఱు గాఁగ,
మ్రొక్కి తోకొని రమ్ము మొకబంగమెడయ...
ద్వి. పంమ. 4.318.

మొకమాలు = ముకమాలు. వి. (హిం. ముహమాల్) ఒకవిధమగు మేలుజాతిపట్టు.

సీ. పగడంపుఁగంబము ల్పచ్చరాబోదెలు గొనవారు
మొకమాలుగోడబారు.

గీ. కలిగి . అలరారుదేరాహజారమువను ...
రసిక. 3.141.

చం. సకినెలి పట్టెమంచమునఁ జాయవ కాసితివాసి
పైఁ దుర౯, గి' మొకమాలుతేపున నొగిన్ శయ
నించి మనోభవవ్యథన్ .. హంస. 1.69.

మొకము = మొగము. వి. (సం. ముఖమ్. ప్రా. ముహం) ముఖము, వదనము.

చం. .. ఊ,రక ననుఁ గన్నుఁబ్రామి విధి రత్నపు
బొమ్మల నాఁచికొన్న నా, మొకమున వ్రేలు
చున్నయవి ముప్పురమూర్తులు నంచు నార్తుఁడై.
ఉ. హరి. 2. 6.

ద్వి. చిలికిచూపులు నునుజెక్కులముద్దు, మొకము
కెంపులమోవి మొలకనవ్వులును...
రం. రా బాల. 60 పా. 15 పం.

చం. .. మీ, సకియ వివాహవేళఁ బురశాసను
పాణిఁ బరిగ్రహించుచో, మొకమున బుస్సు
మంచు నహి· ·మ్రోగిన నెట్లు భయంబుఁ
జెందునో... హర. 4. 27.

మొకమజ్జనము = ముఖమార్జనము, మొగము కడుగుకొనుట.

కం. మొకమజ్జన మై సంధ్యా, దికకృత్యము లాచ
రించి.. సారంగ 3. 156.

మొకమెఱుక = ముఖపరిచయము, కొంచెము స్నేహము.

కం. మొకమెఱుక గలదు గదవే, మకరాంకుని
యనుఁగుమేనమామకు నీకున్, దికమకలు సేగు
వల దను, మకటా మేతపయి కేఁగునవు డైనఁ
జెలీ. విజ వి. 2. 199.

జ. మొకమోట, మొకమోడు, మొక్కట్టు.

మొకమాట (ము) = మొగమోటు. వి. (మొకము + ఓట) 1. దాక్షిణ్యము, పరచిత్తానుకూలవర్తనము.

చం. అని కడుఁ దెంపుచేసి సుతుఁ డాడినమాటకు
మాఱుపల్క నే, రనిమొకమోట నానృపతి
రత్నము కొండొక వెచ్చనూర్చి...
భోజరా. 4. 46.

కం. పాటి గలదె పసరమునకు, వ్రేటలవిం గదిసి
నవుడె విఱువక నేన, న్మాటల జేలుపడితి
మొక, మోట దరిద్రత్వమునకు నొగిఁ బొత్త
య్యెన్... భోజరా. 6. 55.

2. సంకోచము

కం. వికసితశిరీషకోరక, సుకుమారశరీర సార
శోభాన్వితలన్, మొకమోట మింత గలుగక,
యకటా మోదంగఁ జేతులాడెనె నీకున్...
హరిశ్చ. 2. 158.

మొకమోడు. అ. క్రి. (మొకము + ఓడు) దాక్షిణ్యపడు, సంకోచించు.

కం. అకటా తగదని పలికిన, మొకమోడక నమ్మి
బన్నములఁ బఱచి రోగిన్... దశకు 3. 12.

కం. ఒకనిని జపను జెఱపను, బ్రకటితముగఁ బ్రోవ
నెఱిఁగి బలవంతుఁడు వానికి నడ్డపడక
యున్నను. మొకమోడక పణసహస్రముం
గొనవలయున్ విజ్ఞా 2 101

మొకరము = మొక్కరము వి. స్తంభము.

ఉ. వచ్చి నృపాలకేళిగృహవాటము నెచ్చెలి పిండు
చాటునం, జొచ్చి మెఱుంగుదేఱు తొగచుట్ట
పుటామ్మొకరంబు మాటుగా నచ్చపలాక్షి
నిల్వ... వసు. 6 26.

(శ. ర. పా. మొగరము ముద్రి. పా.)

సీ. రమణ మాటుగ నున్న రతనంపు మొకరంబు
డంబుగా నవలఁ గ్రొందెంబు సెప్ప...
చమ. 3. 90

మొకరి. విశే. (సం. ముఖరమ్) 1 మ్రోయునది, ధ్వని చేయునది.

సీ. మొకరి మట్టెల మ్రోత ముద్దుచూపఁగ రంభ
కనకంపు గొడుగులాగాలు దొడిగె...
హర. 7 187.

మ. వలిపంపుదేఁటమాటులం దిరుగు జాళ్వామేలి
కీల్జొమ్ములం, దెలనాదుల్ విరిచందువా
మొకరి లేఁదేంట్లార్భటు శ్వేతహస్తులు
సామంతులు గొల్వ దెల్పులలుసుద్దుల్ చామర
గ్రాహిణీ, వలయారావము వందిమాగధులకై
వారంబు తోరంబుగన్. చం. రా. 2.56.

కం. ఆదొర యేగతి వారల,వాదుకుపన్ వలయు
వింటివా వినలేదో, పైదలి యనినఁ బ్రభాషణి.
మోదము వెలిఁజిలుకఁ జిలుక మొకరికిఁ
బలికెన్, శుక. 2.89.

(చిలుకమొకరి, విశేషణోత్తరపదకర్మధారయసమాసము).

2. అగ్రేసరము, ముందునడచునది.

సీ. ఇరుఁగోవులను దుమ్ము లెగయించునది సిలే
ముస్తీబు గలకాలు మొకరిపౌఁజు...
కువల 2.127.

3. అసంబద్ధవచనము లాడువాడు, పొసఁగని మాటలాడునది.

ద్వి. ముఖమునఁ దగ బొమముడి పెట్టుకొనుచు
మొకరియై పెరిఁగి యేప్రన మల్లచఱి
ర. రా. సుం.

(శ. ర.)

జ. మొకరితనము.

మొకరితనము వి. (మొకరి + తనము) వాచాలత, అసంబద్ధవచనములాడుట.

చం. మొకరితనంబుతో వెనుక ముంద ఱెఱుంగక
తా మె గానవి, దృక్కుఁ బ్రభు వైనలీల దుర
హంకృతిఁ బోరెదు వీరితోడ ..
సమీర 9.138.

మొక్క1 = మోక వి. (సం. మాలికా) 1. మొలక అంకురము.

సీ. మొలక మొలవ మొక్క మోక మోసిరిక
మొటిక నా నంకురం బొప్పుచుండు
ఆం. భా. 2 85.

ఉ. మీసపుమొక్క సిక్కనకు మిక్కిలి దొల్కరి
వాన కుంతలా, ళసురపాల సీలమణిలీలకుఁ
గ్రొమ్మనుసాన... రా. వి. 2.25.

శా. కానీ రం డని కేకరాళిరుచిమొక్క ల్ప్రక్క
లన్.. శారన్. అము 2.26

2. పల్లవాంకురము, చిగురుమొలక

సీ. ముందట నెలమావిమొక్కల నలరింపఁ గర్తదా
నగు చెలికాఁడు వడువ... హరి. ఉ. 6.58.

3. వి. ఒకజాతి జొన్నలు. (శ. ర.)

జ: మొక్కజొన్న, మొక్కమామిడి.

మొక్క2 వి. 1. మడఁగినమొన.

గీ. ఖరునిఁ దునిమిన శితసాయకంబు మొక్క
దీర్చుచున్నాఁడు కంటి పై దేహవిభుని...
భా. రా. యు. 381.

సీ. గురుకుచాకుచపాతకుంఠాంగజాంబుజాస్త్రముల
మొక్కలు దిద్దుచాన యనఁగ...
రా. వి. 3 30.

శా వేనుం డీగతిఁ బాపకర్మములు గావింపంగ నాక్రం
దునన్, వాన ల్గల్గక మానె నారబము లెండన్
జొచ్చెఁ బెక్కాపదల్, గాన న్వచ్చె సమస్త
దేశముల మొక్కల్ దాఁక నన్యోన్యదు,
ర్మానక్రోధమునం బ్రజ లెల్డికిబాముం బయ్యో
నానాఁటికిన్. వి పు. 2. 107

మ ...ఉద్భటా, చలకూటోపలకోటిరూపు చెడ
నిచ్చల్ రాయఁగా నైనమొ,క్కలు
.. భూకాంతకు నున్నవయ్యో.. మనుచ, 1 : 5,

విశే. (సం మోఘః) 1. వ్యర్థము (శ ర)
2 మొనచెడినది, వాఁడి చెడినది.

ద్వి. అక్కజంబగుచు వజ్రాయుధం బుండ, మొక్క
సురియకును మోహించినట్లు ..
బస పు. 7 861 పం.

(మొక్కలుసురియ వ్రాతప్రతి. పా.)

3 లేఁత, చిన్న.

చ. ...గ్రక్కునఁ బోడమ మొక్కనగవుల మోము
దమ్ములకు వేఱొక్క వింత తెలివి మొక్క.
ఆము. 4.35.

జ. మొక్కపడు, మొక్కపఱచు, మొక్కపాటు,
మొక్కవుచ్చు, మొక్కపోవు, మొక్కలుపోవు.

మొక్కఁడు విశే 1. బలసినవాఁడు.
(శ. ర. బ్రౌ.)
2 దృఢచిత్తుఁడు. పట్టినపట్టు విడువనివాఁడు.
(బ్రౌ.)

మొక్కకట్టు = మొలకకట్టు.

మొక్కచె (సె)డు అ. క్రి. 1. ఆశాభంగమునొందు.

వ. .. చొక్కరవింటి చక్కనిసామి ... పువ్వు
ములుక్కలేసి చిక్కుపఱుప జక్కవజవరాలు
మొక్కచెడి యుక్కడక్కడం దిరిగి...
ప్రద్యుమ్నచరిత్రము. 3.75.

2. అవమానము (శ. ర.)

మొక్కట్టు వి. (మొకము+కట్టె) ముఖవైఖరి.
(శ. ర. బ్రౌ.)

మొక్కజొన్న వి. మొక్క¹+జొన్న) యావనాళభేదము, ఒకజాతి జొన్న (వ్య. వి.)
(వ్యవ ; ఈ సంవత్సరము మొక్కజొన్న బాగుగా అంటలేదు. 2. వి. ఒకజాతి జొన్నలు.
(వ్యవ) ఇప్పుడు మొక్కజొన్నలను గూడ ఆహారముగా నుపయోగించుచున్నాము.

మొక్కడి = **మొక్కళి** వి. చిన్నదంతములు గల ఏనుఁగు శ. ర.

జ మొక్కడీఁడు.

మొక్కడీఁడు వి. (మొక్కడి+ఈఁడు స్వార్థమున) మొక్కడి.

సీ. ... మొక్కడఁ డన నల్పదంతగజాఖ్యదనరు..
అం భా. 2.194.

మొక్కపడు అ క్రి (మొక్క+పడు) 1 మొన మడఁగిన దగు.

సీ. కరముఁ గోకిలభటోత్కరముచేఁ జగురుఁ
గ్రొంబదనువంకిణి మొక్కపడఁగఁ జూచి.
చంద్రా 3.117.

2. భంగపడు, చెడు.
(చూ. మొక్కపఱచు.)

మొక్కపఱ (ఱు) చు మొక్కవుచ్చు స. క్రి (√మొక్కపడు.) 1. మొనపోవఁజేయు, కుంఠితముచేయు.

సీ. రాజుపైఁ గోఱగానిరహిఁ జూచి తనవాలు
మొక్కపఱచునగు మోముఁ దలఁచి... జులకఁ
జేసినవాఁడిచూపుఁ దలఁచి... రా వి. 3.189.

సీ పరికించి చొరలేక పైవైచి వజ్రాది బహుశస్త్ర
ములు మొక్కపఱచుటకును...
దశా. 10.9.

2. భంగపఱుచు, పరాభవించు.

గీ. ...అబల్లిదుండు, వారి నందఱఁ బెక్కు
క్రొవ్వాఁడిములికి, మొత్తములచేతఁ దద్దయు
మొక్కపఱచి... అచ్చ, రా. యు 332.

వ. ...చుక్కలజిగి మొక్కపఱుచునఖచక్రవాళ
చంద్రికల... ఆము. 6.98, కుశ. 2.200.

3. చెఱుచు, భగ్నముచేయు.

కం. రక్కసిమగువలయీలువు, మొక్కపడిచెడిన...
పారి. 1. 50.

గీ. పాలసుమేఁతరిక్రొన్ననన్నబోఁడితెగల, యీలు
వులు మొక్కపడిచియు మేలికత్త, లానిపై
నెక్కి మొనసి పాలసుల నెల్లఁ, జిదుమఁగల
బల్లిదుఁడ వలె గదలె తండ్రి.
అచ్చ. రా. బాల. 159.

మొక్కపాటు వి. (√మొక్కపడు.) భంగపాటు, పరాభవము.

ఉ. కల్లరి చేరజంబు విటకంటకి మిక్కిలితత్తనూ
జయుం, దల్లి నతిక్రమించినను దాను వహించు
కొవంగ జాలది, ట్లల్లవఁ జేరఁ దీసి యిపు
డాచెదు గెక్కడ మొక్కపాటు దే, నుల్లము
వం దలంచినదొకో... విప్ర. 4. 88.

మొక్కపుచ్చు = మొక్కపఱచు స. క్రి. (మొక్క^2 + పుచ్చు) మొక్కపోవఁ జేయు, కుంఠితము గావించు, భంగపఱచు.

ఉ. ... అడ్డము,న్నాఁడు మదాతిరేకమున నా
కవరోధము సేయ వేఁడి య,వ్వాఁడిమి మొక్క
పుత్తు నని వక్షమునన్ బఱతెంచి తాఁకినన్...
భా. రా. సుం. 28.

మొక్కపో (వో) వు. అ. క్రి. (మొక్క^2 + పోవు)

1. వాఁడిచెడినదగు, మొఱవపోవు, కుంఠితమగు.

మ. కదనోద్ధతనొక్కయమ్మునన వ్రక్కల్ సేసె
నవ్వాలి నా,ప్రదరం బిప్పుడు మొక్కపోదు
నిను ద్రుంపంజాలుఁ గ్రొవ్వాడి మిన్...
భా. రా. కిష్కిం. 4. 24.

సీ. గురుగోత్రతటములు గోరాడ నునుమొక్క
పోయినవలిగొమ్ము ద్రోయి మెఱయ...
హరి. ఉ. 7. 79.

2. భంగపడు, పరాభవము నొందు.

గీ. మునులమనసులు నొప్పించి మొక్కవోయి,
బైసిదొలఁగినవా రెంతలేసివారలు ...
పి. శకుం. 2. 37.

సీ. భృంగంబ చెలిచూపుతెలుకులో నిలువుమీ
మొక్కలంబున నొంటి మొక్కపోక...
వాల్మీ. 3. 86.

సి. భూమిధరారాతిచే మొక్కవోవనియరిది బిడ్డనిఁ
గాంచినట్టిమేటి ... విజ. వి. 1. 127.

వ. అంత నక్కడఁ గంసుఁడు పూతన పోయిన పోక
నిజాప్తు లగు దనుజులచేత విని నందగోపతనయు
దెస శంకించి మున్ను కాళికాదేవిచేతి పరిభూతి
వలన మొక్కవోయి లజ్జించి యున్నవాఁడు.
హరి. పూ. 5. 168.

(ఇట శౌర్యహీనుఁడయి అని భావము.)

3. నశించు, చెడు.

వ. ... పేరుగల బిరుదుమాస్టీలఁ బెక్కండ్ర
జయించి యెక్కడను మొక్కవోనిమాను
షంబున ననూనగర్వుండ వగుచు...
కళా. 8. 106.

4. హానిచెందు, కీడొందు.

గీ. లక్కయిలుచెంత నొక్కింత మొక్కవోక,
వెక్కసపుఁ గౌరవుల నెల్ల లెక్కఁగొనక, కన్యఁ
గై కొంటి రిఁక మేలు గలుగు ననుచు, నతని
నూరార్చ నబలుఁడై చనియె శౌరి.
పాంచా. 2. 18.

ఆ కక్కసంబుచేతఁ గాలునిచేతను, మొక్కవోదురు
తుది మొనసి వేమ... వేమ. 7. 124.

మొక్కమామిడి. వి. (మొక్క^1 + మామిడి.)

1. జీడిమామిడి, అమ్రబీజము (వ్య. వి.). (శ. ర.)
2. విత్తనము నాఁటి పెంచిన మామిడి, అంటు మామిడి కానిది (వ్య. వి.) (వా.)

మొక్కము. వి. (సం. ముష్కకః) వృక్షవిశేషము, మోక్షము (వ్య. వి.). (శ. ర.)

మొక్కెము. వి. 1. గడెమ్రాను, గడియ, అర్గళము

గీ. .... నీ మనసులోన, గడియ సడలించు తలుపు,
మొక్కెము దిగిచి... విప్ర. 4. 62.

కం. ... మత్తచకోరాళి కేళి మందిరమపుడు,
దవ్వృత్తిఁ జొరంగానీక మూసిన, ముత్తెమునకెం
దలుపుబూసి మొక్కరం మిడియెన్
శుక 2 1.6

2 నిరోధము, ఆటంకము

ఉ. చుక్కన నొక్కటిం గఱచి మొక్కర
మేమియు లేక పాటి తా,నొక్క శిలాశకలంబు
పయి నుండి రయంబున మెక్కి వచ్చి..
నా. పంచ 1 224

3 స్తంభము (శ ర.).

మొక్కరము² = మొక్కలము. వి. శౌర్యము

సీ. కరము వా దిడుమాఱయుఁ ము వాలించు
మొక్కరము వా నిమేలి కరము వాఁడు
ప్రబంధ. 2. 217

మొక్కలపడు అ. క్రి. (మొక్కలము + పడు) ఔద్ధత్యమువహించు, మిడిసిపడు. (చూ. మొక్కలపాటు.)

మొక్కలపాటు. వి. (√ మొక్కలపడు) ముష్కరత్వము.

ఉ, పెక్కు తెఱంగులం గంనిపిడన మే నొనరించి
వంచినన్, ప్రుక్కక మిట్టిమిట్టి తలఁ జూపుచు...
మొక్కలపాటుఁ జూపెదవు...
చంద్ర. వి. 2. 129

మొక్కలము = మొక్కరము² మొక్కలి వి. (సం. ముష్కరః, ప్రా. మొక్కలం) 1. మూర్ఖత, మొఱకుతనము.

చం. . శౌరి మొ,క్కలమున యాదవుల్ వెనఁ
గఁగాఁ గని మాన్పఁ డుపేక్ష సేసె...
భార. మౌ. 112.

కం. నిక్కము హరిదాసులకును, మొక్కలమునఁ
గీడు చేయ మొనసిన రేనిన్. ప్రుక్కడె వాసవు
పట్టిన, చొక్కపుఁ బలకైనఁ బెద్దభూలంబై
నన్. నృసిం. 4. 116.

చం. తొలఁగగదమ్మ నాకు నిటు దోసము గట్టకు
మమ్మ యింత మొ,క్కల మిది యేటికమ్మ
కొఱగాని కులంబునఁ బుట్టినట్టి నా,వలనఁ
ప్రయోజనం బొకటి వచ్చునె చెప్పఁగదమ్మ .
భోజరా. 2. 105.

2 మోటుతనము

ఆ. కావు గలిగి మొక్కలమ్మునఁ గీచకా, రాతి
నొంచి ధార్తరాష్ట్రవెంచు, వఱన నొచ్చుచున్న
వాఁడు గావున దర్మ,సంగరమున నొదిది జయము
గొనుట భార. శల్య 2. 270.

ద్వి. విప్రుండ వై యిట్లు విపులకోపమున, నీప్రాణ
నొప్పింప నేల నా కనక, తక్క నీకుక్కతల
ప్రయ్యవాఱ, మొక్కలంబుగ నీకు మోదంగఁ
దగునె. రం. రా. ఉ 1228 పా 8 పం.
కపిక. 8 108.

3. ఔద్ధత్యము, మిడిసిపాటు.

ద్వి. వాఁడి తేజముతోడ వచ్చుకౌశికుని, కనలెడు
తెంపు మొక్కలమును జఱముఁ, గనుగొని
చిత్తంబు గలఁగి భూవిభుఁడు.
ద్వి. హరిశ్చ. పూ. 1169 పం.

4. శౌర్యము.

సీ. శరభంబునైనను సరభసంబున గిట్టి మూట
కట్టుగఁ గట్టుమొక్కలములు... విక్ర. 1.77.

చం. .. కొండడీ, తలి రెలమాలి యంపసాది
తారెడు తెమ్మెర చుట్ట మిట్టినీ. కలవడు లెట్లు
మొక్కలపుటందము లబ్బుర మెంచి చూచి
నన్. యయా. 5, 80.

2. ధైర్యము.

చం. నలినదళాక్షి నీవు బలినందము కూఁతుఁ బిట్టి
నిన్ను మొ,క్కలమున నొక్కరుండు దన
కౌఁగిటఁ జేర్చునె.... ఉ. హరి. 5. 87.

కం. అక్కట బలితపుటడవిన్, మొక్కలముగఁ
గోల నునిచి మోమోడకనీ, నిక్కెడకు రాఁగ
నెదలో, నక్కటికం బేల పొడమ దయ్యోం
జెపుమా. అచ్చ. రా. అర. 79.

6. ఉత్సాహము.

సీ. ... మూఁపు మూఁపుననుండి మొక్కలమున,

వనీలంబు లేడును నంచె లంచెలుగట్టి యాకాశ
వీథి నందంద నడవ. కాశీ. 1. 131,

చం. ... పన్నిదంబునకు మేషములం దలపెట్టఁ
జూచుచోఁ, మెలఁతుక మేష మాఖలుని మేషముఁ
దాఁకి వధించెఁ జూచి, మొక్కలమున నాతఁ
డాతగరు కాయము నొచ్చె జయాభిలాషియై
భోజ. రా. 5. 260.

సీ. ప్రణయానులాన సంపత్తిలోఁ గొంకకమున్నాడి
యే తెంచు మొక్కలంబు.. కావ్యా. 3.41

7. అతిశయము, ఆధిక్యము.

గీ. ... మొక్కలంబు, దోఁపఁ దోతెంచు దీప్తుల
తోడి దివియ, గాఁడవంబునఁ గనుఁ గొని చేరఁ
బోయి. దశకు. 7. 102.

కం. ఉపకార ముత్తముఁడు తన, కృప మొక్కల
మున నొనర్పఁ గిల్బిషుఁ డొకప్ర,త్యుపకారము
వెదకం డొక, యపకారమె రోయు నొండె
నాపదఁజేయున్. కేయూర. 3. 110.

8. వి. ఉత్సాహవచనములు.

కం. ఎదురుకొని వీడుఁ బట్టకు, ముదమారఁగఁ
దాన యనిచి మొక్కలములు నిం, బోద వించు
నట్టివియుఁ గా... భార. అశ్వ. 4. 156.

మ. బలియుం దుర్గుఁడు యౌవనాశ్వధరణీ
పాలుండు తత్సైన్యు లాజుల ముక్కాఁకల
నారితేజినమహోశూరుల్ చలంబెత్తి మొక్కల
ముల్ పల్కుతి... జై. భా. 1. 87.

(ఇట ముష్కరవచనములు అని శ. ర.)

విశే. 1. అప్రతిహతము, అకుంఠితము.

చం. ననుఁ గని యొండుసత్త్వము మనంబున
వెగ్గిలి పోటునప్పు డిమ్మునివరుఁ డిట్లపోలెఁ
గృప మొక్కలమై శరభంబు గాఁగఁ జే,యునో
తగ దాని నట్లయిన నుద్ధతి నాకుఁ జరింప
లేదు ... భార. శాం. 3. 95

సీ. పోయగపుఁ జిత్రరూపంబుఁ జూచుచోట, వేసరు
విలోచనంబులు వికృతదైత్య, లక్ష్య మీక్షించు
టలు మొక్కలింపు గెలుపు, గైకొనియె సత్య;
భామ సంగ్రామసీమ ఉ హరి 1. 161.

2 ముష్కరము, ముష్కరుడు

ఉ... వాలితోడ వీఁ, డెక్కటిపోరికిం దొడరు
నెక్కడ యొక్కడి సంగతంబు లీ, మొక్కల
పుంబ్రసంగములు మోసము దెచ్చు దురూహ
లేకదా చం. రా. 2. 64.

కం. తగిన సహాయము గలిగిన, పగతునియెడ
మొక్కలంపుఁబని గా దనినన్, జిగురు విలు
కాఁడు రతి నను, బెగడించెదు నీవు సహజభీరువ
వగుటన్.

ప్రబోధ 1 52.

3 ఉద్ధతుఁడు, మిడిసిపాటుగలవాఁడు.

కం. ఎక్కడి ధర్మరహస్యము, లెక్కడి చుట్టఱిక
మింక నేఁటివినయముల్, మొక్కలపు శత్రుఁ
డొంటిన్, జిక్కినఁ జంపుటయె నీతి సిరుల
వలసినన్. వి. పు. 8 406.

చం. కలువలదాయ వంగడపు గామిడిచామను
దెచ్చినట్టి మొక్కలపుఁ బిసాశిరక్కసుని
గట్టిగ లో నిడుకొంటి వింక రా, నెల కడిమిం
గలఁచుఁ గవ నిన్నుచున్ దమ జేని కేడ్వడన్,
దెలుపఁగ నేఁగె నాఁ బలిచెఁ దెల్లగ నేలులు
నీటివామికిక్ అచ్చ రా. కిష్కిం 64.
ప్రబంధ. 605.

జ. మొక్కలపడు, మొక్కలపాటు, మొక్కలి,
మొక్కలించు, మొక్కలింపు, మొక్కలి
కాఁడు, మొక్కలీఁడుఁ, మొక్కలితనము,
మొక్కలుఁడు.

మొక్కలి = మొక్కలము, మొక్కళి. విశే.
(√మొక్కలము.) 1. ఉద్ధతము, ఉద్ధతుఁడు,
పొగరుఁబోతు.

ఉ. వెన్నెలబైట కేఁగు నది వెచ్చగఁ దోఁచిన
నైఁచలేక '' లేఁ, బొన్నలనీడఁ జేరు నట
మొక్కలి తేంట్లుమొఱంగ....సుదం.శా.2.162.

సీ. కెలనఁ జరించు మొక్కలిగడి రాజులఁ జెఱ
నుంచు గుహలలో శిఖరికులము.
సత్య. సాం.. 1.74.

2. మూర్ఖము.

చం. .. ఆకెమం,దులు దల కెక్కి బుద్ధిచలితుఁ డగు
వృద్ధుఁడు పెక్కు సేయు మొ,క్కలి వగఁ బైన
మయ్యెడవ్వ కానకు భానుకులీనశేఖరా.
చం. రా. 4 40.

వ. ఇక్కైవడి నమ్మొక్కలివగ రక్కసిచుక్కల
రాజుచేత నొక్కవడువున విడువంబడి..
ఉ. రా. 4.221.

3 శౌర్యముగలవాఁడు' శూరురాలు.

వ .. ముక్కంటిపండుల మెక్కు మెక్కలిని గన్న
ముక్కంటిపొగడిక నమరిన ప్రోడ. .
ప్రబంధ. 2.16

సీ. ప్రబలదిగ్గజములు ప్రతిఘటించినఁ గాని
మొక్కలిజంతయై మూలఁ ద్రోయు...
ఘటికా 1. 50.

మొక్కలించు. అ. క్రి. (√మొక్కలము.)

1. ఉత్సహించు, పూను.

సీ లంఘనలాఘవోల్లసనంబుమై మొ క్కలించి
వార్ధులు చౌకళింపకుండ .. కవిక. 1. 14.

1. ఔద్ధత్యము చూపు.

సీ. రా వదేమిర యింత కావరమా యని మొగిఁ
దిట్టి యమునిపై మొక్కలించె. సీతా. 2. 156.

మొక్కలింపు. వి. (√మొక్కలించు) ముష్కరము
చేయుట (క్షేత్రయ. శ. ర.).

మొక్కలికాఁడు విశే. (మొక్కలి + కాఁడు.
స్వార్థమున) ఉద్ధతుఁడు, పొగరుఁబోతు.

కం. మొక్కలికాఁడౌ టొకచే, తక్కిన గుణము
లను గానదైవతములచే, మ్రొక్కులు
గొనఁగా వీనికి, నెక్కడ వ్రాసితిరో యోగ
మేమందు నిఁకన్ పార్వ. 2. 102.

ఆ. మూఢులైనవారలు మొక్కలికాండ్రయా ..
వేమ. 2. 229.

మొక్కలితనము. వి (మొక్కలి + తనము)
ముష్కరత్వము, మూర్ఖత.

కం. చక్కనివనితా పురుషుల, కెక్కడివాపులు
మనోజుఁ డెక్కడ నున్నాఁ, డక్కడఁ దగవులు
వడమనె, మొక్కలితనమేల మేలములు వల
దింకన్ శుక 2. 531, 3. 26.

మొక్కలీఁడు. విశే (√మొక్కలము.) 1.
ముష్కరుఁడు, మొఱకువాఁడు.

సీ. మంత్రి విద్వేషంబు మాన్యపరాభవంబును
బ్రజాపీడనంబులును గలిగి, మొక్కలీఁ డగు
టయు మ్రుచ్చిలి మంత్రులాతనిఁ జాపి...
భార. అశ్వ. 1. 18.

ద్వి ముక్కుమోమెఱుఁగక మోమోటపడక,
మొక్కలీఁ డనుచందమున విడనాడఁ,
జాడియే నీకు.
అ. మ. క 2. 92 పా. 15 పం.

2 శూరుఁడు, ధీరుఁడు

సీ. చేఁదు భోజనముచేసిన మొక్కలీఁడు దక్షా
ధ్వరధ్వంసదీక్షాధికారి ...
వరాహ 6. 89.

కం. రక్కసులలోన మాటికి, నొక్కనిగా నేర్పరించి
యుంచెను గాఁబో, లుక్కుపొడి రాలుచున్నది,
కక్కసపున్ మొక్కలీండ్రఁ గనుఁగొను వట్లన్.
మల్లుపు 2. 7.

మొక్కలుఁడు. విశే. (√మొక్కలి) (సం. ముష్కర,
ప్రా. మొక్ఖలో). శూరుఁడు

ఉ ఎక్కడివారొకో గరుడుఁ డెక్కుడుగాఁ
గలవారు వీరహో, యెక్కుడువారు లోకుల
కనేకవిభాకరభీకరాకృతుల్, ముక్కుట మూవు
రిక్కడకు మొక్కలులై యరుదెంచి రంచుఁ
జే,రుక్కున యాదవత్రయ రణోద్భటులై
చటులైకవిక్రముల్.
ఉ. హరి, 6. 37.

మ. అలుకం జేర్చి ప్రలంబమర్దనుఁడు దా నవ్వీరు

కంఠంబునన్, హల మత్యుగ్రతతోఁ దగిల్చి ముసలం బంకించి యందంద మొక్కలుఁ జై ప్రేయఁగ నంగముల్ వదలి రక్తం బుచ్చి మూర్ఛిల్లి బె, ట్టిలపైఁ బచ్చిన యట్లు వ్రాలె మగధుం డివేళ నజ్ఞాననా.

పద్మ. 9. 354.

మొక్కలు(లో)వోవు = మొక్కవోవు.

అ క్రి. (మొక్కలు + పోవు)

మొనలు మడఁగిన దగు, కుంఠిత మగు.

సీ. వలరాచ తూపులవలను మొక్కలువోవ
వాలుగ్రేఁ గన్నులవాఁడిమియును ...
హంస. ఉ. 7. 47.

శా. మొక్కలోయిన తెక్కు మొక్కగమితో మూర్ఛాలసత్వంబుతోఁ, జిక్కువ్వడ్డ లతాద్రుమావళులతో శీర్ణోపలశ్రేణితో, నక్కొలాహల మర్కవ్రాలియును... వసు 2. 165.

ఉ. అక్కట దోఁప నీ వతనియాదల కేలున నంటి యాడఁడల్, చిక్కులు వాయ దువ్వి కయి చేసెదవే యటు సేయఁ బోయినన్, మొక్కలు వోలె నీ చిలుక ముక్కువంటి నఖాంకురంబులు ... రామా. 6. 153.

మొక్కళి. వి. కెంపునందలి అధికకాంతి.

సీ. పద్మరాగాభిధఁ బరఁగు గెంపన... తత్కాంతి విడి యనఁ దనరుచుండు, నాకాంతి మెండైన నలరు మొక్కళి యన... ఆం. భా. 2. 277.

2. మొక్కడి. గజవిశేషము, చిన్నదంతములు గల యేనుఁగు.

ద్వి. భీమంపురవములఁ బేర్చురౌద్రంబు, మోములఁ గలిగిన మొక్కళిల్ కోటి...
రం. రా. యు. (చి. ని.)

గీ. గజవిశేషంబు ముందు వెక్కలను జూడ, నట్టివాఁడును గెంపులయందుఁ జాట, మునఁ దళుక్కుచుఁ జిగి దగు మొక్కళియున.
ఆం. భా. 3. 64.

విశే. మొక్కలి. పొగరుబోతు, ముందు వెనుకలు చూడనివాఁడు. ఆం భా. 3. 64

మొక్కన. వి. ఒకజాతి చెట్టు, వృక్షవిశేషము.

సీ. రేఁగు తక్కిలి ములువేఁగి భూచక్రముమొక్కన కొక్కెన మొల్ల మ్రాను. హంస. 4. 11.

మొక్కు = మ్రొక్కు అ క్రి. నమస్కరించు, దండముపెట్టు (శ. ర.).

వి. 1, నమస్కారము శ. ర.).

2. మొక్కుబడి.

(వ్యవ.) అతఁడు మొన్ననే తిరుపతికి వెళ్లి మొక్కు చెల్లించుకొని వచ్చినాఁడు.

జః మొక్కుబడి.

మొక్కుబడి = మ్రొక్కుబడి. వి. (√మొక్కు) దేవతాప్రార్థన.

(వ్యవ)సంక్రాంతి మొదలగు పుణ్యదినములలో మొక్కుబళ్లు చెల్లించుట వాడుక.

మొగ¹. వి. (సం. ముఖమ్, ప్రా, మొహమ్.)

1. అప్రాణి ముఖము

కం. పొగరు మొగకడలి యక్కలిఁ, దగిలి నిలువఁ బడిన గనపతరియుం బోలెన్ ...
కాశీ. 1. 133.

2. ద్వారము.

ద్వి. త్రిగుణాత్మకమైన దేదీప్యమైన, ముగురు వేలుపులకు మొగ యాకసంబు.
రం. రా. ఉ. 9 ప్రా. 29 పం.

కం. తమవారిం బిలిచిన వైశమ చని వా రందఱున్ బోలనుమే పరిక,ల్గు మొగం బాపిన పెనుఖా,యి మొగిం బడఁ దన్ని లోని కేఁగి కడంకన్. అచ్చ. రా. యు. 445.

3. మొదలు. ప్రారంభము.

చం. ... లెక్కకున్, మిగిలిన సేన నొక్కఁ డహమించి వధించుట యొట్లు వారిలో, మొగఁ దగువాని కింత మసిమోవక త్రుంగుట యొట్లు సైన్యముల్ .... జై భా. 2. 43

మొగజోదు — యోధాగ్రేసరుఁడు.

సీ. హాలపాణి ప్రథముఁ డాహవశాలి సాత్యకి
నేను రెండవవాఁడ నిట్టివాఁడ, మొగజోదు
కృతవర్మ మూఁడవవాఁడు నాలవవాఁడు
నిశఠుఁడు ఉ. హరి 4. 200

జ. మొగకటు, మొగకొను, మొగకొలుపు, మొగచాళము, మొగచాళి, మొగడల, మొగపాళము, మొగపు, మొగపులతీఁగె, మొగమాడువు, మొగరము, మొగరాడు, మొగలివాకిలి, మొగవాడ, మొగవాళము.

మొగ^{2} = మొగ్గ వి ముకుళము

రగడ. మొగలివిరుల్ పూమొగ లివె నెచ్చెలి.
యయా. 4. 25.

మొగకట్టు అ. క్రి. (√మొగ.) 1 అభిముఖమగు.

కం. అదలిచి ద్రోణుఁడు భీష్ముఁడు, మదమున నిలు
నిలు మనంగ మఱియును మొగక, ట్టద సేన
భీమసేనుఁడు, గదిసి పిఱుఁద నంటవార్వఁ
గౌరవనాథా. భార భీష్మ. 2.113.

2. క్రందుకొను, అతిశయించు.

ఉ. కంకణనిక్వణంబు మొగకట్టఁగఁ గౌనసియాడ
రత్నతా, టంకవిభూషణంబులు వడంకఁ
గుచంబులు రాయిడింపఁగాన్...
నైష. 6 102

("మ్రోఁగు" అని శ ర.)

మొగకొను. అ. క్రి. (మొగ^{1}+ కొను) అభిముఖమగు.

కం. పెనుగాలిని వెసఁ గూలిన, వనముక్రియం
బడిన పాండవబలముఁ గంటే, విను మింక
నెన్నడును మొగ,కొన రీయోడిచనువారు
గురుకోత్తలకున్. భార. ద్రో. 1. 301.

స. క్రి. పొందు.

కం వినుఁ డీసుఖమును దుఃఖము, వనిత్యములు
గావ వానియాగమశాలం,బున ముదమును
శోకము మొగ,కొనమియ చ మ్మఅవు
శాంతి గోరుజనులకున్. భార. శాం. 1. 189.

(మొగకొననీయమి (వ్రా. పా.).

మొగకొ(లుపు)ల్పు స క్రి (√మొగకొను) అభిముఖము చేయు, ప్రోత్సహించు.

చం. భీతికిం, దెరు వగునట్ల చెప్పి కడుదీనత
తోఁపఁగ నాడి సంధి కక్కురుపతిఁ దమ్ము
బ్రోవు మొగకొల్పఁగఁ జాలన నాకు
భీష్ముఁడు, న్గురుఁడును దోడు చెప్పిరి.
భార. అశ్వ 3 31.

ఉ. అమ్మెయి నూరకుండ ననుయాయిజనమ్ములు
పెక్కు లాడి చి,త్తమ్ము కలంక దేర్చి యుచిత
క్రియకున్ మొగకొల్పి బంధుసం, ఘమ్ముల
నిందుఁ దెత్తమొ.. భార. మౌ. 167

మొగచాటు విశే. (మొగము + చాటు)
మొగము మొత్తునది, వెగటైనది.

కం పదునాల్గుమహాయుగముల, ముదు కగు
భీమేశ్వరనకు మొగచాటై యుం,డదు సాని
పెండ్లి యెప్పుడు... భీమ. 2. 112.

మొగచాళము, వి. (√మొగ^{1}) స్వరవిశేషమును దెలుపు వీణతీఁగెలో నొకటి.

ద్వి. తవరుచు మొగచాళమును సవరాణ, మును
మఱి సవరాణమును దీపు దెలియ...
లీల సారణయుఁ దలిర్ప. బస. పు 3.
325 పం

మొగచాళి వి. (మొగ^{1}.) మల్లబంధవిశేషము.

వ.. పిడుగులు బిడుగులు గదిసిన చందంబున
మొగచాళిఁ బూని వారలపై ధాణుధారలుం
జూప నప్పట్టునఁ జుట్టి... ప్రబంధ. 788.

మొగడ = మొగ్గ^{1} వి. (√మొగడు) సం.
ముకుళమ్. 1. కోరకము.

సీ. మొగడతమ్ముల నేల మూసితే సతి మూయఁ
దగదె మానసభూనిధానము లవి...
వసు. 1. 109.

కం అగడితలోఁ గెందామర, మొగడలుగనుపట్టెఁ
జాల మూఁకై చూడం. దగి మున్నిటం దేలుచు

జగదభిరామ్యాంశుకగ్రథిల్ల పోలెన్.

యయా. 1 30

ద్వి హరిశ్చ ఉ 66 పం.

ఆం. భా. 2. 40.

2 తలుపులు ముంజూరు మొదలగువానిపై నిర్మించుగుబ్బ. బొగడ.

సీ. తగఁ బద్మరాగంపుమొగడలఁ జెలువొందు
వైదూర్యవలభులు వన్నెఁ జూప

భాగ 3. 308.

మొగడులు చెక్కింద శ. ర. పా.
మొగడులు = ఇంటివడికొప్పులుఁ (శ. ర.).

ద్వి పగడంపువాచూరుఁ బద్మరాగములు, మొగడలు వైదూర్యముల మందిరములు...

ద్వి హరిశ్చ పూ. 176 పం.

3 బట్ట అంచున మొగ్గవలె నిర్మించిన చిత్ర విశేషము

సీ. అవరదిక్పతి కట్టినట్టి సాగరమను పుట్టంబు తుది
వ్రాఁత మొగడ యనఁగ ...

ప్రభా. 1. 54

మొగడు = మొగుడు. అ. క్రి. ముకుళించు. (చూ. మొగడుదామర).

ఇ. మొగడ, మొగడుదామర.

మొగడుదామర = మొగుడుదామర. వి.(√మొగడు.) నమస్కారి (వ్య. వి.).

సీ. ... మొగుడుదామర నా మొగడుదామర
నమస్కారి చెలగు ...

ఆం. భా. 2. 68

మొగత(ద)ప్పు. అ. క్రి. (మొగము + తప్పు]) మొగము మఱియొక వైపునకుఁ బెట్టు, అభిముఖుఁడు కాకుండు, వెనుదీయు, విఱుదివియు.

చం. నడఁకెడువాఁడు గాఁడు గురునందనుఁ డక్కట
తండ్రి చావున,ప్పుడు మొగతప్పి యొండుగడఁ
బోరుచు నుండెనో ...

భార. ద్రో. 1. 92.

సీ మొగదప్పితిమి రణమున మన మకట ముప్పు
ఁము హారాజు నొక్కరునిఁ జాలు తనయులు
సమవారుఁ దాను శక్రసుతుఁడు గూడి చట్టును
ముట్టి కట్టపఱచిరి.

భార శా 1. 27.

సీ . పోదివి యొస్సాను గిరి మొగదప్ప
నడచిన మోఁలు నులుపుదు ననువాఁడు
నై గొల్ల లచట నచట .

హరి పూ. 8 133

శా. దట్టించుం గెరలించు నవ్వు రద ముద్దం
డాగ్రతుండంబునన్, బట్టుం గ్రిందికి నెత్తు నెత్తి
మొగదప్పం ద్రిప్పు దర్పంబునన్, గిట్టున్ ...

భా. రా. ఆర 2. 129.

వా. పంచ. 3. 162.

మొగతిరుగు అ. క్రి (మొగము + తిరుగు) మొగదప్పు, పెడమొగముపెట్టు, వెనుదీయు.

గీ. కటకటా సృష్టిఁ జీకట్లు గవిసె నిందిరాధవుఁడు సైతమును గావరాకపోవు'
ననుచు బ్రహ్మాండభాండ మధ్యమున బ్రమసి
తిరుగ నారదముని మొగతింగె నపుడు.

వరాహ. 9. 113.

సీ. .. గుహుమీదఁ గొలిపినఁ జైఁజెట్ట కది
మొగతిరుగుడు నమరనాథుఁ, డంకుశముత.
మడమ

కు. సం. 19. 499

కం. అలిగి దశార్ణాధీశుఁడు, గొలిపెను భగదత్తు
మీఁదఁ గ్రూరగజము నుజ్వలము లగునతని
తోమర, క్షములతాఁకున నది చలించి మొగ
తిరిగె వెసన్ ...

భార. భీష్మ. 3. 151.

మొగదల. వి. (మొగ^1 + తల) 1. ముందటి భాగము

వ. ఇట్లు రౌద్రంబుగాఁ బఱతెంచు నతని మొగదల
నిలువ వెఱచి గోపాలురు కనుకనిం బఱచి
కృష్ణువెనుక కొదిగిన ...

పద్మ. 9. 183.

2 ఎదురు (శ. ర.).

మొగపడు స. క్రి. (√ మొగము) చూచు (అంగదుని వచనము)

కం. ఏ నిటు సీల్గుట విన్నన్, మానసమున దుఃఖ మొంది మఱణం బొందున్, గాన మును దాన మొగపడి, మానుగఁ గుశలంబు లడిగి మఱి నేర్పమరన్.

భా. రా కిష్కిం. 679

ద్వి. వచ్చి సురాథుఁ డన్వాఁడు లంకేంద్రు, నచ్చుగా మొగపడి యతనితో నసిఱె ..

రం. రా. ఉ. 57 పొ 4 పం.

వ. కంసుండు మీనిమిత్తంబున మీ తండ్రిదెసం బరుసనై యున్నవాఁడు తన్ను మొగపడక ముందర నతనిం గనిన నెంతయుం గలుషించు .. హరి పూ 8 204.

అ. క్రి కనఁబడు, అగపడు.

చం మొగపడెనేని యిట్యొడ సముద్ధతి గైకొని కాతు నాతనిన్ ... దశకు. 4. 113.

మొగపాళము = మొగవాళము. వి (√ మొగ) నిస్సరణము (శ. ర.).

మొగపిఱికి వి. (మొగము + పిఱికి) కూర్మము, తాఁబేలు,

గీ. మొగపిఱికిఁ గాంతప్రపదముల్ దగులఁ దోఁపు . హ న 4. 43.

మొగపు వి (మొగ^1 + పూస.) 1. హారము మున్నగు భూషణములందు చీల యుంచుకొనుట కేర్పఱిచిన వస్తువయైన పూదె, కొలికి పూస

సీ. ధాత్రీమహాదేవి తాల్చిన మున్నీటి మొలనూలి రత్నంపు మొగ పవంగ ... ప్రభా. 1. 54.

సీ. .... ముంజేకడెంబుల మొగపు లరసి ..

దశా. 2. 183.

2. ఒడ్డాణము మున్నగువానియందు కూర్చెడు బిళ్ల.

ద్వి. పోలింపఁ దగుమొగపులతోడ దెసలు, డాలించు మణుల యొడ్డాణంబుఁ బెట్టి

ద్వి. పరమ. 4. 274 పొ. 11 పం.

ద్వి మొగపుల మొలనూలు ముత్యాలకుచ్చు ..

ద్వి పరమ 2. 94 పొ 3 పం.

3. హారాదుల ముఖభాగము.

మ తనరూపంబు క్రమక్రమంబున దళద్బ్రహ్మాండభాండంబు నిం, డినచో భాస్కరుఁ డందెకు న్మొగపు మాణిక్యంబు గా సప్తవా, ర్ధినిధానీ పరివేష్టితాఖిలధరిత్రీమానము క్ష్మెఱఁ బెట్టిన పాదంబున దైత్యభేది బలి మెట్టెన్ వామనాకారుఁడై . వరాహ. 8 25.

4 మొగపుతీఁగె, ఆభరణ విశేషము

కం అందముగ మీఁద దినమణిఁ, బొందించి విధాత మలనభోరమ కిడఁగాఁ, గుందనపు మొగపుఁ గూరుచు, చందంబున నంతపూర్వ సంధ్య జనించెన్ ... కవిక. 4 195.

మొగపు(ల)తీఁగె (గియ. వె.) వి (√ మొగపు) స్త్రీల కంఠాభరణ విశేషము

సీ. ముత్యాల పేరులు మొగపు దీఁగెయు బవన్న సరములు గీలించె జాణ యొత్తు ...

యయా. 4. 89.

కం. పడతుక యొక్కతె యపుడా, యొడయనిఁ బొడ గనఁగ వచ్చి నొడ్డాణము వే, మెడ నిడి మొగపుల తీఁగియ, నడుమున నిడి యలఁతి వలపు నాటుకొనంగన్.

రసిక. 1. 89.

ద్వి. కటుకుగాఁ బౌఁజుల కమ్మలు దాల్చి, తెలివిగా మొగపులతీవ లంకించి.

ద్వి. పరమ. 2. 55 పొ. 4 పం.

మొగపెట్టు. స. క్రి. (మొగము + పెట్టు) ఎదిరించు.

చం అలవడ వానితోడిపగ నబ్బుఁడుఁ గందఁగ నీయలంతి పీఁకులై మొగపెట్టె నాసురవిరోధి నోడినవార వోరులన్ ...

కు. సం. 4. 371. 12. 953.

మొగబీఱ వి (మొగము + బీర) ములుగోలిమిడి, ఒకవిధమగు పూలచెట్టు.

సీ. ముయ్యాకుబొన్నయు మొగబీఱ తుత్తిరి
బంకతుత్తిరి హంసపాదిగంటె, కామజీలుగు ...
హంస 4 1

సీ. సందిఁ గట్టిన చంద్రశేఖరుఁడు వెలయఁ

(గీ.) బెట్టె మూఁకుడులో మొగబీఱపత్రి, మట్టి
ధూపార్తి దీపముఁ బెట్టు చమురుఁ, బొందు
పలుచుక ములిమావు పూజ సేయ.
హంస 1 182.

మొగమగు. అ. క్రి. (మొగము + అగు.) మొగము పెట్టు, మొగము త్రిప్పు, అభిముఖమగు.

సీ ఘనతర ద్రోహిఁ గొల్వనకు రానియక
మొదలు వంచకునకు మొగముగాక...
నీతి. 49.

గీ. ... క్రమ్మఱ వచ్చి తలుపు, మూసి గడె
వెట్టి యిఁక ముని ముచ్చకాన, యిటు
మొగంబైన నాకొద్ది యెటిఁగె దముచు,
నింటికిని వచ్చె నవ్విటకంటకియును.
విప్ర. 4. 31.

మొగమాట. వి. (మొగము + ఆట) బాలక్రీడా విశేషము.

సీ. తూరవ తుంకము ల్తూనిగ తానిగ చిడుగుడు
మొగమాట చిల్లకట్టె ...
హంస 3 146.

మొగమాడువు. వి. (మొగ¹ + మాడువు) ద్వార మందలి మేడ, గోపురము

మధ్యాక్కర ... దమతాత మల్లపరాజు వేరె
బుదానుం గట్టించెం, గ్రమంబున దానిక
కలశ బి ద్దట్లుగా మొగమాడు, వమరంగ
శ్రీయుద్ధ మల్లుడెత్తించె నమితతేజుండు.
శా. వ. మ. 2. 5.

మొగమానికము. వి. (మొగము + మానికము) రత్నములలో ప్రధానమయినది, వజ్రము.

ద్వి. మూల తెన్మిది రైన మొగమానికముల,
డాలించు విమల తాటంకముల్ పూని
ద్వి, పరమ 5 429 పు.

మొగమిచ్చుమాట. వి. (మొగము + ఇచ్చు + మాట) ముఖము నెదుట సంతోషము కలిగెడునట్లు పలికెడి పలుకు ఇచ్చకము.

ఉ ఈనయగారవుం బ్రియము లీవన లీమొగ
మిచ్చుమాట లే,లా. . పారి 1. 125.

మొగమిచ్చు. అ. క్రి. (మొగము + ఇచ్చు) సుముఖత నొందు, ప్రసన్నత నొందు.

చం. చలిఁబడి యున్న పేరలుక లయ్యెవ యి న్మొగ-
మీనికాంత లా, తొలుకరివేళ కామజయ
దుందుభిఘోషము వోనిగర్జకుం, గళవళ మంది
బిట్టు తముఁ గౌఁగిటఁ జేర్చుఁగఁ బ్రాణ
వల్లభుల్ఁ, దెలియఁగ నేర రాత్మలఁ దదీయ-
విశుద్ధవిదగ్ధభావముల్.
కవిక. 6. 18.

మొగము వి (సం. ముఖమ్, ప్రా ముహం, క. మొగ, ముగమ్) 1 వదనము

సీ. అలచెందొవలవిందుచెలు వొందు వెసఁజిందు-
మొగమున లోక వింతజిగి దొలంకె.
పారి. 1. 56.

గీ. . మొగంబున రౌద్రంబు మునుకొనంగ,
విజయపాలుని చిత్తంబు విహ్వలింప.
విక్ర. 3. 80.

గీ. మగువ మొగమున కెన గాక మిగులఁ బొగిలి,
తొగలి చెలికాఁడు పదియాఱు తునియ
లయ్యె ..
నీలా. 2. 21., ఆం.భా 2. 142.

2. నోరు.

ఉ. నారదుఁ డప్పు డానృపతి నల్వమొగంబున
దీని కారణం, బారసి విందు మన్న.
కకు. 2. 90.

3. ఎదురు, సమ్ముఖము.

చం...భీష్ముఁడా, దిగఁ గురుసేవలోనగణుతింపఁగఁ
చేర్చిన యోధకోటి నా, మొగమునఁ బడ్డ
నెట్లడరి ముట్టెదనో యటుసూచుచుండుమీ ...
భార. భీష్మ. 2 17.

-చం. ...బలవంతుఁ డొకం డిటు చేసె నంచు నీ,
మొగమునఁ దెల్పి నీ హృదయమున్ నొగి
లించుట కార్తిఁ జెందెదన్ .
ఉ రా. 4 270,
భార.ఉద్యో. 4. 270.

4. అగ్రభాగము

-ఆ. అగ్గురుఁ డొండొక, యరద మెక్కి యల్లి
వరిగె సేన, మొగమునకు రయంబు మిగుల...
భార. ద్రో. 4. 155.
భార. భీష్మ 1 116.

5 ద్వారము

ఉ. ... నిత్యుల, కీర్తిలతికాలవాల మగుజీవన
మంతయు నీమొగంబ కాఁ, బాలన సేయు
మిప్పురము భామిను లెల్లను నిన్నుఁ గొల్వఁ
గన్... భార. విరా. 2 253·

ఆ. మాకు నింపు గాపు మాను మీసుద్దులు,
కలహముల మొగంబ కలియుగంబ.
నైష. 7.107.

ని. దీనితృతీయావిభక్తి రూప మైన 'మొగమున'
అనునది కొన్ని భూతార్థకధాతుజ విశేష
ణముల కనుప్రయుక్త మై తోడనే వెంటనే
యనునర్థ మిచ్చును

కం. పోయినమొగమున వచ్చుటఁ, జేయుతెఱంగెల్ల
నీకుఁ జెప్పితి... భార. ఉద్యో. 1 369.

విశే. ప్రధానుఁడు, ముఖ్యుఁడు.

కం. సేనమొగ మీతఁ డైనం, బూని మహీశ్వ
రులు నీకుఁ బొడిచెదరే...
భార. ఉద్యో. 4. 244.

ఉ. ఆహరివీరవాహినుల కన్నిటికి న్మొగ మై
మతుత్సుతుం డాహవదోహలుం డమరె...
భార. ఆం. 7.42.

మొగమొగములు చూచు = ఒకరిమొగ మొకరు
చూచు.

సీ. అస్మదనుశాసనమున కనర్హ మైన, కల్లు
త్రాగుట కాదని క్షపణకుండు, జోగి యెంగిలి
రోఁ తని సౌగతుండు, మొగమొగంబులు చూడ
సిద్ధగురువరుఁడు. ప్రబోధ. 3.53

ఉ. ...ఇంతెచాలుఁబో, గ్రక్కున నక్కఱ న్మొగ
మొగంబులు చూచుకొనంగఁ గల్గెఁగా..
శుక. 2.83

ఒక్క మొగమగు = ఒక్కపనికై పూనుకొను, ఏక
కార్యాసక్తు లగు.

సీ సచరాచరం బైనజగము లెల్ల (గీ) నొక్క
మొగమై కడంగినఁ జిక్కువఱచు, దివ్యబాణ
జాలంబుల దీటుకొలిపి...
భార ఉద్యో. 4. 229.

చం. ...సేనలు దండనాథుతో, సురవడిఁ బేర్చి
యార్చుచుమ నొక్కమొగంబయి దైత్యు
లమ్మహీ, వరు వలయించి పట్టుకొనువారయి.
భా. రా. అర. 1. 206,

ఉ. ఆంధకకాలకేయ మహిషాదులు దైత్యులు
బాహుశైలద, ర్పాంధులు గూడి యొక్క
మొగమై వడి దొమ్మి యొనర్చి వైద్యుని,
ఁబంధము సేసి కైకొనిరి .. మణిక్రమసుధార
సహేమకుంభముల్. హర 6 95.

మొగమింత చేసికొను = 1. సంతోషముచే ముఖము
వికసింపఁజేసికొను

గీ. చెలఁగి తొగకొమ్మ మొగమింతచేసికొనఁగ...
కువల. 1. 25.

2. లజ్జాదులచే ముఖము ముడుచుకొను.

(వ్యవ.) నే నామాట తలపెట్టఁగనే వాఁడు మొగ
మింత చేసికొనియెను.

ఏ మొగమున = సంకోచింపక, సిగ్గుపడక.

సీ. అదె వచ్చె నిదె వచ్చె నని నా కెదురుచూచు
నీకు నీతుంతు వే వేమొగమున...
కాశీ. 5. 323·

ఇట్లే. ఏ మొగముతో

కం కాంతుం దెలిఁగిన నాతని, పొంతకు నేమొగముతోడఁ బోయెదు చెపుమా..

శుక. 2. 93.

జ. మొగచాటు, మొగతప్పు, మొగతిరుగు, మొగపడు, మొగపిటికి, మొగపెట్టు. మొగబీఱ, మొగమగు, మొగమాట, మొగమానికము, మొగమిచ్చుమాట, మొగమిచ్చు, మొగముట్టు, మొగమువాఁచు, మొగముసెదరు, మొగమూర్పు, మొగమోట, మొగమోటకాఁడు, మొగమోడు, మొగఱా, మొగవడము, మొగవిచ్చు, మొగవీణె, మొగసరి, మొగసిరి

మొగముట్టు వి మొగము + ముట్టు) అశ్వముఖాలంకారము.

సీ. మురువైనచక్కని మొగముట్టు సవరించి నవరత్నమయఖలీనం బొనర్చి ...

సారంగ. 1 81.

సీ. మగఱాల మొగముట్టునిగనిగ ల్వెలయార్చు హురుమంజి ముత్తెంపు సరిపెణీలు.

చంద్రా. 2 69.

సీ మొగము ట్టవఁగ నశ్వముఖవిభూష దనరు..

అం భా 2 199.

మనుచ. 4. 28.

మొగమువాఁచు. అ. క్రి. (మొగము + వాఁచు) మిక్కిలి యపేక్షచే బాధపడు.

కం. మన మలరించుచు నెమ్మెయిఁ, జనువాఁడావలను నూపె జనవర నాకం,బున కిది పొరుదల యేజగ,మున వాఁడును మొగము వాఁచుఁ బో యుండుండున్. కకు. 2. 72

(వ్యవ.) ఈ కఱవు కాలములో ప్రజలు కూటికి గుడ్డకుకూడ మొగము వాచినారు.

మొగముసెదరు. అ క్రి. (మొగము + చెదరు) వైమనస్యము కలుగు, మనసులో నొప్పి కలుగు.

కం. తగ పెఱిఁగి మానఘనుఁడై, నెగడి యవవలిప్త మార్గనిష్ఠుఁ డగుబుధున్, మొగము నెదరఁగఁ బలుకుట, జగతీసుర వధముతోడ సరి యని రార్యుల్.

హరి పూ 8. 89.

మొగమూర్పు. వి. (మొగము + ఊర్పు) ముఖవాయువు.

గీ. ... నన లిచ్చె గత జరత్ను, మంపు వావిలి మొగమూర్పు నింప నోర్తు ...

ఆ. ము 5. 134.

మొగమోట (ము) = మొకమోటము

వి. (√ మొగమోడు) 1. దాక్షిణ్యము, పరచిత్తానుకూల వర్తనము

కం కొనవయ్య గోవు మాచే, నన విని మొగమోట మనము నార్ద్రితఁ బెనువన్ ...

భార. అను. 2. 279.

కం. అని చెప్పిన, మొగమోటన మనుపుచుఁడి మూసితి వబలా ..

హరి. పూ. 5. 222.

కం. అనవుడు హలధరుఁ డచ్చటి, జనపాలకసుతులఁ జూచి సత్యము పలుకుం, డని యడిగిన వారలు రు,క్మినిహితులై పలుకరైరి మొగమోటమునన్.

భాగ. 10. ఉ. 298

కం. మగఁడింటికిఁ జనుదెంచిన, మొగమోటము వట్టి మోహమును జిత్తములో, నిగురొత్త మెఱుఁగుఁ జూపులఁ, జిగురాకుంబోఁడి పూజసేసె న్నగుచున్.

విక్ర. 8. 80, వి. పు. 1. 144.

2 సంకోచము, ముఖభీతి.

చ. . నా,కు నెఱుఁగఁ జెప్పి పొమ్మనుటకుం దగనే మొగమోట లేక మ,న్నవయొడనైన రాజులమనంబులు ద్రిప్పఁగ బల్మి గల్గునే...

నిర్వ. 9. 27.

ద్వి. ముద మంది మదిలోన మొగమోట లేక,
మదిచలింపక సభామధ్యంబునందు ..
రం రా. అయో. 111 పొ. 18 పం.

మ. మొగమోటంబున నీవు వారియెదురన్
ముఖ్యంబు యుద్ధంబ కాఁ, దెగనాడన్
వెలితేవి .. ఉ. హరి. 4. 169

సీ. . ముఖభీతి దగు మొగమో టనంగ ..
ఆం భా 1 133
దశకు. 3 9

మొగమోటకాఁడు వి॥ (మొగమోట + కాఁడు)
దాక్షిణ్యము గలవాఁడు

సీ తనలోఁతుపాఁతుసైతము గానరాఁ గూర్మిఁ
గలసిన మొగమోటకాని వదలి .
వరాహ 1 32,

(ఇట ఆదికూర్మమని వ్యంగ్యార్థము)

మొగమోడు అ. క్రి (మొగము + ఓడు)
1. దాక్షిణ్యపడు.

(ఇది యుభయయతులలోనిది)

ఉ. అన్నినయట్ల యిమ్మునిసురాధిపులం జెడ
నాడుచున్ననీ. యున్నతికంచె నాకు మొగ
మోడి సహించిరి గాక .
కు సం. 2. 163.

కం, మాడకు మిక్కిలి యడుగము, చేడియ
మత్స్వామి మున్ను చేసినమేరల్, జాడఁగ
నడపఁగఁ దగు మొగ, మోడంగా రాదు
మాకు మొగి నెవ్వరికిన్ ...
హరిశ్చ 5. 94

మొగమోడక చెప్పితిఁ గౌరవేశ్వరా ...
భార. ద్రో. 1 305

కం నీ మంచితనపు నటనల, నే మొగమోడుచు
నెఱుఁగ కిట్టుండితిఁ గా, కేమిటికి నాకు
నీదువృ. ధామాధురి .... ప్రభా. 1. 86.

2. సంకోచించు.

చం. ... కూడుద మీతఁడు నొవ్వకుండగా,
మనమును నీతనిన్ బలసమగ్రుల మై యటు
గాక యోడి రం,చునికి ప్రమాద మేను.

కం. తగవరి యగుచా నొంచినఁ, దగుదండము
రాజు వాని దఁడింపఁ దగున్, మొగమోడి
విడిచె నేనియు, నగుబాటగుఁ బాప మొందు
నరనాథునకున్. విజ్ఞా 2. 122.

చం ... సత్యము ధర్మ మెఱింగి యుండియున్,
దెగ మొగమోడి యున్న జననిందితు లొందుదు
రెం దధోగతుల్ ... ఉ రా. 7. 237.

మొగరంబము వి, తుమ్మెద (చి. ని., శ. ర)
(వేశ్యాంగనావర్ణనము.)

సీ. చక్కు లెత్తిన గోటిపసలు సిబ్బెపుఁ బొడల్
భ్రమరకఁబులు మొగదంబములను ...
చంద్రా. 1 32,

మొగరము¹ = మొగ్గరము. వి. వ్యూహము
(చి, ని, శ ర.).
జ : మొగరించు.

మొగరము² = మొకరము వి. (మొగ¹ +
రాడు ²) మొగరాడు.

సీ ... మొగరాడు మొగరంబు నాఁగను దగు
నికేత, నాగ్రిమస్తంభాఖ్య ...
ఆం. భా. 2. 220

మొగరాడు వి (మొగ¹ + రాడు) గృహాగ్ర
స్తంభము, మొగరము.

సీ. .. మొగరాడు మొగరంబు నాఁగను దగు
నికేత, నాగ్రిను స్తంభాఖ్య ....
ఆం. భా. 2. 220.

మొగరించు. స. క్రి. (√ మొగఁరము¹) ఎదిరించు. (ఆక్రమించు. శ. ర.)

కం. అగనో కానో నఁగములు, డిగవిడువఁగ రాదు
హంస డీభకుల నన్నున్, మొగరించిన హరు
నయినను, జగ మెఱుఁగఁగఁ దోలి తమ్ముఁ
బంపెద ననుమీ. ఉ. హరి. 4. 167.

మొగజా. వి. (మొగము + జాయి) వజ్రమణి,
ప్రభానమణి.

మ. మొగలిం గేదఁగిరేకు వంశకుహాళి నృత్తశ్రేణుల
చక్రటాళిలో, మొగజూత ప్రకటించెన్ మిటా
రి కపురంపుంబలుక గారాకు దీవగమి
న్నేజిగు రుక్కువిల్లునటు లీవై దేహ యాగ
క్రియా, జగతిం బాల యొకర్తు సీత యను
సంజ్ఞా గల్గి వర్ధిల్లఁగన్. చం. రా. 3. 71.

మొగలి. వి. కేతకి, గేదఁగి(వృ వి.)(ఒ. మొగలులు, మొగళులు, మొగళ్ళు. దీని భేదములు తెల్లపూ మొగలి, పచ్చపూ మొగలి.)

ఉగడ ... మొగలివిరుల్ పూమొగలివె నెచ్చెలి.
యయా. 4. 25.

ద్వి. మోదుగు కలువువ్వి మొగలి సంపెంగ,
గేదంగియును నాకకెడము వారిజము.
ద్వి. శ. సా. 2. 658 పం.

సీ .. మొగలిపువ్వున ముండ్లు మొలచినట్లు.
వైజ. 3. 125.

చం... నవ గంధలుబ్ధ భుజగీపరివేష్టన నా మొగళ్ల
పిం, డునఁ జెలగెం బసిండి తగడుం దెగడుం
బువురేకు మొత్తముల్ ... ఆము. 4. 95.

ఆం. భా. 2. 79.

జ. మొగలిత్రాఁచు, మొగలినార, మొగలిపనస, మొగలిఱేకు, మొగవేలు,

మొగలింగ, వి ఉలిమిరి, వరుణము (వృ వి.).

సీ. ముక్కుదాఁడిమి బీర మొగలింగ కోఁదాడు
నేఁదాడు ఖర్జూర మీఁత వేల, తాడి ...
హంస. 4. 11.

సీ వరుణనామము బలిమిరి యన మొగలింగ
నాఁగ నిసుకత్రమాను నాఁగ దనరు ....
ఆం. భా. 2. 48.

మొగలిత్రాఁచు. వి. (మొగలి + త్రాఁచు) మొగలి చెట్లలో నుండు తెల్లని చిన్న విషసర్పము (వా.).

మొగలినార. వి (మొగలి+నార) మొగలియాకులనుండి తీయునార. (వ్యవ.) మొగలినారతో నులక పేని మంచము నేయుదురు.

మొగలిపనస. వి. (మొగలి+పనస) అనాస, ఒకానొక పండ్లచెట్టు (శ. ర.).

మొగలిఱేకు. వి. (√మొగలి) 1. మొగలిఱేకు వలె నుండు స్త్రీల శిరోభూషావిశేషము. (శ. ర, వా.).

2. కంఠ మందలి నఖక్షత విశేషము.

సీ నరవి నఖక్షతస్థానముల్ వివరింతు ... మెడ
నున్నయవియె మొగలిఱేకు అనఁ దగు ...
వేంక. మాన. 1. 75.

మొగలివాకిలి. వి. జై. (మొగ¹ + వాకిలి, వ్యుత్పత్తి ని వర్ణాధిక్యము.). 1. ముఖద్వారము, తలవాకిలి

సీ, దక్షవాటికయందుఁ దరుణేందుమౌళికి మొగలి
వాకిట ధామమును రచించె. భీమ. 1. 74.

1. హజారము, ఆస్థానమండపము.

చం ...అ, వ్వనజదళాక్షి నిన్ మొగలివాకిటి కీడిచి
తెచ్చి చోరదం, డన మొనరింపఁ జూడఁగ ...
భల్లా. 5. (శ. ర.).

మొగలు వి. మహమ్మదీయులలో నొకతెగ.

గీ. పాదుషావారి మీఱుబరిదుసైదు, ధక్కను
మొగల్గరీబుపఠాణు లాదిఁ పౌఁజులు పలాయన
మొనర్చువటిమ గల్గు, తురకదొరలము . .
రంగా 2. 39.

మొగలేలు వి జై. (మొగలి + ఏలు.) సువర్ణముఖరీనది, కేతకీనది

కం. బాలక యిచట శిలావట, మూలంబునఁ
గొండవ్రడ మొగలేటిదరిన్, శైలసుతాపతి
భక్తుల, పాలిటిపెన్నిధి వసించు భక్తిం గొలుమీ.
కాళ. 3. 58, 1 66.

మొగవడము వి. (మొగము + వడము. సం ముఖపట.) ముఖాచ్ఛాదనము, ముఖకవచము. (ఏనుఁగుమీఁదఁ గప్పెడు వల్లకంబళము, శ. ర.)

కం. జలధారలు మదధారలు. జలదంబులు మొగ
వడములు చండానిలవి, హ్వాలగవ్వార రవ
ములు గర్జలు గా గిరు లమరె సమదసామ
జసమతన్. హరి. పూ. 6. 108.

వ. తదనంతరంబున యుద్ధసన్నద్ధులై గజంబుల మొగవడంబు లెత్తించి.

కు. సం. 11. 704

మొగవాడ. వి. (మొగ + వాడ, దేవాలయాదులలో దేవుఁడు మొదలగు వారికి ముందుఁ గట్టెడు అడ్డుతెర.

ద్వి. అంకకాఁడునుబోలి హరిభక్తు లలర, నఱి మఱి మొగవాడ దెఱచి వీక్షింప ..

బస పు. 4. 302 పం 7, 203 పం.

మొగవాళము మొగపాళము. వి. (√మొగ¹).

1. ఇల్లులోనగు వానిముందు భాగము.

సీ. మొగవాళ మన గను దగుచు నిస్సరణము ...

ఆ. భా. 2. 23.

2. కాలెము గూడ మున్నగువానితో తోడు నీళ్ళు పాఱెడుకాలువ మొదట పచ్చికపెల్లలు మొదలగువానితో నేర్పఱచిన యెత్తు ప్రదేశము, మొత్త

ద్వి. అగపడి కావేరియంబు పూరంబు, మొగవాళముఁ గుంభమున ముంచి ముంచి, యెడపడకుండ నీరెత్త ... ద్వి. పద్మ. 4 288

మొగవిచ్చు అ. క్రి. (మొగము+విచ్చు ముఖభాగమున వికాసము గలదగు, అగ్రభాగమున వికాసము గలదగు.

సీ. మొగవిచ్చు పసిఁడిగేదఁగిఱేకుగమి మించు విశదచ్ఛదములను విద్రిచి విద్రిచి ...

పాండు. 4. 220.

మొగవీణె. వి. (మొగము + వీణె సం. ముఖవీణా) వాద్యవిశేషము (శ. ర., వా.).

మొగసరి. వి. (మొగము + సరి) మొగముట్టు అశ్వాదుల ముఖాలంకారము

గీ. జిగిదొలఁకు తేవ పాలాసి మొగసరియును, బూని సాహిణి యొకకత్తలాని దెచ్చె.

చంద్ర. 2. 17.

సీ. మొగసరి కైరవంబులకు నుచ్చాటన కలిత యంత్రం బంధకారమునకు ...

వరాహ. 1 23.

సీ. జిగి మించు చౌదంతి మొగమునఁ గీల్కొన్న హరినీలముల మొగసరియనంగ ...

భాను. 3 17.

మొగసల = మొగసాల (శ. ర.)

మొగసాల = మొగసాల వి. (సం. ముఖశాలా)

1. రాజగృహము, తలవాకిటి చావడి, మోసల, అజారము

ద్వి. మొపని యారావణు మొగసాల గాచికొని యుండఁగ రొక్కట కోటిరాక్షసులు ...

రం. రా. యు. 303 పొ. 28 పం.

వ. నాలుగు యోజనంబుల విస్తారంబు గలుగ రచియించి మొగసాలలు నరుఁగులు పసిఁడిన దీర్చి యతని మందిరం బర్ధయోజనవిస్తీర్ణంబై విరజం బనుపేర ... హరి. ఉ. 4. 211.

ఉ. ...పులస్త్య మహర్షి ... అద్దిరా, కాంతునివీటికేఁగి కుతుకం బెసఁగన్ మొగసాలనిల్చినన్ ...

ఉ. రా. 2. 259, అం. భా. 2 14.

2 తలవాకిటిసంచ.

గీ. ఓ లతాతన్వి శివయోగి యొకఁడు లేఁడు, నేఁడు మొగసాల నిది యేమి మూఁడె నొక్కొ .. హర. 2. 39.

కం. వగ దప్పి తిరిగి విఱిగిన, పగిదిన్ దలవాంచి యెల్లబంధులు దెగడన్, మొగసాల వచ్చి నిలిచిన, వగ సాలక జనని దొడుకవచ్చెన్ జానిన్.. ప్రబంధ. 6. 77.

సీ. అగు నన్న నల్లేని మొగసాల నుండుఁ డాయన యూరలేఁడు .. పాండు. 4. 153.

మొగసిరి. వి. (మొగము + సిరి) 1. లోకమోహన మగు ముఖశోభ.

ద్వి. ఆరయ నందఱకంటె నహిరాజశైల, మురవైరి కిటువంటి మొగసిరి గలదొ ...

ద్వి. పరమ. 3. 167 పొ. 14 పం.

2 వశీకరణౌషధము.

కం. చప్పట్లువెట్టి చేతులు, విప్పుచు మంత్రించి
కుంచె విసరుచు రాగం, బొప్పగ మొగసిరి
కాటుక, గప్పిన కనుఁగవలఁ గొలువు కల
యఁగఁ జూచెన్... వా. రా. 2. 221.

సీ. మృగము చేరఁగ వచ్చు మొగసిరి చూర్ణంపుఁ
దిలకంబు లలికసీమల ఘటించి ...
పి. శకుం. 1. 113.

ద్వి. ఒగి ఫాలమున నొప్పుచున్న రుద్రాక్ష, మొగ
సిరి మసిబొట్టు ... ద్వి. పరమ, 2. 31 పొ.

మొగి. వి. 1. పూనిక, ఉత్సాహము.

కం. సాధులకుఁ దేవవారల కెగ్గుల్, మొగిఁ జేయు
దుర్వినీతుల, కగు ననిమిత్తాగమంబు లయిన
భయంబుల్ ... భార. ఆది. 1. 85.

కం. విప్రుఁడొకఁడు నూతన కావ్యం, బది గై కొని
చెంతకుఁ జని, ముదమున నాశీర్వదించి మొగి
నిట్లనియెన్ ... ఘటికా. 1. 12.

ఉ... పంక్తికంఠుఁ డాఖిలభుజా ప్రతాపమును
బెంపును మీఱఁగఁ బోరె వారితో, రేలుఁ
బగళ్లు నాక నలిరేఁగి మొగిన్ బదిరెండు
మాసముల్. ఉ. రా 3. 375.

భార. సభా. 1. 214.

2. తడవ, పర్యాయము. (ఈ యర్థమున ఒక్క-
శబ్దపూర్వకముగనే కానవచ్చుచున్నది)

కం. తనరినయశంబతీర్థం, బున కరిగె వగంబు
లొక్క-మొగి గ్రక్కదలన్ . .
భార. ఆది. 2. 70.

చం. తఱిమి సుశర్మఁ గిట్టి యతిదారుణ భంగి
రణంబు సేయ వాఁ, డుఱక నిశాతసాయకము
లొక్క-మొగిం బది మేనియందుఁ గ్రిక్కి-ఱి
యఁగఁ జేసి ... భార. విరా. 3. 215

ఆ. వార లోన్నమశ్శివాయ యంచుఁ బఠించి,
రొక్క-మొగిని దిశలు పిక్కటిల్ల ...
భీమ. 6. 18

మ. కలంకన్ ఘూర్ణిలు ఘోష మొక్క-మొగి దిక్చ
క్రంబులం గ్రమ్మినన్ .. వసు. 2 142.

3. మొత్తము (ఇది ఈ యర్థమునను తఱచుగ
ఒక్క- శబ్దపూర్వముగనే గానవచ్చుచున్నది.

సీ. తడవిండ్లు సేపట్టి తడయక యెలుకులై
యార్పుచు భూతమ్ము లాత్మసతుల గీ. నెఱు
కుసతులఁ గావించి యయ్యెలుకరాజు,
ముందటం బక్కియల నొక్క-మొగిన నిలి
చిరి.. భార. అర. 1. 300

కం. వాసవనందనుఁ డెంతయుఁ, గాసిలి
యున్నాఁడు మనలఁ గని యుంచుకయుం
డా సైరణ సేయఁడు గను, మోసము తే
కొక్క-మొగిన ముసరఁగ వలయున్ ...
భార. విరా. 4. 230.

కం. విని కడఁగి యసుర లెనుబది, యెనిమిదివే
లొక్క-మొగిన యెత్తిన హరియుం, గినిసి ...
ఉ. హరి. 1. 147.

ద్వి. మున్నీరు తరువంగ మొగి యైనవెన్న
తిన్నె యో యన నొప్పు తెలిదీవినడుమ ...
అ. మ. క 1 19 పొ. 14 పం.

4. విధము, రీతి

శా ... ప్రద్యుమ్నుం డాహవకేళి సేయునెడఁ
దోర్ద్రో భూతముల్ ప్రీతితో, నామ్నా
యాగతభూపమాంసములు చేయారంగఁ
గూర్చున్ వెసన్, నిమ్నోత్తానతలంబు లొక్క-
మొగిగా నిండార బండారముల్.

ఉ. హరి. 6. 69.

ఉ. జవ్వని యించుకే మొగముచాటున నుండఁ
గుబేరసూతి యా, దవ్వుల నుండి నా పెదవి
తప్పక కన్గొన నే నెఱింగి లో. నువ్విళులూరు
ముద్దుమొగి యూరక తా బయలానినందు
కీ, నవ్వఁగఁ దాను నవ్వి సునాథకుమా
రునిఁ బిల్తునా యనున్. కువల 5.16.

ద్వి. జగములు భయమందె సకలభూతములు,

మొగి దప్పె జను లెల్ల మూఢాత్ములై రి
రం. రా. ఉ. 164 పు. 23 పం.

5 మొవ్వు, లేఁత ఆకుమొలక.

కం. మొగి విరిసి కళుకు గూడక, పగులక, వెడలు పునునిడుపుఁ బసిమియుఁ గలకేఁ, జిగురరఁ టాకులు పెట్టెరి, దిగదిగ నద్దేవియాజ్ఞ దివ్య పురంధ్రుల్ . భీమ 2 128

ద్వి. కనుపట్టె వెన్నుచెంగటి నీలవేణి, యన టెక్కె మ్మొగిమీఁదియళిపంక్తిఁ దెగడి
ఆ. మ. క. 2 64 పు. 16 పం.

అవ్య. క్రి. 1 పూర్వము, మునుపు

2 పురోభాగము, ఎదుట.

సీ. మున్ మున్న మునుముందు మొగి ముంగల యనఁగఁ దగును బురఃపురార్థములుగాను
ఆం. భా. 3. 73.

(పై రెండర్థముల కిదియే యుదాహరణము)

3 కొన్ని యెడల వాక్యాలంకారముగా ఉపయోగింపఁబడును.

ఉం. ఒగి విల్లు సూతుతలయుం, దెగి పడ నొక టొకట హరులు ద్రెళ్ల నిరుగవన్, మొగి రెంట మూఁట నిరుసులు, నొగలు విఱుగ నొకట వాని నోసేయుటయున్ ...
భా. రా. అర. 1. 336

కం. జగదుపకారార్థముగా, మొగి రుద్రులు రుద్రలోకమున నుండి భువిన్
శివ సా. 1 74.

చం. ఎఱకలు దిద్ది కంధరము లెత్తి మొగిం జరలాట మున్నుగాఁ, బఱచుచు లేఁత వెన్నెలలు పారణ సేయుచు ..
పి. శకుం. 3. 159

మొగి(యి)ంచు. స. క్రి. (√మొగియు) మొగియఁజేయు, ముడుచు.

గీ. కేలుదమ్ములు మొగియించి కెలన మన్న, చిన్నముద్దులసిరియాళసెట్టి కనియె ...
హర. 2. 73.

గీ. పృథులగతి మించి తమపేరు తేటపరించి, నేరి పొడగాంచి వేర్వేరఁ చే మొగించి
ల. వి. 1. 64

మొగిడించు. స. క్రి. (మొగుడు + ఇంచు) మొగుడఁజేయు, ముకుళింపఁజేయు

చం. వదనసరోజపంక్తి శరవర్షమునన్ మొగిడింపఁగాన నయ్యెడ దశకంధరుం డిచట నెచ్చట లేఁడు తనూజుఁ జూపి శ్యామ దొలఁగి యున్నవాఁడు ... నిర్వ. 6 150

చం. .. వనజాతపీఠిఁ గన్నర మొగిడించి సృష్టికరణాయతి మూలకుఁ ద్రోఁచి శారదీ, చరణశిఖాంతవిభ్రమసంబులఁ బ్రస్తుతి సేయు ధాత వేం. పంచ. 1 [illegible], వీర 3 57.

వ. అమ్మహర్షులు పరమేశ్వరానుమతంబున నిజార్హస్థానాసీనులై కరకమలంబులు మొగిడించి .. కు. సం. 4 213.

కం. తమ్ములు మొగిడించినఁ దను, కొమ్మలు లోఁ జిక్క నిక్కు-కూరిమిఁ జట్టన్, ద్రిమ్మరు మగతుమ్మెద కా, నెమ్మది వగ గాక యున్నె నెలఁతలఁ బాయన్, యయా. 2. 74.

(మొగడించు. శ. ర. పా.)

మొగియు అ. క్రి. 1, కవియు, వ్యాపించు.

చం. గగనము తారకాగ్రహవికాసవిభాసితమై వెలింగెడున్, మొగిసి వచీకటిం జెఱిచి ముంగలి దిక్కులు తెల్లఁ జేయుచున్ ... నెగడెడు నింగిఁ జందురుఁడు. భా. రా. బాల. 384

2 పూను యత్నించు.

చం. .. శూరశూన్యమీ నగరము లంక నింకఁ గదనం బనుమాటలు సిక్కె నేగతిన్, మొగియఁడు పంక్తికంఠుఁడు సముద్ధతిఁ బెంపఱి యుద్ధకేళికిన్. భా. రా. యు. 1128

గీ. పరవినీతప్రబంధముల్ భంగపఱుప, మొగిసి ప్రాసంబుచేతనే మోసపోవు, సాధుజనసంచిత పదార్థచౌర్యరతుఁడు ...
రా. వి. 1. 18.

చూ : మొగించు.

మొగిలు = మొగులు వి ఔ. మేఘము
(బ. మొగిలులు, మొగిళులు, మొగిళ్లు.)

ఆ మెఱుఁగు మొగిలు సొచ్చు తెఱఁగున వాల్గ
ముం, దిరము సొచ్చి తనదుగురువుకడకు,
నరిగి నెమ్మి యిట్టు లను ...
భార. విరా. 4 27

చం గగనతలంబు నెత్తురులఁ గండలు నెమ్ములు
నొక్క యుమ్మడిన్, మొగిళులు లేకయుం
గురిసె మొత్తము లై పెనుగ్రద్దలాడె
భార ద్రో 1 162

ఉ . గార్మొగిళ్ళగొదతోఁ జెఱలాడెడు
బొబ్బరింతగా, దుబ్బి విసంజ్ఞ గాఁగఁ
జెవ్వలూఁదిన వల్లవుఁ దుర్విఁ గూలఁగా,
బెబ్బులిగోఁతుక్రొ ల్గఱచి ... ఆము. 6. 20

సీ మూఁక లై పొద వైన చీకటిగ్రామఁకులచాళ్లు
గార్కొన్న మొగిళ్లు గాఁక .
యయా. 4. 4

సా. మొగిలులోపలినీళ్లునమ్ముట = ఎపుడో రాఁ
బోవుసందిగ్ధ మైనఫల మపేక్షించుట.

ద్వి పసుపడ మొగిలులోపలినీళ్లు నమ్మి, దొన
నీళ్లుఁ జల్లువేఁదురు లెందుఁ గలరె . .
ద్వి. హరిశ్చ. ఉ. 4. 20 పం

చూ · మొగిలుత్రోవ, మొగిలుపగవాఁడు.

మొగిలుత్రోవ వి (మొగిలు + త్రోవ .
ఆకాశము

కం. చేసిన నాతఁడు తొల్లిటి, దోసంబులఁ బాసి
మొగిలుత్రోవను జెజె, వేసంబున నరుగుచు
రా, కాసులదొర సన్నదారి కన్నినఁ దెలి
పెన్ ... అచ్చ. రా. అర 118.

(ఇట్లే : మొగిలుదారి)

కం. జేజేరాజూజాజుజ, గాజిగి నొగిఁ దెగడి
నెగడఁగాఁ జాలెడుమే, త్తే జూనెడు
కుత్తుక గల, జేజేకు నొమ్మొగిలుదారిసిగ జేజేకున్ .
అచ్చ. రా. బాల. 26

మొగిలుపగవాఁడు. వి (మొగిలు + పగవాఁడు.)
వాయువు

క॥ మిగిలిన చెట్టుంద్రిమ్మరి, జగబంటులు నందు
నందుఁ గని రటువలెన, మొమ్మొగిలు పగవాని
కొనయు, నొగిఁ గొందఱఁ గూడి యరుగు
చుండెడు నెడలన్.
అచ్చ రా కిష్కిం. 87

(మొగిలుపగవానికూన = వాయుపుత్రుఁడు.
హనుమంతుఁడు).

మొగుచు = మొగుడుచు. మొగుడ్చు
స. క్రి (√ మొగుడు) మొగడఁజేయు, ముకు
ళింపఁజేయు

కం మొగిచినచేతులు ముందల, నిగిడించి నితాంత
వినయనీతిఁ జారల్, దగ విన్నవించి
రిట్లని భార. విరా 3. 79.

సీ అంబమూర్తి, మిగులఁ దెలుపెక్క
మొగిచిన మీఁగికంటి, ఱెప్ప పద్మరేణువు
లెల్ల నొప్పు మిగిలె, నభవునకు గంగసలిల
విహారకేళి, హరి ఉ. 7 74

ఆ ఒక్క యొఱుకుఱేఁడు నక్కకొమ్మును నిల్చి,
గోటఱయు జున్నుఁ జాఱపప్పు, బిలిగఱుల
యంపకోలలు సెలవిండ్లుఁ, గాను కిచ్చి
కరయుగంబు మొగిచి. మనుచ. 4. 14

కం హృన్మణి సూత్రాకృతి యగు, చిన్మూర్తిఁ
బురాణపురుషు శేషావాసున్, గన్మొగిచి
లోనిమాపున, సన్మాన్యుఁ డతఁడు చూచు
సమయమునందున్. పాండు 4 76

మొగుడు = మొగడు అ. క్రి ముకుళించు.
సంకుచితమగు

కం మిడికెడిఁ బెదవులు వ్రేళులు, మడిగెడుఁ
గనుదోయి మొగిడె మాయెదురఁ గడున్,
వెడవీఁక యొడలు చేసెదు, కడపల జపము
నకు నేఁడ గలదో లేదో.
ఉ హరి. 4. 44, ఆము. 4 12.

కం. కోకనదదళములు మొగుడన్, గోకంబులు విడిసి దిశలకుం జన ... కు. సం. 8. 84

గీ. వారి ముఖమండలములతో వారిజములు, మొగిడె శోకతమంబుతో నిగిడెఁ దిమిర, పటలి ... భార. సౌ. 1 19

మొగుడఁబాఱు = ముకుళించుట కుడ్మలమగు, మొగుడ నాఁకళించు.

గీ. మొగుడఁబాఱిన యరవిందముల నుజ్జాసి, గములు గములుగ మత్తభృంగములు గూడి హైమ 3 40

బ. మొగిడించు, మొగుచు, మొగుడుచు, మొగుడుదామర, మొగుపు, మోడుచు, మోడుపుఁగేలు, మోడ్పుఁజేయు.

మొగుడుచే(డ్చు) = మొగుచే స. క్రి. (√ మొగుడు) మోడుచు, ముకుళింపఁజేయు

కం. ఇదె నీరాయని దెచ్చెద, నెవ నుమ్మలికంబు మాని యొలనాఁగరో నెమ్మదిను డు మింక నని చేయిదోయి మొగిడిచి జోహారులిడి చను సెడలన్ అచ్చ రా సుం 17..

సీ. హరియు నమ్మౌని యనుమతి నర్హపీఠమున సుఖాసీనుఁడయి కరములు మొగిడ్చి ... పారి. 1. 46.

చం. .. అయోధ్య కేఁగుదెంచిరి వినయంబు మించ రఘుశేఖరుఁ గాంచి ప్రణామముల్ ఘటించిరి కరముల్ మొగిడ్చరి వచించిరి. యిట్లని యందఱొక్కటన్ ... ఉ. రా 8 258.

మొగుడుదామర = మొగడుదామర. వి. (మొగుడు + తామర) ముడుగుదామర, నమస్కారి (వృ.వి.) 1 (శ. ర.)

మొగుపు. వి. (√ మొగుచే) మోడ్పు, మొగుడుట

గీ. కొలువు వందున్న యాదవకోటి యెల్ల, మొగుపుఁగేలు ఫాలంబున మోచి యుండ. ఉ. హరి. 1 120

తగడ బామాళికిలో గణుతికి వెక్కిన శ్రీనృసింహునకుఁ జేతులమొగుపని. హంస. 4. 218.

మొగులు = మొగిలు, మొయిలు, మొయులు. వి. దే. సం. మేఘః. త. ముహిల్, బ. మొగులులు, మొగుళులు, మొగుళ్లు. కొన్ని యెడల దీనికి హల్లుగా మకసప్తదుర్వలోపము నగు. మేఘము

సీ. ముయ్యేడువారదంబు లశ్రాంతవర్షంబుఁ గురియుచుఁ బంపు మొగుళ్ళగములు ... హరి. 2. 15.

కం. నిలువక తరగల్మ్యాంతర,ములలో వడిఁబాఱు నప్పుడు మొగుళులు వాఱం, ఉరాతిల వెలుఁగుచు నెడనెడఁ, బలుమఱు జందురుఁడు దోఁచుచు నగిదిం దోఁచున్ భా. రా. అ. 2. 54.

సీ. గగనమ్మను కట్టు మొగులుతో నుదయించెఁ జదిమదిక్కున దోఁచె శక్రధనువు ... విక్ర. 4 27.)

సీ. కారొన్న కటికి చీకటి మొగుల్మొత్తంబు గురిసిన వడగండ్ల గుంపు లనఁగ ... పారి. 2 86, జం. భా 2. 71

మొగులుముట్టు = మేఘమును తాఁకు, మహోన్నతమగు

సీ. మొగులుముట్టిన మహామూర్ధంబు ధర మోవఁ బాదాంబుజములకుఁ బ్రణుతిఁ జేసి ... కాశీ. 1. 99.

జ: మొగులుకడిమి, మొగులుధారి, మొగులువిరి.

మొగులుకడిమి. వి. (మొగులు + కడిమి) ధారాకదంబము, నీటికడిమి (వృ. వి.). (శ. ర.)

మొగులుదారి. వి. మేఘద్వారము, ఆకాశము. (శ. ర.).

మొగులువిరి. వి. (మొగులు + విరి) మేఘపుష్పము, జలము.

గీ. మొగులువిరి నీరు వాఁగను దగు జలంబు. ఆం. భా 153.

మొగ్గ^{1} = మొగడ వి. ముకుళము

గీ ... లేబొండు మల్లెపొదల, తుదల జప్పట
లై కడుదొడ్డ లగుచుఁ, బొడమె మొగ్గ లగము
లగ్గి బొబ్బలట్లు .. ఆము. 2. 56.

సీ గ్రుచ్చినట్టుగ జాదుకొన్న మొగ్గలగుంపు
ప్రకటపాటలబిందుపాళి గాగ ....

గీ. ... వాహ్యాళి వెడలుమదను, మదపుశేనుఁగు
బోలె నామని దనర్చె ...
రాఘవ. 2. 5

సీ మొల్లమొగ్గల నెనయు పల్లవలవాఁడు ..
నీలా 1. 83 ఆం. భా 2. 40

మొగ్గచెమటలు = మొగ్గవలె నుండు చెమట బిందువులు.

కం. డగ్గఱి జలపానాగత, దిగ్గజకటగళితమదన
దీసౌరభస, మ్యగ్గంధవహము తనువుల,
మొగ్గచెమట లాఱ విసర ముదితాత్మకులై
వరాహ 7. 56

జ: మొగ్గతొడుగు, మొగ్గవిచ్చు

మొగ్గ^{2}. వి. వేశ్యాదులు తల పాదములతో చేరువట్లు విల్లువలె వెలికిల వంగుట.

(శ. ర. ప్రౌ. చూ. మొగ్గతిలు, మొగ్గవాలు.)

జ: మొగ్గతిలు, మొగ్గవాలు.

మొగ్గతిలు. అ. క్రి. (√మొగ్గ^{2}) మొగ్గవాలు.
ఉ. ఉగ్గడలించివైవ నెఱికొప్పిడి ముంజె
ఱఁగుం బదాంగుళిన్, మొగ్గతిలం దగుల్పడఁగ
మూపునఁ గ్రొమ్ముడి వేగ హత్తుకో, దిగ్గన
లేచి... ఉ. హరిశ్చ. 4. 26.

మొగ్గతొడుగు. అ. క్రి. (మొగ్గ^{1}+తొడుగు) కోరకితమగు, మొగ్గలు పొడమినదగు.
(వ్యవ. మల్లెతీఁగె ఆకులు దూసిన మొగ్గ తొడుగును.

మొగ్గరము = మొగరము. వి. 1 వ్యూహము, సేనాసన్నివేశవిశేషము.

కం. అగ్గలిక మెఱసి కడఁగుచు, మొగ్గంములు
గడచిపోయి మునుమును మఱదిన్, మొగ్గ
తిలఁజేసి దీనికి, సిగ్గువడని నిన్ను నేమి
చెప్పుదుఁ జెపుమా ... నిర్వ 5. 128

సీ .. పాండవసేనఁ దఱిసి మందాకినీ తనయుఁ
డేచి, గీ. చేదిపాంచాల కేకయులాది గాఁగఁ,
గల్గుభూపాలకోటి మొగ్గరము లెల్లఁ, గలఁగఁ
దిరుగుడువడ ... భార. భీష్మ. 1. 293.

సీ. వ్యూహంబు వెలయుచునుండు మొగ్గర మన
నొడ్డణ మంచన నొడ్డవంగ ...
ఆం. భా. 2. 110.

2. గుంపు

కం. డగ్గఱి పిశితాశను లొక, మొగ్గర మై కోట
నొర సముద్ధతు లై వన్ ... నిర్వ. 4. 57

ఉ ముందు పసిండితమ్మిబలు మొగ్గలమొగ్గర
మావగించు ... చందనగంధి చన్నుఁగవ
చంద్రుఁడీ .. కృ శకుం. 2. 12.

3. యుద్ధము

కం మొగ్గఁములోన యిరువుర, యగ్గలికలు
మెఱసె గదలు వాకస మంటన్ ..
ఉ హరి. 3 61

ఆ. మూఁడుశరము లతఁడు ముదలించి యట
వాని. మూఁడుతలలఁ ద్రుంచె మొగ్గరమున...
మొ. రా. అర, 18.

మొగ్గలము. విశే. అతిశయించినది, మిక్కుటమైనది.

ఉ మొగ్గలమైనకోర్కి దుదిముట్టఁగ మత్సవ
లీలఁ జూడ నా. శగ్గముగాఁగ వంశము
సుధాంశుఁడు గల్గినరాత్రివోలె నీ, విగ్గురు
గర్భసంపద వహించియుఁ జెప్ప వదేమి
నావుడున్, సిగ్గున లేఁతనవ్వుఁ గదిసెం
గమలానన ముద్దుమోమునన్.
నిర్వ. 8. 82.

మొగ్గవాలు అ. క్రి. (మొగ్గ^{1} + వాలు) మొగ్గవేయు. తల పాదములతో చేరునట్లు విల్లువలె వెలికిల వంగు

కం. అని యడుగుచుండి బాలిక, కను నులుముచుఁ
బెంచి విడిచి కటకటవాపో, యెను మొగ్గ
వాలు చందంబున నడు మెగనెత్తికొనుచుఁ
గొత్తులమీఁదన్ . కళా 6. 160.

మ...ముత్యాల పేరులు వక్షోజతటిం బుటం
బెగయఁగాఁ ద్రోపాడఁ జన్నుల్ కటి
స్థలిపై వేనలి మొగ్గవాల చదుగుల్ చండింప...
సాం గ 1 44 (ఇట 'నర్తింపన్' అని
భావము)

మొగ్గవిచ్చు. అ క్రి (మొగ్గ + విచ్చు) 1. వికసించు,

2. యథాయథలగు, చెల్లాచెదరగు (శ. ర.)

మొగ్గు = మొగ్గు. అ క్రి వ్రాలు, ఒరఁగు (ఇది శ. ర లో 'మ్రొగ్గు' గా గ్రహింపఁబడినది. అయినను పెక్కుగ్రంథముల రేఫవర్జితముగా నుండుటఁబట్టి ప్రత్యేకముగా గ్రహింపఁబడినది)

ఉ. అగ్గజరాజ కుంభకుచయందము చందము
నెందముం దమిన్, మొగ్గఁగఁ జేయడాయఁ
జను . కవిభా 5. 88,

సీ. తలిరాకుపై మొగ్గువలరు మొగ్గ యనఁగ
మోవిపై ముక్కుఅముత్తె మమర ..
శుక. 3 433

సీ అటమున్నె వాకిట కరుదెంచి మదదంతి డిగ్గి
పాదములపై మొగ్గినట్టి, రాజహంసునిఁ
బట్టె రా వి. 5 73.

కం. త్రాసును వేశ్యయు నొకసమ, మా సందే
హింప వలవ దవనీస్థలిలో, వీసం బధికం
బెచ్చుట, నోసరి గా కందుమొగ్గు చుండును
సుమతీ సుమతీ. 66 (ప్రా.)

2. నేలఁగూలు, క్రిందఁబడు.

చం. పొడిచిన మొగ్గి యప్పొలసు బోనపు మేటి
మగండు బీర మేర్పడ వడి లేచి..
అచ్చ. రా. యు 305.

వి హెచ్చు, ఆధిక్యము

ఉ చూడరె వీఁడరే యెవరు శోభనవేళఁ దగ్గు.
మొగ్గుగా, జాడ లెఱుంగఁగా వలదె .
చెన్న, 5, 108.

మొటిక = మొట్టిక, మోటిక. వి. 1. మొలక, అంకురము.

(వ్యవ) మొన్న పెట్టిలో పాఁతివకంద అప్పుడే మొటికలు వేయుచున్నది

సీ. మొలక మొలవ మొక్క మోక మోసిరిక
మొటిక నా నంకురం బొప్పుచుండు ..
అం భా 2 35,

సీ ఎన్ని సేర్చినది తా నిన్నటి మొటికగా యా
కొమ్మ కిడఁడు బొమ్మనఁ గదమ్మ ...
కువల 28 (నిన్నటి మొటిక = 'పసిబాల' యని భావము).

2 తునుక (శ ర, ప్రా.)

మొటికాయ = మొట్టికాయ వి. తలమీఁదఁ బిడికిటితో నిడుపోటు. (చూ చీకటిమొటికాయ).

మొటికిలి వి (√ మొట్టు. బ మొటికిళ్ళు) మొట్టికాయ.
(చూ. చీఁకటి మొటికిళ్లు)

మొటిగిడి. వి నీచుఁడు.

కం కుటిలుఁ డపకారి జూదరి, లొటలొటకాఁ
డాగడీఁడు లోభి ఖలుఁడు దుర్విటుఁడు
బలురోగి తక్కరి, మొటిగిడి పాపవగరాను
ముట్టకు మబలా....
ప్రబం. 644.

మొటిమ. (మె), వి యౌవనమున మొగము మీఁద లేచెడుబొటము, అవగండము

సీ... మొటిమె నా వదనభర్జుపు సంజ్ఞ వలలు
చుండు...
అం. భా. 2. 129.

మొట్ట వి. మత్స్యవిశేషము, ఎగిరి యెగిరి పడెడు చేప, శఫరము.

ఆ పరిక మొట్ట రొయ్య పరిగ బుఁగిలికము

చీకటింపు జెల్ల, నారజెల్ల, కుంటముక్కు మొదలుకొని కలవన్నియు బంటువారి కెల్లఁ బంచి యిచ్చె. ద్వా. 1 221.
(ప్రాఁతప్రతి. పా. మొట్టె. అని శ. ర పా.)

సీ. ప్రోష్ఠి మొట్ట యవ మీను...
అం భా. 1. 159

మొట్టమొదలు వి ఔ. (మొదలు+మొదలు) మిక్కిలి మొదలు అత్యంతము, ఆది.

ద్వి చిట్టివాఁ డెఱుఁగునె శివభక్తి పథము,
అట్టుగాదని పువ్వుముట్టిన చెయ్యి, మొట్ట
మొదలికిని గొట్టఁడే త్రెవ్వ.
పండితా పురా 97 పు.

మొట్టి విణ పొట్టి

సీ. పొట్ట మొట్టి గిటక పొడిటి పొదఱు...
తింగణా యనఁగను వామనాఖ్యదవరు...
అం. భా. 2. 128.

(ప్రాఁత ప్రాఁతప్రతి పా. మొటిమ శ ర.పా. మొటిమె బ్రౌ. పా.)

మొట్టిక = మొటిక (శ. ర.).

మొట్టికాయ = మొటికాయ. వి. (√మొట్టు) తలమీఁద పిడికిటితోఁ బొడుచుపోటు. (చూ చీఁకటి మొట్టికాయ)

మొట్టు అ క్రి. (క మొట్టు) తలమీఁద పిడికిటితోఁ బొడుచు, పిడికిటితో పొడుచు.

ఆ. తిట్టెనేని మొట్టు మొట్టెనేఁ గొట్టును, గొట్టె
నేని యముఁడు కొద్దిపఱచు... వేమ. 8. 58.

ఉ కిట్టి వెడంద పేరెర ధకీరున మొట్టితి నోరుఁ
గొట్టితిన్, గట్టిడిదిట్ట కూశముని గర్వ మడం
చుట నాకు భారమే... చంద్రా. 8. 34.
(ఇట పొడుచు అని భావము)

వి తలమీఁద పిడికిటితోఁ బొడుచు పోటు.

(వ్యవ) పిల్లవానిని నాలుగు మొట్టులు మొట్టి కూర్చుండఁ బెట్టెను.

జ మొటిక, మొట్టికాయ. మొట్లమారి.

మొట్లమారి విణ (√ మొట్టు) మొట్టికాయలు తినుస్వభావము గలవాఁడు (స్తవవర్ణనము.)

సీ ముపగ్రకలశముల్ చక్రవర్తు లటంచు మొట్ల
మారులనరి మొనపఁ దగునె చంద్రా. 4 127

మొడికట్టు. వి విధము. రీతి

సీ. ముత్తియంబుల తీఁగె మొడికట్టు పనులచేఁ
బట్టు మేల్కట్టుల వరలు విరుల...
ఇలా. 2. 13. (బ్రౌ)

మొడుచు. స. క్రి. మెదుచు, మేదించు.

సీ కాటుక మొడుచుచు కన్నుల నిడఁబోయి
పొత్తుక గళమునఁ బూసికొనుచు...
కు. సం. 8. 66.

మొడ్డ. వి. మేఢ్రము, మగగుఱి (వా.)

వ...ఇది విఘ్నము సేసినవాండు గాడిది మొడ్డ
తిన్నవాండు.. (కొణిదెన శాసనము)
ద శా. 4. 629.

మొత్త. వి. 1 వాకిటి లోపలి ప్రక్కగోడ. (శ. ర., బ్రౌ.)

2. కారెము గూడ మున్నగుదానితో తోడు నీళ్లు పాఱెడు కాలువ మొదట పచ్చిక పెల్లలు మొదలగువానితో నేర్పఱుపఁ బడిన మొత్తు ప్రదేశము మొగవాశము] (శ. ర.).

3 అధఃకాయము (పొట్ట అని బ్రౌ.)

(వ్యవ.) అతఁడు మొత్త కదుపుకొవ లేకున్నాఁడు.
జ మొత్తపిరి.

మొత్తగాఁడు వి. (మొత్తము+కాఁడు) సేనానాయకుఁడు. (నారదుఁడు.)

సీ. భవదూర పథమునఁ బరమ భాగవతుల
మూఁకల నడిపించు మొత్తగాఁడు...
వరాహ. 6 26.

మొత్తపిరి. (మొత్త+పిరి.) పేతపు కడవక్రింద మెత్తగా నుండుటకై అరిణ మొదట నుంచెడు అల్లికపిరి (శ. ర.).

మొత్తము. వి. 1. సమూహము.

కఁ అత్తఱి పాషాణంబులు, నెత్తురు నెమ్ము
లును గురిసె నిష్ఠురనినదా, యత్తమయి
నభము పిడుగుల, మొత్తంబులు పడియె
నగంబున నెల్లెడలన్. భార. ఉద్యో. 4. 160.

కం సోమకునకు పూనూర్వ్వరు సుతు, లాముఖ్యా
యణులు జంతుఁ డాదిగఁ గీర్తి, శ్రీమహితు
లైర పృషతుఁ, డామొత్తంబునకు నెల్ల
నపరజుఁ డధిపా. హరి. పూ. 3. 98

సీ సెలయేటి యిసుకలంకల వరాహంబులు
మొత్తంబులై త్రవ్వి ముస్తెలెత్త.
వసుచ 2 7, అం. భా 2 100.

2 సేన

ఉయవిభాతి పఱచి హనుమంతుఁ డెడఁ దఱుము
బలుమొత్తముల కుఱికి యరదంబు లఱి,
ముఱి ధరణి ద్రెళ్లి. భా. రా. యు. 661.

గీ బలము లడఁగినఁ దమ కెదుర్పడఁగఁ దెంపి,
గలుగుటకుఁ బొంగి యార్చి శంఖంబు లొత్తి,
తాఁకి రెక్కటి రెండు మొత్తముల దొరలు.
నోర్చి ఫణిపతి తలలు నుఱ్ఱూఁతలూగ
కవిక. 2. 198.

3. బాహుళ్యము, తఱుచు.

ఉ.. మోమున దైన్య మొందఁగా, మ్రుచ్చిలి
వందుచు న్వగల మొత్త మెదం గలపంగ
నాత్మలోన్.. మార్క. 6. 10.

4. వెఱసి, అంతు

ఉదా లెక్క మొత్తము

విశే సాంద్రము, తఱుచైనది.

కం అందంబులు పొడి పొడియై, హరులగములు
మగ్గుమూచ మై మొత్తపుఁగా, లుర్వరు సిదు
రుప లై పడ నిష్ఠుఁగతి విహరించె వాయు
సూనుఁడు గదలోన్. భార. భీష్మ. 2. 367.

ఉ.. కర్ణుఁ డొప్పె నరుణోజ్జ్వల మండల కాంతి
పూరము, న్మొత్తపు దీప్తులం దగ నిమం
డపరాత్రి వెలుంగు చాడ్పునన్...
భార. కర్ణ 3. 339.

వాడుకలోని కొన్ని విశేషార్థములు.

1. మొత్తముమీఁద వాఁడు చాల శాంతుఁడు.

మొత్తముమీఁద=అన్ని విషయములు ఆలోచించి చూడఁగా.

2. మొత్తమున కా కార్యము జరగలే దన్నమాట.

మొత్తమునకు=ఎంత శ్రమపడినను.

జ: మొత్తగాఁడు.

మొత్తించు. స క్రి. (√మొత్తు) మొత్తఁ జేయు, కొట్టించు.

శా .. దైత్యస్వామి నేఁ డక్కటా, మోహాం
బించుక లేక పుత్రు నెటులన్ మొత్తించఁ
బంచెన్ ... దశా. 4. 172

మొత్తు స క్రి (త. మొత్తు) 1 కొట్టు, తాడించు

చం హిమగిరిరాజనందన మహేశ్వరు మొత్తె
మధూళికాపరా, గములు శశాంకశేఖరుని
కన్నుల మూఁటను జిందనట్లుగన్ ...
హర. 1. 25.

ఆ. దొంగకాముఁ డంత దొందడిఁ జిగురాకు, వాలు
వెఱికి యుఱికి వారి మొత్తె....
భాగ. 9. 26, ఆం భా. 3. 124

2. ఇది కొట్టు ధాతువువలె కొన్ని ధాతువుల
తుమున్నంతముల కనుప్రయుక్తమై ప్రేరణా
ర్థము సూచించును

గీ. అనవధానత యావగింజంత సూవె, పర్వతం
బంత యపరాధశరము కొలిపి, కాళ్ల వెడ
లంగ మొత్తికఁ గాసిఁ బొంది, తిరుగు చున్నాఁడ
నిదె యేమ దిక్కుమాలి. భీమ. 2. 157.

ఉ చిత్తరు వన్న నిశ్చయముచే నెదు రుండి
మొగంబు చూడ మో, మెత్తును సత్యపుం
బ్రథమ సమృద్ధిని గ్రమమ్ముఁ దత్ క్షణంబులో,
పొత్తుచుఁ దత్తరంబుఁ ద్రపయున్ మగుడంగ
నిరీక్షణేచ్ఛఁ బో, మొత్తును కర్తచూపు దమ
మోచుట దోఁచిన నోసరిల్లుచున్.
ప్రభా. 1. 039.

3 అడఁచు, క్రుంగఁజేయు.

గీ మిత్తి మొత్తిన మున్మొన మేటివాలు, వాఁడు
కాశీవిహారి విశ్వప్రభుండు, కనికరంబున నెదుట
సాక్షాత్కరించె .. పె శకుం 1. 18.

సీ. అడుగు లొత్తినపట్లఁ బిడుగు మొత్తినయట్ల
బహుమహోపలములు పగిలి పడఁగ...
రామా. 6 88.

కం అత్తోరణంబె కొని నడు, నెత్తి వగుల సూర్య
భానునిన్ మొత్తినచోఁ, దుత్తుమురై వాఁడిలఁ
బడె . ఉ రా. 3. 26

4 నఱకు

చ. ..యప్పిసాళిపై, నుఱికి చలంబు మీఱఁ దల
యూడఁగ మొత్తెను వాఁడికత్తియే, వెఱఁగు
దలిర్పఁ బుచ్చుకొని వేల్పులు నింగిఁ జెలంగి
యార్వఁగన్ . అచ్చ. రా సు.. 115.

ఉ ... భీకరకరాసి వెసన్ జళిపించి దేవకిన్,
ముందలపట్టి వంచి తెగమొత్తఁ గడంగిన ...
వి. పు 7. 9.

5. పగులఁగొట్టు

ఉ చంపుదుమే కృతాంతు శిఖి చండమయూఖుల
జారిగొందుమే, దంపుదుమే కుభృత్పరివృఢం
బుల మొత్తుదుమే యజాండమున్ ...
కాశీ. 7 34.

6 వాయించు, మ్రోగించు

ఉ. మొత్తిరి దుందుభుల్ ప్రమథముఖ్యులు హర్షిత
చిత్తవృత్తులై ... కాశీ. 6 145.

అ క్రి. గ్రుచ్చుకొను, నాటు.

గీ ముల్లు తీసినయెడఁ గొఱ్ఱు మొత్తినట్టు, లొకటి
సేయంగఁ బోయిన నొకటి యయ్యె.
అహ 2. 109.

వి. దెబ్బ, క్షతి, కొట్టు.

(వ్యవ) వానిని నలుగురును నాలుగు మొత్తులు మొత్తినారు.

తలమొత్తు = నెత్తిపై చేతిడుంచు, (ప్రమాణము చేయునపుడు ఇతరులపై చేతి నుంచెదరు.)

కం తనుఁ దునుమఁ దలఁచు తఱిఁ, మిన్నంటు
మున్నె యతఁడు మినిమినికటారిన్, దునిమి బలి
యొసఁగె సాహి, మెనయాం దల మొత్తి
జానయిచ్చెద ననుమున్ శుక 2. 77

జ : మొత్తించు, మొత్తులాడు, మొత్తువడు

మొత్తులాడు అ క్రి (మొత్తులు + ఆడు) కొట్లాడు.

గీ శక్తిలో నీవు నీలోన శక్తి యెప్పుడు, బాయ
కుండు రు భాస్కరప్రభల వోలె, నీ రహస్యంబు
మదిలోన నెఱుఁగలేక, మొత్తులాడుదురూరక
మత్తిగాండ్రు, వరాహ, 11 6.

చం రయమున వృష్టికై యొదిఁగి రవ్వలపై విధి
యితు రుగ్రతన్, హయపతిమీఁద దంతిపతి
నాతనిపై నృపతిం గజాదినిర్ణయముల మొత్తు
లాడుదురు .. సమస్త దిశాగతులైన
యధ్వగుల్ ... ఆము. 4. 131.

చం. చిలుకుల గట్లఁ గైదువులఁ జెట్టుల ద్రుడ్ల
వాఁడఱ్ఱు నజ్జుగాఁ, దలకొని మొత్తులాడి జెడి
దమ్ముగ నెత్తురు లేఱులై చనన్ జలమునఁ
బోరుచో .. అచ్చ. రా. యు 199.

మొత్తువడు అ. క్రి (మొత్తు + పడు) కొట్టువడు, దెబ్బతిను.

వ. ఇట్లు మొత్తువడి యమకింకరులు శంకర కింక
రులకుం బ్రతిఘటింపక సుకుమారుం బరివేష్టించి.
శివరా. 4 60., నైష 8. 79

మొదటిపల్కులు. వి బ. (మొదలు + పల్కులు) వేదములు

సీ బలుసంజడంబు కెంబట్టుపల్లము గాఁగ మొదటి
పల్కులు మువ్వపదువు గాఁగ.... ప్రబంధ. 51

మొదటివేల్పు. వి. (మొదలు + వేల్పు) సురజ్యేష్ఠుఁడు, బ్రహ్మ

సీ. అచటివిప్రులు మెచ్చ నఖిలవిద్యాప్రౌఢి ముది
మది దప్పినమొదటివేల్పు .. మనుచ. 1, 50

మొదయము. వి. తృణవిశేషము, ఒకజాతిగడ్డి మొ
గీ. పరిక ముల్లూచి మొదయము బైటితుంగ

మొదలుగాఁ బూరి దవలింపఁ బొదలు వేలు ... ప్రబంధ. 201

మొదలంటు అ. క్రి (మొదలు+అంటు) నిర్మూలమగు, పూర్తియగు.

ద్వి. ముక్కును జెవులును మొదలంటఁ గోసె, నక్కామరూపిణి యక్కజం బొదవ ... రం. రా. బాల. 27 పు 19 పం.

సీ. ఆస లన్నియు మొదలంటఁ గోసి యున్న, గోఁచికట్టున కటువంటి గొడవ గడవ, రాక మెడఁ జుట్టుకొనియె .. పాండ. 5 268

గీ. స్వామి యుత్తరపథిక పాశ్చాత్యు లెల్ల వేదముల సుద్ది మొదలంట విడచి రొక్క, చోట నెదైనఁ గలిగినఁ గూటికొఱక ... ప్రబోధ. 2 46

మొదలారి, వి (త. ముదలియార్) అరవశూద్రులలో నొకతెగవాఁడు (శ. ర.)

మొదలార్చు. స. క్రి. (√మొదలాఱు) సమూలముగ నశింపఁజేయు, క్షీణింపఁజేయు.

కం. పాదు గొత్తి పితికి క్రేపుల, మొదలార్చుట ప్రజల నధికముగ వరి గొనుటల్, కదుపులఁ బెనుచుట తగ నరి, యదనం గొని ప్రజలఁ బ్రోచు టవనీపతికిన్. రుక్మాం 3. 20

మొదలాఱు. అ. క్రి. (మొదలు+ఆఱు) సమూలముగ నశించు.

కం. ఉదకము గప్పును నీడలు, మొదలాఱఁగఁ దలఁకు మృగసమూహంబులయా, పద తెఱఁగి యుట్టి యమృతా స్పదమై కడుఁజల్లనైన చంద్రునిఁ జేరెన్... ద్వా. 9. 10

మొదలిజేజే వి. (మొదలు+జేజే) పూర్వదేవుఁడు, రాక్షసుఁడు.

సీ. మొదలిజేజేబంటు లుదుటు మీఱఁగ వారిఁ బొదివి చేయూఁచెలఁ బొడిచి...
అచ్చ. రా. యు 430.

మొదలిపేరు. విశే. (మొదలు+పేరు) అగ్రగణ్యుఁడు, తొలుతఁ బేర్కొనఁ దగిన వాఁడు, అగ్రగణ్య, మొదటఁ బేర్కొనఁ దగినది.

సీ. కడుపుచల్లఁగ మేలి కొడుకులఁ బడసిన సుదతుల కీచామ మొదలి పేరు .
కేయూర. 1 88

మొదలిప్రోలు వి. (మొదలు+ప్రోలు) రాజధాని, ముఖ్యపట్టణము.

ఆ. దండుతోడఁ గూడి తరలి గొబ్బున నదిమ నేల కరిగి మొదలిప్రోలు సొరక, మిత్తి వేఁటకాని తత్తడియూరనిం, పెఁగ నిలిచి ప్రజలు వేలు చుండె అచ్చ. రా. అయో. 115.

మొదలివేలుపు(ల్పు). వి. (మొదలు+వేలుపు) ప్రధానదైవము, శివుఁడు

గీ. మొదలివేలుపుఁ బొడఁగంటి మ్రొక్కఁ గంటి
శు. హం. 2 179

ఆ. కాలిత్రేలఁ గన్నగారాబు గూఁతురు, మొదలివేల్పుఁ గూడి మురియుచుండ.. ద్వా 4. 22.

మొదలు. వి. దే (త. ముదల్, క. మొదలు) ఆది, ప్రారంభము.

చం. ఎదలక బుద్ధి నంతరరివర్గము నోర్చి జితేంద్రియుండవై, మొదలన దేశకాలబలమున్ మఱి దైవబలంబు గల్గి భూ, విదితబలుండవై యహితవీరుల నోర్వఁగ నుత్సహింతె ...
భార. సభా 1. 58.

సీ. నీమహాయజ్ఞంబు నిర్వర్తితంబు గాఁ దత్పర మతి భారతప్రసంగమున విష్ణువంశంబు మొదలిఁటను డియు నేను గీర్తించితి నిద్ధపుణ్య ..
హరి ఉ. 8. 312.

సీ. ఉదయాచలేంద్రంబు మొదల నెవ్వనికుమారత కుఁ గ్రౌంచాచలరాజ మయ్యె ...
మనుచ. 1. 11., ఉ. రా. 5. 16.

2. పూర్వము, తొల్లి.

గీ. ... అంత యెఱుక, మొదఁ గలిగెనేని యెఱిఁగింపు డేను మొదల, నెవ్వతె నటన్న ...
ఆము. 5. 75.

3. వృక్షాదుల దిగువ భాగము, ప్రకాండము.

సీ. కోరి ఫలార్థులై వారలయెక్కిన మ్రాఁకుల మొదళుల వీఁకఁ బట్టి. భార. ఆది. 5 166

గీ. పంచభూత సుధాకర భాస్కరాత్మ రూప మగురూపు నీరూపు రుచిర, రూపమొఱఁ గెదవె మాకు వేళ్ళతో మొదలు చూచి, చెట్టెఱుఁగు వార కాకులు చిదుమ నేల ఉ. హరి. 4 95

సీ తుద మొదళ్లకుఁ జిక్కఁదునిసి పాఱఁగ మోరఁ గులశైలములఁ జిమ్ముఁ గొంత తడవు. భాగ 3, 637., ఆం భా 2. 86

4 మూలకారణము.

కం. ఇది యేమి తెలుఁగు దీనికి, మొద లెయ్యది నాకుఁ దెల్లముగఁ జెప్పుఁడు తీ,ర్పెద. భార. ఆది 6. 262

కం. అవ్వకు మొద లగు పాపవు, జవ్వన మెదిరించె జిగి యొసఁగ నామేనన్... మనుచ 6. 42

ద్వి మూఁడుమూర్తులకును మొదలైన మూర్తి .. పండితా దీక్షా. 53 పా., భోజరా 5. 302

5. మూలధనము.

ఆ. కర్షకునకు నేల కాల మెఱుంగుట, ఇట్టు కాని కేది సంభవించె, పండు విలువ మొదలనగు లాభమును నెడ, వ్యయము గల్గుటయు శివప్రదములు. భార. అను. 5. 75.

కం. జనకుఁడు గొన్న ఋణముఁ ద, త్తనయుఁడు వడ్డియును మొదలుఁ దా నరువఁదగున్.. విజ్ఞా. 3. 84.

(వ్యవ.) తన్ను మాలినధర్మము మొదలు చెడ్డబేరము లేదు

విశే. 1 ప్రథమము. తొలుతటిది.

కం. శరనిధి పరివృత విశ్వం,భరఁగల భూపతులు పాండుపతికృతమునఁ గిం,కరులై ప్రతి సమ కల్పిత, కరువై రది మొదలు గాఁగఁ గౌరవ్యులకున్ భార ఆది 5. 40.

ఆ. మొదలిరాజు సభయముగ నిల్చు సమరంబు, దొలఁగి చనియె వట్టి పెఱబలంబు, దొరలు నిలిచి పోరు టరది ... భార కర్ణ 2 397

గీ. మొదలిపక్షంబు విదియయం దుదయమైన, చంద్రరేఖయుఁబోలె నా చంద్రవదన ... విక్ర. 7 41.

కం వదనైక స్తంభకవక, సదనము సిరి కొఱ కొనరు స్రష్ట నిలువున, మొదలింటి శంఖ శంకువొ, యిది యనఁగాఁ గంబుకంఠ మింపు వహింపన్ పాండు. 2.40 , ఆం. భా 3.24

2 ప్రాక్తనము. తొల్లిటిది, తొల్లిటివాఁడు, పూర్వుఁడు.

ఆ. మొదలి పెక్కుజన్మములఁ బుణ్యకర్మముల్. భార, ఆది. 3 120.

చం ... మా, మొదలిటువా రొనర్చు విధముం గొనియాడితి మేము నియ్యెడన్ ... భార విరా 1. 179.

3 (క. మొదలిగ) ముఖ్యుఁడు, ప్రధానుఁడు. ...కులోత్తుంగ రాజేంద్ర చోడయరాజుల ముదిసెలి గుద్దవాది మొదలి భీమినయకుణ్ణు ... ద శా. 4. 1054.

అవ్య. ప్రభృత్యర్థకము, ఆరంభించి, మొదలుకొని..

శా. ... విపంచి నిన్న మొదలున్ నీ వంటమిం జేసి యా, యాలాపం బెయవేళఁ బల్కఁడు ... మనుచ. 3. 57.

సీ. కనుగొన్న మొదలు తక్కినమాట లాలింప బుద్ధి పుట్టని పుట్టుభోగి విడిచి ... వరాహ. 1. 32.

వ. ఇది మొదలు నాకు మీరు లత్తమామలై తిరి... కళా 6. 186.

జ: మొట్టమొదట, మొదలుపల్కులు, మొదటవేల్పు, మొదలంటు, మొదలాఱు, మొదలార్చు, మొదలిజేజే, మొదలిపేరు, మొదలిప్రోలు, మొదలివేలుపు, మొదలుకొను, మొదలు పెట్టు, మొదలు ముట్టు, మొదలాడు, మొదలెత్తు, మొదల్పెడు

మొదలు కొ(ల్కొ)ను. అ. క్రి. (√మొదలు)

1. ప్రారంభముచేయు, ఉపక్రమించు.

కం. వినినదియును నెయ్యెడ నేఁ, గనినదియును
మునికృపం బ్రకాశంబై తోఁచిన యదియును
విశదంబుగ, వినిపించెద మొదలుకొని సవి
స్తారముగన్ భా. భీష్మ. 1 78.

(ఇట 'ఆదినుండియు' అని తాత్పర్యము.)

కం అనుటయు వైశంపాయన, ముని జనమేజయ
నృపాల ముఖ్యునితో ని, ట్లనుఁ దత్కథా
ప్రపంచము, వినిపించెద మొదలుకొని వివేక
నిధానా .. ఉ. హరి. 4. 5.

సీ. ... ఎచట, నుండి తది మొదలొక్కటి చెప్పు
ముువిద యనిన ... కళా. 3. 27వ.

2. సమూలమగు, మొదలంటు

గీ. కొనలు దెలియంగ వలె ననుకోర్కిఁ జేర్చి,
మొదలఁ బొదవిన పదిలంపుటీ నమర్చి,
మొదలుకొని మేనులు చెమర్చి మద మెలర్చి,
గదలరొద లార్చి గగనంబు గదల నార్చి.
జై. భా. 2. 83.

(ఇట నాపాదమస్తకము అని భావము.)

స. క్రి. ప్రారంభించు, తొట్టు.

(వ్యావ.) నన్నయ మొదలుకొని చిన్నయ వఱకును గల కవులందఱును ప్రామాణికులు.

మొదలుపెట్టు. స. క్రి. (√మొదలు) ప్రారంభము చేయు, ఉపక్రమించు.

(వ్యావ.) నెల దినముల క్రిందటనే యిల్లు కట్టుట మొదలు పెట్టినారు.

మొదలుముట్టు. అ. క్రి. (√మొదలు) సమూలమగు, మొదలంటు.

చం. ... గొల్లనిఁ బిలిపించి నీవు పదిలంబుగఁ
గోడెలఁ బట్టుకున్న నామువఁ దనరారుచున్
మొదలు ముట్టఁగ మేయును బైరులన్నియున్.
నీలా. 2. 59.

మొదలూడు. అ. క్రి. (√మొదలు) నిర్మూలమగు, మొదలంటఁ బోవు.

ఉ. ఉల్లము చల్లనయ్యె మొదలూడె మనోర
థముల్ జగంబుపై, నొల్లమి పుట్టె ...
కవిక. 6. 211.

మొదలెత్తు. అ. క్రి. (√మొదలు). మొదలంటఁ బోవు, సమూలముగ నశించు.

చం. ధరణిపు చక్కి కట్టెదురఁ దామఁ సాఠీకిఁ జేష్ట
నష్టతఁ, బొరసె మనోనురాగ పరిపూర్తి
నొకించుక సేపు నిర్భరం, స్మరశర పుంఖ సం
ఘటిత షట్చరణ ప్రమాదాగరుచ్ఛటా, స్ఫుర
దనిలావతారమున బోరనఁ దా మొదలెత్తెనో
యనన్. నైష. 6. 7.

మొదల్చెడు. అ. క్రి (√మొదలు) చచ్చు, మరణించు.

సీ. ... నీల్గుట మొదల్చెడు టడంగుట ...మీఱును
మరణము ... ఆం. భా. 2. 225.

మొదవ. వి. బల్బజము, ఒక జాతి తృణము 1 (చి. ని., శ. ర.)

మొదవు. వి. పాఁడియావు, ఆవు.

మధ్యాక్కర సదమల శరదిందు శంఖనిభ మైన
చాయయుఁ గలుగు, మొద విది నిధి నేరినట్లు
నేరె నిమ్మునికిఁ బుణ్యమున ...
భార. ఆది. 7. 98.

సీ. అదనుతోఁ జేఁపి చన్నవిసి యోషధుల మన్మొ
దవు కొండల కెల్లఁ బిదుక నెఱిఁగె ...
మనుచ. 2. 11.

ద్వి ప్రొద్దు నేఁడిదె గ్రుంకెఁ బొలమున నుండి
ముద్దు లేఁగలు వచ్చి మొదవులఁ గలసె ...
ద్వి. హరిశ్చ. ఉ. 188. 4 పం

వ. క్షీరాభిషేకము...మొదలియడవున నావ బోల
సోమనివసమున మొదవులు ...
ద. భా. 4. 1188.

కం. ఉదకము చేతనె కపటవు, మొదవు మడిసె
మొదల నుదకములచేన తుదిన్, బ్రదికె నుద
కంబు ధరలో, నది గాన విషామృతాహ్వయం
బులు దాల్చెన్. వరాహ. 10. 61.

సీ. అడిగినఁ గొదుకక పుడమి వేల్పులకు నిచ్చలుఁ
బాఁడి మొదవులఁ జాల నొసఁగు ...
సీలా. 1 49

2 తొలి చూలి యావు.

సీ. ప్రథమ గర్భిణి పేరు పరగును మొదవన
ఆ భా 2 582

మొదుక విశే. 1 కఱకు, బిఱుసు (కర్ణాటాంధ్ర యంబున దీనికి నిగాగమము బహుళము)

సీ. పొదివిన సంద్రప మొదుకని యఱచేత పీఁకతో
మోఁటలు వ్రేసి వ్రేసి హరి పూ. 6 161

2. సాంద్రము, పట్టమైనది (శ ర).

జ : మొదుకన

మొదుకన వి (√మొదుక.) 1. కఱకుఁదనము (దీని యామ్రేడిత రూపము మొదు మొదుకన)

వ . ముదుకవెన్న లంటికొనుట మొదుకఁగొని
మొదుక నయి పిడిచినం బోల వలచుచుఁచు
తలలును ... హరి పూ 5 142.

సీ మువ్వన్నె బాఱల మొదమొదుకన యైన
మేనిచాఁ పత్యుగ్రమై పటింప ...
సుద. 5 53

2. బరువు.

వ .. కరవాలంబు కుండాల కుంభస్థలంబులు
పగులవ్రేసిన మెద డంటి మొదుక నైనఁ గేతు
దంతంబులు నఱికి చులకంజేయుచు
భార. భీష్మ 2. 71

మొద్దఁడు. విశే. (సం. ముగ్ధః) 1 మూఢుఁడు (శ ర.).

చం ...తా, నిటువలె నెద్దు మొద్దనికి నేమిటికిం
దగులంబు సేసె .. సురా 60.

2 లావైనవాఁడు (శ. ర.)

మొద్దు విశే. (సం ముగ్ధః) 1. మూఢుఁడు, మూఢురాలు.

కం ఎద్దు సుమీ యిదికూడని, పద్దు సుమీ నాదు
మాట పాలించితివా, ముద్దుసుమీ యీ పానిది,
మొద్దుసుమీ. చంద్ర వి. 3 42

2 వాఁడిచెడినది, మొనపోయినది.
(చూ. మొద్దువోవు)

3. లావైనది, స్థూలము.

సీ. మొద్దు మ్రోడులు దాఁకి మొనగోళ్ల మట్టుకు
మురసిపోయిన కాళ్ళ మొద్దువ్రేళ్ళు ..
సురా 57.

ద్వి. బప్పిక్కలు నట బలిసినతొడలు, మొద్దుఁ
బాదంబుల ముడిగినవ్రేళ్ళు ...
ద్వి హరిశ్చ ఉ. 1090 పం.

వి 1 కొమ్మలు విఱిగినమ్రాను, స్థాణువు.

సీ మొద్దు మ్రోడులు దాఁకి మొనగోళ్ళమట్టుకు
మురసిపోయిన కాళ్ల మొద్దువ్రేళ్లు ...
సురా 57

2 చెట్టుకొమ్మలక్రింది భాగము, ప్రకాండము.

గీ. .. పోల్ప్రకాండము మొద ల్మొద్దనఁ గను. .
ఆం. భా. 2 36.

జ. మొద్దువోవు.

మొద్దువోవు అ. క్రి (మొద్దు+పోవు) వాఁడి లేనిదగు, మొన చెడినదగు

సీ వజ్రహస్తుని చేతి వజ్రాయుధము జాగ్రదుద్దీప్తి
పాడఱి మొద్దువోయె.. భీమ. 4. 107

గీ బుద్ధ నీగట్టిహృదయసంపుటముఁ దాఁకి, కుంఠి
తము లయ్యె మరునంపకోల లెల్ల, మొద్దు
వోయి కదా యిప్డు ముఁవిరోధి, యలరు
లెల్లను వర్తులాస్యంబు లయ్యె...
నైష 8. 139

మొన వి (క. మొనె త. మునై.) 1. సైన్యము

కం. విను కొంచె మైనఁ గడుఁబెంపున మార్కొని
కడిమి మీఱి పొంగి యడరినన్, మొన యొంటి
యైన పిఱుగుం, జనునే కయ్యంబు వాడుః
శక్తులకైనన్. భార. శాం. 3. 17

ఉ . ని,న్ని మ్మొనతోడఁ బో విడుచునే గుహు
డిప్పుడు సూడు మంతయున్ ...
భా. రా. అయో. 245

శా. ఆలోకించెను శార్ఙ్గముక్తపటుబాణౌఘంబుచే
నీ మొనల్, నేలం గూల. ఉ. హరి 4.195.

2 వ్యూహము.

కం. మొన దీర్చు వెరవు యంత్రము, లనేకము
లొనర్చు నేర్పు .. సేనాపతికి సైన్యములు
గావలయున్. భార. శాం. 3. 360.

కం. ఎనుబది యెనిమిది తుఱఁ, దనుజులు రాక్షసులు
నడువ దమసైన్యంబుల్, మొనలై పది
యక్షౌహిణు, లనూనగతి నడువ నడిచి రా
నృపతనయుల్. ఉ. హరి. 4 222

సీ. అవధరింపుము జనమేజయక్షితీశ, వరుస కిట్లను
సమ్మౌనివల్లభుఁడు, దైవసైన్యంబు లీరీతిఁ
దరతరంబ, వెడలి మొన లేర్పరించి యుద్వేల
వృత్తి. పారి. 5. 2.

3. దుఱము, పోరు.

కం. నడచి మొనచేయ నాయిత,పడి విడు విడు
మనుచునున్న ప్లవగబలంబున్...
భా. రా యు. 6. 51.

ఉ ... పంచశర సుందరరూపుల జారవీరులన్,
గ్రొన్నన వింటివాని మొనకుం గదియించెద
నంచు నెంచుచున్. హంస. 3. 208.

4 సేనాముఖము, నాసీరము

సీ. ... పొల్చు సేనాముఖము మొన యనఁగ...
ఆం. భా 2. 210.

5. అగ్రము, కొన

కం. సకలక్షత్ర భయంకరు,నకు బార్హద్రథికి నని
మొనన్ మార్కొన నో,పక వలియం బాఱఁడె
యూ, ముకుందుఁడు భయాతిరేకమునఁ బది
మాఱుల్. భార. సభా. 2 46.

సీ. మొన లావులించి వాసన సల్లఁ బసిగొని లేఁదేఁ
టిగము తెంగిలిం కుండ,... గిరిజ పూజించెఁ
బసిఁడి తామరల వరదు... కు సం. 3.351,

సీ చిగురుఁ దామరపూవు జివ్వంచుఁ జనుదోయి
మొనల గ్రొవ్వేఁడిని మునుఁగబాఱ ...
నైష. 2. 119.

చం. ... పట్టఁ బ్రోవ నాఁ,గలిమొన హస్తినాపురి
పెకల్చితి కౌరవవీరు లెల్ల బెగ్గిల నారేవతీ
రమణికిం బతివై యదువంశమౌక్తికా
హరి. ౨. 86.
అం. భా. 2 37.

6. శస్త్రవిద్యా విశేషము, ఒక విధమగు సాధన.

సీ ... సాదకాఁడనఁగను శస్త్రహతుఁ,
గీ డలరు దద్విద్య సాధన యనఁగ నెగడు,
నలుకు పరువడి గాయమానంబు విసరు, మొన
లనఁగను దద్భేదములు చెలంగు ..
అం భా. 2 205.

వ. ...అటమీటు మొన నెఱమీటు మొన సరి
కాలంపు మొన లాదిగాఁ గల పదిరెండు మొనలు.
ప్రబంధ 78.

7. ఖడ్గాదులధార, వాదర.

మహాస్రగ్ధర .. వై,చిన చక్రం బా విరోధిక్షితి
పతి నశ,గించెం జలంబున్ దహించెన్, మొన
లన్ వేయింటన్... వరాహ. 5. 41.

8. బాణాగ్రము.

మ ఇనవంశోత్తమ నీ మొనం దునిసి పో నే
వాలినో సప్తసాలినో మారీచుని తల్లినో...
చం రా. 6. 45.

9. ముందు, పురోభాగము.

లయగ్రాహి. ఆ మెలుఁగుచేఁ బులుఁగురాయనికి
జోడగు జటాయు వమరాలి పగదాయకు
మొనైయొ, రియొచటికిం జుణిఁగి పోయెదు
పలాశపశదా యని... చం. రా. 5. 72.

(విజ. ఎదురు, ప్రతి?)

ద్వి ముందర నీడేరి మొనకు రా వనుచు ..
ద్వి. శ., పా. 2. 517 పం.

మొనలకైదువ–త్రిశూలము.

కం. మఱ యూరుఁ బడమి తేరును, గలిగిన నెఱ
వేల్ప మొనలకైదువు తాల్పా ...
అచ్చ రా. అయో. 118.

ఇట్లే, మొనలవాలు, మొనవాలు.

ఉత్సాహ. మొలను దోలుఁ దలము జాలు మొనల

వాలు నిండు వెన్నెలలఁ బోలునొడలిడాలు...
నీలా 1. 119.

సీ ఒకకేల మొనవాలు సికపట్టు వినుజాలు మొన
తోలు నెమ్మేనఁ దెలుపుడాలు ...
చెన్న. 4 80.

ఇ, మొనకట్టు, మొనకాఁడు, మొనకాలు, మొనకెక్కు, మొనకొను, మొనగాలు, మొనగుబ్బ, మొనగురువు, మొనగోరు, మొనచేయు, మొనదేఱు, మొనపడు, మొనపల్లు, మొనయిడు, మొనలిడు, మొనలెత్తు, మొనవ్రేలు, మొననెలవి

మొనకట్టు అ. క్రి. (√మొన) 1. మూర్కొను, ప్రతిఘటించు.

వ. వాఁడు వడినం దక్కటిరాజులుం గౌరవులు
నీకు మొనకట్టరు... భార. కర్ణ. 3. 127.

2. ఉత్సహించు, ఉత్సాహపడు.

కం వనరుహగర్భున కైనను, వనరుహలోచనున
కైన వనరుహపుజూ, టునకైనఁ దరముగాద,
మ్మునివరుకోపాగ్ని కెదిరి మొనకట్టంగన్.
హరిశ్చ. 1. 208

3. గుంపుగూడు.

చం కలువలు నిక్కఁ దమ్ములు మొగంబులు
ముచ్చముడుఁగ నింగిఁ జుక్కలు మొనకట్టి
మొత్తములుగట్టి విహంగమ పంక్తి నీడముల్,
నెలకొని చేర.. ధనా. 3. 28.

వి. 1. ఉత్సాహజనకమగు మూలికా విశేషము.
(ఒకానొక స్తంభనమూలిక శ. ర.)

సీ. మొనకట్టు నెత్తమ్మి మొత్తమ్మునకు రచ్చపట్టు
రమావధూ పరివృఢునకు ...
చంద్రా. 5. 120.

(విశే. ఉత్సాహకరము. అని శ. ర.)

సీ. చనవుతోఁ దారికట్టును మొనకట్టును దెలుపు
వారల మనవులు ఫలించె ... కువల. 5. 56.

2. ఉత్సాహము. (శ. ర.)

మొనకా(గా)ఁడు. విశే. (మొన + కాఁడు. బ. మొనకాండ్రు, మొనకాండ్రురు. మొనకాఱు)

1. శూరుఁడు

కం. ఎట్టి మొనగాండ్రు రేనియుఁ, గట్టిగ నా
యెదుట దిటము గలఁగఁగఁ ఒఱతు, ర్నెట్టు
కొని నేఁడు మిగుల, న్బొట్టెఁడ వీ వెట్లు నిలిచి
పోరెదు చెపుమా... అచ్చ. రా. బాల. 202.

2. ముఖ్యుఁడు, ప్రధానుఁడు (శ ర).

వి. సేనాధిపతి.

కం అని యతఁడు వల్కఁగా నింద్రుని మొగ
మును జూచి నారదుఁడు మే లింకన్, మొన
గాండ్రకు మద్దతుగ, వని సేయఁగ వేల్పు లొజ్జ
వంపఁగ వలయున్. మల్లు. పు. 2. 10

మొనకాలు. వి (మొన + కాలు) పాదాగ్రము, కాలికొన.

గీ. కరినవతోజశైల సంఘట్టనమునఁ, దిరిగెఁ దరఁ
గలు భూమి భృద్వరుల, సత్త్వగరిమ యెంచని
బలు మొనకాళ్ళమీఁద, నడరు జడమూర్తులకు
గెలు పగునె యెందు . ఘటికా. 2. 126.

మొనకెక్కు అ. క్రి. (√మొన) అధికమగు హెచ్చు.

కం. మనను గరగించు సిగ్గులు, మొనకెక్కని కోవ
ములును ముచ్చటగా నూతన భూషణములు
గోరుచు, మొనయుట మొదలైన వెల్ల ముగ్ధల
చేష్టల్. గంధ. 1. 98.

మొనకొను. అ. క్రి. (√ మొన) 1. తోఁచు, స్ఫురించు.

కం. చని యమ్ముని గనుఁగొనఁగను, దనపాదాం
గుష్ఠమునను, ధర వ్రాయుచు నిల్చిన నెవ్వతె
వీ వనినను, మునివర చిత్తమునఁ దెలియ మొన
కొను ననియెన్ .. అధ్యా. ఉ. 224. పో.

2. సమీపించు, చేరువగు.

కం. వినరైతి రిట్టి హేతువు, జనియింపఁగ వలసె
మనకు సాంఘాతిక మై, మొనకొనియె
మరణకాలం, బనుమానం బింక నేమి యనవుడు
నంతన్. రంగా 3 155.

మొనగాలు వి. (మొన + కాలు) అశ్వగతి విశేషము.

గీ. పొలుచు నాస్కందితి విశేషము మొనగా
ఁ నఁగ . ఆం భా 2 198

ఉ. వీతశశీనమై యతులవేగమున న్మొనగాలు
ద్రొక్కుతృష్ణా తురగంబు నెక్కి యలసస్థితిఁ
జెడ్పడకుండు వానికి , జేతఁడు నేల మేరుగిరి
సింధువు వత్సపదంబు దూరతృ. ష్ణాతనుఁ
డైనవానికి నిజాంతరగతార్థము దవ్వు పెద్ద
యున్ . వేం పంచ 2. 150

మొనగుబ్బ. వి (మొన + గుబ్బ) స్తనాగ్రము.

చం. ఒకనికి మోముచుంబనము లొక్కనికిన్ మొన
గుబ్బపోటు.. హంస 4 89.

మొనగురుపు వి (మొన+కురుపు) వ్రణవిశేషము

కం. కని దీని నెత్తఁ దోడ్పడు, మనుజుని దలఁ
పగఁ బసులమారియై వచ్చె, న్మను గండ
మాల మీఁదను, మొనగురుపుం బుట్టె నన్న
మోసం బాయెన్. ద్వా. 1. 53.

మొనగోరు వి. (మొన+గోరు) నఖాగ్రము

వ.. మచ్చరంబున విచ్చలవిడిఁ గదిసి పయింబడి
జెడివములగు నిడుద మొనగోళ్ళ గ్రుచ్చినఁ
దామును నెదిరి పైకొని కొట్టుతఱి ...
చంద్రా 2 84.

(ఇది భల్లూక వర్ణనము)

మొనచే(సే)యు స. క్రి. (మొన + చేయు)
వాడిఁచేయు, పదనుబెట్టు

ఉ. చిత్తజుఁ డల్గి తూపు మొనచేసినఁ జేయఁగ
నిమ్ము పైధ్వజం, బెత్తిన నెత్తనిమ్ము వచియిం
చెనఁ గల్గినమాట గట్టిగా విజ. వి. 3.15.

అ. క్రి. 1. ఉదయించు, పొడచూపు.

ఉ. తోయజవైరి మాసె రవి దూర్పుదెసన్ మొన
చేసెఁ జుక్కలుం, జాయలు దీసె ...
కృ. శకుం. 3.54.

మ. కటి దోర్దైన్య నౌటఁ గన్గవ కటాక్ష శ్రీల
గర్వంబు చూ,పుటఁ జన్నుల్ మొనవేసి
యుంటఁ బగడంబున్ దార్కొనన్ మోది
పూ,నుటఁ దారుణ్యపు బందుకట్టగుట మేనుం
దీపకుం జెప్ప కె,చ్చటికో పోయె మిటారి
బాల్య మసమాత్ర ప్రాప్తదౌర్బల్యమై.
చం రా ౬ 72.

2 మోహరించు.

సీ. మోహరించె ననంగ మొనఁజేసె ననితోఁచు ..
ఆ .భా. 3. 101.

మొనదేఱు అ. క్రి (మొన + తేఱు) నిశితమగు
వాఁడి కలది యగు.

గీ. వృపుతలఁపు రేఁపె నప్పుడు మాధు పదపాంగ,
సాన మొనదేఱినయనంగశరమనంగ .
రా. వి 3. 120.

మొనపడు అ క్రి. (√మొన) ఆవృతమగు, కప్పఁ
బడు.

కం. విని కడఁగి యసుర లెనుబది, యొకమిదివే
లొక్క మొగిన యెత్తిన హరియుం, గినిసి
విశిఖంబు లేసిన, మొనపడెఁ గగనంబు మొయిలు
మూఁగిన మాడ్కిన్.. ఉ హరి 1. 147.

మొనపల్లు వి. ఔ (మొన+పల్లు) దంతాగ్రము.
పంటికొన

సీ చక్కెర కెమ్మోవి చవిచూడనే కాని మొన
పల్లు చుఱుకున మోపరాదు.. దశా 2 311.

సీ మొనపంట మడుపు వేఁడిన నీళ్ళ యొసఁగ
నందుచుఁ జఱుక్కని మోవి నొక్కుదాని....
ఉ రా. 1 . 319.

మొనపు. అ క్రి (√మొనయు) 1. కలుగు, పుట్టు.

గీ. తనతనూజుని బిరుదగాథలు వినంగ, మొనపు
వేఱపున సురరాజు మొగము, తెల్లఁబాఱు
నీఁకనని తెలిపెడు భంగి నాస,తిలలామంబు వద
నంబు తెల్లఁబాఱె ... వరాహ 3. 5.

సీ. గళలిప్తకస్తూరికారేఖ లొరిజలు ననుఁజెక్కుల
జవాది మొనపుమదము.

గీ. అంగసంభవుమదపుటేనుంగు లనఁగ, వఱలు
దురు వీరుఁ బణ్యలావణ్యవతులు...
చంద్రా. 1. 32.

2. ప్రకాశించు, ఒప్పు.

గీ. తోఁచె హరిణాంకబింబంబు నాఁచుతోడి,

దొడ్డపుగతి. చిలువ, బిలుపసీరువిధాన వెన్నె
లలు మొనపె .. వరాహ. 4. 147.

3. హెచ్చు, అతిశయించు.

కం అరుదెంచినఁ బనిసెపములఁ, బరిచారిక లెల్లఁ
దొలఁగఁ బార్థివుఁడు మహో, హంపర్యంకమునకు
నా, తరుణిఁగరము పట్టి తిగిచి తమకము మొన
పన్. వరాహ. 4. 180.

చం. .. మంత్రి పురోహితదండనాథశా, సనధరు
లాక్షణాబ శుభసంభ్రమసన్నహనానులాప
ముల్, మొనపగ నమ్మహానగరముం గయి
సేయఁగఁ బంచి రెంతయున్... వసు. 5. 63.

వ. క్రి. 1. మొనయఁజేయు, పూనఁజేయు

సీ. సముద్రగకలశముల్ చక్రవర్తి యటంచు మొట్ల
మారుఃసరి మొనపఁ దగునె .

గీ. గట్టిమన్ను ప్పగవకు. చంద్రా. 4. 127.

2. కలిగించు, పుట్టించు.

మ వనిత ల్నవ్వఁగఁ గౌఁగిలింపఁగన నిశ్వాసింప
గానం బొనర్ప నదల్పం బలుక న్మధ్వాసవము
గూర్పం దన్న నంటన్ననల్, మొనపుం బొన్న
కురంటకంబు తిలకంబు న్సిందువారంబు ప్రేం,
కణము న్పంపగి గోఁగును న్వకుళముం గంకే
శియు న్మావియున్. రామా. 1. 190.

సీ. జోడన ల్దూఁటించుచోఁ గవ్వపుంగొండ వెను
వెంటఁ బుట్టచెండనువు మొనప ..బహు. 3.6

మొనయించు. వ క్రి. (√మొనయు)

1. మొనయఁజేయు, కలిగించు.

గీ. మల్లికాయోగ మంది సంపఁగి సువర్ణ, పుష్ప
ములు పెక్కు మొనయించెఁ బొలఁతిమాడు...
ఉ రా. 1. 171.

3. వ్యాపింపఁజేయు.

సీ. వినుఁగెంపు నగఁజాలు నునుఁగెంపు తెగడాలు
మొనయింపుకుండలంబులు వెలుంగ ....
ఉ. రా. 1. 99.

మొనయిడు. అ క్రి. (√మొన) వాఁడి గలిగించు.
పదనుపెట్టు.

గీ. చెఱకువిలుకాఁ డురం బనుమెఱుఁగుసాన, పైని
మొనయిడు కాంచనాంబకము రేఖ ...
దశా. 2. 232.

మొనయు. అ క్రి. 1. యత్నించు, పూను.

కం. చని ఖాండవంబు గాల్పఁగ మొనసి మహా
హస్తియూథముఁబోని ఘనా, ఘనములచే
బాధితుఁ డయి .. భార. ఆది. 8. 249.

గీ. సత్యమును శౌచమును...కలిమి పుణ్యవృత్తం
బిది గలుగువరుఁడు, మొనయు దీనినూఁతగఁ
గొని మోక్షమునకు ..భార. అశ్వ 1. 192.

గీ. మూఁడులోకంబులను గావ మొనసినట్లు, నేత
ము మొల్లనకయిదవు చెన్నుమీఱ . .
హరి, ఉ. 6 34

ద్వి. మునిశాపభయమున మునిఁగి యొండాడ,
మొనయక యూఁకొట్టి మొక్కుచునున్న..
ద్వి. హరిశ్చ. పూ. 1417 పం.

2. కలుగు, జనించు, పుట్టు.

చం. అనుటయు నాదిదేవుఁ బరమాత్మ, గనుంగొని
నెమ్మనంబులన్ మొనయుకుతూహలాంకురము
మోడ్పడ... నృసిం. 1. 83.

కం అవ విని ధర్మతనూజుఁడు, జనపతులుమ
గృష్ణుఁ జిత్తసరసిరుహములం, దునిచిరి పుల
కాంకురములు, మొనయఁగ నానందబాష్ప
ములు వెడలంగన్... ఉ హరి. 2. 61.

కం. అనుమాటలోను వెలిగా, మొనసిన పేరాస
వారముఖ్యయుమటి తజ్జననియు నొంశోరుఁ,
గడవం, జని దిగ్గనఁ దలుపు దీసి సంభ్రమ మొద
వన్. విప్ర. 4. 63.

3. సంభవించు. తటస్థించు.

మ ..విఘ్నంబు పూజావిధిన్, మొనయన్ దానవ
చంద్రుఁ డద్భుతరసాంభోరాశిమగ్నాత్ముఁడై.
ఉ రా. 3. 219.

సీ. దైవంబుకృప లేక తను బ్రోవఁ డెవ్వఁడు,
మోహ మగ్గలమైన మొనయుఁగీడు...
రామలింగ. 60, సారంగ. 2. 117.

4. అవతరించు.

కం. మోహము లేక జగంబుల, మోహింపఁగఁ

చేయ నేర్చి మొనసినకృష్ణున్, మోహింపి చెద
మని యొడి, మోహమున విధాత దాన మోహి
తుఁడయ్యెన్. భాగ. 10 పూ 5-3

కం. అని పలుకుచుండ నిద్దఱు. వనితలు తత్పూర్వము
వెడలి పలరాయనిపూ, దొనముండి వెలికి మొన
సిన,కనదనుపమగంధిలాస్త్రశికలో యనఁగన్.
సుద. 6 21.

5, ఒప్పు, శోభిల్లు.

సీ. ముత్యాలముగ్గులో మొనయుపత్రిష్టలఁ దను
యంగసంగ సౌఖ్యములవలన

గీ. అల్లతపసి, యింతులును నేర్పుమై నేర్పరి తు
రన్న .. రామా. 1 124

కం ఆవిపడ శబ్దార్థములకు, జెలువంబగు నన్య
క్త్యాప్తిస్పృజియించి సముజ్జ్వల దుత్ప్రేక్షావ్యంజన,
ములచే నుత్ప్రేక్ష యనఁగ మొనయుం గృతు
లన్ .. కావ్యా. 5. 44.

గీ మొనసె నొకకడ సామిసంపుల్లమల్లి, పాటలీ
చంపకోత్పల ప్రౌఢిమములు... పారి 3 46.

6 ప్రత్యక్షమగు, గోచరించు.

కం. తొల్లిటిమునులు తపంబులు, మొల్లముగాఁ
జేసిరి శౌరి మొనసినపిదపన్, సల్లలితంబుగ
వేఁడరె, యుల్లములకుఁ బ్రియము లైన
యుచితార్థంబుల్ ... కుచేల. 1. 95.

7. రూపొందు

సీ. తనయవృశ్యత నడుమనె తాల్చి సొంగమై
మొనసినయతను సమ్మోహవిద్య ...
వసు. 2 27.

8 నశించు, అణఁగు.

చం. తనదగు సంతతిన్ గనలి, తానె వధించిన
పాపముల్ చెడన్, మునిగెఁడునాగుణగ్ర కిణ
ముల్ మొనయంగ శమంతపంచక, మ్ముశైనఁ
బిత్పతర్పణోచ్ఛ్రలనమున్కలు వెట్టు భవద్భుజా
యుగం, బున కిదె వందనంబు భృగుపుంగవ
రూప విహంగవాహనా. మనుచ. 6 109.

9 సిద్ధమగు, ఉన్ముఖమగు.

గీ. . పెం-కో-, బెదఁగి యున్నను బ్రావింప
మొనసి యున్న . భా. అని 5 56.

10. వ్యాపించు, అలము.

మ. అనిచె గైటభదైత్యపై దరహాసాంకూరము
లొప్పవిపై, మొనయం గొండొక నిల్చి
పారి. 4 12.

సీ మొనయు సంపతులకు మోహ మీవై బరి
నుమాడ్కిఁ జీకటు లలమె దిశల....
దశా. 7. 152.

కం చిత్తజుఁడు జగముపై దం, డెత్తును నవియిద్ద
మాపు చేనుఁగనంగా, హత్తుకొనె దిశలఁ
దిమిరము, ముత్తెపుఁ జాడోలి యనఁగ మొన
సెం దారల్ రసిక. 4 98.

11. జరుగు

కం వెనుకకు మొనసి కరంబునఁ. బెనఁచి తిగిచి
నిఖిలలోక భీకరుఁడగు న,ద్దనుజేంద్రు ననా
యాసంబునఁ జంకిట నిఱికి యింద్రపుత్త్రిఁ
డచలుఁడై. నిర్వ. 7 88.

12. ఆది కొన్నిచోట్ల వాక్యాలంకారముగఁ
బ్రయోగింపఁ బడును.

గీ. మొనసి మొలనూలి మువ్వల మొరప మమరె,
కు. సం. 8. 179.

ద్వి. మోస మై మీచేత మొనసి కొల్పడితి, నో సం
యమీశ్వర యోపరబ్రహ్మ.
రం. రా. బాల. 44 పొ. 31 పం.

స. క్రి. ఆచరించు, చేయు.

సీ. మునుల మై తపములు మొనయుదమా యని
మౌనులై యుందురు మాట లేక....
భాగ. 10. పూ. 454.

కం. వనమునఁ బుట్టినశాకము, లనయము భక్షింప
దనకు నాఁకలి బెడదే. విను మును సోదర
పోషణమున కెవ్వఁడు కష్టవృత్తి మొనసెం
జెపుమా. నా. పంచ. 2.135

అ. క్రి, స. క్రి మార్కొను, ప్రతిఘటించు.

చం. అనుపమదివ్యశస్త్రధరులైన యమర్త్యుల
శాహవంబులో, మొనయక కాలకేయులు

సముద్రముఁ జొచ్చి.. భార. ఆర. 3. 9.

గీ. కనిమసంగిన యంతకుకంటె యంత్య.కాల
రుద్రునిచిచ్చు మకాండమృత్యు.ముఖము నుగ్ర
భావముదోఁచు మొనయు వీర,సమితిఁ దెగ
టార్చునప్పు డాశల్యునందు.
భార. శల్య. 1. 252.

గీ. ముజ్జగంబులు నొక్కటి మొనసె నేని, మీటి
నీదాఁక రానిత్తుమే నిశాచ, రేంద్ర నీసత్త్వ
మొగిని నీ వెఱుఁగ వెండు, నిన్ను మార్కొని
మర్త్యులే నిలుచువారు రాజ. చ. 2. 57.

గీ. సత్కవీశ్వరు నెదురింగఁ జాల కవలఁ, జెదు
కూఁతలె కూయును జెనఁటి మొఱకు, మత్త
ఃర కుంభవిదళ నోద్వృత్త హరిని, మొనయ
లేకను గుక్కలు మొఱుఁగు నటుల ...
భోజసుతా 1. 13.

జ: మొనవు, మొనయించు.

మొనలిడు. అ. క్రి (√మొన) అంకురించు, మొల
కెత్తు.

సీ. తీఱిమీఁద లేఁతకెంగే లిడి తడవుచో మొనలిడు
నొండొక ముద్దుఁజెలువు... కళా. 6. 196

మొనలెత్తు అ క్రి. (√మొన) మోఁకలెత్తు.

కం. ననలు మొనలెత్తెఁ దేనెలు, చినికెం జిగురాకు
గందెఁ జెదరె వలితతుల్, దనువున నిపూఁదీఁ
గకు, ఘనమైన నృసింహుఁబొందు గలుగఁగ
లోలున్ వరస 5 175.

మొనల్పడు. అ. క్రి (√మొన) మొనలేర్పడు.

చం. కొనలు మొనల్పడఁ గొఱడు కోలవిదంబున
దూయఁ జెక్కు చక్కని కుఱుమట్టపుం జి
ఱుతకట్టియ నోరు కొసంగి కొట్ట నెత్తిన
మునికాళ్ళ గోళ్లువడిఁ ద్రెంచి తటాలునఁ
గుక్కపట్టెడం, గొని పువిఁ గట్టు పట్టి నృప
కుంజరు చెంగట నొక్కఁ డుద్ధతిన్.
చంద్రా. 2. 95.

మొనవ్రేలు. వి. ఔ. (మొన+వ్రేలు) అంగుళ్య
గ్రము, వ్రేలికొన.

హు. ఇలనాటిత్న్నము నొయ్య నొయ్య మొన వ్రేలన్
నేల వ్రాయించి నిశ్చలవృత్తి స్వరవర్ణపూర్ణఫల
కాపంగ బు నొందించి. నెయ్యంపు టొజ్జలు
. వసు 3 100.

మొలసెలవి వి (మొన + సెలవి) సెలవి మొన,
సృక్కాగ్ర భాగము

కం మొనసెలవి యొత్తి ప్రియు నా,ననమున్
మూర్కొనుచు వట్టు నా కెడు వేళన్..
మనుచ. 6 78.

మొన్న. వి. ఔ (మొదలు+నాఁడు, క. మొన్నె)
1 కడచిన దినమునకు పూర్వదినము.

కం నిన్నన మొన్నన నావలి, మొన్ననఁ బ్రకృత
తిథిముందు మూఁడు వరుసగా నెన్నఁగ సరివడి
వచ్చును... ఆం భా. 1 92.

చం అవ విని యుత్తరుండు దగ నజ్జనపాలకుతోడ
నిట్లను, న్మనకొక రాజ్యముం గలదె నన్నును
నిన్నును నిన్న మొన్న పీ, రనితర సాధ్యశత్రు
విజయంబునఁగాంచిన యప్డు గల్గఁ జేసినయది
దక్క.. భార. విరా. 5. 349.

ఉ. అతఁడు మొన్న మున్నతమదాంధత దాడిగ
నేఁగుదెంచి యాపోతర మేమి చెప్పవను
బూతికిఁ గైకొన కప్సరో వధూ, వ్రాత నిశాత
పాణిరుహవారి సలాలస నవ్యపల్లవ, చై
త్రనరారునందన మహావనిలో విడియించె సేన
లన్. ప్రభా. 1. 72

2. అచిరభూతకాలము, కడచిన కొలఁది కాలము.

ఉ. వింటిరె తమ్ములార యొకవింత వినంబడె
మొన్న యేమొ ముక్కంటిఁ గవంగ నెల్ల
తెఱగంటి దొరల్ మును తేఁగి (మొక్కి
మిబంటుల మమ్ము నొంచెవరు బాదలఁ
బెట్టి సుకేశపుత్త్రు). లక్కంటకులన్ వధించి
మముఁ గావఁగదే శివ యంచు వేఁడినన్.
ఉ. రా. 2. 4.

ఉ. అమ్మక చెల్లి యే మెఱుఁగ దాఁయ మొన్నటి
చిన్నబాల యీయమ్మ... ఇందు. 2. 4

మొప్ప వి. ఒకవిధ మగు జలజంతువు. (బ్రౌ.)
వి. చేప మెడ కిరు ప్రక్కలనుండు దాఁపములు
(శ. ర..

మత్స్యాదుల శ్వాసకోశములు [బ్రౌ]

మొప్పె. విశే. మూర్ఖుఁడు.

ఆ. ఎద్దుఁ దెలుప వచ్చు నేఁడాదికైనను, మౌని దెలుపవచ్చు మాసమందు, మొప్పెఁ దెలుపరాదు ముప్పదేండ్లకు నైన... వేమన. 2. 68.

గీ. మణులుఁ గోకలుఁ గస్తూరి మలయజంబుఁ, గప్పురంబును హరియించు మొప్పె లెల్ల, నేకవింశతియుగము లనేక నరకముల వసించియుఁ గాకులై పుట్టుచుండు. శేష 3 25.

సీ. అతతాయ బిగాది యడిగుండ బండఁడు మోఁడికట్టె గులాము మొప్పె గోపు... హంస 5. 117.

జ. మొప్పెతనము.

మొప్పెతనము. వి. (√మొప్పె.) మూర్ఖత.

కం. ముప్పది యాఱేండ్లది యుం, డెప్పుడు నొక్కరుని నెఱుఁగ దేలాగున నీ, విప్పుడు దిద్దుకొని యెదో, మొప్పెతనము మాన్పవే యు ముంద అవనిలో

చంద్ర వి. 2 106.

మొయి(యు)లు = మొగులు. (త. ముహిల్ — బ. మొయిలులు, మొయిళులు, మొయిళ్లు) మేఘము, మబ్బు

కం. మాసె నభోమణి నక్కలు, గూసెం గలయంగ దెసలకుం బలుసాయల్, సేసెం బఱ మొయిళు లడరి, మ్రోసెం దమయంతఁ దూర్యము లుపధ్వనులై. భార. విరా. 4. 66.

కం. ... హరియుం, గినిసి విశిఖంబు లేసిన, మొనపడె గగనబు మొయిలు మూఁగిన మాడ్కిన్... ఉ. హరి. 1. 147

గీ. ... మొయిలు మొగులు మబ్బన మేఘాఖ్య లగును ... ఆం. భా. 1 71.

మొర = మోర. వి. పశ్వాదులదీర్ఘముఖము.

సీ. కరమూలమున వెండి మొరవంక కడియంబు మూఁడు మూలల లింగ ముద్ర లొత్త... క్రీడా. 101.

మొరడు వి. మ్రోడు, స్థాణువు.

కం. మఱియు కళాకృషి బీజము, మఱియె ధనఫలప్రదక్షమాజము తలఁపన్, మఱియ చెలిమఱియు చుట్టము. మతిహీనులు చూడ మొరడుమ్రాఁకులు ధాత్రిన్... కేయూర 2 24

సీ. మొరడు వంగిన సెట్టిముసకకు జవరాలి మోము గాననివాని ముకుర మయ్యె వే పంచ 3. 165

[ఇట మొరడువంటిది గావున నడుమును గౌణముగా 'మొరడు' అని కవి వాడియున్నాఁడు.]

మొరపము¹. వి (√మొరయు) ధ్వని. మ్రోఁత

తే. .మొనసి మొలనూలి మువ్వల మొరపమమరె. . కు. సం 8 179

చం. . గడ్డమున గూఁడులు పెట్టిన పక్షికోటి పెన్, మొరప మెఱుంగ రెట్లు మునిముఖ్యుని యాతను వంచుఁ దాసుల్ .. వరాహ. 10. 65.

సీ. చరణంపు సరిపణి మొరపంబు విన్న రంతుల కట్ల యెదురు నిఁతులకుఁ దొలఁగి... ఆము. 9. 64.

మొరపము² వి. శర్కర, గులకఱాయి.

సీ. ...మొరప మనంగ శర్కర దనర్చు.... ఆం. భా. 2. 29.

(క్రొత్త, వ్రాఁత ప్రతిపా. మొరప యనఁగ ప్రాఁత ప్రతిపా.)

మొరము(రు). వి. 1. శర్కర, గులకఱాయి.

ఆ. మొరపవాన పెల్లుగురిసె నులాకృతి, డొల్లెఁ బడియెఁ బడుగు నెల్ల కడల... భార. ద్రో 3. 36.

సీ. మృదుశయ్యపై నున్న మెలఁతకా పల్లేరు ముండ్లు దట్టంబైన మొరప నేల... ప్రభులిం. 2 24.

2. గరకైన చూర్ణము. [మొరుము అని వా.]

సీ అనువొంద నందంద యల్లార్చు బలుగద శత్రు

దేహంబులు చఱచి, చదిపి, చదలు మొఱయఁగఁ
బరిత్వశక్తి శూలాదులఁ బఱపి పీనుఁగు లుర్వి
నెఱపి నెఱపి... హరి. ఉ. 7. 17.

పిండిమొఱుము, పసుపు మొఱుము (వా).

మొఱయించు. స. క్రి. (√మొఱయు) 1, మ్రోగించు, ధ్వనింపఁజేయు.

ఉ. మొఱయించున్ మరుఁ డిక్షుచాప మలిశింజంబున్
ఇక్షువాటీ మహాపురమధ్యంబున ముజ్జగంబు
గెలువన్... భీమ 1. 69

కం. వెండియు రాముఁడు...సాం, బుండును శం
ఖంబు లప్పుడు మొఱయించి రొగిన్..
చిత్రభా. 7. 67.

సీ. తరుణీమణి యొకర్తు తంబురా మొఱయించ
వెలఁది యొకర్తె ముఖవీణె యూఁద...
వాల్మీ. 3 125.

2 చాటించు.

సీ. మముఁ జొచ్చినా రెఱుంగుము సుమ్ము రిపులని
మొఱయించుగతి మాఱుమ్రోసె గిరులు..
కవిక. 2 83.

మ. ... సిద్ధపురీశుపైఁ జనుటకు న్మోహార్థి
కోత్తంసని,శ్చితవేళన్ మొఱయింపఁ బంచు
టయు... విక్ర. 4. 49

మొఱయిక. వి. (√మొఱయు) మ్రోఁత.

కం. పదమా మొఱయిక చెలియా,పద మాటికి నీకు
బ్రహ్మపదమా... రా వి 4 64

మొఱయు. అ. క్రి. 1 మ్రోయు, ధ్వనించు.

మ. ...రత్నాలతాటంకముల్, మొఱయు న్నూపు
ర మేఖలా వలయముల్ మ్రోయంగ ..
హర 6. 117

మ. కురిసెన్ ఝల్లున నింగిమ్రాని విరిచిమ్మల్
దేవతాదుందుభుల్, మొఱసెన్ ...
ఉ. హరిశ్చ. 4 89.

సీ. మొఱయు మేఖలతోడి గురునితంబభరంబు
మందయానమునకు వంద మొసఁగ—
ప్రబోధ. 1 71.

2. (పక్షులు మొ.) కూయు.

మ. కృకవాకుల్ మొఱసెన్ గృహోపరిఁ ద్రిభం
గిన్ ఘూర్ణ కఠోర ధ్వనిన్ ... మనుచ. 3.55,

మ. ..త్రిభంగిగా మొరసెఁ జెంతం దామ్ర
చూడౌఘముల్... వసు 4 126.

చ. పరువడి భేకముల్ మొఱయఁ బ్రాగ్దిశనుండి
కడంగి తెమ్మెరల్, నెరయ..
శుక. 1. 166.

2 (ధ్వని ప్రవర్తిల్లు, కలుగు

మ. మొఱసెం దివ్యమృదంగనిస్వనము సమ్మో
దానుసంధాయియై... 1. 180.

కం. కురిసె విరిసోనవానలు, దొరసె సుధాంధోవ
ధూమధురగానంబుల్, మొఱసె దివిఁ దూర్య
రవములు, విరిసె న్మునిమానసారవిందము
లంతన్. రామా. 3. 117

జ : మొఱయించు, మొఱయిక.

మొఱలి. వి. మోరటి, ప్రియాలము, ఒకానొక చెట్టు.

సీ. దినములోఁ గ్రొత్తయొత్తిన కజ్జవ్రాది
ముక్కలు మురియని మొఱలిపప్పు...
పి శకుం, 1. 98

మొఱసు. వి 1. మొఱము, గులకఱాయి.

చం. పరువు లిడంగ నాశ్వ ఖురపాతములం గన
కాద్రి చెగటన్, గర మపరంజిరా మొఱసు దట్ట
ఘనేలలు చూర్ణితంబులై, ఖురశికలట్ల యాట
...కవిక. 2. 100.

సీ. మొఱపనేఁ యనంగ మొఱసునేల యనంగ
శర్కరిలాపనీసంజ్ఞ వెలయు...
ఆం. భా. 2 8.

2. కాఁపులలో నొకతెగ

గీ. పంట మోటాటి పెడగంటి పాకనాఁటి, యర
వేలమ లాదికొండారె మొఱసుగోన, కొణిదఁ
కాపులు మొదలైనశ్రేణిఁ దనరు, కాఁపులకు
నెల్ల మిన్న యకాఁపు కొడుకు...హంస.
4. 186. (బ్రా. పా.)

విజ. మోటు. మూఢము.

గీ. మొఱసు వెఱసు పిశాళి నా మూఢుఁ డొప్పు
ఆం. భా. 3. 8.

మొరఁటె = మొంటె వి. బాలిక లాడుకొను చిన్నచేట.

క. అమ్మరో రావే బంగరు, క్రొమ్మొరఁటెను
ముత్తియములు గొని తేవే... సమీర 2. 70.

సీ చేట నా శూర్పంబు చెలఁగు మొంటె మొరఁటె
యనఁ బ్రహ్మశూర్పాఖ్య యలరుచుంతు...
ఆం. భా. 2, 240.

మొఱ = మొఱ్ఱ వి. [క. మొఱె] ఆర్తధ్వని.

గీ మొఱ్ఱ యన మొఱ యనఁగ వాపోక యనఁగఁ,
గూయి వాఁ గూఁత నాఁగ నాక్రోశ మొప్పు
... ఆం భా. 1. 115.

క, ఆమొఱఁ వేమఱుఁ జెవి నిడి
మనుచ 4. 67

గీ. ఏను మీచెలి నింతేల యొరవు సేయ, ఎంత
వారైన మొఱ యాలకింతు రకట, ప్రాణ
సఖులరె కావరే ప్రాణ మిచ్చి. మమత విడువక
మాన్పరే మధుపబాధ... పి శకుం. 2. 75.
వరాహ. 8, 34.

జ. మొఱయిడు, మొఱవెట్టు, మొఱవైచు.

మొఱఁగు స. క్రి. 1. వంచించు, మోసగించు.

సీ. .. అనిమిషసంఘంబు నొక్క కారణమునఁ బావ
కుఁడు మొఱఁగి. ఆయరిగి తనదు గుప్తి యర్థించి
గోవుల, నాశ్రయించె... భార. అను. 3. 101.

మ, కమలాభర్త భవద్విరోధిపయి చక్రంబుం
బ్రయోగింప నుత్తమశస్త్రం బది యాత్మ నామ
కశిదాదర్పాంధు నిన్నున్ మొఱంగి మహారా
హువుఁ దున్మియుం దుమము కేఁగెం గాక
చక్రంబు చేఁ,దుముదై పోవని వారలుం గలరె నీ
దోషంబు గాదే శశీ. వసు. 4. 31.

కం. విను ముత్తమురాలుసుమీ, జనకాయక జనక
తనయ సందేహపడం, బనిలేదు మాకుఁ దెల్లము,
జనులకు మము మొఱఁగ రాదు సకలక్రియలన్.
భార. అర. 7. 183.

ఆ. నీడఁ గడవఁ బాఱ నేఁకు వెలి గాఁగ, నడుగు
వెట్టి తిరుగ నాత్మ మొఱఁగి, యొకటిఁ దలఁప
వరుల కొదవిన నొదవ దే,కరణి మృత్యుదేవిఁ
గన్నుఁ బ్రామ.. మనుచ. 4. 106.

2. కప్పిపుచ్చు, మాటుపఱచు : పొంచు

గీ. పంచభూత సుధాకర భాస్కరాత్మ. రూప
మగురూపు నీరూపు రుచిరరూప, మొఱఁగెదవె
మాకు వ్రేళ్ళతో మొదలు చూచి, చెట్టెఱుఁగు
వారి కాకులు చిదుమ నేల. ఉ. హరి 4 95.

సీ. లీలతో నా మొఱాలింపఁడే మొఱఁగుల మొఱ
తెఱుంగుచుఁ దన్ను మొఱఁగుఁవాడు
భాగ 8. 87.

గీ. ఇంతదడవును నాయొద్ద నిచట నుండి, యరి
గెఁ జదువంగ వని భర్త కతివ మొఱఁగు...
కాశీ. 4 85.

వ. ...ఒక్కతరుషండంబు మఱుంగున మొఱంగి
యేపునం దూపు సంధించి...
రామా. 5. 318.

వి. 1. వంచన, మోసము.

ఉ .. ఓరి మెఱుంగుఁబోఁడులే, కైవడినైన వేఁడు
దురు గాదె మొఱంగు తెఱుంగఁ గోరుదా, రై
వినరానిమాట లకటా మగవానికిఁ జెప్ప
వచ్చునే... వేం. పంచ. 4. 466.

2. మోసపుఁబలుకు, వంచనావచనము.

గీ. ఈవు గోత్రాల వైయుండెదే కుమారుఁ,
డుదయ మొందక పోవునో యువిదసుతుఁడు.
కలిగినప్పుడు కోడలు కలదె నీకు, వనుచు నేరిమి
మొఱఁగు లిట్లాడుటయును...వి. పు 6. 226.

విశే. మొఱవెట్టువాఁడు.

సీ. లీలతో నామొ ఱాలింపఁడే మొఱఁగుల మొఱ
తెఱుంగుచుఁ దన్ను మొఱఁగు వాఁడు..
భాగ. 8. 87.

జ: మొఱఁగుడు.

మొఱఁగుడు. వి. (√మొఱఁగు) వంచన, మోసము

సీ....వంచన మొనంగు.

గీ. జుడుఁగు క్రుక్కు కిఱుఱు పిక్కుజుణుఁగు
మొఱఁగు, డనఁగ.... ఆం. భా. 292.

మొఱక. వి 1. మొక్క, మొన, వాఁడి.

కం విఱుగుట గానక నెరయం,దఱతఱకలు వాఱఁ
గొంతదడ వడి గొఱికెన్, గొఱికిన నొగులదు
పగులదు, చిఱుమొఱకలు బోయెఁ నుల్లసిలె
దంతంబుల్ ... వేం. పంచ. 4. 540.

2 న్యూనత, తక్కువతనము [శ. ర.]

విశే న్యూనము, తక్కువయైనది. [శ. ర.]

మొఱకడము వి. [√మొఱకు] దౌష్ట్యము.

సీ....క సుని మొఱకడములు.

గీ తలఁపవచ్చినఁ జంపక తొలఁగు నెవ్వఁడు...
హరి. పూ. 9. 170.

మొఱకు (ర్కు) విశే. (సం. మూర్ఖః)

1. మూర్ఖుఁడు.

కం. వెఱఁ గంది శౌరి యిట్లనుఁ, దెఱవా మీతండ్రి
నిట్లు దెగి చంపిన యా, మొఱకు శతధన్వు
నిప్పుడ, నఱకెద మోమోట లేక నాచక్రము
నన్. వి. పు. 6. 283.

మ. మొఱకై యెప్డుఁ బ్రచండకోపుఁ డగుచున్
బోనాడుభూభర్తకొ,క్కరుఁ డాత్మీయుఁ డనం
గలాఁడె... మల్ల. 1. 47.

గీ. పెద్దలెల్లఁ బ్రతిష్ఠించుపిదప లింగమూర్తి
యగుఁ గాని శిలయను మొఱకు గలఁడె...
చెన్న. 2. 175.

1. పరుషము.

ద్వి. మొఱకు వెంట్రుకలును ముదురు మీసములుఁ,
గఱకునల్లనిమేను గలచోరు నొకని... ద్వి.
హరిశ్చ. ఉ. 2269పం.

3. క్రూరుఁడు.

సీ. అనుచు వాళాళి పలికినయాగడంపు, ముచ్చటల
కబ్బురం బంది మొఱకుతురక, కఱకుఁదన
మూఁది... రంగా. 2 36.

వి. ఒకానొకయాటవికజాతి.

ఉ. పాయక వేరు వెల్లకియు...కానలో, నేయెడఁ
దారయై పొలుచు నెర్కులు మొర్కులు నేక
పాదులున్... కు. సం. 6. 692.

జ మొఱకడము మొఱకుఁదనము.

మొఱకుఁడు = మొఱకు. విశే మూర్ఖుఁడు.

కం ...తల్లిదండ్రులు, మునుకొని చెప్పఁగ వినియు
మొఱకుడై వచ్చినపిదప నిల్పఁగను నం,గన
వశమా చనినఁ జనియెఁగా కనువారన్
భోజరా 6. 107.

ఆ ముఱికినాఁటివారు మొఱకులు నెనపరు, లఱవ
వారు ద్విజుల కాన పెద్ద యనుచు దేశభాషలను
గుఱంబును దిట్టు,నతఁడు దడు పచ్చి శత
పణములు. శిజ్ఞా. 2. 66.

గీ. దీనితేనియఁ ద్రావినమానవులకు. జరయు రుజ
యును దప్పియుఁ జావుఁ గలుగ, దనఁగఁ
గొందఱుబోయలు విని కడంగి, యుఱక
మొఱకులై చఱఁ బడ నుఱికి రప్పుడు.
భార. ఉద్యో 2. 278.

మొఱకుఁదనము. వి. (√మొఱకు) మూర్ఖత.

కం. మొఱకుఁదనంబునఁ బెఱచెలిఁ జెఱఁగొని
నీమనుఁ డుఱకఁ జెడఁ బాల్పడె రూ,పఱి యని
నలువకుఁ దెల్పఁగఁ, ఒఱచెననన్ మింట నంచ
బారులు సనియెన్ అచ్చ. రా. కిష్కిం. 61.

వ. ... మొఱకుఁదనంబున మీఁది కుఱికి బెట్టుగాఁ
బదఘట్టనంబులు పరగించురట్టడి దనుజులును...
ఉ. రా. 4. 291.

మొఱమొఱ. వి. (సం. మర్మరః) బట్టలు లోనగు
వాని మ్రోఁత కనుకరణము.

ద్వి. మురువైనకుచ్చెల మొఱమొఱ మెఱయ
ద్వి. పరమ. 2. 56 పా.

జ; మొఱమొఱలాడు.

మొఱమొఱలాడు. అ. క్రి (మొఱమొఱలు + ఆడు)
(వస్త్రములు మున్నగునవి) మొఱమొఱయని ధ్వని
చేయు (శ. ర.).

మొఱయించు స. క్రి. (√మొఱయు) మ్రోగించ
ధ్వనింపఁజేయు.

సీ. కెంజడల్ పైబ్రాలి కెంపు లీన విపంచి మొఱ
యించు నారదముని యనంగ... రా.వి. 3.9

గీ. నాకి మొఱయించి తెగవిండ నాఁడు దిగివి
దశా. 7. 1. 208., వేం. మా. 3. 8.

మొఱయిక. వి. (√మొఱయు) ధ్వని, మ్రోఁత.

సీ. మొఱయికనిడుతంతి మొఱయ నానందాబ్ధి
మునిఁగి కన్ఱెప్పలు మోడ్చి మోడ్చి ..
మల్లుపు. 2. 89.

(మొఱయికనిడు = మొఱయించు.)

మొఱయి(లి)డు. అ. క్రి. (మొఱ + ఇడు) ఆర్తనాదముచేయు, మొఱపెట్టు.

కం. ఏయెడఁ బతిఁ బొడగానక, ... కూయిడు
మొఱయిడు... కు. సం. 5. 547.

కం. ఆఱవు లుడిగి పోపో నీయఱచేతికిఁ బండ్లు
వచ్చినప్పుడు మమ్ముం, గఱచెదవు గాని తగు
నెడ, మొఱయిడు మది యెట్టిదైవములు విని
యెడినో. కళా. 3. 218.

గీ. అఱచె వాపోయె నేడ్చెను మొఱలిడె నవఁ
దవరు రోదనమును జేసె ననుట కాఖ్యలు...
ఆం. భా. 3. 84., దశా. 4. 84.

మొఱయు. అ. క్రి. ధ్వనించు.

సీ. మొఱయికనిడుతంతి మొఱయ నానందాబ్ధి
మునిఁగి కన్ఱెప్పలు మోడ్చి మోడ్చి...
మల్లుపు. 2. 89.

జ: మొఱయించు, మొఱయిక.

మొఱవ. విశే. వాఁడిచెడినది. (చూ. మొఱవపోవు.)

జ: మొఱవపోవు

మొఱవపోవు. అ. క్రి. (మొఱవ + పోవు) 1. వాఁడి చెడిన దగు, మొక్కపోవు.

సీ. మొఱవపోయెనో వక్రముఖనక్రహారమహాసం
పర్కనిర్వక్రచక్రధార... సిం. నార. 4.

2. క్షీణించు.

సీ. ముదిమి నింద్రియశక్తి మొఱవపోకుండంగ మైథు
నక్రీడ యేమఱమి యుఱవు... కాశీ. 6. 83.

మొఱ(లు)పెట్టు. అ. క్రి. (మొఱ(లు) + పెట్టు) 1. ఆర్తనాదముచేయు, కూపెట్టు.

మత్తకోకిల. ఎంతయున్ మొఱపెట్టె వేగము
లీశ్వరా మము దేవతాహంతచేఁ బడకుండఁ
బ్రోవవె యంచు.. దశా. 1. 273.

2. కష్టములు చెప్పికొను.

కం. వగఁ బొగులు దీనజనముల, ఖగగమనుఁడు
బ్రోవకున్న గతి యెవ్వరిఁకన్, మగువ విను
రాజు గొట్టఁగ, మొగసాలకు మొఱలుపెట్టు
మూఢులు గలరే... కుచేల. 1. 75.

3. పెద్దగా ధ్వనిచేయు.

వ. ... కనవుఁ గఱచి చేయెత్తి మొఱవెట్టుట
కరులయందు...

ఆము. 4. 157. (ఏనుఁగు పక్షమున.)

మొఱవైచు. అ. క్రి. (మొఱ + వైచు) మొఱపెట్టు, ఆర్తనాదముచేయు; పెద్ద ధ్వనిచేయు.

ఉ. ... సమస్త నిర్మాణ ధృతిప్రణాశకరు మాధ
వునిం జెనకంగఁ బోవు గీర్వాణుల బోకుఁ
డంచు మొఱవైచెనో కోయన మ్రోసె నంత
నిస్సాణము పాకశాసనుహజారమువం గదనాభి
శంసియై... పారి. 4. 83.

మొఱసడము. వి. ఉడుపకుక్క, ఉడుములు మున్నగువానిని వేఁటాడెడు శునకము.

ఆ. కాలుద్రవ్వి యునికిఁ గని కొమ్ముటుడుములఁ,
గఱచి తిగిచెఁ గొన్ని మొఱసడములు ...
చంద్ర. 2. 45.

కం. జాగిలములు మొఱసడములు, సాగెఁ గలిసి
చాపముక్త శరగతి వంశా, జాగిలము లెదిలెఁ
బందులకై గోధాదికముగాలి కడరె నితర
ముల్... మనుచ. 4. 41.

మొఱి (కి) విశే. మొఱ్ఱి (శ. ర.).

మొఱుఁగు = మొఱువు. అ. క్రి. 1. (కుక్క) కూయు, అఱచు.

సీ. ...పెక్కు లయ్యెఁ గుక్క, లిభకుంభదళన
మహిష్ఠనిష్ఠురనఖముఖుఁ డగు హరి మీఁద
మొఱిఁగి యేమి, అ. పేయవోవు ...
భార. సభా. 2. 38.

చం ... దవుదవ్వులఁ గన్గొని సారమేయముల్,
మొఱుఁగఁగఁ బౌరబాలకులు మూఁకలు గట్టి
పిఱుంద రాఁగ. .తూఁగుచు వచ్చె నొకండు
భిక్షుకున్ ..

భోజరా. 3. 43., ఆం. భా. 1. 123.

2. ప్రేలు, ప్రలాపించు.

కం. మఱి శివుఁడు భక్తిఁ గొడుకుం, దఱిగిన చిఱు
తొండనంబిఁ దనవాఁ డనుఁగా, కెఱుఁగక
యేఁటికిఁ గారులు, మొఱఁగెడు నీ మంత్ర
తంత్రములు పేకొనునే... శివ. సా. 483.

వి 1 కుక్కకూఁత, భషణము (శ. ర.)

2 ప్రలాపము, ప్రేలుట.

(వ్యవ.) ఇంక నీ మొఱుఁగులు కట్టిపెట్టు.

జః మొఱుఁగుడు.

మొఱుఁగుడు. వి. (√మొఱుఁగు) కుక్క కూఁత, భషణము (శ. ర).

మొఱవు = మొఱుఁగు (శ. ర.).

మొఱో = మొఱ్ఱో. వి. (భయదుఃఖాదులచే చేయు) ఆర్తధ్వనికి అనుకరణము

మ. పని లే దేఁటికి బాధపెట్ట ననునబ్రహ్మణ్య
మైతో మొఱో, యని యుచ్చైర్ధ్వనిఁ గూఁత
వెట్ట ముఖశాలాగ్రంబునన్ శ్రాద్ధదేవునిఁ గట్టిం
చెను వీరభద్రుడు .. కాశీ. 7. 89.

మొఱ్ఱ = మొఱ వి. ఆర్తధ్వని.

చం. తగవులు నిల్పఁ జాల్పడిన దైవమ వక్కట
నీవు ప్రముచ్చువై, మగువల మాత్రకున్ బయి
సిమాలిన నేకిఁ జెప్పికొందు మి,జ్జగమున రాజు
గొట్టు మొగసాలకొ మొఱ్ఱ పవిత్ర కీర్తియన్,
బొగడికఁ గన్ననీవ తలపోసి యెఱుంగుట కాక
యచ్యుతా... పరమ. 4. 110.

గీ. మొఱ్ఱ యన మొఱ యనఁగ వాపోక యశఁ
గఁ, గూయి నాఁ గూఁత నాఁగ నాక్రోశ
మొప్పు.. ఆం. భా. 1. 115.

మొఱ్ఱి వి. అంగన్యూనత.

(వ్యవ.) ఆ పెండ్లికొడుకునకు కొంచెము గ్రహాణపు మొఱ్ఱి యున్నది.

సీ. మొఱ్ఱిన భిన్నత్వ మొనరును...
ఆం. భా. 2. 124.

విజ. 1 అవయవలోపము కలది, మొఱి.

(చూ. మొఱ్ఱిపోవు)

2. న్యూనము, (సందర్భాదుల) కొఱఁత కలది

వ. ... ఓరి నీవు నక్కశ వెఱ్ఱిమొఱ్ఱి చేష్టలు చేసిన
భంగము సుమీ యనిన మన బ్రతుకే వెఱ్ఱిమొఱ్ఱి
దై యున్నది .. మృ. వి. 2. 82.

జ, మొఱ్ఱిపోవు.

మొఱ్ఱిపో(పోవు). అ. క్రి (మొఱ్ఱి + పోవు.) అవయవలోపము కలది యగు

(వ్యవ.) ఆ కుండ మొఱ్ఱిపోయినది.

మొఱ్ఱో. వి. (భయ దుఃఖాదులచేఁ జేయు) ఆర్తనాదమున కనుకరణము.

గీ. ఓడితేనియుఁ బట్టి మొఱ్ఱో యనంగ, లింగ
మును గట్ట కుడుగము ... ఆము. 4. 60.

ద్వి. మొక్కలంబుగఁ గుయ్యో మొఱ్ఱో యనంగ,
బిగువు పగ్గంబుల బిర బిరఁ దెచ్చి, తగనంటఁ
గట్టె రాస్థానంబునందు.
ద్వి. శ. సా. 3. 158. పం.

కం. అందునఁ జావక మిగిలిన, కొందఱు పఱతెంచి
యసురకొల్వున మొఱ్ఱో, యందఱు భ్రమింగెను
దానవు, లందఱకును వీఁడు దారుణాంతకుఁ
డనుచున్. మొ. రా. సుం. 132.

మొల.¹ వి. 1. చీల, కీలము.

సీ. గఱి గాన నొడళుల విఱిగెడు వస్త్రముల్
దొలఁగు సంధుల కిచ్చు మొలలు గాఁగ...
కు సం. 11. 692.

(నక్షత్ర వర్ణనము.)

సీ. ఇనకరముక్తమై యిలఁబడు నభమని వలువ
దాఁచిన వెండిమొల లనంగ...

శివలీలా విలాసము కొమ్మన. 1.

గీ. చిత్తరవుగుబ్బ లేఁపునఁ జెరుఁగు నంచు, పెంచి
మును వల్వ మొదలను నినుపమొలలు, నించ
నవి యంత నిలువక నెరయఁ జెరుఁగఁ,
బోలఁతి నెఱిఁ గంచెల బిగించఁ బోలుఁ జుమ్మి.
అచ్చ. రా. ఆర. 24.

కం. అరపైకంబును జేయని, హరివాసరమునకునై
నిజాత్మజుఁ డునుమన్, గరవాలుఁ జేతఁ
బూనిన, కరణి యునుపమొలకు మేడఁ గాల్చుట
సుమ్మీ. రుక్మాం. 5. 148.

2. త్రాసుముల్లు (చూ. మొలత్రాసు.)

జ. మొలత్రాసు

మొల² వి. 1. నడుము, కటిప్రదేశము

కం. తలుగులపొది యొకదెసఁ బెయ్యలదామెన
యొక్కవలన కనువై యుండన్, మొలమోపి
పెక్కుచుట్లన్, బలుత్రాటం జుట్టి గోపభావం
బమరన్... భార. విరా. 1. 275.

చం. కలచివపిమ్ముఁగు స్వెడఁదకప్పెరయున్ మొలఁ
బచ్చితోళులున్... ఉ హరి 2 126.

గీ. వలదు కుక్కల విడువంగ వలన దేయ, వడిచి
మొలపిడియమ్మునఁ బొడువ వచ్చు...
మనుచ. 4. 20, ఆం. భా. 2. 136.

2. కట్టుబట్ట.

సీ. తల వీడ మొల వీడ నలుగడఁ బఱచినఁ బూరి
గ్రసించినఁ బోవనీక... దశా. 6. 135,

జ. మొలకట్టు, మొలకత్తి, మొలగులికి, మొల
త్రాడు, మొలపూస, మొలవంకి, మొలవిడి.

మొలక(ల్క)=మొలవ మొక్క. (√మొలచు)

క. మొళకె. త ముళై,) 1 అంకురము,
మొక్క.

సీ. మొలక మొలవ మొక్క ... మొటి కనంగ
నంకుర మొప్పుచుండు... ఆం. భా. 2. 35.

సీ. తోరణమాలికాహీరాంకురచ్ఛాయ వెలఁది
లేఁజిగురువవ్వు మొలక గాఁగ... నైష. 6 82.

గీ. మొనలు చూపినముత్యాలమొలక లనఁగ,
నొఱపు తోడుఁతఁ జెలిపలువరుస దనరె...
యయా. 4 58.

సీ. తనతల నెలమొల్క తళతళ జిగిగుల్క వెలయు
ముత్తెపుతురాబెళుకు గాఁగ.. ఇందు. 1 7.
(నెలమొల్క=బాలచంద్రుఁడు)
ఉ. రా. 1 128,

2 అంకురితబీజము, మొలకెత్తినవిత్తు.

వ. ...చతురంవాలికుండు సల్లుపరువంపు మొలకల
చెలువునఁ బెల్లుడుల్లు ఫల్గునాశుగసంతాడనవి
కీర్ణశత్రుశేఖరవజ్రవజ్రంబులవలనను...
భార. విరా 5. 6[illegible].

3. మూలవ్యాధి, అర్శము.

సీ అర్శంబు మొలక యంచనఁగ వెలయు...
అం. భా 2 198.

4. వ్రణమునందలి దుర్మాంస విశేషము (శ. ర.).

విశ. లేఁత, చిఱుత, చిన్న.

సీ. ఈరేడు భువనంబు లేలు సంపద చేడె మొలక
చందురుఁ దాల్చు ముద్దరాలు.. భీమ 1. 4.

కం. మొలకలు రాజకుమారులు, తల్లిదండ్రులు
లేనివారు దయకర్హులు భూతలమునఁ గల ప్రజ
లందఱు, నొలిచిన నొలి నాడెదరు సుబోధను
బాధన్... హై. భా. 1 69.

శా. జీవంజీవసుహృత్కళాదరుఁడు లక్ష్మీభర్త
యుం దక్క నయ్యార్య వాచంయమవంశ్య
యుమ్మొలక ప్రాయంపున్నరుల్ నేర్తురే,యావి
ల్లెక్కిడ... రామా. 4. 86.

సీ. పలుకఱగ నేర్తురు పాటలాధరముల మొల్క
లేనగవులు ముద్దుగురియ... భీమ 1. 94.

మగమొల్క=పురుష శిశువు.

ఉ. ...నాదు సంపదకు దిక్కగుచున్ మగమొల్క
నీకుఁ గన్, బుట్టునొ యంటమే నితవిపోఁడిమి
గంటిమ... కళా. 4. 74.

మొలకకట్టు=మొక్కకట్టు. న. త్రి. (మొలక +

కట్టు) మళ్ళలో చల్లుటకై విత్తనములు మొలకెత్తుటకు తడిపి ముడియఁగట్టు.

గీ. అంకురదేనియ నానిచి మొలకకట్టి. శర్కరా
బీజముల సుధాశాదభూమి, భావజుఁడు విత్త..
పాండు. 3. 191

మొలకట్టు. వి. (√మొల.^{2}) 1. మొలత్రాడు, కటసూత్రము.

ఆ. బంగరు మొలకట్టురంగు మీఱంగ నా,నాగ
భోగ మద్రినడుమఁ జుట్టి ...
దశా. 2 16,

సీ. వాలుగడ్డంబులు కేల జాడింపుచు మొలకట్ల
గచ్చడంబులు చెరుపుచు.. చెన్న. 5 328

2. కట్టుకోక, అంతరీయము.

సీ. మొలకట్టు పాఱుటాకులు జాఱకుండఁగ దీటి
కట్టిన బలుతీవకట్టు... చంద్రా. 2. 39.

(శ.ర. వ్రాఁతప్రతి పా. మొలఁగట్టు ముద్రి. పా.)

మొలకకెంపు. వి (మొలక + కెంపు.) రత్నాంకురము, లేఁతకెంపు,

ద్వి. మొలక కెంపులపిడి మొలవంకిఁ జెక్కి...
రఘునా. 7 పా. 13 పం

మొలకత్తి వి. (మొల^{2} + కత్తి) బాకు, మొలను చెక్కుకొనుకత్తి.

సీ. కిసలయాధరం మేనిపసపుడాల్దుప్పటి కాసె
నొప్పగు మొలకత్తి యమర...శశాం. 5 14

మొలకబంగారు. వి. (√ మొలక) పుట్టలలో పురుగుల వలన కలుగు బంగారము. (శ. ర., బ్రౌ.)

మొలకబేడలు వి. బ (మొలక + బేడలు) నీట నానఁబెట్టి పొట్టు తీసిన కాయధాన్యముల దళములు.

సీ. శాల్యోదనంబులు సద్యోఘృతంబులు మొలక
బేడల పప్పు మోదకములు, తలవంటకంబు
లప్పళములు వడియంబు లతిరసంబు వడలామ
వడలు ... బ్రహ్మో. 3. 330.

మొలక(కె)లెత్తు అ. క్రి. (మొలకలు + ఎత్తు) కలుగు, అంకురించు.

ఆ. అట సుశీలమగఁడు నరుదెంచి యొకకొన్ని,
దివసములకు దొరలఁ దిరియునాసఁ, గోసి తన
కులంబు వాసియు వన్నెయుఁ, దలఁచుకొనుచుఁ
దెలివి మొలకలెత్త. పాండు. 4. 207.

గీ. మునిజనానంద కందముల్ మొలకలెత్త, రావ
ణాగ్నిప్రతప్త ధరాతలంబు, శైత్య మొందంగ
.. దశా. 7 1, 18.

మొలగ. వి ఒక జాతిచెట్టు.

వ. ....వెలఁగల మొలగల బీఱల గారల వేములఁ
బ్రేముల.. పి శకుం. 2 14

మొలగులికి. వి. (మొల^{2}+కులికి) 1. సస్య విశేషము.

2. జ. ధాన్యవిశేషము (శ. ర.)

మొలకొలకి, మొలకొలుకులు (వా. శ. ర.)

మొలచు(ల్చు). అ. క్రి 1. (వృక్షాదిస్థావరాదికములు) పుట్టు, జనించు.

(క) వృక్షాది స్థావరములు

చం వలవదు రోయఁ బాండవుల వారొక యూఱట
లేని త్రిమ్మటన్, బలమఱి వన్య సత్త్వముల
పాల్పడి చచ్చినచోటఁ బూరియున్, మొలవదె
...భార. విరా. 3 95,

చ ... తొ,య్యలిహృదయాల వాలమునయం
దనురాగ లతా వితానముల్, మొలచె
నెఱిఁగి యంగజుఁడు మోహనబాణము నారిఁ
గూర్చెనన్. విక్ర. 4. 146.
మనుచ. 2. 10

(చ) సంతోషాదిమనోధర్మములు.

కం తదనంతరంబ రాముఁడు, మొదలగు యాద
వుల కెల్ల మోదము వెలిఁగున్, మదిమొలవఁ
జక్రధరుపై, వదలక వినువీథిఁ బుష్పవర్షము
గురిసెన్. ఉ. హరి. 1, 122.

చం పొలఁతుక గంగచేరువ తపోవన భూములు

చూడ నీమదిన్, మొలచిన కౌతుకంబు దుగి
ముట్టఁగ లక్ష్మణదేవు విన్న నందులకు మనో
ముదం బెసఁగఁ దోఁకొనిపో నియమించితిన్...
నిర్వ. 8 132.

సీ. చూర్ణాలకంబుల స్రుక్కఁ జక్కఁగఁ దీర్చి
నలువు నెమ్మనములో మొలవఁ బెట్టు...
నైష 7. 172.

(ట) మానవాది జంగములు.

చ. చలువవెలుంగు వేల్పుల రసాయనపుం దొన
పాలవెల్లిలోఁ. మొలచిన ముద్దుపంపఁడు కుము
ద్వతి వేడుక కాఁడు తమ్మిలోఁ, గిలి గల చంద్ర
బింబముఖికిన్ సయిదోడు చకోర భోజనంబుల
నెఱదాత చందురుఁడు పూర్వదిశాస్థలి నొప్పె
నయ్యెడన్. కవిరా. 5. 190.

శా. పుట్టం బుట్టు శరంబునన్ మొలవ నంభో
యాన పాత్రంబునన్, నెట్టం గల్గను గాకఁ
గొల్వను బురాణింపన్ దొరంకొంటి..
భాగ. 1. 7.

సీ తమ్మిఁ దాల్చినవానిఁ దమ్మి దొల్చినవానిఁ
దమ్మి మొల్చినవాని, దారసించు...
నరస. 1 64.

2 ఆవిర్భవించు, ప్రత్యక్షమగు.

కం. అచ్యుతురాననసూనుం, డచ్చటఁ దా నపుడు
మొలచి యాశీర్వాదం, బిచ్చెనె యింద్రుఁడు
మెఱుఁగులు, రెచ్చెఁగదా ప్రాయమునకు దీవన
ననివన్.... కకు. 3. 45.

3. ప్రాప్తించు, సంభవించు.

మ ... ఇపుడు కశ్యాఖ్య ప్రసాదంబుచే, మొల
చెన్ గర్భము నాగమారమణి కాముగ్ధన్ విచా
రింప నే,తలపుం జెంద నెఱుంగనట్టి యఖలం
దప్పించుచే తప్పగున్... చెన్న. 1. 202

ద్వి మొలచెఁ గాళ్లను రెండు మును గురుభక్తి.
పండితా. పురా. 109 పొ.

కం. అలుకయు మదమును గర్వము, నొలుకు
నకారణవిరోధ మొందుజనులచెయ్యుల కెక్కు

దైనయాపద, మొలచెను మదుబిందుకళహా
ములచందమునన్.. కేయూర. 2. 109.

జః మొలక, మొలకకట్టు, మొలకకెంపు, మొలక
బంగారు, మొలకశేడలు, మొలకలెత్తు, మొల
తెంచు, మొలవబెట్టు, మొలవేయు.

మొలతెంచు. అ. క్రి. (మొలచు + తెంచు
స్వార్థమున) కలుగు, పుట్టు.

కం. మునివర నాదగుచిత్తంబునఁ గౌతూహలము
సాల మొలతెంచి తలిర్చిన నెలరారెడు..
శార. అను 4. 447

కం. ఏనుఁగు జేయుతెఱం గెదలో నాలోకించి
ధర్మలోభము ధర్మగ్లాని కర మయ్యె నని
యజ్ఞాననఁ బొందుటకు సంశయము మొల
తేరన్. దశకు 592.

సీ తరణికూటమున మే యురలి పద్మిని మేన
మొలతెంచు మధుమద మొలుకకుండ...

గీ. గిరిజ పూజించెఁ బసిఁడితామరల వరదు...
కు. సం 3 351.

మొలత్రాడు. వి. వా. (మొల^{2} + త్రాడు) కటి
సూత్రము, మొలకు కట్టుకొనుత్రాడు.

సీ. ముందటిది కూఁకడి మొలత్రాటఁ దవిలిన
తోఁకగోఁచులవెంటఁ దూలువారు...
ఉ. హరి 1. 102.

గీ. జమిలి మొలత్రాట నినుపకచ్చడ మమర్చి.... ,
విక్ర. 2. 97.

ద్వి. ముప్పిరి యగుదొడ్డ మొలత్రాడుగట్టి...
పండితా. పురా. 100 పొ

మొలత్రాసు, వి. (మొల^{1} + త్రాసు) ముల్లు గల
త్రాసు.

చం. ధమనియు శ్రావణంబు మొలత్రాసును
బట్టెట నీరుకారు శాణము పటకారు మూస
బలు నాణెపరీక్షలమచ్చు లాదిగా, నమరగ భద్ర
కారక సమాహ్వయుఁ డొండొకఁడుండు
నప్పురిన్... హంస. 2, 181.

మొలనూలు వి. ఔ (మొల^{2} + నూలు, స్త్రీలు అలంకారార్థము ధరించెడు కటిసూత్రము, రశన

సీ .. మొలనూలిముత్యాలప్రోఁత నిగుడ
విక్ర. 5 39

సీ. ధాత్రీమహాదేవి తాల్చినమున్నీటి మొలనూలి
రత్నంపుమొగ పనఁగ... ప్రభా. 1. 54.

సీ. ముత్యాలపేరులు మొలనూళ్ళు .
ధనా. 2 57 , అం భా. 2. 150

మొలపించు. స. క్రి (√మొలచు) మొలచునట్లు చేయు

ఉ ఏ యెడ నెన్నఁడున్ గననియింపును గుల్కెడు
తద్గళస్వనం, బాయతమైనకౌతుకము నద్భుత
మున్ మొలపింప... కళా. 1. 92

సీ కండచక్కెరఁదీవి దండకెంపులరీవి మొలపించు
చెంగావిమోవిదాని... ఉ. శా 2. 266.

మొలపూస వి (మొల^{2} + పూస) మొలత్రాటియందుఁ గట్టెడిపూస, బాలుర కటిసూత్రమునందు గ్రుచ్చుబంగారుమొదలగువానిఘుటిక.

గీ. ఘోరవాలంబు దలపోయ మేరు వయ్యె,
ఘూర్ణితాశావళులు మొలపూస లయ్యెఁ, గమ
లినీనాయకుఁడు బొడ్డుఘంట మయ్యె, ననుచు
రాఘవునకుఁ దోఁచె నట్టివేళ.
సీతావి. 2 150

మొలవ వి. అంకురము.

సీ. మొలక మొలవ మొక్క మోక మోసీరిక
మొటిక నా నంకురం బొప్పచుండు...
అం. భా 2. 65.

మొలవంకి. వి. (మొల^{2} + వంకి) మొలలో చెక్కుకొను కత్తి.

సీ. మొలవంకికొద్ది బెబ్బులిని గెల్చిననాఁడు గలిగె
నీ ముంజేతి గవ్వదండ... చంద్రా. 2. 57.

చం. అసి మొలవంకి దూసి సమరాంగణిఁ జావడి
క్రిందికిన్ గుభా,లున దుముకన్...
అహా. 1. 104.

మొలవఁబెట్టు. స. క్రి. (మొలవన్ + పెట్టు) నాఁటు.

సీ. ఈ నీఁజానన బావ కుదురుచేసి వలయు బీజము
లెల్ల మొలవఁబెట్టె... కు. సం. 7. 850

మొలవిడి. వి. (√మొల^{2}) పశురోగవిశేషము.

ద్వి. మొలవిడి సెలతెవుల్ ముకుబంతి కవట, తల
యేరు తొడకు వాతము కల్లవావు, ... అదిగా
నెన్నఁ, గలపసరాలరోగములకు నెల్ల...
నవ. 1. 41 పొ. 3 పం

మొలవేయు. స. క్రి (మొలక + వేయు) నాఁటు, కాకరగింజలు మొలవేసితిని. (శ. ర)

(వ్యవ) చింతగింజ మొలవేసినాఁడు = చాలకాలము నివసింప సంకల్పించినాఁ డనుట.

మొలాజిమతు వి. (హిం. ములాజిమిత్) ఆశ్రయించుట.

శా. రంగారాయఁడు మా మొలాజిమతుకై రా
కేఁటికిం జిక్కె ... రంగా. 2. 89.

ఉ. ... మీ,యాదరణన్ మొలాజుమతుకై చను
దేరఁ దలంచినాఁడు స,మ్మోదముచేత రమ్మ
నెడి ముఖ్యముగాఁ దమ కౌలు వచ్చినన్...
రంగా. 2. 167.

మొలాము = మలాము, మొల్లాము, మోలము. మోళము వి. (హిం. ములమ్మా) 1. బంగారు, వెండిమొ. వానిపూఁత (శ. ర.).

2. పుండ్లకు పూసెడిమందు (శ. ర.)

మొలుగు(ల్గు) = మోలుగు. వి. వృక్ష విశేషము.

సీ. జువ్వి మామిడి జీడి సురుగుడు మొలుగు పావట
చంద్ర పసిరిక పాల రేల...
వేం. పంచ. 4. 522.

సీ. గరగుకాయయు మొల్గుకాయ యందుగు
కాయ ఉసిరికెకాయలు మస్తెకాయ,

గీ.ఆది, దైన యూరుఁగాయలు గల వతనియింట,
హంస; 4. 135,

ఆ. పెక్కు వేళ్లపిట్ట పరగంగ వెణుతుటు వేరివట్ట.

మిరెము వెల్లులియును. నూరి నీళ్ళఁ ద్రావి
నూనెయు మొలగాకు. రసము గొనఁగ నెలుక
విసము లడగు. (చికి, చి. ని.)

మొల్ల వి. కుందలత, బొడ్డుమల్లె (వృ. వి.)
1. బొడ్డుమల్లెపూవు.

సీ. మొల్ల యనఁ గుందము చెలంగను
ఆం భా 2. 52.

సీ. సన్నజాజులు నురుపొన్నలు గలిగొట్లు మల్లెలు
సంపఁగెల్ మొల్లవిరులు.. ఉ. రా. 3 201

చం ... దృక్తరళకాంతులు నుత్తర మిచ్చు వంత
రాం, తరముల వవ్వులుం గలువతండము
మొల్లలు వంచు ఆము. 2. 20.
పారి. 3. 51.

జ: మొల్లమ్రాను, మొల్లసుగంధి

మొల్లమి^{1} = మొల్ల^{1}ము. వి 1. సాంద్రత, తఱచు

ఉ వాల్లకముల్ సనిద్రకములై పొరలన్ జల
జాత జాలముల్, మొల్లమి నుల్లసిల్లఁ దమ
ముల్ దమముందటిచోటి కేఁగఁగా, బల్లునఁ
దెల్లవారె నవభల్లరణార్థిఁ గుండె ఝల్లనన్.
రా వి 1. 78.

వ. అవిరళదళకిసలయవిలసితలతావితానంబులు
మరకతకురువిందనిచయఖచితంబులగు సిగ
తులఁపగిదిఁ జూపట్ట సమకట్టు బల్లుల మొల్లమి
నుల్లసిల్లుచు .. కళా 6 224.

2 వర్గము, గుంపు.

కం. చల్లని కమ్మఁ దవిఃబులఁ, జల్లెడు ననుకూల
పవనసంతతు లెసఁగన్, మొల్లమి గని యష్ట
మది, గ్వల్లభు నాఁబోతు అంకెవైచె నిమ్మంటన్.
రామా 7. 165

గీ. తుటుము మొల్లము మొల్లమి తుట్టె వర్గ,
మనఁగ వర్గము తగు... ఆం. భా. 2. 100.

విశే. సాంద్రము, దట్టమైనది, తఱచైనది.

కం. మొల్లల వైచినలక్ష్మి, వల్లభసుతుఁ గాల్పవే
యవారితవృత్తిన్, మొల్లమిగ జాల వైచిన,
యల్లగణాధిపున కిదె యపవర్గ మజా.
శివ సా 449.

వ .. మొల్లమిగ నంతకంతకు దిగంతంబులు
దంతంబును దిరిచిన యుడుపులంబోలెం
దీండ్రింప.. మనుచ. 6 28.

మొల్లమి^{2} = మొల్ల^{2}ము వి. ధనము.

కం అని యిట్లు పలికి మంతన, మున కాతనిఁ
బిలిచి మీరు మొల్లమి గలవా, రని కంసుఁ
డెఱిఁగి యుండును. జన దిచ్చట నుండ నొండు
చాయకుఁ జనుఁడీ. వి పు 7. 103.

గీ తల్లులను దండ్రియును దాము మొల్లమి గని,
మెల్ల సంతోషములఁ జెంది యుల్లసిలఁగ.
దశా 6. 26.

మొల్ల^{1}ము = మొల్ల^{1}మి. వి. 1 మొత్తము, గుంపు

[illegible] ధరం బన వెద్ది పొలపంబు పుట్టించు నిల్లాలి
మెఱుఁగుఁ మొల్లములకు.. పాండు. 5. 261.

గీ తుటుము మొల్లము మొల్లమి తుట్టె వర్గ
మనఁగ వర్గము తగు.. ఆం భా. 2. 100.

రగడ. చాలు చాలు నీసంపెఁగ మొల్లము, జాల
కంటివే పాదరి మొల్లము... కువల. 3 127.

2 తఱచు, సాంద్రత

వ.. కొండగోఁటియమఱుగుడుబొందుఁకు సంద
డించుకంకగృధ్రావళుల మొల్లంబుల ముసుంగు
పడు పల్లంబులును. మనుచ 4 37.

3 పెంపు, అతిశయము

ఉ. పెల్లుగ గబ్బచేగ్గవలు పెంపెసలారఁ గడింది
వేడుకల్, మొల్లము మీఱఁ గ్రొత్త తెలి
ముత్తియపున్ రతనంపు సేసబ్రాల్, చల్లుచుఁ
జేరటాంత్రము ధవళంబులు పాడిరి కొంద
ఱయ్యెడన్... రసిక. 6. 200.

వ.. అల్లంబు మొల్లంబును... కాశీ 7. 165.

విశే. 1 సాంద్రము, దట్టమైనది.

ఉ. మొల్లపు మొల్లపూఁ బొదల మొగ్గల నగ్గల
మైనతీవలం, దల్లనఁ జల్లి నై యొలయు

నందపు గంపవుఁ గొండ గాడ్పుచే, నల్లిక బిల్లి
కన్ దనరు నామిడిమామిడిక్రింద భూమిభృ,
త్తల్లజుఁ డల్లజాలరివిధంబునఁ బొంచి హరించె
డెందమున్... కృ శకుం. 2. 220.

ఉ ఇల్లొక పట్టునం గడచి యేఁగఁగ నేరని చుంచు
కుఱ్ఱలన్, మొల్లపుఁగాఱు కోపలకు మున్న
రకం గొనిపోవఁ జూతురే ...
అచ్చ. రా బాల. 104.

2. అధికము, హెచ్చు.

శా. ...బ్రహ్మాండ భాండంబు భే,దిల్లన్ బెట్టుగ
నార్చి పేర్చి గ్రణయోద్వృత్తాంతకాకారుఁడై,
మొల్లం బైన బలఁబులం బొలిచె సమ్మూర్ఛ
త్ప్రతాపంబునన్.. భా. రా. యు 1. 874.

గీ మొల్ల మగుకీర్తివాఁ డేఁడి మొల్లలార, శుక
నిగదితునిఁ దెపుఁడు కింశుకములార.
భాగ. 10. పూ. 1015.

ఉ. ఎల్లవిధంబులన్ వినుతికెక్కిన యీవ్వవు
కూర్మిపత్నినై, మొల్లము లైన సంపదలు
మోచి వెలుంగుచు నున్న నాకు నీ,తల్లి సపత్ని
నౌదు వని తాఁ బలుమాఱును వచ్చి నాకడం,
బ్రల్లదముల్ వచించు వది పల్కులు నే వినఁ
జాల నెన్నఁడున్... వి. పు. 2. 12.

మొల్ల²ము = మొల్ల²మి. వి (సం. మూల్యమ్) ధనము.

ఉ. ఎల్లధనంబు నోటుపడి తిందుకులేశ్వర యింక
నొడ్డఁగా, మొల్లము నాకుఁ జూపుమని ముందట
పారెలు ద్రోచి యాడఁగా, నొల్లక యున్న
సౌబలుఁ నకు. . భార. సభా. 2. 194.

కం. నాయింటి మొల్లమునకును, నా యొడలికిఁ
బ్రాణములకు నావారికిఁదా, నాయికయై .
దశకు. 5. 55.

ద్వి. తనమొల్ల మ-తయుఁ దత్కారణమున, సమ
యుడు బస. పు. 4. 897.

మొల్లమ్రాను వి (మొల్ల + మ్రాను) వృక్ష విశేషము.

సీ. ... మొక్కపు కొక్కెస మొల్లమ్రాను ..
గీ. మొదలుగాఁ గల్గు బహువిధభూరుహములు.
హంస. 4. 11.

మొల్లసుగంధి. వి. విశ (√మొల్ల) మొల్లపూవు వంటి పరిమళము గలది

ఉ మొల్లసుగంధి నామనసు మోహము నాటిడి
వెట్టి నీవు వ,న్నొల్లక పీడనాడెద వయోతగవా
వి. పు 2. 283.

మొల్లా వి. (హిం. ముల్లా) మహమ్మదీయ పురోహితు లుచ్చరించు మంత్ర విశేషము

మ. . .పైకారవం,బుల మొల్లా పఠియించుచున్
మధుజలంబుల్ జల్లి వేగాడ్పు భా,నులచేఁ
జైత్రపు సైదుజీర్ణదళ పహ్నుల్ గంటె
త్రొక్కింపఁగన్... చంద్రా. 4. 208.

మొల్లాము = మొలాము.

ద్వి పసిఁడి మొల్లాము గుబ్బల కవాటములు.
ద్వి. పరమ. 3. 146.

మొవము = మొగము. వి.

సీ. మొవముత కెగయు చన్గవపైని నునుమోవి
తళుకుఁ గుంకుమ వసంతములు చల్ల ...
దశా. 2. 273

మొవలి. వి. మొగలి. (వ్యా.వి.) పి. శా. శ. 1024

మొవు = మొవ్వు వి. మోవు.

ఉ. నాసికపేరురిమవ్వపుటవంటికిఁ బై బొమలాఁ
లయ్యె న్యుల్లాసము చూపుతేఁత మొవు లాగ
మెయిం దిలకంబు గల్గెడున్ ...
కవిక. 6. 209

మొవుడు = మొగుడు. అ క్రి. ముకుళించు.

కం. కవిసర్ప గారుడం బను, కవితా లత
మొనర్చి గర్వితమద దుష్కవి సర్పంబు
మొగములు, మొవిడించి కలంచి ముంచ మ
దుగ నేర్తున్... కవిస.

మొవ్వి. వి. ఒకానొకచెట్టు.

వ. ప్రోఁగువాఱించి రావుల మోవుఁ జువ్వల
మొవ్వుల రేఁగుల గోఁగుల రేలలఁ జాలల
నొద్దుల మద్దుల విరుగుల నిరుగుల నెమ్ముల
ఇమ్ముల పి. శకుం 2 14

మొవ్వ = మొవ్వ వి. మోవు. అరఁటిచెట్టు లోనగు వానియందు పుట్టెడు ముడుతవీడని లేఁత ఆకు మొలక.

రగడ. మెఱచు మొవ్వుల వంటి మోవులను మోవు
లను. భాను 2. 63

మొసడి వి = మొసలి

తరళము.. వి,స్మిదియ కా దివి యేను తీర్థము
లీసముద్ర తటంబునన్ విదితముల్ దురితాప
హంబులు వీని నెన్నఁడు నాడ నోఁ,డుదురు
సమ్మను లిందుఁ గోల్మొసడుల్ గొనున్ వడిఁ
జొచ్చుడున్. భాం ఆది 8 148.

మొసరు వి (క మొసరు) 1 పెరుఁగు, దధి

గీ అన్యదైవవితతి నర్చించి కొలువు తా,డిడి
ఫలంబు గొనుట పడయఁ గనెడి, సద్వరిష్ఠ.
ఫలదు జంగమ మల్లికా,ర్జుననిఁ గొలుపు మొసరు
మునుఁగఁ గొనుట కు సం 1. 12.

కం. పెసరుంబ ప్పేమిటి కని, కసరు న్నెయి
గొనఁడు పండుగను గాయకూరే, కొసరుం బలు
చనిచల్లయె. మొసరుం గనఁ దతనిలోభమున
కే మందున్. బహు. 5 8.

మొసలి. వి. (బ మొసలులు, మొసళులు, మొసళ్లు) నక్రము, జలజంతువిశేషము

ద్వి కని మనఁగుచుఁ దీవ్రగతి వంబి నొక్క, మొసలి
యేతెంచి సముద్ధతిఁ బట్టు,కొని పోవదరి నున్న
కొడుకు వాపోవ . .
పండితా. మహిమా. 287 పొ.

ద్వి పస నిల్లు వెడలిన భయపడుతల్లి, మొసలి
కొప్పించి యిమ్ముల మనఁ గలవె
పండితా. మహిమా 287 పొ.

గీ. ... ఉడుము లన రేల్దిరిగెఁ గుక్క,పిసికి బావు
లఁ బడుటకుఁ బసుల యొకవు, పెరలకు
మొసళ్లు ...
ఆము 2. 53, ఆం. భా. 1 160.

మొసలి టెక్కెముజోదు = మకరకేతనుఁడు, మన్మథుఁడు

సీ. కలువచెలికాఁడు గాదిలిసైదోడు మొసలి
టెక్కెముజోదు ముద్దు కొడుకు ..
జాహ్నవీ 1 6

మొసళ్డాలువే(ల్వ)ల్పు(లుపు) = మకరకేతనుఁడు, మన్మథుఁడు.

కం గోలపయి న్వాలారుం, గోలలఁ ఒరగించి
మరులుగొల్పుచు మిగులం, దూలించుట కిఁకఁ
దాళం, జాలము నీయాన యో మొసలి
డాల్వేల్పా. నీలా 3 41.

ఇట్లే మొసలిసిడమువాఁడు.

చం కిసలయశయ్య డిగ్గి యొకట్రేవ శకుంతల నిల్చి
యుండఁ దత్కుసుమనవాంక మంటుకొని
క్రొత్తవిరు ల్గనుపట్టె నెంతయు, న్మొసలిసిడంబు
వాని నవమోహనవల్లియొ యంచు రాజు నిం,
పొసఁగఁగఁ జూచుచుండె మధురోల్లస దుగ్ధము
లైన చూపులన్... పి శకుం. 3. 74.

జ. మొసలికాటు, మొసలి దోరణము, మొసలిపట్టు
మొసలిపోగులు, మొసలిరాసి, మొసలివా
మొసలివాతమ్ముంట్లు, మొసలి వాపోగులు
మొసలి వాయొంట్లు, మొసలి బొమ్ములు.

మొసలికాటు వి. (√మొసలి) మకర ముఖరూపము గల కత్తి పిడికొన, చిమట,

సీ. పరుఁజతోపలఁ జీల పట్టించువలుఁగువా యమ
రువ యోగ్యమైనట్టితావు, మొసలికాటనఁగను
మొసలివా యనఁగను జిమట యనంగను జెలఁ
గుచుండు... ఆం. భా. 2. 216.

మొసలిదోరణము. వి (√మొసలి) మకరతోరణము.

గీ. మొసలిదోరణ మెక్కియామునఁ జెలంగు,చున్నఁ

బోలియక చిక్కిన యుఱియ బంట్లు, పఱచి
తొలివేల్పు జేని కత్తెఱఁగు దెలుప...
అచ్చ. రా. సుం. 101.

మొసలిపట్టు. వి. (√మొసలి) మకరాలయము, సముద్రము.

కం. వంతమునఁ బ్రొద్దుపస యుక్కి,గింతుమొ సత
మొసలిపట్లఁ గినుక నిగుడ నిం,కింతుమొ...
అచ్చ. రా. యు. 16.

మొసలిపోగులు. వి. బ. (√మొసలి) మకరకుండలములు.

సీ. మొసలిపోఁగుల నిగ్గుటొ సపరిపాము కూటము
లైన చెక్కుటద్దములవాని ...
చం. రా. 2. 5.

మొసలిరాసి. వి. (మొసలి) మకరరాశి. (చి. ని., శ. ర.)

మొసలివా(యి) వి. (మొసలి మోముకూపముగల కత్తిపిడికొన, మొసలికాటు,

మ. ... జాళువా మొసలివా దీప్తార్చి గాఁగజ్జలా,
న్వితధూమానిత రేఖ పైయిలుఁగుగా విజ్ఞాన
దీపాంకురా,కృతి నందంబగు వందకం బఘలతా
శ్రేణిచ్ఛిదంజేయుశన్. ఆము. 1. 6. ఆం. భా. 216.

మొసలివాతమ్మంట్లు. వి. బ. (మొసలి + వాయి + తమ్మంట్లు) మకరకుండలములు, మొసలిమోము చెక్కిన కర్ణాభరణ విశేషము.

సీ. మిసమిసల్ నిడిగించు మొసలివాతమ్మంట్లు నొక
కేలఁ బద్మంబు నొకట గదయు ...
విప్ర. 5. 65.

మొసలివాపోగులు. వి. బ. (మొసలి + వాయి+ పోఁగులు) మకర కుండలములు.

గీ. మొసలివాపోఁగు లింపెసఁగ వీనులఁ బెట్టి తలలి
హొంబొమిడిఃల్ దనర నిల్పి ...
అచ్చ. రా. సుం. 34.

మొసలివాయొంట్లు. వి. బ. (మొసలి + వాయి+ ఒంట్లు) మకరకుండలములు.

సీ. మొసలివా యొంట్ల కెంపుల కెంపు దృక్కోణ
సంరక్తరుచులతో సంధిసేయ ...
ఉ. రా. 280

మొసలిసొమ్ములు. వి. బ. (మొసలి + సొమ్ములు) మకర కుండలములు.

ద్వి. ముద్దుల మొసలి సొమ్ముల చకచకలు, తద్ద
యుఁ జెక్కుటద్దముల నర్తింప...
ద్వి. పరమ. 2. 122 పా.

మొహదా. వి. అడ్డకత్తి, పట్టిసము

సీ. మిహిపసిండి వరుంజు మొహదా కెలంకులతావు
గుజ్జరినేఁత కేవడంబు... మనుచ. 4. 28.

సీ. పట్టిసతామము ల్పట్టె మన మొహదా యన
నడ్డకత్తి నా నలరుచుండు ...
ఆం. భా. 2. 215.

మొహరి(రీ). వి. (హిం. మొహర్) ముప్పది చిన్నములయెత్తు బంగారు నాణెము.

(వ్యవ.) పూర్వకాలమున ధనికులు మొహరీల
పేర్ల నెక్కువగా ధరించెడివారు

మొహరు. వి. (హిం. ముహర్) ముద్ర.

గీ. మీఁగాళ్ళపైఁ బింజె జాగైనదోవతుల్ జిగి
తరం బైన ఫార్షీ మొహర్లు... వేణు. 59.

మొహళము. వి. ఒకవిధమగు కూరాకుచెట్టు (శ.ర.).

మో

మోఁకఱి(రి)ంచు = మోఁకారించు. అ. క్రి. (√మోఁకాలు) మోఁకాళ్లు నేలకానువట్లు ముందఱి కొఱగు.

గీ. మొక్కమైతిమి భవుఁ డని మోఁకఱించి...
కాశ. 4. 110.

వ. వాఁడు భయభక్తితాత్పర్యంబులతోడ మోఁక
ఱించి వరంబులు నేల నూఁది నమస్కరించి...
వి. పు. 7, 381

మోఁకఱి(రి)ంచుకొను. అ. క్రి. (మోఁకఱించు +

కొను=స్వార్థమున) మోఁకాళ్లు నేల కానునటు ముందటి కొఱగు

వ ... ఘోటకంబు వెగ్గలంబుగ మ్రొగ్గియు నగ్గలిక చెడక మోఁకటించుకొని ...
మను చ. 4 115.

మోఁకటిల(ల్ల)ఁబడు. అ క్రి. (మోఁకటిల్లన్+పడు స్వార్థమున) మోఁకటించు, మోఁకాళ్లు నేల కానునట్లు ముందటి కొఱగు.

సీ. ఆర్చి యొకవంక సాత్యకి యడ్డగింప, వాసు
దేవుండు వేఱువంక వచ్చి యుఱుము, వ్రేయు
నవ్వీరుఁ డచ్చోట వ్రేసెఁ దత్తఱించి
పౌండ్రుఁడు ధర మోఁకటిల్లఁబడియె
ఉ. హరి. 2. 65.

వ. అమ్మేదినీపతి పార్శ్వభాగంబు బెట్టడఁచిన
మోఁకటిలంబడియును . .
భార. శల్య 2 267

*శ. ర. పా 'మ్రోఁకరిలంబడియును' ముద్రి. పా

శ్లో. స విహ్వలః ప్రహారేణ జానుభ్యా మగమ
న్మహీమ్ సం. భార. శల్య. 58 56

కం వీఁక సెడి ఘనగదాహతిఁ, దోఁకయుఁ గద
లింపలేక దుస్సహపీడన్, మోఁకటిలఁబడియె
నేలను, సోఁకోర్వక దిగ్గజంబు సుడిసుడి
గొంచున్. భాగ 3. 661

మోఁకటి (రి) ల్లు (లు) = మోఁకటించే. అ క్రి. (√మోఁకాలు) మోఁకాళ్ళు నేలమీఁద నానునట్లు ముందున కొఱగు.

చం. వస మఱి మోఁకటిల్లి రథవాజులు మాఁటిము
దప్పి నిల్చినన్. భాగ. 10. ఉ 1105.

మోఁకారించు = మోఁకటించే. అ. క్రి మోఁకాళ్లు నేల కానునట్లు ముందటి కొఱగు.

కం. ఒకచేతఁ బట్టి తివిసిన, నొకయింతయుఁ గదల
కున్న నొగి మోఁకారించుక బలిమి రెండు
చేతులఁ, బెకలింపఁగఁ బూనుటయును భేదిల
కున్నన్. కా 4. 73.

కం. పుడమిన్ మోఁకారించిన, వడితోఁ జేయూఁది
శ్రీనివాసయగారే, యడియే వని యొండొరు
లుఁ, బడి దియగాం ద్రసలు పెంటపట్టిన కచ
టన్ . . పాంచా. 1. 72.

మోఁకాలు వి. ఔ. (మోఁదు + కాలు. మోఁద + కాలు శ. ర క. మొణకాలు) జానువు. (బ. మోఁకాలులు, మోఁకాళులు, మోఁకాళ్లు)

గీ ... వచ్చినట్లు, మూర్ఛవోయి మోఁకాళులు
మోవఁబడియె... భార. ద్రో 4. 45

కం శిర సుండఁగ మోఁకాలను సేవలు వెట్టుట,
బేలతనము గాక మీకుఁ బెద్దఱికంబే. .
ఉ. హరి. 1 96.

గీ. ... గాడుపుకుఱ్ఱఁ డవ్వాలునడుమఁ, బట్టుకొని
చిన్న మోఁకాలఁ బెట్టి విఱిచె ...
అచ్చ. రా. యు. 242.

ద్వి మోఁకాళ్ళ మోచేత ముష్టి నందంద, దాఁ
కించి పడఁదీసి తలలు ద్రొక్కించు ...
రం. రా యు. (చి ని.)

గీ ముడుము మోఁకాలు నాఁగఁ జెన్నడరు జాను.
ఆం. భా. 2 185.

శ్రీ రా మోఁకా లొడ్డుట = ఐశ్వర్యము కలుగుచుండ వారింప నెంచుట.

కం. కౌరవనాయక పాండుకుమారులు నీతోడి
పొత్తు మనియెద మనఁగా, శ్రీ రా మోఁకా
లొడ్డిన, వారంవిధముకాదెనీవు వల దను మెల్లన్.
భార. ఉద్యో. 3 348.

జ మోఁకటించు, మోఁకటించుకొను, మోఁకటిల్లఁబడు, మోఁకటిల్లు

మోఁచెయ్యి(యు)మోఁచేయి వి మోఁదు+చెయ్యి మోఁద+చెయ్యి. శ ర) కూర్పరము.

ద్వి అణుమూర్తియను భక్తుఁడతఁడు మోఁచెయ్యి,
గణనాథ పావపైఁ గదియించి తివియ...
పండితా. పురా. 125 పా.

సీ. కూర్పరంబు మోఁచెయ్యి నా ...
ఆం. భా. 2. 198.

మోఁచేతిమ (డుపు) డ్పుటిల్లు వి (మోఁ చేయి + మడుపు + ఇల్లు) మోఁచేతిమడుపువలె కట్టిన కట్టడము

(రెండిండ్లు కలిపి కట్టిన కట్టడము. శ ర.)

మోఁచేయి = మోఁచెయ్యి వి ఔ (మోఁదు + చేయి. మోఁద + చేయి శ ర.) కూర్పరము.

గీ. చిత్రజలజంబులో నున్న శివుని వీడి, వెలి నవసి
యుంచువేల్పు సేవించు టెల్లఁ, బాణి నున్నట్టి
కబళంబుఁ బాఱవైచి, కడఁగి మోఁచేయి
నాకుట గాదె తెలియ .. శివధ. 2 118

వ. హొంతకారులపైఁ బడి మడఁగి రెండుమోఁ
చేతుల పోటుల. ప్రబంధ 70.

ద్వి. మోఁచేతఁ బగులంగ మొగములు బొడిచి.
పూఁచిన శస్త్రాస్త్రములు పొడిచేసి
రం, రా. యు (చి ని)

మోఁత వి (√మోయు) 1. మోయుట, వహించుట

ఆ. పుస్తకములు జడలు పులితోలు చర్మంబు, కక్ష
పాలలు వదిలకు లైన, మోఁతచేటె గాని
మోక్షంబు లేదయా... వేమ 2 186

2. బరువు, భారము (శ. ర.).

మోఁద. వి. (√మోఁదు) మోఁదుచేత కట్టిన నెత్తురుగడ్డ (శ ర).

మోఁదకట్టు, అ క్రి, (మోఁదు + కట్టు) మోఁదుచేత నెత్తురుగడ్డకట్టు. (శ. ర.)

మోఁదు స క్రి. కొట్టు, ప్రహరించు

గీ. .. శేషించి మెఱసిన ప్రతిభటాలి, మీఁద గవిసి
తుంగలఁగొని మోది నిరవ, శేషముగఁ జేసె
భార. మౌ. 1. 61.

కం రాఁ దిగుచు నెగుచు నగుచుం, బోఁ దట్టుం
బట్టుఁ దిట్టుఁ బొడిఁ బొరి రోఁజున్, మోఁదు
మెడ ద్రొక్కు నెక్కును, మీఁదికి నెగయుఁచు
వంచు మెయి సారించున్ . ఉ హరి 6 10[illegible]

ఉ వేఁదుఱు గొన్న మానవుని వేమఱు గంటియు
విట్టు గాల్చియున్, మోఁదియు నీటఁద్రొక్కి
యను మున్నోర్గ్ తీవ్రఁ గడంగు వెజ్జు వ, శ్లేఁదగ
చిన్నిచందముగ నీపలిఁ దీర్చుటకై పెనంగితిన్,
ఏమి సేయుదున్. నృసిం 5. 13

2. దెబ్బ, ప్రహారము.

మ. అలి నీకేసటు మోఁదులం బడి కడుం బ్రాణా
ర్తుఁడై పాఱిపో, యిన సుగ్రీవుఁడు..
భా రా కిష్కిం 203.

ఉ మోఁదుల కోర్క నన్ను జూపినన్
దశకు 4 12

జ మోఁకాలు, మోఁచెయ్యి, మోఁచేయి, మోఁచేతిమడ్పుటిల్లు, మోఁద, మోఁదకట్టు, మోఁదులాట, మోఁదులాడు

మోఁదులాట వి (√మోఁదు) కొట్లాట దెబ్బలాట.

గీ .. వృష్ణిభోజాంధక వీరు లెల్ల, మునివర
నిర్దిష్ట ముసలాత్మకము లైన ముయ్యాంచు
తు గల మోఁద లాటఁ.

సీ జెర్చి యొడొటుప్పలఁ బరిమార్చుటయును ..
భాం మౌ 90.

మోఁదులాడు అ. క్రి (మోఁదులు + ఆడు) దెబ్బలాడు

చ .. బోఁలుం, దొడలను వీపులున్ దలలు
నొవ్వఁగ డిందిగ మోఁదులాడుచున్ ..
అచ్చ. రా. యు. 194.

మోక = మొక్క, మొలక. వి 1 అంకురము.

సీ మొలక మొలప మొక్క మోసిక మొటక...
నాకు నంకురం బొప్పచుండు . .
అం. భా. 2. 35.

2. వృక్షకము, చిన్నచెట్టు.

గీ ధవళకేతకిధూళి గాత్రమునఁ జఱచి, మోక
మామిడి కొకకొంత ద్రొక్కి నిలిచి, యొడ
లిలోఁ జక్కసగము నా కొసఁగు మనుడు.
నద్రికకన్య తల వాంచె హరుఁడు నవ్వె.
ఉ హర. 5. 56.

సీ శిలకంబు ఒలు తేనియలఁ బోఁక మోకల

పుష్పుఁ జాళ్ల తావిఁ బుక్కిలించి
భీమ. 1. 97

ఉ. కా యను మేటితప్పు కొడుకా యను సిద్ధపుఁ
బూఁతమోవి మో,కా యను ...
అచ్చ. రా అయో 89

మోకు. వి. లావుత్రాడు, తాడి మొదలగు చెట్లెక్కుటకు నుపయోగించు లావుత్రాడు.

సీ. అనుఁడు ఠక్కను నతనిఁ దోడ్కొని తొలఁగ
నేఁగి మోకులు పగ్గము లెన్నియేని, గూర్చి
బిగఁగట్టి తద్దయు వార్చికొనుచుఁ, దప్పెటలు
మ్రోయఁ బ్రోలెల్లఁ ద్రిప్పి మఱియు
అచ్చ రా సుం 65

వ. ఇట్లు తాఁ దెచ్చిన యెద్దు నెనుపోతు మెడఁగాడి
గీలించి ప్రచ్ఛన్నరూపంబునం బాదరిక్షులు
తోలుమోకు మునికోలయు నంటఁగట్టి పెద్ద
మేడికోల యమర్చిన నాఁగలి భుజాగ్రంబునఁ
దాల్చి. శేష 3 139

కం. మోకును నిచ్చెనయును దా,టాకుల బందంబు
మెత్తనగు పడదోలున్, జోకగు కత్తుల దొన
యును, దూకంబునఁ బూని నిల్చెఁ దొయ్యలి
యెదుటన్... సురా. 53.

మోక్షకుఁడు సం. విణ. (అ. క్షి. కా. అ) 1. విడుదల చేయువాఁడు, విడిచిపెట్టువాఁడు
2. ఉద్ధారకుఁడు, కష్టములనుండి తొలఁగించి రక్షించువాఁడు.

మోక్షణము. సం.వి.అ.న. 1. విడిచిపెట్టుట, వగలి వేయుట, 2 నిర్బంధమునుండి తొలఁగించుట, కష్టమునుండి కాపాడుట, 3. (కన్నీరు) కార్చుట, 4. అమిత వ్యయము చేయుట, 5, బాణము మొ.. విడుచుట, వేయుట.

మోక్షద్వారము. సం.వి.అ.న. సూర్య మండలము.

మోక్షపురి. సం. వి. ఈ. స్త్రీ. కాంచీపురము.

మోక్షము. సం. వి. అ. పుం. 1. విడుపు, విడుదల. 2. కష్టమునుండి తొలఁగుట. 3. ముక్తి,జన్మపరంపరనుండి విడుదలయగుట (ఇదియ నాల్గవ పురుషార్థము, 4 మరణము, చావు. 5. (జ్యోతి) రాహుకేతువులు సూర్యచంద్రులను విడుచుట గ్రహణకాలమున విడుపు, గ్రహణము యొక్క సమాప్తి 6 మొక్కపుఁజెట్టు. పాటల (వృ.వి.)

మోక్షి. సం. విణ (క్ష్. ఇ. న్.) మోక్షము గోరువాఁడు, ముక్తి పొందువాఁడు

మోఘ సం. వి ఆ. స్త్రీ 1 పాటల కలిగొట్టు. (వృ.వి) 2 విడంగము, వాయువిడంగము (వృ వి)

మోఘపుష్ప. సం. వి. ఆ. స్త్రీ. గొడ్రాలు, వంధ్య

మోఘము. సం విణ (అ. ఆ. అ.) వ్యర్థమైనది, నిష్ప్రయోజనమైనది, 2 సోమరియైనది, అలసము.
3 దినము వి అ పుం. ఆవరణము, కంచె, వెలుగు.

మోఘాలి సం. వి ఇ. పుం. ఆవరణము, వెలుగు. కంచె

మోచ సం వి. ఆ స్త్రీ. 1 కదళీవృక్షము, అరఁటిచెట్టు. 2 బూరుగుశాల్మలి, (వృ వి). 3 సీలిమందుచెట్టు

మోచక. సం. వి. ఆ. స్త్రీ. ముచ్చె, ఒకవిధమగు పాదరక్ష (శ ర.. స సం.)

సీ పవురుల గెలువఁ దాల్చిన కెంపు జోడుల కరణి
నంఘ్రుల మోచకలు రహింప...
కృ. శకుం. 3 27.

('మోచికలు' ముద్రి)

మోచకము. సం. విణ. (అ. చికా. అ.) 1 విడిచిపెట్టునది 2. విడిపించునది. వి. అ. పుం.
1. మోక్షము, మొక్కపుచెట్టు. 2. శోభాంజన వృక్షము.

మోచనపట్టంకము. సం. వి. అ. పుం. నీళ్లు మొదలగునవి వడియఁగట్టు సాధనము.

మోచనము. సం. విణ. (అ. ఈ అ.) విడుపు గలిగించునది, నిర్బంధము మొదలగువాని నుండి తొలఁగించునది (సాధనము). వి. అ న. 1. విడుపు. 2. గర్వము, తలతిక్క. 3. వంచన, మోసము.

మోచని. సం వి. ఈ. స్త్రీ మీఁగాలు గుదికాలు

సైతము కప్పుకొని యుండెడు పాపోసు, పార్ష్ణిత్ర (శ. ర).

మోచము. సం. అ. పుం. 1. కదళీవృక్షము, అరఁటి చెట్టు. 2 శోభాంజనవృక్షము.

మోచయిత. సం. విణ. (ఋ. త్రి. ఋ.) విడుచు వాఁడు, వదలి పెట్టువాఁడు.

మోచాటము సం. వి. అ. పుం. 1. రంభాస్థి, అరఁటి దూట 2. చందనము. 3 కృష్ణ జీరకము, నల్ల జీలకఱ్ఱ.

మోచికొను స. క్రి. (మోచు + కొను – స్వార్థమున) ఎత్తికొను, వహించు

కం. మోచికొని వాసవాత్మజుఁ, డా చెలువం దేరి
నిట్టు లరిగి పురము దృగ్గోచర మగుటయుఁ
దమ్ములఁ, జూచుచు వారలకు ధర్మసుతుఁ డిట్ల
నియెన్... భార. విరా. 1, 155

మోచితము సం. విణ. (అ. ఆ. అ.) విడిపింపఁ బడినది (శ. ర.).

మోచు=మోయు. స. క్రి. 1 వహించు.

సీ. పౌండ్రభూవర నీవు భావంబునందు మదీ
యాంకములు మోవఁ దివిరితేని, నాపాలి
కేతెంచి నమ్రుఁడవై యేను నీవాఁడ నా
కిమ్ము నీదు చిహ్నముల
హరి. ఉ. 6 203.

గీ. అడుగుఁ జెంది భోగావతి యతిశయిల్లఁ, బరిఖ
లక్ష్మిశుకరంణిఁ జూపట్టె ననియె, దాను బురి
కోట యాకాశతటిని మోచి, సమధికోన్నతి
గౌరీశుచంద మొందె... విక్ర. 1 65.

ద్వి. మోవ నోపినవస్త్రములు మోపుగట్టి, లావునఁ
గొనిపోయి లంజియ కిచ్చె ..
పండితా. దీక్షా 74 పు.

ఉ. భూవరముఖ్యసన్నిధికిఁ బోయెడు మామిడి
పండ్ల పుట్టికల్, మోవఁగఁ గూలి పుచ్చుకొని
మూఢతఁ గుక్కెడు గ్రామ్య చేష్టితం, బావ
హిలంగ నేఁగి... కళా. 6. 158.
ఆం. భా 3. 119.

2 ఎత్తికొను

ఆ. అకట మనము వచ్చినది కడుదవ్వు నేఁ, డప్పుఁ
డుబు సొత్తమని తలంచి, తఱిమి నడచితిమి
లతాతన్వి యిది వడ, గొనియె మోచి తెమ్ము
కొంతదవ్వు. భార విరా 1. 151

కం. వినుఁ డితగుసంబంధపు, టెసయికఁ గని
మోచి తెచ్చి యిచ్చె వనరె చుల్కాని నరులు
కాన మాపుర, మునుకున్ విజయంబు సేయఁ
బుత్రిక నిత్తున్. అము. 6. 119

తాఁకు, స్పృశించు

ఉ. పూచిన తీఁగెలన్ మధురభూరిఫలంబుల వ్రేఁ
గునన్ మహిన్, మోచిన కొమ్మలుం గలిగి..
యొప్పు వింధ్యాచల పార్శ్వ కానన మనన్యవనీ
విభవోపమాన మై కేయూర. 3 10

గీ. కమియ నామూలచూడంబుగా ఫలించి, యంబ
రము మోచి యున్న యుదుంబరములు..
కాశీ 1 91.

ద్వి. అని పెక్కు భంగుల నారాజుదేవి దనుమోవ
నాడిన దీర్ఘ వాక్యములు..
ద్వి. హరిశ్చ. ఉ 1182 పం.
పాండు 3 155

మ. బలిమి న్రేపఁగఁ బోలెఁ బాయవడుచుం
బర్యాయశఁగాబునన్, గలనూ లెల్లను వంటు
మోపఁదెగి... అము 4 3.

(అటుమోవన్ = అతుకువఱకు)

4. అను, ఆక్రమించు

శా. నీ వింకనన్, బాధం బెట్టకు వాఁడి సూది
మొన మోవం జాలు నంతైన నే, నీధాత్రీతల
మీను వారలకు .. భార. ఉద్యో. 2. 251.

5. అంటుకొని పోవు.

చం. కనుఁగవ బ్రాన్పడంగ నెఱక లివ్వరియంబడ
బోర మోవ నెండిన వదనంబులం దెఱచి
పిక్కనయత్తులు దల్లడించుటల్, గనఁబడ
నూఁదుపు ల్గళముగా నిగుడన్ వడఁ గుంది

యీరెలుఁ, గునఁ గమవాని బిల్చుచు శకుం
తము లయ్యెడ నిల్చె భ్రమాఁకులన్ ...
పారి. 4. 21.

6 పొందు.

గీ. ... అట్టి వానికి నింద మోవఁ, జేసెఁగా విధి
కటకటా దోసకారి. సారఁగ. 2. 263.

ఉ. ఎల్లవిధంబులన్ వినుతికెక్కిన యీనృపు
కూర్మిపత్ని నై, మొల్లము లైన సంపదలు
మోచి వెలుంగుచు నున్ననాకు నీ, తల్లి సపత్ని
నౌదు నని తాఁ బలుమారును వచ్చి వాకడన్,
ప్రల్లదముల్ వచించు నది పల్మరు నే వినఁజాల
నెన్నఁడున్. వి. పు. 2. 12.

ఉ. ఆవసుధామరప్రభువు నమ్ముని యిట్లను వత్స
విన్ము నా, భావ పథంబునన్ నిను నపాపునిఁగాఁ
గనుఁగొంటి నాగ్రహ, వ్యావృత చిత్తవృత్తి
నిటు లాడితి మీఁ దరయంగ లేక నా, యావచ
నంబు తప్ప దనయం బెద మూర్ఖత నన్ను
మోచుటన్. పాండు. 5. 259.

7. పోషించు.

ద్వి తన్ను మోచినచోటఁ దగ వట్టి పెట్టి,
మిన్నక సురిఁగిన మెత్తురే జనులు ... ద్వి.
హరిశ్చ. ఉ. 2.477 పం.

8 లక్ష్యముగాఁ గొను గుఱిసేయు.

ఉ. చిత్తరు వన్న నిశ్చయముచే నెదు రుండి
మొగంబు చూడ మో, మెత్తును సత్యపుం
భ్రమ సమృద్ధిని గ్రమ్మఱుఁ దక్షణంబులో,
నొత్తుచుఁ దత్తఱంబుఁ ద్రపయున్ మగుడంగ
నిరీక్షణేచ్ఛఁ బో, మొత్తును భర్త చూపు దను
మోచుట దోఁచిన నోసరిల్లుచున్
ప్రభా. 1. 139.

[illegible]. త్రి. అముకొను.

సీ. నిమ్మలు మాదీఫలమ్ములు నతిరమ్యముగఁ
బండి నేలపై మోచి యుండు. ...
కు. సం. 7. 930.

2. నిండు

చం... కంజభవాండము మోవ లీల మైఁ, బెనిచిన
దంభవామను నుపేంద్రుని నిన్ను సమాశ్రయిం
చెదన్. మనుచ 6 111.

ఆ ఇతనిఁ జూచి మీకు నెంత మోహము గల,
దంత కంటె మాకు నధిక మైన, మోహరసము
మూరి మోచియున్నది యీకు, మారుఁ డొక్క
రూప మాకు మీకు వి. పు. 7 100.

3. మొదలుకొను, ప్రారంభించు

గీ .. శంకరాద్రి, కాననము మోచి మందరాగంబు
దాఁక, ఫౌజుపెట్టిరి తన్మూలబలము దొరలు.
మనుచ 5 44.

తలమోచు-శిరసావహించు.

సీ. .. ప్రచండమేఘ, కులము లాతని యాజ్ఞ దల
మోఁచి యతని యాయుధము చిహ్నంబగు
నొడళు నొప్ప హరి. పూ 7 125.

జ. మోచికొను, మోపరి, మోపరిగాఁడు, మోప
రిఁడు, మోపు, మోపుకాఁడు, మోపుకొమ్ము,
మోపుకోలుపు, మోపుదల, మోపెట్టు.

మోజా వి. ఒక జాతిచెప్పు, పాదరక్షావిశేషము

సీ పాదరక్షాభిధ పరగును జెప్పన మలకడ మ్మనఁగ
సమ్మాళి యనఁగఁ, దద్విశేషమ్ములు తగుఁ
జాయపోసు పాపో సూడు వుద్దము ముచ్చె
మెట్టు, కవును మోజా యనఁగ.
అం. భా 2. 298.

గీ. చరణముల లేఁత చిగురుమోజాలు దొడిగి,
కటితటంబునఁ గురువేరు కట్టయఁగట్టి, పాగ
డలును బొడ్డుమల్లెలు పొన్నవిరులుఁ. జొమ్మ
వను నాల్గుదిక్కులఁ బఱచివైచి...
పి. శకుం. 3. 41.

మోట. విశే (సం. మూఢ.) 1 మూర్ఖుఁడు, మొద్దు.

ద్వి చదువును సంధ్యయు జపమును వేల్మిఁ
మొదలు ముట్టఁగఁ బోయి మోటనై బదరి...
ద్వి. హరిశ్చ. ఉ. 1252 పం.

2 స్థూలము, బలిష్ఠము.

ద్వి. మాటున నసుర గ్రమ్మఱ వచ్చి తాఁక,
మోటతా డెత్తుక మోఁదె వావాలి...
రం. రా కిష్కిం. 209 పు 8 పం.

వి. కపిలె, ఎడ్లను కట్టి నీరు తోడెడుయంత్ర విశేషము.

సీ. ఏత మనఁగ ఘటీయంత్ర మెసఁగుచుండు
మోటనఁగను దద్భేద మొనరు ...
ఆం. భా. 2. 293.

చూ. మోటకత్తి

మోటకత్తి. వి. (మోట+కత్తి) మచ్చుకత్తి, చెట్టు కొమ్మలను గొట్టు పెద్దకత్తి.

ఉ. కట్టినసీలిదిడ్లు సెల కట్టియవిండ్లును విండ్ల
గాసెనల్, చుట్టి నొసళ్ళపై నిడినజుంజురుఁ
బల్లసిగల్ కటీతటిన్, బెట్టిన మోటకత్తులును
మనుచ. 4. 83.

ద్వి. మలయంగ నెడరొండిమయి నోర గాఁగ,
మొలత్రాటఁ జెక్కిన మోటకత్తియును...
ద్వి. పరమ (చి. ని.)

మోటకము. సం. వి. అ. పుం, న. మాత్ర, గుళిక. న. శ్రాద్ధకాలమున నీయఁబడిన భగ్నకుశ పత్త్రిద్వయము, విడదీసిన రెండు దర్భపుడకలు.

మోటనము సం. వి. అ. న. వలఁగఁగొట్టుట, పిండి చేయుట, బ్రద్దలుకొట్టుట. పుం. వాయువు, గాలి.

మోటపాటి=మోటాటి వి. రెడ్లలో నొకతెగ (శ ర)

మోటబరి వి. బరువు మోసెడియెద్దు (శ ర).

మోటాటి=మోటపాటి వి. రెండ్ల (కాఁపుల) లో నొకతెగ

గీ. పంట మోటాటి పెడకంటి పాకనాఁటి, కొణిదె
కాఁపులు మొదలైన తోణిఁ దనరు, కాఁపులకు
నెల్ల మిన్న యకాక్కాపు కొడుకు...

మోటించు. స. క్రి. పోటిగా నిలుపు.

(వ్యవ) దూలము పడకుండ స్తంభమును మోటించినారు (శ. ర)

మోటిక = మొటిక. మొట్టిక వి. అంకుశము, మొటిక.

ఉ ... పరిపాటిగఁ గెంజిగురు గర్భ్య డక్కడన్,
మోటికలెత్తి క్రొవ్విరులు మొగ్గలు పెగ్గల
మయ్యె నయ్యెడన్ (మోటికలెత్తు=అంకురించు
అని భావము)... విప్ర 2. 23.

మోటు. వి (సం. మూఢః) 1. స్థాణువు, మోడు.

సీ. పాట పాడుదు రొక్కచోట మోటులు పల్ల
వించి కోయిలలకు విందు సేయ ..
ఉ. హా. 1. 170.

ఉ. కాలిన మోటువంటికొఱగాని శరీరము పల్ల
వెంట్రుకల్ . వి. పు. 2. 134.

సీ. మోడు మోటనఁగ నొప్పును స్థాణునామంబు.
ఆం. భా 2. 36.
దశా. 9. 19.

2. మాటు, వేఁటకాఁడు పందివేఁటలో దాఁగుటకయి ఉపయోగించుతెర, పల్లము మొ॥

సీ. పట లెత్తుకొని యొత్తుకిటి వ మోటాసపడి
యేయఁ బోడుతు నీపాద మాన ...
మనుచ. 4. 64.

సీ. పాదిగువ్వలు మోటుపలకలు పోటుగుంజలు
చిక్కములు నురు జ్ఞాగిలములు ...
శుక 1 165.

గీ. జాఁకిరిపంక్తులకు మోటు .. హంస. 2. 84.

గీ మొద్దుగుఱ్ఱము, మూఢకహాయము.

ఉ. . . నడకగుఱ్ఱపుమోటుల వేసడంబులం, బెల్లుగ
నెక్కి పౌరజనబృందము వోఁ బురి నైదువాళ్లు
భూ, వల్లభుఁ డుండి తాఁ గదలె వాయుజ
ముఖ్యులతోడ వేడుకన్... జై. భా. 2. 113.

3. మూఢకహాయంబు వెలయును మోటునాఁగ....
ఆం. భా. 2. 196.

విశే 1. పెద్ద, స్థూలము, దట్టమైనది.

గీ. మోటుపలుక నిజాంగంబుమాటు గాఁగ,
వెలయ... రావి. 5. 20.

2 పరుషము, కఱకైన

(వ్యవ.) వాఁడు తఱచు మోటుమాట లాడును

3. మూఢుఁడు

గీ మెఱసు మోటు పిసాళి నా మూఢుఁడొప్పు...
ఆం భా. 8 8.

జ. మోటుకన్ను. మోటుకాఁడు, మోటుపఱచు, మోటువడు

మోటుకన్ను వి. (మోటు+కన్ను) మొద్దువాఱిన కన్ను, ఒక విధముగాఁ జెడినకన్ను

ద్వి. తూఁటు గట్టినకన్ను దూలగొన్నకన్ను,
మోటుకన్నును బాపమునిగినకన్ను
పండితా. మహిమ. 278 పు.

మోటుకాఁడు విశే. (మోటు+కాఁడు. బ. మోటు కాండ్రు. మోటుకాఱు) మాటు పెట్టుకొని వేఁటాడువాఁడు

ఉ ఆత్తఱి వేఁపికాండ్రు యమునాంబుతరంగ పరంపరాకృతిన్, ముత్తర మైనసూకరసముత్కరమున్ గని మోటుకాండ్రు విల్లెత్తకమున్న రాజుమది కెక్కెడునట్లుగ దీని మిత్తికిం, బుత్తమటంచు బట్టెడలు బోరన దుయ్య భయంకరాకృతిన్. . మనుచ. 4 4'.

మోటుపఱచు, స. క్రి. (√ మోటుపడు) 1. నఱకు ఖండించు

గీ మెఱసి సీదుసహోదరి ముక్కుచెవులు,
మోటుపఱచినఖడ్గంబె మ్రోఁగ్రాల ...
భా. రా. యు. 561.

(మోడుపఱచు. శ. ర. పా.)

2. కొట్టు, ప్రహరించు.

కం. మోదిన నప్పొలబోనవు, బోదులు వెండియును వాఁడిసురియుల గుదెలం, గైదువుల వారసంబులఁ, బాదుకొని కలంచి మోటుపఱచిరి వారిన్.
అచ్చ. రా. యు. 133.

మోటువడు. అ. క్రి. (మోటు + వడు) మొద్దువాఱు, చెడిపోవు.

ఇవ్విధంబున నావిద్య లెల్ల మోటువడినఁ జెట్టెక్కి చేతులు విడిచినట్లు, శోకచింతా నిమగ్నుండ నై కురంగనయన కృపఁ జూచి రక్షించు నన్నటంచు.
వరాహ. 1. 96.

మోట్టాయితము సం. వి. అ. న. విరహకాలంబునఁ బ్రియునికథాదులయందు మనసు దగిలియుండుటను దెలియఁజేసెడు స్త్రీయొక్క శృంగార చేష్టా విశేషము.

మోడము వి మేఘావరణము, మందారము.

గీ ... మోడ, మనగ మందారం మనఁగ మేఘావృతి దగు ...
ఆం భా 1 71.

మోడామోడి వి ఒకానొక స్వరస్థాయి.

ద్వి. కరడి మోడామోడి .. ఆడిగా సొగయు శాయములు. బస. పు. 3 942 పం

మోడి¹ వి గణికాదులు మొగ్గవాలి కాలికి సమీపమందుంచిన వస్తువు చేకొనుట.

క . ఉయ కోపు దృష్టియును వళి,నయ ముదుటు దుర్మమ్మ మోడి నయ మున్నతి రేకయును బ్రమాణము హరువున్. మెఱసిరి యవఘుకమ్ము ముడువు మెఱుకువ యమరున్.
ప్రబంధ. 108

మోడి² విశే. (సం మూఢః, క. మోడ) మొండి మూర్ఖుడు

గీ వారసతు లైన యీ సీమ వారివలెనె, మోఁ
మానిసి నైన నే గోడు లేదు ...
వైజ. 2. 95

వి. 1. అనాదరము

(చూ. మోడిసేయు)

2. చలము, పట్టుదల.

గీ. కొమ్మ నిను దక్కి దక్కించుకొనెడి యా
మమ్మరమ్ముగ నన్నేఁచ మోడి దగునె .
ప్రబంధ. 73

3 కోపముచేఁ దాల్చు మౌనము, కోపము.

గీ. మోడి యనఁ గోపమౌనంబు పొల్పు వథవ...
ఆం. భా. 1. 135.

గీ. కోపరీతులు మోడి నాఁ గొఱలుచుండు ...
ఆం. భా. 3. 53.

సీ. మ్రొక్కి వేఁడినఁ గాని మోడి మానని వాఁడు
పెక్కులు బతిమాలి వేఁడసాగె ...
కలు. 4. 84.

సీ. చూడవే కన్నెత్తి వీడవే మోడి నీ వీడ వేరావె
నీవాఁడ నేను... శశాం. 4 84.

2 బింకము

గీ. పంచకము లొమ్ము విరివియై పరిధవిల్ల, మోడి
శిర సెత్తుటయుఁ గల్గి మొయిలులోని, జలము
తే నొప్పు పాదరసంబువంటి. యుత్తమాశ్వంబు
సాహిణి యొకఁడు నిలిపె
సారంగ. 1. 81.

చం. బొమ ముడిపాటు జంకెనయు పూనికయున్
మురిపెంబు మోడి పంతము చిరునవ్వుదోఁప...
శశాం. 3. 68.

జ: మోడిసేయు

మోడి^{3}. వి. నకిషీవైఖరి, వైఖరి, విధము.

సీ. ..రే జోతిబాగోడ జాలుటాకు, చేకొని
పొన్నుకాన తీఁగె మోడిపనులఁ జిత్రపటముల
తళుకు వెలసి...

గీ. కళుకు బంగారు రేకుల కులుకు మీఱ, జెళుకు
తెఱమానిఃపు జగతులను సోయగంబుడం
బగు వైజయంతంబులోన. ఘటికా 2 66.

గీ. మోము జూచిన శశిరేఖ మోడి యమరె,
మాటబోడిమి జూచిన మంజుఘోష ..
శశాం. 3. 50.

చం. పలుకుల నేర్పులున్ జిలుఁగుఁ బయ్యెద
జార్పులు వింత మోడి నవ్వులు ...
శశాం. 2. 107.

మోడిసేయు అ. క్రి. (మోడి^{2} + చేయు) అనాదరము చూపు.

గీ. పసిడి చీరలు గోవులుఁ బసులుఁ గ్రొత్త
నూళులిండ్లును బండ్లును నోలి నొసఁగ, నఱయు
నివియెల్ల నొసఁగి యవ్వలన మోడి, సేయు
కెంతయు సంతుష్టి సేయవలయు,
హరి ఉ 10. 316.

మోడు^{1} = మ్రోడు. వి. 1. స్థాణువు.

సీ. మోడు మో టనఁగ నొప్పును స్థాణు
నామంబు... ఆం భా. 2. 36.

2. ఉండవలసిన యవయవాములు పోవుటవలన మొద్దువలె నుండు పదార్థము.

గీ. కామఁ గాసిన కమలంబు కరణిఁ బొలుచు,
కర్ణుతల యిలఁ బడియు నుదీర్ణకాంతి, నొప్పు
నట్టియుఁ జూచి శల్యుండు సిడము, ద్రెప్పి
మోడైన యరదంబు ద్రిప్పె నధిప.
భార. కర్ణ 3. 471.

మోడు^{2}. విశే. (మూఢుఁడు.)

సీ. బొగ్గునం దైలంబు బుట్టంగ నేర్చునే యిలమీఁద
మోడు నిగ్గెల తలఁచు ... నీతి. 73.

(చంద్రవర్ణనము.)

చం. గురుసతిఁ గూడు రట్టునకుఁ గొంకని మోడు
వియోగినీస ముత్కరముల కీడు ..
వరాహ. 4. 24.

జ · మోడుపడు,

మోడుచే(డ్చు). స. క్రి. (√ మొగుడు) 1. (చేతులు) జోడించు.

ఉ. మ్రొక్కెద వాసుదేవునకు మోడ్చెదఁ జేతులు
సవ్యసాచికిన్ ... భార. ఉద్యో 1 302.

ఉ. తోడికుమారులున్ సఖులు దూరమునంద కరార
విందముల్, మోడిచి ఫాలభాగమున మోపి
నమస్కృతు లాచరింపఁగా .. కాశీ 6. 5.

ఉ. మ్రొక్కు లొనర్తుఁ గేలుగవ మోడిచి ...
నీలా 1. 7.

ద్వి. మోడ్వఁడు చేతులు మ్రొక్కఁడు పొఁగి
పండితా మహిమ 298 పొ.

2 (కన్నులు) మూయు

చం. మొలచిన కూర్మిఁ గన్నుఁగవ మోడ్చి నయస్వ
దజస్రసభావనా, బంధమున నాన్యపాటికులిం
బాయక చూతురె మర్త్యభామలు...
నైష. 137.

చం. .. జలదేవత హా యని కన్ను మోడ్చినా,
వనరుహముల్ ముడింగె.. పారి. 232.

సీ. ఆవులు సాకఁగ న్నలమోడ్చు పలులను
బులుల చన్గుడువఁగఁ దోపు లేళ్లు
కళా. 3 10.

3. (పువ్వులు) ముడుచు.

క. కలపములు గూర్చి బహువిధ, తిలకంబులు వెట్టి
వింతతెఱఁగున బలు పువ్వులు గట్టి కట్టి మోడ్వఁ
గఁ, దల ముడువఁగ సరులు గ్రువ్వఁ దద్దయు
నేర్తున్ భార. విరా. 1. 620.

మోడుప(వ)డు. అ. క్రి (మోడు + పడు)

1. తునుఁగు, తెగు.

కం. మోడుపడిన చేతులతోఁ, గిడగుదశఁ బొంది
శాక కిన్నరగీతా, మ్రేడిత ముద్భుజ సంపి,
త్రిక్కడలు నీ కకట యిప్పుడు దెలియఁగ నగునే.
హరి. ఉ. 8 178

2 బోడియగు, కొమ్మలు ఆకులు లేక యుండు.

గీ. అధ్వగులు కోడిగములకై యాకులెల్ల, ద్రెచి
శాఖా వితానముల్ ద్రుంచివైవ, మోడుపడి
యుండె నది నిల్వ నీడ పట్టఁ, గొమ్మయును
లేమి తనయందు గుదురుకొనఁగ
శుక. 2 499

3 మొక్కపోవు.

చం. అనుటయు నాదిదేవుఁ బరమాత్ముఁ గనుంగొన
నెమ్మనంబులన్, మొనయు కుతూహలాంకు
రము మోడ్పడఁ గోపము చిచ్చు రాఁకునన్,
ఘనతర బోధపల్లవము గందఁగ సైరణ
యవన్త్రహావ్రతం,బుతకు విఘాత మొంద ముని
పుంగవు లొక్కట నుగ్రమూర్తులై ...
నృసిం 1 87.

4 ప్రమానుఁడు, నిశ్చేష్టమగు

ఉ. వీరలు గంగలోఁ బులినవేదులమీఁద బ్రుసిని
విష్టులై, నోరు వృథా మెదల్చుచుఁ గనుంగవ
మోడ్పడ నతమాలికల్, సారెకుఁ ద్రిప్పుచున్
ప్రబోధ. 2. 8.

మోడుపు(వు). వి. మోడుచు) మొగుడుట, ముకుళించుట

మ మిక్కుటంపుఁ దమి సొక్కి నాక్రాంత కన్మో
డ్పువన్ . దశా 8 77

కం. పెన్నెరులఁ జెమట మోడ్పుం, గన్నులు
వదలుకవుఁగిళ్లు గలవారలకున్, బన్నిరు గ్రోలు
టయు నంత న్నిద్దుర పోవుటయు హితం బై
యుండెన్ ... సారంగ 2 151

సీ. ఆలాపగతిఁ జొక్కి యరమోడ్పుఁ గనుదోయి
ఁ దివారపశ్య విభ్రమముఁ దెలుప ...
మనుచ. 2. 27.

మోడుపు(వు)గేలు. వి (మోడుపు + కేలు) దోసిలి, అంజలి.

గీ. మ్రొక్కి నిలుచుండి నుదుటిపై మోడ్పుఁగేలు,
భక్తిఁ గదియించి యిట్లని ప్రస్తుతించె.
భారం. ద్రో. 5. 409.

మ. అని కీర్తించి తపస్వికేసరి యఖండానంద
దుగ్ధార్ణవం, బునఁ గ్రీడించుచు ఫాలభాగమున
మోడ్పుంగేలు గీలించి కాశ. 1. 147.

మోడ్పుఁజేయి. వి. (మోడ్పు+చేయి) నమస్కారమునకై చేసినయంజలి

సీ అంతరాంతరముల నాకాశచరకోటి మోడ్పుఁ
జేతులు మస్తముల ధరింప... నైష. 3. 6.

మోణము. సం. వి. అ. పుం. 1. ఎండినపండు. శుష్కఫలము.
2 పాములపెట్టి, పాములబుట్ట. 3. వక్రము 4. మక్షికము, ఈఁగ. (మే ని.)

మోతాదు వి (హిం మోతాద్) ఒకసారి యిచ్చు మందు, అనల్పానధికమగు పదార్థము, హెచ్చుతగ్గు కాని పదార్థము.

(వ్యవ) వైద్యుండు మూడు మోతాదుల మం
దిచ్చెను.

శా. ముం దెల్లప్పటికిం గళింగమునకున్ మోతాదు
కాఁగన్ జమా,బందీ ద్వాదశలక్ష రూపికల
కేర్పాటున్నది... రంగా 2 7.

మోతుకు = మోదుగు వి పలాశము. 1.

ద్వి. జాతిగా గళములు చాఁచి చెలంగి, మోతుకు
మొగ్గఁ మురువు వటించు ...
నవ 1. 10 పా 1 పం.

మోద వి ఇన్నూరు తములపాకుల కట్ట (శ. ర. వా)

మోదకము సం విశ. (అ. దిశా. అ) 1. సంతోషించునది, ఆనందించునది 2. సంతోషింపఁ జేయునది, ఆనందింపఁ జేయునది, వి పుం. న 1 ఉండ్రము. 2 గుడము, పుం. క్షత్రియపురుషునకు శూద్ర స్త్రీయందుఁ బుట్టిన సంకరజాతి

మోదనము. సం. వి. అ. న. 1 సంతోషము, ఆనందము 2 సంతోష పఱచుట, ఆనంద పఱచుట 3. మైనము

మోదమానము స. విశ అ. ఆ అ । సంతోషించుచున్నది (శ ర.)

మోదము సం. వి. అ. పుం 1 సంతోషము ఆనందము, ఉల్లాసము 2. పరిమళము, సువాసన.

మోదయంతి సం వి ఈ. స్త్రీ ఒకజాతిమల్లె, వనమల్లిక (వృ వి)

మోదయము. వి తృణవిశేషము, బల్బజము (శ ర,)

మోదర. వి. ఖండము (చూ. మోదరలాడు)
జ. మోదరలాడు.

మోదరలాడు. స. క్రి (మోదరలు + ఆడు) తునకలు సేయు, ఖండించు

సీ. విలువు కంఠాస్థుల నుఱిచి చివ్వంగుల మొత్తి
మోదరలాడు మత్తకరుల ...
పి శకుం. 2. 12.

ద్వి. ... భటుల పందరను, మొత్తి మోదరలాడి
మొనఁ గుంజెంకు నెత్తురు దిగఁదన్ని పీల్చెల్లఁ
జెఱచి ద్వి పరమ 6. 461 పా

మోదాఖ్యము. సం. వి. అ పుం ఆమ్రవృక్షము, మామిడిచెట్టు

మోదా(ద)లు. వి బ మొదవులు, ఆవులు. (ఇది శాసనములందు మాత్రమే గానవచ్చుచున్నది.)

వ ..జాయపనాయకుండు అఖండ దీపమునకుఁ
బెట్టిన మోదాలూ 25 Ep ind. No 3
No. 15 (year S 1153)

వ. .. అదవున గ్రముచె కొమ్మనబో అని ఆ
(ద్వమును) [illegible] ఎఱ్ఱబోయి.. వసమునం బెట్టిన
మోదాలు 50 నిత్యండి అడువగల త్రిభువ
నాంకుశ .. ద. శా 4 10 2. A.

వ స్వస్తి 11) శ్రీ (శకవర్ష బు)లు 1175
అగు ప్రమాది సంవత్సర జ్యేష్ఠ శు(ద్ధ) 7 మ,
పిన్నిమల్లె పెగడ గణపయ శ్రీదాక్షారామ
భీమనాథ దేవరకు అనవలకిచ్చిన మోదలు ..
.0. ద శా 4 1047.

మోదించు సం అ క్రి 1. సంతోషించు.

ద్వి [illegible] తె మ్మని [illegible] వనుఁడు,
మెండుగఁ జిఱునవ్వు మొలకలు నిగుడ
రం రా అయో. 96 పా. 7 పం.

శా. ఈ యాఖ్యాన మెఱిఁగి చిత్తమునయందే పొద్దు
మోదించువాఁ, డాయుష్మంతుఁడు శ్రీసమే
తుఁడు హర పూ. 2. 264.

2. క్రీడించు, విహరించు

ద్వి అందంద నందమై యాపన్నశాఖ, ముదఱ
మృగ మిట్లు మోదించుచుండె..
రం. రా. అర 172 పా. 19 పం.

మోదిని. సం వి ఈ స్త్రీ 1. అజామోద (వృ వి) 2. మల్లిక వృ వి.) 3 యూధికయనులతావిశేషము 4. కస్తూరి. 5. మద్యము

మోదిలు(ల్లు) = మోదించు. సం అ క్రి. సంతసించు.
కం ... అ. వ్వేదమయు మొగము గనుఁగొని.

మోదలి మృషనుసుః వాక్యముల నిట్లనియెన్
వా రా 1 5.

ద్వి అలి వల్కు రాముడు నాలక్ష్మణుండు, ఏన
కాదులును సఖాండులు మోదిలిరి..
రం రా. బాల 62 పా. [illegible]

మోదుగ(గు,వు) వి 1 శుకవృక్షము, కింత్తు
సీ .. నెగడు గింశుకము మోదుగ యనంగ
ఆం. భా 2. 41

గీ. ఎలమిమై జాజి యారంపు ఓనుంగు ను,
నోంచునామని యనుతెలనోరిమెకము, గోంపృ
వంగమ దగుమెందుగులను మొగ్గ, (మరె. డమ
గంగు మిన్నెల్ల నలముకొనంగ ..
యయా. 4 5

గీ. అతండు మృగకృత్తి పెళపెళ యనంగం ఒసుపు,
గోంచి గట్టిన మోదుగుల నెగయ .
ఆము 4. 63

కం ఈ చందంబునం దెలపులు, వేచియు యుం
బూంచి లాంచి వేసియుం బైపైం ద్రొ చురు
దిరమునం దడిసిరి, పూచిన మోదవు తోడ
బుట్టువు లనంగన్. ఉ వాం 5 [illegible]

ఇ మోదుగతొడిమలు, మోదుగుమాడు

మోదుగతొడిమలు వి బ. (మోదుగ + తొడిమ) ధాన్యవిశేషము

సీ. గరుడసరు లోవ్వితుగంటరాజనములు [illegible]గ
తొడిమలు ముదుకసరులు
హంస 1. 128

మోదుగుమాడ వి. (√మోదుగు) మోసుగు విత్తు (శ ర)

బ. శాలిధాన్యవిశేషము (శ. ర).

మోదెన వి శివమల్లిక (వృ. వి).

(రూ. మోదెనము శ. ర. పాశుపతము చి. ని)

మోపరి. విణ. (మోపు+అరి^{3}) భారమును వహించువాండు.

చం. తరుణుల కౌంగిట న్ననుచుతమ్ముం వృథా విరు
లెత్తంజేసె మోపరు లుంగం జైత్రుండంచు ..
ఆము 5 126
చం రా. 2. 10

సీ మోపరియొంతైన మోవ వేసాండు నొండి
నాదాయమే చూచుం గాని .
సీతి 47.

ద్వి మోపరి కగుతగ్గ మొగ్గులభరము, మోపించు
కొనునట్టిముగ్ధన కగునె ..
ద్వి. భాగ. 2 స్కం (శ [illegible])

సీ భారవాహకుపేరు పరగుచుండను బెత్త
మోపరి బోయడు బోయ నాంగ
ఆం భా 2 288.

మోపరిగాండు విణ (మోపరి+కాండు) సీచుందగు మోచువాడు

ద్వి గడిగ్రుతుల్ మోపరిగాండ్రై మోవంగ .
పండితా దీక్షా 29 పా

మోపరీండు విణ (మోపరి + ఈండు, స్వార్థమున) మోయువాండు.

సీ పుకమినివాళ్గంటి నిడువాలు వడగగుండునను
నెత్తుక మోయువెంపరీండు ల వి 1 65.

మోపాది వి (మోపు+ఆది) అపాయము.
(చి ని, బ్రౌ, శ ర ఇది యేదావివంటిది)

మోపి వి ముండమోసినది, విధవ చి ని., బ్రౌ శ ర.)

మోపించు. స (క్రి. √మోచు) మోయంజేయు.

కం కోపించు సురల వెలువడం, ద్రోపించె సురారి
బలిమి ధూర్జటి నీళ్ళన్, మోపించె విష్ణుం
బసులం గాపించెను మీకు నౌరయు గడి దాపిం
చెన్ .. కు. సం. 4 881.

కం నడవం జాలనివారలం, దడయక మోపించి
తెచ్చి ధరణీశుండు తాం. దడ వోర్వని కార్య
ములకు, నెడసేయక పాడి నిర్ణయింపంగ వల
యున్... విజ్ఞా. 3. 18, కాశీ 5. 62.

మోపిక వి. (√మోయు) భారము (శ. ర).

మోపిడు స. క్రి (మోపు+ఇడు) 1. ఎక్కుపెట్టు.

ఉ. అపువువింటిజోదు మధుపావళి నారి యొనర్చి
చక్కఁగా, మోపిడి పట్టి జుమ్మనుచు మ్రోయఁగ
మీఁటుచు నున్నవాఁడు. . పి. శకుం. 2 130

ఉ. కొందఱొకింత యెత్తనొకకొందఱు మోపిడ
లేక దక్కఁగాఁ, గొందఱొకింత యెక్కుడుచు.
భాగ. 10 ఉ 1090

2. మూటగట్టు.

ద్వి మోపిడి తవమోవ నోపినన్నియును, నేపారఁ
గొనివచ్చి యిచ్చె లంజియకు ...
బస. పు 5. 88

మోపిళ్లు. వి. బ. బాలక్రీడా విశేషము.

సీ గోటి దొర్లుడుకాయ గొబ్బిళ్లు మోపిళ్లు...
హంస. 3 146

మోపు స. క్రి. (√మోచు) 1. వహింపఁజేయు
మోవఁజేయు

గీ. మరల సొమ్మిచ్చుటకు .. పూఁటకాఁ పైన
హరిని. జట్టు మోపి చనంగఁ గచ్ఛపముమీఁద
గట్టు నిల్పె సురాసురగణము లపుడు ...
దశా 2 197.

2. ఆనించు, అనునట్లు చేయు

గీ. శాంతి నొందుటకై ధర్మ సంవిభాగ, కరణ
మొనరింప వచ్చిన కమలనాభు, వాక్యవృత్తిఁ
బాటింపక వాఁడిసూది, మోపి వంతైయుర్వి
నీ మోప వంటి... భార. శల్య 2. 74.

ఉ. . .గాఢతరక్షతిఁ దూలి నేలపై. జానులు
మోపి మాగధుఁడు సత్త్వ మఱంబడి సొమ్మ
వోయినన్... హరి. ఉ 1. 128

కం. విను మాయావిధ మిట్టిది, యని యాఁయ
వెరవు గలుగ దవనిం జరణం, బనఘా మోపని
జంతువు. సముచొప్పరయంగ రాని చందం
బొందున్... భార. శాం. 4. 190

చం. చనుఁగవవ్రేఁకము న్జఘన చక్రభరంబును
మోవ లేక యొయ్యనఁ బదపంకజంబు లల
సాలసవైఖరి మోపుచుం జనార్దనభుజ
మూఁతగాఁ వనితామణి యేఁగెఁ బరస్ప
రాంగ మేళనమున రోమహర్షముకుళవ్రజ
మొండొరుమేను నిండఁగన్.
పారి. 4 25., హర. 2 117.

3. చేర్చు.

చం తిగిచి కవుంగలించి జగతీవిభుఁ డక్కమ
లాయతాక్షి నెమ్మొగము మొగంబునం
గదియమోపు భార. విరా. 1. 247

సీ కోకిలికివేసంపుగూనిమూపులమీఁద మూఁడు
పంగల యూఁతె మోపినాఁడు ...
మనుచ 4. 73

సీ కదియ నాసాశిఖాగ్రమునఁ దర్జని మోపి ...
నైష. 5. 9

4. లేనిది కల్పించు, ఆరోపించు.

గీ వైష్ణవులమీఁద ముచ్చు లన్నాదు మోపి,
యధిపునకు నెడ సేయుద మనుచుఁ జెప్పి...
పరమ. 3 55.

గీ. తల్లి నామీఁద వఁట లేనితప్పు మోపె, నఁట
యలయనుఁగుఁ దండ్రి దా నదియె నిశ్చయంబు
సేసెనట. సారంగ. 2. 273.

గీ . నే దొక్క ముచ్చుఁ, దనము నామీఁద
మోపవంతనె తలార్లు . శుక. 3 208.

5 గ్రుచ్చు, నాఁటఁజేయు, దోపు

సీ చక్కెరకెమ్మోవి చవి చూడనేకాని మొన
పల్లు చుఱుకన మోపరాదు
దశా. 2 311.

సీ. చరమరింఖాపుటాంచలటంకశిఖరంబు లుద
యాద్రి చటి జాఱకుండ మోపి .
కాశీ. 1 126.

కం. తలగులపొది యొకదెసఁ బెయ్యలబామెన
యొక్కవలన నను వై యుండన్, మొలమోపి
పెక్కుచుట్లన్, బలుగ్రాటం బట్టి గోబళావం
బమరన్... భార. విరా. 1. 175.

వి. 1. మోచుట, వహనము.

వ. .. తమతమకై యెడపడనీకావటి మోపుల
కతనం గంది కాయలు గాచివంగిన వలుద
మూఁపులును... హరి. పూ. 5. 142.

2. కట్ట

గీ. ముదురుదీవెల బిగువుగా మోపు గట్టి...
హం. 1. 20

గీ బిసము లాదట వందలుఁ బెఱికి రొంపి, వోవ
నీటఁ దెమల్చి మోపుగ నమర్చి ...
భార. అను 3. 223.

3. సమూహము, గుంపు.

సీ మెఱుఁగారు కెంజాయ మెఱసిన యొఱకల
మోపున నెసఁగుపెన్ బ్రోఁతతోడ ...
భార. సౌ. 1. 16.

చం .. తమ్మికెంపుపెన్, దొడవుల మోపు
పరిష్క్రన చమంగవచక్కి నొకింత చూపఁగా,
వడి మగుడంగ నేఁగుచెలువం గని నవ్వుచు
నింతు లింపునన్... యయా. 5. 14.

సీ. తనగాలి యింతసోఁకిన జారుదిగ్గజంబుల మోపు
గని శేషభోగి ములుగ... శా వి. 3. 50.

4. మూట

ఆ ... తత్కరుణ వడసి పసిఁడిఁ ద్రవ్వితండ,
ములు నృపాల పెక్కుమోపులు దెత్తుము, రమ్ము
భారవహులఁ దెమ్ము చాల ...
భార. అశ్వ. 1. 62.

మ. బలియుం డొక్కపటానిరౌతు తనబాహా
మాకుచున్ రెండువీ, థుల మాష్టిలతలల్
కరాసిలతికం దుఁడించుచుం జుట్టి రా, నలరెం
దత్తనువుల్ దరం బడుట భూపాళ్ళప్తిచే
వెట్టిమో,పులు నేలంబడవైచి కూలబడుకాఁపు
లొవ్వెత నప్పట్టునన్... కువల. 2. 141.

ఉ ... విడియంపుఁ జొక్కుతో, మైలలమోపు
వీఁపున నమర్చిన రేవుగుబ్బాని నెక్కి....
శుక. 3. 103., భార. అశ్వ. 3.157.

5. భారము, బరువు.

సీ. క్రొవ్విరు లెసఁగి పూగొలలమో పోపక నవకంపు
లేఁదీఁగె నెవులునట్లు... కు సం. 8. 9.

ఆ. సూతపుత్ర యితఁడు సాతలఁ బెద్దమో, పెత్తి
నమ్మి యున్నయట్టిచోటఁ, గ్రందు సేయ
వాఁడు గాదని సైరించి, యున్న బ్రదికి తింక
యూరకుండు. భార. ఉద్యో. 4. 251.

చం ...ట,క్కరి బలుమోపు మోచు నయగారి
తనం బది యుట్టిగట్టినన్ ...
ఉ. హరి. 4. 46.

6 బరువైనవస్తువు.

మ పటుమారరల్ బలభేదిదొట్టిసురలన్ బాధించు
టంజేసి వా,రలు నాకుం దలచూప నోడుదురు
శూరశ్రేష్ఠు లన్యుల్ జగ,ంబుల తే రెవ్వరుఁ
గయ్యాన్నగ్గలవునన్ బొందెన్ ద్రిలోకేశ
పా,హులు వే యాఱడిమోపులై యొటుల పోవి
పుం దలం కద్యోడున్... హరి ఉ. 7. 16.

ఉ. అపరమోపకారనిధి యప్పుడు వేల్పులరా
యభార మ,మ్మోపు వహించి ...
నైష 3. 76.

సీ కమల యేనిశ్చ్ఛ రమణులేకడకు మోపై నిల్చి
యతనిపేఁ దుగుపడిచె... వసు. 1. 26.

7. ఎక్కు, జ్యాసంధానము.

కం ... రిపుభంజనము రత్నభూషిత రూపం,బున
గురుదేశాహ్లాదన,మును నగునిజకార్ముకంబు
మో పెడలించెన్... భార. విరా. 1. 170

8. బాధ్యత, పూచి.

సీ. కన్నులు లేనిమాకన్నులుఁ గాళులు నీవకదన్న
మానిఖిలవంశ ఆ. ముమ సముద్ధరించుమోపు
నీయదియ క,దన్న... భార. ఆం. 7. 261

కం. .. పృథివీపతి సీ,తలన తన కార్ముకాగ్రం,బుల
మో పెక్కించె రిత్తవోవునె నీకున్ ...
భార. విరా 5. 23.

9. అధికము.

ఉదా: ఆవువెల మోపైనది.

మోపుకాఁడు వి॥ (మోపు+కాఁడు) భారవాహి.

కం నీ వేటి మోపు కాఁడవు. నా వెరవున నిన్ను
వడపినను గర్వం జే,లా వెడఁగ ....
భార. ఉద్యో. 3. 330.

మోపుకొను. స. క్రి. (మోపు+కొను, స్వార్థమున) చేర్చు, పెట్టుకొను.

వ. ఆబ్రహ్మచారి దెచ్చినపుస్తకంబుఁ బుచ్చుకొని
శిరంబున మోపికొని కన్నుల కద్దుకొని తిరుగ
నతనిచేతిక యిచ్చిన... కళా. 4. 59.

మోపుకొలుపు(ల్పు) స. క్రి. (√మోపుకొను) మోపుకొనఁజేయు, ఆవేశింపఁజేయు.

గీ చేతిక లొనర్చి తేనియ ల్పిలుకఁ బలికి, మోహ
మూరించి తరితీపు మోపుకొల్పి, యతనిమీఁదను
బతికిని హితము వొడమ, మున్నె యొవరించి
వానితో మురియఁ దొడగె...హంస. 2. 169.

మోపుదల. వి. (√మోపు) 1. ఆరోపణము. 2. భారము (శ. ర.).

మోపెట్టు స క్రి. (మోపు + పెట్టు) ఎక్కుపెట్టు, జ్యాసంధానము చేయు.

కం. ఎవ్వరికిని మోపెట్టను, దివ్యను శక్యంబు కాని
దృఢకార్ముకమున్... భార. ఆది. 7. 25.

మ .. పాలీక గర్వంబులా,డిన నిక్కంబగు నల్క
నర్జునుఁడు గాండీవంబు మోపెట్టఁ గృష్ణుని సార
థ్యము నై జగత్త్రితయసంక్షోభంబు గాకుం
డునే... భార. విరా 1. 266.

మ. మతశక్తిన్ నృపసూనుఁడట్టిధనువున్ మోపెట్టి
యైంద్రాయుధో,ద్ధతి పాథోదనిరాసియయ్యె...
రాఘవ. 2. 108.
ఆం. భా. 2; 112.

మోము = మొగము. వి ముఖము.

కం. భూమీశుఁ డపుడు మంత్రుల, మోముల
గనుఁగొని సగర్వమున నిట్లనియెన్...
భార. విరా. 5. 241.

ఉ. మొగ్గతిలంబడెం జెమట మోమునఁ గ్రమ్మఁగ
ద్రావిడోత్తముం,డు... హర. 1. 21.

గీ. మోముదమ్మిని జిరునవ్వు మొలకలెత్త...

శా ... అ.య్యా మీతండ్రి గడింపతేదుగడ
వెయ్యాళ్లెన్నడుం జాలు మీ, మోముల్
దింతురుగాక యింకనుచు వీఁపుల్ చిట్లఁగోఁ
గొట్టుచున్... శుక. 3. 277
ఆం. భా 2. 42.

(ఇటు నిందాద్యోతకము.)

మోమునవ్రేలు = ఎల్లప్పుడు కన్పడుచుండు.

సీ. ... కర్ణభీతి, నుల్లల నుకుకుచు నుండుదుఁ
గర్ణుఁడు విడువక మోమునవ్రేలు వాకు...
భార. కర్ణ. 3. 33.

మోముచూచు = మోమోటపడు.

ద్వి. తెమ్ము మా కవి యని దేనిమై నున్న,
సొమ్ము లన్నియు మోముఁజూడక యొలిచి....
ద్వి. హరిశ్చ. పూ. 1527 పం.

మోముముడుచుకొను = కోపగించు.

సీ. మీఁదఁ జల్లక మాన మిట్టిమీనైపడ్డ ముంతు
నింతకు మోము ముడుచుకొనిన ...
బహు. 2. 61.

మోమువిచ్చు = ముఖవికారముచేయు.

చం. ... దళనకోరకముల్ వెలయంగ మోవిమె,
ప్పలరఁగ మోమువిచ్చుచును వద్దముఁ జూచె
నొకర్తు వేడుకన్... నృసిం. 2. 86.

జ. మోముట్టు, మోముపట్ట, మోముముట్టు,
మోమోట, మోమోటపడు, మోమోటమి,
మోమోటము, మోమోడు.

మోముట్టు — మోముపట్టు. మోముముట్టు. వి. (మోము + ముట్టు) అశ్వాదులముఖాలంకారము.

సీ. గండుఠానిగ్గు చొకాటంపు మోముట్టు తొగ
రికలపకాణి దుమికియాడ ...
ఉ. హరిశ్చ. 3. 131.

(మన్మథాశ్వవర్ణనము.)

వ. అగ్న్యేశం గన్నేరుల ల్లూముట్టు మల్లెవిరుల
జాలంబు మంకెన పూబెంకెవన్నెలు దాప
వంబుల పక్కెరలును. .
పానందో. 5. 136 (91 పు 21 పం)

మోముపట్టు — మోముట్టు (√మోము) అశ్వాదుల
ముఖాలంకారము.

చం. .. మోముబట్టనీ, ఓలరిచి రాజ్రమోలకు
హయం బొకసాహిణి దెచ్చెఁజెచ్చెరన్.
పె. శకుం. 1. 117.

మోముముట్టు—మోముట్టు. వి (మోము+ముట్టు.)

ఉ. చక్కసి మోముముట్టు మణిశాలిఖలీనము
మేలుజాళువా, పక్కెరపీలికుచ్చు లిరుప్రక్కల
నెక్కడి చేర్చుసింగిణుల్... రామా. 2 20.

ఉ. బంగరుజల్లులున్ బికిలిబంతితలాటము ముత్తి
యంబులున్, రంగుగ మోముముట్టు నవరంజి
ఖలీనము పట్టుపల్లమున్, సింగిణి విండ్లు తూణ
ములు చిల్కులకోలలు పట్టియంబులున్, సంగతి
పార్శ్వభాగములఁ జక్కఁగఁ బూనిచి పాది
నిల్పినన్. ప్రబంధ. 182.

మోమోట = మోమోటమి. మోమోటము. వి.
(√మోమోడు.)

1. దాక్షిణ్యము, కనికరము.

గీ. అకట మోమోట లేక తా రంత చేసి, బ్రతికి
పోయిరె పులి పేదవడిఁ బసుల, వాండ్రె యె
క్కడి రనుకత వచ్చె వాకు ...
ఉ. హరి. 4. 102.

మ. ఇతఁ డాపాపనియట్ల వెంట్రుకలు మో
మింపారుకన్నుల్ జగ, న్నుతుఁ డజ్ఞాతుని
పోలికైనయురముల్ మూర్ధంబు మోమోటకుం,
బ్రతి యేమే నొకదైవ సంఘటనమైఁ బ్రాణ
వ్యపాయంబు లేక తగం బుత్రుఁడు వచ్చె
నొక్కొ నను మాంగళ్యంబు నొందింపఁగన్...
హా. ఉ. [illegible]

మ. జగతీమౌళివతంసభూషణము విశ్వఖ్యాతముం
గాశికా, నగరంబు న్విడఁబాసి నీకును జగ
న్నాత్మైకచారిత్ర యీ, చిగురుంబోఁడికి
వాకునుం గటకటా చేడ్పాటు వాటిల్ల నీ.
ముగురం గూర్చిన ముండదైవమునకున్
మోమోంట లేదో సుమీ... భీమ 3. 6.

2. ప్రీతి.

సీ మోమోట వలరు తమ్ముల తావు లగలింపఁ
గనుసన్నమను ఝుషకముల నలఁప...
వేం. పం. చ. 4. 122.

3 మనస్సంకోచము.

శా. నీమోమోటలు మాని నీరజముఖి నిక్కం
బెఱింగింపవే... పారి. 1. 33.

శా. మోమోటేమియు లేక దూఱెదరు మీ
మోసంబు చింతింపరు ...
భాగ. 10 పూ. 326.

మోమోటపడు. అ. క్రి. (మోమోటము + పడు.)
మనస్సంకోచమునొందు.

సీ. మోమోటపడక తమ్ములచాయ నిరసించి వలు
తెఱంగులఁ గుందముల హసించి ...
పె. శకుం. 1. 43.

ద్వి. ముక్కు మోమెఱుఁగక మోమోటపడక,
మ్రొక్కుతీఁ దనుచందమున విడనాడ...
అ. మ. క. 2. 92 పు. 14 పం.

మోమోటమి = మోమోట. మోమోటము. వి.
(√మోమోడు) మనస్సంకోచము

కం. మోమోటమిచే మీతో, నేమియు ననసోపఁ
డితఁ డిప్పుడు మీ తా, రాముని కానల కను
పుఁడు, సేమంబునఁ బుడమి ఱేనిఁ జేయుఁడు
భరతున్... అచ్చ. రా. అయో. 49.

మోమోటము — మోమోట, మోమోటమి వి.
(√మోమోడు) మనస్సంకోచము.

కం. రామునిదెస కట్టేఁగిన, ప్రేమావేశమున
మనసు బెగడ వివేకం, బేమియుఁ దోఁపక తగ
వును, మోమోటము దక్క యలుక ముద్దియ
పలికెన్.... భా. రా. అర. 2. 72

శా. ఆ ముక్కంటి దరస్మితంబున సుపర్వాధీశు
లన్ జూచి మీ,తో మోమోటము లేక తెల్పెద....
ఉ. రా. 1. 313.

కం. లేమా నీవెంత మామక,లేమా మోమోటముగ
సహింపఁగ నిపుడే, లే మాఱుమాట యొసఁ
గుము, వేమాఱును దలఁక నేల వేఁడుఱు
మీఱన్.
నీలా. 2 93.

మోమోడు అ. క్రి. (మోము + ఓడు)
1. దాక్షిణ్యపడు.

కం. ఆడిరి ప్రమోదవృత్తము, పాడిరి మంద్రక
మహాప్రబంధమ్ముల మో, మోడిరి తైర్థికులకుఁ
గొ,ల్లాడిరి కైవల్యలక్ష్మి నమరులు ముకులున్.
కాశీ. 2. 37.

దండకము ... ఈ తావకస్తోత్ర మెవ్వారికిన్
జాతమౌ వారికిన్ ఘోరకారాలగ చ్ఛృంఖలా
బంధముల్ వీడు మోమోడు భూపాలుఁ
డాలంబులో వైరిసంఘంబు లోడున్.
వరాహ. 11. 110.

2. సంకోచించు.

గీ. మొదల నప్రియ మయ్యును దుది గరంబు,
పథ్య మగుపల్కు ప్రియములందు బలిమినైనఁ,
బలుకవలయు మోమోడక యొలసి యట్టి,
వాఁడు దగుసహాయుండు భూ వల్లభునకు.
భార. పథా. 2. 192.

కం. అక్కట బలితపుటడవిన్, మొక్కలముగ
గోల నునిచి మోమోడక నీ,విక్కడకు రాఁగ
నెదలో, నక్కటికం బేల పొడమదయ్యెన్
జెపుమా. అచ్చ. రా. అర. 79.

శా. సాహంకారత శంకరుం డలిగి నేత్రాగ్నిన్
పయిన్ బంపినన్, స్వాహాకాముకుఁ డౌట ని
న్నతఁడు గావంబోలు మోమోడి...
మనుచ. 3. 47.

మోయించు. స. క్రి. (√ మోయు) మోవఁ జేయు,
వహింపఁజేయు.

గీ. మందరాద్రిని మోయించి మాధవుండు, పట్టి
తెప్పించె నిర్జరప్రతతిచేత... హర 6. 49

వ. ... కొందఱు కులుకులాఁడులు తమకులుకు
గుబ్బలం బోలకున్న నీళ్లు మోయించి రతఁ
జాలు జాలువాగిండ్లు పూని...
ఉ రా. 5. 248.

మోయీను. వి. (హిం. మోయిను. మి. గ్రా.)
బత్తెము.

సీ. మోయీను కుగ్రాణమును జెప్ప వడ్లగింజలకు
బరాతముల్ సరవి వ్రాయు. వేణు. 65.

మోయు. స. క్రి. 1. వహించు.

గీ. తోయజాతుండు బాహాచతుష్టయమున, మూట
మాత్రనె మోయఁడే మందరాద్రి.
హర. 6. 48.

మ. ...పాల మంబల్మోయుచుం బట్టి పె,న్మసురం
దీఁగెడు కాపు గుబ్బెతల... ఆము. 4. 133.

2. అంటు, తాఁకు.

గీ. మెదడు ముద్దలు గావించి మెసవి మెసవి,
కుతిగ మోయఁగ నెత్తురుల్ గ్రోలి క్రోలి.
దశా 2. 435.

గీ. ... తన్నృపతి బలశ్రీ గలంగ, నరిగి మునిఁగెఁ
దశాకాండచయంబులోన, మునిఁగి యాఁగెను
దనమేను మోయకుండ, దాని శిరమైన
వాస్తాంశ ధర్మపటిమ. రాఘవ. 4. 236.

ఇ: మోఁత మోపిక. మోయించు.

మోర. వి. (క. మోరె, త. మురై) 2. పశ్వాదుల
దీర్ఘముఖము, ముట్టె,
(పందిముట్టె.)

సీ. మును మించి నిడుమోర ముంచి దూటిక
మహాజలధిపూరము దలకెడపు గాఁగ...
హరి. పూ. 4, 16.

చం. బల మిఁక నేమి సెప్ప నిను పందువెదుళ్లవ
లీల మోరత్రో,పులఁ బడఁ జొప్ప వంచుకొను
పోలిక వంచి తదగ్రధాన్యముల్, సెలవుల ఫేన
ముట్టిపడ జిట్టలతోడనె చప్పరించు న,ప్పాలము

వరాహపోతములు ఘూవర తొండము లేని యేనుగుల్. మనుచ. 4. 98.

శా. ... మోర నాముట్టె నా వెలయును ముఖ విశేషము లగు .. అం. భా. 2. 142.

(పశుముఖమునకు.)

సీ. అరచేత మోరలు చఱచియుం దఱిమి..
నీలా. 3 74.

(నకుల శునకముఖములకు.)

వ. ముంగిస మోరలంబోని మోరలు సంసారె సారెకు నెత్తి మనుచ 4 27.

కం. మోరలు పై కెత్తుచు భౌ,భౌంములతోఁ
చెలంగె భషకము లపుడు... రసిక 1 107.

(ఉష్ట్రముఖమునకు)

ఉ. నురువు లురువు వెడదనోళ్ల తోడుత మోర
లెత్తికొనుచు వేఁదు ఱెత్తినట్టు, లుబ్బు రేఁగి
యున్న యుష్ట్రములును
భా రా యు 5. 8.

(భల్లూకముఖమునకు)

వ. మృగాంకమండలంబు సగము కబళించిన రాహుగ్రహాభూమికల చందంబున నదంద తిరుగు బొల్లిమోర భల్లూకంబులును.
పార 2. 67

(అశ్వముఖమునకు.)

వ. ... వివిధవిశిఖపరంపరలు పరఁగింప ముందటి కాళ్లు దునిసిన మ్రొగ్గతిలంబడియును మోరలు పఱియలైన నెఱి దప్పం గూలియు .. అనేక ఘోటకంబులు రూపఱిన.
భార. భీష్మ 3. 239.

(కొన్ని యెడల ముఖసామాన్యముగ నుపయోగింపఁ బడినది.)

సీ. దక్షవాటికఁ జూచి దక్షప్రజాపతిఁ బొగడె
నల్మోర్ల నంభోజభవుఁడు... భీమ 3. 135.

శ్లో. బ్రహ్మా తుష్టావ సంతుష్ట శ్చతుర్భి ర్వదనైరపి.
సం. భీ. మ.

సీ. కూడనిత్తునె మాఱుకొని మోర యెత్తిన గతి
మెద... బహు 2 61.

సీ. జోదుల తనువులు భేదించి మోరలు గళ్యాల
తోడఁ జెక్కలుగఁ జేసి..
భార. కర్ణ. 1. 140.

జ. మోరకొట్టు, మోరతెల్పుమెకము, మోరతోపు. మోరత్రోపుఁదనము, మోరపక్కియ, మోరమెకము

మోరకొట్టు. వి (మోర+కొట్టు) చపేటము, చంపకాయ

కం. కొసరు వగమాట లలుకలుఁ, గుసిగుంపులు
తిట్లు మోరకొట్టులు జారుం, డసమసుఖంబుగఁ
గైకొను, బసవెద్దగు మగఁడు మండిపడుఁ
గుసుమాంగీ... శుక. 1. 441.

మోరటు. సం వి. అ. స్త్రీ మూర్వ, వింటినారికై యుపయోగించెడి నారచెట్టు, చాఁగ (వృ వి.)

మోరటము సం. వి అ. పుం 1. తియ్యనిరసము గల చెట్టు 2. క్రొత్తగా నీనినయావుపాలు, ముఱ్ఱుపాలు, జున్నుపాలు. న. 1. ఇక్షుమూలము, చెఱకుమొదలు, 2. అంకోలము, ఊడుగు(వృ. వి).

మోరటి. వి ప్రియాళము. (శ. ర.) (వృ వి).

మోరటిలు(ల్లు). అ. క్రి మోము మీఁది కెత్తు.

ద్వి. ఏనొక్కరుండ వన్నిటఁ దో డొకరిఁ, గానక
బెగడి నల్గడలు చూచుచును, బడలుచు గగ్గోలు
వడి మోరటిలుచు ...
విష్ణు. పూ. 3 అ. (శ. ర.).

మోరడి. వి. హెచ్చరికపదము. ప్రబంధ. 605.

మోరడు—మోరడు. వి. మోడు, మొద్దు, స్థాణువు.

(బ మోరడులు, మోరళులు, మోరళ్లు.)

సీ. అమృతంపుసోన పై నడరినట్లీ పాట చెన్నున
మోరళ్ళఁ జివుకు లెత్తె ...
వృసిం. 2. 88.

మోరతెల్పుమెకము. వి. (మోర+తెల్పు+మెకము) భల్లూకము, ఎలుఁగు.

గీ. అంతఁ గొందఱు కోఁతిబంట్లా తెఱంగు, తాము కడ కేఁగి తెలుప నారాచమిన్న, మోరతెల్పు మెకపుఱేఁడు మొదలు గల్గు, బల్లిదుల నేర్చి పోరికిఁ బనుపుటయును ...

అచ్చ రా యు. 298.

(మోరతెల్పు మెకపుఱేఁడు = జాంబవంతుఁడు.)

మోరతో(త్రో)పు వి (√మోర) అనాలోచనము, అనాలోచనచేష్ట.

ద్వి మునియనుష్ఠాన మిమ్ములఁ జేయఁ బోవ, మునివేల్పులను బట్టి మోరత్రోపునను, వనధి లోపలఁ బాఱవైచె వనలుఁడు.

రం. రా. యు. 311 పు. 22 పం.

ఉ. ... చూపు నీ, వీరతఁ గాందిశీకపదవీరత వృత్తిని మోరత్రోపునం, బాఱెద నన్నఁ బోవి డఁడు స్వర్ణవిలోచనుఁ డంచు నుగ్రుఁడై ...

దశా. 3. 200.

ద్వి. కడుకోపమున విటకంటికి పలికె, వల దన్న నేఁటికి వచ్చెద వింక, పొలసు వైవఁగ నదె పోపొమ్ము కొండఁ, దల నెత్తుకొన నీకుఁ జనె మెయిం తేలఁ, దొలఁగరా యీమోరతోపు లేమిటికి. ద్వి పదమ. 4. 509

మోరత్రోపుఁదనము వి (మోరత్రోపు + తనము- స్వార్థమున) అనాలోచనము, అనాలోచనచేష్ట

గీ. ... దైవతసైన్యము నాఘనంబు, గురియు శరవర్ష మొక్కింత సరకుగొనక, మోరత్రోపుఁ దనంబున మోఱకించి, తాఁకె పెనుబోతురా కాని శాకవిభుని. వరాహ. 11. 64.

ద్వి. తూలగించక మోరత్రోపుఁ దనంబు. చాలింపు మనవుడు సచివనందనుని ...

నవ. 1. 41 పు. 10 పం.

మోరప(క్కె)క్కియ. వి. (మోర + పక్కియ^3) మత్స్యవిశేషము, ఒకజాతిచేఁప.

గీ. మోరపక్కియ దొండును గూరముప్ప, పుల్లరుజు గెచ్చె గెండెయు బొమ్మడాయ..

హంస. 4. 187.

మోరపాక = ఓరపాక. వి పంచను దూలములు లేక గోడపైనుండి ప్రక్కకు దింపి రాడుల యాధారమునఁ గట్టినశాల (శ ర).

మోరము వి మోర, ముఖము

కం. నాటకశాలను మోరపుఁ, బాటకు మాతండ్రి యచలవరుఁ డుంచుట నె,చ్చోటికి నిజముగఁ జనినం, జీటియ్యఁడు సంబళంబు చెల్లెడిచోటన్

పార్వ. 2. 168

(మోరపుఁబాట = నోటిపాట, కంఠగానము)

మోరమెకము వి (మోర + మెకము) వానరము.

ఆ. అంతఁ బ్రోద్దుచూలియానతిఁ గడలకు, దఱు లమోర మెకపుదాఁటు లేఁగి.

అచ్చ. రా. యు. 81

మోరిజా వి. (హిం. మోర్జా. మి. బ్రా) తుపాకులు పిరంగులు పెట్టుకొనుచోట.

చం. బలముల నెచ్చరింపుచుఁ దుపాకులమూఁకలు దంథమాలు నిట్టలముగ మోరిజా ల్బురుజు డాయఁ గిలార్చుచు రంగా. 3. 77.

మోరు[1] వి (త మోర్, క. మోసరు మ. మోర్.) చల్ల, దండాహతము

గీ పాలు ఫలములు నెడనీళ్లుపానకములు, మారుఁ బిం డ్లూరుఁగాయలు తైరు కొంత్ర, పాంఖులవణంబు జంభలఫలరసములు, నించఁ దగునీరు మో రారగించి లేచి. ఘటికా 2.16.

ఉ వడ్డన జూపి రంత చెలువల్ తెలియోగిర ముల్పు బప్పు మెం, డొడ్డినకూరగాయ ఘృత ముక్కెర చక్కెర తేనె లడ్డువా, లిడ్డెన నాన బాలు చలియించనితైరులు మోరమేరుపై, గిడ్డిఁ దలంచిరోయనఁగ గేస్తుల కబ్బె సమస్త భాగ్యముల్. పాంచా. 4. 42.

సీ. గారెలు బూరెలు చారులు మోరులుఁ గమ్మని మాంసపుల్ ఘుమఘుమ ...

ఉ. రా. 6. 122.

మోరు². వి. (పర్వత) శిఖరము.

వ. ఇవ్విధంబున నమ్మేరునగంబునం దొక్కమోరు నీ అగుటయు... ఉ. హరి. 6. 78.

సీ. దరులతడివండు పాదవుమూపురములంటు, ఝల్లుగంటల నాఁబోతు లుల్లసిల్లె, గిరుల మోరులుసవి సముద్గీర్ణసలిల జలధరచ్ఛేదములు వ్రాలఁ జెలఁగుకఁణి... ఆము. 4. 156

వ. తనసముద్దామతేజోభరంబునన్ జడిసిన మేరుగిరి మోరులుంబోలె... మనుచ. 5. 71.

గీ. పొలుచు శిఖరపుఁగొనపేరు మోరు నాఁగ... ఆం భా 2. 18.

మోరుండ. వి. (మోరు¹ + ఉండ) భక్ష్య విశేషము.

సీ. ఒడ్డువంబులు చక్కిలాలు మోరుండలు ఖండంబు చెలిమిడి మండపప్పు ... హర. 6. 55.

వ. .. తిమ్మనంబులు పాలకాయలు చక్కిలంబులు మోరుండలు మనోహరంబులు .. ప్రబంధ 1. 112. హంస. 1. 105.

మోఱకత్తె(త్తియ.) వి. (మోఱకము + కత్తె) మూర్ఖురాలు. కృషా ౪. (శ ౬)

మోఱకము వి. (√మాఱకు సం మూర్ఖతా) మూర్ఖత్వము.

సీ. అఖిలలోకేశ్వరుం డగురమాధవుతోడ విడువని వైరంబు దొడరునట్టి, మేఱక యేటికో మొలచె దైత్యునిబుద్ధి... నృసిం. 1. 20.

సీ ఇక్కొమ్మ నడపించునెడ వీరిఁ బఱపుదు వనుట మోఱక మగు నని తలంచి... దశకు. 5 91.

సీ. చంపంగ వచ్చినజమునిదూతలకు లంచము పెట్టి వచ్చెనో చావనొల్లఁ, బొమ్మని మోఱకంబునఁ ద్రోచి వచ్చెనో... భోజరా. 4. 58., పద్మ. 10.67

విశ. మూర్ఖత

ఆ. చర్మభావ మొంది సంస్పర్శసుఖముల, కాసచేసి నీవు ననుదినంబు, గజమువేడ్కఁ దగిలి గజము లోఁబడుభంగిఁ, గట్టుపడకు మోఱకంపు మనస... వా రా. 4. 146.

మోఱకించు. అ. క్రి. (√మోఱకము) మౌర్ఖ్యమవలంబించు.

గీ ... దైవతసైన్య ఘనాఘనంబు, గురియుశర వర్ష మొక్కింత సరకుగొనక, మోరత్రోపుఁ దనంబున మోఱకించి, తాఁకె నెనుపోతు రాకాసి నాకవిభుని... వరాహ. 11. 64

మోఱకుఁ(డు) = మోఱకు. (సం. మూర్ఖః)

విశ. మూర్ఖుఁడు.

ఉ. పాఱగ నమ్మహీపతియుఁ బాయక తోడన పాఱెఁ బాఱ నక్కాఱడవిం గిరాతవతి కాపురముండెడుపల్లె చొచ్చి పెన్మోఱకు భంగి మాంసములు ముక్కునఱంటిగ మ్రింగుచుండ దైవాఱెడుభక్తి నత్రిమునిపట్టియ కామదిలోఁ దలంచచున్... భోజరా 1 115.

కం అగు దేశకాలబలయుత, ముగఁ జేసినపౌర వర్గములు మోఱకులై, తెగబాఱి తమ్ముఁ జెదిరిని, పగవక తొడరుటలఁ గీడు వర్తిల్లుఁదుదిన్. భాః విరా 4 203.

శా. మో మడ్డఁబు గదల్చ మోఱకుఁడునుంబోలెన్ శివారాధకుం,డు... హర. 2. 57.

వ. అప్పుడ మ్మోఱకుండు పురోహితులం బిలిపించి. నృసిం. 4. 90.

జ: మోఱకత్తె, మోఱకము, మోఱకించు.

మోలము = మొలాము. వి. బంగారులోనగు వాని పూఁత (శ. ర.).

మోలుగు = మొలుగు. వి. నల్లచాయచెక్క.

వ. ... మోలుగుమడ్డిం దోఁచి మూర కొక్కండును జాన కొక్కండును గాఁ గట్టినదొల్లి టుల్లారు లుల్లసిల్ల... ఆము. 4. 85

మోళంగి. వి. ములక (వృ. వి.) (శ. ర.)

మోళము = మొలాము. వి. బంగారులోనగు వాని పూఁత.

గీ. జమునినాలుకతో నెకసక్కెమాడఁ, దమక
పడు క్రొత్తపైఁడి మోళముకటారి...
నైష. 6. 64.

మోవి¹. వి. పెదవి, ఓష్ఠము.

కం. ... తమ్మికెంపుగుంపును, ముగుదనిగారెం
పుఁదొగరుమోవికి దొరయే . నీలా. 2. 22

లయవిభాతి ... చిగురుజిగి నెగచుమోవిన్, నగవు
నిగుడన్... మనుచ. 4. 117.

గీ పరగుఁ బల్కప్పు మోవి వాతెఱ పెదవియు
నాఁగ నోష్ఠంబు... అం భా. 2. 142

సీ. మెలఁతమేని మెఱుంగు మెఱయుకారు
మెఱుంగు చిగురుకెంపులక్రోవి చిన్నిమోవి. .
విక్ర. 1. 119.

మోవి². వి, ఒకజాతి యడవిచెట్టు

(ఇది పనస వంటి యాకులు గలిగి యుసిరిక లంత పండ్లు గలిగియుండు. ఇది శ్వేతనీల భేదంబులచే ద్వివిధంబు. నల్లమోవి పండ్లకంటెఁ దెల్లనివి మిక్కిలి మధురంబు లయి యుండు. ఈ వృక్షంబులు వేంకటాద్రి లోనగు ప్రదేశంబులఁ గలవు చి. ని.)

తోటకము. మోవులు రోవులు మోఁదుగు లొద్దుల్
రావులు నిప్పులు తాణ దలిర్పన్...
యయా. 2. 48

సీ, వెలగపండులు పుల్ల వెలగపండులు మోవి
పండ్లు నంకెనపండ్లు బలునుపండ్లు ...
శాళ. 3. 69

సీ. ఎలమి పల్వరుసల నీమోవి ఫల మందనొరిది
నీకును జవి నూపఁగలమ... విప్ర. 3. 19.

మోవి³ వి. చిన్న మట్టిపాత్రము.

సీ. కాంతు దంతక్షితిఁ గాంచని మోవియు
మోవియే చల్లమ్ము మోవి గా .
ఆహా 3. 28

మోవి⁴ వి. అగ్రభాగము.

ద్వి. నులిగాయ లెడను గానుగుగింజమోవి, మలిచిన పేరు చన్నులమీఁద బెళఁక...
ఆ. మ. క. 1 26 పా. 20పం

మోవు వి. ముడుత పీడని లేఁత ఆకు మొలక; అట్టి తాడిచెట్టు మొలక.

రగడ. మెలచు మొవ్వుల నంటిమోవులను మోవులను. భాను 2 68.

గీ విలసితోరుల నవఁటిమోవు లెనయించి, లలిత
పదములఁ జిగురాకు లలవరించి, యందమగు
మేనఁ బిన్నీటిగంద మలఁది, సలిపి రింతికి
శైత్యోపచారవిధులు. ఇందు. 3. 19

గీ. ... మోవు, నాఁగఁ శాఖాగ్రతరుణపర్ణంబు
చెలఁగు... అం. భా. 2. 77.

మోషకుఁడు. సం వి. అ. పుం. దొంగ, చోరుఁడు.

మోషణము. సం. వి. అ. న. 1. దొంగిలించుట, అపహరించుట, 2. నఱకుట, వశింపఁజేయుట.

మోషము. సం. వి. అ. పుం. చౌర్యము, దొంగతనము.

మోస = మోసము. (క. మోస) 1. దొంగతనము.

గీ మోసఁ దర్కించి యవైశ్యముఖ్యుఁ దెచ్చె...
కాశీ. 5. 68.

2. ప్రమాదము.

గీ కాన నెంత రహస్యంపుఁగార్య మైన, నొరు
లెఱుంగరు వన్నని యునికి మోస...
భార. అను. 2. 214.

చం. ముదితల నమ్మి యేమఱుట మోససుమీ యని
బుద్ధి చెప్పుచున్.. కాశీ. 9. 9.

ఆ. ఉర్వి నేలునాతఁ డుద్ధరింపఁడు నెయ్య
మెసఁగ భ్రాతృజనము నింత దెలియ, నేర
కునికి యధిప నీమోస భ్రాతృపుత్రులకు నేల
మీఁదఁ గలుగుఁ బొందు. మార్క. 8. 14.

3. అసత్యము.

సీ. ఇది భోగమోక్షసంపదలకు మూలంబు
మోస లే దది ఘనంబులకు ఘనము...
ప్రబోధ. 1. 21.

4. అడ్డు.

గీ. రాజు పరిసరవర్తులు రాష్ట్రజనము, మున్న
నశియించి చనుటకు మోస లేదు, గాన సర్వజ్ఞుఁ
డనఁగ లోకంబుచేత, వినుతిఁ బొందినరాజు
వివేక మమరు. నా పంచ 1 138.

5 వంచన

గీ. మోస గాకుండ నపరాధములకుఁ దగిన, శాస్తి
యన్నింటి కిబ్భంగి సంభవించె ..
నైష 7. 192.

జ మోసకారి, మోసపుచ్చు, మోసపోవు

మోసకారి విశ. (మోస + కారి) వంచకుఁడు, మోసము చేయువాఁడు

గీ. . అప్పుడచ్చెలువ మోస, కారి పెనిమిటి యో
వన్నెకారి మగఁడ, యేల చూపితి విప్పుడ
యీధనంబు, ధనపిశాచము లివి యథార్థమ్ము
సుమ్ము శుక. 3. 223.

మోసనాలు. వి. బ. ధాన్యవిశేషము

వ. కూటికుప్పలు శాలుసంపెఁగలు కందర్ప
భోగులు గజపతిలాగీలు బొందడీలు పునుఁగుఁ
దావులు తేనెతొలలు మోసనాలు గుఱ్ఱపుఁ
దోఁకలు తేటచలములు. ప్రబంధ. 112.

మోసపుచ్చు స. క్రి. (√మోసపోవు) వంచించు, మోసముచేయు.

చం....వికటవర్మ్మని నెంతయు మోసపుచ్చి..
దశకు. 7. 129.

కం. అని తపసి తత్పుళిందుఁడు, ధనమడుగక
మోక్ష మడుగఁ దలఁచిన నీలాఁ,గున మోస
పుచ్చి యేఁగిన, వెనుక నియమపరత నాటవిక
వల్లభుఁడున్. వరాహ. 7. 94.

గీ. హరిణ మై రామపర్ణశాలాంచితవన, భూముల
బెడంగు దృక్పర్వముగ మెలఁగుచుఁ, బ్రబలు
మార్తాండసంతతిప్రభువు మోస,పుచ్చుటకు వంచి
తా మోద మచ్చుపడఁగ. రాఘవ. 3. 85.

మోసపోవు. అ. క్రి. (మోసము + పోవు) 1. భంగపడు, వంచితుఁడగు.

గీ. పరవినీతప్రబంధముల్ భంగపఱుప, మొగిసి
ప్రాసంబుచేతనే మోసపోవు. రా వి 1 13.

చం ... ఈ, యఱవకు వాళి యింతయుఁ రె యా
వని కానక మోసపోయితిన్. వైజ 4. 95.

ఆ. మనము మోసపోయి యనిమిషపతిసూతి,
తోడఁ బొడిచితిమి యదోషవృత్తి, నతఁడు
సమయకాల మంతయుఁ గడచిన, వచ్చెనో
యెఱుంగ వలయు నిజము
భార. విరా. 5 372.

కం. తనచేసిన పురుషార్థము, తనసొమ్ముగ నెఱిఁగి
నరుఁడు దానపరుం డై, యనుభవి యై మన
వలదా, దినములచే మోసపో కతిస్థిరభక్తిన్...
విక్ర. 4. 185.

గీ. ఏమఱుటఁ జేసి యిటువంటి యొడరు పుట్టె,
మోసపోయితి మెఱిఁగిన మోస గలదె...
నా పంచ. 3 94.

మోసము-మోస వి 1. వంచన, దగా.

కం. ... మోసంబు గాక ధర్మజుఁ డట్ల,బ్బినఁ
బోనిచ్చుటరాధా,తనయునకున్ బుద్ధియగునె
తప్పెం దప్పెన్. భార కర్ణ. 3, 3.

గీ. కంటిరే వీరవరులార కార్య మంత, మోస
మయ్యెను సురల నమ్ముటను నేఁడు...
దశా. 2 381.

2. ప్రమాదము, పొరపాటు.

ఉ. ముక్కు మొగంబు చూడ కొక మోసపు
మాటకు విశ్వనాయకుం, డెక్కడికైనఁ బొమ్మ
నుచు నెట్టనిచూపులఁ జూచె వల్కతోన్ ...
భీమ 3. 8.

కం. విని తద్గ్రంథార్థము నెమ్మనమున నూహించి
తెలసి బ్రమ్మాన్పడి కడకుం, దనమోసమునకు భయ
పడి, జనపతి యటు చనఁగ నిలిచి సంతాపము
నన్... ఆము. 2. 77.

సీ...మోస మనఁ బరా కనఁ జనుఁ బ్రమాదము...
అం. భా. 1. 138.

3. అసత్యము.

కం. అనుసూయ వా రందఱు హాం, సునితో
నిట్లనిరి రాజమాయ మునకు మీ, జనకుఁడు
దొడఁగినఁ జాలును, మునుముట్టన వత్తు మిఁదు
మోసము గలదే... ఉ హరి, 4. 40.

ఉ. నీసరి యైన దేవతటినిం గలఁగించెద నీ వడం
పుమా, నా సరి శేషపన్నగఫణానివహంబు
నటంచు నప్పురిం, బాసలు చేసికొన్న వన
భాసిలు సాలశిఖాశిఖేయమున్, మోసమె యైన
విష్ణుపదమున్ బలిపీరముముట్టనేఁటికిన్. విజ. 1. 5

4. తప్పు, అపరాధము

ఆ. కాలఁ జేతఁ జేద గావు నీయట్టివాఁ, డకట
యుండఁదగిన యాలయంబు, మున్ను జేసి
కొనని మోసాన నీపాట్లు, పడగవలసె నిట్లు
వడికిరేయి కేయూర 3. 277.

5. భంగము, అపాయము,

శా. ... తా నందఱన్, మోహాయత్తులఁ జేసి
నాఁడు మనకున్ మోసంబు వాటిల్లె నీ,దక్ష
త్వంబునఁ జక్కఁజేయ వలయున్ దైతేయ
వంశాగ్రణీ. భాగ 7. 251.

కం. ... కాలం,బు న్నరులకు వయసుఁ బుచ్చి
మోసము దెచ్చున్. ఆము. 2. 79.

ఉ. .. ఇవ్విభుఁ డివ్విధి నీల్గునట్లుగా, మున్నొక
మౌని దిట్టుటయు మోసము నేఁడిటు గల్గె...
కవిక. 1. 52.

6 అవమానము.

కం నీమాట నమ్మి పోయిన, నామోసముఁ జెప్ప
నేల... కాళ. 3. 163.

7. అజ్ఞానము

కం. తనయంద తోఁచువిషయము, లనుభవగో
చరము లగుట యది మాయాసం, జనిత
స్వప్నం బై యాత్మునికిం దనుఁ గానలేని
మోసము దెచ్చున్... భార. శాం. 4. 123.

మోస(సా)ల = మొగసాల. వి. (సం. ముఖశాలా)

1. నగరి తలవాకిటిపంచ.

ద్వి. జనకజఁ జూసె నాజననాథుఁ డంచుఁ
జనుదెంచి యగిగి మోసల దేరు డిగ్గి...
ర. రా. ఉ. 125 పొ 23 పం.

కం రాసుతుఁ డని తొడిఁబడఁ దెగి, గాసిని బెట్ట
కడియాసఁ గాచుక మన మీ, మోసాల నున్న
నెక్కడ, మోసా లౌనోయటంచు ముంచినభీతిన్.
సారంగ. 3. 34.

సీ మోసల ద్దడవి లోముంగిళ్లు గముఁగొని
గొందులు పరికించి కొల్ల గాంచి...
అచ్చ. రా. సుం. 8.

2. ముంగిలి, ఇంటిముంగిలిపాల.

సీ. డుంఠివిఘ్నేశుఁ డుండుప్రదేశ మీక్షించి
లోలార్కు నగరిమోసాల వెదకి.. కాశీ. 2. 41.

ఉ. ఆతరలాక్షి యొక్కతెయ యానడురాతిరి
పెక్కుమోసలల్, వేతటియంగఁ దూఱెయట
వీథికి వెల్వడి సందిక్రంతగా, నాతనియిల్లు
సొచ్చి... వా. రా. 2. 177.

సీ. హాజారము హజార మనునవి రెండును
మోసాల మొగసాల మోస లనెడి,నివి మూఁడు
నంతైదు నెసఁగునుముఖశాలకు... అం. భా. 2.14

3. తలవాఁకిలి, వోరు.

సీ. పెనుఱాఁగ యై ప్రోఁగుచునును మోసలకు
నేఁగు వలు మొగంబుల వేల్పు చెలువ దొరయు
... సీలా. 1. 52.

(1. 3. అర్థముల కుదాహరణము.)

మోసు. వి. మొలక, అంకురము.

చం. మలయసమీరణాభిహతి మ్రాకుల నాకులు
డుల్లి డుల్లి క్రొ,మ్మొలకలు సాఁగి సాఁగి విరి
మోసులు గెందలిరొత్తి యొత్తి.. కు.సం. 4. 443.

సీ. మొలక మొలవ మొక్క మోవ మో పీరిక
మొటిక నా నంకురం బొప్పుచుండు ...
అం. భా. 2. 35.

శా. ఆసుద్దుల్ విని చేఁ గృపాణిఁ గొని బాహా
యుగ్మ మీక్షించి బల్,మీసంబుల్ వడిఁ గొల్పి
బల్మినగవుల్ మీఱన్ దృగారుణ్యముల్

మోసుల్ బూనఁగ మానసాంమహిపాలుం
దాప్పుఽం గాంచి దొ.పో సూరుం దరుదెఁచె
నంచుఁ బలికెన్ వలుంకార మేపారఁగన్...
రా వి 4 125

2 మోవు, మొవ్వు

చం. మొలక లొకింత గానఁబడి మోసులు మెల్లనె
వెళ్ళ పోగలై. సారంగ. 3. 257.

ద్వి తునిసిన మొండిచేతులు రెండు నపుడు,
మొఁచి యంకురములై మోసులు సాఁగి...
పండితా. పురా 103.

కం ... ముదిత కనుబొమల్, ముడివెట్టె నాలి
సిగ్గున, ముడివెట్టెన్ నారి చెఱకుమోసున
మరుఁడున్.. మనుచ. 5. 94

3 అందము

సీ. నాభినామంబు నెన్నడుమఁ గస్తురిరేఖ
మోసుగాఁ జాపట మోయఁ దీర్చి...
వైజ. 4. 30.

జ: మోసులెత్తు.

మోసు(సె)లెత్తు. అ. క్రి. (మోసులు + ఎత్తు)

1. మొలకలెత్తు, అంకురించు.

మ. బలిచూడామణు లందు విష్ణుపదజుల్ పాటిం
చుధావ్యంపుది, ప్పలు చంద్రామృతసాంద్ర
సేకమునఁ బైపై మోసులెత్తంగ....
వసు. 1. 100.

మ. మొదలం బీజము గల్గి యుండఁగఁ గదా
మోసెత్తిమూలంబుతో, విదితస్కంధము మించి.
వి. పు. 3. 152.

చం పొలుపుగ మోసులెత్తుచను పూపలు జొమ్మున
నిక్క ... శుక. 2. 154.

2. పుట్టు, కలుగు.

గీ. మోహ మెంతయు నెమ్మది మోసులెత్త, నహహ
వల పంత బలవంత మయ్యె ననుచు...
చంద్రా. 4. 146.

గీ. ఆమహాదేవి కుడుగక యనుదినంబు, మ్రొక్కో
దము మ్రొక్కోదము భక్తి మోసలెత్త ....
మార్క 6. 132.

3 కొంచెము కొంచెముగా పైకివచ్చు.

ఉ. అంకుశభిన్నమై కుపితమైననుఁ దాఁకి
యురంబు దూర్చి వజ్రాంకునిదంతిదంతము
లుదగ్రగతిం బెకలింపరాక య్యాతంకము
నొందఁగా విఱిగి తచ్ఛకలంబులు మోసు
లెత్తఁగ, ద్ర్యంకురలీలఁ దాల్తు నిఁక నవ్వల
నా కెదు రెవ్వ రెయ్యెడన్ ...
రామా. 7. 171.

మోహణము. సం. వి. అ. న కత్తి లోనగువాని పిడి.

ద్వి. అలుఁగు మోహణమున హస్తంబు దొడిగి ...
బస పు. 5 444 పం.

మోహన. సం వి. ఆ. స్త్రీ. (సంగీ) ఒకానొక రాగము. (శ. ర.)

మోహనపునరులు. వి. బ. ధాన్యవిశేషము.

సీ. సాలంక లలుఁగురాజనములు సంభావు లవ
సరదార్లు మోహనపునరులు ...
హంస 4. 128.

మోహనము సం విశే. (అ. ఈ. అ.) మోహమును గలిగించునది.

(సాధనము.)

వి. అ పుం. 1. మన్మథబాణములలో నొకదాని పేరు 2. ఉమ్మెత్తచెట్టు, 3. త్రిపురమల్లిక, బొడ్డుమల్లియ, (వృ.వి.) 4. స్పృక్క (వృ.వి.) న. 1. సొమ్మ, మూర్ఛ. 2. శత్రువు కలవరపడుటకై (మోహపడుటకై) చేసెడి యైంద్రజాలకమంత్రము, ఆభిచారికమంత్రము.

మోహము. సం. వి. అ. పుం. 1. స్మృతి తప్పుట, మూర్ఛ. 2. కలవరపడుట, తబ్బిబ్బగుట. 3. అవిద్య. 4. నివ్వెఱపాటు, ఆశ్చర్యము, 5. అజ్ఞానము, 6. దుఃఖము, 7. ధర్మవిమూఢత్వము, 8. శత్రువును భ్రాంతిపెట్టుటకు లేక కలవరపఱచుటకుఁ జేసినయైంద్రజాలిక (మంత్రశాస్త్ర సంబంధమైన) క్రియ.

9. వలపు, కామానుబంధము.

గీ. మోహినిపై మోహమునఁ బెక్కుదివసముల్
దన్నుఁ దా నెఱుఁగక యున్నవాని...
విప్ర. 4. 44.

ఉ. మొల్లసుగంధి నామనసు మోహము నాఱడి
వెట్టి నీవు న, న్నొల్లక పీడనాడెద వయో
తగవా... విప్ర. 2. 233.

మోహరము. వి. 1. వ్యూహము, మొగ్గరము.

కం. అరయుదము గాని యిమ్మో,హరమునకును
డాపరించి యరదముఁ బోని, మ్మురవడి నత
నిక యుఱికెద, నరుదుగ నెబ్బంగి నెవ్వ రడ్డం
బైనన్... భార. విరా. 4. 246.

చం. మునుమును వీఁకఁ దాఁకి యొక మోహర
మచ్యుతుచేత మ్రగ్గుటన్, మొనలు గలంగినన్
గని సముద్ధత వృత్తి నదల్చి వెన్నుద,న్ని నిలిచె
దానవేశ్వరుఁడు .. నిర్వ. 3. 13.

ఆ. మూలబలముతోడ మోహరంబుగఁ దీర్చి
సుమతి సుతుఁడు సైన్యసమితి నడపె ...
విక్ర. 4. 84.

2 సేన.

కం. మోహరములు రెండును స,న్నాహంబునఁ
దారసించినన్ ఫల్గున సే,నాహంకృతి యుడి
వోను,త్సాహంబున శౌరి పాంచజన్యం
బొత్తెన్... చిత్ర భా. 7. 66.

3. సమూహము.

మ. వరునిం గన్నమొఱంగి యిల్వెడలి పోవం
బోయి జారోప భో,గరతిం జొక్కఁగఁ
జొక్కుచోఁ దలవరుల్ గద్దించినన్ డాఁగ
డా,గి రయోదారత నిల్లు సేరి సతి భంగిం
గుట్టుతో బంధు మో,హరముం జెందఁగ నవ్వ
ధూమణి మదోన్మాదంబు తోరంబుగన్...
శుక. 2. 508.

(బంధుమోహారము దినవెచ్చము వంటిది)

వ. వీథివీథుల జగన్మోహంబుగా నటించు వాహనంబుల మోహరంబులు చూచుచు ..
కుచేల. 2. 10.

మోహరాత్రి. సం. వి. ఇ. స్త్రీ. కాళరాత్రి, ప్రళయము పట్టురాత్రి. కుచేల. 2 10.

మోహరించు. అ. క్రి, స. క్రి. ఎదుర్కొను, ప్రతిఘటించు.

గీ. మూఁడుకన్నుల వేల్పుతో మోహరించి, నేఁడు
దేహంబు లేక యున్నాఁడు దాను ..
నైష. 4. 23.

వ. నానాదేశరాజన్యులం గూర్చి యేడక్షోహిణులబలంబుతో మోహరించె నయ్యవసరంబున.
పద్మ. 10. 49.

శా. నాచిత్తంబున నిత్తెఱంగె పొడమెన్ నాగారి
మున్నెచ్చనన్, బ్రాచీదిఙ్ముఖుఁడైన నాకు
సరసం బ్రద్యుమ్నుఁడున్ నీవు హే,లాచాతు
ర్యము దాపలన్ వలపలన్ లావై పచారింప
ధా,త్రీచారంబున మోహరింతము పురారిం
జేరవై తిమ్మెయిన్... ఉ హరి. 6. 65.

సీ. దేహసౌరభ్యంబు మోహరింపఁగఁ జాలు
బహువిధపుష్పసంపదలతోడ ...
సుద. 5. 149.

అ. క్రి. వ్యూహముగా నేర్పడు.

కం. ఐనను క్రౌంచవ్యూహవి, ధానంబున మోహ
రించి దారుణచారు, స్థానక మై ..
భాం. భీష్మ 2. 25.

ఉ. .. వేలుపుల్, ముప్పదిమూఁడుకోటు లొక
మూఁకయి వెల్వడి మోహరించినన్ ...
వరాహ. 11. 60.

ఉ. వారల మోహరింపుఁ డని వాసవుఁ డేఁగె
నుపేంద్రుఁ గాన... నిర్వ. 6. 82.

సీ. మోహరించె ననఁగ మొన జేసె నని తోఁచు...
ఆం. భా. 3. 101.

స. క్రి. మోహించు, ప్రేమించు.

గీ. సమయభేదంబు లాత్మరాగములు గనుక, చూచి
యడుగవినిను మెచ్చఁ జూచినానె, దయకు

రమ్మని చేసాఁచి పిలుచుట ద్రివ్య. మోహిని తలంపులో నిను మోహరింప ... ప్రబంధ. 716.

మోహరీ వి మొహరీ (శ. ర.)

మోహించు. సం. అ. క్రి. 1. అజ్ఞానముపొందు. 2. మూర్ఛిల్లు 3 వలపుచెందు, మోహపడు.

శా. ముగ్ధాబ్రహ్మ మృగాక్షి తన్ దనయకున్ మోహించి క్రీడింప నాసన్నుం డౌవానిఁ జూచి పాఱుపగిదిన్ భాగ 1. 145.

స. క్రి. వలచు, ప్రేమించు

తే. హంసతూలికాతల్పంబునందు మేను, సేర్చి నప్పుడు నేత్రరాజీవయుగముఁ, జేరి చుంబించి మోహింపఁజేయ నతని, నగివ నిద్రయు నీవు నేమాడు రోగ్రా. నైష. 2. 88.

మోహింపించు. సం. స. క్రి. మోహింపఁజేయు.

మ. ఎలమిన్ దైత్యుల నాఁడురూపమున మోహింపించి పీయూషమున్, జలజాపన్నులకున్ సురోత్తములకున్ జక్కన్ విభాగించి నిర్మలరేఖన్ వెలసిల్లు శ్రీపతిఁ దన్మాయా వధూరూపముఁ దలంచున్.. భాగ 8. 409

మోహితుఁడు. సం. విశే. (అ. అ. అ.) మోహము నొందినవాఁడు (శ. ర.).

మోహిని. సం. వి. ఈ. స్త్రీ. 1 ఒకానొక యప్సర. 2. అమృతము పంచిపెట్టునపుడు రాక్షసుల మోసపుచ్చుటకై విష్ణువు తాల్చిన యొక సుందరి స్త్రీ రూపము. 3. ఒకజాతి మల్లెపూవు. 4. ఉపోదకి, మట్టుబచ్చలి (వృ.వి.)..

మోహీము. వి. హిం. మోహీము. మి. (బ్రౌ.) దండు విడిసెడిచోటు

సీ. అపుడు ధర్మపుత్రుఁ డనిచి పనుపి, పనిచి కొన కేఁగి పడవాళ్లు దండువెంట, గడి సిబిరా యుంచి పైనముల్ గం డటంచు, సైనికుల కెల్ల మోహీము సాటించెను...రం. గా. 8.20.

మోహోపమ సం. వి. అ. స్త్రీ. (ఉపమానోపమేయముల భేదము తెలియకుండఁగ చేసెడి) ఒక కావ్యాలంకారభేదము.

శ్లో. శశీత్యుత్ప్రేక్ష్య తన్వంగి త్వన్ముఖం త్వన్ముఖాశయా, ఇందుమప్యనుధావామీత్యేషా మోహోపమా మతా ...
కావ్యాదర్శము. 2 25

మౌ

మౌంజము. సం. విశే. (అ. ఈ. అ.) ముంజ యను గడ్డితోఁ జేయబడినది.

మౌంజి. సం. వి. ఇ. స్త్రీ. ముంజగడ్డితో ముప్పేటలుగా వేయఁబడి బ్రాహ్మణుఁ డుపనయనాది కాలములయందు ధరించునడికట్టు

శ్లో. మౌంజీ త్రివృత్సమా శ్లక్ష్ణా కార్యా విప్రస్య మేఖలా, క్షత్రియస్య చ మౌర్వీ జ్యా వైశ్యస్య శణతాంతవీ, ముంజాలాభే తు కర్తవ్యాః కుశాశ్మంతకవల్వజైః త్రివృతా గ్రంథినైకేన త్రిభిః పంచభిరేవ వా. సంస్కారతత్వమ్ (వా. చ.).

మౌంజీబంధనము సం. వి. అ. న. మౌంజి కట్టుట.

మౌండ్యము. సం. వి. అ. న. 1 మండనము, వపనము, గొఱుగుట

మౌకలి సం. వి. ఇ. పుం. కాకి.

మౌకులి సం. వి. ఇ. పుం. కాకి.

మౌపల్యుఁడు సం. వి. అ. పుం. బట్టలుకుట్టుట, రంగువేయుటచే జీవించు వైదేహకుఁడు, రామకుఁడు (వై. ని.).

మౌక్తికప్రసవ. సం. వి. ఆ. స్త్రీ. శుక్తి, ముత్తెపుఁ జిప్ప.

మౌక్తికఫల. సం. వి. అ. స్త్రీ. తెల్లయుప్పి (వృ.వి.) (శ. ర.).

మౌక్తికము సం. వి. అ. న. ముత్తెము.

మౌఖరి. సం. వి. ఈ. స్త్రీ. ముఖచాపలము, ముఖరత్వము (శ.ర.).

మౌఖర్యము. సం. వి. అ. న. వదరుబోతుతనము, వాగుట, వాచాలత్వము.

మౌఖ్యము. సం. వి అ. న. ముఖ్యత, ప్రాధాన్యము.

మౌగ్ధ్యము. సం వి అ. న. 1. తెలివిలేమి, అవివేకము, 2. అందము; ఇంపు.

మౌఢ్యము. సం. వి. అ. న. 1 మూఢత్వము, తెలివిలేమి. 2. ఆత్మవిషయక మయిన యజ్ఞానము, అవిద్య. 3. (జ్యోతి.) గ్రహములకు సూర్యసంబంధము.

మౌద్గీనము. సం. విశే. (అ. ఆ. అ.) ముద్గార్హము, పెసలు చల్లఁదగినది (పొలము.).

మౌనము సం. వి. అ న. 1. మాటలాడ కుండుట, నోరు మూసికొనుట. 2. అన్యులకు తాపము కలిగింపనిమాట.

శ్లో. నాన్యోపతాపి వచనం మౌనవ్రత మితీర్యతే.

మౌని. సం. విశే (న్. న్. న్.) 1. మౌనవ్రతము గలవాఁడు, మాటలాడకుండువాఁడు. వి. న్. పుం. ఋషి, ముని.

మౌరజికుఁడు సం. విశే. (అ ఈ. అ.) మద్దెల వాయించువాఁడు.

మౌరి—మవురి వి నాగసర మనువాద్య విశేషము

వ వీణె ముఖవీణ వాసెగ్రోలు డోలు మౌరి
భేరి. ఆము. 4. 35.

మౌర్ఖ్యము. సం. వి. అ. న. మూర్ఖత్వము, అవివేకము. తెలివిలేమి.

మౌర్యము. సం. వి. అ. పుం. చంద్రగుప్తుఁడు మొదలగువారి వంశనామము.

మౌర్వి. సం వి ఈ. స్త్రీ. 1 వింటినారి, అల్లెత్రాడు, 2 క్షత్రియులు ధరింపఁదగిన మూర్వయను తృణవిశేషముతోఁ జేసిన నడికట్టు త్రాడు. 3 అజశృంగి, ఋట్టువు (వృ. వి)

మౌళి. సం. విశే (ఇ) మొట్టమొదటిది, శ్రేష్ఠమయినది, మొదటిది. వి. ఇ. పుం. 1. శిరస్సు, తల. 2. తలకిరీటము. తలశిఖరము 3. అశోకవృక్షము. పుం స్త్రీ. 1. కిరీటము, తురాయి. 2. సిగచూడ. ఇ. ఈ. స్త్రీ. భూమి, నేల.

మౌలుఁడు. సం. విశే. (అ. ఆ, ఈ. అ.) వంశ పరంపరగా రాజసేవయందుఁ బెరిగినవాఁడు, వంశపరంపరగా నున్నవాఁడు.

మౌల్వి. వి. (హిం. మౌల్వి) తురుష్కపండితుఁడు.

సీ. వినుతింప శాస్త్రజ్ఞవిద్వాంసు లేఁటికి వీలుగా
మించు మౌల్వీలె కలరు... సిం. వార. 41.

మౌష్ట. సం. వి. ఆ స్త్రీ. గ్రుద్దులాట, మల్లయుద్ధము

మౌహూర్తికుఁడు. సం. విశే. (అ.ఈ.అ.) జోస్యుఁడు జ్యోతిష మెఱిఁగినవాఁడు.

మౌహూర్తుఁడు. సం. వి. అ. పుం ముహూర్తజ్ఞుఁడు. జ్యోతిషము తెలిసినవాఁడు, జోస్యుఁడు.

మ్నా

మ్నాతము. సం. విశే. (అ. ఆ అ) 1. ఆవృత్తి చేయఁబడినది, వల్లెవేయఁ బడినది. 2. చేదువఁబడినది, అధ్యయనము చేయఁబడినది.

మ్రం

మ్రంగ = మంగి (వృ. వి) (శ. ర.).

మ్రంగఁబడు. అ. క్రి. (మ్రంగన్ + పడు. స్వార్థమున) క్రుంగు, వ్రాలు.

ఉ అంగనయంగదీప్తియమృతాంశుమయూఖ
తరంగరేఖ ను, ప్పొంగుచు దీప్తమై యచటఁ
బొల్పెసలారెడు బ్రహ్మతేజమున్, మ్రంగఁ
బడంగఁ జేసె నభిరామగుణం బిఁకఁ జెప్పనేల
య, య్యంగజదివ్యతేజమున కడ్డమె యా వెడ
బ్రహ్మతేజమున్ ఎల్లన 3. ఆ (శ.ర.)

మ్రంగు. అ. క్రి. క్రుంగు.

వ. .. అంతర్నిమగ్నంబు లయినసపక్షక్షోణీధరం
బులు తెక్కలు ముణుఁచుకొని మ్రంగి యణఁగి
తరంగంబుల నొదగ దుగ్ధార్ణవంబు ఘూర్ణి
మానం బయ్యె. భీమ. 4. 60.

ఇ: మ్రంగఁబడు

మ్రంద వి ఒకవిధమగు నేత్రరోగము

ద్వి. బొందకన్నును బొంగబొంగ బొంగుకన్ను,
మ్రందకన్నును బెక్కుమాసలకన్ను
పండితా. మహిమ 273 పు

మ్రందించు. స. క్రి. (√మ్రందు) 1. చంపు, వధించు.

కం. ముందఱ శిఖండి సంక్రందన నందనుఁడు సేరి
గంగాతనయున్, మ్రందించె గదనమున
భా. కర్ణ. 1 59

కం క్రందఱి తనచే మునుఁ బు, [illegible] దెఱి
గలుగ రాత్రించరనిన్, మ్రందించె విప్రవరా
గ్ర్యుఁడు, సువర్ణముఖ [illegible] సౌప్తి
నటనపన్.. ద్వా. 5 [illegible]

వ. మార్తుఁ డిదె యిప్పుడు మ్రందించి వచ్చెద మని
నొడివిన వడువునన్ .. [illegible] రా. 1. 291

2. అడఁచు, చెఱుచు, పాడుచేయు.

కం మనకును నితనికి సైంధవుఁ, డనుగొడ్డున
నయ్యె జూద మధికౌద్ధత్య, బున [illegible]
చిరకాలము, మనమున రారాజువలుఁ బ్రమం
దింపఁ దగన్. భా. ద్రో. [illegible] 18

మ. భువనంబు లున్నతిటినుల్ [illegible]
మ్రందించు సత్త్వపవనుల్ [illegible]
గిరు లుద్యద్వృష్టి నోఁచున్ [illegible].
ఉ. రా. 2. 199

3. నొప్పించు, బాధపెట్టు.

కం నందనవనవాసినులఁ బు[illegible] సుమనోవనితల
నచ్చరలఁ బెట్టె రుద్రున్, మ్రందించె ద్రిపుర
వనముని, బృందంబుల [illegible] నీఁడు సిన్న
తనమునన్. ఉ. రా. 2. 198

మ్రందిపోవు. అ. క్రి. (మ్రందు + పోవు, సార్థమున) చెడు.

గీ. మంత్ర మాస్తవసంపద మ్రందిపోవు, వశము
కార్యంబులకు విఘ్న మావహిల్లు ....
నా. పంచ 3. 44.

మ్రందిలి. విశే. నొచ్చినది (శ. ర.).

మ్రందు అ. క్రి. 1. చచ్చు.

గీ. అప్పుడు నిశ్చేష్టితంబులై హయము లవనిఁ,
జాపకట్టుగఁ బడియె మత్స్యక్షితీశ, నంద
ను డును నొగలపై మ్రందినట్లు, మ్రొగ్గతిలఁ
జాఁగి బలితంపు మూరఁ బొందె ...
భార. విరా. 4 173

చం రథముల నేమిమ్రోఁతల ధరావలయం
బద్రువంగఁ దోలుచు, రథులతలఁ [illegible] తెట్టుల
రథ్యము లోజకు వచ్చి మెచ్చఁగా, రథులు
గడఁగ వానరులు మ్రందియు వానరు లేవు
చూచ.. భా. రా. యు. 689

కం ఒడ్డారించి విషంబున, కడ్డము చనుదెంచి కావ
నరికులు లేమిన్, గొడ్డేలు మ్రందిరా లన,
బిడ్డన నెడ లేక జనులు పృథ్వీనాథా.
భాగ. 8 217

2. నొచ్చు, బాధపడు.

చం [illegible] అజీన, శస్త్రనిచయదారితాంగులయి చచ్చి
వినిర్మలధర్మ[illegible]నరుల్, మనుజులు గాక రోగ
ముల మ్రందిగ్రహాంబులయుందు బహు[illegible]
నిలుగు కష్టులు న్నరులె మార్క. 6. [illegible]

.. కోపనజ్ఞ నుగ్రమహోగవంబునను, మ్రందింపఁ
గఁ జేయుచున్ బ్రమథమండలి సెల్వను ద్రుంచి
యుద్ధతిన్. మార్క. 6 10

3. చదియు, వలఁగు.

చ. సిగచుచుఁ బూడ నయ్యురగవల్లభు రజ్జునఁ
గట్టి తెచ్చి యమ్మగువకుఁ జూపి దీనిఁ దల
మ్రందఁగ మోఁదెద .... భార. ఆను. 1 6.

4. సోలు, వివశత్వమునొందు.

ఉ. కోపనకాపనవ్యాళిక గోల్మనఁగం గనుగంది
మ్రాంది తత్తాపము వాఁపలేక తిమిధాముఖల
భ్రమిఁ గూలి తూలుచుఁ, భావహారాజ్యలక్ష్మి
వేవాఁగఁ దేల్చెనె...
పాండు. 2. 57.

దండకము. . . ఎట్లు వేగెన్ మనోజాగ్నిచేఁ గుంది

లోఁ గుందఁగా మ్రంద నీమందటల్ చాలు
ముం జేఁటికిన్ గంటివే ..
భోగినీదండకము. 14 పా. 10 పం.

4. కాలు, దగ్ధమగు

ఆ. ఆలతాంగి నన్ను ననురక్తిమైఁ గూర్చు, మన్మ
థాగ్ని నేను మ్రందకుండ...మార్క. 2 162.

చం హారునెఱగంట మ్రందినలతాంతశరున్ భవ
దీయమైన బి,త్తరి కడకంటిచూపులు సదా
సృజియించు. . వరాహ. 11. 37.

జః మ్రందించు, మ్రందిపోవు.

మ్రక్కఁబడు. అ. క్రి (మ్రక్కన్ + పడు. స్వార్థమున.)

1. తేజోహీనమగు.

చం. అతనికి వత్సలుం డగుట నంబుజగర్భుఁడు
వెన్నపైవయిన్, వితతము గాఁగ జిహ్వలకు
వ్రేఁగగునట్లుగఁ జాలవైచినన్, బతగవరేణ్య
మ్రక్కఁబడుఁ బావకుఁ డయ్యెడ ...
భార. అను. 1. 253

2 నవయు, బాధపడు.

చం ఉరగులు మ్రుక్కి మ్రక్కఁబడిరి...
కు సం. 12. 836,

మ్రుక్కించు = మక్కించు. స క్రి. (√మ్రుక్కు)
1. చంపు

గీ. నరపతుల నెల్ల వరుసతో నిరువదొక్క, మాఱు
మ్రుక్కించి నెత్తురుమడువు లయిదు, నిలిపి
కోపంబు మాని... హరి. పూ. 4. 55

దండకము ... పూతనాఘాతనారికుచం బగ్ర
హస్తంబునం బట్టి తత్ప్రాణనిర్వాణ శంఖంబు
పూరించుచందంబునం గ్రుక్కల న్వొక్కి
మ్రుక్కించియున్ ... పారి. 7. 28.

మ్రుక్కిడు. స క్రి (√మ్రుక్కు) నవయించు, బాధ
పెట్టు.

సీ. హరుఁడు లోకములు సంహారంబు సేయంగఁ
దలఁచుటకంటెముందఱగడంగి, బ్రహ్మాండములు
మ్రోల వ్రాలి మ్రక్కిడుభంగి మొగిఁ జెలం
దుల మ్రుక్కువారు. కు సం 11. 664.

మ్రక్కు. అ. క్రి 1. తేజోహీనమగు.

ఉ. చొక్కపుటుక్కు క్రిక్కిఱిసి మ్రుక్కక పెక్కువ
నక్కజంపుట. నొక్కొక చక్కనై బ్రతుకునిక్క
నెఱింగితిరేని శాత్రవుల్, మొక్కలమేఁది
మ్రక్కియఱి మ్రొక్కుఁడు కావ్యా 6. 16.
కావ్యా 1 100.

2. క్షీణించు, తగ్గు.

సీ మలినమై పెనురేయి మ్రక్కినతేజంబు దొంటి
చందంబునఁ దొంగలింప ...
భాగ. 8 734.

3. నవయు, బాధపడు.

ఉ .. మ్రుక్కిరి సాధ్యసంఘములు సోలిరి పన్నగు
లాజిభూమిలో, మ్రక్కిరి దివ్యకోటిగడు మ్రగ్గిరి
యక్షులు. . భాగ. 6 337

విశే. మలినుఁడు, కలుషాత్ముఁడు

కం. తఱుఁగొంటి దన్ను నెదిరిని, నెఱుఁగఁడు దన
కొలఁదిపుడుక లేఁడు మొండిఁ, డఱజాతి
మ్రక్కు... కు సం. 7 880.

జ. మ్రక్కఁబడు, మ్రక్కించు, మ్రక్కిడు.

మ్రక్షణము సం. వి అ. న 1. తైలములతో శరీ
రము పూయుట, దేహమునకుఁ జమురు రాచుట.

2 ప్రోఁగుచేయుట, రాశిగాఁ జేర్చుట.

3 చేమురు, తైలము.

మ్రక్షము సం. వి. అ. పుం స్వదోషగూహనము
(త్రి. ని.).

మ్రగ్గంబడు. అ క్రి. (మ్రగ్గన్ + పడు—స్వార్థమున)
అడఁగు

మ. ధరణీచక్రము గ్రుంగి దిక్కరిటిసంతానంబు
పై డిందదు,ర్భరభారాతుర భోగిరాట్ఫణతతుల్
మ్రగ్గంబడన్ గూర్మక,ర్పరభేదంబునఁ దూలి
బిట్టు సకలబ్రహ్మాండముం గంపముం, బొంద
యన్... హరి. ఉ 2. 118.

(భ్రంగఁబడెన్ శ ౧ పా.)

భ్రగ్గించు స క్రి. (√భ్రగ్గు) 1 నశింపఁజేయు, చంపు

కం. అగ్గలిక దూఁకి దరికొను, నగ్గిరెఱుం గమర
నప్పు డర్జునుఁడు గడున్, డగ్గఱి మెఱుంగు
టమ్ముల, భ్రగ్గించె వియచ్చరోత్కరం బగ్గిం
పన్. భారం భీష్మ 2 163.

2 కూల్చు

కం తరు వొకటఁ గెంగి లాంగల, ధగఁ దుద్ధతిఁ
బూంచి హాయనధర్మాసనుధ...త్క్రమముల
భ్రంగింపఁగ న,స్నేహపులు విచ్చుటయు మేది
నీధరుఁ డలరెన్. హరి. ఉ స 93.

భ్రగ్గు అ క్రి. 1 చచ్చు

ఉ ... కులముఁ దన్నుఁ దలంచి యెదిర్చి
యొంటిమై, భ్రగ్గెడువాఁడు నై కురుధరా
వరుసైన్యము రూపు మాయఁగన్.
భార ద్రో. 2 355.

చ వగఁజిని సేరి రాగసుల భ్రగ్గి నీనెనుఁ
బ్రాంతనమ్మి భా రా అర. 1 178

సీ ... క్రుంగె సేఁగెను బోయె డింకఁ బేసెను
భ్రగ్గె ననఁ జెప్పు ననుమాట లైక్య లయ్యె
ఆ. భా 5 67.

2. వినష్టమగు, వినాశత్వమునొందు

చం మరుగతి మ దుషో విని భ్రగ్గి పలుకెడు
జిలుక పంకటంబు నెదురుటం గను గొనినప్పడి.

ఉ. అగ్గల మయ్యె భ్రమించి జగదంతరమందునఁ
దద్భయానలం, దగ పక్షి ద్రక్షవలి తేఁకువ
లేని సమస్తజీవముల్, భ్రగ్గె
సీతావి. 1. 21

గీ ముప్పదియు మూఁడు నంచారములను భ్రగ్గి.
స్వేదవైస్వర్యరోమాంచవిస్వరాస్రు, కంపముల్
ప్రళయ స్తంభకము లనఁ జను,సాత్త్వికభావ
ములచేత బడసి వలసి. హంస. 4. 87.

3. అడఁగు, లీనమగు.

సీ ఒకవానరుఁడు నఖ మూర్తినఁ బూనఁగ లేక
మైనాకశైలంబు భ్రగ్గె జలధి ...
కృ. శకుం. పీఠి 1 83.

సీ. వెలయ మంథానాద్రి వేళ్లతో బెకలించి
మైనాక మబ్ధిలో భ్రగ్గఁజేసి ..
నరసి 5. 191.

చం. మనసు సుషుప్తియం దెనసి భ్రగ్గిన నేనియుఁ
దోఁపకుండు నమ్మున మటు మేలుకొన్నను
సమస్తజగంబులు గల్గి తోఁచు .
సీతారా 3. 49.

4. తేజోహీనమగు.

మ గజతాఘోటకవాటకప్రముఖముల్ గప్పంబు
లొప్పించుచున్, విజితారాతులు భ్రగ్గ దిక్కులఁ
హిమానీకాశనీకాశలై, నిజకీర్తుల్ నిగుడంగ...
హరి పూ. 1. 16.

5. కూలు, నేలఁబడు.

కం అగ్గలిక నతఁడు హయములఁ, బగ్గంబులు సడల
విడిచి పటు యమున నా,మొగ్గము దటియఁ
బఱపిన, భ్రగ్గెను రథపంచశతము మత్స్యాధి
పుచేన్. భార. విరా. 3. 180.

సీ కుప్పలుగా నేనుఁగులు భ్రగ్గె దంతకుండా
దండకుంభకర్ణములు దునిసి ...
వరాహ 5. 23.

సీ శంపరి ... లచే సైన్యంబు భ్రగ్గఁగ ... ములు
పఱపించుఁ బిశపగులు .. అని 5. 11.

6 కాలు, దగ్ధమగు.

సీ. .. వాఁడిమొన శల్యఁ గడక నొంచ్చు, పెట్టఁ
బ్రోచిన గూఁడు తిట్టలపైఁ బ్రాఁకు నగ్గిచందం
బున భ్రగ్గఁజేయు, నగ్గురుఁ డాఁక ...
భార. ద్రో. 1. 293.

మాలిని. కుపితశమనచతుష్క్రూరదంష్ట్రాంకీలాస్థ
పుటిత ముగపిహ్నం దద్దివాకీర్తియుల్ భ్రగ్గి
పడియె... పాండు. 3. 90.

మ ... దైత్యకుమారుజ్ఞానమటులం బో కెంత
యున్ రూఢ మౌ,టను ఛాయానలీల మించె

నరిషడ్వర్గాటవుల్ మ్రగ్గఁగాన్ ..
దశా. 4 133

7. ఆఱిపోవు.

గీ. చాతకంబుల మనములు చల్లనయ్యె, మఱియు
దావానలంబులు మ్రగ్గిపోయె, సస్యజాతంబు
నానాఁట సఫల మయ్యె, విమల మైనట్టి వర్షా
గమమున నధిప. చిత్రభా. 2 18.

8. కనఁబడకుండు, అగోచరమగు.

చం. జలజల మంచునీ రొలుకఁ జల్లనిగాడ్పులు
వీవఁ దారక, ల్మలమల మ్రగ్గ ...
ద్వా. 5. 82.

మహాస్రగ్ధరం. గజఘోటస్యందనాళీకబళితధరణిం
గాఁ వేయాధిరాణ్మార్గజంత్నశ్రేణు లంత
ర్మార్గంబుఁజనపతులై మ్రగ్గ .. ఆము. 5 185.

విశే 1 జీర్ణము, శిథిలమైనది

సీ. తలలుఁ జీఁగలను గవలు వట్టికొని గాసిగా
మ్రగ్గుఁడవులఁ గాటుపడియు ...
నిర్వ. 4. 76.

2, చెడినది, వికలమైనది.

ద్వి నుగ్గునూచంబులై నుఱుములై జడిసి,
కస్గులై మ్రగ్గులై కకవిక లగుచు, నీవిధంబుగ
మాగధేంద్రు సైన్యంబు.
అ. మ. క. 3. 172 పొ. 15 పం.

జ · మ్రగ్గఁబడు, మ్రగ్గించు.

మ్రదిమము సం. వి. న్. పుం మెత్తన, మృదుత్వము.

మ్రబ్బు=మబ్బు వి 1. మేఘము

శా. మ్రబ్బుంజాయల కీలుగంట్లు చెవియోరం
జాలుకొన్ బ్రోగులు. రా. వి. 2 60.

2. మైకము, మత్తు

ఆ. మ్రబ్బు గొలిపి యోగమాయ నిద్రించిన,
యో పరాత్మభూమ యోగిరాజ...
భాగ. 10 పూ 565.

గీ. అనుచుఁ గోపించి చెప్పినయట్లు నిద్రపోవు
చుండు నీ పని పల్కఁ నావులింత, లడరఁ బెను
మ్రబ్బు వొడమిన నపుడ వ్రాలె...
భా. రా. యు. 673.

మ్రా

మ్రాఁకు=మ్రాను. వి. (త మ్రాఁకు) వృక్షము, చెట్టు.

సీ. మ్రాఁకు మా నన నగ నగోకహసంజ్ఞ యా ..
అం భా 2. 35

సీ. వీఁకతోఁ గడుఁబూచు మ్రాఁకుల విఱుపును
వల్మీకమాత్రపర్వతము నెత్తికొని.
భార సభా 2. 41.

వ. . తోంట్టనేల ఒకపుట్టిముత్తుముపడ్ల పట్టు
వేయి మ్రాంకులతోడం గూడంగ .. ఇచ్చిరి.
ద. శా. 4 1016.

పోంక్కతోంట్ట ముణ్డువేలమ్రాంక్కల పట్టు
రెణ్డువేలుమ్రాంక్కలతోడ మాతల్లిదండ్రు
లకు... ద. శా. 4 1021.

మ్రాఁగన్నిడు అ క్రి. (మ్రాఁగన్ను+ఇడు) సుఖదుఃఖాదులచే వివశత్వమునొంది కన్ను మోడ్చు

కం. అని తనచావున కెంతయు, మనమున నాశ్చర్య
పడుచు మ్రాఁగన్నిడుచుం, దినసఖు లాక్రం
దింపఁగ, దనుజాంగన ధర్మదేవతాపురి కేఁగెన్.
భోజరా. 5. 117.

మ్రాఁగన్ను(ను) వి. (మ్రాఁగు+కన్ను) సుఖదుఃఖాదులచే వివశమయి వ్రాలినకన్ను.

ఉ. ఖిన్నత నింటివారు నపకీర్తికి నోర్వక నిర్ద
యాత్ములై, యన్నములో విషం బిడిన నంగ
నయున్ భుజియించి తేచి మ్రాఁగన్నుగ లాల
గ్రమ్మి పడఁగా విష మంచు నటంచుఁ బొర్లుబో
డన్నలు వేగ మందిడి విషాన్నము వెల్వడఁజేసి
రయ్యెడన్ ... ఉ హరిశ్చ. 4 54.

సీ. కడుపార మేసి మ్రాఁగను వేసి నీడల నెమరు
వెట్టుచు నుండ నిమ్మృగముల.. పి. శకుం. 3.4.

మ్రాఁగన్నుపడు అ. క్రి. (మ్రాఁగన్ను + పడు) మ్రాఁగన్ను కలదియగు.

సీ. మ్రాఁగన్ను వడి వెడదూఁగుమేనున మింట నొఱ
గుచుఁ బడఁ జాఱి యులికి తెలియు ..
కవిక. 4. 163.

మ్రాఁగన్నువెట్టు అ. క్రి. (మ్రాఁగన్ను + పెట్టు) మ్రాఁగన్నిడు.

గీ. ఇచట జంతువులలోపల నెద్ది యైనఁ, బెద్దనిద్రకు
మ్రాఁగన్ను వెట్టెనేని దాని కబ్బు విమానశ
తంబు గొలువ, బ్రహ్మయోగీంద్రలోక
సామ్రాజ్యపదము
వరాహ. 6. 49, కాశీ 2. 53
భాగ 5 2 125.

మ్రాఁగు అ. క్రి. సోలు, వివశత్వము నొందివ్రాలు.

ద్వి .. సవనకాండపు నేమములను, గ్రాఁగియుఁ
దీర్థయాత్రాప్రవాసముల, మ్రాఁగియు జనులు
నేసిరు నిష్కళంక, పరమవైష్ణవదివ్యభవ
నంబు .. విష్ణు పూ. [illegible]

జ. మ్రాఁగన్నిడు, మ్రాఁగన్ను, మ్రాఁగన్నుపడు, మ్రాఁగన్నువెట్టు.

మ్రానిపసు(స)పు. వి. (మ్రాను + పసుపు) దారుహరిద్ర, ఒకవిధమగు పసుపు.

సీ. గంటుభారంగియుఁ గంకుష్ఠమును మెంతి
మంజిష్ఠ జిలిగొట్టి మ్రానిపసుపు ...
హం స. 3. 229.

సీ. చెంగల్వకోష్ఠును చిఱుతపిప్పలియును ముంచి
యోమపుఁబొట్టు మ్రానిపసుపు ...
అప్ప. 3. 431.

మ్రానిపోటుఁబులుఁగు. వి. (మ్రాను + పోటు + పులుఁగు) దార్వాఘాటము, వడ్రంగిపిట్ట.

కం. తులువకు నాపద మూడినఁ, జెలి యైతగు
వాఁడు చక్కఁజేయుట యొల్లం, బులి
నొక మ్రానిపోటుఁ, బులుఁ గుపకారంబు
సేయఁబోల్కి యగుఁ దుదిన్.
కేయూర. 3 112.

సీ. మ్రానిపోటుపులుఁగు నా నొప్పుచుండు
దార్వాఘాటనామంబు... అం. భా. 2 93.

మ్రాను—మాను వి. దే. (బ. మ్రాఁకులు) వృక్షము. చెట్టు

సీ. మ్రాను పేరేటిచే మడఁగునో మడఁగదో
మడఁగుపేరేటి నీమ్రాను మడఁచె ...
ఉ. హరి. 2. 178.

కం. జలవంతుల బలమఱుఁగా, మలువక మన్నాత్రిని
పాట మాయాధమ వి,మ్ముణఁ జేసిన మోపె
ట్టఁగఁ, గొలఁదిఱె యని డాయరైరి కొందఱు
దానిన్. భార. ఆది 7 176.

చం. .. ఘసురు లన్నదిలోన వార్చి మ్రాఁకుల
తుద లెక్కి చప్పటలు గొట్టి యదల్పఁగ ...
ఆము. 3 22.

సీ. ఉరగపల్లి గాఢపరిరంభణంబులఁ జోఁక
మ్రాఁకులఁ గెంపు పొదల కొనఁగ.
కాశీ. 1 91. అం. భా. 2 35.

(కొందఱు కవులు బహువచనమున 'మ్రానులు' అని వాడినారు.)

సీ. నునుమేను అలసి మ్రానులమీఁద నొరగుటల్
తీవలు వ్రాఁకినకెఱఁగు దెలుప.
కవిక. 4. 21.

జ. మ్రానిపసుపు, మ్రానిపోటుఁబులుఁగు, మ్రానుగోయిల, మ్రానుటిక్క, మ్రానుదేలు, మ్రానుద్రిమ్మరి, మ్రానుపట్టు, మ్రానుపడు, మ్రానుపాటు, మ్రానుపిలు, మ్రానుపెట్టు, మ్రానుపొక్కటికాఁడు, మ్రానుసెందు, మ్రాన్పడు, మ్రాన్పఱచు, మ్రాన్మ్రాఁకి, మ్రాన్మ్రాఁకుము.

మ్రానుగోయిల. వి. (మ్రాను + కోయిల) వడ్రంగిపిట్ట దార్వాఘాటము. (శ. ర.),

మ్రానుటిక్క. వి. (మ్రాను + ఇక్క) వానరము, క్రోఁతి

గీ. తెగ్గి కెక్కువ యగుమ్రానుటిక్కునొరలు,
గఱద, బలుజోదు లాతనిఁ గొలుచువాఁ, లట్టి
వలియుఁడు మీకు బం టయ్యె నేని, యగయ
నీకేడుజగముల వడ్డు గలదె ...

అచ్చ. రా. కిష్కిం. 14.

మ్రానుదేఱు. అ. క్రి. (మ్రాను + తేఱు) మ్రాను పడు, స్తంభించు.

గీ మందిరాభ్యంతరము సొచ్చి మ్రానుదేఱి, భీత
మృగనేత్ర ప్రియసఖిప్రేకణమున.

విక్ర. 4. 219.

మ్రానుద్రి(న్ద్రి)మ్మరి. వి. (మ్రాను + త్రిమ్మరి) వానరము, క్రోఁతి.

గీ. మఱియుఁ దక్కినమ్రానుద్రిమ్మరికడింది, మగ
లుఁ దమతమ పేర్మికిఁ దగినకొలఁది, గట్టు
చెట్టును గొని తెచ్చి కడలియందు, వైచుచుండిరి
యొకమీఁదు నూది మెచ్చ ...

అచ్చ. రా. యు. 87.

మ్రానుపట్టు. అ. క్రి (√మ్రాను) ఆకులు రాలి చెట్లు మ్రోడు లగు.

చం. చిలువ సుధారసాధరల చేఁవ్వపుఁబుక్కిటి
తావిఁ దీయనై, వలపుల నందుతప్పియుల
వక్త్రవిషజ్వలనోష్మ నొత్తినై, వెలువడి
తద్గుణద్వితయవేధఁ జుమీ యన మ్రాను పట్టు
టల్, తలిరులు పుట్టుటల్ గలుగఁ దార్కొనెఁ
జందనశైలవాతముల్. ఆము. 5. 107.

మ్రానుప(వ)డు = మ్రాన్పడు. అ క్రి. (√మ్రాను) స్తంభించు, కొయ్యవారు.

చం. ... అ,ద్దనుజవిభేది మ్రానుపడి తా నొక
పల్కును బల్క కత్తఱిన్ ...

హరి. ఉ. 4. 88.

సీ ఎలమిఁ బ్రాణేశున కెదు రేఁగె నుగ్మలిప్రా
ణంబు లన మేను మ్రానుపడియె ...

కు. సం. 9. 248.

కం మే నెఱుగకున్నయుటిశిన, నానాభయ
హార్ష గద్గదశ్రవణముఁగన్, మ్రానుపడి యురికి
చేష్టాహీన స్తంభంబు నాఁగ నెఱుఁగఁగ వల
యున్. కావ్యా 1 31.

గీ. వేఁట లాడంగవచ్చినవేడు కెల్ల, వక్కటా
తండ్రి కెఱిఁగింప నంపలేదు, మ్రానుపడి యుండ
వేఁటికి మేను మఱచి, యేల మాజాలి మాన్పవే
యెఱుకపఱచి ...

కాశ. 3 76., శివధ 1 54.

మ్రాను(న్పా)పాటు. వి. (√మ్రానుపడు.) స్తంభనము, కొయ్యవాఱుట.

చం. .. మెయి మ్రానుపాటుతో, నెలుఁగున
రాలుపా టొదవె.... ఉ. హరి. 5 112

చం. అలికులవేణి యొక్కతె మురారిఁ గనుంగొని
మ్రానుపాటు మై, నెలకొన నున్నచో సడలు
నీవిక లేఁజెమ రంట నిల్చె.... పారి. 3. 16.

గీ. సడలెను గదమ్మ లావు కాంచనకలాప, పరి
చయము మానెనమ్మ దెప్పరపువంత, వాడెను
గదమ్మ మాతోడ నాడదమ్మ, కొమ్మ
మ్రాన్పాటు కె ట్లోర్చుకొనఁగవచ్చు.
వేం. పంచ. 4. 112.

చం. విని బలుజీవి వోయి మది విహ్వలమై మెయి
మ్రానుపాటు నొం,ద నునికి .

భాగ. మౌ. 71.

మ్రానుపిలు(ల్లు). అ. క్రి (√మ్రాను) ఘనీభవించు (‘స్తంభించు’అని శ. ర),

కం. వచ్చిన మునిపతి కర్ఘ్యము, మిచ్చినపిదపన్
మహీశు లెల్లను వినఁగా, మచ్చరిపువాసు
దేవుఁడు, పెచ్చారితవంబు మ్రానుపల నిట్లని
యెన్. ఉ హరి. 2. 10.

మ్రానుపెట్టు. అ. క్రి. (మ్రాను+పెట్టు) మ్రాను. పడఁజేయు, స్తంభింపఁజేయు.

కం. అంగీకృతరంగన్నాత్ర,తంగిమదగంధమగుచుఁ
దద్దయు వేడ్కన్, సంగీతవిశేషంబుల,

శృంగిగణ మొప్పె మ్రాను పెట్టెడిమాడ్కిన్.
భాగ. 8. 82

మ్రానుపొక్కిటిగాఁడు వి (√మ్రాను) పక్షివిశేషము

సీ. మ్రానుపొక్కిటిగాఁడు మాలకాకి జెనాసి
పాపెర గొరవంక పందికైర .. యాద ధైన
పశు లతఁడు గుర్వు వా .. . 12

మ్రానుసెందు. అ క్రి (మ్రాను + చెందు) మ్రానుపడు, నిశ్చేష్టమగు.

క. తదనంతరంబ యప్పతి, పిడురశపము మ్రాను
సెంది వికృతిరహితమై, నిదురమెయి నొఱఁగి
యున్నపగిది నుండం జూచి యగ్ని [illegible]
నడపన్. భార. ఆశ్రమ. . 63

మ్రాన్పు స. క్రి. మూయు.

సీ. మరువంపువాసన బల్మారు క్రోలి క్రోలి
కన్నార్పి యుండక మేను మఱచు..
పాండు. 1 1[illegible]1

మ్రాన్ప(న్వ)డు = మ్రానుపడు అ క్రి (√మ్రాను) స్తంభించు, నిశ్చేష్టత నొందు

కం. అన విని నిరుత్తరుఁడయి, మనుజేశ్వరుఁడు
గొంతసేపు మ్రాన్పడి తలఁపుల్. [illegible]
సిద్రావాసనిం, తను వలయగ [illegible]
దాని ట్లనియెన్. భార. ఉద్యో 2. 55.

కం. విని తద్గ్రంథార్థము నెమ్మనమున నూహించి
తెలిసి మ్రాన్పడి.. [illegible]ము 2. 77

శా. ఏణీమాణవకాక్షి యీసునఁగిసి నుప్పొక్కులం
గేళి నీప్రాణేశున్ వినుతించి పూజనల నారా
ధించి యాచెంతఁ బూఁ. బోఁడుల్ వేడుక
నూడిగంబు [illegible] లుపన్ బూవి టి, జెకేకన్,
బ్రాణాచారము పడ్డ లీల విరళయ్యెం జేరి మై
మ్రాన్పడన్. కృ. శకుం. 2. 182
శుక. 3. 448.

మ్రాన్పఱచు. స. క్రి. (√మ్రాన్పడు.) మ్రాన్పడఁజేయు, స్తంభింపఁజేయు

కం. అదరిపడి వినుచు ధైర్యము, చెదరన్ మ్రాన్పఱచు వెఱఁగుఁ జెంది తహతహన్, బొదలుచుఁ
దర్జని నాసికఁ, గదియం దలయూఁచి దైన్య
కలితాననుఁడై. ఉ. హరివ 2 2. 96

మ్రా(నుమ)న్మనికి వి. (మ్రాను + మనికి.) కోఁతి, వానరము.

ఉ. ఓరి వెకంగు మ్రాన్మనికి యొంటరికాన తలఁకు
మాలి యి, ట్లూఁక బల్లిదంపుఁ బోలయో రెవ్వ
మూఁకలలోని కెట్టుగాఁ, జేరితివి ..
అచ్చ. రా యు. 101

మ్రా(నుమె)న్మెకము వి. (మ్రాను + మెకము) శాఖామృగము, కోఁతి

మిగుల నొప్పింపఁ గనలి మ్రాన్మెకపుబిరుదు,
లొక్కమొగి వాంద్రఁ బోనీక చిక్కఁబట్టి
మ.సి.ఁఘుడు.. అచ్చ రా యు 180

మ్రాలు అ క్రి. సోలు, వ్రాలు

మనము గలరిఁ జూడ్కులఁ గడు మ్రాలఁ
జవులు వ్రాల హాటకాంగనలు రాగలోల
లగుచుఁ, జేరి హరిణేంద్రునెమ్మోము మూరు
కొనుచు, నవ్వు నాకుచు నున్న నాహరిణ
[illegible]పుఁడు మార్క 6 82

రూ. మ్రాలుదెంచు, మ్రాల్చు.

మ్రాలుదెంచు అ. క్రి. (మ్రాలు + తెంచు, స్వార్థమున) మ్రాలు, సోలు.

తావిఁ గై వ్రాలినతమ్మి తెకులకంగి వాలారుఁ
జూపులు మ్రాలుదేర.. ని[illegible]. 7 102.

మ్రాల్చు(లుచు). స. క్రి (మ్రాలు) మ్రాలఁజేయు
సుఖదుఃఖాదులచేత వివశత నొందించు

సీ. చెయిమారికపుదివ్వెలతోడఁ బం[illegible]లు మ్రాల్చు
నీదేవుని మలకపాన్పు.. ఉ. హరి. 2 144.

మ్రి

మ్రింగనగొండి. విశే. (√మ్రింగు, తిండిపోతు. ఘస్మరగాఁడు.

ద్వి. చనుదెంచి యర్థించి చంపించినట్టి, మనసిజారి
యను మ్రింగనగొండి యయ్యె
బస పు 4 641 పం.

ద్వి. వీఁక లోకముల సేవించిన పండ్ల ప్రాఁకు
వోకున్నదే ప్రళయాగ్నిరుద్ర, మ్రింగన
గొండివై మ్రింగితి బసవ, లింగకుమారుఁ జాలిత
శివాచారు. పండితా. మహిమ 307 పా

మ్రింగికొను. స. క్రి. (√మ్రింగు.) 1. చంపుకొను.

గీ కురుకుమారుల నని మ్రింగికొనకు మొరుల,
సొమ్ములనకు నాసపడఁదగ దిమ్ము వారి,పాలు .
భాం. ఉద్యో. 1. 378.

2, అడఁచికొను.

కం. అని మనమునఁ దలపోయుచుఁ, దనతమ్ముని
వల్ల నెత్తి దండడి దొరఁగం, జనుదెంచు
వస్త్రపూరము, కనుఁగవలో మ్రింగికొనుచుఁ
గామిని పలికెన్. భార. విరా. 2 79.

మ్రింగు. స. క్రి. 1 కబళించు.

గీ. అల్పుఁకు మ్రింగఁ జే దైవ హాలాహలము,
భంగిఁ బొంగెడుకోపంబు మ్రింగికొనఁగ, నీల
గళు వెన్ని నిన్నెన్నఁబోలు నట్టి, నీవు సాలి
నఁ గా కేల నెగడుఁ జేరు ...
భార. ఉద్యో. 1. 333.

చం. గుమురలు గట్టి యారికలు గుట్టి ప్రవాళము
వట్టి కింకతో, నమలక మ్రింగి..ఆమనిని రేయుఁ
బవల్ వడిఁ గూయుఁ గోవిలన్...
కు. సం. 4. 463.

ఉ. మీఁటగుమీల నెల్ల మును మ్రింగి ...
ఆము 2 54.

2. వశింపఁజేయు.

కం. మాపట్టణమున నుండక, పోపో నిముఁ [illegible]
రాదు పొత్తునవాఁడై, భూపాలకుసిరి మ్రింగితి,
పాపాత్ము చుట్ట మైతి పగవారలకున్...
ఉ హరి. 4. 191.

కం. నేసి మఱి తాన క్రమ్మఱ, గ్రాసము గొను
నేఁతపురువుగ తి నీకలుగం, జేసిన యీవిశ్వ
మును రమాపతి మ్రింగుదువు నీవ మరలన్
లీలన్ కవిక. 6 172.

3 చంపు

గీ ఉన్నసాధనగతుల సాధ్యుండు గాక, మ్రింగఁ
బఱతెంచుశత్రువు మిత్త్రుఁ జేయు. దానమున
నాత్మవశగులు గానివాఁ, రితరు లెవ్వార
లింకగ త్రితయమునను కవిక. 2. 9.

ద్వి బంగారువంటిపాపని మెడఁ బిసికి, మ్రింగ
నెచ్చటనుండి మృత్యువై వచ్చె ..
ద్వి హరిశ్చ. ఉ. 1890 పం

4. అడఁచు

ఆ భువనభరిత మగుచుఁ బొదలు ప్రభాతవి,
స్ఫురణ వడఁచుమంచువోలె మ్రింగె, విభుని
మనసులోని విశ్వభూచక్రాధి, సత్యనమ్మదము
నపత్యకాంత. కవిక. 1. 35.

సీ పంకద-భమునఁ జాపములు మ్రింగినవీటి పెద్ద
నవ్వుఁ లీల ఫేన మలఁ. పాండు 1. 134.

5 ఆచ్ఛాదించు, కప్పు

కం అతఁడును దద్వార్తలు విని, యతిభీషణ
మైనయట్టియాత్మధ్వజినీ, తతితోడ వచ్చి తాఁ
కెం, బ్రతివీరుల దిశల ధూళిపటలము మ్రింగన్.
కళా 8. 108.

శా త్వంగద్వాహఖురాగ్రభిన్న ధరణీతత్త్వంబు
రేణ్వాకృతిన్, మ్రింగెన్ వారిధులన్.
దశా 2 379.

6. క్రి ఊరకుండు

ఉ మోమటు ద్రిప్పఁబోడు కయి మోడ్చవ
మెచ్చను మెచ్చి మ్రింగఁ డే, తామిత మైన
నీఁగలఁడు తా దనఁ డొప్పను దప్పు గల్గినన్,
రామవరేంద్రుఁ డట్టిప్రశాంతన్నము శాశ్వతకీర్తి
గల్గఁగా, నేమిటి కీనరాధముల కిత్తురొ
యుత్తమకావ్యము లక్కవుల్ ...
సమీరం. 1. 27.

జ. మ్రింగఁగొండి, మ్రింగికొను, మ్రింగుడు,
మ్రింగుడుపడు

మ్రింగుడు. వి. (√మ్రింగు) కబళనము, మ్రింగుట (శ. ర.).

మ్రింగుపడు. అ. క్రి. (మ్రింగుడు + పడు) కబళిత మగు.

కం ... ఉప్పొంగెడువేడుకఁ గొండటు, మ్రింగుడు
పడె బకునిచేత మీఁ దెఱిఁగి నృపా...
భాగ. 10. పూ. 416

మ్రు

మ్రుక్క¹. వి. తునక, ఖండము.

ఆ. తోఁచు శకలసంజ్ఞ తునక తుండెము తుండె,
తుండు తుంట పఱియ తునియ మ్రుక్క
ఆం. భా. 1. 79.

మ్రుక్క². విశే. (√మ్రుక్కు) పాఁచిన దైనది.

ఉ. అన్నలినాక్షి భక్తి యిడునన్నియు గైకొను
మ్రుక్కధాన్యముల్. పాండు 4. 117.

మ్రుక్కడి. విశే. అల్పము, క్షుద్రము.

కం. నడపించి పంచవటమున, విడియించెను వీడు
చోరవీరులు గని యొక్కుడుధనములు గల
వీమ్రుక్కడిప్రజలో తేరు దీనిఁ గానక
యోధుల్. భాగ. [illegible]

వ. ఎఱుకపడ్డవారి యుత్తమజనంబులు డెబ్బది
యాఱుకోట్లు నిరువదివేలును మ్రుక్కడి
మూఁక యిరువదినాలుగువేలు మున్నూటి
యిరువండ్రు దెగిరని చెప్పిన ...
భార. స్త్రీ. 2. 161.

మ్రుక్కు — మ్రుక్క². అ. క్రి. పా[illegible]వమగు
(చూ. మ్రుక్క²)

స. క్రి. (క. ముక్కు².) మూయు. (తోయు)

సీ. హారుఁడు..., బ్రహ్మాండములు మ్రోల వ్రాలి
మ్రొక్కెడుభంగి మొగిఁ దెఱలందుల మ్రుక్కు
వారు. కు. సం. 11. 664

చూ: మ్రుక్క².

మ్రుగ్గు. వి. 1. రంగవల్లి.

సీ. రాజులసందడి రాసినతొడవులు మురిసి రాలిన
పొడి మ్రుగ్గు గాఁగ... భార. విరా. 3. 74.

కం. అలుకుఁడు మృగమదమున మ్రుగ్గులు వెట్టుఁడు
గప్పురమునఁ గుంకుమమున. గోడలు
పూయుఁడు. భార. ఉద్యో. 3. 152.

సీ. క్రుంకి యానీటి కెలఁకులందును వన్నెమ్రుగ్గు
వెట్టెడు వేల్పుముద్దియలును ..
యయా. 2. 48.
వరాహ. 4. 541.
ఆం. భా. 3. 73.

2. రంగవల్లిని నిర్మించుటకు సాధనమైన
చూర్ణము (వా.).

జా. మ్రుగ్గుకట్టు, మ్రుగ్గులుపెట్టు.

మ్రుగ్గుకట్టు. వి. (మ్రుగ్గు + కట్టు) మ్రుగ్గుతో నేల మీఁద గీసిన రేఖ.

సీ. ముంగిట గోమయంబున గోముఖము దీర్చి
కడలు నాలుగ మ్రుగ్గుకట్టు వెట్టి ..
కాశీ. 7. 141.

మ్రుగ్గులుపెట్టు. అ. క్రి. (మ్రుగ్గులు + పెట్టు.) లేనిపోనికల్పనలు చేసి కలహము పెట్టు.

(వ్యవ.) ఆమె కాపురమునకు వచ్చి యత్తవారింటఁ
జాల మ్రుగ్గులు పెట్టినది.

మ్రుచ్చిమి. వి. (మ్రుచ్చు) దొంగతనము.

గీ. అతఁడు మమతి లేక కోయంగఁ దగునె.
మ్రుచ్చిమియ కాదె యిది పాప మచ్చుపడియె.
భార. శాం. 1. 160.

క. తిట్టాట లంకు మ్రుచ్చిమి. యిట్టివి వాదముల
చోట నెవ్వరికైన, న్నెట్టన సాక్షిగఁ గొనఁ
జను. నట్టియెడన్ సాక్షిగణము లరయరు
వెట్టల్. విజ్ఞా. 3. 103.

సీ. కాశివాధీశ్వరు కన్యకారత్నంబుఁ గామించి
సాంబుఁడు గజపురంబు. సొచ్చి మ్రుచ్చిమి
సేయఁ జూచిన నెఱిఁగి ...
ఉ. హరి. 1. 9.

మ్రుచ్చిమిపోటు. వి. (మ్రుచ్చిమి + పోటు) నిద్ర పోవుచుండఁగాఁ బైఁబడి చేయుయుద్ధము.

గీ. భూరిభుజశక్తి మ్రుచ్చిమిపోటు గాఁగ,
మేదినీశ రథపాలెంబుమీఁదఁ బడిన ..
కువల. 3. 9

(మ్రుచ్చిలిపోటు. శ. ర. పా.)

మ్రుచ్చిరు — ముచ్చిరు. అ. క్రి. దుఃఖించు.

ఉ. మ్రుచ్చిరి నేల యేఁ గలుగ ముద్దియ నాకు
వృకోదరుండు వి,వ్వచ్చుఁడుఁ దోడుగాఁగ జన
వంద్యుఁడు ధర్మసుతుండు పంప నీ, మెచ్చుగ
శత్రుసంక్షయము మేకొని చేసెదఁ గాక
భార. ఉద్యో. 3. 120.

మ్రుచ్చిలి వి. (మ్రుచ్చిలి) చౌర్యము, దొంగతనము.

సీ. దొంగతిక మనంగ దొంగతన మనంగఁ
చౌర్యంబు చెల్లు... ఆం. భా. 2 292

ఉ. ... ఊర్పు లొక్క మొగి వెక్కడ మోమున
దైన్య మొందఁగా, మ్రుచ్చిలి వండుచున్
పగలు మొత్త మెదం గలంపఁగ నాత్మలోన్
మార్క. 6. 10.

మ్రుచ్చిలించు=ముచ్చిలించు. స. క్రి. (√ముచ్చిలు) దొంగిలించు.

కం. ... కుక్కఁ జేకొని తిరుగన్, మతి రోయమి
నయ్యేడుదు,ర్గతి దూఁడులు మ్రుచ్చిలించు
కష్టునకు నగున్. భార. అను. 3. 228

సీ. మేర లెంచక నూరివారిండ్ల కేఁగి పాల్పెరుఁగు
వెన్నలు మ్రుచ్చిలించె నమచు .
శుక. 2 347.

గీ. ప్రతియుగంబున ద్వారకాపట్టణంబు ముంచి
రత్నము లెల్లను మ్రుచ్చిలించి, కొంచుఁ
బోయెడుకతమునఁ గువలయాక్షి, యబ్ధికొడ
గూడె రత్నాకరాహ్వయంబు .
కాశీ. 3. 117.
పి శకుం. 2. 81.

మ్రుచ్చిలికొను. స. క్రి. (√మ్రుచ్చిలు) దొంగిలించు.

వ. . రాజార్థంబు మ్రుచ్చిలికొని మ్రుచ్చు
లారెకులచేత ననుగమ్యమానులై ..
భార. ఆది. 4. 261

సీ. కన్యాపురంబునఁ గనకసౌధంబుపై నిద్ర
నేమఱి యున్ననిన్నుఁ గదిసి, తనచెయ్దములు
సూపి మనము మ్రుచ్చిలికొని యరిగిన మ్రుచ్చు
నబ్జాయతాక్షి.. హరి. ఉ. 7. 132

మ్రుచ్చిలితనము. వి. (మ్రుచ్చిలి + తనము స్వార్థమున) చోరత్వము, దొంగతనము.

ద్వి. ... దశాననుఁడు, తనదేవి మ్రుచ్చిలితనమున
నెత్తికొనిపోవ వాని మార్కొని త్రుంచివైవఁ,
జింతించి నీతోడిచెలిమి వాటింప, నెంతయుఁ
దలపోసి యేతెంచె నిటకు.
రం. రా. కిష్కిం. 201 పు. 7 పం.

మ్రుచ్చిలిపోటు = మ్రుచ్చిమిపోటు వి. (√మ్రుచ్చిలి) నిద్రపోవుచుండగాఁ బైఁబడి చేయు యుద్ధము.

(చూ. మ్రుచ్చిమిపోటు. శ. ర.)

మ్రుచ్చిలు=ముచ్చిలు. స. క్రి. 1 దొంగిలు, అపహరించు.

కం. బలవంతుఁడు పై నెత్తిన, బలహీనుఁడు
దనము గోలుపడినయతఁడు మ్రుచ్చిల వేచు
వాఁడుఁ గామాకులచిత్తుఁడు నిద్ర లేక
కుందుదు రధిపా. భార. ఉద్యో. 2. 21

గీ. కల్లుఁ ద్రావుట గురుపత్నిఁ గవయుటయును,
విప్రుఁ జంపుట బ్రహ్మస్వవిషయమైన, మ్రుచ్చి
లుటయును నివి గలక్రూరజనులఁ, బ్రీతిఁ
బొందుటయును మహాపాతకములు
భా. శాం. 1. 168

సీ. గతి మ్రుచ్చిలఁగ వేచుగాలిఁ ద్రావఁగఁ గాము
నిఁ నహిఁ నడిఁ గాలికడియు మమున ....
పారి. 4. 76.

2. మోసముచేయు, వంచించు.

కం. మచ్చికఁ బపుడు వానిని, నిచ్చెన యిడి
తొలఁగఁ, బుచ్చి నెమ్మదితో నే, మ్రుచ్చిలి

క్రిందటియిండ్లన్, విచ్చలవిడిఁ బిలుచుకొంటకు
విటుల నితరులన్. కేయూర. 2 60.

చం. ఎనయఁగ జారకామిని.. నిజేశుని మ్రుచ్చిలి
జారపూరుషున్, దనపతిగాఁ దలంచుగతి,....
భాగ. 4 424.

చం. ... నగుఁడు దక్కొన నేర్చునె తన్ను
మ్రుచ్చిలన్ భార. ఆది 4 79.

జ మ్రుచ్చిమి, మ్రుచ్చిమిపోటు, మ్రుచ్చిలి. మ్రుచ్చిలించు, మ్రుచ్చుకొను, మ్రుచ్చిలితనము, మ్రుచ్చిలిపోటు, మ్రుచ్చు. మ్రుచ్చుఁదనము, మ్రుచ్చుగొర, మ్రుచ్చుచూపు, మ్రుచ్చుప్రొద్దు

మ్రుచ్చు. వి. (√మ్రుచ్చిలు) 1. దొంగ.

ఉ .. మదిన్, మ్రుచ్చులఁ గిట్టి పట్టుదురు
నొంపదు రేమిన మ్రుచ్చు రాజులన్
నైష. 8. 67

చం. ... మగంటున వస్తుగణంబు నెక్కి మ్రు,
చ్చుగతి ధూటిఁ గొంచుఁ జనఁ జొక్కెడి
పోయినవాఁడు చూచితే. విప్ర. 6 76.

2 అంటఁబువ్వులలోనివస్తువిశేషము

గీ. ... పొగలకోపిన నడంచు, కొన్న యాఁదోఁక
పాటును గొప్పు విప్పు. మెఱయుగోర్మ్రుచ్చు
లును గెంపుగుఱులు గావె ఆము. 5 60

సీ. అరఁటి యరఁటి యనఁటి యనఁటి నాఁ
గదళికావ్వాయిము లై పొదలుచుండు, తత్కే
సరాగ్రతాచ్ఛసూచి...

గీ. కాళిఖాంశంబు మ్రుచ్చనఁగాఁ దెలుంగు...
అం భా. 2. 58.

విజ. వంచకుఁడు.

గీ. ... అనుపఁ బచ్చడాల్ గట్టుకొనుమువిమ్రుచ్చు
తెల్ల.. మనుచ. 3. 73.

కం. అచ్చులు ద్రాసులుఁ దూములుఁ, బొచ్చెం
బుగఁ జేసి కపటమున వమ్మెడియా, మ్రుచ్చు
వణిజు లొక్కొక్కఁడ, యచ్చుగఁ బంద్రెండు
మాడ లరుపగ వలయున్. విజ్ఞా 2. 65.

మ్రుచ్చుఁదనము. వి. (మ్రుచ్చు + తనము) చౌర్యము, దొంగతనము.

సీ ఏమి మ్రుచ్చులమె యూహింప మ్రుచ్చు.
దనాలపుట్టినయిండ్లు మీకోంగ్లె కాక...
ప్రభా 1 108.

ఉ. మ్రుచ్చుఁదనంబు నాపయిన మోపక యుండిన
సెట్టిబిడ్డవే, వచ్చునె నీకుఁ గూడుఁ గుడువఁ
గులకామిప్రక్కఁ బండెదే వేం. పంచ. 1.714.
అచ్చ రా కిష్కిం 80.

మ్రుచ్చుగొర. వి (మ్రుచ్చు + కొర) పెద్దదొంగ.

ఆ. అశ్వమేధమునకు నర్పితం బైనయీ, యశ్వ
రాజు నిట్లు లపహరించి, మ్రుచ్చుగొం యీ
సముద్రదేశంబున, నోట మెడఁద లేక యున్న
వాఁడు. భార. అర. 3. 63 (శ ర. పా)

మ్రుచ్చుచూపు వి (మ్రుచ్చు+చూపు) జంకి జంకి
చూచు దొంగ చూపు.

సీ. ముఁగాళ్ళఁ జాఁగి పై మ్రుచ్చుచూపులు పగ్గె
కొమ్మి, యెత్తుచుఁ జాఱపోవు కును.
ఆము 6. 18.

మ్రుచ్చుప్రొద్దు వి. (మ్రుచ్చు + ప్రొద్దు) అర్ధ
రాత్రము (శ. ర.)

మ్రే

మ్రేఁగికొను. స క్రి (మ్రేఁగు + కొను స్వార్థ
మున) అవరించు.

గీ. మందహాసంబు చేసి యమందరవము, మిగిలి
రిపుతూర్యరవములు మ్రేఁగికొనఁగఁ, బాంచ
జన్యంబుఁ జెలుచఁ బూరించి శార్ఙ్గగుణము
సారించి దానవగణముఁ జూచి ...
నిర్వ. 3. 3.

మ్రేఁగు–మేఁగు, మేవు. స. క్రి. 1. ఆవరించు

ఆ. అంచి చాఁపకట్టు వడి మగ్గునూచ మై, బయలు
గాఁగ ధూళి బయల మ్రేఁగ, వడరి మిన్ను
మన్ను నగచరు లిట్టట్టు, తిరుగ వై చివట్టి
తెలుఁగు దోఁచె. భా. రా. యు. 22.

2. పూయు (శ. ర).

అ. క్రి 1. అధికమగు.

చం. ... వాలము మీఁది కెత్తి మ్రేఁగిన బలదర్ప
మొప్పఁ బెఱికెం బృథివీస్థలి వ్రయ్య నయ్యెడన్.
భా. రా యు. 1113.

2 నవయు, నకనకపడు.

గీ. అప్రమత్తుండ వగుచుఁ బద్మాక్ష నీవు, మ్రింగు
దువు చాల నాఁకట మ్రేఁగుచుండి, నాలుకలు
గ్రోయుభూరిపన్నగము వాతఁబడిన యెలుకను
భక్షించుపగిది యనఘ... భాగ. 4. 729.

ఉ. మ్రేఁగికొను

మ్రేవు-మ్రేఁగు, మేఁగు. స. క్రి పూయు, రాచు.

గీ. . అమలప్రమాణ, మృదులమృత్పిండఖండంబు
మ్రేవి మ్రేవి, గంధలేశక్షయావధిగా నొనర్చి,
వలయు శౌచంబు మది కెక్కఁ గలశజన్మ.
కాశి 5. 195.

మ్రొ

మ్రొంగు అ క్రి, 1. ఎగసిపడు, త్రుళ్లు.

కం మ్రింగెడు నాకాశంబును, బొంగెడు నమ
రాద్రికంటెఁ బొడవై పేఁడున్, మ్రొంగెడుఁ
గాలాంతకుక్రియ భంగించును మరలఁబడ్డఁ
బంకజగర్భున్ భాగ. 8. 453.

2 బుసకొట్టు

కం. మ్రొగెడుఁ గృష్ణోరగముల, భంగిన్ బెబ్బులుల
క్రియ నిగుడుచుఁ గరణిన్, సింగముల భాతి నఱ
వడు, సంగతితోఁ గదిసి రెల్లజనులున్ బొగడన్.
ద్వా. 7. 65.

ఉః మ్రొంపు.

మ్రొంపు. వి. (√మ్రొంగు) త్రుళ్లుపాటు, ఎగసిపాటు
(సర్పములు).

సీ. పొరలదేహమున నిబ్బరపుమ్రొంపులతోడ తోల
తఁ గ్రాలు నాలుకలతోడ... నృసిం. 4. 41.

మ్రొక్కించు-మొక్కించు స. క్రి. (√మ్రొక్కు)
మ్రొక్కఁజేయు.

సీ. ఆ వ్యాసుదేవుని యడుగుఁ గెందమ్ముల మ్రోల
మ్రొక్కించి సమ్మోహవివశ, యగుచు..
హరి. ఉ. 1. 167.

సీ. రాజు రేఁ జికురభారము సెజ్జ మోవంగ
మ్రొక్కించుకొనుఁ బాదములకు నలిగి. .
నైష. 7 191

మ్రొక్కు-మొక్కు అ క్రి, స క్రి. నమస్క
రించు.

కం. దేవానాంప్రియుల మ్రొక్కి తెలతుఁ గుణవు
లన్. రాఘవ. పీఠి 5.

ఉ మ్రొక్కిన నాదరింపక నరుండు ...
జై. భా 5 169.

కం ... అతనికి నెంతయుఁ బ్రియ మొదవ
మ్రొక్కి యిట్లని పలికెన్. విక్ర. 1. 115.

గీ. తలచె నెఱఁగె నెఱంగెఁ జాగిలెను మ్రొక్కె,
వన నమస్కారమును జేసె నమ్మకొప్పు
ఆ. భా. 3 128.

వి 1. నమస్కారము.

ఉ. మ్రొక్కులు కూర్మిచిక్కు లతిమోహ మహో
హము... విక్ర. 3. 29.

సీ. ప్రస్థాపితాశ్వచే భానుమంతునిచేత గురు
భావమున మ్రొక్కుఁ గొనెడువారి...
భాగ. 4 41.

సీ. .. మ్రొక్కు దండము కేలుమోడ్పు గంగను,
పాఁగఁ జెన్నొందు నని ..
ఆం. భా. 2. 175.

2. దైవమున కర్పింప నిశ్చయించుకొనెడి
వస్తువు

గీ. కోరి మ్రొక్కులు చెల్లించుకొనుటకుఁ గాఁగ
నాతఁ డేఁటేఁట దిరుపతి కరిగి వచ్చు...
శుక. 2. 548.

ఉః మ్రొక్కించు, మ్రొక్కువడు, మ్రొక్కుబడి,

మ్రొక్కులదేవర, మ్రొక్కులయ్య, మ్రొక్కువేయు

మ్రొక్కుడు వి (√మ్రొక్కు) నమస్కారము... "మ్రొక్కుడుగేలు" .. పాండు. 1 ఆ (శ ర)

మ్రొక్కుబడి = మొక్కుబడి. వి (మ్రొక్కు + బడి) దేవతాప్రార్థన (శ ర.).

మ్రొక్కులదేవర. వి. (మ్రొక్కులు + దేవర) సూర్యుఁడు.

సీ. ముచ్చెలువులయిక్క మ్రొక్కులదేవర గాముల
ఱేఁడు జక్కవల ఱేఁడు ..
ఆం. సం. దేవ 18.

మ్రొక్కులయ్య. వి (మ్రొక్కులు + అయ్య) సూర్యుఁడు.

శ్లో. అభిషేకప్రియ శ్శివః అలంకారప్రియో
విష్ణుః, నమస్కారప్రియః సూర్యో బ్రాహ్మ
ణో భోజనప్రియః.

మ్రొక్కువేయు. అ క్రి (మ్రొక్కు + వేయు) నమస్కారము చేయు.

సీ మంత్రీంద్రుఁడు గజోత్తమముఁ దెచ్చి యంకు
శంబు నర్పించి కేలితో మ్రొక్కువేయ .
కువల 4 218.

మ్రొగ్గఁబడు–మొగ్గఁబడు. అ. క్రి (మ్రొగ్గన్ + పడు స్వార్థమున.) 1 ముందునకుఁ బడు

కం. పడగొంగణంబులు గొని పడఁ, బొడిచిరి
కుంతధరు లుగ్రశూలంబుఁ జేఁబడు వాయి గజ
శతలి సాగ్వడి పడి మ్రొగ్గఁబడ మిట్టిపడ
రథ్యమువన్ కు స 11. 718.

2. మ్రొగ్గు, వ్రాలు.

మ ధనిచక్రము గ్రక్కువాగదల దిగ్గ తావళ
శ్రేణికా గర్భముల్ మ్రొగ్గఁబడన్ ఓళావలయు
ముత్కృష్టంబుగా నిబలం, బుడులం బాఱఁగ
భీష్ముఁ డేఁగవిసె... భార. భీష్మ. 3. 282.

గీ. ముక్కు వ్రాలుట కర్ణముల్ మ్రొగ్గఁబడుట,
రదనవై వర్ణ్యము ... సూచకములు సద్యో
మృత్యు గోచరతకు... భార. శాం. 6. 128.

మ్రొగ్గతిల(ల్ల)ఁబడు అ. క్రి. (మ్రొగ్గతిలన్ + పడు. స్వార్థమున.) మోఁకరిల్లఁబడు.

వ. వివిధవిశిఖపరంపరలు పరఁగింప ముందటి కాళ్లు
దునిసిన మ్రొగ్గతిలఁబడియును మోరలు పఱియ
లైన నెఱి తప్పం గూలియు.
భార. భీష్మ. 3 232.

ఉ. పప్పన రెండుచేతులను నిమ్ముగఁ బట్టి యమర్చి
యెత్తఁగా, నోపక మ్రొగ్గతిల్లఁబడి యుద్గతఘ
ర్మజలార్ద్రదేహుఁ డై భార అర. 3. 329

మ్రొగ్గతిలు(ల్లు) అ క్రి. (√మ్రొగ్గు.) 1. మోఁకరిల్లు

కం అగ్గలిక మెఱసి కడఁగుచు, మొగ్గరములు
గడచి పోయి మునుమును మఱఁదిన్, మ్రొగ్గ
తిలఁ జేసి దీనికి, సిగ్గువడని నిన్ను నేమి చెప్పుదు
చెప్పుమా. నిర్వ 5. 123

చం ... దిక్తటాంతవారణము లు మ్రొగ్గతిల్లఁగ
ధరావలయంబు వడఁకుపట్టగన్
[illegible]

ఉ వెగ్గల మైనపొంపుఁ గడు పీఁకన యెత్తఁగఁ
బోయి ముందఱన్, మ్రొగ్గతిలం బడెన్...
పం. 1. 21.

చం. అపుడు ధరాతలంబు బదరె నద్రులు మ్రొగ్గ
తిలెన్ దిశాతల, ద్విపములు దిద్దిరం దిరిగె..
రంగా. 3. 54

2 చతికిలఁబడు.

గీ .. మత్స్యయంత్రశికే, నంగనుఁడును నొగలపై
బ్రమ్మదినట్లు, మ్రొగ్గతిలఁ జాగి బలితంపు మూర్ఛ
నొందె భార. విరా. 4 178.

కం. ... అ, వగలాడిసాని యానంపుఁగి మొగ్గం
బగలఁ ద్రొక్కఁ బగ మ్రొగ్గతిలన్...
అహ. 2 56

మ్రొగ్గు అ. క్రి. 1. ముందునకుఁదూలు.

వ. ... ఘోటకంబు వెగ్గలంబుగ మ్రొగ్గియు
వగ్గలిక చెడక మోకరించుకొని ...
మనుచ. 4. 115.

సీ. ఎదురువానకుఁ దల యొత్తక యేఁగుచో
ముందఱ గానక మ్రొగ్గువారు ...
చంద్ర. 5. 39.

2 కూలు.

సీ. శిరములు తెగిపడ ధర మ్రగ్గువారును మొగి
పాదములు ద్రెవ్వ మ్రొగ్గువారు ...
భా. రా యు. 1494.

ఉ. మ్రొగ్గెడు వాహనంబులును మోములు
వాఁకఁగ వాహనంబులన్, డిగ్గి తలంగునై చికుల
నేలకుఁ గష్టపుంజొప్పు సొప్పడన్ ...
భార. కర్ణ. 2. 355
భార. విరా. 3. 163.

3. కమరు, ఉడుకు.

ఉ. నన్ను నీ,కొమ్మలు నమ్మినారు మరు
కోలల కగ్గము చేసి పోవఁగా, ముమ్మర మైన
తాపమున మ్రొగ్గెదరో యవఁ డంబుజాతుఁడు..
భాగ. 10. పూ. 1214.

4. మోకరిలు.

ఆ. పాఱ లేక చాలుపడ డొల్లె భటకోటి,
దరులు గిరులు గూలుకరణి మ్రొగ్గె ...
నిర్వ. 3. 22.

సీ. . కరిని వైచిన నది సురసుర మ్రుక్కుచు
ధరణిపై మ్రొగ్గిన తత్క్షణంబు ...
దశా. 2 437.

5 కుంగు.

కం, పొంఁబోరి నెగయుచు మ్రొగ్గుచు, ధరణిస్థలిఁ
బొరఁగఁ [illegible] డుచుఁ దలకొని శిఖం, బోఁసిన
వయ్యు వాయంబులు, ధరియింపవు కొంత
తడవు పల్యాణంబుల్. పారి. 4. 68.

6 తొట్రుపడు, తడఁబడు.

ఉ. దగ్గినచెక్కులుం జెమట గాఱెడు మోములు
వాడి వత్తలై, తగ్గినమేనులు న్వణఁకు
దార్కొనుకొనులు సారెసారెకున్, మ్రొగ్గెడు
పాదముల్ మదుల ముంచినఖేదము తెంద
సోఁకుచుఁన్, వెగ్గల మైనయూర్పులును విన్నని
మోములు గానిపింపఁగన్. విప్ర. 2 53.

7. వెల్లివిరియు.

గీ. క్రాఁగుపై మ్రొగ్గు తెలినిగ్గుఁ గ్రాఁగి పొంగ,
పొంగుపా లని పై నీరుఁ జల్లి చల్లి, యల్లు
కొనునట్టి వెన్నెల నల్లుకొన్న,యన్నుమిన్నలు
విహరించి రన్నివగల. రా వి, 3 13.

8 ఎక్కువ, ఆధిక్యము.

వ .. నిచ్చలపుటగ్గలికలం దగ్గు మ్రొగ్గులు లేక...
కళా. 3. 278.

జ మ్రొగ్గఁబడు, మ్రొగ్గతిలఁబడు, మ్రొగ్గతిలు.

మ్రొద్దు-మొద్దు. వి. స్థాణువు

కం. విను మిఁక మ్రొద్దుము గాడిద, నెనుపోతును
లొట్టిపిట్ట నెక్కిన నన్నం,బును బిండియు
నువ్వులు గలఁ, దివఁ గన నగుఁ గీడు వసుమతీ
వరతిలకా. ద్వా. 9. 77.

మ్రో

మ్రోఁక. వి. (సం. గోముఖమ్.) అలుకు.

సీ కస్తూరి మ్రోఁకపైఁ గర్పూరమౌక్తిక పంగ్
వల్లులు నొప్పె న గణముల ..
కు. సం 8. 42.

మ్రోఁకరించు = మ్రోఁకరిల్లు. అ క్రి. మోఁకాళ్లు భూమికిఁ దగులునట్లు పడు.

ద్వి. మ్రోఁకరించుచు వంగి [illegible] నేఁగ.
ఐస. స్వ. 7. 716 పం.

మ్రోఁకరిలు = మ్రోఁకరించు. అ. క్రి మోఁకాళ్ల నేల తాకునట్లు ముందఱి కొఱఁగు.

వ. జరాసంధు సంధిబంధంబు వెస్సి వ్రేసి పెడి
దంపుఁ బిడికిటం బొడిచి యుఱక యఱచేతం
బఱచిన మ్రోఁకరిల్లం బడి తూలుచు నతండు
నేతిగద ప్రిదిలి పడ... హరి. ఉ. 1. 136.

మ్రోఁకాలు = మోఁకాలు. (మ్రో.దు + కాలు.)

వి. ఔ. జానువు. (చి. ని. బ. మ్రోఁకాలాలు, మ్రోఁకాళులు, మ్రోఁకాళ్లు.)

ఉ. ... నేలపయిం బడం దిగిచి నిష్ఠురభంగి నుఱ,
స్థలంబు మ్రోఁ, కాల నొగిల్చి యేపున మొగం
బతిదారుణ ముష్టి నొంచె ...
భార. సౌ. 9. 149.

సీ. నేలయు నింగియుఁ దాలముల్ వాయింప
నెండమావులఁ బట్ట బండతలయు, మ్రోఁకాలు
ముడివెట్ట... కు. సం. 8. 125.

గీ. స్కంధపీఠంబుమీఁద నాఁగలి దగిల్చి. [illegible]ట్టి
పగతుని నిల బోరగిలి పడంగఁ, గడిమిఁ దిగిచి
మ్రోఁకాళులఁ గలయఁ గ్రుమ్మి. చదిమి
నెత్తురు మెదడును జెదరఁ జంపె.
హరి. ఉ. 1. 154.

మ్రోఁగు. అ. క్రి. 1. మొరయు, శబ్దించు.

కం. మేమునింతరాట్టహాసము, రోదసి పగులంగ నట్లు
మ్రోఁగుమ ఘంటా, నాదితరథుఁ డగువాఁడు
మహోదరుఁ డను యాతుధానుఁ డుర్వీనాథా.
భా. రా. యు. 797.

వ. అల్లనల్లన యోగపాదుకాయుగళంబు గల్లు
గల్లున మ్రోఁగ... హం. 5. 51.

2. బుసకొట్టు.

ఉ. క్రొక్కారుపడ్డభోగిగతి మ్రోఁగి ఘట్టితా
హతిఁ గొన్నయగ్గియ ట్లొక్కుల మం[illegible]...
కవి. [illegible]

కం. [illegible] [illegible]
[illegible] మున్. [illegible]
మ్రోఁగుచు నాగిని. [illegible]
[illegible]చుఁ బట్టెన్ ... ద్వా. 5. 101.

3. గుఱ్ఱువెట్టు.

చం. ... అతిభీకరదుస్సహాపుండరీక ముఖ్యుఁడు తన
నిద్ర మేల్కొనినపోలిక మ్రోఁగుచు చిట్టు లేచి
యవ్వెడఁ గగు విప్రుఁ గూయించఁగఁ జేసి
మృతుం బొనరించి మ్రింగె ...
కేయూ. 3. 33.

4. పశులు మొదలగునవి కూయు.

మ. ... శివాశృంగముల్, చిటికల్ వైచిన
మ్రోఁగుపారువములుం జేకానుకల్ సేయు
చున్. వేం. పంచ. 5. 192

5. మొఱుగు.

వ. ఘనఘనాఘనఘర్ఘరధ్వానసమధ్వనులు చెలంగ
మ్రోఁగుచు... మనుచ. 4. 37.

6. కేకలు వేయు.

కం. మ్రోఁగుచుఁ దూపులు తూపుల, నాఁగుచు
దుస్తరశరతతారుణవారిం, దోఁగుచు మూర్ఛా
దశలం, దూఁగుచు రేఁగుచుఁ జెనఁగ దొనకొని
రాజిన్. రామా. 8. 117.

7. పలుకు, మాటాడు.

ఉ. లోఁగక వార లవ్వనములో విహరించి రొక
ళ్లొకళ్లకై, యేఁగుచుఁ గమ్మపూఁ బొదరు
లీఁగుచుఁ దేనియసోనవానలం, దోఁగుచు
దూఁగుటుయ్యేలలఁ దూఁగుచు నొక్కతె
కోయిలుగుత్తికి, న్మూఁగుచుఁ గంతువీణె లన
మ్రోఁగుచు నొండొరుచేతు లాఁగుచున్.
కళా. 3. 17

మ్రోఁత (√మ్రోయు) ధ్వని.

సీ. శ్రవణపుటంబులు వ్రయ్యఁగఁ దాఁకి సంఘో,
షంబు గావించె గుణము మ్రోఁత ...
భార. విరా. 4. [illegible]0.

ఉ. ... పూవులు గోట మీఁటుతటిఁ బోయెడి
తేఁటులమ్రోఁత... [illegible]ను. [illegible]

కుపల. [illegible]

మ్రోఁతుపు. వి. మోసఁగు, [illegible]ము [illegible]
పి భా. శ. 1094. Ep. Ind. [illegible]

మ్రోకు-మోకు. వి. 1. లావుత్రాడు, పగ్గము.

సీ. పనకపుమ్రోకునఁ దనరెడుసుంచుపంతమూపిక్రి-
నుత్పుల్లదామమున వమరి .
హరి. ఉ. 2. 82.

కం. అలుకను రాఘసు బందలు, [illegible] ఐటు

తెంచి చూచి భర్జించును మ్రోకులఁ బావని
ఘనసంధులు, బలువుగ బంధించి పట్టి పైపైఁ
దివియన్. భా. రా. సుం. 418.

సీ. వంకదారంకుఁ జేరి వాటిటిడద్దడంబులు పేర్చి
కొమ్మల మ్రోఁకు వైచి
ఉ. హరి. 3. 34.

2. నాఁగటికిఁ గట్టుత్రాడు.

సీ కలప మనంగను హాల మొప్పు ... గఱవ నాఁగ
మీఱుఁ దదుపకరణ మాబంధమ్ము బరగు మ్రో
కనఁగను. ఆం. భా. 2. 261

మ్రోడు-మొరడు, మోడు. వి. స్థాణువు, కొమ్మలు పోయినచెట్టు.

చం. ...ధూర్జటికంటికడిందిమంటలో, నడపొడ
గానరాక తెగటారియుఁ గాలినయట్టి మ్రోడు
కై, వడి రతిలోచనాంబువులవాన నిగిర్చితె...
మను. 3. 48

2 మొండి [illegible] భాగము, మొక్కపోయిన భాగము.

ఉ. ఓకముఖామజుండు దనకర్ణఘోణలు, మ్రోడ్గ
గ్రుమ్మరించు ముదురునెత్తు, రెల్ల యొడలుఁ
దడుప నెఱసంజ బడమటి, పెన్న వెలిఁగి.
నట్లు మేను వెలుఁగ రామా. 5. 149.

వి. మొండి, కొంతభాగము తెగినది

కం. కరిఘటలు మీఁగ భీముఁడు, పరభసముగ
నేయునారిసంబుల మ్రోడై, దరిఁ బడి రూపఱి
నను దిన, కరుసిగములఁ దమము పరియఁగ తో
దోఁచె నృపా భా. భీష్మ. 1. 66.

మ. ... అప్పరిమాత్రుంబు ప్రశస్తమై చనివెన్
బాహాపనంబంతయున్, మురియఁ జేసి శిరంబు
లెల్లఁ దునిమెన్ మ్రోడై తదీయాంగ మ, క్కార
డారం దవతోఁటి నిల్కడన నిక్కాఁ గొంత సే
పద్దివిన్. హరి. పూ. 4. 175.
హరి ఉ. 9. 188.

జ: మ్రోడుపడు.

మ్రోడుపడు అ. క్రి. (మ్రోడు + పడు) మొండి యగు, అవయవరహితమగు, చెడు.

కం పఱసి రథికులను సూతుల, నఱకిన మ్రోడు
పడి యుండె నానారథముల్ ...
భా. భీష్మ. 2. 39

ఆ. ... కర్ణనాసికములు కరతలంబు, మ్రోడు
పడఁగ. దశకు. 10. 81.

ఉ తెరుఁ బొప్పు మ్రోడువడ దేఁకువ లేని
పదాతికోటి నుగ్గై రుధిరంబులో మునుఁగ .
భా. ద్రో. 1. 273.

మ్రోయించు స. క్రి. (√మ్రోయు.) 1. మ్రోయఁ జేయు

ఉ. అంచితతాళకేతుకిరణాళి మెఱుఁగులు గాఁగ
మౌర్వి మ్రోయించుట గర్జచందముగ నేచి
విరోధిదవానలంబు మాయించు శితాస్త్ర
వర్షమున. భా. భీష్మ. 1. 62.

మ. ఇటు రా చూతువు చేతి [illegible] మ్రోయిం
చెన్ [illegible] బప్పుడున్. ఉ. హరి. 1. 45.
ఉ. రా. 3. 170

2. ప్రకటించు

గీ తాను పెఱయు దాదియు దిక్కుఁ బుట్టి
సాతను డయు నిక్కార్యమన్య తెలుఁగ,
కుండ సుతుఁ డని మ్రోయించె యుక్తి పేర్మిఁ,
బెనుఁ బెరఁగి యక్కన్య జవ్వనము జెంది...
కేయూర. 1. 74

ప [illegible] దరష్టంబు
ప్రాపింపఁగల [illegible] ను వార్త మ్రోయించి .
[illegible] 8. 63

మ్రోయు అ. క్రి. 1. ధ్వనించు, శబ్దించు, గర్జిల్లు

ఉ ఒక్కట దిక్కుంభురోత్తముల్ గుడిచిన, మొనసి
[illegible] దాన మ్రోయు శంఖ, మొక్క నిమిష
మేని యుడుకగ మ్రోసె న,య్యధ్వరోత్సవంబు
నన్నివాఁకు. భా. సభా. 2. 115.

మ ... రత్నాల తాటంకముల్, మొరయ

న్నూపురమేఖలావలయముల్ మ్రోయఁగ.
హం. 6. 117.

కం. మ్రోసెం దమయంతఁ దూర్యము లపధ్వనులై.
భార. విరా. 5. 86.
భార. ద్రో. 5. 103.

2. కూయు, అఱచు.

పంచచామరము ధరంబు లొడ్డగిల్లెఁ ద్రెళ్లెఁ దార
లాఱె నగ్ని భాస్కరుఁడు మాసె మ్రోసె
జంబుకంబు లంబురాసుల, బ్బిరంబు గాఁగఁ
గ్రాఁగి పొంగె... దశా 2 168.

గీ. ఎట్టకేలకు నలుక రేయెల్లఁ దీర్చి, యువిద
యధరామృతము గ్రోలుచున్న నాకుఁ బాన
విఘ్నంబుగా మ్రోసెఁ బాపజాతి, జాతి
చండాల మైనవేసడపుఁగోడి. క్రీడా. 59.

3. రొదసేయు.

చం. అడుగులమీఁద వ్రాలె దివిజాగ్రణి తత్కుశ
లంబె నెమ్మితో, నడిగెడురీతి మౌళికుసుమా
గతషట్పదపంక్తి మ్రోయఁగన్. పారి. 3. 5.

చం ... తుమ్మెద ల్కొలఁకుల మ్రోసి...
నీలా. 2. 44.

4. (శబ్దరూపమున) వ్యాపించు.

చం. ఘనచరణాభిఘాతములఁ గంసుకిరోమణు
లుర్వి రాల్చి యి,య్యనుపమశౌర్యుఁ డంఘ్రి
నఖరాభిహతిం గరికుంభపీఠభే,గన వెడలి ది
మౌక్తికవితానము రాల్చు మృగేంద్ర [illegible]
ము.బు ననుకరించెఁ దద్ఘ్నలు మ్రో[illegible]
మున్నవి లోకపుబ్బ్యుగాన్ ....
[illegible]. ఉ. 4. [illegible].

చం. ...అప్పులు కెల్లెడ మ్రోసె నత్తటిన్.
వశకు. [illegible]. 1[illegible]8.

శా. ఆనిష్ఠానిధిగేహసీమ నడురే యాలించినన్
మ్రోయు నెం,తే నాగేంద్రశయానుపుణ్య
కథలుం దివ్యప్రబంధానుసం,ధానధ్యానము
నాస్తి శాకబహుళా నాస్త్యుష్ణతా నాస్త్య

పూ,పో నాస్త్యోదనసౌష్ఠవం చ కృపయా
భోక్తవ్య మన్మాటలున్. ఆము. 1. 84.

స. క్రి. పలుకు, చెప్పు, బోధించు

అయవిభాతి. తొడఁగి శ్రుతి మ్రోయునది పెడ
చెవులఁ బెట్టి చనుగడుపుటకి నేది గతి కడపట
నుమేశా. భోజరా. 7 11.

ఖ: మ్రోఁత. మ్రోయించు.

మ్రోల. వి 1. ముందు, పురోభాగము.

ఆ. ... రౌద్రయామ్యసామగాన, ముఖరితాస్యుఁ
డగుచు మ్రోల ధౌమ్యుం డేఁగె, సకలజనులు
శోకబధిఁ దేల. భార. సభా. 3. 301.

సీ. వేఁకిసమదసమాటోప మొదవ నాభీల శంఖము
దన మ్రోల మ్రోయ.... భార కర్ణ. 1. 60

మ. ...దీర్ఘకరాబ్జంబుల నానదీజలములం గట్టెన్
వడిన్ నీరు మ్రో,లకుఁ బెల్లుబ్బ గజాగతుం
డయిన యాలంకేశుపైఁ దొట్టఁగన్.
భాగ. 9 439.

2. ఎదురు, సమ్ముఖము.

సీ. కాలాగ్నిరుద్రుని మ్రోల నిల్చుట యెట్లు కొఱ
విని దల గోఁకికొనఁగ నగునె ...
జాహ్నవి. 1. 117.

గీ. ఒలికినరిసంబు లురిలినఫలము లధిపు మ్రోల
నిడి పల్కి రుద్యానపాలు రపుడు ...
వసు. 1. 133.

3. సమీపము.

సీ. [illegible] నేర్పరి జన్నిదంబుల మ్రోలఁ బాగ
[illegible] ముదు ముత్యాల సరులు ..
భీమ. 1. 40.

ము. ... కంఠద్వేషిసాంబాదిక, దనుజు స్నాత్యకి
ముఖ్యసోదరులు నానాబంధుసంతానమున్,
దవ మ్రోల న్వసియింప... పారి. 2. 18.

మ్రోవు-మ్రోఁగు, ధ్వనించు.

చం. ...ఒకకొంత సేపు మఱిగొబ్బున మిన్నులు
మ్రోవ నుద్ధుర,ధ్వనిఁ బఠియింపఁ జొచ్చెఁ

ప్రణవంబునఁ గూర్చినమంత్రరాజమున్ ..
కాశీ. 2 147.

చం. ... పెన్, దొడవులు ప్రోవఁ బయ్యెద
చనుంగవ చక్కి నొకింత చూపఁగా, వడి
మగుడంగ నేఁగుచెలువం గని నవ్వుచు నింతు
లింపువన్ యయా. 5. 14.

మ్లా

మ్లానమనసుఁడు సం. విశ. న్. అధైర్యపడిన మనస్సు గలవాఁడు, (మనమున) అధైర్యపడిన వాఁడు.

మ్లానము. సం. విశ. (అ, ఆ అ.) 1. వాడినది. 2 దుర్బలమైనది, నీరసముగానున్నది. 3 నల్లనిది 4. మురికిది, మలినము

వి అ న వాడుట, మ్లాని

మ్లాని సం. వి. ఇ. స్త్రీ. 1 వాడుట శోషిల్లుట 2. మురికి, పరిశుభ్రత. 3. కాంతిక్షయము.

మ్లాయత్ సం. శత్ర వాడుచున్న

మ్లిష్టము. సం. విశ (అ. ఆ. అ) 1. అస్పష్టముగాఁ బలుకఁబడినది, స్పష్టముగానిది (మాట.) 2 వాడినది

మ్లే

మ్లేచ్ఛకందము. సం. వి. అ పుం. వెల్లుల్లి (వృ. వి).

మ్లేచ్ఛనము. సం. వి అ న. 1 అస్పష్టముగా మాటలాడుట 2 అపశబ్దములతో మాటలాడుట.

మ్లేచ్ఛభోజనము. సం వి. అ. న. 1. గోధూమము 2. యావకాన్నము, యవలయన్నము.

మ్లేచ్ఛము. సం. వి. అ పుం. 1 ఒకానొకదేశము, ప్రత్యంతదేశము

వ. .. మచల్లకంబు మట్టి మ్లేచ్ఛంబు మెట్టి దరదంబు దాఁటి. ఉ. హరి. 2. 37.

2 అపశబ్దము, సం. వి. అ. న రాగి, హింగులము, ఇంగిలీకము.

మ్లేచ్ఛముఖము. సం. వి. అ. న. తామ్రము, రాగి

మ్లేచ్ఛాఖ్యము. సం. వి. అ. న రాగి, తామ్రము

మ్లేచ్ఛాశము. సం. వి. అ. పుం. గోధుమలు

మ్లేచ్ఛాస్యము సం. వి అ న. తామ్రము, రాగి

మ్లేచ్ఛితము. సం విశ (అ ఆ అ) 1. అస్పష్టముగా (అవ్యక్తముగా) సంభాషింపఁబడినది (పలుకఁబడినది), అనాగరకులరీతినిఁ బలుకఁబడినది.

వి అ. న. 1 ద్వీపాంతరభాష, దేశాంతరభాష. 2 అపశబ్దము

మ్లేచ్ఛుఁడు సం. వి అ పుం. 1. అనాగరకుఁడు, అనార్యుఁడు, ద్వీపాంతరమునుండి వచ్చిన వాఁడు, ద్వీపాంతరాగతుఁడు 2 నీచజాతివాఁడు, గోమాంసభక్షకుఁడై విరుద్ధసంభాషణము చేయుచు సర్వాచారములను వదిలినవాఁడు 3. పాపి, పాపాత్ముఁడు [illegible]

య

ఇది ఒకానొక యక్షరము

య సం విశ (అ ఆ. అ) వెళ్లునట్టివాఁడు

వి అ పుం 1. వాయువు 2. యశస్సు, కీర్తి 3 సంయోగము, కలయిక. 4. గతి, గమనము. 5. వాహనము. 6 త్యాగము. 7. ఆటంకము, అడ్డు 8 సంయమము, ధ్యానము. ఆ. స్త్రీ లక్ష్మి

యంత సం. విశ. (ఋ. త్రి ఋ) నియమించువాఁడు వి. ఋ. పుం 1. హస్తిపకుఁడు, మావటీఁడు. 2. సారథి, రథము, బండి మొ॥ నడపు మనుజుఁడు.

యంత్రకము. సం. వి అ. న. 1. (వైద్యము) కట్టు. 2. [illegible]టిమొఁదొడ్డి, తరమిణిపట్టు పనిముట్టు.

యంత్రకరండిక. సం వి ఆ. స్త్రీ. ఇంద్రజాలము చేయువాని బుట్ట లేక తట్ట లేక సంచి.

యంత్రకుఁడు సం. వి అ పుం యంత్రవిద్య యందు నేర్పరియగు మనుష్యుఁడు.

యంత్రగృహము. సం. వి. అ. న. గానుఁగ

యంత్రగోలము. సం. వి. అ. పుం. ఒకజాతి బటాణిగింజ

యంత్రణ సం. వి. ఆ. స్త్రీ. 1. నిరోధించుట 2. బంధించుట, కట్టుట. 3. నిర్బంధము, ఆటంకము. 4 నిర్బంధమువలనఁ గలిగినశ్రమము, బాధ 5 రక్షించుట, పోషించుట.

యంత్రణము. సం. వి. అ. న. యంత్రణ

యంత్రణి సం. వి. ఈ. స్త్రీ. యంత్రిణి (అని విల్యమ్సు.)

యంత్రతోరణము సం. వి. అ. న. యంత్రముగాఁ గట్టఁబడినతోరణము (గృహద్వారము) ఇటువటుఁ గదుపుటకు మరలతో లేక దారము మొదలగు వానితోఁ గట్టఁబడిన తోరణము.

యంత్రపాతితము సం. వి. అ. పుం. భక్ష్యవిశేషము, జంతిక

యంత్రపేషణి. సం. వి. ఈ. స్త్రీ. పిండి విసరుకొనుటకై తిరుగలి, చేతితోఁ ద్రిప్పెడి యంత్రము

యంత్రము సం. వి. అ. న. పెద్దపనులను అల్పకాలములో (సులువైన శ్రమతో) నిర్వర్తించుట కేర్పఱచిన సాధనవిశేషము (ఉదా. ఘటీయంత్రము, తైలయంత్రము మొ.). 2. బీజాక్షరచక్రము, దేవాద్యధిష్ఠానము 3 (వైద్య.) పాత్రభేదము 4. బంతికలు వేసెడు సాధనవిశేషము. 5. తిరుగలి.

పుం. 1 యంత్రణము 2. ఎద్రి (శ. ర.)

యంత్రించు. సం. స. క్రి. నియమించు.

మ. భృగువంశోద్భవుఁడైనయాదిమునికిన్ బ్రేమన్
మహామూర్తితో, జగదండం బఖిలంబు నిచ్చి మగు
డన్ సర్గంబు నవ్విప్రుఁడున్, దగఁ జూడంగ
వెలార్చె నట్టి రచనాచక్రంబు యంత్రింప
బుద్ధిగరిష్ఠాత్ములఁ బంచెనే వరదుఁడు...
హరి. ఉ. 5. 198.

వ. అనిన నవ్వేలంది వీఁడు దమకించి యున్న
వాఁడు. నాయంత్రించుమాటలకు మున్న కది
యంబడినఁ గర్జంబు దప్పునని విచారించి.
భార. విరా. 2 258.

అ. క్రి. యంత్రమువేయు.

సీ. అహికులాధిపు వ్రాసి యంత్రించి దక్షిణ గంధ
వాహము రాక గట్టువఱతు. కవిక 3. 110

యంత్రిణి. సం. వి. ఈ. స్త్రీ. భార్యయొక్క చెల్లెలు (అని విల్యమ్సు.)

యంత్రితము. సం. విశే. (అ. ఆ. అ.) 1. అడ్డగింపఁబడినది 2. అణఁచఁబడినది. వశపఱచుకొనఁబడినది 3. కట్టఁబడినది బంధింపఁబడినది.

యకృత్తు సం. వి. త్. న. 1. కడుపులోఁ గుడిప్రక్కనుండెడి కాలిజ మనెడి యొకభాగము. కాలఖండము 2 యకృద్భాగమునఁ గలిగెడి రోగము.

యకృదాత్మిక సం. వి. ఆ. స్త్రీ. 1. తైలపాయిక, బొద్దింక 2 గబ్బిలము.

యకృద్వైరి సం. వి. న్. పుం. వృక్షవిశేషము రోహితకము (వృ. వి.)

యక్షకర్దమము సం. వి. అ. పుం. కర్పూరము, అగురు, కస్తూరి, తక్కోలము సమభాగములుగాఁ జేర్చి చేసిన కలపము (కొందఱ యభిప్రాయప్రకారము చందనము, కుంకుమపువ్వు కూడఁ గలుపవలెను).

యక్షగానము సం. వి. అ. న. పూర్వకాలము సామాన్యజనరంజనమునకై నటులు అభినయముతోఁ బాడెడి రగడభేదములుగల పురాణగాథ. (ఉదా—గరుడాచలము. సీతాకల్యాణము. మొ.) అప్ప. 4. 207.

యక్షతరువు. సం. వి. ఉ. పుం. మఱ్ఱిచెట్టు, వటవృక్షము (వాచ.).

యక్షధూపము సం. వి. అ. పుం. గుగ్గిలము, ధూపద్రవ్యము.

యక్షము. సం. వి. అ. పుం. 1. పిశాచము. 2. ఇంద్రునిప్రాసాదము, వైజయంతము 3. కుక్క (వై. ని.). 4. పూజించుట, పూజ.

యక్షరసము స. వి. అ పుం. ఒకవిధమైన మద్యము, పుష్పరసము.

యక్షరాజు సం. వి. అ పుం. కుబేరుఁడు.

యక్షరాట్టు సం. వి. జ్ పుం. కుబేరుఁడు.

యక్షరాత్రి. సం. వి. ఇ స్త్రీ దీపావళిరాత్రి (అ. ని.), కార్తికపూర్ణిమ (వాచ.).

యక్షాక్షి. సం. వి. ఈ. స్త్రీ. కాకజంబుక, గుచ్ఛ (వృ. వి.). పద్రసనిఘంటువు.

యక్షామలకము, సం. వి. అ. న. పిండఖర్జూరఫలము ముద్దఖర్జూరపు పండు.

యక్షావాసము. సం. వి. అ పుం. వటవృక్షము (రా. ని.). మఱ్ఱిచెట్టు.

యక్షి. సం. వి. ఈ. స్త్రీ కుబేరునిభార్య.

యక్షిణి సం. వి. ఈ స్త్రీ. 1 యక్షభార్య, యక్షస్త్రీ. 2 కుబేరునిభార్య (చూ. జక్కిని). 3. ఒకానొకవిద్య, ఇంద్రజాలమునకు సంబంధించినది,

యక్షుఁడు సం. వి. అ పుం. దేవయోనివిశేషము 2. కుబేరుఁడు.

యక్షోదుంబరకము సం. వి. అ. న. అశ్వత్థఫలము (వా. చ.).

యక్ష్మ(ము) సం. వి. అ. న్ పుం 1. శ్వాసకోశసంబంధమైన రోగము, క్షయరోగము 3. వ్యాధి, రోగము అ పుం పూజనము (కే. ని.).

యక్ష్మఘ్ని సం. వి. ఈ స్త్రీ ద్రాక్ష

యచ్ఛత్. సం. శత్ర 1. దానము చేయుచున్న 2. నియమించుచున్న.

యజత్ సం. శత్ర యాగముచేయుచున్న.

యజతము. సం. వి. అ పుం. యజ్ఞద్రవ్యము (కే. ని.)

యజతి సం. వి. ఇ పుం. యాగము.

యజతుఁడు. సం. వి. అ. పుం. ఋత్విక్కు. 2. చంద్రుఁడు

యజత్రము సం. వి. అ న. అగ్నిహోత్రము విచ్ఛిత్తిలేక యెప్పుడును జేయుచుండుట. విణ (అ. ఆ. అ) యజ్ఞోపకరణము (కే. ని.).

యజత్రుఁడు సం. వి. అ పుం. అగ్నిహోత్రి, అగ్నిహోత్ర మెప్పుడును జేయుబ్రాహ్మణుఁడు.

యజనము సం. వి. అ. న. 1. యజ్ఞముచేయుట. 2 యజ్ఞము 3. యజ్ఞముచేసినచోటు, యజ్ఞస్థానము 4. ఈశ్వరునిమూర్తులలో నొకటి (వా. చ.).

యజనించు సం. అ. క్రి. యజ్ఞముచేయు

సీ. ఘృతదక్షిణంబు లగ్నిష్టోమములు పెక్కు యజనించునట్టి పుణ్యాత్మునకును భీమ. ౨ ౬౩.

యజమానుఁడు సం. విణ. (అ. ఆ. అ.) యజ్ఞము చేయుచున్నవాఁడు వి. అ పుం. హోతమొదలగు ఋత్విక్కుల నియోగించిన పురుషుఁడు 2 గృహస్థుఁడు. ఇంటిపెద్ద.

యజము సం. వి. అ పుం. యజ్ఞము (వై. ని.).

యజాతుఁడు సం. విణ. (అ. ఆ. అ.) దాత, ఔదార్యవంతుఁడు.

యజి సం. వి. ఇ. న్. పుం. 1 యజ్ఞముచేయువాఁడు. యజ్ఞకర్త 2. యజము. 3 ధాతుభేదము.

యజి(యి)ంచు. సం. స. క్రి. పూజించు

వ. . వినుము సకలఫలప్రదానపరాయణు నారాయణుం గృతయుగంబువారు శుద్ధసూక్ష్మస్వరూపుం డని భావింతురు త్రేతాయుగంబులవారు యజ్ఞమూర్తియని యజింపుదురు
వరాహ. 10. 13.

సీ. .. నీకు నాపుణ్యతిథిఁ బవిత్ర, హవ్యంబుచే నిన్ను యజియింప సంతృప్తిఁబొందుఁ బరాచంభూతకోటి. వరాహ. 5 87.

యజుర్వేదము. సం. వి. అ. పుం. వాజసనేయి లేక శుక్లయజుర్వేదము, రెండవవేదము. ఋక్సామభిన్నమైన వచనమంత్రాత్మకవేదము. ఇది రెండు విభాగములు కలది. 1. కృష్ణయజుర్వేదము. (తైత్తిరీయము.) 2. శుక్లయజుర్వేదము (వాజసనేయము)

యజుష్పతి సం. వి. ఇ. పుం. విష్ణువు (యజ్ఞరక్షకుఁడు) (శ. ని. విల్యమ్సు.)

యజుస్సు సం. వి. స్. న. 1 యజ్ఞసంబంధమైన మంత్రభేదము (ఋక్సామభిన్నము), 2 యజుర్వేదము 3. యజ్ఞోత్సవము పుం. అగ్ని స్త్రీ న. న స్త్రీ 1 అధ్వర్యుఁడు 2 యజమానుఁడు 3 శిష్యుఁడు (కే. ని.)

యజ్ఞక్రతువు. సం. వి. ఉ. పుం. యాగసామాన్యవాచకము (వై. ని.)

యజ్ఞజాగరము. సం. వి. అ. పుం. తృణవిశేషము. కుశగడ్డి (వై. ని.)

యజ్ఞపతి. సం. వి. ఇ. పుం. యజమానుఁడు. 2 విష్ణువు,

యజ్ఞపశువు. సం. వి. ఉ. పుం. యాగమునఁ జంపఁబడెడి పశువు 1 మేఁక 2 అశ్వము, గుఱ్ఱము.

యజ్ఞపాత్ర(ము.) స. వి. అ. న. యాగసంబంధమైనపాత్ర, కుండ (మొ.)

యజ్ఞపురుషుఁడు. సం. వి. అ. పుం. విష్ణువు.

యజ్ఞబాహువు. సం. వి. ఉ. పుం. అగ్ని (విల్యమ్సు),

యజ్ఞభూషణము సం. వి. అ. పుం. తెల్లదర్భ

యజ్ఞము. సం. వి. అ. పుం. యాగము, క్రతువు, వైదికకార్యము (పంచమహాయజ్ఞములు, బ్రహ్మయజ్ఞాగ్ని) బ్రహ్మయజ్ఞము, దేవయజ్ఞము, పితృయజ్ఞము, భూతయజ్ఞము, మనుష్యయజ్ఞము, అనియవి ఐదు, 3 అగ్ని, 4. విష్ణువు (వాచ.), 5 శివుఁడు, 6. ఆత్మ (శ. సి.).

యజ్ఞయోగ్యము సం. వి. అ. పుం. యాగోపయోగి–ఉదుంబరవృక్షము, మేఁడిచెట్టు.

యజ్ఞవల్లి సం. వి. ఈ. స్త్రీ సోమలత.

యజ్ఞవాటము. సం. వి. అ. పుం. యాగస్థానము, యాగమున కేర్పఱచిన ప్రదేశము

యజ్ఞవృక్షము. సం. వి. అ. పుం. మేఁడిచెట్టు, ఉదుంబరవృక్షము, మఱ్ఱిచెట్టు (రా. ని.)

యజ్ఞశ్రేష్ఠ సం. వి. ఆ. స్త్రీ. సోమలత.

యజ్ఞసారము. సం. వి. అ. పుం. యజ్ఞోదుంబరము (వృ. ని.)

యజ్ఞసూత్రము సం. వి. అ. న. యజ్ఞోపవీతము. జన్నిదము

యజ్ఞసేనుఁడు సం. వి. అ. పుం. ద్రుపదమహారాజు, ద్రౌపదితండ్రి, పాంచాల దేశపురాజు

యజ్ఞాంగము. సం. వి. అ. న. యజ్ఞసాధనము, యజ్ఞమునకుఁ గావలసినది పుం. 1 ఉదుంబరవృక్షము 2 ఖదిరవృక్షము. 3. బ్రహ్మయష్టి, చిఱుతేఁకు (వృ. ని.) ఆ. స్త్రీ సోమలత.

యజ్ఞాంతము. సం. వి. అ. పుం. 1. యాగసమాప్తి. 2. యజ్ఞాంతమునఁ జేయఁబడెడి యవభృథస్నానము. 3 యజ్ఞశేషము.

యజ్ఞారి సం. ఇ. పుం. 1. యజ్ఞరిపువు, శివుఁడు, 2. రాక్షసుఁడు

యజ్ఞార్హము సం. విణ. (అ. ఆ. అ.) యాగయోగ్యమైనది. వి. కృష్ణసారమృగము. (కే. ని.)

యజ్ఞకము. సం. వి. అ. పుం. పలాశవృక్షము. మోదుగుచెట్టు.

యజ్ఞియదేశము. సం. వి. అ. పుం. యజ్ఞములు గల దేశము, యజ్ఞకర్మ యోగ్యదేశము.

శ్లో॥ కృష్ణసారస్తు చరతి మృగో, యత్ర స్వభావతః,
స జ్ఞేయో యజ్ఞియో దేశః (వాచ.).

యజ్ఞియము సం. విణ. (అ. ఆ. అ.) యజ్ఞమునకుఁ దగినది యజమునకు హితమైనది. వి. అ. పుం. 1. ద్వాపరయుగము, 2. ముంజదర్భ (వై. ని.)

యజ్ఞియశాల సం. వి. ఆ. స్త్రీ. 1. యజ్ఞశాల, యాగశాల.

యజ్ఞీయబ్రహ్మపాదపము. సం. వి. అ. పుం. (స్రువాది యజ్ఞసాధనముల కుపయోగపడు) వికంకతవృక్షము (రా. ని.).

యజ్ఞీయము సం. విణ. (అ. ఆ. అ.) యజ్ఞసంబంధమైనది. వి. అ. పుం. ఉదుంబర వృక్షము, మేడిచెట్టు.

యజ్ఞేశ్వరుఁడు సం. వి. అ పుం విష్ణువు

యజ్ఞేష్టము సం వి అ. న దీర్ఘరోహితతృణము, ఒకదినుసుగడ్డి (రా. వి)

యజ్ఞోదుంబరము. సం వి. అ పుం. ఉదుంబర వృక్షము

యజ్ఞోపవీతము సం వి అ న జన్నిదము. యజ్ఞసూత్రము.

శ్లో ఊర్ధ్వ తు త్రివృతం కార్యం తంతుత్రయమధో
వృతమ్. త్రివృతం చోపవీతం స్యాత్తస్యైకో
గ్రంథి రిష్యతే (వాచ.).

యజ్యువు సం విశే (ఉ) యజ్ఞముచేయువాఁడు, యజమానుఁడు వి ఉ. పుం యజుర్వేదాధ్యయనముచేసిన పురోహితుఁడు, అధ్వర్యుఁడు.

యజ్వ. సం. విశే. (న్.రీ న్.) యజ్ఞము చేయుచున్నవాఁడు. వి. న్ పుం. విధిప్రకారము యజ్ఞము చేసినవాఁడు.

యత్. సం స. ద్. ఎవఁడు, ఎవతె, ఏది. (దీనికిఁ దెనుఁగున వ్యస్తప్రయోగ ముండదు.)

కం. మనమున కెద్ది శుభాశ్రయ, మనఘ యెటిం
గిరుపుమటి సమస్తాధారం. బనఁ జనను యద్వ
స్తువు య,న్మరన మశేషోరు దుఃఖమండలిఁ
దెలుచున్. ఆము 3 76

యతనము. సం. వి అ వ. ప్రయత్నము.

యతమానము. సం. విశే. (అ. ఆ. అ.) ప్రయత్నించుచున్నది.

యతము. సం. విశే (అ ఆ అ.) 1. ఆఁపఁబడినది, అడ్డగింపఁబడినది, బద్ధము 2 ఉపరతము. వి అ న 1. ఏనుఁగు నెక్కినవాఁడు తన కాలితో నేనుఁగును దన్నుట లేక తోలుట (హాలా. ని.) 2. నియమనము (కే. ని.). 3. నియతము

ద్వి అగ్నియు ధరియించి యనయంబుఁ గొల్చి
యగ్నిశ్వ మది దనయతముగాఁ బడసె.
పండితా. దీక్షా. 19 పా.

యతి సం. వి. ఈ. స్త్రీ. 1. ఆఁపుట, జయించుట, వశపఱుచుకొనుట. 2. (సంగీ) తాళప్రాణ కలావిశేషము 3. విశ్రమము, వళి 4. విధవ, విగతభర్తృకస్త్రీ 5. రాగము 6. సంధి (వాచ) 7 వాద్యాంగప్రబంధభేదము. (వాచ.) 8. కారాగృహము. (కే. ని) వి. ఇ పుం. 1. సన్యాసి 2. విష్ణువు. వి న్. పుం 1 సన్యాసి, పరివ్రాజకుఁడు. 2 జితేంద్రియుఁడు.

యతిచాంద్రాయణము సం. వి. అ. న సన్యాసులు చేయవలసిన వ్రతభేదము. శ్లో అష్టావష్టౌ సమశ్నీయాత్ పిండాన్ మధ్యదినే గతే నియతాత్మా హవిష్యాశీ యతిచాంద్రాయణం చరన్ (వాచ.).

యతితము సం విశే (అ. ఆ అ) ప్రయత్నింపఁబడినది

యతిని సం వి ఈ. స్త్రీ విధవ, వితంతువు.

యతుక సం వి ఈ. స్త్రీ.. వృక్షవిశేషము (వాచ)

యతూక సం వి. యతుక. (వాచ.)

యత్తము. సం విశే. (అ ఆ. అ) యత్నించునది

యత్నము. సం. వి. అ. పుం 1. ప్రయత్నము, పూనిక. 2. అభినివేశము, పట్టుదల 3. శ్రమము, పాటుపడుట

యత్నించు. సం అ క్రి. కడఁగు, ఉద్యోగించు.

వ. ... ఇంక వివిక్త ప్రదేశంబున నిలిచి నైష్ఠి
కుండనై మోక్షార్థము యత్నించెద
మార్క 2 31.

యత్రత్యుఁడు సం. విశే (అ. ఆ అ.) ఎక్కడనున్నవాఁడు, ఏదేశమున నివసించువాఁడు,

యథా. సం అవ్య. (ఇది తెలుఁగున సమాసపూర్వపదముగనే ప్రయోగింపఁబడును 1 ప్రకారము. (ఉదా—యథాపూర్వము. మొ.) 2. అనతిక్రమణము (ఉదా—యథాశక్తి మొ) 3. అనుసారము. (ఉదా—యథేచ్ఛ మొ.)

యథాకామము. స. క్రి. విశే. ఇచ్ఛానుసారముగా, మనస్తృప్తియగునట్లు.

యథాకామి. సం. విశే. (న్. ఈ న్.) స్వేచ్ఛగలవాఁడు, ఇష్టానుసారము తిరుగువాఁడు.

యథాకాలము. స. క్రి. విశే. సరియగు కాలమున, అదనున.

యథాక్రమము. సం. అవ్య. క్రి. విశే. క్రమానుసారముగా, వరుసగా.

యథాగతుఁడు. సం. విశే. (అ. ఆ. అ) తెలివి లేనివాఁడు, అవివేకి, మూర్ఖుఁడు.

యథాజాతుఁడు సం. విశే. (అ. ఆ. అ) అవివేకి, మూర్ఖుఁడు 2. నీచుఁడు, నీచజాతివాఁడు, అనాగరికుఁడు

యథాతథము. సం. అవ్య. క్రి. విశే. 1 సరిగా, హెచ్చుతగ్గులు లేకుండగా, 2 తగునట్లుగా, ఉచితమైనట్లు, 3. నిజముగా జరిగినట్లు

యథాపురము. సం. అవ్య. క్రి. విశే. వెనుకటివలె, పూర్వకాలమందువలె.

యథాపూర్వము. సం. అవ్య. క్రి. విశే. వెనుకటివలె, ఎప్పటివలె.

యథాప్రాణము. సం. అవ్య. క్రి. విశే. బలానుసారముగా, శక్త్యనుసారమున, యావచ్ఛక్తిని.

యథాభాగము. సం. అవ్య. క్రి. విశే. ఒక్కొక్క విభాగముల ప్రకారము, వాటాల వంతుప్రకారముగా. 2. తగినచోట, అర్హస్థలమున.

యథామతి సం. అవ్య. క్రి. విశే. బుద్ధ్యనుసారముగా, బుద్ధికొలఁది.

యథాముఖీనము. సం. విశే. (అ. ఆ. అ.) అభిముఖముగా నున్నది, ఎదురుగా నున్నది.

యథాయథము సం. అవ్య. క్రి. విశే. 1. సరిగా 2 క్రమప్రకారముగా, 3. చెల్లాచెదరు

కం. ప్రమాసికి బోటియకు సలిల, స్నానమునకుఁ
గాకవి వరసజ్జలచరముల్, లో నెఱిఁగిన క్షితిఁ
బసిం, దానిఁ గమంగొని యథాయథముగాఁ
బఱచెన్. వేం. పంచ. . 177.

యథాయథలు. సం. అవ్య. వి. చెల్లాచెదరు.

కం. అంకిలియు నీరువట్టును, దాఁకిన ప్రజకలము
డిగి యథాయథలుగనే, ప్రమాఁకులకుఁ జేరి.
దశకు 10 87.

చం. దశములు వీనిఁ గన్గొని యథాయథలయ్యె
మరాళకేతనాదులు సమరస్థలిం బడి రెదు
ర్కొని నీవును నేను వీనితోఁ దలపడి పోర
నున్నఁ బనితప్పు నిజంబు ..
జై. భా. 7 181.

సీ. కరమెత్తి ఘీంకారభరవృత్తి పరువెత్తి యశిక
యథాయథలయ్యెఁ గరులు. రా. వి 5 15

యథార్థనాముఁడు సం. విశే. న్. సార్థకమైన పేరుగలవాఁడు పేరును సార్థకపఱచెడి పనులు చేయువాఁడు. శ్లో. పరంతపోనామ యథార్థనామా, రఘువంశము. 6. సర్గ.

యథార్థము. సం. విశే. (అ. ఆ. అ) 1 సత్యమైనది, సరియైనది. 2. అన్వర్థమైనది, అర్థమునకు సరిపడినది, ఉచితము, సార్థకమైనది. అవ్య. క్రి. విశే. 1 సత్యముగా 2 సరిగా, ఉచితరీతిని.

యథార్థవర్ణుఁడు సం. వి. అ. పుం. చారుఁడు, వేగువాఁడు (వాలా. ని)

యథార్థీకరించు. సం. స. క్రి. సత్యముగాఁ దలంచు.

గీ. మంత్రులకు నైజములు మృదుమధురఫణితు,
లవియ యథార్థీకరించి వాయసముఁ బెంచి, యేల
చెడిపో యెదవు... వేం. పంచ. 3. 243.

యథార్హము సం. క్రి. విశే. గుణానుసారముగా లేక విలువ ననుసరించి.

యథార్హవర్ణుఁడు. సం. వి. అ. పుం. చారుఁడు, వేగువాఁడు, దూత.

యథావిధి. సం. అవ్య. క్రి. విశే. విధిప్రకారముగా, శాస్త్రానుసారముగా, తగునట్లు, శాస్త్ర ప్రకారముగా.

యథాశక్తి. సం. అవ్య. క్రి. విశే. శక్త్యనుసారముగా, శక్తికొలఁది.

యథాశాస్త్రము. సం. అవ్య. క్రి. విశే. శాస్త్రమునందుఁ జెప్పఁబడినరీతిగా, ధర్మశాస్త్ర ప్రకారముగా

యథాశ్రుతము. సం. అవ్య. క్రి. విశే. 1 వినినట్లుగా, వినిపింపఁబడినట్లుగా, తెలుపఁబడినట్లుగా. 2 వేదానుసారముగా. వేదప్రకారముగా. విశే. అ. ఆ. అ. వినిపింపఁబడినదానిని ననుసరించినది, తెలుపఁబడినదాని ననుసరించినది

యథాసంఖ్యము. సం. వి. అన. అర్థాలంకార విశేషము. అవ్య. క్రి. విశే. సంఖ్యనుబట్టి. సంఖ్యాప్రకారముగా, వరుసగా,

యథాసంభవము. సం. విశే. (అ. ఆ. అ.) సంభవించినది, సాధ్యమైనది.

యథాసుఖము. సం. అవ్య. క్రి. విశే. సుఖముగా, ఆనందముగా, ఆనందమిచ్చునట్లు. వి. పుం. చంద్రుఁడు (వై. ని.).

యథాసుఖుఁడు. సం. వి. అ. పుం. చంద్రుఁడు.

యథాస్థితము. అవ్య. క్రి. విశే. 1 నిజముగా, సరిగా. 2, ఉన్నదియున్నట్లు

యథాస్వము. సం. అవ్య. క్రి. విశే. 1 ఉచితముగా 2 సరిగా, తనమాటప్రకారముగా,

యథేచ్ఛము. సం. అవ్య. క్రి. విశే. 1. కోరికప్రకారము, ఇష్టమువచ్చినట్లు. 2 కావలసినంతగా, మనస్తృప్తిగా, తృప్తియగువఱకు

యథేప్సితము. సం. అవ్య. క్రి. విశే. యథేచ్ఛము

యథేష్టము సం. అవ్య. క్రి. విశే. యథేచ్ఛ.

యథోచితము. సం. అవ్య. క్రి. విశే. సరియగునట్లు, తగినట్లు.

యథోత్తరము సం. అవ్య. క్రి. విశే. వరుసగా, ఒకటి తర్వాత నొకటిగా.

యదర్థము సం. అవ్య. క్రి. విశే. ఎందునిమిత్తము. ఎందుకు, దేనికై.

యదా, సం. అవ్య. ఎప్పుడు, ఏకాలమున. (తెలుఁగున సమాసపూర్వపదముగనే ప్రయుక్తము.) ఉదా. యథాకృతము, యథాగతుఁడు,

యదీయము. సం. విశే. అ.ఆ.అ. ఎవనిసంబంధమైనది, ఎవరది, దేనికి సంబంధించినది, దేనిది.

యదువు సం. వి. ఉ. పుం. 1. యయాతిదేవయానులకుఁ బుత్రుఁడును యాదవుల కాదిపురుషుఁడునగు,నొక రాజు 2. మథురాపురమునకుఁ బ్రాంతమునందున్న నొక దేశనామము, దశార్హదేశము 3, యదువంశీయుఁడు 4 మనుష్యుఁడు (కే. ని.).

యదృచ్ఛ. సం. వి. అ. స్త్రీ. 1. ఇచ్ఛచొప్పున, ఇష్టము వచ్చినట్లుచేయుట. 2. ఆకస్మికముగా సంభవించుట, ప్రయత్నములేకయే ప్రాప్తించుట.

యదృచ్ఛాభిజ్ఞుఁడు సం. వి. అ. పుం. తనంతటతానే వచ్చినసాక్షి, ప్రయత్నములేకయే వచ్చిన సాక్షి. దబ్బాటుసాక్షి.

యదృచ్ఛాశబ్దము సం. వి. అ. పుం. గుణాదులను దెలుపని నామవాచకము, సంజ్ఞాశబ్దము, సంజ్ఞావాచకము, (డిత్థ. డవిత్థాదికము.)

యదృచ్ఛితుఁడు. సం. వి. అ. పుం. స్వయందత్తుఁడు, పుత్రునిగా స్వీకరింపుమని తనంతటతానే వచ్చిన వాఁడు,

యదృవిష్యుఁడు సం. వి. అ. పుం. తన ప్రయత్నములేకయే కావలసినది యవునని యూరకుండు వాఁడు (వై. ని.).

యద్వదుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) అనుత్తరుఁడు, సమాధానము చెప్పనివాఁడు (వై. ని.).

యద్వృత్తము సం. వి. అ. న. సాహసకార్యము. (విల్యమ్సు)

యభనము, సం. వి. అ. న. రతి, సురతము

యమకము, సం. వి. అ. పుం. సంయమము. 1 (వ శబ్దాలంకారభేదము 2. యుగళము, జంట 3. కవలలు, యమలులు. 4. నూనెతో కలిసిన నేయి పేరు (వై. ని.) విశే. (అ. ఆ. అ.) నియమించువాఁడు (కే. ని.).

యమకింకరుఁడు. సం. వి. అ. పుం. యమదూత.

యమకీటకము సం. వి. అ. పుం. 1. అడవిపేను. 2 వానపాము. ఎఱ్ఱి (విల్యమ్సు). 3. కుమ్మరిపురుగు. (శ. ర.) 4. జలజంతువిశేషము, ఘుర్ఘురి (రం. ని.).

యమకీలుఁడు సం. వి. అ. పుం విష్ణువు విల్యమ్సు)

యమకుఁడు. సం. విణ. (అ ఆ అ) కవలపిల్లలలో నొకఁడైనవాఁడు. వి. అ. పుం. 1. కవలతో నొకటి, జంటలో నొకఁడు, జతగా నుండువాఁడు.

యమకోటి సం. వి. ఇ. ఈ. స్త్రీ. లంకకుఁ దూర్పుదిక్కున నున్న పురాణప్రసిద్ధమైన పట్టణము, దేవనిర్మితమైనది.

యమఘంటము సం. వి. అ. పుం. (జ్యోతి.) యోగవిశేషము..

యమజుఁడు. సం. విణ. (అ ఆ అ) కవలలుగాఁ బుట్టిన వారిలో నొకఁడు

యమదంష్ట్ర. సం. వి. ఆ. స్త్రీ. 1. యమునికోఱ, యముని దంతము. 2 మృత్యుముఖము. (ఆశ్వయుజమాసమునఁ దుదియెనిమిది దినములును కార్తీకమాసమంతయును యమదంష్ట్రాదినములు) ఇవి రోగదినములుగా నెంచబడినవి యమదశనములు (వాచ.).

యమదగ్ని. సం. వి. అ. పుం. జమదగ్నిముని (వాచ.).

యమదలము. సం. వి. అ. పుం. ఒకానొక వృక్షము, అశ్మయోని (రా. ని.).

యమదూత. సం. వి. అ. పుం. 1. మృత్యుదూత, యమభటుఁడు. 2. కాకి (విల్యమ్సు).

యమదూతకుఁడు. సం. వి. అ. పుం. 1 యమభటుఁడు యమదూత. 2 కాకి.

యమదూతిక. సం. వి. ఆ. స్త్రీ. చింత తింత్రిణీ.

యమదేవత సం. వి. ఆ. స్త్రీ. భరణీనక్షత్రము

యమద్రుమము. సం. వి. అ. పుం. శాల్మలీ వృక్షము, బూరుగుచెట్టు (వాచ.).

యమద్వితీయ. సం. వి. ఆ. స్త్రీ. కార్తిక శుక్ల ద్వితీయ, భ్రాతృద్వితీయ, ఆఁడుతోఁడఁబుట్టువులు అన్నదమ్ములకు భోజనము పెట్టఁదగినదినము.

యమధాటి. సం. వి. ఈ. స్త్రీ. ఆయుధవిశేషము, జయుదాడి.

యమధారము. సం. వి. అ. పుం. రెండువైపుల వాఁడిగల యొకవిధమగు కత్తి, అట్టియాయుధము.

యమనము సం. విణ. అ. ఈ. అ. నియమించునది. వి. అ. న. 1. ఆఁపుట, అణఁచుట. 2 బంధించుట. 3 మించుట. 4 నియమించుట, ఏర్పఱచుట

యమనిక సం. వి. ఆ. స్త్రీ. = యవనిక, తెర, తిరస్కరిణి.

యమనుఁడు. సం. విణ. అ. ఈ. అ. నియమించువాఁడు. వి. అ. పుం. యముఁడు, మృత్యుదేవత.

యమపాశము సం. వి. అ. పుం. యమునిపాశము. యముఁడువేయు నురి.

యమప్రియము సం. వి. అ. పుం. వటవృక్షము, మఱ్ఱిచెట్టు

యమభగిని సం. వి. ఈ. స్త్రీ 1 యమునానది 2 పార్వతి (వై. ని.).

యమము సం. వి. అ. పుం. 1 అణఁచుట 2 వశములో నుంచుకొనుట 3. ఇంద్రియనియమము ఇంద్రియముల స్వాధీనతలో నుంచుకొనుట 4. అహింసావ్రతము 5 యమనియమాసనప్రాణాయామప్రత్యాహారధ్యానధారణసమాధు లను నెనిమిది యోగాంగములలో మొదటిది 6. కాకి. 7 రెండుసంఖ్యకుసంకేతము న. 1. కవ, జంట — భరణీ నక్షత్రము. 2. (వ్యాక.) ప్రాతిశాఖ్య ప్రసిద్ధమైన వర్ణవిశేషము. 3. అష్టవిధములగు నశ్వగతులలో నొకటి (కే. ని.).

యమరథము. సం. వి. అ. పుం. 1 మహిషము. 2. యమునిస్యందనము (కే. ని.).

యమరాట్టు. సం. వి. ట్. పుం. యముఁడు, మృత్యుదేవత.

యమలపత్రము. సం. వి. అ. పుం. కోవిదారము, అశ్మంతక వృక్షము.

యమలము. సం. వి. అ. పుం. రెండుసంఖ్యకు సంకేతము, జోడు. అ. న. జత. కవ.

యమలి. సం. వి. ఈ. స్త్రీ 1. జత, జోడు, కవ. 2. రెండు ముక్కలుగల బట్ట.

యమలుఁడు. సం. విణ. (అ. ఆ. అ) కవలలో నొకఁడు. ద్వివ కవలు.

యమళిక. సం వి ఆ. స్త్రీ. చర్మవాద్యవిశేషము, జమళిగ (శ. ర.)

యమవ్రతము సం. వి. అ న. రాజధర్మవిశేషము, పక్షపాతము లేక పాపులను శాసించుట (రం ని).

యమసూర్యము. సం వి. అ న పడమర ముఖముగల గది యొకటియు నుత్తరముఖము గల గది యొకటియుఁ గల పెద్దయిల్లు. (విల్యమ్సు).

యమస్వస. సం. వి. ఋ. స్త్రీ. 1. యమునానది 2. దుర్గాదేవి.

యమి. సం. విశే. (న్. న్. న్.) సంయమము కలవాఁడు. వి. న్. పుం. 1. కామాది వికారముల నణఁచినవాఁడు, ముని 2. హంస. (అము. 4 శ. ర.) ఈ. స్త్రీ యమునానది.

ద్వి. ద్యావాపృథువులు, భూమ్యాకాశములు

యమించు సం. స. క్రి. అణఁచు.

ఉ. నిక్కమునట్ల కాన తగునీతిపరుల్ పురలుక్కివంబునన్, మిక్కిలియైన వారిని యమింపక తక్కుదురే ధనేశ్వరుం డక్కట, లెస్సనేసె నడియానసెడన్ దిగధీశుఁడొక్కఁడున్, ద్రిక్కక యుండఁ ద్రుళ్ళడఁపఁ ద్రిమ్మరిఁ బోవలసెం గ్రమంబునన్. నిర్వ 4. 4౨

యముఁడు. సం. విశే (అ. అ. అ) 1. కవలలో నొకఁడు, ఒకమాఱు ఒకగర్భమునఁ బుట్టిన వారిలో నొకఁడు, ఒకటె (మే.ని.) 2 సహవాసి, సహచరుఁడు. వి అ. పుం. 1. మృత్యుదేవుఁడు. అంతకుఁడు. 2 శని బ. యములు, అమడలు, కవలు.

కం యము లమితశౌర్యశాలు రిన్నృప, యము లమల చరిత్రనిరతు లనఁగా... భార. ఆది. 6. 96.

యమున. సం. వి. ఆ. స్త్రీ. 1. యమునానది, యమసోదరి. 2. దుర్గాదేవి.

యమునాభిదుఁడు. సం. వి. ద్. పుం. బలరాముఁడు.

యమునాభ్రాత, సం. వి. ఋ. పుం. యముఁడు మృత్యుదేవుఁడు.

యయాతి సం. వి. ఇ. పుం. నహుషుని కుమారుఁడగు నొకానొక చంద్రవంశపు రాజు, షోడశ మహారాజులలో నొకఁడు.

యయావరము. సం. వి. అ. పుం. యాయావరము.

యయావరుఁడు. సం. వి అ. పుం యాయావరుఁడు.

యయి సం. వి. ఇ ఈన్. పుం 1. అశ్వమేధయాగమున కుపయోగించెడి గుఱ్ఱము. 2 అశ్వము, గుఱ్ఱము. 3. బాట, దారి. 4 మేఘము (వి.న్ పుం.) 1 శివుఁడు (విల్యమ్సు) 2. సూర్యుఁడు. 3. బ్రాహ్మణుఁడు. 4. మోక్షమార్గము (కే ని స్త్రీ.) 1. ఆప్తి, పొందుట 2 దివ్యదృష్టి. 3 దీర్ఘదృష్టి (కే. ని.).

యయువు సం. వి ఉ. పుం. 1. యాగమున కుపయోగించు గుఱ్ఱము. 2. గుఱ్ఱము. 3. మోక్షమార్గము 4. బ్రాహ్మణుఁడు (రం. ని) 5. ప్రాప్తి. (వై. ని.) స్త్రీ. 1. పొడుగుదండము. 2. పొందుట (వై ని.) 3. వాక్కు (కే. ని.)

యవ సం వి. అ. స్త్రీ. 1 రశ్మి, కిరణము. 2 మనీష, తెలివి

యవ(ము) సం. వి. అ. పుం. 1. యవధాన్యపుగింజ. 2 ఆఱు ఆవగింజల యెత్తు 3 అదృష్టమును సూచనచేయు చేతివ్రేళ్ళపై నుండెడి యవగింజ వంటి రేఖ. బ. వ ధాన్యవిశేషము.

యవకము. సం వి. అ. పుం యవలు అనెడి ధాన్యవిశేషము. 1. అలసందెలు. 2. కారుమినుములు (శ ర.).

యవక్యము. సం వి. అ. న. చిన్నయవలు పండెడి నేల (హాలా ని.)

యవక్షారము. సం వి. అ. పుం. సురేకారము, పెట్లుప్పు, యవలవలన కలుఁగు ఉప్పు.

యవక్షోదము సం వి అ. పుం. యవలపిండి.

యవచూర్ణము. సం. వి అ. న. యవలపిండి.

యవజము. సం. వి. అ. పుం. యవక్షారము, సురేకారము

యవతిక్త. సం. వి. ఆ. స్త్రీ. శంఖినియను లతా విశేషము (వాచ.)

యవనద్విష్టము. సం. వి. అ. పుం. గుగ్గిలము (రాజని).

యవనప్రియము. సం. వి. అ. న. మరిచము, మిరియము (హేమ. ని.).

యవనము. సం. వి. అ. పుం. 1. పండెడు గుఱ్ఱము లేక వేగముగల గుఱ్ఱము 2. వేగము, వడి. 3. గోధూమము 4. తృణవిశేషము, గడ్డి తృణము 5. ఒకానొక దేశము. విశే. (అ. ఆ. అ.) వేగముగలవాఁడు (వాచ.) న. మిశ్రణము (కే. ని.)

యవనాచార్యుఁడు. సం. వి. అ. న. జ్యోతిశ్శాస్త్రమును రచించిన పండితుఁడు (వాచ.).

యవనాని. సం. వి. ఈ. స్త్రీ. యవనుల లిపి, యవనభాషాలిపి.

యవనారి. సం. వి. ఇ. పుం. కృష్ణుఁడు.

యవనాలము. సం. వి. అ. పుం. ధాన్యభేదము.

యవనాలజము. సం. వి. అ. పుం. యవక్షారము.

యవని. సం. వి. ఈ. స్త్రీ. 1. యవనస్త్రీ. 2. తెర. 3. ఒకానొక ఓషధి (వాచ.).

యవనిక. సం. వి. ఆ. స్త్రీ. తెర, తెరచీర.

యవనుఁడు. సం. వి. అ. పుం. 1. గ్రీసుదేశస్థుఁడు 2. ద్వీపాంతరవాసి, మ్లేచ్ఛుఁడు (కే. ని.). బ. 1. గ్రీసుదేశజనములు. 2. గ్రీసుదేశపు జ్యోతిశ్శాస్త్రజ్ఞులు.

యవనేష్టి. సం. వి. ఆ. స్త్రీ. [illegible].

యవనేష్టము. సం. వి. అ. పుం. ఒకరకము వెల్లుల్లి [illegible], [illegible]. అ. న. 1. సీసము. 2. సీరుల్లి లేక వెల్లుల్లి. 3. మరిచము, మిరియము (వృ. వి.).

యవఫలము. సం. వి. అ. పుం. 1. వెదురు (వృ. వి.). 2. జటామాంసి (వృ. వి.). 3. కుటజ (వృ. వి.), కొడిసిచెట్టు. 4. ప్లక్ష, జువ్వి (వృ. వి.).

యవమధ్యము. సం. వి. అ. పుం. 1. వాద్యవిశేషము (విల్యమ్సు). న. 1. తపోవిశేషము, చాంద్రాయణవ్రతభేదము 2. పొడవు, కొలత (విల్యమ్సు). స్త్రీ. (వైదిక.) ఛందోభేదము (శం. ని.).

యవలాసము. సం. వి. అ. పుం. యవక్షారము, సురేకారము.

యవశూకజము. సం. వి. అ. పుం. యవశూకము (రా. ని.).

యవశూకము. సం. వి. అ. పుం. యవక్షారము, సురేకారము, పెట్లుప్పు.

యవసము. సం. వి. అ. న. 1. పసవు.

మ. [illegible] గూపెఁ జూడఁ బుడమి న్పాటిల్లిపై విస్ఫురత్,
యవసంబంచుల నాడఁగా నెగసె వాత్యాళిన్ గజ
శ్రేణుల్. ఆము. 2. 48.

యవసురము. సం. వి. అ. న. యవలనుండి తీసిన సారాయి.

యవాగువు. సం. వి. ఉ. స్త్రీ. 1. గంజి, అన్నపుగంజి, ఇతరధాన్యములనుండి తీసిన గంజి, జావ.

యవాగ్రజము. సం. వి. అ. పుం. 1. యవక్షారము సురేకారము, పెట్లుప్పు. 2. యవాని (దుష్టయవము).

యవాని. సం. వి. ఈ. స్త్రీ. 1. దుష్టయవము (వాచ.) 2. ఓమము. (వై. ని.) విశే. వడిగలది (శ. ర.)

యవానిక. సం. వి. ఆ. స్త్రీ. యవాని.

యవాపత్యము. సం. వి. అ. న. యవక్షారము, సురేకారము.

యవామ్లజము. సం. వి. అ. పుం. పులిసిన యవల గంజి, ఆరనాళము.

యవాషము. సం. వి. అ. స్త్రీ. పంచేద్రాంలో నొక భేదము.

యవాసకము. సం. వి. అ. పుం. 1. ఒకజాతి ఖదిర

పృక్షము. 2. తీటకసింద (వృ వి) ఆ స్త్రీ. ఒకానొక తృణము, గూడాసిని

యవాసిని. సం. వి. ఈ స్త్రీ యవాసదేశమున నొక మండలము (విర్యమ్సు).

యవాహ్వము. సం. వి. అ పుం. యవక్షారము

యవిష్ఠుఁడు సం. విశే. (అ. ఆ. అ) చాల చిన్నవాఁడు వి అ పుం. 1. అనుజుఁడు, అందఱికంటె చిన్నతమ్ముఁడు 2 అగ్ని, యోగాగ్ని.

యవీయసి సం వి ఈ స్త్రీ 1 కొమ్మపాట్ల (రం. ని.). 2 చెల్లెలు, అనుజ.

యవీయసుఁడు. సం. విశే. స్ నీ. స్) 1. మొగటివానికంటె చిన్నవాఁడు 2 యువకుఁడు. వి. స్ పుం 1. ఒకనికంటె చిన్నవాఁడైన సోదరుఁడు, అనుజుఁడు 2 శూద్రుఁడు (అ ని.)

యవ్యము. సం. విశే. (అ ఆ. అ) యవలు చల్లఁదగినది, యవలుపండునది వి. అ. పుం. 1 మాసము, నెల. న. 1. యవలపొలము

యశఃపటహము. సం. వి. అ పుం. వాద్యభేదము, ఢక్క

యశదము. సం. వి అ న. ధాతువిశేషము.

యశము సం వి స్ న 1. కీర్తి ప్రఖ్యాతి. 2. మాహాత్మ్యము. 3. ప్రతాపము. 4. సత్త్వము, బలము. 5 ధనము. 6 సిరి. 7 జ్ఞానము. 8. జలము, నీరు (కే. ని.).

యశశ్శేషము సం వి. అ పుం చావు, మరణము.

యశశ్శేషుఁడు సం. విశే. (అ. ఆ. అ.) కీర్తిశేషుఁడు, మృతినొందినవాఁడు.

యశస్కరము. సం. విశే. (అ. ఈ. అ) కీర్తిని కలిగించునది, పేరుతెచ్చునది.

యశస్కరి సం. వి. ఈ. స్త్రీ. పాలకూర, జీవ (వృ. వి.) (రం. ని.)

యశస్య సం. వి. ఆ స్త్రీ 1. పాలకూర జీవంతి (వృ వి.). 2. గంధద్రవ్యవిశేషము. బుద్ధి (రం.ని.).

యశస్యము సం విశే. (అ ఆ. అ) 1. కీర్తికరము. 2 ప్రఖ్యాతిగలది.

యశస్వి. సం విశే (స్. ఈ స్.) కీర్తిగలది. ప్రఖ్యాతిగలది

యశస్విని సం వి. ఈ స్త్రీ 1 అడవిప్రత్తిచెట్టు 2. మినేరుతీఁగె, జ్యోతిష్మతి (వృ వి) యవతిక్త (వృ. వి.). (రాజ ని)

యశస్సు. సం = యశము

యశోద. సం. వి ఆ స్త్రీ 1 నందుని భార్యయును కృష్ణుని తల్లియగునామె 2. ఒకానొక ప్రేతకర్మలో నుపయోగించు నిష్టకలు (కే ని)

యశోదము. సం. విశే. (అ ఆ అ.) కీర్తిని నిచ్చునది, కీర్తిగలిగించునది వి అ. పుం పాదరసము

యష్ట సం వి ఋ. పుం. యజ్ఞము చేయువాఁడు

యష్టి సం వి, ఇ, ఈ పుం, స్త్రీ 1. దండము, కఱ్ఱ. 2. ఊఁతకఱ్ఱ, భుజదండము 3. చేతికఱ్ఱ 4 జెండాకఱ్ఱ, ధ్వజస్తంభము 5 ఆయుధవిశేషము. 6 హారము, సరము పేట 7 లత తీఁగ. 8. యష్టిమధుకము అతిమధురము 9 వృక్షవిశేషము భార్గి (వాచ.) 10 తోమరము 11 తరవారి, ఒకానొకయాయుధము (కే ని.).

యష్టిక సం. వి. ఆ స్త్రీ నూఱుపేటలహారము. (శ ర) 1. కఱ్ఱ దుడ్డుకఱ్ఱ 2 ముత్తెముల హారము, ముత్తెములపేట. 3. వాపి, దిగుడుబావి. 4. యష్టిమధుకము, అతిమధురము (వృ వి.)

యష్టికము. సం. వి. అ. పుం. నీటిపక్షులలో నొకటి, జలపక్షివిశేషము.

యష్టిప్రాణుఁడు సం. విశే. (అ. ఆ. అ) 1. దుర్బలుఁడు, బలములేనివాఁడు, శక్తిలేనివాఁడు. 2 శ్వాసములేనివాఁడు.

యష్టిమధుక(ము) సం. వి ఆ. స్త్రీ న. అతిమధురము (వృ వి).

యష్టిమధువు. సం. వి. ఉ. న. యష్టిమధుకము (వృ వి.)

యష్టికము సం. వి. అ. న. యష్టిమధుకము (వ్య. వి.)

యష్టిపుష్పము. సం. వి. అ. పుం. ఒకానొకచెట్టు, పుత్రజీవవృక్షము (వాచ.).

యష్టిమధు సం. వి. ఉ. పుం. యష్టిమధుకము (వ్య. వి.)

యా

యాగము సం. వి. అ. పుం. 1. దేవతలకు హవిర్భాగము లిచ్చుట, యజ్ఞము. 2. శైవులు మున్నగువారు వేయు సర్వతోభద్రాది మండలము (శ. ని.).

యాచకుఁడు. సం. విణ. (అ. క్రి. అ.) 1. భిక్షుకుఁడు, బిచ్చగాఁడు. 2. ప్రార్థించువాఁడు, మనవిచేయువాఁడు.

యాచన సం. వి. ఆ. స్త్రీ. యాచనము.

యాచనకుఁడు. సం. విణ. యాచకుఁడు

యాచనము. సం. వి. అ. పుం. 1. అడుగుట, ప్రార్థించుట. 2. మనవి, ప్రార్థన, విజ్ఞాపన.

యాచించె [illegible] క్రి. అడుగు.

గీ. శరణమునకు నాస్తికునకుఁ బాపకుండునకును,
గర్వముగఁ జేచి యాచించు గర్వితునకు, నీ
పనము గోష్ఠమో పుత్రి యో పురంధ్రి, తప్పి
దాఁయు నెఱిఁగింపఁదగవు గాదు

పాండు. 211

యాచిత సం. వి. ఋ. పుం. 1. యాచకుఁడు 2. ప్రార్థించువాఁడు

యాచితకము సం. వి. అ. న. 1. యాచనవలన సంపాదింపఁబడినవస్తువు. 2. ఎరవు తెచ్చుకొనిన వస్తువు.

యాచితము. సం. విణ. (అ. ఆ. అ.) అడుగఁబడినది. 2. యాచించువాఁడు (వాచ.) వి. అ. న. 1. యాచనావృత్తి, యాచన.

యాచిష్ణువు. సం. విణ. (ఉ.) యాచనాస్వభావము గలవాఁడు, యాచనాశీలుఁడు.

యాచ్ఞ. సం. వి. ఆ. స్త్రీ. 1. వేఁడుట; అడుగుట. 2. భిక్షావృత్తి, భైక్షజీవనము 3. అనుసర్తనము (శ. ని.)

యాజకము సం. వి. అ. పుం. 1. రాజసంబంధమైన యేనుఁగు. 2. మదపుటేనుఁగు, మత్తగజము (శం. ని.).

యాజకుఁడు. సం. వి. అ. పుం. 1. యజ్ఞము చేయువాఁడు, ఋత్విక్కు.

యాజనము. సం. వి. అ. న. యాగము చేయించుట.

యాజన్యము. సం. వి. అ. పుం. యజ్ఞము. (శ. ని.)

యాజన్యుఁడు. సం. వి. అ. పుం. క్షత్రియుఁడు (శ. ని.)

యాజము సం. వి. అ. పుం. 1. వండినయన్నము. ఆహారము 2. యజ్ఞభూమి (శం. ని.)

యాజయిత సం. వి. ఋ. పుం. యాగము చేయించెడి ఋత్విక్కు.

యాజి సం. వి. ఇ. స్త్రీ. యాగము, క్రతువు. విణ. (న్. నీ. న్.) (సమాసాంతమున) యాగము చేయుచున్నవాఁడు. (దేవయాజి).

గీ. హవ్యవాహవేదికయందు సమిద్ధమూర్తి వెలుఁగు
చుండు తేమనందు వేల్చుఁ బ్రాణములను
యాజియట్లంతరమున నొనర్చు, యాగమున
నిష్కల్మషుండై వెలుంగు. భాగ. శాం. 5. 149.

యాజుఁడు సం. వి. అ. పుం. యజ్వ, యజ్ఞము చేసినవాఁడు (వి. త్య.).

యాజుషము. సం. విణ. (అ. ఈ. అ.) యజుర్వేద సంబంధమైనది.

యాజుషుఁడు సం. వి. అ. పుం. యజుర్వేద ప్రకారము కర్మములు చేయువాఁడు.

యాజ్ఞవల్క్యుఁడు. సం. వి. అ. పుం. ఒకానొక ముని (యాజ్ఞవల్క్యస్మృతి), ధర్మశాస్త్రకర్త, శుక్ల యజుర్వేద ప్రవర్తకుఁడు.

యాజ్ఞసేని సం. వి. ఈ. స్త్రీ. యజ్ఞసేనుని కూఁతురు, ద్రౌపది.

యాజ్ఞికము. సం. విణ. (అ. ఈ. అ.) యజ్ఞసంబంధమైనది. వి. అ. పుం. (కుశ.) తృణవిశేషము.

2 యజ్ఞోపయోగివృక్షము. అశ్వత్థము, ఖదిరము, పలాశము.

యాజ్ఞికుఁడు. సం. వి. అ. పుం. 1 యజ్ఞము చేయువాఁడు, యజ్వ, యజమానుఁడు. 2 యాజకుఁడు, ఋత్విక్కు. విణ. (అ. ఆ. అ.) యజ్ఞవిద్య చదువువాఁడు, తెలిసినవాఁడు (కే. ని.).

యాజ్యము. సం. వి. అ. న. 1. యాగదక్షిణ 2. యాగేంధనము. (రం. ని.) 3 యజ్ఞమున కుపయోగించు స్థలము మొ. (వాచ.)

యాజ్యుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) 1. యజ్ఞసంబంధమైనవాఁడు. యజ్ఞమునఁ బ్రధానముగా నుద్దేశింపఁబడినవాఁడు. 2. శాస్త్రప్రకారము యజ్ఞము చేయుట కర్హుఁడు. వి. అ. పుం. 1. యజ్వ యాగము చేయువాఁడు. 2. ఇతరునికై యజ్ఞము చేయువాఁడు.

యాత సం. వి. ఋ. స్త్రీ. 1. తోడికోడలు, మగని సోదరుని భార్య. వి. ఋ. పుం. 1. పథికుఁడు, బాటసారి, వెళ్లువాఁడు. 2. అత్త, భార్య తల్లి 3 మేనమామ భార్య (రం. ని.).

యాతన(ము). సం. వి. అ. స్త్రీ. 1 తీవ్రవేదన, బాధ 2. నరకదుఃఖము.

యాతము సం. విణ. (అ. ఆ. అ.) కడచినది, గతించినది, గతము. వి. అ. న. 1. అంకుశముతో నేనుఁగను దోలుట, నడిపించుట. 2. గతకాలము, కడచిన దినములు

యాతయామము. సం. విణ. (అ. ఆ. అ.) 1. పాసినది, రుచిచెడినది 2. ఉచ్ఛిష్టమైనది, తిన మిగిలినది. 3. జీర్ణించినది, వయసుమరలినది.

యాతవ్యుఁడు సం. వి. అ. పుం. శత్రువు, యుద్ధార్థము వెళ్ళఁదగినవాఁడు. విణ. (అ. ఆ. అ.) గంతవ్యుఁడు (వాచ.).

యాతుఘ్నము. సం. వి. అ. పుం. గుగ్గులు. (రాక్షసులఁ బోఁగొట్టునది)

యాతుధానుఁడు సం. వి. అ. పుం. 1. రాక్షసుఁడు, 2 నిరృతి (శ. ర.).

యాతువు. సం. వి. ఉ. పుం 1. బాటసారి, పాంథుఁడు. 2 వాయువు. గాలి 3 సమయము, వేళ. 4 యముఁడు (శ. ర.) వి. ఉ. న. 1 పిశాచము, రాక్షసుఁడు వి వెళ్లువాఁడు. 5 పాపము (కే. ని.)

యాతృకుఁడు సం. వి. అ. పుం. బాటసారి, మార్గస్థుఁడు

యాత్ర సం. వి. ఆ. స్త్రీ 1 ప్రయాణము వెళ్లుట, గమనము 2. సేన వెడలుట, దాడి వెడలుట 3. తీర్థమునకుఁ బోవుట 4. మహోత్సవము. 5. ఉత్సవదినము. 6 జాతర. 7. జీవిక, జీవసాధనము 8. (కాలము) కడపుట 9. త్రోవ 12 ఉపాయము. 13. సాధనము.

యాత్రసంచి. వి. (యాత్ర + సంచి) అసిమి సంచి, ఒకవిధమగు చిన్న గోనె (బ్రౌ. ని.).

యాత్రికము. సం. విణ. (అ. ఈ. అ.) యాత్రకు సంబంధించినది. (నక్షత్రము, సాధనము మొ.)

యాత్రికుఁడు. సం. వి. అ. పుం. 1. బాటసారి, మార్గస్థుఁడు. 2. తీర్థవాసి. తీర్థయాత్ర చేయువాఁడు.

యాథాకథాచము. సం. విణ. అ. ఆ. అ. 1 ఏసందర్భమునకైనఁ దటస్థించినది. ఏసందర్భమునకైన వచ్చినది 2 అప్పుడపుడు సంభవించినది, తాత్కాలికమైనది.

యాథాకామి సం. వి. న్. పుం. తనయభిప్రాయప్రకారము పనిచేయువాఁడు, తనయిష్టము వచ్చినట్లు పనిచేయువాఁడు.

యాథాకామ్యము. సం. వి. అ. న. తనయిష్టము వచ్చినట్లు పనిచేయుట, తన యభిప్రాయప్రకారము పనిచేయుట.

యాథాతథ్యము సం. వి. అ. న. 1. సత్యత్వము, యాథార్థ్యము, సరళత, తిన్నఁదనము.

యాథార్థ్యము. సం. వి. అ. న. 1. సత్యత, వాస్తవికత్వము. 2. న్యాయము, అర్జవము.

యాదఃపతి. సం. వి. ఇ. పుం. 1 సముద్రుడు, సముద్రము. 2. వరుణుడు (నీటికి ప్రభువు.)

యాదము. క్రి. విణ. గాఢముగా.

సీ అమృతాబ్ధి సొచ్చి యాదము నిద్రవోయిన
పీతాంబరుడు బిట్టుబెదరిలేవ.
కు. సం 11 579

యాదతము. సం. వి. అ. న. 1. యాదవులకు సంబంధించినది. 2 గోమహిషాదిక ధనము, పశుధనము.

యాదవి. సం. వి. ఈ. స్త్రీ. దుర్గాదేవి.

యాదవుడు. సం. వి. అ. పుం. యదువంశమున బుట్టినవాడు, యదువంశపురాజు. 2. శ్రీకృష్ణుడు.

యాదస్సు సం. వి. స్. న. [illegible]మైన జలజంతువు, నీటిజంతువు.

యాదృక్షము. సం. విణ. (అ. ఈ. అ.) దేని వంటిది. ఏవిధమైనది.

యాదృచ్ఛికము సం. విణ. (అ. ఈ. అ.) 1. తనంతట దానే తటస్థించినది, ప్రయత్నము లేకయే వచ్చినది. 2 ఆకస్మికమైనది. అనుకొనకయే సంభవించినది.

యాదృశము. సం. విణ. (అ. ర్. ఈ. అ.) యాదృక్షము.

యాదోనాథుడు సం. వి. అ. పుం. 1 సముద్రుడు. 2 వరుణుడు.

యానకము. సం. వి. అ. న. వాహనము, బండి మొ.

యానపాత్రము. సం. వి. అ. న. నౌకాభేదము. జోగు జనులెక్కిపోయెడి యోడ.

యానము. సం. వి. అ. న. 1. గమనము, ప్రయాణము. 2. శత్రువులమీదికి వెళ్లుట, దాడివెడలుట. (రాజ్యతంత్రము నందలి యాఱుగుణములలో నొకటి). 3. వాహనము. (బండి, రథము, పల్లకి, అశ్వము, గజము మొ.) ఇది పంచవిధము. 1. సంధానయానము. 2. ప్రసంగయానము 3. విగృహ్యయానము. 4. సంభూయయానము 5. ఉపేక్ష్యయానము.

*. కరితురగరథపదాతులు. ధరణీదేవునకు గంగపాలి
నిచ్చినభూ, వరుడు రవిబింబ శతభా, సుర
యానములెక్కి తిరుగు సురలోకమునన్
ఉ. పం. వి 1 5 7

యానముఖము సం. వి. అ. న. బండియొక్క ముందుభాగము. కాడి కట్టెడివైపు, చోటు.

యాపకము సం. విణ. (అ. ఆ. అ.) యాపనము చేయునది.

యాపన. సం. వి. ఆ. స్త్రీ. యాపనము.

యాపనము సం. వి. అ. న. 1 వెళ్లునట్లు చేయుట. పంపుట. 2 వెడలగొట్టుట. బయటికి ద్రోల జేయుట. 3 కాలక్షేపము చేయుట, కాలము గడుపుట.

యాప్త. సం. వి. అ. స్త్రీ. [illegible]

యాప్తకములు సం. వి. అ. పు. ద్వి. వ. పునర్వసూ నక్షత్రములు (వై. ని).

యాప్యము. సం. విణ. (అ. ఆ. అ.) 1 త్రోసివేయ దగినది, నిరాకరింప దగినది. 2. నీచమైనది. అధమమైనది. 3. నింద్యమైనది 4. వ్యాధి విశేషము.

యాప్యయానము. సం. వి. అ. న. పల్లకి, సవారి.

యాభము. సం. వి. అ. పుం. మైథునము. సురతము.

యామకుడు. సం. విణ. (అ. ఈ. అ.) వెళ్లువాడు. పోవువాడు. వి. అ. పుం. పథికుడు, బాటసారి (కే. ని.).

యామఘోషము. సం. వి. అ. పుం 1. కోడిపుంజు. 2 ఆ. స్త్రీ. (ప్రతిజామునకు గంటలు కొట్టెడు) ఘటికాయంత్రభేదము. ఒకానొక యంత్రము.

యామనాలి. సం. వి. ఈ. స్త్రీ. యామఘోషము.

యామము. సం. వి. అ. పుం. జాము అహోరాత్రకాలములో నెనిమిదవ భాగము. మూడు గంటల కాలము. 2 యమము, యోగవిశేషము 3 సంయమము, నిగ్రహము. 4. సామభేదము (కే. ని.).

యామలము. సం. వి. అ. న. 1 జత. యుగళము. కవ. 2. తంత్రశాస్త్రభేదము.

యామవతి. సం. వి. ఈ. స్త్రీ. త్రియామ. రాత్రి.

యామాత. సం. వి. = జామాత

యామి. సం. వి. ఇ. ఈ. స్త్రీ. 1. స్వస. ఆఁడుతోఁబుట్టువు 2. రాత్రి, రేయి. 3. కోడలు. స్నుష (ఆ. ని.) 4. పూజ్యస్త్రీ, కులస్త్రీ యముని భార్యలలో నొకతె. (వాచ.) 5. దక్షిణదిక్కు. 6. యమయాతన. 7. భరణీనక్షత్రము

యామిక. సం. వి. ఆ. స్త్రీ. 1. రాత్రి. 2. పసుపు (ఆ. ని.).

యామికుఁడు. సం. వి. అ. పుం. కావలివాఁడు, ఆరక్షకుఁడు. రాత్రి కావలి కాచువాఁడు.

యామిత్రము. సం. వి. = జామిత్రము.

యామిని. సం. వి. ఈ. స్త్రీ. 1. రాత్రి. 2. పసుపు.

యామినీపతి. సం. వి. ఇ. పుం. 1. చంద్రుఁడు. 2. కర్పూరము.

యామీర. సం. వి. ఆ. స్త్రీ. రాత్రి

యామీరుఁడు. సం. వి. అ. పుం. చంద్రుఁడు

యామునము. సం. విణ. (అ. ఈ. అ.) యమునానదీసంబంధమైనది. వి. అ. న. నీలాంజనము, ఒకవిధమైన కాటుక.

యామునాచార్యుఁడు. వి. వైష్ణవాగ్రేసరుఁడు, ఆళవందారు, వైష్ణవమతోద్ధారకుఁడు.

గీ. యామునాచార్యుఁ డొక్కఁడు నీమహాత్ముఁ
డొక్కఁడును గాదె మనమతం బుద్ధరించిరి.
ఆము. 4, 89.

యామునేష్టకము. సం. వి. అ. న. సీసము.

యామేయుఁడు. సం. వి. అ. పుం. భాగినేయుఁడు, మేనల్లుఁడు.

యామ్య. సం. వి. ఆ. స్త్రీ. 1. దక్షిణదిక్కు. రాత్రి.

యామ్యము. సం. విణ. (అ. ఆ. అ.) 1. దక్షిణదిక్కున నున్నది. 2. యమునిసంబంధమైనది. వి. అ. పుం. 1. చందనము. 2. ఏనుఁగు (ఆం. ని.) 3. భరణీనక్షత్రము.

యామ్యాయనము. సం. వి. అ. న. దక్షిణాయనము.

యామ్యుఁడు. సం. వి. అ. పుం. 1. యమభటుఁడు. అగస్త్యుఁడు.

యామ్యోద్భూతము. సం. వి. అ. పుం. ఒకానొక వృక్షము, శ్రీతాళము (వ్య. వి.).

యాయజూకుఁడు. సం. వి. అ. పుం. పలుమాఱు యజ్ఞములు చేయు స్వభావము కలవాఁడు, యజ్ఞశీలుఁడు. పలుమాఱు యజ్ఞములు చేయువాఁడు.

చ. నియమములఁ వీచె గ్రొన్ననతావిగలి, యలయుచు
యాయజూకాగ్నిహోత్రములు. వలగొను శిఖ
లఁ ఇ పసుఁ దొప్పు మిగలె
ద్వి. పం. 3. 149 పా. 13 పం.

యాయావరము. సం. వి. అ. పుం. 1. అశ్వమేధయాగమునిమిత్తమై యొస్సఁబడిన గుఱ్ఱము 2. రాజశేఖరుఁడను నాలంకారికుఁడు పుట్టిన వంశము పేరు. వి. అ. న. ఆయవారము, ఇంటింటికిఁ దిరుగుచు ధాన్యమునుగాని బియ్యమునుగాని యాచించుట.

యాయావరుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) తఱచు తిరుగువాఁడు, త్రిమ్మరియైనవాఁడు స్థిరనివాసము లేనివాఁడు వి. అ. పుం. 1. తిరిగెడి భిక్షుఁడు, ముని 2. జరత్కారుఁడను పేరుగల ముని

యాయి. సం. విణ. (న్. నీ. న్) వెళ్లుచున్నవాఁడు, గమి.

యావకము. సం. వి. అ. పుం, న. 1. యవాన్నము యవాహారము 2. లత్తుక ఎఱ్ఱరంగు 3. సగము పండినయవలు (వై. ని.). 4. కాఱుమినుములు

యావచ్ఛక్తి. సం. అవ్య. క్రి. విణ. శక్తికొలఁది సాధ్యమైనంతలో

యావజ్జీవము. సం. అవ్య. క్రి. విణ. బ్రతికియున్నంతవఱకు ప్రాణమున్నంతకాలము.

యావత్. సం. విణ. (త్. తీ. త్.) (ఇది తెనుఁగున సమాసపూర్వపదముగనే ప్రయుక్తము.) సాకల్య

మున ఉదా. యావజ్జీవము పరిమితి-యావచ్ఛక్తి సామర్థ్యము-యావద్ధనము

యావన. సం వి. ఆ స్త్రీ నింద (కే ని)

యావనము సం విణ. (అ. ఈ అ) యవన సంబంధమైనది. వి అ. పుం ధూపద్రవ్యము, [illegible]ల్లమడ్డి.

యావనాలము. సం. వి. అ పుం. సస్యవిశేషము, జొన్న

యావనాలి. సం వి ఈ స్త్రీ యావనాలములనుండి తీసిన శర్కర

యావనాలశరము సం. వి అ. పుం [illegible]భేదము.

యావన్మాత్రము. సం విణ. (అ. ఆ అ.) ఎంత పరిమాణముగలది, ఎంతదూరముగలది

యావము. సం. విణ (అ ఆ అ.) యవసంబంధమైనది. యవలతోఁ జేసినది వి. అ పుం. 1 యవాన్నము 2. లత్తుక-ఎఱ్ఱనిరంగు 3. లక్క. 4 మాసము (కే. ని) 5 మాషము

యావశూకము. సం. వి. అ. పుం. యవక్షారము సురేకారము. పెట్లుప్పు (వై ని).

యావసము. సం. వి. అ. పుం. 1. గడ్డిమేటి. 2 గోగ్రాసము, మేఁత. 3. మిత్రుఁడు (కే.ని.).

యాష్టికుఁడు సం. విణ. (అ. ఈ. అ) దుడ్డుకఱ్ఱతో యుద్ధము చేయువాఁడు. కఱ్ఱ యాయుధముగాఁ గల వాఁడు. వి. అ. పుం. దుడ్డుకఱ్ఱ యాయుధముగాఁ గల యోధుఁడు.

యాస. సం. వి ఆ. స్త్రీ. మదనశలాక[illegible] (రం.ని.).

యాసము. సం. వి అ. పుం. ప్రయత్నము, పూనిక (ఆ. ని.). తీఁటకసింద. యవసము (వ్య వి.).

యాస్కుఁడు. సం. వి. అ. పుం. నిరుక్తము రచించిన యొకగ్రంథకర్త

యి

యియక్షువు. సం. విణ. (ఉ) యజింప నిచ్ఛగలవాఁడు. యాగముచేయగోరువాఁడు.

యియాసువు. సం విణ. (ఉ) పోవనిచ్ఛగలవాఁడు వెళ్లఁగోరువాఁడు

యు

యుంజానుఁడు సం వి. అ పుం సారథి, [illegible] తోలువాఁడు 2 బ్రహ్మముతో నైక్యము [illegible]గింప యోగాభ్యాసము సేయుచున్న బ్రాహ్మణుఁడు 3 బ్రాహ్మణుఁడు

యుక్త. సం వి. ఆ. స్త్రీ [illegible]విశేషము [illegible] (వ్య వి)

యుక్తము. సం విణ. (అ. ఆ అ) 1. కూడుకొన్నది, కలసికొనినది. 2 న్యాయమైనది 3 ఉచితమైనది 4 లెక్కకలియకూడినది. వి. అ న బార.

యుక్తరథము. సం. వి. అ పుం కదినుసు రసాయనము (వీర్యమ్ము)

యుక్తరస సం. వి. ఆ స్త్రీ [illegible] రాష్ట్రము (వ్య. వి)

యుక్తరూపము. సం. వి. (అ ఆ. అ.) తగినది యోగ్యమైనది.

యుక్తాయాసము. సం. వి. స్. న. కాష్ఠకుద్దాలము, కఱ్ఱగుద్దలి (రం. ని.).

యుక్తి. సం. వి ఇ. స్త్రీ. 1 కూడిక, కలయిక 2. ఉపాయము, సాధనము 3. పన్నుగడ. యోజన. 4. న్యాయము, సకారణముగా విషయములను తెలుపుట. 5. ఊహ. అనుమితి 6. కారణము. హేతువు. 7. వ్యవహారము. 8. అర్థాలంకారము. ఉద్దేశమును సూచించుట. ఉద్దేశమును మఱుఁగుగాఁ జెప్పుట. 9. నాటకాంగ విశేషము 10. విధము (ఈయర్థమాంధ్ర గ్రంథములందే కానవచ్చుచున్నది.)

క. చూడగ శివభక్తునిఁ గని, వేడుక గొని
యాడఁడేని వృథయాతని మిథ్యాడంబర దేవ
ర్చన, యోడునఁబోసినజలంబు యుక్తిమహేశా
శివసా. 154

సంఘటన, యోగము

కం. కురుముఖ్యులు ధృతరాష్ట్ర వి,దురభీష్ములు
గురులు మాకు ద్రుపదప్రభుఁడున్, గురుఁడు
మురాంతకుఁడు జగ,ద్గురుఁ డి వలమతిమునను
నగున్ శుభయుక్తుల్. భార. ఆ. [illegible]

యుక్తికరుఁడు. సం. విణ. (అ. ఉ. అ.) 1 తగినవాఁడు. అర్హుఁడు (యుక్తి చేయువాఁడు. వ్యు. అర్థము) 2 రుజువుచేయఁబడినవాఁడు, నిరూపింపఁబడినవాఁడు.

యుక్తుఁడు. సం. వి. అ. పుం. పరబ్రహ్మముతో నైక్యముచెందిన యోగి బ్రహ్మైక్యానుసంధానముగల సన్యాసి. విణ. (అ. ఆ. అ.) నియుక్తుఁడు, అధికారముగా నియోగింపఁబడినవాఁడు అధికృతుఁడు.

ఉ. ధర్మసుతుఁడు పెంచె ననుఁ దాన తురంగమ
శాస్త్రశిక్షకుం, గర్మరుఁజేసి యాత్మతుర
గంబుల కెల్లను నన్నుయుక్తుఁగా నర్మిలి,నిల్పి
భార. విరా. 1 267

యుగంధరము. సం. వి. అ. న. 1 బండిలోనను వానిపోగ, కూబరము కాఁడికట్టెడి కఱ్ఱ 2. పర్వతభేదము (వాచ.) 3. సాల్వదేశములోని యొకరాష్ట్రము (వై. ని.).

యుగకీలకము సం. వి. అ. పుం. కాఁడిపేల (బండి సీల)

యుగపత్ అవ్య. (దీనికిఁ దెనుగున వ్యస్తప్రయోగము లేదు.) ఒకమాఱుగా, ఒకపర్యాయముగా

యుగపత్రకము. సం. వి. అ. పుం. యుగపత్రము.

యుగపత్రము సం. వి. అ. పుం. కోవిదార వృక్షము. తుమికిచెట్టు, ఎఱ్ఱకాంచనము.

యుగపార్శ్వగము. సం. వి. అ. పుం. మరపుటకుఁగాఁడి మోసెడుయెద్దుల దాపునఁ గట్టెడి యెద్దు

యుగము. సం. వి. అ. పుం. 1. బండి,నాఁగల మున్నగువాని కాఁడి (న.) 2, జత. కవ 3. యుగ్మము, ఏకాన్వయముగల రెండుశ్లోకములు. 4. ప్రపంచకాలవిశేషము. (కృతత్రేతాద్వాపరకలియను యుగములు నాలుఁగు) అనేక సంవత్సరములకాలము. దీర్ఘకాలము. 4. నాలుగు సంఖ్యకుసంకేతపదము. 6 నాలుగు మూరల పరిమితిగల కొలత: భార. 7. ఒకానొక యోషధి ఋద్ధి

యుగలకము. సం. వి. = యుగలము.

యుగలము. సం. వి. అ. న. 1 జత. కవ, ద్వంద్వము. 2. ఏకాన్వయముగల శ్లోకద్వయము.

యుగలాక్షకము. సం. వి — యుగలాఖ్యము

యుగలాఖ్యము సం. వి. అ. పుం. వ[illegible]ము బర్బూరము

యుగలి సం. వి. ఈ. స్త్రీ — యుగలము.

యుగవర్తకుఁడు. సం. వి. అ. పుం. శని. (వై. ని.)

యుగాంతము. సం. వి. అ. పుం. యుగము యొక్క అంతము. ప్రళయకాలము, మహాప్రళయము, మధ్యాహ్నము.

యుగాంశకము. సం. వి. అ. పుం. సంవత్సరము ఏఁడు ఏఁడాది.

యుగి, సం. వి. న్. పుం. సాంగవేదవేత్త (వై. ని.).

యుగ్మకము సం. వి. అ. న. యుగ్మము.

యుగ్మపత్రము. సం. వి. అ. పుం. కోవిదార వృక్షము, ఎఱ్ఱకాంచనము

యుగ్మపత్రిక సం. వి. ఆ. స్త్రీ. శింశుపావృక్షము

యుగ్మము సం. విణ. (అ. ఆ. అ.) సరిసంఖ్యగలది వి. అ. న. జత, యుగలము. 2. కూడిక, కలయిక. 3. కవలు, 4. ఏకవాక్యముగా నుండెడి పద్యములు. 5. మిథునలగ్నము 6. తిథివిశేషయోగము (వాచ.)

యుగ్యము. సం. విణ. (అ. ఆ. అ.) కాఁడికట్టఁ దగినది, గుఱ్ఱము, ఎద్దు. మొ. వి. అ. పుం. 1 కాఁడికట్టఁబడిన ఎద్దు మొ, రథాశ్వము, రథమునకుఁగట్టెడు గుఱ్ఱము. అ. న. 1. వాహనము, బండి. మొ. 2. శివునివిల్లు., శివధనుస్సు. (వై. ని.)

యుజము. సం. విణ. (జ్. 1 సహాయకము 2 సరిసంఖ్యగలది (కై. ని.)).

యుజినుఁడు సం. వి. అ. పుం. వాయువు, గాలి (వై. ని.).

యుజుఁడు సం. వి. జ్. పుం. సమాధిలోనున్నవాఁడు

యుతకము సం. వి. అ. న. 1 జత, కవ. 2. మైత్రి, చెలిమి 3. అరణము. పెండ్లికాలమున వధూవరుల కిచ్చినసొమ్ము (పెండ్లిబహుమతి) 4 స్త్రీ ధరించెడి యొకరకము వస్త్రాదికము. 5 స్త్రీ వసనాంచలము, ఆడుదానిపైటకొంగు. 6 స్నేహమేర్పఱచుకొనుట, 7. ఆశ్రయము శరణము దిక్కు, 8 శూర్పాగ్రము చేటయంచు 9 పాదాగ్రము కాలిముందుభాగము 10 సంశయము.

యుతము సం. విణ. (అ. ఆ. అ.) 1. కలిసినది. మిశ్రితమైనది 2 కలిగియున్నది కూడినది 3 విడఁదీయఁబడినది వేఱుపడ్డది 4 లెక్కకు కలియఁగూడనది. వి. అ. న. 1 పోరు సిసుము 2. గ్రహయుద్ధము

యుద్ధరంగుఁడు సం. వి. అ. పుం. కార్తికేయుఁడు, కుమారస్వామి (వై. ని.)

యుద్ధసారము సం. వి. అ. పుం. గుఱ్ఱము (వై. ని.)

యుద్ధము సం. వి. ధ. స్త్రీ. యుద్ధము, కయ్యము, పోరు

యుధానుఁడు. సం. వి. అ. పుం. 1. యోధుఁడు, క్షత్రియుఁడు. 2. శత్రువు. వైరి.

యుధిష్ఠిరుఁడు. సం. వి. అ. పుం. 1. యుద్ధమున స్థిరుఁడు (జంకనివాఁడు.) పాండవజ్యేష్ఠుఁడు, ధర్మరాజు. 2. ఇంద్రుఁడు (వై. ని.).

యుధుఁడు. సం. వి. ధ్. పుం. యోధుఁడు వీరుఁడు.

యుధ్మము. సం. వి. అ. పుం. 1. యుద్ధము. 2. బాణము, అమ్ము 3 ధనస్సు, విల్లు. (విల్యమ్సు)

(78)

యుధ్మఁడు. సం. వి. అ. పుం. యోధుఁడు. (విల్యమ్సు).

యుయుత్స సం. వి. ఆ. స్త్రీ. యుద్ధము చేయవలయు ననెడి యిచ్ఛ, కయ్యమునందలి కోరిక.

యుయుత్సువు సం. విణ. ఉ. యుద్ధముచేయవలయునని కోరుచున్నవాఁడు. పోరసిచేగలవాఁడు. వి. ఉ. పుం. పోట్లాడువాఁడు కలహాశీలుఁడు జగడమాడెడివాఁడు.

యుయుధానుఁడు. సం. వి. అ. పుం. 1 ఇంద్రుఁడు. 2. క్షత్రియుఁడు, యోధుఁడు 3 సాత్యకి

యుయువు సం. వి. ఉ. పుం. అశ్వము, గుఱ్ఱము.

యువ. సం. విణ. (న్. న్. న్.) 1 ప్రాయపువాఁడు, పడుచుఁదనముగలవాఁడు. (పదియాఱేండ్లు మొదలు ముప్పదియేండ్లవఱకుఁగల వయస్సుగలవాఁడు) 2 బలవంతుఁడు, ఆరోగ్యవంతుఁడు 3 శ్రేష్ఠుఁడు. మంచివాఁడు. వి. న్. పుం. 1 పడుచువాఁడు తరుణుఁడు. 2 (వ్యాక.) పెద్దవాఁడు బ్రతికియుండునప్పుడు ఆవంశమునఁబుట్టినవారిలోఁ జిన్నవాఁడు 3. అఱువది సంవత్సరములలో నొకటి. ధాత, తరువాతిది.

యువఖలతి సం. విణ. (అ. ఆ. అ.) యౌవనమునందు బట్టతలగలవాఁడు, బట్టతలగలది.

యువగండము. సం. వి. అ. పుం. పోత్రపుబొటిమె పడుచువాండ్రకు గండస్థలమున బయలుదేఱు పొక్కు.

యువతి సం. వి. ఈ. స్త్రీ. 1. పడుచుఁదనముగల గల స్త్రీ తరుణవయస్కురాలు. (పదియాఱేండ్లు మొదలు ముప్పదియేండ్లవఱకుఁగల వయస్సుగల స్త్రీ. 2. కన్యారాశి. 3. పసుపు.

యువతిష్ఠ. సం. వి. ఆ. స్త్రీ. స్వర్ణయూథిక (వాచ.) (వృ. ని).

యువరాజు. సం. వి. అ. పుం. చిన్నరాజు. పట్టమహిషికిఁ బ్రథమపుత్రుఁడై పట్టాభిషేకమున కర్హతగల రాజపుత్రుఁడు.

యుష్మద్. (సమాసాదియందుఁ బూర్వపదముగా నుండి మీరు అను నర్థమిచ్చెడి) మధ్యమ పురుష సర్వనామము. ఉదా. యుష్మదాగమనము. యుష్మత్కారుణ్యము మొ.

యుష్మదీయము. సం. విణ. (అ. ఆ. అ) మీసంబంధమైనది భవదీయము

యుష్మాదృశుఁడు సం. విణ. (అ ఆ అ) మీవంటివాఁడు, భవాదృశుఁడు.

యూ

యూక. సం. వి. ఆ. స్త్రీ. పేను.

యూకము. సం. వి. అ. పుం. పేను.

యూతి సం వి ఇ. స్త్రీ. మిశ్రముచేయుట. కలుపుట ఏకమగుట.

యూథనాథము సం. వి. అ పుం తెగకు ముఖ్యమైన యేనుఁగు పరికాఁడు, గజరాజము.

యూథపము సం. వి. అ పుం. యూథనాథము.

యూథము. సం వి. అ. న. మంద. సజాతీయ పశు పక్షిసమూహము. (గొఱ్ఱెలమంద. పశులగుంపు.)

యూథి సం. వి ఈ స్త్రీ. యూథిక (వృ. వి)

యూథిక. సం. వి ఆ స్త్రీ. 1. ఒకజాతిమల్లె అడవిమొల్ల (వృ. వి) 2. పెద్దగోరంట. (వృ వి) .(శ. ర.).

యూపకటకము. సం. వి. అ. పుం. యూపస్తంభముపై నుంచెడి గుండ్రనికట్టిబిళ్ళ.

యూపకర్ణము. సం. వి. అ. పుం (యూపమునకుఁ జెవివంటిచోటు.) నేతితోఁ దడుపఁబడెడి యూపస్తంభ భాగము.

యూపద్రుమము. సం. వి. అ. పుం. ఖదిర వృక్షము: చండ్రచెట్టు.

యూపద్రువు. సం. వి. ఉ. = యూపద్రుమము.

యూపము సం. వి. పుం. 1. యజ్ఞపశువును గట్టుటకై పాతినకొయ్య. 2. జయస్తంభము. జయము సూచించు స్తంభము. 3. గంగరావి చెట్టు.

యూవు. సం. వి ఉ పుం. యూషము (వై ని).

యూష. సం. వి ఆ. స్త్రీ. 1 ఛాయ 2 హాస. (కే. ని.).

యూషము సం. వి అ పుం. 1 హింస (కే ని.) 2 బ్రహ్మదారు వృక్షము. (వాచ.) ఫం. వ. ఏదైన పదార్థమువేసి కాచిన చేరపులుసు, పప్పుకట్టె

యొక్క అవ షష్ఠీవిభక్తి ప్రత్యయము (ఇది సమాసవిగ్రహవాక్యములయందే కానవచ్చుచుండును) 1 సంబంధార్థకము ఉదా—వాని పుస్తకము = వాని యొక్క పుస్తకము. 2 కర్త్రర్థకము

సీ. కోర ఫలార్థులై వారలయెక్కిన బ్రమ్మఁకుల మొదళులు వీఁకఁబట్టి భార. ఆది 5 169 (వారలయెక్కిన బ్రమ్మఁకులు—వారలయొక్క యెక్కిన బ్రమ్మఁకులు – అనఁగా వార లెక్కిన బ్రమ్మఁకు లని భావము)

కం. నీవగచిన యీయర్థము. భార. ఆది. 5 121.

కం అనిలజు పుట్టినదివసము, నన యఁట దుర్యోధనుఁడు భార. ఆది. 5 105.

యోక్త సం విణ. (ఋ. త్రి. యు) యోజన చేయువాఁడు, యోగకర్త

యోక్త్రము సం వి అ న 1. త్రాడు. పలుపు. పగ్గము 2. అంగుళి (కే ని.)

యోగక్షేమము. సం. వి. అ. న సంపద సంపాదించుటయును సంపదను పదిలపఱచుటయును.

యోగజము సం. వి. అ. న. అగరుచందనము పుం. (న్యాయ) అలౌకికసన్నికర్షవిశేషము. విణ. (అ.ఆ.అ.) యోగమువలన జనించినది.

యోగదానము. సం వి. అ. న. మోసముగల దానము.

యోగనిద్ర. సం. వి ఆ స్త్రీ. 1. యుగాంతమున శ్రీవిష్ణుని నిద్ర. 2. దుర్గాదేవి.

యోగపట్టము సం. వి. అ. న. యోగి ధ్యానసమయమున వీఁపుమీఁదనుండి మోఁకాళ్లమీఁదికి జుట్టు

పెట్టుకొనెడిబట్ట, అవసక్థికము. యజ్ఞోపవీతమువలె యోగి ధరింపఁదగిన సూత్రభేదము.

యోగపట్టె. మి. వి. (యోగము+పట్టె) యోగులు జందెమువలె వేసికొనెడి పట్టులో వగువానితో నేసిన పట్టె.

సీ పంచవన్నెల యోగపట్టె పొందుగ వైచి ప్రొద్దు
నిద్దపుమేనఁ బూఁదిఁ బూసి సారంగ 3 181.

యోగపదకము. సం. వి అ న. యోగపట్టకము.

యోగపీఠము సం. వి అ న దేవతల యొక్క ఆసనము

యోగమాయ సం. వి ఆ స్త్రీ 1. ప్రపంచకసృష్టినిమిత్తమగు భగవంతుని శక్తి 2 దుర్గాదేవి

యోగము. సం వి. అ. పుం. 1 కలయిక, కూటమి; యుక్తి, కూర్పుట. 2 ఉపాయము. 3. కవచము 4 ధ్యానము, చిత్తవృత్తినిరోధము. 5 ఇంద్రియనిగ్రహము 6 ఐక్యానుసంధానము, జీవాత్మను పరమాత్మయందైక్యము చేయుట. 7. అపూర్వవస్తులాభము 8 దేహస్థైర్యము. 9. శబ్దప్రయోగము. 10. భేషజము, ఔషధము 11. ఒకానొక శాస్త్రము (రాజయోగము) 12. ద్రవ్యము ధనము 13. కార్మణము, చిల్లంగి 14. సముదాయార్థమున కనుకూలమైన వ్యుత్పత్తిశక్తి గలుగుట, అవయవశక్తి 15. అన్యథా యూపప్రతిపాదనము. 16. జ్యోతి. 17. సయోగవిశేషము; సంబంధవిశేషము. (సిద్ధయోగము, అమృతయోగము) 18. ఫలము, మోక్షము 19. (వ్యాక.) సూత్రము 20 (జ్యోతి) గ్రహకూటమి. (రాజయోగము, శాకటయోగము.) 21. వేగము (కే. ని.)

యోగరంగము సం. వి. అ పుం నారంగము నారంజ (వ్య. వి.)

యోగరూఢము. సం. విణ. (అ. ఆ. అ.) అవయవశక్తి సముదాయశక్తి, చేతనుగూడ నర్థమును దెలుపు పదము. పంకజము ఆతపత్రము మొ.

యోగవాగ(ము)లు. మి. వి. బ.) యోగము+వాగ(ము)లు. అంతరిక్షమార్గమున బోయెడి యోగసిద్ధులు మెట్టెడు పావకోళ్ళు.

ద్వి యోగవాగలు మెట్టి నుదర్కత్తుఁగుచు,
బాగలు గిరులపైఁ బడిలమే యనుడు.
పండితా. పర్వ 394 పా.

సీ. ... పైకప్పుకొనుగోరు పడమువజ్ర.

గీ. కవచముగఁ జేసి యోగవాగములు ఫాల,
నయనమును మణిస్వర్ణవేదియు నొసంగి
చెన్న. 87.

చం. పదముల యోగవాగలను పాణితలంబున
నాగబెత్తమున్, నుదుట విభూతిరేఖయు
మనోజ్ఞకటీతటిఁ గావిచీరె. అహ. 3. 5.

ద్వి ఘనమైన యోగవాగలఁ దొడిగి, తన
చెంగఁ జికిలిబెత్తముచేతఁబట్టి
ద్వి. శ సా 2 920 పం (ప్రా పా.)

యోగవాహము. సం వి. అ పుం (వ్యాక) విసర్జనీయ జిహ్వామూలీయోపధ్మానీయాను నాసిక్యముల ధ్వని.

యోగవాహి సం వి. న్ పుం. 1. క్షారము 2 పాదరసము

యోగసారము సం వి. అ. పుం అన్ని జబ్బులను గడర్చెడుమందు సర్వరోగహరమగు చింతామణి.

యోగాచారుఁడు. సం వి. అ. పుం. విజ్ఞానమునకు నిత్యత్వమును బోధించు బౌద్ధమతావలంబి.

యోగాధమనము సం. వి. అ. న. మోసముగల తాకట్టు, వంచనగల కుదువ.

యోగారూఢుఁడు సం విణ అ ఆ అ. నిశ్చలమగు సమాధియందున్నవాఁడు.

యోగాసనము. సం వి అ. న. నిశ్చలధ్యానము చేయుటకుఁదగిన యాసనము. (స్వస్తికాసనము మొ.)

యోగి. సం విణ. (న్. నీ. న్.) 1. అన్వితుఁడైనవాఁడు. కలిగియున్నవాఁడు. 2. యోగమభ్యసించువాఁడు. యోగాభ్యాసము కలవాఁడు వి.న్.పుం. 1 ధ్యాననిష్ఠుఁడు, సన్యాసి; మంత్రశాస్త్రజ్ఞుఁడు; మాంత్రికుఁడు 3. యోగమతానుసారి, యోగ

మహావలంబి 4 పంకగజాతివిశేషము. 5. నారంగము, నారింజ (వృ. వి.) యావశూకము. ఒకానొకయుప్పు (కే. ని.).

యోగించే. క్రి. స. క్రి కూర్చు

గీ. పుష్పములు దెప్పలేకున్నచోట నార్ద్రకంబు
గనుమడి యోగింపఁగలుగుగుణము
బేషజకల్పము 21. పా

యోగిని. సం. వి. ఈ. స్త్రీ 1. మాంత్రికురాలు మంత్రకర్త్రి. 2. భక్తురాలు, సన్యాసిని 3. శివపరిచారికల లేక దుర్గాపరిచారకులజాతి 4 దుర్గ.

యోగీశ్వరి. సం. వి. ఈ. స్త్రీ 1 మంత్రకర్త్రులలో ముఖ్యురాలు, మాంత్రికశ్రేష్ఠురాలు 2 దుర్గ

యోగీశ్వరుఁడు, సం. వి. అ. పుం 1 యాజ్ఞవల్క్య మహర్షి 2. యోగిశ్రేష్ఠుఁడు

యోగుఁడు సం. వి. అ. పుం 1 విశ్వాసఘాతకుఁడు 2 చారుఁడు 3. నైయాయికుఁడు.

యోగేశ్వరి. సం. వి. ఈ. స్త్రీ 1 దుర్గ 2. వంధ్యాకర్కటి (వృ. వి).

యోగేశ్వరుఁడు. సం. వి. అ. పుం శ్రీకృష్ణుఁడు

యోగేష్టము. సం. వి. అ. న. సీసకము.

యోగ్య. సం. వి. ఆ. స్త్రీ 1. అభ్యాసము. 2 శాస్త్రాభ్యాసము (మానవయోగ్య, ధనుర్యోగ్య అస్త్రయోగ్య మొ. 3. సూర్యుని భార్య 4. గుణనము, హెచ్చవేయుట. 5. ఎఱ్ఱగలిజేరు. రక్తపునర్నవ. (వృ. వి.) 6. భరణీ నక్షత్రము (కే. ని.)

యోగ్యత. సం. వి. ఆ. స్త్రీ (న్యాయ) అర్థశక్తి. ఒకపదార్థమునకు మఱియొకపదార్థము కలిసినపుడు బాధలేకపోవుట, "అగ్నినా సించతి" అనుచోట యోగ్యత లేదు.

యోగ్యము. సం. విశే. (అ. ఆ. అ) అర్హమైనది, తగినది, ఇంద్రియగ్రాహ్యము, ఇంద్రియములచేఁ దెలిసికొనఁదగినది. వి. అ. పుం. 1. పుష్యనక్షత్రము. న. 1. యానము, వాహనము, బండి 2. చందనము, పరిమళద్రవ్యవిశేషము. 3. రొట్టె అపూపము. 4. పాలు 5. యంత్రము. న. స్త్రీ. బుద్ధి. 2. ఒకానొక గంధద్రవ్యము, భరణీనక్షత్రము (కే. ని.).

యోగ్యుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) 1. తగినవాఁడు. అర్హుఁడు. 2 సుగుణములుకలవాఁడు. 3. ఒకపనికిఁ దగినవాఁడు 4. యోగమునకుం దగినవాఁడు. 5. నిపుణుఁడు, ఉపాయముగలవాఁడు.

యోచించు. సం. అ. క్రి ఆలోచించు (శ.ర.)

మ. అనివాతూలుఁడు శేషుఁడాగామము చేయుం
బూను వాక్యంబులన్, విని యోచించి వినోద
ముగ్గుట కావేళన్ గమేశుండు హారని వాతం
పక... వేం. మా. 4 51.

ఇట్లు ప్రయోగమున్నదిగాని యోచనాశబ్దము సంస్కృతమున కానరాదు

యోజకుఁడు. సం. విశే. అ. ఆ. అ. యోజనము చేయువాఁడు

యోజన. సం. వి. ఆ. స్త్రీ. 1 సంధానము, కలుపుట. 2 వ్యాకరణానుసారమైన యన్వయము 3 నిర్మించుట, కట్టుట, కూర్చుట 4. స్థితి

కం. రాజా యేమని చెప్పుదు, నాజగతీసురుని
మొదటి యణఁకువకును ధా, త్రీజనులు రోయు
నప్పటి, యోజన శాశ్వతమయ్యె నొక
పర్వతమై. నిం. ౬. 14. 2.

ఆలోచన

గీ. అట్టి నన్నుఁజేరి భయంబులేని, పాలుపుతో
నున్న దీవుఁబోణిచెంత, ననుచు గవుకున
బట్టరా దరయవలయు, యోజన యొనరించి
సేయుట రాజనీతి. శుక. 2. 249.

యోజనము. సం. వి. అ. న. 1. కలుపుట. సంధానముచేయుట. 2. అన్వయించుట, వాక్యార్థము నన్వయించుట. 3. నాలుగుక్రోసులదూరము ఆమడ. 4. సంయోగము. 5. పరమాత్మ, పుం. మూదిగొంటువక్క.

యోజనగంధ. సం. వి. ఆ. స్త్రీ. 1. కస్తూరి 2. వ్యాసుని తల్లియగు సత్యవతి. 3. సీత

యోజనగంధిక. సం. వి. = యోజనగంధ

యోజనపర్ణి. సం. వి. ఈ. స్త్రీ. మంజిడి, మంజిష్ఠ (వ్యు. వి.).

యోజనవల్లి. సం. వి. ఈ. స్త్రీ. యోజనపర్ణి.

యోజనీయము సం. విశే. అ. ఆ. అ. యోజనము చేయఁదగినది.

యోజయిత. సం. విశే. ఋ. ఈ. ఋ. యోజకుఁడు

యోజించు. సం. స. క్రి. ఆలోచించు.

క. యోజింపుమనుచుఁ జెప్పిన, నాజాగంబునకు
వచ్చి యమ్మంత్రివరుం, డేజాడఁ బ్రియ మొనర్చెద,
రాజున కని తలఁచునవ్యాజంబునకుఁ
దగన్. రామా. 2. 77

అ. క్రి. కూర్చు, యోజనసేయు.

శా. వారుందు జంతువులకుం బ్రాణాంతకాలం
బునం, దోంకారాద్యమంత్రరాజము చెవిన్
యోజించు నెల్లప్పుడున్. కాశీ. [illegible]. 95

యోటకము. సం. వి. అ. పుం. నక్షత్రమేళనము, నక్షత్రముల కూడిక.

యోత్రము. సం. వి. అ. న. యోక్త్రము.

యోధనము సం. వి. అ. న. 1. యుద్ధము, పోరు. 2. ఆయుధము.

యోధనుఁడు. సం. వి. అ. పుం. యోధుఁడు, వీరుఁడు, యోద్ధ.

యోధము సం. వి. అ. పుం. యుద్ధము, కయ్యము.

యోధి సం. వి. న్. పుం. యోధుఁడు, పోటరి, యుద్ధభటుఁడు, సిపాయి, జగడమాడువాఁడు

యోధుఁడు. సం. వి. అ. పుం. (యుద్ధము చేయువాఁడు) వీరుఁడు, పోటరి, యుద్ధభటుఁడు, సిపాయి.

యోద్ధ. సం. వి. ఋ. పుం. యోధుఁడు, యుద్ధభటుఁడు.

యోని సం. వి. ఇ. ఈ. స్త్రీ. పుం. 1. స్త్రీ గుహ్యము, ఆఁడుగుఱి 2. జన్మస్థానము, ఉత్పత్తిస్థానము. 3. ఆకరము, గని. 4. గృహము, ఉనికిపట్టు 5. కారణము. 6. పూర్వఫల్గునీ నక్షత్రము 7. జలము, నీరు 8. తామ్రము.

యోనిజము సం. విశే. (అ. ఆ. అ.) 1. యోని నుండి జన్మించినది, జరాయుజము 2. అండజము వాచ.)

యోనిముద్ర. సం. వి. ఆ. స్త్రీ. 1. (తంత్ర) దేవీపూజాంగమైన ముద్రావిశేషము అంగుళసన్నివేశవిశేషము 2. రతిబంధవిశేషము, మూలబంధము.

యోనిరంజనము. సం. వి. అ. న. ఋతుస్రావము. ముట్టగుట.

యోనిసంకరము. సం. వి. అ. పుం. అశాస్త్రీయమైన పరస్పర జాతి వివాహములచేత వ్యభిచారమగుట.

యోనిసంబంధము. సం. వి. అ. పుం. వివాహసంబంధము, స్త్రీ పురుష సంబంధము.

యోష సం. వి. ఆ. స్త్రీ. స్త్రీ, ఆఁడుది.

యోషణ. సం. వి. ఆ. స్త్రీ. కన్యక, చిన్నపిల్ల.

యోషిత సం. వి. ఆ. స్త్రీ. యోష.

యోషిత్తు సం. వి. త్. స్త్రీ. యోష.

యోషిత్ప్రియ సం. వి. ఆ. స్త్రీ. పసుపు.

యౌకము. సం. వి. అ. పుం. శ్వాసనిరోధకరోగము, ఊపిరికుట్టు.

యౌక్తికము సం. విశే. (అ. ఈ. అ.) 1. యోగ్యము, తగినది. 2. యుక్తియుక్తమైనది.

యౌక్తికుఁడు. సం. వి. అ. పుం. రాజుయొక్క నర్మసచివుఁడు.

యౌగపద్యము. సం. వి. అ. న. ఏకకాలమందు సంభవించుట.

యౌగికము. సం. విశే. అ. ఈ. అ. యోగమునకు తగినది. 2. వ్యుత్పత్తిగలది, వ్యుత్పత్త్యర్థముగలది.

యౌగికరూఢము. సం. విణ. అ. ఆ. అ. రూఢ్యర్థమందే కాక యౌగికార్థమందు కూడ ప్రయోగము కలది.

యౌగుఁడు. సం. వి. అ. పుం. యోగమతావలంబి, యోగమతము ననుసరించువాఁడు.

యౌతకము. సం. వి. అ. న. అరణము, పెండ్లి కాలమున వధువున కిచ్చిన ద్రవ్యము.

యౌతవము సం. వి. అ. న. పరిమాణము. కొలత, తూనిక.

యౌతుకము. సం. వి. యౌతకము.

యౌధేయుఁడు. సం. వి. అ. పుం. యోద్ధ.

యౌనము. సం. విణ. (అ. ఆ. అ.) 1. యోనిసంబంధమైనది. 2. వివాహసంబంధమునఁ గలిగినది. వి. అ. పుం. 1. యోనిసంబంధమువలన కలిగిన పాపము. న. గర్భాధానము, షోడశకర్మలలో ప్రథమసంస్కారము (లై. ని).

యౌనికము సం. వి. అ. పుం. వాయుభేదము, స్వేదమును హరించునది (లై. ని)

యౌవతము. సం. వి. అ. న. యువతీబృందము. యువతీసమాజము,

యౌవనకంటకము సం. వి. అ. పుం. న. వ్రణభేదము, యువగండము.

యౌవనము. సం. వి. అ. న. 1 యువభావము' పడుచుతనము. తారుణ్యము (పదునారేండ్లు మొదలు ఏఁబదియేండ్లవఱకుఁ గల ప్రాయము.)

యౌవనలక్షణము. సం. వి. అ. న. లావణ్యము 2. కుచము. స్తనము.

యౌవనాశ్వుఁడు. సం. వి. అ. పుం. యువనాశ్వుని పుత్త్రుఁడగు మాంధాత.

యౌవరాజ్యము. సం. వి. అ. న. యువరాజత్వము. లేక యువరాజు యొక్క హోదా.

యౌషిణ్యము. సం. వి. అ. న. స్త్రీత్వము. స్త్రీధర్మము.

యౌష్మతము. సం. విణ. అ. ఆ. అ. మీసంబంధమైనది, మీది. యుష్మదీయము.

యౌష్మాకీనము. సం. విణ. అ. ఆ. అ. మీసంబంధమైనది మీది యుష్మదీయము.

య్వాగులి. సం. వి. ఈ. స్త్రీ. మండిగ, అన్నము వండితిసిన కల్లు. (వై. ని).

య్వాగులక్షి. సం వి ఆ. స్త్రీ. పుల్లగంజి (వై.ని.)

ర

ర. ఉభ. ఒకానొక అక్షరము,

ర. సం. వి. అ. పుం. 1. అగ్ని. 2. కామము. కామాగ్ని 3. క్షయము, నాశము 4. వజ్రము 5 హస్తము. 6. ఋతువు న 1 రుధిరము. నెత్తురు. 2. శిరము. తల. 3 ధాన్యము. 4. ప్రకాశము. 5. గ్రుడ్డు, అండము. 6. కడుపు, కుక్షి. 7 వక్రము 8. భయము. ఆ స్త్రీ. 1 బంగారము, 2. శాల 3. దానము 4. నడచుట. విణ. 1. విరసము. రసహీనమైనది, 2. తీక్ష్ణము, ఉగ్రమైనది. (దీనికి తెనుఁగున వ్యస్తముగా ప్రయోగము కనఁబడదు)

ర = రా1 అవ్య. ప్రశంసాదులను తెలుపును.

(క) ప్రశంసకు.

(వ్యావ) నీవు ర సత్పుత్రుఁడవు.

(చ) ఆశ్చర్యమునకు,

ఉదా:— అద్దిర, బళిర.

(ట) సంతాపమునకు,

గీ. అతని రాకఁ దలంపక యధికభీతిఁ
బోవుటయు తెచ్చవడి ముందఱఁగని లకటం-
మోసపుచ్చెర నన్నని డాసి [illegible], యలిగి
మతిమంతు మెడ బిగ్గ నులిమిచెర.
కేయూర. 3. 74.

(త) సంభావనకు.

కం. నలకూబరుండు రంభం, గలయుట విని చిన్నఁ
బోవు కలభాషిణిరీ, తుఱు దిరిగిచూచి దీనిం
గలఁచెర యివ్వార్త తాపకరమై యనుచున్.
కళా. 3. 74.

(ప) వాత్సల్యమునకు.

చం. జననముఁ జెప్పి యేఁ దెలుప సత్యము సుమ్ము రా
కుంతిభాషణం, బనితనుజత్వజాత కృప నంబుజ
మిత్రుఁడు వల్కె... భార. శాం 1. 58

(గ) సంతోషమునకు.

ఉ నీ చెఱఁ బాసి పోయి రజనీచర చక్రి భజింప
ముక్తిపొం, దెదెర యేచెఱం దవుల నే నిఁక,
[illegible] ము [illegible] 45.

(ఘ) కోపమునకు

సీ ఎవ్వఁడవు రోరి నీవు నా యెదురఁ బాఱు. పంచి
నేఁటి బాహుదర్పంబు మెఱసి, యొఱుఁగవుర
యోరి నన్ను... [illegible] 2. 50

మ ....రూపముం దాల్చి వం,చన నెవ్వాఁడుర
చేరినాఁ డట దురాశన్ రంభ నంచున్ వెసన్.
[illegible] 3. 242.

(ఙ) నిందకు.

[illegible] పంచన రాముజేవిఁ గొలిపవిన యట్లు
[illegible] రోరి వ, [illegible]
[illegible] 4

(చ) ప్రార్థనకు.

ఉ ఏలర యీ చలం బుడిగి యేలర
మనుచ [illegible]

రంకుఁడు. సం. విశే. (అ ఆ. అ.) 1. దరిద్రుఁడు. దీనుఁడు 2. మందుఁడు, త్వర లేనివాఁడు.

రంకుటి సం. వి. ఇ. స్త్రీ. ఒకానొకవృక్షము (వై. ని).

రంకువు, సం. వి. ఉ. పుం. 1. ఇఱ్ఱి, జింక. (తెల్లనివెంట్రుకలును మెత్తనితోలునుగల ఇఱ్ఱి) 2 నీవృక్షేరము.

రంగఁడు వి. శ్రీరంగనాథుఁడు (శ. ర.).

రంగజము. సం. వి. అ. న. సిందూరము.

రంగజీవకుఁడు. సం. వి. అ. పుం. 1. నటుఁడు, నాట్యజీవి. 2. రంగులువేయువాఁడు, చిత్రకారుఁడు, శిల్పి.

రంగద. సం. వి. ఆ స్త్రీ. స్ఫటిక (వాచ.)

రంగదము. సం. వి. అ. పుం. 1. వెలిగారము, టంకణము. 2. ఖదిరసారము, కవిరి.

రంగదాయకము. సం. వి. అ. పుం. 1 కంకుష్ఠము. 2. ధాన్యభేదము (వాచ).

రంగపత్రి. సం. వి. ఈ. స్త్రీ. నీలివృక్షము, నీలిమందుచెట్టు

రంగపుష్పి. సం. వి. ఈ. స్త్రీ. రంగపత్రి.

రంగబీజము, సం. వి అ న, రజతము, వెండి,

రంగభూతి సం వి. ఇ స్త్రీ. ఆశ్వయుజ శుక్ల పూర్ణిమ

రంగభూమి సం. వి, ఇ. స్త్రీ, 1. నాటకరంగస్థలము, నాటకశాల. 2, యుద్ధస్థానము, సాముచేయుబయలు

రంగమల్లి. సం. వి. ఇ స్త్రీ. వీణ. (ఆ. ని).

రంగమాత. సం వి. ఋ. స్త్రీ 1 లక్క, ఎఱ్ఱరంగు. 2. కుట్టిని, తార్పుకత్తె.

రంగము సం. వి అ పుం. 1. రంగు, వన్నె 2. నాటకరంగము, నాటకమాడెడుచోటు 3. స్థలము, ప్రదేశము. 4 దర్పము, గర్వము. 5. యుద్ధరంగము, కయ్యపునేల. 6. నృత్యము 7. (శిక్ష) అచ్చును అనునాసికముగాఁ బలుకుట, 9. ఖదిరసారము. 10. వెలిగారము (వాచ.) పుం న. 1. తగరము. 2. శ్రీరంగపట్టణము.

రంగము. వి. సోదె (శ. ర.)

రంగ (గా) రి. వి (రంగు+అరి³.) రంగులువేసి జీవించు ఒకానొకజాతి. (శ. ర.)

రంగరించు=రంగలించు.

ఆ. పిడకబూడిదయును జెంపొందుకలబందరసము నాముదమును రంగరించి, తలకు నంట నిలుచుఁ దఱుచైనవెక్కులు, వగకుఁ బొన్న కాయ వరుసఁ గూర్చి. (చి. శి. చి. ని)

రంగలరు. అ. క్రి. (రంగు+అలరు) శోభిల్లు, ఒప్పు.

వ. హరిద్రాచూర్ణసువర్ణరంజితోపర్ణ వికీర్ణాక్షతాపర
ఘోరుహాపరాగరంజితార్ణో నిషిక్తంబులైన

చలువ నిగనిగని జిలుగుపావడలు హేమాంబ
రమ్ముల తెఱఁగున రంగలర...

ఇందు. 3. 58.

రంగలాసిని. సం. వి. ఈ. స్త్రీ నల్లవావిరి, శేఫాలిక.

రంగలించు = రంగరించు స. క్రి (క. రంగళిసు) ద్రవ ద్రవ్యమునందు మఱియొక వస్తువును జేర్చి వ్రేలితో కలయ మెదపు, కలయఁ గలుపు.

వ. రంగుమీఱుకూఱ రంగరంగత్కుడుంగంబు లంత
రంగంబునకు వేడుక రంగలింప మరాళమంద
యానాధవళవర్ణపరిపూరితంబై

చంద్రి 4 38.

రంగవల్లి సం. వి. ఈ. స్త్రీ ముగ్గు, శ్వేతచూర్ణాదికముతో లతాద్యాకారముగా రచింపబడు చిత్రము.

రంగశాల సం. వి. అ. స్త్రీ. నృత్యశాల, నాటకశాల.

రంగాజీవుఁడు. సం. వి అ పుం రంగజీవకుఁడు

రంగాయించు. స. క్రి. (√రంగు.) రంగుచేయు (శ. ర.).

రంగారి. సం. వి. ఇ. పుం. కరవీరము. గన్నేరు (వృ. వి.)

రంగారు. అ. క్రి. (రంగు + ఆరు) 1 ప్రశస్తమైన వన్నెగలుగు.

సీ. రవలపావడదాని రంగారుబంగారు తమ్మెఁలఁ
గేరుహస్తములదాని దశా. 2. 16.

గీ. పొలుచు రంగారు బంగారు పొదల బెడఁగు.

దశా. 1, 203,

వ. రంగారుబంగారుబొమ్మల ప్రతిబింబములకు.

ఉ. రా. 1. 186

2. ప్రకాశించు, ఒప్పు.

సీ. బంగారుప్రాఁత చెఱఁగుల రంగారుపట్టు
దుప్పటి కటిఁగట్టువాని. ఘటికా. 2. 178.

సీ. బంగారువలువున రంగారుకటిమీఁదఁ జక్కఁగా
నొక్కహస్తంబు చాచి. కళా. 8 148.

3 విలాసయుక్తమగు.

ద్వి. రంగారఁగా బొంగరా లాడు చపుడు. సంగ
డీంద్రనగూడి చరియించుచుండ.

ద్వి. శ. సా. 1. 48 పం.

రంగావతారకుఁడు సం వి. అ. పుం. నటుఁడు, నాటకజీవి.

రంగావతారి సం. వి. న్. పుం రంగావతారకుఁడు.

రంగి సం, విణ. స్. ఈ. న్. రంగిణి. స్త్రీ రూ. 1 రంగువేయువాఁడు 2. అనురాగముగలవాఁడు. 3. నాటకరంగమున నాడువాఁడు.

రంగిణి. సం. వి ఈ. స్త్రీ, 1. శతమూలి, పిల్లిపీఁచర. (వృ వి)

2 కైవర్తిక, తుంగముస్త (వృ వి.)

రంగిల్లు అ. క్రి (√రంగు) రంజిల్లు, ప్రకాశించు.

సీ. క్రొవ్విరిఁజునప్పు వవ్వవాతెఱకాంతి రంగిల్ల
సితరుచుల్ దొంగలింప కు. సం. 5. 520.

రంగు వి. (సం రంగః, క రంగు, హిం. రంగ్)
1. సొంపు

గీ. ఒదవెఁ గడు రంగు రక్తియు మదనవీర, కదన
జయభద్రకంవాశీకలకలాము, కరిణచణ కోకిలక
లాపక రంజిత, కాకలికలందును బలాశకలిక
లంధు. చం. రా. 6. 7.

ఉ. రంగగుసీనిజాకృతితెఱం గెఱుఁగంగ నిజంబు
పల్కుమా, యంగననిన్నుఁ గన్గొనినయంత
వనంగుఁడు సంగడించెడిన్ భాగ 5, 28

శా. ఆయూరిమ్ముత్రలఁ బొల్చుకొమ్మల బెడంగాపల్ల
వశ్రేణిరం, గాయాశావుల మించు పూఁబఱప్పు
లాహా యొన్నఁగా శక్యమే. వసు. 1 138,

2 రంజనము, రాణి.

సీ. రంజన మగు రాణ రంగు రక మన

అం. భా. 2. 237.

3, శుక్లాదివర్ణము.

శా... అప్పట్టునన్, బుట్టుం గెంపున నింపుమీఱ
రవిపెఁపుం జెంపి దట్టంపు కెం, బట్టుంబట్ట

ముఱుంగు నింగిరము కాపాడించు దివ్యప్రభా,
ధట్టం బొక్కటి పుట్టెఁ గట్టెదుర సంధ్యాలక్ష్మి
కిన్ జుట్టమై. వసు 4. 55.

ఉ. విఁగడమైన యొక్కవనవీథిఁ గనుంగొనె నీడ
నున్నపున్, రంగుటరు గుచ్ఛముల యరం
గయిపో వెలిదమ్మి బావికిన్, జెంగట నుల్ల
సిల్లు తులసీవనసీమ శుభాంగి నొక్కబా, లం
గురువిందకందళ దళ ప్రతిమాంఘ్రికిరోద రా
ధరన్ ఆము. 5 4.

4. ఒప్పు, శోభ

మ అనుడుం గెంపు మెఱుంగుకన్నుఁ గవచా
యన్ జేవురింపం గనుంగొని యొక్కింతుక
జాలు పయ్యెద చెఱంగున్ రంగుగాఁ జేర్చి కొ,
ప్పను జక్కన్ సవరించి పి.ప్ర. 2. 83.

కం ఆమెడ యానడ [illegible], యామేని మెఱుంగు
రంగు లలవియె పొగడన్ శుక. 1. 23.

ఉ. రాజ[illegible] [illegible] రంగు[illegible]హించిన
య ప్రయోజకు [illegible] నిట్లు [illegible]యయి.
ఉ రా. [illegible]

6 [illegible]

సీ. [illegible]
నీలా. 1 56.

సీ కనకవన్నెతళుకు [illegible] [illegible]
[illegible] దిశా 1 [illegible]

సీ. తనుకాంతి[illegible] [illegible]
[illegible] మనుచ. 1. 5

7. విధము, రీతి.

కం సంగీతవిద్య కెలమిన్. సంగడి సాహిత్యవిద్య
పరిగారెండున్, మంగళవతి కలిగిన యా,
రంగు వచింపంగఁ దరమె లావణ్యనిధీ.
బిల్హ. 1. 120.

వ. ఒక్కతేప కొంగరంబురంగున బిఱబిఱం దిరు
గుచు. కువల. 4. 92.

వి. 1 శ్రేష్ఠమైనది.

కం. గంగాసాలగ్రామము, లం గలుగు విశేషతీర్థ
లక్షణములు నా, ఖుం గఱపి తింక నిఁకతో,
రంగగు వ్రతమెద్ది పలుకు రాజీవాక్షా.
శేష. 3 142.

సీ రంగుబంగరువు మెఱుంగుటంగులు...
సీలా. 1. 27,

రగడ. రంగుగఁ దనరు నారంగములఁ సంగములఁ,
బింగళతఁ జెందె మదభృంగములఁ యంగములఁ.
రాఘవ. 2 6.

2. ఇంపైనది, మనోహరమైనది.

వ. .. రంగగుఁ గుత్తు తెనంగ నభినయించుచు ...
ఉ రా. 5 248.

3. రంగుకలది.

కం. వంగము పదింటి కొక్కటి, యంగజహరు
వీర్యమిచ్చి హరితాళము న, ట్లుం గలయఁ జేసి
నూరిన, రంగయి భస్మంబు రోగరాజి వణం
చున్. (చి. కి. చి. ని)

జ రంగరి, రంగలగ. రంగాయించు, రంగారు,
రంగీలు. రంగుపాణి.

రంగుపాణి. విశే. (√రంగు) ఎఱుపురంగువేసినది.
(కి రం) ఎ. రంగుపని (చి. ని).

రంగేశుఁడు. సం. వి అ పుం శ్రీరంగనాయకుఁడు.

వ. శ్రీరంగంబునకు రంగేశు సేవింపఁ దోడుకొని
పోయి.. ఆము. 6 60.

రంగేష్టాలుకము. సం. వి. అ. న. స్వస్తికము (వృ. వి.) (త్రి. ని.)

రంగోపజీవి. సం వి న్. పుం. రంగజీవుఁడు.

రంఘస్సు. సం. వి. స్. స్త్రీ. వేగము. జడి. రంహస్సు. త్వర.

రంచె వి. ఏనుఁగుమీఁది అంబారి.

వ. ...రంచెలు డించి కదళికాకు థకఁరరజ్జుఘంటిక
ప్రచ్చి తోత్రాంకుశహస్తులై సాహిణంబులకుఁ
దెచ్చి గంధసింధురంబుల నాలానంబుల బంధించు

మావుతుల యుత రేత రాలాపంబులు.
వరాహ. 4. 120.

రంజకము. వి. తుపాకి చెవిని కాల్పుటకు పెట్టెడు మందు.

వ. ...నివంగులు చుట్టుకొనుహారువున సరవత్తుల
వేగమున రంజకంబు వినుసున సురటి త్రిప్పినట్లు.
ప్రబంధ. 788.

సీ. బాదరునాఁగను బరఁగుఁ దుపాకిలోపలను జావకి
త్రాఁడు నిలుపుతావు, చుఱుకైనమందు పేర్ప
రఁగు రంజక మన. ఆం భా. 2. 212

రంజకము. సం విశే అ ఆ అ

1. రంగువేయునది. 2. కామమును బెంచునది, కామోద్రేకము గలిగించునది. 3 సంతోషపఱుచునది, ఆనందింపఁజేయునది.

వి. అ. న. 1. హింగులము, ఇంగిలీకము. 2. ఒక ఓషధి, కాంపిల్లము, రోచని (వృ. వి.). 3. ఏరండము, ఆముదపుచెట్టు (రం. ని.).

రంజకుఁడు. సం. వి. అ. పుం. 2, రంగులు వేయువాఁడు, చిత్రకారుఁడు,

రంజణ. = రంజణి వి. గాదెవంటి కాఁగు. (శ. ర.)

రంజణి = రంజణ.

గీ. గాదెపోలికనుండెడి కాఁగుపేరు, రంజణి
యనంగ వెలయు ఆం. భా. 3. 35.

రంజన. సం. వి. ఆ. స్త్రీ. రంజనము (కే. ని).

రంజనము. సం. విశే. (అ. ఈ అ.) 1. రంగువేయునది. 2 ఆనందపఱుచునది, సంతోషపెట్టునది. 3. కామాది వికారము నుద్రేకింపఁజేయునది.

వి అ. న. 1 రంగువేయుట. 2 రంగు, చాయ. 3. సంతోషము, ఉల్లాసము. 4. ఆనందపఱుచుట, ఆనందము గలిగించుట. 5, రక్తచందనము, ఎఱ్ఱచందనము. 6. ముంజగడ్డి, తృణవిశేషము. 7. హింగులము, ఇంగిలీకము. 8. కట్ఫలము, చేకు, (వృ వి).

రంజని. సం వి. ఈ. స్త్రీ. 1. నీలివృక్షము నీలిమందుచెట్టు. 2. పసుపు. 3. మంజిష్ఠ, మంజిటి 4 గుండారోచనిక, కంపిల్లము (వృ. వి.) 5. మణిశిల, మనశ్శిల (కే. ని.).

రంజసాహువు. సం. వి. ఉ. పుం. 1. మేఘము 2. ధర్మము (కే. ని.).

రంజితము సం. విశే (అ. ఆ అ) 1 రంగు వేయఁబడినది, వర్ణము వేయఁబడినది. 2. సంతోషపఱుపఁబడినది, ఉల్లాసపఱుపఁబడినది

రంజిల్లు అ. క్రి. ఎఱ్ఱనగు.

మ. నలిఁ గేల్ దమ్మిలచాయఁ గెంపులబలెన్
రంజిల్లు నమ్మత్తియంబులు రాపాడుచు
దోయిలింపుచును మోముం జందురున్ నవ్వు
వెన్నెల లల్లల్లన సోఁకగాను మిగుల
న్నిక్కంగ నొక్కుమ్మడిన్, దలఁబ్రాలోవ్వనె
నెలంత రాచనెలకున్ దార్కొన్న కోర్కెన్
దగన్. యయా. 4. 111.

రంజిల్లు. (లు) సం. అ. క్రి. 1 అనురాగము పొందు (శ. ర.).

2 ఒప్పు, ప్రకాశించు

చం. సలలితచర్చ భర్తృపదసారసభక్తిజితాగ్ర
యార్య రంజిలు నల సినయార్యుసతి సితమశీత
మయూఖకీర్తియై. శశాం పీఠి. 1. 69.

సీ. మెఱుఁగంచు కమ్మలు దొనయవం చటుడించి
మణుల రంజిల్లు కమ్మలు ధరించి
హం. 1. 217.

వ ... వ్యాధియకరమ్మున రంజిల్లు నమందామ
రాగరసమకరందమ్మున మనుచ 2. 87.

3 సంతోషించు.

ఉ. ముచ్చటలుం బ్రసంగములు మున్నటి రాజుల
చర్యలుం గథల్, చెప్పం నానతి మ్మనినఁ
జిత్తము రంజిల నాతఁ డత్తఱిన్.
హంస. 1. 11. హంస 1. 51.

రండ. సం. వి. ఆ. స్త్రీ 1. నింద్యయగు స్త్రీ. దుర్మార్గురాలు

సీ. ఏజంత బోధి చెనే నిన్ను నోతల్లి కాన పాషం
డసంగతుల మెఱఁగ, ఏరండ భ్రమయించెనే
నినుఁ దల్లిధర్మంబు మోక్షం బబద్ధంబు లనుచు.
ప్రబోధ 3. 5.

2 విధవ, భర్తృహీన

శ్లో॥ రండా పీనపయోధరా ... ... నో గాఢ
మాలింగితాః. సం. ప్రబోధ 5. 18.

3. మూషకపర్ణి, ఎలుకచెవిచెట్టు

రండకము. సం. వి. అ. పుం. గొడుచెట్టు, కాపు లేనిచెట్టు, న. [illegible] అంతఃకరణము

రండుఁడు సం. విశే. (అ. ఆ. అ) వికలాంగుఁడైన వాఁడు, అంగచ్ఛేదముచేయఁబడినవాఁడు. 2 ధూర్తుఁడు, [illegible]

రంత సం. విశే. (ము. స్త్రీ. ము.) రమించువాఁడు, క్రీడగావాఁడు

రంతిదేవము సం. వి. అ. పుం. శునకము, కుక్క

రంతిదేవుఁడు సం. వి. పుం. 1. భరతునితర్వాత నా[illegible]ఁడగు చంద్రవంశపురాజు. 2. విష్ణువు

రంతు = ఉత్తు. వి. (సం. రతిః) 1 క్రీడ, ఆట.

మత్తకోకిల. రంతుసేయుచు వాతధూతకరాళ
భంగురభంగదుర్దాంతసంతతసాగరోదక తల్ప
మొందవసించు బ్రహ్మతపానిని బొడ్డుఁదమ్మిని
నాఁచి కాచిన వేల్పరిన్ భాగ. 6. 328.

ఉ. అప్పుడు కాఁ సాఁచి తనయర్మిలివిందులు
ఎచ్చి రంచు నవ్వొప్పఁగఁ జీరుతల్లిదెస కొత్తిలి
కృష్ణుఁడు రంతుసేయుచు, నెప్పటి వచ్చి
చనుడుచును. భాగ. 10. పూ. 302

2. రతి, కామకేళి

గీ. బాడుఃవవీథి శీతాంశుధరవిరంతు, శౌరి
గోపాలకామినీ చౌర్యకేళి, కామరసభావ
ములు మించి కానఁబడఁగ, దీర్చి యిడుపుల
యందుఁ జిత్రించినారు. నైష. 7. 151

3. ఒప్పిదము.

సీ. చూపుచున్నది జోగిణీపంతురంతుగా రంభ
నాట్యగృహాంతరంబునందు. కవిరా. 3. 88.

4 కలకలము, అలబలము, శబ్దము, సద్దు,

ఆ. ... పురములోన ఘనముగా రంతయ్యె, నాతి
కులును దివియ లందుకొనుచు, గల్ల బుట్టె
ననుచు నెల్లదిక్కులజాడ, లరయఁజొచ్చి రతి
విహస్తులగుచు ద్వి. 10. 125.

కం. .. రంతుసేయని విద్వద్వ్రాతంబుఁ జూచి
లాఁతుల, మాతరవాయుడుగ మాటలాడుం
డనుచున్ ఆము. 5. 4.

5. మనవి, విన్నపము

ఉ. అంతటఁ బ్రొద్దుగ్రుంకుటయు నాళశకంబు
గజేంద్రరోహిణీ, కాంతునికొల్వుచూచు
టకుఁగాఁ దొడితెచ్చితిఁ జూడుమంచు నిశ్చిం
తతఁ జేరి దంతికి శశిప్రతిబింబముఁ జూప
ద్రొక్కఁ జో రంతులు చిత్తగింపు మపరాధము
సైఫు మటంచు వేఁడుచున్.
నా. ప. చ. 3. 112.

6 సింహనాదము, పెద్దమ్రోఁత. (ఆంజనేయ స్వామి.)

సీ. రంతుచూపినపట్ల వంతుమోపినయట్ల గుహలు
ప్రతిధ్వనుల్ గ్రుమ్మరింప. రామా. 6. 88

సీ. రట్టు రట్టడి రవ్వ రద్ది రద్దుప్పత రంతుగోవారు
గోరపన వెలయు, నాఘోషణసమాఖ్య.
ఆం. భా. 1. 115.

7. కలహము, వాక్కలహము, రచ్చ.

శా. ...తి, పార న్నేఁ జననీమియు న్నగిడి నీ వా
రామియుం దెల్ల మేలా రంతుల్ వలు పల్కు
లంత్యకుల యేలా చింత లేలా వగల్.
ఆము. 6. 41.

8. మిడిసిపాటు:

మానినీవృత్తము. అంతమదింపకువే యని పల్కిన
వంత మదింపకువేయనుచున్, గంతు లడంచెద
లెమ్మని పల్కిన గంతు లడంచెద లెమ్మనుచున్,
రంతుల నేమి ఫలంబని పల్కిన రంతులనేమి
ఫలం బనుచున్. కళా. 3. 185.

జ. రంతుకత్తె, రంతుకాఁడు.

రంతుకత్తె. విణ (రంతు+కత్తె) క్రీడాపరురాలు.

సీ. బవనీల జవనికపాటల నిల్లాండ్రరమణఁ ద్రుళ్లా
డించు రంతుకత్తె: క్రీడా. 128.

రంతుకాఁడు. విణ. (రంతు+కాఁడు) క్రీడాపరుఁడు.

వ. అతండు నిర్జితుం డగుట మనకుఁ గీర్తికరంబనివ
యారంతుకాండ్ర కలుపులు విని రుక్మి వారు
మం దానును. హరి. ఉ. 3. 228.

(ఇట ద్యూతక్రీడాపరాయణు లని భావము)

రంతువు. సం. వి. ఉ. పుం. 1. మార్గము, దారి 2. నది, ఏఱు:

రంధనము. సం. వి. అ. న. 1. పాకము, వంట వండుట.

రంధి. వి ఏకచిత్తత, తత్పరత. (ఇది జలధివంటిది)

గీ పసిఁడియందెలు గల్లనఁ బాటిపాటి, మెచ్చు
వద్దేవి పని సేయకొచ్చె నవక, ఘటిక ద్రిమింగిన
సిద్ధునియటుల నుండు, నినజపరిపంథి యతని
క దేటి రంధి. పారి. 2. 158.

రంధితము సం. విణ అ ఆ అ. 1. పాకము చేయఁబడినది, వండఁబడినది.

రంధ్ర. కంటము. సం వి. అ. పుం. బర్బూరవిశేషము, జలబర్బురము (వృ వి.) (వాచ.)

రంధ్రబభ్రువు. సం. వి. ఉ పుం. ఉందురము, ఎలుక.

రంధ్రము సం. వి. అ. న. 1. బెజ్జము, కన్నము, ద్వారము. 2. నింద, దూఱు, 3. తప్పు, అపరాధము. 4. (జ్యోతి) తొమ్మిదవ సంఖ్యకు సంకేతపదము.

రంధ్రవంశము. సం. వి. అ. పుం. కీచకము బొంగు వెదురు (వృ వి.).

రంధ్రాగతము. సం. వి. అ. న. గుఱ్ఱములగళరోగభేదము, గుఱ్ఱముల కంఠరోగము (అ. ని).

రంధ్రాన్వేషి. సం. విణ. (న్ జి. న్.) రంధ్రములు వెదకువాఁడు, లోపములు కనిపట్టువాఁడు.

రంధ్రుఁడు సం వి అ. పుం. సంకరజాతివాఁడు (కే ని)

రంపు వి. రాయిడి, ఒరపిడి

చం. రతిపతి యంపబంపముల రంపునఁ గంపము
నొంది నేను మున్, రతికయి వచ్చి మచ్చిక
లొనర్చిన జెచ్చెరనొందనేరకే, ఋతుదివ
సంబు దప్పెఁ గడ కేఁగు మ టంటివి.
అహల్యా 2 75.

సీ ..రాయిడి రారాపు రంపనంగ, నను
మర్దనం బొప్పు ఆం భా 2. 233

రంపె (పియ) వి. 1. మాదిగవాఁడు తోలుకోసెడి సాధనవిశేషము (శ. ర) 2 తాటాకులు మల్లగించికోసెడు సాధనవిశేషము (ర. ర)

రంపె (పియ) వి. దారుణ కృత్యము (చూ. రంపెలాఁడ) జ. రంపెలగొట్టు, రంపెలాఁడి

రంపెలగొట్టు విణ (రంపెలు^{2} + గొట్టు^{2}) దారుణకృత్యములఁ గలవాఁడు. దారుణకృత్యములుగలది.

ఉ. ...... విరాళిగాఁ డె రంపెలగొట్టుగాక
బలురాయిడి [illegible] త్రియగాక యెప్పుడున్.
సొంపొకయుంటలేని యొక జూదరికత్తియగాక
యొంతయున్, ధనాభి. 2. 60

రంపెలాఁడి విణ. (రంపెలు^{2} + ఆఁడి) దారుణకృత్యములు గలది. ఆఁడుది)

సీ. బింగివై చుబెకాసి చీకటి ప్రవఁ గటి ముపఁ
గై సేయ దా [illegible] పెలాఁడి.
వేం. పంచ 3. 182.

(శ. ర. పాఠ. రంపెలాఁడి ముద్రిత పా)

రంభారూళ్లు. వి. బ. ఇక్కట్టులు.

ద్వి. మమ్మున్నిందాఁకరంభారూళ్లు సేసి, లెమ్మన్న
లేవక శీల నాకింక, నతనితోడిద లోకమని
కూడు[illegible], మతిఁదలంపక నేలమై శయనించు

ద్వి. పరమ 4. 311. (చి ని. పా. [illegible]
రాముళ్లు వా)

రంభ. సం. వి. ఆ. స్త్రీ. 1. కదళీవృక్షము, అరటిచెట్టు. 2. గౌరి. 3. ఇంద్రసభలో మిగుల సౌందర్యవతియని ప్రసిద్ధికెక్కినదియు, నలకూబరుని భార్యయు నగు నప్సరస్త్రీ. 4. లంజె, వేశ్య. 5. ధ్వని, పలసుయూర్పు 6. ఆవులయఱపు 7. ఒకజాతి బియ్యము. 8 ఉత్తరదిక్కు. (వాచ.) 9. మోత్రాడు. (శే. ని.)

రంభచెక్కిళ్లు. మి. వి. బ. ఒకవిధమైన ధాన్యవిశేషము.

వ. పసపుముద్దలు మం[illegible]లు రంభచెక్కిళ్లు
చిలుకముక్కులు. ప్రబంధ 112.

రంభము. సం. వి. అ. పుం. 1. ధ్వని, పసుల యార్పు మొదలైనవి. 2. దండము, కఱ్ఱ. 3. వెదురు. 4. దుమ్ము.

రంభాతృతీయ. సం. వి. ఆ. స్త్రీ. మార్గశీర్ష శుక్లతృతీయ, ఆనాఁడుచేయు వ్రతము.

రంహస్సు. సం. వి. స్. న. 1. వడి, వేగము.

రకము. వి. (హిం. రకం) 1. సౌందర్యము.

చం. [illegible] ఱెక్కలార్చుచు న[illegible]న ముక్కునఁ
బ[illegible], ఫలయుగళంబు సొక్కనౌకశాల
శుకంబు[illegible]బుఁజూచినా, ఒళిమి నవ్వుచున్
విరులబంతి నెంతుకదాని సేసె.
[illegible]. శకుం. 2 33.

సీ. ఉప ధాంతకచస్థితోత్తమాంగోత్తుంగముకుట
రత్నప్రభల్ రకముఁ జూప. ఘటికా. 1. 61.

మ. .... చైత్రుఁ డొం,దు [illegible]త్వతమోగుణో
వ్నతు లవం దోఁచెం జిగుళ్లు [illegible] రకం
బయ్యెడు ప్రొవ్విరుల్ విరులప్పట్లన్ ప్రాలు
భృంగంబులున్,
చం. రా. 6. 4., శుక. 2. 341.

2 శ్రేష్ఠత.

వ....వావిలి యిందుగు మొదలగు తరుల ఎఱలు
పొదల రొదలఁ బొదలు రకముగల మెకము
లడరు జాడ లరసి తత్తదుచితస్థలంబులఁ దెర
వెత్తించి వలలు పత్తించి.
ఇందు 2 60.

3. విధము

క. అచటికోటలు పేటలు నలరుఁదోఁటలు, నచటి
చిన్నెలు వన్నెలు ననుఁగుఁ గన్నె, నచటి
శుకములు పికములు నళుల రకము, తెమసఁగ
నెచ్చ నగవచు, నెంతు మనిన [illegible] 40

4. రంగు, రంజనము.

[illegible] రంజన మగు రాణరహి [illegible] గు [illegible] కమన..
[illegible] భా. 3 [illegible]6.

విశే. [illegible] సుందరము.

చం. [illegible]లువ[illegible]సేలు చూపులు [illegible]బగు నూ చెలి
మోముముంగలన్, [illegible]లుపఁగలేక వెల్లనయి
ఇందు. [illegible]4.

మ. .. త్రివేణిగళిన్, రకమౌ నాకధునిం గనుం
గొని... దశా. 4. 18.

కం. మకరములను లోఁజెట్టుక, [illegible]కముగవ[illegible]శాల్ము
లను ధరం బడవైచెన్, [illegible] [illegible]ని
యోంతయు, ప్రకటించెం గాపాళులు [illegible]
దిశలన్. విల్హ. 2. 116.

సీ. రవణము చొక్కము రకము చోకాటము.

క. చొక్కటించిన వెలయు మంజులసమాఖ్య
ఆం. భా. 3. 14.

2. శ్రేష్ఠము.

సి. నవనకోలములు నయనముల్ కో[illegible]కములు
దంతములు రకము పురివేణి ప్రబంధ. [illegible]7.

సీ. రకపుదంతపుహజారంబునకును బచ్చతోరణం
బులు అసద్వ్యాతుల నిపు. ఉ హరిశ్చ. 1 [illegible].

రక్కసి వి (సం. రక్షస్) 1. రాక్షసుఁడు, రాక్షసి.

సీ పసిదిండి మెకపురక్కసితోలు మొలఁజుట్టి.
నీలా. 1. 13

కం. రక్కసి మగువలయాలవు, మొక్కపరచె దీవ.
పారి. 1 50.

ద్వి. పలుగాకిగాక యీపాప మెందైనఁ, గల
దమ్మ యెంత రక్కసి యనువారు.
ద్వి శ. సా. 3 186. పం.

2. నైరృతుఁడు.

గీ. ... పాలసుతిండి రక్కసి రాతిరిదిరుగుమేటి.
యనఁగ నైరృతి దగు. అం. ఖా. 1. 50

జ. రక్కసిగొంగ, రక్కసిదాయ, రక్కసిఱేఁడు
రక్కసులగొంగ

రక్కసిగొంగ. వి (రక్కసి+గొంగ) దైత్యారి
విష్ణువు

ఉ. రక్కసి గొంగ పైఁ గడుఁ దిరంబుగ నిల్చిన
డెంద మింకఁ దాఁ, దక్కరినొక్కనిం గవయుట
న్నెఱిఁగోరునె. నీలా. 2 115.

రక్కసిదాయ. వి. (రక్కసి + దాయ) దైత్యారి,
విష్ణువు

రగడ. రామ తెలసె నీ రక్కసిదాయకు, నీమృష
లన్నియు నిజ మని దాయకు. చమ. 1.134

రక్కసియ(సె). వి. (సం. రక్షః) రక్కసి.

సీ. కదలక పెన్నిధి గాచు దయ్యంబులు రిచ్చ
రావుల బొమ్మరక్కసియలు.
కవిక. 4. 110.

(ముద్రి. పా రక్కసీలు అని రక్కసీఁడు అని
గ్రహించిన శ. ర. పా.)

గీ బల్లఁ బొమ్మన్నఁబోదె తా మల్లసముల, నేఁప
నది రక్కసియ యాట యొగ్గె...
ఆము. 5. 51.

రక్కసిఱేఁడు వి (రక్కసి + ఱేఁడు) రాక్షస
రాజు.

శా. విను మో దేవ రావణుఁ, డను రక్కసి
ఱేఁడు చెనఁటి యై నీ పొలతిం, గొనిపోవఁ
వానిం బై, కొని యని యొనరింప నిట్టి
గొడవలు సెందెన్. అచ్చరా. అర. 111.

రక్కసుఁడు. వి (సం. రాక్షసః) 1. రాక్షసుఁడు.

ఉ. ఉక్కటి యిట్లు మధ్యము మహోగ్రశరం
బులుదాఁక నోర్వ కా, రక్కసులెల్ల నాహవ
పరాఙ్ముఖులైన... భా. అర. 4 12.

ఉ. ... పె, వ్వాలుగవై మహార్ణ[illegible]వం ద్రోలుఁ
బల్కుల దొంగ రక్కసున్, వ[illegible]వంక వాఁడి
గఱి వచ్చి వెస న్నిగమాలిఁ దెమ్మిపూ, చూలి
కిఁ దెచ్చి యీవె త్రిదశుల్ గొనియాడ
మురాసురాంతకా. పారి. 3 28.

గీ. ... రక్కసుతో దైన్యవిరహితముగ, ధర్మ
మెఱిఁగించు సూక్తి నాతండు వలికె.
ఆము 6. 27.

ఉ. కావున బ్రముచ్చురక్కసుని గ్రక్కున నొక్కట
నుక్కడంచి... దశా. 1. 276.

2. నైరృతుఁడు.

మ. [illegible] గ్గజము డు రక్కసుఁడు నీరైమ్మ
తాల్పు రాగాడ్పు, కుల ఱేండ్లున్విసదారి
తాలుపును బల్కుటోటిగేస్తుండుఁ బుల్గు
రాడాల్ దొరయు నొమ్రద ల్గలుగ వేల్పు ల్గొల్వ
న వ్వెండిగుబ్బలిపైనుండి జగంబు లేలు బలు
వేల్పా గట్టు విల్దాలుపా. నీలా 2 118.

రక్కసులగొంగ వి. (రక్కసులు + గొంగ).
రక్కసిగొంగ (శ. ర.).

***రక్కాముకోళ్లు** వి. అరణ్య జంతువిశేషము.

గీ. అమరికలఁగల్గి సంకటి తమిఁదరొట్టి, వేఁట
పొట్టజెవ మినుపపిండ మెఱిక, లోడకముగ
బొక్కి దగదీరఁ బడినకోళ్ళఁ, గఱచి కాటుల
గెల్చు రక్కముకోళ్లు. క్రీ. ధ. 132.

రక్కెస. వి. (సం. రాక్షసః) 1. రక్కసి.

కం. రక్కెసకుఁ దాను నెక్కుడు, రక్కెసరైణ
కృష్ణుఁ డిట్లు క్రౌర్యావేశం, బక్కజముగఁ

ప్రచరింపఁగ, న క్కుటిలాసురియుఁ గెడసె
హాయనుచు భువిన్. హరి. పూ. 5 151.

కం. ఏతెంచు పాండుపుత్రు ని, కేతమునమ్మఁడి పోరి
కిన్ వ ము న, వ్యాత్తూఅసుతుని గని సం,
జాతస్మరణముల రెక్కొనలు తిమలోనన్.
జై. భా. 5 187

3. గయ్యాళి, ధూర్తస్త్రీ.

సీ. యువతినేసిన యపూర్వోపచారమునకు వెస
మిన్నుముట్టియమ్మల్లసలిసెట్టి, యిచ్చ వచ్చెరు
వంది ముచ్చటైనను మొగం బీసి రెక్కొస దను
దాన వచ్చి,నను నిట్లు కౌఁగిలించినది నేఁ డిం
దుకుఁ గారణం బేమేనిఁ గలుగవలయు.
వేం. పంచ. 2. 302.

4. వృక్షవిశేషము. (శ. ర.)

విణ. 1. అయుక్తము.

ఉ. రక్కొనమాట లాడెదరు రాజును దమ్ములు
వానిలోన నీ, వాక్కుటిలైనఁ గాదనక
యూకొను చుండుట యంతకంటె మేలు..
భార. ఉద్యో. 1. 24

కం. ఆలంబులోన రెక్కొన, మేలంబులుగలవె...
ఉ. హరి. 6. 54. రాజ. చ 2. 48.

2. దుస్సహము.

ఉ. నెట్టన యిట్టియల్క మదినిల్పితి రెక్కొన
తాల్మిఁ జిచ్చోఁడిం. గట్టినయట్లు పెద్దయును
గాలము దీనికి వాలుచున్నఁడుం, కుట్టదు
దుష్ట గ్రహము పూని యుగంబులుగా చువట్టి
తో ఁ నీవుఁ దేజమునఁ బొల్చిన భర్తలుఁ
గల్గి వచ్చుశా. భా. ఉద్యో. 3. 118.

రక్కొను. రెక్కొను. అ. క్రి. 1. కలుగు, జనించు.

సీ. కపురంపుఁబలుకులు గలగల రాలుట క్రొత్త
చిట్టములు రక్కొనుట నెఱప. కకు. 7. 63.

సీ. మును పుష్యరాగంపు మొనల రెక్కొనిమించు
వైడూర్యశాఖల పచ్చరాద,డమ్ముల...
ప్రబంధ. 203.

2. వర్ధిల్లు.

కం. అని రెంచి యించువిలుపి, రుని యలుగుల
గుంపు తుది చురుక్కున నాఁటన్, జనియించిన
తమకము ర,క్కొని ముంచినఁగఱఁగి తెల్చి
కోల్ ధృతిమించన్. కువల 3. 34

3. సిద్ధించు, నెఱవేఱు.

ఉ. ... కోరికల్, రక్కొనఁజేయు శ్రీ వరద
రాజులఁ గొల్వఁగఁ జేరి చేరువన్.
ఘటికా. 2. 222

4. తేఱుకొను, తెప్పిఱిలు.

ఉ. చక్కెరవి టురాజు నగచాపునితో నెగిరించి
వడ్డనాఁ, డెక్కడనుంటి వీవు మఘువెక్కడ
నుండెను మందమారుతం, బెక్కడ నుండె
సిగ్గుపడరే మిపుడాతఁ డదృష్టరేఖచే, రక్కొని
క్రమ్మఱం బ్రతికిరాఁగ నజీ గ్లాయిచారుగా
శశీ. విజ. వి. 2 54

రెక్కొల్పు

రక్కొల్పు. (లుపు). స. క్రి. (√. రక్కొను) రక్కొనఁజేయు.

మ. రజనీకాంత వియత్తలంబు చపుటన్ రక్కొ
ల్పు దీ ప్రాసిత,ధ్వజకాదంబము మచు పేర
రవబర్వన్. చంద్రా. 5 60.

రక్త సం. వి. ఆ. స్త్రీ. 1. లక్క, 2. గుంజలత, గురివెందతీగ, 3. మంజిష్ఠ, మంజిటి (వ్యా. వి.) 4. అగ్నిజిహ్వలలో నొకటి.

రక్తకంఠము. సం. విణ. (అ. ఈ. అ.) ఇంపైన కంఠముగలది., శ్రావ్యమైన కంఠముగలది.

వి. అ. పుం. పికము, కోకిల. (విల్యమ్సు).

రక్తకంఠి. సం. విణ. (న్. ఈ. న్) రక్తకంఠము.

రక్తకందము. సం. వి. అ. పుం. 1. ప్రవాళము, పగడము. 2. రక్తాలువు, ఎఱ్ఱదుంప, తియ్యదుంప. 3. రక్తపలాండువు, ఒకజాతినీరుల్లి.

రక్తకందలము. సం. వి. అ. పుం. ప్రవాళము. పగడము.

రక్తకంబళము. సం వి. అ. న. చెంగలువ.

రక్తకమలము సం. వి. అ. న. ఎఱ్ఱతామర, చెంగలువ.

రక్తకము. సం. విణ. (అ. ఆ. అ.) 1 అనురాగము గలది, మోహించినది, వలచినది. 2. సంతోష కరము, ఉల్లాసపఱుచునది.

వి అ, పుం, 1. ఎఱ్ఱబట్ట. 2. అమ్లానవృక్షము, పెద్దగోరంట (వృ. వి.) 3. బంధూకము, మంకెన (వృ. వి.).

న. 1. నెత్తురు. 2. ఎఱ్ఱబట్ట, తోపుచీర

రక్తకరవీరము. సం. వి. అ. పుం. ఎఱ్ఱ గన్నేరు (వృ.వి.).

రక్తకాంచనము. సం వి అ పుం కోవిదారము (వృ. వి.)

రక్తకాండ. సం. వి ఆ. స్త్రీ రక్తపునర్నవ. ఎఱ్ఱ గలిజేరు (వృ. వి.)

రక్తకుండలము సం వి అ న కోకనదము, చెంగలువ (వై. ని.)

రక్తకుఁడు. సం. వి అ పుం 1 కాముకుఁడు, క్రీడాసక్తుఁడగు మనుష్యుఁడు

రక్తకుసుమము సం వి అ పుం పారిభద్రకము (వృ. వి.).

రక్తకేసరము సం వి అ పుం ప్రవాళవృక్షము, పగడపుఁజెట్టు. 2. నమేరువృక్షము, పున్నాగము (వృ. వి.), 3. పారిభద్రము (వృ వి.).

రక్తకైరవము సం వి అ న. చెంగలువ పువ్వు

రక్తకోకనదము సం. వి. అ పుం చెంగలువ పువ్వు.

రక్తగంధకము. సం వి అ. న. గోపరసము, పరిమళముగల యొక యెఱ్ఱనిబంక

రక్తగ్రీవుఁడు. సం వి అ. పుం. రాక్షసుఁడు. (వై. ని.).

రక్తఘ్నము సం వి. అ పుం రోహితక వృక్షము, ములుమోదుఁగుచెట్టు

రక్తఘ్ని సం, వి ఈ. స్త్రీ దూర్వాతృణము.

రక్తచందనము సం. వి. అ న. 1. ఎఱ్ఱచందనము

రక్తచిత్రకము. సం వి. అ పుం. 1. ఎఱ్ఱ చిత్రమూలము (వృ. వి) 2. తు. వ, పసపుం (వాచ.)

రక్తచూర్ణము సం వి అ న. సిందూరము.

రక్తచ్ఛర్ది. సం వి. ఇ స్త్రీ. రక్తము (నెత్తురు) క్రక్కుట, రక్తవమనము.

రక్తజిహ్వము. సం. వి. అ. పుం. సింహము.

రక్తఝింటి సం. వి. ఈ. స్త్రీ. ఎఱ్ఱగోరంట.

రక్తతుండకము. సం. వి. అ. పుం ఘూనాగము, వానపాము.

రక్తతుండము. సం వి. అ పుం చిలుక, రామచిలుక, ఘూనాగము, వానపాము (రా.ని.).

రక్తతృణ. సం వి ఆ. స్త్రీ. ఒకానొకతృణము, గోమూత్రిక (రా. ని.)

రక్తతేజస్సు సం. వి. స్ న. మాంసము (ప్ర. యమ్ము)

రక్తదంతి సం వి ఈ స్త్రీ దుర్గాదేవి

రక్తదంతిక సం వి. ఆ స్త్రీ దుర్గాదేవి.

రక్తదల. సం. వి. ఆ. స్త్రీ నలి, గున్నపుత్తి. (వృ వి.)

రక్తదృశము. సం. వి. అ. పుం. పారావతము, రక్తాక్షము, ఇట్లే రక్తదృష్టి.

రక్తధాతువు సం వి. ఉ. పుం 1. గైరికము (ఎఱ్ఱనిధాతు, ఎఱ్ఱమన్ను) 2. తామ్రము, రాగి. 3. రుధిరము నెత్తురు.

రక్తనాలము. సం వి అ. పుం జీవశాకము (వృ వి.) (రా ని).

రక్తనాసికము సం. వి. అ పుం. ఉలూకము గ్రుడ్లగూబ (ప్ర యమ్ము).

రక్తప సం వి ఆ. స్త్రీ. 1 జలగ, రక్తము త్రాగునది. 2. డాకిని, రాక్షసి.

రక్తపక్షము సం. వి. అ. పుం. గరుడపక్షి, గరుత్మంతము (వైద్యమ్ము).

రక్తపత్రిక సం. వి. ఆ. స్త్రీ. 1 నాకులి (వృ. వి.) 2. రక్తపునర్నవ (వృ. వి.).

రక్తపము సం. వి. అ. పుం. పిశాచము, దయ్యము.

రక్తపల్లవము సం. వి. అ. పుం. అశోకవృక్షము.

రక్తపాకి సం. వి. ఇ. స్త్రీ. బృహతి, వాకుడు (వృ. వి.)

రక్తపాణీతము సం. వి. అ. న. ఉత్పలము, కలువ (వై. ని.).

రక్తపాత సం. వి. ఆ. స్త్రీ. 1 జలగ (ఆ. ని.).

రక్తపాతము సం. వి. అ. పుం. రక్తస్రావము, ప్రాణహాని.

రక్తపాదము సం. వి. అ. పుం. ఎఱ్ఱని పాదములుగల పక్షి, చిలుక.

రక్తపాది. సం. వి. ఈ. స్త్రీ. 1. లజ్జాలువు ముడుగుదామర (వృ. వి.). 2. హంసపది (వృ. వి.) (వాచ.)

రక్తపాయి సం. వి. న్. పుం. మత్కుణము, నల్లి (వైద్యమ్ము)

రక్తపాయిని సం. వి. ఈ. స్త్రీ. జలగ.

రక్తపారదము సం. వి. అ. పుం. న. ఇంగిలీకము.

రక్తపిండము సం. వి. అ. న. 1. ఎఱ్ఱనిమొటిమ పొక్కుగ జన్మమునై బయలుదేఱెడికాయ. 2 ముక్కునుండియు నోటనుండియు నాకస్మికముగా రక్తము కాఱుట (వైద్యమ్ము). 3. పుం. ఓఢ్రపుష్పము, దాసనము (వృ. వి.) (త్రి. ని.).

రక్తపిత్తము. సం. వి. అ. న. రోగభేదము. పిత్తమున బయలుదేఱిన రక్తము క్రమము తప్పిపోవుట (రక్తస్రావమగుట).

రక్తపుచ్ఛిక సం. వి. ఆ. స్త్రీ. వలికండ్లపాము.

రక్తపుష్పము సం. వి. అ. పుం. ఎఱ్ఱని పువ్వులు గలచెట్టు, కరవీరము, రోహితకము, దాడిమము, బంధూకము, పున్నాగము మొ.

రక్తపుష్పి సం. వి. ఆ. స్త్రీ. 1. పాటలివృక్షము, 2 జపాలత. 3 ఆవర్తకీలత 4 నాగదమనీలత, 5 కరుణీవృక్షము 6. ఉష్ట్రకాండీలత. 7. బ్రాహ్మణి, ఒకానొకకీటము (వాచ) (కే. ని.).

రక్తపుష్పిక సం. వి. ఆ. స్త్రీ 1. లజ్జాలువు. ముడుగుదామర (వృ. వి.) 2. రక్తపునర్నవ (వృ. వి.) 3. భూమిపాటలము (వాచ.)

రక్తపూరకము. సం. వి. అ. న. వృక్షామ్లము (మారేడు, చింతచెట్టు)

రక్తఫల. సం. వి. ఆ. స్త్రీ. 1 బింబిక దొండతీగ. 2. స్వర్ణవల్లి.

రక్తఫలము. సం. వి. అ. పుం. 1. వటవృక్షము. మఱ్ఱిచెట్టు 2. దొండ.

రక్తబిందువు సం. వి. ఉ. పుం. రత్నదోషము. క. నెట్టనమణిపై నెత్తురు, పెట్టినయట్టున్న రక్త బిందువు, గానం, బట్టకు ... రత్నపరీక్ష 61.

రక్తబీజము సం. వి. అ. పుం. రూ. రక్తబీజము, దాడిమవృక్షము, దానిమ్మచెట్టు.

రక్తభవము సం. వి. అ. న. మాంసము.

రక్తమంజరము సం. వి. అ. పుం. ఎఱ్ఱగన్నేరు నిచులవృక్షము.

రక్తమండలము. సం. వి. అ. న. కెందమ్మి, చెంగల్వపువ్వు.

రక్తము. సం. విశే. అ. ఆ. అ. 1. రంగువేయఁబడినది. వేఱురంగు కలుపఁబడినది, చిత్రితమైనది. 2. ఎఱ్ఱనిది, కెంపువన్నెగలది. 3. వలచినది, అత్యాసక్తమైనది. 4 క్రీడాసక్తమైనది.

వి. అ. పుం. 1. ఎఱుపురంగు, కెంపువన్నె. 2 కుంకుమపుష్పము. 3. హిజ్జలము. 4. పరాగము, పుప్పొడి. 5. రంగు వర్ణము, న. 1 నెత్తురు. 2. తామ్రము, రాగి,

3. ఇంగిలీకము. 4. కుంకుమపువ్వు. 5. సిందూరము. 6. పద్మకము (వృ. వి.). 7. ప్రాచీనామలకము (వృ. వి.). 8. రాగము, ఎఱుపు. 9. ఆర్తవము, ముట్టునెత్తురు. 10. రంగు, వర్ణము.

రక్తమూల. సం. వి. ఆ. స్త్రీ. లజ్జాలువు, ముడుఁగుఁదామర (వాచ.).

రక్తమూలకము. సం. వి. అ. పుం. దేవసర్షపము. (వృ. వి.) (వాచ.)

రక్తమేహము. సం. వి. అ. పుం. మూత్రముతో రక్తము పడుట, మేహరోగవిశేషము.

రక్తమోక్షణము. సం. వి. అ. న. రక్తస్రావము, నెత్తురుకాఱుట.

రక్తయష్టి. సం. వి. ఇ. స్త్రీ మంజిష్ఠ, మంజిటి (వృ. వి.)

రక్తరాజి. సం వి. ఇ స్త్రీ ఒకానొక నేత్రరోగము. ఒకరకము కంటిజబ్బు (విల్యమ్సు).

రక్తరేణువు. సం. వి. ఉ. పుం. 1. సిందూరము. 2, పున్నాగవృక్షము. 3. కోపి, కోపముగల మనుష్యుడు. 4. పలాశకలిక, మోదుగుమొగ్గ.

రక్తల. సం. వి. ఆ. స్త్రీ. కాకతుండి (వృ. వి.).

రక్తవటి సం. వి. ఇ స్త్రీ. మసూరిక (మసూరకము), అమ్మవారిజబ్బు.

రక్తవరటి, సం. వి. ఈ. స్త్రీ. రక్తవటి.

రక్తవర్గము. సం. వి. అ. పుం. 1. లాక్ష, లక్క. 2. దాడిమవృక్షము, దానిమ్మచెట్టు. 3, కుంకుమపువ్వు. (దాడిమాదిసమూహము అని వాచ.).

రక్తవర్ణము సం. వి. అ. పుం ఇంద్రగోపము. ఆరుద్రపురుగు.

రక్తవర్ధన. సం. వి. ఆ స్త్రీ. వార్తాకి, ములక (వృ. వి.).

రక్తవాను. వి లేఖరి, వ్రాయసకాఁడు.

గీ. రసికుఁడైనట్టి కాలంపు రక్తవాను, తనర
బ్రహ్మాండ మను పెద్ద దవతిలోన, శాయి
నిండారఁబోసిన చందమునను, గారు తిమిరంపు
గుంపు సొంపారఁ బర్వె. హంస. 1. 141.

రక్తవాలుక. సం. వి. అ. స్త్రీ. సిందూరము.

రక్తవాలుకము. సం. వి. అ. న. సిందూరము

రక్తవృంత. సం. వి. ఆ స్త్రీ శేఫాలిక, వావిలి (వృ. వి.).

రక్తశాలి. సం వి. ఇ. పుం రక్తవర్ణధాన్యవిశేషము.

రక్తశీర్షకము, సం వి. అ. పుం 1 ఒక జాతినారాయణపక్షి. 2. సరళద్రుమము. 3. కర్పూరతైలము. (వై ని)

రక్తశీర్షము సం. వి అ పుం. శ్రీపిష్టమను నిర్యాసము, ఒకవిధమగు మ్రానిబంక (కే ని).

రక్తశృంగికము సం వి అ న ఒకవిధమైన విషము.

రక్తసంకోచకము. సం. వి అ న ఎఱ్ఱతామరపువ్వు. కెందమ్మి.

రక్తసంకోచము. సం. వి. అ. పుం. కుంకుమపువ్వు.

రక్తసంజ్ఞము సం. వి. అ. న. కుంకుమపువ్వు.

రక్తసందంశిక. సం. వి. అ. స్త్రీ. జలగ.

రక్తసంధ్యకము. సం. వి. అ న 1 చెంగల్వ 2. కెందమ్మి

రక్తసరోరుహము సం. వి. అ. న. 1. ఎఱ్ఱదామర. 2. కుంకుమపువ్వు.

రక్తసర్షపము. సం. వి. అ పుం. రాజిక, నల్లఆవ (వృ వి.)

రక్తసారము. సం. వి. అ. న. రక్తచందనము, ఎఱ్ఱచందనము.

రక్తాంగ. సం, వి. ఆ. స్త్రీ. కాంపిల్లము, రోచని (వృ. వి.). 2. జీవంతి, పాలకూర (వృ వి) (కే. ని.).

రక్తాంగము. సం. వి. అ. పుం 1. మత్కుణము, నల్లి. 2. కంపిల్లము (వృ. వి). 3. గ్రహమండలము. న. 1. పగడము. 2. కుంకుమపువ్వు.

రక్తాంగుడు. సం. వి. అ. పుం 1. అంగారకుఁడు

రక్తాకారము. సం. వి. అ. పుం. ప్రవాళము, పగడము.

రక్తాక్తము సం. వి. అ. న. రక్తచందనము, ఎఱ్ఱచందనము

రక్తాక్షము. సం. విణ. (అ. ఆ. అ.) 1. ఎఱ్ఱనికన్నులు గలది 2. భయంకరమైనది, వెఱపుగలిగించునది. వి. అ. పుం. 1. మహిషము, దున్నపోతు. 2. పారావతము, పావురము. 3. సారసము, బెగ్గురుపక్షి 4. చకోరపక్షి.

రక్తాక్షి. సం. వి. ఇ. పుం. అఱువది సంవత్సరములలో నొకటి. రుధిరోద్గారికి తరువాతిది.

రక్తాతి (తీ) సారము. సం. వి. అ. పుం. రక్తవిరేచనము

రక్తాధారము. సం. వి. అ. పుం. చర్మము, త్వక్కు.

రక్తాపహము. సం. వి. అ. పుం. బోలము, గోపరసము, పరిమళముగల యొక బంక

రక్తామ్రము. సం. వి. అ. పుం. కోశామ్రము, కొండమామిడి

రక్తార్బుదము సం. వి. అ. పుం. రక్తగ్రంథి, శరీరమునఁ బయలుదేరెడి యెఱ్ఱని కాయ, రోగవిశేషము.

రక్తార్శస్సు సం. వి. స. న. ఒకవిధమైనరోగము. మూలశంకరోగములలో నొకజాతి.

రక్తాలువు. సం. వి. ఉ. పుం. తియ్యదుంప, ఎఱ్ఱదుంప

రక్తాశోకము. సం. వి. అ. పుం. ఎఱ్ఱని పువ్వులుగల యశోకవృక్షము

రక్తాశ్మము సం. వి. న్. పుం. కావిఱాయి (శ. ర.).

రక్తి. సం. వి. ఇ. స్త్రీ. 1 మనోహరత. 2. రాగము, అనురాగము.

రక్తిక. సం. వి. ఆ. స్త్రీ. 1. గుంజాలత, గురివెందతీఁగ. 2. తూనికలో నుపయోగింపఁబడెడి గురివెందగింజ. 3. బంధూకము, మంకెన (వృ. వి.) (కే. ని.).

రక్తిమ(ము). సం. వి. న్. పుం. రక్తవర్ణము, ఎఱుపు రంగు.

రక్తైరండము. సం. వి. అ. పుం. పేరాముదపుచెట్టు.

రక్తోత్పలము. సం. వి. అ. న. ఎఱ్ఱకలువ.

రక్తోపలము. సం. వి. అ. న. 1. ఎఱ్ఱసుద్ద, ఎఱ్ఱమన్ను, గైరికము.

రక్ష సం. వి. ఆ. స్త్రీ. 1 రక్షించుట, భద్రపఱుచుట.

గీ.. విత్తరక్షకుఁ గడుమేలు వృత్తరక్ష.

శారం. అర. 4.130.

2 కావలి, కనుపెట్టియుండుట 3 కాయెత్తు, బిడ్డలకు రక్షణకై కట్టెడి యంత్రము వేసిన వస్తువు 4. నొసటఁ బెట్టుకొనఁబడెడి భస్మము, విభూతి. 5. శ్రావణపౌర్ణమాస్యయందు(నితరసమయములయందునైనను) రక్షాబంధముగా ముంజేతఁ గట్టుకొనఁబడెడి పట్టుత్రాడు లేక పట్టుగుడ్డ. 6. లక్క.

రక్షకుఁడు, సం. విణ. (అ. ఆ. అ.) 1 కావలియుండెడివాఁడు. 2. రక్షించువాఁడు. సంరక్షకుఁడు

రక్షణ సం. వి. ఆ. స్త్రీ. రక్షించుట, కాచుట.

రక్షణము. సం. వి. అ. న. రక్షించుట, భద్రపఱుచుట.

రక్షణారకము. సం. వి. అ. పుం. రోగసంబంధమైన మూత్ర నిరోధము (విల్యమ్సు).

రక్షణి సం. వి. ఈ. స్త్రీ. 1. కళ్లెపువారు, కళ్లెము. 2. త్రాయమాణ, కలుఁగానుగు (వృ. వి.) (వాచ.).

రక్షణీరకము = రక్షణారకము. సం. వి. అ. పుం. (విల్యమ్సు).

రక్షణుఁడు. సం. వి. అ. 1. రక్షించువాఁడు. 2. విష్ణువు.

రక్షము సం. వి. అ. పుం. భద్రపఱుచుట, రక్షించుట.

రక్షస్సభము. సం. వి. అ. న. రాక్షస సమూహము.

రక్షస్సు. సం. వి. స్. న. పిశాచము, దయ్యము.

రక్షాకరండకము = రక్షాకరండము. సం. వి. అ. పు

రక్షాకరండము. సం. వి. అ. పుం. భద్రపఱిచెడిబరణి, డబ్బి, కాయెత్తు, యంత్రమువేయఁబడిన రక్షరేకు గొట్టము.

రక్షాగృహము. సం. వి. అ. న. పురిటిల్లు. ప్రసవగృహము.

రక్షాధికృతుఁడు. సం. వి. అ. పుం. 1. రక్షణమునకై యేర్పఱుపఁబడిన యధికారి, పలువాఁడు 2 న్యాయాధిపతి. 3. రక్షకభటులలో ముఖ్యాధికారి.

రక్షాపత్రము. సం. వి. అ. పుం. ఒకజాతి భూర్జపత్రి వృక్షము.

రక్షి. సం. విశే. (న్, జి న్) రక్షిత.

రక్షించు. సం. స. క్రి. గుప్తపఱచు, కాపాడు.

కం. రాజునకు విజయమూలము, రాజితమంత్రంబు
సుస్థిరంబున దానిన్, రాజాన్వయ రక్షించితె...
భార. సభా. 127.

రక్షించుకొను. సం. స. క్రి. (రక్షించు+కొను) కాపాడుకొను (చూ. రక్షించుకోలు)

రక్షించుకోలు. మి. వి. (రక్షించుకొను) రక్షించుకొనుట.

మ...ఎ, యల్లది దిక్కొక్కఁడఁ జొత్తు మెవ్విధ
మునన్ బ్రాణంబు రక్షించుకో, లెవ్వవున్
దైవమయంచు గోపనివహం బుద్వేగమొం
దెన్మదిన్. హరి. పూ 7. 164.

రక్షిక. సం రక్ష.

రక్షితుఁడు. సం. వి. అ. పుం. రక్షకుఁడు

రక్షిత సం. విశే. (ఋ. ఈ. ఋ.) రక్షకుఁడు.

రక్షితము సం. విశే (అ. ఆ. అ) రక్షింపఁబడినది.

రక్షితవ్యము. సం విశే (అ ఆ అ) రక్షింపఁదగినది (శ. ర)

రక్షివర్గము. సం వి అ పుం. అంగరక్షక సమూహము (శ. ర).

రక్షోఘ్నము. సం. వి. అ. పుం తెల్లయావాలు, శ్వేతసర్షపము న. 2. కాంజికము, పులిగంజి 3. భల్లాతకము, నల్లజీడి (వృ.వి.) 4 సూక్తభేదము (ఋగ్వేదము). విశే అ.ఈ. అ. రాక్షసులను చంపునది (రక్షోహవనము, అమనుష్యకర్తృకమైనపుడే ఈరూపము).

రక్షోఘ్ని. సం. వి. ఈ. స్త్రీ వచ, వస (వృ వి).

రక్షోజనని సం వి. ఈ. స్త్రీ. రాత్రి (విల్యమ్సు)

రక్షోహము సం వి న్. పుం. 1. గుగ్గులము. 2 తెల్లఆవాలు (వాచ).

రక్ష్ణము. సం. వి. అ. న రక్షణము.

రక్ష్యము సం. విశే. (అ. ఆ అ.) రక్షింపఁదగినది (శ ర).

రగులు. అ. క్రి. మంటయెత్తు, మండు

చం. రగులదె వహ్నిగ్రుడ్డుగమి రాముని కించుక
కీడుగల్గినన్.
అచ్చ. రా అ. 47.

జ: రగుల్చు.

రగు(వు)ల్చు(లుచు). స క్రి (√రగులు) రగులఁజేయు, మండఁజేయు

చం మగలమనోనివాసముల మానిని దృష్టిద
నాత్రపావకున్, రగులుకొనన్ రగిల్చి చిఱు
నవ్వను గంధపుఁ గొండగాడ్పుచేఁ, బొగ
లెగయించి పల్కు నెయిపోయుచు మండఁగ
మాయకత్తెచే, నెగసనఁ బ్రోచి యార్పఁదగు
నించుక యించుక కూర్మితు పఁన్.
కా. 4. 24

రఘుపతి సం వి. ఇ. పుం రఘువంశీయులలో శ్రేష్ఠుఁడు. శ్రీరాముడు ఇట్లే రఘువరుఁడు, రఘువంశతిలకుఁడు, రఘునందనుడు, రఘూద్వహుఁడు. మొ.

రఘువు. సం. వి. ఉ. పుం దిలీపుని కొడుకును, అజుని తండ్రియు నగు సూర్యవంశపురాజు. బ. రఘుని వంశమునఁ బుట్టిన రాజులు. న. రఘువంశమును పందొమ్మిది సర్గల మహాకావ్యము (వాచ.)

రచన సం. వి ఆ స్త్రీ 1. ఏర్పాటు, విన్యాసము. 2. నిర్మాణము, సృష్టి. 3 కృతి, గ్రంథరచనము. 4. కల్పన, ఊహ

రచనము. సం. వి. అ. న రచన.

రచయిత సం. వి. ఋ (పు. స్త్రీ. ఋ) 1. రచించువాఁడు, నిర్మించువాఁడు 2. గ్రంథకర్త, రవి.

రచి(యి)ంచు సం. స. క్రి. ఏర్పఱచు, నిర్ణయించు.

వ. అద్రుపదుఁడు తన కూఁతును...అభిమతుండైన రాజపుత్రునకు వివాహంబు సేయం గావక స్వయంవరంబు రచియించుచున్న వాఁడు.
భార. ఆది. 7. 4

2. చేయు, నిర్మించు.

సీ. చిన్నారి పొన్నారి చిఱుతకూఁకటివాఁడు
రచియించితి మరుత్తరాట్చరిత్ర, కాశీ. 1. 7.

వ. చంద్రాంగదచరిత్రానుబంధం బగు నొక్క మహాప్రబంధంబు నవరసనిబంధబంధురంబుగా రచియింపఁ బూని. చంద్రా. 1. 7.

3 పన్ను, సిద్ధపఱచు.

రచితము. సం, విశే, (అ. ఆ. అ) 1. ఏర్పఱుపఁబడినది. చేయఁబడినది నిర్మింపఁబడినది,

రచ్చ¹. వి. 1. (గ్రామములో) పెద్దమనుష్యులు గూర్చుండు చావడి, మొగసాల.

సీ. కావున నాచారగతి వింట గడుతెస్సరాజ
మార్గంబున రచ్చ మంద, మూత్రపురీషవిమో
క్షంబు సేయుమి ... భాగ. శాం. 4 117.

ద్వి. రచ్చలు నంగళ్లు రాజమార్గములు, నచ్చుగాఁ
జెన్నారు నారామములును
రం. రా. ఉ. 148 పం. 1 సం.

చం. రయమున వృష్టిపై నొదిగి రచ్చలపై నిధి
యింతు రుగ్రతన్, హయఃతిమిఁద [illegible]
వాతనిపై వృషతిం గజాదిని[illegible]
లాడుదురు... అశ్వగుల్. ఆము. 4. 1[illegible]1.

2. కొలువు, సభ.

మ. స్ఫురణం జూసిన సజ్జనుండు ధన[illegible]డైన
రాజున్ నిర, శురుఁడౌ రూపగ రచ్చలో
ఖలుఁడు నిష్కంటకంబుతో తోయముల్ .
మల్లభూ. 1. 48.

కం. రంభకు నహహా యొకప్రతి, రంభ గలిగి తిగిచి
తెచ్చె రచ్చల కని సంస్తంభింపనీరు హాస్యా,
రంభణ మీపోరు నిర్జరవిటుల్ నగుచున్.
కళా. 3. 243.

3. రాజమార్గము.

ఉ.. తారకగణస్ఫురితద్యుతిఁ దాల్చిపొల్చుసం,
ధ్యాంగనవోలె నొక్కవనజానన భోరనవచ్చె
రచ్చకున్. కు. సం. 7. 125.

సీ. శచిమాఱుమనువు రచ్చలఁ బెట్టి యొందఱే
నింద్రుల మనువారలేఁగి రహహా. గీ.
చూడనివి యెల్ల యుగ చర్య సుద్దులయ్యె.
హంస. 1. 150.

మ...నాకాన్ను రచ్చల కెక్కెంగద యింక
మానుదురె యీ సాధ్వుల్ వనుం దూఱఁగా
శుక. 441.

4. స్థానము, ఉనికిపట్టు.

చం చెలువమురచ్చ కాముకుల జీవన మంగజ
రాజ్యలక్ష్మి కూ, గులు గనువట్టసద్గతి మరు
ద్గణికామణిసోమయాజుల, న్వలవఁగఁ జేయు
నౌషధము స్వర్గవిభూషణ మంబురాశి స,
త్కులభవ పుణ్యరాశి నలకూబరు ప్రాణ
పదంబు రంభదాన్. చిత్రభా. 2. 64.

5. గోష్ఠి.

చం.. శ్రుతిహితస్వరవైఖరు లుచ్చరించుచున్,
మనుకుభదీప్తిదీప్త భువనద్విజరాజులు రచ్చ
లచ్చటన్, గనుఁగొని సాంద్రవిస్మయవికాస
విభాసిత మానసాబ్జుఁడై.
హ. నల 2. 31. (హరిశ్చంద్రపతమున)

చం ... ఇంటగెల్చికదడయ్యాక రచ్చల గెల్వఁ
బోవలెన్. ఉ. రా. [illegible] 145.

6. [illegible]ము

చం... శ్రుతిహితస్వరవైఖరు లుచ్చరించుచున్,
మనుకుభదీప్తిదీప్త భువనద్విజరాజుల రచ్చ
లచ్చటన్, గనుఁగొని సాంద్రవిస్మయవికాస

విభాసితమానసాబ్జుఁడై.
హ. నల, 2.31. (నలపక్షమున)

7. కలహము.

ఉ.. వివేకములెల్లను వెచ్చఁబెట్టిపీ, రిచ్చట దొమ్మిగూడి కలహించిన తేరుగడేలబుట్టు నీ, రచ్చలణంపఁగావలయు రాయని యింద్రుఁడు చేయమర్చుచున్.
అహ. 1. 105

కం. అజుఁ డరుగుదెంచి గురునిన్, రజనీకరుఁ గాంచి యిట్టి రచ్చలుగలవే, గజిబిజి వలదనితారా, గజయానం జేరఁబోయి గ్రక్కునఁ బలికెన్
శశాం 5. 127.

8. సమ్మర్దము.

వ... మొగులు తెగలరచ్చలనచ్చటం బెచ్చుపెరుగు జాంబూనదాంబుజకదంబ కాలంబ కాదంబ కాడంబరములు వాపించుచు వసు 2 140

బలుపచ్చబెడఁగునిగ్గుల రచ్చతుదఁగల్గు ఘన కిరీటము మస్తకమునలర్ప ఉ. హరిశ్చ 1.55.

9. బాధ, ఉపద్రవము (చూ. రచ్చసేయు)

జ. రచ్చకొట్టము, రచ్చగొను, రచ్చపట్టు కొట్టము, రచ్చబండ. రచ్చమ్రాను, రచ్చయుండు, రచ్చ యొనర్చు, రచ్చరావి, రచ్చబాయి, రచ్చ సేయు

రచ్చ². వి. (సం. రక్షా) కాపు, రక్షణము (చూ. రచ్చసేయు)

జ. రచ్చసేయు.

రచ్చకొట్టము, వి. (రచ్చ+కొట్టము) 1. రచ్చ చావడి (మండపము), సభామందిరము.

సీ, సత్రంబుసాలయుఁ జలిపందిరియు రచ్చకొట్టము వ్రచ్చుట గురుజనముల, నిందించుట... నిరయహేతువులు. భార. అను 2, 61

గీ. క్రోధలోభాత్ముఁడై రచ్చకొట్టమును సురాలయంబును బ్రపయును గూలఁద్రోచి, నతని కీర్తిలొచ్చెదరు లోభియైన సకల, సుకృత విక్రయ మునిచెద ర్వాడు మధిప. మార్క. 2. 83.

కం. దేవగృహ ముకడ వీథిని, గోవాటమునందు రచ్చకొట్టము పొంతన్, భూవర సస్యములను వి, ష్ఠావిసృజన మొప్ప దంద్రు చారిత్రవిదుల్.
భార. అను 4 98.

2. ధర్మశాల

సీ రచ్చకొట్టంబు నారామంబుఁ గూపంబుఁ బ్రపయుఁ గావించుట... భార. అను. 2.64.

గీ. నానావనీ సమాయాతపథికు, లమరఁ గనుపట్టు రచ్చకొట్టమున కరిగె. శుక. 3. 188.

ద్వి .. రచ్చకొట్టమె నాయున్న కొలువు, కూటంబు, ఇక్కడ నాయింట నీరితిమ్మైన, దిక్కుఁగాపులు వర్తిలు మదీయాజ్ఞ.
ద్వి. పరమ. 3. 310 పా.

రచ్చగొను అ. క్రి. (రచ్చ¹+కొను) గుంపుగూడు.

వ. అచ్చెరువడి వియచ్చరులు వచ్చి రచ్చగొని యాడ. రామా 5 188.

రచ్చపట్టు వి. (రచ్చ¹+పట్టు) కొలువుకూటము, సభాభవనము.

సీ. మొనకట్టు నెత్తమ్మి మొత్తమ్మునకు రచ్చపట్టు మానధూపరివృఢునకు.
చంద్రా 5 120.

(సూర్యోదయ వర్ణనము)

వ. అచిత్రరేఖయుమ్మచ్చెకంటి పచ్చవిలుకురచ్చ పట్టయిన పాన్పువం బవళించియున్న నచ్చటికింబోయి... ఉ హరి. 5. 138.

2 గోష్ఠి స్థానము.

గీ కనకగమిసీమఁ గల్పవృక్షస[illegible] బచ్చరా చట్టుగమి రచ్చపట్టు మాడు ఏనుచ. 2.43.

3 ఉనికిపట్టు, ఆశ్రయము.

మ. దగకుగఁదువ దాపకేళి [illegible] సంతతవృద్ధికిం జన్మభూమి యుదాంత్వము రచ్చపట్టు ... గొబ్బున నారసింహమనుజేంద్రస్వామి సామాన్యుఁడే. రామా. 1.82.

చ . [illegible] చ్చపట్టు జలజంబులతుట్టు విరాలి

కల్కిఁ బ్రోఁగుల కనుకట్టు జక్కవఁ గొట్టు చకోరుల మేలియట్టు.. రా. వి. 3 8

*రచ్చపట్టుకొట్టము = రచ్చపట్టు వి. (రచ్చపట్టు + కొట్టము) సభామండపము.

వ. ... పచ్చటూబంతులంగను పట్టుకోటవాకిటి రచ్చపట్టుకొట్టంబున నట్టనడి తెరవుం ఒట్టుకొని ... ఉ. రా. 3. 22

రచ్చబండ. వి (రచ్చ¹ + బండ) రచ్చసేయు కాలమందు పదిమంది కూర్చుండెడిబండ, రచ్చఠాయి (శ. ర.).

రచ్చమ్రాను. వి ఔ. (రచ్చ¹ + మ్రాను) జనులు గోష్ఠి సేయుచోట నీడకై పెంచిన చెట్టు, చైత్యము.

గీ. విడువ కెప్పుడు పెనుగాలి వీవఁ దొడఁగెఁ, దోచె దక్షిణ దిక్కున ధూమకేతు, వసురకన్యలు పూజింపవరుగుదోఁప, నున్నతంబైన రచ్చమ్రా నొఱగి కెడసె ఉ. హ. 5 37.

సీ. పలుపుదూలము కొట్టములు సోగరాగాఁడి మచ్చుమ్ముంగిట రెండు రచ్చమ్రానులు, తీను గోడగ వెగురింటి బిడ్డలు మూళ్ళ తార్పులు నూపపాఁతఁ లంగొలుచు. వేం. పం. 4 116.

రచ్చయుండు అ. క్రి (రచ్చ + ఉండు) సభచేసి కూర్చుండు, కొలువుండు

గీ. ఇచ్చటనె కాదె రచ్చరాగచ్చు టన్న, ముచ్చటలు మీఱ మెచ్చుచు రచ్చయుండ్రి. ఇం. 3 93.

రచ్చయొనర్చు అ. క్రి (రచ్చ¹ + ఒనర్చు) కొలువు సేయు; నివసించు.

ఉ. పచ్చికచాపయుం బిలుతపాయముగల్గు వెలుంగునిచ్చలో, రచ్చ యొనర్చు నదలి పరాకునఁ దేలుచు వేడ్క నేలుచున్ పాం. డు 4 48.

రచ్చరావి. వి. (రచ్చ + రావి) పెద్దమనుష్యులు కూర్చుండుచోట నీడకై వేసిన రావి చెట్టు.

చం. విపులధరాధరాగ్రమున వేలుపవం... కలరచ్చరావిది, వ్యపరిమళంబుతోఁ గడవలంతలు పండుల విఱ్ఱవీగు... వరాహ. 10.120.

సి. కదలక పెన్నిధిఁగాచుదయ్యంబులు రచ్చరావుల బొమ్మరక్కసియలు గీ. అంజతల్లు ల వఁగ... కవిక 4. 110

రచ్చఠాయి. వి. (రచ్చ¹ + ఠాయి) రచ్చచేయు కాలమున పదిమంది కూర్చుండు ఠాయి, రచ్చబండ,

సీ అచ్చమైవాకిట రచ్చఠాయి మెఱుంగు పంచ తిన్నెలు గొప్ప పారిగోడ. శుక 2. 407

రచ్చసేయు¹ అ. క్రి. (రచ్చ¹ + చేయు)

1. గోష్ఠిసలుపు.

కం. ఈరీతినెల్లవారలుఁ, జేరి పాలాంకుండు రచ్చసేయఁ దదీయాం, ఘోరుపాముఖ సరకాపుటో, యారులఁ గూడికొని నిజగృహాంతర సీమన్. శుక 2. 418.

2 గుమిగూడు సభచేయు.

గీ. స్థూల పరిపక్వకానవోదుంబరాగ్ర, రంధ్రముల వాననీరు సొరంగవెడలె, మశక పంక్తులు దావధూమంబులనఁగ, రచ్చసేయంగ వెడలె విశ్రాంతి కనఁగ. ఆము. 4 111.

3 కలహించు

ద్వి. రత్నాలకుప్పయో రాజీవనేత్రి, రత్నాంగి సీతోడ రచ్చచేసినది. ద్వి.శ.సా. 1758 పం.

స. క్రి. 1. బయలుపఱుచు.

గీ. రవి బిగియించు నదియును వవలపైచి, కుంకుమపుఁ బూఁత చిమచిమకొనెడుచిన్ని, పచ్చికొన గోటితాఁకులు రచ్చసేయ, గుబ్బయరగొంనరాఁ పైఁట కొంగువైతు కువల. 4. 159.

2. బాధించు

గీ. రచ్చసేయఁగ దొరకొను రాత్రులందు, ముని కుమారుల బెదరించికొనఁగఁ దొడఁగుఁ, గామినీ మోహవాదు నిక్కముగఁ జేసె, నిండు రమ్మన్నచోట నిల్లిల్లు గొనుట. కువల. 2. 2..

రచ్చసేయు². అ. క్రి. (రచ్చ² + చేయు) కాచు, రక్ష సేయు

సీ. క్రేకల పలపుఁగొల్చెడు దిస్సమొలవాత్తి గచ్చ
కయలత్తిత్తి రచ్చసేయ. ఘటికా 128

రజి సం. రజ్జుః శ. రజ్, రజ్జువు, త్రాడు

సీ. పశుభాగముల వెంబడి కుథంబులు జాఱిపోవ
రజల్ త్రవ్వయ్యెఁ బొంగిపొంగి.

వేం. పంచ. 1 62.

రజఃపుష్పము. సం. వి. అ. పుం. కేతకి, మొగలి (వృ. వి.).

రజక. సం. వి. ఆ. స్త్రీ. చాకిత, చాకలది.

రజకము. సం. వి. అ. పుం. 1. చిలుక, కీరము

రజకి. సం. వి. ఈ. స్త్రీ. 1. చాకిత, చాకలది

రజకుఁడు. సం. వి. అ. పుం. బట్టలుతుకువాఁడు, చాకలివాఁడు.

విణ. (అ. ఆ. అ.) మృగముల నానందపఱచువాఁడు.

రజతప్రస్థము. సం. వి. అ. పుం. కైలాసము, వెండికొండ.

రజతము. సం. విణ. (అ. ఆ. అ.) 1. తెల్లనిది, శ్వేతమైనది.

వి. అ. పుం. న. 1. వెండి 2. బంగారము 3. ముత్తెములసరము, ముక్తాహారము 4. రక్తము, నెత్తురు 5. దంతము 6. పర్వతము. 7. ఏనుఁగు. 8. రూప్యము 9. తెలుపు. 10. హ్రదము (కే. ని.)

రజతాద్రి. సం. వి. ఇ. పుం. వెండికొండ, కైలాస పర్వతము. ఇట్లే రజతాచలము మొ.

రజన. వి. గడన, సంపాదనము (శ. ర.)

రజనము. సం. వి. అ. న. 1. రంగువేయుట 2. కుంకుమపువ్వు. 3. రాగద్రవ్యము (కే. ని.).

రజని. సం. వి. ఇ, ఈ. స్త్రీ. 1. రాత్రి 2. పసుపు. 3. లక్క. 4. దుర్గాదేవి. 5. కుంకుమపువ్వు. 6. జతుకృత్తు, కోరింద (వృ. వి.) (కే. ని.) 7. నీలి ఒకానొక ఓషధి

రజని (నీ) కరము. సం. వి. అ. పుం. కర్పూరము.

రజని (నీ) కరుఁడు. సం. వి. అ. పుం. చంద్రుఁడు.

రజని (నీ) చరుఁడు. సం. వి. అ. పుం. 1. రాత్రించరుఁడు, రాక్షసుడు, పిశాచము 2. చోరుఁడు, దొంగ. 3. రాత్రికావలి యుండెడివాఁడు. 4. చంద్రుఁడు

రజని (నీ) జలము. సం. వి. అ. న. రాత్రి పడెడి మంచు, తెల్లమంచు

రజని (నీ) పతి. సం. వి. ఇ. పుం. చంద్రుఁడు.

రజని (నీ) ముఖము. సం. వి. అ. న. నిశాముఖము, సాయంకాలము, ప్రొద్దుకుంకువేళ.

రజము. సం. వి. అ. పుం. రజస్సు, ఆర్తవము. 2. రజోగుణము. 3. పాంశువు, ధూళి (కే. ని.).

రజసానువు. సం. వి. ఉ. పుం. మేఘము. 2. కపుఁడు. 3. హృదయము. 4. ఘర్మము (వై. ని.).

రజస్వత్వము, సం. వి. అ. న. రజోగుణము కలిగియుండుట.

రజస్వల. సం. వి. ఆ. స్త్రీ. 1. ఋతుమతియగు స్త్రీ. ముట్టయినయాఁడుది. 2. పెండ్లియీడు గలకన్నె.

రజస్వలము. సం. విణ. (అ. ఆ. అ.) 1. దుమ్ముగలది, దుమ్ము క్రమ్మినది 2. ఉద్రేకము గలది, రజోగుణముగలది. వి. అ. పుం. మహిషము, దున్నపోతు.

రజస్సు. సం. వి. స్. న. 1. దుమ్ము, ధూళి. 2. పుష్పపరాగము, పుప్పొడి. 3. సూర్యకిరణములో కనఁబడు అణువు. పరమాణువు 4. దున్నఁబడినభూమి, సేద్యము చేయఁబడిన పొలము. 5. త్రిగుణములగు సత్త్వరజస్తమో గుణములలో రెండవదగు (రజో) గుణము 6. ఋతురక్తము ముట్టునెత్తురు. 7. కుంకుమపువ్వు. 8. తగరము. 9. శరదృతువు. 10. నీరు. 11. పూలమాల. 12. తేజస్సు. కాంతి. 13. రాత్రి. 14. తేజస్సు, వీర్యము. 15. పగలు. (కే. ని.).

రజాయి వి చలికి కప్పుకొనెడు దుప్పటి (వ్య. ర.).

రజోబలము సం. వి. అ. న. అంధకారము, చీకటి.

రజోమత్త్వము = రజస్వత్వము.

కం. సాత్త్వికులకు దివము రజోమత్త్వకలితవర్త
నులకు మర్త్యభువనవా, సిత్త్వముఁ దామసులకు
నీచత్వాకరాధోజగంబు సంప్రాప్తమగున్.
భార. అశ్వ. 2. 128.

రజోరసము. సం. వి. అ. పుం. అంధకారము, చీకటి.

రజ్జాడు = రిట్టలాడు అ. క్రి. (√రజ్జు.) వ్యర్థవచ
నములాడు

గీ. [illegible] నా [illegible] తెన్నయుఁ [illegible] కున్న
నెటిఁ గెవపుగా [illegible] రజ్జాడనేల యిపుడు.
కాశీ 2 183.

రజ్జు స. క్రి. ప్రేలు పవరు.

కం. [illegible] వాఁడే, మ [illegible] యు [illegible] ండు
మా [illegible] యని ను [illegible] వృత్తుఁడగు దు [illegible] నేమని,
[illegible] ప్రా [illegible] వు నీవు [illegible].
భార. ఉద్యో. 4. 204.

రగడ చిఱుఁదే [illegible] కొనఁగె గజ్జెనఁగూళ్లు
గొ [illegible] గ, యెఱుఁగ [illegible] పుం వందనేల యిటు
రజ్జాగ. మనుచ. 3.84.

అ క్రి. ఆత్మ [illegible] చేయు.

చం నిను [illegible] కాఁడయుగ నెమ్మది నమ్మినవాఁడు
కంసుఁడె, యిమ్మనువఁ గ్రుస్సిపోక బలమంతయుఁ
జూపుపి గా [illegible] నని దీఱునే వెడఁగ.
చ [illegible] న [illegible] పుగన్నని, యనుపమకీర్తి
[illegible] మ [illegible] స్తి [illegible] గఁ జూపవచ్చితిన్.
[illegible] పు. [illegible] 10 [illegible]

(రజన = [illegible] = ప్రేలఁగనే, రజ్జవఁబని దీఱునే
క్రొ [illegible].)

వి. వ్యర్థ [illegible]

పి. రచ్చ [illegible] రజ్జుఁ జేతల సరివారిలోపలఁ
దలవంపు పసి. భాగ. 6. 165.

(రజ్జుఁజేతల = వ్యర్థకార్యములచే)

వి. 1. వ్యర్థభాషణము.

చం. ఇలువడిగల్గెనేని నిలయెల్లను నేలఁగఁజాలు
వేయురజ్జులు విను రాజు నేర్పరియు కూరుఁ
డుఁ గావలయుంజుమీ. భార. శాం. 3 168.

సీ. అని యదల్చినను వారలవాయి గొనక యప్పలు
కు లన్నియును రజ్జులుగఁ గొనుచు.
భార. మౌ 165.

2. దుర్భాషణము

కం... సిరజూ, వముప గొని రజ్జుఁలేటికి, సమయం.
బరుదెంచెఁ దొంటి చందముగలదే
భార. విరా. 4. 1930

ద్వి. రజ్జు లాడెదవు నారాయిడిఁగలఁగి.
ద్వి హరిశ్చ. పూ. 2110 పం.

గీ. అమ్మనేఁ జెల్ల జాఁపపయ్యా మహేమి, రజ్జు
లాడెదు మంచి గురస్తువగుదు. చేరి మాటాడి
వపుడె నా సిగ్గువోయె, నౌర యంటివి తెన్న
జాగాయెఁగాదు. శుక. 2.423.

3. ఆత్మశ్లాఘము, డంబము.

మ. తగవే రజ్జులు నేఁడు నీదగు మహాస్థానంబులో
నింతటన్, పగవా రక్కడ ప్రుక్కిరే...
భా. రా. యు. 112.

గీ. ఒకటనైనను వారియం దొకరిలోని, చిదుర
పాలును బోలఁడు సిగ్గులేక, పాండవుల గెల్తు
నేనని పలుకుచుండు, వీనిరజ్జులు తులువలు
వింద్రు దగిలి. భార. ఉద్యో. 2. 161.

అ సకల బలుకు దీవు సరిలేరు నాకని, నిదె రణంబు
వచ్చె నెల్ల వారి [illegible] లెఱుఁగవచ్చు దీనఁ బెఱచోట
రజ్జైన యట్లు పూరగింప వగునె యిచట.
భార. విరా. 5. 88.

ఉ. వాయపు రజ్జుతేల మునివల్లభ వృద్ధుఁడ
వాండెఁ గావుతేఁ, బ్రాయపువాఁడ వద్రివశ
రమ్యములైన యనేక దేశముల్, ధీయుత
యల్పకాలమునఁ ద్రిమ్మర శక్యమె నీకు
వెమ్మెయిన్ మార్క. 4.217.

4. దురభిమానము, తగని గర్వము.

కం. ఆ వెత్తుకొంటి రక్కల, నేనియుఁ దలమాను
వాని నెత్తురుకుడుమున్, సేనానిఁ జేసి రజ్జున,
దానవపతిమీఁద నడవఁదగునే నీకున్.
కు. సం. 10. 530.

5. అతిశయము.

వ..చింతగ్రొజ్జురజ్జునుఁ జేలపిండి మెండును ఇప్ప పూ
మొగ్గల యగ్గలికయు... కాశీ.7. 185.

చూ: రజ్జాడు, రజ్జులాడు, రజ్జులాట.

రజ్జులాఁడు విశే. (రజ్జును + ఆఁడు) 1. వ్యర్థభాషణుఁడు, వదరుఁబోతు.

కం. మండెదు బలునారసములు, వెండియు నా
రజ్జులాని విన్వమ్ముండు, ద్దండత నేసిన యొక
నవి, ఖండించెను గురుసుతుఁడు గర్వంబలరన్.
భార. ద్రో. 4. 245.

2. ఆత్మస్తుతిపరుఁడు.

ఉ.... వాఁడిభూరికా, ర్యాయుధనైపుణక్రియలయం
దు బదాలవపాలుఁ బోలఁడీ, వాయుపురజ్జులాఁ
డధిప...
భార.అర.6 63.

రజ్జులాట, వి (√రజ్జులాఁడు) డంబము లాడుట.

కం...రణ శ్రీవిక్రమంబు నెఱపఁగ, దావింపుము
రజ్జులాట రాకోచితమే. విక్ర. 4.72.

రజ్జువు సం. వి. ఉ. స్త్రీ. 1. దామము, త్రాడు, దారము. 2. వేణి, అల్లిన వెంట్రుకల కుప్ప. 3. అష్టహస్తప్రమాణము, ఎనిమిది మూరల కొలత (శే.ని.).

రటంతి. సం. వి. ఈ. స్త్రీ. మాఘకృష్ణచతుర్దశి తిథి.

రటనము సం, వి. అ న. 1. కేకలు వేయుట, మాటలాడుట.

రటితము. సం. వి. అ. న. అఱపు, కలకలధ్వని.

రట్టడము. వి. (సం రాష్ట్రకూటం) సత్రము, ధర్మశాల

వ .. వీరడిపుఱనాంటికొల్లి మె (బి) లిఁట్టడము
యష్టభోగం సర్వస్వపదలతోం గూడవిలిచి...
దశా 4.1281.

రట్టడి¹ వి. గ్రామాధికారి.

ఉ...సుతలఁదిమ్మమరంగమ లింగగోపమన్, రట్టడి
కాకుమారి పెద రంగయ సోముఁడ గాంచె
వేడుకన్. అప్ప.1.80

కం ... శివుని భక్తింపూజింపుఁడు మీ, రోజనెడి
వడవకుండుఁడు, రాజులు రట్టళ్లనగుట రావె
ల్లిటకిన్. శివ. సా. 200

వ. స్వస్తి శ్రీమతుదిన్యపక వర్షంబులు 1030
యగు నేండుగుండిడటితిగటూరి రట్టడయైన
త్రికాటబోయని మన్మణ్ణుపగుకబోయని ఎత్తి
చ్చినగుడి. 1035 గు జి ఇనుమెళ్ల శాసనము.

వ...నడుకుదిరి సురపరట్టడియు అండపురి ఐతమ
రట్టడియు...బెండనిపూండి కామిరట్టడియు.
దశా 4 1194

చూ రట్టడికము.

రట్టడి² వి 1 రట్టు, నింద

సీ. కడతేని రట్టడి కొనిగట్టుకొనినయైనఁ గములారి
గురుతల్పగతుఁడు కాఁడె. ప్రబోధ. 1. 50.

2. ఆగ్రహము
(యమదండన)

వ ఎగురులాడుచు ముష్టి ఘాతంబుల బాధించుచు
బెట్టురట్టడిఁ గొట్టుకొనిపోయి తన్నగఁ దక్షిణ
దిగ్భాగంబున, సాన దో. :. 128.

విశే. నింద్యుఁడు, నింద్యము

ద్వి. వడిఁజాటి యిచటికి వచ్చినఁ జూచి, రట్టడి
మంత్రు లీ రాజ్యంబునాకు, గట్టిగ తియకాని
కపటమే నెఱుఁగ.
సం. రా. కిష్కి. 205 సా వ పం.

కం. బిట్టలిగి వ్రేత లొగిఁ దన, రట్టడిచందములు
దెల్పి. నీలా. 1 98.

3. దుష్టుఁడు, దుష్టురాలు

వ. రట్టడివీరుఁ కుఁ దోబట్టువులై బాలయును

ఐ. ప్పోత్తుకటియన్. అనందగు వన్నెలు చెన్ను వహించిరి. ఉ. రా. 1. 300.

ద్వి. పెక్కసంబున మూర్లు వేలు వచ్చిచ్చి, ముట్టి జిక్కినవేళ ముట్టిచేపట్టు, రట్టడై తిరిగి పత్త్రం బులుగొనుచు. ద్వి. హరిశ్చ. ఉ. 480 పం.

ద్వి. రట్టడి ముక్కిడి రక్కసి మఱియు, దిట్టలై బలములఁ దెచ్చెఁ గావలయు,
రం. రా. అర. 161 పు. 28 పం.

3. వ్యర్థము

క. అలిపిల వ్యాపయము లారసి, రతికలన స్థేల్పు తేరి రట్టడరూపున్ జతురతయు జవ్వనంబును, వితయచమీ యడవిఁగాయు వెన్నెలరీతిన్
శశాం. 3. 78.

4. రట్టడితనము.

రట్టడికము. వి. (√ రట్టడి) గ్రామాధికారము.

వ. ఆచంద్రార్కము నడచునట్లుగా గంగగొండ చోళకై రాగియాజ్ఞ డా, రిత్వేతం బుత్తెంచిన నుంటయిరు డ్డు మ డలకుంటగు వెలగాంతె కొని అడ్డమూరి రట్టడికము
ద. శా. 4. 1186
ద. శా. 4. 1029.

రట్టడితనము. వి. (రట్టడి + తనము) కోపపు వచనము.

ఉ. రాకురాకు మనెడి రట్టడితనములు, పోకు పోకు మనెడి పొగరుపగలు, పొడువుపొడువు మనెడి పొదరు ప్రబీరముల్, విడువు విడువు మనెడి వీఁక తెనుఁగ. వి. వి. 3. 150.

రట్టణము. వి. నాట్యవిశేషము.

ఉ. దేశిపథ బు రట్టణము దివ్యకళాసియుఁ గోలచాల్, లాసకి. శ్రీరం. మా. 4. 182.

రట్టు. వి. 1. నింద, దూఱు

వి. ఘోషఘోష ఘుమ జాగువన్నఁ రట్టు.
శి. గా. 3. 71.

గీ. పాంపు రాభోగవార్తి పెవప్రదువారి, మదిఁ బొడమఁ డిలపోసి రట్టని యటంచుఁ, తెలువ సంకోచవిభవమై చిక్కఁ బరఁగఁ, బరఁగు నానగరంబు గన్నట్టఁ జూచి.
రాఘవ. 2.38 (రామాయణార్థమువ)

గీ. పేరు బుషిగాని మాతండ్రి పేరు పెంపు, గల మహారాజమణి యట్టిఘను కడుపున, బుట్టితే విట్టిరట్టోడిఁ గట్టుకొన్నఁ, జెట్ట యని తిట్టరే తోడిచేడెలెల్ల. ఉ. రా. 1. 188.

2. అపకీర్తి

సీ. రాజవై నేఁడు కడపట నోఁమాలి, తెచ్చికొంటి విపాయని తిట్టురట్టు, నకటయిఁకనైన నా చెప్పినట్లు చేసి, దేవతాచార్యునకుఁ దారఁ దిరుగ నిమ్ము. వరాహ. 7.26.

ఉ. అట్టి మదీయమైన వపురాశ్రయలోభ మహాపరాధమే, గట్టిగ తేచివచ్చుటకుఁ గారణమైనది నాకు దోసముల్, గట్టెదు నీ మృపాచటువికారముఁ జూడఁగజేసి యిప్పుడున్, దిట్టనురట్టు వర్ష్మమగు దీనికి నిన్ననఁ జెల్లదేమియున్.
ప్రభా. 5. 128.

ద్వి. పట్టుఁ దిట్టునా కెనఁగకయుండ, బోరన ముని పుత్రుఁ గ్రోధితిగాన.
ద్వి. హరిశ్చ. పూ. 2409 పం.

3. ఉపద్రవము. ఆపద.

ఉ. గొట్టుతనానఁ దన్ వెడలగొట్టిన దిట్టను రట్ట డంచుఁ దోఁబుట్టువనాట నొండవకపోయితి.
ఉ. రా. 2. 309.

ఉ. రాచకుమారు పోరు భువి రట్టని యెంచక నైజ వంశమున్, నీచతఁజెందువంచనక నెమ్మది మామయశోవిలాసమా, రోచితవృత్తియుం దెగి యనోపకవర్తను నీలలోహితుం, జూచిన చూపె ఖాముఁ జూచుచుఁగాఁ బమిటారి యేపునన్.
ఉ. హరిశ్చ. 4. 35.

(ఉపద్రవకరమని భావము).

ఉ. హత్యకు రోయఁజాతురె దురాత్ములై చరియించు రాక్షస, ప్రాత్యులు వీతివంకవగు

రట్లఁబు దిట్లకుఁబెట్టకోర్చునా, ద్ధత్యవిశేష మెక్కుడిది చం రా. 2. 85.

4. మొఱ (ఫిర్యాదు).

దండకము ... వెన్న చేమాటు గొల్లాడఁగా గొల్లి యిల్లాండ్రు వందారవిందాస్యలో రట్టు గావించినన్. పారి. 3 39.

5. గోల, అల్లరి.

పి. పదినతలపోఁత దాఁచెదమంటిమా నిట్టూర్పు గాడ్పులు రట్టుసేయు. వరాహ. 4. 19.

గీ. తనదు చిన్నెలకై యానఁ దతవుసేయ, నడుగ వచ్చిన మనసు రానట్టి వారి, రట్టుగావించి మగవారిఁ బట్టడాసి, తౌర మొఱ్ఱోయటని దుమ్ము తూరుపెత్తు శుక. 2. 105.

6 చొరవ, సాహసము.

కం. చుట్టటికి మొంతగల్గిన, రట్టునరారాని యొకకు రా వాకలపై, నెట్టి సుబుద్ధుల కైనను, బుట్టును రోషంబు దానఁ బుట్టుం జెట్టన్. హంస. 5 39.

సా. అట్టుపిట్టునాసాదివానిది రవ్వరట్టు గంగానమ్మది.

ఇ. రట్టుకత్తె రట్టుపడు,

రట్టుకత్తె. వి. (రట్టు + కత్తె) సాహసికురాలు. చొరవకత్తె

సీ. అలిగి యొంతటిరాజు నాంధ్రయైననుబట్టి పుట్టుపాపలజేయు రట్టుకత్తె. క్రీడా 129.

రట్టుపడు అ. క్రి. (రట్టు+పడు) రవ్వపడు.

కం. చెట్టునను మోవవచ్చిన, పట్టున ధైర్యంబు వదలి పలుమఱుమిగులన్, రట్టుపడి తమకి మదిలో, నట్టట్ట నెనేని నవ్వరా సరివారల్, హరిశ్చ. 4 114.

గీ. చాలభువిదట్టుపడి హరిశ్చంద్రు చేత, లీల భూచక్రమెల్ల సేవించుటకును, నిలఁ, దనదు పుణ్యమటుబంచి యిచ్చుటకును, గారణం బేమి గాధికుమారునకును. ఉ. హరిశ్చ. 478.

రడి=రడ్డి. (శ. ర.)

రడ్డి=రడి. వి. (సం. రాట్.) శూద్రులలో నొకతెగవాఁడు.

వ ... శ్రీమతు కాకపతితి నచ్చయరడ్డికొడుకు సూరయరడ్డి ద శా. 4 1152.

కం ఎడ్డెతనపుఁ గయిసేఁతల, రడ్డులు నడచిరి పురస్సరద్వార్యముగా, గుడ్డంబు చక్కఁగట్టం, బడ్డ మహాశక్తి దివ్య భవన బునకున్. పాండు 3 75.

సీ శూద్రవామంబులు శోభిలు. తద్విశేషమ్ము లై తనరుఁ గమ్మరి వెల్మయని రెడ్డియని రడ్డియని వచింప. ఉం భా 2. 282.

గీ. రాజశేఖరుఁడగు నెల్లఁడ్డిరాశి, భూరి సద్గుణ నికురుంబ పోచమాంబ శివ వ. 1. 07.

వ ...బుధవారమునాఁడు శ్రీమద్దాక్షారామ భీమేశ్వర దేవరకు కొండిపత్తిదా ప డ్డి కొడుకు పోతిరడ్డి తల్లిదండ్రులకుం దనకు ధ(ర్మార్థముగా) బోలు వలుపురు బూట్టుగా మూడ వునడపున .. ద శా 4 1185. సాంగ 2 115.

రణతూర్యము. సం. వి అ న యుద్ధవాద్యము.

రణత్కారము. సం. వి అ. పుం. 1. ఠణఁఠణధ్వని, గడగడధ్వని, గణగణమనుధ్వని, గలగలలాడుధ్వని, ఘల్లుఘల్లుమనుధ్వని. 2 సామాన్యధ్వని 3. ఝుంకారము, తుమ్మెదల ధ్వని.

రణపెండ్లికొడుకులు. మి వి. బ. ధాన్యవిశేషము

సీ...గౌర, కుంకుమల్ రణపెండ్లికొడుకులు పిచ్చుకగోళ్ళు ప్రయాగలు గొట్టుఁ బ్రాలు. హంస 4 128.

వ ...సీతాభోగాలు గౌరికుంకమలు నాగమల్లెలు గొబ్బికాయలు రణపెండ్లికొడుకులు ఈశ్వర ప్రియములు . . ప్రబంధ. 112.

రణప్రియము. సం వి. అ. పుం. డేగజాతిలోఁ జేరినపక్షి. (యుద్ధమందిష్టముగలది) (విల్యమ్సు)

రణము. సం. వి. అ. పుం. న. 1 యుద్ధము. కయ్యము. పుం. 1. ధ్వని, చప్పుడు 2 క్వణము, 3. గతి, గమనము.

రణరంగము సం. వి. అ. పుం. యుద్ధరంగము, యుద్ధస్థలము

రణరణకము. సం. వి. అ. పుం. న. 1. ఉత్కంఠ, ఉద్వేగము

వ. ...అని యనేక ప్రకారంబులఁ ద్రిలోచనుఁడు రణరణక వ్యథాకులిత హృదయుం డగుచు నుండె నంత...

కు. సం. 6 316

2 వియోగము (కే. ని.)

రణరణకుఁడు. సం. వి. అ. పుం. మన్మథుఁడు, కామదేవుఁడు (కే. ని.).

రణసంకులము. సం. వి. అ. న. యుద్ధవ్యాకులత, దొమ్మియుద్ధము.

రణాంగణము సం. వి. అ. న. యుద్ధరంగము.

రణితము సం. వి. అ. న. మ్రోత.
విశే. మ్రోసినది (శ. ర.).

రతకీలము. సం. వి. అ. పుం. శునకము, కుక్క (విల్యమ్సు).

రతకూజితము సం. వి. అ. న. మణితము

రతగురువు సం. వి. ఉ. పుం. మగఁడు, ప్రియుఁడు.

రతజ్వరము. సం. వి. అ. పుం. కాకి (త్రి. ని.).

రతతాలి సం. వి. న్. పుం. కాముకుఁడు, భోగలోలుఁడు ఈ. స్త్రీ. వేశ్య. లంజె

రతనపుగని వి. (రతనము+గని) రత్నాకరము, సముద్రము

కం. విను మనుమఁడ మానుడువులు, వినుమునువు దలింప నీవు వేఱొండు తలఁ, పునమునఁడిన నీ రతనపు, గని యిందిక నొరుఁడు దాఁటఁ గలఁడే చెపుమా.

అచ్చ. రా. కిష్కిం. 82.

రతనపువిల్లు. వి. (రతనము + విల్లు) ఇంద్రధనుస్సు (శ. ర.).

రతనము. వి. (సం. రత్నం) రత్నము, మణి.

చం. రతనపుఁ గోటఁ గ్రుమ్మినను రాలెడు కెంపు లగత్తలోపలన్.

దశా. 1 86.

కం. సుతుఁ డనుమఁ దగునె ముద్దుల, రతనమ్మైన యో యిదే దొరతనమ్మౌ నృపా.

సారంగ 3 61.

ఉ. తెల్లని దీవి తమ్మినెలదేఁటి వలెన్ దగునొక్క బంగరిన్, వల్లని వాని లచ్చిఁ తనంబును మచ్చయెదం దలిర్ప రం,జిల్లెడు వానిఁ జుట్టు లుగుఁ జిందమునందినవానిఁ బెంపునొం, పెల్లెడఁ గల్గు పాల్కడలి యిల్లటపల్లునిఁ గాంచి రయ్యెడన్.

రామా 3 44.

(రతనము = కౌస్తుభము)

గీ. మానికము రతన మనంగ మణి చెలంగు.

ఆం. భా. 2. 278.

జ. రతనపు విల్లు, రతనాల కుప్పె.

రతనారీచము. సం. వి. అ. పుం. 1. కుక్క. 2. రతికూజితము, మణితము. (రతనారాచము)

రతనారీచుఁడు. సం. వి. అ. పుం. కామదేవుఁడు, మన్మథుఁడు, (రతనారాచుఁడు)

రతనాలకుప్పె వి. (రతనాలు+కుప్పె) భూషణ విశేషము.

సీ. రతనాల కుప్పె సౌరపు జడకుచ్చులు శశి పూల చందురుల్ సరిగెలు చెవు,లును ...

చెన్న. 2. 207.

రతనిధి. సం. వి. ఇ. పుం. కాటుకపిట్ట.

రతము సం. విశే. (అ. అ. అ.) 1 అనురాగముగలది. 2. ఇష్టముగలది. 3. తదేకాయత్తమైనది.

వి. అ. న. 1 ఆనందము, సంతోషము. 2 రతి, మైథునము 3 గుహ్యావయవము

రతవ్రణము సం. వి. అ. పుం శునకము (త్రి ని),

రతహిండకుఁడు. సం. వి అ పుం. 1 స్త్రీని బలాత్కరించువాఁడు, స్త్రీలఁ జెఱుపువాఁడు.

రతాంఘ్రి సం. వి. ఈ. స్త్రీ. కుహేళి, మూడమంచు (త్రి. ని.)

రతి వి రత్నముల తూనికయం దుపయోగించు పరమాణ విశేషము, ఒకానొక యెత్తు.

సీ. అతివినోదముగాఁగ రతుల మెప్పించు నీపచ్చల కడియాల పద్మగంధి.

విజ. వి 1 16.

రతి. సం వి ఇ స్త్రీ. 1 ఆనందము, సంతోషము 2. [illegible], తత్పరత 3 పరమప్రీతి. 4 వలపు. ప్రేమ. శృంగారరసస్థాయి భావము. 5 రత్యానందము, రతిసుఖము. 6 సురతము, మైథునము 7 మన్మథుని భార్య యగు రతీదేవి, 8. యోని, ఆఁడుగుఱి. 9. చంద్రుని పదియాఱు కళలలో నాఱవదియగు కళ.

రతికుహరము సం. వి. అ న. స్త్రీ గుహ్యము, ఆఁడుగుఱి, యోని

రతిపతి సం వి. ఇ పుం కామదేవుడు, మన్మథుఁడు

రతిప్రియుఁడు సం. వి అ. పుం కామదేవుడు మన్మథుఁడు

ఇట్లే రతిరమణుఁడు మొ.

రతిబంధము. సం. వి అ పుం. సురతమందలి భంగిమ.

(నాగపాశము, లతావేష్టము మొ.)

రతిమందిరము సం. వి అ. న 1. స్త్రీ గుహ్యావయవము, ఆఁడుగుఱి. 2, మైథున గృహము. ఇట్లే రతిగృహము మొ

రతిమద సం వి ఆ స్త్రీ అప్సరస. ఇట్లే రతేమద (వై ని).

రతిలక్షము. సం వి. అ న మైథునము, సురతము.

రతిత్వర. సం వి ఆ. స్త్రీ. ఒకానొక ఓషధి, వాక.

రతీము వి ఆహారము.

పంచచామరము,

రతీశుబాణసంపదన్ నిరాకరించుమే వహో, రతీశుకామినీ మవశ్యరవ్యవింటియల్లెకా, రతీర్వరల్ కురుల్, మనోజరాజసైంధవాళికిన్, రతీబొసంగు మోవి యవ్వ్యాంధ్రి నెన్న శక్యమే.

చంద్రా 4. 142.

మ .. పెం, దొగలేఁ దూఁడు రతీబు వారువవ్వు ఒల్ తూ పేసి వారించుమన్ చంద్రా. 6. 86.

రతువు సం వి ఉ పుం. వార్తాహరుఁడు, దూత

స్త్రీ 1. నది 2. బంధనము 3. మార్గము.

రత్నకందళము. సం. వి. అ పుం. ప్రవాళము, పగడము

రత్నకంబళము. సం వి. అ పుం ఒకరకపు కంబళి.

వ. ... రత్నకంబళములు దుద్దుగంబళులు ఉముకాశంబులు తివాసీలు పట్టుచాఁపలు

ప్రబంధ 805

రత్నకంబళి (తే). మి. వి. రత్నకంబలము, ఒక విధమగు తివాసి.

సీ. రవలపావలు చామరంబులు రత్నకంబళ్ళు నీరాజనభాజనములు, గీ. మొదలుగాఁగల వస్తుసముత్కరములు, కరముఁ గరించి వెడలిరి సరసిజాక్షు, లు. నం... 4 122.

చం. విరితొగచందువాతెగల పెడు యానడి యంగణంబులోఁ, బఱచిన రత్నకంబళిని బాగుగ నూరెపుటంపుగద్దియన్, పటులు మెఱుంగు బంగరువన్నె జగబురు సాలివాసిపై, ధరణిజతో వసించెఁ బలి తళుక్కతలాఁ గేతులూనుచున్. ఉ. రా. 8 128.

సీ. [illegible] ఒళ్లు సూరుత్తుకుత్తిరి పట్టుదిండ్లు

సేమంతి పూచెండ్లు గంద, వొడులు
సావందో. 1. 1,9.

రత్నకేళితములు వి. బ. వస్త్రవిశేషము.

వ ... ద్రౌపదీ స్వయంవరంబులును ... వసంత విలాసంబులునురత్నకేళితంబులును.
ద్వా 3. 188.

రత్నకూటము. సం. వి. అ. పుం ఒకానొక పర్వతము.

రత్నగర్భ. సం. వి ఆ స్త్రీ. వసుంధర, భూమి.

రత్నగర్భము, సం. వి అ పుం. సముద్రము.

రత్నగర్భుఁడు. సం. వి. అ. పుం. 1. కుబేరుఁడు. 2 సముద్రుఁడు

రత్నద్వీపము. సం వి. అ పుం. న సుధా సముద్రమందున్న ఒక ద్వీపము (వాచ).

రత్నధేనువు. సం వి ఉ. స్త్రీ. ఒకానొక మహా దానమునకై నిర్మింపఁబడు మణిమయమైన గోవు (వాచ)

రత్ననిధి సం. వి ఇ. పుం. 1 సముద్రము 2 విష్ణువు 3. మేరువు. 4. కాటుకపిట్ట (విశ్వము).

రత్నము సం వి అ న 1 మణి, మాణిక్యము, వజ్రమౌక్తికాదు, 2. అమూల్యవస్తువు, ప్రియపదార్థము. 3 (సజాతీయుఁడు) శ్రేష్ఠమైన పదార్థము. ఉదా :— పుత్రరత్నము, స్త్రీరత్నము మొ 4. అయస్కాంతము, సూదంటుఱాయి. 5 వజ్రము (రాజ. ని.). 6. నీరు, జలము (కే. ని.).

రత్నముఖ్యము సం. వి అ. న. వజ్రము

రత్నవతి. సం. వి. ఈ స్త్రీ రత్నగర్భ భూమి.

రత్నవరము. సం వి. అ. న. బంగారము. (వై. ని.).

రత్నసరులు మి. వి బ. ధాన్యవిశేషము.

సీ. ఏలిక రాజనాలీశ్వరప్రియములు రాచపూరాజ వాల్ రత్నసరులు. హ. స. 4 129

వ. .. రామబాణాలు కటకసరులు రత్నసరులు జీనిసరులు. ప్రబంధ. 112.

రత్నసానువు. సం. వి. ఉ పుం. మేరు పర్వతము.

రత్నసువు. సం. వి. ఉ. స్త్రీ. రత్నగర్భ, భూమి.

రత్నహస్తుఁడు. సం. వి. అ. పుం కుబేరుఁడు (వై ని.)

రత్నాకరము. సం. వి. అ. పుం. 1. మణుల గని. 2. సముద్రము.

రత్నాచలము. సం. వి. అ. పుం దానార్థము కల్పించిన మణిమయపర్వతము.

రత్నాభరణము. సం. వి అ. న. రత్నభూషణము, రత్నములతో జేసిన నగ.

రత్నావళి. సం. వి. ఈ. స్త్రీ. 1. రత్నహారము, మణిసరము. 2. రత్నసమూహము. 3. శ్రీహర్షరచితమగు నొక నాటిక

రత్ని. సం. వి. ఇ. పుం. స్త్రీ. మూర, మోఁచేయి మొదలు పిడివఱకుఁగల ప్రదేశము. పిడివెలితి మూర.

రత్యంగము సం వి. అ. న. స్త్రీగుహ్యము, ఆఁడుకలి.

రథకట్య. సం వి ఆ. స్త్రీ. రథసమూహము.

రథకారుఁడు సం వి అ. పుం. 1. రథములు చేయువాఁడు, తేరుచేయువాఁడు 2. వడ్లవాఁడు. 3. క్షత్రియునివలన సంకరజాతి స్త్రీయందుఁ బుట్టినవాఁడు, సంకరజాతివాఁడు.
(వై. ని.)

రథకుటుంబి. సం. వి న్. పుం. సారథి, తేరునడపువాఁడు

రథగర్భకము సం. వి. అ. పుం. పాఁకి

రథగుప్తి సం. వి. ఇ. స్త్రీ. సంఘర్షణము (తాఁకుడు) వలనఁ కాపాడుటకై రథముపై గఱ్ఱతోఁ గాని యినుముతోఁ గాని కట్టిన యావరణము. శత్రుశస్త్రాదులలో పడఁ బడకుండఁగ కాపాడఁబడిన (ఆవరణకట్టఁబడిన) రథమధ్యభాగము

రథచరణము. సం. అ పుం. 1. బండిచక్రము, 2. చక్రవాకపక్షి. ఇట్లే రథపాదము మొ.

రథచర్య సం. వి ఆ స్త్రీ రథోపయోగము, రథప్రయాణము.

రథద్రువు. సం. వి. ఉ. పుం. తినాసము (వృ వి).

రథనీడము. సం. వి అ. పుం. రథముయొక్క చివరిభాగము (వై. ని)

రథము. సం. వి. అ పుం. 1 తేరు, బండి, శకటము 2 పాదము, అడుగు. 3. అవయవము 4. శరీరము, దేహము. 5 రెల్లు. 6. తినిశము (వృ. వి) (వాచ) 7. చక్రవాకము (వై ని).

రథయాత్ర. సం వి ఆ. స్త్రీ రథోత్సవము, రథముపై దేవతావిగ్రహ ముంచి యూరేగించుట.

రథసప్తమి సం. వి ఈ స్త్రీ. మాఘశుక్లసప్తమి తిథి.

రథాంగనామము. సం వి న్. పుం చక్రవాకపక్షి ఇట్లే రథాంగాహ్వయము మొ.

రథాంగపాణి సం వి ఇ. పుం. చక్రపాణి, విష్ణువు.

రథాంగము. సం. వి. అ న. 1. బండిచక్రము, 2 విష్ణునియాయుధమైన చక్రము 3. కులాలచక్రము, కుమ్మరిసారె. పుం. చక్రవాకపక్షి.

రథాభ్రము సం. వి. అ. పుం. రెల్లు. (వృ వి). వేతసము, నీటిప్రబ్బలియని (వాచ).

రథాంగాహ్వయము సం వి. అ. పుం. చక్రవాకము. (శ. ర.).

రథి సం. విణ (న్. సిన్) 1. రథముపైనెక్కి పోవువాఁడు 2. రథాధిపతి.

వి న్. పుం 1. రథికుఁడు, రథయజమానుఁడు, 2. రథముమీఁదనుండి యుద్ధముచేయు యోధుఁడు.

ఈ. స్త్రీ. ఎద్దులుగట్టిన బండి, గంత్రి (కే. ని.).

రథికుఁడు. సం. విణ. (అ. ఈ అ) 1. రథము (బండి) మీఁద వెళ్ళుచున్న వాఁడు, రథముపైఁ బోవుచున్నవాఁడు, 2. రథయజమానుఁడు, [illegible] ముగలవాఁడు.

రథిని. సం. వి ఈ స్త్రీ రథసమూహము, బండ్ల మొత్తము.

రథినుఁడు సం. విణ (అ ఆ అ) రథి

రథిరుఁడు సం వి అ. పుం = రథినుఁడు

రథోపస్థము సం వి. అ. న. రథమధ్యము

రథ్య. సం వి ఆ. స్త్రీ 1. రథములుపోవుమార్గము. పెద్దత్రోవ, రాజమార్గము. 2. పెక్కుత్రోవలు కలసికొనెడిచోటు, అవత్తి 3. రథసమూహము. బండ్ల సమూహము.

రథ్యము సం వి అ పుం. 1 రథాశ్వము, తేరుగుఱ్ఱము బండిగుఱ్ఱము 2. రథావయవము. రథముయొక్క యొక భాగము, చక్రము మొ.

రదచ్ఛదము సం. వి అ. పుం. పెదవి, మోవి.

రదనచ్ఛదము సం వి అ. పుం. పెదవి, పలుకప్పు (శ ర)

రదనము సం వి అ. పుం రదము

రదము. సం. వి. అ పుం 1 పగులువాఱుట, బద్దలగుట 2 గోఁకుట, గీఱుట 3. దంతము 4. ముప్పదిరెండు సంఖ్యకు సంకేతపదము.

రది సం. వి న్ పుం. దంతములుగలది, దంతి, ఏనుఁగు.

కం. రదిఁగొను మచ్చోటనులే, పాదప్రాంతాపత్త
లోకమున వనవుడు ... భా. అను [illegible].72.

రద్ది. వి. 1. అల్లరి, గోల.

కం ముద్దుల కొమరుని వ్రేతల, [illegible]ద్దులకుఁ దల్లి
ఱోల రజ్జునఁ గట్టన్, బద్ధుఁ [illegible] నట్టిన,
మగ్గులవాఁ గూల్చె జనస [illegible] డన్.
[illegible] 177.

సీ .. [illegible]చేసి యెవ్వతె [illegible] చెప్పకొదు,
నంటి నామటి వీనికంటె నిక్కమాడి నెక్కుడగు
వాఁడు లేఁడు ... [illegible]. 138.

2 గొప్ప[illegible].

సీ. గర్వ [illegible]బులు రద్దిగాఁ జెలంగింపక పలుమాఱు
వెన్నెనె పలుకుచుండు. అని. 3 16.

రద్దు వి. 1. అల్లరి.

ద్వి. పుట్టు గొడ్రాలిని పురవీథి నడుమఁ, బట్టి
యీడ్చుచు రద్దు పద్దుచేయుఁగను
ద్వి. శ. సా. 3 166 పం.

సీ. కోళ్ళు సాఁకిన బొంతకుండలో విష్ఠించుఁ గొద్ది
తొత్తుంపొందు రద్దుకీడ్చు. వేణు. శ. 15

2. కొట్టివేఁత, తీసివేఁత. (శ. ర.)

రపరము సం. వి. అ. పుం. మండూకము, కప్ప. (కే. ని.)

రపరుఁడు సం. విణ. (అ. ఆ. అ.) విద్వాంసుఁడు (కే. ని.)

రవణము వి. 1 గర్వము

ద్వి. హేమప్రభంపుచాయలఁ గ్రిందుపఱచి, కపు
రంబు చవచవగా నాడిమంచు, రవణంబు
విడియించు రమణఁ జెన్నొందు, నహిరాజ
శయనంబు నఁడు ద్వి. పరమ 4 304 పా.

2 ఉత్సాహము.

మ. అప్పడంగీర్తిముఖుండుఁ దత్సతియు సత్యానంద
సంధానతన్, స్వస్వకాంతాజనముల్ మహీసుర
పురంధ్రీరత్నముల్ గొల్వఁగా, రవణం
బుప్పతిలఁ దదీలవిభవారంభంబు గావించియు,
చ్చపలాక్షీమణికి న్వివాహ మొనరించం గార్య
మూహించుచున్. శుక. 1 364.

విణ. గొప్పది ఘనము

సీ. రవణంపు చెమ్మమ్ర ముత్తెపుఁ గంటసరితోడ
మెడకప్పు కస్తూరి పెడఁగుతోడ.
పాంచా. 3. 76.

రవము. వి. 1. అధికారము.

కం. చెపుమేమియు లేకయె తన, రవమైతము బాధ
పఱుప రాక్షసుమీఁదన్, గుపితాత్ముఁ దప
సులు, శపియింపగఁజాలరైరి జలజజుమహి
మన్. సీతావి. 1. 25.

2 చెల్లుబడి

చం. ... భువనబంధుఁడులేని యరాజకంబుచేఁ,
దన రవమై చరించె వసుధాస్థలి చీకటి
పాలెగాఁడొగిన్. అని. 3. 8.

సీ. చెల్లుబడికిఁ బేరు చెలఁగును రవమన...
ఆం. భా. 3. 32.

విణ. 1. అధీనము.

చం. విరహులఁ జంపసాగితివి వేయన నేమిడికూరు
ముక్కఁడిన్, బరఁగినదోఁడుఁ బోతులరవం
బనుమాట నిజంబెపో శశీ. హంస. 5. 285.

2. ప్రచురము.

ఆ. ఇరులుగొనుచు దిక్కులెల్లఁ దిక్కువపడఁ
దమ రవం బనంగ దట్టమగుచు, చేతికంటినట్టు
చెన్నువింతగఁ దోఁచె, నంబు గర్భనూతనాం
బుదములు
శివలీలావిలాసము (కొమ్మన) 1. ఆ.

వ. ... అవరాహంబు.

చం. ... ఎల్లెడం, దన రవమై చరించునతిదారుణ
లీలవనాంతరంబునన్. విక్ర. 2. 128.

కం. అమరఁగలతికలు, దరువులు, దమరవమై పసిమి
మిసిమి దగ్గకమిగులం, గొమరై ప్రౌఢార్క
ఛాయల, గుమురై యెలదోఁట యనవలుగొవ
లుం చాలెన్. విప్ర. 2. 24.

రవ్వ. వి. రాయివంటి గట్టివస్తువు. (ఇది రాయితోఁ గూడి ప్రయోగింపఁబడును, గాని స్వతంత్ర ప్రయోగము లేదు)

చం. పయిఁ బయిఁ బండుకొల్చు విరిపైఁడియు గట్టి
దినుసు రాయిరవ్వయు మఱిబంటువాని
నలుఁ బైరముఁ బెయ్యముఁ జేనుఁజెట్టులో
నయిన సమస్తసంపదలు... కళా. 6 86.

కం. ఇదిరాయిరవ్వపల్లం, బిదిమిట్టది మాకుమట్టి
యిదిపామిదిగా, మిదియని వివరింపఁగఁ బెట్టి
దమై యొప్పెసఁగునక్కటికి చీకటిలోన్.
వేం. పంచ. 4. 244.

రప్పించు. స. క్రి. (√వచ్చు) 1. రావించు, రాఁజేయు.

కం. నటనాహంకృతిఁ దమలోఁ, జిటపొటి జగ
డంబులూన్చి రంభలకుం, బోటమిన మే లేర్ప
ఱుపఁగ, నిట నిను రప్పించె నిర్జరేశ్వరుఁ
డధిపా. విక్ర. 2. 87.

సీ. పతికలావతి యనుఁజాలిఁ బద్మనయన, దమ
సహోదరి గారాపుదాదికూఁతు, నంతికమునకు
రప్పించి యాదరించి, వరశ్రీసాక్షిణిఁ గావించి
నగుచు పలికె. నైష. 8. 54,

కం. క్రమమున ధరణీశ్వరణ, క్షమమగుతద్ధర్మనీతి
చాతుర్యవిశేషము శేషమనసి యధిక, ప్రమ
దుఁడయి ప్రసంగవశత రప్పించి తగన్.
రాఘవ 3. 5.

2. కలిగించు.

ఉ. ఉంచినయగ్రహారముల నున్నతవైఖరి విద్య
లెల్ల, రప్పించిన విప్రవర్తిముల, బెంచిన
వ్యసనోత్కరంబులన్, నించిన బత్తులాఁడముల
నెమ్మిగనందగు వెంగళాంబ, యర్థ్యంచిత
కీర్తిసౌధవిశదాక్షర సూనమరాళ రాజమై.
వసు. 1. 64.

ద్వి. మానంబు దప్పించి మనసు నొప్పించి. దీనత
రప్పించి దిగులు దెప్పించి.
ద్వి. హరిశ్చ పూ. 1613 పం.

రప్పు హిం. వి. పోగుతీయుట (శ. ర)

రబాబు. వి. (హిం. రబాబ్) వాద్యవిశేషము.

సీ. గోటివాద్యంబు కిన్నరమీటుబడ్డి, వాద్యము
రబాబు వగలు సర్వంబు మెఱయ, దురుసు
గతిఁ జూపఁ బార్వతీవరుని మెచ్చి, జామునరి
గంచుపయ్యంటఁ జక్కఁ జేర్చి, కువల. 4. 112.

సీ వేటుగజ్జెలు మద్దెల వీణచెంగు, మురళిసారంగి
తిత్తి కిన్నెరరబాబు, శంఖతాళాది వాద్యముల్
సరసరీతి, పాటశ్రుతిఁగూడి నాదమేర్పాటు
సేయ. మల్లుపు. 4. 64.

వ. ... పికిళులు బచ్చికోళ్లు రుద్రవీణియలు
స్వరమండలంబులు తంబురలు కిన్నెరలు
రావణ హస్తంబులు రబాబులు ...
ప్రబంధ. 605.

రభసము సం. విణ (అ ఆ అ.) 1. ఉగ్రమైనది, తీవ్రమైనది. 2 తొందరగలది, అతిత్వరగలది. 3. సంతోషము గలది, ఆనందముగలది.

4. గొప్పది.

వి అ పుం. 1. తొందర. 2. ఆలోచింపక పని చేయుట. 3 కోపము, కోపావేశము. 4. హర్షము. సంతసము. 5. ఔత్సుక్యము. ఉత్కంఠ.

రభసుఁడు సం. వి అ. పుం. మ్లేచ్ఛుఁడు. (కే. ని)

రభస్సు సం. వి. స్. న. రభసము.

రభువు. సం. వి. ఉ. పుం. వార్తాహరుఁడు, దూత. (వై. ని).

రమ. సం. వి. ఆ. స్త్రీ. 1. విష్ణుభార్యయగు లక్ష్మి. ధనాధిష్ఠానదేవతయగు లక్ష్మి. 2. సంపద.

3. శోభ, కాంతి.

రమకుఁడు సం. విణ. (అ. ఆ. అ) క్రీడాపరుఁడైనవాఁడు, ఆటలాడువాఁడు.

వి. అ. పుం. ప్రియుఁడు, ప్రేమపాత్రుఁడు.

రమఠధ్వని. సం. వి. ఇ. పుం. ఇంగువ, హింగువు.

రమఠము. సం. వి. అ న. హింగువు, ఇంగువ.

రమఠుఁడు సం. విణ. (అ. ఆ అ.) క్రీడనశీలుఁడు. (కే. ని)

రమణ—రాణ. వి. (సం. రమ్యమ్) 1. ఒప్పిదము.

క. ...రమణను వైశ్రవణు చైత్రరథమునకు
సమానముగా దీనిని... భా. ఆది, 4.15.

మ. తమనక్రాంధరకేశయానవనయనోద్దామ ప్రభా
వంబులన్, రమణంబోలుదుమన్న ...
కు. సం. 7. 883

2. ప్రేమము, ప్రీతి.

ఆ. అతులమగుచు దివ్యమైన యా మోక్షమా,
ర్గంబు చూపవే యు రమణతోడ.
భాగ. 5 172.

మ. రమణం బొల్చె సరోవరం బనిశమున్ రాజీవ
రాజీవ, సత్సమదాళివ్రజ చక్రవాకబకహంస
క్రౌంచనాదంబులన్. భార. ఆది. 6. 172.

గీ. రాజనందనపాలికి రమణనరిగి
దశకు. 6 167.

గీ. రాముఁ డాదిత్యకులభర్త రమణవచ్చి, కరుణ
సేయ నఁటకుఁ దగుగట్టితాల్మి.
రాఘవ. 3 35.

3. ఆనందము, సంతోషము.

సీ. మందాకినియును గాళిందియు నిరుచక్కి
రమణఁబై వింజామరంబు లిడిరి. హర 4. 62.

ఆ. రాజసుతులతోడ రమణఁ బాండవధృత,
రాష్ట్రసుతులు వృద్ధరాజులొద్దఁ, దద్దయును
ముదమునఁ దమతమ విద్యలు, మెఱసిరెల్ల
జనులు మెచ్చి పొగడ. భార. ఆది. 6 11.

గీ. రమణనారామలక్ష్మి యారామవిభుని, బూజ
గావించు చందానఁ బొల్చెనపుడు.
ఉ. రా. 6. 25.

4. ఆసక్తి.

ఆ. పొలుచు ద్రుపదరాజపుత్రీస్వయంవర, రంగ
మునకుఁ జనిరి రమణతోడ.
భా. ఆది. 7. 165.

ఆ. . హృదయహారి వివిధ, రత్నరాజి సుంద
రంబైన మగధేశు, రథముపెంపఁబనిచె రమణ
తోడ. భార. సభా. 1. 214.

5 ప్రసిద్ధి

సీ. బ్రహ్మభాగవతాది పదునెనిమిది పురాణము
లలో పాఖ్యానంబు రమణఁ గాంచు. సురా. 8.

6. విధము.

సీ. కప్పురరేణువు కమలాప్త బింబంబు రాహు
మండలమున రమణఁ గప్పు
భార. భీష్మ. 1. 242.

వ. .. యోగంబులం దాత్మయోగంబు రమణ
నోషధులయందు యవలనొప్పఁగన..
భాగ 12. 48.

కం. శ్రీరామమంత్రి వరద సు, ధీరత్నముకుల
వధూటిదీపించు య, శోదారమణిరమణవిష్ణు,
శ్రీరంజితకొండమాంబ చిరక్షణ్యములన్
పాండు. 1. 56, భార. శాం. 4 62.

7. ఇది కొన్నిచోట్ల వాక్యాలంకారముగ నుప
యోగింపఁబడును.

గీ. జనులు నిగ్రహానుగ్రహశక్తుఁడైన, రాజు
శాసనముఁజేసి రమణతోడ, నోలిఁ దమతమ
మర్యాద లొక్కనాఁడుఁ, దప్పనోడుదు రిమ్మ
హీతలమునందు భార. ఆర 3 350.

ఆ. రమణతో వనాంతరమున రేతెంచెఁ గంద,
మయ్యె నవనిపతికి నెయ్యమొనర.
భార. ఆది. 3 27.

సీ. .. రాక్షసంబు నాసు, రంబు గాంధర్వంబు
రమణఁ బైశాచంబునను నెనిమిది వివాహముల
యందు. భార. ఆది. 4. 54.

రమణపోలె—విధముగా.

సీ. దేవతానదికి శోభావహమ్ముగ హేమరాజీవ
ముదయించు రమణపోలె.

ఆ. మానినీలలామ మేనక కుదయించె రాజవదన
శైలరాజకన్య కు. సం. 3. 272.

చూ: రమణకెక్కు. రమణించు.

రమణ సం. వి ఆ. స్త్రీ 1. భార్య. గృహిణి.
2 మనోజ్ఞ స్త్రీ. ఇంపైన యాఁడుది.

రమణకెక్కు అ. క్రి. (రమణకు+ఎక్కు) వన్నె
కెక్కు, శోభిల్లు

సీ కరగత చక్రవిక్రమశక్తి నెవ్వాని రాజమహ
త్వంబు రమణకెక్కు. వసు. 1. 13.

రమణము సం వి. అ. పుం. 1. గార్దభము, గాడిదె.
2. వృషణము. 3. మహారిష్టము, వేము (వృ.వి).
న. 1. క్రీడ, ఆట. 2. సరసము, ముద్దులాట,

వినోదము. 3. రతి, మైథునము 4. ఆనందము, సంతోషము. 5. జఘనము. 6. జంబూద్వీపమందలి నవవర్షములలో నొకటి రమ్యకవర్షము. 7. పటోలీమూలము, పొట్లవేరు.

రమణి సం. వి. ఈ. స్త్రీ. 1. మనోహరురాలగు యువతి. 2. భార్య, గృహిణి. 3 స్త్రీ, ఆడుది. 4. కలబంద చెట్టు, బాల (వృ. వి.).

రమణించు = రమణించు. అ. క్రి. (√రమణ) ఒప్పిదమగు, ఒప్పు.

గీ. అప్పురంబున రమణించె హర్మ్యచయము.
నిర్వ. 1. 52.

రమణీయము. సం. విశే. (అ. ఆ. అ) 1. మనోహరమైనది, అందమైనది.

రమణుఁడు. సం. వి. అ. పుం. 1. ప్రియుఁడు, భర్త. 2. కామదేవుఁడు, మన్మథుఁడు 3 అర్జునుఁడు

రమతి. సం. వి. ఇ. పుం. 1. కామదేవుఁడు, 2. ప్రియుఁడు, నాయకుఁడు. 3. స్వర్గము. 4. సమయము. 5 వాయసము, కాకి. 6. కాముకు (వాచ.) 7. పశ (కే. ని.).

రమము. సం. విశే. అ. ఆ. అ. ప్రియమైనది, ప్రేమాస్పదమైనది.

వి. అ. పుం. 1. సంతోషము, ఆనందము 2 అశోక వృక్షము (వృ. వి.).

రమరమి = రమారమి. వి. క్రమము (శ. ర.).

రమాకాంతుఁడు. సం. వి. అ. పుం. విష్ణువు, లక్ష్మీపతి. ఇట్లే రమాపతి, రమాప్రియుఁడు మొ

రమాప్రియము. సం. వి. అ. న. పద్మము, తామర పువ్వు.

రమారమి = రమరమి. వి. క్రమము.

పంచచామరము. రమాకుమారసారె పాంథశాలి
మెంచనిట్లులీ, రమ్మాయుమాధినాథుతోడ రాయి
డించి మించినే, రమాని తార నీకునుం దురంగ
మొక్కకీరమా, రమారమిన్నెలంగ కౌరరవ్వ
సేయ సాఁమా. కృష్ణ. 4. 81.

రమి (యి)ంచు సం. అ. క్రి. 1. క్రీడించు.

ఉ. భూవిభుఁ డెప్డు భూమిసతిఁ బొంది రమింప
మహోన్నతుం డగున్ భార. శాం. 3. 125.

2 ఆనందించు

కం. సమరమునప్పుడు నీ కీ, యమృత పదప్రాప్తి
హేతువగు సమ్యగ్బోధము వివరించితి
వచలత, రమింపు మిందెపుడు శమధురా
ధుర్యుఁడవై. భార. అశ్వ. 1. 224.

స. క్రి. సంభోగించు.

మ. జవరాండ్రన్ రమియింపఁ గానరతి భాస్వ
చ్చంద్రికారాత్రులన్, సవిశేషంబగు విద్య
నైన నసినైన న్వైరులం గెల్చి ప్రాభవమొప్పన్
యశమొందఁ గానరు జనుల్ . ..
మల్లభూ. 3. 46.

రముఁడు. సం. వి. అ. పుం. 1. ప్రియుఁడు, భర్త 2. మన్మథుఁడు, కామదేవుఁడు

రమ్య. సం. వి. ఆ. స్త్రీ. 1. రాత్రి. 2 స్థలపద్మిని (వృ. వి.).

రమ్యకము. సం. వి. = రమ్యము.

రమ్యపుష్పము. సం. వి. అ. పుం. శాల్మలి వృక్షము, బూరుగుచెట్టు (వృ. వి.)

రమ్యము. సం. విశే. (అ. ఆ. అ.) మనోహరమైనది, అందమైనది.

వి. అ. పుం. 1 చంపక వృక్షము 2 బక పుష్పము (వృ. వి.)

వి. అ. న. 1. పురుషుని శుక్రము. 2. పటోలీమూలము, పొట్లవేరు. 3. జంబూద్వీపాంతర్గతమైన నవవృక్షములలో నొకటి.

రయము. సం. వి. అ. పుం. 1. నదీప్రవాహము, ప్రవాహము. 2. వేగము, వడి, త్వర.

రయి. సం. వి. ఐ. న. 1. ధనికుఁడు, డబ్బున్నవాఁడు. 2. జలము, నీరు.

రయిక. — దేశ్య. వి. అవిక, కంచుకము (వా., శ. ర.).

రయిష్ఠుఁడు సం. వి. అ. పుం. 1. కుబేరుఁడు. 2. అగ్ని. 3. బ్రాహ్మణుఁడు (అ. ని.)

రరాటము సం. వి. అ. పుం. లలాటము, నొసలు.

రల్లకము సం. వి. అ. పుం. 1. ఉన్నిబట్ట. రోమవస్త్రము, కంబళము. 2. నేత్రలోమము, కనురెప్పవెండ్రుక. 3. మృగభేదము.

రవ¹—రవ్వ¹. విశే. 1. చిఱు, అల్పము (దీని యామ్రేడిత రూపము రవరవ).

సీ. ఒకచోట సాలభంజికగీలు వన్నిన ము[illegible]
పెంపురవ గొండ్లి పఁథవింప నైష. 7. 150.

మ. పొలతీచూపులె తేఁటిపెక్కులఁ గాడ్పుం
బోదలేదాఁకుచో, కలవెజాలు మొలగు
పుప్పొడులరేకల్ మీఁపగుత్తిఁబుల్మై, [illegible]
రుం బెట్టపుమావిజంతికలఁ జెన్నొందెన్.
చంద్రా. [illegible]. 109.

ద్వి. రవపెగానుప్పు వగూడి సొంటి, లవణముక్త
మైన చల్లని మజ్జిగయును
అ. మ. క. 5. 248 పా.

2. సన్ననిది, సున్నితము.

సీ. చిత్రమగు నూలుంబు తెలుపుమీఱఁగఁ గట్టి పైపైడి
మొగ్గలఁ బవిదొడఁగి. చెన్న. 2. 238.

వి. (సం. లవః) 1. వజ్రము.

సీ. రవలపాదల దాని రంగారు బంగారుతమ్ములఁ గేరు
హస్తములదాని. గీ. ఒక్కవిద్యాధరుని గాంచె
యోగివరుఁడు. దశా. 2. 10.

కం. కవిలేని రాజు కీర్తియు, రవిలేని నభంబు రూప
రసభావములం, జవిలేని భామపొందును, రవలేని
విభూషణంబు రహి నరసింహా. నరస. 5. 109.

ఉ. ఆ రమణీలలామ రవయందెలు ఘల్లుమనంగ లేచి.
ఇందు. 2. 109.

సీ. రవయుంగరంబుల రత్నాల దీప్తులు వాలారు
గోళ్లపై జిలువార. హంస. 5. 44.

2. ఖండము.

కం. రవరవలు వెలపుసీలంపు, రవణముతోడఁ
జెలియ రాకకచంబుల్, కవకవ నవ్వన్ పలిజ,
క్రొవ్వక వంగలకంర, కంరి కరినకుచంబుల్.
విజ. వి. 1. 85.

గీ. నుంటి గాడ్పులనుదుటి కస్తూరిబొట్టు, రవలు
రాలంగ నాతఁడా రాజుఁ జూచి కువల. 2. 48

గీ. తళుకు వజ్రంపురవలయందంబు గులుకు,
పలుకుదురు తేట ముకురబింబములవంటి, చెక్కుఁ
గవ నిగిడి కెంపుల చెక్కడంపు, గమ్మగిమ గ్రమ్మఁ
బలికె నాకలికి యపుడు. ఆని. 3. 68, 7. 3.

అణువు, రేణువు.

ఎన్నిటికిఁ జొబ్బిల్లు పచ్చప్రవఫుఁ దీనె మీఁద పుప్పొడి
రవ పాదుకొల్పి యయా. 5. 89

గన. చిమ్మిరేఁగెడు కప్పురంపుఁ రవఁ జెందు నీ యేడా
కుఁ నంటులు. శుక. 1. 1[illegible].

జ. [illegible]ము, రవపోకము, లవసెల్ల.

రవ² (సం. రవః) ధ్వని.

విభవేంద్రుండు విరూరికాపన మహావిఖ్యాతి
రామానుజ, ప్రభువేదాద్రిలిఖించు ప్రాయసము
తో రా పెద్దసంగావనీ, విభుచిత్తంబు నెఱింగి గంట
మురవల్ విద్యావధూనూపుర, ప్రభవప్రౌఢరుఖశం
రుఖాంఘటి సౌభాగ్యంబు గల్పింపఁగన్.
పాండు. 1. 81.

జ. రవమంచము.

రవ³. వి. రవగాలు, అశ్వగతి విశేషము.

సీ. సింగంపుఁగొదమ తేజీరావు రవద్రొక్క పొగరెక్కు
త్రిశిఖుండు దగిలి వెడలె రామా. 8. 93.

జ. రవగాలు, రవనడ.

రవ సం. వి. అ. స్త్రీ. ప్రత్తిచెట్టు (వై. ని.).

రవకారము. వి. (√రవ¹.) పలుచని గచ్చుపూఁత (శ. ర.)

రవగాలు వి. (√రవ³) అశ్వగతి విశేషము.

చం. ఇనవంశమౌళి గొంతవడి సాహిణినివ్వెఱఁగంది
చూడ తో, డవరవగాలు చూపుచు హుటాహుటి
నేఁగి పశాకు వీరునీ, రనితము దెల్ప వందటు

రయంబున వెంబడ వాగెసళ్లియె. య్యనఁగను మూసికన్ దెఱచునంతటిలో మునిసీమఁజేరఁగన్.
శుకస. 2. 58.

చం. పటియలతేజి నెక్కి వరపాలురు గొల్వ హయాధిరోహపాండితిసరిదాఁట్లు జోడనలు నిబ్బరమున్ రవగాళ్లు వేడెముల్. జతురతఁజూపి ...
చంద్రా. 2. 70.

సీ. రవగాలుఁకు సాటిరాక గాడ్పుపటాణి పొదలు సిగ్గునఁబోయి పొదలఁజొచ్చె. ఉ. రా. 1. 68.

రవడి. వి. అప్పు. ఋణము (శ. ర.).

రవణ = రమణ వి. (క. రవణి. త. ఇరణి) ఒప్పిదము.

సీ. కువలయాధీశుఁడై రవణఁజెందుచు గాని చక్రాభిరక్షణోత్సవము లేదు. ఇందు. 4. 40.

రగడ. రవణరంజిల్లెడు పరాగముల రాగముల, నవవిలసనములఁ బున్నాగముల నాగముల. భాను 2. 68

రవణకము. సం. వి. అ. పుం. రవణము.

రవణము. వి. 1. భూషణము.

సీ. వేల్పుటింతులలోన విఱ్ఱవీఁగుచు మేన నవరత్నరచనల రవణ మెఱిఁగె మనుచ. [illegible]. 11.

మ. ఇవి నాసొమ్ములు వీనిలోన మగఁడా యేమేమినీ విచ్చినాఁ, డవునా తల్లియుఁ దండ్రి బాంధవులు వేడ్కల్ మీఱఁ జేయించి రీ, రవణంబుల్ విను వీనిలోన నొకశాఠంబైననీ జూపనీ, చెవులాకుల్ వగ నేయవచ్చితివి నీవే నింతనే నోర్తునే.
రుక్మాం 4 122.

వ. సుశర్మయు నేలినవాని పనిఁబూన జోడు పక్కెరంకైదువు బిరుదు రవణంబు మొదలైన సవరణంబులం బూడ వక్కజంబుగాఁ గూడి భార. విరా. 3 131.

2. కాంతి

కం. రవరవలు నెఱపునీలంపు, రవరవణము తోడఁ జెలియరాళకచంబుల్, కవకవనవ్వున్ వలిజక్కవకవఁ గలకంఠకంఠి కరివకుచంబుల్.
విజ. వి. 1. 65.

3. సాటి, సామ్యము.

వ. ... అంగజ భసితాంగరాగ సంగత గంగాధరాంగరంగద్విభా విభవంబుతో రవణంబుగని ...
ఉ. రా. 4. 163.

జ. రవణించు, రవణింపు, రవణిల్లు.

రవణము. సం. విణ. (అ.ఆ.అ.) 1. అఱచుచున్నది. పెద్దకూఁత కూయుచున్నది 2. మ్రోఁగునది, ధ్వనిచేయునది 3. తీక్ష్ణమైనది పాఁడిగలది, వేఁడిగలది 4. చపలమైనది, స్థైర్యములేనిది.

వి. అ. పుం. 1. ఉష్ట్రము, ఒంటె. 2. పికము. 3. మేలుజాతి గుఱ్ఱము. 4 పొట్ల వేరు. 5 పటోలము, పొట్ల (వృ. వి.) 6. గర్దభము, గాడిద. 7. భ్రమరము. 8 శబ్దము. ధ్వని (కే. ని.)

న. కంచు.

రవణించు—రవణించు అ. క్రి. (√రవణము) ఒప్పిదమగు.

సీ. అమరేంద్రముక్త మేఘములఁ దెచ్చుక్రమంబు రవణించ మించు వాయువులు విసరె
దశా 7. (2) 78. 231 పా.

రవణింపు వి. (√రవణించు) ఒప్పిదము.

సీ. రవికోటిరుచి పెంపు రవణింపు మణికిరీటంబువాఁడు సులలాటంబువాఁడు వైజ. 1. 32.

రవణిల్లు అ. క్రి. (√రవణించు) ఒప్పిదమగు, కవికంఠభూషణము. నవరత్న విభ్రమమునన్ సజనాన జగంబులన్ గవుల్, కవికంఠభూషణముగా రచియింతురు మాటిమాటికిన్, రవణిల్లు కబ్బమున నందక మాణిను పేంద్రరుక్మిణీ, ధవుసత్కథాసుధలఁ దత్పరులైన మహాత్ములట్లుగాన్
అప్ప 4. 230 పా.

రవనడ. వి. (రవ+నడ) అశ్వగతి విశేషము.

గీ. . జోడనవడ్డ వేడె, ము రవనడ చుట్టు పేరెము. పరువులనఁగ, బంచధారల జేనేగుఁ బంకజాక్ష.
[illegible] 81.

రవపొళము వి. (√రవ¹) మిక్కిలి సన్నపాటుది (వస్త్రము). శ. ర.

రవమంచేము. వి. (√రవ²) సకినలమంచము. (ఈ పదము సంస్కృతమని శ. ర.).

రవము సం. వి. అ. పుం. 1. పక్షుల కలధ్వని,
2. చప్పుడు, శబ్దము

రవరవ. వి. 1. ధ్వన్యనుకరణము.

గీ. ఓరచూపుల విటులఁదా నూరడించి గిల్కు
మెట్టెల రవరవల్ గుల్కరింప, చికిలిచేసిన
తామ్రంపుఁ జెంబు బూని, వీథి నేతెంచె సాతాని
వెలఁది యొకతె. వీథి 17

కం. కవకవనై పదనూపుర, రవరవ లా గుబ్బ
కొన్న రతిపతిగతులం, జివచివనై విటుచెన్నేకు,
రవళిన్ రతిసల్పురతుల రవరవఁ గనియెన్
భాగ, 6. 100

కం. నవనవ సౌరభముల సెక్కువకు వలయు వర్ష
మపుడు గురిసెన్ మొరసెన్, రవరవ మురజ
రవంబులు. దివి దివిషజ్జలజముఖులు దెలిసి
నటింపన్. మనుచ 4. 118.

2. స్పర్ధయందగు ననుకరణము

కం. నవనవ మను నెమ్మోములు, రివరివ మను
మధ్యములు ద్విరేఫశ్రేణుల్, జవజవ మను
వేణికమది, రవరవ మను మరుఁడు వారి
రంగులు గనినన్ చమత్కా [illegible]. 108

3. స్పర్ధ, జగడము.

చం. కులమును రూపము న్మగని కూరిమియుం గల
దానవంచునీ, వల వల రుక్మిణీ రమణివాసిఁ
జెనంగఁగ సత్యభామయున్, గులమునురూప
ము న్మగని కూరిమియు న్గలదాన నంచు
నావలఁ బచరింపఁగా రవరవల్ వొడమెన్
మది వారికెంతయున్. పారి. 1 42.

కం రవరవలు నెఱపునీలపు, రవరవణముతోడఁ
జెలియరాళకచంబుల్, కవకవనవ్వున్ పలిజ,
క్కవకవఁ గలకంఠకంఠి కఠిన కుచంబుల్
విజ. వి. 1. 85.

సీ. తివిరివేల్పులమీఁద రవరవల్ నిగుడించు పడు
పున నూర్పులు గడలుకొనఁగ.
4. అచ్చ. రా. సుం. 11.

4. కాంతి విశేషము.

కం. రమణుని కడకనుప మనో,రమకున్ మజ్జనము
దీర్చి రవరవ కచపిం,ఛమునకుఁ గాలాగరు
ధూపము వెట్టి జవాది నంటువాపి నిపుణతన్.
6 మనుచ. 9 4.

గీ. రవరవల గుబ్బలొండొంటి రాయుచుండ
ప్రబంధ 18.

రవలి=రవళి వి. ధ్వని

కం దినమునకు నేఁగి చిక్కన, యవయవముల
తోడ నర్ధరామరుఁ డుండం, గనకాచు దేవ
దూతలు, రవలిం జనుదెంచి యమర రాజ
రుదందన్. శేష. 1. 112.

సీ. మణితులాకోటి కోమల ఝణత్కారంబు
రవలిమట్టెల మ్రోఁత యవఘళింప.
భీమ, 1. 104.

చం. మొగములతమ్మి వాసనకు మూఁగెడు తేఁటు
లఁదోలు కేలికై, చిగురులమేపరుల్ గదియఁ
జిల్కెడు పల్కులఁజేర గీరముల్, బెగడఁ
గమించునందెరవలిఁగల హంసలు రాస
సైన్యమై, తగు మరుమించుఁబోఁణి కెనఁ
దాలుతు రిచ్చటి శాలిపాలికల్.
చం. రా. 3 98.

రవళి=రవలి. వి. (క. రవళి). 1. ధ్వని.

మ కలపంబెంతయు వింతగా నలఁది చెంగల్వ
ల్నెటినిన్మించవే, నలిఁగిల్కాల్పు పసిండి యందె
రవళిన్ రాయంచ లంతంత రాఁ జెలులుం
దానును సత్యభామ సనుదెంచె న్నాథుఁ
డుప్పొంగఁగన్. పారి. 3. 14.

గీ. అత్తెఱంగున నదిరిపాటూరజంపు, వన్నెఁ
బొడకట్టితాఁబాడు సన్నరవళి, పాటలళి
ఝంకృతి శ్రుతిఁబాదుకొనఁగఁ, జూడకయ
చూచు చూపుతో సుడియుటయును.
మనుచ. 6. 32.

(సన్నరవళి = సూక్ష్మధ్వని)

మానిని. అంచమనంబున వద్భుతమందుచు నా
సరసీరుహమంటినఁ గోపించి ఘనాఘనభీకర
గర్జలపెంపునడంచెడు పెన్‌రవళిం, గొంచెపు
మానిసి కొంచకదల్చిన గొబ్బున సారథి
గూలఁగవీఁకించి నృపాలుఁడు చేష్టలుదక్క
మహీపమదేహరుచి న్నిలువన్. వరాహ 8.78.

మహాస్రగ్ధర. ... వాతాఘాత ఘూర్ణద్వనధుల
రవళుల్ వాద్యముల్ మీఱఁగా ...
ఆము 4. 185.

2, హుంకారము, గర్వధ్వని

సీ. పడతియబ్బురపుఁ బెండోడల నిగారింపు రంభా
పటుత్వంబు రవళిఁగెల్చు. రసిక. 2 77

(ఇట నుత్కర్షమని భావము.)

జ, రవళించే.

రవళించే. అ. క్రి (√ రవళి) ధ్వనించు

ద్వి. ప్రవిమలరత్నదర్పణ తోరణములు, రవళించి
దాఁటు సాంబ్రాణి తేజీలు.
ద్వి. హరిశ్చ. పూ. 125. పం.

రవసెల్ల. వి (రవ^1+ సెల్ల) మిక్కిలి సన్నపాటి సెల్లా.

గీ. పసిఁడిచెఱఁగుల రవసెల్ల పైనివేగ, పొదు
పుగాఁ గప్పికొని పూలపొద మఱుఁగున, నిలిచి
యళుకుచు బెళుకుచుఁ జెలులఁ జూచి, చిలుక
వలె ముద్దుపల్కులఁ బల్కె నిట్లు.
వేం. మా. 4. 281.

రవాణా. హిం. వి. పంపుట (శ. ర.).

రవాయి. వి. కృత్రిమ పద్మరాగ మణి.
(చి. ని., శ. ర.)

రవాలు—రవగాలు. వి. 1. అశ్వగతి విశేషము.

కం మిత్తియుఁ బితరులఁజేఁడు, మ్రత్తిలితిరుగఁగఁ
జూచినఁలిఁ బొగరడగన్, మొత్తిన తెలిగిత్త
రవాలుత్తడి నెఱరౌత వల్లలల దొరతాతా.
అచ్చ. రా. కిష్కిం. 108

2. అశ్వము, గుఱ్ఱము.

గీ. తత్తడి రవాలునడగఁడు కత్తలాని, తురికి
బాబా యనఁగ నొప్పుఁ దురగమునకు.
సాం. ని. తిప్ప. 71.

రవాళి. వి రవళి, ధ్వని.

ఉ. గుత్తపు గుబ్బలాఁడి సుమకోమలి ముద్దుల
గుమ్మ మల్లిపూ,గుత్తి మెఱుంగుఁదీఁగెలతకూన
మనోజ్ఞరవాళి జాళువా, ముత్తెపుఁ గోల...
నిరం. 4. 82.

సీ. కేళి నెమ్ములు సేయు కేకారవంబులు
లావుకలెత్తు నీలల రవాళి చంద్రా. 2. 81.

జ. రవాళించే.

రవాళించే అ. క్రి. (√ రవళి) రవళించు, ధ్వనించు (శ. ర)

రవి సం. వి ఇ పుం. 1. సూర్యుఁడు. 2. పర్వతము. 3 జిల్లేడుచెట్టు 4 పండ్రెండు సంఖ్యకు సంకేతపదము

రవికాంతము సం. వి అ పుం. సూర్యకాంతము, సూదంటురాయి

రవిజుఁడు సం. వి అ పుం 1 శని గ్రహము. 2. కర్ణుడు. 3. వైవస్వతమనువు. 4. సావర్ణి మనువు (వా.) 5 యముఁడు 6. సుగ్రీవుఁడు
ఇట్లే రవితనయుఁడు.

రవిణె వి. గంట (ఇది యింద్రునితో సూర్యుని యన్నమాట)

సి. శివుఁడొక్క నాఁడు దేశికమెచ్చి వాకిచ్చెఁ
బెద్దపబ్రిపుఁ గుచ్చుబిరుదుఁ రవిణె. వాత్మ. 3.33

రవినేత్రుఁడు సం వి. అ పుం. విష్ణువు
ఇట్లే రవిలోచనుఁడు మొ.

రవిప్రియము. సం వి. అ. న 1 ఎఱ్ఱతామర పువ్వు, కెందమ్మి. 2. బంగారము (వ్య. వి.). 3. తామ్రము, రాగి

ఇట్లే రవినామము, మొ.

రవిరత్నము సం. వి. అ. న. మాణిక్యము, కెంపు

రవిరేక = రావిరేక. వి బిడ్డలు కూకటియందు

ధరించెడి రావాకువంటి పతకము.

సీ. మొలకకూకటిఁ గ్రాలు ముత్యాల రవిరేక తసి
తంపుబొట్టుతో జాదరింప. కాశీ 3. 240.

రవిలించు. స. క్రి. (√రవులు) రగుల్చు. మండించు.

చం. గుడుగుడిఁ ద్రాగబంగు జడఁగూర్చిన చిల్మి
గుడాకుముద్దపైఁ, బడి రవిలించి క్రోవి పొగ
వచ్చెడు రీతిని మించఁ గీలముల్, పొడువును
గాక యాజియును బోవకనేర్చిన వీతిహో
త్రుఁడు, చెడుగుఁ గోల్చు.. పార్వ. 2. 78,

గీ. అగ్గిఁ రవిలించి యూవాలు గుగ్గిలంబు
అచ్చ. రా. యు. 438

గీ. నిప్పుకలు వెట్టి రవిలింపఁ గప్పులెదవు, జాణ
మంటలు వెదచల్లఁ జాగెమిగుల.
అచ్చ. తా. సుం, 168.

రవిలోహము సం. వి. అ. పుం. (రవిప్రియలోహము) తామ్రము, రాగి.

రవివారము సం. వి. అ. పుం. ఆదిత్యవారము, ఆదివారము ఇట్లే రవిదినము మొ.

రవీషువు సం. వి. ఉ. పుం. కామదేవుఁడు, మన్మథుఁడు.

రవుతు. వి. (సం. రాహుత్తః) సాది, రౌతు.

చం. .. తటిమాఱరాక వెలుఁగునొందిరి - త్రముల
కైవడి నాఘనయోధు లుండ నీ, రవుతులు
జోదులున్ రథికరాజియు వారిమొవల్
గలంపఁగాన్. భార. ద్రో. 1. 378

గీ. ఇవిగదా తెలిమావు రవుతు సంతుపిసాళి తోడ
సెజఁ బవళించు నొందయ లయ్యె.
ముకుంద. 1. 34 పా. 1 పం.

మ. మదదంతావళదంతముల్ నలుకు నమ్మావంతులు
ద్యా) ళతన్, బెదరన్ జల్లము గుఱ్ఱమున్
రవుతునున్ పేటాడుతుఁడెంబులై, చెదరంగా
వడివ్రేయువీరరథికశ్రేణిన్ లతౌఘంబులన్,
గుదియంజేయుభటాలిఁ ద్రుంచు విలసద్దోరాసి
ధారాహతిన్. విక్ర. 6. 78.

రవులు = రగులు. అ. క్రి. మండు, ప్రజ్వలించు (చూ. రవులుకొను).

జ. రవిలించు, రవులుకొను, రవులుకోలు.

రవులు(ల్కొ)కొను. అ. క్రి. (రవులు + కొను. స్వార్థమున.) మండు, రగులుకొను.

సీ. .... అవులనాపొట్నూర రవులుకొనియె.

గీ. ... కృష్ణ, రాయబాహు ప్రతాప జాగ్ర
న్మహాగ్ని. మనుచ. 1 37.

సీ. ... అవులనాపొట్నూర రవులుకొనియె.

గీ. ...ఘోర నీదరవగాహ, ఖేలదుగ్ర ప్రతాపాగ్ని
కృష్ణరాయ. ఆము. 1. 86

చం. కువలయపత్రనేత్ర కనుఁగొల్కులయం దుద
యించె బాష్పబిందువులు ధరాసురుఁడు తనుఁ
దోడ్కొని పోకయుపేక్షసేయున, న్నవదర
విందచక్రమిథునంబుల సహ్యవశాంగ జాగ్ని చే,
రవులుకొనంగఁ బుట్టిన నిరంతర ధూమము
సోఁకెయో యనన్. శివరా. 7. 122.

కం. చనుదెంచి మ్రొక్కి నిలిచిన, వనితామణిఁ
జూచె దివిజవల్లభుఁడు రవుల్కొనుకోప
వహ్నికీలల,ఁ దను బొమముడి ధూమపంక్తి
కొదువం దీఁపన్ నిరం. 4. 108.

ఉ. గబ్బుమదంబువందము పొకాలిపికాలి శుకాలి
అంతులా, గుబ్బులఁ రేఁగ బుప్పొడులు
గొబ్బున జబ్బన రాలుచుండగా, మబ్బున గుజ్జుఁ
గెంజిగురు మావిడి చూచి చలించె గబ్బిలే, గుబ్బ
తకంతుచే బిరుసఁ గ్రోవి రవుల్కొనెనంచు
నయ్యెడన్. కళా. 3. 34.

రవులుకోలు. వి. (√రవులుకొను) రవులుకొనుట.

సీ. ఇల్లిల్లుఁ దిరుగ నొక్కింత బుబ్బ శిఖ యబ్బెనే
నింటిలోఁ బూరియిడివిసరక, రాఁజదు రాఁ
జిన రవులు కోల్వాపాలఁగాని కల్గదు మఱి
దానఁగలిగె, నేని గూడగుటమందు ...
ఆము. 4. 127 (వేదం. పా.)

రవ్వ¹ = రవ¹. వి. వజ్రము.

సీ. కురులు కూడనివాఁడె యిలుగ్రాసినమేని రా
కాసి సేసిన రవ్వయితఁడు. బహు. 4. 82.

(ఇట వజ్రమువంటివాఁడు, దిట్టరి అని భావము).

రవ్వ^2 = అవ్వ వి. 1. నింద, దూఱు.

ద్వి. రాచకూఁతునుగొని రవ్వగాకుండ, దాఁచిన
మీమూల ధనమెల్లఁబెట్టి.
ద్వి. హరిశ్చ. ఉ. 1050. పం.

కం. రవ్వకుమొదలగు పాపపు, జవ్వన మెదిరించె
జిగియెసఁగ నామేనన్. మనుచ. 6. 42.

2. దౌష్ట్యము.

ఆ. నమ్మి నిదురవోవ నా పట్టుచుంచుమా, తేఁగ
తోఁకతోడ లీలఁగట్టి, వీధులందుఁ దోలె వెలఁది
నీ కొమరుండు, రాచబిడ్డఁడైన రవ్వమేలె.
భాగ 10 పూ. 332.

రశన. సం. వి. అ స్త్రీ. 1. త్రాడు, దారము. 2 కళ్లెపువాఱు, కళ్లెపు పగ్గము. 3 నడికట్టు, ఒడ్డాణము, కాంచి, 4. నాలుక, జిహ్వ.

రశ్మి. సం. వి ఇ. పుం. 1. త్రాడు, పగ్గము. 2 కళ్లెపువాఱు, కళ్లెపు పగ్గము 3. సూర్య కిరణము. 4. నేత్రలోమము, కను ఱెప్పవెండ్రుక. 5. రాబడి, ఆదాయము, ఆస్తి.

సీ. బలము తక్కువయైనఁ బైబట్ట బరువగు సంచార
ముడిగిన సడలు రశ్మి. రామలిం. 50

(ఈ యర్థమునఁ దెలుఁగుకంటె ప్రయోగము కన్పట్టుచున్నది.)

ఆ. ... మేము కడిపెఁడు బిడ్డల, వార మెట్లు
బ్రతుకువార మనుజ, నీవెఱుఁగకుండ నే వంక
నైనను, గలుగు రశ్మిగలదె తెలుపు మాకు.
భోజరా. 6. 144.

6 పద్మము, తామరపువ్వు. స్త్రీ. జ్వాల.

రస సం. వి. అ. స్త్రీ. 1. రసాతలము, పాతాళము. 2. భూమి, పుడమి. 3. జిహ్వ, నాలుక. 4. ద్రాక్షపండు. 5. అందుగు. (వృ. వి.) 6 చిఱుబొద్ది 7. కొఱ్ఱలు. (శ. ర.) 8. దూర్వ (వృ. వి.).

రసంగి. వి. ధాన్యవిశేషము (శ. ర.)

రసకము. సం వి. అ పుం. 1 కుశి. ఇనుముతో చేసినవస్తువు. 2. ఒకానొక హారము. 3 మాంసాదిక్వాథము.

రసకర్పూరము. సం. వి. అ పుం. న కర్పూరరసము

రసకేసరము సం. వి. అ న. 1 కర్పూరము. 2. వకుళము, పొగడ (వృ. వి) 3. వేధకము (వృ వి.) 4. నాగపుష్పము, నాగకేసరము (వృ. వి)

రసగంధకము. సం. వి అ. పుం. . 1 గోపరసము, పరిమళముగల యొకానొకబంక జాతి తబోళము 1. గంధకము

రసగంధము సం. వి అ పుం న. రసగంధకము

రసగర్భము. సం. వి. అ. న. 1. రసాంజనము. 2. ఇంగిలీకము.

రసగుండు మి. వి. (రసము+గుండు) పాదరసము పూసిన గోళాకారవస్తువు (చి. ని., శ. ర.)

రసఘ్నము. సం. వి. అ. పుం. వెలిగారము.

రసజము. సం. వి అ పుం 1. గుడము, బెల్లము. 2. మద్యకీటము, మద్యము పులియబెట్టుటవలనఁ బుట్టెడి పురుగు. న. రక్తము, నెత్తురు ఇట్లే రసభవము మొ.

రసజ్ఞ. సం. వి. అ. స్త్రీ. జిహ్వ, నాలుక.

రసజ్ఞత. సం. వి. అ. స్త్రీ. 1 కావ్యరస గ్రహణకౌశలము. 2. రుచుల నెఱుఁగుట, రుచిజ్ఞానము. 3. వివేకము. (గుణదోష) జ్ఞానము.

రసజ్ఞత్వము. సం. వి. అ. న. రసజ్ఞత.

రసజ్ఞము. సం. వి. అ. పుం. 1. అయోభేదము. 2. అయస్సారము. (కే. ని)

రసజ్ఞుఁడు. సం విణ. అ. ఆ. అ. 1 రుచినెఱిఁగినవాఁడు 2. వస్తుసౌందర్య మెఱిఁగినవాఁడు, కావ్యసౌందర్యవేది.

వి. అ. పుం. 1. రసమెఱిఁగిన మనుష్యుఁడు, విమర్శకుఁడు, కవి. 2. రసాయనశాస్త్రజ్ఞుఁడు. 3. వైద్యుఁడు.

రసజ్యేష్ఠము. సం. వి. అ. పుం. తియ్యఁదనము, మధురము. 2. శృంగార రసము.

రసతేజస్సు. సం. వి. స్. న. రక్తము, నెత్తురు.

రసదాడి. (?) వి. (సం రసదాళికా) ఒకజాతి యరఁటిచెట్టు: ఆ యరఁటిపండు.

సీ. చిన్నజాబిలిదాల్పు సింగిణి రసదాడికేస్వామి శుభకరం బిభకరంబు. చం. రా. 1. 41.

గీ. వారుచెట్టునఁ దనుదానయారబండి, నట్టిపరువంపు రసదాడి యరఁటిపంటి, గొలలు చక్కెరనెయ్యి మక్కువ నొసఁగ. శుక. 2. 37.

సీ. చక్కెరఁ బొంలించి చాలించు రసదాళ్లు కడఁద్రుంచియుంచిన కమ్మవడయు. పాంచాలీ. 4 58,

గీ. అవఁటగొలనుండి పండి తనంతఁదానె, యవనిరాలిన రసదాళి యువతిపంప, ఖటికల కొలది నవసుధాఘుటిక లనుచు, గుటుకు గుటుకున మ్రింగె నజ్జటికులంబు బహు. 4. 48.

2. ఒకజాతి చెఱకు.

చ .. చెన్నగు రసదాడి గుంపులు పురాంతికసీమల... వసు. 1. 113.

రసదాళిక సం. వి ఆ. స్త్రీ. పుండ్రేక్షువు, ఒక విధమగు చెఱకు. (వృ.వి.) (వాచ.).

రసధాతువు సం. వి ఉ. పుం. పాదరసము.

రసధేనువు. సం. వి ఉ పుం. దానమిచ్చుట కొఱకు ఇక్షురసముతో నిర్మించిన ధేనువు (వాచ.).

రసన సం. వి. ఆ. స్త్రీ. 1. జిహ్వ, నాలుక. 2. కాంచి, మొలనూలు, 3. త్రాడు. 4. ఒకానొక లత, రాస్న. (వృ. వి). 5. ఆస్వాదన, చవిచూచుట (కే ని.).

రసనము. సం. వి. అ న. 1. చప్పుడు, ధ్వని. 2 అన్నము. 3. రుచి, కమ్మఁదనము. 4. రుచిని గ్రహించెడి రసనేంద్రియము. జిహ్వ. 5. కషాయము, ద్రవరూపమగు ఔషధము. 6. స్నేహము జిడ్డు. 7. విషము 8 ఫలము, పండు. 9. నిర్యాసము, జిగురు. 10. బంగారము 11. రూప్యము, వెండి (కే.ని.).

రసనేత్రిక. సం. వి. ఆ. స్త్రీ. ఎఱ్ఱపాషాణము, మనశ్శిల.

రసపాకజము. సం. వి. అ. పుం. 1. గుడము, బెల్లము 2 రుధిరము, నెత్తురు.

రసఫలము, సం. వి. అ. పుం. నారికేళవృక్షము, కొబ్బరిచెట్టు. (వృ.వి.).

రసమాణిక్యము. సం. వి. అ. న. పాదరసముతోఁ జేయఁబడిన మాణిక్యమువంటి ఒక వస్తువు.(వాచ.)

రసము సం. వి, అ. పుం 1. పసరు, పుష్పాదుల రసము. 2 ద్రవము. 3. నీరు. 4. మద్యము, త్రాగుడు పదార్థము. 5 పేయౌషధము, త్రాగఁదగిన మందు 6 రుచి, చవి. (రసములాఱు: కటు ఆమ్ల మధుర లవణ తిక్త కషాయములు.) 7 రుచిగల పదార్థము 8. ఒకవస్తువు నందలి యభిరుచి, ఇష్టము, వాంఛ. 9 ప్రేమ, అనురాగము. 10. (కావ్యాదులయందు) శృంగారాది—శృంగారము హాస్యము, కరుణము, రౌద్రము, వీరము, భయానకము, బీభత్సము, అద్భుతము అని ఎనిమిది రసములు. శాంతము చేర్చి తొమ్మిదని కొందఱనిరి. వాత్సల్యము చేర్చి పదిగా నెంచఁబడినవి. 11. పారము, చేవ. 12. దేహధాతు విశేషము. 13. వీర్యము, శుక్లము 14. పాదరసము. 15. విషము, విషముగల త్రాగుడు పదార్థము. 16. చెఱకు రసము. 17. అమృతము. 18. పులుసు, చేరు. 19 ఆఱుసంఖ్యకు సంకేతపదము. 20. రసనేంద్రియము, నాలుక. 21. గోపరసము. గంధద్రవ్యవిశేషము. 22. సువర్ణము, బంగారు. 23. అన్నము. (వాచ.) 24. శబ్దము, ధ్వని. 25. చెట్టునుండి వెడలుబంక. 26. లశునము, వెల్లుల్లి. 27. ఫలము ప్రయోజనము. 28. భోజనము. 29. స్నేహము. 30 ఇంగిలీకము. 31. హరిద్వర్ణము. 32. మాంసము 33. పులికడుగు. 34. ఏనుగు. 35. షండము. (కే. ని.).

రసయోని. సం. వి. ఇ. స్త్రీ. వెలిగారము (వై.వి.)

రసరాజము. సం. వి అ. పుం. 1. రసాంజనము. ఇట్లే రసనాథము మొ.

రసలోహము సం. వి. అ. పుం. 1. రసాంజనము. 2. పాదరసము.

రసవతి. సం. వి. ఈ. స్త్రీ. వంటసాల, వంటిల్లు.

రసవరము సం. వి. అ. పుం. ఆహారపదార్థము.

చ. అచలితవృత్తి నిట్లువిడియం దళవాయి పలాశి వీఁడు
మెచ్చుచు నంకోటకేఁగు జలసూత్రవుఁ జోటు
లెఱిఁగి యడ్డక, ట్టుచు రసవర్గ మచ్చట గడున్వడిఁ
జెంగనీక శూరతా, రచనలఁ జిల్లరల్ సలుపు
రక్కసిపాలియుగాండ్రఁ గొట్టుచున్. కువల. 3. 2.

రసవాదము. సం. వి. అ. పుం. పాదరసమును కటు బంగారము చేసెడి విద్య (శ. ర.).

రసశోధనము. సం. వి. అ. న. 1 వెలిగారము 2. పాదరసశుద్ధి.

రససింధురము సం. వి. అ. న. 1. తుత్తనాగమునుండి తీసిన ఇంగిలీకము 2. పాదరసము. 3. మైలతుత్తము. 4 సూరేకారము, పెట్లుప్పు.

రససిద్ధుఁడు సం. విశే. అ అ అ 1. కవిత్వమున నిపుణతగలవాఁడు, శృంగారాది రసముల యందు నేర్పుగలవాఁడు. 2. రసాయనశాస్త్రమునఁ బ్రవీణుఁడైనవాఁడు.

రసస్థానము. సం. వి అ. న. ఇంగిలీకము

రసాంజనము. సం. వి. అ. న. 1. అంజన విశేషము.

రసాగ్రజము. సం. వి. అ. న. రసాంజనము.

రసాఢ్యము. సం. వి. అ పుం. ఆమ్రాతకి, అంబాళము (వృ. వి).

రసాతలము, సం. వి. అ. న. 1. పాతాళములోని లోకము, అధోలోకములలో నొకటి

రసాధిక. సం. వి. ఆ. స్త్రీ. కాకోదుంబరము, కాకిమేడి (వృ. వి)

రసాధికము. సం. వి. అ. పుం. వెలిగారము.

రసాభాసము. సం. వి. అ. పుం. 1. బాహ్యదృష్టికి రసమువలెఁ గాన్పించుట, రసమను భ్రాంతి. 2. రసము ననుచితరీతిగా స్పష్టపఱుచుట.

శ్లో॥ ఏకత్రైవానురాగశ్చే త్తిర్యఙ్మ్లేచ్ఛగతోఽపి వా, యోషితో బహుసక్తిశ్చే ద్రసాభాస స్త్రిధా మతః

రసామ్లము. సం. వి. అ. పుం. చుక్రము, చింతపండు.

రసాయనఫలము. సం. వి. అ. న. హారీతకి, కరక (వృ. వి) (త్రి. ని).

రసాయనము సం. వి. అ. న. 1 జీవనౌషధము, సంజీవిని, 2. సంజీవినివంటి పదార్థము, ఆనందపఱిచెడి లేక తృప్తిపఱిచెడి పదార్థము.

ఉదా: శ్రోత్రరసాయనము, కర్ణరసాయనము మొ. 3. వెండిబంగారములుచేయు విద్య లేక రసవాదశాస్త్రము 4. కొన్నిమందు దినుసులు కలసిన పదార్థము. 5 తక్రము, చల్ల. 6 ఒకానొక విషము, 7. పిప్పలి.

పుం. ఒకానొక ఓషధి, విడంగము (వృ. వి)

రసాయనములు నారికేళ—, గుడూచి—, శిగ్రుపుష్పాది, చూతఫలాది రసాయనములు, లోహరసాయనాదులు.

రసాయనశాస్త్రము. సం. వి. అ. న. కెమిస్ట్రీ.

రసాయనుడు. సం. వి. అ. పుం. గరుత్మంతుఁడు.

రసాల సం. వి. ఆ. స్త్రీ. 1. నాలుక. 2. ద్రాక్ష. 3. గఱిక. 4. చెక్కెర సుగంధిద్రవ్యములు కలిసిన పెరుఁగు

రసాలము. సం. వి. అ. న. 1. శల్లకీద్రవము. 2. రసగంధము.

పుం. 1. చెఱకు. 2. మామిడి.

రసాలస సం. వి. ఆ. స్త్రీ. రక్తనాళము, ధమని.

రసావళ్లు(శులు) మి (ఏకవచనము, రసావళి) అపూపమువంటి భక్ష్యవిశేషము.

కం. తనయింటనప్పు డాయిత, మొనరిచిన సమ్మ
దాపులోలుకు రసావళ్లను మిసుపవడలు
జావట్లును గోదుమపిండివంటలున్ గలవ
నినన్. విష్ణు. 3. 377.

రసి. సం. విశ. స్. రసముగల.

రసి. దే. వి పుంటిచీము (శ. ర.).

రసిక సం. వి. ఆ. స్త్రీ. 1. రసికురాలు. 2 నాలుక 3 చెఱకురసము. 4. రశన, మొలనూలు.

రసికము. సం విశ 1. రుచిగల. మధురమైన 2. రసవంతమయిన 3. అందమైన 4 రసగ్రహణశక్తిగల 5. చతురతగల 6. కాముకమైన. 7. ఏదేనొక విషయమునందాసక్తిగల.

ఈయర్థమునందు సమాసములోనే ప్రయుక్తము) క్రీడారసికుఁడు.

రసికుఁడు. సం. వి. పుం. 1. రసజ్ఞుఁడు. 2. ఏనుగు 3. గుఱ్ఱము. 4 సారసపక్షి, బెగ్గురు

రసికత సం. వి ఆ. స్త్రీ. రసజ్ఞత

రసికత్వము సం వి అ న. రసికత

రసికేశ్వరుఁడు సం. వి. అ పుం. రసికురాలి నాథుఁడు, కృష్ణుఁడు (విల్యమ్స్).

రసితము సం. వి. అ న. 1. ద్రాక్షారసము. 2. ధ్వని, అఱపు, గర్జనము

విశ. 1 రుచిగల. 2 రుచిచూడఁబడిన 3. మొలాము చేయఁబడిన. 4. ధ్వనించిన.

రసీదు ఆంగ్ల. చెల్లుపత్రము, ఏదేని ముట్టినట్టు వ్రాసియిచ్చెడు పత్రము.

రసునము. సం. వి. అ. పుం. పటిక

రసేంద్రము సం. వి అ పుం. పాదరసము

రసోత్తమము సం. వి. అ. న. పాలు

రసోద్భవము. సం వి. అ న ముత్యము

రసోన(క)ము. సం. వి ఆ. పుం. వెల్లుల్లి.

రసోపలము సం వి. అ. న. ముత్యము

రస్తా హిం వి దారి.

రస్తు దే. వి. వస్తుసంభారము.

> ఉ. ... వారలు ఘనంబుగ మార్గము లడ్డగించినన్
> సన్నుతశౌర్య రస్తు మన సైన్యముఁ జేరుట
> దుస్తరంబగున్. కృష్ణ. 3. 67.

> చం. పరఁగెడు రస్తు కొట్టడులు భద్రముగా నొగి
> బిగముద్రలన్, గరిమ నొనర్చి...
> హంస 1. 109.

రస్న = రసన.

రస్యమానము, సం. విశ రుచిచూడఁబడుచున్నది.

రహాటము వై. వి. (√అరఘట్టము, మహారా. రాహాట) ఘటయంత్రము, నూతిరాట్నము, గిరక.

రహాటు. వై వి రట్టు.

రహణము సం వి. అ న. ఎడబాటు, విడువల.

రహదారి. హిం. వి స్వేచ్ఛగా అందఱును పోఁదగిన దారి.

రహము. సం. వి అవ్య. చూ. రహస్సు, రహస్యము.

రహస్య. సం. వి ఆ. స్త్రీ ఒకనది

రహస్యము. సం. వి. అ. న. 1. ఏకాంతము, గుట్టు, 2 మంతనము. కందువ 4. సైగ.

విశ. దాఁచఁదగిన, ఉపగూఢము.

> మ అలినీలాలక నీవు నీపతిరహస్యక్రీడ వర్తించు
> వేళ ... పారి. 1. 60.

రహస్సు. సం. వి. స్. న. 1. రహస్యము. 2 సురతము

రహి. దే వి 1 అందము

> మ. .. విరియంబాఱిన గొజ్జెఁగల్గులరియు మున్నీ
> రైన యక్కమ్మనీరుఁ రహింగూడిన నేర్పరిం
> చుగములై రోలంబకాదంబముల్.
> ఆము. 5. 121.

> సీ. పొడుపుఁగెంపు వహింపు బెడిదంపు వినుఁ
> గెంపు రహినింపు కంఠహారంబు వాఁడు.
> ఉ రా. 1. 18.

2 బాగు.

> కం. . గంధవహములు, శరీరములసేదఁదీర్పఁ
> జనుదెంచె రహిన్. పారి. 2. 102.

> మ. ... మహావాల్లభ్య సౌభాగ్యవ, ర్తనసర్థేశ
> కుమారుఁడంత రహిగాఁ దన్నేలుకోఁబోలు

నాయన దానిత్తఱివట్టివల్లభకు దన్వైవ యొందు
మున్నాఁడొకో. కళా. 3. 48.

3. విలాసము.

చం. సరసులనర్మ మింపులు నొసంగఁ గదంబవు
దండ,గట్టుచోఁ గరఁగుటఁ దెల్పు దృక్తరళ
కాంతులు నుత్తరమిచ్చు నంతరాం,తరముల
నవ్వులున్ గలువతండము మొల్లలు నంచు
మిన్నుగ్రుచ్చి రహినిరిత్తనూ లొసఁగి సిగ్గు
వహింతురు పుష్పలావికల్. ఆము. 2. 20.

4. ఆనందము, సంతోషము.

కం జంభాహితుఁ డూర్వశిపైఁ, రంభపయిం గరుణ
కలిమి రహిఁ దన్నట నో,జృంభణల తార
తమ్యము, సంభావించుటయె కాని చాలఁడు
తెగడన్. విక్ర. 2. 77.

గీ. తానవంబుగ దొరఁ జేయువానిమంత్ర,మునకు
వేగమె లోఁ జేయఁజవదు వాఁడు,క్రొత్త మన్న
నరహి ననుఁగులకు జెప్పనయిన నది చెడు.
ఆము. 4 260.

5. ఉల్లాసము, మనోవికాసము.

సీ. ఒక యిక్కనిది వితర్దిక నిక్కమని పదా
గ్రమునిక్కి రహి నెక్కఁగాఁ దలఁతు
వసు. 4. 73.

6. ప్రేమము, అనురాగము.

సీ. నెఱికవట్టి పసిండి నీటఁ బ్రాఁత దెఱంగు వెలి
పట్టు రహిఁ గట్టె వెలఁది యొర్తు.
ఆము. 6. 128.

7. ఆసక్తి.

కం. ఆ విభునవంతరంబుధ, రావలయముఁ బూని
తీవు రహిమైఁ దిరుమల్, దేవియును నన్న
పూర్ణా,దేవియుఁ గమలాబ్జముఖులు దేవేరు
లుగాన్. ఆము. 1. 33.

చం. తన మృదుగీతికాపరిణతధ్వని వైఖరిఁ బల్కు
మంచు మిం,చిన రహిఁ జేతివీణియకుఁ జెక్కులు
గీఁటుచు నేర్పుచున్నదో,యన నఖరాంకరంబుల
నయమ్ముగఁ దంత్రులు మీఁటి గానమిం,పొన
రఁగఁ జేయు వాణి ... పారి. 1. 5.

కం. రాయైనఁ గొంతమేల్ వా,రాయణ మీ
మనసుకంటె రహి నిక నెపుడున్, మీయంత
దడివెదరెయని, యాయంగన యితనిపాద
మల్లనఁ బట్టెన్ కళా. 4. 115.

8. రక్తి

సీ. రహిపుట్ట జంత్రగాత్రముల జాల్ గరఁగించు
విమల గాంధర్వంబు విద్య మాకు
మనుచ. 2. 43.

9. కాంతి, శోభ.

చం. ... తారభటాళితో నిశాధిపుని బలంబు
లేఁగిరఁగతిన్ రహి వీడెను బాండుచంద్రికల్.
వసు. 4 125.

ఉ. ...జక్కవ లొక్కట జోడుగూడె వే, వేయుతి
యాడఁదోడ రహి వీడె వినిర్మల సాంద్ర చంద్రి
కల్. చంద్రా 5. 113.

10. సత్త్వము, బలము.

కం. అహితుని సాళ్వరిక్కరి, ప్రవహింపనవిధిఁ
జాలడీలు వఱిచె నతండున్, రహిఁ దిరుగఁ
దెచ్చుకొని వి,గ్రహచేష్ట లడంగ నొంచెఁ గరు
వలిపట్టిన్. రాఘవ. 4. 163.

11. ప్రసిద్ధి, కీర్తి

కం. శ్రీరంగరాజు రామ, క్ష్మారమణుసిరంగ
రాజు మహిం రహి కెక్కెన్, ధారాధరఖేచర మం,
దారాధఃకారిదాన ధారానిధియై
రామా. 1. 64.

(రహి కెక్కు=ప్రసిద్ధి కెక్కు, కీర్తి వహించు అని
భావము)

12. విధము, రీతి.

సీ. అంజనాచలముపై నరుణాతపము మించు
రహి మేనఁ గనకాంబరము దనర్చ.
ఉ. రా. 2. 42.

సీ. అకసంబు దాఁటిన కీకసరాసులు రజతశైలంబుల
రహి వహింప. దశా. 6. 137.

13. పోలిక, సాదృశ్యము.

సీ. జహ్నుజాఝుర సరోజ విరాజ మానపరాగ
ములతో రహివహించు. గీ. విమల కైవల్య
పదము శ్రీవిష్ణుపదము ఇందు. 1. 45.

14 ఉత్కర్షము, అతిశయము.

సీ. ఆ రాజు విమలవిఖ్యాతిచంద్రికనిచ్చ రహి
కెక్కజూచె జారప్రసంగము ...
వసు. 6. 88.

(రహికెక్కన్ = అతిశయింపన్ అని భావము.)
చూ: రహించు.

రహియి(ం)చు అ. క్రి. (√రహి). 1 వర్ధిల్లు,
పెరుగు.

మ ... అరుల్లసిం, చెనురుక్రాంతి జనించె గర్భము
రహించెన్ మించె నిట్టూరుపుల్.
ఉ. రా. 1. 181.

సీ. పులకాంకురంబులు పొంరిపొలసె కదా చెక్కు
టద్దములకు జిగి రహించె. కవిరా. 5. 125.

2. ఒప్పు, శోభిల్లు.

మధురగతిం గడ. కలిగి ధరిత్రిని ఘనత వహించెను,
అలకాపురముకన్న రహించెను.
కుచేల. 1. 28.

సీ. తతమై రహించునితంబబింబముఁ జూచి ...
దశా. 2. 308.

ఉ. ...రోహిణీ, కాంతునిరేఖఁ గ్రొమ్మెయిలు
కప్పుటఁ జూసి రహించినట్లు త, త్కాంత
తనూవిలాసరతికాంత తళుక్కునఁ జెంత
నిల్చెన్. శుక. 1. 381.

స. క్రి. వర్ధిల్లఁ జేయు.

కం. ఇందిందిరవనమందిర, యిందిందిరబృందనుత
యేలినయెడ నీ, మందిందిరమై తేనియ,
మందిందు రహింతు ననుచు మద మేమిటికిన్.
రా. వి. 4. 63.

2. పొందు.

సీ. ఆర్యాభిగణ్య సౌకర్యంబును రహించి ...
ఉ. రా. 1. 2.

(ప్రయోగాంతరము లేదు.)

రహితము. సం. విణ. అ. ఆ. అ. త్యక్తమైనది.
వదలి వేయఁబడినది.

రా

రా1. అ. క్రి. వచ్చుధాతువుయొక్క ప్రార్థనార్థక
రూపము, ఏతెమ్ము. రమ్ము.

ఉ. రాయనుఁ గాయనుం దొగలరాయనిఁ గేరుని
గారపుంగుడా, రాయనుమేటి నాడెపు దొరా
యను .. అచ్చ. రా. అయో. 89.

మ. తుదరాజ్యమ్ము సగమ్ము గొమ్మడవియందుం
బేరు వంచించియుం. బదుమూఁడేఁడులు
నీవునుం దిఁగిదాపాలిక పోవచ్చునే...
భా. ఉద్యో. 3. 97.

=ర,

అవ్య. స్త్రీలతో మాటాడునపుడు "ఏ" అనునది
అనుప్రయుక్తమగునట్లు నీచమిత్రోద్దేశమున
పురుషులతో మాటాడునపుడు ఏకత్వమునఁదును
ప్రయుక్తమగును.

(కోపమునకు)

శా.... నా, జింకల్ భుక్తిగొనంగ నేమిటికి రాచే
చిట్ట ద్రోయించియా, తంకంబున్ ఘటి
యించితి... హర. 1. 4.

(ప్రశంసకు)

కం. వికచాబ్జదళాగ్రంబుల, మకరందము కరుడు
గట్టె మఱి జాఱనిపో, లికనున్నవిరా సఖయా,
లికుచస్తనిమృదుపదాంగుళీనఖపంక్తుల్.
వరాహ. 3. 119.

(ఆశ్చర్యమునకు)

ఉ.... ఆ సరోజముఖి...నా, కావిధమెన్నఁ
డబ్బునో దయామతినానతి యిమ్మనంగనో,

రా! వలరాచవేగిరము రామకు నంచుఁ జెలంగి నవ్వుచున్. ఉ. హరి. 5 71.

(ప్రశ్నమునకు)

శా. ప్రారంభించిన వేదపారమునకుం బ్రత్యూహ మౌనంచునో, యేరా తమ్ముఁడ! నన్నుఁ జూడఁ జనుదేవు... పాండు. 3 33.

(అనాదరమునకు)

కం. నోరెసవినుండకేనో, రోరి [illegible] మూ సమీప పూరనెమనియున్, దూరము వోయితివే సో, మ్మేరితిని నీకు దక్కునే కానీరా...
ఆము. 6. 82.

(అధిక్షేపమునకు)

కం. ఏరాయోరి నిశాచర, యేరా వృత్రారి నెఱుఁగవే నాతోడన్, బోరాడలేవు పోరా, కోరా యభయంబు నిల్చుకోరా తనువున్...
దశా, 2. 407.

కం. ఈ కారణములుగలవను, నాకొండదియె వాసుదేవుఁ డదిగాకయుఁ గీ, డే కురువంశమున కతని, రాకయతండేమిచేసెరా పాపాత్మా
భార ఉద్యో 3. 171.

ద్రు. "వచ్చు" ధాతువు మధ్యాంతరూపము. వచ్చుటకు, వచ్చునట్లు మొ. నర్థముల నిచ్చును.

ఉ... ము, న్నచ్చట వచ్చుటన్ జెదరినట్టి బలంబులు దన్నుఁ గూడిరాఁ, జొచ్చినవారితో బలము జొచ్చినలాగును గన్న లాభమున్.
విక్ర. 2. 154.

ఉ.... అపదా, ట్వన్నెపసిండి మేడలకు రాఁ బవి యేమిల సౌధనామముల్. విజ. వి 1. 7.

సీ...., తోడిచేడియలు నాతోడి వంతులకు రానయిరింపఁ జాలఁడో సన్నుతాంగి. పాం. 1. 84.

రా². వి వృత్తియందు 'రాచ' శబ్దములోని 'చ' వర్ణము విభాషను లోపింపఁగా మిగిలిన రూపము.

చ.... వజ్రదోః. పరిఘవశీకృతాన్య నృపాలకు లప్పురి రాకుమారకుల్. ఆము. 2. 54.

ఉ. కొండొక సేపు నిల్చిచేను కోరిక రాకొమరుండు,...వటంబునీడఁ గూర్చుండె...
విక్ర. 3. 78.

ఉ.. మంచుఁగొండ రా, చూలినిగూడె...
సీలా, 1. 1.

ఉ. ...మంచుఁగొండ రా,యల్లునికిం బినాకికిఁ బ్రియంబున నూర్వశి పెట్టె భిక్షమున్.
హర. 5. 46.

(కొండరా=పర్వతరాజు, హిమవంతుఁడు)

రా³ వి. (సం. రాజన్.) చంద్రుఁడు

(దీనికి వ్యస్తప్రయోగము కానరాలేదు. ఉదా: రారేక, రారాయి, మొ.)

శా....రా, రాలంగట్టిన తిన్ని యన్నిలిచెమాళ స్వాప్తిఁ దాపార్తితోన్. ఇందు. 3. 65.

జ: రారేక,

రా⁴=జా.

వి. (√రాయి). శిల, పాషాణము.

సీ. నేలయు నింగియు దాలములావయింప... జేనుంగుపురుడో మూరా నారఁగొన గాలిగంటిడ... కు. స. 3 185.

కం. రాకొమరు నెఱులు నీలవు, రాకొమరుడు నిరాకరించు రాకాచంద్రున్, రాకొట్టు మొగము.
విజ. వి 1 65.

వ. ... పటికపురాచేట్ట నేలలనెట్టుకొని....
మనుచ. 2. 28.

రా. సం. వి. ఆ. స్త్రీ. 1. బంగారము. 2. విభ్రమము. 3. దానము. 4. ధనము

రాంచలము సం. వి. అ. పుం. కటకము మలు.
(పల్యమ్ము)

రాంకవము. సం. న. అ. న. మృగరోమముతో నేయఁబడిన వస్త్రము. రోమవస్త్రము.
(కంబలము, శాలువ.)

రాంభము సం వి అ. పుం. సన్యాసిధార్యమగు వైణవదండము

రాఁజఁబెట్టు. స. క్రి. (రాఁజిన్ + పెట్టు) రాఁజునట్లుచేయు, వృద్ధినొందించు.

గీ. ఏను సంధికిఁ బోయినఁ దాను ధార్తరాష్ట్ర
మానసములఁ బగ రాఁజఁ బెట్టి, నన్నుఁ
బట్టింపఁ జూడఁడె... భార. కర్ణ. 3. 124.

రాఁజు అ. క్రి. 1. (నిప్పు) అంటుకొను. ప్రజ్వరిల్లు

సీ. ఇల్లిల్లు దిరుగు నొక్కింతబ్బుశిఖ యప్పనే
నింటిలోఁ బూరియిడి విసరక, రాఁజదు రాఁజి
న రవులుకొల్వసాలఁ గాని కల్గదు ...
ఆము 4. 127.

సీ ఆప్రొద్దు ప్రాయురాఁజనట్టి సిగ్గేదయు
భోగించు నైశ్వర్యము లెనిమిదియు ..
పాండు 1. 101.

చం పొగయక రాఁజుకొక్కమొగి భోరన మంటలు
విస్ఫులింగముల్, నెగసి ... పురారినేత్ర శిఖ
మల్పె మహాశనిపాతభీమమై ...
కు. సం 5. 528.

కం తన మదిలోపల రాఁజెడు, వనవిల్తుని కాఁకచేత
వలవతియగుచున్ మునుకొన్న నెగల కోర్వక,
ననుబాన్పుననున్న రాజునుం గనిచెల్వన్
యయా 5 93.

2. పొగయు, ప్రధూమితమగు

సీ. మొగము రాఁజి దివంబు మిగుల మండెడు వర్త్య
వహ్ని చేపట్టిన స్వాహాయొంత ...
ఘటికా 1. 42.

3. దుఃఖించు.

చం. అతఁడు సితాంబరావరణమైన మహీమణి
పీఠ మెక్కి యచ్యుతు నిజసింహపీఠ, గతుఁ
జూచి మురాంతక యెంతచిన్నవో, యితి మది
నెంతవంతగలదీ యదువీరులు నేల చాలధీ, రతఁ
దరలించి చిత్తముల రాఁజెద రన్న మురారి
యిట్లనన్. ఉ. హర. 6. 4

రాఁబట్టు. స. క్రి. (రాన్ + పట్టు) 1. ఇచ్చిన దాని మరలఁదీయు. 2. సేకరించు; వచ్చునట్లు చేయు. (శ. ర.)

సీ. ఒకటికి రెండుగా నొగి వడ్డి రాఁబట్టి ధనమెల్ల
మూలను దాఁచుకొనుట .. రామ. 563.

రాక = రాకడ వి. (√వచ్చు). 1. ఆగమనము, వచ్చుట.

మ. పసగన్ వే చని దోర్బలంబున రణప్రావీణ్య
ముం జూపి నీ, వసురానీకముఁ ద్రుంచి భూప్రజ
లకున్ హర్షంబు గావించి తా, కనుమీ రాక
జయంబుతేక ప్రజ దుఃఖం బొందఁ గారాకనీ
యసువర్గంబుల పోక గా నెఱుఁగు పెక్కాడంగ
నింకేటికిన్. భార. శాం. 2. 433

కం ... క్రీడే కురువంశమున కతని, రాక యతం
డేమి చేసెరా పాపాత్మా.
భార. ఉద్యో 3 171.

ఉ అకులమయ్యె భోగవిదె యాదల అన్నియు
వ్రస్సెఁ బ్రాణముల్, రాకలఁ బోకలం బొలిసె.
భాగ. 10 పూ 687.

2. ప్రసారము, వీచుట.

చం. ... వేసవిన్, మలయపుగాలి రాకలకు మాన
సముల్ చిగురొత్త దంపతుల్ ...
ఇందు. 3. 112.

కం. ఈ కరణి నన్నృపాగ్రణి, యేకరతీయములు
మాని హిమకరవిలస, ద్రాకలకు వ్యాలిదెమ్మెర
రాకలకున్ జాలిగొని విరాళిఁ బడంగన్ ...
కువల. 4. 102.

3 చైత్రయాత్ర, దాడి.

చం. అది మొదలా నృపాలుని శుభాకృతి కన్నులఁ
గట్టినట్లు నా, మది వలపించుచున్నయది మారుని
రాకకు నోర్వరాదుగా... ఇందు. 2. 93.

అ. తండ్రిపాలు మాకుఁ దగునంచు నడియరి,
తనము నేసి రాక తప్పఁగాక ...
భార. ఉద్యో. 1. 250.

అవ్య. (వచ్చుధాతువు యొక్క వ్యతిరేక క్త్వార్థక రూపము.)

1. వచ్చుటమాని.

(వ్యావ.) వాని రాక కుమారునిఁ బంపినాఁడు. 2 వచ్చుటకు) నేరక, చాలక, శక్యముగాక యున్నగు నర్థముల నిచ్చును (ఈ యర్థములను క్త్వంతక్రియల కనుప్రయుక్తమయియే యుండును).

గీ అవులదాఁటి పోవను రాకయద్రికరణి, గతినమై యాఁగె నపు డంధకారపటల, మెంతయును భీతిఁ బొందితి నేను రథ్య, ముఖనురథ మీడ్వఁగా లేక ముచ్చముడిగి ... హరి. ఉ. 5. 82.

రాక. సం. వి. అ. స్త్రీ. 1. పూర్ణచంద్రుఁడు గల పున్నమ. 2. తొలిసమర్త యాడిన పడుచు. 3. గజ్జి, తీఁట. 4. నదిభేదము, ఒక యేఱు.

రాకము. సం. వి. అ. పుం ఎండ, సూర్యకాంతి. (కే. ని)

రాకట్టు.^{1} వి. (రాయి+కట్టు). 1. శిలారత్నాది నిబద్ధభూమి. వెలకట్టు, కుట్టిమము.

ద్వి. పటికంపురాకట్టుపై నెక్కనలయు, కుటిలకుంతలి యొట్లు గుట్టలులు గడచె...
ద్వి. హరిశ్చ. పూ. 1891 పం.

విశ. రత్నఖచితము, మణులు చెక్కినది.

సీ. పుంజాలదండలు పూదెలకడయాలు ముంగుఱుల రాట్టుటుంగరములు... ధనా. 3. 37.

రగడ. చౌకట్లుకొంట్లు చేసరులును మొలకట్లు, రాకట్టు చుట్టుంగరములు బల్ చేకట్లు...
హంస. 5. 356.

వ. అవ్వారించి జనకునకు నగణంబు గామించుటు గండపెండెరంబులు రాకట్టు మొలకట్టు లుంగరంబులు ముంగై మురారులంగదంబులు·
ప్రబంధ. 605·

రాకట్టు^{2}. వి. (రాచే + కట్టు) రాజశాసనము, శాసనము

సీ. వందిమాగధుల కై వారంబువిను చెవి విబుధారి రాకట్టు వినఁగ నేర్చు ... దశా. 2. 112.

రాకడ = రాక. వి. (√వచ్చు.) 1. ఆగమనము.

ఉ. పోకడ రాకడల్ వశముపోవక మన్మథుఁడావవెట్టి వట్లాకలకంఁఠి నిల్చె వచలాకృతిఁ జిత్తరు బొమ్మకైవడిన్. కృ. శకుం. 258.

గీ. పలికకుఁ దమరాకడ యెఱుఁగఁజెప్పి ...
నీలా. 2. 47.

2. మల్లవిద్యావిశేషము.

వ. హస్తవీక్షణము, నయనవీక్షణము, లిత, రాకడ, ఏకసరము, పైసరము .... మల్లుపు. 2. 69.

రాకాసి = రక్కసి వి. (సం రాక్షసి.) రాక్షసుఁడు, రాక్షసస్త్రీ.

సీ. ఆకసంబునఁ బాఱు రాకాసుల పురాలుఫాల లోచనుఁ డవలీల గెలిచె .. వరాహ 9. 65.

ద్వి డాకాలి పెండెంబు డమరువుఁ గత్తి, రాకాసి తలలతోరపు వనమాలి ..
ద్వి. హరిశ్చ. ఉ 132 పం.

7. పగిలి రాకాసి దేహంబు మొగవుముత్యమయ్యె ముంగాముదారి ంంగైముదారి . .
మనుచ. 6. 115·

గీ, కలుషపిశితంబు మెసపు రాకాసి కాశి,
కాశీ. 2. 49

సీ. ... నైత్రిక సర్వాంగలక్ష్మి, నొప్పురాకాసి తద్ద్యుతిమాని తా వనయంబు జాత్యుచితరూపంబులైన, దృక్పాణి పదగతుల్ దీపింప....
రాఘవ. 3. 74.

రాకాసిప్రోలు = లంక, రాక్షసపట్టణము.

గీ. విల్చి రాకాసిప్రోలు విభీషణునకుఁ, దిరముగా నిల్చి సెకబాసఁ దేరివట్టి, చాలు పేరింటి పూఁబోఁడి నోలిఁగూడి, తాను దమ్ముఁడుఁ దగ నయోధ్యకును వచ్చె. యయా. 3. 37.

జ: రాకాసి ములికి.

రాకాసి ములికి. వి, (√రాకాసి). అసురాస్త్రము.

గీ. అట్లు నెఱజోదు లిర్వురు నదరి పెక్కు, గడిఁది తూఁపులఁ బోరాడునెడల సోఁకు, మిన్న రాకాసిములికి యామన్న జెని, నై నిగిడ్చిన నదిదద్దపలుపుమీల. అచ్చ. రా. యు. 378.

రాకించే. స. క్రి. మోఁదు, చిరుకఁగొట్టు.

కం. పోకనడగొట్టితేసియు, రాకించుఁజుమీ మొ
గంబు రాచట్టుపయిన్ (శ్రీ) కాశిక నందించిన,
నీకింతట నేలపోవు నీచచరిత్రా.
భీమ. 2. 153.

రాకిడి = రాగిడి వి. స్త్రీ. శిరోభూషణవిశేషము. (జడబిళ్ల అని శ. ర.)

ద్వి. పౌజులకమ్మలు వల్లెరువూలు, రాజిల్లు
రత్నాలరాకిడి వెట్టి...
ద్వి. శ. సా. 1. 258. పం.

సీ. బటువుముత్యముల పాపటబొట్టు రాకిడి జడ
బిళ్లలును గుచ్చులడరి వెలుఁగ ...
వేం. మా. 1 130.

రాకుఁడు సం. వి అ. పుం. సూర్యుఁడు.

రాకొట్టు¹. వి. (రాయి + కొట్టు) రాలునింపిన కొట్టు (చూ. రాకొట్టు². వి.)

రాకొట్టు² స. క్రి. 1. (√వచ్చు.) రారా పోరాయని యేకవచనాంతముగా నుచ్చరించు.

కం. కవులు పొగడువేళఁ గాంతలురతివేళ, సుతు
లుముద్దువేళ సూఁవరులు, రణము సేయువేళ
రాకొట్టిపిలుచుట, పాడి యిదియు మిగుల
భజనకెక్కు. ద్వా 7 65.

2. తిరస్కరించుట

కం. రాకొమరు నెఱులు నిలుఁపు, రాకొమరు
నిరాకరించు రాకాచంద్రున్, రాకొట్టు
మొగము కెంపగు, రాకఁగని పరాకు సేయు
నోఁపడంబుల్. విజ. వి. 1. 65.

వి. తిరస్కారము.

సీ. కొమ్మపాలిండ్లకుఁ గొండలీడంటి మాత్రబతుకెల్ల
రాకొట్టుపాలుచేసె చమ. 2. 49.

రాకొమరుఁడు. వి. (రాచే + కొమరుఁడు. సం. రాజకుమారః.) రాజకుమారుఁడు. రాచబిడ్డఁడు.

కం వాకిలి వెడలి యెఱుంగవు, రాకొమరని యొలుఁ
గు వలి యత్యాంతరభా, పాకలపం బెట్లొ
దవెను, మాకున్న నిజంబుఁ జెప్పుమా గురు
పుత్రీ. విక్ర. 3. 128. వైష. 2. 22.

రాకొమ్మ వి. (రాచే + కొమ్మ) రాజభార్య

గీ. ముచ్చుఁదనమున రాకొమ్మఁదెచ్చినట్టి, యు
ఱియ అక్కసుఁ డిదె డాఁగియున్నవాఁడు.
అచ్చ. రా. కిష్కిం. 90.

రాక్ష. నం. వి. అ. నం. లాక్ష.

రాక్షస. సం. వి. అ. పుం. అఱువది సంవత్సరములలో నొకటి, ఆనంద తరువాతిది.

రాక్షసము. సం. వి. అ. పుం. 1. కన్యక యొక్క బంధువుల జయించి బలాత్కారమునఁ గన్యకను హరించికొనివచ్చి చేసికొనెడి వివాహము. (ఎనిమిది విధములగు వివాహములలో నొకటి)
2. (జ్యోతి) ఒకానొక యోగము.

విశే. (అ.ఈ.అ) రాక్షససంబంధమైనది.

రాక్షసి. సం. వి. ఈ. స్త్రీ 1. రాక్షసస్త్రీ, రక్కసి. 2 లంక. 3. శిశిరఋతువునందలి రాత్రి 4. కోఱ, దంతము. 5. చోరపుష్పి, శంఖిని. (వృ వి.). 6 చండిక.

రాక్షసుఁడు. సం. వి అ. పుం. 1. పిశాచము, 2. రక్కసుఁడు.

రాగతాకు. వి (సంగీ) ఒక స్వరస్థాయి.

ద్వి...' అంశుకలలిత, గాఢంబులలి రాగతాకును
బొచ్చు, గాఢంబు మఱి దేశికాకును సింధు. ....
యాదిగానొగయు తాయములు.
బస. పు 3.940. పం.

రాగఖా(ం)డవము. సం వి.అ.పుం. రాగషాడవము.

రాగచూర్ణము. సం. వి అ. పుం. 1. ఖదిర వృక్షము. 2. సిందూరము. 3. లక్క, లాక్ష. 4. ఎఱ్ఱనిపొడి. బుక్కా, బగ్గుండి.

రాగచూర్ణుఁడు. సం. వి. అ. పుం. కామదేవుఁడు, మన్మథుఁడు.

రాగదాలి. సం. వి. ఇ. పుం. మసూరమనెడి ధాన్య విశేషము.

రాగపుష్పము. సం. వి. అ. పుం. 1. బంధూకము, మంకెనచెట్టు. (వృ. వి.).

2. వాడనివియు గుండ్రముగ నుండునట్టివియు నగు పుష్పములుగల చెట్టు, రక్తామ్లానము. (వృ. వి)

రాగపుష్పి సం. వి.ఈ.స్త్రీ. జప,దాసనము (వృ.వి).

రాగప్రసవము. సం. వి. అ. పుం. రాగపుష్పము. (వృ వి)

రాగమంజరి. వి. ఒకానొక రాగము, ఎనిమిది పురుష రాగములలో నొకటి.

సీ. భైరవి శ్రీరాగ బంగాళ హిందోళ మాళవులును రాగమంజరియును... ప్రబంధ. 95.

సీ. భైరవిమాళవి బంగాళ హిందోళ రాగమంజరియు శ్రీరాగ గౌళ, భూపాళ లెన్మిదిపురుష రాగంబులు... హంస. 5.123.

రాగము. సం. వి. అ. పుం. 1. రంజనము, రంగువేయుట, 2. రంగు, వన్నె. 3. ఎఱుపు, రక్తవర్ణము. 4. ఎఱ్ఱరంగువేయు సాధనము, ఎఱ్ఱలత్తుక. 5 అనురాగము; వలపు. 6. ప్రీతి. (సంగీత) భైరవ్యాది.

శ్లో. భైరవః కౌశిక శ్చైవ హిందోళో దీపక స్తథా,
శ్రీరాగో మేఘరాగశ్చ రాగా ష్షడితి
కీర్తితాః,(భరతుఁడు).

8. కాంత. 9. మాత్సర్యము. 10 (యోగ) పంచక్లేశములలో నొకటి. (అవిద్య,అస్మిత.రాగము ద్వేషము, మరణభయము అనునవి పంచక్లేశములు. కల్ప.)

రాగయుజము. సం వి. జ. పుం మాణిక్యము, కెంపు.

రాగరజ్జువు. సం. వి. ఉ. పుం. కామదేవుఁడు, మన్మథుఁడు.

రాగలత. సం వి ఆ స్త్రీ. మన్మథుని భార్య, రతీదేవి.

రాగవంతము సం. వి. త. పుం. పూగము, పోఁక (వృ వి.), (వై.ని .).

రాగవుఁడు. విణ. (సం. రాఘవః) రఘువంశోద్భవుఁడు.

గీ. వినుము కత వేల్పుజేడదారి విన్న చూలి,
మేనరుల సిట్టుపుట్టువు మేటితపసిఁ, గాంచి
యిట్లమునంత నగ్గట్టుమీఁదఁ, దరలి రాఁగవు ల
వలికి దాఁటి చనుచు. అచ్చ. రా. అర. 2.

2. శ్రీరాముఁడు.

ఆ. అంతఁ బెద్దబాపనయ్యల యానతి, వడని
యొక్క మంచిగడియదోయి, యందు రాగ
వునకుఁ బొందుగాఁ దనపట్టిఁ, బెండ్లి సేసె
మఱియు బేర్మితోడ. అచ్చ రా. బా. 192.

రాగశాలవము. సం. = రాగషాడవము.(వై.ని.)

రాగషాడవము. సం. వి. అ పుం. ద్రాక్షదాడిమాది ఫలములతో చేసిన ఒక విధమగు మధురభక్ష్యము. (విల్యమ్సు).

రాగసూత్రము. సం. వి అ న. 1. పట్టుదారము, 2. త్రాసుయొక్క త్రాడు.

రాగాంగి. సం. వి. ఈ స్త్రీ. మంజిటి మంజిష్ఠ.

రాగారువు. సం. విశే. ఉ. దాన మిచ్చెదనని (ధర్మము చేసెదనని) యాశపెట్టి తుదకీయక యాశాభంగము గలుగఁజేయువాఁడు (విల్యమ్సు.)

రాగాశని. సం. వి. ఇ. పుం. బుద్ధుఁడు.

రాగి¹. వి. (క. రాగి. త. ఇరాహి) సస్యవిశేషము తవిఁదపైరు.

2. ధాన్యవిశేషము, తవిఁదలు, చోళ్లు.

సీ. ... రాగులు, గోధుమలును, యవలుగొని
యున్న త్రిగుణమౌ నందుఫలము.
రెట్టమతము 3. 40.

రాగిసంకటి = వండిన రాగి పిండిముద్ద.

చం. బొడ్డుగిన్నెలో, నునుతురు రాగిసంకటి తలో
దరు లద్భుతభక్తిఁ జూపుచున్. శుక. 3. 385.

రాగి². వి. (సం. రక్తః) 1. తామ్రము, పంచలోహములలో నొకటి

గీ. చక్రి పాదమంగఁ బార్థివ స్థానమయ్యె,నోరి మీ
వంశమందుఁ దాఁ గోర్వఁజాలు వారిఁ
జూపుమా కుమ్మరావమున రాగి, ముంత
తేలంగఁ గలదె నీకింత యేల. ఉ. హరి. ౪.48.

2. ఎఱుపు, రక్తవర్ణము.

సీ. రాగిదేరెడు చౌకాంపు నీలిచల్లడంబు ఁడంబు
చీకట్ల బలము నేయ సారంగ. 3 28.

విణ. 1. తామ్రముతోఁ జేసినది

ఉదా:- రాగిచెంబు. రాగిపళ్లెము. మొ.

2. రాగివలె ఎఱ్ఱనివర్ణముగలది, ఎఱ్ఱనిది. (చూ రాగిజుట్టుపిట్ట).

3. రావి, అశ్వత్థము (వృ. వి) (శ. ర., బ్రౌ)

జ: రాగిజుట్టుపిట్ట.

రాగి. సం. విణ. (స్. జీ న్.) 1. రంగువేయఁబడినది. 2. రంగువేయువాఁడు. 3 ఎఱ్ఱనిది. 4. ఎక్కువ కామముగలవాఁడు, కామవశుఁడైనవాఁడు 4. రాగాతిశయమునఁ బ్రేమించువాఁడు, అనురక్తుఁడు. 6. ఆనందించువాఁడు, ఉల్లాసపడెడివాఁడు.

రాగిజుట్టుపిట్ట. వి. (రాగి^{2} + జుట్టు + పిట్ట)· కోడి, తామ్రచూడము.

రాగిజుట్టుపిట్టతాలుపు = కుమారస్వామి.

ఆ. బొమ్మగాఁడిపాఱ వమ్ముల నేసిన, సొమ్మ
వోయిమేటి కొమ్మమెకపు, బిరుదు రాగిజుట్టు
పిట్టతాలుపువాలుఁ, గోలఁగొంచగట్టి వోలె
వ్రాలె. అచ్చ.రా. యు 208.

రాగిడి. వి. = రాకిడి. (బ్రౌ., చి. ని., వా.)

రాగిణి. సం వి. ఈ. స్త్రీ. 1. సంగీతాంగమైన రాగభేదము (దీని జాతులు ముప్పది. ముప్పదియాఱు అని కొందరు).

2. విదగ్ధురాలగు స్త్రీ. 3. తృణధాన్యభేదము.

రాగించు. సం. అ. క్రి. రాగిల్లు.

కం. చంచుల కాంతులు వెన్నెలఁ, జించి యమృత
ముట్టనొసఁగు చెన్నునకును రాగించుచుఁ
జవినొక్కుచుఁ గబళించుఁ జకోరికలు సమ
దలీలాలసలై. నిర్వ. 6 ఆ. (శ. ర.)

రాగిలు(ల్లు) సం. అ. క్రి. = రంజిల్లు. 1. సంతసిల్లు, సంతోషించు.

కం. దమియింపఁ దగినవారల, సమయమున
దమించి వారి సంపదలు మహీ, రమణుండు
దనదు బండారముగా సమకూర్చు జనము
రాగిల్లంగన్. భార. శాం. 2. 395

ద్వి. రాజులు బుధులును రసికులును కవి, రాజులు·
గోష్ఠిని రాగిల్లి పొగడ.
రం. రా. బాల. 4 పొ. 27 పం.

శా. ... విపవృత్త స్ఫూర్తియుం గీర్తితా, రంజి
ప్రౌఢత నట్లయ్యె నుడిపెదవ్ రాగిల్లుఁడీ
రందఱున్. హరి. పూ 6. 73.

2. అనురాగము కలిగియుండు.

ద్వి. అవెవచ్చెఁ గపిసేనలని కోప ముడిగి, రవి
తనూజుని మీఁద రాగిల్లుచుండె·
రం. రా. కిష్కిం. 223 పొ. 20 పం.

3. ప్రకాశించు, శోభిల్లు.

వ ... కటికచీకటి మొత్తంబు మధ్యంబున నిగనిగని నెమ్మొము దీఁగెరాగిల్ల నల్లన వసియించె.. విప్ర. 3. 60.

కం. ... చూడన్, రాగిల్లుచును, దదగ్రిమ, భాగం
బున నున్న కనకపాత్రము తేమిన్. విప్ర.5.4.

4. గర్వోక్తులు పలుకు

ద్వి. రావణుతోఁగూడ రాక్షసప్రతతి, వేవిధం
బుననైన నేమె చంపుదుము, రామభూపాలక
రణమున ననుచు, రామునిముందఱ రాగిల్లు
వారు. రం రా. యు. 282 పొ. 19 పం.

రాగుఁడు. సం. వి అ. పుం. 1. రాజు, ఱేఁడు. 2. సూర్యుఁడు 3. చంద్రుఁడు.

రాగె. వి. అంకవన్నె, గుఱ్ఱము నెక్కుటకు పార్శ్వములయందు త్రాటితో నేర్పఱిచిన మెట్టు.

గీ. వాజిగుణమును రాగెయు వాగెభూమి, మాన
మును శరశస్త్ర సంధానములును ...
ప్రబంధ. 184.

ద్వి. రాగెలు బిగియించి రథసంబుతోడ, వాగి
య సడిలి చన్వనరెండుగడలఁ దాఁటించి..
ద్వి. పరమ. 2. 240 పా.

ద్వి. ... సిద్ధుఁడు కోపగించి, . , రాగెలు బిగి
యించి రవళిసేయనుచు, ...
ద్వి. పరమ. 2. 82 పా.

రాఘవము. సం వి అ. పుం. 1. ఒకజాతి పెద్ద చేఁప. 2. సముద్రము.

రాఘవుఁడు. సం. వి. అ. పుం. రఘురాజవంశమునఁ బుట్టినరాజు, రాముఁడు.

రాచే. వి. (సం. రాజ) రాజున్. (దీనికి సమాస పూర్వావయవముగానే ప్రయోగములు కన్పట్టుచున్నవి. "విశ" అని శ. ర)

ఉదా: రాచేవాఁడు, రాచేటికము.

జ: రాకట్టు², రాకొమరుఁడు, రాకొమ్మ, రాచేకందు, రాౘేకుఱుపు, రాౘకూఁతురు, రాచకొడుకు, రాచేజడదారి, రాచేజూపిల్లి, రాచజిల్లేడు, రాచేదారి, రాచేనగరు, రాచేనడక, రాచేనెలవు, రాచేపగ, రాచేపదవి, రాచేపట్టె, రాచేపాడి, రాచేపుంవు, రాచేపుట్టువు, రాౘబావఁడు, రాౘమాట, రాౘయీవి, రాౘటికము, రాౘనల్నెను, రాౘవాఁడు, రాౘవీథి రాౘవేఁట, రాౘవేల్పు, రాౘసింగము, రాౘసిరి, రాచిలుక, రాచిల్కదొర, రాచూలి, రాతబిసి, రానిరాబారి, రాపట్టి, రాపులుఁగు, రాయంౘ రాయంౘగిండి, రాఱేఁడు, రాసాని రాకంగము, రాసిరి.

రాచేకందు. వి. (రాౘ). రాజకుమారుఁడు.

సీ. జడదారి నెలదండఁ జని క్రచ్చఱగయాళి
రాకాసిఁ జెండిన రాౘకందు.
అచ్చ. రా. అయో. 98.

రాచేకిక్కి వి. (√రాయి.) రాతిప్రదేశము.

సీ. కనుపట్టె నీశైలమున దశకన్యకాధవుఁడు
సామాన్యపుఁ దపసివోలె, నొకపిన్నరాౘ
కిక్కనుండు నీగిరి వలకాపట్టణంబు పక్కణము
వోలె. వరాహ. 6. 87.

రాచేకుఱుపు. వి. (రాౘ). ప్రాణాంతకముగా వీఁపున లేచెడి మహావ్రణము (శ. ర.).

రాచేకూఁతురు. వి. (రాజే.) రా—కన్య.

చం. శరశత మైదుకైదువుల జంతయటంచువిరాళి.
కొగ్గిడ,గ్గఱుటయు రాజేకూఁతురుల గాలికి
గిలికి సోఁకశక్యమే. చం. రా. 299.

ఆ. కొడుకుఁగాంచు రాచకూఁతు రెద్దానికి, వట్టి
పనికి నుచితమైన సమయ, మొదవెఁ దడయు
టేఁక నొప్పదు జనములు, వట్టు గాని పురుషు
లనరు మిమ్ము. భార. ఉద్యో. 3. 199

రాచేకొడుకు వి. (రాజే) రాజపుత్రుఁడు.

ఆ. రాజేకొడుకలెల్లఁ జూచుచునుండిరి.
భార. ఆది. F. 207

రాచజడధారి. వి. (రాచే.) రాజర్షి.

గీ. రాఁజనముఱఖమా వేల్పురానులవీదు, రాచసిరి
మానివీనికా రాచఱంబు, రాచబావని మాటకు
రాఁజనునొకొ, రాచజడదారిలీల నీరాచే
మాల. ఉ హరి. 4. 167.

రాచేట్టు. వి. (√రాయి.) చేట్టురాయి, భూమగ్న శిల, చేట్టు.

కం. సోకనఁ గొట్టితేనియు, రాకింతఁ జుమీ
మొగంబు రాచట్టుపయిన్, శ్రీకాశిక నిండించిన
నీకింతట నేలపోవు. నీచచంద్రా క్షేమ. 2 158.

కం. గట్టగను మూఁగదయ్యము, వట్టివదో కాక
చట్టో ఒలు రాఁచట్టో, యిట్టులు మనమింద
ఆమను, జట్టుఁ బిలుపఁగ నొకిఁత చూడక
యున్నే. వాల్మీ 3. 118.

రాచేజాబిలి. వి. (రాచే) రాజచంద్రుఁడు. రాజశ్రేష్ఠుఁడు,

గీ. ... పెద్ద, లెన్ననారాచేజాబిలి చెన్నుమీఱు.
సీతా. 1 43.

రాచేజిల్లేడు వి. (√రాచే) రాజార్కము, కాష్ఠిలము (వృ వి)

రాచేదారి వి (√రాజ.) రాజమార్గము, రాచేబాట.

గీ తేరులా కొమ్ములేనుఁగు బారులావ, సారులా
చౌకటపు రాచేపారులా కొ,టారులా తీరులా
గొనరాకునొర, ప్రోలియొయ్యారి మేరిఁ
బొగడవరిడి. అచ్చ. రా. బాల. 34.

రాచేనగరు వి (రాచే) రాజసంబంధమైన గృహము.

సీ. పన్నిటతోఁ గదంబముఁ జేసి పూసినమృగ
నాభిపస రాచనగరు దెలుప. ఆము 2 75.

గీ గ్రహణ సంక్రమణాదుల రాచనగరఁ, గాసు
వీసంబు లెడలమి గ్రాసమునకు, నాధిపెట్టిరి
క్షేత్రంబులందుఁ గొన్ని, లేఁస్సయుండునె
గృహకర్తలేని బ్రతుకు. మనుచ. 2. 129

రాచేనెలవు వి. (రాచే.) రాజధాని, రాజు నివసించు చోటు.

గీ. చేరి జేజేలు మఱి జడదారిగములు, నచ్చరలుఁ
గొల్వ వేగమ్మ నతని మొదలి, రాచనెలవెలెఁ
గేల్మినేరాజుతండ్రి, యతఁడు గొనియాడ
నెగడె యయాతి పుడమి యయా. 1. 19.

రాచేపగ. వి (√రాచ.) 1. రాజశత్రువు.

ఆ. ఇట్లుచాలు పేరియొలనాగఁ బెండ్లియై, గాధి
పట్టి పనిచి కదలిచనుచు, దెగి యెదుర్చు రాచ
పగ నేలవేలుపు, వీరమెల్లఁ జక్కఁబెట్టి యంత.
యయా. 3 13.

2. క్షత్త్రియుఁడు వహించు విరోధము (వా.)

రాచేపదవి. మి. వి. (√రాచే.) రాజసంబంధమైన ఉన్నతస్థితి.

ఆ. అందంబు ... కంబగట్లుభూమి కానిక గాఁగఁ
బెం, పెసఁగు రాచపదవు లెల్లఁ బడసె.
దశకు 1. 21.

రాచేపట్టి. వి. (√రాచే.) రాజపుత్త్రుఁడు.

గీ. తనకనలు చేష్టలంత భీతిని ఘటింప, మగిడి శర
ణన్నఁ దన్మహిమయుఁ దదార్త, తన్మహా
దైన్యము గణించి దయ దలిర్పఁ, గాచె నేమన
వచ్చుడా రాచపట్టి రాఘవ. 2 109.

రాచేపాడి. వి. (రాచే.) రాజధర్మము.

సీ. అక్కట రాజాన్వయంబునఁ బ్రభవించి నీచుఁడై.
యేమియు రాచపాడి, యెఱుఁగక నడురేయి
యెల్లజనంబులు సుప్తులై యుండ గఁ జోరు
వట్లు, ననుదెంచె నెవ్వఁ డాతనిఁ గోరి వెదకెద.
హరి. ఉ. 6. 149.

(క్రొత్తప్రతి. పా. రాచపాటి. ప్రాతఁప్రతి. పా.)

రాచేపుండు. వి. (రాచే) రాజవ్రణము.

సీ. . రాచపుండనఁగను రాజవ్రణము పేరు తేజ
రిల్లు. ఆం. భా. 2. 150.

రాచేపుట్టువు. వి. (రాచే.) క్షత్త్రియుఁడు.

కం. రంగుగఁ జూపఱ కోర్కు లొ,సఁగన్ డోసంబు
లడఁపఁ జనుదెంచిన యా,గంగం గని మై
యెల్లను, బొంగం దగ మ్రొక్కె రాచపుట్టువు
మదిలోన్. యయా. 2. 45

రాచేబాపఁడు. వి (రాచే.) విశ్వామిత్రుఁడు

గీ. రాఁజన సులభమా వేల్పురాచవీడు, రాచ
సిరిమానివీనికొ రాచలంబు, రాచిబాపని
మాటకు రాజనునొకొ, రాచజడరారిలీల నీ
రాచమాల. ఉ. హరిశ్చ. 4. 167.

రాచేమాట. వి. (√రాచే.) మంచిపలుకు.

సీ జమునిల్లు సొచ్చిన జంతువునైనను గాచు
నెమ్మొయినను రాచమాట
భాం. విరా 2. 204.

రాచేయీవి. వి. (రాచే) రాజులుచేయు దానము.

ద్వి. ఈ చతురోక్తుల కేమికారణము, రాచయీవుల
నమ్మరాదను మాట, యీ చందనమున నిల్చె,
ద్వి. హరిశ్చ. పూ. 1405 పం.

రాచేటిక(ర్క)ము. వి.(రాచ + ఱికము.)1. క్షత్త్రియత్వము.

కం. ... శస్త్రిహతిఁ బొల్పొందఁగ రాచఱికము నీయందొక్కటఁ దోఁచుచున్నయది తల పోయన్. దశకు. 3. 7.

2. రాజత్వము, రాజధర్మము.

సీ. సచరాచర ప్రపంచమ్మును బాలించు రాచ ఱికమ్ము కాణాచికాఁడు, వరాహ. 11. 14

కం. కాచము రత్నముపరిగాఁ, జూచు మహా మహుల తపము చూఱలఁ బోనీ, వేచింతయు మదిఁబెట్టవు, రాచఱికం బిఁత చెలుతురా నరనాథా. రాజ. చ. 2. 16.

కం. ఓ చెల్ల విరహిణీవధ, మేచతురత నీకు దురితమే చేయుపమల్, రాచఱికను ఫలమో య,య్యోచంద్ర వివేక మెఱుఁగవాకో గురు సేవన్. మనుచ. 3. 36.

గీ. పాలతుతెల్ల మెచ్చ భూమి భృత్యాన్నరంబు, సంగ్రహించి విప్రపారసాహి, యద్దిరయ్య వింతయాఁడు రాచఱ్కంబు, నిర్వహించె సతుల ఖర్వమతులు. నిరం. 1. 84.

రాచేవన్నెలు. వి. బ. (√ రాచే.) ధాన్యవిశేషము.

వ... పసుపుముద్దలు మంచివిరులు రంభచెక్కిళ్లు చిలుకముక్కులు మధురములు చామరాలు పెండెముడుపులు రాచవన్నెలు తులసీవనమాలికలు సింధుకర్పూరాలు రాయమెచ్చులు హేరుమల్లెలు. ప్రబంధ. 112.

రాచేవాడు. వి. (√ రాచ.) 1. క్షత్రియుఁడు.

(శ్లే. రా$\overline{\text{చ}}$ = క్షత్రియస్త్రీ.)

గీ. ఏచి పచరింతు రచ్చటి రాచవారు. యయా. 1. 15.

వ. వలరాచ రాచవారికి వనదేవత లొనర్చు నీరాజనప్రదీపాంకురంబులుం బోని. నైష, 1. 95

సీ. వలరాచ రాచవాఁడలి కాఁతుకను వెచ్చఁగరఁగిన యలకనికరపుఁ జోటు, ... మనుచ 2. 9.

గీ. ... ఓ యమ్మ యగ్రవర్ణుఁ, చెట్టవట్టియు, దండంబుఁ బెట్టఁదగునె, రాచవారికి వంచు, నారాజవదన. దశా. 6. 35.

2 రాజు, పాలకుఁడు.

సీ. పేషణిహనుమంత బిరుదాంకుండగు రాచవారికిఁ జెయ్యంపు వరిసుతుండు ... నైష. 1. 32.

3. రాజబంధువు.

సీ భద్రమా నీకు నిబాహాభృశక్షితిఁ బ్రజలకు తెన్పలా రాచవారు... మనుచ. 5. 4.

రాచేవీది. వి. (√ రా$\overline{\text{చ}}$.) రాజసంబంధమైనవీథి.

వ. వీడుచొచ్చియా రాజు రాచవీధిం జనునప్పుడు. యయా. 4. 155.

రాచేవేఁట వి. (√ రాచ.) క్షత్రియులవేఁట, క్షత్రియ సంహారము.

సీ అన్యుల నల్పంబు వడుగంగఁ బాఱెదు రాచ వేఁటలఁ జాలరవ్వ దెచ్చె,దు ... భాగ. 10 పూ 377.

రాచేవేల్పు. వి. (√ రాచే.) రాజశ్రేష్ఠుఁడు

చం పొదరిలు వెళ్ళివచ్చె వలపుల్దగ నించియు రాచ వేల్పుతోన్, యయా 5 149.

రాచేసింగము. వి. (√ రాచే) రాజసింహము. రాజశ్రేష్ఠుఁడు.

చం. కలన నెదిర్చనేనిఁ దిగకమ్మలవేలుపునైన మార్కొనం, దలఁపుదురు ... పాలుపు దర్పరే వెలుఁగుప్రొద్దుకొలంబుల రాచేసింగముల్. నీలా 1. 36.

రాచేసిరి. వి. (√ రాచే.) రాజ్యసంపద, రాజలక్ష్మి.

కం. రాచసిరి యుండియును మది, యాచిరికిం గోరదునాకు వారికి నిచట బాల్యాచరణముపై మక్కువ, యేచందమ్మునను మఱవ నెన్నఁడు రామిన్. హరి. ఉ 2. 79.

గీ. ...నుచు గవనోమ్మతుండైన యధిపుమోము, రాచకీకకన్నె తప్పక చూచి చూచి, ప్రాణ

నాయక నిన్నెడఁబాయఁజాలఁ, దోడికొని.
పొమ్మన్న నన్ను నీతోడనెమ్మి.
కృ. శకుం. 3. 60.

రాచిలుక(ల్క) వి. (రాచ+చిలుక). రాజకీరము, శ్రేష్ఠమైన చిలుక.

చ. పొలఁతుక యొత్తురాచిలుక బోదక
రాగ్రము నందయుండ భూతలపతి దర్శనంబునకు
దత్ప్రాంతం జనుదెంచి నిల్చె ...
విక్ర. 4. 204.

రాచిల్కదొర వి. (రాచిల్క+దొర.) మన్మథుఁడు (కుసుమవర్ణనము)

సీ. స్తుతసంకు మదగంధ చూర్ణసౌరభదాత
రాచిల్కదొర వెల్లి ప్రాపుదెలియ.
రా వి 3 76.

రాచు స. క్రి 1. అఱుగఁదీయు.

చం. ద్రవిడకుటుంబిమల్ పసుపురాచిన రత్నపుఁ
దాపక్రిందనంబులు తెరవాలుగా నిదురవోయి
గరుత్తతి పచ్చఁబాఱినన్, భవనరోమరాజి
ములు భర్మమయచ్ఛద గుచ్ఛనిస్ఫుర, ద్దివిజ
ధుని మరాళవితతి భ్రమఁబూన్పఁబురిన్
భ్రమించుచున్.　　అము. 1. 64.

2. సంఘర్షణముచేయు.

మత్తకోకిల. రాచెఁగొమ్మలు నింగిగోఁగులు
రావులుం గడురేవులన్ ...
యయా. 4. 7.

3. (జట్టమున్నగువానితో) తుడుచు, పోఁగొట్టు, రద్దు

ఉ. ..ఈ, యెప్పెడి చందమామ కిది యొప్పనె
కప్పని పైఁటకొంగులం, దప్పక రాచిచూచి...
దశా. 1. 84.

4. నలఁచు, నలఁగజేయు.

కం ఆఁకని యోఁచక మనియెదు, కాలంబునఁ దల్లి
మాట గడవక దానిన్, నేలనిడి కాలరాచితి,
నీలాగున వచ్చునమచు నెవ్వఁ డెఱుంగున్.
శుక. 2. 447.

సీ. ఉప్పరఁ జెగసి వే కుప్పించి రథరథ్యరథికులఁ
దమురగా రాచివైచు.　　రాజ. చ. 2. 75.

5. విచారణచేయు.

సీ. పరవాదినీ శుకపరపుష్ట మధుకరావంబు
లన్నియు రాచి తెచ్చి ...
కు. సం. 3. 321.

6. చెఱచు, నశింపఁజేయు.

ఉ నీచమదోయి సంకుమదనిర్భర వాసనమేన
నూన న,యోర్వ చిరసౌఖ్యముల్ గనుట
యొండెఁ దపం బొనరించి పాపముల్, రాచు
ట యొండెఁ గా కిహపరంబుల కూరకదూరమై
వయ,శ్శ్రీ చన రెంటికిం జెడిన రేవడ నౌదునె
నీరజేక్షణా.　　మనుచ, 3. 105.

అ. క్రి 1. అతిశయించు.

ద్వి. తనరార జనులెల్ల ఘనకీర్తిసేయ, రాచిన
సద్భక్తి గోచరుండగుచు.
బస. పు. 6. 962 పం.

2. విజృంభించు, చెలరేగు.

ద్వి. పొడగుననుచు శాపంబులిచ్చుచును, రాచిన
మడివాలుమాచయ్యగారు, నాచౌడరాయఁ
డేకాంతరామయ్య.　　బస. పు. 7. 918 పం.

గోళ్లరాచు = గోళ్లతో గీఱు.

ఉ. అయెలప్రాయమువన్ భవదుదంచితకీర్తియు
గోళ్లరాచఁగాఁ, గాయజుఁ డాకెపై నలిగి
కత్తులనూఱుచుమండు ..　　కళా. 7. 35.

చూ: రాచుకొను, రాపిడి, రాపు, రాప్రడు, రాపుడు
రాయి, రాపొడి, రారాపు

రాచుకొను. స. క్రి. (రాచు + కొను - స్వార్థమున) ఒరయు, సంఘర్షణముచేయు.

మ. ... మృగంబులమై రాచుకొనం దపస్వులి
దివఁబుల్ సద్దినంబుల్ సుమీ.
మల్లభూ. 3. 98.

అ. క్రి. ఒరసికొను.

సీ. భూరిదిగ్భిత్తులతో రాచికొన సన్నగలు కెక్కి-
కప్పారు కంఠమొప్ప. హరి. ఉ. 7. 92,

రాచోలి. వి. (రాచే). రాజకుమారుఁడు, రాజకుమారిక.

కం. రాచూలికి నుచితంబగు, నారాచముగాదె
రణమునం దరులఁ దెగఁజూచుచుఁ దిరుగని
నడపున, నేచి యమరలోకమునకు నేఁగుట
తరుణీ. భార. ద్రో. 2. 322.

గీ. అంత నచ్చట రాచూలినంత బెరయఁ, దోడఁ
బుట్టువు గాఁడిన తూపు వెలికి, వైచి క్రొవ్వేఁడి
కన్నీరు వరదవాఱఁ, బలుదెఱంగుల నిట్లని
పలువరించె. అచ్చ. రా. యు. 391.

గీ. ఆనుమ జోకొట్టుదురు జవరాండ్రఁగూడి, జోల
పాడుచు రాచూలి వోలిబాల, కిసలయ గ్రాస
ముదితకోకిలకదంబ, కంఠకలనాద సమధురగాన
ఫణితి. పె. శకుం. 3. 85.

గీ. అనిన నుప్పొంగి రాచూలియయ్యయింక, జాగు
గావింపనేల యిచ్చటి కయోధ్య, యేలు నొడ
యనిఁ బెండిలి కిపుడు పిలువఁ, బనుపవలెనని
నెయ్యమేర్పడఁగఁ బలికె.
అచ్చ. రా. బాల. 186.

రాజకదంబము. సం. వి. అ పుం. కదంబభేదము. కడిమిలో నొకభేదము (వృ. వి).

రాజకము. సం వి. అ న. రాజసమూహము, రాజబృందము.

విణ. (అ. ఆ. అ) దీప్తిమంతము, ప్రకాశము కలది

రాజకర్కటి. సం. వి. ఈ. స్త్రీ. చీనాకర్కటి. పెద్దదోస (వృ. వి)

రాజకశేరువు. సం. వి. ఉ. పుం. భద్రముస్త, నాగముస్తె (వృ. వి).

రాజకీయము. సం. విణ. (అ. ఆ. అ.) రాజసంబంధమైనది. ప్రభుత్వసంబంధమైనది.

రాజకుఁడు. సం. వి. అ. పుం. చిన్నరాజు, సామంతరాజు.

రాజకూష్మాండము. సం. వి. పుం. వారాకి, ముంక (వృ వి.)

రాజకోశాతకి. సం వి. ఈ. స్త్రీ. పెద్దబీర (వృ. వి).

రాజక్షవకము. సం. వి. అ పుం. రాజసర్షపము, ఒకదినుసు ఆవాలు.

రాజఖర్జూరి. సం. వి. ఈ స్త్రీ శ్రేష్ఠఖర్జూరము (వృ. వి).

రాజగిరి సం వి. ఇ. పుం. మగధదేశమందలి యొక పర్వతము

రాజగ్రీవము. సం. వి. అ. పుం ఒకజాతి చేఁప (వైద్యము).

రాజఘ్నుఁడు. సం. విణ. (అ ఆ. అ) తీక్ష్ణమైనవాఁడు, ఉగ్రుడైనవాఁడు.

వి. అ పుం. రాజహత్యచేసినవాఁడు, రాజులను జంపినవాఁడు.

రాజచిర్భిటము=రాజచిర్భటము. సం. వి. అ. పుం. కారవేల్లము, కాఁకర (వృ వి.).

రాజచిర్భిటి. సం. వి. ఈ. స్త్రీ రాజచిర్భటము, కాఁకర (వృ. వి)

రాజచిహ్నకము సం వి. అ న. యోని, ఉపస్థ (వైద్యము).

రాజజంబువు. సం. వి. ఊ. స్త్రీ. 1. పిండఖర్జూరము (వృ. వి) 2. పెద్దనేరేడు (వృ. వి).

రాజతము. సం విణ (అ. ఆ. అ.) వెండితోఁ జేసినది, రజతమయమైనది, వెండిది.

వి అ న వెండి.

రాజతరువు. సం వి. ఉ. పుం. కర్ణికార వృక్షము (వృ వి)

రాజతాలము. సం. వి అ. పుం. పూగవృక్షము, పోఁకచెట్టు (వృ. వి.).

రాజతాలి. సం. వి ఈ. స్త్రీ. పూగవృక్షము, పోఁకచెట్టు (వృ. వి.)

రాజతేనిశము. సం. వి. అ. పుం ఫలశాకావిశేషము, కర్బూజ (వృ వి.) (త్రి. ని.).

రాజదండము సం. వి. అ పుం 1 రాజశాసనము. 2. రాజాజ్ఞ. 3. రాజుచే విధింపఁబడిన శిక్ష. 4. రాజునకుఁ జెల్లింపవలసిన యపరాధ ద్రవ్యము—దఁడుగ.

రాజదంతము. సం. వి అ. పుం. దంతరాజములలో నొకటి, ముందుపల్లు. (పైవరుసలో ముందుండెడి రెండు పండ్లలో నొకటి. (వాచ.)

రాజదృషదము సం వి త్ స్త్రీ. తిరుగలి యొక్క యడుగున నుండెడి ఱాయి, తిరుగటి క్రిందిఱాయి (విల్యమ్సు)

రాజదేశీయుఁడు. సం. వి. అ. పుం. కొంచెము తక్కువగ రాజుతో సమానుఁడైనవాఁడు, ఇంచుమించుగ రాజంతవాఁడు, (ఇక్లే. రాజకల్పుఁడు.)

రాజధర్మము సం. వి అ పుం 1 రాజుయొక్క ధర్మము, రాజు చేయవలసిన పని. 2 రాజులకు సంబంధించు ధర్మము, రాజులకు సంబంధించు శాసనము.

రాజధానము. సం. వి. అ న. రాజధాని.

రాజధాని సం. వి ఈ స్త్రీ రాజనివాసము, ప్రధాన నగరము.

రాజధాన్యము సం. వి. అ. న. శ్యామాకము, ధాన్యభేదము.

రాజధుత్తూరము. సం వి. అ. పుం. పెద్ద ఉమ్మెత్త (వృ. వి.)

రాజన. వి. శాకభేదము, ఒకానొక జాతి కూర దినుసు.

గీ. రాజనలతోడి శృంగబేరములతోడఁ జిరుగడపుఁ
బెండలముతోడఁ జేమతోడ. భీమ. 2. 56.

రాజనము. వి. సస్యవిశేషము.

సీ. బలురాజనంపుఁ బొట్టలు పీఁకవాతెఁ బో
ముద్దియపిక్కల కుద్దిగాక. అచ్చ.రా.అర. 22.

చం. కమఁగొన వయ్యోఁబండి యొరగంబడి
యుండెడు రాజనంబు... చంద్రా. 1. 39.

కం. జలముతు ఫలరసంబులు, గలుపంబురు
హోత్పలము గరుమలు ముత్యంబులు మీలు
మణులు శంఖులు. వలిసస్యము చెఱకు రాజ
నపుఁ బొలమెల్లన్. కు. సం 2 925.

వి. ధాన్యవిశేషము.

మ. నోరిడిం జేర్చిన తీఁగమల్లియలు ఖర్జూరంబు
లుం బుష్పమంజరులున్ మామిడిగుత్తులుం గుసు
మముల్ సంపెంగలుం బచ్చగన్నెరు పూఁగా
శలు గల్గి రాజనపుఁగాంతిం దారుముఁగ్రాసిచే
లరు దారన్నగు బుష్పదోఁటల బలాశా నీక
దంభంబునన్. ఆము. 1 66.

వ.... మిలమిలని రాజనపుమడుఁగ టోగరంబులు
కాశీ. 7. 185.

రాజనయము. సం. వి. అ పుం. రాజనీతి

రాజనీతి సం. వి. ఇ. స్త్రీ. రాజు తెలిసికొనవలసిన సామాద్యుపాయ చతుష్టయము, ఆ విషయమును దెలుపు శాస్త్రము.

రాజనీలము. సం. వి. అ. న. పచ్చ, మరకతము (ఆ. ని.)

రాజన్యకము. సం. వి. అ. న. యోధుల సమూహము, క్షత్రియుల సమూహము,

రాజన్యము. సం. వి. అ. పుం. 1. అగ్ని. 2. క్షీరికావృక్షము, పాలచెట్టు (వృ. వి)

రాజన్యుడు సం. విశ (అ. ఆ అ.) రాజసంబంధమైనవాఁడు.

వి. అ. పుం. 1. క్షత్రియవంశజుఁడు. రాజపుత్రుఁడు. 2. అగ్ని.

రాజన్వంతము. సం. విశ. (త్. తీ. త్.) మంచి రాజుగలది, మంచి (న్యాయముగల) రాజుచేఁ బరిపాలింపఁబడినది.

(దేశము). (రాజవంతము=రాజు గలది.)

రాజపటోలము. సం. వి. అ. పుం. పటోలము, పొట్ల (వృ. వి.).

రాజపటోలి. సం. వి. ఈ. స్త్రీ. మధురపటోలి తియ్యపొట్ల (వృ. వి.).

రాజపట్టము. సం. వి. అ. పుం. విరాటదేశమందుఁ బుట్టిన మణి విశేషము. ఒకానొక రత్నము.

రాజపథము. సం. వి. అ. పుం. రాజమార్గము.

రాజపలాండువు సం. వి. ఉ. పుం. రక్తపలాండువు. నీరుల్లి (వృ. వి).

రాజపీలువు. సం. వి. ఉ. పుం మహాపీలువు, పెద్ద గోలుగు (వృ. వి).

రాజపుత్రము. సం. వి. అ. పుం. మహారాజ చూత వృక్షము. ఒకజాతి మామిడిచెట్టు. (వృ. వి)

రాజపుత్రి. సం. వి. ఈ. స్త్రీ. 1. రాజుకూఁతురు. 2. రాజపుత్రజాతిస్త్రీ 3. జాతి, మాలతి, కటుతుంబి మొదలగు వృక్షముల పేరు. 4 రేణుక యనెడు సుగంధద్రవ్య విశేషము. 4. గంధ మూషకము, చుంచు. 6. రాజరీతి.

రాజపుత్రుఁడు. సం. వి. అ. పుం. 1. రాజు యొక్క కుమారుఁడు, 2. క్షత్రియుఁడు. యోధులవంశమునఁ బుట్టిన మనుష్యుఁడు. 3. బుధుఁడు (గ్రహము) 4. ఒక సంకరజాతి వాఁడు. 4. రాజపుత్రవంశమని ప్రసిద్ధమగు వంశమునఁ బుట్టినవాఁడు.

రాజపుష్పము. సం. వి. అ. పుం. నాగకేసర వృక్షము. (వృ. వి.).

రాజఫణిజ్ఝకము. సం. వి. అ. పుం. నారంగ వృక్షము, నారింజచెట్టు. (వృ. వి.).

రాజఫల. సం. వి. ఆ. స్త్రీ. జంబూవృక్షము, నేరేడు. (వృ. వి.).

రాజఫలము. సం. వి. అ. న. పటోలము, పొట్ల (వృ వి.).

రాజబదరము. సం. వి. అ. న. 1. రక్తామలకము. (వృ. వి).

2. లవణము, ఉప్పు.

పుం. ఉత్తమకోలి. (వృ. వి.) (వాచ.)

రాజబల. సం. వి. ఆ స్త్రీ. గంతెమగోరు (వృ. వి.) (శ. ర.).

రాజబీజి సం. విశే. న్. ఈ. న్. రాజసంతతివాఁడు. రాజవంశస్థుఁడు.

రాజభద్రకము. సం. వి. అ. పుం 1 కుష్ఠము. 2. నింబము, వేము. (వృ వి) 3 పారిభద్రకము. (వృ. వి.)

రాజభూయము. సం. వి. అ న రాజత్వము, రాజధర్మము.

రాజభృంగము సం. వి. అ పుం. తెలివిగల కూఁకటి మూఁగపక్షి (వై. ని.).

రాజభోగ్యము. సం. వి. అ. న. జాజికాయ. పుం ప్రియాళువు (వృ వి.).

రాజమార్గము సం. వి. అ. పుం. పెద్దబాట, రాజవీథి, పెద్దవీథి. (ఇట్లే – రాజవర్త్మము, రాజ, పథము మొ)

రాజమాషము. సం. వి. అ. పుం ఒకజాతి కాయ ధాన్యము, బొబ్బర, అలసందె.

రాజముద్ర. సం. వి. ఆ. స్త్రీ. రాజసంబంధ మైన ముద్దర

రాజముద్గము. సం. వి. అ. పుం. ముద్గభేదము' మకుష్టకము, అడవిపెసర.

రాజయక్ష్మము. సం. వి. న్. పుం. క్షయరోగము.

రాజయోగము. సం. వి అ. పుం. 1. జాతకుఁడు రాజుగాఁ దగినట్లు సూచించెడి గ్రహముల యొక్క యోగము. 2. (యోగ) రాజు లభ్యసించుటకై యేర్పఱుపఁబడిన సులభమార్గము.

రాజరంగము. సం. వి. అ. న. రజతము, వెండి.

రాజరాజమాడ మి. వి ఒకనొక నాణెము.

> వ.... శ్రీకరణమాణికము కొడుకు కుడియణ్ణునుం గామాసాని కొడుకు గాపిరట్టడి చేత నిరువది రాజరాజమాడలు వట్టి అలము వలయు చుట్టు ఇరువది పుట్లునేల చతుస్సీమములతోఁగూడ... ద. శా. 4. 1288.

రాజరాజు. సం. వి. అ. పుం. 1. సార్వభౌముఁడు. చక్రవర్తి. 2. కుబేరుఁడు. 3. చంద్రుఁడు.

రాజర్షి సం వి. ఇ పుం 1. రాజఋషి, తపస్సు చేయుటచే ఋషిగా నెంచఁబడిన క్షత్రియుఁడు. (జనక విశ్వామిత్రాది.) 2. రాజశ్రేష్ఠుఁడు (వాచ).

రాజరీతి. సం వి. ఇ స్త్రీ. కాంస్యము—కంచు.

రాజవంతము సం విణ. (త్. ఈ త్.) రాజుఁగలది (దేశము. శ. ర.)

రాజవంశ్యుఁడు. సం, విణ (అ. ఆ. అ.) 1. రాజసంతతివాఁడు రాజవంశస్థుఁడు. 2. (మనుష్యులలో) ఒకానొకజాతి పురుషుఁడు. (వాచ)

రాజవర్తము సం వి అ. పుం. గ్రొత్తపట్టు (వై. ని.)

రాజవల్లభము. సం. వి అ. పుం 1 ప్రియాలువు 1. రాజబదరము, పెద్దరేఁగు. 3. రక్తామ్రము.

రాజవల్లి. సం. వి. ఈ. స్త్రీ. ఒకానొకలత. "తోయవల్లి." (రం, ని.)

రాజవాహ్యము. సం. వి. అ. పుం. గజరాజము, పెద్దయేనుఁగు.

రాజవృక్షము. సం. వి. అ పుం. రేల (వృ. వి) (శ. ర.)

రాజవ్రణము. సం. వి. అ. న. (చూ. రాచేపుండు.) (శ. ర).

రాజశాకము సం. వి. అ. పుం. ఒకజాతి కూరాకు, వాస్తూకము, చక్రవర్తికూర.

రాజశాణము. సం. వి. అ. పుం. పట్టము, పట్టునూలు.

రాజశృంగము. సం. వి. అ. న. రాజచిహ్నమైన బంగారుకామగల గొడుగు, శ్వేతచ్ఛత్రము.

రాజశేఖరుఁడు. సం. వి. అ పుం. 1. శివుఁడు, చంద్రశేఖరుఁడు. 2. ఒకానొకకవి, అలంకారికుఁడు.

రాజసభ. సం. వి. ఆ. స్త్రీ. 1. న్యాయసభ. 2. నృపసమాజము.

రాజసము. సం. వి అ న రజోగుణమువలనఁ గలిగినది. దుర్గర్వము.

ఆ. అనిన బాహ్లికాదులగు కురువృద్ధుల, నాత్మజనకుఁ గృష్ణు నాదరింప, కతఁడు రాజసమున నప్పుడు దిగ్గన, లేచిపోయె సంచలించెఁ గొలువు. భార ఉద్యో. 3. 373.

కం తనజనకు నలుతఁ బవనా, శశవముఁదగిలి రాజసమునఁ బరీక్షి,జ్జనపాలు చనుట కృశుఁడను. మునివరుల నెఱిఁగి కోప మూర్ఛాన్వితుఁడై. భార. ఆది 2. 167.

గీ ...,చేరి యాశీర్వదించినఁ జేయి మొగిచి, రమ్ము కూర్చుండుమనఁ డెంత రాజసంబొ దశా. 2. 100.

విణ. (అ. ఈ. అ.) 1. రజోగుణముకలది. 2 రజోగుణము ప్రధానముగాఁ గలది.

రాజసర్పము. సం. వి అ పుం. సర్పభుక్కు, పెదపాము (హలా. ని.).

రాజసర్షపము సం. వి. అ. పుం, 1. నల్లావాలు. 2 పరిమాణ విశేషము, ఆవగింజ యెత్తు.

రాజసారసము. సం. వి. అ. పుం. మయూరము, మగనెమలి.

రాజసి. సం. వి ఈ. స్త్రీ. తృణవిశేషము, దూర్వ (వృ. వి.).

రాజసూయము. సం. వి. అ. పుం. న. ఒక రాజు తక్కిన రాజులజయించి సర్వాంగీకృత సామ్రాజ్యమునకు గుర్తుగా సామంతరాజుల సహాయముతోఁ బట్టాభిషేక సమయమునఁ జేసెడి పెద్దయజ్ఞము.

రాజస్కంధము. సం. వి. అ. పుం. అశ్వము, గుఱ్ఱము. (విల్యమ్సు.)

రాజస్వము. సం. వి. అ న. 1. రాజసంబంధమైన సొమ్ము. 2. పన్ను, సామంతరాజులు చెల్లించెడి కప్పము.

రాజస్వర్ణము. సం. వి. అ. పుం. దుత్తూర వృక్షము. ఉమ్మెత్తచెట్టు (వృ. వి.).

రాజహంస. సం. వి. అ. పుం. 1. ఎఱ్ఱని కాళ్లను ముక్కునుగల హంస, కలహంస. 2. ధూమ్రవర్ణములైన ముక్కు కాళ్లు ఱెక్కలుగలహంస.

రాజహర్షణము. సం. వి అ న. తగరపుష్పము (వాచ)

రాజహస్తి. సం. వి. న్. పుం. గజరాజము, పెద్దదియు నందమైనదియు నగునేనుఁగు.

రాజాద(త)నము. సం. వి. అ. పుం. ప్రియాల వృక్షము, మోరటి (వృ. వి.).
(దీని పండులోని గింజెల పిండితో లడ్డుకలుచేసి రాజులు భుజింతురు.)

రాజాదని. సం. వి. ఈ. స్త్రీ క్షీరిణి, పాలచెట్టు.

రాజానకుఁడు. సం. వి. అ. పుం 1. సామాన్యరాజు, చిన్నరాజు 2. పండితులకును కవీశ్వరులను పూర్వకాలమున నీయఁబడిన బిరుదము.

రాజాన్నము. సం. వి. అ. న 1. ఆంధ్రదేశమునఁ బండెడి ధాన్యవిశేషము, రాజనము 2. రాజు వలన లబ్ధమగు నాహారము, రాజానుగ్రహమున దొరికిన యాహారము 3. రాజార్హమగు భోజనము.

రాజాబహదరు. వి. ఒకానొక బిరుదు.

సీ సంస్థానము నొసగు సమయంబునందె
ఎంచిక్రమంబుగన రాజాబహదరు మొదలైన
బిరుదులు ... రంగా. 1. 116.

రాజామ్రము. సం. వి. అ. పుం. మామిడి జాతిలో శ్రేష్ఠమైన చెట్టు, ప్రశస్తమైన మామిడి (వృ. వి.)

రాజార్కము. సం. వి. అ పుం. కాష్ఠీలము, రాచ జిల్లేడు (వెల్ల జిల్లేడు శ.ర).

రాజార్హ. సం. వి ఈ. స్త్రీ. జంబు, నేరేడు (వృ. వి.).

రాజార్హము సం. వి. అ. న. అగరుచందనము, చందనవిశేషము.

విశే. (అ. ఆ. అ.) రాజునకుఁ దగినది.

రాజాలాబువు. సం. వి. ఉ. స్త్రీ. స్వాదుతుంబి, మిష్టాలాబువు (వృ. వి.).

రాజావర్తము. సం. వి. అ. పుం. 1. తక్కువజాతి వజ్రము, ఉపరత్న భేదము (గాజు మొ.)

సీ. ... ఇంపు, పొసఁగు రాజావర్తపుంబారువము
లకు బొంచు వైదూర్యంబు మించుగన్ను.
రావి. 5. 86.

3. విరాటదేశమునుండి తెచ్చిన వజ్రము.

న. చిత్రపటము, రంగురంగులబట్ట (వై. ని.).

రాజాహి. సం. వి ఇ. పుం. రెండుతలల పెనుబాము.

రాజి సం. వి. ఇ, ఈ స్త్రీ 1. రేఖ, గీటు. 2. పంక్తి. 3. నల్లావలు. 4. నూన, కొండనాలుక, 5. రాజసర్పము, ఒకవిధమగు పాము.

రాజిక. సం. వి. ఆ. స్త్రీ. 1. పంక్తి, శ్రేణి. 2. మడి, చేను, 3. నల్లావలు. 4. (తూనికలో నుపయోగించెడి) యావలు.

రాజికాఫలము సం. వి అ పుం తెల్లఆవ, గౌర సర్షపము (వృ. వి.)

రాజితము సం. విశే (అ. ఆ. అ.) ప్రకాశితము (శ. ర)

రాజిఫల. సం. వి. ఆ స్త్రీ. చీనాకర్కటి, పెద్దదోస

రాజిమంటము. సం. వి అ. పుం. రాజిలము (వై. ని)

రాజిలము సం వి. అ. పుం. రెండుతలలపాము, డుండుభము (ఇది విషములేనిది).

రాజిల్లు(లు) సం. అ. క్రి. ప్రకాశించు (శ.ర.).

రాజీనకము. సం. వి. అ. పుం. ఒకానొకచేప, రాజీవము (వై. ని).

రాజీఫలము. సం. వి. అ. పుం పటోలము, పొట్ల (వృ. వి.) (వై. ని.).

రాజీలము సం = రాజిలము (వై. ని.)

రాజీవంటము సం. వి. అ. పుం పటోలము, పొట్ల (వృ వి.).

రాజీవము. సం. వి. అ. పుం. 1. మృగవిశేషము, హరిణభేదము, సారసపక్షి. 3. ఏనుగు. 4. మత్స్యభేదము, ఒకానొకచేప.

న. తామర, పద్మము.

రాజు సం వి న్. పుం. (ఇది తలుచు తత్పురుష

సమాసాంతమున పుంలింగమున అకారాంతమును స్త్రీలింగమున ఈకారాంతమును నగును.

ఉదా: ఖగరాజతురంగః. రాజ్ఞీ, బహువ్రీహిని స్త్రీలింగమున నకారాంత, ఈకారాంత, ఆవారాంతములును నగును.

ఉదా: బహురాజానౌ, బహురాజ్ఞే, బహురాజ్ఞ్యౌ. మఱియును స్వార్థము ప్రధానమగునపుడు తెనుఁగున నుత్వదుజ్లోపములగును. ఉదా. విమతరాజు, రాజు, ఖగరాజు.

స్వార్థప్రధానమగునపుడు త్వదుజ్లులగును.

ఉదా; హతరాజుఁడు. ఈ "రాజు" అను పదము, తత్సమమేయని చిన్నయసూరి, తిమ్మకవి మొ. వారి సిద్ధాంతము. వైకృతముగూడ గలదని కొందఱు.)

1. ఱేఁడు, నృపాలుఁడు.

ఆ. విదురరాజు పాండువిభునకుఁ జేయించె, నన్యలోకహితములైన విధులు. భార. ఆ. 5. 127.

ఉ. రాజవివేకియై నిరపరాధమహీసురవత్సుని ... వధూవ్యాజమునన్ వృథాకుపితుఁడై ... వధియింపఁగఁ బంచె... విక్ర. 3. 67.

గీ. రాజుగాఁడన్న కంబమురాయఁడితని, వేసము మేలుబాగెముసేసియుంట, నిపుడు గనుఁగొంటిమి ... యయా. 1. 120.

సీ. ... ఒడయఁడుదొర, రాయఁడురాఱేఁడు రాజేశ మీఁడన నరపాలసంజ్ఞలై పరఁగుచుండు.. ఆం. భా. 2. 193

కం. కాదనక వేగవేఁగక ... రాజువలచినదే దేవుల సానియనఁగఁ దెలియమె నిన్నున్.

ల. వి. 4. 80.

2. రాచవాఁడు, క్షత్రియుఁడు. 3. యుధిష్ఠిరుఁడు, ధర్మరాజు. 4. ఇంద్రుఁడు. 5. చంద్రుఁడు. 6. ప్రభువు, యజమానుఁడు. 7. పృథుచక్రవర్తి. 8. యక్షుఁడు. 9. సోమవల్లి (కే. ని.).

విశ. తనజాతియందు శ్రేష్ఠుఁడు, ప్రధానుఁడు. ఈ యర్థమున నిది సమాసమందే ప్రయుక్తము)

రాజేంద్రుఁడు. సం. వి, పుం. రాజాధిరాజు.

శ్లో. చతుర్యోజనపర్యంతమధికారీ నృపో భవేత్,
యోరాజాత చ్ఛతగుణ స్స ఏవ మండలేశ్వరః,
తస్మాద్దశగుణో రాజా రాజేంద్రః... (వాచ.)

రాజ్ఞీ. సం. వి. ఈ. స్త్రీ. 1. రాణి, రాజుభార్య. 2. సూర్యునిభార్య. 3. కాంస్యము, కంచు.

రాజ్యము. సం. వి. అ. న. 1. ప్రభుత్వము, చక్రవర్తిత్వము, దొరతనము. 2. రాజాధికారమునకు లోఁబడినదేశము, రాష్ట్రము. 3. రాజశాసనము, ఏలుబడి దేశపాలనము. 4. లక్ష గ్రామములపై అధికారము.

శ్లో. లక్షాధిపత్యం రాజ్యం స్యాత్. సామ్రాజ్యం
దశలక్షకే, శతలక్షే మహాకాని, మహాసామ్రాజ్యముచ్యతే. (వాచ.)

రాజ్యలోభము సం. వి. అ. పుం. రాజ్యాశ, రాజ్యమధికము చేయవలయునవెడి కోరిక.

రాజ్యాంగము. సం. వి. అ. న. రాజ్యపరిపాలనకుఁ గావలసినది. (స్వామ్యమాత్య సుహృత్కోశ రాష్ట్రదుర్గ బలరూపమగు రాజ్యసాధనము.)

రాజ్యాభిషేకము. సం. వి. అ. పుం. రాజ్యమున రాజును స్థాపించుట, రాజుయొక్క పట్టాభిషేకము.

రాటనము = రాట్నము. (సం. రహాటః.) 1. చెఱుకు గానుఁగ.

కం. ఎగయుశిరంబులు వడమున, గొంగ్రమ్మెడు రక్తజలము లొలుకుచు భువిపై, మగుడఁ బడుఁజూడఁ గడురంగుగ నోలిన రాటనమున గుంద్రలపోలెన్. కు. సం. 11. 787.

2. నీరుచేఁదుయంత్రము.

ద్వి. కీలుపొందించి యాక్రియరాటనములు, వాలియాడించు నా వడ్రంగియతఁడు.
బస. పు. 4. 65. పం.

3. గానుఁగ.

గీ. అప్రతిష్ఠాఖ్య నరకంబునందు దుష్ట, నరునిఁ
ద్రిప్పుదురొగి రాటవములఁగట్టి.
మార్క 2 68.

రాటము¹ వి. మల్లబంధ విశేషము.

ఉ. వ్రేసిన లేదు బంతియని వ్రేటున వెంబడిఁ
జొచ్చి బిత్తఱిన్. డాసి బెళాన లాగెను తటా
లున వ్రేసి గుణంబు రాటమున్, సీసము ...
మేల్ జెగజెట్ల కైవడిన్. ప్రబంధ, 790

రాటము². వి (సం. రాష్ట్రిమ్.) జనసమ్మర్దము (శ. ర.).

రాటవము వి. మల్లబంధ విశేషము

వ. ఖేచరు లగ్గించి యగ్గడింప నగ్గోపకుమారుండు పాటవంబువను రాటవంబునకుం జనివెన్నెక్కి నిక్కిన నక్కంసభటుండు.
భాగ, 10. పూ 1345.

రాటి సం. వి ఇ పుం. వశీ స్త్రీ యుద్ధము.

రాటు. వి, (సం. రాష్ట్రిమ్) ఉపద్రవము, శ్రమము (చూ. రాట్పడు).

జ. రాట్పడు.

రాట్టు సం వి ట్ పుం రాజు, ప్రభువు

విణ స్వజాతి శ్రేష్ఠుఁడు, శ్రేష్ఠమైనది.

రాట్నము = రాటనము. వి (సం రహాటః)

1. చెఱకు గానుఁగ.

మ. ఇలకు న్వ్రేఁగుగఁ బండి తీగవవపుండ్రేక్షు
చ్ఛటల్ దీపు లగ్గమై ప్రాల మరున్స్వనంబు
లెసఁగంగాఁ ద్రిప్పురాట్నంపుగుం, భలునాఁ
దేనెకోలంకులం బోఁలిపా అన్విచ్చు పంకేరుహాం,
బులనాడెందులసంపఁ దేఁటివలయంబుల్ ఝార
ఝుంకారముల్. అము. 4 152.

ఉ. ఓసిగయాళికాన వను నుగ్రు వెలుంగవె రోస
మెత్తినం, దోసమెఱుంగ వీటఁగల తొయ్యలు
లెల్లను గుంపుగూడినం, గ్రాసముచెంద నీ
గళము రాట్నమునం బిగియించి నెతునో,
కోసుకతిందునో. శుక 2 478.

2. నూలువడుకు యంత్రము, ఏకులరాట్నము.

కం. వడిదారము చెవులుం ద్రొక్కుడు పలకయుఁ
దిండు కదురు గుంజలునుం ద్రొక్కుడుబొమ్మ
యునుం ద్రిప్పుడు, పుడకయునుం గలుగు రాట్న
ములు గైకొనుచున్. శుక. 2. 420.

సీ. అనయంబుఁ బుత్రు తిన్నని తొక్కుపల్కు
లాలింపని చెవులు రాట్నంపుఁ జెవులు.
చంద్రా 1. 53.

సీ. తంతు సంతతి .. సముత్పాదనయంత్రంబు
రాట్నముంచనఁగను రహికెక్కు.
అం. భా 2 294.

3 ప్రత్తిరాట్నము, ప్రత్తిని దూదిసేయు యంత్రము

గీ. దూదిపాటలఁ దేనియల్ దుముకుచుండఁ,
జెఱుతొడల నంటఁగాఁ గోక నెఱిక బిక్కి-
ఱియ వడంచుచుఁ గూర్చుండి రెడ్డిపడుచు,
జిగిజంగన రాట్నంబుఁ ద్రిప్పుచుండె
ఉ హరిశ్చ. 4 24.

4. జలయంత్ర విశేషము

ఉ. ...కాలువల్, బాయలుగాండ్లు నూతులును
బావులు రాట్నములున్ జలార్థమై, సేమఁగ
నయ్యెఁగాక పని సేయని నాగవి లాము
వృట్టు నే. ద్వా. 3 70.

రాట్ప(టుప)డు. అ. క్రి. (√ రాట) శ్రమనొందు.

ఉ. బింబఫలాధరోష్ఠి మణిభిత్తిపుటంబులయందు
నాత్మబింబంబు గరావలంబన సమ్మగ్ధముగా
మదిఁగోరుఁ గేలి, సౌధంబునయిన్ సమున్నత
నితంబపయోధర భారగౌరవా, రంబ నఁ గోమ
లాంగకము రాట్పడఁ గేలివిహారవేళలన్.
కాశీ. 4. 210.

రార సం. వి. = రాధ (కే. ని.)

రాడి సం. వి. = రాటి.

రాడు వి. ఔ. (బ. రాడులు, ౦ బులు) గుంజ స్తంభము.

సీ. .. గీ ... పొలంబు దుండుగలమళ్ల యేఱులఁ దూలిరాడు, చిక్కనేతాలపాడులు సీమఁ జనుచు. ఆము. 6. 13.

గీ. ధరనిదాఘవాతాహతి నెరియకుండ, వివిధ మాల మంటపము గావించె నవఁగ, నొప్పె నీలాభ్రపటల మచ్ఛప్పురమున, రాశులన వెల్ల దెస వానకాఱు లమరె. కు. సం 6 754.

ఱ, రాపడు

రాధ. సం. వి. ఆ. స్త్రీ. 1 వెలుఁగు, ప్రకాశము. 2. గౌడరాష్ట్రమునఁ బ్రధాన పట్టణము పేరు 3. అందము, శోభ.

రాధము. సం వి అ పుం పిచులము, ఒకానొక చెట్టు (వృ. వి.).

రాణ = రమణ వి. 1. ఒప్పిదము.

రగడ. పోణిమిగ వకుళ కుజపూగములఁ బాగముల రాణ దనరారెను బరాగముల,... రాఘవ. 2. 6.

2. రక్తి గానమాధుర్యము.

సీ. నీ విలాసమచర్చికావిశేషమనుమీ సంగీత సాహిత్య సౌరభంబు, నీ కటాక్షశ్రీవిపాక భేదమనుమీ వేణువీణాదుల రాణలెల్ల. ప్రభా. 3. 114.

శా. వజ్రాంకోపలసౌధవీథికలపై నింపొంది చిత్రంబుగా, వీణెల్ కేలధరించి రాగలహరీ విస్ఫూర్తి మైఁజొక్కుచున్, జాణల్ సాధ్యకుమారు లాగమ విధాన స్నిగ్ధగానంబులన్, రాణల్ మీఱఁగ నాలపించెదరు చిత్రప్రీతిమై వింటివే. సుద. 5.19.

3 ప్రేమము, అనురాగము.

సీ. కానలోఁదారు మృగంబుల కైవడిఁ గైకొని యసమాస్త్రకర్మకలవఁ, దవరు చొక్కపురాణ మునిదంపతులు దమకంబులు దేర నెయ్యంబుమీఱ. రాఘవ. 1. 20.

(భారతార్థమున.)

ఉ. వీణియమ్ముట్టుటల్ మిగుల వింతలు పెంపుడు చిల్కకోదతో, రాణదలిర్పఁ బల్కుట గరంబు బవ్రు రూపము... కళా. 6. 212.

4. అసక్తి

ఉ. ... శ్రీరంగనివాసుఁ డేఁతయును రాణ దలిర్పఁగ డేఁగవేఁటమై, వంగన లున్న చోటికి నొయారపుబాగులు మీఱవచ్చి ... పరమ. 3. 145

5. వేడుక, కుతూహలము.

సీ ఆనవనక్షోణియందును సరసులగ్రిడి నిష్ట పురాణపరిచితిఁ బ్రియమందెదు. రాఘవ.1.19.

(భారతార్థమున.)

6. అతిశయము, ఆధిక్యము.

ఉ. ఆణిమెఱుంగుముత్తెపుటొయారపు ముగ్గులు రత్నదీపికాశ్రేణులు ధూపవాసనలు హృద్య నిరంతర వాద్యఘోషముల్, రాణఁ బొసంగఁ బ్రోలు మిగులం గనువిందొనరించు నిత్యకల్యాణముఁ బచ్చతోరణమునై జనులందఱు నుల్లసిల్లఁగన్. విజ. వి. 1. 19.

సీ. రాణనొప్పారు నిస్సాణరావంబులు కాహళరావముల్ గ్రందుకొనఁగ ... భా. రా. బాల. 687.

సీ. పచ్చని పలురుముంజి పనివాగెపక్కెర పారసికల్లంబు పట్టమయము, రాణనొప్పారు పై పలాణంబు సింగిణితళుకుల కోరుల తరకసంబు. మనుచ. 4. 28.

7. విధము.

వ. ... చెలికానిచేడ్పున విడుదులం జూచుచుఁ దూణంబురాణ వెనుదవిలిపోవుచుఁ బథికజనుండన పల్లీకవాసులం జూచి మరలుచు ... చంద్రా. 6. 93.

ఱ: రాణించు, రాణింపు, రాణింబు, రాణిల్లు.

రాణము. సం. వి. అ. న. 1. పత్రము, ఆకు. 2. నెమిలితోఁక. (విల్యమ్సు.). పుం. నాదము, ధ్వని.

వ. మఱియు నిక్కలాచల సంతానంబు ... పాడు వేల్పుగణిక పాణిరిత మాణిక్యవీణా మధుర రాణామృతంబులం గరంగి .. వసు. 2 11.

రాణి వి (సం. రాజ్ఞీ. ప్రా. రాణీ.) 1. రాజభార్య. (చూ. రాణివాసము).

2 భార్య

గీ. పుండరీకాసనమునఁ గూర్చుండి మదికి, నించు వేడుక వీణవాయించుచెలువ, వలువరాణి మహాత్మలో వెలయుఁగాత... మనుచ. 1. 5.

సీ తలవాఁకిటను రాణిఁ నిలిపి సమ్మతిఁ జెందెఁ దన రాయసమునకుఁ దప్పుగాదె...ఇందు. 1. 145.

జః రాణివాసము, రాణివాసి.

రాణిక. సం. వి. ఆ. స్త్రీ. గుఱ్ఱపుఁ గళ్లెము (ఆ. ని).

రాణించు. అ క్రి. (√రాణ.) 1. ఒప్పు, శోభించు.

శా. ఆలాపంబులఁ బెక్కు నేమముల తాయంబుల్ ప్రయోగంబులున్, దాళంబుల్ మొరయంగ రాగముల తానాతానమానంబులన్, డాలన్ రక్తియు రేఖయున్ సరళియున్ రాణింపఁ గద్రైవ్ష్ణవి, శీలాచిహ్నితగీతముల్ మహతిఁ బల్కించెన్ విచిత్రంబుగన్.
వరాహ. 11 35.

ఉ. ఎంచఁగ మేచకద్యుతివహించుట సోగలవంగఁ దాము రాణించుట వెమ్మిమైఁ గడు గణింపఁగఁ బొల్చుట దావిభూతిచే, మించుట నాలతాంగి మనుమించు కురుల్ సరియై తనర్చియున్, బించములై చరించె నలిపించె ఘనాఘన చిక్విలాసతన్. విప్ర. 2. 45.

సీ. రమమాడ్కిఁ గమలజురాణి రాణింపంగ వాణి మాడ్కిని లక్ష్మివలన మించ. ఇందు. 1. 106.

2. ఇష్టమగు.

కం. ప్రాణేశ్వరుండు గడుని,ద్రాణత నున్నాఁడి దేమొ తన కన్నులకున్, రాణింపనో యితనికి మగ,పోణిమియే లేదొ యనుచుఁ బొక్కుచు మదిలోన్. శుక. 1, 202.

3. సంతసించు

ద్వి. అవనిజ ఘనశోకమంతయు మాన్ప, రవి మానుమునసెల్ల రాణింపఁజేయు, వచ్చెనో యనఁగ నవ్వవచరేశ్వరుఁడు, అచ్చుగా నాగిరి యల్లనడిగ్గి.
రం రా. కిష్కిం 199. పు 16 పం.

4. అతిశయించు

గీ. మన్ను గేస్తుఁడు వగ్గియు మిన్ను సిరుఁ, బ్రొద్దు వెలగాడ్పు లెవ్వాని రూపులయ్యె, నట్టి తెలిగట్టు మన్కిపట్టైనదిట్ట, యొరపు రాణింపఁ గల లోన నొక్కనాఁడు. నీలా. 1. 12.

(ఇది కొన్ని యెడల వాక్యాలంకారముగాఁ బ్రయోగింపఁబడును.)

కం. రాణించి షడ్జమంజుల, వీణాలిఁక్వణనమలర విలసితవేణు, క్వాణవధురీణమగువర, గాణిక్య మనోజ్ఞ మధురగానము వినియెన్.
భా. రా. కిష్కిం. 435.

రాణింపు. వి. (రాణించు) ఒప్పిదము, సొగసు.

ఉ. పెంపరయంగ నొక్కయెడఁ బిచ్చల మద్యోను మేనఘర్మముల్, కంపనలీల నొక్కయెడఁ గంటకితంబగు వన్యకామినిన్, సొంపుగనీకు నాయకుఁడు సొమ్ములఁ బెట్టుచుఁ జూచి సంతరాణింపుగ లేమరో యెటచనిత్వెనో మాన మెఱుంగ లేమియున్.
శృం. రస 1. 11 పు. 20 వ.

రాణింబు = ణింపు. వి. (√రాణించు). ఒప్పిదము, సొగసు.

సీ. బింబంబుడంబు రాణింబు రాణించు కెమ్మోమని వాఁ డెవతేని రవివాఁడు ఇందు. 4. 22.

రాణిల్లు = రాణించు. (√రాణ) ఒప్పు, శోభిల్లు.

వ. అట్టి సమయంబున నట స్వయంవరోత్సవంబు నకు ... గోమేధికత్సరుద్యుతి స్ఫూర్జిత కృపాణి పాణి రాణిల్ల భవదీయవిమత రాజన్యమానసంబుల నెపుడు నెపుడు నెడఁ

బాయక యున్న దాననని ...

చంద్రా. 5 124.

రాణివాసము. వి. (రాణి+వాసము). 1. అంతఃపురము, అంతిపురము.

గీ. నవ్యపుష్ప కింకారోహణము లొనర్చి, రాణివాసంపుసతులు పార్శ్వములఁ గొలువ, భద్రగజ మెక్కి మారాజు ప్రాభవమున, నస్మదాశీరవని కేఁగినాఁడు నేఁడు.

ఉ రా. 3 186.

గీ. .. రత్నకాంతులు వెలయఁగ రాణివాస సతుల సేవలఁ జొక్కు శ్రీపతినిఁ గాంచి.

దశా. 4. 103

(ఇట "ము" లోపము చింత్యము)

గీ. ... నగరనఁగ రాజగృహనామ, ధేయమొ రాణివాస మంతిపురమనఁగ, నలరు శుద్ధాంతము, ఆం భా. 2. 18

2. అంతఃపురస్త్రీ, రాజు యొక్క భార్య.

వ ... వ్రతోద్యాపన కనియును, వ్యాధిమాను కోనటియును తెప్పించిన నారాణివాసంబు గుప్తాగుప్త ప్రకారంబులం బంపుద్రవ్యంబు...

ఆము. 4 58.

సీ. విదితంబుగ విచిత్రవీర్యుని రాణివాసములకు నడిదెచ్చి చనినవాని. విప్ర. 4. 44.

సీ బ్రహ్మకుఁ బట్టంపురాణివాసంబయ్యె రాజసక్రీడాభిరతులఁ బోక. కాశ. 2. 7.

గీ గౌరి యొక్కతె యాకాశగంగ యొకతె కాళి యొక్కతె దక్షిణకాళి యొకతె, నలుగురను శంభునకు లోకనాయకునకు, రాణివాసంబులను రాగరసము పెర్మి.

భీమ. 3. 95.

3. భాగ్య. పెంప్లము.

ఉ చుక్కల రాణివాసముల సోయగపుంజనుదోయి త్రొక్కునం, జిక్కనవైన యక్కు యదుసింహుఁడు బాణపరంపరాహతిన్, వ్రక్కలు సేయ... పారి. 5. 10.

4. చెఱఁ జేపడిన జేజే రాణివాసంబుల అతి నిద్దురలతో నడుగులొత్త. రామా. 9. 144.

రాణివాసి. వి, (రాణివాసము+ఇ^3. అని శ. ర.) అంతఃపుర స్త్రీ.

ఉ. ఓసరిపోయె నిల్వెడలకుండ నయో నను రాణివాసిగాఁ, జేసితొ తొత్తులం బనులు సేయఁగ నిచ్చినఁ బోలదంటనే, వాసికిఁ బోరనన్నుఁ గడవంబిని పాటలు సేయు వారతే, రి...

వేం. పంచ 1. 249.

రాణువ. వి. 1. సేన

ద్వి. రాచేముత్తముటెక్కు రాణువ యుక్కు, గోచయంబుల దీఁడుకోమట్ల మెండు.

ద్వి. శి సా. 1. 8. పా. శ. పం.

కం. అంతటఁ బెఱరాణువ హాను, మంతుం డను పేరఁ బరఁగు మాస్టీని మదా, క్రాంతుని గెలిచెదనని నిజ, కాంతుఁడు చనఁ డొడుసు మాలెగద యిపు డనుచున్.

కం. ఓపాపాత్మక లోనికి, పొమ్మని చనవొసంగ రాణువయెల్లదాన్, నీ పార్శ్వంబుగఁ జేసి మహాపరమాప్తునిగ నడపనాదట నిన్నున్.

సాంగ. 7. 161.

2. పరివారము.

కం. మునుకొని తత్ప్రకృతంబున, దన శక్తియు దేశకాలధర్మము నృపవ, ర్తనమును రాణువ సంచును, గని మాటాడంగవలయుఁగద సభలోనన్. శుక. 196.

చం. సరసుఁడు మంచివాఁడు గుణశాలి వివేకి పరోపకారి యం, దఱికిని దైనవాఁడు నెఱదాత మహాత్ముఁడు నేతగాఁడు నేర్పరి యని రాతు రాణువలు బంధువులున్ గొనియాడ నెప్పుడున్, మెఱయుచు నుండుఁ జూచియును మేమిఁక వేఱ నుతింప నేటికిన్.

మల్లుపు. 1. 25.

రాత. సం. వి. ఆ. స్త్రీ విహారిణి, తిరుగు నలవాటు గల స్త్రీ.

రాతనము. వి. (రాయి+తనము.) శిలాత్వము, రాతితనము

సీ. సుమనోవతంసమౌచును బుణ్యజనులకీ దని
మిషేంద్రమణి రాతనమదెంద. దశా. 1. 63.

('రాజుతన' మని రెండవ యర్థము.)

సీ. భారతీనాథుండు ప్రణతచింతామణి రాతనం
బూనియు రక్తినెరవు, ... గీ. అతని భజి
యింప మనకోర్కులబ్బుటరుదె.
ఉ. రా. 2. 159.

(ఇట రెండవ యర్థమున 'రాజసత్వ' మని భావము)

రాతపము. సం. వి. అ. న. రాగపాషాణము. (వై. ని.)

రాతబిసి వి. (రాచే+తబిసి). రాజర్షి, విశ్వామిత్రుఁడు.

కం. అడుగుం దమ్ముల గూరిమిఁ గడిగి తగం
గాఁవించి కరమలరుచు ని,ప్పుడు వచ్చిన పని
యేమని, యడిగిన రాతబిసిఁ జూచి యాయన
తోడన్. యయా. 3. 4.

రాతము. సం విణ. (అ ఆ అ.) ఇవ్వఁబడినది. వి. న. దానము.

రాతి. సం. వి. ఈ. స్త్రీ. = రాత. (కే.ని.).

రాతికొడుకు. వి. (రాయి+కొడుకు). మండూకము. కప్ప.

గీ. విషమశరుఁడేయు తూపుల వేట్ల నెన్న, వాఁడు
వాథూలముని శాపవర్ణతతుల, రాతికొడుకైన
యిల్వలా రాతిచుట్టు, మనసు గరగించి మమ
తలఁబెవఁగెఁ గాన. పాండు. 5. 314.

విణ. నిశ్చలుఁడు.

గీ. గొంటుబావఁడు శారాతికొడుకుఁబోలె, వట
వలకులోను గాకయుండుటకుఁ దోడు, వన్ను
వదవద వణఁకించి నలఁపవలసి, వర్షమిదె
యూఁదయును తాను వచ్చెననుచు.
విప్ర. 8. 66.

రాతిగొరక. వి. (రాయి+గొరక.) మత్స్యవిశేషము.

సీ. ... మిసికల్లిరుజుతేలు మీనుదొల్లిక రాతిగొరక
మారవుమును గుంటముక్కు,గీ మోరపక్కియ
దొండును... హంస. 4 187.

రాతిపోటు. వి (రాయి+పోటు). త్రవ్వినపుడు భూమిలోపల రాయి తగులుట.

గీ వెల్లితలగాక క్రిఁజెవల్ వేరుపరుపు, రాతి
పోటునులేని భారాటినేల. విప్ర. 2 18.

రాతిబదనికె వి. (రాయి+బదనికె) పర్వతముల పైఁబుట్టు ఔషధివిశేషము.

సీ చోఱపప్పు పితఃర్జూములల్ ద్రాక్షలు తేనె
కాపళ్లు రాతిబదనికెలు. ప్రబంధ. 133.

రాతియుప్పు వి. (రాతి+ఉప్పు.) సముద్రమందు పుట్టెడియుప్పు, అక్షీబము (శ, ర.).

రాతిరి వి (సం. రాత్రిః) రేయి, నిశి

ఉ రాతిరి మూషకంబు వివరం బొనరించి కరండ
బద్ధమై, భీతిలిచిక్కి యాఁపచెడి పెద్దయు డస్సిన
పామువాత సంపాతముఁ జెందె దానిఁ దిని
పాము దొలంగె బిలంబు త్రోవనే
భర్తృ. 1. 88.

గీ. మొగులుమై చీకటుల నెక్కుటిగి మెఱుఁగులఁ
బగలు రాతిరి రాతిరి పగలుచేసె
రాము. 4. 109.

సీ. రెయిరేయిరాతిరి రేతిరనఁగను రజని పొల్పును.
ఆం. భా. 1. 94.

రాత్రకుఁడు సం. వి. అ. పుం ఒక సంవత్సరము లంజెయింటఁ గాపుండువాఁడు (కే. ని)

రాత్రి. సం వి. ఇ. ఈ. స్త్రీ. 1. రాతిరి, రేయి. 2. పసుపు.

రాత్రించరి సం. వి. ఈ స్త్రీ. రాక్షసస్త్రీ.

రాత్రించరుఁడు, సం. వి. అ పుం రాక్షసుఁడు.

రాత్రిందివము సం అవ్య. రేయుంబవలును. అవిచ్ఛిన్నముగా, విరామములేకుండఁగా.

రాత్రిక సం. వి. ఆ. స్త్రీ. రాత్రి.

రాత్రికరము. సం. వి. అ. పుం. కర్పూరము.

రాత్రికరుఁడు. సం. వి. అ. పుం. చంద్రుఁడు

రాత్రిచరి. సం. వి. ఈ. స్త్రీ. రాక్షస స్త్రీ

రాత్రిచరుఁడు. సం. వి. అ. పుం. (రాత్రులఁ దిరుగువాఁడు.) 1. చోరుఁడు, దొంగ. 2 రాత్రుల యందుఁ గావలి తిరుగువాఁడు, రాత్రులందు ప్రహరితిరుగువాఁడు 3 రాక్షసుఁడు, పిశాచము.

రాత్రిజము. సం. వి. అ. న. నక్షత్రము (విల్యమ్సు)

రాత్రిజలము. సం. వి. అ. న. మంచు, హిమము, (ఆ. ని.)

రాత్రిజాగరదము. సం. వి. అ. పుం. (రాత్రుల నిద్ర గానీయనిది). మశకము, దోమ,

రాత్రిజాగరము. సం. వి. అ. పుం. 1. కుక్కుటము, కోడి 2. శునకము, కుక్క (కే. ని)

రాత్రిపుష్పము సం. వి. అ. న. కలువ

రాత్రిమరుఁడు. సం. వి. అ. పుం. యమదూత యగు రాక్షసుఁడు (త్రి. ని.).

రాత్రిమణి. సం. వి. ఇ. పుం. 1. చంద్రుడు, 2, కర్పూరము.

రాత్రివాసస్సు. సం. వి. స్, న. 1. రాత్రులఁ గట్టుకొనెడి వస్త్రము, 2. చీకటి, అంధకారము.

రాత్రివిరామము. సం. వి. అ. పుం. ఉషఃకాలము, అరుణోదయకాలము.

రాత్రివిశ్లేషగామి. సం. వి. న్. పుం. చక్రవాకపక్షి.

రాత్రివేదము. సం. వి. అ. పుం. కోడిపుంజు.

రాత్రివేది సం. వి. అ. పుం. కోడిపుంజు.

రాత్రిసత్రము. సం. వి. అ. న. ఒకానొక యాగము (వాచ.).

రాత్రిహాసము సం. వి. అ. పుం. తెల్లకలువ, శ్వేతోత్పలము.

రాత్ర్యంధుఁడు సం. విశే. (అ. ఆ. అ.) రేచీకటివాఁడు, నిశాంధుఁడు,

రాధ. సం. వి. ఆ. స్త్రీ. 1. గోలోకమందుండు పరమాత్మకు అర్ధాంగియైన శక్తి. 2 కృష్ణుని ప్రియురాలగు గోపిక. 3. కర్ణుని పెంచిన తల్లి — అధిరథుని భార్య. 3. విశాఖానక్షత్రము 4, వైశాఖ శుక్లపౌర్ణమాస్య.

రాథంతరి. సం. వి. ఇ. పుం ఐరావతము ఇంద్రుని యేనుఁగు (వై. ని.).

రాధన. సం వి ఆ. స్త్రీ. పూజనము.

రాధనము. స వి. అ. న. 1. సంతోషము, తృప్తి. 2 సంపాదించుట, పొందుట. 3 సాధనము.

రాధము. సం. వి. అ. పుం. వైశాఖమాసము. విశే. (అ. ఆ. అ.) విశాఖానక్షత్రమందు జనించినది. (కే ని)

రాధస్సు సం. వి. స్. న 1. అన్నము, 2. ధనము. (కే ని.)

రాధారమణుఁడు. సం వి. అ. పుం కృష్ణుఁడు. (శ్లే, రాధాకాంతుడు మొ.).

రాధి. సం. వి. ఈ. స్త్రీ, వైశాఖ శుక్ల పౌర్ణమాసి.

రాధిక సం వి. ఆ. స్త్రీ. రాధ.

రాధేయుడు, సం. వి. అ. పుం. కర్ణుఁడు, రాధాపుత్రుఁడు.

రాద్ధము. సం. విశే. (అ. ఆ. అ.) 1. వండఁబడినది, పక్వముచేయఁబడినది. 2. సిద్ధము చేయఁబడినది.

రాద్ధాంతము. సం. వి. అ. పుం. సిద్ధాంతము, స్థిర పఱుపఁబడిన విషయము.

రాద్ధాంతితము. సం. విశే. (అ. ఆ. అ.) సిద్ధాంతము చేయఁబడినది, సప్రమాణముగా స్థిరపఱుపఁబడినది.

రానిరాబారి. వి. (రాచ + నిరాబారి) రాజర్షి. విశ్వామిత్రుఁడు.

గీ ఎల్ల చెట్టులు నలర నబ్బల్లి దంపు, రానిరాబారి
నెల మన్కిగోన మెఱయు ...

అచ్చ. రా. బాల. 117

రాపట్టి. వి. (రాచే+పట్టి) రాజకుమారుఁడు.

కం. కనుమూసినఁ గనువిచ్చినఁ, గనుపుల విలుకాని
వ్రాయఁ గణఁగిన నేవేల్పును దలఁచిన రాప
ట్టియ, కనుపట్టెడు నెట్టులోర్వఁ గలఁ గలకంఠి
రా. వి. 4. 22

రాపడు[1] అ. క్రి. (రాయి + పడు) 1 రాయి యగు రాయివలెనగు

మ. శమి మూర్ధన్యురాణి రాపడినమై జాడ్యాంబు
మున్క్రొంటి చాపమునం గల్గు గురుత్వమూనఁదవ
రాపత్వాంబుకనద్రిష్టి వార్ధి మహోద్య ద్వేష
దోషముగ్రదశవక్త్రిభృచ్ఛిరోభారమున్, శమ
మొందింపఁగ వెజ్జురాలయిన కాంతన్ భక్తి
భావించెదన్. చంద్రా. 1. 2.

చం. చొరని బిలంబులున్ వెదకఁ జూడని
క్రంతలుఁ గాలు రాపడం, దిరుగని త్రోవలుం
గలవె చేరిన యసురకోటి కచ్యుతా ...
ఉ. హరి. 1. 181.

2. దృఢపడు, గట్టిపడు.

ఉ. .. సూత్రి మోపికుం, ఒట్టుచుఁ దెట్టియల్
దరులు బల్విగఁ జేర్చుచుఁ గట్ట రాపడన్
మెట్టుచు యోజనార్ధశత మాత్రము గట్టిం
వాఁడు వానరుల్. భా. రా. యు. 272.

రాపడు[2] అ. క్రి. (రాపు + పడు) రాపిడిపడు, రాపుడుపడు.

శా. పగ్గంపున్ బలుబిల్వ రాపడఁగమన్ బ్రాఁగెంపు
టూచాయలన్. డిగ్గం ద్రావిన వారుణాబ్జ
గృహవాటీభాగ్రమాసంచల, ద్దృగ్గాఢ స్తనకుంకు
మద్యుతులతో ... ఉ. రా. 4. 253.

సీ. బింకంపు పాములవంక రాపడి నెలవంకపై.
బూనిన వానిమాని .. వసు. 1. 76.

రాపడు.[3] అ. క్రి. (రాడు + పడు.) మ్రాన్పడు. స్తంభించు.

గీ. రాపడియె సోమమతి సాంద్రశాపమునఁ గ.
రంగె హేమాభిధాన నిర్జరలతాంగు, లిట్టు
దనుఁ జూచి సిగ్గుపాటెనయ వినయ, వినతయై
యున్న నగరాజతనయఁ జేరి. వసు 5. 14.

రాపాడు స. క్రి. (√రాయు). రాయు.

మ. వలిఁ గేల్దమ్ముల చాయఁ గెంపులబలెన్ రంజిల్లఁ
నమ్మృత్తియంబులు రాపాడుచు దోయిలింపు
చును... దలఁబ్రాల్వోసె నెంతరాచే నెలకున్
దార్కొన్న కెంకెంగెం దగన్. యయా. 4.111.

అ. క్రి. ఒరయు.

సీ. తలకెక్కు వలపునఁ దగులు శూర్పణఖ
ముక్కును జెవుల్ రాపాడుకొనిన చోటు.
సారంగ. 1. 109.

అ. అన్నగంబుపొంతఁ బన్నగాభరణుని, నిలయ
మొప్పు వప్రవలయ మొప్పు. గోపురంబుతోడ
జేపున రాపాడు, గోపురంబుతోడఁ గొమరు
మిగిలి. విక్ర. 5. 71.

రాపిడి. వి (√రాచు) సంఘర్షణము, ఒరయిక.
(దీని యామ్రేడితరూపము 'రారాపిడి')

సి. మూలాశ్మ సంఘాతముల రాపిడిని జేసి కమ
రంబు సుఖయించి నన్ను మోడ్చె. హరి. 6. 60.

శా. రారాపిళ్ల భుజాంగదంబుల మణుల్ రాలంగ
విద్యాధరుల్, గారా మె [illegible] సత్తి కొండ్రు
వను... మను. 4. 26.

రాపు. వి. (రాచు). 1. రాపిడి, సంఘర్షణము.
(దీని యామ్రేడితరూపము. 'రారాపు.')

గీ. రంభ సింహాశ్రమఫల సమగ్రంబు గాఁగ, నమృత
దివ్యాన్నభిక్ష కామారికొసఁగె రాపుఁ జిన్నెల
వడుమ రారాజుపట్టి, పట్టి యొత్తిన నఖరేఖ
బయలుపడఁగ. హర. 5. 43.

చం. .. [illegible] దమినింపఁ ద్రొక్కి వగ
తక్కులు చెక్కులులేని [illegible] కల
హించి మించు పెనురాపులు [illegible] నేఁచ
నెమ్మదిన్. శుక. 2. 378.

సీ. రతిదేవి సెజ్జగు రారాపుఁ జన్నులు గడు కన్నె
లకు నిప్పుగడలు కొలువ ... నైష. 7. 41.

మ... వాసనికే యీడగు రాజుఁ జూచి మయి
పెచ్చన్ మట్టుగానున్నవా, రవికే కాదిది
యేడ్చి యని సఖిన్ రారాపుఁ జేసెం గడున్.
రా. వి. 5. 62.

కం. రారాపు లేల సేసెదు, రారా ననుఁ జలువ
కలువ రారామేడన్, రారాయని చలిరాకు
జి,రారాయని కేళి నేలరా రాకొమరా.

సారంగ 2 128

2. నింద, అవ్య.

ఆ. ఓ కుమార ఇట్లు వోకుమారాపులఁ, దేకుమా
రహస్యదేశికులకు, నీకు మారమణుని నెయ్యంబె
తగునుగా. నీ కుమారమణుల నెయ్యమేల.

శుక. చరిత్రము 3. 144

జః రాపడు^{2}.

రాపుడు. వి (రాచు) రాచుట (శ. ర.).

రాపుడురాయి. వి (√రాపుడు) గోడలు లోనగునవి నునుపగుటకై రాచెడు రాయి (శ. ర.).

రాపులుఁగు. వి. (రాచే + పులుఁగు.) కంకము, రాబందు.

గీ. కాకములు రాపులుఁగులును గ్రద్దలు నుప్పు,కం
బులును మానసము వికలంబు సేయ.

భార. స్త్రీ. 2. 9.

ద్వి. కొక్కెర బెగ్గురుకొంగ రాంపులుఁగు...

ద్వి. హరిశ్చ. పూ. 623 పం.

రాపూవు వి (రాయి+పువ్వు) అశ్మపుష్పము.

గీ. ...రాపూవనంగ నశ్మపుష్పంబు వెలయును.

ఆం. భా. 2 61.

రాపొడి. వి (రాపు + పొడి.) ఆకురాయి మొదలగువానితో రాచిన బంగారు మొదలయిన వాని పొడి.

గీ. ... నీరజాప్తు, సానఁబట్టిన రాపొడివల్లి.

మనుచ. 2. 86.

సీ. ... రాపొడి నా ఘృష్టరజము చెలఁగు...

ఆం. భా. 2. 275.

రాబందు వి. రాచపులుఁగు. (శ. ర.)

రాబడి. వి. (వచ్చు.) వచ్చేబడి, ఆయము (శ. ర.).

రాభస్యము. సం. వి. అ. న. 1. సంతోషము, ఉల్లాసము. 2. సాహసము, 3, బలత్కారము, తీవ్రత.

రామ. సం వి ఆ. స్త్రీ. 1. అందకత్తె, మనోహారిణియగు యువతి 2. గీతాదికళలలో నైపుణ్యముగల స్త్రీ. 3. ఆఁడుది, స్త్రీ. 4. ఇంగిలీకము. 5. ఇంగువ 6. ఒక విధము గోరోచనము 7. గైరికము, జేగురు. 8. నది, ఏరు. 9. అశోకము (వృ. వి.) 10. శ్వేతకంటకారి (వృ. వి.). 11. ఘృతకన్య, కలబంద (వృ. వి). 12. బాలచిలుకబొద్దిచెట్టు (వృ. వి.) (వాచ)

రామందాడి వి. (రాముని + దాడి) అసంఖ్యము. (చి. ని, శ. ర.)

రామకర్పూరకము సం. వి. అ. పుం. 1. తృణవిశేషము. ఒక విధమగు తృణము.

రామకుఁడు. సం. వి అ. పుం. 1. బట్టలు కుట్టుట చేతను రంగులు వేయుటచేతను జీవించు వైదేహకుఁడు 2. దౌత్యముచే జీవించు మాగధుఁడు, (కే. ని)

రామక్రియ వి. (సంగీ.) ఒకానొకరాగము, ఇరువది నాలుగు నపుంసక రాగములలో నొకటి.

సీ. రామక్రియయు మేళరామక్రియ వసంత
సామంత శుద్ధవసంత మధ్యమాదులు...

ప్రబంధ. 69.

సీ. ...రితి, గౌళ రామక్రియ మేళరామక్రియ
గౌళ నారాయణగౌళ... హంస. 5. 124.

రామఖిల్లి. వి. (సంగీ.) ఒకానొక రాగము.

ఉ. ...ముఖారి దేవగాంధారి వరాళి కన్నడ
ధనాసరి ఘూర్జరి పూరిబేగడా, యారభి రామ
ఖిల్లి మొదలై తగురాగము లింపు మీఱఁగన్...

చెన్న 2. 286.

రామగిరి. సం. వి. ఇ. పుం. ఒకానొక పర్వతము, చిత్రకూటపర్వతము, (వాచ)

రామచంద్రుఁడు. సం. వి. అ. పుం. రఘురాముఁడు, దశరథుని జ్యేష్ఠపుత్రుఁడు.

రామచిలుక. మి. వి. (వామ + చిలుక) ఒక జాతి చిలుక.

కం. సంజాతరాగమణిగణ, సంజాతరుచిచ్ఛటావి
శంకట మగుచున్, కంజిలు పంజరమా నృప
కుంజరుఁడా రామచిలుకకుం దగనిచ్చెన్ ..
రాజ చ. 189.

సీ ధరఁ రామచిలుకతో సరి యాకు చిలుకైనఁ
బడఁతి పల్కుల సరి పైకమగును ...
చంద్రా. 4. 105.

రామరము. సం. వి. అ. పుం వ. హింగువు ఇంగువ 2. అంకోలము, ఊడుగు (వృ. వి).

రామరి. సం. వి. ఈ స్త్రీ. నాడీహింగువు, ఒకవిధమైన ఇంగువు

రామణీయకము సం. విశే అ ఈ. అ. అందమైనది, మనోహరమైనది

వి అ. న. మనోహరత, అందము.

రామతమ్మ వి. శుకము, చిలుక.

ద్వి. చెంగటి ముద్దరాచిలుక లాలించి, తమ్మఁ
బెట్టిన రామతమ్మ నా ముద్దు, గుమ్మ మా
టాడరా .. ద్వి. పరమ 2 సగ పా.

గీ జీవపదమైన ననుఁబాసి సీమగాని, సీమఁజరి
యింపఁ దగునటే రామతమ్మ ... తపతీ. 3.22.

రామతాడు. మి. వి. (రామ + తాడు) పెద్దతాడు. (వృ. వి.) (శ. ర.).

రామదాసు. వి. పక్షివిశేషము (శ. ర.)

రామదూత. సం. వి. అ. పుం. 1. హనుమంతుఁడు. వానరము.

రామదూతి. సం. వి ఈ. స్త్రీ. తులసీభేదము, రామతులసి.

రామనవమి. సం. వి. ఈ. స్త్రీ చైత్రశుక్లనవమి, శ్రీరామజన్మదినము.

రామన్న మి. వి. (రామ+అన్న) శుకసంబోధనమందుపయోగించు మాట

సీ. రామన్న యిట్టి విరాలితాళఁగఁ జాల నొబగు
చెల్లెలి ప్రేమఁ జూడవోయి, రామన్న చూచి
తిరముగా శుభస్య శీఘ్రంబన్న వార్తలోఁ
గాంచవోయి, రామన్న గాంచి ద్వారవతీ పురం
బున కతివేగశాలివై యరుగవోయి,...
చమ. 3. 21.

రామన్నాట వి. బాలక్రీడా విశేషము.

సీ. ... చెమ్మ,కా యొత్తుగోడుగు బొంగరము
రామన్నాట పాడుగుల్లు... హంస 3. 46.

రామపూగము. సం వి. అ. పుం ఒకదినుసు పోఁక. నిడుపుతోడిమగల పోఁక (వృ వి.).

రామబాణము. సం. వి. అ. పుం 1. మల్లబంధ విశేషము.

వ. విష్ణుచక్రంబును, రామబాణంబును, నాగ
బంధంబును, తోలకరి మెఱుపును ...
మల్లువు 3. 69.

2 తాటాకు పుస్తకములను గొలికివేయు క్రిమి విశేషము 3. పుష్ప విశేషము (శ. ర.).

4 ధాన్య విశేషము

వ గంగాజలములు కేసరులు చంద్రవంకలు వెన్న
ముద్దలు దాళువాలు నాఁళ్లు రామబాణాలు
[illegible]ములు. ప్రబంధ 112.

సీ రామబాణాలు రెక్కాములు వెన్నముద్దలు
జిల్మబుడములు దాళువాలు . హంస. 4.128.

రామభద్రుఁడు. సం. వి. అ. పుం రఘురాముఁడు. దశరథపుత్రుఁడు.

రామము. సం. విశే. (అ. ఆ అ.) 1 అందమైనది, సొగసైనది. 2 నల్లనిది. 3. తెల్లనిది 4. ప్రధానము, ముఖ్యము (కే. ని).

వి. అ. పుం 1 పెద్దదుప్పి, మృగభేదము

న 1 కుష్ఠము. 2. తమాలపత్రము. 3 వాస్తూకము, ఒకానొక కూరాకుచెట్టు. 4. రతిక్రీడ, 5. ధ్వజము 6. శబ్దము 7 మాశి, శిఖ. 8. లక్ష్మి, చిహ్నము (కే ని)

రామలక్ష్మణులు. సం. వి. అ. పుం. బ. ధాన్య విశేషము.

చ. ... జున్నుప్రాలు చిన్నిచుక్కలు కళింగలు
వంగిపరులు జగన్నాథప్రిండములు రామ

లక్ష్మణులు కలియుగమహిమలు కానరలు ...
ప్రబంధ. 112.

రామలవణము సం. వి. అం. న. శాంభరి లవణము (వాచ.)

రామలు. వి. బ. మత్స్యవిశేషము. (చి ని, బ్రౌ, శ. ర)

రామవల్లభము. సం. వి. అ. పుం. భూర్జపత్ర వృక్షము (వృ.వి).

రామశరము. సం. వి. అ. పుం. శరవృక్షభేదము. (వృ వి.)

రామసఖుఁడు సం. వి. అ. పుం. సుగ్రీవుఁడు.

రామసాగరములు. సం. వి. అ. పుం. బ. ధాన్యవిశేషము శ. ర).

రామసింగు మి. వి. తుపాకివంటి యుద్ధసాధనము

సీ. రామసింగుల భీకరములైన మ్రోఁతలు
యుఱవడి యుఱుముల తెఱఁగు నిప ...
(రంగా. 3. 112.)

రామానుజుఁడు సం. వి. అ. పుం. వైష్ణవమతగురువు ఇతఁడు ప్రఖ్యాత సంస్కర్తయు విశిష్టాద్వైత వేదాంత మతస్థాపకుఁడును, బహుగ్రంథరచయిత (కర్త)యు

రామాయణము సం. వి. అ. న. రామచరిత్ర. (ఏడు కాండములుగా నిరువది నాలుగువేల శ్లోకములు గలదియు, వాల్మీకి రచితమును, రామచరిత్రాత్మకమునగు ప్రసిద్ధ కావ్యము)

రాముఁడు, సం. వి. అ. పుం. 1 జమదగ్ని పుత్రుఁడగు పరశురాముఁడు, భార్గవరాముఁడు. 2. కౌసల్యా దశరథుల పుత్రుఁడును, రామాయణ కథానాయకుఁడునగు శ్రీరాముఁడు, రామచంద్రుఁడు, రఘురాముఁడు 3. వసుదేవ పుత్రుఁడును శ్రీకృష్ణ సోదరుఁడు నగు బలరాముఁడు.

రాముని. మి. వి. (రాచ+ముని). రాజర్షి, విశ్వామిత్రుఁడు.

క. నీ రాముని లక్ష్మణుతో, నీ రాముని వెంటఁ
బనుపు వింక నితనిచే, నీరజనిచరయగు ధర,
నీరజహితవంశచింత నీకేమిటికిన్ ..
చం రా 2 68.

రామరాము వి. నమస్కారవిశేషము.

రగడ. పార్థస్థలమున వాగవసించు పరబ్రహ్మ
మునకు రాము రాములని ... హంస 4. 214.

రాములక. వి. (రాచ—ములక.) సర్పాక్షి (వృ వి.).

సీ. వాఁకుడు నాఁ బిన్నములకనాఁగను నేల
ములక యనఁగ. రాములక నాఁగసర్పాక్షి
ప్రబలు... అం భా. 2. 49

రామేశ్వరము సం. వి. అ. పుం. దక్షిణదేశము నందుఁగల యొక పుణ్యక్షేత్రము

రాయ(ఁడు.) వి. 1. ప్రభువు, రాజు.

క. ఓ రాయఁడ యీ యంగద, కోరువ లేకింకు
వచ్చె నూళ్లన్నియు ... నీలా. 2 58.

సీ. కడిది రాయ కుమార గండపెండేరపు రవళి
కంచుకిలోక రవముగాఁగ ... సారంగ 2.35.

సీ. చెలికత్తెయగు మంచుమలపట్టి పోరామి గీలు
కొల్పిన రాయగేస్తురాలు... ప్రబంధ. 2
(రాయగేస్తురాలు = రాజపత్ని.)

ఉ. ఆ యెలనాగ వేణి మెఱుఁగారు కటారికి
మానటేఁడగున్, బోయనవచ్చు నమ్మె
అఱుఁగుఁ బోఁడిపిఱుఁదు సమస్త భూమికిన్,
రాయ ననఁగవచ్చు ...
విజ. వి. 1. 119.

ఉ. కన్నడరాయ యిక్కొదువఁగప్పు ప్రియా
పరభుక్తభాక్కథన్... ఆము. 1. 14.

మ. పద్మిని కరాంభోజంబునన్ మందమం,
దపట ద్వాయుచలద్దళాంగుళులు గన్పట్టంగ
నవ్వెల్లు రా, యని రారాయని పిల్చునాఁదగె
ద్విరేఫాద్యంతదీర్ఘధ్వనుల్.
విజ. వి. 1. 139.

సీ. ఎకిమీఁడు పాదుసా యేలిక మన్నీడు సాహెబు
రాయఁడు సామి పబువు, ... రాయలు ...

ఱేఁడవ వర్తిలు నృపుపేళ్లు ...
సాం. ని. మాన. 11.

మ......నలుమోమయ్యా హుటాహుటిం గదలెఁ
జెంతం జేరి జేజేల రాయలు సాహోయని
హెచ్చరింప... దశా. 2. 67.

(ఇట శ్లేషార్థకము.)

సీ. ... కడలిరాయల లోఁతు గన్న గబ్బి ....
మనుచ. 5 47.

(ఇట శ్లేషార్థకము.)

సీ. దర్పకాకార దాతలరాయ యని వెంటఁబడు
బట్టువారికిఁ గాలవైచి... శుక. 4, 111.

(ఇట శ్లేషార్థకము.)

2. కొన్ని యెడల సంజ్ఞావాచకముల తుదిని ప్రయోగింపబడు బిరుదము.

మ. ... ముఖంబున దీర్ఘాయువు నిచ్చుఁగావుత
గుణాంభోరాశికిం గృష్ణరాయనికి న్వారణ
రాజవక్త్రుఁడు కృపాయత్తైక చిత్తాబ్జుఁడై ...
పారి. 1, 3.

చ. ... ... పాల్కడలి ముద్దులపట్టి నృసింహ
కృష్ణరాయలఁ గరుణారసంబు నినుపారెడి
చూపులఁ జూచుఁ గావుతన్ .... పారి. 1. 6.

ఉ. .... శాంబరీ, భిల్లుఁడు కృష్ణరాయల కభీష్ట
శుభప్రతిపాది గావుతన్ .... మనుచ. 1.2.

గీ. .... ఆ నృసింహప్రభుండు తిప్పాంబవలన,
నాగమాంబిక వలన నందనులఁ గాంచె, వీర
నరసింహరాయ భూవిభుని నచ్యుతాయ
తాంశజు శ్రీకృష్ణరాయ నిన్ను.
ఆము. 1. 31.

రాయదొంగ = రాజాజ్ఞ వలన దొంగతనము చేయువాఁడు.

ద్వి. అనుపములైన యేకాంగ వీరులను, రాయ
దొంగలఁ జౌర్యరసిక శేఖరుల, నాయెడం బిల్చి
రహస్యంబునందుఁ బన్ని యీ మూఁడవప్రాసా
దమింక, నెన్ని లాగులనైన నీడేర్పవలయు,
... ద్వి. పరమ. 7, 519.

జ. రాయబారము, రాయబారి, రాయమెచ్చులు, రాయఱికము, రాయసము, రాయసరులు.

రాయంచ. వి. (రాచ—అంచ) (సం. రాజహంసః) కాళ్లును ముక్కును ఎఱ్ఱగనుండు తెల్లజాతి హంస.

సీ. రాయంచేయంచుఁ జేరకు జోకయగుఁగాక
వర్పయేనిక తోలుపచ్చడంబు, ...
హార. 4. 28.

క. రాయంచ మందగతిఁ జను, వాయసమతి తీవ్ర
భంగివలను మెఱసి తీలాయితము లొప్ప
బహుగమ, నాయాసము నొంది పఱచువగ్గలిక
మెయిన్... భార. కర్ణ. 2,65.

ఉ మించిన వేడ్క వీనులకు మిక్కుటమై మధు
వృష్టి గ్రమ్మ రాయంచలు కూయఁ గ్రౌంచ
మును నావలఁ గూయఁగడంగు భంగిఁ
బ్రౌఢాంచిత శబ్దసారులు మహాకవు లాద్యులు
కావ్యశయ్యఁ గీలించిన కీర్తి సంగసుఖలీలకు
నేమను గాంతుఁ జేసితిన్. నృసిం. పీఠి 13.

రాయంచెగిండి. వి. (రాయంచ+గిండి) రాయంచ వలె నుండు గిండి, జారీ.

సీ. పడమటి పన్నిటి కుడినీరు రాయంచగిండులు
చెంగటఁ గీలుకొల్పి, ... దశా. 7.276,

రాయడి = రాయిడి. వి. (√రాయు.) బాధ, ఉపద్రవము.

గీ. అస్మదాదులు సేయు రాయడి సుపర్వ,
లచ్యుతునితోడఁ దెలిపినారని యా భయముఁ
జెందెదవు గాని ... ఉ. రా. 2, 19.

ఉ. మాయకుఁడైన యస్మదరిమండల నాయకుఁ
డిందుఁ గల్గుటన్, రాయడిపుట్టు నన్న
విధురంబగుబుద్ధి నిరామితక్కఁగన్ ...
రంగా. 2. 152.

రాయణము. సం. వి. అ. న. బాధ, నొప్పి.
(విల్యమ్సు.)

రాయబారము. వి. √రాయ. (సం. రాజభారః.) దౌత్యము, దూతకృత్యము.

ఉ. ఆ పరమోపకారనిధి యప్పుడు వేల్పుల రాయ
బారమున్, మోపువహించి...
నైష. 3. 76.

గీ. అది గణింపఁగనేమిఁక నమరనాథుఁ, డాది
దిక్పతు లొకరొకరనుప రాయబారముల సంచ
రించు నారదునకు, దినము నొకచోట
నిల్వఁగాఁ దీఱదయ్యె ...
ఉ. హరిశ్చ. 2. 48.

గీ. రాయబారంబు వచ్చితి రాజవేంద్ర, యచల
కన్యక పనుప వింధ్యమున నుండి...
కాశీ. 6. 217.

సీ. రాయబారియనంగ రాజదూత యగుఁ దద్భా
వంబు తగు రాయబార మనఁగ, ...
ఆం. భా. 2. 189.

రాయబారి. వి. (రాయబారము + ఇ³)· రాయ
బారము నడుపువాఁడు, దూత.

గీ. రాజరాజులు పంపిన రాయబారు, లొక్కవంక
విలాసిను లొక్కవంక, బలసి కొలువంగ నతుల
వైభవముతోడ, రమణఁ గొలువుండె జనవయ
రాఘవుండు... వి. పు. 1. 17.

సీ. గజపతి నరపతి క్ష్మాభర్తలంపిన యొడికంపు
రాయబారు లొక్కవంక ... తపతీ. 1. 14.

ఆ. రాత్రి గాని కానరా దులూకములకుఁ బగలు
గాని కానఁబడదు మనకు, రాయబారి సంధి
చేయుటకై పోవఁ గాలమెద్ది పొందుగాదు
తలఁప ... నా. పంచ. 3. 35.

సీ. రాయబారి యనంగ రాజదూతయగు ...
ఆం. భా. 2. 189.

రాయమెచ్చులు. వి. బ. (√రాయ). ధాన్య
విశేషము.

వ. మధురములు చామరాలు పెండెముడుపులు
రాచవన్నెలు తులసీవనమాలికలు సింధు కర్పూ
రాలు రాయమెచ్చులు యేఱుమల్లెలు ...
ప్రబంధ. 112.

రాయఱికము. వి. (రాయ + ఱికము.) 1. రాజత్వము.
క్షత్రియత్వము. 2. రాట్త్వము, ప్రభుత్వము.

సీ. రాచఱికమ్మన రాయఱికమ్మన రాజరాడ్భావ
కర్మములు వెలయు. ఆం. భా. 2. 182.

రాయశృంగారములు. మి. వి. బ. (√రాయ) వస్త్ర
విశేషము.

వ. .... వసంత విలాసంబులును రత్నకీలితంబులును
రాయశృంగారంబులును తారామండలంబులును
నాగజావళులును ... అను పేళ్లుగల పుట్టం
బులు ... ద్వా. 3. 188.

రాయసము¹. వి. (√రాయ.) క్రివి. రాచక్రివి.

గీ. చలువ దుప్పటి వలెవాటి వెలయ రాయసమున
నెదురేఁగి ... దశా. 1. 98.

సీ. తలవాఁకిటను రాణ్ణినిలిపి సమ్మతిఁ జెందెఁ దన
రాయసమునకుఁ దప్పు గాదె ...
ఇందు. 1. 145.

సీ. హెచ్చు చీరలఁ గళ్ళనింటికిఁ బంపించి వెనుక
వర్తకుఁ డాడు వెల యొసంగు ...

గీ. రాయసమ్ములు సరికమ్మ వ్రాయఁదగదు,
విశ్వకర్మకటంచన వినక మీరు, పడుక యిలు
కట్టుడంచని బళువు చాటుఁ, ప్రాథమిక కామినీ
భోగపరత నతఁడు ... పార్వతీ. 1. 62.

రాయసము = వ్రాయసము. వి. 1. రాజలేఖ,
జాబు.

క. జనకనృపు నుత్తరంబని, జనపతికిం దెలిపి
రాయసము వ్రాయ నియోగిని బిలిచి
యొసఁగ నతఁడును, జనపతి కనుసన్ననదియు
సరభసఫణితిన్ ... దశా. 7. 224.

మ. ... శ్రీరంగ రాయల చిత్తం బిగురింప
రాయసము వ్రాయం జాలితౌనా సుధీ, తిల
కుండక్కయమంత్రి వెంకటపతీ దివ్యత్క్ర[illegible]
వాక్పతీ .. ల. వి. 1. 19.

చం. హరిదధిపమారవణు లా తురగాళి నుదుళ్ల
పట్ట్యముల్, తరువుల రాయసంబుల విధం బున

గన్గొని శ్వేతమానవేశ్వరునకుఁ దెచ్చియిచ్చిన
సువస్తుపరంపరం దెక్కఁగూడుపె, స్వైరసుల రీతిఁ
దత్పవనవీథిఖురాంకము లుండు నుర్వరన్.
వరాహ. 12. 60.

సీ. కమ్మనయనంగ లేఖయగు రాయసమన రాజ
లేఖదగు ఆం భా 2. 188.

2. కార్యకర్త పని, వ్రాఁత

సీ. కలితకార్య విచక్షణులు రాయసము వ్రాయు
ఘనులు వాఁకిటి దండఁగాచియుండ ...
ఘటికా 1. 11.

విశే. రాయసకాఁడు, లేఖరి

సీ. ... చెవిటి రాయసమైన సేవకుఁ డల్లైన
వారసుగాఁడు దివానునయిన .. వేణు. ౪. 46.

సీ. ఒక చక్కి రాయసపాల్ ప్రకట వాగ్వైఖరిఁ
జదురులై దినసరుల్ చదువుచుండ, ..
భోజసుతా. 1. 104.

రాయసరులు (ర్లు). వి. బ. (√రాయ) ధాన్య విశేషము.

సీ. సన్నమూదులు పచ్చగన్నేర్లు కోదండరాము
ముల్ కేసర్లు రాయసర్లు. ... హంస. 4. 128.

వ. దాళువాలు నారళ్లు రామబాణాలు కట
కసరులు రత్నసరులు జీనిసరులు రాయసరులు
పచ్చదివసరులు ... ప్రబంధ. 112.

రాయి = ఱాయి. వి. దే. (బ. రాలు.) 1. శిల, పాషాణము.

క. చేతఁగొని యుప్పు వములుట, రాతిపయిని
ముప్పుగొనుట రాత్రి దధి మధూ, పేతంబుగఁ
గుడుచుట ధర్మేతరములు రేయి సక్తు వెగ్గు
వరేంద్రా. భార. అను. 4. 110.

ఉ. ఆ రసికాగ్రగణ్యుని సమంచిత రూపగుణ
ప్రసన్నగంభీరతఁ గన్నఁ గామినుల పేరిటి
రాలయినం గరంగు .... విక్ర 4. 144.

ఉ. సాలములో యవందగు రసాలములం బరి
పాకలీలచే, రాలు మెఱుంగు ముత్తియపు రాలు
ఖగంబుల గుంపుఁ దోలఁగా ... దశా. 1. 116.

2. పర్వతము

క సామర్థ్యము గలిగినదీ, కోమలి ధైర్యమువ
రాతికూతురు సుమ్మీ . . సుద. 2. 30.

రాతికిడునట్టి గిలిగింతలు = వ్యర్థములు

గీ. అతఁడు పరసౌఖ్యమునె కోరి యానఁ
బొందఁ, డిహమునం దుచ్ఛసౌఖ్యాప్తి కింత
యైన, రాతి కిడునట్టి గిలిగింతలై తనర్చుఁ,
గాని ప్రియురాలి చేష్టలు గలఁచ వతని ..
హంస. 3. 203.

రాయిగొట్టిన గొడ్డలి = మోఁడివాఁడు.

ద్వి. ఘుటిక సిద్ధుఁడు రాయిగొట్టిన గొడ్డ, లట
మటకాఁడు మహామాయలాఁడు, గడుసుతుంటరి
జోగి ప్రక్కన ముడుసు ...
ద్వి హరిశ్చ ఉ 649 పం.

జ. రా^{4}, రాకట్టు^{1}, రాకొట్టు^{1}, రాచక్కి, రాచెట్టు, రాతనము, రాతికొడుకు, రాతిగొంక, రాతిపోటు, రాతిబదరికె, రాతియుప్పు, రాపడు^{1}, రాపూవు.

రాయింత. వి. (√రాయు) రాయిడి.

ఉ ఇంతుల మోము రాయిడిఁక నెవ్వట లేవురయో
హిమాంశుఁడా, యింతుల చూపు నీ శరము
లెల్ల నడంచుర పుష్పవిల్తుఁడా. యింతుల మేను
చంపకము రేచి హాయించునె మత్తభృంగ రా,
యింతలఁ జేయఁగావల వదింతుల చెంతల
సారెసారెకున్. గంధ. 226.

రాయిడి = రాపిడి. వి (√రాయు). 1. ఒరయిక.

సీ. ఘనమైన రాగాపు చనుదోయి రాయిడిఁ
దుంబీఫలంబు దుర్మదుకుఁ జెంద ...
మనుచ. 1. 5.

సీ రామంచ యొఱకల రాయిడిఁ దుప్పంపల్లెదు
కొలఁకుల చలువలందు ... నృసిం. 3. 75.

సీ ... రాయిడి రారాపు గింపనంగ, నతుమర్దనం
బొప్పు ... ఆం. భా. 2. 223.

2. కలహము, వివాదము

మ. తమతో రాయిడిగొన్న యున్నతులు పద్మా
శంబులున్ రూపఱున్ .... హరి పూ. 6. 35.

ద్వి రావణుతో వల్గి రాయిడి పుట్టి దేవవీఁడొ
కర్కఁ డేతెంచియున్నాఁడు ...
రం, రా. యు, 300 పొ. 15 పం

క. ఘోరముగ నిట్లకారణ, వైరముఁ బూనంగఁ
దగునె వసుధాధిప యీ, యారణ్యులయిన
దనుజుల,తో రాయిడిఁగొనుట మేలె దోర్గర్వ
మునన్. భా. రా యు 1. 53.

3. బాధ, ఉపద్రవము.

సీ. క్రోవిగుంటలు దక్కఁగుల్లలు చిక్కంగ నివిరిన
గొంగరాయిడికి మిడికి .. వేం. పంచ. 1. 294.

క. తారుగనుఁ గొన్న రాచేకు,మారుని సౌందర్య
రేఖ మరులు గొలుపఁగా, మారశరపీడి
తాత్మక లై రాయిడిఁబడుచు నాలతాంగులు
మదిలోన్. వరాహ. 6 15

క. రక్షణములేక సాధుఁడు, రక్షితుఁడగు నెమ్మతిఁ
జేసి రాయిడులందున్, రక్షణము గెంటఁగలి
గిన శిక్షితుఁడగు ఖలుఁడు పాపచిత్తుఁ డగుటన్.
భాగ. 10 277

4. దూఱు, నింద

క బిట్టలిగి ప్రేఁత లొగి, దవ, ట్టడి వంపుముఁ
దెల్పి రాయిడివెట్టన్ .. నీలా 1 79.

రాయిడించే. అ. క్రి. (√రాయు) 1. ఒరయు.

చ. ఇల నిజసామ్యవర్తుల పయిం దమవారిఁ
గదల్చు నాత్మహ,స్తలసిత భ శ్రకుంభముల
దంభమణంపఁగ వంతువోక య,న్యులగతి
నీవు నీవనుచు నొంటక గుబ్బలు రాయి
డింపఁగా, జలకముఁ దేల్చి రిద్దఱిజాలక
నీలకచాశిరోమణుల్. రా. వి. 5. 54.

క. అంభోజముకుళ సముచ్చ,కుంభంబులు రాయి
డింపఁ గోరిక లలరన్, జుంభావంతుల నిమఁ
గడు, సంభావించెదము మాకుఁ జవవీ
వలయున్. హరివ. 2. 127.

2. కలహించే, వివాదపడు.

ద్వి. తొడరి వసిష్ఠునితో రాయిడించి, కడయక తన
ఘోరతపము పెంపునను, బడయ దుర్లభమైన
బ్రహ్మఋషిత్వ, మడరంగ ...
ద్వి. హరివ. ఉ. 2870 పం.

పంచచామరము. రమాకుమార సారె పాంథరాజి
మెచ్చనిట్లు బీ,రమా యుమాధినాథుతోడ రాయి
డించి మించి నే,రమానితార ...
కృష్ణ 4 91.

ద్వి వారక నిమఁ గొనవచ్చినవారి,తో రాయి
డించి పోఁదోల నీపాలె, మలకలుమాని యీ
మాలని నేలి, .. ద్వి. హరివ. ఉ. 1468 పం.

సీ. సంకసావిర్భవన్నంద్యవారి స్తంభగర్భ స్ఫుటీకృత
పటపటల తోక గీ. నవఘటించి విడంబించి
హ కరగించి, రాయిడించి ధణ ధణాంచనము
రత్న నానుగుణ (ప్రతిధ్వనుకీన వింధ్య,సహ్యా
పటల ము చటులించి సట్టుఁ యమున. (ఇట్టి
ఉపమాదోషము) వరాహ 3. 26.

సీ కనకనూపుర రణత్కారనిక్వాణ బున వల
మెట్టియలతో రాయిడించి. (ఇట ఉపమా
దోషతకము). హర. 5 44.

5. అతిశయించు

గీ పోసఁగ వజ్రంపుఁ బాగటపట్టుపెట్టి, రవళి
మెట్టెం బ్రమోఁతలు రాయిడింపఁ, బంచసాయకు
మోహనబాణ మనఁగ, నిందుబింబాస్య మెలఁగు
నమ్మందిరమున .... వి. పు. 6. 14.

స. క్రి. బాధించే.

గీ. అహహాయవి సింధుశకవిదేహాకవనాయు, జాది
గాఁగల నిఖిలదేశాల నెల్ల, రాయిడించునె
తిరుమలరాయ వేంక,టావనీంద్ర భుజప్రతా
పాగ్ని కరణి ... చంద్ర 1. 19

రాయిడికత్తె (త్తియ). వి. (రాయిడి + కత్తె)
ఉపద్రవముచేయు స్త్రీ

ఉ. రాయిడికత్తెలైన పెనుఁబ్రామిడి యత్తల
యిండ్లఁ గోట్రముల్, సేయు విలాసినుల్
మునుకు సెందఁగ వేశ్యలప్రక్క దాపులం
బాయని కాముకుల్ ... విక్ర. 6. 73.

ఉ. ... విరాళిగాకయే, రంపెల గొట్టుగాక బలు
రాయిడికత్తియగాక యెప్పుడున్, సొంపౌక
యింతలేనియెడ జూదరికత్తియగాక యెంత
యున్ ... ధనాభి. 2.60.

రాయు. అ. క్రి. 1. ఒరయు, స్పృశించు.

సీ. రాజుల సందడి రాసిన తొడవులు మురిసి
రాలిన పొడి ముగ్గుగాఁగ.
భార. విరా. 3. 74.

సీ. వరుసఁ దరతరంబ వనములు సత్ఫలరాసు
లయినభంబు రాయుచుండు ...
కు. సం. 7. 930.

మ. .. కీర్తి ప్రవాహంబు వా,రణగండ స్థలకుంభ
కూలముతో రాయుం దివారాత్రముల్.
నైష. 2. 42.

2. ప్రతిఘటించు.

గీ. మెఱసి మూఁడులోకంబుల మేటిమగలు, రాయ
నేర్తురె యాదవరాముతోడ. ఉ. హరి. 1. 8.

క. తారకితగగన చక్రము,తో రాసెవనంగ రేలు
తొగపువ్వుల నొ,ప్పారె విపులనిర్మల కా,సారం
బులు సారస ప్రసవసేవ్యములై.
హరి. పూ. 7. 115.

సీ. తారకా మందార తారాచలంబులతో రాయు
నెవ్వాని చారుకీర్తి.. క్రీడా. 14.

(ఇట నౌపమ్యద్యోతకము).

3. కలహించు.

సీ. తమలోన రాసి భూధవులు చూఱలు గొన్నఁ
గలుములెల్లను బోయి నెలవు వెడలి,
హరి. ఉ. 9. 56.

గీ. రజకితోడ నుదక్యతో శ్రమణతోడ, విధవతో
నాథుతో రాయు వెలఁదితోడ, జెడిపెతోఁ
జాలఁ బోరామి సేయఁజనదు, ప్రాణసంకట
ములను బుట్యాంగవలకు ... కాశీ. 2. 74.

కం. వైరులు రాయుట హితస,త్కారముపక
యనువులిచ్చెఁ దస్కరుఁడు ....
వేం. పంచ. 3. 217.

కం. భారతవర్షము నకుఁగాఁ, గౌరవులును పాండ
వులును, గాంచం గడుఁబె,ల్లె రాసి యొం
డొరులతోఁ, బోరం దెగి రిట్టి బుద్ధబుద్ధులు
గలరే ... భార. భీష్మ. 1. 28.

4. రాల్పడు, (గొంతు) కంపించు.

ద్వి. రాసిన యెలుఁగును రథమార్గధూళి, ధూస
రంబగుమేనఁ దూలిపైకొంగ, తుంగస్తవంబు
లఁదోఁగ నుండ, దొంగలి తెప్పలం దొరఁగు
కన్నీరు ... రం. రా. ఉ. 122. పొ. 26.పం.

ఉ. గొంతులు రాయఁ గో యనుచుఁ గూఁతలు
వెట్టిరి గ్రామ్యభూసురుల్ ... పాంచా. 2.52.

5. చొచ్చు, ప్రవేశించు.

చ. అదిమొదలీ వధూటి విరులంటదు కస్తురి
గీఱబొట్టు పెట్టదు పువుఁదోఁట రాయదు
పటంబులు వ్రాయదు .. కువల. 3. 78.

6. ప్రకాశించు.

ఉ. చుక్క యొకింత నిక్క బలసూదను దిక్కున
రాయుచుండుటన్, జక్కఁగ వేఁగదివ్వడు
నిశాసమయం బిది ... క్రీడా. 51.

● రాపాడు, రాయడి, రాయింత, రాయిడి,
రాయిడించు, రాయిడికత్తె.

రాయుఁడు. సం. వి. అ. పుం రాజు, ప్రభువు.
(విల్యమ్సు.)

రారాజు. వి. (సం. రాజరాజః) 1. రాజులకు రాజు, చక్రవర్తి, సార్వభౌముఁడు. (శ. ర.)

2. కుబేరుఁడు.

గీ. రంభ రంభాద్రుమఫలసమగ్రంబుగాఁగ, నమృత
దివ్యాన్నభిక్ష కౌమారి కొసఁగె, రాపుఁ జమ్ము
లనడుమ రారాజుపట్టి, పట్టియొత్తిన నఖరేఖ
బయలుపడఁగ. హర. 5. 43.

3. దుర్యోధనుఁడు.

గీ. ...రారాజన్లనిలజునకు, దుస్ససేను మంది
రము పార్థకు వరుసతోడ దుర్మర్షణునియును
దుర్ముఖునియు, నిండ్లు గవలకు సంప్రీతి నిచ్చె
నృపతి. భార. శాం. 1. 396.

గీ. చెలఁగు దుశ్శాసనుఁడు దుస్ససేనుఁ డనఁగఁ, బ్రబలు దుర్యోధనుండు రారాజన భవ... ఆం. భా. 2. 182.

రారాపు. వి. (రాపు+రాపు) మిక్కిలి యొరయిక, ఉపద్రవము.

శా. ఏ గంధర్వుఁడు దన్విలాసములు మున్వీక్షించి లోనెంతయున్, రాగాంధుండయి కోరి హత్తక కడున్ రారాపులం గంతుఁడు, ద్వేగం బందగఁ జేయ నెవ్వగల నువ్విళ్లూఱుచు న్వేగువాఁ, డా గంధర్వ కుమారుఁ డంగభవవిద్యాపారగుం డాత్మలోన్. మనుచ. 3. 68.

రారేక^1. వి. (రా^{3}+రేక.) చంద్రరేఖ.

సీ. రారేక నుదుటిపై రత్నాల క్రొందళుక్కు రావిరేక బెడంగు రహిఁ జెలంగ... ఇందు. 2, 141.

శా. రారేకన్నగు చెక్కుటద్దములు దోరంబార నానందవుం, బారావారములో మునిఁగి కులుకుం బాలిండ్లపైఁ బల్మఱున్, జీరల్జాఱ... బహు, 3. 58.

రారేక^2=రావిరేక. వి. 1. పిల్లలకు ముందు సిగను గట్టెడు రావియాకువంటి యొక నగ.

కం. అక్కు ధరపుత్రి వాకున్, ముక్కంటికి వేలు లేదనుచుఁ దెలుపుటకున్, మిక్కిలి కనుదాల్చిన గతిఁ, జక్కని రారేక నెన్నొసల దరియించెన్. వరాహ. 6. 6.

సీ. బుడుత కల్వల విందుఁబోలు నెన్నొసలిపైఁ జెలువంపు రారేక చిందులాడ, ... నీలా. 1. 75.

2. కర్ణభూషావిశేషము.

సీ. చెవులపువ్వు బోగడ బవిరె రారేక కుంపెన రావిరేక మురువనఁగఁ గర్ణభూషావిశేషము లొప్పెచ్చు ... ఆం. భా. 2. 148.

రాఱేఁడు. వి. (√రా చే.) రాజులకు రాజు, చక్రవర్తి.

కం. సదమదమగుచుండిరి యమ్ముదితయు రాఱేఁడుఁ గూర్మి ముంచుకొనంగన్ ... యయా. 5. 152.

రాలకార్యము. సం. వి. అ. పుం. సాలవృక్షము.

రాలఁగొట్టు. స. క్రి. (రాలన్+కొట్టు) రాలుచు, రాలునట్టుచేయు (శ. ర.).

రాలము. సం. వి. అ. పుం. సాలవృక్ష నిర్యాసము, సాలవృక్షము యొక్క జిగురు.

రాలించు. స. క్రి. (√రాలు) రాలుచు, రాలునట్లు చేయు.

సీ. మావితోఁపులు పండి మహిమీఁద రాలించి మొక్కలు మొలిపించుఁ జెక్కుగాను ... రామలిం. 94.

రాలు. అ. క్రి. 1. గళితమగు, క్రిందఁబడు.

గీ. రాలియున్న పుష్పప్రకరము విదిర్చి, చెమ్మగానున్న సేసిన సెజ్జయనఁగ, వేగుటయుఁ జుక్కలన్నియు విశద, భాతిఁ జెలువొందెఁ జూడ నంబరతలంబు. భార. విరా. 2. 239.

శా. రారాపిళ్ళ భుజాంగదంబుల మణుల్ రాలంగ విద్యాధరుల్, గారామొప్పఁగ నెత్తికొంద్రు నను... మనుచ. 4. 76.

గీ. కృతపయఃపాన నవమేఘ పృథుకములకు రాలె నొయ్యనవడగండ్ల పాలపండ్లు,... ఆము. 4. 82.

శా. ... ఈ కంథచే, వేలుపుల్ కనకంబు రాలు విద్రుపన్ విశ్వంభరాధీశ్వరా ... విక్ర. 2. 7.

2. విఱిగిపడు.

శా. వాలోత్క్షిప్తగిరుల్ సురారిపురిపై వ్రాలన్ విశీర్ణంబులై, రాలె న్గోపురముల్ గ్రహంబులురలెం బ్రాసాదముల్ నుగ్గులై, తూలెన్ ...

3. నశించు.

శా. నీ బాణంబులు రాల నీ ధనువు ఖండీభూతమై పోవ నీ, జోబిల్లిన్ ఫణియంట నీబలము లాశావీథిపాలై చనన్. నీ బంట్రౌతుతనంబు స్త్రీల యెడనే నిన్నెవ్వరున్నవ్వరే. మాబాలామణి నేఁచఁ బోకు మకటా మర్యాద గాదాత్మజా. ఇందు. 4. 58.

4. అతిశయించు.

సీ. ...గీ. యోగికై వడి మిగుల విరాగిరీతి, వదియె లోకంబుగానున్న యాపదంతి, నేఁప రాలెడు తమ్మిరుమ్మి పిరిఁగి, వీరుమటు మాయ మాయింప నేరదయ్యె. సదం. శా. 2 157.

జ. రాలఁగొట్టు, రాలించు, రాలుఁగాయ, రాలుఁగాయతనము, రాలుగొను, రాలుచు, రాలుపు, రాలువారు.

రాలుఁగాయ విశే. (√రాలు.) తుంటరి, దుష్టుఁడు (చూ. రాలుఁగాయతనము)

రాలుఁగాయతనము వి. (రాలుఁగాయ+తనము) దుండగము.

గీ. వాఁడు నానాఁటి కభివృద్ధి వడలఁ బెఱిఁగి, కాఁకలను దేఱి గడిమీఱి గట్టిపారి, రాలుఁగాయతనాన బేంజపుదారి, నాఁటి తేఱియుం బలుగుంటమారి యయ్యె.. హం. స. ౬. 110.

రాలుగొను అ. క్రి. (రాలు+కొను. స్వార్థమున) గళితమగు, క్రిందఁబడు.

చం. అడరు నవాంబుధారలు జటాటవిలోఁబడి విభ్రమించి వెల్వడి చనుదెంచి రాలుగొని వక్షములన్ వెడనిల్చి.. కు. సం. 6. 767.

రాలుచే(ల్చు) స. క్రి. (√రాలు.) 1. రాలునట్లు చేయు.

చం... పాదపంబుల వెన వేళ్లతోఁ బెఱికి పువ్వులు రాలించి డొల్లఁ దాఁచి...భా. రా. సుం. 333.

సీ. వనదేవతాగాత్రమునను జైత్రుఁడు నించి కడఁగి రాలిచిన చిక్కన మనంగ ...
ఉ. రా. 6. 5.

శా. రక్ష స్సైన్యములోఁ గబంధములు గృధ్రంబుల్ వటించెన్ ద్రిలో.కక్షోభంబుగ మేఘముల్ గురిసె నిర్ఘాతాస్థిమాంసాస్రముల్, వక్షస్సేవమునొప్పు నిప్పుకలు గూబల్ చూపులన్ రాల్చె.
ఉ. రా. 2. 32.

2. విదలించు, దులుపు.

ద్వి. . తలిరుల రాల్చి పత్రంబుల దుల్చి....
ద్వి. హరిశ్చ. పూ. 1211 పం.

గీ. .. రాల్చె జాడించె నసఁగను రహికి నెక్కు, విదలిచెనటన్న పలుకుగా వేదవేద్య ...
అం. భా. 3. 132.

3 చేల్లు.

మ. .. ద్విజరాజుల్ శ్రుతిహితవ్యాజామలాపంబుతో, నలఘుశ్రీకరశాఖికాంచలవినిర్యత్ప్రసరార్ద్రాక్షతంబులు రాల్చెన్నరదేవరత్నమకుటీభూషావిశేషంబుగన్.
వసు. 1. 150.

రాలుప(ల్ప)డు. అ. క్రి. (ఎలుఁగు) కంపించు.

ఆ. అంగపతిశీతినాథుఁ డగ్నిలోఁ బడుటకు, శోకవహ్నిఁ జిత్తమాకులముగ, నెలుఁగు రాలుపడఁగ నిట్లని పలవించె.
భార. శాం. 3. 329.

గీ. .. పంచగద్గదికావ్యక్తి కాకు వికృతి, రాలుపడఁ బండ్లిగుల్చుచు దీలుపాటుఁ, బ్రకట దైన్యంబు దోఁప లోభంబు వచ్చె.
నైష. 7. 62.

కం. చరణములు వడకు [illegible], బాపశమా నొడలు రాలుపడు నెలుఁగావా, మరణమున నెట్టి చిహ్నము, లరయన్ యాచకుఁడు దాల్చు నచ్చిహ్నములన్. వేం. పంచ. 2. 142.

వ. కొండొకసేపునకు మూర్ఛదేఱి యున్నం బాలుం డెలుంగు రాల్పడ నిట్లనియె ...
భార. సౌ. 2. 12.

ఉ పసివ నింతినొచ్చి నెలుఁగెంతయు రాల్పడఁ గోప జృంభణం, జేసి ముఖా[illegible]ఁగ.
భో. రా. 5. 102.

జ. రాలుపాటు.

రాలుపాటు వి. (√రాలుపడు.) గద్గదము, కంపనము.

చం. వెలిచిన కన్నునీరు జడివెచ్చని చేన్నుల మీఁది
వేఁడియున్, దొలకరి ఘర్మతోయములతోఁ
గలసె న్మెయి మ్రానుపాటుతో, నెఱఁగువ
రాలుపాటొదవె నెక్కు వివర్ణతతోవ లోపలం,
గలగొనె నారటంపుఁ బులకంబులతోఁ బొడ
తెఁచెఁ గంపమున్.

ఉ. హరి. 5. 112.

రాలుపు వి. (√రాలు.) రాలుట.

సీ. అకురాలుపు గండ్ల నానెడు నాస నింతడు
గూఁది బంకంటి యంగలార్చి ...

ఆము 5. 117.

రాలువారు. అ. క్రి (√రాలు) జాఱు, ప్రవహించు.

సీ. వర్ణన తెల్లచో వర్ణనకెక్కంగ రసములు
చిలుకొత్తి రాలువారి ... కు సం. 1. 38.

రాపడి = హోపడి వి. ఉపద్రవము. (శ. ర)

రావణగంగ. సం. వి. ఆ. స్త్రీ. లంకాపురమునఁ బ్రవహించునది

రావణహస్తము. వి. వాద్యవిశేషము.

వ .. పికిళలు బచ్చికోళ్లు రుద్రవీణియలు స్వర
మండలంబులు తంబురలు కిన్నెరలు రావణ
హస్తంబులు రబాబులు .. ప్రబంధ. 605.

వ కాహళుల్ డోళ్లు శంఖములు రావణ హస్త
ములు డిండిమంబులు .

(బలరామచరిత్రము) (బ్రౌ ని.)

రావణారి. సం. వి అ పుం శ్రీరాముఁడు, రఘురాముఁడు

రావణి సం వి ఇ.పుం. ఇంద్రజిత్తు, మేఘనాదుఁడు.

రావణుఁడు సం. విశే (అ అ అ.) అఱచువాఁడు, రోదనము చేయువాఁడు.

వి అ పుం. రాక్షసముఖ్యుఁడును, లంకాధిపతియు
నైన రాక్షసుఁడు.

రావము. సం. వి. అ. పుం. 1. అఱపు, బొబ్బరింత, జంతువుల యఱపు. 2. ధ్వని.

రావి = రాగి. వి. అశ్వత్థము (వృ. వి.).

ద్వి. రావులఁగొట్టి వారణములఁగట్టి మావులఁబట్టి
గ్రామాశ్వములఁ గట్టి ...

ద్వి. హరిశ్చ. పూ. 1207.

కం. . . . చివురులఁ గెం, పారు నొక పిప్పలముఁ
గని, యా రావిస్వాదసాక్షికై వేఁగొనుచున్.

ఆము. 4. 57.

సీ. రావి మామిడి కొండరావి మేడియు బ్రహ్మ
మేడియు జీడమామిడియుఁ జింత ...

హంస. 4. 11.

జ : రావిరేక.

రావించు. స. క్రి. (√వచ్చు) రప్పించు వచ్చునట్లు చేయు.

కం. రావించి తగవుమై సంధానింపవె కాక నాఁడు
పాండవులకుం, బోవిడువరె మిగులుదురే,
నీవచనంబునకుఁ దలఁచి నిలుపుము, హరిన్ . .

భార. ఉద్యో 2. 206.

కం. కావున శ్రీనగమునకేఁ, బోవఁగ నూహించి
మిమ్ము బోధించుటకై, రావించితి నా
వాక్యము. భావింపఁగవలయు నిపుడు పర
మార్థమునన్ ... విక్ర. 1. 202.

కం. ... చూతముగా, రావింపు మటన్న నాఁటి
రాత్రి చనంగాన్ ... ఆము. 4. 55.

రావిపూరాజనాలు. వి. బ. ధాన్యవిశేషము.

సీ. ... పలిక రాజనా లీశ్వరప్రియములు రావి
పూరాజనాల్ రత్నసరులు, ...

హంస. 4. 128.

వ. ... వంగాకుబుడమలు ప్రయాగలు పసపు
గన్నేర్లు గుత్తి బలుగుత్తులు రావిపూరాజ
నాలు పొన్న శ్రీరాజనాలు నివ్వరులు ...

ప్రబంధ. 112.

రావిరేక = రారేక², రాప్రేక, వి. (√రావి.) 1. పిల్లలకు ముందుసిగయం దుంచెడు రావియాకు వంటి ఆభరణవిశేషము.

సీ. ... రారేక నుసటిపై రత్నాల క్రొందళుక్క
రావిరేక బెడంగు రహిఁ జెలంగ ...
ఇందు. 2. 141.

ఉ. మువ్వలు గంటలు న్మ్రోయ ముందటి కూఁకటి
రావిరేకతో, నవ్వనజాతుఁ డాడు ...
హరి. పూ 5. 191.

2 కర్ణభూషావిశేషము,

సీ. చెవులపువ్వు బొగడ బవిరె రారేక కుంపెన
రావిరేక ముఱ్ఱువఁగఁ గర్ణభూషావిశేషము
ల్పొల్చు ... ఆం. భా. 2. 145.

రావు. వి. (సం. రాజన్.) రాజు. (ఇది కొన్ని విశేష్యముల కడపటఁ బ్రయుక్తమయి శ్లేష్ఠార్థక మగును.)

సీ. ... సింగపుఁగొదమ తేజీరావు రవద్రొక్కఁ
బొగరెక్కి త్రిశిఖుఁడు దగిలి వెడలె, .
రామా. 3. 67.

రావుతు(ఁడు)=రావుత్తు. వి రౌతు, సాది.

అయ్యగ్రాహి. రావుతుల తుండములు మావతుల
మగ్గుఁదుర గావలిశవంబులు గజావయవరాశి,
భావభయవస్థలులు ... భార. స్త్రీ. 2 5.

ఉ. గిబ్బపటాణి రావుతుఁడు గెల్పొసఁగుం గృతినేత
కెప్పుడున్ ... చం. రా. 1. 2.

ద్వి. హితులు భృత్యులు పురోహితులును రాజ,
సుతులు బండరులు రావుతులు లెంకలును ...
పండితా. వాద. 172 పు.

గీ రవుతు రౌతు రావు తనఁగ రాహుతుఁడగు ..
ఆం. భా. 2 203.

రావుత్తు (ఁడు) = రావుతు, రాహుత్తు. వి (క. రావుత. త. ఇరావుత్త. మ. రావుత్తు, మహా. రాహుత) రౌతు, అశ్వసాది.

గీ ... తొలు కారుకలఁక పులుఁగు మావు రావుత్తు
నిలిచె బ్రాహ్మణుని మ్రోల...పాండు. 1 51.

ఉ ఏకికమోముతా లెవలుక నెక్కిన రావుతు
రాజు... భీమ. 1. 2.

రావెడలు. అ క్రి. (రాన్ + వెడలు) పైకివచ్చు, పైకిఁబడు.

కం. జలరాశిఁ దిమి తిమింగలములు నాఁదగు మీల
సత్వములు వినలేదే, కులశైలసుతుఁడె జలచర,
ములతో రావెడల నమియఁ బుమకల
తోడన్...

రాత్రేక=రావిరేక. వి. పిల్లలకు ముందుసిగ యందుఁ బెట్టెడి రావియాకువంటి భూషణ విశేషము

సీ. మొలక కూఁకటిఁ గ్రాలు ముత్యాలరాత్రేక
భసితఁపు బొట్టుతో బాదరింపఁ, బాలబుగ్గల
కాంతిపల్లవంబులతోడఁ జిన్ని లేనగవులు
చెలిమిచేయ... కాశీ. 3. 240.

రాశి. సం. వి ఇ పుం. 1. ప్రోగు, సమూహము, గుంపు, మొత్తము. 2 (గణిత లెక్కకై) వేసిన యంకెలు, వ్యక్తావ్యక్త గణభేదము 3 రాశిచక్రము యొక్క ద్వాదశాంశము, మేషాది. 4. పరిమాణవిశేషము, అఢకము (కే ని).

రాశిచక్రము. సం. వి అ న మేషాదిరాసుల చక్రము.

రాశిభోగము. సం వి అ. పుం. సూర్యాది గ్రహముల గమనము.

రాష్ట్రము సం. వి. అ. న. 1. దేశము, రాజ్యము. 2. మండలము, దేశభాగము (పంచగ్రామముల పై నున్నది) 3. ఒక దేశపుజనము, ప్రదేశస్థులగు ప్రజలు. 4. ఉపద్రవము. 5 ప్రాణి. జీవి.
(వై. ని).

రాష్ట్రిక సం. వి. అ. స్త్రీ. నాకుఁడు (వ్యు. వి).
(శ. ర.).

రాష్ట్రియుఁడు. సం. విణ. (అ ఆ. అ.) రాజ్యమునకు సంబంధించిన వాఁడు.

వి అ. పుం. (నాట్య). రాజస్యాలకుఁడు (రాణి యొక్క సోదరుఁడు.).

రాష్ట్రీయుఁడు సం. వి అ పుం. =రాష్ట్రియుఁడు.

రాసకము సం. వి అ. న. దృశ్యకావ్యభేదము, ఒకానొక ఉపరూపకము.

రాసభము. సం వి. అ. పుం, గాడిదె, గార్దభము.

రాసభవందిని. సం వి ఈ. స్త్రీ. మల్లిక. మల్లి (వృ. వి.).

రాసమండలము. సం. వి. అ. న. రాసక్రీడ, గోపికలును శ్రీకృష్ణుఁడును మండలాకారముగాఁ జేసిన నృత్యము, అట్టిప్రదేశము, మండపము.

రాసము సం. వి అ పుం. 1. అఱపు. కోలాహలధ్వని. 2. (సామాన్య) ధ్వని. 3 సల్లాపము, మాట 4 గోపికలును శ్రీకృష్ణుఁడును గలసి యాడిన యాట, రాసక్రీడ. 5. పరిహాసము. 6. రసము (శ. ర.).

రాసయాత్ర సం వి ఆ. స్త్రీ. కార్తిక పూర్ణిమనాఁడు జరుగు భగవదుత్సవము (వాచ)

రాసాని వి (రాచే+సాని). రాజుభార్య.

ఉ. పైనపుదట్టి గట్టుకొని బద్దుఱపుట్టిక వెంటరాఁగ
రా,సాని పసాని నవ్వునెల జవ్వనిరాఁగని
యొక్కసాని యో,సాని మిటారి నీకు దొర
సాసికి నీనడ చెల్లదించు భూ,జానిపటాసిగా య
వక జిక్కి వెసం దిగికొమ్మకొమ్మనెన్.
రా వి 2. 59.

రాస్తా వి. (హిం. రాస్తా) రాజమార్గము, బాట.

సీ. కలువపూదొర చల్లగాలి పజీరులు పూనిరాస్తాను
చపాను గొలువ .. గీ. మదనువాదుసవాదండు
గదల నపుడు. అని. 3. 19.

రాసి. వి. (సం. రాశి). 1. ప్రోఁగు, పుంజము.

శా.. తన్నాశచ్చన్ బిలసానుశృంగములఁ
బూర్ణక్రోధుఁడై కాష్ఠముల్, రాసుల్గా
నిడి చిచ్చువెట్టఁ బనిచెన్ రౌద్రంబుతో భృత్యు
లన్. భాగ. 10. పూ. 1672.

(ఇట శ స. ప్రాసము)

గీ .. కుప్పయన రాసి యనఁగను గువ్వయనఁగ,
రాశియగు... ఆం. భా. 2. 101.

2. మొత్తము.

ద్వి... రాసి నీకొదరుత్తరంబులు పల్క, నా సరో
జాతుండు పలుకు నే నెంత...
ద్వి. హరిశ్చ. ఉ 2628 పం.

3. మేషాదిరాశి. (శ. ర.).

రాసికెక్కు=ప్రసిద్ధికెక్కు.

ద్వి. ధరనెవ్వరేఁ దరతత్వనిర్ణయము, సేసి యూ
కుల్కంబుఁ జేకొనుం డమచు. రాసికినెక్కు
మర్యాదగావించి.
ద్వి. పరమ. 5 657 పా

రాసింగము. వి. (రాచే+సింగము). రాజసింహము, రాజశ్రేష్ఠుఁడు.

దండకము. ... దుర్లభాగతమానధ మత్తే
భయూథంబులం జించిచెండాడు రాసింగ
మున్ సింగభూపాలు భూపాల గోపాల
గోపాలికా కృష్ణగోపాలు .
భోగినీదండకము.

రాసిరి. వి. (రాచే+సిరి). రాజలక్ష్మి.

కం. సిరివంటి బడేబీబీ, విరిబోఁడికి వెన్నుఁడనఁగ
వెయచు మిగులన్, గఁగరిలఁదనరెడ రా,
సిరులందు నమీనుఖాను చెలువములగమీ...
యయా. 2 1.

చం. గరుతరమైనలేమి సమకూరిచి యెవ్వరి
కందరాని రా, సిరిగలదండనాథు గృహసీమకుఁ
బోఁగఁబంచి యచ్చటన్ ...
చెన్న. 5. 347.

రాసీరసము. సం వి అ.పుం. 1. రాసక్రీడ. 2. వినోదము, ఉత్సవము 3. జనసంఘము, సమాజము. 4. శృంగారరసము. 5. ప్రసవానంతరమువ వా అవరాత్రి 6. పరిహాసము, వేళాకోళము చేయుట. 7. * రససిద్ధి, రసాయన శాస్త్రము నందలి నిపుణత. * (వాచ.).

రాసీవాసము. సం. వి అ. పుం. = రాసీరసము.

రాసేశ్వరి సం. వి. ఈ. స్త్రీ. రాధ.

రాస్న. సం. వి. అ. స్త్రీ. 1. ఓషధివిశేషము, సన్నరాష్టము (వృ. వి). 2. ఏలాపర్ణి, కాయపలికి (వృ. వి.). 3. నాకులి, సర్పాక్షి (వృ. వి.). 4. ధేనువు, ఆవు (కే.ని.).

రాహిత్యము సం. వి. అ. న. రహితభావము.

రాహు(వు). సం. వి. ఉ. పుం. 1. సైంహికేయుఁడు, విప్రచిత్తిసింహికల పుత్రుఁడగు నొక రాక్షసుఁడు, తలగాము.

భార. శల్య. 2. 340, అను. 4. 103.

2. గ్రహణము, సూర్యచంద్రులకు అడ్డముగా వచ్చు ఛాయ. 3. త్యాగము, విడుపు. 4. విడుచువాఁడు. త్యాగకర్త. 5. విడుచువాఁడు. త్యాగకర్త. 6 తపస్సు. (వాచ).

రాహుచ్ఛత్రము. సం. వి. ఆర్ద్రకము, అల్లము (వృ. వి.).

రాహుతు(ఁడు). = రావుత్తు. వి. రవుతు.

ద్వి. [illegible]లుతైన రాహుతులెవ్వమిటి, తక్కక చంపిరి తరుచరాధిపుల.

రం. రా. యు. 406 పొ. 26 పం.

ఉ. చుట్టములైన రాహుతులు చూరెలఁ బేరెల మిరె జవోజ్జ్వలా, రట్టజవాహారోహణ విశారి తులై తనుఁ జేరి కొల్వఁగా ...

విక్ర. 4. 53.

ద్వి. రాహుతులైన యారాక్షసాధిపుల, సాహసంబున నేలఁ జమిరిరి కడిమి.

రం. రా. యు. 407 పొ 2పం.

రాహుత్తు(ఁడు) = రావుత్తు. వి. రౌతు, సాది.

సీ. [illegible] గూడెఁ దెలుంగురాయరాహుత్తుండు [illegible]స్తూ[illegible] కేరాజ ప్రస్తుతి తు ..

శ్రీనాథుని చాటువు.

రాహుదర్శనము. సం. వి. అ. న. సూర్యచంద్రుల గ్రహణము.

రాహురత్నము. సం. వి. అ. న. గోమేధికము.

రాహుసంస్పర్శము. సం. వి. అ. పుం. సూర్యచంద్రుల గ్రహణము

రాహూచ్ఛిష్టము. సం. వి అ న. లశునము, ఉల్లి.

రాహూత్సృష్టము. సం. వి. అ న. లశునము, ఉల్లి.

రి

రి. సం. వి. అ. పుం. 1. స్రవము, కారుట. 2. క్షయము, క్షీణించుట

రింఖ. సం వి. అ. స్త్రీ. 1. ప్రాకుఁట. జారుట 2. నృత్యము చేయుట. 3. అశ్వగతిభేదము. 4. గుఱ్ఱపు డెక్క. 5 దురదగొండి, దూలగొండి (వృ. వి).

రింఖణము. సం. వి. అ న. 1 ప్రాఁకుట, సర్పణము. 2. స్ఖలనము, జారుట.

రింగణము. సం. వి = రింఖణము

రింగు. వి. (సం. రింఖ) బాణము సంధించునపుడగు ధ్వనికనుకరణము

(దీని యామ్రేడిత రూపము రింగురింగు)

ఉ. బంగరు దుప్పటంబు వలెవాటుగ రొప్ప హసన్ముఖాబ్జుఁడై, రింగున నారిఁగోల సవరించి తటాలునఁ ద్రుంచె నా పసు, శ్యాముఁడు ..

చమ. 3. 77.

2. పైకెగురుటయందగు ధ్వన్యనుకరణము.

సీ. నింగికై రింగున నిగుడు తేజంబునొగల్ గాఁడి విమానముల్ గదలఁ బాఱ ...

చంద్రా 6 90.

3. బాణములు విసురునపుడగు ధ్వన్యనుకరణము.

వ. గుంటిప్రోవుల [illegible] ఫెళ పెళలు బాణముల చనగాలు [illegible] రింగు రింగులు .

ప్రబంధ. 788.

4. పిట్టరెక్కల ధ్వన్యనుకరణము.

ప. రెక్కల గాడ్పులు మింట రింగుమనఁగ.

చాటువు.

రింగులు. వి. బ. (సం. రింగ) [illegible] గుచ్చెళ్లు.

సీ. పుత్తడియు విడిచి [illegible] దుప్పటపు రింగుల వల్లెవాటు [illegible] లొలుపవచ్చు ..

రామా. 2. 110.

ఉ. రింగుల వల్లెవాటు సవరించి మెయిన్ మృగ
నాభినించి.. సారంగ 2. 218.

సీ. కలువగొంగకు లేని బలువ గంగను జీనివలువ
వలువ రింగలపైని గలుగువాని ..
ప్రబంధ. 802.

సీ. గోణముపైని రింగులు వారఁగట్టిన వలిపె
దుప్పటి కటిస్థలి రహింప .. చ. రా. 2 61.

రింఛోళి సం. వి. ఈ. స్త్రీ సమూహము.

రింజె వి మల్లబంధ విశేషము, కాలు పట్టుకొనుటకుఁ జొచ్చినచో కాలు తప్పించి సందిటఁ మెడఁ బొదివిపట్టెడి పట్టు.

గీ. కళవరావకుఁ జొచ్చి డొక్కరము హత్తి,
చడికిమైఁ బీడఁగొని పట్టసమునఁ దొడరి,
తోఁగహత్తంబునను బొత్తమూరి జృంభణముత్త్ర
వను రింజపట్టి విన్నాణ మెసఁగ ...
ఉ. హరి. 3. 69
(చి. ని., శ. ర పిరేశ పా)

రింబ = రిమ్మ వి ఉన్మాదము.

సీ. .. రిమ్మ యనంగను రింబ యనంగ, వెఱ్ఱి
యనంగను విచ్చ యనంగ మమ్మాద మనంగ
నున్మాదసంజ్ఞ ... అం భా. 1. 138.

రికము = ఱికము. అప భావార్థము నందు వచ్చు ప్రత్యయము.

చం. అఁయఁగఁ దిల్లి రిక్కనెలియంద్రకుఁ దక్కు-
మ గగ్గినట్టి చుట్టరికమువారికిన్ ...
ప్రభా 3. 88.

రికిరించు స క్రి నిక్కఁబెట్టు.

సీ. పసిబిట్ట పోకలు విసరి తారుచేఁ జెవుల్
రికిరించుకొని దిశల్ రేసి చూచి ...
రసిక 1 113

రికీబు. వి. (హిం. రికాబ్) సేవకుఁడు.

గీ. రేయి సుల్తాణి జగమాపరింపఁ దలఁచి,
పొలుచు నిరులను బలురికీబులును బనిచి,
కొలల నెత్తిన సున్నంపుఁ గుండ లనఁగఁ,
జాలఁ గనుపట్టెఁ దారకాసముదయంబు.
విప్ర. 3. 28.

సీ. ఇటు వల్లెత్రాటి మిక్కుటపు టెక్కురికీబు
కెడగొప్ప తిప్ప వీక్షించినాఁడ ...
ప్రబంధ. 149.

రిక్క. వి (సం. ఋక్షమ్.) నక్షత్రము.

క. ఒక్కొక్కటి వేయికోటులు, మొక్కలపుం
గపులు గలుగు మొనలవి ముయ్యే, డొక్కటఁ
గొలువఁ బొలుచునా, రిక్కలఁ దాఁకిన
పొడువు దరీముఖుఁ డధిపా.
భా. రా. యు 854.

సీ. రిక్కలోయి నికావురే చామతుఱుముపైఁ
జెరివిన మల్లె క్రొవ్విరులుగాని ...
నైష. 8. 161.

జ. రిక్కదారి, రిక్కదొర, రిక్కరాయఁడు, రిక్కఱేఁడు

రిక్కదారి వి. (రిక్క + దారి) ఆకాశము.

ఆ ... వెన్ను, నడుగు రిక్కదారి యన నభంబై
తగు .. అం భా. 1. 69.

రిక్క(ల)దొర. వి. (రిక్క + దొర) చంద్రుఁడు.

వ. దంష్ట్రాంలగదవర్గళ లాలాజలంబు రాహువు
ముక్కాలు గ్రాసంబుగా మెక్కవం జిక్కిన
రిక్కదొర ప్రక్కం బొరఁగు సుధాధారలం
గేరడంబాడ ... రా. వి. 3. 65.

సీ. నెఱయూఁగి బలుజెట్టు నిగనిగల్ గడునవ్వి
రిక్కలదొర రంగు ప్రుక్కఁజేసి ....
రామ. 371.

రిక్కరాయఁడు. వి. (రిక్క + రాయఁడు) చంద్రుఁడు.

సీ. చెక్కు నొక్కెదెయంచు దిక్కరిగ్రామణి
యక్కఁజేరదెయంచు రిక్కరాయఁడు ...
వసు 1. 80.

ఆ. పెక్కు దివియలున్న నక్కవ చెలియున్న,
రిక్కరాయఁడున్న జుక్కలున్నఁ, జిన్నివేడి

చూడ్కి చేడియ నెడఁబాయు, నప్పు డంధ
కారమయ్యె జగము. భర్తృ. 2. 14.

రిక్కరించె. స. క్రి. నిగుడించు, రిక్కించు.

వ. రిక్కనిక్కి వెక్కరింపుచుఁ జెవులు రిక్కరించుచుఁ బండ్లిగిలింపుచు.. పిక్కటిల్లు మర్కటంబులును .. ప్రబంధ 186.

రిక్కఱేఁడు. వి. (రిక్క + ఱేఁడు) నక్షత్రేశుఁడు, చంద్రుఁడు.

కం. కావున నా విన్నప మో, దేవర నీయెదను
నిలిపి తేఁకువ మీఱంగా శేంచేయుఁడు
గొబ్బున, నావుడు రా రిక్కఱేఁడు నగుచుం
బలికెన్ ... అచ్చ రా కిష్కిం. 53.

గీ. చొక్కి మిక్కిలి రక్కసి రిక్కఱేఁడ్లు, చక్క
నయ్యకుఁ జిక్కి .. దశా. 2. 304.

రిక్కించె. స. క్రి. నిక్కఁజేయు

సీ. రిక్కించి వీనుల దిక్కు లదరఁజేయు ఘుర్ఘుర
ధ్వని ప్రతి ఘోషములును .. ప్రబంధ. 218.

మ. తన చూపంబుధిమీఁదఁ జూచి శ్రవణ
ద్వంద్వంబు రిక్కించి వంచిన చంచద్భుజముల్
సముత్కటకటీసీమంబులం బూన్చి తోఁక నభో
వీథికిఁ బెంచి యాఘ్రి పరియంగాఁ జెట్టి
బిట్టూఁది గ్రక్కున నక్కొండ యడఁగఁ
ద్రొక్కి పయికిం గుప్పించి లంఘించుచున్.
రామా. 6. 93.

గీ. మించు రిక్కించె నవఁగ సిక్కించె వనుట.
అం. భా. 187

రిక్కు. వి. త్రిప్పుట యందగు ధ్వన్యనుకరణము.

సీ. రిక్కురిక్కు నఁ దోఁకఁద్రిప్పి జాడించుచు
ఖురపుటంబులఁ దలగోఁకుకొనును ...
హరిశ్చం. 2. 49.

రిక్త. సం. వి. ఆ. స్త్రీ చాంద్రమానపక్షమున చతుర్థి నవమి, చతుర్దశి తిథులకుఁ బేరు.

రిక్తత. సం. వి. ఆ. స్త్రీ. 1. దారిద్ర్యము, 2. శూన్యత.

చం. ఘనమగు నాకు రావితిలకం బతిరిక్తత నున్న
వోర్తులోఁ, గనికర మూని ...
అము. 5. 135.

రిక్తపాణి. సం. విశే. (ఇ) రిక్తహస్తుఁడు.

రిక్తము. సం. విశే. (అ. ఆ. అ.) 1. శూన్యమైనది, ఏమియులేనిది, 2. నిష్ప్రయోజనమైనది, పనిమాలినది.

వి. అ. న 1. శూన్యప్రదేశము, ఆకాశము, 2. అరణ్యము, అడవి

రిక్తహస్తుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. శూన్యహస్తుఁడైనవాఁడు (పువ్వులు మొ. బహుమానపు బదార్థములేనిచేతులు గలవాఁడు.) 2. నిర్ధనుఁడు, దానములు చేసి దరిద్రుఁడైన వాఁడు

రిక్థగ్రాహుఁడు సం. విశే. (అ. ఆ. అ.) దాయము తీసికొనెడివాఁడు.

వి. అ. పుం. దాయాదుఁడు, జ్ఞాతి, వారసు.

రిక్థము. సం. వి. అ. న. 1 దాయము, విభాగార్హమైన పిత్రాదులధనము. 2. ధనము, ఆస్తి.

రిక్థహారి సం. వి. న్. పుం 1. దాయాదుఁడు, జ్ఞాతి, వారసు 2. మేనమామ, మాతులుఁడు. 3. వటబీజము, మఱ్ఱి విత్తు.

రిక్థి. సం. విశే. (న్. ఈ. న్.) 1. దాయమును పుచ్చుకొనెడువాఁడు, వారసైనవాఁడు.

వి. న్. పుం. దాయాదుఁడు, జ్ఞాతి.

రిష. సం. వి. ఆ. స్త్రీ. లిక్ష, ఈఁ పేనుగ్రుడ్డు.

రిటి సం. వి. ఇ. పుం. 1. [illegible] 2 స్వరయువ్వు. సంగీతసాధనవిశేషము 4 భృంగిరిటి, శివపారిషదులలో నొకని పేరు. (విల్యమ్సు)

రిట్టు. వి. ఒకానొక చెట్టు,
పి. శా. శ. 1024. Ep. Ind 5.

రితము. సం. వి. అ. న. 1. గతి, గమనము.

వి. (అ.ఆ.అ.) గతము, గతించినది.

రిత్త. వి (సం. రిక్తమ్.) 1. [illegible] అబద్ధోక్తి.

కం. నీయొగు నాడినంతయుఁ, జేయరు కతఁడో
పు రిత్త సెప్పెడువాఁడే ..
భార. ఉద్యో. 2. 193.

కం. రిత్తలు రజ్జెడువాఁడే, మత్తగజాయుత

బలుండు మారుతియని నుద్వృత్తుఁడగు
దుస్ససేనుని, నెత్తురురము వ్రచ్చి త్రావు
నీవుం జూడన్ ...
భార. ఉద్యో. 4. 204.

2. వ్యర్థత

ఉ. వంచన లేక యాననము వాంచిన యప్పుడు
ఫాల మోరగాఁ, వించుడుఁ గెక్కుటద్దములు
వ్రీడభరంబునఁ గిలెటింగి చుంబించి మనంబు
తాలిమి గభీరత రిత్తకునెత్తఁ బూనినన్, మించి
ముఖాబ్జచుంబనము మేకొని నవ్వు విభుండు
నేర్పునన్. నైష 7 183.

విశే 1. వ్యర్థము, నిరర్థకము.

చం. నెమ్మనంబునన్, విపులశమంబు గై
కొనని వీరతపస్వి తపంబు నింద్రియా, ద్యుపశమి
సౌఖ్యమునవ నియోగి వివేకము రిత్త
యౌనయన్ ... సీతారా 9 134

2 వట్టిది, శూన్యము.

గీ. విత్తు సహకారిగాకున్న రిత్తనేల, వంధ్య
మగుఁగాక తా ఫలవంతమగునె ...
భారం. అను. 1. 156.

గీ. అత్తయును మామయును లేని రిత్తయింట,
మనువు మనిపెడు నీయింతి మగనితోడ ...
హర. 3. 25.

చం. .. ... దృక్తరళకాంతులు నుత్తమిచ్చు
వంతరాంబరముల నవ్వులు నగలున తండము
మొల్లలు నంచు మిన్ను గ్రుచ్చిం హాని రిత్త
నూలొనఁగి సిగ్గువహింతురు పుష్పలావికల్.
ఆము. 2. 70.

3. కల్ల.

వ. ఇట్లు నిర్భర్త్సింపఁబడి వైదర్భిం జూచి
రిత్తయలుకఁ దెచ్చుకొని యుపదేశగురువగు
వాఁడు రతిరహస్య వార్త సెప్పవైతి, ధూర్తవై
సీవు సెప్పకుందు గాకేమి? .. ఇదె చూడుమని.
నైష. 8. 70.

4. ఇతరమైనది.

గీ. ... ఆఱు నెలల కొకనాఁడు భోజనాదులకుఁ
దెలియు, నాఁడు పీఁడజయ్యుఁడు రిత్తనాఁడు
దెలుప, జలిమిఁ దెలియనాఁడి పని బలము
దూలు. భా. రా. యు. 876.

క్రి. విశే. 1 ఊరక, వ్యర్థముగా.

కం రిత్తపడవు గాకుండఁగ, నిత్తటి నాచార్యు
తోడి యీసుడిగి వెసం, జొత్తము శకట
వ్యూహము, చిత్తంబున నొండు దలపు సేర్పకు
మింకన్. భార. ద్రో. 3. 68.

కం. మాయఁ బ్రకటించుచును వెడ, మాయపు
మంత్రములు రిత్త మంత్రించుచు భూనాయక
నందన గనుఁగొను, మాయామదిరాక్షి నీ
మదాలసయగునే. మార్క. 3. 81.

సీ. .. , సరసోక్తులకు సదుత్తర మీయకుండుట
చూపు లేకయ రిత్త చూచుటయును ···
దశా. 7. 70.

వ. .. ప్రతిఫలిత తారకంబులు ద్రాక్షాఫలంబులని
రిత్త చప్పరించువారును ... వసు 4 23

3. నిష్కారణముగా, ఊరక.

కం. కావున మనుజుఁడు సేయక, దేవుం డీయంగ
లేఁడు తెగి యేమియు నానావిధధాన్యము
లుండిన, వావిరి వండకయె రిత్తవంటక
మగునే ... కుచేల 1. 81.

కం. ... తామును పెట్టనిది రిత్త దవకేలబ్బున్ ...
విక్ర, 2. 182.

వ ... రిత్త జంకించువారును ... పారి. 4. 66

జ : రిత్తకత్తె, రిత్తగాఁడు, రిత్తకురిత్త, రిత్తవడు,
రిత్తవాఁడు, రిత్తపుచ్చు, రిత్తపోవు.

రిత్తకత్తె. విశే. (√రిత్త) సంబంధములేని స్త్రీ, తేర
కత్తె. (శ. ర.)

రిత్త(కా)గాఁడు. విశే. (రిత్త+కాఁడు) తేరకాఁడు'
సంబంధములేనివాఁడు.

కం. ఉన్నంత నీవు గలిగితి, బన్నంబులు దలఁక

నింకఁ జగము నొందుచు మీ, కిన్నరుఁడు రిత్త
గాఁడిటు, గొన్నపురము మున్ను మగుడఁ
గొనఁగావలయున్ ... నిర్వ 3. 92.

రిత్తకురిత్త క్రి. వి. (√రిత్త). 1. కేవలముగా, నిష్కారణముగా.

సీ. కడు విశాలంబుగా వాడలెల్ల విలుచుచు
మఱఁగి రిత్తకురిత్త సెలఁగి నవ్వ ...
హార. విరా 2. 250.

ఉ. నిందకు నోర్చి దోషము గణింపక రిత్తకురిత్త
శారదానందునిఁ జంపుమన్న నిది న్యాయము
గాదని యెంత చెప్పినన్, మందమతిన్ వినం
దెఱఁగు మాలిన నన్ను మొఱంగ కాచి ...
పిల్ర 3. 1[illegible]8.

2. మిక్కిలి వ్యర్థముగా.

సీ. వనుఁ జూచె ననుఁ జూచె నినుచు, రిత్తకురిత్త
జడలు పట్టుక పోరఁ దొడఁగువాఁడు ...
కువల. 2. 79.

గీ. సింహబలుఁడు గంధర్వులచేత నొక్క సతికి
గానిట్లు ఘోరంపుఁ జావు సచ్చె, నకట
రిత్తకురిత్త మత్స్యనాయకులు, నావు గోల్పోయె
సూతకులంబు వాలిసె హార. విరా 4. 70.

3. తేరగా, అనాయాసముగా.

ఉ. చేతులు మోడ్చి నిల్పి తనచిత్తము నైక్యము
చేసి మద్గురుం, డాశ్రితసత్యశాలి యంటూ
రయ నిక్రమ యయ్యెవని నే.రీతి నితండు
వర్ణింపఁగ రిత్తకురిత్త గ్రహించె విద్య యీ,
రీతిన మోసపోయెడు ధరిత్రి నితండని పల్కె
నల్కతోన్. భోజరా 2. 182

రిత్తపడు అ. క్రి. (రిత్త+పడు) శూన్యమగు.

ఆ. చెదరి పాలు నగులు పొవమీఁదిపూఁబొల్లు, రిత్త
పడిన చిప్పులు బత్తళిశయుఁ, దెలుపు పేఁగుబోక
పలకనియూంట, ముపవసానంలిద మూల నొకట
చీట ... కకు. 1. 1[illegible].

రిత్తవాఁడు విశే. (రిత్త+వాఁడు) రిక్తుఁడు, ఏమియు లేనివాఁడు.

కం. దొరికిననను విడచుట కష్టంపడకుము
నీకుఁ దొఱకుపోయిన ధరణీసురుఁడొకఁడు
లబ్ధమును జేకొనక నవ్వక విడిచి రిత్తవాఁడై
చనఁడే. వేం. పంచ 4. 90.

రిత్తప(పు)చ్చు స. క్రి. వ్యర్థపుచ్చు.

మ. చతురంగంబులు నొక్క పెట్ట వివిధాస్త్ర
జ్వాలం గప్పఁగా, న[illegible]గంబున బ్రమింగెఁ
గ్రోతె [illegible] మాయన్ రూపడంగించెనా, నితఁ
డన్నింటను రిత్తపుచ్చు మదం జేసార
నిర్మై రణ, కెలియుం బీనుఁగుపెంటఁ జేసె
జెనయం జెట్టాడఁగా శక్యమే ...
భాగ. ద్రో 3. 167.

చ. మానవాధముఁ డిట్టు పొదుదనె దర్ప
ము[illegible] రిత్తపుచ్చునే . .
భా. రా. యు. 2087

రిత్త(పో)వోవు. అ. క్రి. (రిత్త+పోవు) వ్యర్థమగు.

కం. ... పృథివీపతి నీతలప తనకార్య[illegible]ములు
మోపెక్కించె రిత్తవోవునె నీకున్.
హార. విరా. 5. 23.

ఉ. ... [illegible] జనాంగకాలము [illegible] నిక
[illegible] వన్నెలంగఁ జేసె [illegible] నింతే
[illegible] చిత్తము [illegible] రిత్తవోవునే
ప్రభా 1. 95.

రిథసము సం. వి. అ. పుం. 1 [illegible]ము, [illegible].
2 కాంపము, ఎలవు. (వి. [illegible]ము)

రిపుఘాతిని. సం. వి. ఈ. స్త్రీ [illegible]లత.
(వాచ.)

రిపువు. సం. వి. ఉ. పుం. 1. శత్రువు, పగవాఁడు. 2 (జ్యోతి.) లగ్నము మొదలు ఆఱవరాశి, షష్ఠస్థానము. 3. ఒకానొక గంధద్రవ్యము, చోరము (వ్య. వి.).

రిప్పు. వి. [illegible], న్యూనము

సి. [illegible] నవంగఁ
[illegible] నాఁచు[illegible].
యయా 3. 63.

(శ ర. పా. కప్పువిప్పగు. ముద్రి. పా)

రిప్పము సం. వి అ. పుం. లగ్నమునకు ద్వాదశ రాశి, వ్యయస్థానము.

రిప్రము సం వి అ న. 1. పాపము. 2. దుఃఖము. (కే.ని.)

రిమ్మ=రింఝ వి త్రిక్క, ఉన్మాదము.

గీ. దండహస్తిమనోజుండు దండవెట్టె, నమ్మహీ
దేవు నెమ్మది రిమ్మవోడమ. శుక. 2. 453.

సీ. తనరు వేళాకోళమనంగఁ ద్రిక్కయనంగ
రిమ్మయనంగను రింఝయనఁగ, వెఱ్ఱియనంగను
విచ్చియనంగ నుమ్మాదమనంగ నున్మాద
సంజ్ఞ... అం. భా 1. 136

జ రిమ్మగొను, రిమ్మపట్టు

రిమ్మ(లు)గొను. అ. క్రి (√రిమ్మ) ఉన్మాదము నొందు

వ నెమ్మనంబునం గ్రమ్మిన యుమ్మలికంబు
పెంపున రిమ్మగొని పొమ్మసిలి..
చిత్రభా. 8. 94.

వ. విద్యుల్లతా విలోకంబున రిమ్మలుగొని సొమ్మలు
వోవుచున్న లేఁగలు. భాగ 10 పూ. 904.

రిమ్మపట్టు అ క్రి. (రిమ్మ+పట్టు) దిమ్మెక్కు.

ఆ. లొమ్ముద్రొక్కి మోము రిమ్మపట్టఁగ మోఁది.
భాగ. 5. 2. 157.

మ. ... పార్థుమస్తంబు వ్రిట్టుగలం దాఁకిన రిమ్మ
పట్టి వివశుండై వ్రాలెన మ్మేటియున్.
జై. భా. 5. 76.

రిరంస. సం. వి. అ. స్త్రీ. 1. రమింపనిచ్ఛ, ఆడ వలయునను నిచ్ఛ. 2. రతి యందలి యిచ్ఛ, విషయసుఖములు పొంద నిచ్ఛ.

రిరంసువు. సం. విశే. (ఉ) రమింప నిచ్ఛగల వాఁడు. (శ, ర.)

రిరక్ష. సం. వి. అ. స్త్రీ. రక్షింప నిచ్ఛ.

రిరక్షువు. సం. విశే. (ఉ) రక్షింప నిచ్ఛ గలవాఁడు.

రిరి. సం.వి.ఈ.స్త్రీ. కాంస్యము, కంచు (విల్యమ్సు.).

రివటు. వి. ఉపశాఖ, రెమ్మ.

కం. ఒక గృధ్ర మెండిపోయిన, యొకచర్మము
గఱచికొనుచు నుడుపథమునరా, వొకభంగిఁ
బ్రిదిలిపడి యది యొకయెండిన రివటమీఁద
నుండఁగ నెలమిన్. భోజరా 4 23.

సీ. రెమ్మ రెబ్బ రివట రివ్వ సెలగచివ్వ.. ఒలుగు
గోల బరగు సెలయన నుపశాఖ చెలఁగను...
ఆ, భా. 2 37

రివరివ. వి. కుచ్చెళ్ల ధ్వని కనుకరణము.

సీ. గమగమ మైకదంబములు గుభాళింప రివరివ
గుచ్చెళ రవణ మెసఁగ... ప్రబంధ, 18.

జ : రివరివమను.

రివరివమను. అ క్రి (రివరివ+అను) కదలుట యందగు ధ్వని కనుకరణము,

కం. నవనవమను నెమ్మేనులు, రివరివమను మధ్య
ములు ద్విరేఫశ్రేణుల్, జవజవమను వేణికమది,
రవరవమనుమరుఁడుగ్రీవారి రంగులు గనిపన్...
చమ. 3. 108.

రివ్వ^1. వి. పక్షి విశేషము.

సీ. మానిపుల్కిటిగాఁడు జీనువ యొల్లంకి డాలు
తీతువు నెమ్మ డాయ రివ్వ. (పార్వ. 6.77)

రివ్వ^2. వి. రెమ్మ, ఉపశాఖ.

కం. చెఱకువఁ బుచ్చఁక రివ్వలఁ, గఱచిన రసమా
వనిగతి... కు. సం. 8 159.

సీ. రెమ్మ రెబ్బ రివట రివ్వ సెఁగ చివ్వ.. ఒలుగు
గోల బరగు సెలయన నుపశాఖ చెలఁగును...
ఆం. భా. 2.36.

రిశ్యము. సం.వి.అ.పుం. ఒకజాతిలేడి, మృగ విశేషము.

రిష్టము. సం. విశే. (అ. ఆ అ.) 1. యాప్యము, అధమము.

2. దురదృష్టము గలది, అదృష్టములేనిది.

వి. అ. న. 1. హాని, కీడు. 2. దురదృష్టము, దౌర్భాగ్యము. 3. నాశము, నష్టము. 4. పాపము. 5. మంగళము, మంచి యదృష్టము.

పుం. 1 ఖడ్గము, కత్తి. 2. కుంకుడు చెట్టు.

రిష్టి. సం. వి. ఇ. స్త్రీ. అశుభము. అమంగళము.
పుం. 1. ఖడ్గము, కత్తి 2. రంధ్రము, బెజ్జము.

రీ

రీఢా. సం. వి. ఆ. స్త్రీ 1. నింద, దూషణము. 2. లజ్జ, సిగ్గు 3. అణఁకువ (విల్యమ్సు.)

రీఠ. సం.వి.ఆ.స్త్రీ, రీఠాకరంజము (వృ.వి).

రీఠాకరంజము. సం. వి. అ. పుం. రీఠ, ఒకానొక వృక్షము.

రీఢ. సం. వి. ఆ. స్త్రీ అమర్యాద, అగౌరవము.

రీఢకము. సం. వి. అ. న. వెన్నెముక (విల్యమ్సు).

రీణము. సం. విశే. (అ ఆ.అ) స్రవించునది, కారునది.

రీతి. సం. వి. ఇ. స్త్రీ. 1 కారుట, ప్రవహించుట. 2. గమనము, చలనము. 3 నది, స్రవంతి. 4. మేర, హద్దు. 5. పద్ధతి. 6 వైఖరి, స్వభావము. 7. వైదర్భ్యాదిశైలి. (వైదర్భి, గౌడి, పాంచాలి, లాటిక, యని నాలుగు విధములు). 8. ఇత్తడి, పిత్తలము. 9. ఇనుపచిట్టెము. లోహకిట్టము. 10. పంక్తి, వరుస. (కే.ని.)

రీతిక. సం వి. ఆ స్త్రీ =రీతికము.

రీతికము. సం. వి. అ. న. 1. లోహపుష్పము, లోహకిట్టము. 2. పుష్పాంజనము.

రీతిగౌళ. సం. వి. ఆ. స్త్రీ ఒకానొక రాగము.

గీ. రీతిగౌళయు నీలాంబరియును ఘనము, దన
రుహుసేరనాటయు నని నప్పున, కములు
ముప్పదిరెండు రాగములు ...
ప్రబంధ. 97.

రీతిపుష్పము సం వి అ. న. =రీతికము.

రు

రు. అవ. 1. వర్తమానాద్యర్థక ప్రథమ మధ్యమ పురుషముల బహువచన ప్రత్యయము. ('ఉ' కారము మీఁద నిది 'రి' గా మారును.)

ఉదా : వచ్చుచున్నారు, రాఁగలరు, వత్తురు. రారు, వచ్చిరి.

2. ప్రార్థనార్థక మధ్యమపురుష బహువచన 'డు' వర్ణకమునకు ఏదాను అనుప్రయుక్తమగునపుడు ఆదేశముగా వచ్చు ప్రత్యయము

చం. చిలుకకు మావికిం బగలు సేయకురే అత
కూవలార ... కళు. 1 130.

ఉ. ...మల్లియలార మీ పొదల మాటున లేఁడు
గదమ్మ చెప్పరే ... భాగ. 10. పూ. 1011.

3. అల్లుఁడు మున్నగు శబ్దముల ప్రథమా బహువచన ప్రత్యయము

ఉదా అల్లురు, బాలురు
4. 'కూఁతు' శబ్ద ప్రథమమైకవచన ప్రత్యయము.

ఉదా : కూతుఁరు.

రుంజ వి (త ఉరుమల్) చర్మవాద్య విశేషము. డంగుము.

సీ ... డంగురమున రుంజ నా వీరాణ మనఁగను
వీరణంబు ... ఆం భా. 1. 128.

జ. రుంజకాఁడు.

రుంజకాఁడు. వి. (రుంజ+కాఁడు) రుంజ వాయించుచు కంసాలులను యాచించు నొక జాతివాఁడు.

సీ. వ్యాపారివిత్తంబు వారకాంతలపాలు కల్లు
విత్తము రుంజకానిపాలు .... రామలిం. 28.

విశే. రుంజ వాద్యము వాయించువాఁడు

రుండము. సం వి. అ. పుం. కబంధము, మొండెము.

రుండిక. సం. వి ఆ. స్త్రీ 1. రణరంగము, యుద్ధరంగము. 2. దూతి, కార్యకర్త. 3. ఇంటి గడప. 4. మనుష్యాతీతశక్తి. (విల్యమ్సు.)

రుంద్రము. సం. విశే. (అ. ఆ. అ.) విరివియైనది. (శ ర.)

రుకుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) ఔదార్యము గలవాఁడు, దాత. (విల్యమ్సు.)

రుక్కాముపుంజు. వి. ఒక జాతి కోడిపుంజు.

వ. ...రుక్మాంకముపుంఖులు కలచికాట్ల జుట్టులు గలుచుక నారెలు దుస్సిపాలు వరుస ...
ప్రబంధ. 788.

రుక్కు. సం. వి. క్. స్త్రీ. 1. బాధ, వేదన. 2 రోగము, తెగులు. 3. అండుగొజ్జె. 4. కుష్ఠము. కుష్ఠురోగము. (విల్సమ్సు)

చ్ స్త్రీ 1. సూర్యకిరణము. 2. కాంతి. 3 ఇచ్ఛ. (శ ర.)

రుక్ప్రతిక్రియ. సం. వి ఆ స్త్రీ. జబ్బుకుదురుట, మందు పుచ్చుకొనుట, రోగప్రతిక్రియ.

రుక్మకారకుఁడు. సం. వి. అ. పుం. స్వర్ణకారుఁడు, కమసాలి.

రుక్మము. సం. వి. అ. న. 1. బంగారము. 2 ఇనుము. 3. నాగకేసరము, (వ్రు. వి). 4. ఉమ్మెత్తచెట్టు.

రుక్మిణి సం వి. ఈ. స్త్రీ. విదర్భ దేశాధిపతియైన భీష్మకమహారాజు కూఁతురు, శ్రీకృష్ణుని భార్య. ప్రద్యుమ్నుని తల్లి.

రుక్షము సం విణ (అ ఆ. అ) = రూక్షము,

రుక్సద్మము. సం వి న్. పుం. పురీషము, మలము (విల్సమ్సు).

రుగ్ణము. సం. విణ (అ. ఆ అ.) 1. విఘాతము చెందినది, భంగమైనది 2. వంగినది, వంకరయైనది 3. రోగముఁ జెందినది, రుజాయుతము.

రుగ్ణుఁడు సం. విణ. (అ. ఆ. అ.) రోగముఁ జెందినవాఁడు. జబ్బుగా నున్నవాఁడు.

రుచ సం. వి ఆ. స్త్రీ. = రుక్కు (చ్).

రుచకము. సం. విణ (అ. ఆ. అ.) 1. మనోజ్ఞమైనది, ఇంపైనది. 2. ఆఁకలి పుట్టించునది. 3. తీక్ష్ణమైనది, చుఱుకు మనునది.

వి. అ. పుం. 1. మాదీఫలము. 2. పావురము.

న. 1. దంతము, పల్లు. 2. కాసు, స్వర్ణముద్ర. 3. ఆస్వాద్యమైన రసము, 4. పుష్పమాల, పూలదండ. 5. సౌవర్చలవణము, 6. గుఱ్ఱపు మెడమీఁద నుండెడి ఆభరణ విశేషము. 7. మాంగల్యద్రవ్యము 8. సర్జికాక్షారము.

రుచి. సం. వి ఇ. ఈ స్త్రీ. 1. వెలుఁగు, తళతళమను కాంతి. 2. సూర్యకిరణము. 3 కాంతి, అందము. 4. చవి, నోటికింపగుట. 5. బుభుక్ష, ఆఁకలి 6. ఇచ్ఛ, అభిరుచి. 7 అత్యాసక్తి, వ్యామోహము 8. ఒకజాతి గోరోచనము. 9. సిరి, లక్ష్మి. (కే ని.) 10. రీతి, విధము.

(ఈ యర్థమున తెలుఁగునవనే ప్రయోగము కన్పడుచున్నది)

శా. ఆ మందోద్భవబీజషండరుచి సయ్యాటించుచున్ మక్షికా, స్తోమంబాతతపక్షగుచ్ఛ మగుచున్ దోతేరఁగా శ్మశ్రుకులం, బై మిన్నొప్పు తదంగసంగతి మధువ్యామోహముం జేయుదో,త్తో మర్త్యాలికిఁ దద్విహారకలిత ద్రుస్కంధ వీరుచ్ఛిఖల్. పాండు. 4. 254.

11. కమ్మన.

చం ... అప్పుడు ద్రుపదాధిరాజసుత బొల్పుగ వండిన శాకమూలముల్, గడురుచి నిష్ట భోజనసుఖంబును దృప్తియుఁ గూర్చుచుండఁగన్. భార. అర. 1. 44.

పుం. 1. ప్రజాపతులలో నొకఁడు. 2. ఆకిఁగవ భేదము.

రుచి(యి)ంచు. సం. అ. క్రి. 1. ఇష్టమగు.

గీ. ....అప్పార్థకోర్కి, యంత సఫలతఁ బొందెడు నచ్యుతుండు, నెట్లు దనకు రుచించెఁ దా నట్లు చేయు... భార. ద్రో. 5. 379.

కం. శాంతిం బొందుట నీకుం, గుంతీపుత్రులకు మేలగున్ దానికయే, నింతయు నాడెద నది నీ, కెంతయు రుచియింపకునికి నెఱిఁగి యెఱిఁగియున్. భార. ఉద్యో. 3. 170.

సీ. ... నీకంటె బాలిశుండు, కలఁడె యెవఁడు బుత్రుఁ బొలియించె నా కృష్ణుఁ డెక్కటి

తద్రాజ్యమెల్లఁ దావ,కొని రిత్తపట్టంబు నిముఁ బూన్ప నతని పెట్టెదు నన్నపిండంబు గుడిచె దకట. గీ. యెట్లుగాఁ బెద్దవాఁడ వైతేమి బ్రతుకు, సిగ్గఱిన భోగమెట్లు రుచించె నీకు, హరికి బంటవుగాక నీవవనిపతివె, యిట్టి రాజ ధర్మ ధ్వంసి నేను సైప. హరి. ఉ. 2. 25.

2. ప్రకాశించు.

వ. ఉదయార్కబింబ సుందరదేహుండగు తనకు వికీర్ణ కపిల జటావళులు ప్రత్యగ్ర మరీచులయి రుచియింప... హరి. ఉ. 1. 34.

స. క్రి. భక్షించు.

కం ఇత్తెఱఁగున నా ప్రశ్నల, కుత్తర మిమ్మీక
యూరకుండుదువేనిన్, ప్రత్తుం బ్రేవులు సాదగు
నెత్తుటఁ జొత్తిల్ల దాఁచి నేఁడు రుచింతున్.
దశకు. 10 69.

రుచిగొను మి. స. క్రి. (రుచి+కొను) ఆదరించు.

గీ. పరమముని యతివ శతమన్యురతిహేతు, వన
మహాశాపహతిఁ జేసి తను విశ్రుతిగ, నున్న నేల
యంతవచింప నొగి నరుదని, తత్కథల్ రుచి
గొనుచు రాట్తనయులందు. రాఘ. 2. 36.

రుచిర. సం. వి. ఆ. స్త్రీ. 1. ఒకవిధమైన గోరోచనము. 2. ఛందోభేదము.

రుచిరము. సం. విణ. (అ. ఆ. అ.) 1. మనోహరమైనది, సుందరమైనది. 2. మధురమైనది, తియ్యనిది.

వి. అ. న. 1. కుంకుమపువ్వు 2. లవంగము. 3. మూలకము, ముల్లంగి దుంప.

రుచిరాంజనము. సం. వి. అ. పుం. శోభాంజనము (వ్యు. వి.).

రుచిష్యము. సం. విణ (అ. ఆ. అ.) మనోహరమైనది, ఇంపైనది.

రుచ్యము సం. విణ. (అ ఆ. అ.) రుచిరము.

వి. అ. పుం. 1. శాలి. 2. కతకము, ఇందుగు (వ్యు. వి.)

న. సౌవర్చల లవణము.

రుచ్యుఁడు. సం. వి. అ. పుం. పతి, భర్త.

రుజ. సం. వి. ఆ. స్త్రీ. 1. భంగము, ముక్క. 2. జర, ముసలితనము, 3. మృత్యువు, మరణము. 4. రోగము, తెగులు (కే. ని.).

రుజాకరము. సం. వి. అ. న. కర్మరంగము, శిరాలము (వ్యు. వి.).

రుటము. విణ. (సం. రూఢమ్) రూఢము

కం అటు ముందట పటుశైత్యోన్నత,దృఢమయి దిట
మయి నిగాఢదళసంతతి విస్తృతమయి రుట
మయికడునా, వడమయి బటువయిన దొక్క
వటముం గనియెన్. ప్రబంధ 207

సీ. వట్టివేరున కీవు వట్టివేరులు సేయ వట్టివేరుఁ ము
లిఁపైన చెలికి... రా. వి. 3. 106.

2. దృఢము, బలాఢ్యము.

ఉ. భామకులీనుదేవిఁ జెఱపట్ట దశాననుఁ డెంచ
బ్రహ్మత, శ్వాప్రాణసమీరు సౌరపురయాత్ర కమ
ర్చిన పైఁడి జోడు నె,మ్మోని రుటఁపు లేటి తల
మిన్న వరాణి యనఁగ .. చం. రా. 5. 62.

ఉ. అంగములం గురుఁగ మదమందముగాఁగ
వలంది మౌళి సంపంగివిరుల్సిరుల్గన రుమాలు
ధరించి రుటంపుటంగిపై, రంగు మెఱుంగు
బంగరు చెఱుంగుల రెంటెము నాల్గు కొంగులు
క్రింగులువారఁ గట్టి .. బహు. 4. 5.

3. తీక్ష్ణము

గీ. కఱకనంగను రుటమనఁ జురుకనంగఁ, దీంద్ర
మనఁ దీంద్రయనఁగను దీక్ష్ణనామ,ధేయములు..
అం. భా. 1. 84.

వి. 1 రూఢి.

కం. అచ్చేడియ తచ్చనలకు, నిచ్చ మహోత్సాహ
మంది యిచ్చెలువకునే, మిచ్చిన ఋణంబ
గాదని, బచ్చె రుటం బచ్చువడఁగ భావించి
మదిన్. బహు. 5. 124

2. దార్ఢ్యము.

గీ. ఒక్కమొత్తంబుగా నన్ని యుక్కుమీటి, నిగుడి
తన మీఁదఁ గవియ నన్నిటికి నన్ని రూపుల

ధరించి వాటిమై రుట మడంచి, పట్టి యొక
త్రాట దేవకి పట్టి గట్టె... సుదంతా. 4. 60.

3. ఒప్పిదము.

సీ. ముడుఁగుఁ దామర క్రింద వడఁగు క్రొంబఱ
పుతో సకినెల పట్టి మంచపు రుటంబు, దగ్గఱ
నేత్రకాంద్రకు నిడ్డజగపీఁట తళుకు బంగరు
కాసెఁ దగులు తగులు... బహు. 5. 129.

రుట్టు. సం. వి. ష్. స్త్రీ. కోపము, కినుక.

రుణస్కర. సం. వి. ఆ. స్త్రీ. సాధుగోవు, మంచి యావు, సులభముగాఁ బాలు పిదికికొన నిచ్చెడి యావు (విల్యమ్సు).

రుతము. సం. వి. అ. న. మృగపక్ష్యాదుల అఱపు, కూఁత, ధ్వని.

రుతి సం. వి. ఇ. స్త్రీ. రుతము, ధ్వని.

రుత్త. వి. నాశము. వాని రూపు రుత్తాయెను పో (శ. ర.)

విణ. రిత్త, వట్టిది.

సీ. .. రుత్త లోటారంబు రిత్త చీడు, సొళ్ల
నా రిక్తాఖ్య శోభిల్లుఁ... ఆం. భా. 3 15

రుత్తు. స. క్రి. కొట్టు, ప్రహరించు. (శ.ర., చి.ని.)

రుదనము. సం. వి. అ. న ఏడ్పు, రోదనము.

రుదితము. సం. వి. అ న. 1. రోదనము, ఏడ్పు. 2. ధ్వని.

సీ. గిరిగరుత్ఖండన క్రీడాసమారంభ దంభోళిరుది
తముఁ ద్రస్తరించి... పి. శకుం. 3 93.

రుదురక్క=రుదురాక. వి. రుద్రాక్షము.

గీ. పులికలాసముకకపాలబూదిపూఁత, జడలుఁ
బొత్తంబు రుదురక్కసరులు కావి,పుట్టములు
లాతమును జోగిపట్టియయును, దవర నియ్యం
తిఁ జేరి దీవవ లిడుటయు ...
అచ్చ. రా. అర. 53,

చం. తిరుపతి కొప్పులందముగఁ దీర్చిన బూడిద
బొట్లు మంచి వేర్పఱచిన మించునట్టి రుదు
రక్కలపేరులుఁ గావికోకలన్....కుక. 3 91.

రుదురాక=రుదురక్క. వి. (సం. రుద్రాక్షః) రుద్రాక్షపు పూస.

గీ. ...రుదురాకలిడ్డసంది, సూతసంహిత లిఖించి
చొరఁదోడఁగిరి... ఆము 4 46.

సీ. గబ్బి సిబ్బెంపుచన్గవ పైవ గలగల రుదురాక
పేరులజ్జూఁత లూఁగ... పార్వ. 4. 21.

చం. ... పొన్, పొదివిన యట్టి యేః మొగపున్ రుదు
రాకల దండ సందిటన్, వదనమువన్ మృదు
స్మితమువర్తిలు యోగినిఁ గాంచి భక్తితోన్ ...
అహా. 3. 5.

రుద్దు. స. క్రి. (క. రుద్దు.) 1. మర్దించు, రాయు.

శా. బ్రద్దల్వాఱ ధరిత్రి లీల దెలిబాబాఁ జూచి
వేఁటాడుచున్, రుద్దున్ ఘల్లున కొమ్ము
కల్లెగయఁగా నూరారుసన్నల్వడున్...
శకాం. 2. 24.

సీ. పడితేచియుండినఁ బరఁగ మేనఁబొసంగఁ
దైలంబుచేత రుద్దంగ వలయు ...
వేం. మా 4. 293.

2 తోము, నిర్మలముచేయు.

గి ప్రామెఁ దొలిచెను వెలచెను దోమె రుద్దె,
నవఁగ నిర్మల మొనరించెనముట యొప్పు...
ఆం. భా. 3. 127

జ. రుద్దుడు.

రుద్దుడు. వి. (√రుద్దు) తోమకము, తోముట.

సీ. తోముడు ప్రాముడు తుడుపు రుద్దుడు పులుము
డవ మార్జన సంజ్ఞ బొలుచుచుండు.
ఆం. భా. 2. 160.

రుద్రజట. సం. వి ఆ. స్త్రీ. జటావల్లి, రుద్రజడ చెట్టు.

రుద్రజడ. మి. వి. రుద్రజట, సువాసనగల యొకానొక మొక్క (వృ. వి.) (వా.)

రుద్రజము. సం. వి. అ. న. పాదరసము.

రుద్రపత్ని. సం. వి. ఈ. స్త్రీ. 1. దుర్గాదేవి. 2. అతసి, వల్లివిసిచెట్టు.

రుద్రప్రియ సం. వి. ఆ. స్త్రీ. పార్వతి, హరీతకి, కరకచెట్టు.

రుద్రభువి సం. వి ఈ. స్త్రీ. రుద్రభూమి, శ్మశానము.

రుద్రవింశతి. సం. వి. ఇ. స్త్రీ. ప్రభవాది షష్టి సంవత్సరములలో చివరి ఇరువది సంవత్సరములు. (ప్లవంగ మొదలు క్షయ వఱకు గలవి)

శ్లో. ఆద్యా తు వింశతిర్బ్రాహ్మీ ద్వితీయా వైష్ణవీ స్మృతా, తృతీయా రుద్రదైవత్యా శ్రేష్ఠమధ్యాఽధమా భవేత్ ... (వాచ.)

రుద్రవీణ. సం. వి. ఆ. స్త్రీ. వీణాభేదము, ఒక విధమగు వీణ.

సీ. ... మంచి, నీళ్ల గిండియు గాజు నిలువుటద్దము రుద్రవీణకిన్నెర వట్టివేళ్ల సురటి. సురా. 106.

రుద్రవీణె(ణియ) మి వి. ఒక విధమయిన వీణ.

సీ. జాళువా చందువ ల్జాలవల్లిక తమ్మపడిగము నెత్తంపు బలక,రుద్ర. గీ. వీణె వింజామరలు వట్టివేళ్లసురటి... రసిక. 4. 4.

వ .. పికిళులు, బచ్చికోళ్లు, రుద్రవీణియలు, స్వరమండలంబులు... ప్రబంధ. 605.

రుద్రాక్రీడము. సం. వి. అ పుం. శ్మశానము.

రుద్రాక్షపిల్లి. మి. వి. మనోగతమగు భావమును కప్పిపుచ్చి పైకి సాధువుగాఁ గనఁబడు వంచకుఁడు, వంచకుఁడు. (బ్రౌ)

రుద్రాక్షము. సం. వి అ. న. 1. రుద్రాక్షవృక్షము యొక్క కాయ (జపమాలలో నుపయోగింపఁబడును). 2. రుద్రాక్షపూస.

గీ. చెవుల రుద్రాక్షపోఁగులు చవుకళింప. మనుచ 1.59.

ద్వి వలుద రుద్రాక్షకావళములు నక్ష, వలయంబులను నిడువాలైన జడలు... వవ. 3. 281 పా.

రుద్రాక్షవన్నెలు. మి, వి. బ. వస్త్రవిశేషము.

వ. ... నిండువన్నెలును నుఱుతచాలలవన్నెలును సురవన్నెలును పుప్పొడివన్నెలును గంటెవన్నెలును రుద్రాక్షవన్నెలును నాగబంధంబులును .. ద్వా. 3 188.

రుద్రాక్షి. సం. వి ఈ. స్త్రీ సందెమల్లియ (వృ వి.). (శ. ర.)

రుద్రాణి. సం. వి. ఈ. స్త్రీ రుద్రునిభార్య. పార్వతి.

రుద్రారి. సం. వి ఇ. పుం. కామదేవుఁడు, మన్మథుఁడు.

రుద్రావాసము. సం. వి. అ, పుం. రుద్రుని నివాసము. 1. కైలాసపర్వతము. 2. వారణాసిపురము, కాశి. 3. శ్మశానము.

రుద్రుఁడు సం. వి, అ. పుం 1. శివమూర్తి భేదము (వీరు పదునొకొండుగురు.)

శ్లో. అజైకపాదహిర్బుధ్న్యో విరూపాక్షస్సురేశ్వరః, జయంతో బహురూపశ్చ త్ర్యంబకో ప్యపరాజితః, వైవస్వతశ్చహరో రుద్రా ఇతి స్మృతాః. (వాచ.)

2 శివుఁడు. 3. అగ్ని. 4. ఏకాదశ సంఖ్యకు సంకేతము.

రుధిరము పుం. విశే. (అ. ఆ. అ.) ఎఱ్ఱనిది, ఎఱ్ఱరంగుగలది.

వి. అ. న. 1. రక్తము, నెత్తురు. 2. కుంకుమపువ్వు. 3. మణిభేదము.

పుం. 1. ఎఱ్ఱరంగు. 2. అంగారక గ్రహము.

రుధిరోద్గారి. సం. వి. ఇన్. పుం. ఒకానొక సంవత్సరము పేరు. దుందుభి తరువాతిది.

రుద్ధము. సం. విశే. (అ. ఆ. అ) 1. అడ్డగింపఁబడినది, అ[illegible]పఱుపఁబడినది. 2. చు[illegible]బడినది. ముట్టఁబడిన

రుప్పు = రువ్వు^{1}. స. క్రి. రాలు మొ. విసరు. (బ్రౌ., వా.)

రుప్పాయిఖాళ్లు వి. చెల్లాచెదరు.

శా. కాయం బెక్కడమంచెనేమి వనితా కందర్పుఁ బ్రాణేశ్వరున్, బాయంజాలవు ప్రాణముల్

మనసు రుబ్బాబూళ్లుగాఁ జేయుటన్, డాయ
వ్వచ్చుఁగదా పయోధరములంటం గౌఁగిటం
జేర్చి యా, చాయంబై కొని చెక్కునొక్క
రతిరాజ్యశ్రీలఁ దేలింపుదున్.
వేం. పంచ 3. 284.

రుబ్బు. స. క్రి (క. రుబ్బు.) నానిన పప్పు మొదలగు వానిని ఱోటిలో వేసి పొత్రముతో మెదుపు.

(చూ. రుబ్బుఱోలు)

జ. రుబ్బుగుండు. రుబ్బుఱోలు

రుబ్బుగుండు. వి. (√రుబ్బు) రుబ్బెడు పొత్రము. (వా) ఇక్లే రుబ్బుపాత్రము (వా)

రుబ్బుఱోలు వి (√రుబ్బు) నానిన పప్పులోనగునని రుబ్బుటకు ఱాతితోఁ జేసినసాధనము.

గీ. ఇఱుకు మ్రాను పెరంటిలో నెక్కుఱావి,
మునుఁగలను జొప్ప పెనువామి జనుము
రుబ్బుఱోలు పిడుకలకుచ్చెల దాలిగుంత...
శుక. 2. 408.

రుమ. సం. వి అ. స్త్రీ. 1. సుగ్రీవునిభార్య 2. ఉప్పళము, ఉప్పుపండుపొలము.

రుమాలు = రుమాలువు వి. ఉష్ణీష విశేషము, ఒక విధమగు తలగుడ్డ.

సీ తన కెంజడలచిన్నె తళుకు చంద్రిక వన్నె పూల
సైకపు రుమాల్ పొలుపు గాఁగ ...
ఇందు. 1 7.

చం చిటిలిన గంధముం దళుకు చెంపను వ్రేలు
రుమాలుజాఱుదుప్పటియును నిద్రదేలు ముఖ
పద్మము... శుక. 1. 515.

సీ. చెంద్రిక పూవన్నె జిలుగురుమాలుపై జాతి
మిన్నల తురా చౌకళింప... దశా. 1. 71.

జ. రుమాలుగుడ్డ.

రుమాలుగుడ్డ. వి. (రుమాలు + గుడ్డ) చే రుమాలు, చిన్న రుమాలు.

సీ. అలకముల్ మాటి యాదలఁ బాగఁజుట్టి పై
వడ్డకట్టు, రుమాలుగుడ్డ కట్టి... వైజ. 2. 4.7.

రుమాలువు = రుమాలు. వి. ఉష్ణీషభేదము. ఒకవిధమగు తలగుడ్డ.

సీ. ముందర ముడిగొని ముంగొంగు వెలివెట్టి
మాటుచెంగావి రుమాలువులును.
రా. వి. 2. 44.

చం మినుకుఁ గడాని తాయెతు సమేళపుఁ
గ్రొవ్విరి దిండు దండ డాల్పని వలెవాటు
చల్వవలి పంపు రుమాలువు గట్టి ...
కువల. 2. 54.

గీ. మఱిరుమాలువు గాదని మత్స్యనేత, చొపసిగఁ
గెంపు తాయెతు చేరుఁజేర్చె .
పాంచా 1 68.

రుమీచూరకత్తి. వి చిన్నకత్తి, సురియ.

మ. తల నిద్దాతగటీలు పేరణుల పైదట్లున్ రుమీ
చూరకత్తులు జోళ్లుం బదనించినట్టి కటిహే
తుల్ తళుక్కుగుల్కంగ రక్తలురన్నెత్రకరాళ
వక్త్రములనగ్రక్షోణిఁ గఁఖాణికా, వళికందోళి
సలాముఁ జేయ యవనవ్రాతంబు భూభర్త
కున్. రా. వి. 2. 52.

రుమ్మీపిరంగి. వి. గుండ్రని యొకరకపు పిరంగి.

గీ మేఁత గొనివచ్చు తమ్మి రుమ్మీపిరంగి, దొర
తురంగివిలాసంబు దొయఁగొల్చు, గంపవింటి
కిఁ దెచ్చు నాకాపుబిగువు, టొగవగల గుబ్బ
లాడి యొక్కొక్కవేళ. శుక. 2. 410.

(తమ్మిరుమ్మీపిరంగిదొర = మన్మథుఁడు.)

గీ యోగికై వడి మిగుల విరాగిరీతి, వదియొ
లోకంబుగా నున్న నాపడంతి, నేఁప రాలెదు
తమ్మిరుమ్మీపిరంగి, వీరు మటుమాయ మా
యింప నేరదయ్య. సుదంతా. 2. 157.

రురువు. సం. వి ఉ. పుం. 1 మృగభేదము, ఒక జాతి లేడి. 2, ఒకానొక రాక్షసుఁడు.

రువాణము. విణ. చక్కనిది, సుందరము.
(వి, కాంతి. అని శ. ర.)

చం. కలకల నవ్వు చక్కని మొగంబు వెడంద,
యురంబు సింగముం, గలఁచు రువాణపుంగవును
గల్గిన యాకురు వీరపుంగవున్ ... విజ. 2 21.

గీ. పిడికిటమ్ములు పీఁపున నిడిన పొదియుఁ,
దెలిరువాణపు వెదురు ముత్తియపు బెరుఁ,
గలిగి యొఱుకు నాయంకుఁ డొక్కండు వచ్చి,
పుడమి రావేల్పురాయని కడను నిల్చి ...
చంద్రా. 2. 40.

రువారము, విశే. 1. సవిలాసము.

ఉ. వచ్చి పురంబు వాకిట రువారపుఁ గోడె
తనంబు తోడఁ గన్నిచ్చకు వచ్చు చేడియల
నెచ్చరికించుచు ధూర్తకోటితో, మచ్చరికించు
చున్ . విక్ర. 8 8

2. సుందరము, చక్కనిది.

చం. ... తోఁచెఁబయిఁ గ్రొందొగ రప్పుడు
నెమ్మితో నిశా వనిత మెఱుంగువట్టిన రువా
రపుఁ జెంద్రిక పావడో యనన్ ....
చంద్ర. 4. 72

సీ. వాలు మెఱుంగు రువారంపుఁ గొనగోటఁ
జెక్కిలి నొక్క నొచ్చెనని వేఁడు ...
మల్లుపు. 4 92.

ఉ వచ్చె వసంతకాలము రువారపుఁదేనె పసిండి
నీరువన్, బచ్చెవ మాఁటి తేఁటి నిను పౌజులఁ
దీరుగ వ్రాసియున్న యా, పచ్చనివిల్లు వంచి
సుమబాణుఁడు పాంథుల ధైర్యవర్మముల్,
గ్రుచ్చి చనంగ మవ్వమగు క్రొవ్వునఁ గ్రొవ్విరి
తూఁపు తేయఁగన్ ... సుద. 2. 45.

3. ఇంపు.

మ. గరుడారోహ మొనర్చు మాధవు క్రియన్
గాండావతంసంబు బంధుర లీలాగతి నెక్కి
రాసుతుఁడు! దోర్ద్రోసైన్యముల్ గొల్వఁగా,
సోరిదిన్ సన్నరుమాలుహొన్ సరిగెకుచ్చుల్
చెన్నువన్ జౌకళింప రువారంబుగ వాద్య
నాదముల దిక్చక్రంబువన్ నిండఁగన్.
ఇందు. 2. 55.

వి. ఒయ్యారము, విలాసము.

ద్వి. అనఁగ వాలిగు వారువారంబు, లానీటు
లాపాట లావిలాసంబు ..
రఘునా 32. పా. 12 పం.

ఉ. వచ్చినఁ జూచి కీరము రువారము మీఱ ముఖా
రుణద్యుతుల్, బచ్చెన పన్న నా నృపతి పాలి
కిఁ బోయెద వేమొ పొమ్ము... శుక 2. 97.

రువ్వ. వి. దమ్మిడి. (శ. ర., బ్రౌ.)

రువ్వపులుఁగు వి. కాటుకపిట్ట.

సీ. ... కాటుకపిట్ట రువ్వపులుఁ గనఁ దవరు ..
అం భా. 2 91.

రువ్వము వి (సం రూపమ్) తడవ, ఆవృత్తి

కం. పది రువ్వంబులు భక్తిం, బదిలుండై వినఁగ
వలయు భారతము జగద్విదితగుణ వాని
కన్నిటి, కొదవు ఫలము తేర్పఱింతు వోలిక
నీకున్ . హరి. ఉ. 10. 288.

సీ తొలుత రువ్వము వినఁగలుగు నగ్నిష్టోమ
యాగంబు ఫలముఁగా మాహ్నసిద్ధు, లీలోకము
నఁ గాంచి... హరి. ఉ 10 284.

రువ్వు[1] అ. క్రి. విసరు, వీచు

ద్వి. విడువక రువ్వెడు విషము వాయువున..
ద్వి. హరిశ్చ పూ. 2157. పం..

=**రువ్వు** స. క్రి 1. విసరివైచు.

మ. ధరఁజాంఘుల్ తెగడొందఁ ద్రిమ్మరి యొ భద్ర
శ్రీమహీభృన్మృషా, సరసాలానవసత్య శృంఖ
లిత చంచన్మారుతేభంబు కే,సరసాలా నవపత్ర
ముల్ తులుముమన్ జైత్రా హజాగ్ర ద్విలా,స
రసాలా నవధిప్రసూన రజముల్ సారెన్ బయిన్
రువ్వుచున్ . చంద్రి. 4. 82.

వ. విద్యాధర సందోహంబులు రువ్విన, ఇందివ
ముప్వంపుఁ జెందిరంబును ..
భీమ. 5. 120.

2 చిమ్ము, చల్లు.

ఉ. .... అ, తంటవిధాయి తీవ్రవిశిఖల్ వెద
చల్లుచు నూర్పుగాడ్పు కూ, లంకష నష్టః

సాగరజలంబులు తువ్వరగాఁగ రువ్వుచున్.
వరాహ 7. 7.

3. గ్రుద్దు, పొడుచు

వ. .. పాదంబుల జవురుచుఁ బిడికిళ్ళ రువ్వుచు వలచేతులం జాదుచు ... వీర 4. 107.

వి ఆక్షేపము, విసరుట.

కం. అని జవ్వను లవ్వనిఁ గ్రొ,వ్వునఁ బువ్వులు
గోసి కడుదవులొగ్గను నవ్వుల్, ననరువ్వులు
కొందఱు మెచ్చని చివ్వలు నివ్వటిల్లఁ జని
యవ్వలనన్ కువల. 4. 143.

కం. ఎవ్వారికి వలచెనొకో యీ, జవ్వని యని రవ్వ
మీఱు హాసోక్తులు తే,నవ్వులు ముడిచినపువ్వుల,
రువ్వులుఁ దనయందె సమధిరూఢము లగుటన్.
పాండు 3. 66.

రువ్వ². వి ఆవృత్తి, వల్లె

ద్వి ఆ తరువాతఁ దా నాతరువాయి, యేతరి
యోజ రువ్వియఁ బోనంత ...
ద్వి. పరమ. 2. 127. పొ.

సీ వినుము రెండవరువ్వ విని యతిరాత్ర యజ్ఞము
షణ్యమొందెడి భోగముల నెలమి.
హరి. ఉ. 10 284.

సీ. పదవర్ణ సౌష్ఠవ ప్రకటనం బెంతయు నింపు
మీఱంగ రువ్విచ్చి యిచ్చి ...
కళా. 4. 42.

రువ్వ³ వి. వేగమునందగు ధ్వని కనుకరణము.

కం తూరుపు తెలతెలనై రాఁ,గా రువ్వన
విసరునీఁద గాడ్పులు వయ్యా సారమును
ముట్టుకొనె ... వేం. పంచ. 1. 483.

చం. విడివడి రువ్వునన్ గగనవీథికి గుఱ్ఱము
చౌకళించినన్ ... కువల. 4. 163.

రుశత్ (శత్రంతము) హాని చేయుచున్నది, అనిష్టమగుచున్నది, అసంతుష్టి గలిగించుచున్నది (మాట.).

రుశతి సం. వి. ఈ. స్త్రీ. అశుభకరమైన వాక్కు. అమంగళమైన మాట.

రుష. సం. వి. ఆ. స్త్రీ. కోపము, కినుక.

రుషితుఁడు. సం విణ అ. ఆ. అ. కోపగించినవాఁడు.

రుష్టుఁడు. సం విణ. (అ. ఆ. అ.) రుషితుఁడు.

రుసి. వి (సం ఋషిః) ఋషి.

సీ. కోపాగ్నిఁ గడుఁబరితాపంబు నొందెడు
రుసులకు నభయంబు లొసఁగెఁగాన ...
భీమ. 2 12.

రుహ. సం వి, ఆ. స్త్రీ. దూర్వాతృణము.

రుహము. సం. విణ. (హ్. అ ఆ. అ.) సమాసాంతమున) మొలిచినది, బయలుదేఱునది.
ఉదా. మహీరుహము.

రూ

రూ. సం. వి ఊ. స్త్రీ. బంగారము.

విణ. కామరూపము కలది (నానార్థరత్నమాల).

రూక వి. (సం రుక్మమ్.) 1. ఒకానొక నాణెము.

సీ మోసపోయితి దీని మంతవాటునకైనఁ దేకూ
ర్పలేనైతి రూకరుద్ర .. నిరం. 2. 123.

సీ. రూకంతగాని లే దేకైవడి నముంబు వచ్చు
బంగారుమై హెచ్చుడిగిక ... సారంగ. 2. 47,

ద్వి. నూఱు మాడలకు మున్నుగ రూకవడ్డి ...
ద్వి. కల. 1. 221.

2. ధనము (శ. ర.).

రూకపొత్త. వి. ఓషధీ విశేషము.

చ. గురుగెల బొద్ది చెంచలియుఁ గుచ్చలి చిట్టి
తగిర్స తుమ్మి దు,స్సరి బలుగూటి బొద్ది నెలి
చల్మిడి పల్లెరు రూకపొత్త వె,ల్పరిగిసె ముగ్గ
వెల్గ ... హంస. 4. 132.

రూక్షగంధకము. సం. వి. అ. పుం. రూక్షగంధము.

రూక్షగంధము. సం క్లీవి. అ. పుం. గుగ్గులువు.

రూక్షణము. సం వి. అ. న. 1. ఎండించుట, శుష్కముగాఁ జేయుట.

రూక్షదర్భ. సం. వి. అ. పుం. తృణవిశేషము, హారిదర్భ (వృ. వి.).

రూక్షపత్రము. సం. వి. అ. పుం. శాఖోట వృక్షము.

రూక్షప్రియము. సం. వి. అ. పుం. ఓషధి విశేషము.

రూక్షము. సం. విణ. (అ. ఆ. అ.) 1. కఠినమైనది, కఱుకైనది. 2. ఒగరైనది (రుచి). 3. ఎండినది, శుష్కమైనది.

వి. అ. పుం. 1. వృక్షము, 2. దంతి, నేపాళము. (వృ. వి.).

రూఢి. వి. (సం. రూఢిః) 1. స్థైర్యము.

కం. వేడుక నమ్మునిముందటఁ, జాడికి మాడి
డితమి పెక్కువరహాసంబుల్, రూడిగఁ బలికితి
మెల్లుం, జూడఁడు మావలను నీరసుం డన
మఁడెన్. భార. ఆది. 6. 156.

గీ. పడురంములు వర్తించు రూఢగాఁగఁ, విమ్మ
హానిధి ... మార్క. 5. 117.

2. నిశ్చయము.

ద్వి. రూఢిగా రాకుమారుని జంపె ననెడి, యాడిక
తలఁగూడె నభిమాన మెడలె.
ద్వి. హరిశ్చ. ఉ. 2481. పం.

3. ప్రసిద్ధి (చూ. రూఢికెక్కు.).

జ. రూఢి కెక్కు.

రూఢికెక్కు. అ. క్రి. (√రూఢి) ప్రసిద్ధికెక్కు.

సీ. నీతేఁజుట్టులు నీఱయిపోయినఁ బాండుకులము
చెప్పంగఁ బోవ, గీ. లేకపోదె యుబ్బుంగిఁ
బల్కిరి మునుందు, తోడ నేను మీ రెమ్మెయి
రూఢికెక్కి, వెలుఁగ గోరుట తతమునఁ దలఁచి
చూచి, నాఁ డనుతుఁ డెత్తిపెట్టె నేమనఁగఁగలరు.
భార. ద్రో. 1. 168.
దశా. 1. 119.

రూఢము. సం. విణ. (అ. ఆ. అ.) 1. మొలిచినది, మొలక యెత్తినది. 2. పుట్టినది, ఉద్భవించినది. 3. ప్రసిద్ధమైనది, సర్వవిదితమైనది. . నిశ్చితమైనది, రూఢియైనది, 5. అవయవశక్తిని అపేక్షింపక క్రొత్తయర్థమందు ప్రసిద్ధమైనది. (ఉదా లావణ్యము మొదలగునది).

రూఢి సం వి. ఇ. స్త్రీ. 1 పుట్టుక, ఉత్పత్తి. 2. ప్రఖ్యాతి, ప్రసిద్ధి.

చ. రోహణాగ మనురూఢిగాఁ గందిత మహా
నీయరత్నసామగ్రి గలదె ... [illegible]. సం. 3, 246.

3. సంప్రదాయము, ఆచారము, వాడుక 4 వాడుకలోనున్న యర్థము, ప్రకృతి ప్రత్యయముల యపేక్షలేకుండఁగ బోధపడెడి యర్థము, యౌగికము కాని యర్థము

రూణించు స. క్రి మల్లు లొక విధముగా బంధించు (చూ. రూణింపు)

జ రూణింపు.

రూణింపు. వి (రూణించే) మల్లబంధ విశేషము.

వ. ... పెట్టాగుమ రూణి పను సరిబిత్తరంబును ..
నాదియగు ముప్పదిరెండు విన్నాణంబుల
నాణెంబు పరీక్షించి... హంస. 1. 206.

వ. ...పెట్లాగును రూణింపును సరిబిత్తరంబును...
ప్రబంధ. 78.

సీ. రూణింపు బరిపోటు రొండిప్రేటు.

గీ ... మెరపట్టునాఁగఁ జెన్నలరుచుండు, ముప్ప
దియు రెండు విన్నాణములకుఁ జెల్లు.
అం. భా. 2. 209.

రూపకతాలము. సం. వి. అ. పుం. సంగీతతాల భేదము, నియమిత కాలభేదము.

రూపకము. సం. విణ. (అ. ఆ. అ.) మూర్తము, ఆకారము కలది.

వి. అ. పుం. 1. ఆకారము, రూపు. 2. దృశ్యకావ్యము (నాటకము మొ.) రూపకములు పది. ఉపరూపకములు పదునెనిమిది. 3. అర్థాలంకారములలో నొకటి (ఉపమేయోపమానములకు అభేదముగా చెప్పుట.) 4. మూఁడు గురువెందిగింజల యెత్తుగల వెండి (పరిమాణము).

రూపగంధ సం. వి. ఆ. స్త్రీ. మూరుకొండ (వృ. వి.).

రూపగు. అ. క్రి. (రూపు + అగు.)

1. ఏర్పడు, కలుగు.

మ. . వరుల్ భ్రాంతివహింతు రేల విశిఖాస్థుల్
గూడి రూపైనమోహిని యేకాద్యము కావ
రాస పురుషుం డీక్షింపఁ గాంక్షింపగన్.
ప్రబోధ. 4. 12.

చం. విలయకృశానుకీలముల వేఁడిమిఁ గోడిమి
మాఱి వెల్మిడిం, గలిసిన భూతధాత్రి మఱి
క్రమ్మఱరూపయి నిల్చి... వసుచ 2. 10

2. ప్రసిద్ధి కెక్కు.

చం. విపుల ధరాధరాగ్రమున వెలుఁగుమూఁకల
ఉచ్చరావి దివ్యపటిమశంఖుతోఁ గడవలంతలు
పండుచు విజ్జివిఁగునా, క్షితిపయోధి ద్రచ్చు
నేఁ గేశవస్తై మఁ మూలచెర్పఁ జేరిపడయోఁ
గేతమఁ మన రూపగు వర్షము దానిపేరిటన్.
వరాహ 10. 120.

3. సంపన్నుఁడగు.

కం. ఏవిటి రూపగుఁబురుషుం, డేమెయి రూపు
సెడు నాకు నెఱిఁగింపుము తేజోమహిత
యనిన... భార శాం. 5. 3.

రూపడఁగు (రూపు + అడఁగు.) 1. నశించు, నిర్మూలమగు.

కం. కోపంబున భృగుపతి ప్రతి,రోపంబులు నృపుని
శరధి రూపడఁగించెన్. దశా. 6. 106.

2. చచ్చు.

మ... లెక్కింపం జెక్కైకనకాల్వర మొత్తంబులు
రూపడంగె... భార. కర్ణ. 2. 200.

రూపడఁచు. స. క్రి. (√రూపడఁగు.) 1. రూపుమాపు, చంపు

చం. ఉడుగని బాష్పపూరముల నుగ్మలి యవ్విభు
పాదపద్మముల్, దడుపుచు వర్ధరాత్రి శత
ధన్వుఁడు తండ్రి నకారణంబ రూ,పడచుట
యున్ శమంతక మహామణిరత్న మతిప్రియ
త్నమే,ర్పడఁ గొని చన్న ధౌర్త్యము సహోదరు
దుఃఖము తోడఁ జెప్పినన్ ... వి. పు. 6. 282.

సీ. ... వార్ధిఁ గలంచి పాంచజన్యంబు చేపట్టి
రూప, గీ. డించె నా జరాసంధుఁ బాండవుల
మనిచె ... — ఉ. హరి 2 84.

2. నశింపఁజేయు.

చం. ఎరగలి చిచ్చు గాఱడవి యెల్లను జెల్లఁగ
నొక్కపాయగా, దరికొని రూపడంచిన
విధంబున ... భార. భీష్మ 2. 5.

సీ. కోపంబు మీఱఁగాఁ జాపంబుఁ జేపట్టి రోపంబుచే
దాని రూపడంచె ... దశా. 2. 395.

రూపధేయము. సం. వి. అ. పుం. రూపము, ఆకారము

కం. శ్రీయోగ స్త్రీయోగ ప్రణాయితరోమాంచ
భూషణ నిరీక్షణ యామ్నాయమయభావన
కృతా, ధ్యాయస్మృత రూపధేయ దత్తా
త్రేయా చంద్ర. 5. 1.

రూపనాశనము సం. వి. అ. పుం. కౌశికము, గుడ్లగూబ. (విల్యమ్సు).

రూపము. సం. వి. అ. న. 1. ఆకారము, రూపు. 2. శుక్లాదివర్ణము 3. సొగసు, అందము. 4. స్వభావము, గుణము. 5. స్థితి, స్వరూపము.

గీ. ... ఉన్నరూప మేర్పడఁగఁ జెప్పుము ...
దశకు. 2. 93

కం. క్షమయ కడుమెల్లయు తోడ వుత్తమ
రూపముగోరువారు దాల్తురు దానిన్ ...
భార. ఉద్యో. 2. 40

6. సామ్యము, పోలిక.

(సమాసాంతమున ఉదా. తపోరూపము.)

7 విభక్తి ప్రత్యయముల యొక్కయు క్రియా ప్రత్యయముల యొక్కయు చేరికచే మార్పు చెందిన రూపము. 8. ఒకటి, ఏకసంఖ్య. 9. నాటకాది రూపకము, కంఠపాఠము చేయుట, వల్లెవేయుట. 10. ఒకనాణెము, రూప్యము.

11. శబ్దము, పదము. 12 (గణిత.) వ్యక్త రాశి. 13. మృగము, జంతువు. 14. పద్యము, శ్లోకము. 15. పేరు, ఆఖ్య. 16. అగ్ని గుణము.

రూపరి. విణ. (రూపు + అరి) రూపవంతుఁడు, సౌందర్యవతి.

మ. స్ఫురణం జూసిన సజ్జనుండు ధన లుబ్ధుండైన
రాజున్ నిరంతరుఁడౌ రూపరి రచ్చలో ఖలుఁడు.
మల్లభూ. నీతి 46.

రూపఱు అ. క్రి. (రూపు + అఱు). 1. చచ్చు. మృతి నొందు.

కం. పెఱవారి నెల్లఁ దరమికి, నఱుకుమఁ బాండు
క్షితీశనందనులను రూపఱ సేయం జేయాడదు.
భార. ఉద్యో. 4. 150.

ఉ. ... కాలు చేతి బంట్రొక్కల నమ్మను ప్రభృతు
లున్ దుదరూపఱకుండ నేర్చరే. ఆము. 2. 78

సీ. ఒక దైత్యుఁడొకరి యా భంగి రూపఱఁజేసి
రక్షించె నేకచక్రాపురంబు ...
భార. విరా. 1. 74.

2. నశించు, చెడు.

సీ. సోమపాన క్రియ చొప్పులు రూపఱె హుత
ములు కఱవయ్యె హుతవహులకు ...
హరి. పూ. 1. 100.

కం. కోపనుఁడగు దుర్వాసుని, శాపంబున దివిజ
రాజ్య సంపదలెల్లన్, రూపడిన చంద మబ్జజుఁ,
డా పురుషోత్తముని తోడ నంతయుఁ జెప్పెన్.
వి పు. 1. 169.

సీ. మనుజేంద్ర సంకల్పమునఁ బుట్టుఁ గామంబు
రూపఱు దేహనిరూపణమునఁ ..
భార. శాం. 3. 421.

3. రూపుచెడు, విఱుగు.

చం. జనకుఁడు మెచ్చఁగా హరుని చాపము
రూపఱఁజేసెఁ బెంపుతోఁ, దన భుజవీర్య
శుల్కము శతంబున సీత నయోనిజాత నే,
ర్పున వరియించి హైహయ పురోగమ
రాజకులాంబుదప్రభంజను జమదగ్నిసూను
భుజసత్వ మపాస్తముఁ జేసె ధీరతన్
వి పు. 5. 320.

4. విరూపమగు.

సీ. ... వృకోదరు పల్కు దప్పకుండఁ దద్గదా
దండప్రచండనిహతి, రెండు దొడలును విఱిగి
ధరిత్రిఁ బెలుచఁ, గూలి రూపఱి రారాజు
ధూళి బ్రుంగె. శల్య. 1. 9

రూపవంతము. సం. విణ. త్. ఈ. త్. 1. ఆకారము గలది, లేక రంగుగలది. 2 శరీర సంబంధ మైనది. 3 మూర్తిమంతమైనది, శరీరము ధరించినది. 4. సుందరమైనది, అందమైనది.

రూపసి. విణ. (√రూపు) సౌందర్యవంతుఁడు, సౌందర్యవతి.

కం. ... అంచితగుణుఁడు నిరూపసియునగు,
సుతుఁ గోరుదు నెపుడు నేను సురగణవంద్యా.
భార, ద్రో. 2. 190.

శా. ఈ రూపే కలలోపలం గలసె నన్నీ రూపు
నం జేరు నా, కీరూ పింతటి మేటిరూపసికిఁ దా
నిల్లాలుగా నోము నగ్గారా మేలిలితాంగికిం
గలుగు ... ఉ. హరి. 5. 155.

గీ. రోగశంకా విహీనుండు రూపసియును ....
హర. 2. 53.

క. రక్కసిమగువలయందును, జక్కలచెలులందు
వేల్పుచానలయందుం, బక్కదొరగ కొలువువనలా,
లొక్కమునందైన నిట్టి రూపసి గలదే.
అచ్చరా. రా. అర. 19.

గీ. తిథుల యందైన మఱి యపత్నికుఁ డనుచు,
బ్రాహ్మణార్థంబుఁ జెప్పరేపాటివారు, నొకతె
రూపసిగాకున్న నోసియన్న, నోయనెడు
మాత్రమునకైన నుడపలయు.
శుక. 3. 315.

ద్వి. బాపురే యమునానఁ బంతిమగాక, రూపింప
వాశంబె రూపసి గదె ...
ద్వి. హరిశ్చ. ర. 1036 పం.

రూపాజీవ. సం. వి. అ. స్త్రీ. వేశ్య, లంజె.

రూపాయ. వి. ఒక వెండినాణెము. (తారకా వర్ణనము.)

సీ. కాలంబు పేరి చీకటిగొంగకు వణంకి పాఱంగఁ
జల్లు రూపాయ లనఁగ... సుదంతా. 2. 150.

రూపార్చు(ఱుచు). స. క్రి. (√రూపాఱు.) రూపుమాపు.

గీ. గబ్బిబెబ్బులి డాకాల ద్రొబ్బి విరియఁ, బ్రామి
రూపార్చుకున్న నీ బంటఁగాను.

రూపాఱు = రూపఱు. అ. క్రి. (√రూపు) నశించు, చెడు. (చూ. రూపార్చు.)

రూపాస్త్రుఁడు సం. వి. అ. పుం. మన్మథుఁడు.

రూపించు స. క్రి. (√రూపు.) నిర్ణయించు.

శా. పెంపేదం డమకిట్టి తక్కినవలు రూపింపంగ
నేలా ... భార. ఉద్యో. 3. 103.
భార. ఉద్యో. 1. 25.

2. విమర్శించు.

ద్వి. బాపురే యెంతనేర్పరి యొకో నలుఁడు,
రూపింపఁ బెద్దయు రూఢికినెక్కు, యరుగు
దీర్చిన మాడ్కి వలవడఁ దీర్చె ...
(రం. రా. యు. 318 పా. 14 పం.)

శా. గోపాలత్వ విరూపుఁడైన కతనం గ్రొవ్వ
గ్గలంబై మదిన్, రూపింపం జొరకేను నిన్ను
నిట సంరోధించి బాధించితిన్ ...
హరి పూ. 7. 199.

రూపిక. సం. వి. అ. స్త్రీ. శ్వేతార్కవృక్షము.

రూపు. వి. (సం. రూపమ్.) 1. ఆకారము.

గీ. వినయమున ద్రోణురూపు మన్నన నమర్చి ..
భార. ఆది. 6. 232.

కం. తన యింట నొండెడకు నెందును బోవక
నెమలిరూపుతో నొప్పెడు కేతనము తనరారు,
చోటికిఁ జని యాసీనుఁడయి యాప్తజనములు
వొగడన్. హరి. ఉ. 7. 21.

2 సౌందర్యము, చక్కఁదనము.

కం. నీ రూపు చూచి వలచితిఁ, గారుణికాగ్రణివి
నన్ను గైకొనుము పరీహారంబునకుం గారణ,
మేరూపునలేదు... హరి. ఉ. 3. 96.

గీ. ధరణిధరకన్య నిందించెఁ దనదు రూపుఁ, బరులు
మెచ్చని చెలువు నిష్ఫలము కాదె .. హర. 4 3

వ. ... సకల సీమంతినీ సీమంతముక్తామణియగు
నాముక్తమాల్యద రూపు నెలప్రాయంబు సాభి
ప్రాయంబుగాఁ జూచి తనలోన ...
ఆము. 6 104.

3. దేహము, శరీరము.

కం. నరతురగద్విరద రథోత్కరముల లో నతని
శరముదాఁకని రూపుం, బరికింపఁ గానం
ద, త్త్వరితత్వంబునకు వేఱవర్ణన యేలా
భార. ద్రో. 4 70.

గీ. మన్ను గేస్తుఁడు నగ్గియు మిన్ను నీరుఁ బ్రొద్దు
నెలగాడ్పు లెవ్వానిరూపు లయ్యె ...
నీలా. 1 12.

చం. దొరఁకొని పూర్వజన్మమున దుర్జనశిక్ష
యొనర్పఁగాని సుస్థిరమతి రాజ్యభోగములు
చేకొనఁగాఁ దఱిలేమి నాత్మలో, హరి తలపోసి
సౌఖ్యముల నందఁగఁ దత్పురిఁ జెక్కురూపులై,
సారిది జనించె నా నృపతిసూనులు వొల్తురు
శ్రీసమేతులై ... విక్ర. 1. 71.

సీ. ధర్మభూమిధరంబు పలురూపు లాయెనో
యన మించు నర్మహర్మ్యములు గలుగ ...
ఉ. రా. 1. 233

4. విధము.

కం. నారాయణాస్త్ర మిమ్మెయి, వైరిచమూ
సంచయంబు వధియింపకపో, రారాజును ద్రోణి
యుఁ దా, రేరూపున సంచరించి రెఱుఁగింపు
తగన్ ... భార. ద్రో. 5. 391.

కం. ఈ రూపునఁ బొలివోయిన, వీరములో వృష్ణి
భోజవిభు లేతేరన్, ద్వారవతి కరిగి నిలిచితి ...
ఉ. హరి. 2 35.

కం. మారుఁడు దుర్వారుఁడు సం.సారమిది యనాది
వంశసంరక్షణ మం,భోరుహవదనల చేతిది, యే
రూపున జాతిశుద్ధి యేర్పఱుప నగున్...
నైష. 7. 67.

వ. తనదు సాకార నిరాకారతలు వారికిఁ జూపు జూపున దీపించు వాని... ఆము. 6. 98.

5. స్థితి.

చం. ... దానిది కలరూపెఱుంగ ననీపతి
యుత్సుకుఁడయ్యె నాత్మలోన్ ...
భార. ఆది. 4. 30.

కం. . . కల రూపెఱుఁగంగఁ జెప్పు క్రమ్మఱ
నాకున్... భార. కర్ణ. 1. 12.

వ. ... మాయంగుళీయకంబు నీకెట్లు కలిగె? ఉన్న రూపు చెప్పుము... కాశీ. 4. 100.

6. నిజము, సత్యము.

క. వారుగలరు వీరుగలరు, పోరికినని చెప్పెదీవు
పొంగారుచు మీ,వారిని మిమ్ము మ రేపు గ, దా
రూపేర్పడఁగఁ జూచెదం గితవసుతా.
భార. ఉద్యో. 4. 206.

7. కన్నెపిల్ల మెడలోఁ గట్టిన బంగారునాణెము.

ఉ. ... నేఁ, జేరక పూవుదీవియలచెంతనె నిల్చి
లతాంగిరూపు క,న్నారఁగఁ జూచి వచ్చితి
నవాంబురుహాంబక నీకుఁ దెల్పఁగన్...
వసు. 2. 55.

ఇ. రూపగు, రూపడఁగు, రూపడఁచు, రూపఱి, రూపఱు, రూపసి, రూపార్చు, రూపాఱు, రూపించు, రూపుమాపు, రూపువిలాపించు, రూపుమాయు, రూపుసెడు.

రూపు(లు)మాపు. స. క్రి. (రూపుమాయు)
1. నశింపఁజేయు.

ఉ. బుద్ధులు సెప్పుచెల్ల నటుపోవిడు మెమ్మెయి
నైన సౌఖ్యసం,సిద్ధి యొనర్పు నాకు నెడ సేసి
నఁ దాపము రూపుమాపు ...
భార. విరా. 2. 76.

మ. .. డెందములోన ధర్మపటిమం దద్భూప
సేనాంగద,ర్ప సముద్రేకము రూపుమాప,గలిత
ప్రారంభులై రంతటన్. రాఘవ. 2. 20.

2. చంపు, మృతినొందించు.

మ. ... దుప్పుల న్నుగ్గునూచంబులై, పొలియం
జేసి వరాహసంఘముల రూపుల్మాపి సింగం
పుగుం,పుల నెల్లం దెగటార్చి... శుక. 1. 176.

రూపుమాపించు. స. క్రి. (రూపుమాయు.) నాశము చేయించు, చెడఁగొట్టించు.

వ. ... పౌండ్ర భూపాలుండు...స్వస్తిక సర్వతోభద్రనంద్యావర్తపిచ్ఛందకాదిహర్మ్య ప్రాసాద సౌధంబులు రూపుమాపించియు ...
ఉ. హరి. 3. 36.

రూపుమాయు. అ. క్రి. (రూపు+మాయు.) నశించు, చచ్చు.

ఉ. మ్రొగ్గెడు వాహనంబులును మోములు
వాడఁగ వాహనంబుల,న్డిగ్గి, తలంగు సైనికులు
నేలకుఁ గష్టపుఁ జొప్పుసొప్పఁగన్, ద్రగ్గు నిడం
బులుం గులముఁ దన్నుఁ దలంచి యెదిర్చి
యొంటిమై, మ్రగ్గెడువాఁడునై కురుధరావరు
సైన్యము రూపుమాయఁగన్
భార. కర్ణ. 2. 355.

రూపుసెడు. అ. క్రి. (రూపు+సెడు.) నశించు, చెడు.

ఆ. అంత నిలక యమ్మహాబలు నిగ్రహింతుఁ, జేసి
శత్రుబల విజృంభణంబు, రూపుసెడ హరింతు
నేపున నావార,లెల్లఁ జూచి సంతసిల్ల ననుచు...
రాఘ. 4. 197.

కం. ఏమిట రూపగుఁ బురుషుం, డేమిట రూపు
సెడు నాకు వెలిఁగింపుము తే,జోమహిత
యనిన నతఁ డా,భూమిపతికి నిట్లనియె
భూపప్రవరా ... భార. శాం. 5. 8.

రూప్యము. సం. విణ. (అ. ఆ. అ.) 1. అందమైనది. మనోజ్ఞమైనది.

వి. అ. న. వెండి. 2 వెండినాణెము. 3. బంగారము.

రూప్యాధ్యక్షుఁడు. సం. వి. అ. పుం. టంకశాలకు యజమానుఁడు, కోశాధిపతి.

రూషకము. సం. వి. అ. పుం. వాసకవృక్షము.
విణ. మిశ్రితము

రూషితము. సం. విణ. అ. ఆ. అ. 1. ధూళి మొ. వానిచేఁ (బూయఁబడినది,) కప్పఁబడినది. 2. కలుకుగా చేయఁబడినది. 3. రత్నఖచితమైనది.

రె

రె అవ్య. ఆశ్చర్యార్థకమును వాక్యాలంకారమును వగు, నఁట్, బాపు మొదలగువాని కనుప్రయుక్తము.

గీ. మైకాఁకకు నుజల్వమందులఁ బెట్టేరు దీనిచేఁ
గాఁకలు దీఱునఁటరె.... కలు. శ. 18.

చం. సత్త్వములయారెమేలుశ్రుతి బాగురెమూర్ఛన
కంపితంబు బాపురె... ఉ. రా 6. 135.

రెంచే వి. (పాదమునందు) రెండు (శ. ర.).

రెంజితుంజి క్రి. విణ. సంపూర్ణముగా, పూర్తిగా.

ద్వి. దేవహెచ్చరిక దైతేయారి యనుచు, రివిమై
మున్న కట్టికవారు నడువ, వలరు శంఖధ్వను
లడరంగ దైత్యకులవధూగర్భార్భకుల రెంజి
తుంజి, యటిమటి మురువేప నా వాద్య గతు
లఁ, గుఱుచలనిడఁదలఁగూడి వాయింప, సన్న
తొటింగి యాసన్నకాళియలు, సన్నలోమగఁ
గూడి జిలిమఁబూరింప ....
ఆ. మ. శ. 5. 2. 41 పా. 14 పం.

రెంట. వి. (√రెండు.) 1. రెండగుట.

కం. తారెట్లట్లగఁ దమ్ముల్, జేవ మున్నెంపు సరు
లఁ బేడియచన్నుల్,లో రెంటబడి పె
ఆము. 5 23.

ఉ. బంటుతనంబు పెంపెసఁగఁ బచ్చరి కాయ్మక
నొక్కువెట్టి యా, యొ[illegible]రిమైనయట్టి శివ
యోగసముద్రము నాదు కోలలన్, రెంటలుచేసి
శీఘ్రమున నిక్కముగాఁ బలికొండ కూఁతువు.
ట్టింటికి వెంట గౌరి చన నీశునితోఁ బఱతున్
సురాధిపా.... వీర. 2. 65.

2. (నీతి) ద్వైధీభావము.

గీ. ... షడ్గుణములగుచుఁ, బేరుకొనఁగాను వగు
సంధిపోటుపోక, యునికి రెంట ననందన సుగ్ర
మూర్తి .. అం. భా. 2. 169.

విణ. రెండర్థములు గలది (వాక్యము.)

గీ. భోగి సహవాస సంబంధములు భజించు, భువన
ధారి హస్తంబునఁ బోయుమనుచు, రెంట
మాటల బలిఁ బ్రతారించినట్టి, దంభవామన
మామనస్తాప ముడుపు. నైష. 8. 148

రెంటఁద్రాగుడుమెకము. వి. (రెంటఁద్రాగుడు + మెకము) ద్విపము, గజము

గీ. గాలితేజీమెకంబులు క్రోలుపులుల, కొదమ
సింగములే రెంటఁద్రాగుడుమెకంబు, లల త్న
ధ్వాజమునిరాజనిలయమునకు, బలకరంబున
జోదుల పగిదిఁ బొలిచె. రామా. 5. 51

రెంటత్రాగుడు. (√రెంట.) వి. ద్విపము, గజము ఏనుఁగు.

సీ. రెంటత్రాగుడు చట్ట రెంటెంపుతాలుపు తల
పువ్వు తండ్రిలో నిలుచు జియ్య ...
ప్రబంధ. 1538

రెంటత్రాగుడుతిండి. వి. (రెంటత్రాగుడు + తిండి.) సింహము

కం. ఒఁటమున కంటెను బ్రజ్ఞాబల మెక్కుడు గాదె
బుద్ధిబలమునఁ జేర,చ్చలమునఁ గైకొ
శశిగాఁ,దలఁద్రుంతుం జెండి రెంటఁ ద్రాగుడు
తిండిన్. వేం. పంచ. 1. 347

రెంటపేట వి. (రెండు + పేటలు.) జేములు
(చి. ని.).

రెంటము వి. 1. రెంటెము, జమిలినూలిబట్ట.

ఉ. కుమ్ములు హాస్యవాహములు గుత్తపు సుగ్గడి

తంపుఁ దోఁపు రెంటమ్ముత్తెలు దట్టుపున్గు మృగ
నాభియుఁ జాఁదును నోడె... క్రీడా. 46.

2 పార్శ్వమందలి కట్టు ఒట్టమడత, రొండి.

సీ. మృతమర్త్య రెంటావ నిడ్డఁ జాలక నెత్రు రంజిల్లు
వెనుపొట్టముంజివాని ... ఆము. 6. 19.

రెంటాడు స. క్రి. (రెంట + ఆడు.) ద్వివిధముగాఁ బలుకు.

మ. భయముం దత్తరపాటు దైన్యమును దోఁపన్
స్వామి శ్రీరామ మీఁదయకుం బాత్రుఁడఁ
గానె యేమిటికి నిర్దాక్షిణ్య చిత్తుండవైతి
యథార్థస్థితి రాక్షసుం డనియొ భక్తిం గొల్వ
లేదో హితక్రియలం దేమఱియుంటినో పలు
కులన్ రెంటాడి కావైతినో.
శ్రీరం మా. 2. 124.

రెంటెము. వి. గెంటెము. జంటనేఁతవస్త్రము.

సీ. పుటియల చౌకీలు పొలుపైన తలపాలు పన్నగ
విఁటము బన్నసరము, ఒలుకుల బూది క్రొవ్వ
లవులజవ్వాది వేలిమి మెకము పిసాళికుళము,
చాఱలరెంటెంబు సన్నంపు గెంటెంబు భామ
పండులచాలు పసిఁడినూలు. వరాహ. 9. 88.

సీ. పులితోలు రెంటెంబు వెలిపట్టు గెంటెంబుఁ
గటిమండలంబున గరిమఁదనర ....
రుక్మాం. 1. 29.

సీ. పులుగురాయని చట్టుపలవన్నె నొరవట్టు
పొలుంబట్టు జిలుఁగు రెంటెంబుతోడ ...
ఆము, 1. 12. యయా. 4. 3.

రెండర. వి (రెండు + అర) రెండునర. సార్ధద్వయము.

ఉ. అర్ధమరేయిఁ బోయిరి శివాయని పల్కుచు
రెండరామడన్ ... కాళ. 4. 55.

సీ. రెండర యేఁట నొక్కండధిమాస మిల్లి
కిక్కిన యన్నెలలెల్లఁ గూర్చి కొవఁ బదు
మూఁడు హాయనములు దప్పక నిన్నటి తోడన
నిండె. ...భార. విరా 4. 232.

(ప్రాఁతప్రతి పా. రెండేఁడులరకు నొక్కండధి
మాసము. అని భా. అ. వ్యా. పా, రెండవ
యేఁట. ముద్రి. పా.)

రెండాడు. అ. క్రి. (రెండు + ఆడు.) 1. రెండుమాటలాడు, అసత్యమాడు.

కం. నేలయు మదకము తేజము, గాలియు వాక
సము నెఱుఁగఁ గాఁచితి న్నాకై, కోలిది
రెండాడఁగ నా, నాలుక మీ కులమువారి
నాలుక లటవే ? ద్వా. 5. 195.

2. నిందించు (ఎదురుచెప్పు, ప్రతిఘటించు.)

కం. రూఢిగ బిజ్జనదను రెండాడిన భూపతుల
శిరము లసిముఖమునఁ జెండాడుచుఁ గయ్యము
లికవడె, యేడెన్నఁగఁ బొడిచె జయమహీ
వల్లభుఁడై.

(చూ. ఆ సా. ప. ప. 8.) కోణిదెవ శాసనము.

రెండవసూతకము వి. (√రెండు) మృతాశౌచము, మైల.

సీ. ఎట్టి చుట్టంబేని యింటఁ గేర రెండవ
సూతకముఁ దెల్పి యవలఁ బొనుపు ...
పాండు. 4. 149.

రెండు. స. దే. ద్విశబ్దార్థకము.

(దీనికి వృత్తియందు హల్లు పరమగునపుడు ఇరు ఇను అనునవియు, అచ్చు పరమగునపుడు ఈరు అనునదియు, వికల్పముగా నాదేశములగును. చూ. ఇరు, ఈరు. సమాసమున వర్ణవికారము వైకల్పికముగానగు. బ. రెండ్లు, రెండులు.)

ఉ. కొండని వేడ్కతోఁ బసిఁడికొండ ధనార్థుల
కెల్లఁ బంచి యీకుండుట దాన ధారకుఁ
బయోనిధుల్ వ్యయింపవేమి యీ, రెండవ
కీర్తులం దలధరించినవాఁడు ...
నైష. 1. 51.

మహాస్రగ్ధర. స్వనిలింపావాపదశ్యావశవదతలమిథ
స్త్రాంబుమ్యంబు లీ రెండును దీనుల్గాంచు నమ్మా
డుపులనె ... ఆము. 1. 58.

గీ. నాలుగింటను వెండియు నాలుగింట, రెంట
నైదింట మఱియును రెంట వేల్చి, యజ్ఞశీలు
రారాధించు నట్టి విష్ణుఁ, డిష్టదాయి ప్రసన్నుఁ
డయ్యెడును నాకు భార శాం. 4. 222.

కం... పెల్చినయే నమ్ముల నా రెంటిని ద్రెళ్లఁగ
వేసెఁ గడుఁగఠిన హృదయుండై ...
భార. అను 5. 49.

కం. రెన్నెల్లలోన నాకుం, జెన్నొంద వధీనగాఁగఁ
జేయుఁడు .. భా. రా. సుం 204.

కం తనబిడ్డమద్దమున జూచినఁ దలలేకున్న
వాఁడు చెల్లిన రెన్నెల్లను ...
జై. భా. 8. 100.

గీ. ఇంక రెన్నెళ్లకు సూచి నీ వంకఁ దెగువ, గలుగ
కుండఁ బ్రాలూళ్ళ దలఁచి పోవ ...

వి. భేదము.

చ పతియుఁడు రెండు లేక కులభామలు తారతఁ
బెట్టఁ బైన సమ్మతిఁ జరియించు టొప్పు ....
భా. రా. అయో. 297.

రెండాఱుచేతుల ఱేఁడు = కుమారస్వామి.

మ. ... రెండాఱుచేతుల ఱేఁ డుండిన ఱెల్లు
టిల్లు గనుమా దోషాచరగ్రామణీ ..
ఉ. రా. 3. 62.

రెంటికిఁ జెడిన రేవఁడు = ఉభయభ్రష్టుఁడు.

గీ. అనుదినము నిట్లు ప్రాతికూల్యము భజింపఁ,
జండికంపమున ముని బ్రహ్మచర్యనియమము
వదలు గృహమేధి వర్తనమునకుఁ దొలఁగి, రెంటి
కిఁ జెడ్డ రేవని రీతి యయ్యె ...
జై. భా. 4. 87.

జ రెంట, రెంటఁద్రాగుడు మెకము, రెంట ద్రాగఁడు, రెంటద్రాగుడుతిండి, రెంట పేట, రెంటాడు, రెండర, రెండాడు రెండవసూతకంబు, రెండుదలచు.

రెండుదలఁచు. అ. క్రి. (రెండు+తలఁచు.) కపటముగాఁ బ్రవర్తించు.

సీ. వేదఘోషణలేని వీట నున్న యతండుఁ దలి
దండ్రులకు రెండుదలఁచు నతఁడు ...
జై. భా. 1. 86.

మ. తలయుం గోకయు వీడఁగాఁ బఱచి సంతా
పంబువం గాశికానిలయం బొక్కఁడ చొచ్చి
చచ్చిన సుతు న్వీక్షించి శ్రీవిష్ణుభక్తుఁ డకున్
రెండుదలంచు ద్రోహులకు యుక్తుల్ గొల్చునే
యంచుఁ దద్దృశిపీఠోపలపాత భగ్నశిరుఁడై
ప్రాణంబులం బాసివన్. జై. భా 8 112.

రెంబ=రెమ్మ. వి. ఉపశాఖ. (శ. ర.)

రెక్క. వి. 1. పక్షము

గీ. అతివ చన్నులు జక్కవలగుట కేమి, సంధి
యందింత దండలచోయ నిగుడి, రెక్కకై
యుండ సొంపువఁ జిక్కటిల్లి, వలిపపయ్యెద
యను చిన్నివలను దగుల. (యయా. 4 43)

కం. గ్రక్కునఁ జని వ్రాలుదువో, రెక్కలుగట్టు
కొని దివిజరిపు మేడలపై .... ప్రభా. 4 86.

ద్వి. రెండు హస్తము లెత్తి రెక్కలతోడి, కొండ
రివ్వున వచ్చు కొమరు దీపింప ...
రం రా. బాల. 27 పొ. దశా. 1. 14.

2. పక్షతి, రెక్కమొదలు.

సీ. .... రెక్కనాఁ బక్షతియగు ...
ఆం. భా. 2 99.

జ రెక్కచాఁపు, రెక్కతలుపు, రెక్కలతేజి రెక్కపాయ.

రెక్కచాఁపు. వి. (రెక్క+చాఁపు.) అంతరీయోత్తరీయములజత. (చి ని.)

రెక్కతలుపు. వి. (రెక్క+తలుపు.) ద్వారమునకిరుప్రక్కలనుండు రెండుపలకలతో నేర్పఱచిన తలుపు. (చి. ని., బ్రౌ., వా.)

రెక్కలతేజి. వి. (రెక్కలు+తేజి.) గరుత్మంతుఁడు.

ద్వి. శ్రీసతీపతుఁడైన శ్రీరంగశాయి, మెచ్చి
రెక్కలతేజిమీఁద నెంపారు, లచ్చితోఁగూడ
నుల్లము పల్లవింప, నారూఢుఁ డగుచు...
ద్వి. పరమ. 7. 494 పొ.

రెక్కపాయ. వి. (రెక్క + పాయ) రివటపాయ. (చి. ని.).

రెక్కొను. అ. క్రి. (రేకు + కొను) 1. వర్ధిల్లు.

[illegible] కెంజాకులములు మోచి రెక్కొందమని సుమీ
పాంథకరుల్ దాము గోరాడుచుందు ...
[illegible] 1. 72.

మ. అ[illegible]రంగైడువు [illegible] పల్లవ
స్వాంతపుం, బులుచే రెక్కొని కొమ్మయైయార్పు
[illegible] ప్రోది సద్గాలి [illegible] పై నెక్కి
[illegible]విందవముఁ [illegible] ...
చంద్రా 3. 81.

2. రేఖుకొను. (శ. ర.)

[illegible] చేఁడు జబ్బునడి యుంకను రెక్కొనలేము

రెక్కొలుపు. స. క్రి. (√రెక్కొను.) వర్ధిల్లఁ జేయు.

సీ. అరసి యాపగవారికైనఁ బ్రోవఁగఁ జాలి
కుసుమమైన రెక్కొలుపఁ జాలి ...
చంద్రా. 4. 20.

రెక్కోలు. వి. (√రెక్కొను.) రెక్కొనుట. (శ. ర.)

రెచ్చరించు. స. క్రి. (రెచ్చు.) రెచ్చఁజేయు.

గీ. అడవిఁ దడవిల్లుఁ గైకొని యమ్ముఁ దొడిగి
[illegible]పై వంచి నిసు రెచ్చరించి మంచి, మెక
ముఁ బడవేసి నిచ్చలు మెచ్చఁజేయు, నట్టి
నాయకురాలిఁ బాయుంగఁ దగునె ...
వాల్మీ. 2. 128.

రెచ్చించు. స. క్రి. (రెచ్చు.) రెచ్చరించు. (చి.ని.)

రెచ్చిల్లు(ఉ). అ. క్రి. (రెచ్చు.) విజృంభించు, చెలరేఁగు. (చి. ని.)

రెచ్చు. అ. క్రి. విజృంభించు.

గీ. మచ్చికలుచేసి డాయుచో రెచ్చిపాఱుఁ, జెలఁగి
యగ్గారడంపుఁ బసిండిజింక ...
అచ్చ. రా. అర. 48.

రగడ. మోదు మోదుగపువ్వు రెచ్చెను, ముమ్ము
మున్నరకైక ముచ్చిరి... వాల్మీ. 3. 114.

సీ. త్యాగియైనట్టి సంతానంబులకు తెచ్చి గతిశేమి
పెట్టిన గడుసుఁదనము ష. చ. 2, 32.

ఱ: రెచ్చరించు, రెచ్చించు, రెచ్చిల్లు.

రెచ్చెల. విశ జేగడాలమారి. (శ ర.)

రెట్ట¹. వి. పక్షిమలము.

[illegible] పెరుపవ్వ దగ దొట్టఁ జని రెట్టఁ వడఁ గొట్టె
నుడుపెధి బెళగున్న నొక్కయణుజు ...
జైను. 4. 58.

గీ. పవనముల నిండి వానల పదనుగల్గి, రణముపై
గూళ్లుపెట్టిన ద్విజగణంబు, రెట్టలో నెత్తుపడి
యంకురించ శుక్ర.శిష్యశేఖరుల చెక్కులలో చెట్లు
మొలచె. శశా. 4 38.

రెట్టఁబెట్టు = రెట్టవేయు. (పక్షి) మలవిసర్జనము చేయు.

ఆ. అచట రెట్టఁబెట్టి యరోక్కదయముగాంగఁ,
దడయ కరిగెనంత దాని రెట్ట, శిలలసంధిఁ
బొందె మొలచె నందొక సత్త్వ,కూజఫలములోని
బీజమొండి కేయూర. 3. 45.

రెట్ట². వి. 1. భుజము.

ద్వి. మఱుఁగుఁ జొచ్చిన సుతోదారుఁగుమారుఁ,
గుదికిలఁబడ రెట్ట గుదియించి [illegible]...
ద్వి. హా-శ్చ. ఉ. 801 పం.

కం అని పెట్టిరంబు రాముని, జనపతి చూడంగ
సురుచి పతికొడుకుఁ బ్రియమున రెట్టఁబట్టి
పొమ్మని, వెనుకకుఁ బడఁద్రోసి వీఁపు ద్రవ్వేసెం
బెలుచన్. వి. పు. 2. 15.

గీ. అలుకచేనుండ బుగ్గలునుకొని తిట్టి, తొడలు వడి
నెట్టి కోదండ మడఁగఁ గట్టి, రెట్ట లెగఁబెట్టఁ
బట్టించి తెపుమాపుఁ, గొట్టుబెట్టుగ సజ్జన కోలి
దెగను. హంస. 3. 141.

2. పక్షిరెక్క. (చూ. రెట్టకట్టు.)

ఱ. రెట్టకట్టు.

రెట్టకట్టు. వి. (రెట్ట²) రెక్కల యాకృతి విశేషము. రెక్కలకూర్పు.

సీ. వెడదసన్నపుటత్తె ప్రేళ్లుబ్బు చెక్కిళ్లు రెట్ట
కట్టెదురిక మిట్టబోర. ప్రబంధ. 191.

రెట్టి విశే. ద్విగుణము.

చం. పొరిఁబొరిఁ బ్రీతి రెట్టిగ నపూర్వవిలోకన
మాచరించు.. శార. విరా. 1. 209.

ఆ. ఖూఁడి, యద్భుతంబు రెట్టియై జనింప.
హరి. పూ. 8. 192.

సీ. మైనిండు పాలీని మగ్గంపుఁ జకచకల్ బూది
పూఁతకు రెట్టపుట్టసేయ.. చంద్రా. 3. 89.

ఉదా రెండురెట్లు, మూఁడురెట్లు.

జ. రెట్టించు, రెట్టింపు, రెట్టిత్రావుడు.

రెట్టించు అ. క్రి. (√రెట్టి) ద్విగుణమగు, ఇనుమడించు

క. నిఃశ్రూపతాతపత్రీ, ధ్వజకంకటఖండవేష్టితము
లైన కరు, వ్రజగాత్రశకలములు వా,రిజనాథ
కనుఁగొనంగ రెట్టించె వగల్
శాం. స్త్రీ 2 53.

శా. శ్రీరమ్యాంఘ్రియుగంబు గింజుకొనుచుం
జెల్వంబు రెట్టింపఁగన్ ...
హరి. పూ. 5. 170.

కం. నిట్టూర్పులు దఱచయ్యెను, గట్టులదొరకలికి
కలికికమ్నలయందున్, రెట్టించె ధవళ
కాంతులు, పట్టుగఁ గనుఱెప్పలలసభావముఁ
జెందెన్ జాహ్నవి. 1. 91.

వ. క్రి. ద్విగుణము చేయు, ఇనుమడించు.

సి. తరువాత నదిమోదల్ దప్పక రెట్టించి ...
అప్ప. 4. 143.

వ. .. ఉత్కృతియందుఁ బుట్టిన సమవృత్త
సంఖ్య రెట్టించి ... అప్ప 4. 139. టీక.

రెట్టింపు విశే. (√రెట్టించు). ద్విగుణితము.

సీ. రెంటఁద్రాగుడు చట్ట రెట్టింపుకాలువు తల
పుప్పు తంద్రిలో నిలుచుజియ్య.
ప్రబంధ. 153.

రెట్టిత్రావుడు వి. (√రెట్టి.) ద్విపము, ఏనుఁగు.

వ. ... పదయుగనఖాంచలంబులఁ జంచంచ్చూపుటంబుల రెట్టిత్రావుడు బొబ్బమెకము దచ్చికాళ్ల మెకంబుల నిరీకించి కలుచుక యుప్పరంబున కుప్పరం బెగసి, మల సెలయేళ్ల పులినతలంబుల వజ్జగా వజ్జగాఁ జెండు గండభేరుండ కాండంబులును ప్రబంధ. 156.

సీ. ... చెలఁగి అంకెలువైచు వెలిగిబ్బ మావులో డా
వంక నొఱపో మిటారితోడ, రెట్టిత్రావుడు
గాము చట్టు డుప్పులుచతో ...

గీ యతునకు మ్రోల వారుఁడు ప్రత్యక్షమయ్యె.
శ్రీరం. మా. 4, 80.

రెట్టు. వి. ముతుకబట్ట. (శ. ర.)

రెడి వి. రెడ్డి.

కం. చాలు బిసాళింపకుమని, యాలిరి రెపెసాని
మగని వదలించి సుతుం,డాలును నీవును
నిచ్చోఁ, దాలిమి వసియింపుమని యతని
లాలించెన్. వేం. పంచ. 4, 453.

రెడ్డన. వి (రెడ్డి+అన^1) రెడ్డన్న, రెడ్డి.

కం. ఈ రీతినుండి యొకనాఁ, డా రెడ్డన పనికిఁ
దలుగు లమరించుటకై, నారలు గావలెనని
పోరు,గూరికినై పోయి మట్టియూడలు
దేరన్. శుక. 2. 338.

రెడ్డి=రడ్డి. వి. (ఎత్వమునకు నిర్ధారక ప్రయోగము కవ్పడలేదు.) కాఁపులలో నొక తెగవాఁడు. గ్రామాధికారి.

గీ. దొడ్డయేశ్వర వివకోటరెడ్డి విభుల ...
కాశీ. 1. 24.

గీ. రెడ్డికొడుకైన యొకయెడ్డెబొడ్డిగీఁడు, పొల
ము దోఁకరి కాజెనుబోతువంటి, వాఁడ యో
దాని మగఁడఁట వాణిమగని, కెంత
చెడిపోయెనో బుద్ధి యెట్లుగూర్చె.
ఉ హరిశ్చ. 4. 12.

మ. . .మేఁ, కెరువుం గుంపటి మంచమెక్కి రి
ప్రభుత్వైకాప్తి రెడ్లజ్జడివ్ ... ఆము. 4. 184.

గీ. అనిన నలఁతిగఁ గోల్పోక యతఁడు రెడ్డి,
రాజుఁ గమనని... ఉము. 6. 83.

జ. రెడ్డన, రెడ్డిపాలవంకెలు, రెడ్డివంకెలు, రెడ్డి వారి నానఁబ్రాలు.

రెడ్డికము. వి. కూర్చొనుటలోని భేదము. ముడుచుకొన్న యెడమకాలి తొడమీఁది మోఁకాలు మీఁదుగా ముడుచుకొన్న కుడికాలి పాదము మోపి, ఆ కాలిని వీఁపును వస్త్రముతో బిగించి కట్టుకొని కూర్చుండుట. ("రెడ్డిగము" అని శ. ర.).

వ. ... నలువకు రాజధానియైన మనోవతీ నగరంబు దనకు మణికిరీటంబుగా మెఱయు నగరాజంబునకు రెడ్డికంబునుం బోలె నొడ్డునం బదివేల యోజనంబులు పొడవున ముప్పదివేల యోజనంబులునై చుట్టి వచ్చి వియచ్చర ... ప్రవాళంబగు చక్రవాళంబున సూర్యాది గ్రహములు సంచరించు ...
వరాహ. 10. 114.

రెడ్డిపాలవంకెలు. వి. బ. (√రెడ్డి) ధాన్యవిశేషము.

సీ. పచ్చపసల్ రెడ్డిపాలవంకెలు సుఖభోగులు
పచ్చకర్పూరసరులు ... హంస. 4. 123.

రెడ్డివంకెలు. వి. బ. (√రెడ్డి.) ధాన్యవిశేషము.

వ. ... వసపుగన్నేర్లు గుత్తివలుపుత్తులు రావి పూరాజనాలు పొన్నశ్రీరాజనాలు నివ్వరులు చీరుకాపులు రెడ్డివంకెలు చౌటవరులు ఎగెమల్లెలు సుఖభోగులు ...
ప్రబంధ. 112.

రెడ్డివారినానఁబ్రాలు. వి. (√రెడ్డి) ఒకానొక యోషధి (వృ. వి.). శ. ర. (ప్రౌ., వా.)

రెపరెప వి. 1. నిప్పు మండుటయందగు ధ్వని కనుకరణము. 2. గాలి వీచుటయందగు ధ్వని కనుకరణము. (శ. ర.).

రెప్ప=ఱెప్ప. వి. నేత్రపక్ష్మము. (శ. ర.).

ఉ. అప్పుడు భీష్ముతేమి హృదయంబున నుమ్మలి
కమ్ము గూరఁగా, నెప్పటి చందముల్ విడిచి
యేడ్తెఱఁ దక్కిన చూడ్కు లొండొరు,
ఱెప్పలమాటునం బొలయ నీ సుతుపాలికి
వచ్చు రాజులం, దిప్పు డతండు శాతనవదే యని
కర్ణుఁ దలంచి రందఱున్..
భార. ద్రో. 1. 14.

ఉ. కోరిక ఱెప్పలెత్తుచును గొంకుచు నంపెను రెప్ప
వ్రాల్చుచున్ ... శశా. 2. 276.

ఱెప్పము. విశే. పూర్ణము.

శా. ఆలోకించెదు శార్ఙ్గముక్తపటుబాణౌఘంబుచే
నీ మొనల్, నేలం గూలఁగ ఫాలపాలికలతో
నిండారు రక్తంబులన్, గ్రోలం గోలెఁ పిశాచ
బాలికలు గైకొన్నన్ మణిశ్రేణితోఁ, గ్రాలం
బట్టిన వెండికోరల గతిన్ గప్పంబు రెప్పంబు
గాన్. ఉ. హరి. 4. 195.

(శ. ర., వీరేశ. పా. వావిళ్ళపాఠము. కప్పంబు లొప్పంబుగాన్.)

రెపరెపమను. అ. క్రి. (జఠరాగ్ని.) మండు, ఆఁకలి యగు.

వ్యవ. వానికిఁ గడుపులో రెపరెప మనుచున్నది.

రెప్పాల. వి. వన్యవృక్షవిశేషము.

(పాదిరివంటి యాకులు గలది. దీని యాకు కారముగ నుండును. ఈ మ్రానిపలక దంతమువలె ధవళమై స్నిగ్ధమై యుండును. చి. ని.)

ద్వి. గోల [illegible] [illegible] తుండుములుఁ,
బాలమ్రాఁకులును రెప్పాల మ్రాఁకులును.
ద్వి. పరమ. 2. 54 పా.

రెబ్బ. వి. రెమ్మ, ఉపశాఖ.

ఉదా. రెండు కరివేప రెబ్బలు తెమ్ము.

సీ. రెమ్మ రెబ్బ రివట రివ్వ సెలగ చివ్వ ... అవ
నుపశాఖ చెలఁగు... ఆం. భా. 2. 37.

రెబ్బు. స. క్రి. సంహరించు, చంపు.

కం. ఉబ్బఁడు లిబ్బులు గలవని, రెబ్బఁడు రిపు
రాజుగాని రేఖలవఱరా, యబ్బఁడు. పర
భామినికై, యబ్బఁడు శ్రీపాతకాని యబ్బఁడు
ధాత్రిన్. జనా. 1. 20

సీ. పంచవన్నియడాలు వట్టించె నే రాజు వర వీర
భద్రేభ పటలి రెమ్మి... బహు 1. 55.

రెమ్మ = రెంబ. వి. 1. కొమ్మ, ఉపశాఖ.

సీ. సురభిళశ్వసనగంధ నెఱపె [illegible] కరవల్లి గుచ్చెఁ
చాఁపులు సోఁకఁ గ్రోవిరెమ్మ...వసు. 1. 156.

సీ. గామితఫలములు ఘటియింప వేలుపుఱేఁడు
పెంచిన చెట్టురెమ్మ కొమ్మ.... దశా. 3. 35.

ద్వి. కులుకుముద్దులగమ్మ గొజ్జంగిరెమ్మ ...
సిం. 1. 164., ఆం. భా. 2 37.

2. పూఱెకు, పుష్పదళము.

సీ. తేనియ జాఁపులు సూనియ జిగిఁజిమ్ము తమ్మి
పూరెమ్మ దోదుమ్మి కత్తి... ఘటికా. 2. 25.

మ. తఱచు ల్వేయు నిఁకేల యూ తెఱవ యూ
దానిమ్మ పూరెమ్మ యా, నెఱిఁ గప్రంపుటు
వంటి క్రొమ్మొగ్గలక ... ఉచ్చ. రా. బాల. 139.

రెమ్ము స. క్రి. దృఢముగాఁ బట్టుకొను, ఒడిసిపట్టు.

ఉ. ఇగ్గెడు వెన్కకుం బయిక నీడ్చుచుఁ బైఁటఁ
దొలంగఁజేయుఁ గే,లొగ్గెడు రెమ్మి పోఁక
ముడి [illegible] గ్రుంగుడి రెండుకొంగులున్.
విగ్గ [illegible] పెట్టెడు ...
నిజ వి 2 30.

ఉ. బల్విడ [illegible] రాహుముల శ్మగ్రగణంబుల మీఁద
[illegible], వెలుఁగ [illegible] వాని కోఁ [illegible]
[illegible] రెమ్మి [illegible], [illegible] వెల్గు [illegible]
[illegible] చిమ్ముచు క్రొవ్విని తిమ్ము [illegible] ...
సాంబ. 1. 71

గీ. రెమ్ముచును జొంచములు గూర్చి రెండు [illegible],
[illegible] గళకత్తెరలు గట్టు [illegible] కూడ, తిరుగఁ
బడి కురుల పగరుల్ దీకొను గతి, నురిబి తలఁ
దలఁ బాకించు నొకరి కొకరు. ప్రబంధ. 38.

సీ. కడవసంబుల రెమ్మి పెడమర్లుగాఁ జుట్టి
గూమపో నడిపీఁపుఁ గొట్టి కొట్టి ...
వాల్మీకి. 2. 96.

సీ. కొదమసింగపుఁ దోఁక కొనక్రేవఁ బిగిఁజుట్టి పద
లక పడ రెమ్మువాలు మగలు ..
సానందో. [illegible]

రెల్ల. వి. 1. ఎన్నులోని భాగము, కణిశైకదేశము.

సీ. అవనిపాకము పొంకమతి [illegible] రెల్ల
రెల్లఁబువ్వు మొల్లమయ్యె.. పద్మ [illegible]

సీ. కణిశైకదేశంబు గనుపట్టు రెల్ల నా...
ఆం. భా. 2 27.

2. సిక్థకము, మెతుకు. (శ. ర.)

రేయి = రేయి. వి. రాత్రి.

చం. .... పూర్ణిమలఁ బికాళిఁ గుట్టునుకు
త్రిక్కఁగ ధమ్మపుదారి వట్టు, శేషము రేయి
మల్లికాళిరతి చక్కఁగఁ జేయకయుండ నిల్వు
నా,యమ మఱునాఁటికిం గలుగ నాంతగళ
చ్ఛ్రితి గుంభితాశ్రువుల్. అము. 5 150.

కం. ఈ తేజోనిధి కర్ష్మమె, తాతిదిసత్ప్రభలిం-
జెందరాని యనుచు ఖద్యోతు రేయి నరుచి-
పేయు విధాత కరిం గడచి నిప్రకాశము తారి
ప్రబంధ. 145.

గీ. అకని పురభామయును బోలె నద్దమ రేయి
[illegible]ముని వచ్చి [illegible] ప్రసాదమునను, గగన
నాతు నొసంగు శ్రీ[illegible]సాధ్వి, [illegible]
[illegible] పాక్రొవ్విధమమును మెఱుఁగు...
కుచేల. 1. [illegible]

కం. రేయున్నను ఎగలున్నను [illegible] ప్రయ్యాలఁ [illegible]
[illegible] మేనిఁ,తయ్య ...
పద్మ. 3. 15[illegible]

(ఇట. రేయి + ఉను. అని పదచ్ఛేదము.)

చూ. రాయివెల్గు.

రేయివెల్గు. వి. (రేయి + వెల్గు) చంద్రుఁడు.

చం నెఱ రేయివెల్గు చెంగలువనెచ్చెలి ...చంద్రుఁ
డగుట్ మహేశ్వరా... ఆం. భా 1. 77.

రెల్ల. వి. 1. వరి. మొ. వాని యెన్నులో నొక
భాగము. 2. మెతుకు. (శ. ర.)

రే

రే = రేయి. (సం. రాత్రిః) రాత్రి, నిసి.

క. పలుకులఁ బనిలేదీ రే, తలపెట్టక పోరువా
రుదగ్రత నేమం, బలము మెఱయఁ గాంచా
లురఁ, బోలియింపక కర్తశంబుపుచ్చ నరేంద్రా.
భార. ద్రో. 5. 37.

క. నా విని సుబలతనూజుఁడు, దేవా నీయాన
యేను దెల్లంబుగ రే, యూనెంచె నెమ్మ
నమ్మునన్, భాపించితి ననియె ....
భార. అర. 5. ౨౬౨.

చం. ... బంగరుపుమేనల సోరణగండ్ల వెంట రే,
ల్చని యెదురెక్కి మొత్తముకు ...
నీలా. 1. 29.

ఉ. ... నంస్త్రీకందుఁ డాభీలభుజాప్రతాపమును
దెప్పుచు మీఱఁగఁ బోరె వారితో, రేలు బగళ్లు
నా కనలి రేఁగి మొగిం బదిరెండు మాసముల్.
ఉ. రా. 3. 375.

జ. రేకంటు, రేగాము, రేచీకు, రేచీఁకటి.
రేజోతి, రేదొం, రేద్రిమ్మరి, రేద్రిమ్మరీఁడు,
రేపులుగు, రేమగఁడు, రేయెండ. రేయేలిక.
రేరా, రేరాచరేక, రేరాచఱాయి, రేరాజు,
రేరాయఁడు, రేఱేఁడు, రేవగలు, రేవెలుఁగు,
రేవెలుఁగుతీవ, రేవెలుఁగుఱాయి.

అవ్య. 1. ప్రశంసార్థకము

(బళిమొదలగు ప్రశంసార్థకశబ్దముల కనుప్రయుక్తమై యుండును. కొన్నిపట్ల నట్లుకాకయు నుండును.)

క. ... ఒక్కొకటన, రెంటిం బోదువంగ నల
యురే వెరవారన్... భార. అను. 1. 223.

2. సంతాపార్థకము.

క. సైరింపరాని శోకము. కారణముగ నాదు
తనయ కాంతారములో, మారుతసఖు పాల్పడి
యెదు, బూరే... దశకు. 3. 48.

ఉ. కొమ్మను వేలుకొమ్మ కడికుందనమీను సుమమ్ము
రెమ్మరే... ప్రబంధ 700.

రేఁగు¹. అ. క్రి. 1. ఎగయు.

సీ. దూర్లమ కెక్కిక్కి మంగళ్లి తప్పులు రేఁగు వడు
వున గాలి నాడెడు నెఱులు ...
అము. 6. 17.

చం. గుణమున నస్త్రకంబువను గోటియుగంబునఁ
గేలఁ దార భీషణముగ నుప్పతిల్లి రథసంబున
రేఁగినమాడ్కిఁ దీవ్రమార్గణనికరంబులొక్కట
నరాతిబాంబులఁ గప్ప ....
భార. విరా 5. ౬0.

గీ. రాజసంబున హస్త్యశ్వాంధపదాతి, పాద
ఘట్టన మేరువు మీదఁ బసిఁడి, బూడిదలు
రేఁగ నొకనాఁడు దాడివెట్టి ...
వరాహ. 6. 129.

2. విజృంభించు, చెలరేగు

క. ... గాంధారేయులు వెస నొక్కపెట్టు
రేఁగి యతనిపైఁ, గోయచి కవిసిన ...
భార. భీష్మ. 2. 100.

గీ. రాత్రి వచ్చెను జీఁకట్లు రాణమీఱె, మన్మ
థుఁడు రేఁగె నోదూతి మఱుఁగులేల, పూని
యున్నది నాబుద్ధి వానిమీఁదఁ, దగిన పనిఁ
జేయు మీ వేళఁ దాళలేను. గంధ. 173.

క. ఏ పెనఁగ రేఁగి యట్లు, పాపాత్మకమగు
కిరాతబలము సమగ్రాటోపమునఁ గవిసి వివిధ
ధనాపహరణ మాచరింప నారంభించెన్.
భార. మౌ. 184.

ఉ. రేఁగి చకోరదంపతులఁ బ్రేల్చిన కల్మష
పంక మిందులోఁ, దోఁగినఁగాని పాయదని
తోయజబాంధవుఁ డిట్లు చేసెనో, వాఁగఁ
బ్రశాంతినొంది కిరణంబులు వేఁడిమి దక్కి
శైత్యముల్, గాఁగ రథాంగముల్ బెదరఁగా
నపారాంబుధిఁ జొచ్చెఁ బెద్దరన్.
భోజరా 2. 98.

3. ఉబుకు, పైకివచ్చు.

చ. ... ... గోపుల పాదహతిన్ మహీతలం,
బవయముఁ గ్రుంగి మట్టవిసి యప్పురిచుట్టువ
నూటఁ రేఁగి బో,రన వట జాలువాఱి పదులై
చను .. కు. సం 7. 655.

4. కోపించు, ఆగ్రహించు.

చ. అని సను గన్నుఁగొని క్రొఁ దనయన్ శపియించిన
రేఁగి సంస్ఫుఖుల్, వనుచె శపించ నక్కటా!
విచారవిహీనుఁడవై శివో తపం,బును బోలి
యుంచి తీంచుగాను బుద్ధిశమం.. భరించ
లేవ. మార్కం. 5. 29.

ఉ. .. వాఁడు రేఁగి మఱిపెట్టుదుఁ బెట్టనవంగ
మిట్టిఁగూ,పెట్టుచు ... ఆము. 6. 70.

చ. అనిమిషనాదుఁ డిట్టి పనికైనను బంపెఁ ద
దీయకార్య మే యసవుసనైపఁ జేసి హృద
యంబున సంతసమందఁగందునో, ముని
వరు మోసినచ్ఛెత్తికు ముందఱనీవ నతఁడు
రేఁగి వె,మ్మనముఁ గందునో చనుట మానితి
వేని బలారిఁగినదనో. చిత్ర. భార. 2. 11.

5. అతిశయించు, వృద్ధినొందు.

ఉ నుక్కున రేఁగి నెయ్యపుఁ గుమారునిఁ
జ పుట కడ రాజ్యమై, యక్కటికంబు
వుట్టినకు శక్తిశ వచ్చి దవాని ..
హార. 2. 84.

కం. నాఁగలి [illegible] వగలిచి, బ్రేఁగగు రోఁగతి
యసుప్రొ [illegible] దోడ్తో. రేఁగెడు సస్యము
జాసట,గాఁ గూర్చెను జగఅన్నెల్లఁ గడుఁ
జోద్యముగాన్. హరి. ఉ. 6. 167.

సీ. సుగుణు చేపట్టిన శూరత్వములు రేఁగు నీచ
వర్తను పొందు నిందకొలుపు ... నీతి. 52.

ఉ. పర్వపుఁగాలముల్ జలదపఙ్క్తులతోఁ బవనంబు
రేఁగి యు,తర్వలనంబు పేతయు ...
హరి. పూ 5. 44.

6. (పుండు మొదలగునది) ఆఘాతాదులచే నుద్దీపితమగు.

వ్యవ. గోడ తగిలి కుఱుపు రేఁగినది.

జ. రేఁచు, రేఁచుకొను రేఁపు.

రేఁగు² = రేఁగి వి. బదరీవృక్షము.

కం. [illegible] డీ.భంగిని విహరింత [illegible]
[illegible] చూ,నుంగలిగి పాటి రేఁగ
దంగేళ్లఁగఁ ద్రొక్కికొనుచుఁ దద్దయుభీతిన్.
కళా. 8.

వ. .. ఘూర్ణమానంబులగు పరిగె పక్వ...
మేసి రేఁగు నెము . మొదలగు పొదలన్
మనుచ. 1

రేఁగుడు. జ. లింగపొట్ల (వ్య వి.). (శ.ర

రేఁచు = రేపు. స. క్రి. (√రేఁగు¹) 1. ఎగయు జేయు, ఎగుఁగొట్టు.

సీ చలిగాలి బొండుమల్లెల పరాగము రేఁచి
నిబిడ.బు చేయు వెన్నెలరసంబు .
మనుచ. 6. 17

సీ. సురగాలి దవదగ్ధతరుపర్ణతతి రేఁపఁ బావు
రాని డేగ పదువు దూఱె ... ఆము 2. 48.

2. చెదరఁగొట్టు.

చ ప్రకటమహీరుహాగ్రములు ప్రాఁకుచు జున్ను
ల రేఁచి తేనె గో,పకులకుఁ బోయుచున్....
హరి. పూ. 5. 253.

ఆ. కాన జున్ను రేఁచి తేనియపమకొన్నఁ,
గ్రోలకున్న వాఁడు బేలఁగాఁడె . .
భా రా. యు. 169.

చ. ... వనంబున జున్ను రేఁచి తి,య్యని మధు
పానమొల్లక [illegible] యంబున నొండుల పాలు
సేయుదే ... భోజ. 4. 242.

3. పురికొల్పు, ప్రేరేచు.

చ. తనభుజసత్వ మెక్కడ యధఃకృతదిక్కరి
విక్రమప్రవర్తను నసుఁ దాఁకు టెక్కడ
విధాత కడుఁ జెడ రేఁచెనో సుమీ ...
కళా. 6. 31.

సీ. పాటఁ జాటిగఁ జాడి పరభృతమ్ముల రేఁచి

కూఁతలువేయించెఁ గొమ్మ యొకతె ...
చంద్రా. 3 97.

చ. ... ఉపాయపుఁ బ్రేలరి మాటలాడి ధీరుల
మదికైన నూఁక విరోధమొనర్చుచు నుంకు
రాజులఁ, దెలుపని రేఁగి తెచ్చి తలపెట్టు
వినోదపుఁ దీఁటవోవఁగన్ ...
హరి. పూ. 5. 92.

4 కోపింపఁజేయు.

చ. వినుమఁట జంపనుఁ దెరువ వేచుట లెస్స
ప్రతాపహాపనం,బున వెడనుల్లి కుట్టులను
బొక్కుచుఁ వానిఁ గలంగఁజేసి రేఁ,చిన దవ
పూఁపుదప్పు భార. శాం. 3. 20.

గీ. ... నీకేమిటి వలనఁ దక్క, వేల
చెక్కుమాటల నిల్లు వన్ను, రేఁచె దేనిచ్చు
వరము సంప్రీతిఁగొనుము, పుత్రు జగదేక
వీరుఁ బొందితి గనుము. హరి. పూ. 9 77

5. అతిశయింపఁజేయు, ఉద్రేకింపఁజేయు.

సీ. అట యుంచఁబట్టి తెమ్మని కోర్కి రేఁచి నిబ్బ
ఁపుటీఁతల నీడఁదిరుగనేర్చె . .
ఉ. రా. 6. 94.

చం. ఒకపొలదిండ తొయ్యలికి నొయ్యననవ్వుల
నాస రేఁచి యొ,పిక వది యిచ్చెరా నెదురు
వెట్టు .. చంద్రా 1. 26.

6. పుట్టించు, కలిగించు.

చం. కుటిలకటాక్షవీక్షణముఁ గోమలమాత్మకపో
లరాగమున్, జటులసమంచితభ్రుకుటిసంవళ
నంబును జూచువేడుకన్, జిటపొటరేఁచె రాజ
సరసీరుహనేత్రకు... నైష. 8. 42.

[illegible] = రేఁచు. 1. ప్రేరించు.

కం. కర్ణుండు రేఁచిపెట్టఁగ, దుర్ణయపరులైన
శకుని దుశ్శాసను లీ,నిర్ణయమె మేలనఁగ నీ,
కర్ణములకు నించునెట్లు కాఁవ్యవచనముల్.
భార. ఉద్యో. 2. 248.

(ఇట పురికొల్పు అని యర్థము)

2. అతిశయింపఁజేయు.

సీ. పదిప్రశ్నములకైనఁ బ్రత్యుత్తరముఁ బొందఁ
జూచు పినులకింపు రేఁచి పెట్ట ...
కవిక. 3. 223.

రేఁచుకొను స. క్రి. (రేఁచు+కొను, స్వార్థమున) అతిశయింపఁజేయు.

ఉ. కయ్యపువేడ్క రేఁచుకొని క్రమ్మఱు తమ్మ
దిరించి యేమియున్, దయ్యక కొంతసేపు
పెనుజాకను జేతుఁజాఁటినిచ్చువాఁ డెయ్యె
డఁ బోటి బంటుపకు నెంతయుఁ గొతుక
కారిగాఁడె ప్రీవయస్య డేంద్రుఁడతోఁ యని
కాన యొనర్చుట యుక్తి మన్నఁగన్
ప్రభా 2. 59.

రేఁకెము = రెంకెము. వి. జంటపాగుఱవలువ, జమిలి నేఁతపట్టు.

మ. ... మంచిముత్యాంపేరులు మైథిగవురేఁ
కెముల్ పసిఁడితేరుల్ పల్లకుల్ నొసఁగా,
నులువా చేసె యయాతికిం దలఁపులో
నుప్పొంగుచుం గూర్మితోన్. యయా. 5. 75.

రేఁపు = రేఁచు. స. క్రి. ($\sqrt{}$రేఁగు¹). 1. రేఁగఁజేయు.

గీ. వృపుతలఁపు రేఁపె నపుడు మాఘపదపాంగ,
పాన మొనదేరిన యనంగశర మనంగ ...
రా. వి. 3. 129.

చం. గురుసతిఁ గూడు రట్టువకుఁ గొంకని మోడు
వియోగి నీసము,త్కరముల కీడుచూచుటకు
దర్పకు రేఁపెడు కుట్టు చేఁడుతె. మెత్తలకుఁ
దోడు చిత్రగతి మిన్నులఁబ్రాకెడు మాయ
లాడు పెన్నిరులను పోతుకాలుకొని యేర్చు
వెలుంగుల వీడు వీఁడువో, వరాహ. 4. 24.

2. పుండు మొదలగు వానిని ఆఘాతాదుల వలన నుద్దీపితము గావించు.

వ్యవ. కులుపు రేఁపకు.

3. వి. ప్రేరణము.

ఉ. ... నేఁ, డీమొద వానివచ్చునని యెంచక
యూరక పిట్టరేఁపుచే, నీయవ కన్నుగాన కిపు
డిచ్చటవచ్చునె ... సారంగ. 2. 65.

రేక. వి. (సం. రేఖా.) 1. గీఱ, గీఁత.

సీ. తిగిరేఁ తేఁప్రక దిద్దిననొసలి మున్నొలిబూది
బొట్టు రంగుల నెలంగ ... సీతా. 1. 60.

కం. జలజాంకదంభదనీ, దొంగఁచిన పెన్నిటి
రేఁకతోసెసిసది యెంతలరునో నిర్భుల్కుఁ
కుమ. లాఁకురేఖావిభావి ఠలవల వగుచున్.
శకు. 2. 35.

సీ. నడిముక్కుమీఁద సన్నపు నాభిఫాటంబు వడుమ
మంటుగ కానిసిడపిరేక ...
వైజ. 2. 54.

2. (కత్తిమొదలగు వానివి) వాటు, ఘతి.
(చూ. రేకమోచు.)

3. నిరంతరపంక్తి, నడుమ నెడములేక యుండు
వృతులతోడుల వరుస.

సీ. పెట్టెలు సుట్టిన నెమ్మిపించము దండ లోవ
రేక యెక్కించి గుదియటుండ ...
హరి. 6. 45.

గీ. రేయనఁగను రేఖయై రీతిగాంచు ...
ఆం. భా. 2. 34.

4. నాట్యగతిభేదము.

క. ఉయ్యాలొప్పు ద్రుష్టియును నభినయముదుటు
దుటమ్ము కూడ వయమున్నతి రేకయును
బ్రమాణము హరువున్, మెయిసిరి యవ
ఘటము మురువు మెఱుగువ యమరన్.
ప్రబంధ. 108.

5. సౌందర్యము.

సీ. అలకోకములఁజొక వశికింపఁదగు రేక గబ్బి
సిబ్బెపుటుబ్బుగుబ్బ లలర ...
చంద్రా. 2. 114.

గీ. .. త్రైలోక్యమోహ,కలిత శృంగారరస
మునఁ గరువుగట్టి, మదన రాజీవగర్భుఁడీ
సుదతిఁ జేసెఁ, గాక లేకున్నఁ గలదె యీ
రేక చెలికి. ఘటికా. 2. 87.

ఉ. ఆకడకంటిచూపు టొలఁ. పాయపరంజి
మెఱుంగుచెక్కు లా,చైకురచంచరీకరుచి
సంచితమేచకచాకచక్య మా,రాకసుధాంశు
రాక దెపరాకని రేక నిరాకరించు మో,
మాకుచకుంభజృంభణ మహా ... యా ...
తాసి కేలగన్. రా. ప. ఫ. 7.

6. విలాసము.

ఉ. నాకవధూమ గాక మహీరక్యము ... గయి
సేయు జోటలన్, రేకల జిన్నఁ బోలరే
కలకంఠులు ... కుమా. 3. 117.

7. విధము రీతి.

వ. ... పూ ... యిటుల్ల ... గాము ...
గొండ్రముచ్చుల జాబుల గద్దుపాఁ బోవు
చొక్కాకుల రేక ... ప్రబంధ. ...

ఉ. ... వల్లిగడ్తపూ, జేకుల రెగ్గులు నెనయు
రేకము బ్రమ్మెను జిమ్మచీకటుల్ ...
ఉ. హరివం. 2. 134.

8. జాడ, తేప.

వ్యవ. పెండ్లికై చుట్టములకు రేక పంపుట
యాచారము.

జ. రేకచీరణము, రేకమోచు.

రేక². వి. తాటాకుదొప్ప. (వా.)

రేకంటు. వి. (రే+కంటు.) సూర్యుఁడు. (శ.ర.)

రేకచీరణము. వి (రేక¹ + చీరణము.) రేకలు
తీర్చెడు చిన్నయులి. (శ. ర.)

రేకణము. సం. వి. న్. న. (రేకణస్.) రూ. రేక
ణస్సు, బంగారము.

రేకము. సం. వి. అ. పుం. 1. సందేహము,
సంశయము. 2. విరేచనము, కల్మషమును
బోఁగొట్టుట. 3. కప్పు.

రేకమోచు. అ. క్రి. (రేక¹ + మోచు.) కత్తి
మొదలగు వాని) వాట్లుతిను, దెబ్బతిను.

వ. ... ఒక్కించుక రేకమోవని నాయురస్థలం
బున నీకుచకుంకుమరేఖ లంటించి మీ వారికి
సూడు దీర్చి ... విజ. వి. 3. 158.

గీ. శౌర! పెండ్లికి వేఁగివట్లనికి వేఁగి, యత్తు
తంత్రంబులివి యేటిలతమనుచు, రేక
మోవక గెల్చుట నీకెచెల్లు, సమర నిశ్శంక
రఘునాథ సాహసాంక. (విజ. వి. పీఠి. 40)

రేకలా. వి. (హిం. రెఖా. మి శ్రా) ఒక విధమైన చిన్న పిరంగి.

సీ. ఒక రేకలా దెబ్బ యుద్ధశారాతిరా' ఏట కుటీ
రముల కంబములగదల్చె ... రంగా. 3 185

రేకు=ఱేకు వి. 1. పుష్పదళము.

సీ అలి కలభములు పైఁ దొలకించుతని రేకు లలక
లఁ జిన్ని పువ్వై వెలుంగ ..కు. సం 9. 325.

సీ. చదలు గేదఁగి తూర్పుతువకొమ్మ నరవిరియై
కానుపించు పూరేకు లనఁగ ...
పారి 2 38.

సీ. నెత్తమ్మిరేకుల మెత్తఁదనము దెచ్చి యమ్మనఁ
బెట్టిన ట్లుందమొంది. ... భార విరా. 2 52

సీ. రేకులన్నియు విచ్చి రేఖొంద జిగిపిండి కర
మొప్పు తెల్లదామరల కంటె ...
భా. రా. అర. 1. 135.

సీ. రేరాచ గేదంగిరేకు క్రొవ్వెదతోడ వెట్టకన్
జేగురుబొట్టుతోడ... పాంచా 3. 76.

2. దళము, ఆకు.

గీ. కరముల చోప్పదకమ్ములఁ గడిగి వార్చి, తులసి
రేకులు సేవించి కళుకుఁ బచ్చడాలు తిన్నె
వసించి... ఘటికా. 2. 17.

3. బంగారు మున్నగువాని తగడు.

కం. కాకున్నఁ గెంపు వెన్నెల, రేకులవలెఁ బలువ
గ్రుమ్మరించునె తల్లీ, యీ కారుమంట లిటు
లన్ నీకు న్నీమహిమఁ జూప నేఁబని వింటిన్,
రామా. 7. 5.

4 దుప్పటిగాఁ గూర్పని వస్త్రము.

సీ. ... దుప్పటి యాను హాసావళి దువ్వల్వ
వీణము దుప్పటమన ... గీ. వని యె కూర్పనిచో
రేకులనఁగ వెలయు ... ఆం. భా. 2. 156.

జ. రెక్కొను, రెక్కొలుపు. రెక్కలు, రేకుమడగు, రేకుమణఁగించు, రేకుమణఁచు, రేకెత్తు.

రేకుఁడు. సం. వి. అ. పుం. నిమ్నజాతివాఁడు, నీచజాతివాఁడు.

రేకుమడ(ణ)ఁగు = (రేకు+మణఁగు.) అ. క్రి. అణఁగు.

సీ. అడిదంబుచే రేకుమడఁగఁ గొట్టిన విశాసము
దక్కి కడుస్రుక్కి జరిగెఁ గుముదుఁడు . .
శశా. 4. 101.

రేకుమణఁగించు స. క్రి. (√రేకుమణఁగు) మణఁగఁ జేయు, మణఁగించు.

సీ. గురుకరంబుల భవత్కువలయంబును రేకు
మణఁగించు ప్రభువగల్ మాన్పికొనుటొ ...
రావి 4 49.

ద్వి. మలయు సంపఁగిరేకు మణఁగించి సొంపు,
గిలుబాడి తిలకంబు క్రియఁ బొల్చు నాస ...
ఆ. మ క. 2. 108 శా. 15 పం.

రేకుమణ(డ)ఁచు. స. క్రి. (√రేకుమణఁగు.)

1. అణఁగద్రొక్కు, మణఁగి చు.

సీ. భ్రమరపంక్తుల వేఁటఁ బరిహాసింపకయున్న
భ్రమానిసంపఁగిరేకు మణఁచఁ దగదె ...
భాను 2. 61.

ఉ. లంచముఁబట్టు నంచలబలంగముచే వడలంగ
బంగరుం, గొంచెముగాని మేనితళుకుల్ బెళు
కుల్ ఖచరించుఁ జూపులున్. మించులఁ గుంచు
మోము రజనీవిటు గుప్పునఁ దవ్వఁ బెంపుమన్.
సంచపు రేకుమడఁచంగను నంగన నక్కుఁ
జెక్కులున్. రా. వి. 4. 9.

2. చంపు, సంహరించు

పీ. తమఁ బిల్చినప్పుడ, విని లోనుపడెనంచుమకరంబు
కరిరేకు మడచునొక్కొ, విభుఁడ కల్గిన మొఱ
వినఁడె లేఁడని దంతిజడిసి ప్రాణములేడ విడుచు
నొక్కొ ... వాత్మీకి. 1 100.

ఉ. యాదవవార్ధి వెల్లివిరియన్ మఱియాఁగెడు
పాటి వీరుఁ డి, మ్మేదిని నెవ్వఁ డిందులకు
మీరలు గావలె నేమె చాలమే, పోదుమె కట్టి
తెత్తుమె బుభుప్రభునందనుఁ డెంతవాని తం,డ్రే
దురమం దెదిర్చినను రేకు మడంతుము మాట
లేఁటికిన్. విజ. వి. 3 165.

రేకెత్తు = ఱేకెత్తు. అ. క్రి. (రేకు + ఎత్తు) వర్ధిల్లు.

గీ. పెంపు సెదెను దామరతంపరయ్యెఁ, బ్రబలె
నెగడెను గొనసాగె బలిసెఁ బెరిగె, వనఁగ
రేకెత్తె ననఁగఁ జెల్లెయ్యె వృద్ధిఁ, బొందె నను
టకు . అం. శే 5.

రేఖ సం. వి ఆ స్త్రీ 1 గీఁటు. గీత. 2. పాణి పాద తలముల యందలి గీఁత. 3. కొద్దిభాగము, గీఁతంత మేర 4 వరుస 5. లంకాపురమునుండి యుజ్జయినిమార్గమున మేరువు వఱకు జ్యోతిశ్శాస్త్రవేత్తలు గీసిన మొదటి లేక ముఖ్యమైన రేఖ. 6 మోసము, వంచన 7. ఆభోగము, వైశాల్యము 8. మార్గము త్రోవ. 9. రీతి, విధము.

(ఈ యర్థమున తెనుఁగుననే ప్రయోగము కన్పడుచున్నది.

మ. జననీ కుక్షిర గర్భగోళముననే సర్వజ్ఞుఁడై
ప్రజ్ఞచే, ఘనతం బొల్చెను దత్పరాశరుని రేఖన్
భూరవైరాగ్యబో, ధనిరూఢిన్ శుకయోగిచంద
ము నవాదం బందెఁ దా నెన్నఁడే, జననంబొందె
నతం డదే మొదలుగా సర్వంసహామండలిన్.
విప్ర. 1 76.

మ మనుజుం డొక్కెడఁ జాటులంబడుట
సామ్రాజ్యంబు గైకొంటయుం, గనుఁ డా నేర్ప
రిచేతి కందుకము రేఖన్ బెక్కు చందంబులన్.
... నా. పంచ. 2. 156.

సీ. భరతుని లాగువఁ బరశురామునిభాతి రంతి
దేవునిభంగి రాముగరిమ,నంగుని రేఖ య
యాతి భావంబునఁ బృథువిధంబున భగీరథుని
మాడ్కి ... విక్ర. 2. 69, వసు. 6. 6

రేఖగొను వి అ క్రి. (రేఖ + కొను.) గీఁతల చేత గుఱుతులు పెట్టుకొను

ఉ. అత్తనుమధ్యరూపు కడు నందముగాఁ గుసుమా
యుధుండు నా,చిత్తమునందు రేఖగొని చిత్రము
వ్రాసెనొ ... కు. సం 6. 825.

రేఖాగణితము సం. వి. అ. న. క్షేత్రగణితము.

రేఖాములు, వి. బ. (హిం. రేఖావ = మెట్ట భూమి) ఒకదినుసు మెట్టధాన్యము.

వ. ... కటకసరులు రత్నసరులు జీనిసరులు రాయ
సరులు పచ్చడివసరులు గండసరులును మద్దిగం
ద్రలు రేఖాములు కాంభోదులు మదనసరులు
... ప్రబంధ 112.

రేగడ = రేవడ వి రేగడి, బంకమన్ను. (శ ర.)

రేగడి = రేవడి. వి. దే. బంకమన్ను.

గీ. పంకమునఁగొరిజ దిగఁబడఁ బఱవలేవు, మన్ని
లివ్వేళ రేగటిమన్నుగాదు... మనుచ. 4. 20.

జ. రేగడిదూల.

రేగడిదూల. వి. (√రేగడి) ఒకానొకవృక్షము, కచ్ఛుర (వృ. వి). (శ. ర.)

రేగాము. వి. (రే¹+గాము.) రాక్షసుఁడు, పిశాచరుఁడు

సీ సవనాగ్నిశిఖలతోఁ దివిఁ బ్రాఁకె రేగాము కఱకు
జుంజులు వెంట్రుకల కెడంగు... ఉ. రా. 1. 83.

రేచకము. సం. విశ. (అ. అ. అ.) 1. కల్మషము పోఁగొట్టునది. 2. బేదిచేయునది, విరేచన కారి యైనది.

వి. అ. పుం. 1. ఊపిరి విడుచుట, ఒక్క ముక్కు రంధ్రము ద్వారా యూపిరి విడుచుట. (పూరకము, కుంభకము, రేచకము.) 1. చిమ్మనగొట్టము, పిచికారు 3 సురేకారము, పెట్లుప్పు. 4. జయపాలవృక్షము. 5. తిలకము (వృ వి.).

న. 1. బేదిమందు, విరేచనౌషధము. 2. కంగుష్ఠము.

రేచకి సం వి. ఈ స్త్రీ. కరకచెట్టు.

సీ. నెత్తిఁ దంగేడాకు మెత్తి రేచకి నిమ్మపంటి
పుల్పునూటి పట్టువెట్టి ...
కాశ. 3. 110.

రేచన. సం. వి అ. స్త్రీ. 1. ఊపిరి. విడుచుట. 2. బేదియగుట, విరేచనములగుట. 3. విసర్జించుట, నిస్సారణము.

రేచనక. సం. వి. అ. స్త్రీ 1. శ్వేతత్రివృత్తు (వృ. వి.). 2. కాంపిల్లము (వృ. వి.) (వాచ.)

రేచనకము. సం. వి. అ. పుం. 1. కాంపిల్యము, రోచని (వృ. వి.). 2. దంతీవృక్షము, జేపాలము (వృ. వి.). 3. కాంభోజకము (వృ. వి.) (వాచ.)

రేచనము. సం. వి. అ. న. రేచన.

రేచి. సం. వి. ఈ. స్త్రీ 1. కాంపిల్యము, రోచని. (వృ. వి.) 2. అంకోలము, ఊడుగు. (వృ. వి.)

రేచించు. సం. అ. క్రి. ఊపిరివిడుచు.

కం. ప్రాణమునిరోధవృత్తినిగడె, కటిమునఁ బూరించి
వృత్తి యానందముతో, వసుమగఁ జేసిన
...ము, వెండియు రేచింపవలయుఁ గ్రమముగ
నెడున్. వేం మా. 3. 119.

స. క్రి. పాఱఁదోలు.

మ. వెలితోఁ గన్పడు నామరూపనికతిన్ వేమాఱు
రేచించి యిమ్ముల సచ్చిత్సుఖ రూపతత్త్వము
మతిం బూరించి యామీఁద నిశ్చలమై తన్మ
యమై తగన్మానము విశ్రాంతంబు గుంభించినన్,
గుంపొప్పన్ బుధ వేద్యమై తనరు ప్రాణా
యామ యోగంబగున్.

సీతారా. 3. 163.

రేచితము. సం. వి. అ. న. వంకరలేక వేగముగాఁ బోవు యశ్వధారావిశేషము, గుఱ్ఱపుదౌడు.

రేచీకు¹. వి. (రే¹ + చీకు) రాత్రి కన్నులు కన్పడనిది

సీ. పడఁతి చూపులతోడఁ బాటనవచ్చునే
రేచీకులైన నీరేరుహములు ... తపతీ. 2.17.

రేచీకు². వి. (రేపు+చీకు.) కేవలాంధుఁడు.

ద్వి. రెండుగన్నులులేని రేచీకుచేత, ముందు దర్పణ
మట్టు లుపదేశహీను, శివపూజంబులు
చింతింప ... ప్రభులిం. 2. 46 పా. 5 పం.

రేచీకటి. వి. (రే¹+చీకటి.) రాత్రి కన్నులు కనఁబడని నేత్రరోగవిశేషము, నిశాంధ్యము.

కం. తమ్మాకు రెండుపట్టులు, కుమ్మి యగాత్రకము
లను గూర్చి వడిచి చా. రొమ్ముగఁ గ్రుదిపినం
బులుగొనఁ, బమ్మిన రేచీకటిపిల్లఁ బాయున్వే
గన్. చికి (చి. ని.)

రేజోతి. వి. (రే¹+జోతి) చంద్రుఁడు.

సీ. పొడిమగజాచందు కొడిగె నంటినజాతి రేజోతి
జాగోడ జాజుటాకు... ఘటికా. 2 66.

సీ. కెలన రేజోతిరాచలువతిన్నియపొంతఁ బరు
వంపు పూలచప్పరము పన్ని... ప్రబంధ. 241.

రేటి. సం. వి. ఈ. స్త్రీ. 1. నిహ్నారటితము, అగ్ని వలన గలుగు ధ్వని. 2. సముత్కటమగు వాక్కు. 3. తిత్రిణీము (వృ. వి.). 4. స్పృహ. 5. కాంతి 6. ప్రాపు (కే. వి.).

రేణము. వి. మిక్కిలి చిన్నదూడపేఁడ.

వ. ... మొదవుల నోరి మురువులుం బెయ్యల
రేణంబులుం బాలకుండల మొదలు నున్.
హరి. పూ. 5. 142.

ఉ. దోసెడుకొంపలోఁ బసుల త్రొక్కిడి మందము
దూడరేణమున్, బాసిన వరటుకంబు ..శ్రీనా
థుని చాటువు.

రేణి¹. వి. ఉపయోగము. (రేణికివచ్చు=ఉపయోగపడు, పనికివచ్చు.)

శా. డాసన్రేణికిరాక తండులకలందంద త్త్వాపృగి
శత్రిక్కి, లానేకాలుగఘుక్రాచాకచిముక్త త్త్వాత
కల్యాణమణి, శ్రీనే తోఁ ఇమొప్పఁ దూటి
విజయశ్రీఁ బెండ్లియై వత్తుఁగా, కేవంచుం
జోరఁగా వారుం డెటఁ గిపోయెం బోయినం
గ్రమ్మఱన్. కకు. 5. 98.

రేణి². వి. ఒకానొక చెట్టు.

సీ. వేరుపనస గుత్తివెట్టి వారువ రేలపనస కరక
కొమ్మి పలుకరేణి ... హంస. 4. 11.

రేణుక. సం. వి. ఆ. స్త్రీ. 1. జమదగ్నియొక్క భార్య, పరశురాముని తల్లి. 2. ఒక దినుసు మందు పదార్థము, గంధద్రవ్యవిశేషము.

రేణురూషితము. సం. విశే. అ. ఆ. అ. దుమ్ముచే మలినమైనది, దుమ్ము పడినది.

వి. అ. పుం. గార్దభము, గాడిదె.

రేణువాసము. సం. వి. అ. పుం. భ్రమరము. తుమ్మెద. (విల్యమ్సు.)

రేణువు. సం. వి. ఉ. పుం. 1. దుమ్ము, ఇసుక మొదలగువాని యణువు. 2. పుప్పొడి, పుష్పపరాగము. 3. స్త్రీ. గంధద్రవ్య విశేషము, రేణుక (వ్య. వి.).

రేణుసారకము. సం. వి. అ. పుం. కర్పూరము.

రేణుసారము. సం. వి. అ. పుం. కర్పూరము.

రేతజ. సం. వి. ఆ. స్త్రీ. ఇసుక.

రేతము. సం. వి. అ. న. రేతస్సు.

రేతస్సు. సం. వి. స్. న. 1. ఇంద్రియము పురుషవీర్యము. 2. జలము, నీరు. (కే. ని.) 3. పాదరసము.

రేతిరి = రాతిరి. వి. (సం. రాత్రి) రాత్రి, నిశి.

ఉ. ...దూతి యా రేతిరిఁ బోయి చీఁ నగరప్రతి
రథ్యమునుంగొనర్చి నం, జాతకుతూహలుం
డగుచు జారుఁడు తత్సదనంబుఁ జేరఁగన్.
వేం. పంచ. 5. 271.

కం. ప్రాతఃకాలంబున నా దర, రేతిరి యేతెంచి వేఁడ
తేఁనక కడున్, భీతి కలంత యొసఁగితిఁ,
జేతులు దులుపుకొనియుంట శివుఁడే యెఱుఁ
గున్. శేష. 3. 256.

(అరరేతిరి = అర్ధరాత్రము.)

సీ. రెయి రేయి రాతిరి రేతి రవంగను రజని పొల్చును.
అం. భా. 1. 94.

రేత్యము. సం. వి. అ. న. కంచు. (విల్యమ్సు.)

రేత్రము సం. అ. న. 1. ఇంద్రియము, శుక్రము, 2. పాదరసము. 3. అమృతము. 4 పరిమళముగల పొడి, 5. సూతకము, జాతాశౌచము.

రేదొర వి. (రే1+దొర.) నిశాపతి, చంద్రుఁడు

కం. రేదొర మొగమున కెన చిగు, రేదొరపల్వలిక్తి
తోడ నిటిగుబ్బ అయా, రేదొరయున్ జక్క
వకవఁ, శైవలివలువెన్న కలువపకపఁబిఁ
దరమే. అప్పరా. శాం. 185.

సీ. తొలిసంజ బాఱ్పు రేదొర విడియించ నిర్మించిన
మరకతాంక మేఁక యనఁగ ...
శు. రా. [illegible]. 180.

సీ. నిండు రేదొరఁ గేరు నెమ్మోము [illegible],
[illegible]. 2. 6.

రేత్రిమ్మరి. వి. (రే1+త్రిమ్మరి.) రాత్రించరుఁడు, రాక్షసుఁడు.

ఉ. కొమ్ములుఁ దోఁక లేక పశుగాఁడెను పేకు
వృషాఖ్య యింద్ర రేత్రిమ్మరి కొమ్మి కయ్య
మున దిట్టతనం బతి పూనిమేటితో ...
పరా. 2. [illegible]

(అగస్త్యవర్ణనము.)

సీ. వెడమాయ లడరించు నడుసురేత్రిమ్మరి బొందె
యొవ్వానికి భోజనంబు ...
[illegible] 1 31, [illegible] 1. [illegible].

రేత్రిమ్మరీఁడు వి. (రే+త్రిమ్మరి+ ఈఁడు, షష్ఠ్యర్థమున.) 1. నిశాచరుఁడు, రాక్షసుఁడు (శ. ర.) 2. నిరృతి.

ఆ. మూలఱేఁడు సోకుమూకలఱేఁడు రే.
త్రిమ్మరీఁడు ... అన గను, నిరృతి పేళ్లు చెల్లు.
ఆ. సం. దేవ. 20.

రేనాఁడు. వి. దేశవిశేషము.

క. వెలినాఁడు వేఁగినాఁడును బలు,గులనాఁ
డ్పాకనాఁడు పొత్తపినాఁడున్. గలమురికి
నాఁడు రేనాఁ,డలయక గనుఁగొంటి నచటి
యబలలఁ గంటిన్. హంస. 1. 53.

రేను = రేఁగు2. వి. (దీని 'ను' వర్ణమునకు ఏకత్వమున వికల్పముగాను, బహుత్వమున నిత్యముగాను బిందుపూర్వక 'గు' వర్ణము ఆదేశమగును.) వృక్షవిశేషము. బదరీవృక్షము.

సీ. పొన్నబొట్టుగు పోఁక పొగడ దాడిమ మిప్ప
గుమ్ముడిందు గురువింద గోను రేను ...
వేం. పంచ. 4. 522.

రేపకడ. వి. (రేపు + కడ.) ప్రాతఃకాలము. (వృత్తిని) వర్ణవికారము.

గీ. రేపకడయును బగలును మాపు వరుస. వర్ణ
ధర్మకామంబుల నాచరింపవలయు ...
భార. అను. 2. 45.

కం. రేపకడ గోవుపంచిత, మేపురుషుం డెవ్వఁ
డైన నెప్పుడు నియమం,బోపి తలఁజల్లు కొని
పాపము పెడుఁ బుణ్యలోకఫలము గ్గలుగున్.
విజ్ఞా. ప్రా. 58.

. . . ఆరేయి గడిపి. ఱ. రేపకడవలేచి పాపవినా
శన,తీర్థమునకు నేగి పార్థివుండు..
ద్వా 7. 131.

రేపము. సం. విణ. (అ. ఆ. అ.) 1. నింద్య మైనది, నీచమైనది 2. కఠినమైనది, క్రూరమైనది, 3. కృపణమైనది.

రేపస్సు. సం. విణ. (స్.) 1. నీచమైనది. 2. దుష్టమైనది, చెడ్డది. 3. కృపణమైనది. 4. క్రూరమైనది, ఆరణ్యమైనది.

రేపాడి. వి. (రేపు + ఆడి. స్వార్థమున) ప్రభాతము, ప్రాతఃకాలము.

కం. రేపాడి లేచి నియమము, దీపింపఁగ స్నానవి
ధులు దీర్చి రమేశున్, గోపాలుని జాగరణము,
చూపట్టఁగఁ బూజసేయ సుగతి లభించున్.
శేష. 4. 9.

సీ. ... జీమూతడంబ,రంబెచె మధ్యందినంబుల
రేపాడి చినికె దుషారంబు దినదినంబు ...
కాళ. 3. 149.

రేపు. వి. దే. అనా. 1. ఎల్లి, మఱునటి దినము, నేఁటితరువాతిదినము.

మ. వరుసం దెల్లముగాఁగ నీవడుగుమే వత్తున్
ససైన్యుండనై,పురసంరోధమొనర్ప రేప కడఁ
గం బూరింపు ముత్సాహతన్ ...
హరి. ఉ. 1. 13.

మ. తలమే బ్రహ్మకునైన నీవగమహత్త్వం బెన్న
వేనియ్యెడం,గల చోద్యంబులు రేపు గన్గొని
యెదన్ . మనుచ. 2, 12.

చం. అని కొనియాడి విశ్వభువనైకధురంధర నేఁడు
రేపు నీ,వనితయు నీవు నిచ్చట వశ్యము మజ్జన
భోజనాది పూ,జనములు గైకొనవవ్వలయు ...
పారి 3. 39.

2. అచిరభావికాలము, భావికాలము, ముందు.

మ. ఇదిగో రేపె తపఃప్రభావమున వాణీశాను
మెప్పించి మీ,వరముల్ గైకొన మన్న వాఁడు
విబుధప్రత్యర్థి సామాన్యుడే ... దశా. 4. 57.

శా. నీపుత్రుం డితఁడంచు దుఃఖపడె దెంతే దేహ
మో,జీవుఁడో, నీపుత్రుం డిట దేహమాత్రమని
యంచేఁగాదు జీవుండనన్, నీపుత్రుండిపు డైనఁ
గర్మగతినొం దేఁబూర్వముం బుట్టఁడో, రేపుం
బుట్టఁడో యింక నెవ్వరికిఁ బుత్రీభావ మాద్యం
బగున్. దశా. 4. 10.

3. పగలు, దివాభాగము.

గీ. కలుగు నూఱేండ్లలో వర్ధకాల మపహ,రించు
నిద్రయె యానిద్ర రేపు మాపు, మాని యుం
డిన జాడ్యంబు మేనఁబొడము ...
దశా. 2. 138.

ఉ. ఆపుటభేద నేంద్రదృషదావళి కల్పితగోపు
రాళిపై, వేపువ మాపు రేపుఁ జను నిందుదివేం
ద్రులఁ బర్వఁ దద్ద్యుతుల్, బాపురె పీనికిన్
గ్రహణబాధ యపర్వములందు నేక్రియం, బ్రాపి
తమయ్యె నంచు మది భ్రాంతివహింతురు
తాంత్రికోత్తముల్. హంస. 1. 163.

ఉ. ఈపృథివీధరంబున నిభేంద్రకటోదితదానధార
లై, ద్వీపవతీతరంగతట విస్ఫుట శైవల కంద
ళంబు లై, తాపసబాలికాశ్రవణద త్తయవాం
కురభూషణంబులై, రేపు దమంబు సేయు
శబరీ శబరీ నిబిరీస నీలిమల్ .
వా డు 2. 178.

4. ప్రాతఃకాలము.

చ. అమలనివాతసౌధములయందు మనోజ్ఞ మరాళ
తూలత,ల్పముల శయించి రేపులు శుభస్థితి
మాగధసూత గీతనా,దములఁ బ్రమోదముం
బొరయు ధర్మసుతుండె కఠోర భూమిభాగ
మున శయించి, మేల్కొను సృగాలనినాదవికీ
ర్ణ[illegible]డై. భార ఆర. 5. 329..

ఉ. ... గోకుల మిల్లిలు దప్పకుండ ల,క్ష్మిపతి
గ్రుమ్మరున్ గడియపేపువ రేపువ నిచ్చనిచ్చ
లున్ ... ... హరి. పూ. 5. 200

సీ. అరుణోదయమున శౌచాదు లన్నియుఁ దీర్చి
వరుస రేపటి సంధ్య వార్చవలయు ...
విజ్ఞా. ఆచా. 63.

గీ. ఎల్లి చేయుపనులు నేఁడ యింతి మా,పావర్చు
పని రేప చేయుట నా మతంబు...
భార. అను. 5. 238.

జ. రేచీకు², రేపకడ, రేపాడి, రేయొండ².

రేపులుఁగు. వి. (రే¹ + పులుఁగు.) చకోరము, వెన్నెల పులుఁగు.

వ. ... తమతమ సుదతులఁ గవఁగూడి యెదు
ర్కొను రేపులుఁగు కొలము లెదురెక్క
సమానవతికమీవ వితానంబులును ...
చంద్రికా. 4. 107

రేఫము. సం. విశే. (ఆ. ఆ. అ.) నీచమైనది, నింద్యమైనది.

వి. అ. పుం. 'ర' యనెడి అక్షరము.

రేఫస్సు. సం. విశే. = రేపస్సు

రేమగఁడు. వి. (రే1 + మగఁడు.) నిశాపతి, చంద్రుఁడు.

చ. చలువవెలుంగు రేమగఁడు జక్కవ నెచ్చెలి
జోడుకోడె ... ... చందమామ కడునింగిఁ
జెలంగి వెలింగె నెంతయున్.
రామా. 2. 95.

చ. చలువలొసంగి వేడుక పొసంగ మెలుంగు
పరంగిపీట వ,న్నెలఁతలు రాచరేమగని
నిల్పికురుల్ తడియార్చి గోళులం, గలయఁగ
దువ్వుచున్ హొయలు గానిగ వైచి మెలుంగు
ముత్యమున్, గులికెడు జాసికఁలు దగఁ గట్టి
రుమాలువు గట్టి ఁఁతటన్.
కువల. 6. 91

(రాచరేమగఁడు = రాజశ్రేష్ఠుఁడు. అని భావము.)

రేమిడి వి ఒక జాతివృక్షము.

ద్వి. ... పనస, పండ్లును మొదలై పరఁగ్లును
వెలఁగ, కాయలు రేమిడికాయలు గలివి
కాయలు ...
పండితా. పర్వ. 348 పు.

రేయి = రే¹. వి. దే (బ రేలు.) రాత్రి, నిసి

చం. ఎడపక రేయియుం బగలు నెమ్మెలల
వమ్మలకాల్వఁ గూడి పూ, వడిదపుజోదు
నిబ్బరపుటాలమునం దమి పెచ్చ ...
నీలా. 1. 103.

కం. రేయిట నుండియుఁ గృష్ణునిఁ, జాయు
టకుఁ గలరు గోపభామినులు నిజం, బై
యప్పుడు హరివిరహ, వ్యాయతదుఃఖంబు
దమ్మునటు వొదువుటయున్.
హరి. పూ. 6. 174.

ఉ. . చల్లని రేయిటి తట్టు ఫన్గళిక్ విందుల
దేల్చ ... ఆము. 6. 90.

గీ. రెండు వీళ్ల జనంబులు రేలు వివిధ, హృద్య
సంగీతములను ... ప్రొద్దువుత్తురు భరత
ముఖ్య ... భార. భీష్మ. 2. 343

జ. రేయింద్రిమ్మరి, రేయినడకరి, రేరేయి.

రేయింద్రిమ్మరి. వి. (రేయి+ద్రిమ్మరి.) రాక్షసుఁడు.

కం. తెలివల కడుపులలో నే,ర్తైల బెరిగెడి
ప్రౌఢ రేయిద్రిమ్మరి దొరపైఁ, గొలకొలు
మార్పులు నిగుడుచు, తెలుఁగున గాటంపు
టూర్పు తెమ్మెర లడరెన్.
అచ్చ. రా. బాల. 82.

రేయినడకరి. వి (రేయి+నడకరి) పిశాచరుఁడు, నిరృతి.

గీ. తూర్పుదొర వేఁడివేలుపు దుంతరౌతు, రేయి
నడకరి సంద్రంపుఱేఁడు గాడ్పు ...

భోజసుతా. 1. ౨౫.

గీ. గంధపంకాంకము రేసి కరిన దంత, కాం
దపుఁ జేఁ బొడ్డి యెత్తినఁ గానఁబడియె,
సమదగాంధర్వరిపుడ్యుస్త్యందనంబు, కపట
కిటి యెమ్ముఁ దెప్పెన రజ్జుగర్పపోలె.

వరాహ. ౬. ౯౬.

వ. ... మేటి రక్కసులొక్కటఁ రేసి క్రొమ్మెఱుం
గులు తెగయై గైదువు లంకించుచు ...

భా. రా. యు. 73.

2. అతిశయించుట.

చం. సురపదఁ దేయు బాణములు సూడ్కెక్కగోచ
రమై వక్షస్థలం, బలిమునఁ గప్పి రేసి దివ
సాంతముఁ జేసిన లీల ...

భాగ. అ. ౭౬౩.

ద్వి. రేపి చూడఁగరాని రేవు చక్కటికిఁ, డాసిన
జాబిలో దాఁగ యేచుండ ...

రం. రా. అయో. 12౬ పు. ౩ పం.

౩. అదరు, పూను.

ద్వి. చప్పట్లు చఱచుచు వద్దు సేయుచును,
చెప్పులు వ్రేయక రేసి చూచుచును ...

ద్వి. తి. పా. 14 పు. 20 పం.

సీ. పసివట్టి తోఁకలు విసరి తారుచుఁ జెవుల్
రిక్కించుకొని దిశల్ రేసి చూచి ...

రసిక. 1. 113.

౪. క్రి. ఖండించు.

ఉ. అంతట రాముతమ్ముఁడు దిగంతసమీపగుఁ
డైన యట్టి భాస్వంతు తెఱంగుఁ గాంచి
తవశత్రునికాయము పొంపు మీఱ
వత్మాంతము రేసి యేపి తదుదగ్రశరంబుఁ
రేసి క్షిని యస్త్రాంతతఁ బోరు జిష్ణువిపు
సత్త్వము నారయుచు న్మనంబునన్.

రాఘవ ౪. 171.

రేయెండ¹. వి. (రే+ఎండ) వెన్నెల.

క. ఒక్కరెవు నిటకు వత్తురె. యిక్కట రే
యెండలోన నడుగుపమ్ముల్. పొక్కంగ
జిఱుతలె నిమ్మరం, దెక్కలి గొట్టంగ నేమి
సేయుదు క్రీ.

యయా. ౫. 1౬7., మా. కృ. 1.50

గీ. పండురేయెండ కన్నులపండువగుచుఁ, బిండి
చల్లిన తెఱఁగున మెండుమీఱి. యొందుకడ
నైన నెడలేకయుండి యప్పుడంత గొనక
జగమెల్ల నిండుటయును.

అచ్చ. రా. అయో 20.

రేయెండ². వి. (రేపు + ఎండ) బాలాతపము.
లేఁత యెండ

సీ. రేకుఁ గన్నియు విచ్చి రేయెండ వగిలించు కర
మొప్పు తెల్లదామరల కంటె. ... ఆ. ఇతని
కన్నులొప్పు ...

భా. రా. అ. 1. 135.

సీ. క్రొక్కారుతొడవకంబెఁ గోమలంబగు మోము
రేయెండ ముట్టిన నోయఁబడ్డ ...

కు. సం. 6. 670

సీ. రేయి వెన్నెలలాని రేయెండ యుదయింప
బెదరు చకోరంపుఁబిల్ల లవఁగ ...

పి. శకుం. 2. 55.

రేయేలిక. వి. (రే¹ + ఏలిక.) చంద్రుఁడు

ఉ. ... పూని రే. యేలిక ఱెక్కలైన నొక యేటుచే
నేపక నేయనేర్తు రి. [illegible] చమత్క్రియా
కలన [illegible] జరించు [illegible].

చమ. ౩ 107.

రేరా. (వి. రే¹ + రా².) చంద్రుఁడు.

కం. రేరాపొడువుఁగన్నీ, రేఱాయను మాతనే
తురెరా మారా ... అ. ల. వి. 4. 72.

రేరాచరేక. వి. (రే¹ + రాచ + రేక.) చంద్రరేఖ.

సీ. చినుకు వెల్తురు మబ్బుచే వడ్డపాటింతవో
కార్చు రేరాచరేకయవఁగ ...

రా. వి 4. 119.

రేరాచెఱాయి. (రే¹ + రాచ + ఱాయి.)
వి. చంద్రకాంతమణి.

సీ. రేరాచెఱాల గూర్చిన రచ్చపట్టులో రహిఁ
జాడు, పాటల రవళి యరసి ...

యయా. 4. 74.

రేరాజు. వి. (రే¹ + రాజు.) చంద్రుఁడు.

గీ. కువలయాధీశ్వరుఁడు బుధగురుత నెసఁగు,
రఘుమహారాజు జగతిరేరాజు కరణి ..

ఇందు. 1. 158.

సీ. రేరాజు రాకకు రేచాన ముమున్న సవ
రించు వసితవసన మనంగ ...

ఇందు. 1. 158.

సీ. మదనబాణంబు టాకువదవమంచుంజుమీ తమ్మికి
రేరాజు డాయయగుట ....

ఖాను. 3. 7.

రేరాయఁడు. వి. (రే¹ + రాయఁడు.) నిశాపతి, చంద్రుఁడు.

రా. వి. 4. 86.

సీ. రేరాయనికిఁ బొక్కు తారావధూమణి కళి
శోబసుశా. 5. 19.

మ. అలివేణి పదితోపలం బదునొకండై యుండె
నోతదా జక్కుల రేరాయలపట్టి యంత
టనె నీకు న్వాఁడు నిక్కంబుగాఁ, జెలు
వుండే కద ... ఉ. రా. 4. 215.

(ఇట శ్లేషార్థము.)

క. ... రే, రాయఁడు తాలిసంక్రమణఁ దర
మ్ముగ వెడలెన్ ...

అచ్చ. శా. 6. 47. పా.

రేరిహాణుఁడు. సం. వి. అ. పుం. 1. శివుఁడు. 2. దొంగ. 3. పిశాచము లేక రాక్షసుఁడు

రేఱేఁడు. వి. (రే¹ + ఱేఁడు) నిశా[illegible]డు, చంద్రుఁడు.

సీ. కలితిశాఖరముపైఁ గన్నె గేదఁగిపువ్వు జెలు
వోఁ గూడ రేఱేనిఁ బొదివి ...

నైష. 9. 22.

వ. .... వీడె మనమేడమీఁద రేఱేఁ
డున్నాఁడు. వీనిం బట్టు కొందమని సోపాన
వితానమార్గంబునఁ జనఁ దివురు [illegible]
బోఁడి మౌగ్ధ్య సాహసంబుల కరుదంది ...

మృ. వి. 2. 84.

రేల = ఱేల. వి. ఆరగ్వధము, ఒకానొకచెట్టు.

వ. ... ప్రోగు వారించి రావుల మోవుల
జువ్వుల మొవ్వుల రేఁగుల గోఁగుల రేలల
జాలల నొద్దుల మద్దుల విరుగుల నిరుగుల
నెమ్ముల జమ్ముల ... పి. శకుం. 2. 14.

రగడ. మారేడు పంటికై మగునక్షు [illegible]
చేరరాఁగదె యిప్పచెంత వదిగో రేల ...

ఉ. రా. 6. 61., ఆం. శా. 2. 42.

రేరేయి. (రేయి + రేయి.) వి. అర్ధరాత్రము, సగమురాతిరి. (చి. ని.)

రేవ. సం. వి. అ. స్త్రీ. 1. నర్మదానది. 2. నీలిచెట్టు. 3. కామపత్ని, రతిదేవి. 4. దుర్గ, పార్వతి.

రేవంతుఁడు. సం. వి. అ. పుం. అశ్వశిక్షకుఁడు.

రేవఁడు. వి. అవివేకి (రేవు¹ + అడు చాకలి వాఁడు అని శ. ర.)

ఆ ఘనవినాశివౌముగద నీవు ఒంటి నిట్ట ప్రాలములెల్లఁ బట్టనేల, కెడిన రేవఁడవై వృథా, బోకవైతి వెందుఁ గూడ వైతి. ప్రబోధ 2. 24.

ద్వి. కుక్కకూతుర మెడ గోసి పోఁగలవు, రెండుపోనాడిన రేవసిరతి, ను క .

ద్వి. హరిశ్చ. ఉ 883.

ఉ. ... ఇహపరంబులకూరక దూరమై వయ, శ్రీచన రెంటికిం జెడిన రేవఁడఁ జౌడునె నీరజేక్షణా. మనుచ 3 105.

రేవగలు. వి. బ (రే⁴ + పగలు.) రాత్రియుఁ బగలును (బ. రేవగళ్లు, రేవగళు.)

ఉ. వీఁడును మున్ను రేవగటివేళకు మానిసి యౌట ... ఆము. 6. 21.

చ ... రవీందుల బండికండ్ల చప్పుడు గతి మ్రోపె రేవగలు భూరిభయంకరగర్జ లత్తటిన్ ... ఆము. 4. 85.

ఉ. అబ్బలువేసవిన్ ఘనగుహాంతరసీమల రేవగళ్లమై, ప్రబ్బెడు ముబ్బ ...

వాల్మీకి. 2. 73.

రేవగుప్తి. వి. ఒకానొకరాగము.

గీ దేవమలహరి సావేరి రేవగుప్తి ...

ప్రబంధ. 97.

రేవటము. సం. వి అ. పుం. 1. అడవిపంది. 2. వెదురుగడ. 3. సుడిగాలి. 4. ఒకజాతిశంఖము. (విల్సన్సు).

రేవడ = రేగడ. వి. బంకమన్ను.

చ. ... ఇచట నల్ల రేవడయ దూరము వోయినఁ బాండు మృత్తికాకరములు గావము ...

పరమ. 2. 12.

ఆ. కృష్ణభూమి వెలయు రేగడ రేవడ, యనఁగ విమలకీర్తి సాంబమూర్తి

ఆం. భా. 2. 3.

రేవడి = రేగడి వి. బంకమన్ను. (శ. ర.)

రేవతము సం. వి. అ పుం. 1 దబ్బచెట్టు. 2. ఆరగ్వధము చెట్టు (వ. వి.).

రేవతి సం. వి. ఈ స్త్రీ. 1. ఇరువదియేడవ నక్షత్రము. 2. బలరామునిభార్య. 3. గోవు, ఆవు. 4 ఒకానొకదేవత, మాతృకాభేదము. 5. దుర్గ పార్వతి. 6 ఒకానొకనది.

రేవతీరమణుఁడు సం. వి. అ. పుం. బలరాముఁడు, కామపాలుఁడు.

రేవలచిన్ని వి. ఓషధివిశేషము. (శ. ర.)

రేవు 1. వి. 1. వర్తకులును మనుష్యులు దిగుటకనువుగా నేర్పఱచిన దారి, జలావతారము.

మ. తలఁ బడచప్పటఁ గ్రుక్కి జాతువులు కేదారంపుఁ గుల్యాంతరస్థలి నిద్రింపఁగఁ జూచి యారెకు లుషస్స్నాతప్రయాతద్విజా, వలిపిండకృతిశాటులన్నవిఁదదావాసంబుఁ జేర్పంగ రేవుల డిగ్గ న్వెసఁబాయువానిఁ గని నవ్వున్ శాలిగోప్యోఘముల్ ఆము. 1. 65.

సీ. వేణ్యాభిధానమై వెలసిన యుమ్మహాతటిని నీరేవున దాఁటిపోయి, క్రూరకర్ములు మహాచోరు లుండెడు నద్రిగిరి చూచి యొక విభావరి ప్రియమున ..

హరి. ఉ. 1. 43.

ద్వి. రేసి చూడఁగరాని రేవునక్కటికి, దాపిన పొదలలో దాఁగి యేమంద ...

రం. రా. అయో. 123 పొ. 3 పం.

2. సముద్రతీరమందు సముద్రవ్యాపారము చేయుట కుపయోగించు పట్టణము.

శా. రేవుల్ త్రావు మతంగజంబులు మణిశ్రీఖండ
ముక్తాదియున్, రావాణిజ్యము పెంచి యే
లంగఁ దగున్నర్ధంబు లెవ్వన్ రుచిన్, పావళ్లం
దిగు నవ్యభూప్రజల రాజాస్యూతఃకాలక్ష్మి
చిలిన్, త్రోవంగాఁదగుఁ దోఁట దొడ్డిగను లొప్పు
ల్పాడఁబంపం దగున్. (ఆము. 4. 245.)

3. సముద్రమునందు సరఁకులు ఎగుమతి దిగుమతి యగుచోటు.

గీ. వనధిసర్వంకషంబయ్యు వఱియఁ జుసికి, రేవు
లవకాశ గొఱరాని రీతి వదిప, విశ్వరూపకుఁ
డయ్యు శ్రీవిభుఁడు ముక్త, రూపముల రేవుల్యఁ
దగు నారురుతువులకు. కవిక. 5 77.

4. చాకివాఁ డుదుకుటకై బట్టలు తీసికొనిపోవు తడవ.

క. వెల యొసిమిఱియగుపాలును, వెల వార్గసపాలు
నోలి విఱువఁగవలయున్, తొలు రేవున మలు
రేవునఁ, జలువే దఁగఁ జాకిచీర చెఱచిన
చోటన్. విజ్ఞా. ప్రా. కాం. 62.

విశేషార్థము. రేవుపెట్టు = మొదలుపెట్టు. "వారినందఱను జంపఁదలఁచి యొక్కొక్కనినే రేవు పెట్టినాఁడు."

జ: రేవఁడు, రేవులువాఱు, రేవుగుఱ్ఱము, రేవు పడవ, రేవుబోయ.

రేవు² = రేఁగు¹. అ. క్రి. విజృంభించు, చెల రేఁగు.

ఆ. ... త్రిభువనముల, రేవుచున్నవాఁడు
నూపెనీఁ డురుశౌర్య, భాసురుండు తారకా
సురుండు. కు. సం. 11. 672.

రేవులువాఱు. (రేవులు + పాఱు.) అ. క్రి. రోమవీథులేర్పడు.

క. నీవఱచిన యఱవులు మఱి, నీవే యెఱుఁగు
దువు తెలుప నీతోఁడుసుమీ, కావాయని తల
గడ్డము, రేవులువాఱంగ వడి గొరిగి విడి
పించెన్. భోజనుతా. 4. 139.

వ. ... వానిఁబట్టి బంధించి గడ్డంబును మీసం
బును తలయును రేవులువాఱ గొరిగి విరూ
పించెను ... భాగ. 10. పూ. 1763.

రేవుగు(ఱ)ఱ్ఱము. వి. (రేవు + గుఱ్ఱము) గాడిద.

సీ. ... రేవుగుఱ్ఱము గాలిగాఁడు. గాడిద
యనఁగను ఖరము రాజిలుచుండు ...

వేం.క. పంచ. 94.

ఉ. మై[illegible] నమర్చిన రేవు[illegible]
నెఱ[illegible] యొక్కొగఁ బోవువాఁడు ఓమలా
పటీటాకమిషభూమికిన్. (శుక. [illegible])

రేవుపడవ. వి. (రేవు¹ + పడవ.) నద్యాదుల యిద్దరినుండి యద్దరికి మనుష్యాదుల దాఁటించు పడవ. (వా.)

రేవుబోయ. వి. (రేవు¹ + బోయ.) రేవు పడవ నడుపువాఁడు.

ఉ. అల్లప్పన రేవుబోయలఁ ద్రియంబు మెయిం
బిలిపించి దేవికిం, జయ్యన నోడ పెట్టమని ...
నిర్వ. 8 8.

రేవెలుఁగు. వి. (రే¹ + వెలుఁగు.) చంద్రుఁడు.

గీ. వేవెలుఁగులకొరజోడు రేవెలుఁగు ..

మను. 1. 18.

ఆ రేవెలుంగుచేత రెమ్మినఁ జదలల్లి, వల్లమయ్యె
వోలు వెల్లుచీఁక, ఏచి బేసికంటి యొత్తిన
యొనిక, తోలుతోడి సాటదోఁప వెలుఁగె.

అచ్చ. భా. 3. 44.

రేవెలుఁగుతీవ. వి. (రేవెలుఁగు + తీవ.) సోమలత.

వ. గాముల తెఱగంటిసాముల నెల్లదెసల వెలిఁ
గించు రేవెలుంగుతీవ యగ్గిప్రోవులమాటి ...
అచ్చ. భా. 2. 26 పా.

రేవెలుఁగుజాయి. వి. (రే + వెలుఁగు + జాయి.) చంద్రకాంతమణి.

గీ. మరకతనిబద్ధభూముల మఱియు రేవె, లుంగు
జాతిన్నియల చెన్నెసంగు పొగడ, మ్రాని
నీడలందగు వొక్కశోవలోన, పుష్పక విమాన
మటు పొగిపోక నిలిచె.

ఉ. రా. 3. 66.

రేష. సం. వి. ఆ. స్త్రీ. అలుపు, బొబ్బరింత, గుఱ్ఱపుసకిలింత.

రేషణము. సం. వి. అ. న. అలుపు, బొబ్బరింత, గుఱ్ఱపుసకిలింత.

రేసు. వి ఈర్ష్య, ఈసు. (చులకన — అని, శ. ర.)

ద్వి. సవతి రేసునఁబట్టిఁ జంపింపఁ దలఁచి, సవ
రగా నవృతభాషలు దొంతిచేసి ...

వన. 2. 33 పా. 9 పం. ప్రాఁతప్రతి.

క. నీ సఖ్యమునఁ జరించిన, దోసము మోసము
న నేఁడె తోడన కలిగెం, బోసరమొ పోటి
క్రొవ్వో, రేసో యిట్లాడ నెవ్వరికి నీడేరున్.

వేం. పంచ. 1. 713.

విణ. చులకనిది. (శ. ర.)

రేసుగుడ్డ. వి. చేతిగుడ్డ. (శ. ర.)

రై

రై = రో. సం. వి. ఐ. పుం. 1. ధనము, సొమ్ము. 2. బంగారము. 3. ధ్వని.

రైక = రయిక, తైక. వి. అవిక, కంచుకము.

క. సోకముడి వీడఁ బులకలు, మూఁకలిడం
జెమటగ్రమ్మ మోవి చలింపన్, రైక పెటిల్లని
పెట్లఁగ, రాకేందునిభాస్యఁ గనెఁ బురాం
తకుఁ డంతన్. పార్వ..33. 5

సీ. జంట ముత్తెపుఁగుట్టు జెంటరైకలనంచి విగి
గుబ్బచన్నులు పిక్కటిల్ల ...

ఉ. రా. 6. 131.

రైతు = రయితు. వి. (క. రైతు) సేద్యగాఁడు. కర్షకుఁడు, పంటకాఁపు.

(వ్యావ.) ఇప్పుడు రైతుల స్థితి చా [illegible].

రైత్వము సం. విణ. (అ. ఆ. అ.) ఇత్తడితోఁ చేయఁబడినది.

రైవతకము సం. వి. అ. పుం. 1. ద్వారకా పట్టణమునకు సమీపమున నున్న యొకానొక కొండ. 2 పారేవతము, ఈడ (వృ. వి.).

రైవతము. సం. వి. అ. పుం. 1. ఒకానొక పర్వతము, స్వర్ణాలు వృక్షము, ఈడచెట్టు.

రొ

రొ = రో. అవ్య. 1. సంబుద్ధియందు స్త్రీవాచకశబ్దంబుల కనుప్రయుక్తం బగునది.

ఉ. బాలరొ పుష్పమంజరులపై భ్రమరంబులు
వ్రాలె ... దశ. 1. 11. 7.

2. ప్రశంసాశ్చర్యార్థములందు స్త్రీవాచకముల కనుప్రయుక్తమగు.

ఉ. అమ్మరొ ధర్మరాజుఁ గొనియాడఁగఁ జెల్లదె
యెల్ల దేశముల్ ... పాంచా. 5. 76.

(కొంద ఆధునికకవులు పుంవాచకములకు నను ప్రయుక్తముఁ గావించిరి.)

ఉ. తప్పక చూచు నుగ్గనుచు దాదులు పల్క
వఁ గేరి నవ్వు మా యప్పరొ నిద్రపొమ్మనిన
నల్లన బారలుచాఁచు ... (చంద్రహాస విలా
సము — పూర్వభాగము.)

(ఆంధ్రకవుల చరిత్రము — ద్వితీయభాగము.
333 పా.)

రొంజుడు=రోఁజుడు. వి. ప్రలాపము

సీ. రోఁజెడు రొంజెడు .. నాఁగఁ జెల్లఁగనౌఁ, బ్ర,లాపాభిధ ... అం. భా. 1. 116.

రొండి. వి. 1. నడుము యొక్క పార్శ్వ భాగము, కటిప్రోథము.

సీ అడ్డంబు దిరిగి తలాహతిఁ బడి రొండి హస్తంబులిడి యుంగలార్చు కపుల ...

ఆము 6. 18.

ద్వి కరతలంబులు రొండ్లఁ గదియించు కొనుచు, బిగిసి పెందొడలు పొంపిరి వాయకుండ ....

పండితా. పర్వత. 343 పు.

సీ. రొండి యనం గటిప్రోథ సంజ్ఞ ...

అం. భా 1. 136.

2. నడుము యొక్క పార్శ్వభాగమున నుండు బట్టమడత.

సీ. ...గీ. చిక్కఁ జిలువావ మొక యుంటఁ జేర్చి తలుపు, చిలుకు ముద్రించి బీగము చేయి రొండిఁ జెక్కికొను ... శుక. 3. 345.

జ. రొండివేటు.

రొండివేటు. వి. (√రొండి.) మల్లబంధవిశేషము.
వ. రొండివేటును ఫణంబును గన్నాతును భారంబు ... నృసింహంబును నాదియగు ముప్పదిరెండు విన్నాణంబుల నాణెంబు పరీక్షించి .... హంస. 1. 206.

వ. ... కిల్లియు తుట్టును బరిపోటును రొండి వేటును పణంబును కరాళ్లను ...

మల్లు. పు. 3. 67. ప్రబంధ. 78.

సీ. ... రూణింపు బరిపోటు రొండివేటు ...

అం. భా. 2. 209.

రొండు. వి. శ్వాసరోగము, రోఁజు.

సీ. రొండు రోఁజు వగర్పు రొప్పన శ్వాసమౌ.

అం. భా. 2. 127.

రొందుడు. వి రోఁజుడు, ప్రలాపము

సీ రోఁజుడు రొంజుడు రొద్దుడు రొందుడు ... నాఁగఁ దెలఁగ నౌఁ బ్ర, లాపాభిధ ...

అం భా. 1. 116.

రొంప. వి. 1. పీనసరోగము. (శ. ర.) 2. పడిసెము. (చి ని., శ. ర., వా.)

రొంపి. వి. బురద, పంకము.

క. జొంపములు గొనియె వనములు, రొంపు లిగిరె నెమిలిగముల రొదలుడిగె వదుల్, పెంపులకుఁ బాసె నుఱుములు, శంపల సంపదలు మానె శారదవేళన్.

భాగ. 10 పూ. 764.

సీ. ఏడుసాగరములు నిక్క దక్కడఁ బెట్టి పలుచని రొంపి మై నలఁది కొనఁగ ...

భార. విరా. 2. 134.

కం. ముంపుఁగొని విరుల వానల, జొంపంబులు గురియ సురలు సుమనోమధువుల్, తుంపర లెగయఁ బరాగపు, రొంపుల భూభాగమతి నిరూపిత మయ్యెన్. భాగ. 8. 510.

మత్తకోకిల. పాయసంబుల రొంపులున్ బహు భంగి బూరెలు వట్టులున్ ...

హరి. పూ. 7. 152.

జ. రొంపిదుక్కి, రొంపిమాను, రొంపులెక్కు.

రొంపిదుక్కి. వి. (రొంపి + దుక్కి.) నీళ్లు గట్టి అడుసుగా దున్నుట, దమ్ము. (శ. ర.)

(వ్యతి. – మెట్టదుక్కి.)

రొంపిమాను. వి. (రొంపి + మాను.) రొంపి దున్నిన పిమ్మట మిట్టపల్లములు సరిచేయుటకు మీఁద పాటించెడు మాను, దంతపట్టె. (శ. ర.)

రొంపులెక్కు. అ. క్రి. (రొంపులు + ఎక్కు.) రొంపియగు.

గీ. కుటిల చటుల నఖాంకితస్ఫుటిత వైరి,
రుధిర కల్లోలవతి మఱ్ఱి రొంపులెక్క ...
కంద. 20

రొక్కపుటొడయఁడు. వి. (రొక్కము¹ + ఒడయఁడు.) ధనాధిపతి, కుబేరుఁడు.

క. జోన కడఁకతో బల్లిదునియు జిడ్డు
కటిలియుఁ గడిచి రొక్కపుటొడయని,
కడఁ జన .. అచ్చ. రా. యు. 403.

రొక్కపుదొర. వి. (రొక్కము¹ + దొర.) ధనాధిపుఁడు, కుబేరుఁడు.

సీ. బచ్చలు వెయ్యేబు లెచ్చు రొక్కపు
దొర దళవాయియై కొల్చు చెలువ
తాల్చు ... అచ్చ. రా. సుందర. 41

రొక్కము.¹ వి. (సం. ఋక్థమ్. క. రొక్క.)

1. ధనము.

ఆ. తోలుదాల్చు నసుఁగు తొమ్మిది పాఁతఅల్,
రొక్కమున్న నుచు నిక్కుఁగాని ...
నీల. 1. 57

పూర్వి మేమున్నదో పీదు బొక్కసములు
రొక్కములు మీరె యడి మే మెఱుంగ
మనఘ ... ఉ. హరిశ్చ. 1. 72.

వెలిసెల, అప్పటచ్చు. మూల్యము.

.. రొక్కమీఁగలుగువాఁడె మనోజుఁడు కూలి
యాలికిన్ ... కు. సం. 8. 143.

(వ్యవ.) ఈ యుంగరము రొక్కమిచ్చి కొంటివా, లేక, అరువుగా తెచ్చితివా ?

3 సమూహము. (శ. ర.)

క. ... పక్కిదొర కొలపు వవలా, రొక్కము
సందైన నట్టి రూపసి గలదే ....
అచ్చ. రా. అర. 10.

4 వేశ్యాభృతి.

సీ. రొక యనఁ బైడన రొక్క మనంగను
వేశ్యాభృతికి సంజ్ఞ వెలయుచుండు ...
అం, భా. 2. 303.

చూ. రొక్కపుటొడయఁడు, రొక్కపుదొర, రొక్కరూక, రొక్కరొక్కములు.

రొక్కము.² వి. నిర్బంధము.

ఉ. ఎక్కడ నెల్ల లోకముల నెవ్వరుఁ గోంచని
చక్క నేఁడు మా, తెక్కలిపాటుకై
సురదేవము వేడఁగ వచ్చినార మే, మెక్కడ
తీవ్ర కర్మగతి యెక్కడ దైవకృతంబు
గాక యీ, రొక్కపుదావ మీ వరున
రోయక వేఁడుదురే జగంబులన్.
భాగ. 6 స్కం. 349.

చూ: రొక్కించు.

రొక్కరూక. వి (రొక్కము1 + రూక.) రొక్కముగా నిచ్చు రూప్యకము.

సీ. ఒకని కొక్క కొన్ని రొక్కరూక లొసంగి
కాసుల లెక్కతో వ్రాసి కొనియె ...
బహు. 5. 96.

రొక్క(క్కా)రొక్కములు. వి. బ. (√రొక్కము1) పెక్కుధనములు.

ఉ. ఈలువు వంగడంబుగల దీజవరాలని యోలి
రొక్కరొ,క్కా లిడి యెట్టి అంకుతడకన్
వరియించితి దీని వక్కటా ...
వేం. పంచ. 4. 507.

సీ. కన్నులల్లార్చి రొక్కారొక్కములు పూన్కి
వరుసగా గడియించువారిఁ జూచి ...
విప్ర. 4 16.

విశ. ఇ. పలువిధముల గలవి

శా. ... రొక్కారొక్కముల్ పెట్టి [illegible]
క్రోడమ్ము[illegible] వలలకుం [illegible]
దిన్నంతు, తత్క్రీలోల రవంబు [illegible]
బోధింపంగ చేకొంచివన్ కా. [illegible] 5[illegible].

రొక్కించు. అ. క్రి. (√రొ[illegible]ము?) [illegible]ధించు. కట్టడిచేయు.

ద్వి. తఱలక నా మీఁదఁ [illegible] దరువ్వఁడ [illegible],
దటిమి [illegible]త్తెంచు వత్తటి భవస్థుడుఁడు,
సత్తుగా నీకు నిచ్చులును రొక్కించి, ఒత్తె
మిమ్మని నన్నుఁ బలుకఁ డొండేని ..

ద్వి హరిశ్చ ఉ. 1229 పం.

రోజా వి. (హిం రోజా.) మహమ్మదీయుల యొకానొక వ్రతదినము.

మ. అలనా! మావియలావఁగంతుని రోజాల
నొగ్గపూముల్కి ని,చ్చలపుం ద మెజ్జర
గుబ్బి పూరణపు నేజానిల్పి పై కారనం,బుల
మొల్లా [illegible]లయించుచున్ మధుపాలంబుల్
చల్లి తేగాడు, భా,నులచేఁ జైత్రపు సైదు
జీర్ణ దళవస్త్రుల్ గంటె త్రొక్కింపగన్.

చంద్రా. 4, 208.

రొట్టియ(ట్టె) వి. ఒకానొక భక్ష్యము (శ. [illegible] . వా)

సా. వాని రొట్టె నేతిలోఁబడినది = కోరిక నెఱవేరినది.

సా. రొట్టెకు రేవేమిటి = ఒక పనిని ఎక్కడ నుండి ప్రారంభించినను ప్రారంభించవచ్చును.

రొడ విశే. ఎడమ. (వి ని.)

రొడ్డు వి. రొండు. (శ ర)

రొడ్డుడు. వి రొండుడు. (శ. ర.)

రొద వి. (సం. రుతమ్.) 1. ధ్వని.

ఉ. ... వా,తూలహతిన్ జనించు రొదతోడి
గుహావళి నొప్పు ... మనుచ. 1. 3

క. [illegible] సెత్తు[illegible] రొద
నేయ ... [illegible]

2. [illegible]

ఉ. దైవనియుక్తి[illegible] [illegible] మన
స్సమాధిలోఁ, బావనమూ[illegible] యాకపసి
భామల యారొదవించు నడిప ద్వారపుల[illegible]
విద్దుచు [illegible] 21.

చ. [illegible]లు ఉల్లి[illegible] [illegible] రొద
నేయవేలవని కూడుదు [illegible] దేజి [illegible]
తుల్ .. [illegible]ము. 74.

క. కడుమేటియైన రొదచే., [illegible] మిగామ్ము
పై[illegible] కోపిన [illegible] దివ్యవమ్ముల్,
బెడిదపు రొదచే ఘటింప [illegible]యున్

[illegible] 5, 5[illegible]

3. చింత

క. మదిరాతుల వలలా [illegible] మొదల
బెక్కండ్రు బన్నములఁబెంగి [illegible] పవిదేలు
వచ్చె నింకం, బొద మూరొదమాని వేగఁ బుర
వరమునకున్. వసిక 3 152.

జ. రొదపోవు.

రొదపోవు. అ. క్రి. (రొద + పోవు) ధ్వనించు.

ఉ. అవిధి నేఁగి యొక్కతయదాఁ విలో విషమ
స్థలంబునం, బోవఁగ వస్తుశృచ్ఛకట భూరి
భరంబునఁ బోవ నందు సం,జీవకనాను
దేశ మవిసెం బవిసఁదిత శైలశృంగమో, నా
వడిఁ గ్రుమ్మ రక్తమదవన్ రొదపోనటు నేలఁ
గూలికెన్ పేం. పంచ 1. 95.

రొదాళము. వి (సం రుతమ్.) ధ్వని.

చ. చెలి నడుమారుగేల జగిసిత్నెపుఁబన్నవ నిమ్మ
పండ్లు చెం,తల మొఁనూలిగంటల రొదా
ళము పేరిటి వేదమంత్రపుం, బలుకులు
గావ్యసేయ నెలత్రాయము కుచ్చెలచే
నొయారపుం, గలిమిపానంగనిచ్చినను గన్న
దదించుక కల్మిదానికిన్.

చంద్రా. 2. 128

మ. తెలిపూగద్దియ గాడుపుం గొదమ మస్తై
నెక్కెలేఁ దేఁటి గంటల సంధిల్లు రొదాశ
ముల్ వరవ ... చంద్ర 3. 51.

జ : రొదాశించు.

రొదాశించు. అ. క్రి. (√రొదాశము.) ధ్వనించు. (వేం. పంచ. 1.) (శ. ర.)

రొప్పించు. స. క్రి. (√రొప్పు) రొప్పఁజేయు, త్రోలించు.

ఉ. ... మీఁదనిభేంద్ర పంక్తి రొప్పింతురు
ఘోరభంగి .... భా 1. 3 స్కం. 989.

ఉ. ... మీఁదనిభేంద్రపంక్తి రొప్పించితి
ధిక్కరించితి శపించితి ...

భాగ. 7. స్కం. 201.

రొప్పు. అ. క్రి. 1. కూయు.

క. అప్పుడు గగనమున మొగుల్. గప్పె మహిం
జలచి విసరె గాడ్పులు రొప్పెం, గప్పలు
వడగండ్లురిసెం, గుప్పలుగొనసోనవాన గురి
యం దొడఁగున్. వేం. పంచ. 1. 656.

ద్వి. అనఘుని రఘురాము నట లక్ష్మణుండు, గని
వెండి యెలుఁగెత్తి గ్రక్కునఁ బలికెఁ, గ్రై
కొందుఁ జెలివని కలయఁగ రొప్పి, చేకొని
చిటుతరా చేరువఁ బట్టి ...

రం. రా. అర. కాం 195 పు. 16 పం.

క. వనితా! కృష్ణుడు వల్లని, ఘనమనియున్
వేణురవము గర్జనమనియున్, మనమునఁ
దలంచి రొప్పుచు, ననవరతము నెమిలి
తుటుము లాడెడిఁగంటే.

భాగ. 10. పూ. 784.

2. అఱచు.

తే. ఇంట పెవ్వారయిన భిక్షమిడినముష్టి, వెట్టినఁ
గరాళిఖేజి యొప్పిదముదోప, నెరిగినడి
యుందులకును మీరెవ్వరనుచుఁ, బెద్దపులి
పోలె రొప్ప నా బిసరుహాక్షి.

శుక. 3, 346.

తే. తెప్పదెరలంగ బండులేతెంచుచున్న, యని
మహాత్మ తన్నేమిజాతారవములుఁ, గడఁక
నెల్లను దఱిమి రొప్పెదునరాలి, యుతి
వులిని యుల్లమునఁ గడు నులుకువుట్ట.

భార. ఆను 4. 318.

సీ. ధనమెక్కుడుగఁ గూర్చి తినలేక, యేడ్చెడు
పెమలుబ్ధుఁ డర్థుఁ గనిన రొప్పు ...,

వేణు. 36.

3. (పంది) ఘుర్ఘురించు.

సీ. పొదలమాటునమండి యదలించుచును రొప్పి,
కదియంగఁజూచిన, బెదరిపోఁగు, ...

విక్ర. 2. 185.

గీ. పొరలుఁ గెరలు నటించునంబరము దెరల,
రొప్పునుప్పర మెగయును గొప్పరించు,
ముట్టె బిగియించు మునమున మూరుకొనుచుఁ,
నదరుసంరక్షితక్షోణి యజ్ఞఘోణి.

భాగ. 3 స్కం. 413.

4. (పులి) గాండ్రుమను.

సీ. రోషభీషణరేఖ రొప్పుచు బీరంబు పొలివోని
కడిఁది బెబ్బులు లనంగ ...

హరి. ఉ. 2. 60.

సీ. రొప్పుచు నెదిరించు గొప్పపులుఁగుఁబుఁ-
జోనీక జముదాళ్లఁ బొడిచివైచి ...

ఇందు 2. 62.

5. (ఎలుఁగు) అఱచు.

గీ. ఉల్లము గలంగ న యుగ్రభల్లుకంబు, గుట
గుట యటంచు రొప్పి యుక్కుఁటలుఁ గదిసి.

శుక. 1. 500.

6. (పాము) బుసకొట్టు.

క. ... మహాసర్పము గ్రక్కున నొక్క పోక్కు-
వెలువడి, చనుదెంచెను రొప్పుచున్ విష-
జ్వాలలతోన్. దశకు. 6 61.

7. విసరు, వీచు.

గీ. ధూళి మినుగప్పె వడిసుడిగాలి రొప్పె, బ్రజల
కళవళ మెల్లఁ దప్పె నప్పట్టునందు ...
చెన్న. 527.

వ. క్రి. 1. తర్జించు, భయపెట్టు, అదలించు.

ఉ. చెప్పఁడు చెప్పకున్న మిముఁ జిత్రముగా వధి
యింతు నంచు ఱేఁ, డప్పుడు తమ్ము రొప్పిన
భయంబు వహించక యానువర్ణసాం, పొప్పఁగ
భర్త కిట్లను ... హంస. 5. 250.

2. బాధించు.

క. తప్పితివో యిచ్చెదనని, చెప్పితివో కపట
సాక్షి చేసినమేలున్, దప్పితివో శరణార్థుల,
రొప్పితివో ద్విజులఁ బసుల రోగుల సతులన్.
భాగ. 1. 355.

సీ. మొనసి స్వర్గద్వారమున నుండి పోనీక నిలఁ
బడఁ ద్రోయించె నిదిగో యముఁడు,
రొప్పుచు ... ఉ. హరిశ్చ. 4. 171.

మ. ... నా ప్రావీణ్యముఁ గోలుపోయి బలి
ష్ఠుండగు కామునిచేఁ బడి నే నెట్లోర్తునే
బండిక, త్రైబడిం బాపపుఁ దృష్ణ యిప్పు
డకటా! శీఘ్రాకృతిన్ రొప్పెడిన్.
భాగ. 9. స్కం. 575.

3. నెట్టు, త్రోయు.

ఉ. ... ఒకమ్మ మారీచుఁ దృణాయమాన
ముగఁ ద్రిప్పుచు రొప్పుచు నప్పయోధిలో,
వైచె ... అధ్యా. బాల. 15 పుట.

4. త్రోలు, తఱుము.

సీ. ... కంసుండు చెల్లెలు మఱఁదియు మల్ల
సిల్ల, హరులపగ్గములఁ జేనంది రొప్పఁ
దొడంగె ... భాగ. 10. పూ. 20.

చ. అనిలజుఁడు ... పేదదుర్మనుజులఁ జంప
నేల యని మానుగ గోపుఁడు గోగణంబు
లన్, గొనకొని రొప్పునట్టు లధికుం డెగిచెం
బృథుదండహస్తుఁడై.
భార. ఆది. 6. 78.

ద్వి. మును పాఁతఱల ధాన్యములు పొంగుచుండె,
గోధనంబులు రొప్పుకొని పోవఁ బోవ, ...
పండితా. పురా. 167 పు.

క. కిలెజిఁగి వలలు పన్నుఁడు, చాలేర్పడఁ
దోలుచట్టు చాగుఁడురఁటన్, కిలించి
బోను లొడ్డుఁడు, కాలాగక రొప్పుఁ డడవిఁ
గల మృగవితతిన్. చిత్రభా. 2. 155.

క. అప్పుడు సమువోఁడ్లకతల్, చెప్పఁగ నేమి
టికిఁ జూఁకిని వేత్రధరుల్, రొప్పఁగఁ
ఒకరొక నిల్వక, యుప్పురమేక్షి యనునవటి
కకదూఁతమున్. [illegible]

ఉ. ... వక్త్రతామరసగంధసమాగతషట్పదాంగ
సంఘమున్, రొప్పుదు నిద్రఁ గైకొనఁ డుకోఁజ
పరస్పర సక్తహాసముల్, విప్పుడు ....
భాగ. 10 స్కం. 1728.

వి. ఆయాసము, శ్వాసము, వగర్పు

గీ. ... ఉప్పు నా శ్వాసమగు, నొప్పునది
దీర్ఘమైన నిట్టూర్పునంగ, నధికమగునది
రోఁజు రొప్పనఁదగు ...
హర. అం. భా. 1. 30.

సీ. రొండు రోజు వగర్పు రొప్పున శ్వాసమా ...
అం. భా. 2. 127.

జ : రొప్పించు.

రొమ్ము = రొమ్ము. వి. (సం. ఉరః.) వక్షము.

సీ. మగలాఁడు వారికి మఱిగి .... పరదేశంబు
లుడుగక ద్రిమ్మరి ప్రేక్షను రొమ్ముఁబోయి,
యాచకులై వేఁడి ... కు. సం. 7. 267.

ద్వి. సిరొమ్ము కొనియాడ నేర్తువే చూడ.
నీ రాజ్యగతిఁజూడ నేర్తుఁగాకేమ ...
రంగ. రా. యు. 292 పు. 29 పం.

ఉ. అన్నరపాలువాలుగల కగ్గలమౌ తెలిసోగ
కన్ను లా,క్రొన్నెల నెన్నొసల్ వెడఁద
రొమ్ము చొకారపు తేఁటచెక్కులు ...
రా. వి. 4. 20.

రొయి — రొయ్యి. వి. కట్టెలిప్పమీఁది నిగురు. (శ. ర.)

రొయ్య. వి. మత్స్యవిశేషము.

ఉ. ... పిత్తడికాసు మఖుమీ,వల్లెయుఁగండె
రొయ్యపరకాపెగఁ దేఁపలఁబట్టి తెట్టగన్.
ప్రబంధ. 195.

తే. .. అక్కైద ముత్తుపేఁపము గొ[illegible]నొంచు,
[illegible]గె రొయ్యాత్రిదయపు మీఁదఁ [illegible]ట్టు [illegible]డు.
హంస. 4. 187.

సీ. ... అఁదరు రొయ్య యశ తుల్లాండజ
నామమై .... ఆం. భా. [illegible]. 160.

జ : రొయ్యపుర్వు.

రొయ్యపుర్వు. వి. (రొయ్య + పుర్వు.) ఒక విధమగు రొయ్య చేఁప.

ఆ. రొయ్యపుర్వు గ్రొవ్వి రోధోవసుంధర,
కెగసి తెగిన పగిది నిట్టుతేల, జలతలంబు
విడిచి చనుదెంచి వాఋద్ధి, పుర్వుమేయఁ
దెట్టఁ బొందఁగంటి.
వేం. పంచ. 4. 486.

రొయ్యి = రొయి. వి. కట్టెలిప్పమీఁది నిగురు. (శ. ర.)

రొల్లు. అ. క్రి. ప్రలాపించు. (శ. ర.)

జ : రొల్లుడు.

రొల్లుడు. వి. (√రొల్లు.) ప్రలాపము, రొందుడు.

సీ. రోజేడు రొంజేడు రొడ్డుడు రొందుడు
రొల్లుడు రజ .... వాఁగఁ దెలఁగనాఁ
ప్రలాపాభిధ. ఆం. భా. 1. 118

రో

రో1 = రో. అవ్య. సంబోధనమున తఱచు స్త్రీవాచకములకనుప్రయుక్తములగు.

ఉ. ... అమ్మరోఁ, రమ్మని బోటికోమలి కర
మ్మనివార్యగతిం దెమల్పఁగన్ ...
[illegible] 130.

క. ఉల్లము ఝల్లన సుఖమునఁ బెల్లుగ బొమ్మ
మఁలు కొరఁగఁ బ్రేమం బ నహా, వల్లభరో
యనుచును మఱి, పల్లటిలన్ రాముఁ డుర్విఁ
బడి మూర్ఛిల్లెన్. (భా. రా. కిష్కిం. 55.)

చ. [illegible] నీనెఱి పెన్నెఱులున్న
తిరిపెన్, [illegible] దొఱుఁగులకు నియో
ప్రొఁ[illegible] [illegible] కి[illegible]రో, [illegible]
మెఱుఁగు తప్పరమె యీఁకివేఁడియో [illegible]ట్టుఁ
జీరతే, యీరసుసైన పలుకులను లీలపమిత్ర
మనోజభోగమే. ఉ. రా. 3. 106.

ద్వి. సిగ్గు లజ్జయుకేరి చెనఁటిరో నన్నుఁ
బగ్గించుచున్నారు పగతురిబ్భంగి ...
రం. రా. యు. 515 పా. 6 పం.

రో2 — రోయి. వి. 1. కుసువ, తాకట్టు, ఆధి.

క. ఇన్నాళ్ల కింత నెట్టక,యున్నను రో దక్కు
వనుచు నాడఁబడు నేఁ దా,నన్నాళ్ల దక్కు
వతనికి, నెన్నఁడు భోగ్యంబు దక్కదే
ధర్మములన్. విజ్ఞా. వ్యవ. 92.

ద్వి. ఇదెవచ్చెఁ బులివలె నీ శివరాత్రి, ముదిత
రో యిడఁబుచ్చె ముత్తెంపుసరుల ...
పండితా. పురా. 122.

2. వేశ్యకిచ్చెడు శుల్కము.

క. రోయిడి యెల్లని భుజగుఁడు, రోయివిడువ
వలయు నంచెరోఁ గొనిములుపన్, రోయిడఁ
దలఁచిన నిపుమడి, పాయక యిచ్చుటయ
తగినపాడి యరయఁగన్.
విజ్ఞా. ప్రా. 109.

శ్లో. శుల్కం గృహీత్వా పణ్యస్త్రీ నేచ్ఛన్తీ ద్విగుణం వహేత్ అనిచ్ఛన్ దత్తశుల్కోపి శుల్కహాని మవాప్నుయాత్. (యాజ్ఞ.)

సీ. రో యనఁ బైఁడన రొక్క మనఁగను వేశ్యా భృతికి సంజ్ఞ వెలయుచుండు ...

ఆం. భా 2. 303.

జ : రోయిడు, రోవాటు. రోవెల, రోవెలఁది.

రో సం. వి = రై.

రోఁకటిపాట వి. (రోఁకలి + పాట) రోఁకటితోఁ దంపునప్పుడు పాడెడిపాట, సువ్విపాట.

ద్వి. వినికల్లిదేవయ్య విప్రులఁజూచి, యనియె రోఁకటిపాట లట్ల వేదములు ...

బస. పు. 7. 107.

రోఁకటిపోటు వి. (రోఁకలి + పోటు.) రోఁకలితోఁ బొడుచుట.

ఆ. సుజనవినుత గోరుచుట్టుపై రోఁకటిపోటు దాఁకినట్లు పోతలంప, మొదలశోకజలధి మునుఁగంగ నందుపై, నీవు పల్కినట్టి నిష్ఠురోక్తి. హరిశ్చ. 5. 89.

రోఁకటిబండ. వి. (రోఁకలి + బండ.) 1. కతవది, ఒకపురుగు.

సీ. ఎఱ్ఱ రోఁకటిబండ జెఱ్ఱి మన్దిండి మున్నగు సరిసృపములం దంతకంబె ...

ఆము. 3. 80.

2. పొన్నులేని చిన్నరోఁకలి. (శ. ర., వా.)

3. క్రోష్టుపుచ్ఛి, నక్కతోక పొన్న (వృ వి.).

సీ. ... క్రోష్టుపుచ్ఛియు నేలపొన్న. నా నక్కతోఁకపొన్ననఁ బొర్లుగాడినా రోఁకటిబండనా రూఢికెక్కు. ...

ఆం. భా. 2. 55.

రోఁకలి. వి. దే (సం. గోకిలః) 1 ముసలము, దంచెడు సాధనము.

బ. రోఁకళులు, రోఁకళ్లు, రోఁకండులు, రోఁకండ్లు, రోఁకలులు.

చం. పటికపుఱోల మువ్వెదురుఁబ్రా లొగిఁ బోయుచు గారుకొమ్ము రోఁకటఁగొని దంచుచున్ ... కు. సం 6. 704.

ఉ. చీఁదటఁ జేరినట్లు రిపుసేనల నెల్లను ముట్టి రోఁకటన్ మోఁదుచు నాఁగటన్ దిగిచి వ్రాఁచుచుఁ గార్ముకముక్తబాణముల్, పైఁ బొఱఁగించి కూల్చుచును ...

హరి ఉ. 1. 101.

చం. హలమున వన్యధాన్యముల నప్పటికప్పుడు దంచుకోఁగ రోఁకలిఁ గయికొంటివౌర ...

దశా. 3, 57.

కం. ఏరీతిం బెనఁగిన చెన్వాశ రెఱుఁగరు సీదు గట్టు వనితామణి రోఁకళ్లా రోఁకండ్లం జాడిన, కూరము రిపుడింత దాఁచుకొన్న నడఁగునే ప్రభా. 5. 25.

2. గానుఁగలో నువ్వులు మొదలగు వానిని నలఁగఁజేయు సాధనము.

చం. ... పెనుగానుఁగ రోఁకట నిక్షుఖండముల్, చిదుపుతెఱఁగునం జిదియఁ జేయుఁడు ...

పరమ. 1. 89.

జ ; రోఁకటిపాట, రోఁకటిపోటు, రోఁకటిబండ.

రోఁజు. అ. క్రి. నిట్టూర్చు, ఉచ్ఛ్వసించు.

చం. ... అనవుడు బుట్టలోపలి మహాభుజగేంద్రుఁడు రోఁజునట్లు రోఁజె నధిప యవిక్షిఖుండు దనచిత్తమునవ్వులుకుల్ గలంచి నన్. భార. శల్య. 2. 94.

ఉ. భంగము నొంది యద్దనుజభామిని దిక్కులు
మ్రోయ రోఁజుచున్, ...

క. ఇక్కుసెడి రోఁజి చెత్తురు, ముక్కున
ప్రాణము స్రవింప ...

భాగ. 11. పూ 1165.

సీ. ... దూరపాత. [illegible] ఘనపరిశ్రాంతి
చేతఁ బ్రక్కలెగయంగ [illegible]
[illegible]
[illegible]. ... 1. 153.

వి. అధికశ్వాసము, రొప్పు. శ్వాసము.

తే. ఈద చనక నీఁదక యుసుఁగ నెసఁగ శీత
వాయువు పూపిరె యూర్పు నా శ్వాసమంరు,
నొప్పునది దీర్ఘమైన నిట్టూర్పనంగ, నధిక
మగునది రోఁజు రొప్పన దగు హా.

ఆం. భా 1. 60.

సీ. రొంజు రోఁజు వగర్పు రొప్పన శ్వాసమౌ ...

ఆం. భా. 2. 127

రోఁజుడు. వి. రొంజుడు, ప్రలాపము.

సీ. రోఁజుడు రొంజుడు రొద్దుడు రొండుడు
... వాఁగఁజెలఁగ నొ. బ్రలాపాభిధ ...

ఆం. భా. 1. 116.

రోఁత. వి. (√రోయు.) 1. ఓకిలింపు. ఏవము, జుగుప్స.

[illegible] మూత్ర పురీషఘర్మజలకీలాలాత్మికల్
భామలం. చేలా రోఁతలు పుట్ట నాడుదురు
యోగీంద్రుల్ వృథాలాపముల్ ...

నైష. 7. 79.

శా. ...బ,జ్ఞాంకూరం బడఁగించినాఁడు తల పోయన్
నాకు రోఁతయ్యె ... మనుచ. 679.

కం. హేయాపాదక వస్తుని,కాయ శ్రవణావ
లోక కథనంబులచే, నాయతమగు రోఁత
మమీ, యేయెడల జుగుప్సయనంగ నింపులఁ
దెలుతున్. కావ్యా. 1. 180.

2. రోఁతగలిగించునట్టి దార్థము జాలుని మలము,
మొ.

ద్వి. ... చీరపైఁ గిరికి చేయ గోరకుఁ దేర
రమ్మనిపిల్చి చేతికిఁ బుత్రు, నిచ్చి గోరతుక
యీరోఁతఁ గడిగి, తెచ్చి యిమ్మ [illegible] ...

నవ. 183 బా. పం 20.

[illegible] యొకవిప్రు [illegible]
గపాలమునన్ భుజించి తీ,రోఁతలు పెట్టు,
లుండ నిట రోయుదువే యిఁక [illegible]

తాళ. ... 103.

3. ఏవగించుమాట. జుగుప్సావహవాక్యము

చం. ... ఈ విధంబు,న వలయింతి పాపయినిఁ
బూన్చెను శేరమి యింతరోఁతయున్, విన
వలసెంగదా ... సారంగ. 2 ?71.

4. అపవాదము, నింద.

సీ. ... సడి రోయి రోఁత రొచ్చు, సేరింపు ...
నా నపవాద సంజ్ఞమై యొరుచుండు.

ఆం. భా. 1. 115.

విశే. ఏవగలిగించునది, జుగుప్సావహము.

రగడ. రోఁతకాపురమునకు వేసరి రొక్క మెత్తి
కడంకఁ బూడితిఁ ...

అచ్చ. రా. యు. 64.

ఉ. ఎందఱు రోఁతనేఁత లపుడేగతిఁ జేసిన
నిచ్చగించుచున్, డెందము ఱాయిగాఁగొని
గడించిన కష్టపుఁబంజెకూడు నా, కిందక
రోసివచ్చితి సహించునె కక్కనకూడు
గ్రక్కునన్. వైజ. 2. 100.

ద్వి. కంజనందనుఁ డతికష్టమైనట్టి,లంజపుట్టువున
నీలాగున నన్నుఁ, బుట్టించె నారోఁత పుట్టు
వుఁ బుట్టి, యట్టై నే గడియింతు నతిహీన
ధనము ... ద్వి. పరమ 4. 286 పా.

(శ. ర.) బ. తిట్లు.

రోఁతగించు. అ. క్రి. (√రోఁత.) రోఁతపడు. (శ. ర.)

రోఁతపడు. అ. క్రి. (రోఁత + పడు) అసహ్యపడు, ఎగ్గుపడు.

గీ. ఎంగిలికి రోఁతపడక మెసంగువాఁడు, సిరయ
[illegible] ...
శేష. 3. 44.

రోఁతబమారి. విశే. (√రోఁత.) [illegible] చేయుస్వభావము కలవాఁడు, కలది.

సీ. .... మూసినముఁకి నిర్మోహి స్వామిద్రోహి
దుష్టు రోఁతబమారి దోసకారి ...
హంస. 5 113

రోక. వి. మూల, కోణము. (శ. ర.)

రోకము. సం. వి. అ. న. 1. రంధ్రము, ఛిద్రము. 2. నావ, ఓడ. 3. చలనము, కదలిక. పుం. 1. ప్రకాశము, కాంతి. 2. సొమ్మిచ్చి కొనుట.

రోకు. వి. వికాసము.

సీ. ప్రవిమల కుసుమసంపదలకు దూరమై రోకు
జాసిన మహీరుహము రీతి ...
నూ[illegible]. 1. 168.
(శ. ర. పా. రూపుమాసిన, ముద్రి. పా.)

రోగఘ్నము. సం. వి. అ. న. 1. మందు. 2. వైద్యశాస్త్రము.

ర్గోగము. సం. వి. అ. న. ఓషధి, మూలిక.

రోగభువి. సం. వి. ఈ. స్త్రీ. రోగస్థానము, శరీరము. (విల్యమ్సు)

రోగము. సం. వి. అ. పుం. 1. వ్యాధి, జబ్బు. 2. కుష్ఠౌషధము. (వాచ.)

రోగరాజము. సం. వి. అ. పుం. క్షయవ్యాధి.

రోగశిల. సం. వి. ఆ. స్త్రీ. ఎఱ్ఱపాషాణము.

రోగశ్రేష్ఠము. సం. వి. అ. పుం. జ్వరము.

రోగహారి. సం. విశే. (న్. ణీ. న్.) రోగమును మాన్పువాఁడు, జబ్బు కుదుర్చువాఁడు.

సం. వి. న్. పుం. 1. వైద్యుఁడు. 2. జాముచెట్టు. 3. బూడిదగుమ్మడి. (వృ. వి.).

రోగి. సం. విశే. (న్. ణీ. న్.) రోగముగలవాఁడు, జబ్బుతోనున్నవాఁడు.

రోగితరువు. సం. వి. ఉ. పుం. అశోకవృక్షము.

రోచకము. సం. విశే. (అ. ఆ. అ.) 1. ప్రకాశింపఁజేయునది. 2. మనోహరమైనది. ఇంపైనది. 3. ఆఁకలి వృద్ధిచేయునది, ఆఁకలి పుట్టించునది.

అ. న. 1. ఆఁకలి. 2. అరటిచెట్టు. 3. రాజపలాండువు. ఎఱ్ఱఉల్లి (వృ. వి.). 4. అవదంశము, ఊరుగాయ. 5. ఒకానొకచెట్టు, గ్రంథిపర్ణము (వృ. వి.).

రోచకుఁడు. సం. వి. అ. పుం. గాజుపని, కుందనపుఁ బనిచేయువాఁడు, నగలపైఁ జిత్తరువులు చెక్కువాఁడు. (విల్యమ్సు.)

రోచన. సం. వి. ఆ. స్త్రీ. 1. సౌందర్యవతియగు స్త్రీ, అందకత్తె. 2 ఒకజాతి గోరోచనము. 3. కెందమ్మి, ఎఱ్ఱతామరపువ్వు.

రోచనకము. సం. వి. అ. పుం. దబ్బచెట్టు.

రోచనము. సం. విశే. (అ. ఆ. ఈ. అ.) 1. ప్రకాశింపఁజేయునది. 2. ఇంపైనది, మనోహరమైనది. 3. ఆఁకలి పుట్టించునది.

వి. అ. పుం. 1. శ్వేతశోభాంజనము (వృ. వి.). 2. పలాండు (వృ. వి.). 3. ఆరగ్వధము (వృ. వి.) 4. దాడిమము (వృ. వి.). 5. కరంజము (వృ. వి.). 6. అంకోష్ఠము (వృ. వి.). 7 కూటశాల్మలి (వృ. వి.).

వ. 1. కోరికను జెందుట, కోరికలీరికలెత్తించుట. 2. ఆకాశము, ఖగోళము

రోచనఫల. సం. వి అ. స్త్రీ. చిర్భిట, దోస (వృ వి.).

రోచనఫలము. సం. వి. అ. పుం. బీజపూరము, మాది (వృ. వి).

రోచని. సం. వి. ఈ. స్త్రీ. 1. ఎఱ్ఱపాషాణము, మణిశిల. 2. గోరోచనము. 3. ఆమలకి (వృ. వి). 4. శ్వేతత్రివృత్తు (వృ.వి). 5. గంధద్రవ్యభేదము.

రోచమానము సం విశే. (అ. ఆ. అ) 1. ప్రకాశించునది. 2. మనోజ్ఞమైనది అందమైనది. వి. అ న గుఱ్ఱపుమెడమీఁద నుండెడి జూలు.

రోచి. సం వి ఈ. స్త్రీ శాకభేదము హిలమోచిక (వృ. వి.).

రోచిష్ణువు సం. విశే. ఉ. 1. ప్రకాశించునది, కాంతిగలది. 2. సొగసుగా నుండునది, అందముగా నుండునది, నవయౌవనము, 3. ఆకలి పుట్టించునది.

రోచిస్సు సం. వి. స్, న. 1. వెలుఁగు, ప్రకాశము, కాంతి.

రోజు. వి (హిం రోజ్) అహోరాత్రము, దినము. (శ. ర., వా.)

రోటిక సం. వి. ఆ. స్త్రీ. రొట్టె, గోధుమాది నిర్మితమైన రొట్టె

రోటు వి. ఈఁచే. (చూ. రోటువోవు) (శ ర.)

జ : రోటువోవు.

రోటువోవు. అ. క్రి. (రోటు + పోవు.) ఈఁచఁబోవు.

ద్వి రోటువోయిన చేయి రొమ్ముకంపరము,
వాటుఁ గాలును ఱోటివలెనున్నవడుము ..
ద్వి. హరిశ్చ. ఉ. 1087.

రోడు. అ. క్రి. తగులు, తాఁకు.

ఉ. లాడికి మూఁగు కాకులఁ బలాయనమొందఁగఁ
జేయ వీఁపుపైఁ, ద్రాడుపత్రేలు నీఁకె గుది
తాపిన దేహము పేఁడికాళ్ళకున్, రోది
వశించుతోఁక బలురోమము లంటిన జోటు
టేఁగలున్, గూడిన బంధముం గలిగి కూర్కుచు
నుండొక బక్కగుఱ్ఱమున్. హంస. 5. 80.

రోదనము. సం. వి. అ. న. 1. ఏడ్పు. 2. కన్నీరు.

రోదని. సం. వి. ఈ. స్త్రీ. దురాలభ, తీఁటకసింద (వృ. వి.).

రోదనిక సం. వి. ఆ. స్త్రీ. రోదని (వృ. వి.).

రోదసి సం. వి ఈ. స్త్రీ. 1. భూమ్యాకాశములు, మన్నుమిన్నులు. 2. స్వర్గము. 3. భూమి 4. ఆకాశము .

క. సీవానంబున విస్మితులై దైవతయక్షసిద్ధు లక్షి
వర్ణన మత్యాదరమునఁ జేసెరిదే, రోదసిసమ
ర్ధముగ నరుగుదెంచి తగన్.
భార. అశ్వ. 4. 240.

రోదస్సు సం. వి. స్. న 1. స్వర్గము, 2. భూమి.

రోదించు. సం. అ. క్రి. రోదనముచేయు, ఏడ్చు. (శ. ర.)

రోధకము. సం. విశే. (అ. ఆ. అ) ఆఁపునట్టిది. అణఁచునట్టిది.

రోధనము. సం. వి. అ. పుం. అంగారకగ్రహము. న ఆఁపుట.

విశే. (అ ఆ. అ) ప్రతిబంధకముచేయునది.

రోధము సం. వి. అ. పుం. 1. ఆఁపుట, ఆటంకపఱుచుట. 2. ముట్టడి, ఆవరణము. 3. గట్టు, తీరము.

రోధస్సు సం. వి. స్. న. 1 గట్టు, తీరము. 2. కుడ్యము, గోడ 3 అంతరిక్షము, ఆకాసము. 4. [illegible], ముట్టడి. 5 ఆఁపుట, ఆటంకపఱచుట.

రోధించు. సం. స. క్రి. అడ్డగించు. (శ. ర.)

రోధో(ధ)వక్ర. సం. వి. ఆ. స్త్రీ. (రోధస్ + వక్ర.) 1. నది, ఏఱు. 2. వేగవతియగు నది, వడిగల యేఱు.

రోధోవక్రము. సం. వి. అ. పుం. వడిగల నది.

రోధ్రపుష్పము సం. వి. అ. పుం. మధూక వృక్షము, ఇప్ప (వృ. వి.).

రోధ్రపుష్పిణి. సం. వి. ఈ. స్త్రీ. మాతక వృక్షము, ఏఱుజాజి (వృ. వి.).

రో[illegible]. సం. వి. అ. పుం. రో[illegible] లొద్దుగ. వృ.వి.) పుం, న. [illegible] అపరాధము.

రోపకుఁడు. సం. వి. అ. పుం. రోపణము చేయువాఁడు.

రోపణము. సం. వి. అ. న. 1. లేనిదానిని మోపుట, ఆరోపించుట. 2. పైరుచేయుట. మొక్కలు పాతుట. 3. పుట్టించుట. 4. ఒకానొక యంజనము.

రోపణీవర్తి. సం. వి. ఈ. స్త్రీ. ఒకానొక యంజనము, నేత్రాంజనవటి.

రోపము. సం. వి. అ. పుం. 1. ఆరోపించుట. 2. పైరుచేయుట, మొక్కలు పాతుట. 3. బాణము. న. 1. రంధ్రము. గుహాబిలము

రోపితము. సం. విణ. (అ. ఆ. అ.) 1. పాతఁబడినది, నాటఁబడినది. 2. ఆరోపితము, ఆరోపణ చేయఁబడినది.

రోమంథము. సం. వి. అ. పుం. 1. నెమరు వేయుట.

రోమకందము. సం. వి. అ. పుం. పిండాలువు, చాఱకంద (వృ. వి.).

రోమకము. సం. వి. అ. న. 1. పాంశులవణము. 2. ఒకజాతి సూదంటుఱాయి.

రోమకూపము. సం. వి. అ. పుం. న. రోమరంధ్రము, చర్మముమీఁది రోమరంధ్రము.

రోమకే(శ)సరము. సం. వి. అ. న. సురటి, వింజామరము

రోమగుచ్ఛము. సం. వి. అ. న. వింజామర, సురటి.

రోమభూమి. సం. వి. ఇ. స్త్రీ. రోమస్థానము. చర్మము.

రోమము. సం. వి. న్. న. దేహముమీఁద మొలచెడి వెంట్రుక, ముఖము శిరము దక్కఁ దక్కిన దేహమందుగల వెంట్రుక. 2. పక్షి యీఁక. అ. పుం. 1. బిలము, గుహ, 2. జలము, నీరు. (విల్సన్స్.)

రోమరంధ్రము. సం. వి. అ. న. రోమకూపము.

రోమరాజి. సం. వి. ఇ. ఈ. స్త్రీ. రోమావలి, నూఁగారు.

రోమలత. సం. వి. ఆ. స్త్రీ. రోమావలి, నూఁగారు.

రోమవికారము. సం. వి. అ. పుం. పులకరించుట, గగుర్పాటు.

రోమవిక్రియ. సం. వి. ఆ. స్త్రీ. పులకరించుట, గగుర్పాటు.

రోమశము సం. విణ. (అ. ఆ. అ.) రోమములు గలది, బొచ్చుగలది. వి. అ. పుం. 1. గొఱ్ఱెపోతు. 2. పంది 3. పిండాలువు, చాఱకంద (వృ. వి.). 4. ముంభి, నాచు (వృ. వి.).

రోమశి. సం. వి. ఈ. స్త్రీ. ముఱుదోస (వృ. వి.). (శ. ర.)

రోమహర్షణము. సం. విశే. (అ. ఆ. అ.) పులకరింపఁజేయునది, గగుర్పాటు గలిగించునట్టిది, భయము పుట్టించునది. వి. అ. న. గగుర్పాటు, రోమాంచము. పుం. విభీతకవృక్షము, తాండ్ర. (వృ. వి.).

రోమహర్షణుఁడు. సం. వి. అ. పుం. శౌనకునకుఁ బెక్కు పురాణములు వినిపించినవాఁడును వ్యాసశిష్యుఁడు నగు సూతుఁడు, లోమహర్షణుఁడు.

రోమహర్షము సం. వి. అ. పుం. గగుర్పాటు, గరిపొడుచుట.

రోమాంచము సం. వి. అ. పుం. (ఆనందము, భయము, ఆశ్చర్యము మొదలగు వానివలన) నొడలు పులకరించుట, గగుర్పాటు, గగుర్పొడుచుట.

రోమాంచితము సం. విశే. (అ. ఆ. అ.) గగుర్పొడుచునది, లోమాంచితము.

రోమాళి సం. వి. ఈ. స్త్రీ. 1. నూగారు. బొడ్డుపైభాగమునందు పుట్టి నుండెడి వెండ్రుకల వరుస, రోమరాజి. 2. తారుణ్యము, యౌవనము.

[illegible] సం. వి. అ. పుం. [illegible] వృ, [illegible]

[illegible] సం. వి. అ. పుం. కుంభి వృక్షము [illegible] (వృ. వి.).

[illegible] సం. వి. ఇ. ఈ. స్త్రీ. రోమాలి.

[illegible] సం. వి. అ. పుం. పులకరించుట, గగుర్పొడుచుట, గగుర్పాటు.

రోయి = రో. వి. (సం. రాః) 1. వేశ్యకిచ్చెడి శుల్కము.

కం. రోయిడి యొల్లని భుజగుఁడు, రోయి విడువ
వలయు లంజెరోఁగొని మరలన్, రోయి
దఁదలఁచిన నినుమడి, పాయక యిచ్చు
టయ తగినపాడి యిరయఁగన్.

విజ్ఞా. ప్రా. 109.

ద్వి. పాయక రోయి మాపటఁబెట్టి నిచ్చి, వేయేసి
మాడలు విప్రేంద్ర యనుడు ...

పండితా. మహిమా 281 పు.

ఉ. రోయిడఁ బంచువారు ... ... రోయి
పొల్లులఁ గావఁగ రోయువార
లన్ .. కు. సం. 8. 138.

2. ఉడువ, తాకట్టు.

సీ. రోయిగా వడ్డి కిచ్చినఁ, బాయక నెల
నెల వడ్డిభాగము గొనివన్, న్యాయముగు
మిగులఁగొను ట, న్యాయం బొడఁబడని
చోట వభివదండీ. విజ్ఞా. వ్యవ. 64.

3. చేబదులు.

కం. రోయిఁగొని పెట్టఁబాలక, ప్రాయిఁదయై
యనుగునతఁడుఁ బరదేశము దాఁబోయి
నతఁడు మూఁడునెలల్, పోయిన తుదివడ్డి
సహితముగఁ బెట్టదగున్ ...

విజ్ఞా. వ్యవ. కాం. 69.

4 జూదమునం దొడ్డెడు పందెపు ధనము.

కం. దగయంటి రోయిగా జూ, దము నీతోఁ గాడఁ
గడఁగెదను ... భార. అర. 2. 41.

జ. రోయివెఁది.

రోయించు స. క్రి. (√రోయు.) రోయఁజేయు, వెదకించు.

ఆ. చరులఁ బనిచి వైరిచరుల రోయించుట,
నెమ్మనమున వెఱఁగి నమ్మకునికి, కాంక్షా
యోగమునకుఁగా శత్రువైనను, నవిశ్వనట్ల
యునికి నయవిధంబు. [illegible]. ప. 128.

రోయిడు. (రో² + ఇడు.) స. క్రి. తాకట్టుపెట్టు.

కం. మడివాలోడయని వస్త్రము, విడఁగఁబిలిచిన
వమ్మిక్కొనినఁ దా రోయిడినన్, బడిబియ
వెట్టినఁ గిట్టిన, వదరఁ బణత్రయము దండు
వరువఁగ వలయున్. విజ్ఞా. ప్రా. 61.

సీ. ఆప రోయిడి తల్లి నాఁగి బిడ్డల నమ్మి ...
దశకు. 6. 95.

ద్వి. వీరభద్రునియాత్ర వెంఁడులు వోవ, వారి
ముల్ రోయిడి యరిగె మాబిడ్డ ...
పండితా. పురా. 122. పొ.

రోయివెలఁది = రోవెలఁది. వి. (రోయి + వెలఁది) భోగముది, వేశ్య.

గీ. భాగ్యశాలిఁడు రిక్తకుంగములు రోయి,
వెలఁది చనుదోయి నిండుకుండలు కులంబు,
తరుణిఫాలంబు చవుతిచందురుఁడు వేశ్యం
నుదురు వానికిఁ బ్రతిపదిందుండు నయ్యె.
పాండు. 3. 11.

రోయు. అ. క్రి. 1. అసహ్యపడు, ఏవఁగుడు.

కం. మాసిన చీరకమ్ము దనుఁగని, రోసి పెడంబం
బాఁగెల నరుణి నెఱుఁగఁడ బి, ట్టేఁచిన మద
నుకుచె ధృతి, వాసిన బెగడొందు సింహా
బలుఁ డిట్టెడఁడన్. (భార. విరా. 2. 62.)

సీ. ... వారు సహింప రెగ్గు, సేయుదు రేను
రోసితి వారితోడి పొత్తులఁ గపంబు
సేయుచు శరీరభారంబు విడిచెదన్ ...
భార. ఆది. 2. 125.

చం. అనిమిషవాహినీతనయు నస్త్రమునాశ్రయించి
దత్తిఁ గర్ణుని రణధర్మహీనతకు రోయక
చంపిన భంగులున్ ...
భార. శల్య. 2. 385.

ఉ. ... పూఁత యొనర్చుకొంటి శవభూతిఁగపాల
మునన్ భుజించి తీర్థంబులు పెక్కులుండ
నిట రోయుదువే యికఁ భక్తవత్సలా.
కాళ. 3. 100.

2. వెనుదీయు, సంకోచించు.

కం. అనవుడు గురుఁ డిట్లనుఁ గర్ణునిచందము
మున్న గడఁగు రోయుఁడు పాఱన్ ...
భార. ఉద్యో. 4. 285.

ఉ. రోయఁ దొడంచుకేనియు మరుత్పతి యన్య
కళత్రదూషణా, న్యాయము సేయ మన్మథ
మదాంధత నాశ్రమభూమిఁ గొక్కు రో,
కోయని కూయఁడే ... నైష. 2. 79.

కం. గోవధముసేయు తురకల, దైవంబవు నీవు
మొదలఁదక్కఁగ పాంథ, స్త్రీ వధము సేయ
రోయుదె, నీ వర్తనమేమి చెప్ప నింజవైరి.
మనుచ. 4. 42.

స. క్రి. అసహ్యించుకొను.

దండకము. ... వారిం దగంజూచి బిక్షైద్యు
చందంబులన్ రోసి యుల్లాసి ...
సీలా. 2. 41.

కం. దోసము సేకుఁ బనిలేదఁట, నా కొమ్మలు
వీరికిం దివం బని గలదే, రోసితి సంసా
రముఁ దెగఁ, గోసితి మొదలంట బందుగుల
తగులెల్లన్. వాల్మీ. 2. 112.

కం. ... వనజాతేక్షణల రోసి వసుధేశుఁ డనున్.
విక్ర. 3. 25.

ద్వి. కంతునికోల రోసి కన్నులు మూసి, చింత
లొక్కటి చేసి శివుఁ దలపోసి ...
ద్వి. హరిశ్చ. ఉ. 65. 64.

2. విడుచు.

సీ. .... మీకు, రోయక యహితంబుసేయ నన్
బంచినఁ బనుదెంచి యేను మీ తనయు
నందుఁ, బతిబుద్ధిఁ దాల్చి ....
భార. ఆది. 6. 211.

తే. పరఁగ సౌమిత్రమ్ముటకు బహు మథనపడిన,
యష్టజాని రోసి పూ[illegible]తా హైర[illegible] హరిని,
[illegible]ట్టుమోపి దరంగఁ గచ్ఛపముమీఁద, గట్టి
నిల్పె సురాసురగణము లపుడు.

దశా. 2 197.

కం. ఇల్లోకంబున జనములు, రోళ్లన్ రోకండ్లఁ
బాప రోయక మఱియున్, వెళ్లివిరివిగాఁగ
దిరిగిన, గళ్లకు వయగారి మెలఁతుకం గొని
పోయెన్. వరాహ. 7. 22.

సీ. [illegible]యుదంబులు నేసి హుంకారములు రోసి
మ్రొక్కువారును జుట్ట లెక్కవారు ....

వరాహ. 3. 47.

సీ. .... చిఱుతపొప్పళి రోసి సరిగంచు పసరు
పొప్పళికుచ్చెల చెఱంగు వలువగట్టి ....

శుక. 1. 257.

3. నిందించు.

చ. ఘనతర శోకవేగమునఁ గన్నుల నీళుల
నించి యాసుయోధను నవిసీయు విపవ
ధర్మజనూజుఁడు సంధిగోరి ప్రల్కిన తగవుం
గడంగి యనికిం దలకొన్న నిజోద్యమంబుఁ
దోఁచిన మదిఁ దిట్టుచున్ వినుతిసేయుచు
రోయుచు నుండె నయ్యెడన్.

భార. భీష్మ 3. 156.

కం. వాసవసుతుఁ డాలింగముఁ, బాసి చనఁగలేక
గాసిఁబడియుం దమఁదా, రోసియుఁ బలు
నిట్టూర్పులు, నేసియు నాడెల్ల నుపవనిం
చుచుఁ జనికొనెన్. కాళ. 4. 84.

చం. ధరణిజ నిందునందును బదంపడి రోసి
వృథార్తి రోసి ధీసురుచిరుఁడైన మారుతి ...

చం. రా. 7. 31

4. వెదకు

కం. [illegible] రోయు తీఁగ కాళ్లఁ, బెనఁగెం బాసనుమఁ
బొంగి భీమసే[illegible]

భార. ఆది. [illegible]. 220.

ఉ. ... కప్పురపుఁదిప్పుటసంటులనీడఁదీఁగు రా,
కన్నెల రోయుఁ దన్నెకు గన్నులు
మూఁతురు ... వసు. 1. 112.

ఉ. చుక్కలు తోడుతోడఁ దలచూపఁ
దొడంగె మనోభవుండు విల్లెక్కిడి చక్రవాక
ముల యిక్కలు రోయఁగఁ జొచ్చె ...

భార. వి[illegible]. [illegible]. 519.

చం. ధరణిజ నిందునందును బదంపడి రోసి
వృథార్తి రోసి ధీసురుచిరుఁడైన మారుతి ...
చం. రా. 7. 31.

5. చొచ్చు, ప్రవేశించు.

మ. ఉఱ కంభోనిధి రోసి వేదముల జుయ్యాల్
దైన్యముం జూచి వేగఱు లల్లార్చి ముఖంబు
సొంచి బలుపీఁకం దోఁక సారించి ...

భాగ. 8. 730.

కం. శ్రీరమణభిక్షుహారస, రోరుహసద్గంధలహరి
రోసి చరించున్, సారెకు నై వచ్చుట శిశిర
సమీరము లఖిలైకసుఖముమీఱఁగ నెపు
డున్. వాల్మీ. 1. 72.

6. తలఁచు, భావించు.

కం. శకుని విను సమరథుఁడు పాండుకుమారుల
తోడ నెప్పుడుం బగగొని వారికిఁ గీడ
రోయు ... భార. ఉద్యో. 4. 227.

జ: రోఁత, రోఁతగించు, రోఁతపడు, రోఁతల
మారి, రోయించు.

రోయెలనాఁగ. (రో + ఎలనాగ.) వి. వేశ్య,
పణ్యస్త్రీ.

కం. తగఁజిరి దెల్పురోదెల్పు, నాఁగను దగులు
కొని నాఁడునాఁటికిఁ గోర్కుల్, తీఁగలు
సాగఁగ మన్మథ భోగంబుల మనసు తృప్తిఁ
బొందిన పిదపన్. వి. శకుం. 2. 144

రోరుద. సం. వి. ఆ. స్త్రీ. అతిశయరోదనము, పెద్దయేడుపు.

రోలంబము. సం. వి. అ. పుం. భ్రమరము, తుమ్మెద

రోలప సం. వి. అ. పుం. పానీయామలకము, నీటియుసిరిక. (వృ. వి)

రోవాటు. వి. (రో² + పాటు.) వేశ్యాభృతి, లంజెకిచ్చెడి సొమ్ము.

కం. మీవెలఁది కూడఁబెట్టిన, రోవెలఁ జేయింపు
కొంటిరో మీకెవరో, రోవాటున నిడిరో
విడుల్, తాకట్టిదో యనిన వేశ్యతల్లి యలని
[illegible]

రోవి. వి. వృక్షవిశేషము

ద్వి. [illegible] మోపులు [illegible],
రావులు నిప్పులు రాణఁ దలిర్పన్ ...

పయయా 2 48.

రోవెల వి. (రో² + వెల.) వేశ్యకిచ్చు ధనము.

చం. నలపులయిక్కలంజియల పమ్మిన రోవెల
పంటజక్కవ, [illegible]పనికిడు .. చకటి పర్వ
మర్వడన్. కవిక. 4. 86.

ఉ రోవెల్లనీఁగి వేఱొకని రోయుఁదగన్ ...
కు. సం. 8. 53.

చం .. వెలయాండ్రుపిల్చిరే, కులజాతైన ముష్ణ
దమకుం బ్రకృతఁబుగ నిచ్చువట్టి రో,వెల
కధికంబు నొక్కయుఁ బీసము కాసును జేతి
కిచ్చినన్.

(వైజ. 2. 61. శుక. 3. 64.)

రోవెలఁది. వి. (రో² + వెలఁది) వారాంగన.

చం. వలుఁగిడి చల్వఁదాల్చి పయనంపుటలంతలు
నిద్రఁజెందు రో. వెలఁదుల లేపఁగొంకి ..

కువల 2. 110.

రోషణము సం. వి అ. పుం. 1 ఒరగల్లు, సీటురాయి 2. పాదరసము. 3. ఊసరక్షేత్రము, చవిటనేల.

రోషణుఁడు. సం. విశే. (అ ఈ. అ) కోపశీలముకలవాఁడు, ముక్కోపి, సులభముగా కోపమువచ్చువాఁడు.

రోషము. సం వి. అ పుం కోపము, కినుక.

రోషించు. సం. అ క్రి రోషపడు, కినియు.

(శ. ర.)

రోసగాఁడు విశే. (రోసము + కాఁడు) రోషవంతుఁడ రోషముగలవాఁడు.

ఉ ఆయన యొంటిగాఁడు వెలయాండ్రతగుల్ల
లవాఁడు వాఁడిమిం, బోయినచో. మాట
పాఱనొచ్చెము సైఁపని రోసగాఁడుగా,
యీయెడ నేమి పుట్టునో ...

శుక. 3 150.

రోసము. వి. (సం. రోషః.) కోపము.

ఉ. ... అంతఁతతు రోస మీసు బెరయన్
ధరణీశుఁడు తేచెఁ జెచ్చెరన్ ...

ఉ. రా. 3 146.

గీ. బేంజపు గట్టి జంత పాతూరిసంత, చలము
సాధించు దిట్ట రోసాలపుట్ట ...

శుక. 3. 18.

సీ. గురుఁడుగాఁడే సీరధరుఁ డధికంబెన్నఁ దమ
కేల నీరోసమని యొకఁడు ...

దశా. 3. 152.

జ : రోసగాఁడు, రోసించు.

రోసించు. అ. క్రి. (√రోసము) రోషి చే, కినియు, రోషపడు.

> కం. [illegible] సమరప్రౌఢికి మది, రోసించి విదేహావర
> వసుధుఁడు చమూప్రాగ్రేసరులకుఁ జెయివేచిన,
> నాసునగతి [illegible] ఒకటిం [illegible]

విక్ర. 4. 109.

రోసు. విశే. పలుగాకి, దుష్టుఁడు.

> సీ. [illegible]సుమాళమును దూబ కొంపచెఱుపు,
> [illegible] గేసియ చెరఁవచేట రోసు, బడియ
> దుక్కిఁబమును భ్రష్టు మడియచేట, మెయ్యక
> [illegible] హెనలమారి.

హంస. 5. 113.

రోసుబడి. విశే. రోఁతగొట్టు.

(స్త్రీ...) నీవు ఏమి రోసుబడిగా నున్నావు! (శ. ర.)

రోహంతము. సం. వి. అ. పుం. 1. వృక్షము, చెట్టు. 2. ఒకానొక వృక్షము.

రోహంతి. సం. వి. ఈ. స్త్రీ. 1. లత, 2 ఒకానొక లత.

రోహణము. సం వి. అ. పుం. లంకలోని పర్వత విశేషము.

న. 1. ఎక్కుట, ప్రాకిచేయుట. 2. బయలుదేఱుట, ఉద్భవించుట. 3. పురుషుని వీర్యము, శుక్రము.

రోహము. సం. విశే. (అ. ఆ. అ) 1. మొలచునది, మొలక యెత్తునది. 2. ఎక్కునది, ఆరోహించునది.

వి. అ. పుం. 1. ఎక్కుట, ఆరోహణము, 2. మొలక, అంకురము.

రోహి. సం. విశే. (న్. ఈ. న్.) 1 మొలచునది, పెరుగునది. 2. ధార్మికుడు.

వి. న్. పుం. 1. రోహితము. 2. పటము. (వ్య. వి.).

[illegible] వృక్షము 2 [illegible]ము, విస్త

రోహిణము. సం. వి. అ. పుం. 1. [illegible]ము. (వ్య. వి).

2. రోహితకము. 3. భూతృణము. (వ్య. వి.). పగటి యొక్క పదునైదు భాగములలో తొమ్మిదవ భాగము. (వాచ.)

రోహిణి. సం. వి. ఈ. స్త్రీ. 1. ఎఱ్ఱని యావు. 2. గోవు, ఆవు 3. అశ్విన్యాది వాల్గవ నక్షత్రము. 4. బలరాముని తల్లియు వసుదేవుని భార్యయు నగు రోహిణి. 5. తొమ్మిది సంవత్సరముల వయస్సుగల కన్యక. 6. మెఱుపు, విద్యుత్తు 7. గళరోగభేదము, [illegible], కటుకరోహిణి (వృ. వి.). హారీతకి (వృ. వి.). సోమవల్కము (వృ. వి.) మంజిష్ట (వృ. వి.). కాశ్మీరి (వృ. వి.). సురభికవ్య (వృ. వి.). రోహితవర్ణయైన స్త్రీ. (వాచ.)

రోహిణీపతి. సం. వి. ఇ. పుం 1. చంద్రుఁడు. 2. వసుదేవుఁడు.

రోహిణీరమణము. సం. వి. అ. పుం. వృషభము, ఎద్దు. (వి[illegible].)

రోహిణ్యష్టమి. సం. వి. ఈ. స్త్రీ. కృష్ణాష్టమి.

రోహితము. సం. విశే. (అ. ఆ [illegible] అ) అగ్నిహోత్రుని వాహనము. 2. ఎఱ్ఱనిది, ఎఱుపు రంగు గలది. - వి. అ. పుం. 1. ఎఱుపు రంగు. 2. కేసరి మృగము. 3. ఎఱ్ఱగుఱ్ఱము. 4. ఒకజాతిచేఁప. 5. రోహితవృక్షము. న. 1. రక్తము. 2. కుంకుమపువ్వు. 3. తిన్నని యింద్రధనుస్సు

రోహితాశ్వుఁడు. సం. వి. అ. పుం. అగ్ని. హరిశ్చంద్రుని పుత్రుఁడు, లోహితాస్యుఁడు. (శ. ర.)

రోహితుఁడు. సం. వి. అ. పుం. హరిశ్చంద్రుని కొడుకుపేరు.

రోహిత్తు. సం. వి. త్. పుం. 1. సూర్యుఁడు. 2. ఒకజాతి చేఁప.

స్త్రీ. 1. లతాభేదము. 2. మృగి, ఆఁడులేడి.

రోహిషము. సం. వి. అ. పుం. 1. ఒకజాతి చేఁప. 2. ఒకజాతి లేడి, మృగభేదము. 3. తృణవిశేషము.

రౌ

రౌక్ష్యము. సం. వి. అ. న. 1. రూక్షత్వము, కాఠిన్యము. 2. శుష్కత్వము, ఎండుట.

రౌచ్యము. సం. వి. అ. పుం. బిల్వదండము, మారేడుదండము. (పైఙ్గ్యమ్సు.)

రౌచ్యుఁడు. సం. వి. అ. పుం. ఒకానొక మనువు, పదుమూఁడవ మనువు.

రౌతు = రవుతు. వి. (పం. రావుత్తః) సాది, గుఱ్ఱపుస్వారిచేయువాఁడు.

శా. ... ధారాపంచకభావమం జెలఁగు గంధ
ర్వంబుఁ ద్రొక్కించు బల్ బీరంపున్ నెఱ
రౌతు .... ఆము. 4. 31.

ఉ. పలుకులు నేయునేల నినుజాల కనుంగొని
పంతమున్ పెంచుమున్, జిలుకపటాణిరౌతు త్వర
నేసె ... ఉ. రా. 4. 200.

రౌద్రము. సం. విశ. (అ. ఆ. ఈ. అ.) 1. తీవ్రమైనది, కోపముగలది. 2. భయంకరమైనది. వెఱ్ఱిగలిగించునది. 3. (మంత్రము లేక సూక్తము) రుద్రుని సంబోధించునది లేక స్తుతించునది. - వి. అ. పుం. 1. తీవ్రత, కోపము. 2. రౌద్రరసము. (నవరసములలో నొకటి) న. 1. కోపము, క్రోధము. 2 భయంకరత్వము. (క్రూరత్వము.) 3. వేఁడిమి, ఉష్ణత, 4. ఎండ, ఆతపము.

రౌద్రి సం. వి. ఈ. స్త్రీ. 1. దుర్గ, పార్వతి. 2. రుద్రజట (వృ. వి.). - ఇ. పుం. అఱువది సంవత్సరములలో నొకటి, సిద్ధార్థి తరువాతిది.

రౌప్యము. సం. వి. అ. న. వెండి.

రౌమకము. సం. వి. అ. న. లవణవిశేషము. ఒడనుసు ఉప్పు.

రౌమము. సం. వి. అ. న. లవణభేదము, సాంభరి లవణము.

రౌరవము. సం. విశ. (అ. ఈ. అ.) 1. రురు చర్మము. (కృష్ణ మృగచర్మము)తోఁ జేయఁబడినది. 2. భయంకరమైనది. 3. చంచలమైనది. 4. మోసముచేయునది, ధూర్తమైనది. - వి. అ. పుం. ఒకానొక నరకము, నరక విశేషము. - న. ఒకానొక సామము.

రౌలు = రవులు. అ. క్రి. (నిప్పు) మండు.

ఇ : రౌలుకొను, రౌలుకొలుపు, రౌలుకోలు, రౌలుచు.

రౌలుకొను. అ. క్రి. (రౌలు + కొను.) (స్వార్థమున) రగులు. (చూ. రౌలుకొల్పు)

రౌలుకొలుపు(ల్పు.) స. క్రి. (√రౌలుకొను.) మండునట్లుచేయు, రగులునట్లుచేయు.

చ. నులుకుచు చులుక్కునం దినువు బోఁకెడు
వన్నెల రౌలుకొల్పుచున్ ... అవఁగఁ
జొచ్చె దెమ్మెరలు ...
చంద్ర. 4. 110. (ప్రా. పా.)

రౌలుకొల్పు. ముద్రి. పా)

రౌలుకోలు = రవులుకోలు. వి. (√రౌలుకొను.) రగులుకొనుట.

రౌలుచు. = రవులుచు. స. క్రి. (√రౌలు.) రగులుకొనఁజేయు.

రౌహిణము సం. వి. అ. పుం. 1. చందన వృక్షము 2. కాలభేదము రోహిణము

రౌహిణేయము సం. వి. అ. పుం. 1. ఆవుదూడ. 2 మరకతము 3. బుధగ్రహము 4. శనిగ్రహము 5. కాలభేదము - న. 1. ఉచ్చై మరకతము, రోహిణము.

రౌహిణేయుఁడు. సం. వి. అ. పుం. 1. బలరాముఁడు 2. బుధుఁడు, (గ్రహము) 3 శని.

రౌహిషము సం. వి. ష. పుం. 1 మృగభేదము, కొండగొఱ్ఱె 2 ఒకజాతి మత్స్యము 3 ఒకజాతి తృణము, కామంచి.

రౌహిషి సం. వి. ఈ. స్త్రీ. 1. రోహిషజాతి యాఁడుజింక 2. లత. 3 ఒకదినుసు దూర్వాతృణము, దూర్వ. (వృ. వి.)

ఱ

ఱ వి. ఒకానొక యక్షరము.

(ఇది దక్షిణదేశభాషలయందుఁ గనవచ్చుచున్నది)

ఱంకాట వి. (ఱంకు + ఆట) జారత్వము చేయుట.

సీ. జెటుతిట్టుట మేనుముట్టి నోవడుచుట
చౌర్యంబు ఱంకాట సాహసంబు, ... జనులు
కోఁవచ్చి సభఁజెప్పుదురు దీనిఁ దెలియనడిగి
విభుఁడు తీర్పవలయు. విజ్ఞా. వ్యవ. 17.

ఱంకాడు అ. క్రి. (ఱంకు + ఆడు) ఱంకునేయు, జారత్వము చేయు.

గీ. ఇతఁడు కలఁద్రాగి ఱంకాడె నెఱిఁదిరిగెయొ,
నిలిచి మూత్రించెఁ జండాలతతులఁ గూడెఁ,
గూఁతు రమియించెఁ దెఁవాటు గొట్టెఁ బ్రజలఁ,
జెచురాజుల సేవించెఁ జెఱిచెఁ గులము.
శివరా. 4. 34.

సీ. వలదనఁగా నొరువనితతో నొక్కఁడు
దాఁ బల్కెనేని శతద్వయంబు, వారించు
తెలిఁగియు వారిద్దఱును మాటలాడిరేనియును
ఱంకాడినట్ల .. విజ్ఞా. ప్రా. 116.

ద్వి. వేయేల వ్రేవాడ వెన్న మ్రుచ్చిలుచుఁ,
బోయి ఱంకాడదే పొలఁతులతోడ ...
బస. పు. 6. 880 పం.

ఱంకు వి. జారత్వము.

సీ. జనులొక్క లజ్జఁ దొల్లిసముచయంబు [illegible]
జేసి క్రూరతయు మ్రుచ్చిమియు ఱంకు,
సైఁపక .. భార. శాం. 257.

సీ. ఆచార్యుఁ డనక భార్యకుఁ దప్పినప్పుడు పాడు
గల నీఱంకు పొడువదయ్యె ...
పి. శకుం. 3. 184.

జ. ఱంకాట, ఱంకాడు, ఱంకుఁబోతు, ఱంకుటాలు, ఱంకుతడక, ఱంకుతెగులు, ఱంకుమగఁడు, ఱంకురాట్నము. ఱంకులగొండి, ఱంకులాఁడి, ఱంకువెలఁది, ఱంకెట

ఱంకుఁబోతు. వి. జారిణి, జారుఁడు.

సీ. ఱంకుఁబోతునకు సద్వ్రతనిష్ఠలేటికి పాపివి
యేమిటికి దుర్వృత్తునకు ... రామలిం. 33.

ఱంకుటాలు వి. (ఱంకు + ఆలు) వ్యభిచారిణి, జారిణి. (శ. ర.)

ఱంకుతడక. వి. (ఱంకు + తడక) మిక్కిలి జారత్వముగల స్త్రీ.

ఉ. ఈలువు వంగడంబుగల చీజవరాలని యోలి
రొక్కరొక్కలిడె యెట్టి ఱంకుతడకన్
వరియించితి దీని నక్కటా ...
వెం. పంచ. 4. 507.

ఱంకుతెగులు. వి. (ఱంకు + తెగులు) సుఖరోగము, మేహరోగము. (శ. ర.)

అంకుమగఁడు వి. (అంకు + మగఁడు) ఉపపతి, జారుఁడు.

గీ. మగనిరాక మొయిళ్ళ మగువ యొయ్యన ఇంపు
మగనిఁ దెచ్చి యింటిమఱుఁగున నుంచఁ, గల్లు
నోలెమువను గడయించి యామీఁద. గంప
క్రుప్పవెట్టఁ గదలకుండ. (భల్లా. 1.) (శ ం.)

అంకురాట్నము. వి (√ అంకు.) జారిణి, లంజె.

సీ. ... అంకురాట్నాలకును కుంటరండలకను, ..

గీ. ... భిక్షసమున చేడ్పడి బ్రాహ్మణాలి, గడన
వీండ్లకెకాక సత్కవుల కవునె ...

వేణు. శ. 88.

అంకులగొండి. విశే. (అంకుల + గొండి) అంకుతనపుస్వభావముగలది

ద్వి. బొంకుల పిడుగులు అంకులగొండ్లు, ఎన్నె
కత్తెలు నాంచవనితలు మఱియు ....

పండితా. పురా. 116. పా.

అంకులాఁడి. (√అంకు) వి. జారస్త్రీ, లంజె.

ఆ. దొంగతనము అంకుదొరయను జగతిని, అంకు
లాఁడి కింత శంకపుట్ట, దొంగకెన్న వేవెలం
గొప్పుగా నట్టె, ... వేమ. 1. 155.

అంకువెలఁది వి (అంకు + వెలఁది) జారిణి.

కం. పంతపురక్కసిమూఁకల, అంతు లడిగె
నెలమి గనిరి అంకువెలందుల్ ...

అచ్చ. రా. సుం. ౩.

అంకె. వి. 1. ఎద్దు మొదలగునవి చేయు ధ్వని.

కం. చెలఁగు పటుసింహనాదంబులు అంకెలు
గాఁగ వారు పొలిచిరి వృషభంబుల క్రియ
హొండొరులకు మార్కొనలయుచుఁ దాఁకుచు
మదోత్తరభవోజ్జ్వలులై.

భార. ద్రో. 4. 171.

ఉ. అంకెలు గర్జలై పొడర జూపు ప్రసంగమున
నొందుఁ బర్వ నిశ్శంకవిలోక వైకృత
కృశానుశిఖల్ దెసలెల్లఁ గప్పఁగా ...
ఎదిరి వచ్చె యదూద్వహుపై భయంకరుఁడన్.

హరి పూ. 8. 44.

ద్వి. అంతుగా నాంబోతు అంకెవేసినను, గంతులు
దక్కునే కంఠీరవంబు ...

వ. మిసమిసమెఱయు సస్యంబు లాస్యంబులం
జర్వించి గర్వించి అంకెలువేయు జింకలును.

చిత్రభా. 2. 135.

2. ధ్వని.

మ. .. మహోత్సాహంబునం దేరు వెక్కి
యనేకంబులు తూర్యముల్ దిశల అంకెల్
ద్రేయఁజేయన్ ... రామా 8. 242.

3. కేక, అఱపు.

ఉ. ... కవితసాఁ మెఱుఁగక సారెసారెకు,
స్తంకెలువేయు దుష్కవిగణంబుల నెల్లఁ
దృణీకరించెదన్. రుక్మి. 1. 17.

జ. అంకెవైచు.

అంకెత. వి. (అంకు.) జారిణి, జారత్వము
గలది

ద్వి. బంకెతల్ అంకెతల్ పచ్చిదక్కసలు

పండితా. పురా. 116. పా.

అంకెవైచు. (అంకె + వైచు) అ. క్రి. కేకలు
వైచు.

ఆ. మీకుఁ జిన్నవాఁడ నేకాంగవీరుండ, అంకె
వైచిన నెదరింకమైన, నగినఁ గేరరించినను
మీసలంటినఁ, బట్టితివియ నాకుఁ బాడి
గాదె. ద్వా. 7. 41

అంకెలు(ల్లు) అ. క్రి. (√అంకు.) పెద్ద ధ్వని
చేయు, (కలకలధ్వనిచేయు, అని శ. ర.)

మం. ద్వి. ఈయాన త్రోవ నీకే యుపాయంబు,
రానలదు మగుడ అంతిలనీకు, అనిన గోవన్న
దా నట విచారించి ...

పల్నాటి వీరచరిత్ర 10. (బ్రౌ.)

ఱంతు = రంతు. వి 1. కలకలధ్వని, రొద.

ఉ. అంతుజమీఱి మిక్కిలిగ ఘాఁగరవంబున
దొమ్మిసేసి దుర్దాంతపరాక్రమోన్నతులు
దానవదైత్యులు వేల్పువెజ్జు ధన్వంతరిచేతి
దుగ్ధమయవార్ధిసుధారసపూర్ణకుంభమున్, సం
తనకట్టి పుచ్చుకొని చయ్యననేగిరి నిర్వి
శంకతన్. భీమ. 4. 93.

కం. పరపురకృసిమూఁకల, అంతు లుడిగె
సెః మిఁగనిరి అంకువెలందుల్ ...

అచ్చ. రా. సుం. 3.

మ. విని యా అంతు దురంతశైలమథనావిర్భూత
సింధూద్ధత ధ్వనియో కాక మహోదక
ప్రళయ [illegible] లోకా [illegible]
కాంచెనో ... వసు. 2. 142.

2. గోల.

ఉ. అంతొ [illegible] కీకమము ఘాయిగ నిల్పము
భీకరంబుగా, నెంతయు నిష్ఠురంబు కద ...

నిరం. 4. 54.

దండకము .. వినుండేమి దవ్వా ఘోషించి
చెప్పించెదో కాక కామానంబ్వా [illegible]న్
వన్ను నొప్పించెదో యింత అంతేల నీకున్
గొఅంతేల సద్భక్తియుల్ తల్లి ...

భోగినీదండకము.

3. మాట, పలుకు

ఆ. అలిమాటకొలుకు బేలనై కోడలి, గొడుకుఁ
బోవఁద్రోచుకొనియె నితని, కేఁటిమగతనం
బికఁ గడుఁగొదతేని, అట్టునొంది నింక అంతు
లేల. అచ్చ. రా. అయో. 66.

చం. కెలనొకమాటు దీసి గిలిగింతల అంతుల మబ్బుఁ
జేసి ... సత్య. సాం. 3 33

4. ఉచ్చైస్స్వనము, పెద్ద ధ్వని, ధ్వని, చప్పుడు.

ద్వి. అంతుగా నాఁబోతు అంకెవేసినను, గంతులు
దక్కునే కంఠీరవంబు ...

హరిశ్చ పూ. 265.

ద్వి. కదలుచు [illegible] తాళగించుకుఁ దాఁక, రతి
నాయకుని మూజ్ఞ అంతుగాఁ జోటు ..

ద్వి హరిశ్చ. పూ. 919.

ద్వి. పొలముల కెడఁబాసిపోయినందుకు. వలి
గెనో యంచు అంతాలకించుచును ...

ద్వి. శ. సా. 1. 67. పా 13 పం.

5. గజిబిజ, ఉద్రేకము.

ఉ. చెంత దనుర నింతి కడుఁజేరిక నేఁయగ
[illegible] గంతుఁడు అంతొనర్పఁ బర
కాంత యటంచు వధర్మమంచు లో
నెంతయుఁ జింతనొందు ...

శశాం. 2. 90.

విశ. పెద్ద ధ్వని కలది.

మ. వరలంగూర్చిన కొప్పుతో [illegible] మిన్నగ్రేఖ
నెమ్మోముతో, గరిమన్ పాగమసాన్నిధ్రోలు
తిరుగంగా అంతులై తురగముల్ మొర
యంగాఁ గడునొప్పె నాకంబు ...

వే. పంచ [illegible] 70.

జ : అంతిలు.

అంపకాఁడు. వి. (అంపము + కాఁడు.) అంప
ముతో పలకలు మొదలగునవి కోయువాఁడు.
(శ. ర., అంపకారి. వా.)

అంపటిల్లు(లు) అ. క్రి. (√అంపు) కలహించు
పోరాడు.

చం. కటకట పూర్వజన్మకృత కర్మ మదెట్టిదొ
తప్పనీతలే దిటుల దురాగ్రహంబు ప్రబ
లెత్తఁ యుండె అంపటిల్లుచున్. ఇటు మతి
యున్న నన్ను నౌనోఁ దిట్టియుఁ గొట్టియు
నత్తచిత్త మిప్పటికి శాంతిఁ బొందదు
యుపాయములు నామదిఁ దోచ దేమియున్.
కులశేఖరమహీపాలచరిత్రము. ఆ. 1. (చి.ని.)

అంపము. వి. (సం. కంపటమ్.) కత్తిగాఁ గోయు సాధనము, క్రకచము.

శా. క్రూరాసిం దెగనేసెనో నఱికెనో
క్రొవ్వాఁడి అంపంబుచే ... హ. 7. 69.

గీ. రావణుని ధైర్యలతఁ ద్రుంప అంప మితఁడు.
ఉ. రా 5. 75.

జ : అంపకాఁడు.

అంపిల్లు(లు). అ. క్రి. (√అంపు.) 1. వ్యాపించు.

కం. అంతటఁ గడలం దెల్లఁ గొఱంత యొకింత
యనుతేక అంపిల్లె నిరుల్ ...
అచ్చ. రా. సుం. 3.

2. అతిశయించు.

కం. అంపిలు శార్ఙ్గగణికశైశ్య,సంపాతికజాలికాది
నానామృగయా,లంపట సుభటాలాపవ,తం
పర చెవికింపు నింప రాజటఁ జనుచున్.
చంద్రా 2. 60.

3. విజృంభించు

చం. ... లొజ్జకాని బ్రద్దొనలను దొడ్డసింగి
ణులు దూఱాని వెన్నకురాని బీరమున్,
బొనరఁగ వేల్పుగొంగతొలిబొట్టియ యింద్ర
జితుండు అంపిలున్. అచ్చ. రా. యు. 70.

సీ. తెగినసోఁకుడు మూఁక మగుడ నాబలు విద్దె
పెంపుచే బ్రదికి అంపిల్లుచుండ ...
యయా. 3. 105.

(పోరు. ప్రౌ. వర్ధిల్లు. శ. ర.)

4. వర్ధిల్లు.

ఆ. కాంత దుష్టవే ప్రథమరజస్వల, యమ్మోఁ
గావ దీని యుపనయనము, రాత్రి చిత్రె కాని
అంపిల్లు నీయుల్లు, కలిమి పెంపుఁగాని
పోలియు వసుధ శుక. 1. 457.

5. జనించు, ప్రేలు.

గీ. అటకై యుండెనిఁ గూసెనను వెలయు ..
ఆం. భా 5. 112.

అంపు వి 1. కలకలము.

చం. చెలి యమునాజలంపు తేవి తపచేడియపై వొర
గున్ జలర్ద్రపగం, చలములు కమ్మపడంబు నుమ
సౌనలందిరిఁ బదాలుపన్నా గంగ్రటలా మొల
నూలు జాలఁ జరణంబుల అంపున గిల్కు
మట్టియల్, ఘుళుఘుళుఘుల్లనన్ శ్రవశిఖా
మణి యుల్లము ఝల్లుఝల్లనన్.
రా. వి. ౬. 128.

2. ఉత్కర్షము, గొప్పతనము.

గీ. మంపు సాంబ్రాణిధూపంబు పెంపు పెంపు,
వంపు మరువంపు టిందీవరంబు అంపు,
గుప్పు మృగమదవాసనల్ గుప్పురవఁగ, పాటి
లేకొప్పు నాయింతి జాలుకొప్పు.
శశాం. 3. 49.

3. అచ్చ. పోరు ... ... (శ. ర., ప్రౌ.)

జ : అంపటిల్లు, అంపిల్లు, అంపులాడి.

అంపులాడి విశే. (అంపులు + ఆఁడి.) కలహశీలురాలు, జగడగొండి.

సీ. చించివైచుటెగాని చింబిచ్చివఁ గటిరముతఁ
గైసేయ దా అంపులాడి ...
వేం. పంచ. 3. 183.

ఆ. రోఁతకూటిమనసు రోసానకే పెనఁగు,
ప్రోవగాని యుక్తి ప్రోవవట్టి, పోవనీదు దీని
పోణిమ యామాయ, అంపులాఁడిఁ జూడు
రామచంద్ర.
రామస్తవరాజము. 1. 212. (ప్రౌ. ని.).

ఱంపె(పియ). వి. 1. మాదిగవాఁడు తోలు కోసెడు సాధనము. (శ. ర., బ్రౌ.)

2. తాటాకులు మట్టగించి కోసెడు సాధనము (శ. ర., వా.)

ఱక్కు. స. క్రి. గీఱు, బరుకు.

వ్యవ. పిల్లగోళ్లతో ఒకళ్లొకళ్లను ఱక్కుకొన్నారు.

వి. గీఱు, బరుకు.

ఉ. చెక్కులఱక్కులన్ మిసిమిఁ జెల్వగు
మోవినిఁ బంటినొక్కులన్ ...
రాజ. వి. 2. 116.

ఱజ్జు. వి. వ్యర్థభాషణము.

(ఇది శకటరేఫయుక్తమని కావ్యాలం. సాధురేఫమని యప్పకవి.)

ఆ. ఱజ్జులాడి యీఱావడిసభలోన, ఱేసిపోరి
లోన ఱిచ్చఁబోరసి, తెన్నుమడుగు పుడమి
ఱేండ్ల నేల మఱింప, మనకు విశ్వనాథుఁ
డొవరియుండ. కావ్యా. 7. 46.

ఱట్టడి = రట్టడి. వి. కలకలము.

సీ. తన్నృపాలుని సేవ యొనరించు ఱట్టడిరాకుమా
రులను జీకాకుపఱుచు ... రామ. 2. 35.

ఱట్టు = రట్టు. వి 1. అపకీర్తి, నింద.

సీ. గళిమాలి బిగియారుకౌఁగిలిలేని యాఱడి
కూర్మికే నేల ఱట్టువడితి ...
ఉ. హరి. శ. 117.

సీ. తమ్ముఁ దోషాప్తి గ్రమ్మి మూపిన ఱట్టు
వయసాలుఱను కొట్టొనర్చు కొఱఁత ...
బిల్హ 1. 37.

ఆ. ఆలిమాటకొఱకు బేలయై కోడలిఁ, గొడుకుఁ
బోవఁద్రోచుకొనియె నతని, కేఁటిమగతనం
బిసి కడుఁగొదలేని, ఱట్టునొందె నింక
నంతులేల. అచ్చ. రా. అయో. 86.

అం. భా. 1. 116.

2. ఆఘోషణము, గోల.

జ. ఱట్టువెట్టు.

ఱట్టువెట్టు. స. క్రి (√ఱట్టు + పెట్టు) వంచించు, మోసపుచ్చు.

గీ. అన్నియు మఱచెఁగాఁబోలు వెన్నుఁ
డాత్మఁ,గోరి తాఁ జాయనానైనవారివిడుచు,
నట్టి కృష్ణుఁడు తము ఱట్టువెట్టునవక, యేల
నమ్మిరి పురసతుల్ బేలలగుచు.
భాగ. 10. స్కం. ఉ. 172.

ఱప్పు. వి. చిన్నఱాయి.

గీ. పూని తమతమ కొనివచ్చుభూరుహముల,
కాయగసరెల్ల వెఱఁజాడి ఱాయి ఱప్పు,
దెచ్చువారికి నోరూఁదించు వత్తురు ...
భా. రా యుద్ధ. 265.

చం. పఱుఁబయిఁ బండుకొల్చు విరిపైఁడియుగట్టు
దినుస్సుఱాయి ఱప్పయు మఱిబంటు కాని
సలుఁ బైరముఁ బెయ్యముఁ జేనుజెట్టులో,
నయిన సమస్తసంపదలు నన్ను నితిర్ణకి వెచ్చ
పెట్టఁగా ... కళా. 6. 86.

(ఇట చిన్నరత్నమని భావము)

ఱయిక = ఱవిక = ఱైక. వి. కంచెల, కూర్పాసము.

గీ. కోదమగుబ్బలఁ దావికుంకుమపుఁబూఁత,
విభుఁడు చెంగావిఱయికంచు విడువఁ
బోవ ... దశా. 8. 124.

ఱవఱవ. వి. 1. కోపవికారము, స్పర్ధ.

కం. తివిరి కరవాలు సేకొని, ఱవఱవలెసఁగంగ
నత్తెఱవపై జనుచోఁ, దివజేడలరేఖుద్రిమ్మరి,
పువుఁబోడి యొకర్తు నెయ్యమున నడ్డంబై.
అచ్చ. రా. సుం. 85

చం. కులమునకు రూపము న్దగనికూరిమియుం గల
దానవంచు నీ,వలవల రుక్మిణీరమణి వానిఁ
బెనంగఁగ సత్యభామయుం, గులమును
రూపము న్దగని కూరిమియుం గలదానవంచు
నా,వలఁ బచరింపఁగా ఱవఱవ ల్పొడమె
న్మది వారి కెంతయున్

పారి. 1. 42. వసు 6. 9.

2. మండుటయందగు ధ్వని కమకరణము.

సీ. ఱవఱవమండు నెట్టని చంద్రమల్లెఁచోద్యంపు
గుండాలు చొచ్చువారు ...

క్రీడా. 1 142.

ఱవిక = ఱైక వి (క ఱవికె, త ఇరవిక్కై)
కంచెల, కూర్పాసము

చం ఱవికయుఁ బట్టుపుట్టము చెఱంగు మఱుం
గయి యున్కిఁ జేసి . నైష. 6 131.

చం. కలయఁగఁ జంద్రకావిఱవికంబలెఁ గుంకుమఁ
బూసి చూడు మో,పొలఁతుక వాదు
నేర్చినన ... విజ. వి. 2. 92.

సీ. .. కంచెల ఱవిక ఱైక యననడరు ...

ఆం. భా. 2. 155.

ఱవ్వ వి. నింద, దూఱు.

కం. ఇవ్విధమునఁ బ్రతిదినమును, నవ్వెలఁది
చరింపఁ గొంద ఱతిదూషకులై, ఱవ్వలు
సేయుచు వోరుల, గ్రొవ్వునఁ జాపంబు
పంచికొందరు వరుసన్. భోజరా 3. 95.

సీ ద్విజరాజులఁ గులాయవితతిఁగూర్చు మిటారి
దితికి రతిప్రేమఁ దెచ్చు ఱవ్వ ...

రా వి 3. 3.

(ఇట నిందాహేతువని భావము)

ఉ. ... ఇవ్విధమెల్ల నెచ్చెలుల కేర్పడఁజెప్పిన
దిట్టకూళలై, ఱవ్వలఁబెట్టి యండఱు వినం
గడు జామునఁ ద్రుళ్లకొంచుఁ దా,ఱవ్వల
ఱవ్వలంబఱపి యంకిలి సేయక మాననేర్తురే.

రసిక. 4 11.

జ : ఱవ్వచేయు, ఱవ్వలాఁడి, ఱవ్వాఁడు.

ఱవ్వచేయు. స. క్రి (ఱవ్వ + చేయు) నింద
పాలుసేయు.

ఉ .. ఇంత యెఱుంగలేక తా,నే నను ఱవ్వ
చేసినఁ దృణీకృతమింతె శరీరమొక్క
మ్మట్టయిన సమానదుఃఖ మెనయం దనకాపుర
మెత్తిపోవదే. శుక 2. 133.

ఱవ్వలాఁడి వి (ఱవ్వలు + ఆఁడి) నిందించు
వనిత.

వ ... కిఁకిఁ నవ్వు జవ్వనంపు ఱవ్వలాఁడుల ...

ఉ. రా. 4 163.

ఱవ్వాఁడు స. క్రి. (ఱవ్వ + ఆడు) నిందించు.

(శ. ర).

ఱా

ఱా. వి. వృత్తియందు 'ఱాయి' శబ్దమునకు మీఁది
వర్ణము లోపింపఁగా మిగిలిన రూపము

కం. ఆ పారావారము ఱా,రూపై రథమరుగు
నంత ద్రోవ విడిచినన్ ...

ఉ. హరి. 2. 44.

గీ. అట్లు తడవుగఁ గొల్చి సాష్టాంగ మెరఁగి,
గర్భమంటపిఁ గడిగిన కలుషజలము, లోని
ఱాతొట్టనిండి ... ఆము. 6. 8.

గీ. పచ్చఱా మానికంబుల పళ్లెరములు ...

నైష. 6. 122.

రాఁగ వి. (సం. రండా.) 1. జారిణి, రంకుటాలు.

గీ. పూను మీమెయి భోగంబు భూషణంబు,
సెజ్జ కీవని యారాఁగ యొసఁగ రాఁగ ...
సారంగ. 2. 84.

విశే. 1 ధూర్తుఁడు, ధూర్తురాలు, ధూర్తము.

గీ. అనుడు నారాఁగ యుక్తిను ననఘు పలుకఁ,
జలిపి యేపెట్టు లిడనేర్తు ఋణము తోవ,
వంటఁగాపింతు భుజియించి వలపు నెడకు,
వేఁడు నా విని సతిఁబల్కు రాఁగవడుగు.
పాండు 4 154.

సీ. రాఁగ లై మే మీఁ బక సపత్నులఁగూడి
చెలువుని కన్నుసన్నల మెలంగి ...
పి. శకుం. 3. 190.

చం. కరపసు లేఁగ లేఁగపులితండము నెత్తుటి
గౌలికై హుళాహళిమెయి రాఁగ రాఁగ
లయినట్టి వృతుకంబులు క్రొంబొదల్
దొదల్, చిలుకుమనీఁగ ...
సారంగ. 3. 117.

2. ఉద్ధతుఁడు, ఉద్ధతురాలు, ఉద్ధతము.

సీ. సాటిసేయఁగవచ్చు భాగీరథి నశంబు ముట్టి
పెన్ రాఁగయై మురియకున్న ...
వరన. 1. 90.

సీ. పరరాజు రాఁగైనఁ బ్రజల కాపరి తప్పు
ప్రజలు మర్త్యయులైనఁ బ్రభువు తప్పు ...
రామలిం. 43.

చూ : రాఁగతనము, రాఁగతుంగ.

రాఁగతనము. వి. (√రాఁగ + తనము.)
1. ఔద్ధత్యము, పొగరుఁబోతుతనము.

ఉ. అంతుఱుమీఱి మిక్కిలిగ రాఁగతనంబున
దొమ్మిచేసి దుర్దాంతపరాక్రమోన్నతులు
దానవదైత్యులు వేల్పువెజ్జ ధన్వంతరిచేతి
దుగ్ధమయవార్ధి సుధారసపూర్ణకుంభమున్,
సంతవకట్టి పుచ్చుకొని చయ్యననేగిరి నిర్వి
శంకతన్. భీమ . 26.

2. ధూర్తత్వము.

కం. రేరాఁగతనమునను వద,రే రావిల్కలను
సైఁతురే రాజముఖుల్ ...
అ ని 4. 72.

రాఁగతుంగ, వి. (√రాఁగ.) భద్రముస్తకము.
(వ్యా. వి.). (శ. ర.)

రాకట్టు. వి. (√రాయి.) నెలకట్టు, శిలారత్నాది నిబద్ధభూమి

శా. ఆకప్రంపుటనంటి మూఁక నడిచాయన్
మించు పన్నీటి కేళాకూళిం గిలకించి యాద
రని జెల్వంబైన చెంగల్వ రా,రాకట్టుం
దెలిచల్వ దిన్నెఁ గని యారామెంత సౌఖ్య
ప్రదం బై కన్పట్టిన దీ స్థలం బనుచు దైత్య
స్వామి యందుఁడఁగన్. ఉ. రా. 4. 166.

రాగుండియ. వి. (రాయి + గుండియ.) రాతి వంటిగుండె, కఠినహృదయము.

ఉ. చండకరాన్వయాంబునిధిచంద్రుఁడు భూ
రమణుం డతండురా, గుండియవాఁడు వేలు
పులకోటుల సంఖ్యలుభూతధాత్రిపై, నుండఁగ
నీక కాశిపురి నొక్కఁడు రాజ్యము సేయు
బెట్టు? లీ, ... కాశీ, 5. 300.

రాచే. స. క్రి. రాపుడుచేయు.

ద్వి. ఏచిన గురుభక్తి నెల్లలోకముల, రాచిన
కొడుకు నాఁడిడఁ బంపుకొంటి ....
రం. రా. అయో. 126 పొ. 8 పం.
(శ. ర. పా.)

చూ : రాపు, రాపుఁదనము.

రాతికొఱుకు. వి. (రాయి + కొఱుకు.) మత్స్య
విశేషము.

సీ. వాలువ ముకుదమ్మ వల్లెగండెర నత్తెగుజ్జ
బేడిస రాతికొఱుకు మడిస ....
వేం. పంచ. 1. 294.

జాతిగుండె(డము). వి. (జాయి + గుండె) [illegible] (శ. ర.).

జాతిగౌరక వి (జాయి + గౌరక) మత్స్య విశేషము.

సీ. మినికొల్లుపుజలేటి మీను తొల్లిక జాతిగౌరక మాపుంపముకు గుంటమిడుకు ...

[illegible]

జాతినార. వి. (జాయి + నార) ఓషధివిశేషము (శ. ర.)

సీ. ... త్రిఫలములు నాగకేసరములు ద్రాక్ష పండ్లును జాతిపువ్వును మంచిజానినార ...

చికి. 2 (2 ని)

జాతిపోఁచి వి (జాయి + పోఁచి.) ఔషధ విశేషము (శ. ర.).

జాతిపువ్వు. వి. (జాయి + పువ్వు.) అశ్మ పుష్పము, ఒకానొక గంధద్రవ్యము.

అ. వరుని విందుచేత వారి గర్భముగట్టె, జాతి పువ్వుచేత [illegible]గట్టె ...

వేమన. [illegible] (ద్రా)

సీ. ... త్రిఫలములు నాగకేసరములు ద్రాక్ష పండ్లును జాతిపువ్వులును మంచిజానినార.

చికి 3. (2 ని)

జాతియులి వి. (జాయి + ఉలి.) జానెయులి. (శ. ర.)

జాతివదనిక. వి (జాయి + వదని[illegible]) [illegible] బుట్టు వదనిక.

అ. వెదుదు ద్రావి జాతివదనిలో [illegible], జల్లి మెరపుజాలుఁ బాజ[illegible] .

యయా. 1. 31.

జాతివాలు. వి. (జాయి + వాలు) పట్రాయుధము.

శి నెత్తుపులఁ బోఁగి బరవంపు నేలఁ ద్రెళ్లి, సోఁకుదొంతెయొప్పె గట్టుఁ సూఁడు జాతి, వాలు చేఁబడ్డ జేసురువాఁసుగములతో నెన యు మేటిగుబ్బలితో దొరయుచు.

అచ్చ రా. యు. 558.

జాపు. వి. (√జాచు.) ఒరయిక. (రూ. జాపుఁదనము.)

జాపుఁదనము. వి. (జాపు + తనము. స్వార్థమున) రాయిడి, ఘర్షణము.

ఉ అంకెలు గర్జలై యడర జాపుఁదనంబున నెందుఁబర్వి దిక్కుంభివిలోక వైద్యుత కృశానుశిఖల్ దెసలెల్లఁ గప్పఁగాఁ, బొంకముతోడ విస్ఫురద పూర్వవలాహక భంగిఁబొంగి ... హరి. పూ. 8. 44.

జాపువ్వు = జాపూవు. వి. (జాయి + పువ్వు.) అశ్మపుష్పము, జాతిపువ్వు.

మ. ... జవ్వాది, పిల్లులు పేల్కుఁంచెలు పుట్టతేనె సవరాలున్ జల్లులున్ బంది, కొమ్ములు జాపువ్వును జీడిపప్పు మయివంబున్ గోరజం బాదిగన్. ప్రబంధ. 136.

జాపూవు = జాపువ్వు. (√జాయి.) వి. శైలేయము.

గీ ... జాపూవసంగ, వశ్మపుష్పంబు వెం యును ... ఆం. భా. 2. 61.

జాబొమ్మ వి. (జాయి + బొమ్మ.) జాతి బొమ్మ, శిలావిగ్రహము.

[illegible] జాబొమ్మకు గిలిగింతలు, నీకు[illegible] బేలుపంచి నేడదె చుట్టంబై బమయించెను వన్నున్. సాజానే జాబ వాని సరసకుఁ డనుకే.

ప్రబంధ 630.

ఱాఘోరరక్కసుఁడు. వి. (ఱాయి + ఘోర + రక్కసుఁడు) అశ్మవతుఁడు.

సీ. పోనీక తఱిమి ఱాఘోరరక్కసు బొమ్మ
బెడిదంపు పిడికిటఁ బొడిచిపొడిచి ...

అచ్చ. రా. సుంద. 104.

ఱాయి. వి. దే. 1. పాషాణము, కల్లు.

కం. నాయుల్ల మరయ నినుమో, ఱాయో కాకిట్లు
రూపఱక విననోర్చెన్ ..

భార. భీష్మ 3. 419.

కం ... తద్భ్రాసుతము హాళిఁజేసి ఱాలు
చూర్ణంబయ్యెన్. భార. ఆది 5. 114.

ఆ. పిన్ననగవుతోడఁ జెన్నెసలారు సౌభద్రు
మొగముఁ జూడఁబడయకున్న, వాఁడ నా
మనంబు ప్రయ్యలై పోదిది, ఱాతఁజేసినది
యొకో తలఁప. భార. ద్రో. 2. 249

శా. ఱాలన్వైచె సురారి యొఁడొరుల మీఱం
బాఱి యయ్యుద్ధమున్ ... పోరుచున్.

ఉ. హరి. 1. 175.

2. పర్వతము

కం నకులునిఁ దాకి వికర్ణుం, డొకపరి యైవను
బెనఁగ నోపక తిరిగెన్, సకలబలముఁ
జూడఁగ ఱాతికిఁ బైకొని యడరి తగరు
దెరలిన మాడ్కిన్ భార. ద్రో. 3. 255.

3 వి మణి, రత్నము.

ఉ. కల్పకుజంబులం దెగడుఁ గామగవిం ప్రహ
సించు వట్టి సంకల్పపు ఱాయి నవ్వు శిబి
కర్ణులబాగము నేపగించు నస్వల్పవదాన్య
విశ్వజనవల్లభుచేసిరి నొందు యక్షరాట్క
ల్పవిదూషకప్రతతి గర్విత రాజసభాంతరం
బులన్. కావ్యా. 2 91.

సీ. ఇడినట్టి మణిముష్టి గృహుల యారతి కెంపు
రాల నేకలయు ద్వారాలఁ జల్లి ...

ఆము. 6. 94.

సీ. జేజేల రాఱాల చెలువంపు గృహపాళి
కటిక చీకటిగుంపు గరిమనింప ...

దశా. 1. 362.

జ : ఱాట్టు, ఱాగుండియ, ఱాతికొలుకు, ఱాతిగుండె, ఱాతిగోరక, ఱాతినార, ఱాతిపాఁచి, ఱాతిపువ్వు, ఱాతియులి, ఱాతివదనిక, ఱాతివాలు, ఱాపువ్వు, ఱాపూవు, ఱాబొమ్మ, ఱాఘోరరక్కసుఁడు ఱావేల్పు.

ఱావేల్పు. వి (ఱాయి + వేల్పు) ఱాతితోఁ జేయఁబడిన దేవవిగ్రహము, శిలాప్రతిమ.

ద్వి వారక [illegible] పోయు వా[illegible] ప్పఁజూ[illegible], వేరశ
ఱావేల్పు నిలిచినరీతి . .

ద్వి హరిశ్చ. పూ. 1158 వం.

ఱి

ఱింగు¹ = రింగు¹ వి. వస్త్రపుఁగుచ్చె

చం. ... కెంపుమీఱిన నునుఁబట్టుఁజేలఁ గటి
ఱింగులువాఱఁగఁగట్ట [illegible] ...

హర. 5. 69.

ఱింగు² = రింగు² వి 1. వింటినారిధ్వని కను
కరణము.

ఉ. ఱింగను మ్రోఁగ మ్రోగుచును ఱెక్కల
పాములువోలె శారచే, సింగిణివింట వెల్లి
గొను చిత్రశరంబులు సూతనొంచి ..

పా[illegible] 16.

2 పక్షు లెగురుటయందగు ధ్వని కనుకరణము.

ఉ ఱెక్కలమీఁద నమ్మునిఁ ఱింగన సుస్వర
వీథినేగి యా, చక్కెరబొమ్మ పాద జల
జమ్ముల సన్నిధిఁ జేర్పునేర్పునన్.

రసిక. 1. 136.

కం. నింగికయి ఖంచెఱొత్తి వెసం గోయని
యార్వఁ బక్షసంహతి గదుల్, ఱింగని
మ్రోయ ... వసుచ 4. 59.

3. రాట్నపుధ్వని కనుకరణము.

గీ. ... కూర్చుండి రెడ్డిపడుచు, ఱింగుఱింగున
రాట్నంబుఁ ద్రిప్పుచుండె ....

ఉ. హరిశ్చ. 4 24.

ఱికము = రికము. అవ. భావార్థమునందు వచ్చు ప్రత్యయము.

కం. తెఱకువఁగుచమండలమును, మఱపిఱుఁదును
ఘనముచేసి మధ్యమునకుఁ జే,దఱికమొసఁగె
నని యజు వం,చఱు దూఱుటమానెఁ
జూలు దాల్చుటవలనన్. భోజరా. 3. 130.

గీ. పాండవులు ధార్తరాష్ట్రులుఁ బుండరీకనేత్ర
చుట్టఱికంబున నీకు నొక్క, రూప ...

భార. ఉద్యో. 3. 126.

ఱిక్క. వి. పశువులను దోలునపుడు నోటఁజేయు ధ్వని (చూ. ఱిక్కవెట్టు. ఱిక్కవైచు).

జ : ఱిక్కవెట్టు, ఱిక్కవైచు.

ఱిక్కవెట్టు. అ. క్రి. (√ఱిక్క+పెట్టు.) పశువులను దోలునప్పు డొక విధమగు ధ్వనిచేయు.

ద్వి. కుక్కలఁ బిలుచుచు ఱిక్కవెట్టుచును,
నెక్కొన నొంగాల నిఱుచుచుఁ జనుచు ...

బస పు. శి. 1120 పం.

ఱిక్కవైచు. (√ఱిక్క+వైచు.) అ. క్రి. అశ్వాదులను దోలుటయందు నోటఁ జప్పుడుచేయు.

సీ. ఱెక్కమొవల్ తాఁచి ఱిక్కవైచినఁజూఁగి
తెఱపులు వఱపెడు తేజిపొఁజు ...

రంగా. 1. 137.

ఱిక్కించికొను. స. క్రి. (ఱిక్కించి + కొను, స్వార్థమున.) నిక్కించుకొను.

సీ. ఱిక్కించికొని యున్న ఱెక్క మొత్తము
తోడి యొడలుజాడించి నెవ్వడి విదుర్చు ...

నైష. 2. 5.

ఱిక్కించు. స. క్రి. (√ఱిక్కు.) నిక్కించు.

సీ. చెవులు ఱిక్కించి చూచి ముని గాల్వడి నెత్తి
కొట్టుఁ దేజులఁ జాపకట్టువడఁగ ..

రాజ. చం. 275.

సీ. వనిఁ జీమ చిటుకన్న పడిలేచి చెవులు
ఱిక్కించి తానట్టె యాలించి వినును.

చంద్రా. 292.

ఱిక్కు. అ. క్రి. నిక్కు. (చూ. ఱిక్కించు.)

జ : ఱిక్కించికొను, ఱిక్కించు.

ఱిచ్చ. వి. 1. నిశ్చేష్టత.

ఆ. అజ్జులాడి యూగి ఱావడి సభలోన, ఱేసి
పోరిలోన ఱిచ్చఁబోఱసి, ఱెన్నమడుగు
పుడమి ఱేండ్ల నేల మఱింప, మనకు విశ్వ
నాథుఁ డొవరియుండ. కావ్యా. 7. 46.

కం. సారెఁ బగచాటి పలుకం,గా ఱిచ్చఱి విఱిగి
పోవఁ గాల్లాడక యా,భూరమణసుతుఁడు
సద్గుణ,హారుం డటనిలిచి యిట్టులనుఁ బటు
బుద్ధిన్. సారంగ. 2 138.

2. విసుగు, నిర్వేదము.

గీ అతివ పూర్ణేందుభీతిఁ దదశ్మశాలఁ, దెండి
యతఁ డందు నినుమడి తీండ్రఁదోఁప, మింటి
పఱుమంట కాకని యింటిపైకిఁ దెచ్చు
కొంటి నటంచుఁ బెన్ ఱిచ్చ వెడలు.

అము. 5. 146.

జ : ఱిచ్చపాటు, ఱిచ్చవడు.

ఱిచ్చపా(వా)టు. వి. (ఱిచ్చ + పాటు.) మ్రాన్పడుట, నిశ్చేష్టత.

ఉత్సాహ ... ... యద్భువిష్యుఁ డుల్కిచ్చలోనఁ
గందళింప నెందుఁజొత్తునంచు మేన్,ఱిచ్చ
పాటు నొంద నత్తఱిం జరించె నగ్గలడన్.

వేం. పంచ. 1 615.

మ. ... అ,త్యనుషంగస్థితి ఱిచ్చపాటొసఁగ ...

మను. 2. 30.

చం. అన విని ఱిచ్చపాటు సకలాంగములం గడ
లేని దైన్యమూనమున మన్యువేగము మనం
బున క్రమ్మఁ గ నమ్మహీశుఁ డల్లను ...
హ. వ. [illegible], అం. [illegible] 1. [illegible]

ఱిచ్చవ(ప)డు అ. క్రి. (√ఱిచ్చ + పడు)

1. నిశ్చేష్టతనుపొందు

కం. చిమ్మినతుఁ దోడు గరువలి, వచ్చినక్రియ
భీముఁ డదె వానవి [illegible]మ్మైత్త, వచ్చిన మన
మోహాంధాళి, ఱిచ్చ[illegible]
కొం[illegible]ప్పెన్. భార. ద్రో 1. 561.
భార. భీష్మ. 2. 540.

ఉ. కన్నుల నీరునించుఁ బులకంబులు దాల్చు
వహించుఁ గంపమున్, విన్నదనంబు నొందుఁ
[illegible]డు విస్వరతం బలవించు ఘర్మబిందుసం
పన్నతఁ జెందు ఱిచ్చవడియుండును మూర్ఛిలు
నంత నింతి పైకొన్నటులైన లేచు నగఁ
గుందుచు భూపతి సాత్త్వికార్తిచేన్.
కవిరా. 5. 268

ఆ. వచ్చి ఱిచ్చవడియె వచ్చెరువందుచు, న
చ్చకోరనయన వచ్చుటరసి ...
కళా. 3. 182.

2. వెనుదీయు, భయపడు.

వ. దుష్యంతుం డలంతులంబోవువాఁడు కాఁడు వాఁడితూపుల వేఁడిమిఁ జూపక మూఁడు కన్నులవాఁడు వచ్చిన ఱిచ్చపడండు.
పి. శకుం. 2. 31.

కం. అనిరుద్ధుండును ఝషకేతనుఁడు బలుఁడు
సాంబుఁడు ముదగ్రస్ఫూర్తిన్, ఘనబాణ
జాలముల నొంచిన నాతఁడు ఱిచ్చపడి విచే
ష్టితుఁ డయ్యెన్. చిత్ర. భా. 7. 96.

కం. అచ్చావ నాపతోడమ, ఱిచ్చపడక మొనసి
తుదిని ఱేకెత్తి వడిన్, విచ్చెం జంపకముకు
కము, చెచ్చెర మఱి నువ్వుఁ బువ్వు స్నేహం
బూనెన్. [illegible]. 2. 85.

ఱిప్పు = ఱిప్పున. వి. ఎగురుటయందగు ధ్వని కను
కరణము.

కం. ఆ[illegible] కామ్ము నెత్తుక, ఱి[illegible] బదలు
నను నెఁసి జేసిన కడఁకన్, [illegible] జను
లటె నోరయుడు, ఱప్పు [illegible] వాని
[illegible] చేసెన్. [illegible] 50

ఱిమ్ముత్త స. త్రి. (చిమ్మటగ్రోవి [illegible])
చిమ్ముత్త. (శ. ర.)

ఱివ్వు = ఱివ్వు. వి. 1. [illegible]యందగుధ్వని
కనుకరణము.

సీ. వింట ఱివ్వున నేఁగు [illegible]
దగిలి పేలపుమూవు నెగులుఁ బూన ...
చంద్రా. 6. 92.

2. ఉవ్వు[illegible]యందగుధ్వని కనుకరణము.

వ. .... రాళ్ల వడిసెల్లఁ బెట్టి చేకొద్ది త్రిప్పి
ఱివ్వుఱివ్వున ఉవ్వుచు ....
పాండో. 2 22.

3. వీచుటయందగు ధ్వని కనుకరణము.

సీ. ... [illegible]వాధి విసము లప్పళముఁ బూనిన
వాయు విసరంబు ఱివ్వున [illegible] ...
చిత్ర. భా. 2. 34.

4. ఎగురుటయందగు ధ్వని కనుకరణము.

సీ. బడివాయ కిల నగప్రతతితో ఱివ్వున నెగిరి
నశై తోఁచు మగువలార ...
వసు. 4 59

ఱు

ఱు. అవ. కొన్ని శబ్దములకువచ్చు బహువచన
ప్రత్యయము.

ఉదా: విలుకాఱు. పగఱు. మొ.

ఉప్పు. స. క్రి. విసరివైచు, ఉవ్వు.

చం. కరినిభయాన లోఁకమొగిఁ గ్రమ్మ్రుచుఁ
దమ్ముల ఉప్పఁగోరుచున్, గరముల పార
సారసయుగంబు ధరించిన కన్యకామణీ,
శిరమున హేమకుంభములచే జలమార్చిరి
పాణిపద్మబం,ధురజయలక్ష్మికిన్ ముదముతో
నభిషేకముచేయు వైవడిన్.

భాను. 2. 84.

(శ. ర. పా. ఉవ్వఁగోరుచున్, ముద్రిత. పా.)

ఉవ్వు = ఊవు. వి. 1. వీచుటయందగుధ్వని కనుకరణము.

సీ. ... ఉవ్వునఁ బడి నెఱ్ఱప్పెను గాలిలో
గముకుంచనంగా చిమ్ముగముల దొరఁగె ...

ద్వా. 10. 44.

ఉ. ఉవ్వన బ్రేఁకతో నెదురెఱుంగని వీఁకఁ
బరా[illegible] ఉద్ఘనత
రారుణ దారుణనేత్రరోచులన్, నివ్వెఱఁ
గంది కాల్కొనఁగనేరక మేదినిఁగూలె ...

భోజరా. 3. 200.

2. కూలుటయందగు ధ్వని కనుకరణము.

కం. తూలుచు సోలుచు వ్రాలుచు, ఓలుచుఁ
జాటి పనరుచును ఉవ్వనఁ గూలెన్ ...

భా. రా. అర. 2. 383.

స. క్రి. విసరివైచు

సీ. ... డిండిమంబుల కుబ్బ గండాల్పదావ
మేలులుగఁ దర్వహుతాల ఉవ్వి ఉవ్వి ...

అము. 2. 24.

జ : ఉవ్వఁబులుఁగు.

ఉవ్వఁబులుఁగు. వి. (ఉవ్వ + పులుఁగు.) ఖంజరీటము, కాటుకపిట్ట.

ఊ

ఊవు = ఉవ్వు. స. క్రి. విసరు, విసరివైచు.

సీ. పసలేదు నిలరోయి పాతకులారని దేవా
యుధంబులు ఊవుచాఁడు ...

అము. 6. 77.

ఎ

ఎక్క. వి (క. ఎక్కె.) 1. పక్షియొక్క పక్షము, గరుత్తు.

ఉ. ఎక్కలు సించి కంఠమున ఱేకులు వాపి
శిరంబు వ్రచ్చి పేఁకుక్కునఁ గ్రొంచపుంచమును
నెడ్డుగలంగఁగఁ జేసి ...

భా. భీష్మ. 2. 30.

సీ. తేఁటి ఎక్కలకప్పుఁ దెగడెడు కొప్పు
బాగుమీఱఁగ వన్నె పాగచుట్టి ...

విక్ర. 8. 7.

మ. ... ఎక్కలు ముక్కులన్ దుద నప్ప
ళించు సరసిం గాన్పించు నాత్మాంగమ్మం
తిలకించుం బతియంచుఁ గోకి యొకఁడుంతేఁ
గంతు సంతప్తయై. ఉ రా. 4. 158.

2. పర్వతము యొక్క పక్షము.

ఉ. ఎక్కలతోడికొండల నెటిం దన పెడ
వడంచితొన్న నీ, నెక్కి జలాప సంపనోదా
యీ జలపూరము పేర్మి యంతయున్ ...

నృసిం. 1. 38.

3. రెండుగా విభజించిన తలుపు యొక్క భాగము. (చూ – ఎక్కతలుపు.)

4. పొగాకు మొదలగువానిలోని యొకభాగము. (వ్రా. వా.) 5. భుజము.

వ. ... గళంబుల ముంజేతులిడి పెడమఱనొక్క ఎక్కవిఱిచి పడవైచియు ...

కళా. 3. 278.

వాడుకలోని ప్రయోగవిశేషములు. 1. ఱెక్కచాపు = అంతరీయమును ఉత్తరీయమును కలసియుండు వస్త్రము. 2 వాఁడు ఱెక్కలమీఁద జీవించుచున్నాఁడు 3 ఱెక్కాడిన డొక్కాడును. 4. అతఁడు పిలువఁగానే ఱెక్కలు గట్టుకొని వ్రాలును. 5. ఱెక్కలు ముక్కలుచేసికొని కార్యము సాధించినాము.

జ : ఱెక్కకట్టు, ఱెక్కకట్టెలపక్కి, ఱెక్క[illegible], ఱెక్కతిరుపు, ఱెక్కతేజీ, ఱెక్కపాయలు, ఱెక్కప్రాసంగు, ఱెక్కలపోతు, ఱెక్కలబొల్లఁడు, ఱెక్కసామ్రాణిదంట.

ఱెక్కకట్టు వి. (ఱెక్క + కట్టు.) పక్షముల కూర్పు. (ఇది మీసకట్టు వంటిది. చూ ఱెక్కకట్టెలపక్కి.)

ఱెక్కకట్టెలపక్కి. వి. (ఱెక్కకట్టె + ఎల + పక్కి.) గరుత్మంతుఁడు.

సీ తావితాల్పరిపగదాయకూటపుదిండి, ఱెక్క
కట్టెలపక్కి జక్కివాఁడ ...

ప్రబంధ. 2 అచ్చతెనుఁగు పంచరత్నసీసములు.

ఱెక్క(ల)తలుపు. వి. (ఱెక్క(లు) + తలుపు.) రెండు పక్షములుగల తలుపు.

సీ. ఒకట వేవలిమడ్చి యొక్కకేల ఘృతాచి
గాజో ఱెక్కలతలుపు గడియపుచ్చె ...

హర 7. 137.

ఱెక్కతిరుపు వి (ఱెక్క + తిరుపు.) సుళువము

కం. ఇఱువెకలి మానవుఁడు తన, తలఁచినతావు
నకుఁ జేరుదాఁకను నేయం,కిలిలేక ఱెక్క
తిరుపు, వలయును శాకునికవరుల వచనవిధ
మునన్. పి. శకుం. 1. 131.

ఱెక్కతేజీ(జి) (√ఱెక్క.) వి గరుత్మంతుఁడు.

సీ. ఱెక్కతేజీలపై నెక్కి మిన్నులుముట్ట నందందు
వడి.దోలి యాడువారి ...

చిత్రభా. 4. 124.

ఱెక్కపాయలు. వి. బ. (ఱెక్క + పాయలు.) ధాన్యవిశేషము. (శ. ర, బ్రౌ, వా.)

సీ ఱెక్కపాయలు కాకిఱెక్కలు పుష్పమంజరులు
సీతాభోగపరులు ...

హంస. 4. 128.

ఱెక్కప్రాసంగు. వి. (√ఱెక్క.) [illegible]విశేషము

వ. .. ఱెక్కప్రాసంగు దొండముకుప్పవడియు ..

కాశీ 3. 23.

ఱెక్కలపోతు. వి (ఱెక్క.) పక్షివిశేషము

సీ. కాకియును గోరవంకయును ఱెక్కలపోతు
నేటిరింతయు దాఁటె నెడమదెసకు ...

ద్వా 1. 231.

ఱెక్కలబొల్లఁడు. వి. (ఱెక్కల + బొల్లఁడు.) ఱెక్కలుగల బొల్లిగుఱ్ఱము, గరుత్మంతుఁడు.

సీ. ... ఱెక్కలబొల్లని నెక్కువేల్పవ శేష
శయ్యపైఁ బవళించుఁ జంద్రధరుఁడు ...

వరాహ 9 58.

ఱెక్కసామ్రాణిదంట. (ఱెక్క + సామ్రాణి + దంట.) వి. మన్మథుఁడు

మ. ... తావరే యీజపా,కలనాశంద్రు
మునీంద్రు నంచుఁ బొగరెక్కన్ ఱెక్కసా
మ్రాణిదం, టలివన్ దాఁటుచుఁ దన్మనో
ధవము దండన్దండ నేతేరఁగన్.

చంద్రా. 3. 98.

ఱెక్కాములు వి. బ ధాన్యవిశేషములు.

సీ. రామబాణాలు ఱెక్కాములు వెన్నముద్దలు
జిలశ్రబుడమలు దాళువాలు ...

హంస 4. 128.

ఱెన్న. వి, కలఁత, సంక్షోభము.

ఆ. ఉజ్జులాడియోగి ఊవడిసభలోన, జేసి పోరి
లోన బిచ్చబోఅసి, ఱెన్నపడఁగు పుడమి
ఱేండ్ల నేలనుతింప, మనకు విశ్వనాథుఁ
డొవరియుండ. కావ్యా 7. 46.

ఱెప్ప వి. పక్ష్మము, నేత్రచ్ఛదము

ఉ. ఎప్పుడు వెయ్యేడం బోదివి యుండఱకుం
దగనీవు కంటకిన్, ఱెప్పయుఁ బోలె
మాటయి నెఱిం బనలాంసి యొజ్జచాడ్పునం,
ఱెప్పచు .. భార. ఉద్యో 4. 114.

ఉ. ఱెప్పలువాల్ప కప్పుడమి ఱేని మనోహర
మూర్తి నిచ్చెలుం, దప్పక చూచిచూచి ..
నైష. 1. 67

ఉ. ముప్పిరిగొన్న వాచవుల మోహమొకింతయుఁ
దప్పనీడు కన్, ఱెప్పల విప్పనీ దొకతఱిం జెమ
రాఱఁగ నీదుమేన ... వసు 6. 98.

సీ ... పక్ష్మంబు వెలయు ఱెప్పం చవంగ ...
అం. భా. 2. 144.

జ ఱెప్పపాటు, ఱెప్పలెత్తు, ఱెప్పపెట్టు.

ఱెప్పపాటు వి. (ఱెప్ప + పాటు.) నిమేషము, ఱెప్పమూయుట. (శ. ర., బ్రౌ.)

ఱెప్పలెత్తు అ. క్రి. (ఱెప్పలు + ఎత్తు.) ఱెప్పలు విప్పు.

ఉ. పాడదు చల్లఁగా జిలుఁగుఁబాట విపంచి
వహించి యెప్పుడుం, జూడదు కూర్మి నెచ్చె
లుల సొగసమంగవ ఱెప్పలెత్తి ...
కవిరా. 3. 75.

ఱెప్పవెట్టు అ. క్రి. (ఱెప్ప + పెట్టు.) కనుమూయు, ఱెప్పవేయు.

గీ. అలిగి విఁపుల వలరమ్ము లాడనేసి, కాక కమ
చూడ్కిఁ దన పాడగన్న ఱెప్పవెట్టకుండంగ
ముందఱ బిట్టునొంప, మదముఁడో పువ తలి
రాకుమూవిఁ బోలె. కు. సం. 9 323.

ఉ. ఆరమణీలలామ హృదయంబున వాదట
నంతకంతకుం, జేరఁగనింపు సంతసముఁ
జెంపువహింపఁగ ఱెప్పవెట్టఁగా, సేరువు
లేక వేడుకలు నిట్టలఁ ద్రోసెడు వాలుఁ
గన్నులన్, వాఁడలేక క్రోలె జవవల్లభ
సుందరు మేనిచెల్వమున్. (కేయూర. 4. 5.)

ఱెమ్మ = రెమ్మ. వి ఉపశాఖ ఒక కొమ్మనుండి పుట్టిన చిన్నకొమ్మ.

సీ. పూరెమ్మవంచుచో జాఱుపయ్యెంట గాంగిలి
మూఁతలాడు గుబ్బల బెడంగు
విజ. వి. ౨. 141. (చి ని)

ఱెల్లు. వి. కాశము, ఒకజాతిదర్భ (వ్యా. వి.).

సీ ఱెలు వెల్లలు సిటఁ బ్రెల్లి ఫేనముపఁడు పయి
పునః ప్రావృడాశయము నొసఁగ ...
ఆము. 4 153.

సీ తూఁడు మేపుడు పుల్లు దూర్పురాయనిజక్కి
మొల్ల క్రొవ్విరి యొత్తు ఱెల్లపువ్వు ..
అచ్చ. రా యు 592.

సీ. ... కాశము ఱెల్లువాఁగను దనర్చ ...
అం. భా 2. 75.

జ . ఱెల్లుచూలి, ఱెల్లుటిల్లు, ఱెల్లుదీవి.

ఱెల్లుచూలి వి. (ఱెల్లు + చూలి.) శరజన్ముఁడు, కుమారస్వామి.

చ. ... తీఁగపేరిక ల్కిమగఁడు ఱెల్లుచూలి,
నెమిలిఁబయి కొన్నమన్నీఁడు ... గుహాఖ్యలు.
అం. భా. 1. 44.

ఱెల్లుటిల్లు. వి (ఱెల్లు + ఇల్లు.) కాశగృహము, ఱెల్లుదుబ్బులతో నేర్పడిన యిల్లు.

మ. ... రెండాఱుచేతుల ఱేఁడుండిన ఱెల్లు
టిల్లు గనుమా దోషాచరగ్రామణీ.
ఉ. రా. 3. 62.

ఱెల్లుదీవి. వి (ఱెల్లు + దీవి.) కుశద్వీపము, శరద్వీపము

సీ. ఱేసిన కడఁకతో ఱెల్లుదీవియు జిడ్డుకడ
లియుఁగడచి రౌక్కవుటొడయని, కడఁ
జని ... అచ్చ. రా. యు. 403.

ఱే

ఱేఁచు. వి. పవనవిశేషము, సుడిగము, సుళ్ళు.

సీ. అమరశక్తి ఱేచు నూతనసాహసాటోప మొం
[illegible] దెపులో [illegible] చెనట ..
(హరి[illegible]) [illegible] వ. 2. 30.

ఉ. [illegible] ఱేఁచు
[illegible] చం, హాసం [illegible] నవల్లితి
గావున నీవుఁ [illegible] సుళ్ళువై, యూనవతిన్కృతో
[illegible] ఁ జూచి ...
భోజ. రా. 6. 346.

సీ. కుంజరేంద్రంబుపైఁ గుప్పించు సింగంబుఁ జెల్లి
ఱే [illegible] సుళ్ళు [illegible] ...
రా. వి. 3. 45.

ఱేఁడు. వి. (సం. రాట్.) బ. ఱేఁడులు, ఱేండ్లు.

1. రాజు, ప్రభువు.

ఉ. ఱెప్పలు వాల్ప కప్పుడమి ఱేని మనోహర
మూర్తి నిచ్చలుం, దప్పక చూచి చూచి ...
నైష. 1. 65.

మ. అనిలో మార్కొను మార్తుఱేండ్లఁ గడు
వెన్నెంబోవఁగా వేల్పు క్రొన్ననవోండ్లం
గవయంగఁ జేసి ... యయా. 1. 50.

కం. ఓ ఱేఁడ నీవు పరుమఖుఁ, గాలిఁ వరుల వెంట
సస్త్రకామినికొఱకై, కాటియపుఁ బడుచు
నావులు, మీఱఁగ వదియుంపఁ జనుటె మేనల
యంగన్. రసిక. 3. 110.

గీ. పుడమిఱేఁడుల నడఁచిన ప్రౌఢ పీన ...
పారి. 1. 49.

పుడమిఱేఁడు = క్షత్రియుఁడు.

2. మగఁడు, ధవుఁడు.

కం. ఱేని యనుమరణమునఁ దన, మేనువెఱిచినట్టి
కాంత మేలిపదవికిం, బాసి నతండును
నరిగి యనూనస్థిరసుఖము లందుచుండుట
విందున్. భార. శాం. 3. 334.

ఱేకు = రేకు. వి. 1. పక్షులయీక.

ఉ. ఱెక్కలు సింది కంఠమున ఱేకులు వాపి
శిరంబు వ్రచ్చి పేఁటుక్కునఁ గ్రొంచ చంద
మగు కొడ్డుగలంగ గఁజేసి .
భార. భీష్మ. 2. 30.

సీ. ఒంటికాలనె నిల్చి యూర్చి మహాస ముఁ
జిగురుఱెక్కల ఱేకు లెగయుచుండ ...
నైష. 1. 100.

2. పుష్పదళము, (చంద్రోదయవర్ణనము.)

సీ. వలువ చెందొవల ఱేకులకు నన్నువెట్టఁ
గోరి కావించిన గుళికయనఁగ ...
భార. ద్రో. 5. 375.

గీ. మెలఁత నిద్దంపుఁ జామపుమీఁద నలరు, ఱేకు
సోఁకినఁ గందఁజాలెడు తనువుతో, మేను
దీవియ యిబ్బులు కానలోన, నేలిఁ ద్రిమ్మ
రుచో నెట్లుతోర్వఁ జెపుమ.
అచ్చ రా. అర. 101.

3. లోహపుతగడు.

ఉదా : బంగారు ఱేకు, రాగిఱేకు.

4. అంచుకమ్ములు లేని వస్త్రము. (శ. ర.)

ఉదా : దుప్పటిఱేకు.

జ : ఱేకుమడఁచు, ఱేకెత్తు.

ఱేకుమడఁచు. స క్రి. (ఱేకు + మడఁచు.) అణఁగఁద్రొక్కు.

చం. గురుకుచగుబ్బచన్నుఁగవ గోరుపు లాడును
బుట్టచెండ్ల బొంగరముల నొక్క లాగఁ
గొనుఁ గైరవపుం బలు సంగడంబులన్,
దరలక యెత్తిపట్టి జిగిఱాళవుఁ జిప్పొనొత్తి

యాడుఁ డా,మరవిరిమొగ్గగుత్తిఁ బలుమాఱును
ఱేకుమడంచు నెంతయున్.

చంద్రా. 2. 132.

ఱేకెత్తు అ. క్రి. (√ఱేకు.) 1. విజృంభించు, చెలరేగు, దళము పైకెత్తినట్లు.

కం. అచ్చాన నాఁగోదను, జిచ్చపడఁ మొనసి
తుదిని ఱేకెత్తి వడిన్, విశ్వం [illegible]కముకు
[illegible] చెచ్చెఱ మఱి [illegible]
ఖూనెన్. రసిక. 2. 95.

2. వృద్ధిపొందు.

గీ. ప్రబలె నెగడెను గొనసాగె పరిగెఁ బెరిఁగె,
వనఁగ ఱేకెత్తె [illegible] వృద్ధిఁ,
బొందెననుటకు ... ఆం. శే. 5.

ఱేపకడ = రేపకడ. వి. ప్రాతఃకాలము.

గీ. మేదినీధర మిబ్భంగి మిన్నుముట్టి, నిట్టనిలు
మఁడి నూనె [illegible] సద్వృష్టి, దనయనుష్ఠాన
కాలంబుఁ దప్పకుఁడు, బ్రాహ్మణుఁడు
ఱేపకడఁబోలె భానుపాడుపు,

కాశీ. 1. 119.

ఱేపాడి = రేపాడి (ఱేపు + పాడి.) ప్రాతఃకాలము.

ఉ. .... ఎల్లి యేసు ఱే,పాడియు చంద్రశేఖరు
నుపాస్తి యొనర్చి యుపాయనంబుతోఁ,
జూడఁగవచ్చువాఁడ నయి చూచెచె
ముండఁగ నీవువచ్చితో, చీఁడియ ...

హం. 7. 124.

ఱేపు = రేపు. వి. జా. 1. ప్రాతఃకాలము, ప్రభాతము.

ఉ. ఱేపులు భీమలింగము గుఱించి జపం బొన
రించి నిచ్చలున్, మాపటిదాఁకఁ దీర్థముల
మజ్జన మాడుచునుండు వానిఁ బీఠాపుర
కుక్కుటేశ్వరుని డాయఁగఁబోయెడువాని ...

భీమ. 2. 81.

సీ. అతఁడును దదాజ్ఞ మఱియుంగ మదిఁగోరి
రూపించి యొకమరి ఱేపవత్తు,నని పోయి
నడికిరే యర్థితోఁ జనుదెంచు ...

భార. అర. 7. 322.

కం. ... అత్తఱి నొకనాఁడు ఱేపటంతఁ గడం
కన్.

కం. తనకుఁ దగు వేలవేలుపుఁ, బనులెల్లను దీర్చి
ప్రొద్దె పవరముఁ గావన్, వెనుకొని యడవికి
వరిగెన ... (యయా. 3. 115. 116.)

చం. ముకరదినేశులం గలుగు మాఘమునందుల
ఱేపు భక్తితోఁ, వకుటిలవృత్తి గోష్పదము
నందుల నీఁమనైన మజ్జనం, బొకపరి చేసి
పాపియును మత్తమ నాకసుఖంబుఁ బొందు
టల్, ప్రకటితమైన యోగ మిది ...

పద్మ. 2. 163.

2. దివము, పగలు.

కం. అప్పొలఁతి కన్నులందము, తప్పక కన్గొనుచు
నుండి తగ బేడిసమీ, లెప్పుడు వత్తెఱగఁ
బవడ, ఱెప్పలు మోడువకయుండె ఱేపు
న్మాపున్. రసిక. 2. 86.

సీ. ... మాపు వచ్చెదవని ఱేఘవచ్చు ...

భార. అర. 7. 322.

3. వర్తమానదినమునకు మఱుసటి దినము.

గీ. అనిన హేమావతికి నిట్టులనియె హేల,
ఱేపటికి నేఁటిప్రాయంపుఱేపు గలదె,
మోహమెక్కొఁనఁ జక్కని ముద్దుజాణఁ
బొకని బిగికౌఁగిటను జేర్చి యుంచవలయు.

హంస. 1. 100.

జ : ఱేపకడ, ఱేపాడి,

ఱేయు = రేయు. అ. క్రి. 1. విజృంభించు.

చం. కినుకఁ జళుక్యవిశ్వనృపకేసరి ఱేసినచోఁ
గృపాణవం,డనమునఁ గల్గుఁటో సురగణ

త్వము తత్పదవారిజాతవం,దనమునఁగల్గుఁబో మనుజనాథ తతద్భట దర్శనాపలం,బవమునఁ గల్గుఁబో గహనమధ్య నివాసము వైరికోటికిన్. కావ్యా 7. 58.

వ మయూరధ్వజాదుల నైదైదు బాణంబులఁ గంఠగతప్రాణులం జేసిన ఝేసి వాసవసుతుండు వచ్చింపర్మ మర్మంబులు దూఱి పాఱఁ గఱకుటమ్ములు వఱపిన.

జై. భా. 8. 22

ఆ అజ్జులాడి యాగి ఝావడి సభలోన, ఝేసి పోఁలోన టిచ్చుబొఱసి, ఝన్నమడఁగు పుడమి ఝేండ్ల నేల మతింప, మనకు విశ్వనాథుఁ డోవరియుండ. (కావ్యా. 7 46).

2 అతిశయించు.

సీ ఝేసిన కడఁకతో ఝల్లుదీవియు జిడ్డుకడలియుఁ గడచి రొక్కపుటోడయని కడఁ జని ... అచ్చ. రా. యు. 403.

కం. అప్పుడమికాన్పు నెత్తుక, టిప్పునఁ జదలునకు నెగసి ఝేసిన కడఁకన్, గుప్పునఁ జను టెఱ ... అచ్చ. రా. అర. 5.

3. కలహించు.

సుగంధి. ఝేలపూల కేల గోల ఝేయ నిందు లోఁప. బో, నేల తాఁకుము ...

యయా. 4. 21.

ఝంఝారేం. వి. ఆరగ్వధవృక్షము (వృ. వి.). సుగంధి. ... ఝేలపూల కేల గోల ఝేయ నిందులోనఁ బో, నేల తాఁకుము ...

యయా. 4. 21.

ఝోళ్ల = రేవు వి. నద్యాదులయందు మనుష్యులు దిగుట కనువుగా నేర్పఱిచినదారి.

ఆ. ఓడయెక్కి వైళ మొప్పారఁ బయ్యెటి, ఝేవ దాఁట బెంచుఝేని నచట, మిక్కుటంపు నెనరు నెక్కొన వీడ్కొని, మువురుఁ గడఁక తోడ నవలఁజనుచు.

అచ్చ. రా అయో 101.

కం. ఆవనిత చూచుచుండఁగ, వావిరియై పాఱి పాతి వాఁడిశరమునన్, బావా మేఱుమూయని ఝేవులుగా నతని తలగొట్టిగి బోవిడిచెన్. వి పు 6. 63.

(ఝేవులుగా = పాయలుగా, అని భావము.)

ఝై

ఝైక = ఝయిక ఝఁక రైక వి [illegible] కంచెల.

చం. కలఁగిన కొప్పుతోఁ జిటులు గంధముతో విడివడ్డ ఝైకతో ... కళాం. 4. 74.

సీ జాఱు పయ్యెంటతోఁ జంటి ఝైకయు లోఁగ గమకించు గుబ్బచక్కవలతోడ ...

దశా 3 44

ఝౌ

ఝౌచ్చె. వి (క. ఝౌచ్చు.) 1. అనాదరము, తిరస్కారము.

కం. మందులు వెట్టెడియప్పుడు, పొందు వడపి చేత నొడలు పుడుకుచును నయం, బొందఁగఁ బెట్టినఁ గయికొను, సందడి ఝౌచ్చెయినఁ గూర్మిఁ జాలదు పసికిన్. (చి. ని.)

వ. ... రఘువరుల సచ్చరితోచ్చయంబు లుచ్చరింపుచుఁ దొచ్చెంబుల ఝౌచ్చుసేయుచు మెచ్చుచున్ ... రమా 5. 199.

2. అపవాదము.

సీ. ... ఆడిక ఱేవ మీసడ మీసడింపు ...
దినతు సడిరోయి రోఁత ఱొచ్చు ...
నా వపనాద సంజ్ఞలై యలరుచుండు ...

ఆం. భా 1. 115.

ఆ. ఇట్టులగుట యెఱిఁగి యెఱిఁగి యేఁగియును
నెఱుఁగని బలిమి ఱొచ్చుఁగడిగి, చేయు
పని ఫలంబు సిద్ధింపకుండుట, కొలఁదిఁ బోక
దుఃఖములును గలుగు.

భార. ఆశ్వ. 2 191.

3. మాలిన్యము 4 సంపర్కము.

సీ. ... ఱొచ్చోర్వ కిటు లోఁగఁ జొచ్చె మేను.

గీ. ... అనుచు జాఱినకరణి బాల్యంబు
జాఱె ఆము. 5 7.

5. క్రుళ్ళినగడ్డి మొదలగువానిచే నేర్పడిన బురద. (శ. ర., వా.)

ఱొడ్డ విశ. వామము, ఎడమ.

ఉదా ఱొడ్డచేయి (శ. ర., బ్రౌ., చి. ని.)

ఱొడ్డు విశ. అధికము (పులుపు)

ఉదా. ఱొడ్డుపులుసు. (శ. ర., చి. ని.)

ఱొమ్ము = రొమ్ము వి 1. వక్షము. అక్కు.

గీ. వాని దుశ్శాసనుని ఱొమ్ము వ్రయ్యఁజీరి, నీవు
నెత్తురు ద్రావఁగ నిన్ను నరఁడు, సూచు
చుండఁ [illegible] ప్రసక్తిఁగాక, కవియఁ
జాలెనె [illegible] పవనతనయ

భార. శల్య 2. 124.

గీ. ఱొమ్ము గుఱిచేసి యేయ మెఱుఁగులెల్ల,
కడలనింపన వది సని కాఁడుటయును ..

అచ్చ రా. కిష్కిం 46.

బియగ్రాహి ... మగణ నిమ్ముగను ఱొమ్ముల్,
గ్రమ్మి కరఁగించుచును ... (నీలా. 3. 59.)

2 హృదయము, ఎద

మ. వలచే వజ్రము ఱొమ్ముతో విఱువుగర్వంబుం
బ్రమోదంబు మీసలతోనవ్వు నొయారమ్ముం
జెలఁగ ... దశా. 4. 48

(ఇది రెండర్థములకును ఉదాహరణము)

ఱొమ్మునఁ జేయిడి నిద్రవోవు = [illegible] జెయివెట్టి నిద్రవోవు, చింత లేక సుఖముగా నుండు.

కం. ఱొమ్మున జేయిడి నిద్రవోయెమఱది
తాత్ముండై భాం. ఆది. 6. 62

ఱొమ్ముత్రొక్కు = నిర్జించు.

సీ. జక్కవకవ ఱొమ్ముత్రొక్కి నిల్చిన జాడ
నున్న పీనవలాపయోధరములు ...

విజ. వి 2. 106.

సీ. పొలఁతిచన్నులు చక్రముల ఱొమ్ము వెసఁ
ద్రొక్కి .. విప్రా. 2. 120.

ఱొమ్మున నమ్ముగట్టుకొను = మిక్కిలి మెలఁకువతో నుండు.

మ. మఱుఁ డెంతేనియుఁ దెప్పనం దెలియు నీమా
ర్గంబు నీకంతె మూసరవిన్ ఱొమ్మున నమ్ము
గట్టుకొని యాసాయంత్రప్రభాతంబు నిద్దు
రయుం గూడును మాని తెల్పినను నీదుర్బుద్ధి
యిట్లయ్యె ... చంద్ర. 1. 141

ఱొమ్ములకుంపటి = మిక్కిలి బాధకలిగించునది.

ద్వి. ఱొమ్ములకుంపట్లు రోఁతప్రాఁబిండ్లు, వన్నె
కత్తెలు వారవనితలు మఱియు ...

పండితా. పురా 116. పా.

ఱో

ఱోలు¹. వి. జా. (క. ఒరళు. త ఉరల్.) ఉలూఖలము.

(ఇట శకటరేఫమునకు నిర్ధారకప్రయోగములేదు
బ. ఱోళులు, ఱోళ్లు)

చం. కటికపుఓల ముష్వేదురుఁద్రావ లోఁగిఁ
బోయుచు గౌరుకొమ్ము రోఁకటఁగొని
దంచుచున్ ... కు. సం. 6. 704.

గీ. ... పాటఁబాడుచుఁ గూర్చుండి ఓటి
మీఁదఁ, బిండి రుబ్బంగఁ గమ్మలవండు
వడ్యో ... వీథి. 50.

సీ. జనయిత్రి ఓటఁగట్టిన వర్జనంబులఁ బడఁ
ద్రోసె వర్జప్రాయముగను ...

దశా. 8. 198.

ఓళ్లన్ రోకండ్లంబాడు = సర్వజనవిదితమగు.

కం. మూల్లోకంబుల జనములు, ఓళ్లన్ రోకండ్లఁ
బాడ రోయక మఱియున్, వెల్లివిరిగాఁగఁ
కడిఁగి కన్నెక నయగారి మెఱఁతుకం గొని
పోయెన్. వరాహ. 7. 22.

చూ : ఓలుమ్రాను.

ఓలు². అ. క్రి. బాధపేవఱచు.

ఉ. కాలను గేలనుం జెడిన గంధకరిం బెగటార్చు
సింగముం, బోలుచుఁ బేర్చి యాద్రుపదభూప
సుతున్ సమయించె వేదనన్, ఓలఁగ
రోఁజఁగాఁ బలుమఱుం బొరలంబడి లాలఁ
గ్రక్క నవ్వాలుమగండు వాక్పరిభవంబుఁ
దలఁచుచుఁ గ్రొవ్వఘుర్యుఁడై.

భార. సౌ. 1. 157.

క. ... చెట్టి రొదల నంతటఁగాఱం, దూలుచు
సోలుచు వ్రాలును, ఓలుచుఁబాఱి వన
రుచును బుష్పవఁగూలెన్.

భా. రా. అర. 2. 383.

క. కీలెడసిన పత్త్రములన, వ్రాలెం దురగములు
గలన వాసవుచేతన్, గూలిన పర్వతముల
గతి, ఓలుచుఁ గరులొఱగె నెత్తురులు వడిఁ
దొఱఁగన్. పద్మ. ఉ. 7. 266.

చూ : ఓలుగాలి.

ఓలుగాలి. (ఓలు² + గాలి.) వి. వాతూలము, పెద్దగాలి.

సీ. భవజరామరణ కార్పాసకదంబంబుఁ దూలింప
నేవేల్పు ఓలుగాలి ...

వరాహ. 2. 105.

ఓలుమ్రాను. వి. (ఓలు + మ్రాను.)

ఉతక, తలుపుకుని తిరుగుటకై క్రింద నమర్చిన కొయ్యరిప్ప. కవాటపు మూలాధారము.

(శ. ర., వా.)

ఔ

ఔ. ఉభ. ఒకానొక యక్షరము.

ఔ. అవ్య. ద్వితీయాసప్తమీ విభక్తిప్రత్యయము. ఇది కర్మాధికరణార్థములం దుపయోగింపఁబడును.

(కర్మార్థము)

గీ. .... అతఁడు దన్నియును మగిడించి దిక్కుల
నొంచె. ... పనిసాంధిఁ దెగటార్చి యార్చి
పేర్చె . భార. భీష్మ. 1. 254.

(కరణార్థము)

చం. ... బందువిల్లు భీకరతర శిఖిలీలఁగొని
కన్నుల నవ్వుచుఁ బాండవాగ్రజుం, దరిబలి
ముక్కడక్కవడ నాలసమైఁ గురిసెన్ శితా
స్త్రముల్. భార. భీష్మ. 1. 255.

సీ. ఆచార్యు దెబ్బదియమ్ముల నాచార్యపుత్రు
నేడింట ... [illegible] వదిసాను నయిదింటను
నేసి ... భార. విరా. 5. 68

(అధికరణార్థము)

కం. అడవులఁ బెద్దయుఁగాలం, బిడుమలఁ గుడి
చితిమి ... భార. విరా. 5. 123.

2. తృతీయాది బహువచనప్రత్యయములకువచ్చు
నాగమము

కం. తపవిద్యాతపములచే, తమపార్జితమైనపేర్మి...
హరి. ఉ. 4. 210

కం. ఉత్తమకన్యకునకు, వృత్తము గలపంగ
నాకు నేర్పఁగలఁడు ....

భార. విరా. 1. 88.

(కొన్నిచోట్ల యొక్క లోపింపఁగా సముచ్చయముతోఁ గూడ షష్ఠ్యర్థము నిచ్చును.)

వ. ... బాంధవప్రధానులయు దుర్యోధనాదులైన
పుత్రులయు సమక్షంబున ...

భార. ఆది. 8. 519.

కం. ... నలుగుర శార్ఙ్గకులయు మోక్షణమెట్లు
నిర్మలజ్ఞాననిధీ   భార. ఆది. 8. 293.

ఆ. దివ్యమాల్యములయు దివ్యానులేపనములయు
సౌరభంబు వెలయఁదాల్చి ...

భార. ఆది. 7. 172.

ల సం. వి. అ. పుం. 1. ఇంద్రుఁడు. (మే. ని. దీనికిఁ దెనుఁగున వ్యస్తప్రయోగము లేదు.)

లంక. వి. 1. దీవి.

చం. బలుపిడు నాలకింపు బుధపాళి కలంకఁ దలంక
వార్ధిలోఁ. గల దొకలంక లంకయనఁగా
వొక దానవరాజధాని ...

చం. రా. 2. 22.

2. తలవాకిట ప్రక్కగది.   (శ. ర.)

జ : లంకవేయు.

లంక. సం. వి. ఆ. స్త్రీ. 1. రావణాసురుని పట్టణము. 2. వేశ్య. లంజ. ఆంకులాలు. 3. కొమ్మ. శాఖ. 4. ధాన్యవిశేషము.

లంకణ(న)ము. వి. (సం. లంఘనమ్.) జ్వరాదులచే సంభవించెడి యుపవాసము.

(శ. ర., బ్రౌ., వా.)

లంకలు. సం. వి. ఆ. స్త్రీ. బ. ధాన్యవిశేషము. ఒకజాతి సెనగలు

చం. సవగలు గోధుమల్ పెసలు సజ్జలు
లంకలు కొఱ్ఱసిల్లవడ్లును ...

ప్రభులిం. 5. 87.

ద్వి. చణకముల్ గోధుమల్ సజ్జలు లంకలు అచ్చె
పెసలను యవలను మినుములను ...

ప్రభులిం. 4. 151 పొ. 24 పం.

లంకవేయు. అ. క్రి. (లంక + వేయు.) ముడివేయు.   ([illegible])

లంకాదాహి. సం. వి. ఇ. పుం. హనుమంతుఁడు.

లంకాధిపతి. సం. వి. ఇ. పుం. లంకారాజు, రావణుఁడు, విభీషణుఁడు.

లంకారి. సం. వి. అ. పుం. (లంకా + అరి.) శ్రీరాముఁడు.

లంకించు¹. అ. క్రి. (√లంకె.) 1. లంకెవేయు.

సీ. మంకి నాఁ బరఁగు బ్రాహ్మణుఁడు ధనేచ్ఛపై
వర్తించు శిక్షింపవయ్యుసట్టి. గజ్జపోయిని
బట్టగొని ప్రీతి లంకించియుండ లంకియతోప
గండుమీఁటి ...

2. దొంగిలించుకొను.

కం. ఎత్తిన గద లంకించియు, హత్తించియు
భ్రమరి వంగి యడిచియుఁ బయిపై నొత్తియుఁ
దట్టియుఁ బట్టియు, మత్తగజద్వయముఁ
బోలె మలసి రిపురున్.

ఉ. హరి. 3. 62.

3. తగులు, ఆసక్తమగు.

కం. లంకించి యరుంధతీపతి, మంకణునకుఁ జెప్పె
నముఁగుమానుకు గిరికిన్, సంకల్పసిద్ధిదుం
డగు, శంకరుఁ డఖిలార్థి పారిజాతం బను
చున్.   భీమ. 3. 162.

4. ధరించు.

ద్వి ... తెలివిగా మొగవుల తీవె లంకించి, విన్నాణముగ రాల పెండెంబువెట్టి ..

ద్వి. పరమ 2. 55. 4. పం.

చూ : లంకించుకొను.

లంకించు². స క్రి. 1. అవమానించు.

సీ. ... గీ. ... చరణ మమ్మాలుతల్లి పైఁ జాచెఁదన్న, దాని కాయమ రోషసంతాప మెసఁగ.

కం. జనని యవక యుల్లెంతయు, నను లంకించి కటు గావునం బదము మహిం, దునిసిపడుఁ గాక యని పెలుచన శపియించుటయు ..

హరి. పూ. 1. 180.

2. దొంగిలించు, అపహరించు.

ఉ. కొంచక రేయునుం బవలుఁ గోవెల కీతఁడు పువ్వుదండ లర్పించు నెపంబునం బరిచరింపుచునుండి వటుఁడి యొయ్య నే పంచను గొంచి యర్చకులవద్దఁ దొలంగిన సందుఁ జూచి లంకించఁగ నేవు నీవసిఁడిగిన్నియ సంశయమేల దీనికిన్. (వై జ. 4 109.)

సీ పొగడల పరిమళంబులు కొన్ని లంకించి మొల్లల నెత్తావి కొల్లలాడి ..

ఉ. రా. 4. 167.

లంకించుకొను. స క్రి. (లంకించు + కొను.) ఉపాయముచే స్వాధీనపఱుచుకొను.

సీ. అతని నే చెట్టఁగట్టితి వీతఁడెచ్చోట లంకించుకొనియొ నలంఘ్యమైన, విరహతాపంబునఁ బొరలుచు నీరాక కెదురుచూచుచున్న యే నటుండ ... కళా 8 268.

లంకిణీ వి. ఒకవిధమైన బట్ట. (శ. ర.)

లంకె(కియ). వి (సం. లంగః) 1 తగులము, అవినాభావసంబంధము.

కం. ప్రాణలు చెడ నెమ్మేనుల, క్షీణించె [illegible] న్వ లేక చెడి బుడుతలు పో, రాణికు అన్నంబునకును, బ్రాణమునకు లంకెయనెడి పలుకులు మృషలే. కుచేల. 1. 48.

కం. భావంబు లనిత్యములని, యీ వెఱుఁగవె వినవె పెక్కులితిహాసపురాణావళులు పుట్టువునకుఁ, జావునకును లంకెయను విచారము వలదే. ప్రబోధ 5 14.

2. కూడిక.

సీ ప్రచురమై యొకచోటఁ బాటీరకర్పూర కస్తూరికాదుల కమ్మతావి . రమణ నొక్కొకచో సుంప్రశాదిమస్తముల్ గమలించు మాఁసంపుగముల కమురు. గీ. గ్రమ్మకొని యొక్కచో వంబికాసమర్చనా సముద్భూతమై రేయ వాసనలును, లంకె దోదోఁపులాడంగ లక్ష్మీదేవి, పండు గేతెంచెఁ గన్నులపండు వగుచు

వై జ. 6. 80.

3 రెంటిని గూడఁగట్టిన కట్టు.

సీ. వాలాగ్రముల ముళ్లవైచి లంకెలుగ శార్దూల పోతకములఁ దోలితెచ్చి ....

పి. శకుం. 4. 69.

సీ. మంకి నాఁ బరగు బ్రాహ్మణుఁడు ధనేచ్ఛమై వర్తించు శిక్షఁపవలయునట్టి, గజ్జుదోయిని జట్టిగొని ప్రీతి లంకించియుఁడ లంకియతోన గండుమీఱి భార. శాం. 4. 40.

గీ. క్రేపు వాపోవఁబట్టి లంకియకుఁదార్చి, తో లవియఁగొట్టి మెడ నొక్క కేలఁదొట్టి, మూరి వెడలించు వడువున మాణవకుఁడు.

పాండు. 5. 245.

4 సంగమము.

ఉ. ఇంకొక యేడుపోయిన వరేశ్వరు యాతలి
రేయి నీవు నా లంకెకువచ్చి యాత్మజుల
గుణవంతులఁ గాంచెదు
భాగ. 9. 418.

ఆ. జలజసంభవుండు సతులంచుఁ బతులంచుఁ,
జేసినపుడె లంకెఁ జేసినాఁడు ...
సీమం. 3 164.

లంకెచేయు = లంకెపెట్టు తగులుపాటు కలిగించు.

కం. నీవెంటఁ దోడునీడై, నేవచ్చెదఁ దోడుక
పొమ్ము నీకును నాకున్, దైవంబు లంకె
చేసెను, దైవాత్మకపంచశరుఁడు సాక్షిగ
మనకున్ వి. పు. 6. ౪౨.

జ. లంకించు, లంకించుకొను, లంకెపలుపు,
లంకెపాటు, లంకెపీఁట, లంకెమానిసి,
లంకెలునిలుపు, లంకెవెట్టు.

లంకెపలుపు వి. (లంకె + పలుపు) రెంటి నంటఁగట్టు కన్నెత్రాడు.

గీ. బల్లిదంపు లంకెపలుపులు మొల్లముగను
బూని .. నీలా 2. 64.

లంకెపాటు వి. (లంకె + పాటు) తగులపాటు తగులము

సీ. తనయాగమునకు దమతలంకు లంకెపాటని
దుర్గంధపతులు వల్క ... (సారంగ. 1. 4.)

సీ. లలనపాదంబుల లంకెపాటై యుండి రాఁజు
ననే నూపురంబులార! (రామా. 5. 281.)

లంకెపీట వి. (లంకె + పీఁట.) పశువులను పెనవ్రేసెడి మ్రానిపలక. (శ. ర., బ్రౌ. వా.)

లంకెమానిసి వి. (√లంకె) సేవకురాలు, సేవకుఁడు

కం. అదిమొదలు జారశేఖరుఁ, డొదవినయప్పు
డెల్ల గొల్లయుగ్మలి నెంతో, మదనాహవ
మునఁ దేల్చుచు, మదిమీరఁగ మరునిలంకె
మానిసిఁ జేసెన్. హంస 2. 109.

కం. అదిమొదలుగ నాతనిచే, వదలక మఱి తాన
నంగ వాఁడనఁగా నెమ్మది వేఱులేక తమి న,
మ్మదపతి మన్మథుని లంకెమానిసి యయ్యెన్.
శుక 2. 432.

లంకెలునిలుపు = లంకెల్నిల్పు అ. క్రి. (లంకె.) అధికసంబంధము కలిగించు, లంకెలువేయు.

శా. సంకేతంబుల జారులం గలసి తత్సంయోగజ
శ్రాంతితో, లంకెల్ నిల్పెడు ప్రే[illegible]ముల
రేల్ గాఁగిండ్ల నిద్రించి ని,శ్శ-కం బేరుదు
రిండ్లు రేపకడలన్ జారాంగనల్ ...
కవి. రా. 4 144.

లంకెవెట్టు స. క్రి. (లంకె + పెట్టు) 1. తగులుపఱుచు, లంకెవేయు, బంధించు.

ఆ. విష్ణుభక్తుఁడు విష్ణునందుఁ గ,లం మెడల
మనసు లంకెవెట్టి, విహితరాజ్యవృత్తి విడు
వనివాఁడునై యలఁడు రాచతపసి యనఁగ
నొప్పె. భాగ. 9 84.

చం. వినుమిఁక నేఁట జేసటన వీతిబంన్ జమ
రెంచు నర్జునుం, డని నెదిరించి పట్టెద మఖా
ర్వ్యముఁదోడనె లంకెపెట్టెదన్ ...
జై. భా. 4. 66.

2. పెనవేయు.

గీ పర్వతమువంటి యొకకొమ్ము పందిమీఁద,
నుఱికి యొకజాగిలము చెవి యొడిసిపట్టె,
యాదియుఁ దనచాయఁ దిరుగఁ దాఁకబై తిరిగె,
లంకెవెట్టిన కైవడి శంకలేక.
కవిరా. 2. 95.

లంకోయిక సం. వి. అ. స్త్రీ. పిక్క. (వ్యు. వి.. రూ. 'లంకాయిక.') (శ. ర.)

లంఖని. సం. వి. ఈ. స్త్రీ. కళ్లెము యొక్క యొక భాగము.

లంగ. వి. (సం. లంఘః) దాఁటు, లంఘనము.

చం. ఉరుకుచ గుబ్బచన్నుఁగవ గోరుపుఁబాడును
ట్రెండ్ల బొంగటముల నొక్కులంగఁ
గొను ... చంద్రా. 2. 122.

జ : లంగగొను.

లంగకుఁడు. సం. వి. అ. పుం. విటుఁడు, జారుఁడు.

లంగగొను. స. క్రి. (లంగ + కొను.) లంఘించు, దాఁటు. (శ. ర.)

లంగము. సం. వి. అ. పుం. 1. కుంటితనము, పంగుత్వము. 2. కూడిక, కలయిక, సహవాసము లేక సంగమము.

లంగరు. వి. (సం. లాంగమ్.) ఓడ నిలుచుటకై అడుగున దిగవేసెడు నాఁగలివంటి ఇనుప సాధనము, నౌకాలాంగలము. (చి. ని., శ. ర., వా.)

లంగలము. సం. వి. అ. న. నాఁగలి.

లంగిణి. వి. ఖలీనవిశేషము, ఒకవిధమగు కళ్లెము.

వ ... భైరవముఖంబు భారంగి లంగిణి ...
మొదలగు ఖలీనంబుల వినీలంబులైన ఫేనంబులు దొరుగ ... గంగాతరంగంబుల తెఱంగు దాల్చు వారువంబులును ...

ఉ. హరి. 4. 213.

లంగుఁడు. సం. వి. అ. పుం. విటుఁడు, జారుఁడు.

లంగూలము. సం. వి. అ. న. లాంగూలము, తోఁక.

లంగోటి వి. (హిం. లంగోటీ) గోఁచి, కౌపీనము (శ. ర., బ్రౌ., వా.)

లంఘ. సం. వి. ఆ. స్త్రీ. దాఁటు, లంగ (శ. ర.).

లంఘనము. సం. వి. అ. న. 1 దుముకుట, దూఁకుట, దాఁటుట, 2 దాఁటులతో వెళ్లుట, అడ్డముగాఁ బోవుట, గమనము, చలనము. 3 ఎక్కుట, పైకి పోవుట, లేచుట. 4 ముట్టడించుట, పట్టుకొనుట (దుర్గలంఘనము) 5. అతిక్రమించు, హద్దుమీఱిపోవుట, ఉల్లంఘించుట, మీఱుట. 6. అగౌరవపఱచుట, తృణీకరించుట, నిందతోఁ జూచుట, తేలికగా నెంచుట. 7 అపరాధము, తిరస్కారము, అమర్యాద 8. కీడు, హాని 9 మానుకొనుట, [illegible]. 10 అశ్వధారావిశేషము, అశ్వగతివిశేషము.

లంఘనీయము. సం. విణ. (అ. ఆ. అ.) 1. దాఁటఁదగినది, దాఁటవలసినది 2. ఉల్లంఘింపఁబడినది, అతిక్రమింపఁదగినది 3. పట్టుకొనఁదగినది లేక కలసికొనఁదగినది 4. అశ్రద్ధ చేయఁదగినది, నిర్లక్ష్యము చేయఁదగినది, అమర్యాద పఱుపఁదగినది. 5 విడువఁదగినది, మానుకొనఁదగినది, ఉపవసింపఁదగినది.

లంఘించు. సం. అ. క్రి. దాఁటు.

వ ... అప్పుడా భైరవి .. సింగంబుమీఁద నుండి లంఘించి వెండ్రుక లొడిసిపట్టి తిగిచి మండలాగ్రంబునం జండముండుల శిరంబులు ఖండించి యార్చిన ...

మార్కం. 8. 164.

లంఘితము. సం. విణ. (అ. ఆ. అ.) 1. దాఁటఁబడినది 2 అడ్డగింపఁబడినది, 3 ఉల్లంఘింపఁబడినది, మీఱఁబడినది. 4. అమర్యాదపఱుపఁబడినది, అవమానపఱుపఁబడినది, అగౌరవ

పఱుపఁబడినది. 5. (జబ్బు మొ. దానిచే) పట్టుకొనఁబడినది, బాధింపఁబడినది.

లంచ. సం. వి. ఆ. స్త్రీ. 1. బహుమతి, కానుక. 2. లంచము.

లంచగొండి. వి. (లంచము + గొండి.) లంచము పుచ్చుకొనుట మరఁగినవాఁడు. (శ. ర., వా.)

లంచపంచములు. వి. (లంచము + పంచము.) లంచమును [illegible].

సీ. దొర కాపురెడ్డి కార్యకరణిఁ దెల్పెడి కవిశ్వ
రులకు లంచపంచంబు లొసఁగి ...

కువల. 4. 61.

ద్వి. ... ఆతనిచేత మీరు లంచపంచంబులు
లావుగా న [illegible] వంచనచేసి విశ్వాసంబుదక్కి,
యడఁచిన కీలాట లాడింతు నవిన.

ద్వి. పరమ. 6. 458.

లంచము. (సం. లంచః.) తనపని చక్కఁబెట్టుటకై యొకనికి రహస్యముగా నిచ్చు ధనము.

శా. కాంచీకంకణ [illegible] హారకటకగ్రైవేయభూషా
వళుల్, లంచం బిత్తురు దూతికాతతికి
[illegible] బెండుపూనన్న నిన్, బంధాస్త్రోపముఁ
[illegible] నవయన్ ... ప్రౌఢేందుబింబా
ననల్. శివ. . 77.

సీ. లంచంబుఁగొని సాక్షి వంచించి యనృతంబు
పలి [illegible] తుమ్మఁ బట్టికట్టి ...

భాగ. 5. 155.

ఉ. నీతలఁ జేనుగంటి నొకనేర్పున [illegible] కి లంచ
మిచ్చి సంప్రీతునిఁ జేసి ...

భార. ఉద్యో. 3. 159.

గీ. ... లంచములుగొని యొకఁ బోవలెఁగఁ
బలికి ... [illegible]. 5. 65.

చూ : లంచగొండి, లంచములు, లంచముపెట్టుకర.

లంచముపెట్టు. అ. క్రి. (లంచము + పెట్టు.) లంచమిచ్చు.

కం. నీవెవ్వరు మాంసం బేలావలనె స్నికు నేను
లంచముపెట్టన్, నీవు పలుఁగవే మృగపతి,
నావచనమ్ములఁ ప్రయోజనము నీకేలా.

కేయూర. . 124

లంజ. సం. వి. ఆ. స్త్రీ. 1. ప్రవాహము వెల్లువ. 2. వ్యభిచారిణి, కులట. 3. లక్ష్మి. 4. నిద్ర.

లంజము. సం. వి. అ. పుం. 1. పాదము 2. కచ్ఛము. (వాచ.) 3. తోక.

లంజిక. సం. వి. ఆ. స్త్రీ. లంజ, వేశ్య.

కం. రాగంబు [illegible] ది [illegible] సానివాత [illegible] ము
వడయు నవమధియించి, గా గర్జిల్లు [illegible]
గాగ [illegible] తు [illegible] గె లంజికావాటికన్.

కు. సం. 8. 1 l

లంజె(జియ). వి. (సం. లంజికా. ప్రా. లంజి ఆ) వెలయాలు, వేశ్య.

చం. తలఁకక యోని యేమిటికతల్ దలపెట్టినదావ
విచ్చటన్, దెలియమగాని నీవు పెనుద్రిమ్మరి
కూఁతల దానవేకదా, భళిభళి యూనికాం
ముల భ్రాంతి యవిఘ్నతఁ జాగి లంజెవై,
యిలపయిఁ బుట్టుమంచు శపియించె మనం
బున వల్కమెచ్చఁగాన్. (కళా. 5. 53.)

మ ... మేంఢ్యొ నొడ్డించి లంజియతో
ముండఁగవచ్చె నెట్టికొనుఁగో ...

కు. సం. 8. 1 9

కం. మునినాథ యేను నిచ్చము, నినుఁ గూడి
రమింపఁ జెల్లునే నాకనిపన్ ...

వి. పు. 2. 2 4.

ఉ. తానొకమాయచేసి యమృతంబు సురాళికిఁ బంచిపెట్టఁగా, నేనిక మాయచేసి త్రిదివేశుల నందఱ మాయఁజేసెదన్, మానుషశక్తుఁడే యహహా మాధవుఁడూరక లంజతక్కులం, బూనెనె కాక యాయుధముపోటు నెఱుంగునె చూత మంతయున్.

ద శా. 2. 383.

2. విటుఁడు, వ్యభిచారి.

చం. మాయలన్, అలవలఁ దేర్పఁజూచుచు మగలంజియలం గని వారిపొంతఁ బో,వల వదు రొక్క మీఁగలుగువాఁడె మనోజుఁడు గూలియాలికిన్ కు. సం. 8. 143.

జ. లంజెకాఁడు, లంజెత, లంజెతనము, లంజెబేడిస, లంజెటికము, లంజెసవరము.

లంజెకాఁడు. విశే. (లంజె + కాఁడు.)

1. విటుఁడు.

ఆ. కన్నియల మొగంబు గిన్నియలమగల్గు, లంజెకాండ్ర డెందమంబుఁగొనియె ...

అచ్చ. భా. 3. 45 పా.

2. ఒకానొక తిట్టు.

ఉ. తామరచూలి లంజియల తల్లులఁ జంపఁడు లంజెకాఁడు గా, కేమనవచ్చు వాతని వశేని విటావలి నిస్తరింపదే .... ద్వా. 4. 255.

లంజెత. వి. (లంజె+త, స్వార్థమున.) లంజియ, వెలయాలు.

ద్వి. లంజెకాయులనొమ్ము లంజెత లంది ...

తల్లా. (శ. ర.)

లంజెతనము. వి. (లంజె + తనము.) లంకు, లంజెటికము.

కం. అక్కెడపుగాక ననుఁ జెం,తం జేఁగనీక యెంత తఱిఁగిన మిరియాం,బుం జొన్నలు సరిపోవే, లంజెతనములందుఁ గోమి రెలన్ గెలవవచ్చే.

ఉ. హరి. 1. 75.

లంజెబేడిస వి. (√లంజె.) మత్స్యవిశేషము, ఒకజాతిచేఁప. (శ. ర., బ్రౌ.)

లంజెటిక(క్క)ము. వి. (లంజె + టికము.) వ్యభిచారము, లంకుటితనము.

ద్వి. ...డమద్ధ లంజెటికంబు సేయంగ, మరి గెడ మేమంచు ననురక్తి వరుగ.

బస. పు. 3. 105 పం.

గీ. ... పంజెమాటలఁ గూడునా లంజెటికము.

ప్రబంధ. [illegible]. 47.

ద్వి. . ఇస్సిరో లంజెక్కమే యిట్లు నీకు, దుస్సికట్టుదుగాక దొంతరలెల్ల ...

బస. పు. 5. 48 పం.

లంజెసవరము. వి. (లంజె+సవరము) గొంతెముగోరు, సారణి (వ్య. వి.).

సీ. .... సారణి గొంతెముగోటు లంజెసవరము మఠ వగుఁ గోరిందయన జతూక, గీ. వెలయు ....

ఆం. భా. 2. 70.

లండము. సం. వి. అ. న. మలము, పురీషము.

లండి = లండు. విశే. కుత్సితుఁడు, కుత్సితురాలు.

ఉ. గుండనికిం బసిఁడి పసిగోఁడిబండకు వెండితామెతల్, లండికిఁ జీడెబు బదిలంబుగ గుప్పెడుకాని కంబలు ... మొత్త్రాడులు గుంజెనకాని కిచ్చగన్.

హంస. 5. 136.

సీ. పోలెవాఁ డగచాట్లపోఁతు దుర్మార్గుండు
పడి పేటును గరాసు పంద లండి..

హంస. 5. 118.

లండు = లండి వి. కుత్సితుఁడు.

కం. పండుగ పబ్బం బైనను, గొండని యొక కాసు
నీని కూళు నిసీసీ !, లండును వెదలఁగఁ
గ్రోలుము, ఎండాటము వీనివలపు పనికా
దిచటన్. కల్లా. 5 (శ ర.)

జ : లండుఁబోతు

లండుఁబోతు. వి. (లండు + పోతు) కుత్సితుఁడు.

ద్వి లండుఁబోతులఁ దనలాగు పెన్ దజ్జ,
బండలఁ గొ[illegible] బాటించి తెచ్చి ...

ద్వి. హరిశ్చ. ఉ. 649 పం.

ద్వి . ... లండుఁబోతవు కాకులకుఁగాని
ముష్టి, పండిన నెండిన ఫలమేమి కోరి .

ద్వి. శ. పా. 1. 31 పా 13 పం.

లండ్రము. సం. వి. అ. పుం. లండను (లండ్రెస్) అనెడి ఫ్రెంచిపదమునుండి యీ రూపమేర్పడి యుండవచ్చును.

లంద వి. పొట్టవాఁడు, తుందిలుఁడు.

సీ .. దొందన దొండునా దొగ్గుబా లందనాఁ
దుందిల నామమై తోఁచుచుండు ...

అం. భా 3. 120.

లంపట(ము). వి. (త. ఇలఁబడై) శ్రమము. ఆపద.

ద్వి ... శ్రీవిభు కృపఁ గాళ్ళు[illegible]తులువచ్చి,
యీలంపటులు మాన్చు ...

ద్వి. శ. సా 3. 11[illegible] పా 15 పం.

ద్వి. పెక్కుగాఁ దోఁడేటిపిల్లలుగూడి, జక్క
చింబోతు లంపటపెట్టినట్లు ...

ద్వి. హరిశ్చ. ఉ. 968 పం.

ఆ సూర్యదీప్తి వల్ల శోషించుచున్న పద్మాక
రంబులెల్ల నతిశయిల్లెఁ, బెక్కు లంపటములఁ
జిక్కి వమత్వముల్, మాఁసుకున్న జనుల
మనసులట్లు. వి. ఫ. 7 230.

కం. లంపటము నివారింపను, సంపదఁ గృపసేయ
జయము సంపాదింపన్, జంపెడివారి వధిం
పను, సొంపారఁగ నీకచెల్లు సోమార్ధధరా.

భాగ. 6. 320.

జ · లంపటపడు.

లంపటపడు. అ. క్రి. (లంపట + పడు.) శ్రమపడు, బాధపడు.

కం మునుపాకనికి నుండఁగఁ జాలని యచోప్చ
నిరువు రొదిగి లంపటపడు చేమని చెప్పనైన
నాయనఁగని చోటిచ్చిరి కృపాధికత వమ్ము
నుల్ . పగమ. 1. 68.

శా. హాల్యన్ మోచి శ్రామాళ్లు దున్నఁగఁ దదీయ
క్రాంతి యొంతో మనశ్శల్యంబై కనిపింప
లంపటపడెన్ సంతానబాహుళ్యమాంగల్యం
బొందియు వేల్పుటావనఁగ నింకం బుత్ర
శోకంబు కౌసల్యాదేవికి నేకపత్రకుఁ దరిం
చన్ శక్యమా యక్కటా

ద్వి. పరమ 5. 361 పం.

లంపటుఁడు. సం. వి. (అ. ఆ అ.) 1. ఆశగలవాఁడు, అత్యాశగలవాఁడు. 2. కామాతురుఁడైనవాఁడు. 3. నీతిబాహ్యమైన యానందమునకు లోనైనవాఁడు, విషయాసక్తుఁడు.

వి. అ. పుం. దుర్మార్గుఁడు, పోకిరి.

లంపతా. వి. దాసీపుత్రుఁడు (శ. ర.)

లంపాకము. సం. వి. అ. పుం. ఒకదేశము.
విణ. ఆసగలది (శ. ర.)

లంపాకుఁడు = లంపటుఁడు. సం.

లంపు. వి. దొంగమేఁత, మేఁత

చ. గునియుచు గజ్జుమావి పెఁగొమ్మల నిమ్ముల
వ్రాలి సోఁగతేఁగొవలు దెమల్చి కెంజిగుర్
గుంపులు లంపులుమేసి క్రొవ్వి పీఁకున నొక్క
పెక్కు డగ్గుపడు కుత్తుకలం గొదలేని మూతన,
ప్రసములు పంచమశ్రుతుల జట్టికొనం గెర
లించెఁ గోయిలల్ శ్రీ. రం. ౬. 251.

ద్వి. . మిసిమిసిలంపులు మేసి త్రాఁగ్రొవ్వి
దుసరులువాఱి గంతులుగొను లేళ్లు ...
నవనాథ. 1. 24 పొ. 26 పం.

ఆ. లంపు నా దొంగమేపు చెలంగు నఖవ
ఆం. భా. 3. 35.

రగడ. లంపులు విరుల తలంపులు బోఁటికి.
యయా. 4. 25.

వ. ... గోపకుమారులు చల్దులు గుడుచునెడఁ
గ్రేవులు మేపులకుం జొచ్చిన పచ్చని గఱికి
జొంపంబుల గుంపుల కుఱికి లంపులు
మేయుచు ఘోరంబగు వరణ్యాంబువడుమఁ
దోఁతంబగుదూరంబు సనిన వానిం గానక
వెఱచుచున్న గోపడింభకులకు ...
భాగ. 10. పూ. 499.

జ : లంపులమారి.

లంపులమారి. విణ. (√లంపు) దొంగమేఁత మేయు స్వభావము గలది.

ఉ. లంపులమారిదాన నిను లాఁచుక మాదిగ
వాఁడు గోయ వే, కొంపకుఁ బొమ్ము ...
హంస. 5 66

లంఘనము. సం. వి అ. న. దాఁటుట, దుముకుట.

లంఘము. సం. వి. అ. పుం. దాఁటు, దుముకుట, గంతు.

లంబ. సం. వి. ఆ. స్త్రీ. 1. దుర్గ 2. లక్ష్మి

లంబకము. సం. వి. అ. పుం. 1. నిలువుగీటు. 2 అక్షరేఖ.

లంబకర్ణము. సం. వి. అ. పుం. 1 గాడిదె. 2. మేఁక. 3. ఏనుఁగు. 4. డేంగను పక్షి. డేగజాతిలోని పక్షి. 5 పిశాచము, లేక లంబకర్ణుఁడను రాక్షసుఁడు. ప్రేలాడెడు చెవులు గలది.

లంబగుణము. సం. వి. అ. పుం. లంబరేఖ.

లంబజఠరుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) పెద్దపొట్ట గలవాఁడు, స్థూలకాయుఁడు, లావైనవాఁడు.

లంబ[illegible] సం. వి. ఈ. స్త్రీ. చూ. ల[illegible]

లంబనము. [illegible] అ. పు. [illegible] మైన [illegible] 2. (స్త్రీలాడెడు) [illegible] పట. మొ॥ వి 3. జోలరు. 4. (నాభివఱకు) వ్రేలాడెడి యొక్కవిధమైన కంఠహారము. 5. పోరాటపు విధము, యుద్ధరీతి

లంబనుఁడు. సం. వి. అ. పుం. శివుఁడు.
విణ. చూ. లంబనము.

లంబమానము. సం. వి. అ. న. [illegible] వ్రేలాడు హారము లోనగునది. విణ. (వ్రేలాడునది. శ. ర.)

లంబము. సం. విణ. (అ. ఆ. అ.) 1. వ్రేలాడుచున్నది. 2. ఒకదానియందు వ్రేలాడుచున్నది, అనుబద్ధమైనది. 3. పెద్దది, గొప్పది. 4. విశాలమైనది. 5. పొడవైనది. దీర్ఘమైనది. వి. అ. పుం. 1. నిలువుగీటు, 2 అక్షరేఖ, అక్షాంశము. 3. లంచము.

లంబరేఖ. సం. వి. ఆ. స్త్రీ. అక్షరేఖ.

లంబస్ఫిక్కు. సం. విణ. చ్. పుం. లంబస్ఫిక్కుఁడు. బలసిన పిఱుఁదులుగలవాఁడు, ఎత్తైనపిఱుఁదులు గలవాఁడు.

లంబాడీ. వి. (హిం. లంబాడ) ఒకానొక యాటవిక జాతి.

లంబి(బీ) = లెంబి వి. కుటుంబము (శ. ర.)

లంబికా సం. వి. ఆ. స్త్రీ. అంగుడు, లేక కొండనాలుక.

లంబితము సం. విణ. (అ. అ. అ.) 1 వ్రేలాడినది 2. కొంతకాలము వఱకు నిలుపుచేయఁబడినది, ఊగులాడినది 3. మునిఁగినది, క్రిందికిఁ బోయినది 4. ఆధారము చేసికొనియున్నది, ఆనియున్నది

లంబు వి. (సం. లంబః) 1. స్థాల్యము.

ద్వి. అవనిపై భోగమోహాకరంబగుచు, దివి
దేవేంద్రునగరికైతే నగఁ జాలి, కొత్తడంబుల
డంబుకోటల లంబు, కత్తలానులకోపు గజ
ము మేపు . .

ద్వి తి పా 1. 2, పా. 26. వం

2. గ[illegible]ప్రశనము

సీ. నవరంబు ... నీలంబు జిగిగాంచి నీలంబు
నాను వంరారు నాఁచు మున్నాఁచుఁ
దిఱిసి ... శశాం. 3. 48.

లంబుః సం. వి. ఆ. స్త్రీ పదుపేటలుగల హారము

లంబెన వి హారభేదము.

సీ. పతకము తాళి సేసరము లంబెన సరిపెన
సరపణి గొలుసన అలంతికా విశేషంబు ...

ఆం. భా. 2. 148.

లంబోదరుఁడు. సం. విణ (అ. ఆ అ) పెద్ద కడుపుగలవాఁడు, బానకడుపువాఁడు. వి అ. పుం. గణేశుఁడు. వినాయకుఁడు

లం(బో)బోష్ఠము, సం. వి. అ. పుం. ఉష్ట్రము, ఒంటె.

లంభనము. సం. వి. అ. న. 1. ప్రాప్తి, పొందుట. 2. పునః ప్రాప్తి, (పోయినదానిని) మఱల సంపాదించుట.

లంభము. సం. వి. అ. పుం. 1. ప్రాప్తి, లబ్ధి, సంపాదన. 2. (ఒకదానితో) కూడుట, కలిసికొనుట. 3. పోయినవానిని మఱల సంపాదించుట, పునఃప్రాప్తి 4. లాభము, ఆదాయము.

లభించు. సం. స క్రి. 1 తిట్టు 2. దూషించు. (శ. ర)

లంభితము సం. విణ (అ. అ అ) 1. ఉద్ఘవించినది, ఘట్టినది 2 పొందఁబడినది సంపాదింపఁబడినది. 3. కూయఁబడినది, 4 వృద్ధి చేయఁబడినది. 5 పనిలోఁ బెట్టఁబడినది ఉపయోగపఱుపఁబడినది, వినియోగింపఁబడినది. 6. పెంపఁబడినది పోషింపఁబడినది 7. పిలిచి చెప్పఁబడినది సంబోధనపూర్వకముగాఁ జెప్పఁబడినది

లకచము. సం వి అ పుం. ఒకజాతి పనసచెట్టు. క్షుద్రపనస, చిరిపనస (వృ. వి.) న. ఒకజాతి [illegible]

లకము. సం. వి అ పుం. 1. లలాటము, నొసలు 2. అడవిధాన్యపు వెన్ను.

లకి(క్కి)మి. వి. (సం. లక్ష్మీః) లక్ష్మి.

కీర్తన లంబోదర లకిమికర ....
లకిమికర = లక్ష్మీకర.

లకుంపటా వి. (హి ని) అశ్వాలంకారవిశేషము.

సీ పసిఁడిపక్కెరగ . బిరుదుగంటలు గజ్జెలరిది
లకుంపటా . . రసిక. 1. 85.

లకుచము సం. వి అ. పుం. గజనిమ్మ, పెద్ద నిమ్మ (వృ వి).

లకుటము. సం. వి. అ. పుం. లగుడము, దుడ్డుకఱ్ఱ

లకుముకి వి టిట్టిభము, పైనుండి నీటిలోనికిఁ దుముకుచుఁ జేపలనుబట్టు పక్షి.

మ. ... రథ్యాలకూపంబుల మీలఁ జూచి వలభీ
వ్యాసంగితుంగ ద్రశాఖలతోఁ దాఁగి గుబాలు
వన్ లకుముకుల్ క్రిందైపడున్ లేచు ...
ఆము. 1. 57.

వ. ... సరోలక్ష్మి వేడుక నాడు కందుకంబుల
కైవడిఁ గ్రీడించు పునఃపునరుత్పతన పరా

యఱంబులైన లకుముకులం గనుంగొనుచు ....
వరాహ. 8 98.

కం. శకులములకు దుమికెడు లకుముకులగరుత్క
లన నలినముల పుప్పొడి జాలకి యిచ్చట
వెలసెం దటాకకముల నీమీందం జల్లుగంద
వడి యవన్. ఉ రా. 6 75.

లకోటా. వి (హిం. లఖోటా) జాబులోన పెట్టుకొనుట కుపయోగించు కాగితపుసంచి.
(శ ర, వా)

లకోరి(కి) వి. బాణము, క్రూరబాణము.

చం. వెసవిలుకానికిం జెఱకువిల్లును గబ్బి లకోరి
కోలకల్, గడలుకొనంగ సామనియుం
గన్వలిసాయండు నిచ్చి మన్నవం, బడ
యుండు వాని కెక్కుడుగ మేర్వులు
చాముమ కాన్క తెచ్చెనా, బడిబడి గంధ
లుబ్ధ మధుపంబులు రాం జనుదెంచెం
దెమ్మెరల్. విజ. వి. 1. 146.

కం ఈరీతిం గొందవిరులం గోరి సురజాణి కాంకం
గూర్చ చకోరి, శారి కేరి మత్తమ, యూరి
రవములకు మలికి యుగ్మలి మదలోన్.
చంద్రా. 4. 178.

గీ. ... అమ్ము లకోరి తూపు, కోల యనంగను
శరము తగును .... అం. భా. 2. 212.

సీ. ... కలుకులకోరి కోలల పొసల్ విప్పైన
కళుకుం గ్రొంజికిలి సింగాణి వీండ్లు.
ఇందు. 2. 54.

ఉ. పెంచ్చిశకొమ్మవిండ్లం గదియించినచూపు
లకోరికోలలన్, ముచ్చముడుంగ నేయుచుం
జముంగవదుర్గముక్రింది పీమలన్, బచ్చెనివింటి
జోయదొర పంపునం దెంపునం జాంథ
కోటులం, గ్గుచ్చెలపట్టునన్ దెరువుంగొట్టుదు
రప్పురి జారభామినుల్ చంద్రా. 1. 33.

2. పారావతవిశేషము.

సీ. పారావతంబగుం జావురాయి యవంగం
బారువమనంగను బావుర మనం, దద్భేదములు
గాను దవరచుండును నేల సల్లటి గుల్లతర
పల్లటి సురటిలకోరి బట్టియొడ్డీ కూకి బుందారి
దూరబారులనంగ ... అం భా 2. 89.

కం. మేలైన లకోరి లొడ్డీలుం బకతీలు పల్లటీల్
పక్కువలున్, జీలుం బకదార్లును గూ, కేలు
వనెడు పేరులం దగిన పార్వములన్.
సారంగ. 1 117.

లక్క వి (సం. లాక్షా. క. లాక్ష) 1. జతువు, ఒకానొక చెట్టుబంక

చం .. లక్కయి ల్లతిక్రూరానలశిఖాతతిం గ్రాంగె
గ్రక్కునన్. భార. ఆది. 6. 162.

సీ. ... లక్కయం చనంగను లాక్ష వెలయు ...
అం భా 2 161.

2 లాక్షారసము, లత్తుక.

చం ఇలంగల వస్తుసంతతుల కెల్లను గబ్బిదుమత్స్య
భావపాటలరుచి యింక వేలి యొక డాలిడ
వచ్చునె లక్కనీట మ, మ్మలమిని దెంతముగ్ధ
యిది యంచుం బదాబ్జము లంగుళీముఖం, బుల
వగువట్లు మించు నఖము ల్మెఱయన్ గొమ
రారు నింతికిన్. ఆము. 5. 84.

రగడ. ... నెలచట్టుగెంపయ్యె నీ పాదముల
లక్క ... ఉ. రా 6 61.

జ : లక్కకడ్డీ, లక్కచేయు, లక్కతెవులు,
లక్కపిడత, లక్కపెట్టె, లక్కబరణి,
లక్కబియ్యము, లక్కాకు

లక్కకడ్డీ. వి. (లక్క + కడ్డీ) లక్కతోం గూడిన శలాక. (చి. ని.)

లక్కచేయు. స. క్రి. (√లక్క) ముద్రవేయు.
(చి ని)

లక్కతెవులు. వి (లక్క + తెవులు) ఒక్కజాతి చీడ. (శ. ర.)

లక్కనము. వి. (సం. లక్షణమ్.) 1. వ్యాకరణాదిశాస్త్రము.

ఉ. లక్కన మెంచి కైత మొనలన్ సుగుణా
క్షరముల్ ఘటింప జేం, తక్కితనేలు నేల

గలయంతయు. కవిసర్పగారడము. (శ. ర.) 2. గుఱుతు (శ. ర., బ్రౌ.)

లక్కపిడత. వి. (లక్క + పిడత) లక్కరంగు వేసిన పిల్లలాడుకొను చిన్నదారుపాత్రము (వా.).

లక్కపెట్టె. వి. (లక్క + పెట్టె) చిత్రపేటిక (శ. ర., బ్రౌ.)

లక్కబరణి. వి. (లక్క + బరణి) లక్కరంగు వేసిన కొయ్యబరణి (వా.).

లక్కబియ్యము వి (లక్క + బియ్యము.) లక్కపాడి (శ. ర., బ్రౌ.).

లక్కాకు. వి (లక్క + ఆకు) స్త్రీలు చెవులందు ధరించెడి లక్కపూసిన తాటాకు

సీ. చెవులకు జాలని చిఱుతలక్కాకులు కట్టాణి
ముత్యాల కమ్మలెట్లు. ఉషా. 9. 427.

మ. పరదేశంబు విభుండు చన్నపిదపన్ బ్రాణేశు
రాక న్నిరంతరముం గోరుచు మేనుమాసి
చెవులన్ లక్కాకులుం జేతులన్, సొంతిదిన్
గాజుల్ వల్లపూస లలుతన్ జూపట్టుచుం
డంగ.. రుక్మాం. 4. 89.

సీ. లక్కాకు లివి యేల చొక్కంపుటంచు
కమ్మలు ధరించు మటంచు నలుకఁగాంచు.
శుక. 4, 56.

లక్కిబిక్కిబండ వి. బాల్యక్రీడావిశేషము.

సీ. చిక్కవాలిక్లయు జెల్లెము గోడుగను బిల్ల
బిర్యాము లక్కిబిక్కినండ.
హంస. 3. 146.

లక్కుమనుఁడు. వి (సం. లక్ష్మణః. క. లకుమణ.) లక్ష్మణుఁడు, సౌమిత్రి.

కం. లక్కుమనుఁడు సింగాణియు, వక్కజవుం
దొనలు పూని యరుదెంచి కడున్, మ్రొక్కి
లిడియున్న వాతని, మక్కువ కెదలోన నలరి
మఱి యప్పిదపన్. అచ్చ. రా. అయో. 81.

లక్తకము. సం. వి. అ. పుం. 1. లత్తుక. 2. చింపిగుడ్డ, చినిగినగుడ్డ.

లక్తిక. సం వి ఆ స్త్రీ. ఉడుము. (గోధ యని వాచ) ఒల్లి.

లక్ష సం వి. ఆ. స్త్రీ., అ పుం. నూఱువేలు.

లక్షకము. సం విశే (అ. ఆ. అ.) పరోక్షముగాఁ దెలుపునది, అప్రధానముగాఁ దెలుపునది, లక్ష్యార్థమును దెలుపునది. వి అ న. నూఱువేలు.

లక్షణ. సం. వి ఆ. స్త్రీ 1. ఉద్దేశము, అభిప్రాయము. 2. ముఖ్యార్థమునకు బాధకలిగినపు డన్యార్థమును దెలిపెడు శబ్దశక్తి, గౌణవృత్తి. 3 ఆఁడు బెగ్గురుపక్షి.

లక్షణజ్ఞుఁడు. సం. విశే (అ. ఆ. అ) సాముద్రికము తెలిసినవాఁడు, శరీరముమీఁది చిహ్నములు దెలిసినవాఁడు.

లక్షణభ్రష్టుఁడు. సం. విశే (అ. ఆ. అ.) భాగ్యహీనుఁడు, దురదృష్టవంతుఁడు.

లక్షణము. సం వి. అ న 1. గుఱుతు, చిహ్నము, ఆనవాలు 2. స్వభావము, నైసర్గికగుణము 3 విశేషచిహ్నము, ఇతరమైనదానికంటె భేదమును జూపుగుఱుతు.

లక్షణలక్షణ. సం. వి. ఆ. స్త్రీ. జహల్లక్షణ; ముఖ్యార్థమును విడిచిపెట్టి ముఖ్యార్థమునకు సంబంధించిన యన్యార్థమును దెలిపెడిశబ్దవృత్తి.

లక్షణసన్నిపాతము సం. వి అ పుం. నిందమోపుట, నిందారోపణము.

లక్షణాన్వితుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) శుభసూచకమగు చిహ్నములతోఁ గూడినవాఁడు; మాంగల్య చిహ్నములు గలవాఁడు.

లక్షణుఁడు. సం. వి. అ. పుం. లక్ష్మణుఁడు.

లక్షణ్యము. సం విశే. (అ. ఆ. అ.) 1. గుఱుతుగా నుపయోగపడునది. 2. మంచి చిహ్నములు గలది.

లక్షము. సం. విశే. అ. న. 1. నూఱువేలు. 2. గుర్తు, గుఱి, లక్ష్యము, తుపాకిగుఱిపెట్టుట, నేర్చుకొనువాండ్రు పెట్టుకొను గుర్తు. 3. ఆన

వాలు, చిహ్నము, గుఱుతు. 4. పైకిఁజూపుట నటనము, మోసము, వ్యాక్షేపము.

లక్షశః. సం. అవ్య. లక్షలకొలఁదిగా, ఎక్కువ సంఖ్యగా.

లక్షాధికుఁడు. సం. వి. అ. పుం. లక్షగలవాఁడు, తె. లక్షలుగలవాఁడు, లక్షాధికారి.

లక్షించు. సం. స. క్రి. 1 గురిచేయు

కం. లక్షించి యేయుమని సూక్ష్మలక్షము
ద్రోణుండు పనిచె నింద్రతనూజున్
భార. ఆది. 5. 252.

సీ. ఉదకంబు లయ్యోట నొగిఁద్రావఁగా వాని
చప్పుడు లక్షించి శబ్దవేధియగు సాయకము
వేసి ... భా. రా. అయో. 176.

క. భిక్షాకదంబకంబున, నక్షయశారీరవహ్ని
యందును దినమున్, లక్షించి వేల్వఁగల్గిన ...
వి. పు. 4 164.

2. చూచు, పొడగను.

ద్వి. ... యామ్యభాగంబునకు చేఁగి పరికించి
హాయము, లాగోకింతైనను లక్షింపలేక.
రం. రా. బాల. 40 పా. 21 పం.

శా. లంకామార్గముఁ జేరి శాత్రవులకున్ లక్షిం
పఁగారాక నిశ్శంక ఖ్యాతిఁ గనంగలారని
గణించన్ .... ఉ. రా. 1. 292.

లక్షితము సం. విశే. (అ. ఆ. అ) 1. చూడఁబడినది, కనుపెట్టఁబడినది, గుఱుతుపెట్టఁబడినది 2. సూచింపఁబడినది, తెలుపఁబడినది, 3. వర్ణింపఁబడినది, లక్షణములు చెప్పఁబడినది, ప్రత్యేకపఱుపఁబడినది, అసాధారణలక్షణములతో వర్ణింపఁబడినది. 4. నిర్వచింపఁబడినది, విశేషలక్షణములతోఁ జెప్పఁబడినది. 5. లక్ష్యముగాఁ జేయఁబడినది, 6. లక్షణచేఁ జెప్పఁబడినది, పరోక్షముగాఁ జెప్పఁబడినది, సూచన చేయఁబడినది. 7. పరిశీలింపఁబడినది, విమర్శింపఁబడినది 8. ఆలోచింపఁబడినది, తలఁపఁబడినది, ఎంచఁబడినది.

లక్షీకరించు. సం. స. క్రి. లక్ష్యపెట్టు

వ. ... కుంభకర్ణుండు .. లక్ష్మణుని లక్షీ
కరింపక తుంగంబగు శైలశృంగంబును
ప్రయోగించుచు నతివేగంబున రామునిం
జేరిన .. చం. రా. 8. 89.

లక్షోపలక్షలు సం. వి. అసంఖ్యాకులు పెక్కులక్షలు.

వ. ... హారాత్పలాయనంబుగా వెడలుచున్న
వారక్కడనుండి కల వస్తువులు ...ంచి
లక్షోపలక్షలు కోటానుఁగోట్లు దండోప
దండంబులు పుంఖానుపుంఖంబులు శాఖోప
శాఖలు నేలయీనినటుల ...
ప్రసాదం 788.

లక్ష్మణ. సం. వి. ఆ. స్త్రీ. ఆఁడుబెగ్గురుపక్షి.

లక్ష్మణము. సం. విశే. (అ. ఆ. అ.) 1. చిహ్నములు (గుఱుతులు) గలది. 2. శుభప్రదమైన లక్షణములు గలది, భాగ్యవంతమైనది 3 అభివృద్ధి నొందునది, వృద్ధికి వచ్చునది. వి. అ. పుం. 1. బెగ్గురుపక్షి. న. 1. పేరు, నామము. 2. గుఱుతు, సంజ్ఞ, ఆనవాలు.

లక్ష్మణుఁడు. సం. వి. అ. పుం. దశరథునకు సుమిత్రయందు గలిగిన కొమారుఁడు.

లక్ష్మము. సం. వి. న్. న. 1 గుఱుతు, సంజ్ఞ, ఆనవాలు, నైసర్గికగుణము 2. కళంకము, మచ్చ, మఱక. 3. లక్షణము, నిర్వచనము, 4. ప్రాధాన్యము, ముఖ్యత. పుం. సారసపక్షి, బెగ్గురు

లక్ష్మి. సం. వి. ఈ. స్త్రీ 1. లక్ష్మీదేవి, విష్ణుదేవుని భార్య. 2 సంపద, 3. శోభ, 4. కాంతి 5. రాజ్యలక్ష్మి. 6. బుద్ధియనెడు గంధద్రవ్యము 7. మెట్టతామర. 8. ప్రేంకణము (వృ. వి.). 9. శమీవృక్షము. 10. చింతచెట్టు. (రా. వి.) 11. నాగలి, గొల్లబిడ్డ (వృ. వి.)

లక్ష్మీకల్యాణము. సం. వి. అ. న. వివాహ

సమయమున సువాసినులుపాడు పాట. (ఇందు లక్ష్మీకల్యాణము వర్ణింపఁబడును.)

శా .. మంగళాయతనములఁ జేరంగ నేతెంచుచోఁ, గాంల్హారవమత్తకోకిలల జోకన్ మూరెలన్ డాసి లక్ష్మీకల్యాణముఁ బాడి
యంతఁ బురిహాం గూని యుప్పొంగుచున్
నేం, వఁవ 4. ౩౨౨.

లక్ష్మీకాంతుఁడు. సం. వి. అ. పుం. విష్ణువు.

లక్ష్మీగృహము. సం. వి. అ. న. కెందమ్మి, ఎఱ్ఱతామరపువ్వు.

లక్ష్మీతాళము సం. వి అ. పుం. ఒకజాతి తాటిచెట్టు.

లక్ష్మీనాథుఁడు సం. వి. అ. పుం. విష్ణువు

లక్ష్మీపతి. సం. వి. ఇ. పుం 1. విష్ణువు. 2. రాజు. 3. క్రముకవృక్షము, పోఁకచెట్టు. 4. లవంగ వృక్షము.

లక్ష్మీపుత్రము. సం. వి. అ. పుం. గుఱ్ఱము.

లక్ష్మీపుత్రుఁడు. సం. వి. అ. పుం. మన్మథుఁడు, కుశుఁడు, లవుఁడు.

లక్ష్మీపుష్పము సం. వి అ. న. మాణిక్యము కెంపు.

లక్ష్మీపూజ. సం. వి. ఆ. స్త్రీ. ఆశ్వయుజ బహుళ (పూర్ణిమాంతపక్షమున) అమావాస్య నాఁడు జేయఁబడెడి లక్ష్మీదేవియొక్క పూజ. ఇది ముఖ్యముగా వర్తకులు, ధనవంతులు (వడ్డీవ్యాపారము చేయువారు)ను, వాణిజ్యసంస్థమున సంవత్సరాంతదినమగు కార్తిక శుక్ల ప్రతిపత్తునఁ దప్పక చేసెదరు.

లక్ష్మీఫలము. సం వి. అ. పుం. బిల్వవృక్షము, మారేడుచెట్టు,

లక్ష్మీమనోహరాలు. సం. వి. అ. న., పుం. బ. ధాన్యవిశేషము.

సీ. లక్షుకవొత్తులు లక్ష్మీమనోహరా ల్వారతీ
నేసలు బాహుపురులు. హంస. 4. 1౫8.

లక్ష్మీరమణుఁడు సం. వి. అ. పుం. విష్ణువు.

లక్ష్మీవ్రతము. స వి. త్ పుం. పనసచెట్టు.

లక్ష్మీవంతుఁడు. సం. విశే (త్ త త్.) 1. భాగ్యవంతుఁడు, అదృష్టవంతుఁడు. 2. సంపదగలవాఁడు, ధనవంతుఁడు, వృద్ధిలోకి వచ్చువాఁడు.

లక్ష్మీవసతి సం. వి. ఇ స్త్రీ. లక్ష్మీనివాసము. ఎఱ్ఱతామరపువ్వు, కెందమ్మి.

లక్ష్మీవారము. సం. వి అ పుం. గురువారము.

లక్ష్మీవేష్టము సం. వి. అ. పుం. దేవదారు చెట్టు బంక.

లక్ష్మీశము. సం వి అ. పుం. మామిడిచెట్టు.

లక్ష్మీశుఁడు. సం. వి అ. పుం లక్ష్మీపతి, విష్ణువు.

లక్ష్మీసఖుఁడు సం వి. అ. పుం. లక్ష్మికి ప్రియుఁడు. విష్ణువు.

లక్ష్మీసహజము. సం. వి. అ. పుం. 1. కర్పూరము. 2. ఇంద్రాశ్వము, ఉచ్చైశ్శ్రవము

లక్ష్మీసహజుఁడు. సం. వి. అ. పుం చంద్రుఁడు.

లక్ష్మీసహోదరము సం. వి. అ. పుం. 1. కర్పూరము. 2. ఇంద్రాశ్వము, ఉచ్చైశ్శ్రవము.

లక్ష్మీసహోదరుఁడు. సం. వి. అ. పుం. చంద్రుఁడు.

లక్ష్మ్రుఁడు. సం వి. న్. పుం. లక్ష్మణుఁడు.

లక్ష్య క్రమము. సం. వి అ పుం గౌణవృత్తిచే గ్రహింపఁదగినదానిపద్ధతి లేక క్రమము (ధ్వని).

లక్ష్యభేదము. సం. వి అ. పుం లక్ష్యమును కొట్టుట.

లక్ష్యము. సం. విశే. (అ ఆ. అ.) 1 చూడఁదగినది, కనిపెట్టఁదగినది. 2. సూచింపఁదగినది. 3. గుర్తుపట్టఁదగినది, గ్రహింపఁదగినది. 4. గుర్తుపెట్టఁదగినది. నైసర్గికగుణములతోఁ

తెలుపఁదగినది. 5. నిర్వచింపఁదగినది. విశేష లక్షణములతోఁ జెప్పఁబడినది. 6. గురియుంచఁదగినది, లక్ష్యముంచఁదగినది, 7. గౌణవృత్తిచేఁ జెప్పఁబడినది. 8 ఎంచఁదగినది, ఆలోచింపఁదగినది. వి. అ. పుం అస్త్రములపై నుండెడి [illegible]. న. శరవ్యము, అనవాలు, గురిగాఁ జూడఁబడిన యొకగుర్తు.

లక్ష్యవీథి సం. వి. ఇ. స్త్రీ. దృశ్యమార్గము, బ్రహ్మలోకమార్గము,

లక్ష్యవేధము. సం. వి. అ. పుం. లక్ష్యమును గొట్టుట.

లక్ష్యసుప్తుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) నిద్రించునట్లు నటించువాఁడు, దొంగనిద్రపోవువాఁడు,

లక్ష్యహము. సం. విశే. న్. పుం బాణము.

లక్ష్యహుఁడు సం. విశే. న్. లక్ష్యమునుగొట్టువాఁడు.

లగడ వి. చిమిడిక, అధికపక్వాన్నము.

గీ. చిమిడిక యనఁగ లగడ నాఁ జెలగుచుండు,
నధిక పక్వాన్నము ...
ఆం. భా. 2 257.

లగడము. సం విశే. (అ. ఆ. అ) సుందరమైనది. మనోజ్ఞమైనది.

లగనము. వి. (సం. లగ్నం. క లగన) 1 సుముహూర్తము, లగ్నము.

కం. తగువారిఁ బిలిచి యిదిగో, లగనము దా
కొలయె నెల్లి లలిఁబుడమికి జే, నిఁగఁ జేయ
వలయు రక్కసి,మగువం బోరిగొన్నవాఁడి
మగనిఁ గడంకన్. అచ్చ. రా. అయో. 8.

కం. తొగనూడు గ్రుంకె దట్టం,బుగఁ జీకటు
లొదవె రిక్కమొత్తము వొడమెన్, లగ
నంబు డాసె నిమ్యోడ ... నీలా. 3. 80.

2. (మేషాది) రాశి.

సీ ... నాలు,గవ లగనంబున నన్నిగాములును
మేల్ చూడ్కులఁ దనరార వేడ్కఁ
బొదవి. అచ్చ రా బాల. 84.

లగాము. వి (హిం. లగామ్ మిశ్ర. గ్రా.) కళ్లెము, ఖలీనము.

లగితము. సం. విశే. (అ. ఆ అ) 1. అంటుకొనినది, తగులుకొనినది, విడువకుండఁ గట్టుకొనినది. 2. సంబద్ధమైనది, అనుబంధము గలది. కలసికొనినది. 3. పొందఁబడినది, సంపాదింపఁబడినది

లగుడ(ల)ము. సం. వి. అ. పుం. దుడ్డుకఱ్ఱ. కొయ్యకఱ్ఱ

లగుడు. వి. శ్యేనభేదము, ఒకజాతిడేగ (బ. లగుళ్లు.)

గీ. మృగయు లంతటఁ దెచ్చిరి లగుడు గ్రద్దు
జాలె జలఁబైట కణుజు వేసడము [illegible]
కురుజవారిణ యను డేగకోలము ...
పి శకుం. 1. 110.

గీ. అపుడు విడి వేఁట యిడు మఱి యావతిచ్చు,
రాజుముంగలికడకుఁ జేరఁగవచ్చి, లగుడు
సాళ్వంబు డేగ లోనుగనుగల్గు, వేఁటపుల్గుల
విడిచిన మింటికెగసి ... యయా. 2. 323.

ఉ. మాకుఁ [illegible] మజుమన్నన [illegible]
లభించె ని[illegible], యూకలబల్మి లో[illegible]
కెక్క శశిల్పముఁ దాల్తుమంచు వే, మో[illegible]
కుర్కురధ్వనులు ముట్టినఁ బాఱు [illegible]
లగు, ల్లాకడఁ బట్టి యాడె నటు లాప్పఁగ
నేర్పరులోర్పు తేర్పడన్. కకు. 4. 79.

సీ. సాళ్వము జాలె వేసడము డేగ లగుడు బైరి
కణసంబు వోరణంబు, ఉకక్కెట్టె గిద్దుచెంచడ
మన శ్యేనభేదములు ... ఆం. భా. 2. 90.

లగువు¹. వి. (సం. లంఘః) దాటు. (చి. ని.)

లగువు². విశే. (సం. లఘు.) చులకనిది. లఘువు. (శ. ర.) వి. 1. చులకన. (శ. ర.) 2 లాఘవము, అగౌరవము. 3. చులుకఁదనము,

చం. ... ఓరి లావు లగుపుంగల పోటరివో లెఁ
బ్రేలెదే, మి   భాగ. 10. ఉ 896.

(శ. ర పా. బలువు, అ. ముద్రి.)

అగ్గ¹ వి. 1. ముట్టడించి కోట నెగఁ బ్రాకుట.

గీ. రక్తధారాప్రపంచపరాసిక్తమైన, ధరణి నరుణిత
కాయులై పరిణమించి, పొరలుచుండియుఁ
గ్రమ్మఱ మరవడించి, అగ్గలకుఁ దూఁగిరి
పరాగు అగ్గలికల   [illegible] 113.

వగడ. కొండ అగ్గల సరకుగొనని పేరాయలును,
దండి వనదుర్గభేదకులైన కోయలును.
పి. శకుం 6 225.

సీ. ... అగ్గవఁ బ్రాకారలంఘనంబు ..
అం భా 2 212.

2. ముట్టడి.

వ. [illegible]లంకాపురికిఁ దా నరుగుట మొద
లుగా శతకంఠునితలఁ [illegible]గులఁ బొడుచుట
తుదయనుంగా వంతయు నెఱిఁగించి రేపు
అగ్గకు దయచేయవలయు ననిన హర్షించి
యక్కునం జేర్చి సీతయుం దానును బహు
భంగుల దీవించు[illegible] నక్కడ.
సీతా. వి 3 73.

ఉ. ఆట్టియెడన్ సురారి సుభటావళి వాకిట
అగ్గ సేసినం గట్టువకాని దీర్ఘదృఢకా
యుఁడు తత్ప్రతిహారి [illegible], డొట్టివమంట
వోలెఁ గడునుగ్రతఁ [illegible] సూర్యభానుఁ
డుప్పట్టువఁ దాఁకి దా [illegible]యున్
గవిసెన్ దశావనున్   ని వ్ర. 4. 54.

3. కోటగోడ, సాలము.

చం. అసికిరిజోడు అగ్గలిక అగ్గల కెక్కినఁ గుంత
పంక్తులన్. [illegible]సుమతిఁగూల్చియున్ గదల
వైచియుఁ గత్తుల వ్రక్కలించియున్.
రా వి 5 31.

జ : అగ్గదింపు, అగ్గపట్టు.

అగ్గ². ద్రు. విణ. విక్కలి. (ఈయర్థమున నీగ్రంథముననే ప్రయోగములు గన్పట్టుచున్నవి)

చం. అలకలఁ జిన్నిపూవలికినంతన మోము
సెమర్పఁ జమ్మఁగ్రేవల మృదుపత్ర భంగ
ములు వ్రాయుఁడు గౌనసియాడు అగ్గ
న, మ్మెలఁతకు ..   కు. సం. 6. 312.

వ. చని నిపుణికాది సఖిజనంబులకుం దద్వృ
త్తాంతం బెఱిగించిన ... అగ్గిరినందనం గని
అగ్గ బెగ్గలి.   కు. సం. 6 311.

అగ్గ(ల)దింపు. వి (అగ్గ¹ + దింపు) కోటగోడ మీఁదనుండి శత్రువులపై దొర్లించెడి ఱాతిబండ లోనగునది

సీ. క్రొవ్వాఁడివసియాడ్పు గుమిదొంగా నిడ్డ
బలితంపు అగ్గదింపుల బెడంగు.
రంగా. 2. 29.

సీ. .. గీ. .. గండుమిగిలినరేక లాతంబు
లును, అగ్గదింపులు దించ నా అగ్గలముగఁ,
కోట వలుచుట్టులురుపడి మాటలందు, బురుజు
లందును నిలిపి యద్భుతముగాఁగ
రంగా. 3 32

సీ. పాషాణదార్వగ్ని భాండాదికాభిధ అగ్గ
దింపవఁగఁ జెలంగు ...
అం. భా. 2 219.

ఉ. ప్రగ్గకతోఁటకోటలకు శైత్రుఁడు గాఁపుగ
నిల్పు పచ్చుఱా, అగ్గలదింపులో యవ శలా
టులు దీటగుఁ గొమ్మకొమ్మలన్ ...
ఉ. హరి. 3. 8

అగ్గ(లు.ల్.)పట్టు. స క్రి. (అగ్గలు¹ + పట్టు)
1. ముట్టడించి కోటనెక్కు.

సీ చెంగలిపట్టుపిఠించి అగ్గలువట్టి యాక్రమిం
చిన నాఁటి విక్రమంబు .... బహు. 1 36.

మ. కరఘాతంబులకోర్వలేక హిమసంభూతంబు
శీతక్ష్మాధరదుర్గంబు భజింపఁగా నల జగ
త్కంపప్రదానీక భీకర దోషాయతిశాలిఁ
జుట్టుకొని అగ్గల్వట్టి ధట్టించుచుం, చ[illegible]
విందాప్తుఁడుదీచికేఁగెఁ బ్రబలుండై మాని
దాక్షిణ్యమున్.   వసు 1 131.

ఏ. అతిక్రమించు, ఏరపఱచుకొను.

ద్వి. అగ్గలికయు లావు నడర వైరులకు, లగ్గ
పట్టఁగరాదు లంకభూనాథ.

రం. రా. యు 281 పొ 21 పం.

చ. అతితతి పోటుఁగూఁత లెగయం బెను
మావులు డిగ్గి చిల్కకొలఁకులు నడవన్ మహా
బలము దోడ్తవ చుట్టుకొనం దపస్వి నిశ్చల
ధృతి సాలమండలము చయ్యనలగ్గలు పట్టిపట్టి
యా, నెంతయు[illegible]
దత్పటుహృన్మహీవిభున్ ...

చంద్రికా 2. 67

చం ... వణయుగాంతరావటణచక్రము లగ్గలుపట్టు
తో ... పుం, జెవుడు .

వేం. పంచ 1. 871

[illegible]

లగ్గు వి 1. మేలు, క్షేమము.

ఆ. . ఎగ్గు లేదు వారికెల్ల లగ్గు ..

భార. ఆది. 7. 28.

గీ. క్షేమ మగు లగ్గు లెస్స మేల్ సేమ మనఁగ

ఆం. భా. 1. 98.

2. శ్రాద్ధము.

సీ ... వర్షించుఁ బర్జన్య వరుణమూర్తి, గ్రహ
చక్రవాళంబు గాలి యెప్పుడు మోచుఁ
గొండ్రు సంతృప్తి లగ్గునఁ బితరులు.

భీమ. 4. 83

శ్లో. పర్జన్యో వర్షతి శ్రాద్ధే తృప్తిం యాతి పితృ
వ్రజః.

లగ్నకాలము. సం వి. అ. పుం. శుభసమయము, సుముహూర్తము

లగ్నకుఁడు. సం. వి అ. పుం. జామీనుగా నుండెడివాఁడు, ప్రతిభువు, పూఁట కాపు.

లగ్నగ్రహుఁడు సం. విశే. (అ. ఆ. అ) పట్టిన పట్టు విడువనివాఁడు, గట్టిగఁబట్టుకొనెడివాఁడు.

లగ్నదినము. సం. వి. అ న. శుభదినము, (వివాహాది) శుభకార్యములుచేయ నేర్పఱుపఁబడిన శుభదినము.

లగ్నభుజము స. వి అ. పుం (జ్యోతిశ్శాస్త్రము న) విషువాంశభేదము

లగ్నమండలము. సం. వి. అ. న రాశిచక్రము.

లగ్నము. సం. విశే. (అ. ఆ. అ) 1 తగులు కొనినది, చిక్కుకొన్నది 2 ఆసక్తము. 3. కలిసికొనినది, కూడుకొనినది 4 లజ్జితము, [illegible] వి అ పుం 1 జామీనుగారు, ప్రతిభువు. 2. స్తోత్రపాఠకుఁడు. న (జ్యోతి) మేషాదిరాశుల [illegible]యము.

లగ్నముహూర్తము. సం వి. అ. పుం సుముహూర్తము, శుభసమయము.

లగ్నవే(ళ)ల సం. వి. అ స్త్రీ సుముహూర్తము, శుభసమయము.

[illegible] దినము, శుభదినము (వివాహాదిశు) కార్యములు చేయ నేర్పఱుపఁబడిన శుభదినము

లఘాటము. సం. వి. అ పుం. వాయువు గాలి.

లఘిమ. సం. వి. న్. పుం. 1. తేలికయగుట, బరువులేమి 2 చిన్నదియగుట, స్వల్పమగుట, ముఖ్యముకామి, అముఖ్యత 3 నీచత్వము. నీచ గుణములు గలుగుట. 4. ఆలోచనలేమి, తెలివి లేమి. 5 అష్టసిద్ధులలో నొకటి తన ఇష్టమై నపుడు మిగుల చులకనగాఁగల యమానుషశక్తి.

లఘిష్ఠము. సం. విశే. (అ. ఆ. అ) 1. మిక్కిలి తేలికయైనది. 2. మిక్కిలి నీచమైనది.

లఘీయసము. సం. విశే. స్. 1. (ఒకదానికంటె) తేలికయైనది. 2. నీచతరమైనది.

లఘుకము సం. వి. అ పుం. తోఁటబోఁక (వ్య.వి.). (శ. ర.)

లఘుకర్కటి. సం. వి ఈ స్త్రీ. మొరవేల యనెడి లతావిశేషము.

లఘుకాయము. సం. వి. అ. పుం. మేఁక, అజము.

లఘుక్రముఁడు సం. విణ. (అ. ఆ. అ.) వడిగల కాలుకలవాఁడు, వేగముగా బోవువాఁడు.

లఘుగోధూమము. సం. వి. అ. పుం. చిటిగోధుమలు, గోధుమలలోఁ జిన్నజాతివి.

లఘుచిత్తుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) 1. తేలికయైన మనసుగలవాఁడు, నీచహృదయముగలవాఁడు 2. అప్రయోజకుఁడు, 3. చంచలుఁడైనవాఁడు, స్థిరబుద్ధి లేనివాఁడు, చంచలచిత్తుఁడు.

లఘుచిర్భిట. సం. వి. ఆ. స్త్రీ. కర్కటీభేదము, ఒకవిధమైన దోస (వృ. వి.) (వాచ.). ఏటిపుచ్చ, వెట్టిపుచ్చ (వృ. వి.).

లఘుచేతసుఁడు సం. విణ స్. లఘుచిత్తుఁడు

లఘుచేతస్కుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) లఘుచేతసుఁడు

లఘుజాంగలము సం. వి. అ. పుం. లావకము, ఒకజాతి పూరేడుపిట్ట.

లఘుత సం. వి. ఆ. స్త్రీ. లాఘవము.

లఘుద్రాక్ష. సం. వి. ఆ. స్త్రీ. కాకలీద్రాక్ష, గింజలేని చిన్నద్రాక్ష.

లఘుద్రావి. సం. విణ. (న్. నీ. న్.) సులభముగాఁ గరఁగునది

లఘునామము సం. వి. న్. న. అగురుచందనము, (లఘువర్ణయుక్తనామము గలది) (అగురు)

లఘుపత్త్రిక సం. వి. ఆ. స్త్రీ. రోచనయనెడు లత

లఘుపర్ణి. సం. వి. ఈ. స్త్రీ. మోరవేలయనెడి లతావిశేషము.

లఘుపాకము. సం. విణ. (అ. ఆ. అ.) సులభముగా జీర్ణమగునది.

లఘుపాకి. సం. విణ. (న్. నీ. న్.) సులభముగా జీర్ణమగునది

లఘుపుష్పము. సం. వి. అ. పుం. భూమికదంబము, నేలకడిమి (వృ. వి.)

లఘుప్రయత్నము. సం. విణ. (అ. ఆ. అ.) సులభమైన యుచ్చారణ గలది (అక్షరము).

లఘుప్రయత్నుఁడు. సం. విణ (అ. ఆ. అ.) అలసుఁడు, సోమరియైనవాఁడు.

లఘుబదరము. సం. వి. అ. పుం. ఒకజాతిరేఁగు, చిన్నరేఁగు (వృ. వి.)

లఘుబదరి సం. వి. ఈ. స్త్రీ. ఒకజాతిరేఁగు, చిన్నరేఁగు (వృ. వి.).

లఘుభవము. సం. వి. అ. పుం. నీచజన్మము, హీనజన్మము. స్వల్పకారణము అల్పహేతువు.

లఘుమాంసము. సం. వి. అ. పుం. 1. ఒకజాతి కౌఁజు [illegible]

లఘుమూలకము. సం. వి. అ. న. ముల్లంగి (వృ. వి.).

లఘుమూలము. సం. వి. అ. న. సమీకరణమునఁ దక్కువమూలము.

లఘురాశి సం. విణ. (ఇ.) తక్కువరాసులు గలది.

లఘులయము సం. వి. అ. న. వీరణమూలము, ఒవురుగడ్డ, సువాసనగల మూలముగలది, వట్టివేరు (వృ. వి.)

లఘువాససుఁడు. సం. విణ. (స్.) చులకని బట్ట కట్టుకొనినవాఁడు, పరిశుద్ధమైనబట్ట కట్టుకొనినవాఁడు.

లఘువిక్రముఁడు. సం. = లఘుక్రముఁడు.

లఘువు. సం. వి. ఉ. స్త్రీ. పిక్క (వృ. వి.). న. నల్లగరు, కృష్ణాగరువు. (త్రి. విణ. శీఘ్రము. విణ. 1. వడిగలది. 2. చులకనిది. 3. చేవలేనిది. 4. ఒప్పిదమైనది.

లఘువృత్తి. సం. విణ. (ఇ.) 1. చెడునడతగలవాఁడు, నీచుఁడు. 2. అల్పుఁడు, తేలికబుద్ధిగలవాఁడు, తుచ్ఛుఁడు. 3. పాడుచేయఁబడినది, అనుకూలముగాఁ జేయఁబడనిది.

లఘువేధి. సం. విణ. (న్ సీ న్.) నిపుణతతో గుఱిపైఁ గొట్టినవాఁడు.

లఘుసముత్థానుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) చుఱుకుగాఁ బనిచేయువాఁడు.

లఘుహస్తుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. చుఱుకైన చేయిగలవాఁడు, పనివానితనము గలవాఁడు, ప్రవీణుఁడైనవాఁడు. 2 చుఱుకు గలవాఁడు, వి. అ. పుం. నిపుణతగల విలుకాఁడు, నేర్పుగల విలుకాఁడు.

లఘుహృదయుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) లఘుచిత్తుఁడు

లఘూకరించు. సం. స. క్రి. చులకనచేయు: అగౌరవించు.

చం. మతిగల మాల్యవంతుఁడను మంత్రి త్యజింపుము సీత నన్నచో, వతికుపితాత్ముఁడౌ నల దశాస్యుఁడు వాని లఘూకరించి...

చం రా. 8 53.

లఘూకృతము. సం. విణ. (అ. ఆ. అ.) 1. నీచముగా నెంచఁబడినది, తృణీకరింపఁబడినది, నిందింపఁబడినది. 2. సంక్షేపముగాఁ జేయఁబడినది, తగ్గించఁబడినది. 3. పరిమాణములోఁ దగ్గింపఁబడినది.

లఘూక్తి. సం. వి. ఇ. స్త్రీ. సంగ్రహముగాఁ జెప్పుట, సంక్షేపముగాఁ జెప్పుట

లఘూత్థానుఁడు సం. విణ (అ. ఆ. అ.) లఘుసముత్థానుఁడు

లఘ్యము. సం. విణ. (అ. ఆ. అ.) లంఘనీయము.

లఘ్వాశి. సం. విణ. (న్ సీ న్) కొంచెము తినెడివాఁడు, మితభోజి.

లఘ్వాహారుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) కొంచెము తినెడివాఁడు, మితభోజి.

లఘ్వి. సం. వి. ఈ. స్త్రీ. 1. సుకుమారురాలు 2. చిన్నబండి.

లచ్చన = లచ్చనము వి. గుఱుతు.

ద్వి. ... అఖిలంబునకుఁ గర్తయగు పెద్దజియ్య,
చనుదెంచి లచ్చనల్ సరిపిమైఁ జూడ ...

ద్వి పరమ. 4. ఆ19 పొ. 9 పం.

లచ్చనము = లక్షణము. లచ్చన. వి. (సం. లక్షణమ్) 1 వ్యాకరణాదిశాస్త్రము.

కం. లచ్చన మెఱుఁగని కవులను, బిచ్చి యని సుకవివరులు చేపట్టరుగా, మెచ్చరు వివేకి నృపతులు, మెచ్చిన యవివేకి నృపులు మిడుకరె రేచా. కవిజనా. అవతారిక 4.

2. చిహ్నము, శుభచిహ్నము.

చం. ... సంచులు మించుపోండ్లు వచ్చినఁ జెయిఁ జూపి లచ్చనముఁ జెప్పుమనున్ సతి పుత్రకాంక్షచే. సుదంతా. 1. 64

ఉ. లచ్చికి నాటపట్టయిన లచ్చనముల్ పరికించి చూచుచో, నొచ్చెములేని యచ్చెరువు నొందఁగఁ జేసెఁ బురంబువారికిన్ ...

ధరాశ్వటా 4. 9.

లచ్చి. వి. (సం. లక్ష్మీః. క. లచ్చి.) 1. లక్ష్మి, విష్ణుపత్ని.

చం. ... ఏముహూర్తవేళను జనియించితో యకట లచ్చికి సమ్మధుకైటభారికిన్ .

నైష. 2. 135.

చం. . నాఁడిదియును దేవకార్యము సకయ్యోడు వంచు వహించి క్రోచులాఁ, గగ వటువయ్యు లచ్చిమది చెన్నుఁడుఁ బాయనిజాలి నింపఁడే

ఆము 6 46.

3. సంపద

ఉ. వచ్చిరి పారిచారులయి వారు జనార్దనుఁ డేగుదేరఁగా, లచ్చితనూవిలాసమున లావు ఘనుల్ గిర్ధాంతరంబు చే నచ్చుపడంగఁ గాశ్యప మహాముని యజ్ఞసమీపభూమికిన్

ఉ హరి 4 35

కం. కడులచ్చి గల్గెనేనియుఁ, గడుతురు కట్టు దురుగాక ... భాగ 10. పూ. 328.

2. శోభ

ఉ. వచ్చినఁ గాంచి హంసకులవల్లభుఁ డా తలి
రాకుఁబోఁడికై, లచ్చికి నిచ్చగించి యను
లాపకలాపకౌశారసజ్జితన్, మెచ్చి నృపాలు
పాలికిని మేకొనిపోయెదవేమొ బొమ్మ.

హంస. 2. 221.

జ. లచ్చికోడలు, లచ్చిమగఁడు.

లచ్చికోడలు. వి 1. రతిదేవి, మన్మథునిభార్య.

సీ. లచ్చికోడలి కన్నులకు దీటువచ్చు నీలోత్పల
శరిపంక్తు లొనరఁ దాల్చి ..

ఉ రా 4. 156.

2. సరస్వతీదేవి

కం పలుకుఁజెలి లచ్చికోడలు, కలనితబిసితల్లి
తాఁటిగానపుఁదేజీ గల బోటి యనఁగ
భాషా, జలజాతకిఁ జెలులౌ నిశాకరభూషా.

అం. భా. 1. 4?

లచ్చిమగఁడు. వి. (లచ్చి+మగఁడు) లక్ష్మీపతి, విష్ణువు

క. జడవారిరాయ.. లచ్చిమగనికత యొక్కటి
యేర్పడఁ దెల్పుమనుచు ...

నీలా. 1. 25.

ద్వి. ఆ లచ్చిమగని రిభామ్మలాంబోది, నోల
లాడింపవే యోతండ్రి యనిన ...

అ. మ. క 1. 10 పొ. 13 పం.

లచ్చివారము. వి (లచ్చి + వారము) గురువారము (శ. ర)

లజ్జ. వి. (సం. లజ్జా ప్ర లజ్జె) సిగ్గు, మందాక్షము.

గీ సిగ్గు నా లజ్జ యనఁగను సిబ్బితి యన, నావ
యనఁ బుచ్చడీ కనఁగాను లజ్జ బోలుచు ...

అం. భా. 1. 132.

జ లజ్జిలు, లజ్జించు

లజ్జ సం వి ఆ స్త్రీ. 1. సిగ్గు, తప్పుచేయుట మొ॥ వానిచేఁ గలిగిన మనస్సంకోచము. (మనోభావవిశేషము) 2 సిగ్గు, బిడియము, శృంగారాదులయందుఁగలుగు మనోభావము (శృంగార లజ్జ), మనస్సంకోచము. 3 పోకుఁడుముడుఁగు చెట్టు, అత్తపత్తిచెట్టు.

లజ్జక సం వి ఆ స్త్రీ. అడవిప్రత్తిచెట్టు

లజ్జరి సం వి ఈ. స్త్రీ. తెల్ల పోకుఁడుముడుఁగు చెట్టు, తెల్ల యత్తపత్తిచెట్టు.

లజ్జిలు అ. క్రి (లజ్జ + ఇలు) సిగ్గుచెడు.

ఉ. సజ్జనదర్శనంబును బ్రసాదముగాఁ బరిభవ
వ్యథన్, లజ్జిలి యగ్నిలోఁ బడఁదలంచిన
చక్కని రాజపుత్త్రులిన్, బుజ్జన మేర్పడన్
గరుణం బ్రోవఁగఁ జేకుఱవంచుఁ బ్రీతుఁడై,
యుజ్జయినీజనాధిపతి యొయ్యనవచ్చె నవంతి
భూమికిన్

ద్వా 3. 124.

లజ్జాకరము సం విశ. (అ. ఆ. అ) సిగ్గును గలిగించునది, సిగ్గు పుట్టించునది, అమర్యాద గలిగించునది, అవమానకరమైనది.

లజ్జాలువు సం. విశ. (ఉ.) సిగ్గరి, సిగ్గుగలవాఁడు
వి ఉ పుం. పోకుఁడుముడుఁగుచెట్టు.

లజ్జావంతుఁడు సం. విశ. (త్ తీ త్) 1 సిగ్గరి; సిగ్గుగలవాఁడు. 2 కలవరముగలవాఁడు, సంభ్రమము చెందినవాఁడు.

లజ్జావహము సం. విశ. (అ ఆ. అ) సిగ్గును గలిగించునది, సిగ్గుపుట్టించునది, అమర్యాదాకరము, అవమానకరమైనది.

లజ్జాశీలుఁడు సం విశ (అ ఆ. ఉ) సిగ్గరి; లజ్జగల స్వభావముగలవాఁడు

లజ్జించు. సం అ క్రి. సిగ్గుపడు.

గీ. చన్నుగుబ్బల పోరాటఁ జక్కఁబెట్టఁ,
బోయి మధ్యస్థభావంబు పొందలేని, కతన
లజ్జించె ననఁగ మొగాలు వల్లఁ, బాలు గురు
విందపూసల పేరు వైచు.

వరాహ. 2. 115.

లజ్జితుఁడు. సం. విశ (అ ఆ. అ.) 1. సిగ్గుపడినవాఁడు, శృంగారాదులయందు మనస్సంకోచము గలవాఁడు.

లజ్జాలి. సం. వి. ఈ. స్త్రీ. సోకుఁడుముడుఁగు చెట్టు.

లజ్యా. సం. వి. ఆ. స్త్రీ. లజ్జ.

లటకుఁడు. సం. వి. అ. పుం. మోసగాఁడు, పోకిరి, దుర్మార్గుఁడు.

లటక్కా. వి. మ్రింగుట లోనగువానియం దగు ధ్వన్యనుకరణము (శ. ర).

లటపటము. వి. జగడము.

ద్వి. ..అల్లమ విని నవ్వి యాౘౌను మాయ, కల్ల
సత్యంబులు కపటనృత్యములు, లటపటం
బులును బూలామూలములును ...

ప్రభు (లిం.) 2 56 ఆ. 8 పం

లటపర్ణము. సం. వి. అ. న. పెద్దదాల్చిన, పెద్ద లవంగపట్ట.

లటభము. సం. విణ. (అ ఆ అ.) మనోహరమైనది అందమైనది ఇంపైనది.

లటము. సం. వి. అ పుం. తప్పు, దోషము.

లటపటలు. వి. బ. డంబములు, బడాయిలు.

కం. నాపుడు పరిభాషించెద, వీపుఁడు మొటిఁగి
కాదె యిది వేటుగ నేఁ, గావించితిఁ బేరికిఁ
దగ, లావించుక గలిగెనేని లటపటలేలా

ద్వా. 7. 29.

లటుఁడు. సం. వి. అ. పుం. 1. మూర్ఖుఁడు, తెలివి లేనివాఁడు, అవివేకి. 2. దొంగ, దోఁపుడు కాఁడు

లట్టము. సం. వి. అ. పుం. 1 కస్పెర, కపాలము (శ. ర.). 2. భిక్షాపాత్రము

లట్టు వి 1. పడియ, నీళ్లునిలుచు చిన్నపల్లము. (శ. ర.) 2. గాడి (శ. ర.). 3. పుండు (చి.ని.).

లట్టుఁడు. సం. వి. అ. పుం దుర్మార్గుఁడు, దుర్జనుఁడు.

లట్టువ. (సం. లట్వా.) చిటిచాటము.

చం. కరమున మ్రానిలట్టువయు గబళమంసము
నందుఁ జంకిటన్, దిరిపపుగూడయుం గొని
తదీయనివాసము నిర్గమించె ...

నైష 3. 109 (శ ర., బ్రౌ. పా)

లట్వ సం. వి. ఆ. స్త్రీ 1 ఒకజాతిపక్షి. 2. నొసటిపై గీఁఱు, లలాటరేఖ. 3 పిచ్చుక. 4. సంగీతసాధన విశేషము 5. క్రీడ, ఆట. 6. కుంకుమపువ్వు 7. కులట, వ్యభిచారిణి.

లట్వము. సం. వి. అ. పుం. 1. గుఱ్ఱము. 2. సంగీతమున నొకానొక రాగము. 3. ఒకజాతి.

లట్వుఁడు. సం వి. అ. పుం. నృత్యముచేయు పిల్లవాఁడు.

లడాయీ. వి. (హిం లడాఈ) పోరు, యుద్ధము.

శా. లాడూఖానుని నివ్వేధిన్ గసుబిలాకేళి
కిన్ ముఖ్యుఁగా, నీడంబోవక నూఱుకొల్పుచు
లడాయీకిన్ వడిన్ మొగ్గరంబై డాయన్
సమకట్టి ... రంగా. 3. 21.

లడారి. వి. ఒకానొక తిట్టు.

సీ. బొజుఁగులాఁడి లడారి బొల్లి పల్గాకి జూదరి
యెబ్బరాసి గాతలకొటారు ..

చెన్న. 2. 24.

లడి వి నిడుపుగా చుట్టిన సరిగ లోనగువాని చుట్టు (శ ర., వా.).

లడ్డిగ. వి. (సం. లట్టః) నెయ్యి మున్నగువానిని పోసికొనెడి సన్ననిమూతిగల పాత్రవిశేషము.

సీ. పెల్లుతోహిండికావళ్ల కొమ్ములప్రేలు గిడ్డి
మొత్తము నేతిలడ్డిగములు ...

ఆము. 2. 97.

సీ తేనెలడ్డిగ మొత్తమూని యొగ్గులకు నెత్తిన
వగడంపు మంకెనలగుములు ...

చంద్రా. 2. 41.

సీ. సరుకులుంచినమాత్ర సంచిలో నటుఁగట్టిన
యట్టి నేతిలడ్డిగ దనర్చు ... శుక. 3 453.

లడ్డు = లడ్డువము, లడ్వము. వి. (సం. లడ్డుః) చక్కెరపాకముతోఁ జేయు భక్ష్యవిశేషము. (శ. ర., చి. ని.)

లడ్డుఁడు. సం. వి. అ. పుం. లంటకుఁడు.

లడ్డుకము. సం. వి. అ. పుం. (పంచదార, గోధుమపిండి లేక వరిపిండి, నెయ్యి కొన్ని పరిమళద్రవ్యములను గలిపి చేసెడి భక్ష్యవిశేషము.) ఒకవిధమగు మధురభక్ష్యము.

లడ్డువము = లడ్డు, లడ్వము. (సం. లడ్డుకః. హిం. లడ్డూ) ఒకరీతి పిండివంట. చక్కెరపాకము సెనగపిండి మున్నగువానితోఁ జేయు భక్ష్యవిశేషము.

సీ. లడ్డువంబులు చక్కిలాలు మోరుండలు
ఖండంబు చలిమిడి మండపప్పు, [illegible]
భక్ష్య చోష్య లేహ్యాదులఁ [illegible], బహుపదా
ర్థంబు [illegible] ప్రాణములయిన్, [illegible]లుపులు
రాతుసులును నవ్విమ్మనతికి ...

హర. 6. 55.

సీ. పరమాన్నములఁ జేసె ఫలరసప్రకరంబు
లిడ్డెనల్ పుంగంబు లడ్డువములు ..

బ్రహ్మో. 3. 230.

కం. జిడ్డుగడలిదొరయల్లుఁ, డొడ్డుననంపోదఁగొం
గేలి యెడ్డున్నవలా, బిడ్డ తెలిసిగ్గుటడ్డెన,
వడ్డనకుం దొడ్డలడ్డువాల్ నంచుకొనున్.

బహు. 4. 31.

కం. చలివాలు నెన్వు లడ్డువములు చక్కిలములు గనన
తోలలు మోపులు ... నైష. 6. 1[illegible]4.

లడ్డువు. సం. వి. ఉ. పుం. = లడ్డుకము.

లడ్వము = లడ్డు, లడ్డువము. వి. భక్ష్యవిశేషము.

సీ. మిరియంబుతోఁ గూడ మేళవించిన తేనెఁ
దోరంపులడ్వాలు దోఁచితోఁచి ..

నైష. 6. 120.

మ. ఇడిరి వ్యాసుని కుపాయనంబులు మనోభీష్టం
బుగా బూరియల్, [illegible]
కాయలును లడ్వాలుక్కెరల్ ...

రామా. 7. 115.

ద్వి. మునివరు మాపనంబునఁ దెచ్చినారు, మను
పమఫలరాజ మనుచు లడ్వములు ...

రం. రా. బాల. 13. పా. 5. ప.

లత. సం. వి. ఆ. స్త్రీ. 1. తీఁగ, ఎక్కుడుఁదీఁగ. (భుజలత, బాహులత, భ్రూలత, విద్యుల్లత, ఖడ్గలత, అలకలత, మొదలగుచోట్ల, అందము, మృదుత్వము, మొదలగు గుణములఁ దెల్పుట కుపయుక్తమగు పదము.) 2. శాఖ, కొమ్మ. 3. ప్రియాలులత 4. మాధవీలత, 5. లతాకస్తూరిక, ఒకానొక తీఁగె. 6. కొరడాచేబుకు, లేక కొరడా త్రాడు. 7. ముత్తెపుసరము, ముత్యాలహారపుపేట 8. సన్నాంగి, బక్కపలుచని యాఁడుది. 9. ఆఁడుది. 10 దూర్వాతృణము (వృ. వి.).

లతకూన. మి. వి. లేఁతతీఁగెనంటి యాఁడుది, లేఁతతీఁగె

కం. లతకూనల కౌనులసంగతిగైకొని రోమరాజి
ఖడ్గలతల్ పాంథతతి గెలువ మీనాంకుని,
కత యప్పురి వప్రయోజకతఁ జూపట్టెన్.

రామా. 1. 129.

కం. [illegible]తిశృంగారించి సతిన్, బతికడకుం బిలువఁ
బిలువఁ బవనావలనా, పత దేలా లతనాలో
లతనాలతకూన యీడ్గిలంబడ నగుచున్

చంద్రా. 3. 134.

సీ. తతవయోవిభవ కీలతకూన కాసన్న పున్నాగ
విహతి గొబ్బునవె యబ్బు. వసు. 2. 69.

సీ. కొమ్మ యీలతకూన కిమ్మైన వెల యెంత
కొమ్మన్నచో లతకూన యంత ...

ఇందు. 1. 156.

సీ. లతకూనల సిరులోలప్రవాళములచే వైదేశి
కులకు వీవనలు విసర. చంద్రా. 2. 126

సీ. లతకూనవసి తగు లక్ష్మిఁ దలంపఁడుగదా
వేఁడితావులఁ జల్లి వేఁచుగాని.

సారంగ. [illegible] 126

లతాంగులి సం. వి. ఇ. స్త్రీ. వ్రేలువలె నుపయోగించు కొమ్మ.

లతాంతము. సం. వి. అ. న. పుష్పము, పువ్వు.

లతాంబుజము. సం. వి. అ. న. ఒకజాతిదోస, పందిరిదోస.

లతాకరము. సం. వి. అ. పుం. లతాహస్తము, హస్తాభినయవిశేషము.

లతాకస్తూరి. సం. వి. ఈ. స్త్రీ. (కస్తూరివాసనగల యాకులుగల) యొకానొక తీఁగె.

లతాగృహము. సం. వి. అ. పుం. న. పొదరిల్లు.

లతాజిహ్వము. సం. వి. అ. పుం. సర్పము, పాము.

లతాతరువు. సం. వి. ఉ. పుం. 1 సాలవృక్షము. 2 తాళవృక్షము, తాఁటిచెట్టు. నారంగవృక్షము, నారింజ (వ్య. వి.).

[illegible] సం. [illegible] యొకవిధమైన హస్తసన్నివేశము, హస్తాభినయవిశేషము.

లతాపనసము. సం. వి. అ. పుం. కర్బూజలత. (పనసకాయలవంటి కాయలుగలతీఁగ.)

లతాపర్ణుఁడు. సం. వి. అ. పుం. విష్ణువు.

లతాప్రతానని. సం. వి. ఈ. స్త్రీ. ఒకటితో నొకటి పెనఁగొన్న తీఁగ లోనగునది (శ. ర.).

లతాప్రతానము. సం. వి. అ. పుం. లతా సమూహము, కొన్ని తీఁగలకుండు వక్రతంతువులు.

శ్లో. లతాప్రతానోద్గ్రథితైస్సకేశై రధిజ్య
ధన్వా విచచార దావమ్. రఘు. 2. 4.

లతాభవనము. సం. వి. అ. న. పొదరిల్లు.

లతామండపము. సం. వి. అ. పుం. పొదరిల్లు.

లతామణి. సం. వి. ఇ. పుం. ప్రవాలము, పగడము.

లతామృగము. సం. వి. అ. పుం. వానరము, కోఁతి.

లతాయష్టి. సం. వి. ఇ. స్త్రీ. మంజిష్ఠ, వంగదేశమందున్న చిఱువేరువంటి యొక చాయతీఁగ.

లతాయావకము. సం. వి. అ. న. చివురు, అంకురము.

లతారసనము. సం. వి. అ. పుం. సర్పము, పాము.

లతార్కము. సం. వి. అ. పుం. హరిత్పలాండువు, పచ్చనీరుల్లి.

లతాలకము. సం. వి. అ. పుం. ఏనుఁగు.

లతావలయము. సం. వి. అ. పుం., న. పొదరిల్లు.

లతావృక్షము. సం. వి. అ. పుం. కొబ్బరిచెట్టు.

లతావేష్టనము. సం. వి. అ. న. ఆలింగన భేదము, ఒకవిధమైన కౌఁగిలింత.

లతావేష్టము. సం. వి. అ. పుం. రతిబంధ విశేషము.

లతావేష్టితకము. సం. వి. అ. న. ఆలింగనభేదము, ఒకవిధమైన కౌఁగిలింత.

లతిక. సం. వి. అ. స్త్రీ. 1. చిన్నతీఁగ 2. ముత్యముల హారము.

లతోద్గమము. సం. వి. అ. పుం. తీఁగెయొక్క యెగఁబ్రాకుడు, తీఁగె పైకిఁబ్రాకుట.

లత్త. వి. (క. లత్తే.) 1. ఆపద. 2. దెబ్బ (శ. ర.).

లత్తిక. వి. ఒలుపున చప్పుడునుగల యొకజాతి గచ్చకాయ (శ. ర.)

లత్తిక. సం. వి. అ. స్త్రీ. ఒకజాతి బల్లి లేక ఊసరవెల్లి.

లత్తిచేఁప. వి. మత్స్యవిశేషము (శ. ర., బ్రౌ.).

లత్తుక. వి. (సం. అలక్తః.) లాక్షారసము.

సీ. లత్తుకరసమునఁ జొత్తిల్లఁ బదతలములు వర
తుల మోవిఁబూసి. కు. సం. 4. 471.

ద్వి. గండభిస్వనము లత్తుకచాయ మేను, మందర
మేరుసమానగాత్రంబు ...
రా. యు. 381 పా. 23 పం.

కం. తోఁప లత్తుకచాయల, వారువములఁ గట్టి
మహిషంబు కేతువు నెల్లాఁ సమకట్టితేరా

సారథి గొనితేర నెక్కి సంరంభమునన్.
ఉ. రా. 2. 344

సీ. ... నుదుటి లత్తుకరేవి, బెదరిన కెమ్మోవి
జాఱిన చెంగావిచీర నీవి ... దశా. 8 53.

జ : లత్తుక బొమ్మలు = లక్కబొమ్మలు

లత్తుకబొత్తులు. వి. బ. (లత్తుక + బొత్తులు) ధాన్యవిశేషము.

సీ. లత్తుక బొత్తులు లక్ష్మీమనోహరాల్ భారతీ
సేనలు బాహుపురులు. హంస. 4. 128.

లద్ది. (క. లది. త ఇలత్తి) గుఱ్ఱము లోనగువాని మలము (శ. ర.).

జ. లద్దిపిప్పి, లద్దిపురుగు.

లద్దిపిప్పి. వి. (లద్ది + పిప్పి) ఒకవిధమగు చీడపురుగు (శ. ర.)

లద్దిపురుగు. వి. (లద్ది + పురుగు) చివికిన కఱ్ఱలలో నుండెడి తెల్లనిక్రిమి (శ. ర., బ్రౌ.).

లద్దె. వి. (నేయువాఁడు వస్త్రపుఁజివరను విడిచెడి) కచ్చు. (మొదటిరూపము లద్దియ. (శ. ర.)

లపక. వి. ధనము (చి. ని., శ. ర.).

లపనము. సం. వి. అ. న. 1. మాటలాడుట. 2. నోరు, వదనము.

లపితము. సం. విణ. (అ. ఆ. అ) పలుకఁబడినది, చెప్పఁబడినది, వదరఁబడినది, మొ॥

వి. అ. న. మాట, వాక్కు.

లప్ప = లప్పము. వి 1. రాశి, ముద్ద

గీ. ఉప్పనైనట్టి చక్కెర లప్ప లీడె, [illegible] ఎగ
గల యమృతంపుఁ జెలమ యెవరె
వనిత గడుఁ దియ్యనౌ నీదు వాతెఱకును.
సా. గ 206.

సీ. పచ్చకప్పురపు గుప్పలు [illegible] యరుఁగడిని చు
మర్యాద రాయంచలెల్ల, గుంపుగూడిన గతి
గొప్ప గంధంపులప్పలు విప్పగా నుంచు
పగిది. ఘటికా 2 145.

ఉ. అప్పపుఁబోండ్లు వెండియుఁ బ్రయత్నముతోఁ
బలుమాఱువీనులం, గప్పుర మూఁది
పూవిసనక్కఱలుఁ గొజ్జఁగనీట మాటికిన్,
దొప్పఁగదోఁచి వీచుచుఁ జనుఁగవపై వర
కాళ్లఁబాణులన్, లప్పలుగాఁగఁ జందనము
లంచుచుఁ గొందఱు మంచి రండఁబున్
శా. 6 552

2 పాత్రవిశేషము.

ఉ. కప్పురభోగివంటకము కమ్మని గోధుమ
పిండివంటలున్. గుప్పెడు పంచదారయును
.. లప్పలతోడఁ గ్రొంబెరుఁగు లక్ష్మణ
వర్ఘుల యింట రాకకున్. క్రీడా 167

లప్పము = లప్ప. (సం లేప్యమ్ క. తెప్పవు) 1 మ్రానిపెట్టె లోనగువాని సందుగొందులను మెత్తెడు ఒకదినుసు సున్నపుముద్ద (శ. ర.). 2 రాశి, ప్రోవు

చం. చక్కెర లప్పముల్ మధురసంబును జున్ను
రసాయనంబులున్, జిక్కని మీఁగడల్
ఫలవిశేషములున్ మునుమున్నె మాకుఁ దా,
నెక్కడ ప్రేమతోడ భుజియింపగఁ బెట్టక
పుక్కిలింపదు ... చను [illegible]. [illegible]6.

లప్సిక. సం. వి. ఆ. స్త్రీ. కృతాన్నము, ఒకవిధమైన సిద్ధాన్నము.

లబిసి. వి. ఒకానొక జాతి.

లబ్ధ. సం. వి. ఆ. స్త్రీ. నాయికాభేదము, నాయకునిచే వంచనచేయఁబడిన స్త్రీ. (ఇది విప్రలబ్ధకు మాఱుగా నుపయోగింపఁబడియుండును)

లబ్ధకాముఁడు. సం. విణ. (అ. ఆ. అ) 1. పొందఁబడిన కోరికగలవాఁడు, కోరిన వస్తువు సంపాదించినవాఁడు.

లబ్ధకీర్తి. సం. విణ. (ఇ.) పొందఁబడిన కీర్తిగలవాఁడు. కీర్తిగలవాఁడు, ప్రఖ్యాతిగలవాఁడు.

లబ్ధచేతు(తను)ఁడు. సం. విణ. న్. పొందఁబడిన చైతన్యముగలవాఁడు, (స్మృతి తప్పినతర్వాత) మాఱుస్మృతి వచ్చినవాఁడు

లబ్ధజన్ముఁడు. సం. విణ. (న్.) 1. పొందఁబడిన జన్మము గలవాఁడు, పుట్టినవాఁడు, ఉద్భవించినవాఁడు

లబ్ధనాముఁడు. సం. విణ (న్.) పేరు పొందినవాఁడు, కీర్తిగలవాఁడు, ప్రఖ్యాతి పొందినవాఁడు

లబ్ధనాశనము సం. వి. అ. పుం. సంపాదించినది పోవుట

లబ్ధప్రశమనము. సం. వి. అ. న. 1. సంపాదించిన వానిని భద్రపఱుచుట.

లబ్ధము సం. విణ. (అ. ఆ. అ) 1 పొందఁబడినది సంపాదింపఁబడినది. 2. పుచ్చుకొనఁబడినది, స్వీకరింపఁబడినది. 3. గ్రహింపఁబడినది, తెలిసికొనఁబడినది. 4 భాగహారము చేయఁగా వచ్చినది (సంఖ్య). వి. అ. న. సంపాదిత పదార్థము, లేక పొందఁబడిన పదార్థము.

లబ్ధలక్షుఁడు సం. విణ (అ. ఆ. అ) పొందఁబడిన లక్ష్యము గలవాఁడు. 1. లక్ష్యము (గుఱిని) కొట్టినవాఁడు 2. అస్త్రప్రయోగము నందు నేర్పుగలవాఁడు.

లబ్ధలక్ష్యుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) లబ్ధలక్షుఁడు.

లబ్ధవర్ణభాక్కు(ఙుఁడు). సం విణ. (జ్). విద్వాంసులను గౌరవించెడివాఁడు.

లబ్ధవర్ణుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) 1. విద్వాంసుఁడైనవాఁడు, చదువుకొనినవాఁడు. 2. ప్రఖ్యాతి పొందినవాఁడు, ప్రసిద్ధుఁడు.

లబ్ధశబ్దుఁడు సం. విణ. (అ. ఆ. అ) పేరు పొందినవాఁడు, ప్రఖ్యాతి సంపాదించినవాఁడు

లబ్ధసంజ్ఞుఁడు. సం. విణ. (అ. ఆ. అ) పొందఁబడిన చైతన్యము గలవాఁడు, తెలివి వచ్చినవాఁడు.

లబ్ధసిద్ధి. సం. విణ. (ఇ) 1. పరిపూర్ణతను సంపాదించినవాఁడు. 2. కామితార్థమును సంపాదించినవాఁడు, కోరిక నెఱవేర్చుకొనినవాఁడు

లబ్ధాంతరుఁడు సం విణ (అ. ఆ. అ.) సమయము దొరకినవాఁడు, తరుణము కనిపెట్టినవాఁడు 2 పొందఁబడిన ప్రవేశముగలవాఁడు, ప్రవేశమును సంపాదించినవాఁడు

లబ్ధావకాశుఁడు. సం. విణ. (అ.ఆ అ.) 1. (పొందఁబడిన యవకాశము గలవాఁడు) సమయము లేక తరుణము కనిపెట్టినవాఁడు 2 తెఱపి (విరామము) గలవాఁడు, పొందబడిన విరామము గలవాఁడు.

లబ్ధి సం వి ఇ. స్త్రీ. 1. పొందుట, ప్రాప్తి, సంపాదన, లాభము, ఆదాయము. 2 భాగహారలబ్ధము, భాగింపఁగా వచ్చిన సంఖ్య

లబ్ధిమము. సం. విణ. (అ. ఆ. అ) 1. పుట్టినది, ఉద్భవించినది బయలుదేఱినది. 2. సంపత్తు పొందినది, అభివృద్ధి పొందినది

లబ్ధోదయము. సం విణ (అ ఆ అ) 1 పుట్టినది, ఉద్భవించినది, బయలుదేఱినది 2. సంపత్తు పొందినది, అభివృద్ధి పొందినది.

లబ్బి. వి (హిం లబ్బి) మహమ్మదీయులలో నొక తెగవారు (శ, ర., బ్రౌ, వా)

లభనము. సం వి. అ. న 1. పొందుట, సంపాదించుట మొ॥ది 2. తలఁచుట, భావించుట.

లభసము సం. వి. అ పుం 1. ధనము ఐశ్వర్యము, సంపద, పుం., 2. అశ్వబంధనము గుఱ్ఱమును గట్టెడి త్రాఁడు.

లభసుఁడు సం. వి. అ. పుం. ప్రార్థించువాడు. ప్రార్థయిత.

లభి(యిం)చు. సం. అ. క్రి. కలుగు, ప్రాప్తించు.

మ. ... అయ్యస్త్రరాజము నామన్ లభి
యించె ... ఉ. రా. 7. 60.

ఉ. కామితదాయినైన నినుఁగన్గొనినంత వనంత
లోకలో, కామిత చింతితార్థము లయారె
లభింపవె యంచు వేడినన్.
ఉ. రా. 12. 26.

లభ్యము. సం. విణ. (అ. ఆ. అ.) 1. సంపాదింప శక్యమైనది, లేక పొందశక్యమైనది, పొందఁ

దగినది, అందుకొనశక్యమైనది, అందుకొనఁదగినది. 2. గ్రహింపఁదగినది, తెలిసికొనఁదగినది. 3 అర్హమైనది, తగినది, యుక్తమైనది 4 స్పష్టమైనది, చక్కగఁ దెలియునది 5 అమర్పఁదగినది, సిద్ధపఱుపఁదగినది.

లమకుఁడు సం వి అ పుం ప్రియుఁడు, విటుఁడు, జారుఁడు.

లయ. వి. మోసము, (చూ. లయకారి.)
(శ. ర., బ్రౌ.)

జ. లయకాఁడు, లయకారి.

లయకాఁడు. విశే. (లయ + కాఁడు) మోసకాఁడు. (బ్రౌ.)

లయకారి. విశే. (లయ + కారి) మోసకాఁడు

సీ. రంగఁ డని పేరుసైతమెఱుంగఁ జెప్పె, న
న్నడుగు శిష్యుఁడే తేఁడటంచు నతని, గప్పి
పెట్టెడి నీ లయకారి దొంగ, ఏది గుఱి
కిల్లతో నిజ మెట్టులోపు
వైజ 4. 92. (బ్రౌ, శ. ర. పా.)

లయకాలము. సం వి. అ. పుం. (ప్రపంచము యొక్క నాశనకాలము, ప్రళయవేళ.

లయగతము సం విశే. (అ ఆ. అ) కరఁగినది, ద్రవముగా నయినది.

లయనము. సం. వి. అ. న. 1. అంటుకొనుట, తగిలియుండుట. 2 విరామము, తెఱపి, విశ్రాంతి. 3 ఇల్లు, విశ్రాంతిస్థానము

లయపుత్త్రి. సం వి. ఈ స్త్రీ నటి. వేషకత్తె, (నృత్యము చేయు స్త్రీ) నర్తకి

లయము. సం వి అ పుం 1 ఒకదాని యందు లీనయుండుట లేక కూడియుండుట, అంటుకొనియుండుట 2. నక్కుట, దాగియుండుట. 3. కరఁగుట, ద్రవరూపము నొందుట. 4 అగోచరమగుట, కనుపడకుండుట, నశించుట, స్వరూపములేమి. 5. మనస్సు ఐక్యమొందుట, తదేకధ్యానము. తదేకాగ్రత. 6. సంగీతమున ద్రుతము, మధ్యము, విలంబితము అని మూఁడువిధములుగల కాలము. 7. సంగీతమున విరామము, నిలుపు. 8. విరామము, విశ్రాంతి, తెఱపి. 9. విశ్రాంతి తీసికొనెడి చోటు, నివాసము. 10. బుద్ధిమాంద్యము, మానసికమాంద్యము. 11. ఆలింగనము, కౌఁగిలి. 12. ఆత్మ, బ్రహ్మము. 13. నృత్యగీతవాద్యముల యొక్క యేకతానతా రూపమగు సామ్యము, తౌర్యత్రిక సామ్యము (ఈ యర్థమున లయ యనియే రూపము)

సీ. లయదప్పకుండ మెల్లనె నొగపురివిచ్చినమిత్త్రి
కోదలు పేరణములు ద్రొక్క ....
చంద్రా. 3. 181.

వ. నీటివట్టివేరు (శ. ర.).

వృషభగతిరగడ లలిత లలితకమనీయ కరలీన
లయము లయమున నాడె నిత్తఱి.
వసు. 3. 149.

లయార(ల)ంభుఁడు. సం వి. అ. పుం. 1. నటుఁడు, వేషకాఁడు, 2. నృత్యము చేయువాఁడు.

లయార్కుఁడు. సం వి. అ. పుం. ప్రళయకాలమందలి సూర్యుఁడు

లయించు సం. అ. క్రి 1. నశించు.

సీ. అఖిలభూతములు నాయం దుద్భవించు
వర్తించు లయించు వర్తింప నేను, వానివలం
బున .... భార. అను 1. 378.

2 సక్తమగు

వ. జీవుఁడయిన తన్ను నవ్యయంబయిన బ్రహ్మమందును లయింపంజేసి ... భాగ. 1. 385.

సీ. కమలనాభు ... ఆ. నందు మును
లయించి నట్టిగుణంబులు మూఁటఁ దొలుత
సత్త్వమునకుఁ దోఁపఁ, గలిమి దాన నంటెఁ
గమలోద్భవుఁడు రజస్తమము లసురలయ్యె,
ధరణినాథ. భార. శాం 6. 479.

ద్వి. . . మనసు తత్త్వంబున మఱపి లయించి
చన నేర్చు నతఁడె సుజ్ఞాని యుత్తముఁడు ...
ప్రభులిం. 5. 158 పా. 5 పం

లయ్య. వి. (సం. లంజా) వేశ్య. (ఇది లక్షణ గ్రంథములయందు వ్రాయఁబడియున్నది గాని దీనికిఁ బ్రయోగము మృగ్యము (శ. ర.)

లలంతిక. సం. వి. అ. స్త్రీ. 1. పొడవైన కంఠహారము. 2. బల్లి, ఊసరవల్లి.

లలజిహ్వము. సం. విశే. (అ. ఆ. అ.) వ్రేలాడు నాలుకగలది వి. అ. పుం. 1 కుక్క. 2 ఉష్ట్రము, ఒంటె.

లలజ్జిహ్వము. సం విశే. (అ. ఆ. అ.) 1 నాలుక వ్రేలాడునది. 2. క్రూరమైనది, భయంకరమైనది. వి. అ. పుం. 1. కుక్క. 2. ఒంటె.

లలతి. సం. క్రి. 1. ఆడుచున్నది, ఆటలాడుచున్నది. 2. కదులుచున్నది, 2. ప్రకాశించుచున్నది. 3. వ్రేలాడుచున్నది.

లలన. సం. వి. ఆ. స్త్రీ. 1. ఆఁడుది, స్త్రీ. 2. స్వైరిణి, వ్యభిచారిణియగు స్త్రీ. 3. నాలుక.

లలనము. సం. వి. అ. న. 1. ఆట, క్రీడ, చెలగాట. 2. నాలుక వ్రేలాడించుట. 3. సాలవృక్షము, కడిమిచెట్టు.

లలనాప్రియము. సం. వి. అ. పుం. కదంబవృక్షము, కడిమిచెట్టు.

లలనిక. సం. వి. ఆ. స్త్రీ. 1. చిన్నదియగు స్త్రీ. 2. దీనురాలు, దుఃఖస్థితిలో నున్న స్త్రీ.

లలముఁడు. సం. వి. అ. పుం. బాలుఁడు, పిల్లవాఁడు.

లలము. సం. విశే. (అ. ఆ. అ.) 1. క్రీడాశీలమైనది, ఆటలాఁడునది. 2. (నాలుక) వ్రేలాడ్చుకొనియుండునది. 3. కోరునది, కోరికగలది.

లలాకము. సం. వి. అ. పుం. శిశ్నము, మేఢ్రము.

లలాటంతపము. సం. విశే. (అ. ఆ. అ.) 1. నుదుటిని మాడ్చునది, లేక నుదురు కందఁజేయునది. 2. మిక్కిలి బాధపెట్టునది, చాల బాధ గలిగించునది.

లలాటంతపుఁడు. సం వి అ పుం. సూర్యడు.

లలాటతటము. సం. వి. అ న. నొసలు, నిటలతటము, లలాటప్రదేశము.

లలాటపట్టము. సం. వి అ. పుం. 1. ప్రశస్త లలాటము. (వాచ' 2. నొసటి చేదునైన చోటు, చేదునైన లలాటప్రదేశము. 3. ఒకవిధమైన కిరీటము, తలవెంట్రుకలు ఎత్తికట్టు నాడా.

లలాటపట్టిక సం. వి అ. స్త్రీ లలాటపట్టము.

లలాట(క)ము. సం వి. అ న 1 నుదురు, నొసలు. 2. అందమైన నుదురు, ప్రశస్త లలాటము.

లలాటరేఖ సం. వి ఆ స్త్రీ. 1. నొసటిపై వ్రాయబఁడిన పంక్తి, నొసటిగీటు. 2. ముడుతలుగల నొసలు. 3 ముఖముపైఁబెట్టికొనెడి మతసంబంధమైన రంగుబొట్టు, తిలకము బొట్టు.

లలాటలేఖ సం. వి. ఆ. స్త్రీ. లలాటరేఖ, నొసటిపై గీటు లేక పంక్తి.

లలాటాక్షుఁడు. సం. వి. అ. పుం నిటల నేత్రుఁడు, శివుఁడు.

లలాటిక. సం. వి. ఆ. స్త్రీ. 1. నుదుటిపైఁబెట్టికొనెడి నగ. 2. నుదుటిపై మంచిగంధముతోఁ గాని యితరమైన పరిమళముగల చూర్ణములతోఁ గాని ధరించెడి చిహ్నము.

లలాటూలుఁడు. సం. విశే. (ఆ. ఆ. అ.) ఎత్తైన లేక అందమైన లలాటము గలవాఁడు:

లలామకము. సం. వి. అ. న. నుదుటిపై నుంచికొనెడి పూలదండ.

లలామము. వి. అన్. న. 1. నుదుటి యలంకారము. 2. నగ, అలంకారము. 3. (ఉత్తరపదమైనపుడు స్వజాతిలో శ్రేష్ఠవస్తువు. (ఈయర్థమున నిది చరిత్రాదులలోనిది. ఉదా: సాధ్వీలలామము, అబలాలలామము.)

ఉ.ఈయబలాలలామకెవ యేయుగమందుమగావ...
శశాం. 2. 92.

4. నొసటిపై నుంచుకొనెడిబొట్టు. 5. గుఱుతు, సంజ్ఞ. 6. టెక్కెము, జండా. 7. శ్రేణి, పంక్తి. 8. తోఁక. 9. (గుఱ్ఱము, సింహము మొ॥ వాని) జూలు. 10. ఘనత, గొప్పతనము. 11. అందము. 12. కొమ్మ.
అ పుం. గుఱ్ఱము (ఆ ని.).

లలి వి 1. ప్రేమ, అనురాగము.

కం. [illegible] దలయంటి తగ, న్నలుగిడిదోయిళ్ల
జలమునన్ బోర్కాడించి లలిం జన్నిచ్చుచు
ను,య్యల నూఁపుచుఁ బెనుపఁదొడఁగె
నావఁశిశువున్   కళా 6. 193.

మ . . వేల్పుంజకోరేక్షణల్, లలి భీమేశ్వరు
రాజశేఖరునిఁగొల్వన్ వచ్చి రొక్కుమ్మడిన్.
భీమ. 5. 108.

2 వి[illegible]పము

గీ. మగువ తాటంకయుగ్మంబు మన్మథునకు,
చక్రయుగ్మంబు గాఁబోలు లలిఁ దలంపఁ,
గడఁగి సవ్యాపసవ్యమార్గణము వేయ, నైష
రంధ్రంబు గాదె తదంతరంబు,
నైష. 5. 13.

ద్వి ఇనవంశచంద్రుచే నింద్రారిమోము, వని
శంబు నిటు వాడు వనివచందమున, దశముల
బిగువెల్లఁ దప్పి యుందంద, లలిదక్కుచుమ
గమలంబులు మొగిడె.
రం రా. యు. 285 పు. 6 పం.

3 ఉత్సాహము

ఉ హాళికులెన్నఁడుం దెగని యారుఁ జేలును
జొకుమళ్లును,గా లలి నేలసాగిరిఁ గల్గు
వసింగొని పేద మున్నుగాన్.
ఆము. 4. 124.

మ. ... ప్రేపల్లెకున్ లలిపై నేఁగివఁ దన్నివా
సులు మహోల్లాసాత్ములై యమ్మహాంబలు
నంతంత నెదుర్కొనంగ నతఁడున్ బంధుత్వ
ధౌరేయతన్.   హరి. ఉ. 2. 71.

4 క్రమము

సీ లలిఁ జకోరంబుల తలఁపులు గంపింపఁ జక్ర
వాకంబులు సంతసింప.   విక్ర. 2. 107.

కం. లలి వలరఁ గొమ్మ లమువ, త్రిలిసద్ద్విజరాజ
సంగతిఁ దగి సువర్ణోజ్జ్వలమై సుమనోభి
మతిన్, దలరి పురము కోట తోఁట తనరు
ఘనశ్రీన్.   కవిజ. 1. 42.

కం. లలిఁ బూలింతతనంబులఁ, దలరెడు నమ్ముద్దు
నేలదాలుపువవలా, తలమానికముల కటు ల,
న్నెల తేఁప్రడఁ దొమ్మిదియును నిండారు
టయున్.   అచ్చ. రా. బాల. 83.

5 విలాసము.

సీ. పలుకేఁడులకు మూడు బలియించి పొలి
యించి లలిఁ గేరు వంటవలంతి సరిఱొ

గీ యివ్వేలందుక కని తవయాడుచేడె, లంద
ఱును డెందముల నుబ్బియాడుకొనంగ.
నీలా 1. 52.

సీ .... విలాస మొప్పుచుండు, నవ్యయమై
యేతదర్థంబునందును లలి యన నొకశబ్ద
మలరుచుండు   అం. భా. 139.

6. వాక్యాలంకారము.

సీ. పద్మరాగవిభూషణ ప్రతతి మాఱు, లలి
నశోకలతాప్రవాళములు దాల్చి ..
హర. 3. 68.

కం. లలిగంగాస్నానంబునఁ, దొలఁగంగలపాత
కము చతుర్దశభువనంబులు గూడిచేయఁ
జాలవు కొలఁదిఱొ గంగాతిశయము గుణ
రత్ననిధీ   జాహ్నవి. 3. 72.

సీ. లలిఁ దొక్కుఁబల్కులు పలుకనేర్చినవాఁడె
పరికించి సత్యంబు పలుకనేర్చె.

7. అశ్వశిక్షాభేదము.

సీ. లలి గూర్చి లలి దేర్చి లాఁగించి ...
పి. శకుం. 112.

లలిత. సం. వి. అ స్త్రీ. 1. ఆఁడుది, స్త్రీ. 2. కాముకురాలు, కామాతురత గల స్త్రీ. 3. కస్తూరి. 4. దుర్గావతారభేదము. 5. ఛందోభేదము. 6. (సంగీ.) ఒకానొక రాగము.

లలితపదబంధనము. సం. వి. అ. న. 1. సొగసైన పదముల గూర్చుట. 2. మనోహరమైన పదములు గల కావ్యము.

లలితపదము. సం. విణ. (అ. ఆ అ) సొగసైన పదములు గలది. 1. సొగసుగా రచింపఁబడినది. 2 శృంగారరస సంబంధమైన పదములుగలది.

లలితప్రహారము. సం. వి. అ పుం. నెమ్మదిగా గాలివీచుట.

లలితము సం. విణ. (అ. ఆ అ) 1. క్రీడాశీలము, ఆటలాడునది, సయ్యాటలాడునది. 2 మనోహరమైనది, అందమైనది, సొగసైనది. 3. ఉల్లాసకరమైనది, సంతోషకరమైనది 4. మంచిది. 5. కోరఁబడినది, ఈప్సితమైనది. 6. మృదువైనది. సుకుమారమైనది. 7. వణఁకెడునది, కంపముగలది. వి. అ. పుం. సంగీతమున స్వరభేదము. న. 1 ఆట, సయ్యాట కేళి. 2. శృంగారవినోదము, గమనము యొక్క సొగసు, సుకుమారతచేత నగు వంగవిన్యాసరూపమైన స్త్రీ యొక్క శృంగారచేష్ట. 3. అందము, సొగసు, మనోహరత. 4. స్వాభావిక కృత్యము. 5. నిష్కాపట్యము, అమాయికత్వము.

లలితలలితము. సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి యందమైనది, అత్యంతసుందరమైనది.

లలితలులితము. సం. విణ. (అ. ఆ. అ.) దుర్బలమైనదియైనను మనోహరమైనది.

లలితాపంచమి. సం. వి. ఈ. స్త్రీ. ఆశ్వీన శుక్ల పంచమి.

లలితాభినయము. సం. విణ. (అ. ఆ అ.) సొగసైన యభినయము గలది.

లలితార్థము. సం. విణ. (అ. ఆ. అ) అందమైన లేక శృంగారసంబంధమైన యర్థము గలది.

లలితాసప్తమి. సం. వి. ఈ. స్త్రీ. భాద్రపద శుక్లపంచమి.

లలితుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) కామాతురత గలవాఁడు; విషయాసక్తుఁడైనవాఁడు. భోగములయం దాసక్తి గలవాఁడు.

లవంగకము. సం. వి అ న లవంగము.

లవంగకలిక. సం. వి. ఆ. స్త్రీ లవంగపు మొగ్గ.

లవంగము. సం. వి. అ పుం. లవంగలత న. లవంగములు.

లవణ. సం. వి ఆ. స్త్రీ లావణ్యము, అందము, సౌందర్యము.

లవణక్షారము. సం. వి. అ న ఒకదినుసు ఉప్పు.

లవణజము సం. వి. అ న సముద్రపు టుప్పు.

లవణజలము. సం. వి అ పుం. సముద్రము

లవణజలోద్భవము. సం. వి. అ. పుం పురుగుల పై చిప్ప, గుల్ల.

లవణము. సం విణ. (అ. ఆ అ.) 1. ఉప్పుగా నున్నది. 2. మనోహరమైనది, అందమైనది. వి. అ. పుం. 1. ఉప్పన, (లవణరసము) 2. ఉప్పునీటి సముద్రము. 3. ఒక నరకము. న. 1. ఉప్పు. సముద్రలవణము. 2. కృత్రిమముగాఁ జేయఁబడిన యుప్పు, చేయఁబడిన యుప్పు.

లవణమేహము. సం. వి. అ. పుం. మూత్రరోగ భేదము.

లవణసముద్రము. సం. వి. అ. పుం. ఉప్పునీటి సముద్రము, సముద్రము.

లవణాంతకుఁడు. సం. వి. అ పుం. శత్రుఘ్నుఁడు.

లవణాంభస్సు సం. వి. స్. పుం. (ఉప్పునీరు గలది.) సముద్రము, న. ఉప్పునీరు.

లవణాకరము. సం. వి. అ. పుం. 1. ఉప్పుగని. 2. ఉప్పునీటిస్థానము, సముద్రము. 3. సౌందర్యనిధి.

లవణాలయము. సం. వి. అ. పుం. సముద్రము.

లవణి. వి. 1. పాశము, త్రాఁడు.

> వ. ... లోకమాతచేతి లవణి వెట్లచేతం జెల్లాచెదరగు పసిఁడిచిప్పల జోళ్లతోన గులగులలైన శరీరంబులతోడ ...
>
> వరాహ. 11. 105.

2 బిగువు

సీ. బిగియమైన యొడ్డాణంబు లవణిచే నక్కళించిన పొట్ట మక్కళించి ...

మనుచ 1 59.

లవణిమ సం. వి. న్. పుం. 1. ఉప్పన, ఉప్పతనము 2. సౌందర్యము. అందము, సొగసు.

లవణుఁడు. సం. వి. అ. పుం. మధువను రాక్షసుని కుమారుఁడగు నొకానొక రాక్షసుఁడు. ఇతఁడు శత్రుఘ్నునిచేఁ జంపఁబడినవాఁడు.

లవణోత్తమము. సం. వి. అ. పుం. 1. జాతియుప్పు, గనియుప్పు. 2. పెట్లుప్పు, సురేకారము.

లవణోదము. సం. వి. అ. పుం. 1 సముద్రము. 2 ఉప్పునీటి సముద్రము.

లవనము. సం. వి. అ. న. వరి, మొ॥ కొడవటితోఁ గోయుట. 2. కొడవలి, కొడవలి వంటి కోఁతకత్తి.

లవము. సం. వి. అ. పుం. 1. కోఁత, కొడవలితోఁ గోయుట. 2. (వరి) కోయుట.

లవలవ[1]. విణ. ఛేదిల్లినది, బ్రద్దలయినది.

ద్వి. పటువజ్ర నిష్ఠుర పాదఘట్టనల, లవలవమై కుతలంబు గ్రక్కదల.

ద్వి హరిశ్చ. పూ. 2067.

లవలవ[2]. వి. కదలుటయందలి ధ్వన్యనుకరణము.

చం. లవలవఁ జన్నుఁ దోయి గదలన్ దొలుకారు
మెఱుంగుఁదీఁగెలం, గవగవ నవ్వుడాలు
తెలికన్నులమించులు చౌకళింపఁగా, నవ
నవ యౌవనంబు గల నాటి భవత్పురుషాయి
తోద్ధతుల్, శివశివ యెన్నిభంగులను జిత్త
ములో మఱువంగవచ్చునే

క్రీడా 1. 217.

లవలి సం. వి. ఈ. స్త్రీ. ఒకానొక తీఁగ.

లవలేశము. సం. వి. అ. పుం. అత్యంతాల్పాంశము.

మ. అవతంసీకృతశాతమన్యవపదయుండై దుర్జయ
జ్యాశ్రవధూతధన్వ దర్పితసధూర్తక్రీడనపమా
ధావళ్యముల్ మట్టుకొన్న విహారంబులు
చూపఁగా వెలిచి లీనాత్మైన చందంబునన్,
ఇలు తేరంబును తేకపోవు మహితోల్లాసో
న్ముచుసంచారముల్. వరాహ. 3. 70.

లవాకము. సం. వి. అ. పుం. 1 కొడవలి, కోఁతపనిముట్టు. 2 కోఁత, కొడవలితోఁ గోయుట.

లవాజమా. గ్రామసేవకుల జీతములకై తీసికొనఁబడు కొద్ది పన్ను. (శ. ర.)

లవాణకము. సం. వి. అ. పుం. కొడవలి, కొడవలివంటి కోఁతపనిముట్టు.

లవి. సం. విణ. (ఇ) వాఁడిగలది. వి. ఇ. పుం. లవిత్రము, కొడవలి (ఆ. ని.)

లవించు. సం. స. క్రి. కోయు.

లవిటి[1](**టీ**). వి. 1. పక్షిపుచ్ఛము.

సీ. లావు లవిటి నా నలరుఁ బక్షిపుచ్ఛాఖ్య ...
ఆ. భా. 2. 99.

వ. ... కిలకొట్టుచు రెక్కలార్చుచు లవిటీలఁ ద్రిప్పుచు బింఛములు సేయుచుఁ దలలాడింపుచుఁ గటుకుకటుక్కునఁ బల్లుపోఁక బిరబిరఁ జుట్టుకొని ... ప్రబంధ. 7. 88.

సీ. బూరుగకాయబోల్ బోరలు లవిటీల కొవ
కత్తెరలకట్లు కొంగిగోళ్లు. ప్రబంధ. 1. 30.

2. గుఱ్ఱపుతోఁక.

సీ. కంద మనంగను స్కంధంబు దగుఁ దోఁక
లవిటి నాఁగను బుచ్ఛము విలసిల్లు.

అం భా. 2. 197.

లవిటి[2]. విణ. బధిరుఁడు. చెవిటివాఁడు.

సీ. . లవిటి, గీ. చెవిటి యనఁగను బధిరుఁడు
చెలఁగు ... ఆం. భా. 2. 120.

లవిత్రము. సం. వి. అ. న. కోఁతపనిముట్టు, కొడవలి.

లవుడి = లవుణి. వి. ఆయుధవిశేషము.

కం. ఆచక్రము హతమైన నీ,లాచక్రముమీఁది
కుటిల లవుఁడు లవుడి బాహాచటులవిభ్రమ
భ్రమ,రీచండిమరేఖ సంతరించుచు విసరన్.
జై. భా. 6. 173.

లవుణి = లవుడి వి. ఆయుధవిశేషము.

ద్వి. తోమరంబులువేసి త్రుంచు మావుతులు,
లవుణి సారించి పల్లమును గుఱ్ఱమును, రవు
తును జదియ బోరన మోఁదువారు ...
ద్వి. భాగ. 4 71.

లశునపటలము. సం. వి. అ. పుం. రత్నదోషము.

సీ. పాలుపైఁబూసిన లీలనుండెడుడాలు లశున
పటలమని యభిజ్ఞు తెలచు. రత్నపరీక్ష. 15.

లశునము. సం. వి. అ. పుం. న. వెల్లుల్లి. (వ్య. వి.).

లషితము. సం. విణ. (అ. ఆ. అ) ఈప్సితమయినది, కోరఁబడినది.

లష్వుఁడు. సం. వి. అ. పుం. నటుఁడు, నర్తకుఁడు, నృత్యముచేయువాఁడు.

లస. సం. వి. అ. స్త్రీ. 1. కుంకుమపువ్వు. 2. పసుపు.

లసకము. సం. వి. అ. పుం. 1. నృత్యము. 2. నెమలి. 3. కౌఁగలించుకొనుట. న. మేడమీఁదిగది. విణ. 1. లాస్యముచేయునది, ఆటాడునది. 2. ఇటునటు కదలునది.

లసిక. సం. వి. అ. స్త్రీ. ఉమ్మి; నోటిలో నుండెడి యుమ్మినీరు.

లసితము. సం. విణ. (అ. ఆ. అ) 1. ఆటలాడినది, క్రీడాశీలమైనది. 2. కనుపడినది, రూపము దాల్చినది. 3. అవతరించినది, దుమికినది, దిగినది.

లసీక. సం. వి. ఆ. స్త్రీ. 1. చొంగ, ఉమ్మినీరు, లాల. 2. రసి, చీము. 3. చెఱకురసము, చెఱకునీరు. 4. మేదస్సు.

లసుకు. స. క్రి. నశింపఁజేయు.

చం. లసికిరి జోదు లగ్గలిక లగ్గలకెక్కఁగ నుత
పంక్తులన్, వసుమతిఁ గూల్చియున్ గదల
వైచియుఁ గత్తుల వ్రక్కలించియున్,
వసుల వధించియున్ ముసలవర్గములంబిడమోది
వాలుకల్, మసలక వేసి వంచియును మందుల
తిత్తులు గాల్చివైచియున్. రా. వి. 5. 31.

లస్తకము. సం. వి. అ. పుం. ధనుర్మధ్యము, పిడికట్టు, విల్లుపట్టుకొనెడిచోటు.

లస్తకి. సం. వి. న్. పుం. విల్లు, ధనుస్సు.

లస్తము. సం. విణ. (అ. ఆ. అ) 1. కౌఁగిలింపఁబడినది. 2. ప్రవీణతగలది, నేర్పుగలది.

లస్తరి వి. వస్త్రవిశేషము.

సీ. .... బందరుచీటి లస్తరిలు. హంస. 5. 350.

లహరి. సం. వి. ఇ. ఈ. స్త్రీ. అల, తరంగము, పెద్దయల. ఉదా: ఆనందలహరి, కరుణాలహరి, సుధాలహరి మొ॥

లా

లా సం. వి. ఆ. స్త్రీ. 1. పుచ్చుకొనుట, ఆదానము. 2. ఇచ్చుట, దానము.

లాంగడము. విణ. విశాలము.

వ. ... పంజరమ్మున రంజిల్లు క్రొంజిలుకల జిలి
బిలి పలుకులఁ బొలుపగు లాంగడపు జంట
బవంతి ... ఇఁదు. 1. 17.

లాంగలగ్రహుఁడు సం. వి. అ. పుం. కర్షకుఁడు, దున్నెడువాఁడు, సేద్యగాఁడు.

లాంగలదండము. సం. వి. అ. పుం. నాఁగటి కఱ్ఱ, ఏఁడికోల.

లాంగలధ్వజుఁడు. సం. వి. అ. పుం. నాఁగటిచిహ్నము టెక్కెమునఁగలవాఁడు, బలరాముఁడు.

లాంగలపద్ధతి. సం. వి. ఇ. స్త్రీ. నాఁగటిచాలు.

లాంగలఫాలము. సం. వి. అ. పుం. నాఁగేటికఱ్ఱు నాఁగటిదుంపయందమర్చెడి యినుపపాళము

లాంగలము. సం. వి. అ. న 1. నాఁగలి 2 నాఁగలివలె నేర్పఱిచిన దూలము, 3. తాటిచెట్టు. 4. లింగము, మగగుఱి. 5 ఒకజాతి పుష్పము, (శ ని.) 6. చంద్రుని యొక్క యొక విధమగు రూపము. 7 ఇంటిదూలము, గృహదారు విశేషము (మే. ని).

లాంగలి సం. వి. న్. పుం. 1. బలరాముఁడు. 2. కొబ్బరిచెట్టు 3. పాము. వి. ఈ. స్త్రీ. 1. కొబ్బరిచెట్టు. 2 తరిగొట్టుచెట్టు. 3. నీరుపిప్పలి.

లాంగలికము. సం. విణ. (అ. ఈ. అ) లాంగల సంబంధి, నాఁగలికి సంబంధించినది.

వి అ పుం. ఒకవిధమగు విషము.

లాంగలికి. సం. వి. ఈ. స్త్రీ. విషలాంగల, ఒక జాతిచెట్టు.

లాంగలీష. సం. వి. అ స్త్రీ. నాఁగేటికఱ్ఱ, ఏఁడికోల.

లాంగులము. సం. వి. అ. న. 1. తోఁక. 2. లింగము, మగగుఱి.

లాంగూలము. సం. వి. అ. న. 1. తోఁక. 2 లింగము, మగగుఱి (మే. ని.). 3. ధావళ్యపుఁగొట్టు. పుం. అభినయహస్తవిశేషము. (ఉఁగరముప్రేలిని వంచి చిటికెనప్రేలిని పైకెత్తి, కడమ మూఁడుప్రేళ్లను ఊర్ధ్వాకారముగా త్రేతాగ్నులవలె పట్టునది) (శ. ర).

లాంగూలి. సం. వి. న్. పుం. క్రోఁతి, వానరము.

లాంగూలిక. సం. వి. అ. స్త్రీ. పృశ్నిపర్ణి, కోలపొన్న (వృ. వి.).

లాంఛనము. సం. వి. అ. న. 1. గుఱుతు, నైసర్గికచిహ్నము. 2. కలంకము, మచ్చ, అప్రతిష్ఠాచిహ్నము. 3. చంద్రునికలంకము. 4 పేరు, సంజ్ఞ. 5. హద్దుఱాయి, పొలిమేర ఱాయి.

లాంఛితము. సం. విణ. (అ. ఆ అ.) గుర్తుపెట్టఁబడినది, భిన్నముగాఁ జెప్పఁబడినది, గుణవిశేషముతోఁ జెప్పఁబడినది. 2. పేర్కొనఁబడినది, పేరుపెట్టఁబడినది, పిలువఁబడినది. 3. అలంకరింపఁబడినది 4 అమర్పఁబడినది, సిద్ధపఱుపఁబడినది.

లాంఠిని. సం. వి. ఈ. స్త్రీ కులట, వ్యభిచారిణి యగు స్త్రీ.

లాంపట్యము. సం. వి. అ న. లంపటత్వము. 1 అత్యాసక్తత. 2. కాముకత్వము.

లాఁకి. వి. పక్షియోఁక. (శ. ర.)

జ : లాఁకకట్టు.

లాఁకకట్టు. వి. (లాఁక + కట్టు) విఱిచికట్టిన పెడచేతులకట్టు (శ. ర.).

లాఁగ. వి. 1. గుహ.

సీ. .. నిడుదలైన, లాంగూలముల నొప్పి
లాఁగలు వెలువడ్డ కంఠీరవంబుల కరణి వెలిఁగి.
భా. రా. యు. 350.

2. రంధ్రము, బొఱియ, కన్నము.

క. లాఁగలు పెక్కులు లోపల, బాగై తను
ముట్టవపుడ పట్టువడక లోఁ, డాఁగి చని
వెలికి వెలువడి, పోఁగను మలుగలుగువట్టి
బొక్కలొదిరికిన్. కేయూర. 4. 115.

సీ. లాఁగలఁ బుట్టల లోఁగిన శిఖల భుజంగమ
కులములఁ బ్రమింగికొనుచు, వెగడొంది యఱ
చుచు నెగయు బల్లులఁగులఁ బొగ నూర్ధ్వ
కీలలఁ బొదివికొనుచు... అప్ర. 2. 151.

సీ. కెడసిన గరిసెల క్రింద లాఁగలఁ గ్రుస్సి
యదువకాఁపురముండు నాఖుతతుల.
ఆము. 6. 13.

జ : లాఁగడాఁగుడు, లాఁగలి.

లాఁగడాఁగుడు. వి. (లాఁగ + డాఁగుడు.) బిలేశయము. పాము.

సీ. లాఁగడాఁగుడు ఱాఁగ ప్రోఁగు లిడెడు
ప్రోడకోలలు దొసంగులు దొలఁచు మేటి ...
అచ్చ. రా. బాల. 8.

లాఁగరి వి. (లాఁగ + అరి³) శ్రోత్రము, చెవి. (శ. ర., బ్రౌ.)

లాఁగించు. అ. క్రి. (√లాఁగు) 1. లంఘించు ఉత్పతనమగు.

ద్వి. మేదిని చలియింప మెట్టిన ధూళి, మేదురగతి నెక్కి మిన్నందుకొనఁగ, లాఘవ మెసఁగఁగ లాఁగించుగతుల, మేఘముల్ చెదరంగ మేటి యగ్గలిక, దిగ్గజంబులు మ్రొగ్గ ...
రం. రా. ఉ. 46 పొ. 12 పం.

సీ. సుడిగాలి తిరిగెడు వడువున వడిఁజుట్టుకొంచు వైశాన లాఁగించి వ్రేయు. ప్రబంధ. 86.

2. అశ్వశిక్ష చేయు.

సీ. లలిగూర్చి లలి దేర్చి లాఁగించి కుండాలముల నోజ వట్టించి ఖలువు దెచ్చి.
పి. శకుం. 1. 112.

స. క్రి. అతిక్రమించుట.

చం. ప్రాఁగెంపురాల సంపద, లాఁగించు మిటారి గముల లలితాధరముల్. సమీర. 1. 94.

లాఁగు. వి. (సం. లంఘః.) 1. లంఘనము.

గీ. జెట్టుతండంబుతోడఁ జేపట్టి పొంత, కారి పిలిచిన యట్టు లగ్గలిక విఱుతు, లాఁగు వేగంబు మెఱిగి బలంబు నెఱసి, మల్లుతనమున మెప్పింతు మనుజవిభుని.
ఖాం. విరా. 1. 81.

2. నాట్యవిశేషము.

ఉ. దేశిపథంబు పట్టణము దివ్యకళాసియు. గోల చారకై,లాసకి పేఁణివిధము లాఁగులు ఉక్కిణి చిందు కొల్వెణుల్, బాసలుకోపుఁ జూపులును .. శ్రీరంగమా. 4. 182.

సీ. లాఁగు మైసిరయుఁ బల్లటియు కత్రియు బెళుకు విలసిల్లు ఉక్కిణివిధ మొకర్తు ...
ఉ. రా. 6. 139.

3. మొగ్గ

సీ. గొప్పలై మిన్నందు చప్పరాలెక్కి లాఁగులు వైచుచోఁ జంద్రికల నవఁగ......గీ......అలరు బోండ్లు, విపుల భరతకళాశాస్త్రనిపుణలైన విరుదు పాత్రలు గలరు తత్పురమునందు.
విజ. వి. 1. 15.

4. మల్లబంధవిశేషము.

వ. ... కిల్లియు బలిబడుటయు రొండివేటును పణంబును కర్ణాతును ఖారంబును బొంగెణయు పెట్లాగుడు రూణింపును సరివిత్తరంబును లాఁగును వింటాలంబును ..
ప్రబంధ 78.

వ. ... కక్కుకొక్కెన ... సరివిత్తరంబును లాఁగును ... వృసింహంబును నాదియగు ముప్పదిరెండు విన్నాణంబుల నాణెంబు పరీక్షించి ... హంస. 1. 206

వ. ... సరివిత్తరంబును లాఁగును వింటాణంబును ... అను విన్నాణంబులు వివరించి,
మల్లపు [illegible] 69.

5. చల్లడము, సగముతొడవఱకుఁ దొడిగికొనెడు గుడిగి.

చం. వలిపపుసాలు వింతవలెవాటులు లాగులు రావిరేకులుం, గలిగిన గుజ్జురూపములు ...
సారంగ. 1 116.

చూ : లాఁగించు, లాఁగుపడు

లాఁచు. అ. క్రి. 1. పొంచు.

సీ. లాఁచి పొంథులమీఁద లావణివేసిన గోలరు విల్తుని సకుటరికె యనఁగ. [illegible] వలి. . 77.

ఉ. చూచినయంతలోఁ దనకుఁ జొప్పడు దాఁక నధిజ్యకన్యకై, లాఁచిన మన్మథుండు [illegible] లాఘవ మొప్పని శాతసప్త [illegible] పరల్ వఱపి వ్రయ్యలుచేసెఁ [illegible] శీలమున్, ... వైజ. [illegible] 6.

ద్వి. రాజేకూఁతను గొని [illegible] గాకుండ, దాఁచిన మీమూలధనమెల్లఁ బెట్టి, గోఁచిలాఁడై దాఁగొనుచు నేతెంచి,లాఁచియున్నాఁడు నీలా గొత్తి చూడ.
ద్వి. హరిశ్చ. ఉ. 10[illegible] పం.

2. కవియు

సీ. తనబిడ్డఁ జెఱసెడ్డ దనుజు ద్రుంగఁగ నుర్వి
లాఁచెనోయని తోఁచె లంకమీఁద .. ... గీ.
నవపతాకాలతా కానవస్ఫూర్తి, రాగముని
జాగరాగంబు రతిచమూనమ్రనైవాల
మును రామభద్ర నికట, ధూపధూమంబు
లై వట్టు దుమ్ము రేఁగి. రామా 7. 272.

గీ గబ్బిబెబ్బులి డాకాల ద్రొబ్బి విరియఁ,
బ్రమి రూపార్పకున్న నీబంటఁగాను, లాఁచి
గవిఁజొచ్చి యచ్ఛభల్లములగముల, బడలు
వాపకయున్న నీబంటఁగాను
వేం. పంచ. 2. 194.

(పందివేఁట.) సీ లాఁచితప్పిన జాగిలము గొట్టు
గొట్టునఁ గూడిన పిడుఁగూఁకె గొమ్ముల్త్రె
లాఁడు కకు 4. 77.

3 పెనఁగులాడు

సీ. కాంత పద మొంది యటు యూరు ద్రగమిత్రి
కాంచి, మ నెనసి పయోధరశిఖరిదుర్గ,
సంగతికి లాఁచు నృపదృష్టి చక్రశాస
నోన్నతస్థాన మపుడుగా నొదవుఁ దనకు.
వసు. 2 65.

4. ప్రియపడు

సీ తెలవ లిటు నీరువోయు పందిరియ చేరి
యుఁ గోఱు పిచ్చుగుంపై యనంగుఁ,
నుసగొనఁజొన్పఁ గల్లగట్టమర వారి,
కధ్వగులు లాఁచి యిడు విడియముల పేగ
ఆము 2. 68.

జ లాఁచికొను, లాఁపరా, లాఁపు.

లాఁచికొను. అ. క్రి (లాఁచు + కొను.) (స్వార్థమున) పాఁచు

వ మఱియు ప్రమత్తులై యధీరులగు నరుల
గుఁడు నృపంబుచండంబున నొదిగి లాఁచు
కొనియుండ చేష్టించుగాని ధీరులైనవారికిం
గలిపెలన భయంబులేదు. భాగ. 1 445.

లాఁత వి. (√లాయు) ఉద్రేకము. (చూ. లాఁత సేయు.)

లాఁతసేయు అ. క్రి. (లాఁత + చేయు) లాయు. ఉద్రేకించు.

వ. .. కరాళింపక లాఁతసేయక ... గంగా
తరంగంబుల తెఱఁగు దాల్చు వారువంబు
లును ... ఉ హరి 4 218.

లాఁతి న. అన్యము, అన్యుఁడు, తెలు.

కం. అది లాఁతియిల్లె నినుఁ దమ, హృదయంబున
నెవ్వరేని యెఱుఁగరె ...
భార. విరా. 2. 99.

విణ అన్యుఁడు.

సీ. జ్ఞాతి ద్రోవనివాఁడు లాఁతి బోషించునే
యిలుగొన్న దొర మావ్య మిచ్చువాఁడె.
రామలిం 101.

వి. అన్యుఁడు, ఇతరుఁడు

ఉ బొందుతలపోఁతలు లేఁతలు మమ్ము
నిమ్మెయిన్, లాఁతులఁగాఁ దలఁపకు నల
పకు చాల నలంగియుండగన్.
ఉ. హరి 4. 98.

చం. అదితి మొఱంగి కుండలము లావరకుండు
హరించె వాని నేఁ, గదనములోనఁ ద్రుంచి
యవి గైకొని దాఁచితి నాఁటనుండియుం,
బదిలముగాఁగ నన్నడుగఁ బంపని కారణ
మేమి లాఁతినే, యిదె చనుదెంచి యిత్తు
ననుమీ శతమన్యునితోడ సంయమీ
పారి. 2. 28.

జ : లాఁతివాఁడు

లాఁతివాఁడు న (లాఁతి + వాఁడు) అన్యుఁడు.

ఉ సైఁవిహారధీరలగు పౌరసలోచన లున్న
చోటికిన్, బోరున లాఁతివారు చొరఁ
బోయినచో రసభంగము ... వసు. 2. 55.

లాఁతు. విణ మిక్కిలి, అధికము.

చం. కొడుకులు కూఁతులుం గలిగి కూడును
గాఁడియుఁ ద్రవ్వి తండమై, విడిముడి
లాఁతుగాఁగలిగి వెంటయుఁ బైఁడియు నిండ్ల
లోపలన్, దడఁబడ ... క్రీడా. 256.

లాఁపరా(యి). వి. (లాఁపు + రాయి) జలద్వార ముఖమునఁ దృణాదికము చొరకుండ నమర్చియుండెడు గండ్లరాయి.

వ. ... గుడిలాఁపరాతూపరాణికడ నిలిచి ...
ఆము 6. 10.

సీ. తూపరాణపుటమ్ము తూమొప్పరము జల
ధారియం చనఁగను దనరును జల. గీ. నిర్గ
మము తమ్ముఖంబున నీటితోడ, నచ్చుతృణ
ములఁ జొరనీనిక్షి నలక పేరు, లాఁపరా
యంచుజనులు పల్కఁగను వెలయు.
ఆం. భా. 1. 154.

లాఁపు. వి. (√లాఁచే) లాఁచుట.

లాక. వి. 1. అంకురము.

ద్వి. ఆకంజబాణు మోహనపుష్పశాఖ, లాకయో
హేమశలాకయో యనఁగ, ...
అ. మ. క. 4. 183 పొ. 24 పం.

ద్వి. మత్తచకోరాక్షి మరువంపులాక, క్రొత్త
ముత్యపుబొమ్మ ...
నవ. 2. 57 పొ. 22 పం.

ద్వి. ఒక్క మైవడిలాక లొత్తి తలిర్చి, పక్కెమ్ము
లిడి పారుపడి చెట్టుగట్టి, ...
ద్వి. పరమ. 4. 266 పొ. 3 పం.

2. పడుగునం దక్కడక్కడ చొప్పించెడు వెదురుబద్ద.

సీ. కారంపుఁబడుగులఁ గం డెలక ప్పెర గోలము
లాకలు నీలికడవ, ... హంస. 2. 12.

3. పక్షియీఁక (శ. ర., బ్రౌ.).

4. ఱెక్క, భుజము. (చూ. లాకకట్టు.)

జ : లాకకట్టు, లాకలొత్తు.

లాకకట్టు. వి. (లాక + కట్టు) వెనుకకు చేతులు విఱిచికట్టుట.

గీ. వెనుక మోచేతులను గట్టిపెట్టు టొప్పు లాక
కట్టు లనంగఁ గైలాసవాసి.
ఆం. భా. 3. 38.

లాకలొత్తు. అ. క్రి. (లాకలు + ఒత్తు) దట్టముగాఁ గలుగు, దట్టముగా నంకురించు.

సీ. ఒత్తెం జరణము లటు దళు, కొత్తం దమి
మునికి లాకలొత్తెం బులకల్, చిత్తజుఁడు
వింటఁ దూపున్, జత్తాయతపఱిచి చిత్త
జల్లుగ నేసెన్. విప్ర. 3. 86.

లాకి. వి. ఎఱుపురంగుగల వస్త్రవిశేషము.

(లాఖ = ఎఱుపురంగు. మి. బ్రౌ)

రగడ సరిసేయరాని హంసావళులు లాకీలు,
మాదళంబులు వెన్నమణుగులు ముసజ్జీలు.
హంస. ౫. 356.

లాకుటికుఁడు. సం. విణ. (అ ఈ. అ) దుడ్డుకఱ్ఱ యాయుధముగాఁ గలవాఁడు.

వి. అ పుం. కావలివాఁడు.

లాక్ష. సం. వి. ఆ. స్త్రీ 1. ఒకవిధమైన యెఱుపురంగు వస్తువు, లత్తుక, అలక్తము, 2. ఎఱ్ఱరంగునిచ్చెడు పురుగు, ఆరుద్రపురుగు, ఇంద్రగోపము (ఆ. ని.).

లాక్షకి. సం. వి. ఈ. స్త్రీ. సీత (విల్యమ్సు).

లాక్షణికము. సం. విణ. (అ. అ. ఈ.) 1. నైసర్గికమైనది, స్వాభావికమైనది. 2. లక్షణార్థముఁ గలది (వాచకవ్యంజకభిన్నమగు పదము). 3. సూటిగా నర్థముదెలుపక అలంకారరూపముగాఁదెలుపునది. 4. అముఖ్యము, అప్రధానము. 5 పారిభాషికము, పరిభాషగా నేర్పఱుపఁబడినది. వి. అ. పుం. పారిభాషిక శబ్దము.

లాక్షణికుఁడు. సం. విణ. (అ ఆ. అ.) లక్షణజ్ఞుఁడు; సంజ్ఞలను సాముద్రికచిహ్నములను ఎఱింగినవాఁడు

లాక్షణ్యము. సం. విణ. (అ. ఆ. అ.) 1. శుభాశుభసూచకములైన లక్షణములుకలది. 2. శుభాశుభములను సూచనచేయునది.

లాక్షణ్యుఁడు. సం. విణ. (అ ఆ. అ.) లక్షణములు (శుభాశుభసూచక లక్షణములు) తెలిసినవాఁడు.

లాక్షాతరువు సం. వి. ఉ. పుం. వృక్షవిశేషము. లాక్ష నుత్పత్తి చేయుచెట్టు, రంజనద్రవ్యము నిచ్చెడు చెట్టు. (వృ. వి.).

లాక్షాప్రసాదము. సం. వి. అ. పుం. రక్తలోధ్రవృక్షము. ఎఱ్ఱలొద్దుగుచెట్టు. (వృ. వి.).

లాక్షాప్రసాధనము సం. వి. అ. పుం రక్తలోధ్రవృక్షము. ఎఱ్ఱలొద్దుగు చెట్టు.

లాక్షారక్తము. సం. విణ. (అ. ఆ. అ.) లత్తుకతో రంగువేయఁబడినది.

లాక్షారసము. సం. వి. అ. పుం. లత్తుక. అలక్తకద్రవము

లాక్షికము. సం. విణ. (అ. ఈ. అ) 1 లత్తుక సంబంధమైనది 2. లత్తుకతోఁ జేసినది. 3. లత్తుకతో రంగువేయఁబడినది. 4 లక్షసంఖ్యకు సంబంధించినది

లాగనృత్తము. సం. వి. అ. న. ఒక విధమగు నాట్యము (విల్యమ్సు).

లాగము. వి. (సం. లాఘవమ్) 1 లాఘవము, తేలిక.

ద్వి. గగనయాంత్రికుఁడు లాగవుబంతి డాఁచు,
పగిది భానుఁడు గ్రుంకెఁ బశ్చిమాంబుధిని.
ద్వి. పరమ. 4 290 పా.

జ : లాగి.

2. నేర్పు, సులువుగఁ బనిసేయు తెలివి

కం. తేగురుఁ గోరాడిన మద, నాగంబులరీతి
మార్గణవ్రణజాస్ర, గ్రాగములఁ దొప్పదోఁ
గియు, లాగమునకుఁ జొచ్చి యచ్చెలంబునఁ
బెనఁగన్. జై. భా. 7. 167.

లాగి. విణ. (లాగము + ఇ^3) 1. చులుకనిది, లఘువు

సీ. సిగకు సందక వెక్క జీరాడుమరులతో
లాగియా మట్టికుళ్ళాయి దవర.
దశా. 7 (1) 27.

సీ. [illegible] వఱిచిన [illegible]
లాగియా లోని కుళ్ళాయి వెట్టి.
వాల్మీకి. 1. 19.

2. మలభము.

చం. సరసవయామభావమునఁ జక్కని చక్కెర
బొమ్మలాగిగా, దొరకెనటంచు నమ్మితిని ...
కళా. 4. 58.

లాగించు స. క్రి (√లాగు^{1}) 1 లాగికొనిపోవు, కొంపోవు

దండకము ..... పతంగేంద్రుఁ డుత్తుంగరోషంబు
వాఁగన్ భుజంగంబు లాగించుభంగిన్...
దశా. 4. 282.

2 అపహరించు, దొంగిలించు.

కం .. తానొకనాఁడు మ చెట్టుకొని మెలఁగని,
యనువైన సమంతుపావకొలది లాగించెన్
పారంగ 3. 135.

ద్వి ఓరి! సజ్జనమాడ్కి – నున్నాఁడ విప్పు,
డేరికి లాగించి తీ పైఁడిగిన్నె, గడుప నీ కెటు
వంటి కనుమాయగలదొ ...
ద్వి. పరమ. 4. 329 పా. 11 పం.

3. పెలుకఁజేయు; ఆకర్షింపఁజేయు.

వ ... తరంగిణీ సంగతంబైన రోహణాచల
శృంగంబు బాగు లాగించుచు ...
భాగ. 10. పూ 1082.

వ. .. ప్రచండంబగు వాని పిచండంబు లాగించి.
భాగ. 10. పూ. 1344.

లాగు^{1}. స. క్రి ఆకర్షించు, హరించు.

గీ. సాహసపు వల్లిఁ దడరి యుత్సాహలీల
సతతము మ లాగు ఖురళికాస్తంభ మవఁగ.
చంద్రా. 1. 10.

కం. అవింటితోన యాతని, లావును వెలితపము
తేజు లాగకొని కడున్, దేవదలిర్పఁగ
నెక్కుడి, వేవేగ లకోరి బూని వ్రేయఁ
దొడఁగినన్. అచ్చ. రా. బాల. 208.

విణ. 1. సమ్మతము, ఇష్టము. (వి.సమ్మతి.శ.ర.)

సీ. తనకు లాగైన నెత్తంబు గైకొని పన్ని పాసిక
దాళించి పాఱెఱింగి. ఉ. హరి. 3. 120.

గీ. సారెమోపున బోఁరలును జదరమైన, నెఱిఁగి
లాగైనఁ గైకొని యించుకంత, పొసఁగ
కుండిన రుక్మిణి బొంకుబొంక, శౌరిఁ బలు
మఱు గెలిచె నాసత్యభామ.
ఉ. హరి. 3. 128.

2. బాగైనది.

సీ. పాళినగరిలోని పాత్రలు లాగెత్తు మేలి
వజ్రపులాగు మెడ యనఁగ.
రఘునా. 4 12.

వి 1. సొత్తు, సొమ్ము.

ద్వి. సూర్యుఁడు ధరియించి సుమతి భజించి,
సూర్యత్వమది తనసొమ్ముగాఁ బడసె, లక్ష్మి
శిరంబున నలిఁ దాల్చి కొల్చి, లక్ష్మీత్వ
మది తన లాగుగాఁ బడసె.
పండితా. దీక్షా. 19. పా.

2. భక్ష్యవిశేషము.

వ. ... అప్పములు వెన్నప్పములు మఱియ అమృత కలశంబులు లాగులు చక్కెర బురులుక్కెఱలు .... ప్రబంధ. 112.

3. విధము.

సీ. అమృతాంధసుల నొల్లనను మానవియుఁ
గల్గె నీలాగు గంటిమే కాలగతుల.
నైష. 4. 74.

ఉ. ఆ గౌరవంకవంకఁ గమలానన నెయ్యంపుఁ,
జూడ్కి చూచి యే,లాగున నీకు నీబహుకళా
కుశలత్వము సంభవించె... విక్ర. 7. 49.

శా. ... ము,న్నీలా గర్భకుఁ జూడనంచు నిటమీ
దెట్లంచుఁ జింతించుచున్.
భాగ. 10. 2 71.

4. మర్యాద

ద్వి. పొఱఁతి వెండియు నిది పొలుపుగా దనుచుఁ,
బలికినవానిన పనిచినఁజూచి, అలవ వెండియు
నిది లాగు గాదేల, వలుమాఱుఁ జనుదేర
వలదు పొమ్మనుచు.
పండితా. పురా. 113. పా.

5 ఒప్పు బాగు

ద్వి పట్టి మెల్లననెత్తి పాదంబు ఉర్వి మెట్టింప
ధైర్యంబు మిగులరాసుతుఁడు, లాగుగా
నూఁది మెల్లనెనడుపాడ.
నవ. 2 132 పా 13 పం.

ద్వి. లాగుగాఁదీర్చిన లత్తుకరేఖ, బాగుగా జి
మించే పవడంపుఁదీగె
నవ 2 86. పా 10 పం.

జ : లాగించు, లాగుకొను, లాగులాడు.

లాగు² = లావు¹. వి. బలము, చేవ.

గీ లాగు వేగంబు సౌష్ఠవోల్లాసవిధముఁ, గడక
యును మబ్బుఁ దుల్యత్వకరణి మెఱయ,
ఘోరమూర్తులై సింహనాదారవంబు, లడరఁ
దార్కొని రవ్వీరు లాహవమున.
హరి. ఉ. 2. 60.

లాగుకొను. స. క్రి. (√లాగు) అపహరించు, కొను.

ఉదా : ఆ సొమ్మంతయు వాఁడు లాగుకొన్నాఁడు.

లాగుడికుఁడు. సం. విణ. (అ. ఈ. ఆ) = లాకుటికుఁడు.

లాగులాడు. అ. క్రి. (లాగులు + ఆడు) పెనఁగులాఁడు.

ఉ పైఁటకు లాగులాడి కటిపైఁ ఘటియించిన చే
విదల్పులం, బాటిలి .. పాంచా. 5. 20.

లాఘవము సం. వి. అ. న. 1. చులకన, తేలికతనము. 2. అల్పత, కొద్దితనము. 3. గాంభీర్యములేమి. 4. అగౌరవము. 5 చులుకతనము. 6. శీఘ్రత. 7. (ఛంద.) హ్రస్వత్వము. 8. (తర్క.) సంగ్రహాపఱచుట. వ్యతి—గౌరవము. 9. ఆరోగ్యము.

లాఘవి. సం. వి. న్. పుం. గారడివాఁడు, ఐంద్రజాలికుఁడు (విల్యమ్సు.)

లాచి(చీ) వి. 1. గుఱ్ఱముమీఁదను గాడిదమీఁదను వేసెడి గోనె. 2. చిన్నబండిమీఁదఁ దెచ్చు భారము.

లాజము నం. వి. అ. పుం., ఆర్ద్రతండులము, నానబియ్యము న. ఉశీరము, వట్టివేరు.

లాజలు. నం. వి. అ. పుం. ఆ. స్త్రీ. బ. భృష్ట ధాన్యము, పేలాలు (మే. ని.).

గీ. తోయజాక్షి మీఁద లాజలు దోయిలించి, ప్రమద
మున పేర్చు నొక కొన్ని చెమట వడఁ, ప్రేళ్ల
గనుపట్టెఁ గెంజాయ వీతిహోత్రు. నాలుకలు
పాటిరాకున్న నవ్వెనఁగ మను. 5. [illegible]

లాటకము. నం. విశే. (అ టీకా అ.) లాట దేశస్థులకు సంబంధించినది,

లాటము. నం. వి. అ. పుం. 1. ప్రాఁతగుడ్డ, చింపిగుడ్డ, జీర్ణాలంకారము మొ॥ 2 వస్త్రము, బట్ట. 3 బాలభాష, చిన్నపిల్లలు మాటలాడెడు భాష. 4. ఒకానొక దేశము.

లాటానుప్రాసము. నం. వి. అ. పుం. అనుప్రాసాలంకారములలో నొక భేదము. ఒక పదము గాని కొన్ని పదములుగాని తాత్పర్యభేదము గలిగి యేకార్థమునఁ బునరుక్తిని పొందిన లాటానుప్రాస మగును. ఉదా: సీ కమలాక్షు నర్చించు కరములు కరములు శ్రీనాథు వర్ణించు జిహ్వ జిహ్వ.

లాటి. నం. వి. ఈ స్త్రీ 1. కవితారచనా విశేషము 2. ప్రాకృతభాష.

లాటిక. నం వి. అ. స్త్రీ. = లాటి

లాటు. వి. గుంపు, మొత్తము.

సీ. దీనితో గూడ వేల పోనిమ్ము రమ్మని లాటుఁ
దోడ్కొనిపోయె కోట నృపతి (ఇట తన
యనుచర సంఘమువని భావము)
పాంచా. 2. 45.

లాటుఁడు. నం. వి. అ. పుం. 1. లాటదేశాధిపతి. 2. విద్వాంసుఁడు, ప్రవీణుఁడు, విదగ్ధపురుషుడు. బ. లాటదేశ నివాసులు.

లాడము. వి. గుఱ్ఱపు గొరిజలకు కొట్టెడి యినుప తగటిబిళ్ల (శ. ర.).

లాడా విశే. నిడుపైనది.

సీ. ౦కపు సామ్రాణి వా ల్లాడా చలాడంబు
చిలుంతమీసపునేఁత చిలుతదట్టి, గీ అలరఁ
గలుకు నా నెలుకునాయకుం డొకఁడు.
చంద్రా. 2. 38.

ప్రయోగాంతరము కన్పడలేదు.

లాడి. వి. 1. బలి

గీ నాకు మొగ మోడి యాఁగా దవని తపస్వి,
లేల యీ మైల పూయక దూల దీని. వత్స
యుతముగ నీవనీవాటమునకు. లాడిగావిఁతు
వంత దొలంగ దూఱు. పాండు. 5. 243.

2 వ్రణము, పెద్ద పుండు.

ఉ లాడికి మూఁగు కాకులఁ బలాయన మొం
దఁగఁ జేయ వీఁపుపైఁ, బ్రాఁడున వ్రేలు
వీఁకెగుదితాపివదేహము పేడి కాళ్లకున్,
రోడి నశించు తోఁక బలురోమము లంటిన
జోలు టీఁగలున్, గూడిన బంధముం గలిగి
కూర్కుచునుం డొక బక్కగుఱ్ఱమున్.
హంస. 5. 30.

లాడి(డీ)కుడు. నం. వి. అ పుం. సేవకుఁడు, బానిసవాఁడు (విల్సను).

లాడు. విశే. పెద్ద ?

సీ. ఒలవ్వగఁ దిరుపట్టె కురుచ లెత్తఁగఁ బొంచ
ములు లాడు డింకులుఁ బొఁగల మెడల ...
గీ. బలిమి గని పట్టి . . ప్రబంధ. 82.

లాడె. వి. లాటదేశము.

సీ. పేవమై సగము దీసిన బూదెపండుతోఁ
గూడిన బంగారు లాడెసింగి, గీ. ... విడెము
మీఁద, వీడియముగల్గుదొం పాత లాడె
జోగిఁ, బిలిచికొనివచ్చిపొడ గనిపించుట
యుము. కువల. 2. 88.

లాతము = లాతాము. వి. సన్యాసులు చేతఁ బట్టెడు దండము.

శా ఈ లాతంబున వ్రాయఁ బట్టణము లో నీ
పాదుకల్ మెట్టఁగా, నేలోకంబునకైన నేఁగ
సులభంబు ... విక్ర. 2. 7.

సీ. బూది బొక్కెన లాతమును గమండలువును బులికలాసము గరంబున వహించి.
హర. 2. 87.

సీ. ... లాతాలఁ గొని మోఁది లజ్జగొండ్రు.
హర. 5. 10.

గీ కని విబుధులార యిగ్గిరి గగనధరణి,మండలంబులు నీలాల మట్లు గాఁగ, నున్నదిగదా సదాశివయోగివరుఁడు, చేతనూదిన పటికంపు లాత మనఁగ. వరాహ. 6 83.

సీ .. యోగివేత్రాభిద యొప్పు లాత, మనఁగ ... ఆం. భా. 2 177

లాతము సం. విణ. (అ ఆ. అ.) పుచ్చుకొనఁబడినది, తీసికొనఁబడినది.

లాతాము = లాతము. వి. సన్న్యాసులు ధరించెడు కఱ్ఱ.

సీ. కకపాల కేదార కటక ముద్రిత పాణిఁ గులుచ లాతాముతోఁ గూర్చివట్టి ...
మనుచ. 1. 59.

లాతి. సం. వి. ఇ. స్త్రీ. తీసికొనుట, పుచ్చుకొనుట.

లాపము. సం వి. అ పుం. 1. సంభాషించుట, మాటలాడుట. 2. వదరుట, ప్రేలుట.

లాపిక. సం. వి అ స్త్రీ. ప్రశ్నోత్తరములు గూఢముగా లోపలనుండునట్టుగాని, ఉత్తరము వేఱుమాటలం దుండునట్టుగాని, అడుగు గూఢప్రశ్న.

లాబ(క)ము. సం. వి. అ. పుం. ఒకజాతి పూరేడుపిట్ట.

లాబగాఁడు. విణ (లాబము+కాఁడు.) లాభము నొందువాఁడు

(దుర్వాసుఁడు) సీ. ఘనకోపవాణిజ్యమునఁ దపోవిత్తజాలముఁ గూడఁబెట్టెడు లాబగాఁడు.
వరాహ 2. 160.

లాబము. వి. (సం. లాభః) లాభము (చూ. లాబగాఁడు.)

జ : లాబగాఁడు.

లాబుకి. సం. వి. ఈ. స్త్రీ. ఒకవిధమైన వీణ.

లాబువు. సం. వి. ఊ. (ఈ). స్త్రీ. అలాబువు. ఊ న. సొఱకాయ అనుగపుకాయ

లాభకరము. సం. విణ. (అ. ఈ అ.) లాభము గలుగఁజేయునది.

లాభకృత్తు. సం. విణ. త్. = లాభకరము. లాభము కలిగించునది.

లాభకము. సం. వి. అ. పుం. 1. లబ్ధి, ప్రాప్తి. పొందుట. 2. ఆదాయము. 3. అనుభవము. 4. జయము, గెలుపు. 5 గ్రహించుట, జ్ఞానము, తెలివి. 6. (జ్యోతి.) లగ్నమునకు పదునొకండవ స్థానము,

లామజ్జకము. సం. వి. అ. న. వీరణమూలము, వట్టివేరు (వృ. వి). (నీటివట్టివేరు. అని శ. ర.)

లాయము. వి. (క. లాయ) అశ్వశాల, వాహనములుండు చోటు.

గీ. మునివరేణ్యుని సమ్ముఖంబునకు సవన హయముఁ దెప్పించె విభుఁడు లాయమునవెదకి,
జై. భా 6. 104.

ఉ. లావున నార్చుచుం గలుఁగు లాయపు తేజీవజీరుఁ డంకుశం, బావజారిపైఁ బఱపనాతఁడు దావనె యయ్యిభాననున్, జేవడఁ గుంభమధ్యమునఁ జేరిన మౌక్తిక పాళిరాలె ... శశాం. 5. 90.

సీ. లాయంబులోఁ బమల్ గావింప రమ్మంచు హారిణితోఁ గడు నెగ్గులాడి రనుచు.
కువల. 1. 41.

సీ. ... లాయ మంచన మందురాఖ్య వెలయు.
ఆం భా 2. 15.

లాయు అ క్రి ఉద్రేకించు, విజృంభించు.

మ లయకాలోత్థ పతంగ బింబముద్రియన్ లాయన్ యదీయోగ్ర నిర్దయనిర్ముద్రసూ

దర్శనాఖ్య పటు చక్రం బిద్ధ దైతేయ సంతయ
సంక్రీడకు ... హరి. ఉ. 238,

క. లాసియుఁ బొడిచియుఁ దట్టియు, ద్రేసియు
నొడ్డించకొనియు విసరియు మిగులం, డాసియు
నొక్కటఁ గయ్యము, చేసిరి నిజసాధనములు
చిద్రుపలుగాఁగన్.

జై. భా. 7. 166.

జ : లాఁత, లాఁతనేయు.

లాల. సం. వి. ఆ. స్త్రీ. చొంగ, నోట నూరెడి యుమ్మినీరు.

లాలకుఁడు. సం. విశే. (అ. లిశా. అ.) లాలించువాఁడు, బుజ్జగించేవాఁడు.

లాలనము. సం. విశే. (అ. ని. అ.) బుజ్జగించునది, లాలించునది. వి. అ. పుం. విషముగల యొక జాతి చిట్టెలుక.

న 1. బుజ్జగించుట, లాలించుట. 2 చేన విచ్చుట. చాల ముద్దుచేయుట. (అ. ని.)

లాలము. వి. ఉల్లారు క్రిందిజాలరు (శ. ర.).

జ : లాలసరి,

లాలస. సం. వి అ. స్త్రీ. 1. అధికేచ్ఛ, తీవ్రవాంఛ, ఆత్రముగల కోరిక, ఔత్సుక్యము, అతిశయేచ్ఛ 2. ప్రార్థన, వేడికొనుట, యాచన. 3. విచారము, దుఃఖము. 4. దోహదము, గర్భిణీవాంఛ. 5. కేళి, క్రీడ, సయ్యాట.

లాలసము. సం. విశే. (అ. ఆ. అ.) 1. ఆత్రముతోఁ గోరునది, తీవ్రవాంఛగలది, 2. ఆసక్తిగలది, మిక్కిలి యిష్టముగలది, తదేకధ్యానము గలది. వి. అ. పుం. లాలస.

లాలసరి. వి. (లాలము + సరి) గుఱ్ఱముపల్లమునకు రెండుప్రక్కలను వ్రేలెడు పట్టుత్రాళ్లు.

గీ. వల్లముల నిరువంకలఁ బరఁగు పట్టు, త్రాళ్లు
వెలయుచునుండు లాలసరు లనఁగ.

అం. భా. 3. 33.

లాలసీకము. సం. వి. అ. న వ్యంజనము, ఊరుఁగాయ మొ॥ నంజుకొనెడు పదార్థము.

లాలాటి. సం. వి ఈ స్త్రీ. నుదురు, లలాటము, ఫాలము.

లాలాటికము. సం. విశే. (అ. టికీ. అ) 1. నుదుటి మీఁద నున్నది, నుదుటికి సంబంధించినది. 2. అదృష్టమువలన బయలుదేఱినది, అదృష్టాధీనమైనది. 3 నిష్ప్రయోజనమైనది, నికృష్టమైనది. 4. జాగరూకతగలది, శ్రద్ధ గలది. వి. అ. పుం. ఆలింగన భేదము, ఒక విధమగు కౌఁగిలింత.

లాలాటికుఁడు. సం వి. అ. పుం. 1. యజమానుఁ డెప్పుడేమి యాజ్ఞచేయునో యని యతని ముఖము చూచుచుండెడి సేవకుఁడు. 2. సోమరిపోతు, శ్రద్ధలేని మనుష్యుఁడు, అప్రయోజకుఁడు

లాలాభక్షము. సం. వి అ. పుం. ఒకానొక నరకము, నరకములలో నొక భేదము (దేవతలకు, పితరులకు, అతిథులకు నొసఁగక భుజించిన వారిందు తమచొంగయే ఆహారముగ బాధల నొందుదురు.)

లాలామేహము. సం. వి. అ. పుం. రోగవిశేషము, మూత్రముతో రసికారురోగము.

లాలావిషము. సం. వి. అ. పుం. సాలీఁడు మున్నగు కీటకము.

లాలాస్రవము. సం. వి. అ. పుం. సాలెపురుగు, లూతాకీటము.

లాలాస్రావము సం. వి. అ. పుం. 1. చొంగ కాఱుట. 2. సాలెపురుగు, లూతాకీటము.

లాలి. వి. (క. లాలి). 1. ఉయ్యాల.

గీ. లాలి గట్టిరి గంధోపలాలి శాఖ, లాలి సుమ
సాంద్రచంద్రోప లాలి సౌధ, లాలితస్థలి హరుని
యుల్లాలిఁబాడి, మేలిజవరాలిగములు కాచూలి
కడుపు. సారంగ. 1. 46.

సీ. వీచితన్నెగఁగొట్టు వెక్కసంబగు సుడిగాలి
రక్కసుమీఁద లాలి యూఁగి.

చమ 1. 32.

సీ. ఉయ్యాల యనఁగ మనుయ్యెల యన దొట్ల
యన లాలి యన డోల దనరుచుండు.
అం. భా. 2. 201.

2 ఉయ్యెలలో బిడ్డలను నిద్రపుచ్చునపుడు పాడెడు పదము.

సీ. లాలిలాలియటంచు లీలావతులు పాడ ...
చారుచంద్రోదయము. త్రౌ.

లాలి. సం. వి. న్. పుం. దుర్బోధచేయువాఁడు, పాడుత్రోవకుఁ ద్రిప్పువాఁడు.

2. విశే. (న్. సీ. న్.) లాలనచేయువాఁడు, బుజ్జగించువాఁడు, బుజ్జగించునది, లాలనచేయునది.

లాలించు. సం. స. క్రి. లాలనముచేయు, బుజ్జగించు.

క. అమ్మహిత రత్నకటకచయమ్ముదిత నిషాద
మయ్యె నయ్యెడఁ జలమే, లమ్మని పతితో
దగుమే, అమ్మని సహజానురక్తి లాలించు
క్రియన్. వసు. 6. 80.

(ఈ క్రిందిపద్యమునఁ దద్భవముగాఁ గనఁబడుచున్నది.

రగడ. తలిరాకుఁ దగ మెట్ట దమ్ములఁ గీలించి
పలుమాఱు మూఁగి పైదలిని లాలించి.
యయా. 5. 77.

లాలిక సం. వి. ఆ. స్త్రీ. పరిహాసపు ప్రతివచనము, వేళాకోళపు సమాధానము.

లాలికము. సం. వి. అ. పుం. మహిషము, దున్నపోతు.

లాలితకము. సం. వి. అ. పుం. ముచ్చటైన వస్తువు, ప్రియమైన వస్తువు.

లాలితము. సం. విశే. (అ. ఆ. అ.) 1. లాలనచేయఁబడినది, బుజ్జగింపబడినది, ముద్దుచేయఁబడినది. 2. చెడుత్రోవకుఁ ద్రిప్పఁబడినది, చెఱుపఁబడినది. 3. ప్రేమింపఁబడినది. వి. అ. న. 1. సంతోషము. 2. ప్రేమ

లాలిత్యము. సం. వి. అ. న. 1. మనోజ్ఞత, మనోహరత. 2. చక్కఁదనము, సొగసు, 3. (పదముల) మార్దవము (పదలాలిత్యము.).

4. శృంగారాభినయము.

లాలిని. సం. వి. ఈ. స్త్రీ. కామాతురత గల స్త్రీ.

లాలు. విశే. (హిం. లాల్) ఎఱుపురంగు గలది, రక్తము.

వ. .... కొదమతట్టువగుంపు కాలికొలంది ద్రవ్వ
లాలు కుంచెలు కీలించిన గవ్వగండల గంటల
నలంకరించి [illegible] ము 4 35.

సీ. మధుభూపానికమండలి లాలుజెండా లనఁ
దలిర కుడాలు సిగిడె. కవిజ. 2. 8.

లాలుక సం. వి. ఆ. స్త్రీ. ఒక విధమైన కంఠహారము.

లాళము = లాడము. వి. గుఱ్ఱము మోము వాని గొరజలకు కొట్టెడి యినుప తగటుబిళ్లు.

సీ. అడుగంటఁ ద్రొక్కిన యహితప్రతాపకీలములు
నాఁ బసిఁడి లాళములు మెఱయు
చంద్ర. 2 16.

లావకము. సం. విశే. (అ. ఈ. అ.) 1. ఖండించునది, ముక్కలుచేయునది. 2. విభజించునది. 3 చీల్చునది. వి. అ. పుం. పూరేడుపిట్ట.

లావణము వి. (క. లావణ) కొలువునకు క్రొత్తగా వచ్చిన కొలువుడుకానిని పట్టికయందు వ్రాసికొనుట.

సీ. కొలువని వ్రాయుట .. లావణము .. నా
వలలు ... అం. భా. 2. 228.

లావణము. సం. విశే. (అ. ఈ. అ.) 1. ఉప్పునిది. 2. ఉప్పువేసి వండఁబడినది, ఉప్పువేయఁబడినది వి. అ. న. ఉప్పుతో భావనచేసిన యౌషధము.

లావణి[1]. వి. పుల్లరిపనులు మేసెడు బీటునేలకై ముందుగా ఇచ్చెడి పన్ను (శ. ర.).

లావణి[2]. వి. దండయాత్ర.

సీ. లాచి షాఁగసులమీఁద లావణి వేసిన యలరు
ఖలుని సంగ్గరణె యనఁగ. తపతి 3. 77.

(లావణివేసిన = దండయాత్రవేసిన అని భావము)

లావణికము. సం. విణ. (అ ఈ అ.) 1. ఉప్పు వేయఁబడిన, ఉప్పువేసి వండఁబడినది 2. అందమైనది, చక్కనిది వి. అ. న. 1 ఉప్పుపాత్ర. ఉప్పుబుట్ట. 2 ఉప్పుతో భావనచేసిన యౌషధము.

లావణికుఁడు సం. వి. అ. పుం ఉప్పువ్యాపారమున జీవించు వర్తకుఁడు

లావణ్యము సం. వి. అ. న. 1. ఉప్పన. చే గూఁడినము సౌందర్యము, ముత్తెముల యందగపడు [illegible]యందు నీడ ప్రతిఫలించునట్టి కాంతివిశేషము

లావణ్యార్జితము. సం. వి. అ. న. పెండ్లికాలమున, పెండ్లికూఁతున కత్తమామ లిచ్చిన ద్రవ్యము విణ. (అ ఆ అ) చక్కఁదనముచే సంపాదింపఁబడినది.

లావము. సం. విణ. (అ ఈ. అ.) 1 ఖండించునది, ముక్కలు చేయునది 2. చీల్చునది, కోయునది, 3 చేఁప పట్టి, వలవేయునది వి. అ. పుం. 1 ఖండించుట, కోయుట. 2 పూరేడుపిట్ట.

లావరి. విణ. (లావు¹ + అరి³) బలముగలది, బలముగలవాఁడు.

కం. నీ వేల వచ్చితివిచటికి, నేవాఁడవు మోపుటెత్తక
నేపారెడు నీ, లావరి వలు గెక్కుడియది,
యీవాఁడిచ్చున యెవ్వరెప్పుడఁ జెపుమా.
హరి. ఉ. 4 140

కం. అపుడు గల్పాంతఫణి, గ్రైవేయక జాగ్ర
దగ్రగతిఁ గదిసి దశగ్రీవుఁ డసిఁ గసిమసం
గిన, లావరియగు పులుఁగుఱేఁడు లావఱిపడి
యెన్ రామా. 5. 208.

మ. పరుతోఁ బోరఁగఁ బోంచి నావిభునిఁ జంపం
జాడయే నీకు లావరివై నంబోదనూపి కయ్య
మున నిల్వంజాలి దోశ్శక్తిమై, బరగం
జంపఁగరాదె... భా. రా. కిష్కిం. 297.

లావాణకము. సం. వి. అ. పుం మగధదేశ సమీపమందున్న యొకమండలము

లావికము. సం. = లాలికము.

లావిలము. వి. పక్షివిశేషము

సీ. బెళగువ్వ జాతు లావిల మూపకప్పెరగాఁడు
నెమలి పాలకాకి చిలుక.
యయా. 2. 24.

లావు¹ = లాగు² వి 1. బలము, శక్తి

కం. నీవిద్యోత్సాహమునకు లావునకు బలంబు
నకు నలౌల్యమునకు సద్భావమునకు మెచ్చి
వరం, బీవచ్చితి. భార. ఆది. 2. 105.

కం. లావులు వేఁవులుఁ దాల్ములుఁ, జేవలు నస్తలిత
ములుగఁ జెల్లుపనులు నానావిధములఁ
బేర్కొనుచుం, బావనివరులఁ గవలఁ బొగడు
వటురవ మెసఁగెన్. భార. శాం. 1. 138.

కం. ఇవింటితోన యాతని, లావును నెఱతనము
తేజు లాగుకొని కడున్, జేవ దలిర్పఁగ
నెక్కడ, వేవేగ లకోరిఁ బూని వ్రేయఁ
దొడఁగెన్ అచ్చ. రా. బాల. 208.

2. సామర్థ్యము.

ఆ. ... శివశక్తిభేదంబు, తెలియఁగ నీకు జదువ
కెంత లావు. కు. సం. 7 884.

ఉ. ... మహర్షుల శాపముచే స్వకీయమౌ, లా
వెఱుఁగండు మత్తకరిలాగున మందు నితండు
రాఘవా. ఉ రా. 5. 76.

ఆ. మత్ప్రసాదదివ్యన హిమచే నెంతైనఁ, గవిత
చెప్ప లావు గలదు నీకు. పాం. 1. 20.

3. ధైర్యము.

సీ. లావుచాలించి చెల్లాచెదరైరి సారణులు
గుహ్యకులు తురంగముఖులు.
వరాహ. 8. 59.

సీ. వెలవెలఁబాఱు మోములు లావుచలింపఁ
గదలె దిక్కులకునై గరుడకులము. (ఇట
ఱెక్కలని యర్థాంతరము.
దశా. 2. 60

4 సాహసము.

సీ. .. పరమపురుషుఁ, డాదరంబునఁ జూచి
యస్మత్ప్రోత్సాహంబునందు మీ చేసినయట్టి లావు.
సామాన్యమే రిపుజయము మీ చేతికి వచ్చిన
యది .. హరి ఉ 6. 196.

5. బరువు, గురుత్వము.

శా. పృథ్విష్కంపతఁ జూచు నన్నుఁ గని తద్ది
వ్యక్షి యేతజ్జలో, వ్యగ్ర ద్రోణిక యెక్కి
వేగిరమె తావంబాడి రమ్మన్న నే, లగ్నా
శ్చర్యముతోడ నెక్క మునిఁగెన్ లావూఁది
వేఁ ద్రొక్క వరాహ. 9 142.

6. ఉపకారము.

కం. సేవకులకు మును చేసిన, జీవితములు చెఱువ
లావుచేసినవారిన్, జేవచెడనాడ విధి నా,
కివిధిఁ బ్రతికూలుఁ డగుట కెయ్యదిగతమో
భోజరా. 3. 139.

కం. ఈ సకలయూథనాథులు, చేసిన లావునకు
సంతసించితి వారుం, బాసి చనుఁడు మము
నిటుగాఁ, జేసినదైవంబు గడవఁ జెల్లునె
వాకున్. భా రా. యు. 601.

విశే. 1. అధికము, హెచ్చు.

సీ. గర్వంబు లావైనఁ గల్గుఁ బరాజయం బాళి
హెచ్చైన సౌఖ్యము నశించు.
రామలిం. 50.

ఉ. లావగునట్టి దుర్దశ యలంత సహింపఁగలేక
యశ్రుధా, రావళి గాఱ ...
సారంగ. 3. 115.

వ. ... లావుగాఁగావు గప్పి. మనుచ 4 60.

2. ఘనము, పెద్ద.

గీ. ఈశువరముచేత నెవ్వఁడే నిప్పాట, శూరుఁ
డైన దువ్వఁ జూచి నక్క, యొడలు గాల్చి
కొన్న వడువున మీరింత, లావుమాటలాడ
లజ్జగాదె. ఉ. హరి. 4. 165.

3. బలిష్ఠము. బలముగలది

సీ. కైలాస మెత్తిన నీలావుకరములుఁ గరములఁ
గల పెంపు గాసిగాఁగ ...
భా. రా. అర. 1. 268.

4. బలకరము.

కం. సంజె వాడతెఁచె నిఁక మీఁదం జీఁట లావు
యాతుధానుల కనుచున్
భా. రా. యు. 520.

5 శక్యము అలవి

ఉ వారలన్. లావె రణంబులో మన
కలఘ్యబలాఢ్యుల నింక నోర్వఁ గాన్
భార సభా. 2. 273.

తరువోజ. ... ఇమ్మెయిఁ జేగుఁ, గానున్న విధి
యేల కడవంగనిచ్చుఁ గర్మవిపాకంబు
గడవంగ లావె భారం. ఆది 6 247.

సీ. ... విప్రునలుకయు విధికృతంబు
ఆ గ్రహింపఁ లావె కావున దక్షిణజలధి
తీరమునఁ బ్రశస్తపంచ తీర్థములకు నేఁగి ...
భార ఆది. 8 161.

కం. ... ఆరాజకమయిన ధారుణిప్రజ, కొక
నిమిషంబయినఁ బ్రకృతి నుండఁగ లావే.
భార. ఆది. 4. 248.

6 స్థూలము. (శ ర., వా.)

జ : లావరి, లావుకొను, లావుసేయు, లావె
క్కించు, లావెక్కు

లావు^{2}. వి. 1. ఱెక్క, పక్షము, ఱెక్కయీక.

చం. చిడిముడిపాటుతోఁ జెఱకుసింగిణిఁ బూని
మధుప్రియత్వ మేర్పడుగతి లావులున్న హరి
పైన జివుక్కన నెక్కి యుక్కునన్, వెడ
లెడుచందుఁ జూచి తమి నేఁ డిదిగో వధ
మాచరించుఁ బెం, పడరిలతాంగిపచ్చితురకోఁ
గద యమ్మదనుండు చూడఁగన్.
విజ వి. 3 66.

కం. వలసిన మేపులుగొని కాళ్ల లావులును నిక్క
లించి ..., బులుఁగులు చట్టుపలార్చుచుఁ,
గొలకొలమని కూఁతలిడుచు గూఁడులు
సేరెన్. ప్రబంధ. 61.

సీ. ఉండలేక జిగురుతే కొగిఁ బల్గురాయని లావు
లతోఁ దెచ్చు లావుకొలంది.
రా. వి 3. 46.

ఉ . డేగపడిం జేని గిట్టిపట్టి మే, సెంచినఁ
గాలిమూలఁ గయుఁ జెక్కెముఁ జక్కెర
వద్ది యిచ్చి యే, తెంచె నొకండు దాఁపిటి
దీటుచు లావులు గూడదువ్వుచున్.
చంద్రా. 2. 105.

2 పక్షి, ఱెక్క మొదలు.

కం ఱెక్కలు విదలిచి లావులు, ముక్కుకొనం
దువ్వి మోదమునఁ గంధరముల్, మిక్కిలి
దిక్కు గనుంగొన ... శుక 1. 145

3 పక్షిపుచ్ఛము, పింఛము

సీ లావు లవిటి నా వలరుఁ బక్షిపుచ్ఛాఖ్య
యెగుప నాఁగను విహంగగతి దవరు
ఆం భా. 2 99.

వ. పిడుగలు పిడుగులు గదిసిన చందంబున
ముఖపాళిఁబూని వారలపై ధాణుధారలుం
జూప నప్పట్టిన జట్టుపిట్టలావు నెట్టెంపు
దాలుపు బలగఁబు స్వస్తికంబున నొడ్డు
కొని ... ప్రబంధ. 786.

లావుక(ము) వి. (సం లావకః) ఒకానొక జాతి పక్షి

సీ. కొంజలు పూరేళ్లు కన్నెలేళ్లు నెమళ్లు
ఁ వుక ల్దోరువా ల్లకుముకులను ...
రసిక. 1. 67.

సీ. లంవుక పసిరిక లకుముకి గిజిగాఁడు పూరేడు
జీనువు గారుకోడి ప్రబంధ. 234.

సీ . లావు పస లావక మొప్పును ...
ఆం. భా. 2. 97.

సీ. కొక్కెర పూరేడు గోరవంక లావుక పొన్నంగి
కోవెల కన్నెలేడి.
యయా. 2. 24.

లావుకొను అ క్రి (లావు¹ + కొను) అతిశయించు

ఉ రాఘవుఁడు జంభవిరోధి సహస్రనేత్రి
లజ్జాపకిడై కనుంగొనఁగ సానుజుఁడై
మునిరాజసన్నుతుల్, లావుకొనంగఁ జొచ్చె
మిథిలాపురిఁ గౌశికువెంట నర్మిలిన్.
చంద్రా. 1. 22.

లావుసేయు. అ క్రి (లావు¹+చేయు) బలము చూపు.

కం. మన మెంత లావుసేసినఁ, బనిదీఱదు పేరు
అండు వగతుఁడు లోకం,బున దూఱురాదె
యితరుల ననిఁ బంపినఁగానపలవ దాహావ
మింకన్. హరి. ఉ. 6 176.

లావెక్కించు. స. క్రి. (లావు¹ + ఎక్కించు) పురికొల్పు, ప్రోత్సాహపెట్టు

శా. ... పౌండ్రకవిభుం డాత్మీయులం జూచి
చే, వీచెం ద్రోయుఁడు కోట మేడలు పడన్
వ్రేయుండు డాయుండు శెం, డేచూ జెవ్వఁ
డుగొన్న నిత్తునని లావెక్కించె సంరంభియై.
ఉ. హరి. 3. 32.

లావెక్కు. అ. క్రి. (లావు¹+ఎక్కు) అధికమగు.

వ. ... అసహ్య విషజిహ్వాల కలాపంబులు
బ్రహ్మాండకర్పరంబు వప్పళింప నిప్పులు చెదరి
చేదలు దరికొల్పు మల్కాపాతంబులుంబోలె
దిక్కులం జిరిజిర స్రుక్కి లావెక్క
సప్తపాతాళ భువన చక్రవాళంబు పురపురం
బొక్క వెక్కసంబయి కోలాహలం బుద్భ
వించిన భీమ. 4. 60.

లాఘుకము. సం. విణ. (అ. కా. కి. అ) లోభగుణము కలది, అత్యాశకలది.

లాసకము సం. విణ. (అ. సికా అ.) 1. ఆడునది, కుప్పిగంతులు వేయునది. 2. ఇటునటు గదలునది. వి. అ. పుం. 1. నృత్యము, నాట్యము. 2. నెమిలి. 3. ఆలింగనము కౌఁగిలింత. న. మేడమీఁది గది. పుం. న. ఒక విధమైన ఆయుధము (విల్యమ్సు.).

లాసకి. సం. వి. ఈ. స్త్రీ. నర్తకి, నృత్యము చేయు స్త్రీ

లాసకుఁడు. సం. వి. అ. పుం. 1. నర్తకుఁడు, నృత్యముచేయు పురుషుఁడు. 2. శివుఁడు

లాసము. సం. వి. అ. పుం. 1. దుముకుట, ఆడుట, నృత్యముచేయుట. 2. చెఁగాట, సయ్యాట, శృంగారక్రీడ. 3. స్త్రీ అభ్యసించు నృత్యము. 4. పులుసు.

లాసవతి సం. వి. ఈ. స్త్రీ. నాట్యముచేయు స్త్రీ, వేశ్య.

చ. అని కొనియాడ లాసవతు లాడఁ బురంధ్రులు
పాడ బంధువుల్, మునుకొని డాయ ...
చంద్రా. 6. 130

లాసిక. సం. వి. ఆ. స్త్రీ. 1. నర్తకి, నృత్యముచేయు స్త్రీ, 2. వేశ్య, 3. కామాతురతగల స్త్రీ, లంజె. 4. నాటకప్రదర్శన విశేషము.

లాసికతనము. వి. వి. (లాసిక+తనము) ఆటకత్తెతనము

కం. అని కొలిచి యే బృహన్నల, యను నామము
తోడఁ గన్యకాంతఃపురవర్తన మొనరించుచు
లాసిక, తనమున నిపుణుండనై యతని
మెచ్చింతున్. భార. విరా. 1. 89.

లాస్ఫోటని. సం. వి. ఈ. స్త్రీ కఱ్ఱలకు బెజ్జము చేసెడి 'బరమా' యను సాధనము.

లాస్వి. సం. వి. ఆ. స్త్రీ వేశ్య, వెలయాలు.

లాస్యము సం. వి. అ. న. 1. నృత్యము. 2. నృత్యము చేయుట. 3. గీతవాద్యములతోఁ గూడిన నృత్యము. 4. అభినయముచేతను, ముఖవైఖరిచేతను కామవికారములను తెలిపెడు నృత్యము.

లాస్యుఁడు. సం. వి. అ. పుం. నర్తకుఁడు, నటుఁడు.

లాహిరి(రీ) వి. 1. మైకము, మత్తు.

కం. తనగంధాఘ్రాణముచే,తనె లాహిరిఁగొనఁగ
దేవదానవు లబ్ధిం, జనియించె మదిర ...
దశా. 2. 28.

సీ. ఔర యుష్మద్గృహీత లమృతలహరి. చెఁకి
లాహిరిఁగొలుప నా జిహ్వ ప్రహృష్టి, యొంద ...
చ. రా. 6. 15.

ఉ. బిచ్చముకై త్తి యాపయిన వేగుఁ వారయి
రూకపాతకల్, హెచ్చినవాని మంత్రు లతఁ
డెట్లన నట్లనె పల్కి యెద్దుఁగన్, బల్కక
చేయకే మనిచి [illegible]
హా, తెచ్చెరమంద్రు [illegible] తేరి పీనికి
లేదు లాహిరిన్. పాండ్వ 2. 100.

గీ. మదనసంజ్ఞ యుల్లసిల్లు, మబ్బు లాహిరి యనఁ
గను మాతృభూత. ఆం. భా. 2. 208

చం. ... రాజ్యసౌఖ్యముల్, గడకొను లాహిరి
మరఁగఁ గ్రమ్మిన మత్తులుగారె భూపతుల్
రాజ. వి 3, 26

2. మైకము గలుగఁజేయు ద్రవ్యము

చం. కనుఁగొని తెల్లవాఱుననుఁన్ [illegible] గోరెడు
వల్లవాళి మేల్గను గొని వీడెముం గలుపు
లాహిరిమేపుల నిద్రవుచ్చి చెందిన చిలు
వవ్వితో నపుడె నిద్దుఱలాయని వింత పైఁడి
పట్టిన వెలముద్దుగుమ్మలు వడిన్ శయనించిరి
చప్పరంబులన్. కువల. 2. 112.

సీ. బుగ్గ లాహిరియూటఁ బోడము వాసనతోడి
కంతునోటను జొంగ యంకురింప, గీ. వేగఁ
దనయిల్లు వెడలె నావృద్ధవేశ్య. శుక. 3. 30.

లాహిరిపట్టు = మత్తెక్కు.

వ ... విసంబెక్కినలీల భ్రమఁగన్ను వెట్టిన
లాగున లాహిరవట్టినభాతి మదంబెక్కిన
మాడ్కి నుఁగిడిగొన్నభంగి నోపరిల్లుచు
మమ్మరలించుచు నుప్పొంగుచు నూర్ధ్వశ్వాసంబున
మూర్ధ్వబాహులై యుచ్చైస్స్వరంబున.
కాశీ. 2. 138.

జ : లాహిరికాఁడు.

లాహిరికాఁడు. వి. (లాహిరి + కాఁడు) మత్తుఁడు

చం. తొలఁకెడు తావిగందవొడి ధూపపు
వాఱఁగఁ బట్టి మల్లెపూ, వలపులు కొల్లలాడి

హిమవారిఁ గలంచి మెఱుఁగులోఁ డ్లగఁ బట్టి
వయిచంద్ర కావిజిగి నెయ్యెదకొఁ గడు వెడల్పు
యొందుమై, దెలియక తూలుకొంచు నలి
దెమ్మెగ లాహిరికాఁడు త్రిమ్మఁగన్
కువ. 1 68.

సీ. వెలు గ్రయస్త లోవచ్చి యూగు డస్యగ జేసి
మలయు లాహిరికాని మహిమ యెంత. (ఇట
బలరాముఁడని భావము) ఉ రా 1 16

లి

లి సం. వి. ఇ. పుం. 1. మార్గయానము 2. నాశము 3. ధ్వంసము 4. సామ్యము 5. కంకణము, కడియము

లింగఁడు వి. (సం లింగః) జంగమయ్య

కం బాలునిఁ బాలకుఁ బిలుచుచు, లింగ గరయుగ
ముసాఁచి లేమ యొకతె యిట్లాలింగనిఁ గని
వేగం, బాలింగవ మొసఁగవచ్చునటు లరు
దెంచెన్. రాజ లి. 2 134

లింగకట్టుమాత్ర. మి. వి. (లింగము + కట్టు + మాత్ర.) లింగాకారముగాఁ జేసిన రసవస్తువుల గుళిక (శ. ర.).

లింగకము సం. వి. అ. పుం కపిత్థము. వెలఁగ చెట్టు.

లింగకాయ. మి వి (లింగము+కాయ) లింగధారులు లింగమునుంచి కట్టుకొనెడు వెండి బంగారములతోఁ జేసిన సజ్జకాయ (శ. ర., బ్రౌ)

లింగదేహము. సం. వి అ. న పంచతన్మాత్రములు, పంచజ్ఞానేంద్రియములు, పంచప్రాణములు, మనోబుద్ధిచిత్తాహంకారములు అను [illegible] ములు కలిసి లోకాంతరమున సుఖదుఃఖముల ననుభవించు సూక్ష్మశరీరము.

లింగదొండ. మి. వి. (లింగము+దొండ) లింగాకారముగ నుండు కాయలుగల యొకదినుసు దొండ (వృ. వి.). (శ. ర, బ్రౌ., చి ని.).

లింగధారి. సం. విశే. (న్. జీ న్) (శివుని) చిహ్నము ధరించినవాఁడు.

లింగనము. సం. వి. అ న ఆలింగనము, కౌఁగిలింత

లింగనాశము సం. వి అ పుం. నేత్రరోగ విశేషము.

లింగపరామర్శము. సం. వి. అ. పుం. (తర్క) లింగము = (స్వాభావికధర్మము) యొక్క యాలోచనము (వహ్నివ్యాప్యమైన ధూమము గలది యీపర్వతము, అనునది లింగపరామర్శము. వ్యాప్యము పక్షమందుఁ గలదని [illegible]సిపట్టుట)

లింగపురాణము సం. వి అ న పదునెనిమిది పురాణములలో నొకటి.

లింగపొట్ల మి వి. (లింగము + పొట్ల) లింగాకారపు విత్తులుగల ఒక జాతి పొట్ల. లింగబీజ (వృ. వి)
(శ. ర, చి. ని.)

లింగప్రతిష్ఠ సం వి ఆ స్త్రీ. లింగమును స్థాపించుట.

లింగబలిజె. మి. వి లింగధారియగు శూద్రుఁడు.

సీ. ఆలుకోమటిజాతి దక్క జంగమురాలు, బావ
గారిది లింగబలిజెకులము, వేణు. శ. 69.

లింగబీజ. సం. వి. ఆ. స్త్రీ. లింగపొట్ల (వృ. వి.). (శ ర.)

లింగము సం. వి అ. న 1. చిహ్నము, గుఱుతు. 2 కపటవేషము 3 ధ్రువపఱుచుటకు సాధనము 4 (తర్క) అనుమానమునకు సాధనమయిన హేతువు. 5. (వ్యాక పదసాధుతాప్రయోజకమయి స్త్రీత్వపుంస్త్వాదులను దెలుపు చిహ్నము. (ఉదా: స్త్రీలింగము, పుంలింగము). 6. [illegible]. 7 దేవతాప్రతిమ, విగ్రహము 8 పానవట్టముమీఁది శివమూర్తి. 9 లింగదేహము 10. ప్రాతిపదికము 11. (సాంఖ్య) ప్రధానము 12. వక్తయొక్క తాత్పర్యమును నిర్ణయించుటకు హేతువగు పదాంతరసన్నిధి మొదలగునవి 13. మచ్చ, కలంకము.

లింగరాజు. వి. కూకటిమూఁగపిట్ట, భృంగము. భృంగరాజుపిట్ట.

గీ. ... భృంగాహ్వ వెలయు లింగ, రాజనఁగ ...
అం. భా. 2. 97

లింగవర్ధనము. సం. విణ. (అ. నీ. అ.) లింగోత్థాపనము గలిగించునది

లింగవర్ధిని. సం. వి. ఈ. స్త్రీ. అపామార్గము, ఉత్తరేను (వృ. వి.)

లింగవిపర్యయము. సం. వి. అ. పుం. పుంలింగాదుల మార్పు

లింగవృత్తి. సం. విణ. (ఇ.) వంచనచేయువాఁడు, మోసగాఁడు, వి. ఇ. పుం. కపటసన్న్యాసి, జీవనార్థమై యతివేషమును ధరించినవాఁడు.

లింగవృత్తుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ధర్మధ్వజీ, పొట్టపోసికొనుటకై లింగజటారుద్రాక్షాదులు ధరించువాఁడు.

లింగవేది. సం. వి. ఈ. స్త్రీ. లింగాధారస్థానము, పానవట్టము.

లింగశరీరము. సం. వి. అ. న. లింగదేహము.

లింగసదర్థుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) శివుని విషయమున మంచి కార్యములు చేయువాఁడు.

ద్వి. గణుతింప నింత లింగసదర్థుఁ డయ్యుఁ,
బట్టిన నియమంబుఁ బాయక కన్న, పెట్టు
వర్థ మెకాని ముట్టఁడు సేత
బస. పు. 5 [illegible] పం.

లింగస్థుఁడు. సం. వి. అ. పుం. మతగ్రంథము లభ్యసించు విద్యార్థి

లింగానుశాసనము. సం. వి. అ. న. వ్యాకరణమందు లింగము నిరూపించు సూత్రసముదాయము

లింగి. సం. విణ. (న్. నీ. న్.) 1. చిహ్నముగలది, గుఱుతుగలది. 2. కపటవేషమును ధరించినది 3. మంచి లక్షణములు కలది 4. శివలింగమును ధరించినది, లింగధారి. వి. పుం. 1. మంచి లక్షణము గలయేనుఁగు. 2. మతగ్రంథములను పఠించు విద్యార్థి, సన్న్యాసి 3. (తర్క.) లింగజ్ఞానముచేఁ దెలియఁబడు సాధ్యము 4. (తర్క.) పక్షము, సందిగ్ధసాధ్యము గలది. 5. పరమేశ్వరుఁడు. 6. మూలకారణము. 7. శైవుఁడు

లింగిని. సం. వి. ఈ. స్త్రీ. 1. సన్న్యాసిని. 2. ఒకజాతి తీఁగ.

లింపటుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) భోగాసక్తుఁడు, కామాతురుఁడు. వి. అ. పుం. విటుఁడు.

లింపము. సం. వి. అ. పుం. 1. రాచుట, పూయుట. 2. కప్పుట.

లింపాకము. సం. వి. అ. పుం. 1. దబ్బచెట్టు, నిమ్మచెట్టు 2. గాడిద, గర్దభము 3. దబ్బపండు, నిమ్మపండు.

లింపి = లిపి. సం. వి. ఇ. స్త్రీ.

లికుచము. సం. వి. అ. పుం. లకుచము గజనిమ్మ (వృ. వి.)

లిక్క. సం. వి. ఆ. స్త్రీ. లిక్ష. ఈరు, పేనుగ్రుడ్డు.

లిక్కి. వి. గడ్డిలోనగువానిఁ గోయు చిన్న కొడవలి, అల్పలవిత్రము.

ద్వి. చిక్కముల్ కానుక చిక్కముల్ చలిది,
చిక్కముల్ లిక్కులు జిక్కులం బొల్చి,
యలమిమీఱినయట్టి యమున చెంగటను ...
అ. మ. క. 1. 19 పా. 20 పం.

సీ. అల్పలవిత్రాఖ్యయగు రు లిక్కి యనంగ . ...
అం. భా. 2. 231.

లిక్ష. సం. వి. ఆ. స్త్రీ. 1. ఈరు, పేనుగ్రుడ్డు. 2. నాలుగు, లేక, యెనిమిది త్రసరేణువుల పరిమాణము, అతిసూక్ష్మపరిమాణము

శ్లో. 'జాలాంతరగతే భానౌ యచ్చాణు దృశ్యతే.
రజః తైశ్చతుర్భి ర్భవే ల్లిక్షా

'త్రసరేణవో ఽష్టౌ విజ్ఞేయా, లిక్షైకా పరిమాణతః' మనుస్మృతి.

లిక్షికా. సం. వి. ఆ. స్త్రీ. ఈరు, పేనుగ్రుడ్డు

లిఖనము సం. వి. అ. న. 1 వ్రాయుట. 2. చిత్తరువు వ్రాయుట, బొమ్మలువేయుట. 3. గీయుట, గోఁకుట. 4. వ్రాసినపత్రము, చేతి వ్రాఁత

లిఖి(ఖు)ంచు. సం. స. క్రి. వ్రాయు.

గీ. అష్టదళమైన నవనాభమైన పీఠ, శాంగమైన
లిఖించి తదంతరమున, విష్ణుదేవుని శాస్త్రోక్త విధి
యజించి వరాహ. 12. 46.

వ. మాణిక్యాక్షరంబుల నేను లిఖియించి యుడిన
కనకమయశాసనపట్టిక పుచ్చుకొని చదువ
కొమనది. మార్కం 4 273.

లిఖితము. సం. విణ. (అ. ఆ. అ) 1. వ్రాయఁబడినది. 2. చిత్తరువు వ్రాయఁబడినది. 3. గీయఁబడినది, గోఁకఁబడినది వి. అ. న. 1 వ్రాఁత, వ్రాసినపత్రము (కాగితము) 2 స్మృతి. గ్రంథము.

లిఖితవ్యము. సం. విణ. (అ. ఆ. అ) వ్రాయఁదగినది, లేఖ్యము (శ. ర).

లిఖితుఁడు సం. వి. అ. పుం. ధర్మశాస్త్ర గ్రంథకర్త

లిఖ్య = లిక్ష సం. వి. ఆ. స్త్రీ.

లిఖ్యము. సం. వి. అ. పుం ఊరు, పేనుగ్రుడ్డు.

లిగువు సం. వి. ఉ. పుం 1. మృగభేదము, ఒకజాతి జింక. 2. మూర్ఖుఁడు, అవివేకి.

న. 1. హృదయము, ఎద. 2. మనస్సు.

లిద్ది వి. 1. దంచుటచే మిక్కిలి లోఁతుపడిన మ్రానిఱోటికి కొట్టెడు గూటము.

ద్వి. పెద్దగాఁ దనమేను పెంచిన సిండ, లిద్ది
గొట్టిన యట్టి లీలదై ...
ద్వి. భాగ. 10. (శ. ర)

2. పడిసెముచే ఊపిరిరాక ముక్కు అదఁచుకొనుట (శ. ర.)

లిపము. సం. వి. ఈ. పుం పూఁతపూయుట.

లిపి. సం. వి. ఇ. స్త్రీ 1. పూఁతపూయుట. 2 వ్రాఁత, అక్షరవిన్యాసము. 3. అక్షరములు, వ్రాఁతయక్కరములు, వర్ణములు. 4. వ్రాయుటయనెడు కళ. 5. ఉత్తరము, పత్రము మొదలగునవి వ్రాయుట. 6 చిత్తరువు వ్రాయుట, బొమ్మలువేయుట.

లిపి(ం)కరుఁడు. సం. వి. అ. పుం 1. సున్నము పూయువాఁడు, తాపీపనివాఁడు 2 లేఖకుఁడు, వ్రాయసకాఁడు. 3. చిత్తరువులు వ్రాయువాఁడు

లిపికారుఁడు సం. వి. అ. పుం. లేఖకుఁడు, వ్రాఁతగాఁడు, వ్రాయసకాఁడు

లిపికుఁడు సం. వి. అ. పుం. వ్రాయసకాఁడు, లేఖరి.

లిపిజ్ఞానము సం. వి. అ. న. పలువిధములగు లిపులను దెలియుటయను కళ.

లిపిజ్ఞుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) లిపి తెలిసిన వాఁడు, వ్రాఁతనేర్చినవాఁడు.

లిపిన్యాసము. సం. వి. అ. పుం. ఎత్తి వ్రాయుట. మఱియొక ప్రతి వ్రాయుట.

లిపిఫలకము. సం. వి. అ. న. 1. వ్రాఁతబల్ల. 2 వ్రాసెడు కాగితము, తాటియాకు మొ॥

లిపిశాల. సం. వి. ఆ. స్త్రీ. వ్రాఁతబడి, అక్షరములు నేర్పు బడి.

లిపిసజ్జ. సం. వి. ఆ. స్త్రీ. వ్రాఁతపనిముట్టు, లేఖనసాధనము

లిపీకరుఁడు. సం. వి. అ. పుం. = లిపికరుఁడు

లిప్త సం. వి. ఆ. స్త్రీ. విగడియలో నఱువదియవ భాగము.

లిప్తకము. సం. విణ. (అ. ఇకా. అ) విషము పూసినది వి. అ. పుం. విషముపూసిన బాణము.

లిప్తము సం. విణ. (అ. ఆ. అ.) 1. పూయఁబడినది, కప్పఁబడినది. 2. మలినముగాఁ జేయఁబడినది, కలకితము 3 పాడుచేయఁబడినది. 4. విషముతోఁ బూయఁబడినది (బాణము మొ॥)

5. తినఁబడినది, భుజింపఁబడినది. 6. కలసినది, కూడుకొన్నది

లిప్స. సం. వి. ఆ. స్త్రీ. 1 పొందనిచ్ఛ, సంపాదనమందలి కోరిక. 2 కోరిక, ఇచ్ఛ, మనోరథము

లిప్సువు. సం. వి. ఉ. 1 పొందనిచ్ఛగించువాఁడు. 2. లాభముఁబొందఁ గోరువాఁడు 3. అత్యాశగలవాఁడు

లిబి. సం. వి. ఇ. ఈ. స్త్రీ. లిపి.

లిబి(ం)కరుఁడు. సం. వి. అ. పుం. వ్రాఁతగాఁడు, వ్రాయసకాఁడు, లేఖకుఁడు, ఒకదానికిఁ బ్రతి వ్రాయువాఁడు.

లిబ్బి. వి. 1. నిధి.

సీ. దండి. సొమ్ముది లిబ్బులు దాఁచుకొన్న, వాని
కైనను ధనకాంక్ష పోనియట్లు.
ఘటికా. 1. 19.

క. తనరు లిబ్బి యనంగ నిధానసంజ్ఞ
ఆం. భా. 1. 67.

2 ధనము.

గీ. కమ్మఁజకుఁ దోఁచుచున్నదిగాని చేతి కబ్బ
దద్దఁబులోఁ దోఁచు లిబ్బి పగిది ....
శశాం. 4. 71.

కం. ఉబ్బఁడు లిబ్బులు గలవని, రెబ్బఁడు రిపు
రాజుఁగాని రేఖలవలరా, యబ్బఁడు పర
భామినికై, యబ్బఁడు శ్రీపాదజుని యబ్బఁడు
ధాత్రిన్. బహు. 1. 20.

సీ. లిబ్బి నిబ్బరి పుబ్బు గబ్బిగుబ్బెతమిన్న కలఁగి
గొబ్బునఁ నాథుఁ గౌఁగిలించె.
దశా. 2 55

3 రాశి, కుప్ప.

సీ. గుబ్బలా యటఁగంజి లిబ్బులా రుచిమించు
దిబ్బలా యని పాంథధీను లెన్న.
హంస 3. 21

లిబ్బిగుబ్బెత = లక్ష్మీదేవి.

సీ. మెడఁగొప్పజూతాళి నిడుకొని వనమాలి
లిబ్బిగుబ్బెతఁ బ్రబ్బి యుబ్బుచెల్లు.
ఉ. రా. 6 208.

సీ. గిబ్బడాల్ దొరగుండుకబ్బంబు ప్రోయాలు
లిబ్బిగుబ్బెతయబ్బ బొబ్బమేకము.
లిబ్బిగుబ్బెతయబ్బ = పాలసంద్రము)
అచ్చ. రా. యు 592.

లిబ్బిదొర = కుబేరుఁడు

సీ. వంకి లిబ్బిదొరం లావంకిలి నెదించి కొంగ
వాలున గట్లగొంగ గెలిచి.
అచ్చ. రా. యు 474.

ఇట్లే—లిబ్బులదొర, లిబ్బులజేఁడు

కం. లిబ్బులదొర చెలికానికి, గుబ్బలి యొకమీని
యనుఁగుఁగూఁతుమగనికిన్. సిలా. 1. 18.

గీ. జెముడికంటెను జేజేలసామికంటె, జంట
మోముల వేలుపుకంటె నీళ్ల. జనికొంటెను
లిబ్బుల జేనికంటె, మేటియే రాగిపుఁడు
నిన్ను మీఱి పోర. అచ్చ. రా. యు. 12.

లిబ్బులచాన = లక్ష్మీదేవి.

గీ. మొదలి వెన్నుఁడు పట్టెముగుడిగొడవ,
లుడుపు కొఱకు కిర్లగొంగ [illegible] నందు,
రాముఁడై పుట్టె లిబ్బులచాన సీత, యై
పొడమె వేలుపులు గోఁతులై [illegible].
అచ్చ. రా. యు. 19.

లిబ్బులజవరాలు = లక్ష్మి

సీ. లిబ్బులజవరాలి యబ్బ నల్లుఁజేసి తవరెడు
నడుగుఁ గెందమ్మివాఁడు. రా. వి. 1. 71.

జ : లిబ్బిపడఁతి, లిబ్బిరాయఁడు.

లిబ్బిపడఁతి. వి. (లిబ్బి + పడఁతి) లక్ష్మి (శ.ర.)

లిబ్బిరాయఁడు వి (లిబ్బి + రాయఁడు) కుబేరుఁడు, ధనాధిపతి (శ. ర.).

లిభి సం. వి. ఇ. ఈ. స్త్రీ. 'లిపి' యొక్క రూపాంతరము.

లిమ్మ. వి. మాంసాదులమీఁద ముసురుకొను ఈఁగలను దోలెడు రెమ్మ.

చం. కనుగొని వేగవచ్చి గణకాండము గన్గొని స్వాములార నేఁ జని విని కాంచివచ్చి తల వాఁడొక యంగడి హేయమెంచక, మ్మునమున నొక్క మీవ మిడి మూగిన యూఁగలఁ జేతి లిమ్ముఁ బో, జనుచు దీని గొండు వెల సొమ్మని యమ్ముచున్న వాఁ డవన్

చెన్న. 4. 338.

(శ. ర., బ్రౌ. పా. రెమ్మ. ముద్రి పా.)

లియ్యము = లీయము. విశే. (సం. లీనః) మిక్కిలి కలిసినది, లీనము.

శా. చేసెం గావలయున్ విరించి నిఖిల స్త్రీ పుంస సంయోజనా, భ్యాస ప్రౌఢిప్రకాశ మొందఁ గడు లియ్యంబైన సంసర్గ మిట్లు .

నైష. 6. 75.

కం. అటుగను నీమె చెప్పిన, యటువలె నియ్యకొని లియ్యమై యుండంగా, వటుమీఁద దైవగతియని, యటునిటు వడయంచుచుండి రా చెలు లంతన్. సారంగ. 2. 49.

వి. ఐక్యము, మిక్కిలి కలియుట

ఉ. పృథ్విపతుల్ కాంతోడ సరిపోలెడు చక్కని వాఁడు భూమిలో, నెవ్వడు చెప్పుఁడా యనుచు నిష్టవయస్యలఁ గూర్చి యాత్మలో, నవ్విభులూరుచుం బలుకు నొప్పులకుప్ప వల్లఁడు గాక యొం, డెవ్వఁ డనంగ మెచ్చుఁ దరళేక్షణ వెయ్యము లియ్య మెట్టిదో.

నైష. 1. 75.

కం. ఇయ్యకొని యయ్యమాత్యుల, వెయ్యారుడు గరిలోసంగి వెస విభుఁ డనుపన్, వియ్యము గతి మాకపడి, లియ్యంబున విని వినిర్మలిత హృదయుండై రా. వి. 5 47.

లివ. వి. 1. లాఘవము.

మ. .... యూబపాకలవాతంద్రు మునీంద్రుఁ వచుఁ బోగరెక్కన్ ఊక్కసామ్రాణి దం, టలివన్నాఁటుచుఁ దన్మనోధనముదండన్ దండ నేతేఁగన్. చంద్రా. 3. 98.

సీ. లివ హత్తి బిగికౌఁగిలింతలపసివాళ్లఁ గనుపట్టు నెమ్మేను గప్పి కప్పి. ఉ. హరిశ్చ. 4. 49.

సీ. బావిదాఁటెడ నంచుఁ బరితెంచి లివదప్పి జడిసి పైతరుశాఖ గొడిసె నొకతె.

బహు 2. 29.

2. మల్లబంధ విశేషము

వ .. లివ రాకడ ఏకసరము పైసరము ఝంపపిక్క కరలాఘవంబు మొదలగు వితమ్ములును . . మల్హ. 3. 69.

వ . లివ రాకడ యేకసర పైసర ఝంపపిక్క కరలాఘవంబు మొదలగు వితమ్ము లెఱింగి.

ప్రబంధ. 79.

3 అతిశయము

వ. . తవిర్వందల సందడియు, గంకొక్టి తలుచును, గసగస లివయు .. భీమ 3. 57.

లివలివ. వి. 1 కదలుటయందగు ధ్వనికనుకరణము.

సీ. లేమగుంపుల లివలివలాడు తేఁగొమువంటి చోటికి నెలవరియటంచు. కువల. 1. 20.

ద్వి. ... గుబ్బల ప్రేకంబుతోడ. లేఁగొమ దీవియ లివలివలాడ. ద్వి. పద్మ. 5. 110.

వ వెండియు జరాప్రాదుర్భావంబున శిథిలంబులై కుదురు పట్టెడ లివలివం గదలురదనపంక్తులును కవిక 5. 110.

2. తవిడాడ నేర్చెఁ జెవులకుఁ, జవులుగఁ బలుకంగ నేర్చెఁ బరిణాభరణా, రవములు ఘలుఘల్లన, లివలివ నడుగిడఁగ నేర్చె లీలాగతులన్ సుద. 2. 124.

లిష్టము. సం. విశే. (అ. అ. అ.) క్షీణించినది. తగ్గినది, వ్యర్థపలుపఁబడినది.

లీ

లీ సం. వి. ఈ. స్త్రీ. 1. అంటియుండుట, విడువకుండుట. 2. కౌఁగిలించుకొనుట. 3. కరఁగుట.

లీష. సం. వి అ. స్త్రీ. ఈరు, పేను (బ్రౌ. ని.).

లీగు వి. 1. నడుము.

సీ. ... వెలయు మధ్యభాగము నడు మన లీగు
వాఁగను గౌను నా ...

అం. భా. 2. 138.

లీడలికోరికె. వి. తృణవిశేషము.

గీ. కనుము లీడలికోరికె కాకివెదురు.

హంస 5. 44.

లీఢము. సం. విణ. (అ ఆ. అ) 1. ఆస్వాదింపఁబడినది, రుచిచూడఁబడినది, తినఁబడినది, భుజింపఁబడినది. 2. స్పృశింపఁబడినది, తాఁకఁబడినది.

లీనము. సం. విణ. (అ. ఆ. అ.) 1. అంటుకొనియున్నది, తగిలియున్నది. 2. దాఁగియుండినది, పొంచియున్నది. 3. ఆశ్రయించియున్నది. ఆధారపడినది, అనుకొనునది. 4. కరఁగినది. 5. కలసిపోయినది, ఐక్యమొందినది. 6. తదేకాయత్తమైనది. 7. అంతర్ధానమైనది, కన్పడనిది, అగోచరమైనది. వి. న. 1. అంతర్ధానము. 2. కరఁగుట. 3. అంటుకొనియుండుట.

లీయము = లియ్యము. విణ. కలసినది, సక్తము.

ద్వి. ... సౌరభానీకంబుతోడ, లీయమై పద్మ
మేలిమి చూపుపోలెఁ, దీయమై యై రమ్మదీ
యమో నాఁగఁ, దళుకొత్తు సరసి ...

ద్వి. పరమ. 1. 11 పా.

లీల. సం. వి. ఆ. స్త్రీ. 1. క్రీడ, ఆట. 2. వినోదము. 3. వేషభాషాదులయందుఁ బ్రియు ననుకరించునట్టి స్త్రీల శృంగార చేష్టావిశేషము. 4. సౌలభ్యము. అనాయాసము, చులకన. 5. కనఁబడు తీరు, ఆకారము, పోలిక. 6. చక్కఁదనము, సొగసు. 7. నటన, మాఱువేషము. 8. విలాసము. 9. రీతి, విధము.

గీ. అనుచు నాగంధవహుని ధౌర్త్యములు దెలుపు
లీల విరసినవిరులు రాలిన రజంబు, లొలికిన
రసంబు లురిలినఫలము లధిపు, బ్రమోలి నిడి
పల్కి రుద్యానపాలు రపుడు. వసు 1. 134.

కం. తల్లీ సాధ్వీవంశమ, తల్లీ మది తల్లడిల్లి తరలకు
పరయో, పిల్లోలు దీనిఁ ద్రుంతు మఖిల్లోక
విక్రోదిఫణిగరుత్మల్లీలన్. రామా. 5 193.

శా. ఈలీలన్ సురతెల్లరున్ గొలువ వాణీశుండు
శీఘ్రంబుగా, ... దశా. 2 68.

లీలాంగుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) అందమైన యవయవములు గలవాఁడు, చక్కనివాఁడు.

లీలాంచితము. సం. విణ. (అ. ఆ. అ.) లీలచే నొప్పునది.

లీలాంబుజము. సం. వి. అ. న. విలాసార్థము పట్టుకొనిన పద్మము.

లీలాకలహము. సం. వి. అ. పుం. ప్రణయకలహము, కపటయుద్ధము, విలాసముగాఁ దెచ్చిపెట్టుకొనిన కలహము.

లీలాగారము. సం. వి. అ. పుం., న. విలాసగృహము, క్రీడామందిరము.

లీలాగృహము. సం. వి. అ. న. క్రీడామందిరము, విలాసభవనము.

లీలాచతురుఁడు సం. విణ. (అ. ఆ. అ.) ఆటలలోఁ బ్రవీణుఁడు.

లీలాతాండవము. సం. వి. అ. న. విలాసార్థమైన నృత్యము.

లీలానటనము. సం. వి. అ. న. విలాసార్థమైన నాట్యము.

లీలామనుష్యుఁడు సం. వి. అ. పుం. కృత్రిమమానవుఁడు, మనుష్యరూపమున నిల్పిన కొయ్యబొమ్మ మొ.

లీలామాత్రము. సం. వి. అ. న. విలాసమాత్రము, పిల్లలాట, కొంచెమైనను పూనిక లేమి.

లీలాయితము. సం. వి. అ. న. క్రీడ, వినోదము.

లీలారవిందము. సం. వి. అ. న. విలాసార్థము పట్టుకొనిన పద్మము.

లీలారతి. సం. వి. ఇ. స్త్రీ. వినోదము, ఆట, క్రీడ.

లీలావంతుఁడు. సం. విశే. (త్. తీ. త్.) 1. ఆటలాడు స్వభావము గలవాఁడు, ఆటకాఁడు. 2. సుందరపురుషుఁడు, అందగాఁడు.

లీలావజ్రము సం. వి. అ. న. వజ్రాయుధమువంటి పనిముట్టు

లీలావతారము. సం. వి. అ. పుం. (విష్ణుదేవుని యొక్క) విలాసార్థమైన యవతారము, వేడుకకై భూమిపై నవతరించుట

లీలావతి. సం. వి. ఈ. స్త్రీ. 1. చెక్కుఁదనము గల స్త్రీ. 2. కామాతురత గల స్త్రీ, కాముకురాలు 3 దుర్గాదేవి. 4 భాస్కరాచార్యవిరచితమగు గణితశాస్త్రగ్రంథము 5 మయాసురుని భార్య. 6 (ఛంద) ఒకానొక వృత్తము. (శబ్దరత్నము).

లీలావాపి. సం. వి. ఈ. స్త్రీ. విలాసార్థమైన దిగుడుబావి

లీలావేశ్మము సం. వి న్. న విలాసగృహము. ఆనందమందిరము.

లీలాశుకము. సం. వి. అ. పుం విలాసార్థము పెంచెడు చిలుక, పెంపుడు చిలుక.

లీలోద్యానము. సం. వి. అ. న. 1. ఆనందకరమైన యుపవనము; ధనికులు విహారార్థము చెట్లు నాఁటి పెంచిన యుద్యానవనము. 2. నందనవనము, ఇంద్రుని యుద్యానవనము.

లు

లు. ప్ర. ప్రథమాబహువచన ప్రత్యయము. ఉదా: గోవులు, వనములు మొ.

గీ. ... శైశవక్రీడ లాడి రపుడు, రామకృష్ణులు
గోపదారకులఁ గూడి. వి. పుం. 7. 202.

ఉ. ... పరస్పరాత్మలం, దాకలితంబులైన ...
ఆము. 1. 1.

లుంగ. వి. ఎక్కువ (వస్త్రాదుల) భారము.

సీ. జరిగొన్న నమకట్టు జన్నిదంబుల లుంగ
యంటువాయంగఁ దా నఱుతవైచి.
క్రీడా. 43.

సీ. వస్త్రభారము పేరు వలలు లుంగ యనంగ ...
అం. భా 2. 152.

లుంగము సం వి అ పుం. పల్లమాదిఫలము. (శ. ర.)

లుంగి వి. యోషాంతరీయము, స్త్రీల కట్టుబట్ట.

సీ. ... లుంగి, యన వంగదట్టమం చనఁ జావడ
యనఁగ యోషాంతరీయమై యొప్పుచుండు.
అం. భా. 2 158.

(కల్లాయ కుచ్చిళ్ళుల చేర్చి కట్టిన పావడ, అని శ. ర. తురకలుకట్టు నెట్టవస్త్రము అని [illegible])

లుంచనము సం. వి అ న 1 తోలు (పైతొక్క) ఒలుచుట. 2. త్రుంచుట, త్రెంచుట.

లుంచము. సం. వి. అ. పుం 1. తోలు(పైతొక్క) ఒలుచుట. 2. త్రుంచుట త్రెంచుట.

లుంచితము. సం విశే. (అ. ఆ అ.) 1 తోలు (పైతొక్క) ఒలువఁబడినది. 2. త్రుంపఁబడినది, త్రెంపఁబడినది.

లుంట. సం వి అ. స్త్రీ. 1 దోఁచుకొనుట. 2. దొర్లుట.

లుంటకము సం. వి. అ. పుం. ఒక విధమగు కూరాకుమొక్క (వృ. వి.).

లుంటాకము. సం. విశే. (అ. ఈ. అ.) దొంగిలించునది, దోఁచుకొనునది.

వి. అ. పుం. కాకము, కాకి.

లుంటాకుఁడు. సం. వి. అ. పుం దొంగ, చోరుఁడు.

లుంఠ. సం. వి అ. స్త్రీ. 1. దోఁచుకొనుట; దొంగిలించుట. 2. దొర్లుట, నేలపైఁ బొర్లుట.

లుంఠకుఁడు. సం వి. అ. పుం. దోఁచుకొనెడు వాఁడు; దొంగ, చోరుఁడు.

లుంఠనము. సం. వి. అ. న. దొంగిలించుట, దోఁచుకొనుట.

లుంఠాకము. సం. వి. అ. పుం. వాయసము, కాకి

లుంటాకుఁడు. సం. వి అ పుం. చోరుఁడు, దొంగ.

లుంఠి. సం. వి ఇ. ఈ. స్త్రీ. దోఁచుకొనుట, కొల్లపెట్టుట.

లుంఠించు. సం. స. క్రి. సంధించు కూర్చు.

కం. కంఠేకాలుని చేతం, గుంఠితుఁడగు చెట్లు
మరుఁడు కుసుమాస్త్రంబుల్. లుంఠించి గుణ
వివాదము, తంతమ్మున చాలనేసె తనరవ
ముచున్. భాగ. 9. 615.

లుండీ. సం. వి. ఈ. స్త్రీ. తగిన నడవడి, అర్హప్రవర్తనము.

లుండిక. సం. వి. అ. స్త్రీ. 1. మన్ను, పేడ, మొ॥ వాని గుండ్రనిముద్ద. 2. సరియైన నడత, యుక్తప్రవర్తనము.

లుంబిక సం. వి. అ. స్త్రీ. ఒకవిధమైన వాద్యము.

లుకలుక. వి 1. పరుగెత్తుటయందలి ధ్వని కనుకరణము.

కం. ఒకి మొగముగాక దివిజులు, తికమకగొని
వైరులెల్ల దికొనఁ దమ్ముం, బికపికలై
నకనకలై, లుకలుకఁ బరువెత్తి రోడి
లోఁగొనుభీతిన్. భాగ. 6. 275.

2. పురుగులు దొలుచుటయందగు ధ్వని కనుకరణము.

చం. లుకలుకమస్తకంబుఁ జెవులం గృమిదొల్వఁగ.
భల్లా. 2 (శ ర.)

3. తడఁబాటు.

ద్వి. మగకోకిలములు, ముక్కుల ఱెక్కలు
మురువుగాఁ దీర్చి, చొక్కంపు తేమావి నుద
కొమ్మలెక్కి, సెలసి తేఁగొనలెత్తి సెలవులఁ
ద్రుంచి. కలిగొన లుకలుకగా నవ్వళించి,
ంసము పిచ్చిలఁ గూర్చి రమణుల కిచ్చి.
వవ. 1 12 పా. 4 పం.

జ. లుకలుకలాడు

లుకలుకలాడు. అ. క్రి. (√లుకలుక) తడఁబడు. (శ. ర.)

లుక్కు. వి. అశ్వనీచగతి.

సీ. జంగవడపు సాఁగ జంఘాలగతి యొప్పఁ
బనును లుక్కుసేఁగ నీచగతిఁజేరు.
ఆం భా. 2. 198.

ఉ. ఉక్కడమైన మంచి మను వొప్పెడు నా
హాయరత్న మెక్కినన్, గక్కసమేమి లేక
రవగాలును జోడన యడ్డవేదెముల్, లుక్కు
దవాళి జంగనడలుం గమపించుచు బోయి
పోయి . . సారంగ 1 82.

లుగ వి బాగు. (చూ లుగచెడు)

జ. లుగచెడు

లుగచెడు. అ. క్రి (లుగ + చెడు) బాగు తప్పు. (శ. ర.)

లురనము. సం. వి అ న (నేలపై) దొర్లుట, (పొర్లుట.)

లురితము. సం. విశ (అ. ఆ అ.) దొర్లినది; నేలపైఁ బొర్లినది.

లుడికీ. వి. (హిం. లుడ్కా.) కర్ణాభరణము

సీ. యాగపాత్రలు దెచ్చి పసాసుగావడి లుడికీ
చిప్పలుగఁ జేసి కేరువారు. సిం నాఁ. 20.

(లుడికీచిప్పలు = కర్ణాభరణముగా నుపయోగించు చిప్పలు.)

లుదుగు. వి. ఎద్దు మెడను గట్టు ఒకవిధమగు గంట. (శ. ర.)

లుప్తపదము. సం. విశ. (అ. ఆ. అ.) లోపించిన పదములు గలది, కొన్ని పదములు లేనిది

లుప్తపిండోదకక్రియుఁడు. సం. విశ. (అ. ఆ. అ.) లోపించిన శ్రాద్ధకర్మగలవాఁడు, ఉత్తర క్రియలు లేనివాఁడు.

లుప్తప్రతిజ్ఞుఁడు సం. విశ. (అ ఆ అ) లోపించిన ప్రతిజ్ఞ కలవాఁడు, భ్రష్టప్రతిజ్ఞుఁడు, ఆడిన మాట తప్పినవాఁడు.

లుప్తప్రతిభుఁడు. సం. విశ. (అ. ఆ అ) లోపించిన ప్రతిభగలవాఁడు, నవనవోన్మేషమైన బుద్ధిలేనివాఁడు.

ఌప్తము. సం. విశే. (అ. ఆ. అ.) 1. ఒగులఁ గొట్టఁబడినది. 2. అతిక్రమింపఁబడినది, ఉల్లంఘింపఁబడినది. 3. నశింపఁజేయఁబడినది. 4. పోయినది, అగోచరమైనది. 5. దోఁచుకొనఁబడినది, కొల్లపెట్టఁబడినది. 6. (వ్యాక.) లోపింపఁజేయఁబడినది. 7. తీసివేయఁబడినది, అర్ధచేయఁబడినది. 8. ఉపయోగములో లేనిది, వాడుకలో లేనిది.

వి. అ. న. దోఁచుకొనఁబడిన సొమ్ము.

ఌప్తోపమ. సం. వి. ఆ. స్త్రీ. ఉపమానోపమేయసమానధర్మవాచకములను నాలుగింటిలోఁ గొన్ని లోపించిన యుపమాలంకారము.

వ్యతి. పూర్ణోపమ. (చూ. ఉపమ)

ఌప్వరము. వి. దెస్తలు కలిసెడు హెచ్చరిక పదము

ఌబ్ధకము. సం. వి. అ. పుం. 1. ఒకానొక నక్షత్రము. 2. వెనుకభాగము.

ఌబ్ధకుఁడు. సం. వి. అ. పుం. 1. బోయవాఁడు, వేఁటకాఁడు. 2. లోభియైన మనుష్యుఁడు. అత్యాశగలవాఁడు. 3. కాముకుఁడు, విటుఁడు.

ఌబ్ధత్వము. సం. వి. అ. న. లోభిత్వము, పిసినిగొట్టుతనము.

ఌబ్ధుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) 1. లోభి, అత్యాశగలవాఁడు. 2. కోరికగట్టివాఁడు, అత్యాసక్తిగలవాఁడు. (ధనఌబ్ధుఁడు మాంసఌబ్ధుఁడు. గుణఌబ్ధుఁడు. మొ॥)

వి. అ. పుం. 1. వేఁటకాఁడు. 2. విటుఁడు, చెడునడతగల మనుష్యుఁడు.

ఌఠితము. సం. విశే. (అ. ఆ. అ.) కలఁపఁబడినది, క్షోభపడినది.

ఌలాపము. సం. వి. అ. పుం. ఌలాయము, మహిషము, దున్నపోతు.

ఌలాయము సం. వి. అ. పుం. మహిషము, దున్నపోతు.

ఌలి. వి. లోటు, తక్కువ

సీ. తనకు లాగయినవెత్తంబు [illegible] పాసిక దాలించి పాచెటిఁగి, లోపాటంబులు మాని ఌలిఁ గన్నఁ బడకున్నఁ బటఁదా మరి పోవుఁ బలుక యిచ్చి. ఉ. హరి. [illegible].

ద్వి. ఒలియును ఌలియును లాగును బాగు, నలువును మేలుఁ బ్రఖ్యాతి విఖ్యాతి.

పండితా [illegible] పా.

జ. ఌలివడు, ఌల్లిగాఁడు, ఌల్లుఱుకు.

ఌలితము. సం. విశే. (అ. ఆ. ఆ.) 1. కదలినది. (ఇటు నటు జరిగినది చలించినది.). 2. కంపము నొందినది, తరంగములు గలదిగాఁ జేయఁబడినది. 3. కలఁతపెట్టఁబడినది, నశింపఁజేయఁబడినది. 4. చెదరఁగొట్టఁబడినది, రేఁపఁబడినది, హాని కలిగింపఁబడినది. 6. కొక్కునది, అలముచుండునది. 7. మార్గాయాసముగలది, బడలినది. 8. సొగసైనది, అందమైనది.

వి. న. కదలిక, చలనము.

ఌలివడు అ. క్రి. (ఌలి+పడు.) అదమమగు, హీనమగు.

రగడ. పొలఁతి సైఁపవు మాకు నీకయపోలుఁబో ఌలివడిన కల్లలు. పారి. 4 18.

ఌల్లిగాఁడు. విశే. (√ఌలి) కీడ్వడినవాఁడు, అధముఁడు (శ. ర.)

ఌల్లుఱుకు. వి. (ఌలి+ఉఱుకు). అల్పాలంఘనము, చిన్నదుముకు.

చం. కలికరికల్లడంబు కడుఁగట్టఁడి దెమ్మెర [illegible] మాసగ్రవృషయెనలారు ఌల్లుఱుకు లాడెడి పీటిచ [illegible] జ్జులాఁడు [illegible] యుట నాఁ దెనుంగునకు నీయుభయంబు వశిప్రకా [illegible] మై, మెఱయంగ విప్రయోగమున మేల్ మెఱిఁగి రచింప నేర్చినన్. కావ్యా. 7. 69.

ఌషభము. సం. వి. అ. పుం. మదపుటేనుఁగు.

లూ

లూటి = లూటీ వి. (హిం. లూటి) 1 దోఁపిడి.

ఉ. అంచుఁ బురస్కరించుకొని యందఱు నాయనతోడఁ గూడ నేఁ, తెంచిరి ఖానువందనుని తేనియతోఁటకు లూటిచేసి దక్కించుకొనంగ వేళయని కేరుచు దూఱుచుఁ దిట్టికొట్టి దండించిరి మించి తన్మధువనీపరిపాలకు లడ్డగించినన్. రామా. 7. 9.

గీ. పుట్టతేనియఁ గ్రోలఁ బోదువు చీమల మెక్కి లూటికై కొనదు భల్లూకగణము. చంద్రా. 2. 72.

ఉ. అవశచేతనన్ జలవిహార మొనర్చుచు దర్పమొంది యిందీవరపత్రభంగములు దీర్ణతఁ జేయఁగ లూటియై యిందీవరపత్రభంగములనే గొనసేనె యంచు దత్సరఃశ్రీ ఒరుఁడు రచించి యంచుఁ గొనె వాంఛ పత్రభంగిన్. ఉ. రా. 6. 56.

2 ఉపద్రవము.

సీ. చెఱయుఁ గొల్లయు లూటి ఉమలో లేకుండ దండెత్తవేయు శాత్రవులమీఁద నీతి. 30.

3. తప్పుడు

సీ. లూటి నా దవుడపుండును దండువయుఁ దోఁచు. (వ్రాఁతప్రతి పా 'దుడుకును దోఁచు'. ప్రాఁతప్రతి; తాళపత్ర ప్రతిపా. ప్రౌఢలో రెండు పాఠములు గలవు.) ఆం భా. 3. 48.

4 దండువు.

వ్యవ. వానికి లూటి ఎచ్చినది.

5. ఔద్ధత్యము.

సీ. ... దుడుకు లూటి జులుము దుండు,
గీ. గమ్మువఁగము మద్ధతాఖ్యలా ...
పాం. ని. మావ 42.

6. వ్రణరంధ్రము (శ. ర.).

చూ : లూటిసేయు.

లూటిసేయు. స. క్రి. (లూటి + చేయు) బాధించు.

రగడ. చామవృత్తవాటిఁ దిరుగఁజాలఁ జాల సొంపుపూని, రాను మమ్ము లూటిసేయ రాకు రాకుమారినముచు. విరాహ 3. 92.

లూటీ = లూటి (శ. ర.).

లూడుపులు వి. బ. చెప్పులు, పాదరక్షలు. (శ. ర.)

లూత. సం. వి. ఆ. స్త్రీ 1. సాలెపురుగు. 2. చీమ.

లూతాతంతువు. సం. వి. ఉ. పుం. సాలెపురుగు పట్టు, సాలెగూడు.

లూతామర్కటము. సం. వి. అ. పుం. 1. వాలిడి కోఁతి. 2 ఒకజాతి మల్లెతీఁగ.

లూతిక సం. వి. ఆ. స్త్రీ సాలెపురుగు.

లూనకము. సం. విణ. (అ. ఆ. అ.) ఖండింపఁబడినది విదీర్ణింపఁబడినది. వి. అ. న. 1 ఛేదనము, విభాగము. 2. గాయము. 3. రకము, విధము, జాతి 4 జంతువు.

లూనము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఖండింపఁబడినది, తెగగొట్టఁబడినది, ఛేదింపఁబడినది. 2 కోయఁబడినది (పుష్పాది). 3. నశింపఁజేయఁబడినది. 4. కొఱుకఁబడినది, కొఱికి తినఁబడినది. 5. గాయపఱుపఁబడినది.

వి. అ. న. తోఁక.

లూమము. సం. వి. అ. న. తోఁక.

లూమవిషము. సం. వి. అ. పుం. (తోఁకను విషముగలది.) వృశ్చికము, తేలు.

లూలామాలము. వి. 1. వంచన, మోసము.

కం. ఆలాగువఁ గొనిపోయి న్నృపాలప్రియపాన్పు క్రిందఁ బాదుకలిడి యా, లూలామాలపు నాలి గ్రయాళి తను గానిదానియటువలె నుండెన్. సాం. క. 2. 186.

కం. లూలామాలపుమాటలు, చాలు నని వలికి తననిజంబగురూపం, బాలోనఁ దెలుపవలె వని, నీలగ్రీవుఁడు నిటలనేత్రముఁ జూపెన్. కాళ. 3. 170.

2. చేష్టాభేదము.

ద్వి. అల్లమ విని వవ్వి యానౌను మాయ, కల్ల సత్యంబులు కపటకృత్యంబు, లటవటంబులును లాలామాలములును, కుటిల కుత్సితములు కుంచిమారములు, మటుమాయతనములు మందు మ్రాకులును, నటమటంబులును మున్నైనచైదములు.

ప్రభులిం 2. 50 పా. 8 పం.

లె

లెంక = లేఁక. వి 1. యోధుఁడు.

సీ .. గీ. ... భటుఁడు పగఁగు జోదన లెంకన బంటనంగ ... ఆం. భా. 2. 184.

సీ సీటార నెదిరిన నేలజేజేదంట తేకెల్ల నడఁచిన దిట్ట లెంక. అచ్చ. రా. అయో. 93.

రగడ. ... అలఘు బలసంపన్నులగు లెంక నాయకులు పి. శకుం. 2. 225.

కం. ... అడరెడు లెంకలకు మున్న యతిరయము వనే ... దశకు. 12. 38.

2. (క. లెంక) పరిచారకుఁడు.

గీ నాకు ముయ్యేడుతరములనాటనుండి. లెంక వీవన కౌద్ధుఁ డహంకరించి ..

ప్రబోధ. 3. 27.

ఉ లెంకఁగ నేలుకోఁగలదులే మగనిం దరితీపు సేసి.

విజ. వి. 3. 34.

జ : లెంకకాఁడు.

లెంకకాఁడు వి (లెంక + కాఁడు స్వార్థమున) సేవకుఁడు, పరిచారకుఁడు

ద్వి. కల్లినాథుని లెంకకాఁ డితఁ డనంగ.

పండితా. దీక్షా. 84 పా.

లెంగి. వి సేవకుఁడు, దాసుఁడు (దీనికి శైవ గ్రంథములందే ప్రయోగము కన్పడుచున్నది)

ద్వి బసవన్న లెంక నే బసవన్న లెంగి.

పండితా. దీక్షా. 4 పా.

ద్వి. జంగమలింగంబు చనఁజూచి చూచి, వెంగలి కూడునే లెంగిగాఁ దలఁప.

పండితా. పురా. 95 పా.

విశే. క్షుద్రుఁడు, నీచుఁడు

ద్వి సంగతి లింగప్రసాదైకసుఖులు, లెంగి మనుష్యుల యెగిల్లు డింద్రె.

పండితా. మహిమ. 398 పా.

ద్వి లింగవంతులుగాని లెంగుల కతని, యంగణాంతరమున కరుగరా దనుచు.

బస పు. 2. 599 పం.

ద్వి. లింగవంతులుగాని లెంగుల కీక్వ, రాంగణమ్మున కెట్టు లరుదేరవచ్చు.

బస. పు. 2. 386 పం.

లెంగిలి విశే. ప్రియమైనవాఁడు, ఇష్టుఁడు.

ద్వి. . సుఖలీలఁ జనివట్టి యశియ, దంగుళి మారయ్య లెంగిలి బంట.

బస. పు. 4. 872. పం.

లెంటు. వి. పట్టికము, ఒకదినుసు తెల్లఱాయి.

లెంప. వి. 1. చెంప (శ. ర.).

(వ్యవ.) శాఖులు ప్రేలిన లెంపలు వాయింతురు.

2. ప్రక్క (శ. ర., బ్రౌ.).

జ · లెంపకాయ.

లెంపకాయ. వి. (√లెంప) చెంపదెబ్బ.

(శ. ర., వా.)

లెంబి = లంబి. వి. కుటుంబము. (శ. ర.)

లెక్క. వి. (సం. లేఖా క. లెక్క) 1. సంఖ్య

ఆ. లెక్క కెక్కుడైన మిక్కిలిసిరి గల్గి, నెన్ని కోట్లపడగ లెత్తరామి, నపరిమిత ధనంబులను ప్రాలి పడగలు, గట్టు వైశ్యజనముపట్టణమున.

విక్ర. 1. 75.

ఆ లెక్క కెక్కుడైన రొక్కంబుఁ దఱుగని కొలుచుగలదు ప్రోలికోమటులకు

నీలా. 1. 37.

గీ. మీలు తామరపూలు క్రొమ్మెఱుఁగుచాలు.
తరుణమృగి నేలు తరుణి నేత్రముల డాలు,
తొమ్మిదవలెక్క ప్రాలు పిన్డోయి మేలు,
పలుకుల హొరంగు కపురంపుఁ బలుకెసంగు.

కృష్ణ. 4 59.

2. అంకె

గీ. పదియు నెనిమిది విద్యలీ పద్మనయన,
శ్రవణముః రెట వర్ధమర్ధము గ్రహించె,
నంత రతిర్ణగంధిరాజలేఖ, యడిగదా
వీనులందుఁ దొమ్మిదవలెక్క
నైష. 3. 184.

చం. జలరుహగంధి వీనుల పసల్ నవసంఖ్య
నదేమి లెక్కనున్ ... విజ వి. 1. 73.

3. గణితము.

సీ. ... గణితంబు లెక్క నాఁగన దనరు.
[illegible] భా 2. 188

(వ్యవ.) ఈతఁడు లెక్కలలో గొప్పవాఁడు
లెక్కల పొత్తము.

4 చొప్పు, వంతు.

కం. శిశువుల కంసుని యెగ్గుఁబడి దేవకి నిఖిల
దేవహాసము దనకేర్పడ నేఁట నొకని
లెక్కను, గొడుకుల నెవమంద్ర నొక్క
కూతుం గనియెను భాగ. 10. పూ. 44.

గీ. ఇంక మూఁడేండ్లకునుగాని యేచనింప, నన్ని
దినములు దిన మొక్కయావులెక్క, ధరణి
దేవోత్తములకును దానమొసఁగు, మట్ల
యైన నాకునయము గలుగు,
వి. పు. 6 320.

5. ధనము, సొమ్ము.

ద్వి. కాటిపావనికేలి కరుణ నీమీఁద, లేకున్న
నాకిచ్చు లెక్కకుఁ జెల్లుఁ, గైకొందు నిమ్ము
నీకట్టనమిమను
ద్వి. సారంగ. ఉ. 2186. పం.

మ. సదలెన్ ఖానుఁడు పశ్చిమంబునకు వైశ్యా
పూఁటకూటింటికిన్, గుడువంబోదమె లెక్క
యిచ్చి కడు నాఁకొన్నార మిప్పట్టునన్
క్రీడా 155.

గీ. ఒకతె గ్రోలియు మైరేయ మొల్ల లెక్క,
మరల నిమ్మని దాని వేమరును గవలె.
శుక. 1. 120.

6. పద్దు, ఆయవ్యయపట్టిక.

ఉ. ఇట్లొనఁగూర్చు వైశ్యునకు నిచ్చి చన న్మతి
పుచ్చి, చౌకముల్ వెట్టుచు .. వడ్డి లెక్క
లటు పెట్టుచు ... ఆము 3. 70.

సీ. కొలుచువారల నోరు గొట్టి లెక్కలు వ్రాసి
హారువుమీఱఁగ మణియములు చేసి.
శుక. 3 375.

సీ. లెక్కలు లిఖయింప లేఖకాధీశుఁడు పాంబు
గావింపఁ బావకుండు. [illegible] శా 5. 128.

7. లక్ష్యము.

గీ. ఇతరదుర్బలమృగపంక్తు లేమి లెక్క.
మనుచ 4 64.

సీ ... అస్త్రములకుఁ, జే. బాణములు వెచ్చ
పెట్టక బ్రతికిపోవ, లేఁ డనఁగ నాకు నరుఁ
డేమి లెక్కయనుచు. రాఘవ. 4. 328.

జ : లెక్కకాఁడు, లెక్కకుమిగులు, లెక్క
గొను, లెక్కసేయు, లెక్కించు, లెక్కుడు.

లెక్కకాఁడు. వి. (లెక్క + కాఁడు) గణకుఁడు లెక్కలు వ్రాయువాఁడు

సీ పైలెక్కకాండ్రను బైకొన్న [illegible]పించు
లెంక విశ్వాసంబు బొంకు జేసి.
ద్వా. 11. 98.

లెక్కకుమిగులు. అ. క్రి. (లెక్కకున్ + మిగులు) లెక్కకు మిక్కిలియగు, అసంఖ్యాకమగు.

చం. ముగురును నాకుఁ జూడఁగఁ ద్రిమూర్తులు
తప్పదు లేఁ [illegible]మున్, బిగరున [illegible]
డెత్తుక నవ్ [illegible] నేఁగుట యెట్టు లెక్క
కున్, మిగిలిన [illegible] నొక్కఁ [illegible]మించి [illegible] చుట
యెట్లు ... జై. భా. 5 43.

లెక్కగొను. స. క్రి. (లెక్క + కొను) లక్ష్యపెట్టు.

కం. చక్రధరు లెక్కగొనఁడు వ.రా[illegible]నిధి
యర్జునునకు రాధేయ [illegible] మెదు
రుగఁ గొని ... భాం. ద్రో 1. 319.

కం. లెక్కగొన నరుఁ గృష్ణుని, మక్కువఁగ
బిగించి మూర్ఛనొందించె ధరన్, గ్రక్కదల
వైచి హయము, న్నెక్కువఁ గొనిపోయి జన
కునింగని మ్రొక్కెన్. జై. భా. 7. 190.

గీ తాఁకి బెడిదంపు ములుకులు దఱుచునింప,
నక్కడిఁదిజోదుడావని లెక్క గొనక, వాని
తేరును మావుల నోనడంచి, యెదురుటయు
వాఁడు చంచునఁ బుడమి కుఱికి.
అచ్చ. రా. యు. 366.

లెక్క(లు)పెట్టు. స. క్రి. (లెక్క + పెట్టు)
1. ఎంచు, గణించు.

గీ మృడునిచే నిట్లు కోపానఁబడి కలఁగి, గంగ
దరినుండి నిజశిష్యగణముతోడ మద్గురు స్వామి
సకలధర్మజ్ఞుఁ డపుడు, పృథివిఁగల తీర్థముల
లెక్కవెట్టిచూచి భీమ. 2. 3.

(ఇట వరుసగా అని భావము.)

సీ కాలంబుకొలఁది లెక్కలు పెట్టనేరక చిత్ర
గుప్తాదులు చిక్కువడిరి కాశీ. 1 137.

శా శ్రీశైలంబున సేతుబంధమునఁ గాంచిం
గుంభకోణంబునన్, గాశిన్ ముందరఁ గాళ
హస్తి నిఁక లెక్క ల్వెట్టఁగానేల నా,నా
శైవస్థలులన్ వసించితిమి కాంతా నిన్నుఁ
బోలంగ రా,కాశీతాంశునిభాస్యలం గనము
లోకఖ్యాతశీలంబునన్. వరాహ 6. 18.

2 లక్ష్యముచేయు.

శా. నావారందఱు గూడ యొక్క మొగమై
నానాస్త్రసంతానకుల్, పైవన్ వారల
లెక్కఁబెట్టక ప్రభావస్ఫూర్తి శోభిల్లఁగా,
వేవేగంబున కంఠ మొత్తిన భయావిద్ధాతులై
పాఱ .. చిత్రభా 5. 99.

లెక్కసేయు స క్రి (లెక్క + చేయు.) 1 లెక్క
పెట్టు, గణించు.

ఉ. ఎందఱురాజు లీయవని నేలినవారిఁక నేల
నున్నవా, రెందఱు లెక్కసేయఁ దరమే
పరమేష్ఠికినైన ... కవిరా. 1. 131.

2. లక్ష్యపెట్టు

చం సకలుఁడు కాలకూటసహజన్ముఁ సుధాకరుఁ
డంద్రుడు నిక్కమా, నాకో యుదియంచు
నోసితమయూఖ నిను దెలియంగఁగోరి
యూరక యటు చేరినంతఁ దలప్రాణము
తోఁకకువచ్చె లెక్క సేయక తిగమ్రింగెనేని
యకటా యలరాహువు మన్కి గాంచునే.
సారంగ. 2. 174.

చం. వరుఁడని లెక్కసేయఁడు మనంబున శాత్రవు
నమ్మహాత్ముచే, యురణముఁ బెక్కుచోట్లఁ
గనియున్ మననాయకుఁ డేమిచెప్ప ...
రాఘవ. 4. 192.

లెక్కించు. స. క్రి (√లెక్క) 1. ఎంచు,
లెక్కపెట్టు.

సీ. కూడి జలక్రీడ లాడుచోఁగడఁగి యా ధృత
రాష్ట్రతనయుల నతులశక్తి, లెక్కించియుఁ
బదుండ్ర నొక్కొక్క భుజమున ...
భార ఆది 5. 168.

గీ ... క్రిందగెలిచిన వ్రాలు లెక్కింపు మనక,
తప్పనాడక తొల్లింటి దారిచెడక
ఉ హరి 3. 124.

2. ఎంచిచూచు, విమర్శించు.

ద్వి కావున రాఘవజ్ఞాపాలమణికి, తే వసా
ధ్యంబులు లెక్కింప నెందు.
రం. రా కిష్కిం. 200 పు. 20 పం.

ద్వి లెక్కింప నపకీర్తిలేనిజీవనము, నిక్కంబుగా
నొక్క నిముసంబు చాలు.
ద్వి. హరిశ్చ. ఉ 227 పం.

3. లక్ష్యపెట్టు.

కం. ఎక్కడిమగఁ డెక్కడి సఖు, లెక్కడి నీ
యుత్తమామ లెక్కడి చుట్టా, లిక్కాలఁది
దొడ్డ కొంచెము, లెక్కింపకు మరునిహోవళిం
బడువేళన్. హంస. 1. 101.

4 ఆరోపించు.

గీ. పొత్తుగా నాడి యోటమి పొత్తువారి, మీఁద
లెక్కించి వంచన మెఱయువారు.
దశకు. 5. 65.

లెక్కిడు స. క్రి. (లెక్క + ఇడు) లెక్కపెట్టు,
గణించు.

కం. ... మునుకొని లెక్కిడని జపము ముఖ్యం
బగునే. విక్ర. 5. 83.

లెప్ప = లెప్పము¹. వి. (క. లెప్ప) లక్ష్యము, (ఛ. ని , శ. ర.)

సీ. ... లెప్ప యనంగ గుఱి యనఁగ బతవ
లక్ష్యాభిధానంబు ... ఆం. భా. 2. 212

లెప్పము¹ = లెప్ప. వి. లక్ష్యము, గుఱి

కం. మీ పుష్పగంధి నెయ్యపుఁ, జూపులకును
లెప్పమైన సుకుమారవపు,శ్రీ పెంపువఁ
దనరిన వసు, ధాపతిసుతుసఖుఁడ నింద్ర
దత్తాహ్వయుఁడన్. భోజరా. 3. 240.

కం. అప్పుడు నరపతి యిప్పటి, యప్పడఁతుక
యెందుఁ బోయె నాశ్చర్యం బీ,చొప్పు
కలయొ నిజమొ యనుచు, లెప్పంబయ్యెను
మదనుశిలీముఖములకున్.
కేయూర. 4. 24.

ద్వి. అభిముఖుండై హృదయాబ్జకర్ణికను, లెప్ప
మౌ దన ప్రాణలింగంబు నెజ్జ, నుప్పరిం
చుడు తతీయోరులింగంబు.
పండితా దీక్షా 59 పా.

లెప్పము². వి. (సం. లేపః) సున్నము మొదలగు
వాని పూఁత.

సీ. ఆయతీశ్వరుఁ డంత నతిరమ్యమైన యా
లెప్పంపుఁ బూఁబోఁడి యొప్పు చూచి.
కళా. 8. 169.

లెమ్మ = లే³. అవ్య. 1. తర్జించుట (ఇది మొదలు లేచు ధాతు ప్రార్థనావ్యర్థక రూపమయ్యును క్రమముగా అవ్యయముగా మారెనది)

మానినీవృత్తము అంతమదింపకువేయని పల్కిన
వాతమదింపకువే యనుచున్, గంతు లడంచెద
లెమ్మని పల్కి నగంతు లడంచెద లెమ్మనుచున్.
కళా. 3. 195.

2. కానిమ్ము, కానీ. (పక్షాంతరాంగీకారమును దెలుపును.)

మ. ఇది భోజాత్మజ కిచ్చినం గినుకతో
నేమంచు నూహించునో, మది సాత్రాజితి
దానికే నిపుడు ప్రేమం బంపినన్ దీని నెల్లి
దముం జేసినజాడ దోచునొకో యా నెమ్మిందు
నేమన్కిఁ జెల్లదువో యెరికిఁ బంపఁగా ననుచు
లీలన్ రుక్మిణీకాంతకున్. పారి 1 54

లెయ్యంబు. వి. (సం. స్నేహః) నెయ్యము, స్నేహము.

గీ. పాలు నేయును గూడినభంగివోలె, నొనరి
లెయ్యంబుతోఁ గూడియున్న భటుడు ...
కు. సం. 11. 623.

లెస్స. వి. 1. క్షేమము, కుశలము.

మ. చెలువంబే విను వీటి నీటరులకున్ జేజేల
కున్ లెస్సయే ... చం. రా. 2. 20.

ద్వి. నీ లెస్స నా లెస్స నీకైనలేమి, నాలేమి
గావ నానావిధంబులను.
రం రా. అయో. 69 పా 16 పం.

గీ. ... అమ్మ కుశలంబె సాధ్వి యనామయంబె
దేవి భద్రంబె లెస్సలా పూవుఁబోడి ...
కాశీ. 2. 71.

గీ. క్షేమ మగు లగ్గు లెస్స మేల్ నేమ మనఁగ.
ఆం. భా 1. 98.

2. మేలు.

గీ. పసిఁడిమృగము నిక్కంబైనఁ బట్టి తెచ్చి,
జనకసుతకోర్కి దీర్చెద నమ్మెదమున, లేక
మాయామృగంబైన లీలఁ ద్రుంచి, హిత
మొనర్చెద మునులకు నెట్లు లెస్స.
భా. రా. అర 2. 44.

గీ. ఎఱిఁగినవి నాల్గు నొడువ నేమయిన లెస్స
ఆము. 4. 68.

3. మంచిపని, యుక్తకార్యము

కం. ఆలోక దాన మన భూ,పాల పరగు దిప మీగి
భావము సద్ధ,ర్మాలోకనశీలఁ బగు, నా లెస్స
యొనర్చినట్టి యతనికి నధిపా
భార అను. 4. 18.

విశ. 1. క్షేమయుక్తము

సీ. వేదసంచోదిత విప్రకర్మంబులు లెస్స
లయ్యెడు నవి లేక యున్నఁ జెడియెడు

లెస్సైనఁ జెడినను రాజున కగుఁ బుణ్య
పాపంబు లగ్గలములు.
భార. శాం. 1. 275.

గీ. .. లెస్సయుండునె గృహకర్తలేని బ్రతుకు.
మనుచ. 3. 129

సీ ఎంతలెస్సగనున్న వంతవేడుకె కాని ప్రజల
కల్మి కసూయపడుటలేదు.
విజ. వి. 1. 22.

2 యుక్తము, మంచిది

ఉ. ... తల్లి వినవమ్మ యీ జగములెల్ల సృజింప
భరింపనొంపఁజా, ద్దేవత లెట్లు వర్తిలిన లెస్స
వుగా కివి చెల్ల వేరికిన్.
సారంగ. 2. 120.

చం. ... విభేదవృత్తి నా మనమున లేదు పాండవ
సమాజము మీరును నొక్కరూప కావున
నిది లెస్సమాట దగవుం దలపోయఁగ ..
భార. ఉద్యో 1. 97.

3 రుచ్యము రుచిగలది.

సీ. లెస్సాయెఁగా కదళీశాకపాకముల్ మఱి
హారించెనే: దా మనసు గినసు.
రా. వి. 2. 105.

కం చక్కెర గలుపుక తింటే, ముక్కినతవుడైన
లెస్స మోహముగలచో, వెక్కురుజానిన
యైనన్, మక్కువతో దివ్యభామ మహిలో
వేమా. వేమ. 2. 85.

4. శ్రేష్ఠము, ఉత్తమము

చం. ప్రియ మెసఁగం దగం బిలిచి పెట్టెడుకూడది
లెస్సకూడు... భార. ఉద్యో. 3. 222.

కం. అనుటయు వైశంపాయనుఁ, డనఘా లెస్స
కథ యడిగి తచ్యుతశుభలాం, ఛనామధామ
మాత్మ్యం, గొనియాడి ...
హారి. ఉ. 5. 103.

ఆ. దేశభాషలందుఁ దెలుఁగు లెస్స.
ఆము. 1. 15.

5. సులభము, సుఖప్రాప్యము.

కం. జ్ఞానమ యింధనముగ వి,జ్ఞానాగ్నిం బ్రబలఁ
జేయ జరయు మరణమున్ నానావిధదుఃఖం,
బులు, లేని యమృత మక్షరంబు లెస్సై
తోఁచున్. భార. శాం 4. 317.

6. అనుకూలము.

గీ, మనువు లెస్సయియుండెఁబో మానవతిః.
హార 4. 28.

క్రి. వి. చక్కఁగా.

ఉ కావక రాజచిత్తము వకావకలై తెగఁ
జూచుపట్టు లాహా విపరీతమైన పలుకాడెద
నంటివి ము న్వినాశకాలే విపరీతబుద్ధి
యని లెస్స బయల్పడఁ జెప్పినారె కానీ
విధి యాడుమీ యనఁగ నీవిధి నాడెదు
సుమ్ము భామినీ సారంగ. 2. 142.

ఉ. అంచు నతఁడు వల్క దరహాసతఁ జెక్కిలి
గొట్టి లెస్స పండించితివోయి దాసరి ...
ఆము. 6. 40.

కం అనిన న్మఱియుం జదివించినయట్లనె
చదువ లెస్స శిక్షింపక చెప్పినరీతిఁ జదువఁ
డని .. దశా. 4. 148.

అవ్య. ప్రశంసార్థకము.

చం. ... లంచమిచ్చి వే, పిలిచి తలార్లచేత నని
పించిన దిట్టుల నీకు వాళముల్. దెలియక
వెఱ్ఱిరాజ యిది లెస్సనిజం బని నమ్మి
నాఁడవే. సారంగ. 3. 207.

(ఇట వ్యతిరేకలక్షణచే నిందార్థకము)

చం. వికవికనవ్వి యక్కపట విప్రకుమారుఁడు
మేలు లెస్స వానికి నయి రాగబంధమును
నిల్పె మదిం దరళాయతాక్షి ...
హార. 4. 27.

సీ. ... ఒగి లెస్స యనఁగ సాధూక్తి దనరు.
అం. భా. 3. 67.

జ : లెస్సఁదనము, లెస్సవాఁడు.

లెస్సఁదనము. వి. (లెస్స + తనము) మంచితనము, యోగ్యత.

కం. బాలసఖుండవు నాకును, నీ లెస్సఁదనంబు
వేము నీతివిడిచి దుశ్శీలురమగుటయు శైశవ,
లీల మొదలుగాఁగ మును దెలియదే నీకున్.
భార. ఉద్యో. 1. 878.

తెన్నువాఁడు. విశే. (తెన్ను+వాఁడు) యోగ్యుఁడు.

కం. నిను తెన్నువానిగాఁగన్, వినినాఁడంగాన
రాజువిభవము సర్వంబును నీకిచ్చితిఁ జిర
జీవనసౌఖ్యము నొందు మనుంవన యని
నెమ్మిన్. హరి ఉ. 8. 240.

లే

లే¹. అ. క్రి. కలుగుధాతువునకు వ్యతిరేకమున ప్రాయికముగా వచ్చు ఆదేశము.

ఉదా: లేఁడు, లేరు, లేదు, లేక. లేవడి.

(లేనిదియగు, లేనివాఁడగు)

గీ. .... నీవును మున్నువోలె, నిలువరింపంగఁ
దగితొడు నిలుపులేవ ..
భార ద్రో. 5. 326.

మ. అలనా యేటికి .... వలతేఁడుం గృపలేఁడు
కీఁడములు దుర్వారంబు లెట్లో కదే ...
భాగ. 10 పూ. 1129.

ఉ. ఎవ్వతె వీవు భీతహరిణేక్షణ యొంటిఁ
జరించె దోటలే, కివ్వనభూమి భూసురుఁడ
నేఁ బ్రవరాఖ్యుఁడఁ ద్రోవ తప్పితిన్,
గ్రొవ్వున నిన్నగాగ్రమునకున్ జనుదెంచి
పురంబు జేర నిం,కెవ్విధిగాంతుఁ దెల్పఁ
గదవే తెరువెద్ది శుభంబు నీకగున్.
మనుచే. 2. 39.

(ఉండదు. ఉండఁడు)

కం. కలవారెల్లను మగిడిరి, కలిగియు లేఁడయ్యెఁ
గుంతకర్ణుఁడు వీరిం, దెలుపుదు నీ ..
భా. అర 7. 93.

చం ... సంగరమున లేరు హాంపడిభక్రపతివీరు
లనఁగఁ బొంగుచున్.
ఉ. హ. 4 17.

ఉ స్వామిహితంబునన్ సమదశాత్రవభంజన
శక్తి బంధురజానువానీయసంపక వసంత
సమాగమ ఫుల్లమల్లికా, స్తోమ తుషార
పాండుర యశోగరిమంబున ధర్మశీలతన్,
మామిడిమంత్రిఁ బోల మఱి మంత్రులు లేరు
వసుంధరాస్థలిన్. నైష. 1. 24.

కం. ప్రేమానుబంధ మిరవుఁగ, కేమాగ్రమునఁ గాదువ
లేదుఁడీ యనినట్లా, భూమిసురు లవ్వరు
వకు. నామాటికిఁ గొండుముడులు వైచిరి
వేడ్కన్. (లేదు + చుఁడీ. ఈ. ఇట చు
లోపము.) ఇందు. 6. 58.

సీ. గుణము వికారంబుఁ గోరికయును లేని నీవలన
జగంబు నెఱజనించుఁ, బ్రబ్బులేదగువంచుఁ
బలుకుట దప్పుగాదు ...
భాగ. 10. పూ 128.

సీ. ... నిందాభినుతులు, హింసయు నాత్మ
ప్రశంసయులేవు భూతంబులయందెల్ల దయ
ఘటిల్లు. భార శాం 5. 228.

చం .. ఉమ్మలికయు మబ్బు నాదుమది మందున
కైనను లేదు వాసవా.
భార శాం. 4. 394.

కం. తమ్ముఁ దవతమ్ములను నాఁ గన్నకొడుకులట్ల
తలఁతుఁగాని విభేదం, బెన్నఁడు నామది
లేమికి, వెన్నుఁడ దైవంబుసాక్షి వినుము పలి
కెదన్. భార. ఉద్యో. 3. 193.

(ముఖ్యక్రియ ననుప్రయుక్తమయి చాలదు, ఓపదు, చాలఁడు, ఓపఁడు అను నర్థము నిచ్చును.)

కం. పాపంబుఁ బుణ్యమును దృష్టాపరులకు
దుఃఖ సౌఖ్యసంపాదు లగున్. భూపాల
విస్పృష్టులు [illegible] రేపు లగుట వా[illegible] లేవా
ఫలముల్. భార. అను 1. 145.

చం. [illegible] ములు [illegible] ప్రచా
రణంబుగాఁ, గలుగ నుపాధిభేదము [illegible] గాఢ
మతి న్నిగమూఢ తైవ [illegible] పదునాలు
గి టికి నశం డొనరించెఁ [illegible] త్వము,
దెలియగలేము [illegible] దీని నెమ్మెయిఁ
జర్చచేసినన్. నైష 1. 45.

గీ. నెలఁతకుచకుంభయుగళము డియు వియోగ,
జలధి యీఁదింపలేదయ్యె సఖులు నంచు, మున్న
పన్నిట వెల్లిలోఁ గొన్నకతన, ము పకది లాఘ
వమునఁ దేలింపఁగలదె ఆము 5. 151.

వ్రి. పొందకుండు.

ఆ. కర్మఫలములేదు కర్మఫలాప్తికిఁ, గారణంబు విధియుఁ గాదనంగ, నెంత యెఱుకలేనె యార్తనై విధిచెడ్డి, కలిసిపలికితిం బ్రియంబు దప్పి. భార. అర 1. 281.

ఎంతకులేడు = ఎంతకు సమర్థుఁడుకాఁడు.

ఉ. ఎంతకులేడు నారదమునీంద్రుఁడు శౌరి వినంగ రుక్మిణీకాంత వినంగ నేను వినఁగాఁ బలికెన్ బళిఁగూర్చుదావనా, యంతటివారు లేరని... పారి 1. 60.

పొట్టకులేక = తిండికిలేక.

ఉ ఎట్టిపురాణముల్ పదియునెన్మిది జెప్పితి వెట్టు పొట్టకులేక తిట్టెదవు పుణ్యగుణంబుల రాశిఁ గాశికన్ కాశీ. 7. 192.

లేనివాఁడు = దరిద్రుఁడు.

ఆ. కంబుకంధరి నీవు కలవాఁడు గలవాఁడు, లేనివాఁడు నీవు లేనివాఁడు. కాశీ. 3. 47.

సా కలవాఁడు గాదె తీయునప్పటికి లేనివాని ప్రాణము పోయినది.

జ : లేవడి

లే² విశ. లేఁతశబ్దముయొక్క లుప్తశేషరూపము.

ఉదా. లేఁగొమ్మ, లేఁబచ్చిక, లేమావి, మొ॥ (చూ. లేఁత.)

క్రి. విశ. అల్పముగా.

ద్వి లీలఁ బయ్యెదకొంగు లే జాఱవైచి.

ద్వి. పదను. 4. 294

లే³ = లెమ్మి 1. నిశ్చయమును దెలుపును.

రగడ లేమ జాదిపువ్వు మొగ్గలేదులే దురాశ గాని, చాంపువృక్షవాటిఁ దిరగఁజూడఁ జూపు సోలపుమాని. వరాహ. 3. 92.

ఉ లెంకఁగ నేలుకోఁగలదులే మగనిం దిరితీపు చేసి ... విజ. వి. 3. 34.

2. పరిహాసమును దెలుపును.

సీ. చెలి పెండ్లికతఁ జెప్పఁ జెవియొగ్గి వినవేమి కలదులే యని గేలిసలిపె భద్ర.

విజ. వి. 3. 28.

3 అనాదరమును దెలుపును.

మ. శివలింగార్చన మెందుఁబోయెడుఁ దపస్విత్వమ్ము నెందే నుపద్రవముం బొందదులే ... హర. 7. 65.

దండకము ... జీవింప, బోరామిఁ గావింపఁగా రాదులే కాదులే వాదులేలా ..

భోగినీదండకము.

ఆ ఈనుబుద్ధిమాట లెంతలేయని పోయె, దీను బుద్ధి నిడుఁజూమీ లతాంగి.

సారంగ. 2 24.

లేండము. సం. వి. అ. న. మూత్రము, పురీషము, మలము.

లేఁక = లెంక. వి. 1. సేవకుఁడు.

గీ లేకయుండిన వినివి యా లేఁకలు.

అచ్చ రా. యు. 227 (శ. ర. పా)

గీ. లేవకుండిన వినివి యా లెంక లప్పుడు.

మద్రి. పా.

లేఁగ వి. (లేఁత + కానుపు) క్రొత్తగాఁగలిగిన దూడ, తర్ణకము, దూడ, వత్సము.

(ఇది కొన్ని పట్ల వృత్తియందు ఔపవిభక్తికముగా కన్పడుచున్నది. చూ లేఁగటిపడ్డ)

గీ ... జనరు లేఁగ యనంగఁ దర్ణకంబు.

ఆం. భా. 2. 262.

కం. ఒకనాఁడు గో వొకటి లేఁగకుఁ జన్నిచ్చుచును దానిఁ గనుఁగొని ...

భార. అను 3. 85.

ద్వి లేఁగలఁ బుడుకుచు లీలఁ గేతయ్య, మూఁగి యర్చుచు మేఁత ముట్టకుండుటయు ...

బస. పు. 7. 825.

చం. ఇది యొకమంచిలేఁగ వినుఁ డెంతయు నొప్పెడు నంచు దాన తత్పదములు దోఁకయుం బిగియఁబట్టి చెలంగి వెంగ బ్రమానితో, నదియుఁగ నొక్కపెట్టుగొని చంపెఁ గుమారుఁడు లేఁగరక్కసుం, గుదలుకొనంగ బాలకులు కోయని యార్వ నఖర్వలీలతో. భాగ. 10. పూ. 435.

లేఁగంపు. వి. (లేఁత + కంపు) కొంచెము పరిమళము

ద్వి. తుమ్మెదల్ వెమ్మి వాతులు దొల్చితొల్చి
కమ్మనిలేఁగంపు గవియునో యనుచు
పండితా. పురా. 90 పా

లేఁగటా(టియా)వు. వి. (√లేఁగ) లేఁతదూడ గల యావు, ధేనువు

గీ. పేరుకొని లేఁగటావులఁ బిలిచిపిలిచి, పిచ్చ
లించుచు, గ్రేపుల విడుచువాని ...
వి. పు. 7 337.

చం. పనుపడు లేఁగటాలపిరిఁ బాయని యిండుల
దొడ్డి మందలం దనియఁగఁ జూపెదన్ ....
చెన్న. 3. 73.

లేఁగటిపడ్డ. వి. (లేఁగ + పడ్డ) క్రొత్తగా యీనిన ఆవుపెయ్య.

ద్వి. ... పదిక, గొడ్డును లేఁగటిపడ్డయై యపుడు
గడ్డుగ నిండారఁగాఁ బాలు గురసె.
పండితా. పురా. 188 పా.

లేఁగవును = లేఁగౌను. వి. (లేఁత + కవును) సన్నని నడుము.

చం. చెదరిన ముంగురుల్ తఱుచు చెమ్మటఁ
దోఁగిన తళ్కుఁజెక్కులున్, వదలినకప్పుఁ
గొప్పు వసివాడిన మేనొకయింతజాఱుప,
య్యెద యసియాడు లేఁగవును నిట్టటుఁ
దొట్రిలు పద్ద్వయంబుఁ జెల్లొదవెడి
యూర్పులుం గల తలోదరిఁ గన్గొని
రాముఁ డిట్లనున్. ఉ. రా. 6. 65.

లేఁగసవు. వి. (లేఁత + కసవు) బాలతృణము (వ్యా. వి.). (శ. ర.)

లేఁగారము. వి. (లేఁత + కారము) కొలఁదికారము, అల్పమైన కారము.

సీ. కమ్మవీడెంపు లేఁగారంబుగల మోవి కండ
చక్కెరపానకంబు లిచ్చి. వాల్మీ. 2. 79

లేఁగౌను = లేఁగవును వి. (లేఁత + కౌను) సన్నని నడుము.

కం. లేఁగౌఁదీఁగె నితంబము, వ్రేఁగునఁ ద్రెవ్వు
టయుఁ గని విరించి బిగింపన్.
అము. 5. 28.

సీ. కృశదైర్ఘ్యజాతి వర్ధిలు నిటులనురీతిఁ గల
కంఠి లేఁగౌను బలితమయ్యె.
ఉ. రా. 2. 137.

లేఁజిగు(వు)రు. (లేఁత + చిగురు) మృదుపల్లవము.

సీ. కొమ్మ లేఁజిగురాకుఁ గెమ్మోవి చవిగొని
యమృతంబు నీరసమని తలంతు
శుక్ర. 3. 48.

లేఁజూపు. వి. (లేఁత + చూపు) మృదువైన చూపు.

గీ. దమ్మికేలుండఁ జెరకేల డండయిచ్చు, లేము
లుడిపెడు లేఁజూపు లేమతోడ
ఆము. 1. 12.

లేఁజెక్కులు. వి. (లేఁత + చెక్కులు) కోమలములగు కపోలములు.

సీ. తొలిచూలి జవరాలి తళుకులేఁజెక్కుటద్ద
ములతోఁ దులఁదూఁగు దంతరుచులు.
ది. శా. 2. 228.

లేఁజెమరు. వి. (లేఁత + చెమరు) చిఱుచెమట

చం. అలికుల వేణి యొక్కతె రతాంతమునం దవ
యంగవల్లికన్. బులకలు చొక్కు లేఁజెమరు
పుట్టఁగ నే గి నరేంద్రుఁ జూడ నా ఫలకలు
చొక్కు లేఁజెమటఁ బోవక యిట్టులనుండె.
మనుచ. 5 66.

లేఁజెఱకు. వి. (లేఁత + చెఱకు) కోమలమగు చెఱకు, ఏపుగల చెఱకు.

కం. చిలుకల తేరును గోకిల, బలములు లేఁజెఱకు
విల్లుఁ బ్రసవాస్త్రములున్, దొలఁగించిన
మరుఁడో యన, విలసితగతి నిజ రాజవీథిఁ
జరింపన్ విక్ర. 1. 121.

లేఁత విశే. 1. పసి, తరుణము. (దీనికి తరుణమైన అనియే యర్థమైనను వ్యుత్పత్తియందు కొంచెము.) చిన్న, బిన్న. తేలిక, పలుచ, మెత్త, సన్న

మున్నగు ననేకార్థములు వచ్చును వృత్తియందు దీని మొదటివర్ణముమాత్రము శేషించును. అప్పు డుత్తరపదము పరుషాదియగునేని దీనికి నుగాగమంబడును

ఉదా: లేఁత + కొమ్మ = లేఁగొమ్మ, లేఁత + కప్పు = లేఁగప్పు మొ॥

సీ. బలుపాఁపతలచుట్ట లలవరించినవారు లేఁత
చందురులఁ దాలిచినవారు.
పాండు. 1. 165.

(శ్రీకృష్ణుఁడు) గీ. జాంబవతియను దేవికి సాంబుఁ
గనియె, నక్కుమారుండు లేఁతప్రాయంబు
నందు, వీథి నొకనాఁడు సఖులతో విహృతి
సలుప. కాశీ. 6 3.

చం. ఒదవెడు జవ్వనంబు వెలికొత్తఁగఁ బయ్యెద
సిగ్గుఁగూడి బిట్టదుమగ లేఁతలౌట దిగ
నాఁకకు మీఱమలేక వక్షపుం, జదుమునఁ
బ్రక్కల న్మెఱసి చప్పటలై మఱి లావు
గూడఁ బైఁ, బొదలె ననంగఁ బిక్కటిలెఁ
బొల్తుక చన్నులు నాఁడునాఁటికిన్
ఆము. 5. 21.

2. సుకుమారము, కోమలము.

సీ. జేవురించిన లేఁత చెక్కుటద్దంబులఁ దాటంక
యుగళంబు తన్నియాడ. హర. 3. 92.

3. మృదువు, మెత్తనిది.

సీ. కనకకుంభస్తని కక్షద్వయము గబ్బుమాత్రంబు
గలిగుండు మనసు లేఁత
కళాశాస్త్రము 1. 20.

సీ. చిన్నిబుగ్గల లేఁత చిఱునవ్వు వెలర్ప సిరి
యాళుఁడు మొగిడ్చెఁ జేయిదోయి.
హం. 2. 115.

4 అల్పుఁడు, అల్పము.

చం. తనుశతకోటు లెత్తి బహుధర్మవినిర్మితిఁ బేర్మిఁ
గాంచినన్, ననుఁ గనలేని లేఁతలకు నాతియ
భోగ్యము భాగ్య మీవ ప్రాగ్జననమునం
దొనర్చితి వోకావోకయర్చన నన్నుఁగూర్చి
భావన సమకూరెఁ జుమ్మ సుజనవ్రజవందిత
చర్య నీదెసన్. పాండు. 4 191.

ఉ ప్రాఁతల మేము నీకుఁ బలుజాములఁ
బొందకయున్న నాఁటి నీచేఁతలు గాఁటి
మందఱకుఁ జిత్తముల న్వెలిఁదోఁచు
నూఁతలుం, బూఁతలు నీవ యొండు దల
పోఁతలు లేఁతలు మమ్మ నెమ్మెయిన్,
లాఁతుజఁగాఁ దలంపకు నలంపకు చాల
వలంగియుండఁగన్. ఉ. హరి 4. 95.

వి 1. లాఘవము, చులుకన

చం. ... ముదితచళుక్యవల్లభుని మ్రోలఁ దపర్చుట
చూచి నెచ్చెలుల్, మదనుని చేఁతకుం దరుణి
మానము లేఁతకు నొచ్చి రిచ్చలన్.
కావ్యా. 5. 48.

ఉ. పూఁతపసిండివంటి వలపుంబచరించు కులంబు
నీతికిన్, లేఁతగదమ్మ యిత్తెఱఁగు ...
మనువ 3 38.

2. ఆందోళికా దండము యొక్క దోషవిశేషము

వ. లేఁత ముదురు సన్నము గమకము నీలధవళ రక్తహారిద్వర్ణంబులు మొదలుగాఁగల దుర్గుణంబులు లేక ... ప్రబంధ. 605.

జ : లేఁగ, లేఁగంపు, లేఁగటావు, లేఁగటిపడ్డ, లేఁగవును, లేఁగసవు, లేఁగారము, లేఁగొమ, లేఁజిగురు, లేఁజూపు, లేఁజెక్కులు, లేఁజెమరు, లేఁజెఱకు, లేఁతనగవు, లేఁతనవ్వు, లేఁతనెల, లేఁతమాట, లేఁదలిరు, లేఁదీఁగ, లేఁదెమ్మెర, లేఁదొడ, లేఁబగలు, లేఁబచ్చిక, లేఁబట్టి, లేఁబరువు, లేఁబల్కు, లేఁబురులు, లేఁబెయ్య, లేఁబైరు, లేఁబోఱ, లేఁబోల, లేఁబోఁక, లేఁబ్రాయము, లేగాడ్పు, లేజవ్వనము, లేజాఱు, లేనగవు, లేనడ, లేనవ్వు, లేనురువు, లేనెన్నడ, లేనెల, లేబొండుమల్లె, లేమరులు, లేమావు, లేమావి, లేమొండ, లేవంక.

లేఁతనగవు = లేఁతనవ్వు. (లేఁత + నగవు) మందహాసము, చిఱునవ్వు.

కం. అనితలఁచి లే తనగ హాసనమునఁ దగ శంభుఁ
డాసవము డిగ్గక మున్, దన వామపదాంగు
ష్ఠంబున వదిమె దశాస్యుహస్తములు క్రిందు
పడన్. ఉ. రా. 3. 83.

లేఁతనవ్వు = లేఁతనగవు, లేనగవు. వి. (లేఁత+నవ్వు) చిఱునవ్వు, మందహాసము.

ఉ. అల్లన మేలమాడు వచలాత్మజమాటకు లేఁత
నవ్వు సంధిల్ల ... మనుచ. 1. 2.

లేఁతనెల. వి. (లేఁత+నెల) బాలచంద్రుఁడు.

చం. ... అవ్విరిం, దననెఱిగొప్పునం జెరివి వ
వ్వలిగుబ్బలిముద్దుపట్టి లేఁతనెల ధరించిన
ట్లమరెఁ దద్దయు మోహన కాంతి సంపదన్.
పారి. 1 55

లేఁతమాట. వి (లేఁత+మాట) నికృష్టవచనము.

ఉ. బొందులు వేఱుగాని తలపోయఁగఁ
బ్రాణములేక మంత్రిలం, గొందఱు లేఁత
మాట లవి కూరిమిపట్టువపంచుఁ బ్రాణ
ముల్, బొందులు వేకమైరవఁగఁ బొల్పగు
శంకరుని న్నవాని వస్పందితభక్తిమైఁ గదిసి
బ్రాహ్మణపుంగవుఁ డానతాంగుఁడై.
భోజరా. 6. 220.

లేఁదలిరు. వి. (లేఁత+తలిరు) లేఁజిగురు.

మ. .... శీతక్రియల్, పానరింపన్ సమకట్టు
లేఁదలిరులన్ బుష్పంబులన్ బూఁతలన్.
దశకు. 3. 123.

లేఁదీఁగ. వి. (లేఁత+తీఁగ.) లేఁతలత.

సి. జుంజువెంట్రుకలెత్తి చుట్టున లేఁదీఁగ పన్న
గాధీశ్వరుపగిది మెఱయ. విక్ర. 2. 123.

లేఁదెమ్మెర. వి. (లేఁత+తెమ్మెర) పిల్లవాయువు.

సీ. ఒలసిన లేఁదెమ్మెరల యెమ్మె గను కమ్మ
బంగరుపూఁదోఁటపజ్జన్ ...
ఉ. రా. 3. 66.

లేఁదొడ. వి. (లేఁత+తొడ) సుకుమారమైనతొడ.

ద్వి. పన్ని కాశియల సంపదముట్టుకోలు, గొన్న
నిగ్గులనోవఁ గురియు లేఁదొడలు ...
ద్వి. పరమ 1. 15 పా.

లేఁబగలు. వి. (లేఁ + పగలు) సూర్యోదయము మొదలుకొని పదిగడియల ప్రొద్దెక్కువఱకు నుండు కాలము.

గీ. .. సమిధలుగొని మహాప్రాజ్ఞుఁ డతఁడు,
వచ్చు లేఁబగటికి నిజావాసమునకు ...
పాండు. 2. 17.

లేఁబచ్చిక. వి. (లేఁత+పచ్చిక) లేఁతనైన వల్లి. గఱిక.

శా. ప్రాతర్వేళల మంచుచిన్కుగమి జొంపంబైన
లేఁబచ్చికల్. ఉ. రా. 5. 286.

లేఁబట్టి. వి. (లేఁత+పట్టి) పసివాఁడగు కొడుకు; అట్టికూఁతురు.

సీ. ముక్కంటితలపువ్వు మున్నీటిలేఁబట్టి కైట
భారాతిడాకన్నదమ్మి. నైష. 8 201.

శా ... ముఖలక్ష్మికి న్ముకురమై యందల్ల లేఁబట్టి
కిన్ మాఱై యోయతనం బొనర్చి గిరి
యాత్మశ్రీ భావంబునన్. వసు. [illegible]. 34.

లేఁబరువు. విశే. (లేఁత+పరువు) నూతనము.

చం అఁటివిరి వెండిచెంబుల నయంబునఁ దేనియ
పానకంబు లేఁబరువగు గుజ్జుమావి చవి
పందిరులన్ లతకూన లియ్యఁగా, నరుదుగఁ
గ్రోలియన్ సరసిజాస్త్రుఁగొల్చెదఁ గదుఁ
దేఁటి నిబ్బరపుగు బాళిమై నధఁపల్లవ
మంటులుఁ గటివే చలి. కువల 3. 122.

లేఁబలుకు(లుకు). వి. (లేఁత + పలుకు) లేఁత మాట, మృదువాక్కు.

సీ. ఘనపురాతనభక్తకథలు విప్రులు వెలఁడి
లేఁబల్కులు వినఁగఁగోరు.
చన్న. 2. 242.

లేఁబురులు. వి. (లేఁత+పురులు) బాల్యము.

ద్వి. బుద్ధి తెలియంగ లేఁబురులు ప్రాయమున,
సిద్ధంబు భక్తుల శిశునిగాఁ దలఁచు.
బసవ. 1. 424 పం.

లేఁబెయ్య. వి. (లేఁత + పెయ్య) చిన్నదూడ, లేఁగదూడ.

గీ కొసరం గాఁబోతు నాఁబోతు గ్రుమ్మలాడ,
నడిమి లేఁబెయ్యగతి వచ్చె నాకు నిపుడు
కాశీ 2. 104.

లేఁబైరు వి (లేఁత+పైరు) తరుణమైన సస్యము, లేఁతచేను

గీ. పలుకుల వెలంది తళుకుఁజెక్కుల విచిత్ర,
పత్రముల వ్రాయ నేర్చిన పాణి నవిల, సుతుని
నెమ్మేను నిమిరిన శోష దీఱి, వాఁడు లేఁబైరు
వానచే వలెఁ జెలంగి ఉ రా. 5 1 3.

లేఁబోఱ వి పల్లవము, చిగురు

కం. మెఱుఁగుల [illegible] శశికిం గఱయుచు మణి
కనకములకుఁ గారివ్యము లేఁబోఱలకుం
గాష్ఠము దక్కఁగ, మెఱుఁగెల్లను వచ్చి
గిరిజ సేసిన నిల్చెన్ కు సం [illegible].

సీ. పూవుఁబెజ్జెను లేఁబోఱల పిచోళ్లు వెంపు
పాటించి గానించువారు. దశకు 3 124.

కం లేఁబోఱల సోయగంబును, లేఁబోకల విచ్చు
తమ్మివిరిచెలువంబున్, లోఁబడఁగొని సేసిన
క్రియ, బూఁబోఁడికిఁ బోలుఁ జరణములు
మృదులములై.
సూ. వ యుదయనోదయము. 4. 657.

లేఁబోల వి (లేఁత + పోల) లేఁతదగు చేపపొట్టు.

సీ మలివాడు నాఁచువల్లుల గొంతొగర్చి లేఁ
బోల వల్చు గాలి వే పోక నెఱిఁగి.
అము. 2. 53.

లేఁబోక వి. (లేఁత + పోక) మందగమనము, చిఱువడక

కం. పూఁబోఁడులకును విటులకు, లేఁబోకలఁ
దేరు సొంపువీడ్కొలుపుఁబురిన్, లేఁబోకఁ
బోఁకతోఁటల, పూఁబాళల కమ్మతావిఁ
బొగలివగాడ్పుల్. భీమ. 1. 85.

లేఁబ్రాయము. వి (లేఁత + ప్రాయము) తరుణవయస్సు.

శా శీలంబున్ గులమున్ శమంబు దమముం
జెల్వంబు, లేఁబ్రాయమున్ మనుచ. 1 55.

లేఁబ్రొద్దు వి (లేఁత+ప్రొద్దు) అపరాహ్ణము. (శ ర.)

లేక¹ అవ్య. (ఉండి కలుగు ధాతువునకు వ్యతిరేక క్త్వార్థకరూపము) 1. ఉండక

కం .. ఆధారము లేకను [illegible] బుధ
ప్రేరేచెద [illegible] లోకమున తెరవునన్
భార ఆది [illegible]. 112.

శా దైతేయాంతక [illegible]
[illegible] లేక
[illegible]
నైష 3 [illegible]1.

గీ. దివ్య [illegible] లేక, [illegible]
[illegible] పదార్థము లేక యుక్కి
పడియు [illegible] బహుకాల మొప్పెదఱిగి,
[illegible]
హరి 6 [illegible]0.

2. చాలక, ఓపక.

ఆ అలిగి యాఁడుగఱచి యాకట పెలుచన,
నిల లేక యురిమి నింగి దాఁక
భార ఆది 8. 2[illegible]1.

గీ. పశువుచేతఁ బుడిస్కృతిఁ గడయలేక,
చాపలమున వర్తించు చామరములు.
నైష. 2. 10.

3. పుట్టక.

(వ్యవ.) వానికి లేకలేక యొక పుత్రుఁడు పుట్టినాఁడు.

4 లేనియెడల, కానియెడల, కాక.

గీ. స్వర్గమర్త్యపథూటుల చక్కఁదనము, తచ్చ
మని నాగకన్యలతోడి కలహమునకు
గాల్దువ్వెదవో లేక బోటవ్రేలఁ, బుడమి
వ్రాసెద వది యేల పువ్వుఁబోణి.
దశా. 2. 4[illegible]4.

ఉ. కంతుఁడో కాక యో రజనికాంతుఁడో
లేక జయంతుఁడో యితం, డెంతవిలాసము ...
సారంగ. 2. 37.

గీ. దిగ్గజంబులు మ్రొగ్గ ధాత్రీశరేఁగ, మసఁగఁ
ద్రొక్కుదునో లేక యంబరమున, కెగుర
వైతునో. దశా. 2 159.

కం. ఈకరణిఁ బలంచుచు నా,ళీకనిభానన వెదన్
నిలిపి రేఁగడపెన్, లేకెటుల నిద్రపమ్మున్,
రేఁగు నయ్యువిద సెవను నిల్పిన వాఁకన్.
విజ. వి. 1. 151.

లేక². వి. (సం. లేఖః) 1. జాబు.

కం. నీపతి నీకై పంపుచు, నా పేరను లేక యంపి
నాఁ డని యిది నే, నాపులుఁగవలనఁ దెలిసి
ము,దాపూర్ణత మబ్బి విడిచి చనిసితి దాలిన్.
ప్రభా. 4 48. (శ.ర.,సా లేఖ ముద్రి. పా.)
2. ఎడములేక మిక్కిలి చేరికయగు వృక్షాదుల వరుస (శ. ర.).

జ : లేకరి

లేకరి. విశే. (లేక + అరి³) లేఖకుఁడు, వ్రాయసకాఁడు (శ. ర.).

లేకి. వి. రాలిన ధాన్యపుగింజ.

ఉ. లేకివిధివ్రతంబు లవలేశము కాంచనభూధ
రంబు ర,త్నాకరరత్నరాశు లడుగంట్లు
మనన్మణి కామధుక్సురా, నోకహముల్
ప్రయోజిత వినూతనవస్తువు లిట్టివట్టి వ,న్యా
కుల కందరాని పురవైశ్యుల సంపద తెల్పి
చూపుచోన్. కవిక. 1. 11.

విశే. అప్రయోజకుఁడు (శ. ర.).

జ : లేకిబ్రతుకు, లేకివాఁడు.

లేకిబ్రతుకు. వి. (లేకి + బ్రతుకు) ఉంఛవృత్తి. లేకిగింజలేరుకొని బ్రతికెడు బ్రతుకు (శ. ర).

లేకివాఁడు. విశే. (√లేకి) 1. లేకిగింజలేరుకొని బ్రతుకువాఁడు.

ద్వి. వక్కసేయని లేకివాఁడవు నీవు.
ద్వి. హరిశ్చ. ఉ. 1418 పం.

2. అప్రయోజకుఁడు (శ. ర).

లేఖ. సం. వి. ఆ. స్త్రీ. 1. రేఖ, చారిక. (విద్యుల్లేఖ. ఫేనలేఖ మొ॥) 2. గీఁత, నాఁగేటిచాలు, 3. పంక్తి 4 గీఁతలు గీయుట 5 చంద్రకళ. 6. ఆకృతి, రూపము 7. గుర్తు, ఆనవాలు. 8 పోలిక, సాదృశ్యము 9 మడిచికుట్టిన యంచు, అంచు 10. శిఖ, కొప్పు.

లేఖకదోషము. సం. వి. అ. పుం. వ్రాయసగాని తప్పు; వ్రాఁత తప్పు.

లేఖకప్రమాదము. సం. వి. అ. పుం. వ్రాయసగాని పొరపాటు, వ్రాఁతపొరపాటు, వ్రాఁత తప్పు.

లేఖకము. సం. వి. ఇ. న. 1. వ్రాయుట, ఒకదానికి ప్రతివ్రాయుట 2 జాబు (విశ్వము).

లేఖకుఁడు. సం. వి. అ. పుం. వ్రాఁతగాఁడు, వ్రాయసగాఁడు, ఒకదానికి ప్రతివ్రాయువాఁడు 2. శిల్పి, చిత్తరువు వ్రాయువాఁడు.

లేఖనము. సం. విశే. (అ ఈ అ) 1. వ్రాయునది; చిత్తరువు వ్రాయునది, బొమ్మలను వేయునది. 2 గోఁకునది. గీరునది. మొ॥ వి. అ. పుం. కలమునకై యుపయోగపడెడి యొక జాతి రెల్లు. న. 1. వ్రాఁత, చూచివ్రాయుట, ప్రతివ్రాయుట. 2. గోఁకుట, గీయుట. 3 తాఁకుట, తగులు. 4. సన్నము గాఁ జేయుట 5. శస్త్రవైద్యమున కోయుట, గంటులు వేయుట. 6 వేదము, శ్రుతి 7 గోఁకుకొనెడి పనిముట్టు 8. వృక్షవిశేషము, భుజపత్రవృక్షము. 9. (వ్రాయుట కుపయోగించెడి) తాళపత్రము, తాటియాకు. బూర్జపత్రపు పట్ట మొ॥

లేఖనికుఁడు. సం. వి. అ. పుం 1 జాబులు తీసికొనిపోవువాఁడు. 2. వ్రాయనేరక వ్రాఁతకు బదులుగా నొక గుర్తు నేర్పఱుచుకొనెడివాఁడు 3. వ్రాయసగాఁడు, లేకరి.

లేఖము. సం. వి. అ. పుం 1. వ్రాఁతమూలము, ఇచ్చిపుచ్చుకోలు పత్రము. 2 జాబు.

లేఖర్షభుఁడు. సం. వి. అ. పుం వేల్పుఱేఁడు, ఇంద్రుఁడు

లేఖాక్షరము. సం. వి. అ. న. వ్రాత

లేఖాధికారి సం. వి. న్. పుం. (రాజునొద్ద) ఉత్తర ప్రత్యుత్తరాదులు వ్రాయు నధికారి.

లేఖార్హము. సం. వి. అ. పుం. శ్రీతాళము. (వ్యు) వి. 1. ఒకజాతి తాటిచెట్టు

లేఖాహారి సం. వి. న్. పుం. జాబులు తీసికొని పోవువాడు.

లేఖాహారకుడు సం. వి. అ. పుం. = లేఖాహారి

లేఖిని. సం. వి. ఈ. స్త్రీ 1. కలము పేనా. 2. గంటె, దర్వి

లేఖుడు సం. వి. అ. పుం. వేలుపు దేవత.

లేఖ్యకృతము. సం. విశే. (అ. ఆ. అ.) వ్రాత యందుంచఁబడినది, వ్రాతమూలముగ జేయఁబడినది.

లేఖ్యగతము సం. విశే. (అ. ఆ. అ.) చిత్తరువుగా వ్రాయఁబడినది, చిత్రీకృతము.

లేఖ్యపూర్ణిక. సం. వి. అ. స్త్రీ 1. బొమ్మలు వేయు కుంచె. 2. లేఖని, వ్రాలుపుడక, కలము, పేనా

లేఖ్యపత్రము. సం. వి. అ. న. 1. జాబు 2. వ్యవహార సంబంధమైన (ఇచ్చిపుచ్చుకోలు) పత్రము 2 తాళపత్రము, తాటియాకు పుం తాటిచెట్టు.

లేఖ్యము. సం. విశే. (అ. ఆ. అ.) 1. వ్రాయఁదగినది, గీయఁదగినది, చిత్తరువు వ్రాయఁదగినది 2. గీఱఁదగినది, గోఁకఁదగినది. 3. వేల్పులకు ప్రియమైనది వి. అ. న. 1. వ్రాతయను [illegible] 2. ప్రతివ్రాయుట 3 వ్రాసినది, జాబు, పత్రము, ఇచ్చిపుచ్చుకోలు పత్రము. 4. వ్రాసిన పుస్తకము. 5. శాసనము, శిలాదులపైఁ జెక్కిన వ్రాత. 6 చిత్తరువు వ్రాయుట. 7. చిత్ర ప్రతిమ, చిత్తరువు బొమ్మ.

లేఖ్యస్థానము. సం. వి. అ. న. వ్రాసెడిచోటు. కచ్చేరి.

లేఖ్యారూఢము సం. విశే. (అ. ఆ. అ.) వ్రాత యందుంచఁబడినది.

లేగాడ్పు వి. (లేఁత + గాడ్పు) మందమారుతము.

మ. ... మలయంపుం గమ్మలేగాడ్పు తేరన
నేతెంచు లతాంతబాణునకు ...
అము. 5. 101.

లేచు. అ. క్రి. 1. ఉత్థితమగు, నిలువఁబడు.

సీ. శ్రీకాశ్యపులఁ గాంచిన లేచి మ్రొక్కి
నంజలికి నింద్రుండు వక్కాలువుఁ గోర.
అము. 1. 59.

గీ. ననుఁ గనుంగొనినప్పుడె వినయమునను,
లేచి కూర్చుండు మనెడి నిలింపవైరి
దశా. 2. 100.

2 మీఁదికెగయు

మ. ... మహిమీఁది లోహరజముల్ పైఁబర్వె
నా లేచె వాత్యలఁ బ్రాగ్దావమషు లొమ్మగి
లొమ్మదల గ్రద్దంతై దివిన్ లేచినన్.
అము. 4. 80.

మ. లకుముకుల్ క్రిందై పడున్ లేచు ...
అము. 1. 57.

సీ. వడి నూర్ధ్వగతిని లేవకయుండఁ దన నాగ
బెత్తాన మూర్ధంబు మొత్తిమొత్తి.
కళా. 8. 79.

శా. బాహాసంభృత కాలదండజనిత స్ఫారస్ఫులిం
గాళికిన్, సాహాయ్యంబు ఘటించి కోప
రసఘూర్ణన్నేత్రదీప్తుల్ పయోవాహాంతర్గత
వైద్యుతప్రభల లేవం జోప వాహద్విష,
ద్వాహోత్తంసము నెక్కి పోరి కడరెన్
వైవస్వతుం డుద్ధతిన్. పారి. 4. 79.

3. మేలుకొను.

చం. వలుఁగిడి చల్వఁదాల్చి పయినంపుటలంతల
నిద్రఁజెదు రో,వెలఁదుల లేప గొంకిపతి
వింతగుడాఁపు పారివారి గం,టలరొద
కుల్కి లేవఁ జెలువవ్వులతోఁ దమవారిఁ
గూడ యిం,పులతమి దీటిరన్ నిదురవోయిరి
నువ్వుబోజుంగు లత్తఱిన్. కువల. 2. 110

సీ. ... ప్రత్యూష పవనాంకురములు పైకొనువేళ
వామనస్తుతి పఠత్వమున లేచి
మనుచ. 1. 54.

4 పూను ఉద్యమించు

క. లేలెమ్ము విరుదవైఁ, మ్యాఁ ముసకు ..
భా. ... 2. 79.

ఉ. ఇంచినవేడ్క నాత్మహృదయేశ్వరిఁ గన్గొని
శౌరి మందహా, సాంచితనేత్రుఁడై జలక
మాడఁగ లెమ్మని పైఁడిచేలఁ గొంగించుక
జాఱ .. పారి 2 6.

5 : శ్వసించు

కం. లాగిన వాగితులగమి, నేరి తెలిసి గ్రుమ్మ
నాజ్ఞ యిడ కతఁడు చెలం, బోలాఁతి
నిః నయకమెం, తేలేవదె శూలాగ్రధునిడి
జ్యాల్యయమునన్. ఆము 4. 293.

లేజవ్వనము వి (లేఁత + జవ్వనము) నవయౌవనము, లేఁత యౌవనము.

మ. దనుజాధీశ కుశధ్వజుం డను తపోధన్యుండు
మున్నొక్కప్పు డాయన వేదంబు పఠించువేళ
ముఖయంబై నేను వాపోవఁగా, నను,
ప్రేమంబునఁ జూచి వేదవతియన్నామంబు
గావించి పెంచిన లేఁజవ్వన నుప్పతిల్లుటయు
ఱేఁడేలున్ మునుల్ రాజులున్
ఉ. రా 7. 109.

లేజాఱు. అ. క్రి (√లేఁత) ఇంచుక జాఱు.

ద్వి. పాలిండ్లు లలిఁగాను పడ నొక వింత, లీలఁ
బయ్యెదకొంగు లేజాఱవైచి.
ద్వి. పరమ. 4. 294 పా.

లేట. వి. చెట్టుకొమ్మ, శాఖ.

సీ. మానికమ్ముల మూట మరుని గెల్పులకోట
పండువెన్నెల తేట పసిఁడిలేట.
అచ్చ. రా. బాల. 126. శ. ర. పా).

లేటమొగము వి. విముఖత్వము, పెడమొగము (చూ. లేటమొగముపడు.)

వ. . వెలుగుపడి బాణుఁడు లేటమొగంబుతోఁ
జేయునదిలేక విన్ననయి యున్నయెడ ...
భాగ. 10. ఉ 423 (చి. ని. పా. లేట
మొగంబువడి ముద్రి. పా.)

జ. లేటమొగముపడు.

లేటమొగముపడు. అ. క్రి (లేటమొగము + పడు) పెడమొగము పెట్టు.

సీ. దేవదత్తాఖిలరావంబు వెసఁ గర్ణముల
దీటుకొన లేటమొగముపడుచు
భార. విరా. 4 243.

కం. ఏటున వాటున ద్రేటునఁ, బోటున దశ
ముఖుఁడు రౌద్రముగ వెలుముఁ యన్,
లేటమొగముపడి యతులు, కోటిసారంబాటి
దనుఁకోటి మొగవంగన్ నిర్వ. 4. 48.

లేటి = లేడి వి. కృష్ణసారాదిమృగము.

గీ. ఇట్లు వెన్నాడ యేసి కాదిది మృగంబు,
మాయమో యేమొ యైన నేమాయె
ననుచుఁ, గదలి దనకమయోగ్రాశుగంబు
వఱుపఁ, లేటిరాకొమ్ము నడుచక్కి నాఁటు
కొనిన. రామా. 5. 164.

ఉ. .. ముకుందవేణుకల నాదపుటీకకు లేటి
మొత్తమై. ఆము. 5. 68

2. మృగి, ఆఁడులేడి.

సీ. పాలయించి నీచూచు వలఁతికి మెడయెత్తి
కొని చూచు రాలేటికొదమ కివియు.
కు. సం. 6. 687.

3. మగజింక.

కం లేటిం దాచుకొనవొ ము,న్నీట న్నడయాడ
లేదొ నిను ద్వీజరాజం, చేఁటికిఁ బలుకం
గోకా, ఖేటకపాటవకిరాతకేసరివి ళశీ
పా చా 3 68.

సీ. ముని పట్టుఁబుట్టముల్ చినుఁగునవ చు సివంగి
లేటిమైఁ దవగోట మీటు వగుకు
చంద్రా. 7. 71

జ : లేటివల.

లేటివల వి (లేటి + వల) మృగములను బట్టుకొనెడు వల.

వ. తెంచికట్టలు ప్రోఁగుచట్టలు దొడ్డివల లేటి
వల కుందేటివల మొదలుగావలయు వలలును.
కాశ 3. 46.

గీ. లేటివలలును మఱియుఁ గుందేటివలలు, నెలుక
వలలును సప్పంజవలలు దొడ్డివలలు నందిటి
వలలును ... యయా. 1. 110.

లేడి=లేటి. (బ. వ. లేడులు, లేళ్లు). 1. మృగము.

చం. పులిఁ గసుగొన్న లేడులును బోలె విభీతిఁ
గలంగఁ బాఱ .. భార. విరా. [illegible]

చం. పులిఁ బొడగన్న లేళ్లగమిఁ బోలె సుయోధను
సగ్రసైనికుల్, ఉలికి కలంగ . .
భార. భీష్మ 2. 157.

చం. ప్రకటబలాఢ్యు లొక్కటఁ దిరంబయి
పల్వురుపిల్ల భూమిపాలకునకు సిద్ధమైనఁ
దవులంబడి హుష్మని నోరి కంత నాంచి
కొనిన [illegible] చెబ్బులిపశేషము దోఁచెఁగఁ
పార్థపట్టిసాయకముల నొంచినం దెరలి
పందలు లేళుల పిండునాకృతిన్.
భార. ద్రో. 2. [illegible]

తే. బెళుకుఁజూపుల లేడి గెలిచి కైకొనె జానొ నాఁ
గ్రిందఁ గృష్ణాజినంబు వేయ.
ఉ. రా. 5. 103

2. మృగి

కం మనసిజరాగంబునఁ బెనఁగినయిట్టిని లేడిఁ
జూచి కృతహస్తుఁడు పెల్చన యేనమ్ముల
నాతెంటిని ద్రెళ్లఁగనేసెఁ గడుఁ గరినవహృద
యుండై. భార. ఆది 5. 59.

చూ. లేడికంటి.

లేడికంటి. వి. (లేడి + కన్ను) లేడికన్నులవంటి
కన్నులు గల స్త్రీ, మృగాక్షి (శ. ర.).

లేతము. సం. వి. అ. పుం., న కన్నీరు, బాష్పము

లేదా అవ్య. (లేదు + ఆ^4) లెనిచోన్, లేని
పక్షమున.

(ఆంజనేయుడు) ఉ. చూచుటలే దశోకవనిఁ
జొచ్చి యటుం జని చూడఁగాఁగదా, యా
చపలాక్షి మజ్జనని యచ్చటనుండిన యేని
లెన్న లేదా చతురాననుఁడు మొదలైన
సుపర్వు లెఱుంగఁ జిమ్ములో, వైచెదఁగాక
యీ యొడలు వానరవీరుల బ్రోల వైతునే.
రామా. 6. 120.

శా. వీసుఁడై జనియించినప్పుడ [illegible] వైరు
లన్ దోఁచ్చలో, దారత్పాఁబునఁ గేల్వఁగా
వేయు లేదా యొమ్ము [illegible], వీర
స్వర్గము గాంచఁగావేయ. దశా. 4. 9

లేదుబంతి. విశే. లేనిది. (వి. పొంకు అని శ. ర.)

చం. తెలియఁగఁజూచినట్లనె మదిన్ బహు లాంసి
తప్పసిపయిన్, [illegible] గుచ
యుగం బటు బట్టబయల్గఁ జేసె యా యలిక ప
లేదుబంతి యన వండఱచెఁ దము [illegible]
పెంపొలయంగఁ గిల్లి [illegible] నిజ మొ[illegible]
[illegible] పోసి మాచినన్

[illegible] 2. 21[illegible]. (అసత్యము అని భావము.)

సీ. ఎంతమాత్రం బిది యీక్షణంబున లేదుబంతి
గావించెఁ బ్రజ్ఞ మీఱ నిరం. 4. 72.

(లేదుబంతిగావించు=పోగొట్టుకొను అని భావము.)

ఉ. .. ఆనృపతిపాలికిఁ బోయెదవేమొ పాపాత్మ
నీ, యిచ్చకువచ్చినట్లు రమియింపు మొకా
నొకమాట పుట్టవన్, నెచ్చెలి లేదుబంతియను
నేర్పునదిద్దుకొనంగఁజాలివన్. శుక. 2. 97.

(లేదుబంతియను=పోగొట్టుకొను)

వ. ... ... తురంగంబు నంట దోలి గంటియుడి
వెంటంబడుటయు గెంటించి లేదుబంతి
యన్నట్లల్లంతనుండ ... మనుచ. 4. 116.

చం. జలరుహగంధివిమలపసల్ వవసంఖ్య నదేమి
లెక్కనున్, తెలియ నఖాంకురాళి నెల
చేడియసైకముఁ దాను జక్కనున్, బోలఁ
తుక గబ్బిచన్నుఁగవ పువ్వులచెండ్లను లేదు
బంతినున్, కలికిముఖారవిందమల కల్వల
రాయనిఁ దోసిరాజనున్. విజ. వి. 1. 57.

(ఇట ఔపమ్యవాచకము పోలు అని భావము.)

లేనగవు = లేఁతనవ్వు, లేనవ్వు. వి. (లేఁత +
నగవు) చిఱునవ్వు, మందహాసము.

సీ. పలుకంగనేర్తురు పాటలాధరముల మొలకఁ
లేనగవులు ముద్దుగురియ. భీమ 1. 94.

ఉ. ... ఆ,యన్నుల కులుకు లేనగవు లచ్చుపు వెన్నెల లంచు .. నీలా 1. 8

లేనడ వి (లేత + నడ) మందగమనము

చం. కనిహృదయంబు ఝల్లుమన ఘల్లుమన గం
టడాంగదంబు దిగ్గన వెస లేచి లేనడ
యొయారముతోఁ దెంచాలుఁ జేరెఁ గాంచిని
కలికి త్రితత్త్వము మెత్త్వాన గద్దియఁ దెచ్చి
యుంచమిఁ, చివలమి నందుమీఁద నివసించె
ధరావరుఁ డాదరాత్ముఁడై. కువల. 2 59.

లేనవ్వు = లేనగవు. వి (లేత + నవ్వు) మందహాసము.

ఉ. ... మమ్మాతమ్మ లంబ్రోవ నా యమరుల్ నీ
కెడరే బయలుపాదికయ్యా యన్న లేనవ్వు
డాయ మరుల్ కొల్పుచు వాడ వీడ్కొలిపి
దైత్యచ్ఛేదనోద్యోగియై. ఉ రా 1 78

లేని. (కలుగు ధాతువునకు వ్యతిరేకార్థక విశేషణ రూపము.) విశే. 1. ఉండనిది.

చం. బలమును నొవ్వ బుద్ధియును ప్రౌఢతయుం
గలవారు లేనివారల నవే యొక్కలంగి...
భార. శాం. 4. 395.

సీ. సకల దైవత బుభుక్షాస్ఫూర్తి కెవ్వానిపుట్టు
కామసిలేని మెట్టపంట. ఆము 1. 19,

2 చాలనిది, తగనిది.

గీ. శాస్త్రతత్త్వ మెఱుంగక సంశయాత్ము,
డగుచుఁ బరమార్థ మిట్టిద యనంగ లేని, యట్టి
వాఁడు ... భార. శాం. 5. 446.

3. ప్రాప్తింపనిది, దొరకనిది

గీ. దర్భపోటులఁ దిని లేనితుఱుమైత్రి, యంటి
పితృశేషము భుజించి ... ఆము. 6. 69

4. సంభవింపనిది, జరుగనిది

సీ. ఇది లోకమునలేనియది యేమి సేయుంగనగు
నని చింతాకులాత్ముడైన

భార. ఆది. 7. 209

లేనివాఁడు = దరిద్రుఁడు

క. కలవాఁడు లేనివాఁడు స,బలుఁ డబలుఁడు
మూఢబుద్ధి ప్రౌఢుం డనఁగా
భార శాం 5 278.

ఆ. కంబుకంఠి నీవు కలవాఁడు కడువాఁడు లేని
వాఁడు నీకు లేనివాఁడు [illegible] 47.

జ. లేనిది.

లేనిది వి (లేని + అది) అసత్యము (ఇది 'కలుగు' ధాతువునకు వ్యతిరేకవిశేషణమైనను క్రమముగా నీయర్థము కలిగి విశేష్యమైనది)

గీ. అనుడు ఫణిశేషుఁ డాతపోధనునిఁ జూచి,
వింటివా యోయి యీమచ్చెక్కంటి యాడి,
నట్టిమాటలు తెలియ నేమైన నిజముఁ, గలది
లేనిదె గలిగిన వెలుపవలయు విప్ర. 5 49.

లేనురువు వి. (లేత + మరువు) అల్పదండము.

ద్వి. జలయు లేనురువు చిట్టుములు బిట్టయ్యె ...
ద్వి పరమ. 1. 67 పొ.

లేనెత్తు = లేవనెత్తు.

ద్వి. పడియున్న పతిదయాభావామృతంబు, కడ
కంటఁ గెడగూడఁ గొడుకు లేనెత్తి.
బస. పు. 1 569 పం.

వాడుకలోని ప్రయోగములు పొగ యింటి కొప్పునుండి లేచినది.

తోఁకత్రొక్కిన తాచువలె లేచినాఁడు

జ: లేపు

లేనెన్నడ. వి (లేత + నెన్నడ) మందగమనము.

సీ. నెఱనీటు గులుకు లేనెన్నడల్ పరికించి
కడు మందగతిఁ గాంచె గంధకరిణి.

[illegible] 2. 202.

లేనెల. వి (లేత + నెల) బాలచంద్రుఁడు.

ఉ. ... ముందుఁగొండరా, చూలినిగూడిపేడుకలఁ
జొక్కుడు లేనెలతాల్పుఁ గొల్చెదన్.

నీలా. 1. 1.

గీ ... ఈనెలంత లలాటంబు లేనెలంత ...
విజ. వి. 1. 130.

లేపకరుఁడు. సం. వి. అ. పుం. తాపీపనివాఁడు, సున్నపుఁబనివాఁడు. సున్నముపూయువాఁడు.

లేపకుఁడు. సం. వి. అ. పుం. 1. తాపీపనివాఁడు, సున్నపుఁబనివాఁడు. 2. పాత్రములు మొదలగువాని యచ్చుపోయువాఁడు

లేపనము సం. వి. అ. పుం. ధూపద్రవ్యము, సాంబ్రాణి. న. 1. రాచుట, పూయుట 2 లేపనపదార్థము, పూయుటకుపయోగించెడి వస్తువు. 3. సున్నపుగచ్చు. వెల్ల. 4 మాంసము.

లేపభాగి సం. వి. న్. పుం. ప్రపితామహుని తండ్రి, తాత. ముత్తాత, తండ్రి మొదలుగా నాలుగైదాఱుతరములవాఁడు, పిండభాక్కు.

లేపభుక్కు. సం. వి. జ్. పుం. లేపభాగి.

లేపము సం. వి. అ. పుం. 1. పూయుట. రాచుట. 2. గాయము మొ॥ వానికి రాచెడి తైలము. 3 సున్నము మొ॥ పూయుట. 4. పితృపితామహ ప్రపితామహులకంటె పూర్వులగు మూఁడుతరములవారికి నొసఁగఁబడు పిండశేషాన్నము. 5. మచ్చ, కళంకము 6 పాపము. 7. ఆహారము.

లేపి. సం. విణ. (న్. సీ. న్.) పూయునది, రాచునది, కప్పునది. వి. పుం. తాపీపనివాఁడు.

లేపించు. సం. స. క్రి. లేపనముచేయు, పూయు.

సీ. వల్లేరుకణిక గంధము తేనె వగ నూఱి లేపించి
కూడిన లేమవలచు. హంస. 5. 121.

లేపు[1]. స. క్రి. (√లేచు) లేచునట్లుచేయు మేలుకొలుపు.

చం. నలుఁగిడి చల్వడాల్చి పయనంపుటలంతల
నిద్రఁజెందు రోవెలఁదుల లేపఁ గొంకి ...
కువల. 2. 110.

లేపు[2]. వి. 1 పాన్పుపై పఱచు దుప్పటి.

సీ. ... శయ్యాఖ్య చెల్లు సెజ్జ, పఱుపు తలిపము
దడిబము పాన్పు మెత్త, యనఁ బదాళ్యాది
యొప్పుఁ లేపనఁగ శయ్య.
అం. భా. 2. 163.

2 పడకమీఁద పఱచెడు పఱపు.

చం. సకినల పట్టెమంచమునఁ జాయనకాసు
తివాసిపైఁ దుప్పటిగా మొకమాలు లేపున
నొగిన్ శయనించి మనోభవవ్యథన్.
హంస 1 69.

చం ... జాఫరా జినుఁగు లేపునఁ జెందుపలంగు
పోషుత,క్కిళగల జాళు వా గొలుసు గిల్కొను
మంచముపై మహోన్నతిన్.
హం. 1. 240

3 ఏనుఁగుమీఁద పఱచెడి చిత్రకంబళము; జాలు.

సీ. ... కుథముజాల్ లేపనఁ గొఱలుచుండు ...
అం. భా. 2. 195.

లేప్యమయి. సం. వి. ఈ. స్త్రీ. మట్టితోఁజేసి సున్నము పూసిన (బిడ్డలాడుకొను) బొమ్మ.

లేప్యము. సం. విణ (అ ఆ. అ.) 1. గచ్చుచేయఁదగినది, పూయఁదగినది 2. పోఁత పోయఁబడినది. వి. అ. న. 1. పూఁత.

లేబరము. విణ. 1. వ్యర్థము.

గీ. లేబరము కాదె బిడ్డలులేని బ్రతుకు.
ఉ హరి. 2. 16.

సీ. పరగు లీసరము లేబర మన వ్యర్థంబు ...
అం భా. 5 24

2. శూన్యము.

సీ. ప్రావితో వర్షంబు సమకూడకుండుటఁ బండు
లేబరమయ్యెఁ బాఁడితోడ.
కాశీ. 1. 137

సీ. అట్లతిబాధచే హాహాస్వనంబుతో భువన సంక్షో
భంబు పుట్టె మిగుల, గీ. బంటలును బాఁడితోడ
లేబరములయ్యె. తపతీ 5. 6.

3. దీనము.

గీ. లేదు పెట్టలేమనియెడు లేబరంపు, బలుకు
దవ ప్రజలో వినఁబడియెనేని, నితకంబె

మిక్కిలి ధరణీశ్వరులకు, నెద్ది యవమాన
మది మాన్పు మిపుడు నీవు.
హరి ఉ. 2 16.

4. దారిద్ర్యము.

చం. పలవల యెల్లధర్మములు నష్టము లయ్యెను
దానఁజేసి లే,బరములు సర్వదేశములఁ
దాటిరె ... వి. పు. 2. 157.

లేబొండుమల్లె. వి. (లేత + బొండుమల్లె) లేఁత బొండుమల్లె (వ్యు. వి.).

గీ. మొంగ మీఱిన పగటి బీఱెండ దాఁకి, యెల్లఁ
జోయిన లేబొండుమల్లెపొదఁ, దుదలఁ
జప్పబడ్డ కడుదొడ్డలగుచుఁ, బొడమె మొగ్గ
లగము లగ్గిబొబ్బలట్ల. ఆము 2. 56.

లేమ. వి. (సం. లామా) స్త్రీ.

గీ. శీం నాయుంవట రాలేమపాలసిరఁ జూడ్కికిఁ
జుట్టని చూఱఁగాదె. భార. విరా. 2. 66.

ఉ. లేమ యొకర్తు వేడుకఁ దళుకనళికంఠంబు
జాతిగా ... నైష. 3. 98.

ఉ. పూఁతపసిండివంటి వలపున్ బచరించు
కులంబునీతికిన్, లేఁతగదమ్మ యిత్తెఱఁగు
లేమ సురాంగనలెల్ల నిట్టి నీ చేఁతకు మెత్తు
రమ్మ ... మనుచ. 3. 33.

సీ. పడఁతి మగువ నాతి, నాతుక యాఁడుది లేమ
గోల యువిద చామ చాన.
ఆం. భా. 2 104.

వివ. లేఁత (శ. ర.).

లేమరులు. వి. (లేఁత + మరులు) ప్రథమాను రాగము.

శా. లేమాలేమరులే మరల్పక విరాలిం దూలి
సోమాన్వయోద్ధామున్ గోముల నాము
కొంటివఁటవే తానై హితాలాపముల్,
ప్రేమం గోమల కోమలాధరముగాఁ బెక్కాడి
పొక్కింప వక్త్రామిం గామిని కామినీ
మనసిజున్ గైకొంట నాకౌఁగిటన్.
కృ. శకుం. 3. 92.

లేమాపు. వి. (లేఁత + మాపు) సాయంసంధ్యా కాలము.

కం. ఈమాఱ్కొని వనోత్సవ్యం, బేమార్గము
తెలియకుండ నిచ్ఛావృత్తిం, గామించు
నొకదినమున, లేమాపవఁ గోడ లింటి
లేకుండ వెడన్. హంస. 5. 179.

లేమావి. వి. (లేఁత + మావి) బాలరసాలము. (వ్యు. వి.).

క. గుజ్జులేమ [illegible] పండు గొంచి
యాఁకుల .. ఉ. రా. 6 24.

లేమి. వి. (లేను ధాతువుయొక్క వ్యతిరేకార్థకరూపము.) 1 అభావము, లేకపోవుట.

ఉ. మహాలింగని వానవేమియును తేటికిఁ
బొక్కి వమళ్ళవాయు స్వయంగల కార్యసిద్ధి
యొనర్చ [illegible] విచారవ [illegible] యాస్త్రోక్.
కాళ. 1 59

చం. కుసుమములెల్లఁ గాములల కొవ్వులు [illegible]
వటుఁడలేమి సిగ్గొంగ వంగివట్లు [illegible]
యుంచెవనల్ ... కింశుకిన్. ఆము. 5. 113.

చం. సుస్థిరమతి రాజ్యభోగములు చేకొనఁ గాఁ
దఱిలేమి నాత్మలో, హరి తలపోసి సౌఖ్య
ములు వందఁగఁ దత్పుర బెక్కురూపులై,
సొరది జనించె నా వ్రజతిసూమలు వెల్తురు
శ్రీసమేతులై. విక్ర. 1. 71

2. దారిద్ర్యము, పేదఱికము.

వ. ... కొంత దుష్టవనితల లేమిఁ గూడు
వడిన [illegible] పచరించి
నర్పిర్లవణ [illegible] తండులాదులకై [illegible]
తురు. కాశీ 2. 79.

గీ. అధికదౌహ్యదసంపద నా సరోజగంధి
వడిమికిఁ బేదరికంబు మానెఁ దలఁప నట్టిద
యొట్టివారలకునైన, లేమిగాఁపురము దుర్
భూమిలోన. వరాహా. 3. 8.

జ. లేమిడి, లేమిపడు.

లేమిడి. వి. (√లేమి) దారిద్ర్యము, పేదఱికము.

ఉ. ... సూర్యవంశజుల్, లేమిడిఁజెందియుండి
యును లేదనువాక్యముఁ జేబల్కరు [illegible] దున్.
ఇ. దు. 1. 181.

చ. బుడుపులు గల్గు ఝుర్ఝరము బూనిన ప్రాణము
లుత్తరించు లేమిడి నొదవించు వేదనలు
మీఱఁగ ... రత్న పరీక్ష. 77 ప.

లేమిపడు. అ. క్రి. (లేమి + పడు) పేదపడు, పేదఱికమునొందు.

సీ. పల్లవుల్ తుది లేమిపడి యుంటిచాయరా మొగి
లంజెతల్లులు మూల్గినట్లు
కవిరా. 2. 84.

లేయము. సం. వి. అ. పుం. సింహరాశి.

లేయెండ. వి. (లేఁత + ఎండ) లేఁతయెండ, ప్రొద్దుటియెండ, బాలాతపము.

కం. లేయెండ వేఁడియయ్యును, దోయజషండ
మున కిపు తొలంగించు క్రియన్, నీ యలుక
పరుసనయ్యును, నా యెడఁదకు వేడ్క సేయు
నళినదళాక్షీ నైష. 8. 46.

కం. పసపుఁడిఁ డించు గిళలు గ్రక్కదలఁగ
లేయెండచాయఁ గడు నుగ్రమునై, యెదురం
గొందఱు గలరని, మదినించుక సరకగొనక
మదమున నడచెన్. నిర్వ. 6. 93.

లేలిహ. సం. వి. ఆ. స్త్రీ. అంగుళీసన్నివేశవిశేషము, అభినయభేదము, అభినయవిశేషము, ఒక విధమగు ముద్ర.

లేలిహము. సం. వి. అ. పుం. సర్పము, పాము.

లేలిహానము. సం. వి. అ. పుం. సర్పము, పాము. విణ. (అ. ఆ. అ.) మరలమరల నాలుకను జాఁచునది, లేక నాకునది.

లేలిహానుఁడు. సం. వి. అ. పుం. శివుఁడు.

లేవ. వి. గుఱ్ఱపు తలాటము.

సీ. ఒలితపుఁ బులు డిండిమలదాయ జాచెక్కడపు
గోవపని చొక్కటంపు లేవ.
చంద్రా. 2. 69

గీ. జిగికొలఁకు లేవ పాలాసి మొగసరియును, బూని
సాహిణి యొక కత్తలానిఁ దెచ్చె.
చంద్ర. 2. 16.

లేవంకి. వి. (లేఁత + వంకి) చిన్నకత్తి.

సీ. సిలుపలేవంకితో సిగ ... రాగామి పరిస్వప స్థితి
తేటపఱుపు ననియె. కళా. 4. 41.

లేవడి. వి. (లే + వడి) 1. అభావము; కార్శ్యము.

సీ. నిదురలేవడిఁ గొంపునెఱయు నగ్గ తోడఁ
బొడపొడియైన మైపూఁతతోడ.
ఐసి. 5. 60.

గీ. వేలుపుల లేవడులు కడువేగఁ దొలఁగఁ,
బడఁతుకల నెన్నడముల లేవడులు దొలఁగె.
అచ్చ. రా. బాల 77.

2. దారిద్ర్యము.

సీ. వెనుకముందఱ లేదు నెనరైన చుట్టాలు
లేవడి యొంతేని జీవనంబు. నైష. 1. 17.

కం. పేదల దానము సేయఁగ, లేదనఁ దానని మున్న
వాగు లేవడిచెడి, క్కెదనస్వప్నముల బున,
కేటఁయు ద్రోవగనె యొగిఁ పు హరి.
శేపధ. 1. 151.

ఉ. లేవడిమీఁద బాసలు లేనికతంబున నూర
కుండవన్, బోవమి నప్పసప్పలకుఁ బొవుట
వేఱుగఁ దోఁచెనేమొకో ...
శుక. 2. 175.

3. కష్టము.

గీ. వేలుపుల లేవడులు కడువేగఁ దొలఁగఁ,
బడఁతుకల నెన్నడముల లేవడులు దొలఁగె.
అచ్చ. రా. బాల. 77

విణ. అల్పము, కృశము.

రగడ. పొగడఁ బ్రాఁతియే పోనే లేవడి, సిగరు
బోఁడికా నెంతయు లేవడి.

రాజ. చ. 2. 149.

ద్వి. వెలుఁగు లేవడియైన మించు నడలినను,
వెలిచందనము నకుఁ గొలఁత దోఁచినను.
బస. పు. 4. 872 పం.

లేశము. సం. వి. అ. పుం. 1. లవము, అత్యల్పభాగము. 2. అల్పత్వము, కొంచెపుఁదనము. 3. అణువు. 4. రెండు కళల పరిమితిగల కాలము.

అత్యల్పకాలము. 5. ఒక విధమగు పాట (విల్యమ్సు).6. (అలం.) ఒకానొకయలంకారము.

శ్లో॥ లేశ స్స్యా ద్దోషగుణయో ర్గుణదోషత్వ కల్పనమ్. (చంద్రాలోకము.)

లేశోక్తము. సం. విణ. (అ. ఆ. అ.) సూచింపఁబడినది, జాడ చూపఁబడినది.

లేశ్య. సం. వి. ఆ. స్త్రీ. ప్రకాశము. (సూర్య) కాంతి (విల్యమ్సు.).

లేశ్యము. సం. వి. అ. పుం., న. ప్రకాశము, (సూర్య) కాంతి. (విల్యమ్సు.)

లేష్టుభేదనము. సం. వి. అ. పుం. మంటిగడ్డలు పగులఁగొట్టెడి పనిముట్టు.

లేష్టువు సం. వి ఉ. పుం. మంటిగడ్డ.

లేసికుఁడు. సం. వి. అ. పుం. ఏనుఁగుపై స్వారి చేయువాఁడు.

లేసు వి. (సం. లేశః) 1. చులుకన. 2. సులభము. (శ. ర.).

లేహనము. సం. వి. అ. న. 1. నాలుకతో నాకుట. 2. పెదవులతోఁ బీల్చుట.

లేహము సం. వి. అ. పుం. 1. పెదవులతోఁ బీల్చుట, కొంచెము కొంచెముగాఁ ద్రాగుట. 2. రుచిచూచుట. 3. నాలుకతో నాకెడుమందు, లేహ్యము 4. ఆహారము. 5. సూర్యచంద్ర గ్రహణములు సంభవించు పదిమార్గములలో నొకటి (విల్యమ్సు.).

లేహి సం. వి. ఈ. స్త్రీ. చెవులకొనలయందుఁ బుట్టెడి రోగవిశేషము.

లేహినము సం. వి. అ. పుం. వెలిగారము.

లేహ్యము. సం. విణ. (అ. ఆ. అ.) పెదవులతోఁ బీల్పఁదగినది, నాలుకతో నాకఁదగినది.

వి. అ. న. 1. నాకి యనుభవింపఁదగిన యాహార పదార్థము. 2. ఆహారము. 3. అమృతము.

లై

లైంగము. సం. వి. అ. న. పదునెనిమిది మహాపురాణములలో నొకటి.

లైంగికము. సం. విణ. (అ. ఈ. అ) 1. లింగము (గుఱుతు = అనుమాపకచిహ్నము) పై నాధారపడునది. 2. లింగసంబంధమైనది. 3. అనుమితము, ఊహింపఁబడినది.

లైంగికుఁడు. సం. వి. అ. పుం విగ్రహములు చెక్కువాఁడు.

లైంగేయుఁడు. సం. వి. అ. పుం. శివలింగమువలన జనించినవాఁడు.

ద్వి॥ లింగమధ్యములోని లైంగులు సరియె.
బస. పు 3. 84 పం.

లొ

లొంక = లోఁక. వి. గుహ; గుహాంతర్భాగము.

ఆ. గరణిపాలుఁ డంపఁ దురగంబు నచ్చోటఁ, గట్టి వాలుఁ గేలఁ బట్టికొనుచు, లొంకఁ జొచ్చె నాత్మ గొంకక వాలుఁడు. గదిసి దివియవట్టి వెదకుమాడ్కి. ద్వా 3 44.

లొంగ. వి వస్త్రాదిభాగము, మూల.

సీ. ... భయంబు లేక, కాలుగట్టుక చనఁగా బిట్టు నేతెంచు కుక్కల నొకలొంగ గొనక మాన. ప్రభు. 1. 93.

లొంగు = లోఁగు అ. క్రి. లోఁకువగు, వశపడు.

కం. ... సుమచాపునకున్ లొంగి మానసంబునఁ గొగడెన్ దశా. 2. 266.

ద్వి. తనువున వడఁకఁ జెంతను లొంగియున్న. కలవాణి సతి జూచి కలకల నవ్వి.
మృ. పి 2 73.

లొండు. వి. జలాశయవిశేషము, ఒకవిధమగు నీటిపట్టు.

కం. తిరుకోనము నూయి లోఁపయుఁ, జెలువు మడువు లొండు కుంట చెలమ సరియ కో, నెలు బుగ్గ వాఁగు దొనగం, వరి గుండము కాల్వ డిగియబావి దొరవులన్.
హంస. 4. 210.

లొంప. వి. అల్పగృహము, కొంప.

సీ. ... అల్పగృహము కొంప లొంపనఁ దగు ...
ఆం. భా. 3. 11.

లొంపి = రొంపి. వి. బురద, పంకము.

సీ. క్రొవ్విగుంటలు దక్క నుల్లలు చిక్కంగ
నివిరినఁ గొంగరాయుడికి మిడికి, కొరదయుఁ
గడిసె పాపర మల్లు ముచ్చుఁగి కొంచె
ముక్కున లొంపి గ్రుమ్మకొనియె ....
వేం. పంచ. 1. 294.

లొంపు వి. ఒకతెగ ([illegible]).

లొగ్గడి వి. కలగుండు, క్షోభము (శ. ర.). (సంకీర్ణము, కలిసిపోయినది. వా.)

జ : లొగ్గడిల్లు.

లొగ్గడిల్లు అ. క్రి. (√లొగ్గడి) కలగుండుపడు, క్షోభపడు (శ. ర.).

లొగ్గు = లొంగు, లోఁగు. అ. క్రి. వశమగు.

ఆ. సకలమైన రాజసంఘంబులకు లొగ్గి, యాత్మఁ
జో[illegible] కలికి యలికి, గారలమటించునట్టి
యైశ్వర్యములకంటె, నాకుఁ జూడ లేమి
నయము కృష్ణ. కుచేల. 2. 49.

చం. అదివఱకెల్లఁ దత్పుత్రి సుయజ్ఞుని యాజ్ఞకు
లొగ్గి భీతులై, యెదురుచుఁ దల్లిలేని ప్రజలో
యనముండిరి గాని నాగరల్, మరి నఱ
లే రాజునకు మాటికి వందనముల్ ఘటిం
పుచున్, వదనముఁ జూచి చేరి యనివారి
తులై తగఁ బల్కి రందఱున్.
ఉ. హరిశ్చ. 1. 78.

లొచ్చె = లొజ్జ విశే. కొఱఁతయైనది, తక్కువయైనది

శా. ... కీర్తనీయసుగుణస్తోమంబులం దేమియున్,
రామస్ఫూర్తికి లొచ్చుగాక సరియైరాజిల్లె.
హరి. పూ. 1. 30.

గీ. తక్కువ కొఱంత పొచ్చెము తగ్గు కుందు,
కొరవ లొచ్చు కొదుక యనఁ బొదలు
న్యూనము ... ఆం. భా. 5. 24.

చం. హరమకుటావతంసమగు నర్ధసుధాకరుఁ
డష్టమీనిశాకరుఁ డెదిరించి లొచ్చగుట
గానఁబడంగ నపాంగమాలికా, పరిచితకాళి
మన్నిటల పాళిఁ బైనిడి మోయఁబోలునీ,
సరణి ననన్ బొమల్ మెఱయు జన్యునికిన్
నెలవంక బాగునన్. చంపూరా. 2. 78.

లొజ్జ = లొచ్చె. విశే. తక్కువ.

మ. ... ఇచ్చెలు లెల్లన్ [illegible] లొజ్జె
సమగ్ర[illegible]. చమ. 2. 9.
(ముద్రి పా. లొచ్చె. శ. ర. పా.)

చం. .. లొజ్జుగాని ఒల్ దొనలను దొడ్డసింగిణులు
దూకొని వెన్కకు రాని బీరమున్, బొసంగ
[illegible] తొలిబొట్టిడు [illegible]డు
[illegible]కలన్. అచ్చ. రా. యు. 70.

కం. నానయు వెలుగును వేడ్కయు, లోనెర
యఁగ నలని మెచ్చి లొజ్జించుకయుం,
బూనని నెయ్య[illegible]
సామిఁ గన్గొని పలికెన్.
అచ్చ. రా. బాల. 178.

లొట = లొట్ట. విశే. అణఁగినది.

ద్వి. కొడుకు వేడకొ దాఁగ గలుతుగా నంపి,
కడు నుగ్రభుజగంబు గఱచినదనుచు, వెడ
యేడ్పు లేడ్పుచు వెదకుచు నందు, వెడలి
పోఁజూచెదో వేసాలు వన్ని, లోకంబులో
లేని లొట తాఁటకత్తె.
ద్వి. హరిశ్చ. ఉ. 1908 పం.

(లొటతాఁటకత్తె = బయటికి మంచిదానివలె అణఁకువ కలిగియుండునది, అని భావము.)

లొటకజిట్ట. వి. లొట్టకన్ను జిట్ట, పక్షివిశేషము. (శ. ర.).

లొటలొట. వి. 1. శీఘ్రముగాఁ బోవుటయందగు ననుకరణము.

కం. ఇటునటుఁ గనుఁగొని లోనికి, లొటలొటఁ
జని మంచమెక్కి లోలత నది తత్తట
మునఁ గూర్చుండిన నకుటిలాత్ముఁడు
కౌఁగిలించుకొని యిట్లనియెన్.
చంద్ర. వి. 3. 74.

2. పదరుటయందగు ధ్వని కనుకరణము.

కం. తొటతొట పుర్వులు దొరఁగఁగ, లొట
లొటమనుకొంచు నిండ్లలోనికిఁ జన ...
ఖల్లా 2. (శ. ర.).

జ : లొటలొటకాఁడు.

లొటలొటకాఁడు. వి. (√లొటలొట) లొట లొట యను ధ్వనిఁ జేయువాఁడు, పదరుఁబోతు.

కం. కుటిలుఁ డటంచరి జూడది, లొటలొటకాఁ
డాగడీఁడు లోభి ఖలుఁడు దుర్విటుఁడు
బటురోగి కర్కశుఁడు, మొటుకిడి బావనగరాసు
ముట్టకు మబలా. ప్రబంధ. 644.

లొటలొటమను. అ. క్రి. (లొటలొట + అను) లొటలొట యని ధ్వనించు. (శ. ర.).

లొటారము. వి. సారాభావము, సారములేమి.

చం. పతి యతికౌంగ్ల మెచ్చి యుపభర్తరతాప్తికిఁ
జేఁకువన్న, నమృతమగు ధైర్య మిచ్చుచు
వయో మగవాఁడవటంచు నెట్లు పుట్టితి
విఁక చేమి తిన్మభుజపటిష్ఠత లోన లొటార
మింతె నీ, వశలికిఁ గొంకనేలని భయస్థితి
మాంచి రమించుఁ దద్రతిన్.
శుక. 3. 161.

సా: లోన లొటారము, పైన పటారము.

ఉ. ... లోన లొటార మౌట మది లోఁకు
లెఱుఁగరె వేయునేఁటికిన్. తపతీ. 2. 23.

2 బొక్క, సుషిరము.

సీ. లొట్ట లొటారము లొత్తయంచనఁగను
శోభిల్లుమూఁడును సుషిరసంజ్ఞ.
ఆం. భా. 1. 146.

విణ. రిత, వట్టిది.

సీ. గుత్త లొటారంబు రిత్త బీడు, సొళ్లు
నాఁక్రాఖ్య శోభిల్లు ... ఆం. భా. 3. 15.

లొటిపిట(ట్ట) వి. ఉష్ట్రము, ఒంటె.

సీ. ఒంటె యనఁగను లొట్టియ యనఁగను
లొట్టె నాఁగ, లొటిపిట యనఁగను లొటి
పిట్ట యనఁగను లొట్టిపిట్ట యనఁ గప్పట్టు
నుష్ట్రము ... ఆం. భా. 2. 265.

లొటుక్కు. వి. కలఁగుటయందగు ననుకరణము.

కం. పిలిచిన గుండె లొటుక్కనఁ గలఁగుచు
వ్యాపారి వెడలఁగా నెటులనుచున్, దలఁ
చినచో వెఱవకుమని, నిలిచిన దార్ఢ్యమున
మానినీమణి వేడ్కన్. హంస. 2. 60.

లొట్ట = లొత్త వి. 1. మగకుఱి. (శ. ర.). 2. రుచ్యములగు పదార్థములను తినునప్పుడు నాలుక నంగిటఁ జేర్చి కలిగించెడి ధ్వని (శ.ర., వా) 3. పల్లము (శ. ర.). 4. రంధ్రము, కన్నము.

గీ. వామనుఁడు దర్భగిండిలో వారిధార, కడ్డ
మై యున్న శుక్రుని యక్షిఁ బొడువ, మిట్టి
పడి కన్నుపోయిన లొట్టపోయె, ననుచు
నగుచును జేసాఁచి యడుగుటయును.
దశా. 5. 108.

(లొట్టపోయెను = కన్ను మే[illegible] ము)

విణ. 1 అణఁగినది

ద్వి. బుఱ్ఱముక్కును లొట్టపోయినకన్ను.
ద్వి. హా[illegible]. ఉ. 108. [illegible] పం.

2. నిస్సారము.

ఉ. లొట్ట యిదేటిమాట ... చాటువు.

జ : లొట్టకంటివాఁడు, లొట్టకన్నుజిట్ట, లొట్టకాయ, లొట్టవేయు.

లొట్టకంటివాఁడు. వి. (√లొట్ట) క్షీణాక్షుఁడు.

గీ. .... లొట్టకంటివాఁ డనఁ [illegible]
మథవ. ఆం. భా. 2. 150.

లొట్టకన్నుజిట్ట = లొటకజిట్ట వి. (√లొట్ట) పక్షివిశేషము. (శ. ర.).

లొట్టకాయ. వి. (లొట్ట + కాయ) మగకుఱి.
శ. ర., (బ్రౌ. వా.)

లొట్టపోవు అ. క్రి. అణఁగు.
(వ్యవ.) వానికి కన్ను లొట్టపోయినది.

లొట్టవేయు అ. క్రి. (√లొట్ట) రుచ్యములగు పదార్థములను భుజించునపుడు నాలుక నంగిటం జేర్చి ధ్వనిపుట్టించు (శ. ర.)

లొట్టి. వి. కల్లుతీసెడు ముంత.

మ. మొలచుట్టు వ్వడదోలు దాన నగు ఒల్కొ
కానయుం గొంతెకత్తులు నూఱుకున్ ముసలంబు
వామభుజమందున్ దానికిర్వంకలన్, గలు
లొట్లొండెడఁగట్లఁ నిచ్చిన పిఱుందం గొమ్ము
కాళ్ళందమున్, దల గోరాముకిగడ్డమున్
వరఁ గ్రొత్త కాలము దెప్పుకున్.

చెన్న. 5. 252.

సీ. కల్లు లొట్టెఁడు ద్రాగి కైపెక్కి తెలియక
వదరుచుంతనె శాస్త్రవాదిగాఁడు. సేం. 4. 7.

జ : లొట్టిముచ్చు.

లొట్టిపిట్ట(టు) వి. (లొట్టియ + పిట్ట) తె. ఉష్ట్రము.

కం. పినుమిఁక మొద్దును గాడిద, నెఱపోతును
లొట్టిపిట్ట నెక్కిన వన్నెఁకాఁడును విచ్చియు
నువ్వులు గలఁ దినఁ గననగుఁ గీడు వసుమతీ
వంతికకా. ద్వా. 9. 77.

లొట్టిముచ్చు. వి. (√లొట్టి) త్రాగుఁబోతు. (శ. ర., బ్రౌ.)

లొట్టియ = లొట్టె వి. ఒంటె.

ఆ. బలిమిఁగొనిన ధనము పదివేలు లొట్టియల్,
పెట్టికి రాఁగ వైరిభీకరుండు, వచ్చె నకులుఁ
డధిక వాహినీపదహతిఁ, గల్లడిల్లుచుండ ధరణి
తలము. భార. సభా. 1 267.

చం. మఱిమఱి యాముశేనుఁగుల మావుల లొట్టి
యలం గడిందిగా, మఱుమొనరించి హెచ్చ
రిక నూల్కొనఁ దేరులు పిండిసేయుచున్.

అచ్చ. రా. యు. 131.

సీ. ... లొట్టియ నాఁగను లొట్టె నాఁగ ... ...
కన్పట్టు నుష్ట్రము ... ఆం. భా. 2. 265.

జ : లొట్టిపిట్ట.

లొట్టె = లొట్టియ.

జ : లొట్టెనుఁగు.

లొట్టెనుగు. వి. (లొట్టె+ఏనుఁగు) ఒంటె.

సీ. అర్థించినది యేమి యనిన నా లొట్టెనుఁ
గొప్ప నామెడ శతయోజనప్రమాణంబగుట
కోర్కి వాణీశ నావుడు ..

భాం. శాం. 2. 82.

కం. లొట్టెను గంతపొడవున దట్టముగా వెలుగు
వెట్టఁదగు నూరులకుం, జుట్టును దిరుగఁగఁ
జేలకు, నట్టిపొలము మేసెనేసి యగు బందె
గొనన్. విజ్ఞా. 3. 5.

సీ. అలరును లొట్టెనుఁ గన మహోష్ట్రాభిధ ...

ఆం. భా. 2. 265.

లొడపెట్టు స. క్రి. ద్రవద్రవ్యమును చేతఁ గలపెట్టు (శ. ర., బ్రౌ.)

లొడలొడ. వి. 1. కాఱుటయందగు ధ్వని కనుకరణము. (శ. ర., బ్రౌ.)

(వ్యవ.) కత్తి తాకి నెత్తురు లొడలొడ కాఱుచున్నది.

2. వదరుట మున్నగువానియందగు ధ్వని కనుకరణము.

(వ్యవ.) వాఁడు లొడలొడ మాటాడుచున్నాఁడు. విణ. వదులు, బిగువుకానిది. (శ. ర., బ్రౌ.)

లొడిత. వి. లొడితిలి, ప్రాదేశము.

గీ. వాసిదయ్యము నీవె వెయ్యేసిమైన, తలలుఁ
జేతులుఁ గన్న లజ్జలును గలిగి, యలర
లొడితెఁడు మగవాఁడ వగుచు నేల, యెల్ల
నాఁగుదువని మిన్కు లెన్నఁగదవె.

అచ్చ. రా. యు. 159.

సీ. లొడిత యంచనఁగను లొడితిలి యంచన
జుట్టి యంచనఁగను జుత్తి యనఁగఁ బ్రాదేశ
నామమై పరగు ... ఆం. భా. 2. 140.

లొడితిలి. వి. లొడిత, పరిమాణవిశేషము.

లొడుగు వి. ఆవుమెడకు కట్టెడు ఘంటావిశేషము. (శ. ర.) విణ. దీనము (బ్రౌ.).

లొడ్డ. వి. రొడ్డ (శ. ర.).

లొడ్డు. విణ. ఒడ్డు (శ. ర.).

లొత్త=లొట్ట. వి. సుషిరము, రంధ్రము.

సీ. లొట్ట లొటారము లొత్తయంచనఁగను తొఱ్ఱిల్లు
చుండును సుషిరసంజ్ఞ.
ఆం. భా. 1 146

(పల్లము శ. ర.)

లొద్ద. వి. ప్రోవు, రాశి.

ద్వి. అమృతంపు ముద్ద తియ్యంబుల లొద్ద విరి
వాలుల [illegible] విబుధుల పంట
పన. 2. 115 భా 1 పం.

సీ. గుబురు గుమురు గుంపు గుమిగమి పిండు
మొత్తము తెట్టె పైకము దాఁటు లొద్ద,
తుటుము మొల్లము మొల్లమి తుట్టె వర్గ
ననగ వర్గము తగు .. ఆం. భా. 2. 100.

లొద్ది. వి. లోయ.

గీ. లోయ యన లొద్ది యనఁగఁ బొల్పొందు
చుండు, నచలమధ్యధరాఖ్య.
ఆం భా. 2 31.

లొద్దుగు. వి. (సం. లోధ్రః) గాలవము, ఒక జాతి చెట్టు. (దీనిభేదములు ఎఱ్ఱలొద్దుగు, తెల్ల లొద్దుగు.)

సీ. గోఁగులు రేఁగులు క్రోవులు మోవులు
మద్దులు నిమ్మలు లొద్దుగులును.
అచ్చ. రా సుం 25.

సీ. కడపకొడిశె పాలకొడి యెఱ్ఱలొద్దుగు చిరి
శేఁకు లొద్దుగజీడిపాల. హంస. 4. 11.

లొబ్బస. వి. లలంతికావిశేషము, హారవిశేషము. (శ. ర.)

లొల్ల. వి. దున్నినవేల మిట్టపల్లములు లేకుండఁగ సరుదునట్టి బల్ల. (శ. ర., బ్రౌ.)
జ: లొల్లకాఁడు

లొల్లకాఁ(గా)డు. విణ. (√లొల్లి) దరిద్రుఁడు

గీ. చల్లఁగాఁ జేతికాసెల్ల డుల్లి లొల్లకాఁడవై
యిఁకనైన నీ కాఁపురంబు, బ్రదుకు వని
విచారింప కీపనికిఁ జొరఁగఁబడిన వానికి
నెఱడి భాగ్యబుద్ధి. నిరం. 2. 128.

సీ. .. తండ్రి గడియించినట్టి విత్తంబు పోవ,
లొల్లకాఁడయ్యె నవ్విప్రవల్లభుఁడు.
శుక. 4, 111.

లొల్లి. విణ. తఱచు, ఘనము.

క. లొల్లియగు వగల ద్రొక్కుచ, నిల్లుగ్గులు
గానవచ్చు హృదయములోనన్, మల్లామడి
యగు మ[illegible], మె[illegible] గూర్చుఁ డెఁ
దాల్చి మినుకు కనఁగన్

ఉ హరి. 5 168. (శ. ర. వీరేశ. పా. వెల్లియగు. వావిళ్ల పా.)

లో

లో¹=లోపల. ప్ర. ద్రు. షష్ఠీవిభక్తి ప్రత్యయము.

1. నిర్ధారణార్థకము.

కం. ... వారిలో విశ్రుతకీర్తి నెపించెఁ దుర్య
సుఁడు గుణశ్రేష్ఠుఁడై. ఆము. 1. 22.

చం. దీనిఁ దాల్చి యిప్పటులలోఁ గనఁ
గొను మహామహిమానుభావముల్.
పారి 1. 61.

2. అధికరణార్థకము.

చం. అడఁగి యంతలోన సంపన్నములన్ సమ
కూర్చు ... పారి. 1 61.

సీ. ధ్రువ వసిష్ఠాగుంధతులఁ గనుచూపుయయుఁ
గావనివాఁ డేఁటిలోనఁ గడచు.
జై. భా 6. 98

3. అపాదానార్థకము.

చం. ... నూతిలో, వెలువడఁ గోమలిం దిగిచె
విశ్రుతకీర్తి యయాతి ..
భార. ఆది 3. 144.

లో². వి. లోను, లోపల శబ్దముయొక్క లుప్త శేషము (అంతఃకరణము).

ఉ. .. అవు లెవ్వరిని యూరడఁబోక సుదంత లో,
గుందుట మానె జాంబవతి కోప మడంచెను
మిత్రవిందయున్. పారి. 1. 69.

చం. ... పఁగె లో, నొగులుచు నొక్కఁ డొక్కఁడ
యునుండు ననన్ ... వసు. 4 9.

(అంతర్భాగము.)

మ. దలమై లో వెలిఁ దానె యన్నిఁట జెలిసె
న్నారాయణంబు .. ఆము. 6. 11.

కం. కరువువఁ బూరితమై లో,హాఁసము లోఁ
గాలినట్టు లంగజు [illegible] ను
విముఖ్మగఁ, గరఁగియుఁ బొడవఱక లోనఁ
గాలుచునుండెన్. కు. సం. 5 578.

లోకి = లోనికి.

గీ. దీనిఁ దగిలించుకొనవలెఁ గీయ్య విలుతు,
దురము లోనికి నేఁడు ముద్దుగ నటంచుఁ,
దలఁచునంతటిలో జాణతనములాడి, లోఁ
బఱచి వానిఁ దోడ్తెచ్చె లోలనయన.
హంస. 4. 49.

లోఁక. వి. లోపలిప్రదేశము.

కం. ... మ్రాఁకుంకుఁ జేగి యేఱుల, లోఁకలఁకుం
జనిరి దీవిలోపలఁ గలయన్.
దశకు. 10. 65

లోఁకువ. విణ 1. అధీనము, వశము.

ఆ. చెట్టుబట్టుదనుకఁ జేలోఁకువై యుండు,
రంతఁ దాడుగట్ట నగడుగంద్రు.
వేమ. 2. 564.

2. తక్కువ (శ. ర).

లోఁగడ. వి. (లోను+కడ.) 1. అంతరాళము. దేశములయు కాలములయు నడిమిభాగము.

కం చెడవిఱిగియడలిఁ బడి యొక, నెడ గట్టుల
తుదలఁగోటి యిడి లోఁగడకున్, దడుకు
వొడిపించి యాకుల,గుడిసెల వసియించె
మంత్రి గురుభటయుతుఁడై. ఆము. 3. 17.

2. గతకాలము. (శ. ర., బ్రౌ., వా.)

లోఁగన్ను. వి. దే. (లోను + కన్ను) అంతర్దృష్టి, జ్ఞాననేత్రము.

వ. ... ముక్కంటి లోఁగంటం గనుంగొనుచు
నిశ్చల ధ్యానయోగాను సంధానంబున మాధు
ర్యంబు భుజించెనో ... కాశీ. 2. 44.

లోఁగలి = లోఁగిలి. వి. దే. (లోను + కలను)
1. గృహము (శ. ర). 2. గృహాంతర్భాగము.

చం. నటవిటకాంద్ర పాళిను జారుల చెంతము
వేశ్య లిండ్ల లోఁ,గటను మిటారి తొత్తుల
తెగన్ ననగూఁటుల వీడుపట్టులన్, బటు
వగు జూదగాండ్రకడఁ బ్రల్లదకాండ్రెడ
[illegible]
పోకడవెట్టుకొనెన్ మదంబునన్.
భల్లా. 3. (శ. ర.)

లోఁగించు. స. క్రి. (√లోఁగు) లోఁగఁజేయు, లొంగఁజేయు.

ద్వి. దీకొని హరివానిఁ దిణిగించివైచి, పైకొని
జఠరంబుఁ బట్టి లోఁగించి.
ఆ. మ. క. 3. 151 పొ. 26 పం.

లోఁగియాడు. అ. క్రి. (లోఁగి + అడు. స్వార్థమున అడు:) లోఁగు.

చం. మగఁడపరాధియై కుచము మక్కువనంట
గటాక్షమాలికల్, చిగురుకొనంగఁ జూచె
నటు చిట్టునఁ గోపముతోడఁ బ్రోడ
యుం,పుగ నగలొందు మేలయిన ముచ్చట
పల్కియు నంత వింతగా, మగువయుఁ
బ్రీతిఁ బూనె నవమన్మథకేళికి లోఁగి
యాడుచున్. గంధ. 1. 160.

లోఁగిలి = లోఁగలి. వి. దే. (√లోను.)

1. గృహము, ఇల్లు.

సీ. అంతఁ బోవక యవి యాగోపముఖ్యులోఁగిటి
లోని కుటిలి యక్కేళిలీల.
హరి. పూ. 6 138.

ఉ కౌఁగిటి కాసచేసి నొడికారితనంబున
నిమ్నఁ దేల్చి రా, రాఁగొఱగానివాఁడనయి
రామలలో నగుఁబాటు దేను నీ,కేఁగలుగంగ
సంపదల కేల విచారము పద్మగంధి నీ,
లోఁగిటఁ జేర్పనే యుభయలోకసుఖంబులు
నన్నుఁబొందినన్. ఉ. హరి. 1. 64.

గీ. ... దారువర్మ్మని లోఁగిలి దఱియఁజొచ్చి.
దశకు. 3. 77.

2. ఇంటిలోపలి భాగము.

సీ. కేశవస్వామి లోఁగిలి పరామర్శించి కాల
భైరవదేవుఁగవను జూచి. కాశీ. 2. 41.

కం. లోఁగిటికి రాని రూపముఁ, గౌఁగిటికిన్
రానిపొందుఁ గాఁరింపంగా, మూఁగిన
కుసుమశరఁబులఁ, జేఁ గఱకఱనందె నతివ
చిత్తంబంతన్. ఉ. హరి. 5. 101.

3. వాస్తు: ఇల్లుకట్టు స్థలము.

ద్వి. ... లోఁగిలి యన వాస్తుసంజ్ఞయై తనరు
చుండు. అం. భా 223.

లోఁగు = లొంగు. అ. క్రి. 1. వశమగు.

ఉ. బాల విరాళి నిట్లుసుమబాణశరాళికిఁ
జంద్రచంద్రికా, పాళికి సన్నగాలికిని భావజు
తేజివయాళికిన్ రవో, ద్వేలమదాళికిన్
బ్రసవదీప్తవనీఋతుమౌళికిన్ సదా, లోలత
గుట్టుపట్టగల లోఁగి వచింపుము నార్తిఁ
జెందఁగన్. ఉ. హరిశ్చ. 444.

వ. ... వ్రేఁగి లోఁగువారును గంది కుందువారును
వ్రాలి కూలువారును వెఱచి వఱచువారును
నై పలుదొసంగుల నెసంగుచుండి రప్పుడు.
అచ్చ. రా. యు. 364.

ఉ. ... ఎవ్వానికి లోఁగ కెంత తొరవచ్చినఁ
గాచెద నిన్నుఁ గూరిమిన్.
హరిశ్చ 4. 108.

2. అడఁగు; అడఁగారు, నశించు.

కం. లోఁగుఁ దరమైన సోదరుల, నాఁగిన శకు
నంబ తలఁచు నడుగడుగునకున్, డాఁగఁ
గెల వరయు ... కు. సం. 5. 49.

గీ. తపనుఁ డుదయింపఁ దద్బింబదర్శనమున,
లోకపాతకపటలంబు లోఁగి పఱచి,
యతఁడు గ్రుఁకినఁ జనుదెంచె ననఁగ బర్వి,
యంధకారంబు జగమెల్ల నాక్రమించె.
కాశ. 4. 89.

ద్వి. లోపలు వెడలక లోఁగినవాని, లోవక
చొచ్చి లోలోనఁ గ్రుమ్మియు ను
హరిశ్చ. పూ 609.

కం. మూఁగిన ఘనములు తాఁకిం. గ్రాఁగినధరణీ
త[illegible] సెకలెల్లన్, లోఁగఁగ గుంభ
ద్రోణముఁ, గాఁ గురిసెం బాము వ్రేఁగట్టిన
తేపన్. విప్ర. 3. 61.

3. ఉడఁకువకలవాఁడగు, వినయవంతుఁడగు.

ఆ. [illegible] శాంతిమై
నూరకున్న జూచి వారి వెఱచి, లోని
కెఱుకపేసి లోఁగుచు [illegible] ద, న్నను ప
నరిగె నృపగృహంబు సేర.
భార. శాం. 6. 263.

కం. ఆ లో నాలోలశిఖి, జ్వాలోపమకోపశీలి
వాలి వడిం బాఱ, తాలోచితుఁడై సృపసతినై
లోఁగెడు నా[illegible]యిన్ దురాలోచనుఁడై.
చం. రా. 6. 25

4. క్రుంగు.

దండకము మనుష్యశరాకాసి బల్ కూటువల్.
మోవఁగాలేం పెన్ వ్రేఁగుసన్ లోఁగు
నమ్మన్నుఁబూఁబోఁడికై ... సీలా. 2. 41.

5. వెనుదీయు, సంకోచించు.

ఉ. లోఁగక సంగరస్థలములోనఁ బరాక్రమ
కేళి చూపుచున్, మూఁగిన దైత్యదానవుల
మొక్కల ముక్కవఁ జక్కు చేసి తా, నీఁగల
తిండిగాఁ జదిపె వేపున నచ్యుతపూర్వ
జుండుపై, నాఁగలిపాఁచి రాఁ దిగిచి నాగ
రథాశ్వపదాతి సంహతిన్.
ఉ. హరి. 6. 151.

మధ్యా. ... నిన్నుఁ బోరిలో నోర్వఁగా నున్న
వీరుండ నొండు దక్క లోఁగక చక్క
నిలుము. భార. ఆది. 7. 200.

ఉ. తాఁగడు వేగిరించెఁగద [illegible] నీవు నెఱుంగ
సిగ్గునన్, లోఁగుచు సి[illegible]నుండి యుఁక
లోనుగ నొల్లక పట్టఁబట్టఁగా, నేఁగుమఁ
గోరు నీ బలిమి నీప్సితసిద్ధ వీపుగావే
రా, డాఁగుట దీనిపేరు నిబిడం బిది జాలిక
కెల్ల నాత్మలోన్. ప్ర. భా. 5 1

6. జంకు, భయపడు.

గీ. విరహవిభ్రాంతి నొక్కొక్క వేళయందుఁ,
గనకవల్లిక శ్యామల కతన నవ్వు, దెవ్వఁడో
యొక్క మాయావి యేఁగుదెంచె, నంతి
పురమున కని లోఁగి రబ్జముఖులు.
నైష. 8 26.

చం. ... చిగురుఁగెందముల సిరిగయాళికిన్ వెలా
హంగుళిరాజదుర్గనిసరాళికి వాళికి లోఁగి
యంత్రలోన్ వసు. 2 119.

సీ. తెరలు ప్రావిప్రావఁగ దీపించు పులుఁగు
మరి లోఁగుఁ జందురుమచ్చ యట్టి తూలాడు
పడగల తుదల తాఁకున నుల్కి వారి తేరి
హయములు [illegible]
శ్రీరం. 4 998.

7 పరితపించు, బాధనొందు.

వ. ... సర్వాంగసర్వస్వములును బావనఁ దోడు
తోడం దొరలఁగు మందరగండశైలంబులు
డాఁకిన లోఁగువారును పరావ. 7. 59.

కం. వేలాగుల నన్యవధూలోలుఁడవై నాన
యుడిగి లోఁగెదు ధరణీ, పాల విను "కాము
కన్యకు,తా లజ్జా" యనెడు నుడువు తుది
నిజమయ్యెన్. రసి 3 113.

సీ. తనదిక్కు లేమికై తల్లడిల్లుచు నాత్మలోపల
మిక్కిలిలోఁగి లోఁగి. మొ రా. సుం 41.

8 చొచ్చు

(మహావనము) సీ. లాఁగలఁబుట్టల లోఁగినశిఖల
భుజగముల నుల మ్రింగుకొనుచు.
భార. అర. 2 151.

ఉ. .. వాఁడు వచ్చునా, లోవివరాంతరమ్మున
నకు లోఁగిన మత్కుణనాథుఁ గానక ...
నా. పంచ 1. 323.

గీ. భంగమున దాఁగి పంకంబు పాల లోఁగి,
సరసులకుఁ గాక యెఱుకలు సడల నెంచు,
తేఱుమ జడాశయంబుల నెపుడు మెలఁగు,
కుకవినికురుంబముల లెక్కఁగొనఁగ నేల.
రసిక. 1. 14.

9. లోపలికిఁ బోవు.

సీ. అజ మొకం డడవిలో నరుగుచుఁ దాఁ గర్మ
ఫలమున నూతిలోపలికి జాఱి, లోఁగెడి
ఛాగి నాలోకించి కామియై కొమ్మనదరిఁ
గొంత గూలఁద్రోచి. భాగ. 9 568.

సీ. జాఱుపయ్యెంటతోఁ జంటిరైకయు లోఁగ
గమనంబు గుబ్బచన్నులతోడ
దశ 8 44.

జ. లోఁగించు, లోఁగియాడు, లోఁపు.

లోఁగొను స. క్రి. (√లోన + కొను) 1. లోపలికిఁ దీసికొను.

సీ. కన నెంచువాని లోఁగొనుట నావర్ణంబు
నెమ్మొగం బగుట సాధింపఁ గలదె.
ఆము. 2. 30.

(వశపఱచుకొనుట అని రెండవయర్థము)

ఉ. వేల నతిక్రమించి లయవేళ మహాబ్ధివిలోల
మీనక, ల్లోలకరాళమై జగము లోఁగొన
వచ్చినమాడ్కి ఖడ్గ జిహ్వాలభుజాభుజంగ
వలనాకులమున్ బటహాది నిస్వనా, భీలముగాఁ
గడుంగడఁగి పేర్చె నిశాచరసేన త్రోచు
వన్. భా. రా. యు. 529.

ఉ. లోకము లెన్ని యన్నియును లోఁగొని
యుండ దవలేమిఁ జూపు నీ, యాకృశమధ్య
భాగ మిపు డీక్షణలక్ష్యము గాదటంచు నే,
నోకమలేశ లేదనుట యుక్తముగాఁ దల
బ్రహ్మఁ గన్న నా, లోకముతోడి పాక్కిలికి
లేమి ఘటిల్లెడు నట్లు గావునన్.
కవిక 6 201.

2. వశపఱుచుకొను.

ఉ. వీంగు నపారసత్త్వగుణవిస్ఫురణన్, ...
తద్దయున్, లోఁగొని పేర్మితో నఖిల
లోకములుం దగఁ గాచుచున్న వే,దాంగు
ననంతు విష్ణుఁ గమలాధిపు సంస్తుతిఁ దేల్చి
సమ్మతిన్. కు. సం. 1. 4.

చం. ... లలితానవేందుమండల పరిశోభితామృత
విడంబిత సస్మిత సుప్రసన్నతా, ఫలరుచిర

ప్రదాశముల భామినిభర్తమనంబు లోఁగొనెన్.
భాగ. 3. 510.

గీ. మోహినీకాంత సౌందర్యమును గణింప, నసుర
వరులనె లోఁగొన్న పసవలిరె.
దశా. 2. 298.

క. మను ధర్మముఁ గాని మాటవు లోఁగొని
యనఘుఁ [illegible] నాడఁ [illegible] [illegible]. 1. 44.

[illegible] [illegible]ముగా దలఁచు

వ. . . . [illegible] గాంభీర్యశాలురు సంక్షోభమునొందు
వారి నెచటన్ లోఁగొంచు వర్తిం రే.
పారి. 4. 29.

ద్వి. [illegible]గక చేసితి నెల్లతప్పులను, మఱచి
లో గొని నన్ను మన్నింపు మనుచు
ద్వి హరిశ్చ పూ. 1 08 పం.

ఉ. లోఁకము తల్లడిల్లు నిఁక లోఁగొనవే రఘు
[illegible] [illegible]గా, నీకడలి స్వైనుం గొలున
నిప్పుడ వచ్చునటంచుఁ బల్కఁగన్
రామ. 7. 1[illegible]3.

4. [illegible] సైరించు.

సీ. తానేమి బిడ్డలఁ గానదా సవతాలికొడుకు
తప్పొకటి లోఁగొన్న నేమి
కాశీ. 4. 266.

ద్వి. లోఁబత నా తప్పు లోఁగొని మనసు, బాలి
ప్రోవిడిచి యూహాప్రమాణ్యలక్ష్మి, వెమ్మదిఁ
గైకొని నెలఁ మహాప్రజల, నిమ్ముల రక్షింపు
మిఁక. హరిశ్చ. ఉ. 2726.

చం. [illegible]శేఖరుం దతఁడు ... అమ్మహా,
పురుషుని శాస్త్రయింపుము విఘుఁడును నీ
దగు తప్పు లోఁగొనున్.
భార. అర. 6. 209.

లోఁచే. స. క్రి. (√లోఁగు) లోఁగఁజేయు
వశపఱుచుకొను.

సీ. అదితిపుత్రసయాఁచి హాలహాలంబును లోఁచి
హాటకవహుగర్వ ముజ్జూఁతలూఁచి.
కళా. 1. 76.

చం. కఱఁగసఁగట్టిపట్టి కుడుకల్ దలఁగించి
మృగాలినెల్లఁ గ్రన్ననఁ గనిపించి పో
విడిచినన్ వెఁవొప్పఁగఁ బాటి మూఁగి
మూఁగి సిగడి లాఁగ పట్టుకొనెఁ [illegible]గాఁ
వెనువేఁటకుఁ పులిన్, వినుతపరాక్రమఁ బులగు
వేఁటనివంగులు రాజు మెచ్చఁగన్.
చిత్రభా. 3 148.

గీ. దైత్య [illegible] మాయ తెన్ని
తేఁ [illegible] చేర్చు రెట్టివాని, నైన లోఁతు
[illegible] నైన వధికవృత్తిఁ, జొత్తుఁ [illegible] గనలఁతు
లెచ్చోటనైన
హరి [illegible]. 3 24.

లోఁజెయ్యి = లోఁజే వి. (లోను + చెయ్యి)
అఱచేయి

కం. లోఁజెయ్యన వఱచెయి యనఁగాఁ జెల్లును
నేళ్లు రెండు కరతలము[illegible]న్.
ఆం సం. సూచ 21.

లోఁజే(యి) = లోఁజెయ్యి వి. (√లోను)
1. సూక్ష్మ [illegible] [illegible]

ఉ. ... లోఁజేవడ నిత్య దూర్వాసిని [illegible]
యం[illegible] నవ్వఁజేయనే [illegible]
నను గావుమటంచును [illegible]
[illegible] 3 14.

2. అఱచేయి

సీ. పెదచేతలోఁ జేతఁ బుడమియు నాకాశ
మడుతు మే పొడిపొడియగుచు రాల.
సితావి 2 161.

సీ. పతిసౌమిత్ర దిని యువ్వ్యపతిక లోఁజే [illegible]
కలుషచిత్తుని వన్ని గడుగలేదు
రుక్మా 2 14

లోఁజేయు. స. క్రి (లోను+చేయు.) 1. ఆత
రంగికునిగాఁ జేయు

గీ. తానవంబుగ దోఁజేయు వానిమంత్ర,ము
వలు వేగమె లోఁజేయఁ జనదు ..
ఆము. 4. 261.

2 వశపఱుచుకొను

గీ. తనకళత్రంబు లోఁజేసికొనుట యెఱిఁగి,
యమితనేత్రము లొసఁగె గౌతముఁడుఁగాన.
దశా. 2. 41.

సీ. తృణముగా లోఁజేయు నెంతటివాని నీ
నీలాలముంగురు నీలవేణి. విజ. వి. 1. 16.

లోఁడు న. క్రి. వ్రేలులోఁతగువానితో కెల్లగించు. (శ. ర.).

లోఁతిఁడి విణ. (లోఁతు + ఇఁడి) లోఁతు లేనిది (శ. ర.).

లోఁతు వి. 1 అగాధత్వము, నిమ్నత,

సీ. శరనిధుల్ లోఁతుసూప రసాతలము దోఁపఁ
జిలువరాచెలులకంటులు చలించె
ఉ. రా. 2 44.

సీ. కడలిరాయల లోఁతు గన్న గబ్బి.
మను. 5 47

సీ. తనలోఁతుపాఁతుసైతము గానరాఁ గూర్మిఁ
గలసిన మొగమాటకాని వదలి
వరాహ. 1. 32.

(ఇట గాంభీర్యమని రెండవ యర్థము.)

2. గాంభీర్యము, గుట్టు

చం. ఎదిరి మనంబు లోఁ తెలియఁగ కేమిటి కీవల
వంతఁ దల్లడించెదు ... సారంగ. 2. 101.

ద్వి. మఱి యంత బసవన్న మనసులోఁ దరయఁ,
బోఁచి గిన్నెరుప్రాణమును దమలోన,
డాఁచుడు ... పండితా. దీక్షా 82 పు.

(గంగ) వ. ... మానిని యన లోఁతుమానక
గరితయన నడిచప్పుడుసేయక ముగుదయన
బయలువడక ... భాగ. 9. 230.

(ఇట నిమ్నత్వమని రెండవ యర్థము)

విణ. 1. పల్లము, నిమ్నము.

సీ. శీర్షంబు పలుఁదయై చెక్కిళ్లు లోఁతులై ......
కాశీ. 6. 41.

చం. ...అతఁడప్పుడు ముందటనుయ్యి వెన్కలోఁ
తగు గొయి యున్నలాఁగయినఁ దల్లడ
మందె నతండుమేనుతోన్. విక్ర. 2. 81.

2. గంభీరము, గూఢము.

మ. ... విద్వన్మణీ, భజనప్రావక పాదపంకరుహా
మీభావంబు లోఁ తంచు నీ, రజనాభుం
బ్రణుతించి చెప్పుడు గభీరప్రౌఢసూక్తంబు
లన్. కళా. 5. 185.

జ : లోఁతిఁడి

లోఁబట్టు వి. (లోను + పట్టు) లోపలిభాగము,
అంతర్భాగము

ఉ. చుట్టి బిగించి పట్టి పురమూదన యీ గర
ళాగ్నిఁ గంధరా, ఘట్టమునందు నిల్పు మతి
గాక దిగంబడనిచ్చితేని లోఁబట్టున నున్న
లోకముల భస్మముసేయు వెలార్చితేని
వెల్పట్టుననున్న లోకముల భస్మముసేయు
నిజంబు చెప్పితిన్ భీమ 4. 64.

లోఁబడు. అ. క్రి. (లోన్ + పడు) 1. వశమగు,
అధీనమగు.

చం. అడరిన దానవుండు గరుడాకృతిఁ గైకొని
మాయతోడ లోఁ, బడ భుజగంబులం బొదివి
పట్టి చయంబున మ్రింగి యుప్పుచే,డ్పుడు నరు
పట్టి కఁరముఁ గృపాణమునం దెగవైవ ...
భార. భీష్మ. 3. 105.

గీ. కినిసి పాణి నాళీకంబు సోనుపుటయును,
వంత లోఁబడ కతియు మోహప్రకటన,
మాని తన్ననిచిన యతి మానతుంగ, తరుణి
నెనసితోన గ్రహణగోచరతఁ దొలఁగె.
హ. న. 2. 47.

కం. మీకింత వంది కంద భ,యాకులతం బొంది
నిర్గతైశ్వర్యులరై, రాకుఁ గారణమేమి
త్రిలోకాహిత దనుజతతికి లోఁబడరువరే.
కు. సం. 4. 365.

2. అడఁగు, క్రుంగు.

గీ. ప్రళయజలనిధిక్రింద లోఁబడినయట్టి, యుర్వి
దంష్ట్రాంకురంబున నుద్ధరించి.
శివరా. 1. 64.

3. హీనస్థితినొందు, దైన్య మొందు.

కం. భూకాంత నీరువట్టుకుఁ, గాక వదన మిఱు
రింపఁగాన్పించిన పం, డ్లోకానన వెలి

పుచ్చులు, లోకమ్ముల గాచె నిట్టులోఁబడె జనముల్. వరాహ. 10. 30.

లోఁబఱచు స. క్రి. (√లోఁబడు) వశముఁ జేయు.

వ ... అమృతాశనవైరుల లోఁబఱచి ముంచుచు ... ఉ. రా. 2. 61.

లోకంపృణము. సం. విణ. (అ. ఆ. అ.) లోకమును నిండించునది, లోకమంతటను వ్యాపించునది.

లోకకంటకుఁడు. సం. వి. అ. పుం. లోకమునకు బాధ కలిగించువాఁడు, దుర్మార్గుఁడు.

లోకకథ సం. వి. ఆ. స్త్రీ. సర్వసాధారణమైన పురాణకథ, నీతికథ, జనులందఱు నెఱిఁగిన పురాణగాథ.

లోకకర్త. సం. వి ఋ. పుం లోకమును సృజించువాఁడు, భగవంతుఁడు.

లోకకల్పము సం. విణ. (అ. ఆ. అ.) 1. కొంచెము తక్కువగా ప్రపంచమువలె నున్నది. 2. లోకముచే గౌరవింపఁబడినది. వి. అ. పుం. ప్రపంచము నిలిచియుండు కాలవిశేషము.

లోకకాంతుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) లోకమున కిష్టుఁడైనవాఁడు, సర్వజనసమ్మతుఁడు. వి. ఆ స్త్రీ. ఓషధివిశేషము (రా. ని.).

లోకగతి సం. వి. ఇ. స్త్రీ. జనుల నడవడి, లోకుల ప్రవర్తనము.

లోకగాథ సం. వి. ఆ. స్త్రీ. జనులందఱు పాడెడుపాట.

లోకచక్షువు(స్సు) సం. వి. స్. న. జగముకన్ను, సూర్యుఁడు

లోకచారిత్రము. సం. వి. ఆ. న ప్రపంచపు నడవడి

లోకజనని సం. వి. ఈ స్త్రీ. లక్ష్మి.

లోకజిత్తు. సం. వి. త్. పుం. 1. బుద్ధుఁడు. 2. లోకమును జయించిన పురుషుఁడు. 3. సన్యాసి.

లోకజ్ఞుఁడు. సం విణ (అ ఆ అ.) లోక స్వభావ మెఱిఁగినవాఁడు, లోకజ్ఞానము గలవాఁడు

లోకడుపు. వి. (లోపల + కడుపు) కడుపు లోపలిభాగము.

క. లోకంబుల సృజియింపను, నాకరితము
గాఁగఁ బ్రోచి యన్నియు విరసన్, లో
కడుపున నడగింప మ, హాకర్ముఁ డితఁ
డచింత్యాత్ముఁ డీ పురుషామన్.

హరి. ఉ. 5 223.

లోకతంత్రము. సం. వి అ. న. ప్రపంచపద్ధతి.

లోకతత్త్వము. సం. వి. అ. న. ప్రపంచనిజస్థితి, ప్రపంచజ్ఞానము.

లోకతుషారము. సం. వి. అ. పుం. కర్పూరము.

లోకత్రయము. సం. వి. అ. న. ముల్లోకములు' స్వర్గ మర్త్య పాతాళ లోకములు.

లోకత్రయి = లోకత్రయము. సం. వి. ఈ స్త్రీ.

లోకద్వారము సం. వి అ. న. స్వర్గద్వారము, స్వర్గలోకపు వాకిలి

లోకనము. సం. వి. అ. న చూచుట.

లోకనాథుఁడు. సం. వి. అ. పుం. 1. బ్రహ్మ. 2. విష్ణువు 3. శివుఁడు. 4. రాజు, చక్రవర్తి. 5. బుద్ధుఁడు. 6. వేలుపు, దేవత. 7. సూర్యుఁడు

లోకపథము = లోకపద్ధతి. సం. వి. అ. పుం

లోకపద్ధతి. సం. వి ఇ స్త్రీ లోకమార్గము, పదుగురు నాచరించు రీతి.

లోకపాలుఁడు. సం వి. అ. పుం 1 లోకములందలి యొకదిక్కును పాలించువాఁడు, దిక్పాలకుఁడు. 2. చక్రవర్తి, సార్వభౌముఁడు.

లోకపితామహుఁడు సం. వి అ. పుం బ్రహ్మ.

లోకప్రకాశనుఁడు. సం. వి అ పుం. సూర్యుఁడు'

లోకప్రవాదము. సం. వి. అ. పుం జనశ్రుతి, కింవదంతి, అందఱును చెప్పుకొనెడి మాట.

లోకప్రసిద్ధము. సం. విశే. (అ. ఈ. అ.) అందరకును దెలిసినది, లోకమునఁ బ్రసిద్ధికెక్కినది.

లోకబంధువు. సం. వి. ఉ. పుం. లోకబాంధవుఁడు.

లోకబాంధవుఁడు. సం. వి. అ. పుం. 1. సూర్యుఁడు. 2. శివుఁడు 3. విష్ణువు.

లోకబాహ్యుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) 1. వెలివేయఁబడినవాఁడు, జాతినుండి బహిష్కరింపఁబడినవాఁడు. 2 లోకమునకు వేఱైనవాఁడు, లోకవిరుద్ధుఁడు.

లోకభావనుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) లోకక్షేమమును దలంచువాఁడు, లోకక్షేమమును సృష్టి పొందించువాఁడు.

లోకమర్యాద. సం. వి. ఆ. స్త్రీ. లోకాచారము, వాడుక.

లోకమాత. సం. వి. ఋ. స్త్రీ. లక్ష్మి.

లోకము. సం. వి. అ. పుం. 1. స్వర్గాదిభువనము. (స్వర్గము, మర్త్యము, పాతాళము). (ఊర్ధ్వలోకము లేడు: భూలోకము, భువర్లోకము, సువర్లోకము, మహర్లోకము, జనలోకము, తపోలోకము, సత్యలోకము. అధోలోకము లేడు: అతలము, వితలము, సుతలము, రసాతలము, తలాతలము, మహాతలము, పాతాళము) 2. భూలోకము. 3. జనము. 4 ప్రజ, పాలితవర్గము. 5 సమూహము. 6. రాష్ట్రము, భూభాగము (ఉదా: ఆంధ్రలోకము.) 7 లోకవ్యవహారము. (వ్యతి.) వైదికవ్యవహారము 8 సామాన్యమానవజీవితము. 9. సప్తసంఖ్య, ఏడు.

లోకములకన్ను. రూ. వి. (లోకములు + కన్ను) జగచ్చక్షువు, సూర్యుఁడు

గీ. కలువలముంగొంగు హొన్ను లోకములకన్ను,
పచ్చగుఱ్ఱపుఱేఁడు పగటిఱేఁడు

ఇందు. 4. 71.

లోకయాత్ర. సం. వి. ఆ. స్త్రీ 1. లోకవ్యవహారము, ప్రపంచ జీవనమార్గము. 2. సర్వజనసామాన్యపద్ధతి, పదుగురు నడచుకొనురీతి 3. లోకస్థితి, జీవయాత్ర. 4. జీవిక, జీవనాధారము, బ్రతుకుతెరువు.

లోకరంజనము. సం. వి. అ. న. ప్రపంచమును సంతోషపఱుచుట, ఎల్లవారిని సంతోషపెట్టుట

లోకలేఖము. సం. వి. అ. పుం. సర్వజనవిదితమైన వ్యావహారికపత్రము.

లోకవాదము = లోకప్రవాదము. సం. వి. అ. పుం. కింవదంతి.

లోకవార్త. సం. వి. ఆ. స్త్రీ. జనప్రవాదము, కింవదంతి.

లోకవిద్విష్టుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) లోకముచే ద్వేషింపఁబడినవాఁడు జను లసహ్యించుకొనువాఁడు.

లోకవిశ్రుతి. సం. వి. ఇ. స్త్రీ. 1. ప్రపంచమంతటను వ్యాపించినకీర్తి 2 నిరాధారమగు వార్త, కల్లవార్త, అసత్యప్రవాదము.

లోకవృత్తము. సం. వి. అ. న. 1. లోకమునఁ బదుగురు నడచుకొను రీతి, లోకాచారము. 2. పనిలేని మాటలు, వ్యర్థసంభాషణము.

లోకవ్యవహారము. సం. వి. అ. పుం. 1. ప్రపంచపద్ధతి, లోకాచారము. 2. ప్రపంచపు కార్యపద్ధతి. విశే. (అ. ఆ. అ.) వాడుకలో నున్నది. సర్వజనోపయోగమునందున్నది.

లోకశ్రుతి. సం. వి. ఇ. స్త్రీ. 1. జనశ్రుతి, కింవదంతి. 2. ప్రపంచమంతట నిండిన కీర్తి

లోకసంగ్రహము. సం. వి. అ. పుం. 1. లోకముల మొత్తము. 2. లోకక్షేమము. 3. లోకానుభవము. 4. ప్రజలనందఱను బ్రసన్నులను గావించుకొనుట.

లోకసంసృతి. సం. వి. ఇ. స్త్రీ. విధి, భవితవ్యత. (ఆ. ని.)

లోకసాక్షి. సం. వి. న్. పుం. 1. బ్రహ్మ. 2 అగ్ని 3 సూర్యుఁడు.

లోకసాక్షికము. సం. విణ. (అ. ఆ. అ.) లోకము సాక్షిగాఁ గలది, ఎల్లవారు సమ్మతించినది.

లోకసిద్ధము సం. విణ. (అ. ఆ. అ.) 1. జనుల వాడుకలో నున్నది, మామూలుగా నున్నది. 2. అందఱిచేత నంగీకరింపఁబడినది.

లోకహితము సం. విణ. (అ. ఆ. అ.) 1. జనోపకారమైనది, అందఱికును మేలు కలిగించునది. వి. అ. న. సర్వజనక్షేమము.

లోకాంతరము సం. వి. అ. న. అన్యలోకము, భవిష్యజ్జన్మము.

లోకాచారము. సం. వి. అ. పుం. లోకము నందలి వాడుక, పదుగురు చేయుపని, ప్రపంచపద్ధతి.

లోకాతిగము. సం. విణ. (అ. ఆ. అ.) ప్రపంచమును మించినది, అసాధారణమైనది.

లోకాత్మ సం. వి. న్. పుం. సమష్టిజీవుఁడు. కూటస్థుఁడు.

లోకాధికము. సం. విణ. (అ. ఆ. అ.) ప్రపంచమునకంటె నధికమైనది, అసాధారణమైనది.

లోకానురాగము సం. వి. అ. పుం. 1. మానవకోటియందు గల సమానప్రేమ, సర్వజనహితాభిలాషము. 2. సర్వజనుల యొక్క ప్రేమ.

లోకాపవాదము. సం. వి. అ. పుం. లోకనింద, పదుగురు నిందించుట.

లోకాభిభావి. సం. విణ. న్ (ని. న్.) 1 లోకమును మించువాఁడు 2 లోకమంతయు వ్యాపించునది (వెలుఁగు మొ॥)

లోకాభ్యుదయము. సం. వి. అ. పుం. ప్రపంచక్షేమము.

లోకాయతము. సం. వి. అ. న. అనాత్మవాదము, నాస్తికమతము, చార్వాకమతము.

లోకాయతికుఁడు సం. వి. అ. పుం. చార్వాకమతస్థుఁడు నాస్తికుఁడు, అనాత్మవాది

లోకాయతుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) నాస్తికవాదము చేయువాఁడు ఆత్మ లేదనువాఁడు. వి. అ. పుం. నాస్తికుఁడు.

లోకాలోకము సం. వి. అ. పుం. (ఒక పార్శ్వమున సూర్యకిరణసంపర్కము గలదియు ఒక పార్శ్వమున సూర్యకిరణస్పర్శము లేనిదియు నగు పర్వతము) చక్రవాళపర్వతము.

లోకేశము. సం. వి. అ. పుం. పాదరసము.

లోకేశుఁడు సం. వి. అ. పుం. 1. బ్రహ్మ. 2. ప్రపంచాధిపతి, రాజు.

లోకోత్తరుఁడు సం. విణ. (అ. ఆ. అ.) ప్రపంచమును మించినవాఁడు, అసాధారణుఁడు. వి. అ. పుం. రాజు.

లోకైషణ సం. వి. ఆ. స్త్రీ. స్వర్గాభిలాష, స్వర్గకామము.

లోకోక్తి. సం. వి. ఇ. స్త్రీ 1. సామెత. 2. సామాన్యవచనము, పదుగురాడుమాట

లోక్యము. సం. విణ. (అ. ఆ. అ.) 1. లోకమును వ్యాపించినది 2 ఆచారప్రాప్తమైనది, మామూలైనది. 3 సరియైనది, యథార్థము, ఉత్తమలోకమును సంపాదించుట కనుకూలమైనది. 4 స్వర్గసంబంధమైనది 5. స్వాతంత్ర్యమున కవకాశము నిచ్చునది.

లోగము. సం. వి. అ. పుం. మంటిగడ్డ, మంటిబెడ్డ.

లోగుట్టు వి. (లోను + గుట్టు) గుప్తమంత్రము, రహస్యమైన యాలోచనము.

> ఆ. బలము లేఁగ దైవబలమును గలిగి లోగుట్టు
> చేటులేని యట్టి నృపతి వలన మత్సరింపఁ
> వలదు ... భార. అశ్ర. 1 71.

లోగృహము. మి. వి. (లోపల + గృహము) లోపలియిల్లు, అంతర్గృహము.

శా. నే పాటిమించ భుజించి లోగృహములో లో
నిద్రించు ధర్మ్యుఁడు ... మల్లి. కృ. 97.

లోఁగుక్క (లోను + గుక్క) మణితము, రతికూజితము.

సీ. [illegible] కాపురాపలుకు
లకు [illegible] గూఁకపలుకు [illegible] నగవసిమి, లో
గుక్క వెలిగుక్క నా [illegible] తెలుపుదు..
ఆం. భా. 2. 160.

లోచకము. సం. వి. అ. పుం. 1. కనుపాప, నల్లగ్రుడు నడుమనుండు రంధ్రము. 2. దీపపు మసి, కాటుక 3. ఒకవిధమైన కర్ణాభరణము. 4 నీలవస్త్రము, నల్లబట్ట 5. వింటినారి, మౌర్వి. 6 స్త్రీల లలాటాభరణము, నుదుటఁ బెట్టుకొనెడు [illegible] 7. మాంసపుముద్ద, మాంసపిండము. [illegible] మైన చర్మము 10. కదలీవృక్షము, అరఁటిచెట్టు.

లోచకుఁడు. సం. వి. అ. పుం. మూర్ఖుఁడు

లోచనగోచరము. సం. వి. అ. పుం. దృష్టిపథము, నేత్రమార్గము

విణ. దృష్టివిషయము, కంటికగపడునది.

లోచనపథము. సం. వి. అ. పుం. లోచనమార్గము.

లోచనమార్గము. సం. వి. అ. పుం. దృష్టిపథము, నేత్రమార్గము

లోచనము. సం. విణ. (అ. ఈ. అ.) 1. ప్రకాశింపఁజేయునది, కనఁబడునది. 2. దృశ్యమైనది. వి. అ. న. 1 చూపు, చూచుట. 2 నేత్రము, కన్ను.

లోచనహిత సం. వి. ఆ. స్త్రీ. తుత్థాంజనము, మైలుతుత్తము.

లోచమస్తకము. సం. వి. అ. పుం. ఓమము. (శ. ర.).

లోచము. సం. వి. అ. న. కన్నీరు, బాష్పము.

లోచూపు. వి. (లోపల + చూపు) 1. జ్ఞానదృష్టి

సీ. పవనులఁ ముకుమూని లోచూపుగా మిన్కుఁ
గడలఁ దోఁచు వెలుఁగు గాంచువారు
యయా. 2 43.

మ. .. ప్రాజ్ఞుల్ నిక లోచూపునన్, గను
నానందము నీవెకావె విను [illegible]శ్రీ
లామీఁదటన్. ఉ. రా. 2 135.

కం. రేచక పూరక కుంభక, సూచకముల రాజ
యోగి సుస్థిరమతియై, లోచూపు చూడ
నొల్లక, వాచాబ్రహ్మంబు పలుకవద్దుర వేమా,
వేమ. 3 200.

2. క్రేఁగంటి చూపు.

ద్వి. [illegible] అకంపుడకంటి [illegible] చూపులును. తెలివ
లోచూపులు తీతీపులాడ.
ప్రభు (లిం) పె. 2 పా. 3 ప.

లోజతనము. వి. (లోపల + జతనము) హెచ్చరిక పదము.

వ. బెస్తలు సిస్తుగామోచి నిబ్బడుగుముడ్డ
డియం గాలజడుపువై పరంబోఁడయడుగు
లోజతనము మోండి బలిమికం బొద్దికొ
ట్టడి. ప్రబంధ. 1 605.

లోట. వి. 1. జలాశయ విశేషము.

కం. తిరుకొళము మాయి లోటయు, తెలుపు
మడుపు లొండు కుంట చెలమ పడియ
కో, నెలు బుగ్గ వాఁగు దొనతల, వరి గుండము
కాల్వ డిగియబావి దొరువులన్.
హంస. 4. 102.

2 (హిం. లోటా) చిన్న పాత్ర (శ. ర.).

లోటనము. సం. వి. అ. న. దొర్లుట, పొరలుట

లోటు విణ. (క. లోట్టు) తక్కువ, న్యూనము. వి 1. న్యూనత. 2. నష్టి (శ. ర.)

జ. లోటుపోవు.

లోటుపోవు. అ. క్రి. (లోటు + పోవు) లోటువచ్చు, తక్కువగు (శ. ర.).

లోఠము. సం. వి. అ. పుం. నేలపైఁ బొర్లుట, దొర్లుట.

లోడనము. సం వి అ న. క్షోభపడుట, సంథ వించుట.

లోడి = లోడీ². వి. (సం. లగుడః) మల్లవిద్యా సాధనము.

చఁ. కరికలభంబు కొమ్ముపుడు గైకొని బిఱ్ఱునఁ
ద్రిప్పు లోడి వైఖరి గిరియెత్తు సంగడము
కైవసపు నవ్వలయాద్రిఁ బట్టి గోఁపురహిని
మత్తభడ్గిని బగలి రజంబుగఁ గొట్టు ...
రా వి 2 27.

సీ. సంగడాల్ బూన బుజాఁపురాయింపు బరి
లోడ ద్రిప్ప మేల్ బరుల యుబ్బు
ప్రబంధ 82.

మ. ... సమీరమల్లుఁ డనువొంద న్మావిపూ లోడిఁ
ద్రిప్పు మెయిన్ గోకిలబాలుఁ డెంచికొను
సొంపుల్ గుల్కు నాదంబులన్.
శశాం. 2. 117.

సీ. మనును జెట్టి యనంగ మల్లాభిధానంబు ...
తత్సాధనంబులై తగు గంబము కొణత కట్టిక
లోడి సంగడము బాల. గీ. సంగడమ్ము నీల
గోత్రా మనంగ ... ఆం. భా. 2 203.

లోడీ¹ వి వస్త్రవిశేషము.

ఉగడ. హోంబట్టు లోడీలు హోనలా దుకూలాలు,
కబ్బాయితలుడాలు గల్గు జరబాబీలు
హంస. 5. ౩౬౮.

లోడీ² = లోడి వి. మల్లవిద్యాసాధనము (శ. ర.)

లోడు. వి (క లోడు) ఉపధానము, ఒఱుగు దిండు (శ. ర.).

లోణారము. సం. వి. అ పుం లవణభేదము, ఒకవిధమైన ఉప్పు ఉప్పునుండి పుట్టెడి యొక విధమగు క్షారము (రా. ని.).

లోతక్కువ. విశ. (లోపల + తక్కువ) శేషము, మిగిలినది (శ. ర.)

లోతమి. వి. (లోపల + తమి) లోపలితమి, అంతరంగిక కుతూహలము.

(కానేరిఁణ్ణవము) వ. ... బ్రాహ్మణుని నిహ్నావించి
గౌతమి లోతమి యడంచి సారవంబు గౌర
వంబుటిచి యన్యాపదన్నివహంబు నపహ
సించి .... శ్రీరం. 1. 132.

లోతము సం. వి. అ. పుం. 1. కన్నీరు, బాష్పము. 2. గుఱుతు, ఆనవాలు, చిహ్నము.

న. 1. కొల్లగొట్టిన సొమ్ము, దోఁచుకొన్న సొమ్ము. 2. ఉప్పు.

లోత్రము. సం. వి. అ. న 1. కొల్లగొట్టిన సొమ్ము, దోఁచుకొన్నధనము. 2. కన్నీరు.

లోదొడ. వి (లోపల + తొడ) తొడకు లోపలి భాగము.

చఁ. ... గిజకొను గాలి వల్వ దొరఁగి పిఁగె
వెలుపలంటి లోదొడల్, నెఱికసి వోలెఁ
గెంపుగమి నద్దపుఁ గ్రొమ్ముత్య నూలి డాల్
గనెన్

లోధము సం. = లోధ్రము

లోధ్రము సం వి. అ పుం ఎఱ్ఱని పువ్వులు గాని తెల్లని పువ్వులు గాని గల యొకజాతి వృక్షము లొద్దుగచెట్టు.

లోనిచూపు. వి. (లోను + చూపు.) అంతర్దృష్టి.

కం. వ్యావృతజ సూత్రాకృతియగు, చినుకత్త్రి
బురాణపుర శేషావాసు, గన్గొనగిది
లోనిచూపు సన్మానమ్ముఁ దతఁడు చూచు
సమయమున నమన్. పాండు 4 6.

లోనిచ్చు. అ. క్రి. (లోను + ఇచ్చు) గుట్టుచెప్పు.

సీ. రిపులకు లోనిచ్చె నపర యయ్యోఁ వీడని
యమ సత్యల చెప్పు లరసి [illegible] డఁడు. గీ. భువన
మరి దండ నా శశాపూర్ణుఁ [illegible] డు.
కళా. 6. 200.

లోను. వి దే. నామ. 1 లోపలు, అంతర్భాగము, మధ్యము.

శా. . సాతర స్వాంతత్రాసకరంబు నై దురభి
వేశంబైన యాలోను నిశ్చింతుండై సతికేలు
పట్టుకొని చొచ్చెన్ భీముండత్యుగ్రతన్
భార. విరా. 2. 327.

కం. వంచన వనంబులోన నొకించుక యను తేక
యమ్మహీంద్రముమీఁదన్. పంచానల మధ్యం
బునఁ, బాంచాలీవల్లభుఁడు తపం బొనరించెన్
హర. 7. 6.

ఆ. ఎంతనిష్ఠ గలిగెనేనియు మానంబు లోని
యడ బొక్కుడైనదినము, లధిప యుప
వసింపనగు . భార. అను. 4. 151.

సీ. అట్టి యాలోను కడుఁ దయం బారఁజొచ్చి,
యొయ్యఁ డాయ పిఱుక్కున నొదిఁగియుండెఁ
జగతుఁడును వెనువెంటన పాఱుతెంచి, కనియె
నిద్రాయమాణు నమ్మనునాథు
హరి. ఉ. 2. 156.

చం. పరగ సువర్ణబంధమ్మృదుభావము గల్గియు
లోన చూడఁగాఁ బొరవగు చిత్రరూపమును
బోలెను సత్కవికావ్య మిమ్మహిం, బరగు ...
కు. సం. 1. 37.

కం. కాలం బగుటయు నృపులకు, నాయము సమ
కూరె దీనిఁ దలఁకు మది నీ వాలోకింపఁగ
వలసిన, నే లోనికి దివ్యదృష్టి నిచ్చెదఁ బుత్రా.
భార. భీష్మ. 1. 6

చం. .. లోనికి మణిపట్టబంధసరణిన్ ధరణీ
సురుఁ డే [illegible] మను. 2. 21.

కం. .. పూర్ణేందుముఖి చూచి మీలోనం దెవ్వఁడు
వాడిఁ గొడిచె నతనిన్ వలతున్.
భార. ఆది. 8. 110.

లోనందు = లోపలను, మధ్యను.

కం. సుందరి మా యిద్దఱలోనం దెవ్వరి వలతు
చెప్పుమా యనవుడు భార. ఆది. 8. 110.

ఆ. అగ్నిలోన బయల నప్పుల నప్పరోగణము
మ్రోలఁ జేసెఁ గడిఁది తపము
కళా. 1. 164.

అగ్నిలోనన్ = పంచాగ్నిమధ్యను

చం. వినిరొ . ఆత్మఁగీల్కొన వల విప్రుఁ
డాద్విజులలోన సుభాషితములఁ బఠింపఁగా.
ఆము. 3. 76.

2. మనస్సు, అంతఃకరణము

కం. అత్తెఱఁగంతయు మార్కొని, చిత్తంబున నెఱిఁగి
వాఁడు చేతోజాతా, యత్తుండై తనఁ బిలుపం,
బుత్తెంచుట తెలిసి లోనఁ బూనిన లజ్జన్
ఉ. హరి. 1. 59.

కం. అని హరిఁ దలఁచుచుఁ దన లోనను జింత
యొనర్చు బ్రహ్మపారంధ్రంబున ...
దశా. 3. 180.

3 లోఁకువ

సీ. ఏనిఁ దలఁకకు సామి లో నీకు మనియొంత చాటు
చెప్పితి నను పోటుబంట్లు రా. వి. 4. 124.

విశ. 1. అది, మొదలు

గీ. స్థావరములు జంగమములు ధాత లోను,
గాఁగఁ బ్రళయంబు నొందినకాలమునను,
నిలుచు నెవ్వఁ డొకండ యానిత్యసత్త్వ, మతఁడు
శార్ఙ్గి ప్రసన్నుఁగాఁ గొలుతు నియతి
భార. శాం. 4. 219.

ఉ. కారణమానుషత్వమునఁ గంసుఁడు లోనుగ
దుష్టదైత్యులన్, బేరడగింపఁ బూని యిటుఁ
బృథ్వి జనించినవాని నాదిపం,కేరుహనాభుగా
నెఱిఁగి ... హరి. ఉ. 1. 40.

కం. ఏమను మదీయశిష్యులు, లోనుగ వంచించి
కొలఁకిలోపల ... దశకు. 11. 59.

2 అధీనము, లొంగినది.

చం. తనమది నొక్కయుమ్మలిక, దక్కిన మంచిది
దానిఁ బాపఁగా, నని తలపోసి చేయు పని
కక్కట యేమను లోనుగానె ...
నిర్వ. 9. 27.

ఉ. భీముఁడు ధార్తరాష్ట్రకుల భీషణరోషుఁడు
చిత్త మెప్పు డెల్లి మద మెత్తునొ యతని
యుగ్రహావృత్తికి లోనుగాక ...
భార. విరా. 1. 177.

(లోనగు = లోఁబడు)

కం. మిడిలోనులఁ గాలుచ్చులఁ బడఁదోలియుఁ
లోఁగు లోను పఱచియు లేళ్లన్, వడిగల
జింకలనెల్లన్, బొడిచిరి కడుఁ జెంచు లాఱు
పులఁ జద లదరన్.   యయా. 2 19.

సీ. కికురించి రిచ్చిపుచ్చుకొను చోటుల వారలాఁ
కకలోనుగా కవ్వలీఁక.   మనుచ 3. 129.

1. ఆలోనన్ = అసమయమందు.

సీ. అరదంబుపై బ్రాలి యాలోనఁ దెలిసి తన్నేసి
వాతనిఁ బడనేయువారు
భార. విరా. 3. 169.

కం. ... పురుషుఁ డొకఁ, డాలోక దుస్సహుండై,
యాలో జనియించి కీలివడుఁకుచు నెదురన్.
హరి పూర. 1 106.

కం. ఆలో నొకనాఁడు మహీపాలుని ప్రియ
మతుఁడు విజయపాలుండను దక్షుఁడు
మృగయాలోలత, వ్యాలమృగా కీలమైన
వనమున కరిగెన్.   విక్ర. 3. 72.

2. అంతలోపల.

గీ. ... మగిడి, వచ్చునాలోన నీరూపు వచ్చె నాకు.
ఆము. 6. 85.

కం. ఆదారి నత్త కినిసెనొ, లేదో యాలోన
నమ్మలించుచు నే నిం, కేదియుఁ జెప్పిన
నిక్కము,గాదేకద యంచు గోపకామిని
యేడ్చెన్.   శుక. 2 576.

ఈ: లోఁగడ, లోఁగన్ను, లోఁగలి, లోఁగిలి. లోఁగొను, లోఁజెయ్యి, లోంజే, లోఁజేయు, లోఁబట్టు, లోఁబడు, లోఁబఱచు, లోగుట్టు, లోగ్రుక్క, లోనిచూపు, లోనిచ్చు, లోనుచేయు, లోనుగఁజేయు, లోనుపడు, లోనుపఱుచు, లోలోనిచవి, లోలోను, లోవంక, లోహాటము.

లోనుచేయు వ క్రి. (లోను+చేయు) లోఁబఱచు

ఉ. ... మీ, మీనిపుణత్వముల్ దెలియు మే కొని
యమ్ముని లోనుచేసితన్.
వాల్మీ 3. 69.

లోనుగఁజేయు. స. క్రి. (లోను+కన్+చేయు) లోఁబఱుచు, వశముచేయు.

చం. పయికొని నన్నునిట్లు మరుబాలికి లోనుగఁ,
జేయఁ బూని యేనియతియొ వట్టి నంది
యము నీకొనరింపఁగఁబోలు
కళా 7 226.

లోనుపడు. అ. క్రి (లోను + పడు) వశమగు.

సీ. తను బిల్చినప్పుడు విని లోనుపడెనంచు మక
రంబు కరి రేకు మడఁచునొక్కొ, విభుఁడు
గల్గిన మొర వినఁడె వేడని దంతి జడిసి
ప్రాణములేడ విడచునొక్కొ.
వాల్మీ. 1. 100.

లోనుపఱు(అ)చు. స క్రి. (√లోనుపడు) లోఁబడునట్లుచేయు, వశపఱుచు.

కం. ననుఁ గుచ్చితంపుఁ బనులకుఁ, బనుపక యొంటి
కికి లోనుపఱుపక తగు మన్ననతోడ నరయు
వారల, కనురాగము నెఱపి నడతు రస్మత్ప్రభు
లున్   భార. విరా 1 329.

సీ. వీని చంద్రికలు ద్రావిన చకోరికలకు ద్రిమ్మిగుట
భారమే యుంగలంబు, వీని జన్మస్థానమైన
వార్ధికి లోనుపఱచుట భారమే వాడబాగ్ని
వరాహ. 4. 33.

ఆ ఇంద్రియముల నిగ్రహించి కామంబును లోభ
మోహములను లోనుబఱచి, యుపవసించి
శీత ముష్ణంబు దలపక, తపముసేయ కేల
తక్కుదేను   కుచేల. 3 41.

లోప. సం. వి ఆ స్త్రీ. అగస్త్యమహాముని భార్య లోపాముద్ర.

లోపగతుఁడు వి. (లోపల + పగతుఁడు) అంతశ్శత్రువు

కం. ఏర్పడ లోపగతుని మెలాఁప్రక లోకంబు
పతుఁ దొలంగక గుటిపై, నేర్పు మనఃపవన
ములం, గూర్పక యోగీశ్వరుండగునె యే
భంగిన్ శివయోగ   ఉ. భా 1. 18.

లోపనము సం. వి. అ. న. 1 అతిక్రమించుట, ఉల్లంఘించుట. 2. లోపింపఁజేయుట, తొలఁగించుట

లోపము. సం. వి. అ. పుం. 1. అపహరణము కొల్లగొట్టుట 2 నాశము 3. ఛేదనము, తెగఁగొట్టుట 4 రద్దుపఱుచుట, తొలఁగించుట. 5 అతిక్రమించుట, మీఱుట. 6 అభావము 7. పరిత్యాగము, విడిచిపెట్టుట. 8. వ్యాక.) ప్రసక్తమయిన వర్ణముగాని పదముగాని కనఁబడకుండుట (అదర్శనం లోపః) 9 కలవరపాటు

లోపల. వి ఔ. 1 అంతర్భాగము

గీ వెలుపలను లోపలను నుండుఁ దలిరుఁబోఁడి.
కాశీ 1. 117.

మ వియద్గంగాప్రవాహంబు లోపలికిం
బోయి మరిష్యమాణుఁ డగుచుం బ్రాయోప
వేశంబునన్ భాగ. 1. 496.

మ జలదైతేయ భయాంధకారభరితబ్రహ్మాండ
గేహంబు లోపలఁ దైమండెను తత్ప్రతాప
మయదీప జ్వాల డిందన్.
ఆము. 4. 24.

2 అంతఃపురము, అవరోధము.

గీ. బయలుచేరిన సుతుఁడు లోపలనుసతియుఁ,
గాని యమ్మలు చేరైరి ఖచరపతికి.
తా. 2. 51.

3. మనస్సు, అంతఃకరణము.

కం. వాలిరువురుఁ దమలోపల, వేఁడుకొని ...
ఆము. 3. 15.

ప్రత్య. అవ. 1. నిర్ధారణషష్ఠియందు బహువచన ప్రత్యయము.

ఆ. పూజనీయులైన పురుషులలోపల, నెవ్వఁ
డగ్ర్యుఁ గృష్ణుఁడు. భార. సభా. 2. 11.

చం. ... కల్మసం,జనితవిశేషతం గలుగు భాయుత
లోపల నెత్తి యమ్మిషుం, గఱుటకు నత్త్వము ...
భార. శాం. 5. 408.

2 అధికరణార్థకము, అందు.

కం. చని పట్టి పాలపట్టికఁ, గనుపట్టెడు కనక
పత్త్రికావిలిఖిత నూ, తనబిరుదాక్షరములు
వే,ర్కొని లోలోపలనె చదువుకొనె వివ
రముగన్. జై భా 4. 6.

లోలోపలన్ = మనస్సునందు

అంతలోపలన్ = ఆసమయములోనె.

ఉ. హాయని మోహనీమహిళ యద్భుతరోష
కషాయితాక్షియై, హా యను నంతలోపల
సహస్ర సహస్ర సహస్ర దీధితి,చ్ఛాయ
సహస్రధారమగు చక్రము వ్రాలె గళాంబు
జంబునన్ దశా 2 368.

జ : లోకడుపు, లోచూపు, లోజతనము లోతక్కువ, లోతమి, లోదాడ, లోపగతుఁడు, లోపాద, లోవిత్తరి, లోమొన, లోవాఁడి.

లోపాకము. సం. వి అ. పుం సృగాలము, గుంటనక్క.

లోపాపకము = లోపాకము. సం.

లోపాముద్ర. సం. వి. అ. స్త్రీ. అగస్త్యముని భార్య, విదర్భరాజు కూఁతురు.

లోపాయకారి. విశే. రహస్యముగా నొకరి పక్షమున నున్నది. (శ. ర.).

లోపాశకము = లోపాకము. సం.

లోపాశము సం. వి అ. పుం గుంటనక్క, సృగాలము.

లోపి. సం. విశే. (న్. వీ. న్.) 1. హానిచేయునది, 2. లోపముగలది.

లోపించు. సం. అ. క్రి 1. మఱుఁగుపడు.

శా. లోకత్రేతాజనించుచున్ మెలఁగుచున్ లోపించు
వాఙ్మోహ సు,శ్రీకాంతున్ హరిఁ గూర్చి యాగ
ములు చేసె న్నాహుషుం డిమ్ములన్.
భాగ. 9. 562.

2. తక్కువపడు (శ. ర.).

లోపు. విశే. స్వీయము, తనది

కం. మురగరుడోరగ విద్యా, ధరపురవరసతులతోడ
దనుజేశ్వరకిం, కరులు దమింతురు దోషా,
చరులకు వెలి లోపు గలదె చతురాననుఁడా.
కు. సం. 4. 374.

జ : లోపుసేయు.

లోపుసేయు స. క్రి. (లోపు + చేయు) లోఁబఱచు.

వ. ఇట్లు త్రిణయనున్ దన నయనవాగురలకు లోపుసేయుచు. కు. సం. 5. 514.

లోపొద. వి. (లోపల + పొద) పొదలోపలి భాగము.

సీ. దూరోద్గమద్దావధూమము౦బుకబుద్ధి నెమ్మి
లోపొదనుండి నిక్కిచూచె
పాండు. 1. 136.

లోప్త్రము. సం. వి. అ. పుం. అపహరించినసొత్తు, స్తేయధనము.

లోబిత్తరి. వి. (లోపల + బిత్తరి) మల్లయుద్ధగతిభేదము.

వ. ... పదఖండనంబును నురిత్రాడును లోబిత్తరియు వెలిబిత్తరియు సర్పాంకుశంబును మొదలుగాఁగల పదిరెండు గాయమానంబులును. ప్రబంధ. 78.

వ. ... పదఖండనంబును లోబిత్తరి వెలిబిత్తరి సర్పాంకుశంబు మొదలుగాఁగల పదిరెండు గాయమానంబుల భేదంబులు విచారించి....
హంస. 1. 206.

లోభనము. సం. విశే. (అ. ఈ. అ.) ఆకర్షించునది. మోహింపఁజేయునది, ఆశ గలిగించునది. వి. అ. న. 1. ఆకర్షణము, మరులుకొలుపుట, మోహింపఁజేయుట. 2. బంగారము

లోభనీయము. సం. విశే. (అ. ఆ. అ.) మరులుకొలుపునది, ఆశ గలిగించునది, ఆకర్షించునది.

లోభము. సం. వి. అ. పుం. 1. అత్యాశ = దురాశ, పరద్రవ్యాపహారణేచ్ఛ, పిసినారితనము. 2. ఆసక్తి, (ఒకదానియందలి) కోరిక. 3. లోభగుణము అరిషడ్వర్గములో నొకటి.

లోభి సం. విశే. (స్. సీ. స్.) 1. లోభము గలవాఁడు. దురాశగలవాఁడు 2. కోరికగలవాఁడు, ఆసక్తిగలవాఁడు. 3. మరులుకొలుపువాఁడు, మోహపెట్టువాఁడు.

లోభించు సం. అ. క్రి. లోభమునొందు. అత్యాశనొందు, ఆకాంక్షించు, కోరు.

శా. ... మోహాంధులై దీని కేలా లోభింతురెఱింగియున్ ... మల్ల. వై. 71.

శా. ... ఆరాజన్యుఁడు ... ... పారప్వారచతుర్విధాన్న ఫలమజ్జాపాయసాపూపసల్లారాద్యుత్తమభుక్తి మానసమునన్ లోభింపఁడింతేనియున్. కృ. శకుం. 8. 3.

లోభ్యము = లోభనీయము సం. విశే.

లోమకర్ణము. సం. వి. అ. పుం. శశకము, కుందేలు.

లోమకీటము. సం. వి. అ. పుం. పేను.

లోమకూపము. సం. వి. అ. పుం. రోమకూపము, రోమముల మొదలనుండు బిందురూపమయిన గుంత

లోమఘ్నము. సం. వి. అ. న. తలవెండ్రుకలను బోఁగొట్టు నొకానొక రోగము.

లోమపాదుఁడు. సం. వి. అ. పుం. అంగదేశపు రాజులలో నొకఁడు.

లోమమణి. సం. వి. అ. పుం. రోమములతోఁ జేయఁబడిన తాయెత్తు.

లోమమార్జారము. సం. వి. అ. పుం. పునుఁగుపిల్లి.

లోమము సం. వి. అ. పుం. తోఁక. (వి. న్. న.) దేహమందలి వెండ్రుక, రోమము.

లోమరాజి. సం. వి. ఇ. స్త్రీ. నూఁగారు, లోమావలి.

లోమవాహి సం. విశే. (న్. నీ. న్.) 1. ఈఁకలు గలది. 2. వెండ్రుకను సైతము నఱకునంతటి వాఁడికలది.

లోమశ. సం. వి. ఆ. స్త్రీ. 1. ఆఁడునక్క. 2. వాలిఁడికోతి. 3. అన్నభేది. 4. కాకిదొండ (వృ. వి.). 5. జటామాంసి (వృ. వి.). 6. వస (వృ. వి.). 7. గూలగొండి (వృ. వి.). 8. మహామేద (వృ. వి.). 9. పెరుఁగు తోఁటకూర (వృ. వి.). 10. పెద్ద జనుము (వృ. వి.). 11. ముత్తవపుఁగము (వృ. వి.).

లోమశపుష్పకము. సం. వి. అ. పుం. శిరీషవృక్షము, దిరిసెనచెట్టు (వృ. వి.).

లోమశము. సం. విణ. (అ. ఆ. అ.) 1. వెండ్రుకలు గలది, బొచ్చుకలది. 2. రోమములతోఁ జేసినది, రోమమయము. 3. గొఱ్ఱెలు మున్నగువాని బొచ్చు ఆస్తిగాఁ గలది. 4. పచ్చికబలిసినది. వి. అ. పుం. పొట్టేలు.

లోమశ్యము. సం. వి. అ. న. 1. బొచ్చు గలిగియుండుట, వెండ్రుకలుగలిగియుండుట. 2. గఱకుఁదనము, కర్కశత్వము.

లోమసారము. సం. వి. అ. పుం. పచ్చ, మరకతము.

లోమహర్షణము. సం. విణ. (అ. ఆ. అ.) గగుర్పాటు గలిగించునది. వి. అ. న. గగుర్పాటు.

లోమహర్షి. సం. విణ. (న్. ణీ. న్.) గగుర్పాటు గలవాఁడు, గగుర్పాటుగలది.

లోమహృత్తు. సం. వి. త్. పుం. తాళకము, హరిదళము, పర్వతములందలి ధాతువిశేషము.

లోమాంచము. సం. వి. అ. పుం. 1. రోమాంచము, గగుర్పాటు. 2. సన్నబొచ్చు, మెత్తని వెండ్రుకలుగల తోఁక.

లోమావలి = రోమావలి. సం. నూఁగారు.

లోమాశము. సం. వి. అ. పుం. సృగాలము, గుంటనక్క.

లోమా(శ)శిక. సం. వి. ఆ. స్త్రీ. ఆఁడుగుంటనక్క, సృగాలి.

లోమొన. వి. (లోపల + మొన) మల్లవిద్యావిశేషము.

వ. .. లోమొన వెలిమొన యసిమొన సరి తాఁకంపుమొన యాదిగాఁగల పదిరెండు మొనల నారితేఱి .. హంస. 1. 108.

వ. .. లోమొన వెలిమొన యసిమొన సరి తాఁకప్పుమొన లాదిగాఁగల పదిరెండు మొనలు. ప్రబంధ. 78.

లోయ. వి. 1. సొరయ, రెండుకొండల మధ్య భాగము.

సీ. ఎలుఁగిడి పెను లోయఁబడిన క్రొన్నెలరాల
చఱులలో నిరుగడఁ దఱచు మెఱచు.
వసు. 3. 21

సీ. కులిశధారాహతి సోలుపునఁ బైనుండియడుగు
మోవఁగ జేగుఱైవతటులఁ, గమిఁబట్టు
లోయ గంగానిర్ఝరము వాఱఁ జలువనొ
వయ్యోటి కెలకులందు. మను. 3. 13

ఉ. లోయ యన లొద్ది యనఁగఁ బొల్పారు
చుండు, అచలమధ్యధరాఖ్య ...
ఆం. భా. 3. 31.

2. ప్రదేశము.

సీ. ఒకలోయ ఖగనాయకకుదాయ సముదాయ
మొకచాయ సురగాయక కృతగేయము ...
ప్రబంధ. 45.

లోల. సం. వి. ఆ. స్త్రీ. 1. లక్ష్మి. 2. మెఱుపు. 3. నాలుక.

లోలజిహ్వుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) చలించెడి నాలుక కలవాఁడు, జిహ్వాచాపల్యము గలవాఁడు, తిండికై యల్లాడువాఁడు.

లోలము. సం. విణ. (అ. ఆ. అ.) 1. కదలునది, చంచలము. 2. కలఁతనొందినది, క్షుబ్ధము. 3. అస్థిరము, క్షణభంగురము. 4. మిక్కిలి యాసక్తిగలది, తృష్ణతోఁ గూడినది.

లోలాయపడు. అ. క్రి. (లోలాయము + పడు) శ్రమపడు, శ్రమించు.

లోలాయము. వి. శ్రమము. (చూ. లోలాయపడు.)

జ. లోలాయుడు.

లోలార్కుఁడు సం. వి. అ. పుం. కాశీపుర మందుఁగల సూర్యమూర్తి విశేషము.

లోలితము. సం. విశే. (అ. ఆ. అ.) చాలితము, చలింపఁజేయఁబడినది, కదల్పఁబడినది.

లోలుగు వి ముచుకుందవృక్షము (వ్య. వి.).

లోలుప సం. వి. ఆ. స్త్రీ మిక్కుటమైన కోరిక, తీవ్రేచ్ఛ.

లోలుపము. సం. విశే. (అ. ఆ. అ.) అత్యాసక్తి గలది, ఉత్కటమైన యిచ్ఛ కలది.

లోలుభము=లోలుపము. సం

లోలాంక. వి. మల్లబంధవిశేషము (శ. ర.).

లోలోనిచవి వి. (లోలోను + చవి) తనయదలి జ్ఞానామృతముయొక్క రుచి.

కం. బాలకుఁడు బ్రహ్మవిద్యా, శీలుండై చిత్సు
ధాభిషేచనమతితో, లోలోనిచవుల మిక్కుటి,
లోలుండై బాహ్యరుచులు లోఁగొనకుండెన్.
వి. పు. 2. 42.

లోలోన. వి. (లోన + లోను) (లోనుశబ్దము యొక్క ఆమ్రేడితరూపము) 1. అభ్యంతరము.

వ. .. హితుఁడుమంబోలె లోలోన బోధించి ...
కాశీ. 6 62.

2. మనస్సు.

సీ. లోలార్కునకు నీకు లోలోననేమేఁ బోటి
పుట్టెడుగదా మాటమాట భీమ. 2. 88.

లోవ వి 1. లోయ రెండుకొండల మధ్య భాగము.

ద్వి. లోవలు వెడలక లోఁగినవాని, లోవక
చొచ్చి లోలోనఁ గ్రుమ్మియును
ద్వి. హరిశ్చ. పూ 619 పం.

శా. ప్రాకారంబులు దాఁటి పెగ్గడులు డాయంగల్
వట్టి యట్టిట్టవో, వాకిళ్లెల్లను దాఁటి చప్పు
లము లోనం జేరి రాజయ్యెడన్.
బహు. 8. 20.

2. పూరు.

సీ. పులదిండిజా మొత్తములలోవ లమరించి
స్ఫటిక సోపానముల్ సంఘటించి
ఉ. రా. 2. 282.

శం. జగమగలాంచెంచికలు చక్కని సీసపుఁ
బల్కుచాల్ మెఱుంగగు తెలిమిన్నలోవ
యును తచ్చుపనులంగరువేరఁగువన్. డగఁ
గనుపట్టునొక్కవిశాల స్మణిమండప మప్పు
డోఁపఁగన్ చంద్రికా. 2. 28.

ఉ. బంగరు మేలికంబములఁ బాటిలు పాటవ
మధ్యరంగమున్, కెంగట జీవరత్నముల
చెక్కడపుంబని మించు సెజ్జయుల్, ముంగల
వజ్రపుంబలకలోవ పొసంగిన నొప్పు చప్పరల్,
మ్ముంగల భావచిత్రనవమోహనకేళిగృహాం
తరంబులన్. విజ 8 189.

3. రత్నపీఠము మీఁది చట్టపు అంచు.

సీ. పగడాల కంబాల జిగిమించు పుష్యరాగపు
లోవ వైడూర్య ఘంటికలును
వసు 1 144.

జ : లోవరి

లోవంక. విశే. (లోను+వంక) లోపలికి వంగినది.

వ. ... తెప్పలసంకులు లోవంక భుజంబులు
కొంకిసిగలు గావి తుప్పటులు నొప్పి. ...
ఆము. 4. 86.

లోవరి. వి. (లోన + అరి) తొట్టికట్టు, పథ్యం. (శ ర.)

లోవాఁడి. వి. (లోపల + వాడి) అంతస్తీక్ష్ణత, మనః కాఠిన్యము.

కం. లోవాఁడియు వావాఁడియుఁ, చేవాఁడియుఁ
గలిగి వినుత సిత గామ గ్రావాగ్రహార
జనః త, దేవస్థానాపులను ద్రవ్యము
కతనన్. ప్రబంధ. 767.

లోవి. వి. వంటకుండ, స్థాలి.

సీ. పాఁప మెపరి పచ్చపన్నాత లోవులఁగ [illegible]
గుజ్జెనగూళ్లు గుడుచు టుడిగి,
[illegible]. 8. 147.

గీ. ...లోవిలోని, శిష్టశాకాన్నలవము ప్రాశించి....
భాగ. 1. 484.

ద్వి. మూలవన్నారుల యాలోవిలోనఁ, బోలె
ఉన్నవి పంప పోయి తెచ్చెదను.
బస. పు 8 427 పం.

లోవిడి. విశే. పూర్వపుది, మునుపటిది (బ్రౌ. ని.).

లోవ్వ = లోఁగు. అ క్రి. వెనుఁదియు.

ద్వి. లోవలు వెడలక లోఁగినవాని, లోవక చొచ్చి
లోలోనఁ గ్రుమ్మియును.
ద్వి. హారిశ్చ పూ. 920 పం.

లోవై(వయి)నము విశే. కడచినది (శ. ర.).

లోష్ఠకము. సం వి అ. పుం. మంటిగడ్డ. మట్టిబెడ్డ. పుం న. 1. మచ్చె. మఱక. 2. గుర్తుగా నుపయోగపడెడి యొకానొక పదార్థము 3. ఇనుపత్రుప్పు. అయసకిట్టము.

లోష్ఠఘ్నము సం. వి. అ. పుం. లోష్టభేదనము,

లోష్ఠభేదనము. సం. వి అ. పుం. న. మంటిగడ్డలు నలఁగఁ గొట్టెడి సాధనవిశేషము, పాపటము.

లోష్టము సం. వి. అ. పుం., న. మంటిగడ్డ. న. ఆయసకిట్టము, ఇనుపత్రుప్పు.

లోష్ఠువు. సం. వి. ఉ. పుం. లోష్టము, మంటిగడ్డ.

లోసబురు. వి. ఒడ్డునకు దూరమున సముద్రయానము చేయుట. (వ్యతి వెలిసబురు)
(చి. ని., శ. ర.)

లోహండి వి. వంటసేయుపాత్రము, స్థాలి, లోవి.

వ. ఆయస్థిపేటికయు లోహండియుఁ దండులంబులుఁ గంబళంబులుం దగిన సంబడంబును వహించి యొక్కరుండును దెరువు తోడునం బెక్కుదేశంబులు గడచి ...
కాశీ. 5. 62.

సీ. పెల్లులోహండి కావళ్ల కొమ్ముల ద్రేలు గిడ్డి
మొత్తము నేతిలడ్డిగలును. ఆము. 2. 97.

సీ. రాగిలోహండినన్ బ్రాయి లేకుండంగ వండి
ఉంచిన యుపుర్వంటకంబు. కాశీ. 3. 121.

లోహకంటకము. సం. వి. అ. పుం. వృక్షవిశేషము, మంగచెట్టు. పుం న. ఇనుపముల్లు, ఇనుముతోఁ జేసిన ముల్లువంటి సన్నని వాఁడిగల వస్తువు.

లోహకాంతము. సం. వి. అ పుం. సూదంటురాయి.

లోహకారుఁడు. సం. వి. అ. పుం. కమ్మరి = ఇనుపపని చేయువాఁడు.

లోహకిట్టము. సం. వి అ. న. ఇనుపత్రుప్పు.

లోహఘాతకుఁడు. సం. వి. అ. పుం. కమ్మరి.

లోహచూర్ణము. సం. వి. అ. పుం. 1. ఇనుపరాపొడి. 2. లోహకిట్టము, ఇనుపత్రుప్పు. (రా. ని.)

లోహజము. సం. వి. అ న. 1. కంచు. 2. లోహకిట్టము.

లోహజాలము. సం. వి. అ. న. ఇనుపచిక్కము, కవచము.

లోహజిత్తు. సం. వి. త్. పుం. వజ్రము, రత్నభేదము.

లోహటము. వి. (లోను + హటము) మనస్సునందలి పట్టుదల.

సీ. లోహటంబులుమాని లుఱిఁగన్నఁ బడకున్నఁ
బరదాశ మని పోవఁ బలక యిచ్చి.
ఉ. హరి. 3. 120.

లోహద్రావి. సం. వి. న్. పుం. వెలిగారము.

లోహపృష్ఠము. సం. వి. అ. పుం కంకము, రాపులుఁగు.

లోహప్రతిమ. సం. వి. ఆ. స్త్రీ. 1. పట్టెడ, కంసాలిదాగలి. 2. ఇనుపవిగ్రహము.

లోహబద్ధము. సం. విశే. (అ. ఆ అ) ఇనుముతో నతుకఁబడినది.

లోహమారకము. సం. విశే (అ. రికా అ) లోహమును భస్మముగాఁ జేయునది. వి. అ. పుం ఒకజాతి కూరాకుమొక్క.

లోహము. సం. విశే. (అ. ఆ. అ.) 1. ఎఱ్ఱనిది 2. రాగిది, రాగితోఁ జేయఁబడినది. 3. ఇనుపది, ఇనుముతోఁ జేయఁబడినది. వి. అ. పుం. న. 1. తామ్రము, రాగి. 2. ఇనుము. 3. ఉక్కు. 4. బంగారము. 5. లోహసామాన్యము. 6. నెత్తురు. 7. ఆయుధము. 8. చేఁపలను బట్టు గాలము. పుం ఎఱ్ఱమేఁక. న. 1. ముసాంబరము. 2. అగురు.

లోహరాజకము. సం. వి. అ. న. రజతము, వెండి.

లోహలము. సం. విశే. (అ. ఆ. అ.) 1. ఇనుముతోఁ జేయఁబడినది, అయోమయము. 2. లోహము నాకర్షించునది, లోహగ్రాహకము. 3. అస్పష్టముగ మాటలాడునది.

లోహలింగము. సం వి అ న రక్తముతో నిండిన కుఱుపు, రక్తపూరితమైన వ్రణము.

లోహవరము. సం వి. అ. న. బంగారము.

లోహశ్లేషణము. సం. వి. అ. పుం. వెలిగారము.

లోహసంకరము. సం. వి. అ. న. ఇత్తడి మున్నగు మిశ్రలోహము.

లోహాభిసారము. సం. వి. అ. పుం. రాజులు యుద్ధయాత్రకుఁబోవునపుడు చేసెడి శస్త్రనీరాజనము.

లోహాభిహారము = లోహాభిసారము. సం

లోహిక. సం. వి. ఆ. స్త్రీ. అయస్పాత్రము, ఇనుపమూఁకుడు.

లోహితకము. సం. విశే. (అ. తికా. అ) ఎఱ్ఱనిది. వి. అ. పుం. 1. పద్మరాగము, కెంపు. 2. అంగారకగ్రహము. 3. ఒకజాతి బియ్యము. న. 1. కంచు. 2. ఇత్తడి (రా. ని.), ఇత్తడి భస్మము.

లోహితకల్మాషము. సం. విశే. (అ. ఆ. అ.) ఎఱ్ఱని మచ్చలు గలది.

లోహితగ్రీవుఁడు. సం. వి. అ. పుం. అగ్ని.

లోహితచందనము. సం. వి. అ. న. 1. కుంకుమపువ్వు. 2. రక్తచందనము.

లోహితపుష్పకము సం. వి. అ. పుం దాడిమవృక్షము, దానిమ్మచెట్టు (వ్య. వి)

లోహితము. సం. విశే. (అ. తా హినీ అ.) 1. ఎఱ్ఱనిది, ఎఱుపురంగుగలది. 2. రాగిది, రాగితోఁ జేయఁబడినది. వి. అ. పుం. 1. ఎఱుపురంగు. 2. అంగారకగ్రహము. 3. సర్పము, పాము. 4. మృగభేదము, ఒకజాతి జింక. 5. బ్రహ్మపుత్ర యనెడి నది. 6. మత్స్యభేదము, ఒకజాతి చేప. 7. ఒకవిధమైన బియ్యము. 8. కనుఱెప్పలలోఁ బుట్టు రోగభేదము. 9. పద్మరాగము. న. 1. రాగి. 2. నెత్తురు. 3. కుంకుమపువ్వు. 4. యుద్ధము 5. రక్తచందనము. 6. ఎఱ్ఱగంధము 7. హరిచందనము. 8. ఇంద్రధనుస్సు యొక్క యసంపూర్ణాకారము (విల్యమ్సు) 9. అగరుగంధపుఁజెక్క. 10. మర్దనము, నూరుట.

లోహితమృత్తిక. సం. వి. ఆ. స్త్రీ. ధాతువిశేషము గైరికము; జేగురుమన్ను.

లోహితాంగము. సం. వి అ పుం. 1. కంపిల్లవృక్షము, ఒక [illegible]. 2. అంగారకగ్రహము.

లోహితాక్షము. సం. వి. అ. పుం. 1. ఎఱుపురంగు 2. ఒకజాతి పాము. 3. కోకిల. న. 1. చంక. 2. తుంటి (విల్యమ్సు.).

లోహితాక్షుఁడు. సం. వి. అ పుం. విష్ణువు.

లోహితాననము. సం వి. అ. పుం. ముంగిస. ముంగిస (రా. ని.).

లోహితాయస్సు. . . వి. స్. న. తామ్రము, రాగి.

లోహితాశ్వుఁడు. సం. వి. అ. పుం. అగ్నిదేవుఁడు.

లోహితిమ. సం. వి. న్ పుం. ఎఱుపురంగు, రక్తిమ

లోహితుఁడు. సం. వి. అ. పుం. అంగారకుఁడు. (శ. ర.) ఇట్లే లోహితాంగుఁడు.

లోహితోదము. సం. విశే. (అ. ఆ. అ.) ఎఱ్ఱని నీరు గలది.

లోహిత్యము. సం. వి. అ. పుం. ఒకవిధమగు బియ్యము. 2 బ్రహ్మపుత్ర యనెడి నది.

లోహిని. సం. వి. ఈ. స్త్రీ. ఎఱ్ఱని చర్మముగల స్త్రీ, ఎఱ్ఱనియాఁడుది.

లోహోత్తమము. సం. వి. అ. న. బంగారము.

లౌ

లౌకాయతికుఁడు. సం. వి. అ. పుం. లోకాయత మతము ననుసరించువాఁడు, చార్వాక మతానుసారి, నాస్తికుఁడు

లౌకికజ్ఞుఁడు. సం. విశే. (అ ఆ. ఆ.) లోకాచార మెఱిఁగినవాఁడు, లోకవ్యవహారములు తెలిసినవాఁడు.

లౌకికము. సం. విశే. (అ. ఈ. అ.) 1. లోక సంబంధమైనది, భూలోకసంబంధమైనది. 2. సర్వ సామాన్యమైనది, వాడుకలోనున్నది. 3. ప్రతి దినమున జరుగునది, ఆచారముగా నున్నది. 4. లోకములోనిది, (వాక్యము మొ.) 6 లోక విదితము, పదుగురకుఁ దెలిసినది. 7. లోకహితము, లోకమునకు మేలుచేయునది

న. లోకాచారము, జనుల వాడుక.

లౌకికుఁడు. సం. విశే. (అ. ఈ. అ.) 1. లోకవిదితుఁడు, అందఱకుఁ దెలిసినవాఁడు. 2. లోకహితుఁడు. లోకమునకు మేలుచేయువాఁడు.

లౌకికులు. బ. వ. లోకమందలివారు, సామాన్య జనులు.

లౌక్యము. సం విశే. (అ. ఆ. అ.) 1. ప్రపంచ సంబంధమైనది, మనుష్యసంబంధమైనది. 2. సర్వ సామాన్యమైనది, వాడుకలోనున్నది.

లౌడి=లవుడి. వి. పరిఘము, ఒకానొక ఆయుధము.

కం. కేడెము కత్తి తుపాకి, లౌడియు నిండమ్ము
లేఁకెలంగొని తోలుతవ్, జోడులు దాలిచి
కేమలు, జోడులు తమకన్నలేదు నూనవి
కినుక ప్రబంధ. 782.

వ. ... లౌడి వంకిణి సబళ యీఁటె సెలకట్టె
సిల్లము ద్వాత్రింశదాయుధంబులు ...
ప్రబంధ. 78.

లౌణి=లౌడి. వి. పరిఘము.

ద్వి. వాలముల్ ఝళిపించి వడి లౌణు లెత్తి.
రం. రా యు. 288. పొ. 12. పం.
(శ. ర. పా. లౌడు లెత్తి ముద్రి పా.)

లౌల్యము. సం. వి. అ. న. 1. చంచలత, చపలత, స్థైర్యములేమి. 2. ఉత్కటమైన కోరిక, లుబ్ధత, భోగేచ్ఛ, విషయాసక్తి.

లౌహ. సం. వి. అ. స్త్రీ. కాఁగు, నీరు కాఁచుపాత్ర.

లౌహకారుఁడు. సం. వి. అ. పుం., కమ్మరి.

లౌహజము. సం. వి. అ. న. లోహకిట్టము, మండూరము.

లౌహబంధము. సం. వి. అ. పుం న. ఇనుప గొలుసు, ఇనుపసంకెల.

లౌహభువు. సం. వి. ఊ. పుం. కాఁగు, నీరు కాఁచుపాత్ర.

లౌహము. సం. విశే. (అ. ఆ. అ.) 1. లోహమయమైనది, ఇనుపది 2. రాగిది, రాగితోఁ జేయఁబడినది. 3. లోహముతోఁ జేయఁబడినది. 4. రాగియొక్క రంగుగలది. ఎఱ్ఱనిది.
వి. అ. న. ఇనుము.

లౌహాత్మము. సం. వి. న్. పుం. కాఁగు, నీరు కాఁచుపాత్ర.

లౌహితకము. సం. విశే. (అ. ఆ. అ) ఎఱ్ఱనిది.

లౌహితము. సం. వి. అ. పుం. శివుని త్రిశూలము.

లౌహిత్యము. సం. వి. అ. పుం. 1 బ్రహ్మపుత్ర యనెడి నది. న. ఎఱుపు.

శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు

ఆరవ సంపుటము

పునర్ముద్రణ
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పక్షాన
ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి ప్రచురణ

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి
కళాభవన్ - సైఫాబాదు,
హైదరాబాదు-4

Reprint of 1944 edition
Copies - 5000
January 1982

© Government of Andhra Pradesh.

Price Rs. 15-00

Paper used for the printing of this book was made available by the Govt. of India at concessional Rate.

Published by :—
Andhra Pradesh Sahitya Akademi
on behalf of the Government of
Andhra Pradesh.

Printed at :—
NAGALAKSHMI ART PRINTERS
Basheer bagh, Hyderabad.
Phone. No. 220238

తొలిపలుకు

శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు పునర్ముద్రణ చేయవలెనని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నిశ్చయించి యీ బాధ్యతను ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీకి అప్పగించినది. మొత్తము ఎనిమిది సంపుటాలలో నాల్గు సంపుటాల పునర్ముద్రణ కార్యము 26-1-1979 నాటికి పూర్తియైనది. మిగిలిన నాల్గు సంపుటాలను ఈనాడు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, ఆంధ్రమహాజనులకు అర్పిస్తున్నది.

శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు మొదటి నాలుగు సంపుటాలు స్వర్గీయులైన శ్రీ రావుకుమార వేంకటమహీపతి సూర్యారావు బహద్దరుగారి అండదండలతో, సంపూర్ణ ఆర్థిక సహకారముతో, స్వర్గీయ జయంతి రామయ్య పంతులు గారి పర్యవేక్షణలో సిద్ధమై 1949 వ సంవత్సరములో కాకినాడ ఆంధ్ర సాహిత్య పరిషత్తు పక్షాన ప్రకటితమైనవి. తర్వాత 5, 6, 7 సంపుటాలు 1957 సంవత్సరములో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాయముతో ముద్రితమైనవి. ఏడవ సంపుటము అనుబంధము మాత్రము ముద్రణ కాకుండగా 1965 వ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, రూ.5000/- ఆర్థిక సహాయము గావించి దీని ముద్రణకు తోడ్పడినది. ఈ అనుబంధ సంపుటము 1974 సంవత్సరము హైదరాబాదు నగరములో, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వేదికపైన ఆవిష్కృతమైనది. ఆ సందర్భములో అకాడమీ అధ్యక్షులు డా. బెజవాడ గోపాలరెడ్డిగారు, శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు అన్ని సంపుటాలు మరొక పర్యాయము నిర్దుష్టంగా ప్రకటించవలసియున్నదని భావించి ఆ పని నిర్వహించవలసినదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమును కోరినారు. అప్పటి ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావుగారు ఈ కోరికను అంగీకరించి అందుకు కావలసిన ఏర్పాట్లు చేయగలనని వాగ్దానము చేసినారు.

ముఖ్యమంత్రిగారి వాగ్దానాన్ని అనుసరించి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఈ విషయాన్ని పరిశీలించవలెనని, ప్రభుత్వ పురావస్తుశాఖ డైరెక్టర్ డా. రమేశన్ గారి అధ్యక్షతన, డా. బి. రామరాజు, ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగు శాఖాధ్యక్షులు, శ్రీ దేవులపల్లి రామానుజరావు, అప్పుడు కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, శ్రీ ఎన్. వెంకటస్వామి, డైరెక్టర్, తెలుగు అకాడమీ, డా. పి.యస్.ఆర్. అప్పారావు, అప్పుడు ఆఫీసర్

ఆన్ స్పెషల్ డ్యూటీ, గార్లతో కూడిన ఒక సంఘాన్ని నియమించినది. ఈ సంఘము సమావేశమై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పక్షాన శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు అచ్చు కావలెననీ, అచ్చు పర్యవేక్షణ ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీకి అప్పగించవలెనని తొలి ముద్రణలోని అచ్చుతప్పులను సవరించవలెననీ, ఇందుకు కావలసిన పూర్తి డబ్బును ప్రభుత్వము యీయవలెనని సిఫారసు చేయగా, ఈ సిఫారసును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అంగీకరించినది. తత్ఫలితంగా ఈ సంపుటాల పునర్ముద్రణ కార్యక్రమము ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ చేపట్టినది. ఈ నిఘంటువులలోని అనుబంధాలను గ్రంథభాగములో చేర్చవలెనని కూడ పై సంఘము నిర్ణయించినది. ఈ నిర్ణయానుసారము ఆయా సంపుటాలలోని అచ్చుతప్పులను సవరించి అనుబంధభాగాన్ని గ్రంథములో చేర్చే బాధ్యత మొదటి నాలుగు సంపుటాల మట్టుకు శ్రీయుతులు ఎన్. సి. యస్. పార్థసారథి, బి.వి. శ్రీనివాసాచార్యులు చీమకుర్తి శేషగిరిరావు, ఎన్. యస్. సుందరేశ్వరరావు గార్లకు అప్పగించనైనది. మిగిలిన నాలుగు సంపుటాలు అనగా, 5, 6, 7, 8 సంపుటాలను సవరించే బాధ్యత డా. నిడదవోలు వెంకటరావుగారు, అకాడమీ కోరికపైన నిర్వహించినారు. వీరందరికి అకాడమీ పక్షాన కృతజ్ఞతలు.

ఈ సంపుటము అచ్చుపని నాగలక్ష్మి ఆర్ట్ ప్రింటర్స్, హైదరాబాదు వారికి అప్పగించి ముద్రణ పర్యవేక్షకులుగా శ్రీ చీమకుర్తి శేషగిరిరావు, శ్రీ సి. వి. శేషాచార్యులుగార్లను నియమించనైనది. వీరందరికీ అకాడమీ పక్షాన కృతజ్ఞతలు.

ఈ బాధ్యతను ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీకి అప్పగించి కావలసిన డబ్బును పూర్తిగా మంజూరు చేసి, అకాడమికి అందజేసి సాహిత్య అకాడమీ పట్ల విశ్వాసము ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమునకు అకాడమీ పక్షాన ధన్యవాదాలు.

హైదరాబాదు
8-1-1982

ఇరివెంటి కృష్ణమూర్తి
కార్యదర్శి
ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ

మహారాజా రావు వేంకట కుమార మహీపతి
సూర్యారావు బహద్దరు C.B.E గారు

శ్రీ

సూర్యరాయాంధ్రనిఘంటువు

ఆఱవసంపుటము

మ – లౌ

పండితసాహాయ్యమున

కాకినాడ
ఆంధ్ర సాహిత్య పరిషత్తు
వారిచేఁ బ్రకటింపఁబడినది.

శంకర్ ప్రింటర్స్ ముద్రాక్షరశాలలో ముద్రితము
మద్రాసు.

1958

All Rights Reserved.

మనవి

శ్రీ సూర్యరాయాంధ్రనిఘంటు చతుర్థసంపుటము 1944లోఁ బ్రకటితమయినది. మఱి పదునాల్గు సంవత్సరములకుఁ గాని మిగిలిన మూఁడు సంపుటములును బ్రకటితములు కాలేదు. ఈ యాలస్యమునకుఁ గారణము లనేకములు. 1947 సరికి అయిదవ సంపుటమును 1949 సరికి ఆఱవ సంపుటమును ముద్రణమునకు సిద్ధము అయినను గడపటి సంపుటము కూడ సిద్ధమయినఁ గాని యచ్చుపని ప్రారంభించుటకు సమ్మతింపనని శ్రీ పిఠాపురము మహారాజావారు తెలియఁజేసిరి. తరువాత కొన్ని రాజకీయములచే 1949 గడవగానే నిఘంటు కార్యాలయము నెత్తివేసిరి. పిమ్మట నా మూఁడు సంపుటముల గ్రంథమును మద్రాసునగరమునకుఁ దరలించి ముద్రణము పని డా॥ గిడుగు వేంకటసీతాపతిగారి కప్పగించిరి. శ్రీ సీతాపతిగారు ముద్రణముపని 1952 లోఁ బ్రారంభించి 'ప' యను నక్షరము మొదలుకొని 'మ' యను నక్షరమువఱకును గల గ్రంథ మయిదవ సంపుటముగాను 'మ' యను నక్షరము మొదలుకొని 'వ' యను నక్షరమువఱకును గల గ్రంథ మాఱవ సంపుటముగాను, విభజించి ముద్రణము వేగముగాఁ గావలయునను సంకల్పముతో వేర్వేఱు ముద్రణాలయములలో ముద్రణము సాగించిరి. అయిదవ సంపుటమును ముద్రించుచుండిన గార్డన్ ముద్రణాలయము కొంత గ్రంథము ముద్రించిన తర్వాత నెత్తివేయఁబడినది; మిగిలిన గ్రంథము మఱియొక ముద్రణాలయములో ముద్రింపవలసివచ్చినది. ఆఱవ సంపుటము సక్రమముగా ముద్రితమగుచుండుటవలన 1954 లోఁ గడపటి సంపుటముకూడ మఱియొక ముద్రణాలయములో ముద్రించుట కీయఁబడినది. కాని, తానొకటి దలఁచిన దైవ మింకొకటి దలఁచు నన్నట్లయినది. ప్రభుత్వమువారు జమీందారీవిధానమును రద్దుపఱచి యెస్టేటులను దీసికొనుటవలన శ్రీ మహారాజావారి కార్థికలోపము కలిగి 1954 పూర్తియగుసరికి ముద్రణముపని నిలిచిపోయినది. అయిదవ సంపుటములో 185 ఫారములును ఆఱవ సంపుటములో 112 ఫారములును ఏడవ సంపుటములో 42 ఫారములును ముద్రితములయినవి. మిగిలిన ముద్రణముపని యితరుల సాహాయ్య మర్థింపక తామే పూర్తిచేయుటకు శ్రీ మహారాజావా రుద్దేశించిరి. కాని, యాపని సాగలేదు. అప్పుడు శ్రీ సీతాపతిగారు శ్రీమహారాజావారి యనుజ్ఞాపత్రముఁ బడసి ప్రభుత్వమువారి ధన సాహాయ్యమునకయి 1957 జూన్ మాసములోఁ బ్రయత్నము ప్రారంభించి యధికారుల తోడ్పాటుతోఁ గృతార్థు లయినారు. అంధ్రప్రదేశప్రభుత్వమువారు రూ 5000 లును, ఇండియా

ప్రభుత్వమువారు రూ. 8000 లును నొసంగిరి. ఈ యార్థికసాహాయ్యముతోను, ఆంధ్ర సాహిత్యపరిషత్తు తోడ్పాటుతోను శ్రీ సీతాపతిగారు ముద్రణము పని సాగించిరి.

భగవంతుని కృపవలన ఈ నాటి కయిదవ సంపుటమును ఆఱవ సంపుటమును ప్రకటించి యాంధ్రుల కందఁజేయఁగలిగిరి. 1958 జూన్ 12వ తేదిని ఆంధ్రసాహిత్య పరిషద్వార్షిక మహాసభా సమావేశసమయమున మన యుపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ పండితవరేణ్యులు పరిషత్తువారి యాహ్వానమును మన్నించి యీ రెండు సంపుటముల యావిష్కరణము గావించినందులకుఁ బరిషత్తు ధన్యత నందినది. దైవబలముచే ఏడవ సంపుటముకూడఁ గొలఁది కాలములోఁ బ్రకటితమగును.

6వ సంపుట నిర్మాణము కావించిన పండితవర్యులు

1. సాహిత్యవిశారద కాశీభట్ట సుబ్బయ్యశాస్త్రిగారు (సంపాదకులు)
2. బ్రహ్మశ్రీ దర్భా సర్వేశ్వరశాస్త్రి ,,
3. ,, ప్రయాగ వేంకటరామశాస్త్రి ,,
4. ,, ఆకుండి వేంకటశాస్త్రి ,,
5. ,, బులుసు వేంకటేశ్వరులు ,,
6. ,, చిలుకూరి పాపయ్యశాస్త్రి ,,
7. ,, దువ్వూరి సూర్యనారాయణశాస్త్రి ,,
8. ,, చిలుకూరి వీరభద్రశాస్త్రి ,,
9. ,, చెఱుకుపల్లి అప్పారాయశాస్త్రి ,,
10. ,, సామవేదం శ్రీరామమూర్తిశాస్త్రి ,,
11. ,, వన్నాల వెంకటాద్రిభట్టశర్మ ,,
12. ,, ఇంద్రకంటి సూర్యనారాయణశాస్త్రి ,,

పీఠికాపురాధీశుల కోరిక ననుసరించి 1944-48లో నిఘంటు నిర్మాణ పర్యవేక్షణము సాగించి గ్రంథముద్రణాదికము కావించినవారు డాక్టరు గిడుగు వేంకటసీతాపతిగారు.

దంటు భాస్కరరావు.
ఆంధ్ర సాహిత్య పరిషత్కార్యదర్శి.

సంకేతములు.	వివరణము.
అ.	అకారాంతము—ఇట్లే — అ ఇ, ఈ, చ్ జ్. మొదలగునవి తత్తదంతములుగా గ్రహించునది.
అ.ఆ.ఈ.అ.	పుంలింగ విశేషణ మయినపుడు అకారాంతము స్త్రీలింగ విశేషణమయినపుడు ఆకారాంతము లేక ఈకారాంతము నపుంసక లింగవిశేషణ మయినపుడు అకారాంతము. స్త్రీలింగములలో విశేషము ఉన్నపుడు అవి సూచింపఁబడినవి. చివర యచ్చులనుబట్టి యవి తత్తదంతములుగా గ్రహించునది. ఉదా:— (1) అంతకుఁడు విశ. (అ. తికా అ) ఇట స్త్రీలింగరూపము ఆకారాంతమగు 'అంతికా, (2) అంతర్ధాత, విశ. (ఋ త్రీ. ఋ). ఇట స్త్రీలింగరూపము ఈకారాంతమగు 'అంతర్ధాత్రి.' (3) అంకి, విశ (న్. నీ. న్) ఇట స్త్రీలింగ రూపము ఈకారాంతమగు 'అంకినీ'. (4) అపటువు. విశ. (ఉ, ఉ. ట్వీ, ఉ,) ఇట ఉకారాంతమగు 'అపటువు'ను, ఈకారాంతమగు 'అపట్వీ'యును స్త్రీలింగరూపములు. (5) అనామము, విశ (న్. న్. మ్నీ. అన్). ఇట నకారాంతమగు 'అనామ'యును, ఈకారాంతమగు 'అనామ్నీ'యును, ఆకారాంతమగు 'అనామా'యును స్త్రీలింగరూపములుగా నెఱుంగునది.
అ. క్రి.	అకర్మకక్రియ.
అనౌ.	అనౌపవిభక్తికము.
అప.	అపదము. (ఆగమము మొదలగునవి)
అలం.	అలంకారశాస్త్రము.
అవ్య.	అవ్యయము.
ఆమ్రే.	ఆమ్రేడితము.
ఉదా.	ఉదాహరణము.
ఉప.	ఉపపదము. (చూ. అని— తెలుఁగు)
ఉభ.	ఉభయము. (సంస్కృతమును, తెలుఁగును)
ఏ.	ఏకవచనాంతము.
ఔ.	ఔపవిభక్తికము.
క.	కన్నడము.
కరాలపా.	కరాలపాటి రంగయ్యగారి భారతపాఠము.
కు.	కుయిభాష.
క్రి.	క్రియ
క్రి. విశ.	క్రియావిశేషణము.
క్షేత్రగ.	క్షేత్రగణితము.
గణిత.	గణితశాస్త్రము.
చూ.	చూడుఁడు.
ఛంద.	ఛందశ్శాస్త్రము
జ.	జన్యము.

సంకేతములు.	వివరణము.
జ్యోతి.	జ్యోతిశ్శాస్త్రము.
త.	తమిళము.
తంత్ర.	తంత్రశాస్త్రము.
తర్క.	తర్కశాస్త్రము.
తు.	తులుభాష.
ద్రు.	ద్రుతాంతము.
ద్వి.	ద్వివచనాంతము. (తెనుఁగున బహువచనాంతములో అంతర్భూతము.)
ధర్మ.	ధర్మశాస్త్రము.
న.	నపుంసకలింగము.
నాటక.	నాటకపరిభాష.
నాట్య.	నాట్యశాస్త్రము.
పా.	పాళీభాష.
పీఠి.	పీఠిక.
పుం.	పుంలింగము.
పుం. న.	పుంనపుంసకలింగము.
పుం. స్త్రీ.	పుంస్త్రీలింగము.
ప్ర.	ప్రత్యయము.
ప్రా.	ప్రాకృతము.
బ.	బహువచనాంతము.
బీజగ.	బీజగణితము
భా.ల.వ్యా.	భారతములక్ష్మీపతిశాస్త్రిగారి ఆంధ్రభారత వ్యాఖ్య.
మంత్ర.	మంత్రశాస్త్రము.
మ.	మలయాళము.
మహా.	మహారాష్ట్రము.
మి.	మిశ్రము—సంస్కృతపదము సంస్కృతేతర పదముతోఁగాని, తెలుఁగు కృత్ప్రత్యయముతోఁగాని, తెలుఁగు తద్ధితప్రత్యయముతోఁగాని కలిసిన పదము.
మొ.	మొదలైనవి
యో.	యోగశాస్త్రము.
రూ.	రూపాంతరము.
వా.	వాడుక.
వి.	విశేష్యము.
విణ.	విశేషణము.
వీరేశ. పా.	కందుకూరి వీరేశలింగముగారి పాఠము.

సంకేతములు.	వివరణము.
వేదాంత.	వేదాంతశాస్త్రము.
వేదము. పా.	వేదము వేంకటరాయశాస్త్రి గారి పాఠము.
వైద్య.	వైద్యశాస్త్రము.
వ్యతి.	వ్యతిరేకార్థకపదము.
వ్యవ.	వ్యవహారము.
వ్యాక.	వ్యాకరణశాస్త్రము.
శత్ర.	శత్రంతము (దీనికి తెనుఁగున వ్యస్తప్రయోగము లేదు.)
శ. సం.	శకసంవత్సరములు.
శ్లో.	శ్లోకము.
స.	సర్వనామము
సం.	సంస్కృతము.
సంగీ.	సంగీతశాస్త్రము.
స. క్రి.	సకర్మకక్రియ.
సా.	సామెత.
స్త్రీ.	స్త్రీలింగము.
హిం.	హిందూస్థానీభాష.
√	(మూలచిహ్నము) ఇది జనకపదములకు ముందు ప్రయోగింపఁబడును.
=	(సామ్యచిహ్నము) ఇది రూపమందుఁ గాని, యర్థమందుఁ గాని సామ్యము గల పదములకడను ప్రయోగింపఁబడును.
వృ. వి.	చెట్టు, లత మొదలగువానిగుర్తు.
:	ఇది విభిన్నార్థమును దెలుపును.
	సమానార్థమును దెలుపును.

(తక్కినవి స్పష్టము.)

సంఖ్య.	గ్రంథసంకేతములు	గ్రంథనామములు.	గ్రంథములయందలి ఆశ్వాసాదుల సంఖ్య.	గ్రంథకర్తల నామములు.
1.	అచలా.	అచలాత్మజాపరిణయము	ఆ 3.	వేంకటాచార్యకవి.
2.	అచ్చ. భా.	అచ్చతెలుఁగుభారవి.	ఆ 5	శ్రీరామకవి
3	అచ్చ. రా.	అచ్చ తెనుఁగురామాయణము బాల. బాలకాండము. అయో. అయోధ్యాకాండము అర. అరణ్యకాండము కిష్కిం. కిష్కింధాకాండము. సుం. సుందరకాండము. యు. యుద్ధకాండము.	కాం. 6.	చిమంచితిమ్మకవి.
4.	అధ్యా.	అధ్యాత్మ రామాయణము. (బాలకాండాదులుఆఱును ఉత్తరకాండమును కలసి ఏడుకాండములు.) ఉ ఉత్తరకాండము.	కాం. 7.	కోటమరాజు నాగయామాత్యుఁడు
5.	అని.	అనిరుద్ధ చరిత్రము	ఆ. 5.	కనుపర్తి అబ్బయామాత్యుఁ
6.	అప్ప.	అప్పకవీయము. (లక్షణగ్రంథము)	ఆ. 5.	కాకునూరి అప్పకవి. [డు.
7.	అ. మ. క.	అష్టమహిషీకల్యాణము (ద్విపద)		తిరువేంగళనాథుఁడు.
8.	అహ.	అహల్యాసంక్రందనము.	ఆ 3.	సముఖము వేంకటకృష్ణప్పనాయకుఁడు.
9.	ఆం. చం.	ఆంధ్రచంద్రాలోకము.		
10.	ఆం. భా.	ఆంధ్రభాషార్ణవము (నిఘంటువు)	కాం. 3.	అడిదము సూరకవి. నుదురుపాటి వేంకనార్యుఁడు.
11.	ఆం. శే	ఆంధ్రనామశేషము(నిఘంటువు)		అడిదము సూరకవి.
12.	ఆం. సం.	ఆంధ్రనామసంగ్రహము. (నిఘంటువు) దేవ దేవవర్గు. మాన. మానవ వర్గు. సా స్థానవర్గు తి తిర్యగ్వర్గు నా నానార్థ వర్గు	వర్గులు ౬.	పైడిపాటి లక్ష్మణకవి.
13.	ఆం. పద.	ఆంధ్రపదాకరము		
14.	ఆము.	ఆముక్తమాల్యద	ఆ 6	శ్రీకృష్ణదేవరాయలు.
15.	ఇందు.	ఇందుమతీపరిణయము.	ఆ. 6.	కుమారధూర్జటి.
16.	ఇందు. రా.	ఇందుమతీపరిణయము.	ఆ. 4.	తెనాలిరామభద్రకవి.

సంఖ్య.	గ్రంథసంకేతములు.	గ్రంథనామములు.	గ్రంథములయందలి ఆశ్వాసాదుల సంఖ్య	గ్రంథకర్తలనామములు.
17	ఉ. రా.	ఉత్తరరామాయణము	ఆ 8.	కంకంటి పాపరాజు.
18	ఉ. హరి.	ఉత్తరహరివంశము	ఆ. 5.	నాచన సోమనాథుఁడు.
19	ఉ హరిశ్చ.	ఉత్తరహరిశ్చంద్రోపాఖ్యానము	ఆ. 4.	తక్కెళ్లపాటి లింగన.
20	కకు	కకుత్స్థవిజయము	ఆ. 5.	మల్లె అనంతభూపాలుఁడు.
21	కలు శ.	కలువాయిశతకము		డబ్బీరు వరసకవి.
22	కవిక.	కవికర్ణరసాయనము.	ఆ 6.	సంకుసాల నృసింహకవి
23	కవిచౌ శ.	కవిచౌడప్పశతకము.		కవిచౌడప్ప.
24	కవిజ.	కవిజనరంజనము	ఆ. 3.	అడిదము సూరకవి.
25	కవిజనా.	కవిజనాశ్రయము. (లక్షణగ్రంథము సంజ్ఞా సంజ్ఞాధికారము, వృత్తా వృత్తాధికారము. జాతి, జాత్యధికారము. దోషా. దోషాధికారము.	అధికారములు. 4.	వేములవాడ భీమకవి.
26	కవిరా.	కవిరాజమనోరంజనము.	ఆ. 5.	కనుపర్తి అబ్బయామాత్యుఁడు.
27	కవిస.	కవిసర్పగారుడము (లక్షణ గ్రంథము.	ఆ. 2.	కాచన బసవన్న.
28	కళా.	కళాపూర్ణోదయము.	ఆ. 8.	పింగళి సూరన్న.
29	కార్తిక.	కార్తికమాహాత్మ్యము.		కుందుర్తి వేంకటాచలపతి.
30	కావ్యా.	కావ్యాలంకారచూడామణి. (లక్షణగ్రంథము.)	ఉల్లాసములు. 9.	విన్నకోట పెద్దన్న.
31	కాశీ	కాశీఖండము.	ఆ. 7.	శ్రీనాథుఁడు.
32	కాళ.	శ్రీకాళహస్తీశ్వరమాహాత్మ్యము	ఆ. 3.	ధూర్జటి.
33	కాళ శ.	కాళహస్తీశ్వరశతకము.		ధూర్జటి.
34	కిరా.	కిరాతార్జునీయము.	ఆ 5.	గోపాలుని సింగయ.
35	కుచేల	కుచేలోపాఖ్యానము.	ఆ. 3.	ఘట్టుప్రభువు.
36	కువల.	కువలయాశ్వచరిత్రము.	ఆ. 5.	సవరము చిననారాయణకవి.
37	కు సం.	కుమారసంభవము	ఆ. 12.	నన్నెచోడుఁడు.
38	కృ క	కృష్ణకర్ణామృతము.	ఆ. 3.	వెలగపూడి వెంగన
39	కృ. శకు.	శకుంతలాపరిణయము.	ఆ 3.	కృష్ణకవి.
40	కృష్ణ	కృష్ణరాయవిజయము.	ఆ. 4.	కుమార ధూర్జటి.
41	కృష్ణ. శ.	కృష్ణశతకము		నృసింహకవి.
42	కృష్ణా.	కృష్ణాభ్యుదయము	ఆ. 5.	గోంతేటి సూరన్న.
43	కేయూర.	కేయూరబాహుచరిత్రము.	ఆ 4.	మంచన.
44	క్రీడా.	క్రీడాభిరామము.	ఆ. 1.	వల్లభరాయకవి.

ఆంధ్రగ్రంథసంకేతపట్టిక

సంఖ్య	గ్రంథసంకేతములు	గ్రంథనామములు	గ్రంథములయందలి ఆశ్వాసాదుల సంఖ్య	గ్రంథకర్తల నామములు
45	గంధ.	గంధవహము.	ఆ 1.	మంచళ్ల వాసుదేవకవి
46	గాధే.	గాధేయోపాఖ్యానము.		చిత్రకవి అనంతామాత్యుడు
47	గోపి రా.	గోపీనాథరామాయణము.		గోపీనాథ వెంకటకవి.
48	ఘటికా.	ఘటికాచలమాహాత్మ్యము.	ఆ. 3.	తెనాలి రామకృష్ణుఁడు.
49	చద్ర.	చంద్రభానుచరిత్రము.	ఆ. 5.	తరిగొప్పుల మల్లన్న.
50	చంద్ర. వి.	చంద్రరేఖావిలాసము	ఆ 3.	కూచిమంచి జగ్గకవి
51	చంద్రా.	చంద్రాంగదచరిత్రము.	ఆ. 6.	పైడిమఱ్ఱి వేంకటపతి
52	చంద్రి.	చంద్రికాపరిణయము.	ఆ 6.	శ్రీసురభిమాధవరాయప్రభువు.
53	చం. రా.	చంపూరామాయణము.	ఆ. 8.	ఋగ్వేదికవి వేంకటాచలపతి.
54	చమ.	చమత్కారమంజరి.	ఆ 3.	సింహాద్రి వేంకటాచార్యుఁడు.
55	చిత్రభా.	చిత్రభారతము.	ఆ. 8.	చరిగొండ ధర్మన్న.
56	చి. ని.	చిన్నయసూరినిఘంటువు (వ్రాతప్రతి)		పరవస్తు చిన్నయసూరి.
57	చెన్న.	చెన్నబసవపురాణము.	ఆ. 5.	అత్తనూరి పాపకవి.
58	జాహ్నవి.	జాహ్నవీమాహాత్మ్యము	ఆ. 4.	ఏనుఁగు లక్ష్మణకవి.
59	జై. భా.	జైమినిభారతము. (అశ్వమేధపర్వము)	ఆ. 8.	పిల్లలమఱ్ఱి పినవీరభద్రుఁడు
60	తపతీ.	తపతీసంవరణోపాఖ్యానము	ఆ. 5	అద్దంకి గంగాధరకవి
61	దశకు.	దశకుమారచరిత్రము.	ఆ. 12.	కేతన
62	ద. శా.	దక్షిణహిందూస్థానశాసనములు	సంపుటములు 6	
63	దశా.	దశావతారచరిత్రము.	ఆ. 10.	ధరణిదేవుల రామయామాత్యుడు
64	దా శ.	దాశరథిశతకము		కంచెర్ల గోపన్న.
65	దిలీప	దిలీపచరిత్రము	ఆ. 4	కొటికలపూడి వేంకటకృష్ణకవి
66	ద్వా.	(సింహాసన)ద్వాత్రింశిక.	ఆ 12.	కొఱవి గోపరాజు
67	ద్వి. కో భాగ.	ద్విపదభాగవతము.	స్కం. 12	కోనేటినాథుఁడు.
68	ద్వి తి.సా.	ద్విపదసారంగధరచరిత్రము	ఆ. 2	కూచిమంచి తిమ్మకవి.
69	ద్వి. నల.	ద్విపదనలచరిత్రము.	భా. 5.	చక్రపురి రాఘవాచార్యులు.
70	ద్వి. పరమ	ద్విపదపరమయోగివిలాసము.	ఆ. 8.	తాళ్లపాక తిరువేంగళనాథుఁడు.
71	ద్వి భార	ద్విపదభారతము. (విరాటపర్వము—వ్రాతప్రతి.	ఆ 5.	తిమ్మన.
72	ద్వి.శ సా.	ద్విపదసారంగధరచరిత్రము.	ఆ. 3.	బాణాల శంభుదాసుఁడు.
73	ద్వి.భాగ.	ద్విపదభాగవతము. (దశమస్కంధము.)	స్కం. 1.	మడికి సింగన్న.

సంఖ్య.	గ్రంథసంకేతములు.	గ్రంథనామములు.	గ్రంథములయందలి ఆశ్వాసాదుల సంఖ్య	గ్రంథకర్తలనామములు.
74	ద్వి. హరిశ్చ.	ద్విపదహరిశ్చంద్రచరితము.	భా. 2.	గౌరన.
75	ధనా	ధనాభిరామము. (వ్రాతప్రతి)	ఆ 3	సూరన.
76	ధర్మ.	ధర్మఖండము.	ఆ 9.	ఈదులపల్లి భవానీశంకరుడు.
77	ఆం. ధా.	ఆంధ్రధాతుమాల.		
78	నరస.	నరసభూపాలీయము (లక్షణగ్రంథము.)	ఆ. 5.	మూర్తికవి.
79	నవ (నాథ)	నవనాథచరిత్రము (ద్విపద— వ్రాతప్రతి)	భా F.	గౌరన
80	నా. పంచ.	పంచతంత్రము.	ఆ. 5.	నారాయణకవి.
81	నార.	నారసింహపురాణము (ఉత్తరభాగము	ఆ 5.	హరిభట్టు.
82	నిరం.	నిరంకుశోపాఖ్యానము.	ఆ. 4	కందుకూరి రుద్రయ.
83	నిర్వ.	నిర్వచనోత్తరరామాయణము	ఆ. 10	తిక్కన సోమయాజి.
84	నీతి.	నీతిసీసపద్యశతకము.		తాళ్ళపాక తిమ్మయ.
85	నీలా.	నీలాసుందరీపరిణయము.	ఆ. 3	కూచిమంచి తిమ్మకవి.
86	నృసిం.	నృసింహపురాణము.	ఆ 5.	ఎఱ్ఱాప్రగ్గడ.
87	నైష.	శృంగారనైషధము.	ఆ 8.	శ్రీనాథుడు.
88	పండితా.	పండితారాధ్యచరిత్రము (ద్విపద) దీక్షా దీక్షాప్రకరణము. పురా పురాతనప్రకరణము. వాద వాదప్రకరణము. మహిమ. మహిమప్రకరణము. పర్వ. పర్వతప్రకరణము.	ప్రకరణములు. 5	పాల్కురికి సోమనాథుడు.
89	పద్మ.	పద్మపురాణము (ఉత్తరఖండము)	ఆ. 10.	మడికి సింగన్న.
90	పరమ	పరమయోగివిలాసము.	ఆ. 5.	తిమ్మనృపాలుడు.
91	పాంచా.	పాంచాలీపరిణయము	ఆ. 5.	కాకమాని మూర్తికవి
92	పాండు.	పాండురంగమాహాత్మ్యము	ఆ. 5.	తెనాలి రామకృష్ణుడు.
93	పారి	పారిజాతాపహరణము.	ఆ. 5.	నంది తిమ్మన.
94	పార్వ	పార్వతీపరిణయము.	ఆ 6.	కోట శ్రీరాయరఘునాథ తొండమాన్ మహీపాలుడు.
95	పి. శకుం	శకుంతలాపరిణయము.	ఆ. 4.	పిల్లలమఱ్ఱి పినవీరభద్రుడు.
96	పె. శకుం	శకుంతలాపరిణయము.	ఆ. 3.	పెద్దాడ నాగరాజు.
97	ప్రబంధ	ప్రబంధరాజవేంకటేశ్వరవిజయవిలాసము.	ఆ. 1.	గణపవరపు వేంకటకవి.

సంఖ్య	గ్రంథసంకేతములు.	గ్రంథనామములు.	గ్రంథములయందలి ఆశ్వాసాదుల సంఖ్య	గ్రంథకర్తల నామములు
98	ప్రబోధ.	ప్రబంధచంద్రోదయము.	ఆ 5.	నందిమల్లయ్య. ఘంటసింగయ
99	ప్రభా.	ప్రభావతీప్రద్యుమ్నము	ఆ. 5	పింగళి సూరన
100	ప్రభు. (లిం)	ప్రభులింగలీల (ద్విపద).	ఆ 5. (ఒక్కొక్క ఆశ్వాసమునకు అయిదైదు గతులు గలవు)	పిడుపర్తి సోమయ.
101	ప్ర. మణి.	ప్రబంధమణిభూషణము.		
102	బస. పు.	బసవపురాణము (ద్విపద)	ఆ 7.	పాలకురికిసోమన.
103	బహు.	బహులాశ్వచరిత్రము.	ఆ 5.	దామరల వేంగళనాయకుడు.
104	బిల్హ.	బిల్హణీయము	ఆ. 3	నందిపెద్ది కృష్ణస్వామి
105	బ్రహ్మో.	బ్రహ్మోత్తరఖండము	ఆ 5.	శ్రీధరమల్లె వేంకటరామ
106	బ్రౌ.	బ్రౌణ్యనిఘంటువు		బ్రౌనుదొర. [కవి.
107	భర్తృ.	భర్తృహరిసుభాషితము.	శతకములు. 3.	ఏనుగు లక్ష్మణకవి.
		నీతి. నీతిశతకము.		
		శృం. శృంగారశతకము.		
		వై. వైరాగ్యశతకము.		
108	భల్లా.	భల్లాణచరిత్రము	ఆ. 5.	వాలేశ్వరుడు.
109	భాగ.	భాగవతము	స్కం. 12.	బమ్మెర పోతరాజు.
110	భాను.	భానుమతీపరిణయము.	ఆ. 4.	రెట్టూరి రంగరాజు.
111	భార.	భారతము	పర్వములు. 18	కవిత్రయము, (నన్నయ, తిక్కన, ఎఱ్ఱాప్రెగ్గడ.)
		ఆది. ఆదిపర్వము. ఆ. 8.		
		సభా. సభాపర్వము. ఆ. 2.		
		అర. అరణ్యపర్వము. ఆ. 7.		
		వి విరాటపర్వము ఆ 3.		
		ఉద్యో ఉద్యోగపర్వము ఆ 4		
		భీష్మ. భీష్మపర్వము. ఆ. 5.		
		ద్రో. ద్రోణపర్వము. ఆ. 5.		
		కర్ణ. కర్ణపర్వము. ఆ 3.		
		శల్య. శల్యపర్వము ఆ. 2.		
		సౌ. సౌప్తికపర్వము, ఆ. 2.		
		స్త్రీ. స్త్రీపర్వము ఆ 2.		
		శాం. శాంతిపర్వము. ఆ 6.		

సంఖ్య.	గ్రంథసంకేతములు	గ్రంథనామములు.	గ్రంథములయందలి ఆశ్వాసాదుల సంఖ్య	గ్రంథకర్తల నామములు
		అను అనుశాసనికపర్వము ఆ 5 అశ్వ. అశ్వమేధికపర్వము. ఆ.4 ఆశ్ర ఆశ్రమవాసపర్వము ఆ.2 మౌ మౌసలపర్వము. ఆ. 1. మహా మహాప్రస్థానికపర్వము. ఆ. 1. స్వ. స్వర్గారోహణపర్వము ఆ. 1		
112.	భా. రా.	భాస్కరరామాయణము. (అచ్చుతెనుఁగు రామాయణముకడనున్నట్టు దీనికి కాండము తెలియుంగునది.)	కాం. 6.	భాస్కరుఁడులోనగువారు.
113.	భా. శ.	భాస్కరశతకము		మారద వెంకయ్య.
114.	భీమ.	భీమేశ్వరపురాణము.	ఆ. 6,	శ్రీనాథుఁడు.
115.	భేష.	భేషజకల్పము,	ఆ. 4,	బహుపాద వేంకటాచార్యుఁడు
116.	భోజరా.	భోజరాజీయము	ఆ 7.	అనంతామాత్యుఁడు.
117.	భోజసుతా.	భోజసుతాపరిణయము.	ఆ. 5,	కోటీశ్వరకవి.
118.	మనుచ.	మనుచరిత్రము.	ఆ, 6.	అల్లసాని పెద్దన.
119.	మల్ల.	మల్లభూపాలీయము. (భర్తృహరికడనున్నట్లే దీనికి శతకము తెలియుంగునది.)	శతకములు 3.	ఎలకూచి బాలసరస్వతి.
120	మల్లుపు.	మల్లుపురాణము. (దేవమల్లచరిత్రము—వ్రాఁతప్రతి)	ఆ. 4.	నుదురుపాటి వేంకనార్యుఁడు
121.	మల్హణ.	మల్హణచరిత్ర	ఆ. 3.	ఎడపాటి ఎఱ్ఱన్న.
122.	మార్క	మార్కండేయపురాణము.	ఆ 8.	మారన.
123.	ముకుంద.	ముకుందవిలాసము.	ఆ. 3.	కాణాచి పెద్దన.
124.	మృ. వి.	మృత్యుంజయవిలాసము.	ఆ. 3.	గోఁగులపాటి కూర్మనాథుఁడు.
125.	మై.	మైరావణచరిత్రము.	ఆ. 3.	మాదయకవి.
126.	మొ రా	మొల్లరామాయణము(అచ్చుతెనుఁగురామాయణముకడనున్నట్లుదీనికి కాండము తెలియుంగునది.)	కాం. 6.	మొల్ల.
127.	యయా.	యయాతిచరిత్రము.	ఆ. 5.	పొన్నిగంటి తెలగనార్యుఁడు
128.	రంగా.	రంగారాయచరిత్రము.	ఆ. 3.	దిట్టకవి నారాయణకవి.
129.	రం. రా.	రంగనాథరామాయణము(ద్విపద) (అచ్చుతెనుఁగురామాయణముకడనున్నట్లు దీనికి కాండము తెలియుంగునది.)	కాం. 6.	రంగనాథుఁడు.

సంఖ్య.	గ్రంథసంకేతములు.	గ్రంథనామములు.	గ్రంథములయందలి ఆశ్వాసాదుల సంఖ్య.	గ్రంథకర్తల నామములు
130	రం. రా. ఉ	రంగనాథరామాయణము. ఉత్తరకాండము. (ద్విపద)	కాం. 1.	కాచభూపతి. విట్ఠలరాజు.
131	రఘు.	రఘువంశము.	ఆ. 10.	అవుదూరి [illegible]య్య.
132	రఘునా.	రఘునాథాభ్యుదయము. (వ్రాత		విజయరాఘవకవి.
133	రత్న.	రత్నపరీక్ష. (ప్రతి.)		భైరవకవి.
134	రస.	రసమంజరి, (లక్షణగ్రంథము)	గుచ్ఛములు 3.	సురతాని కోదండపతి.
135	రసా.	రసాభరణము. (లక్షణగ్రంథము)	ఆ. 4.	అనంతామాత్యుఁడు.
136	రసిక	రసికజనమనోభిరామము.	ఆ. 7.	కూచిమంచి తిమ్మకవి
137	రాఘవ.	రాఘవపాండవీయము	ఆ. 4.	పింగళి సూరన.
138	రాజగో.	రాజగోపాలవిలాసము.	ఆ. 5	కాళయ.
139	రాజ. చ.	రాజశేఖరచరిత్రము.	ఆ. 3.	మాదయగారి మల్లన్న.
140	రాజ. వి.	రాజశేఖరవిలాసము.	ఆ. 2.	కూచిమంచి తిమ్మకవి
141	రాధా.	రాధామాధవము.		చింతలపూడి ఎల్లనార్యుడు
142	రాధికా.	రాధికాసాంత్వనము.	ఆ. 4.	ముద్దుపళని.
143	రామ	రామరాజీయము.	ఆ. 1.	వెంకయ్య
144	రామలిం.	రామలింగేశ్వరశతకము.		అడిదము సూరన
145	రామా.	రామాభ్యుదయము.	ఆ. 8	అయ్యలరాజు రామభద్రుడు
146	రామే.	రామేశ్వరమాహాత్మ్యము.	ఆ. 5.	ఏనుగు లక్ష్మణకవి.
147	రా. వి.	రాజవాహనవిజయము.	ఆ. 5.	కాకమాని మూర్తికవి.
148	రుక్మా.	రుక్మాంగదచరిత్రము.	ఆ. 5.	ప్రౌఢకవి మల్లన్న.
149	రుక్మి.	రుక్మిణీపరిణయము.	ఆ. 5.	కూచిమంచి తిమ్మకవి.
150	లక్షణ.	లక్షణసారసంగ్రహము.		చిత్రకవి పెద్దన్న.
151	ల. వి.	లక్ష్మీవిలాసము.	ఆ. 5.	రాయసము వేంకటపతి.
152	వన. వి.	వనమాలివిలాసము.		నారన సూరన.
153	వరాహ.	వరాహపురాణము.	ఆ. 12.	నందిమల్లయ్య. ఘంట సింగన్న.
154	వసు.	వసుచరిత్రము.	ఆ. 6.	రామరాజభూషణుఁడు
155	వా. రా.	వాసిష్ఠరామాయణము.	ఆ. 5.	మడికి సింగన్న.
156	వాల్మీ.	వాల్మీకిచరిత్రము.	ఆ. 3.	రఘునాథభూపాలుఁడు.
157	విక్ర.	విక్రమార్కచరిత్రము.	ఆ 8.	జక్కన
158	విజ. వి.	విజయవిలాసము.	ఆ. 3.	చేమకూర వేంకటకవి.
159	విజ్ఞా.	విజ్ఞానేశ్వరీయము.	కాం. 3.	కేతన.
160	వి. వ.	విజయనందనవిలాసము	ఆ. 3.	మర[illegible]కవి.
161	వి. పు.	విష్ణుపురాణము.	ఆ. 3.	వెన్నెలకంటి సూరన.
162	విష్ణుమా.	విష్ణుమాయానాటకము.		చింతలపూడి ఎల్లనార్యుఁడు
163	విప్ర.	విప్రనారాయణచరిత్రము.	ఆ. 5.	చెదలవాడ మల్లయ్య.

సంఖ్య	గ్రంథసంకేతములు	గ్రంథనామములు.	గ్రంథములయందలి ఆశ్వాసాదుల సంఖ్య	గ్రంథకర్తల నామములు
164	వీథి.	వీథినాటకము		శ్రీనాథుఁడు.
165	వీర.	వీరభద్రవిజయము	ఆ. 4.	బమ్మెరపోతన్న.
166	వేంక.	వేంకటేశాంధ్రము (నిఘంటువు)	వర్గులు. 5.	గణపవరపు వేంకటకవి.
167	వేం. పంచ	పంచతంత్రము.	ఆ. 5.	వేంకటనాథుఁడు.
168	వేం. మా	వేంకటాచలమాహాత్మ్యము.	ఆ. 6.	తరిగొండ వెంకమ్మ
169	వేణు	వేణుగోపాలశతకము		
170	వేమన.	వేమనశతకము	భాగ. 3.	వేమనయోగి.
171	వైజ	వైజయంతీవిలాసము.	ఆ. 4.	సారంగుతమ్మయ్య
172	శర.	శబ్దరత్నాకరము. (నిఘంటువు)		బహుజనపల్లి సీతారామాచార్యులు.
173	శశాం.	శశాంకవిజయము.	ఆ 5.	శేషము వేంకటపతి
174	శా. ప. మ.	శాసనపద్యమంజరి.		
175	శివధ.	శివధర్మోత్తరము.	ఆ 8.	మల్లారెడ్డికవి.
176	శివర.	శివరహస్యఖండము.	ఆ. 10.	కోడూరి వేంకటాచలపతి.
177	శివరా.	శివరాత్రిమాహాత్మ్యము.	ఆ 4.	శ్రీనాథుఁడు.
178	శివ. సా.	శివతత్త్వసారము		మల్లికార్జునపండితారాధ్యుఁడు.
179	శుక.	శుకసప్తతి.	ఆ. 4.	కదిరీపతినాయకుఁడు.
180	శుక. చ.	శుకచరిత్రము	ఆ. 5.	పరశురామపంతుల రామమూర్తికవి.
181	శృంగా.	శృంగారరసమంజరి.		సురతాని కోదండపతి.
182	శేష.	శేషధర్మము.	ఆ. 5.	తామరపల్లి తిమ్మయ్య.
183	శ్రీరం	శ్రీరంగమహత్త్వము.	ఆ. 5.	భైరవకవి.
184	శ్రీరం. మా.	శ్రీరంగమాహాత్మ్యము.	ఆ. 10.	కట్టా వరదరాజేంద్రుఁడు.
185	ష. చ.	షట్చక్రవర్తిచరిత్రము.	ఆ. 8.	మల్లారెడ్డికవి.
186	షోడ.	షోడశకుమారచరిత్రము.	ఆ 8.	వెన్నెలకంటి అన్నయ్య.
187	సకల. స	సకలనీతిసమ్మతము.		మడికి సింగన్న.
188	సత్య. సాం.	సత్యభామాసాంత్వనము.		లింగనమఖి కామేశ్వరకవి.
189	సమీర.	సమీరకుమారవిజయము	ఆ 7.	పుష్పగిరి తిమ్మన్న.
190	సర్వ. సా.	సర్వలక్షణసారసంగ్రహము.		కూచిమంచి తిమ్మకవి.
191	సస్య	సస్యానందము.		దోనయామాత్యుఁడు.
192	సాం. ని.	సాంబనిఘంటువు.	వర్గులు. 5.	కస్తూరి రంగకవి.
193	సాంబో.	సాంబోపాఖ్యానము.	ఆ. 5.	రంగప్పరాజు.
194	సానందో.	సానందోపాఖ్యానము.	ఆ. 5.	శివరామకవి.
195	సారంగ.	సారంగధరచరిత్రము.	ఆ. 3.	చేమకూర వేంకటకవి.
196	సిం. నార.	సింహాద్రినారసింహశతకము.		గోగులపాటి కూర్మనాథుఁడు.

సంఖ్య	గ్రంథసంకేతములు	గ్రంథనామములు	గ్రంథముల యందలి ఆశ్వాసాదుల సంఖ్య	గ్రంథకర్తల నామములు.
197	సీతారా.	సీతారామాంజనేయసంవాదము	ఆ 8	పరశురామపంతుల గురులింగమూర్తి
198	సీతావి.	సీతావిజయము. శతకంఠరామాయణము.	ఆ 4.	మద్దనకవి.
199	సీమం.	సీమంతినీకల్యాణము.	ఆ 5	పెనుమళ్ల సోమమంత్రి.
200	సుధ.	సుదక్షిణాపరిణయము	ఆ 5.	తెనాలి అన్నయ్య
201	సుదంతా.	సుదంతాపరిణయము(వ్రాతప్రతి)	ఆ. 4.	అళుఘరికవి.
202	సురా.	సురాభాండేశ్వరము.	ఆ. 2.	ఘట్టు ప్రభువు.
203	సు. శ	సుమతిశతకము.		బద్దెనకవి
204	సేతు.	సేతుఖండము.	ఆ. 6.	వక్కలంక వీరభద్రకవి.
205	హంస.	హంసవింశతి	ఆ. 5.	అయ్యలరాజు నారాయణామాత్యుడు.
206	హ. న.	హరిశ్చంద్రనలోపాఖ్యానము.	ఆ. 5.	రామరాజభూషణుడు.
207	హర.	హరవిలాసము.	ఆ. 7.	శ్రీనాథుడు
208	హరి. వి.	హరిభక్తవిలాసము.		
219	హరి.	హరివంశము.		ఎఱ్ఱాప్రగ్గడ.
		పూ = పూర్వభాగము	ఆ. 9.	
		ఉ = ఉత్తరభాగము.	ఆ. 10.	
210	హరిశ్చ.	హరిశ్చంద్రోపాఖ్యానము.	ఆ. 5.	శంకరకవి.
211	హ. వరాహ.	వరాహపురాణము	ఆ. 5.	హరిభట్టు.

(కడమవి స్పష్టము)

సంస్కృతగ్రంథసంకేతపట్టిక

సంఖ్య.	గ్రంథసంకేతములు	గ్రంథనామములు.	గ్రంథముల యందలి ఆశ్వాసాదుల సంఖ్య	గ్రంథకర్తల నామములు
1	మురా.	అనర్ఘరాఘవము.	అంకములు 7	మురారి.
2	శాకుం.	అభిజ్ఞానశాకుంతలము.	అంకములు 7	కాళిదాసుఁడు
3	అమర.	అమరసుధ		భానుజీ దీక్షితులు
4	ఆ. ని.	ఆప్టువిసంస్కృతాంగ్లనిఘంటువు		వామనశివరామాప్టుఁడు
5	ఉ. చ.	ఉత్తరరామచరితము.	అంకములు 7	భవభూతి.
6	కల్ప	శబ్దకల్పద్రుమము (నిఘంటువు.)		సర్ రాజా రాధాకాంత దేవ బహదరు
7	కాదం.	కాదంబరీకావ్యము.	భాగములు 2.	బాణకవియు, తత్పుత్రుఁడు.
8	కావ్యాద	కావ్యాదర్శము,	పరిచ్ఛేదములు. 3.	దండికవి.
9	కే. ని.	నానార్థార్ణవసంక్షేప నిఘంటువు.	కాండములు 6.	కేశవమిశ్రుఁడు.
10	గీత	భగవద్గీత.	అధ్యాయములు 18.	వ్యాసమహర్షి.
11	గీతగో.	గీతగోవిందము	సర్గములు. 12	జయదేవుఁడు
12	త్రిని.	త్రికాండశేషము. (నిఘంటువు).	కాండములు. 3	పురుషోత్తముఁడు,
13	పరా	పరాశరస్మృతి	కాండములు. 2	పరాశరమహర్షి.
14	భట్టి.	భట్టికావ్యము	సర్గములు. 22.	భట్టి.
15	భామినీ.	భామినీవిలాసము	ఉల్లాసములు. 4.	జగన్నాథపండితరాయలు.
16	మను.	మనుస్మృతి.	అధ్యాయములు 12	మనువు.
17	మహా.	మహావీరచరిత్రము.	అంకములు. 7.	భవభూతి
18	మాలతీ.	మాలతీమాధవము.	అంకములు. 10.	భవభూతి,
19	మాళవి.	మాళవికాగ్నిమిత్రము.	అంకములు. 5.	కాళిదాసుఁడు
20	ముద్రా.	ముద్రారాక్షసము.	అంకములు. 7.	విశాఖదత్తుఁడు.
21	మృచ్ఛ.	మృచ్ఛకటికము.	అంకములు. 10	శూద్రకుఁడు.
22	మే. ని.	మేదినినిఘంటువు.		మేదినికరుఁడు.
23	మేఘ.	మేఘదూతము	భాగములు. 2.	కాళిదాసుఁడు
24	యాజ్ఞ.	యాజ్ఞవల్క్యస్మృతి. ఆచా. ఆచారకాండము. ప్రా. ప్రాయశ్చిత్తకాండము. వ్యవ. వ్యవహారకాండము.	కాండములు. 3	యాజ్ఞవల్క్యమహర్షి.
25	రత్నా.	రత్నావళి	అంకములు 4	శ్రీహర్షదేవుఁడు.
26	రస.	రసగంగాధరము.		జగన్నాథపండితరాయలు.

సంఖ్య.	గ్రంథసంకేతములు.	గ్రంథనామములు.	గ్రంథములయందలి ఆశ్వాసాదుల సంఖ్య.	గ్రంథకర్తల నామములు
27	రా. ని.	రాజనిఘంటువు.	వర్గములు 21	నరహరిపండితుడు
28	వాచ.	వాచస్పత్యనిఘంటువు		తారానాథ తర్కవాచస్పతి
29	విక్రమో.	విక్రమోర్వశీయము	అంకములు. 5	కాళిదాసుఁడు
30	వి. ని	విశ్వనిఘంటువు		మహేశ్వరసూరి
31	విల్యమ్సు.	విల్యమ్సు సంస్కృతాంగ్ల నిఘంటువు.		సర్. మోనియర్ విల్యమ్సు
32	వేణీ.	వేణీసంహారము.	అంకములు 6	భట్టనారాయణుఁడు
33	వై. ని.	వైజయంతీనిఘంటువు	కాండములు 8	యాదవప్రకాశుఁడు
34	శా. ని.	శాశ్వతనిఘంటువు		శాశ్వతుఁడు
35	శిశు.	శిశుపాలవధము	సర్గములు 20	మాఘకవి
36	సం. కిరా.	కిరాతార్జునీయము.	సర్గములు 18	భారవి.
37	సం. కు. సం.	కుమారసంభవము.	సర్గములు 17	కాళిదాసుఁడు
38	సం. చం. రా	చంపూరామాయణము.	కాండములు 6	భోజరాజు లక్ష్మణసూరి
39	సం. దశకు	దశకుమారచరితము,		దండికవి
40	సం. నైష.	నైషధీయచరితము.	సర్గములు 22	శ్రీహర్షకవి
41	సం. పంచ.	పంచతంత్రము.	తంత్రములు 6	విష్ణుశర్మ
42	సం. ప్రబోధ	ప్రబోధచంద్రోదయము.	అంకములు 6	కృష్ణమిశ్రకవి
43	సం. భర్తృ	భర్తృహరిసుభాషితము.	శతకములు 3	భర్తృహరి
44	సం. భాగ.	భాగవతము	స్కంధములు 12	వ్యాసమహర్షి
45	సం. భార.	భారతము.	పర్వములు 18	వ్యాసమహర్షి
46	సం, రఘు	రఘువంశము.	సర్గములు 19	కాళిదాసుఁడు
47	సం, రామా.	రామాయణము.	కాండములు 6	వాల్మీకిమహర్షి
48	సా. ద.	సాహిత్యదర్పణము.	పరిచ్ఛేదములు 10	విశ్వనాథకవిరాజు
49	హలా. ని.	అభిధానరత్నమాలానిఘంటువు	కాండములు 5	హలాయుధుఁడు
50	హితో	హితోపదేశము	భాగములు 4	నారాయణపండితుఁడు
51	హేమ. ని.	అనేకార్థసంగ్రహము. (నిఘంటువు)	కాండములు 7	హేమచంద్రుఁడు

(కడమవి స్పష్టము.)

శ్రీ

సూర్యరాయాంధ్ర నిఘంటువు

—O:o-o:O—

మ

మ ఊష. ఒకానొక యక్షరము.

మ (ప్ర ఆశీశ్శాపార్థకము లగు ఎడు, తవర్ణకములకు అచ్చు పరంబగునపు డాదేశముగాను చిఱ్ఱు, బుస్సు, మినుకు మున్నగు అనుకరణ శబ్దములకు 'అను' పరమగునప్పుడు ఆగమము గాను వచ్చు వర్ణము.

ఉదా: రక్షించెదు మెపుడు. (రక్షించెదు+ఎపుడు) చెచ్చేత మనెను. (చచ్చేతన్ + అనెను.) చిఱ్ఱు మంటివి, బుస్సుమన్నది, మినుకు మినుకు మను చున్నది మొ.

మ సం. వి. అ పుం. 1. శివుఁడు. 2. చంద్రుఁడు. 3. బ్రహ్మ. 4. యముఁడు, 5. విష్ణువు. 6. సమయము. 7. విషము.

మంకిలము సం. వి. అ. పుం. దావానలము, కార్చిచ్చు.

మంకు విణ. (క. మంకు. త. మంగన్.) 1. అవివేకి, మూర్ఖుఁడు; మూర్ఖము.

ఆ. ఇంటిలోని ధనము నిది నాది యనుచును, మంటి లోన దాఁచు మంకుజీవి, కొంచుఁబోడు వెంట గుల్లకాసును రాదు, విశ్వ ... వేమ. వేమ. 1. 150.

ఉ. ఒప్పని మోముతో నను దురుక్తులఁ బల్కుచు మంకుబుద్ధి యే, తప్పును లేమి నిల్వెడలి తల్లి గృహంబున కేఁగె, ... వేం. పంచ. 4. 479.

మంకు బుద్ధి —మంకుబుద్ధి గలది, మూర్ఖురాలు.

2. మొండి, కూడని పట్టుదల కలది, చెప్పిన మాట విననిది.

కం. మంకులు మాయోపాయలు, బొంకుల పుట్ట లతిపాపపుం జగజంతల్, జంకెనలు సేయు యువతులు, శంకరుఁడుం దగఁడు వారి చర్యలు దెలియన్. హంస. 1. 37.

ద్వి. మంకు ద్రిమ్మరి మటుమాయల బండి.

సీ. .... పరుల బుద్ధులకుఁ జొప్పడని మంకు ... శుక. 3. 18.

3. చెడ్డది, దుష్టము.

ఉ. మంకుగుణంబు మానక సమంజస కీర్తి వహింప లేక మీ, నాంక ధనుర్విముక్త కుసుమాశుగ పఙ్క్తికిఁ దాళలేక ... సానందో. 2. 26.

సీ ... కఱపుట నేర్పునట కఱతలు పోకిళ్లు కఱదలు బుద్ధులు కఱటి మంకు ... అప్ప. 2. 197.
జ: మంకుఁబోతు, మంకుతనము,

మంకుఁబోతు విణ. (మంకు + పోతు) మిక్కిలి మూర్ఖుఁడు; మిక్కిలి మూర్ఖురాలు.

ద్వి. కొంకక తమనోరి కొలఁదులఁ బలుకు, మంకుఁ బోతులకు గ్రామ్యంబు సామ్యంబు. అ. మ. క. 1. 9 పా. 3 పం.

మంకుతనము వి. (√మంకు. క. మంకుతన.) మొండితనము, మూర్ఖత్వము.

చం. మదిమది రాజ్యమున్ విడిచి మంకుతనంబునఁ జెందరాని మేల్, పదవులు గోరఁ గల్గునె... ఉ. హరిశ్చ. 4. 153.

(విశ్వామిత్రుఁడు త్రిశంకునితో నన్న మాటలు.)

సీ మాయామృగము వెంట మగఁడు పోవఁగ దంట మఱఁది నంపిన నాఁటి మంకుతనము...

గీ హావణిఁ దీర్పఁగఁ గ్రమ్మఱ నవతరించి, పైఁడి కులగోత్ర మిద్ధాత్రి పాత్రముగను తెలుఁగు రామ క్షమాపాలుఁ జెట్టపట్టె ధీర ధోరణి జానకీదేవి ఠీవి. కృ. శకుం పీఠి. 1. 50.

మంకురము సం. వి. అ పుం. అద్దము

మంకువు సం. వి. ఉ పుం. మచ్చ. చెమటకాయ (వై. ని).

మంకుశుఁడు సం. వి. అ పుం. సంగీతమును నాట్యమును ఎఱుగునట్టి మాహిష్యజాతివాఁడు (వై. ని)

మంకెన¹ వి వృక్ష విశేషము. బంధూకము (వృ. వి.) (దీని పువ్వు లెఱ్ఱగా నుండును).

ఉ .. అరుణాధర పల్లవ నిర్గతంబులై, పంకరుహాయతాక్షి నునుపల్కులు ... మంకెనపూవుఁ జాపమున మన్మథుఁ డేసిన తూపులో యనన్. నైష. 4. 13.

ఉ ... మంకెనపూవు కేడె మన మండల మొప్పె మరీచిమాలికిన్ పి శకుం. 3. 204

కం. పగడము మంకెన విరియును, జిగురాకును దొండపండుఁ జెందిరమును సొం, పగు తమ్మి కెంపు గుంపును, ముగుదనిగారంపుఁ దొగరు మోవికి దొరయే. నీలా 2. 22., అం భా. 2 52

వి అ ధాన్య విశేషము, ఒక జాతి వడ్లు.

సీ ... మణిసరు ల్మసరులు మంకెన ల్పగడంపు తీఁగెలు మడిప్రాలు దేవసరులు ...హంస 4. 128.

మంకెన² వి. ఎద్దులు మున్నగువాని మీఁదఁ గొనిపోవు జలతైలాది పాత్రములు కుదురుగా నుండుటకై క్రింద నమర్పఁబడు బెత్తపుబుట్ట.

సీ. తేనె లడ్డిగ మొత్త మూని యెల్గులకు నెత్తిన పగడంపు మంకెనల గుములు.

గీ ఆనృపాలు, సముఖమునఁ బెట్టి చెంచులుసాఁగి మ్రొక్కి. చంద్రా. 2 41,

కం పరికరముల మంకెనలును. బరిచాఁకు లరిది పనుల పట్టు గుడారుల్, సరి బేరులైన గౌరలు, దారయం జన విప్రుఁ డతనితో నిట్లనియెన్. శుక 1. 100.

జ. మంకెన గిత్త

మంకెనగిత్త వి. (మంకెన² + గిత్త) మంకెన మోచెడి యెద్దు.

ఉ నెన్నడఁ జూపె వెండి రహి నిండిన సందిటి బొంది భూతితో, నెన్నొస లానఁ బా ల్పెరుఁగు నెయ్యని వాడెడు కోడెకాంద్రపై. వెన్నెల సోగ లీను జెలి వెన్కను గన్గవఁ గన్నపాయపుం, గన్నడ కన్నె లెక్కిన చొకారపు మంకెన గిత్త లత్తరిన్. రా. వి. 2. 61.

ఉ. పైనము లైరి పాండు నరపాల తనూజులు యజ్ఞసేనభూ, జాని యనుజ్ఞ నశ్వములు సాగె రథ ప్రకరంబు వెళ్లె మత్తేనుఁగు తండముల్ గదలె నేఁగె భటచ్ఛటలోన పుట్టికల్, మైనపుఁ జీర పెట్టియలు మంకెనగిత్తలు గాంచె నెన్నడల్. పాంచా 5. 47.

మంక్షణము సం. వి అ. న. కాలి పిక్కలకుఁ దొడుగుకొను కవచము, జంఘాత్రాణము.

మంక్షు సం. అవ్య. 1. వెంటనే, వెంబడి, వేగముగా. (మంక్షూదపాతి — వెంబడిని బడెదు) 2. అత్యధికముగా. 3 యథార్థముగా, నిజముగా (విలియమ్స్.).

మంఖ సం. వి. ఆ. స్త్రీ మాంగల్యము, శుభము (కే. ని.)

మంఖుఁడు సం. వి. అ. పుం. 1. బట్టు. స్తోత్రపాఠకుఁడు

మంఖుణము సం. వి అ పుం. జంఘాత్రాణము, పిక్కలకుఁ దొడుగు కవచము.

మంగ — మ్రంగ వి. 1. వృక్షవిశేషము, పిండీతకము (వృ. వి.).

ద్వి. చెంగావి మొలదట్టి చెఱఁగులవాఁడు, మంగ

వృక్షములార మాసుతుఁ గనరె సారంగ. 3. 111 పా. 6 పం.

2 మదనము (వృ వి)

గీ. మంగ యనఁగను మదన నామంబు చెలఁగు, ఆం. భా 2. 48.

మంగము సం. వి. అ పుం 1. పడవ యొక్క శిరో భాగము (వై. ని).

మంగల వి. (క మంగల, త. మంగలి) క్షౌరము చేసి జీవించెడి జాతి.

(ఉదా . మంగలవాఁడు, మంగలది మొ.)

జ మంగల కత్తి, మంగల కత్తి రూపు, మంగల వాఁడు, మంగలి, మంగలి కోలు, మంగలి పని, మంగళ్ల తిప్ప, మంగల పిట్ట.

మంగల సం వి ఆ స్త్రీ. 1 పతివ్రత. 2. సిత దూర్వాతృణము (వృ. వి.). 3. దుర్గాదేవి. 4. పసుపు.

మంగలకత్తి వి (√ మంగల) మంగలవాని కత్తి, క్షురము.

సీ మంగలకత్తిపై నంగ ముంచినయట్లు కోడె త్రాఁచును ముద్దులాడినట్లు వేణు. శ 50.

సీ. మంగలకత్తి యనంగ క్షురము తగుఁ ... ఆం. భా 2. 301.

మంగలకత్తిరూపు (√మంగలకత్తి) కృత్తికా నక్షత్రము (శ. ర).

మంగలగ్రహము సం. వి. అ పుం కుజుఁడు (వై ని.).

మంగలచ్ఛాయము సం. వి. అ. పుం. ప్లక్షవృక్షము, జువ్వి (వృ. వి.) (రాజని.).

మంగల దేవత సం. వి. ఆ. స్త్రీ. 1. శుభ దేవత, కుల దేవత, ఇలువేల్పు, 2. లక్ష్మి.

మంగలధ్వని సం వి. ఇ. పుం వివాహ కాలము నందు వాయించు శుభ ధ్వని.

మంగలపక్కె వి. మత్స్యవిశేషము (శ. ర) ఒక జాతి చేఁప.

మంగల పత్త్రిము సం. వి. అ న. తాయెతు (రక్ష రేఖ) గా నుపయోగించెడి యాకు (విలియమ్స్.).

మంగలపాఠకుడు సం. వి. అ పుం. స్తోత్ర పాఠకుఁడు, మాగధుఁడు.

మంగలపిట్ట వి. (మంగల + పిట్ట) ఏట్రింత, భరద్వాజ పక్షి (శ ర)

మంగలప్రదము సం. విశే. (అ ఆ అ) శుభము నిచ్చునది. సం. వి. ఆ. స్త్రీ. పసుపు హరిద్ర (కల్ప.)

మంగలప్రస్థము సం. వి అ పుం. ఒకానొక పర్వతము (విలియమ్స్.)

మాంగలమాలిక సం. వి. ఆ. స్త్రీ. వివాహ మందలి శుభ సంగీతము (వై. ని.).

మంగలము వి. వేఁపుడు చట్టి, భ్రాష్ట్రము. అంబరీషము.

గీ. ఉరునిదాఘ వాతాహతిఁ గరుల తలలు, వ్రస్సి లోపలి ముత్యముల్ వరుస విరిసి, మంగలములోని ప్రేలల భంగిఁ దూలి...కు. సం. 6. 795.

సీ .. మంగల మన భ్రాష్ట్రాభిధానంబు పరఁగుచు నుండును. ఆం భా. 2. 243.

ఉ. ఎండెఁ గొలంకు లెల్లను మహీధరముల్ దవ వహ్ని కీలలన్, మండె ధరాతలం బినుప మంగలముంబలె మండె ... కాశ. 1. 123.

కం మండ జఠరాగ్నిఁ దనయులు, చండత మంగలమువంటి సంసారము నిం, కొఁదు గతి లేదు దిన దిన, గండం బే రీతి వడపఁగాఁ దగు నవఘూ. రాజ. చ. 3. 19.

మంగలము సం. వి. అ పుం. న. 1. శుభము. 2. క్షేమము, లబ్ధార్థ రక్షము. 3. శుభ సమయము, మంచివేళ. 4. మల్లిపువు వాసన. 5. శుభ ద్రవ్యము. 6. (వివాహాది) శుభకార్యము 7. కరంజము, కానుగు (వృ. వి.).

విశే. అ. ఆ. అ. శుభకరము, క్షేమంకరము.

మంగలవాఁడు వి. (మంగల + వాఁడు) క్షౌరకుఁడు, అంబష్టుఁడు (వా.)

మంగలవారము సం. వి. అ. పుం. జయవారము, అంగారక వారము.

మంగలసూత్రము సం. వి. అ. న. శుభప్రదమగు తోరము, బొట్టు దారము 2 రక్ష రేకు (తాయెతు) నకుఁ గట్టెడి దారము (వివాహితలగు స్త్రీలు భర్త బ్రదికియున్నంత కాలము మెడచుట్టు కట్టుకొనెడి (ధరించెడి) మాంగల్య తంతువు)

మంగలస్నానము సం. వి. అ. న. శుభ స్నానము, వివాహాది కాలమున స్నానము

మంగలాష్టకము సం. వి. అ. న. వివాహ కాలమున వధూవరుల యభివృద్ధికై పురోహితులు చదివెడి యాశీర్వచన శ్లోకములు ఎనిమిదిమంగలశ్లోకములు (విలియమ్స్.)

మంగలాహ్నికము సం. వి. అ. న. 1. శుభమునకై ప్రతిదినము నాచరించెడి వైదిక కర్మము. 2. పూర్ణకుంభము, శుభమునకై నీటితో నింపి ఉంచిన ఘటము

మంగలి వి. (మంగల + ఇ^3. త. మంగలి. బ. మంగలులు, మంగళులు, మంగళ్లు) మంగలజాతికి సంబంధించినవాఁడు క్షౌరికుఁడు, మంగి.

ఉ. విన్నప మాదరింపు పృథివీవర మంగలి మాయలేమియుం, బన్నఁడు కాళ. 1. 55.

16 . పుట్టి ట్టికిచి 3 (శ్రీ)మంగ్గలి పేరు 1 ట్టికిచి 6 పోడు 1 ట్టికిచి 6 పెదలు మిమ్మఅమ్మలో పైనవణ్ణునకు ...

19 ... పుట్టి 1 ట్టికిచి 10 కొండ మంగ్గలి పేరు 1 ట్టికిప్రయ్తుచి 6 ఏరు 1 ట్టికిచి 10 చాకిపేరు 1 ట్టికిచి 8 గోదావరి పడ్మటి ... దా. శా. 1384., ఆం. భా. 2. 283.

మంగలి సం. వి. ఈ. స్త్రీ — మంగల.

మంగలి కోలు వి. (మంగలి + క్రోలు. వృత్తిని వర్ణలోపము) బ. మంగలి కోళ్లు మంగలి ఊదు గొట్టము సన్నాయి.

కం. మంగళ సూత్రముఁ గట్టెఁ గు, రంగాక్షికి వంత నగరాజేంద్రుఁడు పుణ్యాంగనల పెండ్లి పాటలు, మంగలికోళ్లు మృదుగీతి మధురము నెనయన్. కళా. 7. 75 (క్రొ. ప్ర. పా.)

మంగలిపని వి. (√మంగలి.) క్షౌరము

గీ. వలయుఁ బ్రాఙ్ముఖోదఙ్ముఖత్వముల నొకటి, తారకంబులుఁ దిథులును వారములును, జోస్యు లెఱింగించినవి మేలు సువ్రతైక. లోల మంగలి పనికిని దైలమునకు భార. అను 4. 121

మంగలీయము సం. విశే. (అ. ఆ. అ.) శుభప్రదము

మంగలుఁడు సం. వి. అ. పుం. 1 అంగారకుఁడు 2 అగ్ని.

మంగల్య సం. వి. ఆ. స్త్రీ 1. శమి, జమ్మి (వృ. వి.). 2. సదాప (వృ. వి.). 3 మిసి, జటామాంసి (వృ. వి.) 4. వచ, వస (మే. ని.). 5 మల్లి గంధము గల కాలాగురువు (కే. ని.)

మంగల్యకము సం. వి. అ. పుం. మసూరము, చిఱుసెనగలు.

మంగల్యము సం. విశే. (అ. ఆ. అ.) 1. శివకరము, శుభము చేయునది. 2 సాధువు. 3 పవిత్రమైనది. 4 సుందరము

వి. అ. న. 1. దధి, పెరుఁగు 2 చందన భేదము. 3. స్వర్ణము, బంగారువు. 4. సిందూరము. 5. సర్వౌషధి స్నానము (కే. ని.).

అ. పుం. 1. త్రాయమాణము, కలుగానుగు (వృ. వి.) 2 అశ్వత్థము, రావి (వృ. వి.). 3 బిల్వము (వృ. వి.). 4. మసూరకము, చిఱు సెనగలు (వృ. వి.). 5. జీలకఱ్ఱ. 6. నారికేళము (వృ. వి.). 7. కపిత్థము, వెలఁగ (వృ. వి.).

మంగళకౌశికి^{1} సం. వి. ఈ. స్త్రీ. వి. ఇరువది నాలుగు స్త్రీ రాగములలో నొకటి. రాగిణీ విశేషము.

గీ ... సారంగ మంగళకౌశికులును, కన్నడయుఁ జాయయును గౌళ కడు నపూర్వ, మైన భల్లాతకి యును నారాయణియును, గ్రమత నిరువది నాల్గు స్త్రీరాగములును. ప్రబంధ. 95.

గీ. కన్నడ యనంగ మంగళకౌశికి యన, వెలయు నారాయణియుఁ జతుర్వింశతి విధ, ములను దనరారు స్త్రీ రాగములను మఱియు ... హంస. 5 123

వ ... నాదనామక్రియ, వరాళి, మంగ` కౌశికి, గుండక్రియ, ఘూర్జరి ... మత్స్యపురాణము 5. 54.

మంగళము సం. వి. అ న. శుభకరము

మంగళసూత్రము సం వి అ. న. వివాహ సమయమందు వధువు మెడకుఁ గట్టెడు పుస్తెలతో నుండు పసుపు త్రాడు, తాళి.

చం. పనివడి నాథు పంపునఁ బ్రభావతి భామిను లర్థిఁ గొల్వఁ గుం, దనపు మెఱుంగుఁ బళ్లెరము నన్ ఘనసారజ దీపికావళుల్, గొని మును భీముఁ గాంచి యనిలోఁ దన మంగళసూత్ర మూడఁగా, ననువున నిల్పె నేసదయుఁ డాతనికిన్ జయ మంగళం బనెన్. జై భా. 2. 98

మంగళహారతి — మంగళారతి వి. (సం మంగళారాత్రికము) మంగళకరమైన హారతి, నీరాజనము (శ ర.)

మంగళాగరువు సం వి ఉ. న. చందన విశేషము, అగురుభేదము (రా ని.)

మంగళారతి — మంగళ హారతి. (సం. మంగళారాత్రికము) మి. వి. శుభకరమైన హారతి, నీరాజనము

గీ. రహి వహింపంగ జానకీరాఘువులకు, మంగళారతు లిచ్చిరి మమత నంత. దేశా. 7 275

ద్వి. మంగళారతు లిచ్చి మహి మ్రొక్కి చనఁగ, నంగళ్ల వీథుల నంతంత నిలిచి పండితా వాద. 175.

మంగళ్లతిప్ప వి. √మంగలి) క్షౌరకులు గొఱిగి పడవైచిన వెండ్రుకల కుప్ప

సీ. దూళ్ల మక్కెక్కి మంగళ్ల తిప్పలు రేఁగు పడువున గాలి నాడెడు నెఱకలు. ఆము 6. 17

మంగి వి మంగలవాఁడు, క్షౌరికుఁడు.

గీ. మంగి యనఁగను మఁగ లెసంగుచుండు. ఆం భా 2. 283

మంగిచి సం. వి ఈ. స్త్రీ. పడవ, ఓడ (వై.ని).

మంగు — మంగుఁడు. వి ముఖసిధ్మము, ముఖము నందలిపొడ, (ముదిమిచే మొగమునం దేర్పడు ముడుత అని బ్రౌ. 'మూఁగు' యొక్క రూపాంతరము, ముఖము నందలి నల్లపొడ అని శ. ర.)

సీ · మంగుఁ డనంగను మంగనంగ, ముఖసిధ్మ నామ మొప్పును ... ఆం భా. 2 129.

మంగుడు — మంగు వి. ముఖసిధ్మము.

మంచకము సం వి అ న 1. పర్యంకము, మంచము. 2. ఎత్తైన యాసనము. 3 ఎత్తైన కుంపటి (విలియమ్స్)

మంచకాశ్రియము సం. వి. అ పుం. మత్కుణము, నల్లి.

మంచము వి. (సం. మంచః, క మంచ.) పర్యంకము, ఖట్వ.

ఉ వీనుల చూపు పెండెముఁ దవిల్చిన మంచము కోడికైదువుం, బూనిన ప్రాంత వేల్పుఁ గని పోకులఁ బోయిన వెన్నుఁ డిట్లనున్. ఉ. హరి. 2 172

కం ఒకచోటఁ బువ్వుఁ బందిరి, యొకచోఁ జప్పరము దూగుటుయ్యాల యొకచో, సకినెల గిలిగిలి మంచం, బొకచోఁ గప్పురపుఁ బలుగు టోవరి యొకచోన్. నైష 7. 148.

మ ...మేఁ కెరువుం గుంపటి మంచ మెక్కిరి ప్రభుత్త్వైకాప్తి రెడ్లజ్జడిన్. ఆము. 4. 134.

గీ కంకటియు మంచమును జెల్లు ఖట్వమునకు.
సాం ని స్థా 64

మంచము పట్టు — వ్యాధిగ్రస్తుఁ డగు

(వ్యవ.) మగఁడు మంచము పట్టినప్పటినుండియు ఆ యిల్లాలికి నిద్రాహారములు లేవు

మంచము సం వి అ. పుం 1. పర్యంకము, మంచము 2. ఉన్నతాసనము, సింహాసనము 3. అరప, పొలములోఁ గాచువాఁడు కూర్చుండుటకై యెత్తుగాఁ గట్టిన చప్పరము వంటిది 4 ఆసనము, పీరము. 5. (సంగీ.) ఒకానొక కొలత. 6. మేడమీఁది గది (వై. ని.)

మంచి వి. 1 మేలు, లగ్గు, శుభము.

ఉ మంచిగ మేనయత్తలు సమాదరణం బడరంగఁ బెట్టి పుత్తెంచిన మంచిభక్ష్యములు. హర. 2 102.
2. సామము, కలుపుఁగోలుతనము (చతురుపాయములలో నొకటి).

సీ. చతురుపాయంబుల సంజ్ఞలై మంచీగి వేఱు కొట్టన నాల్గు వేఱు వేఱ ... తనరుచుండు ... ఆం. భా. 2. 170.

3. సజ్జనుఁడు.

సీ ... మంచివాఁడు ససువు మంచి సాదు, వన సజ్జనుం డొప్పు ... ఆం. భా 2. 170.

విశ 1. యోగ్యము.

(క) మేలైనది, లెస్స.

గీ. గండెయును వల్లదాసరి గాఁడు శిరియు, హరియునై పోవుటయ మంచి దను యుగంబు. ఆము. 5. 41.

(చ) మనోజ్ఞము, ఇంపైనది.

సీ. కందొగ ల్మిత్య విశాన మొందింపఁగా మంచి పున్నమ చందమామ రామ, దశా. 3. 35

(ట) అనుకూలము, ఫలకారి

సీ హంస జీవి సందోహములకు బలాకికా విసరంబులకు మంచి వెదలు దొరకె ... ఆము. 4. 123.

కం దేవాధిప మంచియుక్తి దెలిపితి విచటన్, దశా 2 143,

(త) ఇష్టము, ప్రియమైనది

గీ ఆత్మ నూహింపఁగా నుపాయములలోన, నెప్పటికి సామ ముచితంబు నృపవరేణ్య, మౌని చిత్తంబు రంజిల్ల మంచిమాట, లాడి మణిఁ దెత్తు నను బంపు మవధరింపు. వరాహ. 5. 8.

కం అన విని నీవా యెవరో, యని యుంటివి మంచికార్య మా యెను ... దశా 1. 295.

(ప) ప్రశస్తము, శ్రేష్ఠమైనది

కం నాకంబునయందును భూ, లోకంబున యందు ధనములు మణులు దైత్యా, నీకంబు దేర మంచివి, గైకొని యా చంద్రముఖికిఁ గానుక యిచ్చెన్. ఉ. హరి. 1. 83.

గీ .. మంచి పనస పండుల మెసంగు, జాణలకు మావి పండులు చవియ కావె. నీలా. 2. 31.

(గ) ఇతర పదార్థములు కలియనిది, స్వచ్ఛమైనది.

ఉదా. మంచిపాలు, మంచినెయ్యి మొ.

(జ) ఘనము, గొప్పది, అధికము, అత్యంతము, మిక్కిలి

ఆ. మనబలంబు నందు మంచిమగల్ పాలఁ, గలిగి యీ బలంబు గెలువ లేమి, దైవకృతము గాదె తలఁప జోద్యము మున్న, యెఱుఁగఁ జెప్పె, విదురుఁ డిట్టు లగుట. భాం. భీష్మ. 2. 352.

(డ) సందర్భానుసారముగ నిది పెక్కితరార్థముల నిచ్చును

(చూ మంచిగందము, మంచినీళ్లు, మంచిముత్తెము మొ)

2 ఇది 'కనీ', 'కానీ' పదములతోఁ గూడి విశ. హై లెస్సగా, బాగుగా, యథావిధిగా, సప్రేమముగా, జనప్రియముగా, మున్నగు నర్థముల నిచ్చును.

ఉదా. వాఁడు బ్రతికియున్న కాల మంతయు

మంచిగా వెళ్లఁ బుచ్చుకొన్నాఁడు

ఉ. మంచిగ భూరి భూసుర సమాజము నెల్లను భక్తితోడఁ బూ, జించి యభీష్టదానములు నేసి ... భార. సభా. 1. 16.

చం. నీ, మనమున ధర్మమున్ హితము మంచిగఁ జూచి విధించినట్లు చే, సి నెగడువారు గాక నిమఁ జేరిన నాపద లొంద నేర్చునే. భార. ఉద్యో 3. 207.

ఉ. మానస కృత్యములే సుర సమాజ మెఱుంగఁగఁ జాలుఁ గావునన్, మానస మెక్కుడేనిఁ జన మంచిగఁ జేసిర యేని యజ్ఞమున్ ... భార అను. 5. 200.

ఉ. మంచిగ మేనయత్తలు సమాదరణం బడరంగఁ బెట్టి పు, త్తెంచిన మంచి భక్ష్యములు ... హర. 2. 105.

సీ. తగునాజ్ఞ సూయాణముగ నొనరించె మంచిగ నేల నాలుగు చెఱఁగులకును. భార. విరా. 5. 320.

మంచి కుక్క— వెట్టి యెత్తని కుక్క.

(వ్యవ.) వెట్టి కుక్కలను జంపుదురు గాని మంచి కుక్కలను జంపరు ఇట్లే మంచి నక్క మొ. (బ్రౌ.)

మంచినిద్ర — గాఢ సుషుప్తి (బ్రౌ.).

మంచి నీళ్లు — పానయోగ్య మగు తియ్యని జలము (శ. ర.).

మంచి నూనె — నువ్వుల తైలము (బ్రౌ.). తలంటుకొను తైలము అని (శ ర.)

మంచి పాము — నాగుఁబాము, త్రాఁచు (శ. ర., బ్రౌ.).

మంచి బంగారము — (చేత బంగారము, పూఁత బంగారము, కాకి బంగారము కాని) బంగారము, స్వర్ణము (బ్రౌ.).

మంచి బెల్లము—చెఱకు రసముతోఁ జేసిన బెల్లము.

మంచి ముట్టు — (మంచి + ముట్టు) శుభ ప్రదమైన పెద్దల స్పర్శము, శుభ ప్రదమైన నూలి పోఁగు.

సీ గవల ధూసంబు సంఘటియించువారును మంచి ముట్టెడఁద యోజించువారు. శివరా. 2. 70.

మంచి ముత్తెము — శుక్తి మున్నగు వానిలో సహజముగాఁ బుట్టు ముత్యము (అకృత్రిమమైన మౌక్తికము).

(స. ర.) (ఇట్లే మంచి పగడము మొ)

మంచి వాన — అధిక వర్షము (బ్రౌ).

జ : మంచి గంధము, మంచితనము, మంచిది, మంచిదె, మంచి నీళ్ళు, మంచి మాట, మంచి ముత్తెము, మంచివాఁడు, మంచి విరులు.

మంచిక సం. వి. అ. స్త్రీ. 1. ఉన్నతాసనము, కుర్చి 2. ద్రోణి.

మంచి కుందెన వి. (మంచి + కుందెన) వృక్ష విశేషము ఒక జాతి చిన్న చెట్టు

సీ. వెలఁగ విషముదారి వెట్టికుందెన మంచి కుందెన కలబంద గువ్వగుత్తి. హంస. 4. 10.

మంచి గంధము వి. (మంచి + గంధము) శ్రీచందనము (వృ.వి.). సానమీఁద తీసిన చందనము.

సీ మంచితావులు గ్రమ్ము మంచి గంధమ్మున నటకలి యిడియెఁ దొయ్యలి యొకర్తు, యయా. 4. 88.

మంచి గందవొడి—శ్రీచందన చూర్ణము, మంచి గంధపు గుండ.

వ తట్టు పునుంగు నగురుసత్తును మంచి గందవొడి చా దుదయ భాస్కరంబు లోనుగాఁ గల పరిమళ ద్రవ్య సంభార పరంపరలును ... కూఁతునకు నరణంబుగా నిచ్చి ... మనుచ 5 101.

మంచితనము వి. (మంచి+తనము) 1. యోగ్యత, సౌజన్యము

ఉదా అతని మంచి తనమే అతనిని గాచుచున్నది.

2 కలుపుగోలు తనము, సామము.

గీ మంచితనమున నీతి బోధించు వాఁడ, పోలెఁ దన యుగ్ర తపమును శూలితోడి, చెలిమియును గల్మి బలిమియుఁ దెలుపఁ బంచినాఁడె మీదొర నాచెంత నానలేక ఉ. రా. 2. 320.

3 గొప్పతనము.

ఉ ... నేఁడు నా, మంచితనంబునం బిలుకు మాలిన నాథుని మగ్రశత్రులన్, మంచునిముండు వోలెఁ బరిమార్చు మహాబలుఁ జూచి భార అశ్వ. 4 78.

(ఇట. పరాక్రమాతిశయమని భా)

మంచిది — మంచిదె వి. (మంచి + అది) మేలు, క్షేమము, కుశలము, శుభము.

సీ. శౌనకా సుఖమె విశ్వామిత్ర లెస్సెలా కణ్వ మంచిదయె భార్గవ శుభంబె ... వాల్మీ 1 43

విజ యోగ్యము, ప్రశస్తము మొ.

ఉదా. ఆమె మిక్కిలి మంచిది, ఈ పండు మంచిది. నీవు చేసికొనిన సంకల్పము మంచిది

అవ్య వల్లె, సరియే. (క.) అంగీకారమును దెల్పును.

కం మంచిది యటువలెఁ జేసెద, నం చానతి యిచ్చె దేని యది వినిపింతున్ దశా 3. 32. (చూ 3 31.)

కం. అని ప్రార్థించిన మంచిది, యని రాజకుమార కునకు సాంగంబుగ న, మ్మునిశేఖరుఁ డుపదేశం, బొనరించె సమస్త విద్య లుద్యత్ప్రీతిన్ కవిరా. 2 229

(చ) బిభీషికను (భయపెట్టుటను) దెల్పును.

సీ. ఎందాఁకఁ గొంచుఁ బోయెదవు మంచిది పొమ్ము నిను ద్రావనిత్తుమే యనెడివారు. దశా. 2. 292.

మంచిదె(దే) — మంచిది. అవ్య (మంచిది + ఎ) వల్లె, సరియె, అంగీకారార్థకము.

ఆ. మంచిదె యన వల్లె యంచనంగను నివి, రెండు సమము లగుచునుండు ... ఆం. భా. 3. 75

సీ మంత్రుల కెఱిఁగింప మంచిదే యనుటగా కెవ్వరుఁ దెల్ప రదేమొ కాని. దశా. 2. 97.

మంచినీళ్లు వి. బ (మంచి + నీళ్లు) పానయోగ్యమగు జలము (శ. ర.).

మంచిమాట వి (మంచి+మాట) 1. సుభాషితము. ప్రియభాషణము.

ఉదా. పెద్దలతో సంభాషించునప్పుడు నోటి నుండి మంచి మాటలను రానియ్య వలెను. గాని చెడ్డమాటలు రానీయఁ గూడదు.
అతనిలో నాలుగు మంచిమాట లాడి వాఁడు తన కార్యము నెఱవేర్చు కొన్నాఁడు

2 స్నేహము, పొత్తు, సంధి

ఆ మోము చందమామతో మంచి మాటకుఁ, దమ్ము లనుప నేకతమున కున్న కాయకారి కామరి లనంగఁ జెవిచెంత, నల్లఁ జేరి కన్ను లమరెఁ జెలికి. కకు 3. 72.

వ్యవ ఏలాగుననో నీవు వానితో మంచి మాట చేసికొనుము

మంచిమాటుచేసికొను — భోజనము చేయు

వ్యవ. మంచిమాట చేసికొని మఱియూరికి వెళ్లు.

మంచిముత్తెము వి. (√మంచి) అకృత్రిమ మౌక్తికము (శ. ర).

మంచి(చె)య వి. (సం. మంచః. క. మంచికె) జొన్నచేలు మున్నగునవి కాచుట కొఱకుఁ గూర్చుండుటకై యెత్తుగా వేయుచేప్పరము, అరప

సీ. రథముపైఁ గనుపించు రతిదేవి యన జొన్నచేను గాచుటకు మంచియ వసించు ... శుక. 2. 410.

సీ అతను సారథ్య కృద్రతిరేఖ మంచెపై నడిలించు రొదఁ జిల్కపదువు పర్వ ...ఆము. 4.163.

మంచివాఁడు. విజ. (√మంచి) సజ్జనుఁడు.

సీ ... మంచివాఁడు ననుపు మంచిసాదు, వన, సజ్జనుం డొప్పు ... ఆం. భా. 2. 170.

మంచి విరులు వి. బ. (√మంచి) ధాన్యవిశేషము. ఒక జాతి వడ్లు.

వ సుఖభోగులు సన్నసూదులు గొరవంక రాజనాలు కాటుకరేకులు ముంగురుమొటికలు వసుపుముద్దలు మంచివిరులు రంభచెక్కిళ్లు. ప్రబంధ 112

మంచు¹ వి (క మంజు త మంజు) 1. హిమము, తుహినము (దీని భేదములు. గడ్డమంచు, నీటిమంచు, పొగమంచు)

సీ తోయజదళముల తుది మంచు దొరఁగెడు గతిఁ గన్నుఁగవ నశ్రుకణము లురుల ... భార విరా 2 138

సీ మంచుఁప్పల మించు మండెంగమడుపులు పొరలి తెట్టువ గట్టునురువు లయ్యె .. నైష 6 124.

2 ఊష్మము, ఆవిరి. లలాటస్రవద్ఘర్మతోయము

దండకము .. దంష్ట్రాస్ఫులింగంబులం జుయ్య చుయ్యంచు మంచుఁబొగ ల్పుట్టఁగా ... దశా 4. 232

3 శీతకాలము, శిశిరఋతువు

చం చెట్లు వట్టి మనుప్రాంతదళమ్ములతోడఁ దోలెనా, మనిదొర మంచురాజు మడిమంచగఁ గోయిలగంట మ్రోఁయగన్ మనుచ 6 26.

గీ. తద్రతికిఁ గాఁగఁ జలికాలఁ దన్ని మంచు, పాండురాంగుండు విడిచి పో బ్రదికి మరుఁడు ... ఆము 5 141.

జ . మంచుఁగొండ, మంచుక, మంచుకారు, మంచుగుబ్బలి, మంచుగోను, మంచుజోదు, మంచుతటి, మంచువేల్పు, మంచై పోవు

మంచు²—మనుచు మన్చు. స. క్రి. (√మను) మనఁజేయు. 1. అన్నవస్త్రాదు లిచ్చి పోషించు

ఉ. మంచి తనేకయాగముల మానుగ దక్షిణ లిచ్చి విప్రులన్ ... భార ఆది 2 202.

2 రక్షించు, కాపాడు.

గీ. అంచు నను మంచు వేడుక నాన తిచ్చి ... దశా. 1. 175

3. ప్రోదిచేయు, పెంచు.

చం అలఘుమరందవర్ష మహిమాతిశయమ్మున సప్తలాద్యమం, దలతల మంచుపొన్నగమి దార్కొను పందిరిక్రింద వేదికం, దలతల మంచు మించు సుమనవ్యారజంబులఁ దాల్చి తారలం, దలతలమంచు నొప్పెడు కనత్కలికాతతి మ్రుగ్గు వెట్టుచున్. చంద్రి. 4. 80

4. మన్నించు, గౌరవించు

చం. ఇతనికిఁ గూర్తు దేని ధన మిత్తు రభీష్టములైన కార్యముల్, మతి నొనరింతు రిష్టుఁడని మంతురు గాక మహాత్ములైన భూ, పతుఁయు విప్రముఖ్యుల సభన్ . భార సభా 2. 10.

మంచుఁగొండ. వి (మంచు¹ + కొండ) హిమగిరి, హిమవత్పర్వతము.

శా మంచుంగొండ యనుంగుఁ బెండ్లికొడుకున్మధ్యాహ్న కాలంబు సేవించున్ ... హర 7 33

కం ..మంచుం గొండసుతం బూజసేయఁ గోర్కులు నిండున్. ... భీమ 6. 73

మ .. ఇమ్మంచుఁగొం, డకు రాఁ జెల్లునె బుద్ధి జాడ్యజనితోన్మాదు ల్గదా శ్రోత్రియుల్ మనుచ. 2 16

ఇట్లే మంచుగట్టు, మంచుగుబ్బలి, మంచుమల మొ.

గీ కనకకశిపుండు ధీరుఁడు గనుకఁ గడఁగి, తపము సేయంగఁ దొడఁగె నాతపము సేతు, మంచు నెంచక గలదని మంచుగట్టు, దారి తారితకుధర మదారిభిదుర. దశా. 4. 24

గీ. మంచు గుబ్బలిరాజుకుమారిఁ గూడి, వేలుపుల పెద్ద జముదెస వెండికొండఁ, దన్నుఁ దెలిసినవారికి వన్ని దెసలఁ, దాన యగురీతి బహువేషధారి యగుచు కాశి. 1 101.

మంచుఁగొండచూలి — పార్వతీదేవి.

ఆ. గొడుగు వట్టి వటువు కుజ్జుఁడై చనియెను, శూలి మంచుకొండ చూలికడకు ... వీర. 2. 249.

మంచుమలపట్టి—పార్వతి.

సీ. చెలికత్తె యగు మంచుమలపట్టి పోరామి గిలుకొల్పిన రాయగేస్తురాలు ... ప్రబంధ. 2.

మంచేక వి. (మంచు^{1}+ఉక – స్వార్థమున)

ఉ. మాలి శరంబు లొక్కమొగి మంచుక గప్పిన మాడ్కిఁ గప్పుడున్, గూలఁగనేసె వాని రథ ఘోటములన్ హరి ... నిర్వ. 3. 26.

మంచేకారు వి. (మంచు^{1} + కారు^{1}) హేమంత ఋతువు

సీ మంచుకా రనఁగ హేమంతర్తు వగు ... ఆం. భా. 1 86

మంచేగొను అ. క్రి. (మంచు^{1} + కొను) మంచు కప్పినది యగు.

చం. వనజము తెల్ల మంచుగొని వాడినచో నొక పువ్వు నిల్చినం ... కు. సం 6. 785.

మంచే(చుం)జోదు వి (మంచు^{1} + జోదు) చంద్రుఁడు.

మ. శుకమా పల్కు కళంకు గన్పడని మంచుం జోదు నందంబె నె, మ్మొకమా ... ఉ. హరిశ్చ 2. 44.

మంచేతఱి వి (మంచు^{1}+తఱి) హేమంత ఋతువు (శ. ర).

మంచేవేల్పు వి. (మంచు^{1}+వేల్పు) హిమకరుఁడు, చంద్రుఁడు.

గీ ముంచె మంచుల మించుల మంచువేల్పు, కలిసె వికృతాకృతులను రాక్షసచయంబు. శ్రీరం. మా 4. 97.

మంచై(చేయి)పోవు అ. క్రి (మంచు^{1} + ఐ + పోవు) మంచువలె విరిసిపోవు, తొలఁగి పోవు.

శా. గాయత్రీజప మాచరింప శుభ సాకల్యంబు సిద్ధించు వా, క్కాయాది ప్రభవోగ్రపాప మడఁగుం గైవల్యమున్ వచ్చు దీ, ర్ఘాయుష్యంబు లభించు రోగములు మంచై పోవు నే మంత్రముల్, గాయత్రీ శరనాయుతాంశసమముల్ గా లేవు ధీరోత్తమా. జాహ్నవీ. 3. 59.

ద్వి. పండితారాధ్యులఁ బ్రస్తుతించినను, మండెడి దావాగ్ని మంచయిపోవు పండితా దీక్షా 2 పా. 2 పం

మంజరము సం. వి. అ న. 1 పుష్పగుచ్ఛము, పూలగుత్తి. 2. మౌక్తికము, ముత్తెము. 3 తిలక వృక్షము.

మంజరి సం. వి, ఇ ఈ. స్త్రీ. 1. పల్లవాంకురము, లేఁత చిగురు, వేపరెమ్మ, 2. పూలగుత్తి. 3 మౌక్తికము, ముత్తెము 4. లత, తీఁగె. 5. తులసి (వృ.వి.).6 తిలకలత 7. (ఛంద)ఒకానొక వృత్తము. 8. తెల్లగగ్గెర (వృ.వి)(వై ని.)

మంజరిక సం. వి. ఆ. స్త్రీ. ఒకజాతి పరిమళించు తులసి (వృ వి)

మంజరీనమ్రము. సం. వి. అ పుం. వేతసము, నీటి ప్రబ్బలి (వృ. వి.)

మంజెలి వి (కం. మంజళ త మంజళ్.) 1. పసుపు, హరిద్ర.

వ. అపరంజి నక్కులవలె రంజిల్లు మంజెలికాపు రూపుచెక్కులు .. ప్రబం. 78

2 ఎఱ్ఱనిమన్ను, తిరుచూర్ణము

ద్వి అరచందురునికి వింతైన నెన్నొసల, సన్నపు రేఖ మంజలికాపుతోడఁ, దిన్నని తెలిగీరు తిరునామ మమరఁ ... ద్వి. పరమ. 3. 192 పా. 13 పం.

మంజెస — మందస (సం మంజూషా, ప్రా. మంజూసా.) మందసము, పెట్టె

ఆ. సూతుఁ డరుగుదెంచి చూచి రత్న, పుంజభరితమైన మంజసలో నున్న, కొడుకు దానితోన కొనుచు వచ్చి. భార. ఆది. 5, 31, 30

మంజాడి (ఇ) వి. (క మంజాడి. త. మంజాళి.) బంగారము రత్నములు మున్నగు వానిని దూఁచుటకుపయోగించు నెఱ్ఱగింజలు గల గురువెంద చెట్టు. వజ్రప్రమాణ విశేషము, వజ్రముల యెత్తు (బ్రౌ.). వజ్రముల తూనిక (శ. ర.).

సీ. పొలుచును వజ్రంబు మూలరా లవ ... మంజాడి నాఁదత్ప్రమాణమొప్పు... ఆం. భా. 2. 278.

మంజి సం. వి. ఇ. ఈ స్త్రీ. 1, పూలగుత్తి (త్రి ని.) 2. ఆఁడు మేఁక (వై.ని.).

మంజిక సం వి ఆ స్త్రీ. వేశ్య, లంజె.

మంజిటి వి మంజిష్ఠ (వ్య. వి) (శ. ర.).

మంజిడి. వి (సం మాంజిష్ఠమ్, బ. మంజిడులు, మంజిళులు, మంజిళ్లు)

1. మాంజిష్ఠవర్ణము, ఎఱుపుమించిన పసుపు వన్నె.

గీ. మడతపసిమిడిగింటెముల్ మంజిడిజిగి, దోమ తెరమంచేములు హాసంతులుజవాది, యగలుసిరులు చిన్నెలు గాఁగ నతఁడు గడపెఁ, జెలి నెలలు తద్వ ధూకుచశరణుఁ డగుచు. కళా. 7 181.

గీ . . అంబరంబు, తనకు దిక్పద్మనయన లెత్తిన మెఱుంగు, లడరు మంజిడివన్నె యుల్లడ యనంగఁ, దనర నొయ్యనఁ గుండినమునకుఁ జనియె. చంద్ర. 5. 20.

సీ. నడిముక్కు మీఁద సన్నపు నాభినామంబు వడుమ మంజిడి కాలి నిడుదరేక,

గీ పూని నిక్కంపు దాసరిపానివోలె, విప్రనారా యణారామవీథిఁ జొచ్చె. వై జ. 2 54.

2. చిత్రవర్ణవస్త్రము, వివిధవర్ణములు గల బట్ట (ఈశ్వరుని వర్ణనము)

సీ. బలుమంచుఁగంబాల బలిసి రాఁ జుట్టిన క్రొత్త మంజిడిశాగుఁ గొఱఁత సేసి ...

గీ. తొడలఁ బొడలతోలు ... ఉ. హరి. 2. 171.

సీ. మక్కళించిన శావు మంజిళ్ల పెందెర లుంగరం బులు బట్టి యొత్తువారు. నై ష. 6. 108.

(మంజిళ్లు—చిత్రవస్త్రముల – అని వ్యాఖ్య..)

గీ. జిలుగు వన్నెలు మంజిళ్లు చిలుకచాలు, మొదలు గాఁగను జదివించి రదను వేచి, యనుఁగు లగు నేల ఱేండ్లు యయాతి కపుడు. యయా. 4. 120.

3. ఎఱుపు మించిన పసుపువన్నె గల వస్త్రము, మాంజిష్ఠము.

సీ ... మాంజిష్ఠము మెఱఁగుమ మంజిడి యన ... అం. భా. 2. 154.

4 నీలవర్ణవస్త్రము.

సీ వృష్టిగా శుద్ధాంబువేణి మజ్జన మార్చి శిఖరి మేఘముగ మంజిడి ఘటించి ... పాండు 2 109.

విశ. 1. చిత్రవర్ణము గలది

కం. అచ్చట నచ్చట నిడుపుగ, విచ్చినఁ గుసు మాస్త్ర శాస్త్ర వేదుల మనముల్, మెచ్చించుఁ దెరలమం జిడి. పచ్చడములు చతురశీతి బంధఁబుల తోన్ నై ష. 7 155.

2. ఎఱుపు మించిన పసుపువన్నె గలది

సీ. మంజిడి మొకమాలు మాదావళంబులు ములుక పూవన్నెలు ముత్తెసరులు ధనా. 3 88

మంజి (జీ) ఫల సం. వి ఆ స్త్రీ కదళి, అరఁటి చెట్టు (త్రి. ని.)

మంజిమ సం. వి. న్ పుం. మనోజ్ఞత, అందము.

మంజిష్ఠ సం వి. ఆ. స్త్రీ మంజిడి, వికస (వ్య. వి).

మంజిష్ఠామేహము సం. వి. అ పుం మూత్రరోగ భేదము.

మంజిష్ఠారాగము సం వి అ పుం 1. మంజిష్ఠాలత నుండి తీయునెఱ్ఱనిరంగు (ఇది మిక్కిలి కాంతి మంతముగ నుఁడును. ఈ రంగువేసిన బట్టలు వెలిసిపోవు.).

2. మంజిష్ఠావర్ణమువలె స్థిరముగాను స్ఫుటముగాను నుండు పూర్వానురాగభేదము. శ్రవణ దర్శనములవలన నాయికానాయకుల హృదయములలో జనించి కలయికకుఁ బూర్వమందు వారి కనుభూత మగు దశావిశేషము పూర్వానురాగ మనఁబడును. (ఇది నీలీరాగము, కుసుంభరాగము, మంజిష్ఠారాగము. అని త్రివిధము. చూ. కుసుంభ రాగము).

మంజీరము సం. వి. అ. పుం. న. 1 నూపురము, అందె 2. దధిమథనదండబంధస్తంభము, చేల్ల రాడు.

మంజుగమన సం. వి. ఆ. స్త్రీ. 1. హంసి, అంచె (రా. ని.).

మంజుఘోష సం. వి ఆ స్త్రీ. శ్రావ్యమైన ధ్వనిగలది. ఒకానొక యప్సరస.

మంజునాళి నం. వి. ఈ. స్త్రీ 1. సుందరి యగుస్త్రీ. 2 దుర్గాదేవి. 3. ఇంద్రభార్యయగు శచీదేవి. (విలియమ్స్).

మంజుపాఠకుఁడు నం. విణ. (అ. తికా. అ.) స్తోత్ర పాఠకుఁడు

వి అ పుం శుకము (రా. ని.).

మంజుప్రాణుఁడు నం. వి. అ పుం బ్రహ్మ.

మంజుభాషి నం. విణ. (న్. జి. న్) శ్రావ్యముగా మాటాడువాఁడు.,

మంజుభాషిణి నం వి. ఈ. స్త్రీ. (ఛంద.) వృత్త భేదము.

మంజుభాషిణి. ఇర వొందుచుండు సజ లిబ్బడింపఁ బల్, మరు గాప్తి ధాత్ర్యయతి మంజుభాషిణుల్ ... అప్ప 220. పా.

మంజులము నం. విణ. (అ. ఆ అ.) మనోజ్ఞము, అందమైనది, శ్రావ్యమైనది వి ఆ పుం నీరుకోడి లోని యొకజాతి, దాత్యూహము

అ న. 1. పొదరిల్లు. 2. కూపము, నూయి. 3. చిత్రీకృత మగుట. 4. జలాంచలము (కే. ని.).

మంజువు నం విణ (ఉ.) మనోజ్ఞము. మనోహరమైనది అందమైనది

మంజూష నం. వి ఆ స్త్రీ. 1 పేటిక, పెట్టె. 2. మంజిష్ఠ, చిరువేరు వంటి చాయ వేరు. 3. శిల, రాయి. 4. పురము (వై. ని.).

మంట వి (√మండు) 1. జ్వాల, వహ్నిశిఖ,

ఉ. మంటయుఁబోని శాత్రవసమాజము నించుక యేని శంక లేకంటఁగఁ దాఁకి ... భార విరా. 3. 228.

చ. .. శార్ఙ్గితోఁ, బెనఁగుట మంటలో మిడుత తీరము నూపుట గాదె దుర్మతీ. ఉ. హరి. 3. 14.

చ. తోడఁబడఁ బాటి పై బుఱికి ధూర్జటి కంటి కడిందిమంటలో, నదపొడ గానరాక తెగటాఱియు ...మనుచ. 3. 46.

2 ఈర్ష్యాదులచే తాపరూపముగా కలుగు చిత్త వికారము, ద్వేషము.

గీ పావకుండును గపటంపు భూవరుండుఁ, దమ్ముఁ గడుఁ జేరి మందెమేలమ్ము తోడ, నున్నవారికిఁ గీడు సేయుదురు వార, కంచిత స్నేహమున మంట లధికమగును వి. పు. 7. 105

పావకపక్షమున 'చేమురుచే జ్వాల లెక్కువగును' అని అర్థము కోపము అని శ ర.

3. కినుక, కోపము

సీ. తీర్థయాత్రా పరాధీనులఁ గనుఁగొన్న మరి యెన్నఁడును లేనిమంట పుట్టు...నిరం. 2. 25

ద్వి. ఈచేన లిచ్చిన నినకులాధీశ, మాచిత్తమున నున్నమంట చల్లారు. ద్వి. హరిశ్చ. పూ. 1320 పం.

4. కాలుటవలనఁ గలుగు చుఱుక్కుమను నొప్పి, అట్టిబాధ.

(వ్యవ) 1. కుఱుపు మంట యెత్తుచున్నది 2 ఆ పిల్లకు ఒళ్లు కాలి మంట లెత్తుచున్నవి 3. దుర్మార్గుని జూచిన నా కొళ్లు మంట.

మంటఁగలియు. అ క్రి. (మంటన్ + కలియు) దగ్ధమగు, చెడు, నశించు

సీ. అగ్రహారములు నామావశిష్టము లయ్యె మాన్యంబు లన్నియు మంటఁగలిసె... రామలిం. 89.

మంటఁ(లఁ)గలుపు స క్రి (√మంట గలియు) దగ్ధముచేయు, నశింపఁజేయు, చెఱుచు.

సీ. మంటలఁగలుపుదు మన్మథశరములు వేగ నచ్చేటి కేఁగి విభుని దెత్తు కలు. శ 56.

మంటకము నం వి. అ పుం భక్ష్యవిశేషము, మండెగ (శ. ర).

మంటచేమురు వి. (మంట + చమురు) ఎఱ్ఱగాఁ గాలిన గరిటెలోఁ బోయఁగా మండెడు చేమురు (శ.ర.). ఇట్లే, మంటనేయి మొ.

మంటపము వి (నం. మంటపః క. మండప.) 1. దేవతావిగ్రహము లుంచుటకై చుట్టును దెఱపిగ నుండునట్లు స్తంభములమీఁదఁ గట్టిన కట్టడము. చవికె

గీ. మంటపం బన మండపాహ్వయము మగు భవ. అం. భా. 2. 16.

2. వ్రతాదిశుభకర్మలందు క్రొత్తబట్ట పఱచి బియ్యము పోసి నవగ్రహాదిదేవతల నారాధించు పట్టు

(వ్యవ.) ఋతువర్తి వ్రతమునకు మంటపములు పోసినారు.

3. చోపడి, సభాభవనము.

(కొందఱు కవులు దీనిని సంస్కృతపదముగా వాడియున్నారు.)

సీ. చివురాకుదిండ్లపల్లవ మంట కెసఁగు పల్లవ మంటపమున నిల్వంగ నునిచి. ఛందో 4. 191.

మంటపి సం. వి. ఈ. స్త్రీ. క్షుద్రోపోదకి, చిన్నమట్టుబచ్చలి (వాచ.).

మంటమారి విణ. (మంట+మారి) 1. జ్వలనశీలుఁడు, మండెడుస్వభావముగలవాఁడు.

మ. రవిఁ దీవ్రద్యుతి యంద్రు పావకుని నేఱామంటమా రంద్రు వా, రివిధంబుల్ పెనువంజు క్రింది దివియల్ రేరాజ నిన్నెన్నుచో. చంద్రా 5 73. ('నౌరా మంటమారంద్రు' వ్రాఁతముద్రిత ప్రతి పా)

2 కోపస్వభావము కలవాఁడు

ఉ. ... ఎన్నిచెప్పినం, జెప్పుము కమ్మక్రొవ్విరుల సెజ్జపయిన్ నినుఁగూడి యుండలే, నప్పుడె మంటమారి కుసుమాస్త్రుఁడు నన్ బ్రదుకంగనిచ్చునే వి పు. 2 229.

గీ అనుచు ననవింటి పెనుదంట నాడరాని, గెంటసము లాడి మఱియు నమ్మంటమారిఁ, గలయ నెక్కించుకొని వచ్చుమలయనగభు, జంగ విషదిగ్ధ పవనుపైఁ జిలము వోడమ. వసు. 4 44

మంటమారితనము వి. (√మంటమారి) కాల్చివేయు స్వభావము, కోపము.

ద్వి. ...నీకంటె, మంట నెందఱి మున్న మడియించినావొ. మంటమారితనంబు మౌనికిం దగునె. ప్రభు. 3. 86 పా. 11 పం.

సీ మంటమారితనంబు మౌనికిఁ దగ వౌనె యుర్విలో నీవంటి యోగి కలఁడె ప్రభు. 3. 40 పా. 27 పం.

మంటిగూండ్లు వి. బ. (మన్ను^{1}+గుళ్లు) బాల క్రీడా విశేషము.

సీ. గచ్చకాయలు కిఱ్ఱుగానుఁగ త్రిప్పుళ్లు గుఱ్ఱ పెక్కుడు మంటిగూండ్లు ... హంస. 3 146

మంటితిండి వి (మన్ను^{1}+తిండి) తేలు, వృశ్చికము.

గీ. .. ములువుర్వు మంటితిండి, తే లనఁగ వృశ్చికంబు వర్తిల్లు. ... సాం. ని నానా. 83.

మంటినూనె వి. (మన్ను^{1}+నూనె) మృత్తికనుండి తీసెడు ఒక విధమైన చేమురు (శ. ర. మట్టినూనె అని వాడుక.)

మంతము సం. వి అ. పుం. పండిన తీయని భక్ష్యవిశేషము, పక్వముచేసిన భక్ష్యవిశేషము (రా.ని.).

మండ వి 1. విరివిగానుండు కమ్మ, వితతశాఖ.

గీ ... మండ యనంగను వితతశాఖ, పరగును ... అం. భా. 2. 36

...తనకు ననము వెరుగ వెణ్ణిమణ్డతో నఖణ్డ తతద్యుతిదీప మమరం నిచ్చె విమలకమల నేత్రి. దా. శా. 1007.

(వెండిమఁడ—వెండితోఁ జేసిన పెద్దకొమ్మ.) శాఖ అని(శ. ర).

2. శాఖనుండి బయలుదేఱుశాఖ, ఉపశాఖ.

వ. ... తమతమకట్టిన మోటుకత్తులనొండొండ ఖండితంబు లగు మండగల కంపమండలు ద్రోచి... మనుచ. 4 37

మండ^{2} వి. (√మండు) 1. తప్తలోహము.

సీ. మనుఁదప్తలోహాఖ్యమండనంగ ... అం భా. 2 275.

2. వేఁపుడుచెట్టి (గ్రా.). 3. వేఁపుడుకుచ్చు (శ. ర.).

మండ^{3} వి. 1. చీలమండ, గుల్ఫము. (శ. ర.) 2. మణిబంధము, మనికట్టు.

(వ్యవ.) 1. వాఁడు మండ మునుగ మజ్జిగ పోసి

కొనును. 2. నా వస్తువులు తాఁకిన మండలు విఱుగఁగొట్టెదను

జ , మండవాయి, మండాటము, మండాడు.

మండ సం వి ఆ. స్త్రీ. 1. సారాయి, సుర, 2. ఆమలకి, ఉసిరికచెట్టు (మే. ని)

మండకంచెము వి. (మండ^{2}+కంచము)

అంచుకట్టిన కంచము. (శ. ర , బ్రౌ.). అంచులేని కంచము. ఆకుకంచము. (వా.)

మండకము సం. వి అ. పుం. 1. పిష్టభేదము, ఒకరకపు వేఁచినపిండి, మండిగె.

2. పలుచనిరొట్టె లేక భక్ష్యము. 3. (సంగీ) గీతాంగ విశేషము. 4. మాధవీలత (కల్ప).

మండనము సం విశే (అ ఆ. అ) అలంకరించునది వి. అ. న. 1 అలంకరించుట 2. అలంకారము

మండపకము సం. వి. అ పుం. 1. చిన్నమండపము, చిన్నశాల. 2. చిన్నగుడారము, చిన్నడేరా

మండపప్పు వి. (మండ^{2}+పప్పు.) వేఁపుడు పప్పు. సీ. లడ్డువంబులు చక్కిలాలు మోరుండలు ఖండంబు చలిమిడి మండపప్పు. గీ. ఉ ... హర 6. 55.

మండపము సం. వి. అ. పుం. న. 1. వివాహాది కార్యములయందుఁ దాత్కాలికోపయోగమునకై వేయఁబడిన గోడలులేని చావడి, చవికె (వివాహమండపము మొ.).

2. గుడారము, డేరా. 3. పొదరిల్లు (లతామండపము.). 4. దేవతా విగ్రహము లుంచుటకై చుట్టును దెఱపిగ నుండునట్లు స్తంభములమీఁదఁ గట్టిన కట్టడము.

మండపి సం. వి. ఈ. స్త్రీ చిన్నమండపము.

గీ. గర్భమండపిఁ కడిగిన కలఁకజలము ... ఆము. 6. 8.

మండపీఠిక సం. వి ఆ. స్త్రీ. దిగ్వ్యగ్నము, రెండు దిక్కుల సముదాయము (వై. ని.).

మండ (డా) ము వి. (శ మండా.) చేఁపలను లను బొడుచు చిల్లకోల (శ. ర.).

మండము సం. వి అ. పుం. న 1. ద్రవపదార్థముల పైఁ దేలిన మసటు, నేయి మొదలగుదాని పైఁ దేలిన తెట్టె, 2 గంజి, 3 పెరుగుమీఁది మీఁగడ. 4. పంచమాష పరిమితోర్ధ్వమానము

పుం 1. అలంకారము. భూష. 2. కప్ప (కల్ప.). 3 ఆముదపుఁజెట్టు 4. ఆమలకి, ఉసిరిక (వృ. వి.) (మే. ని.). 5 రశ్మి. కిరణము (కే. ని).

మండయంతము సం వి (అ పుం) అలంకారము, నగ.

2. ఆహారము, భోజనము (కల్ప.). 3 (స్త్రీ.) సమాజము (కల్ప)

మండయంతి సం వి ఈ స్త్రీ. ఆఁడుది. స్త్రీ.

మండయంతుఁడు సం. విశే. (అ. ఈ. అ)

1 నాటక మాడువాఁడు, నటుఁడు 2 విత్తపాలుఁడు, ధనమును రక్షించువాఁడు.

అ పుం. 1 అద్దము. 2 అన్నము.

మండలకము సం వి. అ. న. 1. వలయము. 2. బింబము. 3. జిల్లా, దేశభాగము. 4. సమూహము, గుంపు 5. వలయాకారమగు వ్యూహము, గుండ్రముగా సైనికుల నేర్పఱుచుట. 6. గుండ్రనిమచ్చలు గల తెల్ల కుష్ఠము 7. అద్దము. పుం. కుక్క

మండలపత్త్రిక సం. వి. ఆ. స్త్రీ రక్తపునర్నవ. ఎఱ్ఱగలిజేరు (వృ. వి.) (రా. ని.).

మండలపుచ్ఛకము సం. వి. అ పుం కీటవిశేషము

మండలము సం. వి. అ. న 1. పరివేషము 2. దేశము. 3. కుష్ఠము 4 విలుకాఁడు రెండుకాళ్లతో మండలాకారముగా నిల్చుట. 5 పన్నిద్దఱురాజులు. పుం. 1. సమూహము 2. వలయాకారముగా దీర్చిన యొక వ్యూహము. 3. కుక్క. పుం. స్త్రీ న సూర్యచంద్రాదుల బింబము (శ ర.).

మండలాగ్రము సం విశే (అ. ఆ. అ.) గుండ్రని తుదగలది.

వి. అ పుం ఖడ్గము, కత్తి.

మండలి సం విశే (న్ నీ. న్.) 1. వలయాకారముగా నేర్పడినది; చుట్టుగాఁ జుట్టఁబడినది. 2. ఒక దేశమును నేలునది.

వి. న్ పుం. 1. సర్పవిశేషము, గోనసము. 2 సర్పము. 3 పిల్లి. 4. మంచము 5. కుక్క. 6. సూర్యుఁడు. 7. మఱ్ఱిచెట్టు, వటవృక్షము. 8. జిల్లాయొక్క లేక దేశభాగముయొక్క పాలకుఁడు, ఏలిక

ఈ స్త్రీ. 1. దూర్వ, గఱిక (వృ. వి). 2 సమూహము. 3. బింబము. 4. సర్పభేదము. 5. ఆవలి వరుస (కే. ని.).

మండలికుఁడు సం. వి అ. పుం. మండలము (దేశములోని కొంతభాగము)నకు అధిపతి (చూ కౌముదీ 5. 2. 115. సూత్రము మత్వర్థీయములో.)

సీ ద్రవిడమండలికు లందఱ దక్క గెలిచి... దశ. కు. 1. 16.

(దక్కనేలె. అని వావిళ్లప్రతి. ఆ ని., విలియమ్సులు "మాండలికః" అను రూపమే గ్రహించినారు ఇట "మాండలికు లందఱ" అన్నను ఛందోభంగము కాదు. ఐనను రెండు ముద్రితప్రతులందును పదము హ్రస్వాదిగానే యున్నది)

మండలితము సం. విణ. (అ ఆ. అ.) వలయాకారముగాఁ జేయఁబడినది. గుండ్రముగా జేయఁబడినది.

మండలేశ్వరుఁడు సం. వి. అ. పుం, అధీశ్వరసార్వభౌములకంటె నితరుఁడైన రాజు (శ. ర.).

మండవాయి వి, (మండ³+వాయి.) గుల్ఫవాయు వను రోగవిశేషము, చీలమండలయందు గలుగు వాతరోగము.

గీ మండవాయి యన న్గుల్ఫమారుత మగు . . ఆం. భా. 2. 125

మండహారకుఁడు సం. వి. అ. పుం కల్లు అమ్ము వాఁడు. శౌండికుఁడు.

మండాటము వి (√మండాడు. త. మణ్ణాట్టం.) బతిమాలుట, దైన్యముతో యాచించుట

వ. అమృతంబుపై నాశ మరలం ద్రిప్పుచు బెబ్బులులరీతి రొప్పుచు నొండొరులం దెప్పుచు నింక మండాటంబులు బండాటంబులు వృథా కొండాటంబులు మాని శౌర్యంబులు పూని...ల. వి. 2 76.

మండాడు స. క్రి. (మండ³+అడు. త మణ్ణాడు.) అర్థించు కోరు.

(క) దైన్యముతో యాచించు. బతిమాలు.

క మగనియెడ రోసి తమి న,మ్మగువయె నను వలచి వచ్చి మండాడినచోఁ, దగులువడితి. శశాం. 4. 183. (బ్రౌ పా.)

(చ) అతి ప్రార్థనలచేఁ బీడించు

క దండక మను కానకుఁ జని, యుండఁగ రావణుని చెలియ లొగిఁ గలయికకై, దండకు రా లక్ష్మణుఁ డది, మండాడఁగ ముక్కుసెవుల మనుకువ మాన్పెన్. యయా. 3 16

మండి(డీ) వి (క. మండికీ. త. మండి) 1 యుద్ధసమయములయందు యోధులు నిలుచుండు విధములలో నొకటి.

("ఒకకాలు నేల మోఁకరించుట" (శ. ర 'ఆలీఢపాదము' బ్రౌ.)

2. మల్లబంధవిశేషము

వ. మండి దాఁకించియు.. ఉ. హరి. 3. 70.

3. మల్లవిద్యావిశేషము, ఒకవిధమైనసాము.

సీ. కన్నాతలు పుటము ల్గస్తాలు మండీలు దాకాలు డికీలు దంతెములును, లాఁగు లనంగము రాజిల్లుఁ దద్భేద, నామధేయంబు లెన్నంగఁ గొన్ని ... ఆం. భా 2. 207.

జః మండిగాలు, మండివెట్టు

మండి సం. వి. ఈ. స్త్రీ. — మంటిక

మండించు స. క్రి. (√మండు.) 1. మండునట్లుచేయు. ప్రజ్వలింపఁజేయు.

(వ్యవ.) విసనకఱ్ఱతో విసరి నిప్పు చెక్కఁగా మండింపుము.

2 కాల్చు

సీ కడుపు మండించునాఁకటిచిచ్చుసెగ దాఁకి గవరనైయున్న కన్గవలవారు ... నైష. 7 53

3 మాఁడుచు, తపింపజేయు, మిక్కిల బాధించు.

వ. ... అతికఠోర జఠరక్షుధాగ్ని తాపంబునకుఁ దోడుగఁ దపన ప్రచండ కిరణకాండ ప్రకాండంబులు నెత్తి మండింప ... భీమ. 2. 101.

మండిక సం. వి. ఆ స్త్రీ. అన్నమునుండి తీసిన కల్లు. (వై. ని.)

మండిగండ్రలు వి. బ. ధాన్యవిశేషము, ఒకవిధ మగు వడ్లు (శ. ర).

మండిగము వి. (త మండాంగి) వాకిటక్రింద నడ్డుగా నమర్చినకొయ్య, గడపక్రింది త్రొక్కుడుకమ్మి, అట్టిశిల (శ. ర).

మండిగాలు వి. (√మండి) మండి యేర్పడునట్లుగా నుంచినకాలు

వ. ... గెలుపుగాయంబులఁ బడియుండియు మండిగా లిడుకొని కైదువులు జడిపించుకొనుచు రౌద్రాకారంబున నున్నవారును కువల 2 148

సీ మండిగాలిడి దంతకుండాగ్రహతిఁ జించి జలధరాంభముఁ గరుల్ చేల్లులాడ... మనుచ. 5. 44

మండితము సం విణ (అ ఆ అ.) అలంకరింపఁబడినది.

మండిపడు అ క్రి (మండి+పడు, స్వార్థమున)

1. కాలిపోవు, ప్రజ్వలించు

క. కే తెరియు నొడలు దడివినఁ, గోలంబక మూర్పు తేశిఖుల మండిపడున్, చాళుక్య విభునిఁ జూచిన, బాలికపరితాప మెన్నఁ బని లే దింకన్, కావ్యా. 1 113.

('కోలంబము లూర్పుతేశిఖుల మండిపడున్' అని ముద్రి. పా.)

2. కనలు, మిక్కిలి కోపించు.

మ. మహిషుం డప్పుడు జన్యభూమిఁ దనకుం బ్రాపై నబల్వీరు యజ్ఞహారుం జంపినఁ జూచి మండి పడి దోస్తంభంబునం ద్రిప్పి దు, స్సహాభంగిన్ గద వైవ ... వరాహ ‘11. 107.

కం. కొసరువగమాట లలుకలుఁ, గుసిగుంపులు తిట్లు మోంకొట్టులు జారుం, డసమసుఖంబుగఁ గైకొను, బసవెద్దగుమగఁడు మండిపడుఁ గుసుమాంగీ. శుక. 1. 441.

వ. ... మండిపడి చండి సకలవిద్యావిచక్షణులైన భూసురాధ్యక్షుల నికాసమయంబు నందక్షణియించి ...జై. భా. 4. 97.

మండియ^{1} వి. – మండె,

మండియ^{2} వి (క మండి) దుకాణమునకై వేసినపాక

సీ గుళ్లు మండియలును గూడారములును బందళ్లను గలయ నెత్తించువారు ... కు సం. 11 600

(మండియ – చావడి. అని వ్యాఖ్య).

మండిలూటి వి. పైకి పొటమరింపక లోపల నణఁగి యుండు వ్రణము.

సీ మండిలూటి యనంగ మర్మవ్రణం బొప్పు . ఆం భా 2. 130.

మండివెట్టు అ. క్రి. (√మండి) 1 ఒక కాలు మోఁకటించియుండు, ఆలీఢపాదమున నుండు

వ ఇవ్విధంబున విసరి నేలతో వ్రేసి వీపున మండి. వెట్టిన .. భార విరా. 2. 18.

(ఇట మోఁకాలితో నొక్కు అని తాత్పర్యము.)

2. మండిమీఁద నుండు

వ. .. బిఱబిఱ గదాదండంబులు ద్రిప్పుచు మండలభ్రమణంబులఁ బరిభ్రమించుచు దిట్టతనంబు నెట్టుకొన మండివెట్టుచు బెట్టుగా వ్రేయువ్రేటుల కొగ్గినటువలె నుండి ... ఉ, రా 3. 246

మండు అ, క్రి (త. మండెరి) 1. ప్రజ్వలించు. ప్రకాశించు, వెలుఁగు

క. ఎండినయడవిన్ దరికొని, మండెడు కార్చిచ్చు మాడ్కి మ్మారిమసఁగిన, ట్లొండొండ నేచి హయవే, దండస్యందన పదాతితతిఁ బొడవడచెన్. భార. భీష్మ 1. 294.

గీ. అరుగుచుండువాఁ డొకచో దవానలంబు, గట్టెదిరికాననం బెల్లముట్టి మండ, సంప్రమోదిత చిత్తుఁ డై చక్కఁ జొచ్చి. భార. శాం. 3. 340.

క. తనపతిఁ జెట్టలు పలికిన, జనకుం గని కోపవహ్ని సలిదేహము భో, రన మండె భానుఁ గని కెం, పున మండెడు సూర్యకాంత పుత్రికవోలెన్. కు. సం 2. 178.

గీ. కడుపు నిండఁగఁ జన్నిచ్చి కొడుకు నిద్ర, వోవ దీవియ మండఁగఁ బ్రొద్దు వోవు, నంతదాఁక మేల్కని యుండి. హరి పూ. 5. 156.

చ పిటులుపిటిల్లునం బ్రిదిలి వ్రేలి పడం దొడగెం జతుర్దిశా, తటముల మండుచుం బిడుగుతండము . .హర. 2 21.

ద్వి తోరంపు దివియంతో మారుమండు, హార మణి శోభితాభరణముల . ద్వి. హరిశ్చ. ఉ. 2291 పం.

2 (అగ్నిస్పర్శమువలె) గాయము మొదలగునవి చుఱుక్కుమని బాధ కలిగించు

కం అని యొడఁబడఁ బల్కుచుఁ దోడ్కొని వచ్చినఁ బాన్పుఁ జేరి గురుకుచ దనపైఁ, గవకవఁ గనలెడు వెలుఁగులఁ, గనికరం మఱి మండుచంద్రుఁ గని కర మలుకన్ మనుచ 3. 35, 4. 37

(వ్యవ) కుఱువు మండుచున్నది

3 తీక్ష్ణమగు.

(క.) వాఁడియగు

క మండెడు బలునారసమున, గుండియ వగులంగ నేసి కూల్చితి దీనిన్ . హర. 7 54.

(చ.) (చూ. మండువేసవి) వేఁడియగు.

4. కోపోద్దీపితుఁడగు మిక్కిలి కోపించు

గీ. రాముఁ డంత్యకాలానలోద్దామలీల, మండినా యురస్థలి యొక్క మార్గణమున, నేసె. భార. ఉద్యో 4 327

కం ముడి పదాతులఁ గొందఱఁ, జెండాడిన నున్నవారు చెడి పాఱిరి బా, ణుం డున్న యెడకు నొడళుల, నిండను నెత్తురులు గ్రమ్మ నిట్టూర్పులతోన్. ఉ. హరి 5. 226

సీ కయ్యాలక్రచ్చరై కాలుద్రవ్వుచు సదా మండువాఁ డతిశాంతిమహితుఁ డయ్యె ... పాండు 4. 210, దశా. 4 91

5. (ఈర్ష్యాదులచే) తపించు, బాధనొందు.

కం శిగ్గాడికాండ్రె యెప్పుడుం, దగ్గని సంపదలఁ బొదలఁ దా మది యకటా, బగ్గున మండెడు . . శుక 3. 280

6. ఉద్రేకించు, విజృంభించు, చెలరేఁగు.

చం .. దంభుఁ డొక్కనిం, గనుఁగొని యాతఁ డెవ్వఁడొకో గర్వభరంబున మండు కైవడిన్, బెనచి జగంబులెల్ల వడి మ్రింగెడులాగున వాక్యలీల భ, ర్త్సన మొనరించు చందమునఁ బ్రాజ్ఞత నొప్పెడి రీతి నొప్పుచున్. ప్రబోధ 2. 4

శ్లో. జ్వలన్ని వాతిమానేన .. సం. ప్రబోధ. 2. 2

జ : మంట, మంటఁగలియు. మంటఁగలుపు, మంటచమురు, మంటమారి, మండ^{2}, మండకంచము, మండపప్పు, మండించు, మండిపడు, మండుకొను, మండునెల, మండువేసవి.

మండు(డి)కొను అ. క్రి. (మండు + కొను — స్వార్థమున) మండు, కోపోద్దీపితుఁడగు, మిక్కిలి కోపించు.

ఆ. . . నికుంభుఁ డంతఁ, జండమైన కాలదండంబు దాల్చిన, దండధరుఁడపోలె మండికొనుచు. భా. రా యు 1218

(మెండుకొనుచు శ ర పా)

మండునెల వి. (మండు + నెల) యువజనులకుఁ దాపము పుట్టించునెల, వసంతఋతువు, ఆమని.

గీ. వలపుఁదూపులు కఁసాన వాఁడిసేసి, మండునెలతోడఁ దనమేనమామయైన, నిండునెలతోడ వలరాజు నిర్జరేంద్రు, సభకు నేతెంచె భుజబలోత్సాహ మెసఁగ ఉ. హరి. 2. 194.

మండువా వి (హిం. మండ్వా) 1. మూఁడువైపుల గోడలు కలిగి ఒకతట్టు గోడ లేకుండ(గుఱ్ఱములపై) ఎత్తుగాఁ గట్టిన కట్టడము, లాయము

మహాస్రగ్ధర ఎకరాలన్ మండువాసాహిణములఁ గలభద్రేభసందోహవాహా, ప్రకరంబుగొంచు ... మనుచ 1. 40

(మండువాసాహిణము — మండువాగాఁ గట్టఁబడిన గుఱ్ఱపుసాల.)

2 దుకాణమునకై కట్టినపాక, పాక.

చం. చదువులుచెప్పి చూచి మఱి సారెకుఁ గూలికి లెక్క వ్రాసి చూ, చదయతఁ గోలుకాఁడగుచు నన్నిట మండువల న్నటించి చూ, చి ... హంస. 4 30

3 నాలుగిండ్ల బవంతినడుమ ఖాళీగా నుండు ప్రదేశము

(వ్యవ.) వర్షమునకు మా మండువా నిండిపోయినది

మండువేసవి వి (√మండు) ఎండలు మిక్కుటముగా నుండు గ్రీష్మర్తుభాగము వడి వేసఁగి.

గీ. మండువేసవిఁ బంచాగ్ని మధ్యముననుఁ, గుంభకర్ణుఁడు గావించె ఘోరతపము ... ఉ రా. 2 161.

చం. అడుగడుగంద వేఁడిసుము లంటిన నుత్పతదంఘ్రియుగ్మమై, తడఁబడి మండువేసవిఁ బధంబుల నీఁము లేమిమై శ్రమం, బడఁగ మహోగ్రహారములకై చనుదెంచి గృహస్థవర్యు లిం, పడరఁగ భోజనంబు లిడ నర్థి నుతింపఁ దొడంగి రధ్వగుల్. ఇందు. 3. 103, ఆము. 2. 62.

మండూకపర్ణము సం. వి. అ. పుం. శ్యోనాకవృక్షము, దుండిగము (వృ వి)

మండూకపర్ణి సం. వి ఈ స్త్రీ మంజిడి. (వృ వి)

మండూకప్లుతి సం వి. ఇ స్త్రీ. కప్పదాఁటు, కప్పదుముకు

(వ్యాకరణశాస్త్రమునందు ఒక పద మొక సూత్రమునుండి మధ్యసూత్రములలోని కనువర్తింపక దూరముగా నున్నసూత్రములోని కనువర్తించి నపుడు మండూకప్లుతి యందురు).

మండూకము సం. వి. అ. పుం. 1. కప్ప. 2. శిక భేదము 3. రాజరతులచే పురబహిర్భాగమున నుంపఁబడిన యంత్రభేదము.

వి. అ న (రతియందలి) బంధవిశేషము.

విశ (అ ఆ. అ) గాఢతేజస్కము (వాచ).

మండూకానువృత్తి సం వి. ఇ. స్త్రీ (వ్యాక) కప్పదాఁటువంటి అనువృత్తి, ఒక పదము ఒకసూత్రమునుండి మధ్యసూత్రముల విడిచి దూరముగా నున్నసూత్రములలోని కనువర్తించుట.

మండూకి సం వి. ఈ. స్త్రీ. 1. ఆఁడుకప్ప. 2. ఏనుఁగు వెనుకకాలిమీఁది భాగము. (కే. ని.). 3 మండూకపర్ణి (వృ. వి). 4. లాంగలావయవ భేదము (కే. ని.).

మండూరము సం. వి. అ. న లోహమలము, ఇనుము యొక్క కిట్టము.

మండె-మండియ వి. అదిమి పొదువుగా పేర్చి పెట్టిన జొన్నకంకులు, పొగాకు మున్నగు వాని యొక్క ప్రోగు.

గీ. .. మండె యనఁగను రాశిభేద, మలరుచుండు. ... ఆం. భా. 2. 101

మండెఁగ వి. (సం మండకః, క మండగె, మండిగె. త మండిపై) మెత్తని గోధుమ పిండి, నేయి మున్నగువానితోఁ జేసిన యొక విధమగు పిండి వంట, భక్ష్యవిశేషము

(దీనిభేదములు · కండమండెగ, కట్టుమండెఁగ, పప్పుమండెఁగ, బెల్లమండెఁగ, 'పంచేదారవేయని గోదుమపూరీ,' అని శ. ర)

సీ. వరుస మండెఁగలు వడ్డింప జపతిత్తిమడతలో యని విప్పఁగడఁగువారు ... చమ 3 87.

సీ చింపివల్కలము లేమి చేసెడివవఁ గావు నెఱవైన కండమండెఁగలు గాని ... జై భా. 8 204.

చం. పొసఁగిన పప్పుమండెఁగలుఁ బుక్కిటి బంటిగ మెక్కి ... ద్వా. 2 172.

ద్వి. దవ్వులనైన శ్రాద్ధం బని విన్న, నవ్వాడి మున్ననే నచ్చోటికిఁ బోయి, పప్పుమండెఁగలును బాయసాన్నంబు, లప్పాలుఁ గొసరి తృప్తాస్థగాఁ దిందు. నవ. 3. 154 పొ. 23 పం.

మ. ఇడి రమ్మోని కుపాయనంబులు మనోభీష్టంబుగా ... బెల్లమండెఁగలు . . రా. మా 2. 115.

మండెము – మాఁడెము వి. (సం. మండలమ్.) 1. మన్నెపుప్రదేశము, దుర్గమస్థలము

గీ మన్నె మన మండె మనఁగను మాఁడె మనఁగ, దుర్గమస్థలనామ మై తోఁచుచుండు ఆం. భా. 2. 7

2. మండలాధిపతుల భూమండలము (శ. ర.).

మండోదకము సం. వి. అ. న. 1. సారాయి మీఁది పొంగు, సురామండము. 2. ఉత్సవసమయములయందు నేల గోడలు అలంకరించుట 3. చిత్రవర్ణము.

మంద్ర వి ఒకానొక ముండ్లచెట్టు

గీ.మాడ్పుచిటికొక్క సీకాయ మంద్రతొట్టి, వెలఁగ వాఁకుడు ... మొదలుగా జగతిఁగల్గు, కంప లన్నియు...హంస. 4 9.

మంద్రగబ్బ వి. నల్లని పెద్దతేలు.

సీ. . మంద్ర, గబ్బనాఁ బృథువృశ్చికాఖ్య యొప్పు . ఆం.భా. 2. 88

మంద్రాటకాఁడు విణ (మంద్రాటము + కాఁడు.) పెనఁగులాడువాఁడు, ప్రతిస్పర్ధి.

గీ. అమ్మహాత్ముండు సకలలోకైక వినుతుఁ, డౌర్వశేయునితోడి మంద్రాటకాఁడు, నిష్ఠతోడుత నాశ్చర్యనియమవృత్తిఁ, దపమునకు నుండె నంబికాధవునిగూర్చి. పి శకుం 2 110.

మంద్రాటము వి (√ మంద్రాడు) 1 పెనఁగులాట, మల్లాట

ద్వి మంద్రాటముగ నిట్టిమాంసంబు మెసవి, గాండ్ర పెట్టెడు పెద్దగండుమెకాలు. ద్వి. శ సా 2 669 పం.

2. శ్రమము, బాధ

శా పంద్రెండేఁడులు నీగతిం జెనఁగ జంభద్వేషి ముఖ్యామరుల్, మంద్రాటం బిది యేల చెప్పుదము కామధ్వాంసికి న్నేమముల్ ఉ. హరి. 2. 167

(సంతాపము అని శ. ర)

మంద్రాడు అ. క్రి 1. పెనఁగులాడు, మల్లాడు (చూ, మంద్రాటము, మంద్రాటకాఁడు.)

2 శ్రమపడు, బాధనొందు, ('సంతాపించు' అని శ. ర.)

జ. మంద్రాటకాఁడు, మంద్రాటము.

మంత సం వి ఋ. పుం 1. ప్రజాపతి.

విణ. (ఋ. త్రి. ఋ .) 1 ఏష్ట, కోరువాఁడు. 2. జ్ఞాత 3. విద్వాంసుఁడు (కే ని.).

మంతనము వి (సం మంత్రణమ్. క. మన్త్రణ)

1. ఆలోచన, రహస్యాలోచన. (రాక్షసులు).

సీ మంతనం బుండి యమర్త్యులతోడి పొత్తింతియ చాలు నింకేల యనుచు .. భార. ఆది. 2 21.

(మంతనముండు – మంతనమందుండు.)

సీ తగవు గాదనియొ మంతనముండి వృత్రారి యనుచితం బనియొ హుతాశనుండు ... కాశీ. 4 215.

గీ. చేని మునులతోడఁగూడి మంతన మొనర్చి, వారుఁదమరును జని హిమవన్నగేంద్రుఁ గాంచి... జాహ్నవీ. 1. 83.

గీ. ఒకనితో మంతనముఁ గోరు నొకనిఁ జీరు, మోహినీకాంత యసురసమ్మోహనముగ దశా. 2. 303.

2. ఏకాంతము.

(క) రహస్యప్రదేశము

గీ. ఏమి చెప్పుదు మెకిమీఁద యుప్పు డొక్క, కోతి యొందుండియో రాచేగోఁతి జేరి, మంతనంబున నేమేమొ మాటలాడి అచ్చె రా. షు 96.

కం అంతట నది యప్పుడె చేని, మంతనమున గోడఁ జేరి మందోదరితో, నంతయును దెలిపి క్రమ్మఱి.కాంతునికడ నుండె గుట్టుకలయఁ వోలెన్ శుక 3 276

వ కంఠగతప్రాణంబు లగుజంతువులకుం గాలకంఠుండు గరుణావశంవదుండై కర్ణోపకంఠంబు జేరి యుపదేశించు తారకబ్రహ్మమంత్రరాజంబు మంతనంబున విని యెలుంగుటం జేపి మధుమదోల్లాసంబున నది వెల్లివిరి సేయుచున్నవియో యన నిందిందిరంబులు మంద్రస్వనఝుంకారంబు సేయు ... కాశీ, 2 44.

(చ) రహస్యవిషయము

కం దంతిపురనాథ వినుమొక, మంతన మెఱిఁగింతు శమదమంబులుసంహో,వంతు శుభవంతుఁ జేయవు, కంతునిగురుభక్తి ముక్తిఁ గలిగించుగతిన్. భాగ. 6. 54.

గీ. లీలఁ జేసన్న బరణిబాగాలు గులికి, యుద్దఱకుఁ బెట్టి చుట్టి యా కిచ్చి యిచ్చి, మగనిదిక్కు మొగంబుగా మంతనంబు, మాటగా నిట్టు లనియె సమ్మాయజోటి. విక్ర 8. 98.

(ట) రహస్యసంభాషణము.

ఉ. కొందఱు మంతనంబులను గొందఱు జెంకెవ వాఁడిచూపులన్, గొందఱుఁ జేతిసన్నలఁ దగుల్పడఁ జేయుచు ... పారి. 1. 108.

చం. ... వల్లభుఁడు నోసతి యాయితపాటు లెస్సయం,చు దయితతోఁ గపోలములు సోకఁగ మంతన మాడె నవ్వుచున్. కళా. 7. 155, కాశీ. 7. 185.

మంతరము – మంత్రము వి. (సం. మంత్రః)

1 ప్రసవోపాయము.

(చూ: మంతరసాని.)

2 ఇంద్రజాలము, కనికట్టువిద్య (శ. ర).
జ : మంతరసాని

మంతరసాని – మంత్రసాని (క. మంతరసాని మంతరము+సాని వృత్తిని వర్ణలోపము.) సుఖముగా ప్రసవింప నుపాయము చేసెడు చికిత్సకురాలు, సావిక.

సీ. ఉఱుము మంతరసానియునుబోలెఁ గనుపించెఁ దోరంపు మణుల విదూరభూమి. పాండు. 4 21

ఉ ... మైలసంతలో, గంతులు సాగ వంతయును గానఁగ నయ్యెడు లెస్సఁగోసెఁగా, మంతరసాని బొడ్డు క్షణమాత్రములో మిము గెల్వకుండినన్. ప్రబంధ. 776

సీ ప్రసవమంత్రజ్ఞ దాఁ బరఁగు మంతరసాని నా .. ఆం. భా 2. 110.

మంతవ్యము సం. విశే. (అ. ఆ అ.) 1. తలఁపఁదగినది, ఆలోచింపఁదగినది 2. ఊహ్యము 3 పోషింపఁదగినది, పోష్యము. 4. అంగీకరింపఁదగినది, సమ్మతింపదగినది.

మంతి వి. ప్రసంగము. ప్రస్తావము.

ఉ సంతతి లేనిదుఃఖమున సామజరాజ్య ఘటాంత వైభవం, బెంతయుఁ గల్గియున్ సరసిజేక్షణ చిన్నఁగఁ బోయియుండు నే, మంతిని బోఁటికత్తెలకు మానసవృత్తి యెఱుంగఁ జెప్పకే, కాంతమ కేళికయ్యసయిఁ గాంత గుణించు మనోరథార్థముల్ శివరా 2. 19

(వ్యవ) వారికి వీరికి నాలుగునెలలనుండి మాట మంతి లేదు.

మాట మంతిలేకుండ అలాగున కూర్చుంటివేమి?

మంతిరి వి. (సం మంత్రి) ప్రధానుఁడు, సచివుఁడు.
సీ తరుణి మహాప్రసాదం బని నీ మాట మంతురుల్ శిరసా వహింతు రెప్పుడు ... సారఁగ. 2. 2.
(రావణుఁడు.)
మ. .... మహేశ్వరపూజానియమంబు మానక సంధ్యానంబునన్ జెంతమం, తురులన్ బిల్చి ప్రవాహకారణము దోడ్తో నారయన్ బంచినన్. ఉ. రా 3. 220.

కం. .. సా, ల్వునిమంతిరి ద్యుమనాముఁడు, సునిశితగద చే నమర్చి సుమహితశక్తిన్. భాగ. 10 ఉ. 871.

మంతిరించు అ. క్రి (సం. మంత్ర్. న్.) మంత్రించు, మంత్రము వేయు, మంత్రోచ్చారణముచేయు
(వ్యవ.) అతఁడు మంతిరించి తేలువిషమును దింపినాఁడు
(స క్రి.) 1. మంత్రముచే శక్తికలదానినిగాఁ జేయు.
(వ్యవ) విభూతి మంతిరించి చల్లఁగానే ఆమెను పట్టినదయ్యము పాఱిపోయినది
2 మంత్రమువలె రహస్యముగా బోధించు.
'ఎన్నిమందు లిడితివో యేమి మంతిరించితివో.' క్షేత్రయ (శ. ర.)

మంతు వి. (సం మంత్రి. క. మంతు) 1 అమాత్యుఁడు, ప్రెగ్గడ, మంత్రి.
కం. మంతుల బాంధవభటసా, మంతుల నాశ్రితుల నిలిపి ... మనుచ. 5 54.

కం. చింతించి తనదుకోరికి, మంతుల కెటిఁగించి గురుసమానయశ్రీ, మంతులగు నాగరకధీ, మంతులఁ బిలిపించి పలికె మధురతరోక్తిన్ ... చం రా. 4. 4., అచ్చ రా, కిష్కిం 6.
2. ద్యూతమంత్రి, రాజునకు జూదమున వినోదము చేయువాఁడు.
సీ . మంతు నాఁగను ద్యూతమంత్రి యొసఁగుఁ బ్రెగడ ప్రెగ్గడయనఁదగుఁ బ్రధానుండు ... ఆం. భా. 2 183
3. చదరంగమందలి కాయలలో మంత్రి యను కాయ(శ ర.).
4 మంత్రము.
చం మలగొను చిన్ని కెంజడలు మంతుల పొత్తము నాగబెత్తమున్, ... చెలు వలరంగ నొప్పు నొక సిద్ధుఁడు .. కళా. 2 48.
(శ ర పా. మందులపొత్తము ముద్రి పా.)
5. ఇది యీ క్రింది యర్థములయం దొక్క 'రాధికాసాంత్వనము' నందక్క మిగిలిన తావులందెల్ల 'ఎక్కు' అనుక్రియతోఁ గలసియే కానవచ్చుచున్నది.
ఉదా. మంతు కెక్కు, మంతున కెక్కు.
(క.) ప్రసిద్ధి: ఘనత, గొప్పతనము.

సీ. గబ్బిసిబ్బెపుటుబ్బు గుబ్బగుబ్బల వెంతొ మంతుగ న్వింతకుంభములు గాఁగ ... రాధికా. 1. 67

ద్వి. సంత జవసత్వ సంపద లెమ్మని, మంతు కెక్కిన హనుమంతుండుఁ దాము, చెదరక రవిజుఁడు చెప్పిన యట్ల, మొదల వింధ్యాచలంబున కేఁగు దెంచి .. రం. రా. కిష్కిం. 228పా 10పం

గీ. దండధర చండతర శౌర్యచండశత్రు. కాండ చతురంగ ఖండనోద్దండవిక్ర, మక్రమాఖండలుం డన మంతు కెక్కు, నారసింహప్పరాయ భూనాథ మణికి ఇందు. 1. 125,

మ. భవతేజంబునఁ బుట్టి రామభజనాపారీణుఁ డై పద్మసం, భవసామ్రాజ్య రమాధురంధరతకై భాసి ల్లియు న్నిత్యస, త్వ విశేషస్థితి సద్విరోధి విషయ ధ్వాంతార్క బింబాకృతిన్, భువిలో మంతున కెక్కినట్టి హనుమంతుం గొల్తు నిష్టాప్తికిన్. దశా 1. 8. (చ.) ప్రశస్తి, పొగడ్త.

వ. ఆ లోకనాయకుని కిచ్చుటకన్న నెన్న భాగ్యమున్నదే యని యా ధీమంతులగు మంత్రులు మంతు కెక్కఁ బలికిన నానందతరంగితాంతరంగుండై ... ప్రబంధ. 561.

కం. అంతటఁ గాంత అనంతుని, వింతగఁ గైసేసి తెచ్చి వెల గల మగరా, సంతవల మంతు కెక్కిన, దంతపుపని చేవికెలోన దయ దనివారన్. రాధికా. 1. 36.

మంతువు నం. వి. ఉ. పుం 1. అపరాధము, తప్పు. 2. శోకము. 3. ప్రజాపతి. విశే (ఉ) 1. విజ్ఞుఁడు.

2 ప్రియవంతుడు (కే. ని).

మంత్రకాఁడు విశే (√మంత్రము) ఇంద్రజాలవిద్య నెఱిఁగినవాఁడు

కం. తెగుతలలు మొలచుతలలుం, దిగువం బడు తలలు మొగులు తెరువునకు వడి, న్నెగయు తల అప్పు డబ్బుర, మగుచున్ జగమంత్రగాని యాటయ పోలెన్. అచ్చ. రా. యు 549.

మంత్రకృత్తు నం. విశే (త్) — మంత్రదర్శి.

మంత్రజిహ్వుఁడు నం. వి అ పుం అగ్నిహోత్రుఁడు.

మంత్రజ్ఞుఁడు నం వి. అ. పుం. గూఢచారుఁడు, వేగులవాఁడు (వై. ని).

మంత్రణ నం. వి. ఆ. స్త్రీ. సలహాచెప్పుట, ఆలోచన చెప్పుట.

మంత్రణము నం. వి అ న. ఆలోచన.

మంత్రదర్శి నం. విశే. (న్ సీ న్.) మంత్రములఁ గనిపెట్టినవాఁడు లేక చూచినవాఁడు.

మంత్రదాత నం. వి. ఋ. పుం. మంత్రమిచ్చిన గురువు, మంత్రోపదేశము చేసిన గురువు.

మంత్రదృక్కు నం. విశే. (శ్) ఇట్లే : మంత్రదృశుఁడు, — మంత్రదర్శి.

మంత్రము — మంతరము వి. (నం. మంత్రః — 'మంతరము'లోని తకారోత్తరవర్తియైన అకారము లోపింపఁగా 'ఉంగరము' 'ఉంగ్రము' వలె 'మంత్రము' అనురూపము సిద్ధించును.)

1. ప్రసవోపాయము.

(చూ మంత్రసాని.)

2 ఇంద్రజాలము. కనుకట్టు విద్య

(చూ మంత్రకాఁడు.)

జః మంత్రకాఁడు, మంత్రసాని.

మంత్రము నం. వి. అ. పుం. 1. వేదము. (ఇది ఋక్కు. యజుస్సు, సామము, అథర్వము, అను నాలుగువిధములు గలది). 2 వేదభాగము, (బ్రాహ్మణేతర వేదభాగము.)

3. (తంత్ర.) కొందఱదేవతల అనుగ్రహమును సంపాదించుటకై జపింపఁదగిన మంత్రము.

4. గూఢభాషణము (కే. ని).

5. ఆలోచన

మంత్రవిదుఁడు నం. విశే. (దే.) — మంత్రదర్శి

మంత్రసాని — మంతరసాని వి. (√మంత్రము) [illegible].

గీ. అవని నపుడు నవోదితుం డైనయట్టి, మనునకుం గుసుమర్తు వన్మంత్రసాని, బొడ్డుఁ గోసిన కొడవలివోలె విరహి, దారకం బయ్యెఁ గింశుక కోరకంబు. ఆ. ము, 5 112

గీ. అమరు నవ్విట నన్నపూర్ణాభిధాన, మదన మాయామహాస్థాని మంత్రసాని, దానితో మాటలాడి చూతము విచార, మేల యని వేళ గని దాని యింటికడకు. శుక. 1. 428,

మంత్రాంగము సం వి అ న మంత్రిత్వము, తంత్రము (శ ర.)

మంత్రి సం. విణ (న్. జీ. న్) 1 బుద్ధిమంతుఁడు, తెలివిగలవాఁడు 2. వేదములు బాగుగాఁ దెలిసిన వాఁడు.

వి. న్. పుం 1 సచివుఁడు, ప్రెగడ, 2 మాంత్రికుఁడు, గారిడివాఁడు.

మంత్రించు సం అ. క్రి. మంతిరించు, మంత్రోచ్చారణము సేయు.

సీ. మూలమంత్రాక్షరంబుల భూతి మంత్రించి పుండ్రకములు ఫాలమున ధరించె... కాశీ 1. 39

కం. మంత్రపరీక్షార్థం బభి, మంత్రించితిఁ గాని దేవ మదనక్రీడా, తంత్రంబుఁ గోరి చీరను మంత్రించిన తప్పు సైఁచి మరలు దినేశా. భాగ. 9 718.

మంత్రితము సం. విణ. (అ. ఆ. అ.) 1 ఆలోచింపఁబడినది. 2 సలహాచెప్పఁబడినది. 3. చెప్పఁబడినది, పలుకఁబడినది. 4. మంత్రింపఁబడినది. మంత్రములచేఁ బవిత్రము చేయఁబడినది. 5. నిశ్చయింపబడినది.

వి. అ. న. సలహా.

మంథగిరి సం. వి. ఇ. పుం. మందరపర్వతము, కవ్వపుఁ గొండ.

మంథగుణము సం. వి. అ. పుం. మంథరజ్జువు, కవ్వపుఁద్రాడు.

మంథజము సం వి. అ. న. నవనీతము, వెన్న.

మంథదండ(క)ము సం. వి. అ పుం, కవ్వము

మంథనఘటి సం. వి. ఈ. స్త్రీ. మజ్జిగ చిలికెడి కుండ.

మంథనపర్వతము సం. వి. అ పుం. కవ్వముగా నుపయోగింపఁబడిన మందరపర్వతము.

మంథనము సం. వి. అ. పుం. కవ్వము. న 1. మథించుట, తరుచుట, చిలుకుట, 2. రాపిడిచేత నగ్నిని రాఁజవేయుట.

మంథని సం. వి ఈ. స్త్రీ. మజ్జిగ చిలికెడికుండ.

మంథము సం వి. అ. పుం. 1. మథించుట, తరుచుట, క్షోభపఱుచుట. 2. చంపుట, నశింపఁజేయుట. 3 పానకద్రవ్యవిశేషము. 4. కవ్వము, మంథదండము. 5 ఆతపము, ఎండ. 6. కిరణము 7 నేత్రమలము, కంటిపుసి 8. రాపిడివలన నగ్నిఁ బుట్టించెడు సాధనము 9 ఒకదినుసు జింక.

మంథర సం వి ఆ స్త్రీ. కైకేయియొక్క దాసి

మంథరము సం. విణ. (అ. ఆ. అ.) 1. మందమైనడి. 2 బుద్ధిలేనిది, జ్ఞానశూన్యము, జడము. 3 పెద్దది, విశాలమైనది. 4. వంగినది, వక్రమైనది.

వి అ. పుం 1. ధననిధి, ధనాగారము. 2 బలము. 3 క్రోధము. కోపము. 4 అప్పుడు చిలికిన వెన్న 5, కవ్వము 6. బాధము 7. ఫలము. న కుసుంభము, కుంకుమపువ్వు

మంథరుఁడు సం విణ. (అ. ఆ అ,) సూచకుఁడు

మంథరువు సం వి ఉ. పుం. చామరము వీచుటవలనఁ గలిగినగాలి.

మంథవిష్కంభము సం. వి. అ. పుం. తరికంబము, చల్లరాడు (వై ని.).

మంథానకము సం. వి. అ. పుం. తృణవిశేషము.

మంథానము సం. వి అ. పుం. 1. కవ్వము. 2. ఆరగ్వధము, రేల. (వ్య. వి). 3. మందర పర్వతము (కల్ప).

మంథి సం. వి. న్ పుం. 1, సూర్యుఁడు. 2. చంద్రుఁడు. 3 రాహువు. 4. ఒకానొక సోమపాత్రము (కే. ని.).

మంథిని సం. వి. ఈ. స్త్రీ. మజ్జిగ చిలికెడి కుండ.

మంథోదధి సం. వి ఇ. పుం. క్షీరసముద్రము, పాలవెల్లి.

మంద వి. (క. మందె. త. మందై) 1 ఆవులు మున్నగు పశువుల సమూహము, కిలారము

ద్వి. నీవు నీచేముష్టి నిజశక్తి మెఱసి, యొందాఁక వేసితి వీలోనిపసుల, మంద నీకె యు టన్న మది సంతసిల్లి. రం. రా. అయో. 108 పా. 2 పం.

గీ. మందగతి గున్కె వృషభముల్ మందపిఱుఁద. ఆము 4. 169.

చం గొఱియలమంద యాఁబసులగుంపు కృషిక్రియ దుక్కి టెడ్లదొడ్డి... వేం. పంచ. 1 586

ఉ. గొల్లలనాయఁడై వరగు కుంభకుమంద నదేమి వింతయో... నీలా. 2. 54.

2. ఆవులు మున్నగు పశువులసమూహ ముండు గోష్ఠము.

ఆ తనియ మేసి నీరు ద్రావి మందకు వచ్చి, సౌఖ్య మెసఁగఁ బసులు శయన మొంది, యుండ... భార. అను. 3 5., 3. 8

ఆ. ఆలమందనుండి యది మఱునాఁడు ప్రత్యూష వేళఁ దాఁ గరీప పూర్ణ, వేణుపాత్ర మీఁద వెల యఁ బం డిడ్డుకొని, యాత్మ గేహమునకు నరుగు నపుడు... విక్ర. 3. 18.

3. గొల్ల పల్లె, వ్రేపల్లె, ఘోషము.

సీ. కంసుపంపున బాలఘాతిని పూతన పల్లెల మందలఁ బట్టణముల...భాగ. 10 పూ. 212, 145.

ఊ మందకట్టు. మంగకాఁడు, మందగుది, మంద గొను. మందపట్టు, మందపిచ్చుక, మంద ప్రోయాలు, మందవాఁడు.

మందకట్టు అ. క్రి. (మంద+కట్టు) పేఁడ మున్నగు వానిచే సత్తువ కలిగించుటకై అవులు, మేఁకలు మొదలగు వాని మందలను రాత్రులందు పొలము లలో నిలుపు.

(వ్యవ.) మందకట్టినందున ఆపొల మీయేఁడు బాగుగా పండినది.

వి. (త. మందైకట్టు.) గొల్లపల్లెలవారు చేసికొను కట్టడ, నియమము, ఏర్పాటు (శ. ర).

మందకాఁడు విశే. (√మంద) పశువుల మందను గాచువాఁడు

ద్వి ... సిద్ధ, రామునిబంటో చేరమమందకాఁడో. పండితా పురా 156. పా.

మందగరడ వి వన్యమృగవిశేషము (ఇది పిల్లింబోలి పిల్లికంటె కొంత యొమ్మయియుండు శునకశతంబులక అవుల మిసిమింతముగాక మలఁగి మలఁగి వానిం గఱచుచుఁ బాఱుఁ గాని నేలం బడదు. వేఁటకాండ్రు కడు ప్రయాసమున బడియల నడిచి కూల్తురు) చి. ని

మందగామి సం. విశే. న్. నీ. న్ మెల్లగా నడచువాఁడు, నడకలో మందత్వము గలవాఁడు.

మందగించు–మందగిల్లు అ. క్రి. (సం. మందః, ఇది 'కోపగించు' వంటిది.) మందమగు, తగ్గు.

ఉ. ... యానముల్, వేమఱు మందగించెఁ గడు వృద్ధి భజించెను గొను ... హంస 2 93,

(వ్యవ.) ఆఁకలి మందగించినది. ఈ సంవత్సరము ధాన్యపుధర మందగించినది.

మందగిల్లు(లు)–మందగించు అ. క్రి (సం. మందః) మంద మగు తగ్గు.

(వ్యవ.) ఆయాసముచే ఎద్దునడక మందగిల్లినది. సరకులధర లన్నియు నిప్పుడు మందగిల్లుచున్నవి.

మందగుఁడు సం. వి. అ. పుం. శని.

మందగుది వి. (√మంద) పశువులు కాలీడ్చుకొనుచు నడచు నొకవిధమైన కుంటినడక.

(ఇది పశువుల దుర్లక్షణములలో నొకటి.)

గీ మందగుది కెప్పగొరిసెలు మక్కరొండ్లు, బర తుమురుకొమ్ములును మోటుబర్లు తడక, వాటు తెరడొక్క మిడితోఁక వేటుగాళ్లు, నేరుబాసిన యొక బీదయెద్దుఁ జేరె. హంస 5. 31. ముద్రి పా.

(పుప్పిగొరిసెలు. శ. ర. పా.)

మంద(లు)గొను అ. క్రి. (√మంద) మందగాఁ గూడు, గుంపుగూడు.

కం ఇచ్చోఁ బచ్చిక మేసిన, విచ్చోఁ ద్రావినవి తోయ మేఁగిన విచ్చో, నిచ్చోట మందగొన్నవి, యిచ్చోఁ బాసినవి జాడ యిదె యిదె యనుచున్. భాగ 10. పూ 504

కం. అందలములు గుఱ్ఱంబులు, స్యందనములు భటులు భద్రసామజములు బల్, మందగొని తొలఁగఁ ద్రోయుచు, సం దెందును లేక దొడ్డ సందడి యయ్యెన్, కుచేల. 3. 7.

చం నలిఁ గమలాననల్ మృదునినాదములన్ వెడ దొక్కఁ బల్కులన్, సొలవక చిల్కలన్ వెడలఁ జోఁపునెలుంగులుఁ దమ్ముఁడాయ రాఁ, బిలుచుట గాఁగ నాచిలుక పిం డనిశంబును జేలలోన మం, దలుగొని పాయకుండు మదిఁ దద్వచన శ్రవణాభిలాషులై, కు. సం. 7. 928., శుక 2. 342.

మందటు వి. 1. వ్యవహారము.

సీ. మందట యనఁగను మందిలిం పనఁగను, వ్యవహారసంజ్ఞలై పరఁగుచుండుఁ. ఆం భా 1. 113.

(క.) తగవు, వివాదము.

ఉ. ... మా, మందట మాన్పి యి ట్లనిరి మానుగఁ బా రనుకూలశత్రులై. దశకు 5. 45.

చం. మనముల నమ్మతించి తమమందట నాసభవారు తీర్చి చె, ప్పినగతిఁ జేసిరి .. నా పంచ. 1. 551.

(సమీపము అని శ. ర మఱుమాటన కాసభవారు ముద్రి. పా.) భార. అను. 2. 423

(చ.) కలహము, జగడము.

సీ. మనకు వేల్పులకును మందట లేకుండఁ బంచి పెట్టెద నని పడఁతి పూనె ... భాగ 8. 320

2 ఉడుకువ, ఊఱట, నిర్వ్యాపారత్వము. (అడఁకువ అని శ ర.)

మ. విను కుంభాండ యనేకకాలము మహావీరాహవప్రౌఢి పెం, పునఁ గ్రీడింపఁగ లేక నాదగు భుజంబుల్ మందటం బొందినన్ హరి. 7. 32

(శ. ర పా. భుజంబుల్ ముచ్చటం బొందినన్. ప్రాఁత ముద్రి. పా. భుజంబుల్ మూదటం బొందినన్. నూతన ముద్రి పా.)

జ మందటిల్లు.

మందటము సం వి అ పుం. పారిభద్రము (వృ వి.), (వాచ, కల్ప.).

మందటిల్లు(లు) అ. క్రి (√మందట.) 1. ఉడుగు, నిలిచిపోవు, క్షీణించు, తగ్గు

(కల్లుత్రాగిన స్త్రీల వర్ణనము)

సీ అసితోత్పలములపై .. కలహంస పదుపులు గాళ్లందుఁ దొడరెనా మట్టంపు నడపులు మందటిల్లె కు. సం. 9. 332.

చం చెలియలియిల్లు మందటిలఁ జేసినదోషమునద్వసూత్కరం, బులు గిలుబాడనైన యఘమున్ బహుచక్ర విమర్దనంబునం. గలిగిన దుష్కృతంబుఁ దొలఁగన్ భృగుపాత మొనర్చెనో యనన్ గలువలఱేఁడు వ్రాలెఁ దుదిగట్టుననుండి కలావిహీనతన్ చంద్ర. 4. 140.

కం గందపుమ్రాఁకుల కురుఁజుల, సందులనుం బూల చేలువ చేప్పంములుగాఁ, బొందింపఁ గ్రమ్ము చీకటి, మందటిలెన్ మేలుకట్టు మానికములచేన్. యయా. 4 81.

2 మిన్నకుండు, ఊరకుండు.

కం చేనుచో వాకిటి పెద్దలు, గని దిగ్గున లేచి రాజుగా రిట వేరే, యని కొదుకుచు నణ లేకుం, డిన నే మాయె నని మందటిలఁ బల్కఁ దగన్. సారంగ 2 34

3. మెండుకొను, అతిశయించు

సీ. మే లుప్పరంబు తుమ్మెదమందరొద మందటిలు పొదల్ దూఱుచోఁ గలువకంటి ... చంద్ర. 3 148.

మందడి వి. (సం మందురా బ మందడులు, మందఖులు, మందళ్లు, చూ. మందడీఁడు)

1 అశ్వశాల, లాయము.

ద్వి. ఈ రేయి మందడి యెల్ల మై మఱచి, తారు నిద్రించు నత్తఱిఁ జిచ్చు పెట్టు, మీ వాజిశాలల

సీ ఆపాలఁతియు దాఁచి యావంతు తనతోడ,
నూని కూడెడుమందడీని కిచ్చె ...

ద్వా 1. 88.

మందనము సం. వి అ న. 1 స్తుతి. ౨ మోదము ౩ గతి 4 మదము ౫. స్వప్నము. (కే. ని.)

మందపట్టు వి (మంద + పట్టు) గోష్ఠము, పశువు లుండెడుచోటు.

ద్వి మడి తోఁట కళ్లంబు మందపట్టనెడి, యడి
యాసఁ బోకార్చ యంతటఁ బోక

ద్వి హరిశ్చ. పూ ౫19

మందపఱుచు. మి స క్రి మందపడఁజేయు, క్షీణింపఁజేయు

గీ మానుషాకారరుచికోటి మందపఱిచి, య
నఘ యేమన నేర్తుఁ గృష్ణాభిధాన, లోకబాం
ధవుఁ డుత్తమ శ్లోకమూర్తి, మించుతేజంబుతో
నస్తమించె నయ్య

భాగ. ౩ 8౩.

మందపిచ్చుక. వి (మంద + పిచ్చుక) మందతోఁ గలిసి యుండుపిచ్చుక, చటకవిశేషము

(ఖంజరీటము శ. ర నల్లని తలయును తెల్లని రొమ్మును గల యొకవిధ మైన చిన్న పక్షి. బ్రౌ)

మందప్రోయాలు వి. (మంద + ప్రోయాలు) గొల్లపల్లెలో నుండు స్త్రీ, గోపిక

గీ. మంద ప్రోయాండ్ర గూరిమి మ్రానిపండు...

పాండు. 2. 14.

మందభాగి సం విణ (న్ సీ న్.) మందమైన యదృష్టము గలవాఁడు, అదృష్ట హీనుఁడు, దురదృష్టవంతుడు.

మందభాగ్యుఁడు సం. విణ (అ. ఆ అ.) అదృష్ట హీనుఁడు, దురదృష్టవంతుఁడు.

మందము వి. పరిపుష్టి, బలుపు

చం ... గొరిసెలయందముం గుఱుచేకొమ్ముల
చేందము వెన్నుమందమున్, ... హరువగు
కామధేనువు .. దశా. 2 224.

విణ 1. స్థూలము, లావైనది

ద్వి. నడుము మందం బాయె నాభి గన్పడియె.

ద్వి. నల. ౩ ౬2.

2. దళసరి యైనది

(వ్యవ.) ఆ బల్ల మందమైనది. ఈ బల్ల పలుచనైనది

మందము సం వి. అ. పుం. 1. ఒకానొక హస్తిజాతి (మే ని). 2. ప్రలయము ౩. తోడుపెట్టఁగాఁ గలుగు నొకవిధమగు వికారము గల దధివిశేషము (వై. ని.)

మందరమణి సం వి. ఇ. పుం. ఈశ్వరుఁడు. (వై ని).

మందరము సం విణ (అ. ఆ అ) 1 మందమైనది, మెల్లగాఁ బోవునది 2. పెద్దది, స్థూలమైనది.

వి అ పుం. 1. మందర పర్వతము, కవ్వపుఁ గొండ, అమృతమునకై క్షీరసముద్రము మథింప దేవదానవులచేఁ గవ్వముగాఁ నుపయోగింపబడిన కొండ.

2 ఎనిమిది పేఁటలుగల ముత్యాలహారభేదము (వై ని.).

౩ స్వర్గము. 4. అద్దము. 5 ఇంద్రుని యుద్యాన మందలి మందార వృక్షము

మందల^1 వి (మను^{1}+తల^3 దీని మూలరూపము 'మనుదల') మనుగడ, జీవనము; ప్రాణము.

(ఇది విడుచు ధాతువుతోఁ గూడియే ప్రయోగములలోఁ గావవచ్చుచున్నది. చూ. మందల విడుచు)

మందల^2 వి (మను + తల^3.) 1. మేర, హద్దు

కం. అందల మందల లేకిపు, డందల మందలయి
యున్న వయ్య మెకంబుల్ · చెందామర కొల
నివలెన్, దెందేప లవేమి సెప్ప దేవుఁ డెఱుంగున్.

సారంగ. 1. 67.

2. సమీపము

చం. చలిమిరి గాడ్పుచే నెగసి సన్నపు సుళ్లగుఁ జాకసంపు మం,దల వికసిల్లెఁ బుప్పొడులు దట్టముగా ... యయా. 4. 10.

3. తెరువు, మార్గము, తెఱఁగు, విధము.

వ పెద్ద ప్రొద్దు దద్దయుం దలపోసి కర్జంబు మందల యెఱుంగక కొందలం పడుచు ... భాగ. 10 పూ. 532 ...

వ. వసుదేవుఁడును బ్రదుకు మందలఁ గంటి ననుచు సుందరియుం దానును మందిరంబునకుం బోయి డెందంబున నానందంబు నొంది యుండె. భాగ 10 పూ. 43

మందలవిడుచే స. క్రి. (మందల + విడుచు) జీవముతో వదలు, (ప్రాణములతో విడిచిపెట్టు.)

సీ... నాగాయుతప్రాణు ననిల నందనుని బాడు, దలఁబట్టి సహదేవుఁ జులుకన మర్దించి మందల విడువఁడే మాయలాని ...

భార. కర్ణ. 1. 42.

చం. పలుకులువేయు నేఁటికిఁ గృపాపరశాస్తుతి దక్క వీని మం,దలవిడు నాకుఁ గాన్నృపతిధర్మ విచక్షణ పుణ్యవీక్షణా ...'

నిర్వ. 7. 68.

సీ ... అమరవిభుని, కరుణ మందల విడిచి విక్రమము మెఱసి. నృసిం. 2. 116.

కం శ్రీపతి యానతి యి,చ్చిన మందల విడిచె నతని సిద్ధవిభుఁడు వాఁ,డును గులగులలై లావగ, లిన మై విదిలించు కొనుచు లేచెఁగిదుకుచున్. పాండు. 4. 297

మందలించే స క్రి. (√మందల^{2}) 1. చెప్పు; నిర్ధారణ చేసి చెప్పు.

గీ ఇంత యలుకకుఁ గారణం బిది యటంచు, మందలింపుము నాయాన మందయాన ...

రాధికా. 4. 48.

(శ. ర. పా 'మదిఁ దలంపుము' ముద్రి. పా)
కం. ఏ మంద మేమి సేయుద, మేమం దని మందలింత మే మందమొ యిం, దేమందయాన నడుగుద, మే మందఱ మనుచుఁ దరళహృదయాంబుజలై. వసు 3 181.

3. అజ్ఞాపించు

గీ. మంద గొందల మంద నమందవృష్టిఁ, గ్రందుకొనుఁ డంచు నింద్రుండు మందలింపఁ ... జలధరములు భాగ. 2. 184.

ద్వి. మనసులోఁ దరయంగ మందలించినను, చేను నెట్లు పట్టె మంచేము మీఁద నుండ.

పండితా. పురా 110 పా

3. చీవాట్లు పెట్టు, తర్జించి బోధించు

(వ్యవ.) నీ కొడుకును నీవు మందలించినఁ గాని వాఁడు పెంకెచేష్టలు మానఁడు.

4 హెచ్చరించు

ద్వి. నీవును దేవమునిశ్రేణిఁ గలసి, వే వచ్చి వనుఁ జేరి వేఁడుచున్నపుడు, మందలించెదఁ గాక ... విష్ణు. పూ. 3 (శ. ర.)

5. మనవిచేయు, విన్నవించు.

గీ ఎన్ని యుపచారములు చేసి రిందు వదన యన్నియును జూడ మునుపటికన్న మిగుల, బాధకము లయ్యె దయలేని ప్రభువుతోడ, మందలించిన మనవుల చందమునను.

అని 3 25.

6. పృచ్ఛించు, అడుగు

వ నేఁడు పండువకు మీయక్కల బావలఁదోడి తెచ్చితివే యని మందలింత మని యందఱు గుమిగూడి వారి యింటి కరుగుదెంచి,

చెన్నబ 3. 188.

7. తలఁచు, పాటించు

సీ. ముక్తకంచుక మస్తముక్తా ఫలంబుల మందలింతురు గురివెంద లట్లు. కాళ. 3. 4.

మందలింపు వి. (√మందలించే) మందలించుట వా.) .

2. వ్యవహారము.

సీ. మందట యనఁగను మందలిం పనఁగను
వ్యవహార సంజ్ఞయై పరగుచుండు ...

ఆం. భా. 1. 113.

మందవాఁడు వి. (√మంద.) గొల్లవాఁడు, గోపాలకుఁడు.

సీ. వడిఁగూడి పాలకావళ్లు దేరఁగ మంద
వాండ్రను బోరిగొని వచ్చె నేఁడు ...

హరి. పూ. 6. 9.

మందవిసర్పి సం. వి. న్. పుం. మెల్లఁగా ప్రాకుఁ నది – యూక, పేను (కే. ని.).

మందస(ము) — **మంజూస** వి. (సం. మంజూషా. ప్రా. మంజూసా.) పెద్ద పెట్టె; పెట్టె.

మ. ... మదీయపుత్రిఁ బ్రమదం బెసార నే
నిచ్చెద, నమ్మృడుబాణాసన మున్నమందస దగ
న్వేతెండు మీ రేఁగి యిక్కడకు ...

భా. రా. బాల. 675.

ద్వి. తటుకున నరిగి మందసఁ బట్టుఁ డనుచు.

నవ. 3. 147 పా. 9 పం.

ద్వి. క్రతుశాల దున్న నాఁగటి చాలులోన,
నతులితంబుగఁ జ్ఞాలువం దొప్పు మిగిలి, మంద
సంబును రాఁగ మది నుబ్బి చూచి, మంద
సంబును నేను మమతఁ దీయంగ ... రం. రా.
బాల. 63 పా. 7 పం., 65 పా. 19 పం.

గీ. పదిలముగ మందసమునందు బరణిలోన,
నునిచి దాఁచిన దాన మీ యుంగరంబు ...

కాశీ. 4. 105.

కం. వ్రాయించి మందసమ్ముల, రాయల్ ధరి
యించు నాభరణ వస్త్రతతుల్ ధీయుక్తినుంచి
పంపె శు,భాయత్తత భటులఁ గూర్చి యప్పా
త్రులకున్ ...

కృష్ణ. 3. 105.

చం.... కన్యకామణిన్, వనధిపరీత యై పొదలు
వాహినిలో నొక మందసంబునందునిచి రయం
బునన్ వెడల నొత్తుట నీతి యటంచుఁ దెల్పి
నన్ ...

శుక. 1. 371.

సీ ... మంజూష తవరారు మందస మన ...

ఆం. భా. 2. 297., నీలా. 3. 66.

మందసతి మి. వి. మందప్రోయాలు, గోపిక.

గీ మరులు గొలిపితె గోవింద మందసతుల ...

ఆము. 5. 67.

మందసానము సం. వి. అ. పుం. 1. అగ్ని. 2. ప్రాణము, 3. నిద్ర, 4. సూర్యుఁడు. 5. చంద్రుఁడు, 6. హంస, 7. జీవము. (కే. ని)

మందసానువు సం. వి. ఉ. పుం. 1. స్వప్నము, 2. జీవుఁడు.

మందహాసము సం. వి. అ. పుం. చిఱునవ్వు (శ. ర.).

మందాకము సం. వి. అ. పుం. 1. ప్రవాహము. 2. స్తోత్రము.

మందాకిని సం. వి. ఈ. స్త్రీ. 1. గంగానది. 2. ఒకానొక నది. 3. (ఛంద.) ఒకానొక వృత్తము.

శ్లో. ననరరఘటితాతు మందాకినీ. (కల్ప.)
4. అఱువదేండ్ల యాఁడుది.

(శ. ర. మాత్రము.)

మందాకు వి. (మందు + ఆకు) మందునకై యుపయోగించు ఆకు; ఓషధి.

గీ. బ్రహ్మ పిడిచిన మందాకు పసరవంగ ...

ఆము. 2. 8

మందాక్రాంత సం. వి. ఆ. స్త్రీ. (ఛంద.) వృత్తభేదము.

మందాక్రాంత. మందాక్రాంత న్గిరిశవిరతుల్
మభ్నతాగగాణంబుల్.

అప్ప. 4. 226 పా.

మందాక్షము సం. వి. అ. న. లజ్జ, సిగ్గు.

మందాగ సం. వి. ఆ. స్త్రీ. శ్రవిష్ఠ, ధనిష్ఠర్క్షము. ధనిష్ఠా నక్షత్రము (వై. ని.).

మందాగ్ని సం. వి. ఇ పుం జఠరాగ్ని మందమగుట, అజీర్తి.

విశే. (ఇ.) అజీర్తి గలవాఁడు.

మందారము వి. మోడము, మేఘావరణము.

గీ ... మోడ, మనఁగ మందార మనఁగ మేఘావృత్తి దగు ... ఆం· భా. 1 71.

మందారము సం. వి. అ. పుం. 1 ఇంద్రుని నందనోద్యానమందలి యైదు వృక్షములలో నొకటి. భూలోకమందలి యొకానొక వృక్షము. 2. అర్కవృక్షము, జిల్లేడు, 3. దత్తూర వృక్షము, ఉమ్మెత్త

న. అరవిందము. (కే. ని)

మందారువు సం వి. అ పుం. కల్పవృక్షవిశేషము (విల్యమ్సు).

ఉ. మేరువు గాంచె ... నిత్య సేవనరసవ్యసన భ్రమదజ్ఞబంధుమం, దారువు దివ్యధామ యుత దారువు సౌరభవర్ణమేరువున్.

హరి, పూ 5 11.

మంది వి. (క మంది) 1. జనము, జనసమూహము

ఉదా వేయిమంది, కొంతమంది, అంతమంది మొ

ఉ అంతటఁ గొంతఁ బెందెరువుగం దరుదెంచు పిఱిందిమంది ... ఆము. 6 84.

సీ తెఱగంటి చెలిమంది నెఱచిత్తరులఁ జెంది రహిఁ జెందు మణి మందిరములయందు ...

ఉ. రా. 6. 173.

ద్వి సందడింపుచున్న జనుల వీక్షించి, మందస్మిత ముఖారవిందుఁడై యంత, నందంద తాహస్తనయన సంజ్ఞలను, మందియు న్నణఁచి సమాధాసపఱచి.

పండితా. మహిమ· 252 పొ.

సీ ఇరులు గవియుచు నేరాళ మెట్ట యెదుర, నల్లనల్లన నేతెంచె నల్ల మంది, గరిమ నానాకపతుల కాకాళవీధి, గదిలి యెదురుగ వచ్చెనో కాక యనఁగ.

నైష, 7. 39.

సీ .. మంది యం చన నగు మనుజవితతి ...
ఆం· భా 2 103.

సా మంది యెక్కువైన మజ్జిగ పలచేన

2. పరివారము, బలగము.

ఉ. తప్పుగణించి కా దొరలు దండన సేయుదు రొద్దివారి వా, తప్పున కల్గిమంది గల దాన వటం చును మారుతూపులం, గుప్పితి వీవు నీచెలులఁ గూడి. ఉ. రా. 6. 105

సీ అంత కంతకు మంది నధికంబుగాఁ గూరుకొని తెరువులు గొట్టుచును ...

పరమ. 4 196

ఉ ... సిరిఁ గన్నతండ్రి దా, మన్ననఁ జేసి పంపి తనమందిఁ గనుంగొని రాముఁ డిట్లనున్.
యయా. 3. 32,

3. కాలుబలము, పదాతిసేన, సేన.
(శ. ర , బ్రౌ.)

ఉ. మంది గుఱ్ఱాలు నేనుఁగులు మావతులున్ దొర లెన్నఁ బెక్కురై, క్రందుగఁ గూర్మితో నెదురుగాఁ జని పౌజులు దీర్ప ....

యయా. 4. 155.

గీ ఎచేటఁ జూచిన బల్లెంబు లీఁటెగములు, గలుగు రాయలదళ మెల్లఁ గలయ నెంచి, యుదయగిరిచెంత నుదయించె నొక్క వింత, యనుచు దుర్గములో మంది యళుకుఁ జెంది
కృష్ణ. 3. 55.

మందిగంద్రలు వి. బ ధాన్య విశేషము.

సీ. మందిగంద్రలు నాగమల్లెలు తీఁగెమల్లెలు కృష్ణనీలాలు వెలువడాలు.

గీ. ఆది యగు పేర్లు గలుగు వడ్ల తని యింట నుండు శతకోటి బారువు లొక్కదినుసు ...

హంస 4. 128·

మంద్రిమ సం. వి· న్. పుం 1. మాంద్యము. మెల్లఁదనము, 2. అవివేకము, తెలివితక్కువ.

మందిరపశువు సం. వి ఉ. పుం. మార్జాలము, పిల్లి. (కల్ప., విల్యమ్సు.)

మందిరము సం. వి. అ. న. 1. గృహము, ఇల్లు, 2. దేహము, శరీరము. 3. పట్టణము, పుం 1. సముద్రము 2. తొడ. 3. జాను పశ్చాద్భాగము.

మందీభవించు సం. అ. క్రి. మందగించు, తగ్గు

వ. అని యదృశ్యరూపం బైన భూతంబు రతీదేవి మరణవ్యవసాయబుద్ధి మందీభవింపం జేసె ... హర. 3. 97.

మందు వి. (క. మద్దు. త. మరుందు) 1 ఔషధము, వ్యాధినివారణ సాధనము సూర్యోదయ వర్ణనము.

సీ. చక్రవాకములకుఁ జల్లఁగా మందుఁ ద్రాగించిన చేంద్రంపు గిన్నె యనఁగ . ఉ. హరి. 3 86.

గీ వేల్పులకు మ్రొక్కి వెజ్జులవెంటఁ దిరిగి, మంత్రవాదుల రప్పించి మందు లరసి, కొడుకు వేఁదు ఱేమిటఁ దీర్పఁ గూదకున్నఁ. బుడుకు వేఁదుటు గొన్నాఁడు పుడమిఱేఁడు. విక్ర. 3. 107., 1.138.

1. వశ్యౌషధము, వలపుమందు, వశీకరణ సాధనము.

చం మన కనురక్తి హెచ్చెనిదె మందని కంతముఁ గౌఁగిలించి నిక్కిన ఫణిరాజవల్లి యొఱఁగింపఁగనో యన ...అము. 1. 70.

మ. ... నేఁడు చింత్రాంగి మందులు నీకుం దలకెక్కె నౌఁ బరవశాత్మల్ గారె కామాతురుల్ ... సారంగ. 3. 63. శుక 4. 40.

3. విషము, విషపదార్థము.

(వ్యవ.) మందులవాండ్రు మందు పెట్టి కాకులను జంపుదురు.

(వ్యవ.) ఆమె మందు పెట్టి సవతిబిడ్డను జంపినది.

4 దీనిషష్ఠ్యేకవచనమైన 'మందునకున్' అనునది కొన్నిపట్ల 'లేశ మైనను' 'ఎంత మాత్రము'ను అను నర్థమిచ్చును. ఈ యర్థమున దీనికి వ్యతిరేకార్థక క్రియ తోడనే ప్రయోగములు కానవచ్చు చున్నవి.

చే.... ఉ. మ్మలికయు నుబ్బు నాదు మది మందునకైనను లేదు వాసవా భార. శాం. 4. 395

గీ. అతఁడు దిరుగని యూరును నతనిచేత, నడుగఁబడని మానవుడును నతఁడు చొరని, తోఁటయును జూడ లేదు మందునకునైన, నగవుగాదిది నిక్క మావట్టునందు, భోజరా. 2. 5.
మ ... పంకేరుహా, నవఁ గీర్తింపని లేమ మందునకునైనం గావ మూహింపఁగన్. కాళ. 1. 32, కేయూర 3 161.

5 ఉపాయము. వెరవు

చం .. అవిమొన దేవదానవుల కైనను గెల్వనశక్య మిమ్మహాత్ముని నొకమందు సెప్పెద సుతున్ హతుఁడయ్యె ననంగ విన్నయం, తనయితఁ డాయుధంబు దిగఁద్రావి యచేష్టతఁ బొందు నప్పుడీతనిఁ బరిమార్చవచ్చు. భార. ద్రో. 5. 305.

దండకము... నీమౌళిమీఁదన్ సంధాబిందువుల్ బిందునానందకందంబు నీక్షించి సాక్షాత్పరిజ్ఞానముంగా విచారింపలేమిం జుమీకొంద ఱప్రాజ్ఞతం జందురుండందు రామందులందెల్ల నేమందుటున్ లేవు ... వరాహ. 6. 91., భార. కర్ణ. 3. 140.

6. ప్రతిక్రియ, ప్రతీకారము.

ఉ మాయలు గల్గు దుష్టులకు మాయపుభంగులె మందు గాక నిర్మాయత నుల్లసిల్లెడు పరాక్రమలీలలు గొల్పు నెట్లు ... భార. శల్య. 2 52.

కం. వినుము పురాతనజన్మంబునఁ జేసినయట్టి కర్మములఫలములు ప్రాజ్ఞుని నైనఁ బొందు వానికి. మనుజేశ్వర మందు ధైర్యమహిమయ చుమ్మీ ... భార. శాం. 4 14.

7. నిదర్శనము, తార్కాణము.

కం. ఇది నిక్కంబగు నేనియుఁ, దుదినీవుం బాండవులును దురితరహితులై, ముదమందఁ జూడఁ గనియెద, నరి దీనికి మందు సువ్వెయంబుజనాభా. భార. ఉద్యో. 3. 194.

శ్లో. తేన సత్యేన కృష్ణతాం,హతామిత్రంశ్రియా వృతం, అస్మా ద్విముక్తం సంగ్రామా, త్పశ్యేయం పాండవై స్సహ. సం. భార. ఉద్యో. 90 61.

8 సురేకారము గంధకము మున్నగువానితోఁ జేసి తుపాకులు బాణసంచు మొదలగువాని కుపయోగించు నొకవిధమైన చూర్ణము. ఆగ్నేయ చూర్ణము.

వ్యావ. మందు సరిగాఁ జేయక పోవుటచేత మతాబు బాగుగా కాలలేదు

విశే. దుర్లభము, అరిది.

సీ .... కూడు దానఁ గలిగె, నేని కూరగుట మందు ... ఆము. 4. 127.

నల్లమందు — నల్లగానుండు ఒక విధమైన మాదక ద్రవ్యము, అహిఫేనము

వ్యావ. చీనా దేశస్థులు నల్లమందెక్కువ వాడుదురఁట.

నీలిమందు — నీలి మొక్కలనుండి తీయు నీలి రంగు గల యొకానొక ద్రవ్యము

వ్యావ. చాకలి బట్టలకు నీలిమందు వాడును.

మందుతోఁగూడిన కొన్ని లోకోక్తులు ·

సా. పెరటిచెట్టు మందునకు రాదు. (అతి పచితములగు వస్తువులయెడ ఆదర ముండదనుట).

సా మందన్న మాయ మగును (ఎట్టి సులభ పదార్థమైనను గావలసినప్పుడు దొరక దనుట.)

సా. మనోవ్యాధికి మందు లేదు.

సా. మానినది మందు, బ్రతికినది యూరు.

సా. మందన్న మ్రా నెల్లఁ దెచ్చుట. (మందునకై వేరో, ఆకో, పువ్వో కొంచెము తేక చెట్టంతయుఁ బెఱికి తెచ్చుట; కొంచెము గావలసియుండఁగా నంతయుఁ గొనివచ్చుట.)

మ... మది నీర్ష్యాక్రోధముల్ సందడిం, పవిరం శోకద్రుమంబుకై కొని పతి న్మందన్నమా నెల్లఁ దే, నవధిం బెట్టిన సత్యవీ వహహా! కావా? భామినీ నావుడున్. ఆము. 5, 74

సా. మంచివానికి మాటాడమియే మందు (యోగ్యునకు మాటలాడకుండుటయే పెద్దశిక్ష.).

మందులగట్టు — మందుచెట్లుండు పర్వతము, ద్రోణపర్వతము

గీ. అప్పు డెలుఁగులరాయని యానతి గొని, గాడ్పుకొమరుఁడు మందులగట్టు దెచ్చి, కోఁతి మూఁకల మనిపె... అచ్చ. రా. యు. 272.

ఇట్లే మందులకొండ, మందులమల యు.

సీ. లంకఁ గాల్చినవానికింక మెంతు రదేమొ హెచ్చుమందులకొండఁ దెచ్చుటరుదె శుక. 3. 23.

ఆ ఆకసమున వచ్చువప్పు డమ్మందుల, మఱి వెలుంగు బ్రొద్దువెలుఁ గటంచు, మదరి చూచి తాముఁ దొఱలుచు సింగిణిఁ, దూపు గూర్చి యేయఁ దొడరుటయును. అచ్చ. రా. యు. 430.

ఇ మందాకు, మందుపట్టడ, మందుమల, మందులమారి, మందులవాండ్రు, మందులాఁడి

మందుఁడు, సం విశే. (అ. అ. అ. (1. మూఢుఁడు. 2. అల్పుఁడు. 3. అపటువు, అసమర్థుఁడు. 4. నిర్భాగ్యుఁడు. 5 స్వైరుఁడు. 6. రోగి. 7. మృదువు, అతీక్ష్ణుఁడు 8, అలసుఁడు (వి. ని.). 9. కనిష్ఠుఁడు వి. అ పుం 1. శని 2. యముడు (త్రి ని.).

మందుపట్టడ, వి, (√మందు) బాణశాల, బాణసంచు చేసెడిసాల.

గీ. మందుపట్టడ పేరు చెన్నొందు బాణ, శాల యనఁగను... ఆ. భా. 2, 25.

మందుపిచ్చిక, వి, మిథుని యనుపక్షి (చి. ని.).

మందుమల. వి. (మందు + మల) మందు చెట్లుండు పర్వతము, ద్రోణపర్వతము.

గీ. ద్రోణపర్వత మొప్పు మందుమల యనఁగ, ఆం భా 2, 28

మందుర. సం. వి. అ. స్త్రీ. 1. గుఱ్ఱపుసాల. 2. పఱుపుమంచము మొదలగు పండుకొనఁదగినవస్తువు (మే. ని.).

మందురకుఁడు. సం. వి. అ. పుం. గుఱ్ఱపువాఁడు, మందడీఁడు (శ. ర.).

మందులమారి. విశే. (మందులు + మారి.)

1 మరులుమందు పెట్టువాఁడు, పెట్టునది వశ్యక్రియావేది, వశ్యక్రియావేదిని

ద్వి పాపజాతులు విసపరులు వెడ్డరులు, మాటలమంచులు మందులమార్లు, పండితా పురా 116

సీ. వశ్యక్రియావేది వఱలు మందులమారి యన ఆం భా 3. 14.

మందులవాండ్రు వి. బ. (మందులు + వాండ్రు) మందులమ్ముకొని జీవించు నొక యాటవిక జాతివారు.

వ్యవ. ఊరివెలుపల మందులవాండ్రు గుడిసెలు వేసికొన్నారు.

మందులాఁడి విశే. (మందులు + ఆఁడి) మర్లు మందులు పెట్టునది.

ఆ. మందులాఁడి చెడుగుమానిసి బూతంబు, పిసిడి బిచ్చెగాండ్ల వెన్నుగుదియ .. చెన్న. 2. 24

మందెమేలము వి (క. మంది (దె) వాళ.)

1. చేనవు, అతిపరిచయము, జంకుకొంకులు కుండుట.

కం. తనయింటిదీప మనుచును, విను ముద్దిడుకొనఁగఁ దలఁచువీఱిడి గలఁడే, నను మార్కొనఁగఁ దలంచెదు, మును పెంచిన మందెమేలమున వాలమునన్. విక్ర. 6. 85.

ద్వి. చిన్న ప్రాయమునుండి చెలిమితోఁ గూడి, మన్నించుటం జేసి మందెమేలమున, బుద్ధి చెప్పెద నంచు భూమిలో లేని సుద్దులు చెప్పెడు చోద్యంబుగాను...ద్విశ. పా 1, 18 పా 7 పం

కం. అని చెనకుచు నది తను డా, సిన ముని గోపించి యోసిచెడుగ వెఱపు మా, లి నను గదియంగ వచ్చెదు, మునుకొని యీ మందె మేలమున కోర్వఁ బమీ. భోజ. 4. 157.

గీ. ఇందు రమ్మన్న వేగ లో మ్మెక్కు మందె, మేలమున లోకమాతవు మేలటంచు, జోగడు లోకుల కిచ్చు మెప్పుగ ధనంబు, నెల్లఁ జపలత విహరించు నింట నిలదు. ఉ. హరిశ్చ 2. 69., ద్వి. హరిశ్చ. ఉ 894. పం

2. స్నేహము, చెలిమి.

గీ. పావకుండును గపటంపు భూవరుండుఁ, దమ్ముఁ గడుఁ జేరి మందె మేలమ్ముతోడ, నున్న వారికిఁ గీడు చేయుదురు వారి, కంచిత స్నేహమున మంట లధిక మగును. విపు 7. 105.

మ. తనకుం గూర్పువధూమణుల్ చేనవుచేత న్మందె మేలంబువం, కను. వేసారియు నవ్వులాటలకుఁ బల్కం బల్కువాక్యంబు లె, ల్లను నిక్కంబులుగాఁ దలంచి తగ దల్గి న్నిర్నిమి త్తంబు ము, క్కనసే యుండుఁ గదా మునీశ్వరులకుం గోపంబు సాటోపమై. విప్ర. 4. 71.

3. ఉపేక్ష, ఒప్పరికము.

సీ. మేనత్త యని మందెమేళంబు నేయక దేవకి మాటలోఁ దిరుగవమ్మ... ముకుంద. 3. 309.

వ సితచ్ఛత్ర చామరశంఖ కిరీటచిత్ర శయ్యాసౌధ సింహాసనంబులు గైకొనుట మనమందె మేలంబునం గాదె...భాగ. 10. ఉ. 578.

శ్లో. వృష్ణయ స్తుల్యతాం నీతా అస్మద్దత్తనృపాసనాః, చామరవ్యజనే శంఖమాతపత్రం చ పాండరం, కిరీటమాసనం శయ్యాం భుంజ త్యస్మదుపేక్షయా. సం. భాగ. 10. 68.

అధ్యా. 26 శ్లో.

4 గర్వము, అహంకారము.

ద్వి. మఱువతాట లిచ్చితో మందెమేలమున, వెఱపు సెడితో మాట వినవో మార్పడితో. పండితా. పురా. 154 పొ.

ద్వి. మనమార విను పిల్చి మగఁడు నెయ్యమున, ననయంబుఁ జేరరమ్మని చేన వొసఁగి, మేల మిచ్చిన మందెమేలంబు మాని, తాలిమి తోడ నాతనిచిత్త మెఱిఁగి, సవతుగా నీతోడి సవతులు చూచి, యవునౌనె యని కొనియాడ నెల్లపుడుఁ, గనలక భూదేవిగతి నుండు మమ్మ.. ద్వి. పరమ. 5. 439. పొ. పండితా. వాద. 233. పొ.

5. గేలి, పరిహాసము.

గీ. క్రేణి యనఁ దచ్చన యనంగఁ గేరడ మన, గేలి యన మేల మన మందెమేల మనఁగ, నాట యనఁ దస్త్రి యనఁగ హాళి యనఁగ, బొలుచుఁ బరిహాసములు మాత్ర భూతలింగ. ఆం. భా 1. 189.

మందోదరి సం. వి. ఈ. స్త్రీ. రావణాసురునిపత్ని. (అహల్యాది పంచకన్యలలోఁ జేరినది. అహల్య, ద్రౌపది, సీత, తార, మందోదరి, వీరైదుగురు పంచకన్యలు.)

మందోష్ణము సం. విణ. (అ. ఆ అ) నులి వెచ్చనిది, కొంచెము వేడి యైనది.

వి. అ. న. కొంచెము వేఁడి, నులివెచ్చన.

మంద్రభద్రము సం వి. అ. పుం. మంద్రజాతి యేనుఁగు యొక్కయు భద్రజాతి యేనుఁగు యొక్కయు లక్షణములు గల యేనుఁగు. (వై. ని)

మంద్రము సం విణ. (అ. ఆ. అ) గంభీరమైనది (ధ్వని.)

వి. అ పుం. 1. వాద్యభేదము 2. గజభేదము. (వై. ని.)

మంపిల్లు(లు) అ క్రి (√మంపు.) 1. మత్తిల్లు, మదించు. క్రొవ్వు.

సీ క్రోల్పులుల్ మంపిల్లి గొటగొటమని రొప్పి బలుసింగముల నైనఁ బట్టఁజూచు. సారంగ. 1 68.

2 చొక్కు, పరవశత్వము నొందు.

ఉ. ముక్కున ముక్కుఁ గూర్చి రవముల్ నిగుడింపుచుఁ దోన పాయుచున్, ముక్కు వడాయుచున్ గలసి మంపిలు నొగ చకోర దంపతుల్. ప్రబంధ 114.

3 నిద్ర మబ్బుతో నుండు, తూగిపడుచుండు. (బ్రౌ.)

మంపు వి (త మవ్పు) 1 మత్తు

(క) నిద్రచేఁ గలుగు మై మఱపు, పారవశ్యము. గీ కమ్మ కస్తురి గుళికలు తమి మ్మలేమ, నిదుర మంపునఁ బక్కిట నించి మేలు, కాంచి వేకువ నుమిసెనాఁ గమల ముకుళ, కోటరంబుల నెఱఁదేటికొవమ లెగసె. పారి. 2· 63.

సీ తెలిగన్ను దమ్ములఁ దేఱు నిద్దుర మంపు నషరు నెమ్మది భయం బావరింప ...ఘటికా, 2 214.

సీ. వాడిన తీఁగె కై వడి నున్న మేనితోఁ గెంపు కన్నుల నిద్రమంపుతోడ .... మృ. వి. 3. 91. యయా. 5 26.

(చ) కల్లు మున్నగు మాదక ద్రవ్యములు సేవించుటచేతను, సౌందర్య విలోకనాదులచేతను గల్గు మైకము.

గీ వానుఁగన్నుల కెంపుపై ద్రావాలుమంపు ... దశా 9. 33,

ఉ. పేశలబంధ కైశికయు భీతి ముత్రశునిపాత ముఖ్య చే,ష్టాశబలత్వ సక్తతను శంపయునై కను మంపు దాల్చుచున్ ...పాండు. 5. 154.

ఉ మం పెసఁగ న్నటాక్ష లవమాత్రము చేతనె ముజ్జగంబు మో,హింపంగఁ జేయుభారమిఁక నీవు వహించితి గాన ...విజ. వి. 1. 81.

(ట) రూపయౌవన విత్తాదులచేఁ గల్గు మదము.

మత్తు.

సీ. ఎలజవ్వనపు మంపు గలిగి పెంపున మించు చిలుకలఁ బాన్పుపైఁ జేర్చి చేర్చి .. యయా. 4. 25.

2. ఉద్ధతి, మిడిసిపాటు.

గీ. జలధు లంతంతకును మంపు జాల నింకె, ధరణి చక్రంబుకైవడిఁ దిరుగఁ జొచ్చెఁ, గౌర వేంద్రు ప్రయాణ భేరీరవమున .... చిత్ర. భా 7. 3.

3 ప్రకాశము.

గీ మంపు దులకించు ముత్తిగ మానికముల, మొలకనిద్దాక దాని సొమ్ముల మెఱుంగు, లుమ్మడిగఁ గ్రమ్మి నెమ్మేన నొఱపు చూప, రాజవరుఁ గాంచె లేచి యా రాజవదన రసిక. 3. 47

4 మత్తు గలిగించునది.

గీ. మంపు సాంబ్రాణి ధూపంబు పెంపు పెంపు, వంపు మరువంపు టిందీవరంపు అంపు, గుప్పు మృగమద వాసనల్ గుప్పురవఁగ, సాటి లేకొప్పు నీయింతి జాలుకొప్పు. శశాం 3. 49

జ. మంపిల్లు, మంపుగొను, మంపుగొలుపు.

మంపుగొను అ. క్రి. (మంపు+కొను) మత్తిల్లు, మదించు, క్రొవ్వు.

గీ. నల్ల సేనపు గుండులు వడచినట్లు, మంపుగొని మే యెఱుంగక మలసి మలసి నెనరువారికి నుఱుకంగ నెగసి మున్నుఁ, బోతు లెడచొచ్చె దాటెఁడు పొదలు వోలె. ఉ. హరి. 4. 26.

మంపుగొలుపు స. క్రి. (√మంపుగొను) మైకము కలిగించు, మత్తిల్లఁజేయు. (శ. ర.)

మంబరము వి. దహనము, కాల్చుట. (చూ మంబరము చేయు.)

జ. మంబరము చేయు.

మంబరముచే(సే)యు స. క్రి. (మంబరము + చేయు) దహించు, కాల్చు.

ఉ ఆ పురుషోత్తమాయుధము వంతకు మున్గను గొన్న భీతిఁగా, శిపతిఁ జేరి యుప్పతిలఁ జేసిన సిద్ధుఁడ వంచుఁ గౌఁగిటం, జేపడఁబట్టి మంబర ముచేసె దిగంబరవేష కృత్యయై .. ఉ హరి. 3. 153.

(శ. ర. వీరేశ.చి, ని. పా. మంబరము చేయు. వావిళ్ల పా.)

మకమక వి. (క. మంకు) 1. తేజోహీనత, కాంతి హీనత.

కం. అనఁ జెలునవ్వు మొగంబునఁ, దనరఁ జకచ్చకితకర్ణ తాటంకరుచుల్, దనుకన్ మక మక చినుకన్, గనకాంగి వహొయల్పెలంగఁగా నిట్లనియెన్. శశాం, 3 59

2. తేజోహీనతను దెలుపు అనుకరణము. (వ్యవ) దీపము మకమకలాడుచున్నది, కొంచె మెగసన ద్రోయుము

మకరందము సం. వి అ పుం 1. పూఁదేనె, పుష్పరసము. 2. కుందము, మొల్ల. (వ్య.వి.). వి అ న. కింజల్కము, కేసరము.

మకరందవతి సం. వి. ఈ. స్త్రీ. పాటలలత

మకరకంఠి సం. వి. ఈ. స్త్రీ. వడుమ మొసలి ముఖ మేర్పఱచిన కంఠ భూషా విశేషము. (శ. ర.)

మకరకుండలము సం. వి అ. న. మకరము వలె నుండు చెవులపోఁగులు, మకరమువలె నుండు కర్ణభూషణము.

మకరకేతనుఁడు సం. వి. అ పుం మన్మథుఁడు, మరుఁడు.

మకరకేతువు సం. వి. ఉ. పుం. మొసలి టెక్కెము వాఁడు, మన్మథుఁడు.

మకరతము సం. వి. అ. న గారుత్మకమణి.

(ఈ రూపమునకు ప్రమాణము లేదు. కాని ఈ క్రింది పద్యమున ప్రాసస్థానమందున్నది.)

చం. సకి యకలంక తోయకణ సంగత పద్మపలాశ మధ్యమా, ల్లికరుచు లొప్పెడిన్ గొలఁకులచ్చి నిమున్గని చెల్మి హెచ్చఁగా, మకరతపాత్రలో

విమలహస్తికముల్ జతగూర్చి రత్నదీ, పకలన నిచ్చునారతుల భావమునన్ గనుఁగొంచు యిచ్చటన్. ఉ శా 6. 76.

మకరతోరణము సం వి. అ. పు న. మొసలి రూప మేర్పడఁ జేసిన తోరణము (శ ర.)

మకరధ్వజుఁడు సం వి. అ పుం (మొసలి టెక్కెమువాఁడు.) మన్మథుఁడు.

మకరబిబ్బి — మకరబ్బి మి. వి మకరతోరణము, దేవతలను గురువులను రాజులను ఊరేఁగించు నప్పుడును జయోత్సవములందును ముందు గొని పోవు గౌరవచిహ్నము

మ, జతనన్ దత్పురి జంభభిన్నగరమున్ సాధింపఁగాఁ గోరి యీ, ప్సితముల్ చేకుల నెత్తు నా మకరబిబ్బిలో యనన్ మించునం, చిత శక్రోపల సౌధజాలములు ... చంద్రా 2. 16.

మకరబ్బి — మకరబిబ్బి మి. వి. మకరతోరణము.

మ. ... గొజ్జంగియున్, మకరబ్బి గురుజాపరుంజు వెలయన్ మారుండు థే యంచనన్, శుకఘోటం గుదెఁ దట్టి మీఁజె వడిగా సుత్రాము మోసాలకున్. పార్వ 2 114

మకరము సం. వి అ. పుం. 1. మొసలి. 2, (జ్యోతి.) మకరలగ్నము. 3 మకరాకారముగా సేనలను పన్నుట, మకరవ్యూహము. 4. మొసలివలె నుండు చెవులపోఁగు, కర్ణభూషా విశేషము. 5 మకరముద్ర (మొసలివలె ముడిచిన చేతులు) 6. కుబేరుని నవనిధులలో నొకటి.

మకరవాహనుఁడు సం వి. అ పుం. వరుణుఁడు

మకరాంకుఁడు సం వి అ పుం 1. మన్మథుఁడు 2 సముద్రుఁడు.

మకరాకరము సం. — మకరాలయము

మకరాలయము సం వి. అ. పుం. 1 సముద్రము. 2. నాలుగు సంఖ్య.

మకరిక సం వి ఆ. స్త్రీ మకరికాపత్రము (శ ర.)

మకరికాపత్రము సం. వి. అ. న స్త్రీలకు చెక్కిళ్ల లోనగుతావులయందు లత్తుకతో వ్రాసెడు మకర రూప మగు రేఖ (శ. ర).

మకరివల వి మృగములను బట్టెడు ఒక విధమైన వల.

వ. తెరచీరకట్టలు ప్రోగుచుట్టలు దొడ్డివల లేటివల కుందేటివల పందివల నవదండవల మకరి వల యెలికవల మొదలుగా వలయు వలలను .. కాళ. 3 46

గీ .. దొడ్డి, వలలుఁ బందిటివలలును బలుపు మకరి, వలలు మొదలుగఁ గలిగిన వలలు మఱియు. యయా. 1. 38.

మకిల వి (సం. మలినమ్) 1 మురికి, మాలిన్యము.

(వ్యవ) అద్దము మకిలపట్టినది

2. నలుపు (శ. ర).

విణ మలినము, మురికి యైనది (బ్రౌ.).

జ మకిలక్రోవి

మకిలక్రోవి (మకిల + క్రోవి.) నల్లనిక్రోవి. ఒక విధమైన సుషిరవాద్యము, ఊదెడు నొకానొక వాద్యము

సీ. .. బూరగొమ్ములు కంచువీరణములు, మకిలక్రోవులు వీరమద్దెలల్ ... మొ. రా యు 3.26.

మకుఁడు సం వి అ. పుం మాలూకియందు వైశ్యుని వలన పుట్టిన సంకరజాతివాఁడు (వై. ని.).

మకుటము సం. వి అ న కిరీటము.

మకుతి సం. వి. ఇ స్త్రీ. శూద్రశాసనము (త్రి, ని.).

మకుర(ల)ము సం. వి అ. పుం. 1. అద్దము 2 వకుళవృక్షము, పొగడచెట్టు, 3. మొగ్గ, కళిక. 4 కులాలదండము, కుమ్మరిసారెఁ ద్రిప్పెడి కఱ్ఱ.

మకురు విణ (త. మక్కు-ళి) మూర్ఖుఁడు, మొండివాఁడు. (చూ మకురుతనము.)

జ. మకురుతనము

మకురుతనము వి. (√మకురు) మూర్ఖత్వము, మొండితనము. (శ. ర.)

మకుష్ఠ(క)ము సం. వి. అ. పుం. వనముద్గము.

అడవి పెసలు.(వృ. వి).

మకుష్ఠము సం విశే. (అ. ఆ ఆ) మంథరము, మందమైనది. వి. అ. పుం అడవి పెసలు (వృ వి) (త్రి ని.)

మకూలకము సం. వి. అ. పుం. 1. ముకుళము, మొగ్గ, 2. దంతివృక్షము, నాగదంతి చెట్టు.

మక్క — మక్కనగాయ (సం. మక్కలః. క. మక్క.) బిడ్డలను గన్నస్త్రీకిఁ బొత్తి కడుపునఁ బుట్టెడి యపాయకరమైన నెత్తురు గడ్డ (శ ర) జ. మక్కనగాయ

మక్కనగాయ — మక్క వి. (మక్క + కాయ. వృత్తిని వర్ణాగమము) (శ. ర)

మక్కరాయి. వి. (సం, మకరతమ్) మరకతశిల. వ. ... ఎక్కువవెల పెక్కువ గల మక్కరాల మిక్కుటంపుఁ దిన్నియల వన్నియలు. ఇందు 1 17.

మక్కల్లము సం. వి. అ పుం. మక్కనగాయ, ప్రసవించినస్త్రీకి ప్రసవరక్తావరోధమున గర్భమునఁ బుట్టెడి యపాయకర మగు నెత్తురుగడ్డ, ప్రసవ రక్తావరోధమున కలుగు శూల.

మక్కళించు స. క్రి. 1. పరిచేయు, సమానము చేయు.

గీ. తొడలు నరఁటికంబంబులు మెడలుఁ బోఁక, బోదెలు నెలుంగులును బరపుష్టరుతులు, మాటలును గీరభాషలు మక్కళించి, చిగురుఁబోఁడులు వనకేళి చేయఁజేయ... ఉ. హరి. 5 50

2 ఉబికించు, ఉబ్బునట్లుచేయు.

సీ. ఐణేయ మైన యొడ్డాణంబులవణిచే నక్కళించినపొట్ట మక్కళించి ... మనుచ 1. 59.

3. కూర్చు, అమర్చు.

సీ నేపకొప్పునఁ జుట్టు శిఖిపింఛరింఛోళి మక్కళించిన జిల్గు మడుఁగుపాగ ... కాశీ 3. 118

సీ. మారేడుబుఱ్ఱలో మక్కళించుక సందిఁగట్టిన చంద్రశేఖరుఁడు వెలయ ... హంస 1 182.

(సరిపఱచు అని శ. ర)

4. పెంపొందించు, వృద్ధిపొందించు.

సీ. కరికరశీకరకణములు విక్రాంతమకుటముక్తారుచి మక్కళింప ...

గీ వరుణుఁ డరుదెంచె విక్రమోద్ధురత మెఱయ. ఉ హరి. 6. 252

(ఇట అ. క్రి. సరిపోలు అని. శ. ర)

అ క్రి. 1 జ్వరాదిరోగము తిరుగఁ బెట్టు, మాని మరల వచ్చు.

(వానికి జ్వరము మక్కళించుకొన్నది. శ. ర.)
2. మిళిత మగు, కలియు.

సీ శరభనినాద విస్రస్తంబులై గమనించు కంఠీరవ నిక్వణంబుఁ, గంఠీరవారావ స్ఖలితంబులై చను భీత వన్యకరీంద్ర బృంహితంబు, గీ. మక్కళింప ...

(మక్కడింప, ముద్రి. పా) పి శకుం 2 5.
3. వ్యాపించు, ప్రసారితమగు.

సీ మక్కళించిన తావుమంజీర్ల పెందెర లుంగరంబులఁబట్టి యొత్తువారు .. నైష. 6. 108.
(సరిపడు అని శ. ర)

మక్కా వి (సం. మఘః మ్లేచ్ఛ, దేశభేదే అని వాచ క మక్కా.)

ఆరేబియా దేశములోని యొక పెద్దపట్టణము, యవనకాశి, మహమ్మదు జన్మస్థానము. చూ. మక్కాచెంబు

జ : మక్కాచెంబు.

మక్కాచెంబు వి. (మక్కా + చెంబు.) మక్కాపట్టణమున చేయు నొకవిధమైన పాత్రము, కూజా

శా. మక్కాచెంబులఁ జల్లఁ జేయ వడగండ్లం బోలు సౌరభ్యస, మ్యక్క ద్వీపవతీ జలంబు జనమాహా యంచుఁ ద్రావెం దమిన్... పాంచా 4. 51

మక్కి^{1} విశే (√మక్కు^{1}) నిర్మాంసము, శుష్కించినది.

ద్వి. మిట్టనుదురు మక్కి మెడయును ద్రాఁకు, పట్టిన యరమిడిపండ్లు ... అమర ... శివుఁడు...

అంత్యజభావంబు దాల్చి. పండితా దీక్షా. 40 పా

గీ. మందగుడి రెప్పగొరిసెలు మక్కికొండ్లు, బరతుమురుకొమ్మలును మోటుబర్లు ... యొ లీద యొద్దుఁజేరి. హంస 5. 31

మక్కి² వి (సం. మక్షికా. హిం. మఖ్ఖి క. మక్కి — ప్రతి) ఈఁగ.

ఇది మక్కికి మక్కిగాన్' అను వ్యవహారము నందే కనఁబడుచున్నది.) మక్కికి మక్కిగా — యథాస్వరూపమున, ఉన్నది యున్నట్లుగా, సరిగా.

(వ్యవ) వాఁడు దానిని మక్కికి మక్కిగా వ్రాసి తెచ్చినాఁడు (ఇది లేఖకుని బుద్ధి మాంద్యమును సూచించును)

మక్కించే — మ్రక్కించే స క్రి (√మక్కు)
1. చంపు, వధించు.

కం. ఆక్రాంతఁ బుష్పకముపై, నెక్కించుకొని చేని చూపి యిదె రాఘవులన్, మక్కించె మేఘనాదుం,డొక్కఁడ యని యతని యాన యుడుపుఁ దటంచున్. రా. మా. 8. 28.

కం. నిక్కమగు పాపములచేఁ, జిక్కితివి నిశాత శూల శిఖరాగ్రమునన్,మక్కించి నీదు మాంసము, నక్కలుఁ గుక్కలును జేరి నముల నొనర్తున్ (శ. ర. పా మ్రక్కించి ముద్రి. పా.) భాగ. 6 394.

2. నశింపఁ జేయు, చెఱుచు

ద్వి. ఒక్కొక్క జనుఁ డుర్వి నొదవు పాపముల మక్కించు వేణుగుల్మము నగ్నివోలె ద్వి భాగ 6 స్కం (శ. ర.)

3. నిర్జించు, జయించు, గెలుచు

కం. దిక్కులరాజుల నెల్లను, మక్కించి ధనంబు గొనుట మయకృతసభ ము,న్నెక్కుట జన్నము సేయుట, నిక్కము వారి మనకు దండ నిలిచినఁ గాదే. (శ.ర.పా. మ్రక్కించి. ముద్రి. పా.) భాగ. 1. 361.

మక్కిలు(ల్లు) — మక్కు¹ అ. క్రి. (√మక్కు¹) నశించు

కం. లక్క కషాయమ్మును జా,ల్చక్కెరయును నశ్వగంధి సతతము నియ్యన్, మొక్కలపు టస్థిగతములు, మిక్కిలి పెనుత్రోవఁ జునును మండలమునకున్ (చి. కి, చి ని.)

మక్కు¹ — మ్రక్కు అ. క్రి (త. మక్కు)
1 కాంతి విహీన మగు.

సీ వెలవెలనై నభోవీథిఁ దారలు మక్క ... కన్యకా 8. 315. (శ ర, వ్రా.)

2 నవయు, కృశించు, చిక్కు.

ఉ ..విధాత నిర్దయుం,డక్కట నీరునుం దృణము నాని మహోగ్ర వనాంతరంబులన్, మక్కెడు నీకు నిట్టి యవమానము మానము దప్పఁ జేసెనే (శ ర పా మ్రక్కెడు ముద్రి.) నా. పంచ 2 179.

3. (రోగముచే) విరూప మగు, రూపుచెడు

కం. మ్రుక్కిన యంగుళములు దళ,మెక్కిన దేహమును గాంతి యొడలిన మొగమున్, మక్కిన చెవులును ముడిఁగిన, ముక్కునునై వచ్చి మహుఁడు ముద్దియఁ గనియెన్. భోజరా. 1. 101

4 మగ్గు, ఉక్కచే నుడుకు.

వ ... మఱియు నొక్కయెడ నెడ మీని మానిసి యుక్కలఁ జిక్కి యుబ్బపాఁతరలను మక్కిన క్రియ నూర్పుగాడ్పుల కవకాశంబు లేకునికి తమలోఁ దారొకరి కొకరు పదిరిగొని...ప్రబంధ 78.

5. చెచ్చు. మృతినొందు

ప అక్కెలుంగవప్రక్కం జిక్కి మక్కిన మర్కటులు రక్కసులు పెక్కండ్రు గలరు. రామా, 8. 154.

వ. ఇట్లు పెక్కువరుసలు రక్కసుల యుక్కవంబున మక్కినం బ్రతికింప నుండి వెండియు నొక్కనాఁడు ... యయా. 3. 121.

వి. (త. మక్కు — మాంద్యము.) 1. మాలిన్యము, మురికి.

సీ. దూళ్లమక్కెక్కి మంగళ్లతిప్పలు రేఁగు వడువున గాలి నాడెడు నెఱకలు.. ఆము. 6. 17.

విశ. మాసినది, మలిన మైనది,

సీ మక్కు మాసినది నా మలినంబు విలసిల్లు. అం భా 3. 15.

జ, మక్కి^{1}, మక్కించు, మక్కిలు, మక్కుడు.

మక్కు^{2} వి. నితంబైకదేశము, తుంటి.

సీ .. షల్లు, మక్కు నాఁ జెను నితంబైకదేశము. అం భా 2 136.

గీ. కదిసి కురువీరు లభిమన్యుఁ గక్కసింప, నిక్కు జిగి నొక్కమొగిఁ బెక్కుతుక్కు లెక్కి, పిక్క ప్రక్కయు డొక్క పేరుక్కు దెక్కు, మక్కు చిక్కించుకొన స్రుక్కె నక్కటియును. రా. వి 3 67

మక్కు^{3} వి (త మక్కు) బల్లలు మొదలగు వాని యతుకులును సందులును కనఁబడకుండ రాచుట కుపయోగించు నొకవిధ మైన జిగురు పదార్థము, లప్పము

(వ్యవ.) వడ్రంగి పెట్టెలకు మక్కు పెట్టినాఁడు.

మక్కుడు^{1} వి (√మక్కు^{1}) ముఱికి, మాలిన్యము.

గీ. త్రెంచి గురివెందపేరు క్రొమ్మించు వడిన, మేఘమనఁ దోఁచునొక కఱ్ఱిమేని యొఱుకు, ప్రాఁతనెత్తుట మక్కుడువట్టియున్న, యంపగమి ముందటం బెట్టి యడ్డుపడియె. కకు 4 49.

మక్కుడు^{2} విశ. గుప్తము, దాఁచఁబడినది. (చూ. మక్కుడువేయు) జ, మక్కుడువేయు.

మక్కుడువేయు ·. క్రి (√మక్కుడు^{2}) (సొమ్ము) ఇతరులకుఁ దెలియకుండ దాఁచు

(వ్యవ.) వాఁడు తన యన్నదమ్ములకుఁ దెలియకుండఁ జాలసొమ్ము మక్కుడు వేసినాఁడు

మక్కులము సం. వి. అ పుం శిలాజతువు.

మక్కువ వి. 1 ప్రేమ, కూరిమి.

సీ నెయ్యము నెయ్యమి నెమ్మి నేస్తము నెనరెలమి మేల్కూరిమి చెలిమి యరితి.

గీ శాశి ప్రేముడి మచ్చిక మక్కువ యవఁ, ప్రేమ దోఁచును ... అం. భా 1. 136.

(క) వాత్సల్యము, పుత్రాదులయం దుండు ప్రేమ

కం అనిన నతఁ డేను సూర్యుఁడ, మనమున నీయందు గలుగు మక్కువఁ గర్ణం, బొనరంగ నుపదేశింపం, జనుదెంచితి ... భార ఆర. 7 267.

ఉ. మక్కువ రేఁగి నెయ్యపుఁ గుమారునిఁ బంపుట కంతరాయ మై, యక్కటికంబు పుట్టుటకు నల్లన వచ్చి భవాని ... హర 2. 94

చం. ... నన్, మమతను జేరఁగాఁ బిలిచి మక్కువచే నను నొక్కకేల మే, నిమురుచు నీకు నొక్కమగనిన్ ఘటియించితి నంచుఁ బల్కుచున్. ప్రభా 1. 125.

(చ) స్త్రీ పురుషుల పరస్పరానురాగము, వలపు.

ఉ. ఒక్కొకవేళఁ బద్మముఖు లొల్లమి నేయుదు రొక్కవేళఁ బె, న్మక్కువ నాదరింతురు. మనుచ. 3 69.

గీ. ఆ నితంబిని మక్కువ తవఁగి పెనఁగి, యింపు పొంపిరివోవ న న్నేలికొనఁగ, దలఁచి పొందిన నది జన్మఫలము గాదె భార. విరా. 2. 86.

ఉ. ... ఉరస్థలంబుఁ జ, న్నుల నెదురొత్తి మక్కువ ననుం బిగికౌఁగిట జేర్ప వేఁటికే. పారి. 1. 117

(ట) స్నేహము, మై

ఉ రక్కసులార మీ ఱ సుర ల్సమయత్న బల ప్రయాసులై, యిక , కలిన్ మథింప జనియించిన యీసుధ మీరు వాఁ బె, న్మక్కువతో భుజింప నయమార్గము ... దశా. 2. 343.

ఉ. ఓ నృపపుత్ర మద్గురునియోగమునం జని యేము నిత్యమున్, గావనభూములన్ వలయు కాయలు పండ్లును దర్భ లిధ్మముల్, మానుగఁ గోసి తెత్తుము క్రమంబున నీవును మమ్ముఁగూడి ర, మ్మా నిఖిలంబు చూపెదము మక్కువతోడుత వాని యిక్కువల్. హరిశ్చ. 5. 30.

2. కుతూహలము, వేడుక.

కం. రాచసిరి యుండియును మది, యాచవికిం జొరదు నాకు హరికి నిచటిజా, ల్యాచరణముపై మక్కువ, యేచందంబులను మఱవ నెన్నఁడు రామిన్, హరి. ఉ. 2 79.

ఉ. అక్కట తండ్రి యేల మరువయ్యకుఁ బెండ్లియొనర్తు నంచుఁ బె, న్మక్కువ నుండుచోఁ దెఱఁగు మాలిన టక్కరి యాలపోతు లి, క్లెక్కడ ముఁడి కల్గె ... నీలా. 2. 72.

జ మక్కువకాఁడు

మక్కువకాఁడు విణ. (మక్కువ + కాఁడు) ప్రేమగలవాఁడు, ప్రియుఁడు

వ పెక్కువిధంబులం జొక్కించి చిక్కక చక్కం బోవు మక్కువకానికై పొక్కి తమిం జిక్కి. ప్రద్యుమ్నచరిత్ర. 3. 75

మక్కె వి అస్థి, ఎముక

(వ్యవ) ఇంకొకమాఱు తిట్టినచో మక్కె విఱుగును జాగ్రత్త. (నిత్యబహువచన మని శ, ర., బ్రౌ.)

మక్కోలము సం. వి. అ. పుం. ఖటిక, సుద్ద.

మక్వణము సం వి అ. పుం. యుక్తకాలము నందు దంతములు రాని పొట్టియేనుఁగు (వై. ని).

మక్షము సం వి అ. పుం. 1. కేపము 2. సమూహము, గుంపు.

మక్షవీర్యము సం. వి. అ పుం. ప్రియాలము, మోరటి (వృ వి).

మక్షిక సం. వి ఆ స్త్రీ. ఈఁగ.

మక్షికామలము సం. వి. అ. న. పుం. మయినము.

మక్షీక సం. వి. మక్షిక.

మక్షికాపులము సం. వి. — మక్షికామలము.

మక్షుణము సం. వి. అ. పుం. ఏడుమాసముల కొలఁది (వై. ని).

మఖద్విషుఁడు సం. వి. శ పుం. రాక్షసుఁడు, పిశాచము.

మఖము సం వి అ. పుం యజము

మగ ప్రాతిపాదికము. దీనికి మహద్విపక్షయందు మగఁడు మగలు అనియు నమహద్వివక్షయందు మగది మగవి అనియు రూపము లగును విణ (క. మగ త మగల్) పురుషజాతిది.

సీ మగమీల నగఁ జాలుతెగఁ గీలుకొను వాలు కనుఁగవ కొకవింత కాంతి యొదవె .. పారి 1. 56

కం తొలుప్రాయపు మగకోదమ్మ, తలఁపుల తమకములు మిగులఁ దను నెదురుకొనన్, జలజాక్షి జవ్వనముగడు, వెలసెఁ బ్రతిక్షణము వింతవింతగ నంతన్ కళా 1 28

చం కలువలయమ్ములం బ్రసవకార్ముకమున్. విక్ర. 1 84

కం. ఏనుఁగు గుఱ్ఱముఁ బచ్చని, మ్రానును మేడయును మెట్టు మగపసరంబున్, బూని కలలోన నెక్కవ, మానవునకు సుఖము రాజ్యమహిమయుఁ గలుగున్ ద్వా. 9 69

(మగపసరము — వృషభము.)

2. శూరుఁడు

కం. నీ వొకత వేల యీఁ బడి, వేవుర నే వలచి పట్ట వెదకిన నడ్డంబై వచ్చి వలదు నా నిం, దేవాఁడు మగండు దీని నెఱుఁగవకంటే భార. విరా. 2 256

గీ. మెఱసి మూఁడులోకంబుల మేటిమగలు, రాయ నేర్తురె యాదవరాముతోడ.. ఉ హరి. 1. 8,

సీ. అతిదుర్జయుండైన ప్రతివీరు నిట్లు రూపణఁచి యుబ్బలుమగం డన్నకడకుఁ జని ... రాఘవ. 4 228

వి 1 పురుషుఁడు.

కం. మగ లడఁకువ నుండక తమ, తగులమపాటింతు రెట్టితగులంబైనన్, మగువల యొడలన యడఁగుం, దగవు విడిచి యడిచిపడరు ధైర్యము పేర్మిన్. భార. విరా. 2. 231., అం. భా. 2. 103.

సీ. మగ లాడువారికి మరిగి మ్రుచ్చిలి బందివట్టి కన్నంబులు వెట్టి తెరువు, ద్రెక్కొని చని ...కష్టముల్ పడి రాక గలదు గాక, ఆ, మగలఁ గోరి తొల్లి మగువలు తపములు సేసి నవసి రనినచెట్ట లెందుఁగలవె . కు సం 7. 867.

కం ముస్సు వివాహము సేయని, కన్నియ యొరుఁగలిసె నేని క్షతయగు మగపొం, దెన్నఁడు లేక విధవ యగు, కన్నియ యక్షతసమాఖ్య గలిగి చరించున్ విజ్ఞా 1 118.

గీ మంజువానిమనోవ్యథ మగకఱవునఁ బడిన గతి మాఁడఁదత్పుర ప్రాంతసీమ . శుక. 3 547. చంద్రా. 6 123

2. భర్త, పెనిమిటి

ఆ. మగఁడు లేనిమగువమాడ్కి గాకున్నె నా, సేన భీష్ములేమిఁ జేసి నేఁడు భా. భీష్మ 1. 62.

కం. ఈ వచ్చురథంబులవా, రేవురు నీమగలె యంబుజేక్షణ .. భార అర. 6. 203

సీ . . పద్మనాభుఁ గానంగఁ జనుదెంచి కిటుఁ బ్రీతి నిట్లను ననఘ యే మీకు మేనత్త మగఁడ
గీ. వినుము దమఘోషుఁడను వాఁడ .. హరి. ఉ 1 139 , ఆం. భా. 2. 115

3. రాజు, ప్రభువు.

ద్వి మన్నెరాజుల కెల్ల మగఁడనై యుండు. వన్నైనఁ దలఁపక నాముద్దుఁగూన, తిప్పకాయపు వలెఁ దిరిగి యిల్వరుసఁ దప్పఁగ వడుతవా. ప్రభులిం 8 56 పా. 4 వం.

4. ఇది కర్మధారయ సమాసమునం దుత్తర పదముగ నుండునపుడు శ్రేష్ఠవాచకము.

మ అపుడాపక్షి మగండు రక్కసుల జియ్యంబాఁకి యభ్రంగి నుగ్రపుఁగయ్యం బొనరించి మూర్ఛిల బలాత్కారంబునన్ వాఁడు లోకపవిత్రన్ జనకక్షితీశతనయన్ గాకుత్స్థ వీరాంఘ్రిప, ద్మపటుధ్యానపరాయణన్, రథము మీద న్నిల్పి కొంచుం జనెన్ రామా. 5, 204.

మగపంద — పిరికిమానిసి

మ. అదె నాబిడ్డలఁ బట్టి దొంగలు మహాహంకారులై కొంచు ను, న్మదులై పోయెద నడ్డుపాటునకు సామర్థ్యంబునన్ హీనుఁ డై, కదలం డీమగపంద కూరుకుగతిన్ గన్మూసి . భాగ. 9. 405.

మగలంజె (జియ) — విటుఁడు.

ద్వి. మలయుచు మఱియుచు మగలంజెవోలె, మానాతి వలపించి యే నేఁడు నీవు, గానక తల క్రిందుగా నడచెదవు పండితా. పురా 122

చం లలనలఁ దేర్పఁ జూచు మగలంజియలం గని వారిపొంతఁబోవలవదు రొక్క మీఁగలుగువాఁడె, మనోజుఁడు గూలియాలికిన్. కు సం 8 143.

మగపీచము — మగపురుగు, పురుష వేషము.

కం. వినుము ధృతరాష్ట్రవంశం, బున మగపీచంబు నెల్లఁ బొలియించితిఁ గృ, ష్ణుని కారుణ్యము జిష్ణుని, పెనుబ్రాపును గలుగ నేను విగతభయుఁ డనై . . భార. సౌ 2. 91

మగత్రాడు — మగతాటిచెట్టు.

కం. మగత్రాడునందు నుద్భవ, మగుమో పొకటొకటి గాల్చి యజదుగ్ధములన్, దగఁ ద్రిదినంబులు ద్రావఁగ, మగువకు ఋతువుదయమగును మాన్యులు మెచ్చన్. (చి. కి., చి. ని.).

మగపాలు. పురుషునిభాగము. భర్తృభాగము.

సీ. ఈనీరజాతాక్షి మేనిలో సగపాలు గణుతింప మగపాలు గాఁగ నున్నది ... హర. 3. 25.

మగలమగఁడు — శూరాగ్రేసరుడు.

కం. మగువ మగవారిముందఱ, మగతనములు సూప రణము మానుట నీకున్, మగతనము గాదు దనుజులు, మగువల దెసఁ జనరు మగలమగ లగుట హరి భాగ. 10 ఉ 190.

చం. గగనము మ్రోసె వీచె సుడిగాలి సముద్రములింకె మేరువున్ టిగఁబడె భూమి చక్రముగతిం దిరిగెన్ రవి త్రోవఁ దప్పె న, మ్మగలమగండు వీఁక దశమం బగు మస్తక ముత్తరించి వే, ల్వఁగడఁగి హోమవహ్ని చటులంబుగఁ బ్రజ్వరిలంగఁ

జేసినన్. ఉ రా. 2. 173

లయవిభాతి. ... నయన యుగళి వెలిదామరల మగలమగలై డా, లెగయ . . గగనచరుఁ డయ్యెన్. మనుచ. 4 117.

(ఇట ఔపమ్య ద్యోతకము.)

ఇట్లే మగలరాజు.

సీ పరశురామునిశాపంబు బాణశక్తి, గ్రావఁ బ్రాహ్మణశాపంబు రథము నిక్క, వలుప గాండీవధరుచేతి మెఱుఁగుటము, మన్న గొనియెనె యొకర్ణ మగలరాజ భార. స్త్రీ 2 90.

గీ మాట లేఁటికి వేయు నోమగలరాజ, విశ్వమున నీవు లేకున్న వెలితివడియె ... హార. 3. 89.

షా మగఁ డొల్లని సతిని మారి యొల్లదు,

కం. ఇల్లీల నుండ నింటం, బల్లియు నను జౌక సేయుఁబలుకులు వినరే, యెల్లెడ లోకములో మగఁ, డొల్లని యా సతిని మారి యొల్లదనంగన్. శుక. 2 116.

జ మగఁటిమి, మగచెయ్వు, మగతనము, మగనాలు, మగనిల్వు, మగపంతము, మగపాడి, మగపోడిమి, మగపోల్కికూటమి, మగమాట, మగమానికము, మగరా, మగలాగు, మగవాఁడు.

మగఁటిమి వి (త మగసైన్మ √మగ.)

1 శౌర్యము, పౌరుషము, పరాక్రమము.

ఉ. ... చూచి ర, వ్వాఁడిమగంటిమిన్ వెలయువాని వృకోదరు నెల్లవారలున్ భార. ఆది 6. 306

ఉ పాండవ సైన్యముల్ గలఁగి పాఱెడు సిగ్గటిపీఁటిలోన నొ,క్కండును భీష్ము మార్కొని మగంటిమి సూపఁగలేఁడ ... భార. భీష్మ. 2. 147.

2 మగతనము, పుంస్త్వము.

చం ... అరాతిభయంకరు హేమవర్మ నా,గడమున గాసిచేసితి మగంటిమి నీ దెసనైనఁ జూపుమా. భార. ఉద్యో. 4. 376.

గీ. ... పౌరుషంబు మగతనము, మగఁటిమి యనంగఁ దిర్యక్పుమర్థమందు, నౌపచారికమైన గండనెడివల్కు, భావకర్మంబులను గూడఁబరఁగు నభవ. ఆం. భా. 2 103.

3. పురుషాయితము, ఉపరతి

గీ హెచ్చి మగఁటిమిఁ జూపుచో నొచ్చెనేమొ, యొత్తుదునె యంచు నంభ్రమిఁ గేలుంచునెనరు .. ఉ రా. 6. 169.

మగచెయ్వు వి (√మగ) సంభోగము, రతి

సీ మగలతో నిదురించు మగువల మఱపించి మగచెయ్వు లొనరింప మదిఁదలంచు ... నీలా. 1. 76

(నిత్యబహువచన మని శ. ర.)

మగతనము వి. (√మగ) 1 పరాక్రమము, మగటిమి. పౌరుషము.

కం. ప్రేలకు జీలుగు వెరిఁగిన, మాలెకుఁగంబంబు గాదు మాటలు మిగులన్, నాలుగు గఱచినయంతనె, చాలునొ మగతనము జూప సాత్యకి యెదురన్ ఉ హరి. 3 50.

గీ. ... పౌరుషంబు మగతనము, మగఁటిమి యనంగ ... భావకర్మంబులనుగూడఁ బరగు నభవ. ఆం. భా. 2. 103.

గీ. అరయఁ దీవంచ వార్వంపుటగ్గిపట్ల, నడుమ నడరొందు నాడెంపుఁ బుడమిఱేఁడు, తెల్లఁ గదలింప లేని యివ్విల్లు దనిమె, నిప్పు డీతని మగతనం బెన్నఁ దరమె అచ్చ. రా బాల 184

2. పురుషత్వము, పుంస్త్వము.

చం ... ఒదవుఁగాక భవత్కృత దుష్టచేష్టితం, బుఁకు ఫలంబునేఁ డొకటి పూర్ణముగా నుపభోగ్యమై కడున్, జలమున నెందు నీ మగతనంబు కడంకల రూపుమాలుటల్. (భారతార్థమున.) రాఘవ. 3. 75.

3. రతి, సంభోగము.

గీ. కువల, మధులహరి నబ్ధిపైఁ జెంది మగతనముల, నొక్కెడలఁ గూడుచు స్రవంతు లుబ్బు

పెనఁచె. ఆము 4 183

(ఉపంతి అని వ్యాఖ్య)

మగధ సం వి ఆ స్త్రీ పిప్పలి

మగధపురి సం వి ఈ స్త్రీ. మగడ దేశస్థుల పట్టణము

మగధము సం వి అ. పుం 1. మగధ దేశము. (బీహారునకు దక్షిణ భాగమున నుండు దేశము.) 2 మద్దుక మను వాద్యభేదము. 3 ఫలకము మొ వాని పిడి (కే. ని.).

మగధుఁడు సం వి. అ. పుం. 1. మగధదేశ రాజు. 2 బట్టు, వంశావళి చేదువువాఁడు, స్తోత్రపాఠకుఁడు (కల్ప).

మగధోద్భవ సం వి. ఆ స్త్రీ పిప్పలి (వృ వి.).

మగనా(నియా)లు వి ఔ (మగని + ఆలు) మగఁడుగల యాఁడుది, భర్తృమతి, కులస్త్రీ

సీ ఓర్పుమై నుప్పిండి నుపవా ముండనీ మగనాలి సరివోల్పఁదగదు విధవ . కాశీ 2 83

గీ తగవుఁ జెప్పంగ నిన్నుఁ బ్రార్థన యొనర్చి, యెవ్వ రిచటికిఁ దెచ్చిరో చివ్వలాఁడి, నీవు చెప్పక యుండిన నే మెఱుఁగమె, పుడమి వర్తించు మగనాలి నడత లెల్ల హరిశ్చ 4· 177.

సీ పతివత్ని యనిపల్కఁబడు మగనాలు నానైదువరాలన నైదున యన ... ఆం. భా. 2. 107

గీ హాస్యకథలందు గీతవాద్యములయందుఁ, బ్రీతి నెఱపుట మగనాలి రీతి గాదు .. పి శకుం. 4. 75.

కం. కాఁగాని మాట లాడెదు, రాఁ గూడదునేఁ దపశ్చరణమై నుండం, గాఁ గోమలి యిటు నిల్వక యేఁగుము మగనాలి కేల యీ దుర్గుణముల్. భోజరా. 4 148

కం అభిమానవతులు ముగ్ధలు, సభిజాతలునైన మగని యాంద్రురం కారే, వ్యభిచారమునన తనయుల, బుభునిభులం గనిరి మున్న నేకుల నతివా. హరి. పూ 9. 76

మగనిల్వు వి. (√మగ) చేయిపైకెత్తి నిలుచున్న పురుషుని యెత్తు.

ద్వి ఇదె నూఱుమగనిల్వు లీయున్న బిలము. పండితా పర్వ. 386 | పా.

మగపంతము వి (√మగ) 1. మగఁటిమి, పౌరుషము, శౌర్యము.

మ. మగపంతంబున మానపౌరుఁ డనిలో మాకర్గిపై నెత్తినన్ . . దశకు 2. 31

ఉ నిందకునోర్చి యాజిమొనన్నిల్వఁగ నోపక వీఁగిపాఱు నీ, పందలవెంటఁ బడ్డ మగప తమె .. భాగ 3. 623 , భా. రా యు 2089

2 కూటమి, సురతము.

మ. మగువల్ సిక్కిరె తొల్లి వల్లభులకున్ మన్నించి తద్వల్లభుల్, మగపంతంబు దలంపరే తగులముల్ మాపాలనే పుట్టెనే భాగ 10 పూ. 993.

మగపాడి — మగలాగు వి (√మగ.) 1. పురుష ధర్మము, మగవాని మర్యాద.

ద్వి ... రఘువీరుఁ డెంతయును, ఇంతివోయిన జాడ నెఱిఁగిన పిదప, నంతరంగంబున నడలుచు నునికి, మగపాడిగా దని మది నిశ్చయించి... రం. రా. కిష్కిం. 203 పా 10. పం.

చం పురుషులు లేరె లోకమునఁ బుట్టరు గాక భవత్సమాను లో, చిరతరపుణ్య నిన్ దగిలెఁ జిత్తము మిన్నక పోవఁడింక శం,బరరిపుఁ డేమి సేతు మగపాడి దలంపవు భామ లేడ నిష్ఠుర వచనంబు లేడ దయఁజూఁడగదే యిదె నీకు మ్రొక్కెదన్. భోజరా. 4. 159

2 శూరధర్మము, మగఁటిమి, శౌర్యము

కం. అయ్యెడ మానము వదలక, డయ్యక మగపాడితో దృఢంబుగఁ బోరన్ ... భాగ. 10 ఉ. 870.

సీ మాన్యులఁ జంపుల మగపాడి గాదు భిక్షాశనంబైన నత్యంత సుఖము ... భార. భీష్మ 1. -{: , పైరా 1 157

3 ఉపరతి, పురుషాయితము

గీ. వలపుఁ దెలుపుచు నరయరఁ బలికి పలికి, యలపు సొలపున నిలువక నిలిచి నిలిచి, మొనసి ప్రియుఁ గూడె మగపాడి ముద్దులాఁడి. శశాం 3 111.

మగపోఁడిమి వి. (√మగ). పురుషువిధము, పురుషరూపము

చం కటకట కాశికాపురి నొకానొకనిద్దు రఁగన్ను మోడ్పి యప్పటఁ గనువిచ్చునప్డు కుడిభాగముఁ గన్గొని చోద్యమందు దా, పటి దెసఁజూచి యచ్చెరువుపాటు వహించు మనస్సరోజసం, పుటమున నాఁడులాగు మగపోఁడిమియుం గల జంతుసంతతుల్ కాశీ. 3 99.

మ ఘనతన్ నీ మగపోఁడుముల్ పలుమఱుం గన్నారఁగన్నారము .. చూశ మెన్నఁడును నీయాఁడుచేందంబు ... భాగ. 8. 389.

శ్లో అవతారా మయా దృష్టా రమమాణస్య తే గుణైః, సోఽహం తద్ద్రష్టు మిచ్ఛామి యత్తే యోషిద్వపు ర్ధృతమ్ సం. భాగ 8. 12. 12.

2 మగతనము, పుంస్త్వము

సీ పోలిరెడ్డికి మగపోఁడిమి లేదుగా గాది కేలా గునఁ గడుపునిక్కె. శుక 2. 422

3. సురతము, సంభోగము (బ. అని శ ౦.)

ద్వి ధనధాన్యవస్తువుల్ దిగవిత్తు నను, మును కొని మగపోఁడుములఁ జేయఁబూను అ మ. క. 1. 34 పొ. 21 పం

మగపోల్కికూటమి వి. (√మగ) ఉపరతి, పురుషాయితము

సీ ఉపరిసురతసంజ్ఞ యొప్పును మగపోల్కికూటమి యనఁగ .... ఆం. భా 2 180.

మగమ(మా) వి. (త. మఖమై) వణిజులుగాని సేద్యగాండ్రు గాని దేవాలయాదులకిచ్చు విరాశము, రుసుము.

వ ... అంగరంగభోగాలకిచ్చిన మగమక్రమం బెట్లన్నను .. మగమమీంద మరిన్ని రాగభోగాలకు ... దశా 4 935.

వ. ... రుద్రయ పెద్దింగారు ... సిద్ధేశ్వరమహా దేవరదీపంబునకు ఆశేఖాలం గలమగమాను సుంకమాను తలారికమును మఽని ఒండేమి ఆయ ... పేరను అడుగలేదు సర్వమాన్యము ధారాపూర్వము సేసి ఆచంద్రార్కముగా నిచ్చె దశా 4 1213

వ ... నెయిపూరిలోని మగమాను వెళ్లంబోయీ మగమాను వంకేశ్వర దేవరఁ కాచంద్రాకన్ స్థాయిగా మారమరాజు ఇచ్చె ఈస్థలము మగను ఎవ్వరు గుత్తగొన్నాం జెల్లించి ఈ పుణ్యానం బొందువారు దశా 4 1180 గు జి

మగమాట వి (√మగ) పౌరుషవాక్యము, శూర వచనము

మ మగమాటల్ మనకేల నాఁ డల హనూమంతుండు లంకాపురం, బెగువం గాల్పఁగ నెందుఁ బోయితిమి ... భా రా యు 103.

మగమానికము: వి. (√మగ) వజ్రము

సీ తగువేల్పు దొరరాణి మగమానికపు సొమ్ము నెగతేనిచాన గొజ్జఁగులబంతి . యయా 1. 52.

సీ మగమానికముల క్రొన్నిగనిగల్ దులకింప నీలా 2. 48

విశ. పురుషరత్నము, పురుషశ్రేష్ఠుఁడు, పురుషోత్తముఁడు.

ఉ అమ్మగమానికంబు దిట మారఁగ నొక్కల కోరఁ జెడ్డరే, ద్రిమ్మరికొమ్మ నుక్కడఁచి తేటగ జన్నము గాచి చట్టుచం, దమ్మున నున్న పెంద పసి తామరకంటిని బ్రోచి ... అచ్చె రా. బాల. 183

మగమానికపువాలు — వజ్రాయుధము నీలా 3. 8.

మగమానికపువాలు దాల్పు — వజ్రాయుధము ధరించినవాఁడు, ఇంద్రుఁడు

గీ. తనర మగమానికపువాలు దాల్పు జోదు.

వేడుకలుమీఁఱ నాడు మేల్మేడమీఁద, గొనబు మీఱెడు నపరంజికుండ యనఁగఁ, దూర్పుగుబ్బలిఁపై దోఁచెఁ దొగలఱేఁడు నీలా 3. 8.

మగరా (ఱా) (యి) — మగమాణికము. వి ఔ. (√మగ) వజ్రము, నవరత్నములలో నొకటి

ఉ. నాయకమైన కెంపుగమి నాఁటిన చోటులు సాంధ్యరాగమున్, జేయఁగ నింద్రనీలముల చెక్కడపుంబని చక్కి యంధకా, రాయితమై వెలుంగ మగరా లమరించినపట్లు వెన్నెలల్, గాయఁగ మువ్వెలుంగులకుఁ గందువయో యన మించె నందులన్. సాంగ 2 72

చం తెలిమగఱాతికంబములఁ దీఱిన బంగరు కీలుబొమ్మ గుంపులకు ఉ రా 1 317.
సీ మగరాలబిళ్లల నిగనిగఁ దగినట్టి వాలు కీల్జడ మొలనూలుఁ జొనిపి పార్వ. 5 188.

మ నెలఱా చొక్కపుమేడలోన మగఱానిద్దంపుఁ గిల్తూఁగుటు, య్యేలలో ... నలరుంబోఁడులు జోలఁ బాడుదు రమందానందసంధానవై ... చంద్రా 2 7.

సీ పొలుచును వజ్రంబు మూలరా లన మగరా లనంగను గురుజా లనంగ... ఆం భా 2. 278.
మగఱా(రా)తివాలు — వజ్రాయుధము.

సీ ... మగఱాతివాలు సత్తి గుదియ బల్లెము త్రాడు చెక్కెము కత్తి దండివిల్లు ... అచ్చ. రా యు 581

మగలాగు — మగపాడి వి. (√మగ) ఉపరతి (శ. ర.)

మగవాఁడు వి (√మగ) 1.పురుషుఁడు, పుంవ్యక్తి.
కం. తగవే కులకన్యలకును, మగవారలతోడ రూపమహానీయులతో, మిగులంగఁ దడవు లోపలి, నగళులలో మాట లాడ ... నైష. 4 61.

కం. అనవుడు శారిక కీరముఁ గనుఁగొని మగవారు పాపకర్ములు నమ్మం,బన దనినఁ బాప జాతులు, వనితలుగా కనుచుఁ జిలుక వాదము చేసెన్. విక్ర. 7. 86., మనుచ 3. 82.

2 మగఁడు, భర్త, ప్రియుఁడు

మ. పరగన్ మా మగవార లందఱును మున్ బాణప్రయోగోపసం, హరణాద్యాయుధ విద్య లన్నియును ద్రోణాచార్యుచే నభ్యసించిరి ... భాగ. 1. 160

ఉ ప్రేమ గనంబడం బలుకరించినవాఁడవు పోదువా యయో, నామగవాఁడ తెస్స నిను నమ్మితి రమ్మని పిల్చి .. శుక 3. 565.

విశే. పౌరుషవంతుఁడు

(వి శూరుఁడు అని శ. ర)

ఉ. ... లీలమై, వచ్చిన రుద్రుచేఁదమును వ్రాలుదు వీ వనిలోన నోర్వఁగా, వచ్చునె నిన్ను నెట్టిమగవారికి నీకృప నాశ్రయింపఁగా, వచ్చితిమి. భార భీష్మ 3. 300

మ. అలరుందూపుల మన్నెవాని మగవాఁ డన్పించుఁ దత్కాంత ... శుక. 4. 15 భార. ఉద్యో. 1. 247.

మగిడి వి. (త మగిడి) పాములవాఁ డూఁదెడివాద్య విశేషము నాగసరము (శ. ర.).

మగి(గు)డించు స. క్రి. (√మగుడు.)

1. మరలించు, త్రిప్పు

గీ అడుగఁ బూనినమాటయే యెడకు నెక్కె, వంతనుండియ మగిడింపు మమరరాజ ... నైష. 3. 21.

ఉ. వామనదిగ్గజంబు మదవాసనకుం జన కోవాటించుచు, ద్దామగతిన్ నభోమణిరథంబు హాయంబు లనూరుఁ డుద్ధతుం, డై మగుడింపఁగా మగుడ కడ్డము దాఁకె ననంగ నుత్తరా, శాముఖ వీథి నేఁగె దివసంబులు దీర్ఘత పల్లవింపగన్. పి. శకుం. 2. 122.

సీ మొగము పార్శ్వములకు మగుడింపకుండ వాకట్టుమూలికవాగెఁ బట్టి పట్టి ... కళా 3. 79.

2. నివారించు, ఆఁపు

కం. వగవఁగ నేఁటికిఁ బార్థుఁడు, దెగువకుఁ

జొరకున్న భీష్ముఁ దెగఁ జూచి వెసం, బగ యడఁగించెద నన్నున్, మగిడింపక చూచుచుండు మనుజాధీశా. భార. భీష్మ 3. 283

వ. .... కుంఠితప్రబోధుం డగునాకుంరునిం గెఁలి పలికియు నలుక మగిడించి యుదంచిత ప్రయోజన ఘటనాపారవశ్యంబున సామరస్యంబు మీఱ నిట్లనియె ... పాండు. 3. 37

మగుచే — మగుడుచే వ. క్రి (√మగుడు. క. మగుచు) మరలుచు, త్రిప్పు.

ద్వి జోడనఁ గొని పించె సొగసుగాఁ జుట్టి, వెడెంబు వడి వడ్డవెడెంబుఁ ద్రోలి, నిగుడంగఁ గుఱుచల నిడువల నూకి, మగిచి వైచుచుఁ గేల మస్తరంచుచును ... అ మ. క. 5. 242 పు. 14 పం.

మగుడఁబడు అ. క్రి. (మగుడన్ + పడు. స్వార్థమున) 1 మరలు, నివృత్త మగు.

కం. అసురులదెస నీతేజము, ప్రసారితముఁ జేసి మగుడఁబడు టొప్పునె యిం. క. సమాన శౌర్య క్రమ్మఱ, మఱఁగుము రక్షింపు మమర మండలిఁ గరుణన్. హరి. ఉ. 10. 161.

2. తిరుగఁబడు.

వ ... పగవాఁడు బలవంతుం డంతన తెగిపోయెడివాఁడు గాఁ డీలోనన మగుడంబడి యొద్దియేనియుం గిల్బిష మాపాదించు నిది నాకుఁ దోచిన తెఱంగు ... హరి. ఉ 1. 140.

3 తిరుగు, తారుమా రగు.

కం. అనిన నలర్కుం డిట్లను, జనవర మును నామనఁబుచందము నీచె, ప్పినయట్ల యిపుడు శాంతిం, దనరెడు మగుడఁబడి వినుము తత్కారణమున్ మార్క. 3. 369.

మగుడు అ క్రి (క. మగుచు, మగచు.)

1 మరలు.

(క) వెనుకకు మరలు.

గీ అనఘ యింద్రియముల విషయములమీఁద నిగుడనీక మనంబుతో మగుడఁ దిగిచి, యాత్మఁ గూర్చుట సాంఖ్యుల యనువు ... భార. శాం. 5. 97.

ద్వి మగిడి భూవిభుఁ డొక్క మరము పొంతకును, దగఁ జేరి యున్న యత్తఱి నిప్పులురుల. ద్వి. హరిశ్చ ఉ 148. పం., దశా. 1. 178.

(చ.) తిరిగివచ్చు

కం కనుకనిఁ బఱచిన నాతని, వెనుకొనుటయు వాఁడు శరణు వేఁడినమాత్రం, గినుక యుడిగి తొయ్యలి మదిఁ, గనికరము జనింప మగిడెఁ గాంతుని కడకున్. విక్ర 6. 93.

ద్వి. మనల నయోధ్యకు మగుడఁ బ్రార్థింపఁ, జనుదెంచుచున్నాఁడు సందేహ ముడుగు. రం రా అయో. 136 పు 28 పం., ఆము 1. 76.

(ట) అభిముఖ మగు.

కం. నీవే మంటివి రమ్మం, చావలివానికిని మగిడి యట్లనె వానిం, గావించి ... ఆము 3 7.

వ ...దక్షారంబునకు మగిడి పోదము లెమ్మని .. భీమ. 3.38.

2. (త. మక్కుడు) క్రమ్మఱు, తిరుగు.

(మరలు ధాతువునకువలె దీనికిని క్త్వార్థక మగు 'మగిడి' అను రూపమును, తుమున్నంతమగు 'మగుడన్' అను రూపమును పునరర్థకావ్యయములై వెండి, మరలన్, అనునర్థము నిచ్చును. కొన్నిపట్ల ప్రత్యుత్తరముగా, మాఱుగా, అనునర్థమును నిచ్చును)

గీ. చెలువ యింక నొక్కించుక సేపు నీ వ,నాదరంబున నెప్పటియట్ల యున్న. మన్మథుఁడు సమయించిన మగుడ నన్నుఁ, బడయ వచ్చునె యెన్ని యుపాయములను. భార విరా. 2 47

గీ. అప్పు డాశ్చర్య మంది వైశ్యప్రభుండు, మగిడి లోనికిఁ జనుదెంచి మంత్రఫణితి హార. 2. 39

కం. ధరియించిన మొద లొకవ, త్సరమాత్రము

తావకీన ధమ్మిల్లములోఁ, నిరవుకొని మగుడ నివ్విరి, తరుణీ యల పారిజాత తరువున కరుగున్. పారి. 1. 67.

గీ. మగుడఁ గ్రమ్మఱఁ గ్రమ్మఱ మరల సారె, వెండి మాటికిఁ దిరుగ నా వెలయును బునరర్థముగ... ఆం. భా. 3. 69.

3. పోవు, తొలఁగు

ద్వి బడలినమేనును బగిలినమోము, మగిడిన చనుఁగవ్వు మాసినచీర. ద్వి. హరిశ్చ. ఉ. 2085 పం.

కం. తగుమాట లాడి కోడలి, వగ పుడుపుము నీవు ధైర్యవతి విట్లడరం, దగునె నిను జూచి కాదే, మగుడుం జిత్తముల వగలు మా కందఱకున్. భార. ద్రో. 2. 328.

4 బాగుపడు, చక్కనగు.

కం వగచినఁ బోయిన కార్యము, మగుడునె వగవంగ లోకమాన్యుం డగునే ... భార. స్త్రీ. 1. 20.

వి. తిరుగుట, నివృత్తి.

కం గతికై ఫణి వసుధాయని, మతిఁ దలఁచిన సగణ మయ్యె మారుత మధిపై, వతమంద్రు సగణముఖమగు, కృతి పగఱకు మగుడులేని కీడొనరించున్. కావ్యా. 7. 14

జ. మగిడించు, మగుచు, మగుడఁబడు, మగుడుచు.

మగుడుచే(డ్చు)—మగుచే స. క్రి. (√మగుడు. త. మక్కడసెయ్.) మరలించు, త్రిప్పు.

చం ... పద్మగర్భకడకుం జనె నమ్మహితుండు మన్మథున్, గొడుకుగఁ బంచి వే తమ మగుడ్పగ వచ్చె. భార. అను 4 408.

ఆ. కడుఁ బ్రయాణవిఘ్నకరు లగుభరతముఖ్యులఁ బ్రయత్నమున మగుడ్చి వెసను. రాఘవ. 3. 27.

మ. గునియెన్ గొప్పు సరుల్ నటింపఁ గుచేముల్ గుప్పింప ఘర్మాంబువుల్, మొనపన్ గౌను చలింప రత్నవలయంబుల్ సందడింప న్మగుడ్చిన నెమ్మోమ్మ మఱగంటఁ జొక్కఁ గన ... ఓర్తు తలయంచెన్. చంద్రా. 6. 5., కళా. 3. 19.

మగులు — మదురు వి. 1. కుడ్యపాలిక, గోడ మీఁది కప్పు.

సీ ... మదురు మగు లన గుడ్య, పాలికయై యొప్పు .. ఆం. భా. 2 13.

2. చుట్టుగోడ, ప్రాకారము.

సీ. ఆలగుంపులు గొఱియలదొడ్లు ... ఉలగరంబులు వాఱుపొలము వాకిటఁ బది కట్టుబండ్లింటికిఁ జుట్టుమగులు ... గీ ... గలిగి, కాఁపురము సేయు నవ్వీటఁ గాఁపుకొడుకు. వేం. పంచ. 4. 416.

సీ బలుకంచు గుబ్బబోర్తలుపులు తీనెలవాకిలి నడవ చావడియు, మగులు. హంస 2. 137.

జ. మగులుగోడ.

మగులుగోడ వి. (మగులు + గోడ) చుట్టు గోడ, ప్రాకారము.

ఆ మగులుగోడమీఁద మ్రాఁకులు చిగురుజొంపములు వానిమీఁద బ్రచురదోహదముల ధూపములును దవకు మాటుగ గూఢగతిని గాంతఁ గొనుచు నతఁడు సనియె. కళా. 3. 66.

(ముద్రి పా మదురుగోడ. శ. ర. పా.)

సీ. గొడియ బీగము లావుగొలుసు లోపలియడ్డ మ్రాను బోర్తలుపులు మగులుగోడ ... హంస 2 226.

మగువ వి (క. మగువు. త. మగవు — బిడ్డ. మగువు + అ. ?) 1. స్త్రీ ఆఁడుది.

సీ. నవలా మగువ నాతి నాతుక యాఁడుది లేమ గోల యువిద చామ చాన.

గీ. ముద్దుగుమ్మ యన స్త్రీసమాఖ్య లంచనఁ గాను జెన్నలరుచుండు ... ఆం. భా 2. 104.

కం. మగ లడఁకువ నుండక తమ, తగులము పాటింతు రెట్టి తగులం బైనన్, మగువల యొడలన యడఁగుం. దగవు విడిచి యడిచి పడరు ధైర్యము పేర్మిన్. భార. విరా. 2. 261.

గీ. మదనరేఖకు సరియైన మగువ గలదె ··
విక్ర 1. 119

2. ప్రియురాలు, భార్య.

గీ. మగని మగువను ప్రాయించి మదిఁ దలంచు,
నిషధరాజును దన్నుఁగా నీరజాక్షి. నైష. 1. 74.

'ప్రియం ప్రియాంచ'. సం· నైష 1. 38

సీ. మగలతో నిదురించు మగువల మఱపించి ··
నీలా 1. 78, పారి 1· 50.

జ. మగువతనము.

మగువతనము వి. (√మగువ) స్త్రీత్వము. ఆఁడుతనము

కం. జగదాత్మకుఁ డగు శంభుడు, మగిడెను హరి నెఱిఁగి తనదు మాహాత్మ్యమునన్, విగతత్రపుఁడై నిలిచెను మగువతనం బుడిగి హరియు మగవాఁ డయ్యెన్. భాగ 8. 404.

మగ్గ — మొగ్గ వి. (క. మగ్గు) ముకుళము.

ఉ. వెగ్గల మైనవాసనలు విశ్వజగంబును గమ్మ వల్వఁ గా,గుగ్గులు ధూపధూమముఁలగోచరలీల వజాండగోళముం, దగ్గఱఁ జాతె వాని మిళనంబునఁ గాదె నభంబు గల్వపూ, మగ్గయుఁ బోలె నిప్పుడు సమంచిత నీలిమ మయ్యె జూడ్కకిన్. కాశీ 7. 221.

మగ్గపుగుంత వి (√మగ్గము) సాలెవాఁడు నేయుటకుఁ గూర్చుండునపుడు కాలు చోఁచుకొనెడి పల్లము.

సీ. కుంచె మగ్గపుగుంత గూటంబు పగ్గంబు పరఁచె
ద్రొక్కుడుపట్టె పలక దోనె ...

గీ. వఱల నాకుభభద్రు నివాసభూమి, యప్పురం
బున సంతతం బొప్పుచుండు ··· హంస 2 11

మగ్గము వి. (క మగ్గ, మక్క.) 1 వయన యంత్రము, సాలెవాఁడు బట్టలు నేయు యంత్రము.

సీ. ... నేఁత యంత్రము మగ్గమనఁగను దనరుచుండు ... ఆం భా. 2. 296

2 సాలెపురుగల్లు వల.

సీ. కలయ నంగమున మర్కట కీటకృతమైన మగ్గంబు నేత్ర సంపద వహింప .. ఆము. 1. 93.

సీ మై నిండుసాలీని మగ్గంపుఁజకచకల్ బూది· పూఁతకు రెట్టి పుట్ట నేయ .. చంద్రా. 3. 89.

జ మగ్గపుగుంత, మగ్గరి.

మగ్గరి వి (మగ్గము + అరి^{3}) తంతువాయుఁడు. సాలెవాఁడు.

సీ. తంతువాయాభిధ దనరు మగ్గరి యన నేఁత కాఁడనఁగను నేఁతరి యన ... ఆం. భా· 2. 283.

మగ్గించు — మ్రగ్గించు న క్రి. (√మగ్గు) చంపు.

సీ బెగ్గురుకడుపుల బెగ్గిల మగ్గించి కొంగల
పొంగెల్ల గ్రుంగఁ ద్రొక్కి ... ద్వా. 1 219.

మగ్గు — మాఁగు అ క్రి 1 మిగులమగ్గు, కమియఁబండు

(వ్యవ) పనసపండ్లు మగ్గువఱకుందినచో రుచ్యముగా నుండవు.

2 ఉక్కచేఁ జెమ్మగిల్లి చెడు (శ. ర.)

3. ఆవిరిమీఁద చక్కఁగ నుడుకు.

(వ్యవ) కూర బాగుగ మగ్గనిమ్ము

4 మ్రగ్గు (క మగ్గు) చచ్చు. (చూ. మగ్గించు)

జ మగ్గించు, మగ్గుడు, మగ్గుడుపాఱు

మగ్గుడు వి. (√మగ్గు) మిగుల మగ్గుట, కమియఁబండుట (మగ్గుట. శ. ర).

మగ్గుడుపాఱు అ. క్రి· (√మగ్గుడు) మాఁగిపోవు. (మగ్గు శ. ర).

(వ్యవ.) అరటిపండ్లు మగ్గుడుపాఱినవి.

మగ్నము సం విణ (అ ఆ అ.) మునిఁగినది.

మఘ సం. వి. ఆ. స్త్రీ అశ్విన్యాదులయందు పదియవ నక్షత్రము (నిత్యబహువచనాంతమని వై. ని.).

శ్లో ఆషాఢాకృత్తికాశ్లేషా మఘా భూమ్ని
స్త్రియశ్చ తాః. (వై. ని.)

మఘము నం వి. అ. పుం. 1. ఒకానొక ద్వీపము.

2 ఒకానొకదేశము, 3. యజ్ఞము, న 1 పుష్పభేదము. ఒకజాతిపువ్వు. 2 ధనము (కే. ని.).

మఘవంతుఁడు సం. వి. త్. పుం. ఇంద్రుఁడు,

మఘవానుఁడు సం. వి న్. పుం. (రూ. మఘవ) 1. ఇంద్రుఁడు. 2. వ్యాసుఁడు

విశే. (న్ సీ, న్) దాత.

మఘవుఁడు సం. వి. న్ పుం. ఇంద్రుఁడు (శ. ర.).

మఘాత్రయోదశి సం. వి. ఈ స్త్రీ మఘానక్షత్రముతోఁ గూడిన త్రయోదశి, భాద్రపద కృష్ణ త్రయోదశి.

మఘాభవుఁడు సం. వి. అ పుం శుక్రుఁడు

మఘాభువు సం. వి. ఊ. పుం. శుక్రుఁడు.

మఘి సం. వి. ఈ స్త్రీ. ధాన్యవిశేషము. (మే. ని, కల్ప, వాచ. భేషజ మని. వి. ని.)

మఘోని సం. వి. ఈ స్త్రీ. ఇంద్రుని భార్య, శచీదేవి.

మచర్చిక సం. విశే. ఆ. స్త్రీ. ప్రశస్తము, శ్రేష్ఠము (ఇది ఉద్ఘమువంటిది.).

మచ్చ-మచ్చము వి. (క. మచ్చ. త. మచ్చె) 1. పుట్టుమచ్చ, పుట్టినప్పుడే దేహమునం దుండెడి నల్లనిగుర్తు.

చం. అని కొనియాడి దేవి రుచిరాకృతియం దొక మచ్చ పెంపొడం, గనుఁగొన నొప్పు నీలమణి కాంతిబెడం గయి. విక్ర. 3. 56.

సీ. .... సిరి పొల్చుమచ్చ పేరురమువాని ... ఆము. 3. 85, ఆం. భా. 2. 124.

2 చిహ్నము, గుఱుతు, కళంకము, మాలిన్యము, మఱక.

సీ. ... గుఱి మచ్చ మచ్చము గుఱుతు చిన్నె. లక్కనం బాది కళం కానవా లడియాలము బచ్చెన యనఁగఁ జిహ్న, గీ. మలరు ఆం భా 1. 80.

గీ. ఉడుగణాధీశ బింబంబునడిమిమచ్చ .. భీమ 2 45

ద్వి. మచ్చలమచ్చల మట్టికాసెయును, ఒలువైనకేలి యంబటికుండ తనకు, నలవడ నడగొండ యన నొప్పుచున్న. ద్వి. పరమ. 7 531 పా.

3. కుఱుపు గాయము మొ. మానినపిదప దేహమున నిలిచి యుండెడి యానవాలు.

(వ్యవ) అతని మొగమునిండ స్ఫోటకపుమచ్చలింకను గన్పించుచున్నవి

మచ్చనాలుకవాఁడు – రహస్యము దాఁపలేని వాఁడు.

గీ ప్రాణసఖుఁడవు నీకుఁ జెప్పక మదీయ, వృత్త గోపన మెట్లు గావింప నేర్తు, మచ్చనాలుక వాఁడవు మంతనంబుఁ, బొడమ నీకని రసనకు బుద్ధి చెప్పు. పి. శకుం. 2. 172

జ. మచ్చమాపు, మచ్చమాయు.

మచ్చమాపు స క్రి (√మచ్చమాయు) నశింపఁజేయు, సంహరించు.

(వ్యవ.) వాఁడు తన్నెదిరించినవానిని మచ్చమాపక మానఁడు.

మచ్చమాయు అ క్రి (మచ్చ + మాయు) జాడ లేకుండపోవు. నశించు.

(వ్యవ.) పాప మాకుటుంబ మంతయు మచ్చమాసి పోయినది.

నీమచ్చమాయ – ఇది యొక తిట్టుగా వాడఁబడును.

మచ్చము-మచ్చ వి.(త. మచ్చమ్) 1. చిహ్నము, గుఱుతు, జాడ, ఆచూకి.

సి ... గుఱి మచ్చమచ్చము గుఱుతు చిన్నె, లక్కనం బాదికళం కానవా లడియాలము బచ్చెన యనఁగఁ జిహ్న, గీ. మలరు ... ఆం. భా. 1. 80

సీ. అంగీకృతాంగ చైత్రాదిదేవత లాత్మసమ చోరుమచ్చంబు చూపుకరణి ... వసు 6. 73.

2. నిదర్శనము, దృష్టాంతము.

ద్వి. మొదలితలారి సమ్ముఖమునఁ బెట్టి, తోడ
మచ్చంబుగాఁ దొడవులమూట, నూడిద పెట్టి
తా సురిగె నాచోరుఁ, డు...
ద్వి. హరిశ్చ ఉ. 2329. పం

ద్వి ...నాకల్ల నీమీఁద, విపరీతముగఁ జెప్పి విరస
మెక్కించి, తోడ మచ్చంబు నా దుప్పటిఁ
జూపి, వీడెల్లఁ గనుగొన విఱిచి కట్టించి నవ.
1. 70 పా 16 పం., హరిశ్చ. 5. 138.

3 నిదర్శన మైన దొంగిలించిన సొత్తు.

వ... అయ్యారెకులు చని పురంబు సర్వంబును
శోధించి విపణివీథిం దదీయాభరణమ్ము లమ్మ
నమ్మహీసురు మచ్చంబు తోడం బట్టి తెచ్చి..
విక్ర. 5. 145.

మచ్చరము వి (సం మత్సరః. ప్రా మచ్ఛర, క, మచ్చర.) 1. ఈర్ష్య, ఓర్వలేమి

గీ. బోధ మల్పంబు గర్వ మభ్యున్నతంబు, శాంతి
నిప్పచ్చరంబు మచ్చరము ఘనము.
భీమ. 1 13

ఉ ఆకుసుమంబుఁ దాల్చిన మహామహిమంబునఁ
దోడికామినీ, లోకము మచ్చరంబు మది లోనఁ
దొరంగి భజించుచుండ...
పారి 1 70., 1 50., కళా. పీఠి. 50

2. స్పర్ధ, పోటీ.

సీ పచ్చరానిగ్గుతో మచ్చరానకు పచ్చుమచ్చ
యయ్యెదచక్కఁ జెచ్చుమీఱ. సుద. 5 60,

3. ద్వేషము, వైరము, పగ

కం. హరిదిక్కున మునుగలమ, చ్చర మించుక
యాత్మ వదలి సంప్రీతిపుర, స్సరముగ నీ నొడఁ
బడియెను, హరిపౌత్రున కాత్మ పౌత్రి నన్నర
పతియున్ హరి. ఉ. 3. 223.

కం పిచ్చుకపయి బ్రహ్మాస్త్రము, విచ్చలవిడి నిగుడఁ
జేయువిధ మింతెకదా మచ్చరము మనుజత తి
పయిఁ, దెచ్చుక పొలియింప నీవు దిరుగుట
లెల్లన్. ఉ. రా 3.302.

4. పట్టుదల, చలము.

గీ మచ్చరంబున నిద్దఱు మానవతులు, పెడ మరలి
చల్లులాడంగ...వరాహ. 3.101

జ, మచ్చరి, మచ్చరించు, మచ్చరికము, మచ్చరి
కించు, మచ్చరీఁడు

మచ్చరి విశ. (మచ్చరము+ఇ^{3}.) 1. పట్టిన పట్టు విడువనివాఁడు, చలపాది.

చం. మదమున దేవదానవులు మచ్చరులై గడుఁ
బిచ్చలించి సం, పదలను గోరి పోరు నెడ...
భాగ. 6.273.

(శ. ర. పా. 'మచ్చరముల్ గడుఁ బిచ్చలింప
ముద్రి పా.)

2. ద్వేషి, విరోధి

సీ చఱులార లేటి మచ్చరులార కానరే మా
కుమారునిఁ బోలు మా కుమారు....సారంగ
3.237

(లేటి మచ్చరులు – మృగద్వేషులు, సివంగులు.)

మచ్చరించు అ క్రి. (√మచ్చరము.) 1. పోటీచేయు, స్పర్ధగొను

వ.. మఱియు సూతపుత్రుండైన రాధేయుడును
ధనుర్విద్యా కౌశలంబున నరునితోడ మచ్చ
రించుచు దుర్యోధన పక్షపాతియై యుండె...
భార. ఆది. 5.225.

2 ద్వేషించు, పగగొను

క అంతం గుంతీనందన, కాంతా చింతా మహాంధ
కారముతోన, తద్వృంతంబు మచ్చరించెనొ, సంత
మసం బనఁ బ్రభాత సమయం బయ్యెన్. భార.
విరా. 3.34.

గీ. సహజ మాత్సర్యమున దేవ సమితితోడ,
మనము దొడరిన హరి యేల మచ్చరించు...
ఉ రా. 2.21.

సీ. లంకాపురంబున శాంకరీదేవతా మకుటేందు
రేఖతో మచ్చరించి...కాశీ 1 130.

(ఇట ఔపమ్యద్యోతకము.)

3. చలపట్టు, పట్టినపట్టు విడువకుండు.

చం. ఇటువలె మచ్చరించు హృదయేశయుఁడైన

లక్షాంతధన్వి కో, క్కటఁ గడు వెక్కసం బడర. చంద్రా 5 12

మచ్చేరికము వి (√మచ్చేరము. ఇక, స్వార్థమున)

1 చలము, పట్టుదల

ఉ. తెచ్చెద మెల్లి నేఁడు మముఁ దెండని పంచిన యుప్పు డాకినుల్, మచ్చరికంబునం జవు లమర్చుటకై డిభకుండు నీవునుం, జొచ్చినచోటు సొచ్చి గణశూరుఁడు శౌరి కరాసిధారచేఁ బచ్చడిచేయఁగా జముని బావసముం బురుడించు చోటకిన్ ఉ హరి. 4 196.

ఉ ఏఁటికి నోవసిష్ఠ తగ దీక్రియ సారెకు వట్టి వాచముల్, మాటిమాటికిఁ బెనఁచి మచ్చరకంబున నాడ నీకు.. హరిశ్చ 1. 151, పిశకుం 2 125

2 స్పర్ధ, పోటీ

కం. చీనాంబర మణిభూషణ, నానాగంధానులేప నవమాల్యములన్, మానినులును వైదర్భియు, మానుగఁ గై సేసికొనిరి మచ్చేరికములన్ విక్ర 5 62.

3. ద్వేషము (శ ర)

మచ్చేరికించు అ, క్రి (√మచ్చేరికము.) 1 చలపట్టు, పట్టుపట్టు.

ఉ .. వసుధామర ముఖ్యులు వీతిహోత్రునా, మంత్రణసేయలే రయిరి మచ్చరికించియుఁ గాశికాపురిన్ కాశీ 5 304,

2. స్పర్ధవహించు, పోటీచేయు.

చం .. ఇద్దఱు ముద్దియా లొత్తి రవ్వేళ, న్మదగజరాజ కుంభముల మచ్చరికించు కుచద్వయంబులన్. నైష. 3 86 (ఇట ఔపమ్య ద్యోతకము)

సీ అలకాధిపతితోడ నైన మచ్చరికించి కొననమ్మఁ గల మేటికోమటులును ... భోజరా. 2. 47.

ఉ. ఇచ్చిన మ్రొక్కి పుచ్చుకొని యింపును సొంపును బల్లవింపఁగా, నచ్చపలాయతేక్షణ శివార్పణ మంచు సుధారసంబుతో, మచ్చరికింపఁ జాలు రుచిమత్ఫల మాదట నారగించి ... రాజ. చ. 1 83., భీమ, 1. 91.

3 ద్వేషించు, కలహించు, పోరాడు

చం. పదములఁ దొట్రుపా టొదవఁ బ్రాణసఖీ జనభాషణంబులన్, మదిఁ దమకంబు లజ్జయును మచ్చరికింప వణంకుమేనితో, మదవతి మంద మందగతి మార్దవ మొప్పఁగ వచ్చె . విక్ర. 216

మచ్చేరీఁడు. విశే. (మచ్చరము + ఈఁడు మచ్చరి + ఈఁడు స్వార్థమున అని శ. ర.) 1 మచ్చరము కలవాఁడు, ఈసు ఊనువాఁడు

ఆ. చిచ్చు లేక చిముడు మచ్చేరీఁ డీషద్ది, వజ్రనాథుఁ డోర్చువాఁడె యకట. ప్రభా. 1. 134.

2. వైరి, పగతుఁడు.

వ ... పచ్చవిల్కాని మచ్చేరిఁ డానతిచ్చినఁ దదీయ సన్నిధాన విశేష సుజ్ఞానోదయంబున .. సానందో 5. 173.

మచ్చిక – మచ్చిగ. వి. (క. మచ్చికె) 1 వలపు. మోహము

చం. విడువని కౌఁగిలింత పురివిచ్చని మచ్చికతన్ను తేనిసం, దడి నొకవింత చూపు ... కువల. 5 31.

గీ. మైత్రియును నానుకూల్యంబు మచ్చికయును, గలిగి యక్కాంతని న్నెప్డు గలసియుండ ... మార్క. 5 200.

ద్వి అచ్చర తనదృష్టు లామిత్త్రు మీఁద, మచ్చిక నాటించి మనసుపొం దెఱిఁగి రం, రా. ఉ. 128 పొ. 18 పం

2 ప్రేమ

కం. అని వారికి వారందఱు, మనమునఁ దోఁచినటు లాడు మచ్చికమాటల్, విని సిగ్గున నయ్యెలజ, వ్వని .... విజ. వి. 3 33.

ఉ క్రచ్చుఱఁ బారిజాతలతికావనదేవత జంభవైరిపై, మచ్చికఁ గూర్పఁగా నవసుమ ప్రకరంబుల వేల్పు చేటిలో, విచ్చిన పైఁడిశామరల వెంబడి వచ్చిన కమ్మగాడ్పులున్. మెచ్చులరీతిఁ

గోకిల సమీరణ దీవనలిచ్చె నొప్పుగన్. హర 6. 10.

దండకము... వేలుపుంబెద్దవై తద్దయున్నేర్పుతో నిజ్జగంబెల్లఁ బుట్టించి వెన్నుండవై నిచ్చలు న్మచ్చికం బ్రోచి.. నీలా 2 41

సీ. ... నెయ్యము ... నేస్తము ...

గీ. జాళి ప్రేముడి మచ్చిక మక్కువ యనఁ, బ్రేమ దోఁచును .. ఆం. భా. 1 136.

3. ఆసక్తి.

ఉ. మైత్రియుఁ బ్రేమయు న్మనసు మచ్చికయు న్మెఱయ న్వరాటరా, ట్పుత్రిక వల్కినన్ ... సైష 4 84.

వ ... మచ్చికతో నెదుట వచ్చి నిలుచున్న పుడమికన్నె చిన్నారి నగుముద్దు మొగంపుటద్దంబుం గనుంగొనుచు ... ఉ రా. 1 138

4. భ్రమ, భ్రాంతి

వ. ... పెచ్చు పెరుఁగు నచ్చపుఁ బచ్చలచాయలు మెచ్చులు సేయఁ బచ్చికల మచ్చికల విచ్చలవిడిఁ గ్రచ్చుకొని మెసవ నుంకించు నంకంపురాజింక జంకించి ... వసు. 2. 11

5. చేనపు.

కం. ఎచ్చట శ్రోత్రియుఁడును ధన, మిచ్చునతఁడు నీరుగలుగు నేఱును వెజ్జు, న్మచ్చికయును లేకుండును, నచ్చట వసియింపవలవ దభినుత చరిత్రా. మార్క. 3. 248.

జ. మచ్చికపడు.

మచ్చికపడు అ క్రి. (√మచ్చిక) మరులుకొను స క్రి మరగు. (శ ర)

మచ్చిగ– మచ్చిక. వి. ప్రీతి, ఆసక్తి.

మ. తగునే మాధవ యిట్టివాఁడిపలుకుల్ ధర్మంబులే మాయెడన్, మగలుం బిడ్డలు సోదరుల్ జనకులున్ మమ్ము న్నివారింప మ. చ్చిగ నీయంఘ్రులు సేరినారము ... భాగ. 10 పూ. 832.

చం తగిన నరేంద్రసూనుఁ డని తన్నుఁ బ్రియంబునఁ బిల్చి తెచ్చి మ, చ్చిగ సుత నిచ్చి మత్ప్రితిముఁ జేసిన సింహళరాజసూనుఁ డా, తగవు మదిం దలంపక . విక్ర. 6 76.

(దయ.)

కం. ముచ్చిరి యున్నది లోకము, నిచ్చలు గంసాది ఖలులు నిర్దయు లేఁచన్, మచ్చిగఁ గావఁగ వలయును, విచ్చేయుము తల్లికడుపు వెడలి ముకుందా. భాగ 10 పూ. 101.

మచ్చు¹. వి (క. త మచ్చు) 1 మీఁదికట్టడము, మిద్దె.

కం మచ్చెక్కింపుదు వానిని, నిచ్చెనయిడి తొలఁగఁ బుచ్చి నెమ్మదితో నే, బ్రముచ్చిలి ... కేయూర. 2 60,

కం అపుడిచ్ఛావతి యచ్చో, నుపవల్లభు నిలువఁ బనిచి యోడక యిలు సొ, చ్చి పొడవు గల మచ్చుపయిం, గపటవ్యాపార మమరఁగాఁ గూర్చుండెన్. వేం పంచ 4 505.

2. మీఁదికట్టడము లేని మిద్దెటిల్లు, డాబా

ఉ ... అగేంద్రకన్య రాఁ, జూడఁ దలంచి నిల్చిరి వసుక్షితిపాలపురీ పురంధ్రికల్, మాడువులన్ హజారముల మచ్చుల సజ్జల గోపురంబులన్, మేడల నాట్యశాలికల మేరువులన్ భువనేశ్వరంబులన్. వసు 6. 64

3 అల్పహర్మ్యము

సీ .. అట్టిక యన మచ్చు నా నల్పహర్మ్యంబు వెలయు ఆం భా. 2 17.

ఉ మేరుశిరులా కురుఁజుమీఁదులఁ జెక్కిన టెక్కియంబులా, గారుడరత్నతోరణ ధగద్ధగలా తెలిగచ్చుమచ్చులా పాంచా 4 5

గీ. మేలిగొజ్జంగిపూనీట మెకపుటాము గలిపి బలురాచతెరువులఁ గ్రంతలందుఁ, జిలికి మచ్చుల మేడల నెలవు లెల్లఁ, గ్రొత్త సింగారములఁ దళుకొత్తఁ జేసి .... అచ్చ. రా. అయో 10.

మచ్చు², అ క్రి. ఆకర్షించు.

ద్వి నచ్చినవాఁడవో నావారిలోన, మచ్చినవాఁడవో మనసుకి లెఱిఁగి. పండితా పురా·

115 పా

వి 1. చొక్కమందు, మీఁదఁ జల్లినచోఁ బరవశము చేయు భస్మవిశేషము.

సీ. కనిచూపులనుమన్మథుని మోహనాస్త్రంబు
లందుఁ గాటుకమచ్చు నందడింప .... వి. పు. 2. 196

ద్వి. వచ్చెఁబో యే నేల వనజాక్షి చూపు, మచ్చు
వేసిన నిట్లు మరు లేలకొంటి
ద్వి పరమ. 2 63 పా.

వ. గచ్చుకేడెంబులనుమచ్చుపీడెంబులును నిలుపు
మందుల కరాటంబులును .. ప్రబంధ 78

2 మృగాదులు వలలోఁ దగులుకొనుటకై వలకు సమీపమున నుంచెడు నాహారము, ప్రలోభనము.

మ. గగనారణ్య చరాంధకారగజముం గాలా
హ్వయవ్యాధుఁ డ, చ్చఁగ బట్టన్ గమకించి
మచ్చిడుటకై చూతాంకురశ్రేణిచే, నొగిఁ
గల్పించినకందుకం బనఁగ సూర్యుం డంత వీక్షిం
పఁగా. భాగ. 10 పూ. 1287.

కం మచ్చు లిడి యురులు బోనులు, నచ్చట వెస
నొగ్గిచనిన నది యెఱుఁగక యా, మచ్చుచ్చురు
లను బడి వగ, నిచ్చను దురపిల్లుచున్న యెడ
నచ్చటికిన్. విక్ర 5 212.

మచ్చు^{3}. వి 1. నికషోపలము, ఒరగల్లు బంగారు వన్నె పరీక్షించుట కుపయోగించు గీటుఱాయి.

సీ. సంచితాద్యఘ సమిత్సమితికిఁ గార్చిచ్చు హరి
వైభవస్వర్ణ మొరయవచ్చు ...
ఘటికా 1. 140.

2. మచ్చుముక్క, బంగారు లోనగువానివన్నె పరీక్షించుటకై అగసాలి మున్నగువారి యొద్ద నుంచుకొన్నకమ్మి.

ఉ. మైనపుటంటు పల్వగలమచ్చులచా లొరగల్లు
కల్లెలున్ ... శుక 1 420.

3 వన్నె సరిగా మన్న దని చూచుకొనుటకై యగసాలివాఁ డిచ్చెడు వెండిబంగారములకమ్మి

ద్వి. మగుడ నిన్ గాంచఁగ మదిఁ దలఁపోసి, వచ్చితి
నే నవిన వసుధాధిపతికి, నచ్చుగా నతి వియో
గాగ్నికీలలకు, మచ్చిది యన నొప్పుమాణిక్య
మిచ్చె. రం రా. సుం 276 పా. 14 పం.

4 బంగారము, (చూ. మచ్చుగుబ్బలి)

5. విధము, రీతి

వ ఇచ్చెలువునన్ దనయిచ్చకు వచ్చిన మచ్చున నచ్చటచ్చట నచ్చపలుండు నిచ్చలు మెలంగుచు నొక్కనాఁడు ... ఉ రా. 3 102.

జ మచ్చుగుబ్బలి.

మచ్చు^{4} వి (క. త. మచ్చు) పొదలు మొ వానిని నఱకెడు ఒకవిధ మగు మోటుకత్తి.

సీ. సాధుసమాగమజ్ఞానవిద్యకు నచ్చు వివిధ జన్మార్థ
ముల్ వెరఁజుమచ్చు ... ఘటికా 1, 140.

మచ్చు^{5} వి మాలిన్యము, మురికి.

గీ సిగ్గుకతమున సవయలచేర్పు వాసి, చనును బరి
కించుఁ తొడవులయునికిమట్టు, మచ్చుమర లేక
యుండ నేమఱక యోము, మిగుల మేగరకరిక
నా మెఱుఁగుబోఁడి కళా. 7 100.

మచ్చుగుబ్బలి. వి. (మచ్చు^{3} + గుబ్బలి) బంగారు కొండ, మేరుపర్వతము.

సీ సిరిగట్టు నాకును పిరి గట్టు నేల వప్ప మచ్చు
గుబ్బలి నాకు మచ్చు జియ్య ...
చంద్రా. 2 45.

మచ్చెకంటి వి (మచ్చెము + కన్ను) మీననేత్ర, చేఁపలవంటి కన్నులు గలస్త్రీ.

గీ. మెచ్చు గావించె మామది మచ్చెకంటి ...
హరి పూ. 2 5.

గీ అత్తెఱంగునఁ గొనిపోవునపుడు గన్ను. విచ్చి
కడలెల్లఁ జూచి యమ్మచ్చెకంటి. యురక పల
వింపఁ దొడఁగె. అచ్చ. రా. అర. 6.3.

ఉ. ... అ, య్యచ్చర మచ్చెకంటుల యొయార
మయారె నుతింప శక్యమే.
దశా. 2. 240, ఉ. రా. 4 214.

మచ్చెము వి. (సం మత్స్యః, త. మచ్చము)
1. మత్స్యము, చేఁప.

కం. మచ్చె మయి సోమకుఁడు మును, ద్రుచ్చిలి
వేదములు గొనుచు. భా రా. యు 615.

సీ. .. మీను మచ్చెము చేపఁ యనఁగ మత్స్యము
తనరుచ్. ఆం. భా. 1. 159.

2. మత్స్యాకార మగు కురణి.

ద్వి కాటుకమచ్చెం బగరుకరాటంబు ...
ద్వి తి. సా 1. 11 పా. 14 పం

సీ. కాటుకమచ్చెము ల్కస్తూరివీణెలు గపురంపుఁ
గ్రోవులు గందవాళ్లు ... కవిజ. 3. 51.

జ: మచ్చెకంటి

మచ్ఛము సం వి అ పుం చేఁప

మజ - మజా, మాజా, మజ్జే, మజ్జా, అవ్య ప్రశంసార్థకము (దీనికి 'బాపు' 'బాపురే' 'బళి' మొదలగునవి తఱచుగా ననుప్రయుక్తము లయియే కన్పడుచున్నవి)

ద్వి అడిగెడువారు లే కయ్యె నీ వింత, బడగ
వైతివి మజ బాపురే యనుచు.
బస పు. 4. 285 పం.

ద్వి నల్లవో పండిత నతపండితౌఘ, నల్లవో పండిత
నందితకీర్తి, మజ బాపు పండిత మత్కులాచార్య,
మజ బాపు పండిత మల్లికార్జునుఁడ
పండితా దీక్షా. 70 పా.

కం. .. మజ బాపురె వీనిఁ బోల మగలుం గలరే.
ఉ. హరి. 5. 270.

కం ఆపశుపాల నృపాలభు, జాపాటవమును సమీక
జయము మజ బళీ, బా పని తివర్ణ పురుషుం,
డాపోవక పొగడె సవినయాలాపములన్.
వరాహ. 9. 15.

మజా – మజ అవ్య ప్రశంసార్థకము.

మ అరరే బాపురె బాగురే బళిరె మే లాహా మజా
యంచు నం, బరమార్గంబునఁ జేరువన్ నిలిచి
సప్తర్షుల్ ... వరాహ. 10. 63.

చ చెలఁగి కటారిబిత్తరము చిమ్ము వికారపు నవ్వు
నవ్వు మీ, సలు వడివెట్టు నూరక మజాయను ..
విక్ర. 8. 19.

మజాలీసు. వి (హిం. మజాలీస్) సభ, దర్బారు.

ద్వి. వీర, తరులచేఁ గవులచేఁ దనరి పూవింటి,
దొరమజాలీసుతో దొర యైనతోఁట ...
మృ. వి 2. 5.

మజ్జ – మజా (శ.ర.)

మజ్జ. సం. వి. అ. స్త్రీ 1. ఎముకల యొక్కయు మాంసము యొక్కయు సారము. 2 వృక్షసారము, చెట్టుచేవ.

మజ్జనము. వి, (సం. మజ్జనమ్) స్నానము

సీ. స్నానంబు తనరును దానంబు మునుక మజ్జన
మన ... ఆం. భా 2. 160

మజ్జనము సం. వి అ. న. 1 మునుగుట, అవగాహనము. 2 మజ్జ, అస్థిసారము

మజ్జకృత్తు సం. వి. త్. పుం. అస్థి, ఎముక

మజ్జము. సం. వి. న్. పుం. – మజ్జ.

మజ్జరి. వి. నైచికి, ఉత్తమ మైన యావు

గీ చెలఁగు మజ్జరి యనఁగ నైచికి సమాఖ్య ...
ఆం. భా 2. 263.

మజ్జసముద్భవము. సం వి. అ. న. పురుషుల వీర్యము, శుక్రము.

మజ్జా – మజ్జారె అవ్య. ప్రశంసాద్యర్థకము.

సీ. మజ్జా కృపీటసంభవ మహాదిక్పాల హేలా విహార
వాహ్యాళివాహ క్రీడా 232.

కం. ఆతటి వెన్నెల దగె మ, జ్జా తా జాబిల్లి వెజ్జు
జగమున కెల్లన్, రాతిరి సోఁకిన చీకటిబూతము
విడువంగఁ బల్లుబూతియుఁ బోలెన్.
యయా. 2. 81.

మజ్జాకరము సం. వి. అ న. ఎముక, అస్థి.

మజ్జాజము సం. వి అ న. 1. రేతస్సు, శుక్రము 2 ధూమిజగుగ్గులువు, గుగ్గులు భేదము (వృ. వి),

మజ్జారసము. సం. వి. అ. పుం. పురుషుని వీర్యము, శుక్రము.

మజ్జారె– మజ్జా. అవ్య.

(ఆశ్చర్యార్థకము.)

మ. చనుదేరం గని మింటిమానికము నిచ్చల్ పోవు
మజ్జారె యా, వినుద్రోవన్ నడయాడ కేల
యిటకున్ విచ్చేసెనో యబ్బురం బన ...
యయా 4 65.

(ప్రశంసార్థకము.)

ఉ. ... అగ్రజునితావునఁ దమ్ముని దెచ్చి పూన్చు
వాఁ, డై రహి వాలి మున్ను కొని యంతటఁ
బోఁ కిటు వచ్చెనేమొ మ, జ్జారె కకుత్థ్సవంశ
సదృశం బొకో యీగృశధర్మ మక్కటా.
చం. రా. 8. 141.

మ బళిరే మైసిరితీరు నిల్కడలు సేబా సయ్యరే
పేరణీ, కలనం బౌర పదాళికాభినయ వైఖ
ర్యంబు మజ్జారె కో, పులవై చిత్రి యహో విని
ర్మలకరాంభోజాతవిన్యాస మం, చలివేణుల్
వినుతింప సల్పె నటనం బాకొమ్మ తత్సన్నిధిన్
చంద్రి 2. 97.

మజ్జాసారము. సం. వి. అ. పుం. జాతీఫలము, జాజికాయ.

మజ్జిగ. వి. (సం. మార్జికా. ప్రా. మజ్జిన్ క మజ్జిగె. త. మజ్జిగై.) దండాహతము, చల్ల

గీ మితి యెఱుంగక తుంపరుల్ మీఁదఁ బడఁగ,
జొన్నకూడును మజ్జిగ జుట్టి లేచి ...
శుక. 2. 411

గీ. ఆత్తయానతి మజ్జిగ లమ్మవేళ. దాని దారున
నీక్షించె నేని యింక ... శుక. 2 556

గీ వెలయ వేగురుచుక్కను వెన్నముద్ద, చెంతఁ
జాపట్టు కానుమజ్జిగ యనంగ ... తూర్పునఁ
దెలుపు దోఁచె, శశాం. 4. 125.

గీ. అడరు దండాహతము చల్ల యనఁగ మజ్జిగ
యన ... ఆం భా. 2.259.

మజ్ఝా –మజ్ఝారె అవ్య. ప్రశంసార్థకము

శా గాఢార్థ ప్రతిపాదనక్రమ కళాకౌశల్యముల్లేక
వా, చాథకాక్కర్ఫటితోడఁ దామ తము మజ్జా
యంచుఁ గై వారముల్, ప్రౌఢిం జేయుచు ...
సుద. 3.164.

గీ, సంభ్రమోద్ధితనృపజూటచటుల ఘర్ష, సాదు
లౌ రౌర బళిర మజ్ఝా యనంగ . .
సుద, 3 164.

సీ .. ఆద్దిర యయ్యారె యౌర మేల్ సెగ్రిబాసు
మజ్ఝా బలారె సేబాసు నాఁగఁ నలరుచుండుఁ
ప్రశంసార్థములుగ ... ఆం. భా. 3. 66.

మజ్ఝారె – మజ్ఝా. అవ్య ప్రశంసార్థకము.

మ. అపురా వాతెఱతేట ఖూబు పిఱు, దొయ్యా
రంబు మజ్ఝారె చ. న్గవతళుక్కుల్ భళి దంతకాంతు
లగెరే కన్నెళుక్కు లప్పప్ప కో, ప్పు విలాసంబు.
ప్రబంధ. 484.

మటచి సం. వి. ఇ. ఈ. స్త్రీ. రాళ్లవాన

మటపల్లి. వి (త మటప్పళ్లి.) దేవాలయము నందలి వంటిల్లు.

సీ మటపల్లిచక్కిఁ దా నటు పరామరిసించి యందు
లందుల సందుగొందు లరసి ... విప్ర. 5.6.

మటమట – మలమల వి. మాడుట, మఱుఁగుటల యందగుధ్వని, ఆధ్వని కనుకరణము.

కం. ఆఁకట మటమట మాడుఁచు . .
భాగ. 9. 241.

(శ ర. పా. మలమల మాఁడుచు ముద్రి. పా.)

జ. మటమటలాడు.

మటమటలాడు అ. క్రి. (మటమటలు + ఆడు.) మండు, జ్వలించు (శ. ర.)

మటస్ఫటి సం. వి. ఇ. స్త్రీ. గర్వారంగము.

మటిక – మట్టుక (వ్య. వి.). (శ.ర.)

మటుమాయ(ము.) విశే. (మాయము + మాయము.)

1. మాయావి, మిక్కిలిటక్కరి

ద్వి. ఇటువలెఁ జెలరేఁగి యెవ్వరి నిట్టు, మటు

మాయ విధి పట్టి మలకలఁ బెట్టు.
ద్వి. హరిశ్చ. పూ. 1709 పం.

చం. మఱఁది యటంచు బావ యని మామ యటం
చును నల్లుఁ డంచు నం, దఱకును నన్నివావు
లిడి తచ్చనల న్మటుమాయ సుద్దులన్, మురిపె
ముల న్విలాసముల మోహము లెంచి నిశాట
చిత్తము, ల్గరఁచె లతాంగి యంగనలు గారె
మనోధనపశ్యతోహరుల్. దశా. 2 366.

ఉ. ఎన్నఁడు నేర్చినాడవుర యీ మటుమాయపు
మాట లీవు నా, కిన్ని దలంప నేమిటికి నిప్పుడు
దోసము పెద్ద చేసి యా, దున్నవయాళికానిఁ
గడుదొడ్డఁగఁ జెప్పి భయంబు సూపి చ, క్క
న్నను దద్దువెట్టి యుఱుకంగఁ దలంచెదు మాను
మీవగల్. సారంగ. 2. 114.

2. నికృష్టము, అధమము.

కం. మటుమాయయాఁడుతన మొ, క్కటియు
నడఁచుపని య దెంత గల దతని కతం, డెటు
వలె వలసిన నటువలె, ఘటియింపన్ గలఁ
డటంచుఁ గర్దముఁ డనినన్.
ఉ. రా. 7. 497.

3. అదృశ్యము, కానరానిది.

సీ. హరుని చే మటుమాయ మై మే నెఱుంగని చిత్త
జాతునకు సంజీవకరణి ... చిత్రభా. 2. 95.

వి. మిక్కిలిమాయ, మోసము.

ఉ. మక్కువఁ దెల్పి యొక్క మటుమాయల
రాకొమరుండు వచ్చి తా, నెక్కువచుట్ట మంచు
వచియించి సఖీమణిఁ బెండ్లియాడినన్.
ఉ. హరిశ్చ. 2.97.

కం. నటలు దటవటలు నటనలు, మటుమాయలు
జాటువగలమాటల వింతల్, గుటిలతయుఁ
దెలిసి పాఱుఁడు విటవిద్యకు బిరుదు వేసి వికవిక
నగుచున్. ప్రబంధ. 614.

కం. వినమే తొల్లిటితపసుల, వనితలకున్ లోను
గానివారలు గలరే, మన మనఁగ నెంత గరఁగక,
మన మనఁగా నెంత కలికి మటుమాయ లకున్.
సారంగ. 2. 13, చంద్ర. వి. 1.52.

మటుమాయతనము. వి. (మటుమాయ + తనము)
మిక్కిలిమాయ.

ద్వి కుటిల కుత్సితములు కూచిమారములు, మటు
మాయతనములు మందు మ్రాఁకులును, నట
మటంబులును మున్నైన చెయ్దములు.
ప్రభు. 2. 50 పా. 9 పం.

మటుమాయలబండి. విణ. — మటుమాయలాఁడి.

ద్వి. మంకు దిమ్మరి మటుమాయలబండి ...
ద్వి. పరమ. 4. 298 పా.

మటుయయలాఁడి. విణ. (మటుమాయలు + ఆఁడి)
మిక్కిలి మాయలుగలది.

వ. ... జటివరుండు నమ్మటుమాయలాఁడి పలు
కులు నిక్కువంబులుగా వగచి ...
విప్ర. 3. 20.

ద్వి నాథ! యనాథను నను గావు మనుచు, మాటి
మాటికిఁ బల్కు మటుమాయలాడి, మాటలు
నిజ మని మది విచారించి.
ద్వి. పరమ. 4, 285 పా.

చ. ఆది మటుమాయలాడి యని యంటివిగా ...
సారంగ. 3. 70, దశా. 2. 375.

మటుమాయలాఁడు. విణ. (√ మటుమాయ.)
మాయావి, టక్కరి.

సీ మటుమాయలాఁ డన మాయదారి యనంగ
మాయలాఁ డనఁగను మతకరి యన ...
గీ. ... మాయావిపొంక మగును ...
ఆం. భా. 2. 286.

(మటుమాయకాఁడు. క్రొత్తవ్రాఁత ప్రతుల పా.)

ద్వి. సటలు చూపకుము తచ్చనమాట లేల, మటు
మాయలాఁడ ముమ్మాటి కీవు.
ద్వి. పరమ. 4. 309. పా

ద్వి. ... మటుమాయలాఁడు, హరి మీర లాతని
యాఁడురూపంబు, చవ్వసేయక కన్న జగము
లలోన, న వ్వగు విష్ణు. ఉ. 4. (శ. ర.)

మట్టి వి. (క. మట్టె.) 1. ఆవులు మున్నగువాని
తోఁక.

వ ... ఒండొండ మట్ట లెత్తుకొని నేలమట్టవి
యుచు నద్రువం బసులు వెసం దిరిగి ...
భార. విరా. 4 265.

శ్లో. ఊర్ధ్వపుచ్ఛాన్విధున్వానా ధావమానా స్సమం
తతః. సం. భార. విరా. 55. 36

వ. ... మండుతద్వేదనకుం గాక మట్ట లెత్తుకొని
యెత్తు గలపొదరు టడవులు చొరంబాఱు
పిడికడితికడుపు ... మనుచ. 4 37.

2. పత్త్రివృంతము, ఆకుతొడిమ

గీ. పత్త్రివృంతంబు మట్ట నా వఱలు .
ఆం భా 2. 77

3 (త. మడల్) కొబ్బెరచెట్టు తాటిచెట్టు మొ
వానికమ్మ.

చం ... పూగముల్ భరం, బునఁ బడుమట్టచే
ఆము 1. 70

గీ. నారికేళంపు మట్టనెన్నడిమిచాయ, దళము
లందునులోలె సంతతముఁ బాఱు, వేణికా సార
ణులయందు విస్మయముగ, జగతి నెక్కుడి వేలేటి
సాటి వదులః. భీమ. 2 53

4 తాడి మొదలగు చెట్టు, చిన్నచెట్టు.

సీ మట్ట గీసెడుకత్తిఁ బట్టుబెబ్బులిచేత బిసుకఁ
జేసెర దీనిబిగువుగుబ్బ, లు. సురా 59

(వ్యవ.) ఈతాటిమట్టలు ఇంక పదిసంవత్సరము
లకుఁ గాని చెట్లు కావు.

జ మట్టగించు, మట్టగింపు.

మట్టకము సం. వి. అ. న. నడికుప్ప.

మట్టగించే సం. క్రి. (√ మట్ట.) 1 పెకిలించు

ద్వి. సంచితం బగువస్తుసమితియుఁ జిల్లి, పెంచాదిగా
మట్టగించి తెప్పించి ..
బస. పు 3. 499 పం. 74 పా.

2 తొలగించు.

గీ. సందెఁ దల యంటుకొనుట వస్త్రంబు లేక,
మజ్జనము చేఁత విరి యాకు మట్టగించి, తాల్చు
టయు నిరుగేలను దల పుణుకుట, భర్త గల
భామినుల కశుభప్రదములు.
పి. శకుం 4. 79.

సీ చెలి యేల తనకేలఁ జివురుఁ దీవియ వంచె వాని
సోయగ మేల గానుపించె, నది యేల ధృతిబ్రిలి
మది జాలి పుట్టించె మరుఁ డేల తాలిమి మట్ట
గించె చంద్రా. 4 143.

మట్టగింపు వి (√ మట్టగించే) మట్టగించుట,
పెకిలించుట.

ఉ. . జలజంబులకుం దలవంపు కోకసం, సాఁము
మట్టగింపు నెలజాలునిరాకకు మోమునొంపు
శృం, గారరసంబు ముంపు కనఁగాఁదగెఁ జీకటి
గుంపు పెంపుగాన్. ల. వి. 4. 41.

(ఇందు రెండవపాదమున యతిభంగము)

మట్టగిడుసు వి. మత్స్య విశేషము, ఒకజాతి చేఁప.
(శ ర మట్టగుడిసె బ్రౌ. మట్టగిడస అని వా.)

మట్టపలక వి (మట్టము + పలక) మట్టము చూచె
డిపలక. (శ. ర)

మట్టమధ్యాహ్నము మి వి. (మధ్యాహ్నము
+ మధ్యాహ్నము) కొంచె మైనను హెచ్చుతగ్గులు
లేని పగటి నడిమిభాగము.

గీ మట్టమధ్యాహ్న మిది సుధామధురవాణి.
యర్హ మిచ్చోఁ బధశ్రమం బపనయింప.
పాండు 1. 136

మట్టము విశే. (సం మరమ్, క. మట్ట, త మ.
మట్టమ్) 1. సమానము.

గీ మిట్టుఁ బల్లంబు గట్టును మెట్టు నొక్క, మట్ట
మై యది నునుపారు
భార. అను. 1 220.

సీ. కలహంసపదువులు గాళ్లందుఁ దొడరె నా
మట్టంపునడపులు మందటిల్లె ..
కు సం. 9. 332

2. వామనము, పొట్టిది.

సీ. కుఱుచ కొట్రు కురుఁజు కొటిక కుసుని మట్టు

మట్టసి మట్టము మట్టసము గొ, నను గొనప
గొనిసె గునిసె గిటిక రింగణా యనఁగను వామ
నాఖ్య దవరు. ఆం. భా. 2. 123.

ద్వి మట్టంపుఁ జిగురురెమ్మలు తొంగలించి, దట్టంపు
నన లొత్తి తళతళ మించు.
నవ, 1. 9 పా. 7 పం.

ఉ. . . చూ, పట్టునిరల్ప కంకణవిభల్ నయనో
త్సవ మాచరింపఁగా, మట్టపుటూర్ముల న్మెఱయ
మంజుసరోరుహారాగపూగముల్ , పట్టపురాణి
రీతిఁ గనుపట్టుసరోరమఁ జూచి యుబ్బుచున్
వేం పంచ. 4 134

(రాణిపక్షమున సమానము.)

3. అల్పము, తక్కువైనది.

కం. ఇవ్విధమున రుక్మిణిమదిఁ, బువ్వుం బరిమళ
ముఁబోలెఁ బొలుపుగ నెత్తం, బువ్వాయి గలిగె
శౌరికి, మవ్వము దిగఁ దొడఁగె గెలుపు మట్టం
బయ్యెన్ ఉ. హరి. 3. 125.

ద్వి. మట్టంపుఁ బొడవున మానైనమట్టి, చెట్టు
క్రిందటిపుట్ట చేకొనియుండె
ద్వి. హరిశ్చ. ఉ 1775 పం

వి. 1. శిల్పసాధనము.

(నీటిమట్టము, మూలమట్టము మొ.)

2. కొలఁది. మితి

ఉదా: సముద్రపుమట్టము, భూమిమట్టము మొ.

జ. మట్టపలక, మట్టము సేయు.

మట్టము సేయు. స క్రి (మట్టము+చేయు) నశింపఁ
జేయు

కం. ... స, ద్విత్రితుఁడైనవాఁడు నిర్మల, మతిచే
నఘరాశినెల్ల మట్టము సేయున్ ...
భాగ. 6. 49,

మట్టసము విశే. 1. వామనము, పొట్టిది

సీ కుఱుచ కొట్రా కురుఁజు కొటిక కుసుని మట్టు
మట్టసి మట్టము మట్టసము గొ, నను గొనప
గొనిసె గునిసె గిటిక రింగణా యనఁ గను వామ
నాఖ్య దనరు ... ఆం. భా. 2. 123.

2 పరిమితము.

చం. పెనిమిటి దండుదాడి చని పెంపుఁన గ్రమ్మఱుఁ
దాఁక వీడియం, బును సరిగందమున్ విరులు
ముట్టక యుండఁ దగున్ బొలంతి తే, జునఁ
గడు నొప్పు మట్టసపు సొమ్ములతోఁ గుఱు
మాపుచీరతోఁ, దనకలి కొప్పుతో మిగులఁ
దార్కొను ముత్తెపుసేస బొట్టుతోన్.
యయా. 4 134

మట్టసి విశే. వామనము. పొట్టిది, వామనుఁడు, పొట్టి
వాఁడు

సీ. పొట్టి మొట్టి గిటక పొదిటి పొదదు గున్న ..
కుఱుచ కొట్ర కురుఁజు కొటిక కుసుని మట్టు
మట్టసి మట్టము మట్టసము రింగణా యనఁగను
వామనాఖ్య దవరు ఆం. భా. 2. 123.

మట్టాడు – మట్టు స క్రి (మట్టు+ఆడు, స్వార్థ
మున) 1 త్రొక్కు

ద్వి మొగిఁ బులుల్ భల్లూకములు గజంబులును,
గట్టెండతాఁకునఁ గదుపులై సొచ్చి, మట్టాకి
కలఁచిన మడువులు గలిగి
రం. రా. ఉ. 42 పా. 13 పం.

ద్వి మలయానిలమువెంట నలి వచ్చి వచ్చి, యళి
పిండు మసలి మట్టాడునో యనుచు.
పండితా పురా 89 పా.

సీ బలిమి నెంతటియనిఁ బరసైన్యతతుల మట్టాడుట
తుంగలో నాడునట్లు ... కవిక. 1. 13.

సీ. ఖురముల సప్తసాగరముల రొంపిగా నుంచి
మట్టాడు నొక్కమాటు ... భాగ. 3. 415.

2. మథించు, పీడించు.

మ. మలయాద్రిన్ నెలవై మెలంగెడు మరున్మి
త్రేభ ముత్తుంగతన్, వలరామావుతుఁ డెచ్చ
రింపఁ ఒథికవ్రాతంబు లేదేఁటిశ్రుం, ఖల మట్టా
డుచు శైత్యమాంద్య శరసౌగంధ్యంబుల న్దాన
ధా, రలతోఁ జేరెడు మన్మనోజలజ వప్రక్రీడ
కున్ లక్ష్మణా చం. రా. 6. 11.

శ్లో . మథిత పథికవర్గః
సం. చం రా కిష్కిం. 5

అ క్రి. వ్యాపించు

ద్వి మహనీయతర మైన మణికుండలముల, మహిమ
దిక్కుల నెల్ల మట్టాడుచుండ .
రం. రా యు. 387 పొ. 5 పం

మట్టి వి (సం మృత్, ప్రా మట్టి, క మట్టి) మన్ను, మృత్తిక.

సీ అర్ధచంద్రుని తేట నవఘళించు లలాటపట్టిఁ
దీర్చిన గఁగమట్టితోడ ...
మనుచ 3. 71.

సీ మృత్తికాహ్వయము లా మిత్తిక యంచవ మట్టి
యంచనఁగను మన్ననంగ .
ఆం, భా 2 5

చం .. మట్టికాసెలన్, బిడియము లంటదోఁపి
పృథుభీషణ బాహువుల సాళువఁబులన్, దడవి
కెరల్చుచున్ జనిరి నాథునిమ్రోల నృపాలనంద
నుల్ మనుచ. 4 30.

(మట్టికాసె — మట్టిరంగు గలదట్టి)

సీ చిప్పకూఁకటి తోడిశిరసునం దిడినట్టి జిగి మట్టి
కుళ్ళాయ సొగసు మీఱ .
చం రా. 2. 61

సీ, గడిదంబు మట్టిచల్లడముపై బంగారు సాటి
చెంగు లొకింత జాఱఁగట్టి ...
ఉ హరిశ్చ. 2. 52.

సీ తనుమేరు గిరిమీఁది తరుణాతపంబునాఁ బలుచని
మట్టిదుప్పటి యొసంగ . శుక 2 358.

జ· మట్టితైలము.

మట్టించు స క్రి. (√ మట్టు) త్రొక్కించు

సీ. .. పృథులహస్త, తలములఁ జఱచియు దంతా
వళంబులఁ గొలిపి మట్టించియు ఘోటకముల,
మేను ద్రొక్కించియు
భా రా యు 891.

సీ మట్టించెఁ గలన సామ్రాణి తేజీలచే మత్తారి
రాజన్య మస్తకముల . చిత్రభా 1. 34.

కం ఇట్టికుమారులఁ గని చే, పట్టె జయేందిర
నృసింహ పార్థివుఁ డాజి, న్మట్టించె వైరి శిర
ములు, ఘోట్టాణ కఠోర ఘో ఖుర పుటపట
లిన్ రామా 1. 105.

2 నడపించు

వ ... ఘోణారంధ్ర నిశ్శ్వాస గంధవాహ ప్రవా
హంబు వెడలు వాహఁబు దిగ మట్టువడ నిట్టట్టు
మట్టించుచు మనుచ 4 115.

మట్టిక^{1} – మటిక వి. గోరుచిక్కుడు (వ్య వి) (శ ర)

మట్టిక^{2} వి. (√ మట్టు) పాదపీఠము

ఉ కట్టికవారు సారె సముఖా యన వామపదఁబు
కెంపురా, మట్టిక నిల్పి గద్దెపయి మార్పడ
వేఱొకజాను పూఁది ... చంద్ర 2 79

మట్టితైలము మి. వి. (మట్టి+తైలము) మట్టి నుండి తీసెడు ధృతి

(వ్యవ) మట్టితైలము మందుగా నుపయోగించును

మట్టిమల్లాడు స క్రి (మట్టు+మల్లాడు) పాడుచేయు, ధ్వంసముచేయు

ద్వి మదపుటేనుఁగుభంగి మట్టిమల్లాడి, నదులు
గోరాడుచు నవి రేఁగి మఱియు.
రం రా ఉ 29 పొ 29 పం.

వ . . మహావక్రంబు సముద్ర క్రోడంబునుంబోలె
విక్రమాభిక్రమంబున నుక్కు మిగిలి యాశక్రారి
సేనావక్రాకరంబుఁ జొచ్చి శోధించి కలంచి
కలగుండుసేసి మట్టిమల్లాడి వెరఁజి వెంపరులు
వెట్టి వచ్చి పోయినతెరు వెఱుఁగరాక ....
పి శకుం. 3 126.

సీ మట్టి మల్లాడిరి మదసామజంబులఁ బురజన పద
ములు తురకబలము ... సిం. నార. 5·

మట్టియ^{1} – మట్టె వి 1 స్త్రీలు కాలి రెండవ వ్రేలికి ధరించు ఆభరణ విశేషము

సీ. లలితంబు లగు మట్టియలచప్పు డింపార నంచకై
వడి నడ నల్లవచ్చి . . భార. విరా. 2 64.

సీ. నయకలవ్రేళ్ల మట్టియలుఁ బిల్లాండ్లిడి పాయ

వట్టముఁ బెట్టె బై నొకర్తు ...
ఆము. 6. 128

2 మగవాడు కాలిరెండవ వ్రేలికి ధరించు భూషణ విశేషము

సీ మట్టియ లొండొంటి బిట్టు దాఁకఁగ నేల
నందంద మునిగాళ్ల నప్పళించు ..
భార విరా. 2. 250

మట్టియ² వి (సం. మృత్తికా. ప్రా. మట్టిఅ) మృత్తు, మట్టి.

సీ కల్పింప నేర్చిరి గంగమట్టియమీఁదఁ గస్తూరికా
పుండ్రకములు నొసల .
కాశీ. 1. 37., భీమ. 1. 40.

మట్టు స. క్రి. 1 త్రొక్కు.

చం కొడుకులపాటు సూచి కడుఁగోప మెల
ర్పఁగఁ దల్లులొక్కయు, మ్మడి వనజాయతేక్ష
ణుని మట్టఁ దలంచి మహోగ్రహుంకృతుల్,
వడిగొనఁ గొమ్ము లొడ్డుకొని వాతులు విచ్చి
ఖురాగ్రపాతనం, బుడమిఁ బగుల్చుచున్ ..
హరి. పూ. 6 87.

చం తనవెంటనె ద్వారపాలురన్, నెఱిచెడ
మట్టికొంచుఁ జోర నిర్భర గర్వము నుబ్బు బింక
మున్, మెఱయఁగవచ్చి యా యసుర మించె
మదగ్ర మహాసనస్థితిన్　ప్రభా. 1. 81

గీ వెట్టదినముల మడుగుల మట్టి కలఁప, బుడ
బుడధ్వని వెడలు బుద్బుదములందుఁ, జిలుప
చిలుపనినేతులు జిడ్డుదేలు
మనుచ 4. 17.

2 అణగద్రొక్కు.

మ. నను నాకశ్యప కామినీమణులలోనన్ ధన్యగాఁ
జేయుమ, త్తనయవ్యాజము దాల్చి వామనుని
చందాన న్బలి న్మట్టవే ..　పారి. 3. 33

3. అధఃకరించు.

కం నెల మట్టు నెమ్మొగము వె, న్నెలమట్టు
పడల్పునగవు నెత్తమ్ములకున్, దలకట్టులైన
యడుగులు, దలచుట్టుఁ గనుంగవయు నితంబిని
కొప్పున్　రా వి. 3. 87.

4. బాధించు

చం. కనుకనిఁ దోలి దాపిదెసఁ గన్నులఁ జూచిన
వాని నేయు నా, మనసిజుఁ డంచుఁ గోయిలలు
మట్టును ...　కు సం. 8 153

5 చుట్టుముట్టు, ఆవరించు

చం . త్రిదశవల్లభ సేవితు నాశ్రయింతు నా, మన
మున ఘోరదుర్దశలు మట్టిన సంపద మిన్ను
ముట్టివన్　ఉ. హరి 2 60.

6. పడవేయు

ఉ ముట్టియ నింద్ర నీలతట మూఁ మహిప్రభవంబు
లైనపె న్పుట్టలు గ్రుచ్చివైచుచును భూరుహ
షండముఁ జాఁపకట్టుగా, మట్టుచు .
హర 7. 44.

7 ప్రవేశించు.

వ. ఇవ్విధంబున వసుదేవనందనుండును నేమును
... మవల్లకంబు మట్టి, మ్లేచ్ఛంబు మెట్టి
ఉ. హరి. 2. 37.

8. క్రి ప్రసరించు

ఉ ఇచ్ఛకు వచ్చినట్లు చరియించుట దైన్యము లేని
తిండియున్. నిచ్చలు సాధుసంగమును నిర్మల
శాంతియు శాస్త్రబోధముల్, మచ్చికలోనఁ
బూని వెలి మట్టనిచిత్తము నాఁగ నింతయు,
న్వచ్చుట యేమహోన్నత తపంబు ఫలంబొ
యెఱుంగ నేర్తుమే　భర్తృ. 3. 82.

వి. 1. ప్రదేశము, చోటు.

ఉ .. పెలుచం జనించి యొకమట్టున నిల్వక
యాక్రమించెఁ గాఁ, కంబరితాప మూన నవఁ
గాలె మొగిల్విరియొండ లత్తఱిన్.
ఆము. 4. 160.

చం. ఒఱపరిఁ గన్న గూడఁ జను నూరక సన్నలు
వాఱు నాడు పల్మఱుఁ బొరుగిండ్ల కేఁగు నొక
మట్టున నిల్వదు చంటిమీఁదముఁ, జెఱఁ గెడ
లించు ... జారధారుణిన్　హై భా. 3 28.

గీ సిగ్గుకతమున ఁకియలచేరు , వాని, చనును
బరికించుఁ దొడవుల యునికిమట్టు, మచ్చుమర
లేక యుండ నేమఱక యోము, మిగుల మేగర
గరిక నా మెఱుఁగుఁబోఁడి. కళా 7 100.

(ఉనికిమట్టు — నివాసస్థానము.)

2 అందము

సీ వాల్గంటి కీల్గంటు వైచి వచ్చిన చెల్వుజడ
యల్లుకొనునాఁటి సవురు జారు, నొయ్యారి
మెఱుఁగునో మ్మూని వచ్చిన నీటు, మణిభూష
లిడునాఁటిమట్టు దిట్ట. విజ వి. 3. 13.

3. విధము

వ. కొండ్రముచ్చులబాగుగ గాడ్పుచేఁ బోవు
చొక్కాకులరేక బట్టివాయి వెడలుపులుఁ గుల
మట్టున చట్టంబుల నెగయు నాకాశబాణంబుల
దురుసున ప్రబంధ. 788

4 ఉమరక, కుదరక.

సీ మగువ నీవ్రేలికి మట్టాయెనా యని కడవ్రేలు
బట్టి యుంగరముఁ బెట్టు ... దశా 9 223.

5. కుదురు, మూలము.

చం. అనిశము గోసహస్రవిధి నందులకోమటులిచ్చు
ధేనువుల్. గొని చను భూసురోత్తముల గోవుల
పాదహతి న్మహీతలం, బవయము గ్రుంగి మ
ట్టవిసి .. కు. సం 7. 955.

6. (క త మట్టు) మితి, మేర.

ఉ. పట్టఁగరాని మోహమునఁ బైకొని తోఁచిన
వెల్లఁ బల్కితే, మట్టునఁ గట్టిపెట్టు మిదిమాన
సమందె ధరిత్రిలోపలఁ, బుట్టని యట్టి బిడ్డలకుఁ
బూసలు గట్టుదురు .. అహ. 3 55.

కం. తనయుం డయ్యును గనుఁగొన, మనమున
శంకించి కొంతమట్టుకు ధైర్యం. బును దెచ్చుక,
కను విచ్చుక చూచి ప్రేమ కలితుం డగుచున్.
మల్లుపు. 2 78.

కం మ ట్టొకటి కలదె నీకుం, దొట్టినమదమునఁ
దపోధనుఁ బరాశరునిన్, నట్టేటఁ బుట్టి ముం
పవె, కట్టా కందర్ప కుసుమకాండములవడిన్.
కకు. 3. 114.

7 పరిమాణము, కొలఁది.

కం. పట్టపుదేవి న్నీ ముగిరి, పట్టి న్నాయమ్మఁ
జూచి పదరినకతనన్, నెట్టవి సెనొ నే మందు ల,
మట్టెఱుఁగనొ కంటికిం బ్రమాదం బొదవెన్ .
కాఁ. 5 112.

సీ. మట్టెఱుఁగక యాకు మడుపు లొసఁగుట
యొద్దఁ బవళింపఁ బక్కకు దివియకుంట.
దశా 7 70.

8. మర్యాద, కట్టుబాటు.

సీ గుట్టుతో సంసారిమట్టునఁ జట్టాలఁ దనియు తు
వని హారదత్తుతోడ .. శుక 1. 39.

ద్వి. ఆసక్తి యౌవరాజ్యాభిషిక్తునిగ, జేసెద
నని తండ్రి చెలఁగి యయోధ్యఁ, బట్టంబు గట్ట
భూపతి సమకట్ట, మట్టు మీఱిన యట్టి మందర
యపుడు రం రా. బాల 5 పా 26 పం.

9. ఆధారము.

సీ చరమాంగపీఠికా స్థాపితశేషుండు కితవ కచ్ఛప
రాజు క్రిందిమట్టు. హం 6. 40.

10. పాఁతు.

కం. నెల మట్టునెమ్మొగము వె, న్నెలమట్టు నడల్చు
వగవు నెత్తమ్మునకుం దలకట్టు లైనయడుగులుఁ,
దలచుట్టుఁ గనుంగవయు నితఁబిని కొప్పున్.
రా. వి. 3 87.

11. త్రొక్కుడు.

గీ. బలనికాయము కాలిమట్టుల నడంచుఁ, గట
కమును నింక ననుచు నుత్కలమహీశుఁ, డను
దినమ్మును వెఱచు పారి. పీఠి 23.

సీ. తనకాలిమట్లచే జనులకుఁ జొరరానికాంతార
ములు చాఁపకట్టు వడఁగ .. రా. వి 3. 49.

విశ. 1. వామనము, పొట్టిది, తక్కువది, అల్పము.

సీ పొట్టి మొట్టి గిటక .. కుసని మట్టు మట్టసి
మట్టము మట్టసము .. తిఁగణా యనఁగను
వామనాఖ్య దనరు ...

ఆం. భా. 2. 123.

ద్వి. మట్టుపాదంబులు మసలింపుమేను ..
పండితా దీక్షా. 40 పా.

సీ. కళపెంపు మట్టు గాఁగల దింక నయ్యె ముఖా
బ్జంబు వెల వెల్లనై యెసంగె ..
కవిరా. 2. 178.

2 సుందరము

కం మట్టయిన యట్టి నతుని, పట్టనమున దక్షి
ణంబు పార్శ్వపుగవనిన్. భీమ 1 101.

సీ .. జట్టి మీఱిన పట్టుఁ బుట్టము న్మట్టుగాఁ
గట్ట వేమి నీలా. 2. 88.

3. స్థిరము

కం. కట్టువడి వివిధయోనులఁ, బుట్టుచు, గిట్టుచును
వెతలఁ బొందితిమహాత్మ, పుట్టువు చావును
మాన్పుము, మట్టుగ రామేశలింగ మహితా
నగా రామే 4. 112.

మట్టుకాఁకర వి (మట్టు+కాఁకర) ఒక దినుసు కాఁకర, కర్కోటము. (వృ వి) (శ ర.)

మట్టుకొను అ క్రి (√మట్టు) కుదురుకొను, నెలకొను

గీ. చిత్తజాతుండు కనుమాయ చేసినాఁడొ, మన
మనంబుల విభ్రాంతి మట్టుకొనెను ..
విక్ర. 1. 139

వ ప్రదక్షిణ భ్రమణంబునఁ బరిభ్రమించి మగుడ
నెట్టకేలకు మట్టుకొను నవియును.
మనుచ. 4 27.

మట్టుకొలుపు(ల్పు) స. క్రి. (√మట్టుకొను) మట్టుకొనఁజేయు

సీ సలలితసత్కీర్తిచంద్రికఁ బగతు మనముల
తాపంబు మట్టుకొల్పి విక్ర. 2 73.

మట్టుచేయు స. క్రి. (మట్టు+చేయు.) చక్కఁజేయు సమాప్తముచేయు

ద్వి అంచితంబుగ దట్టి యపుడు చేజిక్కె, మంచిది
నీపని మట్టుచేయుంతు, నని కడలేని కామాంధ
కామమున, సొమ్ములు దీసి ముల్లెగాఁ గట్టి
ద్వి. శ. సా. 1 718 పం.

(పని – జీవితము.)

మట్టుపడు అ క్రి (√మట్టు త. మట్టుప్పడు.)

1 అడఁగు, నశించు

వ . అమ్మువ్వురును మూఁడగ్నుల తెఱంగున
మహాతేజంబు సూపి మహాసేనుతేజంబు మట్టు
పడం జేసినం గోపించి కుమారుండు.
హరి ఉ 8. 157.

ఆ చదువు చట్టుపడియె శాస్త్రంబు మన్నయ్యె,
బుద్ధి పురువుమేసెఁ బుణ్య మడఁగె, నీతి మట్టు
వడియె నిర్మలజ్ఞానంబు, ముట్టముడిఁగె బోధ
మూరిఁబోయె భాగ 6. 136.

2. చచ్చు.

గీ మఱియు దనుజుండు శాంబరీ మంత్ర మహిమఁ,
బర్వతారణ్య జీమూత పటల భయద, మృగ
సరిస్సృపవితతి నిర్మింప నరుఁడు, మట్టుపడ నేసె
నాయాయి మార్గణముల
జై భా. 5 145.

గీ. వాతవిధ్వంస సరసాఖ్య వలఱు నౌషధంబు
నాగేంద్ర మనుమంత్రితంబుఁ జేసి, వలయు
నీపైఁ బ్రయోగింప మలయపవన, మందు
మంత్రంబులను గాని మట్టుపడవు
కవిరా 3. 139.

3 కుదురుపడు, స్థిరపడు

సీ. తల్లి వేదాంతశాస్త్ర సరస్వతీదేవి మనసు నా
కేమిట మట్టుపడక. ప్రబోధ. 5 32.

వ .. ఘోణారంధ్ర నిశ్శ్వాస గంధవాహ ప్రవా
హంబు వెడలు వాహంబు దగ మట్టువడ
నిట్టట్టు మట్టించుచు ...
మనుచ. 4. 115

మట్టుపఱుచు స క్రి. (√మట్టుపడు) కుదురుపఱుచు, బాగుచేయు

గీ గుండె నీఱుగ నలిపి కాకుత్స్థవర్యుఁ, డెట్ట
కేలకు ధైర్యంబు మట్టుపఱిచి ...
జై. భా 6. 30

సీ. తమతండ్రి చేసిన తరుతటాకాది ధర్మము

దృఢంబుగఁ జేసి మట్టుపఱచె
జాహ్నవి, 1. 116

సీ చిట్టాడుసిగ్గుతోఁ జేపట్టఁ బెనఁగుడెందము
మట్టుపఱచె నాననము వంచి ...
సారంగ 3. 149.

2. తగ్గించు, చాలించు, విరమించు.

ద్వి. అవిరళగతి నాకు లల్లాడకుండఁ, బవన సంచార
మేర్పడ మట్టుపఱచి ..
ద్వి హరిశ్చ. పూ. 1655 పం

గీ వెలయఁ గమలోద్భవునినాఁటివేఁడి నీల, కంఠ
పతివేఁడియు వనూనగానలాస్య, మాధురీ
విభ్రమంబులు మట్టుపఱుప, నొనరి రతివలి
కాత్మజాత్యుచ్ఛ్రియమున
హ. న 2. 62

(నలపక్షమున)

కం, .. బోయలు వేఁటల్ మట్టుపఱచి యా
చెంతల, పొట్టెము లగుపొదలఁ జేరి పొదలెడు
వేడ్కన్. చంద్ర 2. 49.

3. అలంకరించు, ధరింపఁజేయు

సీ ... మణులసొమ్ములు మేన మట్టుపఱచి
మనుచ. 6 5.

సీ. అంగుళీయకముల వటఁగొన్ని ఘటియించి
మౌక్తికహారముల్ మట్టుపఱచి ...
దశా. 2, 183

మట్టుపె(వె)ట్టు స. క్రి. (మట్టు + పెట్టు)
1. అణఁచు

చం ... నిన్ను వంటికులభామలఁ గానవో వారి
కాత్మనాథులపయి జాలి లేదో తమి దొట్టిన
పట్టున మట్టుపెట్టరో.
కువల. 3. 43

ఉ గట్టుల మట్టుపెట్టుజలుకై దువుఁ బట్టిన యట్టి
ట్టఁడున్, దిట్టతనంబు వాసి పొలదిండికి
లోఁబడి గాని చెందఁగా, నెట్టు సహింపవచ్చు...
ఉ రా 5 11.

2 చంపు వధించు

వ ... మాతండ్రివలని పూర్వవైరంబుఁ దలంచి,
మట్టుపెట్టున్‌గాని నన్నేల పట్టంబు గట్టును ...
భా. రా. కిష్కిం, 677,

వ ... తోఁబుట్టువుల మమ్ము మొదట మట్టు
పెట్టి మీఁదట మాతృశిరంబు గొట్టి.
దశా. 6. 85

సీ. ప్రళయాబ్ధి మోఁకాలిబంటిగాఁ జరియించు
మధుకైటభులఁ బట్టి మట్టువెట్టె ...
ఉ, రా 2. 12.

3 తెగఁగొట్టు.

వ .. వడఁకుమెట్టకడఁ దోఁక వెట్టుకొని గట్టు
చట్టుపల మట్టుపెట్టుదిట్టదెస మొగంబుగాఁ
జాఁగి ... చం రా. 3 25

4 సమాధానపఱుచు.

గీ. జగతి నావిప్రవరుఁ డయాచకుఁడు గాన, నింటి
లోపల ధాన్యంబు లెపుడులేవు కోమలికిఁ
బూటపూఁటకుఁ గుడువఁ గూటి, బిడ్డలను నేగ
తిని మట్టు పెట్టవచ్చు ... కుచేల. 1. 35

5 కుదురుపఱుచు

ఆ ఇదియ పర మటంచు నితరచింతలు వీడి
మనసుఁ జెదరనీక మట్టుబెట్టి, కొదువ లేక
నిలువఁ గోర్కెలు ఫలియించు, మనసులోన
నుండుమహిమ వేమ. వేమ 3. 279.

మట్టుబచ్చెలి వి (√మట్టు) దుంపబచ్చలి, ఉపోదక (వృ వి) (శ. ర.)

మట్టుబీఱ వి (√మట్టు) ఒకనుసుబీఱ (వృ వి.) (శ, ర)

మట్టుమిగులు అ క్రి (మట్టు + మిగులు) అతిక్రమించు (శ ర)

మట్టుమీఱు, అ. క్రి (మట్టు + మీఱు) మితి మీఱు, అతిశయించు,

సీ చెలువంబు నెగడఁ దీర్చిన క్రొత్తకస్తూరి పట్టెల
మేల్తావి మట్టుమీఱ ...
చంద్రి 1. 107.

గీ. మారుతమ్ములవాఁడికి మలయకూట, మారు
తమ్ములవేఁడికి మట్టుమీఱు, చంద్రకిరణమ్ములకు
శుకశారికాళి, చంద్రకిరణమ్ములకుఁ జాల జల
దరించు. విజ. వి. 3. 8.

వ. నెట్టన నాగట్టుదొరపట్టి యొట్టకేలకు మట్టు
మీఱి గుట్టునం బట్టరానితమకంబునం దట్టువడి..
వసు. 2. 140.

మట్టె1 – మట్టియ1 వి. స్త్రీలు కాలి రెండవ వ్రేసికి ధరించి అభరణ విశేషము.

శా. మట్టె ల్మ్రోయఁగ గబ్బిచన్నుఁగవ కంపం
బంద ... మనుచ. 4. 68.

సీ. మట్టెలు పిల్లాండ్లు మఱి వీరమద్దియ తెలమిని
దొడిగెఁ దొయ్యలి యొకర్తు ....
యయా. 4. 89., ఆం. భా. 2. 151.

మట్టె²–మట్టియ² వి. (సం. మృత్తికా. ప్రా. మట్టి. ఆ.) మట్టి. చూ. (మట్టెవన్నె.)

జ. మట్టెవన్నె.

ఉ. ... ఆసెగకంటివేల్పురా, పట్టపుదేవి తద్ధరణి
పాలకు ముంగలఁ దోఁప వేడుక ల్మట్టెగయ
న్మహీశ్వరులు మంచతలంబుల నిల్చి భక్తిఁ జే,
పట్టి లలాటవీథిఁ గరపంకరుహాంజలు లుంచి
రందఱున్. చంద్రి. 5. 33.

మట్టుదొరంగు – అతిశయించు.

ఉ. చిట్టుము లంకురించె జిగిచెక్కులఁ దెల్పు
వటించెఁ గోరికల్, మట్టుదొరంగె నెన్నడల
మాంద్యవిధంబు చెలంగె ...
ఇందు. 2. 185.

జ. మట్టాడు, మట్టించు, మట్టిక, మట్టిమల్లాడు, మట్టుకాఁకర, మట్టుకొను, మట్టుకొలుపు, మట్టుచేయు, మట్టుపడు, మట్టుపఱుచు, మట్టుపెట్టు, మట్టుబచ్చలి, మట్టుబీర, మట్టు మిగులు, మట్టుమీఱు.

మట్టెవన్నె. వి. (√మట్టె) మట్టిరంగు.

చం. తెఱవకు వల్లభుండు పరదేశము వోయినవన్నె
మాని తో, నఱితికి నల్లపూసలును నచ్చుత
బొట్టును మట్టెవన్నెగాఁ, గుఱుమణుఁ గ్రైవ
పుట్టమును ... పి. శకుం. 4. 81.

మఠము సం. వి. అ. పుం. న. 1. ఎడ్లబండి. 2. విద్యార్థులు మొ. వారి నివాసము.

మఠరము సం. వి. అ. పుం. 1. కార్కశ్యము, కఠినత్వము (వై. ని). 2. ద్రవీభూతదధి. 3. ఒకానొక పురుగుజాతి. (కే. ని.)

మఠరుఁడు సం. విశ. (అ. ఆ. అ.) 1. మత్తుఁడు, మత్తెక్కినవాఁడు. 2. కర్కశుఁడు. (వై. ని) 3. కంఠగతప్రాణుఁడు (కే. ని.).

మఠ్యము సం. వి. అ. పుం. తాళభేదము, పది యక్షరముల కాలము (శ. ర.).

మడ వి. (క. త. మడ.) ప్రవాహమార్గము.

ద్వి. మునుముగా మేపుచు ముందట మొకము, చవి
నజా డెఱఁగి క్రచ్చర నడ్డపెట్టి, మరలఁ గొల్పు
చు వాఁగుమడలఁ బల్లముల.
నవ. 1. 9 పా. 14 పం.

ద్వి. కొలఁకుల కెలఁకులఁ గొమరార నాను, తల
ముల (చలమల) చలువలఁ దలకొల్పు మడల,
యొడలను మెఱుగారు నిందు కాంతంపు, టరుఁ
గుల చెఱఁగుల నలరారు గుహల, తెరువుల
నొఱపుగాఁ దిరిగి క్రీడించి.
నవ. 1. 12 పా. 4 పం.

కం. వడకట్ట లిసుకతిప్పలు, మడలు దరులు వాఁక
లును గ్రమంబున నొకఁ దున్, గడవఁ బడకుండఁ
గృష్ణుఁడు, వడతులకును యమునయాటపట్టుగఁ
జేసెన్.
హరి, పూ. 8. 37.

జ. మడవ, మడవచేఁప.

మడ² వి. ఒకజాతి చెట్టు.

(వ్యవ.) మడకఱ్ఱలు వంటచెఱకుగా నుపయోగింతురు.

మడఁక¹ వి. (√ మడఁగు, క. మడకె.) మడుపుచలువబట్ట.

గీ కుబ్జవంశులు దీరిచి కోర్కె లొసఁగి, యబ్జనాభుండు కంసునియంబరములు, మడఁ కలుగఁ జేసి కొనివచ్చు చెడుగురజకు, నడిగె మా కిమ్ము చేలంబు లనుచుఁ బ్రీతి ..

ధర్మ 6 1౬0.

ద్వి. రమణకట్నంబు గిట్నము మాడ మడఁక గమియంగ నిచ్చితో కళవాళించెదవు ...

పండితా. పురా 115 ప్రా

మడఁక² వి. (క. మడకె) దున్నుటకై యెడ్లను గట్టి సిద్ధము చేసిననాగలి, అరక. (శ. ర.)

మడఁగు–మణఁగు అ. క్రి. (క. త. మడంగు)

1. క్షీణించు, తగ్గు.

వ. ... కండలు వ్రాలియు గుండెలు గూలియు, రూపు లడంగియు నేపులు మడంగియు .

మార్క 6 206.

2 అడఁగు, లొంగు. (మరలు అని శ. ర.)

సీ. మ్రాను పేరేటిచే మడఁగునో మడఁగదో మడఁగుపేరేటిచేమ్రాను మడఁచె ...

ఉ. హరి. 2 176.

3. చెడు, నశించు.

గీ చూడు మటు నరవరజయస్ఫూర్తి నార్చె, వైరిసేన భూరిశ్రవోదారుణరణ, మహిమ దనుజ బలశ్రీలు మడఁగ నింత, టను రిపుఁగరంబు దెగవ్రేయకునికి గీడు

రాఘవ. 4 168

సీ భూరిదోషాగమస్ఫూర్తి వాటిల్లంగ సుదిత ధర్మక్రియ లుడిగి మడఁగ భాగ. 3. 83

4. వంగు.

(వ్యవ) కంచరి ఇనుపరేకు మడఁగఁ గొట్టెను

జ. మడఁచు, మడఁత, మడఁపు, మడఁబెట్టు, మడత్రొక్కు

మడఁచు–మడఁపు స. క్రి. (√మడఁగు క. మడుగు.)

1 మడఁగఁ జేయు, మడఁతపెట్టు.

సీ. .. మడఁచి కట్టిన మేలినడిమికట్టు .

హర 2. 93

చం. పొలుపుగ నీరుకావిపటముం గటిఁ బింజెమడంచి కట్టి. విప్ర 2 28

సీ అడపంబు తొయ్యలి మడఁచి యిచ్చిన తెలనాకుఁ జీలిక చేతియంద యుండ ..

కళా. 1. 17

2 అడఁచు, నశింపఁ జేయు

సీ ఆజవంజవమున కనుచారి యై పర్వు నంతఃకరణ తతియలవు మడఁచి ..

కు సం 12 999

3 మడఁగునట్లు చేయు, వంచు

గీ . వేలు, మడఁచి యెఱిఁగింపుఁ డెఱిఁగిన మౌనివర్య. దశా. 1. 253.

4. అణఁచు, ఇముడ్చుకొను.

ఆ మనసు మనసునందె మడఁచి యాత్మని నాత్మ, యందె కాంచునట్టి యతఁడు సర్వ, విదుఁడు...

భార. అశ్వ. 2. 153

సీ. మ్రాను పేరేటిచే మడఁగునో మడఁగదో మడగు పేరేటిచే మ్రాను మడఁచె ...

ఉ. హరి. 2. 176.

మడఁతి–మడఁది వి. (క. మడది త. మడందై. మ. మడంద) 1 స్త్రీ, ఆఁడుది.

ద్వి మడఁతి యీతండె యిమ్మను జేసుచేత, గడచన్న మన్ననఁ బడసిన యతఁడు ..

బసవు. 2. 91.• పం. ఆం. భా. 2. 104

రగడ పడఁతి వెనుక కొమ్మ చించెఁ బట్టిపట్టి. మన్న చేల, మడఁతి పొగడ పొన్నతో సమానమా నగంగ నేల. వరాహ, 3. 92.

కం. బాలా వేలాగుల బతి, మాలిన విన శిగ్గయాళి మడఁతుల వెంటన్, బేల వయిచనెదు ..

రసిక 3 91.

జ. మడఁతితనము, మడఁతుక.

మడఁతితనము వి (మడఁతి+ తనము) స్త్రీత్వము. ఆఁడుఁదనము.

కం కడు నరుదుగ నీయెడ నీ, యడుగుంగొన యంత నొఁడినంతనె చెడుగుం, గొడిమెలు విడి

చని క్రమ్మఱ, మడఁతితనం బొదవె నాకు
మానిసిమిన్నా.
అచ్చ. రా. బాల 149

మడఁతుక. వి. (మడఁతి + ఉక, స్వార్థమున) స్త్రీ. ఆఁడుది.

కం. మానుగ జగములయావడి, మానుపఁగాఁ
గోరి పుడమి మడఁతుకకై వి, న్మానికపు వంగ
డంబున, రానెలయై పొడమి, నట్టి రాముని
బంటన్. అచ్చ రా. సుం. 138.

ద్వి అడలి యా రత్నాంగి హాపుత్ర యనుచు,
మడఁతుక మూర్ఛిల్లి మహిమీఁద వ్రాలె
ద్వి. శ సా. 2. 246 పం

మడఁది – మడఁతి వి. 1. స్త్రీ. ఆఁడుది. (ఈరూపము శైవవాఙ్మయమునందే అనిర్ధారిక స్థలమందే గన్పట్టుచున్నది.)

కం. కొడు కని చేకొని నిన్నున్, మడఁది యతి
ప్రీతి బెజ్జమహాదేవి మహిన్, గడుఁ గొనియా
డిన భక్తికి, నొడఁబడి యాయమకు ముక్తి
యొసఁగవె రుద్రా. శివ. సా. 436.

తరువోజ. కడుఁ దోరమై ... వేగ, నడవంగ
నేరక వయమున నంచనడలకు నందమై వడ
తెంచుచున్న, మడఁదిఁ జూచిన విటమండలి.
కు సం 8 67.

ద్వి. మడఁదియు దాను సమ్మదలీల నుండ ...
బస. పు. 6. 140 పం

2 భార్య.

కం మడఁది గొడు కర్థ మిది యని, యెడనే
యరు భక్తి నిత్తురేలిన పతికిన్. బడయుదురు
మగుడవానిన, మృడుభక్తులు వలచి రేని
మెచ్చించి శివున్, శివ. సా. 185

మడకము. సం. వి. అ పుం. సస్యవిశేషము (కల్ప.)

మడత. వి. (√మడఁగు. క. మడతె.) 1. (వస్త్రము మొ.) మడుపు.

గీ. మడత పసిమిడిగించెముల్ మంజిడిజిగి, దోమ
తెరమంచములు హంసంతులు బవాది. యగలు
సిరులు చిన్నెలు గాఁగ నతఁడు గడపెఁ, జలి
నెలలు తద్వధూకుచశరణుఁ డగుచు
కళా. 7. 188.

ద్వి మడత విప్పక నడుమను గట్టుచాయ, జడిసిన
తోఁవు పచ్చడ మింతజాఱ ...
ద్వి :రమ 3 225.

2. కడుపుమీది మడుపు (శ. ర.).

వ్యవ. వానికి కడుపు మడతలు పడినది.

3 ధౌతవస్త్రము

గీ .. ధౌతవస్త్రంబు బరగు మడుఁగు, మడత
మడి చలువ .. ఆం. భా. 2 153.

4 భక్ష్యవిశేషము.

వ. .. నీరువత్తిగెలు మడతలు పప్పుబూరెలు...
పూరిలు గూళ్ళాపిడ లాదిగాఁ గలభక్ష్యంబులు
గూడల నించి జాతిసాతానులు గావళ్లం బూని
వెంట నంటిరానప్పుడు. హంస 1. 105.

మడత్రొక్కు. స. క్రి. (మడఁగన్ + త్రొక్కు. వృత్తిని వర్ణలోపము.) తాటాకులు మొ. విడదీసి దొంతిగా అణఁగఁద్రొక్కు (శ ర)

(వ్యవ) ఇల్లు నేయించుటకై తాటాకులు
కొట్టించి మడత్రొక్కితిని.

మడపు – మడఁచు స క్రి. (√మడఁగు) పోఁగొట్టు.

సీ. బలిబంధవేళ సంధిలునసంతా చంక్రమణ భూరి
విశ్రాంతి మడపుకరణి .. చంద్ర, 1 2

(రెట్టించు. ద్విగుణీకరించు.)

గీ. ఛందమున నొక్కటను వృత్తసంఖ్య మడపి,
రెండు దివియ నుక్తాదిజవృత్తసంఖ్య. యటుల
నుత్కృతి వృత్తసంఖ్యయును జేయ, సర్వసమ
వృత్తసంఖ్య భుజంగశయన. అప్ప. 4. 139.

విశ. మడతపెట్టఁబడినది.

ద్వి. ఘనుఁడు సోమేశుఁ డాదినము తొల్నాడు,
మడపులేఖయు నందిపడగయుఁ గొనుచు.
బస. పు. 6. 646 పం.

మడపెట్టు. స. క్రి (మడత + పెట్టు. వృత్తిని వర్ణలోపము) మడతపెట్టు, చుట్టపెట్టు.

ద్వి పెడమూట లన్నియుఁ బెనుమోపుగాఁగ,

మడపెట్టి యాచంద్రమతినెత్తి కెత్తి
ద్వి హరిశ్చ ఉ 903 పం

మడమ(దక్షి) వి (క మడ మ మడంబు)

1 పార్ష్ణి, చీలమండ క్రిందిభాగము

గీ మడమ లంటఁగ నిడుపాటి జడలు గట్టె
హర. 4 10

కం సిందూరపిండములో మరు, కందుకములో సత్ప్రవాళకఫలంబులో నా, నందములై రాగలతా, కందము లన మడమ లచలకన్యక కొప్పెన్
కు సం 3.289

సీ మడమ యంచనఁగను మనుఁ బార్ష్ణి . .
ఆం భా 2 136

సీ కదలిరి కొండలు ఘనతరస్కంధ భారముల...

గీ చల్లడంబులు నొడదోళ్లుఁ జలిదికూళ్ల. చిక్కములు మడ్మబిళ్లల చెప్పుజోళ్లు, సెలసువిండ్లును మొదలుగాఁ గలవి దాల్చి, నల్లచాయల మేనుల భిల్లవరులు
వరాహ 4 72.

2 వెదురుసోల మొ వాని యడుగు భాగము

(వ్యవ) 1. సోలమడమతో వారు కూలిని పంచుకొనుచున్నారు 2. వాఁడు గునపముమడమతో పాము నెత్తిపైని కొట్టినాఁడు

జ మడమలుద్రొక్కు

మడమలుద్రొక్కు స క్రి (మడమలు+త్రొక్కు) అడుగులో నడుగు పెట్టి తఱుము

చం . వడిఁ దనరారె నంగజనాథుగుణక్వణనంబు దానిఁ దా, మడమలు ద్రొక్కుచు న్విశిఖమండలి వెన్కొనియెన్
కళా 8. 119.

మడవ వి (మడ¹+వా) మళ్లకు పాదులకు నీళ్లు పాఱెడు కాలువముఖము

సీ బడలినవార లిందముకఁ బాదులు ద్రవ్వియుఁ గారె మెత్తియున్, మడవలు దీర్చియున్ బిదప మార్చియుఁ గాలువ లేర్పఱంచియున్ ...
విప్ర. 3. 84.

ద్వి. తడయక వచ్చి గుద్దలిఁ గొని తొంటి, మడవ మార్చుచు మాఱుమడవఁ దీర్చుచును
ద్వి పరమ 4 281 , కళా 4. 96.

మడవచేఁప వి. (√మడవ?) మత్స్యవిశేషము. (శ ర , బ్రౌ)

మడవు – మడఁగు అ క్రి 1 నిష్ఫలమగు.

కం. చెడఁగఱపువార చెలులుం, గడుకొని నీయట్టివారికర్జంబులు నె, ప్పుడు వారుఁ గాక నీకున్, మడవక మాయట్టివారి మాటలు కొఱయే
భార సభా 2 190.

2 విముఖమగు.

కం కడవసములుఁ గోలలుఁ గ, ప్పడములు వీరల ధనంబు పరికింపఁగ నె, క్కడిదేశికులని పగవక, మడవక తనుమధ్య నిండుమనమున నుండెన్
భార ఆది. 7 225.

3 మరలు, వెనుదీయు, జంకు, కొంకు

చం మడవక భీమసేనుఁడును మాగధముఖ్యుఁ గడంగి బెబ్బులుల్, విడివడులీల .
భాగ 10 ఉ 736.

కం కడగాలు వట్టి వానిని, మడవక పవనజుఁడు నూఱుమాఱులు వీచెన్ ..
భార ఆది 6 24.

చం. .. ఏమి పంచినన్, మడవక చేయు మీ పని సమర్పణసేసెఁ బ్రభుత్వ మేర్పడన్.
భార ఆది. 2. 42.

మడి¹ వి. (క మడి.) వరి మొ సస్యములకు నీరు నిలచుటకు నలుదిక్కుల గట్లు వేసి ఏర్పఱచిన పొలము, కేదారము, నదీప్రాంతము, (బ మడులు, మళ్లు.)

సీ. మడి యనఁ గయ్య నా నడరుఁ గేదారంబు ...
ఆం. భా. 2. 230.

సీ. అడుసుదుక్కికై యామడి కరుగుదెంచె, హాలికుఁ డొకండు దన్నగరాశ్రయుండు, చేత ముగ్గంపుఁ గుండతోఁ జేర్లకోల, తోడ నాగంటికోలేరు దోలుకొనుచు.
పరమ. 5 28.

ఉ. ఝుమ్మన మ్రోయుతుమ్మెదల జొంపము మళ్లకు నీళ్లుగట్టుచోఁ, బమ్మిన వేడ్కఁ బాడు వనపాలక బాలకదంబకంబు చం, దమ్మున నొప్పు

నప్పుడము నాలుగువంకలఁ బువ్వుతోఁటలన్
వరాహ 9 148.

గీ. .మడి యనఁగా నదిప్రాంత వ భవ ..
ఆం. భా 2. 6.

జ. మడికట్టు, మడిపెసలు.

మడి². వి (క. మడి.) మడుఁగు, ధౌతవస్త్రము, పవిత్రవస్త్రము

గీ. .. ధౌతవస్త్రంబు బరిగు మడుఁగు, మడత
మడి చలువ యనఁగ ...
అం భా 2 158.

(వ్యవ) నేను మడి గట్టుకొంటిని, నన్ను ముట్టకుము

విశే పరిశుద్ధము

కం పొచ్చెంబు లేని కులమున, నచ్చపుమడిచీర
మైలయంటినరీతిన్, జొచ్చె నపకీర్తి ...
ఉ. హరిశ్చ 2 98.

సీ. మద్యపానము చేయ మడివస్త్ర మేఁటికి
మొదలుఁ బోవఁగ వడ్డి ముట్టు పెట్టు ...
రామలిం. 60.

మడికూడు – ప్రసాదము, భగవన్నివేదితాన్నము.

ద్వి ... మా ప్రాణంబు లైన, విడుకుము గాక
మామడికూటివృత్తి, విడుకుమే యిది యేమి
విపరీతవృత్తి. బస పు 7. 569.

పెద్దమడి – దిగంబరత్వము

(వ్యవ) నీవు పెద్దమడి గట్టకుము.

జ. మడివాలు. మడిసంచి, మడిసంది

మడి³ వి. (క త. మడి వృత్తియం దుత్తరపద మైన మడుఁగు శబ్దమున కాదేశముగా వచ్చిన రూపము.) గుణము, రెట్టి

ఉదా. ఇనుమడి, ముమ్మడి, నలుమడి మొ

మడికట్టు. వి (√మడి¹?) మాగిలిపొలము ?
పల్లపుచేను (చి ని.).

మడికాసు. వి. (√మడి²?) వెండి, రజతము. (ఈశ్వరుఁడు)

సీ. ఒంటిగా మడికాసు గుంటిపైఁ గూర్చుండి నంజ
కెంజాయ పెన్‌జడలు దాల్చి. వంస 2 128.

ఉ దట్టపువన్నెగుడ్డ కటిదట్టిపొరన్ సవరించి
పట్టెపైఁ గట్టి కటారిజల్లి మడికాసుల కట్టుల
యొక్కువిండ్లు పె, న్నెట్టెపుఁగట్ట నెట్టుకొను
నిద్దపువీఁపుదొనల్ నటింప మైపుట్టిన నల్లబెబ్బు
లులె పో యన బోయి బోయబల్లిదుల్
రా వి. 2 55.

సీ. . రజతాఖ్య యొప్పు వెండి, మడికా
సనఁగను ... ఆం. భా 2 279.

జ. మడికాసుగట్టు, మడికాసుమల.

మడికాసుగట్టు – మడికాసుమల వి (√మడికాసు) వెండికొండ.

గీ తనరు మడికాసుగట్టనంగను శివాద్రి
ఆం. భా. 2 28

మడికాసుమల – మడికాసుగట్టు వి (మడికాసు+మల), వెండికొండ, కైలాసము

సీ మడికాసుమల నొంటియడుగునిక్కన నిల్చి
బెడిదమౌ కెంజాయజడలు దాల్చి ...
ప్రబంధ. 388

మడికాసులఱేఁడు – కైలాసాధీశుఁడు, శివుఁడు

గీ. ... మడికాసుమలఱేనిపాలె మిదిగో, మన
చటికి వచ్చి దిగె నని మందలింప ..
పార్వ. 2 70.

సీ సాంధ్యనర్తనకేళి సవరించు మడికాసు మలఱేని
కుత్తుకతళుకు లనఁగ .
వి నం 2 111

మడిచేరు(ఱు) వి (త మడిచాఱు మడిచిన+చేరు శ ర.) మడికచ్చ. ముందునుండి వెనుకకు దోఁపుకొనుకొంగు

కం కొడు మెత్తుకొలకు గుడికిన్, నడుచున్ వెల
పడుచు నాభినామమునుం గ్రొ, మ్ముడి సొరున్
మడిచేఱున్, వడి జాఱున్ బైఁట వింతవగ
గనుపింపన్. శుక. 3. 17

సీ కామంబు బంధించుగతిఁ దోఁప మడిచేరుతో
నెత్తిచేలంబు మేన మెఱయ
భార్గవ. పు. 5 55.

ద్వి మడిపేరు చెఱవి యామై నేర్పుతోడ, బిగి
చన్నుఁగవమీఁదఁ బెరయఁ బయ్యెదయు, దిగిచి
వెన్నడుమున దిఁడుగా జుట్టి
ద్వి ప. మ 4 284

మడిపెసలు వి బ (√మడి^{1}) మడియందు పెరుఁగు నల్లపెసలు (శ ర.).

మడిప్రాలు వి బ ధాన్యవిశేషము

సీ మణిసరుల్ మసరులు మంకెనల్ పగడంపు
ఱింగెలు మడిప్రాలు దేవసరులు ...
హంస 4 128

మడిమంచే(ము) విశే బలహీనుఁడు, సారహీనుడు.

చం. చెట్లుపట్టి మను ప్రాఁతదమ్ముంతోడఁ
దోలెనా, మనిదొర మంచురాజు మడిమంచగఁ
గోయిలగంత ప్రమోయఁగన్.
మనుచ 6 26

ద్వి బలదేవుఁ డుద్ధతిఁ బరిఘంబుఁ బూని,మఱియు.
రుక్మిని మడిసంచంబుఁ జేసె
ద్వి. భాగ. 10 (శ ర).

మడియ(ఁడు) విశే 1 మోటువాఁడు, మోటుది

ఉ .. రెడ్డిమడియల్ ములుగోలలఁ బూని
యెడ్లకో, ఛేరులు వైచి దున్నుటకు నేఁగిరి
కొండ్రకుఁ జాలు వచ్చినన్.
వేం. పంచ. 1. 687,

కం. కడియం బీనో పుత్తడి, కడియం బడిగినను
దేనో కంటెయుఁ గొననో, మడియవగతొత్తు
వాకిట, గడియ బిగించెన్ ఫలించెఁ గదయను
వేఁన్. బహు. 5. 213.

2, మూఢుఁడు, జడుఁడు

గీ, బడియ దుర్విజమును భ్రష్టు మడియ చేట,
పెయ్య కల్మిచ్చు చెడుగు సాపెనలమారి.
హంస. 5. 118.

సీ పుక్కిటవిడె మీయఁ బోయి తిలోత్తమా వనజ
లోచన మిచ్చెవాట్లు వడియెఁ, బోలయల్కఁ
జుఱుకుఁ జూపులఁ జూచి యూర్వశీబిబ్బోకవతి
చౌకువేట్లు వడియెఁ

గీ. దిమ్మనరపాలుచికిలిదొదుమ్మిదాకె, ఒసిమిఁ దెగ
టార సురపురప్రాంగణమున, వఱలెడు కటారి
రాహుత్తవరులచేతఁ, గిడు సేయదె మడియల
తోడి చెలిమి. క వం 1 39.

గీ త్రిమ్మరి గదా సదాగతి తెలిసిచూడ, మెఱి
యఁడు గదా యనంగుఁ డేతటి మటి మడి,
యఁడు గదా యల్లజైవాతృకుఁడు దలఁప.
నిట్టిచెడుగులచే బాధ కెట్టిలోదు
సాంగ 2 1?7.

మడియఁబెట్టు స త్రి (మడియన్ + పెట్టు) బాధించు.

ఉ కిసిసి తన్నుచు వెన్ను చటిలు వంచు గీ,
పెట్టఁగ వచ్చుచున్ మడియఁ బెట్టుచు నెట్టుచు
మూటకట్టుగాఁ, గట్టుచుఁ జేమ కెత్తుకొని
గట్టిగ మోదుదు రొక్క తట్టునన్
సాసఁదో 2 16

మడియించు స త్రి (√మడియు) చంపు, కడతేర్చు, తునుఁగజేయు

కం. సామజము వడిన నశ్వ, త్థామ వడియె
ననఁడె ధర్మతనయుఁడు గురునిం, దా మడి
యించుటకై భార. కర్ణ 1. 40.

సీ మడియించె వజ్రాఖ్య మాహిష్మతీనాథు
నరకాసురుని జంపె ఉ హరి 2. 64.

ఆ తొడరి వీని నిపుడు తునుముదునో కాక, మన్ని
కాన్పుఁ జూచి మాటలాడి, మరలి పోవునపుడు
మడియింతునో యంచుఁ, దత్తఱమున మదిని
దలఁచుచుండె అచ్చ. రా. సుం. 64

కం. ... తోమరము శక్తియు బె, ట్టిదముగ నతఁ
డడరించిన, మడమున నయ్యోధవరుఁడు
మడియించె నెడన్.
భార ద్రో. 4. 118.

మడియిల్లు. అ క్రి. (మడియు) మడియు, నశించు.

కం. మడియిల్లుతత్త్వములవెను, బడక నిజాజ్ఞా
ప్రశస్తి భావింపఁగఁ జొప్పడుసాత్త్వికగుణ

సంగతి, మృడుఁ డనునామంబు నీకు మేలిల్లు
శివా శివ. సా 82

మడియు అ క్రి (క. త మడి) చచ్చు నశించు, చెడు

వ ఇట్లభిమన్యుండు మడిసెనకాఁ దలంచి దుర్యోధ
నుండు సంతోషింప ...
భార ద్రో. 2 84

వ .. కోలాహలమయంబు లగుచోట్లును జెడి
తూలి యడఁగి మడఁగి మ్రగ్గి మడిసి యులివు
లడఁగి పాడువాఱు ప్రదేశంబులును ...
హరి ఉ. 10 90

చం తడయక కుంభకర్ణుఁడు మొదల్గల నాడెవు
జోదు లందఱున్, మడియుటఁ జేసి రావణుఁడు
మార్కొని యుంక దురం బొనర్పఁగా వెడ
లఁడు . . అచ్చ. రా యు. 274.

గీ. విషముచేతన విషమును విఱిగినట్లు, శత్రు
చేతన శత్రుండు సమయుపోల్కి, మనసు
చేతన మనసును మడియుచుండు ...
వా రా 3. 61.

కం సహజఖలుం డుదయింపుచు, మహిఁ గుల
మును జెఱచి తాను మడియుఁ జుమీ ...
ప్రబోధ. 1 62,

2 తునుఁగు, ఖండితమగు.

చం. ... వర్మబంధముల్, మురియఁగఁ జాపముల్
దునియ ముద్గరతోమరశక్తులాదిగా, వరుస ననే
కముల్ మడియ వావిరిఁ బోరి చలంబు
పెంపునన్
హరి. ఉ. 2. 57.

కం. మడియుతల లొఱగుతనువులు, పొడి యగు
తొడవులును మధురిపునిదెసఁ గలిగెన్ ...
భాగ. 10 పూ. 1556

సీ కలిగొట్టు చిన్న రెమ్మలఁ ... బెట్టెనో మడిసి
యేకొమ్మలు బడలువడెనొ .
విప్ర. 3 67.

చూ మడియఁ బెట్టు, మడియించు, మడియిల్లు

మడివాలు వి (√మడి^{2})(క మడివాళ, త. మణ్ణాన్)
చాకలి

ద్వి మడివాలు మడివాలు మాచిదేవయ్య కడ
మలనంబి చొప్పడ దివ్వెటీఁడు ...
బస పు 2 496 పం.

కం మడివా లొసయనివస్త్రము, తడఁబఱిచిన
నమ్మికొనినఁ దారోయిడినన్, బడిదియ వెట్టినఁ
గట్టిన, నడరఁ బణత్రయము దండు వరువఁగ
వలయున్ విజ్ఞా 2 61

ద్వి వరజంగమము మడివాలుమాచయ్య. హర
గణంబుల కెల్ల నడ్డియఁడ నన్ను ...
ప్రభులిం. 118 పొ

కం ఏమి మడివాల యేమీ, భూమీశ్వరు వర్ధిఁ
గానఁబోయెదము సఖా, భూమికిఁ జనియెడు
వారికి, శ్రీ మేటిల్లంగ మంచి చీరలు వల
యున్ హరి పూ. 9. 13.

(మెడవాలు అపముద్రి.)

మడిస వి. మత్స్యవిశేషము.

సీ వాలువ ముకుదొమ్మ వల్లె గండెయు నల్లె
గుజ్జు బేడిస జాతికొఱకు మడిస ...
వేం. పంచ 1. 294.

మడిసంచి వి (√మడి^{2}) మడుఁగువస్త్రము నుంచు
కొను సంచి.

సీ మడిసంచి దోవతి మడతవ్రేల్దండెంబు ధమని
కుండంబు బృదావనంబు.

గీ కుశసమిత్పత్త్రములు పెట్టు గొప్పయటుక,
యమరఁ గాఁపుర ముండు నయ్యగ్రజుండు ..
హంస 2. 138.

మడిసంది. వి (√మడి$^{2?}$) చంక, కక్షము.

సీ . మడిసంది నునిచినతలుగులుఁ ద్రాళ్లను
దొలఁగ వైచి . . హరి. పూ 7 13.

వ. ... ఆపురాణదంపతులకుఁ బ్రణామంబు లాచ
రించి మడిసందులం జేతులిడి ...
భీమ 2. 151.

ఉ. రావణ యిప్పుడైన రఘురాముని ముందఱ

నన్నుఁ బెట్టి వా, చావినయంబె చాలు మడి సందులఁ గేలిడి నిల్వఁ గాచు ని, న్నావసుధేశమౌళికి దయారస శీతలముల్ కటాక్షముల్. రామా. 6 164.

(చి. ని. శ. ర పా మణిసంధులు. ముద్రి పా)

మడుఁగు1–మణుఁగు1, మడువు1. అ. క్రి

1. అడఁగు.

చం కని కమలాక్షుఁ గాఁ దలఁచి కైకొని కేపునఁ గాలఁ దన్ని చా, వునకుఁ దొలంగ నిట్టివెంపుం దలపోసి మడింగి యున్నఁ బో, వునె వెస లెమ్ము యాదవ యవున్ భవదీయబలంబుఁ గంటి నే, నని ప్రకటాట్టహాస కరినాకృతితోడ నదల్చి నిల్చినన్. హరి. ఉ. 2. 137.

(అడఁగు. ముద్రి పా.)

సీ తేజోమయం బైనరూపంబు మత్ప్రకృతి యందుఁ జరాచరంబు దోఁచు, మడుఁగు . ఉ హరి. 2 58.

చం ఉడిగి మడింగి మై మఱచి యున్నతఱిన్. ఉ. హరి 6 103.

2 నమ్రతనొందు.

సీ. అడుగు లొత్తుచు నిష్ఠ మడుఁగుచు నీచత నను సరించుచు ధర్మమున .. భార. అను. 3. 291

3 వంగు.

కం. మిడికెడిఁ బెదవులు వ్రేళులు, మడిఁగెడుఁ గనుదోయి మొగిడె మా యెదురఁ గడున్ వెడవిఁక యొడలు చేసెదు, కడపల జపమునకు నేఁడు గలదో లేదో ఉ హరి 4. 44

వి. ఆకుమడుపు.

చం సురటి యొకర్తు వీవ నొకసుందరి యాకుమడుంగు లియ్య బం, ధరనిభవేణి యొర్తు నునుఁబయ్యెదఁ జక్కఁగ దిద్ద రుక్మి 5, 57

(శ. ర. పా. ముద్రి. మణుంగు)

జ. మడుఁచు, మడుపు.

మడుఁగు2 – మణుఁగు2. విశే (క మడు) పరిశుద్ధము, ధౌతము, తెల్లనిది

గీ. పలుదెఱంగుల మడుఁగుఁజీరలు పొలుపుగ, మడిఁచి మూటగఁ గట్టి ... హరి పూ, 9 12.

సీ. గడితంపునీర్కావి మడుఁగుదోవతి కటీర స్ఫురత్పీతాంబరంబు గాఁగ . . వరాహ 9 46

సీ నిద్దమైనమడుంగు నీర్కావిదోవతి కనక మేఖల తోడఁ గటి ఘటించి .. కాశీ. 1 39.

సీ కద్రూమహాదేవిగారాపుసంతతి మధుకైటభారాతి మడుఁగుఁబాన్పు ... క్రీడా 1 221

ఉ ఒత్తుగ మాంసమున్ మడుఁగుటోగిరమున్ ఘృతశర్కరాదులున్, కుత్తుకబంటిగా మెసఁగి క్రొవ్వి వధూరతితంత్రలీలలన్, మత్తిలి దేహముల్ మఱచి మాటికి బొంకు నృపాలకోటికిన్, సత్తు దలంప నెక్కడిది సంయమి నీకిటుఁ బల్కఁ బాడియే హరిశ్చ. 1 1

వి 1 పరిశుద్ధవస్త్రము.

గీ మజ్జనం బార్చి చెంగావిమడుఁగు లిచ్చి. వైజ. 4. 60.

ద్వి. మహితభక్తాళికి మడుఁగులు సేఁత, మహి నిప్డు మడివాలుమాచయ్య యనఁగ .... బస. పు 4. 74 పం.

కం. ... మడుఁగులు గట్టుచుఁ గడంగి మగువలు ప్రీతిన్ దశకు. 10. 7.

2. తెల్లని వస్త్రము, వస్త్రము

సీ వెన్నెలనిగ్గులు వెదచల్లెడుమడుంగు లందిచ్చె నొక్క పూర్ణేందువదన ... పారి· 2. 12.

గీ. ధౌతవస్త్రంబు పరగు మడుఁగు, మడత మడి చలువ యనఁగ ... ఆం. భా 2. 158.

సీ మడుఁగు మాసినసైన మగువపిఱుందు సోయగము జూపఱచిత్త మాఁక గొలుపు ఉ. హరి 1 57.

సీ. యామినిప్రాణనాయకు రాక విని వాని యడుగుల కిడినట్టి మడుఁగనంగ .

ఉ. రా. 4 160

3. పరిశుభ్రత

చం .. కదళీవ్రజంబు మడుఁగుల్ మడుఁగుల్ హిమవాలుకాప్తి వ, రిత్తె

అచలా 2 10

మడుఁగు^{3} – మడువు^{2} వి. (క. త. మడు)

1. కొలను, సరస్సు.

గీ. వెట్టదివసముల మడుఁగుల మట్టి గలఁప, బుడబుడధ్వని వెడలు బుద్బుదములందుఁ, జిలుపచిలుపని నేతులు జిడ్డుదేఱు, నేమిచెప్పుదుఁ గ్రొవ్విన యేకలములు .

మనుచ 4 17.

2. నదీమధ్యము నందలి యగాధతలము, హ్రదము

చం. .. రఘుప్రవీరు చెవులారఁగ నింతయుఁ దెల్పు నాదుమే, నున్నది చెంత గఁగమడుఁగున్నది యైనటు లయ్యెడున్ దుదిన్.

ఉ. రా. 6 282.

గీ. అడరును హ్రదసంజ్ఞ మడుఁగనంగ ...

అం. భా. 1 162.

జ. మడుఁగులువాఱు

మడుఁగు^{4} – మణుఁగు^{3} వి. 1. గుణము, రెట్టి

కం. నలిరేఁగి కలఁగి తద్బల, ములు విశ్వామిత్రు సైన్యముల కేనుమడుం, గులు పెరిఁగి ...

భార ఆది 7 107

చం. కొడుకులకంటె నయ్యనుఁగుఁ గోడలికెక్కుడు గూర్తుఁ గోడలుం, గొడుకులు సేయుభక్తి కట కోటిమడుంగులు భక్తి నాకు నె, ప్పుడుఁ దగఁ జేయుచుండు .. భార. ఉద్యో 3. 187.

కం .. ఆ, దరిణ మొనర్చిన జనులకు, వరయఁగ నది కోటిమడుఁగులై ఫల మొసఁగున్.

బ్రహ్మో 4. 5.

2. మణుఁగు, ఎనిమిదివీసెల కొలఁది

కం. పెరుమాళ్లకు నాగిన్నియ, యిరుమడుఁగుల పసిఁడి గాన్కయిడి తన కిదియే, తిరు వారాధనగాఁ గొని. సిరివరు రంగేశ్వరుని భజించుచు నుండెన్.

వై. జ. 4. 187.

మడుఁగులువాఱు అ. క్రి. (మడుఁగులు + పాఱు.) మడుఁగుగట్టు, మడుఁగులుగా నేర్పడు.

చం. అడరు నవాంబుధారలు ... ముత్తెరంగులన్ మడుఁగులువాఱి నాభికెడ మానక చొచ్చె ననుక్రమంబునన్

కు. సం. 6. 767.

మడుఁచు(డు) స. క్రి. (√మడుఁగు^{1})

1 (తమలపాకులు మొ.) మడఁతఁబెట్టు, చుట్టచుట్టు

గీ. తరుణి యొఱఁగవె వీటికాదానవేళ, గురుజనప్రాంతమునయందు గూఢవృత్తి, నాగవల్లీదళంబు నెన్నడుమఁ జీఱి, మడఁచి యందిచ్చినపుడు గో రిడుదుఁ గేల నై. ష. 8. 84.

కం. సోగ లగు వెండిఱేకుల, లాగునఁ దెలనాకు మడిఁచి లలన యొసంగన్, బాగాలుచేసి కొని . సారంగ. 2. 194.

గీ. పలుదెఱంగుల మడుఁగుఁజీరలు పొలుపుగ, మడఁచి మూటఁగఁ గట్టియుం పడరఁ గొనుచు, నరిగి .. హరి. పూ. 9 12.

ద్వి. జడలు వీడఁగఁ గళాసములు విదిల్చి, మడిఁచి చంకల నిడి మరలి చూచుచును

ద్వి. హరిశ్చ. పూ. 420 పం

సీ. ఒకట వేనలి మడ్చి యొక్క కేల ఘృతాదిగాజు టెక్కలతల్పు గడియ పుచ్చె ...

హర 7 157.

గీ. వస్త్రములు మడ్చి సూర్యమావాహయామి, యనుచుఁ గలశంబు ధూపగంధాక్షతోప, హారములఁ గొల్చి .. శ్రీరం. మా. 8. 112.

2. అణఁచు, నొక్కు

కం. .. అఖూదరి, నోరు మడఁచి తద్జ్ఞజనవిమతి చెలఁగంగన్ దశకు. 5 69.

3. మణుఁచు, వంచు.

చం. మడవక ముష్టియోగ్య మగు మధ్యముతో

నెలవంక యైనయ, ప్పుడతుక భ్రూలతా ధనువు
పట్టి మనోభవుఁడు ... నైష 5 12

మడు(ఖు)పు వ క్రి (√మడుఁగు^{1}) 1. మడఁగఁ జేయు, చంపు.

గీ . . బ్రమాన్మెకవులిరుదు, లొక్కమొగి వాంద్రఁ
బోనీక చిక్కఁబట్టి, పొడిచి యడచియు ..
మడిపి రవుడు ... అచ్చ. రా యు 180

సీ .. మడిపెఁ దునిమె ...

గీ. అడఁచెఁ జెండె ననంగఁ బొం దగు వధించె,
వనుటకు సమాఖ్యలై .. ఆం భా. ? 123

విణ 1 చలువచేసి మడఁతఁ బెట్టినది

సీ. మితి లేనికూలి చాకిత కిచ్చి కై కొను గడియ
కొక్కటి గాఁగ మడుపుఁ జీర..
శుక 2 434

2. చుట్ట, చుట్టినది.

సీ కొఱకిన మడుపుటాకులు మోవి కందిచ్చి యధ
రాధరము పంట వంటనొక్కి ...
శుక 1. 214

వి. మడఁచిన తమలపాకు చుట్ట.

సీ. కడువేగ మడుపులు గై కొనియుడిగంపు రాజీవ
ముఖి హజారమున నిల్చి . .
కువల. 3. 70

సీ. మొనపంట మడుపు వేఁడిన నీ యొసఁగ
నందుచుఁ జుఱుక్కన మోవి నొక్కువాని
ఉ రా 1 319

వ .. కెమ్మోవుల పచ్చిగంటు మాటుటకు హావ
ణించిన రవికసరవి మణుఁచుమడుపులు సగము
ముని పంటఁ గొఱికి నొక్కులెక్కులును ..
ప్రబంధ. 78

.2 మడత.

సీ. మంచులప్పల మించు మండెంగ మడుపులు
పొరలి తెట్టువ గట్టునురువు లయ్యె ..'
నైష. 6 124,

3. ధౌతవస్త్రము, మడత.

కం. ..., వలిపెపు, మడుఁగులు గట్టంగ నిచ్చె మఱి
యొక్కతె అని 5 21

ఆ. చాకివాఁడు కోక చీకాకు పడఁజేసి, మయిలఁ
బుచ్చి మంచిమడుపుఁ జేయు, బుద్ధి చెప్పు
వాఁడు గుద్దిన నే మయా, విశ్వ
వేమన 2 72

మడువ వి పుట్ట

సీ. మడువ నాఁ బుట్టిన వల్మీక మొప్పు
చుండు ఆం భా 2 8

మడువు^{1} – మడుఁగు^{1} అ. క్రి అడఁగు.

ద్వి పడియున్న పునుకలు పానపాత్రములు, మడు
వని రుధిరంబు మధురాసవంబు, శరవహ్ని
మఱుఁగు మాంసంబు కూరలును
ద్వి. భార. విరా. 4 73 పొ

వి ఉపశాంతి

ఆ అవులించు, తలయు నడరెడు నట్టయుఁ, జూచి
ప్రీతుఁ డగుచు సురవిరోధి, యచటి డింభతతికి
నాఁకలి మడువుగా, నిచ్చి యాగ్రహమున
నిట్టు లనియె. నిర్వ. 4. 40.

మడువు^{2} – మడుఁగు^{3} హ్రదము, ఏటినడుమ లోఁతు గలచోటు, కొలను.

కం అపవవజు నతిఘనలతి, కాపాశావలుల వంటఁ
గట్టించి మహా, కోపమున గంగ మడువునఁ,
ద్రోపించె సుయోధనుండు దురితకరుం డై.
భార. ఆది. 5 171.

వ నేను గంగకుఁ జని యొక్క మడువున
నీరాడుచున్నంత .. మార్క 8 179.

చం. కొడుకులుఁ దమ్ములుం గలన ఘోరపుఁ
జావులు సావఁ జూచి యొ, ట్లోడఁబడె నీదు
బుద్ధి యొడ లోముటకై నిను రాజరాజ యి,
మ్మడువున కీడ్చి తెచ్చె విధి . .
భార శల్య 2 57

కం అని చెప్పి యెల్లరాయఁడు, మునుపటిరూ
పూని యుండె మురియుచు దొరయున్. దనము
లికి దృశ్యగుల్మం, బనుమడువుపయి న్నిగుచ్చి
యట నింకించెన్. అచ్చ రా. యు. 80.

సీ. . మండువేసవి నీఁడుమడువుబోలె
కాశీ 5. 49.

జ. మడువుకొను, మడువులు గట్టు.

మడువుకొను అ. క్రి. (మడువు^{2} + కొను) మడుఁగుగా నేర్పడు, మడుఁగగు.

సీ. ఆసారవర్షంబులై స్వేదములు గ్రమ్మ మణికుట్టిమస్థలి మడువుకొనియె
కవిక 2. 126

మడువులుగట్టు అ. క్రి (√మడువు^{2}) మడువులుగా నేర్పడు, కొలఁకులుగా నేర్పడు.

వ. .. తొట్టి తొట్టి యెడనెడ మడువులు గట్టిన సజ్జకపు గొజ్జంగ నీరునందుఁ బ్రతిబింబించు నప్సరఃకాంతల వదనారవిందంబులలోపలం బడి , , భీమ. 5 120.

చం. ... నెత్తురుల్, మడువులుగట్టఁ జేసి బలు మచ్చర మెచ్చఁగ నుచ్చరింపఁగన్.
ఉ. రా. 4. 349.

మడ్డి వి. (క., త. మట్టి) 1. ఏదేని పదార్థము మఱిఁగింపఁగా నిలుచు చిక్కని సారము.

వ. . . మోలుగు మడ్డిం దోఁచి మూర కొక్కండును జేన కొక్కండునుగాఁ గుట్టిన దొల్లుటుల్లారు ఉల్లసిల్లం బల్లించిన పల్లంబులపైఁ జిల్లతైలంబును వాసవకొడుపులం బూసిన మణుంగుఁ జంద్రిక చేలలై రవణంబులు గా నెదురుగా వేడుకం జూడ వచ్చిన . ఆము. 4 35.

2. నూనె మొదలగువానిలోఁ దేరఁగా నడుగున నిలుచు పదార్థము

ఉదా నూనెమడ్డి, ఆముదపుమడ్డి మొ
విశే. 1. మూఢుఁడు (శ ర).
ఉదా : వాఁడు వట్టి మడ్డి మనుష్యుఁడు
2. మొద్దు (బ్రౌ.)
జ. మడ్డితనము.

మడ్డితనము వి. (√మడ్డి) మూర్ఖత, మొఱకుతనము (బ్రౌ.)

మడ్డు వి 1. ఒకవిధ మగు ఇనుపగుండు

కం ఇనుమున నేఁబది పలముల, నెనిమిదివ్రేళ్లాయతముగ నేర్పడ గుండై, నునుపై యుండఁగఁ జేసిన, మనమున నిది మడ్డునకుఁ బ్రమాణం బయ్యెన్. విజ్ఞా 3 118

2 ఇనుపగుండు, ఎఱ్ఱగా కాఁగిన యినుప గుండు

ఉ ఏఁ గలలోన నొం డెఱుఁగ నీవె విభుండవు సందియంబు నా, పైఁ గలదేని చూడు మని ప్రాగ్దిశ గౌతమదారజారునిన్, దాఁ గడు నమ్మఁ జేయుటకుఁ దక్కక యెత్తెడునట్టి యెఱ్ఱగాఁ, గాఁగిన మడ్డుచంద మెసఁగం గను పట్టె నినుండు నుష్ణతన్ ప్రభా 5 60

(శ. ర పా 'త్రాఁగఁగ నెత్తెడు' ముద్రి పా)

వ అగ్ని స్తంభనంబు వట్టుకొని మడ్డు దివిచిన ట్లయ్యె . . భోజరా 6 181,

ద్వి తమ్ము రే యెడసిన తమకంబుతోడ, నమ్మునిపతులకు నమ్మికల్ పుట్ట, వనదేవతలు మెచ్చ వనములఁ గ్రుంకి, కనలి మడ్డులు నాలికల నెత్తె ననఁగఁ, దుండాంతరములఁ జెందొవల బిట్టగల ఖండించు వరచక్ర కాంతులదాని.
అ. మ. క. 2 73 పా.

కం. తనయుదయమె మదిఁ గోరెడు, నను విడిచె నినుండు కల్ల నాయెడ లేకుం, డ నెఱుఁగఁ డని పూర్వాశాం, గన జగమున మడ్డువట్టుగతి శశి మెఱసెన్. ద్వా. 4. 103

3 కాఁక, అత్యుష్ణము (చి. ని., బ్రౌ.)
జ. మడ్డుకత్తి.

మడ్డుకత్తి వి. (మడ్డు) మోటకత్తి, మచ్చుకత్తి (శ. ర., బ్రౌ.)

మడ్డువు సం. వి ఉ పుం. వాద్యభేదము

మణఁగు – మడఁగు అ. క్రి. వంగు నమ్రమగు

సీ. అడుగున కొకగుణం బన హెచ్చుతగ్గులై నతి నొప్పు పృథ్వి యేనాఁటి సాధ్వి.

గీ. యనుచు నవిచిన కూరిమి నణఁగిమణఁగి, కలిమి లేమిని భర్తతోఁ గలసిమెలసి, హెచ్చుతగ్గుల నొకరీతి నెసక మెసఁగ, వెలసె విలసిత

కీర్తుల వెంగమాంబ.

కృ శకుం 1 78.

(వ్యవ ! నాచేయి మణఁగినది రేకు మణఁగ గొట్టి

నాఁడు.

జ మణత

మణత వి. (√మణఁగు) భక్ష్యవిశేషము

ఏ చంద్రకాంతంబులు మణతలు సారె

సత్తులు చలువమజ్జిగ వెళనీరు శాంతికపా

యంబు మొదలుగాఁ గల నిఖిలభక్ష్య భోజ్య

లేహ్యచూష్య పానీయాదులు ...

ప్రబంధ. 112

మణి నం వి. ఇ పుం ఇ ఈ. స్త్రీ. 1. రత్నము 2 సామాన్యభూషణము, నగ 3 రత్నము, తత్తజ్జాతియందు శ్రేష్ఠమగు వస్తువు 4 ప్రకోష్ఠము, ముంజేయి 5 నీటి కుండ, జలకుఁభము 6, మృన్మయపాత్రము 7 లింగాగ్రము 8. యోన్యగ్రము 9 అజాగళ స్తనము, మేఁకలకంఠమున వ్రేలాడెడి చన్ను 10 మౌక్తికము మొదలగునవి 11 కాష్ఠలోహాది నిష్పాద్యగులిక. 12 ఘంట (కే ని.)

మణికంఠము నం. వి అ పుం చిత్రవాజము, పాలపిట్ట (వై. ని.)

మణికట్టు – మణికట్టు మి వి. (మణి + కట్టు) క త మణికట్టు) మణిబంధము,

ద్వి పట్టఁ జూచిన మణికట్టు ఖండించి ..

బస పు. 4. 544. పం.

మణికము నం వి అ. పుం. అలింజరము, మృన్మయపాత్ర కుండ మొ. (అమరసింహుఁడు)

మణికర్ణి నం వి. ఈ స్త్రీ. కాశిలో నున్న తీర్థవిశేషము

మణికాననము నం వి. అ న. కంఠము

మణికారుఁడు నం వి. (అ ఈ అ) మణుల పని చేయువాఁడు.

వి. అ పుం. 1. తత్త్వచింతామణికర్త యగు గంగేశోపాధ్యాయుఁడు (వాచ. కల్ప)

2 వైశ్యకుండుఁడు, భర్త జీవించియుండఁగా వైశ్యస్త్రీయందు జారునివలనఁ బుట్టిన సంకర జాతివాఁడు. (వై ని.)

మణిగము - **మణివము** (శ ర.)

మణిగానసము వి. (త మణియానవమ్) సన్నసున్నపుపూఁత.

సీ ... మణిగానసములు ప్రేమ నొనర్చి గోడలఁ

జెలువారఁ గృష్ణలీలలు లిఖించి

గీ పురము రాజ్యంబు శృంగారముగ నొనర్చి,

యవనినాథుండు నదిఁ దీర్థమాడి వచ్చి.

రుక్మాం. 1 118.

మణితము నం, వి అ న. రతికాలమందు స్త్రీ చేయు నవ్యక్త ధ్వనిభేదము, రతికూజితము

మణితారకము నం వి అ. పుం. సారసపక్షి, బెగ్గురుపక్షి.

మణిదర్పణము నం వి అ పుం మణులతోఁ గట్టఁబడిన యద్దము, మణులు తాపడము చేసిన యద్దము

మణిదీపము నం వి అ. పుం. దీపముగ నుపయోగపడు మణి.

మణిద్వీపము నం వి. అ. పుం. అమృత సముద్రమునందలి ద్వీపవిశేషము.

మణిపతి నం వి. ఇ పుం బభ్రువాహనుఁడు.

మణిపుష్పకము నం. వి. అ. పుం సహదేవుని శంఖము.

మణిపూరము నం. వి. అ. పుం. (యోగ,) నాభిస్థానమం దుండు నొకనొక చక్రము.

మణిప్రవాళము నం. వి అ. పుం న. రెండు భాషలు కలిసిన కవిత్వము (శ ర)

మణిబంధము నం. వి. అ. పుం. 1 ప్రకోష్ఠము, ముంజేయి 2. మణులు కూర్చుట, తాపటము చేయుట 3. సైంధవ లవణము పుట్టు నొకానొక పర్వతము (వాచ)

మణిబీజము నం వి అ. పుం. దాడిమచెట్టు.

మణిభూమి నం. వి. ఇ. ఈ స్త్రీ 1. రత్నములగని.

2. రత్నములతోఁ గట్టిన నేల.

మణిమంథము సం. వి. అ. పుం. సైంధవలవణము పుట్టు ఒకానొక పర్వతము, మణిబంధము.
(ఈ రూపము కొందఱ మతమునఁ గలదు.)

మణిమాల సం. వి. అ. స్త్రీ. 1 రత్నహారము, మణులసరము, 2, ప్రకాశము, వెలుఁగు, 3. (రతియందలి) దంతక్షతభేదము, 4 లక్ష్మీదేవి. 5 జగతీ ఛందస్సునందలి వృత్తవిశేషము.

మణిమాల .. స్వామీ తయకారద్వలద్వముక్రి
పొసంగున్, వేమాఱు మహీభృద్విక్రాంతుల
తోడన్, భూమండలిఁ గూర్పన్ బొల్చు న్మణి
మాలల్ ... అప్ప. 4 219 పా.,

6. ప్రకృతి ఛందస్సు నందలి వృత్తవిశేషము

మణిమాల అజహ్నాత యోదధిఘృతంబు లమ్మచు
మురారిఁ గాడి రెలమిన్.

వ. ... మణిమాలయందుఁ బొసఁగ, న్సజముల్త్రి
వారము సముం బినాకివిరమంబు పొందు దన
ఁన్. అప్ప. 4. 232. పా,

మణియకాఁడు (మణియము + కాఁడు, క. మణియగార, త, మణియకారన్) గ్రామాధికారి.

గీ. మరిగి తీగుగుసఖాదికి మణియ కాండ్ర. కవని
బడికాపు నా వింత వలరుసంత ...
హంస. 2 48.

మణియము – మణివము వి. (త. మణియం క. మణియ) గ్రామాధికారము: అధికారము.

సీ త్యాగ మించుక యున్నఁ దను దాఁ బొగడఁ
జూచు మణియ మచ్చిన నూరు మాపఁ జూచు
రామలిం 25.

సీ. కొలుచువారలనోరు గొట్టి లెక్కలు వ్రాసి
హరువు మీఱఁగ మణియములు చేసి ...
శుక 3 372

కం. పాపాత్ములైనపురుషుల, కేపున మణియంబు
లిచ్చునికష్టుఁడు డు, ర్వ్యాపారం బున మది
సం, తాపింపఁ దొడంగు సంతతము వీఁ
డనఘా .. సానందో. 4. 432.

జ మణియకాఁడు.

మణియారవెల్లలు వి. బ. వస్త్రవిశేషములు

వ. జప్పడింపట్లు పచ్చపట్లు 2 చంద్వాలు 2.
పట్టగొడుగులు 2 మణియారంవెల్లలు 6 వెన్నె
చీరలు 12 బృందావ ద, శా 4 975.

మణిరంజనము సం. వి. అ. న. వర్ణపురేకు (శ. క)

మణిరాగము సం. వి. అ. పుం. రత్నముల కాంతి. న ఇంగిలీకము. (రా. ని.)

మణిరాజము సం. వి. అ. పుం. వజ్రము.

మణివకాఁడు వి. (√మణివము.) అధికారి (శ. ర.)

మణివము – మణియము వి. ఉద్యోగము, అధికారము, పూనిక, ఉద్యమము

సీ మఱి ధనాఢ్యులకును మణివంబు లీఁదగు
హితులవాకిలి గావ నిడఁగఁ దగును . .
నీతి. 55.

సీ మాగాని రాజ్యంబు మణివముద్యోగంబు
చిట్టలు చిత్రముల్ చిలుకు శరము .
ఆం. కే. 56.

కం ఏఁగె మణివంబు మానిమ, హాగహనంబు
నకు ధర్ముఁ డవమానముతో, వేగమ ధర్మసత్య
త్వరి, తాగతి యనువచన మివ్విధం బయ్యె
ననన్. నరాహ. 7. 29.

(మణిహము, ముద్రి)

జ. మణివకాఁడు

మణిశిల సం. వి. ఆ. స్త్రీ. రత్నఫలకము రత్నశిల.

మణిసరులు వి. బ. ధాన్యవిశేషము.

సీ. మణిసరుల్ మసరులు మంకెన ల్పగడంపుఁ
దీఁగెలు మడిప్రాలు దేవసరులు ..
హంస. 4. 128.

మణిసామవు సం. వి. ఉ. పుం. మేరుపర్వతము (వై. వి)

మణిసిల మి. వి. (మణి + సిల) పర్వతధాతు విశేషము (శ. ర.)

మణిసోపానము సం. వి. అ. న. బంగారు పూసలు గ్రుచ్చినహారము, చాటుకారము. (వై. ని)

మణిహము వి. వాణిజ్యస్థానము, అపణము, బజారు.

చం . వెలిచవిఁ గోరుదుండగవు వేడుకకత్తెల
నోమునోఁత గూ, బల మణిహాంబు జారులకుఁ
బండువు చీఁకటి పర్వె నుర్విరన్.
కవిక. 4 86.

మణీంద్రము సం. వి అ పుం. వజ్రము.

మణీచకము సం వి అ పుం మత్స్యరంగ పక్షి, న, చంద్రకాంతమణి (త్రి వి)

మణీచము సం వి ఆ న. 1 ముంజేయి, 2 పూవు 3 మౌక్తికము. (కే ని)

మణీవకము సం వి అ న పుష్పము, పూవు.

మణుఁగు^{1} – మడుఁగు^{1}, అ. క్రి. అడఁగు.
జ: మణుఁగుఁబువ్వులు

మణుఁగు2 – మడుఁగు^{2} వి. 1 పరిశుద్ధ వస్త్రము

కం తను వగుతడి యొత్తుమణుం, గుర నొయ్యన
మేనితడి యిగుర్పుఁగ నొత్తున్ .
నైష 6. 42.

సీ ఒఁటసి యొత్తినమణుఁ, గొందక మేన నిగ్గులు
దేఱఁ బసుపాడి జలక మాడ ఆము 1 60.

ద్వి మరమున కేతెంచి మణుఁగు లన్నియును,
గరినము ల్గాకుండ గట్టించి మడువ ..
బస పు. 4 18 పం

సీ, మణుఁ గనఁగాను బ్రమాణభేదంబును ధౌత
వస్త్రంబును దనరుచుండు
అం. భా. 3. 58

2 పరిశుద్ధి.

కం. మమకారమారునకు మి, త్రములుఁ గళత్ర
ములు నన్నదమ్ములు ననుబం, ధముల పరి
ష్వంగము ధ, ర్మమె మైకొన మణుఁగు సగము
మైలయు సగమే. పాండు. 5. 220

విజ పరిశుద్ధము

చం . మట్టెవన్నెగాఁ, గురుమణుఁ గైన పుట్ట
మును గూడఁగ దువ్వని మైల కొప్పునై,
మణుఁగిడి యింటిలోఁ బతి సమాగమమున్
మఱియింపు టొప్పగున్. పి శకుం. 4 81.

వ. .... పల్లవంబులపైఁ జిల్లత్తైలంబును వాసన
కొడుపులం బూసిన మణుంగుఁ జంద్రికచే లతె
దవణంబుగా ... ఆము 4 35.

సీ చెలువ మెచ్చఁగ నిందుచలువమణుంగు మేల్
వలువ యాచెలి కొక్క చెలువ యొసఁగె
ఇందు 6 23.

మణుఁగు3 – మడుఁగు4 వి రెట్టి

ఉ ... రాజుకుం, గొంచక దీని కేడుమణుఁ గుల్
గొని వచ్చితి మంచు నిచ్చినన్ ..
జై భా. 8. 67

గీ. నీవు జగదేకదాన దీక్షావిధాన గరుఁడ వటు
గాక వేదోక్త సరణి కంటెఁ, బది మణుఁగులు
దక్షిణ లొదవ నిచ్చి, మేదనీ నాథ దాశాశ్వ
మేధి వగుము విక్ర 5 120.

సీ. పాతకంబులఁ బంచ బంగారముగఁ జేయుఁ
గనుగొన్నమాత్ర మోక్షంబు నొసఁగుము
మ్మణ్ణు పుష్కరంబునకు నల్మణ్ణు పంపకు సిది
యనఁ దగుఁ బ్రకట మహిమ ...
పాండు, 3. 137. (మద్గు శ ర పా)

2. (త. మణుంగు) ఎనిమిది వీసెల కొలఁది.

సీ మణుఁ గనఁగాను బ్రమాణ భేదంబును ధౌత
వస్త్రంబును దనరుచుండు. ఆం. భా 3. 58.

మణుఁగుఁబువ్వు (బూ)లు వి. (√మణుఁగు త. మణుగుప్పు.) భక్ష్యవిశేషము.

వ . మోరుండలు మనోహరంబులు గారెలు
బూరెలు మండెఁగ లంగరొల్లెలు మణుఁగుఁ
బువ్వులు పేణీ లొబ్బట్టు కడియపు టట్లు.
ప్రబంధ. 112.

గీ. గారె లటిసెలు బొబ్బట్లు గరిజెకాయ, లట్లు
బూరెలు జంతికెచుట్లు మణుఁగుఁ, బూలు
వెన్నప్పములు. చెన్న. 4 358.

సీ .. మణుఁగుఁ, బూవు నాఁ గుబేర మూలము
తవరును. అం. భా. 2. 256.

మణ్ణాస. వి. (మణ్ణు + ఆస. త. మణ్ణాసై.) భూరూపమైన ఆస్తిపై ఆశ.

కం. ఉణ్ణాముల జగదంబిక, పణ్ణామల విశ్వనాథు
నారాధించెన్, మణ్ణాసయుఁ బొన్నా సయుఁ,

బెణ్ణాసయు లేనివారి పెన్నిధు లగుటన్ ...
కాళ 3 185.

మణ్ణు వి. (క. మణ్. త మణ్, మణ్ణు) మన్ను, భూమి (చూ మణ్ణాస)
జ. మణ్ణాస.

మతంగజము సం వి అ. పుం. ఏనుఁగు

మతంగము సం. వి. అ పుం. మేఘము (కల్వ.)

మతంగుఁడు సం వి అ. పుం 1, ఒకానొక ముని. 2. ఒకానొక రాక్షసుఁడు.

మతకము[1] విణ 1. కపటము, కుత్సితము.

సీ పంతశాస్త్రాన్యాయప్రచార మాచారంబు మత
కంపు మాయలమనువు తనువు .. వై జ. 2. 75.

2. మాయకలది,

చం కుతుకలు కోయు దొంగలకు ఘోరవికార
తురుష్క జాతికిన్, మతకపులంజ తొత్తులకు ...
ఇత్తురు చత్తు రంతె పో మెతుకుదొరల్ ...
(చాటు. ప్రౌ.)

1 వి. కపటము.

ద్వి మునిప్రముచ్చువలె నోరు మూసుకయున్నఁ
దనవారలకుఁ ప్రమాదము వచ్చు ననుచు, మన
సులోపల నొక్కమతకంబుఁ దలఁచి, వనితల
తోడ నవ్వనిత యి ట్లనియె.
ప్రభు లిం. 2 27. పా., 3 పం.

శం ఆఁణభోజుని మతకము, లారుక్మిణినటన
లాము రాంతకు చెయ్వుల్, చేరి కనుంగొనుచో
నె, వ్వారికిఁ గోపంబు రాదు వారిజనేత్రా.
పారి. 1.81.

2 మాయ

సీ మంథర గత వేది మతకంబు లూహించి కైక
కుఁ జెడుబుద్ధి గఱపె నకట ...
భా. రా అయో. 114.

చం మతకము లేల చాలు నిఁక మాటకొనంగ
నలుఁడ నే మహో, వ్వతి నిను వేఁడెదన్ ...
హ. వ. 2. 100. భార. అను. 2. 178.
(మతకము – తమకము, అని. భా ల. వ్యా.

3. మర్మము, గుట్టు

ద్వి ఆఁసి మీరే నాకు నానతిం డనిన, మనమున
నామాయమతక మంతయును, కనుఁగొన్న
ధన్యుండు గాన నిట్లనియె.
ప్రభు లిం. 2. 24. 6 పం.

జ మతకరి1

మతకము2 వి. సద్బుద్ధి. (చూ మతకరి2)
జ. మతకరి2.

మతకరి[1] విణ (మతకము + అరి2) మాయకల
వాఁడు మాయకలది, మాయలాఁడి

చం ఆ, మతకరి వేలుపుందపసి మమ్ముఁ దలం
పఁగ నేల యచ్చటన్. పారి 1 48.

ద్వి. మతకరి చిత్రాంగి మచ్చరంబునను సుతునిపైఁ
గపటంపుసుద్ది గల్పింప
ద్వి. శ. సా 63 పా. 3. పం.

చం సతతము బ్రహ్మశర్వ సురసంయమ
ముఖ్యుల నాత్మమాయ మో, హితులుగఁ
జేయుసామి వెలయింతిని మోహితఁ జేయ
లేక ప్రా. కృతజనునట్లు తాను దనగిన్నె
నొసంగెను బంటుకోసమై మతకరి వేశ్యమాత
వెడమాయ లజయ్యలు విష్ణుమాయకున్.
వై జ 4 5 అం భా 2 286.

మతకరి2 విణ (మతకము + అరి2) మంచిబుద్ధి
కలవాఁడు.

కం. మదిమున నామాట నమ్మి మతకరి వగుచున్.
శా. జనకకన్య న్వేగ దెప్పించి లోకైక త్రాణు
ని రాముని గనుము ...
భా. రా. సుం 447 448.

మతము సం విణ. (అ ఆ అ.)
1 తలఁపడినది, విశ్వసింపఁబడినది 2 అభి
ప్రేతము వి. అ న 1 అకూతము, ఆశ
యము 2. ఇచ్ఛ. 3. జ్ఞానము. (కే. ని.) 4
(తెనుఁగున నీక్రింది యర్థములఁ బ్రయోగ
ములు గానవచ్చు చున్నవి. వృత్తాంతము.
సమాచారము.

కం కృతవర్మా క్రూరులయను. మతమునఁ దను
తండ్రిఁ జంపి మణిరత్నంబు, శతధన్వుఁ
డపహరించినమత మంతయు సత్యభామమది
నెఱిఁగి వెసన్. వి. పు. 6. 280.

5 విధము, లాగు.

సీ ... పురూర, పునిలీల సగరులాగునఁ గార్తవీర్యు
మర్యాదను గయుక్రియ నంబరీషు, మతమున
శశిబిందుమహిమ నంగుని రేవఁ బృథునిమాడ్కి
మరుత్తవృత్తి ధాత్రిఁ బాలించు నవిభుండు
దద్విభుండు. హంస 2 42.

6 ఉపాయము

ద్వి అనుచు సారథిఁ జూచి యా పైఁడి మృగము,
మనకు లోఁబడునట్టి మతముఁ జింతించి
ద్వి. హరిశ్చ పూ 694

ఆ లోభి వానిఁ జంప లోకంబులోపల మందు
వలదు వేఱె మతము గలదు, పైక మడుగఁ
జాల భగ్గునఁ బడి చచ్చు ... వేమ 1. 38

మతల్లిక నం. విశే. ఆ. స్త్రీ ప్రశస్తము, శ్రేష్ఠము. జాతివాచక పదములోఁ గూడి సమానోత్తర పదముగానే ప్రయుక్తము
ఉదా. లతామతల్లిక.

మతాబు – మత్తాబు వి ని (శ ర)

మతి నం. వి. ఇ. స్త్రీ 1 బుద్ధి, జ్ఞానము. 2 ఇచ్ఛ కోరిక. 3. స్మృతి. (వి ని మే. ని) 4. శాకభేదము 5 విధము, రీతి తెనుఁగున నే యర్థము కావచ్చుచున్నది,

ద్వి. రోహిణిసరణి నరుంధతికరణి, స్వాహాఁగనా
గతి సావిత్రిమతిని, రతిచందనముఁ బతివ్రతనిష్ఠఁ
బొదలి, పతి యైన రఘురాము భజియించు
దాన రం. రా. సుం. 253. పా 16 పం

మతించు నం. స. క్రి. తలఁచు, ఊహించు.

చం దిరిసెపుఁబువ్వుకంటెను మతింపఁగ మెత్తన
లాలఁజిత్తముల్. పి శకుం 2. 38.

సీ. చెప్పంగఁ జూచుఁ జూచిముఖాంబుజము దెసఁద
ప్పక తాచును జెప్పనోడుఁ, బోకనిల్చు నుపా
యములు మతించు మతించి నేర్పుఁదేలేక
నిట్టూర్పు పుచ్చు ... పి శకుం 3. 237.

మతిభ్రమము నం. వి అ పుం. 1 మానసికభ్రాంతి, మనస్సు తడఁబడుట 2. పొరపాటు

మతిమంతుఁడు నం. విశే (త్ తీ. త్) తెలివిగలవాఁడు, బుద్ధిమంతుఁడు

మతియించు నం. స క్రి. తలఁచు, ఊహించు

కం వ్రతములు నుపవాసంబులు, మతియింప నిరర్థ
కములు మానవతులకున్. . పి శకుం, 4 80.

చం. తెలవకు వల్లభుండు పరదేశము వోయిన ,
ఇంటిలోఁ బతిసమాగమమున్ మతియింపు టొ
ప్పగున్. పి శకుం 4 81

మత్కము సం విశే (అ. ఆ అ) మదీయము నాసంబంధమైనది వి. అ పుం నల్లి

మత్కుణ నం. వి ఆ స్త్రీ అజాతరోమయోని. (కల్ప.) (అజాతరోమభగము గల స్త్రీ (వాచ).

మత్కుణము నం వి. అ పుం. 1 నల్లి 2 దంతములు లేని యేనుఁగు. 3. మహిషము, దున్నపోతు 4. నారికేళవృక్షము, కొబ్బరిచెట్టు న. జంఘాకవచము పిక్కమఱువు (వై ని.)

మత్కుణారి నం. వి. ఇ. పుం. భంగ, గంజాయి. (వృ వి)

మత్కుణుఁడు నం వి అ పుం గడ్డము మీసము లేని పురుషుఁడు.

మత్త నం వి. ఆ స్త్రీ. సుర. కల్లు

మత్తకాసిని నం వి ఈ. స్త్రీ ఉత్తమ స్త్రీ, అఁడుది స్త్రీ.

మత్తకాశని నం – మత్తకాశిని

మత్తకీశము నం వి. అ పుం గజము, ఏనుఁగు.

మత్తగిల్లు అ క్రి (√మత్తు.) మదించు

ఆ, మత్తగిల్లు సత్తుగిత్తతత్తడి నెక్కి, మిత్తి మొత్తి
సత్తి నత్తి బత్తిఁ, బత్తి రిడిన ముత్తిబుత్తులు
రెండును, నొత్తి గుత్తగట్టు చుండుఁ జేఁడ
నీలా. 1. 118.

మత్తమయూరము నం వి. అ పుం 1. మదించిన

నెమలి. 2 మేఘము. అ. న. (ఛంద) వృత్తభేదము, ఒకానొకవృత్తము
మత్తమయూరము. మత్తమయూరంబున కొప్పున్. నాగక్రాంతుల్ మత్యగణంబుల్ నగమొందన్
అప్ప 4 219 పా.

మత్తము సం విశే. (అ. ఆ అ) 1. మత్తెక్కినది, మదించినది

ఉదా ఐశ్వర్యమత్తము' ధనమత్తము, బలమత్తము ఇత్యాది.) 2. పిచ్చిపట్టినది, వెఱ్ఱిది 3 మదమెక్కినది, (ఏనుఁగు.) 4 గర్వించినది, 5 సంతోషపూరితము, అధిక సంతోషముగలది.

వి. అ. పుం 1 పికము, కోకిల. 2. మహిషము, దున్నపోతు 3 దుత్తూరము, ఉమ్మెత్తచెట్టు

మత్తవారణము సం వి అ న 1. మంచము, ఖట్వ, (వై ని.) 2 నిర్యూహము, గోడనుండి వెలికి ఏనుఁగుదంతమువలె ముందు మ్రానిచీల 3. మేడమీఁద కటకటాలవసారా పుం, మదించిన యేనుఁగు (కే ని). 4. ఇంటి ముంగిటి యావరణము, ప్రాంగణావరణము, 5. వక్కపొడి.

మత్తా – మత్తు వి. సం (మత్తతా.) మదము, కైపు.

గీ. నవమధూక ప్రసూన సంభవ మధువు, దలము
దప్పంగఁ ద్రావి మత్తా వహించి
శివరా 3 15

ద్వి త్రాగినరోఁజు మత్తా గొని యున్న, లాగున
నల్లనల్లన నృపుఁ గదిసి ..
ద్వి హరిశ్చ. ఉ 1399 పం.

సీ మదము రాజిలు మస్తు మత్తు మత్తా యన.
ఆం భా. 2 195,

జ. మత్తాగొను.

మత్తాగొను అ. క్రి (మత్తా + కొను) మదించు.

మ .. కహ్లారనీరేరుహా, త్పలధారాళమరంద
పానమున మత్తా గొన్నరోలంబపం, క్తులసౌభా
గ్యముతో ... వరాహ, 4. 115.

మ. అణుమధ్యాతతిమీఁద నంత విరసం బౌ చాప
మున్ సీధుపా, రణ మత్తాఁగొని ప్రోలునారి
శిఖమిత్రంబైనతేరున్వనాం, గణలుబ్ధానుగకోటిఁ
బూని వెడలంగా నిట్టి దేధర్మ మే, గుణ మే
యెక్కుడిదే బలంబు సుమనఃకోదండ నీ కెంత
యున్ వసు. 4. 41.

మత్తాబు వి (హిం మహతాబ్. మిశ్ర. గ్రా.) ఒక విధమగు బాణసంచు, (శ ర. మతాబు. వ్యవ.)

మత్తాలంబము సం. వి. అ. పుం. ప్రాంగణావరణము (కల్ప ప్రాసాదావరణము అని వాడ)

మత్తి వి 1 కామము, మరులు.

సీ మత్తికాటుకపొత్తు మరగిననుఁ గెంపుఁ
జూపులఁ గలికిమించులు నటింప ...
విక్ర 7 14.

2 అవివేకము, (చూ మత్తికాఁడు)

జ. మత్తికాఁడు.

మత్తికా(గా)ఁడు విశే. (మత్తి + కాఁడు) అజ్ఞాని, అవివేకి.

ద్వి. చిక్కెఁబో నేఁడు నాచే మత్తికాఁడు, చిక్క
ఁ బెట్టి కౌశికుని మెప్పింతు.
ద్వి హరిశ్చ ఉ, 535 పం.

గీ శక్తిలో నీవు పీలోన శక్తి యెప్పుడు, బాయ
కుందురు భాస్కర ప్రభలువోలె, నీరహస్యంబు
మదిలోన నెఱుఁగ లేక, మొత్తులాడుదు రూరక
మత్తిగాండ్రు. వరాహ. 11. 16.

2. కాముకుఁడు.

గీ. మనసు మ్రుచ్చిలి చొచ్చిన మత్తికాఁడు, వీఁడు
గొమ్మని చే సాఁచె వెలఁది యపుడు ...
ఉ హరి. 5. 149

ద్వి మలహరుకృప లేని మత్తిగాండ్రకును, కలుగు
నే లంజెఱికం బిట్లు సేయ.
బస. పు 3. 219. పం.

ద్వి. ధరణీశ వింటి గదా మత్తిగాఁడు, శంకింప
కెంతయుఁ జప్పుడు గాఁగఁ, గొంకక యింటి
లోఁ గుడుచుచున్నాఁడు
పండితా. దీక్షా. 42 పొ.

మత్తిల్లు(లు.) అ క్రి. (√మత్తు.) 1. మదించు

ఉ .. కలవా తరువాత వసుంధరాధిపో. త్తగన
విజృంభమాణ భుజదర్ప నిరంకుశ సాహస
క్రియా, మాంసల చిత్తవృత్తులయి మత్తిలి
యుండు నరాతి భూపతుల్

నైష. 1. 10 7

శ్రీ గ్రీష్మకాలంబు మత్తిలి కేకు లాడె, నింద్రగో
పంబు లిలమీఁద నెల్లఁ బొడమెఁ, జాఁగెఁ బ్రథ
మాంబువులకునై చాతకంబు, లనఁగఁ గాల
విరుద్ధ సమాఖ్య మయ్యె. కావ్యా 6. 131.

మ. మధు దైత్యాంతకు మీఁది మత్సరమునన్
మత్తిల్లి జన్మత్రయా, వధియే ప్రొద్దుఁ దదీయ
రూపగుణ దివ్యధ్యాన పారీణధీ, నిధి యాటన్
శిశుపాల భూవిభుఁడు దా నిర్ధూత సర్వాఘుఁ
డై, విధిరుద్రాదుల కందరాని పదవిన్ వే
పొందె నుర్వీశ్వరా. భాగ. 10 ఉ 799,

సీ. దర మైన లేఁబోకఁ దలిపివెన్నెలఁ గ్రోలి
దివిఁ జకోరములు మత్తిల్లి యాడ .

హార. 7 30.

2. పరవశుఁడగు.

చం తన కోకకీడు వచ్చుతఱిఁ దద్దయు సౌఖ్యము
నొందువేళలన్, మనుజుఁడు ఖేదమోదముల
మత్తిలుశే యవివేకము.

ఉ. హరిశ్చ. 1 62

మత్తు – మత్తా వి. (సం. మదః) 1. మదము

సీ మదము రాజిలు మస్తు మత్తు మత్తా యన

అం భా. 2. 195.

2. మంపు, మైకము

ఉదా. నిద్దురమత్తు

జ. మత్తగిల్లు, మత్తిల్లు, మత్తైన

మత్తుఁడు సం. విశే (అ. ఆ అ) మదించినవాఁడు,
(శ ర.)

మత్తైన – మత్తిగాఁడు విశే (√మత్తు.) కాముకుఁడు.

ద్వి. ఓరోరి బలభద్ర యోరిమైలార, మత్తైన లోఁ
బడె మన విప్రసహిత, మత్తలారులఁ బిల్వుఁ
డనునంతలోన. పండితా దీక్షా. 41

మత్యము సం వి అ న. 1 పాపటము, దున్ని
విత్తులు చల్లిన భూమిని చదునుచేసెడి సాధనము.
2. దాత్రముష్టి, కొడవలి పిడి. (కే ని.)

మత్సర సం వి. ఆ. స్త్రీ మక్షిక, ఈఁగ.

మత్సరము సం. వి ఆ. పుం 1 అసూయ ఒర్వ
లేమి 2. విరోధము, ద్వేషము. 3. గర్వము 4
లోభము, పిసినారి తనము. 5 క్రోధము. రోష
ము, 6 ఆత్మధిక్కారము.

శ్లో నిందంతి మాం సదా లోకా ధిగస్తు మమ జీవనం
ఇత్యాత్మని భవే ద్యస్తు ధిక్కార స్స చ మత్సరః
7. నిష్క్రియము. (కే. ని.)

మత్సరుఁడు సం. విశే. (అ ఆ. అ) 1. అసూయ.
గలవాఁడు. పరుల సంపత్తిచూచి యోర్వనివాఁడు
2 పిసినారి యైనవాఁడు, లోభి.

మత్స్యండి(ది) సం. వి. ఈ. స్త్రీ. సారభూతమై
ఘుటికయగు నట్లుకాఁచిన చక్కెర, కండచక్కెర.

మత్స్యకరండిక సం. వి. అ స్త్రీ. చేఁపల బుట్ట.

మత్స్యగంధ సం. వి. ఆ. స్త్రీ 1. సత్యవతి: వ్యాసు
నితల్లి. 2. నీటిపిప్పలి. 3 మత్స్యాక్షి, పొన్నగం
టికూర, 1. (వాచ కల్ప) 4 బోడతరము
(వ్య. వి) (కల్ప.)

మత్స్యగుఁడు సం వి ఉ పుం. చ్యవన మహర్షి
(వై. ని.)

మత్స్యఘంటము సం వి అ. పుం. ఒక దినుసు
చేఁపలకూర

మత్స్యఘాతి సం. వి న్. పుం జాలరి, చేఁపలను
చంపువాఁడు

మత్స్యఘాతుఁడు సం. వి. అ. పుం చేఁపలను జంపు
వాఁడు, జాలరి.

మత్స్యజీవి సం. వి న్. పుం. జాలరి. చేఁపలను బట్టి
బ్రతుకువాఁడు.

మత్స్యదేశము సం. వి. అ. పుం. మత్స్య నామక
దేశము. ఒకానొకదేశము.

మత్స్యధాని సం వి. ఈ. స్త్రీ చేఁపల బుట్ట.

మత్స్యనాశకము సం. వి. అ పుం కురరము ఒక

విధమగు పక్షి

మత్స్యపిత్త సం. వి. అ. స్త్రీ. కటుకరోహిణి. (వృ వి.)

మత్స్యపురాణము సం. వి అ. న పదునెనిమిది పురాణములలో నొకటి. మత్స్యావతారకథను ముఖ్యముగాఁ బ్రతిపాదించు పురాణము.

మత్స్యబంధనము సం. వి. అ. న చేఁపలను బట్టుకొనెడి గాలము

మత్స్యబంధని సం. వి ఈ. స్త్రీ. చేఁపల బుట్ట

మత్స్యబంధి సం. వి. న్. పుం చేఁపలను బట్టువాఁడు, జాలరి

మత్స్యబంధిని సం. వి. ఈ స్త్రీ. చేఁపల బట్ట.

మత్స్యబంధుఁడు సం వి. అ పుం చేఁపలను బట్టువాఁడు, జాలరి.

మత్స్యము సం. వి అ పుం. 1 చేఁప మీనరాశి 3. ఒకానొక పురాణము.

మత్స్యరంక(గ)ము సం. వి. అ. పుం. జలమద్గువు, ఒక జాతి నీటిపిట్ట, మీనవల్లంకి పిట్ట.

మత్స్యరాజము సం. వి. అ. పుం. 1. రోహితమత్స్యము, ఎఱ్ఱచేఁప.

మత్స్యవేధనము సం. వి. అ. న. బడిశము. చేఁపల గాలము.

మత్స్యవేధని సం వి. ఈ. స్త్రీ. బడిశము, చేఁపల గాలము. 2 జలమద్గువు.

మత్స్యాక్షి సం. వి. ఈ. స్త్రీ. 1. గండదూర్వ. (వృ వి.) 2. పొన్నగంటికూర. (వృ. వి) సోమెదకూర. (వృ. వి.) (శ. ర.)

మత్స్యాధాని సం వి. ఈ స్త్రీ. చేఁపలను బట్టువాఁడు చేఁపలను వేయుట కుపయోగించు కొనెడి బుట్ట, చేఁపలబుట్ట.

మత్స్యావతారము సం. వి. అ పుం. శ్రీ విష్ణుని దశావతారములలోను మొదటియవతారము

మత్స్యాశనము సం వి. అ పుం. చేఁపలను దినునది, మీనవల్లంకి పిట్ట.

మత్స్యోదరి సం వి. ఈ. స్త్రీ. 1. సత్యవతి. 2 కాశియందుఁగల తీర్థవిశేషము.

మత్స్యోదరీయుఁడు సం వి అ. పుం వ్యాసుఁడు సత్యవతీపుత్త్రుఁడు.

మథనము సం. విణ. (అ ఆ అ.) 1 త్రచ్చునది 2 నశింపఁజేయునది (సాధనము) వి అ. న త్రచ్చుట, చిలుకుట. 2. ధ్వంసము చేయుట. చం పుట పుం గణికారికా వృక్షము నెల్లిచెట్టు

మథి సం వి న్. పుం కవ్వము

మథించు సం. స క్రి మథనముచేయు, త్రచ్చు
(విష్ణువు) శా .. గృహీతాహీంద్రపుచ్ఛాననుం..
డై చేసేత మథింపగాఁ దొడఁగె దుగ్ధాంభోనిధిన్
భూవరా వరాహ. 7. 60

మథితము సం విణ (అ. ఆ. అ.) 1. మథింపఁబడినది 2. పీడింపఁబడినది, బాధింపఁబడినది, నశింపఁజేయఁబడినది వి అ న. నిర్జలతక్రము, నీరు కలియని మజ్జిఁగ

మథియించు సం. స. క్రి. మథించు, త్రచ్చు
ఎ. ... సౌమ్యంబు సూక్ష్మంబునైన తేజంబు
గానం బడియె నదియు మథియింపఁ దదనంత
రంబ ... వరాహ 9. 22.

మథుర సం. వి. అ స్త్రీ యమునానదీ తీరమునందు శ్రీకృష్ణుని జన్మస్థానమగు పట్టనము. (ఇది మోక్షదాయకములగు నేడు పట్టనములలో నొకటి. ఇది శత్రుఘ్నునిచేఁ గట్టింపఁ బడినది.

మథురానాథుఁడు సం వి. అ పుం. శ్రీకృష్ణుఁడు

మథురేశుఁడు సం వి అ. పుం శ్రీకృష్ణుఁడు.

మదకటుఁడు సం. వి అ పుం. షండుఁడు, నపుంసకుఁడు.

మదకరము సం విణ (అ. ఆ. అ.) మత్తు (కైపు) కలిగించునది

మదకలము సం విణ. (అ. ఆ. అ.) మదము చేత అవ్యక్తమధురమైనది. (వాక్కు.) వి. అ పుం మదపుటేనుఁగు

మదకోహలము సం. వి. అ. పుం. మదము పట్టిన యెద్దు. (వై. ని.)

మదగంధ సం. వి. అ. స్త్రీ. 1 మదిర, కల్లు. 2.

2 అతసి, అగిసె (వృ వి)

మదగంధము సం వి అ పుం సప్తచ్ఛదము, ఏడాకులయఁటి (వృ వి).

మదజలము సం వి. అ. న. మదపుటేనుఁగు యొక్క గండస్థలములు మొ నుండి స్రవించెడి స్రావము, మదోదకము.

శ్లో కరాత్కటాభ్యాం మేఢ్రాచ్చ నేత్రాభ్యాం చ మదస్రుతిః

మదట విశే (సం మదః కు మదట)

1. మదించినది, మత్తుఁడు.

సీ. మదటగాలివయాళిమాన మా యనికుమారి కలు పుష్పాడు లాదరించుకొనిరి ..

వేం పంచ 4. 129.

2. మూర్ఖుఁడు. మూర్ఖము

గీ ధర్మమున కొండుకడ కేగుదము దురాత్మ మగుడు మనుజయుఁ గనలి యమ్మదట శశము వేం పంచ 3 122

3 సోమరి, అలసుఁడు

సీ మదటతొండురు తొండు మదల మాలుగుఁ బోతు చండి సోమరి నలితిండికాఁడు, దుండు బలి యనంగఁదోఁచుఁ బ్రాల్మానిన వానిపేరై.

ఆం. భా, 3. 6

వి మత్తత (చూ మదటగొను.)

జ మదటగొను, మదటతనము

మదటగొను ఆ. క్రి (మదట + కొను) మత్తత గొను

సీ . కుదురుచన్నుబ్బల మదటఁగొనుచు

సాంబో 1. 164.

మదటతనము వి (√మదట) మూర్ఖత్వము.

సీ. అత్యుదారుని రాజు నాత్మీయకళ లిచ్చి మదిఁ గృశింపఁగఁ జేయు మదటతనము

ష. చ 2. 32.

కం ఇది నాయది నాకేళీ, సదనము నీ కిందు నిల్వఁ జనునె దురాత్మా, మదటతన ముడిగి యెంతేఁ గదలుము లెమ్మనిన దీర్ఘకర్ణుం డనియెన్.

వేం. పంచ. 3. 110.

మదన సం. వి, ఆ స్త్రీ 1 సుర, కల్లు.

మదనకంటకము సం వి అ పుం 1 మన్మథ వికారముచేఁ బుట్టిన గగుర్పాటు,

మదనకము సం. వి. అ పుం 1 దమనక వృక్షము 2 మదనము న. సిక్థకము, మైనము.

మదనకాకురవము సం. వి. అ. పుం కపోతము, పావురము

మదనకామధేనువు వి మన్మథసుఖముల నొసఁగు కామధేనువు

కం . ఆ, వ్వనిత బిగియారు [illegible] నదివ ముసు మదనకామధేనువు గాదే

ఉ. హరి. 2 80.

మదనగంధులు సం వి ఇ న బ ధాన్య విశేషము, ఒకజాతివడ్లు

సీ ఇప్పపూరాజనాలేను-గుకొమ్ముల మల్లె శ్రీగంధులు మదనగంధు, లు .

హంస 4 128.

మదనగృహము సం. వి అ న 1 యోని, ఉపస్థ. 2 (జ్యోతి) లగ్నమునుండి యేడవ స్థానము

మదనచతుర్దశి సం. వి. ఈ స్త్రీ. చైత్రశుక్ల చతుర్దశి
(ఈ దినమున మన్మథోత్సవము చేయుదురు.)

మదనచేయి మి వి. 1 మిద్దెకడ్డీ

సీ. పగడంపుముక్కులఁ బచ్చఱెక్కల నిక్కుచిలుకల మదనచేతుల ఘటిల్లు

రా. వి. 4. 85.

సీ. తను వెల్లజల్లఁ గాఁ దనయుని పక్కునఁ బొదువనిచేతులు మదనచేతులు ...

చంద్రా. 1. 53.

2 కురుజులమీఁద నుంచెడుపట్టె.

చం రవియనుదివ్వెఁ గేతువుచెఱంగున మూసి ధుతోర్ధ్వయంత్రవా, రవిరళఘర్మ హైమ కలరవాళ్ప రవోక్తుల వాంతధూపరా, జివరని శ్గవ న్మదనచేతులఁ జాతురి నెయ్యపుం గురుం, జువిదలు దార్పవిష్ణుపద మొత్తుఁబురీగృహలక్ష్మి నూత్న

నాన్ ఆము. 2 17

మదనత్రయోదశి సం వి ఈ. స్త్రీ చైత్ర శుక్లత్రయోదశి

మదనపక్షి సం వి. న్. పుం ఖంజనపక్షి, కాటుక పిట్ట.

మదనపాఠకము సం వి. అ. పుం కోకిలము, కోవెల (రా. ని)

మదనము సం వి అ పుం 1. కస్తూరీమృగ వృషణము (కే ని). 2 ఆమని, వసంత కాలము, 3 తేనెటీఁగ, 4 మయినము, 5. ఆశ్లేషవిశేషము, కౌఁగిలింతలలో నొకభేదము 6. మంగచెట్టు, 7. దుత్తూర వృక్షము, ఉమ్మెత్తచెట్టు, 8 ఖదిరవృక్షము, చండ్రచెట్టు, 9 వకుళవృక్షము, పొగడచెట్టు 10 పక్షి (వై. ని.). న మత్తు కలుగఁజేయుట, సంతోష పఱుచుట

విశే (అ ఆ. అ) 1 మత్తెక్కించునది 2. సంతోషపఱుచునది, ఉల్లాసపఱచునది

మదనరిపువు సం వి. ఉ. పుం శివుఁడు

మదనలేఖ(ము) సం వి అ. పుం. శృంగార నాయికానాయకులు పరస్పరము వ్రాసికొను జాబు.

మదనశలాక సం. వి. ఆ. స్త్రీ. 1 శారిక, గోరువంక 2 కామోద్దీపకౌషధము (మే ని.)

మదనసరులు మి వి బ. ధాన్యభేదము

వ .. గంధసరులు మద్దిగండ్రలు రేఖాములు
కాంబోదులు మదనసరులు జిలమబుడుతలు.
ప్రబంధ 112.

మదనాంకుశము సం. వి అ పుం 1. లింగము, శిశ్నము. మగగుఱి (త్రి. ని.). 2. వ్రేలిగోరు

మదనాంతకుఁడు సం. వి అ పుం. శివుఁడు.

మదనాగ్రకము సం వి. అ. పుం. వ్రీహిభేదము, కోద్రవము. అళ్లు.

మదనాయుధము సం. వి. అ. న 1 యోని, ఉపస్థ. 2. మన్మథుని యాయుధము (అందకత్తెను వర్ణించునపుడు ఇట్లు చెప్పఁబడును)

మదని సం. వి. ఈ. స్త్రీ 1. సుర, మద్యము (కే ని). 2 కస్తూరి. 3 అతిముక్తలత, బండిగురివెంద (వృ. వి). 3 (రా ని) 4. జవ్వాది పిల్లి (శ. ర)

మదను వి. గర్వము, పొగరు.

కం మదనా నీదాడికి మే, మదనా మదనాగ
యాన నలయింతురె మ, న్మదనాళీకాంబక
ముల మదనారతభక్తిశక్తి మద నాఅదనా
రా. వి 4 58

మదనుఁడు సం వి. అ పుం మన్మథుఁడు, మరుఁడు.

మదనేచ్ఛాఫలము సం వి అ న చూతవిశేషము, ఒకజాతి మామిడి (వృ. వి)

మదనోత్సవ సం. వి. ఆ స్త్రీ అప్సరస

మదబృందము సం వి. అ పుం ఏనుఁగు, కరి (వై ని).

మదమడఁగించు – మదమడఁచు మి. స క్రి. (√ మదమడఁగు.) చంపు

కం ... పాండుకుమారో, త్కరమున్ దత్సేనలన్
మదం బడఁగింతున్. భార భీష్మ. 3. 167

మదమడఁగు మి అ క్రి. (మదము + అడఁగు) బలహీనుఁడగు,

కం. మదమడఁగి యొక్కరుండును, గద చేకొని
రాజరాజు కాల్నడ నెటవో, మదిఁ దలఁచి తొలఁ
గెనుకో. భార. శల్య 2. 3.

మదమడఁచు – మదమడగించు మి స క్రి. (√. మదమడఁగు.) చంపు.

కం విమతసైన్యముల నీరీతిన్, మదమడఁచి కృష్ణ
పార్థుల, నెదురం బొడగాంచి సుయోధుఁ డిట్లని
పలికెన్ జై భా 5 58

మదమత్తకము సం వి అ. పుం ఉమ్మెత్త (వృ వి) (వై. ని).

మదము సం. వి. అ పుం. 1. ఉన్మాదము యొక్క ప్రథమావస్థ, మత్తు, మత్తత, 2. ఏనుఁగు గండస్థలమునుండి స్రవించెడి క్రొవ్వు. 3. గర్వము, దురహంకారము 4 పరమానందము, అమితసంతోషము 5. మద్యము. సుర. 6. కస్తూరి 7. శుక్రము, పురుష వీర్యము. 8. అందమగువస్తువు.

సుందరపదార్థము 9 గంధము.

మదముమీఱు మి అ క్రి. మదించు, క్రొవ్వు

కం పెకలిచి యిచ్చినఁ జాలుం, బ్రకటిత దోశ్శక్తి
బెండువడెఁ దెచ్చెద మే, మొకరొకర మె యని
దైత్య, ప్రకరమ్ములు మదము మీఱి పలుకఁగ
వించున్ . దశా 2 138.

మదమెత్తు మి అ క్రి (√. మదము) మదించు, గర్వించు

కం . తన్ను నెదిరిని, మది నెఱుఁగక నిగ్ర
హించి మద మెత్తుట యొ, వ్వదహంకారం
బొనరం, బదె పౌరుషహానిఁ దొల్లి పక్షీంద్రున
కున్. భార ఉద్యో. 3. 289.

మదయంతి సం వి ఈ స్త్రీ. ఒకజాతి మల్లె (వృ వి)

మదయిత్నువు సం విశ (ఉ.) 1. మత్తు గలిగించునది 2. సంతోషపఱచునది. ఉల్లాసకరము. 3 శౌండికుఁడు, సారాయి మొదలగునవి కాఁచువాఁడు. 4. త్రాగుబోతు, మద్యపుఁడు వి. ఉ పుం. 1. కామదేవుఁడు, మన్మథుఁడు. 2 మేఘము. న మద్యము

మదరాగము సం. వి. అ పుం. కోడి (విల్యమ్సు.)

మదరాగుఁడు సం వి అ పుం. మన్మథుఁడు (విల్యమ్సు)

మదల — మదట విశ, సోమరి

సీ మదట తోఁడోరు తొండు మదల మాలు
గుఁబోతు. అం. భా. 3. 6

మదలేఖ సం. వి. ఆ. స్త్రీ. 1. ఏనుఁగు గండస్థలములనుండి మదము కారుటవలన నేర్పడిన చాఱ. 2. (ఛంద.) ఒకానొక వృత్తము.

శ్లో . వక్సాగ స్స్యా న్మదలేఖా

మదశీ వి. (త. మదశై క మదశిగ) బాలుఁడు, బాలిక.

ద్వి. మనికులు మనికులు మ్రాన్పడి తగుల, మద
శీలు మదశీలు మత్సరింపంగ.
పండితా. పర్వ 365. పా.

మదవారి సం వి ఇ. న. మదజలము. మదపు టేనుఁగు గండస్థలములనుండి స్రవించెడి క్రొవ్వు

మధశాకము సం వి అ. పుం ఉపోదకి, పెద్దబచ్చలి (వృ. వి.)

మదశౌండికము సం వి అ. న. జాజికాయ.

మదసారము సం వి అ. పుం తూల వృక్షము. ప్రత్తి చెట్టు

మదస్థానము సం వి అ న. కల్లుపాక

మదహత్తి సం వి (సం మదహస్తి) (ప్రా. మదహత్థి) మదపుటేనుఁగు.

గీ అచటి యొక పాటిదొర మదహత్తులకును
నెత్తుగున్నలు దిక్కుల మత్తకరులు ...
పాంచా. 1 39.

(శ ర. పా మదహస్తులకును ముద్రి. పా)

విశ. శ్రేష్ఠుఁడు, శ్రేష్ఠము (ఈ యర్థమున తఱచు సమాసోత్తర పదముగా నుండును)

గీ. .. మదహత్తి యనఁగఁ, బైకడను నిల్చి
శ్రేష్ఠ మై పరగుచుండు. అం భా 3 15.

మదహస్తిని సం వి ఈ స్త్రీ మహాకరంజము, పెద్దకానుగు (వృ వి)

మదహేతువు సం. వి ఉ పుం. ధాతకి, ఆరె (వృ. వి.).

మదాంబరము సం. వి. అ పుం. ఐరావతము, ఇంద్రుని యేనుఁగు (త్రి. ని.)

మదాఢ్య సం. వి. ఆ స్త్రీ. రక్తఝుంటి, ఎఱ్ఱగోరంట (వృ వి.).

మదాఢ్యము సం. వి. అ. పుం తాఁటిచెట్టు.

మదాత్యయము సం వి. అ. పుం ఎక్కుడుగాఁ ద్రాఁగుడువలనఁ గలుగురోగము

మదామ్నాతము సం. వి. అ పుం ఏనుఁగు వీఁపుపై నుండెడి డిండిమమను వాద్యవిశేషము.

మదారము సం వి అ పుం. 1. మదపు టేనుఁగు. 2 వరాహము, అడవిపంది. 3. సుగంధద్రవ్యవిశేషము.

మదారుఁడు సం. విశ (అ. ఆ అ.) 1 కాముకుఁడు, జారుఁడు. 2. మోసగాఁడు, వంచకుఁడు. 3.

అలసుఁడు, సోమరి (కే. ని).

మదాలాపి సం. వి న్. పుం. కోయిల, కోకిలము.

మదాళించు అ. క్రి (త. మదాళి.) పుష్పించు.

సీ. సంపెఁగల్ వికసించె జాదుల్ మదాళించె
గోరంట తిలకంబు గుత్తులెత్తె.
వాల్మీ 3. 110.

మదావళము సం. వి అ. పుం ఏనుఁగు, గజము (శ ర)

మదాహ్వము సం. వి అ. పుం కస్తూరి (త్రి. ని)

మది వి (సం. మతిః - త. మది) 1. బుద్ధి.

కం. .. అమిష మని దాని, గొనఁగా మదిసమ
కట్టి ... భార. ఆది 3. 29.

చ. ముని మదిఁ వప్పి తోయి మునిముఖ్య ...
ఆము. 6. 113

2 మనస్సు.

శా. జేజే యంచు భజింతు నిష్టఫలసంసిద్ధుల్
మదిం గోరి ... నైష. 1 4

కం. గారవమున సకలకళా, పారీణుఁడ నైతిఁ
బసిఁడిపళ్లెరె మైనన్, బేరువగఁ బోటు వలె నని,
చేరితి నిను నాదుకోర్కిచింతింపు మదిన్.
విక్ర. 1. 111, మనుచ. 1 5.

ఆ. ఒప్పు హృదయసంజ్ఞ యుల్లంబు మది డెంద,
మెడఁద. మన సన.
ఆం. భా. 1. 100.

3. ఇచ్ఛ, కోరిక

గీ. అమ్మ విను మిఁక నొకయించు కంతతడవు,
నీచెలువుఁ జూడ నీ పేరు నీ తెఱంగు, నడిగి పరి
కింప మది నున్నదైన వాఁడు, రాకమును నీవు
తొలఁగుట నాకుఁ బ్రియము.
కళా. 3. 87.

కం. భూరిమితనూజునకు శా, స్త్రోరూఢిన్ నామ
కరణ మమరించుమదిన్. ఇందు. 2 12.

జ. మదికొలంకుపులుగు, మదిమది.

మది సం. వి. ఇ. ఈ. స్త్రీ. 1. చషకము (త్రాగెడి గిన్నె, పానపాత్రము.) 2. కృషి సాధనము. కృషికుపయోగించు పనిముట్టు (నాఁగలి మొ) మత్తావస్థ (కే. ని)

మదించు అ. క్రి తలఁచు.

కం. వేఁటాడ దొంగలసన్నిధి, మాటాడ మదించు
చెంచు మన్నిలకరం, బూటాడఁ జేయు నన్నిట
జూటాడనె యుఁడు నతఁడు చూచెదరె కదా.
రా. వి 3 53.

స. క్రి మదింపువేయు (ఈ యర్థమునందు కొన్నిచోట్ల మతించు అని వాడెదరు శ ర.)

మదించు సం. స. క్రి క్రొవ్వు, గర్వించు

ఉ. ఈ వాకపోటుబంటువలె నెన్ని దురుక్తులు
ప్రేలెదో రిదు, ర్భావ మదించి మున్పటినృపా
లుర యట్లనె న స్టలంచితో.
ఉ రా. 7. 126

మానిని అంత మదింపకువే యని పల్కిన నంత
మదింపకువే యనుచున్. కళా 3. 195.

మదింపు వి (√. మదించు క మదిపు. త. మ. మదిప్పు) ఇంత యని వెల మొదలగువాని నూహించుట (శ ర.).

మదికొలంకుపులుగు వి (√ మది) మానస సరోవరపక్షి, హంస. సాం ని తిర్య. 77.

మదిమది వి. (మది + మది) 1. నెమ్మది, శాంతి, నిశ్చింత

చ. మద మడగించి భూపతిసమాజము నెల్లను
నిన్నుఁ గొల్వఁ జే, యుదు నని పూని దిగ్వి
జయ మున్నతిఁ జేసి మహావిభూతితో, మదిమది
నుండ నీసుతుఁడు మంత్రులు సొబలు జూద
మార్చి సం, పద గొని యంతఁ బోవక సభఁ
ద్రుపదాత్మజు భంగపెట్టరే.
భార. ఉద్యో. 3. 280.

చం. త్రిదశులు వెట్టిసేయ నిటు దివ్యపదంబుగ
లంక నేలుచున్, మదిమది నుండలేక యొక
మానుషసత్వము గాఁ దలంచి దు, ర్మదమున
రాముపై నలిగి మాయల నమ్మహితాత్ము
దేవిఁ దె, చ్చెద నని చూచెదే ...

భా. రా, అర 2 12

చం త్రిదశపతిం జయించి జగతీతల మంతయు
నేలు జాలుఁడే, మదిమది నుండి దానవ మా
జము చేటునకై త్రిలోచనున్ గదనము వేఁడె
ఉ హరి. 5 43

2. అనాలోచనము, దూరదృష్టి లేకుండుట

కం ఎదిరికి వచ్చిన రాజ్యము, మదిమది నటు గోలు
పోయి మానము దూలం, జదు రేచె కాననము
నకు, ముదమునఁ జనుదెంచుకంటె మోసము
గలదే భా. రా యు 1292.

మదియించే సం అ. క్రి. మదించు, క్రొవ్వు

సీ. ఆద్దిరామడియించిరాడంగు లందఱఁ ఒడెయఁ
గొట్టెదనంచు గద ధరించి ..
వరాహ 11 102.

మదిర సం. వి అ. స్త్రీ. 1 మద్యము, మత్తు గలిగించు సుర. 2 ఒకదినుసు కాటుకపిట్ట 3 దుర్గ

మదిరనయన సం వి ఆ స్త్రీ మోహింపఁ జేయు కన్నులుగల స్త్రీ. స్త్రీ

మదిరము సం విశ (అ. ఆ అ) 1. మత్తు గలిగించునది. 2. సంతోషపఱుచునది, ఉల్లాస పఱుచునది. వి అ పుం. రక్తఖదిరవృక్ష భేదము, ఎఱ్ఱపువ్వులు గల చండ్ర (వృ. వి)

మదిరాక్షి సం. వి ఈ. స్త్రీ మదము కప్పిన కన్నులు గలయాడుది, ఆఁడుది (శ ర.).

మదిరాసఖము సం వి అ పుం చూతము, మామిడిచెట్టు

మదిరిణి వి. మణివిశేషము, పుష్యరాగము

సీ నిగరంపుఁ బగడంపు జిగి దొట్టు మొగముట్టు
రంగారుమదిరిణి సింగిణీలు .
ఉ. రా. 7 397

మదిష్ఠ సం వి ఆ స్త్రీ. మద్యము.

మదీయము సం. విశ. (అ. ఆ అ) నాసంబంధమైనది.

మదుగు(వు) వి. (క. త. మదగు.) చెఱువు మొ. వానినుండి నీరుపోవుమార్గము, జలస్రుతి

(వ్యవ) చెఱువులోని నీరుమదుగునుండి పాఱుచున్నది

ఉ .. శీకరపరంపరల చొదుగులు మదుగులు
గొనినఁ చిదపనగుచుఁ చిదుకుచిదుకుమ మను
రొంపులును .. భాగ 10 పూ 7. 56.

మదుపు^{1} వి ఆకుపచ్చరంగు

చగడ కంటికిగుజ్జరిమదుపులు మొదలుగఁ, గలిగిన
పలువన్నెల పుట్టజమ్ములు
కలిక. 7 195.

మదుపు^{2} వి పెట్టుబడి.

(వ్యవ) వ్యాపారము మదుపులేకున్న సాగదు

మదుము – మదుగు. వి చెఱువు మొ వాని నుండి నీరుపాఱెడి మార్గము.

(వ్యవ) మదుము లెక్కువగుటచే మాయూరి చెఱువులో నిలువ నీరులేకున్నది.

మదురు^{1} అ. క్రి కమియు, మాఁగు, మిగులఁ బండు.

స మదురంగఁ బండిన మాయూరఫలములు చెంచు
కన్యలకుచశ్రీలఁ జెనయు ...
కాశీ 1. 91.

కం ఇది చిత్రమచటిపనసల, మదిరినమద్రసఫలాళి
మధురససేవన్, ముదిమియుఁ దెవులును
నెఱుఁగక పదివేల్ సంవత్సరములు బ్రతుకుదురు
ప్రజల్. వరాహ. 10. 152.

గీ, మదురఁ బండిన దానిమ్మ ప్రమానిపండ్లు, శుక్తి
కైవడి విరిసినఁ జూచి విభుఁడు ..
తపతీ 1 86.

మదురు^{2} — మదుఱు వి గోడమీఁదికప్పు.

సీ పటికంపుఁ గంబముల్ పవడంపు బట్టెలు మఱక
తరచితముల్ మదురు లమర .
భాగ 10 ఉ. 602.

ద్వి. మందసంబులచెంత మదురుల పొంత.
పండితా దీకా. 44 పా

సీ. ... మదురు మగు లనఁ గుడ్యపాలిక లై
యొప్పు ... అః. భా. 2. 13

మదురుగోడ — పైకప్పుగలగోడ

గీ. మదురుగోడల మెఱపు వాల్మగల యొఱపుఁ.

దవర వెలుఁగొందు నాప్రోలు ధరణి యందు.
రసిక 1 36

ద్వి జాలి నాతోడ నొజ్జలు సెప్పియున్న, మాట
నీ కెఱింగించి మదురుగో డైన, దాఁటి పోయెద
నింక దాపుర మేల
ద్వి హరిశ్చ 1040 పం

మదురువు వి. (సం మదిరా.) 1. మద్యము

కం. మదురువు గొని యొడ లెఱుఁగక, మదాకుల
మనస్కులైన మానవులకు, నిం, పొదవియుఁ
బిడికిళ్లం గొని, చదియఁ బొడుచునేని యదియు
సౌఖ్యం బగునే. నృసిం. 4 68

2. మత్తు, మదము

సీ. మదురువు గొని మాఱుమలయు కారెనుఁబోతు
నొడిసి కొమ్ములు వట్టి మడఁగఁ ద్రోచి .
హరి. పూ. 4 155 , నృసిం 2 119

మదులు — మదురు వి (క. త మదిర్) గోడ మీఁదికప్పు.

ఆ. పాలె మున్నవారిపై నొల్కిబూసిద, ముందు
చల్లి పెద్దమదులు కొంత, కూలఁద్రవ్వి రాచ
కూఁతు రుండెడిమేడ, కత్తిరించినట్లు గంటు
వెట్టి. ద్వా. 10. 122. ,ఆం భా 2 13

మదోత్కట సం వి. ఆ స్త్రీ పార్వతి

మదోత్కటము సం వి. అ. పుం. 1 మత్తగజము మదపుటేనుఁగు 2. పారావతము, పావురము న., మధుమద్యము (వై ని.).

విశే (అ. ఆ అ) 1. మత్తెక్కినది, అవశ్యమైనది.

మద్గురము సం వి. అ పుం. 1 మత్స్యవిశేషము, 2. బొమ్మిడాయ 3. ఖగము, పిట్ట (వై ని.) 3. వైతాలిక స్త్రీ యందు బ్రాహ్మణునకుఁ బుట్టిన సంకీర్ణ జాతి.

మద్గువు సం. వి. ఉ పుం. 1. మద్గురము, బొమ్మిడాయ 2 జలపక్షివిశేషము, నీటికాకి. 3 వృక్షములందు చరించు జంతువిశేషము,

మద్దత్తు వి (క మద్దత్తు, హిం, మదద్.) సాహాయ్యము, తోడ్పాటు

కం అని యతఁడు వల్కఁగా నింద్రుని మొగమును
జూచి నారదుఁడు మే లింకన్, మొన
గాఁడ్రకు మద్దత్తుగ వని చేయఁగ వేల్పుటొజ్జ
నంపఁగ వలయున్ మల్లుపు 2 10.

సీ .. మద్దత్తు వెన్నాస తోడు
గీ. పాటు ... అన రాజిలు సహాయమునకు .
సాం. ని మాన. 31-

మద్ది వి (క మద్ది త మరుదు) వృక్షవిశేషము, సాలము, అర్జునము (వృ. వి.). (దీనిభేదము తెల్లమద్ది, ఇనుమద్ది, ఏఱుమద్ది, మొ.)

సీ . నిజోదరంబున దామయుతనిబద్ధ. మగునులూ
ఖలము రయం బెసఁగంగ నాకర్షించి చని మంద
గవనికెలని, జమిలి మద్దులతోడ సంరంభమునఁ
దగిలించి తాఁ దగులక లీలరెంటినడుమ గడచి
నిల్గుటయును బుడమి వగులఁ బెల్లగిలి కూలెఁ
దరువులు . . హరి. పూ. 5 243.

కం. ముద్దుల తక్కరి బిడ్డఁడు, మద్దులఁ గూల్పంగఁ
దలఁచి మసలక తా నా, మద్దికవ యున్నచో
టికి, గ్రద్దన ఱో లీడ్చు కొనుచుఁ గడఁకం జని
యెన్
భాగ. 10 పూ. 400 , పి. శకుం. 2 14.

(సా) మద్దులు మునిఁగిపాఱ వెంపళ్లు తమకెంత బాటియనుట (గొప్పవారి కసాధ్యమైనపని కొద్దివారికెట్లు సాధ్యమగు ననుట)

గీ. పిరఁస సారసాకార విహారణంబు, విష్ణునకు
నొప్పు నతనితో విగ్రహింప, దొర కొనిన వచ్చు,
మనకు మద్దులు మునింగి, పాఱ వెంపళ్లు తమ
కెంతబంటి యనుట. ఉ. హరి. 4. 124.

జ మద్దికాయలు, మద్దిగంద్రలు.

మద్దికాయలు వి. ఇ మద్ది + కాయలు. (వృత్తియందు బహువచనలోపము కూడనగు.) బాహు చెవితమ్మియందు ధరించు నొకనగ (ఇది మద్దిచెట్టు కాయనుబోలి యుండు)

సీ. వెలిదామరలఁ బోలువెడఁద గ్రాల్గన్నులు మద్ది

కాయలతోడ నుద్దివడయ ...
కాశీ 3 240

చం. తొకతొక మాటలు నొన్నసల దుంపెసలాడెడు
నుంగరంపు వెండ్రుకలును మద్దికాయలు కదుం
గదులాడఁగ ... ఇంపొదవుఁ గా సుతుభాగ్యము
తండ్రి కెంతయున్ కవిరా 2 47

చం. విడి గలమద్దికాయకద వీనుల సొంపుఘటింపఁ
దప్పుత, ప్పడుగులు వెట్టురాకొమరుఁ డాదట
దాదులు కేలువట్టఁగన్

చంద్రా 2 8

మద్దిగంద్రలు వి బ (√మద్ది) ధాన్య విశేషము

వ ... కటకసరులు రత్నసరులు జీనిసరులు రాయసరులు పచ్చదినసరులు గంధసరులు మద్దిగంద్రలు ... ప్రబంధ 112

మద్దిలియ — మద్దెలవాఁడు

వ ... పౌరాణికులకు అధ్యక్షు ఈందనకు (7) అవజీండు దాడపోజు జామెకు 6. వీరి మద్దిలియ మందెకు 4 వీరిమద్దిలియ కేదికు ... ద శా. 4 677.

మద్దిలియకారుఁడు వి మద్దెల వాయించు వాఁడు

వ. ... ఈ దేవర పూజారికు 3. పౌరాణికులుకు 4, నట్టవోజుకు 6, మద్దిలియకారుల కుకు 6. వంశకారు .. ద శా 4 663

మద్దెల వి (సం, మర్దలః ప్రా. మద్దలో. క. మద్దళె.) వాద్యవిశేషము, మృదంగము

ద్వి దిమిదిమి యనుచు మద్దెల మ్రోయుపాట,
లమర నారీమణు లాడుచందమున.
రం రా. కిష్కిం. 219 పా 17 పం

మ. అల పర్జన్యుఁడు కేకిపాత్రములగుం పాడించుచో
మేఘమండలపున్ మద్దెల గ్రుంగలేవను మరున్మా
ర్దంగికుం డర్థి నొ, త్తలలిన్ నేలకు వ్రాలుచు
న్నెగయుచుం దారాడు నత్తెల్లజ, ల్లులుఁ గెంగు
చ్చులు నద్యో ధారలును దల్లోలేంద్ర గోపం
బులున్. ఆము. 4. 92

సీ. ... మద్దెల యనఁ దగు మర్దళంబు
ఆం. భా, 1. 128.

జ. మద్దెలకాఁడు, మద్దెకొట్కు. మద్దెలరూపురిక్క. మద్దెలీఁడు

మద్దెలకాఁడు వి. (√మద్దెల) మద్దెలవాయించు వాఁడు, మార్దంగికుఁడు.

వ. ... మద్దెలకానికి 2, (వృత్తి)చే ...శా 1155

ద్వి మరుఁడు గాఁబోలు నీమద్దెలకాఁడు
ప్రభు. 2. 28 పా. 16 పం

మద్దెలకొట్కు విఱ (√మద్దెల) మద్దెల వాద్యము ననుసరించి చిందులుద్రొక్కు సామాన్య నటుఁడు

ఉ మౌరజిక ప్రయత్నమున మద్దెలకొట్కులు
ద్రొక్క నాట్యముల్ ... గంధ. 9.

మద్దెలరూపురిక్క వి (√మద్దెల) ధనిష్ఠా నక్షత్రము (శ ర.).

మద్దెలీఁడు వి. (మద్దెల) మృదంగము వాయించు వాఁడు, మార్దంగికుఁడు, మద్దెలవాఁడు.
నె. శా, 3. 1264.

మద్దెళసంచు వి. మల్లయుద్ధ విశేషము, పది రెండు దండలలో నొకటి.

వ. .. పొదలికదండ కుక్కుటపుదండ మద్దెళసంచు మొదలగు దండలును .

మల్లుపు. 3. 68.

గీ దండ యనఁగను ముష్టి యుద్ధాదిమగతి,
మించు నందున మద్దెళసంచు మొదట, కొన్ని
భేదంబులు చెలంగు నన్ని దెలుప, గ్రంథవి
స్తర భయముచేఁ గాలకంర
ఆం భా 2 209, ప్రబంధ 78

మద్యకీటము సం వి అ పుం కల్లునందు పుట్టు ఒక జాతి పురుగు

మద్యద్రుమము సం వి అ. పుం వృక్షవిశేషము, జీటిక (వృ వి.).

మద్యపుష్ప సం. వి. ఆ స్త్రీ ధాతకి, ఆరె చెట్టు. (వృ వి.).

మద్యమండము సం. వి. అ పుం సారాయి మీఁది పొంగు.

మద్యము సం. వి. అ. న. సుర, కల్లు.

మద్యలాలసము సం. వి అ. పుం. వకులము, పొగడ (వృ వి.)

మద్యవాసిని సం వి ఈ స్త్రీ ధాతకి, ఆరెచెట్టు (వృ వి).

మద్యామోదము సం వి అ పుం వకుల వృక్షము, పొగడచెట్టు.

మద్రంకరుఁడు సం విశే. (అ. ఆ. అ.) సంతోషము గలిగించువాఁడు శుభమును కలిగించువాఁడు

మద్రకారుఁడు సం. విశే. (అ ఆ అ) సంతోషము గలిగించువాఁడు, శుభమును కలిగించువాఁడు

మద్రకుఁడు సం. విశే. (అ. ఆ అ.) మద్రదేశ నివాసి.

మద్రము సం వి. అ పుం 1 ఒకానొక దేశము 2 సుఖము, ఆనందము. ౩. మంగళము, శుభము విశే (అ ఆ అ) 1. సుఖముగలది 2. శుభము గలది (కే ని)

మద్రసుత సం వి ఆ. స్త్రీ. మాద్రి, పాండురాజు రెండవభార్య

మద్రాకరణము సం వి. అ న. గొఱుగుట, భద్రాకరణము.

మద్రుఁడు సం. వి. అ. పుం మద్రదేశాధిపతి బ. మద్రదేశపుఁ బ్రజలు.

మధుక సం. వి ఆ. స్త్రీ. తిప్పతీఁగ. (శ ర)

మధుకంఠము సం. వి అ పుం కోకిలము, కోయి .

మధుకము సం. వి అ పుం. 1. ఇప్ప (వృ వి) 2 పక్షివిశేషము, నెమిలి ౩ యష్టిమధుకము (వృ. వి.). న 1. తగరము. 2. అతిమధురము, యష్టిమదుకము (వృ వి.)

మధుకరము సం. వి అ. పుం. 1. తుమ్మెద. 2 తియ్యనిమ్మ. (వృ వి) ౩ గుంటగలిజేరు (వృ. వి.).

మధుకరుఁడు సం వి అ పుం. కాముకుఁడు, జారుఁడు.

మధుకరటి సం. వి. ఈ స్త్రీ 1 తియ్యనిమ్మ (వృ. వి) 2. ఒకజాతి ఖర్జూరవృక్షము.

మధుకుఁడు సం వి అ పుం వంశావళి చదువు నొకజాతివాఁడు (వై ని)

మధుకుక్కుటి సం. వి ఈ. స్త్రీ ఉమ్మెత్త (వృ. వి)

మధుకృత్తు సం వి త్. పు. తుమ్మెద

మధుకేశటము సం. వి అ. పుం మధుకరము, తుమ్మెద (త్రి. ని.).

మధుకోశము సం వి అ పుం తేనెపట్టు.

మధుక్రమము సం వి. అ పుం పలుమాఱులు కల్లు త్రాగుట,

మధుక్షీర(క)ము సం వి. అ పుం ఖర్జూర వృక్షము.

మధుగాయనము సం. వి. అ. పుం పికము, కోకిలము,

మధుగ్రహము సం. వి అ పుం. దేవత యెదుట బలి యిచ్చిన దానిమీఁదగాని క్రిందఁగాని తేనెపోయుట.

మధుఘోషము సం వి. అ. పుం. పికము, కోకిలము

మధుచ్ఛందము సం వి. అ పుం. వ్యాఘ్రపాత్తు, పుల్లవెలఁగ (వృ వి) (వై. ని).

మధుజ సం వి అ. స్త్రీ 1 కలకండము, శర్కరాభేదము 1 భూమి.

మధుజంబీరము సం వి అ పుం ఒకదినుసు నిమ్మచెట్టు, తియ్యనిమ్మ (వృ వి). బత్తాయి నారింజ (వృ వి)

మధుజము సం వి అ న. మయినము.

మధుజిత్తు సం. వి. త్ పుం. మధు వను రాక్షసుని జయించినవాఁడు, విష్ణువు

మధుతృణము సం. వి. అ. పుం. న. చెఱకు, ఇక్షువు (వృ. వి) (త్రి. ని., వై. ని).

మధుత్రయము సం వి అ. న నేయి, తేనె, పంచదార అను మూఁడు పదార్థములు.

మధుదూతము సం. వి. అ. పుం. మామిడి చెట్టు

మధుద్రుమము సం. వి. అ. పుం. 1. మామిడి చెట్టు 2. ఇప్ప (వృ. వి).

మధుద్విట్టు సం. వి. ష్ పుం. విష్ణువు

మధుద్విషుఁడు సం — మధుద్విట్టు.

మధువిషూదనుఁడు సం వి అ పుం మధువను రాక్షసుని జంపినవాఁడు విష్ణువు

మధుపటలము సం వి అ న తేనెపట్టు

మధుపము సం వి అ పుం 1 భ్రమరము తుమ్మెద. 2 తేనెటీఁగ

మధుపర్కము సం వి అ పుం పెరుగు, నేయి, నీరు, తేనె పంచదార యనునైదు వస్తువుల సముదాయము (కన్యాదాత యింటికిఁ బెండ్లికుమారుఁడు వచ్చినప్పుడు ఆ వరునకును, గృహస్థులు అతిథికి నిచ్చెడి గౌరవ పూర్వకమగు నుపహారము

మధుపర్ణి సం వి ఈ స్త్రీ 1 నీలిచెట్టు 2 తిప్పతీఁగ 3 గంభారి, గుమ్ముడు (వృ వి)

మధుపుఁడు సం విణ (అ ఆ అ) త్రాగుబోతు, మద్యపుఁడు

మధుపుష్పము సం వి అ పుం 1 అశోకము 2 వకులవృక్షము పొగడచెట్టు, 3. దంతివృక్షము 4 శిరీషవృక్షము, దిరిసెనచెట్టు (వృ వి).

మధుప్రియుఁడు సం వి అ పుం బలరాముఁడు (త్రి. ని)

మధుఫలము సం వి అ పుం ఒక విధమగు కొబ్బరిచెట్టు (వృ. వి)

మధుఫలిక సం వి. అ స్త్రీ ఒక దినుసు ఖర్జూరపుఁజెట్టు (వృ వి)

మధుబహుల సం వి. అ. స్త్రీ మాధవీలత, పూవుగుంవెంద (వృ వి)

మధుబోలము సం. వి అ. పుం మాధుర్యము, పులుపు, ఉప్పు అను రసత్రయము కలియఁగా నేర్పడిన రసము (వై ని)

మధుమక్షిక సం. వి ఆ స్త్రీ తేనెటీఁగ (ఇది కంథరాదులలోనిది) పాండు. 4. 257

మధుమజ్జనము సం వి అ పుం అక్షోటము కొండగోఁగు

మధుమల్లి సం వి ఇ ఈ స్త్రీ మాలతీలత, జాజి (వృ వి)

మధుమస్తకము సం వి అ న తేనె గోధుమపిండి, నూనె, నెయ్యి యను పదార్థములు కలిపి చేయఁబడిన మిఠాయివస్తువు

మధుమాలకము సం — మధుబోలము (వై ని).

మధుమేహము సం వి. అ పుం. మూత్రరోగవిశేషము (శ ర)

మధుయష్టి సం వి ఇ, ఈ స్త్రీ 1 ఇక్షువు, చెఱుకు (వృ. వి), 2 యష్టిమధుకము (వృ వి).

మధుయష్టిక సం. వి. అ స్త్రీ అతిమధురము, యష్టిమధుకము

మధుర సం వి అ స్త్రీ 1 అతిమధురము, యష్టిమధుకము 2. పులికడుగు 3. పాండ్యదేశపు రాజధాని మధురానగరము 4 సదాప (వృ వి). 5 అడవి సదాప (వృ. వి) 6. ఒకజాతి మాదీఫలము 7 మేద (వృ. వి) (కై ని)

మధురకంటకము సం వి. అ పుం మత్స్యభేదము, ఒకజాతిచేఁప

మధురజంబీరము సం వి అ పుం ఒక దినుసు నిమ్మచెట్టు (వృ వి.)

మధురత్రయము సం వి అ న మధుత్రయము. తేనె, పంచదార, నేయి, యను మూఁడు మధురపదార్థములు.

మధురఫలము సం వి. అ పుం. ఒక దినుసు రేఁగు, రాజబదరము (వృ వి)

మధురము సం. విణ. (అ. ఆ అ) 1 తియ్యనిది. 2. ఇంపైనది, మనోహరమైనది 3 శోభనము వి అ పుం 1 ఎఱ్ఱచెఱుకు (వృ వి) 2. శాలి, వరి (వృ. వి.) 3 శర్కరలో నొకవిధము 4 జీలకఱ్ఱ, జీరకము. న. 1 విషము. 2. తగరము. 3. కాంజికము, పులికడుగు (కై. ని). 4. యష్టిమధుకము (వై. ని).

మధురములు సం. వి. అ. పుం. బ. ధాన్యవిశేషము.

వ. పసుపుముద్దలు, మంచివిరులు రంభచెక్కిళ్లు
చిలుకముక్కులు మధురములు చామరాలు ..
ప్రబంధ 112.

మధురస సం. వి. ఆ. స్త్రీ. 1 ద్రాక్షలత 2 చాఁగ (వృ. వి.) 3 పిన్నపాల (వృ. వి.). (శ. ర.). 4 మృగతృష్ణ, ఎండమావులు (కే.ని.).

మధురసము సం. విణ. అ. ఆ. అ. తియ్యనిది వి. అ. పుం. 1 ద్రాక్షలత, 2 ఇక్షువు, చెఱకు (వృ. వి.) 3 మాధుర్యము

మధురస్రవ సం. వి. ఆ. స్త్రీ. పిండఖర్జూరి, ముద్దఖర్జూరము (వృ. వి.).

మధురస్వనము సం. వి. అ. పుం. శంఖము.

మధురామ్లకము సం. వి. అ. పుం. 1 ఆమ్రాతకము, అంబాళము (వృ. వి.) ఒక జాతి తేనె (వై. ని.)

మధురించు సం. అ. క్రి. మధురమగు.

సీ. మదసౌరభంబులు మధురింప నెడఁజేయు గంధ
వాసనలకు గర్వమొసఁగ
భా. రా. యు. 972

(ఇట ఘ్రాణతర్పణమగు అని భావము.)

మధురిక సం. వి. ఆ. స్త్రీ. 1 మంజటి (వృ. వి.) ఆడవిసదాప (వృ. వి.) (శ. ర.)

మధురికము సం. వి. అ. పుం. 1. పీతసాలము, వేఁగిస (వృ. వి.).

మధురిపు(ఁడు) సం. వి. ఉ. పుం. మధువను రాక్షసునకు శత్రువు, విష్ణువు

మధురిమ(ము) సం. వి. న్. పుం. మాధుర్యము.

మధులగ్నము సం. వి. అ. పుం. మధుశిగ్రువు, ఎఱ్ఱమునగ (వృ. వి.).

మధులిక సం. వి. ఆ. స్త్రీ. నల్లయావాల చెట్టు (వృ. వి.).

మధులిహము సం. వి. హ్. పుం. మధుపము, తుమ్మెద (రూ. మధులిట్టు).

మధువనము సం. వి. అ. న. 1 మధువను రాక్షసుఁడు నివసించిన వనము (ఇచ్చటనే శత్రుఘ్నుఁడు మధురానగరము స్థాపించిన వాఁడు) 2 తేనెపట్టు హెచ్చుగా నుండెడు, సుగ్రీవుని వనము పుం కోకిలము, కోయిల.

మధువల్లి సం. వి. ఈ. స్త్రీ. అతిమధురము యష్టిమధుకము (వృ. వి.).

మధువాక్కు సం. వి. చ్. పుం. స్త్రీ. మధురవాక్కులుగలది కోయిల, పికము (కే. ని. వై. ని.).

మధువారము సం. వి. అ. పుం. తఱచు త్రాగుట, అతిపానము

మధువీ(బీ)జము సం. వి. అ. పుం. దాడిమవృక్షము, దానిమ్మచెట్టు.

మధువు సం. విణ. ఉ. 1. మధురము, మనోహరము, ఇంపైనది వి. ఆ. న. 1 తేనె, 2 పుష్పరసము, మకరందము, పూఁదేనె 3. ఒక విధమగు మద్యము 4 జలము 5 పంచదార 6 మాధుర్యము, తీపి 7 పాలు పుం 1 వసంతకాలము, వసంతఋతువు. 2. చైత్రమాసము 3. విష్ణునిచేఁ జంపఁబడిన యొకానొక రాక్షసుఁడు 4. ఇప్ప (వృ. వి.) (వై. ని.) 5 జీవంతి. (వృ. వి.).

మధువ్రత సం. వి. ఆ. స్త్రీ. శ్వేతగుంజ, తెల్లగురువెంద (వృ. వి.)

మధువ్రతము సం. వి. అ. పుం. 1 మధుపము, తుమ్మెద. 2 ఫలాధ్యక్షము, పాలచెట్టు.

మధుశిగ్రువు సం. వి. ఉ. పుం. ఎఱ్ఱమునగ (వృ. వి.)

మధుశిష్టము సం. వి. అ. న. మయినము.

మధుశేషము సం. వి. అ. న. మయినము

మధుశ్రవ సం. వి. ఆ. స్త్రీ. తెల్లగురిజ (వృ. వి.). (శ. ర.).

మధుశ్రేణి సం. వి. ఈ. స్త్రీ. మూర్వ, చాఁగ (వృ. వి.).

మధుష్ఠీలము సం. వి. అ. పుం. ఇప్ప (వృ. వి.)

మధుసఖుఁడు సం. వి. అ. పుం. మన్మథుఁడు. (వై. ని.)

మధుసారథి సం. వి. ఇ. పుం. మన్మథుడు (వై. ని.)

మధుసూదనము సం. వి. అ. పు. మధుపము తుమ్మెద

మధుసూదనుఁడు సం. వి. అ. పుం. విష్ణువు

మధుస్రవ సం. వి. ఆ. స్త్రీ. యష్టిమధుకము, అతిమధురము (వృ. వి.) 2 జీవంతి (వృ. వి.) పాలఘా. 3 చాగ (వృ. వి.)

మధుస్వరము సం. వి. అ. పుం. కోకిలము, కోయిల

మధూహనుఁడు సం. వి. హ్. పుం. విష్ణువు

మధూకము సం. వి. అ. పుం. ఇప్ప (వృ. వి.) 2 అతిమధురము, యష్టిమధుకము (వృ. వి.)

మధూచ్ఛిష్టము సం. వి. అ. న. మైనము

మధూత్థము సం. వి. అ. న. మైనము.

మధూత్థితము సం. వి. అ. న. మయినము.

మధూపఘ్నము సం. వి. అ. న. మధువను రాక్షసుని నివాసము, మధురానగరము.

మధూలకము సం. వి. అ. పుం. 1. నీటి యిప్ప (వృ. వి.). 2. మాధుర్యము తియ్యఁదనము. 3 మద్యము, కల్లు (వై. ని.).

మధూలము సం. వి. అ. పుం. 1. మధూకము ఇప్ప (వృ. వి.). 2 తేనె. 3. మాధుర్యము. **మధురరసము** విశే. (అ. ఆ. అ.) మధురము. తియ్యనిది (కే. ని.).

మధూలి సం. వి. ఈ. స్త్రీ. మామిడిచెట్టు, ఆమ్రవృక్షము (వృ. వి.) 2. యష్టిమధుకము. 3. ఒకదినుసు దబ్బచెట్టు (వృ. వి.)

మధూలిక సం. వి. ఆ. స్త్రీ. 1. మూర్వ, చాఁగ. 2 యష్టిమధుకము (వృ. వి.) (కే. ని.).

మధూలికము సం. వి. అ. పుం. తీపి, కారము కలిసిన రుచి (వై. ని.)

మధూళి సం. వి. ఈ. స్త్రీ. 1 కల్లు. 2 పూఁదేనె (శం.).

మధ్య సం. వి. ఆ. స్త్రీ. 1. నడిమిప్రేలు 2. లజ్జామన్మథ మధ్యస్థయు, ఉదితయౌవనయునగు స్వీయనాయిక 3 ఒకానొక ఛందస్సు

మధ్యందినము సం. వి. అ. న. 1 మధ్యాహ్నము, పట్టపగలు

మ. విను మా మధ్యమునందుఁ బ్రొద్దున శిరో
విన్యస్త పీఠాంకమై, కనక స్తంభము పుట్టుఁ
బుట్టి యునుఁ డాకాశంబుఁ బ్రాఁకెఁ గదా, నను
నాచొప్పునఁ జక్కఁగాఁ బెరిగి భానుం జేరి
మధ్యందినంబునఁ దర్పించెను ముట్టి క్రమ్మరు
నటుం బ్రొద్దున్ దిగన్ జాఱఁగన్

ద్వా. 7 118.

వ. మీకు మధ్యందినకృత్యంబు లాచరింపవలయు విజయంచేయుం డనిన.

భా. ఆశ్ర. 2, ఆ. 67.

పుం. బంధూకము, మంకెన (వృ. వి.)

మధ్యందినీయము సం. విశే. (అ. ఆ. అ.) మధ్యాహ్న సంబంధి, పట్టపగటిది

మధ్యగంధము సం. వి. అ. పుం. మామిడిచెట్టు.

మధ్యదేశము సం. వి. అ. పుం. నడిమిప్రదేశము. నడిమిచోటు 2 నడిమిదేశము, హిమవత్పర్వతమునకును వింధ్యపర్వతమునకును నడిమి నున్న దేశము

మధ్యమ సం. వి. ఆ. స్త్రీ. 1 నడిమిప్రేలు. మధ్యాంగుళి. 2 సమర్తయాడినపిల్ల. 3 తామరదుద్దు కర్ణిక. 4. మధ్యమనాయిక (కావ్యములయందు వర్ణింపఁబడు నాయికలలో నొకనాయిక), నడిప్రాయమున నున్న స్త్రీ 5. ఒకజాతి నేరేడు (వృ. వి.) 6. వాగ్భేదము. పర, పశ్యంతి, మధ్యమ, వైఖరి అనునవి వాగ్భేదములు)

మధ్యమపదము సం. వి. అ. న. సమాసమున రెండు పదములకు నడుమనుండు పదము.

మధ్యమపదలోపి సం. వి. న్. పుం. తత్పురుషసమాసభేదము (ఇందు మధ్యమ పదము లోపం

చును శాకప్రియపార్థివుఁ డనుచోట మధ్యమపదమగు ప్రియపదములోపించి శాకపార్థివుఁడు అను రూపమగును ఛాయాప్రధాన తరువు ఛాయా తరువగును)

మధ్యమపాండవుఁడు సం. వి. అ. పుం. పాండవులలో నడిమివాఁడు, అర్జునుఁడు

మధ్యమపురుషము సం. వి. అ. పుం. (వ్యాక) ప్రథమ మధ్యమోత్తమ పురుషములలో నడిమిది (నీవు, మీరు కర్తలుగాఁ గలది)

మధ్యమభృతకుఁడు సం. వి. అ. పుం. వ్యవసాయము చేయువాఁడు, కృషీవలుఁడు

శ్లో॥ ఉత్తమ శ్చాయుధీయో త్ర మధ్యమస్తు కృషీవలః, అధమో భారవాహీ స్యా దిత్యేష త్రివిధో భృతః

మధ్యమము సం. విణ. (అ. అ. అ.) 1. నడుమనున్నది.

ఉదా॥ మధ్యమ లోకపాలుఁడు, మద్యమరేఖ మొ. 2 పక్షపాతము లేనిది. వి. అ. పుం. 1. (సంగీ) సప్తస్వరములలో నైదవ స్వరము. 2 (సంగీ) ఒకానొక రాగము. 3. మృగవిశేషము. 4 మధ్యదేశము 5. (వ్యాక) మధ్యమపురుషము న. నడుము, కౌను.

మధ్యమరాత్రము సం. వి. అ. పుం. నిశీథము, అర్ధరాత్రము, నడిరేయి.

మధ్యమలోకపాలుఁడు సం. వి. అ. పుం. భూపాలుఁడు, రాజు

మధ్యమలోకము సం. వి. అ. పుం. భూలోకము

మధ్యమసంగ్రహము సం. వి. అ. పుం. పరస్త్రీకిఁ బువ్వులు మొదలగు కానుకలు పంపుటయను స్త్రీసంగ్రహరూపమని వాద భేదము. లేక, కూటయుక్తి

శ్లో॥ ప్రేషణం గంధమాల్యానాం ధూపభూషణవాససాం. ప్రలోభనం చాన్నపానై ర్మధ్యమ స్సంగ్రహ స్స్మృతః.

మధ్యమాంగులి సం. వి. ఇ. స్త్రీ. 1. నడిమి వ్రేలు

మధ్యమాహరణము సం. వి. అ. న. (గణిత) సమీకరణ భేదము

మధ్యమిక సం. వి. ఆ. స్త్రీ సమర్తాడిన పిల్ల

మధ్యము సం. విణ. (అ. ఆ. అ.) 1 మధ్యస్థమైనది నడుమనున్నది. నడిమిది. 2 పక్షమును బొందనిది, పక్షపాతము లేనిది. వి. అ. పుం. న. 1 నడుము, మధ్యభాగము 2 (సంగీ) లయవిశేషము. 3. ఒకవస్తువు యొక్క లోపలి భాగము 4 విరామము, వ్యవధానము. అవకాశము న. 1 ఖర్వము పదివేల లక్షల కోట్లు. 2 మంచుకురియు సూర్యుని మూఁడువందల కిరణములయందు హ్లాదిని యను కిరణశతకము (కే. ని.) 3 మానమున అంత్రి ప్రమాణము తగ్గిన యేనుఁగు

మధ్యముఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1 సామాన్యుఁడు, ఉత్తముఁడును అధముఁడును గానివాఁడు. (ఉత్తమాధమ మధ్యములు.) 2 నడుమఁ బుట్టినవాఁడును, పెద్దవాఁడును చిన్నవాఁడును గానివాఁడు 3 పక్షపాతము లేనివాఁడు, నిష్పక్షపాతి. పుం. నాయిక కోపించునపుడు కోపానురాగముల వెల్లడింపని నాయకుఁడు

మధ్యయవము సం. వి. అ. పుం. ఉన్మాన విశేషము, ఆఱు తెల్లయానాల యెత్తు (కల్ప)

మధ్యరాత్రము సం. వి. అ. పుం. నిశీథము, అర్ధరాత్రము, నడిరేయి.

మధ్యవర్తి సం. విణ. (న్. నీ. న్.) 1 మధ్యస్థము. నడుమ నున్నది 2. రెండు పక్షములవారు చెప్పెడి వాదము విని తీర్పు చెప్పి కార్యము నెఱవేర్చువాఁడు

మధ్యాహ్నము సం. వి. అ. పుం. మధ్యందినము, దివా భాగము యొక్క మధ్యకాలము, పట్టపగలు.

మధ్వ సం. వి. న్. పుం. 1. ఒకానొక ఋషి 2 క్రీడ 3. కాంతి. 4. శిరస్సు. 5 తృప్తి (కే. ని.)

మధ్వాధారము సం. వి. అ. పుం. మైనము

మధ్వామ్రము సం. వి. అ. పుం. ఒకదినుసు మామిడి, తియ్యమామిడి (వృ. వి.)

మధ్వాలువు సం. వి. ఉ. న. ఒకజాతి దుంప. (చూ-

ఆలుకము)

మధ్వాసవము సం. వి. అ. పుం. తేనెతోఁ జేయఁబడిన తియ్యని మద్యము

మధ్విజ సం. వి. అ. స్త్రీ. మద్యము, మత్తుగలిగించు త్రాగుడు పదార్థము

మధ్వుఁడు సం. వి. అ. పుం. మధ్వాచార్యుఁడు బ్రహ్మ సూత్రములకు ద్వైతపరముగ భాష్యము చేసినవాఁడు. ద్వైత మత స్థాపకుఁడు

మన స. ఖ. (దీనికి ప్రథమా విభక్తిలో మనము, ద్వితీయా విభక్తిలో మనలన్, తృతీయాది విభక్తులలో మనచేతన్, మనలచేతన్ మొదలగు రూపములు నగును) యుష్మదస్మదుభయార్థము. నీవును, నేనును, మీరును, మేమును నర్థమిచ్చును

ఉ. ఎన్నడు లావు గూడు మన కెన్నఁ డగున్ డిటీ
అము 9 57

గీ. అచట హితుఁ జూచి హరిసుతుం డనియె మనల,
కిచట మ్రొక్కంగఁ జన దేవుఁ డెదురువచ్చె, మునివ
చనభంగి రెండొకపనియ గాఁగఁ, దెలిపెఁ గుండిన
మునకుఁ బోవలయు మనము

ద్వి. తనమదిలోన నెంతయు సంతసించి, తనకిష్టఁ
దప్పక తరవాత మనల, ధనము చెల్లించె నెంత
టిఘనుం డనుచు . .
ద్వి పరమ. 6 481 పొ

ఒకప్పుడు 'నేను' నకు మారుగా వాడఁబడి యహంభావమును సూచించును

వ్యావ మనకంటె ధనవంతుఁ డెవ్వఁడు

మనఃప్రభువుఁడు సం. వి. అ. పుం. తలఁపుచూలి మన్మథుఁడు

మనఆపము సం. విశే. (అ. ఆ. అ.) మనస్సున కింపైనది.

మననము సం. వి. అ. న. 1. ఆలోచన, తలపోయుట 2. ధ్యానము. యోచన. 3 తెలివి, జ్ఞానము. 4. యుక్తులచేఁ బొందఁబడిన సిద్ధాంతము.

మనమాసు అ. క్రి. (√మనము) ఒప్పారు

సీ. కాలభైరవ యోగికంఠ కీలితము లై మన
మారు నవశంఖమణు లవంగ
శివవిలాసము 1

మనము వి. (సం. మనః) హృదయము రగడ
అనుచు నెమ్మది దాల్చి యలంకరించు కొని చేర
ననపిల్తు దూఱ నందఱు మనంబునఁ గోర
జయా. 5. 77.

ద్వి. ఒడ లెల్ల మన సెకా నొగిఁ జేయవయ్య,
సృష్టుఁడ యంచుఁ దలంచు వడిమనంబాః.
పండితా దీక్ష 93 పా

క. మనమున నున్నది మొగమున, గనుపట్టుం
గాన గట్టిగా మదిలోన, ఘనభావ మునికినపుడ,
ఘనభావము, మొగమునందు సుదతికి నిల్చెన్
విజ వి. 3 2.

జ మనమారు

మనము సం. వి. అ. పుం. జటామాంసి (వృ. వి.)

మనము చూ. మన.

మనవి వి. విన్నపము, విజ్ఞప్తి

ద్వి. అనుచు భయంబున నాతనితోడ, మనవిగాఁ
జెప్పిన మటి వినకున్న ...
రం. రా. బాల 81 పొ. 16 పం.

సీ. సిరికిఁ బుట్టింటి నెచ్చెలు లౌట మనవికి డాసె
నా మకరకుండలములమర ..
అము. 4 11

గీ. మనవి యుక్తితెలుంగు మీకనిన దడని నవయ
నేఁటికి రాఘవ 1 28,
(రామాయణార్థమున)

మనశ్శిల సం. వి. అ. స్త్రీ. 1 మణిశిల 2 పసుపు (వై. ని.).

మనశ్శిలము సం. వి. అ. పుం. మణిసిల.

మనస సం. వి. అ. స్త్రీ. మనసాదేవి కశ్యపుని పుత్రికయు సర్పరాజైన వాసుకియొక్క తోఁబుట్టువును జరుత్కారు వను మహర్షి యొక్క భార్యయు నగు మనసాదేవి.

మనసగు అ. క్రి. (√మనసు) కోరిక గలుగు, అపేక్ష జనించు.

సీ విను మేము ప్రాలుమాలిన దివెసుడి గాక కనిసిన రెండు గుగ్గిళ్లు గాక, తక్కిన నింత గంధ ప్రసాదము గాక మనసైన నొకవడ తునుక గాక ... విప్ర 5. 19

చం. కులమణియైన యన్నెలతకున్ .. మించె నూర్పులు మనసయ్యె వెల్మిడికిఁ బుట్టెను జాల నరోచకంబు రామా 3 94

మనసరి వి. (మనసు + అరి^{3}) మనస్వి, అభిమానవంతుఁడు.

కం అనయము నిజప్రచారం, బనయము గాకుండ నచట నతిశౌర్యమునన్, మనసరి యే కేసరి యని, మనసరి రాకొమరుమూఁక మను మనురీతిన్ రామా. 1 186

మనసించు అ. క్రి. (√మనసు) మనస్కరించు, ఇష్టమగు

ద్వి మనసింప నాస్థానమండపంబునకుఁ, జనుదెంచి యన్నకు సద్భక్తి మ్రొక్కి, యెలమి నాతఁడు చూప నర్హపీఠమున, నెలమితోఁ గూర్చుండి యేకాంత మెఱిఁగి ...

రం రా. యు 290 పొ 14 పం

కం వంచినతల యెత్తుట మన, సించక కర్పూర తిలకయింటికిఁ బోయెన్ కకు 1. 206

మనసిచ్చు అ. క్రి (√మనసు) గుట్టు చెప్పు, రహస్యమెఱిఁగించు.

కం. మనసిచ్చిన దన కోడరు, చన విచ్చినఁ బ్రజలు వెక్కసముచేయుదు రా, ట నృపతి మనసీయక కడుఁ జన వీయక మెలఁపవలయు సమ్ముఖచరులన్. కవిక 2 18

మనసిజుఁడు సం. వి అ. పుం 1. మనోభవుఁడు, మన్మథుఁడు.

మనసిడు అ. క్రి (√మనసు) వలపుగొను, ప్రేమించు

కం. ... రుచిగొని సతి దన్, బైపడనిచోట మనసిడు, పాఁపువిటుకంటె లంజబందయుఁ గలఁడే కవిక 4 115

మనసిశయుఁడు సం. వి అ. పుం. 1 మన్మథుఁడు.

మనసు వి (సం మనః) 1 చిత్తము, ఉల్లము.

కం. సాయపడి విభుని విడిచి ప, లాయనపరులైరి మనసులందుఁ దలఁకుచున్ ... హరి ఉ. 4. 31.

సీ. ఇంత నేరము చేయ నేరితి మన సొగ్గె మేటివస్తువుల నేమిట గొఱంత . . వి ప్ర 5 46

ఆ ఒప్పు హృదయసంజ్ఞ యుల్లంబు మదిడెంద, మెడఁద యెడ్ద యాద యెద మనసన .. ఆం భా 1 100.

2 అనురాగము, వలపు

సీ అమ్మక చెల్ల చోద్యము గాక నామీఁద మనసు పుట్టునె వాని కనుమృగాక్షి కువల 5 10.

కం నెట్టుకొని నరునిఁ గనుచోఁ, బట్టనమునఁ గల సమస్తభామల కహహా, యెట్టి విచిత్రమొ మనసువఁ, బుట్టినవాఁ డపుడు మనసుఁ బుట్టించెఁ జుమీ విజ. వి. 1 156

కం. ప్రీతిని హేమావతిపయి, నాతిరుచ మనసు నిలిపి యతివిరహార్తిం, జేతోజాతధనుర్భవ, శాతశరవ్రాతసార చకితాత్మకుఁ డై హంస 1 70

ద్వి. దనమణి దనపూర్వదిక్సతిమీఁద, మనసెత్తి పదపాళి మఱవక మున్న ..

పండితా పురా 88 పొ.

3 కోర్కి, అభిలాషము

కం నాకుఁ గదన్నంబులపై, నేకాలము మనసు పుట్ట దిపుడు పదార్థా, నీకము లెట్టెట్టివి పరిపాకము సేయించి తనినఁ బౌలస్త్యుండున్ ... వి పు. 3. 347.

4 తలంపు, అభిప్రాయము, ఉద్దేశము.

కం మన సెఱిఁగి హృషీకేశుఁడు, దన మనమున నిద్దురాత్ముతలఁ బొప్పదిసీ, యనుచుం బవనజు నద్దెసఁ, జనకుండఁగఁ బట్టి వీత సంభ్రమ

లీలన్ ... భార. స్త్రీ. 1 128

విశ. ఇష్టము.

చం. జనవర నందను ల్గనఁగ సంతస మందిన వారుఁ
జూడ నీ, ధనువును వీరిముచ్చట విశ్రావితసే
యకు మన్న మౌని మీ, మన సనుచు న్విదేహ
నృపమౌళి యనేకులఁ బంప వారలున్
దశా 7 199.

గీ. చదువుకొంటివి నీతిశాస్త్రంబు లెల్ల, నీ వెఱుం
గని మేరలు లేవు జగతి, నైనఁ దెలిపితి నీ మన
సయ్యె యింక, ధాత వ్రాసిన వ్రాఁతకుఁ దప్పఁ
గలదె. సారంగ 2 29.

మనసుపట్టు — మిన్నకుండు, ఊఱక యుండు.

గీ. మనసు పట్ట లేక యనిమిషకోటితో, నరిగి
యతనిఁ దాఁకి యని యొనర్చి
హరి. ఉ. 4. 204

మనసువచ్చు — నచ్చు, సమ్మతమగు.

ఆ. ... మీకు, మనసువచ్చి నన్ని దినములు సెలు
వుఁడి, చోటు నదియె మాకు శోభనంబు ...
భార. విరా. 1 206

ఆ. ఎల్లభువనములను నేలుటకైనను, నిట్టిక్రూర
కర్మ మెట్లు సేయ, వచ్చుఁ గడఁగి యెదిరి
వా రేమి సేసిన, మాఱుసేయ నాకు మనసు
రాదు ... భార. భీష్మ. 1. 185

గీ. తనదు చిన్నెలకై యానఁ దడవుసేయ, నడుగ
వచ్చిన మనసు రానట్టివారి, రట్టు గావించి ..
శుక 2 105.

మనసువిఱుగు — విముఖత నొందు, విరక్తిఁ జెందు.

వ. అని, విచారించిన నతండు మనసువిఱిగి యా
శాపజలంబులు భూనభంబులఁ జల్లిన లోకంబుల
కుపద్రవం బగు నని . వి. పు. 5 289

మనసుసొచ్చు - ప్రేమాస్పదుఁడగు.

ఉ. చుట్టఱికంబునన్ మనసుసొచ్చి ననుం గరఁగించి
వేఁడినన్, దిట్టతనంబు వో విడిచి తీవ్రరణంబు
కడంక దక్కనే, బట్టిన యాయుధంబు పెడఁ
బాసినఁ గాని వధింపఁ బోలదు .

భార. భీష్మ 1. 159.

చూ. మనసగు, మనసరి, మనసించు, మనసిచ్చు, మన
సిడు, మనసుపెట్టు, మనసు పేద

మనసుపె(వె)ట్టు అ. క్రి. (√మనసు.) వాంఛించు.
కోరు, ఇష్టపడు.

కం. కనుగొని చిత్రగ్రీవుఁ, డనఁ బరగు కపోత
భర్త యాధాన్యములం, దిన మనసు పెట్టి తన
బల, మును దానును వ్రాలి జాలమునఁ దగులు
కొనియెన్ నా. పంచ. 2. 7

గీ. ఊరుసంవాహనమునకు నుత్సహించు, ఘనని
తంబముపై నుండ మనసువెట్టు, నిమ్ననాభి
డిగ్గంగ నెమ్మి సేయుఁ, బద్మలోచన మఱి
భూపాలుకరము. నైష. 7 172.

ద్వి. మలయానిలములకు మనసు వెట్టుచును .
బస. పు. 4. 500.

ఆ. పిడికెఁడడుకు లపుడు ప్రియమున భక్షించి,
యాకుచేలునకు మహామహునకు, సకల లోక
విభవ సామ్రాజ్యము లొసంగ, మనసు వెట్టె
నంట రమాధవుండు. కుచేల. 2. 98.

మనసుపేద విశ. (√మనసు) ధైర్యము లేనిది,
ధైర్యము లేనివాఁడు, పిఱికి.

కం. వల పెక్కడ లేదా యీ, యలికుంతల తలనె
వేగెనా యేఁచ కిఁకం, జలికాలఁ ద్రోచి విడు
వుము, చెలి మిక్కిలి మనసుపేద శీతలపాదా
విజ. వి. 3. 50.

మనస్కరించు సం. స. క్రి. మనస్సు నందుంచు.

గీ. విస్తరింతు నైమిత్తికవిధులు మఱియు, నాదు
వాక్యము లెల్ల మనస్కరింపు.
మార్క. 3. 170

వ. .. దివిజులపల్కులు మనస్కరించి మఘ మద
నుండు . నృసిం. 3. 51

వ. . అవ్విరించి పల్కులు మనస్కరించి మహా
దేవుండు నిజప్రభావంబుఁ దండంబుఁ గాఁ
గల్పించి దండనీతిశాస్త్రయుం డై పరగుచుండె.
భార. శాం. 3. 118.

అ. క్రి. ఇష్టమగు
(వ్యవ.) పెద్దవారిమాటలు చిన్నవారికి మనస్కరించవు
2 సమ్మతించు, ఇష్టపడు
(వ్యవ.) వాఁడు మనస్కరించి ఆ పని చేసినాఁడు (శ. ర.).

మనస్కారము సం. వి. అ. పుం. చిత్తాభోగము; చిత్తపరపూర్ణత, సుఖదుఃఖాదులందు మనస్సునకుండు నిబ్బరము

మనస్తాపము సం. వి. అ. పుం. 1 మానసిక బాధ 2 అనుతాపము, పశ్చాత్తాపము

మనస్తాలము సం. వి. అ. పుం. దుర్గాదేవి వాహనమగు సింహము (త్రి. ని.).

మనస్తోక సం. వి. అ. స్త్రీ. దుర్గాదేవి

మనస్వి సం. విశే. (న్. నీ. న్.) 1 ప్రశస్తమైన మనస్సుగలవాఁడు.
2. విద్వాంసుఁడు వి. న్. పుం. శరభ మృగము

మనస్వినీ సం. వి. ఈ. స్త్రీ. 1. దుర్గాదేవి
2 సోముఁడను వసువు తల్లి

మనస్సంగము సం. వి. అ. పుం. మనస్సాంగత్యము మనస్సు యొక్క యనుబంధము (ఇది మన్మథావస్థలలో నొకటి)

మనస్సు సం. వి. న్. న. 1. హృదయము, ఉల్లము
2 (వేదాంత.) లింగశరీరావయవ విశేషము.
3. జీవాత్మకంటె భిన్నమగు జ్ఞాన జనక ద్రవ్యము (ఇది పరమాణువు.)
4. మణిశిల. (రూ. మనసు, మనము.)

మనాక సం. వి. ఆ. స్త్రీ 1 కరిణి ఆఁడేనుఁగు.
2 కాముకురాలు, కామిని, (వై. ని.).
3 అర్థశ్లోకము (కే. ని.).

మనాక్కరము సం. వి. అ. న. మల్లికా గంధముగల అగరువు.

మనాయి సం. వి. ఈ. స్త్రీ. మనువుయొక్క భార్య

మనాయించే సం. క్రి. (గా) హిం. (మనా) లక్ష్యపెట్టు 2. విను. 3 లోఁబడు (శ. ర.).

మనావి సం. వి. ఈ. స్త్రీ. మనువుయొక్క భార్య

మనికట్టు — మణికట్టు వి. మణిబంధము.

ద్వి. మనసారఁ నూఁకించి మఱి వ్రేయఁ దడవ, మనికట్టులకుఁ దెగి మఱి మిట్టిపడియె
పండితా. పురా. 96

మనికట్ల విఱిచియుఁ బఱిచియు ...
ఉ. హరి. 6. 108

మనికి(న్కి) వి. (తె. మన్ను హై.) బ్రతుకు, జీవనము సుఖజీవనము

సీ. ఏ నతిదీనత నేకాకి నై మను, మనికియుఁ దా
నొక మనికి యగునె ... మార్క. 7. 169.

చం. అన విని దాని కిట్టు లను నమ్మహితాత్మకుఁ
డెంత లెస్సనీ, మనికి దలంప ..
భాం. అను. 4. 321

కం. విను గర్భిణి ప్రజ బ్రతుకున, కనురూపములైన
యట్టి యాహారంబుల్, గొనుగతిఁ బతి ధరణి
ప్రజ, మనికికిఁ దగ నడచునది తమకిగాఁ దెప్పు
డున్. భార. శాం. 2. 179.

గీ. తోఁచు జీవనమ్ముగను మన్ని మనికి బ్రతుకు
బ్రదిమి యన మాతృభూత ...
ఆం. భా. 2. 226.

సీ. పెద్దకాలము మన్కి ప్రేతాత్మకత భుక్తిఁ గలు
గఁగా జముఁడు కాకమున కొసఁగె ..
ఉ. రా. 3. 152.

చం. ఓ సితమయూఖ నినుం దెలియఁగఁ గోరి
యూ, ఒక యటు చేరినంతఁ దలప్రాణము
దోఁకకువచ్చె లెక్కసే, యక దిగమ్రింగెనేని
యకటా యలరాహువు మన్కి గాంచునే
సారంగ. 2. 174.

2 ఉనికి, వర్తించుట.

కం. క్షీరోదకగతిఁ బాండవ, కౌరవు లొడఁగూడ
మనికి కార్యం బది నీ, వారసి నడపుము ..
భార. ఉద్యో. 3. 258.

(వసించుట అని శ. ర.)
3 స్థలము, చోటు

చ॰ ... లు, మన్నసికి మహీధ్రముల్ చదలు
ప్రాఁకు నటంచు క్రమించి పల్కెదు.
పసు. 2. 4.

సీ॰ ఉప్పొంగ గౌతమి యుత్తరతటమున మహనీయ
మగు పెద్ద మనికియందు.

గీ॰ స్థిరతరారామతతులు సుక్షేత్రములును, బెక్కు
లార్జించి సితకీర్తిఁ బెంపమిగిలి యఖిలజగ
దన్నదాత నా నసిఁ బరగె.
వా రా 1 33

4 ప.సె వాసస్థానము, నెలవు

చం॰ వినయముగ నీ నివాసమున కే నరుదెంచెద
నంచు నాపయిం, గనుగొన నిక్కపుం బ్రియము
గల్గిన వాఁడును బోలెఁ బల్కె యీ, మనికికి
రాకకిక్కనను మానెడుఁ గాక.
నరస 2 45

జ మనికిపట్టు

మనికితపడు అ. క్రి. (మనికితము + పడు) దుఃఖపడు

ద్వి॰ మనికితపడక నిమ్మళుండ వై యుండక, నని
మిష రాజ్యసౌఖ్యము బొందు మీవు
రం. రా. కిష్కిం 214 పొ 1 పం.

కం॰ తనపతి గానక యెంతయు, మనికితపడి వచ్చి
కామమంజరి చేరఁగాఁ, గనికరమున నక్కాంతుం,
డనలశిఖలలోనఁ జొచ్చె నవ్విధమువకున్
విక్ర 6 142.

మనికితపాటు వి. (మనికితపడు) దుఃఖపడుట,
చింతిల్లుట

ద్వి॰ మనికితపాటుతో మఱి కుందికుంది ..
విష్ణు పు. 2 ఆ. (శ ర)

మనికి(క్కి)తము వి 1 దుఃఖము, మనోవ్యధ.

కం॰ . మీగో, ధనమును మిమ్మును గాచెద,
మనికితములు మానుఁ డనుచు మదిఁ గృప
మెఱయన్,
వి పు. 250.

చ॰ ఘనజముఖీ కుచోపరినివాస సుఖోన్నతి నుర్కి
మాని నా,మనికిత మార్ప వచ్చితివి. మౌక్తిక
హారమ.
పసు 4. 102.

సీ॰ సెంజలి యనఁగ మనికితంబనఁగ డడ డడునం
డగు మనోవ్యధకు నామాఖ్యలై
ఆం. భా 1 1-7.

చం॰ అతఁడును బుత్త్రపౌత్త్రవియోగజనఁ
బుట్టిన శోకవహ్నిచే, వెతఁ బ్రాణముల్
విడువ వేడుచు నుండె నతన్న వానికిన్, మఱి
నిజముయ్యో నేని మన మన్కిత మ తియు డీఱు
నాత్మకున్, గతిఁము మాను నా ఖలనకున్
సద్గతి గల్గదు గాన నేమిటన్
ప్రబోధ [illegible]

2 ని. దేహము

కం॰ చదువులకు నొజ్జ యయి యెడఁ, బోషిలిన
నాయయ్య పాత్త్రపుఁ గూర్పఁజే, నిది నగపరి
పించెద నె, నచ్చికిలోపల నీకు నీత మనికిత
మున్నన్
యయా. . 61

చం॰ ... జడు లెల్ల మ, త్సునిశిత బాహువిక్ర
మము చూచుతలంపున గాదె తీర్చి నీ, మనికిత
మిప్పుడందుకొనుమా నిఃకారణక ముంచుఁ
బల్కినన్.
జై. భా 5 179.

3 జాలి, కరుణ.

గీ॰ వింటికొప్పునఁ జే యూఁది విన్నబోయి,యసు
రుసు రటంచుఁ గలఁగుచు నున్న వాని, చంద
మీక్షించి యువ్వ డాశాంతమతులు, మునులు
పలికిరి చే సాఁచి మనికితమున
వాల్మీకి 2. 96

జ. మనికితపడు, మనికితపాటు.

మనికి(న్కి)పట్టు వి (√మనికి) నివాసస్థానము.
నెలవు, ఉండుచోటు

గీ॰ (గోవు) .. అత్యంతదురిత, జలనిధికి నోడ
నిర్జరసద్మమునకు, ననఘ నిచ్చెన సురలకు
మనికిపట్టు.
భార అను. 3. 28.

గీ. మఱియు మేరువు పడమట నున్న నిషధాద్రి
మధ్యకూటము హరి మనికిపట్టు...
వరాహ. 10 146.

ఉ దోస్సత్వ విజృంభితుఁడు రణ శౌర్యధు
రీణుఁ డకల్మషుండు ధీ, రత్వము మన్కిపట్టు
కళా 1. 36

గీ అట్టి తెలిగట్టు మన్కిపట్టైనదిట్ట .
నీలా 1. 12,

మనికుఁడు విశే. పరవశుఁడు (ఇది యొక్క పండితారాధ్య చరిత్రమునందే గానవచ్చుచున్నది.)

ద్వి మనికుఁ బిల్చుచు మతుఁ గల్పుచును,
వినతులు సేయుచు విరతి పాయుచును ..
పండితా. పర్వ 327 పొ.

ద్వి అనుచు వెండియు మల్లికార్జునగురుఁడు
మనికుఁ డై పర్వతమహిమ నుతింప ..
పండితా పర్వ 327.

ద్వి పొనరు నిజాంతర పూజానురక్తి మనికుఁ డై
తనుఁ దాన మఱచియున్నాఁడొ .
పండితా. దీక్షా 26 పొ

ద్వి. మనికలు మనికులు బ్రమాన్వితగుల మవళీలు
మవళీలు మక్సరింపంగ ...
పండితా. పర్వ 358 పొ.

మనితము సం విశే (అ. ఆ అ) బుద్ధము, తెలియఁబడినది

మనిసి – మానిసి వి (సం. మానుషః) మనుష్యుఁడు, మనుష్యస్త్రీ

సీ. పలవు రూ పెఱుఁగదు వసుధ మర్త్యులకు నాక
రమైన మనిసిగాఁ గానుపించు ... వేణు 60.
సీ. మానిసి మనిసి నా మనుజు సామాన్యంబు.
ఆం. భా 2 103.

మనిసిల వి ఔషధములలో నుపయోగించునట్టి శిలాభేదము మణిశిల

చం మనిసిలయుం గటుత్రయము మానగు నింగు
వయున్ విళంగముల్, పనవడి నూఱి పొట్ల
ముగఁ బట్టను గట్టిగఁ గట్టి సంతతం, బును నవి
మూతిఁ జూడఁగను బోవు నిరంతర మైన పీన
సల్ ... (చి. శి., చి. ని.)

మనీకము సం. వి అ న. అంజనము, కాటుక.

మనీష సం వి ఆ. స్త్రీ తెలివి, బుద్ధి

మనీషి సం విశే. (న్ శే. న్) 1 తెలివిగలవాఁడు. 2 విద్యావంతుడు. పండితుఁడు

మనీషితము సం విశే (అ. ఆ అ) 1. ఇష్టమైనది 2 మనోహరమైనది, ఇంపైనది. 3. ఇచ్ఛ, కోరిక.

మను^{1}, అ. క్రి (దీనికి మనితివి, మంటివి, మనుదురు, మందురు, మంద్రు, మండ్రు, మనిన, మన్న మొదలగు విశేష రూపములును హల్లు పరంబగునపుడు వికల్పముగ నుత్వలోపమును జూపట్టెడి)

1 (క) జీవించు బ్రతుకు

ఉ ఆహవ భూమిలోనఁ బరమార్థము పార్థుఁడు
వైరివాహినీ, వ్యూహము ద్రచ్చుచోట మఘ
వుండును వానికి మార్కొనంగ ను, త్సాహము
సేయఁ డన్న రఘుసారు లధీరు లసాహసుల్
సిరు, త్సాహులు ద్రోహులై యెదిరిచత్తురొ
మందురొ మానవేశ్వరా . .
భార. ఆది. 8 46.

ఉ తండ్రికి నూడుపట్టక వృథాస్థితి నుండితి నింట
నిందతో, మండ్రె ..
భా రా యు 1238.

గీ ఇట్లుగా కాత్మధర్మంబు వెడల విడిచి, వర్ణ
ములు నాలుగింట నెవ్వార లైనఁ, దొలఁగఁ
ద్రొక్కినఁ బాటిల్లు దుష్టగతులు, నున్న కాలంబు
పదపడి చన్నయపుడు ..
భార అను 3 274.

(చ) జీవనముచేయు, సుఖజీవనము చేయు, హాయిగా బ్రతుకు

చం నరసురసిద్ధకింపురుష నాగనభశ్చర ముఖ్యులెల్ల
నీ, కరుణయు వేచి మండ్రు
భార. ఆది. 2. 46.

గీ. నిలిచి యాతని మననీక యలఁచువాఁడ ...
నైష 7. 118.

చం. తగిన సుపుత్త్రులం బడసి ధర్మువు దప్పక తమ్ము
నుత్తముల్, పొగడఁగ మన్మహామతులు
పొందుగతుల్ గడుఘోరనిష్ఠతోఁ, దగిలి తపంబు

సేసియును దక్షిణ లిమ్ముగ నిచ్చి యజ్ఞముల్,
నెగడఁగఁ జేసియుం బడయ నేర రపుత్త్రకు
లైన దుర్మతుల్ భార ఆది 2 149.

గీ ... అమరులింద్రు ననిశము నుపజీవించునట్లు
బంధుజనులు నిన్నుపజీవింప మనుము పేర్మి
భార సభా. 2 39

శా మాపెద్దల్ హరసంశ్రయంబునన మున్
మన్నారు . హరి ఉ 5 46

శా . నీ, రాజత్వంబునఁ బ్రక్రముల్ మనియెనో
ఁజిల్లి సత్సంతతుల్, తేజం బందెనో డిందెనో
యహిభయోద్రేకంబు తాఁ జెల్లరె .
వసు 4 27

ఉ. కాలునిదన్న నంది నయి గంటలు దన్నక
మంటి నా మహో, కాలునినంది దున్న నయి
కర్దమ మగ్నత లేక మంటి నా, హాలికు
లెన్నఁడు దెగని యారుల చేలును జౌకుమళ్లు
నుం, గాలి నేరు సాఁగి రిలఁ గల్గుపసిం గొని
పేద మున్నగన్ . అము 4. 124.

2 వృద్ధినొందు, పెరుఁగు

చం. . . హాలాం, కపదోత్థితంబులై మనునుడివోని
గర్భకలమంబులు గావె లతాంగి జంఘికల్ .
వసు 2 74.

సీ హిత బహుశ్రుత ధర్మరత శూరతాస్వపూర్వ
తల మన్ద్విజుల దుర్గముల నిలిపి ...
అము 4. 261.

3 వర్తిల్లు, నడుచుకొను

కం విను తొల్లి కృతయుగమున, మనుజులయెడ
దండనీతిమంతుండై రా, జన నొకఁడు గలిగి
యఁయుట, మనుజేశ్వర లేదు ధర్మమతి
మంద్రుతగన్ .. భార. శాం. 2. 199.

చం. ముని మనుజాసురాహిసుర ముఖ్యులు మున్న
గ సర్వజీవులం, దనవశ మర్థిఁ జేసి మనుదర్పకు
నోర్చిన వీతరాగి ... కు. సం. 1 10.

కం జనకుఁడు తాతయు భ్రాతయుఁ, దనకుల
జుఁడు తల్లియును యథాక్రమమున నీఁ,జనవరు
ఁగుదురు కన్యకు, మనమున దోషంబు లేక
మనువారైనన్ .. విజ్ఞా 1 102.

4 వర్తించు, ఉండు

కం తనధన మిది యని యూఱడి, మనఁ బరిణయ
మాదియైన మహితోత్సవముల్, గొనియాడ
నెవ్వరికి వ, చ్చునె జనపాలుండు లేనిచో నిక్క
యతన్ .. భార. శాం 2 267.

సీ కలిమితొయ్యాలి దాల్ప బలునామి పొక్కటు
మనుతమ్మి రొవేల్పుఁ గనిన తల్లి
చంద్రి 2. 34.

సీ పన్నగతల్ప సీభక్తుఁతోఁ బోత్తమని కాని
దుఃఖంబు మఱవ రాదు పరాహ 7 68.

(పొత్తుమని – పొత్తునను౦డ అని భావము ,

5 పుట్టు, జనించు

గీ. మనుమలును మనుమరాండ్రును మనఁగ వారి
పొఒగు కొన్నేండ్లు కొన్నేండ్లు సుతుఁ సుతుల,
తరతరంబును దామరతంపరైనఁ, జూచి సంసా
రసుఖములఁ జొక్క నతఁడు ..
వి. పు. 5 187

6. ఒప్పు, శోభిల్లు

సీ. భీమబాణాసనస్థేమ వార్తాప్రవర్తన మనుభవ్య
సుధన్వి .. రాఘవ 2. 29.

(భారతార్థమున)

సీ. కొండొకసపతియు గురుతర ధర్మరక్షణ శీలత
నమ్రనుగుణవిధేయ రాఘవ. 1. 74.

(రామాయణార్థమున.)

7. కృతకృత్యుఁడగు, ధన్యుఁడగు

గీ. మీరు వినుచుండఁ జెప్పెడు మేటిపదము, గంటి
మంటి మీ దయ పెంపుకతన ...
భార. స్వర్గా 83.

గీ. అలరువిల్కానితల్లికిఁ బ్రార్థితార్థ, కల్పవల్లికి
మ్రొక్కంగఁ గంటి మంటి ..
కాశీ. 3. 41.

ద్వి. కంటిని శ్రీపాదకమలంబు లేను, మంటి నిం
కేఁటికి మగుడుదు ననిన ...

ద్వి భాగ 10 3 2220.

ఇ మందలు, మందలిడుచు, మనుకువ, మనుగడ, మనుగడుపు. మనువు, మనువుప్పు. మన్ని, మన్నిగొలిపించు, మన్నిగొను

మను^{2} – మన్ను^{1} వి (త మణ్) 1 మృత్తిక, మట్టి
(హల్లు పరమగునపుడు వైకల్పికముగా నుత్వ లోపము)

క. తనమనములోన నెంతట, ననుమానము తీఱి
శుద్ధి యగు నందాకన్, మనుశౌచము చేయుట
దగు, నెపకయు. గొందియును వెదక రెన్నఁ
డుఁ బెద్దల్.

విజ్ఞా. 1 40

శా ఆకర్ణింపుము మత్సమాగమనకార్యం బష్ట
దిక్పాలకీ, లోకంబుల్ విడజించి వచ్చితివి
గళ్లుం బాళ్లు చిక్కంగ నా, లోకంబుల్ మను
బోతె నుండ మది నాలోకించి ...

వరాహ 3. 67.

మ ఆసిధారాపథితాత్మ బంధుభుజమధ్య స్వైర
నిర్వ్యవ్యపన్, మన సై పుట్టినయమ్మహా దురిత
మున్ మన్నెట్టియున్ వాజిమే, ధనమిద్ధావల
భూతిచే నుసమియున్ దప్పింపలేనైతి ...

పాండు 5. 41.

(మన్నెట్టి భూదానముచేసి యని యర్థము)
2. భూమి, నేల

సీ అదనుతోఁ జేఁపి చన్నవిసి యోషధుల మన్నొ
దవు కొండల కెల్ల బిదుక నెఱఁగె.

మనుచ 2. 11.

సముద్రవర్ణనము)

సీ మనుముద్దరాలికి మగఱాలమొలనూలు కల
వాలి చెలికాని కలరుఁదోఁట ...

చం. రా. 3 2.

జ మందల, మందలించు, మందలింపు, మనుఁబెల్లి, మనుదింగ

మను^{3} – మన్ను^{2} వి (వృత్తియందు హల్లు పరం బగునపుడు ఉత్వలోపము వైకల్పికము. ఋష్యమృగము, ఒక జాతి జింక

ఉదా మనుఁబోతు, మను బెంటి, మనుఁబిడి మొ.

జ మనుఁబిడి, మనుఁబెంటి, మనుఁబోతు మను
గొఱ్ఱె

మనుఁగు – మనువు అ (క్రి చచ్చు, మడియు.

చం నేఁడు పై, కొనియెం ఘూర్తము పతని
ఘోరశరాళి ననేక రాక్షసుల్, మనుఁగిరి వారి
మార్గాను గమ్యులు తేరు జగత్త్రయంబునన్.
అధ్యా యు 18. ఫా (శ ర పా)

మనుఁబి(న్బ)డి వి (మను^{3} - బిడ^2) స్త్రీ ఋశ్య మృగము. ఒక జాతి ఆఁడుజింక (బ మనుఁబిడులు మనుఁబిళ్లు)

ద్వి. ఒఱగు జింకలును బిట్టొఱలు మన్బిళ్లు

ద్వి హరిశ్చ పూ 606.

మ. .. సింగముల్, కడగొట్టైన్ మనుఁబిళ్లు గంతు
గొనె జింకల్ బెద్దె

సారంగ 1. 107.

సీ కనుమలుం గొనగూర్చు మనుఁబిళ్లకై దిద్దునెడ
బండపులికూన యిది నృపాల ..

చంద్రా 3 42.

సీ. .. మనుఁబోతు మనుఁబిళ్లు మన్ననంగ
ఋశ్యము దగు . ఆం భా 2 65.

(మనుఁబిళ్లు అనునది నిత్యబహువచనాంత మని ఆం భా. మతము స్త్రీ పురుషవాచకములగు మనుఁబిళ్లు, మనుఁబోతు అనువానిని ఋశ్యశబ్ద సామాన్య మనుగతముగా నుండుటంబట్టియు, పిడిపోతు శబ్దము స్త్రీపుం వాచకములగుట ప్రసిద్ధం బగుటంబట్టియు, ఆం భా కారుఁడు అట్టి భేదమును వివక్షింపక పర్యాయములుగఁ జెప్పెనని తోఁచుచున్నది)

మనుఁబెంటి వి. (మను^{3} + పెంటి) స్త్రీ. ఋశ్య మృగము, ఒక జాతి ఆఁడుజింక. (శ ర., బ్రౌ.)

మనుఁబెల్లి వి. (మను^{2} + పెల్లి) మట్టిబెత్తిక. కదళీ గర్భవర్ణనము.

సీ వల పాని వ్రాలిన యొఱఁదేఁటి వాచవి కఁడిన
మనుఁబెల్లయంద మొంద ..
కకు . 62

మనుఁబో(న్బో)తు వి (మను^{3} + పోతు) పురుష ముఖ్యమృగము, ఒకజాతి మగ జింక

సీ. . మనుఁబోతు మనుఁబిళ్లు మన్ననంగ ముఖ్య
మునగు ఆం భా 2 [illegible]

మ పులులున్ సింగములున్ . శశ, ఖలు
మన్బోతులు భల్లుకంబులును దుప్పుల్ ..
ఇందు 2 57

సీ. కారుపుల్ దిని యాము గదిసి మన్బోతులు,
కారుపోతులనైనఁ గదుమఁ జూచు ..
సారంగ 1 68

మనుకంద వి. (√మను, త మన్నహై)
1 జీవము, ప్రాణము.

చం . సింగరా, యనికడ కేగి మాఱలనెయాయ
వఁదేఱిచి తెచ్చి మల్కకున్, మనుకువనంటు చేసి
యొరిమం గడు మెచ్చులు గొన్నమేటి నే,
మని పొగడంగ వచ్చు .. యయా. 1. 51.

మనుకువనంటు — ప్రాణస్నేహితుఁడు
(వాసస్థానము అని శ ర)
2 ఉనికి, సత్త, ఉండుట.

కం దండక మనుకానకుఁ జని, యుండఁగ రావ
ణుని చెలియ లొగిఁ గలయికకై, దంటకు రా
లక్ష్మణుఁ డది, మండాడఁగ ముక్కుసెవుల మన
కువ మాన్చెన్ . యయా 2. 16

మనగ(గ్గ)డ వి (√మను) 1. బ్రదుకు. జీవనము

చం. మనుగడ దప్పు నొక్కొ మునిమాటలు గైకొ
న నైతి ... భార. శాం [illegible]

కం. అరుగుఁడు పొడువుఁడు పట్టుఁడు, పొరిగొనుఁ
డాదుర్వినీతుఁ బోనీకుఁడు మ, త్పరిభవకారికి
నజరా, మరదేహునకైనఁ గలదె మనుగడ
యెట్లున్ .. హరి. ఉ 7 187

సీ. .... పొంతఱుఁ బడినఁ ద న్నెగయకుండఁ, గప్పి
రని మానవుఁడు గలఁ గని యొవేచి, యదియ
తువ వాసి మనుగడ కగు నరేంద్ర
మార్క. 8 354.

2 సుఖజీవనము

కం వినుము విశేషించి జనన, జనితోన్నతి విప్రుఁ
డతని జనపతి వినయం, బున నడపవలయు
దానను, మనుగడ యిరువురకుఁ బ్రజకు మహా
నీయ మగున్ భార. శాం 2. 617

చం అచ్చైనఁటి నక్కఁ గూటాలునఁ డక్కఁ
బెట్టి యే, మఱి వనశ్వరం బయిన మన్గడఁ
గాంచెద నీరు సొచ్చెదన్
వేం పంచ 4 542

కం ఉడుపులకై యద్రులకై, యడుగడుగున నలఁత
వొడమ నడలుచుఁ జని రీ, పడఁతుకలు పతు
లు మనుగడ, నడఁగఁగఁ గఁ వాలభైః వాచ్చలు
సేయన్ .. కావ్యా. 1. 64

3 జీవనోపాయము, జీవిక, జీతము మొ

కం ఎనుల యెడమేలు గాంచిన, మనుగడ యగ్గ
ఱము సేసి మన్నింపుము రా, జనయజ్ఞ భృత్య
కోటిన్. భార. ఆశ్ర. 1. 64.

కం .. మనుగడ దొరకును గ్రమక్రమంబున మన
కున్ . . దశకు. 91 6.

మనుగుడుపు వి (మనువు^{1} + కుడుపు (వృత్తిని వర్ణలోపము) పెండ్లియైనపిమ్మట అల్లునకు తొలిసారి అత్తవారింటఁ జేసెడి విందు
ఉల్లైము (శ ర).

వ్యాప వారు మనుగుడుపునకు అల్లుని తీసికొని
రాలేదు

సా లంఘనాలలో మనుగుడుపు - అసమయములో
కార్యమునకై కడంగుటను దెల్పుము.

సా. మనుగుడుపులలో లంఘనాలు — తా నొకటి
తలఁచిన దైవమొకటి తలఁచె ననుటను
దెల్పును.

మనుగొ(గ్గొ)ఱ్ఱె వి (మను^{3} + గొఱ్ఱె) ఒక జాతి గొఱ్ఱె, కొండగొఱ్ఱె, రోహిషము

మ. పెసరుంగాయకు మెత్తగన్నులకునై పేటాడు

మన్గొత్తెలన్, నుసలం జూచుచు .
రా వి. 2. 65

మనుచు(న్చు) – మంచే^{2} స క్రి. (√మను^{1}.)

1 బ్రతికించు, జీవింపఁజేయు

ఆ మేలియాశ్రితు లిట్లు, మనుతు రధిపుఁ గురు
కుమారవర్య   భార. అను 1 158,

సీ మనుప లేఁడాయెనే మనుజాశనుని జీరి
యనఘ నిష్ఠాయుక్తు నాత్మభక్తు .
వసు 4 43

గీ లక్ష్మణుని మన్చి యసము దెల్లముగఁ
గనుము .   అచ్చ రా యు 403

2. అన్నవస్త్రాదు లిచ్చి కాపాడు, పోషించు

కం. ముసు పదివేవురఁ జంపుదు, నని యిచ్చిన బాస
వచ్చె నవనీశ్వర నీ, మనిచినఋణంబు తీర్చితి,
విను లా విటమీఁదఁ దఱుగువిధమై తోఁచెన్
భార భీష్మ 3. 430

సీ. అనిఁ బ్రాణ మిచ్చిన యట్టివారలవారి కెల్ల
తేజంబులు నిచ్చి మనుతె   విక్ర. 4 7

3. రక్షించు, ప్రోచు

గీ అనుచుఁ బలికిన జనపతి మనుచు వేడ్క.
దశా. 1. 146

చం. .. అచ్యుతుం, డనఘుఁ డపేతదోషుఁ డన
పాస్తగుణుం డతివాఙ్మనఃప్రవర్తనుఁడు నితాం
తభక్తికలితస్థితిఁ దన్భజియించు పుణ్యులన్,
మనుచు సమస్తసంపద సమానులఁ గాఁ బరి
కించు సత్కృపన్.   హార ఉ 4 249,

గీ శరణువొందిన రక్షింపఁ జాలి యుండి, మనుప
కుండినకంటెఁ గల్మషము గలదె
విక్ర 8 93

4 పెంచు, అభివృద్ధినొందించు.

మ. ... ఆమేనక డించి పోయె నడవిన్ గణ్వుఁడు
న న్నింత గా, మనిచెన్ సర్వము నామునీంద్రుఁ
డెఱుగున్ మద్భాగధేయంబునన్, నినుఁ గం
టిన్   భాగ 9 617.

గీ బ్రహ్మ పుట్టించు మనుచు నారాయణుండు,
వరుఁడు హరియించు భువనంబు లవసర
మున   కాశీ 3 44.

మ వంశంబు మ, న్చుసుపాయం బొక శే గణిం
తువిను మంచున్ గూర్మితో ని ట్లనున్ ...
ఉ రా 2 117

5 వర్తిలఁజేయు, ఉంచు, నిలుపు.

ఎ. చెలుపం జట్టెంఁ బ్రోచి యర్థిజనులన్ శ్రీమం
తులన్ జేసి విప్రుల భవ్యస్థితి మన్చి యాగములు
పేరుం బెంపు శోభిల్ల ని, ట్టలపుం ద్యాగము
దానమున్ నడపి నిష్ఠం బెక్కు సెల్లించి . .
భాం. శల్య 2 390

మ స్ర. . ఈ దృ, గ్జలవన్మాల్యాంగరాగాభర
ణవసన సౌభాగ్యలక్ష్మీక లై కాం, తలగత్సం
సేవలందుం దలఁపు మనుచు నుత్కంఠ
బ్రాపించి రందున్ ...
రాఘవ 2. 63

మనుజ సం వి ఆ. స్త్రీ మనుష్య స్త్రీ.

మనుజాతుఁడు సం వి. అ. పుం మనుష్యుఁడు.

మనుజాశనుఁడు సం. వి అ పుం. రాక్షసుఁడు మానిసిదిండి.

మనుజుఁడు సం వి అ పుం మనుష్యుఁడు. మానిసి.

మనుజ్యేష్ఠము సం. వి అ. పుం ఖడ్గము పట్టాకత్తి (వై ని).

మనుది(న్ది)ండి వి. (మను^{2} + తిండి) ఒకజాతి పాము, మాలుధానము, (ఉమ్మెత్తలో నుండు ముట్టుఁ బాము.) (శ. ర.) డుండుభము, ఇరుదల పాము, అని ఆం భా

సీ ... మను. దిండి యం చనఁగను డుండుభం
బగు ...   ఆం. భా. 1. 147.

సీ ఎట్టరోఁకటిబండ జెట్టి మన్దిండి మున్నగు సరీసృ
పములం దంతకంటె ...
అము. 4. 80

మనుపరి (విశే) (మనుపు + అరి^{3}) (త. మన్చి ప్పోన్.) కాపరి, రక్షకుఁడు (శ. ర.).

మనుపాల వి (త. మణ్ణాచ్చెరై) జీవంతిక, పాలకూర (వృ వి)

సీ. ... పరగు మనుపాల యనఁ బిన్నపాల యనఁ
చ, టన్న జీవంతిక ...
ఆం భా 2 63.

మనుపీనుఁగు వి (√మను) జీవచ్ఛవము, బ్రతికి యుండియుఁ బ్రయోజనములేని మనుజుఁడు.

కం తన యొడలం గలనెత్తురు, ధనహీనుని విడిచి
పోవు దారాదిసుహృ, జ్జనములు విడుచుట
యరుదే మనుపీనుఁగు నిర్ధనుండు మఱిఁ బరికిం
పన్. విక్ర 2 172

మనుపు(న్పు) – మనుచు స క్రి (√మను1) (త మన్నిప్పు.) 1. బ్రతికించు, జీవింపఁ జేయు.

గీ. అప్పు డెలుఁగులరాయనియానతిఁ గొని, గడ్డు
కొమరుఁడు మందుఁగట్టు దెచ్చి, కోఁతిమూఁ
కల మనిపె రాకొదమసింగ, ముఖును లేజాము
గా సొమ్మ దెలిసి రంత.
అచ్చ రా యు. 27

ద్వి నీవు నన్నిప్పుడు దీవించుమాత్ర, మావంత
యును నాయు వది యెక్క వగునె, మనని
వారల నీవు మనిపెదవయ్య ..
పండితా. పురా 147 పొ.

2 పోషించు, అన్నవస్త్రాదు లిచ్చి కాపాడు.

గీ ప్రకృతిభిన్నగుణంబులఁ బ్రభువుఁ బోలి, మమ్ము
దౌవారికులఁ జేసి మనుపుచోట
దశా. 3 133

3 జరుపు, సాఁగించు, ప్రవర్తిలఁజేయు

గీ. నిండు వేడుకఁ గాంచు నీనీలవేణి, కొమ్మ
కేనుంగుమొగమైనకొడుకుఁగుఱ్ఱ, నత్తయును
మామయును లేనిరిత్తయింట, మనువు మని
పెడు నీయింతి మగనితోఁడ .
హర 3 25

మ. అనినం గృష్ణుని మోముఁ జూచి దరహాసాంచ
న్ముఖాంభోజుఁడై, మునినాథాగ్రణి పల్కె
సర్వమునకు న్మూలంబవై సాక్షివై, పెనుపన్
మన్పఁగ గర్తవై పరుఁడవై పెంపొందియున్.
అని. 4. 1

వి క్షణము, పోషణము శ ర).

మనుఘుపు సం వి ఈ. పుం మనుష్యుఁడు, మనుష్యజాతి.

మనుమ(న్మ) – మనుమఁడు

ద్వి. . పరమారాధ్యదేవు, మనుమశిష్యుండ శ్రీ
మహారులింగ, ఘనకరుణావాస్తగర్భ సంభవుఁడ,
పండితా. దీక్షా. 14 పొ. (క్రొత్తప్రతి పా.).

సీ. దంతిదానవుమన్మసంతాన మకాంక్షనవంబున
మెలఁగు దంతావళములు .
ఉదయనోదయము. 3. 53

జ మనుమరాలు.

మనుమ(న్మ)ఁడు – మనుమ వి 1 పౌత్రుఁడు, కొడుకుకొడుకు

చం మనుమల నెల్లఁ జూపి మతిమంతుఁడు శాంత
నవుఁడు. భార ఆది 5. 222.

ఆ సుభద్రగా, రాబుపట్టి మగలరాజు మాన,
ధనుఁడు దివిజరాజు మనుమఁడు నా చెలి,
కాఁడు ముద్దులాఁడు లేఁడు నేఁడు.
భార. ద్రో 2 239.

గీ .. మనుమఁ డనఁగనప్త చెలంగును ...
ఆం. భా 2. 111.

మ మతి లోకోత్తరుఁడైన యంగిరసు మన్మం డా
శ్రితుండు . భార. ఆది 3, 118

చం విరథత్వము నొందియు నీదుమన్మఁడు, ధ్వర
గతి శక్తివైవ ..
భార భీష్మ. 2. 321.

మ . నీ, తనయుల్ మన్మలు లోను గా వరుస
సంతానం బవిచ్ఛిన్నమై, ధనవంతం బగు
హరి పూ. 9, 24.

2. దౌహిత్రుఁడు, కూఁతుకొడుకు

గీ. ఆ మహేంద్రకుమారు మాతామహుండు, మను
మఁ డలయుటఁ గని తనమాయవలన, నెత్తి

మన్గొత్తెలన్, నుపలం జూచుచు .
రా వి. 2 65

మనుచు(న్చు) – మంచే^{2} స. క్రి (√మను^{1})

1 బ్రతికించు, జీవింపఁజేయు

ఆ. మేలియాశ్రితు లిట్లు, మనుతు రధిపుఁ గురు
కుమారవర్య భార. అను 1 158,

సీ మనుప లేఁడాయెనే మనుజాశనుని జీరి
యనఘ నిష్ఠాయుక్తు నాత్మభక్తు ..
వసు 4. 43.

గీ లక్ష్మణుని మన్చి యసము దెల్లముగఁ
గనుము . అచ్చ రా యు 403

2. అన్నవస్త్రాదు లిచ్చి కాపాడు, పోషించు

కం. మును పదివేవురఁ జంపుదు, నని యిచ్చిన బాస
వచ్చె నవనీశ్వర నీ, మనిచినఋణంబు తీర్చితి,
విను లా విటమీఁదఁ దఱుగువిధమై తోఁచెన్
భార భీష్మ 3 320.

సీ. అనిఁ బ్రాణ మిచ్చిన యట్టివారలవారి కెల్ల
శేజంబులు నిచ్చి మనుతె. విక్ర 4 7

3. రక్షించు, ప్రోచు

గీ. అనుచుఁ బలికిన జనపతి మనుచువేడ్క.
దశా. 1. 126

చం ... అచ్యుతుం, డనఘుఁ డపేతదోషుఁ డన
పాస్తగుణుం డతివాఙ్మనఃప్రవర్తనుఁడు నితాం
తభక్తికలితస్థితిఁ దన్ భజియించు పుణ్యులన్,
మనుచు సమస్తసంపద సమానులఁ గాఁ బరి
కించు సత్కృపన్. హరి ఉ 4. 249,

గీ. శరణువొందిన రక్షింపఁ జాలి యుండి, మనుప
కుండినకంటెఁ గల్మషము గలదె.
విక్ర. 3 93

4. పెంచే, అభివృద్ధినొందించు.

మ ... ఆమేనక ఁంచి పోయె నడవిన్ గణ్వుఁడు
నన్నింత గా, మనిచెన్ సర్వము నామునీంద్రుఁ
డెఱుగున్ మద్భాగధేయంబునన్, నినుఁ గం
టిన్. భాగ. 9. 617.

గీ. బ్రహ్మ పుట్టించు మనుచు నారాయణుండు,
హరుఁడు హరియించు భువనంబు లవసర
మున కాశీ 3. 44.

మ వంశంబు మ, న్చనుపాయం బొక చేఁ గణిం
తువిను మంచున్ గూర్మితో నిట్లనున్ ...
ఉ రా 2 117

5 వర్తిలఁజేయు, ఉంచు, నిలువు.

మ చెలువం బుట్టఁ బ్రోచి యగ్రజనులన్ శ్రీమం
తులన్ జేసి విప్రుల భవ్యస్థితి మన్చి యాగములు
పేరుం బెంపు శోభిల్ల ని, ట్టలపుంభాగ్యము
దానమున్ నడపి నిష్ఠం బెక్కు సెల్లించి . .
భారం. శల్య 2 390

మ స్ర. .. ఈ దృ, గ్మలవన్మాల్యాంగరాగాభర
ణవసన సౌభాగ్యలక్ష్మీక లై కాం, తలగత్సం
సేవలందుం దలఁపు మనుచు నుత్కంఠ
ప్రాపించి రందున్ ...
రాఘవ 2. 63

మనుజ సం వి ఆ స్త్రీ. మనుష్య స్త్రీ.

మనుజాతుఁడు సం వి అ. పుం మనుష్యుఁడు

మనుజాశనుఁడు సం. వి. అ. పుం రాక్షసుఁడు మానిసిదిండి.

మనుజుఁడు సం వి. అ పుం మనుష్యుఁడు. మానిసి.

మనుజ్యేష్ఠము సం. వి అ. పుం. ఖడ్గము. పట్టాకత్తి (వై ని).

మనుది(న్ది)ండి వి. (మను^{2} + తిండి) ఒకజాతి పాము, మాలుధానము, (ఉమ్మెత్తలో నుండు ముళ్లుఁబాము.) (శ. ర.) డుండుభము, ఇరుదల పాము, అని ఆం భా

సీ. ... మను. దిండి యం చనఁగను డుండుభం
బగు ... ఆం. భా. 1 147.

సీ ఎఱ్ఱరోఁకటిబండ జెఱ్ఱి మన్దిండి మున్నగు సరీసృ
పములం దంతకంబె ...
ఆము. 3. 80.

మనుపరి (విశే) (మనుపు + అరి^{3}) (త. మన్చిప్పోన్.) కాపరి, రక్షకుఁడు (శ. ర.).

మనుపాల వి. (త. మణ్ణాచ్చారై) జీవంతిక, పాలకూర (వృ. వి.)

సీ. ... పరగు మనుపాల యనఁ బిన్నపాల యం
చ, టన్న జీవంతిక ..
ఆం భా 2 65

మనుపీనుఁగు వి. (√మను) జీవచ్ఛవము, బ్రతికియుండియుఁ బ్రయోజనములేని మనుజుఁడు.

కం. తనయొడలం గలనెత్తురు, ధనహీనుని విడిచి
పోవు దారాదిసుహృ, జ్జనములు విడుచుట
యరుదే. మనుపీనుఁగు నిర్ధనుండు మఱిఁ బరికిం
పన్ విక్ర 2 172

మనుపు(న్పు) – మనుచు స. క్రి. (√మను 1. (త. మన్నిప్పు) 1. బ్రతికించు, జీవింపఁ జేయు.

గీ. అప్పు డెలుఁగులరాయని యానతిఁ గొని, గాడ్పు
కొమరుఁడు మందుఁగట్టు దెచ్చి, కోఁతిమూఁ
కల మనిపె రాకొదమసింగ, ముఱును లేజాము
గా సొమ్మ దెలిసి రంత.
అచ్చ రా యు 27[illegible]

ద్వి. నీవు నన్నిప్పుడు దీవించుమాత్ర, మావంత
యును నాయు వది యెక్కు వగునె, మనని
వారల నీవు మనిపెదవయ్య
పండితా. పురా 147 పా

2. పోషించు, అన్నవస్త్రాదు లిచ్చి కాపాడు.

గీ. ప్రకృతిభిన్నగుణంబులఁ బ్రభువుఁ బోలి, మమ్ము
దౌవారికులఁ జేసి మనుపుచోట
దశా 3 133

3. జరుపు, సాఁగించు, ప్రవర్తిలఁ జేయు

గీ. నిండు వేడుకఁ గాంచు నీనీలవేణి, కొమ్ము
లేనుంగుమొగ మైనకొడుకుఁగుఱ్ఱ, నత్త యును
మామయును లేనిరిత్తయింట, మనువు మని
పెడు నీయింతి మగనితోడ ..
హరి 3 25

మ. అనిశం గృష్ణుని మోముఁ జూచి దరహాసాంచ
న్ముఖాంభోజుఁడై, మునినాథాగ్రణి పల్కె
సర్వమునకు న్మూలంబ వై సాక్షివై, పెనుపన్
మన్పఁగ గర్తవై పరుఁడ వై పెంపొందియున్.
అని. 4. 17

వి. (రక్షణము, పోషణము శ. ర.).

మనుభవ్వ సం. వి. ఈ. పుం. మనుష్యుఁడు, మనుష్యజాతి.

మనుమ(న్మ) – మనుమఁడు

ద్వి. పరమారాధ్యదేవు, మనుమశిష్యుండ శ్రీ
మహురులింగ, ఘనకరుణావాస్తగర్భ సంభవుఁడ,
పండితా. దీక్షా. 14 పా (క్రొత్తప్రతి పా.).

సీ. దంతిదానవుమన్మసంతాన మత్యాననంబున
మెలఁగు దంతావళములు
ఉదయనోదయము. 3. 53.

జ. మనుమరాలు.

మనుమ(న్మ)ఁడు – మనుమ వి. 1. పౌత్రుఁడు, కొడుకుకొడుకు

చం. మనుమల నెల్లఁ జూపి మతిమంతుఁడు శాంత
నవుండు. భార. ఆది 5. 222.

ఆ. సుభద్రగా, రాబుపట్టి మగలరాజు మాన,
ధనుఁడు దివిజరాజు మనుమఁడు నా చెలి,
కాఁడు ముద్దులాఁడు లేఁడు నేఁడు.
భార. ద్రో. 2 239

గీ. మనుమఁ డనఁగనప్త చెలంగును ...
ఆం భా. 2 111.

మ. మతి లోకోత్తరుఁ డైన యంగిరసు మన్మం డా
శ్రితుండు . భార. ఆది 3, 118.

చం. విరథత్వము నొందియు నీదుమన్మఁడు, ధుర
గతి శక్తి వైన ...
భార భీష్మ. 2. 321.

మ. ... నీ, తనయుల్ మన్మలు లోను గా వరుస
సంతానం బవిచ్ఛిన్న మై, ధనవంతం బగు
హరి. పూ. 9, 24.

2. దౌహిత్రుడు, కూఁతుకొడుకు

గీ. ఆ మహేంద్రకుమారు మాతామహుండు, మను
మఁ డలయుటఁ గని తనమాయవలన, నెత్తి

కొనిపోయె జలరాశి కెవ్వఁ డతనిపోక తెలియక యద్భుతాంబుధి మునుఁగ ...
ఉ. రా. 4. 213

2. పుత్త్రసంతతిలోనివాఁడు, ముని మనుమఁడు, ఇను మనుమఁడు మొదలగువాఁడు.

కం. అని తనుఁ బొగడిన మనుమని, వినయమునకు మెచ్చి నలువ వేఁడుము వత్సా, నిను మెచ్చితి నేమిచ్చెద, నని వచ్చితి ననఁ బుత్త్రజాత్మజుఁ డనియెన్ ఉ. రా. 1. 324

గీ. సుకవిసంస్తుత్య శంభుదాసుని నుతింప, నేర్తురే యైన నేను వర్ణింతు నతని, చిన్ని మనుమఁడఁ గావునఁ జెలుతవాఁడ, కొడుకు పలుకులు ముద్దుసేయుదురు గాదె.
విప్ర. 1. 12., బస. పు. 4. 162 పం.

మనుమ(న్మ)రాలు వి. (మనుమ + అలు.) (బ. మనుమరాండ్రు.) 1. దౌహిత్త్రి, కూఁతు కూఁతురు.

కం. అని చని యాయమ జననీ, జనకులకుం దెలుప సంతసంబున వారల్, విని మనుమరాలు గావున, వనువారము దాని జారయని పిలుచుటయున్ .. శుక. 2. 151

2. పుత్త్రుని పుత్త్రిక, పౌత్త్రి.

ద్వి. బలిమన్మరాలైన పద్మాయతాక్షి, యలరు విహ్వజ్వాల యనుదానిఁ దెచ్చి, వర్ణింపఁదగిన వివాహంబు కుంభ, కర్ణున కొనరించెఁ గడు సమ్మదమున .
రం. రా. ఉ. 26 పు. 3 పం.

గీ. మనుమరాలు, నాఁగఁ దనరారు వస్త్రి .
అం. భా. 2 111.

మనువు¹ వి. (√మను1) 1 బ్రతుకు, జీవనము, మనుగడ.

గీ. ఇం పొసంగు సీయర్మిలి యెల్ల పమ్మ, గాఁగఁ దుదిపోయి నిన్నిట్లు గానపాలు, సేసి యాఁలి డిఁ బుచ్చితిఁ జెప్పఁ జిట్ట, అయ్యొ నామను వే మన నంబుజాక్షి .. నిర్వ. 9. 88

వ .. అప్సరవోత్తముండు నవ్వుచు మన మనువులు సాలు నని పలికి సర్వాభరణంబులు నూడ్చి .. భా. మహా. 18

గీ. కలు వోరిన మనవచ్చునయ్య దుఃఖమునకొ సుఖమునకొ నరుల మనువు చెపుమ
మార్క. 5 199.

2. జీవనోపాయము, వృత్తి

ద్వి. తిరుపంబె మనువు గాఁ దిరియు చోడలను .
పండితా. దీక్షా. 40 పు.

3 ప్రవర్తన, నడత.

శా. సం, సారానుక్రమ మూర్ణనాభి పగిదిన్ సాఁగించె దొక్కప్పుడుం, భారం బెన్నఁడు లేదు సమనువు దుష్ప్రాపంబు వాణీశ్వరా . .
భాగ. 2 74.

సీ .. సంతతాన్యాయ ప్రచార మాచారంబు మతకంపు మాయల మనువు తనువు . .

గీ వేశ్యజన్మంబు జన్మమే విప్రవర్య ...
వై. జ. 2. 75

4 కాపురము

సీ . . అనురక్తి నినుఁ గూడి మనఁ గంటి మంటి

నే ననుచితి మనువు మాయంబు గాఁగ ..
కు. సం. 5. 553.

గీ. అత్తయును మామయును లేని రిత్తయింట, మనువు మనిపెడు నీయింతి మగనితోడ.
హర. 3. 25.

కం. ఓ మధురవాణి నీమను, వేమిటనుం గడమగాక యొంతయు నొప్పెం, దామసుఁ డగు వాగ్వనితా, కాముం డొక కొంతకొదవ గల్పించెఁ గదా ... శుక. 1. 41.

సా మంటలోఁ బడియైన మనువు దక్కించు కొనవలెను.

5 వివాహసంబంధము, పెండ్లి.

చం. . ఈ, మను విది యేల లక్ష్మణ కుమారు వినిర్జితమారుఁ బొందు వే చను సుఖమందు.
భా. రా. అర. 1 143.

ఉ. వచ్చెదఁ జూడ సారెకును వత వహింపకు
మమ్ముఁ జెందితా, నొచ్చెము లేని మేల్మనువు
నుర్వి నిదే ఉ. హరిశ్చ. 3 156.

(మగని వరించుట యని శ. ర.)

(వ్యవ.) ఆతని కూఁతునకుఁ దగిన మనువు దొరకినది.

6. పెండ్లియైన పిమ్మటఁ దొలిసారి అల్లునికి అత్తవారింటఁ జేసెడివిందు

గీ. మంచుగుబ్బలియింట సమ్మదము మీఱ, మనువుఁ
గుడువంగ నున్నప్డు మదనవైరి.
హర ౬ 5

7 మగఁడు (శ. ర.)

మనుపు² — మనుఁగు అ. క్రి. మడియు, చచ్చు (శ. ర.).

మనుపు సం. వి. ఉ. పుం. 1. ఒకానొక ప్రజాపతి 2 స్వాయంభువాదు లగు పదునలువురిలో నొకఁడు

శ్లో. స్వాయంభువో మను స్తాత మను స్స్వారోచిష
స్తథా, ఉత్తమ స్తామస శ్చైవ రైవత శ్చాక్షుష
స్తథా, వైవస్వతశ్చ కౌరవ్య సాంప్రతో మను
రుచ్యతే, సావర్ణిశ్చ మనుస్తాత భౌత్యో రౌచ్య
స్తథైవ చ, తథైవ మేరుసావర్ణా శ్చత్వారో
మనవ స్స్మృతాః. హరివంశము 1. 7 4

(మేరుసావర్ణాశ్చత్వారో మనవః — బ్రహ్మసావర్ణిః, రుద్రసావర్ణిః, మేరుసావర్ణిః, దక్షసావర్ణిశ్చ, ఏతే మేరౌ తపః కృత్వా సిద్ధిం ప్రాప్తాః ఇతి సర్వేపి మేరుసావర్ణా ఇత్యుచ్యంతే. అనిటీక.).

3. మంత్రము 4. మనుష్యుఁడు. 5. ఒకానొక జినుడు 6 (గణిత.) పదునాలు గనుసంఖ్య. స్త్రీ

1. పృక్క. (వృ. వి) 2 మనుభార్య.

మనువుమను అ. క్రి. (√మనువు.) కాపురము చేయు

ఆ. పరమకోపుఁ డైనభార్గవుఁ బతిఁ జేరి, మిగులఁ
బనుఁ బొసఁగ మెచ్చుఁ దిరిగి, యతని పర్ణశాల
నాసుకన్యక యను. మగువ గొల్చి యేండ్లు
మనువుమనియె ..
భాగ 9 ౬6.

మనుష్యధర్మ సం. వి. న్. పుం. కుబేరుఁడు (రూ. మనుష్యధర్ముఁడు.)

మనుష్యయజ్ఞము సం. వి. అ. పుం. ఆతిథ్యము, అతిథిసత్కారము (గృహస్థులకు నిత్యకృత్యములగు పంచయజ్ఞములలో నొకటి).

మనుష్యుఁడు సం. వి. అ. పుం. 1. మానిసి, మనుజుఁడు.

మనుసంహిత సం. వి. ఆ. స్త్రీ. మొదటి మనువు రచించినస్మృతి మనుధర్మశాస్త్రము

మనేదారు వి. (హిం. మనేదార్) సామంతరాజు

సీ. హెచ్చుమాటల కేమి యింక నొక్కటి మనే
దారులు దాఁచఁ దాఁకసిలినఁ, బంపు చేతనె
పాఱఁ బట్టించినపుడుగదా స్వామివారి చిత్తం
బు వచ్చు ... రా. వి. 5 42.

మనోగుప్త సం. వి. ఆ. స్త్రీ. మనశ్శిల, మణిసిల.

మనోజన్మ సం. వి. న్. పుం. మన్మథుఁడు

మనోజవ సం. వి. ఆ. స్త్రీ. 1. అగ్నిదేవుని సప్తజిహ్వలలో నొకటి (వై. ని.) 2 దుర్గాశక్తి భేదము,

శ్లో. మనోజవా కంటకినీ ప్రఘసా పూతనా తథా.
సం. భార. భీష్మ 46 16. కల్ప.

మనోజవసుఁడు సం. విశే. (అ. ఆ. అ.) తండ్రిని బోలినవాఁడు.

మనోజవుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. మనస్సువలె మిక్కిలి వేగముగలవాఁడు. 2 తండ్రినిబోలినవాఁడు

మనోజుఁడు సం. వి. అ. పుం. మనమునఁ బుట్టినవాఁడు, మన్మథుఁడు, మనోభవుఁడు.

మనోజ్ఞ సం. వి. ఆ. స్త్రీ. 1. మణిసిల. మనశ్శిల. 2 మద్యము, మత్తుగలిగించు త్రాగుడు పదార్థము. 3 రాచకొమార్తె, రాజపుత్రిక. 4. వంధ్యాకర్కోటకి, గొడ్డు అఁగాకర (వృ. వి.) 5. జ్యోతిష్మతి, మెఱుఁగుడు (వృ. వి.) 6. పెద్ద జీలకఱ్ఱ.

7 జాతి, జాజి (వృ వి)

మనోజ్ఞము సం విశే (అ ఆ అ) మనోహరమైనది ఇంపైనది, అందమైనది

మనోజ్జ్వల సం వి ఆ స్త్రీ. మల్లె (వృ వి) (వై ని)

మనోభవము సం విశే (అ ఆ. అ) మనమునఁ బుట్టినది తలంపులచే సృజింపఁబడినది వి అ. పుం కామము, వలపు.

మనోభవుఁడు సం. వి. అ. పుం 1 మనోజుఁడు, మన్మథుఁడు. తలఁపుచూలి.

మనోఖిద సం వి ఆ. స్త్రీ మణిసిల (వై ని).

మనోభువు సం వి ఊ పుం 1 మనోజుఁడు, మన్మథుఁడు 2 కామము. వలపు.

మనోమయకోశము సం వి. అ పుం. అన్నమయాది పంచకోశములలో మూఁడవది (1. అన్నమయము 2 ప్రాణమయము, 3 మనోమయము 4 విజ్ఞానమయము, 5 ఆనందమయము అని కోశములైదు ఇవి జీవాత్మకు వస్త్రప్రాయములుగా నూహింపఁబడినవి)

మనోయోని సం వి. ఇ పుం మన్మథుఁడు, తలఁపుచూలి.

మనోరథదాయకము సం విశే (అ. ఆ అ) కోరికల నిచ్చునది వి అ. పుం కల్పవృక్షము.

మనోరథము సం. వి. అ పుం 1. కోరిక, ఇచ్ఛ.

మనోరమ సం వి ఆ స్త్రీ గోరోచనము.

మనోరమము సం. విశే (అ ఆ. అ) మనోహరమైనది. అందమైనది.

మనోరాజ్యము సం వి అ న. మనస్సంకల్పములను బెంచుకొనుట, వ్యరసంకల్పములను గల్పించుట

మనోలయము సం. వి. అ. పుం మనోనాశము చైతన్యము తప్పుట

మనో(ను)వర్తి మి. వి. 1. ఇంటివారి భోజనాదులకై యగువెచ్చము.

గీ ఊళిగంబులకును వినియోగములకు వర్తనలకు
నగరమనోవర్తులకును, జిల్లరల ముద్రకర్తల
జీతములకు, వివిధమైనట్టి వ్యయములు నివి
యటంచు. .. ఉ హారిశ్చ 1 68.

2. భర్త చనిపోయిన స్త్రీలకు జీవనార్థమిచ్చు ధనాదికము, భరణము, (జీవనమునకై యిచ్చు సొమ్ము అని శ ర)

(వ్యవ) ఆమె మనోవర్తికై మఱఁదిపై వ్యాజ్యము వేసినది

మనోహతము సం విశే (అ ఆ అ) ఆశాభంగము నొందినది

మనోహతుఁడు సం విశే (అ ఆ అ) మనస్సు చెడినవాఁడు (శ. ర).

మనోహర సం వి ఆ స్త్రీ 1 జాతి, జాజి (వృ వి). 2 స్వర్ణయూథిక, నంద్యావర్తము (వృ వి)

మనోహరము సం. విశే (అ ఆ అ) ఇంపైనది, అందమైనది వి. అ పుం ఒక జాతి మల్లె (వృ వి) న. బంగారము.

మనోహరములు సం వి అ న బ భక్ష్యవిశేషము, ఒకవిధమగు పిండివంట

గీ. గారె లరిసెలు బొబ్బట్లు గరిజెకాయ, లట్లు
బూరెలు జంతికెచుట్లు మణుగు, బూలు వెన్న
ప్పములు చిటిబూరె లిడ్డె, నలు మనోహరములు
వంటచలిమిడియును. చెన్నబ 4 358.

వ .. తిమ్మనంబులు పాలకాయలు చక్కిలం
బులు మోరుండలు మనోహరంబులు గారెలు
బూరెలు మండెఁగలు .. ప్రబంధ. 112

మనోహరి సం వి. ఈ స్త్రీ. పిప్పలి (వృ వి) (వై ని)

మనోహారి సం విశే. (న్ జే. న్.) మనస్సునాకర్షించునది, ఇంపైనది.

మనోహ్వా సం వి ఆ స్త్రీ మణిసిల

మన్న(న్నా) వి (క మన్నా హిం. మనా) అడ్డగింపు, నిరోధము శ ర).

(వ్యవ.) పాపము ! అతనికి దేవిడీమన్నా అయినది

మన్నంగొఱఁడు వి. (మన్నన + కొఱఁడు) గా వములేనివాఁడు.

కం తలుసంటి తమ్ము నెదిరెని, నెఱుఁగఁడు తన
కొలఁదిపుడుక లేరఁడు మొండిఁ, డట జాతి
మ్రక్కు మన్నఁ, గొఱఁ డెక్కడ నిట్టిప్రేలు
గొండులు గలరే కు సం. 2 680

మన్నన వి (సం మాననమ్. క మన్నణి)

1 గౌరవము సమ్మానము

కం. మన్నన కుబ్జక యవమతి, ద న్నొందిన
స్రుక్కఁబడక ధరణీశుకడన్, ము న్నున్న
యట్ల మెలఁగిన, యన్నరునకు శుభము
లొదవు నాపద లడఁగున్ .
భార విరా 1. 133

శ్లో మానం ప్రాప్తో న హృష్యేత న వ్యథేచ్చ విమా
నతః . సం భార 5 26.

చం నను భవదీయదాసుని మనంబున నెయ్యెఁ పుఁ
గిన్కఁ బూని తాఁ, చినయది నాకు మన్న
నయ . పారి. 1 124

గీ తా నవంబుగ దొరఁ జేయువాని మంత్ర, ము
నకు వేగమె లోఁ జేయఁజనదు వాఁడు, క్రొత్త
మన్ననరహి ననుఁగులకుఁ జెప్ప, నయిననవి
చెడు మఱి వాఁడు నడఁగుఁ గాన .
ఆము 4. 260.

కం నగుమొగమున ననుఁ గనుఁగొని, జగతీ సుర
వంశమణివి సత్కవి వగుటన్, దగుదువు మామ
న్ననకుఁ బొ, సఁగంగ నందుఁ గులసూరసచివుని
వెంగా ... రామ 91.

2. ఆదరము.

కం. భూకాంతుమన్ననలు గడుఁ, జేకుఱునా ముదిత
బుధరచితనుతి భరతుం, గైకమహా వీరత్వా,
స్తోకుని నర్జునసమాఖ్యు సుతుఁ గని యలరెన్.
రాఘవ. 1. 73.

ఉ. చెన్నగునన్న దీపులినసీమల దాఁగిలిమూఁత
లాడుచున్, వెన్నెలరేలఁ గప్పురపు విప్పుటనం
టులనీడ నీఁగురా, కన్నెలరోయు నన్నలకుఁ
గన్నులుమూయుఁ దదీయ వాసనల్, మన్ననఁ
గాఁచి కప్రపుదుమాఁరము రేఁచుసమీరడింభ
ముల్ .. వసు 1 111.

కం రమణుని మన్ననవలనన్ రమణీమణి రమణ
మొందు . దశా 3. 50.

3. దయ, అనుగ్రహము.

మ. . సంతోషముఁ జేయు పూర్వచరితంబుల్
సృష్టిలో మీరు చూ, చిన వైనన్ మఱి విన్న
వైన జలరాశిప్రాశనా చెప్పుమ, న్నన నన్నన్
మునిరాజశేఖరుఁడు నానావైఖరీ మౌఖరిన్...
వరాహ 9 94.

చం. కొల్వున కేఁగుదెంచి మ, న్నన ప్రజ విన్న
పంబులు వినంగదవయ్య నృపాల వేఁడెదన్ ..
విక్ర 3 44.

మ. ఇనవంశోత్తమ వింటె పంక్తిరథునుం డీ లాగు
కైలాసవా, సునిచే మన్ననఁ గాంచి పొం
గుచు . ఉ రా 2. 98

మన్ననమానిసి — గౌరవముఁగల మనుష్యుఁడు,
గౌరవింపఁదగిన జనుఁడు.

కం. మున్ను గలగోపవర్గము, నిన్నుం గని కొలిచి
భక్తి నీపని సేయన్, మన్ననమానిసి వై నీ,
వున్నం గడుమేల కాక యొప్పుమి గలదే ...
భార. విరా 1. 128.

జ మన్నం గొఱఁడు, మన్ననచేయు.

మన్ననచే (సే)యు. స క్రి. (√ మన్నన)
ఆదరించు

మత్తకోకిలము. .. మా, యన్న యీతఁడు నేఁడు
చేసెమహాపరాధము నీయెడన్, నన్ను మన్నన
చేసి కావు మనాథ నాథదయానిధీ.
భాగ 10 పూ. 1766.

కం. విన లే నిట్టివి మానుఁడు, నను మన్ననచేసి
యనుచు నాతుఁక మ్రొక్కెన్ .
కళా. 1. 61.

ఉ ... సిరిఁ గన్నతండ్రిఁ దా, మన్ననచేసి పంపి
తనముందిఁ గనుంగొని రాముఁ డిట్లనున్ ...
యయా. 3. 32.

ఉ. ... సాధుఁడు నిచ్చలు నింగితజ్ఞుఁడై మన్నన
సేయునే ... దశా. 6. 37.

మన్ననారు. వి పాండ్యమండలమున విల్లిపుత్తూరిలో వేంచేసియుండు దేవుఁడు మన్నారు

గీ. విల్లిపుత్తూరిలో నల్ల విష్ణుచిత్తుఁ డతులతులసీ
సుగంధమాల్యమును మూల, మంత్రమున న
క్కు సేర్చుచో మన్ననారు, దారమధురోక్తి ని
ట్లని యానతిచ్చె .
ఆము 2 87.

మన్నాస వి (మన్ను + ఆస) భూమిపై నాస, భూమిపై నుండవలయుననెడి యాశ

గీ . దివిజుల చెలులు వేగ, విడుపు మొందెని
మన్నాస విడుపు మొందె ...
కు. సం. 10. 507

(జీవితాశ యని తాత్పర్యము)

మన్ని^{1} వి (మను^{1}. త. మన్నుదల్) జీవము, ప్రాణము

సీ కడిదిమృత్యువు పుష్పగంధియై చనుదెంచి
నీమన్ని గొనియెనే నృపతనూజ ...
భోజరా. 6 109.

ద్వి. రాముని నని గెల్వ రాదని యంటి, నామాట
వినవైతి నామన్ని గొంటి ... రం రా.
కిష్కిం. 215 పు. 11 పం.

గీ మనఁగ నాబుద్ధి వినక నామన్ని గొంటి, వింక
నీశోకవారాశి నెట్లు గడతు ..
భా రా. కిష్కిం. 339.

మన్ని^{2} (సం మన్యా ప్రా. మన్నా) పెడ తలయందుండు నరము. గ్రీవాపశ్చాద్భాగమందలి సిర.

గీ మన్ని యనఁగను విలసిల్లు మద్య ..
ఆం భా 2 132.

మన్నించు. స క్రి. (√మన్నన) (సం. మాన్ క. మన్నిస్తు.) సన్మానించు, బహూకరించు.

మ. ... తన్ మన్నించినన్ గిడుసే, సివ హర్షంబు
సమస్తమున్ హృదయమ్ముం జెందింప కక్షోభ్యుఁ
డై . భార శాం 5. 121.

గీ. ద్రోణుల సదావరైకధురీణుఁ డగుచుఁ బ్రౌఢి
మన్నించె మేదినీపతి . రాఘవ 3. 29.

ఉ. కాంచినఁ బొంగి వారొసఁగు కానుక లర్థిఁ బరి
గ్రహించి మ, న్నించి పురప్రయాణరతి నిక్క
నరేంద్రుఁడు మనుచ. 5. 42.

2 గౌరవించు

కం. అన్న ! యిది ధర్మ వని మీ, యన్నను
నన్నును నతిప్రియంబున నెవలో, మన్నించి
యేమి వనిచినఁ, గ్రన్నన మాపనుపు సేయఁ
గడఁగుము బుద్ధిన్ . భార ఆది 6 222.

గీ మించుమందస్మితమున మన్నించె శక్రు,
హరుఁడు . భీమ 5 38.

ద్వి. సమ్మదంబునఁ గరజలజముల్ మొగిచి,
యున్న నారాజేంద్రు నుచితసత్కృతుల,
మన్నించి మునిశిఖామణి యిట్టు లనియె
ద్వి హరిశ్చ. పూ 6. 50.

3. ఆదరించు

గీ. ప్రణయకోప ప్రశాంతికై పాదపతితు, నిన్ను
నేపువుఁబోఁడి మన్నింపదయ్యె హర 3. 46.

సీ. పరమేశుఁ డీబింబఫలపాటలాధర నను మీఱ
మన్నించినాఁడు మేలె .
కాశీ. 4. 148., శివరా. 4. 70.

4 (నేరము) క్షమించు, ఓర్చు, సహించు

కం. వినుము బృహస్పతి యిఁకనై, నను భక్తిని
నన్నుఁ గొలిచినను మన్నింతున్, దననేరము...
దశా. 2 110.

5 ఇచ్చు, ఒసఁగు

మ నినుఁ బోల్పం దగు సత్కుమారకుల మన్నిం
పంగదే నావుడున్ . ఉ రా. 2 133.

కం ఆనలినాక్షికి వేనలి, చే నలిరుచి గెలువఁజాలు
చెలువకు వలపల్, చే నిచ్చి వెనుక వచ్చిన,
మానిని కుడుగరలు కొన్ని మన్నించి తగఁ...
రా. వి 2. 15.

6. రక్షించు, కాపాడు.

సీ. బ్రహ్మాదులార నాపల్కులు మఱికొన్ని యాల
కింపుఁడు వేంకటాద్రియందు, ధరణీసురుల

కన్నదానంబు చేసిన నేఁ దృప్తిఁబొందె మన్నించుతు
వారి . . వేం. మా. 2 158

7. కరుణించు, అనుగ్రహించు

గీ. ఆనతిమ్ము మహాదేవ యభవ నీదు, కంఠ
మూలంబు నలుపైన కారణంబు, నన్ను
మన్నించి యీ కారణంబు నాకు, నానతీఁదగు
నీకు లోకాభివంద్య. హర 6 6.

ఙ. మన్నింపు, మన్నిక

మన్నింపు వి 1. (√మన్నించే) మన్నించుట

సీ మన్నన మన్నిక మన్నింపనంగను బహుమాన
సంజ్ఞ లై పరగుచుండు ...
ఆం భా. 1 184

2 అపరాధక్షమ (శ ర.).

మన్నిక¹ వి (√మన్నించే) మన్నన, సన్మానము

సీ. మన్నన మన్నిక మన్నింపనంగను బహుమాన
సంజ్ఞ లై పరగుచుండు .
ఆం భా 1. 184

మన్నిక² వి. (√మన్ను¹.) ఎక్కువకాల ముండుట.
(వ్యవ.) బొమ్మనేఁతబట్టకు మన్నిక తక్కువ

మన్నిగొనిపించే స. క్రి. (√మన్నిగొను) చంపించు.
(విశ్వామిత్త్రుఁడు.)

సీ అలుక శక్త్యాదిపుత్త్రుల మన్నిగొనిపించెఁ
బలు వగు ద్విజపుత్త్రి బ్రతుకఁ జేసె .
దశా 7. 25

మన్నిగొను స. క్రి. (మన్ని + కొను)

1 చంపు. వధించు

గీ. ... గాండీవధరుచేతి మెఱుఁగుటమ్ము, మన్ని
గొనియెనె యోకర్ణ మగలరాజ ...
భార స్త్రీ 2 90

(ఇట నిన్నున్ అనుకర్మపద మధ్యాహార్యము)

కం. కన్నుండఁ గంటిపావం, గొన్నట్లు మొఱంగి
కాలుఁ గొనిపోవుటకై, యన్నిచు బంధుయు
తముగ మన్నిగొనకయున్న నేఁటి మాటలు
మనకున్. ఉ. హరి. 5. 288.

చం. మఱి యొకయుక్తి రక్కసుల మన్నిగొనం
గను వారిలోన నొం, డొరులకుఁ గచ్చె పుట్టుటకు
నొక్కని చేడియ నొక్కఁ డొందన, క్కటి
జనియింపఁజేయవలె పారి 2 128.

2 (ప్రాణములుతీయు) మిక్కిలి బాదపెట్టు

ఉ . నా, యావులఁ గ్రేపులఁ గలపి యాఁ
వెలార్చినఁ బోయి ఘోరదు, ర్భావళి నొచ్చె
నింట మగఁ డాత్మజు లెవ్వరు లేరు ప్రల్లదుం,
డీవిధి మమ్ము మన్నిగొనియెన్ భవదీయ
సతుఁడు గోపికా ... హరి పూ 5. 225

మ పుణ్యాత్మ మమ్మీడుయెడన్, మరణోపాయ
భయంబు మన్నిగొనియెన్ మాతప్పు సైరిం
పవే . మార్క 1 84.

కం ... స్వభావమున దుర్జనుఁడై. యెనయఁ
బ్రజాపాలనమున, కును బాల్పడి ప్రజల మన్ని
గొనఁ జొచ్చెంగదే ... భాగ. 4 418

మన్నియ(ఁడు) – మన్నె వి (స. మాననీయః, క
మన్నెయ) ప్రభువు

ఉ పొన్నపు సన్నచేలఁ గటిఁ జుట్టి కిరీటము మౌళిఁ
దాల్చి రే, మన్నియతోడఁబుట్టు పెనుమానిక
ముక్కునఁ జేర్చి వచ్చి ... విజ. వి. 2. 84.

సీ. రక్కసుల్ గెంటింపరాకుండ మన్నియ పౌజు
కాపరికొల్చుబలిమి యబ్బె ...
అచ్చ భా. 1. 4 పొ.

ఉ తన్నిన నాతఁ డల్లి బెడిదమ్ముగ ముమ్మొ
నవాలు వానిపైఁ, గ్రన్నన నేయ నప్పులుఁగు
రాయఁడు ముక్కునఁ జక్కుసేసి యా, మన్ని
యతేరి యక్కజఁపు మావులఁ గూల్చి కడంగు
చున్నచోఁ, గన్నెఱఁజేసి చాలువు మొగంబుల
రక్కసుఁ డుక్కు మీఱఁగన్ ..
అచ్చ. రా. అర. 78

విశ. శ్రేష్ఠుఁడు

కం. బవరిమున కీవు రమ్మని, తవిలిన మీవంటి పుడ
మిదయ్యంబులతోఁ, దివిరి యెదుర్కొనఁగా
దగ, వవునే నెఱరాచమన్నియల కెందైనన్...
అచ్చ. రా బాల. 204.

మన్నియమ్రుచ్చు వి (మన్నియము + మ్రుచ్చు) కొండలయందుండు దొంగ, పర్వత ప్రాంతమున వసించుచోరుఁడు

వ ... పనులకొమ్ములతాఁకుల వడవిక్రంప యేట్ల మన్నియమ్రుచ్చులపోట్లం బెరసిన గంట్లం గఱకెక్కిన యవయవంబులును.

హరి పూ. 5 142

మన్నిల్లు వి. ఔ (మన్ను + ఇల్లు) భూమిలోపల నిర్మింపఁబడినయిల్లు, నేలమాళె, భూగృహము.

కం. పన్నగకాంతల కెన యగు, నిన్నారులు గొలువ నున్నయిది యెవ్వతె యీ, మన్నింట నేమికతమున, నున్నది యెఱిఁగింపు మింతయును దెలియంగన్ .. దశకు. 8. 83 (చే. 8. 79.)

మన్నీఁడు వి (మన్ను + ఈఁడు) భూస్వామి, సామంతరాజు, మండలాధిపతి, ప్రభువు, దొర

మ. ... కృచ్ఛ్రల, బ్ధమనాగ్వృత్త మదానిలాప్తి బోమ లుత్కంపించు మన్నీలఁ గొ, ల్వ ముదం బేమి జనాళికిన్ .. మల్లభూ. 3 25.

సీ. .. నల్ దిక్కుల మన్నీలుఁ దక్కుఁ గలుగు, నరనాయకులును జచ్చిరి ...

భార. శల్య 1. 9.

కం. మన్నీలబలిమి గల దని, యున్నమహీపాలు కడిమి యుండదు రాజ్యా, భ్యున్నతికి మూలబలమా, సన్నం బై యుండవలయు సమధిక మగుచున్ ... రుక్మాం. 3. 46

గీ నగరు వెలువడి వేఁటసన్నాహమునకు, హితులు మన్నీలు దుర్గాధిపతులు దొరలు, వేత్రహస్తులు రౌతులు వీరభటులు, బలసి యిరువంకలను జేరి కొలిచి రాఁగ ...

సారంగ 1 80.

శా. లోలత్వంబున మత్తకాశినుల కిల్లుం బొల్లునుం జెల్లఁగా, నేలా వెచ్చముసేయ నెవ్వలన మన్నీలాఢ్యులుం జాలరే .. పాండు 3. 42

గీ. నింగి నొరయు రాకాసిమన్నీనిమేని, నీడఁ జీకటిఁ గొనె నవనీతలంబు ...

మనుచ 4 97

కం వేఁటాడ దొరలసన్నిధి, మాటాడ మదించు చెంచుమన్నీలఁ గరం, బూటాడఁ జేయు నన్నిటఁ, జూటాడనె యుండు నతఁడు చూచెదరెకదా..

రా. వి 3 52.

విణ శ్రేష్ఠము, శ్రేష్ఠుఁడు.

ద్వి. వాటంపుమీపేరు వానిపే రొకటి, తేఁటి మన్నీలార తేరె మాసుతుని .

ద్వి శ సా 3. 111 పొ, 20 పం

మన్ను¹ – మను² వి. ఔ అనౌ (సం మృత్స్నా, క. మణ్ణు త మణ్.)

1 మృత్తిక, మట్టి.

గీ వినయమున ద్రోణురూపు మన్నున నమర్చి.

భార. ఆది. 5. 232.

గీ ధూళి యడఁగిన మఱి మింటఁ దోఁచె శంపఁ, జలధరద్రోణి మన్ను పర్జన్యుఁ డెత్తి, ఖనదిఁ దచ్ఛ్రీవిభూషేచ్ఛఁ గడుగ మెఱయు, మృదుమహీగత వసురజోరేఖ యనఁగ ..

ఆము. 4 110.

2 భూమి, నేల.

సీ అగసి మింటికి మంటి కైక్యసందేహంబుఁ బరిహరింపంగఁ బాల్పడ్డ యవధి ..

గీ అరుణుఁ డుదయించెఁ బ్రాగ్దిశాభ్యంతరమున . కాశీ 1. 121.

చం. మంటికై, పోఁల ఁధిశుఁ డీకమలబుద్ధి, ఖశూరకఁ దక్క. ఆము. 2. 34.

గీ. పంకమున గొరిజ దిగఁబడఁ బఱవ లేవు, మన్ను లివ్వేళ రేగటిమన్నులందు ...

మనుచ. 4. 20

మంటిపాలుసేయు – నేలఁగలుపు, నాశము చేయు

సీ బహుకాలసాధ్యతపస్స్వ మేఁటికి మంటిపాలు సేసెద వని పలికె నత్రి .. చంద్ర. ౨. 19

మన్నుమిన్ను గానకుండుట – క్రిందుమీఁదు లెఱుఁగకుండుట, మిక్కిలి గర్వితుఁడై యుండుట.

శా. చేతోవీధి భవన్మహామహిమముల్ చింతింపఁగా

లేక యీ, రీతి నన్మన్నును మిన్నుఁ గానక
మదోద్రేకంబునం ద్రుళ్లితిన్

చంద్ర 3 83

జ: మంటిగూండ్లు, మంటితిండి, మంటినూనె మశ్నాస, మన్నిక², మన్నిల్లు, మన్నీఁడు, మన్నుచూలి, మన్నుతాల్పు, మన్నుఱేఁడు

మన్ను² - మను³ ఒకజాతిజింక,ఋశ్యమృగము

సీ. కొఱప్రాణములఁ జేసి కూల్చె దుప్పులఁ గొన్ని
చెండె మన్నులఁ గొన్ని గుండె లవియ .

పి శకుం 2. 15

ద్వి. కన్నుల మసరులు గప్పి యాఁబోతు, లున్న
చందంబున నున్నమన్నులును ..

నవనాధ 1. 34 పా 31 పం

సీ .. మ న్ననంగ ఋశ్యము తగు ...

ఆం. భా. 2. 85

జ మన్నుఁబిడి. మన్నుఁబెంటి, మన్నుఁబోతు

మన్ను³ వి. యుద్ధసాధనవిశేషము.

వ ... కొంకి మన్ను దగరు మొదలుగాఁ గలసాధనంబులచేఁ జీకాకుపఱిచియు.

ఉ. హరి. 3. 36.

(శ ర. పా కొంకిత్రుమ్ముడు దగరు వావిళ్ల. వీరేశ. పా.)

మన్ను⁴ – మను¹ అ క్రి ఉండు, ఎక్కువ కాలముండు.

వృషభగతి రగడ. మదిర మది రహిఁ బూని వకు
ళము మన్న మన్నన మధుపకోటికి.

వసు. 3. 146.

(వ్యవ.) చేనేఁతబట్ట మన్నినట్లు బొమ్మనేఁత బట్ట మన్నదు.

మన్నుఁబిడి – మనుబిఁడి వి. (మన్ను + పిడి) ఆఁడు ఋశ్యమృగము. ఒకజాతియాఁడుజింక.

మ. పులికూనల్ సవరాలు కస్తురిమెకంబుల్ లేళ్లు
కుందేళ్లు పం, దులు కార్పోతు లెలుంగు లేదు
లును మన్నుంబిళ్లు సివ్వంగి పి, ల్లులమొత్తంబు.

యయా. 1 104

మన్నుఁబెంటి వి. (మన్ను² + పెంటి) ఆఁడు ఋశ్యమృగము

సీ ఒకచేతఁ బో తొంట నొకమన్నుఁబెంటి గా
నొక్కఁ దార్చినయాట లొప్పి చెల్లె

కకు. 4 93.

మన్నుఁబోతు వి (మన్ను² + పోతు) పురుష ఋశ్యమృగము., ఒకజాతి మగజింక.

గీ. నల్ల సేనపుగుండులు నడచినట్లు, మఁపు గొని
మే మెఱుంగక మలసిమలసి, నెనడు వాతికి
నుఱుకంగ నెగసి మన్నుఁ,బోతు వెడచొచ్చె
దాఁటెడు పొదలువోలె . . ఉ హరి 4. 26

ద్వి మఱచి మల్లడిగొను మన్నుఁబోతులును

నవనాథ. 2 102 పా 8 పం

మన్నుచూలి వి (√మన్ను 1) భూపుత్రి, సీతాదేవి

ఉ. ఏఁగుదెంచి సొగసు లేర్పడ నమన్ను, చూలి
మ్రోల నిలిచి సొరిదిఁ బలికె ...

అచ్చ. రా. సుం. 36.

(ఇట్లే మన్నుకానుపు మొ.)

గీ అని తలంచుచు నున్నచో నంతలోనె, మన్ను
కానుపుసొగ సెల్ల మదిని నిలిపి ...

అచ్చ. రా. సుం. 33.

మన్నుతాలు(ల్పు)పు వి. (మన్ను¹) భూధరము. పర్వతము.

గీ తెరువుబడలిక లన్నియుఁ దీర్చి వారిఁ, దనివె
నెద నెన్న నమ్మన్నుతాల్పు మిన్న ...

అచ్చ. రా. అయో 104.

మన్నుఱేఁడు వి. (√మన్ను¹) భూపతి, రాజు.

ఉ. కైటభదైత్యవైరి యధికం బగునేర్పున మన్ను
ఱేని కు, చ్చాటన మాచరించి తనబంటు ఖగేం
ద్రునిఁ బంచెఁ గ్రమ్మఱన్ కాశీ. 6. 141.

గీ. మున్నరకతోడఁ గొందఱు మన్నుఱేండ్లు, గోరి
సింగాణి గొనయంబుఁ గూర్పఁబూని, పోదివి
చేతులఁ బొరలించి పుడమి పైని, నెగయ
నెత్తఁగ నింతయు నేరరైరి.

అచ్చ రా బాల 175.

మన్నె(ఁడు) – మన్నియ వి. రాజు, సామంతరాజు

సీ సకలాప్తబాంధవసంబంధు లోకవంక నుదుటు
మన్నె కొమారు లొక్కవంక ..
వి పు. పీఠి 17

సీ. జన్న మన్నము గాఁగ మన్నమన్నెలవాఁక
వెన్నఁటి రాఁ జన్న విభుతపంబు
అచలా 3 41

సీ మేరుమందిరముల మించఁ గల్గిన మన్నె
యుద్దండనాథు లొక్కొక్క వంక
తపతీ. 1. 14

జ. మన్నెఱికము

మన్నెకాఁడు వి (మన్నెము + కాఁడు) ప్రభువు

సీ శిరసుపై జాబిల్లి చెండు దండలరీతి మణిజాలముల నించుమన్నె కాఁడు ... తపతీ. 1 4

మన్నెదొర వి. (మన్నెము + దొర) అధిపతి, ప్రభువు

చం ముదిపాలదిండి చేటు తమమూఁకల కొండల
పాటు వేఱ్పుమ, న్నెదొరల గెల్చునీటుఁగని ...
ఉ. రా. 4 306.

ఉ. మావుల నేలుమన్నెదొర మందసమీరుని సంగ
డంబు నె, త్తావులతావు తామరల తంపర జాజి
తొలంగుఁ బావ లేఁ, దీవమిటారి జవ్వనపుదీము
పికాళుల మెట్టపంట క్రొం, బూవిలుకాని
సాహిణపుఁ బ్రోపరి యామని వచ్చె నత్తఱిన్...
కృ శకుం 1. 70 , శుక. 1. 271.

మన్నె(న్నియ)ము వి. (సం. మాన్యమ్ – కొన్ని యెడల వృత్తిని మువర్ణలోపము.

ఉదా. మన్నెదొర, మన్నెముల్లు మొ.)

1. సన్మానించి యిచ్చిన భూభాగము.

ద్వి. అనయంబు రజతాద్రి యట్టిదుర్గంబు, మనకుఁ
గల్గఁగ వేఱె మన్నెముల్ చేసి, కొనియుండ,
నేల యీ వనదుర్గమందు ...
బస. పు 3. 548 పం.

2. పర్వతప్రాంతప్రదేశము

చ తమముఁ గురుమన్నెపుం గహనచారిజనంబెడ
దోషదృష్టి కు, డ్యము గడుగంగఁ బూని ...
ఆము 4 257

(చూ మన్నియమ్రుచ్చు)

3 దుర్గమప్రదేశము

గీ మన్నె మన మండె మనఁగను మాడె మనఁగ
దుర్గమస్థలనామమై తోఁచుచుండు ..
ఆ భా 2 7.

4 నివాసస్థానము.

కం మున్నింటికటికిచీకటి, మన్నెమునకు వీడుకోలు
మందిరె యనఁగా, నున్నని చెక్కుల ధవళిమ
చెన్నొందెం గప్పురంబు చిలికిన జాడన్ ...
సుద 2 92.

మన్నెముదన్ను – నివాస మేర్పఱచుకొను,

ఉ ఈసునఁ బుష్పసాయకుని యేటునకుం గడు
దూఁకైన దు, ర్వాసుని నెమ్మనంబునఁ దిరం
బుగ మన్నెముదన్ని రాజ్యసింహాసన మెక్క
కుండఁ దను నాఁగిన క్రోధముఁ జూచి భీతిమై,
వాసవుఁ డొయ్యనొయ్య నఱవ్రాలిచె ఱెప్పలు
వేయుఁ గన్నులన్ నైష 7. 48

జ. మన్నియమ్రుచ్చు, మన్నెకాఁడు, మన్నెదొర,
మన్నెముల్లు, మన్నెరాజు, మన్నెవాఁడు

మన్నెముల్లు వి. (√మన్నెము.) మేఁకల కాలిగిట్టల లోనిముల్లు తీసెడు పెద్దసూది.

గీ. పాలబుడిగెలు నొడిసెల ప్రాంతమెట్లు, మలప
మందుల పొడి బుఱ్ఱ మన్నెముల్లు, తోలుకు
ళ్లాయి తొడుపును దొడ్డికంప, చుట్టు చవిరెయుఁ
గొమరొప్ప పొలయు నతఁడు ...
హంస 2 75.

మన్నెరాజు వి. (√మన్నెము.) మండలాధిపతి, సామంతరాజు.

వ. ... సమీపంబునం గూర్చున్నమన్నెరాజుల
భూషణరత్నకిరణరాజులచే విరాజితం బగు
కొలువుకూటంబు చొచ్చి ...
ప్రబోధ. 1. 25.

మన్నెరి వి ఒకానొక జాతిమనుష్యుఁడు.

ప. మైలార మన్నెరి తలారి తురుక పింజారి విప్ర వినోదులును హంస 4 29

మన్నెఱికము వి (మన్నె + ఱికము) ప్రభుత్వము, అధికారము

ఉ. కన్నులవింటివాఁడ తిగకన్నులదేవరతోడఁ
బోరము, వృన్నము నొంది మే దొలఁగుపట్టున
నెక్కడ డాఁగిపోయె నీ, మన్నెఱికంబు ..
నీలా 3 19.

కం. క్రొన్ననవిల్తుఁడు నాకను, సన్నల వర్తిల్లు సురత
సామ్రాజ్యగతిన్, గన్నెఱికంబుల వలపుల.
మన్నెఱికం బెఱిఁగి విటుల మహి నేఁ గొఁదున్
వై. 2 70., కువల 5 94, ఆం భా. 2.183

మన్నెవాఁడు వి (మన్నెము + వాఁడు) రాజు, సామంత రాజు.

సీ. తెలగాణభూములఁ గల మన్నెవారిచే బలవం
తమునను గప్పములు గొనియె.
వి. పు 1 41,

ఆ. పదరి కృష్ణ దాటి పదపడ మనివచ్చి, యొక్క
మన్నెవాని కోర్వ లేక, తిరిగినట్లు లయ్యెఁ దెలి
యంగ రాయల, యెదుటఁ బడినరిపులు బ్రదు
కఁ గలరె ... కృష్ణ 3 44

గీ. మనవిసనవుల కేతెంచి మన్నెవారు, వేఁ యొప్పు
డౌనొకో యని వేఁడుచుండ.
సారంగ 1 62.

మన్మథ నం వి అ పుం అఱువది సంవత్సరములలో నొకటి.

మన్మథబాణాలు నం వి. అ. పుం బ ధాన్యవిశేషము, ఒకదినుసు వడ్లు

సీ. మన్మథబాణాలు మరువంపు మొలకలు సన్న
మణింగెలు జున్నుఁబ్రాలు ...
హంస 4. 128

మన్మథము నం. వి అ పుం. 1. కామచింత (కే ని) 2 కపిత్థము, వెలఁగ (వృ. వి.)

మన్మథయుద్ధము నం వి అ న రతి, సురతము

మన్మథలేఖము నం వి అ పుం వలపుకమ్మ, నాయికానాయకులు పరస్పరము వ్రాసికొనెడి యుత్తరము

మన్మథానందము నం వి అ పుం 1 ఒక దినుసు మామిడి (వృ వి). 2. సురతసౌఖ్యము

మన్మథాలయము నం వి అ పుం 1 మామిడిచెట్టు. 2 యోని భగము

మన్మథుఁడు నం వి అ పుం కామదేవుఁడు, మారుఁడు

మన్మనము 1. రహస్యమైన గుసగుసలు, రహస్యముగా గుసగుసలాడుట 2. గద్గదధ్వని (త్రి ని).

మన్య నం వి. ఆ స్త్రీ 1. మెడయెముక, కంఠమునకు వెనుక యెముక. 2. తెలివి, జ్ఞానము

మన్యుఁడు నం విణ (అ ఆ అ) (ఇది సమాసాంతమునందే యుండును) 1 తన్ను గుఱించి యనుకొనువాఁడు, పండితం మన్యుఁడు, తన్ను పండితునిగాఁ దలఁచి కొనువాఁడు (ఇళ్లై ధన్యం మన్యుఁడు, మొ.) 2. అట్లు కనిపించెడివాఁడు.

మన్యుమంతుఁడు నం. విణ (త్ మతీ త్.) 1 కోపి, కోపము గలవాఁడు 2. విచారవంతుఁడు, దుఃఖి. 3 ప్రచండమైనవాఁడు, ఉగ్రుఁడు

మన్యువు నం వి ఉ పుం 1. కృప, దయ 2. కోపము, క్రోధము 3. దైన్యము 4 దుఃఖము. 5. యజ్ఞము విణ (ఉ) మేధావి (కే. ని.).

మన్వంతరము నం వి అ న డెబ్బదియొక్క దివ్యయుగములకాలము

మపుష్టకము నం. — మకుష్టకము, వనముద్గ. అడవి పెసర (వృ వి.)

మప్పితము విణ. (√మప్పు) మితము, పరిమితము (శ. ర.)

(వ్యవ.) అతఁ డెల్లప్పుడును మప్పితముఁగా సొమ్ము వెచ్చించును.

మప్పు — మరపు స క్రి నేర్పు, అభ్యసింపఁజేయు (శ ర)

(వ్యవ) తండ్రి కొడుకునకు మ చిబుద్ధులు మప్పి
నాఁడు.

ఇ మప్పితము.

మబ్బు వి (క మబ్బు త మప్పు) 1. మేఘము, మొయిలు.

చం పెళ పెళ మబ్బు బి ట్టుఱుము ఖితి విదూర
శిలాంకురచ్ఛటో, త్పులకిని యై .
అము. 4 101.

సీ మలతాల్పు మెయి చాయమబ్బులు గ్రమ్మక
యొపకాఁక పెన్నెండ వదలఁ గలదె ..
నీలా 1. 103.

2. చీఁకటి, అంధకారము

కం అల్లదె కంచె పొనపొన, దెల్లనిగట్టఱుత మబ్బు
దేఱెడుపొలమం, దెల్లెడఁ జూచిన ధరణీవల్లభ
శ్రీరాము నేవ వాలు మెకంబుల్
మనుచ. 4. 16

కం. కట్టి తనమాఱు గా న, ద్దిట్ట గృహ స్తంభ మునఁ
బ్రతిష్ఠించి వరుల్, మిట్టాడనియా బెడిదవు వట్టక
నడురేయి మబ్బునం జెలి చనియెన్.
వేం. పంచ. 1 259.

చం. దినమునిదాఘ మేఁగ జగతిన్ నిశనాఁగ ఘనా
గమంబు దార్కొ న సాంధ్య రాగపు మెఱుంగు
మెఱుంగు గ మబ్బు మబ్బుగాఁ, దనరఁ దదంబు
దాంతరగత స్ఫుటమౌ క్తికముల్ గ్రహించి య,
య్యలిమిషరాశి రాశి నిడిరా దివినాఁ దనరా
రెఁ దారకల్ ... ముకుంద 3 43.

3 మత్తు, మాంద్యము, మగత.

ద్వి ఆకుంభకర్ణుడు నమ్మందిరమునఁ, బెక్కు
వేలేడ్లును బెనుమబ్బు గవిసి, నిదుర వోవఁగ
లంక నిచ్చలు పం క్తి, వదనుండు వెలువడి
వసుధఁ గ్రుమ్మరుచు ...
రం. రా. ఉ 29 పా. 24 పం క్తి.

సీ మదిరాసముగబ్బు మాటలతబ్బిబ్బు కొదమ
గుబ్బలయుబ్బు నిదురమబ్బు ...
దశా. 9. 33.

గీ. .. మవసంజ్ఞ యుల్లసిల్లు, మబ్బు లాహిరి
యనఁగను మాతృభూత . ఆం భా 2 303

4 అజ్ఞానము

మ అని ప్రార్థించి మనంబులోఁ దెలిసి యాహా
తెల్వి లేదయ్యె మ,బ్బునకున్ లోనయినాఁడ .
చంద్రా. 4 26.

మబ్బుత్రోవరి – వాయువు

సీ మబ్బుత్రోవరికూన గొబ్బున వానిసింగాణి
ముత్తునియలు గా నడంప.. అచ్చ రా సుం.
119

(మబ్బుమేసరి శ ర పా)

మబ్బురవు (రౌ)తు — మేఘవాహనుఁడు, ఇంద్రుఁడు

కం . తూరుపుదొర మ, బ్బురవుతు వేగంటి
యనన్, సురనాథుని పేళ్లు చెల్లు...ఆం భా
1. 46

మబ్బు తత్తడిరౌతు — మేఘవాహనుఁడు, ఇంద్రుఁడు.

సీ తఱి పేరిమబ్బు తత్తడిరౌతు తామసావళి నొంప
నెత్తినవజ్ర మనఁగ. చంద్రా. 5 54

మబ్బు నీరానుపిట్ట – వానకోయిల.

గీ వానకోయిల మబ్బునీరానుపిట్ట, యనఁగ,
సాం ని తిర్య 82

మబ్బులపగదాయ – గాలి సాం. ని. దేవ 13

జ : మబ్బుకొను. మబ్బుచేయు, మబ్బుత్రోవ, మబ్బుపూ, మబ్బుపూనిసువు, మబ్బుపూపుట్టువు, మబ్బుపూవిడుపు, మబ్బురాయుంట, మబ్బుజా మబ్బువోడుచు.

మబ్బుకొను అ క్రి (√మబ్బు) మత్తిల్లు.

ఉ గబ్బిపిసాళివాలుఁ దెలికన్నుల తేటమిటారిచూపు-
లన్, మబ్బుకొనంగఁ జేసి విటమానసముల్
దమివెల్లి ముంపుచున్. రాజ చ 1 48

వ.. మబ్బుకొనువయసుగుబ్బల నిబ్బరంబుగ నివుడు
తివుటలన్ . పారి 2. 52

మబ్బుచేయు స. క్రి. (√మబ్బు) తగ్గించు, అఱు

(దీనము మొ.)

(వ్యవ) చాకలి కాగడా మబ్బుచేసినాఁడు.

మబ్బుత్రోవ వి (√మబ్బు) ఆకాశము

ఆ చదలు నింగి యాకసము మబ్బుత్రోవ, యు
స్వము అన నభంబై తగు. ఆం భా 1.69

మబ్బుపూ(వు) వి (√మబ్బు) నీరు, జలము (చూ మబ్బుపూపుట్టువు)

మబ్బుపూవుల వెల్లి — సముద్రము
సాం ని దేవ 17

మబ్బుపూనిసువు (మబ్బుపూవు+నిసువు) అగ్ని.

కం. మబ్బుపూనిసు వనఁగాఁ, దగు నగ్నిదేవ
తాఖ్యలు. ఆం భా 1 47

మబ్బుపూపుట్టువు వి. (√మబ్బుపూ) తామరపూవు.

సీ మబ్బుపూపుట్టువుమాళిగలోనుండు గుబ్బెత చెదఁ
జేర్చ యుబ్బజేజె ప్రబంధ 153.

మబ్బుపూవిడుపు (√మబ్బు) జలముచము, మేఘము

వ మబ్బుపూవిడుపు నిద్దాకప్పు కప్పు నెమ్మేని
వాఁడ.. ప్రబంధ. 216.

మబ్బురాయుంట వి మబ్బు+రాయి+ఉంట) మత్తువస్తువులు కలిపి చేసినమందు

వ. . మచ్చువగలుచేయు మబ్బురాయుంటల
మేపులును ప్రబంధ 78.

సీ లాహిరివస్తువులు కలయఁ జేర్చినమందు మబ్బు
రాయుంటన మనుచునుండు. .
ఆం. భా 2. 304.

మబ్బుఱా వి (√మబ్బు) వడగల్లు, వర్షోపలము.

సీ గుడుగువాల్ మబ్బుఱాపిడుగు వానకుగట్టు
గొడుగు వాటము దాల్చువడుగువాఁడు.
ప్రబంధ. 217. (3)

మబ్బువొడుచు స క్రి (√మబ్బు) మగతఁ గొలుపు. చేష్టారహితముగఁ జేయు. చంపు.

సీ మదమబ్బుబలుగబ్బు మయిబెబ్బులిని నుబ్బువడి
గొబ్బునను మబ్బువొడిచె నొకఁడు.
రా వి. 3. 64.

మభ్యపెట్టు స క్రి మోసముచేయు, ఉపాయముగా దాఁటువేయు (శ. ర)

మమకారము సం వి అ పుం నాది యను నభిమానము

మమత సం వి అ స్త్రీ 1. తనదియనుకొనుట, నాది యనుకొనుట 2 గర్వము, స్వాభిమానము. 3 అహంకారము

మమత్వము సం వి అ న. — మమత

మమాపతాలము సం వి. అ పుం. విషయము, ఇంద్రియార్థము.

మమ్మ (మ్మా) అవ్య ప్రశంసార్థకము

మ .ఖం, పురె యాలాపము స్థాయి యారా
గమకంబుల్ మమ్మ గీతంబుల ద్దిర సమీర.
6 201

ద్వి మమ్మ నీ కెనయైనమగువ లే దెందు, మమ్మర
సేయక మక్కువఁ జూడు.
ద్వి తి సా 23 పా 6 పం.

శా వహోచమ, త్కారం బద్దిః జాతి వార్తలు
పురే ధారాసమారూఢి మ, మ్మా రారాజదలం
క్రియల్ కవులలో మాన్య పి పన్నిటన్..
ప్రబంధ 39

సీ భళిర నితంబబింబంబు సౌందర్యంబు మమ్మా
కృశావలగ్నమ్మ చెలువు. శ్రీరంగ. 4 962.

మమ్మటుఁడు సం వి అ. పుం కావ్యప్రకాశిక యను గ్రంథమును రచించిన యొక యాలంకారికుఁడు.

మమ్మరే — మమ్మారె అవ్య ప్రశంసార్థకము

గీ ఆలయశోదాకిశోరకంబా సుభద్ర, కలికి సై
దోడు నాపాలఁ గలిగె నేఁడు, మమ్మరే యని
పులకించి ముందయాన, తుందిలానంద కందళి
కంద మయ్యె రా. వి 1 82.

మమ్మాయి వి. ఒకవిధమగు లేహము (శ. ర).

మమ్మారె (రే) — మమ్మరే అవ్య. ప్రశంసార్థకము.

శా. మాయాసింహము కైవడిం గడువడి న్మమ్మారె
చించెన్ నిజ, చ్ఛాయాగ్రాహిణియైన సింహికఁ
జకాసన్మూర్తి నత్యుగ్రుఁడై. చం. రా.
7.14.

ద్వి. ఉల్లాఘముగఁ బట్టి యూరుల నొక్కి,
మల్లుఁడు మెచ్చి మమ్మారే యటంచు.
అ మ క 2. 151 పా 18 పం

మమ్మ్రి వి. సముద్రముమీఁద ఓడలకు విఘాతముగా వీచెడు సుడిగాలి విశేషము (శ ర.).

మయుకము నం వి. అ పుం తృణకుటీరము, గడ్డి యిల్లు (విశ్వము.).

మయము ప్ర. వికారప్రాచుర్యాద్యర్థములయందు సంస్కృతపదములపై వచ్చు తద్ధిత ప్రత్యయము

1 వికారార్థకము
ఉదా కనకమయము.)

2 రూపము, తదాత్మకము అను నర్థమును దెలుపును.
(ఉదా కాష్ఠమయము)

3 బాహుళ్యార్థకము.
(ఉదా. తేజోమయము, జలమయము మొ)

(కొందఱు మహాకవులు తెలుఁగుశబ్దములపై సయితము ప్రాచుర్యార్థమున ఈ ప్రత్యయమును వాడిరి.)

ఆ కేలిసలిపెఁ జకోరచ, యంబు సదలు దమమ
యంబుగాఁగ నిర్వ. 6 48.

గీ పడినదివిజకాయంబులఁ బ్రథనభూమి, మెదడు
ప్రోవులమయ మయ్యె మిక్కుటముగ హరి.
ఉ 10. 55.

ఉ. పెల్లై నిఖిలంబునుం దనమయంబుగ సంతమ
సంబు వచ్చినన్ .. దశకు 5 71., హరి ఉ.
6 165.

వి అ పుం 1 ఉష్ట్రము, ఒంటె. 2. వేసడము కంచరగాడిద 3. హింసనము. 4. ప్రక్షేపణము (కే ని.)

మయము వి మధ్యము, నడిమిభాగము.
(వ్యవ.) ఆ చెఱువుమయమున స్తంభము కలదు.

మయుష్టకము నం. వి అ పుం. వనముద్గము, అడవి పెసర (వృ వి.) (వై. ని.).

మయష్టము నం వి —మయుష్టకము (రా. ని).

మయి^{1}–మెయి^{1}.

1 శరీరము

గీ మేను నెమ్మేను మై మయి మే మెయి యొడ,
లన శరీరంబు దగు ఆం భా 2 124.

కం ఏపుణ్యంబులు చేసితి మాపదముల కెఁగినంత
మయితో నేఁగన్. ప్రాపించు నొక్కొ
స్వర్గము, పాపాత్ము నృపాల వెట్టిపోక లి
వేలా .. ఉ హరిశ్చ. 4 152.

మ పడగాలి న్మయి గందఁ ద్రుక్కఁబడు రేవన్
సాలమూలంబులన్, ముడుఁగం బాఱిననీడలన్
ధరణి సంభూతోష్మచేతన్ బడిన్, బడిఁ గన్పట్టిన
యగ్గిబొబ్బలగతిన్ భాసిల్లి పొం దొండ
లొప్పెలుపారె చంద్రా 2 30

2 మార్గము.

కం. నీతిమయిఁ దనకు భూమిజ, నాతత పరివారభర
నిరాతంకాత్ముఁ, డై తిరుగ విడువ కాజికిఁ,
గౌతూహలి యగు విపక్షుగర్వము విని యెన్ ...
రాఘవ. 4. 82.

జ మయికొను, మయికోలు, మయిచాయ, మయిజాలు, మయిజాలుచీర, మయితాలుపు, మయితెంచు, మయిపూఁత, మయిమఱచు, మయిమఱపు, మయిమఱువు, మయివడి.

మయి^{2}–మై^{2}

మయికము–మైకము వి మదము, మత్తు (చి ని.)

మయికొను–మైకొను స క్రి సమ్మతించు. (చూ. మయికోలు)

మయికోలు–మైకోలు వి. సమ్మతి (శ ర).

మయిచాయ–మైచాయ వి. (మయి^{1} + చాయ) దేహకాంతి

మయిజాలు–మైజాలు వి. (√మయి^{1}) క్రొత్తయొన మెడముగా నద్దకమ్ములు వాటించిన స్త్రీల చీరకొంగు (శ. ర.).

మయిజాలుచీర–మైజాలుచీర వి (మయిజాలు + చీర) మయిజాలుగలచీర

మయితాలుపు–మైతాలుపు వి (√మయి^{1}) ప్రాణి.

శరీరి, జంతువు (శ. ర.).

మయితెంచే–మైతెంచే స. క్రి. సమ్మతించు.

మయిద¹–మైద¹ వి. (సం. మాంద్యమ్) మత్తత, మైకము (శ. ర.).

మయిద²–మైద² వి. గోరంట (వృ. వి.; శ. ర.)

మయిదు–మైదు
వి. మాయ.

సీ. మయిదులకుప్ప నేమములు నిల్వంగ నీకు యిరు
నాల్గుమేనుల పెరువ యొడలు. . శివలీలా

జ. మయిదుపడు

మయిదుపడు–మైదుపడు అ. క్రి. (శ్రమపడు.)

మయినము–మైనము వి. సిక్థకము, తేనెపట్టులోని తేనె తీసివేయఁగా మిగులు మెత్తని పదార్థము

ఉ. శ్రీపతిమీఁదిగీతముల ప్రేమ విపంచిక నంటుఁ
బాడిసం, తాపము సోఁకి మెట్ల మయినంబు
గరంగిన. ఆము. 5 152

మయిపూఁత–మైపూఁత వి. (మయి¹+పూఁత) అంగరాగము, మేనికిఁ బూసికొను చందనాదిద్రవ్యము, కలపము

చం. కర మనురక్తి భూవిభుఁడు కంజదళాయత
చారునేత్రపైఁ, బోరిఁబోరిఁ జల్లునీట మయి
పూఁత గరంగిన ... విక్ర. 5. 56.

మయిమయి–మైమై

మయిమఱచు–మైమఱచు అ. క్రి. (మయి¹+మఱచు) పారవశ్యము నందు, ఒడ లెఱుఁగకుండు.

మయిమఱపు–మైమఱపు వి. (మయి¹+మఱపు) ఒడ లెఱుఁగమి, పారవశ్యము.

మయిమఱువు–మైమఱువు వి. (మయి¹+మఱువు) కవచము.

మయిల–మైల వి. (సం. మలినమ్) ధూళి

ద్వి. మయిల వడ్డది యొ దురాత్మునదోషంబొ,
అయిర యొ వెండియు నతిదోషంబొ ..బస.
పు. 6. 790 పం

జ. మయిలపడు.

మయిలక్రోలు–మైలక్రోలు వి. ముఖరి. (బ. మయిలక్రోళ్లు)

గీ. మధురగానవినాదముల్ మయిలక్రోళ్లు,
వెలయఁ బూరించు నాదముల్ గలయఁ బడఁగ
సదిమాగధజనసూత బృంద వివిధ, ఘోషణం
బులు నిరుగెలంకులఁ జెలఁగ .. భా. రా.
బాల. 637

మయిలపడు–మైలపడు అ. క్రి. మలినమగు, ధూళి గలదియగు.

మయిలారి–మైలారి వి. ఒకానొక క్షుద్ర దేవతను పూజించువాఁడు

మయిలారు–మైలారు వి. ఒకానొక క్షుద్ర దేవత.

మయిలుతుత్తము–మైలుతుత్తము

మయివడి–మైవడి

మయిసరి–మైసరి వి. నాట్యభేదము

మయుఁడు సం. వి. అ. పుం. అసురశిల్పి (ఇతఁడు ధర్మరాజునకు సభ నిర్మించి యిచ్చెను).

మయువు సం. వి. ఉ. పుం. 1. కిన్నరుఁడు. దేవతాగాయకుడు 2 దుప్పి, జింక 3 ప్రక్షేపము (శే. ని.).

మయూకము సం. వి. అ. పుం. నెమిలి, మయూరము (వై. ని.)

మయూఖము సం. వి. అ. పుం. 1 కిరణము 2 అందము 3. మంట, జ్వాలము. 4. కీల, చీల, 5 కాంతి, వెలుఁగు

మయూరకము సం. వి. అ. పుం. 1. నెమిలి 2. నెమిలిజుటు (వృ. వి.). 3 ఉత్తరేను (వృ. వి.) 4 మయిలుతుత్తము

మయూరకేతువు సం. వి. ఉ. పుం. కార్తికేయుఁడు, కుమారస్వామి.

మయూరగ్రీవకము సం. వి. అ. పుం. మయిలుతుత్తము (రా. ని.).

మయూరచూడ సం. వి. ఆ. స్త్రీ. మయూరశిఖ, క్షుపభేదము (వృ. వి.).

మయూరతుత్థము సం. వి. అ. న. మయిలుతుత్తము (రా. ని.).

మయూరము సం వి అ పుం 1 నెమలి 2. నెమలి జుట్టు (వృ వి.). 3. కాలపరిమితిని తెలిసికొనుట కుపయోగించు సాధన విశేషము (విల్యమ్సు) 4. ఉత్తరేను (వృ. వి.) 5 ఓమము 6. మైలతుత్తము. 7. కోడి (వై ని.). 8 ఒకజాతి చర్మాసనము. 9. తులసీభేదము (వృ వి.)

మయూరవిదళ సం వి ఆ స్త్రీ నల్లతెగడ (వృ వి) (శ. ర.).

మయూరవ్యంసకము సం. వి అ పుం ధూర్తమయూరము, పెంకి నెమలి (కౌముది)

మయూరారి సం వి ఇ పుం ఊసరవెల్లి

మయూరి సం వి ఈ స్త్రీ ఆఁడునెమలి

మయ్యెర వి. (సం. శ్మశ్రు) ముఖరోమము, మీసపు వెండ్రుక, రోమము, వెండ్రుక

ఉ. తియ్యనివింటిజోదు రతిదేవిచనుంగవ నొత్తిగిల్లెయొ, య్యొయ్యన వంక చక్కఁబడ నొత్తెడుఁ జూచితె పుష్పబాణముల్, మయ్యెర వ్రాసెఁ జిత్తరువు మాఁగిలి మాఁగిలి చిత్రకారుఁడా, దయ్యము గాక నీలిపసదానము టట్టిభ వీని కిఁ దగున్... క్రీడా. 192

(చిత్తరువు కడుసున్నితముగా నున్న దనుట.)

మర వి. 1. తిరుగుడుచీల.

2. కీలు.

(చూ మరగాలు మొ.)

3 తిరుగుడు నొక్కు (శ. ర.).

జ. మరకాఁడు, మరకాలు, మరగొమ్ము, మరచుట్టు, మరమేకు, మరసాన.

మరందకము సం. వి. అ. పుం. మరందము

మరందము సం వి. అ పుం. పుష్పరసము, పూఁదేనె

మరకటము వి (సం మర్కటః) మర్కటము, కోఁతి.

గీ. కలికి నినువంటి తెలిగంటిఁ గరుణ లేక, మరకటపు గూట మేలీల దొరయఁ జేసెఁ, దగిన మగువకుఁ దగ వైనమగని గూర్ప, కజుఁడు దననేర్పు సడి నేల నడరఁ జేసె. సమీర 26.

మరకతపత్త్రి సం. వి ఈ స్త్రీ. పాఁచి, ఒకానొక ఓషధి (వృ వి.)

మరకతము సం. వి. అ న. పచ్చ, నవరత్నములలో నొకటి.

మరకము సం. వి అ. పుం. మారి. అంటు రోగము

మరకాఁడు వి. (√మర) కర్ణధారుఁడు, ఓడ చుక్కాని పట్టువాఁడు.

సీ మైరావణుం డను మరకాఁడు చనుదెంచి యొఱపైన మాయలయోడ నెక్కి.. మై. 2 51.

2 మందరము

సీ సురరాజునకుఁ బాండుకరిఁ జేర్చుమరకాఁడు.. మనుచ 5 47

మరకా(గా)లు వి. (√మర) కృత్రిమ పాదము

సీ. శౌరిగేహమునకుఁ జనఁగఁ జాలని కాలు కాలుగా దది మరకాలు గాని ఘటికా. 1. 144

ద్వి. మరగాల నడచుచు మట్టగా లగుచు, నొరుగాల నడచుచు ధర గంతుగొనుచు. పండితా. పర్వ. 372 పు.

ఆ ఆలు మగనిమాట కడ్డంబు వచ్చెనా, యాలు గా దది మరగాలు గాని, యట్టి యాలు విడిచి యడవి నుండుట మేలు... వేమన. 2. 15

మర(రి)గించు స. క్రి. (√మరగు) 1. మరగఁ జేయు, మప్పు, అలవఱచు, పరిచితము గావించు

కం. సురలు గొనిరి కాంచనవి, స్ఫురదజపాత్రమున బలరిపుని వత్సముగా, మరగించి సవిత దోగ్ధగ, నరు దగు తేజంబు దుగ్ధమై సిద్ధింపన్... హరి పూ. 1. 134

గీ. వీటఁ గలకోడెకాండ్రెల్ల వింతరతులఁ, జవుల మరిగించి భయము లజ్జయును దీర్చి, శుక. 2 101.

రగడ. మనమునకును మీచినమ్రయరూపము, మరగింపక యణిమాదులు డాయవు... కాశ. 2. 152.

గీ. యోగి యొయ్యొయ్య మఱగించియుఁ బ
వలయుఁ గుతిగోళంబులో గాలి కుంభకమున,
బలిమి నిలిపిన రోమకూపముల వెడలి, యది
ప్రకల్పించుఁ గుష్ఠాదు లయిన రుజల .
కాశీ. 5 225.

2. ఆసఁగొలుపు, అభిలషింపఁజేయు

ద్వి మదగంధములఁ బెక్కు మఱగించుకరులు
వదలక చరియించువనవీధు లొప్ప
రం రా ఉ. 42 పే 4 పం

వ అంత మాతల్లి జాణ లగు విప్రపుత్రుల వైశ్య
కుమారులం దోడ్కొని తెచ్చి నన్ను మఱగించి
వలపుఁ బొరయకుండ నల్లనఁ బడయం బురి
కొలిపె. జాహ్నవీ. 4 35

గీ. పలలమును జూపి డేగను బట్టురీతి, నమృత
సమనాదబిందుకళానుభూతి సుఖము నొందించి
మరగించి చొక్కఁజేసి, యింద్రియమనంబు లవి
నిగ్రహింప వచ్చు సీతారా. 1 116.

3 అనువర్తింపఁజేయు.

ద్వి చెనఁటి యై నిన్నింత చేసినగాధి, తనయుని
మత్కోపదావాగ్నిశిఖల, నురసుర నెరియించి
స్రుక్కించి నిన్ను, మరగించి నీపంపుమానిసిఁ
జేసి... ద్వి హరిశ్చ. పూ 1884 పం

-మర(రు)గు అ. క్రి 1. పరిచితమగు, మచ్చిక పడు

కం మరగినసింహము మృగములఁ, బొరిగొనుచును
నరులఁ గాచుపోలిక నంతః, పరిచిత పవనుఁడు
నఘములఁ, బొరిగొనుచును నరులదేహములు
రక్షించున్ ... మార్క 3 319.

-చం. మరగిన కామధేనువులమందలు సిద్ధరస ప్రవా
హముల్, దొరకిన కల్పవృక్షముల తోఁటలు
ప్రబోధ 1 15

2. ఆసఁగొను, ఆసక్తమగు.

-గీ మరగి నీమూర్తిపైఁ గన్ను మనముఁ దగిలి
భార. విరా. 2 202

-సీ. మగ లాఁడువారికి మరిగి ప్రముచ్చిలి బంది వట్టి
కన్నంబులు వెట్టి తెరువు, ద్రెక్కొని.

కు. సం. 7. 267

గీ ఏను భక్తితో మనసున నెంతయేని, మఱగి వెద
కంగఁ దోఁచినమాడ్కి రూపు, వెలపలను
దోఁచె నీతనివెనుక నింకఁ, దగిలి విడువక బంట
నై నెగడువాఁడ .. హరి ఉ 5. 220.

చం. ... అంతకు నెక్కు డైనచో, మఱిగి వసించుఁ
గాని మఱి మానుషభావముఁ బొందఁ డెన్నఁ
డున్ .. వి. పు 6 137.

3. అలవాటుపడు

కం నెచ్చెలులతోడ నెంతయు, మచ్చికఁ దనయిచ్చ
నాడ మరగినయది యై, విచ్చలవిడి నింతకు
ము, న్నిచ్చేఁడియ మెలఁగు శిశు వెఱుఁగదు
సుమ్మీ ... భార విరా 1. 250.

కం. మానిని కరపాశంబుల, చే నీగతిఁ గట్టి వైచి
జిగిదొలఁకెడు పూఁ, బానుపునఁ బెట్ట వలదా,
మానధనం బపహరింప మఱగినదొంగన్ ...
విక్ర. 8. 108.

గీ. వ్రజనివాసుల నెల్లను వరుసతోడ, వీడుకొని
తన్ను నందఱు వేడ్క ననుప, మధుర కేతెంచె
వ్రజములో మఱిగి తాల్చి, యున్న వేషంబ
యెంతయు నొప్పు నొసఁగ.
హరి. ఉ. 2. 93.

4 వశపడు, స్వాధీనమగు.

కం దేవర గౌరవమహిమన, మావలసినకవిత మఱిగి
మాకు నధీశా ... కళా. 6. 171.

ద్వి, మరగినగతిఁ జేరి మలయు నంతంత ...
ద్వి హరిశ్చ పూ 704 పం

స క్రి 1. మోహించు, వలచు.

చం .. అన్యునిన్, మరగినకాంత కాంతులకు
మానుగఁ బిల్చిమగణ్యయేకదా ...
భా. రా యు. 2635.

కం. గురుపత్నిఁ జంద్రుఁ డమ్మునిని, వరపత్నిఁ ద్రివిష్ట
పైకవల్లభుఁడు వరా, శరుఁ డోడ రేవుపడఁ
తినిఁ మరుగుటఁ గనువేఁదు ఇతర మర్త్యుల
వశమే ... భోజరా. 4. 230.

2. అలవాటు చేసికొను, నేర్చుకొను, అభ్యసించు

కం. అనఘా వీవాక్యంబుల, మనంబు తెలివొందె
శాంతి మఱగెడి నింకన్ .
భార శాం 5. 254

గీ. కోరి రాజన్యలోకంబు గొల్చురాజ, మౌళిమణి
నేఁడు మునిసేవ మఱగినాఁడు .
భా రా అయో 256

సీ. ... క్రౌర్యంబునఁ బుడమిజనులఁ, బీడించి
ధర్మంబుఁ బెడవాయఁగాఁ ద్రోచి వేద విరుద్ధ
దుఃప్రవృత్తి మఱగి .. హరి పూ. 1 98

గీ కన్యలావణ్యరససుధాపానమున, విభువినయ
నము లస్వప్నవృత్తిఁ జెంద, మనసు తదురోజ
హేమాద్రి మనికి మఱగి, మహిత సురతాను
భూతికై మఱయుచుండు .
వసు 3 96

3 గ్రహించు.

(కం.) చవిగొను, రుచిచూచు.

సీ. వారణాసీ పురావాససౌఖ్యంబుఁ మఱగి
వాక్పతి మమ్ము మరచెనొక్కొ ...
కాశీ. 6. 55.

గీ తిరుగు హరిపురి సురతరుసురల మరఁగి .
యవన ప్రతన . అము 1 41.

(చ) అనుభవించు.

సీ. అతనికి నతఁ డిట్టు లను మాంసము చవి మఱ
గినవానికి మానవశమె ...
భాఁ. అను 4 204.

ద్వి పరమసౌఖ్యంబైన భామలపొందు, మరుగని
వానిజన్మంబు జన్మంబె ..
ద్వి పరమ. 2 62 పా.

కం. మధురసగుంభనములు గల, మధుర పదార్థముల
చవుల మఱగి రసన త, న్మధురిమ సారెకుఁ
బొగడఁగ, నధిపతి సుఖలీల నలరె. నశనము
వేళన్. ఉ. రా. 6. 128.

4. ఆశించు, అపేక్షించు

కం. కేవలతాయకరంబును; భావలతావాటి మలయ
పవనాగము మా, కేవలతాలీలావతి, కేవల తా
కాళి మఱగు కృతమతి మనసా
భీమ 4. 8

ఉగడ. మెఱమెఱనికొాలనిదరి మీ లంచు లకు ముకు
లు, మరగె నీకనుదోయి వాయింపు చక
చకలు,
మనుచ. 2 84, నైష 7 172

5 ఆశ్రయించు

గీ ద్వారకాపుర మరగి యెంతయును గాల,
మిట్టులుండఁగ నొకతఱి నెసఁగు పేర్మి, నచ్యు
తుఁడు దీక్షితుఁ డయ్యె నధ్వరార్థ, మనుష
మద్విజముఖ్యసాహాయ్య మమర.
హరి ఉ 5 51

గీ జీవతతి రచియించునీచిత్త మిపుడు, మత్పదాంబు
జయుగంబు మరగి యున్న, కతన రాజసగు
ణమునఁ గలుగ దఘము . .
భాగ 3. 320

జ. మఱగించు, మఱపు.

మరగొమ్ము వి. (√మఱ) గుఱ్ఱముమీఁదిజీనునకు ముందు వెనుకలయందు అనుకొనుటకై యెత్తుగా నేర్పఱిచిన భాగము.

గీ పఱలు నేనికదిండి వార్వమ్ముఁ దొలుతఁ. గాఁ
గఁ దా నెక్కి నన్ను దాఁకకయ దీని, కటిపి
భాగఁబు నెక్కి రాఁగలవెయబల, వెనుకమఱ
గొమ్ము మాఁతగాఁ గొనుచు ననిరె
కళా. 3. 63., 3 81..

మరచేట్టు వి (√మఱ) తిరుగుడుచీల, మఱచీల.

చం కుదిసిన క్రిందిపుప్పొడులఁ గొంచు వగంబుల
మీఁదికై పిశం, గరుచులఁ గొన్ని పెల్లగసె
గాడ్పులసుళ్ పతి మాధవుండు రా, నెఱపుగఁ
బూవుసొమ్ముడి వనేందిర భూమికి వెండి మెట్ట
దా, మరచెఱంబు తాఁ గొన భ్రమద్గతు
తామఱచుట్టులో యనన్ ...
అము. 5. 124.

(శ. ర. పా 'ములుచుట్టు' ముద్రి, వ్రాఁత

ప్రతిహా)

మరణము సం వి అ న 1, చావు, ప్రాణోత్క్రమణము, 2 వత్సనాభము ఒకజాతి విషము

మరణాలసము సం వి అ న (యోగ) ఒకానొక ఆసనము

శ్లో పహిత్రికస్య స్వంయుజ్య జంఘాయుగ్మ ప్రసారిగాత్, ఏష పాదప్రసారో ఽపి స్యా దథో మరణాలసమ్ (వై ని.).

మరణించు సం అ క్రి చచ్చు, మృతినొందు (శ ర)

మరతకము సం—మరకతము (శ ర)

మరతము సం వి అ పుం. 1 చావు, మృత్యువు (వాచ) 2 అగ్ని 3 జంతువు (కే ని)

మర(రు)పు స క్రి. (√మఱగు) 1 మఱఁగఁజేయు, మఱపు, అలవఱుచు

కం విమలాత్మ యహింసయు దా, నము సత్యముఁ గ్రోధవర్జనంబును పిను ము, త్తమ ధర్మరాశి యిది ధ, ర్మమునకు సీమ దీని మఱుపుము మదికిన్ భార. అను 5. 421.

కం . కూఁతుఁ బడపు మరపఁగ వలయున్ దశకు 5. 16.

గీ దండి లోభాదిగుణములఁ దరపినాఁడు, మంచి గుణములు తనయందు మరపినాఁడు భాగ 6 89

ద్వి తెరలఁ దియ్యనిపండ్లతీపులు మఱపి, చరణ సేవలు సేపి చ లు మెఱసి.. ద్వి హరిశ్చ. ఉ. 615 పం.

2 అసఁగొలుపు, అభిలషింపఁజేయు.

కం సిరిఁ జూపి నన్ను లోఁబడ, మరపెద నని చూచె దేల మనుజేశునిపైఁ, దిర మగు నామది వాయదు భా రా సుం 194

ద్వి హృదయంబు గరుగఁగ నిరుచన్నుఁగవలు, గదియించి బిగియారఁ గౌఁగిళ్ల మరపి రం. రా. బాల. 13 పా. 15 పం.

3. వశపఱుచు.

గీ. కాశి యెక్కు కరాశిసింగంబు నైన మర పుకోఁ గల మొకయింత మందు చెప్పి. మాట లిఁక వేయు నేఁటికి మమ్ముఁ జూడు, మనుమఁ బంతంబులాడి కారడవిఁ జొచ్చి . వరాహ 4 75.

గీ. తన కసాధ్య మైనతరుణి సాధించు, దొంకె నేనిఁ దన్నుఁ మరపికొనుట. కళాశాస్త్రము 1 9.

మరమేకు వి (√మర) తిరుగుడుచీల (శ ర, బ్రౌ).

మరల అవ్య. (దు (√మఱలు) పునః [illegible],

కం. నరపతుల నెల్ల భీష్ముఁడన, కొంగా నొప్పి పఁ జాలనే నడవులకున్, మరలం బోయెద నచటం, దిరిగెదఁ గూరాకు గోసి తిని యెద ననఘా. భార భీష్మ 2 8.

ఆ మరల నొక్కసాల మిరుగేలఁ బెటికియుఁ, దీనఁ దెగితి వంచుఁ దగిచి వైవ, నలిగి యే డుభల్లములఁ ద్రుంచి వేవేగ, మంగకముల వేయు నంట నేసె. భా రా అర. 1 240.

సీ మరలఁ బుట్టెడుచందమామయో యది గాదు మొలకనవ్వులముద్దుమోము గాని దశా 2. 844.

మ .. కేశవితతుల్ గప్పారె వృద్ధాలికిన్, మరలం బ్రాయము వచ్చెఁ దత్తరుచల న్మందానిలా సంగతిన్ . పారి 5 46.

గీ మగుడ క్రమ్మఱ క్రమ్మటి మరల సారె,... తిరుగ నా వెలయును బున, రర్థముగ... ఆం. భా 3.69.

మరలఁబడు అ క్రి (మరలన్+పడు, స్వార్థమున)

1. నివర్తిల్లు, వెనుకకు దిరుగు, విముఖుఁడగు

కం వననిధి పురంబు ముంపఁగ, మనుజేశ్వర యెల్ల జనులు మరలఁబడి కనుఁ, గొనిరి ... భార మౌ 178.

ఆ జిహ్వ మరలఁ బడఁగఁ జిలుకల నగ్ని శ, పించె... భార. అను 147.

సీ. తనయ నొక్కని కిచ్చి మనసు మరలఁబడిఁ

యన్యున కిచ్చిన యట్టివాఁడు, కృమియగు...
భార అను. 4. 263.

సీ దండపారుష్యంబు కొండెంబున నతర్క మరి
సంధి కెడ యీక మరలఁబడుట...
అము 4 252.

2 మాఱుపడు

సీ రాయంచవడపులరాయడిఁ దాల్మి తామర
తూఁడు దుమురుగా మరలఁబడునొ...
కాళ 2 10.

మరలఁబాటు వి (√మరలఁబడు) మరలఁబడుట, తిరుగఁబాటు (చూ. మరలఁబాటుతనము.)

మరలఁబాటుతనము వి (√మరలఁబాటు) ప్రతిఘటన

సీ సర్కారుపట్టున దురహంకృతి వహించి మరలఁ
బాటుతనాన మసవినామొ... రంగా. 2. 171.

మరలించు స. క్రి. (√మరలు) మరలునట్లు చేయు, వెనుకకు రావించు

గీ. ధనువుఁ దెగ నేసి యొక్కపాతకుఁడు సుతునిఁ,
బట్టుకొని పోయెనఁట చేటుపాటు దెలియ,
రాక పొగిలెద నీవు శాత్రవు జయించి, యనుజు
మఱలించి నా దుఃఖ మార్పు మనిన....
జై భా. 1 132.

మరలు అ క్రి. 1. నివర్తిల్లు

(క) వెనుకకుఁబోవు, పోవు.

చం. పసు లటు పోవఁగా మరలఁ బాడియె నీకు
నరేంద్రనందనా.. భార విరా. 4. 57.

చం విని మిము నాజిలోఁ దొడరి విక్రమ శౌండత
నూవు టొక్కఁడున్, బనియుగ నేను వచ్చితిని
బద్ధసముద్యము లై కడంగుఁ డిం, క నిహత
శత్రుఁ డై మరలుఁ గాక జరాసుతుఁ డూర
కేఁగునే... హరి. ఉ. 1. 29.

(చ) తిరిగివచ్చు, తిరుగు.

కం సురపురి మధురకు నెక్కుడె, సురకాంతలు
మాకు దొరలె సురభంజన నీ, వరుగుట
యొప్పునిపని వే, మరలుము మామాట వినుము
మముఁ గావఁదగున్ .. హరి. పూ 9 159.

గీ. ప్రాణబాంధవుఁ డైనయప్పక్షిరాజు, నభ్రమార్గ
మునం దొయ్య ననుచరింప, నశ్రుధారాప్రవా
హంబ యవధి గాఁగ, దైన్య మందుచు మరలె
వైదర్భిచూడ్కి నైష. 2 100.

గీ డెంద మంతయుఁ గఱివేల్పునందుఁ దగిలి,
మరలఁగా నేర దిఁక .. నీలా. 2. 96.

వ. వేల్పులు పలాయనపరాయణు లై వెనుక మర
లియుం జూడక పోవం దొడంగిన...
హర 6. 65.

(ట.) వెనుకకుఁ దిరుగు,

గీ గిలుకు టందెలు ఘల్లనఁ గీరవాణి, మరలి సుర
పంక్తి కరుగుచోఁ బిరుదు చక్కఁ, దనము నెఱి
వేణి చెలువుఁ గన్గొని బలీంద్రుఁ, డాదికన్నను
మిగుల మోహంబుఁ గాంచె... దశా. 2 355.

సీ బాణాదిహేతిసంపాతజాతము లగుమంట
లర్కాంశు మరలఁ ద్రోవ ..
భార ద్రో 1 139 , ఆం భా 3. 114.

(త.) చల్లారు, శాంతించు

చం వెరవులు దక్కి మీయబల వేగమ పెండిలి
సేయు మంతతో, మరలు మదీయ కోపశిఖ
మానదు వేఱొకవేయుఁ జేసినన్
భార. ఉద్యో. 4. 307.

(ప.) విముఖమగు.

వ .. "జ్యోతిష్టోమేన స్వర్గకామో యజేత"
యనుమాటలఁ దెలుపంబడు నుత్తమధర్మంబు
నకు మరలి తమతమజన్మాంతరకృత కర్మంబు
లాధారంబులుగాఁ బర్ణకీటంబులం బోలెఁ
దనువులెత్తుదురు ... కుచేల. 1. 58.

2 తిరుగు, సుడివడు

గీ. అరసి పెదవులు దడుపుచు వరిగి యరిగి,
దొరఁగు నశ్రులు కన్నుఁ దామరల మరలఁ,
గుసుమబాణుని నగఁ బాలుకొమరు కొమరు,
విభుఁడు మదిలోనఁ బాయనివెతకు వెతకు
సారంగ 3. 282.

జః మరల, మరలఁబడు మరలఁబాటు, మరలఁబాటుతనము. మరలించు, మరలుచు

మరలుచే(ల్చు) స క్రి (√మరలు.) 1 మరలఁజేయు, నివర్తింపఁజేయు

కం గురుఁ డెన్నిశరము లేసిన, వెరవున నన్నింటి నన్ని విశిఖంబులఁ దా, మరలిచి బ్రహ్మాస్త్రపరి, స్ఫురణము సూపినఁ దదస్త్రమునన యడంచెన్ .. భార ద్రో. 4 113

2 విముఖము గావించు

కం అనవుడు నయ్యంగన యితఁ, డనంగశర దళిత హృదయుఁ డయ్యె నకట యీ, తనిచిత్తవృత్తి మరలుప, ననురూపం బగు నుపాయ మది యెయ్యదియో .. భార. విరా 2 41

కం శాపభయంబున నెఱయఁగ, నీపైకోరిక మరల్చి నిధిపతిసుతు నే, పాపపువేళను జూచితి, నో పరుసొబ గేను మఱి కనుంగొన గుఱిగాన్ .... కళా. 4 21

చం అలుకఁ బ్రలంబదానవుని ప్రాణముఁ గొంటి కళిందనందనా, సలిల భరప్రవాహ రభసంబు మరల్చితి. పారి 3 56., నీలా 1. 43

మరవ వి ఒకజాతి మనుష్యుఁడు.

సీ. ఆంధ్రులు నావికు లాభీరకులుఁ గిరాతులుఁ బుల్కసులుఁ బుళిందులు నరవలు, మరవలు మొదలైనమనుజులు కర్మశేషముల జనించి దుష్కర్మములను. శేష. 3 87.

మరవలి వి మనుఁగుడుపు (శ. ర).

మరపొన వి. జాళ్లపనివాని సాధనవిశేషము. (శ. ర.)

మరాకాలి సం వి ఈ స్త్రీ. తేలుమణి చెట్టు

మరాటము వి. వృక్షవిశేషము, లాంగలి, ఒకానొక చెట్టు (శ ర.,

మరాటి వి. (సం. మహారాష్ట్రః) మహారాష్ట్ర దేశస్థుఁడు. (శ. ర , బ్రౌ).

మరాటిమొగ్గ వి. ఒకానొక యంగడిదినుసు. (శ. ర). వీర్యవృద్ధికరం మగునొకయోషధి (బ్రౌ.).

మరాయము సం వి అ పుం 1 ఏకాహక్రతు భేదము. 2 మూత్రము. 3 కుసూలము (కే ని.)

మరారము సం వి. అ పుం ధాన్యపుకొట్టు. (విల్యమ్సు.).

మరాలకము సం వి అ పుం. హంస విశేషము, మగ పెద్దబాతు

మరాలము సం విణ (అ ఆ అ.) 1 నున్నగా నున్నది 2 అల్పపీతరక్తము (కే ని , వి . అ. పుం. 1. హంస. 2 ఎఱ్ఱగన్నేరు (వృ. ని) 3. గుఱ్ఱము. 4 మేఘము. 5 కాటుక, అంజనము 6. దాడింబవనము, దానిమతోపు, 7 కొంచెము పసుపు ఎఱుపును గలిసిన రంగు (కే. ని).

మరి వి 1 తడవ, పర్యాయము (ఇది యీ యర్థమున ఒక, ఒక్కొక్క ఈశబ్దములు పూర్వమందు కలిగియే ప్రయోగములఁ గనఁబడుచున్నది

ఉదా · ఒకమరి, ఒకొక్కమరి, ఈమరి మొ)

కం. ... జగద్ధితవా, కృరులై రొక్కెడ వా రొక, మరి గోష్ఠినిరతినుండి మనుజాధీశా భాగ. అను. 2 38.

చం. ఒకమఱి బుద్దగింప విలయోదకముల్ పయి కుబ్బి చిప్ప వ్రచ్చుకొని మహాభ్రవీథిఁ జన ... ఆము. 4. 21.

సీ ఒక్కొక్కమరి నొప్పి నొందకున్న ... నైష. 3. 182.

(ఒక్కొక్క పరి వేదం పా.).

సీ. ఒకమరి గెల్పొందు మరులీలఁ దనరుచుఁ గొమలతో నోమనగుంట లాడు ... ఇందు. 2. 143.

కం. ఆతనితో నొక్కొకమరి, కౌతూహల వృత్తిఁ గిం దగం దొడఁగి మృదు, ద్యూతంబునఁ గ్రీడింతుం, జేతోముద మొదవ నక్షశిల్పప్రౌఢిన్ ... భార. విరా. 1 71.

ద్వి. మతిఁ జేర్చి యొక్కొక్కమరి బసవనికి, నుత భక్తిరసము కన్నుల కెక్క నొక్క.

పండితా దీక్షా 83 పా.

కం ఇమ్మెయి నలంగి యొకవ్వ, డిమ్మున క్రీనీడ
నిలిచి చనుదెంచుట నా, కిమ్మరి దడయ వలసె
నని .. భార అను 3. 258

ఉ ఈమరి యుంక నొక్కమరి యింకొక మాటిక
నొక్క మాటు నా, నోముల పంటగా
యనుచు . క్రీడా 89.

2 వాక్యాలంకారము

కం కప్పకు నొరగా లైనను, సప్పమునకు రోగ
మైన సతి తులు వైనన్, ముప్పున దరిద్రుం డై
నను, దప్పదు మరి దుఃఖమగుట తథ్యము
సుమతీ ... సు, శ 27.

అవ్య యుగపదర్థకము ఏకకాలమున

కం. తమబంధులుం దారును నొ, క్కమరయు తెగ
టాఱువారు కరుణారహిత, త్వమునం దొలు
మేన .. భాగ. అను 5 109.

చం. ఒకటి పరోపఘాతకర మొక్కటి పంకజ కాంతి
తస్కరం, బొకమరి యేల కట్టువడకుండు
మహీపతియాజ్ఞ గల్గినన్ ...
నైష 6. 89.

మరించే సం మరణించే. (శ. ర.).

మరిగొమ్ము వి చెఱువు లోనగువానిలోని నీరు బైటికిం బోవుటకై ఱాలతోం గట్టిన మార్గము (శ. ర. బ్రౌ)

మరిచపత్త్రిము సం వి. అ పుం. సరస వృక్షము. (రా ని)

మరిచము సం. వి అ. పుం మిరియపు పొద (వృ వి.) వ మిరియము

మరిడి వి ఒకానొక దేవత.

మరిడిమహాలక్ష్మి వి ఒకదేవత (శ. ర).

మరిడివ్యాధి వి కలరాజాడ్యము, వాంతిభేది రోగము (శ ర)

మరిమ సం. వి. న్. పుం. చావు, మృత్యువు. (వీ॰ శ్యమ్ము)

మరియాద వి. (సం. మర్యాదా.) మేర, హరమేద్దు, మర్యాద, కట్టుబాటు, న్యాయబుద్ధి

కం నరనాథుం గొలిచి యలవడం, దిరగిలి నాకేమి
యనుచుం దేఁకువ లేమిన్, మఱయాద దప్పి
మెలంగినం, బురుషార్థంబునకు హాని పుట్టక
యున్నే .. భార విరా. 1 122.

ద్వి రావణుండైన గర్వము దిక్కి వచ్చి, శర
ణన్నం గాతు నేచందంబునైన, మరియాద
లిట్టివి మాకులంబునకు ..
రం రా యు 201 పా 12 పం.

కం జడుం డైన రోగి యైనను, విడుచుట మరియాద
గాదు విభు నంగనకున్
భాగ 10 పూ 979.

కం ఒతరుణి నేను నెత్తము, నీతో నాడునెడ రుక్మిణి
గనుంగొను ని, న్నాతిమరియాద నీవుం,
జూతు ... ఉ హరి. 3 110.

మరిష్టకము సం వి. అ పుం రాజముద్గము. (వృ వి) (వై. ని).

మరిష్ణువు సం విణ (ఉ.) చచ్చెడుస్వభావము కల వాండు, మర్త్యుం డైనవాండు.

మరీచము సం వి. అ పుం. 1 మిరియపు పొద, (వృ వి). 2. కక్కోలకము, చలువమిరియము (రా ని) వ. మిరియము

మరీచి సం. వి ఇ పుం. స్త్రీ 1 కిరణము 2 వెలుంగ, కాంతి. 3 మృగతృష్ణిక, ఎండమావులు (కే ని). ఇ పుం 1 ప్రజాపతి (ఇతండు మొదటి మనువుచేత సృజింపంబడిన పదిమంది మూలపురుషులలో నొకండు.) 2. ఒక ధర్మశాస్త్ర కర్త పేరు. 3 లోభి, కృపణుండు 4 సప్తర్షులలో నొకండు, బ్రహ్మ మానస పుత్రులలో నొకండు న్ పుం. సూర్యుండు

మరీచిక సం. వి ఆ స్త్రీ 1. మృగతృష్ణ, ఎండమావులు. 2 ఎనిమిది త్రసరేణువులు. (వై. ని).

మరీచిమాలి సం. విణ (న్. నీ న్) కిరణముల మాలగలవాండు

వి న్ పుం సూర్యుండు

మరుండ సం. వి. ఆ స్త్రీ. ఎత్తైనలలాటము గల స్త్రీ (విల్యమ్సు.).

మరుంధనము సం వి అ పుం తెల్లచంద్రశ (వృ వి)

మరుఁడు వి (సం. స్మరః) మన్మథుఁడు

మ. మరువాలారుశరంబులం దొరఁగు ఁమ్మం
దేనెతోఁ గూడి . . నైష 2 99

గీ కవల లుంకించి వ్రేయఁ గొప్పవియ నవలి,
కరమున నమర్పఁ బైఁటలో మరునిబటువు,
బిల్లక్రియఁ బట్టు, గంచెల బిగువుఁ జన్ను,
నిక్కుఁ దిన్నెలఁ జాత్రాళి నెత్త మాడు
అము 1 59

చం తొగచెలి తున్కలో మరునితూపులో
నీలా. 1 10

మరు మేపుకన్దొర - మన్మథు నాహారముగాఁ గొన్న కన్ను గలప్రభువు

మత్తకోకిల. నీటిపుట్టుగుపట్టి యెన్నఁడు నెమ్మిఁ
గానఁగలేనియ, మ్మేటివేలుపు రాయఁ డామరు
మేపుకన్దొరమామ గా, నేటినీటుతపంబు చేసెనొ
యీవడంతుమ లంచుఁ దా, మాటికిన్ గొని
యాడుచుం జని మన్నుఱేఁ డట ముందటన్ ..
యయా 2 41

జ మరుగొంగ, మరుతల్లి, మరుతేజి, మరుదేవేరి, మరునయ్య, మరునిల్లు, మరుపని, మరుపిచ్చి, మరుపోరు, మరుమామ, మరుమావు.

మరుకము సం. వి. అ పుం 1. నెమిలి. 2 లేడి, జింక (విల్యమ్సు.).

మరుగొంగ వి (√మరుఁడు) శివుఁడు

సీ. ... పెనునీటఁ దేలాడు పిన్నపాప, మరుగొంగ
తలపుఁ దామరమీఁది తొలఁదేఁటి కలిమి
యొయ్యారి నోముల ఫలంబు ..
ఉ. రా 1. 80

మరుజ సం. వి ఆ. స్త్రీ 1 మృగకర్కటి. వెఱ్ఱి పుచ్చ (వృ.వి).(వాచ.), 2 ఒకానొక మృగము

శ్లో. యథోక్తం మరుజా తూచ్చమృదుపాండరరో
మికా, రోమరాజిమతీ మధ్యే ద్వాదశాంగుల
సమిశ్రితా (కే. ని.)

మరుజము సం. వి. అ. పుం. పరిమళద్రవ్య విశేషము.

మరుతల్లి వి (మరుఁడు + తల్లి) మన్మథునితల్లి, లక్ష్మి.

సీ. పెనిమిటి యెదనుండు ననబోఁడి మరుతల్లి సెల
చెలియలు

గీ యనఁగ లక్ష్మి సమాఖ్య తా .
పాం ని. దేవ 5

మరుతేజి వి (మరుఁడు) చిలుక, మన్మథ వాహనము (శ ర)

మరుత్కరము సం వి అ పుం రాజమాషము, అలసందెలు

మరుత్కర్మ సం, వి న్ న. వాయురోగము, కడుపుబ్బు (విల్యమ్సు).

మరుత్కోణము సం. వి. అ పుం. వాయవ్య దిక్కు, పశ్చిమోత్తర దిక్కుల మధ్య దిక్కు.

మరుత్తకము సం వి అ. పుం. మరువక వృక్షము.

మరుత్తనయుఁడు సం. వి అ. పుం. 1. హనుమంతుఁడు. 2. భీముఁడు.

ఇట్లే, మరుత్సుతుఁడు, మరుత్సూనుఁడు, మొ.

మరుత్తు సం. వి. త్. పుం. 1. వాయువు, గాలి. 2 పర్వత శిఖరము. 3 రూపము (కే. ని) 4 దేవత, వేలుపు, దేవవిశేషము 5. మరువకము, మరువము, వృక్షవిశేషము. న. 1. గ్రంథిపర్ణమనువృక్షవిశేషము 2 పృక్క, శాకభేదము (వృ వి). 3. బంగారు

మరుత్పటము సం వి అ పుం. తెరచాఁప. (విల్యమ్సు.)

మరుత్పతి సం. వి అ. పుం. ఇంద్రుఁడు, వేల్పుఱేఁడు

మరుత్పథము సం. వి. అ. పుం. వాయుమార్గము, ఆకాశము,

మరుత్పాలుఁడు సం. వి. అ పుం — మరుత్పతి

మరుత్ప్లవము సం. వి అ. పుం. సింహము (త్రి ని)

మరుత్ఫలము సం. వి. అ. న. శిలావృష్టి. వడగండ్ల

వాన (విల్యమ్సు)

మరుత్వంతుఁడు సం. వి త్ పుం 1 ఇంద్రుఁడు 2. హనుమంతుఁడు 3. మేఘుఁడు.

మరుదాందోలము సం. వి. అ పుం. వ్యసనవిశేషము ఒకమాదిరి విసనకఱ్ఱ

మరుధిష్టము సం వి అ న. గుగ్గులువు, గుగ్గిలము. (వాచ.).

మరుదేవేరి వి. (√మరుఁడు) రతిదేవి.

కం. కారుమెఱుం గన మరుదే, వేరియుఁ దా ననఁ
గఁ బైఁడివిరిదం డన బం, గారపు బొ మ్మనఁ
గా సిం, గారంబున దేవయాని కడుఁ జెలు
నొఁదెన్ ... యయా. 4 92

మరుద్భవ సం. వి. అ స్త్రీ. తామ్రమూలీ క్షుపము (వృ వి.)

మరుద్రథము సం వి అ. పుం. గుఱ్ఱము (త్రి ని)

మరుద్రుమము సం. వి అ పుం విటఖదిరము ఒకానొక చండ్ర (వృ. వి)

మరుద్వాహము సం. వి. అ. పుం. 1. ధూమము, పొగ (త్రి. ని.) 2. అగ్ని 3 చిత్రకము చిత్రమూలము (వృ. వి)

మరుద్వీపము సం. వి అ పుం. ఉష్ట్రము, ఒంటె (త్రి. ని.)

మరునయ్య వి (మరుఁడు + అయ్య) విష్ణువు.

ఉ అక్కట తండ్రి యేల మరునయ్యకుఁ బెండ్లి
యొనర్తు నంచుఁ బె, న్మక్కువ నుండుచో
నీలా. 2. 72.

చం. ఆరుదుగ వేల్పుఱేఁడు మరునయ్యయు నల్వ
యుఁ గొల్వఁ జల్వడాల్, దొర రతనంపుటు
ప్పరిగలో వలిగుబ్బలి రాచకూఁతుఁ దా, నిరు
వుగఁ గూడి ముజ్జగము లేలెడు లేనెలదాల్పుఁ
గొల్చెదన్ .. అచ్చ. రా. బాల. 1.

మరునిల్లు వి. తె. (√మరుఁడు.) ఆఁడుగుఱి, మదనగృహము

ఉ మంచెలమీఁద నెక్కి కటిమండలిఁ జుట్టినపావు
టాకు లించించుక చంచలించి మరునిల్లు బయ
ల్పడఁ జేయఁ బిట్టలన్, జెంచెత లార్చి త్రేయుఁ
దురు చిత్రముగా నొడిసెళ్ల ...
కాళ 3 10.

గీ కూటి కియ్యని విటకానిపోటు మెండు, మాచ
కమ్మకు మరునింట నాచు మెండు
వేణు. 17, రసిక. 1. 90

మరున్మాల సం వి ఆ స్త్రీ స్పృక్క, శాకభేదము (వృ వి.)

మరుపని వి. (మరుఁడు + పని) సురతము.

గీ మంటిమిద్దెలవారికి మరుపనులకు, నెలఁతఁ
జాసినవారికి నిదుర చెడియె ..
ఆము. 4. 123.

రగడ. పనసలపైఁ బూఁబనసల్ గనుగొను, పను
పడ్డవి మరుపనులకు నవి మును .
యయా 4. 26

మరుపిచ్చి వి. (√మరుఁడు) మన్మథావేశము, కామోద్రేకము.

ఉ నిక్కము రెడ్డిబిడ్డ వని నిన్ మది నమ్మి గృహం
బుఁ జేరి యీ, దిక్కున నున్న శూద్రసుదతిన్
మరుపిచ్చి రమించినాఁడ వి, త్తెక్కలిఅంకు
నాకుఁ గలదే యని ముందలఁ బట్టి యీడ్చి
యా, రక్కసిదన్నె ..
వేం పంచ 4 510.

మరుపృష్ఠము సం. వి. అ. న. ఎడారి, నిర్జల ప్రదేశము.

మరుపోరు వి తె. (మరుఁడు + పోరు) సురతము.

గీ. చెలువ మరుపోరువెనుక సొమ్ముల నలర్చి,
చెలు వమరురక్తి నెన్నఁడో కలిసి యుండు,
టనుచుఁ దలపోయుచుండుఁ దా నాత్త చంద్రి,
కాభిలాషాను గుంభితస్వాంతుఁ డగుచు ...
చంద్రి. 4. 3.

మరుప్రియము సం. వి. అ. పుం ఉష్ట్రము, ఒంటె (విల్యమ్సు.).

మరుభూరుహము సం. వి అ పుం కరవీరము (వృ వి).

మరుమామ వి (మరుఁడు + మామ) చంద్రుఁడు

సీ . . జాబిల్లి మరుమామ చందమామ

గీ. ... అమరుచుండుఁ, గుముదమిత్రుని నామ
ధేయములు సాంబ   సాం. ని. దేవ. 10

మరుమావు వి. (√మరుఁడు) చిలుక

రగడ. మావులు దగు మరు మావుల కిరవులు
యయా 4 25

మరులము సం వి. అ పుం. 1 హంస విశేషము 2. ఉదకము (విశ్వమ్ము) 3 వ్యాఘ్రాదిఘాతుకజంతువు (వై. ని.)

మరులు – మర్లు² వి. 1 మోహము, వలపు, ప్రేమ, అత్యధికప్రేమ.

కం. పరమపతివ్రతలై సుర, పురములు సాధింప
నున్న పుణ్యస్త్రీలెవ్వరు గలరు చూపు
చూశాం, కురశరహతిఁ దిరులు మరులు గొలి
పెద వారిన్.   కు. సం 4. 398.

చం. . భువనత్రయ భీకర రాక్షసత్రయిన్, మరులున
ముంప నంపెనో యనన్ దగు నజ్జవరాంద్ర
మువ్వురన్, బరిణయమై యమర్త్యులక్రమం
బున వారు సుఖించి రెంతయున్
ఉ. రా. 1. 285

మ. మరు లెచ్చం గడు నొచ్చు నెచ్చెలియ నీమా
పెల్లఁ బ్రోవన్.   చంద్రా. 5. 111.
(చంద్రమతి లోహితాస్యునిఁగూర్చి విలపించుట)

ద్వి. మది నీకు నామీఁద మరు లెందుఁ బోయె.
ద్వి. హరిశ్చ. ఉ. 2006 పం

గీ తీరనిప్రేమ యైన, మరు లనఁగఁ జెల్లు
అం. భా 1. 136

2. అజ్ఞానము.

సీ మఘవుండు నీకంటె మరు లయ్యె క్రతుతతి
వర్చించి దేవేంద్రుఁడై వెలింగె .
కు. సం. 2. 164

కం. మురియుదు రెవ్వనిబిడ్డలు, మరు లింతియె కాక
సుతులు మఱి యతిహితులే, పెరిమెను బుట్టిన
పుత్రులు, పెరుగఁగ శత్రులనుత్రుతులు పెక్కు-
లు వినవే .   కుచేల. 1. 69.

3 (త మరుళ్) పిశాచము, దయ్యము.

గీ. నీవు నీపోవుదెసఁ బొమ్ము నీకు మాకు, మాట
లేఁటికి ననుచు నమ్మరులుకోఁడు, నచటఁ బ్రేవు
లా దర్భలు నాసనంబు, చేసి తనమానసంబునఁ
జేర్చెఁ గృష్ణు .   ఉ హరి. 2 141.

గీ అడియుఁ గా కిరుసంజల నాఁడుమరులు, గొర
గఁ గలుపుఁ గా కాతనిఁ గోరి తపము సేసె
దఁట గౌరి నీ కెంత చెల్లపురలో.
కు. సం. 7 869.

4. పిచ్చి, ఉన్మాదము

ఉ మరు లెత్తి తనూజుఁడు పాఱుచున్నవాఁ,
డక్కట వానిఁ బట్టుకొనుఁ డన్న కృపాపరు
లార మ్రొక్కెదన్ ...   దశకు. 6. 159

ఉ. ఎక్కడినుండి వచ్చెనొకొ యీ ముదిజంగము
వాని మాయలోఁ, జిక్కి తరాల నుండి
యొక చీమకుఁ బోవఁగనీక డాచునా, చక్కని
పిండి నగ్గదిమి సర్వము బెట్టఁగఁ బంచె నింక
నే, నెక్కరణిన్ వసింతు మరు లెత్తి వ్యయం
బొనరించు వీనితోన్ ..   చెన్న. 2. 51.

జ: మరులుఁ దీఁగ, మరులుకొను, మరులు కొలుపు, మరులుజడ, మరులుమాతంగి, మరులు మ్మెత, మరులుకోఁడు, మరుల్కొను, మరుల్కొలుపు.

మరులుఁదీఁగ వి. (మరులు + తీఁగ) త్రొక్కినతోడనె అజ్ఞానము పుట్టించు నొకానొక యోషధి, భూతకేశము.

ఆ మరులుఁదీఁగ మెట్టి యిరు లన్ననో యని,
యొడుతమిత్రుఁ గాడుపడి పొలంబు, లెల్లఁ
దిరిగి తూర్పు తెల్ల నౌతఱి నొక్క, శూన్య
గహనవాటిఁ జొచ్చి చనుచు ..
ఆము. 6. 12.

మరులుకొ(గొ)ను – మరుల్కొను. అ. క్రి (√మరులు.) 1. వలపుచెందు, మోహము నొందు.

గీ సొలపు వలపును దలకించుచూడ్కిఁ జూచు,
నాటుఁజూపున మరులుకొనంగఁ జూచుఁ, దారి
తారామనోహరు దశవిధావ, లోకనంబుల
మోహవిలోల యగుచు ... కవిరా 2 15

కం అది యెఱిఁగి లాలికల ని, ల్పిద మని పలు
తెంచి నెచ్చెలులు రత్నవతీ, కదళికలు విన్న
వించిర, మృదులోక్తుల మరులుగొన్న మెలఁ
తలతోడన్ . వరాహ 3 128

గీ ఆసరోజాక్షి లీలావిలాసములకు, మరులు కొని
దానవేంద్రుండు మనసిజాత, మత్త వేదండదో
దూయమానమాన, సాబ్జుఁడై
దశా 2 318

2. ఆసపడు, ఆసక్తుఁడగు

సీ. బహుళదూర్వాశంకఁ బ్రణతదేవ కిరీటమరక
తద్యుతులకై మరులుకొన్న. కాశీ 3 12
రగడ. మరులుకొని చేయఁ డభిమానమును మాన
మును, మఱచియును మానఁ డతి మానమును
జ్ఞానమును ... సీతారా, 3 111.

3. ఉన్మత్తుఁడగు, పిచ్చివాఁడగు.

గీ అద్భుతం శౌర కేళీవనాంతరమున, మదనతా
పాగ్ని వేదన మరులుకొనుచు, జనవరకుమార
మౌళి యాతనివిరాళి, యే మని వచింప రతిప
తియే యెఱుంగు . ఇందు. 2 219

మరులుకొ(గొ)లుపు(ల్పు) స. క్రి. (√మరులు కొను) మోహింపఁజేయు, మోహపెట్టు, వలపింపఁజేయు.

గీ. మరులుకొలిపితె గోవింద మందసతుల
ఆము, 5 67.

గీ అరులు గెలిచిన యంతఃపురేందుముఖుల,
కురులు మరుఁ డనువేఁటకాఁ డురులు సేసి,
మరులుగొలుపంగ లేఁ డయ్యె మనుజవిభుని,
సరులు లేనిదృక్ఖంజనశాబకములు
నైష. 3. 90

కం తారు గనుఁగొన్న రాచకు, మారుని సౌందర్య
రేఖ మరులుగొలుపఁగా, మార శరపీడితా
త్మక, లై రాయిడిఁ బడుచు నాలతాంగులు
మదిలోన్ ... వరాహ 4 15.

గీ విరుల్ నామ్చకరణిఁ జల్లు, సరసపుజలంబె
జాణల మరులుకొల్పు. ఆము 2 21.

కం గోలపయి న్యాలారుం, గోలలఁ బరగించి మరు
లుగొల్పుచు మిగులన్ నీలా. 3. 41.

మరులు(ర్లు)జడ వి. (మరులు – జడ) 1 మరులు దీఁగ, భూతకేశము (వృ వి) (శ ం)

2 ఉన్మాదమును పుట్టించు (జోగులు మున్నగు వారి) జడ

సీ కావిగోణంబు లాకాశసన్యాసి కంబళిక పాదిక
నకు మర్లుజడలు

గీ అనెడు సందేహచింతనం బావహిల్ల ఆకస
మునఁ బ్రాఁకెఁ దూర్పున నరుణరుచులు
పి. శకుం 3 201

మరులు(ర్లు)మాతంగి వి (√మరులు) మర్లుఁ దీఁగ, మదనము (వృ వి.)

సీ జాజికాయయుఁ గురసానియోమము వసచెం
గల్వ మర్లుమాతంగి పచ్చ, యెన్నులు.
ప్రబంధ. 640 , ఆం. భా, 2. 53.

మరులుమ్మెత్త వి మదనము (వృ వి)

గీ మర్లుమాతంగి నాఁగను మరు, లుమ్మెత
యనంగ మదనాఖ్య యొనరు ...
ఆం. భా. 2 59

మరులుతేఁడు వి. (√మరులు) పిశాచవల్లభుఁడు

గీ. నీవు నీపోవుదెసఁ బొమ్ము నీకు మాకు, మాట
లేఁటికి ననుచు నమ్మరులుతేఁడు.
ఉ. హరి. 2 141

మరుల్కొను – మరులుకొను అ క్రి. (√మరులు) మోహపడు, వలపు జెందు.

సీ. .. ఆద్విజరాజు గురువధూటికి మరుల్కొ
నియె ననఁగ ... విప్ర 2. 72.

చం. కలకల నవ్వుమోవి పలుగంటుల దీఁటుఁ
గుచంబు లొరఁగా, వెలువడఁ బైఁట వేయు
నెఱవింతగఁ గేరు మరుల్కొనంగ బె, ళ్కులు

గాన జూచు తేనిఁగలుంగొని మాటికిఁ గులుక్క
గోటిచి, ముమ్మలు నొనరించు నవ్వెలఁది
మోహపుఁ బ్రాయమువానిఁ జూచినన్.
హంస 1 217.

మరల్కొ (గొ) లుపు (ల్పు) – మరులు కొలుపు (వలపించు, ఆసక్తి నొందించు.)

చం కరువలి వారిమేనులను గౌనులఁ గీల్జడలం
దొడల్, నడల్, తఱులఁ గురుల్ మరుల్
కొలుపఁగఁ దా నిపు డెక్కడ సంతరించెనో, శర
శశ మైదుకైదువలజంత యటంచు విరాళి
క్రాఁగి చం రా 3. 99.

సీ పొగడను దగువిధంబులను బెక్కులు గల్లనల
రించి నిను మరుల్కొల్పఁగలను
విప్ర 3 19

సీ ఇంద్రనీలపుడాలు నేలువర్ణమువాని సిరి మరు
ల్గొలుపుమైచెలువువాని కళా 2 142

మ ఆ, యమరుల్ నీ కెదురే జయింపఁ గద
వయ్యా యన్న లేనవ్వుడా, య మరుల్కొ
ల్పుచు వారి వీడ్కొలిపి ..
ఉ రా 1. 78.

మరువంపుమొలకలు వి. బ ధాన్యవిశేషము

సీ మన్మథబాణాలు మరువంపుమొలకలు సన్న
మణింగెలు జున్నుబ్రాలు హ. స. 4 128.

మరువకము సం. విశ. (అ ఆ. అ.) భయంకరమైనది

వి. అ పుం 1. మదనము, వృక్షవిశేషము 2 మరువము (వృ వి.) (అమరకోశము) 3 పెద్దపులి 4. బకవిశేషము, ఓదెకొంగ.

మరువకుఁడు సం. వి అ. పుం రాహువు

మరువము వి. (సం మరువకః) సువాసనగల యొక జాతిమొక్క.

కం మరువము మొలవఁగఁ దోడనె, పరిమళ ముద
యించినట్లు .. విక్ర 1. 191

ంగడ మరువము చెలి నా మరువము లోయను..
యయా. 4 25

ద్వి కలయంగ మరువంబుకల పేర్పరించి, యలవి
మీఱినమల్లియల కంటు లొత్తి
ద్వి పరమ 5 70 పా.

మరువము సం వి అ పుం వృక్షవిశేషము, వాసనగల చిన్న చెట్టు.

మరువలు వి పశురోగవిశేషము

ద్వి మరువలు దిగకుండ మందు వాడి, నేయు
చణములు నించినతిత్తి .
నవ 1 27 పొ 16 పం.

మరువు సం వి. ఉ పుం 1 ఎడారి, నిర్జన ప్రదేశము. నీరులేనిచోటు. 2 పర్వతము. 3 కురువకము, ఎఱ్ఱగోరంట (వృ వి) 4 ఒకానొక దేశము (వై ని.)

మరుసంభవ సం వి ఆ స్త్రీ 1 మహేంద్రవారుణి, పెద్దచేఁదుపుచ్చ (వృ వి) (విల్యమ్సు). 2. ఒకవిధమగు తీఁటకసింద (వృ వి. (వాచ).

మరుసంభవము సం. వి అ పుం ఒకవిధమగు మునగచెట్టు (విల్యమ్సు.).

మరూకము సం వి అ పుం. 1. నెమిలి 2. లేడి. 3. కప్పు (వై ని.).

మరూద్భవ సం. వి. ఆ. స్త్రీ 1. ప్రత్తి చెట్టు. 2. ఒకవిధమగుచంద్ర (వృ వి). 3 తీఁటకసింద (వృ వి.). 4 దోస (వృ. వి.) (ఆ. ని).

మరూద్భవము సం. వి అ. పుం. చంద్ర (వృ. వి.) (వై ని).

మరోలి సం. వి ఇ పుం. మకరము, మొసలి. (త్రి. ని).

మర్కటకము సం వి. అ పుం 1 వానరము, కోఁతి. 2. సాలెపురుగు 3. మత్స్యభేదము, ఒకవిధమగుచేఁప 4 ధాన్యభేదము (విల్యమ్సు).

మర్కటతిందుకము సం. వి అ. పుం కాకేందువు, కాకితుమికి (వృ. వి).

మర్కటపిప్పలి సం. వి ఈ. స్త్రీ అపామార్గము, ఉత్తరేను (వృ వి.).

మర్కటము సం. వి. అ పుం 1. కోఁతి, వానరము. (ఈయర్థమునఁ గొన్నిపట్ల మహాద్విపదయును

గలదు)

సీ. ఫలమూలములు దిని బ్రతుకు మర్కటులకు
మేలోగిరంబులు మెక్కఁ గలిగె ...

ఉ. రా 5 273

2 సాలెపురుగు 3. ఓడెకొంగ, బకవిశేషము 4 రతియందలి బంధవిశేషము. 5. విషవిశేషము. 6. ముద్గభేదము (వృ వి.) 7. తురుష్కమనుగంధద్రవ్యము. న. కవాటబంధనార్థ సూచీవిష్కంభ యంత్రకము (కే ని.)

మర్కటవాసస్సు సం వి స్ న. లూతా సూత్రము, సాలెపురుగుపట్టు (వాచ.)

మర్కటశీర్షము సం. వి అ న హింగులము, ఇంగిలీకము.

మర్కటాస్యము సం విణ. (అ ఆ అ.) కోఁతిముఖమువంటి ముఖముగలది. వి అ న తామ్రము, రాగి.

మర్కటి సం. వి ఈ. స్త్రీ 1. అపామార్గము, ఉత్తరేను (వృ. వి) 2. అజమోద, ఓమము (వృ వి). 3 కరంజము, కానుగు (వృ. వి.).

మర్కటీజాలము సం వి అ న. (ఛంద) లఘు గురువులస్థానమును దెలిసికొనుట కుపయోగించు చక్రము (వాచ).

మర్కటేందువు సం వి ఉ. పుం. పెద్ద తుమికి (వృ. వి.) (విల్యమ్సు)

మర్కము సం. వి అ. పుం. 1. గాలి. 2 మనస్సు. 3 గుదము (వై. ని) 4. దేవదారువు (వృ వి. . 5 అభ్రము. 6. సర్పము, పాము

మర్కర సం వి. ఆ. స్త్రీ. 1. భాండము, కుండ. 2 సురఁగ, సొరంగము, గుహ. 3. వంధ్యయగు స్త్రీ, గొడ్రాలు. 4. భృంగరాజము, గుంటకలగర (వృ. వి.).

మర్కసము సం. వి. అ. పుం. జగలమునుండి మద్యము తీయఁగా మిగిలిన నిస్సారపు ముద్ద (వై. ని.)

మర్కుడు సం. వి. అ. పుం. 1. బ్రహ్మ. 2. చంద్రుఁడు. 3. సూర్యుఁడు.

విణ (అ ఆ అ) విఘ్నకర్త (కే ని)

మర్కోటపిపీలిక సం వి ఆ స్త్రీ. నల్లని చిన్న చీమ (వై ని.).

మర్గడము వి మలవిసర్జనము

ద్వి మనసిజహరుఁడు లేఁడని పల్కు నధము,
మనుజులనోళ్లు మా మర్గడంబులకు ..

బస. పు 6 394 పం.

(తావులు అధ్యాహారము)

మర్గించు — మ్రగ్గించు స క్రి నశింపఁ జేయు (ఇట వర్ణవ్యత్యయము)

శా. భర్గుం డంతకవాహినుల్ శరహతిన్ భంజించు
నట్లిమ్మెయిన్, దర్గంగా రథపత్త్రిముల్
విఱుగ వేదండాంకురానీకముల్, నుర్గాడన్
భటకోరకంబు లడఁగన్ నూత్నాశ్వపుష్పౌఘ
ముల్, మర్గింతున్ బర సైన్య పద్మవనమున్
మద్బాణవర్షంబునన్

కు. సం. 11 604

మర్గు — మరుగు అ. క్రి. ఆసక్తమగు, ఆసగొను

ఉ. మక్కువతోఁ గుమారులకు మర్గుచుఁ దల్లులు
ప్రేముడింపగాఁ, జిక్కఁగఁ జేసి క్రేపులకుఁ జేరిన
యావులు దట్టుముట్టఁగన్ ...

పద్మ. 9 157

మర్చు — మఱచు స క్రి. విస్మరించు, మఱచిపోవు.

ఉ నావయిఁ బ్రేమ యుంచు సురనాయక మర్చకు
నన్నొకప్పుడున్ ... దశా. 7 158.

మర్జువు సం వి ఉ పుం 1. చాకలివాఁడు, రజకుఁడు. 2 పీఠమర్దుఁడు

ఊ స్త్రీ. 1. తుడుచుట, శుద్ధిచేయుట. 2 పవిత్రము చేయుట. 3. చీపురు, సంమార్జని. 4. నదీతీరము 5. శిల, ఱాయి (కే. ని)

మర్తము సం వి అ పుం మర్త్యలోకము, భూమి (కే, ని)

మర్తుఁడు సం. వి. అ పుం మర్త్యుఁడు, నరుఁడు.

మర్త్యము సం. విణ (అ ఆ. అ.) మరణించు స్వభావముగలది, మరణశీలము.

వి అ పుం మనుష్యలోకము, భూలోకము. న. శరీరము, ఒడలు (విల్యమ్సు).

మర్త్యముఖుఁడు సం వి అ. పుం. కిన్నరుఁడు

మర్త్యలోకము సం వి. అ పుం భూలోకము, మనుష్యలోకము (వై ని).

మర్త్యుఁడు సం వి అ పుం మనుష్యుఁడు

మర్దనము సం విణ (అ ఈ అ) 1. నలఁగఁ గొట్టునది 2 పీడించునది, రాచునది

వి. అ న 1 నలఁగఁగొట్టుట, పిండిగాఁ జేయుట. 2 రాచుట, ఒడలుపట్టుట, అంగమర్దనము చేయుట

మర్దని సం వి. ఈ స్త్రీ పాదములను రక్షించు కవచము (వై. ని).

మర్దము సం విణ (అ ఆ అ) నలఁగఁగొట్టునది, గుండచేయునది, వి అ పుం 1 పిండిగాఁజేయుట, గుండచేయుట 2 కఠిన మైనదెబ్బ, గట్టిదెబ్బ 3. వైరాగ్యము (వై. ని.

మర్దలము సం వి అ పుం వాద్యవిశేషము, మద్దెల

మర్దించు సం స క్రి మర్దనముచేయు, నూఱు.

మ మతికాలుష్య మడంచి యింద్రియములన్
మర్దించి కామారిళ, త్రుతతిం ద్రుంచి...
మార్క 3 147.

(ఇట జయించు అని భావము)

మర్దితము సం. విణ. (అ ఆ అ) 1. నలఁగఁ గొట్టఁబడినది, గుండగాఁ జేయఁబడినది, 2. రాచఁబడినది రుద్దఁబడినది 3. చేర్చికట్టఁబడినది, గ్రుచ్చఁబడినది.

మర్నాఁడు—మఱునాఁడు వి (√మఱు^{2}) పరదినము, మఱుసటిదినము

ద్వి. అమ్మని పూజింప నారాత్రి యందు నెమ్మి
దీపింపఁగ నిల్చి మర్నాఁడు, ఘన నిష్ఠ సంధ్యాది
కర్మముల్ దీర్చి..
రం. రా అయో 120 పా 20 పం.

మర్మకీలుఁడు సం. వి. అ పుం. భర్త (విల్యమ్సు.).

మర్మత్రము సం వి. అ. న కవచము

మర్మభేదనము సం వి అ పుం బాణము, అమ్ము (వై. ని).

మర్మభేది సం వి న్. పుం. బాణము అమ్ము

మర్మము సం వి న్. న 1 జీవస్థానము. ఆయువుపట్టు, మెత్తనిచోటు 2 అవయవముల సంధి. 3 గూఢార్థము, తాత్పర్యము 4 రహస్యము

మర్మర సం వి ఆ. స్త్రీ భత్యభేదము (వై ని).

మర్మరము సం. విణ (అ ఆ అ) ధ్వనిచేయునది వి అ పుం ఆకులు బట్టలు మొ వానిధ్వని

మర్మరి సం వి. ఈ స్త్రీ 1. ఒక జాతి దేవదారు వృక్షము 2. పసుపు

మర్మరీకము సం వి. అ పుం. 1 అగ్ని. 2. దేగ (కే. ని .

మర్మరీకుఁడు సం వి. అ. పుం 1. నిస్స్వుఁడు, దరిద్రుఁడు. 2 దుర్మార్గుఁడు, దుష్టజనుఁడు. (విల్యమ్సు, 3 శూరుఁడు (కే. ని)

మర్మస్పృక్కు సం—మర్మస్పృశము.

మర్మస్పృశము సం విణ. (శ్) మర్మము తాఁకునది, హింసించునది (మాట మొ)

మర్మావరణము సం. వి. అ. న. శరీరమును రక్షించునది. కవచము (విల్యమ్సు)

మర్మావిధము సం. విణ. (ధ్) హృదయ మర్మములఁ బొడుచునది (బాణము మొ).

మర్య సం. వి. ఆ స్త్రీ మర్యాద, హద్దు. (కల్ప).

మర్యాద సం వి ఆ స్త్రీ 1. పొలిమేర, సీమ. 2. సముద్రతీరము, ఒడ్డు. 3. హద్దుగుర్తుతాయి. సరిహద్దుతాయి 4 నీతియొక్క కట్టుపాటు, నీతిపద్ధతి 5 పద్ధతి, న్యాయ మార్గమం దుండుట 6. ఒప్పుదల, ఒడంబడిక 7. ఆత్మయందు మనస్సును స్థిరముగా నుంచుట. 8 సన్మానము, గౌరవము.

శా. ఆదిన్ శ్రీసతికొప్పుపైఁ దనువుపై నంసో
త్తరీయంబుపైఁ, బాదాబ్జంబులపైఁ గపోల
తటిపైఁ బాలిండ్లపై నూత్నమ, ర్యాదన్
జెందుకరంబు క్రిం దగుట మీఁదై నాకరం
బుంట మేల్, గాదే రాజ్యము గీజ్యమున్ సత

తమే కాయంబు నాపాయమే.
భాగ. 8 592.

3 విధము, పోలిక.

మ. ఘను లాత్మీయత మోనివృత్తికొఱకై గౌరీశు
మర్యాద నె, వ్వనిపాదాంబుజతోయమందు
మునుఁగన్ వాంఛింతురు...
భాగ 10 పూ. 1708.

సీ పచ్చకప్పుఁ పుఁగుప్పలు నింగియంగడి నించు
మర్యాద రాయంచ లెల్ల, గుంపు గూడిన గతి
గొప్పగంద పుటప్పలు లిప్పగా నుంచు పగిది. .
ఘటికా 2 145

సీ వెఱయ హరిశ్చంద్రువిధమున నలునివీఁకను
బురుకుత్సు చొప్పునఁ బురూరవు, ని లీల సగరు
లాగునఁ గార్తవీర్యుమర్యాదను గయు క్రియ
నంబరీషు, మతమున...
హంస 1 42.

మర్యాధాగిరి సం. వి ఇ పుం సరిహద్దు కొండ, కుల పర్వతములలో నొకటి.

మర్యాదాచలము సం వి అ. పుం. –మర్యాదాగిరి

మర్లు¹–మరలు అ. క్రి. మళ్లు, వెనుకఁ దిరుగు.

సీ అవల మాటాడువా రదిరిపాటున మర్లి
యొఱపు వీక్షించి నివ్వెఱబడంగ
కువల 2. 29.

మ కొలు వౌ డిగ్గున గద్దె డిగ్గ వని కేఁగు న్మర్లు
గేహ బులోఁ, దలిరుంబాన్పున మర్లునంబొరలు
దశ. 7.71.

జ, మర్లుఁబాము.

మర్లు²–మరులు వి వలపు, మోహము

మ గేహంబులోఁ, దలిరుం బాన్పున మర్లునం
బొరలు .. దశ. 7. 71.

జః మర్లుకొను

మర్లు³ వి. వైపు, ప్రక్క.

చం. చిలుకలు గోయిలల్ చెవులు చిందర వందర
సేయ నూరెలన్, మలయసమీరమున్ వెనుక
మర్లున నుల్కిపడం బయింబడన్, గళవళ మంది
చుట్టుకొనెఁ గఁతునిమంతి యటంచు నాత్మ
లోన్. సారంగ 2 155.

మర్లుఁబాము వి (మర్లు¹+పాము) మనుదిండి, ఒక విధమగు పాము (శ గ)

మర్లుకొను–మరులుకొను స క్రి (√మర్లు²) వలచు, మోహించు

సీ కోఁడెకాంద్రను మర్లుకొని విభుఁ గికురించి
తిరిగెడుబోంట్ల నేమంక రాదు
ఉ హరిశ్చ 4 18.

మర్వు – మఱువు వి చాటు. ఓము

ఉ. కీశులు భీతిబొందితమకించుచు రాఘవు మర్వు
సొచ్చినన్ .. భా. రా యు 1440

చం వినుఁతనంపు వఁగడపు వెన్నెలరాయని మర్వు
సేరనన్ ... అచ్చ రా యు. 233.

మ . దివిజుల్ భంగించినన్ దైత్యులా, తుర
తై మున్ భృగుపత్నిమర్వు సొరనెంతో కూర్మి
నక్కాంతయున్. ఉ. రా. 6. 334.

మర్శనము సం. వి. అ. న 1 రాచుట, రుద్దుట. 2. పరీక్షించుట, పరిశీలించుట 3 ఆలోచన. 4. సలహా, ఉపదేశము. 5 తొలఁగించుట, తుడిచి వేయుట 6 వివరించుట, విప్పి చెప్పుట

మర్శము సం వి అ పుం 1. ఆలోచన, యోచన 2. సలహా, ఉపదేశము, ఆలోచన చెప్పుట 3 తుమ్ములు గలిగించు మందు (విల్యమ్సు.)

మర్షణము సం వి. అ న. సహనము, ఓర్పు

మర్షము సం. వి. అ పుం. సహనము, ఓర్పు.

మర్షి సం విశ (న్.జీ.న్.) సహనము గలవాఁడు ఓర్పు గలవాఁడు, సహించువాఁడు.

మర్షితము సం. విశ. (అ. ఆ అ.) 1 ఓర్చుకొనఁబడినది సహింపబడినది. 2. క్షమింపఁ బడినది, మన్నింపఁబడినది

వి అ న సహనము, ఓర్పు

మఱ 1 మర్మము, గుట్టు

కం ఏమగువ పట్టుకొనెనో, యేమిటికిం దెచ్చెనో
యి దెక్కడిపాటో, యేమో యెఱుఁగఁడు

మది మఱి, తామసి యనువిద్య తొలుతఁ దనుఁ బొందుటయున్ ... ఉ. హరి. 5. 195.

(ప్రాఁతప్రతి పా. వావిళ్ల పా. 'మఱిమఱి' వీరేశ పా.)

2. అఱమఱ, భేదము.

మ. మఱ లేకర్థుల దానులన్ సుజనులన్ మన్నింపుదే పైదలీ ... భాగ. 8. 467.

3. దైన్యము, దుఃఖము. (చూ. మఱగోను.)

జ. మఱగోను.

మఱఁదలు వి. ఔ. (మఱఁది + ఆలు, బ. మఱఁదండ్రు) 1. తమ్ముని భార్య.

గీ. మఱఁదలికి నాపడి లోలమతిఁ జరించి ... దశకు. 11. 134

వ. మఱియు నత్యంతశోకార్ణవంబున మునింగిన తల్లిని మఱఁదండ్రను నాశ్వాసించి .. భార. ఆది. 4. 217.

ఉ. లెమ్ము సురేంద్ర నీవలన లే దొకతప్పును నీమఱంద లీ, కొమ్మ వదాన్యభూరుహము గోరినఁ దెచ్చితిఁ గాని ... పారి. 5. 39.

2. భార్య చెలియలు.

3. మగని చెలియలు.

సీ. ... జాయాపతులకు ... మఱఁద లంచనఁగను మంత్రుత దనుజులు ... ఆం. భా. 2. 114.

(రెండు, మూఁడర్థములకు నిదియే యుదాహరణము.).

4. తనకంటె చిన్నదగు మేనత్త కూఁతురు; తనకంటె చిన్నదగు మేనమామ కూఁతురు (శ. ర.).

మఱఁది వి. చెల్లెలి మగఁడు.

కం. చెలియలు మఱందియుమని, మ్ముల నింద్రప్రస్థనగరమున నభిమతబం, ధుల యొద్ద నున్నవా రని ... భార. ఆది. 8. 214.

గీ. తనదు సామ్రాజ్యమహిమకుఁ దగినయట్లు, మఱిమఱి సకలవస్తు సంపదలు వెలయ, మఱఁదికి విశేషగతిని సన్మానగరిమఁ, జాల నొనరించె నప్పు డా జనవరుండు ... ఇందు. 6. 73.

2. భార్య తమ్ముఁడు, స్యాలకుఁడు.

కం. అని పలికి వాలుటమ్ములు, తనువున నినుచుటయుఁ గలఁగి ధైర్యము మానం, బును వీటిం బోవఁ బాఱెను, జననాయక నీమఱంది సరివారు నగన్. భార. ద్రో. 1. 363.

కం. వాలిక మెఱుఁగుఁదూపులు, నాళీకోదరుని మఱఁది నవి దైత్యులమైఁ, గీలించె ... హర. 7. 160, ఆము. 1. 19.

3. మగని తమ్ముఁడు.

సీ. మధుకైటభారాతి మఱఁది తమ్ముని పిల్చి పనిగొంట నీకుఁ బ్రాభవము గాదె ... నైష. 3. 126.

ఉ. అంబుజగంధి యయ్యెడ మహర్షుల పత్నులఁ గంచు కొన్ని హే, మాంబర రత్నభూషణచయంబులు గైకొని యమ్మఱందియున్, వెంబడి నెక్కఁగా రథము వేడుక నెక్కె చిరత్న రత్నపీ, ఠంబుల నుండె ... ఉ. రా. 6. 232.

4. మేనత్త కొడుకు.

చం. ...శరతాడన పీడితులైరి నీమఱం, దులు నమరాపగా తనయుతోడి రణంబునకున్ దిశాధినా, థులు నఱుమంగఁ జాలరు ... భారం, భీష్మ. 2. 6., భార. ద్రో. 4. 141.

5 మేనమామ కొడుకు.

సీ. శ్రీమన్మహా గుణస్తోమాభిరాముఁ డై తేజరిల్లెడు ధర్మరాజునకును, దమ మఱంది గిరీంద్రధరుఁడు దండంబు గావించి చేయంగల విన్నపములు ... భాను. 4. 10.

6. పరియాచకపువావి, సరసోక్తు లాడుటకై కల్పితమైన వరుస.

చం. మఱఁది యటంచు బావ యని మామ యటంచును నల్లుఁ డంచు నం, దఱకును నన్నివావులిడి ... దశా. 2. 366.

జ. మఱఁదలు.

మఱక¹ వి పాలు విడిచిన యాఁడు మేకపిల్ల

చం. కఱవరుదెంచినన్ ఘటము గన్యమునం గల
సక్తు వంతయున్, దఱుఁగక యమ్మి మేకఁ
గొన దానికిఁ జిల్లలు రెండు గల్గున, మ్మఱకలు
రెంటికిం గలుగు మానుగ దూడలు నాల్గు వాని
కి, ట్లఱిమఱి నెన్న నెన్మిదిఁ బదాఱును
ముప్పది రెండుఁ బుట్టఁగన్ ...
నా. పంచ 5 11.

మఱక² వి. డాగు, కఱ్ఱ.

సీ. దొడ్డపుట్టంబుఁ దొత్తుకుఁ గట్టఁబెట్టిననవి పేఁడ
మఱకల కగ్గపఱుచు ..., రామలిం. 34

మఱకువ వి. (√మఱచు) అజ్ఞానము, తెలివిలేమి.

కం ఎఱుకని యెఱుఁగక నిన్నున్, మఱకువ నెదిరి
తిని దీని మఱవుము నన్నుం, గఱకంఠా
క్షమియింపుము .. భార అం. 1. 327.

చం. మఱకువఁ గత్తిరించి మదమానములం జుఱ
వుచ్చి మెచ్చు జాఁ, గఱగొని
ఉ. హరి. 4. 87.

2 విస్మృతి, పరాకు

సీ. .. మరపు, మఱకువ యనంగ విస్మృతి పరగు
చుండు ... అం భా. 1. 137.

మఱగొను అ. క్రి (మఱ + కొను) దైన్యము
నందు

చం. ఇది దగదంచు నడ్డుపడు నింతకు నేరక సభ్యు
లందఱున్, మది మఱగొన్న యట్టి యెడ
మానినికిన్ దనుఁ దాన కాచికో, లోదవిన
భార. ఉద్యో 1 348.

శ్లో. కార్పణ్యాదేవ సహితాస్తత్ర భూపాలాశక్ను
వన్ప్రతివక్తుమ్ సభాయామ్
సం. భార. ఉద్యో. 29. 40.

మఱచు స. క్రి. 1. విస్మరించు, తలంపకుండు

కం. ఎఱుఁగమి చీకటి నీపె, ద్దఱికంబు దలంప
నేమితప్పు గలిగినన్, మఱచి దయఁ జూడు మి
ట్లం, దఱు నీకుం బనులు సేయఁ దగుదురు
వీరల్ .. భార విరా. 5. 357.

కం. రాచసిరి యుండియును మది, యాచవికిం
జొరదు నాకు హరికి నిచటిబా, ల్యాచరణము
పై మక్కువ, యే చందంబునను మఱవ నెన్న
ఁడు రామిన్ .. హరి ఉ. 2 78.

గీ తపసిరూపులఁ బ్రోళ్లకుఁ దవిలి రాఁగ మాకుఁ
బొసఁగదు పొమ్ము మఱాకరమ్ము ..
అచ్చ. రా కిష్కిం 54.

(మఱాక - మఱవక.)

ఉ నీ, బాంధవ మెల్లఁ బ్రొద్దుఁ దలఁపందగు
నాత్మ మఱాకు మింకఁ గి, ష్కింధకుఁ
బొమ్ము భానుసుత ...
భా. రా. యు. 1770.

(మఱాకుము - మఱవకుము.)

2 మాను, విడుచు

గీ మధుమదోన్మత్తలై యల్క మఱచి సఖులు,
సూరెలకుఁ దాఱఁ బతులపై సోలునట్టి, చేడి
యల మన్మథుఁడు వెట్టి చెఱకువింట, నేసె
నుమ్మొత్తవిరులచే నేసరేఁగి ..
కవిక 4 166

గీ. మగువకనుదమ్ము లరమోడ్పు మఱవ వయ్యె.
వసు 3 110

అ క్రి ప్రమాదము నొందు, పొరపడు.

కం. గుఱుకొని కార్యాకార్యము, లెఱుఁగక దుశ్చ,
రితుఁడై యహితుఁ డగు నేనిన్, మఱపక
గురు నైనను జను, లెఱుఁగఁగ శాసించునది
మహీశుఁడు బుద్ధిన్ ..

భార ఆది 6. 102.

కం. మానుషశక్తి జయింపఁగ, రాని మహావీరులైన
రణశూరులపై, దీనిఁ బ్రయోగింపుము బల,
హీనులపై మఱచియైన నేయకు మధిపా ..
విక్ర. 2. 38.

జ. మఱకువ, మఱపించు, మఱవు.

మఱపించు స క్రి. (√మఱచు.) 1. మఱచు నట్లు
చేయు, విస్మరింపఁజేయు

ఉ అంతట నద్భుతంబు గరుడాగమనంబు నిరాకృ

తాహితా, త్యంతసమార్జితోర్జిత జయాభ్యు
దయం బయి భీష్మపాతనం, భ్రాంతఘనవ్యథన్
నెఱయఁగా మఱపింపఁ బునర్మహోజివి, భ్రాంతి
కుపక్రమించు విభుఁ గాంచి దినేశ సుతాదు
లుబ్బుచున్ . రాఘవ 4 137

సీ పట్టి చెప్పుదు రతిప్రాణేశమంత్రముల్ మఱ
పింతు మఱి యన్యమంత్రకలన .
చంద్రా 3 82

సీ కందర్పు మఱపించి యిందుని నిందించి నలకూ
బరు హసించి నలుని మించి ...
కళా 1 66.

(ఇట అతిశయించి అని భావము)

2. భ్రాంతి నొందించు, భ్రమింపఁ జేయు.

సీ మగలతో నిద్రించు మగువల మఱపించి మగ
చెయ్వు లొనరింప మదిఁ దలంచు
నీలా 1 76

మఱపు వి, (√మఱచు) 1. విస్మృతి

కం. పతిఁ జూచి రతి నిజాంత, ర్గతఖేదం బెఱమి
మఱపుగా నిడి కాలో, చితవచనాంతరముల
నుర, పతి గడువెస నిన్ను నేమిపని రాఁ బని
చెన్ ... కు. సం 4. 418

గీ. తమకమును సిగ్గుఁ దమలోనఁ దడఁబడంగ,
మఱపుఁ జెయ్వులుఁ దమలోన మాఱు
మలయ ... విక్ర 1 122.

సీ. పిఱికితనంబును గుఱి దప్పి చనుటయు వెఱ
పును మఱపును గొఱకొఱయును ...

గీ ... ఎఱ్ఱ్యెడ నెఱుఁగఁ డతఁడు ..
అచ్చ. రా, బాల. 45., అం భా 1. 127

2. పారవశ్యము, ఒడలెఱుంగమి, మత్తత

సీ మఱపు మున్నీటిలో మానంబు లూటాడ బిగి
యారు కౌఁగిట బెరయువారు ..
ఉ హరి 5 73.

సీ. తనపదంబునఁ జేర దనుచు వెల్వెలఁ బోవుఁ
జెఱఁగు ముట్ట దనుచుఁ జెందు మఱపు . .
చంద్రి 1. 65.

శా భీతుం డై తమతండ్రి మాజనకునిన్ భిక్షించి
నన్ దన్ను నం, రక్షింపం దుపచింతరై మఱ
పుతో రాజప్రసూనాకృది, వ్రతకోరాజతనూ
జతో సుగుణతో నాతో సమం బాడెడిన్.
భాగ. 9. 521.

3. మూర్ఛ

ద్వి మనుజేంద్రతనయుఁ డా మఱపటు దెలిసి,
మునివరుల్ దీవింప మొగి దివ్య లలఁ, తన
రంగ విలుగుణధ్వని చేసి నిలిచి ...
రం రా ఉ 146 పా. 18 పం.

ద్వి అమేఘనాదుండు నతనిమర్మముల, నమ్ములఁ
గీలించి యతని సూతుండు, మాతలినొగలపై
మఱపుతో నొరఁగ, నాతేరు విఱుగంగ నలు
కతో నేసె
రం రా. ఉ. 79 పా. 5 పం

4. ప్రమాదము, పొరపాటు

సీ. .. తేరు విఱిగెనో సూతుండు వడియెనో
యేమఱి యలసత నెదిరి సరకు, సేయమి మఱ
పాత్మఁ జెందెనో హీనాత్ముఁ డైన ధృష్టద్యు
మ్నుఁ డతనిఁ జంపె ... భార. ద్రో 1 80

శ్లో రథః పర్యపత ద్వాస్య ధను ర్వా శీర్య తాస్య
తం, ప్రమత్తో వా భవద్ద్రోణో యథా మృత్యు
ముపేయివాన్ ..
సం. భార. ద్రో 9. 2.

5 అజ్ఞానము

ఉ . నీ, ప్రేమకు వచ్చు దాసులకుఁ గ్రించు
తనంబున నెగ్గు సేసితిన్, నామఱపున్ సహింపు
మట నారకుఁ డైన మనంబులో భవ, న్నామ
ము చింత సేసిన ననంతసుఖస్థితి నొందకుండునే
భాగ 9. 116.

గీ. సగము గొఱికినయాకును సఖులు పిలువ, సగ
మొసఁగు నుత్తరముఁ దెల్వి సగము మఱపు,
సగము నయి చింతచే సగ మగుచు నరిగె ...
మనుచ. 3 66.

స క్రి. ప్రమాదపఱుచు పొరపెట్టు.

కం. నను మఱపి యొందుఁ బోయితి, గనుఁగొంటిని బట్టువడితి కైతవ మిటు నే, సినఁ బోనిత్తు మె యనుచును, దవమదిఁ బలుకు గతిఁ గొంతతడ వీక్షించెన్ . హరి. ఉ 7 129.

మఱలు స. క్రి 1 వెనుకకుఁ దిరుగు, వెనుక మొగమగు

ద్వి మఱలు కెంజడలును మణికుండలములుఁ, జిలుగజ్జె మొలనూలు సింగినాదంబు ...
ద్వి హరిశ్చ ఉ 129 పం

గీ మొఱలు పెట్టుచు శరనిధి మఱలి మఱలి, కాంచుచో దశా 1 180.

2. నివర్తిలు, వెనుకకువచ్చు

శా... విక్రమకళా సంలబ్ధతత్ప్రేయసీ,సంధా సిద్ధిఁ గృతార్థుఁడై మఱలె నిచ్చన్ వేశ్యలు ప్రాంగఁగన్. పారి 5 41

మఱి^{1} అవ్య 1 పిమ్మట, అనంతరము.

గీ. ఇప్పురంబున బ్రాహ్మణుం డింధనార్థ, మేఁగి మున్న యావృక్షంబు నెక్కి దాని, తోన దగ్ధుఁడై మఱి దానితోన లబ్ధ, జీవుఁడై వచ్చి జనులకుఁ జెప్పె దీని ... భార. ఆది. 6 193.

సీ. ఎవ్వరో యెఱుఁగ నిన్నెఱిఁగించి మఱి వర మిమ్మంటి దానికి నెలమి నగుచు.
భార అను 1. 351.

సీ. మఱి కొండవీ డెక్కి మార్కొని నలిమైనయల కనవాపాత్రు నంటి రాఁజె .
మనుచ 1. 37.

2 పునరర్థకము, వెండియు, ఇంకను.

(కొన్నియెడల సముచ్చయార్థకముతోఁ గూడి యుండును, దీని ద్విరుక్తరూపములు మఱిమఱి మఱిన్మఱి)

చం. ... ఓ దివిజశంభళి యిం కిటఁ బట్టి నీకు మీ, యనిమిషరాజుపాదముల యానసుమీ మఱి యేమివల్కినన్. నైష. 8. 144.

కం. విడువక మీగానము సొగ, సిడుటయు మఱి పాడుఁ డనుట యొగ్గే ... ఆము. 5. 58

శా. ధేనుగ్రాసము మాన్ప దోస మని సందేహించి నన్ సత్య మెం, తే నష్టం బగునైన నేమి, మఱియున్ విత్తంగ యామంబులో, నా నన్నన్ మును తెల్ల మిక్కిలియు నేఁ డాఁకొందురు.
వరాహ. 10. 39

మ ధన మార్జింపుదు నార్జితం బయినతద్ద్రవ్యంబు బేంబుచేఁ, గొనసాగింపుదు వడ్డి వాసివలనన్ గూర్తున్ మఱిం గొంత . ప్రబోధ 4 33.

వ ఈ దేవరకు మఱియు నొక్క దీపంబున కిచ్చిన గొఱియలు 55 వీనిం జేకొని .
ద. శా. 4 677.

(ఈ క్రిందిప్రయోగమున లఘురేఫయుక్తమై కన్పడుచున్నది)

ఆ మరియు నొక్కసాల మిరుగేలఁ బెఱికియు, దీనఁ దెగితి వంచుఁ దిగిచి పైవ, నలిగి యేడు భల్లములఁ ద్రుంచి ..
భా రా ఆర 1. 240.

(శ ర పా. మఁరల ముద్రి. పా.)

3. నిశ్చయముగా.

కం. సాకు మఱి నీవు పతివి గు, ణాకర యిజ్జన్మమున మహాస్నేహమునన్ ..
భార. ఆది. 6. 193.

సీ. అతివయానముఁ గాంచి యప్రియస్థితి నున్న యది గాదె మఱి రాజహంసకులము ..
కవిరా 3 93

4. ఇదిగాక.

చం. జననుత సర్వధర్మములు సర్వజగత్పరివర్తనక్రమం, బును మఱి సర్వవంశములుఁ బుట్టిన మార్గము నీవ నిక్కువం, బనఘ యెఱుంగుదున్నతగుణాఢ్యుఁడవున్ భరతాన్వయావలంబనుఁడవు నీవ .. భార. ఆది. 4 219.

గీ. తాను గర్భభరాలసత్వంబుకతనఁ, జేయఁజాలదు మఱి వేఱ చెప్ప నేల ...
కాశీ. 4. 212. కళా 3. 53.

5 తడవ, పర్యాయము

(ఈ యర్థమున నేకార్థకశబ్దపూర్వముగానే ప్రయోగము గనఁబడుచున్నది).

క. అంగన యొక్కొక్కమఱి యు, త్తుంగమణిస్తంభయష్టితో నొత్తగిలున్ కాశీ 4 209.

ఉ. సర్గ మొనర్తు బ్రహ్మ యన సత్కృపఁ బెంచు జనార్దనుండ నా, భర్గుఁ డనంగఁ గ్రమ్మఱఁగఁ బాపణ సేయుదు విజ్ఞగంబు నై, సర్గికలీల నొక్కమఱి సౌఖ్యము నొందుదు కేవలంబు దో, సర్గశభూషణీకృతరథాంగ నిమం గొని యాడ నేర్తునే పారి 1 26 అ మ క క. 262 పొ 4, పం

6 అట్లుకానిచో, [illegible] మున

ఉ. దానవు లైన నేమి మఱి దైత్యసమూహము లైన నేమి భాగ 10 ఉ 155

7 పూర్వోత్తరవాక్యార్థములకుఁ గల భేదమును దెల్పును

క. మఱచినఁ దలపింపఁగ నగు, నెఱుఁగనినాఁ డెల్లపాటు నెఱిఁగింప నగున్, మఱి యెఱిఁగి యెఱుఁగ నొల్లని, కఱటిం దెలుపంగఁ గమలగర్భుని వశమే. భాగ ఆది 4 71

క. వర్గత్రయపరత ముహుస్స్వర్గత్వామధ్య మాధ్వజంఘాలకతా, దుర్గతియు నొల్ల మఱి యవ, వర్గదుఁ డేవే ల్పెఱిఁగి వాని భజింతున్. ఆము 2 82.

8 మఱిమఱి, పలుమాఱు.

క. స్నేహార్ద్రహృదయ యై యతి, సాహస కృత్యములు మాన్ప సమకొల్పుట కై, యూహాపోహవిచారస, మాహితగతిఁ దల్లి సుతుని మఱి బోధించున్ .. కాశీ. 4. 89.

9 అన్యము, వేఱు

ఉ. మామిడిమంత్రిఁ బోల మఱి మంత్రులు లేరు వసుంధరాస్థలిన్ ... నైష 1 24.

వ. ద్రోణుం డొక్క బాణం బభిమంత్రించి దృష్టిముష్టిసౌష్ఠవంబు లొప్ప నొక్కదకాండంబు నాఁట నేసి దానిపుంఖంబు మఱియొకబాణంబున నేసి. భాగ ఆది 211

క. మీవంటి భాగవతులం, బావనులఁగఁ జేయరేని మఱి గతి యేది, మాపాలివారి కిఁక ఆము 6 55.

10 అట్లు, ఆవిధమున

క. అతనువుల వేరు గదా, నాతులు [illegible] కలిగి వన్ [illegible] దివ్య, గ్జాతికి నిజాతికిఁ గల, యీ తిప్రత గలదె యెఱుఁగ [illegible] ఆము 5 42.

11 కొన్నియెడల నర్థవిశేషము లేని యే వాక్యాలంకారముగాఁ బ్రయోగింపఁబడును

చం. నుతజలపూరితంబు లగు నూతులు నూఱిటికంటె సూనృతవ్రత, యొక బావి మేలు మఱి బావులు నూఱిటికంటె నొక్క [illegible], క్రతువు వదిమేలు. భా. ఆది 4 93.

సీ. మఱి జరాసుతునిచే మథురం డిగఁ జుటఁజేసి పరవర్గదుర్గముల్ బలిమిఁ గొనఁగ పారి 1 17 భాగ ఆది. 8 159.

మఱి² — **మఱ్ఱి** వి వటవృక్షము, మఱ్ఱిచెట్టు

క. తాతయుఁ దండ్రియు నగ్రభ్రాతయునుం దాను భువనభాసురకృతిని, ర్మాతలు పిల్లలమఱిపై, ఖ్యాతునిఁ బినవీరుఁ బోలఁ గలరే సుకవుల్ హై భా 1 21.

మఱిగ వి (క. మంగె.) చాచిప్ప, పులుసు మున్నగునవి వండుట కుపయోగించు జాతితోఁ జేసిన పాత్రము.

(జోడ్డపెలవలె బలపపు జాతితోఁ జేసిన పాత్రము. శ ర)

మఱిన్మఱి — **మఱిమఱి** అవ్య. అత్యంతము, మిక్కిలి.

ఉ. రాజకుమారశేఖరుఁడు ... ప్రత్యహము స్మరియింపుచుండె నీ, రేజదళాక్షి నెంతయు మఱిన్మఱి నెమ్మదిలోన నెన్నుచున్ ... ఇందు 2 213.

క. సరియె కద పిఱుదుబరువునఁ, దరుణివడక

మంద మగుట తరువాత మఱిన్, మఱి విఱ్ఱ
వీఁగుకుచకచ, భరమునఁ జెలి దాళి యుంట
ప్రౌఢిమమె కదా ... ముకుంద. 2. 74

మఱిమఱి – మఱిన్మఱి అవ్య. 1. మఱియు మఱియు పౌనఃపున్యముగ (శ. ర.)
2. అత్యంతము

కం. .... ప్రాణముకన్నను. మానం బధికం బటంచు
మఱి మఱిఁ ఘృ్య, ల్యూనాథ పల్కు వివవే
భల్లా. 5. ఆ. (శ. ర.)

మఱు¹ విశే (వృత్తియందుఁ బూర్వపద మగు మాఱు శబ్దమునకు వికల్పముగా ఆదేశమై వచ్చు రూపము) 1 అన్యము, వేఱొకటి

గీ. గంధవస్తువులు గొన్నట్టివాఁడు, వినుము
మఱుపుట్టువునఁ జుంచుతనము నొందు.
భార. అను 4. 267.

గీ. అతని మఱుమేన నైన నీప్రతిన దప్పు. కుండ
వరియింపవచ్చు నీ కుచితవిధిని ...
కళా 6. 56.

2 ప్రతి, బదులు

కం. అని పలుకుచున్న నృపవరు, దనునకు మఱు
మాట యీక. భార. ఆది 7 76.

సీ. .. ర మ్మనుచును గడఁకఁ బిల్వ, మఱుమాట
లాడదో మఱి చూడకుండునో చనుఁగవఁ గప్పు
నో చాలు ననుచు ... భాగ. 8 320.

వి (వృత్తియం దుత్తరపద మగుమాఱుశబ్దమునకు వికల్పముగా ఆదేశమై వచ్చు రూపము) తడవ, పర్యాయము
(చూ. పలుమఱు, వేమఱు.)
జ మఱుగుజ్జు, మఱుమాట, మఱుప్రోఁత.

మఱు² విశే (వృత్తియందు పూర్వపద మైన మరున శబ్దమునకు వికల్పముగా ఆదేశమై వచ్చురూపము.) అనంతరము, పిమ్మటిది. (చూ. మఱునాఁడు.)
జ, మఱునాఁడు, మఱుమేమ.

మఱు³ వి. వృత్తియందు పూర్వపద మైన మఱుగు శబ్దమునకు వికల్పముగా ఆదేశ మగురూపము (చూ. మఱుపడు).

మఱుఁగిడు స. క్రి. (మఱుఁగు+ఇడు) దాఁచు, గోపనముచేయు.

కం కొంత మఱుఁగిడక కలిగిన, యంతయు నిక్క
ముగఁ జెప్పఁ డనుటయు వారల్
కళా 6 160.

మఱుఁగు—మఱువు అ. క్రి (త మఱై) చాటగు, తిరోహితమగు, దాఁగు (శ. ర.)

ద్వి. ఒఱఁగుజింకలును బిట్టొఱలుమన్పిళ్లు, మఱుఁ
గు గవయములు మఱియు నేఁదులును.
ద్వి. హరిశ్చ పూ 606 పం.

మధురగతి రగడ. వరువపువనకా సరు వని దిరుగుచుఁ
గురివెందలపొద గురు వని మఱుఁగుచు...
ప్రబంధ 253.

2 (క మఱుగు) నీళ్లు, మొ. సలసలకాఁగు.
(వ్యవ) నూనె మఱిగినది
3. సంతాపించు, మిక్కిలి దుఃఖించు.

సీ. ఇమ్మేని కక్కట యిట్టిది సేసెనే మాయ దైవం
బని మఱుఁగువారు. భార. విరా 2 146.

ద్వి. అఱిముఱిఁ గోపించి యాధర్మశీల, మఱుఁ
గుచు శపియించె మఱచితే తొల్లి ...
రం. రా. యు. 322 పా. 23 పం.

కం అఱువదివే లబ్దంబులు, నెఱయఁగ మని సుతులఁ
గనని నెవ్వగ చేతన్, మఱుఁగుచు జర మేనం గ్రి
క్కిఱియఁగఁ దఱి దప్పి సుతుల నిట్లేఁ గంటిన్.
బా. రా. బాల. 185, కు సం 5. 580.

వి. 1. చాటు, వ్యవధానము

చం అవికయుఁ బట్టుపుట్టముచెఱంగు మఱుంగయి
యున్కిఁ జేసి, నైష. 6. 131.

కం. జడనిధి యను తెరమఱుఁగటు, వెడలి నిలిచి
నట్టి యాటవెలఁదియపోలెన్. ..
ప్రభా 1. 57.

ద్వి. ఇరికిళ్ల గుమ్మల యొడలను దలుపు, మఱుఁగున
బన్నార్ల మాటువ....
పండితా. దీక్షా. 44 పా., ఆం. భా. 1. 76.

2 దాఁపఱికము

ఉ వట్టిమఱుంగు వెట్టి నుడువం బని లేదు.
ప్రభా 3. 72.

ఉ. . ఓ, హేమలతాంగి యింక మఱుఁ గేఁటికి
న మ్మొక్కమాట పల్కెదన్, గాముఁడు సాక్షి
గాఁగఁ గలకాలము కూడి సుఖింత మింపుగన్.
కవిరా 5. 150

3 చాటుకవులు తఱచుగాఁ బ్రయోగింపని మాఱుమూలమాట, అప్రతీతము.
(కవిత్వదోషములలో నొకటి)

సీ. .. ఈచ, లును ప్రాలుమాలికలును సందియము
వేమఱపులు మఱుఁగులు వ్యర్థపదములును...
ప్రబంధ 16

4 మిష, నెపము, సాకు

మ. తమలోన న్మఘురాపురాంగనలు చోద్యం బంది
శ్రీకాళహ, స్తిమహాదేవుఁడు జంగమాకృతివి
భూతిన్ భృత్యులం గూడి వ, చ్చి మదీయవ్యథఁ
దీర్చి యాత్మనగరీసీమోపకంఠంబు జే, ర్చి
మఱుం గొక్కటి పెట్టి పోయె నిఁక నేరీతిం
గనుం గొందుమో... కాళ. 4. 109

జ: మఱుఁగిడు, మఱుఁగుఁజొచ్చు, మఱుఁగుడు, మఱుఁగుదొడ్డి, మఱుఁగుపడు, మఱుఁగు పెట్టు, మఱుఁగుపెరడు, మఱుఁగువెట్టు, మఱుకువ, మఱుపడు, మఱుపెట్టు, మఱువ

మఱుఁగుడు వి. (√మఱుఁగు) తాపము

గీ. . కాఁక మఱుఁగు, డుడుకు సెగ తెర్ల నాఁగఁ
జెన్నొందుఁ దాపమునకు నామంబులై . .
అం భా. 1. 46.

మఱుఁగుఁజొచ్చు స క్రి (మఱుఁగు+చొచ్చు) శరణముపొందు

సీ. సెగ కుల్క మఱుఁగుఁజొచ్చినజహ్నురవిజల
సరణి మల్లెలతోడి జడలు మెఱయ.
ఆము. 2 58.

ద్వి మఱుఁగుఁజొచ్చినవాని మదిలోనఁ గరుణ,
నెఱయఁ బ్రోచుట నాకు నియమవ్రతంబు.
ద్వి హరిశ్చ ఉ. 2461.

మఱుఁగుదొడ్డి వి (మఱుఁగు+దొడ్డి) మలవిసర్జనస్థానము (శ. ర.).

మఱుఁగుపడు అ. క్రి (√మఱుఁగు) దాఁగు, చాటగు, తిరోహితమగు

వ. ...ఆయాటవికుండు పెట్టెఁ దెఱచి యస్థిశకలంబులు చూచి తనవృథావస్థకుఁ జిన్నఁబోయి యవి యచ్చోటన పాఱఁ జల్లి తన పల్లెకుం బోయి మఱుఁగుపడి యుండె.. కాశీ 5 70.

సీ ఒరుదలఁగా వచ్చి యొగి మఱుఁగుపడఁగఁ జెవి
నిల్లు గట్టుక చెప్పిరేని... పిప్ర 5. 40.

వ . . ఓ డొంటికిన్ బేరెంబులు వాఱి కుప్పించి తప్పించుకొనుదుప్పులు ఖురజ రజశ్ఛటల నెసకమెసంగు మసమసకల మఱుఁగువడియుండు గండోపలంబులును మనుచ 4 36.

మఱుఁగు (వె) పెట్టు – మఱువెట్టు స క్రి (√మఱుఁగు) దాఁచు, గోపనము చేయు, కప్పిపుచ్చు

ఉ. ... పరికి నెట్లు దోఁచిన సహించుటగాని నిజంబు
చెప్పకే, నేరం మఱుంగు పెట్టి ధరణీవర...
కళా 7. 196.

ద్వి. మఱుఁగు పెట్టక చెప్పుమా నీకు నిట్టి, నెగు
లింతయును నేమి నెపమున వచ్చె.
ద్వి హరిశ్చ ఉ. 2103 పం.

సీ. మఱుఁగువెట్టక డెంద మెఱిఁగించుకై వడి
గొబ్బునఁ బయ్యెదకొంగు సడల...
విప్ర. 1. 122.

మఱుఁగుపెరడు వి (√మఱుఁగు) మఱుఁగు దొడ్డి. (శ. ర)

మఱుకువ వి. (√మఱుఁగు) సంతాపము.

తరువోజ. మానితబలుఁ డభిమన్యుండు పోర,
మడిసినప్పుడు నిట్టి మఱుకువ నాత్మ, యూ
నదు... భార. స్త్రీ 2. 182.

గీ. అనిన ధర్మజుఁ డి ట్లను వద్దురాత్ముఁ, బొలియఁ
జేయుట దగదు దుస్సలఁ దలంచి, వాని నొక

తప్పునకు సైఁపవలదె యాంబి, కేయమహిషికి
మఱుకున సేయఁ జనునె . .
భార ఆర 6 142

కం మండఁగ మండఁగ నార్చిన, ఖండితవిదలములుఁ
ద్రుటితకౌపీనములున్, దండముఁ దుండములు
నుగ, మండలశకలములుఁ జూచి మఱుకువ
దోఁపన్ .. ఉ హరి 4. 75.

మఱుగుజ్జు విశే (మాఱు-ప్రతి+గుజ్జు) గూనివాఁడు, గూనిది

సి జాహ్నవీస్నానఫలము లీఁజాలుపరమపావనుం
డొకమఱుగుజ్జుబ్రాహ్మణుండు
వరాహ 9 43.

చం. .. మఱుగుజ్జు ప్రేష్యకై, ధృతి సెడి యుగ్ర
సేనునకుఁ బ్రేష్యత నొందియు దిద్ది యేలఁడే .
ఆము ౬ 53.

సీ. మఱుగుజ్జు వాఁగ నమరుఁ గుబ్జనామంబు
ఆం భా. 2 123.

మఱుతు(ర్తు)రు వి భూపరిమాణవిశేషము, ఒకవిధ మగుభూమికొలత

వ .. రుద్రేశ్వర శ్రీమహాదేవరం బ్రతిష్ఠ సేసి
నివేద్యానకు పెట్టినది నీరునేల మఱుతురు.
1 వెవిసేను... ద శా 4. 933.

వ క్రా(రజ) కల్యాణకేశవదేవర అచ్చ (వల)
మదుపడలకు ఏతె ఎట్టుంజెఱువువెనక నీరునేల
మఱుతురులు 4... ద. శా. 4.704.

వ. . శ్రీమన్మహా మండలేశ్వరమండెరాజు
శ్రీకేశవదేవరకు (నై) వేద్యార్థముగా నా(ం)
డిండ్ల వాయవ్యమునం దన కట్టించిన మల్లసము
ద్రము వెనక నిచ్చిన నీరినేల మర్తురు ఒక్కటి...
ద శా. 4. 685.

వ. .. ఔంపిచెర్ల శ్రీ అనంతగోపినాథ దేవరకు
అమావాస్యకోలువులకు ఔంపిచెర్ల అంవగద
చెఱువు వెనకను నీర్నేల మఱ్తురు, 1. గు. జి.
ఔంపిచెర్ల శాసనము 1242.

మఱునాఁడు వి జౌ. (మఱుప+నాఁడు) మఱుసటి దినము, పరదినము

మ మఱునాఁ డంధక వృష్ణిభోజయదుసామం
తాగ్రణీసేనగం, దెఱగా సాత్యకి రాముఁ
డుద్ధవుఁడు హార్దిక్యుఁడు లోనైన కొం, ద
ఱమాత్యుల్ దను జుట్టిరా
ఉ హరి 2. 84.

గీ అనిన విని యెల్లవారును నధికహర్ష, మెసఁగ
నున్నంత మఱునాఁడ యేఁగుదెంచె, భార్గవుం
డమ్మునీంద్రులు పరమభక్తి, నర్చ లిచ్చిరి
హోత్రవాహనుఁడు గనియె
భార ఉద్యో 4 293.
రం రా. ఆర. 192 పొ 12. పం.

మఱుప(వ)డు అ. క్రి (మఱుఁగు+పడు) చాటగు. తిరోహితమగు. దాఁగు

కం. తఱిమి హాలి హాలము విసరుచు, నెఱిఁ గదిసిన
బెగడి విమతనికరము వెడవై, వెఱఁగుపడు
నొదుఁగు నడఁగును, మఱుపడుఁ జెడు మఱియుఁ
బోఁటలు మరలుం దెఁఱలున్
భాగ 10 పూ. 1534.

కం మిడిగడుపుద్రేఁకమున నొక, యడుగే నిడ లేక
యున్నయర్థాధిపతిం, బుడమిఁ బడఁద్రోచి పై
మఱు, పడ శవములతిట్ట పేర్చి పరజన మరగెన్.
కవిక 2 121.

కం. సోమాన్వయప్రదీపకు, డీమెయిఁ దేజోవిశేష
మెసకం బెసఁగఁ, గా మెఱయుట గనుఁగొని
సి, గ్గై మఱుపడుమాడ్కిఁ గ్రుంకె నర్కుం
డంతన్ భార. భీష్మ 1 299

ద్వి ఇల మఱువడ్డ నిర్మలశివభక్తి, తల యెత్తువడు
వునఁ దాఁ దల యెత్తు
బస. పు. 1. 416, సం. భార. ఉద్యో. 4.672.

మఱుపె(వె)ట్టు స క్రి. (మఱుఁగు + పెట్టు)
1. దాఁచు, మఱుఁగుపఱుచు

వ. ...మరుం డొనర్పఁ గలకోర్కులకుం దివురుతమ
కపు ముంగలిపోఁటులు నిగిడించు క్రొవ్వాఁడి
తూపుల రూపున నొండొరువుల మఱుపెట్టి

చూచునెలగోలు చూపుల   పారి. 2. 71

సీ. వాదింప నొల్లరు వశమైనపనికైన మఱుపెట్ట
నొల్లరు మర్మమైన   కవిక. 6. 103.

వ. ... గోపాలాదిక్షుద్రజనంబులకు న్మఱువెట్టం దలంచి వారల కభిముఖులై పాండునందను లిట్లనిరి   భార. విరా. 1. 177

చం. అనయము రాగ మొప్ప సహజానన చంద్ర
కటాక్షపంక్తి ప, ర్వనఘశంకఁ గన్న మనుశ్రీ
మఱువెట్టు ఆము 5. 15.

2 వంచించు, మోసపుచ్చు, మిషపెట్టు

సీ. అరగంటి చూపున నలసరీతిని జూచు మఱుపెట్టు
చూపున మరలి చూచు.   కవిరా. 2. 13

సీ. మఱువెట్టి చనుదోయి మదనాంకములు సూపఁ
దను నవ్వువిభుఁ జూపులన యదల్చు
నైష. 7. 191

చం. తలఁపున నాథునిం గలసి తా నది నిక్కముగాఁ
దలంచి మిం, చులఁ దులకించు మోవిపయి
సోఁకిన కెంపులు గప్పిపుచ్చె నె, చ్చెలి మఱువెట్ట
గాఁ దలఁచి...   రాజ. చ. 3. 100

కం. తుమ్మెదవలె నున్నది యిటు, రమ్మని వెఱి
కొప్పు నివిరి బ్రమసితిఁ దరుణీ, కమ్మవిరి నల్ల
గలు వని, క్రమ్మఱ మఱువెట్టు గట్టు కన
రాకుండన్   విజ. 2. 143

మఱుమాట వి. (మాఱు+మాట) ప్రతివచనము

సీ. మాఱుమాటనఁగను మఱుమాట ననఁ గను
బదులు మాటనఁ బ్రతివాక్య మొప్పు.
ఆం. భా. 1. 114.

మఱుమేను వి. (మఱుప+మేను) పరజన్మము, ఉత్తరజన్మము.

చం. పనివడి సేవ సేసి పరిపాకము వొందక యెవ్వఁ
డేనిఁ జ, చ్చిన మఱుమేన నైన నది సిద్ధి వహించు.
భాగ. 1. 100.

మఱుమ్రోఁత వి. (మాఱు+మ్రోఁత) ప్రతిధ్వని.

గీ. ... ప్రతిధ్వని మఱుమ్రోఁత యనఁ దగు భవ
ఆం. భా. 1. 122.

మఱువ వి. (మఱుఁగు+వా) కుండ. (చూ. మఱువకందు)

విశ. మూఁగ.

గీ. కెరలి [illegible]కిలించె షణ్ముఖు మఱువమావు, [illegible]
మము చూచెఁ గరి శుష్కపల్వలంబు.
పాండు. 4. 21

జ. మఱువకందు.

మఱువకందు వి (మఱువ+కందు) అగస్త్యుఁడు

ఆ. మఱువకందుఁ జోఁగి తెఱవాయి మెఱమున్న, చెంత
కఁగి యతనిచేత వింధ్యుఁ, గత్తఁములు దూఱఁగ
ములును దద్దయుఁ, గొంచు నంతఁ జనిరి పంచ
వటికి   అచ్చ. రా. అర. 7

మఱువు-మఱుఁగు అ. క్రి. చాటగు, తిరోహితమగు.

చం. వెఱపు లలంతికంపమును వీడని వ్రీడయు మాఱు
సేయఁగా, నెఱుఁగమి యేపులేమి పరియొత్తెడు
చొక్కులకోలు ముందుగా, మఱువుమొగంబు
నోరయును మాటుగ ఱెప్పలఁ గప్పుచూ
డ్కియుం, దెఱవ నవాగ్రసంగతి బ్రతిక్రియలై
యలరించె భూవిభున్   కవిక. 3. 221.

వి. 1 చాటు, ఓలము, అడ్డు

గీ. అంధకారంబునందును వణఁగిపోదు, దీప తేజంబు
నందును దిరిగిరాదు, ఎట్టిమఱులైనఁ గన్పించు
నెదురు లేక, చారుతరమైనయట్టి విచారదృష్టి.
వాసిష్ఠ. 1. 170.

కం. వెఱచి వెఱచి యడిగెద మే, మెఱిఁగింపఁగ
వలయు నొకటి యీ వెవ్వఁడవీ, కొఱమాలి
నగొల్లతనము, మఱువున విహరించె దిట్లు మహి
నాత్మేచ్ఛన్.   హరి. పూ. 7. 234

కం. విఱిగి నిశాటులు రావణు, మఱువున కేతేరఁ
జూచి మనమునఁ గోపం, బెఱుకపడ సుపా
ర్శ్వుఁడు పడిఁ, బఱపెన్ వానరులమీఁదఁ
బటువిశిఖంబుల్.

భా. రా. యు. 1509.

వ. ...మొదలం గదనంబునకుం దెచ్చుకొన్న మహో

చలశ్శృంగాదులు బలువిడిం బడుబాణ జాలంబు
లకు మఱువుగా నొడ్డువారును..
భా. రా యు 554.

2 కవచము.

గీ మానుసులువోలె నున్నార లేను లేని, తఱి
మహాగుణశాలి నాతనయుఁ గాచి, కొనఁ గడం
గర సింగారమునకుఁ గాక, మఱువులును
గైదువులు మీకు మానమునకె
భార. ద్రో 2 268

ఆ అతనిహారులఁ గొంద ఱఱదంబుఁ గొందఱుఁ
మఱువుఁగొంద ఱేచి నఱకి రపుడు.
మార్క 8. 107.

చం. మఱువులు సించుచుం బెలుచ మస్త్రము
లూడ్చుచు నోలిఁ గైదువు, ల్విఱుచుచుఁ గేలు
దోయి విదళించుచు . భా. రా. అర. 2 197.

జ: మఱువుకొను, మఱువుసొచ్చు, మఱువెట్టు.

మఱువుకొను అ. క్రి. (మఱువు+కొను స్వార్థమున) దాఁగుకొను, మఱుఁగువడు

కం త్రినయన పుత్త్రుఁ డట వెను, కొన సురపతి
వఱచె మఱువుకొన నజుని హరిం, గని యెందు
శరణు గానక, చనియె మహాదేవ నీవ శరణను
భాతిన్... కు. సం 10. 438.

మఱువుసొచ్చు-మఱుఁగుఁజొచ్చు స క్రి శరణు పొందు

ఆ. అనుజఁ జూచి కష్టమనుజులఁ గూడి నా, పనుపు
సేయకుండఁ జనునె నీకు, ననుచు నుదరి పలుక
విని హిడింబయుఁ గడు, వెఱచి భీమ సేనుమఱువు
సొచ్చె... భార. ఆది. 6. 201.

కం. అరథనివహంబులు న, వ్వారణములుఁ దెరలి
మరలి వడిఁ బఱచుటయుం, గౌరవ బల మెల్లను
రణ, శూరుడు గాంగేయు మఱువు సొచ్చె
వికలమై . భార. భీష్మ 2. 294

మఱువెట్టు-మఱుఁగుపెట్టు

గీ. .. మఱువెట్టె ననఁ దగు, మఱుఁగుపెట్టె
ననుట.. ఆం. భా. 3 135.

మఱుస విశ. ఔ. అవ్య. అనంతరము, తరువాతిది.

కం. విను ప్రద్యుమ్నుని దక్కన్, మనమున నే
నొరు వరించుమాట విడువు మా, ఘనుఁ డొల్ల
కున్నఁ జెందుదు, మనసిజశిఖిఁ దనువు వేల్చి
మఱుసటిమేనన్... ప్రభా 3. 102

కం ఆటకిఁ గరటవిభుఁ డొక. కోటర గర్భమున
నణఁగికొని యుండుట నా, చేటొదవ దయ్యె
వానికి, నాఁటికి నది పోయె మఱుసనాఁ డుద
యమునన్ వేం పంచ 3. 9.

కం ఈరీతిఁ బడకయుంటికిఁ, జేరంజని మఱుసవాఁడు
చీకటి జేజే, రారాకళ రారాఁగల, యారజనీ
వేళ విరహ మగ్గల మయ్యెన్.
హంస. 5, 198.

జ మఱునాఁడు, మఱుసంజ

మఱుసంజె వి (మఱుస+సంజ) సాయంసంధ్య

సీ ఒకదివిఁ దొలుసంజ యున్మేషమునఁ బొందు
నుదయించు మఱుసంజ యొండుదివి.
కాశీ. 1. 129.
(మఱుసంజ. శ. ర పా.)

మఱ్ఱి-మఱి వి. వటవృక్షము

సీ. అభ్రంకషాభోగ మగుమఱ్ఱికొమ్మను గట్టిన
ప్రేలెడినుట్టి యెక్కి.. విక్ర. 2. 44

వ. మఱ్ఱిపండులవడువు గలమడమల బెడంగుపడి...
ఆము. 6. 98., ఆం. భా. 2. 44

మఱ్ఱెత వి. (క. మఱ్ఱె-పిచ్చి, బుద్ధిహీనత) మూర్ఖురాలు, అవివేకిని.

ఉ. మఱ్ఱెతవోలె మాపడుచు మాంస్రసలన్ జళికింపఁ
బూని నీ, వెఱ్ఱితనాలు మాన వని వేడ్క ని
టాడఁగ నింటనుండి తాఁ, జిఱ్ఱునఁ గోపగించు
కొని చెప్పఁడు చేయఁడు లేచిపోయె మీ, వెఱ్ఱి
యగారు మంచిగురువే దొరికెన్ జదు వెట్లు
చెప్పునో.. వై జ. 4. 12.

మల వి (క. మలె. త. మలై.) పర్వతము, కొండ.

సీ తూఁగాడుపయ్యెద దోధూయమాన మై మల
వైజయంతికామహిమఁ బడయ...

చూచు నెలగోలు చూపుల పారి. 2 71

సీ. వాదింప నొల్లరు వశమైనపనికైన మఱుపెట్ట
నొల్లరు మర్మమైన కవిక. 6 103.

వ ... గోపాలాదిప్రజనంబులకు న్మఱువెట్టం
దలంచి వారల కభిముఖులై పాండునందను
లిట్లనిరి భార. విరా. 1 177

చం అనయము రాగ మొప్ప సహజానన చంద్ర
కటాక్షపంక్తి ప, క్వినవఘళంకఁ గన్గ మనుశ్రీ
మఱువెట్టు ఆము 5. 15.

2 వంచించు, మోసపుచ్చు, మిషపెట్టు

సీ అరగంటిచూపున నలసరీతిని జూచు మఱుపెట్టు
చూపున మరలి చూచు. కవిరా 2 13

సీ. మఱువెట్టి చనుదోయి మదనాంకములు సూచుఁ
దను నవ్వువిభుఁ జూపులన యదల్చు
నైష 7 191

చం తలఁపున నాథునిం గలసి తా నది నిక్కముగాఁ
దలంచి మిం, చులఁ దులకించు మోవిపయి
నోఁకిన కెంపులు గప్పిపుచ్చె నె, చ్చెలి మఱువెట్ట
గాఁ దలఁచి... రాజ చ 3. 100

కం. తుమ్మెదవలె నున్నది యిటు, రమ్మని వెఱి
కొప్పు నివిరి భ్రమసితిఁ దరుణీ, కమ్మవిరి నల్ల
గలు వని, క్రమ్మఱ మఱువెట్టు గట్టు కన
రాకుండన్ విజ. 2. 148

మాఱుమాట వి. (మాఱు+మాట) ప్రతివచనము

సీ. మాఱుమా టనఁగను మఱుమాట ననఁ గను
బదులు మాటనఁ బ్రతివాక్య మొప్పు.
ఆం భా 1. 114.

మఱుమేను వి. (మఱుప+మేను) పరజన్మము, ఉత్తరజన్మము.

చం పనివడి సేవ సేసి పరిపాకము వొంద కయోగ్యుఁ
డేనిఁ జ, చ్చిన మఱుమేననైన నది సిద్ధి వహించు.
భాగ. 1. 100.

మాఱుమ్రోఁత వి. (మాఱు+మ్రోఁత) ప్రతిధ్వని.

గీ. ... ప్రతిధ్వని మఱుమ్రోఁత యనఁ దగు భవ

ఆం భా 1. 122.

మఱువ వి (మఱుఁగు+వా) కుండ. (చూ. మఱువకందు

విశ. మూఁగ.

గీ. కెరలి చకిలించె షణ్ముఖు మఱువమాపు, [illegible]
మః ము చూచెఁ గరి శుష్కపల్వలంబు.
పాండు, 4 21

జ. మఱువకందు.

మఱువకందు వి (మఱువ+కందు) అగస్త్యుఁడు

ఆ మఱువకందుఁ జోఁగి తెఱవాయి మెఃమున్న, చెంత
కంగి యతనిచేత విండ్లుఁ, గత్తులములు దూపుగ
ములును దద్దయుఁ, గొంచు నంతఁ జనిరి పంచ
వటికి అచ్చ రా. అర. 7

మఱువు-మఱుఁగు అ క్రి. చాటగు, తిరోహితమగు.

చం వెఱపు లలంతికంపమును వీడని వ్రీడయు మాఱు
సేయఁగా, నెఱుఁగమి యేపులేమి పరియొత్తెడు
చొక్కులకోలు ముందుగా, మఱువు మొగంబు
నోఁరయును మాటుగ జెప్పలఁ గప్పుచూ
డ్కియుం, దెఱవ నవాగ్రసంగతి ప్రతిక్రియలై
యలరించె భూవిభున్ కవిక. 3. 221.

వి. 1 చాటు, ఓలము, అడ్డు

గీ. అంధకారంబునందును వణఁగిపోదు, దీప తేజంబు
నందును దిరిగిరాదు, ఎట్టిమఱు లైనఁ గన్పించు
నెదురు లేక, చారుతర మైనయట్టి విచారదృష్టి.
వాసిష్ఠ 1 170.

కం. వెఱచి వెఱచి యడిగెద మే, మెఱిఁగింపఁగ
వలయు నొకటి యీ వెన్వఁడ వీ, కొఱమాలి
నగొల్లతనము, మఱువున విహరించె దిట్లు మహి
నాత్మేచ్ఛన్. హరి పూ. 7 284

కం విఱిగి నిశాటులు రావణు, మఱువున కేతెంఁ
జూచి మనమునఁ గోపం, బెఱుకపడ సుపా
ర్శ్వుఁడు వడిఁ, బఱపెన్ వానరులమీఁదఁ
బటువిశిఖంబుల్.

భా రా యు. 1509.

వ. ... మొదలం గదనంబునకుం దెచ్చుకొన్న మహా

ధాన్యము పండును.

మలఁక మెఱుపు వి. (మలఁక1 + మెఱుపు) ధమరాకారమగు మెఱుపు (శ. ర.).

మలఁగ వి. (√మలఁగు) ఎద్దుపై గంతతోడ సరకు గోనె (శ. ర.). సరకు నింపనిగోనెల తోడి యెద్దుల గాడిదలగుంపు (బ్రౌ.).

మలఁగించు స. క్రి. (√మలఁగు) 1 వెనుకకుఁ ద్రిప్పు

ద్వి. పార్థవేశ్వర వీరిపైఁ గోప మింక, వలదని చెప్పి మావంతుఁ డేనుఁగును. మలఁగించుగతి మంత్రి మరలించె విభుని
ద్వి. హరిశ్చ పూ. 1112 పం

2 ప్రసరింపఁజేయు, వ్యాపింపఁజేయు

ఉ. .. సాం, ద్రామలకీర్తి గౌతమమహాముని సల్లని చిత్తవృత్తి నీ, పై మలఁగించెఁ గాపలయుఁ జార్థి వసత్తమ పొందు మున్నతిన్
భార, అశ్వ 3. 102.

మలఁగు అ. క్రి. (క. మలంగు. త. మలఙ్కు.)

1. వివర్తిల్లు, వెనుకకు మరలు; వెనుకమొగ మగు.

వ. ఇట్లు హనుమంతు నంతకపురికిఁ బనిచి.

గీ. మలఁగి గజకంధరము ద్రుంచి తొలఁగ నుఱికి, కెంపుదళు కొత్తువాలుతోఁ ద్రెళ్లు వాలు, నావృకోదరుపైఁ గవియంగఁ జేయి, వీచె
భార. భీష్మ 2 70.

కం. తలఁగవు కొండల కైనను, మలఁగవు సింగముల కైన మార్కొనుకడిమిఁ, గలఁగవు పిడుగుల కైనను, నిల బలసంపన్నవృత్తి నేనుగు గున్నల్ ... భాగ 8. 28

కం. మెలఁగున్ దలఁగున్ భయమునఁ, గలఁగున్ మలఁగున్ లతాంగి కపటాఁటభటిన్, జెలఁగున్ .
కృ. శకుం. 2. 136.

చం. అలుకఁ దుషారశైలసుత యవ్వలిమోమయి నాలుగేన్పుదం, బులుకని భ్రూకుటీకుటిల ముగ్ధలలాటముఖేందుబింబ యై, మలఁగి కనుంగొనె న్భుజగమండను నక్కపటద్విజోత్తమున్ .
హర. 4 34

చం. .. ఘుటఘుటధ్వని సారె మలంగి చూచుచున్... ఆము. 3 22.

2 ప్రక్కకుఁ దిరుగు.

సీ. మలఁగినదెసఁ బడమరమొగం బై కొంతదవ్వేఁగి పున్నాగతరువు గాంచి... దశకు. 7. 103.

ప. నందికంఙాననుండి కొంతమేర వచ్చి మలంగి పశ్చిమముఖ మై కొంతమేర వచ్చి. కొంకుదురు శాసనము. (1352) Ep. Ind V.

వ. వేశవాటంబునడుమ నొయ్యన నడచి యట మలంగి ... నైష. 7 141.

3. వంకరగు, వంకరగా తిరుగు.

కం. వలపలిదిక్కున కించుక, మలఁగంగాఁ దుఱుమిడి కుఱుమాపుడుఁబుట్టం, బలవడఁ గట్టి ..
భార. విరా 1 291

చం. తలఁ ప్రతిబింబభానుమణిఁ దాల్చి విహారవనాంతరంబున, నమ్రలఁగి మలంగి పెంజిలుము నాగువుభంగి. వైష. 8. 154

4 తొలఁగు, అపసరిల్లు.

మ. మలఁగు న్మొల్లనిగాలికి న్బటుఁటన్మత్తద్వి రేఫాళికిం, దలఁగున్ .. భాగ. 10 పూ 1732

ఆ. కురుల తెలుపు చూచి కొఱగాఁడు వీఁ డని, ముసలివాని విడిచి ముదిత లెల్ల, దూరముగఁ దొలంగుదురు సాస్థికకల మౌ, మాలనూతి విడిచి మలఁగుభంగి. భర్తృ 3. 74.

5 చుట్టుకొనియుండు, పరివేష్టించియుండు.

సీ. మొలకచ్చకట్టుపై మలఁగిన పచ్చనినునుగొంగు దిండుగా నులిచి చుట్టి... హరి పూ. 7. 13.

6. సంచరించు, తిరుగు.

ఆ. చెలఁగి చెలఁగి మలఁగి మలఁగి యల్లల్లన, క్రాలి క్రాలి ఒట్టుతూలి తూలి .. నిర్వ. 6. 48.

ద్వి. హరివాణీ శోభితాభరణములఁ గళవళం బందక కైకొని పోయి, మలఁగుచు నా చంద్రమతి సమదెంచు, తెరువున కడ్డంబు దిగ్గున వచ్చి...
ద్వి. హరిశ్చ. ఉ. 2293.

7. వ్రేల్లు, ఊఁడు

చం మఱఁగఁగదే త్రికోణమణి మండపదీపికపై
మహేశ్వరా .. ఉ హరి 5 10

గీ మృగవిభుం డెటు విన్నని మొగముతోడ, మఱఁ
గుచుండంగ మఱియు సమ్మంత్రి సుతుఁడు .
వేం పంచ 1 870

8 క్షీణించు, తగ్గు, నశించు, చెడు

ద్వి మఱఁగనిపగల సుమిత్రుండు చాల, సల
యుచుఁ జని యయోధ్యాపురిఁ జొచ్చి
రం రా అయో. 131 పొ. 24 పం.

సీ పౌండరీకసమృద్ధిఁ జాపఁగా శశికీర్తి మఱఁగె
నా వెన్నెల కొలఁకిఁ జాఱె
ఉ రా 4 242

కం వినుమజ్ఞానమ్మునఁ గర్మనిరూఢత గలుగు దాన
మఱఁగవు జననం, బును మరణము
భార. శాం 6 166

8 కలఁగు, క్షోభపడు

ద్వి ఓ గురులార యే నుత్తమలోక, భోగ
భాగ్యము నైతి, పుణ్యుండ నైతి, కర మర్థి
మిము గొల్చుఁ గతమున నాదు, మరణంబునకు
మీరు మఱఁగకు డిఁక
రం రా అయో 129 పొ 31 పం.

సీ అతిశోకరోషాకులాత్యంత దోదూయమానమై
హృదయంబు మఱఁగుచుండ ..
భాగ 4. 77

10 ప్రజ్వలించు, మండు

ఆ మాన కగ్నిలోన మఱఁగ నేవోసిన, మాడ్కిఁ
గోపవహ్ని మండి యెగసె కు. సం 2. 177.

వ అపసానంబున మఱఁగుదీపం బధికంబుగ
వెలుఁగుఁ జూపిన చందంబున .
వేం. మా. 4. 28.

11 వెనుదీయు, సంకోచించు.

ద్వి మఱఁగక నాపన్నుమాయ లన్నియును,
గొలుపవు వీనిపై .
ద్వి హరిశ్చ. పూ. 2168 పం.

వ తాలిమి దిప్పక మాలిమిఁ జెందక తలఁగక
మఱఁగక విఱుగక సురుగక .. [illegible]
మఱఁగుటొఱుగు — గుంట్ర నిదిండు

ద్వి నెయ్యఁ గుంకుమపువ్వు నింపిన మఱఁగు,
టొఁగుపై నొయ్యార మొలయంగ దాఁగి
ద్వి. పరమ [illegible] పొ

జ. మఱఁక, మఱఁగ, మఱఁగించు, మఱఁచు, మఱ
పించు, మఱఁపు

మఱఁచు స. క్రి (√మఱఁగు, 1 మఱఁగఁ జేయు,
వెనుకకు త్రిప్పు

గీ నరుఁడు సుఖదుఃఖముల వెంటఁ బోఁ దలఁచిక.
మఱఁచి యాత్మునిఁ జేర్చినమానసంబు, విన
మగు నందనములలోన నిలిచె. లవణకణము
చందమ్మున సచనినాద ..
భా. శాం [illegible]

(రాజహంసలు

చం లలితగతి స్థలంబులు మఱంచి తనూరుహ జాల
మధ్యమం, బుల నిచి .
భార రా యు 2641.

చం . చిల్కకుఁ జాన్కవ లతాంచలంబులన్,
ఫలము దెమల్చురీతి నళిపంక్తికి మోము మఱచు
కైవడిన్. వసు 3. 78.

2. ప్రక్కకు త్రిప్పు

సీ ప్రాణేశునొసలిలాంఛనాంకంబు వొడగాంచి ముసి
ముసి నవ్వుతో మోము మఱఁచు ..
నైష 7, 191.

గీ వదనములు నాలుగింటికి వరుస గలియ,
మెలపుతోఁ డనకంఠంబు మఱఁచి మఱఁచి,
యొసఁగెఁ దదధఃపానమహోత్సవంబు
కళా. 5 26.

మ. పలుకుందొయ్యలితోడి కూటములు పెంపం
దమ్మికూటంబులో, నలుమోము ల్సమకాల
సౌఖ్యములఁ జెందన్ రామి నొయ్యారపుం,
బోలయల్క న్ముఖమండలి న్మఱఁచు నంభోజాస
నుం డిచ్చు . దీర్ఘాయువున్. జై భా 1.3

3. (విగ్రహాదులను) చెక్కు.

చం. ఎలుఁగులు వేయి పూనిన సితేతరలోహ
ఘటంబు మీఁద గ్రొ, న్నలు పగ మేను నీలమణి
నప్యవిభూషల నొప్పురూపుగా, మలఁచిన కొండ
భంగిన మంబగు చీకటిప్రోవుకై వడన్.
హరి. ఉ. 10. 21.

చం. మలఁచినఁ జాలుఁ గాక మగమానిసి రూపులు
ఱాలకైనఁ జె, క్కులు పులకింపఁజేసి యదిగో
వఁపింతు మనన్ ... రామా. 2 88

చం. మలఁచి పయోజకోశముల మాడ్కి నొనర్చిన
పద్మరాగపుం, గలశపు టెత్తిడాల్బొమిడికం
బులతో .. ఆము. 1. 52.

కం. మంటల మలఁచినరూపై, మింట నడరిచూపు
చూపు క్రమింగెద ఉ హరి. 2. 132.

(ఇట నిర్మించిన యని భావము.)

4. తొలుచు (చూ. మలపించు)

5 వంచు, ఒఱఁగఁజేయు.

సీ. ఉగ్రతపమున నెంతయు నొడలు డస్సి, యడరు
నాఁకట మలయుచు మెడ మలంచి, చాలఁ
గన్నులఁ గ్రుస్సి తేజం బడంగి, యున్న మునిఁ
గని నవ్విన నన్నుఁ జూచి. మార్క. 5. 27.

చం. జడలు మలంచి బొల్లెముగ సన్నపుఁబాగ
లడంగఁ జుట్టి ... మనుచ. 4 30.

6 కదల్చు, చలింపఁజేయు.

చం. అనుచు నొకింత మై మలఁచి యత్యధికోగ్ర
శరౌఘసృష్టిచే, మునుఁగఁగఁజేయ ...
కళా. 6 23.

7. అడఁచు. నశింపజేయు.

సీ. సమిదున్ముఖుని తేజము మలంపఁ బాదంబు
లంటిన వెలయింప నతఁడె నేర్చు ...
వసు. 1. 118.

8 పరివేష్టించు.

గీ. .. మలంచెఁ జుట్టె, గిరికొనెను బ్రమ్మె బరికొనె
గ్రిక్కొనె నవ, వెంయు వేష్టించె ననుటకు వేద
వేద్య ఆం. భా 3 171

అ. క్రి. పుష్పించు

చం. మలఁపఁగ నున్నకల్పలత మన్మథునారి నమర్చు
నున్నకో, మలతరపుష్పబాణ మహిమద్యుతిఁ
జూడఁగ నున్న పద్మకు, క్రొమ్మల మలంగ నున్న
మధుమంజరి నా మదజృంభితాంగదో, హాలరుచి
నొప్పె గౌరి నవయౌవనసంగమలీల డాయఁ
గాన్ .. కు సం 3. 283.

మలఁపించే స. క్రి. (√మలఁచే) త్రవ్వించు, తొలువఁజేయు

సీ. శ్రీకుబేరాన్వయశేఖరుం డనఘుండు వాసయ
సెట్టికి వనజపత్ర, నేత్రి దండ్యమకు సుపుత్రుండు
గొసనయసెట్టి గొట్టియదొనం జెఱువు గుడి
యుఁ, గట్టించి పరివారగణ సహితముగ సోమే
శ్వరదేవర సాక్షితముగ, నిలిపి తటాకంబు మల
పించి వృత్తులు మానులకును గుడిసానులకును ...
శా ప మ. 33. 1 41 సా.

మలఁపు స. క్రి. (√మలఁగు) 1. పోఁజేయు, తొలఁగఁజేయు.

సీ. ... ఐదుమాఱు కేల్గవలును గలబల్లిదుని
యాము మలఁపినాఁడ ..
అచ్చ. రా. బాల 201.

కం. మదిమఱపునఁ బాపము దన, కొదువుటయును
బిదప వగచి యొకసగమును నే, నిది సేయ
నిఁక నని యెడు, మదిఁ జెలిసగముగ నరుండు
మలఁపు నఘంబున్ .. భార. అర. 5. 41.
(శ. ర. పా. మలుగునఘంబుల్. ముద్రి. పా.)

2. ఆర్పివేయు.

చం. పొలుపుగ నత్తకున్ నిదుర పుట్టఁగఁజేయును
గూండ్ల దీపముల్, మలఁపును బారువంబులకు
మక్కువ ముద్దులఁ జూపు రీతులన్ బలుకుచు
సంజ్ఞ చేయు . గంధ 130.

ఆ. ... అంతఁ బవిదీర్చు దీపంబు, మలఁపి యడ్డ
గోడ మఱుఁగు గాఁగ, వైదికుని సుధాంశువద
నయు శయనించె ... శుక. 4. 116.

3. తొలుచు, రంధ్రము చేయు

ద్వి కలఁతుసా సప్తసాగరములు సొచ్చి, మలఁపు
దునా మేరుమందరంబులను ..
రం రా యు 294 పొ 18 పం.

4 చెక్కు

సీ మలదాయజూ నున్న మలఁపు కీల్బులుదిండి
పెఱరాపతిమకాలి పెండె మమర ..
చంద్రా 2 36.

వి నర్తనము, నాట్యము (చూ మలఁపుగొను)

జ మలంపుకొను

మలఁపుఁకొ(గొ)ను స. క్రి. (మలఁపు+కొను)

1 తొలఁగించుకొను పోఁగొట్టుకొను

సీ తమ్మికెంపుఁకు నెత్తావి గూర్చునితప్పు చిరువులు
కార్కొనఁ జేయుఅవ్వ

గీ మలఁపుకొనఁబోలునలువ యత్తలిరుఁబోఁడి,
మోవియును గేలు. . ఒనర్చి ...
అచ్చ రా అర 21.

గీ వలువ విడుపఁగ నొకకేల మలఁపుకొంటి
గంధ 135.

2. నర్తించు, నాట్యముచేయు

వ ... ఎడనెడఁ బడఁతుకలు మలఁపుగొన
ఆము. 4. 35.

మలక¹ వి మూఁకుడు

కం మలినాకృతితోఁ గాటుక, మలకక్రియన్నభము
తిమిరమయమై పొలిచెన్ ... ద్వా. 5 263.

మలక²(ల్క) వి. తురక, తురుష్కుఁడు.

చం. కని తను రాజు లెన్నుకొనఁగాఁ బెను పౌఁజు
లతో సిరఁగరా, యనికడ కేఁగి మాటలనె
యాయనఁ దేటిచి తెచ్చి మల్కకున్, మనుకువ
నంటుచేసి యొకమం గడు మెచ్చులు గన్నమేటి
నే మని పొగడంగ వచ్చు. యయా 1 51

సీ. ఘనభేరికాధ్వను ల్వని గుండియలు వ్రీల వ్రాలు
మల్కలకు గోరిలు చేసె .. వసు 4 46

మలకడము వి పాదరక్ష.

సీ వెలివాడఁ బనిక్రొత్తమలకడాల లోని నూనె
యిడ తంగెడాకు గట్టెదు తహతహ .
ఆము 7. 7.

సీ పాదరక్షాభిధ పరగున జెప్పన మలకడమ్మనఁగ
సమ్మెళి యనఁగ . . ఆం. భా. 2 298.

మలకా-మలాక వి. శ్రీఖండము

మ. కొలకుందామరతావి తెమ్మెరల సోఁకు లెచ్చు
ముత్యాలత, ల్బల బల్సోఁణగండచాయఁ
గపురంపుంగుంపు సొంపూను మే, లల్కాగందపు
తేఁటతోడ జిలుగుం బన్నీటి ధూమ్రపు ది,
త్తులచేఁ బ్రొద్దులు పుత్తురిత్తఱిని గా తుల్ గాం
తలు నేర్పరిఁ. కుచల 1 99

మలగొంగ వి మల+గొంగ) గోత్రభేది,ఇంద్రుఁడు.

కం మలగొంగ మొదలుగలవే, ల్పుల వంశజుఁ
బాఱఁదటిమి లోఁగనికటిమిన్, దలరు కొడు
కింద్రజిత్తుఁడు, వొలిసినచో రాచరీవిపాలు
పేమిటికిన్ ..
అచ్చు. రా యు 472., అచ్చ రా సు. 41.

మలగొను అ. క్రి (మలఁక+కొను) 1. పెనగొను,
మెలిగొను

ద్వి. మలగొన్న యురుమాన మకరోరగాది, జల
చరంబులు చిక్క జలమెల్ల నింక
రం. రా యు. 356 పొ 24 పం.

చం. లలితపు భూతిపూఁతయును లాతవుఁ గోలయుఁ
గటపాలయున్, మలగొను చిన్ని కెంజడలు
మందుల పొత్తము నాగబెత్తమున్
కళా 2 48.

2. వ్యాపించు.

కం. మలయసమీరము మలసెను, మలగొని యోఁ
బటీరశైలమారుత మనుచున్, బలికిన యర్థము
క్రమమ్ములఁ బలుకుట యేకార్థమంద్రు ప్రతిభా
వంతుల్ ... కావ్యా 9. 119

మలఘ్నము సం. విశే. (అ. ఈ అ) మలమును
పోఁగొట్టునది, శుద్ధిచేయునది. వి. అ పుం.
శాల్మలీ కందము, బూరుగు దుంప

మలఘ్ని సం వి. ఈ స్త్రీ ఈశ్వరి, నాగదమని యను

పృథుము

మలచేము విశే. 1 గొప్పది పృథువు

చ. ...లంక దోలంగ వేదవతి గ్రక్కున బెత్తలి యెత్తి
వ్రేయుచు, నమ్రించపువేణి, నట్టనడుమన్ దెగి
చేతికిం దున్క చిక్కె ... ఉ. రా. 3. 123.

2 ఆధిక్యము (శ ర).

మలజువ్వి వి (√మల) ప్లక్షవిశేషము, ఒక జాతి జువ్వి (వ్ర. శి.)

ద్వి. మలజువ్వియును నెమ్మి మామిడి జీడి, బలు
దక్కసియు రేగు పాలగోరంట. ...
ద్వి శ. సా. 79 పొ 19 పం.

మలత విశే గర్వించినది

సీ .. మలత తన ముకిగొనునది.
గీ యగను .. ఆం భా 3. 26

మలదము సం వి అ పుం మాషము, మినుము (వృ వి)

మలహాము వి వి (√మల) పర్వతవిరోధి, ఇంద్రుడు (చూ. మలదాయజూ)

జ: మలదాయజూ,

మలదాయజూ వి (√మలదాయ) ఇంద్రనీలము

సీ మలదాయజూనున్న మలఁపు కీల్పులు దిండి
పెఱరాశితిమకాలి పెండె మమర ...
చంద్రా 2. 36.

మలద్రవము సం వి అ. పుం. అతివిరేచనము, అతిసారము.

మలద్రావి సం విశే. (న్ జీ. న్) అతిసారము గలవాఁడు,

వి అ క పుం జయపాలవృక్షము (దీనిఫలములు విరేచనములు సేయించును).

మలద్రిమ్మరి వి. (√మల) వానరము, కోఁతి.

కం. మలద్రిమ్మరిరాయఁడ దిట మలరఁగ నీపగతు
పీఁచ మడఁచి పుడమి కి. మ్ముల నొడయనిఁ
జేసెద నినుఁ, దలఁపున మా మాట నమ్ము
దిండికకు మింకన్ ...
అచ్చ. రా. కిష్కిం. 24.

మలన సం వి అ స్త్రీ పెద్దదోస (వృ వి)

మలనము సం విశే (అ అ అ) నలఁగఁగొట్టినది, గుండ చేయునది వి అ పుం దోసకాయ

మలప వి దూడ చచ్చిన ఆవు, గేదె మొదలైనది.

గీ పాలబుడిగలు నొసెః ప్రాఁతమెట్ల, మలప
మందుల పొడిబుఱ్ఱ మన్నెముల్లు
హంస 2 75

మలపము వి (పికిలిపిట్టల) కూఁత

గీ మలపములు కే కొట్టుటల్ చలము గలిగి
ప్రబంధ 150, ప్రబంధ 788

మలపు స క్రి. (√మలయు త మలైపు)

1 వెనుకకు త్రిప్పు, మరలించు

కం వల దని యెన్ని తెలుగుల, మలపిన వినవొల్లఁ
బోక మక్కువతోఁ గా, నలకున్నాతో వచ్చితి,
వెలనాఁగరో నిన్నుఁ బాసి యుఁక నెటులోర్తున్
అచ్చ రా అర. 100.

గీ కుంజరము వాఁడికొమ్ముల గ్రుచ్చి యెత్త,
జడియ కసిధార మావంతుఁ బుడమిఁ గూల,
వ్రేసి రాహుత్తుఁ డామదద్విపము నెక్కి, మలపి
డీకొల్పి శాత్రవబలముఁ బఱపె
కవిక 2 183

2 కదిలించు.

గీ ఇవ్విధంబున నాన తీనవ్వకీలు, కీలు మలపిన
ప్రతిమనుబోలి మరలి, రాచబిడ్డకు విన్నపం
బాచరించె, బెనచి హైదరుజంగు వల్కిన
తెఱఁగు రంగా 2. 11.

వి 1. మలయఁజేయుట, వ్యాపనము

సీ. కమలభవాండంబు గదలించి సలిలంబు మన
మీఁద ముంచినమలపు లేదు .
ఉ. హరి. 6. 29.

(ఆధిక్యము అని శ ర)

2. మార్గము మొదలగునవి ప్రక్కకు తిరిగెడు చోటు, తిరుగుడు

ద్వి అలవి చెందనిపజ్జ నది 'వేఱొక్క, మలపున
నేకాంతమణిగృహాంతరిని ... మృ వి 3 75.

మలపువు సం. వి. ఉ. పుం. కాకోదుంబరిక, బొమ్మమేడి (వృ. వి.).

మలభుక్కు సం. వి. క్. పుం. కాకి
[illegible]

మలభుజము సం. వి. — మలభుక్కు.

మలమన్కి వి. (మల+మన్కి) కోంతి.

గీ. అత్తెఱంగున మలమన్కి మొత్తములు గ, [illegible]
దైవారం జెట్లు గొండలును దెచ్చి, వైవ
నాలుగునాళ్ల కివ్వలంతియైన, నలుండు గడళ్లకి
నిండారం నడపం గట్టె.
అచ్చ. రా. యు. 58

మలమల వి. మఱుంగుట, మాడుట, వేగుట మున్నగువానియందగు ననుకరణము.

ఆ. మగండు లేక యింట మలమల మఱుగుచు,
సీలతాంగి యుండెనేని. మార్క. 29

వ. ... హోమధేనువు లింటికి వచ్చిన వాని తోడన కచుండు రాకున్న దేవయాని దన మనంబున మలమల మఱుంగుచుం బోయి తండ్రికి ట్లనియె భార. ఆది [illegible] 111

కం. ఆంకట మలమల మాడుచుం, దేంకువ చెడి సొలు
లొగ్గి దీనత్వమునన్ .. బ్రహ్మో 2. 64.

గీ. విప్రు లాంకట మలమల వ్రేంగుచున్న, వారు
ప్రొద్దెల్లబోయె నీవంటివార, లున్న యింటను
బేదల కుండం దరమె ... శేష 1 158

చం. జలజలమంచు నీ రొలుకం జల్లనిగాడ్పులు వీవం
దారకల్, మలమల మ్రగ్గ జీకటి ద్రిమ్మంగ
డిగ్గ ... ద్వా 5 73

మలమల్లకము సం. వి. అ. పుం. కౌపీనము, గోంచిపాంత (విల్సను).

మలమాసము సం. వి. అ. పుం. అధికమాసము

మలము సం. విణ. (అ. ఆ. అ.) 1. మురికియైనది, మాసినది. 2. దుష్టమైనది, చెడ్డది
వి. అ. పుం. న. 1. మురికి, దుమ్ము 2. మష్టు, మడ్డి, పనికిరానిపదార్థము. 3. పురీషము, పేడ, రెట్ట మొ. 4. శరీరము నుండి వెడలెడి యపరిశుష్కమైనవసాశుక్రమము. ఇవి పండ్రెండు.

శ్లో. వసాశుక్రమసృఙ్మజ్జా మూత్రవిట్ కర్ణవిట్
నఖాః శ్లేష్మాశ్రుదూషికా స్వేదో ద్వాదశైతే
నృణాం మలాః
వాచ. ఘ్రాణకర్ణవిట్ ఆ. విసా.

5. వాతాది (కే. ని.) (వాతము, పిత్తము, కఫము.) 6. కిట్టము, లోహామలము. 7. దోషము. 8. పాపము. 9. కాంస్యము. 10. తేలుకొండెము (వై. ని.). 11. కర్పూరము.

మలయ సం. వి. ఆ. స్త్రీ. త్రివృత, తెగడ (వృ. వి.).

మలయజము సం. వి. అ. పుం. 1. చందన వృక్షము 2. మలయజ పవనము పుం. న. గంధపుంజెక్క.

మలయద్వీపము సం. వి. అ. పుం. ఒకానొక ద్వీపము (వై. ని.).

మలయమారుతము సం. వి. అ. పుం. 1. మలయపర్వతము నుండి బయలుదేరు చల్లనిగాలి
2. (సంగీ.) ఒకానొక రాగము.

మలయము సం. వి. అ. పుం. 1. భరత ఖండము (హిందూదేశము) యొక్క దక్షిణ భాగమున నున్న యొక పర్వతము. 2. మలబారుదేశము, మలయపర్వతమునకుం దూర్పుగా నుండు దేశవిశేషము 3. ఉద్యానవనము, ఉపవనము. 4. నందనవనము, ఇంద్రుని యుద్యానము 5. పర్వతభాగము, పర్వతపార్శ్వము.

మలయమ్మ—మలలమ్మ వి. ఒక కొండ దేవత

సీ. మలయమ్మ వేంటాడ మాపాలం గల్గుమీ సింగం
బుంగొదమం దెచ్చెదము నీకు ...
యయా. 2 3

మలయవాసిని సం. వి. ఈ. స్త్రీ. దుర్గ (వై. ని.).

మలయాడు అ. క్రి. (మలయు+ఆడు స్వార్థమున) సంచరించు.

సీ. ఘనత కెక్కిన వసంతునితోడి చెలికాండు
మనసుల మలయాడు మావటీండు ...
ధనా. 1. 34.

మలయానిలము సం. వి. అ. పుం. మలయపర్వతము నుండి వీచుగాలి, దక్షిణపుగాలి

మలయించు స. క్రి. (√మలయు) మలయఁజేయు, తొలఁగించు

కం. మలయవతిమీఁది ప్రేమము, మలయించెనె దైవ
మిట్లు మమ్మెడచేసెం, బలు కొకటి భ్రాంతి
చిలుకల, కొలికి నాచందమామకూనా నీకున్..
ద్వా 5 238

మలయిక వి. (√మలయు) విహారము.
(సందర్భమునుబట్టి తక్కినయర్థముల నూహించునది. శ. ర., బ్రౌ)

మలయు అ. క్రి. (త. మలై) 1 సంచరించు, తిరుగు

గీ. నల్ల సేనపుగుండులు నడచినట్లు, మంపుగొని మే
యెఱుంగక మలసి మలసి ... మన్నుఁ, బోతు
లెడచొచ్చి దాఁటెడు పొదలు వోలె ...
ఉ. హరి. 4. 26.

గీ. మలయుఁ గాశీపురంబులో మాఱు లేక,
యహితజయభాసురుఁడు సింధురాసురుండు
కాశీ. 6, 178., భాగ. 10 పూ 1321

2. వ్యాపించు.

సీ. మణిభూషణద్యుతుల్ మలసి వెలుఁగ.
కు సం. 12 982

సీ బ్రాఁకులక్రిందిసోమరు లెంత యని కాక మలసి
నీడల రూపు మాపలేదె ... వసు 4. 22.

గీ. మలసి చూపట్టెఁ బథి నొక్క మఱ్ఱిచెట్టు.
హంస 2 116

3. వీచు, విసురు.

గీ. మలయపవనుండు పలుమాఱు మలయకుండ
నలరుటింటిగవాక్షంబు లరసి యరసి ...
విక్ర 4 162

గీ అంగజునిగంధసింధురం బనఁగఁ బరగు, మలయజ
సుగంధి మలయాద్రి మారుతంబు, మలయ
దెందాక నందాక మానవతుల. మానసంబుల
నెలకొని మానమమరు ...
భర్తృ. 2 85, ప్రబంధ. 257.

4 వర్తించు. ఉండు

కం గెలువుము బాణుని వానిఁ, గలవారిని విజయ
లక్ష్మిఁ గయికొను టరుదే, కలనఁ బదాఱు
మొగంబుల, మలయుదు నీ వనుచుఁ జెలఁగె
మాగధరవముల్ .. ఉ హరి 6. 16.

సీ మలయద్రుమంబున మలయుభుజంగికి బర్హా
ఁతరువుపై పలపు గలదె ...
భా రా యు 2405, దశకు. 8 66.

5 ఒప్పు

మ రటదంభోధరమాలికల్ మలసె ఘర్మద్రు
ద్విపేంద్రంబులై . రామా. 6. 5

గీ. మరకతనిబద్ధభూముల మలయు రేవె, లుంగు
ఱాతిన్నియలచె న్నెసంగు .
ఉ. రా. 3. 66, దశా. 2. 73.

6. యత్నించు, ఉత్సహించు.

గీ కన్యలావణ్యరససుధాగాహనమున, విభుని నయ
నము లస్వప్నవృత్తిఁ జెంద, మనసు తదురోజ
హేమాద్రి మనికి మరిగి, మహిత సురతాను
భూతికై మలయుచుండు ... వసు 3. 96.

గీ. పర్వములయందు రాహువు భానుచంద్ర, మం
డలగ్రసనమునకు మలయుచుండు ...
వి. పు. 3. 232., ఉ రా 6 73.

7 విజృంభించు, చెలరేఁగు.

గీ మలసి అంకెలు వైచుచు మాఱుకొనిన, వృషభ
ములభంగి నక్కురువృషభు లిట్లు
భార. విరా 5. 165.

సీ. మలసి దర్పంబున మార్కొనువృషములా
నార్పుచు రేఁచి పోరాటఁ బెనుచు ..
హరి. పూ. 8. 3, బస. పు. 4. 137.

8 పోరాడు, పెనఁగు, మార్కొను, ప్రతిఘటించు.

కం. ఎత్తినగద లంకించియు, హత్తించియు భ్రమరి
దిరిగె వడఁచియుఁ బయిపై, నొత్తియుఁ
దట్టియుఁ బట్టియు, మత్తగజద్వయముఁబోలె
మలసి రిరువురున్ ... ఉ. హరి. 3. 62.

చం. నెలకొని కృష్ణరాయధరణీవిభుఁ డుత్కలా

భూమిపాలుతోఁ. గలన నెదిర్చి హస్తికర కాండ
తతు ల్మసకంపుఁ బాములై, మలసినచోటఁ
గూడిన సమగ్రయశోవసనంబుఁ గప్పి
పారి పీఠి 22,

ద్వి మదచకోరములతో మలయు నేత్రములు,
కొదమలేళ్లకు సిగ్గుగొలిపెడి చూపు.
ద్వి. హరిశ్చ ఉ 341

(ఇట నౌపమ్యవాచకము.)

9. కదలు, చలించు.

సీ మలయుచుఁ బొలుపారు మకరకేతనముతో
నెలరారు కెందలిరెల్లి గ్రాల ..
కు. సం 9 245

చం. తొలుతటిదిక్కుదీవు లటఁ దోడనె భూధవు
నాజ్ఞ చేకొన, న్మలయక నిల్చుతద్ధవళిమంబను
తెల్లనిశానిచేరువన్, వెలిఁగెడు పద్మరాగయుత
విశ్రుత కాంచన కుంభమో యనన్, జలరుహ
బాంధవుండుదయశైలముపైఁ గనుపట్టె నయ్యె
డన్ ఉ. హరిశ్చ. 1 53.

10 తడయు, ఆలసించు.

చం. మలయక వేగ మేఁగి హనుమంతుఁడు మందుల
గట్టు దెచ్చి ... దశా 7 2. 133

11. తొలఁగు, అపసరిల్లు

ద్వి. . . అక్కపట మృగంబు, బెదరి పట్టీక
తప్పించి బి ట్టెగసి, ... మరిగిన గతిఁ జేరి
మలయు నంతంత ...
ద్వి. హరిశ్చ. పూ. 704

12 తపించు, బాధపడు

గీ ఉగ్రతపమున నెంతయు నొడలు డస్సి, యడరు
నాఁకట మలయుచు మెడ మలంచి.
మార్క 5 27

గీ. తెరలుచున్నది తొంటిముత్తెములు దిగిచి,
క్రొత్తలుగఁ దెచ్చి పాలిండ్లఁ గూర్పరమ్మ,
మరుని వేఁడిమి కెంతయు మలసె నమ్మ, వెలఁది
వడు సోలె నేమి గావింత మమ్మ.
యయా 1. 115., ఘటికా 1. 49.

జ మలఁపు, మలయాడు, మలయించు, మలయిక,
మలసియాఁడు.

మలయువు సం. వి. ఉ. స్త్రీ, కుక్కమేడి (వృ వి.). (శ ర.)

మలరు అ. క్రి. యత్నించు. కడఁగు

కం. ముదమున సత్కవికావ్యము, నదరఁగ విలుకాని
పట్టినమ్మును బరిహ్రా, దృఢమై తల యూపిం
పనియది కావ్యమె మలర పట్టినదియున్
శ. మే కు సం 1 41

మలలమ్మ — మలయమ్మ వి ఒకానొక కొండ
దేవత

ఉ ఎత్తినవిబ్బరంపుఁబరు విఁచుక తగ్గక బల్మెకఁబు
లన్, హత్తఁగఁ దాఁకుగాయముల నాసి
కట్టెన మన్న లజ్జగో, రొత్తుల కేల పొత్తు లని
యెల్లఁడు మా మలలమ్మమీఁది మాబత్తియె
మాన్పె వీని కివి పాటివియే నృప యెన్ని చూడఁ
గన్ ... చంద్రా 2. 51

మలవ(ల్వ)తీ వి (హిం మల్వతీ) అధికముగా
విధించిన పన్ను.

సీ వర్షాశనంబులు వఱదపాలై పోయె మలవ
తీలను బ్రజల్ మాని చనిరి. ...
రామలిం. 89

సీ మల్వతీలను బ్రజన్ మాపంగవచ్చును వర్షంబు
గురిపింప వశము గాదు .. రామలిం 5

మలవాససు సం వి న్. స్త్రీ. ఋతుమతియగుస్త్రీ,
ముట్టైనయాఁడుది .... (అ ని.)

మలసాల — మల్లసాల వి. కూటము, చావడి.

సీ నారికేళపుమట్టతీరుగా నలికిన ముంగలి
మలసాల ముద్దు గులుక ...
హంస. 1 151.

మలసియాడు అ. క్రి. (మలయు + ఆడు. స్వార్థమున)
వీచు, విసురు.

గీ మారుతంబులు నామీఁద మలసియాడ, గలుగు
నొకొ నాకు నొకనాఁడు కన్నులారం, శివునిఁ
జూచుపుణ్యం బనుచింత నెఱయ, మొదలివేలుపుఁ

బోడఁగంటి మ్రొక్కఁ గంటి
ఉ హరి. 2 176

మలహజారపుజోదు (మల + హజారము + జోదు) వానరయోధుఁడు

చం చలమున. బోరుచో మలహజారపు జోదులు
నోఁకు మూఁకలన్, బోలుపఱఁ జేసి యా
జమునిప్రోలికిఁ గావలి యున్న నత్తఱిన్ ..
అచ్చ. రా యు 199.

మలహరి వి. 1 రాగవిశేషము, ఇరువది నాలుగు స్త్రీరాగములలో నొకటి.

సీ. సలలి, త బిలహరి కురంజి ధన్యాసి పూర్వి
గౌళవరాళి నాట భల్లాతకి మల, గీ హరులు
సారంగ రామక్రియలు ననంగ.
హంస 5 1[illegible]

వ ... మేఘరంజి, వేళావళి మలహరి, జాళి,
హిందోళము .. మత్స్యపు. 5 54.

2. చర్మవాద్యవిశేషము

గీ. ఒనర సింధుసముద్భవాశ్వోత్తమంబు, బిరుద
హంసకింకిణీస్ఫురణ మలరి, డవిణ మలహారి
మొఱయునందమగులీల, మ్రోలనటునిల్పి సాహిణీ
మ్రొక్కుటయును
ఇందు 2 54

గీ డవిణ మలహర్లు జేగంటరవళితోడ, టటట
టంటం టటంచుఁ జెంగటను మ్రోవ .
మల్లుపు 1. 18

మలహరుఁడు నం వి అ పుం శివుఁడు

ద్వి మలహరుజడలలో మలయు నీగ గ
నవ 4. 201 పా 2 24 పం.

మలాక – మలకా వి (త మలాక్కా) శ్రీఖండము, చందనము.

సీ. సుంకంబు లుడిగె మెచ్చులు రా గుబాళించు
చేవ యెక్కు మలాకచెక్కలకును ..
కువల 1 98.

గీ. ... మలాక నాఁగను దనర్చు, చుండు శ్రీఖం
డము ... ఆం భా. 2 162.

మలాక సం వి అ స్త్రీ 1 కాముకురాలు, కామముగల స్త్రీ
2 దూతి 3 కరిణి, ఆఁడేనుఁగు

మలాకర్షి సం వి న్ పుం హడ్డికజాతివాఁడు (చూ హడ్డికుఁడు)

మలాకీ వి శ్రీఖండము

సీ బాగుగా మెయి మలాకీగంధ మలఁదక యుఁపు
పుట్టదు కదా యెప్పటికిని . సిం. నాం 18

మలాము – మొలాము వి. బంగారు లోనగు వాని పూఁత

వ ... బ్రహ్మాండకరండంబు వెండిమలాము చేసిన
చందంబున దిక్కోణంబులు సంకు దోమిన
పోలిక .. సానందో. 5 136.

మలారము – మల్లారము వి (క. మలార, త మలారమ్) 1 గాజులగుది
2 నిడుపుకొయ్యకొనను రెల్లలు కట్టి వీథి మున్నగువాని నూడ్చుసాధనము.
(శ. ర, బ్రౌ)

మలారి నం వి. ఇ పుం సర్జక్షారము, మలధావన ద్రవ్యము, సబ్బు.

మలి నం వి ఇ. స్త్రీ అనుభవము, భుక్తము
(ఆ ని)

మలికితము వి. (త మలక్కిడి) సంశయము.

కం చదువులకు నొజ్జ యయి కడుఁ, బొదలిన
నాయయ్య పొత్తపుంగూర్పరిచే, నిది తగ
వనిపించెద నె, మ్మదిలోపల నీకు నింత మలికిత
మున్నన్ యయా 4 63

జః మలికితపడు.

మలికితపడు అ క్రి. (మలికితము + పడు) సందేహించు.

ద్వి శిర్వభక్తులు మనశరణులు నగరె, యనుచుఁ
గొగ్గయ్య నన్యాపదేశముల, మనసుఁ గెల్లఁగ
నాఁడు మలికితపడుచు. . . ప్రభులిం. 3. 22.

మలికుఁడు సం. వి అ పుం. రాజు (విల్యమ్సు).

మలిగ వి. (త. మళిహై) అంగడి.

సీ. అంగడి మలిగ నానాపణసంజ్ఞలౌ.
ఆం. భా. 2. 12

మలిగండ్లు వి. బ. (మలి + కండ్లు) (బియ్యము మొ. బాగుచేయునప్పుడు మలిచి తీయఁదగిన రాలు

ద్వి. విషయసంసర్గంబు విసర్జనవిరియు, మలిగండ్లు
దివిసిన మంచి బియ్యంబు, నిలుచు విధంబున
నిస్సారదుష్టవాసనలన్నియు వడిఁ జెడునంత
ప్రభులిం. 5. 157. 18 పం.

ఆ. అలయఁ జేసి మలిచి యడిగండ్లు మలిగండ్లు,
తిరపె మిడెడు కట్టెక దేజరిల్ల, నెలమి మన్ను
దినెడు నెట్టరాయి పుట్టును వేమ. 3. 34.

మలిన సం. వి. ఆ. స్త్రీ. ఋతుమతి యగుస్త్రీ, ముట్టైనయాఁడుది (వి. వ్యమ్ము.).

మలినము వి. రత్నదోషవిశేషము

కం. తనజాల మెఱుఁగు పెలుఁగును, దనరఁగ మలి
నంబు రత్న. 63.

మలినము సం. వి. (అ. ఆ. అ.) 1. మురికియైనది, అపరిశుద్ధము 2 నల్లనిది, కృష్ణవర్ణము గలది, 3 పాపముగలది, దుష్టమైనది. వి. అ. న. 1 పాపము 2 తక్రము, చల్ల. 3 వెలిగారము 4 దోషము, తప్పు 5 జలము, నీరు (వై. ని.)

మలినముఖము సం. వి. అ. పుం. 1 అగ్ని 2 పిశాచము, దయ్యము 3 గోలాంగూలము, కొండముచ్చు 4 చిత్రకము, చిత్రమూలము (వ్య. ని.) 5. ప్రేత.

మలినముఖుఁడు సం. విశే. (అ. ఈ. అ.) 1. మలినమైనముఖము గలవాఁడు 2 నీచుఁడు, మోసైనవాఁడు 3. క్రూరుఁడు, కఠినుఁడు. ఇట్లే మలినాస్యుఁడు మొ.

మలినాంబువు సం. వి. అ. న. సిరా. మషీజలము. (వై. ని.).

మలిని సం. వి. ఈ. స్త్రీ. ముట్టుది. ఋతుమతి. (శ. ర.)

మలినిమ సం. వి. న్. పుం. — మాలిన్యము.

మలిపించు సక్రి. (√మలుచు చే. మలుచఁ జేయు. చెక్కించు

సీ. మలిపించె బంగారములఁ గోపగ్రామములు
కూర్పించె నట్టిండ్లు కుదనమున
క్షేమ. 5. 57.

(ఇట నిర్మించు అని భా.)

మలిమిడి వి. పశుపార్ష్ణిత్రరోగము, పశువుల మెడ మఱకు వచ్చురోగము

కం. మలిమిడికిఁ జిత్రమూలము, తెలుచ స్నానము
దము గల్పి పెట్టుము రిట్టల్, నురిపెచ్చు శ్రీకటు
కముతోఁ, బోలుపగఁ బెట్టంగ శాంతపుడును
మానున్. పశువైద్యశాస్త్రము 67.

సీ. అఱరను మలిమిడి యనఁగను జక, వార్ష్ణి
రోగము ఆం. భా. 125.

మలిమ్లుచము సం. వి. అ. పుం. 1 మశకము, దోమ. 2 అధికమాసము, మలమాసము. 3 వాయువు 4 అగ్ని. 5 చిత్రకవృక్షము, చిత్రమూలము (వ్య. ని.). 6 హిమము, మంచు. 7 చాతకము (కే. ని.)

మలిమ్లుచుఁడు సం. వి. అ. పుం. 1 చోరుఁడు, దొంగ 2 రాక్షసుఁడు, పిశాచము 3 నిత్యము లగు పంచయజ్ఞములను విడిచిన బ్రాహ్మణుఁడు, భ్రష్టబ్రాహ్మణుఁడు 4. పిల్లవాఁడు 5 రజకుఁడు, చాకలివాఁడు (కే. ని.)

మలీకము సం. వి. అ. న. అంజనము, కాటుక (కే. ని.).

మలీకుఁడు సం. వి. అ. పుం. శత్రువు, పగతుఁడు. (కే. ని.)

మలీమసము సం. విశే. (అ. ఆ. అ.) మురికియైనది, మలినమైనది, పరిశుద్ధము కానిది. 2. నల్లనిది, నల్లనిరంగు గలది 3 దుష్టము, పాపముగలది. వి. అ. పుం. 1 ఇనుము. 2 కాసీసభేదము

మలు విశే. 1. రెండవది

కం. వెలయొనిమిదియగు పాలును, వెలనాలవ

పాలునోలి విడువఁగ వలయున్, తోలు రేవున
మలు రేవునఁ, జెలువేదఁగఁ జాకిచీర చెఱిచిన
చోటన్. విజ్ఞా. 2 62.

ఉత్సాహ మలుసమర్త నంట కుండి మాలదాన
నగుట నేఁ, గలయ నీళ్ల నాడి కడపగ్రంత
యఁటుకొనుటకై, కొలనఁ గ్రుంకి పోవుచుండి
కుసుమబాణనిభుని ని, న్నలఘు... లోచనంబు
లలరఁ జూచి వలచితిన్ .. వివరా. 3 84.

సీ గమనింపుచును మ్రోయుకటకముల్ కేలూడ్ప
మలచుట్టు బిగియించు మందగమన
దశా 4 45.

2 అల్పము, కొంచెమైనది (చూ మలుపచ్చి)

మలుఁగు(ల్గు) వి పాఁపమీను. శృంగి, ఒకజాతి యాఁడుచేఁప

గీ. . మలుఁగు మీ న్బొఱియఁ దూఱె ...
ఆము. 2. 53 , ద్వి పఁమ 1 46

సీ. గొంగ, కొరదయుఁ గడిసె పాఁపర మల్గు
ముచ్చంగి ఖంటముక్కును లొంపి, గ్రుచ్చు
కొనిరొ

గీ. కెంటి వర్తిలునమ్మెహాగ్రీష్మమునను ...
వేం. పంచ. 1 294., ప్రబంధ. 195.

సీ ఉలుచనాఁ దిఱికి నా మలుఁ, గనంగ,
బొమ్మడాయ యనంగఁ బొలుపారుచుండును
మత్స్యభేదంబులు . . ఆం. భా. 1. 160

మలుకము సం. వి. అ. పుం. 1. కడుపు 2. పశువు (వై. ని.).

మలుకారు వి (మలు+కారు) 1. ముక్కారు పంటలలో రెండవకారు (శ. ర) రెండవసారి పండించిన పంట (బ్రౌ)

2 శీతకాలము. (శ. ర., బ్రౌ)

మలుకు(ల్కు) విశే. నకిషీచెక్కినది. (వి. దారము మొదలగువాని నెడురెదురుగా తగిలించి మరల పెడమర్ల త్రిప్పినది. అని. శ. ర., బ్రౌ)

ఉ మోమున లేఁతన వ్వెసఁగ ముత్యపుటొంట్లసి
యాడ మల్కుతో, డా మెలివెట్టకట్టిన కడాని
జగాజగిపాగ మీఁద .. శశాం 5. 7

ద్వి మలుకుటుంగరములు మణికంకణములు.
ద్వి. పరమ 3 160.

మలుకువ వి. (త. మలంకల్) ముఱికి, మాలిన్యము. (శ. ర)

మలుగు^{1} అ. క్రి (త. మళుంగు) 1. నశించు.

గీ ధర్మసూతుమాటచొ ప్పెవ్విధంబో యెఱుఁగ,
కునికిఁ జేసి చి త్తిల్లి తి నోపు దీపు, దెలియక జెప్పి
నాయలమట మలుగఁజేయ
భార. ఉద్యో 2. 23

కం వల నగునంతకుఁ బగతుం దల నిడుకొని తిరుగు
నీతితత్త్వజ్ఞుఁడు మున్, జిలువ యొకం డట్టి
దయై, మలుగం దినదే యనేక మండూకము
లన్ వేం. పంచ 3 344.
భార. అను 1 139

2 (దీపాదులు) ఆఱిపోవు.

కం. ఆకృష్ణుఁడు నిజసౌమ్యా, లోకనమున నాశిఖిని
మలుగఁజేసెం బూ, ర్వాకారత నవ్వనము నిరా
కులతం బొలిచె ... భార అను 4 399.

3. ఉపశమిల్లు, తగ్గు, క్షీణించు

ద్వి. మలుగక తనలోన మండెడువాఁడు, కులగోత్ర
మైనఁ జేకొని మ్రింగువాఁడు ...
రం రా. ఉ. 307 పొ 14 పం.

ద్వి మఱి యెచ్చి యాఁకలి మలుగంగ నితని,
యెగమ్రింగెద నటంచు నింటి కేతెంచి
రం. రా ఉ 146 పొ. 12 పం.

జ మలుపు. మల్పు

మలుగు^{2} వి. తుంటి.

కం ఎలుగులమలుగుల నలుగుల, గులగులలుగఁ జేసి
పట్టుకొని బిట్టటకం, బలుగుల సలుగుల ములు
గులఁ, గలఁగంగాఁ జేసి రట్టి గట్టికిరాతుల్ ...
రా. వి. 3 60.

మలుచు(ల్చు) స క్రి. 1 చేయు, కల్పించు.

గీ మంటి నైనను లింగంబు మలిచి కొలుఁడు
ఇసుక నైనను లింగంబు నేర్చి కొలుఁడు

భీమ 3 102.

2 చెక్కు, తరిమెనఁబట్టు.

కం బలవంతులబల మఱఁగా, మలువక బ్రాహ్మిని
పాటు మాయాధను వి, మ్ములఁ జేసిన.
భార ఆది 7 176

గీ మలిచి యేకాండముగ నొక్కమానికమున
వేడ్క నెద్దాని నిర్మించె విశ్వకర్మ .
నైష 6 98

ఉ తీరుగ మల్చి వేసినగతిన్ దొడ లున్నవి
ఱొమ్ములోనివిస్తారము చెప్పరాదు .
సారంగ 2 43

ద్వి గోమేదకంబులకొణిగెలు బవిరి, గా మల్చిపై
వజ్రగారి యొసఁగి
రం రా బాల. 73 పొ 8 పం

3 బియ్యము మొదలగునవి జాలు పోవునట్లు చేటతో చక్కచేయు (శ ర)

జ మలిపించు

మలుపక్కము వి (మలు + పక్కము) మాసము రెండవపక్షము, కృష్ణపక్షము (చి. ని., శ ర , బ్రౌ) శుక్లపక్షము – తొలుపక్కము.

మలుపచ్చి విశే. (మలు + పచ్చి) కొంచెము తడియాఱినది

సీ. సూత్రవతీదేవి సొబగుపాలిండ్లపై మలు పచ్చి
గంధంపు వలపుతోడ .. పాండు. 1 9.

సీ. ... తాఁకిన మలుపచ్చి కసమసవల రాచమసల
తోడ విక్ర 8. 82

మలుపు(ల్పు) స. క్రి. (√మలుఁగు^{1} త. మళుప్పు)

మ పరినారీహరిణం బొనర్చు వివిధోపాయంబులన్
మేదినీ, సురవర్గంబుల నొంచు దేవగృహసంశో
భాభిఘాతంబు సే, యు రవీందుద్యుతిజాల
ముల్ మలుపు మా యోపాయకేళీకృతా, దరుఁ
డై సిద్ధరకోటిఁ గష్టపఱుచు న్ధర్మంబు నష్టంబు
గాన్ ..
నిర్వ 2. 86.

2. ఆర్పు, ఆర్పివేయు.

సీ తన జయధ్వజ మారుతములు వైరికిరీటఖచిత
సన్మణిదీపకళల మలుప .. నఁస 1 42.

3 నశింపజేయు

చం. పొగయక రాఁజ క్రొక్కమొగి భోరన మంటలు
విస్ఫులింగముల్, నెగసి . పురారినేత్రశిఖ
మల్పె మహాశనిపాతభీమమై ..
కు సం. 5. 528.

వి మలుచుట, చెక్కుట.

సీ నీలంపుటిరుసుటందిక వమర్పఁ దలిర్చ కెంపు
రామలుష్పఁ దెక్కెంబుతోడ ...
కృ శకు 1 55.

మలుసంజె వి (మలు + సంజ) సాయంసంధ్య. (శ. ర)

మలూకము సం వి అ పుం 1 పక్షి. పిట్ట. 2. ఒకజాతిపిట్ట (కే. ని.).

మల్ల – మల్లె వి. మంటికంచము

సీ సిబ్బి మూఁకు డనంగఁ జెలఁగు శరావంబు,
పరఁగు దడ్డెము సావ బల్లె మల్ల యనఁగను
దద్విశేషాభిధ ... ఆం. భా. 2. 248.

జ. మల్లసాల

మల్ల సం. వి ఆ. స్త్రీ. 1. స్త్రీ, ఆఁడుది. 2. (అరేబియాదేశ సంబంధమైన) మల్లి (వ్య.వి). మల్లి (వ్య. వి.) 3. అంగరాగము 4. పురుషుని నలంకరించుట (విల్యమ్సు.).

మల్లకము సం. వి. అ. పుం 1. దీపస్తంభము, శమ్య, సెమ్మె. 2. ప్రదీపము. 3. కొబ్బరిచిప్పతోఁ జేసినపాత్ర 4. దంతము, పల్లు. 5. రావులుఁగు, కంకము (వై. ని).

మల్లకుఁడు విశే. కఠినుఁడు, గడుసరి.

కం. తల్లికిఁ దండ్రికి సుతులకు, నెల్లవిధంబులను
వలయుహితములు సెప్పన్. మల్లకుఁడు గాక
కర్జము, సల్లభ్యముగాఁగఁ జూచి సౌజన్యనిధీ .
భార. అను. 4. 123.

మల్లగల్లము వి. జగ్గులాడుట (చి. ని.).

మల్లగుల్లము వి వాదులాడుట (శ. ర., బ్రౌ.).

మల్లఘటి సం. వి. ఈ. స్త్రీ. నృత్యభేదము,

నృత్యవిశేషము (వి. శ్యమ్ము)

మల్లచే(స)ఱచు అ. క్రి. (మల్లట + చఱచు) భుజాస్ఫాలనము చేయు, దండపై అఱచేతితోఁ గొట్టుకొను

సీ. గొల్ల లచటనచట

గీ. మల్లచఱచుచు నార్చుచు మఱసి క్రమరి, పాఱుచును బెక్కు బిరుదులు పలికిపలికి
హరి. పూ. 6 139.

క. కోపుఁడు హింసను గని దు. స్వాధాటోపమున మల్లచఱచుచు వినుమా, యో ధర్మపత్ని నీ పెను. సాధనమున నెట్టి వారిఁ జంపుదుఁ గొంచన్
ప్రబోధ 2 66.

వ. అంతకు ముందఱ భీమసేనుం డంతకూడునుం గుఱిచి యనంతబలసమేతుం డై యంతకాకారం బున మల్లసఱచుకొనియార్చుచు
భార. ఆది 6 292, ఆం. భా 3 108.

జ. మల్లచఱపు.

మల్లచేఱపు వి. (√మల్లచేఱచు) భుజాస్ఫాలనము.

సీ. మల్లచఱు పనంగ మల్లచఱచు టన భుజసమాస్ఫాలనం బొప్పుచుండు .
ఆం. భా 2. 208

మల్లజము సం. వి. అ. న. (మల్లదేశమునఁ బుట్టినది) మరిచము, మిరియము

మల్లట వి. 1. నిర్బంధము

గీ. బలసమును గత్తియును బూని ప్రజలయిండ్లఁ, గన్నవెట్టని దొక్కఁడే కాని కొదువ, కడమ దు వృత్తు లన్నియుఁ గలచె నతఁడు, లంజ తల్లుల చేతిమల్లటకుఁగాఁగ ..
నిరం. 2. 26.

2. మల్లాట. పెనఁగులాడుట. (శ. ర.)

మల్లడి వి. మిక్కుటము, అతిశయము.

చం. పెళపెళ నార్చి మల్లడిగఁ బేర్చి జవంబునఁ జెట్టుచెట్టునన్, శిలశిలఁ బ్రాఁకి పూఁబొదలు చించి హాలాహాళిగా ఫలాపళుల్, జలజల రాల్చి వజ్రమణిజాలము లూడ్చుచు వానరుల్ దిగం, చలములు మోయ రాయిడులు సల్పఁగ మారుతి పల్కు రామునిన్
రామా 7 152

2. పెనకువ (చూ. మల్లడిగొను.).

3. సంతాపము

గీ. వడుమ జాజరకాఁడు మన్మథుఁడు వచ్చి, రాత్రి మల్లడిగాఁ జేయురాయి డొకటి, యెంత నొప్పించెనో కదా యింతి ననుచుఁ, గరయుగం బున బిగియారఁ గౌఁగిలించి
పి. శకుం 3. 215.

జ. మల్లడించు, మల్లడిగొట్టు, మల్లడిగొను, మల్లడిగోలుపు, మల్లడిసేయు, మల్లడుల్గొను

మల్లడించు అ. క్రి. (√మల్లడి) అతిశయించు

గీ. మనములోపల రోషంబు మల్లడింప .
భాగ 4 515.

2. పెనఁగొను

గీ. మనములో దుఃఖతాపముల్ మల్లడింప
భాగ 4 784.

స. క్రి. పరితపింపఁజేయు.

మత్తకోకిల తల్లిదండ్రుల నన్నదమ్ములఁ దల్లడించినవారలన్, మల్లడించియు మీరలిప్పుడు మాటిమాటికి నెప్పుడున్, భల్లపంక్తుల పాలు సేయుఁడు పాలుమాలక చోరులన్, రాళ్ల ఱువ్వుఁడు ఱివ్వఱివ్వన నాఁడునాఁటికిఁ జూడఁగన్ .
సాన. దో 2 119.

మల్లడిగొట్టు – మల్లడిగొను అ. క్రి. (√మల్లడి) పెనఁగొను.

చం. . నెమ్మనమున హర్ష చిత్రములు మల్లడిగొట్టుచు నుండ నొక్కచో, ననితరవాస మైన విమలావనియందు వసించె నత్తఱిన్ ...
చంద్ర 5. 25

మల్లడిగొను – మల్లడిగొట్టు అ. క్రి. (మల్లడి + కొను) 1. పెనఁగొను, ఒకటితో నొకటి చుట్టుకొను

కం. తనపూజ ప్రోపుపడుటకు, మనమునఁ గోపమును సిగు మల్లడిగొనఁగా, ననిమిషపతి ...

హరి. పూ. 7 56

కం. వెల్లుగ భయమును బ్రేమయు, మల్లడిగొన మౌనిం జూచి మనుజేశుం డనున్ ..
భా. రా బాల. 181, జై భా. 2 42

2 ఒండొంటితోఁ గలియు

వ. .. సామజంబు లశరి రథ్యసారథిరథిక సహితంబుగా మల్లడిగొనం ద్రొక్కిన నేలం గలసిన రథంబులును భార. ద్రో 1 277

గీ అకుఁదోటలు నుగ్గాడి యంటితోఁట, లెల్ల మల్లడిగొనఁ ద్రొక్కి యుల్లికంద, పసుపుఁ దోఁటలు జంగిలి కసవుబీళ్లు, చెఱకుఁదోఁటలు పండినచేలు దీర్చి ... సీలా 2 57.

3. వ్యాపించు.

కం తనలోచనదీప్తుల న, మ్మనుజపతి మొగంబునందు మల్లడిగొనఁ జే, సిన ...
భా. భా. 8 17.

వ. ... అనఘహిమసలిలములు నెలచలువదొనలఁ దొట్టి జలజలన జాలుకొని వెల్లువలై మల్లడిగొని ... వసు. 2. 11.

4. గుంపుకూడు.

చం. అడుగున బండి బ్రీలి యసలై మధువుట్టఁగఁ ద్రావఁ దేంట్లు మ, ల్లడిగొని చుట్టిరా ...
ఆము 1. 69.

సీ. గుంపుగూడె వనం బల్క నొప్పుచుండు, మల్లడిగొనె ననంగను మాతృభూత .
ఆం భా. 2 103

5. చెలరేఁగు, విజృంభించు.

వ. ఇట్లు బల్లిదుం డయి మల్లడిగొని మార్కొన మగలు లేక మందంబునం బొంగి గాంగేయుండు పాండవేయులు వెఱఁగువడ ...
భార. భీష్మ 2 218

కం. క్రేళ్లుటికి మసలె లేఁగలు మల్లడిగొని అంకె లిడియె మదవృషభంబుల్ ...
భాగ. 10 పూ. 178., రసిక. 5. 161.

6. అతిశయించు, అధికమగు.

ఉ భూనభోంతరప్రపూరితం బై చల, దిశల నడుమ నెఱయఁ దిటుకట్టి, జగము లెల్లనిమ్ముఁ జాలక మల్లడి, గొనియె గుహాబలంబు కొలంది మిగిలి కు సం 11. 582.

ద్వి ముద్దులేఁగలు వచ్చి మొదవులఁ గలసె, వనమున మోహంబు మల్లడిగొనఁగ ..
ద్వి హరిశ్చ. ఉ. 1365 ప.
సీతా 2 1[illegible].

7 సంతపించు

కం అనవుడు నమ్మాటలు దన, మనమునకు సహింపరామి మల్లడిగొనుచున్, మనసిజ సంతంత్రత ని, ట్లని శత్రు సుధేష్ణతోడ నతం డుద్ధతుడై.
భా. విరా 2. 74.

క. కూలెన్, మకరాక్షుండు డనుజసేన మల్లడి గొనఁగా .
దశా 8. 16[illegible], మనుచ. 6. 9.

మల్లడిగొలుపు(ల్పు) స. క్రి. (√మల్లడిగొను) పరితపింపఁ జేయు.

ఉ మానవిభోప మిట్లు మది మల్లడిగొల్పఁగ మింటికి నత్రవాఁ, శ్యేనము పోలె బిట్టెగసి
పాండు. 4. 298

మల్లడిసేయు స. క్రి. (మల్లడి + చేయు) పరితాపము గలిగించు, పరితపింపఁ జేయు.

ఉ కేళిగృహంబు శూన్యముగఁ గిరమనోహరవాణి చూచి దు, శ్శీలుండు మన్మథుండు తనచిత్తము మల్లడిసేయ బోంట్లతో, మాలిమిదప్పి యోమదనమారణదక్ష లలాటికాక్ష యో, శూలకపాలధారి యని శోకముతో నుతిసేయు నీశ్వరున్ ..
గంధ. 116

మల్లడుల్గొను అ. క్రి. (√మల్లడి, మల్లడిగొను, అతిశయించు

మ గొనబుం ద్రాయము రూపసంపదయుఁ జేరోర్ఁ గల్గుటన్ మాటికిన్, దను వీక్షించుట గర్గభూసురునిమీఁదం గోరుకల్ మల్లడు, ల్గొనఁగా ...
శుక. 4 117.

మల్లనాగము సం వి. అ. పుం ఇంద్రుని యేనుఁగు (విల్యమ్సు.)

మల్లనాగుఁడు సం. వి అ పుం. వార్తాహరుఁడు, వేఁగులవాఁడు (విల్యమ్సు).

మల్లభువి సం వి ఈ స్త్రీ 1 కసరత్తు చేయు చోటు, గరడిసాల 2 దేశవిశేషము, ఒకానొక దేశము

మల్లభూమి సం వి ఈ స్త్రీ – మల్లభువి

మల్లము సం వి. అ పుం 1. పాత్రవిశేషము, ప్రమిదె, గిన్నె 2. గండస్థలము 3 కణత. 4. ఒకసంకరజాతి, భ్రష్ట (చెడిపోయిన) క్షత్రియునకు క్షత్త్రియస్త్రీ యందుఁ బుట్టినజాతి 5 ఒకానొకదేశము 6 మత్స్యభేదము. 7 వేటునివలన శ్రీధరకన్యయందు పుట్టిన సంకరజాతి 9 దంతము, పల్లు (వై ని.).

మల్లయుద్ధము సం వి అ న మల్లులుచేయు యుద్ధము. ద్వంద్వయుద్ధము, బాహుయుద్ధము

మల్లరము వి. 1. గర్వము,

సీ. గరువము పొగరు కావరము గెబ్బ
గీ. త్రుళ్లు క్రొవ్వు తిమురు త్రుళ్కు మల్లరమ్ము.
పోతరం బేపు నా గర్వ మొప్పుచుండు ..
ఆం. భా 1. 133.

2. బలిసినయెద్దు

ద్వి. చటులమృగాళిపై శార్దూల ములుకు, ఘటన
నాఁబోఁతులఁ గడిమి వేడించి, మల్లడగొన
నొక్కమఱి మల్లరముల, . త్రైలింగవైన.
అ. మ, క. 5. 262 పా 4 పం

విశే. మదించినది

ద్వి. బలిమి శంకరుగిబ్బఁ బడ గెబ్బఁ జాలు, లలి
మీఱు నేడుమల్లరపుఁగోడియల . .
అ. మక 5 259 పా. 1 పం.

వ. .. ఆత్మసాదృశ్య సంభావనాగర్వంబు పెల్లు
నం ద్రుళ్లుమల్లరపు శల్లరిఖేఁటితండంబుల కండ
క్రొవ్వుం బైరింపక .. కళా 6. 224.

ఉ. కిఱ్ఱున నొండొకళ్లు తమకే తమకే పిలుపంచుఁ
బైపయిన్, గొఱ్ఱెలు పాఁడి పైరములు శోకలు
రూకలు ముందుముందుగా, వఱ్ఱుగ నిచ్చి వచ్చి
తలవాకిలి గాతురు రేతిరిం బగల్. గుఱ్ఱవయస్సు
మల్లరఁ గోడెలు సైరికదాట్కమారకుల్ . .
వై జ. 2 72

మల్లరి వి. (√మల్లు) జెట్టి, మల్లుఁడు

రగడ మఱియు గుణముఖ్యులగు మల్లరులు
నొంటరులు, నెఱ బిరుదుశూరులును నెనడెనయు
గెంటరులు . పి శకుం 3. 225.

మల్లవిద్య సం వి ఆ స్త్రీ. బాహుయుద్ధ సంబంధమైనవిద్య, మల్లుల విద్య

మల్లశాల సం. వి ఆ. స్త్రీ – మల్లభువి.

మల్లసాల – మలసాల వి (మల్ల+సాల) చావడి, కూటము (చి ని). భోజనశాల (శ ర.),

కం ఎల్లెడఁ బరదేసులకును, గుల్లం బంచలును రచ్చ,
కొట్టంబులు నం, గళ్లను గాక తలంపఁగఁ,
జల్లనిసున్నంపు మల్లసాలలు గలవే.
హరిశ్చ. 4 193.

సీ విడిముడిపట్టులు వ్రేలిమి గావించి మల్లసాలలు
బిట్టు మండఁజే. . . అచ్చ రా సుం 172.
(మల్లెసాల ముద్రి)

సీ. అచ్చమై వాకిట రచ్చబూయి మెఱుంగు పంచ
తిన్నెలు గొప్పపారిగోడ, కంపతెట్టులును
రాకట్టు ముంగిలి మల్లసాల దేవరం యఱచవికె
యొకటి (మల్లసాల. ముద్రి)
శుక. 2. 408

మల్లాట – మల్లట వి. (మల్లు+ఆట) మల్లాడుట (శ. ర.).

మల్లాడు అ క్రి. (మల్లు+ఆడు) పెనఁగు, మల్లు పోరాడు

దండకము . అంత దుర్దాంతదోశ్శక్తి మల్లాడి...
దశా. 4. 232

2. పెనఁగులాడు

ద్వి అల్లాడఁ గొనసియాడంగ సరులు, మల్లాడ
నలకలు మలసి చెర్లాడ, దధి మథియించు

నత్తఱిఁ దగికాఁడు ...

అ. మ. క 1. 36 పు. 23 పం.

సీ. బుధులకీ వేఁడినఁ బ్రొద్దువో దను నీకు, నతిథి
పూజలకు మల్లాడఁ దిట్టు ...

విప్ర 8 15.

వ. ... కురువేరు గొల్లలాడుచు గంధంబులకు
మల్లాడుచుఁ బొగడలకు జరుగుచు ...

కళా. 6. 224.

3. అతిశయించు, అధికమగు.

శా. ... మునీంద్ర మాకు నెపుడుం జేతోభవుం
గన్నయె, య్యారిన్ శౌరి వరించు వేడుకలు
మల్లాడున్ మనోవీథులన్ .

వరాహ 9 28

4 క్రీడించు, విహరించు

సీ వల్లవీతతిఁ గూడి మల్లాడు మాయగొల్లనికిది
చూడాకలాప మయ్యె ... వసు 4. 12.

మల్లామడి విశే. పీడితము, అదుమఁబడినది

కం వెల్లి యగు వగలత్రొక్కున, నిల్లిగ్గులు గాన
వచ్చు హృదయములోనన్, మల్లామడి యగు
మదనుఁడు, మెల్లనఁ గూర్చుండెఁ దాల్మి మిను
మినుకనఁగన్ .. ఉ హరి. 5 166.

మల్లారము — మలారము వి గాజులగుది

గీ గాజులను గూర్చుచేరులుగాఁ జెలంగు, చుండు
మల్లార మనఁగను సోమభూప ...

ఆం భా 3 36

మల్లారము సం. వి. అ పుం. (సంగీ.) ఒక రాగము

మల్లారి సం. వి. ఇ. పుం 1. కృష్ణుఁడు 2 శివుఁడు ఈ. స్త్రీ. వసంతరాగమునందలి రాగిణీభేదము (వాచ).

మల్లి సం. వి ఇ, ఈ. స్త్రీ. 1 కుందము, మొల్ల జాతిలో నొకటి. 2. మత్స్యభేదము. 3 కపాలము. 4. కొబ్బరికాయ మొ వాని చిప్ప

మల్లిక సం. వి. ఆ స్త్రీ 1, దీపాధారపాత్ర. 2. మల్లె. (వృ వి) (కే. ని.).

మల్లికము సం. వి అ. పుం. 1 గోధుమ వర్ణముగల పాదములును ముక్కుయును గల హంస. 2. మాఘమాసము 3. నాడె, సాలెవాఁడు పడుగులో నిటు నటు వేయుసాధనము (విల్యమ్సు). 4. పానపాత్ర దీపాధార పాత్రము (కే. ని.)

మల్లికాక్షము సం. వి. అ పుం. 1. హంస. 2. తెల్లని నేత్రములు గల అశ్వము. (హాలా. ని , కే. ని.)

మల్లికాపుష్పము సం. వి అ పుం. 1. కుటజము, కొండమల్లె (వృ వి.) 2. కరుణవృక్షము, జంబీరము (వృ. వి.). 3 మల్లికాసుమము

మల్లిగంధి సం. వి. న్ న. అగురువు, చందన విశేషము (కల్ప.).

మల్లిగాఁడు వి క్షుద్రజనుఁడు, అల్పుఁడగు మానవుఁడు.

ద్వి మల్లిదః ముఖాతి మసలి మిన్నెలు, మల్లి
గాండ్రకు నెందు మాశిపైఁ గలదె ..

పండితా. పురా 95 పు.

మల్లినాథుఁడు సం వి. అ. పుం. ఒక ప్రసిద్ధ పండితుఁడు రఘువంశాది బహుమహాకావ్య వ్యాఖ్యాన కర్త. ఆంధ్రుఁడు, ఇంటిపేరు "కోలచల."

మల్లిపత్త్రము సం వి. అ. న. ఛత్రీకము, కుక్క గొడుగు.

మల్లియ — మల్లె వి. (సం. మల్లీ) 1. మల్లెతీఁగ.

కం మరుఁడు దెరువరుల నెల్ల, న్వెరవునఁ దీర్పంగఁ
గోరి విరివిగఁ గట్టిదే, వరయడుగున నిడుమల్లి
యవిరులఁగా రిక్క లెసఁగె వేలుపుఁద్రోవన్...

నీలా. 3. 6.

2 మల్లెపూవు.

సీ పాటలీసుమసౌరభము చూఁగొని మల్లియల
సుగంధశ్రీల నపహరించి ...

ఉ రా 4 167.

వ ఇతర సౌరభలోలుభద్విరేఫంబులకు వల్లియ
అగుమల్లియలును ... విప్ర. 2 25

మల్లియకరివేల వి. అల్పతృణవిశేషము.

సీ ముల్లూప చెంగాయ మల్లియకరివేల యొఱ
గొయ్యి వెణుతురు మెఱుఁగుగడ్డి ... -

హంస 5 45

మల్లీకరుఁడు సం. వి. అ. పుం. చోరుఁడు, దొంగ (కల్ప.)

మల్లు¹ వి. కోఁతి

గీ. వెదకి మఱి కల్గుముల నెల్లఁ గదియఁ జేర్చి,
కట్టగట్టినఁ గౌసల్యపట్టి మల్లు, వెల్లువలమున్న
నడిపించి వెనుక గదలి, తమ్ముఁడును దాను
మున్నీరు దాఁటి యవల.

యయా 3 [illegible]

మల్లు² వి. 1 మల్లుఁడు, జెట్టి (ప్రా.) (చూ. మల్లుతనము.)
2 మల్లయుద్ధము, జెట్టిపెనఁకువ (శ. ర.)
జ. మల్లరి, మల్లాట మల్లాడు, మల్లుకట్టు, మల్లుతనము, మల్లుపెనఁగు, మల్లుపోరు

మల్లుఁడు సం. వి. అ. పుం. 1 బలముగలమానిసి 2 జెట్టి, మల్లయుద్ధము చేయువాఁడు, ముష్టియుద్ధము చేయువాఁడు పుం. స్త్రీ. పాత్రభేదము (కే. ని.).

మల్లుకట్టు వి. (√మల్లు²) అడ్డగించు, నిరోధించు (శ. ర.).

మల్లుతనము వి. (√మల్లు²) జెట్టితనము, మల్లత్వము

గీ. జెట్టితండంబుతోడఁ జేపట్టి హొంత, కారి
విఱిచినయట్టు లగ్గలిక విఱుతు, లాఁగు వేగంబు
మెఱసి బలంబు నెఱపి, మల్లుతనమున
మెప్పింతు మనుజవిభుని ..

భార. విరా. 1. 81.

ఉ. మల్లుతనంబునన్ భువనమండలి వీరపతాక మీక
యై, చెల్లుఁ బ్రియంబుతోడ ననుఁ జేరినకోలెము
నే నొనర్చు మే లెల్లను మీ రెఱుంగుదుర.

హరి. పూ. 9 56.

మల్లుపెనంగు అ. క్రి. (√మల్లు²) మల్లయుద్ధము చేయు

ఉ. బల్లిదులైన బుఱుయదుభర్త యుదగ్ర పరా
క్రమంబుఁన్, మల్లుపెనంగునంత మురమర్దను
ముష్టిహతాఖిలాంగుఁడై, తల్లడపాటు చిత్త
మునఁ దార్కొన బీరము గట్టిపెట్టి యా, భల్ల
విభుండు కృష్ణునకు భక్తిమెయిం బ్రణమిల్లి యి
ట్లనున్

వి. పు 6 268.

మల్లుపోరు వి. (ప్రా. అనా. √మల్లు²) మల్లయుద్ధము, జెట్టిపెనఁకువ

చ. అడుగునమ్మఁయు నృపులమై చరలంకె
డుకోల్పు నొప్పు బ్రహ్మ, ల్పెడనికడఁక దంచవపుఁ
జేతుఁ గంగనుఁగానెఁ దూఱఁగా, నడుమన
యన్కిఁ జేసి యల నాకపుఁన్ సరకై పెనంగి
లా, వెడలఁగఁ బట్టి వ్రేయుటకు నెత్తైనన న్జనుఁ
మల్లుపోరునన్

ఆము 2 9.

మల్లువు సం. వి. ఉ. పుం. ఎలుఁగుగొడ్డు, ఎలుఁగుబంటి

మల్లూరము సం. వి. అ. పుం. ఇనుము యొక్క కిట్టము, ఇనుపత్రుప్పు (ఆ. ని.)

మల్లె¹ – మల్లియ వి. (సం. మల్లీ) 1 మల్లితీఁగ

సీ. ..క్కలో యివి గావు రేచామతుఱుముపైఁ
జెరివిన మల్లెక్రొవ్విరులు గాని ...

నైష. 8. 161.

గీ. . మల్లె నాఁ దనరు మల్లి

అం. భా. 2. 51.

2 ఱ మల్లిపువ్వులు మల్లికాపుష్పములు

సీ. మొల్లలు మల్లెలు మొదలైనశబ్దముల్ బహు
తను దమదు పుష్పములఁ దెలుపు.

అం. భా. 2. 41

సీ. సన్నజాజులు సురపొన్నలు గలిగొట్లు మల్లెలు
సంపెంగల్ మొల్లవిరులు ...

ఉ. శా. 3. 201.

సీ. సెగ కుల్కు మఱుఁగుఁ దొచ్చినజవ్వనుల విజల
సరణి మల్లెలతోడజడలు మెఱయ.

ఆము 2. 58., యయా. 4. 25.

జ. మల్లెశ్రీగ్రంథులు.

మల్లె² వి. ఒకవిధమైన సస్యరోగము, సస్యములకు గలుగు తెవుళ్లలో నొకటి.

గీ. తీఱెఁ గతిపయదినముల దేశ మెల్ల, మల్లెపట్టిన

చేని క్రమంబు గాఁగ. మనుచ 5 26

కం అఱవడు గంటి తవిందియ, లఱువదిదినములకుఁ
బండు నని ప్రదుకాసన్, దఱచుగ నేతా లెత్తఁ
గఁ బటిపటిపై యవియు మల్లె పడి చెడిపో
యెన్. కాశీ 2 152

కం ఈనెఱికేసరి జరరా, ధీనత దిన మొకటి లెక్కఁ
దినఁగా మృగసం, తానఁబు మల్లె పట్టినచేని
క్రియం జెప్ప నేమి శివ పాండయ్యన్.
వేం. ప చ 1 347

మల్లె³ వి నిప్పు, అంగారము

సీ అవఱవ మడుసెజ్జనిచంద్ర మల్లెలచోద్యం
పుగుఁడాలు చొచ్చువారు. క్రీడా. 142

సీ నిప్పింగలము మల్లె నిప్పుక వైరాలు వైరవు
లనఁగ నంగార మొప్పు
ఆం భా 2. 242

మల్లె⁴ వి రెమ్మ, ఉపశాఖ

సీ రెమ్మ రెబ్బ రివట రిప్ప సెలగ చివ్వ చివక
మల్లె జబ చివర సురిగ, బలుగు గోల బరిగు
సెల వనన నుపశాఖ చెలఁగు
ఆం భా 2. 37.

మల్లె – మల్ల వి మంటికంచము (శ. ర.)

మల్లెజేగురు వి. రావులుఁగు, లోహపృష్ఠము (శ ర).

మల్లెలు వి బ. స్ఫోటకపు బొబ్బలయందుఁ గలుగు పురువులు (శ ర).

మల్లెశ్రీగంధులు మి వి బ. (√మల్లె¹) ధాన్యవిశేషము, ఒకజాతిపడ్లు

సీ ఇప్పపురాజనా లేనుంగుకొమ్ములు మల్లెశ్రీగంధులు మదనగంధులు .. హంస 4. 128.

వ. .. మదనసరులు జిలమబుడుతలు వెలవడాలు మల్లెశ్రీగంధులు కుసుమపూరాజనాలు ...
ప్రబంధ 112

మళిగ వి (క మళిగె) ఆపణము, అంగడి

చం. వెలయుఁ గిరాటకోటి గృహవీథుల మేటి కిరీటి
పచ్చరా, మళిగలకంబముల్ శుభరమారమణీ
యసమాగమంబునం, బోలుపుగ [illegible]
నన. చంద్రా 1 72

కం. తడవగ వసమా యడలి, [illegible]లేదైన
నెలుఁగగ వచ్చున్ నొడువక కోటికి నెత్తిన పడ
గల వేఁ గోమటిండ్ల జగరు మళిగల్.
యయా 1 16, హంస 1. 51.

మళ్లించు స. క్రి (√మళ్లు) మరలించు, నివృత్తం జేయు

శా [illegible] రెమ్మఁగన [illegible] మళ్లింపఁగా
రాదు. ఉ [illegible] 146.

మళ్లిక వి (√మళ్లు) త్రిప్పుకోనుట

మ. శుకుఁడ క్లైంగిన మాల్యవంతుఁ డతి సం
శుద్ధుఁడు మాతామహుం, డొలక స్థితిఁ జెంది
రావణ భవద్వ్యాపారముల్ క్రూరముల్,
స్వకులంబెల్ల నశించుకాల మిపు డాసన్నించె
నింకైన మ, ళ్లిక గావింపవు మానసం బోరుల
యాలిందే పత్కృత్తియే.
అధ్యా యు. 170.

మళ్లు – మరలు

ఉ. ఎన్నడుం దిరిగి చూడక త్రోవ విశేష
పద్ధతిం, దప్పక పోయి రయ్య గుణధాములు
నేఁడును మళ్లి రేమి ... భాగ 6. 247.

శా మీలె న్యానుజుఁ డుగ్రుఁడై యెగసి పేర్మి
నైఋత్యయూథాధిరా, టోక్కటింబుఁ దటానఁ
దోడనె కుదుర్కొఁజేసె వైభీషణం, బాటో
పంబునఁ బోగి మాయి యగు లంకాధీశుతో
మళ్లెఁ దత్, కౌటిల్యంబు నెఱింగి రాము
సుగుణ గ్రామాభిరాముం గనన్
చం రా. 8 57

ఆ మళ్లె మరలెఁ దిరిగె మగిడె ననంగను గ్రమ్మ
ఱిలె నటంచుఁ గానఁబడును ...
ఆం. భా. 3 114.

జ. మళ్లించు, మళ్లిక

మవ్వమారు అ క్రి (మవ్వము + ఆరు¹) కోమలమగు

సీ. మధుసమాకలితమై మవ్వమారినమారు నవలత
నా మేను నవక మెక్కె . .
కు. సం. 3. 317.

మవ్వము విశే. 1. కోమలము, మృదువైనది

కం. నెవ్వలి చన్నుల ద్రేఁగునఁ, జివ్వంకలు వంగఁ
గౌను సేసాపను లే, మవ్వంపుఁ బొరల
మామిడి క్రొవ్విరు లందొక్క కుసుమ కోమలి
కోసెన్. కు సం. 9. 312.

సీ. తన్వంగి మవ్వంపుఁ దనులత నెనఁగెడు నునుఁ
గాంతి వెల్లువ మునుఁగఁజాలు ..
భార విరా 2. 37.

కం ఎవ్వనివంకఁ గనుంగొను, నవ్వనితామణి విలో
చనాంచలమున వాఁ,డవ్వేళనఁ గీలించు, మ్మవ్వం
బగు కేలుదోయి మకుటాగ్రమునన్.
హరి 6. 109 , ఆం. భా. 3. 24.

2. మనోజ్ఞము, సుందరమైనది.

సీ. క్రొవ్వాఁడికోలల మవ్వంపు మెఱుఁగుల విఱి
యాంధకారంబు వెలుకఁజాలు ...
హరి. పూ 4. 16.

సీ. మవ్వంపుఁ జిరునవ్వు జవ్వ నివ్వటిలంగఁ
బొదలు వాల్చూపుఁ దుమ్మెదలు మెదల ...
దశా. 7. 309.

దండకము ... మేటి తామేటిమై యొత్తి
మవ్వంపుఁ గవ్వంపుగ ట్టేపున న్వీఁపునం
దాల్పవా ... నీలా. 2. 41.

3 చక్కఁదనము గూర్చునది, శోభాకరము

ఉ కాముక హృద్దధిం గలఁచుకవ్వము బువ్వము
దేవకోటికిన్, వ్యోమపథంబు తేనెపెర కొప్పె
డుపర్వము మవ్వ ముత్పల, శ్రీమతికిన్ ..,
యామవతీశబింబ ముదయాచల మెక్కెఁ
బ్రభాళి పెక్కువన్ కాశ. 4. 92.

4 సూక్ష్మము, సన్ననిది.

సీ. వరుణుండు వైచు మవ్వపు విల్లగోల నాఁదరఁగ
తూరుపు గట్టుదాఁక నిగుడ ...
శుక. 3. 323.

సీ పిడుకకుంపటు లాకు తడికలు ప్రోఁగుఁ ద్రాళ్లాఁ
డిగొడ్డండ్లు మవ్వఁపు టురులు .
శుక 1 165

వి 1. కోమలత్వము, మార్దవము

సీ. సోలంబు నెఱ నూర సొగయు నుంజెమట
పై వదలి మేఁదీఁగ మవ్వ బు మిగుల .
కు సం 5 520

సీ, పులకాంకురములకుఁ దలతాఁకుడై యిరు
మేనను మవ్వఁబు మిగిలి పొదల
భార విరా 5 402
పండితా దీక్షా 61 పొ1.

2. సౌందర్యము, చక్కఁదనము

గీ మవ్వ మెసఁగువనంబులు మావు లెంత యైనఁ
జెలువార సొగసి యున్నట్లు పోలె
భార. ద్రో 1. 136.

సీ. మవ్వంబు దళుకొత్త నవ్వ నేర్చిననాఁడె నయ
మార్గహీనుల నవ్వనేర్చె విక్ర. 1. 49.

కం మవ్వములఁ బ్రోఁక యతనుని, క్రొవ్వాఁడి లకోరి
పూఁతగొజ్జఁగి వలపుం, బువ్వులచెండపహా
యీ, జవ్వని యొప్పని యనుంగుఁ జాన యొ
కదరా! రసిక. 3. 54.

3. విధము, రీతి.

ఉ ఎవ్వరదాన వీవు జలజేక్షణ నీదగువాలు చూపు
లున్, నవ్వు దొలంకు మోము .. నీ, మవ్వముఁ
జూడ వారసతిమార్గము దోఁచుచునున్న దెంత
యున్. వి పు. 6. 71.
వ మున్నీరుఁ గలఁచుకవ్వంపుఁ గొండమవ్వం
బునఁ జతురంగబలంబులఁ జక్కడఁచి
ధర్మ. 1 197.

4. ఉత్సాహము.

కం. ఇవ్విధమున రుక్మిణిమదిఁ, బువ్వం బరిమళముఁ
బోలెఁ బొలుపుగ నెత్తం, బువ్వాయి గలిగె
శౌరికి, మవ్వము దిగఁదొడఁగె గెలుపు మట్టం
బయ్యెన్ ఉ హరి 3 125.

ఉ ఇవ్వసుధం గవీంద్రవరు లెచ్చటనుండియుఁ జెంద

కూడిన నవ్వు మెఱపు విశ్వనృపమన్మథుఁ డిచ్చు నభీష్టసంపదల్ ... కన్యా 5 92.

జ మవ్వమారు, మవ్వమెక్కు.

మవ్వమెక్కు అ క్రి (మవ్వము + ఎక్కు) కోమలమగు

సీ వేసవివడగాలి సోఁకిన తేఁదీఁగ క్రొక్కారు గని మవ్వ మెక్కునట్లు కు సం. 7 197.

మశకము సం వి అ పుం 1 దోమ. 2 చర్మరోగభేదము 3 తోలుతోఁ జేసిన నీటిసంచి, నీటితిత్తి 4 శకద్వీపమున క్షత్రియులు నివసించు నొక దేశభాగము

మశకహరి సం వి ఈ స్త్రీ చతుష్కి, దోమతెర. ఇట్లే మశహార (వై ని)

మశకి సం వి న్ పుం ఉదుంబరవృక్షము, మేడిచెట్టు

మశకుఁడు సం. వి అ పుం 1 ఒకానొక ఋషి. 2 దొంగ (కే ని)

మశనము సం వి అ న ధ్వని (వై ని.)

మశము సం వి అ పుం 1. దోమ 2 ఝుంకారము, తేనెటీఁగల ధ్వని 3 కోపము (విల్యమ్సు.)

మశాకము సం వి అ పుం. పక్షి (వై ని.)

మశి సం వి, ఈ స్త్రీ 1 మసి, సిరా. 2. నీలవేఫాలిక, నల్లవావిలి (వృ. వి).

మశునము సం. వి. అ. పుం. కుక్క (విల్యమ్సు).

మషి సం వి. ఇ, ఈ స్త్రీ – మసి

మషి(సి)ఘటి సం. వి ఈ స్త్రీ సిరాబుడ్డి.

మస వి విలాసము, శృంగారచేష్ట.

సీ. ... మలుపచ్చికసమసవలరాచమసలతోడ. విక్ర. 8 82.

కం. చన్నులపస యటమీఁదటఁ, గన్నులపస ముద్దుగులకఁగల మఖమువ మే, లొక్కన్నెల మిస జిగిబిగివగ, చిన్నెలమస చూచి వలచుఁ జిత్తజుఁడయినన్. హంస. 2. 98.

జ మసలాడి.

మసఁగు అ క్రి విజృంభించు, చెలరేఁగు

కం. . .తేరులు మరలన్, వెల్చుచుఁ గాల్బలములఁ బోరి, మాల్చుచు రౌద్రముగ మారి మసఁగిన భంగిన్ .. భార ద్రో 1. 141.

చం. కుసుమ శరాసనుం డధికకోమల పుష్పము వేయునాఁగ ము, న్నెసఁగిన చుల్కపాటు మది నేమియు నోర్వఁగలేక యిమ్మెయిన్, మసఁగె ననంగఁ గృష్ణుని కుమారుఁడు . హరి ఉ 8 98.

గీ. మొనసి మొలనూలి మువ్వల మొరప మమర, మసఁగు విపరీత రవయను మలయపవను, వేగమున సోలి యాడు తేఁదీఁగ యవఁగ, నమరి కౌఁదీఁగ వెస నసియాడుచుండ . కు సం. 8. 179., దశకు. 6 532.

మసక వి. (సం మేచకః, క. మసక) 1 ఇంచుక నలుపు (దీని యామ్రేడితరూపము మసమసక, మసకమసక)

సీ మసకతిత్తులు తుంగకసవు చాఁపలు పసిగొయ్యలు జనపమోకులును వలలు .. చెన్న 2 204

వ. ...శారద స్ఫటికపటీర పాండురుచి పుండరీకంబుల పసకు మసమసక లెసకొల్పు మిసిమిగుల భోగిభోగ భాగంబునకు . ఆము. 7. 34.

కం. పినపిన మెఱపులు పాటిపాటి, చినుకులు మసమసక లెసఁగు చీకట్లుం దోఁ, చిన నొకరి నొకరు గానక ... వేం. పంచ. 1. 481.

వ ... సంధ్యాకాలంబున మసకమసక చీకటింగుఱుమాపుడుం బుట్టంబు ముసుంగు వెట్టుకొని ... నైష. 7. 141.

2. మునిచీకటి

వ. ... ఒఁడొంటికిన్ బేరెంబులు వాఱ కుప్పించి తప్పించుకొను దుప్పుల ఖురజరజశ్ఛటల వెసకమెసంగు మసకమసకల మఱుఁగువడి యుండు గండోపలంబులును ... మనుచ. 4. 37.

సీ. . . చిమ్మఁజీకటి మునిచీకటి మఱి,

గీ చీకటి మసక ముఱముఱి చీఁకటి యన, నవ
తమస నామధేయ మై యలరుచుండు ..
ఆం. భా. 1. 146.

గీ మసమసక సంజకెంజాయ మఱుఁగు వెట్టి,
మిసిమి కెంపులకాంతిఁ దా మెఱయు టేమి,
మొదల నే గంగతటి నున్నయదియు లేదొ,
మాయయో కాక యిది యంచు మఱలి
చూడ . విజ వి 1. 75

(మసమసక సంజకెంజాయ — మునిచీకటితోఁ గూడిన సంధ్యారుణిమ.)

విశే. ఇంచుక నల్లనిది (చూ మసమసక)

జ. మసకఁబడు, మసకన, మసకతిత్తి, మసమస, మసమసక, మసమసకన, మసమసకలువాఱు

మసకఁబడు అ క్రి (మసకన్ + పడు) కాంతి హీనమగు.

చం. ... తాను గులకాంతయుఁ గూడి మయూర
కేతుఁ డే, గతి వెతఁ బొందఁ బ్రొద్దు మస
కంబడె .. జై భా 7. 193.

మసకన వి (√మసక క. మసకనె.) 1. ఇంచుక నలుపు.

2 మునిచీకటి (శ. ర).

మసక(గ)తిత్తి వి. 1. సుతిపట్టు తోలుతిత్తి.

కం గాంధర్వవేళ సంగతి, గంధర్వవరుండు వీణఁ
గైకొని దివిష, ద్గంధేభగామినీమణి, సంధించిన
మసకతిత్తిజత రాణింపన్ . .
శ్రీరం మా. 4 154.

2 పన్నీరు మున్నగునవి నింపెడు తోలుతిత్తి.

గీ మసగతిత్తుల నించిపల్మఱును జిమ్మ, సార
పన్నీర నీరాతిశైత్య మెసఁగె ...
నార. 2. 98.

మసకము వి 1 అహిరతి, సర్పసురతము.

సీ ప్రాణనాయికతోడఁ బర్యంకసీమల మసకానఁ
బెనఁగుసంభ్రమము విడిచి ... కాళ. 2 118.

సీ పాతాళభువనాధిపతికి శేషాహికిఁ బ్రియలతో
మసకానఁ బెనఁగఁ గలిగె. భీమ. 1. 34.

చం వెలకొని కృష్ణరాయధరణీవిభుఁ డుత్కల
భూమిపాలుతోఁ, గలన నెదిర్చి హస్తికర కాండ
తతు ల్మసకంపుఁబాము లై, మలసిన చోటఁ
గూడినసమగ్రయశోవసనంబుఁ గప్పి తా, వల
వఁగఁ జేసె భూసతిని వశ్యవిధిజ్ఞుఁడు గాన
నేర్పునన్ పార. పీఠి 23.

(మసకపుఁబాము — రతిలోనున్న పాము అని భావము.) ఆం భా 2. 178.

2 సర్పసంభోగేచ్ఛ

వ ... పులినతలంబుల నెసక మెసఁగ మసకంబులఁ
జెలంగుచు క్రీడించు చిలువ తండంబులు ...
విప్ర 2 14

3 (త ముయక్కమ్) రతి, సురతము

రగడ కాళాంజులు మసకపుఁబ్రతిమలు మేల్,
కట్టులు నేకాండపుఁ దెరచీరలు . .
కవిక. 3 195.

4 మక్కువ, ఆసక్తి (చూ. మసకొను)

జ. మసకొను, మసకొలుపు.

మస(గొ)కొను అ. క్రి (మసకము + కొను)
1. ఆసక్తిగొను, మక్కువపడు.

ఉ. మసకొని రేఁగుబండ్లకును మౌక్తికము ల్వెల
వోసినట్లు దు, ర్వ్యసనముఁ జెంది కావ్యము
దురాత్ముల కిచ్చితి మోస మయ్యె ...
దా శ. 7.

2 సంభోగేచ్ఛగొను (శ ర)

మసకొలుపు(ల్పు) స క్రి (√మసగొను)

1 ఆసగొలుపు, ఆసక్తిపడఁజేయు

ఉ చల్లనిబెల్లిమాటలపస న్మసకొల్పుచు నెల్ల
వారలన్, మెల్లనఁ జేరదీసి ..
అచ్చ రా. అయో. 34.

2 సంభోగేచ్ఛ కలుగఁజేయు.

మ అసిధారావధితాత్మ బంధుభుజమధ్యస్వైర
నిరర్గళద్వ్యసన్, మస సైపుట్టిన యమ్మహాదురిత
మున్ మన్నెట్టియున్ వాజిమే, ధనమిద్ధావల

ఘూకిచే నుసిమియున్ దప్పింప లేనైతి.
పాండు 5 41.

ద్వి వలుద లై చనుకట్టు వదలఁ జాలిండ్లు, తొఁటఁ
కెడుపాలతోఁ దుంపిళ్లుగునియ, మిసిమిమై తన
గబ్బు మెఱయించుమసటు, వసతాయెతులు
సంది వల నొప్పఁ గట్టి.
అ మ క 1. 26 బా. 16 పం.

సీ. మలవాచకం బగు మసలు నింపిరి మస్తు ...
ఆం భా. 2 134

మసడు – మసటు వి మాలిన్యము, ముఱికి. (శ. ర, బ్రౌ. వ్రాఁతప్రతి, ఆం. భా)

మసనము సం. వి. అ. న. 1. పరిణామము, మార్పు. 2 సోమరాజి యను నోషధి

మసనము వి. (సం శ్మశానమ్, ప్రా. మసాణము, క మసణ. త. మయానం) పితృవనము, వల్లకాడు

సీ .. మసనంబులోఁ బడ్డమహితపుష్ప, మాలిక
యను బోలె మదిరాక్షి దుర్జనుకతమున
దూషిత గాకమున్న, చనరయ్య వేగంబ..
భారి. ఆర. 6 201.

సీ. పుట్టలో వేదిపై బొక్కలో బూదిపై మసనం
బులో నాలమందలోన.

గీ. మలము విడుచుట శిష్టధర్మంబు గాదు ..
ఐజ్ఞా 1. 55.

ద్వి మసనంబు గా దిది మఖశాల గాని, యొసఁగు
శల్యములుగా విధ్మముల్ గాని . .
ద్వి హరిశ్చ ఉ. 2635 పం.

మసమస వి. (మసక + మసక. వృత్తినివర్ణలోపము) ఇంచుకమసక

గ్వి చెడ్డకన్నును మూఁతబడ్డట్టికన్ను, మయిల
కన్నును మసమస గొనుకన్ను . .
పండితా. మహిమ. 273 పా.

మసమసక వి. (మసక + మసక) ఇంచించుక నలుపు.

విశే. ఇంచించుక నల్లనిది (దీనికి వృత్తిని నిగాగమంబు వైకల్పికంబు.)

కం. పసిపాప యొండకొనలును, మసమసకని యిరు
లుఁ గలసి మన మలరించెన్, దెసలనలుగడల
గుంజా, విసరంబులసరులు ప్రేల విడిచిన
భంగిన్. నైష. 8 12.

మసమసకన విశే (మసకన + మసకన) కొంచెము నల్లనైనది

వ. . కిసలయముకుళ కుసుమశలాటు ఫలభరితంబై
బిసరుహబాంధవుని కిరణ విసరంబుల సొగయ
సీయక మసమసకనై యిరు లసలుకొనుచు.
కాశీ 1. 32.

కం మసమసనయ్యె దిక్కులు, పసి గ్రేపుఁదలంచి
తిరుగఁబడె గూండ్ల శకుం, తసమాజము కల
కలము లె, గసె వెడవెడ కన్ను మొగిచెఁ గమల
వనంబుల్ . జై. భా. 2. 101

మసమసకలువాఱు అ. క్రి.వి. ఇంచుకనలుపు. (శ. ర) మసమసకలు + పాఱు) ఇంచుక చీకటిగొను, కొంచెము చూపుచెడు

సీ మసమసకలువాఱుముసలికన్నులు విచ్చి నేల
నేర్పరయంగ నిలువఁబడుచు ..
కకు. 1. 192

మసర వి ధూసరవర్ణము.

కం క్రొవ్వి కతు మసర కవిసిన, నవ్విపినంబులను
మృగము లవనీనాథా. పద్మ. 1. 91.

విశే ధూసరవర్ణము గలది (శ. ర., బ్రౌ.)

మసర సం. వి ఆ స్త్రీ చిఱుసెనగ. (వృ. వి.).

మసరు అ క్రి. పొగరెక్కు, మదించు. వ. . . ఒడళ్లు జాడించుచు మసరుచుఁ గొసరుచుఁ దిట్టుచుఁ గొట్టుచు బాయుచు డాయుచు ...
ప్రబంధ. 788.

వి మదము, పొగరు. (ఆవేశము అని శ. ర, తలచుగా నిది కవియు ధాతువుతోఁ గూడియే ప్రయోగములఁ గనఁబడుచున్నది).

ఆ ఇట్లు భుజగదానవేంద్రుల నిర్జించి, యసుర
మసరు కవిసి యంతఁ బోక, కంధివిభుని పురము
కందువ యారసి యుద్దవిడిని బురమునొద్ద

కేఁగి నిర్వ. 5 80.

కం. అసితఫణిభీషణం బగు, వసి చేకొని యాయత
మగునంసమున నమ, ర్చి సముద్ధతి నరదముడిగి,
మసరు కవిసి కదిసె మారి మసఁగిన భంగిన్.
హరి ఉ 10. 97.

గీ ... బలోదారుఁడైన, మహిషుఁ డెప్పుడు మద
మున మసరు కవిసి, కలఁచుచున్నాఁడు త్రిభువన
కమలవనము మార్క. 6. 67.
భాగ 10. పూ. 765.

జ. మసరిడు , మసరుకొను.

మసరిడు అ క్రి. (√మసరు) పొగరెక్కు, క్రొవ్వు.

చం. అసమసుగంధబంధురములై చెలువొందెడు
షడ్రసాన్నముల్, బసవనియింట నిత్యము నపా
రముగా భుజియింపుచుండు నీ, కుసుమ శరారి
భక్తులను గూరిచి పెట్టఁదలంచి నాఁడవో, మస
రిడి మత్స్యమాంస మనుమానము లేక భవద్గృ
హంబునన్. చెన్న. 4. 343.

మసరుకొను అ క్రి. (మసరు + కొను స్వార్థమున)
మదించు, పొగరెక్కు.

వ. ... చటులవాల ఘాతంబుల నుద్ధూతంబులై
మసరుకొని విసవిస విసరుగాడ్పులఁదూలి
(మసరుకొని – తీవ్రమయి అని భావము)
శ్రీరం 1. 132.

మసరులు వి. బ. ధాన్యవిశేషము, ఒక జాతివడ్లు

సీ. మణిసరుల్ మసరులు మంకెనల్ పగడంపు తీఁగె
లు మడిప్రాలు దేవసరులు. హంస 4. 128

మసలు అ. క్రి. (క మసలు) 1. ఆలస్యముచేయు,
జాగుచేయు.

సీ. ఉత్సవ సందర్శనోత్సుకులై పోయి కడుఁబెద్దప్రొ
ద్దయ్యె, గొడుకు లేల, మసలిరో కాఁవుల్
విసువక వైరంబు గావించు పాపస్వభావు
లెఱిఁగి ... భార. ఆది. 7 207.

ఆ ఎలమిఁ దేరిమీఁద నిలుచుండి పడమర, త్రొత్తి
చూచుచున్న యుద్ధురాత్ముఁ, మస్తకంబు
దునుము మసలక యని యర్జు, నునకుఁ జూపె
సైంధవుని మురారి.
భార. ద్రో 4. 318.

కం పతి పరదేశాంతరపరి, గతుఁడై క్రమ్మఱక
యచటఁ గడు మసలుటయున్, మతి దుందుడు
కుం జెందెడు, సతిఁ బ్రోషితభర్తృకయనఁ జను
నంద్రు బుధుల్.
కావ్యా 8. 62 , అం భా. 3 97.

2 తప్పు, (చూ నెలమసలు)

3 వర్తించు, ఉండు

కం బిసబిస నెప్పుడు నడుగక, విసరెడి వలిచేత
వడఁకు నిడువక మనముం, బస చెడి మార్గము
గానక, మసలితి మఁతటను నంశుమంతుఁడు
వొడిచెన్ భాగ 10 ఉ. 1001.

ఆ మదనుఁ గన్నతల్లి మాధవు నిల్లాలు, బ్రదుకు
లెల్లఁ దానె పట్టిచూడ, ముఖ్యమైన లక్ష్మి
ముమ్మయ్య శాంతాత్మ, మందిరంబునందు
మసలుఁగాఁత శివరా 1 5

4 కలుగు

ద్వి. మగుదయేరాలికి మసలె గర్భంబు ...
పండితా మహిమ. 287 పొ.

5. విహరించు

కం త్రేళ్లుటికి మసలె లేఁగలు మల్లడిగొని అంకె
లిడియె మద వృషభంబుల్ .
భాగ. 10 పూ 178.

రగడ. తగ మసలు భసల సంతానముల గాన
ముల ... రాఘవ. 2 6.

కం. తనుఁ దాఁ గానని మనుజుని, మనము నిరోధింపఁ
బడక మసలుచుఁ దిరుగున్ ...
సీతారా. 3. 56.

6. మరలు, వెనుదిరుగు.

సీ. వసులాభ సంపత్తి మసలెనే జాహ్నవిఁ జేకొన్న
శంతను క్షితిపమణికి ... వసు. 2 137.

గీ. వెఱగ జముకీలు గీల్కొన్న పృథివి మూరు,
కొని మసలి పోక యొకభంగిఁ జనియెఁ
గరులు .... రా. వి. 2. 50.

సీ. అమ్మ యెవ్వరిఁ బెండ్లియాడెదవే యన్న ముసి
ముసి నగవుతో మసలుటయును ..
దశా. 8 82

7. పరాజితమగు, ఓడు.

సీ. అదితి యింటఁ బయోవ్రత మాచరించి, భర్తృ
సంగతి సౌఖ్యసంపదలఁ బొదల, నెలమసలె
వెల్లజిగి గల్లముల నెదుర్ప, నెల మసలె నెల్లు
తొమ్మిది నిండె నంత. దశా 5 58

8 కడఁగు, యత్నించు.

ద్వి అందును మధ్యదేశానీక మర్త్య, సందోహ
మట్టుల సహజభాషలను మసలి యొఁడొరు
లతో మాటలాడుచును.
పండితా. పర్వ. 356 పు.

9. మలమల గ్రాఁగు, మఱఁగు

వ్యవ. నీళ్లు మసలుచున్నవి.

10. నీళ్లు మొ. గ్రాఁగునపుడు కళకళమను

చం. కనుమలు గుట్టలు న్మసలఁ గ్రాఁగిన సైకత
ముక్క గుట్టముల్, గనగనలాడు కుంప
టులు . సానందో. 2. 6.

మసలిక, మసలుకొను

మసలాఁడి వి. (మసలు + ఆఁడి) విలాసవతి, శృంగారచేష్టలుకల యాఁడుది.

ద్వి మసలాఁడి యిది చెప్పుమాటలు విన్న, వసు
ధేశ్వరుం డెంతవాఁ డనువారు .
ద్వి. శ సా 3 183 పం.

మసలిక వి. (√మసలు) మాంద్యము, మెల్లన.

చం. బిసబిసఁ బోక యొయ్య నడపింపుఁ డరుంగు
మెఱుంగు మెట్టికల్, మసలిక నెక్కుఁ డెచ్చరిక
మచ్చిక నిల్పుఁడు భద్రపీఠికన్ .
పాంచా. 4 21.

మసలుకొను అ క్రి. (మసలు+కొను) వెనుదీయు.

సీ. సిగమీఁది విరవాది చేర్చుక్కపసఁ గాంచి మఱి
వసంతుఁడు కొంత మసలుకొనఁగ ..
పాంచా 4. 15

మసారము సం వి అ పుం. ఇంద్రనీలమణి

మసాలా వి (హిం. మసాలా) మిరియము, జీలకఱ్ఱ, మెంతులు మున్నగు తాలింపు సామాను, సంభారము

వ్యవ. మసాలా గారెలు చాల రుచిగా నుండును.

మసి వి. (సం మషీ. ప్రా మసీ) 1 నల్లని చూర్ణము, నల్లనిగుండ.

సీ. రమణి డెందంబువేఁడిమి మాఁడి మసియైన
పుష్పాడి మెయినిండఁ బూసికొనుచు ..
పి శకుం. 3. 209.

సీ తలఁ బడ్డగుదియ దెబ్బలఁ జాఁతమసి యిడి
యంబలి గం జండ్ల నడుగువారు ...
ఆము. 6 85.

సీ భస్మవిశేషంబు పరగను గఱు కన మసి యన...
అం భా 2. 242.

2. భస్మము, బూడిద.

గీ మాఁడుగులు వేల్పె నొడ్డాది మసి యొనర్చె .
ఆము. 1. 86

వ. . పెనుమంట మండి మసులై పడిన యట్టాలక
చిత్రయంత్ర వ్రాతంబులును . .
భా. రా. సుం. 488 , మనుచ 1. 87.

3. నలుపు, మాలిన్యము.

ఆ. మడుఁగుఁ జీరయందు మసి తాకినట్లు మీ,
సత్కులమునఁ గల్మషంబు కొర, వేంద్రు
కతనఁ బొందె . . భార. ఉద్యో 1. 295.

4 సిరా, వ్రాయుట కుపయోగించు నల్లని ద్రవము (వ్రా.).

విశే. నల్లనైనది. ముఱికియైనది.

సీ మసిబూడి దయ్యె నిర్మలకేలిదీర్ఘికాకమలి
నీకహ్లారకైరవములు ... భీమ 4. 143.

సీ. మసీమంగలముఛాయ మైమొగంబు బెడంగు
నినుప కడెంబులు ..
ఉ. హరిశ్చ. 4. 157.

కం... తత్తనుసాం, గత్యము మసిపాఁత మానికంబై
యొదుఁగన్ .. ఆము. 6 5.

ద్వి. పలుచని మొగిలులోపలఁ దోఁచుచంద్ర, కళ

భంగి మూఁగుడు గవిసి మానికపు, బొమ్మను
మసిపాఁతఁ బొదిగిన మాడ్కి, నెమ్మేని
క్రొమ్మించు నిగుడక మాసి
ద్వి పారిశ్ర ఉ. 2089

సా. మసిపూసి మారేడుకాయ చేయుట – వంచించుట, మోసగించుట

వ్యావ వాఁడు నన్ను మసిపూసి మారేడుకాయ చేసినాఁడు

జ మసికట్టు, మసికోఁతి, మసిబుడ్డి, మసిముట్టు, మసిమోచు

మసి సం. వి ఇ పుం. స్త్రీ 1 సిరా 2 దీపపుమసి, కాటుక. 3 నీలశేఫాలిక (వృ. వి) 4. శస్త్రీ 5 కృపణతృష్ణ (కే. ని.)

మసిక సం. వి. ఆ. స్త్రీ నీలశేఫాలిక (వృ. వి).

మసికట్టు వి. (మసి + కట్టు, బ మసికట్లు.) కమసాలి దుకాణమందలి కుంపటి బూడిదకుప్ప (బంగారు లోనగువాని చిలుము అని శ ర., బ్రౌ.)

గీ. కాన భవదీయవిరహయోగమున నాకుఁ, గల
హారిత్తులు మసికట్లుగాఁ దనర్చెఁ, గాంచి
నమ్రుడనై నసత్కవిని నన్ను రాగ మిటనూని
ప్రోవవే రాజపుత్రి . బిల్హ. 2. 148.

మసికము సం. వి. అ. పుం. పాముకన్నము, సర్పబిలము (విల్యమ్సు.)

మసికోఁతి వి. (మసి + కోఁతి) నల్లని మొగము గలకోఁతి, కొండముచ్చు (శ. ర.)

మసి(సీ)జలము సం వి. అ న సిరా (త్రి ని.).

మసిధానము సం. వి. అ న. మసిబుడ్డి, సిరాబుడ్డి.

మసిధాని సం వి. ఈ స్త్రీ. – మసిధానము.

మసిపణ్యుఁడు సం వి. అ. పుం. లేఖకుఁడు, వ్రాయసకాఁడు (త్రి. ని)

మసిప్రసువు సం. వి ఊ. స్త్రీ. 1 లేఖని, కలము. 2. మసిబుడ్డి, సిరాబుడ్డి

మసిబుడ్డి వి. (మసి + బుడ్డి) సిరా పోసికొను బుడ్డి (శ ర.).

మసిమణి సం. వి. ఇ. పుం. మసిధానము (త్రి.ని.).

మసిముట్టు అ. క్రి. (మసి + ముట్టు) వ్యర్థమగు.

కం. ఇంతింత పౌరుషములో, కింతయు మసి
ముట్టకుండ నిటు సేయఁగ నై, త్ర్యంతక
త్రిపురాంతకుఁ డొకఁ, డంతియ నీయంత వార
లన్యులు గలరే .. హరి పూ. 8. 117.

మసిమోచు అ. క్రి (మసి + మోచు) మాయు, ధూళి లోనగునవి పడి వివర్ణత కలుగు

చం ముగురును నాకుఁ జూడఁగఁ ద్రిమూర్తులు
తప్పదు లేక వాహమున్, బొగరున నొక్కఁ
డెత్తుక నభోగతి నేఁగుట యెట్లు లెక్కకున్,
మిగిలిన సేన నొక్క డహమించి వధించుట
యెట్లు వారిలో, మొగఁ దగువాని కింత మసి
మోవక త్రుంగుట యెట్లు సైన్యముల్
జై. భా. 2 43.

మసిపర్ధనము సం వి అ. న. రసగంధము, గంధకము.

మసీదు వి. (హిం మసీద్) తురుష్కుల దేవాలయము.

సీ అదె పాండవులగుడి యట దక్షిణంబునఁ
గర్తారుఁ డుండుతురక్కల మసీదు .
క్రీడా 149.

మసీన సం. వి అ స్త్రీ. తెల్లయవిసి (వృ. వి.).

మసుర సం. వి ఆ. స్త్రీ 1. కాయధాన్యము, కలాయము (బటాని). 2. వేశ్య (శ ర, ఆ. ని).

మసురము సం వి అ పుం 1 ఒకజాతి కాయధాన్యము 2. చర్మముతోఁ జేసిన యాసనము

మసురి సం వి. ఈ. స్త్రీ. వేశ్య, లంజె (కే ని).

మసూర సం వి ఆ. స్త్రీ. 1. వేశ్య (శ. ర). పుం, స్త్రీ చిఱుసెనగలు (శ. ర.).

మసూరము సం. వి అ పుం. 1. ఒకజాతి కాయధాన్యము. తలగడ, దిండు. (మే ని.)

మసూరకము సం. వి. అ. పుం. 1. తలగడ, దిండు. 2 కాయధాన్యము, చిఱుసెనగ

మసూరవిదళ సం. వి. ఆ. స్త్రీ. 1. నల్లతెగడ (వృ. వి.). 2. శ్యామలత.

మసూరి సం. వి. ఈ. స్త్రీ. 1 స్ఫోటము, అమ్మవారిజబ్బు 2 ఎఱ్ఱతెగడ (వృ. వి.) 3 వేశ్య, భోగముది (కే. ని.).

మసూరిక సం. వి. అ. స్త్రీ. 1 వసంతరోగము, స్ఫోటకము 2 దోమతెర 3. కుంటెనకత్తె, కుట్టెని 4 కాయధాన్యము, చిఱుసెనగలు.

మసృణము సం. విణ. (అ. ఆ. అ.) 1 స్నిగ్ధము. చిక్కనిది 2 మృదువైనది, మెత్తనిది 3 మనోహరమైనది, ఇంపైనది, శ్లాఘ్యమైనది వి. అ. పుం. మసృణత్వము (వై. ని.)

మసృణి సం. వి. ఈ. స్త్రీ. అతసి, నల్లగిసె (వృ. వి.) (వై. ని.).

మసృణితము సం. విణ. (అ. ఆ. అ.) మృదువుగాఁ జేయఁబడినది, మెత్తనిదిగాఁ జేయబడినది.

మసెల వి. అటుక (శ. ర.)

మస్కరము సం. వి. అ. పుం. 1 వెదురు (వృ. వి.). 2 గతి, గమనము, నడచుట 3 జ్ఞానము

మస్కరి సం. వి. న్. పుం. 1 పరివ్రాజకుఁడు, సన్యాసి 2. చంద్రుఁడు (వాచ.).

మస్టు - మసటు వి. (క. మసటు, త. మష్టు) మాలిన్యము, ముఱికి (మష్టు శ. ర.)

సీ. మలవాచకం బగు మసటు నింపిరి మష్టు .
ఆం. భా. 2. 134

ఉ. కాలసమాఖ్యచే నలరుకంచరవాఁ డొక తామ్ర
పాత్రము, ద్వేఁసుధారుచిం దవరు వెన్నెల
సీసము జేతు నంచుఁ బ్రా, ల్మాలక తోమఁగా
వెడలు మష్టన సర్వదిశాంతరంబులన్, మూల
తమస్సమూహములు ముంచుకొనె న్మఱియు
న్సమగ్రతన్ సానందో. 5. 133.

ద్వి. [illegible]లకఁ దొలంగిన కమలినివోలె, బలుమష్టు
గడిగిన బంగారువోలె .
రం. రా. బాల 51 పా. 5 పం.

మస్తకము సం. వి. అ. పుం. న. శిరస్సు

మస్తకస్నేహము సం. వి. అ. పుం. మెదడు, మేదస్సు

మస్తదారువు సం. వి. ఉ. పుం. దేవదారు వృక్షము.

మస్తము సం. వి. అ. న. శిరస్సు, తల. విణ. (అ. ఆ. అ.) ఎత్తైనది.

మస్త(క)మూలకము సం. వి. అ. న. కంధరము, మెడ

మస్తరించు స. క్రి. (√మస్తర.) 1 వశపఱచుకొను

ఉ. ఎంతయు ఘోరమైన విపినేభము మెల్లన మస్త
రించి మా, వంతుఁడు గంరశీర గుదెవైచి
సుఖంబున నెక్కునట్టులు కాశీ 5 236

గీ. మనసు గరఁగించి భ్రమయించి మస్తరించి,
మిగులఁ జొక్కించి యెంతయుఁ దగులు
వఱచి, పాసి యెడఁబాసి తమబంటు చేసి
కొనరె, వామలోచన లెంతటివారినైన
ప్రబోధ 1 75, రా. వి 2. 50.

2. ఆస్ఫాలనముచేయు, తట్టు, చేతు లప్పళించు

చం. కనఁదగు తెల్లమానికపుఁ గప్పుల నొప్పెడు
చప్పరాలలోఁ, దనపొడవైన నీడఁ గని తానొక
యేనుఁ గటంచుఁ గొమ్ములన్, జెనకఁగ వచ్చి
కోటపయిఁ జేసిన ముత్తెపు సింగపుంగమిన్,
గనుగొని పాలువేల్పుదొర గొంతఁ దొదల
మస్తరింపగన్ యయా. 1. 5.

గీ. హస్తమున హస్తి మస్తంబు మస్తరించి,
వెలయు శ్రీహరి శుభము గావించు మాకు . .
వాల్మీకి 1 106.
అ. మ. క. 5. 242 పా 145.

మస్తరించె ననంగను మనును జేతు, లప్పళించె
నటంచు ... ఆం. భా 3. 106.

3. ప్రవేశింపఁజేయు.

సీ. మునుమిన్నక చనిదైన తన ప్రజ్ఞయంతయు
మతివిశేషమునందు మస్తరించి ..
పాండు. 1. 9.

4. హెచ్చరించు, ప్రోత్సాహపఱచు.

గీ. ఫణిహార తురంగసుతుఁడు పాహెణులు సారె,

ధీరె యని మస్తరింపఁగఁ దేఁటినెక్కె ...
చంద్ర. 2. 17.

మస్తరు వి. లోఁబడుట, అధీనమగుట (చూ. మస్తరించె)
జ మస్తరించు.

మస్తికము సం వి అ. పుం తల, శిరస్సు (వై. ని).

మస్తిష్కము సం వి. అ. న తలలో నుండు మజ్జ, మేదస్సు, మెదడు

మస్తీ వి మదించిన యేనుఁగు

మ తెలిపూఁగద్దియ గాడుపుం గొడమ మస్తీనెక్కి,
లేఁదేఁటి గం, టల సంధిల్లు రోదాళము ల్వరవ
మింట న్వెంటఁ జంద్రాముల, గ్గలికన్ ముంగల
శారుదీర నడువంగాలార్చుచు న్మూకికెం, దలిరుం
బెద్ద హజారపు న్నడిమిచెంతన్ డిగ్గి తా వచ్చటన్.
చంద్రా 3. 51.

మస్తు వి (క. మస్తు త. మస్తు) 1. మదము, మత్తు

గీ మస్తు మీఱిన సురహస్తి మస్తకంబు, కుస్త
రించిన మామక హస్తములకు, హాయిగా నీని
తంబంబు లంట నీవె, కంట నామీఁద నేల
వాల్గంటి నీకు. అహల్యా 3 94.

సీ మదము రాజులు మస్తు మత్తు మత్తా యన
ఆం భా 2 195.

సీ కొమ్ముకత్తుల మెఱుంగుల వెల్లపావటల్ గొను
నవి మస్తేనుఁగులచయంబు ...
కువల. 2. 127.

2 సమృద్ధి (శ ర)
విశ సమృద్ధము, అధికము (బ్రౌ.).
జ. మస్తునాఁడు

మస్తువాఁడు విశ (√మస్తు) మత్తుఁడు, మదించిన వాఁడు

సీ ... మస్తువాఁ డన మత్తుఁడు పరగుచుండు.
ఆం. భా. 3. 7.

మస్తులుం(గ)కము సం. వి. అ. పుం. న. 1. మెదస్స, మెదడు (వై ని.). న. వస్తువు రధిమండము (కే. ని)

మస్తువు సం. వి ఉ. న తోడు పెట్టఁబడిన పాలలోఁ బెరుఁగు కాఁగా నిలిచిన నీరు పుం స్త్రీ ముష్టి, పిడికిలి (కే ని.)

మహ సం వి. ఆ. స్త్రీ గోవు, ఆవు

మహక్కము సం వి అ పుం. అంతటను వ్యాపించు పరమళము, సుగంధము (కల్ప)

మహతి సం. వి ఈ స్త్రీ 1. వీణాభేదము, ఒకరకము వీణ 2 నారదునివీణ 3 వార్తాకి, వంగచెట్టు 4 బృహతి, వాఁకుడు (వృ వి). 5 శ్యామ, నల్లతెగడ (వృ వి) 5 (ఆంధ్ర వ్యాక.) తి ఋగ్జడేతర స్త్రీవాచకశబ్దము.

మహత్తరుఁడు సం. వి. అ పుం 1. ప్రధాన పురుషుఁడు, ముఖ్యమనుష్యుఁడు 2 రాజపురుషుఁడు, ఆస్థానోద్యోగి, రాజసేవకుఁడు 3. ఊరిపెద్ద, పల్లెపెద్ద. 4. శూద్రుఁడు విశ (అ ఆ అ.) గొప్పవాఁడు మొ

(దీనికి వృత్తిని సమాసాధికరణము పరము కాఁగా ఆకారం మంతాదేశముగా వచ్చును)

మహత్తు సం. విశ (త్. తీ. త్) 1 గొప్పది, పెద్దది. 2. సమృద్ధమైనది, అధికమైనది 3. పొడవైనది, వ్యాపించినది 4. పవిత్రమైనది, పూజ్యమైనది

వి త్ పుం 1 ఒంటె, లొట్టియ 2 మహత్తత్త్వము (సాంఖ్యవేదాంతమున సాంఖ్యులచే నంగీకరింపఁబడిన పంచవింశతి తత్త్వములలో రెండవది యగు తత్త్వము) 3 మహర్లోకము. 4 బుద్ధి (కే ని.)

త్. న 1. రాజ్యము. 2. సమూహము (కే.ని), 3 ఉదకము (వై ని.) 4 (ఆంధ్రవ్యాక.) స్త్రీ తిర్యగ్జడభిన్నంబును, వాని విశేషణంబును.

ఉదా. రాముఁడు గుణవంతుఁడు, రాముఁడు మొ.

మహత్త్వము సం. వి. అ న. 1. గొప్పతనము, పెద్దతనము (తిరుప్ప.) 2. పెద్దపరిమాణము. 3. సామర్థ్యము, బలము. 4 ఉన్నతస్థితి, ఔన్న

త్వము 5 తీవ్రత, మిక్కుటమగుట (విల్యమ్సు)

మహనీయుఁడు సం విణ (అ ఆ అ.) ఘనుఁడు, గొప్పవాఁడు

మహము సం వి. అ పుం ఉత్సవము (అమరకోశము)

మహముదులు వి బ వస్త్రవిశేషములు

ఁగడ బుడుత కాసేలు మహముదుల విరాసీలు
హంస 5 356.

మహర్ సం అవ్య ర్ భూలోకాదు లగునేడు లోకములలోను నాల్గవది యగులోకము (సువర్లోక జనోలోకముల మధ్యమున నుండు లోకము. దీనికి తెనుఁగన వ్యస్తప్రయోగము లేదు ఉదా మహర్లోకము)

మహలు వి (హిం మహల్) మేడ హర్మ్యము.

గీ మహలు మేడ యనఁగ హర్మ్యమగు . .
సాం. ని స్థా 67.

మహల్లకము సం వి అ. పుం మహాభవనము, రాజమందిరము (ఆ. ని.).

మహల్లి(ల్ల)కుఁడు సం విణ (అ ఆ అ) 1. బలము లేనివాఁడు, దుర్బలుఁడు, ముసలివాఁడు వి అ పుం. కంచుకి, రాణివాసపుఁ గావలివాఁడు.

మహల్లుఁడు సం వి అ పుం కంచుకి, రాణివాసపుఁ గావలివాఁడు (ఆ ని).

మహస్వంతము సం. విణ. (త్ సృతీ త్) ప్రకాశమానమైనది జ్యోతిస్సుగలది.

మహస్వి సం విణ. (న్. ఈ న్) ప్రకాశమానమైనది, జ్యోతిస్సు గలది.

మహస్సు సం. వి స్ న 1. ఉత్సవము, ఉత్సవకార్యము. 2. యజ్ఞము 3. జ్యోతిస్సు, కాంతి 4. మహిమము 5. సంతోషము. ఆనందము. 6. శక్తి, మహత్త్వము 7. సమృద్ధి, విస్తారము. 8. జలము, నీరు (కే ని)

మహాంగము సం వి. (అ ఆ ఈ. అ) స్థూలమైనది, లావైనది వి అ పుం. 1 ఉష్ట్రము, ఒంటె. 2 మూషికావిశేషము. ఒకజాతి యెలుక, పందికొక్కు. 3 ఆవుగొరిజ 4 రక్తచిత్రకము, ఎఱ్ఱ చిత్రమూలము (వృ వి).

మహాంబుజము సం వి అ. న ఒకానొక పెద్ద సంఖ్య. లక్షపద్మములు (వై ని)

మహాకంటకిని సం వి ఈ స్త్రీ విశ్వపాటకము, విదర వృక్షము,

మహాకందము సం వి అ పుం 1 వెల్లుల్లి (వృ వి) 2 మూలకము, ముల్లంగి (వృ వి.), 3 విశ్వభేషజము. సొంటి (వై ని)

మహాకచ్ఛము సం వి. అ పుం 1 సముద్రము (మే ని) 2 పర్వతము. (కల్ప)

మహాకచ్ఛుడు సం వి అ పుం వరుణుఁడు (మే ని)

మహాకపర్దము సం వి అ పుం శంఖము. (విల్యమ్సు)

మహాకపిత్థము సం. వి అ పుం 1 బిల్వవృక్షము, మారేడు చెట్టు 2 నీరుల్లి, రక్తలశునము (వృ. వి). 3 చాణాఖ్య మూలకము, చిన్న ముల్లంగి (వృ. వి) .

మహాకరంజము సం వి అ పుం. ఒకానొక వృక్షము, కరంజభేదము (వృ. వి).

మహాకర్ణికారము సం. వి అ పుం. ఆరగ్వధము, ఱేల (వృ వి.).

మహాకాయము సం. వి అ పుం 1. ఏనుఁగు. (వై ని.)

మహాకాయుఁడు సం విణ (అ ఆ అ.) పెద్ద శరీరము గలవాఁడు, స్థూలకాయుఁడు. వి అ. పుం. శివపరిచారకుఁ డగు నంది,

మహాకాలము సం వి. అ. పుం. 1. కాకిదొండ, కింపాకము (వృ. వి). (హాలాని.) 2. ఉజ్జయినీ పురమం దున్న మహాకాలేశ్వరుని యాలయము.

మహాకాళి సం. వి. ఈ. స్త్రీ. దుర్గాదేవి.

మహాకాలుఁడు సం. వి. అ. పుం. 1 బాణాసురుఁడు (వై. ని.) ప్రమథులలో నొకఁడు ఉజ్జయినీ పురమందలి దేవుఁడు (మే. ని.) విశే. (అ. ఆ. అ.) మూర్ఖుఁడు.

మహాకావ్యము సం. వి. అ. న. గొప్పకావ్యము (అష్టాదశవర్ణనలు కలిగినది.)

మహాకీర్తనము సం. వి. అ. న. గృహము (వై. ని.)

మహాకుంభి సం. వి. ఈ. స్త్రీ. కట్ఫలము, చేఁకు (వృ. వి.)

మహాకోశఫల సం. వి. ఆ. స్త్రీ. దేవదాళి, డావరడంగి (వృ. వి.)

మహాకోశాతకి సం. వి. ఈ. స్త్రీ. హస్తిఘోష, పెనుఁగుబీర (వృ. వి.)

మహాక్షీరము సం. వి. అ. న. చెఱకు (వృ. వి.) (విల్యమ్సు.)

మహాఖర్వము సం. వి. అ. పుం. న. గొప్ప సంఖ్య, పదిలక్షలకోట్లు

మహాగంధ సం. వి. ఆ. స్త్రీ. 1 చాముండ, దుర్గ 2 నాగబల, తీగ (వృ. వి.) 3 కవిక మొగలి (వృ. వి.)

మహాగంధము సం. విశే. (అ. ఆ. అ.) మిగుల సువాసనగలది. వి. అ. న. 1. హరిచందనము. 2 బోళము, బాలెంతబోళము

పుం. 1. జలవేతసము, నీటిప్రబ్బలి (వృ. వి.) 2 కుటజము, కొండమల్లె (వృ. వి.).

మహాగణము సం. వి. అ. పుం. ఒకానొక పెద్ద సంఖ్య (100,00,00,00,00,00,00.)

మహాగణులు సం. వి. అ. పుం. బ. జంగాల గురువుల బిరుదు.

మహాగవము సం. వి. అ. పుం. గవయమృగము. (కల్ప.)

మహాగురువు సం. వి. ఉ. పుం. 1. చాలగౌరవింపదగిన పురుషుఁడు (పిత్రాది.).

శ్లో. మాతా పితా తథాచార్యా మహాగురురితి స్మృతః 2. భర్త (వాచ.)

మహాగుల్మ సం. వి. ఆ. స్త్రీ. సోమవల్లి (వృ. వి.) (రా. ని.).

మహాగుహ సం. వి. ఆ. స్త్రీ. పృశ్నిపర్ణి. కోలపొన్న (వృ. వి.)

మహాగ్రీవము సం. వి. అ. పుం. ఉష్ట్రము, ఒంటె

మహాగ్రీవి సం. వి. న్. పుం. — మహాగ్రీవము.

మహాగ్రీవుఁడు సం. వి. అ. పుం. ప్రమథగణములలో నొకఁడు (విల్యమ్సు)

మహాఘూర్ణ సం. వి. ఆ. స్త్రీ. మద్యము, సారాయి. (కల్ప.)

మహాఘోంట సం. వి. ఆ. స్త్రీ. హస్తికోల పెద్దరేఁగు (వృ. వి.)

మహాఘోష సం. వి. ఆ. స్త్రీ. 1 కర్కటశృంగి (వృ. వి.) 2 కుందురుకి, అందుగు

మహాఘోషము సం. విశే. (అ. ఆ. అ.) పెద్దధ్వని చేయునది. వి. అ. న. అంగడివీథి, బజారు (మే. ని.)

మహాచండి సం. వి. ఆ. స్త్రీ. దుర్గాపరిచారిక (వై. ని.)

మహాచారి సం. వి. న్. పుం. నాంది నడపువాఁడు (వై. ని.)

మహాచ్ఛదము సం. వి. అ. పుం. దేవతాళము (వృ. వి.).

మహాచ్ఛాయము సం. వి. అ. పుం. వటము, మఱ్ఱిచెట్టు (రా. ని.).

మహాచ్ఛిద్ర సం. వి. ఆ. స్త్రీ. మహామేద (వృ. వి.).

మహాజంబువు సం. వి. ఉ. ఊ. స్త్రీ. రాజజంబువు. పెద్దనేరేడు (వృ. వి.).

మహాజట సం. వి. ఆ. స్త్రీ. 1. పెద్దజడ, మహావేణి 2 రుద్రజట, రుద్రజడ (వృ. వి.).

మహాజనుఁడు సం. వి. అ. పుం. గొప్పవాఁడు, ప్రఖ్యాతిగల మనుష్యుఁడు

మహాజాలి సం. వి. అ. న్. పుం. 1. పచ్చపూవుల

యావడ (వృ. వి) 2 రాజకోశాతకి, పనుగుఁబీర (వృ వి).

మహాజ్యోతిష్మతి సం వి ఈ స్త్రీ. పెద్దమానేరు. ఒకానొక తీఁగ.

మహాఢ్యము సం. విశే (అ ఆ. అ.) మిగుల భాగ్యవంతమైనది

వి. అ. పుం. కదంబవృక్షము, కడిమిచెట్టు (వృ వి.)

మహాతరువు సం, వి ఉ పుం. స్నుహి, జెముడు (వృ వి.)

మహాతలము సం వి అ. న. సప్తపాతాళములలో నైదవ లోకము.

మహాతిక్త సం. వి. ఆ. స్త్రీ 1. యవతిక్త, నాగదొండ (వృ వి) 2 పార, చిలుబొద్దు (వృ వి)

మహాతిక్తము సం. వి. అ పుం. నింబవృక్షము, వేఁపచెట్టు

మహాతీక్ష్ణ సం. వి ఆ. స్త్రీ. నల్ల జీడిచెట్టు.

మహాతేజస్సు సం వి. స్. పుం. 1. పాదరసము. 2. అగ్ని. 3 ఛత్రకము, చిత్రమూలము (వృ. వి.). 4. సుబ్రహ్మణ్యేశ్వరుఁడు (వై. ని.)

మహాత్ముఁడు సం. విశే. (న్ ఆ న్ న్.) (మహాత్మురాలు స్త్రీ) రూ.

1 ఘనుఁడైన జీవాత్మ గలవాఁడు, ఉదారస్వభావము గలవాఁడు 2. కీర్తిగలవాఁడు, ఘనతచెందినవాఁడు. 3 సుకృతి, పుణ్యము కలవాఁడు

మహాదంష్ట్రము సం. వి. అ పుం ఒకజాతి పులి (కే ని.).

మహాదానము సం. వి. అ పుం కామ్యదానము, ప్రవారణము (హలా ని.)

మహాదారువు సం. వి. ఉ. పుం దేవదారు వృక్షము (వృ వి)

మహాదేవి సం. వి. ఈ. స్త్రీ. 1. పార్వతి. 2 పట్టపురాణి, మహిషి (వై. ని).

మహాదేవుఁడు సం. వి అ పుం శివుఁడు

మహాద్రుమము సం వి. అ పుం. అశ్వత్థవృక్షము, రావి

మహాధనము సం. విశే (అ. అ అ.) 1 చాల ధనముగలది, దనవంతము 2 ఎక్కువ వెలగలది, పెద్ద ఖరీదుగలది.

వి అ న 1. బంగారము 2. ధూపద్రవ్యము 3. విలువగల వస్త్రాదికము (వై. ని.) 4 కృషి వ్యవసాయము 5. గొప్ప మూల్యము 6 యుద్ధము (కే ని)

మహాధన్వుఁడు సం విశే (న్ పుం) గొప్ప విలుకాఁడు

మహాధాతువు సం వి. ఉ పుం. 1 బంగారము. 2 శివుఁడు 3. మేదస్సు, వస (విల్యమ్సు.).

మహానంద సం వి ఆ. స్త్రీ 1 సుర, మద్యము. 2 ఒకానొక నది. 3 మాఘ శుక్ల నవమి

మహానందము సం వి అ. పుం. 1. మహా సంతోషము, గొప్ప సంతసము 2 మోక్షము (హలా. ని)

మహానటుఁడు సం. వి అ. పుం. శివుఁడు.

మహానదము సం వి. అ. పుం. గొప్పనదము.

మహానది సం వి ఈ. స్త్రీ 1. గొప్పనది (గంగ, గోదావరి మొ.) 2 నదీ విశేషము, ఒకానొకనది (ఇది యోఢ్రదేశమునఁ గలదు) (వాచ.).

మహానర్ముఁడు సం. వి. న్. పుం. వైద్యము నెఱిఁగిన అంబష్ఠుఁడు (వై. ని.).

మహానలము సం. వి. ఉ. పుం 1. దేవనలము, ఒకజాతి కిక్కస (వృ వి.) 2. పెద్ద యగ్ని (కల్ప.).

మహానవమి సం వి. ఈ స్త్రీ ఆశ్వీన శుక్ల నవమి.

మహానసము సం. వి. అ న వంటయిల్లు.

మహానాటకము సం. వి. అ. న. 1. దృశ్యకావ్యభేదము

శ్లో. ఏత దేవ యదా సర్వైః పతాకాస్థానకై ర్యుతమ్.
అంకైశ్చ దశభి ర్ధీరా మహానాటక మూచిరే.
(సా. ద).

2 హనుమన్నాటకము.

మహానాదము సం. వి. అ. పుం. 1. పెద్ద ధ్వని. కోలాహలధ్వని 2. పెద్ద వాద్యము (గొప్పధ్వని గలది) 3. ఉఱుముచున్న మేఘము 4 శంఖము (విల్యమ్సు.). 5 ఏనుఁగు 6 సింహము (కే. ని.) 7. శ్రవణము, చెవి.

మహానింబము సం. వి. అ. పుం. పెదమ్రాను, పెదవేము (వృ. వి.) (వాచ.)

మహానిద్ర సం. వి. ఆ. స్త్రీ. పెద్దనిద్ర, మరణము, చావు

మహానిరయము సం. వి. అ. పుం. ఇరువదియొక్క నరకములలో నొక నరకము (విల్యమ్సు).

మహానిశ సం. వి. ఆ. స్త్రీ. అర్ధరాత్రము

మహానీచుఁడు సం. వి. అ. పుం. చాఁకలివాఁడు. (కల్ప)

మహానీలము సం. వి. అ. పుం. 1. ఒక దినుసు ఇంద్రనీలమణి 2 భృంగరాజము, గుంటకలగర (వృ. వి.) 3 ఒకానొక సర్పము. 4. మహాజంబువు, పెద్దనేరేడు (వృ. వి.) 5. నీలాపరాజిత, నల్లదింటెన (వృ. వి.).

మహానుభావుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. గొప్పబుద్ధి గలవాఁడు, ఔదార్యము గలవాఁడు. 2. గొప్పసామర్థ్యము కలవాఁడు.

మహానేమి సం. వి. ఇ. పుం. వాయసము, కాకి (వై. ని.).

మహాపంచమూలము సం. వి. అ. న. అయిదు గొప్ప మూలికలు కలది.

(1. బిల్వము. 2. అగ్నిమంథము. 3. శ్యోనాకము. 4. కాశ్మరి. 5. పాటల.)

శ్లో. బిల్వో౽గ్నిమంథ శ్శ్యోనాకః కాశ్మర్యః
పాటలా తథా, సర్వైస్తు మిళితై రేతైః
స్యాన్మహా పంచమూలకమ్ (వాచ.).

మహాపంచవిషము సం. వి. అ. న. అయిదు గొప్ప విషములు కలది.

శ్లో. శృంగీ చ కాలకూటశ్చ ముస్తకో వత్సనాభకః,
శంఖకర్ణీ తు యోగో౽యం మహాపంచ విషాభిధః (వాచ.).

మహాపక్షము సం. వి. అ. పుం. 1. కారండవము, కన్నెలేడిపిట్ట (కే. ని.) 2. గరుడపక్షి 3. ఉలూకము, గుడ్లగూబ (విల్యమ్సు).

మహాపక్షి సం. వి. ఈ. స్త్రీ. ఉలూకము, గుడ్లగూబ (వై. ని.).

మహాపత్ర సం. వి. ఆ. స్త్రీ. మహాజంబువు, పెద్దనేరెడు (వృ. వి.).

మహాపత్త్రము సం. వి. అ. పుం. తాడిచెట్టు

మహాపథము సం. వి. అ. పుం. 1. రాజమార్గము, పెద్ద బాట 2 మరణము, చావు 3. స్వర్గమార్గము. 4 సుషుమ్నానాడి (కల్ప)

మహాపద్మము సం. వి. అ. పుం. 1 ఒకానొక పెద్దసంఖ్య 2. కుబేరుని నవనిధులలో నొకటి. 3. ప్రపంచభారమును వహించెడి మహాసర్పములలో నొకటి 4 నాగకంద (వై. ని.). అ. న. ఎఱ్ఱతామరపూవు (కే. ని.).

మహాపాతకము సం. వి. అ. పుం. 1. గొప్పపాపము (ఇది అయిదు భేదములు కలది బ్రహ్మహత్య, స్వర్ణస్తేయము, సురాపానము, గురుపత్నీగమనము, ఇవి చేయువారితోడి సహవాసము)

గీ. కల్లు ద్రావుట గురుపత్నిఁ గవయుటయును,
విప్రుఁ జంపుట బ్రహ్మస్వవిషయమైన, మ్రుచ్చి
లుటయును నివి గల క్రూరజనులఁ, బ్రీతిఁ
బొందుటయును మహాపాతకములు.

భార. శాం 1. 168.

(మతాంతరమున తొమ్మిది విధములు. స్త్రీగోవృషలవైశ్యక్షత్త్రియఘాతము, సోమవిక్రయము, శూద్రునితోడసహభోజనము, కన్యాదూషణము, గృహదాహిత్వము, వృషలీపతిత్వము, అగ్న్యుత్సాదిత్వము.)

2. మహాపరాధము. పెద్దతప్పు

మహాపిండీతకము సం. వి. అ. పుం. ఒకానొక జాతిమంగ (వృ. వి.).

మహాపిలువు సం. వి. ఉ. పుం. బృహత్పీలువు, పెద్ద

గొలుగు (వృ. వి).

మహాపురాణము సం. వి అ న. పురాణభేదము

శ్లో. సృష్టిశ్చాపి విసృష్టిశ్చ స్థితి స్తేషాం చ పాలనం, కర్మణాం వాసనా వార్తా మనూనాం చ క్రమేణ చ, వర్ణనం ప్రలయానాం చ మోక్షస్య చ నిరూపణం, ఉత్కీర్తనం హరేరేవ దేవానాం చ పృథక్పృథక్, మహాపురాణం విజ్ఞేయమేకాదశ లక్షణమ్ (వాచ.).

మహాపురుషుఁడు సం. వి. అ పుం. 1 గొప్ప పురుషుఁడు, ప్రసిద్ధుఁడైన మనుజుఁడు. 2 విష్ణుఁడు

మహాపుష్ప సం. వి. ఈ. స్త్రీ. అపరాజిత

మహాపుష్పము సం. వి అ పుం, క్రిమివిశేషము (వీఁయ్యమ్సు)

మహాపృష్ఠము సం వి. అ. పుం ఉష్ట్రము, ఒంటె (రా. ని).

మహాప్రళయము సం వి. అ. పుం. బ్రహ్మప్రలయము, కల్పాంతము. (బ్రహ్మకుఁ దన మానముచేత నూఱుసంవత్సరములు గడచినతర్వాత బ్రహ్మయు సమస్తదేవతలు ఋషులు లోకములు నశించును. అట్టి సర్వనాశకాలము.)

మహాప్రసాదము సం. వి. అ పుం. 1. మహాప్రసన్నత, గొప్పదయ. 2. దేవ నైవేద్యాదికము, దేవతలకు నివేదింపఁబడిన యన్నము మొదలగునది

శ్లో. పాదోదకం చ నిర్మాల్యం నైవేద్యం చ విశేషతః, మహాప్రసాద ఇత్యుక్త్వా గ్రాహ్యం విష్ణోః ప్రయత్నతః (వాచ.).

మహాప్రస్థానము సం. వి. అ న మరణము, చావు, లోకాంతర యాత్ర (విల్యమ్సు.).

మహాప్రాణము సం. వి అ, పుం. 1. పెద్దశ్వాసము. 2. వర్ణోచ్చారణయందు మహాప్రాణ ప్రయత్నము గలవర్ణము (ఖ, ఘ, ఛ, ఝ, ఠ, ఢ, థ, ధ, ఫ, భ, శ, ష, స, హ,) 3 ద్రోణకాకము, మాలకాకి (రా. ని.).

మహాఫల సం. వి. ఆ. స్త్రీ. 1. ఇంద్రదారుణి, పెద్దపాఁపర (వృ వి.) 2. రాజజంబువు, పెద్దనేరేడు (వృ వి.). 3 మహాకోశాతకి, ఏనుఁగుబీర (వృ వి). (కల). 4 పెద్దరేఁగు (వృ. వి.) (వై ని. 5. కూశ్మాండము (వృ. వి)(కే. ని)

మహాఫలము సం. వి. అ న. 1. గొప్పఫలము. 2 బిల్వము, మారేడు (వృ వి.).

విశ (అ ఆ. అ.) అధికఫలము గలది

మహాబల సం వి ఆ. స్త్రీ ముత్తవ పులగము (వృ వి).

మహాబలము సం వి. అ. పుం. టంకణము, వెలిగారము (వై. ని)

మహాబలుఁడు సం. వి. అ పుం 1. బుద్ధుఁడు 2 వాయువు. విశ. (అ ఆ అ) చాలబలము గలవాఁడు.

మహాబిలము సం వి అ న 1 ఆకాశము. 2. గుహ.

మహాబుసము సం. వి అ. పుం. 1 ఒక సంవత్సరమునకుఁ బండు ధాన్యము. 2 యవలు (వై ని.).

మహాబోధి సం. వి. ఇ పుం. బుద్ధుఁడు (త్రి ని.).

మహాబ్రహ్మము సం. వి న్. న. పరబ్రహ్మము.

మహాభాగవతము సం వి. అ న. ఒకానొక పురాణగ్రంధము.

మహాభాగి సం విశ. (న్ నీ న్.) మిక్కిలి యదృష్టము గలవాఁడు, మిగుల శుభాతిశయము గలవాఁడు.

మహాభాగుఁడు సం. విశ (అ. ఆ అ.) 1. మిక్కిలి యదృష్టముగలవాఁడు చాలభాగ్యము గలవాఁడు 2 మిక్కిలి ప్రసిద్ధుఁడు, కీర్తిమంతుఁడు. 3. అత్యంత పవిత్రమైనవాఁడు.

మహాభాగ్యము సం. వి. అ. న. 1 గొప్పయదృష్టము, గొప్పభాగ్యము 2. మిక్కిలి ప్రాశస్త్యము. అత్యంత శ్రేష్ఠత.

మహాభారతము సం. వి అ. న ప్రసిద్ధమగు నొకానొక యితిహాసము, భారతము.

(వ్యాసప్రోక్తమైనట్టియు పదునెనిమిది పర్వములు కలిగి కౌరవపాండవుల యుద్ధాదికము వర్ణింపఁ

బడినట్టి సంస్కృత భాషయందలి గొప్పగ్రంథము)

మహాభాష్యము సం. వి. అ. న. పతంజలి మహర్షి రచించిన వ్యాకరణభాష్యము
(ఈ భాష్యము మూలము అగు సూత్రవార్తికముల కంటె ప్రమాణతమము గావున మహాభాష్యమని చెప్పఁబడును శంకరభాష్యాదులు మూలాధీన ప్రామాణ్యకములు గాన భాష్యములే గాని మహాభాష్యములు కావు.)

మహాభీత సం. వి. ఆ. స్త్రీ. సోఁకుడుముణుఁగు చెట్టు అత్తపత్తిచెట్టు (వృ. వి.)

మహాభీముఁడు సం. వి. అ. పుం. శంతనువు

మహాభీరువు సం. వి. పుం. ఉ. ఒకజాతి పురుగు

మహామణి సం. వి. ఇ. పుం. 1. విలువగల (అమూల్యమైన) రత్నము 2. శివుఁడు (విల్యమ్సు).

మహామతి సం. విశ. (ఇ) 1 ఉదారమనస్సు కలవాఁడు. 2. బుద్ధిమంతుఁడు, వి. ఇ. పుం. బృహస్పతి (విల్యమ్సు)

మహామత్స్యము సం. వి. అ. పు. 1. పెద్దచేఁప. 2 మొసలి (ఆ. ని.)

మహామదము సం. విశ. (అ. ఆ. అ) మిక్కిలి మత్తెక్కినది. వి. అ. పుం, మదపుటేనుఁగు (విల్యమ్సు).

మహామనస్కము సం. వి. అ. పుం. శరభమృగము. (విల్యమ్సు).

మహామనస్సు సం. వి. స్. పుం. శరభమృగము.

మహామాత్రుఁడు సం. వి. అ. పుం. 1. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి 2. మావటివారిలో ప్రధానుఁడు. 3 సంపన్నుఁడు. (వై. ని.).

మహామారి సం. వి. ఈ. స్త్రీ 1 విశూచి, వమనవిరేచనములను గలిగించు అంటురోగము 2 దుర్గ

మహాముఖము సం. వి. అ. పుం. మకరము, మొసలి (కే. ని.).

మహాముని సం. వి. ఇ. పుం. 1. మహర్షి, గొప్పముని 2 కుస్తుంబరి, కొత్తిమిరి (వృ. వి.)

మహామూలము సం. వి. అ. పుం. ఒకజాతి పెద్ద నీరుల్లి (వృ. వి.).

మహామృగము సం. వి. అ. పుం (పెద్ద జంతువు) 1. గజము, ఏనుగు 2 శరభమృగము,

మహామ్లము సం. వి. అ. న. చింతపండు

మహాయవము సం. వి. అ. పుం. ఒకజాతి పెద్దయవము (వృ. వి.). (వై. ని.).

మహాయుగము సం. వి. అ. న. మనుష్యమానమున కృతత్రేతాద్వాపరకలు అను నాలుగు యుగములు గలకాలము దీని ప్రమాణము 4,320,000 సంవత్సరములు.

మహాయోగి సం. వి. న్. పుం. కోడిపుంజు (విల్యమ్సు).

మహారంభ సం. వి. ఆ. స్త్రీ. పచ్చయరఁటి (వృ. వి.). (శ. ర.)

మహారఖము సం. వి. అ. న. గడలవణము, లవణభేదము

మహారజతము సం. వి. అ. న. 1. బంగారము. 2. ఉమ్మెత్తచెట్టు (వృ. వి.)

మహారజనము సం. వి. అ. న. 1. కుసుంభపుష్పము, కుసుంభపువ్వు 2. బంగారము.

మహారథుఁడు సం. వి. అ. పుం. పదివేలమంది విలుకాండ్రతో నసహాయుఁడై పోరెడు మహాయోధుఁడు

శ్లో. ఏకో దశసహస్రాణి యోధయేద్యస్తు ధన్వినాం, శస్త్రశాస్త్రప్రవీణశ్చ విజ్ఞేయస్స మహారథః (వాచ.).

మహారస సం. వి. ఆ. స్త్రీ విష్ణుక్రాంత (వృ. వి.). 2. నీలి (వృ. వి.). (వై. ని.) 3. ద్రోణపుష్పి, ఏనుఁగు తుమ్మి (వృ. వి.). (కే. ని.).

మహారసము సం. వి. అ. పుం, 1. ఒకజాతి చెఱకు. 2 పాదరసము 3. ఖర్జూరము (వృ. వి.). పులిగంజి. కాంజకము.

మహారాజము సం. వి. అ. పుం. వ్రేలిగోరు (వై. ని.).

మహారాజకుఁడు సం. వి. అ. పుం. విష్ణువు. 2. దేవయోనులలో నొకజాతివారు.
(వీరిసంఖ్య 220 లేక 236 అని చెప్పబడినది)

మహారాత్రి సం వి ఇ ఈ స్త్రీ 1 మహాప్రళయము. 2. నిశీథము, అర్ధరాత్రి.

శ్లో॥ అర్ధరాత్రాత్పరం యచ్చ ముహూర్తద్వయముచ్యతే, సా మహారాత్రి రుదితా తద్దత్తం చాక్షయం భవేత్ (కల్ప).

3 పార్వతి (వై ని)

మహారాష్ట్రి సం వి అ పుం జలపిప్పలి, నీరుపిప్పలి (వృ వి)

మహారాష్ట్రము సం వి అ పుం (హిందూదేశమున భరతఖండమున పశ్చిమదేశభాగము, మహారాష్ట్రదేశము

మహారాష్ట్రి సం వి ఈ స్త్రీ. మహారాష్ట్రభాష (ప్రాకృతభాషలలో ప్రధానమైనది)

మహారిష్టము సం వి అ పుం. కొండలపై బయలుదేఱు వేఁపచెట్టు (వృ. వి)

మహారోగము సం వి అ పుం అపాయకరమగు తెగులు, మహావ్యాధి

(ఉన్మాదము, రాజయక్ష్మము, శ్వాసము, చర్మదోషము, మధుమేహము, అశ్మరి, ఉదరరోగము, భగందర రోగము. ఇవి మహా రోగములు.)

మహారౌరవము సం వి. అ. పుం ఇరువదియొక్క నరకములలో నొకటి.

మహార్ఘము సం. విశే. (అ ఆ అ.) చాల వెలగలది. హెచ్చుమూల్యము కలది.

వి అ పుం. లావకము, లావుకపిట్ట

మహార్బుదము సం వి. అ. న. శతకోటి (కల్ప.)

మహార్హము సం. వి అ న, తెల్లచందనము, మంచిగంధపుచెట్టు (వృ వి.)

మహాలక్ష్మి సం వి ఈ స్త్రీ విష్ణుపత్ని, పరదేవత, నారాయణశక్తి.

మహాలయము సం వి. అ పుం 1. గొప్ప నివాసస్థానము, పెద్దయిల్లు 2 తీర్థము, పుణ్యక్షేత్రము. 3. పరబ్రహ్మము, పరమాత్మ

మహాలోధ్రము సం. వి. అ. పుం. తెల్లలొద్దుగు (వృ వి) (వై ని.)

మహాలోలము సం వి అ. పుం వాయసము, కాకి.

మహాలోహము సం వి. అ న. అయస్కాంతము, సూదంటురాయి

మహావర సం వి ఆ స్త్రీ దూర్వము (వృ వి)

మహావరోహము సం వి అ పుం ప్లక్షము, జువ్వి. (వృ. వి) (రా ని)

మహావల్లి సం వి. ఈ. స్త్రీ మాధవీలత

మహావసము సం వి అ పుం శిశుమారము, ఉలూపి యనుచేప

మహావాక్యము సం వి అ న 1. పెద్దవాక్యము 2 కృతి, గ్రంథము. 3. తత్త్వమసి మొదలగు ఉపనిషద్వాక్యము

మహావిదేహ సం వి అ స్త్రీ (యోగ) ఒకానొక మానసికవృత్తి, మనోవ్యాపారము

మహావిషము సం. వి అ పుం రెండుముఖములు గలపాము, రెండుతలలు గలపాము

మహావిషువసంక్రాంతి సం వి ఇ స్త్రీ. సూర్యుఁడు మేషరాశియందు ప్రవేశించుట, మేషసంక్రమణము

మహావీచి సం. వి. ఇ పుం. నరక విశేషము.

మహావీరచరితము సం వి. అ న. భవభూతి రచించిన ప్రసిద్ధ నాటకము.

మహావీరము సం. వి. అ. పుం 1 సింహము. 2 ఇంద్రుని వజ్రాయుధము. 3 గరుత్మంతుఁడు. 4 పికము, కోకిల. 5. తెల్లగుఱ్ఱము, శ్వేతాశ్వము 6 అగ్ని. 7 యజ్ఞపాత్ర. 8. ఒకజాతి డేగ. 9 క్షీరకాకోలి (వృ వి.). 10 ఏకవీరము, గన్నేరు (వృ. వి.).

మహావీరుఁడు సం వి అ. పుం. 1. గొప్పశూరుఁడు. 2. కొడుకు, తనయుఁడు 3. విష్ణువు (వై ని.). 4. మహాదేవుఁడు, శివుఁడు (కే ని).

మహావీర్య సం వి. ఆ స్త్రీ 1 అడవిప్రత్తిచెట్టు (వృ. వి). 2. సూర్యునిభార్య, సంజ్ఞ 3. మహాశతవరి (వృ. వి).

మహావేగము సం వి అ పుం క్రోఁతి, వానరము వై ని

మహావృషము సం. వి అ పుం పెద్దయెద్దు, ఆఁబోతు

మహావ్యాధి సం వి అ పుం 1 పెద్దరోగము, మహారోగము 2 మిక్కిలి పాడుజాతికుష్ఠము (నల్లకుష్ఠము).

మహావ్యాహృతి సం వి ఇ స్త్రీ. "భూర్భువస్సువః" అను వైదిక మంత్రము

మహావ్రతము సం విశే (అ. ఆ అ.) పెద్ద నియమముగలది, కఠినమైన నియమములతో నాచరింపబడినది

వి అ న 1 దీక్ష, నియమము 2. గొప్పపని, ప్రధానమైన కృత్యము

మహావ్రతుఁడు సం వి అ పుం. ఈశ్వరుఁడు (వై ని)

మహాశంఖము సం. వి అ. న. 1 సంఖ్యా విశేషము 2. నొసలు. 3. మనుష్యుని యెముక (శ ర).

మహాశరము సం వి అ పుం రాజదుత్తూరము, ఒకజాతి యుమ్మెత్త చెట్టు

విశే (అ ఆ అ) అవధూర్తము

మహాశనుఁడు సం విశే (అ ఆ అ) తిండిపోతు, తిండీకాఁడు

మహాశయుఁడు సం. వి అ. పుం సముద్రుఁడు

విశే (అ ఆ అ) గొప్ప అభిప్రాయము కల వాఁడు (శ ర.).

మహాశల్క సం. వి ఆ. స్త్రీ దేవిక, ఒకజాతి మాదీఫలము (కే. ని)

మహాశల్కము సం వి అ పుం. ఒకజాతి రొయ్య చేఁప.

మహాశాలి సం వి ఇ పుం. పెద్ద వరిబియ్యము, సూఁశాలి.

మహాశిరస్సు సం వి. స్ పుం. సర్పవిశేషము

మహాశిల సం. వి ఆ స్త్రీ. ఇనుపకంటకములతోఁ గూడిన శతఘ్ని (వై ని)

మహాశుక్తి సం వి ఇ స్త్రీ ముత్యపుచిప్ప

మహాశుక్ల సం వి ఆ స్త్రీ సరస్వతి

మహాశుభ్రము సం. వి. అ న వెండి, రజతము

మహాశూద్ర సం వి ఆ స్త్రీ గొప్పస్థితిలో నున్న శూద్రస్త్రీ

మహాశూద్రి సం వి ఆ స్త్రీ. 1. ఆభీరజాతి స్త్రీ. 2 ఆభీరుని భార్య

మహాశూద్రుఁడు సం వి అ పుం. ఆభీరుఁడు.

మహాశ్మము సం వి అ పుం. మాణిక్యము, కెంపు

మహాశ్మశానము సం వి ఆ న వారణాసీపురము, కాశి.

మహాశ్రమణుఁడు సం వి అ పుం బుద్ధుఁడు.

మహాశ్రావణిక సం వి ఆ. స్త్రీ. వృద్ధియను గంధద్రవ్యము (వృ వి)

మహాశ్వాసము సం వి అ పుం ఒకజాతి యుబ్బసపు రోగము

మహాశ్వేత సం. వి. ఆ. స్త్రీ 1 సరస్వతి (త్రి. ని) 2. దుర్గాదేవి. 3. శ్వేతశర్కర, తెల్లపంచదార. 4. కృష్ణభూమకూశ్మాండము, నల్లనేలగుమ్మడు (వృ. వి)

మహాసంధ సం వి ఆ. స్త్రీ. వాఁకుడు

మహాసన్నుఁడు సం వి అ పుం కుబేరుఁడు

మహాసర్జము సం వి అ. పుం 1 పనసచెట్టు. అసనము, వేఁగిస (వృ వి).

మహాసహ సం వి ఆ స్త్రీ. 1 కాఱుమినుము 2. పెద్దగోరంట (వృ. వి)

మహాసాంతపనము సం వి అ. పుం కఠినమైన వ్రతవిశేషము.

శ్లో॥ పృథక్సాంతపనైర్ద్రవ్యైష్షడహం సోపవాసః
సప్తాహేనైవ కృచ్ఛ్రోఽయం మహాసాంతపనః
స్మృతః.

మహాసారథి సం వి. ఇ పుం అరుణుఁడు

మహాసారము సం వి. అ పుం. ఖదిరవృక్షము, చండ్రచెట్టు

మహాసాహసికుఁడు సం. వి. అ. పుం. బందిపోటు దొంగ, దోఁపుడు దొంగ, సాహసముగల దొంగ

మహాసింహము సం. వి. అ. పుం. శరభమృగము.

మహాసిద్ధి సం. వి. ఇ. స్త్రీ. మంత్రశాస్త్ర సంబంధమైన సిద్ధివిశేషము

మహాసుఖము సం. వి. అ. న. 1. పెద్ద సంతోషము, మహానందము. 2. సురతము, రతి (త్రి. ని.)

మహాసుఖుఁడు సం. వి. అ. పుం. బుద్ధుఁడు

మహాసుగంధి సం. వి. ఇ. పుం. విషము పోఁగొట్టెడి ఓషధి విశేషము

మహాసుప్తి సం. వి. ఇ. స్త్రీ. బ్రహ్మదేవుని నిద్ర

మహాసూక్ష్మ సం. వి. ఆ. స్త్రీ. సికత, ఇసుక

మహాసేనుఁడు సం. వి. అ. పుం. కార్తికేయుఁడు, కుమారస్వామి

మహాస్కంధ సం. వి. ఆ. స్త్రీ. జంబూవృక్షము, నేరేడు (వృ. వి.)

మహాస్థలి సం. వి. ఈ. స్త్రీ. భూమి

మహాస్నాయువు సం. వి. ఉ. స్త్రీ. కంధర, కంఠము (వై. ని.)

మహాస్వనము సం. వి. అ. పుం. వాద్యభేదము (త్రి. ని.)

మహాహవిస్సు సం. వి. స్. న. గోఘృతము, ఆవు నెయ్యి.

మహి సం. విణ. (ఇ) గొప్పది. వి. ఇ. ఈ. స్త్రీ. భూమి. ఈ. స్త్రీ.
1. మాలవదేశమందలి యొకానొక నది. 2. వాక్కు. 3. గోవు (కే. ని.). ద్వి. ద్యావాపృథివులు, భూమ్యాకాశములు (కే. ని.).

మహిక సం. వి. ఆ. స్త్రీ. హిమము, మంచు

మహితము సం. విణ. (అ. ఆ. అ.) గౌరవింపఁబడినది, పూజింపఁబడినది.
వి. అ. పుం. కైలాస పర్వతము.

మహినము సం. వి. అ. న. 1. రాజ్యము. 2. శయ్య, సెజ్జ.

మహిపతి – మహీపతి

మహిమ(ము) సం. వి. న్. పుం. 1 గొప్పతనము 2 అష్టసిద్ధులలో నొకటి 3 విధము 4 మావాచకము

వ. మాసంబులందు మార్గశీర్షంబు మహిమ యుగంబులందుఁ గృతయుగంబు నోజ .
భాగ. 12. 49.

మహిమత్తు సం. వి. త్. పుం. వివాహ్న (వై. ని.).

మహిల సం. వి. ఆ. స్త్రీ 1. స్త్రీ 2 మత్తురాలగు స్త్రీ 3 ప్రియంగు వృక్షము, ప్రేంకణము (వృ. వి.) 4 రేణుక యను సుగంధద్రవ్యము (వృ. వి.)

మహిలాహ్వయ సం. వి. ఆ. స్త్రీ. స్త్రీపర్యాయములు గలది ప్రేంకణపు చెట్టు, ప్రియంగువు (వృ. వి.)

మహిషఘ్ని సం. వి. ఈ. స్త్రీ. మహిషాసురునిఁ జంపినది, దుర్గాదేవి

మహిషధ్వజుఁడు సం. వి. అ. పుం. యముఁడు.

మహిషము సం. వి. అ. పుం. 1. ఎనుఁబోతు, దున్న

మహిషవాహనుఁడు సం. వి. అ. పుం. యముఁడు, పోతురౌతు.

మహిషాక్షకము సం. వి. అ. పుం. ఒకజాతి గుగ్గిలము, మైసాక్షి యను మందుదినుసు తీసెడి చెట్టు (వృ. వి.).

మహిషాక్షము సం. – మహిషాక్షకము

మహిషాసురమర్దని సం. వి. ఈ. స్త్రీ మహిషాసురునిఁ జంపినది, దుర్గాదేవి.

మహిషి సం. వి. ఈ. స్త్రీ 1. పట్టపుదేవి 2 ఎనుము, బఱ్ఱె. 3 ఆఁడుపక్షి 4 సైరంధ్రి 5. నీతిబాహ్యురాలు, నీతిలేని యాఁడుది. పౌషపూర్ణిమ.

మహిషుఁడు సం. వి. అ. పుం. 1. దుర్గచేఁ జంపఁబడిన యొకానొక రాక్షసుఁడు. 2 శివరియందు క్షత్రియునివలనఁ బుట్టిన సంకరజాతివాఁడు.

మహిష్ఠము సం. విశే. (అ. ఆ. అ.) మిక్కిలి గొప్పది, చాలఁ బెద్దది.

మహిసాక్షి వి. ధూపద్రవ్యవిశేషము, ధూపము వేయుటకొరకగు సువాసనద్రవ్యము

క॥ మహి ప్రోవైయున్న మహిసాక్షి గూడ.
దేవాసాంతకునకు నెంతయు ధూపమిచ్చి.
పండితా. పురా 127 పొ.

మహీక్షితుఁడు సం. వి. త్. పుం. రాజు చక్రవర్తి

మహీజ సం. వి. అ. స్త్రీ. భూపుత్త్రి, సీత.

మహీజము సం. వి. అ. పుం. వృక్షము, చెట్టు. అ. న. అల్లము

మహీజుఁడు సం. వి. అ. పుం. 1 అంగారకుఁడు. 2 నరకాసురుఁడు

మహీతలము సం. వి. అ. న. భూప్రదేశము.

మహీధరము సం. వి. అ. పుం. పర్వతము, కొండ.

మహీధ్రము సం. వి. అ. పుం. 1. పుడమితాలుపు, కొండ 2. ఏడవసంఖ్యకు సంకేతపదము.

మహీధ్రుఁడు సం. వి. అ. పుం. రాజు

మహీపతి సం. వి. ఇ. పుం. 1. నేలఱేఁడు, రాజు 2. ఒకజాతి నిమ్మ (వృ. వి.).

మహీప్రాచీరము సం. వి. అ. న. సముద్రము. (త్రి. ని.).

మహీభృతము సం. వి. త్. పుం. పర్వతము, కొండ.

మహీభృతుఁడు సం. వి. త్. పుం. రాజు, భూపాలుఁడు

మహీమహేంద్రుఁడు సం. వి. అ. పుం. భూదేవేంద్రుఁడు. రాజు.

మహీయసము సం. విశే. (న్. యసీ. న్.) ఒకదానికంటె గొప్పది, అధికతరము.

మహీరుట్టు సం. వి. హ్. పుం. వృక్షము, చెట్టు.

మహీరుహము సం. వి. అ. పుం. చెట్టు.

మహీలత సం. వి. ఆ. స్త్రీ. ఎఱ్ఱ, వానపాము.

మహీశ్వరుఁడు సం. వి. అ. పుం. రాజు.

మహీసుత సం. వి. ఆ. స్త్రీ. పుడమికూఁతురు, సీత.

మహీసుతుఁడు సం. వి. అ. పుం. 1. అంగారకుఁడు. 2 నరకాసురుఁడు

మహీసురుఁడు సం. వి. అ. పుం. పుడమివేలుపు, బ్రాహ్మణుఁడు

మహేంద్రజిత్తు సం. వి. త్. పుం. గరుడుఁడు (వై. ని.)

మహేంద్రము సం. వి. అ. పుం. ఒకానొక పర్వతము

మహేంద్రి సం. వి. ఈ. స్త్రీ. బొంతరఁటి (వృ. వి.). (శ. ర.).

మహేంద్రుఁడు సం. వి. అ. పుం. 1. ఇంద్రుఁడు 2. నాయకుఁడు, నేత.

మహేచ్ఛుఁడు సం. విశే. (అ. ఆ. అ.) ఉదారబుద్ధి గలవాఁడు ఘనమైన యాలోచన గలవాఁడు

మహేరణ సం. వి. ఆ. స్త్రీ. అందుగు, సల్లకి (శ. ర.).

మహేల సం. వి. ఆ. స్త్రీ. ఆఁడుది, స్త్రీ

మహేశబంధువు సం. వి. ఉ. పుం. బిల్వవృక్షము, మారేడుచెట్టు.

మహేశానుఁడు సం. వి. అ. పుం. శివుఁడు.

మహేశుఁడు సం. వి. అ. పుం. శివుఁడు.

మహేశ్వరి సం. వి. ఈ. స్త్రీ. 1 దుర్గాదేవి. 2. ఒకదినుసు ఇత్తడి, బ్రహ్మరీతి (కే. ని.).

మహేశ్వరుఁడు సం. వి. అ. పుం. 1 గొప్ప ప్రభువు; చక్రవర్తి 2. శివుఁడు 3. గుగ్గులువు (వృ. వి.).

మహేష్వాసుఁడు సం. వి. అ. పుం. గొప్పవిలుకాఁడు. మహాధన్వి

మహోక్షము సం. వి. అ. పుం. బలసిన యెద్దు, పెద్దయెద్దు

మహోగ్ర సం. వి. ఆ. స్త్రీ. త్రయోదశీతిథి (కే. ని.).

మహోత్పలము సం. వి. అ. న. పద్మము. పుం. సారసపక్షి

మహోత్సాహుఁడు సం. విశే. (అ. ఆ. అ.) అభినివేశము కలవాఁడు, పట్టుదల గలవాఁడు.

మహోదధి స. వి. ఇ. పుం. 1. మహాసముద్రము, గొప్పసాగరము 2 దక్షిణసముద్రము 3. ఇంద్రుఁడు.

మహోదయ సం వి ఆ స్త్రీ. కించిత్ప్రౌఢయగు కన్య (వై ని.).

మహోదయము సం. వి అ పుం 1. గొప్ప యభివృద్ధి, చాల శ్రేయస్సు 2. మోక్షము. 3 కాన్యకుబ్జదేశమున నొకపట్టణము. 5 (ధర్మశాస్త్ర) యోగభేదము

(కించిన్న్యూనమైన అర్ధోదయము మహోదయ మనఁబడును.)

మహోదయుఁడు సం విశే. (అ ఆ అ గొప్ప యభివృద్ధి గలవాఁడు

మహోదరము సం. విశే (అ ఆ అ) పెద్ద కడుపు గలది. వి అ. న. 1. పెద్దకడుపు రోగ విశేషము

మహోదరి సం. వి. ఈ స్త్రీ. శతమూలి, పిల్లి పీఁచర (వృ. వి).

మహోద్యముఁడు సం. విశే (అ. ఆ అ) మహోత్సాహుఁడు, పెద్దయుద్యమము గలవాఁడు

మహోద్రేకము సం వి. అ. పుం. నాలుగు ప్రస్థములు (వై ని).

మహోన్నతము సం విశే. (అ ఆ అ.). మిక్కిలి యున్నతమైనది, చాల ఎత్తైనది వి అ పుం. తాడు (వృ. వి.).

మహోరగము సం. వి అ. పుం. 1 గొప్పపాము, పెద్దపాము. 2. తగరువృక్షము యొక్క వేరు

మహౌజస్సు సం. వి. న్ పుం సుబ్రహ్మణ్యస్వామి.

మహౌషధము సం. వి అ న 1 గొప్ప మందు. 2. అల్లము 3. వెల్లుల్లి. 4 వత్సనాభ మను విషము 5 వారాహీకందము. 6. శుంఠి, సొంటి. 7 అతివస (వృ వి).

పుం. 1. పిప్పలి (వృ.వి.). 2. యూథిక, మొల్ల (వృ. వి.)

మహౌషధి సం.వి.ఇ.ఈ.స్త్రీ. మంచి (గుణము చేసెడి) ఓషధి, శ్రేష్ఠమైన మందుచెట్టు. 2. దూర్వాతృణము, గటిక(వృ.వి.). 3. అత్తపత్తి(వృ.వి.) 4 స్నానీయ ద్రవ్యభేదము, సంజీవిని లత. 5. శ్వేతకంటకారి (వృ. వి. 6. కటుకరోహిణి (వృ వి) 7. అతివస (వృ వి.) 8. హిలమోచిక (వృ. వి).

మహౌషధీగణము స వి అ. పుం గొప్ప మందుచెట్ల సమూహము

శ్లో॥ పృశ్నిపర్ణీ శ్యామలతా భృంగరాజ శ్శతావరీ,
గుడూచీ సహదేవి చ మహౌషధిగణః స్మృతః
(వాచ)

మా

మా[1] – అమ్మ అవ్య. (త. క. మా) ప్రశంసాద్యర్థములను దెల్పును.

గీ॥ వీరమాహేశ్వరాచారపారగునకుఁ, దనకు శశి
మౌళి యిచ్చిన కనకరథము, కామగమనంబు
నైషధక్ష్మావరునకు, మామ యిచ్చెను మా
యని మహి నుతింప. నైష. 6. 85.

చం॥ మతుకులరా జనిం గెడపె మాపడ వెన్నని
రూపుతూపునన్ ... కుకు. 5 167

మా[2] అవ్య (సం. మహా) మిక్కిలి. మాబాగాయె. క్షేత్రయ (శ ర.).

మా సం. వి. ఆ. స్త్రీ. లక్ష్మి, శ్రీదేవి.

కం॥ శుకమా ముఖరుచి జితకిం, శుకమా సుకుమార
దేహ శోభిత దూర్వాం, శుక మారకమేల రతీ,
శు(క?)కు మా యిచ్చిన హాయమ వనాయ
గనకుమా. అ వి. 4. 77.

(టీ. దూర్వాంశుక – దూర్వల కాంతివంటి కాంతి గలదానా, మారకము – మారకత్వము భావప్రధాన నిర్దేశము. యద్వా మారః డిజంతా ద్భావే షుఞ్ తత స్స్వార్థే కః రతీశుకు + అ– రతీశుక నగాగ మాభావము చింత్యము. అకారము పాదపూరకము. సూ. ని. మా – లక్ష్మి. హాయమవు – గుఱ్ఱమవు. ఈ పద్యము లక్ష్మి విరహావర్ణనము లోనిది)

2. జనని, తల్లి. 3 పరిమాణము, కొలత

అవ్య. నిషేధార్థకము, వలను అను నర్థము నిచ్చును.

(దీని యామ్రేడితరూపము మామా)

కం. మామా పలువలు ముట్టకు, మామా కొని

పోకు పోకు మన్నింపు తగన్, మామావ మేలకొనియెదు, మామానసహంస మేలమానుము కృష్ణా   భాగ 10 పూ. 820

కం. మామా నాపైఁ గోపము, మామా నీపుత్త్రి యందు మానవు నాకుం, గామోపభోగ వాంఛలు, ప్రేమ స్రమియించి ముదిమి పిదపం దాల్తున్   భాగ 9 547

మాంగలికము సం విశ (అ ఆ అ) శుభప్రదము, శుభసూచకము.

మాంగల్యము సం విశ (అ ఆ అ) శుభప్రదము, శుభసూచకము

వి. అ న 1. శుభము, అభివృద్ధి 2. క్షేమకర మగువస్తువు. తాయెత్తు 3 తాళిబొట్టు (శ ర)

మాంజిష్ఠము సం. విశ (అ ఆ అ) 1 మంజిష్ఠము (చిరువేరువంటి చాయవేరు)తో రంగు వేయఁబడినది.

వి అ. న ఎఱుపురంగు.

మాండలికుఁడు సం వి. అ. పుం. మండలము నేలువాఁడు, మండలాధికారి.

విశ. మండలసంబంధమైనవాఁడు.

మాంత్రికుఁడు సం. వి అ పుం 1. మంత్రములు తెలిసినవాఁడు 2 గారడివాఁడు

మాందాళి వి 1 పచ్చ పట్టుచీర

సీ జిలుగుఁ బావడమీఁదఁ జికురధిక్కృత మిళిందాళి యొక్కతివ మాందాళి గట్టె ...   వేం. పంచ. 4. 242.

2. కృత్రిమ మరకతభేదము, కృత్రిమ మగుపేరోజము.

సీ. పచ్చ యనఁగను బరుగు మరకతంబు గారుత్మతం బొప్పు గరుడపచ్చ, యనఁ దద్విశేషాఖ్య యగును బేరోదనం బన నది కృత్రిమం బయిన వెలయు, మాందాళి యఁచన ..   ఆం భా. 2. 278.

మాంద్యము సం. వి. అ న. 1. మెల్లన, సోమరితనము 2 తెలివితక్కువ, బుద్ధిహీనత. 3. దౌర్బల్యము 4. ఔదాసీన్యము, ఉదాసీనుఁడుగా నుండుట. 5 అనారోగ్యము, తెగులు, జబ్బు

మాంధాత(తృఁడు) సం వి. ఋ. పుం సూర్యవంశపురాజు (ఇతఁడు యువనాశ్వుని కొడుకు, షోడశ మహారాజులలో నొకఁడు)

గీ విప్పృతినిరతుండు యువనాశ్వ విభుసుతుండు, మనుఁడు మాంధాత నృపుఁ డైనకాలమునను ..   కవిక. 2 58.

గీ తరమె ననుఁ గెల్వ నీ కని దశముఖాసు, రాగ్రగణ్యుని మాంధాత యప్పుడు పొదివి ..   ఉ. రా 4 66, 4 64.

కం. అని వసుహోముఁడు సెప్పిన, విని మాంధాతృఁడు దండ విభవజ్ఞుండై ...   భార. శాం. 3 121

ఉ ... శయనమొంది, యుండ నచట నియతి నుండి మాంధాతృఁడు, పరమభక్తి నమర గురునిఁ దలఁచి ....   భార. అను 3. 5.

కం. ఇది యమున యను మహానదిత్రిదశనదీనిభము దీని తీరమున జగ, ద్విదితుఁడు మాంధాతృఁడు సం, పదఁ గ్రతువులఁ జేసెఁ గొల్లి బహు వత్సరముల్.   భార. అర 3. 198.

విశ. (మాంధాత వంటివాఁడు) గొప్పవాఁడు

శా మాహాత్మ్యంబులు తేజముల్ విభవసంపత్తుల్ విమర్శింపఁగా, నోహో భేదములేదు నిండుసభలో నొక్కింతమాత్రంబు హే, మాహేమీలు ఘటాఘటీ లతిరథుల్ మాంధాత లీసాము లే,లా హీనాధిక భావముం దడవ రాదంచున్ విశాఖుండనై.   వరాహ 10. 8.

మాందీర్ణము సం వి. అ పుం ఒకజాతి గబ్బిలము. (వై ని)

మాంధీలవము సం. వి అ. పుం పెద్దజాతి గబ్బిలము. (వై. ని.).

మాంసకరము సం. వి. అ. న. రక్తము (వై. ని).

మాంసకారి సం. వి. న్. పుం రక్తము (మాంసము చేయునది)

మాంసకీల సం. వి. అ. పుం. అర్బుదము, రోగభేదము (వై. ని.)

మాంసగంధి సం. వి. ఇ. పుం. కెంపులో దోష భేదము

సీ. మండితశశిమాంసఖండంబుగతి నున్న మంద
తేజం బగు మాంసగంధి .. రత్న 11.

మాంసజము సం. వి. అ. న. క్రొవ్వు, మదము.

మాంసతానము సం. వి. అ. పుం. కొండ నాలుక (విలియమ్సు.).

మాంసద్రావి సం. వి. న్. పుం. పుల్లప్రబ్బలి (వృ. వి.) (రా. ని.)

మాంసనిష్క్వాథము సం. వి. అ. పుం. మాంసము వేసి కాచిన చేరు (వై. ని.)

మాంసపిత్తము సం. వి. అ. న. ఎముక (విలియమ్సు).

మాంసపేశి సం. వి. ఈ. స్త్రీ. గర్భము కలిగిన తరువాత ఎనిమిదవదినము మొదలు పదునాల్గవ దినము వఱకు గర్భమునందలి పిండమునకు పేరు (కల్ప).

మాంసఫల సం. వి. ఆ. స్త్రీ. ఒకజాతివార్తాకము, ఒకజాతివంగ (వృ. వి.).

మాంసమాస సం. వి. ఆ. స్త్రీ. మాంసపర్ణి, కారు మినుము (వృ. వి.).

మాంసము సం. వి. అ. న. నంజుడు, పలలము. పుం. 1 పురుగు, క్రిమి. 2. మాంస మమ్మెడిజాతి. 3. కాలము (కల్ప).

మాంసరోహిణి సం. వి. ఈ. స్త్రీ. చర్మకష, సంబరేను (వృ. వి.).

మాంసలము సం. విశ. (అ. ఆ. అ.) 1 బలము గలది 2. లావైనది

మాంసస్నేహము సం. వి. అ. పుం. మదము, క్రొవ్వు, ఒడలిచమురు.

మాంసహాస సం. వి. ఆ. స్త్రీ. చర్మము

మాంసాది సం. విశ. (న్. నీ. న్.) మాంసము తినునది.

మాంసాష్టక సం. వి. ఆ. స్త్రీ. మాఘబహుళాష్టమీ తిథి (ఈ దినమున అష్టకాశ్రాద్ధము చేయుదురు)

మాంసి సం. వి. ఆ. స్త్రీ. 1. జటామాంసి. 2. కక్కోలము 3. మాంసచ్ఛద, సంబరేను (వృ. వి.). ఇ. పుం. శుక్రగంధము, ఒకవిధమగు దుర్వాసన. విశ. (ఇ.) శుక్రగంధము కలది (వై. ని.)

మాంసికుఁడు సం. విశ. (అ. ఆ. అ.) కటికివాఁడు, కసాయివాఁడు, మాంస మమ్మువాఁడు

మాంసిని సం. వి. ఈ. స్త్రీ. జటామాంసి (వృ. వి.). (రా. ని.)

మాంసేష్ట సం. వి. ఈ. స్త్రీ. పక్షివిశేషము, పల్గులియనెడుపక్షి (రా. ని.)

మాఁకు — ప్రాఁకు, మాను వి. - వృక్షము, చెట్టు

రగడ తలఁప బలుమాఁకుగేదఁగికి రాగిల్లకుము
ఉ. రా. 6. 61

రగడ. మాఁకు లేదు సమాకులత ర మ్మా కుఱుచ
విరమాఁకు డాయఁగ ...
చంద్రా. 4. 283, వేణు శ. 73.

2. దిమ్మిస

ద్వి. ఇసుము జల్లియ వైచి యెనయఁ గట్టించి,వసి
జారి మాఁకున వడిఁ గూరుకొనుచు, జప్పట
గావించి ... ద్వి. పరమ. 7. 516 పొ.

మాఁగఁబాఱు అ. క్రి. (√మాఁగు) మాఁగుటకు ప్రారంభమగు (చూ. పాఱు.).

ఎ. ... గొంతుక్రొన్నెత్తురులె క్రోలి విడిచి చవ
మాఱ్మెడలువడి మశకవనదంశమ్ములు మూఁగ
మాఁగంబాఱిన కొండగొఱియ ముఱుగుడు
బొందులకు .. మనుచ. 4. 37.

మాఁగాయ వి. (మావి + కాయ) ఇది మామిడి కాయలతో నొకవిధముగా తయారుచేసిన ఊరుగాయ.

(వ్యవ) మాఁగాయ ఆవకాయ-త అపథ్యము కాదు.

2 మామిడికాయ (శ. ర.).

మాఁగిలి వి. పొలము. (నిరనుస్వార మనియు మాగాణి అర్థ మనియును. శ. ర.).

కం. మాఁగిలిమాఁగిలివృక్షము, పూఁగొమ్మనుండి

పటిమము ప్రకాశింపన్, లేఁగొందమ నెమిలి పల్కెడు . క్రీడా. 51.

మాఁగిలు అ క్రి. అఁచు.

ఉ తియ్యనివింటిజోడు రతిదేవిచమంగవ నొత్తిగిల్లె
యొ, యొయ్యయ్యన వంక చక్కఁబడ నొత్తెడుఁ
జూచితె పుష్పబాణముల్, మఱ్యొం వ్రాసెఁ
జిత్తరువు మాఁగిలి మాఁగిలి చిత్రకారుఁడా,
దయ్యము గాక నీవిపుఁడానము టిట్టిభ వీని కేఁ
డగున్ .. క్రీడా. 192.

(మాఁగిలిమాఁగిలి – సావధానముగా)

మాఁగు అ క్రి (క. మాగిసు, త. మంగు) మిగులఁ బండు, కమయు

(వ్యవ ఈ మామిడిపండ్లు మాఁగినవి.

చం. ఈవనలక్ష్మి వేఁడియూ, ర్పులు వెడలించెఁ
జంపకపుఁబువ్వుల మాఁగినగాడ్పుచాలునన్
చంద్రి. 2 15.

(ఇట తడవుండు అని భావము.)

ద్వి. వాఁగువంతల నోర్చి వఱలునీరంబు, కేఁగు
నేఁదులఁ బట్టి నెడనెడ వెదకి, మాఁగు దుప్పులఁ
బట్టి మార్కొన లేక, తూఁగు కాకుల మెడఁ
దునుమ నొండొండ, మూఁగు మలూకసమూహ
భాగమున. నన. 2. 74 పొ. 12 పం.

(శ్రమచెందు అని భావము)

వి. 1 మాలిన్యము, వలువు.

ఆ. ... తొడవుల విలసిల్లు, మణులఘృణుల దెసఁ
మాఁగు విఱియ .. భా రా. యు 650.

2 శరీరమందలి నల్లపొడ.

మ. కలయు న్మాఁగును లేక పుట్టిన శుభాంగం
బద్భుతాపాదియై, వెలయన్ ..
హరి. పూ. 5. 119.

జ. మాఁగఁబాఱు, మాఁగుడు, మాఁగుడువడు, మాఁగుడువాఱు మాఁగుపాఱు, మాఁగువడు.

మాఁగుడు వి (√మాఁగు) మాలిన్యము.

కం. మెండుకొన భయము ధరణీ, మండల మదితల్ల
డిల్లె మాఁగుడు దిశలన్, నిండుకొనె నిర్జరేం
ద్రుఁడు, గుండెయ జల్లనఁగఁ జేతి కులిశము
వైచెన్ సీతావి 1. 94.

ద్వి కలుచని మొగిలులోపలఁ దోఁచుచంద్ర, కళ
కంగి మాఁగుడు గవిసి ...
ద్వి. హరిశ్చ. ఉ 2088 పం.

2 కమియుట, మిగుల నలఁగుట

మత్తకోకిల. . రథదంతి వాజిభటావళిన్, బుండు
మాఁగుడు గాఁగ నేసిరి భూ వీరధనుర్ధరుల్ .
కు సం 11. 716.

మాఁగుడువడు – మాఁగువడు అ క్రి (మాఁగుడు+ పడు) మాఁగువాఱు, మలినమగు

సీ తన శౌర్యదీప్తిచే నినబింబ మనయంబుఁ బగ
లెల్ల మాఁగుడు వడఁగఁ జేసె ...
మొ. రా బాల 19.

సీ చిఱుతకూఁకటి మున్న చిగురు వెంద్రుకలతో
మెఱసి మాఁగుడువడి మిళ్లువ్రేల, ముచ్చుట్టు
ముడిచిన ముంజితోఁగట్టిన చెలువంపు గోచి ముం
జెఱఁగు దూఁగ ... హరి. ఉ. 10 233

ద్వి. మగ్నత సడలక మాఁగుడువడక, భగ్నంబు
గాక చెప్పలు మాఱుపడక ...
పండితా దీక్షా. 61 పొ

(శ్రమఁ జెందు అని భావము.)

మాఁగుడువాఱు అ. క్రి. (మాఁగుడు + పాఱు మాయు, మలినమగు.

వ .. విక్రమవిహారంబు ముగియించి గవుసెన
బొదివిన కుసుమకోదండు వెండిజలపోఁత దళ
కుటరగ తెఱంగున మెఱుం గడంగి యుడురా
మండలంబు మాఁగుడువాఱి కానిపించె
ప్రభా 5. 57

మాఁగుపా(వా)ఱు అ. క్రి (మాఁగు + పాఱు మాఁగుపడు, మాయు, మలినమగు.

సీ. మాఁగుపాఱిన చంద్రమండలంబునుబోలె వ
నారవిందంబు వన్నె దఱుఁగ ...
ఉ. హరి. 1. 17

సీ. దనుజతేజము గని దైన్య మొందినమాడి

మర్తాండుఁ డెంతయు మాఁగుపాఱె ..
నృసిం. 2 107

మాఁగుపడు — మాఁగుడుపడు అ క్రి. (మాఁగు + పడు త మంగప్పడు), మాఁగుడువాఱు, మలినమగు

సీ సురుచిర కిరణ విస్ఫురణము డింది యెంతయు
మాఁగుపడిన మార్తాండు పగిది ..
మార్క. 1 168.

మాఁటినంగ వి (మాఁటిన + నంగ త మాదు నగై) 1 కాముకి

గీ భోగదాన ప్రతంబులు పూని యెప్డు, మకర
కేతను నర్చించు మాఁటినంగ .
కాశీ 6. 171

2 ముగ్ధ, అవిదగ్ధ

సీ. మాటాడ నేరని మాఁటినంగవు నీవు సకల
కాలంబు నో సరసిజాక్షి .. కాశీ 3. 62.

మాఁతు అ క్రి (త మాదు.) తగులముగొను

ఉ కూఁతుర నీవు పట్టి చెడుఁగూఁతలు గీఁతలు
నేర్చి కష్టులన్ మూఁతులు నాకఁ గాని ధన
మూల విటాళినిఁ జేరవైతి వీ, రోఁతకు నిన్ను
నెల్లరును రోయఁగ నీసరివారు నవ్వ నీ, కోఁతి
విటుండు నల్పువెడకోడిగముల్ గని మాఁటి
పత్తురే ఖల్లా 5. (శ. ర).

వి 1 తగులము (శ. ర.)

2 మాఁతు, చదరంగపు ఆటయందు బంటుతోఁ గాక తక్కినవానితో రాజును గట్టుట (శ ర.).

మాఁడించు — మాఁడ్చు స క్రి (√మాఁడు) మాఁడఁ జేయు, దగ్ధముచేయు.

కం మూఁడుదినంబులు తద్దయు, వాఁడి యగు
రణంబు సేసి వంశాణాగ్నిన్, మాఁడించితి
నయ్యధమునిఁ, బోఁడిమి చెడ తద్బకాఘములు
వెస విచ్చెన్. హరి. పూ 2. 180.

ద్వి .. ఆఁ వియు వీక్షించి, శాలుండు గావునఁ
బలుకెంచెఁ గాని, పోల నీతఁడు దుష్టబుద్ధిఁ రాఁ
డనుచు, నార విచారించి యంశుజాలముల
మారుతసుతుమేను మాఁడకుండయ్యె.
రం రా ఉ 91 పా 2 పం.

ద్వి ఎఱిఁగెద గాకేమి యేదఁ బోయెదవు,
మూఁడులోకంబులు ముట్టిగర్వమున, మాఁ
డించు నిన్ను నవ్వనజాక్షుఁడు, తుది
మెడిన్
రం రా యు 244 పా. 2 పం.

మాఁడు¹ అ క్రి (త మాట్టు) 1 దగ్ధమగు.

ఆ కాననంబు లెల్లఁ గాలిన నవిమిషేంద్ర, ద్రాస్త్ర
వహ్ని చెఱకు అంతపట్టు. మాఁడ మోడు
వడినమాడ్కి రూపఱెను గో, మంత పర్వతంబు
మనుజనాథ హరి ఉ 191.

ఉ నేఁడు బలంబు లెల్లఁ గొని నీవు మహోర్వులఁ
జేర్చి చిచ్చుచే, మాఁడిన కాననంబుగతి మర్కట
సైన్యము సొంపు దూల ...
భా రా యు 733., భా రా సుం. 509.

2. (ఆఁకలి మొదలగువానిచే) బాధపడు

గీ. మఱమఱ మాఁడుచు మానసం బెరియంగఁ, బట్టె
డోరెము మాకుఁ బెట్టు మనుచు ..
భాగ. 10 ఉ. 966.

3 శుష్కించు, ఎండు.

సీ. పొలసులే కాఱి ప్రేగులు మాఁడి యున్న
ప్రేతవ్రాతముల బీదతనము వాసె ...
ఉ. రా. 8 178.

సీ. సస్యముల్ మాఁడె శీర్షములఁ గాకము లాడెఁ
గండలు గురిసెఁ జీకటులు బెరసె ...
చెన్న. 5 27.

4 పాడగు, చెడు.

ఉ. నేఁడు ప్రసూతికాలమున నీవు గదాధర మద్గృ
హంబునన్, వాఁడిమితోడ నుండి యమువాకిలి
గట్టి మదీయసంతతిం, బోఁడిమితోడఁగాచి వసుఁ
బుణ్యునిఁ జేసినఁ గాక యింతలో, మాఁడిన
నేమి చేసెదవు మంత్రపునీళులు చల్లి వచ్చినే.
ఉ. హరి. 219.

కం, జడనిధిచందంబున ని, మ్మడు వొప్పఁగ నిప్పు
డేమి మాఁడెనె. శార శాం. 3. 189.

వి అడుగంటిన యన్నము, దగ్ధిక.

గీ వేఁడి యగుడాక నోరువ మాఁడు గలిగెఁ,
బలిసినది గట్టె నన్నంబు పోఁకయంత,
యొఱఁగి తుత్తాప్పు వెసఁ జల్ది మెసవ నైన,
పాప ముడిపించుకొందుఁ దపంబు లిమి
పాండు. 4 153

గీ అఱరు మాఁడనఁగ దగ్ధి, కాహ్వాయము.
ఆం భా. 2. 257.

జ మాఁడించు, మాఁడుచు

మాఁడు^{2} వి ఇంటి యొకభాగపుకప్పు (శ. ర)

మాఁడుచు(డ్చు) స క్రి (√మాఁడు^{1}) మాడించు, దగ్ధముచేయు

కం. పిఁడా వెఱపక యుండెడు, వాఁ డిక్కడ
రాముఁ డున్నవాఁ డని వినియున్, నేఁ డీ
దిక్కునుపోఁడిమి, మాఁడుతు నని యాడుగఱచి
మచ్చరిం మెచ్చన్ ..
రామా 7 246. (ర. ర. పా)

సీ లోనగ గ్లెల్ల బెల్లుగ నగ్గి కెర చేసి నెఱిమించు
సరకు లన్నియును మాఁడ్చి ...
అచ్చ. రా. సుం. 172.

గీ. వారివెనువెంట శౌర్యదుర్వారుఁ డగుచు,
నపుడు నృపబాణవితతి బ్రత్యస్తహతుఁ, గూల్చి
మాఁడ్చుచు వచ్చెఁబో గూర్మశిరుఁడు, వెలికి
లోనికి నెవఁ బాకుతలయు దాను
కళా. 2114.

మాఁతు వి చదరంగపు ఆటయందు బంటుతోఁ గాక తక్కినవానితో రాజును గట్టుట (శ. ర.).

మాకందము సం. వి. అ పుం. ఆమ్రవృక్షము, మామిడిచెట్టు.

మాకంది సం వి. ఈ. స్త్రీ. 1. ఉసిరిక, ఆమలకి (వృ వి) 2. పీతగంధము, పచ్చగంధము. 3. గంగాతీరమం దుండెడి పట్టణభేదము.

మాక్షికజము సం వి. అ. న. మయినము (రా.ని.).

మాక్షికఫలము సం వి. అ పుం నారికేళవిశేషము, ఒకజాతి కొబ్బరిచెట్టు (రా. ని.).

మాక్షికము సం విశే (అ ఈ. అ) తేనెటీఁగ నుండి వచ్చినది, లేక పుట్టినది

వి అ న 1 తేనె 2. ధాతువిశేషము, తేనెవలె నుండెడి యొకానొక జాతిగనిలోఁ బుట్టెడి ధాతువు.

(ఇవి స్వర్గమాక్షికము అని ద్వివిధము రా ని).

మాక్షికశర్కర సం వి ఆ స్త్రీ పాకము పట్టిన పంచదార (రా ని)

మాక్షికాశ్రయము సం. వి అ పుం 1. మయినము (రా ని).

మాగధ సం. వి ఆ స్త్రీ పిప్పలి (వృ వి)

మాగధము సం వి అ ఈ అ) మగధదేశసంబంధమైనది, మగధదేశమున నివసించునది, మగధదేశపుఁ బ్రజలసంబంధమైనది

వి. అ పుం. 1 సంకీర్ణజాతిభేదము, వైశ్యపురుషునకు క్షత్రియ స్త్రీయందు జనించినవారి జాతి ఈ జాతివారికి స్తోత్రపారము చేయుట వృత్తిగా నేర్పడినది,) 2. జీలకఱ్ఱ (వై. ని).

మాగధి సం వి ఈ. స్త్రీ 1. మగధదేశపు రాజు కూఁతురు. 2. మగధదేశపువారిభాష (ఇది ప్రధాన ప్రాకృత భాషలు నాలుగింటిలో నొకటి) 3 పిప్పలి (వృ వి) 4. తెల్లజీలకఱ్ఱ 5. శర్కర, పంచదార 6 మల్లివిశేషము (వృ వి). 7 ఏలాభేదము, ఒకజాతియేలకులచెట్టు

మాగధిక సం వి ఆ. స్త్రీ పిప్పలి (వృ. వి.)

మాగధుఁడు సం వి అ. పుం. 1 మగధదేశపురాజు. 2 స్తోత్రపారకుఁడు బ మగధదేశపు ప్రజలు

మాగవి సం వి. ఈ స్త్రీ. పీతకంగువు, పచ్చకొఱ్ఱ (వృ.వి.). (వై ని)

మాగాణి వి వరిపంట పెట్టెడుభూమి, పల్లపుభూమి (శ ర.).

మాగాని వి. దేశము, విలాతి (శ ర.).

మాఘము సం. వి అ పుం. 1. (చాంద్రమానమున) ఒకనెల. 2 మాఘకవి రచించిన శిశుపాలవధ కావ్యము.

మాఘవనము సం. వి. (అ. ఈ. అ.) ఇంద్రసంబంధమైనది

మాఘి సం. వి. ఈ. స్త్రీ. మాఘశుక్లపౌర్ణమాసి

మాఘుఁడు సం. వి. అ. పుం. శిశుపాలవధకావ్యము రచించిన మహాకవి

మాఘ్యము సం. వి. అ. న. కుందము, మొల్ల (వృ. వి.).

మాచేకమ్మ వి. (సం. అమాసకర్మ మాచ + అక + కమ్మ శ. ర., బ్రౌ.) స్త్రీసాజాత్యముగల నపుంసక ప్రకృతి, పోట, మగరొమ్మయి మీసములు గలిగిన ఆఁడుది శ. ర.

సీ. యతి మాచకమ్మ గోత్రాలు దీక్షాశక్తి
మగనిఁ బాసినయింతి మరునిపాలు, తీర్థవాను
లను మాంత్రికులు దాయాదులుఁ దర్కవాదు
లును గ్రోధంబుపాలు నైష. 7 158

సీ. మాచకమ్మకు నేల మౌక్తికహారంబు క్రూర
చిత్తునకు సద్గోష్ఠియేల రామలిం. 33.

సీ. మాచకమ్మ యనంగ మనుఁ బోట ...
ఆం. భా. 2 109

మాచము సం. వి. అ. పుం. మార్గము, రాజమార్గము, బాట

మాచలము సం. వి. అ. పుం. 1. మకరము, మొసలి 2 రోగము (మే. ని.

మాచలుఁడు సం. వి. అ. పుం. 1. దొంగ, చోరుఁడు, దోపుడుచేయువాఁడు. 2 వంది

మాచి — మాచిపత్రి

గీ. దళములందును మారేడు తొళసి జమ్మి, మాచి
నేరేడు వావిలి మంచివెలఁగ, దవనము జేల
పత్రి చూతంబు నారె, శస్తములు సుమ్మె
పత్రికి జనవరేణ్య భల్లా. 3. (శ. ర.).

మాచిక సం. వి. ఆ. స్త్రీ. మక్షిక (త్రి. ని.)

మాచిప(త్తిరి)త్రి వి. (సం. మాచీపత్త్రిమ్. క. మాచిపత్రి, త. మాసిప్పత్తిరి) ఒకానొకచెట్టు, దానియాకు.

గీ. మాచిపత్రియుఁ గురువేరు మరువకంబు, దవన
మును దగ్గెరయు బిల్వపత్రము లాది, యైన
పూజార్హవస్తువు లప్పుడు దెచ్చి, సతులకుఁ
గొండపొడవుగా వైచుటయును.
ఉ. ఉ. రా. 6 201.

మాచీపత్త్రిము సం. వి. అ. న. మాచిపత్త్రి (వృ. వి.).

(సాహెబు నిఘంటులోను విఘ్నేశ్వరవ్రతకల్పములోను ఈ పదము కలదు. పూర్వ నిఘంటువులందు ఈ పదము కన్పడదు. ఇంకను [illegible] శ. ర. లో మాచిపత్త్రి — [illegible] (వృ. వి.) అని కలదు. [illegible]శబ్దమునకు అర్థము కన్పడదు కాని వెంకటాద్రీయమునందు కలదు)

మాచెనపక్కె వి. మత్స్యవిశేషము (శ. ర., బ్రౌ.).

మాజలము సం. వి. అ. పుం. వి. పక్షివిశేషము

మాజుము వి. (హిం. మాజూన్) బెల్లము మొదలగువానితోఁ జేసిన మత్తుపదార్థము

కం. మును నల్లమందు మాజుము, తిని యున్నదిగాన
మేను తిమ్మిరిగొని ...
చంద్ర. వి. 3 138.

మాటంతము సం. వి. అ. పుం. లవణాపణము, ఉప్పు దుకాణము (వై. ని.).

మాట వి. (త. మాట్టమ్. మాతు తు. మాత్తం,) 1. వాక్యము

కం. పడమటియది సాగర మనియెడు తజ్ఞులమాటఁ
దక్క నేతత్పురి నగ్గడలందుఁ బరిఖ లెవ్వియొ,
జడనిధి యెయ్యదియొ తెలియశక్యమె ప్రజ
కున్ ప్రభా. 1 65.

కం. ధరఁ దమరు సత్కవుల మని, పరులు కుకవులా
నుచుఁ గృతులఁ బరిహాస మొనర్తురు గర్వమతు
లయోగ్యః పురుషో నాస్తి యనుమాట బుద్ధిఁ
దెలిసియున్. అప్ప. 1, 154.

సీ. . మాటవ వాక్యమై యొసఁగు ...
ఆం. భా. 1 111.

చం. పలుకులపొందు లేక రసభంగము సేయుచుఁ
బ్రాఁతవద్దమా, టలఁ దమ నేర్పు చూపి యొక
టన్ వ్యాప్తియం దలరింప లేక నే, పాటమును
గానియట్టిక్రమముం దమ మెచ్చుగలోక మెల్ల
న, వ్వేళఁ గొంకయుం జరఁచు కుకవు ల్దిర దుర్వి
టులట్ల చూడఁగాన్ ... నిర్వ. 1 6.

గీ చులుకఁగా గ్రామ్యజనములు పలుకునట్టి, తెనుఁ
గుమాటలు గ్రామ్యంబు లనఁగఁబడియె, వర్ణ
లోపంబు నొంది కావ్యములఁ జొరవుపరులఁ
దెగడెడచో నొప్పుఁ జాలదొంగ
అప్ప 1. 225,

సీ. మధురాక్షరము లైన మామాటలు వినంగ
నమృతాశనులు యోగ్యలనుచు నూఁగి
నైష. 2. 49.

గీ. విజితకాముల మనుమాట విడువఁ డనుచుఁ,
బల్కుగతిఁ బల్కెఁ దోఁటలఁ జిల్కగములు
విక్ర. 5. 11.

3. సందేశము, వార్త

గీ. ... కృష్ణుఁ జూచి నన్నమరవిభుఁడు, పనిచె నీ
కొక్క మాట చెప్పంగ ననియె ...
ప్రభా. 2. 16.

4, విషయము, సంగతి.

వ. ... ఏ నాప్తుఁడఁ గావున నొక్కమాట యడి
గిన బ్రాహ్మణజాతి స్వభావసులభం బైన చాప
లంబుఁ జూచి హెచ్చు గుండాడం బనిలేదు రహ
స్యంబు కాకుండెనేనిం జెప్పుము ...
హర 4. 22.

గీ. కినిసి వాకిటివా రడ్డగించుకతన, నేను విచ్చిన
మాట దేవేంద్రుతోడఁ, దెలుపు మని యొత
వేఁడినఁ దెలుపరైరి ...
కువల. 4. 61, కళా, 3. 38.

5. హితోక్తి

ఉ ఓట యొకింతయేనియు సుయోధనుచిత్తము
నందు లేదు నీ, మాటలఁ బోవునే దురభి
మానము యెక్కుడు పూనుఁ గాక...
భా॰ ఉద్యో. 3. 104.

కం. ఈమెయి మెచ్చము సేసిన, నామేరుమహాద్రి
యంత యర్థం బైనన్, వే మొదలికి మోసం
బగు, మామాటలు విని తదుద్యముం బుడుగు
మనన్ .. విక్ర. 2. 167.

వ. అని యనేక ప్రకారంబుల బోధించిన తల్లి
మాటలు చెవులు సోఁకనీక . కాశీ. 4. 98.

6 చరిత్ర, కథ

కం జీమూతవాహనుం డొక, పామునకై విహగ
పతికిఁ బ్రాణము లిఁడే, యామాట సూర్య చం
ద్రులు, భూమియుఁ గలకాల మెల్ల బుధులు
వొగడఁగన్, చిత్రభా 5. 204.

సీ. చాటక పోఁజమీ చాలఁ బ్రోవక యున్న
నాఁటి వ్రేపల్లెలో ఆఁటిమాట
సిం నార 43

గీ అవని మర్యాద దప్పని యతనిపత్ని, యనక
మణి మోహా మెసఁగఁగ నభ్రగంగ, వెడలనీక
మహాజటావిపినమునను, మాట లేదొ ధరిత్రి
నీ మాట లేదొ శశాం. 5. 100.

7 నింద, నిందావాక్యము.

ఉ .... ఆ నృపతిపాలికిఁ బోయెదవేమొ పొమ్ము
నీ, యిచ్చకు వచ్చినట్లు రమియింపు మొకా
నొకమాట పుట్టినన్, నెచ్చెలి లేదు బంతియను
నేర్పున దిద్దుకొనఁగఁ జాలినన్
శుక 2. 97.

ఉ ఇంత ప్రయోజనంబు తమ నేలిన యేలిక చోళ
ధారుణి, కాంతునకున్ సవిస్తరముగా వినిపింపక
నే నహంక్రియా, వంతుఁడ నై గణించి తగువై
పువఁ దీర్ప నతండు విన్న నా, కెంతయు మాట
వచ్చు నని యెన్నిక నయ్యధికారి గ్రక్కునన్.
విప్ర 5. 48.

గీ చిన్నవాఁడును బ్రియు నొక చిన్నమంతమాట
యాడిన విని తాపమగ్న పగుచు ..
కళా. 4. 128.

8. వాగ్దండము, తిట్టు

ఉ. .. అతఁ డర్జును డీమె సుభద్ర వీరఁ బో, నిచ్చినమాట వచ్చు బల కృష్ణులచేత నటంచుఁ దారు తా, రెవ్వరికై పృథుశ్రవసుఁ డేలిక గాఁ గల ప్రోలికావరుల్. విజ. వి 3 140

ఆ మాట బడఁగ వలదు మౌనివ్రతంబున, నునికి దక్క నీతి యొండులేదు ...
దశకు. 11 105.

చం అల ధరణీసురేశ్వరుఁడు నవ్విట కంటకితఁ బెక్కుఁ భంగుల నిట మాటలం బడి దిగుల్బడిఁ దోఁపఁగ ... విప్ర 4 62

9. వివాదము

రగడ. మనము మనమునఁ గోరి చెలులకు మాట మాటలు వచ్చు గోఁగున ... వసు. 8. 149,

సీ కలికికోయిల గళగ్రహము సేయకమున్న రాచిల్క మాటకు రాకమున్న ...
వసు 4 25

రగడ మాటకు మూరక మాటకు వత్తురె . .
యయా. 4 25

10. లోకోక్తి.

గీ. మొనసి హిత మాచరించిన ముండముక్కు, కోఁత పడె ననుమాటయె గోచరించె .
కాశీ 6 225

కం. మానవతీ మగవాఁడో, మానో యను మాట నేఁటి మాటయె చెపుమా హర. 3. 100

11. సూక్తి, ఆర్యోక్తి.

చం .... అయ్యవస్థ యుచితమే కదా విపది ధైర్య మనం బనుమాట యింతకున్.. ఆము. 5 99.

12. శాస్త్రయుక్తి

ఆ మనసు చల్లఁబడక మాట వెన్నాడిన, ముక్తి గాదు వాదశక్తి గాని, మనసె కారణంబు మఱి బంధమునకు మో, క్షమున కనుచుఁ దెలుపుఁ జదువు వినుము. కవిరా 1. 157.

13. ఆజ్ఞ.

ది. చెలువ చిలుకలు నీమాట సేయుఁగాక . .
కవిక 3 164.

14. ప్రతిజ్ఞ; ప్రతిజ్ఞావచనము

కం మఱుతురె యాడినమాటలు, పిఱుతని పోఁడగునె మీకు బెదరక యెదురై, తఱుముఁడు భీష్ముని గీష్ముని, నెఱుఁగరె మున్నేను గలుగ నేలా వెఱవన్. భార భీష్మ. 2. 150

గీ. అనుచుఁ దా నన్నమాటఁ జేకొని తడయక, ఘనభుజుఁడు సుమిత్రానందనుఁడు జిష్ణుఁ, డరిఁ గణము గుటువడ సేయన్
రాఘవ 4. 169

15 ప్రార్థన.

గీ . జన్నెంపుఁగూటి దొంగ, మాటకయి మేను పూనినమేటి వేల్పు ... సీలా. 3. 51

మాటమాత్ర 1 నిమేషము, రెప్పపాటు కాలము

చం. సురల జయించి దేవపురి చూఱలు పట్టి సమస్త లోకముల్, పొరిఁబొరి నేర్చు నయ్యసుర పుంగవకోటుల మాటమాత్రలో, శరముల పాలుచేసి దివిషద్వరు లెల్ల నుతింపఁ బొల్చునా, హరికిని మీకు హస్తిమశకాంతర మారసి చూడ నెమ్మెయిన్ చిత్రభా 6 63.

2 అనాయాసము,

గీ. తోయజాతుండు బాహాచతుష్టయమున, మాట మాత్రనె మోయఁడే మందరాద్రి ...
హర 6 48.

మాటయిచ్చు — వాగ్దానముచేయు.

మ. కనుఁగొన్నంతనె యాదరించి తను లంకా రాజ్యపట్టాభిషిక్తునిఁ గావింపఁగ మాట యిచ్చి కృపఁ గాకుత్స్థుండు మన్నింపఁగా .
రామా 7 201

మాటలమంచి — మాటలయందు మాత్రమే మంచితనము గలది, పనులందు చెడ్డది.

ద్వి. పాపజాతులు విసపరులు వెడ్డరులు. మాటల మంచులు మందులమార్లు ... వన్నెకత్తెలు వారవనితలు ... పండితా. పురా 116 పా.

మాటలో — రెప్పపాటు కాలములో, నిమిషములో.

గీ ... తొవలుసూడు, తత్తడుల కని మాటలో దచ్చికడలఁ, బలచి క్రమ్మఱు నచటి బాజా తుటుములు ... నీలా 1 34.

మాటలోనివాఁడు – చెప్పినట్టు చేయువాఁడు

గీ. ఇంక శశాంకవదన, మంజువాణియు నేను
నీమాటలోని, వారి మైత్రిమి మాకు నేదారి నడు
వఁజేయునో యట్టు నడిపింపు పలుకు లేల
కువల. 4. 46

(వ్యవహారములోని ప్రయోగవిశేషములు)

1 వాఁడు మాటలో వచ్చెను
2 బ్రహ్మవిద్య తెలిసికొనుట మాటలా
3 ఎంతమాట
4 చాలకాలమునుండి వారిద్దఱకును మాటలు లేవు.
5 మన యిద్దఱకును నొకబండి మాటాడుము
6 వాఁడు నన్నడ్డమైన మాట లాడెను
7 ఈ యూరిలో వానిమాట కెదురు లేదు.
8. ఈ పద్యమున కర్థము చెప్పితివా నీవు పండితుఁడ వన్నమాటే.
9. అదే మన్నమాట?
10 నీకు పెండ్లికూఁతును మాటాడెదను.
11. నేను మాటవరుస కట్లంటిని.
12. అనవసరముగ మాటలు మిగులకుము
13. అబ్బాయీ! మాట.
14. ఇంక నాలస్యము చేసితివా మాట దక్కదు
15. మాట జారిన తరువాత ఏమనుకొనిన ఏమి లాభము!
16. నిన్నటిసభలో వారిద్దఱకును మాట మాట వచ్చినది.
17. నే నిప్పుడే వానికి మాటయిచ్చితిని.
18. మాటలు ముదరనీయకుము.

జ మాటకాఁడు, మాటకారి, మాటపట్టు, మాటపడు, మాటమోచు, మాటమోపరి, మాటలబోటి, మాటలమారి, మాటలమిటారి, మాటలాట, మాటవాసి, మాటవెట్టు, మాటాడు.

మాటకాఁడు విశ. (మాట + కాఁడు. త. మాట్టుక్కారన్, క. మాతుగార) సభయందు భయములేక మాటలాడువాఁడు. వక్త (శ. ర.)

మాటకారి విశ. (మాట + కారి, క. మాతాళి) వాగ్మి, చక్కఁగా మాటలాడువాఁడు.

వ. .. ఘటపుటనైనకూలంకషచాటువుల మాట
కారితనంబు మెఱసి. మనుచ. 5. 101.

చ. నిగమం మాటకారి నయధన్య పదార్థముపట్ల
మిక్కిలి, న్దెగువరి కంతుకేళి గడిదేఱినజాణ
నిరం. 2 34

మాటపట్టు వి. (మాట+పట్టు) 1 మాటలయందు పట్టుదల, వాక్కునందభినివేశము.

కం. బలహీనికిఁ జిత్తమునం, గలఁగంబడి మాటపట్టు
గలరా జయ్యుం, దల వంచి యుండెఁ గేసరి
బలుల కసాధ్యములు లేవుగద లోకమునన్
వేం. పంచ. 1 528.

2 వాగవలంబనము, మాట ఆసరా

మ. అవనీనాయక వీని దుష్టమృగచోరాద్యాపద
ల్పొందనీక విమర్శింపుచు నెల్లప్రొద్దుదయతోఁ
గాపాడుచుండన్ వివ, స్త్రవికార స్థితి లేక
నాకడ వసించన్ మాటపట్టిచ్చె దే,ని వినోదం
బుల జోడు వాయక వుడు న్నితోడఁ గ్రీడించె
దన్. కవిరా. 5. 154.

3. ఒట్టు. శపథము

ఆ. బిగియఁ బట్టి యొందు బెణఁకినీ కడిగె నే,
యర్థ మిందుఁ గలదొ యనుతలఁపున, జడియఁ
కదియఁ జత్తు సరిపోదు మాటపట్టీక చెప్ప
ననుచు వీఁక నుండె ...
ప్రభా. 4. 9., ప్రభా 4. 31.

మాటపడు అ. క్రి. (మాట+పడు) నిందపొందు.

కం. నీమాట నమ్మి పోయిన, నామోసముఁ జెప్ప
నేల నక్కిఁరునిచే, నే మాటపడ్డదుఃఖము, ఱామ
వ్యథ కొలఁదిగాదు సద్భక్తనిధీ ..
కాళ. 3. 163.

మాటమోచు అ. క్రి. (మాట+ మోచు) నిందపాలగు.

సీ. వాణియే మితసూక్తి వదలదు తలవాకిలి నిజేశు
మాట మోచె ననఁ జేసె ... వసు. 1. 36.

సీ. అప్పుపా లైనకుబ్జాబ్జంబురుచి యొంత మాట

మోచినహంసతేట యొంత. నరస 1. 67

మాటమోపరి విశ. (√మాట.) 1. అపవాదములు పుట్టించువాఁడు వార్తాహారుఁడు

సీ మాటమోపరు తౌట మది నెన్నఁగా నైతి నిల
విజాతుల రౌట నెఱుఁగ నైతి, మందవర్తను
తౌట మది గనుఁగొనవైతి మానసోన్నతు
తౌటఁ గాన నైతి . చంద్రా 4 59.

(రెండర్థముల కిదియే యుదాహరణము)

మాటలబోటి వి (√మాట) సరస్వతి

ఉ .. మాటలబోటికి నవ్విరించికిన్ బొందికలం
దెడాటములు బుట్టిన మాన్తును వారు మెచ్చఁ
గన్ .... అహ 3 7

మాటలమారి విశ (√మాట) వాచాటుఁడు, వద రుఁబోతు

గీ వెలయు మాటలమారి నాఁ బ్రేలువాఁడు, వాఁగ
నాచాటుఁ డై యొప్పు నాగభూష.
ఆం భా 3 11.

మాటలమిటారి వి (√మాట) సరస్వతి

గీ. మాటలమిటారి గారాపుమనుమరాలు, చిన్ని
పాయానఁ జెన్నొందు చున్న వేళ ...
సమీరం. 1 190

మాటలాట వి (√మాటలాడు) ముచ్చటింపు, ప్రసంగము

ఆ నేలఁ గూలి మ్రానువోలె ని ట్టున్నయి, ప్కాప
కర్మగుఱిచి పాడితెలుఁగు, తేటపడఁగ మాట
లాట దా నేల మీ, రెక్కుఁ డరదముల మహే
శులార భార. శల్య 2 323.

మాటవాసి వి. (√మాట) కీర్త్యాధిక్యము ?

సీ. నెఱిజీవనము లేక నింగిపై భ్రమయించు
మత్స్యంబు దునుముచే మాటవాసి ..
నాస 5 172.

మ. రతికి న్భారతికి న్వినోదకథలం బ్రాగల్భ్యమున్
జూపి త, త్పతులం గూరిచి మాటవాసి గనుబెద్ద
ల్గారె మీవారలు ... విజ. వి 2. 184

మాటవెట్టు స. క్రి (మాట+పెట్టు) సంభాషించు, మాటాడు

సీ ఉష్ట్రఖరగోహయంబులయందులో నొక్కటి
చంద మొందె

గీ . యడఁగి యున్నాడు వధియించు టను
చితంబు వాని నని పల్కె నటు సేయువాఁడ
గాను, మాటవెట్టుడుఁ గస్పచో మాననీయ,
వాక్య యని వీడుకొనియె నవ్వాసవుండు
భా. శాం. 4. 287.

మా(టలా)టాడు స క్రి. మాట + ఆడు త మట్టుమాడు, క. మాతారు. పలుకు, వచించు.) (వ్యవ) చూడు ' వాఁ డెన్ని మాటలు మాటా డెనో '

సీ. కర్ణికారముఁ బోడగన్న మాటాడదు ఇంద
వారముమీఁదు జేర్చ దూర్చు .
విక్ర 1. 133

సీ. కొసరి వావిలిఁ గొండగోఁగును వనిపించె
మూర్కొని మాటాడి ముదిత యొర్తు ..
యయా. 4 19.

గీ మదవతీమణి రాలతో మాటలాడుఁ, గదవె
నివ్వెఱువ మెఱుంగు గబ్బికులుకు, టిఱుకు
సిబ్బెపు గుబ్బపాలిండ్లు దెలియ, నీవు మాటాడ
కుండెడి దేమి చెపుమ సారంగ 2. 209.

(ఇట రాలతో మాటలాడు అనునది ఔపమ్య ద్యోతకము)

గీ అమరు నవ్వీట వన్నపూర్ణాభిధాన, మదన
మాయా మహాస్థాన మంత్రసాని, దానితో
మాటలాడి చూతము విచార, మేల యని.
శుక. 1 429.

2 ప్రసంగించు

శా. .... విశి, ష్టాద్వైతంబును దేటగాఁ దెలుప
మాటాడెన్ బ్రమాణంబులన్ ...
ఆము. 3 9.

3 నిష్ఠురములాడు.

గీ. వెనుక నిటువలె నటువలె ననుచు నన్ను, మాట
లాడిన వినను ముమ్మాటి కిదిగో, యెఱుఁగఁ
జెప్పితి ... దశా. 2 344.

4 (కార్యములను) ఆలోచనము చేయు

గీ. జిష్ణుతో మాటలాడ పోఁజీబు వనుతు, శౌం
డిప్పనృపాల బాహాసి నిహాతు, తైవ యల
హిందుఖాన సేనాధిపతులు, సింధు సురపట్టణము
చెంత దండువిడిసి . . కుమా. 1. 83

5 వ్యతిరేకముగాఁ జెప్పు.

(ఈ యర్థమందు తఱచు వ్యతిరేకరూపములే కన్ప
ట్టుచున్నవి.)

వ .. తగవు దప్పక చెప్పెదేని గొన్నిమాటలడి
గెదము. మాటలాడక విచారించి యుత్తరం
బిమ్ము నైష 8. 55

(వ్యవ.) పెద్దలు చెప్పినదానికి నీవు మాటాడకు.
దీనిని వారు కాదన్న నేను మాటాడెదను

మాటికి అవ్య. (దే (దీని యామ్రేడితరూపము మాటిమాటికి, మాటికిమాటికి) ముహురర్థకము, అడుగడుగునకు.

కం వీటి పటుఘోటకనిరా, ఘాటత్వం కోడిపూరి
గఱచు హారిణముల్, మాటికినిఁ దదారోహకుఁ
డౌడం బవమానుఁ డోడు టబ్బురమగునే ..
కవిజ 1 8.

చం బడలిక నూడు నచ్చిలువ ప్రగ్గముల స్రవి
యాజ్ఞ,మాటికిన్ ముడియిడఁ బిచ్చుకుంటు
రథము న్నిలువన్ ... ఆము. 2. 49.

గీ వెండి మాటికి దిరుగ నా వెలయును బున.
రర్థముగ ... ఆం. భా 2. 69.

ఉ. .. పాఁపజందెములమేటికి బత్తిని మాటి
మాటికిన్ .. నీలా. 1. 7.

సీ. మాటిమాటికిఁ గూర్మి మాటు సేసెద నన్నఁ
బై కొన్న వలవంత బయలువఱచు ..
విక్ర 1. 129.

ఉ. .. ఘూరహాసండము జాజకట్టుగా, మట్టుచు
ఘుర్ఘురధ్వనుల మాటికిమాటికి దిక్కుటంబలన్,
ఘట్టన చేయుచున్ వెడదకన్నుల నిప్పులు వెళ్లఁ
గ్రాయుచున్ ...
హం. 7. 44., నీలా 1. 28.

మాటు¹ వి జా. తూరి, తడవ.

ఉదా ఒకమాటికి, ముమ్మాటికి, మాటికి, (దీనికి
కొన్ని విభక్తులయందే ప్రయోగము కన్పడు
చున్నది)

కం ఘనతరనైశతమం బొకొ, యనఁగ ఘనాఘన
తమిస్ర మవిరళమై క,ప్పిన జనులకు వస్తువిభా
సన మొక్కొకమాటు కలిగె వైద్యుతరుచులన్.
భార అర. 4. 136

ఉ మాటలు పెక్కు లాడి యనుమానము లేక
సభం గడంగి ప,ల్మాటుఁ బరాభవించితిఁ జలం
బునఁ బాండవకోటి కెప్పుడుం,జేటుదలంచి ...
భార భీష్మ 3 449.

గీ మందరాద్రులు రెండొకమాటు పడిన, కొలఁది
కగ్గమగుగ బిట్టు గలఁగు జలధి, పోల్కి రామ
కృష్ణాపాతభూరివేగ, సంక్షుభిత మయ్యెఁ బార్థి
వసైన్య మెల్ల. హరి. ఉ. 1 96

(ఒకమాటు – ఒకసమయమున అని భావము)

కం ప,ల్మాటును చెడమఱి చూచుచు . .
వశకు. 3. 120.

దండకము. ... సత్యంబు సత్యంబు సత్యంబు
ముమ్మాటికిన్ ... కాశీ. 7 202.

మ . నీళ్ల న్ముంచినం బాల ముం, చిన నీవేమఱి
యొం డెఱుంగ నిదియే సిద్ధంబు ముమ్మాటి
కిన్ ... దశా. 2 340.

మాటు² స క్రి. (త. మాట్టు) మఱుఁగుపఱుచు.

శా. ఆ లీలావతిమానసం బెఱిఁగి యాహారిద్ర
వర్ణంబు స,వ్యాలోకంబున మాటు శంకరుఁడు
కావ్యస్వామినిం బ్రోవుతన్ ...
ఘటికా. 1 3.

గీ. రూపకాతిశయోక్తి పేర్చునుపమాన, మాత్ర
ము వచించి వర్ణ్యంబు మాటి రేని, నల్లదౌడ
కవఁ గ్రొవ్వాఁడి నారసములు, వెలువడు
ననంగ అక్ష్య మౌనలిక నేత్ర ...
చంద్రాలోకము 33

సీ పతి చన్నదిక్కు తప్పక చూచి యఱచుఁ గాం

తుని మాటి తేలని దూలుకరణి
హ న. 4 7, నీలా 1 60.

2. అణఁగఁద్రొక్కు

చం జలనిధిలోన దూఁటి రక్కసునియంగము
గీటి బలీంద్రునిన్ రసా, తలమున మాటి పార్థి
వకదంబముఁ గూల్చినమేటి రామ నా, తలఁ
పున మాఁటి రాఁగదవె దా శ. 33

3. అంటించు

చం, జలనిధిలోన దూఁటి కులశైలము మీటి ధరిత్రిఁ
గొమ్మునం, దలవడ మాటి ..
దా. శ 33

4 (కన్నములు) లేకుండ బాగుచేయు

(వ్యావ) ఈ పనివాఁడు చెంబులు గిన్నెలు చక్కఁగ మాటును

5 పాడుచేయు

సీ మకరందముల నేల మాటెదరే సదాళి నిరా
కరణప్రవృత్తిఁ బెనుపరాదు
బిల్హ 2 17

6. కలిగించు.

ఉ పచ్చ వసంతకాలము రుమాంపుఁ దేనె పసిండి
నీరునన్, బచ్చెన మాటి తేఁటి నిసుపౌజులఁ
దీరుగ వ్రాసి యున్నయా, పచ్చని విల్లు వంచి
సుమబాణుఁడు . సుద 2 45.

అ. క్రి మఱుఁగుపడు

(చూ మాటుకొను అ క్రి)

వి. 1. మఱుఁగు, చాటు.

సీ . గుప్తనివాస మొండె, మాడువుమీఁ దొండె
మాటు లేని యరణ్యాల మొండె మంత్ర విధా
నమునకు, నర్హ ముల్ .
భార. ఆశ్ర 1. 58.

ఉ మానుష భావ మిట్లొకఁడు మా టిడి లోక
హితం బొనర్పఁగా, బూనిన నీమహామహిమ
బుద్ధిఁ దలంపక .. హరి. పూ. 7 44.

(మాటిడు — మఱుఁగుపఱుచు)

సీ. మాటుగా వైచిన మాంజిష్ఠతెర యెత్తి పంజు
మంచము డిగ్గె మంజుఘోష . .
హరి. 7. 137., విక్ర. 2 185.

2 వేటకాఁడు దాగకొనుటకు ఏర్పఱచిన పల్లము,
తె. మొ.

ద్వి ఉరుశక్తి మాటున నుండి వేయుదురు, పరికింప
దీనఁ బాపము లేదు నాకు ..
రం రా కిష్కిం 21 - పా 6 పం

వ. .. ఎదురుమాటులు గాకుండ నుండి చెవరి
పొరి దెమవులం బఱకుండ .
మనువ 4 .7.

3 ఛత్రము.

గీ నవకములు దేసు తొలిజవ్వనంబు మాట , కమ
లనాళంబు జోగరి గండబిండు, వెఱయ
నెవ్వాఁడు విలసిల్లు విశ్వవినుత, శౌర్య డగు
నట్టి మదనుని సన్నుతింతు. గంధ 1.6

4 అతుకు

(వ్యావ) వ్రాఁతచెంబులకు మాటు వేసి క్రొత్త
వని యమ్ముచున్నారు

గీ. కడఁగి కోదండధరుఁ డేయఁ గదనభూమిఁ, గరి
హయానీక భటకోటి దరతరంబ, నెఱయ సాయ
కములు దాఁకి గఱులు దోఁచె, మద్దికాయలు
మా టిడ్డమాడ్కి వోలె. కు సం 11. 728.

5. రక్షణస్థానము

సీ. దాతలకును జోటు ధర్మాత్ములకుఁ జాటు దళు
కొత్తు వారకాంతలకు మాటు ..

గీ. .. బిక్కనవోలు పట్టణవరంబు . .
శివధ 1, 16.

విశే. 1. రక్షకము, రక్షకుఁడు

ఉ. ఎప్పుడు నెయ్యెడం బొదివి యుందఱుకుం దగ
కంటకిన్, జెప్పయుఁ బోలె మాటయి
నెఱిం బను లాఁకసి యొజ్జ చాడ్పునం, జెప్పు
చు .. భార. ఉద్యో . 114.

2. అడ్డగించునది, నిరోధకము.

ద్వి పస మించు సన్నపుఁ బట్టెనామములు,
మఱియు నూరుపులకు మాటుగా నసులఁ, జెలు
వారఁ జుట్టిన జిలుఁగు పాగయును ...
ద్వి పరమ. 4. 317.

జ. మాటుకొను, మాటుచేయు, మాటుపడు, మాటుపఱుచు, మాటుమడఁగు, మాటువెట్టు.

మాటుకొను స. క్రి. (√మాటు²) మఱుఁగు వెట్టుకొను, తిరోహితము గావించు.

వ ... కొందఱు కరిముఖ్యుల వాతెఱలు మాటు
కొని తగ్గి .. ప్రబంధ. 605.

మ. .. క్రేద్దిమ్ములన్, ఘనపక్షో రుహపాళి మాటు
కొనుచున్ గాసారమున్ జొచ్చినన్ . .
ఉ రా. 6 78.

సీ అలరారుసిరిఁ దవయదుగునఁ గూర్చి గట్టిగ నీగి
చేయి మాటి కొనఁడేని ... వసు. 1. 84.

(ఇట ముడుచుకొను అని భావము)

ఉ. .. రాచసొ,మ్మెచ్చటనైన నిత్యశుచి వృత్తులు
మాటికొనంగ నేర్తురే ... వసు 6. 76.

అ క్రి అణఁగియుండు.

సీ శైల పక్షోజముల్ ఝురఘర్మమునఁ దోఁగి
మబ్బువన్నియపైటఁ మాటుకొనఁగ ...
దశా 3. 204.

మాటు(సే)చేయు స క్రి (మాటు² + చేయు) మఱుఁగుపఱచు.

గీ మఱి కులాచారవర్తన మాటుచేసి, పరగు పిత్ర
ర్థములు దాని పాలుచేసి,సాధులక్షణ గుణవృత్తిఁ
జాలు చేసి, లోల లోచనపసఁ జెంది లోలుఁ
డయ్యె భాగ. 6 105.

సీ మాటిమాటికిఁ గూర్మి మటుసేనెద నన్నుఁ
బైకొన్న వలవంత బయలువఱచు . .
విక్ర. 1 129.

మాడుప(వ)డు అ. క్రి (మాటు² + పడు. త. మాఱ్ఱప్పడు.) మఱుగుఁపడు.

గీ. గాదమున మాటుపడి యున్న కాయవోలె ...
విక్ర. 4. 60.

మాటుపఱుచు స క్రి. (√మాటుపడు) మఱుఁగు పఱచు.

వ. ... గంధకారులు ... పిష్టాతకంబు నభోమండ
లికిఁ జండాతకంబై చండకిరణంబుల మాటు
పఱుప ... ఆము. 4. 55.

మాటుమడ(ఙ)ఁగు అ. క్రి (√మాటు². త. మాఱ్ఱుమడంగు) మాటునమడఁగు, గృహాదులలో నణఁగియుండు.

కం చిటుకనక మాటుమడఁగిన పుటభేదనవీథివరసి
పొలఁతుక తలవా, కిటికడ నోవిటకంటకి,
విటకంటకి తలుపు తీయవే యని పలుకన్ ..
విప్ర. 4. 57.

(జనసంచారము లేకుండు అని భావము)

గీ అంతటను గేళవుం డూరియలబలంబు, బట్ట
పడఁ జూచుకొని మాటుమణిగె ననుచుఁ, గటిక
చీకటి నెఱనేస్తకాఁడు దాను,ధృతి యొసంగఁగ
దాని మందిరముఁ జేరి. శుక. 2 189

మాటువెట్టు స. క్రి (మాట²+ పెట్టు) దాఁచు, మఱుఁగుపఱచు.

గీ కొంతయును మాటువెట్టక కోమలాంగి మునికి
విన్నప మొనరించె మునికి మునికి ...
పి. శకుం. 4 15.

మాఠరుఁడు సం. వి అ పుం 1. వ్యాసుఁడు. 2. బ్రాహ్మణుఁడు. 3 శౌండికుఁడు, కల్లమ్ము వాఁడు. 4. సూర్యునిపరివారగణములో నొకఁడు.

మాఠి సం. వి. ఈ. స్త్రీ కవచము (హలా. ని, వై ని.).

మాడ వి. (త. మాడై) 1 అరవరా, అర్ధదీనారము.

కం జనపతి గిరాతులకు నిం, డని పనిచెను వేయు
మాడ లాత్మసచివులన్ ...
భార. అను 2. 268.

సీ. అర్ధదీనారాఖ్య యడరు మాడ యనవ్వరా యన
దీనారమై యొసఁగు . .
అం. భా. 2. 273.

గీ పసిఁడిమాడలు పదివేలు పణము గాఁగ, నొడ్డె
నొడ్డిన నాడి యత్యుద్ధతుండు, గెలిచె వైదర్భుఁ
డతని నయ్యాలముచిత్తుఁ, డోడె నంతపసిండియ
యొడ్డె మఱియు . . హరి. ఉ. 8. 231.

గీ. కోడలా యింక బంగరుగోడ లేల, మేడ లేఁటికి

రతనంపులాడ లేల, మాడ లేటికి బలు రాచజాడ
లేల, వాడలో నీవు ద్రిమ్మర నోడి చనిన
అచ్చరా. అయో 97.

(ఈ క్రింది ప్రయోగములందు దీని బహువచన రూపము "మాళ్లు" గాఁ గానవచ్చుచున్నది)

కం. విలసితబహువైభవముల, నలరుచు నాగవలిఁ
జేసి యఖిలార్థజనం,బులకు వరహాలు మాళ్ళ,
చ్చలవిడిఁ బచ్చడము లిచ్చె జనవరుఁ డంతన్
కృష్ణ 4 127.

కం. కనుఁగొంటి నిదె నిధానము, గనుఁగొన నొక
మాళ్లబిందె గలిగెఁ గదా యే, మనవచ్చు దైవ
యత్నం, బని తలఁచుచు మోహవశత నవ్యగ్ర
మతిన్ ... శుక. 1 406

2 పణదశకము, పదిరూకలు

గీ . పణము రూక, యనఁగఁ జెన్నొందుఁ బణ
దశకాఖ్య చెల్లు, మాడ యనినట్టి పేరుచే ...
ఆం భా 2 272.

కం. మాడెత్తుమాట యొవ్వరి, నాడఁడు సత్యంబు
వీడనాడఁడు ... సారంగ. 1. 56

(మాడెత్తు — కొంచెము.)

మాడపట్టు వి. బ్రహ్మరంధ్రము, నోడు (శ ర).
(వ్యవ) వానికి మాడపట్టున పెద్దదెబ్బ తగిలినది

మాడము సం వి అ. పుం ఒకజాతిచెట్టు.

మాడి[1] వి కారుకొల్లి, కలిగొట్టు (వృ.వి).
(బ మాడులు, మాళులు, మాళ్లు)

వ .. తాళ్ల మాళ్లఁ జంద్రడల నుంద్రడల వెలఁగల
ముఃగల . పి. శకుం. 2. 14

మాడి[2] వి వనకుళుత్థము, అడవిఉలవ (వృ.వి)

గీ. ... తప్పెట కారుకొల్లి, మాడి యనఁగ వనకుళుత్థ
మగు .. ఆం భా 2 58.

సీ తలుపుదూలము కొట్టములు సోగరాగాఁడి
మచ్చు ముంగిట రెండు రచ్చమ్రాఁకు, లీను
గోడిగె వేగు రింటిబిడ్డలు మాళ్లతార్పులు నూబ
పాఁతఱలఁ గొలుచు ..
వేం. పంచ. 4. 416

మాడి[3] వి. (క. మాడి, బ. మాడులు, మాళులు, మాళ్లు) వాహనము.

ఉ ఉంగరముల్ దుకూలములు నొత్తులుఁ జీరలు
మాళ్లు జాలవా, పొంగళ్లు చెమ్కు చౌకటుల
పోగులు కుండలముల్ మురుఁగులున్, ఒంగరు
వ్రాఁతపట్టికలఁ బాటలురా మొలకట్టుదామె
తుల్, సంగడివిప్రకోటులకు సమ్మనివాటుల
కిచ్చె నచ్చటన్ ... శ్రీరం మా 9 6.

మాడికి — మాడిక్క
(ఇది దేనితోనైనఁ జేరి ప్రయోగింపఁబడును గాని వేఱుగాఁ బ్రయోగింపఁబడదు శ ర)

మాడుపు(డ్పు) వి. వృక్షవిశేషము
(పంగలకట్టువంటి దీనియాకులతో [illegible] కట్టుదురు.

గీ. మాడ్పు చిటికొక్క సీకాయ మద్ర తొఱ్ఱ,
వెలఁగ పాఁకుడు పల్లేరు ములక వేము ..
హంస 4 9.

మాడువిల్లు వి (మాడువు + ఇల్లు) మేడ డాబా.

కం. ఆమాడువిండ్లతుదిఁ గల, శామలమణు లభ్ర
మార్గమడరి ... కు సం 7. 945.

మాడు(గు)వు వి. (త. మాళిగై)

1 హర్మ్యము

గీ కడురయంబునఁ జనునొకకాంతఁ గాంచి, తన్వి
యెటఁ బోయె దెవ్వరిదాన వనిన, మగువ
యూరక చని యొక్కమాడు వెక్కె.
టయును.. మార్క. 2. 298.

చం. ... వియచ్చరాంగనల్, మగుడుట చూచి
నవ్వుదురు మాడువులందు రమించు దంపతుల్..
కు. సం. 7. 948.

2. సౌధభేదము, ఒకవిధమగుమేడ, డాబా.

సీ. ... గుప్తనివాస మొండె, మాడువుమీఁ దొండె
మాటు లేనియరణ్యతల మొండె మంత్రవిధాన
మునకు, నర్హముల్ ...
భార. ఆశ్ర. 1. 58.

సీ. మాడుగు మాడువు మాలె యం చనఁగను
ప్రాసాదభేద మై పరగుచుండు ...
ఆం. భా. 2. 19.

మత్తకోకిల. వేడుకన్ దగఁ గన్యకల్ దమ వీథు
లం బొరిం బైనయా, మేడమాడువు లెక్కి
చూచుచు .. పాడుచున్ దమలోన నిట్లని
పల్కి రప్పుడు ప్రీతితోన్, పీర. 6 156.

ద్వి. మాడువుల్ పరికించి మణిమయంబైన, మేడ
లవాడల మిగులఁ జెన్నైన, మంత్రుల యిండ్లు
సామంతుల యిండ్లు ..
రం రా సుం. 242 పా. 17 పం

2 సౌధము, మేడ.

గీ. పల్లపొల్లు నొకపర్య మల్లుఁ గాని, తవిలి కృతి
చెప్పఁ గలఁడె కాకవి తృణాంకు, దములు
నైకొని యొకకులాయము ఘటించుఁ, గాని
గిజిగాఁడు మాడువు గట్టఁ గలదె.
వి. న 1. 13.

మ. త్రిదశోద్యానము దాయు మాడువులపైఁ
గ్రీడించుపూఁబోండ్లకున్ . ఉ రా. 1. 62.

చం. ... అలవై జయంతముఁ జలంబున గెల్వఁగ
దలఁచితంబులై, నిలిచినయట్లు మాడువు లనే
కము లుల్లసిలుం బురంబునన్ ...
ఆము. 1 52.

మాడెము వి 1. (ఇప్పుడు మాడుగు అని వ్యవహరింపఁబడు) సంస్థానవిశేషము.

సీ. అవల నాపాట్నూరు రవులుకొనియె.
గీ. మాడెములు వేల్చె నొడ్డాది మసి యొనర్చెఁ,
గటకపురిఁ గాల్చె ...
ఆము. 1 56., మనుచ 1. 87.

2. దుర్గమస్థలము, మన్నెము.

గీ, మన్నె మన మండె మనఁగను మాడె మనఁగ,
దుర్గమస్థలనామమై తోఁచుచుండు ...
ఆం. భా 2. 7.

(మండలాధిపతుల భూమండలము అని శ. ర.)

మాడ్కి — మాకికి వి. 1. రీతి, విధము, ఉపమావాచకము.

(ఇది సమానోత్తరపదముగానే యుండును.)

గీ. మాలకర పుష్పములు గోయుమాడ్కిఁ దేఁటి,
పువ్వుఁదేనియఁ గొని యెడుపోల్కి నెదురు.
గండకుండఁగ గొనునది కార్యఫలము
భార ఉద్యో 1. 57.

చం. ... సి, ర్మలప ' మాణ యుగ్మకము మాడ్కిని
దైవ మనోనుకూలతన్ నైష 2. 65.

చం. మలఁచి పయోధికోశముమాడ్కి నొనర్చిన.
ఆము. 1 52.

సీ. మాదిరి పోలికి మాడ్కి పురుడు . . పోలిక
యనఁగఁ బో ల్పొందు నుపమ పేరు.
ఆం భా. 2 302.

2 కారణము

ఆ వాల్మృగము ఘోరవన మని వగవక, మఱచి
యుండి రేమి మాడ్కి యొకొ ...
భార ఆది. 6 178.

మాఢి సం. వి. ఈ స్త్రీ 1. విడనియాకు, మొవ్వు. ముడుత వీడని లేఁతయాఁకు, మొలక. 2. విచారము, ఖిన్నత. 3. జంటపల్లు

మాణకము సం. వి అ పుం 1. ఒకానొక దుంపచెట్టు. 2. స్థలపద్మము.

మాణవకము సం వి అ పుం. ఇరువదిపేటల మణిహారము.

మాణవకుఁడు సం వి. అ పుం. 1. బాలకుఁడు. 2 కుపురుషుఁడు (మే. ని)

మాణవము సం. వి అ పుం. పదియాఱు (లేక ఇరువది) పేటల ముత్యముల హారము

మాణవిక సం. వి ఆ స్త్రీ పడుచు, బాలిక

మాణవీనము సం. విణ (అ ఆ అ) బాల్య సంబంధమైనది, పసితనముచేత వచ్చినది.

మాణవుఁడు సం. వి అ. పుం. 1. బాలకుఁడు, పిన్నవాఁడు.

మాణవ్యము సం. వి. అ న బిడ్డలసంఘము, పిల్లలసమూహము.

మాణిక సం. వి. ఆ స్త్రీ. ఎనిమిదిపలములకు సరియగు తూనిక (కల్ప.).

మాణిక్య సం. వి. ఆ. స్త్రీ. ఇంటిబల్లి (వై. ని).

మాణిక్యము సం. వి. అ. న. కెంపు

మాణిబంధము సం. వి. అ. న. సైంధవలవణము

మాణిమంథము సం. వి. అ. న. సైంధవలవణము (వై. ని.)

మాత సం. వి. ఋ. స్త్రీ. 1. జనని తల్లి. 2 గోవు, ఆవు. 3 భూమి 4. విభూతి 5. లక్ష్మి. 6 సన్నికల్లు (వై. ని.). 7. రేవతి 8. ఆఖుకర్ణి, ఎలుకచెవిచెట్టు. 9. ఇంద్రవారుణి, పెద్దపాపర (వృ. వి.). 10. జటామాంసి (వృ. వి.)
బ. శివపరిచారికలు.
పుం. 1. ఆకాశము 2. జీవుఁడు
విశే. (ఋ. త్రి ఋ.) 1. పరిమాణకర్త. 2. ప్రమాత, తత్త్వజ్ఞుఁడు.

మాతంగము సం. వి. అ. పుం. ఏనుఁగు.

మాతంగి సం. వి. ఈ. స్త్రీ. 1 పార్వతి (వై. ని.) 2. వసిష్ఠునిభార్య (శ. ర.)

మాతంగుఁడు సం. వి. అ. పుం. చండాలుఁడు, హీనజాతివాఁడు (వై. ని.).

మాతగొరక వి. మత్స్యవిశేషము (శ. ర., బ్రౌ.).

మాతరపితలు సం. వి. ఋ. పుం. బ. తలిదండ్రులు.

మాతరిపురుషుఁడు సం. వి. అ. పుం. తల్లియొద్దనే పౌరుషము చూపువాఁడు, పౌరుషహీనుఁడు, పిఱికివాఁడు

మాతరిశ్వుఁడు సం. వి. న్. పుం. వాయువు, గాలి (వై. ని.).

మాతలి సం. వి. ఇ. పుం. ఇంద్రసారథి (వై. ని.).

మాతాపితలు సం. వి. ఋ. పుం. బ. తలిదండ్రులు.
గీ. మాతృపితృహీన యైనను భాతృరహిత, భావమొందిన ... భార. అను 2 227.
(మాతృపితృహీన – తలిదండ్రులు లేనిది. ఇది మాతాపితృహీన అని యుండఁదగును)

మాతాపుత్త్రులు సం. వి. అ. పుం. బ. తల్లియును పిల్లయును.

మాతాబి వి. (హిం మాహ్తాబీ. మాతాబి. మి బ్రౌ.) జలతారు (శ. ర.).

మాతామహి సం. వి. ఈ. స్త్రీ. తల్లితల్లి, అమ్మమ్మ.

మాతామహుఁడు సం. వి. అ. పుం. తల్లితండ్రి, తాత

మాతామహులు సం. వి. అ. పుం. బ. తాతయు, అమ్మమ్మయును

మాతులకము సం. వి. అ. పుం. ఉమ్మెత్తకాయ, ఉమ్మెత్తపండు

మాతులపుత్త్రకము సం. వి. అ. పుం. ఉమ్మెత్తపండు.

మాతులపుత్త్రకుఁడు సం. వి. అ. పుం. మేనమామకొడుకు

మాతులము సం. వి. అ. పుం. 1 ధత్తూరవృక్షము, ఉమ్మెత్తచెట్టు. 2. ఒకదినుసు బియ్యము. 3. ఒకజాతిపాము, మాలుధానము (వై. ని.)

మాతులాని సం. వి. ఈ. స్త్రీ. 1. మేనమామ భార్య 2 జనుము (వృ. వి.).

మాతులాహి సం. వి. ఇ. పుం. సర్పవిశేషము (వై. ని.).

మాతులి సం. వి. ఈ. స్త్రీ. మేనమామ భార్య.

మాతులింగము సం. వి. అ. పుం. మాదిఫలపుచెట్టు.

మాతులుంగము సం. వి. అ. పుం. మాదిఫలపుచెట్టు.

మాతులుంగి సం. వి. ఈ. స్త్రీ. అత్యమ్ల, ఒకజాతిదబ్బ (వృ. వి.). (వై. ని.).

మాతులుఁడు సం. వి. అ. పుం. మేనమామ.

మాతుస్స్వస స సం. వి. ఋ. స్త్రీ. తల్లితోఁబుట్టినది. 1 పినతల్లి. 2. పెద్దతల్లి.

మాతృక సం. వి. ఆ. స్త్రీ 1 జనని, తల్లి. 2. అమ్మమ్మ. 3. దాది. 4. మూలము, మొదలు; నిదానము, ఆదికారణము. 5. దేవమాత. 6 మంత్రశక్తిగలదని యెంచఁబడిన బీజాక్షరములతో వ్రాయఁబడిన చిత్రవిశేషము, 7. వర్ణమాల. 8. పురంధ్రి, పతి పుత్త్రులుగల స్త్రీ (వై. ని.).

మాతృకేశటుఁడు సం. వి. అ. పుం. మేనమామ (త్రి. ని.).

మాతృగంధిని సం. వి. ఈ. స్త్రీ. పెంపుడు తల్లి,

పెంచినతల్లి

మాతృగణము సం. వి. అ. పుం. దేవతామాతల సమూహము

మాతృనందనుఁడు సం. వి. అ. పుం. కార్తికేయుఁడు, కుమారస్వామి

మాతృభోగీణము సం. విణ. (అ. ఆ. అ.) తల్లి చేత ననుభవింపఁ దగినది, తల్లికి భుక్తపడఁదగినది

మాతృమాత సం. వి. ఋ. స్త్రీ. రేవతి

మాతృముఖుఁడు సం. విణ. (అ. ఈ. అ.) అవివేకి, తెలివిలేనివాఁడు, చేల, వెఱ్ఱివాఁడు.

మాతృవత్సలుఁడు సం. వి. అ. పుం. కార్తికేయుఁడు కుమారస్వామి (త్రి ని.).

మాతృశిష్టుఁడు సం. విణ. (అ. ఆ. అ.) అవివేకి, అజ్ఞుఁడు

మాతృష్వస సం. వి. ఋ. స్త్రీ. తల్లితోఁ బుట్టినది 1. పినతల్లి. 2. పెదతల్లి.

మాతృష్వసేయి సం. వి. ఈ. స్త్రీ. తల్లితోడఁ బుట్టినదాని కూఁతురు.

మాతృష్వసేయుఁడు సం. వి. అ. పుం. తల్లితోడఁ బుట్టినదాని కొడుకు.

మాతృష్వస్రీయ సం. వి. ఆ. స్త్రీ. తల్లితోడఁ బుట్టినదాని కూఁతురు.

మాతృష్వస్రీయుఁడు సం. వి. అ. పుం. తల్లి తల్లితోడఁ బుట్టినదాని కొడుకు

మాత్ర — మాత్రసంచి వి. అపిమి. గోనెవలెఁ గోఁగాఁ గుట్టినసంచి, బాటసారుల సామానుసంచి.

గీ. బ్రహ్మచారి భుజంబుమాత్రకు సడింపుఁ, బ్రాలు
వాకిలి మేలుచీరలు గొనియెదు, సంభ్రమం
బును... ఆము 6. 71.

మాత్ర సం. వి. ఆ. స్త్రీ. 1. పరిమాణార్థకము.
(క.) కాలపరిమాణము.

చం. ... నేఁటిమాత్ర నిలుపుఁ డెల్లి పైకొని
యరాతుల గెత్తుము లావు వచ్చినన్ ...
భార. శల్య. 2. 33.

(నేఁటి మాత్ర — ఏతద్దివస పరిమాణకాలము.)

ఉ. ముందటియట్లు యింకఁ బదుమూఁడు దినంబుల
మాత్రకున్ భవ, న్మందిరవాస మియ్యకొని
నం గడతేలు మదీయవాంఛ ...
భార విరా. 3. 62.

(చ) దేశ పరిమాణము.

చ. మును పొడ నైనయమ్మదిత ముద్దుగ వల్లభు
సంత మాత్రమై, తనరె . దశా 8 99.

2 అల్పార్థమును బోధించును.

(ఉదా:— శాకమాత్ర.)

శ్లో మాత్రాశీ నైవ రోగభాక్.

గీ ఏను గంధర్వకిన్నరదానవాది, దివ్య భూతఁ
బులకును భీతిల్ల ననివఁ, బాండుపుత్త్రుల
మాత్రకు భయము నాకు, నెక్కడిది బ్రేల్మెడిన
వారి యుక్కుమడఁతు . .
భార ఉద్యో అ 216.

(పాండుపుత్త్రులమాత్రకు — అల్పులగు పాండుపుత్త్రులకు)

మత్తకోకిల. ... వేడ్కతోఁ జని సోమకున్, వేఁడి
నన్ ధన మోపఁ డేనియు దీనిమాత్రకు నాలు
గేన్, పాఁడి కుఱ్ఱుల నీఁడెవనికి ...
భార. ఆది. 5. 218.

(దీనిమాత్రకు — దీనిమట్టుకు)

3 అవధారణమును బోధించును, ఏవకారార్థము.

చం. ...వసుంధరా, తలమునఁ ద్రెళ్లె పార్థియుఁ
దక్షణమాత్రన ముక్తజీవుఁడై .
భార. ఆది. 5. 177

గీ ఎత్తగా భిత యెవ్వార లెట్టు లేమి, యిడినఁ
గైకొని నాలుగే నెడలమాత్రఁ, గన్నదానఁ
దృప్తుండ నై యున్న మేలు ...
భార. శాం. 1. 58.

గీ. ఇతఁడు రా జగు రా జనునింతమాత్ర, గాదు
మూర్ధాభిషిక్త వర్గంబుఁ దవదు, చరణ
యుగ్మంబు గొలిపింపఁ జాలు ...
భార. విరా. 1. 186.

4. క్షణము.

చం. ... మదిర సుదేష్ణపాలి కొకమాత్రన పుచ్చెద

నొల్లచేత ... భార విరా 2. 121.

శా ... సంపద లోగిం బుట్టుం జెడు న్మాత్ర
లోన్ ... దశకు 2. 54

5. పరివారము (హస్త్యశ్వాది)

6 కర్ణభూష 7. విత్తము, ధనము. 8 అక్షరావయవము 9. హ్రస్వోచ్చారణకాలము
10. ఇంద్రియవృత్తి, 11. తత్తత్కాలమున సేవింపఁదగిన యౌషధపు గులిక.

శ్లో. అల్పా చ మాత్రా బహులో గుణశ్చ.

మాత్రము సం. వి. అ. న. – మాత్ర
1. కార్త్స్న్యము 2. అవధారణము

చం .. కొమ్మమాత్రమా, యలరెడు ముద్దుగుమ్మ
నడయాడెడు బంగరు బొమ్మగాక ..
దశా 2 305

(కొమ్మమాత్రమా – సామాన్య స్త్రీయే?)
3, అప్యర్థకము, పని.

చం. ... ఇతర భోగ్యవస్తువులు సూడ సహింపదు
మాటమాత్ర మాఁడను మది పుట్టదు ...
దశా. 2, 135.

ప్ర. ప్రమాణ సామాన్యమును దెలుపు ప్రత్యయము.

ఉదా:– ఊరు మాత్రము.

శా. .. మాద్రి పిన్నకొడు కేతన్మాత్రుఁడే
చూడఁగన్ .. భార. విరా. 2. 209.
(ఏతన్మాత్రుఁడే? – సామాన్యుఁడా?)

మాత్రసంచి – మాత్ర వి. అసిమి.

గీ. మాత్రసంచి తలాడగా మార్గవేది, ... పరున్న
వేళ .. అము 2. 74

సీ. సరకు లుంచిన మాత్రసంచితో నంటఁ గట్టిన
యట్టినేతి లడ్డిగ దవర్చ .
శుక. 3. 453

మాత్రాచ్ఛందస్సు(ము) సం. వి. స్ న. ఆర్యాది వృత్తము, మాత్రల సంఖ్యచే నేర్పఱుపఁబడిన వృత్తము.

మాత్రాచ్యుతకము సం. వి. అ. న. చిత్రకవిత్వ విశేషము.
(శ్లోకమున నొక మాత్ర తీసివేయుటచేత భిన్నార్థము కలుగును)

మాత్సర్యము సం వి. అ న 1 అసూయ, ఓర్వలేనితనము 2 అనిష్టము, కోపము.

మాత్స్యికుఁడు సం. విశే. (అ. ఈ. అ.) చేపలవాఁడు

మాథము సం వి అ పుం. 1 మంథనము, తఱచుట, చిలుకుట. 2. చంపుట, హింసించుట, నశింపఁజేయుట. 3 మార్గము, బాట (త్రి. ని.). 4 రోగము (వై. ని).

మాథికము సం వి. అ. పుం. నింబము, వేము (వృ వి)

మాద వి. (త. మాందం, క మాద) ఒకజాతి రోగము, వ్రణములు కలిగించు రోగ విశేషము.

ద్వి. నొవ్వి యాపఁ గప్పెనో మాదతెవులో .
బస పు 3. 789 పం.

ఆ. మాద గుంటపుండు మానక యుండెడి, పుండు
లెన్ని యైనఁ బొలిసిపోవు, సందియంబు లేదు
చల్లనై యుండు గా,నింతయైన కరక రెవయ
దెపుడు. (చికి., చిని)

ద్వి. మ్రందకన్నును బెక్కు మాదలకన్ను ...
పండితా. మహిమ. 273 పా.

మాదకము సం. విశే. (అ దిశా. అ) మత్తు గలిగించినది, పిచ్చి యెత్తించునది.
వి. అ. పుం. నీరుకోడి.

మాదనము సం. విశే. (అ. ఈ, అ.) మత్తు గలిగించునది
వి అ. పుం. దుత్తూరవృక్షము, ఉమ్మెత్తచెట్టు.
న 1. మత్తత, మత్తు. 3. లవంగము.

మాదము సం. వి. అ పుం 1. మత్తత, మత్తెక్కుట. 2. సంతోషము, ఆనందము. 3. గర్వము.

మాదళము – మాదావళము (క. మాదళము.)
1. కపిలవర్ణము.

సీ. ఎలమాదళపుమేలి జిలుగుపావడ చూచి వలదని
చలువపావడ ధరించి ... ఉ. రా 4. 176.

2. కపిలవర్ణము గలవస్త్రము; వస్త్రవిశేషము

వ. ... చందురు కావులు గంధకావులు మాదళం బులు తో, పులు మేఘవర్ణంబులు పచ్చపట్టులు చీనీలు .. ప్రబంధ 505

గీ మాదళంబులు దళ్లు బొమ్మంచు ఉడుత, చాలు వేమఁగడుగు లన మీలు విట్లు, చిత్ర వస్త్రవిశే షము లిత్తెస్వరూప .. అం ఖా 2 154.

మాదవళము – మాదావళము చి ని., శ ర. (బ్రౌ.)

మాదావళి వి – మాదావళము

ద్వి మిన్న దేరెడుదొడ్డమెడనూలు మిగుల, వన్నె యగలమాదవళిపచ్చడంబు ...
ద్వి. పరమ 6. 475 సా

మాదావళము – మాదళము, మాదవళము, మాదవళి, మాదావళి

వి. 1 కపిలవర్ణము.

లయవిభాతి జలక మపుడాడి యొకచెలువ మనుఁ గావి జిగివలువ వెసఁ గట్టుకొని జిలుఁగుదవ మాదా, వళపుఁదడియొత్తు కచములఁ బెనఁచి చుట్టుకొని ... కళా. 8 141.

2. కపిలవర్ణము గలచీర.

సీ. మంజిడి మొకనూలు మాదావళంబులు, ములు కపూవన్నెలు ముత్తెసరులు ...
ధనా. 3. 53

సీ. మీఁగాళ్లమీఁద గ్రమ్మినపింజ మాదావళము సేయు నఖలాక్ష దమిఁ గదల్చి ..
రా. వి. 2. 104

మాదావళి – మాదావళము వి 1 కపిలవర్ణము.

ఉ. పూవులవిల్లు వమ్ములును బొల్పగు బంగరు వ్రాఁత నిండుమా, దావళిదట్టి గట్టి యొఱదాఁ కినకెంజిగురాకుబాకు శో, భావృతిగా నమర్చి వలిపంబులఁ బైవలెవాటు వైచి లక్ష్మీవనితా కుమారకుఁడు మేనిమెఱుంగు జగంబు నిండ గన్. చిత్రభా. 2 61.

2 కపిలవర్ణముగల చీర

రగడ. దెలిపట్టులు మంజిడులును దోఁపులు వెల్లులుఁ జెంగావులు సకలాతులు, వలిపంబులు దుప్పట్లును మాదావళులును జీబులు జిలిబిలి జాతులు. కవిక. 3. 195.

మాదిఁగ – మాదిఁగి వి (సం. మాతంగః, క మాదిఁగ.) చండాలుఁడు

ఆ. మాదిగచెయివుల మనసులోఁ బెట్టుక, మాదిఁగ లను డెగడు మాదిఁ గెవుడు, మంచి గుణము లేక మఱి ద్విజుఁ డెట్టగు ..
వేమ 3 164.

సీ గోసంగి మాఁదిగ గూబరి యన, మాతంగుఁ డగు . అం. ఖా. 2 289

మాదిఁగి – మాదిఁగ వి. చండాలుఁడు, అంత్యజుఁడు

ద్వి లింగసన్నిహితులయంగణంబులును, లింగులై గాక మాదింగు లున్నారె ...
పండితా. దీక్షా. 44 పొ.

మాదిపలము వి. మాతులుంగము (వ్య.వి.)

తోటకము మావులు జిన్నలు మాదిపలంబుల్, క్రోవులుఁ బొన్నలు గోఁగులు నిమ్మల్, మోవులు రోవులు మోదుగు లొద్దుల్, రావులు నివ్వలు రాణ దలిర్పన్. యయా. 2 48.

రగడ మావి మును చేరితిమి మగువ మాదిపలంబు, కావలెనెనేని గొను కాన్క మాదిపలంబు.
ఉ. రా 6. 61

సీ. .. మాదిపలం బన మాతులుంగ, మొప్పను
అం. ఖా 2 53

(శ. ర మాదిఫలము అనుపాఠమును గ్రహించి, మి వి అని చెప్పి ఉ. రా. 6. 61 ఉదాహరించెను. కాని అం ఖా. యయా లయం దిట్టి మిశ్రపదములు ప్రయుక్తములు కాకుండుటచే మాదిపలము అనురూపమే గ్రహించుటయైనది.)

మాదిరి – మాద్రి విశే. (త. క. మాదిరి) సదృశము, పాటి.

కం. సుడిపడి కలఁగుచు స్రుక్కెడు, మఱుఁగులు చెలినాభి పోల్ప మాదిరి యగునే ....
రసిక. 2. 97.

కం పేదటికముడుపునఁ బలా, గాదిలిసైదోడుతోడఁ గనుఁగొన నెపుడున్, మాదిరి యగుని నెమ్మొగ, మీఁదెస సొం పెడలి యుంట కెటు లోర్వ నగున్. అచ్చ రా యు 395.

గీ పరిమళము లేక యుంట బంగరుసలాక, కలికి నెమ్మేనితో నుద్ది గాకపోయెఁ, జంపకంబు శిరీష ప్రసవమృదుత్వ, గౌరవము లేమి మాదిరి గాకపోయె కవిజ 1 69

వి 1. పద్ధతి

సీ పగటిగాసంబు తప్పక యుండ దిసరోజు మాదిరి నొంటరిజోడుమూఁక

గీ. మొదలు గాఁగలబారులు మొనకు నిల్పి ... రా. వి. 5 13

2. ఔపమ్యము, సాదృశ్యము, పోలిక

సీ కయిదడి కైవశి కైవడి కాడువు మాదిరి పోలిక మాడ్కి పురుడు. .. పోలిక యనఁగఁ బోల్పొందు నుపమపేరు ... ఆం. భా 2. 302.

మాదిరిసేయు — పోల్చు, ఉపమించు

ఉ. ఆదరిహాసచంద్రికల యందము నాప్తుల మీఁదఁ జిల్కు న, త్యాదరం శీతవీక్షణ సుధారసధార యుఁ జూడఁజూడ నా, హ్లాదముఁ గొల్పఁ గాఁ గలకలాదు మహిమంబుఁ దలంచి చూచినన్, మాదిరసేయ వచ్చు జననాథు మొగంబును జంద్రబింబమున్. విజ వి. 1 68

మాదృక్కుఁ(శుఁ)డు సం విణ. (శ) నావంటివాఁడు, నన్నుఁ బోలినవాఁడు

మాదృక్షుఁడు సం విణ. (అ. ఆ అ) మాదృశుఁడు.

మాద్రి — మాదిరి విణ. (క. మాద్రి) సమానము.

సీ ద్విజరాజ ఫణిరాజ దిగిభరాజులతోడ విశదకీర్తుల మాద్రి వేంకటాద్రి .. కృ శకుం. పీఠి. 1. 17

కం. ఘటికాద్రి కరుగుఁ డచ్చట, ఘటికామాత్రమున మీఁకు గాంక్షిత మెల్లన్, ఘటియిల్లు నెంచఁ దగ నా, ఘటికాద్రికి మాద్రి యద్రి గలదే జగతిన్ ఘటికా 2. 150.

వి సాదృశ్యము, పోలిక

ఉ మాద్రికి మీఱు నంచ వెలిమావుపయిన్ మురువైనజోదుచే, భద్రమయాత్మకే ప్రసన్నపావన ఖేలనుచే సరస్వతీ, ముద్రిత వక్త్రశోభ నలుమోములవేలుపుచే విరూరిపే, దాద్రిచమూవిభుండు గను నాయువు శ్రీయు నిరంతరాయమున్ పాండు 1 3.

మాద్రి సం వి ఈ స్త్రీ పాండురాజు రెండవ భార్య

మాద్రీనందనుఁడు సం వి అ. పుం 1 నకులుఁడు. సహదేవుఁడు

మాద్రీపతి సం వి ఇ పుం పాండురాజు, మాద్రి మగఁడు

మాద్రేయుఁడు సం వి అ పుం 1 నకులుఁడు. సహదేవుఁడు.

మాధవకము సం వి అ. పుం ఇప్పపూవుకల్లు. మధూకమధువు (శ. ర)

మాధవము సం విణ (అ. ఈ అ) 1 వసంత ఋతు సంబంధమైనది 2. మధుసంతతి వారికి సంబంధించినది. వి అ పుం. 1 వైశాఖమాసము. 2. నల్లపెసర (వృ. వి). పుం. న. మధ్వాసము. ఒక దినుసు మద్యము (వై ని)

మాధవి సం న. ఈ స్త్రీ 1 పాకముపట్టిన శర్కర. 2 తేనెతోఁ జేసిన యొకజాతి మద్యము, తేనెతోఁ జేసిన యొకజాతి త్రాగుడు పదార్థము 3. బండిగురివెంద (వృ వి.) 4. తులసి (వృ వి.). 5 కుంకెనకత్తె 6. లక్ష్మి. 7 యదుజ్యేష్ఠపుత్రుం డగు మధువుయొక్క గోత్రాపత్య. స్త్రీ కుంతి

సీ. దేవతామూర్తి యిద్దేవి మాధవి యేల తా నెఱుఁగక యనృతంబు పలుకు ... భార ఆది. 7. 254.

మాధవుఁడు సం వి. అ పుం 1. కృష్ణుఁడు.

2 వసంతుఁడు, మన్మథమిత్రుఁడు 3. ప్రఖ్యాతిగల యొకానొక గ్రంథకర్త (మాధవాచార్యుఁడనియుఁ బేరు గలదు ఇతఁడు మాయనుని పుత్రుఁడు, సాయన భోగనాథులకు సోదరుఁడు).

మాధవోచితము సం వి అ పుం గంధద్రవ్యవిశేషము కక్కోలము.

మాధుకరము సం విశే. (అ ఈ అ.) మధుకర సంబంధమైనది, తేనెటీఁగనుబోలినది

మాధురము సం. వి. అ. పుం 1 మాధుర్య లవణ తిక్తరసముల మిశ్రణమువలనఁ గలిగిన రసవిశేషము. 2 పదునేడుఅరత్నులు ప్రమాణము గల యూపస్తంభము యొక్క మొదటినుండి పదునాఱవ యరత్నిభాగము (వై. ని)

విశే. (అ ఆ అ.) మాధుర్యరసము గలది

మాధురి సం వి ఈ స్త్రీ 1 తీఁపు, మాధుర్యము. 2 మద్యము, కల్లు.

మాధుర్యము సం. వి. అ న 1. తీఁపు, మాధుర్యము. 2 ఆకర్షకమైనయందము. శ్రేష్ఠమైనసౌందర్యము. 3 (అలం.)కావ్యగుణములలో నొకటి, మాధుర్యగుణము. 4. దయ. 5 సుశీలము, మంచితనము.

మాధ్యందినము సం. విశే (అ ఈ. అ) 1. మధ్యాహ్నసంబంధమైనది, దినమధ్యభాగమునందున్నది 2 నడిమిది, నడుమ నున్నది

వి. అ పుం. 1. వాజసనేయులలో నొకశాఖ, 2 శుక్లయజుర్వేదము యొక్క ఒకశాఖ

మాధ్యస్థ్యము సం వి. అ న 1. నిష్పక్షపాతము, పక్షపాతములేమి 2. తాటస్థ్యము, సంబంధము లేకపోవుట 3 మధ్యవర్తిత్వము, నడుమ నడ్డుపడుట

మాధ్యాహ్నికము సం విశే (అ ఈ. అ) మధ్యాహ్నమందైనది

మాధ్వి సం వి. ఈ. స్త్రీ మద్యవిశేషము (తేనెతోఁ జేయఁబడినది)

వి వేడి కలిగించు మాఱు సూర్యకిరణములు (వై. ని.)

మాధ్వీకఫలము సం వి అ న 1 ఒకజాతి కొబ్బెర, నారికేళవిశేషము (వృ వి.). 2 ఇప్పపూవుకల్లు (శ. ర)

మాధ్వుఁడు సం వి. అ పుం. మధ్వాచార్యుని మతము ననుసరించువాఁడు, మధ్వమతస్థుఁడు, ద్వైతి.

మాన – మానిక వి (సం మానమ్) రెండు తవ్వల పరిమాణము, ఆ పరిమాణము గల పాత్రము

వ .. నెఱియమవసమును బెట్టినవడ్లు 50 నిత్యపడి ఓయంగల త్రిభువనాంకుశముననే మాన .
1 ద శా 4. 1009.

వ .. మానుణ్డునెయును నిత్యపడిగాన చంద్రక్కఱము నడపంగలవణ్డు నేతిమాన ..
1. ద. శా 4. 1050.

చం. శరమునఁ బట్టి భిక్షుగొను కప్పెం గొప్పది గాదు
మానెఁడో, టరుదది చెన్న 5 289.

సీ కుడపాభిధానమై యడరు నవని, మాన నా
ముంత నా మానిక యనఁగను .
ఆం. భా. 2 270.

మానగ్రంథి సం వి. ఇ స్త్రీ అపరాధము.

మానద సం వి. ఆ. స్త్రీ చంద్రుని రెండవకళ.

మానధానిక సం. వి ఆ స్త్రీ కర్కటి, దోస (వృ వి.).

మానన సం వి. ఆ స్త్రీ. 1. మన్నన, గౌరవము.

కం మానార్హు లగుట వారికి, మానన లేకున్న
నలుఁగు మనుజాధీశా
భార. అను. 2. 140.

2 చంపుట.

మాననీయము సం విశే. (అ ఆ. అ) మన్నింపదగినది, గౌరవింపఁదగినది.

మాననీయుఁడు సం విశే (అ ఆ అ) గౌరవమునకర్హుఁడు, మన్నింపఁ దగినవాఁడు

మానమంద(ది)రుఁడు సం. వి. అ. పుం రావణాసురుడు (వై. ని).

మానము సం. వి. అ. పుం. 1. సమ్మానము, గౌరవము 2. ఆత్మాభిమానము 3 పౌరుషము, రోషము. 4 (అలం.) స్త్రీలకు నసూయచేఁ బురుషునియెడ గలిగిన కోపము.

న. 1. కొలుచుట. 2 త్రాసు, మూల, తూము మొదలయినవి 3. లెక్కించుట, గణించుట. 4 కొలకఱ్ఱ, కొలపాత్రము 5 ప్రమాణము.

(ఈ క్రింది యర్థములకు తెలుఁగుననే వాడుక గన్పడుచున్నది)

6 పద్ధతి, ప్రకారము.

ఉ. భానుఁడు కాఁడు చూడు నరపాలక మండల కొండదీప్తులీ, మానము దోఁచెఁ గాని యను మానము లేదు వినుండు ..

మొ రా. యు 2 90.

7 సమయము

కం అని యిట్లు పెక్కువిధముల, మనమునఁ దలపోసి వేగుమానం బయ్యేన్, జనకజకావలి రాక్షస, వనితలు మేల్కొన్నకతన వసుధాసుతతోన్.

గీ. వెలసి భాషింప నిప్పుడు వేళ గాదు ..

భా. రా సుం. 163.

8 సమానము ?

ద్వి. శుక్రశాపంబున స్రుక్కి యయాతి, వక్రుఁడై మా రల్గ వాత్రువ్వఁ డయ్యెఁ, గాన సైరణ యందుఁ గలరె యయాతి, మానమై రాజులు మనుజేంద్రతనయ.

రం. రా ఉ. 133 పొ. 9 పం.

విణ శక్యము ?

ఉ ఒక్కశరాసనంబు దగ మున్నది యెక్కుడు లావు చూడ్కికిన్, వెక్కస మైనరూపమును వ్రేఁకదనంబును గల్గి చేవమై, నెక్కడ దివ్యు నెవ్వరికి నేగతి మానము గాక లీల నీ, వక్కరి నోగ్రకార్ముకము నక్కడఁ జూఁడగరమ్ము రాఘవా.

భార. రా. బాల. 300.

మ. యదువంశైకవివర్ధనుం డలఘుసత్త్వాకల్పుఁడీ కృష్ణుఁ డ, భ్యుదయోదగ్రుఁ డొనర్చినట్టి పను లీభూతప్రపంచంబులో, మది నెవ్వారికిఁ జేయఁ జూడఁ దలపన్ మానంబులే ...

హరి. ఉ. 8. 287.

మానముగొను మి. న క్రి. (మానము + కొను) అవమానపఱుచు

కం నిను మానముగొనుహీనుని, నను మానము మాని సూనుఁ డను మోహముచే, తను మానవతును మాడుదు ..

సారంగ 2 3-6.

మానయుత సం *విణ* (బు. వ్రీ. బు.) గౌరవించువాఁడు.

మానరంధ్ర సం. వి ఆ స్త్రీ. ఒకరకము నీటి కుండగడియారము

[ఒక కుండకు నడుగునఁ జిన్నబొక్క పొడిచి నీటిలో నుంచిన నది క్రమక్రమముగా నిండుచుండును. దానినిబట్టి కాలపరిమాణము తెలిసికొన బడును (త్రి. ని)

మానవంతము సం *విణ* (త్. తీ త్.) మానము గలయపత్యము, పౌరుషము గలసంతానము

మానవంతుఁడు సం *విణ.* (త్. తీ త్.) మానము గలవాఁడు, ఎక్కువ గర్వించినవాఁడు.

మానవతి సం వి ఈ స్త్రీ. మానిని, అసూయచేఁ గలిగిన కోపము గలయాఁడుది

మానవదేవుఁడు సం. వి. అ. పుం 1 మనుష్యాధిపతి, చక్రవర్తి.

మానవము సం. *విణ* (అ. ఈ. అ.) 1, మనువు సంబంధమైనది. 2 మనుష్యసంబంధమైనది.

మానవి సం. వి. ఈ. స్త్రీ. 1, ఆఁడుది, స్త్రీ. 2 పచ్చపువ్వులయడవి మొల్ల (వృ.వి.) (వై.ని.).

మానవుఁడు సం. వి. అ. పుం 1. మనుష్యుఁడు, మానిసి 2. శిశువు, పిల్లవాఁడు.

మానసజన్మము సం. వి. న్. పుం. హంసము, అంచ

మానసజన్ముఁడు సం. వి. న్. పుం. మన్మథుఁడు. మనోభవుఁడు.

మానసము సం. *విణ.* (అ. ఈ. అ.) 1 మనస్సునకు సంబంధించినది, మానసికము. 2. లోపల నున్నది, గూఢముగా నున్నది, భావగర్భితమైనది. 3. మానససరస్సులో నివసించునది.

వి. అ. పుం. విష్ణుని యాకారము.

వ. 1. మది, మనస్సు. 2. కైలాసశిఖరమున నున్న సరస్సు, మానససరస్సు

(ఇందు హంసలు నివసించును)

3 ఒకదినుసు లవణము, ఉప్పు.

మానసాలయము సం. వి. అ. పుం. హంసము, అంచ

మానసించు సం. స. క్రి. 1 తలంచు, ధ్యానించు

ఆ. తపము పండె ననుమం దత్పదాంభోజముల్,
మానసించుకొనుచు మందకడకు.

భాగ. 10 పూ 848.

2. కోరు, ఇష్టపడు

(ప్రేమ తద్వర్ణనము).

సీ. ముద్దుగుమ్మల మొగంబులఁ జూడనే కాని
మానసింపరు చందమామఁ జూడ ...

ఉ రా. 5. 281.

మానసికము సం. విశే. (అ ఈ. అ.) మనస్సంబంధమైనది

మానసూత్రము సం. వి. అ. న. 1 కొలత త్రాడు, కొలత్రాడు. 2. బంగారపు మొలగొలుసు, బంగరు మొలత్రాడు

మానసీకము సం. వి న్. పుం. హంసము అంచ.

మాని సం. వి న్. పుం. సింహము (ఆ. ని).

మానించు స. క్రి. (√మాను) 1 ఆఁపు, అడ్డుకొను

మ. కంఠుండై యభిమన్యు తేరిపయికిన్ వేగంబ
వా చాలభూ, వసూనుం డరుగం దదీయ బల
మోర్వం జాల కొక్కుమ్మడిన్, మరలం జూచె
నతఁడు వాయుసుతుఁడున్ మానింప మానింప
న, ప్పురథానీకముతోడ భీముఁ బొదివెన్
భూమీశ్వరుం డుద్ధతిన్.

భార భీష్మ. 2. 384.

కం. దీన ననుఁ జిక్కువడియెడు, వానిం గాఁదలఁచె
నిపుడు వాసవున ట్ల, జ్ఞాని యొరుఁ డెవ్వఁ డిం
తయు మానింపఁగ నేరనేని మఱివగనిమ్మా.

హరి. పూ. 7 173.

మ. మనుజుం డెంతటివాఁడు దైవకృతముల్
మానింపఁగాలేఁడు దశకు 6 106

2 పోఁజేయు. నశింపఁజేయు

కం. ఐనను నిప్పటిదుఃఖము, మానింపఁగ మనకు
నొండుమం దెయ్యది.

భార కర్ణ 3 140.

కం. ధ్యానం బింద్రియవృత్తుల, మానించుట హింస
గురుసమ్మానవిధి ని, త్యానుష్ఠానము దపమును,
వీనఁ బరమసేవ్య మెద్ది వినఁగా వలతున్

భార. అను. 4 277.

మానించు సం. స. క్రి. రక్షించు, కాపాడు

మ. తుది నే నిన్ను వివాహ మయ్యెద మదాంధుం
గ్రూరకర్మోన్ముఖుం, బ్రిదులం బోవఁగ నీక
చంపుటయ తా వీరంబు ధర్మంబు ని, ట్టిద
కార్యస్థితి నిత్తఱిం గునన నీసౌందర్యంబునుం గన్న
స, మ్మదపాత్రం బగు నంబుజాక్షి యనియే
మానంబు మానించితిన్. దశకు 3. 75.

మానిక – మాన వి. (సం. మానకమ్. క. మానికై, మానిక. సం. వి. ఆ. స్త్రీ. అని శ. ర.). నాలుగు సోలల కొలఁది, ఆ కొలఁది కలపాత్ర.

సీ. ... కుడపాభిధాన మై యడరు నవని, మాన
నా ముంత నా మానిక యనఁగను ...

ఆం. భా. 2. 270.

చం. ... కలవుకాల మెఱుంగక పూసబొట్టులం,
బలి కలిసీళ్లఁ జందనపు మానికఁగొల్చిన మాళ్లు
గల్గి ... శుక. 2. 406.

మానిక సం. వి. ఆ, స్త్రీ 1 ఒకవిధమైన సారాయి సంబంధమైన ద్రవము, మద్య విశేషము

2, తూనికలోని భేదము. 3 పరిమాణ విశేషము, సేరు

మానికదారి వి (మానికము + దారి సం. మాణిక్యధారిణి) భోగముది.

గీ. ధనము లార్జించు మానికదారులిండ్లఁ, జేరు
నరులకు నిడుమలు చెప్పఁ దరమె (శ. ర.)

మానికము వి. (సం. మాణిక్యమ్ క. మాణిక.)

1. కెంపు, పద్మరాగము

సీ. బహుదివ్య ఫలపరిపాక సౌభాగ్యంబు చెరపు
కమ్మోవి మానికముతోడ. వసు. 2

2 రత్నము, మణి.

గీ మానికము రతన మనంగ మణి చెలంగు
ఆం. భా. 2 275

గీ కొండవీ డేలువేలుపుఁ గూడి పొం, కటిలి నడు
చక్కి బలు మానికములదివిఁ, బడుకు ప్రాఁ
కులు మారేళ్లు వొదలి పొదలు, కడిమి పూఁ
దోఁటలో నాడుగరితఁ దలఁతు.
అచ్చ. రా. బాల 2

చం. మకర ముఖాంతరస్థ మగుమానికమున్ పెక
లింప వచ్చు ... భర్తృ 1 4

విశ. శ్రేష్ఠము

గీ మానికంబవు గద కూచిమంచికొలము,వందు..
నీలా 1. 15.

వేలుపు మానికము – చింతామణి

కం. దానసమగ్రత వేలుపు, మానికముం బోలు
ననుచు మహనీయమణిం, గానుక యిచ్చి ..
విక్ర 2 257

జ. మానికడారి.

మానితము సం. విశ. (అ. ఆ .అ.) గౌరవింపఁబడినది, మన్నింపఁబడినది.

మానిని సం. ఈ స్త్రీ. 1. ఆత్మాభిమానము గల స్త్రీ, స్వగౌరవము గలస్త్రీ, దృఢసంకల్పము గలస్త్రీ. 2. ఈర్ష్యా జనితకోపము గలస్త్రీ, భర్తపైఁ గోపించిన స్త్రీ. 3. పరిమళము గలచెట్టు

మానిపుక్కిటిగాఁడు వి పక్షి విశేషము.

సీ మానిపుక్కిటిగాఁడు జీనువ యెల్లకి డంబ
తీతువు వెన్నడాయి ... పాఁర్య. 6. 77.

మానిసి వి. (సం. మానుషః, క. మానిః)

1. మనుష్యుఁడు.

కం. నానాదేశంబులబలు, మానుసులం గూర్చి నీవు
మగధేశ్వర యే, పూనిక నిట వచ్చితి చెపు, మా
నిక్కము నిర్వహింతు మప్పనియేమున్.
హరి. ఉ. 1 28.

కం. ఏనుంగులాగు పంక్తికి, మానిసిచందంబు నీరుమాని
సికి నగుం, గాని గుణంబులు గలుగవు
ఉ. హరి. 3 16, ఆం. భా. 2. 108

(ఈక్రింది ప్రయోగమందు "మాన్సి" అను రూపము కానవచ్చుచున్నది)

సీ ఇనుమంత మాన్సివంగసము బాలల కిన్నెరల
మోఁతలకు మారు పలుఁకు గవ్వలు ...
ప్రబంధ 155.

2 సం మానుషి, మనుష్య స్త్రీ, స్త్రీ

కం. మనయింట నిచ్చ టచ్చోఁ, టన కెచ్చటనైన
నీబృహన్నల మెలఁగం, జనియెడు మానిసి,
భార. విరా 1 254

కం సగవాఁడట దేవేంద్రుఁడు, మగువా నీ పతిని
కొలువు మానిసి వంట చిన్, దగవుచెడ పిలువఁ
బనుచుట, మగతనమే యిట్టి లంజమాటలు
గలవే. ఉ హరి 1 70.

ఉ. ఈతఁడు నాకు బ్రాణవిభుఁ డీతనికిం బ్రియు
రాల నన్నుము, న్నీతఁడు చూచె నీతనికి నిల్లి
డమానిసి నేను నాకుఁ గా, నీతఁడు వచ్చెఁ
దండ్రి నను నీతని కిచ్చె నటంచు నొక్కమై,
నాతరుణీమణుల్ జగడ మాడిరి మారవికార
చిత్తలై. వి. పు. 5. 151.

3. సేవకుఁడు

కం ము న్నాపని మానుసులం, గ్రన్నన పతి సంఘ
టింపఁగాఁ బనిచిన సం, పన్నంబుగ వొడ
గూర్చిన ... భార. ద్రో. 5. 143.

ఉ. ... దసావిభుఁడుం బరకాలుఁ బిల్వఁ డా,
మానిసిఁ బంచె . పం. దు. 5. 62

4. యోధుఁడు.

కం. నీయందు వారియందుం, జేయం గలమానుసుల
విశేషంబుల జీ, త్రాయత్తంబుగఁ జెప్పుము...
భార. ఉద్యో 4. 208.

గీ. మానుసులువోలె నున్నార లేను లేని, తఱి
మహాగుణశాలి నాతనయుఁ గాచి, కొనఁ గదం

గర సింగాడమునకుఁ గాక, మఱువులును గైదు
వులు మీకు మానమునకె
భార. ద్రో 2. 264

విశ. శూరుఁడు, పౌరుషవంతుఁడు.

కం నిను నమ్మి యుండువలనికిఁ, జనక జయద్ర
థుఁడు నిలిచె సైన్యములో నా,తనిఁజంపెడు
దేనియవ్వా,సినకత్తివి గాక మానిసివె యూహిం
పన్ భార ద్రో 3 108

ఇ. మానిసికోఁతి, మానిసితనము, మానిసిదిండి, మానిసిదిండికాఁడు, మానిసిబూతము, మానిసిరౌతు, మానిసిఱేఁడు, మానిసిసింగము.

మానిసికో(క్రో)ఁతి వి. (మానిసి + కోఁతి, మర్కట విశేషము, మనుష్యాకారము గల కోఁతి

గీ గసగసలు వీఁకవిండ్లు సోగచిలుకలును, సింగ
ములు పులిపిల్లలు జింక లేదు,గములు మానిసి
కోఁతులు కాఱుపోఁతు, లేడికదుపులు పులిజున్ను
పాఁడిపసులు. ప్రబంధ. 135.

గీ. కొచ్చివేఁపులు మానిసిక్రోఁతు లాదియైన
వన్నియు ... శుక. 1. 108.

మానిసితనము వి (√మానిసి) 1. పౌరుషము.

వ. గాంధారరాజు లగువృషకుండును నచలుండును
సమరథులు మానిసితనంబును మానుసులుం
గలవారు ... భార. ఉద్యో. 4. 233.

2. మనుష్యత్వము.

గీ. అకట జాతికిఁ బాసిన యనుఁగుఁజెలికి, నెపఁగె
మఱి వేళవేళ మానిసితనంబు ..
వేం. పంచ. 4. 161.

(ఇది రెండర్థములకు నుదాహరణము).

మానిసిదిండి వి. (మానిసి+తిండి) రాక్షసుఁడు. నరభోజి.

చం. మద మఱి పాఱి రాన్నృపులు మానిసిదిండికిఁ
గాక భీతితోన్ .. ఉ. హరి. 4. 263.

గీ. పెండ్లికొడుకవు మాకు నీవిసరుహాక్షి. గూర్మి
నందన యొకమౌనిఘోరశాప. వికృతి మానిసి
దిండివై యకట దీని, ప్రాణముల కల్గఁ దలఁ
చితి పాపబుద్ధి. మనుచ. 5. 4.

కం కొండలయందున్ జేరుక, పండులు గాయలును
నమలి బ్రతికెదు మీకున్, దండులు గూడుక
మానిసి, దిండులపై నడువ నెట్టితెం పొదవె
నొకో. అచ్చ రా. సుం. 153

మానిసిదిండికాఁడు వి (√మానిసిదిండి) రాక్షసుఁడు, నరభోజి.

గీ తివిరి జేజేలు మానిసి దిండికాండ్ర, దండులును
గూడి ప్రాయేలు ప్రచ్యుతజని, మేటికామేటిమే
యెత్తి మెట్టుక్రింద, నిలిచియుండిన ప్రోడవు
నీవె కావె అచ్చ. రా బాల. 152

మానిసిబూతము వి. (√మానిసి) మనుష్య రూపము గల పిశాచము

గీ. మందులాఁడి చెడుగు మానిసి బూతంబు, పిసిఁడి
బిచ్చగాండ్ల వెన్నుగుదియ ..
చెన్న. 2. 24.

మానిసిరౌతు వి. (√మానిసి) కుబేరుఁడు నరవాహనుఁడు (శ. ర.).

మానిసిఱేఁడు వి. (మానిసి + ఱేఁడు) రాజు, నరపాలుఁడు.

గీ పెనుతపసిఱేఁడ నీ వడిగినతెఱఁగున, దనరు
మానిసిఱేనిచందంబు నీకుఁ, దెలియ నెఱిఁగింతు
నిఁకఁ బెఱతలఁపు మాని, వినుము.
అచ్చ రా. బాల. 29.

మానిసిసింగము వి. (మానిసి + సింగము) నరసింహమూర్తి.

సీ. మానిసిసింగమై పూని బత్తునివెతల్ తలఁగఁ
ద్రోచినవాఁ డితండె కాఁడె ..
అచ్చ. రా. యు. 465.

మాను¹ స. క్రి (త మాన్. క. మాణు.)
1. వదలు, విడుచు.

సీ. అనవుడు వతనితో నతఁడు సుస్నిగ్ధంబులైన
యాహారముల్ మానువాఁడు ...
భార. శాం. 5. 571.

చం. చలమున సింగిణీశరకసంబులఁ గట్టక మానరు.
ఆము. 2. 27.

మ. ... నీమౌనంబు చిత్తంబు వ, చ్చినచో

మానుదు గాని నిన్నిపుడు కస్తిం బెట్టు నా
కేఁటికిన్ ... కాశీ. . 72.

2 విరమించు, చాలించు

కం నాకొడుకుపోటుమాటలు, నీ కేఁటికిఁ బోసఁగ
నాడనేరవు మౌర్ఖ్యోద్రేకమునఁ బలుకుచుం
డుట, మాకు సహింపంగరాదు మానుము
విప్రా .. భార. విరా 5. 255

సీ చూచి వల దన్న మానక సురటి విసరు
దశా 2 129

అ. క్రి. 1. క్షీణించు, తగ్గు.

ఆ. అక్కుమారు లరిగి రావల మానని, గాఢ
ధృతిని మౌని కథలు వినుచు .
రాఘవ 2. 15

ఉ అంబుజమిత్రుఁ డంత నపరాంబుధి చేరఁగఁ
బోయె నాత్మ బింబం బపు డంతకంతకుఁ గ్రమ
ప్రభవన్నికటత్వతారతమ్యంబున సంక్రమించు
తదుదంచిత విద్రుమరాగ వీచికై, త్యంబులఁ
బోలె రక్తిమము తద్దయుఁ బూనఁగ వేఁడి
మానఁగన్. కళా 8 7

2. పోవు, నశించు

కం. మితభోజియై వివిక్త, శుచి సావిత్రీజపంబు సేయు
నది యహా, స్థిరతియు నిశాసీనత్వము మతి
నేమఱ కట్టులైన మానునఘంబుల్ .
భార. శాం. 1 317

ఉ ... ఇప్పుడు దీనికి బ్రత్యుపాయముం, జాలఁగ
నెంచి చేయఁ దగుసంశయ మంతయు మాను
నట్లుగన్ ... కళా 2 169

సీ ప్రాణుల భుజించునాతుఁ గ్రౌర్యంబు మాని,
ప్రియము గదిరెడు నీరూపురేఖ చూడ ..
జాహ్నవి 4. 24.

3. ఆగు. నిలిచిపోవు.

కం ఏను వల దన్న జూదము, మానదె ...
భార. అర 4. 229.

మ. సనెకల్ దాఁచినఁ బెండ్లి మానునొకో దుశ్చా
రిత్రమున్ గంటిరే ... కాశీ. 5. 311.

శా. వేనుం డీగతిఁ బాపకర్మములు గావింపంగ నాకి
డునన్, వానల్ గల్గక మానె నారజము లెండం
జొచ్చె ...
వి. పు. 2 107., అము. 5. 101

4 కలుగకుండు, పుట్టకుండు.

కం. . అక్కడ రో, గారిష్ట పశ్వమాయిక, మారీ
దుర్భిక్షభయము మాను నరేంద్రా
భాగ 10 ఉ. 52

5 సమాప్తమగు, ముగియు.

ఉ తనభాగ మంతయున్, మాని సుఖించు
నివ్వసుధ మానుఁ దృతీయయుగంబు
నంతటన్ హరి. పూ 5. 48

మానిపోవు — అణగిపోవు, దాఁగిపోవు.

ఆ పాకశాసనుండు నాకంబు విడిచి యెం, దేని
మానిపోయె మానవేంద్రు, తనయు లమరపు
రముఁ దామ కైకొనియజ్ఞ, భాగములు నిలిం
పపతుల కీక. వి. పు. 6. 162.

జ మానించు, మానుచు, మానుపు, మాన్పించు

మాను^{2} విశే. 1 మనోహరము.

శా. .. జనుల కర్థాంశుప్రకాశంబుతో, మానై
సాత్యవతేయ ధీవనధి జన్మశ్రీ మహాభారతా,
ఖ్యానాఖ్యామృతసూతి యొప్పు నిఖిలాఘ
ధ్వాంత విధ్వంసి యై ...
భార. ఆది. 3. 21

ద్వి మాయావి కడిమిమై మడసిన మెచ్చి పూనిన
వేడ్కతోఁ బురుహూతుఁ డిచ్చె, మానైన
యాహోమమాలికఁ దొల్లి యిది నీవు ధరియింపు
మికపిరాజ్య, పదమున కిది నీకుఁ బరఁగు
చిహ్నంబు.
రం. రా. కిష్కిం. 216 పొ. 21 పం.

మ మము రక్షింపుము దేవి నీకరమునన్ మానై
వెలుంగుదు చ, క్రమునన్ ...
మార్క. 6. 128.

సీ నాణెమైన దన విన్నాణెమైనది యన మానైన
దనఁగ లెస్సైన దనఁగ ...

గీ. మంజులంబైన దమటకు మసనవమున ...
ఆ. సం. మాన. 54

2. యుక్తము

ఉ. మంచి తనేకయాగముల మానుగ దక్షిణ లిచ్చి విప్రులన్ భాగ. ఆది. 2. 202

ద్వి. మనుజేశ దనుజుఁ మర్మజ్ఞుఁ డితఁడు, మనదెం నుండుట మానైనసీతి...
రం. రా. యు. 01 పా. 2 పం.

(కొన్నియెడల విశేషార్థము లేకయే వాక్యాలంకారముగా ప్రయోగింపఁబడును)

కం. అవవుడు ధృతరాష్ట్రుఁడు దన, మనమున సంతోష మంది మానుగ వినుల్, గనినఫలమునకు నివ్వుడు, వినఁ గంటిని పాండుసుతుల విద్యాశక్తుల్. భార. ఆది 623

కం. మానుగఁ గించిచ్ఛేపము, లైనమహీరుహము లందు నతులితకరుణా, మానమతితోడ నాసిత, భానుఁడు చమదెంచి వృత్తపతి దానగుటన్.
వి. పు. 2. 194.

కం. మానుగ ఋతుపర్ణుఁడు భీ, మానుజ్ఞాతుఁ డయి చొచ్చె నాప్రోలు ... భార. అర. 2 181

వి ఒప్పిదము, మనోజ్ఞత.

కం. ఏనున్ మనుమఁడు దీక్షితు, లై నారము యజ్ఞ మివ్వ దభిమంత్రిత మై, మా నొందెడు నే మిచటను బూనిక నెఱపఁగవలయుఁ బుత్రులు మీరల్. భా. రా. బాల 401.

సీ. మా నటి పగ లెల్ల మాయు దీపని పండు వెన్నెల నగునట్లు వెలఁది వవ్వు ...
కు. సం. 8. 6

మాను^{3} – ప్రమాను వి. ఔ. వృక్షము, చెట్టు.

మ. హరి శౌర్యం డగు రామభూవిభునితీవ్రాబో పవద్వాహినీ, శరవేగంబున నాత్మమూల బలముల్ జాఱం దళాడంబరం, బరుగన్ గొమ్మలు వోవ లా వటి నిజామాదుల్ వజీరుల్ భజిం, తురు వత్రమత్వము,గానలో ముసలిమానుల్ గాని తర్కింపఁగన్ వసు 1. 44.

సా, మగవాఁడో, మానో. (కరినాత్మఁ డనుట)

వి నిశ్చలము, కదలనిది.

ద్వి. లగ్నమై భక్తికాయుక్త మై నిమగ్నమై లీన మై మా నౌటఁజేసి ...
పండితా. దీక్షా. 63 పా.

మానుచు(న్చు) – మానించు, మానుపు

స. క్రి (√మాను^{1}) 1 మానునట్లు చేయు, పోఁగొట్టు.

కం .. భవ, త్సూనునిమతి యతిలోభము, మానిచి పాండవులఁ దెమ్ము మనుజాధీశా.
భార. ఉద్యో 3, 283

చం. వినుము నిజాస్త్రమంబు లన విశ్రుతమైన గుణద్వయంబు మా, తనువులు గాన విశ్వవిదితం బగు పేర్మి దనర్తు మేము ధ, ర్మనిరతులం దమూన రుచి మానుతు మర్థముఁ గామమున్ సుఖం, బను నింతంబు భూతతతిఁ బొందుట లెల్లను మానికారముల్. హరి. ఉ. 9. 132.

ఉ. అన్నలు నేయురాయిడి భయాతురులై పరువెత్తుమౌనులన్, గన్నులఁ జూచె నేనిఁ దనుకంపము మానిచి నానిమిత్త మా, పన్నుల వీరిఁ బ్రోవుఁడని ప్రార్థన సేయునతండు వారలన్, బిన్నతనాననుండియు విభీషణుఁ డెంత పరోపకారియో. ఉ. రా. 2. 150.

మ. .. ఈవచ్చును, వమ్రదవీరావళికిన్, భుజావిభవవిన్యాసంబు గాన్పించి మా, న్చెద గర్వంబు...
భార. విరా. 4. 263.

ద్వి. ఇనకులాధిప శోక మేత్రోవ మాంతు.
రం. రా. అర. 186 పా. 8 ప.
కాశీ. 4. 89.

2. విరమింపఁజేయు

కం. ... ఆ, ఘనుఁ జూచి యధమకులుఁ డను, మనమున శిష్యతతిచదువు మానిచె నంతన్.
పరమ. 2 111.

సీ. అచటినాలవజాతి హాలముఖాత్తవిభూతి నాడి. క్షితువుభైక్ష మైన మాన్చు... మనుచ. 1. 50.

ఉ నా విని సత్యభామ వదనంబున లేనగ వంకు
రొంప నే, మే వచియింపఁ బూను హృదయేశ్వ
రునిం గనుసంజ్ఞ మానిచి ..
పారి. 4 57, కళా 4. 43.

శమింపఁ జేయు, తగ్గించు

చ వినుము నరేంద్ర విప్రుఁ డలిగెన్ జమదగ్ని
సుతుఁడు శాప మిచ్చె నమరభర్త వంచనము
సేసె వరం బని కోరి కుంతి మాన్పె వలుక
భీష్ముఁ డర్ధరథుఁ జేసి యడంచెఁ గలంచె
మద్రరా. జనుచిత మాడి శౌరి విధియయ్యె
నరుం డనిఁ జంపెఁ గర్ణునిన్
భార. శాం 1 55

గీ. అర్ధచంద్రబాణంబున యాదవేంద్రు, నేసి తోడన
బలుదూపు లేడు వఱపి, యతని వేగంబు మాన్పె
ఉ హరి 5 59

బ్రతుకుమాన్పు — చంపు

ఆ అధిపుఁ డల్ల నవ్వి యర్ధాయరక్కసి బ్రతుకు
మాన్పె దివ్యబాణ మేసి కకు 2. 117

మానుపు(న్పు) — మానుచే — మానించే స. క్రి. (√మాను¹) 1 పోఁగొట్టు, నశింపఁజేయు.

క. ఈవదు లన్నియు నా గంగానదిసరి పూర్వ
జన్మకలుషములెల్లన్, మాన్పు నంట సంస్మర
ణస్నానతటస్థానదర్శనస్పర్శములన్ ..
వరాహ 10. 155.

2 నివారించు, అడఁచు.

మ జగతీనాథవతంస మానత శిరస్సమ్మోళవన్
నెయ్యుచున్, జగడంబుల్ ప్రియ మొప్ప మాన్పె
డుతటిన్ ... మనుచ 5 88.

మ. . అస్వేదతావృత్తి మాన్పె నవస్వేద
సమృద్ధి బోధకళ మాన్పెన్ మోహవిభ్రాంతి
తో,నె గీర్వాణవధూటికిన్ ..
మనుచ 2 33

మానుషము సం విశ (అ. ఈ. అ.) 1 మనుష్య సంబంధ మైనది.

వి అ పుం. (రాశిచక్రమున) 1 మిథునరాశి.

2 తులారాశి 3 కన్యారాశి

(ఈ క్రిందియర్థములయందుఁ దెలుఁగున చే వ్యవహారము కనఁబడుచున్నది)

4. అభిమానము

క .. సాధ్వసమును సిగ్గును మానుష ము మిన్నిటి
గోనఁగన్. నిరం 2 68.

5 గౌరవము

ఉగడ సూనగడి వెదకు తావిఁ జొక్కుఁ జొక్కు
మైనదిక్కు, మానవతి గయాళిపొత్తు మాను
ష మెడ దక్కు. వరాహ 3 92

సీ జనులు గాంచిన మానుషము దూలఁ దన మను
పుయిలోటమున మోము పల్లగింపఁగ.
భార విరా. 2, 70.

6 పరాక్రమము

సీ ప్రాభవంబులు మాలి సాహసోక్తులు దూలి
పాఱువారును విధి దూఱువారు, మానుషం
బులు గ్రాఁగి మత్సరంబులు వేఁగి వెచ్చు
వాడును మూఁక విచ్చువారు ...
వరాహ 8 47.

కం ఇలువరుసయు మానుషముం,గలరాజులయింట్ల
గన్నెకలు పుట్టునెడన్, దెలిసిన వరించి.
శుక 8, 525.

మానుషాదుఁడు(త్తు) సం. వి. త్ పుం. రాక్షసుఁడు

సీ .. పరుషకేశ, జాలంబు గాడ్పునఁ దూలంగఁ
గాలోపమానుఁ డై చనుదెంచి మానుషాదుఁడు.
భార. ఆది 6. 201.

మానుషి సం. వి. ఈ. స్త్రీ మనుష్యస్త్రీ, మానిసి.

మానుషుఁడు సం. వి అ పుం. మనుష్యుఁడు.

మానుష్యకము సం. వి అ. న మనుష్యుల సమూహము.

మానే(నె)రు వి. జ్యోతిష్మతి, ఎక్కుడుతీఁగ. (శ. ర)

మానోజ్ఞకము సం వి. అ. న మనోహరత, ఇంపు, అందము.

మాన్పించు స. క్రి. (√మానుపు + ఇంచు స్వార్థమున) పోఁగొట్టు.

శా. .. వేయేల ధృష్టద్యుమ్నుం డొకరుండ విద్విషదవష్టంభంబు మాన్పింపడే ...
భా. భీష్మ 2 13

మాన్మథము సం. విశే. (అ ఈ అ.) మన్మథసంబంధమైనది.

మాన్యము సం. వి. అ. న. శిస్తులు పన్ను లేక గౌరవార్థము పూజ్యులకు నిచ్చిన భూమి

సీ. మాన్యంబు లీయ సమర్థుఁ డొక్కఁడు లేఁడు మాన్యముల్ చెఱుప సామంతు లందఱు ...
రామలిం. 4.

శా. సాలగ్రామము మున్నుగాఁ గొనఁడు మాన్యక్షేత్రముల్ పెక్కుచం, దాలం బందు నొకప్పుడుం దఱుగ దింటం బాడియున్ బంటయున్.
మనుచ. 1. 55.

గీ. అగ్రహారాళి నఖిలమాన్యంబు లొసఁగి ...
భీమ. 1. 41.

మాన్యుఁడు సం. విశే. (అ. ఆ అ.) 1. గౌరవింపఁబడవలసినవాఁడు. 2. గౌరవార్హుఁడు, గౌరవింపదగినవాఁడు

మాపటించు ?

వ. అగ్నిహోత్రసమయమందు భోజనవేళ, మధ్యదివసమందు మాపటించి, సదనమునకు నర్థి చనుదేరఁ దద్వాంఛి, శ్రాద్ధ మీయవలయు నతిముదమున.
భాగ. 6 (చి.ని).

మాపతి సం. వి. అ. పుం. శ్రీపతి, విష్ణువు

మానము సం. వి. అ. న. కొలుచుట

వి. అ. పుం. త్రాసు, తక్కెడ.

మాపు స. క్రి. (√మాయు త మాయుపు)

1. నశింపఁజేయు, లేకుండఁజేయు.

కం. ఓపి యతనిరణభారము, వాపెదఁ గౌరవ్యసేన బడలువఱిచి సాటోపతఁ గర్ణునిఁ దునిమెద, మాపెదఁ గురురాజుదురభిమానము బలమున్.
భార. కర్ణ. 3. 95.

వ. ఇట్లు మధుసూదనుం డేయుసాయకంబులు ... చమత్కారంబులు మాపియు ...
ఉ. హరి 1. 148.

2. బాధించు, పీడించు.

సీ. మల్వతీలను బ్రజన్ మాపంగ వచ్చును వర్షంబు గురిపింప వశము గాదు ... రామలిం. 5.

3. మాయఁజేయు, మలినము గావించు.

ఉ. ... నిజతేజము పెంపున నన్యతేజముల్, మాపుచుఁ గౌస్తుభాంశమున మాధవునవ్వను తారన్.
పరమ. 3. 5

వి. దే. 1. సాయంకాలము

ఉ. మాపటివేళ నీవు వనమధ్యము వెల్వడి వచ్చి గోష్పద, ప్రాపితధూళిధూసరితభాసురకుంతలమై సరోరుహో, ద్దీపితమైన నీ మొగము ధీరజనోత్తమ మాకు వేడ్కతోఁ, జూపి మనంబులన్ మరునిఁ జూపుదు గాదె ...
భాగ. 10 పూ. 47.

మ. తరుణీ రేపును మాపు హావ్యములచేతం దృప్తుఁ డౌవహ్ని .. మనుచ. 2. 65.

సీ. సాయంసమాఖ్యయై చనుచుండు మాపునా.
ఆం. భా. 1. 94.

కం. ఏను జటాయువు నెంతయు, మానసమున మదము లొదవ మత్సరముతో, భానుని మనలోనెవ్వఁడు, మానుగ మును గదియ నోపు మాపటిలోనన్ భా. రా. కిష్కిం. 738.

కం. మదిఁ దహతహ విడిచి యింకన్, మునుమున సతులారం గొంగు ముడివేసికొనుండిదె నేఁటిమాపటికిఁ గూ, ర్పెద వాలాయముగ నేను బ్రియునను నమ్మున్ ప్రభా. 5. 85.

2. రేయి, రాత్రి.

ఉ. ... భూమిభృ, న్మౌళికిఁ గేలు మోడ్చి చని మాపటికొల్వున నావిలాసినుల్ . .
వైజ. 1. 121.

కం. ఈమాపేయింతిని నా, కామాతుర తెల్లఁ దీఱ.
చంద్ర. వి. 1. 82

గీ. ఎసఁగుకట్టావిక్రియ నావి రెగయఁ బగటి, యొండయుడు కాఱకుఁడు భూమండలమునఁ, బొలిచె మాపటఁ బండువెన్నెల చకోర, పోత వితతికి జాఁపట్టు వోసినట్లు   ఆము. 2 60.

3 మాలిన్యము, మురికి.

(వ్యవ) రంగుబట్ట మాపున కాఁగును

(ఈ యర్థమున అనౌ.గా వ్యవహారమందుఁ గన్పట్టుచున్నది.)

4 లేకుండఁ జేయు (చూ మాపుచేయు)

విణ. మలినము, మురికియైనది.

సీ. కురుమాపుదడిమంపుఁగోకలోఁ దొలఁకెడు కంప మానవనితంబకాంతిసొంపు ..   కళా 4 105

సీ. కట్టిననెఱమాపుగడితంపు పట్టంబు సెన్ను మీఱెడునారచీర గాఁగ ..   అచ్చ రా. సుం 28

మాపుచేయు స. క్రి. (√మాపు) పోఁగొట్టు, నశింపఁజేయు.

ఆ. తెలుపు మాపుచేసి దిట్టతనంబునఁ, దెలుపు భస్మముగను దేటపఱచు, విధముకన్నఁ బరున వేదియు లేదురా ...   వేమ. 3. 148.

మాపుడు విణ. (√మాయు) మాసినది, మలినమైనది.

గీ. .... ఒరులు, గట్టి విడిచినవస్త్రంబు గట్టఁగాదు, మడత మార్చు టొప్పదు కడుమాపుడైన ..   భార. అను 4 107.

మాభీదము సం. వి. అ. పుం. ఏకముఖరుద్రాక్షము (వై. ని.).

మామ వి. (సం. మామకః, త. మామన్, క. మావ) 1. తల్లికిఁ దోడఁబుట్టినవాఁడు, మేనమామ, మాతులుఁడు.

గీ. అనఘ మా మామ శకుని నాకై కడంగి, జూద మాడెడి నాతోడఁ గాదు నాక, యీతఁ డొడ్డిన ధనరాసు లెవ్వియైనఁ, బోఁడిగా నీకు నీ గలవాఁడ నేను.   భార. సభా. 2. 174.

ఉ. శ్రీసుచరిత్ర భూతిమతిజిత్వ శాక్వతి శక్తి కాంతులన్, దేఁత సాఁభోగముల ధీనిధి యీశ్వరనారసింహుఁడా, వాదిజనాథశంకరుల వారికుమారుల వారితమ్ములన్, వారి యనుంగుమామలను వారివిరోధులఁ బోలు నిమ్మహిన్.   మనుచ 1. 29.

2 శ్వశురుఁడు

(క) భర్తతండ్రి

కం. ఆమెఁత నేయునవినయ, సామకథల మృదుగభీరసంభావనలన్, మామయు నత్తయు సంతో, షామృతమునఁ దేలి రంతరంగమునఁ దగన్   భా. ఆ. 7 197.

ఉ. ... నీదుపట్టి నన్నింతయుఁ బ్రేమఁ బట్టి రమియించినయప్పుడె మామ వైతి సీ, కింతటినుండి కోడలఁ జుమీ నను ముట్టకు రాజశేఖరా.   సారంగ 2 232.

(చ.) భార్యతండ్రి.

ఉ. పారణ చేసె రాజు మధుపర్కపుఁ దేనియ మామ భీమధాత్రీరమణుండు మంత్రసముదీరణపూర్వము గాఁగ నీయగన్ ...   నైష. 6 88.

సీ. విను సామి నీతండ్రిపనుపున నీమామ యగు కుంభకుని యింటి కరుగుదెంచి ...   నీలా. 2. 12.

చం. .. మామగా, రనుట యె కాని మమ్ముఁ గనినయ్యకు మీకును భేద మున్నదే ..   ఉ. రా. 5. 252.

వ. .. శ్రీమన్మహామండలేశ్వర కులోత్తుంగ చోడ గొంక రాజులమామ దణ్ణనా (య) కపణ్ణినాయకుని గొడ్కు చోడపనాయకు.   ద. భా. 4. 1066.

3 మామక సంజ్ఞకుఁడు, మామవావివాఁడు.

చం. మఱఁది యటంచు బావ యని మామ యటంచును నల్లుఁ డంచు నం, దఱకును నన్నివావు లిడి ...   దశా. 2. 366.

జ. మామతనము, మామమామ.

మామకము సం. విశే. (అ. ఇతా. అ) నాసంబంధమైనది

మామకీనము సం. విశే. అ. ఆ. అ.) నాసంబంధమైనది, మదీయము.

మామకుఁడు సం. విశే. అ. మితా. అ. 1. నాసంబంధమైనవాఁడు
2. స్వార్థపరుఁడు, లోభి, అత్యాశ గలవాఁడు
3. అ. పుం. మాతులుఁడు, మేనమామ (మే.చి.).

మామతనము వి. మామ + తనము) శ్వశురత్వము, మామయగుట

ఉ. భూమితలేంద్ర నీ కిఘడు పుత్త్రిక యైతనరారు
కన్య నీ, శామహి శాంశజాత యఖిలప్రహిమయ
గుణప్రపంచములన్, మామకి పాణిపీడనాచర
ణంబున కర్హ, గాన శ్రీమామతనంబు మిక్కిలిగ
మామదికి పసు చున్న దిత్తజిన్
పరమ 3. 93.

మామమామ వి. (మామ + మామ. త. మామ మామ) విష్ణువు (సరస్వతి)

సీ. హారోగిరపునిరాజారి, కూరిమిపట్టి మామమామ
యనుంగు మామగారు, అచ్చ రా. బాల 6.

గీ. మామమామ మన హరి యొప్పు శ్రీమహేశ.
ఆం. ౦ం దేవ. 7

మామము సం. విశే. (అ ఈ అ) నాసంబంధమైనది, మామకము

మామిడి — మావిడి వి. (త. మామరం) చూతము, మావి (వ్య. వి)

చం. అల్లయది కెంపులమేడలతోడి విస్ఫుర,
న్నీలకతకుట్టిమస్థలియొ మవ్వపు లేఁజిగురాకు
కెంపును, మ్మరకతమునఁ దేజరిల్లునెఱమామిడి
మ్రాకులతోడి తోఁటయో ప్రభా. 1. 62.

సీ. చానమామిడి నంటి సంపెంగకును మోము
చక్కఁ జూపవదేమి తక్కువయ్యె ...
ఉ. రా. 6. 38.

సీ. ... మామిడి మామి యనంగ నామ్రమగు.
ఆం. భా. 145.

మామిడిక్రింది సోమరి మామిడిచెట్టుక్రింద అపండు రాలి తననోట పడునని ఆశించి వేచుకొని యుండునట్టి సోమరి.

ద్వి. ఒక పిచారము మాకు నొదవె నీరాజు, సుక
వాసి, పసిపండు చూపుగుఱ్ఱంబు, మామిడి
క్రింద సోమరి మేదకుడు.
ద్వి. హరిశ్చ. ఉ. 1497 పం.

ఆ. ఆహిరణ్యకశిపునందు సీమామిడి, క్రిందసోమ
రెట్టు బొందియొత్తెఁ, బులికి మేఁకమఱక పుట్టిన
యట్లయ్యె నా. 2. 59.

త్రొక్కుడు మామిడికాయ — మామిడికాయలు త్రొక్కి చేసిన యొకవిధ మగుపచ్చడి

క. .. త్రొక్కుడు మామిడికాయయు నూరుఁ
బిండు మెచ్చిరలంతుల్
పాంచ 4. 55.

జ మామిడిగుత్తులు

మామిడిగుత్తులు వి. బ. (√మామిడి) ధాన్య విశేషము.

మ. సొరిదిం బేర్చినతీఁగమల్లియలు ఖర్జూరంబులుం
బుష్పమంజరులు న్మామిడిగుత్తులున్ గుసుమ
ముల్ సంపెంగలున్ బచ్చగన్నెరుపూఁబాళలు
గల్గి రాజనపుఁగాంతిందారు ము ల్వ్యాపి చే,
లరుదారన్నగుఁ బూవుఁదోఁటల బలాకానీక
దంభంబునన్ ఆము 1 66.

మామెన వి 1. ఉత్పలశారిబ, నల్లసుగంధిపాల (వృ వి).

సీ. మామెనయును నేమామెన యటకమామిడి
దూలగోవెల . హంస 4 10.

గీ .. మామెన యన నుత్పల శారిబాహ్వయ
మగు భవ. ఆం. భా 57

2. మామెనకాయలతో పెట్టిన యూరుఁగాయ

కం. వడపిందెయు మామెన మాగెడుగాయయు
నల్లమున్ మిరియపుఁగాయల్, కడనుండఁగఁ
ద్రొక్కుడు మామిడికాయయు నూరుఁబిండ్లు
మెచ్చిరలంతుల్. పాంచా. 4

ఉ. ఆరికకూడు పుచ్చిపరు గావులవెన్నయు దోస
గింజనం, బాఁచుపుటాంబురంబు తనిమజ్జిగ సామె
వగుంపుతోడఁ దం,డారఁగఁ బట్టి రెక్కిముఁయ
ల్ముఁలుగోలలఁ బూని యెల్లకో,శేరులు వైచి
దున్నుటకు నేఁగిరి కొండ్రకు సాలఁ బవి నన్
వేం. ప.చ. 637

(ప్రాఁత ప్రతిపా. మాకొనకంపు ముద్రి పా,

మాయ సం. వి. ఈ. స్త్రీ. 1 దంభము

2. వంచన, మోసము

3. గారడివిద్య, మంత్రవిద్య, ఇంద్రజాలము మొ. వలనఁ గలిగిన భ్రాంతి

4. యథార్థము కానిరూపము, అసత్యము (సమాసము యొక్క మొదటిపదముగా నుండునపుడు అసత్యము, కల్పితరూపము గలది, యథార్థము గానిది అను నర్థముల నుపయోగింపఁబడును)

(ఉదా.- మాయావచనము – అసత్యవచనము మాయామృగము మొ.)

5 కపటోపాయము, రాజకీయతంత్రము

6. (వేదాంత.) అవిద్య

(అవిద్యవలనఁ గలిగిన భ్రాంతిచేత నసత్యమగు జగత్తును సత్యముగాను బ్రహ్మముకంటె భిన్నమైనదిగాను జనులు గ్రహింతురు)

7. (సాంఖ్య.) ప్రధానము, ప్రకృతి

8 బుద్ధునితల్లి యగు మాయాదేవి

9. (శైవమతమున) జీవుని బంధించెడి నాలుగు పాశములలో నొకటి.

10. ఒకానొక పట్టణము, గయ.

11 లక్ష్మి

12 కృప.

13. ఒకానొక విష్ణుశక్తి

14 తెగడ (వ్య. వి.). (వై. ని.).

మాయరవి – దయలేని సూర్యుఁడు

కం. మాయరవి యేల క్రుంకఁడొ,కో యను నిట్టెలి
తడసెనో ... భార. విరా 2. 212.

మాయఁజేయు స. క్రి. (మాయు) నశింపఁజేయు

గీ. చంద్రసూర్యుల ప్రకాశము మాయఁజేయని
కటికచీఁకటిమీఁద మెటిక పిలుచు ..
శుక 2 504.

ఉ. తా నొకమాయఁ జేసి యమృతంబు సురాళికిఁ
బంచిపెట్టఁగా, నే నిఁక మాయఁ జేసి త్రిది
వేశుల నందఱ మాయఁ జేసెదన్ ..
దశా. 2. 265.

మాయఁబాఱు అ. క్రి. (మాయు) కాంతిహీనమగుట కున్ముఖమగు, మాయుట కున్ముఖమగు.

కం. తెలతెల నయ్యెను దిక్కులు, పలపల మడు
గణము మాయబాఱెను బతుల్, కలకలనఁ
గూయఁజొచ్చెన్, దులదులఁ దుమ్మెదలు దమ్మి
తుటుముల వెడలెన్ హంస. 1 155

మాయకాఁడు వి. విశే. (మాయ + కాఁడు) మాయావి

సీ. . నీవు .

గీ. మానుషంబులు నడపంగ మాయకానిఁ, గాఁగఁ
దెలులు గాంచుట వగ కలిమిపేర్మి, దాని వెలి
పుచ్చు నోపమి వీన నొకటఁ, గార్శ్య పాండు
రత్వంబులు గలుగు ననఘ
భార. అను. 4. 385.

మాయదారి వి. విశే. (మాయ + దారి) (సం. మాయాధారీ. మాయావి) మాయకాఁడు; మాయావిని, మాయలాఁడి.

ఉ. వచ్చుటయున్ ఫలందముఁడు వారిజనాభుఁడె
మాయదారి యై, యిచ్చటి కేఁగుదెంచె నని
యిచ్చఁ దలంచి నమస్కరింప ...
వరాహ. 9. 44.

గీ. నిలిచె జిలిబిలిజడదారి చెలువఁ జేరి, మమ్ము
కప్పెడుదార నమ్మాయదారి ...
కువల. 2 29.

చం. హరిహయ కంటకాన్వయుల యావహవైఖరి
కెల్ల యైనకల్లరి మదిరీతి మేను కుటిలమ్ముగఁ
ద్రిమ్మరు మాయదారి మందర యనుజంత ...
చం. రా. 4. 18.
అం. భా. 2 266.

మాయపోతు వి. విశే. (మాయ + పోతు — మాయము + పోతు శ. ర.). మాయలమారి (శ. ర.).

మాయము విశే. (సం. మాయా, క మాయవు

1. అదృశ్యము, కానరానిది.

ఆ. మడుగుసొచ్చి మునిఁగి మాయమై పోయిన,
నదృశాత్ముఁ డగుచు వనవిభుఁడు ..
భార అర 4 330

శా ... ఇతఁ డెవ్వాఁడొకొ నేత్రోత్సవ . బై
డాయం జనుదెంచె నంతటను మాయం
బయ్యె . నైష 6 52

కం. ఉఱికిన నడుమనె తల దెగ, నఱికినఁ బులి
మాయమైన నభమున సురలు, త్తఱి మెచ్చి
పుష్పవర్షము, తఱచుగఁ గురియించి రభయ
దాయకు మీఁదన్. ద్వా 10 57

2 మోసపుచ్చునది, వంచకము

కం మాయపుఁజీకటి విరియుఁడుఁ, దోయజ
మిత్త్రుండు మగుడఁ దోఁచెఁ బ్రజకుఁ గో,
పాయత్తులై బలంబులఁ, జేయంగలవారు
గడఁగి శితబాణములన్.
భార. ద్రో. 4. 624

కం. మాయఁ బ్రకటించుచును వెడ, మాయపు మం
త్రములు రిత్త మంత్రించుచు భూ, నాయకనం
దన గనుఁగొను, మా యామదిరాక్షి నీమదా
లస యగునే. మార్క 2. 91

3. కృత్త్రిమము, తెచ్చి పెట్టుకొన్నది

చం. మదవతి ... చెంబుతో, నుదకముఁ గొంచు
ధూర్తమణి యుండెడిచోటికి నేఁగి మాయపు,
న్నిదుర వహించి యున్నయతనిం గరసంజ్ఞల
లేపి యిట్లనున్. శుక. 2 525.

4 చెడిపోవునది, నశించునది

కం. కానియటు లుండి నెఱఁబడు, నైన తెఱఁగు
దోఁచి మాయ మగు నిబ్భంగిన్, మానసమున
శుభ్రు వగయుఁ, దే నోపుం బనులు బుధుఁడు
దేలఁడు రెంటన్. భార. శాం 2. 28.

సీ. అనురక్తి నినుఁ గూడి మనఁ గంటి మంటి నే
ననుకతిమనువు మాయంబు గాఁగ ..
శు. సం. 5. 552.

గీ. అస్త్రశిక్షయు నేర్పంగి వఱిగిపోయె, మాయ
యన్నియు నెచ్చోట మాయ మయ్యె ..
భా రా. యు 1390.

చం అడరెడుచిచ్చుఁ జొచ్చుతఱి నాదట నూరక
చూచునాఁటిని, లక్కడయును గానఁ ద్రోచి చిర
కాలము దాఁచిన బెట్టిదంబు నా, యొడఁ గని వంత
లన్ విసివి యీతని కెక్కడి మోహ మంచు
ని, ప్పుడమి నడంగి మాయమయి పోయితి వే మె
పతివ్రతామణీ ఉ రా 8 99

5 వంచనాసాధనము, మాయోపాయము

క. ఈవెడమాయము లేఁటికి, దేవీ యొనరించెదిట్టు
దీనికి నెడగా, నీ వొకటి యొడ్డి చూపినఁ,
బోవఁగనిత్తునె విరోధిఁ బోరిగొన కెట్లున్.
హరి. ఉ. 8. 201.

గీ. మాయములు పన్ని యీలీల మహిపుమ్రోల,
జాల నిడి పేల నరిగిరి ప్రాణసఖులు ...
కృ. శకుం. 3. 33.

మాయపుఁబురువు — ఘాతుకక్రిమి, నశింపఁజేయు క్రిమి.

కం నాయిష్టవనిత మ్రింగిన, మాయపుఁబురువు లివి
వీని మడియింతు మునీంద్రా యరుగుము నీ
వనుటయు, నాయన యత్యంతదుఃఖితాత్ముం
డగుచున్. భార అర 4. 334.

సా. కుంచెన్న కూడఁ బెట్టిన మంచెన్న మాయంబు
చేయును (పెద్దల కష్టార్జిత మగుసొమ్మును వమ్ము
చేయునప్పు డీ లోకోక్తిని వాడుదురు).

కం. ఇంచుకయు నే వ్యయింపక, సంచితముగ
ధనము విభుఁడు సానుల కొసఁగెన్, "గుం
చెన్న కూడఁ బెట్టఁగ, మంచెన మాయంబు చేసె"
మర్యాదలరన్. రుక్మాం 4. 104.

జః మటుమాయ, మటుమాయతనము, మటుమాయ
లబండి, మటుమాయలాఁడి, మటుమాయలాఁడు.

మాయల చెంచురాయఁడు మి. వి (√మాయ) ఈశ్వరుఁడు, శివుఁడు

కం ఒకతలమానిసి లేఁడిం, టికి మాయఁ జెంచు
రాయనికి నని వెనక,య్యకు నాతనివెనకయ్య
కుఁ, దుకతుకఁ బుట్టించి నవ్వెదురు మన
చెంచుల్. చంద్రా 2. 56.

మాయలబెల్లి మి విశే. (√మాయ) మాయలు గలది.

సీ. తచ్చనగొండి పోతరకత్తె కల్లర పల్లింత
మాయలబెల్లి కటికి .. చెన్న 2 84

మాయలమారి మి. విశే. (√మాయ త. మాయ మాఱి) మాయలు గలవాఁడు మాయావి, మాయావిని, మాయలాఁడి.

ఉ ... సుఖో, పాయత నున్నవాఁడు శ్రుతిపారము
సేయుచుఁ దోఁటలోననే, మాయయగా రటంచు
నల మాయలమారి చనెం దటాలునన్.
వైజ 4. 16.

మాయలమెకము మి వి. (మాయలు + మెకము) మాయామృగము.

కం. మాయల మెకంబు నేసిన, మాయన నన్నెలుఁగ
వలయు నటకాదె నరుం, డేయకమును గిటిఁ
బోరిగొను నాయకుఁ డావెన్క మీరె న
న్నెలుఁగుటకున్. రా వి 3. 47.

మాయలాఁడి మి విశే (మాయలు + ఆఁడి, త మాయైయాడి క. మాయలాడి) మాయలు గల ఆఁడుది

దండకము. ... గుణం బేఁటికే మాయలాఁడీ
విభుండైనఁ బోఁడే నిమగ్నుండు గాఁడే ..
భోగినీదండకము 9 పా

మాయలాఁడు మి విశే. (√మాయ త మాయై యాడి) మాయావంతుఁడు మాయలమారి.

సీ, ... సహదేవుఁ ఉలుకన మర్దించి మందల విడు
వఁడే మాయలాని ...
గీ మేటిమగనిఘటోత్కచుఁ గీటడపఁడె
భార. కర్ణ. 1 42

సీ . మాయలాఁడని తిట్టె మంజుఘోష.
మమచ 1. 42

కం. అనుడు దరహాసరసమునఁ. దనవదనజద్వి
ఘండు తారుణ్యము గై, కొన మందాందోళన
మే,శనమున శిర మమః మాయలాఁ డిట్లని
యెన్ . పాండు 5. 209.
భా రా. యు. 1718., అం. భా. 2. 256.

మాయసాగు మి వ క్రి. (మాయ + సాఁగు) మాయచేయు

గీ నీనియోగులు సీమలో లేనిసుద్దులం గదిసి
మాయసాగి రనంగ వలదు, మా టొకటి నేఁ
డొకటి గాద దేఁటి కిఁక, నాఁటినాఁటికిఁ దెలి
యుఁగా నసతలోన. రా వి 5. 41.

మాయాకారుఁడు సం. వి. అ పుం. గారడివాఁడు.

మాయాచణుఁడు సం విశే (అ ఆ అ.) 1. గారడి చేయుటకుఁ బ్రసిద్ధుఁడు, 2 మోసపుచ్చువాఁడు, దగాచేయువాఁడు

మాయాజీవి సం వి న్ పుం గారడివాఁడు.

మాయాదము సం. వి. అ. పుం మొసలి, మకరము (త్రి. ని.).

మాయాదేవి సం. వి. ఈ. స్త్రీ. బుద్ధునితల్లి.

మాయాధరుఁడు సం. విశే (అ ఆ. అ.) మోసగాఁడు, మోసము చేయువాఁడు.

మాయాఫలము సం. వి అ న. మాచికాయ.

మాయాయంత్రము సం. వి. అ న మంత్రశాస్త్ర ప్రకారము వేసిన యంత్రము.

మాయావంతుఁడు సం. విశే. (త్. వతీ. త్) 1 మోసము చేయువాఁడు, వంచకుఁడు. 2 ఇంద్రజాలవిద్యయందు నేర్పరి, ఇంద్రజాలవిద్య నుపయోగించువాఁడు

వి త్ పుం కంసుఁడు.

మాయావతి సం. వి. ఈ. స్త్రీ. ప్రద్యుమ్నుని భార్య.

మాయావి సం. విశే. (న్. నీ. న్.) మోసము చేయువాఁడు, మోసపుచ్చువాఁడు, యుక్తి పన్నువాఁడు.

వి. న్. పుం. 1. ఇంద్రజాలికుఁడు, గారడివాఁడు 2. పిల్లి (శా. ని.) . . మాచికాయ.

మాయావిదుఁడు సం విశే (ద్) – మాయ నెఱిఁగినవాఁడు

1 మోసము చేయుటయందు నేర్పరి. 2 ఇంద్రజాలవిద్యయందు నేర్పరి

మాయి సం. వి. న్. పుం. 1 గారడివాఁడు 2 బ్రహ్మ 3. కాముఁడు, మన్మథుఁడు. 4 అగ్ని 5 శివుఁడు

విశే (న్ నీ న్) మాయావి

మాయించు స క్రి (√మాయు) 1. చంపు, సంహరించు

కం. ఆయుధము విడిచి యుండఁగ, సాయకగుచ్ఛ
మీరు నూడఁ జంపినకష్టో, పాయుని దృష్టద్యు
మ్నుని, మాయించియె కాని తొడిన మఱు నే
నూడ్చన్. భార. కర్ణ. 2 150

సీ ఈతేరఁ గాదె మాయించె సుత్రాముఁడు పాక
దైత్యేయు నిర్భరసహాయు ...
హరి. 7 154

కం మాయావి వీఁడు దుర్మతి, మాయఁడు సంగ
రములం దమర్త్యుల గెలుచున్, మాయికరణ
మున వీనిన్, మాయింపుము మోహనాది
మాయలచేతన్. భాగ, 10 ఉ 14.

2. నశింపఁజేయు. అడఁచు.

ఉ. ...మౌర్వి మ్రోయించుట గర్జచందముగ నేచి
విరోధవనానలంబు మాయించు శితాస్త్రవర్ష
మున నిట్టిది భీష్మమహాభ్రము ..
భార. భీష్మ. 1 52.

శా ఆరాజన్యుఁ డుదగ్రుడై పొదివి సింహవ్యాఘ్ర
భల్లూక ఘూ, దాంతావాదికదుష్టసత్త్వ సతతోత్థా
నంబు చాపస్ఫురన్నారాచ ప్రముఖాంబకంబుల
జడిన్ మాయించుచున్ గ్రక్కునన్, ఘోరా
రణ్య పదాశ్రమంబులఁ బరిక్షోభంబు మాన్పెన్
నృపన్. కృ. శకుం 1. 62.

క. వంచనయును మాయయు మా, యించి పరా
క్రాంతి నయ్యుమేశాస్త్రమునం, గ్రంచఱ నంత
కుష్ఠం కేఁ, గించితిఁ బౌలోమకాలకేయాసురు
లన్. భార. అర. 4. 86

చెయుచుఁ జెవులపండువు, మాయించు నఘాళి
నిట్టిమతి మఱి గలఁడే .. భాగ. 1. 184.

3. పోఁగొట్టు, కాంతిహీనము చేయు

శా . అరి, జ్మాదాఁస్థిర కీర్తితారకములన్
మాయించు చేతప్పరా, పాఁడత్యుండు
వెలుఁగు ... నైష. 5. 133.

సీ చిఱునవ్వు వెలయించి చెలువయనవెన్నెలల్
మాయించు మిప్పుడు మచ్చకంటి . .
బిల్హ. 2. 137

సీ నీలధారాదఁ నిర్మలకాంతుల గడియలో
మాయించుఁ గలికివేణి హంస 5. 210.

మాయికుఁడు సం వి. అ పుం. ఇంద్రజాలికుఁడు .(వై ని)

మాయు అ క్రి. (త మాయ్.) 1 కాంతి హీనమగు, తిరోహితమగు.

కం. మాసె నభోమణి నక్కలు, గూసెం గలయంగ
దెసలకుం బలుసాయల్. నేసెం బలుమొయిళు
లడర ... భార. విరా. 4 86.

గీ కరము భానుబింబము మాయఁ గప్పె నభము,
నంబకములరాగమునఁ జెం, పారుచూడ్కిఁ
బ్రతిభటుఁడు సూచి వరుఁ డింక మ్రగ్గకెట్టుఁ,
బూన్కి విడఁ డని సంరంభమును వహింప.
రాఘవ. 4 176.

2. మలినమగు, మాఁగుడువాఱు

కం మాసినచందముఁ దనుఁ గని రోసినడెందంబుఁ
గలతరుణి సెఱుఁగఁడ బి, ట్టేసినమదనునిచే
ధృతి వాసినబెగ డొందు సింహబలుఁ డట్టె
యెన్. భార. విరా. 2. 82.

ఉ మాసినదీర్ఘవేణి తుఱుమాసినచేలచెఱం గలం
క్రియా, వాసముగానిమేను వసివాఁడినముద్దు
మొగంబు గాంచి ... శుక. 1. 125.

కం. తలమాసిన నొలు మాసిన, వలువలు మాసినను బ్రాణవల్లభుసైనన్, గులకాంతలైన రోయరె, తిలకింపఁగ భూమిలోన దిటముగ సుమతీ

సు. శ 56

సీ. మాసటి పగ తెల్ల మాయు దీపని పండు వెన్నెల నగునట్లు వెలుఁది నవ్వు ...

కు సం 8. 6.

గీ. భ్రమరగీతిః మాయ విపంచి మీఁట, దాన శ్రుతిఁ గూడి మిగులఁ దద్భక్తి హెచ్చ, వే నివారించి తేఁటి దైవిఁము నెదుట, యుక్తులు ఫలింప ననుమ ఖిట్టూర్చ నవ్వు ఆము. 5. 147

చం. చీకటులు గొబ్బున మాసె మరుండు తుంట విల్, బలువడి నెక్కుఁ దీసె ..

నీలా ౨ 44

3. చచ్చు

కం మాయావి వీఁడు దుర్మతి, మాయఁడు సంగరముఖం దమర్త్యుల గెలుచున్ ...

భాగ 10 ఉ. 14

కం మాయారణమున దివిజుల, మాయఁగఁ జేయుటకు నైకమత్యము మెరయన్ .

శశాం 5. 41.

4 క్షీణించు, తగ్గు

సీ. జపములు గాయత్రిసహితంబుగా మాసె వేదంబు పేరును వినఁగలేద ..

హరి పూ 1. 100

సీ. మనసుఁ గామక్రోధమదలోభముల కిచ్చి సడలింతు రన్వయాచారసరణి, నన్వయాచారంబు లట్లు మాసి చనంగ వర్తింతు రన్యాయవర్తనమున. భీమ 5. 173.

(మాసిచను — చెడిపోవు)

ఉ. అశ్వమే, ధీయహయంబు మారుతగతిన్ బహుదేశములం దరించుచున్, మాయనివేడుకన్ యుపతిమండలమున్ గదిసెన్ సమున్నతిన్

జై. భా 5. 105.

5. మఱువఁబడు, విస్మృతమగు

సీ రాజాలయమునకు రాకపోకలు సేయు, మాసిన చదువులు మఱలఁ జదువు

పాండు 3 43.

6. నశించు

సీ. మాసె నఘస్ఫూర్తి మహిభూముఁ డను రెండు మూఁడువానలు నిండఁ గురసె

మను చ 1 34.

సి కను మాయఁ జని సీతఁ జెనకు కాకాసురు కసమాయఁగాఁ జాటు కొనినచోటు ...

సా క. 9.

7 దరిద్రుఁడగు, ధనహీనుఁడగు

(వ్యవ) పాపము అతఁడు వ్యాపారము చేసి మాసిపోయెను.

జ మాపు, మాపుచేయు, మాపుడు, మాయఁజేయు, మాయఁజాలు, మాయించు, మాసి, మాసిక,

మాయుకము సం వి అ పుం గజవిశేషము. (నల్లనిశరీరము నల్లనినాలుకయు కుఱుచదేహమును అల్పములైన గర్ణవాలమేహనములను దీర్ఘమగుతొండమును కృశమగుగ్రీవయును దుర్గంధమును గలది. ఇది సేనాపతికిని రాష్ట్రమునకును నాశము గలుగఁ జేయును.) (శ ర)

మాయురె — మాయురే అవ్య 1. ప్రశంసార్థకము.

కం మాయురె హరిహరివరద య, మేయగుణా యనుచు నాత్మ మెచ్చి ..

భాగ. 10 ఉ 680.

2. సంతాపార్థకము

ఉ. మాయలు మాయ మైనఁ గని మాయురె యంచను శోషశాఖ్య మౌ, వాయువు నంపఁగా ...

దశా 4. 214.

మాయురే — మాయురె మాయొరె, అవ్య. 1. ఆశ్చర్యార్థకము.

చం. పురుపమహీజ మయ్యెగురుఁబోఁడి పయంట చెఱంగు వట్టి త, ద్గురుకుచముల్ బయల్ పడఁగఁ ద్రోఁచె నచేతన మయ్యె మాయురే.

కవిరా. 4. 76.

గీ. మాయురే భూరిమహనీయమణి కాయ, హాటక
విశంకటనిపాటపాటవంబు, అని మనంబున
వెఱఁ గంది హర్ష మంది, రఘునృపకుమార
వరు హజారమునఁ జేరి ఇందు. 2 118

2 ప్రశంసార్థకము

ద్వి. వేయభంగుల సావేశంబు దాల్చి, మాయురే
యని కలహాఱను మెచ్చి ...
ద్వి. హరిశ్చ. పూ 976 పం.

గీ. మాయురే స్వామి చాగు భళా యటంచు,
మాగధులు చేరి సముఖంబు వేగ విప్ప, వలుపు
మీఱంగ నిజవాహనంబు డిగ్గి ...
ప్రబంధ. 79.

3. సంతాపార్థకము

ద్వి. మాయురే కౌశికుమాయఁ గాఁబోలు,...
పనిగొని బహుమహోత్పాతంబు లొదవె...
ద్వి. హరిశ్చ. పూ. 1122 పం

ద్వి. హా యని యెలుఁ గెత్తి యఱచి హానాథ,
మాయజూదం బింతమట్టుకుఁ దెచ్చి, మాయత్రో
వలఁ జూపె మాయురే నాథ ...
ద్వి వల 4 158 పం.

మాయువు సం. వి. ఉ. పుం. పిత్తము.

మాయూరము సం. విణ. (అ. ఈ. అ) మయూర సంబంధమైనది, నెమిలిసంబంధమైనది.
వి. అ. న. మయూరముల సమూహము

మాయూరి సం. వి. ఈ. స్త్రీ. 1. అజమోద, ఒక జాతి యోమము (వృ. వి.). 2 మృదంగాది వాదనమునందు వ్రేళ్ళ యొక్క ఒకవిధ మగు వ్యాపారము (వై. ని.)

మాయొరె – మాయురే అవ్య. ప్రశంసార్థకము

మ. అరెరే దాంతి బళారె శాంతి గుణ మయ్యారే
ప్రసాదంబు మా, యొరె దాక్షిణ్యము బాపురే
తెలివి మే లెంతేతపం బౌర యా,దర మాహా
మహిమం బహో కలితమేధాశక్తి మజ్ఝారె
స,త్కరుణాలోకన మంచు నాత్మ ముని
రాట్కంఠీరవున్ మెచ్చుచున్.
చంద్రా. 3. 125.

మాయ్యము సం. వి. అ. న. త్రాసు, మూర, తూము లోనగు మానము (శ. ర.)

మారకము సం. వి. అ. పుం. అంటుకొనెడి పెద్ద వ్యాధి 2 డేగ, శ్యేనము

మారకమ్మ వి. ఒకానొక దేవత.

ఆ. వారకాంత లెల్ల వలచి యేతెంతురా, పొందుఁ
జేసి ధనము పుచ్చుకొనకు, మారకమ్మ చొచ్చి
మఱి యిల్లు వెళ్లురా .
వేమ. 2. 176.

గీ. మారకమ్మపులి యచట మఱియున్న, పెద్ద
మేములు పెంచినపిల్ల యొక్కొ, యనఁగ
వాలు మృగంబుల కదియ యెపుడు, నాటపట్ట
గుజాడలు తేటపడఁగ. ద్వా 8 15.

మారకుఁడు సం. విణ. (అ. రికా. అ.). చంపెడి వాఁడు, నశింపఁజేయువాఁడు
వి. అ. పుం. మన్మథుఁడు, మరుఁడు.

మారజిత్తు సం. వి. త్. పుం (మన్మథుని జయించినవాఁడు)
1. శివుఁడు 2. బుద్ధుఁడు.

మారణము సం. వి. అ. న. 1 చంపుట, నశింపఁజేయుట. 2. శత్రువును నశింపజేయుటకై చేయఁబడిన మంత్రశాస్త్రకర్మ, అభిచారిక కర్మ. 3. ఒక దినుసు విషము.

మారము సం. వి. అ. పుం 1. చంపుట, నశింపఁజేయుట 2. విఘాతము, విఘ్నము. 3 కామవికారము, మన్మథ వికారము 4 ఉమ్మెత్తచెట్టు. 5. మృత్యువు, చావు.

మారరిపువు సం. వి. ఉ. పుం శివుఁడు.

మారవము సం. విణ (అ.ఈ.అ.) మరుదేశసంబంధమైనది.

మారాటము – మాఱాటము (శ. ర.).

మారాము వి. పెంకెపట్టు.
(వ్యవ.) ఆ పిల్లవాఁడు చాల మారాము చేయుచున్నాఁడు

మారాముళ్లు వి. బ. మర్మములు, తంటాలు, చిక్కులు

కం. ఓ రామచిలుక మాకీ, మారాముళ్లు తెలియు మగవారమె నీ. దాఁకఁ బలుపోకలంగడి, దేలన్ శుక. 2. 80

(ముద్రి. పా. "మారాములు తెలియుటకును" శ. ర. పా.) మారాముడ్లు (వ్రా. పా.)

మారి¹ వి. (సం. మారీ) మృత్యుదేవత.

వ. మారి మసఁగిన తెఱంగునం బారిసమరి యొక్కఁడం దానయై యొక్కొక్క మెఱుంగుటమ్ముననె యెక్కండ్ర నుక్కడించి ... అచ్చ. రా. యు. 364.

సీ. మనకీచకుల కెల్ల మారి యై పుట్టినసుదతి వోయెడు నని చూచువారు . . భార. విరా. 3. 66

గీ. ఊరు పాడైనఁ గోవుల యూళ్ల కుఱికి, మెసవ దొరకొంటిఁ బ్రజ మారి మసఁగినట్లు, తీఱఁ గతిపయ దినముల దేశమెల్ల, మల్లెవట్టినచేని క్రమంబు గాఁగ మనుచ. 5. 26, భార. ద్రో. 1. 141.

చూ. మారి మసఁగు.

మారి² అవ. తాచ్ఛీల్యార్థమున వచ్చు నొకానొక ప్రత్యయము

ఉ. ... నీ కొడుకు మూఢత మానువ వేల వాఁడురో, తొత్తులమారి యై గృహము ద్రొక్కక యొక్కొకదాని పూనికన్, గుత్తకు నంచు నుంచుకొని కోకలు రూకలు కోకనీయఁగన్. నిరం. 2. 48.

గీ. అతఁడు దాని నెగాదిగ నరసి చూచి, దుడ్డె గట్టిద పని లేక తొత్తుఁ దానె, పిలిచె నిది పాట్లమారి గావలె నటంచుఁ, జేరి తనపేరు పురిపేరు చెప్పి నిలిచె. హంస. 5. 69.

మారి సం. వి. ఈ. స్త్రీ. 1. అంటుకొనెడి ఒకానొక చెడ్డవ్యాధి, మసూరికా రోగము. 2. చంపుట. 3 దుర్గాశక్తి భేదము.

మారిచము సం. విణ. (అ. ఈ. అ.) మిరియములతోఁ జేయఁబడినది.

మారితము సం. విణ. (అ. ఆ. అ.) వశింపఁజేయఁబడినది

మారిమసఁగు అ. క్రి. (మారి + మసఁగు) మిక్కిలి విజృంభించు, మిగులఁ జెలరేఁగు.

గీ. కాలపక్వంబులైన లోకముల జముఁడు, బారిసమరెడు చాడ్పున మారిమసఁగి, యుగ్రరూపుఁడై శౌర్య సమగ్రబాహు, సంపద ద్దాముఁడగు క్రీడి సంపె రిపుల భార. విరా. 5. 59.

కం. ఈరీతి నెదురు లేక కుమారక లుగ్రాహవమున మారిమసఁగుచో, వీరంబు విడిచిపాఱె సురారాతిబలంబు లెల్ల హాహా యనుచున్. వరాహ. 11. 105.

గీ. దుర్ముఖు నిశితాస్త్రంబునఁ ద్రుంచె నిట్లు, మారిమసఁగి దైత్యుల బారిసమరె . . మార్క. 6. 103.

స. క్రి. సంహరించు, చంపు

కం. వల్లియలు ద్రెంచుకొని బల, మెల్లను బెల్లగిలఁ జొచ్చి యెంతయు వలుకన్, గొల్లువడి సురభి హుంకృతి, మల్లడిగొనఁ బ్రజల మారిమసఁగం దొడఁగెన్. పద్మ. 7. 288.

గీ. ఉత్తమౌజు యుధామన్యు నుర్విఁ గూల్చి, మఱియుఁ దక్కిన శూరుల మారిమసఁగి ... చిత్రభా. 8. 81.

మారిషము సం. వి. అ. పుం. తోఁటకూర (వృ.వి.).

మారిషుఁడు సం. వి. అ. పుం. గౌరవము గల మనుష్యుఁడు.

(నాటోక్తియందు సూత్రధారుఁడు ప్రధాన నటునిఁ బిలుచునపుడు గౌరవపద్ధతిని సంబోధింప నుపయుక్తమగుపదము.)

మారీచము సం. విణ. (అ. ఈ. అ.) మిరియముల సంబంధమైనది.

వి. అ. పుం. 1. పెద్ద యేనుఁగు, గజరాజము. కక్కోలకము (వృ. వి.) (మే. ని.).

మారీచి సం. వి. ఈ. స్త్రీ. శాక్యముని యొక్క తల్లి (త్రి. ని.)

మారీచుఁడు సం. వి. అ. పుం. 1. బంగరులేడి రూపమున రాముని మోసపుచ్చిన రావణ భృత్యుఁడైన రాక్షసుఁడు, తాటకాసుందుల తనయుఁడు. 2 కశ్యపుఁడను ఋషి. 3 ఋత్విక్కు, యజ్ఞ పురోహితుఁడు.

మారు¹ స. క్రి. (హిం. మార్) కొట్టు. ప్రహరించు

చం. విరహుల మారుమారు ఘనవీరబలం బని పాం
థకుండదే, ల్దలుకుచు మాకుమారు నడిదాలని
రాగవియోగజాతకా, తరగుణదాత్ర మన్మథ
పతాకని తేంట్ల నదల్చి కమ్మరదా, మరలఁ
గదల్చి వారిచరమండలిసొంపు వదల్చి సంగ
నల్. వేం. పంచ. 4. 150.

గీ. మారు నిను శంకరుఁడు పలుమారు మార,
పలసి క్రమ్మర బ్రతికించఁ దలఁచె నకట,
యట్టి యవివేకమునఁ జామీ గట్టు బట్టి, చెట్టు
జట గట్టి భైక్షంబు బట్టఁ గడఁగె
కృష్ణ 4 90.

సీ. కొసె మారెఁ జదిపె నాఁగను గొట్టె నని
తోఁచు ...
ఆం. భా. 3. 132., వైజ. 4 65

మారు² వి. (క. త. మోర్) మజ్జిగ, తక్రము (బ్రౌ.)

సా. మఱచిపోయి మజ్జిగలో మారుబొట్టు వేసినారు

మారుంగము సం. వి. అ. పుం. మసృణత్వము (వై. ని.).

మారుండము సం. వి. అ. పుం. 1. పాఁపగ్రుడ్డు 2 ఆవుపేడ, గోమయము. 3. బాట, మార్గము 4 గోమయముతో నిండినచోటు

మారుఁడు సం. వి. అ. పుం. కామదేవుఁడు, మన్మథుఁడు

మారు(ఱు)గాళ్లు వి. కృత్రిమ పాదములు.
చెన్న 2 20.

మారుతము సం. విశే. (అ. ఈ. అ.) 1. మరుత్తుల సంబంధమైనది 2 గాలిసంబంధమైనది, వాయు సంబంధమైనది.

వి. అ. పుం. 1. గాలి, వాయువు 2 శరీరము యొక్క ప్రధానరసము లగు వాతపైత్యశ్లేష్మములలో నొకటి యగువాతము. 3. స్వాతి నక్షత్రము

మారుతవ్రతము సం. వి. అ. న. వాయువువలె నంతటను జొచ్చుట వాయు వంతటను బ్రవేశించు నట్టుల రాజు చారులమూలమున నంతటను జొచ్చుట యనెడి రాజధర్మము

మారుతసుతుఁడు సం. వి. అ. పుం. 1. హనుమంతుఁడు. 2 భీముఁడు

మారుతాశనము సం. వి. అ. పుం. గాలిమేపరి, పాము.

మారుతి సం. వి. ఇ. పుం. 1. హనుమంతుఁడు 2. భీముఁడు.

మారువు వి. మత్స్యవిశేషము, ఒకజాతి చేఁప.

సీ. కొఱ్ఱమీలను దండ్రికొలువులెంకల కిచ్చె వాలు
గలను సంగడీల కిచ్చెఁ, బాఁపరలను బిన్నపడ
వాళ్లకును నిచ్చె మారువులను బన్ను వారి కిచ్చె
ద్వా. 1 240.

మారువము వి. మత్స్యవిశేషము, ఒకజాతిచేఁప.

ఉ. వల్లికతట్ట మారువము వాలుగ బేడిస కొఱ్ఱ
మీను పెన్, జెల్లయు పక్కె పాఁరయును నీచను
ముచ్చఁగి బొమ్మిడాయముల్,... రొయ్య పర
కా రిగఁ జేఁపలఁ బట్టి బెట్టగన్.
ప్రబంధ. 195.

మారువా వి. రాగవిశేషము, ఒకానొక రాగము.

భైరవి నాట తోడి సిరిపాళి దిశాదిశి దేశి
మారువా. గౌర బిళావురి లలితకన్నడ గౌళ
ముఖారి దేవగాం, ధారి వరాళి కన్నడ ధనాసిరి
ఘూర్జరి పూరి బేగడా, యారభి రామఖల్లి

మొదలై తగురాగము లింపు మీఱఁగన్.
చెన్న 2 256

మారువాడి వి. ఒకానొకజాతి, మార్వాడ దేశీయుఁడు

సీ. ఆఁడుబిడ్డను కారి యల్లుఁడు పింజారి మఱఁ
దలు కోడలు మారువాడి ... వేణు 69

మారువెల్లి వి. తృణవిశేషము, ఒకజాతిగడ్డి మొక్క

గీ వేరు తొణ్ణంగి తొండును మారువెల్లి, తొప్ప
రంట్రింత యెద్దుకొమ్ముగొప్పుగడ్డి
హం 5 47

చం పాని కెడ పేరి తోఁణఁగియుఁ బొత్తర మల్లవ
మారువెల్లియున్ .. ప్రబంధ 200

మారె(రే)డు వి పొ. అనొ. బిల్వవృక్షము

కం మారెడు మోదుగు విప్రుఁడు, భూరమణుఁడు
వటము ఖదిరమును వైశ్యుఁడు వెం, పారఁగ
రావియు మేడియు గౌరవమున దండములుగఁ
గైకొనవలయున్. విజ్ఞా. 1. 21.

సీ. ... ఇన్నూఱు యోజనములనిడుపు యోజన
శతంబు, వెడలుపు గలుగుమారెడుతోఁట విల
సిల్లు శ్రీవనం బనఁగఁ బ్రసిద్ధ మగుచు ...
వరాహ 10. 125.

రగడ. మారేటికిఁ బలుమా ఱేటికిఁ జన, గోరంట
ల కొనగోరంటవె నన ...
యయా. 4 66.

రగడ మారేడుపంటికై మగువ కడుగోరేల, చేర
రాఁగదె యుప్పచెంత వదిగోరేల
ఉ. రా. 6 61

సీ .... బిల్వసంజ్ఞ గీ. పరగు మారే డనంగను
ఆం భా 2 44.

మారెడుగాయ బిల్వశలాటువు, దీనితోఁ జేయఁబడు ఒకవిధమైన ఊరుఁగాయ.

కం. వడపిందెయు మామెన మా,రెడుగాయయు
నల్లమున్ మిరియపుగాయల్, కడనుండఁగఁ
దొక్కుడు మా,మిడికాయయు నూరుఁబిండ్లు
మెచ్చి రలంతుల్. పా చా 4 66

మార్కండేయపురాణము సం. వి. అ. న. ఒకానొక పురాణము.

ఇది పదునెనిమిది పురాణములలో నొకటి.

మార్కండేయుఁడు సం. వి. అ. పుం. ఒకానొక ఋషి (శివుని వరమున మృత్యువులేనివాఁడు)

మార్కవము సం. వి. అ. పుం. భృంగరాజము, గుంటగలగర (వ్య. వి.)

మా(ఱుకొ)ర్కొను స. క్రి. అ. క్రి. (మాఱు + కొను) ప్రతిఘటించు, ఎదుర్కొను

ఉ. విక్ష్ణుఁడున్ యుధా, మన్యుఁడు నేప
యొండొరుల మార్కొని రౌద్రరసం బలో
కసా, మాన్యము గాఁగ నస్ఖలితమత్సరముల్
మెఱయంగఁ బోరిరి
జార పద్మ 1 261.

కం . కశమి వలిగ్ని వతని మార్కొని కినుక,
న్నిడుదమొన వాఁడికొమ్ములఁ, బుడమిం బడ
వైచి పొడిచి పొరిపొరి మట్టెన్ ..
నీలా. 3. 65

కం. కొంచక యేమీ మనము సమానముదారక్రీ,
డకు నొండొరు మార్కొనుట దొరకునని
వచ్చితి ... రాఘ. 2. 81.

కం. సకలక్షత్రభయంకరు,నకు బ్రహ్మద్రథికి నని
మొనన్ మార్కొన నోపక వలియంబాఱఁడె
యా, ముకుందుఁడు. భార. పథా 2 46.

కం వీనికి మార్కొనఁ జాలెడు, వానికిఁ దగువాని
ధర్మతనయునిపురిలో, నానానియుద్ధలంపటు,
నే నొక్కనిఁ గంటి భార. విరా 2 9.

చం. ఇల నెలదోఁటలందుఁ జరయింపఁగ సౌధము
లెక్కఁ జిత్రపం, క్తుల మృగరాజిఁ జూడ సమ
కొల్పుదు రొఁ దమకూర్చు నెయ్యపుం, జెలు
లకు సాళ్వమాశనృపశేఖరు తిమ్మనృపాల
చంద్రుతోఁ, గలవను మార్కొనఁ గడఁగు గబ్బి
విరోధు ల దేమి చిత్రమో.
విప్ర 1 51., శు సం. 11. 660.

మా(ఱుకో)ర్కొలు (√మార్కొను) మార్కొనుట, ఎదిరించుట.

మ. మునుపే యాతఁడు కృష్ణుపే ర్నుడివినన్
మోహంబును జెంద కే, మనదుం దద్వీపతో
రణాంగణమున స్మారో్కలుఁ గల్పించె నే,
మనుదున్ దైవము మాకు నెల్లఁదనువున్
ప్రాణంబులున్ రక్షకుం,డును నెయ్యుండును
దేశికుండు నలకృష్ణుండే కదా చూచినన్ .

చిత్రభా. 5. 198

మార్గ సం. వి. ఆ. స్త్రీ సంస్కృతభాష

కం మార్గ కుమార్గము దేశి య,మార్గము వదలంగఁ
దమకు మది వదలక దు, ర్మార్గపదవర్తులనఁ
దగు, మార్గవుఃం దలఁప నలఁతి మహి సుక
వులకున్ ... కు సం 1 28.

మార్గకవిత సం వి. ఆ. స్త్రీ సంస్కృతకవిత్వము

కం. మును మార్గకవిత లోకం, బున వెలయఁగ దేశి
కవితఁ బుట్టించి తెలుం,గున నిలిపిరి . .

కు. సం. 1. 23.

మార్గణ సం. వి. ఆ. స్త్రీ. 1. యాచన, యాచించుట, ప్రార్థించుట. 2. వెదకుట, కనుపట్టుట

మార్గణము సం. వి. అ. న. 1. యాచించుట, ప్రార్థించుట 2 వెదకుట 3. బాణము, అమ్ము 4. అయిదుసంఖ్యకు సంకేతము 5 ఒకవిధమగు ధనుస్సు (వై.ని).

మార్గణుఁడు సం విశ. (అ. ఈ. అ.) 1. వెదకువాఁడు. 2 అడుగువాఁడు, యాచించువాఁడు.
వి. అ. పుం యాచకుఁడు, వేఁడెడివాఁడు

మార్గతి మి వి (మాఱు+గతి) వేఱుమార్గము.

సీ. తటి వేచి చనఁబోయి తడఁబడి మార్గతి వడి
చూపు లాదట బయలుపఱుప ...

శార. విరా. 5. 402.

మార్గతోరణము సం వి. అ న రాజమార్గమునఁ గట్టిన విజయసూచక మగుతోరణము

మార్గద్రంగము సం. వి. అ పుం రాజమార్గములో నున్నపట్టణము.

మార్గధేనుకము సం వి. అ. న. నాలుగుకోసుల దూరము (త్రి. ని).

మార్గధేనువు సం వి ఉ. పుం నాలుగుకోసుల దూరము

మార్గబంధనము సం వి అ. న కాట్రగడ, కంప కోట

మార్గము సం. వి. అ. పుం. 1. త్రోవ, పద్య. 2 పరిశోధనము, పరిశీలన 3. సాధనము, ఉపాయము 4 కార్యము నడుపురీతి. 5. పద్ధతి. విధము. 6 (కవిత్వ) శైలి. 7. వెదకుట. 8. నృత్త గీత నాట్యముల యొక్క యున్నతశైలి. 9. (నాట్య) తటస్థింపబోవుదానిని సూచించుట. 10 గుదస్థానము (త్రి ని.) 11. కస్తూరి 12 మృగశీర్ష నక్షత్రము 13. మార్గశీర్షమాసము. 14 సంగీతమునందు ఒకానొక భేదము, బ్రహ్మాదులచే మహేశ్వరునుండి తేఁబడి భరతాదులఁచే ప్రయోగింపఁబడు సంగీతవిశేషము (వ్యతి. దేశి)

ద్వి. లాలితశుద్ధసాళగములుఁ బెరయఁ, గ్రాలుచు
దేశిమార్గంబుల వెలయ ...

బస పు. 71 పొ. 6 పం.

15. మృగసంబంధ మైనది.

ద్వి మంగళధ్వను లొప్ప మార్గరావముల, సంగత
శ్రుతిగూడి సరివీణ లొప్ప, వీనుల కింపుగా విను
పింప నపుడు ...

రం. రా. ఉ. 149 పొ. 6 పం

మార్గరుఁడు సం వి. అ. పుం. నావికుఁడు, పడవ నడిపి జీవించువాఁడు

మార్గవతి సం వి. ఈ. స్త్రీ. మార్గస్థుల రక్షించెడి దేవత (విఁష్యమ్ను.).

మార్గశిరము సం వి. అ. పుం. మార్గశీర్షమాసము.

మార్గశిరి సం. వి. ఈ. స్త్రీ. మార్గశీర్షశుక్ల పూర్ణిమ.

మార్గశీర్షము సం వి. అ. పుం. మార్గశీర్షమాసము.

మార్గశీర్షి సం వి. ఈ స్త్రీ. మార్గశీర్షశుక్ల పూర్ణిమ

మార్గస్థుఁడు సం విశ (అ. ఆ. అ.) దారి ప్రయాణము చేయువాఁడు, బాటసారి.

మార్గాయణి సం. వి. ఈ. స్త్రీ. మార్గశీర్ష మాసము (వై ని.)

మార్గికుఁడు సం. విశే. (అ ఈ. అ) 1 వేఁటగాఁడు 2. బాటసారి

మార్గితము సం విశే. (అ ఆ. అ.) 1. వెదకఁబడినది, పరిశోధింపఁబడినది 2 ప్రార్థింపఁబడినది, వేఁడికొనఁబడినది

మార్గ్యము సం విశే. (అ ఆ అ.) 1 వెదకఁదగినది. 2 తుడువఁదగినది (శ ర)

మార్చు¹ స. క్రి. (√మారు¹) నశింపఁజేయు

ఉ తూర్పరుణంబు గాఁదొడఁగె దుష్టనిశాచరవేళ యయ్యెడున్. మార్పుము కాలయాపన మొనర్పక యప్పిశితాశిఁ బట్టి పొ, లార్పఁగనేల...
భార ఆది. 6 219

మార్చు² – మాఱుచు స క్రి (√మాఱు).

1 వినిమయము చేయు, ఒకవస్తువు నిచ్చి మఱియొకవస్తువును పుచ్చుకొను

చం. ఇతరులదానమేనిఁ దమయాగియయేనిని నన్ను మార్తురే, మఱి వరశాధివాసగతి మాన్పఁ దలంచుట గల్గినన్ సమం, చితముగ భక్తి నిచ్చుట కుశీలత మార్చుట నాకు హర్షభా,సితయుఁ బరాభవవ్యథయుఁ జేఁతసుఁడీ యిదె చాటి చెప్పెదన్ భార అను. 2. 359.

మ ....నెలంతల్ వణిగాకృతిన్ సరకుమార్చన్. .
ఆము 2 12.

2. పరివర్తనము నొందించు

సీ. ... వగచినఁ దాపంబు వొందుట దక్క నొండు, గలుగునే సుఖము దుఃఖంబును దోడివ యవి మార్చి వచ్చును నరుగుచుండు ...
భార. అను. 5 230.

గీ సాలములతొంటిదళములు జర వహింప, మధుఁడు క్రొత్తదళంబుల మార్పనేమొ, పైకమలరెడి తవకల్మి ప్రబల నాఁటి, కొమ్మలఁ బ్రవాళతతులు గీల్కొల్పె నపుడు.
ఇందు 2 87.

గీ వేణువుపై వ్రేళ్లు మార్చి మార్చి, మురులుగొలిపితె గోవింద మందసతుల ..
ఆము. 5. 67.

3. మాఱుపఱచు, రూపాంతరము నొందించు.

సీ. కమలషండము నున్నగాఁ జేసి యిరుసుగాఁ గావించి కెందమ్మి కండ్లు మార్చి ...
వీర. 2. 94

మ ఇనుఁ డస్త్రాద్రికిఁ బోవఁ గొల్లగొని నేఁ డేతేఁ తద్దీప్తి నం,జనసంబంధజబాంధవంబున నశిత్రాంతాంగనానేత్రకో,ణనికాయంబుల డాఁచి పిద్ద పళిమన్ దాఁ బూనెనో చొప్పుమా,ర్పవవన్ వెల్వెలఁబాఱె దీపకళికా వ్రాతంబు శాతోదరీ.
మనుచ. 3 56.

4 వడ్డించు.

ద్వి అడ్డిసేయక యిట్టు లమరుల బంతి, వడ్డించుచును వచ్చి వచ్చి యచ్చెలువ, తనమహాకీర్తి ప్రతాపసంపదల, యనువున వెలుఁగుచు నక్కడ బంతిఁ, గూర్చున్న శశధరార్కుల కమృతంబు, మార్చి..
విష్ణు. ఉ. 4. (శ. ర).

మార్జ సం. వి ఆ స్త్రీ. త్రిస్నేహము, మూఁడు చమురుల కలయిక

మార్జకము సం విశే. (అ ర్జికా. అ) శుభ్రము చేయునది, పవిత్రము చేయునది.

మార్జన సం వి ఆ. స్త్రీ 1. శుభ్రము చేయుట, పవిత్రము చేయుట 2 వాద్యవిశేషము యొక్క ధ్వని, మురజధ్వని.

మార్జనము సం విశే (అ ఈ అ) పరిశుభ్రము చేయునది, బాగు చేయునది: పవిత్రము చేయునది (సాధనము)

వి అ న. 1 శుభ్రము చేయుట, పవిత్రము చేయుట 2 చేతితోఁ గాని కుశతోఁ గాని మనుష్యునిపై నీరు చల్లుట

పుం 1. లోధ్రము, లొద్దుగు (వృ వి). 2 స్నేహము, చమురు (వై ని)

మార్జని సం వి ఈ స్త్రీ. సమ్మార్జని, చీపురుకట్ట.

మార్జారకంఠము సం. వి. అ. పుం. మయూరము, నెమలి,

మార్జారకము సం. వి. అ. పుం. 1. పిల్లి 2. మయూరము, నెమలి (వాచ.)

మార్జారకర్ణిక సం. వి. ఆ. స్త్రీ. పార్వతీపరిచారిక

మార్జార(ల)ము సం. వి. అ. పుం. 1. పిల్లి 2. ఇంగుదవృక్షము, గారచెట్టు 3. అగస్త్యవృక్షము, అగిసిచెట్టు

మార్జారి సం. వి. ఈ. స్త్రీ. 1 ఆఁడుపిల్లి 2. పునుఁగుపిల్లి, ఖట్టాశము 3. కస్తూరి 4. చమరీమృగముఁ బోలిన ఒకానొకమృగము వై. ని.

మార్జారిక సం. వి. ఆ. స్త్రీ. పునుఁగుపిల్లి (వై. ని.)

మార్జారీయము సం. వి. అ. పుం. పిల్లి (వాచ.) (విశ్వము)

మార్జారీయుఁడు సం. వి. అ. పుం. 1 శూద్రుఁడు 2. కాయశోధన చేయువాఁడు, శరీరశుద్ధి చేయువాఁడు

మార్జాలకంఠము సం. వి. అ. పుం. మయూరము, మగనెమలి

మార్జాలకరణము సం. వి. అ. న. రతియందలి బంధవిశేషము,

శ్లో. ప్రసారితే పాణిపాదే శయ్యాస్పృశి ముఖోరసి,
ఉన్నతాయాః స్త్రియాః కట్యాం మార్జాలకరణం విదుః.

మార్జాలకర్ణి సం. వి. ఈ. స్త్రీ. చాముండ, దేవతలలో నొకతె

మార్జాలీయము సం. వి. అ. పుం. 1. పిల్లి. 2. యజ్ఞపాత్రలను పరిశుద్ధి చేసెడి వేదిసమీపస్థలము 3. అంగశోధనము, అవయవములను శుద్ధిపఱచుట (వై. ని.)

మార్జిత సం. వి. ఆ. స్త్రీ. పంచదారయుఁ గొన్ని సంబారువస్తువులును వేసినపెరుఁగు, రసాల.

మార్జితము సం. విణ. (అ. ఆ. అ.) 1. శుభ్రము చేయఁబడినది, తుడువఁబడినది. 2. రాపుడుచేయఁబడినది.

మార్ష్టుఁడు సం. వి. అ. పుం. చాకలివాఁడు, రజకుఁడు

మార్తండము సం. వి. అ. పుం. 1, జిల్లేడుచెట్టు. 2 సూకరము, పంది (మే. ని.). 3. పండ్రెండు సంఖ్యకు సంకేతపదము.

మార్తండుఁడు సం. వి. అ. పుం. సూర్యుఁడు

మార్తికము సం. విణ. (అ. ఈ. అ.) మృణ్మయము, మట్టితోఁ జేయఁబడినది వి. అ. పుం. కుండమూఁత, మూకుడు, శరావము.

మా(ఱుత)ర్తుఁడు వి. (√మాఱు జ. మార్తురు) వై. ని., శత్రువు, పగతుఁడు

గీ. మెఱసి బ్రహ్మాండ మెల్లను బ్రమింగ నట్టు,వాసి
మొనసించి విక్రమగర్వముఁ దెఱచెఁ, దెఱవ
నుఱుపడి నర్కుండు తెరువు దప్పి, మార్తుఁ
డనఁ బోక మేఘునిమఱువుఁ జొచ్చె.
సీతావి. 1 20.

చం. పెఱచి దవాగ్నిఁ బడ్డశలభంబులకై వడిఁ బార్థుఁ
దాఁకి రూపతి సుతులున్ సహోదరులు నాల
మువం దెగటారఁ జూచి నీ, మఱఁది భయంబు
నన్ గలఁగి మార్తునకున్ శరణంబు చొచ్చె నే,
తెఱఁగునసైన నానెగులు తీర్పఁగ నెవ్వరు నీవు
దక్కఁగన్. జై. భా. 4. 64.

మ. ... కర్ణాది దుర్జనసంఘంబుల మార్తురం దును
ముదున్ సంగ్రామరంగంబునన్ ...
భార. సభా. 2. 296.

కం. తనుఁ దావఁ దొలుత గెలువన్, మనుజపతికి
వలయుఁ బిదప మార్తుర గెలువన్, మనమునఁ
దలంచువది మును, దను గెలువనిపతికి గెలువఁ
దఱమే పగఱన్. భార. శాం. 2. 276

కం. కీర్తిధనుఁ డైనయాతని, మార్తుర కని కరుగ
నరిది మగువ ... నైష. 5 125.

గీ. అపుడు సరిమమగం డెద నలుక నిగుడ, గట్ల
మాఱుతుపగతుని గాంచి పలికె . .
అచ్చ. రా. యు. 40.

మార్దంగము సం. వి. అ. న. పట్టణము.

మార్దంగికుఁడు సం. విణ. (అ. ఈ. అ.) మద్దెల వాయించువాఁడు.

మార్దవము సం. వి. అ. న. 1 మృదుత్వము, మెత్తతనము, బలములేమి 2 సాధుత్వము, నెమ్మది

మార్ద్వీకము సం. విణ. అ. ఈ. అ. ద్రాక్ష [illegible]తో చేయఁబడినది. వి. అ. న. ద్రాక్ష సారాయి

మార్పడు అ. క్రి. (మాఱు + పడు) 1 ప్రతిఘటించు

శా. నన్నుం గార్యము లేక మేలకనుచున్ నక్తంచ
రేంద్రుండు ము, న్నెన్నండుం బనుచండు మార్ప
డఁగ నయ్యె ద్రాఁడు ఉద్వృత్తిమై నున్నారో
భా. రా. యు. 865

సీ. బలహీనమహార్షి మార్పడ లేఁడ య[illegible]
డని తలంచెద వేని భాగ. 9 71

ద్వి. ప్రవిమలాత్మదర్పణ తోరణములు, దవిదీప్తి
[illegible]కురు మార్పడ నముంచి ..
ద్వి. హరిశ్చ. ఉ 2868 పం

2 భేదపడు, వ్యతిరేకముగా వర్తించు

కం. వచ్చిన సాందీపునిసుతుఁ, దెచ్చె జముని నోడించి
యచు దితిజధ్వంసున్, మెచ్చుట యాటది
యీతని, యిచ్చకు మార్పడఁగ వశమె యే
వేల్పులకున్ హరి. ఉ 244

ద్వి. మాఱుమాట లిచ్చితో మందెమేలమున, వెఱపు
సెడితో మాట వినవో మార్పడితో
పండితా. పురా 154.పా.
కాశ. 3. 22.

3 వ్యత్యస్తమగు, తాఱుమాఱగు.

సీ. త్రిజగంబు మార్పడ, ద్రిప్పి ముందటియట్ల
యలవడఁ జేయంగ నతఁడె చాలు .
భా. రా. అర 1. 248

గీ. వానిఁ గలలోనఁ గానని వనజముఖియు, వాని
మార్పడఁ బేర్కొని మానవతియు.
నైష. 1. 62.

శ్లో. న కా నిశి స్వప్నగతం దదర్శ తం, జగాద
గోత్రస్ఖలితే చ కా న తమ్ .
సం. నైష 1. 30.

క. [illegible] నిద్రముద్రంబు లగు
నగ బల నగదట్టంబులు [illegible] వైచు
కొని [illegible]

4 పర్యాయము పొందు, [illegible], మాఱుపు
పొందు.

చం. మనుజుఁడు రెండుచేతులను మార్పడఁ జేయఁగఁ
జూపు[illegible], [illegible]
నైష 90.

మార్పలుకు అ. క్రి. (మాఱు + పలుకు) 1. ప్రతిఘటించి మాటాడు, ఎదిరించి పలుకు

చం. పలికిన నేమి యన్నియును [illegible] నగున్ మఱి
రాజనొద్ద మార్పలికెడువారు లేరు ..
భా. ఉద్యో 4 415.

2 మాఱాడు, బదులుచెప్పు

కం. అని దగ్గఱ మాటాడిన, విని మార్పలుకంగలేక
విఘటితకార్యుఁడును విగతోపాయుఁడునై,
చనియె నతఁడు సతుఁడు గెలువ శక్యమె
యొందున్. బోజరా 5 253.

వి. ప్రతివచనము, జవాబు.

మ. తెలివిన్ విశ్రవసుం దలంచుకొని యాతి
థ్యంబుఁ గావించి మార్పలుకుల్ పల్కిన నింత
యున్ గలిగె నోక్కెన్ గూడునే యింకిటన్
ఉ. రా. 3. 124.

మార్పు వి. (√మాఱు) అ. వికృతి. రూపాంతరమును గాని అవస్థాంతరమును గాని పొందుట

చం. .. వాతెఱ మార్పులో ప్రక్కమార్పులో రసి
కత లేపగేస్తుంటి రామకు నేమి సుఖంబు
దెల్పుమా . అహ. 3. 19.

2. వినిమయము, ఒకవస్తువు నిచ్చి మఱియొకటి పుచ్చుకొనుట (శ. ర.).

మార్పెట్టు – మాఱుపెట్టు స. క్రి. (మాఱు + పెట్టు) ఎదుర్కొను, తిరుగుఁబాటు సేయు.

కం. అట్టన నేల మహాబలు, పట్టికి సురఖచరదనుజ
పన్నగులును మార్పెట్ట రనినఁ గర్ణాదుల-

కెట్టు నిలిచి పచ్చు వాని యెదురం దిరమై
భార. ద్రో 4. 205.

మ. మదనాగ బలు సేతు లెత్తి పఱవన్ మార్పెట్ట
కాపన్నులై, యెదురం గాల్కొని నిల్వక
కృడఁగి . .
కు. స. 1' 60[illegible], కు సం. 10 523

మార్బలము వి. (మాఱు + బలము) ఎదిరి సైన్యము, శత్రుబలము

సీ. మార్బలంబులు సొచ్చి మాతంగములఁ గూల్చి,
రథరాజి గలఁచి తురంగములఁ ద్రుంచి
భార. ద్రో 2 186.

కం. నిశ్చయము దుర్మానము దుర్బుద్ధికిఁ గాక తగునె
దుర్యోధన నీ మార్బలమె పాండవేయులు,
దౌర్బల్యము వాయు శుభము దక్కొను
సంధిన్. భార. ఉద్యో 3 323
(భా. ల వ్యా. పా)

మార్బలయు అ. క్రి. (మాఱు+బలయు) ప్రతిఘటించు, ఎదుర్కొను

శా. .. నాకేశబృందారక,స్తోమం బెన్నఁడుఁ
దొల్లి మార్బలసి రెచ్చోటఁ దొల్లి పోటొగ్గి సం,
గ్రామోద్యోగము సేసిరి
కు సం. 10. 503.

మార్మగఁడు వి. (మాఱు + మగఁడు) ఉపపతి, అంకుమగఁడు

ఆ. పడుగుఁ జేయువేళఁ బటము నల్లెడువేళఁ,
గూడు దినెడువేళఁ గూర్కువేళ, మగనిఁ
గన్నులారఁ మార్మగలను గూడు, నింటి పొరుగు
సఖులయిండ్లలోన హంస 2. 24.

చం. .. అసమాస్త్రకేళిలోఁ, బలుమొన లాని మార్మ
గల పగ్గెలు తగ్గులు చేసి ప్రోలునన్ గలసి
చరింతు రివ్విలువకత్తెలు మాడలకై కత్తులో
యనన్ ప్రబంధ. 17.

మార్మలఁగు అ. క్రి (మాఱు + మలఁగు) వెనుకకు మఱలు.

సీ. ముగుదరమ్మని తాయ మగఁడు చీరినయప్డు
కదియక మార్మలంగెదవు సుమ్ము .
సిలా. [illegible] 94

మార్మలయు అ. క్రి. మార్కొను (మాఱు + మలయు), ప్రతిఘటించు

కం. .. వాయు వారిధిరి వృషభం,బులక్రియ నొం
డొరులకు మార్మలయుచుఁ దాకుచు నుదాత్త
రభసోజ్జ్వలులై , భార ద్రో. 4 191.

సీ. పులికైనఁ జెలఁగి మార్మలయఁ జాలెడుమేటి
యాఁబోతుఁ గిట్టి యుక్కడఁచె నేఁడు.
హరి పూ. 6 9, శుక 1 213

మార్మసలు అ. క్రి. (మాఱు+మసలు) అపమార్గమున వర్తించు, తప్పదిరుగు

ఉ. మత్రైతవోలె నూపడుచు మార్మసలన్ జళిరింపఁ
బూని నీ వెఱ్ఱితనాలు మాన వవి వేడ్కని
తాడఁగ నింటనుండి దాఁ, జిఱ్ఱునఁ గోపగించు
కొని చెప్పఁడు చేయఁడు లేచిపోయె మీ వెఱ్ఱి
యగారు మంచిగురువే దొరికెం బదు వెట్లు
చెప్పనో. వైజ. 4. 12.

మా(ఱుమా)ర్మాట వి (మాఱు+మాట) ప్రతివచనము, జవాబు.

కం. తమనిగమంబులు గ్రమ్మరఁ, దమకుం దయ
సేయుటకును దగ వేడుకొనం, గమలాక్షు పద
ధ్యానవ, శమున మార్మాట లాడ నైఁపక
యునికిన్ పరమ 2 118

మా(ఱుమె)ర్మెడ వి (మాఱు+మెడ) పెడఁబడినమెడ, ప్రక్కకు తిరిగినమెడ.

ఉ. బెబ్బులి గొంతు క్రొల్లగఱచి పెల్లున మార్మెడ
ద్రెళ్ళ దాఁటుచున్ .. ఆము. 3. 20

వ. .. అవి గొంతు క్రొన్నెత్తురుతె క్రోలి విడిచి
చన మార్మెడలు పడి మశకవన దంశమ్ముల
మూఁగ .. మనుచ. 4 37

మార్మొగమిడు అ. క్రి. (మార్మొగము + ఇడు) విముఖత్వము నొందు.

చం. గిరివర ఘోరకందరలఁ గేవల వన్యగజైకవృత్తిచేఁ, దాలక యున్న సత్కృతము తప్పునె యప్పుడెఁ గేసరుల్ నృకేసరు లయి పూర్ణపౌరుషవిశాలత మించె మహానృకేసరిం, బరునకు మార్మొగంబిడమి జక్కునిఁ ద్రోవ నటుల్ ఘటింపమిన్. వసు 5 45.

మార్మొగము వి (మాఱు + మొగము) పరాఙ్ముఖము, పెడమొగము

గీ. ఆ ప్రభావతి కొంతసే పప్వేషమున, మానదుఃఖనిశ్చేష్టిత యైనవెనుక, నుస్సు రనుచును వేడి నిట్టూర్పు నిగుడ, వగలఁ బొగులుచుఁ బొరలె మార్మొగము గాఁగ

ప్రభా 5 112.

చం. అనుటయు రామరామ యని యాయన కర్ణయుగంబు మూసికొంచు నకట యెంతపాతకిపు సుద్దులు వింటి మటంచుఁ జాలుఁ జాలును మిము నాప్తులంచు మదిలోఁ గడు నమ్ముట నింత వాటిలెం, జను మని మార్మొగం బిడిన సాధ్వస మందుచు వారలందఱున్ పరమ 3.66

సీ. అటకి మార్మొగము గానట్టి పూరుషసింహు లనయంబు మూల నుండని మహేశులు ...

బిల్హ. 1 30.

మార్మొగముపెట్టు అ క్రి. (మార్మొగము + పెట్టు) పెడమొగము పెట్టు

చం. పుడమి హిరణ్య శూన్యదశఁ బొందఁగఁ జేయక విక్రమంబుఁ జూపెడు సమయాన మార్మొగము పెట్టక పట్టక దేవతార్థమె, య్యెడ దయమాలి పుణ్యజనహింసకుఁ బోవక సంచరించినం, గడిమి నృసింహమూర్తి సరిగాఁ దగు నీశ్వరు నారసింహుతోన్.

వరాహ. 1. 42.

మార్మొన వి. (మాఱు + మొన) ప్రాతికూల్యము, వ్యతిరేకభావము.

చం. అలుగఁగ నేల మీరు వసుధాధిపు లెన్న స్వతంత్రులై మమున్, వల దనవచ్చు మీ మనసు వచ్చిన చోటికి నేగుఁ డేఁగినన్, వెలకొని నీ ప్రియాంగనకు నీకును మార్మొనలేక యుండవ, [illegible] సుదతి [illegible] నొన [illegible]

[illegible] 5 170.

మా(ఱుమొ)ర్మొరయు అ. క్రి (మాఱు + మొరయు) మాఱు మ్రోఁగు, ప్రతిధ్వని చేయు

కం. చనుదెంచి రహితవీరులు, నను నాగుహాలాక్రమించి న[illegible] మొఱయో, య[illegible]మిషులకు మొఱచే, సినగతి మార్మ్రోసె నద్రి సేనాధ్వనికిన్ [illegible] 91

ద్వి. ఘుమ్మని ఘనగిరిగుహాలు మార్మ్రోయ, హుమ్మని మ్రోయుచు నుర్వీశుఁ జూచి

ద్వి. హరిశ్చ. పూ. 2077 ప.

ఉ. రా. 2 78.

మా(ఱుమ్రో)ర్మ్రోయు అ. క్రి. (మాఱు + మ్రోయు) ప్రతిధ్వని చేయు, మాఱుమ్రోఁగు

మ. అవనీభాగము కంప మొందఁగఁ ననేకాక్షౌహిణుల్ గొల్వఁగా, జవనాశ్వద్విరదాది ఘోషముల దిక్చక్రంబు మార్మ్రోయ భూధవు లెల్లన్ జని రాత్మధాములకు ...

ఉ. రా. 5. 265.

మాఱు(వె)ర్వెట్టు స. క్రి. (మాఱు + పెట్టు) ప్రతిఘటించు, ఎదుర్కొను.

మ. అతులోత్సాహముతోడ దానవబలం బార్వంగ దోర్వీర్యదర్పితుఁడై భోరన వచ్చి తాఁకె నమరుల్ భేదిల్లి భీతిన్ హహా, హాతి మార్వెట్టక పాఱఁ దారకుఁడు గోపాసక్తి వీరాసురాన్వితుఁడై యొక్కడి దంచు రోయుచు మహావీరుం గుమారు న్వడిన్

కు. సం. 12. 910.

మార్ష్టి సం. వి. ఇ. స్త్రీ. శుభ్రము చేయుట, పవిత్రము చేయుట (రూ. మార్ష్ణి శ ర.).

మాఱకము వి. (√మాఱు) 1. క్రయవినిమయము, ఒకవస్తువు నిచ్చి వేఱొక వస్తువును పుచ్చుకొనుట.

సీ. మాఱక మనఁగను మాఱుగడ యనంగ వినిమయనాభిధ వెలయుచుండు ...

ఆం. భా. 2 287.

2 వినిమయము చేయఁ గోరువాఁడు వినిమయము నంగీకరించుట కిచ్చులాభము

(వ్యా. ఇప్పుడు రూపాయకు అణా మాఱక మిచ్చినను చిల్లర దొరకుట లేదు.

మాఱట విశే. (√మాఱు) ప్రతిరూపము, ప్రతి

గీ. ధర్మదేవత మాఱటతనువు సూవె, యాయుధిష్ఠి
రునుజ్జ్వలకాయ మింత, యెఱిఁగి కాదె యమర్త్య
హిత యోగీశ్వరుఁడు మిద్ధ్యయోగబలంబున
నతని గలసె భా. ఆశ్ర. 2 77

ఉ. నవ్వక నవ్వుసెమ్మొగమున న్నిగుడారెడు
వితకాంతియున్, మవ్వపుఁ గ్రొమ్మెఱుంగులకు
మాఱటలైన కటాక్ష రోచులుం, జివ్వలు చేసి
చేసి ఉ. హరి. 5 159.

ఆ. అడుగు సోఁకిమిన్న యంగదరూపునఁ జని,
ప్రోలచాగ కలిమూలగవను, మాఱి యచటఁ
గాంచె మాఱటమిత్తియో, యనఁగ బరగు లంకి
ణిని తెలఁగి అచ్చ. రా. సుం. 4.

మాఱటనోరిది విశే. (మాఱట + నోరు + అది) ఆడినమాటలనే ఆడునది, చెప్పినదానినే మరల చెప్పునది

ఉ. అబ్బిడిఁ జోకయున్ ఘనము నందుటయుం గని
వల్లెనేఁ బిన్, మాఱటనోరిదాన వయి
మాటలు చిత్తమునందు నిల్పకే, గాలులు
ప్రేలెదన్ . భా. ఉద్యో. 4 107.

మాఱుమ్మ(ము) వి (మాఱు+అమ్మ) వేఁట కుపయోగించు సాధనవిశేషము.

సీ. పకులు గుదియలు వలత్రాళ్లు మ్రోకులు
బిసలు మాఱుమ్ములు పెద్దదిండ్లు ...
శుక. 1 165.

సీ. తెరలు నుగ్గంబులు దీమముల్ మాఱుమ్ము లేక
దాంకత్తులు మెకముబోను, లోటపైన
గొడ్డండ్లు మెఱుఁగుబల్లెంబులు ...
రుక్మాం. 3. 70.

మాఱాకెత్తు అ. క్రి. (మాఱాకు + ఎత్తు) మాఱాకు వేయు.

కఁ అని నగుచు మఱున దలఁ, పని సెపమున
నొక్క రోకరు పరసిన యజ్ఞావనశాఖ్య
యడుగుచు నగన, మనమున నునుసిగ్గు దేఱి
మాఱాకెత్తన్ పం. పంచ 4 599.

ఇట అతిశయించు అని భావము)

మాఱాకు వి (మాఱు + ఆకు) రెండవయాకు ఉపఘ్నము అని శ ర.).

శా. పాదద్వంద్వము నేల మోపి పవనున్ బంధించి
పంచేంద్రియో, న్మాదంబుం బరిమార్చి బుద్ధిల
తకు న్మాఱాకు హత్తించి నిష్ఖేదబ్రహ్మపదా
వలంబనరతిం గ్రీడించు యోగీంద్రు మర్యాదన్
నక్రము విక్రమించెఁ గరిపాదాక్రాంతి నిర్వ
క్రమై భాగ 8 65.

(బుద్ధిలతకున్ మాఱాకుహత్తించి — బుద్ధిలతను పల్లవింపఁ జేసి అని భావము).

గీ. చతురఁ బొలయించె నా(రా)జవదన, వతి
శయప్రీతిలతిక మాఱాకు లిడఁగ

(మాఱాకులిడు — చిగురొత్తు, పల్లవించు)

శా. విత్తజ్ఞానము పాదు చిత్తము భవావేశంబు
రజాంబువుల్, మత్తత్వంబు తదంకురం బనృత
ముల్ మాఱాకు లత్యంతదుర్వృత్తుల్
పండ్లు .... కా. శ 85

మాఱాటు వి (√మాఱు) ఎదురాడుట, ప్రతికూలముగా మాటలాడుట.

గీ. కర్ణునకుఁ జేయవలసిన గారవమున, గొంతి
యింకను శ్రాద్ధ మత్యంతవిభవ, ముల్లసిల్లంగఁ
జేయఁగా నుచితవిరతి, యావిధమునకు మాఱా
టుసూవె యొగ్గు భార. ఆశ్ర. 1. 116.

మాఱా(రా)టము వి. (√మాఱు) కలహము.

సీ. మనకు వేల్పులకు మాఱాటములు రాక పంచి
పెట్టెద నని పడఁతి పూనె ...
భాగ. 8, 320.

(శ ర పా. 'మంచటలేకుండ' ముద్రి పా.).

మాఱాడు అ. క్రి (మాఱు + ఆడు) 1. బదులు చెప్పు, మాఱుపలుకు.

కం. వేఱయొకసరణి నామది, మీ [illegible]
చెడదు మీనేత్రణ నన్, దేఱి కృప [illegible] గను [illegible]
మిక, మాఱాడకు మనినఁ గుపిత మానస
యగుచున్ చెన్న [illegible]

౨. ఎదురు చెప్పు, ప్రతికూలముగ మాటలాడు.

కం. వేఱొక తెఱఁగున నొరులకు, మాఱాడక
యునికి సెప్ప మనుజేంద్రుకడన్
భార విరా. 1 [illegible]

కం. సాగర సుబుద్ధితోడను, మా గురుపుత్రకుని
దెమ్ము మాఱాడిన నీ, వాగక మపుడు వు .
భాగ 10 పూ 1416.

కం. ... మనుపటివలెఁ, జదివిన మాఱాడ నీకు
జనునే మాతో, నిది యేమి యనిన .
దశా 4 140

మాఱు స. క్రి [illegible] క మాఱు [illegible], వట్టు)

1 ఎదుర్కొను, ప్రతిఘటించు

సీ. .... బలరూఢి నెందు, మా ఱుద్ది లే కొప్ప
మాఱుభీమోద్ధతి ప్రబలంగఁ దా రాసరణి
మెలంగ .. రాఘవ 2 19.

(భారతార్థమున).

ఆ ఔర ! వీని మోహనాకార రేఖలే, మారు
మాఱు హరికుమారు మాఱు, వెల్లదమ్మి తొగల
వీనికన్దోయితీ, రేపుమాపు బాపు రేపు మాపు.
సాంగ 2 41.

2. చంపు

సీ. బలరూఢి నెందు, మాఱుద్ది లే కొప్ప మాఱు
భీమోద్ధతి ప్రబలంగఁ దారాసరణి మెలఁగ ..
రాఘవ 2 19.

(రామాయణార్థమున)

అ. క్రి. వేఱురూపమునొందు

గీ ప్రబలగర్వదుర్వారబహుసుపర్వ, పూర్వగీర్వాణ
భుజదండభూరిసార, వితతమందర మంథాన
వివలనముల, సలిలనిధి మాఱె సంరంభసంభ్రమ
మున. హర. 6. 60.

క్రి. విశే. ప్రతికూలముగా, ఎదురుగా

కం. బిడ్డలు వెఱతురె నీ కఱ, గొడ్డంబులు సేయ
[illegible] డుసు మా, [illegible] వెతురె,
యొక్కడు [illegible] కున్న దే మ్మాఱేక్షణ యుంటన్
భాగ. 8 [illegible]

వి. [illegible] మగునప్పు డుత్తరలోకము వైక
ల్పికముగా నగును .. ఎదురుమాట ప్రతి
కూల వాక్యము

ఆ అనిన మాఱుపలుక నలికి యయ్యాళుపా,
[illegible]యో [illegible] లోనఁ, ఒద
వయనుఁ [illegible] యనంబుఁ మా [illegible], మనుము
నంటితోడ నానతిచ్చె ము 2 [illegible]

2 ప్రతిక్రియ

చం . అకు [illegible] విభుండును మాఱు పలుప లేని
కొంc, పలమునుఁ బో డుడె [illegible] మునఁ దానును
రూపఱి యుండె పెక్కై
భార భీష్మ 2. 157.

మ. అనివార్యస్థితిఁ జంపునట్టి [illegible] యం బైన
కాలంబు వచ్చె మహాంతంబున మాఱు దీనికి
మదిం జింతింపు ధాత్రీశ్వరా .
భాగ 1. 810,

సీ . దేవనదీసూనుఁ, డయ్యస్త్రమునకు మాఱు
లుఁగుఁగాన ... భా. విరా. 5. 210.

3 ఎదిరి, ప్రతిపక్షుఁడు

కం తనమాఱే యని గంగా, తనయు శిఖండియ
వధించె . భా. ద్రో 5 366

ఉ . ఒక్కజెట్టివాఁ, డుక్కునఁ దీరవట్లు కెరె
నోగ్రశరీరముతోడ మీఱు నే, దిక్కున మాఱు
లేక బలదేవుఁ డనం బలుపేరు దాల్చుచున్.
శుక. 2. 357.

గీ అవనియందును యుద్ధవిహారమునకు, మాఱు
లేకయ విహరించె మనుజవిభుఁడు ....
రాఘవ 1. 8.

(హిరణ్యాక్షుఁడు) మ. సమరాకాంక్షఁ గృశాను
ముఖ్యపదము ల్చర్చించి మా ర్లేమికిన్ ...
దశా. 3 180.

4 పర్యాయము, తడవ.

కం కడిగాలు వట్టి వానిని, మడవక పవనజుఁడు
మాఱుమాఱులు వీఁచెన్ ..

భార. ఆది. 6 214.

చం జగ మెఱుఁగంగ ద్రోణు ననిఁ జంపుటకై పుట్టి
యుంచె ధాత న, న్నగఁటిమి — గ దీసి బలు
మాఱు ననం బని లేదు ...

భార. భీష్మ 2 17.

చ. ఇరువదియొక్క మాఱు ధరణీశ్వరులం బరి
మార్చి . ఉ హరి 4 122

మ ... కంజాతాతురేఁ బెక్కుమా, ర్లనిలో
కోల్చి రసాతలస్థు లయి రయ్యా దానవుల్
రాఘవా ... ఉ రా 2. 106

5. రెండవసారి పెట్టఁదగిన భోజ్యపదార్థము,
రెండవసారి వడ్డించునాహారము

ఉ. మీఱిన యన్నశైలముమీఁద సమగ్రఘృత
ప్రవాహముల్, పాఱఁగ యానపాత్రముల భంగి
నపూపము లొప్పె నెవ్వరున్, మాఱిడనీక క
ర్దనియుమాత్రఁగఁ బాత్రలయందు నిండి దై,
వాఱెఁ బదార్థసంఘములు ...

భోజరా 4. 102.

ఉ. వంచన వేల్పుకొంకికిటు వచ్చి యుపాంతము
నందు ముందటం, గంచముఁ బెట్టుకొన్నయది
కర్పురయుగ్మము మాఱు వెట్ట నే, తెంచుచు
నున్నవాఁడు మనదేవర విష్ణుఁడు

హం 6. 125.

సీ. అడుగకమున్న మా ఱిడఁ దెచ్చి యాతఁడే,
మాత్రంబు వల దన మగుడు సిగ్గు ...

దశా. 6. 33.

ఉ ...పణవిలోచన బంతిపట్టి మా, ఱ్వెట్టఁగ
దానివక్త్ర శశిబింబముఁ జూడఁగ నోడి ..

వైష. 6. 132.

వి. 1. ప్రతి, బదులు.

సీ. మదిఁ దల్లితండ్రులమాఱుగాఁ గొని జను, లని
శంబు భక్తి సేయంగ నెగడి ..

భార. విరా 2. 216

ఆ పుట్టినింటి కేను బోయి యొక్కించుక, యూఱ
డిల్లి వత్తు నవిద నీవు, వింతదనము లేక విభు
నకుఁ బ్రియము నా, మాఱుగా నొనర్చి
మనుము నెమ్మి హరి. పూ 1 170.

ద్వి వేలుదేవతలఁ గావింప నింద్రునకు, మాఱింద్రుఁ
గల్పింప మదిఁ దలంచుటయు

రం రా బాల. 58 పు 19 పం.

క- తనకు గార్యము గలిగినఁ, దనమాఱుగ ధర్మ
శాస్త్రరత త్వార్థవిధిజ్ఞునిఁ బ్రాడ్వివాకు నుత్తము
జననాథుఁడు పనుపవలయు సభ్యులకడకున్ ....

విజ్ఞా 3. 4

2. మఱియొకటి, అన్యము.

గీ మాఱుమానిసి లేకుండ మడిసి రెల్ల, వారు ..

భార శల్య 2 11

క.. వేఱొక్కవిలుఁ గొని విమతుఁడు, దూఱఁగ
వాఁడైన వానిఁ దొమ్మిది యమ్ముల్,
మాఱుగ బదింటఁ బొదివెం, గాఱియగా
మఱియుఁ బఱపె గమిగొనఁ దూపుల్.

హరి. ఉ 1. 157.

చ. కలికిపిసాళినవ్వు తెసఁగ న్వటుధూర్తులు గొంద
ఱొండొరుఁ, దలకొన నెచ్చరించి తమదండవుఁ
గోలల నున్న మాఱుగోఁచులు వెసఁ బుచ్చి
వైచి ప్రభా. 1 102.

గీ మాఱు యిచ్చెద నన్నచోఁ గూడు వెట్ట, రింత
పచనస్థలంబైన నీయ రిట్టి, మాలకొంపకు వచ్చి
తి మాఱు లేక, గంజి వోయుదురే యిందుఁ
గలుగువారు

శుక. 3. 182., భార. శల్య. 2. 259.

3. సమానము, సాటి.

ఉ. పాఱినఁ జూచి కౌరవనృపాలుఁడు సూత
తనూజుతోడ నీ, కాఱియ మద్బలంబునకుఁ
గాఁ దగునే వివిధాస్త్ర సంపదన్, మీఱిన నీవె
చూడఁగ నమేయపరాక్రమ నీకుఁ బాండవుల్,
మాఱె తలంప నీదగుబలంబును శేవయుఁ జూపు
మిత్తఱిన్. భార. కర్ణ. 3. 10.

మ .. భూరిస,మస్మదశీల న్విలసిల్లి [illegible] ప్రతి జగ
న్మాన్య ప్రభావంబునన్, మదనాగంబుకు
బోలెం గ్రాలవలదా మా ఱెందు లే కున్నతిన్
కు [illegible]

గీ ఒప్పులే యేటి మాఱు లేకుండ బ్రహ్మ, యుంగ
కంబులు చేసె ... విక్ర 6 46

ఇ మారాటము, మార(ఱు)గాళ్లు, మారొ్కను, మారొ్కలు, మారుచ్చు², మారుత్తండు, మార్పడు, మార్పలుకు, మార్పు, మార్పెట్టు, మార్బలము, మార్బలయు, మార్మగండు, మార్మలంగు, మార్మలయు, మార్మసలు, మార్మాట, మార్మెడ, మార్మొగమిడు, మార్మొగము, మార్మొగముపెట్టు, మార్మొన, మార్మొరయు, మార్మ్రోయు, మార్వెట్టు, మాఱకము, మాఱట, మాఱటనోరిది, మాఱమ్ము, మాఱాకు, మాఱాకెత్తు, మాఱాట, మాఱాటము, మాఱాడు, మాఱుంగాలు, మాఱుందల్లి, మాఱుకొను, మాఱుగడ, మాఱుచు, మాఱుదల, మాఱునీళ్లు, మాఱుపడు, మాఱుపలుచు, మాఱుపలుకు, మాఱుపాట, మాఱుపు, మాఱుపెట్టు, మాఱుబేరగాండు, మాఱుబేరము, మాఱుమగండు, మాఱుమనువు, మాఱుమనువుది, మాఱుమలయు, మాఱుమసలు, మాఱుమాట, మాఱుమూల, మాఱుమొగమిడు, మాఱుమొగముపెట్టు, మాఱుమొగమువడు, మాఱుమొగము సేయు, మాఱుమ్రోత, మాఱుమ్రోయు, మాఱురూపు, మాఱురూపువడు, మాఱుపీడు, మాఱుసేత, మాఱుసేయు, మాఱొడ్డనము, మాఱొడ్డాడు, మాఱొడ్డు.

మాఱుంగాలు వి. (మాఱు+కాలు) కృత్రిమ పాదము, కాలికి ప్రతియగు సువర్ణాది నిర్మిత పాదము.

గీ. కాంత యొక్కర్తు మూంపునం గండ లిచ్చె,
మాఱుంగా లిచ్చె నొకసుధామధురవాణి, లలన
యొక్కర్తు నోరదాంబు లిచ్చె, [illegible]
సత్కృతికి కట్టెంగ పాండు 3. 77.

మాఱుందల్లి వి (మాఱు+తల్లి) సవతితల్లి.

సీ. పట్టలుదొరపట్టి పట్టపురాణి యే, మానినీమణి
లకు మాఱుందల్లి .. చంద్రా 3. 101.

గీ ముప్పునను గేరడము సేయు నవ్విధంబు, సైంప
లేక యొకప్పుడు కమనుం [illegible],
మమ్మాఱుంపిల్లిపైం జూచెం దన్న ..
హరి. పూ. 1. 177.

గీ మాటకరి దాసి సైరంధ్రి మాఱుందల్లి, మగండు
విడిచిన సతి దూతి మంత్రసాని, జోగురాలుంకు
లమ్మెడిజోటి విడవంగని వర్తించు నవిజారగా
నెఱుంగు.
జై భా. 3. 80, హరి. పూ. 2 170.

మాఱుకొను – మారొ్కను అ క్రి, స. క్రి. ఎదుర్కొను.

ఆ. నాదు బాహుబలమునకు మాఱుకొనం జాలు,
భుజబలంబు గలిగి పోక చిక్కం, బెనంగి ..
భార. విరా 2. 283.

ఉ. ఊఱటచెయ్యువాలం దివుట లూంగ దర్పము
లొండొకంటికిన్, మాఱుకొనంగ ముగ్గనివ
మంజులసౌఖ్యరసంబు నిక్కలం, దాఱుచు.
హరి. ఉ. 7. 182.

కం. దురమున నీ కా రాచూ,లురతోడ న్మాఱు
కొని గెలువరాదు సుమీ ...
అచ్చ రా యు. 463

కం అరదంబురవము సెలంగగ, శరములు వాయు
జునిమీంద సాంద్రముగ వెసం, గురియుచు నడ
రెడు భీష్ముని, సరభసముగ మాఱుకొనియె
సాత్యకి గడిమిన్ భార. భీష్మ. 2 224.

గీ. పాండవులసైన్యమును సముద్దండలీల, మాఱు
కొనె .. భార. శల్య. 1. 385.

గీ మలసి అంకెలు వైచుచు మాఱుకొనిన, వృష
భములభంగి నక్కురువృషభు లిట్లు, సమదగతిం
జేరు నెడం జూచి రమరులు ...
భార. విరా. 5. 165.

గీ. మాఱుకొన్న విదర్భేశుఁ బాఱఁద్రోలి ..
విక్ర. 4. 112., శైవ. 3. [illegible]

మాఱుగడ వి. (√మాఱు) మాఱకము, వినిమయము.

సీ. మాఱక మనఁగను మాఱుగ యనఁగ, విని
మయ శాఖప వెలయుచుండు ...
ఆ. భా. 2. 167.

మాఱుచే – మార్చు² స. క్రి. (√మాఱు) వినిమయము చేయు

మాఱుదల వి. (√మాఱు) మాఱుట, మాఱుపాటు (శ. ర.)

మాఱుసీళ్లు వి. బ. (మాఱు + నీళ్లు) స్త్రీలు ఋతుస్నానమైనమఱునాఁడు చేయుస్నానము (శ. ర., వా.).

మాఱుపడు అ. క్రి. (మాఱు + పడు స్వార్థమున.) 1. ఎదిరించు, మాఱుకొను.

ఉ. మాఱుపడంగలేని యసమర్థుల సుప్తుల నస్త్ర
విద్యలం, దేఱనిపిన్నపాపల వధించె నిశీథము
నందుఁ గ్రూరుఁడై ... భాగ. 1. 154.

ద్వి. మగఁడు నాలుగు నభిమానంబు విడిచి, మొగ
ములు వగులంగ మొత్తులాడుదురె, పతితోడ
సతి మాఱుపడెనేని పుణ్య, గతి కేఁగ కది నర
కంబునఁ గూలు.
ద్వి. హరిశ్చ. ఉ. 1140 పం.

2. తాఱుమాఱగు. వ్యత్యస్తమగు.

గీ. ఆఁడుబిడ్డ సహోదరుఁ డఖిలగుణస, మగ్రుఁ
డుగఁ గోరుఁ గావునమదిఁ దలంచి, మనము
చదువులు రెండును మాఱుపడఁగ. నారిగింతము
మంచిది యట్టులైన ... వి. పు. 6129.

3. భేదపడు. వ్యతిరేకభావము కలిగియుండు.

కం. ఓకేఁడ నీకు మది వే, మాఱును గుందంగ నేల
మానసికినుకన్, దేటి కనుంగొనుచో మఱి.
మాఱువడం గలరె యొట్టిమన్నీలైనన్.
అచ్చ. రా. అర. 107.

4. ప్రమాదపడు. పొరపడు

సీ. [illegible]వు నీవ కావె మహాత్మ నేఁడు, మాఱు
పడి యొగ్గు సేసితి మఱవ వలయు ...
భాగ. 10 ఉ. 68.

మాఱుపఱుచు స. క్రి. (√మాఱుపడు) తాఱుమాఱు చేయు

ద్వి. [illegible] మాఱుపఱుచుపాలిఁడ్లు ....
అ మ. క. 5. 247 పొ. 3 పం.

(ఇ. [illegible]చు అని భావము.)

మాఱుప(వ)లుకు అ. క్రి. (మాఱు + పలుకు) ఎదురు చెప్పు, ప్రతికూలముగా మాటలాడు.

సీ. ... పతికి నెప్పుడు మాఱుపలుక వీవు.
కాశీ. 2. 72.

మాఱుపాటు వి. (మాఱు + పాటు) మాఱుపడుట. వ్యత్యాసము (శ. ర.).

మాఱుపు – మార్పు వి. (√మాఱు) 1. వర్తనము. మాఱుట.

చ. ... విలాసముల్. మనసు వకున్ సుఖాస్పదము
మాఱుపు లందినమేను లందు రజ్జనులకుఁ గామ
భోగముల జన్మఫలంబునఁ బొల్తు రంగనల్ ..
కు. సం. 7. 959.

2. వినిమయము. ఒకవస్తువు నిచ్చి మఱియొకటి పుచ్చుకొనుట (శ. ర.).

మాఱుపెట్టు – మార్పెట్టు అ. క్రి. (మాఱు + పెట్టు) ప్రతిఘటించు, ఎదిరించు (శ. ర.).

మాఱుబేరగాఁడు వి. (మాఱుబేరము + కాఁడు) మాఱుబేరము చేయువాఁడు.

(వ్యవ.) నే నీయావును మాఱుబేరగాని యొద్ద
నాలుగురూపాయలు లాభ మిచ్చి కొంటిని,

మాఱుబేరము వి. (మాఱు + బేరము) ఒకవస్తువును గొని దానిని దిరిగి లాభమునకై విక్రయించుట.

సీ. గుట్టెఱుంగు దిదేల గురులతో గుటగుటల్,
బిగియక చనఁగదే బిసరుహాక్షి. కుసిగింపులిడ
కేఁగు కొన్నయంగడిలోన, మాఱుబేరములేల
మంజువాణి చంద్రా. 6. 135

మాఱుమగఁడు వి. (మాఱు + మగఁడు) ఉపపతి, ఱంకుమగఁడు

క. [illegible] వాన గుఱియ, [illegible] యుద్యత్కాంతి [illegible], మగువయుఁ [illegible] మాఱుమగని [illegible] [illegible]. [illegible]

గీ. అ[illegible]లిగుబ్బలాఁడు పక్షికు, లును [illegible] ముత్తెపుసరలోన, [illegible] [illegible] దేల [illegible] మునకుఁ [illegible] మాఱుమగని. శుక. 2. [illegible]

మాఱుమనువు వి. (మాఱు + మనువు) ఆఁడుది రెండవసారి చేసికొను వివాహము (శ. ర.).

మాఱుమనువుపోవు — భర్తను విడిచి ఒరుని వరించి పోవు

చ. అమలగుణుండు [illegible]యాగము సాంగముగాఁ జొన[illegible] క్రమమున నెల్లవారు బహుమానము సేయఁగ వేడ్కతో నిజాశ్రమమున కేఁగుదెంచి [illegible] బృహస్పతి వెంట పాఱ, ఆ మనువు తార వోవుటయు రోసి నిరంతదుఃఖితాత్ముఁడై. వి. పు 6. 34.

మాఱుమనువది వి. (మాఱుమనువు + అది) రెండవసారి వివాహము చేసికొనినస్త్రీ.

గీ. మనును దిధిషువుగా మాఱుమనువది యన. ఆం. భా. 2. 110.

మాఱుమలయు అ. క్రి. (మాఱు + మలయు) ఎదిరించు, ఢీకొను, ప్రతిఘటించు

సీ. మదురువు గొని మాఱుమలయు కారెనుఁబోతు, నొడిసి కొమ్ములఁ బట్టి మడఁగఁ ద్రోచి ... హరి. పూ. 4. 155.

సీ. నిండుపున్నమవాఁడు గఁడరించినచంద్ర, మండల శ్రీలతో మాఱుమలయ, భద్రవిద్యోతాత పత్రంబు గ్రాలుచు .. భాగ 6. 260.

గీ. సరసిజాయతలోచన జఘనయుగము, మదుని రథచక్రములతోడ మాఱుమలయ ... వి. పు. 2. 296.

(కు. [illegible]ము.

2. ఎదురాడు, ప్రతికూలముగా మాటాడు, సాకూతముగా మాటాడు.

ఆ. పదులఁ గన్న చంకపాపని ముద్దాడు, గోడ నిక్కి చూచు గొన్న దీర్చు, మాఱుమసలెయు నత్తమామలతో లేని, [illegible] [illegible] [illegible]. జై. భా. [illegible]. 29.

వ .. [illegible]తో [illegible] మాఱుమసఁగు ... [illegible]. 4. 57.

మాఱుమసలు అ. క్రి. (మాఱు + మసలు)

1. తప్పుదారిఁ [illegible], అపమార్గమున నడచు

గీ. మఱఁది యనుచుట్టఱికమున మాఱుమసలిం, పఁడు దుర్మార్గులైన నెవ్వారలైన ... దశా. [illegible]. 53.

2. ఎదిరించు

గీ. సరిగ నెదిరించె ననుమాట చనుకు మాఱు, మసలె ననఁగను ... ఆం. భా. [illegible] 112.

3. ప్రతికూలించు.

గీ. వారికే లాఘవము వచ్చె వనిత యొంత, మాఱుమసలెదు పట్టినేమములు చాలు ... వసు. 2. 187.

మాఱుమాట వి. (మాఱు + మాట) ప్రతివచనము, జవాబు.

సీ. అదలించి యే మించనాడిన నెంత లే, దనుగాని మాఱుమాటాడ వెఱచు ... విప్ర. 4. 67.

గీ. హర్ష మెసఁగుచు మఱుమాటాడ వెఱచి. దశా. 1. 54.

సీ. మాఱు మాటనఁగను మాఱుమాటనఁగను, బదులుమాటనఁ బ్రతివాక్య మొప్పు ... ఆం. భా. 1. 114.

మాఱుమూల వి. (మాఱు + మూల) 1. విదిక్కు, రెండుదిక్కులనడిమి భాగము (చూ. ని. ఎదురుమూల. శ. ర.).

2 ఎక్కువవాడుక లేనితావు, అప్రతిహతమైన ప్రదేశము.

(వ్యవ) 1. అతనియిల్లు సందులో ఒకమాఱుమూల నున్నది. 2 ఆకవి మాఱుమూల పదములు ప్రయోగించును

మాఱుమొగమిడు అ. క్రి. (మాఱుమొగము + ఇడు) పరాఙ్ముఖుఁడగు, పెడమొగము పెట్టు

కం. అపగుణగణసేవధులగు, నపశాతుల కీడుదలఁచి
దారాడఁగ, వ్యవహార్తకి మాఱుమొగమిడి,
యావుడఁ గని కొన్ని మాటలాడిన నతనిన్
పాండు 5. 203

మాఱుమొగముపెట్టు అ. క్రి. (మాఱుమొగము + పెట్టు) పరాఙ్ముఖుఁడగు, పెడమొగముపెట్టు, అనాదరముచేయు.

(వ్యవ) అతఁడు నాయెడ మాఱుమొగముపెట్టినాఁడు

మాఱుమొగమువడు అ. క్రి. (మాఱుమొగము + పడు) పరాఙ్ముఖమగు, పెడమొగము పెట్టు.

గీ. బీఱువోయి రథ్యంబులు మాఱుమొగము,
పడిన దానొచ్చియుండియుఁ దడవి శౌరి,
నూలుకొనఁ జేసి తఱిమిన ..
భార. భీష్మ 3. 257.

ఆ. ఒక్కతెకు మొగములు రెండైన, పగిదిఁ
దలలు మాఱుమొగమువడఁగ, గిఱి మేను మేను
మాఱు గాఢాలింగ, నంబు సేసి [illegible]ంగనయుఁ
బ్రియుఁడు. కు. సం. 9. 148.

మాఱుమొగముసేయు అ. క్రి. (మాఱుమొగము + చేయు) వెనుమొగమగు, పరాఙ్ముఖమగు.

ఉ. రాకసుధాంశుమండలము రాకకు మాఱు
మొగంబుసేయుచో .. నైష 2. 137.

మాఱుమ్రోఁత వి. (మాఱు + మ్రోఁత) ప్రతిధ్వని (శ. ర., ప్రౌ.)

మాఱుమ్రోయు అ. క్రి. (మాఱు + మ్రోయు) ప్రతిధ్వనిచేయు.

సీ. మముఁ జొచ్చినా రెఱుంగుము సుమ్ము రిపుఁడని, మొఱయుచుఁగతి మాఱుమ్రోసె గిరులు.
కవిక. 2 83.

మాఱురూపు వి. (మాఱు + రూపు) రూపాంతరము, వేఱొక రూపము

(చూ. మాఱురూపుపడు)

మాఱురూపుపడు అ. క్రి. (మాఱురూపు + పడు) రూపాంతరము నొందు, వేఱొక రూపము దాల్చు

చం. అది యటులుండె సీతను వనతబలాఢ్యము
ఒక్కచిక్కియు, న్నది యిది మాఱురూపువడి
యద్దిర యిద్దఁ వస్థ యే క్రియ, గదిసెనొ ..
శుక. 3 400

మాఱువీడు వి. దే. (మాఱు + వీడు) శత్రుసైన్యము.

సీ. ... మాఱువీట మిగిలి వచ్చు, మగలనెల్ల నేను
మగిడింతు. కు. సం. 11 610.

మాఱుసేఁత వి. (√మాఱుసేయు) ప్రతిక్రియ

కం. మనరాజు విదూషకుఁ గొని, మనమేఖల మోవ
పుచ్చె మన మిపు డాబాఁ, పని మాఱుసేఁత
యిది యొక, పనియే వెల్పెట్ట వలదె పార్థివ
తిలకున్. కేయూర. 4 165

మాఱుసేయు అ. క్రి. (మాఱు + చేయు) ప్రతిచేయు, ఒకరు చేసినపనికి బదులుగా దానికి తగినపని చేయు

గీ. మన్మథావేశవిలసనమహిమ నెఱపు, తపసిఁగని
సాదురేఁగినఁ దలపొలాన, నిలువ ఁనుమాట
నిమ్మయ్యో నేఁడటంచు, మగుడ నవ్వుచుఁ
జేఁతకు మాఱుసేసె ... కళా. 3 87

మాఱొడ్డనము వి. (మాఱు + ఒడ్డనము) ప్రతివ్యూహము, శత్రువులు పన్నిన మొగ్గరమునకు ప్రతిగా పన్నినమొగ్గరము.

కం. అనురూపము లగుమాఱొడ్డనముల్ ప్రస్ఫురిత
ములు దృఢంబులుగాఁ దీర్చనఁ గాక తెలుఁగ
గునే, యని మొన లేర్పఱిచె గౌరవాన్వయ
ముఖ్యా. భార. భీష్మ. 2. 26.

మాఱొడ్డాడు అ. క్రి. (మాఱొడ్డు + ఆడు స్వార్థమున) ప్రతిఘటించు, ఎదిరించు.

కం. ఇవ్వు గనుఁ గూడు దెమ్మని, కసరెదు బరువిడిన మోయు, గాసమునకున్, విసువదు మాఱొడ్డాడదు, పసరమునకు సరియె మనుజపశు వెప్పటికిన్. వేం. పంచ 1. 139.

మాఱొడ్డు అ. క్రి. (మాఱు + ఒడ్డు) ప్రతిఘటించు, ఎదురుచెప్పు.

కం. బిడ్డలు మగలను భ్రాతలు, నడ్డము చని పలురనఁగ నటుదలఁ జని మాఱొడ్డుచు జగదీశ్వరునకు, జడ్డన నన్నంబు గొనుచుఁ జని రాసుదతుల్. భాగ. 10 పూ 859.

సీ. ఉద్దండరీతి మాఱొడ్డి నిలిచె హర 3 44

కం. బిడ్డలఁ బెదరకఁ బట్టిన, గడ్డంబై పెంచుకొనుచు నధిపునకును మాఱొడ్డక సద్గుణ గావున, నొడ్డారము సేయ కెలమి నుండె నృపాలా .. కుచేల 1. 37.

వి. ప్రతిఘటనము, అడ్డుపాటు.

మ. ప్రహ్లాసంబు వఁ దేలి భృత్యులయెడం బ్రహ్లాదముం బొందు భూ, వరు నాజ్ఞం జన రీతి మెచ్చరు పని న్వంచింతు రెగ్గాడఁ బొత్తురు కౌతూహలవేషభాషణములం దుల్యత్వముం బొంది యే, తురు వా రెల్లపదంబు వేఁడుదురు సింతుర్ భూమి మాఱొడ్డులన్. భార. శాం. 3 190

మాల వి. (సం. మాలః కి త మాల.) 1. చండాలుఁడు. చండాలి

కం. మాలలఁ గులజులఁ జేయును, బోలఁగ శివభక్తులైన భువి నెఱుఁగరె .. శివ. సా. 471

చం. క్రతువు లొనర్చినో యివు డకారణ మెట్లు విమానమెక్క సమ్మతముగ న్హాతయ్యొకిన మాలపమాలకు దుష్టశీలకున్. బ్రహ్మో. 2 80.

సీ. పరగుఁ జండాలుండు సురియాళు వనఁగను, మాలఁ డనఁగను మాల యనఁగ ... ఆం. భా 2. 289., వేమన 2. 25.

2. (సమాసపూర్వపదముగా ప్రయుక్తమై, నిందాద్యోతకము).

ఉ. మారుతికిన్ జయం బొసఁగె మాలపిశాచ్యుఁడు వానిగెల్చెనో, లేకి సమ్మతల్ ఒగుచె యిట్టిది దీనను జెప్పు గల్గునే ... భా. సా 1 213.

ద్వి. వడనాబుఁజము వంచి పసుపుఁ బెక్కేర్లు, బ్రతికెడి యామాలబ్రతుకేటిబ్రతుకు. ద్వి. హరిశ్చ. ఉ 224 పం.

గీ. మాట యిచ్చెద నన్నచోఁ గూడువెట్టి, గంతపచనస్థలం బైన నీయ రట్టి, మాలకొంపకు వచ్చితి మాఱు లేక శుక 3 152, దశకు. 3 10.

సా. మాలలకు మంచములు బాఁపలకు పీఁటలు — అవర్ణుల కాదరము, అర్ణుల కనాదరము చేయుట ...

కం. అలిఁగొ ప్రేక్షించితి మధు, పుల శుకల నడుగుపలచితి వృషాస్త్రీ మా, లలకును మంచంబులు బాఁ, పలకును బీఁట లనుమాట బళి నిజమయ్యెన్. చంద్రా. 5. 91.

జ. మాలఁడు, మాలకాకి, మాలతనము, మాలరక్కము, మాలటికము

మాల సం. వి. ఆ. స్త్రీ. 1. దండ, మాలిక. 2. పంక్తి, శ్రేణి, వరుస, పరంపర. 3. కంఠాభరణము (రత్నమాల).

మాలఁడు వి. (మాల + వాఁడు) చండాలుఁడు.

కం. అని యమ్మాలఁడు దొలుఁజా, మున నే నొక విప్రుకొడుక మునులు నుతింపన్ ... భా. అను. 4. 47.

ఉ. మాలఁడు సోమయాజియగు మాలకు రాజగు యాజకుండు చం, డాలముఖంబునం గుడువ నల్వినఁ బాఱులు వత్తురట్టె ... భా. రా. బాల. 601.

ఉ. మాలఁడు పొంగి యముత్తరీ వామగఁ బ్రస్థనమిప్పి పట్టి భూ, వాలుని నటగట్టి ... [illegible] 1. 2[illegible], వాసిష్ఠ. 4. 1[illegible]. అ. భా 2. 239.

మాలకము సం. వి. అ. పుం. 1. నింబవృక్షము, వేపచెట్టు 2 కొబ్బరికాయతో చేసినపాత్ర.

న. మాల, పూలదండ.

మాలకరి వి. (సం. మాలాకారః) 1. దండలు గ్రుచ్చువాఁడు, పువ్వులమ్మువాఁడు.

గీ. మాలకరి పుష్పములు గోయుమాడ్కిఁ దేఁటి, పుష్పరసమును గొని యెడపోల్కి నెదుర, గంధకుఁడిగఁ గొనునది కార్యఫలము ... భార. ఉద్యో. 2. 57.

సీ. వఱియు నొక్కఁడు బ్రాహ్మణవిటుఁడు ... సురపొన్న లసుఁగఁ గట్టి, మూఁడెత్తులుగఁ జేరెమును మాలకరివోలె, నేతెంచి నాకేతి కిచ్చినత ... ద్వా. 11. 47.

2. వనపాలకుఁడు, తోఁటమాలి.

ఉ. పోవఁగఁ జూచి మాలకరి భూపతనూభవుఁ జేరి పత్రనీ, కావలి నెప్పుడున్ వెలితి గావు ప్రసూనములు ... భో. రా. 5. 192.

మాలకాకి వి. (మాల + కాకి) ద్రోణకాకము, బొంతకాకి

ఆ. గగనమండలమునఁ గాలాయసాగ్రదేహ, మాలకాకిపెగ దూలియాడ. నైష. 7. 62.

మత్తకోకిల. ... మాలకాకులమూఁక ల, య్యెడఁ జేరి యదల్చె .... మనుచ. 4. 61.

సీ ... మాలకాకి నాఁగను ద్రోణకాకంబు విలసిల్లు ... ఆం. భా. 2. 93.

మాలతనము వి. (మాల + తనము) చండాలత్వము.

గీ. మఱి త్రిశంకునకా వచ్చిమాలతనము ... వేం. పంచ. 3. 383.

మాలతి సం. వి. ఇ, ఈ. స్త్రీ. 1. జాజి, జాజిపువ్వు 2 ముకుళము, మొగ్గ. 3. కన్యక, కన్నె. 4. రాత్రి. 5. వెన్నెల, చంద్రిక.

మాలతీమాధవము సం. వి. అ. న. భవభూతి రచించిన యొకనాటకము

మాలతీరసము సం. వి. అ. న. వెలిగారము.

మాలము సం. వి. అ. పుం. 1. వంగదేశమునకుఁ బశ్చిమదిక్కుననున్న ఒకదేశభాగము 2. పార్వతుజాతి, అరణ్యకులజాతి

అ. న. 1. పొలము. 2. ఎత్తైననేల, ఉన్నతస్థలము 3. అడవి. 4. వంచన, మోసము.

మాలయము సం. విశే. (అ. ఈ. అ) మలయపర్వతసంబంధమైనది

వి. అ. పుం. చందనవృక్షము, మంచిగంధపు చెట్టు.

మాలఱ్కము — మాలఱికము వి. (√మాల) చండాలత్వము, మాలతనము.

శా. ఆ ఱంచున్ మెడఁ గట్టి దానికి నపత్యశ్రేణిఁ గల్పించి తద్వ్యాజవ్రాతము నిచ్చి పుచ్చుకొను సంబంధంబు గావించి యా, మాలఱ్కంబున బాంధవం బనెడి ప్రేమం గొందలం ద్రిప్ప. కాళ. 4. 56.

మాలఱికము — మాలఱ్కము వి. (మాల + ఱికము) చండాలత్వము.

ఉ. మాలఱికంబు సూడక సమస్తఋషుల్ తనుఁ గూర్చి వచ్చిన, వ్వేళ వసిష్ఠసూను లొదవెంగద రాజక యాజకుఁడు చండాలపు సోమయాజికిని నవ్విన. చం. రా. 3. 37.

క. మదిపడి చూచి యోరీ, చండాలుఁడ వగుమటంచు శపియించెను ను, ద్దండత మాలఱికంబును, దండిగ ననుఁ జెందె నిట్లు తత్క్షణమాత్రన్. ఉ. హరిశ్చ. 4. 160.

మాలవకుఁడు సం. వి. అ. పుం. మాలవదేశ నివాసి.

మాలవము సం. వి. అ. పుం. 1. ఒకానొకదేశము. 2. (సంగీ.) రాగవిశేషము.

మాలసి సం. వి. ఈ. స్త్రీ. 1. లతావిశేషము. 2. (సంగీ.) ఒకానొక స్త్రీరాగము.

మాలాకంటము సం. వి. అ. పుం. అపామార్గము, ఉత్తరేను (రా. ని.)

మాలాకారుఁడు సం. విణ. (అ. ఈ. ఈ.) పూలదండలు గూర్చువాఁడు. పూలవర్తకుఁడు.

మాలాతృణము సం. వి. అ. న. సువాసనగల గడ్డి, చిప్పగసవు.

మాలి సం. విణ. (న్. నీ. న్.) 1. తోఁటకాచు వాఁడు. 2. పూలదండలు కూర్చువాఁడు. పూలవర్తకుఁడు. 3. పూదండలు చుట్టుకొనినవాఁడు.

మాలిక సం. వి. ఆ. స్త్రీ. 1. పూదండ. 2. పంక్తి, వరుస, పరంపర. 3. హారము. [illegible]. 4 నల్లయవిసి, అతసి 5 పుత్రిక, కూఁతురు. 6 పక్షివిశేషము 7. మద్యము. 8. [illegible] జాజి, సప్తల. 9. గ్రీవాలంకారము. 10. ఒకానొకనది. 11. మురి (వృ. వి).

మాలికము సం. వి. అ. పుం. 1. పక్షివిశేషము.

మాలికుఁడు సం. విణ. (అ. అ. అ.) 1 పూలతోఁటపని చేయువాఁడు. 2. రంగులు వేయువాఁడు. ముచ్చి, చిత్రకారుఁడు. 3. పూదండలు చేయువాఁడు.

మాలిని సం. వి. ఈ. స్త్రీ. 1. పూలవర్తకురాలు; పూలవర్తకునిభార్య; మాలాకారుని భార్య. 2. చంపారపురము. 3. దుర్గాదేవి మహోత్సవములయందు దుర్గాప్రతినిధిగా నుండెడి యేడేండ్ల కన్యక. 4. దుర్గ. 5. మందాకిని, స్వర్గంగ. 6. (ఛంద.) వృత్తభేదము. 7. విభీషణునితల్లి 7 విరాటునిసభలో నున్నప్పుడు ద్రౌపది పెట్టుకొనిన పేరు.

మాలిన్యము సం. వి. అ. న. 1. మలినత, మురికి. 2. మైల. 3. పాపము. 4. నలుపు. 5. బాధ, నొప్పి.

మాలిమి¹ వి. 1. చనవు, ఎక్కువ పరిచయము.

ఉ. మాలిమి లేదు గాన ననుమానము నామదిఁ దోఁచె నప్పుడే, బాలిక సేవ సేయఁ బనుపన్వల దంటిని గాదె దాని కే, మీలువు గల్గు మేన మఱఁదింతియ యాతఁడు నైన నైన దే, లోఁత నింక నాగవలిలోపల నిష్ఠుర మేల పల్కఁగన్. విజ. వి. 3. 170.

క. [illegible]కైనదాని కిటుకెఱి, గనకైనను [illegible] జూడ గడుమాలిమిచే [illegible] శత్రులు [illegible], [illegible] యతిమాలిమియా [illegible]గన్ ... కుమా. 4. [illegible].

గీ. దనకు ననుకూల యగు నొక్కదాసితోడ, మాలిమి యొనర్చుకొని యంచిమచ్చి పెట్టి, దానితో నొక్కనాఁడు మతనమునందు, నింటివాండ్లకనిరికో తెల్ల సుశివి. శుక. 3. 297., కువల. 1. 98

2. వాత్సల్యము, (పుత్త్రాదులయందుండు) ప్రేమ

గీ. ప్రాలి తెప్పిటి నటపాలమౌళి దాన, నత్యవయ శీలి గావున జాలిగొలుపు, నావిలీలత నాన కౌన నంగఁ జాలి, సోలి సుతుమాలిమికి నాగయాలిఁ జూచి. చం. రా. 4. 22.

కం. తాలిమి మీఱఁగనెప్పటి, మాలిమితో దేవగురుఁడు మంత్రముదెలుపన్. పశా. 5. [illegible].

జ. మాలిమికాఁడు.

మాలిమి² వి. (త. మాలిమి) ఓడనడపు శాస్త్రము నెఱిగినవాఁడు.

సీ. శీలంబు నడిపించుమాలిమి సంచలింప, పనిమానసం బది బరువు గాఁగఁ ...

గీ. జేసిన మురారి చరణరాజీవభక్తి, గౌరవం బను పేరోడ గలిగెనేని ... వరాహ 5. 76.

జ. మాలిమికాఁడు²,

మాలిమికాఁడు¹ విణ. (మాలిమి¹ + కాఁడు.) వాత్సల్యపాత్రుఁడు, ప్రేమపాత్రుఁడు.

కం. ఫలకుసుమబిసాదులు గం, పలకొలఁదులు దెచ్చు కతన మాలిమికాఁడై, నిలుకడగ మాతపోవని, మెలఁగుచు వాఁ డుండి యుండి మెల్లనఁ బిదపన్. [illegible]వల. 2. 21.

గీ. ఓడకిటువలె నీ వింతవాఁడ వేని, మించి తగినట్టిబుద్ధి చెప్పించ వచ్చు, గ్రామమున కెల్ల మాలిమికాఁడ వగుట, బ్రతికిపోతివి పోర వాఁపన గరాన. శుక. 2. 474.

మాలిమికాఁడు^{2} వి. (మాలిమి^{2} + కాఁడు) ఓడ నడుపువాఁడు, నావికుఁడు.

సీ. మాలిమికాఁ డనఁ జీలికాఁ డన నోడ,వాఁ డన నావికాహ్వయము చెలఁగు

ఆ. భా. 1. 159

మాలు అ. క్రి. 1. నశించు.

సీ. ఇరువదేనమ్ములఁ దురగచతుష్కంబు మిడుకు మాలఁగ నేసి మిన్ను ముట్టి.

ఉ. హరి. 2. 53

సీ. ప్రాభవంబులు మాలి బాహుశక్తులు దూలి పాఱువారును విధి దూఱువారు.

వరాహ. 3. 47.

చం. విలయకృశాను కీలములవేఁడిమిఁ బోడిమి మాలి వెల్మిడిన్, గలిసినభూతధాత్రి . .

మనువ. 2. 10.

2 లేకుండు, శూన్యమగు.

చం. ఏనగజ మంబుజాకరము వారణఁ జొచ్చి కలంచి యాడఁగా, మనమునఁ గొంకు లేక కృప మాలినబోయలు ముట్టి చంపుచాఁ,డ్పున.

భార. ద్రో. 2. 124.

గీ. వాలి మాలినపకుమార్గవర్తనంబు, నూనుఁదరి దియె యిది యేల యుగ్గడింప ..

హరి. ఉ. 3. 108.

సీ. కటకటా యేఁట నొక్కటి సహస్రంబులై ఫలియించుజీవులఁ బ్రతిదినంబు, సంఖ్య మాలిన వానిఁ జంపి పొట్టలు నిండ నాలుబిడ్డలు నీవు నారగింతు.

వరాహ. 2. 146., ఉ. రా. 1. 309.

3 తప్పు, తొలఁగు.

గీ. మగుడ నడవికి నడచినఁ దగిలి యతని,తోడఁ దమ్ములుఁ బో నంతతోన యెల్ల,దొసఁగు మాలు నప్రతిహత దోర్వ్యభూతిఁ, బెద్దకాలమే నేలుదుఁ బృథివి యెల్ల

భార. ద్రోణ. 1. 111.

కం. అంతటఁ బెఱరాణువహాను,మంతుం డనుపేరఁ బరఁగుమాస్టిని మదా, క్రాంతుని గెలిచెద నని రిజ,కాతుఁడు చనఁ దొడుసు మాలెఁగద యివు వంచున్. శుక. 3. 164.

స. క్రి. విడుచు, త్యజించు.

సీ. ధర్మపథంబున ధరణి నేకుఱినఁ బాలింపక సత్వంబు పెంపు మాలి, విడుచుట యొప్పునే.

భార. శాం. 1. 48.

కం. కాలుఁడువోలెం దాలిమి, మాలితి విది యేమి యకట మఱఁగెద వింకన్.

భా. రా. కిష్కిం. 266.

ద్వి. మదనారికిని ధృతి మాలంగఁదగునె ...

బస. పు. 4. 6250., వరాహ. 9. 81.

సా. తన్నుమాలిన ధర్మము — తనకు లేకుండఁ జేసికొని యితరుల కిచ్చుట.

ద్వి. అమ్మెదఁ గడమకై యాలిఁ గొం డనెడుఁ, దమ్ముమాలినయట్టి ధర్మంబు గలదె ...

ద్వి. హరిశ్చ. ఉ. 414 పం.

జ. మాలుకొను, మాలుచు

మాలు(లి)కొను స. క్రి. (మాలు + కొను స్వార్థమున) విడుచు, త్యజించు.

గీ. చెలుల కాత్మీయవిరహంబు తెలియనీక, మఱి మాటికి నిలిచినచోట నిలువ, కాలశాతన్విమది జాలి మాలికొనుచు, నతనికడ కేఁగుతమి నున్న యవసరమున. కువల. 5. 39.

మాలుగు(ల్గు) అ. క్రి. సోమరితనమును బొందు.

శా. .. ఈమహిష మాహా మాల్గి చండించెనా, ప్రావృట్కాల పయోదకాంతికరమై భాసిల్లు నీమేను. శేష. 4 ఆ. (శ. ర.)

వి. 1. సోమరితనము (శ. ర.).

2. పల్లకీ మోయు బెస్తల భుజముమీఁదితడు మడతపాత్తి.

గీ. బెస్తలు భుజంబులందును బెట్టుకొనెడి, యార్ద్రపటములు మాలుగు లనఁగ వెలయు

ఆం. భా. 3. 40.

జ. మాలుగుఁబోతు.

మాలుగుఁబోతు విశే. (మాలుగు+పోతు) సోమరి, అలసుఁడు.

ఉ కూలికి వచ్చి యీడ వరి గోయుచుఁ గూరుకు
చెందవచ్చెనే, మాలుగుఁబోతు వీని కనుమా
నము లేదిఁక చేనిపెద్దచేఁ, దోలుఁడి యీదినంబు
మనతో సరిగాఁ బడి ముట్టఁబోదు
చెన్న . 417

సీ ..మదల మాలుగుఁబోతు చండి సోమరినలి .
అనంగఁ దోఁచుఁ బ్రాల్మాలినవాని పేరు ..
ఆం భా. 6.

మాలుచు(ల్చు) స. (క్రి. √మాలు) మాలఁ జేయు, పోఁగొట్టు, నశింపజేయు.

గీ తగనియది యెద్దియైన వ్రతంబు పూని, మాన
నోపిన నాయువు మాల్పకుండు
భార అను. 4 96.

ద్వి దీనుల మనియు మాధృతి మాలిచెదవు .
పండితా. మహిమ. 292 పు.

చం అతిశితచక్రధార నరకాసురు వ్రక్కలు చేసి
డాసిదై, వతపతి కింతరకక్కసులవాఁడిమి
పోఁడిమి మాల్చి ... ఉ. హరి. 1. 177.
బస. పు. 4 313 పం.

మాలుధానము సం. వి అ పుం. ఒకజాతి పాము, ఉమ్మెత్తలో నుండెడిపాము.

మాలువు సం వి. ఉ. స్త్రీ. 1 లతావిశేషము ఆఁడుది, స్త్రీ.

మాలూరము సం. వి. అ. పుం. 1. మారేడుచెట్టు. 2. వెలఁగచెట్టు.

మాలె(లియ) వి (ప్రా మాలి.అ) 1. హర్మ్యము, మాడుగు.

కం. ప్రేలకు జీలుగు వెరిఁగిన, మాలెకుఁ గంబంబు
గాదు మాటలు మిగులన్, నాలుక గఱచిన
యంతనె, చాలునొ మగతనముఁ జూప సాత్యకి
యెదురన్. ఉ. హరి. 3. 50.

వ. ... చెంగటఁ దెలంగు చెంగలువమాలెపై నం
కించి పాడుచెక్కుల తేఁటిజక్కులవారి యాలా
పంబులకు . ఉత్సాహంబుఁ బొందచు ..
కువల 3. 121.

సీ మాడుగు మాడువు మాలె యఁ జనఁగను
ప్రాసాదభేదమై పరగుచుండు
ఆం భా 2 17.

2. (క మాలె) పుష్పమాలి, పూఁదండ (శ ర.).
3. వరుస, పంక్తి
(చూ. మలెగట్టు)
జ. మాలెగట్టు, మాలెగొలుపు

మాలెగట్టు అ. క్రి. (మాలె + కట్టు) వరుసగా నిలుచు, పంక్తిగా నేర్పడు.

చం కిటిగణ మేఁగుదేఁ గని క్రేవలఁ బట్టిన
వేఁటకుక్కలో, క్కటగొలుసుల్ వదిన్
విడువఁగాఁ బఱచెన్ బవమానవేగులై ..

చం పఱచుచుఁ గొంకులున్ దొశలు బట్టి విమ
ర్చుచు మాలెగట్టినన్, మొఱుఁగుచుఁ గ్రమ్మ
ఱన్ దొడఁగి మోరలు ద్రిప్పినఁ బోటుదప్పఁ
గ్రేళ్లుఱుకుచు సింగముల్ గరుల నొక్కటఁ
బట్టెడుభంగి దాఁటుచోఁ, గఱచుచుఁ జాగిసిక
యరకట్టుచు బెట్టుగ నేఁచెఁ బందులన్.
ద్వా. 8. 27.

మాలెగొలుపు(ల్పు) అ. క్రి. (మాలె+కొలుపు) మాలెకట్టు, పంక్తిగాఁ నేర్పడు.

ఉ కుక్కలు గొన్ని చుట్టుకొని క్రోడములన్ ధరఁ
గూల్చి కొన్నిటిం, ద్రొక్కులులాయపోతముల
ముండగిలంబడ నీడ్చి కొన్ని పే, రుక్కున మాలె
గొల్పి యెదురుండి యెలుఁగులఁ గొన్ని
మన్నులం, జిక్కులు జీరుగాఁ గఱచి చిందఱ
వందఱచేసె మాంసముల్ . ఉదయనోదయము.

మాలెత వి. (మాల+త వ్యుత్పత్తిని వర్ణవికారము) చండాలస్త్రీ, మాలది

కం. త్రోయక విప్రుఁడు మాలెతఁ, గాయజసుఖకేలిఁ
గవిసి కష్టాత్ముఁ డగున్, ప్రాయశ్చిత్తముఁ
జేయక, పోయినఁ జండాలజాతిఁ బొందు నిజ
ముగన్ విజ్ఞా. 2. 125.

క.. అనుచు నయము సామాతెల[illegible], గను[illegible] యుత్సాహ ముడిగి ఘనకోపముతో, మనుజాదీశ్వరు [illegible] గను [illegible] గనుకొనగన్ [illegible]. 3. 113.

సీ. చం[illegible]కాళిధ చను మాళిత [illegible] .
ఆ. ఖా. 2. 103.

మాళేయము సం. వి. అ. స్త్రీ. పెద్దయేలకులు. (వై. వి.)

మాల్యపుష్పము సం. వి. అ. పుం. జనుము (వై. వి.)

మాల్యము సం. విణ. (అ. ఆ. అ.) మాలకు తగినది, మాలాసంబంధమైనది.
వి. అ. న. 1 పూలదండ. 2 పువ్వు. 3 శిరస్సుపై ధరించినమాల.

మాల్యవంతము సం. వి. త్. పుం. ఒకానొక పర్వతము, సప్తకులగిరులలో నొకటి.

మాల్యవంతుడు సం. విణ. (త్. వతీ. త్.) పుష్పమాల ధరించువాడు.
వి. త్. పుం. సుకేతుని పుత్రుడగు ఒకానొక రాక్షసుడు.

మాల్లము సం. వి. అ. పుం. ఒకానొక సంకర జాతి.

మాల్లవి సం. వి. ఈ. స్త్రీ. మల్లయుద్ధము, ముష్టియుద్ధము.

మాళవశ్రీ సం. వి. ఈ. స్త్రీ. ఒకానొక రాగము.
గీ. మాళవశ్రీయు ... మిశ్రితంబు లక్ష్మి మరికి, నరిదిం గన్పట్టు వినికిసేయంగ దెలిసి ..
ప్రబంధ. 98.

మాళవి వి. ఒకానొక రాగము.
సీ. భైరవ శ్రీరాగ బంగాళహిందోళ మాళవులును రాగమంజరియును ... ప్రబంధ. 95.
సీ. భైరవి మాళవి బంగాళ హిందోళ రాగముల్ మరియు శ్రీరాగ గౌళ, భూపాల లెన్మిది పురుష రాగంబులు ... హంస. 5. 128.
వ. .... వసంతంబు మాళవి బంగాళి నాట దేవక్రియ మేఘరంజి ... మత్స్యపు. 5. 53

మాళిగ వి. (సం. మాలికా, క. మాళిగె. త. మాళిగై). 1. మాడుగు, మేడ.
సీ. ఈడు జోడును లేని యింద్రనీలముల, నోడు [illegible] కొప్పుమాళిగల ...
అ. మ. క. 3. 173 పా. 19 పం.
సీ. మబ్బు పూపట్టుపుమాళిగలో నుండుగుచెన్నైత [illegible] జేర్చి యుబ్బు జేసె ... ప్రబంధ. 165.
ద్వి. చలువనెత్తాపులు సారెక్కు మలయ, మలయ మారుతములు మలయుమాళిగల ....
ద్వి. పరమ. 34 పా.
2. కల్లు; మిద్దెలు.
ద్వి. [illegible]మై వైష్ణవ సాహస్రమునకు గం మొనస[illegible] మాళిగలు ఘటింపించి ...
ద్వి. పరమ. 6. 486 పా.
ఉ. .. మేలిమాళిగల్, మేడలు ...
ప్రభు. 1. (శ. ర.)

మావంతుడు వి. (క. మావంత, త. మావుత్తన్, మహా. మాహుత) మావటివాడు.
సీ. మేదినీపతి యతిమ్మదు వైన మావంతు డేనుగు నెక్కినట్ల యెక్కి యాడ. జూచు రెండుకువ నెడ నీచపు ప్రజ ...
భారం. శాం. 2. 178
ఉ. [illegible]దయు ఘోరమైన విపినేభము మెల్లన మస్తరించి మావంతుడు గంటపీఠి గుదెవైచి సుఖంబున నెక్కినట్లు ... కాశీ. 5. 236.
సీ. గారవించుచు బిల్వకమలలోచన తెల్లమావంతు బలగంబు మాడ్కి దనరి ...
కకు. 4. 10.
సీ మావటీ డనగను మావంతు డనగను నాధోరణుని సంజ్ఞ యలరుచుండు ...
అం. ఖా. 2. 203.

మావటము వి. (తమలపాకుల) కట్ట, మోద.
సీ బంగారు చలువుల పస మించు తమలపాకుల మావటాలు కొండలుగ వైచి ...
కళా. 7. 60

మావ(టి)టీ – మావటీఁడు వి. (క. త. మావటిగ) ఆధోరణుఁడు, మావంతుఁడు

గీ. ఎగసి ప్రాలెడు జలజంతు లెక్క నెక్కఁ,
గూల విఱిచిన ఒడుమావటీలు గాఁగ, నూర్మి
రేఖాకరంబు బిట్టూచికొనుచు, గంధగజలీలఁ
గ్రాలుసాగరముఁ గాంచి ...

రామా. 7. 86.

ఉ. మావటు లోలి డీకొలుప మత్తగజంబులు
పోవత్రోవన్, బ్రోవులు గట్టుచున్ గపులు ...

భా. రా. యు. 840.

(శ. ర. పా. మావఁతులోలి డీకొలుప. ముద్రి. పా.)

చం. తనువున సంధకారిపుమదం బలమి న్నను
భద్రదంతికిన్, మొనసినఁ జెంద రేఁగి తపనుం
డను మావటిఁ గ్రుంకు బొట్టులో, యనుచుల
పైచినన్ నోగిలి యచ్చట నెత్తురు గ్రక్కెనో
యనన్, గనుఁగవ కోరగింపఁ బొడకట్టె
సముజ్జ్వల సాంధ్యరాగముల్

పార. 2. 31.

(శ. ర. పా. మావతుఁ గ్రుంకుమెట్టులో
ముద్రి. పా.)

మావటీఁడు – మావటీ వి. (మావటి + ఈఁడు. స్వార్థమున) మావటివాఁడు, ఆధోరణుఁడు

గీ. మావటీఁ డల్లనల్లన మదగజంబు, నిచ్చతోఁ
గూడ నోజకుఁ దెచ్చునట్లు ...

మార్క. 8. 318.

కం. పన్నుగ నందఱియేనుఁగు, గున్నలపై మావ
టీంద్రుఁ డెక్క లడరన్ .. నీలా. 1. 33.

సీ. ఓదంబు తేనిచో నొగి మావటీనిచే గజరాజ
ములు సరికట్టు వడునె

సీతారా. 1. 114.

సీ. మావటీఁ డనఁగను మావంతుఁ డనఁగను
నాధోరణునిసంజ్ఞ యలరుచుండు ...

ఆం. భా. 2. 203.

మావలి వి. సుగంధమాల (వృ. వి.). (శ. ర.).

(31)

మావి¹ వి. (క. మావు. త. మా.) మామిడి, చూతవృక్షము

శా. తావుల్ గ్రేవలఁ జల్లుచెంగలువ కేదారంబు
తీరంబునన్, మావుల్ క్రోవులు నల్లిబిల్లి
గొను కాంతారంబునందు.

మనుచ. 2. 22.

చం. అలరుఁ బురంబునన్ ... మావితోఁ, పుల
విరులన్ బయిన్ నడుపఁబోల పురాతన
తీర్థకుండముల్ .. మ. 1. 71.

సీ. మరుమావులరివం బమరుమావు లరు దైన
తావిక్రొన్ననపట్లు గ్రేవ దనర .

సారంగ. 1. 141, బహు. 2. 12.

సీ. .. మామిడి మావి యనఁగ నామ్రమగు

ఆం. భా. 245.

మావి² (క. మావి. త. మా.) మనుష్యాదుల గర్భస్థపిండము నావరించి యుండు మాంసపుపొర, జరాయువు

గీ. .. జరాయు వలరు మావి, నాఁగ ...

ఆం. భా. 2. 109.

మావిడి – మామిడి వి. ఆమ్రము, చూతవృక్షము.

ఉ. మావిడి మోఁక లేఁదలిరుమంటకుఁ గోర్కులు
గోసి తింటకున్, భావగతుల్ కరం బలరఁ
బల్వగలన్ దురపిల్లు చుండితిన్ ...

దశకు. 6. 33.

కం. మావిడిచెట్టొక్కటి పెన్,లా వడరఁగఁ
బెటికి యాచెనఁటి యరదమ్మున్, మావులు
విల్లును దుము రై, పోవఁగ వైచిన నతండు
పోలివోనిబిగిన్, అచ్చ. రా. యు. 193.

ఉ. మావిడిమోఁకక్రింద నిగమత్రితయార్థ సమృద్ధి
పార్వతీ, దేవికుచంబులం బదను దీర్పని
కస్తురిముద్రగా జగజ్జీవనకారణం బయిన
శ్రీనిధి కంచిపురీశ్వరుండు మాన్యవేవయసెట్టి
నందనుని దిప్పఁ గృతార్థునిఁ జేయుగావుతన్.

హర. 1. 3.

మావు¹ వి. (త మా.) 1 పురుషాశ్వము, మగగుఱ్ఱము, అశ్వము, గుఱ్ఱము.

సీ గోడిగజాతిలోఁ గొదమపెంటుల నేర్చి మావుల
హత్తించు మార్దవంబు ...
భార. విరా. 1. 95

కం. ... అర్జునుండు భాసుర మగున,మ్మావ ద్రగే
సరముగ యజ్ఞావాసమ్మునకు వచ్చె సంచిత
లీలన్ .. భార. అశ్వ. 4. 166

దండకము .. మావవై కావవై తే జగం బుద్ధ
తమ్మేచ్ఛలం జంపి ... వరాహ. 9. 110.

చం ...ఘూసుసు లన్నదిలోన వార్చి మ్రాఁ,
కుఃతుర లెక్కి చప్పటలు గొట్టి యదల్పఁగ
సాహిణీలమా,వుఁడుఁ జఱిషంగ వైచి నెలవు
ల్వెస నాకుచుఁ బోయె ..
అము 3 22.

సీ. పరగు నశ్వంబు జాబా వావురము వారు,వము
జక్కి తత్తడి మావు గుఱ్ఱ,మన ...
ఆం. భా. 2. 196.

2. అశ్వసంగమము, స్త్రీపురుషతురగముల కలయిక (శ ర).

జ. మావు మోమువాఁడు.

మావు² వి మత్స్యగ్రహణసాధనవిశేషము, క్రింది భాగము సన్నగా మీఁదిభాగము వాటపు విరివిగా అడుగు మీఁదిచివరలు చేరునట్లు లోన చొప్పించి ఊఁతవలె చువ్వలతో నేర్పఱుపఁబడిన చేపలనుపట్టుసాధనము (శ ర).

మావుతుఁడు వి. (క. మావుత, త మావుత్తన్. మహా. మాహుత) మావటీఁడు, గజసాది.

లయగ్రాహి. రావుతులతుండములు మావుతులముగ్గుఁ
దురగావలిశవంబులు గజాపఘనవరాశీ, భావ
భయదస్థలులు ...
భార స్త్రీ 2. 5. (మావతులు శ. ర పా)

ఉ మంది గుఱాలు నేనుఁగులు మావుతులున్
దొంతెవ్వఁ బెక్కులై, క్రందుగఁ గూర్మితో
నెదురుగాఁ జని పౌఁజులు దీర్పఁ జూచుచున్,
గొందలు ముందరన్ బయిఁడి కోలల హెగ్గలు
లెచ్చరింపఁగా, నిందని యాముచేఁ బొదలు
నేనుఁగు నెక్కి మదిం జెలంగుచున్
యయా. 4. 154.

ద్వి, కూలెడుమావుతుల్ గ్రుంకురావుతులు, తూలె
డుగొడుగులు త్రుంగుపడగలు .
రం రా, సుం. 265 పొ. 3 పం.

మావుమోమువాఁడు వి. (√మావు¹) కింపురుషుఁడు, తురంగవదనుఁడు (శ. ర.),

మావురము వి మత్స్యవిశేషము.

సీ ... జాతి, కొఱుకు మావురమును గుంట
ముక్కు ...

గీ ... పరిగె రొయ్యాదియగుమీలఁ బట్టు
నతఁడు ... హంస. 4. 187.

(బ్రౌ. క్రొత్తప్రతిపా మావురము ప్రాఁత
ప్రతిపా)

మావెలఁగ వి. ఉలిమిరి, వరుణము (వృ వి). (శ ర.)

మాషము సం. వి. అ. పుం. 1. చిక్కుఁడు (వృ. వి.). 2 ఒకానొక బంగారుతూనిక (పణములో నిరువదవవంతు ఎనిమిది గురివెందగింజలయెత్తు) 3. కాయధాన్యవిశేషము, మినుములు. 4. చిక్కుడుగింజలవలె బొబ్బలు గల చర్మరోగము.

మాషవర్ధకుఁడు సం. వి. అ పుం. స్వర్ణకారుఁడు బంగారుపనివాఁడు

మాషాదము సం. వి అ పుం కూర్మము, తాఁబేలు.

మాషాశము సం. వి. అ పుం గుఱ్ఱము.

మాషికము సం. విశే. (అ. ఈ అ) మాషము విలువ గలది.

మాషీణము సం విశే (అ అ అ) మాషములు పండుచేను.

మాషుఁడు సం. వి అ. పుం. మూర్ఖుఁడు, అవివేకి.

మాషోనము సం. విశే. (అ. అ. అ.) మాషప్రమాణము తక్కువైనది.

మాసజాతుఁడు సం విశే. (అ. ఆ. అ.) వయసు గలవాఁడు, నెలక్రిందఁ బుట్టినవాఁడు.

మాసజ్ఞము సం. వి. అ. పుం కూకురుగుండఁగి పిట్ట.

మాసటి – మాసటీఁడు (చి. ని. శ., ర.) జ. మాసటీఁడు

మాసటీఁడు – మాసటి, మాస్టీఁడు వి. (మాసటి + ఈఁడు. స్వార్థమున) శూరుఁడు.

మాసటీసికీసి మైమ అపరా దెప్పుడు నలయంగఁ
గూడదు యాచకునకు ... నీతి. 33

గీ. కలయఁ బన్నీరు చిలికి శ్రీగంధ మలఁది
విరులు పైఁ దార్చ నవు డొప్పెఁ దరుణిమేటి
మగని విరు గెల్వ నలరాచమాసటీఁడు, పూజ
చేసినయగ్గజరాజ మనఁగ. విజ. వి 3. 40.

2 మల్లుఁడు.

ద్వి కేసరివోలె లంఘించి పట్టుచును. మాసటీఁడు
నుబోలె మండివెట్టుచును ...
పండితా. పర్వ. 372 పొ.

సీ ... మైనాకు నొరసిన మాసటీఁడు ...
మనుచ 5. 47.

విశే. 1. ప్రతిమల్లుఁడు, ప్రతిభటుఁడు

ఉ. ఆ యెలనాఁగవేణి మెఱుఁగారు కటారికి
మాపటీఁ డగున్, బో యనవచ్చు నమ్మె
ఱుఁగుబోఁడి పిఱుందు సమస్తభూమికిన్,
రాయ లనంగవచ్చు నలరాజనిభాస్య యొఱుంగు
గట్టివా, కోయిలకంచుకు త్రికలకున్ బయకాఁ
డనవచ్చు నెచ్చెలీ ... విజ. వి 1. 119.

2. శ్రేష్ఠుఁడు (శ. ర.).

3. శస్త్రదతుఁడు.

సీ. మాసటీఁ డనఁగను మాస్టీఁ డనంగను సాదకాఁ
డనఁగను శస్త్రిదతుఁ, డలరు ...
ఆం. భా. 2. 205.

మాసమాలనము సం. వి. అ. పుం. సంవత్సరము ఏఁడు (త్రి. ని.).

నెలమాసము వి. సం. మాషః. ప్రా మాస.) రెండున్నర చిన్నమెత్తు (శ ర.).

మాసము సం వి. అ పుం 1. నెల 2. చంద్రగ్రహము. (వైదికోపయోగము. తెనుఁగున నెల శబ్దమునకుఁ జంద్రుఁడర్థ మున్నటుల మాసశబ్దము నకుఁ గూడఁ జంద్రుఁడనునర్థము గలదు.)
3. పండ్రెండు సంఖ్యకు సంకేతపదము

మాసరము విశే. 1. వ్యాపించునది

సీ. .. ఆరణ్యసంచరమునఁ, దరువుల రాలు
కేసరముల నత్యంతధూసరం బై కడుమాసర
ముగ, గోఖురోద్ధత రేణుకుంఠిత మగు
మోము ... హరి పూ. 5 178.

గీ ప్రేమ సంప్రీతివివయమిశ్రితవిగలోక, నంబు
కృష్ణునిముఖకమలంబునందు, మాసరం బగు
వికసనమధువునకు మ, ధువ్రతం బయి నిగుడ
నాసువ్రతుండు. భార శాం. 1 379.

2. మనోజ్ఞము, అందమైనది.

కం. తరుణప్రదేశముల మా, సరముగ వారలు
యయాతిశర్మిష్ఠలఁ జూ, పిర తండ్రియుఁ
దల్లియు నని .... భార. ఆది. 3. 184.

సీ. లలితాంబరములు మేఖలలు లేకయు హరి
జఘనంబు లింత మాసరము లగునె ...
కు. సం. 6. 709.

3. దీర్ఘము, పొడవైనది

మాసరఁపుటరఁటిమోసుల నొకకొన్ని గొమ
రారు కర్ణికారంములు నించి ...
కు. సం. 5. 502.

గీ. అధ్వలీమలగుండియ లవియ వాఁడి, చూపె
మల్లిలతావల్లరిపరాగ, ధూసరంబులు దత్త
ముక్తాసరములు, మాసరంబులు నైదాఘ
వాసరములు. వరాహ. 2. 64.
నైష. 1. 73.

4. విస్తరము, అతిశయము.

కం. అనూచితవృత్తాంతము, మాసరముగఁ జెప్పఁ
బడియె మనుజేశ్వర నీ, కు ...
వాసిష్ఠ. 2. 147.

వి. ఒప్పిదము, చక్కఁదనము.

కం. భాసురుఁడై పతి నగరికి మాసరమున వచ్చు
చెలఁగి మణిమండలవి, న్యాసాలంకృత యగు
రతి, వాసకసజ్జికయనంగ వలనై యొప్పున్.
కావ్యా. 3. 72.

మాసరము సం. వి అ పుం. 1. వార్పుగంజి. 2. వేయించిన యవలబియ్యముతో పుల్లనిపెరుగు కలిపి చేసినయాహారము.

మాసలము సం వి అ. పుం. సంవత్సరము.

మాసి¹ – మానిసి వి (సం. మానుషః) 1. మనుష్యుడు (శ ర., ప్రౌ.)

2 శపథాయుధనిషేవి, వెనుకకుఁ దిరుగ నని యొట్టు పెట్టుకొని యుద్ధము చేయువాఁడు. సంశప్తకుఁడు

సీ శపథాయుధనిషేవి చనును గైజీత మం చనఁ
గను మాసి యం చనఁగ ...
ఆం. భా. 2. 185.

మాసి² వి (√మాయు. క. త. మాసు.) మాలిన్యము (శ ర.)

గీ. మాసి కను గట్టుటకు నాత్మ రోసి రోసి ...
కవిక. 5. 19.

(ఇది మాయు ధాతుక్త్వార్థకరూపముగా గ్రహించినను సరిపోవును)

మాసిక వి (√మాయు) అతుకు,

ఉ. మాసిక వైచి కుట్టినరుమాలును జాలనిపట్టి
బట్టయున్, మాసినయెడ్డె దుప్పటి ...
శుక. 2. 362.

సీ. చినిగి మాసికలు వేసినకోక బంగారు చెఱఁగుల
చెంగావిచీర యయ్యె .. దశా. 8. 427.

మాసికము సం విణ (అ ఈ. అ.) 1. మాససంబంధ మైనది 2. ప్రతిమాసమునను దటస్థించునది నెలనెలకుఁ దటస్థించునది.

3 నెలకు సరిపడునది, నెలకు వచ్చునది. 4. నెలలో నీయఁదగినది 5 ఒకఁడు చనిపోయిన సంవత్సరమున నెలనెలకు పెట్టఁబడు (జరుపఁబడు) శ్రాద్ధము.

మాసురి సం వి. ఈ స్త్రీ. శ్మశ్రువు

మాస్టీఁడు – మాసటీఁడు వి మాస్టీండ్రు, మాస్టీలు.
1. శూరుఁడు

ఉ. పైఁడిరథంబుతోఁ బ్రళయపావకపట్టము నేఁడు
కట్టుకొం, న్నాఁడొ యితం డనం గనలునం గను
గ్రుడ్లు గదల్చి కాయుక్రొం, వ్వేఁడిమిచే దిగంత
ములు వెచ్చపడన్ బలభేదిమీఁది మాం, స్టీఁడతఁ
డొక్కఁడున్ గడువడిన్ గదియం గపిరా
జుదగ్రుఁడై రామా. 8 91.

మ. బలియుం డొక్కపటానిరౌతుతనబాబా నూకు
చున్ రెండుపీ, ధులమాస్టీలతలల్ కరాసిల
తికం దుండించుచుం జుట్టి రాం, వలరెం దత్తను
వుల్ ధరం బడుట భూతాజ్ఞప్తిచే వెట్టిమోం,
పులు నేలం బడవైచి కూలఁబడు కాంపులో వ్వైతె
వప్పట్టునన్ కువల. 2. 141.

2. మల్లుఁడు, జెట్టి.

ఉ ఈడన సన్నసన్నకు భ్రమింప ధరన్ శకటాలిఁ
దోలి పోం, రాడఁగనీ కిలం దునుకలై పడఁద్రో
యుచు మారుసామునం, దోడక శూధి గాంచి
బిరు దొందినపానొల్మల నూలి ఘుంటమాం, స్టీఁ
డన మేటియై పటుకటీతటి నీటగు నవ్వధూటి
కిన్ ఉ హరిశ్చ. 3. 60.

సీ. తగినట్టిమాస్టీని దండపోల్కి మెఱుంగు మెఱ
యుకై వడి బిసమీటినగతి ...

గీ. ... ఆడగలజత్రపత్తమునకు ...
ప్రబంధ 181.

3. శస్త్రదతుఁడు.

సీ. మానటీఁ డనఁగను మాస్టీఁ డనంగను సాదకాఁ
డనఁగను శస్త్రదతుఁ డలరు ....
ఆం. భా 2. 205.

మాహాకులీనుఁడు సం. విణ. (అ. ఆ అ) గొప్ప వంశమునఁ బుట్టినవాఁడు.

మాహాకులుఁడు సం. విణ. (అ ఈ అ) గొప్ప వంశమునఁ బుట్టినవాఁడు ప్రఖ్యాతవంశజాతుఁడు.

మాహాత్మ్యము సం. వి అ న గొప్పతనము, ఘనత

మాహానసము సం. విణ (అ. ఈ. అ) వంట యింటిసంబంధమైనది

మాహినము సం. వి. అ న. రాజ్యము

మాహిషము సం విణ. (అ. ఈ, అ) మహిష సంబంధమైనది, దున్నపోతు సంబంధమైనది.

మాహిషికుఁడు సం. వి అ. పుం 1 దున్నలను గాచువాఁడు, పశువులఁ గాచువాఁడు 2. వ్యభిచారిణిని గామించు విటకాఁడు.

మాహిష్మతి సం. వి. ఈ. స్త్రీ. హైహయరాజులకు వంశపరంపరగా నుండెడి రాజధాని, పురవిశేషము.

మాహిష్యము సం వి. అ. పుం క్షత్రియునకు వైశ్య స్త్రీయందు జన్మించిన సంకరజాతి

మాహేయి సం. వి. ఈ. స్త్రీ. గోవు, ఆవు.

మాహేయుఁడు సం వి. అ పుం. 1 అంగారకుఁడు. 2. నరకాసురుఁడు.

మాహేశ్వరి సం. వి. ఈ. స్త్రీ. పార్వతి.

మాహేశ్వరుఁడు సం. విణ (అ. ఈ. అ) 1. గొప్పరాజునకు సంబంధించినవాఁడు. 2. శివుని సంబంధమైనవాఁడు 3 శివుని పూజించువాఁడు.

మి

మి ప్ర. వ్యతిరేకభావార్థమున ధాతువునకు వచ్చు ప్రత్యయము.

ఉదా: అనమి, కనమి, చూడమి, రామి మొ

శా. ... తీ, పారన్నేఁ జననీమియున్ మఱి
నీవా రామియు నెల్లము ...
ఆము. 6 41.

మింగడ వి. — మీఁగడ (శ. ర.).

మించేడుగు వి. (√మించే¹) బోయీలు పల్లకి మోయునపుడు పలుకు హెచ్చరికపదము

ప జెత్తలు పదిలము మించకుడు దువాళి ..
అవ విని .. ప్రబంధ 605.

మించేనాడు స. క్రి. (మించన్¹ + ఆడు) దూషించు, తూలనాడు.

ఉ. అవ్వను దాతనుం గటకు లాడఁగ నేఁటికి వాకు
లైన మి, మ్మొవ్విధి మించనాడ నగు హేయ
వివర్జితుఁ దాతకశ్యపున్, బ్రువ్వఁగ దూరఁగాఁ
దగదు .. కృ. శకుం. 2 222

సీ అవలించి యే మించనాడిన నెంత లేదము గావి
మాఱు మాటాడ రాదు ... విప్ర. 4 67.

మించారు అ క్రి (√మించే¹) మెఱయు, ప్రకాశించు.

సీ. జాలపల్లవములలీలలు పాలిపోవ మించారు
కెంగేలిమేలిమియును . .

గీ. మనము సొక్కింపఁ జాల నింపెసయు శోఁటి
హరి ఉ. 7 47.

మించిలి వి. నిశాంతుక, ఒకజాతిబీఱ (వృ వి). (శ ర)

మించే¹ అ. క్రి (క. మించే) 1. ప్రకాశించు, తళతళ మెఱయు,

సీ. అంబుజాంబకు పూన్కి వతినిర్మలస్థాణువున
మించువామార్ధతను వనంగ ...
వసు 6. 78.

గీ. నరసవిభుకృష్ణరాయ భూనాథచంద్రు, చేత
ననిలోన మించు కౌక్షేయకంబు ...
పారి 1. 24

2. ఒప్పు, శోభిల్లు.

సీ మించు నెవ్వనిమూర్తి మీనచిహ్నజయంత నల
నలకూబరాదుల జయించి ... కాశీ. 1. 51.

కం. శ్రీ మించునతనిపదముల, భామామణి యొత్తి
పయిఁడిపావలు దొడిగెన్ .. పారి. 2. 7

ఉ ... అవి యోలిని గ్రోలినతేటవెన్నెలల్,
చిప్పిలినట్లు మించుసతిలేనగవున్ దెలినిగ్గుఁ
జూపులున్ ... ప్రభా. 2. 78.

3. అతిశయించు.

(క.) అధికమగు, హెచ్చగు

గీ విఘ్నరాజమదోల్లాస విభ్రమములు, మించి
విఘ్నోపశాంతిఁ గావించుఁగాఁత .

హర. పీఠి. 5.

చం. తనమృదుగీతికా పరిణతధ్వనివైఖరిఁ బల్కు
మంచు మిం,చినరహిఁ జేతివీణియకుఁ జెక్కులు
గీటుచు మీఁటు చున్నదో, యన నఖరాంకు
రంబుల నయమ్మునఁ దంత్రులు మీఁటి గాన
మిం, పొనరఁగఁ జేయువాణి పారి 1. 5

గీ మృగమదము మించుతములంపుటిరులు మోవి'
దళముగా సాగరుహాసంతి వెలుఁగ ...

ఆము. 4. 135

(చ.) పృథులమగు, పెద్దదగు.

ఉ. ... వ్రాసె నొక్కలు, జ్జావతి మించుగుబ్బ
పలిచన్నులపై మకరికలాపమున్ ...

నైష. 3. 102.

. ... మిన్నెటిపెన్నిటివజ్జుర ముసుఁగకుండ
సవరించినమించుకుంభప్లవం బన ...

మనుచ. 3. 9 , హర. 5. 44.

(ట) సర్వోత్కృష్టుఁడగు

శా... అ. శ్రీరంగేంద్రుఁ డశేషరాజ్యపదవీ సింహా
సనాసీనల,క్ష్మీరాజన్నిజ సంతతి ప్రథితుఁడై
మించెన్ ధరామండలిన్ . వసు 1 62

సీ. కులములోఁ దరితీపు గలిగి మించినమేటి ..

మనుచ 5. 47.

4. పెరుఁగు, వృద్ధిపొందు.

గీ. సారమున మించుమాయావిసారమూర్తి ...

దశా. 1. 204.

మ. వలరాపెక్కెవుమీనమో సుంలఁ ద్రోవ
న్నించు మీనంబవో .. దశా. 1. 156.

గీ. మీఱ హెచ్చరితెను మించె రెక్కొనె హెచ్చె,
నెచ్చెఁ బెరిగె వనఁగ వృద్ధిఁజెందె, వనుట శాఖ్య
లగుచు నలరారుచుండు ...

అం ఖా. 3. 89.

5. విజృంభించు, చెలరేగు.

ద్వి వండసీతిక్రియల్ దానధర్మములు, మెం డోడి
చెడిపోవు మింతురు రిపులు, జారులు చోరులు
సందడింపుదురు ...

రం. రా. అయో. 129 పు. 23 పం.

చం కనుఁగవఁ జీకటుల్ గవియుఁ గర్ణపుటంబుల
దిమ్మ గ్రమ్మ మిం,చును జఠరాగ్ని దర్బలత
చొప్పడు నంగములన్ శిరంబు నొ,చ్చు నితర
భోగ్యవస్తువులు సూడ సహింపదు మాటమాత్ర
మా,డను మది పుట్ట దాఁకటఁ బడ న్వశమే
తుణమైన నేరికిన్.

దశా. 2 135., దశా. 8. 94.

6. వ్యాపించు.

ద్వి. నీకేటి తప్పులు నిఖిలలోకముల, నీకతంబున
మించె నేఁడు నాకీర్తి ..

ద్వి. హరిశ్చ. ఉ. 2783 పం.

మ. ... శశి రేవతీరమణుఁ డున్మాదంబు మీఱం
దమో, యమునన్ భంగము నొంది పాఱఁ
గరసీరాలోడితం జేయ వ,చ్చె మరుద్వాహిని
దానిఁ దేర్చ నన మించెం జంద్రికాపూరముల్.

పారి. 2. 46.

మ. ... ఉదగ్రధర్మ శాస్త్రక్రియన్, మనుకాత్యా
యనదక్షగౌతములసామర్థ్యంబునన్ మించె

విక్ర. 1 31.

7 సాంతమగు, ముగియు, సమాప్తమగు.

గీ మంచి దని నాగవల్లిట మించినపుడె, యాలిఁ
దోడ్కొని తనయగ్రహారమునకుఁ, బోయి ...

శుక. 2. 169

స. క్రి. — ముంచు³ (క త. మింజు.) 1. అతి
క్రమించు, దాఁటిపోవు.

సీ. నలువ యేతెంచి యెన్నఁడు లేనియింత కోప
పుఁబలు కిది యేమి పడఁతి యనుచుఁ, దన
భార్యఁ బలికె నవ్వనితయుఁ గోపంబు మించి
శోభిలు మృదుస్మితముతోడ ...

కళా. 5. 52.

శా. ఘంటాకర్ణుని మించుకర్మమొకొ నాకర్ణింబు.
ఆము. 6. 58.

సీ. గోళముల్ వచ్చాకు కచ్చూరములు చాల
నించిన కొట్టడీల్ మించి యేఁగి ...

గీ. చూచె నొక దివ్యరత్ననిస్తుల గృహంబు ...
హంస. 1. 81.

గీ. మీఱె ననఁ గడచె ననఁగ మించె ననుట, పొలిచి
యుండును .. ఆ. భా. 3. 23.

2. జయించు

కం. తారలు గనుఁగొని రతివి, స్త్రారాద్భుత మత్స్య
రాజధానిని లవణాం, భోరాశిఁ గాశిమగుణో,
దారతచే మించు వనచయము గలదాసిన్ ..
రాఘవ. 3. 156.

(భారతార్థమున.)

కం. భీమార్జున బాహుబలో, ద్దామత నీ వెఱుఁగి
నదియ తజ్జయశాలిన్, దా మిక్కలి శౌర్యో
న్నతి, చే మించినమేటి యతనిఁ జెనకి బ్రతికెదే
రాఘవ. 4. 88.

(రామాయణార్థమున.)

సీ. కందర్పు మఱపించి యింద్రుని నిందించి నల
కూబరు హసించి నలుని మించి ...
కళా. 1. 76.

3. తీర్చుకొను, సఫలము చేయు.

సీ. వాని కౌఁగిట, జిక్కి వలపు మించినఁ గాని
కొంత నెమ్మది గాదు కొమ్మలార ...
ఇందు. 3. 15.

చేమించు — చేయిదాఁటు, కడచిపోవు.

కం. చనునే యిటువలెఁ జింతి, ల్లి నృపాలక నింద
రావలసి నా పలుకుల్, వినవైతివి చేమించిన,
పనులకు నీ వింకఁ గస్తి పడవచ్చు నొకో.
సారంగ. 3. 225.

వి. 1. తళతళకాంతి, కాంతి, ప్రకాశము.

గీ. మేటిజమ్మేటి యసటఁ గ్రొమ్మించుమించుఁ,
బొదివి మదనప్రతాపాగ్నిఁ బుటము వెట్టి.
తమిస్ర గద్దియదాఁటఁ గ్రమ్మి యట్టి, కొమ్మఁ
గాపింపఁబోలు నెత్తమ్మిచూలి.
వసు. 2. 32.

ద్వి. మెఱుఁగు లేవడి యైన మించు సడలిన, సెటి
జందనమునకుఁ గొఱఁత దోఁచినను.
బస. పు. 4. 868 పం.

సీ. మెఱుఁగారుకోఱల మించులు గదుఱంగ నతి
భీషణంబుగా నవుడు గఱచి ..
భా. రా. యు. 1325.

సీ. అచ్చవెన్నెలమించు నపహసించు విభూతి
యంగరాగంబు గా నలవరించి ..
విక్ర. 2. 97.

2 మెఱపు, విద్యుత్తు.

గీ. అలుక వహియించి కార్తవీర్యార్జునుండు
బాహుగదఁ బూన్చి గర్జించు పంక్తిముఖుని,
యుర మొరయ నేయ నది యొప్పె నుఱు
ముకాల, మేఘమును మించఁ గనుపించు
మించుఁబోలె. ఉ. రా. 3. 247.

మ. తనతోయం బినరశ్మి లెత్త నిల వాత్యాశేణు
మూర్తి నమ్రహేం, ద్రువకుం జెప్పఁగ ద్రుచ్చుఁ
బట్ట దివమందున్ విల్పటింపం భయం, బునఁ
దద్రశ్మిసహస్రము న్వెసడిగెం బో డాఁగి వే
గ్రుమ్మరింప నవం ధారలు దోఁచె మించు వెలి
గింప నభ్రబ్బు లన్వెల్లిపై.
ఆము 4. 83., శుక. 2. 199

3. కిరణము.

సీ. మినుకు తళుకు నిగ్గు మించు కళు కనఁగఁ
గిరణనామంబులై కెరలుచుండు .
ఆం. భా. 1. 82.

4 ఆధిక్యము.

కం. ఆశోభయ రంజనగుణ, వేళలయై మించు గలిగి
తెరసిన విద్యా, కౌశలులు కాంతి యంద్రు ....
కావ్యా. 2. 28.

సీ. దానగుణంబునఁ దగ్గొనర్చుచెు కాదు. ధనవృద్ధి
నిరసించు ధనదుమించు ... చెన్న. పీఠి, 95.

చం. అమలినతేజ మెన్నఁ దరుణారుణకోటికి
మించుఁ జూపెడున్ ... పద్మ 1. 190

5. మట్టియ, స్త్రీలు కాలిరెండవ వ్రేలికి పెట్టుకొను ఆభరణవిశేషము, పురుషులు కుడికాలి రెండవ వ్రేలికి పెట్టుకొను ఆభరణవిశేషము

రగడ సరిపెణలు మించులును సాటిలేనితురాలు,
రంగుగల ముంగాముర్రాలు నాభరణములు.
హంస. 5. 556.

వ. అవ్వెలఁదిచనుకవకు నరణంబుగా మించులు గండపెండెరంబులు రాకట్టుమొలకట్టు లుంగరంబులు ముంగైమురారు లంగదంబులు.
ప్రబంధ 905

విశే. 1. తళతళ కాంతిగలది.

ఉ. వాలికమించుఁగన్గొనలవాకిట నల్లన సంచరిం
పనుం, జాలక ... నైష 2. 112.

సీ. తనమోముసొగసుఁ గన్గొన నెప్పు డంధుండు
మించుటద్దంబు చే నుంచుకొన్న ...
సీతా. 3. 46.

2. అధికము. గొప్పది

ఉ. కాంచి కటీతటీఘటితకాంచనచేలములన్ దృఢ
స్థితిన్, గాంచికలన్ బిగించి మణికల్పితభూషణ
పంక్తి చక్కఁగా, నుంచి కరారవిందముల
నొప్పగుచిమ్మనగ్రోవి మించు లౌ, మించుల
సంచు నొంచ నెలమిన్ బలిమిన్ జెలిమిం
జెలఁగుచున్ ఇందు. 3. 54.

(మించు లౌ — అధికము లగు, మించులసంచు — కాంతుల విధము.)

సీ. పై మీఁది దుప్పటి బరువనువారిచే మించైన
మూట మోయించినావు ...
సిం. నార. 47.

ద్వి ముల్లోకముల సమమును మించు లేని, మల్లా
పురం బనుమహనీయపురిని ...
ద్వి. పరమ 1. 40.

ఇ. మించేడుగు, మించేనాడు, మించారు, మించేఁగంటి, మించేఁగన్ను, మించేఁగాలు, మించేఁబోఁడి, మించేదల.

మించే^{2} వి ఒకజాతిడేగ.

గీ. వాఁణంబును జలకట్టె బైరి గిద్ద, చంచడము
సాళువము శనిశరము మించు, వేష్ట్రిమును తళు
కాడిగ వేర వేర, నొప్పుడేగల జత గూర్చు
కుండుటయును ప్రబంధ. 191.

మించేఁగంటి వి (√మించే) చంచలాక్షి, మెఱుపువలె చలించుకన్నులు గలఆఁడుది, స్త్రీ

ద్వి. తొంటిచందమున నాతొలిమించుఁగంటి, చంటి
డావలఁ జేర్చ జలజనేత్రుండు ...
అ మ క. 1. 37 పొ. 16 పం.

మించేఁగన్ను వి (√మించే^{1}) పిల్లి.

సీ పొసఁగు రాజావర్తపుం జారువములకుఁ
బొంచువైడూర్యంబు మించుఁగన్ను ...
రా. వి. 5 85.

మించేఁగాలు వి (మించే^{1} + కాలు) దక్షిణపాదము.

ఉ. క్రొన్నెలతాల్పు నింగిసిగతుం గనుగందని పూల
దండయున్, వెన్నునిమించుఁగాలిబొట వ్రేలికిఁ
గూఁతురు .. రామా 5 19

మించేఁబోఁడి(ణి) వి (√మించే^{1}) మెఱుపువలె మనోజ్ఞమైన ఆఁడుది, స్త్రీ

గీ ... అడుగులు చెంగలువలు, బొమలు సింగిణు
లమ్మించుఁబోఁడి కరయ ... నీలా. 1. 56.

వ ... గండోపలంబులపై వసియించు చెంచు
మించుఁబోఁడుల ... దశా. 5. 115

గీ మేటిరంతులకు సురతాణి మించుబోణి, చాలి
కెనయైనచాన జగాన గాన ...
శశాం. 4. 50.

మించేదల వి. (√మించే^{1}) 1. ఆధిక్యము. 2. అతిక్రమణము (శ. ర.).

మింటిముక్కిడివల వి. (√మిన్ను) జాల విశేషము, ఒక విధమైన వల.

కం. మెడవల సన్నపువల త్రోఁ, పుడువల డొంకె
వల మింట ముక్కిడివల దాఁ, టుడువల ...

అదు తెసఁగెడి వలలున్ ..
హంస 4 185

మింటికాఁపరులు వి. బ. (√మిన్ను) దివిషదులు (సముద్ర వర్ణనము, సీ. మింటి కాఁపరులకు మృష్టాన్నమాత్రంబు నగు దివ్యపదార్థ జన్మభూమి .. చం రా 2. 3.

మింటికాపురంబులవారు వి. బ. (√మిన్ను) దివిషదులు, దేవతలు.

ద్వి. బంగారు బోఁడుల పాలిండ్లబోలు, బంగారు కుండలపస మించి మింటి, కాఁపురంబుల వారు కని సన్నుతించు, గోపురంబులు
ద్వి. పరమ. 1 33 పా.

మింటితెరువరి వి. (√మిన్ను) 1 ఖేచరుఁడు, సూర్యుఁడు (శ. ర.)
2 బ. దేవతలు.

కం. ఆడిర వేలుపుచానలు, పాడిరి గంధర్వసతులు ప్రమదం బెసఁగన్, బ్రోడ లగు మింటితెరువర, చేడియ లటు చల్లిరి విరులసేసలు వేడ్కన్
జాహ్నవి 1. 138.

గీ. ముదము దైవాఱ ముప్పది మూఁడుకోట్లు, మింటి తెరువరిమూఁకలు నంటి కొలువ ...
చంద్రా . (శ. ర.).

మింటిమానికము వి. (√మిన్ను) అంబరమణి, సూర్యుఁడు

వ. .. వేఱొండు దివసంబున జనకతనయ పగలింటి మింటిమానికంపుఁగాఁక తఱుకు సోఁకులకు నులుకుచు ... రామా 5. 33.

మింటిమ్రాను వి. (√మిన్ను) కల్పవృక్షము.

సీ. మింటిమ్రాఁకులవంటి యంటిమ్రాఁకులు ప్రాఁకి జంటితేనెలు గ్రాలుసొంపు మాని ....
వాల్మీ 2. 129

మింటిసికవేల్పు వి. (మిన్ను + సిక + వేల్పు) వ్యోమకేశుఁడు, శివుఁడు

కం. మింటిసికవేల్పు మిక్కిలి, కంటిసెకన్ నొచ్చి పుట్టు గానక సోఁకున్, వెంటఁబడి మరుఁడు వాలుం, గంటి రాఁదగునె యొంతగఁడము గడచెన్ ..
యయా 5 158.

మిండఁడు సం. వి. అ. పుం. విటుఁడు

కం. మిండజనదత్తమేషీ, కండసము దుర్భరము కడునెమ్మదిఁ దమ్మికొంగ సఖిపై వేశ్యాస్త్రల, కంధరుల కత్తెఱిగమ్రవాహోపహారముం దడన్ ..
వైజ 3 83.

మిండ వి. రక్తపుచ్ఛిక, నలికండ్లపాము.

సీ. .. నల్లికంచన నలికిరి యన, మిండ యంచనఁగను మీఱు రక్తపుచ్ఛి ..
ఆం భా. 2 87

మిండఁడు వి. (సం. మిండః, క. మిండ) 1. విటుఁడు

కం. తిండికతంబునఁ గండలు, మెండుగఁ దాఁ బెంచి మగఁడు మెదలఁ డనుచు నుద్దండత నది మిండనికిన్, పండినకుడు మనఁగ దద్దు వైఖరి నుండున్.
శుక 2. 102.

కం. పుడమి నిఁక లంజెతల్లిన్, గడుమీఱిన యట్టికీడు గలదే యది యె, య్యెడఁ జూచినఁ గూఁతుర కున్, మెడకోణము ద్రోపుగుదియ మిండల కెల్లన్.
ద్వా. 4. 228.

గీ. కోఱసిగ వేయుచోటనే కొమ్ము పుట్టి, చెఱచినది గాని యెంతైనఁ జేయవచ్చు, కడపట భుజంగవేషంబు వడసినప్పు, డుండుఁబో గండుమీఁటి యుమ్మిండతపసి.
రా. సూ 2 110.

గీ. అంగజారాతి యొక మిండజంగ మగుచు ....
కాశ. 1 30.

గీ. జారుపేరు మేలు, నాఁ డనఁగ మిండఁ డన మిండగీఁ డనఁ దగు.
ఆం. భా. 2. 115.

2 పురుషుఁడు

సీ. ధరలోన గలుగు నొప్పర మిండలకు నెల్ల మొదలు నాఁ జాలినమూర్తివాని ...
దశ. కు. 5. 40.

గీ. పుండరీకుని మానసాంభోజపీఠి, మిండతుమ్మెద యై యుండు నిండుకొలువు ...
పాండు. 2. 11., నైష. 7. 17

విశే. (క. మిణ్డ త. మిణ్డన్) 1. అధికుఁడు, శ్రేష్ఠుఁడు, అధికము, పెద్ద.

ఆ. పేర్మి నదురుగుండె పిక్క చెదురు లేక, యుండ
వచ్చుఁ బేదయుఱుకు దక్కఁ, రమణ గోఁచి
పాఁతరాయఁడు దొంగల, మిండఁ డనెడి
మాటమేలు దెలిసి. కుచేల. 3. 47.

సీ. సరళశౌదామనీ సల్లాపములు మేను గలుపాఱు
మిండ మేఘంబువోలె ..

గీ. నాతకాంతకుఁ జిట్టంటు లంటి యంటి, చెలువ
లకు యౌవనము విందు చేయ నున్న, మాన
గుణసిద్ధు మన్మథమంత్రసిద్ధు, రుచిరరసవృద్ధు
నా యనిరుద్ధుఁ జూచి
ఉ. హరి. 5. 182. (వీ రేశ. పా)

కం. కిమ్మీరాంతకబలునకు, ధమ్మిల్లనవప్రసూనధరు
నకుఁ దరుణీ, సమ్మోహపంచశరునకు, దమ్మయ
బసవనికి నుభయదళమిండనికిన్ ....
నా. పంచ. 1 46.

2 తరుణము, లేఁతది.

(చూ. మిండప్రాయము)

జ. మిండగము, మిండగాఁడు, మిండగీఁడు, మిండత, మిండప్రాయము, మిండఱికము, మిండలకోరి, మిండాటము.

మిండగము వి (√మిండఁడు) జారత్వము.
(చూ. మిండగీఁడు)

మిండగాఁడు – మిండగీఁడు వి (మిండఁడు + కాఁడు. స్వార్థమున.) విటుఁడు.

ఉ. ఓ మునిసార్వభౌమ సరసోక్తుల జాఁపని మిండ
గానితో, నేమని నిందసేసె ...
నిరం. 4. 36.

మిండగీఁడు – మిండగాఁడు వి. (మిండగము + ఈఁడు. బ. మిండగీండ్రు) విటుఁడు.

సీ. కామిని యూతఁడే ఘనజటావళిలోన మిన్నేఱు
దాఁచిన మిండగీఁడు ... వీర. 3. 157.

ఆ. కడిమిగత్తు లమ్మి నిడువాలుఁగన్నులు, గండ
మీల నడఁచుమిండగీఁడు
క్రీడా. 243., ఆం. భా 2 115.

మిండత వి. (మిండఁడు + త) జారిణి, అంకుటాలు.

ద్వి. బిడ్డల కొసఁగక పెండ్లాని కిడక, వడ్డి కిచ్చుచుఁ
జీమవలెఁ గూడఁబెట్టి, ధనమంతయును మిండ
తల కిచ్చె ...
ద్వి. హరిశ్చం. ఉ. 1063 పం.

వ. అట్లదత్తప్రతివచనుం డై యుండ నమ్మిండత
వెండియుఁ దెరువరి నీక్షించి ..
వేం పంచ. 4. 424.

మిండప్రాయము మి. వి. (మిండఁడు + ప్రాయము) యౌవనము.

ద్వి. దండిగుండము ముంపఁ దక్షణమాత్ర, మిండ
ప్రాయంబున మీఁదికి నెగయ ..
ద్వి భాగ. 4. 2009. (బ్రౌ.)

మిండఱికము వి. (మిండఁడు + ఱికము) అంకు, జారత్వము.

ఉ .. ఏను మీ, దేవత యున్నవీటి కరుదెంతునె
మిండఱికంబు చేఁతకై, లావున రాక వేఱొక
తలంపున వచ్చినఁ గీడు పుట్టదే ...
ఉ. హరి. 1. 67.

గీ మనుపఁ బుట్టింపఁ ద్రుంప సమర్థుఁ డీవి, భుండు
పదియాఱు వేలాఁడుపిండునిండు, మిండఱిక
మునఁ గడముట్టకుండు మనసు, వాఁడు వీఁ
డమ్మ యదువంశవల్లభుండు.
పాంచ. 2. 16.

మిండలకోరి వి. (√మిండఁడు) మిండత, జారిణి (శ. ర., బ్రౌ.)

మిండాటము వి. (√మిండఁడు) జారత్వము, అంకుతనము.

కం మిండాట మాడి పాలిసిన, మిండలకును జైన
వృత్తి మే లని ....
దశకు. 5. 58., 6 95.

మిక్కటము – మిక్కుటము విశే. (త మిక్కుటు.

క మెక్కుళ) మిక్కిలి, అధికము
(శ. ర., బ్రౌ.).

మిక్కిలి విశే (√మిక్కిలు త మిక్కు) 1 అధికము, ఎక్కువ

కం అక్కొడుకు నజ్జనాభుం, డక్కజముగ నెత్తి
కొనుడు నందఱుఁ జూడన్, గ్రక్కున నొక్కట
నడఁగెను, మిక్కిలిచెతులును వాని మిక్కిలి
కన్నున్ భార. సభా 2 57.

చం. ... సుమనోవిభుతుల్యుఁడ వైననిన్ను మి
క్కిలియగు భక్తిఁ గొల్చి కృతకృత్యతఁ బొం
దుదు మట్టు చేయవే
భార విరా 1 205

ఉ నిక్కము బంట వై యప్పుడు నీరజనాభుని ముం
దటన్ గడున్, మిక్కిలిమాఁట లాడి యిటు
మేకొని వచ్చితి కార్యభారం మీ. వక్కట నీవ
శంబె భువనైకధురీణుఁడు దానవాంతకుఁ
డెక్కటి చేయునేఁత. హరి ఉ. 5. 69.

సీ. ఎచ్చు పెల్లదనము హెచ్చు మిగత మిక్కిలి
యెక్కువ మెండగ్గలము పెచ్చెదుగు నాఁగ
వధికంబు తోఁచుచుండు ...
ఆం. భా. 3. 24., పరమ. 3. 272 భా

2. శ్రేష్ఠము, సర్వోత్కృష్టము.

కం. కావున సత్యము మిక్కిలి, గా విమల ప్రతిభఁ
దలఁచి .. భార. ఆది. 4. 96.

సీ. సత్యంబు పలుకుట సర్వధర్మములకు మిక్కిలి
యనృతంబు మేటిపాతకము ...
భార. శాం. 3 45.

క్రి. విశే. అధికముగా, ఎక్కువగా.

ఉ. ... విదర్భజా స్తవవశీలుర మిక్కిలి గార
వించుచున్ ... నైష. 6. 31.

కం. రక్కసులు వేడబంబుల, మిక్కిలి సాముకొని
కొట్టుమిట్టాడంగా, నక్కట యొక మెక
మువకై, యిక్కానల నొంటి దిరుగు టిది తగ
వగునే ... యయా. 2. 57.

సీ. మోమాట మంత్రంబుచో మిక్కిలిడుకొంట
మంత్రభేత్తకు నాజ్ఞ వఱచి యుంట ..
ఆము 4. 252.

మిక్కిలికంటివేల్పు వి (మిక్కిలి + కన్ను + వేల్పు) శివుఁడు, ముక్కంటి.

గీ. కన్ను దేమానికము ఒండికల్లు ఒగిలె, కాఁడు
నై యొప్పి మిక్కిలికంటివేల్పు, నలరఁజేయు
వలంతి యగ్గలపుఁజల్లి, దవము నెఱపుచు నంత
కంతకు వెలింగె. అచ్చ. రా అయో. 19.

మిక్కిలికంటిసామి వి. (మిక్కిలి + కన్ను + సామి) మిక్కిలి కంటివేల్పు, శివుఁడు.

ద్వి మ్రొక్కి యిట్లనెఁ జిత్తమునఁ దలపోసి,
మిక్కిలి కంటిసామికిని నామీఁద. నెన్నఁడు
దయ వచ్చు నెపుడు పెండ్లాడు ..
మృ వి. 2. 43.

మిక్కిలిక(న్ను)ను వి. (మిక్కిలి + కన్ను) మూఁడవకన్ను, ఫాలనేత్రము

కం. విను మఱుక వొడమి మిక్కిలి, కను దెఱచిన
త్రిపురవైరి వడి యీయర్జునునందు దోఁచు
చున్నది ... భార. భీష్మ. 3. 63.

కం. ... ఈతటినిం, గనుగొనుపుణ్యుఁడు మిక్కిలి,
కనుఁ గొను నెన్నుదుట నెన్నఁగాఁ దర
మగునే .. దశా. 1. 123.

సీ. గుజ్జువేలుపు ముద్దుఁగుఱ్ఱ మిక్కిలికన్ను పునుక
కంచంబును భూతిపూఁత ... రామలిం. 1.

ద్వి కర మర్థి మిక్కిలి కన్నిచ్చుటయును ...
ద్వి. భాగ. 8. 614. (బ్రౌ.)

మిక్కిలిచూపు వి. (మిక్కిలి+చూపు) మూఁడవ కన్ను, ఫాలనేత్రము.

సీ. పునుక తమ్మంటులఁ బొలుచువీనులవారు
నొసల మిక్కిలిచూపు లెసఁగువారు ...
పాండు. 1. 95.

మిక్కిలివాఁడు విశే. (√మిక్కిలి) అధికుఁడు.

ఉ. .. పాండవుల్, మిక్కిలివారు నీతలఁపుమే
గెలువన్ వశమే మహేశ్వరా ...
భార. ద్రో. 5. 124.

మిక్కిలు అ. క్రి. (క. మిగు. త మికు.) 1 అతిశయించు

కం. తల దలతోఁ దాఁకించిన, దల మీఱుఁగాలు
గాలఁ దాఁకించిన మిక్కిలుఁ గాలు గేలు
సేతుల, గులికినఁ దనచేయి మీఁ దగున్ వ్రేటున
కున్. ఉ. హరి. 6. 106.

2. విజృంభించు, చెలరేఁగు.

సీ. ఆదిత్యుఁ డుదయింప నభిముఖం బై నక్క
వాపోయె మంటలు వాఁతఁ గలుగ, మిక్కిలు
చున్నవి మెఱసి గృధ్రాదులు గర్దభాదులు దీర్చి
క్రందుకొనియె .. భాగ. 1 337.

వి. మిగులు, విశేషము (బ. మిక్కిలులు, మిక్కిళులు, మిక్కిళ్లు.)

ద్వి. బలుడెక్క చిఱుడెక్క పాళ్ల మిక్కిళ్లు. పరదేశి
విద్యార్థిపాలంచు ...
బస. పు. 7. 39 పం. (చి. ని. పా)

జ. మిక్కిలి, మిక్కిలి కంటివేల్పు, మిక్కిలి కంటి సామి, మిక్కిలికను, మిక్కిలిచూపు. మిక్కిలి వాఁడు

మిక్కుటము – మిక్కటము విశే. అధికము,

మ . అం, తటిలో నీపని సక్కనయ్యెడు నపేత
ప్రాణుఁగా వింతు మిక్కుటపుం గ్రొవ్వడఁ
గంగఁ గుందు నెద మీఁగోపుందునుం జాలికా...
హరి. ఉ. 6. 143.

ద్వి. కోపించి యపుడు మిక్కుట మైనకడిమి,
దీపించి దూషణత్రిశిరులు మొదలు ...
రం. రా. అర. 160 పా. 28 పం.

కం. . . కోపదహనుం డత్యుద్భటమూర్తిఁ దాల్చె
నన మిక్కుట మై కడకంటికెంపు గొమరా
రంగన్ ... భార. అశ్వ. 4. 16

మ .. పొల్పొందుశూలంబు మిక్కుటపుం
దెంపునఁ బూని కేశవుని వక్షోదేశమున్
గ్రమ్మి ..
ఉ. రా. 2. 202., నీలా. 1. 14.

మిగత విశే. 1. మిగిలినది, శేషించినది.

(వ్యవ) రైతునిన్ననే మిగతసొమ్ము యిచ్చినాఁడు (వి అని శ. ర).

2. అధికము.

సీ. ... ఎచ్చు పెల్లదనము హెచ్చు మిగత
మిక్కిలి యెక్కువ మెండగ్గలము పెచ్చెదుగు
నాఁగ నధికంబు దోఁచుచుండు ...
ఆం. భా. 3. 24

వి లాభము.

గీ. మిగత మిగు లన లాభంబు మీఱుచుండు . .
ఆం. భా. 2. 267

(ప్రాఁతప్రతి పా. మిగితి క్రొత్తప్రతి పా మిగిలి తాళప్రతిపా.)

మిగులు – మివులు అ. క్రి. (క మిగు. త మికు.)
1. సంఖ్యయందు అధికమగు, ఎక్కుడగు, అధికముగా కలుగు, ఎక్కువగా పుట్టు.

ఆ. వీని నొరులు సంపఁగా నోప రెవ్వరు, నెవ్వరేని
వీని నెత్తికొనుడు, మిగిలి యున్నబాహు యుగ
ళంబుఁ గన్నును, నడఁగు వీని కతఁడ యంత
కుండు . . భార. సభా. 2. 43.

క మాయందు లేనిగుణములు, మీయనురాగమునఁ
జేసి మిగిలి వెలింగెన్ ... భార. అర. 1. 8.

2 అతిశయించు, ఎక్కుడగు.

సీ బెగ డంత కంతకు మిగిలిన నింతికిఁ బదము
నటఁ దొట్రుపాటు బెరసె ...
భార విరా. 2. 106.

చం. ... సురాంగనాలికిన్, మిగిలినప్రేమమైఁ
దవరు మేనక దల్లి ... కు, సం 7. 252.

క. నారాయణు భూప్రభృతిక, గౌరవదద్వస్తు
వితతికంటె మిగిలి పెంపారుగరిష్ఠత గలపర,
పూరుషు శరణంబు వేఁడి పొగడెద నిన్నున్.
ఆము. 6. 101.

3. మీరు, తలకడచు, నడచిపోవు, దాఁటు.

కం కురుసేనఁ జూచి యప్పుడు, నరనారాయణులు దమమొనకు మిగిలి సముద్ధరలీల సూర్య చంద్ర, స్ఫురణము లొక్కెడవ మెఱయు పోలిక నమరన్. భార. భీష్మ 2. 170

కం నిజఘటకు మిగిలి యుత్తరు, గజ మమ్మద్రేశు రథము గదిసి తురంగ, వ్రజముపయి కడచె .
భా. భీష్మ. 1 182.

గీ. ధరణి మొదలైన పంచభూతములకంటె, మనసుకంటెను బుద్ధికంటెను మహత్తరంబు గాలంబు గాలతత్త్వంబు మిగిలి, యుండు పిఘుఁ డిజ్జగంబుల కొడయఁ డతఁడు.
భార. శాం. 4. 197

4, మట్టుమీఱు.

గీ పరుషవాక్కులఁ గ్రూరంపుఁ జరితములను, మిగిలి వర్తించువారు నా మెచ్చు గారు .
భార. శాం. 5 11.

తరలము. ... అన్యులసంపదల్, మిగిలి చేకొన నిట్లు చేసిన మెత్తురే మది నుత్తముల్ ...
భార. సభా. 2. 314.

5. విజృంభించు, చెలరేఁగు.

ఉ. ఏపున దానవుల్ మిగిలి యెందును వేలుపు మూఁకఁ గ్రూరమా, యూపరికీర్ణపాశనిచయం బులఁ గట్టిన ... హరి. పూ 4. 100.

6. అతిశయించు, ఉత్కృష్టమగు

ద్వి మిగిలినబాసకు మెచ్చి ప్రాయంబు, మగుడఁగ నీఁడె కుమ్మరగుండయకును ..
బస. పు. 6 954 పం.

7. అతిరిక్తమగు, వేఱగు.

గీ. అర్జునుఁడు ప్రాణతుల్యుండు హరికి నట్లు, గాన జలపూర్ణమంగళకలశమునకుఁ, బాద్యమునకును గుశల సంప్రశ్నమునకు, మిగుల నొండు జనార్దను మెచ్చు గాదు
భార. ఉద్యో 3 160.
భార. శాం. 6 600.

8 శేషించు.

వ్యవ.) పెండ్లికి తెచ్చిన సంభారములలో చాల భాగము మిగిలినది.

9. నిగుడు, మీఁది కుబుకు

చం కవవలు డించి యే గుసుకఁగా సురెఁ గొం కులఁ దార్చి కూలుడు, న్నివిడినబొజ్జపై మిగులునిద్దపుదోవతిదట్టి డొల్లి రాఁ, దివిచి పెనఁగ వల్లువముఁ ద్రెంచి. ఆము. 6 91.

స క్రి అతిశయింపజేయు, పెంపొందించు.

సీ నిడువాలుకనుదోయినిమపారుకాంతికిఁ గటికి క్రీఁగన్నులనలువు మిగుల ... నిర్వ 1 55

ఆ క్రి, స క్రి, 1 అతిక్రమించు, మీఱు.

కం నగుచు బృహన్నల యిట్లను, జగదీశ్వర పుత్త్రి నాకు సారథ్యము నేర్పు గలదె నీ మాటకు నే, మిగులంగా వెఱతుఁ గొదము మీఁద ట్లుండెన్, భార. విరా. 4. 60.

కం. రావించి తగవుమై సంభావింపవ కాక నాఁడ పాండవు లలుకం, గో విడువరె మిగులుదురే, నీవచనంబులకుఁ బిలిచి నిలుపుము వారిన్.
భార. ఉద్యో. 2. 206.

మ .. భుజబలాటోపంబుమై నొండొరున్, మిగులం జాలక కొంతసేపు వడి మేమే పోరి రుగ్రా కృతిన్ ... భార విరా. 2 348.

కం. ఇనశశితేజంబుల జగ, మనిశము విధి నడపు నెంత యని వాని మహిం, జననీకతారక ప్రభ, జన నడపెడి మిమ్ము మిగిలి సామర్థ్యమునన్ . .
కు. సం, 4. 380.

కం నను మిగిలి జగతి కల్పించినవాఁ డెవ్వఁడు నిశాంతచిత్తాహమికన్, నను మిగిలి యజ్ఞ ఫలముం, గొని యొడువాఁ డెవ్వఁ డనుచుఁ గోపించుటయున్. వరాహ. 5. 105.

ఉ. ... పురసంహారుఁడైనఁ బురాకృతంబులన్, దా మిగులంగ నేర్చునె వృథారుదితంబులు తక్కు మిక్కుడన్ ... దశకు. 5. 100.

(దీని తుమున్నాద్యర్థకరూపము క్రి. విశే. గా. ప్రయోగింపబడి మిక్కిలి, ఎక్కువగా, అధికముగా, అత్యంతము. అనునర్థముల నిచ్చుచున్నది.)

చం. జగడపుఁగూటి సత్తరువు సారెకుఁ గోరుచు
వీరి వారినిన్, దగిలెడుతండనాలజడదారి
పొరింబొరిఁ గుంచె వీచుచున్, మిగులఁగ వీణె
మీఁటుచు. కళా. 3. 197

సీ. నవతెల్ల దీప్తికాంబువుచల్లుపోరాట నలసి
మృణాలికాజడము లైన, బాహువు లమదు
కూర్పరముల కెదురుగా మలఁచి శాపులఁ గర
తలము లునిచి, ప్రాలమ్మలి మిగుల నార్పనికమ్మ
క్రొమ్ముడిఁ దనిమొగ్గవిరవాది దండ విరియ,
ధౌతగంధామోది శీతలస్తనములు వొందఁ
గౌఁగిళ్లతో బోరగిల్లి.

గీ. ... ప్రియుల వేఁకువఁ దోడ నెచ్చరించికలసి,
రెలమి ధమ్మ్యలు దఱపివెన్నెలబయళ్ల ...
ఆము. 2. 61.

కం. ... భోజజనపాలసుతం, దరుణీమణిసాత్రాజితి,
నిరువుర మన్నించి మిగుల నిచ్చుం జవవుల్ ...
పారి 1. 41.

మ. ఇది మీనం బగు నైన నేమి ... నిశితమౌ కుం
తంబునం గ్రుచ్చి యెత్తుదునో మీఁదికి నివ్వ
డంచు మిగులం దుర్వార గర్వాంధుఁడై
కదియం జూచి. దశా. 1. 293.

వి 1 శేషము.

సీ. ఏవీట సతులపాలిండ్లపై గంబూర నవహారము
లచిప్పకవుచు మాన్పు, మలయజం బేవీటఁ
దొలుఁదెక్కు డులిచి మేడల కిడ్డమిగులు ధూము
లకు డిగ్గు.

గీ. తనరు దక్షిణమధుర సాంద్రద్రుమధుర ...,
ఆము. 2. 3.

2. లాభము.

సీ. ... మిగతమిగులన లాభంబుమీఱుచుండు.
అం. భా. 2. 267. (ప్రాంతప్రతిపా)

జ మిగుల్చు.

మిగుల్చు(లుచు) స. క్రి. (√మిగులు) మిగులఁ జేయు, శేషింపఁ జేయు

ఉ ... నెయ్యిచాలునుం, ద్రావుచు నొక్కనాఁడు
శిశురత్నము గొన్ని మిగిల్చి యిచ్చినన్ ...

మిటమిట వి. 1 ఎండ వెన్నెల కాయుటయం దగుననుకరణము

కం ఈసాధ్వి యెట్లు నడచెనో, మీసంగడిఁ గటిక
యెండ మిటమిటఁ గాయన్ ..
సుద. 2. 25.

కం . వెన్నెల, మిటమిటఁ గాయంగ మేను
మిగుల నెఱియదే ... కళా 6 267.

వ. . . పండువెన్నెల నెట్టుకొని పట్టపగటి వగిదిఁ
గనుపట్టి మిటమిటఁ గాయునప్పుడు ..
భాను. 3 20.

2. మండుటయం దగుననుకరణము

చం మిటమిట మండువేసవిని మించుదివాకరుఁబోలి
యుగ్రతన్ ... భాగ. 10 ఉ. 915.

3. చూచుటయం దగుననుకరణము.

కం. పులి పట్టినవృషభముగతి, మెలఁగఁగ మిడుకంగ
వెఱచి మిటమిటఁ జూడఁగ, బలుదైత్యుఁ దిగిచి
యూరుస్థలమున నిడి మోము జూచి దగ ని
ట్లనియెన్. పద్మ. 7. 117.

(కర్మధారయంబున నిగాగమము వచ్చి మిటమిటకలది యను. విశే. యర్థ మిచ్చుచున్నది.)

కం మిటమిటని కటికియెండన్, బటపటపటఁ బగిలి
పాయవడిన వెదురులన్ ...
చంద్ర. 1. 152

కం మిటమిటని యెండ గాయఁగఁ, దటతటమని
గుండె లదరఁ దల్లడపడి ...
పద్మ. 4. 53.

జ. మిటమిటన.

మిటమిటన వి. (√మిటమిట) మిటమిట యనుట (శ ర.).

మిటా(రా)యి వి (క. మిటాయి, త మిట్టాయి, హిం మిఠాయ్) మధురమైన భక్ష్యవిశేషము
(వ్యవ) ఈకఱవు దినములలో మిఠాయితో సమారాధనము చేయుట చాల కష్టము.

మిటారకత్తె(త్తియ) విశే. (√మిటారము) యౌవనగర్వము గలస్త్రీ; ఆఁడుది.

చం కలికి మిటారికత్తె యనఁ గారుచొకాఁపు
మేలుబంతి ... దశా 8 477.

మిటారము వి. 1. విలాసము, శోభ

సీ. నిక్కు మిటారంపు నీటు మిటారము తెక్కు
తెక్కుర ... హొయ లనఁగ విలాస మొప్పు
చుండు . ఆం భా. 1. 139.

చం అలజడ యందమున్ మెఱుఁగుటారు మిటా
రము నాకు ముందుగాఁ, జిలువకోలం బటంచుఁ
జెలి చెప్పక తొల్తనె చెప్పు ...
విజ వి. 1. 121.

కం. కా కుండిన నీగోమును, నీకళుకున్ మైమిఠార
మీతేటకళల్, లోకమునఁ గలవె చెలువల,
కాకమలజునేర్పు పొగడఁగాఁ దరమగునే.
ఉ. హరిశ్చ. 3. 46.

2. యౌవనగర్వము.

సీ. సొగసు మిటారంబు సొంపు నొయ్యారంబు
నీటు బిగ్గుతనంబు బెళుకతనంబు ..
హంస. 5. 86.

వ. ... కెందలిరుటాకుల మిటారంబులు గల
మహీరుహంబు లన్నియు ..
ఇందు. 4 37.

విశే. 1. విలాసము గలది.

ఉ. ... ఎక్కడనుండి వచ్చునో, పక్కన వచ్చు
నమ్మ చలపాది మిటారపునవ్వు లొక్కటన్ ....
కువల. 5 33.

చం. ... మిటారపుఁ గల్కిచూపులం, దొరసిన
సిగ్గుతో నళుకుతో సతతంబును గ్రొత్తపెండ్లి
కూఁతురు పరిచర్య సేయ ...
దశా. 6 32.

2. నిక్కు కలది, ఉన్నతము.

ఉ. ... మేలి పసిండిగిండ్లు నిం, కెట్టుగ నీడనం
బొసగు నింతి మిటారపు గుబ్బదోయికిన్ ...
నీలా. 2. 23.

3. ఒప్పిదమైనది, మనోజ్ఞమైనది.

సీ. ఈ మిటారపుఁజందమామ రాతిన్నెపైఁ గొమ్మ
యించుక సేపు గూరుచుండె
రసిక. 4. 43.

4. అధికమైనది, అతిశయించునది.

ఉ. .. పెంగొమ్మల కిమ్మిటారపుం, జా నొక
యింతయున్ గలుగఁ జాలునె ..
అచ్చ. రా. బాల. 144.

ఇ: మిటారకత్తె, మిటారి, మిటారించు, మిటా
రింపు, మిటారికత్తియ, మిటారికాఁడు.

మిటారి వి. (మిటారము + ఇ^{3}) 1. యౌవనగర్వము
గలయాఁడుది.

ఉ జవ్వని యెవ్వనిం దలఁచి చయ్యనఁ బోయె
దవే మిటారి నీ, జవ్వనమున్ విలాసమును
జక్కఁదనంబును నీటుఁ జూచినన్, బువ్విలు
కానికైన భ్రమ పుట్టుఁ గదే భువనైక
మోహినీ. ఉ. రా. 4. 196.
ఆం. భా. 2. 105.

2. విలాసవతి, ఆఁడుది

కం. పగడంబుల జగడంబుల, జగడంబు లిడు
న్మిటారి చవిమోవిరుచుల్ ...
ప్రబంధ. 403.

గీ. పెక్కువగ జక్కిణీకొప్పు ద్రొక్కి నొక్కి,
చక్కనిమిటారి నరపతుల్ సొక్కి చూడ ....
దశా. 7. 287

సీ. వనవింటిదంటఁ గన్నమిటారి నూఁగారు
తీరులా యీ నాచుతీవె చాలు ...
దశా. 1. 164.

కం. మున్నొక్క పట్టణంబున, సొన్నారిమిటారి
నేర్పు కూరత్వము గై,కొన్నది యై నడచిన

కథ, చెన్నుగ వినిపొమ్ము కడువిచిత్రము
కొమ్మా హంస 2. 177.

విశే. 1. మనోజ్ఞము, ఒప్పిదమైనది

ఉ. కమ్మనివింటిజోదు నెఱకైదువులైన మిటారి
తమ్ములె తమ్ములె నెట్లు వోలు
వసు. 5. 101

2. విలాసము గలది.

ఉ జాఱెడు పైఁటతోఁ గులుకుఁ జక్కవ
గుబ్బలతో మిటారిన, వ్రాలెడు మోముతో
గిలుకు టందెలతో . దశా. 2. 350

ఉ. గొల్లమిటారి గుబ్బెతల కోర్కులపంట తదీయ
మానముల్, గొల్లలు కెట్టుదంట మరుగూరిమి
గాంచినమేటి . .
ముకుంద. 1. 51 పొ 3 పం

చం. ... అనంగుని మామవెలుంగుసానఁ దీర్చిన
కఱవాఁడితూపుఁ గికురించిన యోరమిటారి
చూపునన్ ... సారంగ. 2. 113

3. శ్రేష్ఠురాలు, శ్రేష్ఠము.

ద్వి. చెలులలోన మిటారి చికిలికటారి ..
ద్వి. నల. 1 573

గీ. ఒరపులకు నెల్ల నొజ్జయై యుండె నపుడు,
భుజగగజగామిని మిటారి పొలుపు మీఱి ...
విజ. వి. 1. 76

4 వాఁడి గలది.

గీ. వారిలో వారిలోలకహారకమల, వనరట
ద్భృంగగంగఁ జేకొనిరి సురలు, మారుని
మిటారిచికటారి గౌరి యనెడు,హొంతకారి
వరించె నయ్యంతకారి. చం. రా. 3 4.

ఉ. ... మరుఁడు . . గడిదేఱినదారి మిటారి
కల్వపూ,నేజను వైచె నద్దనుజనేతలచిత్తము
లుచ్చి పారఁగన్ ... దశా. 2. 300.

5. ఉన్నతి గలది, నిక్కు గలది.

చం. కులుకుమిటారి గుబ్బలును గ్రొమ్ముడులున్
బిగికొనులుం బిఱుం,దులు గదలంగ ...
నీలా. 1. 39.

ఉ కోడెమిటారిగుబ్బగవ గుబ్బెత గ్రుమ్మినఁ
మున్ను చల్లుచో, రాడినక్రాంతి దీటఁ బుల
కాంకురముల్ చెలువారఁ గుంజరీ, క్రీడల
నబ్భ్రహస్తిపతికిన్ బ్రతిరై జలకేళిఁ దేలి
యున్ . ఉ. రా. 6. 106

మిటారించు అ. క్రి (√మిటారము.)

1 నిక్కు, పైకుబుకు.

ఉ . మించునొయారమున్ గులుకు నెన్నడ
యున్ విటఁజాలుకొప్పునొ,క్కించుక జాఱు
పయ్యెదయు నిట్టట్టు దూలెడు హారముల్
మిటా,రించు కుచంబులున్ జలదరించు
వలగ్నముఁ దొల్పు మీఱఁగన్ కళా 3. 17.

మ. .. జిల్గుపయ్యెంటలోన్, గులుకున్నిబ్బెపుగబ్బి,
నిబ్బరపుఁ జన్నుల్ బల్ మిటారింపగా .
దశా 2. 351.

2 వ్యాపించు, ప్రసరించు

మ. పొడుపుందిప్ప తటాలునం డిగినయంభో
జాప్తబింబంబు నం, గడ మై రత్నమరీచి వీచి
కలు దిగ్వాటిన్ మిటారింపగా .
సుద 5. 27.

3 అతిశయించు.

మ కనుగొన్నంతనె కన్యకామణికి లేఁగౌ నింత
గాన్పించెఁ జ, న్నొమ్ములన్ నీలిమ యావరించె
ముఖపాండుశ్రీ మిటారించె ...
ఉ రా. 1. 181.

మ . . చెక్కుటద్దముల వర్ణస్వర్ణతాటంకదీ, ప్తి
మిటారింపగ నవ్వువెన్నెలలు గల్పింపన్ బురి
న్నాట్యస, ద్మములం జేరు ...
సానందో. 3. 60.

శా .. కోలుకోఅన్నకో,లాలాపంబుల దండలాస్య
ముల నాట్యంబుల్ మిటారింపగన్.
శ్రీ. రం. మా. 6. 108.

4. విజృంభించు, చెలరేఁగు.

కం. బలు వైనవేసడంబులు, జలకట్టెలు నోరణ
ములు సాళ్వంబులు గి, డ్డులు మొదలుగఁ

గలవిడివేఁ, టఁపులుగులు పదనుతో మిటారిం
పఁగన్. యయా. 1. 112.

5. ప్రకాశించు, ఒప్పు

మ. స్తనశృంగారరసంబు చూచుకసముద్యన్నీలి
మన్ గానిపిం, చి నవీనం బగుపూఁతకస్తురరు
చిన్ జెల్వొంది పై నిండి జా, ఱినతద్ధార యొ
నాఁ గఁ దార్కొని మిటారించెన్ శివద్రోమ
రా. జి. ఉ రా. 6 182

న. క్రి అతిక్రమించు, మించు.

కం సోగ మెఱుంగు కనుంగవ, రాగలపంబులకుఁ
బెంపు రాగఁ సొంపున్, బాగుగల మోవిబంగరు,
తీఁగె మిటారించుమేను తెఱవకుఁ బొల్చున్
ముకుంద. 2 90

మిటారింపు వి (√మిటారించే) మిటారము, విలాసము.

సీ. నిక్కుమిటారింపు సీటు మిటారము ..
హొయ లనఁగ విలాస మొప్పుచుండు
ఆం భా. 1 139.

మిటారికత్తియ(త్తె) వి. (మిటారి + కత్తియ–స్వార్థమున) యౌవనగర్వము గలయాఁడుది, విలాసము గలయాఁడుది

గీ. మించు క్రొమిన్నంచుగమికి వర్ణించుఘనము,
కులుకు సిబ్బెంపు గబ్బిగుబ్బల మిటారి, కత్తి
యల చూపుతేంట్లకుఁ గమలవనము, జవ్వనము
సెందె వసుమతీజాని సుతుని.
చంద్రా 2. 10

ఉ. మేరులతీరులా కురుఁజుమీఁదులఁ జెక్కిన
చెక్కియంబులా, గారుడ రత్నతోరణ ధగ
ద్ధగలా తెలిగచ్చుమచ్చులా, బేరిమిటారికత్తి
యలు పెట్టిన ముత్తెపుముగ్గునిగ్గులా. యాఁతి
నాతి ప్రాఁతపను లంగడిముంగిట లాపురం
బునన్. పాంచా. 4 5.

ఉ. పెట్టెడుసొమ్ముచే సొగసు పెట్టెడు నిట్టి
మిటారికత్తెతో, నట్టడవిం జరించెదరు నాయ
పదానము లాఁకిఁపరో .
చం రా 5 5.

చం పిలిచిన నేమి పల్కదఁట పేర్చి తటాన మిటారి
కత్తియల్, పిలిచినఁ గూర్కెఁ జిల్కదు
ముకుంద 2 128.

మిటారికాఁడు వి. (మిటారి + కాఁడు – స్వార్థమున) విలాసవంతుఁడు.

చం మినుకులు పుట్టినిల్లు మిడిమేలపుఁదావుఁ
గన్నతండ్రిచక్కనినన పెత్తోడు మడికాఁపు
జోటిమిటారికాఁడు .. తపతి 1 3.

మిటిమిటిపడు – మిట్టిమిట్టిపడు అ క్రి (√మిట్టి పడు) ఎగిరిపడు

ద్వి. పలుమఱు మునివేళ్లఁ బనస లెన్నుచును,
మెలిగొన్నశిఖ లింత మిటిమిటిపడఁగ, నిడు
సాఁగిలఁగ మెడల్ నిక్కించి బిగువు, సడలి ..
వల నొప్ప సారెకు వల్లించు కొనుచు.
ద్వి. పంమ 2. 126 పా.

మిటుకు వి. యౌవనగర్వముచే గలుగుత్రుళ్లు. (చూ మిటుకులాఁడి)

మిటుకులాఁడి వి. (మిటుకులు + ఆఁడి) యౌవనగర్వముచే నైనత్రుళ్లు గలయాఁడుది.

వ జోడులకోలాటంబులు వేయుకైలాటపు మిటు
కులాండ్ర జాలుజడలనల్లినమల్లెపూసరుల వలఱు
గమగమవలపుల విటులకుఁ దలదిమ్ము పుట్టించు
నట్టి వెట్టదివసంబులయ్యెను. ప్రబంధ. 5. 2.

మిట్ట వి. 1 ఉన్నతభూమి.

గీ. గట్టిపుప్పొడి మిట్టలు మెట్టిమెట్టి, యలసి
చెమటలు వాయ నోలాడఁదలఁచి, యందఱును
గూడి కొంతద వ్వరిగి యచట ...
యయా. 3. 53.

ఉ మీఁటిన విచ్చుగుబ్బచనుమిట్టల నక్రులు చిందు
వందగన్ .. మనుచ. 2. 70.

కం. కట్టుము రతిసౌఖ్యములకుఁ, బట్టము గాకున్న
ననిచివేయుము నన్నున్, మిట్టకు చెట్టుకుఁ

గాదము, నట్టివిధము సేయవలవ దవనీనాథా.
రుక్మాం 5 108, ద్వా 10 45.

2. రచ్చపావడి.

ఉ. ... వాఁడు రేఁగి మఱి పెటుదుఁ బెట్ట నన౯గ
మిట్టఁ గూఁ పెట్టుచు నిట్టు పోరఁ గనిపెటుచు
నొక్కరుఁ డుండి వేఁడియున్
ఆము. 6. 70.

3. తీక్ష్ణమగు బాణము

ద్వి వెడవెడ తూణంబు వెడలినయట్టి, వెడవిల్తు
మిట్టంపవింత లై యొప్ప
ద్వి పరమ. 4. 266 పు.

విశే. 1 ఎత్తైనది, ఉన్నత మైనది

గీ మిట్టయురమున నిడుయోగపట్టె మెఱయ.
మనుచ. 1. 59

మ నిడుమోముం గుఱుగేలుఁ గుండగడుపున్
నీలత్వము న్మిట్టలు, న్నడుదీర్ఘంబులు నైన
దంతములు ... మార్క. 1. 224.

ద్వి మట్టుపాదంబులు మలినంపుమేను, మిట్టనుదురు
మక్కిమెడయును ...
పండితా దీక్షా 40 పు.
చిత్రభా 3. 128.

2. తీక్ష్ణమైనది, వాఁడియైనది

ద్వి సరసుఁ డై గురుకృపాచార్యభీష్ములకుఁ,
బరగ నమస్కార బాణంబు లేసి, యొకమిట్ట
కోల నయ్యుగ్రకేతనుని, మహితరత్నాం
కపు మహిఁ డొల్ల నేసె.
ద్వి. భార. విరా. 4. 81

ఉ సందియ మింత లేదు పెలుచ న్మును మొగ్గరి
మిట్టకోలలన్, గందనకాయ నేసె సుమ
కార్ముకుఁ డే మని చెప్పువాఁడ ...
రాజ. చ. 3. 147.

జ మిట్టపండ్లవాఁడు, మిట్టపండ్లు

మిట్టపండ్లవాఁడు - మిడిపండ్లవాఁడు విశే.
(మిట్ట + పండు + వాఁడు) ఎత్తైనపండ్లు గల
వాఁడు, దంతురుఁడు.

గీ. ... దంతురాఖ్య మిట్ట, పండ్లవాఁ డనఁ
దగు ... ఆం. భా 2 121.

మిట్టపండ్లు - మిడిపండ్లు వి బ (మిట్ట +
పండు) ఎత్తైనపండ్లు, పై కుబికినపండ్లు
(చూ. మిట్టపండ్లవాఁడు)

మిట్టమిట్టు వి (మిట్టు + మిట్టు) మిక్కిలి
మెఱకతావు, అత్యున్నత ప్రదేశము.

ద్వి. మేటికాల్వల మిట్టమిట్టుగాఁ ద్రవ్వి ..
ద్వి హరిశ్చ పూ. 495 పం.

విశే అత్యున్నతము, మిక్కిలి యెత్తైనది.

(శ ర)

మిట్టాడు అ క్రి. (√మిట్టు) సంచరించు, తిరుగు.

సీ. అంగళ్లయందు మిట్టాడ మానిసి లేక గుడియుఁ
బాడును జిక్కఁ డిడియె ...
కాశీ. 5 267.

శా మిట్టాడంగ నరుండు లేనియడవిన్ మీనాక్షి
దీనాకృతిన్ ... మనుచ. 4. 68.

కం. కట్టి తనమాఱుగా న, ట్టట్ట గృహస్తంభమునఁ
బ్రతిష్ఠించి నరుల్, మిట్టాడనియా బెడిదపు,
నట్టక నడురేయి మబ్బునం జెలిచనియెన్.
వేం. పంచ. 1 259.

మిట్టించు అ క్రి (మిట్టు + ఇంచు, స్వార్థమున)
మీఁది కెగయు, పై కెగురు

సీ. ఎడనెడ మిట్టించి పడుమీల బెళుకుల కులికిపా
టొదవఁగ నోసరిలుచు ...
కళా 6 228.

వ ఒక్కచక్కి శుక్తికబరోదరంబులు నవణో
సలపణంబులం బొట్ట వెంచుచు నిట్టలంబుగ
మిట్టించు కీలానిలసముద్ధూత నూతనశీకర
నికరంబువలన నలినభవాండంబునకుఁ గర్పూర
కరండభావంబు నుత్పాదించుచు ...
పాండు. 3 150.

2 ఉబుకు, నిగుడు.

కం. దట్టపుఁదుఱుము మీఁదికి, మిట్టించిన చన్నుఁ

గవయు మిఱుమిఱు చూడ్కుల్ ...
భాగ. 9 608.

3. అతిశయించు, అధికమగు.

ద్వి మిట్టించి వేడిమి మీఱి మిట్టఁ గాయఁ, గట్టెండ
తాఁకునఁ గమలె దేహంబు ...
ద్వి హరిశ్చ పూ 693 పం

మిట్టిపడు అ క్రి. (మిట్టు + పడు. ఇది కొన్ని యెడల పదాంతరవ్యవధానముతోఁ గానవచ్చుచున్నది.)

1 ఎగిరిపడు

కం. కరిగొంతంబులఁ గొని వడిఁ, బొడిచిరి
కుంతధరు లుగ్రభూరిబలంఁ బేర్పడ హయగ
జభటతతి ప్రాల్వడి వడి బ్రమొగ్గఁ బడి మిట్టిపడ
రథసమువన్ కు సం. 11. 718

చం. . . నిజాంతరోదకములవేఁడిమిఁ దెరలి పెద్దయు
మిట్టిపడంగ మీనముల్ .
చంద్రా. 2 24

సీ. పనిలేనిపని మిట్టిపడు మనోజపతాక ప్రల్ల
దంబునఁ దన్ను వెల్లిఁ బోవ ..
వరాహ. 4. 21.

సీ అర్జునుండను నేనె యని తెల్పినంతనే మిట్టి
మీఁదై పడె మెలఁతచూపు ...
విజ వి 3. 12.

2. అదరిపడు ఉలికిపడు, — భయాదులచే చలించు

కం. ఉట్టిపడునట్టివర మీఁ,కట్టిఁడి నన్నెట్టువేఁడెఁ
గటకట యనుచున్, మిట్టిపడి యఁతడు
మదిలోఁ, బుట్టినతల్లడముతోడఁ బొక్కుచు
నుండెన్. భాగ. 6. 516.

గీ. అనుచు నక్కునఁ జేర్చు బట్టలఁత నూర్పుఁ,
గన్నుగవ నద్దుకొని కుందు గాసినొందుఁ, గలవ
రించును దల వంచుఁ బలవరించు, మిట్టిపడు
నుత్తరీయంబు ముట్టి పలుకు.
రామా. 5. 281.

ఉ వెక్కిగ మందమారుతము వీవఁగఁ దోడనె
రాలెఁ గ్రైవిరుల్, మిట్టిపడఁగ వీఁడెదవిలెం
బథికుం డదకొత్తలోనిపోఁకట్టుఁ నచు ..
సారంగ 2 169.

3 గర్వముచే త్రుళ్లు, ఎగసిపడు

ఆ. జయము విజయములు సంపద లాపద,
లనిలచలిత పిచికాంచలములు, చంద్రకళలు
మేఘచయములు దరఁగలు, మెఱుఁగు
లదుఁ వచ్చి మిట్టిపడకు. భాగ. 8 163

సీ, తల కులుపా చాల దని మిట్టిపడఁగ ననామ
ధేయపుదైత్యునకు నడఁగి ..
ప్రభా. 1. 79.

కం. మిట్టిపడి లేచి వన మొగి, బట్టబయలుగాఁగఁ
జెఱుకుపవనతనూజున్, గట్టలుకఁ జూచి రక్కసు
లిట్టట్టఁగఁ బాఱి సీత కిట్లనిరి ...
భా. రా సుం 336.

గీ. అనుము నాకేలు పట్టినయప్పు డధిప, యేమి
చెప్పుదు నానెగు లీశ్వరుండ, యెఱుఁగు
నాసిగ్గుఁ గాఁచువా రెవరు లేక, మిట్టి మీఁదై
పడుచెనంటి నిట్టులంటి.
సారంగ. 2. 227.

గీ. మెల్లనె కళావతీసతి మేలుకాంచి, ప్రక్క
వేఱొక్కమగఁడున్నజాగుఁ దెలిసి, యక్క
యిది యేమిచోద్యమో యనుచు మిట్టిపడి
కాలిక యై యొండుకడకుఁ జేరి.
శుక. 1. 223.

సీ. మిట్టిపడుచె కాని మీనము ల్సమములా
కువలయంబుమఱుంగుఁ గోరియున్న ...
బహు. 5. 53.

(ఇది మొదటి యర్థమునకుఁ గూడ నుదాహరణము.)

మిట్టిపాటు వి. (√మిట్టిపడు) మిట్టిపడుట.

ద్వి. నీమిట్టిపాటును నీరాజసంబు, నీమదంబును
నుబ్బు నేలతోఁ గలయ ...
ద్వి. హరిశ్చ. పూ. 1280 పం.

సీ మత్స్యవల్లభుఁ బట్టి మాన్పించె మిట్టిపాటం
గేశుఁ దనుబలాఢ్యతుఁ జేసి ...
రా. వి. 275.

వ. ... తద్విలాసదిదృక్షాగరిమంబు పక్షీకరించి
యతుగ్రస్యదంబున నెగసి తద్విభవంబునకు
వెఱచి మరలం బాఱుతీరున నుద్వృత్తనాపవర్త
నంబులం బరఁగుబేడిసమీలమిట్టిపాటు లతికౌతు
కంబు పుట్టింప ... చంద్రి. 4. 68.

మిట్టిమిట్టిపడు – మిటిమిటిపడు అ.క్రి. (√మిట్టిపడు) ఎగిరెగిరిపడు.

వ. ... తెగిపడియు వంకుశంబులు విడువక మిట్టి
మిట్టిపడుబాహువులు ...
భార. ద్రో. 1. 377.

చం ... జాలరిచేవలఁ జాసి ధాత్రిపై, నటునిటు
మిట్టిమిట్టిపడు నంబుచరంబులువోలె వత్తఱిన్.
మనుచ. 5. 81.

మిట్టు అ క్రి. ఎగురు, ఉత్పతితమగు.

చం. ఇరువురునీలనీరజనిభేక్షణ లించినవేడ్కతోఁ
బర,స్పర మెగిరించి కాంచనపుబంతులఁ దచ్చన
వాటు లాడఁగా, ధరణిపుఁ డద్దమై చనుడుఁ
దద్భుజదండముఁ దాఁకి మిట్టి బి,ట్టురవడిఁ
జెండు క్రమ్మఱిన నుబ్బర పోయిరి కామినీ
జనుల్. నైష. 3 95.

కం ... వే,ఱొక్కఁడు మిట్టితటాలున, నొక్కని
కనుదోయి మూయు నొక్కఁడు నగఁగన్ ...
భాగ. 10 457.

వి (బ మిట్టులు,మిట్లు) 1. ఉత్పతనము, ఎగిరి పడుట. చూ (మిడిమిట్లు)

2. చలనము. (చూ. మిఱుమిట్లు)

జ. మిటిమిట్టిపడు, మిట్టాడు, మిట్టించు, మిట్టిపడు, మిట్టిపాటు, మిట్టిమిట్టిపడు, మిడిమిట్లు, మిఱుమిట్లు, మిఱుమిట్లుగొను, మిఱుమిట్లుగొలుపు, మిఱుమిట్లుపోవు.

మిరాయి వి. (సంగీత.) ఒకస్వరస్థాయి.

ద్వి ఛజవణి రవణియు భరణి మిరాయి ... ఆది
గానొగయు రాయములు, దళుకొత్త ...
బస. పు 3. 938 పం.

మిడమిడ వి కోపముతో చూచుటయందలి యను కరణము.

ద్వి మిడమిడ మిడికెదు మేలువో కడవఁ, గుడిచి
నారమె పండుగలఁ బ్రబ్బములను ..
పండితా. పురా. 115 పా.

ద్వి. మిడమిడ మిడుకుచు మిఱుమిండఁ డనియె...
బస. పు. 4. 729 పం.

మిడి¹ వి. (క. మిడి) 1. గర్వము, మిడిసిపాటు.

సీ. పరివారశూన్యత వాటిల్లుటను బంధుమిత్ర
సహాయులు మిడి యడంగఁ, బచ్చుట ...
భార. శల్య. 2. 64.

గీ. మఱియుఁ గొందఱు నీచేత మడిసి రందు, మిడి
యడఁగఁ జొచ్చి తమనూడు దడవ రేరు ...
ఉ హరి. 5. 295.

2. కాంతి, జిగి.

చం. మిడిగలవజ్రపున్రవలమిన్కులకమ్మలు జాతి
కెంపుజూ, కడియములున్ ... సొగ సొనఁ
దాల్చి నృపాలుకేశికిన్, నడచె వధూలలామ ...
హంస. 3. 4, హంస. 4. 79.

విశే. గర్వితుఁడు. మిడిసిపాటుగలవాఁడు.

కం. ఒప్పర మిడి సతికిం గల,డెయొ ప్పెఱుఁగఁడు...
దశకు. 7. 71.

2 ఉన్నతము, ఎత్తైనది, గొప్పది, పెద్దది.

ఉ ... గందపుఁగొండగాడ్పుచే, నల్లికబిల్లికన్
దనరునామిడి మామిడిక్రింద భూమిభృ,త్తల్లజుఁ
డల్లజాలరివిధంబునఁ బొంచి హరించె డెంద
మున్ .. కృ శకుం. 2 220.

చం ....పో,గులు మిడిపిండ్లు బండగులుఁ గొమ్ములుఁ
బాదులు వల్లెత్రాళ్లు ... చంద్ర 2. 21.

సీ. భావజుమిడిపింటఁ బాఱునీలపుగుండ్లభంగిఁ
జలించు పుష్పంధయములు ...
ప్రభా 3. 35.

సీ. ... నల్లమెఱుఁగు, వన్నెలు పింగాణి
కన్నులు తిరిఁబొమల్ మిడిదేగచాఱలు మిద్దె
జుట్లు ... ప్రబంధ 132

3. పై కుబికినది.

ద్వి. నిడుదకోఱలు మేఘనీలదేహంబు, మిడుగు
ఱుల్ రాలెడిమిడి కన్నుఁగవయు ...
రం. రా. ఉ. 30 పా. 21 పం

ద్వి మిడిపండ్లు చెక్కుటమీఁదిపుల్పిరియు, ఒడి
వ్రేలుచన్నులు బడఁజాఱినోరు ... గలిగి . .
ద్వి. హరిశ్చ. ఉ. 1085 పం.

4. తీక్ష్ణమైనది, వేడియైనది.

సీ మిడియెండవలె నుండువడినిండ మైఁ జెందు
నుడుకువెన్నెలకాఁక నోర్వరాదు ..
ఇందు 3. 12.

జ. మిడికాఁడు, మిడిగ్రుడ్లవాఁడు, మిడిగ్రుడ్లు, మిడిదల, మిడినాగు, మిడిపండ్లవాఁడు, మిడిపండ్లు, మిడిమిడిమేలము.

మిడి^{2} వి వేఁటసాధనము.

ఆ. ఉరులు జిగురుఁగండె దెరలును బోనులు,
వాఱువాఱెనలును వసులు గనులు, మిళ్లు
వలలు పేట్లు గోళ్లు దీమంబులు, నాదిగాఁగఁ
దెచ్చి రాటవికులు.
పి. శకుం. 1. 116

జ. మిడిబద్ద, మిడిబోను.

మిడికాఁడు విశే (మిడి^{2}+కాఁడు, స్వార్థమున) గర్వితుఁడు, మిడిసిపాటుగలవాఁడు.

సీ విప్పగుఱొమ్ముతో వెడవిల్లుబూనిన మిడి
కాఁడు ముక్కంటి మిగుల వెలిఁగె
అచ్చ. భా. 4 71 పా

మిడికించు స. క్రి. (√మిడుకు) 1. త్రిప్పు, చలింపఁజేయు.

సీ గ్రుడ్డులు మిడికించుకొని దప్పి కిమ్మను దమ
వారి నొక్క బేతాళమారి ....

గీ. నొసలు స్రుక్కించు నావుర్న నోరు దెఱచు,
గ్రుడ్లు మిడికించు రాగంబు గుమ్మడి(రి?)ంచు,
పాడుగతులకుఁ దనుదానె పరగి యాడు,
నల్లయాతండె వో తూర్పు నాఁటిగడిఁడు
క్రీడా. 226., శుక. 3 30.

2 మండించు, కాలుచు

సీ మేన వెంటులు చుట్టి పై నగ్ని తగిలించి మిడి
కింపఁ దగు నని మిడుకువారు ...
ద్వా 3 58.

మిడికిపడు అ. క్రి. (మిడుకు+పడు, స్వార్థమున) పరితపించు, పరితాపము నొందు.

ఆ. వివిధమహిమ ననుభవించుచునుండియు, మండు
జరఠవహ్ని మాన్ప కాని, దప్పితోడఁ గూడి
నొప్పింపఁ గన్నులు, మేను దిమ్ముఁ దిరిగి మిడికి
పడుచు వరాహ. 12 64.

మిడిగ్రుడ్లవాఁడు విశే. (మిడిగ్రుడ్లు + వాఁడు) ఉన్నేత్రుఁడు, మిట్టగ్రుడ్లవాఁడు.

సీ. మిడిగ్రుడ్లవాఁ డన మీఱు నున్నేత్రుఁడు ...
అం. భా. 2 121.

మిడిగ్రుడ్లు వి. వి. (మిడి^{1}+గ్రుడ్లు) మిట్టగ్రుడ్లు, పైకుబికిన కంటిగ్రుడ్లు.

సీ కుఱుచచేతులు మిడిగ్రుడ్లును గడుకొన్నతఱ
టులు మఱి చెంచుదలలు నమరఁ, దడలిండ్లు
నేపట్టి దడయక రొఱుకులై యార్చుచు ...
భార. అర. 1. 300.

సీ. పండులు గొఱుకుచుఁ బదరి హుమ్మని మిడి
గ్రుడ్లుల నిప్పులు గ్రుమ్మరిలఁగ ...
హరి. పూ. 5. 149.

సీ పిల్లికన్నులఁ బోలు పింగళాక్షములందుఁ
గ్రూరంబులగు మిడిగ్రుడ్లతోడ ...
కాశీ 5. 110.

మిడిదల వి. (మిడి^{1}+తల) పెద్దతల, శిరస్సు, తల.

కం. ఈ మెఱుగుగండకత్తెర,చే మిడిదల యిచ్చు
సాహసికుఁడు శిరం బ,ల్లే మగుడఁగ నతుకు
కొనం, గా మని చంపుఁ దనుఁ జంపఁ గడఁ
గినవానిన్. కళా. 6. 43.

కం. గుడి సొచ్చి నాకు సాఁగిలఁ, బడి మ్రొక్కుచుఁ
బలికె నెన్నిభంగుల నైనన్, బడఁతుక యిది నా
కబ్బిన. మిడిదల యొప్పించి నిన్ను మెప్పింతుఁ
జూమీ. ద్వా 4. 51.

మిడినాగు — మిణ్ణాగు వి (మిడి^{1} + నాగు) ఎగిరి యెగిరి పడు సర్పవిశేషము

మ అకటా తమ్ములఁ గాలివేగమున ఛాయన్లేసి
పక్షీంద్రుకాన్వాలికి లోనౌ మిడినాగుకూనలకు
జాలి న్బొందుగాలి న్గకాపికలై విచ్చుమనోజ్ఞ
భల్లములకు న్భీతిల్లుచిత్తంబు సాకకి రాఁ
గేఁ వె హేషపేఁ ఖురఘోటీఘోటకవ్రాత
ముల్. చంద్రా. 1 29

మిడిపండ్లవాఁడు — మిట్టపండ్లవాఁడు (మిడి^{1} + వాఁడు) (శ. ర.)

మిడిపండ్లు — మిట్టపండ్లు వి. బ. (మిడి^{1}+పండ్లు) ఎత్తైనపండ్లు

సీ బొక్కిరొమ్మును నూఁదబొడ్డును మిడిపండ్లుఁ
దెట్టనోరును బాఁచి దేబమొగము ...
భల్లా. 4 (శ. ర)

మిడిబద్ద వి. (మిడి^{2}) వేఁట కుపయోగించుసాధన విశేషము.

తరళము. వలలు బోనులు చిక్కముల్ పెను వాతి
కత్తులు బల్లెముల్, బలుతుపాకులు వాగురుల్
మిడిబద్ద లీఁటెలు దీములం,బుల పొదుల్ ..
రామేశ్వరమాహాత్మ్యము. ౬ 79.

మిడిబోను వి. (మిడి^{1} + బోను) మృగములు లోనగువానిం బట్టెడు కపటయంత్రము.

కం. మిడిబోనులఁ గాలుచ్చులఁ, బడఁదోలియుఁ
బోగు లోనుపఱచియు తేల్లన్, వడిగలజింకల
నెల్లన్, బొడిచిరి కడుఁజెంచు లాఱుపులఁ బద
లదరన్ యయా. ౭ 19.

మిడిమిట్లు వి. బ. (మిట్లు + మిట్లు) మిక్కిలి మిట్టుటలు.

గీ. పసుపుతేగురుకొలకచ్చుమిసిమి దేఱు, మిట్ట
కనుగ్రుడ్లు మిడిమిట్లు మిడిసిపడఁగ ..
వేం. పంచ 3 184.

మిడిమిడి వి (మిడి^{1}) పరితపించుటయం దనుకరణము

కం కడుపునకుఁ గూడు గానక, పడి మిడిమిడి
మిడుకునట్టిబరుగున కీ యాఁ,బడి యమరత్వం
బేఁటికిఁ, గడు పిటు గాలంగఁ గంటఁ గాటుక
యేలా. ద్వా. 1 86

విజ 1 మిక్కిలితీక్ష్ణము

చం మిడిమిడియొండకొట్టునను మేనులు పెట్లుచు
నుండ .. వాల్మీ 2. 90.

2 మిక్కిలి అల్పము.

(వ్యవ.) వానికి సాహిత్యమున మిడిమిడిజ్ఞానమే గాని పాండిత్యము లేదు.

మిడిమేలము వి. (మిడి^{1}+మేలము) 1. గర్వము, మిడిసిపాటు

సీ మిడిమేల మేమి మామిడి నెక్కఁ గలవశే ...
ఉ. హరిశ్చ. 3 31.

2 ఉపద్రవము, కీడు.

కం ఈలీల నుండి మన మిటు, మేలము లాడంగ
నేమి మిడిమేలమె యం, చాలో సత్య సుభ
ద్రహితాళుల కిసుమంత యారహస్యముఁ
దెల్పెన్ విజ. వి. 3. 36.

విజ 1. మిడిసిపాటుగలది, గర్వితము.

కం.. మిడిమేలపుదొరను గొల్చి మిడుకుటకంటెన్,
వడి గలయెద్దులఁ గట్టుక, మడి దున్నుక బ్రతుక
వచ్చు .. సుమతి 4.

గీ. వీటిలో మిడిమేలపువిటునివిధము, సాఁగఁ
గొన్నాళ్లు నిజపితృసంచితంబు, బొల్లుఁగాఁ
జల్లి యది యెల్ల సళ్లుటయును, దల్లడిల్లుచు
దుర్మార్గతల్లజుండు. ప్రబంధ. 675.

2. ఉపద్రవకరము, బాధకము.

ఉ. గామిడిదైన మీవితముగా మిడిమేలపు సేఁత నిర్ద
యన్, సీమలు గానిసీమలకుఁ జెల్వుఁడ
యేఁగఁగఁ దెచ్చె నక్కటా ...
శశాం. 2. 133.

గీ మితి లేనియీమిడిమేలంపు మెకములు పకియల
ఒలగమే జనని నీకు ...
ఉ. రా. 6 273.

వి. మిడిసిపాటు (శ. ర).

మిడియ వి వేదవాక్యము.

కం. తలఁచి యపు డందొ కొంతయుఁ, దొలుతటి
తరవాతిమిడియఁ దోఁచక మఱి యెవ్వా
వంసిన శ్రుతిశబ్దము, పలుకుచుకున్ రాక వెగడు
పఱచినఁ గలఁకన్ ... పరమ. 2 12

(శ ర. పా తరువాయి మఱియు ముద్రిపా

మిడియు అ క్రి 1 తీక్ష్ణమగు

గీ మిడియనెండ గాయ జడివాన గురియఁగ, సీతు
గదుర వృక్ష జాతు లలర, నగ్నిలోన బయల
నవ్వుల నప్సరో గణముఁ బ్రోలఁ జేసెఁ గడఁది
తపము. కకు. 1 164

2. పైకుబుకు

సీ పఱిచుంచుఁదలలును బరిడులు దబ్బర మిడిసిన
గ్రుడ్లులుఁ బడఁకు చెవులు ...
కు. సం. 6 694

చం. వడి నెగసి హస్తతలమునఁ, బిడుగుగతిన్ జరుచ
నెత్రు పెల్లై గ్రుడ్డుల్, మిడిసి తల పగిలి తురం
గము, నడునాలుక గఱచికొని రణస్థలిఁ
బడియెన్. భా. రా. యు. 989.

3 భయాదులచే నెగసిపడు, అదరిపడు.

చం. . ఘాతముల్ మిడిసె ఖైరవుఁ డుల్కె
విధాత బెగ్గిలెన్, బనివడిఁ దేవ్వఁ దేవ్వ నల
భర్గుని కౌఁగిట దుర్గ మూర్ఛిలెన్ ...
కకు. 2. 133

4. మిట్టు, పైకెగయు

శం. ఆ విసినినక్క చాపము, కోఁ పంగిట నిఱికి
నరముఁ గొరికిన రభసం, బేపార మిడిసి మస్మని,
రూపణ మొనరింప నక్క రోఁజుచుఁ గూలెన్.
వేం. పంచ. 2. 109.

సీ. చూపి వేసినదేగ చోపి లేసినవుల్లు మీఁదుగా
మీఁదనే మిడిసి పడఁగ .. కకు. 4. 68.

వ కేళికుటారంబున రేణుకశిరంబుఁ గఱు
కు్కనం దెగనఱికినఁ దల మిడిసి యల్లంతటం
ఒడియె ... దశా. 6. 85

5 తూలు.

క: అవి యాతనిపై తోలను, నవియింపగ లేక
మిడిసి యల్లు బుపడఁ జూచి వనేచరు లేచిన
వెఱ. దవిలినమతి నద్దిరయ్యా దయ్యా ఒనుచున్.
మనుచ 4. 102.

జ. మిడివోవు, మిడిసిపడు, మిడిసిపాటు

మిడివోవు అ క్రి (√మిడియు) తప్పు, తప్పి పోవు, శేషించు

సీ అదుష్టవర్తను డప్పటితునకు విజాపప్రుత్ర
మిత్రాదు లోకఁడు, మిడివోక కలిలో మడి
యుట యూహించి వగచుచు ...
రాఘవ. 4 287.

గీ. వనము గాచెడిరాక్షసవర్గములను, దండి నొకనిని
మిడివోవకుండఁ బట్టి, మేటిభుజ శక్తి నందఱగీ
టడంచి, వాలి యన్నాఁడు సాహసవంతుఁ
డగుచు. మొ. రా. సుం. 128.

2. క్షీణించు, తగ్గు.

ద్వి మిగుల మెచ్చియు వాఁడు మిడివోని కడిమి,
బెగడొందఁ బెడచేతఁ బెనుజాల రువ్వె ...
ద్వి. హరిశ్చ. పూ 2120 పం

మిడిసిపడు అ క్రి. (√మిడియు) 1. మీఁది కెగయు, ఉత్పతితమగు

కం బెడిదపు మదనజ్వరమున, మిడిసిపడున్ హార
లతలు మృగలోచనకున్ ... నరస. 3. 60.

వ ... మిడిసిపడుమీనుకరణి నీట ముంచి విడిచిన
సొఱకాయ యెగసిన సిక్కన ...
ప్రబంధ. 788.

2 (కోపము గర్వము మొ. చే) త్రుళ్లు, మిట్టిపడు.

సీ పదము లొత్తైద నంచుఁ బతిజంఘికలు దన
తొడలపై వ్రేసికొ మిడిసిపడుమ ...
హంస. 3. 201.

లదనుచు నహం, కారంబున మిడిసి
పడితి గ్రమ్మనఁ జని బం, గారముఁ బోలెడు
కొడుకున, కేయూపున నైనఁ బాపు మీసంకట
మున్. హరి పూ 5 245

మిడిసిపాటు వి. (√ మిడిసిపడు) మిట్టిపాటు, గర్వాదులచేఁ గలుగు త్రుళ్లు.

(వ్యావ) ఈచిగిరెంత యైశ్వర్యమునకే యింత మిడిసిపాటా.

– మిణుఁగు వి డుఁగుఱు.

మ .. కృష్ణుఁడు .. ఉద్ధతశక్తి న్వడి ద్రిప్పి
మింట మిడుఁగు లద్దట్టంబుగాఁ బర్వను, న్నతచం
చద్గద వైచి త్రుంచె ..
భాగ. 10 ఉ. 909. (చి ని. పా.)

జ. మిడుఁగుఱు, మిడుఁగుఱుఁబురువు.

మిడుఁగుఱు – మిణుఁగుఱు వి (√మిడుఁగు)

1. విస్ఫులింగము, అగ్నికణము.

కం. మిడుఁగు అని తలఁచు బాలుఁడు, మిడుఁగుఱుఁ
బుర్వుఁ గని ... నృసిం 4. 159.

చం. మెఱయుచు నుశ్నవజ్రహతి మేరుతటంబున
రాలువమ్మిడుం, గుఱు లవ విస్ఫులింగములు
కుంభనిముష్టి విఘట్టనంబులన్, వఱలుచు వాన
రోత్తముని వక్షమునన్ వెడలె న్సముద్ధతిన్,
మెఱయు ప్రతాపపావకవినిస్రుతహేతికణం
బులో యనన్. భా. రా యు 1216.

చం. .. అం, దఱును గడంగి పట్టుకొనఁ దద్దయు
డాసిన జూడ్కులన్ మిఱుం, గుఱు లెసఁగంగ
వక్త్రమునఁ గోపము చండిక దాల్చె .
మార్కం. 6. 162.

2. (క. మిణుకు. త. మిన్మిని) ఖద్యోతము, మిణుఁగుఱుఁబురుగు.

గీ మిన్నమిడుఁగుఱు లై రెండు మెఱచుచున్న,
మెఱుఁగు లోకపుట్టలో నున్న నెఱుఁగ కేను,
బుట్టఁ గ్రొప్పించి యారెంటిపొడవు గాన,
కుడిగి వచ్చితి విస్మయపడి మనమున.
భార. అర 3. 179.

మిడుఁగుఱుఁబురువు – మిణుఁగుఱుఁబురువు వి. (మిడుఁగుఱు+పురువు) చీకటివేళ తళతళ మెఱయుచు నెగుఱు ఒకజాతిపురుగు, ఖద్యోతము

ఉ. ...వజ్రపంక్తిఁ బో,ల్చారు మిడుంగుఱుంబురువు,
లంచు వెసం గొనిపోయి పొంతకృం, గారవన
ద్రుమాళి గిజిగాఁడులు గూడులఁ జేర్చు దీపికల్
గా. మనుచ. 1. 36.

మిడుకు అ క్రి (క. మిడుకు త. ముడుక్కు.) త్రుళ్లు, ఎగిరిపడు, గర్వముచే మిడిసిపడు.

గీ అదియుఁ గాక విశేషించి యరయ బుద్ధి,
గలుగునట్టి సాధవములు గారె మీరు, మృత్యు
వున కట్లు గావున మెలఁగ మిడుక, నీక పొం
గొన వలయు మి మ్మెల్లభంగి.
భార. అను. 1 19.

చం. మిడికెడు వాసుదేవుఁ డన మీఁదు దలంపక
యాదవుం డొకం, డుడుగఁడు ..
ఉ. హరి. 3 47.

2. కదలు, చలించు

కం. మిడికెడిఁ బెదవులు వ్రేళులు, మడిఁగెడుఁ గనుఁ
దోయి మొగిడె మా యెదురఁ గడున్, వెడవిఁక
యొడలు చేసెదు, కడపల జపమునకు నేఁడుఁ
గలదో లేదో. ఉ హరి 4. 44.

ఆ. అమ్మహీరుహంబు నదరంటఁ దాకిన, నొచ్చి,
పంక్తిరథ తనూభవుండు, మూర్ఛవచ్చి యంగ
ములు శిథిలంబు లై మిడుకలేక పుడమిమీఁదఁ
బడియె నిర్వ. 10. 28.

3 సంచరించు.

గీ పొలుచు సౌవర్ణపురి గని భూపసుతుఁడు, మెచ్చి
వర్ణించుచును దానిఁ జొచ్చి యందు, మిడుక
మానిసిఁ గానఁ గప్పుడు మనంబు, గరముఁ
విస్మయ మందంగఁ దిరిగి తిరిగి.
మార్కం. 2. 261.

శా ఏ నేదిక్కునఁ బోతునో యనుచు నెంతే భీతి
వారాసిలో, మీనం బై మిడుకంగఁ జొచ్చితి
వయో మేలే హరీ ... దశా. 1. 297.

4 పైకుబుకు

కం విదు నాథ మని హరిఁ గవ్వడిన్ వడిజంక
నికి వాయుతనూజుఁ, బిడికిటఁ బొడిచిన
గ్రుడ్డుల, మిడుకఁ గెడసి కాలు చెయ్యి మెద
లకున్నన్ జై. భా. [illegible] 26.

5 పరితపించు

కం. కొడు కెట్టిదుండు కాలుఁడు, మిడుకక మిడుక
నపహరించు మీ రీయాసల్, విడువుఁడు వాలు
నికి సుగతిఁ, గడయుఁడు దానాదులైన బహు
ధర్మములన్ భార. శాం. 4. 370.

కం తడ వాయె నేమి సేయుదు, నెడవాయని
సఖుఁతోడ నెందున్నాఁడో, కొడుకు కాఁకలి
గొనె నంచున్, మిడుకు దయోపేత మాత
మృదువాగ్జాతన్. విజం 2. 80.

కం. విడనాడఁ జూచి మను పిడు, గడిచినతనిఁ
గొలువిఁ జూఁడ నట్లగుటయు నక్కడ నుండ
కేఁగె మదిలో, మిడుకుచు భాగీరధీసమీపంబు
నకున్ జై. భా. 4. 70.

6. మండు

ఆ అచట భూమిపాలుఁ డాక్రియ నిచ్చుట, మిడు
కుచునగ్నిలోనఁ బడకమున్న, యతని యుండు
లెప్పు డర్థంబులను నిండి, యుండునట్లు వరము
లిండు చాలు ద్వా. 7. 105.

7 ఎండు, శుష్కించు

ద్వి మునినాథ నేఁ బోయి ముద మొప్పజలము,
గొని వచ్చునీలోనఁ గుత్తుక మిడిగి, మునికుమా
రుఁడు దాహమునఁ జచ్చె నేని, యనఘాత్మ
మటి బ్రహ్మహత్య సిద్ధించు.
ద్వి. హరిశ్చ. పూ 1810 పం.

8. కోపముతోఁజూచు.

ద్వి మిడమిడ మిడికెదు మేలువో కడవఁ, గుడిచి
నారమె పండుగులఁ బ్రబ్బములను ...
పండితా. పురా 115 పు.

ద్వి. మిడమిడ మిడుకుచు మిరుమిండఁ డనియె ...
బస. పు. 4. 729 పం.

9. బ్రదుకు, జీవించు

చ మఱము మిగిలె కేతుమంతుఁడు గాంతేయు,
పైకిఁ గవిసి యతనిబాణశిఖల, బ్రమసిపోయెఁ
గడఁగి మంటలో నుడికిన మిడుతవోలె మెసఁగ
మిడుక లేక భా. భీష్మ 2. 62.

వ. .. ఇట్లు హాలాహలదహనంబు జగంబుల
గోలాహలంబు సేయుచున్న సమయంబున
మెలకు సెగల మిడుకం జాలక నీ కైన దేవత
లును భాగ. 8. 216.

10. తూలు.

ద్వి కాలానిలావర్తగతి కానఁబడఁగఁ, గాల
చక్రాకృతి గలచక్ర మెత్తి, పెడచేతివాటునఁ
బృథుమస్తకము, మిడుకుచుఁ బడ వాని మెడ
ద్రుంచివైచె.
రం. రా ఉ. 16 పు 2 పం.

వి 1. జీవము. (చూ. మిడుకమూలు).

2. మిడిసిపాటు, మిట్టిపడుట.

వ. ... కడలిరాముద్దుకొడుకు మేనల్లుని దుడుకు
నడకల మిడుకలకు వెగులుపడి ... ఇందు. 4. 87.

జ. మిడికించు, మిడికిపడు, మిడుకుమూలు, మిడు
మిడుకను, మిడుమిడుకు.

మిడుకుమూలు అ క్రి. (మిడుకు + మూలు) చచ్చు.

సీ .. సూతు, నొరువదేవమ్ములఁ దురగచతు
ష్కంబు మిడుకుమూలఁగ నేసి మిన్ను ముట్ట
నార్చిన ... ఉ. హరి. 3. 53.

మిడుగు వి చీలమండ, గుల్ఫము.

ద్వి. ... శ్రీరంగనిలయార్చకుండు, మిడుగుల నొర
యుచు మించుపింజియల, బెడఁగుల నెఱులు
గాన్పించుదోవతియు, నుత్తరీయంబుగా నొక
కొంత వైచి. ద్వి. పరమ. 4. 317 పు.

ద్వి. గన్నేరుపూఛాయ గలసిరుకావి, వన్నియ
పుట్టంబు వదులుగాఁ గట్టి, మిడుగుల నొరయ
నామీఁద జింజియల, మడిచేరు చెఱివి.
ద్వి. పరమ. 4. 284 పు.

జ. మిడుగుఱాయి.

మిడుగుఱాయి వి. (మిడుగు+ఱాయి) కఠినశిల.

సీ. మిడుగుఱా యన సూదిఱాయి యనఁగను
గఠినశిలాఖ్యయా ... ఆం. భా. 2 29

మిడుచు స. క్రి. 1. (వ్రేళ్ల) విఱుచు, (నెటిక) విఱుచు

ఉ. చూచుచుఁ జేరి వ్రేళ్ళిడుచుచుం దల యూ
విలతచిత్తయై యాచపలాక్షి ముక్కుపయి
నంగుళము న దియించి .
భా. విరా 2 356

కం. కడుభక్తి నంబి పిలిచిన, నోడఁబడి యో
యనినభంగి నొండొకవిభులన్, నోడువులు
సెప్పిన వ్రేటులు,మిడిచిన శివుఁ డట్టివాని
మెచ్చునె చెపుఁడా. శివ సా. 484.

కం. చట్టలు చరుచుచుఁ బలుమఱు, జిట్టలు మిడు
చుచు దివంబు చేతుల విరియన్,దట్టుచుఁ గాటుక
కన్నులఁ, జుట్టిన ప్రజ నెల్ల నతఁడు సూచెన్
గలయన్. దశకు 4. 48.

2. ద్రవద్రవ్యమును బొట్టుబొట్టుగా నిచ్చు, కొంచెముకొంచెముగాఁ బెట్టు.

గీ. పెరువుపా లింట నేడ్చినబిడ్డ కైన,మిడువ లే
దెల్ల దానను జెడితిమి ...
హరి పూ 5. 219.

మిడుత వి (క మిడత, మిడిత) శలభము, ఒక విధమగు ఎగిరెడు పురుగు

గీ. ... మిడుతన శలభంబు చను ..
ఆం. భా. 2. 95.

ఆ. ... మంటలో నుఱికి, మిడుతవోలె మెలఁగ
తుడుక లేక .. భార భీష్మ. 2. 62

చం. మిడుతలపిండువోలెఁ గడు నిక్కలిగాఁ బలు
మూఁకఁ గూర్చె యొ, ట్లడరితి నీవు దావదహ
నాకృతి హరి ఉ 2 127.

చం. శార్ఙ్గితోఁ, బెనఁగుట మంటలో మిడుత బీరము
సూపుటగాదె దుర్మతీ ... ఉ హరి. 3. 14.

మిడు(కు)మిడుక(కుమ)ను అ. క్రి. (మిడుకు+మిడుకు+అను) తేజోహీన మగు, (దీపము చిన్నదగుటచే) కొంచెముకొంచెముగా కన్పడు

కం. పాలేటిరాచకన్నియ, మేలారెడు చూపు లేక
మిడుమిడుకంచున్, జాలిం బురపురఁ బొక్కు
చుఁ, దూలిరి రక్కసులు కీడుదోఁచిన నధిపా
భాగ 8. 290.

(పరితపించు అని శ. ర.)

(వ్యవ.) దీపము మిడుకుమిడుకు మనుచున్నది.

మిడు(కు)మిడుకు వి. (మిడుకు + మిడుకు) కాంతి సన్నగిలుటయం దగునను కరణము (చూ. మిడుమిడుకను)

మిణకరము వి. ఏమియుఁ దోఁచక భ్రమించుట (శ. ర.)

జ. మిణకరించు

మిణకరించు అ. క్రి. (√మిణకరము) ఏమియుఁ దోఁచక భ్రమించు (శ. ర.).

మిణుఁగు – మిడుఁగు (శ. ర.).

జ. మిణుఁగుఱు, మిణుఁగుఱుఁ బురువు.

మిణుఁగు(గ్గు)ఱు–మిడుగుఱు వి. (√మిణుఁగు) స్ఫులింగము, అగ్నికణము.

గీ. శతముఖుం డను రాక్షసచక్రవర్తి, నెట్లు
సాధింతు నని విచారింప నేల, తూలికాపర్వ
తంబును ధూళిచేయ, మిణుఁగుఱింతైనఁ
జాలదే మేదినీశ. సీతావి. 1. 96

వ. . గిరికటకపాషాణసంఘట్టనంబున నెగయు
మిణుంగుఱులుంబోలె నంత శ్రేణి శిలాకాశ
కలంబులు మీఁదికెగయ నంభోనిధానంబు మధ్య
మానం బయ్యె మఱియును
హర 6 59

చం. . మిణ్గుఱుల్, చదలునఁ బర్వ నాతని
భుజద్వయమధ్యము గాఁడ దుస్సి
భోజసుతా. 4. 110.

చం. ఎద్రిచిన కాలపాశమున నీగతి నీమదిఁ గ్రోధ
వల్లికం, బద్రిచినవారు మన్నిశిత బాణపరం

పఱలై మిణుంగురుల్, విద్రుమంగఁ దత్ఫలం
బులచవిం బరితార్థులు గా శరీరపుం, జిద్రుపలు
చేరుఁ దత్సుతులచేతులఁ గంగా ఁ బాతులన్.
ఉ. హరి. 4. 109.

మిణుఁగుఱుఁబుర్వు – మిడుఁగుఱుఁబుర్వు వి. (మిణుగుఱు) చీకటిలోఁ దళతళ మెఱయుచు నెగురు నొకజాతి కీటకము, ఖద్యోతము.

చం. పడువడగండ్లపెల్లు గనుపట్టు మిణుంగుఱుఁ
బుర్వులంచు సంగడిగొను నింద్రగోపములు ...
విప్ర. 3. 62.

గీ. మిణుఁగుఱుఁపుర్వనంగను ఖద్యోత మొనరు...
ఆం. భా. 2.95.

మితంగమము సం. విణ. (అ. ఆ. అ.) మెల్లఁగా నడచునది, మందగామి.

మితంపచము సం. విణ. (అ. ఆ. అ.) కొంచెము వండునది.

మితద్రువు సం. వి. ఉ. పుం. సముద్రము.

మితము సం. విణ. (అ. ఆ. అ.) 1. పరిమితి గలది. 2. శబ్దితము. 3. త్రోసివేయఁబడినది.

మితాక్షర సం. వి. ఆ. స్త్రీ. యాజ్ఞవల్క్య స్మృతిపై విజ్ఞానేశ్వరుఁడు రచించిన ప్రసిద్ధ వ్యాఖ్యానము.

మితి సం. వి. ఇ. స్త్రీ. 1. గడువు, కాలపరిమితి.

చం. జనకుఁడు సేసినట్టిమితిఁ జక్కఁగఁ దీర్చి
కడంక సేను వచ్చినగుఱిదాఁక భూతలముఁ
జేకొని రాజ్యము చేయు ...
మొ. రా. అయో. 41.

ద్వి. కొంకు గాకుండ నాపూనిన మితికి, నింకఁ
గౌశికుఋణ మేమిటఁ దీర్తు ...
ద్వి. హరిశ్చ. ఉ. 1309 పం.

2. పరిమాణము, కొలత, తూనిక. 3. సరియైన తెలివి, తత్వజ్ఞానము. 4. నిశ్చయము. 5 విశేషము.

మిత్తి^{1} వి. (సం. మృత్యుః, ప్రా. మిచ్చూ, క. మిత్తు.) 1. మృత్యుదేవత, మరణాధిదేవత.

ఉ. ఇత్తఱిఁ బన్ని పోయి పయి నెత్తి రణంబొన
రించి వారలన్, మిత్తికి నంపి ధాత్రి నిర
మిత్రముఁ జేయుదము ....
భార. అర. 1. 74.

ఆ. మత్తగిల్లు సత్తుగిత్తతత్తడి నెక్కి, మిత్తి మొత్తి
సత్తి నత్తి బత్తిఁ, బత్తి రిడిన ...
నీలా. 1. 118.

సీ. జముదాడి గెల్పు సాజముదాడి యల్పమే సిగ
పుమిత్తి నాచేతికత్తి .. రామా. 2. 24.

2. మరణము.

కం. రత్తయుపచారముల నే, నుత్తముఁ డగుధర్మ
తనయు నుడిగించితి దుర్వృత్తు లగుమత్సుతుల
కును, మిత్తియగుం గోం వగలు మిగులఁగ.
యున్నే. భార. ఉద్యో 2. 82.

సీ. మిత్తి పెన్నిదుర నా మీఱును మరణంబు ...
ఆం. భా. 2. 225.

ఉ. నిన్నిటు పాఱవైచి తగ నిద్దురవోయెదుఁ
బాపఁ డంచు నే, మిన్నక నీక్లనాట యను
మిత్తికి నేఁటికిఁ బోయితిన్ ...
హరి. పూ. 5. 175.

జ. మిత్తికూడు, మిత్తికూళ్లదొంగ, మిత్తిగొంగ, మిత్తిచూలు.

మిత్తి^{2} వి. లతావిశేషము, ఒకజాతితీఁగ.

సీ. శంఖపుష్పికపేరు చను మిత్తి యంచన ...
ఆం. భా. 2. 67.

మిత్తిక. వి. (సం. మృత్తికా) మన్ను.

సీ. మృత్తికాహ్వయము తా మిత్తిక యంచన
మట్టియం చనఁగను మన్ననంగ ...
ఆం. భా. 2. 5.

మిత్తికూడు. వి. ($\sqrt{}$మిత్తి^{1}) ప్రేతల నుద్దేశించి యిచ్చునాహారము; చచ్చినవారి నుద్దేశించి పెట్టెడి యన్నము. (చూ. మిత్తికూళ్లదొంగ.)

మిత్తికూళ్లదొంగ. వి. (మిత్తి^{1} + కూళ్లు + దొంగ) ప్రేతల నుద్దేశించి యిచ్చిన యన్నమును అపహరించువాఁడు.

ఆ. తొత్తు తొత్తె గాని దొరసాని గాఁబోదు,
హత్త దేవుడు దాని కైనగుణము, మిత్తి
కూళ్ల దొఁగ మే లెగ్గ నేర్చునా ..
వేమ. 8. 249.

మిత్తిగొంగ. వి. (మిత్తి¹ + గొంగ) మృత్యుంజయుఁడు, శివుఁడు.

సీ. ముక్కంటి యరపవిమోములవేలుపు మినుసిగ
దయ్యంబు మిత్తిగొంగ ...
ఆ: సం. దేవ. 9.

ఇట్లే మిత్తివేఁటకాఁడు = శివుఁడు.

ఆ దండుతోడఁ గూడి తరలి గొబ్బునఁ దమ,
నేల కరిగి మొదలిప్రోలు సొరక, మిత్తివేఁట
కానితత్తఁడియూర నిం, పెసఁగ నిలచి
ప్రజల నేలుచుండె ....
అచ్చ. రా అయో 115.

మిత్తుచూలు. వి. (మిత్తి¹ + చూలు) కేతుగ్రహము. (శ. ర.)

మిత్తు. విణ. మిక్కుటము, అధికము.

ఉ. కుత్తుక లెత్తి బిట్టులికి క్రుంకురవిం గని
దీనవృత్తితో నొత్తినఖావిదుర్భరవియోగ
భరంబున నొం డొకంటిమో, మత్తమిలం
గను గొనుగ్భాంగయుగంబుల దృష్టిఁ గప్పఁ
బో,మిత్తుగఁ గన్నునీ రొదవి మించిన చీకటి
కంటె మున్నుగన్, కవిక. 4 72.

మిత్తురుఁడు వి (సం. మిత్రం. ప్రా. మిత్త) స్నేహితుఁడు, చెలికాఁడు.

కం. అత్తెఱఁగున సైదోడని. నత్తమిలినఁ జూచి
రాముఁ డలుక నిగుడఁగా, నత్తొలి వేలుపుఁ
గలవల, మిత్తురుఁ డాకొని కడంక
మీఱఁగ బలికెన్.
అచ్చ రా. యు. 219.

(మిత్తుఁడాకొని. శ. ర పా.)

మిత్రఘ్నుఁడు. సం. విణ. (అ అ అ) మిత్త్రద్రోహి.

మిత్రత సం. వి. ఆ. స్త్రీ. మైత్రి, స్నేహము

మిత్రత్వము. సం వి అ. న స్నేహము మైత్రి

మిత్రభేదము సం. వి అ పుం స్నేహము చెడగొట్టుట.

మిత్త్రము. సం. వి. అ న. 1. స్నేహితుఁడు.

మిత్త్రయువు సం విణ (ఉ.) 1 స్నేహము గల మనస్సుగలవాఁడు. 2. స్నేహితు వశము చేసికొనువాఁడు.

వి ఉ పుం. 1. మిత్రుఁడు, స్నేహితుఁడు.

2. లోకయాత్రికుఁడు.

మిత్త్రలాభము. సం. వి అ. పుం స్నేహితులను సంపాదించుట, మైత్త్రికూర్చుట.

మిత్త్రవిందుఁడు సం వి. అ పుం, అగ్ని

మిత్త్రసప్తమి సం. వి ఈ. స్త్రీ. రథసప్తమి, మాఘశుద్ధ సప్తమి

మిత్రావరుణులు. సం. వి అ పుం ద్వి మిత్త్రుఁడును వరుణుఁడును.

మిత్త్రుఁడు. సం. వి. అ. పుం. సూర్యుఁడు న. స్నేహితుఁడు.

ఉ. నీరజమిత్రుఁడేల ధరణీగతుఁ డయ్యెడు
నొక్కొ ... భార 1 22.

చం . ఏ, జనుఁడు విపత్తిసౌఖ్య సదృశక్రియుఁ
డాతఁడు మిత్రుఁడు ..
వేం. పం, నీ. ఆ. 60.

మిథము సం. అవ్య. స్. (ఇది సమాసపూర్వపదముగా నుపయుక్తమగును).

ఉదా: మిథస్సమము మిథోనురాగము

1. పరస్పరము. అన్యోన్యము 2. రహస్యముగా.

మిథిల. సం. వి. ఆ స్త్రీ విదేహదేశపు రాజధానియగు మిథిలానగరము

మిథిలుఁడు సం వి అ పుం ఒకానొకరాజు. విదేహాధిపతి. బ. విదేహదేశపుజనులు

మిథునము సం. వి. అ. న. ఆలుమగలజత, దాంపత్యము. 2. కవలు, యమళులు. 3. మిథునరాశి.

మిథ్య సం. అవ్య. 1. అసత్యమైనది, మోసమైనది; తప్పుడిది.

వ. ... లోకంబులం గృత్యాకృత్యంబులు గల వనుట మిథ్య ..
ప్రబోధ. 2 ఆ, వ 95.

గీ. ... వారి మూఁటిని బద, మద్యయా అని
చెప్పె నమ్రట మిథ్య ...
అప్ప 2 165,

శా. అంతా మిథ్య తలంచి చూచిన నగుం డ
ప్లా వెటింగిన్ సదా, కాంత ల్పుత్రులు వర్థ
మున్ దనువు నిక్కం బంచు మోహార్ణవ,
భ్రాంతిం జెంది చరించు ... కాళ శ. 3.

మిథ్యాచారము, సం. వి. అ. పుం (వైద్యమున) తప్పుగా మం దిచ్చుట, తప్పువైద్యము చేయుట. 2. చెడునడవడి, అయోగ్యమైన నడత.

మిథ్యాచారుఁడు. సం. విశే. (ఆ. అ. ఆ.) 1. తప్పుగా నడచువాఁడు. 2. మోసగాఁడు, వంచనచేయువాఁడు.

మిథ్యాదృష్టి. సం వి. ఇ. స్త్రీ నాస్తికత్వము

మిథ్యానిరసనము. సం. వి. అ. నం. శపథము.

మిథ్యాభియోగము. సం. వి. అ పుం. అసత్యాభియోగము.

మిథ్యాభిశంసనము. సం. వి అ న. లేనినింద, అసత్యాపవాదము.

మిథ్యామతి. సం వి. ఇ స్త్రీ. భ్రాంతి, పొరపాటు.

మిథ్యావచనము. సం. వి. అ. న అసత్యవాక్యము, కల్లమాట.

మిథ్యాసాక్షి సం. వి. న్, పుం. అసత్యపు సాక్ష్యమిచ్చువాఁడు,

మిథ్యోత్తరము. సం వి అ. న అసత్యపు సమాధానము, నిజము చెప్పక తప్పించుకొనుటకు యేదియో తోఁచినది చెప్పుట.

మిథ్యోపచారము సం. వి. అ. పుం అసత్యదయ, మనమున లేకుండగఁ పైకిఁ దెచ్చిపెట్టి కొనినదయ.

మిదిల. వి (సం మిథిలా. ప్రా. మిహిలా) జనకుని రాజధాని, విదేహనగరి.

జ చూ. మిదిలదొర

మిదిలదొర. వి. (మిదిల + దొర) జనకమహారాజు.

కం పతిమోములరక్కసు నిఁక, సదమద మొన
రించి కొలలుసంతసమున న, మ్మిదిలదొర
బోవఁ జేకొని, యొక వెపలో దిటము విడకు
మింతయుఁ దండ్రీ
అచ్యు. రా కిష్కిం. 51.

మిద్దియ(ద్దె)వి (తె మెత్తె) 1. సౌధము, మేడ హర్మ్యము.

చం దళముఁ చాలు మిద్దియలతండము మేలువిచిత్ర
పత్త్రముల్, చెలఁగెడతీఁగ నీరములు
చెందినసౌరును గాక రాజ శాకల విలసిల్లు
నంచుఁ బురకంజము చేరె రమావధూటి
తజ్జలజగృహంబులం దళిమిషంబున లక్కను
ముద్రవెట్టుచున్. కువల. 1. 71.

సీ. హార్మ్యాఖ్య మిద్దె నా నలరు నట్టిక యన.
ఆం. భా. 2. 17.

సీ. డాబా, దద్దళము.

(మాడువుమీఁద చదునుగాపలకలుగప్పి గచ్చు పూసిన కప్పు, అని శ, ర.)

గీ మట్టిమిద్దెలవారికి మరుపనుఁకు, నెలఁతఁబాసిన
వారికి నిదుర చెడియె ..
అము. 4. 127.

సీ. గద్దియ లుయ్యెల ల్మిద్దియల్ మేడలు చప్ప
రంబులు మొగసాల లిండ్లు ...
అచ్చ. రా. యు. 280. సుం 9.

3 తామరపువ్వు లోనగువానిలోని దుద్దు దిమ్మె.

గీ. తమ్మిపూమిద్దెగద్దెపైఁ గమ్మవిల్తు, నిమ్ముగా
నిల్పి యొమ్మెను గొమ్మ లెల్లఁ, గ్రమ్ముకొని
పెక్కులాగుల దొమ్మిగూడి, పూజలొనరించి

యిట్లని పొగడ రవుడు.
నీలా 3 37.

4. ఉంగరము.

(ఉంగరముమీఁది పద్మమువలె చెక్కఁబడిన తద్వ యవవిశేషము అని శ. ర.)

కం. పూస పసిఁడి బిగిచి యష్టమహానాగమ్ము లను
మిద్దియలుగాఁ బ్రవేల్చెన్, మానుగఁ గొందలు
దాల్తురు, వానిఫణామణులరుచులు పట్టుగఁ
బ్రమథుల్. శివ. సా 3.83.

జ. మిద్దెజుట్టు.

మిద్దెజుట్టు. వి. (మిద్దె + జుట్టు) తామరపువ్వు లోని దుద్దువలె నుండుజుట్టు.

సీ. వన్నెలు పింగాణికన్నులు తిలిబొమల్ మిడి
దేగచాఁలు మిద్దెజుట్లు ... ప్రబంధ 132

మినమిన వి. 1. తళతళకాంతి.

సీ. మృదుభుజాయుగళంపు మినమినల్ రాయంచ
తెగలకు రిత్తపంతుగ రచింప ...
చంద్రా. 3 53.

చం. మినమిన లీనుమేను నెఱమించుల కొంచెపు
టంచుఁగమ్మలున్. శుక. 3. 105.

2. మిక్కిలి మెఱయుటయం దగు ననుకరణము.

ద్వి. మినమిన మెఱచుచు మును వెండిపూస,
యును బోలె నుండె నయ్యుర్విచినచోన ..
పండితా. పురా 162 పు.

3. చూచుటయం దగు ననుకరణము

చం అనవుడు నల్ల నవ్వి విభుఁ డానకదుందుభిఁ
జూచి దివ్యమై. తనరినరూపు మాన్పి విది
తంబుగ నప్పుడు చిన్నిబాలుఁడై, మినమినఁ
జూచుకన్నులును మెల్లనియేడ్పును ముద్దు
మోమునొంపును మఱి దీర్ఘబాహుయుగ
మున్ గొమరారఁగఁ దంద్రిముందటన్.
పద్మ. 9. 88.

జ. మినమిననివాఁడు, మినమినమను, మినమిన లాఁడు.

మినమిననివాఁడు వి. (మినమిన + వాఁడు) చక్కనైనున్ననైనవాఁడు, మేదురుఁడు.

గీ మేదురసమాఖ్య యా మినమినివాఁడు ...
ఆం భా 3. 10.

మినమినమను అ. క్రి. (మినమిన + అను తళతళప్రకాశించు

ద్వి అని యెత్తుకొని చంక నలమి ముద్దాడి
మినమినమనుచెక్కు మీటి యాబోటి ...
అ. మ. శ 1. 40 పు. 19 పం.

కం. మినమినమనుపావలు గని, కనలున నిట వింత
పాదుకలు రా నేలా ...
సారంగ 3. 157.

కం అని యా పేరును గడుపున, మినమినమన
మించి రాచమెచ్చులపేరుం, గనఁ దగు
వావురఁ జేర్కొని, మునివనసౌభాగ్యమహిమ
మును గని మఱియున్, కళు. 3 60.

మినమినలాడు. అ. క్రి. (మినమినలు + ఆడు) మినమినమని మెఱయు (శ. ర.).

మిను – మిన్ను. వి. ఆకాశము (హల్లు పర మగునపుడు దీని తుదియుకారము వికల్పముగ లోపించును.)

కం మిను కళ్లము తారలు చి, క్కినగింజలు
పూర్ణతుహినకిరణుఁడు తూర్పె, త్రిన
కొలుచురాసిగా లాం, ఘనము మహించిత
ముద్రచందము దాల్చెన్
వరాహ. 4 148.

మ ... మిన్నన్ని వే. ఘననీలాంగుఁడు గాంచెఁ
జాదపతికౌఘంబున్ మరుత్సృష్టమున్ ...
ఆము. 4. 105.

కం మినుకొలఁకునఁ బూచినచ, క్కనిచెందొవ
యనఁగఁ దనరెఁ గలువలదొర ...
నీలా. 3 9.

సా మిను విఱిగి పైఁబడుట = గొప్పయాపద సంభవించుట

చం. భ్రమ గొనినట్లు మి న్విఱిగి పైఁబడినట్లు
గ్రహంబు సోకినట్లు ... కళాం 4 47

జ. మినుచూలు, మినువిసువు, మినుబావి, మిను
రతనము, మినువాఁక, మినుసికదయ్యము,
మినుసిగదేవర

మినుకు(న్కు). అ క్రి. 1 మినమిన ప్రకాశించు, తళతళ ప్రకాశించు,

సీ. కెమ్మోవి నొక్క జంకించి యుండిర మీఁట
గొనగోరు సోఁకిన మినుకుచెక్కు ...
దశా. 8 145.

2 గొణుఁగుకొను.

ద్వి. పనిచిన నే మైనఁ బని సేయుచుతో, మిని
కితో పిలిచినఁ బని యేమి యనవా .
పండితా. పురా. 154 పొ.

వి. 1, (క. మినుగు) తళతళకాంతి, కాంతి.

కం. కని వలిగనిదొరల దొరల, ననుపమగతి
మదనుఁ డనుప నాలోనాలోఁ, జన నున్న
వారిం గనుఁగొని, మిను కెనయన్ లొగరు
మేన మేనక వలికెన్. చంద్రా 3. 80.

-చం. జాళువా, మినుకుపసిండిమేలిపని ...
ఉ. రా 1. 61. సుద 5. 29.

సీ. ఉడివోనిమిన్కు లీనెడుపేరు లిరుదెస నిరు
దెసఁ గమల బంధురకరంబు ...
వసు 1. 6.

(ఇది మూఁడవ యర్థమునకును నుదాహరణము.)

2. కిరణము

వ. ఇత్తెఱంగున మధ్యాహ్నంబుగా నచ్చటకు
మినుకుఁజేని కొడుకుకడకుం జని నయభయ
రసంబు లొలుకఁ బలుకు రామా. 6 42

సీ. మినుకు తళుకు నిగ్గు మించు కళు కనంగఁ
గిరణనామంబు లై కెరలుచుండు ...
ఆం. భా. 1 82

-చం. మిడిగల వజ్రపున్ రవల మిన్కుల కమ్మలు
జాతి కెంపుఱా, కడియములున్ ...
హంస. 3 4.

3 వాక్కు, పలుకు, వేదవాక్కు.

సీ. ననవిల్తుశాస్త్రంపు మినుకు లావర్తించుచని
వెన్నతోడఁ బెట్టినది మాకు ...
మనుచ. 2 48.

సీ. మినుకు వాగను సూక్తి దనరును . .
ఆం. భా 1. 111.

సీ. మినుకుబల్ జెట్టి సాదనశింక నెవ్వానిలాలిత
రసనవిలాసఘురశి ... విప్ర 1 48.

సీ. మొనలు కైదువవాఁడు మినుకుకై వాఁడుముల్
మెచ్చువాఁడని బీర మెచ్చువాఁడు

అచ్యు. రా. బాల. 1 3
ద్వి. హరిశ్చ. పూ. 751 పం.

చం . . బంగరువీణెయు మిన్కుటందెలున్ ...
సీలా 1. 6.

4. పుస్తె, తాలిబొట్టు.

కం. గురుజను లెఱుఁగక యుండను, వెఱవిఁడి యై
మినుకు గట్టి వెళ్లి చనవుననన్, వరియింపఁ
దగినపురుషుఁడు, పరిణయ మగునేని నదియ
పై కాచ మగున్ .. విజ్ఞా. ఆచా. 101.

ద్వి. కాటిపావని కేల కరుణ నీమీఁద, తేకున్న
నా కిచ్చు లెక్కకుఁ జెల్లు, గై కొందు నిమ్ము
నీకట్టినమినుకు ..
ద్వి. హరిశ్చ. ఉ. 2126 పం.

గీ. మెలత మంగళసూత్రంబు మినుకు దక్క
భాగ 9. 42

5 ఒకవిధమగు బంగారునాణెము.

సీ. మిను కొక్క టిచ్చి పొమ్మనినఁ బోవునొ
పోవఁ డధ్వప్రయాస విహ్వలుఁ డితండు ..
పాండు. 4. 166

శా. .... ఏ, నాఁటన్ మిన్కులు గల్గువారి కగు
జన్మస్థానసౌఖ్యోన్నతుల్ .

గీ. వచ్చుతెరవరు లంచము వంటపనికి, నమ్మ
మెత్తు రటంచు నందములు చూపి, బాళి
పుట్టించుదాని కప్పటికు లెల్ల, నొడబడిక

మీఁదనే మిన్కు లొసఁగి రవుడు.
శుక. 4. 7.

విశే. 1. మినమినకాంతి గలది.

మ. అని వర్ణింపఁగ నంత జానకి వయస్యల్
దత్పుష్పన్ సొమ్ములున్, మినకుంబంగరుఁజల్లు
వ్రాఁతపనుల్ మేలై నవల్వల్ సడల్చి ...
ఉ. రా. 6. 78.

చం. మినుకు టోయాకిపాదుకలు మెట్టి నివాళి
మిటారు లెత్త శో, భనపువితర్దిఁ జెంది మధు
పర్కము నంది వసించు నయ్యెడన్ ...
చం. రా. 3. 123.

సీ. కంటి కిం పగు రేఖ గల్గియుండుటఁ జేసి
మినుకుఁగాటుక కొంత దినుసువచ్చు ....
విజ. వి. 1. 35.

మినుకుఁగొమ్మ - సరస్వతి.

సీ. తారలసౌరులఁ గేరుఁ దరుణిపాదనఖాళి
మినుకుకొమ్మను మీఱు మెలతభుజము ...
అచలా. 2. 41.

(మినుకుకొమ్మ = తళతళకాంతి గలవృక్షశాఖ యని యర్థాంతరము.)

మినుకుఁజేడియ = సరస్వతి.

సీ. శశిరేఖఁ గైకొన్న సౌవర్ణగిరిపోలె మినుకుఁ
జేడియఁ గూడి మెఱయువాని ...

గీ. సచ్చిదానంద కందమై హెచ్చువాని, నలువఁ
బులకితపాథోధి తెలచె నుతుల ....
పాండు. 5. 174.

మినుకుటూర్పులవాఁడు = వేదము నిశ్వాసముగా గలవాఁడు, విష్ణువు.

సీ. మినుకుటూర్పులవాని మిసిమిమేఁతల వాని
మెఱుఁగుఁజామనిచాయ మేనివాని ...
పాండు. 1. 213

వ. మినుకుమినుకను, మినుకుమినుకుమను, మినుకుల మినుక్కు, మినుకురను, మినుకురు, మినుకుల బరణి, మినుకులయిక్క, మినుమినుకను, మినుమినుకుమను, మినుమినుకు, మినుకుమను, మినుమినుక్కు.

మినుకుమినుకను–మినుకుమినుకుమను.

అ. క్రి. (మినుకు + మినుకు + అను) మినుక్కు మినుక్కని మెఱయు.

కం. మినుకుమినుకనెడిమింటన్, బొనపొన నలతెల్ల
మబ్బుపాంటన దిగువా,టున నదె కలదో లేదో,
యనుమాత్రము గాఁగఁ గంటివా నృపతనయా.
సారంగ. 1. 124.

మినుకుమినుకుమను = మినుకుమినుకను.

అ. క్రి. (మినుకు + మినుకు + అను) మినుక్కు మినుక్కుమని మెఱయు.

వ. ... దినాంతంబున మినుకుమినుకుమని మెఱయు ఖద్యోతంబులును ...
భాగ. 10 పూ. 756.

మినుకుమినుక్కు. వి. (√మినుకు) మినమినమను కాంతి.

వ. ... అఖండవిరహచండిమపాండుతరగండంబుల గండమరి నిండుకొనిన కన్నీటిచినుకులు మినుకుమినుక్కున బెళుకుబేడిసలు సుధాకరకాంత ఫలకంబులఁ గ్రిక్కిన చొక్కఁపు ముక్తాఫలంబులపైఁ జలంబులు సూప ....
రా. వి. 4. 26.

మినుకు(క్కు)రను. అ. వి. (మినుక్కురు + అను) తళతళ ప్రకాశించు.

మ. అమృతాంశుండు నిశాపతిం గదిసి శీఘ్రచ్చం
ద్రికాగంధశిల్పముతోఁ బుష్కరశయ్యఁ బాసి
చన వేళాదూతి తత్కాలసంభ్రమ సంశీర్ణత
రోడుహారమణివారం బేర తా నొక్కచో,
గుమిగాఁ బోసెనొ నా మినుక్కురను వేగుంజు
క్కఁ గంటే చెలీ.
వసు. 4. 128.

మినుకు(క్కు)రు. వి (√మినుకు) మెఱయుటయందగుననుకరణము, (చూ. మినుక్కురను.)

మినుకులబరణి. వి. (మినుకులు + బరణి) సూర్యుఁడు.

కం. మినుకుమినుకు మినుమని యొన్, బెనుమినుకుల బరణి దరణి బిట్టూటాడెన్, వననిధులు విరిసెఁ గురిసెన్ గనగనగనమనుచు నిప్పుకలు గుప్పలుగన్, పాండు 5 188

మినుకులయిక్క. వి (మినుకులు + ఇక్క) సూర్యుఁడు.

చ ఆ,మిన్మినుకుఁ యిక్కకుఱ్ఱఁ డెకిమినిఁ గనుంగొని పల్కె నెండయున్ .. అచ్చ రా కిష్కిం. 51

మినుచూలు. వి. (మిను + చూలు) నభస్వంతుఁడు, వాయువు (శ. ర)

మినునిసు(గు)వు వి (మిను + నిసువు) నభస్వంతుఁడు. వాయువు

చం మినునిసువుల్ వడిం దెగడి మీఱడిమావులు లొజ్జ గానిబ,ల్దొనలును దొడ్డసింగిణులు దూకొని వెన్కకు రానిబీరమున్, తొనరఁగ వేల్పుగొంగ తొలుదొట్టియ యింద్రజితుండు అంపిలున్. అచ్చ. రా యు 70

మినుపపోఁక. వి (మినుము + పోఁక) భక్ష్య విశేషము, ఒకవిధమగు పిండివంట.

వ. ... మినుపపోఁకలు మనోహరంబులు గారెలు బూరెలు . . .ఆదిగాఁ గలభక్ష్యంబులు ... హంస 1, 105.

మినుబావి (మిను + బావి) ఆకాశగంగ, సురదీర్ఘిక.

ద్వి. కటిశైల కందరగరిమఁ జెన్నొందెఁ, గుటిల కుంతలనాభి కుచసురాలయము, నందుండి పొక్కిలి యనుమినుబావి, యందు క్రీడకు వచ్చునలనాకభామ, ఖచరమార్గం బనఁ గౌను రాజిల్లె. మృ వి 1 11

మినుమినుక(క్క)ను అ. క్రి. (మినుమినుకు + అను) మినుకుమినుకుమను

కం వెల్లి యగువగలత్రొక్కున, నిల్లిగ్గులు గావ వచ్చుహృదయములోనన్, మల్లామడి యగు మదనుఁడు, మెల్లనఁ గూర్చుండెఁ దాల్మి మినుమినుకనఁగన్ ఉ. హరి 5 168.

కం. చనుఁగవబఁగరుపనఁటుల మినుకుఁవలెఁ గను రుచులు మినుమినుకనఁగన్ ..
సుగ, 3 39

సీ. కను దృష్టి నెయ్యది మినుమినుక్కనుచుండు ఘనత ప్రేక్షించినది గానఁబడఁగ .. పి. శకుం. 1 118.

చం. కలకల నవ్వువక్త్రువమొగంబు దరాలను చేరెఁ డేసిక, న్నులు పిడికింటిలో మినుమినుక్కను కౌనును ముద్దుగారు ప.లు లుఁ జెలి కమ్మచేఁ దళుతళుక్కనుచెక్కులు పట్టెఁడేసి గు,బ్బలుఁ గనుచూపుమేరకు గుభాలను తావులు దీనికే తగున్ కువల 3 52.

మినుమినుకుమను = మినుకుమినుకుమను

అ. క్రి (మినుకుమినుకు + అను) నక్షత్రములు మున్నగునవి స్వల్పకాంతితో మెఱయు

కం చక్కనిప్రకోష్ఠపీడన, మిక్కిలికనువేఁకి నుఱిచె మినుమినుకుమనన్ ... హర. 7. 84.

మినుమినుకుమినుకుమను. అ. క్రి (√మినుకు. ఇట ననుకరణము త్రిరుక్తము) నక్షత్రములు లోనగునవి స్వల్పకాంతితోఁ బ్రకాశించు.

క మినుమినుకుమినుకుమని యొన్, బెనుమినుకుల బరణి ధరణి బిట్టూటాడెన్, వననిధులు విరిసెఁ గురిసెన్, గనగనగనమనుచు నిప్పుకలు గుప్పలుగాన్. పాండు. 5. 188.

మినుమినుక్కు. వి. (√మినుకు) మెఱయుటయందగు ననుకరణము.

సీ. మినుమినుక్కను సీతమేనికాంతిఁ గడాని వలువతళ్కొలయు వల్కలమువాని ... చం. రా. 4 104.

మినుము(ను) వి మాషసస్యము, ఒకవిధమగు పైరు.

(సమాసమున దీనియంతిమాక్షరమునకు పవర్ణాదేశము, ఉదా : మినుపచేను, మినుప పిండి మొ.).

వ. .. కందియందంబును పెసఁసిరియును మినుము నలువును ... భీమ 3 57.

సీ .. మిను మనఁగ మాషము దనర్చు ..
అం. భా 2. 235.

ని ధాన్యవిశేషము, మాషములు, ఉద్దులు.

కం. అనములు గోధూమంబులు, మినుములు సెనగలును బండుమేదిని భూదేవున కిచ్చు నెవ్వఁడతనికి,నవపాయస్వర్గసౌఖ్య మబ్బు మహేంద్రా.
భీమ 5. 67

వ .. పెసలు మిన్ము అన్ము లోనైన ఎంద్రునకు బుట్టె. 1. ణ్ణికి చి. 6 ...
ద. శా. 4. 1584.

సీ చమురు పట్టించి యంగములు మర్దనచేయు మేదించు మేనిపై మినుపపిండి ..
వైజ 2. 51

జ. మినుపపోక.

మినురతనము వి (మిను+రతనము) నభోమణి, సూర్యుఁడు.

గీ. తమ్మిచుట్టము మినురతనమ్ము ప్రొద్దు, వేవెలుంగవ సూర్యుఁడౌ ... అం. భా. 1. 81.

మినువాఁక వి (మిను+వాఁక) ఆకాశగంగ.

సీ మినువాఁక వలగొన్నగొనబులిన్గొప్పుపై గలికి క్రొన్నెలవంక వెలయువాఁడు ...
పె శకుం. 1 13.

మినుసికదయ్యము వి (మిను+సిక+దయ్యము) వ్యోమకేశుఁడు, ఈశ్వరుఁడు.

గీ. తడయఁ బని లేదు మినుసికదయ్య మింక, నెట్టు గావింప మన్నాఁడొ యెవ్వఁ డెఱుఁగు ...
నీలా. 2 69.

సీ. ... మినుసికదయ్యంబు మిత్తిగొంగ, ... ముమ్మొనవాలుదాల్చు నాఁగ భవదాఖ్యలొప్పు నంధకవిపక్ష ... అం. సం దేవ 6.

ఇట్లే : మినుసికదేవర. మొ.

వ . అయ్యా యెన్నఁడు లేని దిట్టు చిన్నబోయినయునికి కేమి హేతువు నాతో సెలవీయ వలయు ననిన మినుసికదేవర యిట్లనియె
మృ. వి 2. 32.

మినుసికగలాఁడు = శివుఁడు

గీ మినుసికగలాఁడు ముక్కంటి యనంగ నిట్లు, యౌగికంబులు భవదాఖ్య లలరుచుండు .
అం భా 1. 97.

మినుసికవాఁడు = శివుఁడు

కం నీతెఱఁగరయఁగ దెమ్మెగ, మేతరివందడపు ఱేఁడు మినుసికవాఁడున్, దాతయు నాతని నాతియు, నేతురె యొక్కించుకైన నిక్కువ మొదవన్. అచ్చ. రా. యు. 527.

మినుసికపలంతి = శివుఁడు

సీ. జక్కులకొలములోఁ జిక్కి రొక్కపుదొర బికిరముల్ గొను మినుసికపలంతి ...
అచ్చ రా. బాల. 68.

మినుసిగదేవర వి. (మిను+సిగ+దేవర) వ్యోమకేశుఁడు, శివుఁడు.

సీ. మెలఁగితి మెకిమీఁద మినుసిగదేవర మామ గుబ్బలిసల్లసీమ లెల్ల ... ఇందు. 2. 50.

ఇట్లే మినుసిగవేల్పు. (శ. ర)

మిన్కుఁగొన వి. (మిన్కు+కొన) వేదాంతము, ఉపనిషత్తు.

సీ. పెనుమిన్కుఁ గొనత్రోవలను మెఱంగెడు ఱేఁడు .. నీలా. 1 77.

మిన్న = మిన్నా. 1 మణి, రత్నము

ఇది సమాసోత్తరపద మగునపుడు చంద్రసింహాది శబ్దములవలె శ్రేష్ఠవాచక మగును

ఉదా : అన్ను మిన్న మొ

సీ. కడలిరాయఁడు మిన్న గల మిన్నగమి డాఁప ఘటియించు బంగారుకణఁజ మనఁగ ...
ఉ. రా. 1. 316.

సీ. తళుకు బంగరు చెఱంగుల యొఱతలపాగ

తలఁకుచో పంచమిన్నల తురాయి ...
దశా 10. 112.

2 (త మిణ్ణాల్) కాంతి.

కం. మిన్నలకుం దెలిజాలీ, మిన్నలకుం దలఁకుఁ
జిలుఁ మేలిమిపలుకుల్, విన్న నగున్ విన్న
నగున్ గ్రొన్నన కుప్పలకు బిగులుకొని మదిఁ
బొంగులున్ కువ. 3. 83

మ. నగలం గూర్చిన కొప్పుతోఁ బసపుమిన్నల్
దోఁచునెమ్మోముతోఁ, గరిమన్ నాగమసాని
ప్రోలు దిరుగంగా జంతులై తూర్యముల్,
మొరయంగా గడు నొప్పె నాకబలి.
వేం. పంచ 4. 370.

గీ. వలిపె చెంగావిపావడ కలసి మెఱయఁ,
గొమరు చివురాకు టెంగపట్టములు పర్వ, చిఱు
దొడల మిన్న లెంతేని చికిలిసేయఁ, దెంవ
లెనసిరి విరులయోవరుల వరుస ...
భోజసుతా 6 37.

3. (త మిణ్ణాల్) ధనము, నాణెము

ఉ. అట్టి మహావిహీనభవ మయ్యును నీలువమాట
వాసియుం, బట్టరికంబుఁ బుణ్యమును సున్నగ
మిన్నలఁ గూడఁబెట్టుచో, గుట్టుదొఱంగుచుం
బడుపుఁగూటికి నోచినవారి జాతినిం, బుట్టి
క్రమక్రమంబునఁ దపోధన యౌవన మావ
హిల్లఁగన్. విప్ర. 3. 13

ద్వి. ఎన్న నేఁటికి లంజ కిలలోనఁ గ్రొత్త, మిన్న
లిచ్చినవాఁడె మీనకేతనుఁడు ...
ద్వి. పరమ. 4. 298. పం.

4. పాంచాలిక, (దంతములు మున్నగువానితో
నిర్మించిన) బొమ్మ.

కం. కన్నె రతనంపుమిన్నా, మిన్నా నడు మనఁటి
యాకు మేకొను వెన్నా, వెన్నా పలుకులు ...
శశా. 7. 1. 214.

5. భూషణము, నగ.

సీ. అడరు భూషణాఖ్యతోడుగు తొడవు మిన్న ...
ఆం. భా. 2. 147.

గీ. నిన్ను వర్ణించు మందుమె యన్నమిన్న ...
హం. 6 113.

సీ. నవసమాగమమునఁ జవులు వక్కాణించి
మించఁ జాలువెలందిమిన్నగములు ...
వసు 6. 72.

విణ. 1. శ్రేష్ఠము, ప్రశస్తము

గీ. మిన్నమిడుఁగులు లై రేఁడు మెఱచుచున్న,
మెఱుఁగు లోకపుట్టలో నున్న నెఱుగ నేను,
పుట్ట గ్రొప్పించి యారెంటిపొడపుఁ గాంచన, కుడిగి
వచ్చితి విస్మయపడి మనమున
భా. ఆర. 2. 179.

సీ. నునువెడందయురంబునను జీవిసరిపెణల్ మిన్న
జన్నిదముతో మేలుగొనఁగ ... దశా. 1. 27.

కం. మిన్నానడు మఱికలువః, మిన్నా నెఱిచూపు
మేలిమిన్నలు వెన్నన్, వెన్నా పలుకులు
చక్రాన్ని, వెన్నా యనటాకుకలిమి వెలఁదికి గనఁ
గన్ ప్రబంధ 300.

2 అధికము

సీ. చిఱునవ్వు నవ్వెనా నెఱచందమామవెన్నెల
కన్న మిన్నవన్నెలు చెలంగు ...
అహల్యా. 1. 34.

ఉ. విండ్లకు మేత్తరంబు ఘనవేణికనుంబొమదోయి
బంగరుఁ, గిండ్లకు మేటిసాటి తులకించుచనుంగవ
లేఁతతమ్మిపూ, దూండ్లకు మిన్న యన్న జిగి
దొల్కెడుచేతులు లోకమందుఁ బూబోండ్లనుఁ
గానమో వినమొ పోలరు తత్సతికాలిగోరునన్.
హంస. 1. 61.

మిన్నందు అ. క్రి. (మిన్ను + అందు) 1. ఆకస
మునంటు, అతిశయించు.

గీ. నేను నీబంటనై యుండ నెఱుఁగనేర, కకట
యెవ్వాఁడు నీకు నెగ్గాచరించె, మిగిలి మిన్నంది
పెనఁగొనుమేఁటి కైన, నాయువును శ్రీయు
నెవ్వాని కవశమయ్యె. హరి. ఉ 8. 41.

కం. నన్నిం తలయించినఖలు, నిమ్నన్ బుజువిధి
వధింతునే యని యార్పుల్, మిన్నందఁగ బుస

కొట్టుచు, నన్నీచుఁడు వాగరు వెడలు నవ్యక్తోక్తిన్. ఆము. 6 26

2 సంతోషముచే నుప్పొంగు.

కం మిన్నంది వేగఁ గైకొని కన్నుల నొత్తుకొని మ్రొక్కి గారవ మెసఁగన్, వెన్నుఁడు రుక్మిణి కొసఁగెను ... పారి. 1. 77.

ఉ నందనుఁ డుద్భవించె ననిన న్విని యెంతయు సంతసించి మిన్నందుచు సూతికాగృహము నందుల కేఁగి తనూజువక్త్ర మానంద మెలర్పఁ జూచి . రుక్మాం. 1 144.

మిన్నందికొండఁదాఁకు = మిక్కిలి యానందించు

గీ. కలదు లే దన నసియాడుకౌనుతీరుఁ, దళుకు మొగమున కెగయు గుబ్బలబెడంగుఁ, జూచి యాతని నిడువాలుచూపు లపుడు, నిండువేడుక మిన్నందికొండఁదాకెఁ.
విజ వి 2. 20.

మిన్నక అవ్య. (యత్నము, కారణము, ప్రయోజనము, ప్రతిక్రియ మున్నగువాని యభావమును దెలుపును.)

1. అప్రయత్నముగ, ప్రయత్నము లేక.

కం శత్రుజనులు చెఱుచుటయును, మిత్త్రులు బ్రతికిచుటయును, మిన్నక యాప,త్పాత్రతయును సంపదయు వి,ధాతృఁడు సంధించుఁజూవెతరితోఁ బురుషున్. భార శాం. 4. 374.

2 కారణములేక, నిష్కారణముగ.

ఉ. పిన్నటనాఁటనుండి నను బెద్దగఁ జూచిన వంశవృద్ధులన్, మిన్నక చంపి చేకొనిన మేదిని నాకిదియేల. జై. భా. 1. 59.

3 నిష్ప్రయోజనముగా. వ్యర్థముగా.

కం మున్నెన్నఁడు నివ్విధ మేఁ, గన్నది గాదమ్ము వెడలె గాండీవములా,వు న్నీభుజముల శక్తియు, మిన్నక పోఁ జిత్రమిది యమిత్త్రధ్వంసీ.
భార ద్రో. 3. 197.

ఉ. ... దీనికిన్, మిత్త్రనిధీ యొడంబడుము మిన్నక సంశయ మంద నేఁటికిన్ ...
భార. సభా. 2. 133.

ఉ మీరును నేవిచారములు మిన్నక చేయక పెంపు మీఱ నా చేరువ రండు ...
హరి. ఉ. 10 123, కాశీ. 4. 50.

4 ఏమియు చేయక, ప్రతిక్రియ లేక.

శా ... సురేంద్ర బాధపడి మీ రిబ్భంగి దుఃఖంపఁగాఁ, గట్టాపో యిటు మిన్న కుండుమనె ..
భీమ 6 61.

కం. ... ఇంతకు మిన్నక యుండుట, పంతముగా దనుచు వీరవర్మనితోడన్, గాంతామణి సంతాపముఁ, గంతుప్రతాపంబు లువియఁగాఁ జెప్పుటయున్. విక్ర 1 140.

5. అనాయాసముగా, సులభముగా.

గీ. ఆలు మగఁడును నొకకుత్తుకైనఁ గాక, యిట్టి ధర్మంబు మిన్నక యేల కలుగు ...
హర. 2. 60.

గీ పూర్వసఖుఁ డైనయాదవ పుంగవుండు, మిమ్ముఁ బొడఁగన్న సిరులెల్ల మిన్న కొసఁగు ... కుచేల. 1. 46.

6 మాటాడక, ప్రతివచనమీయక.

ఉ. మిన్నక చేర వచ్చి యొకమేలపు మైపడి పువ్వుఁబోఁడి క్రొ,గ్గన్నులు మూసెఁ బాణికమలంబుల భూపతి ... నైష 8. 39.

కం అన్నవలామిన్నయు నతఁ, డున్నతెఱఁగు దుశ్శకునము లుడుగక కన నౌ,చున్న తెఱంగును గనియును, మిన్నక చనె దైవగతిఁ గ్రమింపఁగఁ దరమే ... ఉ రా. 6 242

ఉ విన్నన నేఁగుఁదామరల విందుకిలాతపునీడ లెప్పుడున్, వెన్నెలరాచబాలఁ గని వెళ్ళక నీళ్ళ మునింగి యున్నవి, మన్ను లటంచుఁ జెంచెతలు మాటికి నమ్ముల నేసి నాటమిన్, మిన్నక సిగ్గునం గదలి మెల్లనఁ బోవుదు రిండ్లపట్లకున్. యయా. 2. 39

వ. అనిన విని యక్కన్నియ మిన్న కుండె ..
నైష 3. 128.

కం. నీ యిచ్చటయె మిన్నకపో, వోయి మునిప్రవర.
ఆము. 2. 93.

మిన్నతి వి. 1. గౌరవము.

చం. ... జని గూడి యో, మెలఁతుక మూర్తుచేఁ
దగినమిన్నతి గొంట గదమ్మ నేరుపుల్ ...
యయా. 5. 143.

2 ని ప్రగల్భవచనములు, డంబములు.

ఆ. పండువంటివయసు బలుకాఁపురము సేయ, జప
తపంబులకును జాల వేఁడు, మీఁదిదినములనుచు
మిన్నతుల్ పలికెడి, భ్రాంతజనులఁ దగదు
పాటిసేయ. కుచేల. 3. 57

మిన్నము. సం. విణ. (అ. ఆ. అ.) 1. క్రొవ్వినది. 2. జిడ్డైనది, స్నిగ్ధము. 3. ఇష్టముగలది, స్నేహముగలది, స్నిగ్ధము.

మిన్నా = మిన్న. వి. రత్నము.

సీ. మేలైన పూరుమంజి మిన్నాల కుళ్లాయి చాక
చక్యంబుల సందడింప ... భాను. 4. 38

విణ. శ్రేష్ఠము.

శా. ... ఉద్యోగసం, ప్రీతిం జేయుచునుండు
నాశ్రమమునన్ మిన్నాతపం బేర్పడన్ ...
అచలా. 3. 31

శా. ... కెం, పున్నాజెంపుఁదురాయి శ్రేవఁ బవ
డంపున్ వాగెయున్ బన్నుచున్, మిన్నా తేజిని
దెచ్చినన్ విభుఁడు నెమ్మిన్ గాంచి యెక్కెన్
వెసన్ .. ఉ హరిశ్చ. 4 20.

మిన్నీరు. వి (మిన్ను + నీరు) ఆకాశగంగ.

గీ శింసు మిన్నీటఁ దడియఁగ శింశుమార, చక్ర
గతుఁ డైన ధృవుపెంపు సన్నుతింపు ...
కకు. 3 5.

మిన్ను — మిను. వి. దా. అనా. ఆకాశము.
(ఇది ఉవర్ణాంత మయ్యును ఏకవచనార్థమునఁ బెక్కుప్రయోగములందుఁ గానవచ్చుచున్నది.)

గీ ఆమరు లమృతాంబునిధిలోని యమృతరసము,
వెండిచేరులఁ బటికంపుఁగుండ కట్టి, చేఁదు కొని
యెదరో నాఁగ శీతరోచి, మెఱుఁగు మెయి
తోన యల్లిన మిన్ను వ్రాఁకె ...
పారి. 2. 63

కం. వే మింటిదాఁకఁ జెరిఁగిన, డిమసమున వతల
మునకు డిగఁబడి చనివన్, భూమి గలయంత
దిరిగినఁ, దా మును పెట్టనిదికి ద్రదనకేలబ్బున్.
ఏక్ర. 2. 182

శా. దానత్యాగపతత్త్రిమై తొలుపతత్త్రిం బంబు
ధార న్సదా, సానన్, దత్త్రిసతకీర్తిహంసి చను
మింటన్ ... ఆము. 2. 43.

కం మిన్నున కూరక యెగయదు, తన్న సమర్థుండు
గాఁడు తల్పగతుం డీ, చిన్నికుమారుఁడు దే
రేవిన్ననుపుగ నెగసె దీనివిధ మెట్టిదియో.
భాగ. 10 పూ. 253.

ఉ. మేడ్పడి రాజ్యగర్వమున మీఁదు తలంపవు
గాక చిప్పలుం, గాడ్పులుఁ గూడినట్టు మును
ఘుస్మరు చేతుల శంఖశార్ఙ్గముల్, వీడ్పడి
మ్రోయ డాయఁ బదివేవురుతోదుల సింహనాద
ముల్, తోడ్పడవే రసాతలము దూఱియు
మిన్నులమీఁదఁ బాఱియున్ ..
ఉ. హరి. 4. 198

సీ మిన్నులపైఁ బాఱుచున్నయే టిలఁ దెచ్చి
వారాశి నించె భగీరథుండు ...
కు సం. 1. 52.

ద్వి. చెన్ను మించిన మంచిచెఱకుతోఁటలును
మిన్నులతో రాయుమేటికోటలును ...
ద్వి. హరిశ్చ. పూ. 106 పం.

సా. మింటికి నేలకు సూత్రపట్టు = మిక్కిలి దుష్కరమగు పనులు జేయు.

సీ. కొలిచి మింటికి నేలకును సూత్రపట్టంగ నే నేర్తు
మఱియును నేనె నేర్తు .. విప్ర. 4. 28

మిన్నుదన్ను = సంతోషముచే నుప్పొంగు.

చం. నరులకు గుండెగూడు దిగె నాగకులంబులు
నిద్రవోయె ని, ర్జరులును మిన్నుదన్నిరి ధరా
మరకోటియుఁ దృప్తిఁ బొందె. ...
కాశ. 2. 61.

మిన్నుదాఁకు = సంతోషముచే నుప్పొంగు

కం చనుదెంచి వేఁడుము వరం, బని పలికిన మిన్ను
దాఁకి సాష్టాంగముగా, వినతి యొనరించి .
హరి. పూ. 4. 90.
హరి. ఉ. 10. 12.

జ. మింటిముక్కిడవరు, మింటికాఁపరులు, మింటి కాఁపురంబులవారు, మింటితెరువరి, మింటి మానికము, మింటిమ్రాను, మింటిసికవేల్పు, మిన్నందు, మిన్నీరు, మిన్నుకొలఁకు, మిన్ను మానికము, మిన్నుముట్టు, మిన్నులువడ్డచోటు, మిన్నువాఁక. మిన్నువాఁకతాలుపు, మిన్ను వ్రేయు, మిన్నెక్కు, మిన్నేఱు, మిన్వాఁక.

మిన్నుకొల(ను)ఁకు. వి. (మిన్ను + కొలఁకు) సురదీర్ఘిక, ఆకాశగంగ.

ఉ వెన్నునిమించుఁ గాలిబోటవ్రేలికిఁ గూతురు
వేల్పుటాటకున్, మిన్నుకొలంకు పంటచెలి
నిద్దపుఁబయ్యెద పాలవెల్లికిన్, మన్ననయన్ను
నైతపసి మంతనపుందెర యైనతొయ్యలిన్.
రామా. 5. 19.

మిన్నుమానికము వి (మిన్ను + మానికము) నభోమణి, సూర్యుఁడు.

చం. ... మిన్నుమానికపు వంగడపుందొరలెన్నఁ
డేనిఁ బాలుల యెడ వల్గబోదురె యెఱుంగమి
నైన బెడంగుడాల్గనీ ..
అచ్చ. రా. బాల. 205

మిన్ను(లు)ముట్టు అ క్రి. (మిన్ను + ముట్టు)

1. అతిశయించు.

2 ఆకాశమునంటు, సంతోషముతో నుప్పొంగు.

మ అసకృత్తేజము మిన్నుముట్టి రిపుభార్యానేత్ర
నీలోత్పల, ప్రసవంబుల్ వలఁగించి యాశ్రిత
ముఖాబ్జశ్రేణికిన్ సంతసం, బెసఁగం జేసి విరోధి
గర్వతమసం బింకించి దీపించుఁగో, బసవక్ష్మా
విభుతమ్మయ ప్రభు ప్రతాప ద్వాదశాత్మ
ప్రభల్ వి. పు. 1. 70

(ఇది రెండర్థములకు నుదాహరణము.)

చ . ఁనభాగధేయ మహిమంబునమిన్నులుముట్టి
పమ్ము ధ. న్యుని నతనిన్ భజించి నదియున్
వినయంబున నోరమైచనన్ ...
వసు. 2. 109.

మిన్నులవడ్డచోటు వి (మిన్నులు + పడ్డచోటు) ఆకాశము వాలినచోటు, భూమియు నాకాశము గలిసినట్లు కనుపడుచోటు, అతిదూరప్రదేశము

చం కరినిభయానతో నిదె పాకాలెద మిన్నులు
వడ్డచోటికిన్ .. కాశీ. 2. 156.

గీ. ... దైవంబ కినుక నిట్లు, పాఱవైచితె
మిన్నులు వడ్డచోట ... మనుచ. 2 17.

మిన్నువాఁక — మిన్వాఁక, వి. (మిన్ను + వాఁక) ఆకాశగంగ, స్వర్ణది.

ఆ వెన్నునడుగుపాప మిన్నువాఁక ...
ఆం. సం. దేవ. 33.

మిన్నువాఁకతాలుపు వి (మిన్నువాఁక + తాలుపు) గంగాధరుఁడు, ఈశ్వరుఁడు

సీ వలిమలల్లుడు మిన్నువాఁక తాలుపు కొండ
వీటిజంగము గుజ్జువేల్పుతండ్రి ...
ఆం. సం. దేవ. 6

మిన్నువ్రేయు అ క్రి. (మిన్ను + వ్రేయు) బయలప్పళించు

చం. కరముఁ బ్రియంబునన్ దనయుఁ గాఁగిటఁ
జేర్చి త్రిలోకరాజ్యవి, స్ఫురణము నాకుఁ
దక్కెనని పొంగి దశాస్యుఁడు మిన్ను
వ్రేయుచున్ నిర్వ. 6 145.

మిన్నెక్కు. అ. క్రి. (మిన్ను + ఎక్కు) ఆకాశము నంటు

కం. ఇక్కరణి జోదు లేర్పడి పెక్కడలం బోరఁ
బెరుఁగు పెనుచివ్వలు మి, న్నెక్కి కలహాశి
కన్నులఁ దెక్కొట్టిన విడక కలవుదీర
న్నెక్కెన్. రామా. 8. 3.

మిన్నేఱు. వి. పొ. (మిన్ను + ఏఱు) ఆకాశగంగ.

సీ ఈ నగాగ్రంబున నీవ గాఁడినయంత శిలనైన

మిన్నేఱు సెలవకున్నె ... ఉ హరి 2. 161.

ఉ కైటభదైత్యవైరి పదకంజమునం దుదయంబు నొందె మి, న్నేటికి భూతధాత్రికిని నెంతయు వచ్చినతోడఁబుట్టువై ... భీమ 1. 30.

సీ. మిన్నేటిజలము సుమ్మీ త్రొలంకెడు నని డాకేత మణికమండలు నొసంగి ... పారి. 5. 86.

మిన్వాఁక = మిన్నువాఁక (మిను + వాఁక) ఆకాశగంగ

సీ దట్టంపుమిన్వాఁక తరఁగచాల్పునఁ దేలు తెలిపుల్గు బురదగోతులకుఁ జనునె ...
నీలా 2. 96.

మిమ్మటము. విశే. మిక్కుటము, ముమ్మరము.

ఉ మిమ్మట మైనవాఁడిఁ బవిమిత్రము లై వెలుఁగొందుసీనఖా, గ్రమ్ములకున్ మృదుప్రకృతి గల్గుట క్రొత్త ... పాండు. 5. 278.

కం ..భావజునిప్రోపు మిమ్మట మయ్యెన్ .
దశకు 3 95.
ఉదయనోదయము. 1 112.

మిరాశి వి (హిం. మీరాస్. క. మిరాసి. త. మిరాసు) 1. పారంపర్యముగా వచ్చు సొత్తు, హక్కు (శ. ర. బ్రౌ.).

2. వంశపారంపర్యముగా వచ్చు గ్రామోద్యోగము.

(వ్యవ) మాయూరిమిరాసి కలుగొట్లవారిది

జ మిరాసిదారు.

మిరాసిదారు విశే. (√మిరాసి) వంశపారంపర్యముగా వచ్చు గ్రామోద్యోగము గలవాఁడు.

సీ. కాసరవూడి మిరాసిదారుల వెళ్ల గొట్టి. కొంపలఁ బసుల్ గట్టినావు ...
చంద్ర. వి 1 32.

మిరి(రె)యము.. వి. (సం. మరీచమ్. ప్రా. మిరిఅం త. మిరియం.)

1 మరీచము, ఒకవిధ మగు సంబారువస్తువు.

కం. అంటెదవు గాక నముఁ జెం, తం జేరఁగనీక యెంత తఱిగిన మిరియా,లం బొన్నల సరి పోవే, అంతెతనములఁ బుఁ గొమిరెలన్ గెలువ వశే. ఉ హరి. 1. 75.

సీ మిరియంబుతోఁ గూడ మేళవించినతేనెఁ దోఁచు ఫలెడ్యాలు దోఁచి తోఁచి ..

గీ వలచి భుజియించి రొగిఁ బిండివంటకములు.
నైష. 6. 120

మ. పునుఁగుం దావినవోదనంబు మిరియంపుం బొళ్లతో ... ఆహారం బిడున్ సీతునన్.
ఆము. 1. 82.

ఆ మిరెపుగింజ చూడ మీఁద నల్లగ నుండుఁ, గొఱికి చూడ లోనఁ జుఱుకుమనును, సజ్జనులగువారిసారె మిట్టుల నుండు ...
వేమ. 1. 152

2 మరీచలత, మిరియపుఁదీఁగె.

ష. ... మిరియపుఁబొదలతుదలన్ బొనంగు లనంగలతాకుడుంగములతో ...
ఉ. రా. 6. 24.

జ. మిరియాలపేరు, మిరెపకాంద్ర, మిరెపకాయ.

మిరియాలపేరు. వి. (మిరియాలు + పేరు) మిరియములవంటి బంగరుగుండ్లతో నేర్పఱచిన హారము, ఆభరణవిశేషము.

(వ్యవ.) ఆమె కంటె చెఱిపించి మిరియాలపేరు చేయించికొనినది.

మిరెపకాంద్ర. వి. (మిరెము + కాంద్ర) కంటక వృక్షవిశేషము, ఒకవిధమగు ముండ్ల చెట్టు (శ. ర).

(వ్యవ.) ఎఱ్ఱ మిరపకాయకంటె పచ్చ మిరెప కాయకుఁ గార మెక్కువ.

మిఱిమిడి. వి దురవలోకప్రభ, చూడ శక్యము గాని వెలుఁగు

సీ తగు దురవలోకప్రభ మిఱిమిడి యన ...
ఆం. భా. 1, 82.

మిఱు¹ = మిట్టు. వి. ఉన్నతభూమి, మెట్ట.

కం పాటిగ మిఱుఁ బల్లిం జేర్పా సేమియు
లేక కానఁబడి నీలీలా. పేటిక నిండంగా నిడు,
కాటుకయుం బోలె నై జగంబులఁ దమమున్
పి. శకుం. 3 150.

మిఱు² విశే. చలించునది.

(మిఱుమిట్లు కలది యని క ర దీనియామ్రేడిత రూపము మిఱుమిఱు.)

కం ఘుఱుగఱులు వలుదమీసలు, చిఱుదోఁ
కయుఁ బసిఁడి మొడలు సిరి గలవాడలున్, నెఱి
మొగము నొక్కకొమ్మును, మిఱిచూపులుఁ
గలిగి విభుఁడు మీనంబయ్యెన్
భాగ 8. 717

చూ. మిఱుమిఱు

మిఱుమి(ర్మి)ట్లు (ట్టులు) వి. వి (మిట్లు + మిట్లు) 1. కన్నులు మిక్కిలి చలించుటలు.

సీ ఉఱుముచుఁ దళతళ మెఱచుచందంబున
గర్జతో మిఱుమిట్లు కడలఁ దోఁప ..
భోజరా 4 287.

2 మెఱవు మున్నగువానిం జూచుటచేఁ గలుగు దృష్టిచలనము. (చూ మిఱుమిట్లుగొను)

మిఱుమి(ర్మి)ట్లుగొను. అ క్రి. (మిఱుమిట్లు + కొను) మెఱుపు మున్నగునధిక తేజస్సును జూచుటచే దృష్టి మిక్కిలి చెదరు, కన్నులు చీకట్లు క్రమ్ము.

కం మెఱసి యుదయించుగ్రహముల, తఱచు
ప్రభలఁ బ్రేణి సేసి దశదిశలం గ్రిక్కిఱిసి
వెడల నావిండ్లన్, మెఱుఁగులు నృపతనయు
దృష్టి మిఱుమిట్లుగొనన్.
భార. విరా. 4. 114

గీ మిక్కుటంబుగ దృష్టి మిర్మిట్లుగొనఁగఁ, జెదల
వెలుఁగొందు దివ్యతేజంబు చూచి ...
భాగ. 10. ఉ 1306

ఉ. చంచలనేత్ర పోవునెడ సన్నపుఁ బయ్యెద
కొంగు జాఱఁ గాంచుటె గాని చన్నుఁ
గవ కేవలఁ బ్రోవులు గట్టియున్న క్రొమ్మిం
చుం నాదుచూడ్కి మిఱుమిట్లుగొనం గన రాక
పోయె రాజ. చ. 3 38.

వ ... అవు డవ్వీరభద్రతేజోవిశేషంబును గనుఁ
గొనఁ గన్నులు మిఱుమిట్లుగొన వెఱచఱచి
యెలుంగు డించి తొలంగితి ... భీమ 6. 60

గీ. కనులు చెదరంగఁ జీకట్లు గ్రమ్మె ననుట, కలరు
మిఱుమిట్లు గొనె నన నద్రినిలయ ...
ఆం భా 3. 109.

మిఱుమి (ర్మి) ట్లు (ట్టులు) గొలుపు (ల్పు) స. క్రి (√మిఱుమిట్లుగొను) దృష్టిని చెదరఁజేయు.

సీ. మెఱుఁగులు చూడ్కుల మిఱుమిట్లుగొలుపం
గఁ జేకతారుల బయల్ చిమ్మువారు ...
కళా. 8 41

సీ కమ్మ దీసినలీలఁ గనుపట్టునెమ్మోని మిసమిసల్
గడు మిఱుమిట్లుగొలుప ...
సారంగ. 2. 42.

ఉ మిక్కిలి తేఱిచూడ మిఱుమిట్టులుగొల్పుఁ
జరించునప్పు డమ్మక్క దళుక్కనన్ మెఱసిన
ట్లగు . . విజ. వి 3. 14.

సీ. మించి దృష్టికి మిఱుమిట్లుగొల్పెడి నిది తెలియఁ
గారు మెఱుంగుఁ దీఁగె యేమొ ...
ఉ. రా 4. 189.

చం. .... చన్నులజిగి రేఁగి చూపఱకనుంగవకున్
మిఱుమిట్లుగొల్పఁగన్ ...
దశా. 2. 317

సీ. బెరసి మొగిళ్లు నెత్తురువాన గురిసెను మెఱుఁ
గులు దెసల మిర్మిట్లుగొలిపె ...
భాగ 3. 604.

గీ. కఱకుటడిదంపు బెడిదంపు మెఱుఁగుగములు,
మిగులఁ జూపఱచూడ్కి మిర్మిట్లుగొలుపఁ,
బొసఁగఁ బదినూర్లతత్తడుల్ పూనినట్టి,
పసిఁడితేరెక్కి పోరికి బయలువెడలె.
అచ్చ. రా. యు 184.

మిఱుమిట్లువోవు అ క్రి (మిఱుమిట్లు + పోవు) మిఱుమిట్లుగొను.

సీ మెఱుఁగులఁ గన్నులు మిరుమిట్లువోవఁగ .
కు స 1.

ద్వి మిఱుమిట్లువోవఁ మీఱక సందు, పటపట కండసీ వుదవఁగనీక .
ప. ఉత్త. ద్వా. 6. పా

మిఱుమిఱు వి (√మిఱు²) మిక్కిలి చంచలమైనది, మిగుల చలించునది. (మిక్కిలి మిఱుమిట్లు గలది అని శ ర)

కం దట్టపు దురుమును మీఁదికి, మిట్టించిన చన్నుఁగవయు మిఱుమిఱుచూడ్కుల్, నట్టాడు నడుముఁ దేసెయి, లుట్టెడు మోవియును మనము మూరింపంగన్ భాగ 9 608.

మిఱ్ఱు = మిఱు¹ వి దే అనా మిట్ట, ఉన్నత భూమి

కం పెనుమిఱ్ఱది పల్లంబిది, యనకుండఁగ నోలమును బయలు నొక్కటిగాఁ గనువిచ్చుటయును మోడ్పుటయును సరిగాఁ దమము పర్వె నుర్విం దోడ్తోన్ భార విరా 2 321

ఉ పల్లము మిఱ్ఱు వేఱుపఱుపన్ వెఱ వేదెడు నట్లుగాఁ దమం, బెల్లెడ నిండఁ బర్వుటయు ...
దశకు. 9. 3

సీ. ... అన్నరాధముండు

గీ వేగ వఱ్ఱోడి యెల్లను వెడలి మిఱుత, నొక వనస్పతి జొంప మై యున్న దానిఁ, జెంది ...
భార శాం. 3. 307.

కం ముసివసి నవ్వులు నవ్వుచు, మిసిమింతుఁడు గాక యొక్క మిఱుత నిలిచి య, క్కుసుమశరవైరుఁడు తపసులు, కసమసఁ దనుఁ బట్టుకొనఁగఁ గడఁగినఁ బెలుచన్. హరి 5. 57

కం. గుఱ్ఱముఁ గొనిపో బుద్ధుల, కుఱ్ఱఁడ మీతాత యొద్దకున్, సీతంద్రుల్, వెఱ్ఱులు నీ కైరదెయీ, మిఱ్ఱున గంగాజలంబు మెలఁగ శుభమగున్ భాగ 9 215.

గీ. మెట్ట యన మిఱ్ఱు నాఁగఁ దోఁచు నున్నతనామంబు .. ఆం భా. 1 158.

జ మిట్టమిఱ్ఱు

మిలసము న- వి అ న 1. కలియుం, సమావేశమగుట

మిలమిల వి. *1* వృక్షవస్తువుల మెరలుట, మెఱుఁగుట, మొ. వానియం దగుస్ఫూర్తి కనుకరణము

సీ. తళతళందెంచలో మిలమిల మెరసెడు కర పడంబుల నవరత్నములను . .
భా. ద్రో. 556.

వ. పుట్టపట్టుల గొట్టి గడ్డుచీమల బారు జాముల మిలమిల మెరయుచెదలు . ప్ర ధ 158

వ .. చాపకట్టువడిన ఘోట కంబుల క్రింద మిలమిల మెఱఁగెడు రావుతులను ..
ఉ హరి 3 27.

2. తళతళ మెఱయుటయం దగునను కరణము

చం. మిలమిలమంచు మించు చలిమించుల ముద్దుల చందమామకాఁ, తులఁ దులఁదూఁగు .
శ్రీ ం . 254.

3 తళతళ కాంతి.

(దీనికి కర్మధారయమునందు నిగాగమము)

సీ మిసిమి గుల్కు మెఱుంగు మిలమిలల్ చెక్కులఁ గాశ్మీర పత్త్రభంగముల మనిచి ...
చంద్రా. 6 124.

వ ... మీ మొగంబుల మిలమిలలు గిలుబాడ వచ్చెఁ జుమీ వెన్నెల బచ్చుముచ్చు .
వసు 4 23

వ మిలమిలని జిలుఁగు వలిపెంపు వలువల తెరల యొడల వెలువడి ... భీమ 1 117.

కం. మిలమిలని ప్రొద్దుపొడుపున, ధళధళమను మెఱుఁగు దిగ్వితానము నిండెన్ ...
భాగ 10 ఉ. 1002. హంస, 4 221.

జ మిలమిలన, మిలమిలమను, మిలమిలలాడు.

మిలమిలన. వి. (√మిలమిల) మిలమిలమను కాంతి విశేషము

కం. తళతళమను మల్లికలం, గలకల నిడి తమ్మి
పూలఁ గలకల నగుచున్, మిలమిల నై తళ
తళ నై, కలగలమాన్నమ్మ నిడిరి కలగలలల
నల్. బహు. 4. 19.

మిలమిలమను అ క్రి. (మిలమిల+అను) మిల
మిలలాడు, మిలమిలప్రకాశించు

వ ... హరివాణంబుల మిలమిలమను ధవళకల
మాన్నంబులు గిన్నియల నించి ...
వరాహ. 4 155

మిలమిలలాడు అ క్రి. (మిలమిలలు+ఆడు) తళ
తళ ప్రకాశించు.

చం మిలమిలలాడుచుం దవిలి మింట వెలింగెడు
చుక్కలన్నియున్, జలజల రాలఁ దన్ను
దునో ... అచ్చ. రా సుం 22.

మిళిందము. సం. వి అ పుం. తుమ్మెద, భ్ర
మరము

మిళితము. సం. విశే. (అ. ఆ. అ.) 1. కలిసినది,
కూడినది.

మిల్లి. వి. (క మిల్లి) అల్పకంబి, చిన్నగరిటె.

గీ. మిల్లి యన నల్పకంబి, యౌ మిహిరభూష ...
అ భా 2 243

మిళిగె వి. (క. మిళి) కొరడా, చేలుకోల, కళ

ద్వి కల్ల గుఱ్ఱమునకుఁ గంకటిం బట్టి, ముల్లును
మిళిగెయు మోపుట గాక, యుత్తమాశ్వములు
వాగెత్తిన రౌతు. చిత్తానఁ గలయట్లు చెలరేఁగి
దాఁటు. ప్రభు. 3 92. పా. 20 పం.

మివులు — మిగులు. (దీనితుమున్నాద్యర్థక రూపము
క్రి విశే. గా ప్రయోగింపఁబడి యెక్కువగా,
అత్యంతము అనునర్థములనిచ్చును.)

చం తివిరి త్రియామకు న్నొగను దిద్దుకొనంగఁ
బురోదశాళి దా, గవిసెన వెల్వరించుమణి
కల్పితదర్పణమో యనంగఁ గై, రవకుల
బంధుమండలము రాజిలె నోలిని నూలీయమాన
మై, మివులఁ గళంకలక్ష్యతఁ దమీప్రతిబింబము
నంత నేర్పడన్. ప్రభా. 4. 122

ఆ. మొగిలుద్రిప్పు సూటిముద్దులపట్టి దా, నదిగి
నేలకాన్పు వసి వచ్చు, చెలిమిఁ దెలిపి
యాపెతఁమానికము రాగ, పుల కొసంగుటయు
మివులఁ జెలఁగి. అచ్చ. రా. సుం 178.

మిశి. సం. వి ఇ. స్త్రీ. 1. పెద్దసదాప (వృ.వి.)
2 జటామాంసి (వృ వి).

మిశ్రకము సం. విశే (అ ఆ అ) 1 కలసి
నది సంకరమైనది

వి అ. న 1 ఉప్పునేల (ఊసరక్షేత్రము)
మొ. నుండి తీయఁబడినయుప్పు 2 ఇంద్రో
ద్యానము, నందనవనము

మిశ్రజము. సం వి అ పుం కంచరగాడిద.

మిశ్రణము సం వి అ న. 1. కలుపుట.
2. (గణిత) మొత్తము చేయుట, కూడిక

మిశ్రము సం. విశే. (అ. ఆ అ) కలిసినది.

వి అ పుం 1 ఒకజాతి యేనుఁగు.

2. కృత్తికావిశాఖా నక్షత్రములగుంపు.

న 1. మూలకభేదము, ఒకజాతి ముల్లంగి.
2. ఊసరలవణము.

మిశ్రవర్ణము. సం. విశే. (అ. ఆ. అ) మిశ్ర
మైనరంగుగలది.

వి. అ. న కృష్ణాగురువు.

మిశ్రశబ్దము. సం. వి. అ. పుం. కంచరగాడిద.

మిశ్రితము సం. విశే. (అ. ఆ. ఆ.) 1. కలుపఁ
బడినది 2 చేర్పఁబడినది. 3. గౌరవార్హమైనది,
పూజ్యమైనది.

మిశ్రుఁడు. సం వి. అ. పుం. 1. గౌరవార్హుఁడు,
పూజ్యుఁడు.

(ఇది గొప్పవారలయొక్కయుఁ బండితుల
యొక్కయుఁ బేరుతర్వాతఁ జేర్పఁబడును.)

ఉదా : వసిష్ఠమిశ్రుఁడు, మండనమిశ్రుఁడు, మొ

మిశ్రేయ సం వి ఆ స్త్రీ సదాప (వృవి.)

మిషము సం. వి అ పుం స్పర్ధ, విరోధము,
చలము

వ వ్యాజము, సాకు, నెపము   నైష. 1. 56.

మిష్టము సం. విణ (అ ఆ అ.) 1. మధురము. 2 తడిసినది, చెమ్మగిల్లినది

వి అ పుం మాధుర్యము

మిష్టాన్నము సం. వి అ న తియ్యనియన్నము, రుచిగలపదార్థము

మిస వి. కాంతివిశేషము, ఒకవిధ మగుకాంతి (దీని యామ్రేడిత రూపము మిసమిస)

కం చన్నులపస యటు మీఁదట, గన్నులపస ముద్దుగుల్కఁగల ముఖమున మేల్, క్రొన్నెల మిస జిగిబిగివగ, చిన్నెలమఱి చూచి వలచుఁ జిత్తజుఁ డయినన్   హంస 2. 98

ఱ మిసమిస, మిసమిసమను.

మిసమిస. వి (మిస + మిస) 1. అధికకాంతి, విశేషకాంతి

సీ కమ్మఁ దీసినలీలఁ గనుపట్టునెమ్మోని మిసమిసల్ గడు మిరుమిట్లు గొలుప ... సాంగ 2. 42.

సీ. వినుమానికముచాలు గొనఁ జాలుతనడాలు వలదెస మిసమిసల్ గలయ వెలయ ...   సమీర 3 98

సీ. ధగధగత్ప్రజ్వలత్పటుతటిల్లతికాళి మిసమిసల్ మెఱసి యాకసము నిండ ... శుక. 1 187.

2 మెఱయుట యందలి యనుకరణము

కం. .. కోమలతనువుల్, మిసమిస మెఱవఁగ వేశ్యావిసరము ...   భాగ 10. ఉ. 636.

వ . మిసమిస మెఱయుసస్యంబు లాస్యంబులం జర్వించి గర్వించి అంకెలు వేయుజింకలును. ...   చిత్ర. భా. 3. 135

(కర్మధారయమునందు నిగాగమము.)

లయవిభాతి మిసమిసనిచన్నుగవపసకు వెస మాఁగ్మసలపసమకళికల్ చిదుమ నెసఁగుతటి శాఖా, విసరములు గ్రమ్మఁ గరబిసనటనఁ ద్రోచి ...   రా. వి 3 107.

వ ... విలసితగ్రైవేయక ముక్తాఫల హారనిచయంబుల కిమ్మైన చూపక మిసమిసవిపస గల మెఱుంగులు గిఱికొన ...   భాగ 10 ఉ 821.

మిసమిసమను. అ క్రి (మిసమిస + అను) మిసమిస ప్రకాశించు

సీ గిఱికొన్న పల్లజుంజులు వెడ్రుకలవాఁడు మిసమిసమను మిట్టనొసలివాఁడు ....   వరాహ 2. 45.

కం మిసమిసమనుసిరు లెసఁగెడి, కిసలయవిసరము హసించు కేలన్ సకియ, య్యసమశరుఁ గన్న గన్నసామికి, గుసుమములసరమ్ము లలితఁ గూర్చి యంతన్.   ముకుంద. 3 244.

ద్వి మిసమిసమను వీఁకి మెఱుఁగుఁ జెందొవలు గసిమసఁగెడు వైరికరటి తుండముతె   ద్వి హరిశ్చ పూ. 1103. పం

మిసి^{1} వి కాంతివిశేషము.

(దీని యామ్రేడితరూపము మిసిమిసి)

గీ. ఇట్టిపస మిసిజిగి బిగి యీవిధంబు, ప్రణుతి సేయంగఁ దరమె యాబ్రహ్మకైన ...   హంస. 1. 85.

ఱ మిసిమి, మిసిమిసి.

మిసి^{2} వి మత్స్యవిశేషము.

సీ. మిసి కల్లరుజు తేలుమీను ... హంస 4. 187.

మిసి సం. వి ఇ. స్త్రీ 1. సదాప (వృ. వి.) 2. జటామాంసి (వృ. వి.).

మిసిమి. వి. (మిసి^{1}) 1. కాంతివిశేషము, లావణ్యము

మ. నవలావణ్యరసంబు పళ్లెంములోనం బోసి యగ్రంబునన్, భవదీయాస్య మొనర్చి యార్చి పిదపం బ్రాలేయరుఙ్మండలం,బు వినిర్మించె విరించి యచ్చిలుము వోఁ బూఁబోఁడి యాచిహ్నమం, బువులం దాతఁడు చేఁదొలంచుమిసిమిన్ బుట్టెన్ సరోజాతముల్.   నైష. 8. 193.

గీ పసిఁడిగట్టున కొకవింతమిసిమి నించి, నెఱసెఁ
గసపాపి మనుపలి తెలుపయొండ ..
పారి. 4 43.

సీ మెఱసి నిల్కడచూపు మెఱుపులో యొఱపు
బిత్తరుపు లోతరము నిద్రాపసిండి, పసిమిలో
మిసిమి నిబ్బరపు సంపఁగిపూతావిలో తావి ...
ఘటికా. 2 87

2 నవనీతము, వెన్న.

సీ పాలమున్నీటిలో పలిమీఁది మీఁగడ మిసిమి
జడ్డునఁ జేసి మేను వడసి. భాగ. 3 268.

సీ మినుకు టాక్కులవాని మిసిమిమేఁతలవాని
మెఱుఁగుజామనిచాయమేనివాని ...
పాండు 1. 213.

గీ మిసిమి గలపుల్ల పెరుఁగుతో మిళిత మైన యావ
పచ్చళ్లు చవిచూచి రాదఁమున ...
నైష. 6. 130.

3 భాగ్యము, సంపద.

సీ గుట్టు పోనిచ్చినఁ గిట్టుఁ జెడ్డటీకంబు దుర్వృత్తి
యపరుఁడైనఁ దొలఁగు మిసిమి ...
రామలిం. 48.

4 (హిం. మిస్సి) పండ్లకప్పు.

(అంధకార వర్ణనము)

సీ బ్రహ్మరై యుదయించి భానుఁడు లయ
మొందఁ జెదసినచతురబ్ధినీర మనఁగ, సమయంపు
యవనుఁడు జాబిల్లి కుపహార మొసఁగఁ దెచ్చిన
చెక్కుమిసిమి యనఁగ చంద్రా. 5 49.

(వ్రాఁత ప్రతిపా. మిసిరి. ముద్రిపా.

విశే. 1 లావణ్యముగలది, తళతళలాడునది

సీ ఒసపరి మిసిమి నెన్నొసలిపసల్ గాంచ మొలక
క్రొన్నెల జనుల్ మ్రొక్క నయ్యె
దశా. 8. 151.

కం ఊరుముల మణిహారంబులు, కరములఁ గట
కాంగుళీయకప్రముఖములున్, శిరమున మిసి
మికుళాయుల, ధరియించి చెలంగి రఖిలతరు
చరముఖ్యుల్ ఉ రా 5 270

కం. తనుఁ దునుమఁ దలఁచుతఱిఁ, గినిసిన్నను
మున్నె యతఁడు మిసిమికటారిన్, బసిమి
ఒలి యొసఁగె సాహస మెనయం దల
మొత్తి బాస యిచ్చెర ననుచున్ శుక 2 77.

2. స్నిగ్ధము, నున్ననిది

గీ. దండజము కాణమునఁ జేర్చుదండెయును బ,
సిండిబురుసా మిసిమిగవిసెన సరలుచు, నిద్ద
పువిపంచియును నిల్వుటద్ద మమరఁ, బడ
కయిలు సొచ్చె నప్పు డప్పుడమిఁ జేను.
రా. వి. 5. 86

గీ. చిక్కన మిసిమి మిహి జిడ్డు జీకుసు జిగట, ...
అన, స్నిగ్ధనామములు చెలఁగును . .
ఆం భా. 2. 252.

మిసిమింతుఁడు. విశే. శ్రమనొందినవాఁడు, అలసినవాఁడు.

గీ. ... శిఖండి పటుమార్గణంబులఁ గడఁగి
యేయ, నతఁడు మిసిమింతుఁడును గామి కల్గ
నవ్వి, పలపెఁ దనయమ్ము లతనిపై ఫల్గు
నుఁడు .. భార భీష్మ 3 398.

కం. అంతఁ దెలిసి యసురద్విషుఁ, డెంతయు రభ
సమున శత్రు నెదిరి కదిసి దు, ర్దాంతగతి
బ్రేయఁగా మిసి, మింతుఁడు గాఁ గాతఁడొక
సమిద్ధపు శక్తిన్. హరి. ఉ 1 130.

సీ మిసిమింతుఁడును గాక పసియించుఁ గుత్తుక
బంటినీరము బుండువటి చలిని....
పాండు 2 29, భీమ 1 110.

మిసిమింతురాలు విశే. శ్రమనొందినది, అలసినది.

ఉ చక్కనివారిలోన నెఱజాణలలో విటరాజ
కోటిలోఁ, జక్కనివారిలోఁ గడుఁ బ్రసిద్ధి
వహించిన నీవు ప్రాణము, దక్కినచోట నీ
మనసు ధైర్యమున మిసిమింతురాలు గా,
నక్కట పుష్పసాయక మహాకరినాత్మలువో
మృగేక్షణల్. హార. 3. 85

గీ లోలలోచన మిసిమింతురాలు గాక, వహ్ని

కీలలలో నిట్లు వన్నె చెడక, యున్న దిది చా-
చిత్ర మోహనో తలంప, వినియుఁ గనియు
నెఱుంగ మివ్విధము నెచట.
హరిశ్చ. 5 140.

మిసిమిసి¹. వి. (మిసి¹ + మిసి¹) అధికకాంతి

ద్వి. బిట్టుదాఁటుచు బిగిబిగి నేసరించు, పుట్టచెం
డ్లారితిఁ బొదలుదుప్పులును, మిసిమిసిలంపులు
మేసి తాఁ గ్రొవ్వి, దుముకులువాఱి గంతులు
గొనుతేళ్లు. నవ 146 పా. 26 పం.

మిసిమిసి² వి. మేఁక చేయుధ్వని కనుకరణము.

వ. .. అయ్యజవల్లభుండు సురతసంతంత్రుఁడై
మిసిమిసి యనుశబ్దంబు సేయుచుఁ దచ్ఛాగి
వెంటం జని .. భాగ [illegible]

మిసుకు(గు). అ. క్రి. (క. మిసుకు) 1 కదలు, చలించు.

గీ. అకట యేమందు చల్లియిల్లాలికైన, నెడ
గలదు గాని వానిలో నడచుదాని, కుబుసు
పోకకు నేని వేఱొక్క దారి, మిసుకఁ గూడదు
మేరకు మేరగాదు. కువల 4 183.

గీ. ఎన్నివిధముల మాటాడ కున్నయట్టి, గట్టి
పూనిక నీయందుఁ గలిగెనేని దాని కొక
యుక్తి మునుమున్నె తలఁచినాఁడ, మిసుగ
వచ్చునె విటశిఖాకుసుమ మెచట.
నిరం. 3.17

2 వడఁకుఁ, భయపడు.

గీ. .. ఒకరి కొకటి, యొసఁగఁ బొసఁగునో
మిసుక రాదో పరులకుఁ, బుట్టినిచ్చటె నత్తయి
ల్లెట్టు లగును .. పాంచాలీ 5. 52.

మిహి. విశే. 1. ప్రశస్తము, చొక్కము

సీ. మిహిపసిండిపరుంజు మొహదా కెలంకులరావు
గుజ్జరినేఁతకేవడంబు ... మనుచ. 4 28.

కం. నునుగఱులు తళుకుమీసలు, మినుమినుకను
కన్నుదోయి మిహికుందనపుం, దనువుం గల
యొకమీనము .... దశా 1. 131.

ఉ. ఈ మధురాధరంబుజిగి యీవిగిఱోరపుఁ జన్ను
దోయితీ. రీమురిపంపుతేనగవు లీమిహి బంగరు

దోయితీ రీమురిపంపుతేనగవు లీమిహి బంగరు
రంగొంగుమేను ... [illegible]. 2. 48

2. స్నిగ్ధము, నున్ననిది

గీ. చిక్కనై మిమి మిహి జిడ్డు జిగురు జిగట
.. అన, స్నిగ్ధనామములు చెలఁగును ..
ఆ. భా. 2. 252.

3 క్రొత్త, నూతనము,

గీ. క్రొత్తమిహి హొంప మునఁగ మీఱును
నవంబు ... ఆం. భా. [illegible]

మిహిమల = మేరుపర్వతము.

క. తుహినాంశుని గెల్చెద నని, మిహిరోదరి లోక
ములు ద్రిమ్మించి రయమునన్, బహుయోజన
ములపొడవగు, మిహిమలతుదిఁ జేరి విశ్ర
మించిన యంతన్ ఉ. రా 4. 46

మిహిక సం. వి. ఆ. స్త్రీ. మంచు, హిమము.

మిహిరము. సం. వి. అ. పుం. జిల్లేడుచెట్టు, అర్క వృక్షము

2 జలము, నీరు (కే ని.)

మిహిరాణుఁడు. సం. వి. అ పుం. శివుఁడు. (త్రి ని.).

మిహిరుఁడు సం వి. అ. పుం. 1. సూర్యుఁడు 2. చంద్రుఁడు. 3 వాయువు. 4. వృద్ధుఁడు. 5. మేఘుఁడు

మీ

మీ¹. స. నీశబ్దబహువచన రూపము. (చూ. నీ)

కం. మాయందు లేనిగుణములు, మీయనురాగ
మునఁ జేసి మిగిలివెలింగెన్ భార. ఆర. 1.3.

మీ². విశే. (తె. మీ. క. మే.) వృత్తియందు మీఁదిశబ్దమునఁ దొలియచ్చుమీఁదివర్ణములు లోపింపఁగా మిగిలినరూపము.

(దీనికిఁ బరుషవర్ణము పరమగునపుడు నుగాగమం బగు.)

ఉదా: మీఁగడ, మీఁగాలు, మీఁజేయి మొ.

మీఁగండ్లమేకము. వి. (మీఁదు + కన్నులు + మేకము) శరభము, ఊర్ధ్వలోచనము. (శ. ర.)

మీగడ = మీవడ. వి. (మీఁదు + కడ. త. మీక్కడై, మిఁగడ) కాఁగిన పాలమీఁదితెట్టు.

మండము ; పెరుఁగుమీఁదితెట్టు, మస్తువు.

సీ. తొలఁకి మింటికిఁ బొంగుదుగ్ధపాథోరాశికెర
డులమీఁది మీఁగడల మెఱుఁగు ...
మనుచ. 5. 38.

సీ. కనరు వోకుండఁ గాఁచినయానవాలతోఁ గడి
నేయ వచ్చుమీఁగడలతోడ ...
పి. శకుం. 1. 135.

సీ. మీఁగడ యంచున మీఱు మండాభిధ ...
ఆం. భా. 2. 256.

చం. ... పేరినమీఁగడతో మనఁబులన్, పసిఁగొనఁ
జేయువాహారిపులమ్క్యయణీవధిపిండ ఖండ
ముల్, మెసవిరి కంఠదఘ్నముగ ...
నైష. 6. 129.

సీ. నేరంబు లోమెడునియతికానికి గట్టిమీఁగడ
కానుక గాఁగ నిచ్చు ... శుక. 2. 557.

మీఁగడతెర. వి. (మీఁగడ + తెర) భక్ష్యవిశేషము.

వ. ... పొంగలి పులియోగిరము దధ్యోదనంబు
తిరువీసంబు పరమాన్నం బావవాలు జున్నులు
మీఁగడతెరలు నవనీతంపుఘుటికలు ..
ప్రబంధ. 112.

మీఁగాలు. వి. పౌ. (మీఁదు + కాలు) పాదోపరిభాగము.

మ. ... ఆ, హరి(శ్రీ)పాదతలంబుఁ దూఱుకొని
యయ్యస్త్రంబు మీఁగాలని, ష్ఠురవేగంబుననుచ్చి
పోయె ... భార. మౌ. 83.

మ. ... అంగదము లై మీఱెడు తెల్లచాలు గమి
లోనన్ గొమ్మమీఁగాళ్లు చూచి మదిన్
జూడఁగ వీనిసాటి గలదే చెప్పంగ నెచ్చోఁ
గనన్ ... యయా. 4. 50

గీ. కచ్ఛపంబులఁ బోలి మీఁగాళ్లు దనరు ...
ప్ర. భా. 2. 86. ఆం. భా. 2. 135.

మీఁజే(జె)యి. వి. (మీఁదు + చేయి) చేతిపై భాగము.

సీ. మీఁజేయి నాఁగను మీఱుఁ గరోపరి
భాగంబు ... ఆం. భా. 2. 139.

మీఁటగు. అ. క్రి. (మీఁటు + అగు) ఒప్పు.

చం. ధర యనుకొల్మిలో మొలచుతామరపూవనఁ
గోట మీఁటగున్ ... పాండు. 1. 106.

కం. ఈలీలఁ బురములోపల, మేలౌ ప్రాయంపు
రూపు మీఁటగువారిం, జాలి భయలజ్జ
లన్నియుఁ దూలి చనన్ వెన్నుఁ బఱచి
తొలఁగక కలయున్. హంస. 1. 221.

మీఁటు. స. క్రి. (క. మీంటు, త. మిట్టు) ఇది సానుస్వార మని చి. ని. నిరనుస్వార మని శ. ర. నిరనుస్వార మనుటకు మనుచ 2. 70. ఆము. 2. 54. బహు. 3. 68. వసు. 2. 156. నిర్ధారకములున్నను. భార. ఉద్యో. 4. 407. ను బట్టియు. కన్నడమునుబట్టియు సానుస్వారముగా గ్రహింపఁబడినది.)

1. వీణె మొ. వాయించు, మ్రోగించు.

ఉ. ... సురాంగన లాడఁ గిన్నరుల్, కిన్నరమీఁటఁ
పాడఁ దిలకించుచు నిఱ్యోడ కేలరాఁ డోకో...
వసు. 5. 58.

చం. విపంచి మీఁటగతి మ్రోసి యళుల్ వెడలెం
గొలంకులన్ .... మనుచ. 3. 60.

చం. నఖరాంకురమ్ముల నయమ్మున దంత్రులు
మీఁటి గాన మిం పొనరఁగఁ జేయువాణి ప్రతి
భోన్నతుఁ జేయుతఁ గృష్ణరాయనిన్ ...
పారి. 1. 5

2. ఎగజిమ్ము.

ఉ. ఆతతలీలఁ గోమలనవాంశుకపాళి మహాంధ
కారసం, ఘాతము మీఁటి నద్భుతముగా
శశలాంఛనుఁడభ్రవీథికిన్ ... భీమ. 2. 59.

రగడ. తెఱవ యొచటనుండి పాఱుతెంచి తెంచితే
సరాలు, మెఱుఁగుబోఁడి చెక్కు చెమటచిటు
మీఁటుమిగులఁ జాలు ... వరాహ. ౩. 92.

ఉ. పోటున బంతి మీఁటుగతి భూవరుఁ డంప్రిన
ఖాంచలంబులన్, మీఁటిన గట్టు బిట్టెగసి
మేదిని వ్రాలు ఘనస్వనంబునన్, హాటకశైల
కూటకటకాళిఁ బ్రతిధ్వని బర్వె ...
వసు 2. 166, మనుచ ౪ 28

౩. త్రోయు, తట్టు, వ్రేలితోఁగొట్టు

కం. ఏటు వడి ధర్మ మనుబరి, దాఁటిననామనసు
లోని దర్పము వెడలన్, మీఁటి కరాంజలి మణి
మయ, కోటీరాగ్రమునఁ బెట్టికొని యిట్లంటిన్.
వరాహ 7. 86.

మత్తకోకిల. మేటివెల్లు దగన్ త్రికూటము మీఁదఁ
జూడుము దృశ్యమున్, దాఁటి మాయను
మాటిమాటికిఁ దాల్మిచే నటు మీఁటుచున్.
సీతారా. 1. 156.

సీ. చల్లి నమ్మఁగఁ బోవుసతులకొంగులు వట్టి
మెఱుఁగుచెక్కిళ్లను మీఁటిమీఁటి ..
భాగ. 10. 692.

సీ. పడకటింటికిఁ జెలుల్ ప్రార్థించి యనుపుచోఁ
దలుపు మీఁటితిఁ జూమీ తతనితంబ ....
శుక. 3 500.

ద్వి. శిశువులు వాపోవఁ జెక్కిలి మీఁటి, విశదాత్మ
పాలు ద్రావించుచందమున ...
ద్వి హరిశ్చ. ఉ. 196 పం.

ఉ .. అ, ప్పాటలగంధి వేదననెపం బిడి యేడ్చెఁ
గలస్వనంబుతో, మీఁటిన విచ్చు గుబ్బచనుగుబ్బల
నశ్రులు చిందువందగన్ ... మనుచ 2. 70.

4. పోఁగొట్టు, తేలికగాఁ బోఁగొట్టు

సీ. ... తులువలబలు క్రొవ్వు దొలఁగ మీఁటె.
సీతా. 1. 12.

సీ. మిత్రాధికారంబు మీఁటి వేయఁగ వచ్చు
మహితోపకారంబు మఱవ వచ్చు ...
రామలిం 7.

5 ఏయు, (బాణాములను) ప్రయోగించు.

ఉ. ... మరుండును జిల్కతత్తళా, మీఁదఁ జివు
క్కునం బడి తమిన్ మగతుమ్మెదనారి సింగిణిం,
బాదుకొనంగఁ జేసి యొకపారియ మీఁటెను
బువ్వుఁదూపులన్. మధుసేనము 1 145.

2. పెఱుకు, ఊడదీయు.

ఉ ఎవ్వఁ డొకో లయాంతకుని నేనని మార్కొని
కోఱ మీఁటె వాఁ, డెవ్వఁ డొకో పురాంతకుని
యొక్కుడుకన్నరకాలఁ దన్నె.
భా రా ఆర 1 158.

7 (తేలు) కుట్టు

కం. దరఁ దేలు మీఁట కున్నను, గర మసదుగ
తెక్కు గొనరు గదరా ... సుమతి. 31.

కం తే లనుచు బిగియఁ బట్టిన, మే తెఱుఁగునె
మీఁటుగాక ..(శ. ర.)

8 తీసివేయు, పోఁగొట్టు.

సీ. కర్ణాభరణహల్లకము వోవ మీఁటెదుతెఱఁగున
గొబ్బున దీపమార్చి ... విక్ర. 8 96

మ పొలయుం గాడ్పు ఉదజ్మహాలయవదంభో
జాతవత్తుస్తుల,స్వైలఘుప్రసజ్మకరందబిందువుల ...
తాపత్రయి మీఁటి ... ఆము. 1. 73.

9 విడుచు, త్యజించు.

గీ. వీని వెడలఁగ ద్రోయుఁడీ వీటికోట, దాఁటు
నందాక ననుమాట నోట నుండ, నీటు వో
మీఁటి గరువంబు మాటి యిటకుఁ, బెద్దపర్వున
వచ్చితి బెదరు పుట్టి కువల. 4. 71

విజ. (వీణ. మొ వానిని) మీఁటుట

శా గౌరా రాగము బాపురే యెదుగు తాయం
బుల్ బక్తి స్థాయిసం, చారిప్రాపులు తెస్స
కంపితము మైచా గోహా మే లమ్మయ,
య్యారే మీఁటు... వాల్మీ. 3. 139.

సీ. మేటిమై మజ్జారె మీఁటు వహించె నింపయ్యో
నయ్యారె కంపితంబు ... సమీ. 6. 213

శా గౌరా మీఁటు బళిరె కంపిత మహో యాందో

శితస్ఫూర్తి . చంద్ర. 1 127.

2 ఎదురుపాటు. (ఉద్రేకము అని శ. ర.

కం మీఁటు గలరాజాధికుల, నాఁటికి వేవుర వధింతు నరుశరములు నో, నాఁటి పదవైచునంతకు. భా. ఉద్యో 4. 407.

3 సొగసు

సీ మీఁటేరుపడ మంచికోశేరు వెట్టినమునుపు చూపట్టెడు ముక్కుచెక్కు . వాల్మీ 3 119

చం చూ, చెద విపు డన్నియున్ నృపతిచెంతఁ జెలి యనుమాట మీఁటుగన్ ... కకు. 3. 143

సీ మేలైన మజ్జారె మీఁటు మీఁటు వహించె నిం పద్యో నయ్యారె కంపితంబు . . సమీర 6 213

సీ. కోటగోడల నైన మీఁటుగా నెగఁ బ్రాఁకి దాట నేరనిదేఁటి తలిరుఁబోఁడి .

హంస. 1. 102. (ఇట వాక్యాలంకారము.) హంస. 1. 193.

4 మల్లవిద్యావిశేషము.

క. ఇది మెన యిది వఱు కిది పో, టిది మి టిది చూ టిది దుము కిదె యిదె యని శా, రుదిరి వడి పండ్లు గీఁటుచు, సదమదముగఁ గాలుఁ గేలు జంటఁ బెవంగన్. ప్రబంధ 786

విశే. 1 శ్రేష్ఠము.

శా. వీట న్మీఁ టగుజోటు లేటివందన్ వేమాఱు క్రీడింప . . వసు. 1 111.

ఉ. పాటలగంధి నీపెదవి పై కొనునాపలు మోపఁ గాఁజుమీ, మీఁటమృతంబుకంటె . .

బహు. 3. 68 ద్వి పరమ. 7. 531 పం

2, పెద్దది, గొప్పది.

ఉ. మీఁ టగుమీల నెల్ల మును మ్రింగి క్రమంబున నానె నెండ పై, న్నీటికవెంటఁదోఁచు .

బొమ్మడాయ డా, తూ్కటకులంపులే జెన బకోట కులం బజల హ్రదంబులన్ ఆము 2. 54

5 అందమైనది, ఒప్పైనది

చ ... సిజసంభవుండు పురసారసగేహినికిన్ ...విఁచున, చ్చెరు వగుసీలపుంగుళుపు జెక్కన మేలిసి ... ముద్దుటుం, గరిమన మింటితో నొఁ యికన్ గనుపట్టెడు గోపురస్ఫురద్గురుతర ...తకుంభరుచి గుంభితసాలము వీట మీఁటు గన్ చంద్రా 1 8.

6 (తత్కాలమునకు) ఉచితము, తగినది.

వ . రెండు తెఱంగుల వాయనుం బోరాడు వేడుకల మీఁటగుమాటల సందడించుచున్న సమయంబున . . . భాగ 8 331.

జ మీఁటగు, మీఁటుకొను, మీఁటుమిగులు

మీఁటుకొను స. క్రి. (√మీఁటు) చిమ్ము, విక్షేపించు

సీ కొనగోళ్ల నుదుట గ్రమ్మిన చెంజెమట మాటిమాటికిఁ దిగిచి పో మీఁటికొనుచు . . . వైజ 1. 131.

మీఁటుమిగులు అ. క్రి (మీఁటు + మిగులు) మిక్కుటమగు, అధికమగు, అతిశయించు

గీ ... తురంగమేధమఖసహస్రములఁ గల్గు కమ్మనిహవ్యతతులు, మీఁటుమిగులంగ మెసఁగినవోటనుండి . . . వరాహ 12. 61.

గీ అపదృశం బగు తనగతి నొసలఁ గన్న, గలుగు నంతటిబలు వేఁటకానిసార, మేయముల కైనఁ బ్రట్టిక మీఁటుమిగిలి, చనదె యూఘోంఘూదార మనఁగ నపుడు. వరాహ. 12 31.

మీఁదఁజూచు = గర్వించు, ఔద్ధత్యమునొందు.

కం సిరి పెంపునఁ గడు నొప్పెదు, సురనాయక యిప్పుడు మీఁదఁ జూచెదు . . . భార. శాం. 4. 435.

మీఁదమీఁద = ఉత్తరోత్తరమున, ఒకదాని వెంట నొకటిగా.

ఆ. మీఁదమీఁద సుఖనిమిత్తంబు లొదవుచో, నడుమఁ జెందు నిజజనంబుపీడ . . కళా. 5. 32.

మీఁదవచ్చు = దండెత్తు, యుద్ధమునకు వచ్చు

సీ తనమీఁద వచ్చినఘను లగుదొరలను నూటికై
నొక్కని గీటడంచి , రంగా. 1. 112

జ. మీఁగండ్లమెకము, మీఁగడ, మీఁగడతెర, మీఁగాలు, మీఁజేయి, మీఁదిమిక్కిలి, మీఁదిసాకిరి, మీఁదుమిగులు

మీఁదికిమీఁద = వెంటనే, శీఘ్రముగ

ఉ ఆయవనీసురచయం బురుసత్త్వుల నుగ్రులన్
మహాకాయులఁ దగ్గణాధిపులఁ గాంచుచు
మీఁదికిమీఁద జీవముల్ వోయిరి . . .
కు సం 2 201

మీఁదిసాకిరి వి (మీఁదు + సాకిరి) ఉత్తరసాక్షి. (శ ర)

మీఁది(దు)మిక్కిలి విశే (√మీఁదు) పలు పెచ్చు అధికము.

కం. వను విడిచినఁ గొంపోయినఁ బనికొదవలు లేమి
సరియె పత్త్రిక చేఁ జిక్కినయది నీ వింక
సీఁగి, తిన నొచ్చుట మీఁదిమిక్కిలి వివేకింపన్.
ప్రభా 3 145.

కం అలుఁగులపోకడలను మైయలయికలును
మీఁదుమిక్కిలైకడు లోనై, బలములు తమ
తమబాహా బలములు నటఁ బనికి రాక భయ
విహ్వలులై. విజ. వి 3 156.

మీఁదు. వి దే (త. మీదు) 1. ఉపరిభాగము, పై.

కం. మోఁదు మెడ ద్రొక్కు నెక్కును, మీఁదికి
నెగయించు పంచు మెయి సారించున్ . .
ఉ హరి 6 103.

ఉ మేరుమహామహీధరము మీఁదికి వందఱుఁ
బోయి యెక్కియన్ . భార. ఆది. 2 9.

చం . . కలమము లుండు . . . దృష్ణ లోఁ,
దలకొన వంగి మున్ జలము ద్రావెడు క్రిందటి
వేళ్ల మీఁదటన్, నిలిపి మరంద మానుకరణిన్
నికటోపవనానిలాహతిన్. ఆము 1. 67.

2. అంతస్తు, మేడపై భాగము, నిలువు.

ఉ మేడలమీఁదు లెక్కి యలమేనకఁ గ్రేశి
యొనర్చు ప్రాయపుం, బేడియ లబ్బురంబయిన
చెంగలువల్ తగఁ జల్లి రందఱున్
యయా. 4 153.

3 ఉత్తరకాలము

సీ పైతృకం బగుటకు . ధర్మజుఁ డిప్పుడు
దాల్చిన నాతనితనయుండు మఱి దానిఁ
దాల్చు మీఁద . భార ఆది 6 127.

చం. . . . ఏటికిఁ దత్తరపాటు మీఁది చే,
టెఱుఁగవు నీవివేక మిపు డెక్కడఁ
బోయె . సారంగ 2. 14.

చం. తలకొని యున్నతొంటిసుకృతంబు కతంబున
వచ్చి మీఁదటన్, గలిగెడు శోకనంబులకుఁ
గారణమై . . . విక్ర 4. 5.

మ అనుచున్ దెప్పలు తేలవైచుచు విశుష్య
త్కంఠరయై రుక్మిణీతనయా మీఁదట నైన
నీవ పతివై తద్ధర్మ మీడేర్పుమీ . . .
ప్రభా. 5. 6.

(ఇట నుత్తరజన్మ మని భావము)

4 ఉత్తరకాలఫలము, ఉదర్కము.

గీ కురుకుమారులు దమయంతఁ గుడిచి క్రొవ్వి,
మీఁ దెఱుంగరు మా కేమి మేలు కాక, నాలు
కలు గోయు నర్జునావలము దఱిసి, యొక గొనం
గని సంతృప్తి యొసఁగ మెసఁగు
భార. ఉద్యో. 4 12.

కం పోఁ దడవు లేదొ క్రమ్మఱ, రాఁ దడ వది
లేదొ యీసురభి యడకించెన్, మీఁ దెఱుఁగ
నైతి వటమట, నీఁదించి యథేచ్ఛఁ జనియె
నిం కేమందున్. భోజ రా 6. 57.

5. దేవతాదులకై నియమించిన మడుపు.

గీ. కాటికేనికి మీఁదుగాఁ గట్టియున్న, గట్టి వర
హాని వరహాని గాఁగఁ జూడ, కాడఁబోఁ గూడ
కొక్క మాటాడకుండ, గుండనికి రంగుబంగారు
గోరుసేసె. శుక. 3. 50.

6. తృతీయార్థక ప్రత్యయము, కరణార్థకము

గీ. తడవులకుఁ గల్గె మనుజయూథప్రచండ, పలల
పారణతద్రక్తపానకేళి, లాలానామోద మీసు
మాళంబుమీఁద, వరుస నందఱు గతులు
వైవఁ డింక. కువల 2 102.

ఉ. లేవడిమీఁద బాలిసులు లేనికతంబున నూఁతకుండి
నన్, బోవమి నప్పుసప్పులకుఁ బోవుట వేలుగఁ
దోఁచె నేమొకో. శుక 2 375.

7. పంచమ్యర్థకప్రత్యయము, కంటె

ద్వి కావున నేనును గౌరీశుమీఁద, దైవంబు లేఁడని
తల యుచ్చి వదయు, దు . . .
పండితా. వాద 241.

8 సప్తమ్యర్థకము, ఎడల.

గీ బాలుఁ డితండు మీమీఁద భక్తి గలఁడెఁ,
చెయునా వీఁడు సులభుఁడై చెప్పినట్లు . .
కాశీ. 4. 16.

సీ . విహితసదాచార విధులమీఁది, శ్రద్ధమతి
యనంగఁ బ్రస్తుతి కెక్కును . . .
కళా. 5. 146.

గీ. తపసిడెందంబు వెన్నచందమునఁ గరఁగెఁ, గల
యికలమీఁదితిమురునఁ దొలఁగుచుండఁ, జిత్తజుని
సేన లెంగోలు చేసినట్లు, కులుకుఁ బలుకులఁ
జిలుకలకొలికి పలికె. విప్ర. 3. 87.

9 వశము, ఆధీనత.

కం కాపురుషులమీఁద నిడకు కావ్యోత్కరంబుల్ . . .
ఆము 4. 214.

10 పయి, పైకి,

ద్వి ఇచ్చలో భరతేశుఁ డిట రాముమీఁద, వచ్చు
చున్నాఁ డని వడి నిశ్చయించి . . .
రం రా అయో. 1:9 పా. 16 పం.

విశ 1. పైది, మీఁద నున్నది.

శా. . . . పాలిండ్లపై నూత్నమ,ర్యాదన్ జెందు
కరంబు క్రిందగుటమీఁదై నాఁటం బుంట
వేల్,గాదే రాజ్యము గిజ్యమున్ సతతమే
కాయంబు నాపాయమే. భాగ. 8 592

సీ. విరించి మెప్పించి సప్తమునులకంటె మీఁదై
యొప్పు ననుపమానసుస్థిరజ్యోతిరాత్మకస్ఫురిత
పదవి, వడసె . . హరి. పూ 1. 57.

2 అధికుఁడు, గొప్పవాఁడు

ఉ ఒప్పిద మైనసీకరుణ నున్నతుఁ డై మఱి
మీఁదుగాఁ బగఁ, బిప్పిళితాళి యేఁచు . . .
ఉ. రా 2. 176.

వ. అని మనసిజుండు మీఁదు లేక పలికిన విని రతి
పరమేశ్వరుమాహాత్మ్యంబుఁ దలంచి వెఱచియు
నిట్లనియె . . . కు. సం 4 427.

మీఁదుగట్టు — దేవతాదులకు సమర్పించుటకై సిద్ధ
పఱచి యుంచు

ఆ తనకు మీఁదుగట్టి తగ నియ్యఁ బాఱినాఁ
డనుమ నీకపాణి యాసనేసె . 6 341.

మీఁదుగా — గుండా, ద్వారమున.

వ. అందుండి ప్రభాసతీర్థంబుమీఁదుగాఁ జని
కాశీ. 3. 111.

మీఁదుపోవు — దేవతాదులకై కట్టియుండు ముడుపు
సాగు

గీ. వేళ గాకున్నఁ గడపనివేలుపులకుఁ, మీఁదుపో
కున్నఁ గడపని మిన్న కెట్లు,గడపె నింటింట
నీకాశికాపురంబునఁ, బుణ్యగేహిని యిది మహా
ద్భుతము గాదె కాశీ. 7 129.

మీఁదులుచూచు = సిగ్గు మొ వానిచే ఆకసమువై
చూచు.

సీ. తిరిగి చూచినయంత నాద్రిమ్మరీఁడు, సిగ్గు
మొక్కటి యేనియుఁ జిక్క నీక,మ్రింగి
మీఁదులు సూచుచు మృదులఫణితిఁ, బిలిచి యి
ట్లను శరదిందుబింబముఖిని. పాండు 4 171.

మీఁ(దులె)దెత్తు = దేవతాదులకు సమర్పించుటకై
నియమించి యుంచు.

సీ. తొలుచూలుకాన్పట దురుసొనె ప్రసవార్తి
యిలువేల్పులకును మీఁదెత్తి రారె .
ఇందు 3.

సీ శుద్ధవేళ సుఖప్రసూతి గావలెనంచు నిలువేలు
పులకు మీఁదు లెత్తరమ్మ . కువల 2 26.

సీ కొడుకుగుఱ్ఱఁడు చన్నుఁ గుడవక ట్లుంట విచా
రించి మేదరిసానియపుడు,.. ఇలువేలుపులకు
మీ దెత్తియునుం గవ్వములు గట్టియును భక్తి
పూర్వకముగ పండ. 1 129

వాడుకలోని ప్రయోగ విశేషములు

1 వాడు జీవనమునకై దేశము మీఁద పడెను

2 ఆ తప్పు నామీఁద పడెను

3 ఈ కవి రాజుమీఁద రెండు పద్యములు చెప్పెను.

4 నేను నా పనిమీఁదనే యున్నాను

5 ఈ మందు నెమ్మదిమీఁద పనిచేయును.

6 ఈ సంవత్సరము పొగాకుమీఁద హెచ్చు పన్ను వేసిరి

7 మాటమీఁద మాటవచ్చి యీవిషయము చెప్పివేసితిని.

8 నీ మీఁద నాకు కోపమా ?

9 వానిపని గడియంలమీఁద నున్నది.

10 పిల్లమీఁద పిల్లనిత్తురా ?

మీఁదుమిగులు, అ. క్రి (మీఁదు + మిగులు)

1 పై హెచ్చగు

గీ నీపరిగ్రహములును మున్నిపుడు మీఁద, మేలు
చేయంగఁ గొఱ గావు మీఁదుమిగుల, నధిక
దుఃఖంబు పుట్టించు .. ప్రబోధ. 5. 21.

2 మించియుండు, మట్టుమీఱు

సీ మఱి సాటి లేని నైర్మల్యంపుమేడలు మిన్నుల
కేవీట మీఁదుమిగులు .. ప్రబోధ. 1. 39.

3 విజృంభించు, చెలరేఁగు.

కం. యాదవవిరహిత యగుఁ బో, మేదిని నాచేత
నేఁడు మీఁదుమిగిలి సం, పాదితబలులై
హరిరుద్రాదులు నింద్రాదు లెవ్వ రడ్డం
బైనన్ భాగ. 10 పూ. 1525

మీటు. వి. పతప్రమాను క్రింపకి మీఁదికి నాడుట కాదాని మగుచీల

సీ మీట నా బిస యవ మీ ఉత్పాతనకీలము ...
ఆం భా. 2. 293.

(పతప్రమాని క్రింది యంభాగము. అని శ ×.)

మీఢము సం విణ. (అ. ఆ. అ. 1 నీటితోఁ దడుపఁబడినది 2. మూత్రితము

మీనకేతనుఁడు. సం వి. అ. పుం. మన్మథుడు.

మీనఘాతి సం. విణ (న్. సీ. న్) చేపలఁ బట్టువాఁడు. వి. న్. పుం. కొంగ.

మీనము. సం వి అ. పుం 1. మత్స్యము, చేప, 2 మీనరాశి

మీనమేషములు లెక్కయిడు — సోమరితనమున వృథాకాలక్షేపము చేయు.

గీ పరబలం బిదె నీప్రజ్ఞపనికి రాదు, లె మ్మెఁకమ
మీనమేషము లెక్కయిడక ...
సిం. నార. 23.

మీనరంకుఁడు సం వి. అ. పుం. చేపలు తిను నొకానొకపక్షి (త్రి. ని.)

మీనరము. సం. వి అ. పుం. మకరము, మొసలి.

మీనవల్లఁకి. వి (సం. మీనవల్లికా) మీల ముచ్చు, పక్షివిశేషము (శ ర).

మీనవల్లికా సం వి ఆ. స్త్రీ. వర్తిక, పక్షివిశేషము (శ. ర)

మీనాండి. సం. వి. ఈ. స్త్రీ శర్కర, పంచదార. (రా. ని.).

మీనాఘ్రిణము. సం. వి. అ న. 1. చేఁపలపులుసు, 2. కాటుకపిట్ట

మీనాలయము సం వి. అ పుం. సముద్రము.

మీను. వి. (సం. మీనః క. మీను. త మీన్. బ. మీలు. దీనికిహల్లు పరమైనపు డుత్వలోపము. ఉదా. మీన్బోల మొ)

1. మత్స్యము, చేప.

గీ. నమ్మి యిల్లడ వెట్టినసొమ్ము గొనిన, మీను

లోనగు నీచపు యోనులందుఁ, బుట్టు ...
భార. అను 4. 267.

తరలము. తనువు మీనొప్పల సల్పుజాలరి
దానను ... భార. ఆది. 3. 40.

గీ. మీనుపిల్లలజన్మంబు మే లనంగఁ, బడునె ...
దశా. 1 138

కం. జాలరులు వలల నచ్చటి, మీలఁ దిగుచుచుండి
యయ్యమేయోగ్రతపశ్శీలునిఁ గూడఁగఁ
దిగిచి ... భార. అను 2. 259.
ఆం భా. 1. 159

2 జలజంతువు (ఈయర్థమున నిత్యబహువచనము)

కం. జలరాశిఁ దిమితిమింగిలములు నాఁ దగు మీల
సత్త్వములు వినలేదే ... దశా. 1. 153.

జ. మీనుటెక్కెమువాఁడు, మీనురూపురిక్క

మీనుటెక్కెమువాఁడు. వి. (√ మీను) మీనకేతనుఁడు, మన్మథుఁడు.

ఆ. మేలుబలమువాఁడు మీనుటెక్కెమువాఁడు,
నిఖిల మెల్లఁ గలఁచు నేర్పువాఁడు, పచ్చవింటి
వాఁడు పసగ బల్పువుటమ్ము, గలుగువాఁడు
ప్రౌఢగతులవాఁడు. వీర 2. 91.

మీనురూపురిక్క. వి. (√మీను) రేవతీనక్షత్రము (శ. ర.).

మీమాంస. సం. వి ఆ స్త్రీ 1. లోతుగాఁ దెలిసికొనుట, పరిశీలన, పరిశోధనము.

2. షడ్దర్శనములలో నొకానొక దర్శనము.

(ఇది పూర్వమీమాంస, యుత్తరమీమాంస యని ద్వివిధము)

మీమాంసకుఁడు. సం. వి. అ. పుం. 1. విమర్శించువాఁడు, పరిశోధించువాఁడు.

2 మీమాంసాదర్శనము ననుసరించువాఁడు, మీమాంసా మతస్థుఁడు.

మీమాంసనము. సం. వి. అ. న. పరిశోధనము; విమర్శనము

మీమాంసనుఁడు సం. వి అ పుం. మీమాంసకుఁడు, పరిశోధించువాఁడు

మీరము. సం. వి అ పుం 1. సముద్రము.

2 హద్దు, సీమ. 3 పానకము, పానయోగ్యపదార్థము, 4. పర్వతభాగము

మీరు = ఈరు. (చూ ఈవు.)

దీనికి హల్లు పరంబగునపు డుత్వలోపంబగు.)

ఉ. నామదిలోన నెంతయు ఘనం బగుచున్నది
యద్భుతంబు మీ, రేమహిమన్ యథార్థముగ
నిట్టిది సర్వము గంటిరి .. కళా. 2. 58.

మ. బలియుం డాధృతరాష్ట్రసూనుఁడు మహా
బాహుండు దుర్యోధనుం, డలఘుం డీకమలా
కరంబునకుఁ గ్రీడార్థంబు కౌతూహలం, బెల
యంగాఁ బ్రియకామినీసహితుఁడై యే తెంచు
చున్నాఁడు మీ, రవ్వల దిం దుండఁ దొలంగి పొం
డవపుడున్ వా రుద్ధత క్రోధులై.
భార అర 6 383.

ఉ. పాండుపుత్రోప మీకు నలవాటుగఁ జేసిన వీరుఁ
డెవ్వఁడో, మీఱి యనేకయుద్ధముల మీరు
జయించుట లెల్ల నింతతోఁ, దీఱె ననుం గనుం
గొనుఁడు .. ఉ. హరి 5. 229.

మీరలు = ఈరలు

గీ మీర లమృతాంశు లమృతంబు మిమ్ముఁ జూడ ..
నైష. 3. 59.

కం. మీరలు నా పితృదేవత, లారాధ్యులరు...
భార. ఆది. 2. 146.

మీర్జాకుళాయి వి (మీర్జా + కుళాయి) రాజకుమారులు ధరించుటోపి

సీ లత్తుకరంగు చల్లడము మిటారింపు చౌకట్లు
తగటు మీర్జాకుళాయి ... వేణు. 58.

మీఱు స. క్రి. (క. త మీఱు) 1, ఉల్లంఘించు దాఁటు.

సీ కొలఁది మీఱిన బాణకోటులు శైనేయుపై

నేసి పడవై చేఁ బడఁగ .... ఉ హరి ౨ 57.

సీ ఊగరై మేలు మీఱ దొకప్పుడును ఘనశ్రీలఁ
బొంగియును నీసింధుకన్య ... వసు. 6 56.

గీ. అమ్మ నీమాట మీఱ రా దనుచు నదిగొ, నిలిపి
వచ్చితి నొకనిందు నీటుకాని ... శుక. ౨. 201

2. నిరసించు

మ తనసౌందర్యము చెప్పఁగాఁ గఱఁగి పద్మా
కాంత రప్పించి మోహన కంజంబున వైచి
తియ్య మిడునెయ్యం బొప్పఁ బైకొన్న మీఱి
నృశంసత్వమునం దొఱంగి చని వెట్టిం జేసెఁ
గాకుత్స్థుఁడై, న నిలింపారి విదారి చందములు
డెందాన న్విచారింపుఁడా. ఆము. 5 48.

సీ వారిపూరంబు వెల్వడి వచ్చి రుద్రుండు యజ్ఞ
కోలాహలం బాలకించి, నను మీఱి యీ భువ
నంబు లెవ్వండు రా సృజియించి మఖము
చేయించువాఁడు ... వరాహ. 7 39.

3 అతిక్రమించు, మించు

చం ... వా, పనుపున మీరు చే సఱచి పాఱుఁడు
మీఱిన యట్టివాఁడ యీ, ధనమున కెల్లఁ
గర్త యగు ... విక్ర 2. 11.

ఉ. ఆఱురసంబులం బవుల యందుల క్రొత్తలు పుట్ట
నిచ్చలున్, వేఱొకభంగిఁ బాకములు విన్నను
వొప్పఁగఁ జేసిచేసి న,న్మీఱఁగ బానసీని నొకనిం
బురిఁగానని యట్లుగాఁగఁ మేన్, గాఱియ వెట్టి
యైన నొడికంబుగ వండుదు నెల్ల గూరలున్
భార. విరా 1 77.

సీ పరమేశుఁ డీ బింబఫలపాటలాధరం ననుమీఱ
మన్నించినాఁడు మేలె ... కాశీ 4 148

గీ. మీఱె నన గడచె ననఁగ మించె ననుఁ, పొలిచి
యుండును ... ఆం. భా ౨ 128.

అ. క్రి. 1. అతిశయించు.

గీ. అసుధాధాము విభవ మహాంబురాశి, కుబ్బ
మీఱంగ నందనుం డుదయమయ్యె. .
మనుచ 1. 19.

కం. ... అడవికిఁ గాపురము వచ్చి రలజడి మీఱన్

గీ. మీఱె హెచ్చరిలెను ... పెరిఁగె ననఁగ వృద్ధిఁ
జెందె ననుఁ గ్యాలు . ఆం భా. ౨ ౬౨.

2 ఒప్పు.

ఉ శ్రీలకుఁ దానకం బగుచుఁ జెన్నలరారెడు
వెండికొండపై, మేలికసానిసాల్ హాయలు
మీఱెడు జాబిలి ఊలమేడలో .. నీలా 1. .

౩. జనించు, కలుగు.

సీ ఎఱుమ్మెపల దిమ్ము వెలిఁ జిమ్ము చెలువమ్ము
గఱవేణి కొకవింతనలువు మీఱ .
హరి 1. 56

శా శ్రుతులు హాహాకారముల్ మీఱఁగా, నబ్ర
హ్మణ్యము వెట్టినన్ . పభా. 1 224

4 విజృంభించు, చెలరేఁగు

ఉ వేఱొకచాప మెత్తి యదువీరుఁడు డెబ్బది
రెండు బాణముల్, మీఱిన పౌండ్రభూవిభుని
మేను కలంతట నాఁటె ..
ఉ హరి. ౨ ౬౫ , ౫. 2౨8

5 గతించు, కడచిపోవు.

కం. ఏమైన నయ్యెనిఁక నేఁ,లా మీఱినపనికి నిట్టి
యంతిపురములో, నోముద్దరాల యేగతి నీ
మహిమ గడించుకొంటి విది వెఱఁగు కడున్.
ప్రభా. 5. 72.

6 కొనసాగు, సఫలమగు.

మ కలలోఁ గన్న నృపాలశేఖరుని వేడ్కం జూచు
చున్నండొకో, యిలఱేఁ డన్నఁ నాదవర్యునకు
న న్నియ్యంగఁ బెండ్లాడి నా, తలఁపుల్ మీఱఁగ
సూనసాయకుని బందాగా వితర్కించుమన్.
చెలువుం డెన్నఁడు గౌఁగలింపునొ సుఖశ్రీ
గాంచు చున్నండొకో ఇందు. 3. 14.

మీఱఁబెట్టు = గర్వింపఁజేయు

గీ మీసుతుని మట్టువెట్టక మీఱఁబెట్టి, యెవరి బెద
రింప వచ్చినా రెవ్వరిండ్లు, బుచ్చుకొ నెంచి
నారు... సానందో. 5. 16.

మీలముచ్చు. వి. (మీలు + ముచ్చు) మీల
దొంగ, మీనవల్లంకి, నీటికుఱికి చేఁపలంబట్టు
పక్షివిశేషము, వర్తిక.

సీ ... మీలమ్రుమ్ములు మ్రుచ్చు లేల విడుచు
దశా 1 137.

సీ. పట్టు జీనుపు కొంగ పాశేరు పిచ్చుక పోలుగ
పిక్కిలి మీలమ్రుచ్చు. హంస. 3 12.

సీ మీలవల్లఁకి యన మీలమ్రుచ్చు, నాఁగ ద్రిక
చెలఁగు ఆం. భా 2 97.

మీలవల్లఁకి వి మీలమ్రుచ్చు
ఆం. భా 2. 96.

మీలితము సం విణ. (అ. ఆ అ, 1. మూయఁబడినది.

వి. అ న (కావ్యాలంకారవిశేషము) మీలనాలంకారము

మీవ. సం వి. అ స్త్రీ. 1. ఉదరకృమి.
2. గాలి

మీవర = మీఁగడ

ఉ. వేవిన నిద్ర మేలుకని వేళ్ళొకచానకు నేప్ప
తోడఁ బై, మీవడఁ బుచ్చి కవ్వ మిడిమిట్ట
చనుంగవ రాయిడింప. . వేం. పంచ 1 590.

మీవరము. సం. విణ. (అ. అ అ) హింస్రము, ఘాతుకము.

మీవరుఁడు. సం వి అ. పుం సేనానాయకుఁడు.

మీస = మీఁసము వి (సం శ్మశ్రుః, క. మీసె, త మీసై) పై పెదవిపైఁ బుట్టువెండ్రుకల వరుస

కం కలకంఠుభక్తి వెలిగాఁ, గొలగా వెవ్వియును
నవియుఁ గొన్నిఁటి నాళ్లల్, మఱి పిండ
కూడు వెట్టిన, మెఱియలక్రియ మెఱచు మీస
మెదుకుల మెఱుపుల్. శివ. సా 197

ఉ. ... ఔడులు దీడికొంచు నే, మీసరు తిట్లు
క్రొవ్విఁ పులిమీసల నుయ్యెలలూగఁజూచిరే.
భా రా. యు 867

మ. వలచే వజ్రము ఔమ్ముతో బిగువు గర్వంబుం
బ్రమోదంబు మీ, నలలో నవ్వు నొయారమున్
తెలఁగ ... దశా. 4 43.

సీ. శ్మశ్రుసమాఖ్య శాజిలు మీస మీసము
నాఁగ ఆం. భా 2. 146.

జ మీసకట్టు.

మీసకట్టు. వి (మీస + కట్టు) మీసముయొక్క యేర్పాటు.

గీ మఱియు నాసాగ్రమున నొప్పు మౌక్తికమునఁ
ఇరుకెలంకులఁ గాంతుల నెనసి సొగసు, దన
రఁగా మీసకట్టు నందంబు చూఁప, జెక్కు
టద్దము లోలపు రంజిల్లుచుండ.
వేం. మా. 1. 185.

చం అలనలినారి పాల్చె నిజయౌవనవేళ స్వకీయ
బింబలీలలు దవ నెమ్మొగంబునఁ గళంక
రుచుల్ వనుమీసకట్టునన్, ... పూనెను నాఁగ
మనోహరాంగుఁడై శశాం 2 60

మీసము = మీస వి. (బ మీసములు, మీసాలు) పై పెదవి మీఁది వెండ్రుకల వరుస

కం. ఇయ్యఁగ నిప్పింపంగల, యయ్యల కేకాక మీస
మందఱ కేలా .. కవి చౌ. శ. 18

మ. .. చెప్పకు మిట్టితుచ్ఛసుఖముల్ మీసాలపై
తేనియల్ .. మను. 2 65.

గీ. కటము లద్రువంగ మీసాలు గత్తరిల్ల ...
నేతెంచెఁ గ్రోధంబు గగనవీధి ...
నైష. 7 46, ఆం. భా. 2. 146.

మీసరము విణ శ్రేష్ఠము.

వ ..మొకంబులు వంచి రెండిమ్ముల ధకాధకిఁ దాకి
సెలఁగ భంగంబు లైనయుత్తుంగ శృంగంబుల.
మీసరంబు లగుకాసరంబులును ...
ప్రబంధ. 186.

సీ సిబ్బెంపు గబ్బిబల్గుబ్బ చన్గవను మీసరము లౌ నీ
లంపు సరము లమర ... శశాం 4 119.

ఉ. శ్రీ సొలగొందు నిందుసరసీ సరసీరుహకేసర
ద్యుతిన్, వీసరపోక మీసరపు నిగ్గులజగ్గుల
దుప్పటిన్ దటి, ద్భాసిత నీలమేఘమన భాసిలు
రంగనివాసు .... అ. హ. 1. 1.

సీ మేల్బంతి కన్నాకు మీసరంబు, తలకట్టు నాఁగ

భాసిలు శ్రేష్ఠనామంబులు ..
సాం. ని మాన 48.

ము

ము¹. అవ. 1. ప్రార్థనాశీరాద్యర్థములందు వచ్చు మధ్యమ పురుషైకవచన ప్రత్యయము.

ఉదా వినుము, చేయుము. ఇది హలవసానంబులు పరంబు లగునపుడు వికల్పముగ లోపించును.)

చం. వినుము నరేంద్ర పాండవులు విక్రమదుర్దముఁ
దైనపార్థునం, దనునకుఁ దోడ్పడం గడఁగి
భార. ద్రో 2 ఆ 63 పం.

గీ. . . కృతి వినిర్మింపు మిఁక మాకుఁ బ్రియము
గాఁగ .. ఆము. 1 13

చం. నిలునిలు కర్ణ యోకృపుఁడ
భార ద్రో 2. 59

కం వినిపించెద ముక్తివిధము విను తెలియంగన్
భార. ఆశ్వ. 4. 275 .

2. ఉత్తమపురుష బహువచన ప్రత్యయము. (ఇకారము మీఁది దీనియుకార మికారమగును)

ఉదా చేయుచున్నాము, చేయుదుము.

ఉ చేయుదు మేము కయ్య మొకచీరియు సంపదఁ
బంచి యిత్తుమే ... భార. ఉద్యో 4. 201.

కం అడవులఁ బెద్దయుఁగాలం, బిడుమలఁ గుడిచి
తిమి మాకు నిది తఱి యని యిప్పుడ వచ్చి
తిమి ... భార. విరా 5 123

3 అదంతము లైన యమహన్నపుంసకములకును, బల్లిదాదులకును వచ్చు ప్రథమైక వచన ప్రత్యయము.

(ఉదా వృక్షము, ధనము.)

ఉ. ఖాండవ మేర్చునప్పుడు ...
భార. విరా. 4. 37.

4. ప్రథమైకవచనేతరవిభక్తి ప్రత్యయము పర మగునపుడు అదంతము లయిన యమహన్నపుంసకములకును బల్లిదాదులకును వచ్చెడి యాగమము

ఉదా వనములు, వనములను, వృక్షమును

కం హయములఁ బూన్చుము రథమున ..
భార విరా 4. 42.

5 కొన్ని తెనుఁగు సర్వనామములకు వచ్చు ప్రథమా బహువచన ప్రత్యయము

ఉదా మేము, మనము మొ.

6. ప్రథమాంత మగు నస్మచ్ఛబ్ద విశేషణంబులకు బహుత్వమున తఱచుగ వచ్చు నాగమము.

ఉదా మేము వృద్ధులము, పేదలము

గీ ... అజ్ఞాతవాస, వత్సరంబు భవదస్మద్వాస
గుప్తి, వఱలఁ గడిపితిమి .. ఏము నిశ్చయు
లమై విందులట్లు . భార విరా. 5. 244

ము² న. మూఁడు² శబ్దమునకు వృత్తియందు ఆదేశముగా వచ్చురూపము.

ఉదా. ముజ్జగము, ముచ్చిచ్చు మొ

ము³ విశే ముందుశబ్దమునకు వృత్తిని మీఁది వర్ణము లోపింపఁగా మిగిలిన రూపము.

ఉదా ముంగురులు, ముంజేయి మొ.

ముంగ¹ వి. ఎన్నులమోపు.

సీ కణిశైకదేశంబు కనుపట్టు రెల్ల నాఁ గణి
శభారమ్ము ముంగ యనఁదనరు
ఆం. భా 2. 237.

ముంగ² = మూఁగ¹ విశే. (సం మూకః)

మూఁగవాఁడు, మూకుఁడు, వాగ్వ్యాపారము లేని వాఁడు (శ. ర)

జ. ముంగతనము.

ముంగడ. వి. (ముందు + కడ ము గడ, త మున్గడై.) 1 ముంగల, ముందుచోటు.

చం. ... చిల్కకుఁ బాలు పోసి ముంగడ వసియింపఁ
జేసి చిరకాలము పెంచిన మే లెఱుంగునే, కనఁగి
ఒడల్పడన్ గఱచుఁగాక .
వేం. పంచ. 1 765.

2 ముంద. (శ ర)

ముంగతనము వి. (ముంగ² + తనము మూఁగ తనము ఒండతనము

ద్వి ఈవేగ, మునఁబోదు ముట్టకు ముట్టకు కాలు,
మును ముట్టనవె యేల ముంగతనంబు ..
పండితా. పురా 124 పా

ముంగమురము = ముంగమురాము, ముంగమురారి, ముంగయిమురారి, ముంగామురము, ముంగై మురారి, ముంగైమురుగు వి

(ముందు + కయి + మురము శ ర.) మురుగు, హస్తకంకణము

ఉ బంగరురావిరేక పటుఫాలముమీఁద నటింపఁ
బచ్చరా, ముంగమురంబు లింపలర ముందర
వాడుచు నుండు ముద్దుప, ట్టంగని తల్లిదండ్రులు.
భాను. 1. 36

(శ ర పా. ముద్రి పా)

పచ్చరాముంగర తొంగలింప.

ముంగమురాము = ముంగమురము (శ. ర.).

ముంగమురారి = ముంగమురము. (శ. ర)

ముంగయి=**ముంగై** వి. (ముందు + కయి) ముంజేయి.

ఉ. బంగరుపట్టుగోఁచి నునుపచ్చని ముంజియు
నొంటిజందెమున్, ముంగయికంకణంబు జిగి
మోహనహారము .. సమీర 3. 22

ముంగయిమురారి = ముంగమురము. (శ ర)

ముంగ(ఱ) = **ముక్కెర.** వి (ముక్కు + రాయి) అడ్డబాస, నాసికాభూషణవిశేషము.

గీ. చేరుచుక్కయు ముంగఱ చెవులపువులు, బవి
రెలును గొప్పవలయును బడఁతి యొర్తు దిద్దె ..
యయా 4 89

మ. కళుకుమ్ముంగర ముత్తియంపురుచి సింగారంపుఁ
గెమ్మోవిపై, దులకింపన్ .. దశా. 2. 264

సీ. ... నాసి, కావిభూషణము ముక్కెర ముంగర
యనంగఁ జనుచుండు. .
ఆం. భా. 2 148, అము 4 21.

ముంగల = **ముంగడ** వి (ముందు + కలను.) పురోభాగము, ముందుకాలము, తొల్లి

కం లలితకమనీయ మహిమల, నెలనాఁగయుఁ
సఖులుఁ గలసి యేతేరఁగ ముం, గల నడచి
కంచుకులునుం, దలతల మనఁ బఱియఁ జతు
రంతరముగ నడచెన్ ... నిర్వ. 8.68.

ద్వి . నవరత్నకాంతుల మించు, తొంగలించెడి
బాలు తొడవులమూట, ముఁగల నిడివ ...
ద్వి హరిశ్చం. ఉ 2342 పం.

సీ మున్ మున్ను మును ముందు మొగి ముంగల
యనంగఁ దగును బురఃపురార్థములుగాను
ఆం భా. 3. 73, విజ. వి. 1. 42

ముంగలి. విశే. (√ముంగల) ముందున్నవాఁడు; ముందున్నది.

కం. కేలఁకులుఁ బిఱిందిదెసయుం, గలయం బరి
కించి తనయఖండిత బాహా,బలగర్వము యచ్చట
ముం,గలిగా మదమత్తభద్రగజ సదృశగతిన్.
భార. విరా 2 326, 331

కం. . దివ్యవాహనలీలో, తత్కృష్టగతిన్ ముంగలి
యై, ధృష్టద్యుమ్నుండు వోలిచెఁ దేజో మహి
మన్ ... భా౦. ఉద్యో 4. 129.

చం. ఎలమిఁ గుమారుముంగలి సురేంద్రుఁడు రా
కు, సం. 11. 587, హరి. ఉ. 8 42.

ముంగాము. వి. 1. పొట్లముగా మడిచినతాటాకుమట్ట (ముంగము అని వాడుక)

2. బెల్లము మొ వాని నించినబరుప్పులో సగము (శ ర.)

ముంగాముచీర. వి. (√ముంగాము) ఆఁడువారు కట్టుకొనెడి యొకవిధమగు నారకోక (శ. ర.)

ముంగామురము = ముంగమురము. వి. హస్తకంకణము.

సీ. ... తళుకు ముంగామురంబులుచలింప, గంటలు
మొలకట్టు ఘణఘణ ధ్వనిచేయ ..
దశా. 8 185.

గీ. మేలి ముత్యాల ముంగాముఱారితోడ, నిరుగుపొరుగుల చిన్నవాండ్రకు వచ్చి ముద్దియఁగాఁ జూచి తనకు నీముద్దుబాలుఁ డడుగ నీనులు చూఁడిన ట్లయ్యె నాకు శేష. 1 (శ ర)

ద్వి. ముత్తెపుఁ జేసలు ముంగాముఱాములు, నొత్తులు గాజులు నొడ్డనపనులు, గవదసరాలు బంగారుకడెములు ప్రభులిం 4 143 పొ 15 పం. ధనా 3 37

ముంగాముఱారి = ముంగముఱము (శ ర).

ముంగాముఱుగు(వు)—ముంగముఱము.

గీ. కడెము కడియము బొద్దొత్తు గాజు సూడి, గంబు చేఁట్టు గోఁడు ముంగాముఱ వన, హస్తభూషా విశేషంబు లమరుచుండు ఆం. భా 2. 149

ముంగాలు వి. జొ. (ముందు + కాలు. క. ముంగాలు త. ముకగాల్) పాదాగ్రము, ప్రపాదము

సీ. మును నవల్ దమిఁ బట్టి ముంగాళ్ల ముక్కు-జోడనలఁ బీలిచి పసరొక్కనిన విడిచి . ఆము 5 117, 6 28

కం. చేఁ బొడిచి అంకె లిడుచును, పలుమఱు ముంగాళ్లఁ ద్రవ్వి బలువిడిఁ బసికాఁపులఁ గ్రుమ్మి విడుచు .. నీలా 2. 56.

వ. వాగెఁ గుదియింప ముంగాళ్లు గగనంబున రామగిడించి ... మనుచ. 4. 115.

ముంగి – ముంగిస. వి. (క. ముంగి, త. ముంగా)

1 ముంగిస, నకులము.

కం. వినిపించెద ముంగివిధము విను తెలియంగన్ .. భార. అశ్వ. 4. 275

సీ. ముంగై ముఱారి నాముంగైని నిడు మన్నముంగై పలుకవే కురంగనయన ... బహు 2. 65.

గీ. పేరు నకులము ముంగి ముంగిస యనంగ ... ఆం భా. 2. 86.

2. నకులాకారము గల భూషణ విశేషము పుంజాలపేరులు పూదెలకడియాలు ముంగులు రాకట్టు లుంగరములు .. ధనా. 3 37.

ముంగిలి వి. జొ. (ముంగల + ఇల్లు త. మున్‌గట్టు)

1 మునివాకిలి, గృహద్వారమున కెదురుగా నుండుప్రదేశము, అంగణము, ఎదుటిభాగము.

సీ. వింగళం బైనట్టిముంగిట నెఱకొన్న బృందావనికి ముగ్గు పెట్టుదాన ... ఆము 4 53

చం. బలవదనహ్యాసింహాశరభప్రముఖోగ్ర వనాంతభూమిని, ముమ్మల నిను డించి పోయెదమె ముంగిలి తెలుంగనిముద్దరాల ఏ. క 7. 103.

కం. ... అంగణ, మెఱుఁగం దగు ముంగిలి యన నిందుపతంసా ... ఆం. భా 3. 19.

కం. ముంగిటను సప్తసింధువు, చెంగటఁ గ్రతువాసి నడుమ శ్రీభీమమహాలింగము దక్షారామము ... భీమ. 3 126

శ్లో. పురోభాగే సప్తసింధుః పార్శ్వే యజ్ఞసరో మహాన్. సం భీమ.

ఉ. అంగన నాకుఁ గొంగుముడి యై తగునీ విపుడిచ్చు నీవి తన్వంగి భవన్మనోజ్ఞమధురాధర కాంచన కాంచికాస్థలుల్, తంగెటిజున్ను ముంగిటినిధానము నౌ, నటుగానఁ జాయలే, నంగజునాన నాదుహృదయం బెఱుఁగున్ వల పంబుజాననా ! రామా. 4. 162.

ముంగిటినిధానము – కావలసినపుడు దొరకునది)

2. బయలు.

వ ... నంగనాచు లగుతంగనలయంగంబులు పస ముంగిటం బడ ... మనుచ 3 28.

ముంగిటిముత్యము = ఎదుట నున్నముత్యము వంటిది.

ఆ. ఎల్లబంధువులకు నల్లారుజెల్లమై, యరిది గారవంబు నతిశయిలఁగఁ, దల్లి ప్రేమఁగరము దనరారె ముంగిటి, ముత్య మగుచుఁ గ్రొత్తక్రొత్తసిసుఁ. కళా. 6 197.

ముంగిస—ముంగి. వి (క. ముంగిసి, త. ముంగా) ముంగి, నకులము.

సీ. ఏమి ముంగిసపిల్ల లెంకఁ దాఁకక యుండఁ
బడగ లడ్డము పట్టుపాఁపగములు ...
యయా. 2 49.

వ. ... కొనసాఁగి సోగ ... ముంగిసమోరలుం
బోని మోరలు సారెసారెకు నెత్తి బయలు పసి
పట్టుచు ... మనుచ. 4. 27.

గీ. కేసు నకులము ముంగి ముంగిస యనంగ ...
ఆం భా. 2 86, కాళ. తె. 46.

చూ. ముంగిసమ్రాను.

ముంగిసమ్రాను. వి జౌ (ముంగిస + మ్రాను) ముంగిసరూపు కల మునసచివర

గీ ఏమి మణికొన్నిచెట్టుల కెత్తియెత్తి, యలసి
ముంగిసమ్రానితో నాని యుండఁ, గుండ నిండా
రఁగా ముంచి కూడు దినఁగ, నింటి కేఁగెను బడ
లిక లంటి పెనఁగ. హంస 1 187.

ముంగురుమొటికలు వి. బ (ముంగురులు + మొటికలు) ధాన్యభేదము.

వ. ... చౌటవరులు తీఁగెమల్లెలు సుఖభోగులు
సన్నసూదులు గొరవంకరాజనాలు కాటుక
రేకులు ముంగురుమొటికలు పసుపుముద్దలు ..
ప్రబంధ 112.

ముంగురులు. వి బ. (ముందు + కురులు క ముంగురుళు.) అలకలు, నొసటపై నాడెడు ఉంగరపువెంట్రుకలు

ఉ అంగము జాళువాపసిఁడియంగము క్రొన్నెల
వంక నెన్నొసల్, ముంగురు లింద్రనీలముల
ముంగురు లంగజూడాలు వాలుఁజూ, పుంగవ
యేమి చెప్ప నృపపుంగవ ... విజ. 1. 40.

సీ నగుముద్దుమోమున మృగనాభితిలకంబు కులుకు
డాల్ సిరులు ముంగురుల నొఱయ ..
దశా 1. 71.

సీ. అలకలు కురులన నలరును బహుళవే వళులు
ముంగురులన భ్రమరకములు ...
ఆం భా. 2. 144, నీలా. 1. 85.

ముంగేలు వి. జౌ అనా. (ముందు + కేలు. త ముంగై హళ్, ము కేయి ప్రకోష్ఠము.

సీ ముంగేల వంచినమొగ మెగయించుచో మెయి
కొను నేత్రనిమీలనంబు .. కవిక 3 212.

సీ కొసరి వాతెఱ నొక్కి కనుఁగందెనో యంచు,
నిలుతుఁ దై ముంగేల నిమిరి నిమిరి .
కృ శకుం. 3 50

ముంగై = ముంగయి వి (ముందు + కై త ముంగై) హస్తాగ్రము

సీ. ముంగై మురారి నాము గైని నిడు మన్నముం
గై వలుకవే కుడఁగనయు .
బహు. 2 67.

కం అంగాంగసంగతిని దన, ముంగై చెమరింపఁ
గంకణముల సకీకిన్ రా, జాంగజుఁడు కట్టె మణి
మయ, మంగళసూత్రంబు జాయమానోత్సు
కుఁడై కువల. 5. 68

ముంగై మురారి వి. ముంగమురము.

గీ కొలుతుఁ దాన్యగ్భవద్బాహుకులిశయష్టి, నెద్ది
గిరివోలెఁ గడుపులో వృద్ధిఁ బొంద, బగిలి
రాకాసిదేహంబు మొగపుముత్య, మయ్యె
ముంగై మురారిరంగై మురారి
మనుచ. 6 115.

వ అవ్విరించిజనకునకు నరణంబుగా మించులు.
గండపెండెరంబులు రాకట్టుమొలకట్టు లుంగ
రంబులు ముంగై మురారు లంగదంబులు ..
ప్రబంధ. 605, బహు. 2 67

ముంగైమురుగు (వు) – ముంగమురము

వి (ముందు + కై + మురువు) ముంజేతిమురుగు.

ద్వి ముంగైమురువుల కిమ్ముల గంకణముల,
చెంగట ముత్యంపుఁజెకట్లు పూని ...
ద్వి పరమ 4 274 పొ.

ముంగొంగు – మునికొంగు వి. (ముందు + కొంగు) చెఱఁగుకొన, మునికొంగు

సీ ముంగొంగున వ్రేలుముత్యాలకుచ్చుల నల

రెడు చెంగావిపలిపెములును .
యయా 4 120.

దండకము చెంగావిమంజీర ముంగొంగున
స్వ ంగా క్రొత్తగా ఉంకి ముత్తెంబులన్గూర్చు
చెల్వానకంబు ల్విలోకించువారల్ ...
దశా 4 232., శా ఐ 2. 44.

ముంగొంగుపసిండి – తనచేలాంచలమున ముడియిడిన బంగారువలె సులభ మగుపదార్థము

గీ భక్తజనులకు ముంగొంగు పసిండి గాఁడె, దేవతా
రత్న మీవాసుదేవుఁ డనఘ ..
జై భా. 1. 116

కం ముంగొంగుపసిండి చెంగటి, తంగెటిజున్నంక
సహితధనరాశి నివా, సాంగణకల్పమహీరుహ,
మంగనకధినాయకుఁ డ సుమా చపలాంగీ.
పె శకుం 3 132.

ముంగొన వి (ముందు + కొన త మున్గొనై) ముందటికొన

మ అరవిందానన లెల్ల .. ఒక సందోహం
బుగా వచ్చి క్రమ్మి,క్కిరి పయ్యెంటచెఱంగు
ముంగొనలతోఁ గెంగేలుదో యెత్తుచున్ ...
రామా. 2 80.

ముంగోపము – **ముక్కోపము** వి వి. (ముందు + కోపము క ముంగోపవు త. మున్ + గోపం) ఓర్పులేక తటాలున వచ్చు కోపము

ఆ. మొగముఁ జూడవ లేనిముంగోప మిఁక నెప్పు,
డలఁక చొచ్చెనేని యలక వగుదు, మటులు చేయ
నీయ కాఁగి భండన మాచరింపుఁడనుచు వారిఁ
బంపుటయును. ఉ రా 3. 7.

ముంగోపి – **ముక్కోపి** వి. విశే. (ముందు + కోపి, క. ముంగోపు. త. మున్గోపి) ఓర్పులేక తటాలునఁ గోపముపడువాఁడు.

శా. ముల్లోకంబులుఁ దల్లడిల్లు నిపు డీముంగోపి
కేనుంగుతోఁ, జెల్లాడం జనుబాలులీల నితనిం
జేష్టించినం గీడు వాటిల్లున్ ..
ఉ రా. 3 142.

సీ దుష్టనావళిఁ గన్న భక్షించుముంగోపి, గుణ
గౌరవంబులు గూర్చుపెద్ద
చంద్రా 6. 150, పా చా 2 53

ముంగోరు వి ఔ (ముందు + గోరు) నఖాగ్రము, కొనగోరు

దండకము .. దైతేయు ముంగోరులన్ జేరు
రమ్ముల్ వడిం జీరి గారించి ప్రహ్లాదు సాహాయ్యకుం
గావింపవా . కృ శకు.. 6 157

ముంగోఱ, వి (ముందు + కోఱ, ముందుపలు.
సీ. సింగంబు పఱతెంచె ముంగోఱలఁ దెమల్చి
నమలి కార్పోతుల నుమిసికొనుచు ...
కకు 4 165.

ముంగోలు విశే. (ముందు + కోలు. క. ముంగోల్, త. మున్గోళ్) మొదటిది

కం ముంగోలు మొలకవెన్నెల, లుంగలఁగంబడు
తమంబులుం గల గగనోత్సంగము గంగా
యమునా, సంగమముం దలఁపువేసె సజలా
కృతియై . . కవిక 4 128.

ముంచు – **మునుచు**¹ స. క్రి (√ మునుఁగు)

1. మునుఁగఁజేయు, నీరు నేయి మున్నగు వానిలో తూర్చు

సీ క్రొంచఅనీరిలో ముంచుచు నెత్తుచుఁ గారించి
తీరంబు చేరఁ బెట్టు ... భార. ఆది 5 166
సీ అందంద దొరఁగుడు వస్త్రజలంబుల పెంపున
మోములు ముంపఁబడఁగ ...
భార స్త్రీ 1 98.

ఉ. మంచిగ మేనయత్తలు సమాదరణం బడరంగఁ
బెట్టి, పుత్తెంచిన మంచిభక్ష్యములు తేనియ
నేతను ముంచి ముంచి ... హర. 2 105.

కం. ఏసిన వరుణుఁడు దనుజుల, రాసారములోన
ముంచె ... ఉ. హరి 1. 29.

2. కప్పివేయు. ఆచ్ఛాదించు.

సీ ... హరికేశుఁ డతఁడు శ్రీయానందకాననాభ్యంతరమునఁ, దప మాచరింప నాతని శరీరము ముంచి పుట్టె వల్మీకంబు పొదలు పొదలె. కాశి 5 127.

కం. ఈ కరణి దానవుం డతి. భీకరముగ రణము సేయఁ బిఱుతివియకదై, భాకర సేనలు శస్త్రానీకంబుల ముంచి శాతనిశరీరంబున్ .. జై భా. 2 34

కం కలయ జగమెల్ల ముంచిన, బలు వగు నమ్మంచులోన భావింపఁబడున్, వెలుఁగులఱేఁడు కవిక. 6. 27.

3. నశింపఁజేయు,

చం కడుఁ దొడు సైనయిద్దురితకర్మము నిన్నొని ముంచుఁగాక యొక్కడఁ జననిచ్చుఁ బుట్టపురుగా కొఱగా కెపు డస్వతంత్రతన్, మడుగు భజించి భేకముల మస్తమునన్ భరియించి క్రొల్చి ... వేం పంచ. 3. 355.

అ. క్రి. 1. క్రమ్ము, వ్యాపించు.

రగడ. ఓమి యోమితమధ్య నీపద ముంచు ముంచు నశోకశాసన ... వసు. 3. 349.

ఉ. మ్రొగ్గెడుపావముల్ మచుల ముంచిన ఖేదము తెండసోఁకుడున్, వెగ్గల మైనయూర్పులును విన్నని మోములు గానిపింపఁగన్ ... విప్ర. 2 53.

2 అతిశయించు.

సీ ముంచి చీకటులు కల్పించునీడలు పోవఁ బద్మాకరంబుల పాఁచి విఱుగ ... కువల. 7. 10 , సారంగ 3 34.

3. పుట్టు, కలుగు.

ద్వి. ... నిజదేహభాసురప్రభలు, ముంచి దిక్కులఁ బర్వ మురియుచు నేఁగి ... ద్వి. హరిశ్చ. పూ 684. పం.

మ జర ప్రాప్తింపకమున్నె యతిబల ముత్పన్నంబు దాఁ గాకమున్నె రుజల్ ముంపకమున్నె యాత్మహిత మన్వేషింప కజ్ఞుండు ... మల్లభూ, 3 75.

గీ తిండి మే, దొలఁగినఁ దెవులు ముంచు .. రామలిం 50.

4 పూను, యత్నించు.

ఉ. పాకము మీఱు పెద్దపెదపాకములై బలితంపుఁగాఁగులన్, మూలుగుచున్న ప్రాఁబసిఁడి ముంచి ధనార్థుల కిచ్చు .. పాండు 4. 211

సీ శశిబింబమణి హేమసౌదామనీ చయోత్కర కాంతులన్నియు నరసి తెచ్చి, కర్పూర చందన కాశ్మీర మృగమదామోదంబులన్నియు ముంచి తెచ్చు ... కు. సం. 3. 321.

5. విజృంభించు.

గీ. మొనలు దెరలినఁ గర్ణుండు ముంచి తాఁక .. భార. విరా. 5. 292.

కం. దంచున్ జరణాంచలముల, గించుదనం బంచు ముదలకించున్ ముంచున్, నొంచున్ విదళనచుంచూ, దంచచ్చంచూపుటస్ఫుటాఘాతములన్ .. రామా. 5. 198.

6. నెఱవేఱు.

కం. అని యొల్లఁబోవఁ దాపము, కనుకనిఁ బోఁదేర్చి పాపకర్మపుటోడయా, నమఁ బంచిన మనకిచ్చిన, పని ముంచదె యంచు నతనిఁ బలుకుఁ బ్రతాపిన్. కకు. 5 118.

ముంచే²—**ముణుఁచే.** స. క్రి ముడుఁచు, మునుఁగఁజేయు.

ద్వి. కొనులు వంచి యంగము లెల్ల ముంచి, నానవాటించి లేవగవులతోడ ... అ. మ క 2 24 పా 22 పం.

ముంచే³— **మించే¹** స క్రి. అతిక్రమించు, దాఁటిపోవు.

సీ ముంచి పోవు విమానములు కూడఁ గోరిడఁ గేలెత్తి ధేయని తోలకున్న ... కకు. 2. 42

ముంచేకొను స. క్రి. (ముంచు¹ + కొను

స్వార్థమున.) 1 ముసుఁగఁజేయు

కం. వే, గమ్మున ముంచుకొనియె నగ,మ్ము పయోరాశి భరతరాజవరేణ్యా ' ...
శ్రార. మా 177

సీ. దుర్దమకర్దమ స్తోమసంఛన్న భూములు సోన వానలు ముంచుకొనిన ... పాండు. 4. 29.

2 (నిద్ర) ఆవేశించు, ఆవరించు, ఆక్రమించు.

ఆ కన్యకాకఠోరకరవాలధారలు, కంఠమూలము లకుఁ గత్తరింప, రణధరిత్రిఁ ద్రెళ్లి రాకాసితల లావరించె దీర్ఘనిద్ర ముంచుకొనఁగ
వరాహ 11 99

కం. చిచ్చుపడి వెల్లవాఱుచు. ముచ్చుముడిఁగి మూర్ఛ తన్ను ముంచికొనంగా, వచ్చిన ధైర్యం బూఁతగ నచ్చేడియ నిల్చె నప్పు డద్భుత మయ్యెన్, కేయూర. 4 199

వ ఇట్లు చెట్లు వెడలి తైవిండ్లు వంచుకొని ముంచు కొను వన్నల్ల ప్రజం జూచి ... ఆము. 6. 76.

కం వల విచ్చినట్లు జగముల, కల విప్పును గలయ నొక్కకవిఁ జని కోలా, హలముగ సురా సురోరగ, కులముల నాగణము ముంచికొని వచ్చి పడిన్ కు పం. 2. 210.

అ క్రి 1. గుంపుగూడు.

వ. అచ్చటికిం జేరి ముంచుకొను కొంచెపుఁగాండ్రు పెడమోము వెట్టిన ... కువల 4. 209

2 అతిశయించు.

సీ. ఇరుగడఁ బొడి విచ్చి విరియువేసవితోడ మోహాంధతమసంబు ముంచునొనఁగ ...
కు. సం 5. 549.

వ. నిజకులస్థానపౌరుషంబులు దలంచుకొని ముంచు కొను నభిమానంబుతోఁ గ్రమ్మఱన్ దొడరి వచ్చు వియచ్చరులు ప్రమందిన ... ఉ. రా. 4. 291.

స. క్రి., అ. క్రి. వ్యాపించు.

సీ. మణి విభూషణ దేదీప్యమాన ఘృణులు, దశ దిశల్ ముంచుకొనఁగ రత్నమ్ములయడుగు, లత్యుక నంబు భూమిపైఁ గ్రొత్తలైన, మెట్టి కాములై జిగిమించి తనరె. ఇందు. 5. 101

ఉ .. తాం,బూలముతావి భుగ్గుని ముంచు కొనం జెవిదండఁ బల్కెనన్. కళా. 4 108

ముంజకేశుఁడు సం. వి. అ. పుం. 1. శివుఁడు 2. విష్ణువు.

ముంజము సం. వి. అ. పుం. తృణవిశేషము దశ విధదర్భలలోనిది.

ముంజరము సం. వి. అ. న. కలువ మొదలగు వానిదుంప, శాలూకము.

ముంజాతము. సం వి. అ పుం పుష్పశాక భేదము, ఒక జాతి చెట్టు.

ముంజి వి. (సం. మౌంజీ, క ముంజ,) బ్రహ్మచారి ధరించెడి యొకవిధ మగుదర్భల మొలత్రాడు

సీ ముంజిపైఁ గనుపట్టు ముద్దుగాఁ గట్టిన యంగ వస్త్రపు గుడ్డ చెంగు లలర ...

గీ. చనియె గడిదేఱి యాబ్రహ్మచారి మీఱి ..
హంస. 1. 157.

గీ పసిఁడిముంజియు హోంబట్టుపంచె హేమ, కంకణంబులు వరుణముఖంబు దీర్ప, వాలమును గల్గు నొకమహా వానరుండు, వచ్చి పొడగన్న రఘువంశవర్యుఁ డలరి. ఉ. రా. 1. 99.

జ ముంజికాఁడు.

ముంజికాఁడు వి. (ముంజి + కాఁడు క. ముంజి గను.) బ్రహ్మచారి.

ద్వి తులువ నీమది నింతదురభిమానంబు, గలవాఁడ వీ ముంజిగానిచే నిట్లు, దొసఁగులఁబడి చిక్కి దొంగచందమున, వెస కట్టువడి నీచవృత్తి రానేల. ద్వి. హరిశ్చ. ఉ. 1438 పం

ముంజో. వి మెదుక, పిటక.

ద్వి. కేలు కేలున బిగ్గఁ గీలించి పట్టి, సోలికి నిలుచుండె సోలియాడుచును, ముంజుగబ్బుల తుట్ట ముదుక వెంద్రుకలు, జుంజురింపఁగ విదుర్చుచుఁ జుట్టుమనుచు
అ. మ. క. 2 83 పా. 17 పం.

ముంజుఁడు. సం. వి. అ. పుం. భోజమహారాజునకుఁ బినతండ్రి యగు ధారానగరరాజు.

ముంజూరు వి. (ముందు+చూరు) చూరు ముందటి భాగము, వాచూరు.

తే. ఏమఱిన వేళఁ గాఁ జూచి యెలుక యొకటి,
దిగదిగన వచ్చి ప్రమిదలో దీపకలిక, కఱచి కొని
పోయి ముంజూరు కాలఁ బెట్టె, నట్లయైనది దైన
నే మయ్యె నోరి. రామా. 3. 102.

గీ. ఇంటి ముంజూరు పెండెలో నిడుచె కాని,
పువ్వు లిచ్చిన ముడువ దప్పొగరు మగువ.
వేం. పంచ. 3. 183.

ముంజె(జియ). వి. లేఁత తాటికాయలోని గిజురు.

ద్వి. నంజు డించినయట్టి నంజుడుల్ తాటి ముంజెల
మిసిమి బల్ ముద్దల పైఁడి...
రం. రా. సుం. (చి. వి.)

కం. లంజెయును బీరకాయయు, ముంజెయు బాల్య
మునఁ జాల మోహమ్ము గొలుపున్.
చంద్ర. వి. 2. 32.

ద్వి. బ్రదు కెల్ల ముదిమిచేఁ బడకుండ నాఁడె
ముదిసినఁ గొఱ యానె ముంజె లంజెయును.
ద్వి. పరమ. 4. 299 పా

ముంజెయి-ముంజేయి వి. (ముందు+చేయి) మని కట్టువఱకుఁగల మోచేతిక్రింది భాగము, ప్రకోష్ఠము

సీ. తగుఁ బ్రకోష్ఠంబు ముంజెయి యన ...
ఆం. భా. 2. 138

ముంజెఱఁగు. వి. (ముందు + చెఱఁగు) ముని చెఱఁగు, వస్త్రము యొక్క ముందటి చెఱఁగు.

సీ. ముచ్చుట్టు ముడిచిన ముంజితోఁ గట్టిన చెలు
వంపుగోఁచి ముంజెఱఁగు దూఁగ ...

ముంజెర(ఱ)ము. వి. (ముక్కు+చెరము) ముకుఁ జెఱము, నాసాపుటము.

సీ. ... ముంచెరమ జెరమ యన నాసాపుటము
చెలంగు ... ఆం. భా. 2. 142.

ముంజే-ముంజేయి వి. (ముందు+చే) ప్రకోష్ఠము

ఉ. శ్రీరఘువీరశేఖరుఁడు చిత్తము రంజిలఁ బల్కు
లొక్క ముంజే దహియింప సీతఁ గని ..
ఉ. రా. 6. 50.

ఉ. పూవిలుకాఁడు కీరహయమున్ మునివంటఁగఁ
జోలి నిల్పి తాఁ, బావడ లూఁది త్రొక్కి పడి
పాటిగ ముందఱ సాఁగి నిక్కి ముంజే వడిఁ
జూపి యాఘునుని చిత్తము లక్ష్యము చేసి
వైచె చంద్ర. 2. 159., విజ. వి. 2. 183.

(చూ. ముంజేయి)

ముంజేకోక. వి. (ముంజే+కోక) వేఁటకాఁడు డేగ మొ. వ్రాలునపుడు దెబ్బ తగులకుండఁగ ముంజేతియందు గట్టిన వస్త్రము

వ. . మెలివెట్టి చుట్టిన ముంజేకోకలును ...
ప్రబంధ. 38

ముంజేయి-ముంజెయి ముంజే వి. జౌ. (ముందు+చేయి) మణికట్టు వఱకును గల మోచేతి క్రింది భాగము. ప్రకోష్ఠము.

కం. నాకొలఁది విచారింపక, నీ కిట్లనఁ దగునె
మిన్ను నేలయు నిమ్మెఁ, గాక తిరుగంగఁ
బడినం, బోకే ముంజేతు లొడ్డి పోవఁగఁ
ద్రోతున్. భార. ఉద్యోగ. 3. 60.

సీ. వ్రేలివలంబున వ్రేలెడు మెడనూళ్లు జాఱువాముం
జేతిజతుల త్రాళ్లు.

తే. భాంతిదేవి ముంజేతి పలుకుఁ జిలుక, సమదగ
జయాన సబ్రహ్మచారి మాకు నైష. 2. 49

సా. 1. ముంజే యాడిన మోచే యాడును.

కం. రంజిలి తాము ముమ్నగ, నంజిలిపడ కిచ్చెనేని
నయముగ వారున్, గొంజక యిత్తురు క్రమ్మఱ
ముంజేయియు నాడె నేని మోఁచేయాడున్.
కుచేల. 1. 108.

2. ముంజేతి కంకణంబున కద్దమేఁటికి ?

గీ. కమలలోచన ముంజేతి కంకణమున, కద్దమేఁటికి
నీ సొమ్ము లరయరాదె... ఉ. హరి. 4. 100.

ఇక్లే, ముంజే కంకణమున కద్ద మేల ?

కం. ఆవినం గామవికారము, నను బలిమిం గౌఁగి
లించి నఖముల వ్రచ్చెన్, జనుఁగన ముంజే
కంకణ, మున కద్దం బేల చూడుము మహీపాలా.
సారంగ 2. 228.

ముండ. వి. (క. ముండె. త ముండై.) 1. విధవ, విశ్వస్త.

సీ సిరి గల ఘనసువాసినికొప్పునకుఁ గాక, బొండు
మల్లెలు బోడిముండ కేల ? . వేణు. 64

2. దాసి

గీ. మొనసి హిత మాచరించిన ముండముక్కు,
కోతఁబడె ననుమాటయే గోచరించె .
కాశీ. 9 225.

3. ఉంపుడుకత్తె

సీ ముండపై వలపున రెం డెఱుఁగక మోవి
యానఁగానే బొల్లు తేనె గాదు. వేణు. 5.

కం. తలిదండ్రులు గడియించిన, ములుగుఁలో విత్త
మెల్ల ముండల కొఱకై, వలపునను సరిసి
పెట్టుచు, నెలమి మెయిన్ మఱగె నొక్క
యాడిగదానిన్. కల్లా. 1 (శ. ర)

4. వంచకురాలు, ధూర్తురాలు.

సీ ఏజంత బోధించెనే నిన్ను నాదల్లి కాన పాషండ
సంగతుల మెలఁగ, ఏబోఁడి గావించెనే యింత
విరిపోటు తల్లి నీ కుపనిషత్తరుణితోడ, నేముండ
యొడఁబాపె నే నిన్నుఁదల్లి మామీఁద హత్తిన
కూరిమియును గృపయు, నేరండ భ్రమయించె
నే నిన్నుఁదల్లి ధర్మంబు మోక్ష సంబద్ధంబు
లనుచు. ప్రబోధ 3 3.

సీ పెట్ట నేరనిరండ పెక్కు నీతులఁ బెద్ద గొడ్రాలి
ముండకు గొంతు పెద్ద ... వేణు 20.

(ఇట నిందాద్యోతకము.)

విశే. 1. పనికి మాలినవాఁడు, పనికిమాలినది.

మ. .. ఈ, ముగురం గూర్చిన ముండదైవమున
కున్ మోమోట లేదోసుమీ ! ... భీమ. 3. 6.

2 వంచకము, మోసపుచ్చునది.

గీ అతని తాకఁ దలఁచక యధికశక్తిఁ, బోవుటయు
బిచ్చపడి ముండపులుఁగు లకట, మోసపుచ్చెర
నన్నని చూచి బోయ, యలిగి మతిమంతు
మెడ యొగ్గ నులిమి చంపె. కేయూర. 2 74

వి. ఇది యుత్తర పదముగా నుండి నిందార్థమును బోధించును.

సీ తన తల్లి శిశువుల తలఁ ద్రుంచి వైచినఁ జెడు
ముండ యనుచు వచింప రాదె .. వేణు 67

గీ అవని నిఁక మీఁద నైన . లంజెముండ కాఁ బుట్ట
వలయు వేణు 102.

జ ముండమోపి, ముండమోయు, ముండరి,
ముండల మారి

ముండ. సం వి. ఆ స్త్రీ 1 ముండీరిక యను వృక్ష విశేషము, బోడతరము (వృ వి.) 2. కొన్ని నియమములు గల భిక్షుకురాలు

ముండకుఁడు. సం. వి. అ. పుం. మంగలివాడు.

ముండకోపనిషత్తు సం. వి. ద్. స్త్రీ. అథర్వవేద సంబంధమైన యుపనిషత్తు.

ముండచణకము. సం వి. అ. పుం. కాయధాన్య విశేషము

ముండజము సం వి అ. న. ఇనుము, లోహము

ముండనము సం. వి అ. న వపనము, గొఱుగుట

ముండఫలము. సం. వి. అ. న. కొబ్బరికాయ

ముండము సం. విశే (అ ఆ అ) 1. గొఱుగఁబడినది.

2 నీచమైనది, తక్కువది

వి అ పుం పైయాకులు గొట్టివేయఁగా మిగిలిన చెట్టు మొదలు.

న. 1. గోపరసము, బాలెంతబోలము 2. ముండకోపనిషత్తు, పుం. న తల. శిరస్సు (మే ని.).

ముండమోపి. వి. (√ముండ. క. ముండమోపి.

త ముండై మోప్పి) విధవ, ముండమోసినది
ద్వి వాపోవుదురె ముండమోపులపగిది ...
పండితా దీక్షా 82 పొ

ముండమోయు అ క్రి. (√ముండ + ముండ మోసు) 1 వైధవ్యము నొందు
2. వ్యర్థమగు (శ. ర.).

ముండరి. విణ. (ముండ + అరి^{3}) ముండమారి. విటుఁడు.

గీ. శాకుండు వృద్ధు పగవాఁడు చుట్టము, బూతు
సూనగాఁడు పాతకుండు, బొంకులాఁడు
ద్రుచ్చు ముండరి కొండీఁడు, కల్లు త్రాగు
వాఁడు గాఁడు సాక్షి విజ్ఞా వ్యవ. 104

ముండలమారి. విణ. (ముండలు + మారి.) జారుఁడు, వైశికుఁడు (శ. ర.)

ముండశాలి సం. వి. ఇ. పుం. నిశ్శూక శాలి, వ్రీహి భేదము (వృ. వి)

ముండాయసము. సం. వి. అ. న. ఇనుము. (రా. ని.)

ముండి. సం. విణ. (న్. నీ. న్.) 1 గొరుగఁబడిన వాఁడు. 2 కొమ్ములు లేనిది.

వి. న్. పుం. 1. మంగలవాఁడు. 2. బోడతలము (వృ. వి) (శ. ర.).

ముండితము సం. విణ. (అ. ఆ. అ) గొరుగఁబడినది, కొమ్ములు నఱుకఁబడినది

ముండుఁడు. సం. వి. అ. పుం. 1. తురకుఁడు, మంగలి, 2 రాహువు.

ముండ్రము వి. ఒకానొక రత్నదోషము.

ఆ. ...కోణములును ధారలు లేకున్న, ముండ్ర
మంత్రు దాని ముట్ట రాదు ... రత్న. 25.

ముండ్లకంచె(చియ) వి. (ముండ్లు + కంచె) ముండ్లకంప వెలుగు, ఆవేష్టకము.

ముండ్లపంది. వి. (ముండ్లుపంది. త. ముళ్ళంపన్ని) పదుపంది. శల్యము (శ. ర.).

ముండ్లములుచింత. వి. (√ముల్లు) ఒకానొక కూరాకుచెట్టు.

ద్వి. అలరి మిక్కిలి ప్రియం బయినది ముండ్ల
ములుచింతకూర నామోదించి యతఁడు ..
ద్వి పదమ 8 ఏరి పొ (చి. ని పా)

ముంత వి. (త. మొంతై.) దార్వాదికలశము మానిక, కలశము

సీ. దార్వాది కలశముల్ దనరుముంతయనంగ ..
ఆం భా. 2 245.

గీ. చక్రి పొడమంగఁ జాత్రివస్థాన మయ్యె, వోరి
మీవంశమందుఁ దాఁ గోర్వఁ జాలు, వారిఁ
జూపుము కుమ్మరావమున రాఁగి, ముంత
లేఱంగఁ గలవె నీ కింత యేల ?
ఉ హరి 2. 48.

కం. చెప్పెద ముంతెడుముత్యము, లిప్పింపుము నాకు
ననుచు నెఱుకత తనతోఁ, జెప్పఁగ నానృపసతి
విని, యప్పుడ ముత్యములొసంగె నానంద
మునన్. వేం. మా. 5. 22

సీ. కుడుపాభిధానమై యడరు నవని, మాన నా
ముంతనా మానిక యనఁగను ...
ఆం. భా. 2 270

సా. చల్లకు వచ్చి ముంత దాఁచు — కార్యము
నిమిత్తము వచ్చి యాకార్యమును మఱుఁగు
పెట్టియుంచు అనునర్థమున నుపయోగించు
సామెత.

ఆ. నిన్ను నొరసి చూడ నున్నదే పదియాఱు
వన్నె పసిఁడికొదువ లెన్నఁగలదె, మాయభీష్టమైన
మాట చల్లకు వచ్చి, ముంతదాఁచ నేల యింతి
వినుము. వై జ. 3. 7.

చం. జలజదళాక్షి యేమిటికిఁ జల్లకు వచ్చియు
ముంత దాఁపఁగన్ .. విక్ర. 7. 38.

జ. ముంతపొగ, ముంతమామిడి, ముంతవాటు

ముంతపొగ. వి. (ముంత + పొగ) పిశాచిబాధ తొలగుటకై ముంతలో వేసిన మిరెపకాయలపొగ. (క్రమముగా నిది యొక శిక్షగా నేర్పడినది.)

సీ పతిపత్ని నని మేనఁ బసుపు పూసికొనంగ బోగ
సులా యని ముంతపోగ ఘటించు ..
శుక 2 115

ముంతమామిడి వి. (ముంత + మామిడి, త ముం దిర) అగ్రకీలము, జీడిమామిడి (వ్య వి)

సీ మొన్న నాఁటితి మొక్క ముంతమామిడి
మొక్కఁ,దోయ మెత్తెన నతముఁ దొలఁగె
నోర్తు .. కృ శకుం 3 83

ముంతపాటు వి (ముంత + పాటు) ముంతలో వైచి దాఁచుట

సీ మోసపోయితి దీని ముంతపాటునకైనఁ జేకూ
ర్పలే నైతి రూకరుట్ర ... నిరం 2. 123.

ముందటపంది వి (ముందు + పంది) ఆది వరాహము

చం .. బగరున్, మెఱుఁగుల కొమ్ముచేఁ బుడమి
మీఁటిన ముందటిపందిపోఁడికన్ ..
అచ్చ భా 3 45 పు.

ముందటేఁడు వి (ముందు + ఏఁడు,) కడచిన సంవత్సరమునకుఁ బూర్వసంవత్సరము, పరారి.

ఆ కన్నులందు మదము గప్పి కానరు గాని,
నిరుడు ముందటేఁడు నిన్న మొన్న, దగ్గులైన
వారు దమకంటెఁ దక్కువా ...
వేమన 1. 169.

ముందర (రు)—ముందఱ. వి ఔ ముందు. (అదంత మని శ. ర.) వ్యవ. ప్రయోగములందు ఔపవిభక్తికముగాఁ గానవచ్చుటచేతను, కు. సం లో నుదంతముగా నుండుటచేతను, పై రెండురూపములు గ్రహింపఁబడినవి. నిర్ధారక ప్రయోగములు లేవు)

క. ముందుభాగము, పురోభాగము.

సీ. శ్రీనాయకుండు రక్షించు నీముందర వేధ
రక్షించు నీవెనుకదిక్కు ..
హరి. పూ. 5. 160.

సీ. దండధరుండు ముందర బరాబరి సేయఁ బరుఁడై
చరింప నిశాచరుండు ... దశా. 2 128.

సీ వెనుక ముందఱ లేక సెనవైన చుట్టాలు ...
నైష. 1 107.

(చ) వెనుక

చం ... వేడ్కల వెల్లిఁ దెల్లి—, మునుఁగుచు నేల
వేల్పుతల ముందరిపల్లియ కేగ .
సీతా 1 100.

(ట.) మొదటికాలము

కం దరణి గడుఁ జెడువారును, బహిటికి వృత
తైలధాన్యములఁ జెచ్చెర ముందర సంగ్ర
హింతురు ... భార ఆ. 3 241

మ .. అహో యిట్టివార్త ముందరగానే విని
ఘోణియై చనియెఁ బాతాళంబునన్ డాగఁ
గాన్ .. దశా 3 171.

(త.) భవిష్యత్కాలము, ఆగామికాలము

చం మొలచు వచఃప్రసంగములు ముందరఁగాఁ గల
కావ్యరేఖ పెం,పెలయ ... రాఘవ 3. 64

చం . పీనితో, నుఱక పెనఁగ మాకుఁ జలమో
ఫలమో తగ నీవు నిట్టులి, మొఱకుఁ దనంబు
దక్కి మిటముందర నీఁగుద మంతభంగమున్....
భా. రా యు. 716.

(ప) ఉదర్కము, ఉత్తరకాలఫలము

చం వెఱవనివారలుం గలరె వీరలు ముంద
రెఱుఁగ రక్కటా ! భార. ఆది. 6 174.

ముందఱ(ఱు)—ముందర వి ఔ (ముందుకాలము, పూర్వకాలము.)

చం. చిఱుతఁదనంబునం దగవు చిత్తమునం దల
పోయ లేక ముం,దఱ వటు పోవనిచ్చితి ...
భార. ఉద్యో. 3. 361

చం. పరముకపర్దసంగమునఁ బావన మైన సురా
పగాంబువుల్, శిరమునఁ దాల్చి ముందఱు
ప్రసిద్ధియుఁ సిద్ధియుఁ గన్నకంటె నీ,పరమ తపః
ప్రభావమునఁ బర్వతవల్లభుఁ డిప్పు
డెంతయున్. కు. సం. 7. 844.

కం ఎన్నితెఱఁగుల ముందఱ, విన్నను మురవైరి
మహిమ విన నింపగు .. ఉ హరి. 2. 67.

(మొదటికాలము)

ఉ. ... ఎల్లవాఁడుం దనవారిఁ దోకొని కడున్ రభసంబునఁ గూడి వార్తకున్, ముందఱఁ బోయి గోధనము ముట్టుకొనన్ వలయున్ మహోగ్రతన్ ... భా. విరా. 2. 126.

కం ముందఱ వచ్చితిఁ దావక, సందర్శన మర్థిఁ గోరి సకలంబును గావించిని విడియించితి వా, రందుఁలకుం గదలి పత్తు రెల్లిటి కనినన్. జై. భా 3 85.

(ఆగామికాలము)

వ అట్లగుట నింక ముందటి భవంబునకు నిట్టి యైశ్వర్యం బొకం డేల ధర్మార్థ కామ మోక్షంబులం దేది గోరిన నట్టి చతుర్విధ ఫలంబులకు భగవత్సేవాకరణం బొకండు సాధనంబు. కవిక. 5. 27.

సీ కడివోడు నా కిమ్ము పడఁతి యీ గేదంగి నవఁ గడవోమి ముందటికిఁ జూడు ... ఆము. 2. 19.

(ఎదుటి ప్రదేశము)

చం. వడు మన దింతిచన్నులతనర్పున ముందఱు గానరాదు .. కు. సం. 8. 16.

సీ. కనుఁగవ మెఱుఁగులు గదిరిన ముందఱఁ బుష్పోపహారంబు పోలుపు దాల్చ ... భార. విరా 1 608.

గీ తలవరులు కొంద ఱోలని ముందఱఁ జనంగ ఆము 2. 75.

జ ముందఱి మ్రాను.

ముందఱిమ్రాను వి (ముందఱ + మ్రాను) అరిణ నిలుపుటకై యడ్డముగాఁగట్టఁబడినమ్రాను. (శ. ర)

ముందల వి. (ముఁదు + తల త మున్దలై.) కం ముందలె.

1 శిరఃపురోభాగము, తల ముందఱిభాగము

కం మొగిచినచేతులు ముందల, నిగిడించి నితాంత వినయనియతిం జారుల్, దగ విన్నవించి రిల్లని, జగతీశ్వరునకు నిజప్రచారం బెల్లన్. భార. విరా. 3. 79.

సీ జొడల ముందల యన శిరోగ్రము ... ఆం భా 2 145.

2. తలముందటి జుట్టు.

ఉ. అట్టుల దుస్ససేనుఁ డదయాకృతి ముందల పట్టి యీడ్వఁగా నెట్టు సహించె మామ సతియేడ్పు టెలుంగున కెట్టు లోర్చె ... భార. ఉద్యో. 1 347.

ఉ ముందల వట్టినట్టు తన ముఖ్యతరాస్త్రము గొన్న దేవకీ, నందనుఁ జూచి సాధ్వసము నానయుఁ గ్రమ్మఁ గరీంద్రు డగ్గి సంక్రందనుఁడు ... పారి. 5. 68.

ముందలకట్టులు—తలముం దున్నజుట్టు.

చం మునిమనుజాసురాహిసురముఖ్యుల వీఁపుల తోలు లెత్తఁగా, మును గుది గట్టి మోఁది యును ముందలకట్టులు గట్టి కొట్టియున్ ... కు. సం. 2. 211.

ముందలపట్టు—తలముం దున్నజుట్టును పట్టుకొని చేయుపోరు.

శా. ... ఇంటికడ నేరితిన్ విజృంభింతువే, నాకీ విచ్చట నంచు నిద్దఱుసతుల్ వాక్యోపవాక్యంబులన్, గాకే ముందలపట్లకుం దొడఁగి రా కల్యాణ వేదిస్థలిన్ పాంచా. 4 24.

ముందలచీర. వి (ముందల + చీర) తలపాగా. ఉష్ణీషము.

ఉ మోహనబాణపాతమున ముందలచీర లెఱుంగకున్నయీ, బాహుబలంబుతోఁ గడఁగి పార్థునిఁ దాఁకెడుబుద్ధి గ్రమ్మఱన్, సాహసవృత్తిఁ జేసి యవిచారతఁ బోయితిమేని వాఁడు పూర్ణాహుతి సేయఁడే మనలనందఱ నొక్కట మార్గణాగ్నికిన్. భా. విరా. 5 278.

ముందు వి జొ. (క త. ముందు) 1. పూర్వకాలము

ఉ ముందటియట్ల యింకఁ బదుమూఁడు దినంబుల మాత్రకున్ భవ, న్మందిరవాస మియ్యకొనినం గద తీఱు మదీయవాంఛ ... భార విరా. 3, 62.

కం. ముం, దెన్నఁడు లేని యోపిఁ ముంచుచు నుండెన్ .. నీలా. 3. 54 2 64.

2 ఆగామి కాలము, భవిష్యత్కాలము

వ అటమీఁదఁ గ్రిందటఁ బదితరంబుల వారను ముందటఁ బదితరంబుల వారును ... భాగ. 10 ఉ 481.

ఉ ఇన్నియు నీకుఁ దేటపడ నే నెఱిఁగించితి నింక ముందటన్, జన్నము సేయఁగా వలయు శౌరి వెసం బిలిపింపు నీకు స,ఖ్యోన్నతిహేతు వయ్యెదుకులోత్తముఁ డన్న మహీవిభుండు ని,ర్భిన్న విరోధిసైన్యుఁ డగు భీముని జేరఁగఁ బిల్చి యిట్లనున్ జై. భా. 3. 45.

3. ఉదర్కము, ఉత్తరకాలఫలము.

సీ. ముదిమి యెవ్వరికైన ముందు దోఁపఁగనీదు బాల్య ముద్దండతఁ బ్రబలఁజేయు ... నీతి. 43.

4 పురోభాగము.

కం. ఎటవోవ వచ్చు నిను ముం,దట నిడుకొని పోర నున్నతగు రాజుల నెక్కటిఁ దోలెడు సాత్యకి నీ, పటుఁ దరుముదుగాక యెదుగ వగునే నీకున్. భా౦. ద్రో. 4. 94.

కం లలవకనుదోయి ముందట, వలవడ నలినంబు మలిన మయ్యెను ... శైష. 2. 12.

ఉ. మువ్వలు గంటలున్ మొరయ ముందటి కూఁకటి రావిరేకతో, నవ్వనజాతుఁ డాడు ... హరి. పూ. 5. 191.

5. ముంగల, సమ్ముఖము

చం. విరటుఁడు నిన్ను నెప్డు పసివేవురముందటఁ జెప్పు బాహుని, స్ఫురితుఁడు శౌర్యశాలి కుల భూతివిశేషవిధాయకుండు భూ,భరణవిశారదుండు జనభవ్యతపఃఫలసంభవుండు గా, తర పరిరక్షకుం డనుచు దానికి నీడుగఁ జేయు మిత్తఱిన్. భార. విరా. 4. 7.

ఇ. ముంగడ, ముంగమురము, ముంగమురాము, ముంగమురారి, ముంగయి, ముంగయిమురారి, ముంగల, ముంగలి, ముంగామురము, ముంగామురారి, ముంగాముసుగు, ముంగాలు, ముంగిలి, ముంగురుమొటికలు, ముంగురులు, ముంగేలు, ముంగై, ముంగైమురారి, ముంగైమురువు, ముంగొంగు, ముంగొన, ముంగోపము, ముంగోపి, ముంగోరు, ముంగోఱు, ముంగోలు, ముంజూరు, ముంజెయి, ముంజెఅంగు, ముంజే, ముంజేకోక, ముంజేయి, ముందటిపంది, ముందఱేఁడు, ముందల ముందలకట్టులు, ముందలచీర, ముందుకొను, ముందుపడు, ముక్కొమ్ముమొకము, ముగ్గోయ్య, ముచ్చిక, ముచ్చికకొడి, మునిముంగల.

ముందుకొను అ. క్రి. (√ముందు) వ్యాపించు.

గీ, మురజపణవాది ఘోషముల్ ముందుకొనియె ఉదా. 8. 165.

ముందుపడు. అ. క్రి. (√ముందు) మునుకొను, ముందగు.

(వ్యావ.) ఏపనికిని వాఁడు ముందుపడును(శ. ర.).

ముంపించు. స. క్రి. (√ ముంచు) మునుఁగఁ జేయించు.

ద్వి. ... వారి నందఱ నాపుట్టిమీఁద, ఘనమైన యొకమూఁక గాఁగ నెక్కించి, తామున్న యవలికి దాఁటి కాసీల, నామహా సింధుమధ్యమున ముంపించి. ద్వి. పరమ, 7. 541 పొ.

ముంపిరి. విశే. (√ముంపు) ప్రవృద్ధమైనది

ఉ ముంపిరి రాజ్యగర్వమున ముందర గానవు గాక ధాత్రిఁ బ్రా,లింపరొ తొంటిరాజులు దిలీప ముఖుల్ మునికోటికూఁత లా,లింపరొ నొంపరో మదవిలీఢకఠోరనిశాటఝూటమున్, నింపరొ దిక్కటాహముల నిర్మల కీర్తి సుధాంశు చంద్రికల్. రాజ. చ. 2. 17

ముంపు. వి. (ముంచు) 1. ముంచుట.

చం. .. తచ్చరణంబు నిర్జరో, దకములముంపునన్ దడియ ... రామా. 6. 86.

2. వృద్ధి, పెంపు.

సీ. వివిధసింహకిశోరవిహృతివిభ్రమలీలఁ జై కొను బహువీరభటుల ముంపు ... కవిక. 2 67

(కావేరీవర్ణనము)

వ ... నయసంపన్నసంపదయుంబోలె ముంపు దప్పక వసంతసమయతరుసంతతియుంబోలె బలుమోసులెత్తుచు ... శ్రీరం. 1. 132.

3. వెల్లువ, ప్రవాహము.

ఉ మారునిమాయపంపు దినమానముమేల్ సడలింపు జారిణీ, జారులకుత్తరింపు జలజంబులకుం దలవంపు కోకసం, సారము మట్టగింపు నెలబాలునిరాకకు మోమువొంపు శృంగార రసంబుముంపు కనఁగాఁ దగెఁ జీకటిగుంపు పెంపుగాన్. ఉ. వి. 4. 41.

4 గుంపు.

కం. జలదములముంపు దప్పినఁ, గలితప్రభఁ బొల్చె దిశలు గర్దమ మింకెన్, జలి యింతకుఁ గడు మించెన్, గొలఁది తటిన్నదము లెల్లఁ గొంచెము లయ్యెన్ చిత్రభా 2. 26.

వ, దట్టం బగునెయ్యంబున వెదురు బియ్యంబు లొండొంటి కొసంగఁ గరివరకరేణువులు వంపముంపు చెడి యిట్టట్టు వడి తిట్ట లగు బిట్టల సంకటంబు లగశొంకల వీక్షించి. మనుచ. 4. 37

5 అతిశయము

మ. వేసటఁజముంపున్ మాటపైఁ గంటగిం, పును వర్ణ్యక్షితిపాలపాళిపయి నింపున్ నింపమిం దెల్పినన్ .. భోజరా. 4. 260,

6, లక్ష్యము గుఱి.

(కావేరీ వర్ణనము)

వ. ... అతిరథపటిష్ఠనిష్ఠురబాణశ్రేణియుంబోలె ముంపు దప్పక యొడ్లు భేదించుచు ... శ్రీరం. 132.

వి॥ ప్రియమైనది, ఇష్టము.

(ఈ యర్థమునకుఁ బ్రయోగాంతరము లేదు. ఇంకను విచార్యము.)

చం. అనునెడఁ గ్రమ్మఱం గినిసి హంసుఁడు నాడిభకుఁడు దోడిదు, ర్మనుజులఁ గూడి దండము కమండలువుం బిరరంబుఁ జిక్కముక్, ముకుకొని వెండియున్ యతులముంపగు పొమ్ములఁ గాల్చి కాల్చి క్రొవ్వునఁ గఱకుట్టు ఒయ్యెడఁ జివుర్గొని పోయిరి వేడ్కనూరికిన్. ఉ. హరి. 4. 71.

ముంపుగొను. అ. క్రి. (ముంపు+కొను) 1. గుంపుగూడు.

కం. ముంపుగొని విరుల వానల, జొంపంబులు గురియ సురలు సుమనోమధుపల్, తుంపర సెగయఁ బరాగపు,రొంపుల భూభాగ మతినిరూషిత మయ్యెన్. భాగ. 3. 510.

2. నిండు, పూర్ణమగు

వ. (వెన్నెలలు) గర్భాంగకంఠగుహాకుహరంబుల ముంపుకొని మెఱయుచు... పారి. 2. 52.

ముకాము. వి. (హిం. ముకామ్) నివాసము, మకాము.

కం. కుండినపురిని ముకామిగ, నుండునమాత్యుండు ప్రకటితోత్సవవార్తా, మండితరేఖ యొసంగ న,ఖండితమతి రయము మెఱయఁగాఁ బని వింటిన్. భోజసుతా. 1. 109.

ముకు—ముక్కు[1]. వి. (క. ముక్. త. మూక్కు) నాసిక.

కం. పఱచునొకకడితిఁ బతి ముకుఁ, జెఱమలకై యేయఁ జిప్ప చినుఁగఁగ నది యుక్కఱఁ గాఁడి దుస్సి పాఱిన, నఱిముఱిఁ జోపిరువు వాఱి యల్లటు పడియెన్.. మనుచ 4 45.

గీ కోప మిటు తానొ కాదొ యోభూపవర్య, అది యపుడు వచ్చె నామీఁద నావహించి, కటము లదరించె మొగ మెఱ్ఱఁగా నొనర్చె, బొమలు ముడివెట్టె ముకుపుటంబులు గదల్చె. కువల. 2. 33.

ముకుచాయన్ — ముక్కునకుఁ దిన్నఁగా

మ. ... మూఁడవయామంబున నొక్క నాఁడు ముకుచాయన్ దివ్వెటీ ల్గొల్చి రా, నవధానం

బున నింటిత్రోవఁ గలహంసానూనయానం
బునన్ ... వేం పంచ 1 115.

చ. సరసిజబాంధవుండు ముకుచాయ ననూరుఁడు
తేరు గోల సుస్థిరతర తన్నిబద్ధపంజిహ్వాగ
పాశము లొలి వ్రేల నప్పురికరు లజ్జనాళముతె
పో యని తుండము లెత్త దడిసోత్తములు
నేఁగు భీతిమెయిఁ దత్ప్రహితేక్షణుఁడై యం
బునన్ [illegible] 1 [illegible]

జ. ముంజెరమ, ముకుఁగ్రోలు, ముకుఁజెఱమ,
ముకుఁద్రాడు, ముకుదూలము, ముకుబొమ్మ,
ముకుబంతి, ముకు మందు, ముకుమచ్చ

ముకుందకము సం. వి. అ. పుం. 1. ధాన్య
విశేషము, షష్టికలు 2 ఉల్లి (వ్య వి).

ముకుందము సం. వి. అ. పుం. 1 పాదరసము
2 మణివిశేషము, ఒకజాతిమాణిక్యము. 3 కుబే
రుని నవనిధులలో నొకటి

ముకుందుఁడు సం. వి. అ. పు. విష్ణువు

ముకుందుబల్లెము. మి. వి. (ముకుందుఁడు +
బల్లెము) ఒకవిధమైనబల్లెము.

చం. వలలును బోటుకోలలు సివంగులబండ్లు
ముకుందుబల్లెముల్, .. చిలుకులు చిల్లి
కోలలు విచిత్రగదాధనురాదిసాధనం, బులు
దనరంగ వెంబడిని బొంగి చెలంగుచు నేఁగి
రొండొరుల్ ... ఇందు. 2. 58.

పంచచామరము ముకుంద సత్కృపాకటాక్షము
న్విరాజిలన్ నృపా, ముకుందుబల్లెముం గరంబు
పూని ... కృష్ణ 3. 87.

(ముకుందబల్లెము. ముద్రి పా.)

ముకుఁగ్రోలు—ముక్కుగ్రోలు, వి. (ముక్కు +
క్రోలు) ముక్కురంధ్రము
(బ. ముకుఁగ్రోళులు)

సీ. శ్వాసమారుతవేగవశమున ముకుగ్రోళ్ల, వెలికి
లోనికి జంతువితతి వాలి ...
భా. రా. యు. 857.

ఉ. [illegible] దీనివాలధి సుధాంశుహాటకరక్కెచె
దీనియా, కుండపాదుఁగు దీనిముకుఁగ్రోళులు
భూమిలోలాంతరంబులే .. పాండు. 5. 245

క. వైవస్వతుండు తుమ్మిన, నావిభుముకుఁగ్రోళ్లఁ
బుట్టెవతులైశ్వర్య, శ్రీనిష్ఠుఁడు సాధుజనసే,
వానిభుఁ డిక్ష్వాకుఁ డిర్భవంశవిభుండై.
[illegible] పు. 5. 65.

ముకుఁజెఱమ. వి. (ముకు + చెఱమ) నాసా
పుటము
(చూ. ముకు)

ముకుఁద్రాడు. వి. దే. (ముకు + త్రాడు)
నాథము, ఎడ్లకు ముక్కున గుచ్చెడుదారము,
సీ. ముక్కుగిట్టఁ బట్టి ముకుఁద్రాళ్లు గుట్టించి,
గంతగోనెకు వాని గంతపఱచి ...
నా పంచ 3. 18.

అ. వేగపడుట మేలె వినుము కార్యము దీఱుఁ,
దీఱకుండు దానితెఱఁగు దగిన, యప్పు డాడ
రాదె యిప్పుడు ముకుఁద్రాటఁ, గాలు గ్రువ్వ
నేల కమలనాథ ... భార ఉద్యో. 5 220

ద్వి. తెలిమించు ముకుఁద్రాడు తిన్ననిమోము,
గలిగి తేజీకూనగతి నొప్పు మీఱి ... వెలిగిబ్బ
నెక్కి యవ్విధుఖండమౌళి ...
ద్వి. పరమ. 2. 76 భా.

ముకుటము సం. వి. అ. న. 1. కిరీటము.
2. తురాయి. 3. పర్వతశిఖరము, కొండకొన
(వాచ.)

ముకుటి. సం. వి. ఈ. స్త్రీ. వ్రేళ్లు విఱుచుట,
మెటికలు విఱుచుట, అంగుళీమోటనము.

ముకుదూలము, వి. (ముకు + దూలము.) ముక్కు
నడిమియెముక (శ. ర.).

ముకుబొమ్మ. వి. (ముకు + బొమ్మ) మత్స్య
విశేషము.

సీ. వాలుగ ముకుబొమ్మ వల్లికతట్ట పుత్తడికాసు
పూమేను కడిసెలంబు .... హంస 4. 187.

సీ. వాలున ముకుదొమ్మ పల్లిక గండె.
వేం. పంచ 1. 284

ముకుబంతి. వి (ముకు + బంతి) పశువులకు శైత్యముచే నాసారంధ్రములయందుఁ గలిగెడు కేశావృతపిండరూపవ్యాధివిశేషము.
(దీనిని సేకరించి యుంచుకొని, మఱియొకదానికావ్యాధి కలిగినప్పుడు తన్నివారణార్థము దీనిఁ గొని బడపివేయుదురు)

వ. ... చూఁడుఁగొడుపులను వాదోళ్లు ముకుబంతులు మొదలుగాఁ గలసాధనంబులు గొని వచ్చి తెవులుఁగొంటులఁ జికిత్సించు వారును ..
హరి. పూ. 5. 143.

ద్వి. మొలవిడి సెలతెవుల్ ముకుబంతి కపట,
... ... ఆదిగా నెన్నఁ,
గలపసరాలరోగములకు నెల్ల.
నవనాథ. 1. 41 పా 5 పం.

కం. ముకుబంతి తలకు నెక్కిన, నొకకాలమునందుఁ బసర ముడుగక దగ్గున్, ఒకపిల్లిగడ్డయాసురభికి నస్యము సేయ దగ్గు పేర్కొని మామన్ ... గో. 1. (చి ని.)

ముకుమందు వి (ముకు + మందు) నాసారోగముఁ బోఁగొట్టు నస్యవిశేషము.

మ ... ముకుమందై యేర్చునావం జిగు, తొక్కను పచ్చళ్లను ... ఆము. 1. 82.

ముకుమచ్చ. వి. (ముకు + మచ్చ) నాసికాచిహ్నము, ముక్కునందలిమచ్చ.

సీ. మూపురంపుగఱికిమేఘరి ముకుమచ్చతత్తడి పడి దుముదారు చూప ... ఉ హరిశ్చ 3. 121
(ముకుమచ్చతత్తడి—ముక్కునందు వలుపు గల వాహనము, వృషభవాహనము).

ముకురము సం. వి. అ పుం 1. అద్దము. 2. ముకులము, అరవిరిమొగ్గ 3. కులాలదండము, కుమ్మరిసారె త్రిప్పెడికఱ్ఱ. 4. వకులవృక్షము, పొగడచెట్టు. 5. మల్లికాలత.

ముకులము, సం. వి. అ. పుం. న. 1. అరవిరిమొగ్గ. 2. శరీరము.

ముకులితము. సం. విణ. (అ ఆ ఇ) 1. ముకుళములు (మొగ్గలు) గలది. వికసించుచున్నది. 2 సగము మూసికొనఁబడినది. 3 మూయఁబడినది

ముకుళించు. సం. అ. క్రి. మోడ్చు.
వ .. నవ్వువెన్నెలల ముకుళించినకెందమ్మి మొగ్గలన. ఉ. రా. 1. 138.

ముకుళీభవించు సం. అ. క్రి. ముకుళించు మోడ్చు

చ .. నయనంబులు మూయుచు నిద్రఁ జెందెనో, యన ముకుళీభవించె దివసాంతమునందుఁ బయోజషండముల్ ... అని. 3 5.

ముకువు. సం. వి. ఉ. పుం 1. విముక్తి, విడుదల 2 ముక్తి, మోక్షము

ముకూలకము. సం. వి. అ. పుం. దంతిచెట్టు. (శ ర)

ముక్క—మ్రుక్క వి. 1. ఖండము, తునక.
ఆ. తోఁచు శకలసంజ్ఞ తునక తుండెము తుండె... తునియ ముక్క ... ఆం. భా. 1. 79.
చ. ... కాదని తప్పు పట్టినన్, మొక మటు క్రిందుగాఁ దిగిచి ముక్కలు వోనియునుంప కత్తితో, సిక మొద లంటఁ గోతు ..
(చాటువు)

2 చిన్నమాట

సీ. సంధ్యముక్క పఠింపఁ జాలనియతఁ డెట్లు క్రత్వమస్థానసంగతిఁ నోవు ... రామలిం. 57

ముక్కంటి. వి. (మూఁడు + కన్ను. క. ముక్కణ్ణ, త. ముక్కణ్ణన్) త్రిలోచనుఁడు, శివుఁడు

శా. ఘంటాకర్ణుఁడ నేను నాయనుఁడుఁ డీకాలాంతకుం డేము ముక్కంటిం గొల్తుము ...
ఉ. హరి 2. 140.

సీ. ముక్కంటితలపువ్వు మున్నీటిలేఁబట్టి కైటభారాతి డాకన్నుదమ్మి ... నైష. 8. 201.

ముక్కంటిచుక్క వి. (ముక్కంటి + చుక్క) ఆర్ద్రానక్షత్రము.

(ఉత్తరభాద్రపదానక్షత్రము అని శ. ర.)

ముక్కంటిచెలి వి. (ముక్కంటి + చెలి) కుబేరుఁడు, త్ర్యంబకసఖుఁడు.

ముక్కంటిపండు. వి. (√ముక్కంటి) కొబ్బరికాయ (ప్రా., శ. ర.)

సీ. దం బెచ్చుతపసికమ్మం జావపేఁకున్నందలి
కుందేటికందు నొకఁడు, చాయజక్కవచంటి
సాహెబుపాపని తుటికిమానిక మగుడుంత
యొకటి, ముక్కంటిపండుల మ్రొక్క
లీడేర్చు నాయంకుని తండ్రిచేజింక యొకటి,
జాళువాపరపయ్యెఁ జంపి యాపట్టికి మేలిచ్చు
సామేని మెకము నొకటి.

గీ. నీటియొకమీని మొలనూలు బోఁటిమిన్న,
యొంటిపంటను గలకిటి యొకటి దక్క,
కలను నెమకిన మెకములపాలవుఁ గాన, మేము
జేజేలఁ గాచినసామిసంద. ప్రబంధ 128.

ముక్కంటిమల. వి. (ముక్కంటి + మల) కైలాసము.

ఉ. వింటి నపూర్వ మొర్వి నొకవింటిశరుండె
జయించువాఁడు ముక్కంటిమలం దెమల్చిన
మగఁటిమితో దిడుతాణెము ...
చం రా. 5. 56

ఇట్లే, ముక్కంటికొండ, మొ.

ముక్కంటివాల్గంటి = పార్వతి, భవాని

వ. అని రహస్యంబుగా నవ్విద్య నాకు నుపదేశించి,
ముక్కంటివాల్గంటి మింటిచొప్పునం జనియె...
మనుచ. 6. 58.

ముక్కాఁడి వి (మూఁగు + కాఁడి) 1. దుక్కిచాలించి యాహారమునకై పోవునపుడు అరకలన్నిటి నొక్కచో ప్రోగుచేసి యొక్కటిగాఁ జేర్చి నిలిపినట్టి యా యరకల కాండ్ల మొత్తము (శ. ర.). 2. అనేకులకు ఏకకాలమున తగిలెడివ్యాధి (శ.ర.)

చం. విరహులఁ జంపసాగితివి వేయన నేమిటికూరు
ముక్కాఁడిన్, ఒగినఁ బోఁడుఁబోతులరం
ఒనమూటనిజంబె పోశీ.

ముక్కటము వి. (√మూఁడు) ఆముదము, ఆవునేయి, నువ్వులనూనె చేర్చి శిశువులకుఁ బెట్టెడి యాహారము.

వ్యాప మూఁడునెలలు వచ్చువఱకు శిశువులకు ముక్కటము పెట్టుట యాదేశమున నాచారము.

ముక్కవించు అ. క్రి. (ముక్కు^{1}) ముక్కు. శ్వాసము బిగఁబట్టు

ద్వి. కూఁకటి గిలుపుచుఁ గొక్కరించుచును,
మూఁతులు ముఱుపుచు ముక్కవించుచును.
పండితా. ప్ర. 471 పా.

ముక్కద్దము. వి (ముక్కు + అద్దము) సులోచనము.

ముక్కనుసామి. వి. (మూఁడు + కను + సామి) ముక్కంటి, శివుఁడు.

తరు. తివిరి ముక్కనుసామిఁ గొల్చినఁ దెల్విఁ
బొందరె వేలుపుల్ ...
అచ్చ. భా. 4. 59 పా.

ముక్కన్ను. వి. (√మూఁడు) మూఁడవకన్ను, మూఁడుకన్నులు.

ద్వి. గ్రక్కునఁ దనమహోగ్రత తేటపడఁగ,
ముక్కన్నుఁ దెఱచి కామునిఁ జూచుమాత్ర.
భస్మీకృతుండయి పడియుండె మారుఁడు.
మృ. వి. 2. 22.

సీ. ఎప్డు విజృంభించి యొఱమంట లెగయంగ,
ముక్కన్ను తెఱచెనో మునుకతపసి ...
వీర. 2. 128.

ద్వి. ముకురంబు నెక్కొల్పి ముక్కన్నుఁ జూపి.
పండితా. దీక్షా. 73 పా.

ద్వి. పొందారఁ దత్స్వయంభువు లింగమూర్తి,
యందు ముక్కన్ను నొప్పగు చతుర్భుజము.
పండితా. వాద. 201 పా.

ముక్కపడు. అ. క్రి. భంగపడు. (చూ. ముక్కపఱచు)

జ. ముక్కపఱచు.

ముక్కపఱ(ఱు)చు. స. క్రి. (√ముక్కపడు) భంగపఱచు.

కం. ఇక్కడ గాదే మనలన్, ముక్కపఱచె
నొక్కఁబోయ ముని మునుకొని వాఁ,
డెక్కడఁ బోయెనో యిపు డనఁ, గ్రక్కున
నాకాశవాణి గంభీరముగన్
వాల్మీ. 6. 143

ముక్కపురుగు. వి. (ముక్కు+పురుగు) తవుడు ముక్కినయపుడు దానియందుఁ బుట్టుపురుగు, తవుటిపురుగు. (శ. ర., బ్రౌ.)

ముక్కర(ఱ) = ముంగర వి. (ముక్కు + రాయి) నాసికాభూషావిశేషము.

సీ. నెలఁత ముక్కరయందు నీలంబు గాదుసూ,
తెలిదళుకొత్తు ముత్తియము గాని...
ప్రభా. 3. 87.

ద్వి. చెక్కుల మకరికల్ చిత్రించి గొప్ప,
ముక్కరల్ నాసాగ్రములఁ గీలుకొల్పి...
రం రా. బాల. 75 పు. 5 పం.

సీ. .. వాసి, శావిభూషణము ముక్కఱ ముం
గర యనంగ ... ఆం భా. 2. 148.

కం. దక్కినదింబలె మాయపు, ముక్కువ శూర్పణఖ
మించు ముచ్చికలకు రా, నక్కఱకు జంత
రక్కసి, ముక్కరకున్ నోఁచకుండ ముక్కఱఁ
జేసెన్ రామా. 5 128.

ముక్కరమాను. వి. పుల్లిరిసు తిరుగుచట్టము. (శ. ర., బ్రౌ.)

ముక్కరము. వి. (ముక్కు+కారెము సంధిని వర్ణవికారము.) నాసారంధ్రము, ముకుఁగ్రోళ్లు (శ. ర.)

ముక్కలి = ముక్కలిపీఁట. వి. (√మూఁడు)

కం. అక్కడఁ దగఁ గుందనపుం, జెక్కడములఁ
జాల నుల్లసిల్లుచు మిగులం, జొక్క మగుచున్న
రత్నపు, ముక్కలిపై మౌనిచంద్రముని నుంచి
తగన్. విప్ర. 4. 82.

ముక్కలిపీట = ముక్కలి, ముక్కాలిపీఁట. వి. (మూఁడు + కాళ్లు + పీఁట. త. ముక్కాలి.) మూఁడుకాళ్లమర్చిన యెత్తుబల్ల, త్రిపాత్పీఠి.

సీ. పచ్చఁ పని నొప్పుపైఁడిముక్కలిపీఁటనిడి యె
వేడుకతోడ నింతి యొకతె...
యయా 4. 93

ఉ. ముద్దులగుల్కు కుందనపు ముక్కలిపీఁట
వసించె దమ్మిపూ, ముద్దియగద్దియంబోలుచు
ముద్దియ యుద్దియనన్ శుభోన్నతిన్...
విజ. వి. 3. 72., నీలా. 1. 61.

ముక్కాఁక. వి. (మూడు + కాఁకలు) గొప్ప తాపము

ద్వి. బావికడను బిడ్డఁ బట్టినయట్లు, సూచె
మీకును గతి చూపక యున్న, ననుచు
మౌనులఁ జూచి యల్లమ పలికె, మునులార
మీ కింత ముక్కాఁక యేల, సులభంబునను
ముక్తి చొప్పడువిధము, తెలిపెద...
ప్రభు. 4. 135 పు 13 పం

ముక్కాఁకలఁదేఱు — మిక్కిలి సమర్థుఁడగు

ఉ. నీఁకకు మెచ్చి నవ్వి రఘువీరుఁడు తమ్మునిఁ
జూచి వత్స వేఁ, దాఁకు దశాస్యు నేమఱకు,
తచ్ఛదమార్గము లస్త్రసంపదం, దేఁకువఁ బెద్ద
యై యతఁడు దేవగణాదులతోడఁ బోరి
ము,క్కాఁకలఁ దేఱినాఁడు బలుగయ్యములం
దని పల్కి వెండియున్.
భా రా యు. 817

కం ధీరుఁడు తనముక్కాకలఁ, దేఱినదః వాయి
యొకఁ డతిస్థిరబలుఁడై ....
శుక. 1. 257.

ముక్కాకలఁనాఱితేఱు — మిక్కిలి సమర్థుఁడగు‐ అత్యంతప్రవీణుఁడగు.

మ. బలియుం దుర్గుఁడు యౌవనాశ్వధరణీ
పాలుండు తత్సైన్యు లా,జుల ముక్కాఁకలఁ
నారితేఱిన మహాశూరుల్ ...
జై. భా. 1. 87.

ముక్కాని. వి మూఁడు + కానులు) మూఁడు కానులు.

సీ కాని యనఁగను గాకణి వీసిల్లు ..
ముక్కాని యనఁగను బొల్లుఁ దత్త్రయ
సంజ్ఞ... ఆం భా 2. 272

ముక్కారు. వి. మూఁడు+కారులు¹) మూఁడు కాలములు. (చూ. కారు.)

శా ముక్కారుం బండును రాజనంబుఁ జెఱకుం
గవ్వారుపూఁదేనియల్ .. విక్ర 1 90

శా ద్రాక్షారామామణివాటవల్లు లవంగ నాకుల్య
శేపార ముక్కారుం బండుఁ బ్రశస్య సస్య
ములు దశా 1 88, కాశీ 7. 16.

ముక్కాలిపీఁట—ముక్కాలిపీఁట వి మూఁడు+కాళులు+పీఁట.)

సీ. గొడుగుఁబావలు గందపొడిపెట్టె నునుసాన
గడియారం మంచ ముక్కాలిపీఁట
వైజ 3 74.

సీ. చిఱుత ముక్కాలిపీఁట రాచిలుకపంజ,
రములు చిత్రంపు దివ్వెగంబములు గలిగి,
జాను దులకించు కొల్వుహజారమునకు. .
రసిక 1, 61.

సీ. ముక్కాలిపీఁ టనఁ బోలుఁ ద్రిపాత్పురి...
ఆం భా. 2. 166

ముక్కాలు వి. (మూఁడు + కాళులు) ముప్పాతిక.

వ. రాహువు ముక్కాలు గ్రాసంబుగా మెక్కినం జిక్కినరిక్క దొరప్రక్కం దొరఁగు సుధాధారలం గేరడం బాడ .. రా వి 3. 65.

ముక్కిఁడి. విశే. (ముక్కు + ఇఁడి. క. ముక్కడి త. మూక్కలి) ముక్కు లేనివాఁడు, ముక్కు లేనిది.

ఉ ... ఈ, ముక్కిఁడి జంతకుం దగినమొండి
విటుండు నిశాటజాతియం, డొక్కఁడు లేక
తక్కఁడు ... చం. రా 5. 41.

సీ. ముక్కిఁడితొత్తుకు ముత్యపుఁబుస్తెల యన్న
మేఁటికి జాత్య ఘనకుసుమ దామలిం [illegible]
సీ ముక్కిఁడి యాన విగ్రహుండు .
ఆం భా 2. 12

ముక్కిడి వి ఒకచెట్టు (శ ర.)

ముక్కు¹ వి (క. ముక్కు త మూక్కు.)

1 నాసిక, చంచువు.

సీ ముక్కున నాసిక పొల్చు .
ఆం భా 2. 142

సీ పశుడు పొట్టేలితల ధరించినయప్డు, భాతి
ముక్కు గోల్పడిన యపుడు . భీమ 6 44

కం. కరితాడన గహ్వరములఁ, బరిరంభణచుంబన
ములఁ జెరఁబడి పెనఁగన్, ధరణీసురశవ
భూతము, కరిగమనం బట్టి ముక్కుఁ గఱచె
మొదలికిన్ విక్ర. 7 157.

మ . ఆ, కక్కులు ముక్కుల్ తుది నప్పళించు
పటిసిన్ గాన్పించు నాత్మాంగమే, తిలకించున్
బతి యంచుఁ గోకి యొక పెంటేఁ గంతు
సంతప్తయై ఉ రా. 4. 158.

గీ ... తొగరు, ముక్కుబల్పక్కి జక్కపై
నెక్కి ... నీలా. 3 38.

2 అగ్రభాగము.

క. నెలమసలె నిందువదనకు, జలజాతికి వల్ల
నయ్యెఁ జన్నులముక్కుల్ . కాశీ 4. 3

(ఇటఁ జూచుకము అనిభావము)

3 మిక్కిలి చిన్నముక్కలు. (శ, ర., బ్రౌ., వా

అ క్రి. ముక్కటించు, శ్వాసమును బిగఁబట్టు.

సీ ధిక్కరింపకుఁ డంచు బ్రుక్కి పుట్టల దుక్కి
ముక్కువారికి భీతి మ్రొక్కువారు ...
చంద్రా 6 84.

ముక్కుననుండుఁగోపము = శీఘ్రముగాఁ గోపము వచ్చు ననుట

ద్వి చొరకు మెన్నఁడు గాధిసుతుతపోవనము
జడలు గట్టుట వృథా శాంతి యాతనికి.

నడుగక ముక్కున నుండుఁ గోపంబు
ద్వి హరిశ్చ పూ. 6 94.

గీ ...ముక్కుననె యుండుఁ గోపంబు మూర్ఖ
మునికి .. దశా. 2. 47, విప్ర. 4 71.

ముక్కుమొగమేడ = మంచిచెడ్డల విచారణ యనావశ్యకము

ద్వి. ముండగోష్ఠికి ముక్కుమొగమేడఁ దనకు ...
ద్వి హరిశ్చ ఉ 1061 పం.

ముక్కునవ్రేలిడు = ఆశ్చర్యపడు

చం. పదురుకుమారులుం బదురుబ్రహ్మలరూపులు
దాల్చి యెల్లెడన్, విదితముగాఁగ సృష్టులను
వేఱ యొనర్చి సుఖించుచుండఁగా, మొదలిటి
బ్రహ్మ వారిఁ గని ముక్కునవ్రేలిడి యాత్మ
నద్భుతం, బొదవ శిరంబు లూఁచి వెఱఁ బొందె
ఁఘోత్తమ యేమి చెప్పుదున్.
వాసిష్ఠ. 2. 162.

శ్లే ముక్కుపై వ్రేలు నిలుపు మొ

గీ. వనిత దిగ్గన లేచి పూపాన్పుమీఁద వ్రాలి
కూర్చుండి ముక్కుపై వ్రేలు నిలిపి, యొక్క
చెలికత్తె యూరార్పఁ బెక్కుతలఁపు లన్ను
కొన నున్న యొక వన్నెలాడిఁ గాంచి ...
కువల. 3. 27.

ఉ. ఆచపలాక్షి ముక్కుపయి నంగుళముం గది
యించి దీనికై కీచక యింత సేసితి సుఖత్వముఁ
బొందదుగాక ... భార. విరా 2. 356

ముక్కుననూర్పుగల్గు = బ్రదికియుండు.

ఉ. ఒక్కన మూఁడులోకములు నొక్కటఁ
దాఁకెనయేనిఁ బోర మీ, రొక్కఁ డొకండ
గెల్చుటకు నోపుదు రక్రమవృత్తి నిట్టిమీ,
ముక్కున నూర్పు గల్గి మన మోహర మీదు
రవస్థ బొందునే. భార. భీష్మ. 2 116
విరా. 2. 226.

ముక్కుపట్టుకొని కూర్చుండు = జపము చేసికొనుచుండు.

మ. అతఁడుం బోయి నికుంభిలాటవి నిశాటానీక
నీకుఁడై, హుతవహస్సన్నిధి ముక్కు పట్టుకొని
కూర్చున్నట్టియయ్యింద్రజి, ద్దితిజుం బోరికిఁ
జీరి చంపి మఱలెన్ ... రామా 8 18[illegible].

ముక్కుమొగము చూడక — 1. మొగమోటము లేక

ఉ ముక్కు మొగంబు చూడక కొకమోసము
మటకు విశ్వనాయకుం, డెక్కడికైనఁ బో
మ్మనుచు నెట్టని చూపులఁ జూచి యల్కతో...
భీమ. 3 8.

ఉ. అక్కటఁ జూడ వేటి కలయచ్చకబుచ్చిక
నేయునంచలం, జెక్కిలి గొట్టె దేమిటికిఁ
జేరఁగ వచ్చిన ముగ్ధఁజిల్కఁన్, ముక్కు
మొగంబుఁ జూడ కటు ముట్టను బొమ్మనె దేల
బోఁట్ల నో, చక్కంబొమ్మ నీ వెగటు జూడలఁ
జూచిన వింత లయ్యెడున్ విజ వి 3 30.

2 మంచిచెడ్డ లాలోచింపక

సీ అలయమాత్యులు నిల్చు టరసి పాఱునను
గంచుకి ముక్కుమొకము చూడకయె
తఱుమ ... కువల. 4. 164.

ముక్కున నీరెత్తు = శిక్షార్థము ముక్కులో నీరు పోయు.

కం. ఒరి కోమటి ముక్కున, నీ రెత్తుదు మేము కినియ
నేరక యున్నన్, నోరికి వచ్చిన యట్టులు,
వారణ యొక్కింత లేక వదరు లఱచెడిన్
కేయూర 3 201.

జ. ముక్కటించు, ముక్కద్దము, ముక్కర,
ముక్కఱము, ముక్కిఁడి. ముక్కుఁగమ్మి,
ముక్కుఁగ్రోలు, ముక్కుఁజెరము, ముక్కు
దాడిమ, ముక్కునబంటి, ముక్కుపూరెడు,
ముక్కుపోఁగు, ముక్కుముంగర, ముక్కుముల్లు
ముక్కువిఱుచు, ముక్కోపము.

ముక్కు². అ క్రి (తడిచేత) చెడు.

కం. చక్కెర గలుపుక తింటే, ముక్కినతపుడైన
లెస్స మోహము గలచో, వెక్కురుబానిన
దైనన్. ముక్కువతో దివ్యభామ మహిలో

వేమా! వేమన 2. 35

చూ. ముక్కుపుడుగు, ముక్కుఁగోయ్య

ముక్కు³ వి. భక్ష్యవిశేషము

సీ. .. మోదకంబులు, గుడోదకంబులు
ముక్కులు కాశీ. 7. 185

ముక్కుఁగమ్మి వి. (ముక్కు¹ + కమ్మి) నాసాభరణవిశేషము

చం. [illegible] సిరిగందపుబొట్టును
ముక్కుఁగమిశ్రము, త్రైము మెడగందమున్ ...
చమ. 1. 53.

ముక్కుఁగోయ్య విశే. (ముక్కు² + కోయ్య) నాశకుఁడు, నాశకము.

సీ. కడిఁదివాల్మగఁడ బగరుడీవిరాయఁడ, ఒక్కరి
యొకిమీంద్ర ముక్కుఁగోయ్య
అచ్చ. రా. యు. 264.

ద్వి. పాలు పొందు నిజభోగముల వీడుకోలు,
నగుఁబాటుగని జవ్వనపు ముక్కుఁగోయ్య,
యగునట్టిముదిమి వాయఁగఁ జేసి నన్ను ..
ద్వి. పంచ. 2. 101 పా

ముక్కుఁగ్రోలు = ముకుఁగ్రోలు. వి. (ముక్కు¹ + క్రోలు) నాసాపుటము, ముక్కుఁజెరము

శా. తుండాలంబు కరంబు సాఁప ధీరాజున్
మెచ్చి నాపూజ భర్గుం డీవేళ ననుగ్రహించె
నని ముక్కుంగ్రోళ్ళలో నెక్కి యుద్దండ క్రీడఁ
దదీయకుంభకుహాదస్థానంబునం [illegible],
గొండల్గూఁగ నెత్తిమొత్తుకొని దిక్కులుశ్రట్ట
గీఁ పెట్టుచున్. కాళ. 2. 146

ముక్కుఁజెర (అ) ము = ముకుఁజెఱము

వి. (ముక్కు¹ + చెఱము) నాసాపుటము.

వ. క్రక్కున ముక్కుంజెఱము అదర నదరి వడిం
జనుదేర నేఁపున మూఁపు లెక్కింపరాని తెగువం
దిగిచి .. రాజ. చ. 2. 74

ముక్కుటము వి. స్వారమడి, హోమము. (శ. ర. దంతిశెట్టు, బ్రౌ)

ముక్కుటమూపుడు. స. వి. (మూపుడు — మూవురు) [illegible]గా ముగ్గురు

ఉ. ముక్కుటమూపు [illegible] మొక్కులు దై
య [illegible]
[illegible]
ఉ. హం. 8. 67

ముక్కుదాడిమ. వి. (√ముక్కు,) ఒకచెట్టు

సీ. కోల ముక్కుదాడిమ బీజ ..
హంస. 4. 11.

ముక్కునబంటి. విశే. (ముక్కు¹ + బంటి. వృత్తిని వర్ణాగమము) ముక్కువఱకు నుండు వాఁడు, సమానుఁడు

ఉ. ...ఏ.వాఁడు దశాస్య డితనిన నచ్చినవోద్ధత
వృత్తి నుండు నెవ్వాఁడును నింత చెల్లఁబడి
వాఁడు నరేశ్వర లంకలోపలన్, లేఁ డితఁ
డెక్కుడున్ సముద్రీలీల ముక్కున బంటి వజ్రికిన్.
భా. రా. యు. 746.

చం. ముకుహారపద్మజాదులకు ముక్కునబంటిగఁ
గేరులోకభీకరు వజితప్రతాపు సుకంటకు నేఁ
డొకజాలఁ దట్టె సంగరమున నోర్చె' ...
కు. సం. 12. 877.

ముక్కుపూరెడు వి. (ముక్కు¹ + పూరెడు) ఒక జాతి పూరేడుపిట్ట.
(శ. ర. ముక్కుపుడిడి. బ్రౌ)

ముక్కుపోఁగు వి. (ముక్కు¹ + పోఁగు.) ముక్కుఁ గమ్మి, నత్తు (శ. ర.)

ముక్కుముంగర. వి. (√ముక్కు¹) ఒకానొక యడవిచెట్టు. (శ. ర.)

ముక్కుముల్లు. విశే. (ముక్కు¹ + ముల్లు) ముక్కునందు గ్రుచ్చుకొన్నముల్లు, బాధకుఁడు; బాధకమైనది.

ద్వి. ఎక్కుడుమదమున నెల్లలోకులకు, ముక్కుము
ల్లై యున్నమూర్ఖు రావణుని, దృణలీలఁ

జంపితి దివ్యాస్త్రమహిమ . .

రం. రా. ఉ. 1-3 పా 13 పం

ముక్కువిఱుచు. స. క్రి (ముక్కు¹+విఱుచు) నిరసించు

వ. కృత్యా లవమానింపం బడెను ఉపహసింప బాంధవులు ముక్కువిఱువం బుత్త్రులు వేసరం గళత్రం బోకిలింప నివి మొదలుగా వార్ధక దుఃఖంబు లనేకంబు లనుభవించి

కవిక. 5 110.

ముక్కుస. వి (మూఁడు+కుంచములు) మూఁడు కుంచములు

గీ. చనును ముక్కుస నాఁగఁ బ్రస్థత్రయంబు ...

ఆం భా 2. 270

ద్వి. నిత్యనేమం బిది నేఁటిముగ్గునకు, ముత్యాల పొడి మాకు ముక్కుస వలయు . .

బస పు. 2. 488 పం

ముక్కూరు. అ క్రి అజ్ఞానమును బొందు

వ. ఈ యెక్కువతక్కువలు విచారింపక వలవని వెఱపు గట్టికొని ముక్కూరి వగచుచున్న వాఁడవు .. భార ఉద్యో. 2. 222

(ఇది యీ యొక్కచోటనే యున్నది అని శ. ర. కొన్నిప్రతులందు లేదు. ఇంకను విచార్యము)

ముక్కొంకులు. వి. బ. (మూఁడు+కొంకులు.) మూఁడువంకరలు

ద్వి. ముక్కొంకులును బోయి మోచిన మోవ, కొక్క పాదం బట్టు లున్నది శివునకు...

బస. పు 3. 564 పం.

ముక్కొటిక వి. (మూఁడు+కొటికలు) త్రిపురములు. (శ ర.)

ముక్కొటిక గెలుపరి. వి. (మూఁడు+కొటికలు+గెలుపరి.) త్రిపురారి, శివుఁడు.

వ మూఁడవకన్ను దోఁపని ముక్కొటికగెలుపరి నెరవునం జూచిరి ... అచ్చ. భా. 4 61. పా

ముక్కొమ్ముమెకము. వి (ముందు+కొమ్ము+మెకము) మనుబోతు. ఋశ్యమృగము (శ. ర.)

ముక్కొయ్యలు వి బ. (మూఁడు+కొయ్యలు) మూఁడుతునుకలు

సీ. ఎంక నుర్వుడుసేయుచేనికిఁ గాని ముక్కొయ్యలు పడద్రెయుంగట్టుకాని ..

కు. సం. 11 610.

ముక్కోటి వి (మూఁడు+కోటులు) వైకుంఠైకాదశి, ధనుర్మాసశుక్లైకాదశి

గీ చక్రికుధరోత్తమము నడుచక్కి కెక్కి, చక్క ముక్కోటి కరుదెంచు సౌరసతులు ...

రా. వి 1. 85.

ముక్కోణము. మి. వి. (మూఁడు+కోణములు. క. ముక్కోణపు త. ముక్కోణమ్) త్రికోణము. (శ. ర, శ్రీ)

విశే. మూఁడుకోణములు గలది

ఉదా ముక్కోణపుబద్ద.

ముక్కోపము = ముంగోపము మి వి. (ముక్కు¹ + కోపము) శీఘ్రముగా వచ్చుకోపము. (శ. ర.)

ముక్కోల వి (మూఁడు + కోలలు. త. ముక్కోల్) త్రిదండము

సీ కావిగోఁచియుఁ గుశగ్రంథులుఁ బెనచిన ముక్కోల వలపలముష్టి నమర ...

భా. రా. అర. 2 82.

ముక్త. సం. వి ఆ స్త్రీ. 1 ముత్తెము 2. రాస్న యనుమొక్క

ముక్తకంచుకము సం. వి అ పుం కుబుసము విడిచినపాము, నిర్ముక్తము.

ముక్తకంఠుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) విడిచిన కంఠము గలవాఁడు, పైకి గట్టిగా నేడ్చువాఁడు.

ముక్తకంఠముగా = బిగ్గరగ, గట్టిగా.

ముక్తకచ్ఛుఁడు. సం. వి. అ. పుం. బౌద్ధుఁడు.

ముక్తకము సం. వి. అ. న. 1. అస్త్రము.

ఆయుధవిశేషము 2 వృత్తగంధి, గద్యము. 3 పంక్తో రూ మగు ఖండకాష్ఠము.

ముక్తహస్తుఁడు సం. విశే. (అ. అ. అ.) దాత (ఉదారుఁడు)

ఇట్లే ముక్తిహస్తుడు మొ.

ముక్తకేశుఁడు. సం. విశే. (అ. ఆ. ఈ. అ.) విరియ బోసికొనినజుట్టు గలవాఁడు. తల విరియఁ బోసికొన్నవాఁడు

ముక్తచక్షుస్సు. సం. వి. స్. పుం. సింహము

ముక్తము సం. విశే. (అ. ఆ. అ.) 1. విడిచి వేయఁబడినది, త్యక్తము 2. ముక్తిపొందింపఁబడినది. 3 అనదితము 4 ఈయఁబడినది, దత్తము

ముక్తముక్తము. సం. వి. అ. పుం. అందుగు చెట్టుబంక

ముక్తవసనుఁడు. సం. వి. అ. పుం. ముక్తాంబరుఁడు, దిగంబరశాఖలోఁ జేరిన జైనసన్యాసి, ఇట్లే ముక్తాంబరుఁడు మొ.

ముక్తసంగుఁడు సం. వి. అ. పుం. సంసారసంబంధము విడిచినవాఁడు పరివ్రాజకుఁడు, సన్యాసి

ముక్తాగారము సం. వి. అ. పుం. ముత్తెపుఁజిప్ప, శుక్తి

ముక్తాపుష్పము సం. వి. అ. న. మొల్ల, కుందము.

ముక్తాఫలము. సం. వి. అ. న. 1. ముత్తెము. 2 లవలీఫలము 3 కర్పూరము.

ముక్తామణి సం. వి. ఇ. పుం. ముత్తెము

ముక్తాయము. వి. (క. ముక్తాయ) (సంగీత) ముక్తాయింపు

మ.. గీతంబు లద్దిర ముక్తాయము చాగుఁ రే
యని మరుద్దేవాత్మజన్ముఁడు తుంబుర
దేవర్షుల మెచ్చె గానరస మింపున్ సొంపు
గావింపఁగన్.... సమీర. 6. 201

'ముక్తాయింపు' అనుపదము దేశ్య మగుటవలన ఈపదముకూడ [illegible] దేశ్యమే యని తోఁచుచున్నది

జ. ముక్తాయింపు

ముక్తాయింపు వి 'ముక్తాయము' ముగింపు. (శ. ర.)

ముక్తాలిక. సం. వి. ఆ. స్త్రీ ముత్తెముల హారము.

ముక్తావళి సం. వి. ఇ. ఈ. స్త్రీ ముత్యాల హారము

ముక్తాశుక్తి సం. వి. ఇ. స్త్రీ ముత్తెపుఁజిప్ప.

ముక్తాస్ఫోటము. సం. వి. అ. పుం. ముత్తెపుఁజిప్ప, శుక్తి

ముక్తి సం. వి. ఇ. స్త్రీ 1 విడుపు, విడుదల. 2 మోక్షము.

ముక్తిక్షేత్రము. సం. వి. అ. న. కాశి, వారణాసి.

ముఖగంధకము సం. వి. అ. పుం. పలాండువు, ఉల్లి (వ్య. వి.)

ముఖచపల సం. వి. ఆ. స్త్రీ. ఆర్యావృత్తభేదము.

ముఖచాళిక మి వి. మల్లబంధవిశేషము

వ.. వాసుదేవుఁడు ... పరిచారిక చేసిన, శైనేయుండు తైజసికి నాస చేయక ముఖచాళిక చేసి .. ఉ. హరి. 3. 64.

ముఖచీరి. సం. వి. ఇ. స్త్రీ. నాలుక, జిహ్వ

ముఖచూర్ణము సం. వి. అ. న. ముఖముపైఁ బూసికొను సువాసన గలచూర్ణము

ముఖజాహము సం. వి. అ. న. ముఖమూలము.

ముఖజుఁడు సం. వి. అ. పుం. బ్రాహ్మణుఁడు.

ముఖదూషణము. సం. వి. అ. పుం. పలాండువు, ఉల్లి.

ముఖదూషిక. సం. వి. ఆ. స్త్రీ. ముఖాకారముఁ జెఱిపెడబొబ్బ, అట్టిపొక్కు.

ముఖనిరీక్షకుఁడు. సం. విశే. (అ. ఈకా. అ)

అలసుఁడు. సోమరి

ముఖనివాసిని సం. వి. ఈ. స్త్రీ. సరస్వతి.

ముఖప్రియము. సం.వి. అ పుం. నారింజ. (వృ. వి.) న. లవంగము

ముఖబంధనము. సం. వి. అ న. 1. ఉపోద్ఘాతము, భూమిక, మూఁత, కప్పు.

ముఖభూషణము. సం వి. అ. న తాంబూలము

ముఖమండనకము సం. వి అ పుం తిలకవృక్షము

ముఖము సం వి. అ. న. 1. నోరు, మూతి, 2. మోము, ముఖాకృతి. 3. పురోభాగము. ముందుచోటు 4 బాణము మొదలగువాని కొన. 5 తొఱ్ఱయొక్క పైకిఁ గనఁబడు రంధ్రము, తొఱ్ఱలోఁ బ్రవేశించెడిదారి, తొఱ్ఱనుండి పైకి వచ్చెడి త్రోవ

6. గృహద్వారము, ఇంటిగుమ్మము 7. ప్రారంభము, మొదలు. 8. ముఖ్యమైనది, ప్రధానము, మొదటిది. 9. ఉపాయము, సాధనము. 10. ఒకనాటకసంధి. 11. లకుచము, గజనిమ్మ (వృ వి.)

నాముఖమున = నామీఁదుగా

గీ. మీరు సెప్పినబుద్ధులు గారవమునఁ, జేయఁ
గాంచినపుణ్యంబు సేయనెట్లు, నాముఖంబునఁ
గార్యంబు నడవ దేమి, సేయువాఁడ నొం
డెద్దియుఁ జెప్పలేను
భార. ఉద్యో 3 326 (నావలన నని భావము)

ముఖయంత్రణము. సం. వి. అ. న ఖలీనము గుఱ్ఱపుఁగళ్లెము.

ముఖరము. సం. విశే. (అ. ఆ. అ.) ధ్వనిచేయునది, ఎడతెగనిచప్పుడుచేయునది, ఘల్లుఘల్లు మని మ్రోగునది. (అందె మొ.).

వి. అ. పుం. 1 కాకి 2 శంఖము

ముఖరితము. సం. విశే. (అ ఆ అ) ధ్వని గలదిగాఁ జేయఁబడినది, మాఱుమ్రోగునట్లు చేయఁబడినది.

ముఖరుఁడు. సం. విశే (అ. ఆ. అ) 1 వదరుఁబోతు, అధికముగా మాటలాడువాఁడు, వాచాటుఁడు, 2. దూషణము లాడువాఁడు.

వి. అ పుం వాయకుఁడు, ముఖ్యపురుషుడు

ముఖలాంగలము. సం. వి. అ పుం. లాంగలము వలె భూమిని జీల్చెడి ముఖము గలది సూకరము, పంది

ముఖవల్లభము. సం వి. అ. పు దాడిమచెట్టు.

ముఖవాద్యము సం. వి. అ న. నోటితో వాయించు వాద్యము,
(మురలి. పిల్లనగ్రోవి మొ)

ముఖవాసన సం. వి. ఆ స్త్రీ కర్పూరాదివాసన. అ పుం న కర్పూరాదివాసన (శ. ర.)

ముఖవిలుంఠిక సం. వి. ఆ స్త్రీ. అజ, ఆఁడుమేఁక

ముఖవీణె(ణియ) మి వి వాద్యవిశేషము, వీణాభేదము

వ మీఁటుసురఠానులు కామాతులు ముఖవీణెలు
పిల్లఁగ్రోవులు దండెలు ఢక్కలు చంద్రవల
యంబులు ... ప్రబంధ. 605.

కం. సంగీతపుమేళపుజత, సంగతితాళములు నాగ
సరములు ఢక్కల్, చెంగులు ముఖవీణియలును,
పాంగము తప్పెటలు గజ్జె లందుక చేరన్
ప్రబంధ 83.

ముఖశుద్ధి. సం వి. ఇ స్త్రీ. ముఖము కడుగుట, ముఖము పవిత్రముచేయుట.

ముఖశేషుఁడు. సం. వి. అ. పుం. రాహువు.

ముఖశోధనము. సం. విశే (అ. ఆ. అ)

1. ముఖము శుభ్రముచేయునది. 2. తీక్ష్ణమైనది. కారమైనది.

వి. అ పుం కారము, తీక్ష్ణత.

న. 1. ముఖము శుభ్రపఱుచుట 2 లవంగపట్ట. దాల్చినచెక్క

ముఖశోధి సం. వి. న్. పుం. జంబీరము, నిమ్మ

చెట్టు. (వాచ.)

ముఖసంభవుఁడు. సం. వి. అ. పుం. బ్రాహ్మణుఁడు.

ముఖసుఖము. సం. వి. అ. న. ఉచ్చారణసౌకర్యము, పలుకుబడిలో సౌకర్యము

ముఖస్రావము, సం. వి. అ. పుం. లాలాజలము. చొంగ

ముఖాగ్ని. సం. వి. ఇ. పుం. 1. కార్చిచ్చు, దావాగ్ని.

2. అగ్ని ముఖమందుఁ గల దయ్యము, కొఱవి దయ్యము

3. శవమును దహనము చేయునప్పుడు ముఖమందుంచిన యగ్ని.

ముఖాము. వి. (హిం. ముఖాదిమ్) ముసద్దీ, లేఖకుఁడు

ఉ. గౌరవ మొప్ప నచ్చటిముఖాములు వ్రాయఁ దొణఁగి రెంతయున్ .. కృష్ణ. 2 113

ఉ. జిబ్బు మెఱుంగుఁ జల్వలు విచిత్రగతిం దొడిపెన్మఖా మహో, జిబ్బిలువేళఁ గాంచి హరిసేవకు రా సమయం బెఱుంగుచుఁ బై, పబ్బటు చీట్లు వ్రాసి నిజభర్తలపాలికిఁ బంచి రంతలో, నబ్బలి బంధనుండును భవాబ్జభవాదులఁ బిల్వఁబంచినన్. అ. వి. 5 5.

చం. వలసినబేరముల్ దెలియ వచ్చినవారలు వాదుగల్గువారలు తెగ గుత్తగొల్లలును రత్నపరీక్షలవారు కార్యముల్, గలిగిన యింగిలీషుల ముఖాములు చెంగట నుల్లసిల్లఁగాఁ, గొలు వొసఁగున్మహీశుగతిఁ గోమటి యాత్మగృహాంగణంబునన్. శుక 2. 10.

ముఖాముఖి. సం. అవ్య. సమ్ముఖమున, సమక్షమున.

ఉ. చేకుఱె నొంటిపాటిచటఁ జేసినపుణ్యము చేత నింక నన్, గాఁకలఁ బెట్టకే విను ముఖాముఖిఁ బల్కెద దాఁచ నేఁటికిన్ ... కళా. 3. 61.

ముఖారి. సం. వి. ఇ. పుం. ముప్పదిరెండు నపుంసక రాగములలో నొకటి.

సీ. ... మధ్య, మావతియు ముఖారి మలహరి సామంత వసంతపరాళియు ...
హం. 5. 124.

ఉ. కైరవి నాట తోడి . .. ముఖారి దేవగాంధారి .. మొదలై తగురాగము లింపు మీఱఁగన్ ... చెన్న. 2 236.

సీ. సామంతమలహరులును చెంచు మలహరియు ముఖారి మాళవియును ...
ప్రబంధ. 96.

ముఖాసా. వి. (హిం. మొఖాసా. మి. వ్రా.) తీరువ లేనిభూమి, మాన్యము.

కం. గడి దుర్గంబులకోటల, నిడురాణపు దొరల కెల్లనెప్పుడుఁ జెల్లే, పుడమియు మన్నెవటీర్లకు, నడుచుముఖాసాలు గాక నగరి ధరిత్రిన్.
ఉ. హరిశ్చ. 1 63.

ముఖాగ్రము సం. వి. అ. పుం. కర్కటకము, ఎంట్రకాయ, పీఁత.

ముఖాస్రావము. సం. వి. అ. పుం. లాలాజలము, చొంగ.

ముఖోల్క. సం. వి. ఆ. స్త్రీ. దావాగ్ని, కార్చిచ్చు.

ముఖ్యయ సం. వి॥ (అ. ఆ. అ.) 1. ముఖసంబంధమైనది.

2. ప్రధానమైనది, మొట్టమొదటిది

3. శక్యము, అభిధాజన్యము (అర్థము.)

వి. అ. పుం. ప్రథమకల్పము.

ముగింపు. వి. (√ముగించు) సమాప్తి. (శ. ర.)

ముగితి. వి. (సం. ముక్తి.) ముక్తి, మోక్షము.
సీ. ... సగరు లేఁగిననాఁటి ముగితిత్రోవ
యయా. 2 44.

ముగియించు. స. క్రి. (√ముగియు) 1. సమాప్తము గావించు

కం. కావించి యనుష్ఠానము ముగియించి యనుగు
నట్టివేళ నెదుట నిలిచి యా, చంచలలోచన
లతవికిఁ, గించిద్ధాసమునఁ దేమొగిచి మ్రొక్కు
టయున్. నై. 2 7

2 త్యజించు, విడుచు

సీ. ... నీ వజ్ఞాతవాస మునిత, మగునీతి ముగి
యించి యాజికి నటిమెన వాఖీలరణతేజుఁ
డాతఁడు .. రాఘవ. 4 58

(ఇది పై రెండర్థములకు నుదాహరణము)

3 ఖండించు, నఱుకు

సీ ఒక్కమాటు గదలను నూరుతలంబులు ముగి
యించి మృగసంఘములకు నిచ్చు ..
వీర 4. 182. ఆం. భా. 3 123.

ముగియుక. వి. (√ముగించు) ముగింపు, సమాప్తి. (శ. ర).

ముగియు. అ. క్రి. (క. ముగిసు. త. ముగి.) 1. పూర్తియగు

గీ మూఁడులక్షలపదివేలు ముగిసి పోవఁ, దాఁ
బ్రవర్తిల్లు లక్షగ్రంథములతోడ, సమధికస్ఫూర్తి
నేపురాణములు సాటి, గరిమ కందంబునకు
మహాస్కాందమునకు కాశీ. 1. 71.

2. చచ్చు. మరణించు.

సీ మడిసె బ్రుంగె సమసెఁ గెడసె ముగిసె నీల్గె.
...మ్రగ్గె, నవఁ జచ్చె నను మాట కాఖ్య
లయ్యె. ఆం. భా. 3. 87.

సీ నొంబడ్డ మునిగిన యురివడ్డగరిమికి, ముచు
పుగా గొల్లున ముగిసి పోవ.. కకు 4. 88.

జ. ముగింపు, ముగియించు, ముగియక, ముగిసి వచ్చు

ముగిసివచ్చు అ. క్రి. (√ముగియవచ్చు. స్వార్థమున) ముగియు, సమాప్తమగు.

తే తత్సహోదర సంప్రవర్తనము జరిగె. నప్పు
లములోన గూఢమై యంత నేఁడు, ముగిసివచ్చె
దానవరాజు మోదకాల, మనుచు సంతసమందె
వాకాత్మజుండు రాఘవ 3 42.

ముగుద వి (సం ముగ్ధా) ముద్దరాలు, ముగ్ధ, ఆడుది

సీ ముద్దరా ల్మద్దియ ముగుద యనఁగ ముగ్ధ
యొప్పును .. ఆం. భా 2. 106

గీ తెగడు తెలుఁగన యివి యొంతముగుద
యనుచు... చంద్రా. 3. 87.

కం ముగుద యెఱుంగక పంచినఁ, దగునే యి
ట్లేగుదేరఁ దమ్ముఁడ . రాఘవ. 3 96.

రగడ .. ముగుద! పోదరు సుశోకములు
వెలయుతావులకు .. ఉ. రా. 6 61

కం. . సొం. పగుతమ్మి కెంపుగుంపును, ముగు
దనిగారింపుఁ దొగరుమోవికి దొఁరయే .
నీలా. 2 22

జ. ముగుదతనము.

ముగుదతనము వి (ముగుద + తనము) మౌగ్ధ్యము, గోలతనము

వ. మానికంపుఁ గంబంబులదండ నుండు చికిలి
దంతపుంబొమ్మ లూడిగంపుఁ జక్కెరబొమ్మ
లని యొసరిలు ద్వీపాంతరజనంబుల ముగుద
తనంబునకు నగు. దశా 1 14.

ముగూహము సం. వి అ పుం. దాత్యూహపక్షి

ముగ్గు^{1}=మ్రుగ్గు. వి. (క. ముగ్గు. త. మొగ్గు) రంగవల్లి.

సీ. పలువన్నె లలరఁ గ్రొప్పుముగ్గులను బెట్టి...
నీలా. 3. 33.

ముగ్గు^{2}. అ. క్రి (క. ముగ్గు) మాగు. పండు.

(వ్యవ.) ఈ మామిడిపండ్లు చక్కఁగా ముగ్గినవి

ముగ్గు(గు)రు=మువ్వురు. స. వి (√మూఁడు. క. మూవరు. త మూవర్.) మూఁడునకు మహన్మహాత్యర్థక రూపము

కం. ముగ్గురువేల్పుల ముంచిన, ప్రెగ్గడ యగు
మరుని దనుకరింపం దరమే? తపతీ 4. 72.

ఉ అక్కట చొక్కటంపు టిగురుమ్ముల
తొమ్ములు నజ్జునజ్జుగాఁ, జెక్కొద వంచుఁగా
చకితచిత్తత ముగ్గురువేల్పు లక్కనం, బుక్కిట
నొక్కఁ గ్రక్క నొకపూఁట వధూటుల డించఁ
బొను రా వి. 4 85

(ముగ్గురువేల్పులు = త్రిమూర్తులు)

గీ ఉడికొనుచున్నవా రార్తనున్న ముగురుఁ,
గాలయాపన సేయఁగాఁ గాదు నీకు
నైష. 4 64

సీ ముగురుగూతు లు జగన్మోహనాకార, లనంగ
శాస్త్రవిదగ్ధ లతివినీల

గీ కుటిలకుంతల ల్మదకుంభి కుంభయుగళ, గురు
కుచలు వారిఁ దగినట్టి వరుల కొసఁగి, వరుస
మూఁడూళ్లు నిలిపె నావసుమతీశుఁ,డంత..
విక్ర 8 5

ముగ్గొయ్య వి (ముందు + కొయ్య) అగ్రదండము

వి॥ అసాధ్యము (శ ర).

ముగ్ధ సం వి ఆ స్త్రీ ఒకానొక శృంగార నాయిక.

శ్లో. ఉదయద్యౌవనా ముగ్ధా లజ్జావిజితమన్మథా

ముగ్ధము సం విశ. (అ. ఆ. అ.) 1. మూర్ఛపడినది. సొమ్మసిల్లినది 2. వివేకము లేనిది, మూఢము 3 పొంపడినది 4 చక్కనిది, సుందరమైనది

ముచకము సం వి. అ పుం లాక్ష, లత్తుక.

ముచ(చు)కుందము. సం వి అ పుం ఒక పువ్వుల చెట్టు.

ముచిరము సం వి అ పుం 1. ధర్మము 2 గాలి.

ముచిరుఁడు సం విశ (అ. ఆ అ) దాతృత్వము గలవాఁడు, ఔదార్యము గలవాఁడు.

వి అ పుం దేవత

ముచుండ. సం.వి.ఆ.స్త్రీ. ఎఱ్ఱమల్లె (వృ.వి.) (శ.ర.)

ముచు(చ)కుందుడు సం వి అ. పుం. మాంధాతకొడుకగు రాజు

ముచుటి సం వి ఈ. స్త్రీ 1. వ్రేళ్ల విఱుచు (కోపమున, 2. పిడికిలి 3 పట్టుకాఱుతనము.

ముచ్చె స త్రికము, తిగ

సీ తిగ ముచ్చె యనఁగను త్రికము పేరగు ..
ఆం భా 2 206.

వి 1 నితంబపార్శ్వము.

సీ .. అలకటన ముచ్చె యనఁగ నితంబ
పార్శ్వవిధ దగు... ఆం భా. 2 16.

(చిని ముద్రిత పా ముచ్చై శ ర. (ము. జై.) త్రొ ముచ్చె వ్రాఁతప్రాఁతప్రతుల. పా. ఆంధ్రశబ్దాకరమున మంచి యనికలదు.)

2 తిమ్ము, ముడ్డిపూస

గీ . త్రికాభిధాన, మలరుఁ దిక మనముచ్చె
నా నళికనయన .. ఆం. భా 2. 136.

ముచ్చెంగి వి మత్స్యవిశేషము.

సి. కొంద దాసరికొయ్య కొఱ్ఱమీనులస ముచ్చెంగి
బేడిస జెల్ల చాఱమీను.. ఆది యగుమీలఁ బట్టు
వతఁడు... హంస. 4. 187.

ఉ .. పెన్, జెల్లయుఁ బక్కెపారయును
నీచను ముచ్చెంగి బొమ్మిడాయముల్ ...
పరికాదిగఁ జేపలఁ బట్టి పెట్టుగన్ ...
ప్రబంధ. 165.

సీ కొరదయుఁ గడిసె పాపర ముల్లు ముచ్చెంగి
కుంటముక్కును లొంపిఁ గ్రుచ్చుకొనియె ..
వేం. పంచ. 1 294.

ముచ్చట. వి (క. ముచ్చట త. ముచ్చటై.) 1. సల్లాపము

ఉ .... మగనిన్ జగనీలి పిసాళి జంత య,
మ్ముద్దియ సేవ సేయ దొకముచ్చట యాడదు
మూఁగఁబోలె ... పాండు. 3. 71.

సీ ... ముసగెస గుసగుస ముచ్చట యన,

సల్లాపసంజ్ఞ లై యుల్లసిల్లుచునుండు ...
ఆం. భా. 1 117

ఉ. అక్కలికిక్కు మోమయి ప్రియంబున నొందు
లతోడ ముచ్చటల్, ద్రవ్వుచు నొక్క
కోమలి పరాకున నుండఁగ ...
నైష 6. 113, ఉ. రా. 4. 48.

2. కోరిక

ఉ. గ్రుచ్చి కవుంగిలించికొనెఁ గూర్మియు
భక్తియుఁ బొత్తు సేయఁగా, ముచ్చట వాయఁ
గొంతవడి మూర్ధము మూర్కొని లోచనం
బులం, బిచ్చిలి రాలు బాష్పజలబిందులు మౌళి
నలంకరింపఁగన్ జై. భా 1 111

సీ కీలాలనదులలోఁ గేళిసల్పఁ దలంచు శాకినీ
సమితిముచ్చటలు దీఱ ...
ఉదా 8 178.

గీ. ముచ్చటలు దెల్పు రతికేళి కెచ్చరించు, సన్న
దెలిసి విలాసప్రసన్నవదన, యగుచు వర్తించు
శుక 1. 301.

3. ప్రేమము.

చం మొగము మొగంబు గూర్చి బలుముచ్చటఁ
బత్తుపుటాంతరంబులన్, బిగియఁ గవుంగిలించి...
వసు 4. 9.

4 వృత్తాంతము.

కం వచ్చిన మునిపతితోఁ దన, ముచ్చట దనుజుండు
దెల్పె . దశా. 1. 249.

మ. కినుకం బుట్టినయట్టి మౌనిహృదయక్లేశంబు
శాంతంబుగా, మునిశిష్యప్రకరంబుతోడ గమ
నౌన్ముఖ్యంబునన్ ముచ్చటల్, తనియం
జెప్పుచు వేల్పుచేటి నికటస్థానంబునం
దుండఁగా, వనజాతాప్తునిమండలంబు దిగియె
న్వారాశిదిక్సీమకున్. భీమ. 2 23.

ఇ. ముచ్చటకాఁడు, ముచ్చటకాపు, ముచ్చట
పడు, ముచ్చటలాడు, ముచ్చటించు

ముచ్చటకాఁడు. విశే. (ముచ్చట+కాఁడు) కోరిక కలవాడు వేం. పంచ 4. ఆ. (శ. ర)

ముచ్చటకాపు విశే (ముచ్చట + కాపు) సల్లాపము లాడువాఁడు, ఇష్టగోష్ఠి సలుపువాఁడు.

ఉ అచ్చపలాతు లిద్దఱును నర్మిలిఁ బెంచియుఁ
బల్కనేర్పియున్, ముచ్చటకాపుగాఁ దమ
వినోదపునెచ్చెలిగా నను౦ గడున్, మచ్చికఁ
జూతురు ... ప్రభా. 4. 19

ముచ్చటపడు. అ. క్రి. (ముచ్చట + పడు) మిక్కిలి అభిలషించు, కుతూహలపడు.

కం. విచ్చేయు మదితిగర్భము, జెచ్చెర వెలువడి
మహాత్మ చిరకాలంబున్, విచ్చలవిడి తే
కమరులు, ముచ్చటపడి యున్నవారు ముద
మందిఁవన్. భాగ. 8. 504.

ద్వి. ఇచ్చట నే మున్న నెల్ల పౌరులును, ముచ్చట
పడి దినంబును వత్తుఁ దనియు ...
రం. రా, అర. 145. పొ. 3. పం.

ముచ్చటా(టలా)డు. అ. క్రి. (ముచ్చట+ఆడు) ముచ్చటించు. సల్లాపము చేయు.

ఉ. ...త, త్ప్రాంతలతాగృహంబున వయస్యయుఁ
దాను ముచ్చటాడఁగన్ ... ప్రభా. 2. 62.

సీ నెఱిగొప్పు విరిదండ మెఱుఁగుపున్నాగంపు
ముత్తైలకుచ్చుతో ముచ్చటాడ ...
ఇందు. 5. 173.

(ఇట మిశ్రిత మగు అనిభావము.)

సీ సఖి గోగుతోడ ముచ్చటలాడి సురపొన్న
నవ్వితి విదియే గుణంబు దప్పె .
ఉ. రా 6. 38

సీ. ముసుకుచు వెలుగుతో ముచ్చటలాడుచు.
దశకు. 6. 157

ముచ్చటించు. అ. క్రి. (√ముచ్చట.) ముచ్చటలాడు.

ఉ. ... ఈ, యెబ్బెరికం బెటింగి జను లీవల
నావల ముచ్చటింపఁగన్ ..
భల్లా 2. (శ గ)

ముచ్చట్లు(టులు). వి. బ. (మూఁడు+ చోట్లు) మూఁడు ప్రదేశములు.

గీ. చరణములు కేలు గడిగి ముచ్చాట్లు చఱచి,
పీఠముననుండి కాళ్లు దాఁ బృథివి మోపి, యర్థి
నాపోశనము బ్రాహ్మణాహుతులన, గొని
గృహస్థుఁడు మౌని యై కుడువవలయు.
విజ్ఞా. ఆచా 67.

ముచ్చెముడుఁగు = ముచ్చముణుఁగు.

అ. క్రి. (ముడుఁగు + ముడుఁగు) 1 మిక్కిలి ముడుఁగు

గీ. ఇంత నేమి సేతు సేగతిఁ బోదు నా, కీడురంత
దుఃత మెట్టు వాయు, ననుచు గంగ నీట
నవగాహనము చేసి, వెడలి వచ్చి ముచ్చముడిఁగి
యుండె. భోజరా. 4 165.

సీ. పులకలు మైదీఁగఁ బొలయు నొక్కొక్కమాటు,
ముచ్చిరి యప్పుడ ముచ్చముడుఁగు .
కు. సం. 5 589

ఉ. పెంచిన బొమ్మరిండ్లఁ గదియించిన చూపుల
కోరికోరలన్, ముచ్చముడుఁగ నేయుచుఁ
జనుఁగవదుర్గముక్రింది సీమలన్.
చంద్రా 1. 63.

2. మిక్కిలి చేష్టలు తప్పియుండు

గీ. వెస నురంబు గాఁడి వీఁపున వెడలె న,య్యా
శుగంబు నెత్తు రంగమెల్లఁ, దొప్పఁదోఁగ
మూర్ఛ దొడర రథంబుపై, ముచ్చముడిఁగి
పడియె మునివరుఁడు. హరి. ఉ. 8. 81.

గీ బిట్టువెసఁ దాఁకు చిచ్చుఅపిడుగువోలె, నడలు
రతిఁ దాఁకుమెయి ముచ్చముడిఁగి పడఁగ...
కు. సం. 5 549

ముచ్చెముణుఁగు = ముచ్చముడుఁగు. అ. క్రి. (ముణుఁగు + ముణుఁగు) మిక్కిలి ముడుఁగు

సీ మోహపతమువారి మొగములపగిది వంభో
రుహవ్రాతంబు ముచ్చముణిఁగె ...
ప్రబోధ. 4. 49

కం. శీతోపచారముల నా,శాతోదరి ముచ్చముణిఁగి
సంతాపముదే, నాతతమిహికావర్ష. ప్రాతః
కాలికవిపన్నపద్మిని బోలెన్ ...
తపతి. 3 109.

ఉ. ఇన్నటనుండిఁ గూడ దిఁక నేగుమ శీవన
సాహిణాడి మీ, యిచ్చకొలంది చేకుఱకు
హీనపువస్తువు తేల యన్న న,న్నచ్చికఁ గాంచి
ర మ్మనెడుమాత్రనె పైఁబడి మొత్తి త్రోచినన్,
ముచ్చముడింగి వచ్చి తనముద్దియ కంతయుఁ
జెప్పెఁ జెప్పినన్
చెన్న. 4 344, పాండు. 4 28.

ముచ్చెవలము వి. (మూఁడు + చవలములు) మూఁడు చవలములు (శ. ర.).

ముచ్చోటులు = ముచ్చోట్లు. వి. బ. (మూఁడు + చోటులు) మూఁడు ప్రదేశములు, పాదములు హస్తములు ముఖములు.

కం కూటమునీ మోచునాతఁడు, పాటింపక చేసె
నేని ప్రస్థానం బా,కూటమునియు డించక
ము,చ్చాటులు చఱచఁగ వలయు సద్ధర్మ
గతిన్ . విజ్ఞా 79.

ముచ్చోయలు. వి. బ. (మూఁడు + చాయలు) మూఁడురంగులు, త్రివర్ణములు

సీ వరదానములకునై వచ్చువాక్ప్రియకారి
ముచ్చాయ లెఱిగించు మొగము దెల్ప ...
కువల. 2. 42.

(కోరికలకు సూచకము అగుచుండు అని భావము.)

ముచ్చి వి. (హిం. మోచీ) రంగులు వేయువాఁడు, చిత్రకారుఁడు.

సీ. కౌసల్య మొదలైన గరితలు ముచ్చిపన్నుందంపుఁ
బల్లకీ లుమ్మందు నడువ ... దశా. 7 227.

ముచ్చిక వి. (ముందు + సిక. వృత్తియందు వర్ణవికారము) టెంకాయ, తాటికాయ మున్నగువాని తొడిమిక్రిందిబిళ్ల. (శ. ర., వా. ముచిక.)

ముచ్చికకొడి. వి. (√ముచ్చిక) కార్యనిర్వహణకాలము.

వ్యవ.) ఆ వివాహసంబంధము ముచ్చికకొడికి వచ్చి చెడిపోయినది.

ముచ్చిచ్చు. వి. (మూఁడు + చిచ్చులు) 1. గార్హపత్యము, ఆహవనీయము, దక్షిణాగ్నియను

యజ్ఞమందలి యగ్నిత్రయము.

ఉ. ఆతఁడుం, జిచ్చున నేయి వోసిన విశేషము
దోఁపఁగ భీము నొంచి, ముచ్చిచ్చును నేర్పు
నట్టులుగఁ జేసె .. భార భీష్మ 2 277.

గీ. తపసియిల్లాండ్రచెలువంబు దలఁచి తలఁచి,
మున్ను ముచ్చిచ్చును విరాళి గొన్నచోటు ...
మనుచ 2 9.

2 ముక్కాఁక.

కం పచ్చవిలుకానియమ్ముల, ముచ్చిచ్చున వెచ్చి
పొందె మోహాతురయై ... భాగ. 9. 47,

ముచ్చిరి = మ్రుచ్చిరి. విశే (√ముచ్చిరు)
దుఃఖితురాలు, దుఃఖితుఁడు

ఉగడ. మోఁదు మోదుగుపువ్వు రెచ్చెను మున్న
మున్నలకైక ముచ్చిరి, లేదులే దుండగము
దీనికి లేమ లేమఱుపాట వచ్చిరి ...
వాల్మీ. 3. 114.

ముచ్చిరితనము. వి (√ముచ్చిరి.) దుఃఖము.
ద్వి ... "ముచ్చిరితనము." ద్వి. భాగ 10.
(శ. ర)

ముచ్చిరు = మ్రుచ్చిరు. అ. క్రి. (త ముచ్చెలి).
1. దుఃఖించు.

చం మునిజన మెల్ల దుర్దశల ముచ్చిరి యుండుటఁ
జూచి యప్సరో, వనితలయార్తిఁ జూచి క్రతు
వర్గము దైన్యముఁ జూచి నామనం, బనయముఁ
దల్లడిల్లెడు . నిర్వ 4 29

సీ. పులకలు మైఁదీఁగఁ బొలయు నొక్కొక
మాటు. ముచ్చిరి యవ్వడ ముచ్చముడుఁగు.
కు. సం. 5. 589

కం. ముచ్చిరి యున్నది లోకము, నిచ్చలుఁ
గంసాదిఖలులు నిర్దయు లేఁచన్, మచ్చిగఁ
గావఁగ వలయును. విచ్చేయుము తల్లికడుపు
వెడలి ముకుందా! భాగ 10 పూ. 101.

2 పరితపించు, ఉడుకు.

చం మును మనచేత భంగపడి ముచ్చిరి యుండుటఁ
జేసి పాండునం. దనులును నెత్తివత్తురు ...
భార ఉద్యో 4. 135.

చం. అవికయుఁ బట్టుపుట్టము చెఱంగు మఱుంగయి
యున్కిఁ జేసి గౌరవపరిమాణముం దెలియ
రామికి ముచ్చిరుచున్న యొక్క పల్లవునకుఁ
జూపె నొక్కతె విలాసముతోఁ దనతోరపుం
జనుం, గవపొడ వింత పొమ్మనినకైవడిఁ బానక
హేమకుంభముల్ నైష 6. 131.

3 అసహనపడు.

గీ పాటిగాఁ గొన కాపద్మభవునినైన, నీరసము
సేయువాఁడు వినీతుఁ డయ్యె, నొరుల లచ్చికి
మ్రుచ్చిరి యుడుకువాఁడు, సర్వసముఁ డయ్యె
విష్ణుప్రసాదమహిమ పాండు. 4 210.

జ ముచ్చిరి, ముచ్చిరితనము

ముచ్చిలి వి. పెడతలయందలి గుంత అవటువు.
(శ ర.)

ముచ్చిలించు. స. క్రి. (√ముచ్చిలు) దొంగిలించు.
(శ ర.)

ముచ్చిలిగుంట వి. ముచ్చిలి (శ. ర.).

ముచ్చిలిక. వి. (హిం. ముచల్కా) 1. వాది ప్రతివాదులు మధ్యస్థులకు మీరు తీర్పు చేసిన ప్రకార మొప్పుకొనియెద మని వ్రాసి యిచ్చెడి యొడంబడిక.

2. సేద్యము చేయువారు భూస్వాములకు వ్రాసి యిచ్చెడి యొడంబడిక ...
(శ. ర., మి. బ్రౌ)

ముచ్చిలిపాటు. వి. కునికిపాటు (శ. ర).

ముచ్చిలు. స. క్రి. ముచ్చిలించు, దొంగిలించు
(శ ర)

జ ముచ్చిలించు

ముచ్చివుక. వి. (మూఁడు + చివుకలు) ముద్దుగులము. (శ. ర ముచ్చివక. బ్రౌ.)

ముచ్చుట్లు వి (మూఁడు + చుట్టులు) మూఁడు చుట్టులు.

గీ. వచ్చి కోఁటచుట్టు ముచ్చుట్టు వాఱంగ
దశకు. 6 192

సీ. ముచ్చుట్టు ముడిచిన ముంజితోఁ గట్టిన, చెలువంపు గోచిముం జెఱఁగు దూఁగ ...
హరి. ఉ 10 288

సీ. గ్రుచ్చి చేతుల మేను ముచ్చుట్టు రాఁ జుట్టి, దొమ్మిక్రి యూర్పులతావి గుమ్మరించి ..
కవిక. 4 166, విక్ర 8 106,

ముచ్చు = మ్రుచ్చు. అ. క్రి. (క. ముచ్చు) పోవు, నష్టమగు.

ఉ. చచ్చిన నేమి మూర్ఛ .. నేమి ప్రహార వేదనన్, నొచ్చిన నేమి పడ్డు చెవి నోరు కరాంగుళి నేత్రగోళముల్, ముచ్చిన నేమి పట్టపతి మొక్కలి బంధనశాలలోనికిన్, వచ్చిన నేమి భృత్యునకు వచ్చినయేలిక యాజ్ఞపట్టునన్. శివరా. 4. 68.

స. క్రి. ముడుచుకొను, సంకోచపఱుచు.

కం. అని పలుక జళుకు మదిఁ జెనఁ, గొనఁగా మే నెల్ల ముచ్చికొనుచుం బులి మెల్లనె యవలికిఁ జని వెసఁ జెంగున నచ్చటిలతలు ద్రెంచుకొనుచుం జనియెన్. శుక. 2. 261.

వి. దొంగ, చోరుఁడు.

చం. పనిచినఁ గాలకింకరులభంగి రయంబున నేఁగి ముచ్చుఁ బట్టినక్రియఁ జుట్టుముట్టి చెనఁటీ! చెడుకాలము వచ్చె నీకు ర, మ్మని వెసఁ బట్టి తెచ్చిన, నరాధిపుఁ డాతనిఁ జూచి చెల్లురా, కనికర మేది యీ ప్రభువు కాళులఁ జేతులు నిట్లు సేయుదే. భోజరా. 5 311.

ద్వి. అనవు డయ్యధికారి ..., అనియె వారికి నిశ్చయంబుగా మీర, లచ్చులైనది ముచ్చులైనది తెలిసి, చెచ్చెఱ నన్నియుఁ జెప్పెద ... ద్వి. పరమ. 4. 322 పా. అం. భా. 2. 291.

విశే. ఘాతుకము.

సీ. ... మీలముచ్చులు-ముచ్చు లేల విడుచు.
దశా 1. 137.

జ ముచ్చుపొద్దు

ముచ్చుప్రొద్దు. వి (ముచ్చు+ప్రొద్దు, దొంగలు తిరుగువేళ, నిశీథసమయము.

చం .. చేర్పన నేఁగితి మ్రుచ్చుప్రొద్దునన్ ...
దశకు. 5. 72.

ముచ్చె. వి. (సం. మోచకా హిం. మోజా) మీఁగాలు గుడిగాలు సైతము కప్పుకొని యుండెడు పాపోసు, పార్ష్ణిత్రము

సీ. పక్షీకృతవియద్ఘుష్టవాలుకాలిఁగసమితి ముచ్చెఁ గాళ్లఁ జమరి చమరి. . ఆము 1 41.

చం. మణిముద్రికల్ వలపు గుల్కెడువీడ్యము చంకపత్ర మం, ఘ్రిలతుద ముచ్చెలున్ వెలయ గుప్తగుణుం డనువైద్యుఁ డొప్పుగన్ ..
హంస 1. 222.

సీ ఇచ్చిన దీవెన లియ్యక యక్కాళతో నేఁగు యాచకుం డైనవాని.

గీ గట్టిముచ్చెలతోఁ బట్టికొట్టి విఱుగఁ, గట్టి పంపించ వలయును గాలుపురికి ...
వేణు. 89, అం. భా. 2 299

జ ముచ్చెవాఁడు, ముచ్చెవాటు.

ముచ్చెబంగారు. వి. కాకిబంగారు. (శ. ర. ముచ్చెబంగారము = ఇత్తడిలోని భేదము అని బ్రౌ.)

ముచ్చెవాఁడు వి (√ముచ్చె) చర్మకారుఁడు, మాదిగవాఁడు

సీ . చర్మకారాఖ్య పరగు గోదరి ముచ్చెవాఁ డనంగ ... అం భా 2. 288.

ముచ్చెవాటు. వి. (ముచ్చె+వాటు) చెప్పుదెబ్బ.
సీ. పుక్కిటివిడె మీయఁ డోయి తిలోత్తమా వనజలోచన ముచ్చెవాట్లు పడియె . .
కువల. 1. 39.

ముచ్చోకము. వ. మూఁడు + చోకములు) పంద్రెండు.

కం ముచ్చోకపురూపులువూ, న్వెచ్చనిజేజేయ ను,గునిసుగుం గని లోఁ,లో చ్చొకయింతయు

నొదవని, మచ్చిక నవ్వానరాచమానికి పలికెన్.
అచ్చ. రా. కిష్కిఁ 28

ముజుందారు. వి. (హిం ముజుమ్దార్) లెక్కలు పరిచూచువాఁడు.

(ముజుముదారు. అని శ. ర.)

సీ. మునిషీ యొకఁడు చెప్పు మొనసి బక్షీ చెప్పుఁ,
దరువాత నాముజుందారుచెప్పు.. వేణు 16.

ముజ్జగము(లు). మి వి. (మూఁడు + జగములు) మూఁడులోకములు,

గీ. సాయకంబులు మూఁట ముజ్జగము గెలువ ...
నైష 3. 161.

మ. ... ప్రత్యక్షంబు గాకుండితే,ని శిఖజ్వాలలఁ
గ్రాఁగు ముజ్జగములున్ నిక్కంబు వాణీ
శ్వరా! ... ఉ. రా 2 175.

ఉ. అక్కట కల్ల గాదు నిజ మౌ జనవాక్యము
ముజ్జగంబులన్ .. దశా. 2. 332

ముటము = మూటము. వి. 1. ముద్దపిడుక (శ. ర.) (వ్యవ) ఔపాసనాగ్నిలో ముటాలు దాఁపవలయును.

2. జ. ఎంటచెఱకు, కట్టెలు (శ. ర.)

ముట్టఁబడు అ. క్రి. (ముట్టన్ + పడు) ఉద్రేకించు

వ. .. ముట్టంబడినరోగంబునుంబోలెఁ గౌరవ
యాక .... కవిక. 4 113.

2. డయ్యు, బలహీనమగు.

కం. భుజవాక్స్తంభంబునఁ, బ్రజనితభయుఁ డగుచు
ముట్టఁబడి మదిఁ దలఁచెన్, గజరాజవరదుఁ
గరుడ,ధ్వజుఁ డప్పుడ యేఁగుదెంచె వ్యాసుని
కడకున్ ... కాశీ. 7 108.

సీ. పాఱఁ జాలక ముట్టఁబడి జాడ దప్పంగ దొలఁగి
పెన్గొఁదులఁ దూఱఁబడియు ...
నిర్వ. 4 76.

3. సమీపించు

గీ. ముట్టఁబడి మేనఁ గంపంబు పుట్ట నొదిగి,
యుండువారుఁ గరంబున నుదర మప్పళించి
యమ్మరో రక్కెస యంచు నుల్ల, ముఱుకు
వారు నై పురజనంబులు దలంకి.
భార. విరా, 3 36.

ముట్టడము = ముట్టణము. వి (√ముట్టు. త ముట్టిడై) ముట్టడి, ఆవరణము, నిర్బంధము

ఉ. ఏనును నన్నయుం దడయ కిప్పురి వెల్వడి
పోయి యాజరా, సూనుఁడు దత్సహాయులను
జూడఁగ దక్షిణదిక్కుఁ బోవఁగాఁ, బూనెద
మేము లేకునికి పొల్పుగఁ గాంచి యతండు
సేనయుం, దానును గోటముట్టడముఁ దక్కి
వెసం జనుదెంచు మాబడిన్. హరి ఉ. 24

ముట్టడువు. (ప్రాఁతప్రతిపా.)

(అగ్నిదేవుఁడు)

గీ. మొదలఁ గాశీపురమునకు ముట్టడముగ, సకల
గృహములఁ దనమూర్తి సంగ్రహించె ...
కాశీ. 5. 301.

ముట్టడి వి. (√ముట్టు త. ముట్టడి) ముట్టడించుట, కోట మొదలగువానిని జనులు, పదార్థములు బయటికిఁ బోకయుండ, బయటివి లోనికి రాకయుండ నిర్బంధించుట.

కం ముట్టడి మాన్పి విదర్భకుఁ, బట్టము గట్టితి
విదర్భపతిని ... విక్ర. 4 164.

సీ. పట్టనం బన రాదు కిట్టాయితంబుగా నట్టె
ముట్టడి చేసి చుట్టి విడియు ...
ఉ. రా. 3. 101.

ముట్టడివేయు. స క్రి. (ముట్టడి + వేయు) కోట లోనగుదానిని చుట్టుకొని నిర్బంధించు, ముట్టడించు

వ రఘువరుండును పట్టణంబు నెట్టన ముట్టడి
వేయ నూహించి, విభీషణసుగ్రీవాంగద
జాంబవన్మారున్నందనానుజానుమతంబున ..
సీతా. వి. 3. 29.

ముట్టణము = ముట్టడము.

వ. ... పట్టణంబునకు ముట్టణంబు చేసి చుట్టును
విడిసిన ... భాగ. 10 పూ. 1529.

ముట్టునాడు స. క్రి (ముట్టన్ + ఆడు) మర్మము నాటునట్లు పలుకు, నోనాడు

వ. గోత్రవధపాతకనివారణార్థం బశ్వమేధంబు సేయ సమకట్టి మమ్ము నెల్ల పినిగొలియలం జేసి తిందు నేఫలంబు గట్టుకొంటివని ముట్టునాడినం గ్రీడి యోడకుండుఁ డని వారి నూఱడించి జై. భా 7 175

ముట్టముడుఁగు అ. క్రి (ముడుఁగు + ముడుఁగు) పూర్తిగా తగ్గు, మిక్కిలి క్షీణించు.

ఆ. చదువు చట్టుపడియె శాస్త్రంబు మన్నయ్యె, బుద్ధి పురువుమేసెఁ బుణ్య మడఁగె, నీతి మట్టుపడియె నిర్మలజ్ఞానంబు, ముట్టముడిఁగె బోధ మూసిఁబోయె భాగ 6 185

ముట్టముదలించు స. క్రి (ముదలించు + ముదలించు) తలచి తలచి యడుగు, గ్రుచ్చి గ్రుచ్చి యడుగు

ద్వి. గతియును మతియు నేడ్గడ నీవ యనఁగఁ, బ్రతినఁ జూపమి భక్తి పాడియే దేవ, యనుచుఁ బ్రార్థించుచు నడుగుల కెఱఁగు, చును ముట్టముదలించుచును గుణస్తుతులు, దనరి సేయుచు .... పండితా పురా 150 పొ

ముష్టి. వి. (సం ముష్టిః) పిడికిలి (చూ ముట్టిపాటు)

ఉ. ముట్టిపాటు.

ముట్టించు స. క్రి. (√ముట్టు) 1 అంటించు, (దీపము) వెలిఁగించు.

కం. తనధర్మపత్ని వలనను, మునుకొని తాఁ బుత్త్రి రూపమున నుదయించున్, విను దీపమందు ముట్టిం, చినదీపము రెండుగావె శిఖ యొకటయ్యున్. భాగ. 8. 454.

2. నిప్పు తగిల్చి మండించు.

వ. ... భేరీమృదంగతమ్మటప్రముఖ తూర్యంబులు గొట్టించి, శంఖకాహళంబులు పట్టించి వహ్నియంత్రంబులు ముట్టించి చంచదాఖేటకక్రీడాచుంచు లగునచ్చెంచు లందఱు నవ్వనంబును ఘూర్ణిల్లఁ జేసిన ఇందు 2. 60.

వ .. అగ్నియంత్రంబులు ముట్టించియు ... మనుచ. 4. 57.

ముట్టింపించు, స. క్రి (√ముట్టించు) ముట్టింపఁజేయు, నిప్పుతగిల్చి మండఁ జేయించు

వ .. వాద్యంబులు చఱపించియు, నగ్నియంత్రయంబులు ముట్టింపించియుఁ గోలాహలంబుగాఁ జోవువెట్టించిన .. చంద్రా. 2 84.

ముట్టికాళ్లవాడు వి. (√ముట్టు) ముట్టు మోఁకాళ్లు గలవాఁడు, సంజ్ఞువు, ఒండొంటిని దాఁకు మోఁకాళ్లు గలవాడు (శ. ర.)

ముట్టఁ(ట్టు)కొను. స క్రి. (ముట్టు + కొను స్వార్థమున త ముట్టికోళ్)

1 ముట్టడించు, ఆవరించు.

మ. ఇదె గంధర్వులు వచ్చి ముట్టికొని రింకెట్లొకో? ... భా. విరా 3. 27.

గీ. నకులు సహదేవుఁ గొని ధర్మనందనుండు, మొనసి కౌరవబలముల ముట్టికొనఁగఁ, దలఁచి తఱి వేచి వచ్చుట ధరణినాథ, సింగములఁ బట్టి వేఁటాడుభంగి గాదె.
భార. ఉద్యో. 2. 175.

ఉ. అంగదనాథు గ్రమింగిన మృకావళి దన్వైన ముట్టికొన్న సర్వాంగములుం జలింప వెగడందుచు దిక్కులు సూచుచున్నసా, రంగియ పోలె ..
భార. ద్రో 1. 17.

చం. అరదము చుట్టుముట్టుకొని యాఁగి దశాస్యుని బిట్టదల్చి పై, కుఱికి తెమల్చి పట్టుకొని యుద్ధవిడిన్ దవతేరిమీఁదికిన్, సురపతిఁ గొంచుఁ బోవుటలు సూచి ... ఉ రా 4 347

2. పట్టుకొను.

ఆ. వాసవాత్మజుండు వసుధేశనందను, ముట్టికొనిన నొకటి వృష్టెనేని, మనప్రయోజనంబు మఱి యేమి ... భార. విరా 4 261

3 అలముకొను.

కం వగ ముట్టికొనినఁ జిత్తము, వెగ డొందఁగ
మేను గలయ వెమ్మఁగ ధృతిపోఁ, దగల
నొకతిగయుంటికిఁ, దగి యుండెడు చంద్ర
కాంతతల్పము సేరెన్ ....
భార. విరా 2. 30

శా అన్నా లక్ష్మణ నిన్నుఁ బుణ్యనిధి నే నజ్ఞాని
నై పల్కితిన్, నన్నాపాపము వచ్చి ముట్టు
కొనియెన్ .. భా రా అర 1 111.

4 వ్యాపించు.

సీ. కమలాస్య ముద్దుమొగంబు లేమెఱుగుఁల
మొత్తంబుపరి చుట్టు ముట్టికొనఁగ ...
భార విరా 2 87

4 ఆక్రమించు

మ అని బృందారకవందిబృందము లమందానంద
ముం బొంది కీర్తనసేయం ద్రిదివంబు ముట్టి
కొన నుద్దామప్రతాపంబునన్, దనుజానీకము
చేరకుండ నదుమ న్వారింపఁగాఁ బూని చ,
య్యన నేఁగెన్ ఖగేంద్రపక్షపవనవ్యాధూత
దిక్పత్రియై. నిర్వ. 3 6.

ఉ ... ఎల్లవాఁ, డుం దనవారిఁ దోకొని కడున్
రభసంబునఁ గూడి వార్తకున్, ముందఱఁ
బోయి గోధనము ముట్టుకొన న్వలయున్
మహోగ్రతన్. భార విరా 3. 126

ముట్టిపాటు. వి. (√ముట్టి) పిడికిలిదెబ్బ.

కం. ఒకరే టొకపో టొకవే, టొకయా టొక
ముట్టిపాటు నొంద కతండు ..
కళు. 2. 104

ముట్టు. స. క్రి. (త. ముట్టు) 1. తాఁకు,
స్పృశించు.

చం. ...న్ననుఁ గే,వలమున ముట్ట నెవ్వరికి వచ్చు
ననున్ గలఁగు న్వెనుంబడున్ ...
భార విరా. 2. 104.

కం. వనజాతుఁడు మున్నరిగిన, మునుపడఁగా
నతని నేనె ముట్టెద నంచున్, జని మును
ముట్టనివానిన్, మును ముట్టినవాఁడు నవ్వు
మొనసి నరేంద్రా. భాగ 10 పూ 459.

సీ రథములఁ గట్ట సారథులు ముట్టినమిన్ను
దన్నెడిరథవితానములును .. విక్ర. 4 78.

సీ, చెనకె నంటెను సోఁకెఁ జెనసె ముట్టె ననంగఁ
దాఁకె నంటంచని తనరుచుండు ...
ఆం. భా 3 132.

2. పట్టుకొను, గ్రహించు

సీ అద్దంబుపిడి ముట్ట వలయు పాణితలంబు
లస్తకం బిటియించు లావుకలిమి ...
ఉ హరి. 1. 161.

ఉ. తుమ్మెద త్రిమ్మరీఁడు పయిఁ దోఁచు పిశం
గిమ పద్మినీనిశాం, కమ్మది తాఁ బరాగపటిఁ
గప్పి మధువ్రతిఁ జేరఁ బోవుచున్, నమ్మిక కంగ
జప్రహారణమ్ములు ముట్టెడుఁ జూడ నమ్మ
పల్గొమ్మలఁ జెందువారలు తగుల్వరి యాటలు
నేరకుండురే. వసు. 3 138.

3 తీసికొను, పరిగ్రహించు

సీ తరుణులార చివుళ్లు దడవినఁ గలకంఠదంతులకు
వట్టు దలఁచినారు, రాజాస్యలార మరందంబు
ముట్టినఁ జంచరీకంబులఁ జంపినారు.
వరాహ. 3. 95.

4. పొందు

ఆ. .. ఎట్టి తీఱములను ముట్టఁబడిన, వంత తెల్లఁ
బాయు నింతులఁ బ్రజలను, నొనరఁ జూడఁ
గనిన జనుల కెందు ... భార. ఆది 4. 84.

దండకము ... ఈశానవాణీశముఖ్యుల్ సువిఖ్యాత
మైనట్టి నీదివ్యచారిత్ర చారుప్రచారంబు
పారంబు ముట్ట న్నుతింపంగలేరు....
కళా. 1 77.

5. (వీణ) మీటు, వాయించు

కం కుందనపుఁ గమ్మిఁ దిగిచిన, యందంబున జవ
రఁదనము నలరుందేనెల్, చిందినగతి మాధు
ర్యముఁ, బొందుపడన్ వీణెముట్టి పొలఁతుక
పాడెన్. కళా. 2. 32.

సీ. తనకంఠరవములు వినవచ్చునట్లుగాఁ బరి

వాదినులు ముట్టి పాడుచు డు ,
వి పు. 2. 214

6 ఉపయోగించు

సీ మధుసేన సేయఁడు మాంసంబు ముట్టఁడు
నిద్రయొన్నఁడుఁ బోఁడు .
భా. రా సుం. 362

ఆ నెలలు నాలుగింట నిష్క్రమణము చేసి,
యాఱు నెలలు చన్న నన్నరసము, ముట్టునట్లు
చేసి మూఁడవయేఁ జొంటమ్ము నేయ
వలయు నెమ్మితోడ శిక్షా. 1 17.

సీ చిలుక ముట్టని ఫలంబులు గోసికొని వచ్చి,
పరికించి యాఁగింపఁగఁ బెట్టు ..
శివరా 2. 85.

7 మార్కొను, ప్రతిఘటించు

ఉ ముప్పురుఁ బూని వచ్చినను ముట్టెదఁ గర్ణుని
నేలఁ బెట్టెదన్ ... భార కర్ణ. 3 262.

చం అనిమొన ముట్టి శాత్రవచయంబులు దారుణ
దివ్యబాణముల్, ఘనముగ నేయఁగాఁ దనువు
గాఁడిన నొవ్వఁడు . వి పు 2 34

8 క్రమ్ము, వ్యాపించు

మ బలవద్వైరి నిదాఘమేఘుఁ డగునా పద్మాక్షు
మీఁదన్ సము, జ్జ్వలులై చైద్యుఁడు దంత
వక్త్రుఁడు జరాసంధుఁడు సాళ్వుండు పేరలుకం
దాఁకి రణంబు నేసిరి యవశ్యాయాంబుద
వ్రాతముల్, జలజాప్తుం గని బిట్టు ముట్టిన
గతిన్ సన్నద్ధులై యుద్ధతిన్ వి పు. 8 58.

గీ అరుగుచుండువాఁ డొకచో దవానలంబు, గట్టె
దిరి కాననం బెల్ల ముట్టి మండ ...
భార. శాం. 3. 340.

9. కలచు

చం. ఉరగము ముట్టెనా వరుల కుర్విని వెజ్జులు
ధర్మశీలురై, గరళము నెక్కుడింతురు ...
భర్తృ. 2. 54.

10 బాధించు.

ఉ క్రూరపు భూతముల్ జనుల ఘోరవిధంబుల
ముట్టి యొప్పుడున్, మాఁగ మాపరింపగ
సమస్తజనంబులు నాశమొందఁగా .
భా అను 4 435

11 ఆవరించు, చుట్టుకొను

చం. మణి పని తేజె వేసవు మాలికి సిక్కునను దశ
నోయి చే, జెలుఁగఁగ నీకున దుర్జయ నరేంద్ర
శిఖామణి పీఁఠె వచ్చె నే, వెలసిన లే వేలు
పుల వెంపరలాడుచు నాలకి పు మా, మెఱుఁగులు
తదీయధాటి నిను ముట్టుఁజుమీ నిజమింబు
నిల్చవన్ వరాహ 3 54.

శా వేమాఱు నృపయానిలుం డడరి యాపీరన్
ప్రసూనాన్వితా, రామంబు ల్వాగ ముట్టి
యందలియలివ్రాతంబుఁ బోఁజోపి శా,
నామోదంబులు చూఱకట్టె ... విక్ర 1 66.

అ క్రి 1 కడముట్టు, పూర్ణమగు

కం శివదేవు ముట్టఁ గొల్వఁగ, నవసీళ్వఁ యతని
పేళ్ల యర్థ మెఱిఁగి సం, స్తవనాకృతిఁ గూర్చి
నాకైన విధాతకునైన నరది నామదిఁ జూడన్.
భార. అను 5 293.

శా పట్టం గైదువు లేక విన్న నయి నానావార్గళు
ల్యాదుఁడా, యట్టుం గాక సురేంద్ర బాధ
పడి మీ రిబ్భంగి దుఃఖింపఁగాఁ, గట్టాపో యిటు
మిన్నకుండుదురె శీఘ్రం బిష్ట భీమేశ్వరున్,
ముట్టం గొల్చెదఁ జక్రలాభమునకై ముగ్ధేందు
చూడామణిన్. భీమ 6. 61.

ద్వి అట్టిద కాని గుర్వంఘ్రియుగంబు, ముట్టఁగఁ
గొల్చినయట్టి భక్తాళి .
బస పు. 7 1011 పం.

2. మొదలంటు.

ఉ .. గొడికాండ్రు కృపన్ వలకాలిపిల్ల ప్రేల్,
ముట్టఁగఁగొని మంత్రివరుముందటఁ బెట్టి
కృతప్రణాములై ... జై. భా 8. 41.

3, సంభవించు, కలుగు.

కం. అట్టియెడ మాద్రి పిదపటి, పట్టి కురునృపాలు

రెండుపదు లమ్ములు దా, బెట్టుగ నేసిన వేదన,
ముట్టుడుఁ జేడ్పడియె సతఁడు మొనయును
దలఁకెన్ భా. కర్ణ 2 378

గీ. . ఎంతవేసవి ముట్టిన నెండఁ గమరు, నను
వసంతుండు దగుసహాయంబు గాఁగ ...
కు సం. 4. 431.

కం. నావుఁడు ముట్టినజగడం, బీవేళనె తీర్పవేని
యేండ్లున్ బూండ్లున్, నీవేమి తీర్చె దనుటయు,
నావెలఁదుకఁ జూచి పలికె సాగ్రహ మెసఁగన్.
జై భా 6 68

4 అంటు, వ్యాపించు

సీ మునిశాపదోషంబు ముట్టి యుండుటఁ జేసి,
దానధర్మములు భూస్థలిఁ దొరఁగె .
వి పు 1. 149.

5. నాఁటు, గట్టిగా హత్తు

ఉ మ్రొక్కినఁ గౌఁగిలించి మది ముట్టిన
మోహము ద్రెంప లేక లోఁ బొక్కుచు
భా రా అయో. 89.

శా పాదన్యాసములన్ ధరిత్రి పరికంపం బొంద
నత్యూర్జితన, మ్మోదంబున్ భయభక్తులు న్మన
మునన్ ముట్టఁగ శైలేంద్రుఁడు
హం. 4 58.

6. చెంద, ప్రాప్తమగు.

(వ్యవ) నాకు మీరు పంపించిన సొమ్ము ముట్టినది.

వి 1. సాధనము, ఉపకరణము

అ వాహనములు వానివానిముట్టులు నొక్క,
పంకగా నొనర్చి పంసినపుడ. కట్టి వెడలి ...
భార. మౌ. 133.

సీ దామెనలును వల్లెత్రాళ్లను దలుగులు గవ్వము
ల్గొడవలి కత్తి సూఁడు ...

గీ గొడుపు వాదోళ్లు మొదలుగాఁ గెడక యుండ,
వలయు ముట్లెల్లఁ దెమ్ము ...
హరి పూ. 6. 21.

ద్వి కర్షణపుముట్లెల్లఁ గర మర్థిఁ గొనుచు ...
బస. పు. 5. 353 పం.

సీ తడవి ల్లోకప్పుడు విడుపనిచేతుఁ గోము
మూ పెడునట్టి ముట్టు గనెనె
వాల్మీ. 2 121.

(మోము మా పెడునట్టిముట్టు = జపము చేసికొను
పనిముట్టగు గోముఖము)

2. పదార్థము

కం పారావతములు శుకములు, శారికలును బుష్ప
ంతలు జనవర పసిడిం, దారమున నైన
ముట్టులు, నారయ గృహమంగళంబు లాద
ర్శములున్ భార అను 4. 118

3 ఎగుమతి.

గీ. తురగమునకుఁ బణము పురుషున కరపణ.
మాఁడుదానికైన నందు సగము, ద్రేఁగు ముట్టు
న దు ద్రేఁగువిడుపునను, నోడకూలి గొనుట
యుచిత మంద్రు విజ్ఞా 2 66

4. ఆఁడుదాని రజస్సు, ఆర్తవము.

సీ ... ముట్టన నార్తవం బొప్పుచుండు ...
ఆం భా 2. 108.

5 (ఆఁడుదాని) రజస్సు వర్తిలు సమయము.

గీ ముట్టునను భాగ్యగవయుట మూత్రమును
బురీషమును నీరు విడుపు విద్వేషయుక్తి
యోషిదుపజీవనము మృణాలోత్కరంబు,
ముచ్చిలుటఁ బోలు కల్మషములె తలంప.
భార. అను 3. 257.

6 తాఁకుఁడు

వ . మీరు కోర్కులు సేయుం డేను వెస ముట్టునఁ
దాఁకి ధర్మనందనాదులను సమయించెద ..
భార శల్య 1 337.

7 విధము, పద్ధతి

శా ఎట్టెట్టా శివుఁ గల్చె నంటి విఁక మీయీ తప్పి
త నగలఁగా, నట్టు లోచక యున్న వే తపము
నేయం జొచ్చె మున్నాతఁడే, ముట్టుం బోలిన
వాఁడుగాఁ దలఁచి తా మోహించె దేశం
బులోఁ, బుట్టం బట్టులు మానెనే నగజ యా

భూతేశ్వరంబు గల్గెఁగాన్ కు సం. 7. 351.

ఉత్తరము ముట్టినతూర్పు = ఈశాన్య దిక్కు

సీ. . . ఏకాకి యై పోయె నచటికి ననతిదూరమై
యుత్తరము ముట్టినట్టి తూర్పున నొక్క మడు
వున్న దానిలో నడఁగి యుండు, వాఁడుగా..
భార. శల్య. 2 5.

పారముముట్టు = తుదిముట్టు, కొనసాఁగు.

ఉ ...తాను జేపట్టిన నిర్జరేంద్రుపని పారము
ముట్టుట నాత్మ నుబ్బుచున్ ..
పరమ 1 120.

పోరుముట్టు = యుద్ధముచేయు.

గీ పోరుముట్టినచాయఁ బేరువెట్టినచాయఁ గర
హేతి పంభూతి గడలుకొల్పె
రా వి. 5 12.

మొదలు ముట్టఁగఁ బోవు = సంపూర్ణముగాఁ జెడు

ద్వి చదువును సంధ్యయు జపమును వెల్మి,
మొదలు ముట్టఁగఁ బోయి మోటవై బడలి..
ద్వి హరిశ్చ ఉ. 1252 పం.

జ ముట్టఁబడు, ముట్టడము, ముట్టడి, ముట్టడివ్రేయు, ముట్టణము, ముట్టవాడు, ముట్టించు, ముట్టింపించు, ముట్టికాళ్లవాఁడు, ముట్టికొను, ముట్టుకొల్పు, ముట్టుకోలు, ముట్టుకోలుగొను, ముట్టుకోలుపఱచు, ముట్టుకోల్పట్టు, ముట్టుత, ముట్టునీళ్లు, ముట్టుపడు, ముట్టుపాటు

ముట్టుకొ(లుపు)ల్పు. వి. (ముట్టు + కొలుపు.) హింసనము, బాధించుట

చం. కుముదవనంబుకోరక చకోరికపండుగ భోగి
భాగధేయము ననవిల్తుకాఁక కడియాలము
చీకటి ముట్టుకొల్పు పున్నమ కొకవన్నె
చేకుఱ నొనర్చిన యొప్పులకుప్ప యామినీ,
రమణుఁడు దోఁచె నొయ్యనఁ గరంబులు
చాఁచి దిశాముఖంబులన్ ...
రామా. 6. 124.

ముట్టుకోలు. వి. (ముట్టు + కోలు) ముట్టడింపు, ముట్టడి. (చూ. ముట్టుకోలుగొను.)

ముట్టుకో(ల్గొ)లుగొను. స. క్రి. (ముట్టు + కోలు + కొను) 1. చూఱగొను

ద్వి. [illegible]త్తిదాముల, యొఱపు నెల్లి న మాడు
చున్న పాదములు, [illegible] కాళియుఁ [illegible]
ముట్టికోలు, గొన్న [illegible] గలియు
తేఁపోడలు ద్వి వాస. 1. 16 పొ

2 ముట్టడించు

ఉ. పల్లవశాలురన్ నగరవాకిటికన్ వెడలంగ
ద్రొబ్బుఁడీ, గొల్లల ముట్టికోల్గొనుఁడు
క్రూరుని నందుని గట్టుఁడు ..
భాగ 10 పూ. 19[illegible].

చం క్రమముగ రాణివాసమున ద్రోహ మొనర్చిన
వాని కాక్ష తద్భవనము ముట్టికోల్గొని
విభావరిఁ గాళ్లను జేతులు న్మహా, టవిఁ
దిరిమింపఁ జెల్లను. సారంగ [illegible]. 168

ముట్టుకోలుపఱచు స. క్రి. (√ముట్టుకోలు) ముట్టడించు, ఆవరించు.

సీ .. రారాజు నొక్కరునిఁ జాఁడు, తనయులు
తమవారుఁ దారును జెక్కెంద్రు గూడిముట్టును
ముట్టికోలు పఱచిరి) ...
భార [illegible] 1 2[illegible].

(శ ర పా కూడి చుట్టును ముట్టి గుల్లపఱచిరి.
ముద్రి పా)

ముట్టుకో(లుప)ల్పట్టు స. క్రి (√ముట్టుకోలు) ముట్టికోలుగొను, ముట్టడించు.

ఉ గట్టిగ నాతనిన్ విఱిచి కట్టిరి తన్నిలయంబు
ముట్టుకో, ల్పట్టిరి చుట్టుపట్లఁ బదిలంబుగఁ
గావలి వెట్టిరి ... సారంగ. 1. 168.

వ. ... హట్టంబులు ముట్టుకోలుపట్టి ...
రామ. 6. 248.

ముట్టుత. వి. (√ముట్టు) రజస్వల.

సీ ... ముట్టుత యనఁగ నుదక్యయై తనరు ...
ఆం. భా 2 110.

ముట్టునీళ్లు వి. బ (ముట్టు+నీళ్లు) బహిష్ఠయైన యాఁడుది నాల్గవనాఁడు చేయుస్నానము, ఋతు

స్నానము. (శ. ర., వా)

ముట్టుపడు. అ. క్రి. (√ముట్టు) క్షోభముగలుగు, కలఁతపుట్టు.

చూ. ముట్టుపాటు

ముట్టుపాటు వి. (ముట్టు+పాటు) 1 క్షోభము, కలఁత.

గీ. తలఁకు పుట్టెఁ గొంకు కొలఁదికి మీఱె వె,
న్నాటు దోఁచె ముట్టుపాటు దొడరె ...
భార. విరా. 2. 106

2 తాకుడు స్పర్శము

ద్వి పఱతెంచుచో ముట్టుపాటైన నొకని, నరి
మురిఁ జంపి మాచయ్య యున్నెడను ...
బస. పు. 4. 26 పం.

3. ముట్టడింపు.

సీ మిగులంగ ముట్టుపా టగుటఁజేసి కలంక,
నెఱిఁగి యెఱింగింప నెఱుఁగ కిట్లు ...
కళా. 8. 157.

ముట్టె(ట్టియ) వి. 1. పశ్వాదులమూతి.

సీ నట్టులనైనను నలువైనవెంపున, ముట్టె
యంటఁగఁ బట్టి కట్టి విడువ ...
భార. విరా. 1. 101.

సీ .. మోర చా ముట్టె నా వెలయును ముఖ
విశేషములు ... ఆం. భా. 2. 142.

2 పందిముక్కు, పోత్రము.

సీ. ఎగుచుకూఁతలు ముట్టె యెత్తి బిట్టాలించి
గమికిఁ గన్నాకయి గాలి యరయు ....
మనుచ. 4. 42.

ఉ. ముట్టియ నింద్రకీలతట మూఁతమహి ప్రభవంబు
లైనపె, న్పుట్టలు గ్రుచ్చి వైచుచును భూరుహ
షండము చాపకట్టుగా, మట్టుచు ఘుర్ఘురధ్వనుల
మాటికి మాటికి దిక్పుటంబులన్, ఘట్టన
చేయుచు న్వెడఁద కన్నుల నిప్పులు వెళ్ల
గ్రోయుచున్. హం. 7. 44.

ముట్టియతోడి జీవములు = ముట్టె జీవనాధారముగాఁ గల ప్రాణులు; వరాహములు.

ఉ పుట్టుగు చెట్లకు న్మొలపఁ బోసినవిత్తులు శాంతి
ముస్తకున్, ముట్టియతోడి జీవములు... . కోరిక
లెవ్వరి నొంప కుండునే? కవిక. 5. 120.

జ. ముట్టెకోడి, ముట్టెచేఁప, ముట్టెమొకము. ముట్టెమోపు

ముట్టెకోడి వి (√ముట్టె) పక్షివిశేషము.

సీ . డాబ ముట్టెకోడియు జోద పొన్నంగి
కల్లేడు బొల్లికోడి హంస 3. 12

ముట్టెచేఁప వి (√ముట్టె) మత్స్యవిశేషము (శ ర)

ముట్టెమొకము వి (√ముట్టె) పంది, పోత్రి.

ముట్టెమోపు వి (√ముట్టె) కార్యనిర్వాహక సమయము

(వాఁడు ఇన్ని దినములు కానిమ్మని ముట్టెమోపున నాచేత కా దన్నాఁడు.) (శ ర)

మురా వి (హిం. మురా.) 1 గ్రామ సమూహము

ఉదా. పోలవరము మురా

2 జనసమూహము. (శ. ర.)

ముడాసము = ముడాసు

ద్వి. వాలారుచంద్రిక వన్నియచుంగు, డాలు
వాటిల్లు ముడాసంబుఁ జుట్టి, తరుణారు
ణోద్దామ ధామసంతతులఁ, బురణించు కెంపుల
ప్రోగులు వెట్టి
అ మ. క. 5. 259 పా 15 పం

ముడాసు = ముడానము వి (హిం ముఁడాసా. క. ముణ్డాసు) ఉష్ణీషము, తలపాగ

సీ మెలిపెట్టి చుట్టిన తెలిపరంగి ముడాసు ..

గీ. . . బెడఁగు సూప . అరుగుదెంచె, దాయణా
కారుఁ డైన యుద్దారుఁ డొకఁడు ..
శుక 2 426.

ద్వి. పరదేశముల నెట్లపగిది దిండుగను, బెల్లు చుట్టినపెదపెద ముడాసులును.
ద్వి పరమ 6. 407 పా.

ముడి¹ వి. (క. త ముడి) 1. మూట.

వ. .. నానావిధంబులగు నతులంబులై ముడి కట్టంబున నిడికొని ... భాం వీరా 1 134

ఉ మాకు మ్రామందలలోనఁ గట్టికొన మంచి పటంబులు లేవు నీముడిన్, సుందర ధౌత చేలములు శోభిలుచున్నవి తెమ్ము ..
భాగ 10 పూ 1255.

ద్వి పన్నుగాఁ దనచేతిపసిబిడ్డతోడవు, లన్నియు ముడి గట్టి గట్టి యందివచ్చునంత
ద్వి. హరిశ్చ ఉ 280 పం.

2. గ్రంథి, దారములోనగువానిముడి.

ఉ. ఈ, రెండపకీర్తులం దల ధరించిన వాఁడు ప్రదానశీలుఁ డాతం డిరుపాయగా ముడిచిఁ దార్చినవెంద్రుక లన్మిషంబునన్ ..
నైష. 1 51

సీ వాలాగ్రముల ముళ్లు వైచి లంకెలుగ శార్దూల పోతకములఁ దోలి తెచ్చి ...
పి శకుం. 4. 69.

కం. విడువనితగు లిరువుర కి, వ్వడువున ననుకరణి నుభయవస్త్రాంచలముల్, విడిదేలు నతులతలతో, ముడిఁబెట్టిరి పంచశరుఁడు ముడి వెట్టఁగన్.
వేం. పంచ. 4. 335, అము. 2. 30.

3. కోపాదులచేఁ గలుగుకనుబొమల మెలి.

సీ కనుబొమల్ ముడి నొందుకంతె ముదుగఁ గరంబున నున్నచాపంబు గొనయ మెనయ ...
ఉ రా 4. 62.

4. ముడివలె వ్రాయు కొన్నిహల్లుల మూలు రూపము.

ఉదా : మాముడి, నాముడి మొ

సీ. పట్టె వట్రువయును బరిపుష్టితలకట్టు గుడి సున్న కియ్యము సుడియు ముడియు ....
పాండు. 1 71.

5 (ఎద్దు) మూపురము
చూ. ముడిగిబ్బ.)

6 చెట్టులోనగువాని బుడిపి (శ :)

7. సంధి, పొందు
చూ. ముడికాఁడు)

ముడిదిన్ననక్క = చివరవఱకు విడువక బాధించువాఁడు

ద్వి. గడుసు తుంటరి జోగి గ్రక్కునముడుసు, ముడిదిన్ననక్క ముమ్మోటు పిసాళి ...
ద్వి హరిశ్చ ఉ 650 పం.

మూఁడుముళ్లుపడుట = వివాహమగుట.

సీ ఒక్కకన్నియకును నుంకు వెల్లను బెట్టి పడి మూఁడుముళ్లను బడకమున్నె, యంతకాలంపు మున కరగిననాతనితమ్మని నక్కన్యఁ పె దోఁప వరియింప నీఁదగు .. వి

జ. ముడికాఁడు, ముడికాళ్లవాఁడు, ముడిగొను, ముడిగోలు, ముడిపాటు, ముడిబొమ్మ, ముడిపడు, ముడివిడు ముడివిడుపు, ముడివెట్టు, ముళ్లపేరు, ముళ్లమారి, ముళ్లువేయు.

ముడి². వి. (క. ముడి.) కిరీటము.

సీ శృంగారరాజ్యలక్ష్మికి ముడి గలసినగతి హంస తిలకంబు కబరిఁ బూన్చి ...
కు సం 9. 212

ముడి³ విశే (క. ముడి) 1 ముడిసినది. ముసలిది

కం తొడవులు చివికినయెమ్ములు, గుడిముట్టు కపాల మిల్లు గుడి ముడియె ద్దె,క్కుడు గట్టు వలువ దోలగు, బడరునకై నవయ నేమి ప్రలయము వచ్చెన్. కు సం 7 870

సీ పెళపెళ విదళించి బెబ్బులిముడితోలు వన్నెదుప్పటి వల్లెవాటు వైచి . . పాండ్వ. 4. 126.

2. వికసింపనిది

సీ. అడిగినపైఁడి యీముడిపువ్వుల కొసంగ నగు

నని వేనగు మొగ మెఱఁగి

రా. వి. 1. 57

ఉ. ఈవిరిదండ కొప్పి మణి యిచ్చిన నీ విది యేమి
యిచ్చినం. బోవు గదా బళీ తెలిసెఁ బో వెలి
దఁడకు నేను నాట నా,పూవుల పూవుబోఁడి
ముడిపూవులదండలదానిఁ జేర రా,దా వెల
యాఁడనా యనును దద్విట లీలకుఁ బుష్పలావి
యున్, కళు 1 156

చం. ముడివిర, లద్దముల్ సురటులుం దెలిదంతవు
సువ్వెనల్ ముడఁ౦, బడర ధరించి యూడిగపు
టబ్బురపున్ వలిగుబ్బెతల్ తగన్ .
కువల 5. 137

3. పొట్టుపోనిది.

ఉదా ముడిసెలు, ముడిజొన్నలు మొ.

4 అసంస్కృతము

ఉదా. ముడిసరకులు ముడిబియ్యము.

5. అంచు, కమ్ములు లేనిది

ఉదా. ముడిబట్ట, ముడిగుడ్డ మొ (శ. ర.)

జ. ముడిగిబ్బ, ముడిబట్ట

ముడి^{4}. వి. సేవ

సీ. పొడుపుప్రొద్దులు రాజుదడ మోర యనఁ
బావమొగములు రాకాసిముడులఁ దోఁచె
కళు. 5 172.

ముడి^{5} ముడ్డి. వి గుదము.

ద్వి. వెడమతు లైన యావిప్రులఁ జూడ, వడి
ముడిగాఁ జొచ్చి వాత వెళ్లుదురు ...
ద్వి. హరిశ్చ. ఉ 434 పం.

ముడికాఁడు. వి. (ముడి^{1} + కాఁడు) ముడియ విడుపు, దొంగ.

కం. వలదుముడికాఁడ రాముని కలికిందిగ నాడి
చనుము కాకుండినన, బ్బలుమగనితూపుటగ్గిం,
దొలివేలుపువంగడంబు ద్రుంగెడుఁ జుమ్మీ.
అచ్చ రా. అర. 71.

విశే. సంఘాత, దూత.

చ. . . రేపు గుబ్బలై, కులుకక పోవు
డలముకొన్న నునుంజనుఁబూప లంద్రు ప్రే,
మలముడికాంద్రు పండిపడు మావిడితోఁపుల
గాపు గూఁతులన్ .. కళు. 1. 130.

గీ అనుడు వంజుడు దిండిరాయండువాని, కిట్టులని
పల్కె విన రోర, చెట్టువట్టు, మెకపు ముడికాఁడు
రాముని మేటితనము, సెప్పెదవు వేవవేలు
నాచెంత నిలిచె. అచ్చ రా. యు 117.

ముడికాళ్లవాఁడు. విశే. (√ముడి^{1}) ముట్టికాళ్ల వాఁడు, సంజ్ఞువు

సి .. ముడికాళ్లవాఁడన సంజ్ఞుండు మీఱుచు
నుండును .. ఆం. భా 2 122.

ముడికొత్తు వి ఒకానొకపురుగు, క్రిమివిశేషము (శ ర .

ముడిఁగించు స క్రి. (√ముడుఁగు) ముడుఁగఁ జేయు.

వ. . నీడోద్భవంబును .. చేయాక యాఁకలు
ముడిఁగించుకొని యాఱంబైన యొక్క
లతాగేహంబు దూఱె ... నైష 2. 46.

ముడిగిబ్బ. వి (ముడి^{3} + గిబ్బ) ముసలియెద్దు. (ఆఁబోతు అని శ. ర)

ద్వి ఎక్కుడు ముడిగిబ్బ యెమ్ములు పొమ్ము,
కక్కురిం బగుతోలు కట్టెడువలువ ..
ద్వి. భాగ. 4 స్కం. (శ ర)

ముడిగొను. స. క్రి. (√ముడి^{1}) 1. ముడివేయు, బంధించు

కం. మెడమన్ననలఁచి యలకలు, ముడిగొనినిజ
పాణిపద్మములు గరగరగాఁ, గడుగుకొని తనకు
మఱఁదలు, విడెమొసఁగుచుఁ బసిమి పసిఁడి
వీవన వీవన్, పాండు. 3. 31.

ద్వి ముడిగొన్న సంసార మోహబంధములు, విడఁ
దన్ని సుజ్ఞాని వెడలినమాడ్కి ...
రం. రా. కిష్కిం. 256 పా 8 పం

2. అలముకొను.

ద్వి. ముడిగొన్నవగలతో మొదలంటఁ ద్రవ్వి, పడి

యున్నలతఁబోలెఁ బడి మూర్ఛపోయె
రం. రా. అయో. [illegible] పా. [illegible] పం.

అ. క్రి. 1 పెనగొను, ముడిపడు

ద్వి. దశకంఠ నిన్నునన్నుఁ దక్కినవారి, ముడి
గొన సంసారమోహపాశముల, పడి నాటఁ
గట్టినవాఁడె యాఘనుఁడు ...
రం. రా. ఉ. [illegible] పా. [illegible] పం.

గీ. బండిగురివెందతీఁగెచప్పరము కెరసి, ముడి
గొనివఱ్ఱాకుపందిళ్ల నడుమ .. వసు. 2. [illegible]

చం. [illegible] బొమల్, ముడిగొనఁ [illegible]దు గిటుచు
సముద్ధతిఁ జేయి బోఁక మీటుచున్ .
ప్రబం. [illegible]

ముడిగొల్పు(లుపు) స. క్రి. (ముడిఁ గొను) ముడివేయు

చం. కనుఁగవకెంపుకొప్పువిడఁగా ముడిగొల్పెడు
పొందు మీఁదిజం, కెవనెఱిచూపు నెవ్వెపు నగిం
చనినవ్వు బయల్ గుఱించి ప్రల్కుము గీదేఱు
మేనుగనుఁగొన్నను జక్కొరబొమ్మ యొక్క
చక్కనిమగవానికి న్వాలచేఁ గావలయుం
గలయం దలంపఁగన్. కువల. 3. 86

సీ. మఱుఁగునా నవ్వుల మరల పీడిన నీవి ముడి
గొల్పి పయ్యెద యుడిననొంబగు ..
కవిరా. 5. 2[illegible]1.

ముడిచె వి. సాంక్రామికరోగము (శ. ర.).

ముడిపా(వా)టు. వి. (ముడి¹ + పాటు) ముడి పడుట

ద్వి. ముఱముఱమని బొమ ల్ముడిపాటు గదుర.
ద్వి. హరిశ్చ. పూ. 1149 పం.

ముడిబట్ట వి. (ముడి³ + బట్ట) అంచులు లేని వస్త్రము (శ. ర., బ్రౌ.).

ముడిబొమ్మ(మ). వి. (ముడి¹ + బొమ్మ) ముడివడ్డకనుబొమ.

సీ. పల్లవింపిఱితల ఫాలంబుసుడియును, ముడి
బొమ్మలును జిప్పిముక్కుదొప్ప, చెవులు ...
హరిశ్చ. 4. 168.

చం. చలమొ మిటారిచూపొ పెఱజాతెనయో ముడి
బొమ్మొ తక్కురిచె, య్యువలు గలవో తలిర్చి
[illegible]తియున్ [illegible]తియే వెత [illegible] కామినీ.
[illegible] 7. [illegible]4

ద్వి. బొడ్డికన్నులు ముడిబొమలు క్రేల్ జడలు . .
పండితా. దీక్షా. 40 పా.

ముడియ వి. (ముడియు [illegible] ముడుపు)

1 మూట

గీ. వెండియును మేఘనాథుండు బండిమోకు.
మెడకుఁ గాళ్లకుఁ దగిలించి ముడియ గట్టి
ద్రిప్పిచతుఱు నవ్వీరుఁ దేఁమీఁద, బెట్టుకొని వచ్చి
తనముంగల బెట్టుటయును రామా. 6. [illegible]

2 ఒకవిధ మగుమాట

ద్వి. మునికొని మూటలు ముడియలు వీఁపు, నను
గట్టుకొంచుఁ దల ల్ముడిగొంచు ..
పండితా. పర్వ. 3. 49

ముడియవేయు = ముడియవైచు

సీ. మౌనముద్రయె కాని మాటాడువేడుక కడు
వసి ముఖకాంతి ముడియవేయ ..
కవి. 2. 212

ముడియ = పందెము (శ. ర.)

ముడియవైచు ఏదియేనివిషయము నిరూపించి, దానిని స్థిరీకరించుటకై వస్త్రమును ముడివేసి ప్రమాణము చేయు.

గీ. కాపు విచ్చివిచ్చికప్పంగమఱచి చే, బొడిచి
పట్టుకొనుమఁ బోలఁతి వచ్చె, నెల్ల సమయ
ములకు నీకుండు చెల్పని, ముడియవైవ వచ్చు
వడువుపోలె కు. సం. 8. 64

'ముడియవేయవచ్చు, వ్రాఁతప్రతిపా.

సీ. ముడియవైవఁగ వచ్చు మొన దారసించిన,
శూరత్వమున వెన్ను చూపఁ డనుచు ....
పాండు. 1. 83.

ఉ. నాదగుతారకారుచిధనంబు హరించినకన్న

గాఁడు వీఁడే దివసాహ్వయుం డగుకడింది
మలిమ్లుచుఁ డంచుఁ బశ్చిమాశాదయితుండు
చూడఁ గడఁ బాలినవారుణచేలమున్ వియద్వాది
కడఁకతో ముడియవైచె ననఁ దవి గ్రుంకె
నెంతయున్ విక్ర 3. 22.

ఱ ముడియకట్టు, ముడియవిడుపు.

ముడియకట్టు వి. (ముడియ+కట్టు) ఒక విధమగు మూట

గీ. ముడియకట్టులక్రియఁ గట్టువడినవార ...
దశకు 3. 16

చం .. కై, ఘటిలినడేగలున్ ముడియకట్టలఁ
గట్టువ లిడ్చుతట్టువల్ చిటిలినగంద మొప్పఁ
గయిజీతపురాజులు వచ్చి రంతటన్ ...
రా వి 2. 52.

ముడియవిడుపు = ముడివిడుపు వి. (ముడియ+విడుపు) దొంగ.

సీ. సుంకరి జూదరి జూటు ననాచారి మునిముచ్చుఁ
జలపాది ముడియవిడుపు ...

గీ చేర వలవదు మఱి పొందు సేయఁ దగదు
నీతి 9.

సీ. ... ముచ్చెత్తు బడికాఁడు ముడియవిడుపు
ఆం సం మాన 11.

ముడివడు ● క్రి (ముడి^{1}+పడు) 1. బద్ధమగు, ముడి గలది యగు.

సీ. మోహపాశంబున ముడివడ్డకతమునఁ దిరుగుదు
రెప్పుడు దెలివి మాలి ... వరాహ. 9 124.

మ. బొమ లల్కన్ ముడివడ్డ రౌద్రరస
ముప్పొంగం దవర్పన్ భుజాగ్రము లిం దెప్పడు
నాకు మా అనుచు .. భార. ఉద్యో. 2 188.

గీ. అనుచుఁ గటమర లదరంగ నౌడుగఱచి,
బొమలు ముడివడ లోచనాంతములు జేగు,
రింపఁ గోపంబు చెమట వర్షింప ..
వరాహ. 10 65.

గీ. వ్రేలుపెదవులు దీర్ఘకరాళ జిహ్వ, కయును
ముడివడ్డ బొమలును గలుగువాని ...
భాగ 10 ఉ. 939

2. సంధిల్లు

చం కొడుకులవేణునాదములు గొబ్బున వీనులకుం
బ్రియంబులై, ముడివడ లేచి యెత్తికొని
మూర్కొని తల్లులు కౌఁగిలించుచున్, జడి
గొనఁ జేఁపు వచ్చి తమ చన్నులయందు సుధా
సమంబులై, వెడలెడిపాలు ...
భాగ 10 పూ 515.

చ ఉడుపతి శారికిన్ వెఱచి యూఱట యానని
పేరుటామనిన్, ముడివడు కంతుసేనలకు
ముయ్యెలగుట్టయినట్టియుందు రా, నడఁగునె
తాపవహ్ని ... మనుచ. 3. 34.

గీ . మోవిపవడంబుఁ దమలోన ముడివడంగఁ,
దెఱవ యొయ్యారమున వాని దిక్కు
చూచె . విక్ర. 8 51.

(ఇట సాదృశ్య వాచకము.)

కం అత్తఱిఁ బైపై జాతెడు, ముత్తెపుఁదలఁ
బ్రాలలీల ముడివడునా రా, జోత్తమునకు
నెమ్మోమునఁ, జిత్తజుతమి పొడమఁ జెమట
చినుకులు దనరెన్ పంమ. 2. 41.

3 ముడిచికొను.

కం అడవిఁ దనయిరు గెలంకుల, నడలుచుఁ గను
పట్టుబలునిశాటుల హితులం, గడు మంత్రుల
నొగి మొగములు, ముడివడఁగాఁ జూచి సభయ
ముగ నిట్లనియెన్. సీతావి 3 75.

4 పెనఁగొను.

సీ గొడుగులుం బడగలు ముడివడ గాయక వంది
పాఠకుల రవంబు లెసఁగ ...
భార. అను. 4. 333.

కం తొడిగిన పాముల విసమును, మెడవిసమును
నొసలిచిచ్చు మెట్టుల వడయున్, ముడివడఁగా
వడకాలము, గడపుట కడుఁ గడిఁది యయ్యెఁ
గఱకంఠునకున్. ద్వా. 9 13.

కం. .. మదిలో, ముడివడు సంభ్రమము హర్ష
మును లజ్జయు ... దశకు. 5. 108
ద్వి హరిశ్చ. పూ 588 పం.

5 గలుగు, జనించు

క. అని కాంతాజనములలోఁ, దను నగ్గించుటయుఁ
బొంది దర్పోద్ధతిని, ట్లను నుత్తరుండు తన
మది [illegible] కౌతుకంబు ముడివడుచుండన్
భా. విరా. 4 9.

సీ. [illegible] ముగా నదిగ నేరకయును నకవ
[illegible] ముడివడగ
కా. 4 12.

6 అతిశయించు, మిగులు

కం. పుడమి ప్రజయెల్ల గాచిన, ముడివడి రాజ్యంబు
దీప్తముగ నున్నెడ న, ప్పెకరై వచ్చిన నరపతిఁ,
గడు గ్రూరతఁ బొడిచి పట్టి పట్టం బంచెన్.
దశకు 7. 21

సీ. ఘోరతరాంబకోద్భాసంబునకు మున్న ముడివడి
తనరెఁ గెంజడలచాయ .. కు సం 7. 85.

7 వ్యాపించు

గీ. మొగముపైఁ జిమ్మచీకటి ముడివడంగ, మాటి
మాటికి మీసాలు దీటుకొనుచుఁ, జనియె సంబళి
సంబళి యనుచుఁ బరచి, జాత్తుకుల పుంగవుఁడు
వచ్చు నాగటికిని హరిశ్చ. 4. 215

ద్వి. పెన్నలువు, మించి కందెన నూనె మేఁగిన
ట్టున్న మొగమునఁ జీకట్లు ముడివడ ...
ద్వి. హరిశ్చ ఉ 1891 పం.

ముడివిడు అ. క్రి (ముడి¹+విడు) హెచ్చు

రగడ. పడఁతి రాక నాపాలిటి పొన్నకు, ముడివిడె
రోసము మున్నటి చిన్నకు ..
కువల. 3 127.

ముడివిడుపు(డ్పు) = ముడియ విడుపు
వి (ముడి¹+విడుపు) దొంగ.

ద్వి. గొడవగొట్టులు ముడివిడుపులు చాల, గడు
సరుల్ కయ్యంపు గచ్చులు ... వన్నె కత్తెలు
వారవనితలు మఱియు .
పండితా. పురా. 116 పా

చం. వెలయఁగ సొమ్ముతోడ ముడివిడ్పులఁ బట్టిన
జట్టిప్రేలతోఁ, గలయఁగఁ [illegible] [illegible]
క్రమ్మఱ పిక్కినఁ గాలఁ జేయును, [illegible]
మఱఁ దుప్పి [illegible] 2 5.

ముడివెట్టు స. క్రి ముడి¹—పెట్టు ముడివేయు

కం. [illegible] నప్పించుచు జెఱగుచు, ముడిపెట్టన్
జేటూండ్రు ముడిచి కనుబొమల్, ముడిపెట్టై
నాలిగుచు, ముడిపెట్టెన్ నాపె చెఱకు మోసిన
ముగుఁదున్ వసుచ [illegible]

ముడుఁగు—ముణుఁగు అ. క్రి ([illegible] ముడుఁగు)

1 ముకుళించు, మూఁతపడు.

చం. ... వగ జక్కవల్ మొగమొగ బలు
సూచుచుఁ గుంది మూర్ఛఁ జెం, దినపెడఁ జూడ
లేక జఁ దేవత వో యని కన్ను [illegible] నా,
వనరుహము ల్ముడుఁగె . హ౦ 2 22.

కం. తామరలు ముడుఁగె జక్కవ, భామలకు న్వెతలు
పర్వె . సీలా. 3, 7.

ఉ .. చకోరం చంద్రికా, పానము సేసెఁ జీకటులు
వాసెఁ గుశేశయము ల్ముడింగె ..
జహ్న. 1. 7.

. ముడుతలుపడు.

చం తనువుముడుఁగఁ బాదిగతి దప్పెను దంతము
లూడు .. వృద్ధ దేహికిన్ ..
భర్తృ. 3 73.

3 సంకోచించు

ద్వి. ఉమారఁ దన్నుఁ, గడఁగి పంపుచున్న కష్టంపు
బనులు, .. మొగము ప్రసక్కింపక ముడుఁగక
చేయుఁ, బగ లవ కమ్మహీపాలుఁ డొనర్ప
ద్వి. హరిశ్చ. ఉ. 1591 పం.

చం. విలసిత మౌక్తికంబులు సవిభ్రమలేఖలు నున్ని-
పాట రాఁ దలఁచి మహోద్ధతిన్ మోఁసి తన్మ్రు
తునాద విలాసకౌశలం, బలవడమిన్ ముడింగి
దరమై తనలో వివరం బెఱింగి యా, వలమురి
దాఁ ప్రదక్షిణము వచ్చెనో యాసతి కంఠ
లక్ష్మికిన్ వసు 2. 43., ప్రబంధ. 78.

4 చాపచుట్టగఁ జుట్టుకొను

కం హిమకరుఁడు గుందియు మంచున, భ్రమసి ముడుఁగు దైత్యకోటిఁ, బాణాభిహతిన్, సమయించె వరుణుఁడు ..
హరి పూ. 4. 127.

కం తొలుతఁ గొనుగంటి సుట్టుట, వలనం జోపవలె ముడుఁగు వసుధాస్థలిపైఁ, గులగిరులఁ జేసి యెల్లెడ నిలిపె నజుఁడు.. నేరుపు మెఱయన్.
దశా. 3 212.

5 చేష్టలుడుగు, విరమించు, ఉడుగు

వ. . .నందగోపాలాదులగు ఘోషజనంబులందఱుం దల్లడంబున నందంద మేనులు వడంక నొక్కదెస నుడిగి ముడిఁగి యుండిరి .
హరి. పూ 9. 127

కం అని చుఱచుఱఁ గొఱవిం జూ,డినక్రియఁ బతి పలుకుటయును డెంద మవిసి య,జ్ఞపతి పిడుగడఁచిన విధ,మున మేదిని ముడిఁగి పడియెను మూర్ఛాగతుఁడై. మార్క. 1. 198.

కం మొదల విచారింపక చే,యుచు నది తుది నొప్పకున్న నక్కడఁగి ముడుం,గుదురు విను తలువ లప్పను,లోదవక చెడుబుద్ధి నిడిన హితములకరణిన్. భా. రా యు 101.

6. తగ్గు, క్షీణించు.

సీ వెడ బీఁటవాఱ నెవ్వడ వడుమోవితో ముడిఁగి వాడినయొగ్గు వడఁకు చూప ...
కు సం 5. 549

గీ. గర్వములు తెందువడఁ గౌతుకములు ముడుఁగ, వదటు లాఱడివోవఁ బ్రల్లదము అడఁగ, నసుర చిత్తఁబు గావంగ వలవి గాక, సిగ్గువోయిరి యచ్చర చెలువ లెల్ల. నృసిం. 2. 90.

“ముడింగె గౌరవంబు.” చంద్ర. 3. (శ. ర.)

7. చచ్చు, నశించు.

ఉ డొల్లవు బల్లకోలల ముడుఁగవు మేటి కటారి పోటులన్, ... ఖల్లము లచ్చటన్ హృదయఖల్లము లై తగుభిల్లకోటికిన్ .
చంద్ర 2. 10.

ముచ్చముడుఁగు = అలసిపోవు

ఉ ముచ్చముడింగి యుంటివని ముమ్మర మెల్లను దీర్చి పక్కకున్, వచ్చి ... కవిరా. 4. 29.

ముడుఁగఁబాఱు = ముడుఁగుటకు సిద్ధమగు.

వ నిద్దనవ్వుముద్దుమొగంబులను దొరగాని సిగ్గునం బోలె ముడుంగం బాఱిననెత్తమ్ములును ... నీలా. 3 10

సీ అనిశారోమాళి నాశ్మలోపల నుంచి మోహాంత మోవృత్తి ముడుఁగఁబాఱు ...
చంద్రా. 4. 74

జ ముడుఁగుదామర, ముడుఁగుడు, ముడుఁగుపడు ముడుఁగుబొమ్మంచులు. ముడుఁగుళ్లఁ బోవు, ముడుఁచు, ముడుత, ముడుపరి, ముడుపు.

ముడుఁ(ఱుఁ)గుఁదామర. వి (ముడుఁగు + తామర) పొత్తిదామర, నమస్కారి (వృ. వి.) (శ. ర.)

ముడుఁగుడు వి (బ ముడుఁగుడులు, ముడుఁగుళ్లు.) ముఖము ముడుచుకొనుట (చూ. ముడుఁగుళ్లఁబోవు.)

ముడుఁగుపడు. అ. క్రి (ముడుఁగు + పడు) చేష్టలుడుగు; చచ్చు.

గీ మోహముఖదుష్టవర్గంబు ముడుఁగుపడియె శమదమాదిక శిష్టరక్షణము కలిగె, వశ్యపరివారుఁడై జగత్స్వామి యలరె, నింతకంటెను సంతోష మేమి కలదు ప్రబోధ. 5. 49

ముడుఁగుబొమ్మంచులు. వి బ. (ముడుఁగు + బొమ్మ + అంచులు) వస్త్రవిశేషము

వ ...కరకంచులును బొమ్మంచులును ముడుఁగుబొమ్మంచులును అను పేళ్లుగల పుట్టంబులు గట్టుకొని ... హ్యా. 8. 188.

ముడుఁగుళ్లబోవు. అ క్రి. (ముడుఁగుళ్లు + పోవు) ముఖము ముడుచుకొను, అసహించుకొను.

గీ. అమ్మునీంద్రుండు కడుఁ బేద యగుటఁ జూచి,

తల్లి వేసారికొనెడు చందంబుఁ జూచి, సఖులు
ముడుఁగఁ బోయెడు సరణిఁ జూచి ..
విప్ర 4 16.

ముడుఁచే=ముడు చే స. క్రి (√ముడుఁగు)

1 ముడుఁగ జేయు

చం. పలికయి పిల్లువాకఁ గని వ్రాసెడు నొక్కటి
తెక్క యక్కునన్, దల యిడి రెంటి తెక్క
యిడినాఁడు ముడించిన కాళ్ల సొంపుచే,
నిలిపెడిమూఁటి తెక్క బళి నిద్దుఁ వోవుచు
తెక్కమానఁ డీబలకరషం దవుల్గలుగు బక్క
నియోగి యఁటండ్రు తద్భటుల్
రా. వి 2 71.

ఉ పెంపునఁ జందమాను ప్రతిబింబముఖంబునఁ
జుంబనంబు గావింపను రాయఁ దత్కరన
వీనరుచు ల్వలితభ్రమంబు పుట్టింపఁగ రోసి
పద్మిని ముడించెను మోమునఁ దమ్మి మోడ్పు
నాయిం పటు సూచి నవ్వెఁ నన నెంతయును
న్వికసించెఁ గల్వయున్. విప్ర 3 26.

సీ మెండు మీఱెడు బండికండుల యొఱపునఁ
జిలువల యెకిమీఁడు దలలు ముడువ ...
అచ్చ. శా యు. 184, భీమ 4 60.

2. మూటకట్టు.

గీ ప్రాంతపై చీరతెఱఁగున బడుగువాఁడు, హేమ
శైలంబు చిదిపి జా తెన్ని ముడుఁచు ...
నైష. 8 148.

కం నెఱవుగఁ గొన్ని దినంబులు, నిఱతంబుగ నుపవ
సించి నిప్పరియ డుకుల్, దొరకినయట్లు వధూ
మణి, వరుని కుచేలమున ముడిఁచి పనిచిన
యంతన్,
కుచేల. 1 113., హర. 1. 19.

3. నిలువచేయు

గీ అధికభక్తితోడ నమ్మృతేశ్వరిదేవి, సిద్ధలక్ష్మి
సంభజించి నరుఁడు, నిడివిగాఁగ బ్రదుకు విడు
వంగ ముడువంగ, ప్రేఁకనైన కలిమి వృద్ధిఁ
బొందు కాశీ 6. 199.

ద్వి కటికటం బమ్ముకొన్నధనంబు, వ్యయము
గాకుండ సర్వంబు ముడిచినయ మెప్పు
నిప్పిన సత్రకుండు ..

ద్వి హరిశ్చ ఉ 1211 పం.

4. అపహరించు.

కం నడుపక మీ తెరవాక్కటఁ, గడుపక మీ శత్రు
నింటఁ గూఁమితోడన్, ముడుపక మీ వంధన
ములఁ, నుడుపక మీ యొరులమనసు నొవ్వఁగ
సుమతీ! సుమతి 61.

5 ముడివేయు.

సీ వడికొల్పి యొకకేల ముడిఁచినకొమ్ముడి,
గొబ్బునఁ గటిఁ బట్టుకొన్న చేలము ..
కా 1 47.

సీ జడముడుల్ పీడిన సవరగా ముడుచుచు,
జిలుగువన్నియల బొంతలు దులుపుచు ....
చెన్న 5 328.

2. తుఱుము, తలలోఁ బెట్టుకొను

కం. మృడ నీతోఁటల పువ్వులు, ముడిఁచినమఱి
గాని కోసి మూర్కొన్న నరుల్, కడుఁ గాఁగిన
సూదులతో, వడవఁగఁ జడి నరకబాధ నందు
దురు శివా! శివ సా. 295.

ఉ పువ్వులు వేడుకైనఁ గడిపోయినవే న్ముడువఁగ
వచ్చునే .. ఉ హర. 1 73.

కం తొడవులు తొడుగుచుఁ బువ్వులు, ముడుఁ
చుచు .. దశకు 10. 7.

7 (కొప్పు) పెట్టు

సీ. ముడువంగ నేర్తురు మూల దాపటికి రాఁ జికుర
బంధము లీఁగ జీరువాఱ ... కాశీ. 3. 109.

సీ. ... పల్మఱు కొప్పు విడిచి ముడుఁచు ...
నీలా 2. 85.

సీ. కలదు లేదనుపాటి గారమానె యొకింత
పంకించి, తలచిక్కుఁ జాపి ముడిఁచి...
జై. భా. 6. 85

8. (కోపాదులచేతఁ గనుబొమ్మలను) ముడివేయు.

కం కుటిలముగ బొమలు ముడిచెను, గటకటఁ
ఒకఁ డొడఁగెనప్పుడు కరము చెమర్చెన్
హర 7. 77.

9. బంధించు, కట్టు

ద్వి అంగాంకుశ కుబాలు నాత్మదేహమున, నొక
చోటఁ జెనుఁబోల నుద్రాటఁ జెనఁచి, కట్టఁ
బూనిన నింతగడమైనఁ బింటఁ, గట్టిగాఁ గలుగు
పగ్గముల నుగ్గముల, ముడువ లేమి దయా
విముఖుండు గట్టు, ఒడియె నేమిటఁ బట్టువడని
ప్రహ్మాబు. అమ క 1. 41 పా. 1 పం.

ముడుగు వి అవయవ సంధి

ద్వ పిడుగులు ముడుగులు మెకలు లేఁదొడలు,
దొకలును నొడలును దొనలు కన్గొనలు ..
ద్వి. పద్మ 6. 465 పాఁ

ముడుత వి (√ముడుచు) 1. వస్త్రపు నెఱి (శ. ర.)

2 కడుపుమీఁది వళి.

(వ్యవ.) కడుపు ముడుతలు పడినది.

ముడుపరి విశే (ముడుపు + అరి³) ముడుపు పట్టిన వాఁడు (వి అ శ ర.)

ముడుపు. వి. (√ ముడుచు, కం. త ముడుపు)
1 ధనము

వ గిరీంద్రునకు నుంకువ ముడు పిచ్చి, సంయమీంద్రులు పరమానందంబున .. వీర. 3 54.

చ. చే,విడిముడి గల్గువాఁడొ దలవెండ్రుక
లంచలు రాకుమారకుల్, ముడుపులు నానగాఁ
గురియ ముట్టవు కారణ మేమి కూతురా!
ప్రబంధ 634.

2 ధనము గట్టినమూట

ద్వి ముడుపులు కతిరింప మొగి సొక్కుఁ జల్ల,
నడుగు దాఁచుక పోయి యాపల నడవ,
నాయంత పాలపరి నలినాయతాక్షి, పోయ
రాజులలోనఁ బొడఁగాన మెందు,
ద్వి నల. 4. 261.

కం నాముద్దుతమ్ముఁ డెన్నం, డేమియుఁ దా
మూఁట గట్ట నెఱుఁగఁడు దేమో, యీ
ముడుపుఁ జూడవలెనని, ప్రేమిన కుతుకమున
ముల్లె వదలిచి కాంచెన్. చెన్న 1 115

మ తళుకు న్మెడలమీఁది చేడియలచేఁత త్రేట
మిన్నేటిలోఁ, గలయం గానఁబడన్ దదంబు
విహారగ్గందర్వ లీలింపఁ దళ్లలన లగ్గొని
యద్దపు న్ముడుపు లేలా చూడఁగా నంచు
వాఁరలచూపు ల్మరిలింతురు
శవల 1 77·

(అద్దపు న్ముడుపు = అద్దములో ప్రతిఫలించిన ధనముమూట, పొందశక్యము కానిదని భావము)

ముడుపుఁగేలు = ముకుళితహస్తము, అంజలి

చం ఉడుగక యిట్లు నానఖ మూఁది జడ లెత్తెడ
జాలి మౌళిపై, గిటికొని తోఁచఁగా ముడుపు·
గేలఁ దపం బొనరించె భూవరుం,డు ...
కకు 1. 163

ముడుము. వి మోఁకాలు, జానువు (శ. ర).

ముడుసు(డ్సు) వి 1 ఎముక, అస్థి.

చ. .. అమ్మహారథు డు నవ్వుచు భూతపిశాచ
కోటిఁ జూచుడుఁ జని వేయఁ బొచ్చెఁ దప
సుల్ ధరణిం బడి పాతళింపఁగా, ముడుసులు
గూఁడ్లు దుండ్లు శరముల్ పుఱియల్ సఱియల్
మఖస్థలిన్ పరాహా. 5 112

ద్వి పెనఁచి వెండ్రుకలతోఁ బెన పెద్ద తలలు,
ముడిపడ నేసిన ముడుసులపేర్లు, మెడ్రవేల

గీ. కువిటుఁ దవిలినమదిఁ జాటుకొనదు గాని,
వెలసతికిఁ గూర్మి రసికుపై విఱుగుఁదఱుచు,
హేయ మగ ముడ్సు మెక్కిన నిదుఁ గాక,
యెందు శునకంబునకు నెయ్యి యిందు నెట్లు?
కవిక 4 118.

ద్వి. జేగురుబొట్టిడి చెవి సంకుఁగొలుసు, బాగుగా
వ్రేలఁ దెల్లనిముద్దు నిల్పి

ద్వి. హరిశ్చ. ఉ. 1[illegible] ప.

2. ముడ్డిపూస

(యుద్ధవర్ణనము)

వ. . బేతాళంబులనందడిఁ దొడికి [illegible] మామిడి పండ్లవడుపునఁ దత్తడి ముడుసు లెముక మూలుగలఁ బీల్చి కూశ్మాండంబులను

చంద్రా. 6. 93

చం. . అతఁడున్, ముడుసులు [illegible] ఒడి మూర్ఛకు ముక్ నెగయుఁగఁ బుంఖముల్, గరవ [illegible] భా. [illegible] యు. [illegible].

ముడేకము. వి. ఏగాని (చి. ని., శ. ర.)

ముడ్డి = ముడి⁵ వి. గుదము

సీ. ముడ్డి మూడి యనంగఁ బొలుచు గుదము

ఆం. భా. 2. 156

ముడ్డిపూస వి. (ముడ్డి + పూస.) వెన్నెముక క్రింది చివరిపూస, త్రికము (శ. ర.)

ముణుఁగు = ముడుఁగు (ముకుళించు)

గీ. ప్రొద్దు వాసినవంతలోఁ బొదలుచుండు, ముణుఁగు కెందమ్మిరేకులమూఁక యనఁగ. విరియు చెందొవననలకు వెన్న పెట్టి. నిండె నెఱసంజ కన్నులపండు వగుచు

యయా. 2. 70

కం. జలజాతము నగుమొగమునఁ, జెలరేఁగినఁ గలువ ముణిఁగె సిరిగలవారల్, విలపిల్లిన దిన గండంబులఁ బొరలెడువారు మొగము ముడుఁచుట యరుదే?

రా. వి. [illegible] 81

ద్వి. కమలము వికసించెఁ గలువలు ముణిఁగె . .

ద్వి. శ. సా. 3. 88 పొ. [illegible]పం.

జ. ముణుఁగుపడు, ముణుఁగుపఱచు.

ముణుఁగుపడు అ. క్రి. (√ముణుఁగు) తగ్గు, క్షీణించు (చూ. ముణుఁగుపఱచు)

ముణుఁగుపఱచు స. క్రి. (√ముణుఁగుపడు) తగ్గించు, క్షీణింపజేయు

సీ. పైత్యకారణంబు భావకుస్థ్యయుఁ గామ మోహలోభాదుఁ ముణుఁగుపఱచు . .

మత్స్యపు 3. 122

ముణుచు = ముంచు², ముడుఁచు స. క్రి. ముణుఁగఁజేయు, చూ. ముడుఁగు, ముణుఁగు

ముతంగి సం. [illegible] స్త్రీ తెప్పగిసె (వృ. వి.) (శ. [illegible]

ముతరాచే–ముత్తరాచే వి. కిరాతభేదము, బోయలలో నొకతెగవాఁడు

సీ. [illegible] ముత్తరాచ [illegible] వల్లె [illegible] నిలువు

ప్రబంధ 198

(ఒక శూద్రజాతి అని శ. ర., బ్రౌ)

ముతుక = ముదుక వి. ముదుగు.

సి. అట్ల లెత్తినప్రాంత మెట్టులు కడుగుటంబటి చాటికలతోడి వరువకాళ్లు, నడిప్రాంత ముతుక గోణమునించు దుటకించు ములుగత్తి ...

వేం. పంచ. 1. 588

ముత్త. వి. (క. ముత్తు) 1. ముసలి, వృద్ధ వృద్ధుఁడు (చూ. ముత్తైదువ ; ముత్తాత)

2. ముదిరినది. (చూ. ముత్తాకు.)

జ. ముత్తవ, ముత్తవ్వ ముత్తాకు, ముత్తాత ; ముత్తైదువ, ముత్తో ముత్తో²

ముత్తరము వి. (మూఁడు + తరములు)

1. మూఁడు వరుసలు.

ఉ. అత్తఱి వేంపికాంద్రు యమునాంబుతరంగ పరంపరాకృతిన్, ముత్తర మైనసూకర సముత్కరముంగని .

మనుచ. 4. 40

2. మూఁడు విధములు.

సీ. వలకారిదొమ్మి శేఁటుల నగ్గడలరేవు మనుచ కందిచ్చు ముత్తరము తూపు . . ప్రబంధ. 27.

3. మూఁడుపురుషాంతరములు

సీ. అలుకఁగీల్కొన్నముత్తరములభావళి, యంసా
గ్రమున గోసెలఁకుసిమినంచి ... శుక. 2 442

ముత్తరాచే = ముత్తరాజె వి ఒకశూద్రజాతి. (శ. ర.)

ముత్తఱి¹. వి. (మూడు + తఱులు¹) కాలత్రయము (చూ తఱి¹)

గీ. పండ్లు గాయలు చిగుళ్లు, పిందియలు
పూలు ముత్తఱులం దసర్చు, వెల్లచెట్టులు నలర
నబ్బల్లిదంపు, కానిరాకార నెలమక్కిఁగోన
మెఱయు అచ్చ రా. బాల. 117.

ముత్తఱి² వి (మూఁడు + తఱులు³) స్త్రీల కడుపుపైనుండుమూఁడుముడుతలు, వళిత్రయము (చూ, తఱి)

సీ. లావణ్యవతులముత్తఱులయందముకరంగా
వళితోడ సయ్యాటలాడ .. అని 2 56.

ముత్తవ¹ = ముత్తవ్వ. వి ప్రపితామహి, పితామహునితల్లి.

ద్వి. ముల్లోకముల కెల్ల ముత్తవనాకుఁ, దల్లివి
గాగ నాతల్లి నీయట్టి, తల్లివి గలుగంగఁ దనకు
రోగంబు, లెల్లెడఁ బొదవఁగ నెట్లుండ వచ్చు ?
బస. పు. 3. 402 పం.

2. మాతామహునితల్లి ; తల్లి మాతామహి. (వా.)

ముత్తవ² = ముత్తవపులగము వి. బల, చిట్టాముదపుఁజెట్టు.

సీ. ... ముత్తవ యంచనఁ బోలును బల .
అం. భా 2. 56

ముత్తవపులగము. వి. చిట్టాముదపుఁ జెట్టు, బల. (వృ. వి.) (శ. ర, బ్రౌ.)

ముత్తవ్వ = ముత్తవ వి (ముత్త + అవ్వ)

1. వృద్ధపితామహి, పితామహియత్త,

సీ. వరలు ముత్తవ్వ నాఁ బ్రపితామహీసంజ్ఞ ...
అం భా 2. 112.

2 వృద్ధమాతామహితల్లి (వా)

ముత్తాకు. వి (ముత్త + ఆకు) ముదురాకు

శా ... ముత్తాకు కుంజముల్
విక్రమసేనము.

ముత్తాడు వి. (మూడు + తాడులు) తాను నాఁటినతాటిటెంకనుండి మొలచిన తాటిటెంక నుండి పుట్టి పెరిగిన తాళవృక్షము

గీ. అఖిల కల్యాణగుణశీల యాసుశీల, పెట్టెఁ
జేమీఁదుగా నెల్ల చుట్టములకు, భర్తతోఁ గూడ
ముత్తాటిపండు దినియె, నెత్తెమున్మన్మగుబ్బల
నెందజేసి పాండు. 4 287

ముత్తాటి పండుదినియె = పెద్దకాలము జీవించె నని భావము)

ముత్తాత. వి (ముత్త + తాత) 1. ప్రపితామహుఁడు, పితామహుని తండ్రి.

ద్వి. మునుల ముత్తాతలై మూఁడులోకముల,
వినుతి కెక్కిన తపోవృద్ధులు మీరు ...
ద్వి. హరిశ్చ పూ. 83 పం.

మ. మును నారాయణుఁ డేడ నుండు నని మా
ముత్తాత యాత్మీయపుత్త్రుని వేధింపఁగ
నాతఁ డెల్లయెడలందున్ బూర్ణుఁడై యుండు
నం,చన .. ఉ. రా 4 20.

సీ. పరఁగు ముత్తాతనఁ బ్రపితామహాభిద ...
ఆం. భా 2. 112

2 మాతామహునితండ్రి, తల్లితాత.

(వ్యవ.) ఈ చెఱువు మాముత్తాత త్రవ్వించినాఁడు.

ముత్తి. వి. (సం. ముక్తిః, ప్రా. ముత్తి) మోక్షము, నిర్వాణము.

సీ. ఏబల్లిదుఁడు చెవి నిడునక్కరములు చెల్వాపు
ముత్తిమేడకు వరుసమెట్లు, లు ....
అచ్చ. రా. బాల. 11.

గీ. ... బత్తిఁ, బత్తి రడిన బుత్తి ముత్తులఁ
రెండును .. నీలా. 1. 118.

ముత్తిక. వి. ముట్టడి (చి. ని.).

కం. ముత్తిక వేయించినదిది, జోత్తముఁ డించుకయు
బెదర కుచ్ఛటధీరో, దాత్తమతి నగరుసొంక వి,
యత్తటి నటు నూకుగవనియందె పసించెన్ ...
కువల. ౬. 8.

ముత్తిగ వి (మూఁడు + తిగలు) తొమ్మిది

గీ. ముంపుదులకించుముత్తిగమానికముల, మొలక
సిద్దాకడానిసొమ్ముల మెఱుంగు, లమ్మెడిగఁ
గ్రమ్మె నెమ్మేన నొఱపు చూప, రాజవరుఁ
గాంచె లేచి యారాజవదన. రసిక. ౯ 47.

గీ. మఱియు వెలలేనిముత్తిగమానికముల, యంద
లంబులు నుయ్యెల లరదములును, గవని
కట్టులుఁ బెండియల్ గద్దియలును, జాఱఁ
జూచుచు సంగ లోపలికిఁ దూఱె.
అచ్చ. రా సుం 9

ముత్తియపుఁగమ్మ వి (ముత్తియము + కమ్మ) స్త్రీభూషణవిశేషము, స్త్రీలుధరించు నొకవిధమగు వగ

సీ. .. చెవులను బవిరెలు కమ్మలును ముక్కు-
ముక్కెర లడ్డకమ్మలు ముత్తియంపుఁ
గమ్మలు ... చెన్న. 2. 207.

ముత్తియము — ముత్తెము, ముత్యము. వి. (సం. మౌక్తికమ్, ప్రా. మోత్తిఅం, క. ముత్తు) ముత్యము.

గీ . చందనమునఁ, భరిణయాగార మలుకంగఁ
బాణి యాణి, గలుగుముత్తియముల ముగ్గుగా
నొనర్పఁ, జతుఁ పుణ్యాంగనాజనతతిఁ
బొనర్చె .. భార. విరా 5 326.

కం. కరవాఁడినూదితుద మొన, నఁదఱువంబడిన
ముత్తియంబును బోలెన్ ... ష 8 6

గీ పడుచుపనిచేసితివి రేఁగుపండ్లకొఱకు, ముత్తి
యంబులు వెలవోయ ములుచ గలఁడె ...
జై. భా 5. 59.

జ ముత్తియపుఁగమ్మ.

ముత్తు 1 ప్ర. మువర్ణకము, అదంతము లయిన అమహన్నపుంసకములకుఁ ప్రథమైకవచనమున వచ్చు ప్రత్యయము,

(ఉ. వనము, ధనము మొ.)

కం. అమ్మమ్మ యెంతసాహస, మమ్మాటకముత్తు
రాదె యమహత్తాటన్, మమ్మను లక్ష్యము
సేయక, బమ్మెఁ గొల్పెద నఁటంచు వాఁలు
వల్కన్. వాక్య. 4 163

(ఈ యర్థమున నీకవి యొక్కఁడే వాడి యున్నాడు)

2 ప్రార్థనాద్యర్థక మధ్యమపురుషైక వచనబహు వచనములకు నుజీ, కుజీ, వడుజీ మున్నగు ప్రత్యయములకు ఆంధ్రవ్యాకర్త లేర్పఱిచిన సంకేతము.

ఉదా. చేయుము, చేయన్ మొ.

ముత్తునియ(లు). వి. (మూఁడు + తునియలు) మూఁడు ఖండములు.

సీ. .. శక్తి, గొని భగదత్తుండు దనుజభంజను
వైన నడుమ ముత్తునియగా నఱికి పార్థుఁ
డాతపత్రంబు దునిమిన ...
భార. ద్రో. 1. 353

కం. నరుచేతివిల్లుఁ బలుకయు, మురహరుఁ డొక
శరముచేత ముత్తునియలుగా, ధరఁ బడ
నేసిన .... గయోపాఖ్యానము 2 ఆ.
భార. భీష్మ. 2. 79.

ముత్తుము. వి (మూడు + తూములు) పంద్రెండు కుంచముల ధాన్యపుమానము, అఢకత్రయము

వ. . డాకరేమి అయ్యపాలమున ఊరి దక్షిణ దిక్కున గొల్లపల్లు తూర్పున సీలమశేవి . యినపరెకాస్యతోట నేలఒకపుట్టిముత్తుము వడ్ల పట్టు వేయిమ్రాఁకులతోడం గూడం గుత్తోత్తుం (గ్గచోడ)క్షేత్రమునకు నాచంద్రార్కమునకు నిచ్చిరి ... ద. శా. 4. 1016.

సీ. ... శ్రీకి ముత్తుమం చనఁగఁ జెల్లు.
ఆం. శా. 2. 271.

ముత్తెపుఁజిప్ప. వి. ముత్తెము + చిప్ప)

1 శుక్తి, ముత్తెములు పుట్టునట్టి యోఃపిధముగు (ఆలిచిప్పవంటి) గుల్ల

చ. తామ్రపర్ణికన్, బొగడితకెక్కు క్రొత్త తెలిముత్తెపుఁజిప్పలు సేతుబంధనా, ద్యగచిత తావకీనవరితాఙ్కితకీర్తి రచించె వెలి గాఁడన్
ఉ రా. 7 164

ద్వి ముత్తెపుఁజిప్పల ముఱిపించుమోము, క్రొత్త సీసపుఁ రంగు గులుకుచున్నదోయి
ద్వి హరిశ్చ పూ 666 పం.

2. ముత్తెపుఁజిప్పవలెనుండు భక్ష్యవిశేషము

వ వెన్నమెఱుఁగులునిడికుడుకలు లడ్డుకుడుకలు ముత్తెపుఁజిప్పలుఁ జంద్రకాంతలు .. ఆదిగాఁ గల భక్ష్యంబులు .. హంస 1 105

వ ఇడ్డెనలు తేనెతొలలు గురుగు లేఁకికాయలు వెన్నమెఱుఁగులు నిడికుడుకలు లడ్వాలు ముత్తెపుఁజిప్పలు చంద్రకాంతఁబులు ..
ప్రబంధ 116.

ముత్తెపుఁబంట వి (ముత్తెము + పంట) ముత్యములు పండునది, చెఱకు

మ వనితాముత్తెపుఁబంటవింటిమొగలీవజ్రీడు
సత్యా. పాం 3 54.

ముత్తెపురిక్క. వి. (ముత్తెము + రిక్క) చిత్రానక్షత్రము, చిత్త (చూ ముత్తెపురిక్క నెల.)

ముత్తెపురిక్కనెల వి (ముత్తెపురిక్క + నెల) చైత్రమాసము, చాంద్రమానమాసములలో మొదటిది (శ. ర.)

ముత్తెపుసవతు వి (ముత్తెము + సవతు) ముత్యమువలె నుండుచుక్క, చిత్రానక్షత్రము. (శ. ర.)

ముత్తెము = ముత్తియము వి (సం ముక్తా, ప్రా ముత్తా, క. త. ముత్తు; బ ముత్తెములు, ముత్తెలు) ముత్యము.

సీ. అలుతఁ దగిల్చినయాణిముత్తెపుఁబేర్లు హారినీల హారంబులై తనర్చె .... విక్ర 1, 139.

సీ తీ యచ్ఛిన్నసూత్రమునఁ జిక్కక ముత్తెములు రాల గంగరికలు వహింప ..
ఆము 1 60

సీ కసుహాణి ముత్తెఁమోముముట్టను శ్రీకర బంగారు హాటకీక వెలయ ఇందు 2 54

సీ. సముద్రకరిపార్శ్వస్థిత విమలతారకాగణము లను ముత్తెలకమ్మలమరఁ, నతి కుతుకంబునఁ దాల్చెఁ దదంతికస్థ, పరిధిరేఖాక్ష క్ష్మాతల ఖానిమమరె ల వి 5 50
ఆం భా 2 276

విశే ముక్తామయము

మ శశికు న్ముత్తెపు మోదకంబు దగ శృంగారంబుగాఁ జేసి దశా. 1. 7.

జ. ముత్తెపుఁజిప్ప ముత్తెపుఁబంట, ముత్తెపురిక్క ముత్తెపురిక్కనెల, ముత్తెపుసవతు, ముత్తెసరులు.

ముత్తెలపందిళ్లు వి. బ ఒకమాదిరివస్త్రములు, వస్త్రములలో నొకభేదము

సీ ముత్తెలపందిళ్లు నుత్తరిగోగ్రహణంబులు కరకంచు నాచువన్నె ప్రబంధ. 272

ముత్తెసరులు. వి బ. (ముత్తెము + సరులు) 1 ముత్యాలహారములు. 2 ధాన్యవిశేషము ఒకదినుసు వడ్లు.

సీ సరిలేని తెలిముత్తెసరులకోటాను కల్యాణపరంపరలతోలుదీవి . వసు. 1 93

(పై రెండర్థములకు నుదాహరణములు.)

వ .. బంగారుతీగ లిప్పపూరాజనాలు పుష్పమంజరులు కస్తూరి నిగరాలు ముత్తెసరులు ... అను నూటనాలుగువగల పైరుల చేరుడుబియ్యంపు ప్రసాదంబులు ... ప్రబంధ. 112

గీ అంగడులఁ జేల దద్దయు రంగెసంగి, ముత్తెసరులును బరువంపు ముత్తెసరులు, వఱలఁ దరఁని సిరులఁ బల్లములను మెఱసి, ఓపలరు వేల్పురానెల వీడు గాఁగ
అచ్చ. రా. బాల. 3.

(ఇది 1 వ యర్థమునకును ఉదాహరణము)

ఒకమాదిరి వస్త్రములు

సీ మంజిడి మొకమూలు మాదావళంబులు ముఱుక
పూవన్నెలు ముత్తెకరులు .. దసాక్షి 3 67.

ముత్తైదువ వి ముత్తి + ఐదువ, వృద్ధ సువాసి. (చూ అయిదువ

ఉ ఆదిశక్తి యైనత హిమాచలరాజతనూజ
వోలె ము, త్తైదువయై నిజేశ్వరునియర్ధశరీము
పాలుగొమ్మ .. నైష 6 14.

ఉ నను సో[illegible]వించి ముత్తైదువఁ జేయ
నింపొదవ నష్టయునన్ మము గాపు మంచు
నా, గౌరితోడు వేడ పరశంకరుఁడు నవ్వుచుఁ
బల్కెఁ గ్రమ్మఱన్ ఉ రా 4 159

సీ. ముత్తైదువపన లుచు, బత్తిబోటు వహింపఁ,
జిన్నెలా యని కాం జేతఁ బోడుము .
శుక 2 15

ముత్తో^{1} వి ముత్త + అవ్వ) వృద్ధపితామహి.

శా. .. పురూరవుండు ప్రచలద్యోగుఁడు మాతా
తగా, [illegible]త్తోయాకరమేఖలాపతికి నిల్లాలైతి
గావునన్, ముత్తోపి విధి లెస్స మన్ననిపయిన్
మోహంబు వాటిల్లఁగన్ హరి 7 125

ముత్తో^{2}. వి. (ముత్తి + తోయలి) వృద్ధస్త్రీ, ముదుసలియాఁడుది

కం తలవాకిటను మెలంగెడు, బాలఁతుక పలుకుల
వెలంది పొత్తముముత్తో .
ఆం సం. దేశ 11

ముత్యము = ముత్తియము వి (బ ముత్యములు, ముత్యాలు) మౌక్తికము

చం కరి ము[illegible]దైనముత్యములు గల్గుట నూతన
తామ్రపర్ణియై ... విక్ర. 1, 99

సీ. తరుణిలోచనబాష్పధారలవంబులు ముత్యాల
వరుసతో ముద్దుగుంసె .. నైష. 2 113.

రగడ. కాదల్లయది పుల్లకంకేళి పన్నిదము,
మోదు గోడిన నీదుముత్యాల జన్నిదము
మనుచ 6. 84.

సీ ముత్యాలపేరులు మెఁరుగుదీఁగయు ఒన్న
[illegible]ములు నిలిచె బాణ యోష్టు .
[illegible] యా. 1 39.

2 ముత్యాలపత్తి

ము[illegible]ము సం. వి అ న ము[illegible]ము (అని, [illegible] క్రమము [illegible] నిఘంటువులో లేదు)

ముత్యాలమ్మ వి (ముత్యాలు + అమ్మ) ఒకానొక గ్రామదేవత (శ. ర.)

ముత్త్రోవద్రిమ్మరి వి (మూఁడు + త్రోవలు + త్రిమ్మరి) త్రిపథగ, గంగానది

ఆ వేల్పుశేఁటు గడలివెలఁదక ముత్త్రోవ, ద్రిమ్మరి
యనగ నొప్పు చెవిజగంగ .
[illegible] 51.

ముదము సం. వి. ద్ స్త్రీ సంతోషము

ముదముద వి (త ముదముదు కొంకు, సంకోచము (శ. ర.)

ముదముదములు విశే. చెడినవాఁడు, చెడినది, దురవస్థ నొందినవాఁడు, దురవస్థ నొందినది.

వ వారక తెల్పుశాస్త్రాల హితాలాపంబు లదిమి
దివిజుల యెడ మాత్సర్యబులం జెదిమి బుద్ధిఁ
బ్రాప్తించిన ముదిమిఁ గడపట ముదముదము
లైన యీ దనుజాధముల ననవలెఁ గాక
ల. వి 2. 76.

ముదల. వి (త ముదల్) 1 ఆజ్ఞ, ఉత్తరువు.

కం పదపద దశముఖదేవీ, పదవికి నింద్రాది దివి
జపాలకు లిఁక నీ ముదల న్నిజరాజ్యామ్నా,
పదవుల మనఁ దలఁచినారు పల్లవపాణీ
రామా 6 157.

సీ. చెవిదండఁ జేరి నిల్చినద్రావాయసము వాదముల
కమ్మల కొప్పములు లిఖించి .. కుచల 2, 9.

వ కేళాకూళుల జొడ్డనకాపుల వద్దుపెట్ట లేక
విహరించుటకు వజ్రనాభుని ముదల యడిగి.
ప్రభా. 1 121.

2. ఉత్యము, గుటి

ఉ. పోటున వేటునం దిరిగి బోరగిలం బడి యున్న దానవుం, గాటుకకొండ నెత్తు వెలిగొరు తెఱంగున నెత్తి త్రిప్పి చె, ఘాటము చూపి వీఁడు ముదలా మన కంచు బలుండు సంగరా, ఘాటము దాఁట వైచిన దిగఁబడెఁ గ్రోళ యుగంబు చక్కటిన్ ... ఉ. హరి. 4 269.

(వీఁడు మొదలా , వావిళ్లపా.)

3 గనిమ చేరక నేల (శ. ర.)

జ. ముట్టముదలించు, ముదలకించు, ముదలపెట్టు, ముదలించు

ముదలకించే స. క్రి. (√ముదల) 1 ఎత్తి పొడుచు

కం. దంచుఁ జరణాంచలములఁ, గించుఁదనం బంచు ముదలకించున్ ముంచున్, నొంచున్ విదళన ముంచూ, దంచచ్చంమాపుటస్ఫుటాఘాతములన్ రామా. 5. 198

(మార్కొను అని శ. ర.)

వ. అని ముదలకించి యవ్వీరభద్రుండు రౌద్రోద్రేకంబునఁ బ్రళయకాలరుద్రుండై ... వీర 4. 109.

2 ఎదుర్కొను, మార్కొను

వ. ... తలచుటూర్పుల పెంపున నుత్కంపమానంబు లగుచుఁ జెన్నొందు చన్నుఁజక్కవ కవల కెలంకులఁ జొక్కపుఁజెక్కులకదలిక పొదలికల ముదలకింపుచు నిగుడు నిగనిగల తరఁగల యదంబు సందిదండల తళుకుటకుఁ జెలికాఁడంబు నెఱప ... కళా 6. 224.

3 వర్ణించు, ప్రశంసించు.

ద్వి .. నాకులస్వామి, మొదలైన దివిజులు మునులు వేదములు, ముదలకింపఁగ రాని మూర్తివి నాకుఁ, బ్రత్యక్ష మైతివి పరమ కళ్యాణ, మూర్తి ... ద్వి పరమ 8. 220 పా.

ముదలపెట్టు స. క్రి. (ముదల + పెట్టు) ఆజ్ఞాపించు

గీ. . రుద్రుండు వచ్చి తనకు, మ్రొక్కి [illegible] గూర్చుండ ముదలవెట్టి ... వరాహ 10 5

సీ. ముదలవెట్టక వీసమును వ్యయింపఁగ రాదు కోపించె నని మదిఁ గుంద రాదు ... రుక్మాం. 4. 83.

గీ. కరుణ నంతమాత్రపుచూడిగంబు నాకు, ముదల వెట్టుఁ డఁటంచుఁ గేల్మోడ్చి మిగుల, వినయ మొప్పఁగ నాయింతి వేఁడుకొనియె .. కళా. 1 84.

ముదలించే. స. క్రి (√ముదల) 1 ఆజ్ఞాపించు, శాసించు.

ద్వి ఇది యేమి రఘురామ యెల్లలోకములు, ముదలింపఁ బురుషోత్తముఁడ వైననీవు, ఈ మోహశోకంబు లేల తాల్చెదవు ... రం. రా. కిష్కిం. 198 పా. 20 పం.

2. ఎదురాడు, వ్యతిరేకముగాఁ జెప్పు, మార్కొను ప్రతిఘటించు.

ద్వి. మోసపోయితి నిన్ను ముదలింపలేక. నీసత్య సంపద నిన్నింత చేసె .. రం రా. అయో 128 పా 2 పం.

కం. ఎదురెదురను ముదలింపఁగ, మదిఁ గొంకి పిఱిందివలన మందగతిం జే, రెద నేమఱి యున్నెడఁ బ, ట్టెదననువగఁ బుష్పకంబు డిగి వచ్చుతఱిన్ ... నిర్వ 7. 78.

ద్వి. ముదలించి తేక రాముని డాగురంచి సుదతి సీఘఁగిఁ దెచ్చుట బంటుతనమె .. రం రా ఆర 181 పా 16 పం.

కం తనకొఱకుఁ గఱకుదిపులం, గని యని ముదలించి పొలియుఁగన నశ్రద్ధన్, గనుఁగొనక మనుజపతికిం, దనమేనిం బోలెఁ బ్రోవఁదగు భటపంక్తిన్ వేం పంచ 1. 520.

3. ప్రశ్నించు, అడుగు

ద్వి అని తన్ను ముదలించుచును నెట్టయెదురఁ, దనతొంటిభావంబు దాల్చినఁ జూచి ... బస. పు 3 1147 పం, బస పు 5 319 పం.

4. (బాణాదులు) ప్రయోగించు వేయు.

ఆ. త్రిశిరుఁ డంతరు గనలి దివ్యాస్త్రసంపద. రాముమీఁదఁ జూపి రణ మొనర్చె, మూఁడు శరము లతఁడు ముదలించి యట వాని, మూఁడుతలలఁ ద్రుంచె మొగ్గరమున ...
మొల్ల. రా. అర. 13.

5 సంతోషపెట్టు. సంతసింపఁజేయు.

సీ. .. ఒకఁడు పదప్రౌఢిమకు నిచ్చలో మెచ్చు, నొకఁడు జాతిశ్లాఘ కుబ్బుచుండు

గీ .. పంగువై ఖరఁ గుజాతి, జాడ నిందలిముద లింపఁ జాలు నెట్లు ... వేం పంచ. 1. 14.

ముది విశే. (√ముదియు. క. ముదు, త. ముదియన్) వృద్ధు, ముదుసలివాఁడు. వృద్ధ, ముదుసలిది, వృద్ధము, ముదుసలిది, ముదిరినది.

ఉ. ఇమ్ముదివెట్టి వీనిఁ బరమేశ్వరుగాఁ గొని యాడె ... భార. సభా. 2 39.

చం. అనుటయు శాంతనుఁ డిట్లను జనార్దనుతో ముది జోదు భీష్ము నొడ్డనఁ బని లేదు ...
ఉ హరి 4. 131.

గీ. ... తాఁ బోనిచో సారె పిలువ నంపు, మచ్చిక యొనర్చె నమ్ముదిమాయలాఁడి ....
శుక. 1. 39

సీ. చుట్ట చుట్టుకొని శేషుఁడు నిద్రవోవును, ముదిపన్నగములలో మొదటివాఁడు ...
వసు 1. 82

గీ. అహహా ముదిగొట్టు నెక్కి భిక్షాటనంబుఁ, జేయఁ బోవుట యదియు మేల్పాయ చువ్వె .. హర. 4. 28

వి. ముదిమి, వార్ధకము.

చం. ముది మది చప్పి తోయి మునిముఖ్య! ...
అము. 6. 113.

సీ. అచటివిప్రులు మెచ్చ రఖిలవిద్యాప్రౌఢి ముది మదిదప్పినమొకటి వేల్పు.
వసుచ 1 50.

ముదిగారము. వి. మౌఢ్యము, మొరకుతనము, (శ. ర.).

ముదిత. వి. 1. స్త్రీ. ఆఁడుది.

కం. గద విసరు వైచె నాకుఁడు, వదలక సత్రి దునిమె శక్తివైచెను దితిజుం, డది ముదిత దుముకు సేసెను .. ఉ హరి. 1 166.

గీ. మేపుదము పీనిలో నున్నమృగశిశువున, కది ప్రవర్ధన మందెనే ముదితలార!, మండలం బెల్లఁ దానయై యుండు ... నైష 1. 126.

కం. కడు నవ్వించుచుఁ దెలుఁగులు, ముడివెట్టం బేటాండ్రు ముదిత కనుబోమల్, ముడి వెట్టె నాలిసిగ్గున .. మనుచ. 5 94

2. భార్య

సీ. ముదితకై యరమేని నొదవినకామారి యాత్రి తనుజుఁ డైనట్టియుగ్రుఁడు ..
దశా 3. 61.

ముదిత. సం. వి. ఈ. స్త్రీ. ఆనందము, సంతోషము (వాచ.)

ముదితము. సం. విశే. (అ. ఆ. అ.) సంతోషించినది, ఆనందించినది

వి. అ. న. 1. సంతోషము, ఆనందము. సుఖము.

2 ఆలింగన విశేషము, రత్యాలింగనభేదము.

ముదిమి. వి. (√ముదియు, త. ముదుమై) ముసలితనము, వార్ధకము.

ఆ. యదువు దొట్టి సుతులు ముదిమికి నోపక ...
భార. ఆది. 3 95.

చం. ... నా, ముదిమియు నీకుమారుతనమున్ వరుసన్ విజయుం డెఱింగెడున్ ...
భార. ఉద్యో. 4. 246.

ఆ. రసరసాయనాఖ్య రత్నద్వయము దెచ్చి.

యందు ముదిమి నొకటి యపనయించు, నొకటి
చాల సిరుల నొందించు నని చెప్పి, యిచ్చి
యనుప నీకు వచ్చె నృపతి .. విక్ర. 2. 163.

సీ ముదిమి ముప్పునఁ దగు ముసలితనము ...
ఆం భా. 2. 118

ముదియ = ముద్దియ వి (ప్రా. ముదిఆ, ముదియా స్త్రీ ఆఁడుది

కం రేయుం బవలును మెఱయును, బ్రోయుము
నావకుఱకలిమి ముదియలు దమ్ముం, బాయక
యు డఁగఁ బరిరం, భాయత భోగరుచు లొదవె
నాత్మేశులకున్. హరి. పూ. 6 112.

కం. ఓముదియ నీవు గొట్టిన, నే మగు నెవ్వారి
కైన .. విక్ర. 4 61.

ముదియు అ క్రి (క ముదు త. ముదిర్.)

1. ముదిమి నొందు, వార్ధకము నొందు

గీ ముదియ మతి దప్పి నోరికి నొదవినట్లు, పలుకు
వెడఁగుఁ మాటలు పాటి యగునె ....
భార. ఉద్యో. 4. 248.

సీ వాని, పాలు ద్రావినవారు బలము సత్యము
నెక్కుడై యెన్నఁడును ముదియక సుఖింతు,
రని వింటి నతనిఁ గయ్యంబున నోడించి యైశఁ
దే వలయు నా కవి ప్రియమున ..
హరి ఉ 8 250.

ద్వి ముదిసితి భూభారమునకంటె ఘనతఁ, బొదలు
జరాభారము నుదాల్పకతన ..
రం. రా. అయో 86పా 7 పం.

గీ ముదిసి ముప్పునఁ బెండ్లికై మొగము వేల్పు,
దగవు గాదని రాఁ డయ్యె దాత వేల్పు ....
నైష 4. 129.

2 శిథిలమగు, జీర్ణమగు.

గీ విడువ రాదు దుర్మతులకు నొడలు ముదియఁ,
దాను ముదియదు ప్రాణాంత మైనరోగ.
మనఘ తృష్ణ ... భార. శాం. 5. 377.

కం అది యట్టిద సంసారము మొదలుఁ దుదియు
నొక్కరూప మోహం బెచ్చో నవలదు
తృష్ణయు నెన్నఁడు, ముదియదు, నమువులను
నిట్లు మును గని రార్యుల్ హరి ఉ 5 182.

కం ముదిమి సుమీ యింత యాప ముదియక
యున్నన్ . సుద. 2 196.

జ ముది ముదిమి. ముదివాడు, ముదుక, ముదు
కఁడు, ముదుసలి, ముద్ది

ముదిర సం వి అ స్త్రీ. కాముకి, స్త్రీ

కం. ఆకదురునఁ బికరవమును, నాకదురున భృంగర
వము నాత్మఁగవంబున్, ఏకీకృతముగ నేకుల, నేకు
లు వినవడికె ముదిర యేకులముదిరా? పీఠి. 34.

ముదిరము సం వి అ పుం 1 మేఘము, మబ్బు. 2 కప్ప

ముదిరుఁడు. సం వి. అ పుం కాముకుఁడు. (మే వి, ఆ ని).

ముదివాఁడు. విశ (ముది + వాఁడు) వృద్ధుఁడు, ముదిమినొందినవాఁడు

శా అన్నా నే ముదివాఁడ లేవ వడి లే డెందెందొ
నీ వేగఁగా సన్నాహంబున వచ్చి నాఁడవు ..
సమీర. 7 65

సీ. ముదివాఁడు ముదుసలి ... అలరు వృద్ధాభిధ ..
ఆం భా. 2 119

ముదిసెలి వి. కార్యకర్త

వ. ... కులోత్తుంగచోడ గొంకరాజుల ముదిసెలి
తలయెట్ట ముద్దనాయకుణ్డు శ్రీ భీమేశ్వర
మహాదేవరకుం బెట్టిన అఖణ్డవర్తి ..
ద శా. 4 1165.

వ. .. శ్రీమన్మహామండలేశ్వర కులోత్తుంగ
చోడగొంకరాజుల ముదిసెడ్డు దారపనాయ
కుండును జామెన పెగ్గడయును
ద. శా. 4 996

వ. .. కన్యసంక్రాన్తి నిమిత్తమున స్థానపతులు
నారుద్రదేవర ముదిసెలి సుప్పనాయకుణ్డు
శ్రీభీమేశ్వర మహాదేవరకు నిచ్చిన అఖణ్డవర్తి
లోహదివియ 1 కి ... ద. శా 4. 1013.

ముదుక = ముదుకఁడు. విశే. [illegible]) వృద్ధుఁడు, ముసలివాఁడు.

క. పదునాల్గు మహాయుగములు, ముదుకండగు
భీమేశ్వరునకు మొగచాలై యుండఁగ [illegible]
పెండ్లి యెప్పుడు, నది దక్షారామమహిమ
మగునో కాదో ... భీమ 1 112.

కం. ... దశాననుని ముదుకఁ గాన మఱఁదోఁ,
చినచందం బగునో కాదో చెప్పతి సీకున్
భా. రా. యు 4 [illegible].

సీ .. నంపగోపుఁడు, మొసలుగాఁ గన్గొల్ల
ముదుక తెల్లఁ, గడుఁ గ్రొవ్వి .
హరి పూ. 7 157.

2 దళసరియైనది, మోటయినది

ద్వి ముదుకకుప్పసములు ముదముతోఁ దొడిగి,
ముదిసిన రాక్షసముగ్ధలు నడువ .
రం రా. యు [illegible]15 పా [illegible]1 [illegible]

ఉ వేసరి యే మటన్న నిలు వెల్వడఁ జాలఁడు
చేత నంటిమా, దాసరి బుట్టయున్ ముదుక దా
వళి దట్టియుఁ గాని కానమో, కేసరి మధ్య
నీప్రతిన గెల్చె ... వైజ 3 94.

సీ పంకతలగుడ్డ యొకపాటి పచ్చడంబు, ముదుక
నీర్కావిదోవతి మొలను సంచి, తిత్తి వెండుం
గరము వ్రేలహత్తి యొప్ప, నుండు శరుఁ
డను పేరనియోగి యొకఁడు.
హంస. 4. [illegible]6

3 సాంద్రమైనది, చిక్కనిది

వ ... ముదుకవెన్న లంటుకొని మొదుక నయి
పిడిచినం బొలవలచు చుంచుతలలును ...
హరి. పూ. 5 143

సీ ముదుక గాకుండఁ బయ్యెదలోనె కేలార్చి
కలయఁ జంటను నొంటఁ గలప మలఁద ...
ఆము. 1. 60.

4 లావు, స్థూలము, పృథులము.

(దీనికి నిగాగమము నొక్కచోఁ గానవచ్చు
చున్నది.)

సీ [illegible], [illegible]
వలసి [illegible], గడియఁ గాచన [illegible]
నంబులైన, ముదుకని చన్నులమొన లొత్తి
దిగిచి, ఒలిపిడి నచ్చఁదల్ [illegible]
[illegible] తెలిసి ..
రం రా ఉ 80 పా. 20 [illegible].

వ్యతి సన్నబియ్యమునకన్న ముదుకబియ్యము
వెలతక్కువ

ముదుకఁడు = ముదుక విశే ముసలివాఁడు,
వృద్ధుఁడు

చ ముదుకఁడనైన నాదుబలము [illegible]
[illegible]శస్త్రముం గడయును బోయి సీ
గుడుఁడు భార్గవుచే వినుము ...
భా. ఉద్యో 4 246.

సీ ముదుకని మస్తకంబునకు దాపున నూఱు
కాండముల్ దళగడగా నమర్చి
జై భా. 2 89.

కం ఇది గాంధర్వవివాహము, సుదతీ మనకిప్పుడు
సాక్షి సూర్యుఁడె యనవో, ముదుకఁడ నీకొర
దీతిన, వదలెద వే నొల్ల ననుఁ బ్రవాశాధర
యున్ ... భోజ. 7. 115., భాగ. 10.
పూ. 1288.

ముదుకసరులు. వి. బ. ధాన్యవిశేషము

సీ గరుడసరు లోఁతుగంటరాజనములు మోఁదుగ
తొడిమలు ముదుకసరులు హంస 4 128.

ముదుగు విశే ముదుక, దళసరి

ఉగడ. మూల కొదిగెఁ దుది ముదుగుంగోకల్,
సాలిఁ దాఁచెను సన్నపుఁ జేకల్ ...
బహు. 2 12.

2 మోటుమాట, కఠినోక్తి.

ఆ తొత్తుపేరఁ బెట్టి దొడ్డుకుపేరను బెట్టి, పిల్లి
కూనపేరఁ బెట్టి యిల్లు వెళ్లఁ దేదటంచు
మెల్లన ముదుగులు, పాఱవిడుచుచుండుఁ బాటఁ
బాట. వైజ 3. 93.

సీ. ఉపబర్హ మెగఁద్రోయ నుఱికిచి మోముపై

మోముఁ జేర్చినఁ జూచి ముదుగు లాఁడు ...
హంస. 3. 201

ముదుటుంగరము = ముద్దుటుంగరము.

ఉ. కానకుఁ గొంచుఁ బో యిపుడు గాళ్లను జేతులు గోయుఁ డంచు లో, నూనినకిన్క రాజు ముదుటుంగర మిచ్చెను ..
సారంగ. 3. 26, 2. 22

ముదురు. అ. క్రి. 1. లేతదనము వీడి పరిణతి నొందు

సీ. సడలిన నిడుదకెంజడలును ముదురఁ బండిన నాఁచుదీఁగలుఁ బెనఁగొనంగ ...
హరి ఉ 7 74

కం. ముదిరిన రేయొండలచే. నెద వడ దాఁకంగఁ గొమ్మ యొద వడఁ జొచ్చెన్ ..
కళ 3 107.

2. హెచ్చు. అధికమగు.

కం. అని యా రాజకుమారుఁడు, కినిసి పలికెనపుడు వారికిని మాటను నీ, వనితకు వాదము ముదిరినఁ; జని చెప్పితి మప్పురంబుసభవారలకున్.
భోజరా. 7. 79

సీ. అనఘ మహోదరవ్యాధి వాతమువున, నొదవి యంతంతకు ముదురఁ జొచ్చె ..
నా పంచ. 4 81.

గీ. వీరశైవంబు ముదిరి యేవేళనైన, హరహర శివా మహాదేవ యనుచుఁ బల్కు ..
హంస. 3 189.

3. పెరుఁగు, వృద్ధిపొందు.

గీ ధనమదంబును వేదవిద్యామదంబు, మోక్షలక్ష్మిమదంబును ముదిరి కాదె, కాశికాపట్టణంబునఁ గరుణ లేక, బ్రాహ్మణులు నన్ను నిటు భంగపఱిచి రకట! కాశీ. 7. 155

గీ. వెట్టిశైవంబు ముదిరి మద్విమతి వినుఁడు ...
ఆము. 4. 42. మనుచ. 5. 27.

4. ఒదుగు, ముడిఁగియుండు

కం. అదురుదురే పగదాయకుఁ, బెదురుదురే ధైర్యశ్రీ; మెడలి జీవితవాంఛన్, ముదురుదురే మూలలనరి, కెదురుదురే కాక శూరు లెచ్చో నైనన్.
చంద్రా. 6 96.

విశే. 1. లేఁతతనము వీడినది.

గీ. ముదురుఁదీవెల బిగువుగా మోపుఁ గట్టి ...
హర 1 21.

సీ. కంబు సౌందర్యంబుఁ గబళించు కంఠంబు ముదురు చందురుఁబోలు ముద్దుమోము ..
హ. వరాహ 2. 27.

గీ ముదురు ముంకెనపూవు కెమ్మోవి గాఁగఁ, దములు చూపఱఁ గొలిపెడు కొమరుఁ దవపు, బోగురాలును బోలెను బాగు మీఱు, కొలను గాంచిరి మదిలోనికోర్కు లలర ...
యయా. 3 55.

వ. భిల్లపల్లవాధరలు భల్లపరంపరలన్ బగిలించిన ముదురు వెదుళ్లనుండి జల్లున రాలి ..
ఉ రా 4. 163.

2. మిక్కుటము. ప్రబలినది, అతిశయించినది.

గీ. ముదురుటూర్పులు గెమ్మోవివదను దివియఁ, జెమటచిత్తడి చెక్కులఁ జిప్పిలంగ, నున్న తన్వంగి భయ మేద నుపచరించి, యింపు రెట్టింపఁ దెరువరు లిట్టు లనిరి. విక్ర. 7. 102.

ఆ. ఎదురు లేనిభక్తి చిదురుపగానీక, యదరు బెదరు మదిని గదురనీక, ముదురుకరుణ నన్నుఁ జదురుగాఁ బెనిచెడు గదుర మద్వ్రతంబు గాచుకుదుర, చెన్న 4. 129.

3. చిక్కనిది, సాంద్రము.

సీ. చంద్రకాంతపునీటజాలైనవెన్నెల, ముదురు వెన్నెల జుట్టుఁ బదనుఁ జేసి .. పారి. 2. 48

సీ. గదురుకంపు గడించు ముదురు క్రొంజెమటలఁ జొనుపు పుక్కిటిలోనిజొల్లు విడెము ...
చంద్రా. 2. 40.

4. ముదిమిఁ జెందినది, వృద్ధము.

సీ హిమవన్నగము నందుఁ, గల దో[illegible] బూరువు
గడుఁ బెద్దకాలంబు ముదురు శా[illegible]లోఁ మూల
ద్రుడము ... భార. శాం ౩ ౩౩౩

జ ముదురుఁ జదువులు, ముదురుతనము, ముదురు
ప్రాయము, ముదురుమానిసి

ముదురుఁజదువులు వి ఐ (ముదురు + చదువులు) వేదములు, ప్రాఁజదువులు.

మధురగతిరగడ. ముదురుఁ జదువులకు మొదలో
యీయిలు, కుదురై తుది కీకోడలు రాజిలు..
[illegible]కు. 1 222

ముదురుఁజదువుల బాపన = బ్రహ్మ

గీ వాల్కపై నువ్వుగింజైన నానవట్టి, యారె
వేరంపుఁదపసి కయ్యంబుగడుపుఁ గూడుగాఁ
జేసి మెలఁగెడు కోడిగీఁడు, ముదురుఁ జదు
వులు బాపని ముద్దుపట్టి. చిత్రభా 5. 43

ముదురుఁతనము వి. (ముదురు + తనము వార్ధకము, ముసలితనము

వ ఇట్లు వారించి యిది శాపంబున ముదురుఁ
దనంబు నొందిన బృందారకసుందరి గావ
లయు ... భార. అను 2. 21.

ముదురుప్రాయము వి (ముదురు + ప్రాయము) వార్ధకము, ముసలితనము.

గీ. ముదురు ప్రాయంపుఁ బడతుల మదనకథలు,
బాడముచో సిగ్గుపడి పాఱిపోఁవ జొచ్చె
[illegible]శా 6 203

ముదురుమానిసి. వి (ముదురు + మానిసి) వృద్ధుఁడు

వ తొలఁగ కక్కడకక్కడ భద్రపఱచి ముసురు
మానుసుల కతంబునఁ బోఁ గూడక నమో
నమో యనుచున్న వారును ..
కువల. 2 148

ముదుసలి.. విణ. (√ ముదియు. బ ముదుసలులు, ముదుసళులు, ముదుసళ్లు.) వృద్ధుఁడు, ముసలి వాఁడు , వృద్ధురాలు, వృద్ధము.

చం మొదల నుపేంద్రుఁ డై యతఁ డమోఘ
[illegible]తన్ భృగుపత్నిఁ [illegible] యు,ముద్రసలి
[illegible]హము[illegible] [illegible]నయ్యిన [illegible]
మన్న . అను ౬. 48.

గీ ముదుస[illegible]లు [illegible] [illegible]మ్ము[illegible]ఁ జదివి కొండ్రు,
[illegible]క పితలకు హిత మగు[illegible] మేఁ, యొలసి
[illegible] . భా[illegible] ఆది ౩. ౮౪

గీ .. క[illegible]అవు పెద్ద, వాయితము సేయు
ముదుసళ్లు వాఁడువారి, గ[illegible]వ మోవులు
ముం[illegible]ఁ గదలుఁ [illegible]నుము .
హం పూ 6 [illegible]

కం అదిగా కే [illegible]లు వచ్చిన, యదీ మొదలుగ
జింతచె నహర్నిశమును నా, కెమరెడు రెమూము
[illegible]స్తలు, ముదుసళ్లను [illegible]త మోహమున నను
నార్తిన్. మనుచ. ౩. 1[illegible].

సీ నొవ్వులు దఱు చయ్యె నివ్వెడె చని వేగ
పెద్ద లౌ ముదుసళ్లఁ బిలిచి రారె ...
ఇందు. 2. ౬.

వ ముదుసలిచక్రవాకంబులతో నెకసక్కెం బాడు
వీఁగుచన్నుల ప్రేఁగుఁదనంబునఁ దనతనూపల్లి
జలదరింప .. భీమ 2 11[illegible].

2 పండబారిఁ జెందినది.

గీ పసిఁడిగట్టున కొకవింత మిసిమి వించి, నెరసెఁ
గవసారి ముదుసలి తెలుప యొండ . .
పారి 4. 43

ముద్గపర్ణి. సం. వి. ఈ. స్త్రీ అడవిపెసర (వృ వి)

ముద్గభుజము. సం వి. జ. పుం. గుఱ్ఱము.

ముద్గభోజి. సం. వి. న్. పుం గుఱ్ఱము

ముద్గము సం. వి అ. పుం. 1 పెసర (వృ వి) 2. మూఁత, కప్పు. 3. పక్షివిశేషము.

ముద్గరము సం. వి. అ పుం. . ద్రుఘణము, అస్త్రవిశేషము.

డ. సుత్తి, సమ్మెట. ౩ వేత్రము, న్యాయాధిపతి
యొద్ద నుండుభటునిచేతిలో నుండెడి వెండికఱ్ఱ
4 మంటిగడ్డలు పగులఁ గొట్టెడి కొయ్య.
౬ ముకుళితము, మొగ్గ. ౭.[illegible]వ్యాఘ్రారము,[illegible]

రంగము (వృ వి)

పుం న ఒకజాతిమల్లి (వృ. వి),

ముద్గలము. సం వి. అ. న రోహిషతృణము, ఒకఁనుసుగడ్డి (వృ. వి).

ముద్గలుఁడు సం వి. అ పుం ఒకానొక ఋషి

ముద్గష్టము సం వి అ. పుం వనముద్గము, అడవి పెసర (వృ వి.) (వాచ.).

ముద్ద¹ వి (త. ముత్తై) కబళము, కడి.

కం. . గొబ్బున నొకముద్దఁ జేసి కొని మ్రింగుఁ
జుమీ ! .. సీలా. 2 ౯౯.

గీ. మెదడు ముద్దలు గావించి మెసవి మెసవి ..
ఉశా 2 4౭౫ , ఆం. భా 2 260.

2 పిండము, ఉండ

కం. లోహమయదైత్యనగరీ, గేహంబులు హాటక
రాగ్నికీలాజ్వాలా, దాహమునఁ గరఁగి
మూఁడుస,మూహము లై పెద్ద పెద్దముద్దలు
నయ్యెన్ ... భీమ. 4 141.

కం మానక నిను దూషింపుచు, మానిని విను ముద్దె
జేసి మన్నుఁ గొనంగా, నానాఁటికి నాలీచుల,
చే నది యంతయును బోవుఁ బెడి పుడికిళ్లన్
భోజరా. 8 90.

జ ముద్దకమ్మర. ముద్దకవ్వము, ముద్దకూడు. ముద్దకొలిమి, ముద్దగించు, ముద్దీఁకె

ముద్ద² విశే (సం ముగ్ధా, ప్రా ముద్ధ) ముగ్ధ, అమాయకురాలు, గోల. (చూ. ముద్దరాలు.)

జ. ముద్దరాలు, ముద్దఱికము, ముద్దియ,

ముద్దకమ్మర. వి (ముద్ద¹ + కమ్మరి.) ఱాయి కరఁగి యినుము చేసెడియొక్కజాతి (ముద్ద కమ్మరివాఁడు. శ. ర.)

ముద్దకవ్వము. వి. (ముద్ద¹ + కవ్వము) మ్రాని బిళ్ల తగిలించినకవ్వము (శ. ర).

ముద్దకూడు. వి కబళాన్నము, మాధుకరాన్నము.

సీ. హీనవృత్తిని బిచ్చ మెత్తి గోడలు దాఁటి
ముద్దకూళ్లకుఁ బోయి మొత్తులఁ బడి . .
వేణు. 41.

ముద్దకొలిమి వి (ముద్ద¹ + కొలిమి) ఱాయి యినుముగా కరిగెడికొలిమి (శ. ర.).

ముద్దగించు. అ క్రి (√ ముద్ద¹) ఘనీభవించు, గడ్డకట్టు

ద్వి ధృతి ముద్దగించిన దివ్యామృతంబు, లత
గరిగొన్నమూల స్తంభ మనఁగ .
పండితా దీక్షా ౬ పా.

ముద్దట వి పిడుక

కం. గుడిలో ముద్దట లణఁచిన, గుడిలో వెంట్రు
కలు వాచికొనినను నెప్పుడుం, గడు వెఱవక
వర్తించిన, గడుసరి నరకాగ్నిశిఖలఁ గ్రాలు
మహేశా .. శివ సా. ౨౯౩.

ముద్దయ్య. వి (ముద్దు + అయ్య) కుమారస్వామి (శ ర)

ముద్దరాలు. విశే (ముద్ద² + అలు బ ముద్దరాండ్రు) ముగ్ధ, గోల.

చం ఇది గడు ముద్దరాలు పను లేమియుఁ జేయఁగ
నేరదింతయున్, మృదు వాకకీడుపాటునకు
మేకొనఁ జాలదు ... భార. విరా. 1. 10౩.

ఆ చాల ముద్దరాలు జవరాలు గోమరాలు,
నీకుభాతుమ్మరాలి కెవ్వఁ డొక్కొ, మగఁడు
సెప్పు మనిన
భాగ. 9. 72 ఆం భా. 2 105.

(ముద్దురాలు = మనోజ్ఞురాలు శ. ర పా)

వి. స్త్రీ. ఆఁడుది

కం మీలుం దామరపూలున్, మే లగునమ్ముద్ద
రాలిమినుకుఁ గనుఁగవన్, బోలక నీట ము
నింగెన్, మూఁకు దొర గాక యుర్లు మూలకుఁ
జేరెన్ అచ్చ రా. బాల. 181

మ. సరసిం దోఁచినముద్దరాండ్ర మొగముల్
సత్యంబుగా మించుతా,మర లంచున్ బరువెత్తఁ
బోయెడు మదోన్మత్తద్విరేఫంబులు ...
ఉ. రా. 6. 84.

సీ. . . ముద్దాడుఁ బులి లేఁటిముద్దరాలి .
కాశీ 2. 48, దశా. 9. 84

ముద్దఱికము వి (ముద్ద² + ఱికము) ముగ్ధత్వము ముద్దరాలితనము.

ఉ వచ్చి తదీయమందిరము వర్తన తెల్లి నెఱింగి
యక్కటా. పచ్చితనంబు గల్గునతిచాఢ్యపు
ముద్దఱికంబు చూపుచున్, బ్రుచ్చిలి రాత్రు
లీజగంబు మూఁడుజగంబులు బ్రమింగుచుండె
కేయూ. 3 223

ముద్దాడు సం క్రి (ముద్దు + ఆడు) ముద్దుపెట్టుకొను, చుంబనము చేయు

ఆ ఆంతి చెక్కు నొక్కి యక్కునఁ జేర్చి ము,
ద్దాడి నీకు ఫలము లారగింప, పెంచినన్ని
దెత్తు .... ఉ రా 5 88

మ . జిగిలాళ్ళ చెక్కువున్ ముద్దుచెక్కిలి
ముద్దాడుచు దశా 8. 77

సీ ముద్దాడ వలదె యీ మోహనాగుని మోము
గండచక్కెర మోవి గలఫలంబు ...
విజ వి 1 71

(ముద్దిడు. శ ర పా.)

2. చుంబనాది పూర్వకముగా లాలించు, బుజ్జగించు.

కం .. మగువయుఁ బతియుం, బొదలెడి విస్మ
యము మనో, ముదముందఱుకొత్తఁ గొడుకు
ముద్దాడి తగన్ . హరి పూ. 5 188.

సీ. బలితనూజుం డైన బాణాసురుఁడు దొల్లి కార్తి
కేయుని శూలి గారవించి, ముద్దాడు నెడ చూచి
మోదంబు ఖేదంబుఁ బొడమ నెమ్మనములోఁ
గొడుకు నిట్లు పాటింపఁదేఁ దండ్రి
ఉ. హరి. 5 9

మ. ... మఖశాలాగ్రంబునన్ శ్రాద్ధదేవుని
గట్టించెను వీరభద్రుఁడు భటవ్యూహంబుచే
నాగ్రహంబున ధూమోర్ణపయోధరద్వితయ
మున్ ముద్దాడుహస్తాబ్జముల్ .. కాశీ. 7.89.

(ఇట పుణుకు అని భావము. ఆదరించు అని శ. ర).

ముద్ది¹ విశే. (౧ ముదియు మూలా పె. వృద్ధాగన

గీ. అసిన నమ్ముద్ది మంచి దనైన నేమి నా తనూ
జనకుల నవజలాక్షి, ముద్దిగన నీకు
నిదియు లేదన్న నందు, నర్ధ మిప్పించి యవ్వార
నడుగువెట్టు . శుక 3 49.

గీ ముద్ది యన రాదు గ్రద్దు నయ్యోద్ధ మెక్క
శుక. 3 21.

ముద్ది² వి ఇడుము, ఆపద (శ ర)

ముద్దిడు, స క్రి. (ముద్దు¹ + ఇడు) ముద్దుపెట్టు
కొను, చుంబించు

ఉ సద్దుకకన్నె కన్నుఁగవ చొక్కపుఁ జెక్కు, లు
మోవి నొక్కమై, ముద్దిడుచేఁ మోవికిని మోవి
కొలఁతఁ గలంచి పెలుపు, జెక్కుఁ బంచ
నత్తురిఁ గని పెంచిన మేటికిఁ బచవక్త్రి వో,
దద్దిర యంచు నవ్వు చతురాస్యుఁడు మాకుఁ
జిరాయు వీవుతన్ రా వి 1 8.

ఉ ముంగిట నాడుపుత్త్రుఁ డతిమోదము నందను
దొలఁ గాంచి వేడ్కం గరయుగ్మ మెత్తి చిఱు
గంతులతో పెడ యేడ్పుతోడ డా యగఁ జెలఁగి
యెత్తుకొని యక్కునఁ జిక్కఁగఁ జేర్చిముద్దు మో,
మం గమియాఁ ముద్దిడుట ముజ్జగ మేలుట
గాక యుండునే కవిక 1 40.

ముద్దిడుకొను స క్రి (ముద్దు¹ + ఇడు +
కొను. స్వార్థమున) ముద్దుపెట్టుకొను

కం. విద్దెములు నేయరాదో, ముద్దులపట్టీ యటంచు
ముచ్చటదీరన్, దద్దయుఁ దలిదండ్రులు తను,
ముద్దిడుకొన నజుఁడు వెలయు మోహనలీలన్.
ఇందు. 2. 17.

ముద్దియ¹ వి (√ముద్ద²) స్త్రీ, ఆఁడుది

కం. అనుటయు దరహసితము మో,ముసకుఁ దొడవు
గాఁగఁ బలుకు ముద్దియ ...
భార. విరా 1. 315.

ఉ గద్దియ డిగ్గి కౌశికుఁడు గాదిలిసూనుఁడు గొండ

పట్టినన్, ముద్దియ దశకూఁతురు విమూఢత రెండవపుత్త్రుఁడైననుం, దద్దయు వేడ్కఁ జూతు నని . కాశీ 6 21.

ఉ ముద్దులు గుల్కుకుందనపుముక్కలిపీట వసించెఁ దమ్మిపూ, ముద్దియగద్దియం గొలుచు ముద్దియ యుద్ది యనన్ శుభోన్నతిన్ ..
విజ వి. 3. 92.

2 ముగ్ధ, గోల.

సీ ... ముద్దరా ల్ముద్దియ ముగుద యనఁగ, ముగ్ధ యొప్పును ... ఆం. భా. 2. 105

ముద్దియ(ద్దె)² వి (సం. ముద్రికా, ప్రా. ముద్దిఆ) తామరపువ్వులోని దుద్దు, కర్ణిక

ఉ అద్దము చూచి చంద్రముఖి యందము గాఁ దిలకంబు కస్తురిన్, దిద్ది యనేకరత్నమయదివ్యవిభూషలు దాల్చి యొయ్యెడన్, ముద్దులు గుల్కుకుందనపు ముక్కలిపీట వసించెఁ దమ్మిపూ, ముద్దియగద్దియం గొలుచు ముద్దియ యుద్ది యనన్ శుభోన్నతిన్ విజ. వి. 3. 62.

ఉ పొద్దెపుఁదేఁటి ఱెక్కకొన సోఁకులచే రవళించు తమ్మిపూ, ముద్దెడుమామిన, ద్దడర మోదుగు నేజయుఁ నల్వకేడెమున్ . ప్రబంధ 5. 14.

గీ పోలుచుఁ గర్ణిక దుద్దు నా ముద్దె యనఁగ. ఆం. భా 1. 165.

ముద్దీఁటె వి ముద్దు + ఈఁటె) ఏనుఁగును బొడిచెడి ఒరగోల (శ. ర.).

ముద్దు వి (క ముద్దు త ముత్తు) 1. చుంబనము,

(చూ. ముద్దాడు, ముద్దుగైకొను, ముద్దుగొను,)

గీ. ముద్దు నాఁగను జుంబనం బొప్పుచుండు ... ఆం భా. 2. 180.

2 ముద్దు వచ్చుపని, ఇంపు గలిగించు పని.

ఉ సందిలి పట్టి యాడు మన నాట్యము లాడుచు ముదు-న్ మహా, నంద మొనర్చె బాలిక దిన-బును జుట్టపుఁ బూవుఁబోండ్లకున్. కళా 6 200.

3 ఆదరము

(చూ ముద్దుగావించు)

4. సొంపు, చక్కఁదనము, ఇంపు, మనోహరత్వము

సీ, పలుకుల ముద్దును గలికి క్రాల్గన్నుల తెలివును బలుక చన్నుల బెడంగు . భార. ఆది 8 27

గీ ముద్దు, చిలుకు నచ్చఁ జిలుకల కొలుఁకు లపుడు ... దశా 2 268

సీ తరుణాంగుళీధూతతంత్రీస్వనంబుతోఁ జిలిబిలి పాట ముద్దులు నటింప ... మనుచ. 2. 27.

5. ప్రేమము

చం. వలిమలయల్లువాఁడు తలవాఁక ధరించిన పూవుగుత్తి వేల్పుఁగమిజీవగఱ్ఱ యుడివోవని చెవ్వల కెంకి వెన్నల ల్మొలచినపాదు పాల్కడలి ముద్దులపట్టి నృసింహుకృష్ణరా, యలఁ గరుణారసంబు నినుపారెడి చూపులఁ జూచుఁ గావుతన్.
పారి. 1. 6

వ. ... అద్దేవదేవునకు ముద్దులమనుమలు గావున దశా 3. 125.

చం . ప్రసు, కృక్క పలుమాఱుఁ జూపఁ జెలికత్తెలు ముద్దులపాప పొమ్మనన్, మొకము సగంబు వాఁచె మణిముద్రికలం జిఱునవ్వు గప్పుచున్. ఉ హరి 5 54.

(ముద్దులపాప = ప్రేమాస్పదమైనది, అమాయకురాలు)

విశే. 1 మనోజ్ఞము, సుందరమైనది

కం. అద్దేవుఁడు బైపడ, గద్దింపుగ శైల న్యకనుఁగీటంగాఁ, బెద్దవడి నటించుచు న,ముద్దియ చిఱునగవుతోడ మ్రొక్కుచు నిలిచెన్.
ఉ హరి 5. 59.

చ తెలికనుదోయిమిం ములును దిన్నవినవ్వులు ముద్దుమోములున్ . విక్ర 1. 79.

కం. వలనుగ నవ్ముద్దుంబై, దలి వలి సిట్టూర్పు

కమ్మతావులనే వా,విలి పరిచె ననఁగ నివ్వె,
ల్పుల మున్నెవ్వారి నెట్లు పూజించెనొకో
రసిక. 2 127

2. ప్రేమాగ్రహము, అనుఁగు

శా. క్షోణీవల్లభు ముద్దుగన్నెను నుఁబల్కుల్ గ్రోలు
కోలేపి సింహాసనాధిపము దైవకీనులకుఁ
పత్యాప్రియము గంధర్వరాడ్వీణానాద మొకింత
సమ్మోదము గావింపంగ నింద్రాదిగీర్వాణాధీశ
చతుష్టయం బరగెఁ దారావీథి దూరంబునన్
శైష. 7 35

ఉ ద్వారకముద్దుఁజెలె లఁట తన్నగరీమణి సృష్టి
యన్నిటం, దిరుగ దైనచో నిదియ నేర్పులమే
ఁని యెంచి చెసెఁబో, ధాయణి విశ్వకర్మ ...
విజ వి 1. 20

ద్వి ప్రొద్దు నేఁడిదె గ్రుంకెఁ బోలమువనుండి,
ముద్దులేగలు వచ్చి మొదవలఁ గలసె ...
ద్వి హరిశ్చం. ఉ 1684 పం.

ముద్దుఁడు విశే. ముగ్ధుఁడు, గోల, బేల.

గీ. తేరపని మానిపిన వాసుదేవుఁ డిలకు,దాఁటి
శాతాసివైచె మాధవునిమీఁదఁ, బదిశరంబులఁ
గ్రుంచి గోపాలవిభుఁడు, ముద్దుఁడును బోలె
కన్నులు మూసికొనియె. ఉ, హ 3 100.

ముద్దుగలకాళ్ళపురువు. వి. (మూఁడు + దుగల + .) జంటముక్కాలి, షట్పదము, తుమ్మెద.

ముదుగల తల్లుల బిడ్డఁడు వి కుమారస్వామి.

ముద్దుగలము వి (మూఁడు+దుగలము) ఆఱు బేడలు

ముద్దుగా అవ్య అందముగా, మనోజ్ఞముగా.

ముద్దుగుమ్మ వి (రూ. ముద్దులగుమ్మ)) మనోజ్ఞురాలు, స్త్రీ.

సీ ముద్దుగుమ్మకు శిలీముఖమయ్యె దుమ్మెద
రసిక. 4. 39.

ముద్దుగురియు అ క్రి. మనోజ్ఞముగా నుండు.

సీ ముత్యాలసరులతో ముద్దుగులుకె ..
శైప 2 13.

ముద్దుగులము వి. రూ ముద్దుగలము

ముద్దుగొను అ క్రి చుంబనము చేయు

ముద్దుగైకొను. అ క్రి. చుంబనము చేయు

ముద్దుటుంగరము వి రూ. ముదుటుంగరము.

ముద్దుటుంగ్రము వి రూ ముదుటుంగరము

ముద్దుపెట్టుకొను. అ క్రి చుంబనము చేయు.

ముద్దుప్రాలు వి ధాన్యవిశేషము

ముద్దుముద్దు విశే జిలిబిలి

ముద్దురాలు వి ముద్దుగవత్తె

ముద్దులగుమ్మ వి ముద్దుగవత్తె

ముద్దులాఁడి వి విశే ముద్దుగవత్తె

ముద్దులాఁడు వి మనోజ్ఞుఁడు.

సీ పిండిచేసె నదుని వెంటఁదిరి జగమెల్ల ముఖ
ముడుఁజూపిన ముద్దులాఁడు .
భాగ 10 పూ. 1253.

ముద్దులుగుల్కు. అ క్రి మనోజ్ఞముగానుండు.

ఉ. ముద్దులుగుల్కు నీ భువనమోహన కుండల
రత్నదీధితుల్ .. కవిక. 6 207.

ముద్దులుమూటగట్టు అ క్రి. మనోజ్ఞముగానుండు.

ముద్దె వి. 1 పద్మబీజకోశము, కర్ణిక.

ఉ కొమ్మలతోడి హస్తములు గుత్తపు ముద్దెల
ముద్దుగుల్కు పొందమ్మల ..
పంచ 24 154. (ప్రా.)

పాలుచుకర్ణిక దద్దునా ముద్దెయనఁగ ..
ఆం భా 1. 224

2. ముద్దియ

ముద్ర. సం వి ఆ స్త్రీ. 1. ముద్దర, సీలు.

2 అంగుళీయకము లోనగువాని యందుండు సంజ్ఞాతములు

3 సంజ్ఞాక్షరములుగల యంగుళీయకము

4 బంగడ, ధాన్యపురాశిపై వైచు సీలు

5 భుజములపై వైచుశంఖము చక్రము లోనగు ముద్ర

6 నృత్తహస్తములలో నొకటి

7 జపము సేయు సమయమందుఁ బెట్టుకొను అంగుళి విన్యాస విశేషము.

8 నాణెము

9 కావ్యాలంకారశాస్త్రమ దొక యలంకారము. సరియైన పదములతోను నామములతోను వస్తు వర్ణనము గావించుట ముద్రాలంకారము.

10 బిరుదు వర్ణములుగల పతకము

ముద్రణము. వి అచ్చుపని, ముద్రితప్రతి.

ముద్రణీపత్రము వి ఆచ్చు నిర్దుష్టముగా పడినదో లేదో చూచుటకు మొదట ముద్రించిన కాగితము, (ప్రూఫ్స్ విల్యమ్స్)

ముద్రాంకము, ముద్రాంకితము విణ ముద్రితము

ముద్రాక్షరము వి ముద్రవైచిన అక్షరము.

ముద్రాకారుఁడు వి ముద్దరలు చేయువాఁడు.

ముద్రామార్గము వి. బ్రహ్మరంధ్రము

ముద్రాయంత్రము వి. అచ్చుయంత్రము

ముద్రారక్షకుఁడు వి. ముద్రలను భద్రముగా నుంచువాఁడు

ముద్రారాక్షసము. వి విశాఖదత్తుఁడు సంస్కృత భాషలో రచించిన యొక నాటకము పేరు.

ముద్రించు సం స క్రి. (గొండ్లెము) 1. వేయు, బిగించు, తాళము వేయు

కం కలువలకు వచ్చెనిందిర, తలుపులు ముద్రించి
యున్న తామరసగృహంబులు పాడగుటన్
మూల్గుచు, వలిభూతము లందులోన నధివసి
యించెన్ కవిక. 4. 79.

2 ముద్రవేయు, సీలువేయు.

ఉ పంచశిలీముఖుండు తుదబాణమునన్ జగమెల్ల
గెల్చియు, భృంగాంచిత పుష్పవృష్టి మధుదావళి
నింపఁగ నిప్పు డల్లుముద్రించినజాడ దెల్పె
సుదతీ మధుపంబు పరచ్ఛదచ్ఛటాకంచుకితో
త్పలంబుతుదకమ్మునఁ జిక్కి యచంచలా
కృతిన్. వసు 4 133

ముద్రితము సం విణ (అ ఆ అ) 1 ముద్ర వేయఁబడినది. 2 మూసివేయఁబడినది, ముద్దర వేయఁబడినది 3 వికసించినది, ముకుళితము 4. అచ్చువేయబడినది.

ముధా సం అవ్య. అ 1 వ్యర్థము, ప్రయోజనము మాలినది

ఇది ముధాప్రయాసము మొదలగుచోట సమాస పూర్వపదముగామాత్ర ముండును)

మునగ వి (త మురుంగై.) 1. శిగ్రువు, ఒకానొకచెట్టు.

గీ ఇఱుకుప్రమాను పెరంటిలో నెక్కుబావి, మున
గలును జొప్పపెనువాము ... తనర నిరతంబు
వెలయు నాతనిగృహంబు ...
శుక 2 408. (మునుఁగు అని చి. ని పా.)
ఆం. భా. 2. 44.

2 శిగ్రుశలాటువు, మునగకాయ.

ఆ. మునగ యుల్లి యడవిమునగ దుర్మాంసము,
లానుగమ్ము మలిన మైనయుప్పు, గటియజీల
కట్టుగటివేము గురుజ యిఱుగువ ప్రవర్జనీయ
కోటి, భార అను 8 189·

మునగపూజిట్టువ వి. పక్షివిశేషము

సీ జిట్టువ మునగపూజిట్టువ గిజిగాఁడు వల్లడ
పొడిపిట్ట వంగపండు.

ఆ. అవి యైనపక్షు లతఁడు దీర్పు .
హంస. 3 12.

మునన వి. పతఘ్రమానిమీఁది యరభాగము మీఁట (శ ర)

ముని. విణ. మునుశబ్దమునకు వృత్తియం దుత్తర పదము పరమగునపుడు వికల్పముగా నగు రూపము.

ఉదా : మునికాళ్లు, మునివేండ్లు, మునిమాపు మొ.

ముని సం. వి అ. పుం. 1. ఋషి. 2. దమనకము (వృ. వి) 3. బుద్ధుడు. 4. ప్రియాలువృక్షావిశేషము 5. మామిడిచెట్టు. 6. ఏడు సంఖ్యకు సంకేతపదము.

మునిగించు. సం. క్రి. (√మునుఁగు) మునుఁగునట్లుచేయు. ముంచు, నశింపఁజేయు

చ. వనవిలుకాఁడ మన్మథ యనాథవధూవధపాత
కంబు నిన్, గొని మునిగించెఁ గ్రూరహరకోప
కటాక్షశిఖస్వరూపమై ... నైష. 2. 135

మునికా(గా)లు. వి. ఔ. (మును¹ + కాలు)

1. పాదాగ్రము, కాలికొన

సీ. మునికాళ్లు మోపి నిక్కినఁ బవచ్ఛవి వేల
యును బల్లవించిన యొప్పు మెఱయ ...
నృసిం. 2. 81

సీ. మట్టియ లొండంటి బిట్టుదాఁకఁగ నేల నందంద
మునిగాళ్ల నప్పళించు ...
భార. విరా. 2. 250.

కం. అని చింద రేఁగిన ట్లప్పెనఁటి ధరాసురుఁడు
చెంతఁ జేపడివనిధిన్, మునిగాలఁ దన్ని చను
గతి ఘనజఘనం బాసి యబ్బగాఁ డయి
పోయెన్. వేం. పంచ 4. 292.

2. అగ్రపాదము, ముందరికాలు.

సీ. కదిసితో మునిగాలు గఱచి వెంబడి దీయుఁ
దిగిచి తోడనె లేవఁ దెరువుఁ గట్టు ...
చంద్రా 2. 91.

సీ. చెవులు టిక్కించి చూచి మునిగాళ్ల నెత్తి
కొట్టుఁ దేఱులఁ జావకట్టువడఁగ .
రాజ. చ. 2. 75

మునికోల = ములుకోల. వి. 1. తోత్రము, కొరడా.

చం. .. సత్యసేనుఁ డుక్కున నిగిడింపఁ జేతి ముని
కోలయుఁ బగ్గములున్ మహీతలంబున నొగ
లందునుం బడిన భూవర పార్థుఁడు క్రోధదీప్తుఁడై.
భార. కర్ణ. 1 069.

మ ... అప్పనసారథ్యముఁ బూని పగ్గములు నేఁ
జోద్యంబుగాఁ బట్టుచున్, మునికోలన్ వడిఁ
బూన్చి ఘోటకములన్ మోదించి తాడించు
చున్ ... భాగ. 1. 222

2. ఆరెకోల, వృషభాదులను నడుపుటకై పొడిచెడి కఱ్ఱ.

సీ. ఎక్కి వారల నాఁగయమీశ్వరుండు, నిశితతర
మగుమునికోల నెత్తి రొలుక, మోపుమను ...
భార. అను. 2. 210

వ. ఇట్లు తాఁ దెచ్చిన యెద్దు నెనుపోతును మెడఁ
గాఁడి గీలించి ప్రచ్ఛన్నరూపంబునం జాదరకులు
తోలు మోకు మునికోలయు నంటఁగట్టి పెద్ద
యేఁడికోల యమర్చినాఁగలి భుజాగ్రంబునం
దాల్చి . శేష. 3 199.

మునిగొంగు = ముంగొంగు. వి. (మును¹ + కొంగు) చెఱఁగుకొన.

చం. . . కుంచికాప్రముఖ వలిపంపుచేలమునిగొం
గొకయించుక యెత్తి ... శుక. 1. 281

మునిచీకటి వి (మును¹ + చీకటి దీనియామ్రేడితరూపము మునిమునిచీకటి.) పొద్దుగ్రుంకినతోడనే పర్విడుపలుచని చీకటి.

గీ. . మునిచీకటి ముఱిచీకటి. మసక ... యనఁ
దవతమసనామధేయమై యలరుచుండ ...
ఆం. భా. 1. 148.

మునిమునిచీకటి = అపసంజవేళఁ బర్విడిమిక్కిలి పలుచనైన చీకటి.

చం మునిమునిచీకటి న్నడువ ముంగిటవాకిటనైన
నొంటిబాటున నడయాడుటవ్వనుల డొంకక
పద్యోవనైనఁ జెట్టయైనను బెడదయైనఁ
బట్టు . . దశా. 8. 223.

మునిచెఱఁగు = ముంజెఱఁగు. (వి మును¹ + చెఱఁగు) ముంగొంగు.

గీ. చేరి రవ్వెఁకఁ దమమునిచెఱఁగులందు, గాసు
దుడ్డును బంగారుపూస వెండితునుక మొదలింటి

చిలువాడు గొనిన దెల్లఁ, గొనుచు మగనాండ్రు తమకల్లగుట్టు మెఱయ ... శుక. 2 117.

మునిత్రయము సం. వి అ న పాణినికాత్యాయనపతంజలు లనుముగ్గురుమునులు.

మునిద్రుమము సం వి అ. పుం స్యోనాక వృక్షము

మునిపల్లు వి ఔ (మును^{1} + పల్లు) ముందు భాగమునందుండుపల్లు.

(బ. మునిపండులు, మునిపండ్లు, మునిపల్లులు)

చం. .... తద్గణాధిపుల్, ఒలువిడిఁ జుట్టి పూషు మునిపండులు డుల్లఁగ ద్రేసి కిసునన్ . కు సం. 2 212

గీ. నాటుకొని శ్రీమహాశ్మశానమున నున్న,యణు కనగ్నాన్నలవటుఁడైన నాగ్రహమున, గర్వితోద్ధతి నేతెంచుకాళరాత్రి, మృత్యుదేవత మునిపండ్లు మెఱుకఁ జాలు . కాశీ. 2 47

సీ. మొసవాఁడ ద్రిప్పి తోమినమునిపండ్లపైఁ దళుకుతళ్కనెడు కుందనపురవలు ... రా వి. 2 57

మునిపిత్తలము సం వి అ. న రాగి,తామ్రము (త్రి ని).

మునిపుత్రకము సం. వి అ పుం 1. కాటుక పిట్ట. 2. దమనకవృక్షము.

మునిభేషజము. సం వి అ న 1 హారీతకి. ఉసిరిక (వ్య. వి) 2. ఉపవాసము, పస్తు.

మునిమనుమఁడు. వి. (మును + మనుమఁడు.)

వ. ప్రపౌత్త్రుఁడు, పౌత్రునిపుత్రుఁడు.

1. రుద్రపవనేంద్రాదులు మనుమలై మునిమనుమలై వృద్ధినొందుచుండఁగ నందఱకు నాధారభూతమై కూటస్థబ్రహ్మంబైన నీకు విచారంబేల యని సాభిప్రాయంబుగఁ బల్కిన విని హరి యిట్లనియె. వేం. మా. 4. 137.

2. పౌత్త్రిపుత్రుఁడు, దౌహిత్రునిపుత్త్రుఁడు ; దౌహిత్రిపుత్త్రుఁడు.

మునిమనుమరాలు వి (మును^{1} + మనుమ + ఆలు) 1. పౌత్త్రునిపుత్త్రిక. 2. పౌత్త్రి పుత్త్రిక, దౌహిత్రునిపుత్రిక , దౌహిత్రిపుత్త్రిక.

మునిమనోహరాలు వి. సం వి ఇ. ధాన్యవిశేషము.

వ ... రాచవన్నెలు తుంగసివనమాలికలు సింధుకర్పూరాలు రాయమెచ్చులు నేఱుమల్లెలు మునిమనోహరాలు వెండిగుండ్లు .. అను నూటనాలుగువగల పైరులచేరుడుబియ్యంపు పట్టిపసాదంబులు ... ప్రబంధ. 112.

ముని(ను)మాపు వి. (మును^{1}+మాపు) ప్రదోషకాలము, సంజ.

ఉ అచ్చటు వాసి యల్లఁ జని యాహ్నిక వర్తన మాచరించి రా, లచ్చివిశాస మందఁగ నలంకృతుఁడై మునిమాపుదర్శనం బిచ్చిన మంత్రిభృత్యసుకవీశ్వరు లాదిగ నెల్లవారలున్, వచ్చి మహీశుఁ గొల్చి రనివారణఁ జిత్తము లంకురింపగాన్ . నిర్వ. 9. 84.

సీ. మునిమాపుజిగిఁ దోలంగిన తమిస్రఱేకులరీతిఁ గన్నులదైన్యరేఖ దోఁచె ... అని. 3 121.

కం.... అమ్మెర,మున నొక్కెడ విశ్రమింప మునుమాపగుడున్ ... దశకు. 7 85.

సీ. చామనిచాయదాసరి ముత్తె మిచ్చినకల మొన్న మునుమాపు దెలుపవలెనె ...
రా. వి. 2. 11, పారి. 1. 49
ఆం. భా. 1. 94

మునిమీసము వి (మును^{1}+మీసము) అప్పుడే మొలచుచున్న మీసము.

(దీని యామ్రేడితరూపము మునిమునిమీసము చూ మునిమీసము.)

మునిముంగల. వి (ముంగల+ముంగల.) మొట్టమొదట. (శ. ర.)

మునిముచ్చు. వి. (మును^{1} + ముచ్చు) పశ్యతోహరుఁడు, పచ్చెకాఁడు చూచుచుండఁగా దొంగిలించువాఁడు; పశ్యతోహరురాలు, పచ్చెకత్తె.

కం. మునిముచ్చులార మీచేసినపని యటు గట్టి పెట్టి
చేకొని యేలా, నను దఱిమితి రిక నేఁడయ్యె,
వనకుఁడు నాతోడిదొంగ లైతిరి మీరున్.
ప్రభా 5 70

గీ. వైచి సరగునఁ గ్రమ్మఱ వచ్చి తలుపు, మూసి
గడెవెట్టి యుఁక మునిముచ్చు కాన, యిటు
మొగ౦ బైన నాకొద్ది యెఱిఁగె ననుచు, నిట్టి
కిటి వచ్చె నవ్విటకంటకియును.
వి. ప్ర 4 50

(ఇట దొంగముని యని యర్థాంతరము.)

వ. . వాదులు ప్రోదులు చేయుమునిముచ్చు బోధలు వినఁ బనిలేదు . వరాహ. 11 57.

కం. ఏను వల్లభ కన్నుండం, గను పాపం దవియ
నేర్పు గలమునిముచ్చి, వనిత తగదిచట
నుండన్, వెనుకను దిద్దుకొనవచ్చునే యొక
లైవన్. కళా. 6. 198.

మునిముద్ర సం. వి. అ. స్త్రీ మౌనవ్రతమును సూచించు ముఖాంగుళి విన్యాసవిశేషము

(సంగీత పారవశ్యవర్ణనము)

సీ. చెలి యని కొమ్మపై చేతు లూఁదనికొమ్మ
మునిముద్ర దాల్పనిముద్దుగుమ్మ. యాసఖాస్థలి
లేదయ్యో ... సమీర. 6. 210.

మునిమునిమీసము. వి. (√మునిమీసము) నూనూఁగుమీసము.

సీ. మునిమునిమీసంబు మొనయునేఁటనె యమళ
తక మొనర్చె కౌశలముగన్న .. ప్రబంధ. 29.

మునిమ్రు(ము)చ్చు. మి వి. (ముని+మ్రుచ్చు) దొంగవేషము వేయుమునులు, వంచకు లగు మునులు.

గీ. పవనపర్ణాంబుభక్షు లై వనసి యినుప, కచ్చడా
లకట్టుకొన్న మునిమ్రుచ్చులెల్లఁ, దామరస
నేత్రలిండ్ల బందాలు కారె ...
మనుచ. 2 73

మునియేఁడు వి. తె. (మును¹+ఏఁడు) నిరంటికి పూర్వపువత్సరము, ముందటేఁడు

ష్టి మునియే కే [illegible] మునిచినకుము, చను
గుబ్బ గోరొత్తి చను గళ్ళివాఁడు .
అ. మ క. . 4 హా 11. కం

మునివ్రేలు. వి. తె. మును¹+వ్రేలు. బ. మును వ్రేలులు, మునివ్రేళులు, మునివ్రేళ్లు.) వ్రేలికొన, అంగుళ్యగ్రము.

సీ. శ్రవణసంకుమదంబు సంధించి మునివ్రేల మృదు
కిటిఁ బైటిఁగా వెలుఁగుసేయు ...
వైజ. 1 [illegible]

కం. అని యడిగిన హేమావతి, [illegible] దీప్తోచ్ఛ్వాస
మొదవ విడిచి నిజాంఘ్రి , గనుదృష్టి [illegible]
మెట్టిన, మునివ్రేలన్ నేల గీరి మునుకొని
[illegible]లిరెన్ ... హంస. [illegible]

కం. ఉన్నయెడన్ మునివ్రేళులఁ, దిన్ననివడ నడు
రపతి పదిలుఁ డై చేసి, గొన్నియడుగు [illegible]
యడచి, యన్నగచరనాథుఁ డై [illegible]యంబునఁ బడి
యెన్ ... నిర్వ 7. 82

కం. మన పొందై నజపంబును, మునివ్రేళ్ల నె యెన్ను
జపము మునుమేర విలం, ఘన మొవరించు
జపంబును మునుకొని లెక్కడనిజపము ముఖ్యం
బగునే ... విక్ర. 5 86

మునిషీ. వి. (హిం. మున్షీ) చదువు చెప్పువాఁడు, బోధకుఁడు , లేఖకుఁడు, వ్రాయసకాఁడు (మి. ప్రా)

సీ. మునిషీ యొకఁడు చెప్పు మొనసి బత్తీచెప్పు ...
వేణు. 19

మునీంద్రుఁడు. సం. వి. అ. పుం 1. మునిరాజు, మునిశ్రేష్ఠుఁడు. 2 శాక్యముని. 3. భరతుఁడు

4 ఒకానొక రాక్షసుఁడు

మును¹=మున్ను వి (క. మున్. హల్లు పరమగుచో దీనితుదియుకారమునకు లోపము వైకల్పికము. దీనియామ్రేడితరూపము మును మును)

2 ముందు, పూర్వము.

కం. చనువానిచేయు కార్యం,బున కడ్డము సొచ్చి

నేరుపున మెఱుఁగుచుఁ దా,మును బయిఁ బూసు
కొనుటఁ దవ,మును మెఱఁగిన మెఱుఁగువకును
ముప్పగుఁ బిదపన్ భార. విరా. 1 125.

కం. మును రుక్మిణి త న్నడిగిన, దనుజాంతకుఁడే
వరంబుఁ దప్పక యిచ్చున్ ..
ఉ. హరి. 2 77.

సీ. ప్రాణేశ పతికి మున్ పరలోక మరిగెడు చెలువ
లేతపములు చేసిరొక్కొ ...
భా రా యు 392

మ మహి ము న్వాగనుశాసనుండు సృజి
యింపన్ .. వసు 1. 10

2. మొదలు, ప్రారంభము

కం. మును వెఱతు నేయ మీరలు, నను నేసినఁ
గాని . . భార విరా 5 124.

మ. అమరారాతు లనేకు లీరణమునం దస్మద్వజ్రహా
చక్రవి,క్రమిగర్వంబునఁ గాలనేమి మునుగాఁ
గాలాంతముం బొందిరి ...
హరి. పూ 4. 183

సీ. అచటిమేటికిరాటు లలకాధిపతి నైన మును
సంచిమొద లిచ్చి మనుప దక్షులు ...
మనుచ. 1. 51.

కం. దనుజాతఖండనోద్ధతిఁ, జనుమనుజాధిపు
ప్రతాపజాతము మునుముం, గనిపించె ననుచు
జనముల్, గనుఁగొన మార్తాండమండలం
బుదయించెన్ కువల 2 60

మ మునుము న్దెల్పును దూఱఁ దూఱ మఱి
కెంపు న్వెండియుం దూఱఁ గందనగాయం గల
నల్పు దోప నఖకోణశ్రేణిచే విక్రమం,బున వాఁ
డుగ్రతఁ గొన్న యట్టి విలసన్మూర్తి త్రయీ
తేజముం, గొనుశీల న్విదళింపవే యసురవ
క్షోభిత్తి మిథ్యాహారి ...
ఆము. 4 28 మనుచ 2. 30.

3. పురోభాగము, ముందువైపు

మ. ... లచ్చిని, బట్టలవుంజన్గవఁ బోలుమునొ్న
గమున్ డా చేసి యుల్లాసి యై ...
పాండు. 3. 160.

చ. అరదము నెక్కి . . ... తాల్మితోన్, దురగ
జవంబు మున్గవఁ ద్రోచికడంగెదు తత్తరం
బుతో, హరి సనుదెంచె . . పారి 1. 104.

4. తుద, అగ్రము

సీ మును మించినిడుమోర ముంచి దూఁటిన
మహాజడధిపూరము తలకెడవు గాఁగ ...
హరి. పూ 4. 16.

జ మునికాలు, మునిగొంగు, మునిచీకటి, ముని
చెఱఁగు, మునిపల్లు, మునిమునుమఁడు, ముని
మనుమరాలు, మునిమాపు, మునిమీసము, ముని
ముచ్చు మునిమునిమీసము, మునియేఁడు
మునివ్రేలు. మునుకడ, మునుకొనిపోవు.
మునుకొను, మునుకోలు, మునుగట్టు.
మునుచు², మునుపడు మునుపు¹, మునుపు²,
మునుపట్టు మున్కలి, మున్నీరు, మున్మున్న
కట్ల, మున్మాపు, మున్వెనుకలు, మున్మను
మఁడు, మున్మనుమురాలు

మును². సం. మూఁడుశబ్దమునకు వృత్తిని పూర్వ
పద మగునపుడు వికల్పముగా వచ్చునాదేశము.
(చూ మునుమాటు.)

మునుఁగఁబడు అ. క్రి (మునుఁగ౯ + పడు
స్వార్థమున) 1. మునుఁగు, మగ్నమగు.

కం. సారరహిత విరహదశా, పారావారమున
మునుఁగఁబడి యున్న యెడన్ .
కువల. 3. 84.

ఉ. ఇక్కవు తెల్ల నిత్తఱి మహీధరసన్నిభ మైన
వీనిమే, నొక్కటఁ బ్రాఁకి నొంప బహుయూధ
భరంబునఁ జిక్కఁబోలు నా, గ్రక్కున వారు
పాఱి మునుగంబడ నెక్కిన బిట్టుదూఱి వర్ధి,
కుయ్యలఁ గూల గాత్రము విదిర్చె నతండు మదద్వి
పాకృతిన్. భా. రా యు. 9. 40.

మునుఁగు(న్గు) అ. క్రి (క. ముణుగు) 1.
స్నానము చేయు, మునక వేయు.

గీ. దశవాటిఁ సప్త గోదావరమున, మునిఁగి
భీమేశ్వరునిఁ గాంచె మునివరుండు.
కాశీ 3. 16.

ఉ. అ... వేమె పుష్పవతి యౌటఁతకూర నశైన
... నన్నంటకు మునుదాఁక ..
ఉ. రా. 6. 57

చం. పనిచినఁ దద్దయుం బోడలి పాఱెడు వేడ్కల
వెల్లిఁ జెల్లగా, మునుఁగుచు నేలపెల్లుతల
ముందఱిపల్లియ కేఁగె .. నీలా. 1. 100.

(ఒక యాధునికకవి దీనిని 'ములుఁగు' గాఁ
బ్రయోగించియున్నాఁడు)

కం. శిల వెంటఁ బడిన నిలువక యలరక్కసి పాఱె
దక్షిణాంబుధికడకున్, మునిగెను కపిత్తిఁబును
దలకొని శిల వెంటఁ దగిలి దానిన్ దాకెన్ ...
సేతు 5. 154.

2 (జలాదులందు) మగ్నమగు.

కం. వననిధి నడునీటఁ గలము, మునిఁగిన బెగడం
దుచిత్తములు గలిగినత,ఙ్జనుఁడ్రియ మున్న
సేనలు, గనుగొన దివిగతిఁ దోఁచెఁ గర్ణుం
డఁతన్ భార ద్రో 1. 26

కం. వారుణదిగ్వారాశిం, వారి నరుణుఁ డస్తమింప
వర్ణితతీర్థో, దార మఘపావనాశన, పూరములో
మునుఁగుఁ గంబమును దినదినమున్.
విక్ర 2. 104.

కం. విని యావిప్రవరేణ్యుం, డనయంబును శోక
విస్మయపాదములన్, మునుఁగుచు ..
కళా. 5. 54.

చం. అటిమి విభావరీచరులు నమ్మెలనుమర్మము
లాడునేటులన్, గఱులు మునుంగఁ దూలు సెల
కట్టియవాటులఁ గుంతశూలముల్ ...
భా రా. యు. 977.

సీ ... అంత్యకాలమ్మునయం దుర్వితోఁ గూడ
నుదధిలోపల మున్గకున్నవారి ...
హర. 4. 41.

3. అడఁగు, క్రుంగు.

గీ మొదలిపెక్కువయును బోయి మునిఁగె
నత్తి .. కాశీ .. 3.

కం. సత్క్రియనయంగుణములు దఱి, మోహనదేహ
మును ... మెఱపుమొగమున్, పవిత్ర
చెవులను మ... ...
మహుఁడు ము...యుఁ గనెరెన్
భోజరా. 1. ...

(ముడిఁగిన పి... పా.)

4. క్రుంకు, అస్తమించు.

ఆ మఱలి వచ్చు నెడల మార్గం ... నల్లె
పోయి యడవినట్టినడుమ, బ్రోద్దు మునిఁగి
వాన భోరున గురియంగ, ... వ...
కదా మహాత్మ కుచేల 2. 80.

5. కప్పఁబడు, ఛన్నమగు, అవృతమగు.

కం అనుచుఁ దొరఁగెడువస్త్రముల మునిఁగినమో మతని
వక్షమునఁ జేర్చి .. భా. విరా 2. 222.

సీ. విస్మయరపకిమఁ బ్రసవమాల్యంబులు ఘనజటా
జూటంబు మునుఁగఁ జుట్టి ..
పారి. 5. 70. భా. ద్రో 1. 344.

6 లగ్నమగు, సక్తమగు.

సీ ... అలంతిలేఁజెమటచే వసలుకొన్నలలాట ;
కుంకుమంబునఁ జిన్నికురులు మునుఁగ ...
కాశీ 1. 3.

7. నశించు, చెడు.

ద్వి. మోటుకిన్నును పాప మునిఁగినకన్ను ...
పండితా మహిమా. 273. పా.

ద్వి. మును శంకరునిచేత మునిఁగినమరుఁడు, జని
యించె ... ద్వి భాగ. 10 స్కం. (శ. ర)

ద్వి మినుము మున్ను మునింగె. విష్ణు. పూ 3. అ.
(శ ర.)

8 తీఱు, ఉపశమిల్లు

గీ. గుండియలు బ్రమింగి దిగకున్న గ్రుడ్లు మిడిచి,
ధరణిఁ బొరలాఁడుపెనుముది దయ్యములును,
ముదుసునఁజుళ్లు ముచ్చట మునుఁగ మెసఁగెఁ

చొక్కి సుకియు చుబలితఁపు రక్కసులును.
మైరా. 3 143.

9 గ్రుచ్చుకొను, నాటు.

చం. చనుమలఱందు వక్షమునఁ జత్రుపాంతము
లందు గ్రుచ్చెన్, మునిఁగినబాణజాలముల
ముప్పిరిగొన్న భయంబు ఖేదమున్, మనమున
నిండఁగాఁ దొడఁగి మార్గ్యన లేక కుబేరుఁ
డేఁగె నద్దనుజుల నింత చేసినవిధాతకు గోడనఁ
బోవుచాడ్పునన్. ఉ. హరి. 1. 42

10. పూర్ణమగు.

తే. తన్వి సాత్త్వికరాజసతామసాత్ము లైన వారలఁ
బుణ్యలోకానుభవము, మనుజభావంబు
నిరయపీడనముఁ బొందు, మోక్షలక్ష్మి నిర్గుణు
నకు మునుఁగ మునరు ...
భార. అను 5. 142.

ఆ. అన్యదైవవితతి నర్చించికొలుపు తాఁ, డిడి
ఫలంబు గొనుట వడయఁగనెడి, సద్యమిష్ట
ఫలదు జంగమ మల్లికార్జునుని గొలువు మొనరు
మునుఁగఁ గొనుట. కు. సం. 1. 12.

వి. స్నానము, మునుఁగుట

కం. క్రీఁగన్నుల మగలఁ గనుచు, నాఁగిన వడఁకు
చును మునుఁగు లాడఁగ నూత్పుల్.
అచ్చ. భా 3. 44 బా

సీ. అనిమిషాక్షి మునుంగుడాట లాడెద వేమె
పడు తుక నేఁ జోఁబుడుతఁ గానె ...
చంద్రా 4. 347

మునుఁగ(ంగ)బాఱు = మునుఁగుటకు సిద్ధముగా నుండు.

మ. అచిరద్ధాకృతిమీఁదఁ జిక్కువడి యయ్య
జ్ఞాతిచూపంగముల్, ఘనరోమాంచమువం
ఁ నర్చెఁ ప్రియు నిక్కం బిట్లు గన్నట్లు పై,
కొని పూర్వానుభవంబు తియ్యమగు కోర్కుల్
చిత్రరూపంబులై, మునుఁగం బాఱుట దెల్పె
డున్ వివశతాముగ్ధంబులై భావముల్.
హరి ఉ 7. 180.

చం. మగువముఖేందువం దమృత మద్రమునన్
మునుఁగంగఁ బాఱెయో

జ. ముంచు, ముంచుకొను, ముంపించు, ముంపిరి,
ముంపు, ముంపుగొను, మునిఁగించు, మునుఁ
గఁబడు, మునుఁగుకోడి, మునుక, మునుచు.

మునుఁగుకోడి వి (√మునుఁగు) పక్షివిశేషము.

సీ. మునుఁగుకోడియు డాబ ముట్టెకోడియు బోద
పొన్నఁగి కల్లేడు బొల్లికోడి .

గీ. ఆది హైమవతము లతఁడు దీర్చు. .
హంస 3 12.

మునుక వి. (√మునుఁగు) 1. మునుఁగుట,
స్నానము.

కం ... భాగ్యశాలికిం గలుగుం దుష్కృత మాలిక
నడపం గల, కృతమాలిక మునుక దొరకునే
యన్యులకున్ ... దశా 1, 124.

కం మునుకలు గంగానదిలో, నొనరించుటకన్న
భాగ్య మున్నదె యనుచు, న్మునకలుగంగా
దిగి పరి, జనములు కైలా గొసంగ స్నానో
న్ముఖుఁడై. విజ వి. 1. 55.

సీ. స్నానంబు వెలయును దానంబు మునుక బుడుక
మజ్జన మన . ఆం. భా 2. 160

2 మునుకవేయుట (శ ర).

మునుక(గ)డ వి (మును^{1}+కడ) 1 ప్రథమ
సమయము, మొదటివేళ, తొలుదొల్త.

కం. మఱునాటిరాత్రి మునుకడఁ దఱి యొఱిగి
యవంతివిభుఁడు దయ దైవాఱం, గొఱత వడ
కుండ వెరవుగ, నెఱమంటఁ కుండ మున్న యొక
కరి దెచ్చెన్ ద్వా 7 107

ఉ. వెగ్గల మైనకూర్మి నరవిందదళాయతనేత్ర
కొండకా, డగ్గి పటీరకాష్ఠములయందు చవు
లొక్కనఁ జేసి కమ్మివు, మొగ్గలదండ దా
మద మునక్కడఁ గాళిని విశ్వనాయకు న్దిగ్గన
సంస్మరించి జననిం జనకుం దలఁచె, గ్రమంబు
నన్. కాశీ 5. 158.

2 పురోభాగము, ముందువైపు.

కం అడలు నలముద్దుపెట్టం, జడియకు మని వీఁపుఁ
జఱచి జనకుం డురమం, దిడుకొని మునుగ
పుడపిం, గుడునడఁకుం నున్న నన్నుఁ గని
కోపమునన్ వేం. పంచ [illegible]

మునుక(న్క,న్గ)లుగు(ల్గు) అ. క్రి. మును¹ + కలుగు) తొలుతటివాఁడగు, ముందువాఁడగు

కం అని తలఁచి యవ్విలాసిని, యనిశము క్రీడించు
పుష్పితారామంబున్, మునుకలుగఁ బొచ్చి
యొకచం, దనభూజము నీడ నిచ్చి దంభం
బమరన్. మను. 3. 70.

కం. మునుకలు గంగానదిలో, నోవఁదించుటకన్న
భాగ్యమున్నదె యనుచున్, మునుకలు గంగా
దగ్గర. జనములు కైలా గోసంగ స్నానోన్ము
ఖుఁడై విజ. వి. 1. 55

మ నలినాప్తుండు మదీయబంధు డని తా నక్షత్ర
సంఘంబులం, గుఱఁవ వ్వచ్చుచున్నవాఁ
డనుచు ముగ్గల్లంగ నాత్మీయశిష్యుల మందే
హులఁ బోరొనర్చఁ జనుఁ డంచుం బంప
నేతెంచె నాఁ, బొడమె న్వేగురుఁజుక్క కాల
ఫణభృద్భోగోల్లసద్రత్నమై. పారి. 2. 53.

మునుకు(న్కు) అ. క్రి. 1. సంతాపించు

తలపోయుచుఁ దమలో, మునుకుచుఁ దిక
మకలు గొనుచు మురరిపుకిడకుం, గును కుచుఁ
గునుకుచు నేఁగిరి ఘనరాతుసుఁ గన్న కన్నుఁగవ
బెగ్గిలగన్ . భాగ. 6. 525.

సీ. కాంతానుచితనియోగవిషమహావ్యాప్తి మూ
ర్ఛిల్లి యొంతయు మునికి మునికి ..
భా. రా యు 2845.
పి. శకు. 4. 15.

2. ప్రతివచనమిచ్చు, మాఱుపలుకు.

కం. అని యతఁడు వెదకఁ దొడఁగినఁ, గని కుంభియు
నితఁడంతఁ గాల్చిదుచుఁ బిల్చినఁ బదియె
లుఁగుల కొకమరి, మునుకుచు వలచియును
వొల్లములఁ జనుదెంచున్. భోజరా. 5.66

ద్వి. కలకంఠములచాయ గలతవకూర్మి, కలకంఠి
పికకై కపికంటిచూపు, [illegible] చుఱియు [illegible]
నెక్కొని విభుడు, మొగము ప్రాఁగ వైచి
మునుకక యున్న, హాళితలంపు భావంబున
నెఱఁగి ద్వి. హరిశ్చ. ఉ 2635 పం.

3 సంలాపించు, పలుకు, వచించు

మ ఇతఁడే నైషధుండు [illegible] తో నేకాత
మొయ్యెయ్య వా, శతమన్యుప్రముఖామ
రుల్ మునుకుచున్ జర్చించి పట్టక రతోన్ . .
నైష. 3. 42.

ద్వి. మునినాథుతో మున్ను మునికినమికిని, ధన
మిచ్చువానికి దాసునిఁ గాఁగఁ, గొనిపోయి
నన్నముత్రకొ మ్మంటి ..
ద్వి. హరిశ్చ. ఉ. [illegible] పం.

ఉ చిత్రపనే [illegible] యాకోశమచి[illegible]కు విష్ణుసహ
స్రనామముల్, ముప్రతి మోము మోపి నిక్క
మున్కుచు గొంను మేను దువ్వుచున్, భద్ర
నిధానమై వెలయుపర్వతకన్య విరూరి
మంత్రిపై, వాద్రికి విష్ణుభక్తిమహిమాతిశయం
బతయంబు సీవుతన్ పాండు 1. 6.

4. ఎదుటివానికి వినఁబడకుండ నుచ్చరించు
గొణఁగు

మ. అనుకూలుండయి సంచరింప మది నయ్య
జ్ఞాతి యొకింతయ్రెక్కొని తద్భూపతి నాద
రింపదు గడుం గోపించుఁ దా నాతఁ
డిచ్చిననమాల్యాభరణంబు లొల్లదు దనుం
జేపట్ట బల్మిన్ భుజింప నియోగించిన
మున్కుచున్ గుడుచు నల్పంబైన యాహార
మున్. మార్క. 5. 127.

ద్వి మనసిజమంత్రంబు మఱవక లోన, మునికిన
ట్లందియల్ మొగి నొయ్యమొఱయ ...
రం. రా ఉ. 70 పా 14 పం.

వి. సంతాపము

ఉ. రాయిడికత్తె లైనపెనుబ్రాయిడి యత్తల
యిండ్లఁ గొట్రముల్, నేయువిలాసినుల్
మునుకు సెందఁగ ... విక్ర. 6. 73.

(మొనపు శ. ర. పా.)

మునుకొనిపోవు అ. క్రి. (మునుకొను^{1} + పోవు) ముందుకుపోవు

చం. మునుకొనిపోవ కెంతయును ముట్టక నిల్పక భావమున్ దనంబును వెలయం దగుల్పడక పొందుగ వాక్యలిభాగ మొప్పఁగా, నెనిమిది తానకంబులను నేర్పడి వర్ణము లుల్లసిల్ల నే, ద్వెనయఁగ వాచకుండు కడునింపగురీతిఁ జరింపగాఁ దగున్. హరి. ఉ 10. 282.

మునుకొ(న్కొ)ను^{1} అ. క్రి. (మును^{1} + కొను)

1 ముందుపడు, ఎదురుపడు

చ. మునుకొని యేను గాంతలను మ్రొక్కుచు నడ్డపడంగ నందఱం, గనుఁగొని ... భా. రా కిష్కిం. 119.

కం. కనుగొని మణిమందిరమున, మునుకొని కలధౌతభిత్తిముకురతలబహి, ర్జనితానుబింబనమ్ములు, వనితారత్నములు, మెలఁగువల నెఱిఁగింపన్. వసు. 2. 24.

మ. ... వచ్చె మున్కొని తాత్పర్యముతోడఁ గశ్యపుఁడు దక్షుంగాన సద్భక్తితోన్ ... కు. సం. 1. 118.

చం. వనిత యొకర్తు మున్కొని గవాక్షతలంబున నిల్తు లుండుటం, గనుఁగొనఁ జోటు లేమి నొక కార్యము పేరిట తాల నోర్తు వంచనఁ దొలఁగంగఁ బిల్చి రభసంబునఁ దత్సఖిజాలకంబుచే, కొనిహారిఁ జూచెఁ గేకిసలుగొట్టుచు బోఁటులు దాని నవ్వఁగన్. పారి. 3. 13.

2. ముందగు, తలకడచు.

చం. అనుపమ సర్వసాధనసమగ్రతతో శుభవేళ వాస్తుపూజనబలిహోమతంత్రములు సద్విధిఁ జెల్లఁగ సూత్రహస్తులై, మునుకొని కోవిదస్థపతిముఖ్యులు శిల్పము లుద్యమింపన ప్పనిఁ గనవేగిరింపుఁ గ్రియభావనకుం దగఁ బొందకుండినన్ హరి ఉ. 2 150.

సీ. అమృతంబువెల్లువ యని నిలింపాదులు మునుకొని దోసిళ్ల ముంచి గ్రోల.

గీ. ఇట్టలంబుగ వెన్నెల నిట్టవొడిచె. విక్ర. 6, 69

3. పూను, ఉద్యమించు.

కం. అనిలజభీష్ములు దమతమ, మొనలకుఁ గన్నాకు లగుచు మునుకొని వడి న్నర్జునకుంభసంభవుల ప్రాపునఁ జూపిరి విక్రమంబు భూరిబలంబున్. భార. భీష్మ. 2. 291.

సీ. మున్ను వీఁడిచ్చిన మునుకొని హోమంబు సలిపి భూతములకు బలులు నొసఁగి భా, రా. యు. 1329, భాగ. 9. 398.

4. హెచ్చరికతో నుండు, జాగరూకుఁ డై యుండు.

కం. హా మ్మింకను గోకుల, మున నుత్పాతములు దోఁచె మునుకొనవలయున్ .. భాగ. 10 పూ. 210

5. ప్రారంభించు, మొదలుపెట్టు.

కం. అని యిట్లు రంభ యూర్వశి, దను నాడిన పలుకు లెల్లఁ దప్పక యుండన్, మునుకొని చెప్పినవంతయు, విని వెడవెడ నవ్వి యమర విభుఁ డవ్వేళన్. వాల్మీ 3. 27.

ఉ. మోక్షము సర్వధర్మముల మున్కొని కన్గొను దృష్టి తానయై యక్షయ మైన యీజగము లన్నియుఁ, దాన సృజించి .. వాసిష్ఠ 2 206.

చం. అని యుచితప్రసంగమున నచ్చటఁ గొండొక సేపు నిల్చి యో మునివర యీమహాగిరిని మున్కొని పాడెదు రక్తధార యేఁ, గనుఁగొని తన్నిమిత్త మడుగం జనుదెంచి భవత్కటాక్షమున్, గని కృతకృత్యతం బొరయఁ గంటిఁ బురాకృత పుణ్యసంపదన్ భోజరా. 5 218.

న. క్రి. ముందుఁ బెట్టుకొను, పురస్కరించుకొను.

చం. ... విశ్వవేది విలసిల్లుచు నాతనిభ్రాతృపుత్రులన్, మ్మునుకొని తత్పురోహితుల మువ్వురనుం బిలిపించి యేకత, మ్మున్మున నీకార్య మంతయును

బొచ్చెము లేకెటి గించి వెచ్చెఁన్

మార్క. 8 28

కం. అని సంస్తుతించి యంతట, మునిగణములు మంకణముని మునుకొని .. భీమ 3 2.

మునుకొను¹ అ. క్రి. (మును + కొను)

1. వరుసపెట్టు.

క. తనకుఁ గలయమ్ములన్నియు, మునుకొని యేయుటయుఁ బూని మున్నున్న తెఱఁగున నచల మొప్ప నిలిచిన, ఘనుఁడు మహోక్షవృషు నాతుఁ గానఁగఁబడియెన్ హ. ఉ 3 63

(ప్రాంతప్రతిపా తెలుఁగున నచ్చమునకు అని క్రొత్తప్రతిపా.)

కం. మును తోరణమునఁ బెట్టిన, ఘనతరపరిఘంబు లీలఁ గ్రాలఁగఁ గేలం, గొని దనుజోట్టినదనుజుల, మునుకొని వడి నేలఁ గూల మోది వధించెన్. భా. రా. సుం 470

చం. ... ఘోరపరాక్రమసంపదన్ మదిం, చిరన్నృప సార్వభౌముల శచీపతిముఖ్యదిగీశవర్గమున్, మునుకొని గెల్చి పోవుచుఁ బ్రమోదము సల్పఁగ నిందు వచ్చితిన్ ... వరాహ. 4. 51.

2. అతిశయించు.

చం. మొతసె ఘనాఘనంబులు తమోనికరంబులు మచ్చరించి .... మునుకొని కారుక్రమ్ముకొని ముంచె తజాండకరండమండలిన్ ...

విప్ర. 3 53.

3. వాక్యాలంకారముగాఁ గొన్నిచోట్ల నుపయోగింపఁబడును.

సీ. క్రూరార్ధచంద్రాస్త్రకృత్తోరుబాహులై మునుకొని మురముర మూల్గువారు. ...

భా. రా. యు 1446.

మునుకోల = మునికోల వి. కొరడా. కశ

సీ. పంకరుహంబులు బండికన్నులు ...

గీ. ... కైరవములు మునుకోల ...

కు. సం. 4. 459.

ప్రమోదాంతము కావలదు

మునుకోలు. వి. (√మునుకొను¹ మునుకొనుట శ. ర.)

మునుగట్టు వి. (మును¹ + కట్టు ఉపయాత్రి. పూర్వప్రవృత్తము

సీ. మునుకట్టుసులు తాము మోపఁ ఒట్టినయింద్ర గోపంపు వెల్లికెంగులు లనఁగ ...

హ. వ. వ. 4 8.

మునుచే¹ = ముంచే స. క్రి. (√మునుఁగు. మునుఁగఁజేయు, మగ్నము గావించు. శ. ర.)

మునుచే² అ. క్రి. √మును¹ మునుకొను. ముందిడు

సీ. మును తేఁడాయెనే మోహాశ్రావాపగ్రస్తసామజపరిత్రాణమునకు .. వసు. 1 4.

మునుపడు. అ. క్రి. (మును¹ + పడు) మునుకొను, ముందగు

కం. వనజాతుఁడు మున్నరిగిన, మునుపడఁగా నతని నేనె మున్నైన ననుచున్, జని మును ముట్టని వానిన్, మును ముట్టినవాఁడు నవ్వు మొనసి నరేంద్రా. భాగ. 10 పూ. 459.

ద్వి. మనసులు చల్లనై మదమత్సరములు, మునుపడ దిగనాడి మోహంబు విడిచి ...

ద్వి. హరిశ్చ. పూ 818 పం.

ఆ .. వచ్చుచున్నవాఁడు వనజాక్షి మారాజు, మునుపడంగ నన్నుఁ బనిచె నిటకు .

రసిక. 8 28

మునుపు¹. స. క్రి. (√మునుచే²) మునుకొనఁజేయు, పొడచూపఁజేయు.

ద్వి. వలుగడఁ జొచ్చేయు నలినాస్త్రు పువ్వు, ములుకులు వెలికించి మునుపుచందమున, నట మోహనాంగిచే యంటుట వలన, విలు వెల్లి పులకింప ... ద్వి. పదమ. 4 295 పా.

మునుపు(న్పు)² వి. ఔ. (√మును) (త. మున్పు.) 1. పూర్వము, ముందు.

కం. .. కల్పసహస్రములకు మునుపట నేఁ జేసిన
యీసువ్రతము దలంపునఁ బడియె భవత్ప్రసా
దమున జగదీశా .. వరాహ. 9. 3.

గీ. అంగి సుఖమైన సంగంబు లటకు మునుపె
చాల సుఖులౌట మనకు దృష్టంబు గాదె ..
ఆము 3 34.

కం. మగవానికంటె మునుపుగ, మగువ కెడలుఁ,
బ్రాయ మండ్రు మానవతీ .. కళా 4 47

2. మొదలు, ప్రారంభము.

గీ. మునుపు మధురాన్నములు చవిగొనియె నేని,
నడుమ లవణామ్లతిక్తముల్ నంజె నేని, పిదపఁ
గటుకార్ద్రభోజనం బొదవె నేని, బలము
నారోగ్యమును జాలఁ గలిగియుండు
వి. పు 4 211

గీ. మునుపు గోసినయది యంటుకొనుచు నుండు,
ననుచు విన్నార మట్టిచోద్యములు గనవె.
విక్ర. 2. 46.

సీ. మునుపుఁగాఁ జొచ్చినవనితలు చల్లెడియుద
కంబునకుఁ జేతు లొడ్డుకొనుచు ....
కళా. 2 228.

విశే 1. తొల్లిటిది, పూర్వపుది.

కం మునుపటిభవమున నేఁ జేసిన పుణ్యము వలన
మిమ్ము సేవింపఁగఁ గంటిని ...
దశా 1 166.

ద్వి పటుతరభక్తి మున్పటియట్ల నడిచె ...
పండితా. పురా 160 పా.

2. అతిశయిల్లినది. బలవత్తరమైనది.

సీ. శుభముహూర్తంబున నిభరాజగామిని శివ
భక్తి మునుపైన శిశువుఁ గనియె ...
కాశ. 3. 27.

ద్వి. ధనధాన్యవస్తుసద్భటసమేతముగ, మునుపుగా
గడిదుర్గముల ముంచినావె...
రం. రా అయో. 138 పా. 8 పం.

3. దట్టమైనది, సాంద్రము.

ద్వి పడి మూర్ఛమునిఁగినపావనిం జూచి, యడ
రుచుఁ దలవరు లాచావువేటు, గని పోదమనుచు
నక్కడఁ జేరువందు, మునుపైన పొదలలో
ముని గుండి రంత ...
నవ 2. 105 పా. 2 పం.

మునుమాటు వి. (మూఁడు + మాటలు. మూఁడుపర్యాయములు, ముమ్మాఱు

కం అని శమనుఁడు మామూఁకకు, మునుమాటికిఁ
జెప్పెఁ గాన మురరిపుభజనం,బునకంటె నితరం
మగుసాధన మున్నదె నరకజలధి దాఁటఁగఁ
బ్రజకున్. జాహ్నవి. 3 86

మునుమాడు స. క్రి. (మునుము + ఆడు) వరుస
పెట్టు

సీ. మోహనాకృతి యేల మునుమాడి కొనియాడఁ
బుష్పచాపునివింటఁ బుట్టి రవఁగ ...
భీమ 1 88.

మునుమి(న్మి)డు. అ. క్రి. (మునుము + ఇడు)
వరుసపెట్టు

చం. .. అనలం బయి నీదగునల్క లోకమున్,
మునుమిడ కాల్పఁ జొచ్చినఁ గనుంగొని యేఁ
గృప పుట్టి చెప్పెదం, జనునె మహోగ్ర కోప
వివశత్వము నీకుఁ ద్రిలోకనాయకా.
భార. ద్రో 2. 164.

కం. పుష్కరషండములోఁ గల, పుష్కరమూల
ములు గబళములఁ గొనుచున్ స,త్పుష్కర
తలములు మున్మిడి, పుష్కరములఁ బెఱికివైచుఁ
బుష్కరమునకున్. కు. సం 1. 94.

సీ. చండగదాదండసారణోద్ధతి యొప్ప మును
మిడి దనుజుల మోది మోది ....
మార్క. 6. 94.

ద్వి. ఎమ్ములుఁ దక్క మున్మిడి తొల్చి తొల్చి,
క్రమ్మన భక్షింపఁగా లెక్కగొనక ...
పండితా. దీక్షా. 36 పా.

స. క్రి. ఎదిరించు, మార్కొను.

ద్వి. మున్ను వృత్రాసురు మునుమిడి చంపి, సన్ను

ఱపఁగ దేవసంఘంబుఁ గూడి, వెలుఁగొందు
దేవతావిభుని చందమున ...
రం. రా. బాల. 51 పా 31 పం

మునుము(న్ము). వి. 1. ఎదురు

కం. వీఁ డొకఁడు కురుబలంబున, వాఁడిమగఁ
డనఁగఁ జాలువాఁ డిల్పంగిన్, వోఁడిమి సెడి
యెను ద్రోణుల, వేఁడిమి యిట మనకు
మునుము విక్రమమునకున్.
భార విరా. 5 110.

2 పురోభాగము, ఎదుటిచోటు.

కం ద్విరదము లొఱగెడివియు నెత్తురు గ్రక్కుచుఁ
గూలెడివి గదుపులై కలయం దిగుడువడి
యెడివియు భువిఁ, బొరలెడివియునయ్యెఁ
బవనపుత్త్రుమునుమునన్.
భార. భీష్మ. 2 213.

కం. అని పలికి రామచంద్రుఁడు, వినయం బలరంగ
లేచి వెలఁదియుఁ దాసున్, మునుమున నిలిచిన
మౌనులు కనుఁదనియఁగఁ జూచి చూచి గౌరవ
మెసఁగన్. శేష 4. 132.

వ. ... మునుములన్ గనుమ లొనరించుకొనం
బంచి ... మనుచ 4 37.

3. సేనాముఖము.

వ . అట్టియెడ నాచార్యుండు గయ్యంబు
సేయుమునుమున ధృష్టద్యుమ్నుండు దొలంగిన
తెఱపిం గదియఁ బాంచాలపతి దఱిమిన నప్పు
డగ్గురుండు నవ్వుచు. భార. భీష్మ 2. 273

4 వరుస, పంక్తి

గీ బాడుదల నొండెఁ బట్టుము పాండుతనయ,
ముఖ్యు వీరు వారన నేల మునుము వట్టి,
వైరివర్గంబు నెల్లను బారిసమరి, సైన్యయుత
ముగ నద్భుతజయము గొనుము
భార. కర్ణ 2 6.

ద్వి. కదుపులఁ గదలించి కసవును నీరు, ముద మారఁ
గలిగిన పొలముకుఁ దోలి, మునుముగా మేపుచు
ముందట .... నవ. 1 39 పా 13 పం.

5 వస్తుసమూహము.

ద్వి తాంబూలగంధ మాల్యాంబరాదులు మునం
బున నొప్పించి తవయుంటఁ గలుగు, ధనధాన్య
ములు జీవితము మొదలైన, మును మంతయును
దెచ్చి ముందటఁ బెట్టి
పండితా పురా. 62 పా

6 వార్ధకము, ముదిమి

చం మునుమునఁ బుట్టె నాకు నొకముద్దుఁబట్టి
భోజరా. 4 134.

(ప్రయోగాంతరము లభింపలేదు

7 తఱచుఁదనము.

ద్వి మినుముమున్ము మునింగె ...
విష్ణు. పూ. 3 [illegible]

8 కోసెడు పైరునకు ముందున్న పైరు.

గీ మునుమునా నలరు కోయు, పయిరుకును
ముందుపైరుగాఁ బార్వతీశ ..
ఆం. భా. 3. 22

వి. తఱచు, అధికము,

కం అడిగెడువారలు మును మయి, పుడికెడువాఁ
డొకఁడు లేక పురుషాల్పతయై, పడఁతులు తఱ
చై కులములు, సెడి యన్యులు ప్రబలి జగము
శిథిలత నొందున్. హరి ఉ. 9. 41

చం అనిన త్రివిక్రముండు మొదలైనపురోహితు
లన్ గ్రహాళిపూ, జనములు సేయఁ బంచి
మృదుశాలిమయాన్నముఁ బాయసంబులన్,
మునుముగఁ బిండివంటలు సమూహముగా
నొనగూర్చి యిష్టభో, జనముల భూసురుల్
దనియ శాంతి దలంబుగఁ జేసి రక్తితోన్.
ద్వా 10 22

జ. మునుమాడు, మునుమిడు, మునుముకొను

మునుముకొను. అ. క్రి (మునుము + కొను,
వరుసపెట్టు.

గీ. హరుఁడు బెట్టుగ నవ్వి పెల్లార్చుటయును, విని
సముద్ధతోదయమున దనుజకోటి, మునుగఁ బఱ

తెంచి తాఁకిన మునుముకొని వధించి యిల
యెల్ల నెత్తుట ముంచె నతఁడు.
భార శాం. 3. 447.

కం వనముల వనములభంగిన. కొనివత్తుము కొండ
లెల్లఁ గుంభిని ప్రయ్యన్, మును ముకొని పెఱికి
తెత్తుము, వనరాశికి మిగిలె నేని వైతుము
లంకన్. భా రా యు 729

మునుముట్టు అ క్రి (మును^{1} + ముట్టు)
1 మొదలు తాఁకు, మొదలంటు.

కం మునుముట్ట నెఱిఁగి శ్రాద్ధంబునకుం గై కొనుట
మేలు భూసురునిం గై,కొని యరసి కాఁడనిన
నా, తనియుమ్మలికింబు సెఱచు ధార్మికు
నైనన్ భార. అను 3 182.

(తొలుదొల్త, ప్రప్రథమమున అని భావము)

కం. అనుటయు వారందఱు హం,సనితో నిట్లనిరి
రాజమాయమునకు మీ,జనకుఁడు దొడఁగినఁ
జాలును, మునుముట్టన వత్తు మిందు మోసము
గలదే. ఉ హరి 4. 40.

2. మూలమంటునట్లుగ, సమూలముగా.

మ. ఘన మైనట్టి తపోధనంబు నెఱయంగాఁ
బోయినన్ బోవనీ, మునుముట్టంగఁ బ్రబోధ
వాసనల పెంపు ల్మాసినన్ మాయనీ, వనితా
రత్నముఁ గూడ కెట్లును దమిన్ వారింప లే
విద్యేడన్. కళా 3 28

3 సాంతమగు, తుదదాఁకు

ద్వి మునుపు పల్కులతుదల్ మునుముట్టఁ జదువు,
జనుల దుర్గములు నిచ్చలుబాధ సేయ ..
ఆ. మ క 1. 10 పా 21 పం.

ద్వి .. అపరాత్పరుఁడు, మూఁడుకాలంబులు
మునుముట్ట నెఱిఁగి ..
ద్వి. పరమ 1 20 పా

వ. .. లలాటేక్షణ జ్వాలాజాలంబు మునుముట్ట
నిగుడించి ... భీమ. 4. 139.

మున్క(నుక)లి. వి. (√మును^{1}) ముందు.
అగ్రభాగము.

గీ. పొసఁగఁ దెలిజీబుమునుఁగుతో నెసఁగి చెలులు.
బొదవి నడిపింప మున్కలి మది వికాస, మమర
విభవంబుచే రమాభ్రమర వేణి, మెఱసి వర
లెడుతెరఁ జొర నరుగుటయును
ల. వి 5. 80

మున్నడి విణ (మున్ను + అడుగు. వృత్తినివర్ణ
వికారము) అగ్రేసరుఁడు, ముందునడచువాఁడు

ఉ సారలసత్సహస్రకరశాఖలతో నిముఁ డుగ్ర
మూర్తియై, ఘోరతమమ్ములం దొరఁగఁ గోరిన
మున్నడి యై యనూరుఁడున్, ధీరత మీర
నయ్యురులతేఁకువ మాన్చె ...
కృ శకుం 3 56.

క్రి విణ ముందుగా

ద్వి. నగరివాకిటనె మున్నడి తేరు డిగ్గి ...
రం రా అయో. 129 పా 16 పం.
(శ ర. పా)

నగరివాకిట సమున్నతి రథంబు డిగి ముద్రిపా,

మున్నరక. వి (మున్ను + అరక.) 1. తొలి
దుక్కి

గీ మున్నరక యనఁ దొలిదుక్కి పొదలు
చుండు అం భా 2 233

2. కష్టస్థితి, (ఇది యుభయయతులలోనిది
కావచ్చును).

చం సరకుగొనందు నన్నుఁ దనచాయల వాతి
నగంచె మత్సరం, దరవిభు సడ్డసేయక యితం
డని రాఘవునాలిజాలి మున్నరకకుఁ దెచ్చు
పోలిక ఘనాఘనమాలిక తత్ప్రియాసమా,
హారణజయాళి లాశలను నాఁగె సగర్జిత సింహ
నాదయై. చం. రా. 6 52.

గీ. తేరు గపఁగ మాయన్న దిగ్గె నన్న. నేయ
నేరిపె వింట నొక్కింత నాకు, నావదినె సత్య
భామ మున్నరక యైన, నిలిచి మున్నర
కాసురుఁ గెలిచెఁ గాదె. విజ వి. ప 143.

3. ధైర్యము,

కం. ఇందుండి పోఁగువాఱుం, డందఁదున్ వలల

నొడ్డుఁ [illegible] యోదాలం దుండి కావు
గప్పుడు, ముదఱఁ గేడెకులను నిలిచి మున్న
టకమెయిన. కకు 4. 71.

గీ. [illegible] గూడ [illegible], [illegible]
ము[illegible]న్నకన్న దూటీ ..
నీలా 1. 73, కుచేల 2 148.

మున్నాడి క్రి. విశే. (చూ. మున్నాడి) ముందుగా. (ఇది మున్నాడు ధాతువుక్త్వార్థకరూప మని కొందఱు. మతాన్వయమందు నుభయయతుల లోనిది.)

సీ. ప్రణవాయామను లాలసంప్రాప్తిలోఁ గొంకక ము
న్నాడి యె తెంచు మొక్కలంబు.
కావ్యా 2 41.

శా. క్రోధాసన్ [illegible] ఖమ్మృంగ వేణువముల్
మున్నాడి పెంజీకటుల్, శాసెన్.
భాగ 8 289.

ద్వి. పూని నీ వెంతయుఁ బ్రోసియుఁబోలె నాకేశు
తోడ మున్నాడి [illegible]
గౌ. హరిశ్చ. పూ 311పం.

స్రగ్ధ. [illegible] అనిర్ఘోషంబులై చెన్ వారిదురగతి
మున్నాడి [illegible] తయాత్రధ్వానంబుల్
మాసికాజీవ[illegible]ము లై వచ్చె.
పి. కుం. 3 94

మున్నాడు అ. క్రి. (మున్ను + ఆడు) ముందు పోవు

శా. భూమీశా [illegible] నీవు మృగయుల్
మున్నాడి నే [illegible] వి. శ్వామిత్రాశ్రమువాటి
కేగి .. ఘటికా. 1 158

రగడ పోవఁ [illegible] మున్నగ వోముమున్నాడకు,
మది [illegible] నన్నాడకు ...
రాజ. చ. 2. 149

వ. ... పనును విశాలవక్షుండును మున్నాడి పాల
మున్నీటిదరికిం జేరయు [illegible]వారము ...
హరి. 9. 41.

మున్నీరు వి. వై. అనా. (మును¹ + నీరు.) మొదటినీరు, సముద్రము

సీ. మున్ను జీర్ణం బయ్యె మున్నీటినీరు నాకదుపు
నందు. భార అర 3 46

కం. నడవడియను మున్నీటం, గడపం బెట్టంగ నోడ
కరణిం దగి. భార ఉద్యో 2 39.

కం. చను దెంచెఁ గలహాలోచన, ముని రుక్మిణిపేడు
కొల్పుమున్నీటిజలఁ, బున మజ్జనాదిమాధ్యం,
దినకృత్యము నాచరించి నిష్ఠాపరుఁడై ..
పారి 2 16.

దండకము మున్నీనుమే నూని మున్నీరు
సొత్తించి ..
నీలా 2 41, ఆం భా. 1 152.

మున్నీటికన్నె = లక్ష్మి

సీ. మున్నీటికన్నెయన్ పెన్నిధానంబు దూఁగు
[illegible]కు వైచినయట్టిగోలు సనగ ...
రా వి 1. 4.

మున్నీటిగరిత = సముద్రునియిల్లాలు, గంగ.

సీ. మూఁడుత్రోవలఁ బాఱి మున్నీటిగరితగాఁ
బరగు నేదేవునిపాదతటిని ..
ఉ హరి. 2 144.

మున్నీటిపట్టి = సాగరకన్యక, లక్ష్మి, సాగరపుత్త్రుఁడు, చంద్రుఁడు (శ. ర).

సీ. కన్ను నెఱమకన్ను వెన్నెలరాయఁడు నెల
తమ్మిదాయ మున్నీటిపట్టి

గీ. ... చందన మమరుచుండుఁ, గుముదమిత్త్రుని
నామధేయములు సొంబ.
సా. ని దేవ. 10.

ఇట్లె. మున్నీటిచూలు = కడలికూఁతురు, లక్ష్మీదేవి, కడలికొడుకు, చంద్రుఁడు (శ ర).

మున్నీటిమొలనూలిమగువ = సముద్రరశన. భూకాంత.

మున్నీటిమొలనూలిమగువచూలి = భూపుత్త్రి. సీత.

గీ. అట్టివాసంతవేళ రామావనీశ, మౌళి మున్నీటి

మెం నూలిమగువచూలి, జాళితోఁగూడి వన
పాళికేళి సలుప, నుల్లము జనింప గహిమించి
యొక్కనాఁడు .. ఉ రా 6 19.

మున్నీటిరాచూలి = 1 చంద్రుఁడు

సీ మున్నీటి రాచూలిముక్కఁ గెంజడలోనఁ
గ్రొవ్విరిగాఁ దాల్చుకొన్నమేటి ..
ఆ భా. 1 37

2 శ్రీ, సాగరకన్యక, లక్ష్మి

మున్నీటిరాణి = సముద్రకాంత గంగ.

వ అని యమ్మున్నీటి రాణి చెన్ను మాటికిం గొని
యాడుచు, గొంతద వ్వాగి యచ్చట.
యయా 2 47.

మున్ను = మును¹ వి. క్రి 1. ముందు, పూర్వము

ఆ అన్నరేంద్రుచేత మున్న గృహీత మై.యున్న
నాకరంబు గ్రస్ననిం', నొరున కర్హ మగునె
పరిణయ విషయమై, ధరఁ బరిగ్రహింపఁ
బరమమూర్తి భార. ఆది. 3. 168

కం. మున్ను గలగోపవర్గము, నిన్నుం గని కొలిచి
భక్తి నీపని సేయన్ ... భాం విరా. 1 288.

వ . ఏకోదకమగ్నంబు లైన బ్రహ్మాండంబుల
నారాయణుండు వరాహరూపంబున రసాతలం
బు వలన నుద్ధరించి మున్నటియట్ల నిలుపుచుండు.
వరాహ 10 178.

2. పూర్వజన్మము

సీ నే శుకకీటంబ నేఁ బుండరీకంబ నే ఖంజరీటంబ
నేను దోమ ..

గీ. నేను మానిసి మున్నంచు నేకతమున, నొం
డొరుల తోడుతను జెప్పుకొండు రుబుసుఁ,
దాక బ్రహ్మమణి పేటి ఉతువాటి సంభవిం
చిన త్ర్యగ్ర చంద్రధరులు. శ్రీను. 4 83.

3. తొలి, మొదలు.

ఆ ఇట్లు లగుటఁ జేసి యెవ్వరెసకు శోకంబుఁ
బొందఁ గ రణంబు లేదు, జీవుఁ డెల్ల భంగిఁ
జెడియెడు వాఁడుగ, దలఁచి నేని వగవ
వలదు మున్న భా. భీష్మ 1 197

మ మనువాలారు శరంబులం దొరఁగు రమ్మ్ర
దేహతోఁగూడి యయ్యావి దాడికిఁ బడి పుంగ
వగవి హైయ గకిన బ నిగ్భర హర్షంబు
నొనర్చె మున్ను రుచిసౌఖ్యబులం బిమ్మ
టన్, మఱియుం ద్రోయుచు నించె నెమ్మనమున్
మూరార్భసముచ్ఛ్రాయముల్ నైష 3 93

చం వెఱయఁగఁ బెట్టుభోజనము వేసవిఁ జందన
చర్చ మును గన్ అము 1 81

(దీని యామ్రేడితరూపము మున్మున్న, మును
మున్న మున్ను మున్ను)

కం. విప్పి చరకుండు జనులకు, చెప్పుట మును
మున్న వలయు తెలఁగానికిన్ ..
భాం విరా 4 248
మ. క. 1, 12 పా 7 పం

చం. నరుఁడని లెక్క సేయఁడు మనంబున శాత్రవు
నమ్మహాత్ముచే, య[illegible]ణముఁ బెక్కుచోట్లఁ
గనియున్ మననాయకుఁ డేమిచెప్ప నిద్ధుం
మునుమున్నుగాఁ దేరి తోడుగ నిన్నెటులైనఁ
దేర యిట్లరిగృత భీష్మహాని వనయంబును
దుర్బలుఁ డయ్యె న్ కటా రాఘవ 4 193

(రామాయణార్థమున)

విణ 1. తొలుతటిది, తొలిజన్మము నందలిది

ఉ మున్నిటికంటికంటెఁ గడుమోహనమై యున
నున్న వచ్చెవన్ కా 3 116.

సీ మొత్తునాతని జూచి మున్నిటి దుష్కృతములు
పోయె ననుచును నలిపరాయు
ప్రబోధ 4 27.

ద్వి మున్నిటి ఘోరాఘముల పెరుఁ ద్రెవ్వ,
నన్నిటిఁ దనకృప యనుర్తిఁ దెలఁగి
ద్వి పరమ 3 [illegible] పా.

3. ముందువాఁడు, అగ్రేసరుఁడు, ముందున్నది.

ఉ పాండునృపాలనందనులు పాపని మున్నుగ
నేచి యప్డు భీష్ముడు గడకమై నడుమ

చోటికి జొచ్చెటు గాఁగ్రుంచె.
భాం. భీష్మ 1 234

చ. అపుడు మున్నడ విస్మయవారిరాశిలో, మునిఁ
గి నిజపుత్రసోదరుఁడు మున్నుగ సేన నృపాల
పుంగవా . హరి ఉ 3 84

మ. వచ్చెని, ప్పలపు నగ్నవఁ బోలుమున్నూఱుగు
మున్ డా జేసి యుల్లాసి యై ..
పాండు 3 160

జ మున్నడి, మున్నూఱి, మున్నాఁడి, మున్నాడు
మున్నెఱి

మున్నూర్వురు స (మూఁడు + నూర్వురు) మూఁడువందలమంది, త్రిశతసంఖ్యాకులు

వ బిద్దసాని మున్నూ(ర్వు)రి వశమున నా
చంద్రతారకముగ నిచ్చె
ద కా గ 4 989

వ . దీని మున్నూ(ర్వు)రుసానులు మున్నూ
(ర్వు)రు (య)య్యనుల మాలను బ్రతిపాలిం
పఁగలవారు . ద శా 6 101

మున్నూరు స ఔ. (మూఁడు + నూఱులు) మూఁడువందలు, త్రిశతి

గీ పదునూఱురథముల నేఘమూపె, నకులు,
డప్పుడు మున్నూటినామ మడఁచె, నతని
యనుజుండు .. భాం. విరా 3 213

సీ ఇన్నూఱు మున్నూఱు నేనూఱు గన్నులు
గలవేలుపవ్వానిఁ గన్నతండ్రి ..
నైష 6 71

సీ మున్నూఱు జవనాశ్వములును గప్పంబుఁగాఁ
బాం(డ్య)భూపాలుండు పంపె నీకు ...
ద్వా 11. 122.

మున్నూలు వి ఔ (మూఁడు + నూలులు) మూఁడునూలులు గలది, మూఁడుపోఁగులు చేర్చి నేసినది

మ ముసువై పేర్చుకడానిపన్నియజరీ మున్నూలు
వృష్టంగు బంగరు పల్లంబు ...
రంగా 2 210.

సీ పాలపొందను గ్రసూత్రి మున్నూలనగను
ముప్పేటయనఁగను ముప్పిరియన
ఆ శా 2 294

మున్నెఱిక. వి (మున్ను + ఎఱుక ప్రత్తిని పద్యవికారము) పూర్వానురాగము, పూర్వానురాగమువలనఁ గలిగిన సంతానము

క. నిన్నే మియనఁగఁ గల మీ, మున్నెఱికలు
వినుట లేదు మున్నెచ్చోటన్ .
నీలా, 2 101

గీ ఎన్నవారెల్ల నగఁదముఁ గన్నవారి, మిన్న
కెఁ యుఁ బోనాడి యెన్నరాని, మున్నెఱి
కల మెలంగుట చన్నె యెదుఁ, జిన్ని
పాయంపుముద్దురాకన్నియలకు ? సిం. 67.

మున్మన్మకుఱ్ఱ వి (మును^{1} + మనుమఁడు + కుఱ్ఱ) చిన్నవయసువాఁడైన మునిమనుమఁడు.

గీ అఖిల కల్యాణగుణశీల యాసతీ, వైభవే
శేషుఁడుగా నెల్లచుట్టములకు, భర్తతోఁ గూడ
ముత్తాటిపఁడుఁ దినియె, నెత్తె మున్మనమకుఱ్ఱల
నెందఱేని. పాండు 4 267

మున్మాపు వి (మును + మాపు) మునిమాపు, సాయంసంధ్య

దండకము. . ఆనీవె మున్మాపు కంబంబునం
బుట్టి గుబ్బెల్లఁ బోరక్కనుం బట్టి యుట్టట్టుఁ
గాఁ గొట్టి ప్రహ్లాదు నాహ్లాదదృష్టిన్ నిరీక్షింపవే.
శేష. 4. 152.

మున్నెనుకలు వి. (మును1 + వెనుక) పూర్వాపరములు, గతకాలమును వచ్చుకాలమును.

కం తనసొమ్ము కాదె మాకల, ధన మెల్లను నేఁట
నేమి తా మది నిఁక మున్వెనుకలకు మమ్ము
నెట్లున్, మునుపుండాఁ గాక మాకు మఱియుం
గలదే. విప్ర. 4. 74.

ముప్పండ్రు స ఔ. (√మూఁడు ముప్పదికి మహన్మహత్వ్యర్థకరూపము.) ముప్పదిమంది, ముప్పదుగురు

సీ. .. బ్రహ్మవిదుల, వెలయంగ నల్లిండ్ల నిలిపి

ప్రత్యేకంబ ముప్పండ్రు దాసుల నొప్ప నిచ్చి.
భార. సభా 2. 121

వ , నానాదేశియాగతులైన తపసులు బ్రాహ్మ
ణులునుంగా ముప్పణ్డ్రికులం బేరొక్కనికం పదివిన్నూది-
యైనడుగ్గుగ్రాసకు . . ద శా 4 1248

ముప్పటి(ల్లు)లు. అ క్రి. క్రాఁగి కొంచెము చల్లారు, కవోష్ణమగు

సీ. క్రమముగ దాదు లక్కడను ముప్పటిలినజల
కంబు దేర్చి యా చెలువసుతుని, కొనరఁగాఁ
గటుకయును జుక్కబొట్టును బాటించి—
ద్వా 3 42

ముప్పదా(దియా)ఱుగు(గ్గు)రు న. (ముప్పది + ఆఱుగురు) ముప్పదియాఱుమంది, షట్త్రింశత్సంఖ్యాకులు

సీ ఉరులీల ముప్పదార్గురు తుషితులతోడ నెన
మండ్రు వసువులు నెనసి కొలువ .
ఉ రా. 4. 289.

ముప్పది న. ఔ (మూడు + పదులు) మూడు పదులు,

ఉ తొయ్యలి వీరె వేలువులు తూర్పున ముప్పది
మూఁడుకోటులు ., నైష. 5. 21.

కం. ఎప్పుడు హాఁగని రమరులు, ముప్పదియును
మూఁడుకోట్లు ... ఉము. 4.12.

వ .. కుఱుటూరి దక్షనామున చెఱువు దక్ష
నాతాన ముప్పదిపుట్లు విత్తుపట్టు ...
ద శా. 4. 1015

మ . కరిరారాజచ్ఛరాసంబు ముప్పది వాల్తా
షలఁ గ్రమ్మంచి ...
ఉ రా 4 302., అం భా 2 168.

ముప్పదిరెంటిగుంపు. వి (ముప్పదిరెండు + గుంపు) ముప్పదిరెండుచుక్కలుగల నక్షత్రము రేవతీనక్షత్రము (శ..ర.)

ముప్పదివా(పా)ట. వి. (ముప్పది + పాటలు) మూఁడుపదుల సంఖ్యగల పాటలు.

ద్వి. అందు ముప్పదివాట నారంగనిలయు, వంది
తామరునిఁ గైవారంబు సేయు .
ద్వి. పరమ. 3. 231 పా

ముప్పర్వునేల. వి (√ మూఁడు.) మూఁడు కోసుల దూరము

సీ, ఇరుపర్వునేల ముప్పర్వునేల, యనినఁ
గ్రోశద్వయత్రయాఖ్యలు చెలఁగు . .
అం భా. 2 9

ముప్పాతిక వి (మూఁడు + పాతికలు) ఒక వస్తువునందలి నాలుగు భాగములలో మూఁడు భాగములు మూఁడు పాతికలు.

గీ . నాదోనవణము, వఱలు ముప్పాతిక
యనంగ . ఆం భా. 2 272.

కం. ఒప్పునది వెన్న వెదురక, పుప్పము వన్నియకుఁ
దెచ్చు భువి నిదియన్నన్, ముప్పాతికరంగం
బున, నొప్పు మహోర్మి మతిశుభోన్నతి నిచ్చున్.
రత్న 54.

ముప్పావు వి. (మూఁడు + పావులు) ఒక వస్తువు నందలి నాలుగువంతులలో మూఁడు వంతులు, మూఁడుపావులు (శ. ర . వా.)

ముప్పావులా. వి. (మూఁడు + పావులాలు) ఒకరూపాయలో నాలుగువంతులలో మూఁడు వంతులు, మూఁడుపావులాలు (శ. ర.)

ముప్పిడి వి (మూఁడు + పిడులు) బాఁకు, కటారి

సీ మృదుపదాంబుజములు మెఱుఁగుటందెలు
బైఁడిదుప్పటియును మొలముప్పిడియును .
కళా. 2. 123,

వం సేవులు వెట్టఁ గోల్పులికిఁ జేయిడి ముప్పి
గుప్పుకౌంగ్యవం, తులఁగని ...
విరాహ 4 86., పారిశ్చ 2. 8.

విశ. దీర్ఘము, పెద్దది,

ద్వి. మొగపులమొలనూలు ముత్యాలకుచ్చు, విఱిసి
చూపట్టుముప్పిడికటారంబు .
ద్వి పరను 2 91 పా.

ద్వి విన్నాణమైనముప్పిడిహడపంబు, కన్నుల కల్గి
యొక్కతె దాల్చి యొప్ప ..
ద్వి పరమ 3 19 పు

ముప్పిర. వి (మూఁడు + పిరిలు) మూఁడు పిరలు, కానిలో మూఁడువంతులు. (శ ం.)

ముప్పిరి వి (మూఁడు + పిరులు) ముప్పేట, త్రిసూత్రి

ద్వి ముడి విస్తరిల్లె భూసుతకుఁ జిట్టుములు, బెడి
దంబుగాఁగ ముప్పిరిఁ జేనినట్టు, నాఁచు నీల
చ్ఛాయ నమరె ...
రం రా. ఉ. 118 పు 17 పం

మ .. ఆశ్చర్యకౌ, తుకవిభ్రాంతులు ముప్పిరిం
బెనఁగఁ జేతోవాతజాతంబునన్
పె. శకుం 7. 116, ఆం. భా 3 295.

విశే. మూఁడుపేఁటలు గలది, మూఁడుపిరులు
గలది

ఉ. ... ఏను మనంబున నద్భుతంబుతో, ముప్పిరి
యైన కౌతుకము మోదము నెక్కొన నాకు
సత్కృపం, జెప్పెదుఁ గాక యెట్లునని చేరతి...
భార. అను. 1. 376.

గీ. తళుకు బంగరు ముప్పిరి తగటువోలె, నున్న
యది మేను ... వాల్మీకి 3 119.

ముప్పిరిగొను = ముప్పురిగొను అ త్రి (ముప్పిరి + కొను) 1. మూఁడు పిరులుగాఁ బెనఁగొను

కం ఆదరము సంభ్రమంబును, మోహంబును దన
మనమున ముప్పిరిగొన నా, భూదయితుఁడు
వివిధప్రియ, వాదంబుల గారవించె వాని
నెల్లన్. పిరా 1 20

కం. తనపాలి మృత్యుదేవత. యనుకోలదు వచ్చి
యిట్టు లున్నమహాత్ముం, గని దైత్యేంద్రుఁడు
విస్మయమును భయమును గౌతుకంబు ముప్పిరి
గొనఁగన్. హరి. ఉ. 9. 200, నైష. 1. 76.

2. పెనఁగొను, చుట్టుకొను.

కం అనవుడు జనపతి నెమ్మన, మునవచ్చెరుపాటు
ముదము ముప్పిరిగొనఁగా ..
నిర్వ. 10. 140.

కం. ఎప్పుడు నీసందేహము, ముప్పిరిగొను నాదు
చిత్తమున నిది దెలియం, జెప్పు మన . .
వరాహ 11. 4

కం అప్పుడు మునివరులందఱు, నప్పాపాత్ముని
వలన నవమానితులై, కప్పినకోపాగ్నిశిఖల్,
ముప్పిరిగొనఁ గలుషవాక్యములు దమలోనన్
వి పు. 2. 118, కాశీ 4. 101,

3 అతిశయించు

కం. అప్పుడు మదిసానందము, ముప్పిరిగొన నమక
చమకముఖమంత్రంబుల్, చెప్పుచు మ్రొ
క్కుడు భూవర, నప్పరమేశ్వరుఁడు వరము
లడుగు మటన్నన్. వరాహ. 9 69

ద్వి అప్పుడు విజయుఁడై యయ్యింద్రజిత్తు.
ముప్పిరిగొను ముదంబునఁ దన్నుఁగొలుచు,
వారును దానును వడి లంక కరిగి, యారావ
ణునిఁ గాంచి యప్పు డిట్లనిరి.
రం. రా యు. 361 పు. 15 పం,
వసు. 6. 93.

ముప్పిరిగొల్పు స. త్రి (√ముప్పిరిగొను) మూఁడుపిరులు గలుగునట్లుచేయు. త్రిగుణితము చేయు.

ద్వి దివ్యాంబరావలును, పేని ముప్పిరి గొల్పి
పేఁగనేతిలో నుంచి యాయగ్నిలో దరి
కొల్ప .. బస. పు. 7. 319 పం.

ముప్పు. వి (క తు ముప్పు. త మ. మూప్పు) 1. ముదిమి, వార్ధకము

గీ ముప్పునకు నోమదయ్యెనె ముగ్ధ యీయ,
శోద నందగోపునకుగ్రశోకజలధి, యీఁదఁ
గోలఁది గాఁ దయ్యెనె యిట్టిదైన. యడరు
వెట్టెనె పెన్నిధియనుఁగుబిడ్డ.
హరి. పూ, 7 4.

గీ ముదిసి ముప్పునఁ బెండ్లికై మొగమువేల్పు.

తగవు గాదని రాఁ దయ్యో దాశవేల్పు.
నైష. 4. 129

ఆ శిరము నొవ్వఁ దొడఁగెఁ జెవరె మనం బంతఁ,
గడిఁది యైన ముప్పుకాలమునకు
భాగ 6 61

సీ .. ముదిమి ముప్పునఁ దగు ముసలితనము
ఆం భా 2. 118.

2 హాని, చేటు , ఆపద

కం. చనువాని చేయుకార్యంబున కడ్డము సొచ్చి
నేరుపున మెలఁగుచుఁ దా, నును బయిఁ బూసి
కొనుటఁ దన, మును మెఱఁగిన మెలఁకువకును
ముప్పగుఁ బిదపన్. భాస విరా. 1 125.

ఆ తప్పఁ జూడఁ దగునె ముప్పున కయ్యెద,
వనుచు నాదికాలమునన నమ్మి, నిన్ను నింట
నిలిపి నే నీకు నాబిడ్డఁ, బెండ్లిచేసినాఁడఁ బెద్ద
వాఁడ రామా. 7 119

గీ. ముదిసి పెండ్లాడఁ జూచిన ముప్పు గల్గు ...
రామ. శ. 50

ముప్పుత్రిప్పులు = శ్రమలును, చిక్కులును.

సీ. ముప్పుత్రిప్పులులేక ముప్పదిమూడుకోటులు
సుధాంధసులు నీవలన బ్రతుక . .
వరాహ 7 26.

(వ్యవ) అతఁడు నన్ను ముప్పుత్రిప్పులఁ బెట్టి
మూఁడుచెఱువులనీళ్లు త్రాగించినాఁడు

ముప్పుడు వి ఓషధివిశేషము, ఒకజాతిచిన్న మొక్క

సీ కుప్పి సూర్యక్రాంత ముప్పుడు నరిపండు
గాడిదగడపరి చెన్నకొమర .
హంస 4 10

ముప్పురి = ముప్పిరి వి. (మూఁడు+పురులు తు ముప్పురి మూఁడు మెలికలు)
(చూ, ముప్పురిగొను)

విశ మూఁడుపేటలు గలది, త్రిసూత్రము

మ. అరవిందంబులరీతిఁ జెన్నలరు నీహస్తంబులె
ట్లోర్చె ముప్పురిగాఁ బెన్చినకాలపాశములకున్
ముగ్ధాంగనాగావళి, వ్యసనోత్కర్షములైన
నిస్త్రుతియుగం బత్యుద్ధతోర్వీపతిఁ, కరవాదా
ర్పితి కెట్లు దాశె మదనాకారా మనో
నాయకా బిల్హ 3 73

ముప్పురిగొను = ముప్పిరిగొను ● క్రి (ముప్పురి + కొను) మూఁడు మెలికలు కలదగు

వ చెప్పరానివేడుక ముప్పురిగొన విచ్చలవిడి
డాఁగి మ్రుచ్చులాడునెడ . .
చంద్రి 2. 18.

ముప్పుపటాలు వి (గ్రా మూఁడు + పురుడు + అలు) పురుటి మూఁడవనాఁటిబాలింతరాలు

సీ చాగింపి రంచితోత్సవము ముప్పురుటాలి
వైభవంబు తృతీయవాసరమున
పి శకుం 4 62

ముప్పూట వి (మూఁడు + పూఁటలు,) మూఁడు పూఁటలు,

శా ఆ రాజున్ దేవియు మంత్రపూతముగ
హోరాంపుఁ బూగుత్తులన్, బూజల్ సేయుదు
రచ్చలం జెలఁగి ముప్పూఁటం బురారాతి
కిన్ రాజ చ. 1 74.

ద్వి ముప్పూఁట నోగిరంబులుఁ బదార్థములుఁ
దప్పక కావళ్ల నెప్పుడుఁ బంపు ..
బస. పు 2. 186 పం

ముప్పెట్టు వి. (మూఁడు + పెట్టులు.) మూఁడు చుట్లు (చూ, ముప్పెట్టు వెట్టు)

ముప్పెట్టువెట్టు అ క్రి. స క్రి (ముప్పెట్టు + పెట్టు, మూఁడుచుట్లు తిరుగు.

మ విని వేగంబునఁ బాఱుతెంచి యమునావేగం
బునన్ . ., మునిఁగెన్ వెంట హలాయుధుండు
దలుమన్ మోహాంధకారంబులోఁ మునిఁగెన్
దజ్జల మెల్లఁ దల్లడపడన్ ముప్పెట్టు వట్టన్
పడిన్ ఉ. హరి 4 298.

మ భవదన్వేషణ తత్పరత్వమున భూభాగంబు
ముప్పెట్టు వెట్టి ... దశకు. 7 3.

ద్వి వెనువెంట మును పొంచికొని యున్నవిప్రులను
నెఱింగియు నెఱుంగని యట్లు గూడ, నప్పాట
నూరెల్ల ముప్పేట్లువెట్టు, చొప్పేగు పడ
యుండు .. పండితా దీక్షా 4, పా

ముప్పేటం¹ విశే. (మూఁడు + పేఁటలు²) మూఁడుపేఁటలు గలది

సీ. ముప్పేఁటఁ బెనఁగొన్నముంజిఁ బచ్చనిగోఁచి
వెలిపట్టు పంచయు మొలఁ దనర్ప
దశా 5 81

సీ ముప్పేఁట ముంజితో మొనయు మేఖలరేఖ
ధరియించి వలయభూధరము వెలయు
సమీ: 2, 12

వి. త్రిసూత్రి ఆం భా 2 295.

ముప్పేట². విశే కొ తపలకు ముదిరినది. కొబ్బెరకాయ)

(వ్యవ) ఈ కొబ్బెరకాయ తినకను ముప్పేఁట
గానే యున్నవి

ముప్పేఁటలాడు అ క్రి (ముప్పేట¹ + ఆడు) సంతోషముచే నుప్పొంగు

వ . అభీష్టప్రాప్తి రూపప్రీతిసముచ్చయం
బునకు ముప్పేఁటలాడుచు నొక్క సుము
హూర్తదినంబున . మృ వి 3 19

ముప్పొంగు అ క్రి. (మూఁడు + పొంగు) ఉప్పొంగు, మూఁడుపొంగులు పొంగు

ద్వి మునుపటివలె మేను ముప్పొంగుచున్న. మునిపతి
చూచి సమ్మోదంబుఁ బొంది
ద్వి శ పా. 3, 249 సం

ముప్పొత్తులు వి. బ (మూఁడు + పొత్తులు) త్రిరావృత్తమగుసంబంధము, మూఁడుకలయికలు, (అశ్రద్ధ. అని శ. ర.)

ముప్పోకలాఁడు. విశే. ముప్పోకల + వాఁడు) త్రిగుణాత్మకుఁడు, (భగవంతుఁడు.), మూఁడు త్రోవలు త్రొక్కినవాఁడు

కం. జారుఁడు జన్మావధియును, చోరుఁడు ముప్పోక
లాఁడు మనుహితపూజా, చారక్రియలకు
నర్హుఁడె, వాని యితఁ డనుచు నశుభవాక్య
స్ఫూర్తిన్ భాగ 10 ఉ 781

(అనియమప్రవర్తకుఁ డని భావము)

ముప్పోకలు. వి. (మూఁడు + పోకలు) పెక్కుత్రోవలు.

సీ ఈనడవడి యని యెట్లు వక్కాణింతుఁ బూని
ముప్పోకలఁ బోవనేర్తు . భాగ 8. 552

ముప్రొద్దు వి (మూఁడు + ప్రొద్దులు) మూఁడు పూఁటలు

మ. మృదుమృష్టాన్నము లీశ్వరార్పణమున నెమ్మిన్
వారు ముప్రొద్దుఁ గొన్నిదినంబుల్ భుజి
యించిరి వైష 6 142.

ద్వి ముప్రొద్దు ప్రాణలింగప్రసాదంబు, సుప్ర
సన్నత జంగమప్రసాదంబు ..
బ. స పు. 5 609 పం

ముప్రోళ్లు వి. బ. (మూఁడు + ప్రోలులు) త్రిపురములు

ద్వి. ముక్కంటిచిచ్చున ముప్రోళ్లు నేర్చి
మిక్కుటం బగుటఁ దొమ్మిదియవలీల ..
పండితా వాద. 225 పా.

ముబ్బడి = ముమ్మడి విశే. (మూఁడు + బడులు) మూఁడురెట్లు గలది, త్రిగుణితము
(చూ. ముబ్బడించు)

ముబ్బడించు = ముమ్మడించు. అ. క్రి. (√ముబ్బడి, మూఁడురెట్లు కలదియగు)

ముబ్బాములు వి బ (మూఁడు + బాములు) పెక్కుకష్టములు

మ మునుబృందారకదానవోరగముఖుల్ ముబ్బా
ముఁ బడ్డవా రని నాచే నని యుండు
దోరకుటిలవ్యాపార ...
భా. రా యు. 820.

ముముక్ష. సం వి. అ. స్త్రీ. 1. మోక్షేచ్ఛ. ముక్తినిఁ గోరుట. 2. విడువ నిశ్చయించుట.

ముముక్షువు. సం విణ (ఉ) 1. విడువ నిచ్ఛ గలవాఁడు విడిచిపెట్ట నిచ్ఛ గలవాఁడు. 2 సంసారసంఘము విడువ నిచ్ఛ గలవాఁడు ముక్తికై ఇచ్ఛ గలవాఁడు.

ముముచానము సం వి అ పుం. మేఘము మబ్బు.

ముముషిషువు సం.విణ (ఉ) దొంగిలింప నిచ్ఛ గలవాఁడు.

ముమూర్ష సం వి అ స్త్రీ. చావనిచ్ఛ, మరణము పొందఁ గోరిక

ముమూర్షువు సం విణ (ఉ.) చావనిచ్ఛ గలవాఁడు

ముమ్మడి = **ముప్పడి.** విణ (మూడు + ముడుఁగులు^{4}) మూఁడురెట్లు గలది త్రిగుణితము

కం. ఇమ్మడి మనుమని తమ్ముఁడు, ముమ్మడి దాన
మునఁ గర్ణుముమ్మడి నా శౌర్యమ్మున సుర
పతి సుతునకు, ముమ్మడి నా వినుతికెక్కె
ముల్లోకములన్. దశకు 1 78.

చం. .. ఉగ్గడు వగుధీంతన్ సురవరప్రవరుం డనఁ
గ్రోధమాంబము, మన్మఁడు బెడఁ గొందె రూప
మహిమ నమ్మరుముమ్మడి యై జగంబునన్
భోజరా 1 33

కం. విశ్వప్రియులఁ గుమారుల, శాశ్వతులను నల్గు
రన్ ప్రసన్నులఁ గని య,య్యీశ్వరునికంటె
ముమ్మడి, యైశ్వర్యము గాంచి దశరథాధిపుఁ
డలరెన్ రామా 3 122.

వి మూఁడురెట్టులు, త్రిగుణము.

(చూ. ముమ్మడిగొను)

ముమ్మడించు = **ముప్పడించు** అ క్రి (√ముమ్మడి) ముమ్మడిగొను (ముమ్మడియగు శ. ర.)

ముమ్మడిగొను. అ. క్రి. (ముమ్మడి + కొను) మూఁడురెట్టులు కలది యగు, మూఁడుముడుఁగులు కలది యగు

ద్వి. రమ్మ నీవిటకుఁ బుత్త్రస్నేహ మాత్మఁ
ముమ్మడిగొన దదేమో కాని నీకు ...
నవ 1 26 పా 10 పం.

ముమ్మడుఁగు వి (మూఁడు + మడుగులు) మూఁడురెట్లు

సీ తత్ప్రతన మూఁట, గుణిత మైనఁ జము
వగున్ మఱి దానిముమ్మడుఁ గసికిని మాఖ్య
నొనరు .. భార ఆది. 1 80

ముమ్మనుమఁడు. వి (మును^{1} + మనుమఁడు) మునిమనుమఁడు.

సీ నిడుదపెన్నిఱిగుంపు జడగట్ట సగరుముమ్మను
మండు తపము గైకొనినచోటు .
మనుచ 2. 9

ముమ్మనుమరాలు వి (మును^{1} + మనుమరాలు) మునిమనుమరాలు (శ ర.).

ముమ్మరము విణ (త. ముమ్మరం) అధికము, మిక్కుటము, తీవ్రము.

సీ చిలుకు రాగరసంబు చిత్తడిచే ముమ్మరముగాఁ
బులకాంకురములు మొలవ ..
వరాహ 3. 10.

ఉ నిద్దుర వోవుచున్న యెడ నిశ్చయమైనవిధంబు
దోఁపన, నొన్నద్దిక్కఁ జేరి కూడి సుఖ మొందఁగఁ
జేసి భ్రమించినట్టియా, ముద్దులు గుల్కు జవ్వ
నపు ముమ్మరపుం నెఱజాణ యెవ్వఁడో
అని. 2 67

సీ మాపు కండూతి ముమ్మరమైనఁ గట్ట దుద్వా
సించి వేఱొక్కవల్కలంబు ...
పి శకుం 4. 121

ఉ .. నన్ను నీ, కొమ్మలు నమ్మినారు మరు
కోలల నుగ్గము చేసి పోవఁగా, ముమ్మరమైన
తాపమున బ్రమొగ్గెదరో
భాగ 10 పూ. 1214.

గీ, ముమ్మరమ్ముగ వన్నెఁచ మోడి దగునె,
చేమ జాలించు పరిపూర్ణ చంద్రవదన ...
ప్రబంధ. 7.6.

వి సాంద్రత, చిక్కన, ఉఱుచు.

వ మవ్వంపుదుప్పటంబుం దెరలముసుఁగు లనం గ్రమ్మపూదుమ్ములముమ్మరంబులం గొమ్మలం గానక .. యయా 4 18

చూ ముమ్మరించు

ముమ్మరించు అ క్రి (√ముమ్మరము) అతిశయించు.

సీ ఘనవేణివేణిశృంగారం మారసినంత మోహాంధకారంబు ముమ్మరించె .... శశాం 4 53

గీ మోదభయభక్తు లాత్మలో ముమ్మరింప, వదనాలిఁగనాదుల వారిఁ గూర్చి, చిలుకయానందరసములు చిలుకఁ బలికె ...
తపతీ 3 24.

ముమ్మఱు = ముమ్మాఱు. వి (మూఁడు + మాఱులు) మూఁడు పర్యాయములు.

గీ ధాన్యముష్టి గులా మెత్తి దాన నిత్య, మేకతంబునఁ దా స్వయంపాక మాచరించి సాపాటు సేయుదు నంచు నతని, మొఱఁగి తనయింటి కేఁగి ముమ్మఱు భుజించు. వైజ 2 122.

ముమ్మాఱు = ముమ్మఱు వి. (మూఁడు + మాఱులు) మూఁడుపర్యాయములు, మూఁడు తడవలు,

మ వినుమంభోజభవుండు మున్ను మదిలో వేదంబు ముమ్మాఱు నెమ్మనమునందుం దలపోసె ..
భాగ 2. 35.

కం అమ్మదనాగేంద్రంబును, గుమ్మరసారెగతిఁ జుట్టుకొని పడి దిరుగన్, ముమ్మాఱె యనుచుఁ జూపఱు, ముమ్మాఱుం బొగడి రొక్కమొగి నవ్వేళన్, శశాం. 5. 29.

ద్వి కిసరు దాఁకక యుండఁ గించిత్తు నొసల, మసిబొట్టుఁ బెట్టి ముమ్మాఱు దూపొడువ.
ప్రభు 2 43 పొ. 24 పం

ముమ్మాఱె అవ్య ఆశ్చర్యప్రశంసాదులను దెలుపును

కం. అమ్మదనాగేంద్రంబును, గుమ్మరసారెగతిఁ జుట్టుకొనివడి దిరుగన్, ముమ్మాఱె యనుచుఁ జూపఱు, ముమ్మాఱుం బొగడి రొక్క మొగి నవ్వేళన్ శశాం 5 29

ముమ్మాసములు ని. వి బ (మూఁడు + మాసములు) మూఁడునెలలు

కం. ఘనరహిత మైనమెఱుపు జముని దెసఁ గను వాఁడు ద్రెళ్లు ముమ్మాసములన్ ...
జై. భా, 8 99.

ముమ్మూఁడు స (మూఁడు + మూఁడులు) మూఁడుమూళ్లు, తొమ్మిది, త్రిరావృత్త మైన త్రిసంఖ్య

ఆ. మూఁడు మస్తకములు ముమ్మూఁడు గన్నులు, మూఁడు కాళ్లు రెండు మూఁడుకేల్లు, గల మహాజ్వరంబు ప్రళయాగ్ని యనుబోలె, నెదురుపడి రొ నార్పు లెలుఁగుతోడ.
హరి ఉ 8. 105.

ఉ. వాఁడిమితోడ వెండియు నవారణ నెంతయు నాగ్రహించి ముమ్మూఁడు శరంబు లేయ...
జై భా 5 19.

ముమ్మూల విశే. (మూఁడు + మూల) మూఁడుకోణములు గలది.

సీ. ముడివడ్డబొమలను ముమ్మూలముక్కులు ...
ఉ. హరి. 2. 122,

ద్వి పన్నినదైన్య మేర్పడఁగఁ బల్కుచును, మున్నుగా మొల నున్న ముమ్మూలకావి పిన్నలి పడ మెడం బెనచి తగిల్చి ...
ద్వి. పరమ. 4. 321 పొ.

ముమ్మూలఱా వి (ముమ్మూలఱా) మూఁడు మూలలు గలరత్నము.

సీ. నిలువుటద్దములతోఁ దళతళ న్వెలిఁగ్రమ్ము
ముమ్మూలఱా మొత్తముల నెసంగు, బలు
గోడలన్ . ఉ రా 6 127

ముమ్మొంగి వి. ద్వీపవిశేషము, ఒకానొకదీవి.

కం. ఈళయు ముమ్మొంగియు బంగాళము పైగోవ
మొదలుగాఁ బోదవెడుద్వీపాళిఁ గలసరకు
లాతని,కొలున దిగు మాట నిజము గలవాఁ
డగుటన్ శుక 3 8

ముమ్మొన విశే (మూఁడు+మొనలు) మూఁడు మొనలు కలది.

ద్వి ముమ్మొనల్ గాఁడె యొమ్మనఁ జిత్ర
మనగ, ముమ్మొనవుండు యొమ్మనఁ
బట్టె ... పండితా మహిమ 259 పా.

వి 1 మూఁడుమొనలు ...
పండితా. మహి 259. పా.

2. మల్లవిద్యావిశేషము.

వ. ... లోమొన వెలిమొన యుసిమొన ముమ్మొన
చతురమొన పుణ్యమొన పాపమొన చాట
డుగుమొన దాటడగుమొన కదలుమొన అర
మీటుమొన నెఱమీటుమొన సరితాళంపుమొన
యాఁదగాఁ గలపదిరెండుమొనల నాఱితేఱి
హంస. 1. 206.

ముమ్మొనకైదువు = మూఁడుకొనలుగల యాయుధము, త్రిశూలము

చం. మధుఁడను సమ్మతించి స్మరమర్దిఁ గ్రమ్మఱ
మ్రొక్కి పత్కలంబు ధరఁ గలంత
కాలమును ముమ్మొనకైదువు నిల్పవే దయా,
నిధి గాన.. ఉ. రా. 7 58.

ఇట్లే. ముమ్మొనవాలు

సీ . కేలి ముమ్మొనవాలు గీలుకొలిపి . .
నీలా 1 13.

కోటము ఇలపై లవణాసురుఁ డిట్లొలుగన్,
గలకాలము వానియగారమునన్, వల
నొప్పెడు ముమ్మొనవాల్ శివుచే, నలువొం
దెడుశూలమునన్ గలసెన్ ..
ఉ రా 7 143.

ముమ్మొనవాలుదాల్పు (పు) = త్రిశూలధరుఁడు, శివుఁడు.

గీ తోలుదాలుపు ముమ్మొనవాలుదాల్పు నాఁగ
భవదాఖ్య లొప్పు నంధకవిజిత ..
అం నం దేవ. 6

ముమ్మోటు. విశే. (ముసు¹ + మోటు) మూర్ఖులలో మొదటివాఁడు, మూర్ఖాగ్రేసరుఁడు

ద్వి గడుసు తుటరి జోగి గ్రక్కివముడుసు, ముడి
దిన్నదక్క ముమ్మోటు పిసాళి ..
ద్వి హరిశ్చ ఉ 650 పం.

ముయ్యంచే వి (మూఁడు + అంచులు.) 1 వస్త్రవిశేషము

సీ బొమ్మంచు ముయ్యంచు పొప్పళి వోం
బట్టు ... ... మొదలుగావల్వలు ధరించి
ముదిత లపుడు .. ప్రబంధ. 272.

వ .. కరకంచులును బొమ్మంచులును ముగుడు,
బొమ్మంచులును ముయ్యంచులును వెంట
సాళ్లును ... ద్వా. 3. 206.

2. మూఁడు అంచులు మూఁడు మూలలు శర చూ. ముయ్యంచుతుంగ

ముయ్యంచేతుంగ. వి (ముయ్యంచు + తుంగ) మూడంచుల తుంగ (వృ. వి)

కం అయ్యెరు దెఱఁగున కప్పుడు, యయ్యమునకుఁ
బరమసాధకంబుగఁ గలిగెన్, ముయ్యంచు
తుంగ యచ్చటి, దయ్యము సేరవు విను
సెప్పెదం గురునాథా. భా. మా. 54.

ముయ్యందము. విశే (మూఁడు + అందములు. మూఁడు అందములు గలది

సీ చెదొవతేకు ముయ్యందంబుగాఁ దీర్చి
కమనీయముగ దలకంబు వెట్టు ...
నిర్వ. 3 62.

ముయ్యడ వి (మూఁడు + అడ్డలు) ఆఱు మానికలు

సీ. . . కుడపషట్కంబు ముయ్యడ యనఁ దగు. అం భా 2. 270.

ముయ్య(ె)లికుట్రు(ట్టు) వి. మూఁడుఎల్లలు కలిసినతావు

వ నాగణ్ణముకట్టి మహేశ్వరదేవఃకుమారి [ంఖ] లియర్చన్నఃకుంగా . . ... ఇచ్చిన [శణ్ణు] కవది [పు] టులవిత్తుపట్టును సర్వ కర్వరహారముగా యూరి ఆగ్నేయమున ముయ్యెనికట్టినవి [డ్డి] సి . .
ద. శా 4 1255.

౧. అస్య గ్రామస్య క్షేత్రసీమానః పూర్వతః పొందున, కొమ్మర. యుడియూరి ముయ్యెనికు ట్రగుంట

౨ నిరృతితః కొక్కిలిపూణ్డిపాటి పడమటి ముయ్యెని కుట్రగుంట

౩ వాయవ్యతః ఉండందొత్తిపాసు, దోవగోపమి ముయ్యెనకుట్ర చిత్తూరిశాసనము Ind. IV. 551.

వ ఆగ్నేయతః ఇయ్యూరియుం బిల్లెమపెద్ద పూణ్డియు నెరవులయుం బోలగరునున ముయ్యెలికుట్రసీమా ...
వందంపూడిశాసనము 976.
(అం సా. ప. వ 1.)

వ. . ఆగ్నేయతః మోంతుకత్తియుం బాలూరియుఁ రెస్తిపూణ్డి ముయ్యెలికుట్టు)వ వెలంగ గుణపఱుమటికట్టు
రణస్తిపూడిశాసనము. Ep ind. 6.

ముయ్యాకుపొన్న. వి (మూఁడు + ఆకులు + పొన్న) త్రిపర్ణక, ఒకవిధమగు చిన్నచెట్టు.

సీ ముయ్యాకుపొన్నయు మొగలీఱు తుత్తెర బంకతుత్తెఱ హంసపాది ... హంస 4 10.

సీ .. త్రిపర్ణాఖ్య తెలియఁ బడుచనుండు ముయ్యాకుపొన్నన . అం. భా 2 58.

ముయ్యాఱు న (మూఁడు + ఆఱులు) పదునెనిమిది.

సీ. అని కడుఁ జింతింప నతఁడు వెండియు గంధమాదను ముయ్యాఱు మార్గణముల
భా. రా. యు 1076.

శా. వ్యాసప్రోక్త మహాపురాణములు ముయ్యాఱు అందులోఁ జిత్రమై, శ్రీసౌభాగ్య విలాసదంబయి బహుశ్రేయస్కరం బై కడున్, భాసిల్లున్ సుపురాణ మొక్కటి ధరన్ బ్రహ్మాండమన్పేర ... చిత్రభా 1. 75 కాశీ. 7 190.

ముయ్యీడు. విశే. (మూఁడు + ఈడులు) మూఁడు వయస్సులు గలవాఁడు

కం. గోమునఁ బెరుఁగుచు ముయ్యీడై మెలఁగుచు గర్భవైష్ణవాగ్రేసరుఁడౌ, నా ముద్దు కొమరులం గని, కామిని దీపించె దొండ గాచిన భాతిన్.
పాండు 4 261.

ముయ్యూరు. వి. (మూఁడు + ఊరులు) గ్రామత్రయము. మూఁడు ఊరులు.

గీ, కర్ణకంఠోదరాధారకంబు లగుచు, నమరు ముయ్యూరు పిడుఁదు తండములతోడ, వచ్చుటకి వచ్చె నొకయశ్వమల్ప ... శుక. 8 898.

(ఇట మూఁడుతావులని భావము.)

ముయ్యెలగుట్ట. వి. (మూఁడు + ఎల్లలు + గుట్ట) మూఁడుగ్రామముల హద్దులు కలియు చోటు.

1 దేవంపల్లి పలవెల దొడ్డవరపు పొలిమెర ముయ్యెలగుట్ట నందికంభానకు వెళ్లిఁ

2 పశ్చిమముఖమై గట్టేపట్టె పలెవెల ముమ్మడి వరపు దొడ్డవరపు పొలిమెర ముయ్యెలగుట్ట నంది కంభానకు వచ్చెను. కొండుదురు శాసనము. శ. 1352

2. మూఁడుదారులు కలియుచోటు.

చం. ఉడుపతి బాగికిన్ వెలచి యూఅట యౌవని పేరుటామనిన్, ముడివడు కంతుసేనలకు ముయ్యెలగుట్టయినట్టి యుందు రా నడఁగునె

తాపవహ్ని ... మనుచ. 3. 34.

ముయ్యేడు. స. (మూఁడు + ఏడులు) ఇరువది యొకటి.

శా ... విద్వేషిజీ, మూతోగ్రశ్వసనుఁడు రామునఁ
డలుకన్ ముయ్యేఁడుమాఱుల్ రణ, ప్రీతిన్
వైరిధరాతలేశ్వరులఁ జంపెన్ బల్విరన్ ....
భార. ఆది. 1. 78

ద్వి మొనకు వేకోట్లుగా ముయ్యేడుమొనలు,
తనరఁ గల్గినవాఁడు దధిముఖుం డతఁడు ...
రం రా యు 331. పా. 9 పం

సీ ముయ్యేడువాసరంబు లకాలవర్షంబు, జడి పట్టి
కురయుఁ బర్జన్యు బనిచి ...
హరి 1 14, భా రా యు 354.

ముయ్యేఱు వి. (మూఁడు + ఏఱులు.) మూఁడు మార్గములను ప్రవహించినది, త్రిపథగ, గంగ

ద్వి. ముందఱ నున్నది ముయ్యేఱు నేల, అందున్న
జనులు మహాత్మను లనిన ..
ద్వి హరిశ్చ ౪. 4 పం.

ముర సం. వి. ఆ. స్త్రీ గంధద్రవ్యవిశేషము (వృ. వి)

మురంగి సం వి ఈ. స్త్రీ. కారుమునగ (వృ. వి) (శ. ర)

మురండము సం వి. అ. పుం. భరతఖండమునకు వాయవ్యదిక్కున నున్నదేశవిశేషము, లంపకము

మురందల సం వి. ఆ. స్త్రీ. మురలానది (త్రి సి)

మురగండము. సం. వి. అ. పుం. ముఖముమీఁది పొక్కు, ముఖముమీఁదిబొబ్బ.

మురడించు అ. క్రి. అతిశయించు

ద్వి శృంగార మలవడఁ జెలువొందు మచి, చెంగల్వ
పువ్వులు చేర్చినవాని, రీవిగా జిగి మురడింప
నెమ్మేన, గోవజవ్వాజి నిగుడ్చినవాని ...
వవ. 1. 52 పా. 20 పం.

మురజము. సం. వి అ పుం. 1 మృదంగము, మద్దెల.

మురజఫలము. సం. వి. అ. పుం. పనసచెట్టు.

మురద్విషుఁడు సం వి ష్ పుం. మురద్విట్టు, మురారి, కృష్ణుఁడు.

మురభిదుఁడు. సం. వి త్. పుం. మురభిత్తు, కృష్ణుఁడు. (రూ మురారి.)

మురమర్దనుఁడు సం వి అ పుం మురారి, కృష్ణుఁడు

మురమలి. సం వి అ న. వేష్టనము, చుట్టువాలుట

మురమురా. వి. 1 మూల్గుటయందగుధ్వని కనుకరణము

ఆ . మురముర మూల్గుచు బొరలుచున్నఁ
జూచి కరుణతోడ . ద. శకు. 10 81.

సీ. క్రూరార్ధచంద్రాస్త్రకృత్తోరుబాహులై మును
కొని మురముర మూల్గువారు ...
భా రా యు 1449.

2 మొరయుటయందగు ననుకరణము.

సీ మురముర ఱెక్కలు మొరయ నుద్భ్రాంతుఁ
డై గిరగిర చక్రంబుక్రియఁ దిరుగుచు .
సమీర. 6, 189.

మురరిపువు సం వి ఉ పుం మురారి, కృష్ణుఁడు.

మురల సం వి ఆ స్త్రీ. కేరళదేశమున బయలు దేఱిన నదీవిశేషము నర్మద యని వాచ)

మురలము సం వి అ పుం ఒకజాతి మంచి నీటిచేఁప

2 ఒకానొకదేశము

మురలి సం వి. ఈ. స్త్రీ పిల్లనగ్రోవి.

మురలీధరుఁడు. సం. వి అ పుం శ్రీకృష్ణుఁడు.

మురళి. సం వి. ఇ ఈ. స్త్రీ అశ్వగతిభేదము.

గీ తనకుఁ బ్రతిదేవుఁ డెందు లేఁ డనుచు నెమకు,

పగిదిఁ దగునడ్డవేడెము ల్బలపి మఱియు,
ఖంజళి మురళి ఝుళిపి ఝుంపయు సుధాల,
మన గతు లెసఁగఁ జూపుచు వాళి మీఱ.
ప్రబంధ 185

చం. పతగవిభుండు మింటిపయి ఖంజలికామురళి
సుధాలవ,ల్గితముల రా సెదుర్పడినఖేచర
వర్గము లోసరించి య,ద్భుతముగ మ్రొక్క.
పాం 2 101

మురళించే స క్రి 1 (ఒట్టలు) నీరు పోవునట్లు పిడుచు

సీ చీరలు మురళింప నీరంబు తేలకో యిల వాల
కటునిట్టు తొలఁకఁ బాఱె ..
శ్రీరం మా 10 32

2 ఆడుము, నొక్కు.

వ. .. పెద్దగోలమ్ము మురళించుటకతన నోడు
గ్రమ్మముం మ్ముఁమీఁద వలపు వెలలుచు
మోదుగమొగ్గచాయ నిగ్గెడికురువఁపు మొన
వాఁడిగోరంటగోరంట నొత్త లత్తుక కెంపు
నెఁసినయలఁతిగాయములు మాయుటకు.
ప్రబంధ 78.

3 తిరస్కరించు.

దీఁ ముత్తెపుఁజిప్పల మురళించుమోము, క్రొత్త
నీలపురంగు గులుకుకన్దోయి ...
ద్వి హరిశ్చ. పూ 666 పం.

మురాయించు. అ. క్రి అతిశయించు

వ మంగళతూర్యనాదంబులు మురాయింప .
హం. 4. 59.

మురారి. సం వి అ. పుం. 1 శ్రీకృష్ణుడు మురునిజంపినవాఁడు. 2. అనర్ఘరాఘవనాటకము రచించిన యొకకవి.

(ఇతఁడు పూర్వమీమాంసయందు భాట్టప్రాభాకరమతములకంటె తృతీయమతమును నిరూపించెను)

మురాళము. వి. దిగఁదుడుపు, మురాళించుట. (శ. ర.).

జ మురాళించే

మురాళించే స క్రి (√మురాళము) దిగఁదుడుచుట. (శ ర)

మురించు = మురియించు స క్రి త్రిప్పు

(ఇది యొక యాధునికగ్రంథమం దొక్కచోఁ గానఁబడుచున్నది అని (శ. ర)

చం వికటప్రకటాననముల్ మురించుచున్ .
వేం. పంచ 3 159

(ప్రా పా ముడించుచున్ ముద్రి పా)

మురికొను స క్రి (మురియ + కొను ఖండించు

కం గరుడునిఁ దలఁపుము పగతునిగ .
యును విజయముం గొను మనుడున్ ...
ఉ, రా 6 10

(శ ర పా 'పొరిగొను', ముద్రి ప్రాఁత ప్రతి పా.)

మురిడీగొలుసు వి హస్తభూషావిశేషము, ముంజేత ధరించెడు బంగారు మెలికగొలుసు.

సీ మురుగులు నవరంజిమురిడీగొలుసు లొక్క
విసులాంగి హస్తపద్మముల నిడెను ...
రసిక 1. 75

మురిప(పె)ము. వి (√మురియు) 1 నటకయందలి కులుకు.

మ మురిపం బొప్పఁగ మందమందగమనంబుల్
నేర్పుదు నేర్పుదినీ, శ్వరశుద్ధాంతనితంబినీజనుల
కున్ సంపూర్ణచంద్రాననా . నైష 2. 56

సీ సనకాదులకు లేనిచనవుతోఁ దెలిదీవిదొర
చెగట మెలంగుమురిప మెల్ల ..
చం రా. 2. 40

2 విలాసము ; చక్కఁదనము, సౌందర్యము.

సీ నునుఁదీవఁ జీరికిఁగొనని నీమైఁదీవమురిపంబు
డెందఁబు మరులుకొలిపె
భాగ. అను 1 50.

సీ. వెడవెడనై చాలవెడనవ్వు వహియించి ముఱి
పెంబు దఱిగిన మోమువాని ..
ఉ. రా 6. 205

ద్వి. అద్దంబు తెరవుచ్చిన ట్లుండుదీని, ముద్దుల
నెమ్మోము మురిపెంబు దూరె .
ద్వి హరిశ్చ. పూ. 169 పం

సీ చిఱుతనవ్వులడాలు చేనున్న వలమురిఁ గవ
మురిపెమునకుఁ గళుకు నింప ...
ఘటికా 1. 128.

3. శృంగార గర్వము.

ఉ ఆతరుణీశిరోమణియు నర్జును చారుకీర్తి నర్జున
విఖ్యాతుని నింద్రనందను నకల్మషమానసుఁ
గామినీమనో, జాతునిఁ జూచి పుష్పశర సాయక
జర్జరి తాంతరంగయై, ఖీతిలి యుండె సిగ్గు మురి
పెంబును మోహముఁ దేలు చూపులన్.
భాగ. 10 పూ. 1171.

గీ. ప్రొద్దుపోకకుఁ గస్తూరిబొట్టు వెట్టు, కీలుజడ
యల్లి మఱి శావిపూలు చుట్టి, సొగసుఁజేసి
తొగాదిగఁ జూచి సిగ్గు, మురిపెమును బొందు
వనుఁ జూచి ముద్దుపెట్టి.
కువల. 4 177. దశా. 2 366.

4. సంతోషము.

ఉ. పట్టపువేల్పు గొంతమురిపంబున నించుక లేచి
కంతుఁ జేపట్టిటు రమ్మటంచుఁ దనపార్శ్వ
మునన్ వసియింపఁజేయుచున్.
చంద్ర. 2. 79.

చం పరధనముల్ హరించి పరభామల నంటి
పరాన్న మబ్బినన్, మురిపము కాని మీఁద
నగుమోస మెఱుంగదు మానసంబు ...
దా. శ. 48.

విశే 1 కులుకుగలది.

గీ. మొలకనగవులు మురిపంపు జిలుగునడలు,
ముద్దుఁబలుకులు గులుకంగ మ్రోల నాఁడు
కొమరులను జూచి మది నుబ్బుకొనుచు నుండె.
అచ్చ. రా. బాల 87

కం అత్తఱి ముఱిపునఁ జెలి, కత్తియగమిగొలువ
మృదులకలభాషలఁద,క్కొత్తెడువెడనగవులతోఁ
జిత్తభవుం డార్చు నవలు చిదుము నెపమునన్.
మనుచ. 6. 30.

2 విలాసముగలది, చక్కఁదనముగలది

సీ మొలక నవ్వులవాఁడు మురిపెంపు సిరిపెంపు
ముఁయింపఁ గులుకు నెమ్మొగమువాఁడు .
శృం. శకు 3. 113

సీ రమణీయ శృంగార రసమునఁ బసనారు మురి
పంపువలపుల మొలకవోలె ... విక్ర. 6. 44

సీ ముద్దుపల్కులచాని నిద్దంపుటద్దంపు మురి
పంపుసోము నెమ్మోముదాని ...
దశా. 2 10.

మురిపి విశే వక్రమైనది.

సీ మురిపి మోకాళులు ...

ఆ కలుగు నెఱుకుముసుఁడి గనిరి సతులు ....
కు. సం. 6 694.

మురియ = ముఱియ. వి (√ మురియు^{2})
ఖండము, ముక్క.

మణిగణనికరము ... పెం,దడిగలుఁ బడగలు
దఱచమురియ వై, పుడమిఁ గలయుటకుఁ
దొగు లొలయ మదిన్ ...
భార స్త్రీ 2 3

కం ఇరుమూఁడు నెలలశిశువై, చరణచలనకేళిఁ
గపటశకటముఁ దాఁకెన్, బురుషోత్తముఁ
డింతంతలు, మురియలుగా నిట్టిసత్వములు
మహిఁగలవే ... హరి. ఉ 4 234.

చం ఉరవడి రాఘవాస్త్రతతులు ... శిరములు
మర్మముల్ బరులఁ జించుచుఁ ద్రుంచుచు
నుచ్చిపారుచున్, మురియలు సేయుచున్
నిగుడ మూఁడుజగంబులు నాఁప నోపునే
భా రా. సుం. 442.

మురియఁబడు. అ. క్రి. (మురియన్ + పడు —
స్వార్థమున.) అతిశయించు

సీ తవరు బ్రక్కుందవనిశాది సుఖముల మోహ
మంతంతకు మురియఁబడఁగ ..

నా. పంచ 1 174

మురియించు = మురించు స. క్రి. (√ మురియు¹) 1 మురియఁజేయు, త్రిప్పు

సీ కర ముగ్రమగుమొగ మిరుదెస మురియించి
యామిషంబుల యిక్క లరసికొనుచు

భా. సౌ 1. 16

కం వలమురిజిగి నగుమెడ కలు, వలమురి పెముఁ
జూపుచూపు వనజాతము నా, వల మురి
యించుమొగము శై, వలమురి విహసించువేణి
వనితకుఁ దనరున్ చంద్రా 4 144

2 మురియఁజేయు, సంతోషపఱచు

సీ. మొలకనవ్వులవాఁడు మురిపెంపు సిరిపెంపు
మురియింతఁ గలుగు నెమ్మొగమువాఁడు

కృ శకుం. 3 113.

మురియు¹ = ముఱియు. అ క్రి 1 నడచు నపుడు కులుకు, కులుకు

ఆ. ... నేచి తిరుగు నీఁక లీఁకలతో రాయు,
నొరయుఁ జిత్రగతుల మురియు నవ్వ ..

భార. కర్ణ 2. 66

సీ. మురియంగ నేర్తురు మోహనాస్పద మైన
మొగలివాకిటిచాయనగరవీథి

భీమ 1 94

ద్వి మందల నాఁబోతు మురియుచు నడువ

బస పు 4. 90

2. సంతోషించు, సంతోషముచే నుప్పొంగు

కం ముద్దుల నిడి పడకిండ్లన్, ముద్దియ లాశ్రయ
లెనసి మురియుచు నిద్రా, సుద్దుల నెత్తుచు నం
దొగి, విద్దెము విద్దె మని కాళీద్రెం బనుచున్

రా. వి 2. 20

కం. కరములరెంటను చాల్చిన, పరికరములు చూచి
యతనిఁ బరమేశునిఁగాఁ, బరికించి లేచి
వలగొని, మురియుచు సాష్టాంగదండము
లొసఁగి వెసన్. అప్ప. 1. 323

గీ. అట్లు ఖండసుఖామృతావాప్తిఁ జెంది, చిత్త
విశ్రాంతి తాంబూలసిద్ధి గాంచి, మురిసి
యమానమూర్తి వై ముక్తికాంతతో వినో
దింపు మయ్య వాతూలతనయ.

సీతారా. 1. 146.

కం. అందఱకును బోనమ్ములు, గంధమ్ములుఁ
దమ్ములములుఁ గడువడి నిడి తా, నందం
బుగ డెందంబున, ముందెన్నఁడు లేని దొఱవి
మురియుచు నుండెన్. నీలా. 3 54.

3 గర్వించు.

ద్వి. మురియుచు గునియుచు మురకటింపుచును.

బస పు 7. 698 పం

సీ పాటిసేయఁగ వచ్చు భాగీరథి నఖంబు ముట్టి
పెన్ బాగ ద్దైయె మురియకున్న ...

సంస 1, 90.

4 తిరుగుడువడు; తిరుగు.

(చూ. మురియించు.)

మ ... పతిపుంగవగవీహైయంగవీనంబు ని,
ర్భరహర్షంబు నొనర్చె మున్న రుచి
సౌరభ్యంబుల న్నిమ్మటన్, మురియం
ద్రోయుచు నించె నెమ్మనమువన్ మూరాభ్ర
సముచ్ఛ్రాయమున్. నైష. 2. 99.

5. ఒప్పు, ప్రకాశించు.

గీ పగమకౌశేయమధ్యము బాగుమీఱ, ముద్దు
టుంగరములు వ్రేళ్ళ మురియుచుండ ...

వేం. మా. 1, 124.

జ. మురిపము, మురించు, మురియఁబడు, మురియించు.

మురియు². అ. క్రి. 1. తెగు, ఖండితమగు

చ ... పతాకలు మ్రొగ్గఁగ వర్మబంధముల్,
మురియఁగఁ జాపముల్ దునియ .

హరి ఉ. 2. 52.

చం మురిసెడురూపులున్ మురసి మ్రొగ్గెడి

రూపులు మ్రొగ్గి జిఱ్ఱనఁ, దిరిగెడురూపులుం
దిరిగి త్రెళ్లెడురూపులుఁ ద్రెళ్ళి నేలపైఁ.
బొఁరలెడురూపులుం బొరలి పోయెడి
రూపులుఁ బోయి క్రమ్మఱన్, మఱలెడు
రూపులున్ మఱలి మ్రగ్గెడిరూపులు నయ్యె
నయ్యనిన్. కు సం 11 698.

ఆ మురిసి మురిసి రాలె మునివ్రేళ్లు నడుముక్కు
చదకుఁబడియెఁ జీము జాలుకొనియె
వరాహ 3 79.

2. ఊడు, సడలు

సీ కర్ణావతంసంబు కలువలు కన్నీళ్ల ముసిసి
ఱేకులు పట్టు మురిసి పడియె ...
పి. శకుం. 3 176

3. భగ్నమగు, విఱుగు.

కం ధనువు దునిమి కొమ్ములు మురిసినవృషభము
చంద మగుడు ... భార కర్ణ. 1. 162.

శా. బిరు సింతగాక వడిమికి, మురియక నన్నుఁ
ద్రాయివడి చిముడఁ బాలిక యే, బెరకింతయును
లేక మిక్కిలి, గఁగగర నగునేలుప్రాలకల
మాన్నంబుల్ జై. భా 8. 198

సీ. శూలంబుఁ దిగిచి వక్షోవీథిఁ బొడిచిన ముమ్మొన
లొక్కట మురిసి పడియె ..
దశా. 4. 177.

4. మురికొను, మురియు, మురిసిపోవు.

మురిసిపోవు అ. క్రి. (√ మురియు^{2}) భిన్నమగు,
వ్రక్కలగు

వ .. ప్రచండ సమీరప్రసారంబు ఘోరంబుగాఁ
గల్పింపఁ గల్పాంతకాలంబునఁ గాలాంబుదంబు
లడరి కురిసిన మురిసిపోవుపగిదిఁ బృథివి
యెయ్యెడలను వ్రయ్యంబొచ్చె ..
హరి. ఉ. 9. 214

మురుండము వి క్షుద్రజలజంతువిశేషము.

సీ ... నత్త.గుల్ల చుట్టుడుగుల్ల కురిమింద నాఁ
చుడుగవ్వ మురుండము కాకిచిప్ప ...
హంస 4 186

మురుఁడు. సం వి అ పుం. కృష్ణునిచేఁ జంపఁ
బడిన యొక రాక్షసుఁడు, మురాసుఁడు

మురుగు = మురువు^{2} వి. 1. బంగారుకడియము,
ముంజేత ధరించెడి ఆభరణ విశేషము

సీ కేలుదామరల మేల్జాళువామురుగులు కెంపు
లుంగరములు సొంపు నెఱప ....
అచ్చ శా బాల 87

(ఒక యాధునికకవి దీనిని సానుస్వారముగఁ
ప్రయోగించినాడు.

ఉ కుండలముల్ మురుంగులున్, బంగరు
వ్రాతపట్టికలఁ బాటలురామొలకట్లుదాయె
తుల్ . శ్రీరం మా 3 5.

2. అల్లికవేసిన బంగారుకమ్మి (శ. ర)

మురుదారసింగి వి ఒకవిధ మగుగైరికాది
ధాతువు

సీ రెండేసి నేపాళ మొండుపా ల్మురుదారసింగి.
బదంశముల్ హింగుళీబు, మన్నిటి ...
(చి. కి. చి. ని.)

మురువు(ర్వు^{1}) వి. (త మురుగు) 1. సౌంద
ర్యము, చక్కఁదనము.

సీ. ముత్యాలమొలనూలు మురువు సూపెడునట్టి
జఘనంబుపై మౌంజి నవదరించె ..
హం. 4 11.

సీ మురు వేది వాడిన మోముఁ దామరలును గడు
నొప్పి పొందిన కాయములును .
హరిశ్చ. 2. 139.

కం. పరువున మురు వైయుండును, సురపురమునఁ
గల్పతరులు చూపఱ కింపై, పరువున మురు
వైయుండును. దురగంబు లయోధ్యఁ గల
ప్రతోళి నందున్
మొ. రా. బాల. 5, ఆం. భా. 41.

2. విలాసము

సీ. వడ నౌడు గఱచుచో వాతెఱ వంటివ

మొనపంటివగ గంటి మురువు నెఱప ..
దశా 1 47

ద్వి మురువును బరువును ముద్దును నగము,
ము[illegible] నొప్పను ముద్దును వింత ...
ద్వి వాసిష్ఠ పూ 678 పం

సీ ధ[illegible] గడ నడుమ దం దప్పి ముడిచిన
మురువులా యనీ ముద్దు మూతి సులు[illegible]
శుక. 2 115.

3 శోభ కాంతి

క. కలువలమురు వెడలంగఁ జుక్కలు దివి నం
తంత నొక్కొకటి దోఁపంగ వెన్నెల పడమటి
దిక్కునకున్, బలపల నై యొడ్డగిలంగఁ బల
పల వేగన్ జై. భా 1. 136

ద్వి కలఁగి విటుల్కంటి కలిపురుషుండు, మొగమునఁ
జేవురు మురువు నటింప
ద్వి నల 2 634 పం

4 గరువము, సౌందర్యగర్వము

కం. అతివైరము ఖలయుద్ధము, లతివిషమము లతి
మరుత్తు లత్యజ్ఞులు ప్రస్తుతి నొందించు మను
ష్యుల, ధృతియును లజ్జయును మురువుఁ దేఁకు
వయుఁ జెడున్ హరి. ఉ 9 55.

(ప్రాఁత ప్రతి పా)

గీ వారవారువులు మురువులు వారికవలు, వారి
వలపులు సొలపులు వశమె పొగడ ..
ఉ. రా. 6. 166

5 విదము, రీతి

(ఆదివరాహవర్ణనము)

సీ ఖురపుటంబునఁ గీలుకొని మేరుధరంబు
మురువులోపలి జాతిమురువు వడయ ..
శివ. రా. 1 61.

సీ ఈశ్వరోహమ్మను సింహాస్యముఁ దెల్పు
మురువున సుజ్ఞానముద్ర మెఱయ ...
కాళ 1 86.

సీ ముక్కున వసియాడు ము[illegible]తాముఁ దూఁడు
ముత్యాలకైసేఁత మురువు నెఱప ..
దశా 2 66

6 సాత్త్వికభావవిశేషము

కం. లయ శోభ్రదృష్టియును నభినయ ముఖలు
దరమ్ము మోదనయు మూర్ఛ స్వేదయును
ప్రమాణము హావవున్, మెయిసిరి యవఘుము
మురువు మెఱుకువ యనురున్
ప్ర[illegible] 108

విశే 1 సుందరము, చక్కనిది

సీ మురు వైనవాలువంజి ముత్యాలకుచ్చులు
ఫాలభాగమున నుయ్యాల లూఁగ ..
సిక 5 134.

గీ. మురువునెమ్మోవిబిగువు కెమ్మోవినగవు, నలర
నిట్లనియె . దశా 8 63.

సీ. కరుపలియొత్తసెజ్జ మురువుఁదామరబొడ్డు నెసఁగు
వాఁడు శుభంబు లొసఁగువాఁడు ..
ప్రబంధ 230.

2. అతిశయించినది

కం సొరిది ననాచారంబుల, మురు వగచుం బ్రథమ
పాదమునఁ గలిమహిమం, బెరుగును వడ్లును
గలిపిన, కరణిన్ వర్ణాశ్రమములు కత్తిరిగల
యున్ . జై. భా. 8. 213.

మురువు(ద్వి)² = మురుగు వి 1. బంగారు కడియము, ముంజేతఁ ధరించెడి యాభరణ విశేషము.

సీ. చేతుల రతనంపు జిలుగుటుంగరములు మురు
వులు నెనలేని మురువు సూప .. నీలా. 1 75.

సీ. మెడనున్న పాదాలు విడిచి యొన్వరిగన్న
మొరుగు తలారికి మురువుసేసె ...
శుక 3. 50, అం భా. 8. 57.

2 (క. మురువు. త. మురుగు.) కర్ణాభరణ విశేషము.

గీ కర్ణపూరోత్పలసుగంధకలన నలరి, ప్రాంత
మున నిల్చు భ్రమరశాబం బనంగ, వామకర్ణా

గ్రమున నిందువదన కపుడు, హార్వ్వ మీఱంగ
నీలింప ముర్వ్వ దనరె ఇందు 5 32.

ముర్మరము సం. వి అ. పుం 1 తుషాగ్ని, ఊకనిప్పు, కుమ్ము. 2. ఒకానొక సూర్యుని గుఱ్ఱము,

ముర్మరుఁడు సం. వి. అ. పుం కామదేవుఁడు, మన్మథుఁడు

ముర్మిణి సం వి ఈ స్త్రీ. అంగారధానిక, కుంపటి.

ముఱకటము వి త్రిప్పుట, ముఱకటించుట (శ ర)

జ ముఱకటించు.

ముఱ(ర)కటించు. స క్రి, (√ముఱకటము) త్రిప్పు

వ అనిన విని మొగంబు ముఱకటించుకొనుచుఁ గద్రువ గరుత్మంతున కిట్లనియె
భార. అను. 1. 211.

అ. క్రి. (నడచునపుడు) చలించు, కదలు, ఊఁగాడు.

ద్వి తనుదానఁ జూచుచుఁ దలయుఁ ద్రిప్పుచును, మునుమిడి మ్రోయుచు ముఱకటించుచును ...
పండితా. పురా 101 పొ.

ముఱకము వి అతిశయము, హెచ్చు. (ఉదతి, నిక్కు అని (శ . ర.).

వ వికపిషండంబుల మెండును జెఱకు ముఱకంబును, ప్రాసంగుమిసిమియు ..
భీమ. 3. 57.

ముఱముఱ వి (సం. మర్మరః.) 1 పట్టుబట్ట మున్నగువానివలనఁ గలుగుధ్వని కనుకరణము.

ద్వి ముఱముఱయను పట్టుపట్టంబు విడిచి, కుఱుమాసియున్నట్టికోకను గట్టి ..
ద్వి శ సా 1. 35 పొ. 6 పం.

ద్వి ముఱముఱమనిబొమల్ ముడిపాటుగదురఁ . .
ద్వి. హరిశ్చ. పూ. 1149 పం.

2 కోపము వెలువఱచుటయం దగుననుకరణము.

ద్వి. ముఱముఱమని బొమల్ ముడిపాటు గదురఁ. జుఱచుఱనిప్పు లెత్తుఁ నుప్పతిల్ల ..
ద్వి హరిశ్చ. పూ 1149.

జ ముఱముఱలాడు

ముఱముఱలాడు అ క్రి (ముఱముఱలు + ఆడు) కోపవికారము చూపు, ముఱముఱమను. (శ ర)

ముఱి(రి) వి 1 గర్వము, మదము

సీ. అఱచేతఁ గొండఁ జూపఱ నొగడఁగఁ బూని నెఱిఁగిబ్బతోఁ బెల్వేల్పుముఱి యడంచి, చిఱుత పాయపుఁగొల్ల తెఱవల వలపించి మఱవక వనులఁ బెన్నఱను గాచి
నీలా 1. 3.

కం. విను దేవర మును దుందుభి, యనురక్కసుఁ డొకఁడు దుంతయై వేల్పుల రా, యని కొమరునిఁ దనతో దుర, మునకుం బిలిచినఁ గడిందిముఱితో నతఁడున్ .
అచ్చ. రా. కిష్కిం. 32

ద్వి మొగము వెల్వెఁబాఱ ముఱి యెల్ల సడలి, పొగులుచు వేఁడియూర్పులు సందడింప ..
ద్వి. తి సా. 1 17 పొ. 21 పం.

2. నడకయందలి కులుకు

కం. అత్తఱిఁ బుత్తడిశిమువఁ, బిత్తరిఁ గానక కరంబు బెగ్గిలి యనుగుం, గత్తియ దలఁబు నొకచో, మొత్తములై తత్తరలుచు ముడి పడలఁగన్ .
సిక 4. 40

వి 1 (క ముశి) అగ్రము,

(చూ. ముఱిప్రోవు)

దీని యామ్రేడిత రూపము ముఱిముఱి

ముఱిచీకటి = చిమ్మచీకటి

సీ. ... చిమ్మచీకటి మునిచీకటి ముఱి

గీ. చీకటి మసక ముఱిముఱిచీకటి యన, నవతమసనామధేయమై యలరుచుండు
ఆం. భా. 1 146.

కం. ముఱిమను ఱిచీఁటి యప్పుడు, నఱిముఱి ఘటు
ఉడుగ కడగ యని సేయంగా. నెఱసి తమ

మెల్లరెయిఁ గ్రిక్కిఱిసిన మఱిపాసి నిలిచి రింతను
వఁగన్ భా. విరా 3 195

కం ముఱిమ ఱిచీఁకటితో నందఱురాజులు సమర
ముఖరి నగ నెల్లెడల, గొఱగలకల నగు
నడుపుఁడు, నెఱవగు గోవర్ధనాది నేలకు నను
చన్ ఉ హరి 4 272

చం ముఱిముఱిచీకటిన్ గణసమూహముతో నిటుఁ
దెప్పఁడొక నందఱ మరుగన్ వలెన్
మరవితాన నుతాంమ్మక పెన్నఁ జేరఁగన్.
చెన్న ప 362, ఆం. భా 1. 146

2. కుత్సితము

కం. మఱి యారఘుపైరులు నీముఱిమొండెము
వేగ దగ్ధముగఁ జేయఁగ జేకుఱఁ బూర్వా
కారము రీ, కుఱపుగ శాపమున కవధియును
నప్పుడగున్ భా. రా అర 2. 400

వి శా వ్యము,

సీ. ముఱి చెడి దుఃఖమున విఱుగుటయును వీఁగి
పిఱుఁద చేరినవారిఁ జెఱచుటయును
అచ్చ. రా బాల 45.

జ ముఱికాఁడు, ముఱిప్రోపు

ముఱికాఁడు విశ (ముఱి + కాఁడు. బ. ముఱి
కాండ్రు, ముఱికాఱు) గర్వితుఁడు.

గీ అనుడు నజుఁడు దిండిరాయండు వాని, కిట్టు
లని పల్కె- విన దొరఁ జెట్టునట్టు, మెకపు
ముఱికాఁడ రాముని మేటితనము, సెప్పె
దవు వేనవేలు నాచెంత నిలిచి.
అచ్చ. రా యు. 17, బాల 200.

ఉ సన్నబలంబులైన విజసైన్యములం గని రావ
ణుఁడు శౌర్యోన్నతుఁడైన నందమని నొప్పరి
కించితిఁ గుంభకర్ణుఁడుం, గన్నది లేదు మెల్ల
ముఱికాఱు దగిళులు వచ్చి రేను బో, కున్న
భరంబు గాదె యని యుద్ధతిఁ బేర్చి రథాధి
రూఢుఁడై. నిర్వ. 6. 127.

ముఱికి వి (√ముఱుగు క ముఱుకి) 1.
మాలిన్యము, మెదుక, మూర్ధమలము,

సీ త్రోళ్లు ప్రేలాడెడు తుంటెపై బ్రహ్మసమ్ముల
చింపి దోవతి ముఱికివలువ
పరాహ 6. 17.

సీ ... ముఱికి యనంగను మూర్ధమలము,
వెలయుచుండును ...
ఆం భా 2 134.

2. కళ్మలోదకము.

ఆ. గంగ పాఱుచుండుఁ గదలనికతితోడ
ముఱికి పాఱుచుండు ప్రోఁతతోడ, దాత
యొర్చిన ట్లధముఁ డోర్వఁగా లేడు.
విశ్వ వేమ 1. 64.

ముఱికినాఁడు = ములికినాఁడు వి దే ఒకానొక
దేశము

(ఇందుండి వచ్చిన బ్రాహ్మణులను ముఱికినాఁటి
వారందురు.)

ఆ. ముఱికినాఁటివారు మెఱకులు పెనుపరు, లఱవ
వారు ద్విజుల కాస పెద్ద, యనుచు దేశ
భాషలను గులంబును దిట్టు, నతఁడు దండు
వచ్చు శతపణములు విజ్ఞా. 2 59.

ముఱిప్రోవు. వి. (ముఱి + ప్రోవు) అల్పుల
గుంపు

కం. ఇడుములఁ బదమూఁడేండ్లుం, బడి కడుఁ
గోపించి వచ్చె బలువిడి నీకవ్వడి దఱియ
నుఱికి వడిని, ప్పడ యిమ్ముఱిప్రోవు నెల్లఁ
బోరిగొనెడు బలే.
భార. విరా. 4. 253.

ముఱియ = మురియ. వి. (√ ముఱియు^{2})
ఖండము.

కం. రెండు మొనవాఁడికోలల, రెండు బుజంబు
లును వావిరిం గూర్చి కడుం, గొండవలె
నున్న యుబ్బులు, మొండెపు రక్కసునిమేను
ముఱియలు చేసెన్.
అచ్చ రా. అర. 118, యు. 301.

గీ. ఎఱచిమేపఁ నెత్తురుటేఱు లిట్లు, పఱచు నని తెల్పపడువున వఱదలెసఁగె, వాని నంజుడు ముఱియ లివ్వఁనుసఁ బడమిఁ, బొంలు నంచనఁ జేవురుపుర్వు లడరె ..
అచ్చ. రా. కిష్కిం. 65

ముఱియించు స. క్రి. (√ ముఱియు²) ముఱియఁ జేయు, ఖండించు, నఱకు.

లయవిఘాతి హారుల హారియించుచును గరుల విరయించుచును గిరుల ముఱియించుచును నురుల బోరగొంచున్ .. ఉ. రా. 7. 87

ద్వి. వెల్లి వోవనిపండువెదురులు చూచి, నఱికి కుప్పలు వైచి వయముగాఁ జివ్వి, ముఱియించి కురియించి మోపులు గట్టి, యూకి మఁల మదోద్యోగించుతఱిని
ద్వి. పరమ 2. 66 పా.

ముఱియు¹ = మురియు¹.

(సంతోషించు)

గీ. రసికజనముఖ్యుఁ బుష్పకరండకాఖ్యుఁ దెఱవ కనుతెప్పవెట్టక ముఱిసి చూచె ..
విక్ర. 882

కం. అఱిముఱిన పాట్లమునునను, గిఱికొని కోలు పంగ నడగి చెదరెడిబత్తిన్, ముఱియుచు నమగుల కెరఁగిన, నఱుఁ బెట్టుకొని రాముఁ డాఱని కనియెన్
అచ్చ. రా. కిష్కిం 72

(గ్రసించు అని శ. ర.)

(గర్వించు)

కం. అఱిమఱి బ్రేసినఁ బలుకం, గఱచినసైంధ పుసియలుఁగు గని నరసుతుఁ డే, త్తెఱ ముఱిసిన నరి రూపఱి, విఱుగుటయును వెన నతండు వెనుకకు విఱిగెన్.
భార. ద్రో. 1. 173.

జ. ముఱియించు

ముఱియు² = మురియు².

(తెగు, ఖండితమగు)

ద్వి. ముఱిసినశక్తులు ముద్గరంబులును, పఱిసిన పరిఘులు పట్టసంబులును ..
రం. రా. యు. 356 పా 17 పం.

కం. ఆఱిముఱి సారథితోడన్, ముఱియుపడగతోడ హయసమూహముతోడన్, చిఱ చిఱనఁ ద్రిప్పి యరదము, పఱిపఱిగాఁ గొట్టి భీముఁ డైకొనెఁ గినుకన్. చిత్రభా. 8 22

(విఱుగు)

వ. ... వివిధ వినిపాతంబులం దెగిన మోరల నొగిలినకంధరంబులన్ గునిసిన తోండంబుల ముఱిసినకొమ్ముల ... విరిసిన కేతువుల ... హరి. ఉ. 2. 54

జ. ముఱియ

ముఱు = ముల్లు. చి. ముల్లుఁజాలు (శ. ర.)

ముఱుగు. అ. క్రి. 1 క్రుళ్లు

చం. కరచరణాంగులుల్ ముఱిగి గాత్రము దద్దయు బ్రవస్సి చీము నెత్తురు దొరఁగంగ
మార్క. 2. 155.

కం. గచ్చపొదల బుచ్చకాలువ, లచ్చేరువ శునకమలము హయమూత్రములున్, వెచ్చనిగాడిద లద్దెలు, చచ్చి ముఱిగి విరియు ... ఘ్రాణంబుల్. సాన. ద్రో 3 7.

2 ముఱికియగు, మలినమగు

ద్వి. ముట్టినఁ జీరలు ముఱుగునే చెప్రు
బస పు 1 42

3 చదియు, నలఁగు

సీ. ... నఱ ... నొడ తెల్ల ముఱుగ మోఁది
మార్క. 3 41

జ. ముఱికి, ముఱుఁడు, ముఱుక్రొంపి, ముఱు మొంటెము

ముఱుగుడు వి. (√ ముఱుగు) ముఱిగినది. క్రుళ్లినది.

వ. కొండగొఱియల ముఱుగుముటో మఱకు సందడించు కంకగృధ్రావళుల మొల్లంబుల మునుంగుపడుపల్లంబులును.
మనుచ 4. 37

ముఱుత్రోవ. వి. (ముఱుగు + త్రోవ) దుర్గంధపుమార్గము

గీ. పదహారి ప్రస్సి వలచు, వసంగుదల చగు
ముఱుత్రోవ నరిగి యెమట ..
అము 6. 17.

సీ. ప్రజలు ముఱుత్రోవ నాఁగ దుర్గంధమై ..
ఆం. భా. 2. 63

ముఱుముండెము. వి. (ముఱుగు + మొండెము) దుర్గంధపు మొండెము

ద్వి. పొరడులు విఱిగినభుజములు నంటు. మెడలను
బోడిగపొడ వైనముక్కు, మెండలను గడుగడు
నిడుదిమూఁపులును, ముడుఁగు మోములు
ముఱుమొండెముల్ బండి, బెడగు రూపంబులు
పండితా. పర్వ. 844 పొ.

ముట్టి(ట్టా)ట. వి. చిమ్మనగొట్టముతో నీరుచల్లుకొనెడియాట.

(చూ. ముట్టిటలాడు)

జ. ముట్టిటలాడు.

ముట్టి(ట్టా)టలాడు. అ. క్రి. (ముట్టిట + ఆడు) చిమ్మనగొట్టముతో నీరుచల్లుకొనుగు ఇం క్రీడలాడు

చ. . పురజను లర్థిమైఁ జెలఁగి ఖోన ముట్టాట
లాడ రెల్లెడన్ .. కు. సం. 9. 51

గీ. అనుచు రాగిల్లి జయజయధ్వనులు సెలఁగఁ
బొంగి ముట్టటలాడిరి కు. సం. 10. 489.

కం. నరచందినపంకంబునఁ, ముగ ముట్టాట
లాడి తెలు పెసఁగిరి .. కు. సం. 9. 251.

ముట్టు = ముఱు. వి. క్రొవ్వు.

కం. ట్టఁగఁ గాగినలోహాపు, గట్టముసై నెక్కు
మనుచుఁ గొట్టుడు రోకలిన్, గిట్టునఁ దెఱుగఁ
గఁ గట్టల, ముట్టంతయు వెళ్లిపోవ మొత్తుడు
రోకసిన్ .. సానందో 2 41

2. ముట్టుఁబాలు ఆవులు మున్నగునవి యీనిన తరువాత మూఁడుదినముల వఱకు నిచ్చు పాలు, పీయూషము

గీ. ముట్టు, నాగఁ బీయూష నామంబు నాగ
భూష .. ఆం భా 2 258

జ. ముట్టుఁబాము, ముట్టుఁబాలు.

ముట్టుఁబాము. వి. (ముట్టు + పాము) మాతులాహి విశేషము ఒక జాతిపాము. (శ. ర.)

ముట్టుఁబాలు = ముట్టు. వి. బ. (ముట్టు + పాలు) ఆవు మున్నగునవి యీనినతరువాత మూఁడుదినముల వఱకు నిచ్చుపాలు.

వ్యవ.) మా యావు ముట్టుఁబా లీయలేదు.

ములక = ములుక^2 వి. ఒకవిధమగు నాఁకుడు వంటి అల్పవృక్షము

ఆ. పఱపు తీఱు వెనుక వనజాతియధరంబు, ములక
పంటగిలరు ముష్టిరసము, చింత లేని వేళ
జీడిసమాన మౌ .. వేమ 3. 268

గీ. వెలఁగ నాఁకుడు పల్లేరు ములక వేము, నగిరె
నిర్గొల్ని మొదలుగా జగతిఁ గల్గు, కంప
లన్నియు వేవేగఁ గడచి కడచి . .
హంస. 4. 9.

ములగ(ల్గ) వి. అప్పుదఫలి.

చం. ముల్గ వెల్గ చెవిపావిలి దొగ్గలి పొన్న
గ టి . హంస 4 133

(మున్గ ముద్రి పా)

సీ. ముఁగలించనఁగ నప్పుదఫలి మునుము డు
ఆం. భా. 2. 64. (ములుగ ముద్రి. పా)

ములముల. వి. (పుష్పములు) వికసించుట యందన కాణము.

ద్వి ... యోగనిద్రఁ, జాలించి శ్రీరంగశాయి
మేల్కనవె, ముకుముల వికసించు మొల్ల క్రొన్న
నల, వలపులఁ దూర్పువీవలు వెచ్చరింప
ద్వి పరమ. 5. 494 పా

ములాసాపాగ వి ఒకవిధమైన తలపాగ

సీ. బిగిమూలాసాపాగఁ బెనఁచి హారమతల్లి
శేషాహిఁ జుట్టిన శివుఁ డనంగ...
సుద 3. 164.

ములికి(ల్కి) వి 1. బాణము

చం ... తద్విలాసమున్, ములికిగఁ జేసి మన్మ
థుఁడు ముద్దియ నేయఁ దొడంగె నెవ్వడిన్
నైష 2 109.

గీ పొగడఁ బుక్కిటిమధువునఁ బ్రోవి సేయ,
దిఁదుముఖ దోహదక్రీడ లీడ విడిచె, నలరు
విలుకాని ములుకుల కాత్మ ములికి ..
విక్ర. 1. 133.

మహాస్రగ్ధర. .. పొడు పొడు మన్పుల్కులు
న్మూల్కులున్ రాన్ . ఆము 6. 75.

మ. ... అపూముల్క తెగ్గించి క్రొన్నన విల్కాఁడు
నవాంబుజోత్పలవితానం బీను మీనాక్షిలో,
చనముల్ వింట ఘటింపఁ బొల్పె నవి నిస్తం
ద్రాంబకఖ్యాతులన్.
వసు, 2, 48, మనుచ. 3. 45.

2. బాణపుటలుగు.

గీ. గంధవాహంబు లేడును గఱులు గాఁగ, విలయ
కాలానలజ్వాల ములికి గాఁగ లచ్చి. చను
దోయి కుంకుమ బచ్చెనయుగఁ, బాల మున్నీటి
యల్లుఁడు బాణ మయ్యె. భీమ 4. 127

గీ. అవుర మెచ్చితి నోబాఁపనయ్య నిన్నుఁ, దిరుగ
కీమాట నీమదిఁ దిరము సేయు, హీనకులుఁ డని
యితఁడు న న్నేహగించి, పలికె నాయాత్మ కది
యంపములికి యయ్యె హరిశ్చ 4 229.

సీ. .. చిలుకవఁగ ముల్కి యనఁగను ఘనము
దనరు ... ఆం భా. 1 313

గి కొంగఁవుమొనను గ్రుచ్చఁబడి యుండు ఇనుప
ముక్క. కొంగరవుముల్లు

ద్వి ననవిల్తు నునుగుందనవుబొమ్మ ముల,కోతల
సీలపుములుకులు దాచినట్లు ..
ద్వి పరమ. 3. 148 పా.

ముళికి ల్కి)నాఁడు = **ముఱికినాఁడు** వి.
జా. ఒకానొక దేశము.

గీ పలికినప్పుడు తేనియ లొలికిపడెడు, జళుకుఁ
జూపులఁ గ్రొమ్మించు లులికిపడెడు, ములికి
నాఁటిది కాఁబోలుఁ జెలికిరాట, కలికి చిలుకల
కొలికి యీతెలికెజోటి. క్రీడా 102.

గీ. ములికినాఁ డనుసీమఁ గోమలుల చూపు, ములికి
నాఁటిన మరుఁడు దా మూర్ఛనొందు ..
శుక 1 258

సీ మూఁడుగ్రామగ్రాసములతోడఁ గూడంగ
మోపూరు పాలించె ముల్కినాఁట ...
క్రీడా. 22.

ములు = **ముల్లు.** వి జా (క. ముళ్ బ
ముండులు, ముండ్లు. హల్లు పర మగునపుడు దీని
యంతిమోకారమునకు లోపము వైకల్పికము)

1. కంటకము, కొన్నివృక్షములకును లతలకును
గల్గువాఁడియైన సూక్ష్మావయవవిశేషము

మ, కలహంబుల్ దమలోనఁ జేసిన నుపేక్షా నైపుణం
బొప్ప శత్రులఁ గూడం దగు భూతదానవుల
పోరుం జూచిన శైలమ్మెయిన్, ములు ముంటం
దగఁ బుచ్చుభంగి భార శాం 2. 418

చం అనవుడు నింతి యీయెడఁ బ్రయాసపడం
బనియేమి యంచు వేగన ములు ముంటఁ
బుచ్చుటయె కార్యముగాఁ దలపోసి ..
విక్ర 1. 145.

కం. ఆఱకాలున విఱిగినములు. కులు దైవను
బిదపఁ జీము కూరిచెడుగతిన్ ...
ప్రబోధ. 2. 49.

సీ ము లు వసి యనఁగను తెలఁగుఁ గంటక

సంజ్ఞ ఆం భా 3 38

2. త్రాసుముల్లు. తూనికలో బరువుల తారతమ్యము సూచించుటకై త్రాసునడుమనుండు అవయవ విశేషము

కం తుల విడి తూఁపఁగ సత్యము, వలనన ములు సూపు గౌరవంబునఁ జేర్మిన్ ..
భార ఆది 4 94

సీ ధనముకలిమియు లేమియుఁ ద్రాసునందు, నిలిపి యెత్తంగ ములు సూపె నిర్ధనత్వ మెక్కుఁడై దానిదిక్కున ..
భార శాం 4 38.

3. నివ్వరి మున్నగుధాన్యపుగింజలకొన నుండు సూక్ష్మావయవము, శూకము.

మ సొరిదం జేర్చనతీఁగమల్లియలు ఖర్జూరంబులున్ బుష్పముం, జరులు న్మామిడిగుత్తులు న్గుసుమము ల్పంపెగలు న్బచ్చగ, న్నెదుపూఁబాళులు గల్గి రాజనపుఁగాంతిన్ దారు ములూపి చే, లరుదార న్నగుఁ బూవుఁ దోఁటల బలాకానీకదంభంబునన్. .. ఆము 1 36.

4 బాణాగ్రము, అలుగు,

ఉ .. నెమ్మదిన్, వచ్చిరె కర్ణనందనుఁడు నామనుమందును నంచు మేనిముల్ వ్రచ్చి వెడందగాయములు పాణితలంబుననంటి చూచుచున్ జై. భా. 3 7.

5 ఒక వస్తువుయొక్క వాఁడియైన యగ్రము

ఉ కోలలసంది నెంపములు గ్రుచ్చిన నంత దిన క్రమంబునన్, మీటిననొవ్వి ఖుక్తిఁ గొననేరక
కేయూర 3 115

6 నఖాగ్రము

సీ. ములు పడి ప్రాఁబడ్డవలరాజు డాగుమీఁద గంధపుఁబూఁత మేళవించి ... విక్ర 8. 7

విణ సన్ననిమొన గలది

ద్వి. ననవిల్తునునుగుందనపు బొమ్మగములు, కొనల నీలపుములుకులు దాచినట్లు, ములుగుబ్బపాలిండ్లమొనలకప్పొదవె ..
ద్వి పరమ 3. 148 పా.

జ ములుకోల, ములుగంప, ములుగత్తి, ములుగోలిమిడి, ములుగోరంట, ములుచంద్ర, ములుచింత, ములుచుట్టు, ములుచూపు, ములుజెముడు, ములుతారు, ములుదోరణము, ములుదోస, ములుబంతి, ములుబూర్గు, ములుమోదుగు, ములుమ్రోంతువు, ములువాలుగ, ములువెంపలి, ములువెలఁగ, ములువెలమ, ములువేగి, ముల్లుత్తి, ముల్త్రొల్లిక

ములుక² వి నిర్దయత

కం. అళు కేల లేదు మదిలోఁ, బలుకానలనడుమ డాఁగి పలుకవు మరుపూ, ములికి కళికి చిలుకల, కొలికి చెలి కిట్టిములుక గూడునె యొందున్ అచ్చ రా ఆర 95

ములుక² = ములక.

(కంటకి, వార్తాకము, ముండ్లవంగ. (వృ వి)

గీ దొండకాయ ములుకకాయ తొట్లకాయ.
హంస. 4 129.

సీ. ములుక వ్రాఁకుడు నీలి గలిజెరు పొడపత్రి దుష్టువు పెన్నేరు తొట్ల వ్రంగ ...
(చిక. చిక.)

సీ. వంగ యనంగను వార్తాక మై యొప్పు కంటకి చను ములుక యన .
ఆం. భా. 2 59

జ ములుకపూవన్నెలు.

ములుకపూవన్నెలు వి బ. (ములుక² + పూ + వన్నెలు) వస్త్రవిశేషము.

సీ మంజిడిమొకమాలు మాదానళంబులు ములుకపూవన్నెలు ముత్తెపరులు .. ధనా. 3. 35

ములుకు. విణ. (క. ములుకు) 1 తీక్ష్ణమైనది, వాఁడియైనది.

గీ. అనుచుఁ బ్రతికూలవాక్యంబు లతివ పలుకఁ, జిలుకాకాపజీరుఁడు చిలుకుములుకు. టఱరు

టెంపలితాఁకున నలసి సొలసి ధీవర్తిన
మెడలి ప్రార్థింపఁ దొడఁగె.
కృ. శకుం 1 192

2 ప్రకాశమానము

ద్వి ములుకుగె పులపంకముక్కలచ్చ. చిలి
కలగములు రంజిలి చుట్టువాఁ ...
ద్వి సామ 8 161

ములుకో(గో)ల = ములికోల వి (ములు + కోల) 1 గుఱ్ఱములను దోలుట కుపయోగించు సాధనము, తోత్త్రము

వ. ... కండరీకుండు కేల నున్నములుకోలయుం
బగ్గంబులు విడిచి ...
హరి. పూ. 2. 224.

సీ ములుకోల యనఁగను గొల్చుము దోత్త్రంబు
ఆం. భా 2. 261

2 వృషభాదుల నడపుట కుపయోగపడు (కొనను) ముల్లు గలకఱ్ఱ, ఎడ్లను బొడిచెడ ముసుకోల.

ఉ. రెడ్డమశియల్ ములుగోలలఁ బూని
యెడ్లకో, చేరులు వైచి దున్నుటకు నేఁగిరి
కొంద్రకుఁ జాలు వచ్చినన్.
వేం. పంచ, 1 687.

ములుగంప. వి. (ములు + కంప) ముళ్ళకంప. (వా)

ములుగత్తి. వి (ములు+కత్తి) ముల్లుతీసికొనుట కుపయోగించు చిన్నకత్తి.

సీ వడిప్రాంత ముతుకగోణము మించుదుటకించు
ములుగత్తి ... వేం పంచ 1 598

ములుగు¹. అ. క్రి 1. మూలుగు

కం. బలదేవుమేను సోఁకిన వెలిమిడిచే వేఁడి
సలచి విటతాటముగా, నిలుగుటతో ములు
గుటతో, నలమటతో నావులింత లంతంతకుఁ
గాన్. ఉ. హరి 6. 77

సీ. తుయపినసశ్వాపకామల లోకవేళ బలిమిమైఁ
గుదియింప ములిగిములిగి ..
రుక్మాం. 5 193.

సీ. సెనగాలి యింతసోఁకిన జాలువిగ్గజంబుల
మోప గని శేషభోగి ములుగ ...
రా వి 3. 48.

మొఱయు, ధ్వనించు.

సి. అలుకనై మీఁజేత నంటనయాక్రొత్తముప్పై
ఁ త్రైము సారె ములుగుచుండ ..
క్రీడా 226

వి. మూలుగుట, ఖేదధ్వని

సీ. వెలయు ఖేదధ్వని ములుగు నాఁగ.
ఆం. భా. 1 123.

ములుగు² వి (సం మూలకమ్) భాండారము, బొక్కసము

కం తలిదండ్రులు గడియించిన. ములుగులలోవిత్త
మెల్ల ముండలకొఱకై, వలపునను సగసి
పెట్టుచు, నెలమి మెయిన్ మరిగె నొక్క
యూడగదానిన్.
ఖల్లా 1. 1 ఆ (శ స)

ములుగొలిమిడి వి (ములు + గొలిమిడి) ఇతురము, ఒకజాతిగొల్బి (వృ వి)

సీ. .. నేతిబీఱ పేరాముటి పీచర ములుగొలి
మిడ చెతిపొట్ల యుమ్మెత్త తిప్ప.
హంస. 4, 10.

ములుగోరంటు వి (ములు + గోరంట) ఝుంటి, పచ్చనిపువ్వులు గలిగి ముండ్లు గల ఒక జాతి పూలమొక్క.

సీ. . కొండ, గోఁగు పొగడ ములుగోరంట
గోరంట వెలమ . హంస. 4 11.

ములుచే(ల్చ). విశే 1. మూర్ఖుఁడు.

కం నెఱకొనుమట్టలికంబును, జెలికాంము మునుపు
దనఁకుఁ జేసినమేలున్, దలఁపక యెగ్గులు

వలికెడు, ములుచలకడ నుండి రేని మోసము
వచ్చున్ యయా 3 89

కం ఇలు సొచ్చి వెడల నేర్వు, మఱియుచు నేనాఁటి
చుట్టమవురా యోరీ, ములుద యిటు నాగ్ర
హ బునఁ, గలిగిన సొమ్మెల్ల గల్ల గట్టి తినం
గన్ విప్ర 4 26

కం మొగమున మీసము గల్గిన, మగవాఁడై తేఁ
గడిందిమగటిమి మీఱన్, తెగఁబడి పోట్లాడ
వలెన్, బిగువేమిర రాచములుచ విడుతునె
నిన్నున్ ఆహ 1 98.

2 మూఢుఁడు

గీ పడుచుపని చేసితివి గేఁగుఁబండ్లకొఱకు, ముత్తి
యంబులు వెలపోయి ములుచ కలఁడె.
భా 5 59.

ఉ. ఒక్కతె యాతిసు తెనక నొంయ్యన నవ్వుచుఁ
జేరఁ బోవ వే, ఒక్కతె యేఁటికి జని యొ
ద్దొ చెలి యాపెనుముల్చ బాఁపఁడే, యక్కఱ
పాటు దా నెఱుఁగు నాపువుగుత్తులతోడి తీఁగె
యం, దొక్కపలాశి గట్టినను యుక్తమ యా
నని నవ్వెఁ గేలిమై. పం 3 199.

3 ధూర్తుఁడు

సీ. చెడుగు గావరి సిచు చెకి కీడ ములుచ బేరజ
మన ధూర్తు పేరువో యు .. అం భా 3 7.

4 మోటయినది.

కం. అమ్మా నీవు సెవులఁ దిరమ్ముగ విన్నావో
లేదొ సిబంటుల్, గ్రమ్ముకొని వానిఁ
జేసిన, యమ్ములుచ నుల్ దలంప వచ్చెరువు
గదా అప్ప రా యు. 103.

సీ నలుపు మీఱినకాయిములుచయొడళ్లు జుంజురు
గడ్డములు .. రసిక. 1. 63.

5 ములుచదనము.

ములుచేంద్ర. వి (ములు + చేంద్ర) వృతువిశే
షము.

మొదగు ఎచ్చారె యారె, వలి
చేంద్రములుచేంద్ర వాడగన్నెరు
ద్వి శ సా 2 662 పం.

ములుచేఁదనము వి. (ములుచ + తనము)
మూర్ఖత్వము

సీ కులగోత్రములవారి వెలిచి ట్టెల కెళ్లు
మోయించుచుండెడు ములుచదనము
హంస 2 6

ములు(ల్లు)చిఁత వి (ముల్లు + ఉచిత ఒక
జాతికూరాకుమొక్క (వృ వి).

ఆ .. ఇది, యేమి నేఁడు వండిరా ములు చిఁత
కూర, యనిన సూపకారు లతనితోడ.
పా మ 5 165.

వ మీయేలికకుఁ గూరలో నెట్టి ప్రియంబని
యడిగి వారనిన ముల్లుచిఁతకూర ప్రియం
బగుట విని సంతసించుచున ..
పాము 5 181, ద్వి పా మ 8 531.

ములుచేట్టు వి (ములు + చేట్టు) సన్నని
మొనగల తిరుగుడుచీల.

ద్వి. మేలిమిబంగారుమీఁది మూఁతలకు, నీలాల ములు
చేట్లు నిలిపినయట్లు, సొగసైననీల చూచు
కములచేత, జిగికల్కుచద్దోయి చెన్నొందు
చుండె మృ వి 1. 6.

ములుచూ(సూ)పు = **ముల్లుచూపు** అ క్రి.
(ములు + చూపు) 1 అతిశయించు

సీ విపమాస్త్రశరమీన విద్యుల్లతలపోయగ ములకు
ములుచూపుకలికిచూపు ...
పరాహ 4. 159, ఆము 1. 63.

2 పూను, యత్నించు

గీ లజ్జ వోలియించు దాలిమి యడఁగించు, నింద
కొడిగట్టు శీలంబు చిందఁజేయు. బ్రహ్మహత్యకు
ములుచూపుఁ బాపవితతి, పంచగోష్ఠివిధంబు
భూపాలపుత్రి. పి. శకుం. 4. 166.

ములుజెముడు వి. (√ములు ...) బొంద
భేదము, ఒకజాతిజెముడు. (శ. ర.).

ములుతాసు వి. (√ములు) ముడ్లకంపలతో నేర్పఱచిన యావరణము, ముడ్లకోడి (మూ. తారు.)

(మృగములను పట్టెడి యొకవిధమగువల అని (శ. ర)

వ .. అరణ్యంబు దరిసి మృగంబులు సంచరించు తావు లరసి ములుతాసు వేయించి ప్రోఁగు వారించి వలలు బిగియించి తెఱ లెత్తించి బోను లొడ్డించి దీములు ఘటించి రామే. 5 81.

ములుతోరణము వి. (ములు + తోరణము) తోరణమువలె నమర్చు ముండ్లవరుస, చోరసాధన విశేషము.

సీ. భవనదిపాహితభ్రమక పేటిక వాలుకాభస్త్రి
తఱముళ్లు గద్దగోళ్లు, ములుదోరణము ...
వేం. పంచ. 3 199.

ములుదోస వి. (ములు + దోస) రోమశి, ముండ్లుగలదోస.

సీ. ... ములుదోస నాఁగను వెలయుఁ గంట
కోర్వారుకమ్ము .. ఆం. భా. 1. 71

ములుబంతి వి. (ములు + బంతి) చెండువలె ముండ్లతో నేర్పఱచిన దొంగవానిపనిముట్టు

కం. మొలు నీలికాసెయును బద,ములు నోర
చ్చులు ధరించి ముసము దలిర్చెన్, సెల
గోయు ములుబంతియు, బలపముఁ గత్తి
యును బూని పటుసాహసి యై
హరిశ్చ. 5. 111.

గీ. కావు ములుబంతి సికముళ్లు గద్దగోరు, నల్ల
దట్టిసబిల్ల కన్నంపుఁగత్తి, బూది దివ్వార్చు
పురు విసు మూఁదుగ్రోవి, తోలువిచ్చిన
మొదలు ముందుగ ధరించి. ప్రబంధ. 759.

కం. ఒలసముఁ గన్నపుఁగత్తియుఁ, కఱముళ్ళును
జొక్కు నీలిదట్టి యుసుముఁ జీమలక్రోలు
గ్రద్దగోరును, ములుబంతియుఁ గత్తెరయును
ముదలఁగు వానిన్ పరమ. 4 184.

ములుబూర్గ(రుగు) వి. (√ములు) శాల్మలీభేదము, ఒకజాతి బూరుగుచెట్టు.

గీ. వెదురు ములుబూర్గు ములురేఁగు వెలఁగ
వేము వాల్మీ. 2 82

ములుము వి. బావులనీరు పాఱించి పండించెడు పొలము (శ. ర)

ములుమోదుగు. వి. (ములు + మోదుగు) రోహితకవృక్షము

వ. హనుమంతు నిరువదిగఱికట్టియల గవాక్షుం బదిములుకుల నొప్పించి ననిచిన ములుమోదుగుల చందంబు నొందించె ..
అచ్చ. రా. యు. 64

ద్వి. బలుసు ముళ్ మోదుగు పచ్చారె యారె
వలిచేంద్ర ములుచేఁగ్ర వాశగన్నేరు.
ద్వి. క. సా. 2, 661. పం
హంస. 4. 11.

ములుమ్రోంతువు. వి. (ములు + మ్రోంతువు) ములుమోదుగు

వ. దీనికి దక్షిణమున ములుమ్రోంతువును దీనికి దక్షిణమున దారెకియుం బోలుకుం బట్టి పొలమునం గూడిన
పిఠాపురము శాసనము 1024
Ep Ind 5. 90 పా.

ములువాలుగ. వి. (√ములు) మత్స్య విశేషము, ఒకజాతి చేప (శ. ర.)

ములువెంపలి వి. (ములు + వెంపలి) కంటకపుంఖి, ఒకజాతి చిన్నమొక్క.

సీ. ములువెంపలి ములుసై గరిసె గుంట
గజ్జేరును దంతి బందారి ... హంస 4 10

ములువెలఁగ, వి. (√ములు) [illegible]ము, ఒకజాతి గడ్డిదుంప. (శ. ర., బ్రౌ.)

ములువెలమ వి. (√ములు) వికంకతము, స్వాదుకంటకము (వృ. వి.).

సీ. ములువెలమ యనఁగఁ జెలఁగును స్వాము
కంటకనామధేయము ... ఆం భా. 2. 46

ములువేగి. వి (ముల + వేగి) వృక్షవిశేషము.
సీ రేఁగు తక్కిలి ములువేగి భూచక్రము
మొక్కస కొక్కస మొల్లమ్రాను.
హంస. 4. 11

ములుస్తె వి (ములు + ఉస్తె) ఒక విధమగు ఉచ్చింత (వృ వి).
సీ ములువెంపలి ములుస్తె గలిజేరు గుంటగల్జేరును
దంతి బంటారి హంస 4 10.

ములాకాను వి అల్లిక
సీ చలిదిపిక్కపుజిల్గుసాలుములాకానుపై నొయ్యా
రముగఁ బింఛ మొయ్యఁ జెరివి.
పాండు 329

ము(లుగు)ల్గుత్తి వి (ములు + గుత్తి ఒక విషమైన చోరసాధనము, దొంగవాని పనిముట్టు
ఉ కత్తియు నీలిచీరయును గంకటిరజ్జువు నార
సంబు ముల్గుత్తియు వాటురాలిసుము
గొంకియు నక్షతలొల్కిబూదియున్
చెన్న. 3 294.

ముల్త్రొల్లిక వి (√ములు) మత్స్యవిశేషము, ఒక జాతి చేప ప్రబంధ 195.

ముల్లంగి. వి (సం మూలకమ్) ఒకజాతిదుంప.
ఆ చేమ కంద గెనుసు చిఱిగోరు పెండ్లము,
పొడఁగు తెల్లగెనుసు బూతగెనుసు, అల్లముల్లి
పెద్దపు ముల్లంగి వెల్లుల్లి, గాఁజరయును మొదలు
గాఁగఁ గలవు హంస 4. 181

ముల్లంగి నాఁగను రీతిఁ గాంచు మూల
కాభిధ. ఆం భా. 2 72.

ముల్లడఁచు అ. క్రి. (ముల్లు + అడఁచు) ముండ్లు గ్రుచ్చి ఆనవాలు చేయు.
సీ. మూసి ముల్లడఁచి గుమ్ముల కొల్పుపై మెత్తు
లూడ్వఁడు పస్తైన నుండుఁగాని
పాండు 4 149

ముల్లాకుతాయి వి (ముల్లు + ఆకురాయి) ఒక విధమగుతాయి, పత్త్రివంకుభేదము (శ ర)

ముల్లిడు. అ క్రి. (ముల్లు + ఇడు) కంచెవేయు, పొలముచుట్టును ముండ్లకంపలనుపాతు
చం మును దవనీమ చేసికొని ముల్లిడి గుద్దట వెండి
చేనిమె, త్తనకయి వేరు వెల్లకియుఁ ద్రవ్వెడు
కర్షకునట్లు .. ఆము 4 219.

ముల్లియ(ల్లె) వి (సం. మూలమ్) 1. మూట.
ద్వి. ఉప్పుముల్లియ నీర నుంచినయట్లు, కప్పురం
బున నగ్ని గప్పినయట్లు ..
బస వు 2 384 పం.

కం నాముద్దుతమ్ముఁ డెన్నఁ, డేమియుఁ దా
మూటఁ గట్ట నెఱుఁగఁ డిదేమో, యీము
డుపుఁ జూడవలె నని, ప్రామినకుతుకమున
ముల్లె విదలిచి కాంచెన్ .. చెన్న 1 115

ద్వి మంచిది నీపని మట్టుచేయింతు. నని కడ లేని
కామాంధకాముని, మురిఁగి సొమ్ములుదీసి
ముల్లెగాఁ గట్టి
ద్వి శ. సా 1 720 పం.

సీ. .. సొమ్ములు ముడుపులు దెమ్మటంచుఁ,
బలుకుచు వారివెంబడి వంటి ముల్లెలు
దెప్పించుకొనుచును ధీరుఁ డగుచు ..
వేం మా. 3. 60.

ఆ. ముచ్చు తీర్థ మేఁగి ముల్లె విడుచుఁగాని,
మ్రొక్కఁ బ్రొద్దు లేదు మొనసి యెప్పుడు.
కుక్క యిల్లు సొచ్చి కుండలు వెదకదా ..
వేమన 2 19.

ముల్లు=ములు. వి జా (బ ముల్లులు, ముండులు, ముళ్లు)
1 కంటకము, కొన్ని వృక్షతాదులకుఁ గల్గు వాఁడియైన సూక్ష్మావయవ విశేషము
ఆ. ఒక్కపెట్టిలోన నొప్పారుజ్యోతుల, రెంటిఁ
గాంచి వాఁడిముంటఁ బొడిచె ..
భాగ. 9 51.

కం ములు చెడకొనని ఘనపు బల్లెములతోడ
ముక్తిభామచెవులకు, జల్లెరుగుబువ్వ లగు
షవు, ఉల్లసిలువలరక్కశాక మొదుగుగఁ
గొనుచున్ ఆము 4 195

ఁగిరి కన్నెవంటి ముంట గీఁచఁ గన్నఁ గన్న
తల్లి దెట్టు, నన్ను నకియ నిట్టు లేటి కంటి
కంటి వెఱ్ఱి పుట్టు
రాహ 4 195, భో. రా 3 249

2 కంటకుడు (క్షుద్రశత్రువు)

ద్వి ముల్లో ముల్లుకును ముల్లైనయట్టి, బల్లిదు
మనపుత్రు బవరంబులోన, నేడు శత్రు
మ్మిల్లుడు పిల్లిచు వాలి
రం రా ఉ 146 పొ 28 పం.

3. ముండ్లపంది మేనమీఁద నుండు బలిష్ఠమై
వాఁడియైనరోమము శలలము.

గీ .. బలితంపుటినుపకట్లమర నొప్పు, వెండి
గునపంబులో కాక వెండికట్ల యినుపగున
పంబులో యనఁ దనరి కురిసె, నెంతయును
జిత్తరులుగ నెఱముండ్లు కా 6 8

గీ పాండుమహుళీపాపరంపలు వెడల, కింటి
లో నేదుముల్ల యెయ్యి నిండుముఖికి ..
ఆము 5. 84

4 త్రాసుముల్లు, తూనికలో బరువుల తారతమ్య
ము సూచించు త్రాసునడుమనుండు అవ
యవ విశేషము (వా)

5 శూకము, నివ్వరి, మొ. ధాన్యపుగింజలకొన
నుండు సూక్ష్మావయవము.

చం. బలిసినహాల్లకచ్ఛటలపైఁ దమజుంజుఱుముండ్లు
రాయఁగాఁ, గలమము లుండుఁ బండి
యొఱుగంబండి నీ రెడలింపఁ దృష్ణలోఁ,
వంకొన వంగి మున్ జలముఁ ద్రావెడు
క్రిందటివ్రేళ్ళు మీఁదటన్, నిలిపి మరంద
మానుకరణిన్ నిఃట్టోపవనానిలాహతిన్
ఆము 1 67.

సీ .. ముల్లు నా శూకంబు పొలుపు గాంచు.
అం. శా 2. 226

6 ఒక వస్తువుయొక్క వాఁడియైన యగ్ర
భాగము

ద్వి కల్లగుట్టమునకుఁ గంకటిం బట్టి, ముల్లును
మిళిగెయు మోపుట గాక, యుత్తమాశ్వ
ములు వాగెత్తిన రౌతు, చిత్తానఁ గల
యట్లు చెలరేఁగి దాఁటు
ప్రభులిం. 3 9 పొ 2 పం.

నీళ్లలోనిముల్లు = కనిపెట్టుటకు సాధ్యము
కానిది

గీ ఉన్నదైతేయు లందఱుఁ గన్నవారు, గన్న
దిక్కులఁ బోయి సంగరములోన, నడఁగి
రటు నీళ్లలోనిముల్లైరి గాని, నేడు దుదిగా
ధరిత్రికి నెగయ లేరు ఉ. హరి 4. 24.

ఆ అల్లనీళ్లలోనిముల్లయినది యిది, యెట్టు
లనుచు నిశ్చయింప రాదు
పాంఁగ 2. 254

సా ముల్లు పుచ్చి కొఱ్ఱడఁచినట్లు = కాలిలో
గ్రుచ్చుకొన్నముల్లు తీసి దానికి మాఱుగా
గసి గిగఁగొట్టినట్లు. చిన్నబాధ తీర్చి పెద్ద
బాధ కలిగించుట అని తాత్పర్యము

చం. ఉడుపతిబింబకిన్ నెఱచి యమా [illegible] యమా
నవి పేరుటామనిన్, ముసెడు [illegible]
ముయ్యెడగు ట్టయినట్టియి [illegible]
గునె తాపవహ్ని మనమై [illegible] ముల్లు
పుచ్చి కొ, ఱ్ఱడచిన చందముయ్యెఁ [illegible]
యొలదోఁటఁ జరింప కింటికిన్
మనుచ [illegible]

ఱ. ముండ్లకంచె, ముండ్లపంది, ముండ్లములు
చిఁత, ముల్లాకు, ముల్లిడు, ముల్లుగుంట,
ముల్లొాచ.

ముల్లుచూ(సూ)పు = ములుచూపు. అ. క్రి. (ముల్లు + చూపు) 1 త్రాసునం దుంచినవస్తువులతగ్గు మొగ్గులను సూచించు, మొగ్గును చూపు.

గీ. మునుల తాల్మికి నెవ్వఁడు ముల్లుసూపు
మగల మగువల నెవ్వఁడు మరులుగొలుపు
భాగ. 10. ఉ. 10

ఆ. సత్య మశ్వమేధశతముఁ ద్రాసునఁ బెట్టి,
తూన్ప ముల్లుసూపెఁ దుదకు సత్య. మట్టిసత్య
మునకు సకలవేదంబులు, సకలధర్మములును
సాటిరావు. కృ. శకుం. 2. 128

2 అతిశయించు.

సీ. ధీరతాగుణమున మేరువుతో నెత్తుజూచిన
యెడ ముల్లుసూపువాఁడు ..
దశకు. 1. 75.

సీ. ఎవ్వఁ డేయవధాన మెఱుఁగు నయ్యవధాన
మున వానిఁ గించక ముల్లుసూప
విక్ర. 1. 20

ముల్లూచే. వి. (ముల్లు + ఊచే) తృణవిశేషము
హంస. 5. 45

ముల్లూచి. వి. తృణవిశేషము. ఒకవిధమగు గడ్డి .. ప్రబంధ. 01

ముళ్ళపేరు. వి. (√ ముడి) స్త్రీల కంఠాభరణవిశేషము.

సీ. గొప్పఁబయ్యెదలోనఁ దిక్కాటల్లుచుఁ జాలఁ
గ్రుళ్ళుచన్నుల నొప్పుముళ్ళపేరు ..
కళా. 1. 102

ముళ్ళమారి. విశే. (√ముడి¹) ఒండొరులకు విరోధమును గల్పించునది, దుశ్శీల, చెనటి: దుశ్శీలుఁడు

సీ. ఇచ్చకమ్ములు దెచ్చుముళ్ళమారి ...
శ్రీరం. మా. 5. 34.

ముళ్ళువేయు. స. క్రి. (√ముడి¹) 1 ముళ్ళు వెట్టు. ఒండొంటితో బంధించు.

వ. .. శేషవాసుకిముఖ్యమహానాగంబుల ముళ్లు
వేసి చుట్టినం గాని దీనిమొదలివలము
కొలపెట్టరాదు .. వరాహ. 12. 43

2 ఒండొరులకు విరోధము కల్పించు

(వ్యవ.) వాఁడు ముళ్ళువేయుటలో చాల గట్టివాఁడు.

మువ్వ¹. వి. (మూఁడు + వ) మొనను మూఁడు సందులుగల పెద్దగజ్జె, కింకిణి.

ఉ. మువ్వలు గంటలు న్మొరయ ముందటికూఁ
కటి రావిరేకతో, నవ్వసజాతుఁ డాడు ..
హరి. పూ. 5. 191

సీ. పచ్చియేనికతోలుపచ్చడంబు ధరించి గిలుకు
మువ్వలకోలఁ గేలఁ బట్టి ...
హర. 5. 55.

చం. మలయపుగాలి రేలు వనమాలివిమానపతాక
ఘల్లుమం, చులియఁ బసిండిమువ్వగమి
యొక్కొకమాటు గదల్ప
ఆము. 1. 74, అం. భా. 2. 151

వ్యవహారమునందలి కొన్ని విశేషప్రయోగములు.

మొన్న కొన్నబిందె మువ్వలాగున నున్నది

(అనఁగా తేలికయై ఇంపుగనున్న దనుట.)

ఈదినము లంఘనము చేసినచో రేపటికి శరీరము మువ్వలాగున నుండును. (అనఁగా తేలికగా నుండు ననుట.)

చూ. మువ్వకోడియ, మువ్వదోనె, మువ్వపసరము

మువ్వ². వి. ఒకానొక పట్టణము.

('మువ్వపురి' క్షేత్రయ ఊరు)

మువ్వంక. వి.వి. (మూఁడు + వంకలు) మూఁడు వంకలు గలది

సీ. మువ్వంకమురువుతో మురళి యొక్కొకవేళ
మ్రోయించు భువనైకమోహనముగ ...
పాండు. 4. 134.

సీ. ముప్పంకమురువుతో మురళి యూఁదెడునిండు
సొగసు గోవులఁ జక్కఁ జొక్కఁజేయు ..
ఘటికా. 1 123.

ముప్పంకపట్టిస వి (ముప్పంక + పట్టిస) త్రిశూలము

సీ విరుదురాకాసులఁ బరిమార్చు ముప్పంకపట్టి
సకా మనోభవవిరామ ... నిరం 3. 12.

ముప్పంచే. వి. (మూఁడు + పంచలు-వృత్తిని వర్ణలోపాదులు) మూఁడుపంచలు.

సీ. పొడవైనముప్పంచఁ బోలుచునట్లుగ నేనుఁ
గులకు గుజ్జములకుఁ గొట్టములును ...
భార ఉద్యో. 1 93

విశే. మూఁడుపంచలు గలది (శ. ర.).

ముప్పంచాకు. వి. (మూఁడు + పంచేలు + ఆకు) ముయ్యాకుపొన్న (వృ వి) (శ. ర.)

ముప్పంచే. వి వృక్షవిశేషము.

ద్వి తేవదారువు కల్వ దేవకాంచనము, నాపిరి రేల
ముప్పంచు పంచాది ..
ద్వి శ సా 2. 666 పం

ముప్పంటులు. వి. బ. (మూఁడు + అంటులు) నెలపురుడు.

సీ. తనరి ముప్పంటుల దినముల యందు పూతన
చనుబాలతోఁ ద్రావె నుసుర, నెటి బోరగిలి
యాడనేటనిన్నాఁడ పాదమునఁ దుత్తుమురుగాఁ
దాఁచె బండి. హరి పూ 8 58

ఉ. చంట విషంబు మెత్తుకొని చంపుదు నర్భకు
నంచు వచ్చి ముప్పంటులనాఁడు పూతన
యవారణ నెత్తికొనంగఁ జన్నుఁజాల్గొం
టయుఁ బ్రాణముల్ దిగివికోలును..
హరి ఉ 4 235.

ముప్పకోడియ(డె) వి. (ముప్ప¹ + కోడియ) కాఁడికిని గంతకును క్రొత్తగా నలవడిచెడి యెద్దు (శ. ర.).

ముప్పదొనె. వి. (√ముప్ప¹) అడుగున ఒంటి పలక గలదొనె. (శ ర.)

ముప్పన్నియవేల్పు వి (మూఁడు + వన్నియలు + వేల్పు) సూర్యుఁడు

కం పువ్వులఁ బూఁతలు గైకొని, యవ్వల
యౌవనజభావనావము లలరన్, జవ్వనులు
మెలఁగ నత్తఱి, ముప్పన్నియవేల్పు చరమ
భూధర మెక్కెన్ ఘటికా 2 134.

ముప్పన్నె విశే. (మూఁడు + వన్నెలు) మూఁడురంగులు గలది.

సీ ముప్పన్నెపులితోలు మొలదిండుగాఁ గట్టి
కర్కోటకాహిఁ బాగ గ బిగించి ..
హర. 5 55

సీ. తనుభృశత్రాస్త వేష్టనలగ్నబర్హిబర్హంబు
ముప్పన్నెంచుంగై చెలంగ .. ఆము. 1. 56

ముప్పన్నెమెక(గ)ము వి (ముప్పన్నె + మెకము) పులి, చిత్రకాయము

సీ కటిభాగమునయందుఁ గట్టు రంగులు నాఁబ
వె లుగారు ముప్పన్నెమెకముతోలు ..
కాశీ 2 146.

సీ కమ్మల నిప్పుకల్ గ్రమ్మంచు ముప్పన్నె మెక
మిర్లఁ గదియుపోలికల మొసలి, కన్నుల
రాకాసిమిన్న కోన మెకంపుగుంపులఁ, దార్కొని
యంపవాన గురని . అచ్చ రా యు 311

సీ ముప్పన్నెమెకముతోల్మన్నపు నడికట్టు నయ
చక్రాయుధచ్ఛవిని దెగడ .. రంగా 1

సీ ముడిచినయొంటికెంజడ మూయ ముప్పన్నె
మెగముతోలు కిరీటముగ ధరించి ...
మనుచ 1. 59

ముప్పన్నెవిల్లు వి. (ముప్పన్నె + విల్లు) ఇంద్రధనుస్సు

గీ. వర్షధారావశేషాన్వవాయయుక్తి, వాయువశ
మునఁ దెరలుముప్పన్నెవిల్లు, వేడ్క వెన్నాడు
శశివోలె వెలఁది చాపలమున సంమాహరించు

శుకము దవులుచు పాండు 4 235

ముప్వపసరము = ముప్వకోడియ (శ. ర).

ముప్వీసము వి. (మూఁడు + వీసములు) 1. రూకలో పదాఱింట మూఁడు భాగములు.

సీ. ... పణషోడశాంశంబు పరఁగు వీస, మనఁగ .
ముప్వీస మంచనఁ బొల్చుఁ దత్త్రి
యాఖ్యయై ... ఆం. భా 2 272

2. ఒకవస్తువున పదునాఱు భాగములలో మూఁడు భాగములు (శ. ర)

ముప్వ(వు)రు = ముగ్గురు న. ఐ. (√మూఁడు) ముగ్గురు.

(మూఁడు శబ్దమునకు మహన్మహాత్త్వార్థకరూపము)

కం. అవ్వాలాంగనజానిస ముప్వురు సిల్కుటకుఁ
దాన మూలం బనుచున్, నెవ్వగలు వగల నీనం.
గ్రొవ్వటి వెసఁ జొచ్చె నగ్నికుండము లోనన్.
విక్ర 6 150

కం. ఇవ్విధమున నధ్వశ్రమ మవ్వనమునఁ దీర్చి
కొని వనాటప్రవరుల్, నప్వుమొగంబుం తోఁ
జని, ముప్వురుదొరలకును జాఁగి మ్రొక్కిన
పిదపన్ రామా 7 11.

శా. స్త్రీలన్ ముప్వుర నిచ్చె నాత్మసుతన్
జ్యేష్ఠానుపూర్వంబుగాన్ ...
ఉ. రా. 1 293. భాగ ఆది 5 84.

కం. అనఘా మతిమాఁ సంజ్ఞుఁ డతనికి ముపురుం,
తనయులు సుమతియుఁ బృథుఁడును, ఘనుఁ
డప్రతిరథుఁడు ననఁ బ్రకాశితతేజుల్.
హరి పూ 3 82

కం. అమ్ముత్రిపురికి గానము హరి, యిమ్మెయి నఖి
లంబు నేర్పు .. కళా 2, 37.

సీ. అనఘుతఁ దాని నతుగుమల్లికార్జునుండు, కూర్మి
ముదగొండశరభన్నకూఁతు నంద, రీసతీమణిఁ
బెండ్లియై భాసురశ్రీ, మూర్తులను బోలుతన
యుల ముపురఁ గనియె. చెన్న. పీఠి 41

ముప్వెట్టి. వి. (మూఁడు + వెట్టులు) త్రివిధమగుకూలి లేని సేవలు.

మ .. అసురాధిపు ముప్వెట్టియుఁ గొన్న
రాక్షసకులాధీశుండ .. భా. రా యు 200

ఉ. ఇట్టివిధంబునన్ విబుధు లెప్పుడునుం గను
గాపులట్లు ము,ప్వెట్టియుఁ జేసి చేసి .
హర. 3 11.

శా. లీలం గొంటి కుబేరపుష్పకము బల్మిం గట్టి
ముప్వెట్టులం, దూలం దోలితి వాసవాదిసుర
లన్ ... భా. రా యు. 54

గీ. అష్టదిగ్రాజులను దవ కరియుఁ గోరు, వెట్టు
కాపులఁ జేసి ముప్వెట్టి గొనిరె ...
తపతీ. 1. 25.

ముప్వెత. వి (మూఁడు + వెతలు) త్రివిధమగు బాధలు.

ద్వి. తలలిపోవఁగనీక ధరఁ గిటికిచి, మొలలు
వెట్టఁగఁ గట్టి ముప్వెతఁ బెట్టి ...
ద్వి. హరిశ్చ ఉ 1264 పం

ముప్వెలుఁగు వి. (మూఁడు + వెలుఁగులు) 1 త్రేతాగ్నులు, మూఁడగ్నులు.

గీ. కెడల బలరామకృష్ణులు నడుమఁ దాను
భద్రదంతావళము నెక్కి పాండవేయ
ముఖ్యుఁ డతిరాజసంబున ముప్వెలుంగు,
పోలికఁ బొసఁగ వచ్చెను బ్రోలికడకు ...
విజ. వి. 3. 177

2 సూర్యుఁడు.

గీ. ముప్వెలుఁగులోని పరతత్త్వమో యనంగ,
శుద్ధనాట్యంపుఁదెరువునఁ జూడఁ బొలిచె
శుక. 3. 85.

ముప్వేల్పుటిక్క = ముప్వేలుపులయిక్క. వి ముకుంద 1. 34. పా 2. పం.

ముప్వేలుపులయిక్క = ముప్వేల్పుటిక్క వి. (ముప్వేలుపులు + ఇక్క) సూర్యుఁడు.

గీ. కోరి మువ్వేలుపులయుక్క కొలమునందు,
జమిలిచావంచకేర్లరాచలివెలుఁగున, కేపుతోఁ
బుట్టె వెడరులు వాపి పజలఁ, బ్రోవ నరుదుగ
నిరుదుగమూపు లూని అచ్చ రా. బాల. 132

మువ్వేలుపులు వి. బ మూఁడు + వేలుపులు త్రిమూర్తులు, బ్రహ్మవిష్ణుమహేశ్వరులు

(చూ మువ్వేలుపులయిక్క)

మునటి. సం వి ఈ స్త్రీ ధాన్యవిశేషము, ఒకజాతిధాన్యము

ముష సం వి ఆ స్త్రీ లోహములను కరిగించెడి మూస, మూష.

ముషితము. సం విశే. (అ అ అ) 1 దొంగిలింపఁబడినది అపహరింపఁబడినది. 2 మోసపుచ్చఁబడినది వంచింపఁబడినది.

ముష్కము. సం వి అ పుం 1 అండము, వృషణము. 2. అండకోశము, అండములుండు సంచివంటితోలు. 3. సమూహము, రాశి, ప్రోగు, మొత్తము 4. మొక్కపుచెట్టు, మోఁకము (వృ వి.)

ముష్కరుఁడు సం విశే (అ ఆ అ) 1 పెద్ద వృషణములు కలవాఁడు 2 దుష్టుఁడు

క. ముష్కరహితవృత్తిని బర, పుష్కర
పత్త్రాళిఁ బట్టి భోగించుటచే, ముష్కరహి
తుఁడవు గమ్మని, నిష్కరుణ శపించి మౌని
నిలయముఁ జేరున్ . దశా 7 1 164

3 కృపణుడు, దీనుఁడు

మ. ధరణీరాజ్యము గోలుపోయి .. ముష్కరుల
న్నార్థులఁ గొల్చిన న్గలదె సౌఖ్యం బెంత
యున్ .. భార అర 6 165

శ్లో గతశ్రీకాన్ హృతరాజ్యాన్ కృపణాన్ గత
చేతసః, అరణ్యవాసినః పార్థా న్నానురోద్ధుం
త్వమర్హసి .. సం భార వన 268 16

4 మూర్ఖుడు

మ. . అధర్మప్రవృత్తుండు జూదరి వెంటం దమకించి
సౌబలునిచేతన్ భూమి గోల్పోయి ముష్క
రుఁడై వెండియు నొడ్డఁగా నతఁడు వశ
ప్రౌఢిమై గెల్చె ....
భార ఉద్యో 3. 358 4 81.

క గురుఁ దల్లిని దండ్రిని సోదరుని నకారణము
ద్రోల్లడము బల్కన ము, ష్కరుచేత సూఱు
పణములు, ధరణీశుఁడు గొనుట నీతి దండువ
పేరన్ విజ్ఞా ప్రా 43.

ముష్కుఁడు సం. వి అ పుం 1 మాంసలుఁడు బలవంతుఁడైన మనుష్యుఁడు 2 చోరుఁడు దొంగ.

ముష్టి సం వి ఇ స్త్రీ 1. పిడికిలి 2 పిడికెఁడు బియ్యము మొ

గీ. ఇంట నెవ్వాఁడయిన బిక్ష మిడిన ముష్టిఁ
బెట్టినఁ గరాళితేజి యొప్పిదము దోఁప,
నెగిరిపడి యిందులకు మీర లెవ్వ రనుచుఁ,
బెద్దపులిఁబోలె రొప్పు నాబిసరుహాక్షి
శుక. 3 348

3 బిచ్చము. (ఈయర్థము తెనుఁగునందుమాత్రమే కానవచ్చుచున్నది)

సీ మిన్నంతసంపదఁ జెన్నారయుండియు ముష్టికి
లోనయ్యె ముదితనడుము .
చంద్రా 2 [illegible]

(ఇట పిడికిలియని రెండవ యర్థము.)

4 పిడి, కత్తిపిడి 5 పలపరిమాణము 6 అపహరించుట, దొంగిలించుట.

ముష్టింధయుఁడు సం వి అ పుం. పిడికిలి నోట నుంచుకొని చప్పరించువాడు, శిశువు, చంటి పిల్లవాఁడు

ముష్టింపచుఁడు సం. విశే (అ ఆ అ దరిద్రుఁడు (శ ం)

ముష్టికాంతకుఁడు. సం వి అ పుం ముష్టికుఁ జంపినవాఁడు, బలరాముఁడు.

ముష్టికుఁడు సం. వి. అ. పుం. 1 స్వర్ణకారుఁడు, బంగారుపనివాఁడు 2 ముష్టికాసురుఁడు

(కంసుని మల్లురలోని వాఁడు)

ముష్టిదేశము సం. వి. అ. పుం. పిడికిటఁ బట్టు చోటు, వింటినడిమి ప్రదేశము

ముష్టిద్యూతము. సం. వి. అ. న. ఒక రకపు జూదము, గవ్వల ముష్టితో నాడుజూదము

ముష్టిబంధము సం. వి. అ. పుం. 1 పిడికిలి పట్టుట, సంగ్రాహము. 2 పిడికెఁడువస్తువు.

ముష్టిమేయము సం. విణ. (అ ఆ అ) పిడికిటఁ గొలువఁ దగినది.

ముష్టియుద్ధము సం. వి. అ. న. గుద్దులాట.

ముష్టీముష్టి సం. అవ్య. ఒండొరులు పిడికిళ్ళచే గ్రుద్దుకొని చేయునట్టి యుద్ధము

(ఈ క్రిందిభాగవతపద్యమునందుముష్టాముష్టి అని యతియం దాకారము ప్రయోగింపఁబడినది కాని 'ముష్టాముష్టి, బాహాబాహి' మొదలగు ప్రయోగము లసాధువు లని 'అన్యేషామపిదృశ్యతే' సూత్ర మనోరమ యందు సిద్ధాంతము చేయఁబడినది

కం. భీమాసురవీరులము, ష్టాముష్టి రణచ్ఛటచ్ఛటా
శబ్దం బుద్దామం బై తద్వ్యాపినమ, హామ్మృగ
పతులకు నతిభయానక మయ్యెన్ ...
భాగ. అం. 3 395.

ముసగస వి. కోపమున గలుగు చిఱచిఱ

కం. అసమంజుని వెడలించిన, వసుధేశ్వరుఁ
డేఁనాపవాదముఁ జెందెన్, దెస తెలియఁగినవర
ములు గా ముసగసలని కైక నోరుమూయించెఁ
బటిన్ చం. రా. 4. 56

గీ. ముసగసలఁ బోరుగురుభీష్మముఖుల సఖుల,
నాత్మసైన్య శ్రేష్ఠు లైనవారిఁ, జూచి
యధిపతి యొక్కడిసుద్దు లనుచు, నడిగినా
రందులోఁ దగినంతఁ జెప్ప. రాఘవ. 4 49.

2 గుసగుస, రహస్యసల్లాపము

కం. రాచిలుక రాణివాసము, లోచెలి యొలమావి
చిన్నియుప్పరిగలపైఁ, జూచితె ముసగస
లాడుచుఁ, జూచెద రాతలిరుఁబెడప్పసోరణ
గండ్లన్, శుక 2 91

సీ. ... ముసగస గుసగుస ముచ్చట యన సల్లాప
సంజ్ఞ లై యుల్లసిల్లు ...
అం. భా. 1 117.

ముసజ్జీ. వి. వస్త్రవిశేషము

రగడ. మాదళంబులు వెన్నమణుగులు ముసజ్జీలు
చాదరలు పైరిణీల్చక్కనిబాయీలు
హంస 5 356.

ముస(ర)ద్ది వి. లేఖకుఁడు, వ్రాయసకాఁడు

సీ. దేశపాండ్యా తాను దినవలె నని చెప్పు ముస
రద్ది దెవిలోన మొఱఁగి చెప్పు.
వేణు 16.

చం. అనుకులవార్త తెల్ల సమయ పుముసద్ది
లిఖింపఁ పంపునా, దనచరణమ్ము
ల వి 4 119.

(ముఖాది ఆపముద్రి.)

ముసనాఖు వి. అందెము ప్రక్కతెర.

సీ. అలరారుకురువేఱుతళుకుబల్మసనాఖుఁ బరు
వంపుఁ బోగడపూబటువుదిండ్లు ...
చంద్రా. 3. 69.

సీ. ఉదిరకంకణము లింపొసఁగు దంతపుగోడెల్
నయము మించిన ముసనాఖుసడము ...
రా. వి. 2 43.

సీ. . ముసనాఖుకుచ్చులు పసిఁడిసరిగె కుట్లు
తాపెత బటువులు ... అందలం బెక్కి ...
దశా. 7 129.

ముసపు. వి. ముచ్చట, కోరిక, అభిలాషము

సీ. కేవ సాజవరాలిలావణ్యసరసిలో మునుఁగుదు
నెన్నఁడు ముసపు దీఱ.
వరాహ. 11 56.

ముసముస వి. 1. పంది మూర్కొనుటయందలి ధ్వని కనుకరణము

గీ. ముట్టె బిగియించు ముసముస మూరకొనుచు
వడరు సంభృతఘోణి యజ్ఞఘోణి ...
భాగ 3. 418.

2 ముసరుట క్రిమ్ముటయం దగుననుకరణము

వ .. చెరలు కదుపులతెన్నగా బుస్సుబుస్సనఁ గూర్కి యెగఁబీర్చుచు ముసముసన ముసరు కటకచీకటితుటుముల నందంద గ్రందుకొని బొల్లిమొకంబు మెకంబులును ....
ప్రబంధ. 186

3 పడిసెము పట్టినప్పుడు బిడ్డలు విడుచు శ్వాసముల ధ్వని కనుకరణము

(చూ ముసముసలాడు.)

4 కోపమున గలుగు చిఱచిఱ

సీ. ముసముస జంకించు మొకరితుమ్మెద బారుపూఁ
బోఁడిపాలపు వేర్పున హరించె
భాను 3. 24.

(శ ర పా ముసరి జంకింపుచు ముద్రి పా.)

జ ముసముసమను, ముసముసయను, ముసముసలాడు.

ముసముసమను అ క్రి (ముసముస + అను)

1. ముసముసమని ధ్వనిచేయు

సీ ముసముసమనఁ జుట్టి కొసవెండ్రుకలు వట్టి
పాముమ్మని యందియ లులియఁదాఁచి ...
కవిక. 4. 166 (శ. ర. పా.)

2 కోపమున చిఱచిఱలాడు

ద్వి ముసలి రోషంబున ముసముసమనుచు,
ముసలలాంగలముల మునుకొని విసరె.
అభిమన్యుచరిత్ర (శ. ర)

ముసముసయను. అ క్రి. (ముసముస + అను) కోపమున చిఱచిఱలాడు.

కం జలరుహాసంజాత సభాస్థమున కొగి నేఁగి
యతని సత్త్వగుణంబున్, దెలియుట కై మతి
వందనములు సేయక యున్న వజుఁడు ముస
ముసయనుచున్ భాగ 10 ఉ 1269.

ముసముసలాడు అ క్రి. (ముసముసలు + ఆడు) బిడ్డలు, పడిసెముచే ముసముసయని శ్వాసము విడుచు

(వ్యవ) ఆ పిల్లవాఁడు మూనాళ్ళనుండి ముసముసలాడుచున్నాఁడు

ముసరికొను అ క్రి. (ముసరు + కొను, స్వార్థమున) కలియు, పర్వు, వ్యాపించు.

కం ఇదె ప్రేఁపయడలి ప్రమథులు, ముసముస
శతకోటిసంఖ్య ముసరికొని ప్రియంబు
దలిర్ప దీనఁ గోలలు, గుదియలు కై కొండ్రు
తమకుఁ గోరి ధరింపన్,
హరి ఉ 6 14.

స. క్రి. చుట్టుకొను, పరివేష్టించు

వ. అనుచుం గనుంగొనుచు ముసరికొని చనుచుండం బాయీలరాజనందన రాజమందిరంబు చక్కటికి నరుగునవసరంబున .
భార. విరా. 1. 300.

ముసరు. అ. క్రి (క. ముసఱు. త. మూసు)

1. పర్వు, వ్యాపించు.

సీ. మోహంబువలనఁ బై ముసరు లోభంబు
లోభావేశమువఁ గాను మగ్గలించు ...
భార అర. 4. 288.

గీ వాసితానవరుచిరనిశ్వాసములకు. ముసరి
కారించు నెలదేఁటి ముసురుఁ జోపి ...
కు. సం. 9. 318.

సీ. సంయమీంద్రులు శివార్చనలు చెల్లింపక
ప్రసవంబునకుఁ దేఁటి ముసరి వెఱచు ...
పి. శకుం. 2. 45.

2. పైఁబడు.

కం. ...ఏను నివ్వెఱపడితిన్, జీవ్వన ముసరి
కిరాతులు, క్రొవ్వెసకంబెసఁగఁ జూఱగొని
రజ్జనులన్ .. భార మౌ 18.

కం. వాసవనందనుఁ డెంతయు, గాసిలి
యున్నాఁడు మనలఁ గని యించుకయుం,
దా సైరణ సేయఁడు గనుఁ మోసము
లేకొక్కమొగిన ముసరఁగ వలయున్ ...
భార. విరా 4 231

కం. తృణావర్తుఁ డవని కవచాటముగా,
సుంకరువలియై విసవిస, వరు దరు దవ
ముసరి విసరి వారిఁ గొనిపోయెన్ ..
భాగ. 10 పూ 264

బ ముసరికొను

ముసలము సం. వి అ. పుం న. 1. దుడ్డుకఱ్ఱ 2 రోఁకలి 3 శస్త్రవైద్యమునందలి సాధన విశేషము

ముసలాముసలి సం అవ్య. రోఁకళ్లతో జరుగు నది (యుద్ధము)

ముసలాయుధుడు సం వి అ. పుం. బలరాముడు

ముసలి = ముదుసలి. విశే. వృద్ధుడు ; వృద్ధ

కం. ముసలిగదా పుట్టినిల్లు ముఖో్వష్ణతకున్.
మనుచ 6. 47

కం. పేఁకి నెద్దులు తే కూ,రూరికి మోచుకొని
తిరుగునొక ముసలియు నేఁ డేలు గలిగి యొక
యెద్దున బోరఁదిగఁబరుఁడు సరియె పురికాఁ
వుఁకున్ రా. వి. 1 56.

సీ ముదివాఁడు ముదుసలి ముసలి పెద్ద
ముదుకు .. అంగడం బనఁగను నలరు
వృద్ధాభిధ .
ఆం భా. 2. 119, ఆము 5. 58

జ ముసలితనము

ముస(ష)లి వి సం వి న్ పుం. 1. బలరాముఁడు 2. శివుఁడు. ఈ. స్త్రీ. బల్లి, గృహగోధిక

ముసలితనము వి (ముసలి+తనము) వృద్ధత్వము, ముదిమి

కం. పరసేవనంబానం దన, ముసలితనం బడిగి తరుణ
మూర్తియుతుండై, వసుధావరుఁ డంటికిఁ జని.
విక్ర 2. 157.

సీ, ముదిమి ముప్పనఁ దగు ముసలితనము ..
ఆం భా. 2. 118.

ముసల్యుఁడు. సం. విశే. (అ ఆ అ । రోఁకటిచేఁ జంపఁదగినవాఁడు.

ముసాంబ్రము వి. (హిం ముసాంబర్ మి. బ్రౌ.) ఒక విధమగు మందుపస్తువు. (శ ర)

ముసాపు. వి. నానుడువాన. ముసాబు (శ ర).

ముసాబు. వి నానుడువాన.

ఆ. తన్నుఁ దెలియకున్నఁ దగ వేదములు వెట్టి,
సన్న్యసంపదకు ముసాబు వెట్టి వేమన 2 442.

ముసానమ్మ వి. ఒకానొక గ్రామదేవత.

శ్రీ మోసపోక ముసానమ్మ ముదరాలు, దారె
నడినప్డు లేక పాతాళమునకు
కాశీ. 5 269.

ముసి. విశే. 1. అసత్యము, బొంకు.

కం. గతజీవుఁడు వ్రేఁ గని యెడు, కత యది ముసి
యయ్యెఁ బరకంరుని యెడఁ దా, నతఁడు
మను బ్రతికి వ్రేఁగై, బతిమాలిచె జగముఁ
బచ్చి భారము వాపెన్ రామా. 8. 230.

2 వి. బాధ.

(చూ. ముసిముట్టు)

● ముసిముట్టు

ముసించు. అ. క్రి చెడు.

ద్వి. బుద్ధి గల్గినయానుబుద్ధియుఁ జూటి, బుద్ధి చెప్పి
నను నాబుద్ధి ముసించె ...
ద్వి శ. సా 1. 692 పం.

ముసిఁడి. వి ముష్టిచెట్టు, వృక్షవిశేషము, ముష్టిపండు.

(దీనిపండ్లు మిక్కిలి చేదై ప్రాణాపాయకరములై యుండును).

సీ. పూతాక్రాంతపవనంబు పూరించుపుక్కిళ్లు ముసిఁ
డిపండులతోడ ముద్దుగుఱియ ... క్రీడా 224

సీ. ముసిఁడిబ్రాఁకునఁ బండ్లు పసమీఱఁ గలిగించి
యించున కేల పుట్టించఁడయ్యె ...
నీలా. 1 111.

సీ. ముసిఁడిబ్రాఁకున నైతము పండ్లు గల్పించి
చెఱకున కేల సృజింపఁడాయె ...
వైజ 3. 121.

ఆ. విను మనుష్యలోకమున సిరి యగునె యాఁకొని
ముసిండి దినినఁ బ్రొవ్వు లావుఁ, గలుగునయ్య
కుబిక్షుస్నానన మంత్రితంబు గాస్యతంత్ర
మగునె భార ఉద్యో 3 333.

ముసిమి వి ప్రేమానుబంధము

ఆ ప్రసవభాగ్యమహిమఁ బ్రబలియు నెటువంటి
ముసిమియో యెఱుంగ విసువు లేక,
తారసించి ముద్దుతమ్ములఁ జివురాకుఁ బోండ్లు
కొలను సొచ్చి పుచ్చికొనిరి
వేం. పంచ 4 153.

ముసిముట్టు అ క్రి. (√ముసి) బాధపడు

వ. ఇట్లు బహుభంగులఁ దవకావించు కల్మషంబుల
ముసిముట్టుక మెఱయు నాజగజెట్టి చందంబు
విని ... నృసిం. 5 4.

ముసిముసి. విశే మందము, అలఁతి (నవ్వు).

సీ. ప్రాణేశునొసలిలాతాంకంబు పొడగాంచి ముసి
ముసినవ్వుతో మోము మలఁచు ...
నైష. 7. 191.

చం ముసిముసినవ్వు మోమునయి ముచ్చట లాడ
రివం దెబ్రోఁతతో, గుసగుస లాడ వంచగమి
గూడఁ జనెన్ జెలి శౌరిబ్రోలకున్ ...
ముకుంద. 3. 202.

కం. ఒసఁగినఁ గైకొని సంతస, మెసఁగ సదస్యులు
ఫలించె నృప నీసుకృతంబు సమస్తం బని పలు
కన్, ముసిముసిలేనగవు తనదుమోమునఁ
దొలఁకన్ ... చం. రా. 2. 41.

క్రి. విశే మందముగ, మెల్లఁగ (నవ్వు).

కం. పనిలేనిపని ముఖాంబుజ, మునకుం జెన్నగ్గలింప
ముసిముసి నగినన్, వనరుహగేహిని విభునిం,
గను గొని యిట్లనియె నస్త్రగర్భము నగన్.
విప్ర. 4. 37

ముసుఁగు = ముసువు వి (క. ముసుకు)
కప్పడు, అవగుంఠనము.

గీ ముసుఁగుఁ దొలఁగించి తనులత మోద మలరఁ
బద్మమధ్యంబునం దున్నపద్మవోలె, హంస
తూలికాతల్పంబునందు నుండి, యాకళావతి
మనుజనాయకునిఁ జూచి ... విక్ర 6 140

గీ కొన దిగఁగ నీలిపుట్టంబు ముసుఁగు వెట్టి, గాజు
లెగఁద్రోసి చప్పుడు గాక యుండ, వచ్చె
నూర్వశి యర్జునావాసమునకు ..
హంస 7 119

మ ... సంసారంపుఁద్రోవ న్సదా, చనుచుండున్
ఘనమోహాభేద మందమున్ సంసారి పాంథుండు
వానిన లన్ ధూళి ముసుఁగు గాఁగ ..
అము 3 70

చ సతు లిరువంక నిర్వురును శయ్యపయి న్నిదు
రింప నాథుఁ డొక్కతెకు మునుంగు మోము
పయిఁ గాంచుచు మెల్లన నొత్తగిల్లి ...
గంథ 58.

జ. ముసుఁగుకొను, ముసుఁగుడు, ముసుఁగుడుపడు,
ముసుఁగుదన్ను, ముసుఁగుబొంద, ముసుఁగు
ముసుఁగుదన్ను, ముసుఁగుబొంద, ముసుఁగు
పడు, ముసుఁగువాటు, ముసుఁగువేయు

ముసుఁగుకొను అ. క్రి (ముసుఁగు + కొను)
క్రమ్ముకొను.

కం. తోరము లగునవ్వర్షా, వారములం దొక్కనాఁ
డవారితధారా, సారంబు పయోధరముల్,
ఘోరంబుగఁ గురిసె ముసుఁగుకొని నిశదాఁకన్
వైజ 2 148.

ముసుఁగుడు. వి. (√ముసుఁగు) అవగుంఠనము.
కప్పడు.

(జ. ముసుఁగుడుపడు.)

ముసుఁగుడుపడు అ క్రి. (ముసుఁగుడు+పడు)
కప్పడుపడు, ఆచ్ఛాదితమగు.

కం. ఱిచ్చవడి యుభయబలములు నచ్చెరువుగఁ
జిత్రరూపుల ట్లుండ శర,ప్రోచ్చలితచండ
దీప్తిన, ముచ్చయములు పెలుచఁ బరగె
ముసుఁగుదువడఁగాన్ ..

భార. భీష్మ 1 240.

(శ ర పా ముసుఁగువడంగాన్ ముద్రి. తాళ ప్రతి పా.)

ముసుఁగుదన్ను. స. క్రి (ముసుఁగు + తన్ను)

1 మఱుఁగుపఱుచు

సీ. కడ లేనివీడ్యంపుఁగప్పు చందురకావిమోవి
పల్లొత్తుల ముసుఁగుదన్న ...

పాండు 3 10

2 ఆచ్ఛాదించు, కప్పుకొను

(వ్యవ) వాఁడు దుప్పటి ముసుఁగుదన్ని పండుకొన్నాఁడు.

ముసుఁగుబొంద. వి (ముసుఁగు + బొంద) మట్టలూడనితాడు లోనగు చిన్నచెట్టు (శ ర)

ముసుఁగువ(ప)డు అ క్రి. (ముసుఁగు + పడు)

1. వ్యాపించు, క్రమ్ము.

కం. కడులజ్జయు దైన్యంబును, నడరి ముసుగు
వడఁగ నాఁడు నాత్మగతమునం, బుడమి వివ
రంబు లేదే, యడఁగెద నన్నట్టి దయ్యె
నప్పుడు కర్ణా ... భార. అర. 6. 14.

గీ. మొగముపై శోకదైన్యముల్ ముసుఁగు
పడఁగ మార్క 8 11

సీ. ఉడురాజబింబంబు నుల్లసమాడెడుముక్తాత
పత్త్రముల్ ముసుఁగువడఁగ ...

భా. రా యు 470.

2 ఆచ్ఛాదితమగు, కప్పఁబడు

గీ. చాతురీరీతి వేర్వేఱ సంగ్రహించి, వనిత యొక
జీనిపావడ వానిమీఁద, ముసుఁగువడఁ జుట్టి పై
టక్క ముద్రఁ బెట్టి, యొరులు గన కుండ
నలుదిక్కు లరసి చూచి ... విప్ర. 2.87.

వ. .. కొండగొటియ ముఱుగుడుబొందులకు
నందడించుకలకగృధ్రావళుల మొల్లంబుల
ముసుంగుపడువల్లంబులను .

మనుచ 4. 27.

ముసుఁగువాఱు అ క్రి (ముసుఁగు + పాఱు) వ్యాపించు.

సీ. చరణాబ్జనఖకాంతిచంద్రికల్ నతభూపముకు
టాగ్రమణులపై ముసుఁగువాఱ

కవిరా 1 101.

ముసుఁగువేయు సం క్రి (ముసుఁగు + వేయు) కప్పు, ఆచ్ఛాదించు

సీ. హురుముంజిముత్యాల యొఁగుపాగ మెఱుంగు
నొపలివిత్తరిబొట్టు ముసుఁగువేయ ...

సారంగ. 1. 79

ముసుఁడి వి. (క. ముసుండి) సమూహము.

ఆ. బ-ళు వెత్తియున్నపరుసంపు టొడళులు,
గలుగునెఱుకుముసిఁడిఁ గనిరి సతులు . .

కు సం. 6 694

ముసురు వి. నిరంతరవర్షము, ఎడతెగనివాన, వృష్టి, వర్షము

(బ ముసురులు, ముసుర్లు, ముసుళులు, ముసుళ్లు,)

కం. చలిగాడ్పుల ముసురుల మెయి, వలిగొని
ధాత్రీపురంధ్రి వలిఁ బచ్చలికం,బళిఁ గపిసి
కొన్నవిధమునఁ, బోలుపుగఁ జిప్పరలు గవిసె
భూతలమెల్లన్. కు సం. 6. 757.

చం. ముసురుదినంబులందు మనమోసలఁ బంచట
రంగు మీఁటటన్, ... గిరిశభక్తు లనేకులు నిండి
యుంద్రు ... హర 2. 40.

మ. ... ముమ్మిగూడఁ బోల మంబళ్ళోయుచుం
బట్టి పెన్ముసురం దీఁగెడుకాఁపుగుబ్బెతల ...

ఆము 4 133.

సీ. పసపస యను నది ముసురనఁగను మీఱు ...

ఆం. భా. 1. 75.

గీ. వాసితాననరుచిరనిశ్శ్వాసములకు, ముసరి
కాఱించునెలదేఁటి ముసురు జోఁపి ...

కు. సం. 9. 318.

(ఇట సమూహము అని భావము.)

కం ... కురిసిరి ముదమున, నెగడుచుఁ గుసుమ
ములు ముసురు నిర్జరు లధిపా ....
భాగ. 10. ఉ. 29. భాగ. 4. 375.

జ. ముసురుకొను, ముసురుగవియు, ముసురు మూతి

ముసురుకొను. అ. క్రి. (ముసురు + కొను)

1. ఎడతెగక కురియు.

కం. దెసలు ప్రసన్నము లయ్యెను, ముసురు
కొనియెఁ బుష్పవృష్టి మురజధ్వని పెల్లెసఁగె
దివి శుభానిలము లొలసె వహ్ని ప్రదక్షిణా
ర్చులం గనుపట్టెన్. జై. భా. 6. 87.

గీ. ... పథికు, లుసురుమన ముసుర్కొన్న
యమ్మెసురులోన, రాఁడు పతి యంచు నిర్భర
రతులఁ దేల ... శుక. 2. 348.

2. కవియు, ఆవరించు.

కం. ముసురుకొనుజరభరంబున నసురుసురై
యున్నమమ్ము నడకించితి వి, ట్లుసురుమనఁ
బట్టువడు మొక,యసురకు నీ వనుచుఁ బలికె
నాగ్రహ మెసఁగన్. మనుచ. 4. 84.

వ .. బిసరుహదళనయనలు ముసురుకొని బలిసి
నిలిచి కొలువఁ బ్రతిసంక్రమణవారోత్సవాదుల
యందుఁ బేరోలగం బవధరింతువు ...
భీమ. 3. 211

ముసురుగవియు. అ క్రి, (ముసురు + కవియు) కవియు, వ్యాపించు ముసురుకొను.

గీ. వరుని పాశుపతాదిబాణముల పెంపు, భీము గద
సొంపు నమ్మి యుద్దామలీలఁ, జెలఁగి వెల
పేది యక్కడిబలము ముసురు, గవిసి యెపుడుఁ
గయ్యమునకుఁ గాలుద్రవ్వు.
భార ఉద్యో. 2. 226

(ముసురుకవియు అని శ. ర.)

ముసురుతేనె. వి. ఒక విధమగుతేనె, మధువిశేషము

వ ... ముసురుతేనె పూఁదేనె జుంటితేనె పుట్టతేనె
పెరతేనె కజ్జుతేనె కురుజుతేలె ...
ప్రబంధ. 112.

ముసురుమూతి. వి. (ముసురు + మూతి) కోప వికారము గలముఖము,

ఉదా : ముసురు మూతివాఁడు (శ ర. .

ముసువు = ముసుఁగు.

మ ముసువు న్మెచ్చటయు ప్రహస్యమునను
న్ముద్రించి నానాదివౌ. కను లాస్థానముఁ గూడి
యాడుదురు శ్రీకాశీప్రదేశంబునన్, గన నై
పుట్టెడుభాగ్యమైన మసకున్ గల్పింప దా
దైవము . కాశీ. 7. 206.

ముష్టి. వి. ముసిఁడి, వృక్షవిశేషము.

సీ. పురుషుఁ డొల్లనియట్టి పొలఁతియౌవన మెల్ల
ముష్టిచెట్టది పూలఁ బూసినట్లు ..
కలు. శ 87.

ముస్త. సం వి. అ. స్త్రీ. నిడుముస్తె, తుంగముస్త. (వృ వి)

ముస్తము సం. వి ఆ పు వ. ఒక దినుసుగడ్డి. నిడుముస్తె వృ. వి పుం. స్థావరవిషభేదము.

ముస్తాదము. సం వి. ఆ పుం. పంది, సూకరము.

ముస్తాదు = ముస్తీదు. విణ

(సంసిద్ధము)

సీ బిరుదువస్తాదులఁ బేర్వేల నాడాడ ముస్తాదుగా
నిల్వఁ గుస్తరించి ... రంగా. 2 199

ముస్తాబు = ముస్తీదు.

(విణ. సంసిద్ధము)

(వ్యవ.) అత్తవారింటికి వెళ్లుట కతఁడు ముస్తాబైనాఁడు

ముస్తీదు = ముస్తాదు, ముస్తాబు, ముస్తీబు, ముస్తైదు

విణ. (హిం ముస్తఇద్) సంసిద్ధము

సీ. కండచక్కెర దండిఖాణాపుబెల్లకల జీని
ముస్తీదుతేకీలు నడువ ...
ఉ. హరిశ్చ 3 13.

సీ. తలబొమిడికము కత్తళము కేడెము కత్తి
యాదిగాఁ గలవి ముస్తీ దొనర్చ ..
ఉ. రా. 4 278.

వి. పరికరము, పనిముట్టు.

గీ. ... రాజు, స్వారి వెడలెడివేడ్కతో సాదిఁ
జూచి, తెమ్మని ముస్తీదు ఘటియించి తేజి
ననఁగ ... ఉ. హరిశ్చ 4 18.

వ. తమతమ ముస్తీదులతో సిస్తుగా దోస్తిరి చుట్టు
ముట్టి కోపాటోపంబున .. ప్రబంధ 788

ముస్తీబు = ముస్తీదు.

విశే (సంసిద్ధము)

సీ. ఎలదేఁటిగమిమేటి యొలగోలుమూఁకల నెల్ల
ముస్తీబుగా నెచ్చరించి ... శశాం. 4 86

గీ. అనిన నీవంతనేర్పరి వగుదువమ్మ. తెమ్మ
ముస్తీబు గమ్మ శీఘ్రంబుగాను ...
చంద్ర. వి 5 84.

ము(స్తియ)స్తె. వి (సం. ముస్తా) 1 తుంగగడ్డ.

సీ. సెలయేటియిసుకలంకల వరాహంబులు
మొత్తంబులై త్రవ్వి ముస్తె లెత్త.
మనుచ 2. 7.

2 తుంగ) వృ వి.

(దీనిభేదములు నిడుముస్తె, నాగముస్తె, వట్రువ ముస్తె)

ముస్తైదు = ముస్తీదు

విశే (సంసిద్ధము).

గీ. అమరుముస్తైదుతేజితో నరుగుదెంచె, దారు
ణాకారుఁ డైనయుద్దారుఁ డొకఁడు ...
శుక. 2. 426.

ముహిరుఁడు సం విశే. (అ. ఆ. అ.) తెలివి తక్కువవాఁడు, అవివేకియైనవాఁడు. వి. అ. పుం మన్మథుఁడు.

ముహుర్భాష. సం. వి అ. స్త్రీ. మాటిమాటికి మాటలాడుట. అనావశ్య సంభాషణము.

ముహుస్పృక్కు సం = ముహుర్భుజము.

ముహుర్భుజము సం వి జ. పుం. గుఱ్ఱము, అశ్వము

ముహుస్ సం అవ్య. (దీనికిఁ దెనుగున వ్యస్త ప్రయోగము లేదు) తరుచు, మాటిమాటికి, విడువకుండఁగ.

ముహూర్తము సం వి అ న పుం. 1 నిమేష కాలము. లిప్త, అల్పకాలము. నలుబది యెనిమిది నిమిషముల కాలము

మూ

మూ. విశే. వృత్తియందు మూఁడుశబ్దమునకు మీది వర్ణము లోపింపఁగా మిగిలినరూపము.

గీ. నరవరోత్తమ నేఁడు మూనాళ్లనుండి
యుసుఱుగొన వెంటఁ దిరిగెదు నసుర
యొకఁడు ... మనుచ. 4 73.

(మూనాళ్లనుండి శ. ర. పా.)

మూండు = మూఁడు. స. రెండునొకటి.

కం. పోండిగ నగజ తపశ్శిఖి, మూండుజగంబులను
దీవ్రముగఁ బర్విన బ్రహ్మాండము గాఁచిన
కాంచన, ఖాండముక్రియఁ దాల్చెఁ దత్ప్ర
భా భాసితమై. కు. సం. 6 814.

మూఁక. వి. (√మూఁగు.) 1. సేన, దండు

కం. వీఁకఁ బఱతెంచి నలుగడఁ, దాఁకినఁ గడు
నలిగి ఘోరతరశరహతి నమ్మూఁకలు విరి

యఁగ నర్జునుఁ, డాఁకరమున నేసె నుగ్రుఁ
డయి రణభూమిన్.

భార. ఆది 8 200.

సీ. మూఁకల విరియించి వీఁక నాచార్యాది
యోధుల నెల్లర నొక్కదెసకు, వెలిచి ...

భార. ద్రో. 2, 138,

కం. అఁకరముతోడ నప్పెను,మూఁకలపై కుటిల
కఠినముష్టినిహతులన్, మ్రాఁకుల శిలలను
ఖిమఁగు,ప్రోఁకలు గావించి రపుడు పాడవ
డక వడిన్

భా. రా. యు. 634, భోజరా 4. 84

2. సమూహము.

చం. ... నిరవద్యకలారవామృతం, బులకలిమిం
చికాంగనలమూఁకకు మూకత సంఘటిం
చుచున్, చిలుకలకొల్కికంధర ఘుటింపఁగఁ
జెల్లదె కంధరాంకమున్ వసు. 2 71.

ఆ. కొన్ని పెంటియేనుఁగులుఁ దాను జోకయై,
మూఁక దప్పి దప్పి మోము లెండఁ, జల్లగాలి
జాడ మెల్లన యరసి యా,సరసిదరని నింపు
బెరసి యంత.

వాల్మీ. 1 100, కవిజ. 3. 21
అం. భా. 2. 100.

మూఁకలుగట్టు = గుంపుగూడు

ద్వి అనశనవ్రతులుఁ బంచాగ్నిమధ్యగులు, మొద
లైనతాపసుల్ మూకలుగట్టి, సదయాత్మ
డగురామచంద్రునిఁ జేర

రం. రా అర. 148 పొ 21 పం

మూఁకలుగొను = సమూహములుగా నుండు

వ. మూఁగ వేఁగిస మొదలుగఁ బెక్కు తెఱఁగుల
మ్రాఁకులు మూఁకలుగొని ..

పి శకుం 2 14

వ. వీరంబు బహుళరీరంబు లెత్తినచాడ్పున
మూఁకంగొని వేఁక నిడమి నాఁకం గొనక
వీఁక నొక్కుఁకునం గరిపురాధీశ్వరుం
దాఁకి ... పి శకుం 3, 113

మూఁకవిప్పు. విఅ. (మూఁక + విప్పు) చెదరఁ
గొట్టునది.

సీ .. మొనయు చింతాశ్రేణి మూఁకవిప్పు .

మనుచ 4 108.

మూఁకుడు వి జౌ (మూఁత + కుడుక.)

1 కుండమీఁద మూయుట కుపయోగించు
మృణ్మయపాత్రము, శరావము.

చం . పతి చెప్పిన సంతస మంది దాని
నొయ్యన దరిఁ జేరఁ బిల్చి పులియంబలి
యించుక వోసె మూఁకుటన్ ..

చెన్న. 2. 26

గీ వానిఁ దెలిరేకుమూఁకుటఁ గేసరాన్న,పుంజ
మపుడు బడిమిఁ ద్రిప్పి పోసె నొకతె .

చమ. 1 81

గీ చిలుతవోయిన మూ కుటిచెలుపుఁ దాల్చి,
హత్తె నొకచో విశాఖ వింధ్యాద్రి
యందు .

కాశీ 1 136, అం. భా. 2. 248.

2 మూత.

గీ. దాది యటు పెట్టి పసుపాడఁ దలఁగి చనుడు,
బరణిమూఁకుట నెలకొన్న బన్నసరముఁ,గఱచి
కొనిపోయెఁ జిల్క ప్రగల్భవిటుఁడు, బాలి
కామానసముఁ గొనుపగిది నపుడు .

పాండు. 4 201

మూఁగ¹ = మూవ¹ విఱ (సం. మూకః
త మూన్గై. క మూగ) మూఁగవాఁడు
మూగది

(ఇది సానుస్వార మని శ ర నిరనుస్వారమని,
చి. ని)

సీ పెక్కు కాలపు మూఁగ కెక్కుడు వాక్ప్రౌఢి

వసు. 2 134.

ఉ ఊరక మూఁగలో యనఁగ నుండి రగస్త్య
పులస్త్య గౌతముల్ ..

హరిశ్చ. 1. 180.

సీ. మూఁగ నా వెఱయు మూకుఁడు ...
ఆం. భా. 2 121, దశా 1. 10.

జ మూఁగదయ్యము.

మూఁగ² వి ఒకానొకచెట్టు

వ ... ఇప్ప కప్పురమద్ది గద్దగోరు గోరంట వెలమ యాలిమిరి మూఁగ వేఁగిస మొదలుగఁ బెక్కుతెఱంగులమ్రాఁకులు ...
పి. శకుం 2 14.

మూఁగ³ వి త (మూక్కాన్) 1 పక్షివిశేషము.

సీ, నామాలకేతఁడు నల్లాస కప్పెట కాకి యంబటిజోరిగాఁడు మూఁగ . .
హంస. 3. 12,

సీ. వంగపండును గోరువంక కప్పెట పొట్టిపిట్ట పావురము కన్నెంటి మూఁగ .
సుద. 3. 194.

2. దోమ (శ. ర).

ద్వి పుటియమూఁగలు బొడబొడమని మ్రోయ
ద్వి. హరిశ్చ పూ. 2060 పం

మూఁగ⁴ = మూవ వి 1. మువ్వ

ద్వి కనకఘంటలును మూఁగలును గజ్జెలును, దనరుమేఖల కటిస్థలి నలవడఁగ ..
(నవనాథ. 4 187, పొ 2 పం.

2 ఫలహారవిశేషము.

వ, .. చిమ్మిలుంటలు నటుకులు మూఁగలు లాజలుఁ బేలాలు ... ద్రాక్షలాది యైన ఫలహారంబులను . హంస. 1. 105.

మూఁగంబాఱు అ క్రి (మూఁగన్ + పాఱు, స్వార్థమున) మూఁగు.

శా ఏఁగాదే నడవం జతుర్ముఖునితో నింద్రాది దిక్పాలకుల్, మూఁగంబాఱి భవత్పదాబ్జములకున్ మ్రొక్కంగ తే కున్నచో, నాఁగన్ వచ్చియు నాఁగఁ జాలనిప్రతీహారన్ విడంబించుచున్. దాఁగన్ బోయి తలారివాని యెదుఁన్ దాఁగఁగ నీ కేటికిన్.
ఉ హరి 4 92.

మూఁగఁబడు. అ. క్రి (మూఁగన్ + పడు స్వార్థమున) చుట్టుకొను

ఉ ... అమొలదేఁటిదాఁటు లో,నూనినడప్పి మూఁగఁబడి యున్నతచంచచంచుకోటిచే నానెడుఁ జూడు మందగరుదంచలఝుంకృతు లుల్లసిల్లఁగన్ పాం 4, 5.

మూఁగఁతీట వి. (√మూఁగు) దట్టముగా పెలివతీఁట. (శ. ర)

మూఁగదయ్యము. వి. (మూఁగ¹ + దయ్యము) మూకపిశాచము

కం. గట్టిగను మూఁగదయ్యము, పట్టినదో కాక చెట్టొ బలురాచట్టో, యిట్టులు మన మిందఱమును, జుట్టుం బిలువఁగ నొకింత చూడక యున్నే. వాల్మీ 3. 118

మూఁగపోఁత వి. (√ మూఁగు) తుషసమేత ధాన్యము

గీ, .. తుషస, మేతధాన్యాభిధలు మూఁగపోఁతనంగ, మూన యనఁగాను ...
ఆం. భా. 2. 238.

మూఁగికొను. స. క్రి. (మూఁగు + కొను, స్వార్థమున) చుట్టుకొను, ఆవరించు.

కం. ఏఁగి పురద్వారము బిట్టాగి నిలిచి తమ్ముఁ జూడ నడవిదిరుగుడుల్, మూఁగికొన గగన మట్టిటు,గాఁగ లయాంబుదములీల గర్జించుటయున్ ఉ. రా 3. 269.

మూఁగు¹ స. క్రి ఆవరించు, చుట్టుకొను.

సీ. గోపాల నవపుష్పగుచ్ఛంబు మూఁగినపరిచారికాద్విరేఫములలోనఁ ..

గీ. గఱయఁ దొలుబాముసోములు గలపు ...
ఉ. హరి. 4. 137.

అ. క్రి. 1. కవియు, ముసరు.

ఉ ... ఒక్కతె కోయుగుత్తికిన్, మూఁగుచు ...
కళా. 3. 17.

2. గుంపుగూడు, సంక్షుభవించు.

చం మూఁకలో, మునుఁగఁగఁ జేసి యార్చె
దివి మూఁగిన వేల్పులు భీతినొందఁగన్ ...
హరి. ఉ. 1. 129.

3 అతిశయించు.

ఉ మొత్తిన సర్వదిక్పతులు మూఁగిన గర్వము
విచ్చి పాఱఁగా ... మొ. రా. సుం. 49.

మ. . .ఉగ్రకుపై కోర్కులు మూఁగె వస్తువులపైఁ
గన్గొనలం దంద్ర యెక్కుడుఁ దోఁచెం
గమనీయ దౌహృద పరితోషంబునం బొత్తి
కిన, హరి ఉ 3 180.

కం .. పురుషవర్గంబు జయ, శ్రీలోలత నేతెం
చుట, నేల యవిసి మూఁగినట్లు నెఱసె
బలంబుల్ . భా. భీష్మ. 1 186.

4 వ్యాపించు

కం హరియుం, గిరిసి విశిఖంబు లేసిన, మొనపడె
గగనంబు మొయిలు మూఁగినమాడ్కిన్ ..
ఉ హరి 1, 147.

(మొనపడు ముద్రి, ప్రాంతప్రతిసా)

జ మున్కుఁడమూఁక, మూఁకవిప్పు, మూఁగం
బాఱు, మూఁగఁబడు, మూఁగతీఁట,
మూఁగపోఁత, మూఁగికొను.

మూఁడవకంటివేల్పు. వి (మూఁడు + కన్ను
+ వేల్పు) శివుఁడు.

ఉ మూఁడవకంటివేల్పుఁ దనముందరఁ బెట్టుక
నిశ్చలస్థితిన్ . . కాళ. 4. 99.

మూఁడి వి. ముడ్డి, గుదము

గీ. వేఁడు తగవరి యొందును మూఁడి చొచ్చి,
వాత వెళ్లెడువాఁడె యెవ్వాఁడు నంచు ...
కళా. 2 79.

ద్వి ఓడక కురులు వి ట్టోడిసి రాఁ దిగిచి,
మూఁడివోఁ దాటించి మూఁతులు నులిమి,
యొగ్గులుఁదప్పులు నెన్ని ...
ద్వి. హరిశ్చ. 1204 పం.

గీ, ముడ్డి మూఁడి యనఁగను బొలుచు
గుదము, ఆం భా 2 186.

మూఁడు = మూండు. న, త్రి (త. మూన్ఱు ·
కం మూఱు , మ. మూన్ను. తు. మూజి. దీనికి
ద్వితీయాది విభక్తులందు మూఁటిని, మూఁడి
టిని మూఁడింటిని మున్నగురూపము లగును)
రెండుపొకటి

గీ అనుదినంబును గొలువంగ నాత్మ మెచ్చి
మూఁడు నెలలకు వరదుఁడై వేఁడివెలుఁగు ..
మార్క 7. 160

రగడ. మూఁడుమోములఁ బోటుముట్టుఁ బట్టెడు
శూర, వేఁడిమాపునఁ, దియ్యవిలుతుఁ
ద్రుంచినధీర !

(సంబోధనవిభక్తి)

త్రిపురాంతకోదాహరణము 20 పా.

ఉ మూఁడుగుణంబులన్ వరుస మూర్తులు
మూఁడు ధరించి లోకముల్, మూఁడు
రచింపఁ బెంప లయముం బొరయింపఁగఁ
జాలుదేవుఁడ, వ్వాఁడవు నీవకావె సుర
వర్గముఁ బ్రోవఁ బురందరుండవై, నాఁడవు
నీవ ధర్ముఁడ వనం బితృవర్గము నేలువాఁ
డవున్. భా. రా యు. 6. 22.

కం. మూఁడుజగంబులలోపల, వాఁడిమగంటిమిఁ
గడంగి వడి వాలమునన్, వేడిమితో
మార్కొన నెవ్వాఁడోపును రామవిభుని
వాసవశౌర్యున్
భా రా. అర 239.

గీ. ఆయుపాయముల్ మూఁటికి ననువుగాని,
యట్టిపగతుని యెడ భేద మాచరింప,
వలయు ... భార. శాం. 2. 416.

సీ ... తద్గణము త్రిగుణిత మైన,వాహిని యగు
దాని వడి మూఁట గుణియింపఁ బృతన
నాఁ బరఁగుఁ దత్పృతన మూఁట ...

ఆ గుణిత మైనఁ జము వగున్ . .
భార. ఆది 1 80, చిత్రభా. 7. 80.

మూఁడవతోలుపల్క = సామవేదము.

సీ. తుంకించు మూఁడవతోలుపల్కరవలి కోవెల
కూఁతలకు నొక్కవింత నెఱప.
యయా. 2. 50.

మూఁడుజాలు = మూఁడు యామములు (చూ. జాలు.)

ఆ. తనిసి మూఁడుజాలతిప్రొద్దొకించుక,
ఒల్లపడిన నల్లనల్ల వెడలి ...
హరి. పూ. 6. 99.

మూఁడేమాటలు = సంగ్రహముగా నున్నది, లేక కొంచెమే యనుటను దెలుపును

కం. అన శుక మిట్లనుఁ గుతుకం,బునఁ గథ కొదవ
యన నెంత మూఁడే మాటల్, విని
పొమ్మ .. శు. 2. 207

మూఁడుకన్నులయ్య. వి. (మూఁడు + కన్నులు + అయ్య) శివుఁడు, ముక్కంటి

ఆ. మూఁడుకన్నులయ్య ముదముతో నిచ్చిన,
ప్రళయకాలభూరి భయదవహ్ని, చటులకీల
జాలసంయుక్త మైనట్టి, పాశుపతము. బూనె
ఫల్గునుండు ... గయో. 2. ఆ.

మూఁడుకన్నులవాఁడు. వి. (మూఁడు + కన్నులు + వాఁడు) శివుఁడు, త్రిలోచనుఁడు

వ. దుష్యంతుం డలంతులకు లోఁబడువాఁడు కాఁడు, వాఁడితూపులవేఁడిమిఁ జూపక మూఁడు, కన్నులవాఁడు వచ్చిన ఱిచ్చపడండు ..
పి. శకుం. 3. 31.

మూఁడుకన్నులవేల్పు. వి. (మూఁడు + కన్నులు + వేల్పు) శివుఁడు, త్రినేత్రుడు.

గీ. మూఁడు కన్నులవేల్పుతో మోహరించి,
నేఁడు దేహంబు లేక యున్నాఁడు
దాను ... నైష. 4. 23.

మూఁడుకా(గా)ళ్ళముసలి. విణ. (మూఁడు + కాళ్లు + ముసలి) నడవ నోపిక లేనంతటి ముక్కిలిముసలి (చేతఁ గూఁతగ నుండు కఱ్ఱయే మూఁడవకాలు)

సీ. తల్లి మదేకపుత్త్రిక పెద్ద కన్నులు గాన
నిప్పుడు మూఁడుకాళ్లముసలి ..
నైష. 1. 109.

(కన్నులుగానదు వావిళ్ళప్రతిపా.)

మ. వరుసన్ మాతను మూఁడుగాళ్ళ ముసలిన్
వర్జించి తేజోధురం, ధరమిత్త్రప్రియపుత్త్రి
పుణ్యజనులన్ వర్జించి రత్నాకరం, స్ఫురదా
వాస మహాబలార్థవరవిస్ఫూర్తుల్ విసర్జించి.
చంద్రా. 6. 130.

మూఁడు². అ. క్రి. 1. (చేటుమొ) సంభవించు, కలుగు.

గీ. ఓశతాతన్వి శివయోగి యొకఁడు లేఁడు,
నేఁడు మొగసాల నిది యేమి మూఁడె
నొక్కొ! హం. 2. 29

ద్వి. ధనమును భార్యయుఁ దనయు లనంగఁ,
దనరిన యేషణత్రయమును మూఁడి, వదలక
బహుమోహవార్థిలోఁ జిక్కి ..
ద్వి. శ. సా. 3. 116 పా. 18 పం.

కం. నాఁ డర్ధరాత్రి పూతన, పోఁడిమి చెడె
మొన్న బండ పొరిలఁగఁ బడియెన్, నేఁ
డిదె యీమద్దులకును, మూఁడెను నిష్కార
ణంబు మూలాగ్రముగన్. వి. పు. 7. 144.

(కీడు అని అధ్యాహారము)

గీ. అట్టిజెట్టికిఁ బోరఁ జా వెట్టిభంగి, నయ్యోఁ
దేఁకి నూతన కంచితాస్త్రములకు దైవో
పహతిఁ జేటు మూఁడెనొక్కొ!
భార. కర్ణ. 1. 43.

కం. విదురుఁడుఁ దండ్రియుఁ దనకుం, బదివేల
విధములఁ జెప్పఁ బాటింపఁడు దుర్మదమునఁ
దగియెడుబుద్ధులు, విధి మూఁడనిమర్త్యుఁ డేల
విను నుచితోక్తుల్ ... భార. స్త్రీ 2. 40.

ఉ. కోడలు మ్రొక్కినన్ మదిని గుందుచు
నక్కున నక్కుఁ జేర్చి తనిన్, వేడుక నిచ్చ
నప్డు రఘువీరుఁడు రాముఁడు వార్ధి మేరగా,
నీడితకీర్తితోఁ బుడమి యేలెడు వంచుఁ

దలంచెఁ గైకచే, మూఁడఁగ నున్నదిని
మునుముట్ట భవజ్ఞనకుం దెలియఁగునే.
భా. రా. అయో. 91.

(ఇట ప్రాససాంకర్యము కన్పట్టుచున్నది.)

2. ముగియు.

ఉ. అంతటఁ గాళియాహివిభుఁడు ... సంతత
కాలకూట విష చండవిషోల్బణ పూత్కృతుల్
ఉగ్రం, బంతయు మూఁడఁ జేయఁగ రయంబున
వచ్చె ... వి. పు. 7. 866.

జ మూఁడ్చు

మూఁడ్చు(డుచు) స. క్రి. (√మూఁడు².) (కీడు మొ.) కలిగించు. సంభవింపఁజేయు.

గీ. తాన యుత్పాతములు మూఁడ్చుఁ దరత
రంబు ... కాశీ. 6. 59.

మూఁత వి. √మూయు.) 1. మూయుట.

గీ. అటుల నడిచిన ప్రియభర్త యంబకముల,
మూఁత చాలించి యామించుముద్దగుమ్మ,
సిగ్గు కడ్డంబుగాఁ బతిచేల మంచి, కొనుచుఁ
ఉలికెను జిన్నెలు కొసరుచూప.
హంస. 2. 63.

2. మూయుటకు తగినమూఁకుడు లోనగునవి. (శ. ర.)

3. అడ్డము, వ్యవధానము.

గీ. అడ్డి యడ్డము మూయి కప్పడపాటు,
మఱుఁగు చాటోల మోలిమి మాటు
మూఁత, యనఁగ వ్యవధాన మౌ ...
అం. భా. 1. 79.

మూఁతపొడుపు. వి. (మూఁత + పొడుపు) బాలక్రీడావిశేషము.

సీ. దాయాలు పోగటాలు దాఁగురాయి చదరంగ
మును జోడురాళ్లను మూఁతపొడుపు ...
హంస. 3. 146

మూఁతబల్ల. వి. (మూఁత + బల్ల) వాచూరుపట్టె. (శ. ర.)

మూఁపు. వి. (త. మూం. క. మ. తు. మురి) భుజశిరస్సు

సీ. .. చండభానుని కధిష్ఠానమగుట, భారంబు
భరియింప బరువు పడ్డదివోలె మూఁపుమూఁ
పునను ండి మొక్కలమున, ననిలంబు లేడును
నంచెలంచెలు గట్టి యాకాశవీథి నందంద
నడవ ...

గీ. నడచు రవితేరు ... కాశీ 1. 132.

సీ. ఉనుకు వేఁగను గంధమును నాభిమండి మూఁపుల
దాఁక బంగారు పూఁతఁ బూసి ...
వైజ. 4. 67.

గీ. కొప్పుఁ ము మూ. పటంచన నొప్పు
నంస,ము ...
అం. భా 2 187. విక్ర. 8. 18.

మూఁపులు మూఁడగు = ఒడ లుప్పొంగు, ఉత్సాహ మధిక మగు.

ఉ. అపురమర్దనుండయిన నాతని నడ్డము దాఁకి
నిల్వఁగా, నోపఁడు మత్స్యయంత్రము
మహోద్ధతి నేసి స్వయంవరంబునన్,
ద్రౌపదిఁ గైకొనం దెనకు రాజకుమారులపా
లెఱుంగమే, మూఁపులు మూఁడగున్ రిపు
చమూపులఁ గన్నపుడే కిరీటికిన్.
విజ. వి. 3. 169.

ద్వి. మనమున నిటువంటి మనుమఁడు కలిగె. నని
సంతసించి మీయవ్వ తాతయును, బొదలుచు
వచ్చి మూఁపులు మూఁడు గాఁగ, నదె
పిత్పెదరు మాట లాడవే తండ్రి!
ద్వి. పరమ. 3. 153. పా.

కం. అని మూఁపులు మూఁడై లాలన రథకారు
నకు సంబళముఁ గంబళ మిచ్చి నిలిచి కుహూ
నార్తి గడల్కొనన నప్పుడ నిలిచి పేరుకొని
పతి కనియెన్. వేం. పంచ. 3. 262.

మూఁపురము. వి. (త. మూపు. క. మ. తు. మురి.) ఊఁపురము, కకుదము.

వ. మేయుతఱి వీఁపెక్కి ఱేఁ చొక్కటి మూఁపురంబు గఱచి కఱచి యొఱచి పడవైవన్ దోడియొక రెండుమూఁడు వెనుక ముందఱ నందంద కాళ్లఁ బెనంగుచు ..
మనుచ. 4. 37.

గీ. దరుల తడివఁడు బొదువు మూఁపురము లంటు. ఝల్లుగంటల సాఁకోతు లల్లసిల్ల ...
ఆము 4. 156.

సీ. మూఁపుర మంచన సూఁపుర మంచనఁ గకుదభిధాన మై క్రాలుచుండు ...
ఆం. భా. 2 262

మూకము సం. వి. అ. పుం. మత్స్యము, చేఁప

మూకాంబ. సం వి ఆ స్త్రీ దుర్గాదేవి యవతార భేదము.

మూకీభవించు. సం అ. క్రి మూకత్వము నొందు, మూఁగయై యుండు

వ. శరీంసహస్రంబు వెడనెడం బడిన వీర శంఖపణవ దుందుభికాంస్య కాహళాదులును సమానవ్యసనంబు లయి మూకీభవించె నన నడఁగి యుండ .. హరి. ఉ 2 54

మూకుఁడు. సం. విశే. (అ ఆ అ) 1 మూఁగవాడు 2. దీనుఁడు, కనికరింపఁ దగినవాఁడు, చెడ్డస్థితిలో నున్నవాఁడు.

పుం. ఒకానొక రాక్షసుఁడు.

మూగురు = మూవ్వురు. న. ముగ్గురు. (మూఁడు ~~నకు మహన్మహత్వర్థక~~ రూపము.

మూగేలు. వి గంధమూషిక, ~~చుంచు (శ.~~ ర.).

మూచూచు, న. క్రి (మూర్కొను + చూచు, మూతి + చూచు. శ. ర.) మూర్కొను, ఆఘ్రాణించు.

కం. ఏమ మొరు చూచినమూచూ, చినకోజ్యము నింద్యము ... భార. అను. 4. 109

మూట. వి. (త. మూట్టై. క. మూటె మ. మూడ.) సరకులు పోగుచేసి కట్టినముడియ.

సీ .. ద్రవిణంబుమూట వారలకు నిచ్చి ..
హర 1 20

సీ. వన్నెలగని చౌకారవు మానికముల మూట ... నీలా. 2. 27.

జ. మూటకట్టు.

మూటకట్టు. వి. (మూట + కట్టు) మూట కట్టుట

సీ. శరభంబు నైనను సరభసంబునఁ గిట్టి మూట కట్టుగఁ గట్టు మొక్కలములు ...
విక్ర. 1 77.

(మూటకట్టుగన్ = మూటకట్టినట్లు గట్టిగా.)

కం వెఱవక నీగుడిలోపల, గుఱుకొని యాలావు
పెట్టుకొని యుండెడివా, దఱిజముదూతలు
గుక్కలఁ, గఱపింతురు మూటకట్టు గట్టి
మహేశా! శివ సా. 189.

మూటము = ముటము (శ ర.)

మూడమంచు వి హిమాని, దట్ట మగుమంచు, లోకమును మూఢముగా చేయుమంచు.

గీ అర్జునుఁడు గవియించిన యంపమూడ, మంచు
దళముగఁ గప్పిన మార్గణాంశు, జాలముల
వెస విరియించె శాంతనవప, తంగుఁ
డుద్ద్యోతమాన ప్రతాపలీల.
భార. విరా. 5 169.

(అంపమూడుమంచు. భా. ల. వ్యా. పా)

కం. .. అంబర మెల్ల గప్పి వేసవిఁ,
బరఁగుం బెనుమూడమంచు పౌరవముఖ్యా!
భార. మౌ. 4.

మూఢగర్భము సం. వి అ. పుం. నిరుద్ధగతిక మైన గర్భము.

శ్లో. సర్వావయవసంపూర్ణో, మనోబుద్ధ్యాది
సంయుతః, విగుణాపానసం మూఢో, మూఢ
గర్భోఽభిధీయతే ...
(సుశ్రుత వ్యాఖ్యానము.)

మూఢము సం. వి. అ. పుం. ౧ (సాంఖ్య) పంచభూతములు.

విశే. 1 మూర్ఛపడినది, సొమ్మసిలినది. 2 తెలివి లేనిది, మందబుద్ధి. 3. (జ్యోతి) సూర్యునకు సమీపించినది, అస్తమించినది (గ్రహము)

మూఢసత్త్వము. సం. విశే. (అ. ఆ. అ.) వెఱ్ఱి యెత్తినవాఁడు, మతి లేనివాఁడు

మూతము సం. విశే (అ. ఆ. అ.) కట్టఁబడినది, బద్ధమైనది

మూతి. వి. (క. మూతి. త. మూంజి. మ. మూచ్చి)

1. పై పెదవియు క్రింది పెదవియును. మూతి వలెనుండు అగ్రభాగము.

సీ ... అగు వా వాయి నో ర్మూతి నా
వక్త్రంబు ఆం. భా. 2. 142

గీ ప్రియపదనందన పరభవదుఃఖమునకు, నుల్లమున
దుఃఖిల్లుచు నున్నసరసి, వేఁడికిట్టూర్పుపో
యన వెడలెఁ గ్రొత్త తావి మూతులు విచ్చి
నెత్తమ్మిపెంపుల. భార విరా. 2 28

గీ . నవ్వువ ట్లల్ల విచ్చెఁ, గలయ మూతులు
కేతకీగగనతతులు ఉమ 4 84,

2. మీసమును గడ్డమును, శ్మశ్రువు.

కం. అలరుక్మి రుక్మపసనుఁడు, తలయును మూతి
యును గొర్గి తను విడుచుటకున్, విల
పించుచు. భోజసుతా. 4. 145.

కం. తలయును మూతియు గొరుగుట, తలఁ దఱు
గుటకంటెఁ దుచ్ఛతరము మహాత్మా.
భాగ. 10 పూ 1770.

చూ. మూతిముట్టు.

మూతిముట్టు స. క్రి. (మూతి + ముట్టు) 1. మూతితో ముట్టు, వాసనచూచు.

సీ. మొకరితుమ్మెద మూతిముట్ట నోడెడివేఁడి
నిశ్వాసపవనంబు నివ్వటిలఁగ.
శివరా, 2 107.

సీ కోమలినిట్టూర్పుక్రొవ్వేఁడి నెత్తావి మొకరి
తేంట్లను మూతిముట్ట వెఱచె ..
నైష 2. 108

2. తిను, భక్షించు.

గీ మొక్కఁ తేఁటులు మూతిముట్టవు తేనియల్
శ్రీమధుశాసి కర్పించి కాని.
ఘటికా . 74

సీ ప్రాణ త్యాగంబు పర్ణాంబువులు గాని మూతి
ముట్టరు కందమూలఫలము.
పి శకుం 4 121

మూత్రకృచ్ఛ్రము సం. వి. అ. న. నీరుకట్టు, మూత్రము పడునపుడు నొప్పి గలుగు రోగవిశేషము

మూత్రగ్రంథి సం. వి. ఇ. పుం. మూత్రాశయము మీఁద గట్టిపడుట.

మూత్రపుటము సం. వి. అ. న. పొత్తికడుపు, వస్తి

మూత్రము సం. వి. అ. న. ప్రస్రావము, ఉచ్చ

మూత్రవర్ధకము సం. విశే. (అ. ఆ. అ.) మూత్రవృద్ధి చేయునది

మూత్రశుక్రము. సం. వి. అ. న. మూత్రముతో శుక్రము పడిపోవునట్టి రోగము

మూత్రాశయము సం. వి. అ. పుం. వస్తి, పొత్తికడుపు, మూత్రస్థానము

మూత్రించు సం. అ. క్రి. మూత్రమువిడుచు, నీరువిడుచు

గీ. ఆతఁడు కలు ద్రాగి అంకాణి నెఱచి
దినిరొ, నిలిచి మూత్రించెఁ బండాలలలనఁ
గూడె .. శివరా. 4 54.

మూదల విశే. (క. మూదలె. మూల + తల. శిం) 1 ప్రమాణము, నిర్ణాయకము.

కం వేదములకు నిఖిలస్మృతి, వాదములకు బహు
పురాణవర్గంబులకున్, వా దైనచోటులను

శా, మూదల ధర్మార్థకామమోక్షస్థితికిన్ ...
భార. విరా 1. 4

2. సంబంధించినది

ఉ. విశ్వరూపువలన నైశ్వర్యకర మైన, యిట్టి
విద్యఁ దాల్చి యింద్రుఁ డపుడు, మూఁడు
లోకములకు మూద లైనట్టి శ్రీ. ననుభవించి
మించె నధికమహిమ   భాగ. 6 313

చూ. మూదలించు, మూదలిక

మూదలించే. స. క్రి. (√ మూదల. త. మూదలి క. మూదలిను.) 1 తాఁకు, స్పృశించు

ఉ. చూచె వనీవిభూతి యొక చోఁ జిచ్చిన నిద్దుఁ
కన్ను మూయను, న్నోచె మెఱుంగు లెల్లెడల
నిండఁ దళుక్కనఁ దోఁచి మాయమై,
తోఁచె నభీపకాశరుచిఁ దొయ్యలి యమ్ముని
మూదలింపఁగా, మోచె పమీపపుం గదళి
మోహనగర్భము మెచ్చ నచ్చరల్
[illegible] కు [illegible]

2. తాఁకు, కవియు.

వ. ఇట్లు దాఁకి మహాఘోరయుద్ధంబు సేయుచున్న త్రిశిరోసురేంద్రు నిక్ష్వాకునరేంద్రుఁడు గని కోపించి వాని కరచరణశిరంబు లొక్కపెట్టఁ దెగ నేసి మేలువాడి జంభాసురేంద్రుం గిట్టి ముట్టి మూదలించిన నతనికవిగల కబ్బగింపక గూండ్రించి .
కు. సం 12 845

3 ఎచ్చరించు

ఉ. పాండునృపాగ్రనందనుఁడుఁ బావనియుం
గవలుం బలంబుమై ,నొండొరు మూదలించు
కొని యొక్కటఁ దాఁకినఁ దీవ్రవిస్ఫుర,
త్కాండవిదారితాంగకులఁగా నొనరించి ...
భార, కర్ణ. 2. 19.

4. స్మరింపఁజేయు.

ఉ ... మును సుయోధనుచందముఁ జూపి
యప్పుడే,మంటి యుపేంద్ర నన్నని రణాగ
మునన్ నిను మూదలించెదన్. .
భార ఉద్యో, 3. 56.

5 ఎత్తిపొడుచు, ముదలకించు

ఉ. పన్నినవాఁడ నింకఁ జెడి పాఱకుమీ యని
మూదలించి చే,నున్ననిశాతబాణము మహో
ద్ధతిమై నరిఁ బోసి యేసినన్,గన్నుల
నోరనెత్తు రొలుకంగ శతాంగముమీఁద
వ్రాలె ..   ఉ హా. 3. 52.

ఉ. పాడియు సత్యముం గలుగుపాండవకోటికి
నీవు దొల్లి యొప్పాడిమెయిన్ సభం గరము
భంగ మొనర్చితి నాఁటియందఱుం,జూడఁగ
నేఁడు తత్ఫలము నూపెద నీ కని మూద
లించి మై, నాదఁగ నేసెఁ ..
భార భీష్మ 3. 112.

గీ నిన్నుఁ గన్నవ్డ చక్రాగ్ని నీఱు సేయ,వచ్చు
మూదలించుట కింత వలసెఁ జేయ ...
హం. ఉ. 6 217

5 ఘట్టించు.

సీ కావున నయ బు .

గీ. కప్పకుండఁగ నే దేని తప్పుటొఱవు, మత్స
రాహంకృతులను గామమునఁ గ్రోధ, మోహ
ముం బ్రత్యవాయంబు మూదలించు,తప్పు
లేకయ శిక్షింపఁ దగవు గాదు.
కాశీ. 5. 319.

మూదలిక. వి (√మూదల) తాఱ్కాణము. (శ ర).

మూన¹. వి. 1. తుషసమేత ధాన్యము.

సీ. ... తుషసమేతధాన్యాభిధలు మూఁగపో
తవంగ, మూన యనఁగాను ...
ఆం. భా. 2 288.

2. నాఁటెడు వరిమొక్క.

(వ్యవ.) ఈయేఁడు ఆచేనిలో ఒక్కమూన కూడ పెట్టలేదు.

మూనదిరుగు — నాఁటినవరిమొక్క వేళ్లుపాఱు.

నాఁటుకొను.

(వ్యాప ఈచే నప్పుడే మూన దిఁగినది

మూన² వి. వస్త్రగాలితము చేయఁగా రాలక నిలిచినది. (శ. ర.)

మూను. స. క్రి. వస్త్రగాలితము చేయు (శ. ర.).

మూన్నా(నా)ళ్లు. వి. బ. (మూఁడు + నాళ్లు) మూఁడు దినములు.

గీ. చెఱఁగు మాసిన మూన్నాళ్లు సిగ్గుతోడఁ, బతివి
లోకనమార్గంబుఁ బరిహరించి
కాశీ. 2. 72.

కం. శిరము దెగఁ గోసి నీపదసరసిజములఁ
మూన్చి నీప్రసాదంబున శంకర మూన్నా
ళ్లకుఁ గరుణాకర గోవిందుండు వడసె ..
శివ. సా. 403

గీ. అని వసిష్ఠుండు మఱియు నిట్లనియె వట్లు,
దానవునిఁ గూర్చుకొని రఘూద్వహుఁ
డతండు, దొలుత మూనాళ్ళు వార్ధిఁ
బ్రార్థించి పిదప, నలవు గుందించి | మొక్కిన
వభయ మొసఁగె సమీర. 9. 173.

సీ. వెసలలో మూనాళ్ల వెన్న లుండఁగ నాఁడు
కాఁచి డించిననెయ్యి గాఁగఁ బెట్టు
శుక. 2. 561.

మూన్నెలలు. వి. బ. (మూఁడు + నెలలు.) మూఁడునెలలు.

కం. వినుతగుణ హవిష్యాన్నంబున నొకనెల
మత్స్యమాంసమున రెండునెలల్, విను లేడి
మాంసమునఁ బిత, లొసఁగఁగ మూన్నెలలు
దృప్తి నొందుదురు గడున్.
మార్క. 3. 199

కం. తెగ దివ్వుడు మూన్నెలలకుఁ దగ వడుగఁగ
రండు దీర్చెదను . జై. భా. 8. 209.

(ఈ క్రింది ప్రయోగమున మూన్నెల్లు అని కలదు సాధుత్వము చింత్యము.)

ఆ. మొదటిమాసమందుఁ బదనుగా బుద్బుద,
భాతి నుండు నాల్గుపక్షములకుఁ, బిండరూప
మగుచుఁ బెంపొంది మూన్నెల్ల, కవయవ
ములు పుట్టు ననఘచరిత
సానందో. 4. 58

మూయి వి. (√మూయు) కప్పు, మూఁత

గీ. అడ్డి యడ్డము మూయి కప్పడ్డపాము
మాటు మూఁతయనఁగ వ్యవధాన మౌ ..
ఆం. భా. 1. 86.

మూయించు స. క్రి. (√మూయు) మూయఁ జేయు

కం. అసమంజు వెడల నడిచిన, వసుధేశ్వరుఁ
డేజనాపవాదముఁ జెందెన్, దెస నెఱిఁగిన
పరములకా, మునగన లని కైక నోరు
మూయించెఁ బతిన్ చం. రా. 4. 56

మూయు. స. క్రి. (త. మూడు మూయు క. ముచ్చు) కప్పు, ఆచ్ఛాదించు.

సి. నునుబట్టతలలపైఁ గనకంపుఁ జెఱఁగులఁ
బట్టుఁజేరిలు మూయఁ జుట్టినారు .
నైష. 7. 63

ఉ. .. మటుమాయల నీలికాన నా, మూసిన
ముత్తెపై మెలఁగు ముద్దుఁగుమారునిమీఁద
నెట్టుగాఁ, జేసితి వింతమచ్చరము చెల్లునటే
మఱి యూఁడుదానికిన్ సారంగ. 3. 53

కం. మఱి వైదు వేలయేఁడులు, దెఱచినను మూయ
కినునిదెసఁ జూచుచు నే, డ్త్రై ఱ నూర్ధ్వబా
హుఁడై మతిఁ, దఱుమక శ్రుతి నొడివి
కొనుచుఁ దప మొనరించెన్ ..
ఉ. రా. 2. 164.

(కనుమూయక = ఱెప్పవేయక.)

2 మూఁతపెట్టు.

గీ. ఇలఁ దెరవ మూయ మూఁకుడు గలదు
కాక, నోరు మూయఁగ మూఁకు డెందులను
గలదె ... సారంగ. 2. 249

కం. అనఁ జెవులు మూసికొనుచుం, దనమదిలో
నలిగి కచుఁడు తలిరుఁబోఁడీ, వినఁ దగని

పలుకు పలుకం, జనునే తలపోయ నిట్లు
చాలు నుడుగుమీ యయా. 3 154.

అ క్రి. 1 ముకుళించు, మొగుడు

ద్వి. కలువలు మూయ నక్షత్రముల్ మాయ,
జలజముల్ వికసింప ... నెఱిఁదూర్పు,
గొంగపై నిలిచె నాదిత్యుండు ..
ద్వి హరిశ్చ. పూ. 551, పం.

2 మూఁతపడు

కం. వినవయ్య కర్ణగర్వం, బని నాతఁ డభేద్యక
వచుఁ డగుటయు విలునేర్పును నతనిబాహు
విక్రమ, మును దలఁచిననాఁడు గన్ను
మూయదు నాకున్
భార. అర 1 270.

(కన్నుమూయదు = నిద్రరాదని భా)

తలుపుమూయు = తలుపు దగ్గఱగావేయు
బంధించు

గీ. శాస్త్రపారక్రమానంతజాడ్యుఁ డైన, ధవుని
గని యుస్సు రంచును దలుపు మూసి, గుబ్బ
కవమీఁదిపయ్యెదకొంగు పఱచి, నేలఁ బవ
ళించు మగువ కన్నీరు దొరఁగ.
శుక. 3 483

జ మూఁకుడు, మూఁత, మూఁతపొడుపు, మూఁతబల్ల, మూయి, మూయించు, మూసికొను, మూసినమురికి.

మూర. వి. (త. ముళమ్, క మొళ మ. తు. ముళమ్.) హస్తప్రమాణము, రెండుజేనలకొలఁది

వ .. మూరం కొక్కండును జేన కొక్కండు
నుగాఁ గుట్టినడొల్లుటుల్లారు లుల్లసిల్లఁ
బల్లించినపల్లంబులపై ఆము. 4 35

మ. ఇరువైనాలుగుమూళ్ల మేర యని గో సెక్కిం
పఁగా నేల .. కాశీ. 1. 53.

సీ. ... మూరం నా హస్త మొప్పును ...
ఆం. భా 2. 141.

జ. మూరంకోక, మూరకోల.

మూరకోక వి. (మూర + కోక) బాఁచోఁవు. (చి ని, శ ర)

మూరకోల మూఁ + కోల) గజపుగోల వి. గజముబద్ద (శ ర మూఁకొలతకోల చి ని.)

మూరటిల్లు అ క్రి మ్రోయు

సీ. రాజులు గొల్వ భద్రగజాధిరూఢుఁడై భేరి
మృదంగముల్ మూరటిల్లఁ ...
శ్రీరం మా 10. 114.

(ప్రయోగాంతరము కనఁబడలేదు)

మూరి వి (√మూరు) 1. చిత్తవిభ్రమము. మోహము

చం. అనుపమదివ్యమూర్తి ... సుకుమారి తన్ను
విటవర్గము నల్గడ వచ్చి ప్రీతితోఁ, గనుఁ
గొని మూరిఁ జూడ నెడ గానక సూటెలు
వాఱుచుండె మోహినియును బోలె నొక్క
శరదిందునిభానన నిల్చి ముఁగిటన్.
కు సం. 8 124.

2 అతిశయము (చూ మూరిఁబోవు)

మూరిఁబుచ్చు. స క్రి (√మూరిబోవు) 1. వర్ధిలఁజేయు.

సీ .. వెన్నుఁడు సొంపు రెట్టింపఁ గ్రమ్మఱఁ
బట్టి యొడఁదఁ ..

గీ దమక మినుమడిగాఁ గౌను దక్కఁ దొడిగి,
బిగువుఁ గౌఁగిటఁ గదియంగఁదిగిచి తివుట,
మోవి గదియంగఁ గోర్కులు మూరిఁబుచ్చి,
కలిమి యాబిడచూడ్కులు గాచుఁగాత.
ద్వా 4 218.

2 సంతోషపెట్టు.

సీ మధురార్థదండకమంజరీ మంజులబుధుల నిం
పుల మూరిఁబుచ్చదేని ...
కావ్యా 4. 44.

మూరిఁబోవు. అ. క్రి. (మూరి + పోవు.) 1. అతిశయించు.

గీ. లీల మూరిఁబో నచ్చరలేమపిండు, బలసి

యభివందనము సేయఁ బోలిచె ...
భార. శాం. 3. 337.

శా. దేవోత్తంసుఁడు భక్తవత్సలుఁడు చిత్తేశస్వ
భావుండు గౌరీవామాంగుఁడు శంకరుండు
దయ మూరింబోవఁ గెంగేలువన్, జావ
న్వచ్చినపుర్వుఁ బట్టి తగునీసద్భక్తికిన్
మెచ్చితిన్, నీ వేయర్థము నన్ను వేఁడెదవు
దానిం జెప్పుమా నాపుడున్.
కాశ. 2. 101 , ఆము. 6 25.

2 వర్ధిల్లు.

ఉ. తొమ్మిదిపెన్నిధానములు దూఁకొని యర్థ
విభుం డనం బ్రశస్తమ్మగుపేర్మి నిందుధరు
సఖ్యము గాంచినమేటి యొండుచో,
టిమ్మెయి మెచ్చ కివ్వరమహీధరుపాదము
నాశ్రయించి సౌఖ్యమ్మున మూరిఁబోయెఁ
బెఱయద్రుల కింతటిపేర్మి గల్గునే
హరి ఉ 6, 10

3. దృఢమగు.

గీ. తనయ బంధుకళత్ర మిత్రకులమీఁద, మూరిఁ
బోవఁగఁ బ్రాఁకినమోహలతను ...
పి శకుం 4. 86.

4 విజృంభించు

సీ వేఱ యొకతె, విశ్వకర్మతనూజ విశదలా
వణ్యస, ముజ్జ్వలఁ జేకొని మూరిఁబోయి, ...
త్రిదివభూమి వెల్వడియును ...
హరి. ఉ. 4. 43.

4. సఫలమగు

మ. కడుభక్తిన్ మిముఁగొల్చి మీదయఁ
ద్రిలోకఖ్యాతసత్పుత్త్రు నేఁ, బడయం
గోరఁగఁ గూఁతు రిప్పు డుదయింపం జాడియే
యిప్పుడీ, పడఁతిం బుత్త్రునిఁ జేసి మీదగు
కృపాప్రావీణ్యముం బెంపు నేఁ, గృప నాకోరిక
మూరిఁబోవఁగఁ గృతార్థత్వంబు నొందింపరే.
మార్క. 7. 185.

6. సంతోషించు.

కం మదిలో నన్నుఁ దలంచుచు, బహిరీఘపూత్ర
హవ్యభాగ మనలునం, దొదవించితేనియును
నభ్యుదయము నే నొంది మూరిఁబోవనె
చెప్పమా హరి పూ 3 45

గీ. గాడ్పు మురిపంబు నొందును గలిగి యొల్లి, వారి
మనసులు వేడ్కల మూరిఁబోయె ..
హరి. పూ. 9. 68.

ఉ ఆరభసంబునప్డు కరినాదులచే ధల లేని బొందు
లం, జూరె కడంక లూరె నని చూపఱు
మెచ్చుల మూరిఁబోయి రా, సూరెల మున్నె
కన్నడివసుంటిన వామభుజా భుజాదులం,
బీరము సూపి త్రెళ్లె నవి భీమ మహోత్కఖురా
హతంబులై ... కకు. 5 50.

7. సంకోచించు

సీ తొలిమ్రొక్కు చెలిచెవిఁ జిలికించుఁ జిలికించి
మురిపెంపుసిగ్గున మూరిఁబోవు ...
కావ్యా. 3. 122.

8. నశించు, చెడు

ఆ. చదువు చట్టుపడియె శాస్త్రంబు మన్నయ్యె,
బుద్ధి పురువుమేసెఁ బుణ్య మడఁగె, నీతి ముట్ట
పడియె నిర్మలజ్ఞానంబు, ముట్ట నుడిగె
బోధ మూరిఁబోయె
భాగ. 6 135 6 240.

మూరు. అ. క్రి. (సం మూర్ఛ) అతిశయించు,

ఆ. ఇతనిఁ జూచి మీకు నెతమోహము గల,
దంతకంటె మాకు నధిక మైన, మోహరసము
మూరి మోచి యున్నది యూకు, మూరుఁ
దొక్కరూప మాకు మీకు .. వి పు 7. 100.

సీ ఊరువులు వేఁడి మూరుగఁగ ములినకరగతాబ్జము
చరచురలు దెల్పు,నంతంతకును పెచ్చు నతను,
తాపస్ఫూర్తి ననిశంబు నెదఁ బర్వు నదరు దెల్పు
భోజసుతా 3 90

రూ. మూరి, మూఁబుచ్చు, మూరిఁబోవు.

మూరుకొండ వి రూపగంధ, ఒక విధమగు ఓషధి
(శ. ర.).

మూరుకొ(ర్కొ)ను. నం క్రి. ఆఘ్రాణించు, మూచూచు

గీ కరి సెలఁగి నీమీఁద బుష్కరము సాఁచి.
మూరుకొనియొదు డుగులమ్రోల నిల్చి,
ముద్దుగురియుచుఁ బలుమఱు మ్రొక్కి నిట్టి,
దాని ని న్నేల పాపుదు మానినీయ
భార అను. 4. 77.

ఆ కావరంబుతోడి కందర్ప విక్రియ, మోర మోర
మోపి మూరుకొని యె ... కాశీ 4. 271.

శా పూవుంబోణి విశాలలక్ష్మిఁ గనుచుం బుష్పంబు
మూర్కొఁచు వీ,ణావాద్యంబులు వించు ...
భీమ. 5 191.

కం. గజ మంటినట్లు యడఁచున్, భుజగము
మూర్కొనినయట్ల పొరిగొను ధరణీ, భుజుఁడు
వగినట్ల చంపుం, గుజనుఁడు మన్నించినట్ల కొనుఁ
బ్రాణంబుల్
వేం పంచ 3 78, యయా. 4 19.

జ మూచూచు.

మూరుతము. వి (సం, ముహూర్తః) శుభ కాలము

కం మూరుతము డాసె నిదిగో, శారులు కట్టుకొని
మేలిపని కన్గొనఁగాఁ, గోరి పజీ తెల్ల
నున్నా, రోరాయఁడ జాగు సేయుటొప్పునె
యిటులన్. అచ్చ. రా. అయో. 47.
(మూరతము. ముద్రి. పా.)

గీ. . నీలకు, వెన్ననకును బెండ్లి వెన నొనర్చు,
వలయు నంచుఁ బూని వల నొప్ప మూరుత,
మొజ్జబాపనయ్య నొయ్య నడిగి ...
నీలా 3. 78.

మూర్ఖపండితుఁడు నం. వి. అ. పుం. చదివిన మూర్ఖుఁడు, చదివినవాఁడైనను దెలివిలేనివాఁడు.

మూర్ఖభ్రాతృకుఁడు. నం. విశే (అ. ఆ అ.) మూర్ఖుఁడు సోదరుఁడుగాఁ గలవాఁడు

మూర్ఖము. నం వి అ. పుం ఒకజాతి చిక్కుడు. (వ్య. వి.).

మూర్ఖ(ఁడు) నం. విశే (అ ఆ. అ) అవివేకి.

గీ. ఏల యాశీవిషంబుల నెఱిఁగి యొఱఁగి,
మూర్ఖవై యలిగించెదు ...
భార. సభా. 2. 204.

చం. అవినయబుద్ధివై హరికి నర్ఘ్యమి మయోగ్యమ
యంటి నీవు మూ,ర్ఖవు శిశుపాల యింకఁ బలు
కన్ వలసెన్ ... భార. సభా 2 24.

మూర్ఛ నం. వి. ఆ స్త్రీ. 1. మూర్ఛిల్లుట, సొమ్మసిల్లుట 2. ఆత్మనెఱుఁగమి ఆత్మవిషయకాజ్ఞానము 3. సంగీతమున సప్తసర్వముల యొక్క క్రమమైన యారోహణావరోహణములు. 4. పెరుగుట. అభివృద్ధి

మూర్ఛన నం. వి. ఆ. స్త్రీ. 1. సొమ్మసిల్లుట, మూర్ఛపడుట 2 అభివృద్ధి, పెరుగుట 3 గంధకముతోఁ బాదరసమును భస్మము చేయుట. 4. సంగీతమునందుఁ గ్రమముగా సప్తస్వరముల యొక్క యారోహణావరోహణములు.

మూర్ఛనము. నం. విశే. (అ ఈ అ) 1. మూర్ఛ గలిగించునది. మూర్ఛిల్లఁ జేయునది. (సాధనము)

. వృద్ధిపఱుచునది చేర్చునది, బలపఱచునది.

మూర్ఛపు(వు)చ్చు. మి స. క్రి. (√మూర్ఛ పోవు.) మూర్ఛనొందఁ జేయు.

గీ. రామ! యాశక్తిఁ గొని కాదె రావణుండు,
మున్ను మనలక్ష్మణుని నొంచి మూర్ఛపుచ్చె.
ఉ రా 2. 285.

కం. .. నాఁసంబు పృథుతరవతు, న్యూన్యతంబు సేసి
విజయుఁడు, నీతనయుని మూర్ఛపుచ్చె నిష్ఠుర
వృత్తిన్ .. భార. భీష్మ. 3 343.

మూర్ఛాలుఁడు. నం విశే. (అ. ఆ అ.) సొమ్మసిల్లినవాఁడు, స్మృతితప్పినవాఁడు.

మూర్ఛితము నం విశే (అ. ఆ. అ) 1. మూర్ఛపడినది, సొమ్మసిల్లినది. స్మృతితప్పినది. 2, పెంపు

చేయఁబడినది హెచ్చింపఁబడినది. 3 ఉన్నతమైనది

మూర్ఛిల్లు(లు). సం అ క్రి. మూర్ఛపోవు, సొమ్మసిల్లు

స్రగ్ధర ... కవలు మూర్ఛాగతిం దాఁకినం జా,
కుండం బోకుండఁ గౌరవ్యులకు వశమె బి
ట్టులికి మూర్ఛిల్లకుండన్.
భార. ఉద్యో. 1. 323.

వ అట్లు శ్రుతాయువు మూర్ఛిల్లిన ...
భార భీష్మ. 2 75.

చం. గతుఁకుఁ బాసె నశ్వములు గంధగజంబులు
మూర్ఛలెన్ రథ, ప్రతతులత్రోవ గట్టువడె ...
కేశవుఁడు .. శార్ఙ్గగుణంబు దీటినన్ ...
ఉ. రా. 2 60.

మూర్తమాడు అ క్రి. (క. మూర్తమూడు.) విశ్రమించు.

సీ నాకు మీపాదార్చనము సేయ నడలింగమూర్తి
చేకుఱె వచ్చి మూర్తమూడి ...
కాశ. 1. 35.

మూర్తము. సం. విశ (అ. ఆ. అ) 1 మూర్ఛిల్లినది, స్మృతితప్పినది, స్మారకములేనిది. 2. తెలివిలేనిది. 3. మూర్తీభవించునది. శరీరము దాల్చినది. 4 కఠినమైనది, గట్టిది. 5. (వేదాంత) పరిచ్ఛిన్న పరిమాణముగలది. (క్రియ గలదని తార్కికులు)

మూర్తి. సం. వి. ఇ. స్త్రీ 1. గొప్పతనము, మహత్త్వము.

చం. నునుసెలగోల సేకొని మనోహర మౌతన మేను
రాజుచూ, పును బ్రజచూడ్కులం దిగువఁ
బుష్కరపత్త్రిభంబులై నలో, చనములు
మూర్తి దెల్పఁగ ససంభ్రమతం జనుదెంచె నల్లన
ల్లన వెడభీతి దోఁప జనులన్ వెగడయ్యెడు
దృష్టిఁ జూమమన్ ... భార. విరా. 1. 276.

2 స్వరూపము 3. దేహము, శరీరము 4 ప్రతిమ విగ్రహము 5. కాఠిన్యము, గట్టితనము

మూర్తిపుఁడు సం. వి అ పుం. విగ్రహములఁ బూజించువాఁడు. దేవలకుఁడు పూజారి

మూర్తీభవించు సం. అ క్రి. దేహముధరించు. ఆకృతిదాల్చు,

గీ ... మూర్తీభవించు మంచు, వలువమును
పల్కుటయుఁ గారణములుగాఁగ ..
వరాహ 6. 53.

మూర్ధకర్ణి సం. వి ఈ. స్త్రీ ఛత్త్రము, గొడుగు.

మూర్ధజము సం. వి అ. పుం. తలవెండ్రుక (గుఱ్ఱము సింహము మొదలగువాని) జూలు

మూర్ధన్యము. సం విశ (అ ఆ అ) 1. తలనున్నది. 2. మూర్ధస్థానమునఁ బుట్టినది. (ఋ, ౠ, ఠ, డ, ఢ, ణ, ర, ష యను నక్షరములకు పేరు.) 3. ముఖ్యమైనది. శ్రేష్ఠమైనది.

మూర్ధపుష్పము. సం. వి అ పుం శిరీష వృక్షముఁ దిరిసెనచెట్టు.

మూర్ధము సం. వి న్ పు 1 తల, శిరము. 2. అలికము, నొసలు 3 శిఖరము, ఎత్తయిన భాగము, శిరోభాగము 4 ముఖ్యమైనది. ప్రధానమైనది.

మూర్ధరసము. సం. వి అ. పుం. భక్తఫేనము, వార్పుమీఁదిగంజి.

మూర్ధవేష్టనము. సం వి అ న తలపాఁగ.

మూర్ధాభిషిక్తము. సం. విశ. (అ ఆ. అ). అసాధారణమైనది (ఉదాహరణము)

మూర్ధాభిషిక్తుఁడు సం విశ. (అ ఆ అ). 1. పట్టాభిషేకము చేయఁబడినవాఁడు.

వి అ పుం 1 పట్టాభిషేకము నొందినరాజు. 2. క్షత్రియుఁడు, రాచవాఁడు. 3 మంత్రి.

మూర్ధాభిషేకము. సం. వి. అ. పుం. పట్టాభిషేకము.

మూర్ధావసిక్తుఁడు సం. వి. అ. పుం

1 పట్టాభిషేకము నొందిన రాజు. 2 బ్రాహ్మణునకు క్షత్రియస్త్రీయందుఁ బుట్టినవాఁడు

మూర్వ. సం. వి. ఆ. స్త్రీ లతావిశేషము చాఁగ (వృ వి). (దీనినార వింటినారికిని, క్షత్రియుల మౌంజికిని ఉపయోగించును)

మూల^{1} వి. కొప్పు.

సీ ముడువంగ నేర్తురు మూలఁ గమ్మనితావి,
గలుగుక్రొవ్విరులు లోఁ గందకుండ ..
మూల ... భీమ 1 94

రగడ తళుకు బంగరువిరులు దాఁచినావఁటె
మూల,నళుకేల జాల రుద్రాక్షతరువుల
ఉ. రా 6 61.

సీ. ముడువంగ నేర్తురు మూల దాపటికి రాఁ
జికురబంధము లీఁగ జీరువాఱ ...
కాశీ 3 109.

సీ .. కబరికిఁ దురుము. కొప్పు క్రొవ్వెద మూల
నా నొప్పుఁ బేళ్లు.
ఆం భా. 2 145., కవిక 3 109

మూల^{2}. వి. (త. మూలై. క. మూలె. మ. మూల).

1 విదిక్కు, దిఙ్మధ్యము.

సీ .. తొలుదాలువు నొక్కమూల కనిచి .
సీలా. 1. 42

కం. ఉఱు ముఱిమి మూలగాడ్పులు, చఱచి విసరఁ
జొచ్చె ... హర 2 17.

2. కోణము.

గీ అచటఁ దిగమూల లేర్పడ నరుఁగు నిలిపి ..
అచ్చ. కా. యు. 3 22

(త్రిగమూలలు = మూఁడు కోణములు.)

గీ మూల యన రోక యనఁ గోణ మొప్పు .
ఆం. భా 1 71.

గీ తనగృహంబున గూఁటిలోఁ దలుపుమూలఁ,
ఓడుతతో నాయకుఁడు దాఁచి పెట్టినట్టి, మాక
లర్పించి వానితోఁ గూడి మెలఁగె ..
శుక. 3. 181.

(తలుపుమూల = తలుపునొద్ద కోణము)

3 గొంది, చాటైన ప్రదేశము.

సీ ననఁబోడి మునుఁగొప్పునకు దీటు గాక నిచ్చ
లును జీకటులు మూలలను దాఁగె ...
నీలా 2 20.

వ . పపట్టున నిలువం జాలక మూలమూల
కరుగు మకర కర్కటకాది జంతుసంతానంబుల
కగుబడబానల సంతాపంబునకుఁ గొంత
చింతించుచు .. దశా. 1 261.

గీ. కడిఁది నిట్టూర్పుగాడ్పుల గ్రహగణంబు,
లొక్కమూలకుఁ జిక్క నత్యుగ్రదృష్టి,నిగు
డుచో ల్లెల్ల నిగుడులై తొలగయును . .
దశా 3. 171.

సీ మునుఁ గేసికొని మూలమూల డాఁగినదిశాధి
పుల కిప్పుడు బయల్ దేఱఁ గలిగె .
ఉ. రా. 1 105.

4. చోటు, ప్రదేశము

సీ. ఒకమూల మకరాలయ (
చారవిందముల్ వేడ్కఁగొనుచు ...
కృష్ణ. 4. 49.

5. లోకము.

సీ. తన కన్యములు లేక తనరారి ముమ్మూలల
విభుఁ డయ్యుఁ గ్రేపుల వెదకువాని ...
భాగ. 10 పూ 544.

మూల సం. వి. అ. స్త్రీ శతమూలి, చల్లగడ్డ, ఓషధి విశేషము,

మూలఁద్రోచు = నిరసించు, పరిత్యజించు

గి అతనిఁ దనసొమ్ముఁ జేసిము న్నాఁగి యున్న,
మోహముఖులైన జ్ఞాతుల మూలఁ ద్రోచి,
సంహృతాసురులైననిర్జరులకరణి, మది వివే
కాదివర్గ మభ్యుదయ మొందె
పాండు. 4 208.

మూలఁబడవైచుట = నిష్ప్రయోజనముగ నుంచుట.

సీ. రతిరాజు బాణసంతతి మూలఁ బడవైచి,
చాపంపు గడపటఁ జప్పఁ జేసె
చిత్రభా. 3. 103.

మూలఁబడు = 1 అడఁగు, అస్తమించు

గీ. పరఁగఁ గలకొద్ది సురలకుఁ బంచి యొసఁగఁ
జాలువృత్రారి యనురాజు మూలఁబడిన,
బలిత మయ్యె విరోచనప్రభవతేజ, మమర
గాఢతమస్స్ఫూర్తి నవనయించి ...
దశా 5 27.

(పై రెండర్థములకు నిదియే యుదాహరణము)

2. చెడు, నశించు.

ఉ. ... క్రమ్మఱ యిల్లు సొచ్చి పే,రక్కునఁ
జేర్చి వార్త గలదా యన దూతిక యేడ
వార్త నా,ముక్కుకు వచ్చె నీచెలిమి మూలఁ
బడన్ విడు మిల్లు సేరెదన్.
వేం. పంచ 1. 262

మూలకము. సం. వి. అ. పుం న. ముల్లంగి (వృ వి) పుం. ఒకదినుసు విషము .

మూలకర్మము. సం. వి. న్. న కార్మణము, ఓషధ్యాదులచేత చేసెడి యుచ్చాటనాదిక్రియ.

మూలకారిక సం. వి. అ. స్త్రీ. పొయ్యి, ఛుల్లి

మూలకుఁజొనుపు = అప్రయోజక మగునట్లు చేయు, పనికిమాలిన వానిఁగాఁ జేయు

వ. ... ప్రబలతమస్ఫార దురహంకార వీర
భట కృపాణికా చాకచక్యంబులు రాత్రిం
చరకరాళ కరవాలకాళిమంబులు మూలకుం
జొనుప ... వసు. 6. 9.

మూలకృచ్ఛ్రము సం. వి. అ. పుం. న. తపో విశేషము (దీనియందు దుంపలుమాత్రము తిని బ్రదుకుదురు.)

మూలకొత్తడ(ళ)ము. వి (మూల^1 + కొత్తడము.) బురుజు,

గీ. మూలకొత్తళములు చెల్లు బురుజు లనఁగ ...
ఆం. భా. 3. 18.

మూలకొత్తు=పరాభవించు

సీ. శ్రమజలాభివ్యక్తసహజసాంకవముదా మోదఁబు
చిలుకల మూలకొత్త ....
వసు. 3, 132.

మూలగ = మూలుగు^{2}. వి (త. మూళై. మ. మూళ.) మజ్జ.

ఉ. ... డేగవడిం జని గిట్ట పట్టి మేన్,
చించిన, గాలిమూఁగయుఁ జెక్కముఁ
జక్కెర నద్ది యిచ్చె యే, తెంచె నొకండు
దా లవిటి దీటుచు లావులు గూడ దువ్వు
చున్ చంద్రా. 2. 105

(చి. ని, శ ర. పా మూలుగ. ముద్రి. వ్రాఁత. ప్రతి. పా)

మూలజము. సం. వి. అ న. అల్లము (వృ వి).

మూలటిక్క మి. వి. (మూలము + ఇక్క) ప్రధానస్థానము.

గీ. చంద్రబింబాస్యకుచశైల జన్మభూమి, గాన
రారూపుఁబోలె వక్కడిఁ బిచలికి, నించుకం
తయుఁ గంపింప దివముకొనుచు, ముజ్జగం
బులు పచరింప మూలటిక్క.
పాండు, 4. 5.

(మూలెటిక్క, ముద్రి. ప్రతి. పా.)

మూలత్రికోణము. సం. వి. అ. న. సూర్యాది గ్రహముల గృహరూపరాశి విశేషము.

శ్లో. సింహో వృషశ్చ మేషశ్చ కన్యా ధన్వీ
ఘటో ఘటః. అర్కాదీనాం త్రికోణాని
మూలాని రాశయః క్రమాత్

మూలదుంప. మి. వి. (మూలము + దుంప) మూలకందము, ప్రధానకారణము.

గీ గంగ మనుజులపాలింటికల్పవల్లి, సన్నిధి

గన్న పెన్నిధి జహ్నుకన్య, యమందవది భవ
రోగ దివ్యౌషధంబు, ముక్తిలతకు భాగీరథి
మూలదుంప . .   జహ్నవీ. 1. 35

సీ. బలువిడిఁ దమ్ముల నలరించురసికుఁడు,
మూఁడు మూర్తులకును మూలదుంప ...
సీతా. 2. 127 ,భీమ 5 157.

మూలదేవుఁడు. సం. వి. అ పుం కంసుఁడు (త్రి ని)

మూలపాల్పఱచు = మూలపాలువైచు. నిండుగ విడిచిపెట్టు.

మ అలరుందూపుల మూలపాల్పఱచి సోం
పొనిచ్చుచాపంబునం, దలపెంపెల్లఁ ద్రుణీ
కరించి మకరాంకం బవ్వలం ద్రోచి
యచ్చల మేపారఁగఁ జిన్నిబాలకులచేఁ
జప్పట్లు వెట్టింతు ...   కవిక. 3 109.

జ మూలకొత్తడము, మూలమట్టము, మూలవసము.

మూలప్రకృతి సం. వి. ఇ స్త్రీ. 1 ప్రకృతి, మాయ (సాంఖ్యమతమున). 2. ప్రధానము.

మూలఫల సం. వి. ఆ స్త్రీ. కొమ్మున గొలిమిడి (వృ వి). (శ ర.).

మూలఫలదము. సం వి. అ పుం. పనస (వృ. వి.).

మూలబంధము. సం. వి. అ పుం. పునాది. (శ ర.)

మూలబర్హణము. సం. వి. అ. న. ఉన్మూలించుట, పెకలించుట.

మూలబలము. సం. వి. అ. న. ప్రధానసేన. (మన్మథవర్ణనము)

సీ. అబలలు సోపిన నాకాశమునఁ బాయువలి
శుకములు మూలబలము గాఁగ ...
కు. సం 4. 431.

మూలభద్రుఁడు. సం. వి. అ పుం. కంసుఁడు (త్రి ని).

మూలభృత్యుఁడు. సం. వి. అ. పుం. వృద్ధభటుఁడు, వంశపరంపరగా వచ్చుభటుఁడు.

మూలమట్టము. వి. (మూల^{1}+మట్టము·) గోడమూల మొదలగువానిని సమకోణములుగాఁ జేయుట కుపయోగించు శిల్పసాధనము (శ. ర.).

మూలము. సం. వి అ. న. పుం.

1 వేరు. (వృక్షాది) మూలము. 2. మొదలు (అంగుష్ఠమూలము మొ) 3. ఆధారము. మఱొకదానితో నతికికొనెడిచోటు.

ఉదా. బాహుమూలము, పాదమూలము, ఊరుమూలము, కర్ణమూలము మొ.

4 ప్రారంభము, ఆది. 5 మూలాధారము; పునాది; మొదటికారణము 6. మట్టు, అడుగు, క్రింది భాగము. 7. మూలగ్రంథము (వ్యాఖ్యానము కానిది) 8. పొరుగు, ఇరు ప్రక్కలు, మూలధనము, పెట్టుబడిసొమ్ము, మొదటి 9. సొమ్ము, 10. (గణిత) వర్గమూలము, పదము. 11. ఒక రాజు యొక్క స్వీయదేశము (సొంతనాడు).12. చెట్లగుంపు, చిట్టడవి, తుప్పడవి. 13. పిప్పలీమూలము. 14. ఒకవిధ మయిన యంగుళీసన్నివేశము, వ్రేళ్ళనొకమాదిరిగా నుంచుట, (అభినయహస్తము). 15. రాజధాని, ముఖ్యపట్టణము, 16. నికుంజము, పొదరిల్లు. 17.పిప్పలి, పుష్కరము, శూరణము మొదలగు చెట్లమూలము. 18. మూల యనునక్షత్రము. (ఈయర్థమున నిది దర్వాది.)

వ. ... దక్షిణవామలోచనంబుల ధనిష్ఠామూలలును ...   భాగ. 5. 2. 87.

వ నిమిత్తము, కారణము.

కం. నరవరనుత నీ కిదు,ర్మరణమునకుఁ బూన నేల
మదిలోపల నే,పరఖేదము గల దది యె,వ్వరి
మూలము చెప్పు మనిన వాఁ డవనతుఁడై ..
ద్వా. 8. 117.

మూలముట్టుగన్ ఆమూలము, ఆరంభము మొదలు

కొని.

గీ మూలమట్టుగఁ దెల్పె నమ్మునివరుండు, ప్రార్థి
తుఁ డయి నాకు నప్పురమవిద్య ..
మనుచ. 3. 189

ఉ. అనవుఁడు: బసివడి వెదకం, బన వలసినసొమ్ము
దావ చనుచెంచినచో, త్రుప్పన విన నబ్బె నితని
ముఖ, ముప నికాల్చ్యంబు మూలముట్టుగ నను
చున్ .. భోజ 3 242.

సీ అది యన్నద్ గీ. మూలం మని దాని
నిప్పుడు మూలముట్టుగాఁగఁ జెఱిచెద నంచు
నాగ్రహముచేయు ... ప్రబోధ 5. 51

మూలజా(రా). హి వి. (మూలము + జాయి) వజ్రము.

సీ ఆ మూల నునుమూలజామొత్తముఃచటులా
మూలముగఁ దీపటింట నలయు .
వసు. 2. 57.

సీ. మూలజా శాకంబములు పెక్కు జత సేసి
జాళువా ప్రతిమలచా లమర్చి ....
చంద్రా. 2. 86., ఉ. రా. 2. 292.

సీ. పొలుచును వజ్రంబు మూలరా లన, మగరా
లనంగను, గురుజా లనంగ ....
అం భా. 2. 278.

మూలతేఁడు. వి (మూల^2 + తేఁడు) నిరృతి, కోణపుఁడు

సీ. వాలు మోచుకయుండు మూలతేఁడు ....
అచ్చ రా సుం. 41

మూలవసము. వి. (మూల^1 + వసము.) పట్టములోని కమ్మకము నిమిత్తము వచ్చు సరకులపైఁ బుచ్చుకొను సుంకము ...
కొండవీటిశా. శ 1142

మూలవ్రతి. సం. విశే. (న్. సి. న్) దుంపలు మాత్రమే తిని బ్రదికెడివాఁడు.

మూలాధారము సం వి. అ. పుం.) (యోగ.) గుహ్యలింగస్థానములకు మధ్య నుండు మూలాధార చక్రము

మూలాహ్వము. సం వి. అ. న. ముల్లంగి, మూలకము (వృ వి)

మూలి సం. వి. ఈ స్త్రీ. ఇల్లి న్. పుం. చెట్టు వృక్షము.

మూలిక. సం. వి. అ స్త్రీ. వేఱు, దుంప

మూలుగ. వి. వృక్షవిశేషము

సి నారువ సుఁ బొన్న వారిజమును బొన్న నెల్లి
మూలుగ బిల్లు నెమిలియడుగు .
హంస 4. 11.

మూలుగు^{1}(ల్గు) అ క్రి (త. మునంగు. కం. ములుగు.) 1. ధనదేవత మొ. వ్యర్థముగానున్న నన్ను పరిగ్రహింపుఁడని సూచించుచు కూయు

ఉ. వాలినవేడుకన్ బహుసువర్ణముఖంబున ము
న్మరుత్తభూ, పాలునిచే మహీసురు లపారసు
దక్షిణ లంది తెప్పలం, దేలి యథేచ్ఛఁ గొం
చరుగ నిల్చినవిత్తము వెక్కసంబుగా, మూలుగు
చున్న దిప్పుడు సముద్రితమై తుహినాద్రి చేరు
వన్ . జై భా. 1 66.

ఉ. పాళము మీఱుపెద్ద పెదపాళములై బలితం
పుఁగాఁగులన్, మూలుగు చున్న ప్రాఁబసిఁడి
ముంచి ధనార్థుల కిచ్చు .... పాండు. 4. 211.

2. (బాధచే) ఒకవిధముగా రోదన ధ్వనిచేయు.

కం. తలనొప్పి కడుపుకుట్టుం, బలుగుఱుపుం గాళ్ళ
తీపు పాటించుచు వ,చ్చెలి మూల్గు శాన్పుమీఁదం
జెలువుఁడు దత్తచ్చికిత్స సేయ న్నగుచున్ ...
శుక. 2. 205,

ద్వి బాలిక పువ్వులపానుపు విడిచి, మూలను బవళించి
మూల్గుచు నుండె ...
ద్వి. శ. సా. 1 35 పొ. 11 పం.

వి అట్టిధ్వని.

(వ్యవ.) వాని మూలుగుచేత నాకు నిద్రపట్టలేదు.

మూలుగు(ల్గు) = మూలగ. వి. ఎముకలమధ్య

నుండు మాంససారము, మజ్జ

సీ. మూల్గులుచెమ్ములతోడ ముదుక గఱుడఁగఁ
జాఁదు సేసినవల్లజారుఁ గాఁచి ..
హరి 2 121

సీ. . మూలుగు నా మజ్జ పొలుచు ..
ఆం భా 2. 158

మూలేరము సం. వి. అ. పుం. జటామాంసి (వృ. వి.)

మూలేరుఁడు. సం. వి. అ. పుం. రాజు, ప్రభువు

మూల్యము సం. వి. అ. న. 1 వెల, క్రయము, విలువ 2 లబ్ధి, లాభము 3. మూలధనము, మొదటిసొమ్ము, పెట్టుఁబడిసొమ్ము

మూవ¹ = మూఁగ¹

గీ. కణఁగి వడ్లను జెఱఁగును గలుపుఖంగి,
నకట వికటంబు లగుప్రశ్న లడిగె నదియు,
మూవలముపోలె దీనుచేఁ జావ నేల, యీడు
జోడుగఁ జెప్పెద నెఱిఁగినంత ..
వాసిష్ఠ 2 182

మూవ² = మువ్వ.

ద్వి. మూవలగంటలమ్రోఁతకు వెఱచి, దేవి
యున్నసగంబు ధృతిఁ దన్నుఁ గలయ ...
బస. పు 8 604 పం

మూవు = మూఁగు అ. క్రి. ముసరు.

గీ. తమముఖంబులు దళితాంబుజములు సావి,
మూవుతేఁటులఁ గని .
కు సం 8 266

చం. అలు లొంపఁగూడు ... సుగంధము మీఱఁ
బువ్వగుత్తులపయి మూవు, బుప్పొళులఁ
ద్రావు కు సం. 4. 461

మూవురు = మూగురు న. ముగ్గురు (మూఁడునకు మహన్మహత్త్వార్థక రూపము.)

కం. ఆవిప్రు లేడ్వు రైనను, నేవురు మువ్వురును
నైన నిమ్మహిలోనన్, భావితసభ యగుఁ
గావున. మూవు రవశ్యంబు వలయు ముఖ్యులు
సభకున్ విజ్ఞా వ్యవ 3.

కం. ఈవిధమున గర్భిణు లగు, మూవురిలో రాజ
సతులు మునుమును సుతులన్. శైవాత్ములఁ
గని రిద్దఱు ఉ హరి 4 10.

మూష సం. వి. ఆ. స్త్రీ 1 మూస 2 గాలిరంధ్రము, గవాక్షము

మూషకపర్ణి సం. వి. ఈ. స్త్రీ ఎలుకజీడి (వృ. వి.)

మూషకము సం. వి. అ. పుం. ఎలుక

మూషకవాహనుఁడు సం. వి. అ. పుం. ఎలుక వాహనముగాఁ గలవాఁడు, గణేశుఁడు, విఘ్నేశ్వరుఁడు

మూషకారాతి. సం. వి. ఇ. పుం. పిల్లి, మార్జాలము

మూషకుఁడు సం. విశే. (అ. షికా. అ.) దొంగతనము చేయువాఁడు.

మూషణము. సం. వి. అ. న. దొంగిలించుట. చౌర్యము

మూషము సం. వి. అ. పుం. 1 ఎలుక; చుంచెలుక 2. గుండ్రనికిటికి, గాలిరంధ్రము. 3. మూస.

మూషికము. సం. వి. అ. పుం. 1. ఎలుక. 2. ఎలుకచెవిచెట్టు. 3 ఒకానొక దేశము.

మూషికరథుఁడు సం. వి. అ. పుం. మూషికవాహనుఁడు, గణేశుఁడు

మూషికారాతి. సం. వి. ఇ. పుం. మార్జాలము. పిల్లి

మూషితము. సం. విశే. (అ ఆ అ.) దొంగిలింపఁబడినది.

మూస. వి. బంగారు లోనగువానిని గరఁగెడి పాత్రవిశేషము.

చం. ధమనియు శ్రావణంబు మొలత్రాసును
బట్టెడ నీరుకావు శాణము పటకారు మూస
బలునాణె రీతులమచ్చు లాదిగా, నమరఁగ
భద్రకాంక సమాహ్వయుఁ డొండొకఁ

ను ము వచ్చునెన్. హంస. 2 181

మూసిక వి (సం. మూషికా.) నాముక్రోవి.

గీ. ..శాలి,బొట్టు ముూసికతోఁ గూర్చ
పొసఁగ నలుతఁ, ద్రాడు గట్టక ...
నీలా 1. 103

మూసికొను స. క్రి. (√మూయు) చుట్టు కొను

ఉ. .. పెఱవట్టుల వీరు లుపగ్రవృత్తిమై
మూసికొనంగ వత్తు ..
భార. విరా. 5. 250.

మూసికముటికి. విశే. (√ మూయు) అద్ర యోజకుఁడు.

సీ మూసినముటికి నిర్మోహి స్వామిద్రోహి
దుష్టు రోఁతమారి బోసకారి ...
హంస. 5. 113.

మృ

మృగగామిని. సం వి. ఈ. స్త్రీ వాయువిళంగము (వృ. వి) (రా. వి).

మృగజీవనుఁడు. సం. విశే. (అ ఆ. అ) వేఁటకాఁడు, బోయవాఁడు.

మృగణ సం వి ఆ. స్త్రీ. వెదకుట పరిశీలించుట.

మృగతృషము. (తృట్టు) ష్ స్త్రీ. ఎండమావులు, మరీచిక.

మృగతృష్ణ సం. వి ఆ. స్త్రీ. మరీచిక, ఎండమావులు

మృగదంశకము. సం. వి. అ. పుం. శునకము కుక్క.

మృగదంశము. సం. వి. అ. పుం. శునకము, కుక్క.

మృగదృశ + (దృశ్క). సం. వి శ్. స్త్రీ. మృగాక్షి, లేడిచూపులు గల స్త్రీ

మృగధరుఁడు. సం. వి. అ. పుం. చంద్రుఁడు.

మృగధూర్తము. సం. వి. అ పుం నక్క

మృగనయన. సం. వి ఆ. స్త్రీ. మృగాక్షి, లేడి కన్నులుగల స్త్రీ

మృగనాభి. సం. వి. ఇ. స్త్రీ. కస్తూరి.

మృగనాభిజ సం. వి. ఆ. స్త్రీ. కస్తూరి.

మృగపతి సం. వి. ఇ. పుం. సింహము.

మృగపాలిక. సం. వి. ఆ. స్త్రీ. కస్తూరి మృగము.

మృగపిప్లువు సం. వి. ఉ పుం చంద్రుఁడు మృగలాంఛనుఁడు. (శ్రీ. వి)

మృగప్రియము. సం. వి. అ న కొండలమీఁదఁ బెరుగు గడ్డి.

మృగబంధిని సం. వి ఈ స్త్రీ జంతువులను బట్టుకొనెడి వల

మృగభక్ష. సం. వి. ఆ. స్త్రీ. జటామాంసి (వృ.వి).

మృగమదము. సం. వి అ పుం. కస్తూరి.

మృగమదవాస. సం వి ఆ. స్త్రీ. కస్తూరి. మల్లిక, ఒకజాతి యడవిమల్లె.

మృగము. సం వి అ. పుం 1 (అ)చతుష్పాజ్జంతువు, నాలుగుకాళ్ల జంతువు 2. లేడి. 3 వేఁటాడఁదగినజంతువు. 4. కస్తూరి. 5 అన్వేషణము, వెదకుట. 6 విమర్శనము, పరిశోధించుట 7. అడుగుట, వేఁడుట. 8 ఒకజాతి యేనుఁగు. 6 పురుషులలో నొకజాతి. 8. మృగశీర్ష నక్షత్రము 8. శాకద్వీపమున నొక దేశభాగము

మృగయ. సం. వి. ఆ స్త్రీ. వేఁట

మృగయువు. సం వి. ఉ. పుం 1. నక్క, జంబుకము 2. బ్రహ్మ, 3. బోయ, వేఁటకాఁడు,

మృగరాజము సం. వి. అ. పుం. 1 సింహము, 2 సింహరాశి 3. పెద్దపులి.

మృగరిపువు సం. వి. ఉ. పుం. సింహము.

> శ్లో॥ త్రులార్థరాః కథితా హరిర్మృగపతిః పంచా
> ననః కేసరీ, హర్యక్షో నఖరాయుధో మృగ
> రిపుః సింహశ్చ కంఠీరవః ॥
>
> హలా ని 2 59.

మృగరోమజము. సం. వి. అ. న. ఉన్నెబట్ట, రాంకవము.

మృగరోమము సం. వి. న్. న. ఉన్నె

మృగలక్ష్మణుఁడు. సం. వి. అ. పుం. బుధుఁడు, గ్రహములలో నొకఁడు

మృగలాంఛనుఁడు సం. వి. అ. పుం. చంద్రుఁడు

మృగలోచన. సం. వి. ఆ. స్త్రీ లేడికన్నులవంటి కన్నులు గల స్త్రీ.

మృగవధాజీవుఁడు సం. వి. అ. పుం. వేఁటకాఁడు

మృగవల్లభము. సం. వి. అ. న. కుందురుతృణము, కుందురు (వ్య. వి.).

మృగవాహనుఁడు. సం. వి. అ. పుం. జింకరౌతు, వాయువు

మృగవ్యము. సం. వి. అ. న. వేఁట, ఆఖేటము

మృగవ్యాధము. సం. వి. అ. పుం. ఒకానొక నక్షత్రము

మృగశిరము. సం. వి. స్. న. మృగశీర్ష నక్షత్రము.

మృగశీర్షకము. సం. వి. అ. పుం. అభినయ హస్తవిశేషము (శ. ర.)

మృగశీర్షము సం. వి. అ. న. ఒకానొక నక్షత్రము.

మృగశ్రేష్ఠము. సం. వి. అ. పుం. పెద్దపులి

మృగాంకము సం. వి. అ. పుం. కర్పూరము.

మృగాంకుఁడు సం. వి. అ. పుం. 1. మృగలాంఛనుఁడు, చంద్రుఁడు. 2. మృగవాహనుఁడు, వాయువు

మృగాంగన. సం. వి. ఆ. స్త్రీ ఆఁడుజింక

మృగాండజ. సం. వి. ఆ. స్త్రీ కస్తూరి

మృగాంతకము సం. = మృగాదము

మృగాక్షి సం. వి. ఈ. స్త్రీ. లేడికన్నులవంటి కన్నులు గల స్త్రీ

మృగాజినము సం. వి. అ. న. కృష్ణాజినము, లేడిచర్మము

మృగాజీవము సం. వి. అ. పుం. సివంగి, తరతువు (శ. ర.).

మృగావ్యుఁడు సం. వి. అ. పుం. బోయవాఁడు (శ. ర.).

మృగాదనము. సం. వి. అ. పుం. తరతువు సివంగి.

మృగారాతి. సం. వి. ఇ. పుం. 1 సింహము. 2. కుక్క

మృగావిత్తు. సం. వి. (ద్) వేఁటకాఁడు.

మృగాశనము. సం. వి. అ. పుం. సింహము.

మృగాస్యము. సం. వి. అ. పుం. సింహరాశి.

మృగి. సం. వి. ఈ. స్త్రీ. ఆఁడులేడి

మృగితము సం. విశే. (అ. ఆ. అ.) 1. వెదకఁబడినది 2. యాచింపఁబడినది.

మృగీదృక్కు. సం. వి. శ్. స్త్రీ ఆఁడులేడి చూపులు గల స్త్రీ

మృగేంద్రచటకము. సం. వి. అ. పుం. డేగ, శ్యేనము.

మృగేంద్రము. సం. వి. అ. పుం. 1. సింహము 2. పెద్దపులి. 3. సింహరాశి.

మృగేంద్రాసనము. సం. వి. అ. న. సింహాసనము.

మృగేష్టము. సం. వి. అ. పుం. ఒకజాతిమల్లె, ముద్గరము (వ్య. వి.) (రా. ని.).

మృగోర్వారువు సం. వి ఉ. పుం. బుడమ (వృ. వి.) (శ ర.).

మృగ్యము సం విశే. (అ. ఆ. అ) వెదకఁదగినది, పరిశీలింపఁదగినది, విమర్శింపఁదగినది.

మృచ్ఛకటిక సం వి ఆ స్త్రీ. శూద్రకకవి రచించిన యొక నాటకము.

మృజ సం వి ఆ స్త్రీ 1. శుభ్రపఱుచుట, పవిత్రముచేయుట 2 శుద్ధి, శుభ్రత, పవిత్రత.

మృజము సం. వి. అ పుం. వాద్యవిశేషము

మృడాని సం వి ఈ. స్త్రీ. పార్వతి.

మృడీకము సం వి అ పుం. లేడి.

మృడుఁడు సం వి అ పుం శివుఁడు.

మృణాలము సం. వి అ. పుం న. తామర తూఁడు, బిసము.

2 వీరణమూలము, వట్టివేరు. (మే ని.)

మృణాలసూత్రము. సం. వి అ, న. తామర కాడలోని దారము

మృణాళి సం వి ఈ. స్త్రీ. మృణాలము.

మృణాలిని సం వి. ఈ స్త్రీ 1. పద్మలత, తామఁతీగ 2 పద్మసమూహము. 3. పద్మములతో నిండినచోటు, పద్మముల ప్రదేశము.

మృతండుఁడు సం వి. అ పుం. సూర్యుఁడు.

మృతకము. సం వి. అ పుం. న. శవము, పీనుఁగు.
వి అ న. 1. మృతాశౌచము. 2. మృతి. చావు.

మృతకల్పుఁడు సం. విశే. (అ. ఆ. అ) మృతప్రాయుఁడు, చచ్చినవాని వంటివాఁడు.

మృతకాంతకము సం. వి. అ. పుం. జంబుకము. నక్క.

మృతజీవము. సం వి. అ పుం. తిలకవృక్షము. (రా ని.).

మృతపుఁడు. సం. వి. అ పుం. మాదిఁగవాఁడు.

మృతప్రాయుఁడు. సం విశే (అ ఆ. అ.) చచ్చినవానితోఁ దుల్యుఁడు.

మృతమత్తము. సం. వి. అ పుం జంబుకము, నక్క (త్రి. ని).

మృతము సం. విశే. (అ. ఆ. అ) 1 చచ్చినది, మృతిఁబొందినది 2 మృతతుల్యము. చచ్చిన దానితో సమానమైనది, నిరుపయోగమైనది. 3 భస్మము చేయఁబడినది,

వి. అ. న 1. మృతి, చావు. 2 భిక్ష, యాచనవలన సంపాదింపఁబడిన యాహారము (చూ — అమృతము)

మృతసంజీవనము. సం. విశే. (అ. ఈ. అ.), చచ్చినవానిని బ్రదికించునది (కరణము)

వి అ. న. చేచ్చినవానిని మరల బ్రదికించుట.

మృతసంజీవని సం. వి. ఈ. స్త్రీ. 1. చచ్చిన వానిని బ్రదికించుట. 2 చచ్చినవానిని బ్రదికించెడి యమృతము 3 ఒకానొక విద్య (దీనిని శుక్రుఁడు కచున కుపదేశించెను.)

మృతాంగము. సం వి అ న శవము,

మృతాలకము సం. వి అ. న ఒకజాతి రేగడి మన్ను, తొగరిమన్ను

మృతి. సం. వి ఇ. స్త్రీ మరణము చావు

మృత్కాంస్యము. సం వి. అ. న. మంటిపాత్ర. (త్రి ని.)

మృత్కిర సం వి ఆ. స్త్రీ. వానపాము, ఎఱ్ఱి.

మృత్తాలకము సం. వి. అ పుం 1 తొగరి (వృ.వి.) 2. తొగరమన్ను. 3. అడవితొగరి తీగ (శ ర.).

మృత్తిక. సం. వి. ఆ. స్త్రీ. మన్ను.

మృత్తు. సం. వి. ద్. స్త్రీ. మన్ను. మృత్తిక.

మత్యుంజయుఁడు. సం. వి అ. పుం శివుఁడు.

మృత్యునాశకము. సం. వి. అ. పుం. పాదరసము.

మృత్యునాశనము. సం. వి. అ. న. అమృతము.

మృత్యుపాశము. సం. వి. అ. పుం. యమపాశము.

మృత్యుపుష్పము సం. వి. అ. పుం. చెఱకు, ఇక్షువు (వృ. వి).

మృత్యుఫలము. సం. వి. అ. న. ఒకదినుసు [illegible] వృక్షము

మృత్యుఫలి, సం. వి ఈ. స్త్రీ కదళీవృక్షము. అరఁటిచెట్టు

మృత్యుబీజము సం. వి అ పుం వెదురు (వృ వి)

మృత్యుభృత్యము, సం. వి. అ. పుం. రోగము, జబ్బు

మృత్యులోకము. సం వి. అ. పుం. యమలోకము పితృలోకము.

మృత్యువంచనము. సం వి అ. పుం. 1 కాకోలము. మాలకాకి. 2 బిల్వము, మారేడు (వృ. వి.).

మృత్యువంచనుఁడు. సం. వి. అ పుం. శివుఁడు.

మృత్యువు సం. వి ఉ. పుం. 1. యముఁడు 2. బ్రహ్మ 3. విష్ణువు. 4. మాయ. 5 మన్మథుఁడు కామదేవుఁడు.

స్త్రీ వు. మరణము. చావు.

మృత్యుసూతి. సం. వి. ఇ. స్త్రీ. ఆఁడుపీత

మృత్స. సం. వి. అ. స్త్రీ. మంచిమన్ను.

మృత్స్న సం. మృత్స

మృద సం. వి. ఆ స్త్రీ. మృత్తు.

మృదంకురము. సం. వి. అ పుం. హారీతపక్షి, పచ్చపిట్ట.

మృదంగఫలము. సం వి అ పుం పనసచెట్టు.

మృదంగము. 1. మద్దెల. 2. వెదురు (వృ. వి.) 3 ధ్వని, శబ్దము.

మృదాకరము. సం వి. అ. పుం అశని, పిడుగు.

మృదితము సం విశే. (అ. ఆ అ) 1. నొక్కఁబడినది 2. చూర్ణముగాఁ జేయఁబడినది.

మృదిని సం. వి ఈ. స్త్రీ. మంచిమన్ను

మృదుకర్ణాయసము సం. వి అ న. సీసము

మృదుగమన, సం వి. అ. స్త్రీ హంసాంగన ఆఁడుహంస

మృదుచర్మి. సం వి. న్ పుం. భూర్జవృక్షము, బుజపత్రి (వాచ.).

మృదుచ్ఛదము. సం. వి అ. పుం మృదుచర్మి.

మృదుత్వక్కు. సం. వి. చ్. పుం. మృదుచర్మి

మృదుత్స్నకము సం వి అ న. ఉంగారము.

మృదుపత్రిము సం వి. అ. పుం. నలదము (వృ. వి)

మృదుపర్వకము. సం. వి అ. పుం పేము, వేత్రము (వృ వి.).

మృదుపుష్పము సం వి అ పుం. శిరీష వృక్షము, దిరిసెనచెట్టు

మృదుఫలము. సం వి అ. న 1 వికంకతమనుచెట్టు, 2. మధునారికేలము (వృ. వి)

మృదుభాషి, సం. విశే. (న్. ఈ న్.) 1. నెమ్మదిగా మాటలాఁడువాఁడు 2. తియ్యని మాటలు చెప్పువాఁడు.

మృదురోమము. సం వి న్ పుం. శశము, కుందేలు

మృదులము. సం. విశే. (అ. ఆ. అ) మృదువైనది, సన్నది, లేఁతది, సుకుమారమైనది, వి అ. న. జలము, నీరు.

మృదువర్గము. సం వి. అ. పుం. అనూరాధా మృగశీర్షా చిత్రా రేవతీ నక్షత్రముల సమూహము.

మృదువు సం. విశే. (ఉ. ద్వి. ఉ ఉ)

1. మెత్తనిది 2, సౌమ్యమైనది. మంచిది.

వి ఉ పుం. శనిగ్రహము, మందుఁడు.

మృద్గము నం. వి. అ. పుం. ఒకజాతి చేప

మృద్గర్భము నం. వి. అ. పుం. ఇంద్రనీల రత్న దోషము.

ఉ. విదితముగ నీలమణిలో, మృదు వగుమ న్నున్న
నదియె మృద్గర్భ మగున్, మునమునఁ బూనిన
మానవుఁ, డుగర ప్రాణంబుబాధ నొందుచు
నుండున్ .. రత్న. 60.

మృద్వీ నం. వి. ఈ. స్త్రీ ద్రాక్ష.

మృద్వీక నం. వి. అ. స్త్రీ. మృద్వీ (వ్యు. వి)

మృధము నం. వి. అ. న. యుద్ధము, పోరు.

మృష నం. అవ్య. అసత్యము.

శా. జాతుల్ సెప్పుట సేవ సేయుట మృషల్
సంధించు టవ్యాయ వ్యాఖ్యాతిఁ బొందుట
కొండెకాఁ డవుట .. కాశీ. ౪. 100.

మృషాధ్యాయి. నం. వి. న్. పుం. ఒక విశేషము, ఒకజాతి కొంగ.

మృషాలకము నం. వి. అ. పుం. మామిడిచెట్టు.

మృషోద్యము. నం. వి. అ. న. అసత్యము చెప్పుట, కల్లలాడుట, అసత్యకథనము.

మృష్టము నం. విశే. (అ. ఆ. అ.) పవిత్రమైనది. శుభ్రమైనది.

వి. అ. న. మిరియము

మృష్టేరుకుఁడు నం. విశే. (అ. ఆ. అ.) 1 భోగ్యపదార్థములు తినెడివాఁడు. భోగియైన వాఁడు, విలాస యుక్తుఁడైనవాఁడు. 2 అతిథి ద్వేష్టి. ౩ దాత, ఈవి గలవాఁడు.

మె

మెంచె. వి. (సం. మ్లేచ్ఛః. పా. మిలిచ్చో.) మ్లేచ్ఛుఁడు.

సీ. . . మెంచ యనంగను మ్లేచ్ఛుఁ డొప్పు ....
ఆం. భా. 2. 290.

మెండాడు అ. క్రి. (మెండు + ఆడు) సంచరించు, త్రిమ్మరు.

సీ. విటుఁడై మెండాడు వీధుల జంతల పెనుగాటు
కలకవ్వు శెరసెఁ గాక . కవిక. 4. 90.

మెండియ(డె)ము. వి చూపుడువ్రేలను ధరించెడి యుంగరము, తర్జన్యాభరణము.

కం. మెండియపువ్రేల వెండియు, మెండీనికిఁ బోరుగు
వ్రేల మేలిమిపసిఁడిన్, గొండొకవ్రేల జలం
బును, నుండంగా వలయు బ్రాహ్మణోత్తము
చేతన్. విజ్ఞా 1 77.

జ మెండీఁడు

మెండీఁడు. వి (మెండెము+ఈఁడు) చూపుడు వ్రేలు. తర్జని, ప్రదేశిని

కం మెండియపువ్రేల వెండియు, మెండీనికిఁ బోరుగు
వ్రేల మేలిమిపసిఁడిన్, గొండొకవ్రేల జలంబును
నుండంగా వలయు బ్రాహ్మణోత్తముచేతన్
విజ్ఞా 1. 77.

విశే. మార్గదర్శకుఁడు

ద్వి. మిండలు మిండలు మెలఁతల వరయ,
మెండీలు మొండీలు దుండగింపంగ ..
పండితా. పర్వ. ౪౬8 పు

మెండు. వి 1 ఆధిక్యము

సీ. కొట్టిపై చినతల గుట్టలై కాటుకకొండలై
దండిని మెండుసూప .. దశా. 6 137

ఏ. కోమలతరతమాల మాలాకార శాఖోట విట
పిషండంబుల మెండును ... భీమ. 3 57
లా. 2. 64, ఆం. భా 3. 24.

2 అతిశయము.

వ. మిటమిటం గాయుచట్టంపుఁ బండువెన్నెల
మెండున బెండువడి కెందమ్ము గంది తాలిమి
చిందువండై కెందలిరు పాన్పునందమునొందక ..
మనుచ 3. 28

వ ... ఎండ మెండునం బెండుపడకుండ గడితంపు
పచ్చడంబు లుల్లెడల వడువునం బట్టుకాఁడను...
శుక 2. 10.

౩. ఉద్ధతి. మిడిసిపాటు

ద్వి. దండకాటవిఁ జొచ్చి దశకంధరుండు, మెండు
వంగొనిపోవు మేదినీసుతను ...
రం. రా. ఉ 120 పా. 18 పం.

4. విధము, రీతి.

గీ చండవాతోత్థఘూరణో హిండనమునఁ, గొండ
మెండునఁ గదలక యుండుదైత్య, మండ
లేంద్రునిదేహము ... దశా. 4 26.

వ ... పుట్టచెండు మెండున మిక్కుటంబుగఁ
బుటంబు లెగయ నిజేచ్ఛం జనుహాయనంబులు...
చంద్ర. 3. 64

వ. ఇత్తెఱంగున నక్కార్తవీర్య దైత్యవర్యులు ..
అభంగురప్రళయకాల మార్తాండ మండల ద్వితయంబు మెండున ... ఉ. రా 3 246.

5. మిట్టు, ఉన్నతభూమి.

గీ. మెట్ట యన మిట్టు నాఁగను మెండు నాఁగఁ
దోఁచు నుత్తాననామంబు ...
అం. భా. 1. 158

6. మెలి. (చూ. మెండువెట్టు.) విశే అధికము,
మిక్కుటము, అధికుఁడు, గొప్పవాఁడు.

వ. ... గగనమణి గాయనీరెండ మెండ గనం
బరగు ... ఆము. 6 98.

కం. మండలపతి సముఖంబున, మెండైనప్రభాని
లేక మెలఁగుట యొల్లన్, గొండంతమదపుటేను
ఁగు, తొండము లేకుండినట్లు దోఁచుం సుమతీ...
సు. శ 88.

సీ. మిక్కిలి యెక్కువ మెండగ్గలము పెచ్చెరుగు
నాఁగ నధికంబు దోఁచుచుండు ..
ఆం. భా. 3 24.

క్రి. విశే. అధికముగ, మిక్కుటముగ ...

సీ. నడిగొండచఱిదండ నడ దండమున మెండ
నరుగండకముగం డడంచె నొకఁడు ...
రా. వి. 3. 65.

ఇ మెండాడు, మెండుకొను, మెండుమీఱు,
మెండువెట్టు, మెండొగ్గు, మెండొడ్డు,
మెండోడు.

మెండుకొను. అ. క్రి (√మెండు) 1. అతిశయించు.

వ వెండియు మెండుకొనుశబ్దంబువలన శరదబ్ద
రుచిస్ఫూర్తియు నగుపురుషుండు సంభవించె...
వరాహ. 9. 115

కం. వెండియు దినదినమును దన,దండను వేదండ
యాన తరితీపువగల్, మెండుకొన నుండఁ
గన్నుల, పండువుగాఁ జూచి కామపరవశుఁ
డగుచున్. శశా. 2. 91

వ. భగ్గున నెగయునిజావయవతాపానలంబు డఁ
బున విడంబించు దగద్ధగితమార్తాండోపల కలిత
కీలికీలామాలికల చాయలవగిది మెండుకొని ..
చంద్రా. 2. 84

2. విజృంభించు.

ఆ నికుంభుఁ డంతఁ,ఖండ మైనశాలదం
డంబుఁ దాల్చిన, దండధరుఁడపోలె మెండు
కొనుచు .. భా. రా. యు. 1218.

3. (దిగ్భ్రమచెంది) ప్రోగుపడు.

సీ. బహుళకపిధ్వజప్రభలు లోచనములు మిఱు
మిట్లుగొనఁ బర్వ మెండుకొనుచు ...

గీ. నడచు కౌరవరాజసైన్యంబుఁ గదిసె ...
అర్జునుండు ... భారం. విరా. 4. 248

4. నిండుకొను, సమృద్ధమగు.

కం. రెండవప్రబంధము యశూ, కాండము లేడింటి
యందుఁ గలయర్థములన్, మెండుకొని సభల
నొప్పుచు, నుండఁ గలదు ...
పరమ. 2. 233.

శా. ఆర్దైతేయతనూజ నింగి నడఁగా [illegible]
పై నొక్కనాఁ, డేదిక్కుం జెలిపించు
మెండుకొనఁగా నేకాంతనిద్రారతిన్,
మోదింపన్ ... ఉ. హరి. 5. 84

5. అధికమగు, దళమెక్కు, చిక్కఁబడు

(వెన్నెల) వ. కుముదకాండ ప్రకాండకాండవిత పాండుపరాగమండలంబున మెండుకొనుచు.
వసు 4 23.

మెండుమీఱు అ. క్రి. (√మెండు) అతిశయించు, మెండుకొను

గీ మెండుమీఱిన పగటిపేరెండ దాఁకి
ఆము 2. 56.

మెండువెట్టు స. క్రి (√మెండు) మెలివెట్టు, పెనవేయు.

గీ. పండుచేలావుగల గట్టిపండువెదురు, తండములఁ గొమ్ములంగల మెండువెట్టి, బెండు పెఱిచినకైవడిఁ బెనచి నిలుచుఁ, బోతరించిన దుప్పులప్పాళములోన ..
చంద్రా. 2. 61.

మెండొగ్గు అ క్రి. (√మెండు) ఎదిరించు

ద్వి. కండక్రొవ్విన నన్నుఁ గైకొని రాక, మెండొగ్గెదవు మందెమేలముల్ మాను ...
ద్వి. హరిశ్చ. ఉ. 894 పం

మెండొడ్డు. అ. క్రి. (√మెండు.) 1. ఎదిరించు.
గీ. మించి మెండొడ్డ సాగె నమిత్రకులము ...
దశా. 2 51

సీ మాటికిమాటికి మగనితో మెండొడ్డి చలపాదితనమున నలిగి యుండు ..
శశాం. 4. 62

2. చెప్పినదానికి వ్యతిరేకముగా వర్తించు

సీ తనమేధ చక్రభాదంభసంభ్రమమున మెండొడ్డు కుండలిఁ గుండలించు ... బహు. 1 60.

గీ ఒరులు చెప్పినవెనుకఁ దా నొకటి చేసె, ననెడిమాటకు మెండొడ్డె ననఁగఁ దోఁచు ..
హం. శా. ౪ 108.

మెండోడు అ క్రి. (√ మెండు,) పాటిదప్పు.

ద్వి. దండనీతిక్రియల్ దానధర్మములు, మెండోడి చెడిపోవు మింతురు రిపులు ...
రం. రా. అయో. 128 పా. 22 పం.

మెంతి వి (సం మేన్థిః, క. మెంతె, త. మెంతియమ్) 1 సస్యవిశేషము

ఉదా మెంతికూర.

సీ. మెంతి యనంగను మేంథినామము తగు . .
ఆం. శా. 2. 286.

2. మెంతులతోఁ జేయఁబడిన యొకవిధ మగు తాలింపు వస్తువు

ఉదా, మెంతిపెరుఁగు, మెంతికాయ మొ.

3 మెంతులు ధాన్యవిశేషము

మెంపు. అ. క్రి. ఎదురేఁగు, ఎదురుగా వచ్చు.

వ. .. లేఁగదూడలకు మెంపుచు గుంపులై యఱ్ఱు లెత్తి యంబే యని యఱచుచు జిఱ్ఱజిఱ్ఱన నఱ్ఱాడుధేనువులఁ బేరుపేరం బిలుచువారును . వి. పు 7. 147.

మెకపుటాము వి (మెకము + ఆము) మృగమదము, కస్తూరి

గీ. మేలిగొజ్జంగిపూనీట మెకపుటాము, గలిపి బలురాచతెరువులఁ గ్రంతలందుఁ, జికిలి ..
అచ్చ. రా అయో

మెకము = మెగము వి. (సం. మృగః. ప్రా మిడీ) 1. నాలుగుకాళ్ళ జంతువు చతుష్పాజ్జంతువు.

కం. చెలువునడు మనిసివను వెను, వెఱ మెకములు పెదరినను వివేకనిధి యు,క్కఱి బహుళసైన్యమఱిముఱిఁ, బఱచిన నాఁగంగ రాదు బలియుఁకైనన్. భార. శాం. 3. 16.

కం కానమెకా అని యమగతి,తో వావేఁట మునియుగము ద్రుంగించెఁ డుదన్ ...
రాఘవ 1 25

2 జింక, కురంగము

ఆ కాంతలారఁ మెకము గన్నదిమె ఎుగా, నాఁడువారి నెఱుఁగఁ డడవిలోన, గోఁచి బిగియఁ గట్టుకొనిన యావడుగని, మర్తికాపి

రతికి మకపవలయు   భాగ 9. 688

మ. అనణుస్వర్ణమయాంగచిత్రరుచి నా కయ్యో మెకం బేటికిఁ, గనుపట్టెం గనుపట్టెఁ బో వనక ౦గ భ్రాంతివై నెప్పుడు,ట్లనె యే నుండక పట్టి తే నధిప నేలా వేఁడితిన్

రామా 5. 167

2. పులి, వ్యాఘ్రము, లట్టి క్రూరజంతువు

గీ. అనుఁ నిమ్మగానిత్యసేమములనెయు, జడల తేగెంపు విమలతఁ గడు మెఱయఁగ, మెక ముకోలు శిభూతి సమిద్ధతనువు నొండొకటి కవమై యొప్ప నొప్పువాని.

రాఘవ 5. 45.

(భాగ్యార్థమున బలి యనియు రమాయణార్థమున జింక యనియు నన్వయించవలెను.)

సీ. పసిగ్రేపుఁ జెనుచునే పాఁడిమొల్లం బెట్లు మెకము దాఁటడు గదా మేపు గలదె ..

ఉ. హరి. 4 808

గీ. తొలఁగుపోకుండ మెకములు గలపకుండఁ బాఁడి గలుఁగక యుండ నాపాలు లిచ్చు మెచ్చు నీదృష్టికి నెక్కఁ గదుపు నయ నేర్తు నన్నెలము ధరణినాథ

భార విరా 1. 279

మెకంబునెక్కుదొర. = జింక వాహనముగాఁ గలవాఁడు, వాయువు

ఉ. ... రసాల కేసరసమూహసుగంధము దిక్తటంబులం, బూనె మెకంబునెక్కుదొరం మున్మను పైకొనుకాఁకచే ధృతిం బాసె వియోగి యోగివనపాళిక వామని యాక్రమింపఁగన్ ..

చంద్రి 2 74.

జ. మెకపుఁటాము, మెకములతిండి, మెకముల ఱేఁడు,

మెకములతిండి. వి. (మెకములు + తిండి) మృగాశనము, సింగి (శ. ర)

మెకములఱేఁడు. వి. (మెకములు + ఱేఁడు) మృగరాజు, సింహము.

కం. చని రామునిమూఁకలఁ దైకొని మెకముల ఱేఁడు ఱేఁడిగుంపులపై డాకొని జాంబవమరు తెఱఁగున, మునుకొని పోనీక పావి మోఁదఁ దొడఁగెన్

అప్ప రా. యు. 663.

కం. మెకముఱేఁడన దెఱవా, మెకమన గమన కరిరిపుగామధేయము, బు

ఆం. భా. 3. 61

మెకమెకపడు. అ. క్రి. ఉద్ధతినొందు

కం. ఒసినాఁడు జాఁడు నీసీ,డకు డజ్జా ఓరగు దెంచుటయు నమ్మో లాభమ్మకు ప్రేమై మసంగిన, మెకమెకపడ నట్లుడుకుమీ తగ రేపున్.

భా. శాం. 3. 38

2. మెకమెకపాటు

మెకమెకపాటు. వి. (మెకమెకపడు)

1. ఉద్ధతి

చం. ఒక పెనుఁబాఁపఱేఁడు చల మొప్ప రసాతలసీమకున్ జకోరకములు ఘాతధాత్రికిన్ సుడుల్ దివికిన్ బగ దీటునట్లుగా, మెకమెకపాటుతోడ నిను బ్రమింగకపో రెపుడున్ ద్రిలోకకంటకుఁడవు గాన నీ యొడలు నజ్జుగఁ జేసి కురంగలాంఛనా.

మనుచ 3. 38.

2. ఓర్వఁజాలని యాఁకటిబాధ

గీ. ... మెకమెకపాటనంగ, నాఁకలికి నోర్వఁజాలనియార్తి చెల్లు. ..

ఆం. భా. 3. 39.

మెక్కు. స. క్రి. తిను భక్షించు, అధికముగా భక్షించు,

సీ. దళ మొకించుక మెక్కి తలఁకక పెక్కేండ్లు జపము సేసిన క్షమాశాలి యితఁడు

ఉ. రా. 4. 50.

ఉ. పాటలగంధి నీపెదవి పైకొను నాపలు మోపఁగాఁ జుమీ, మీ యమృతంబుకంటె నని మెక్కు మఘాన్నము వట్టి ..

ఒహా 3. 68.

మ. ...ట్టావికుట్టాకుగో, గిము త్మెకి ...
అము 4 134.

ఆ. మెసవెఁ దినియెఁ గుడిచె మెక్కె బో
సేసెను, సమలె నాఁగిలె నా భుజించె,
ననుచుఁ గాశ్యగుచు నలరారుచుండును ...
ఆం. భా. 3. 118.

క. అనయంబు నవటి వెలిది,య్యలిపండులు మెక్కి
చొక్కి యక్కజపు శిగి, న్వెచుమిసుకులు
నక్కొనలుం, గొనకొని యెలుఁగించు మరుని
గుజ్జుపుఁ దుటుముల్
అప్ప రా. బాల. 118

సీ. ఫలమూలములు దిని బ్రదుకు మర్కటులకు
మేలోగిరంబులు మెక్కఁ గలిగె ...
ఉ రా 5 273.

మెక్కొను అ. క్రి కలుగు, సంభవించు

చం. కని హృదయంబు ఝల్లుమన ఘల్లుమనంగఁ
బదాంగదంబు దిగ్గన వెస లేచి లేనడయొ
య్యారముతోఁ దెరచాటుఁ జేరెఁ గా, మిని
చెలికత్తె తత్తరము మెక్కొన గద్దియఁ
దెచ్చి యుంప సుం,చినతమి వందుమీఁద
నివసించె ధరావరుఁ డాదరాత్ముఁడై.
కువల. 3 58.

మెగము = మెకము. వి (సం. మృగః, ప్రా. మిడీ) (లేడి)

గీ ... రఘురాముఁ డచట మాయ, మెగము
వధియించి కైకొని వగలు వొదువు, నంత
రంగంబుతో నేఁగె ....
భా రా. అర. 2 63.

(క్రూర జంతువు)

సీ కానరే యే మైనఁ గని మెగాల్ దినియెనో
కానరే యని వేఁటకాండ్ర నడుగు ...
సారంగ. 3. 231.

సీ ఆది నిఁడు చలివెలుంగా కాదు మబ్బు
చేనుఁగుఁ దోలు తెలనోటి మెగము గాని.
వే. పంచ. 4. 223.

(తెలనోటి మెగము = సింహము)

మెచ్చించు స. క్రి. (√మెచ్చు.) 1 మెచ్చునట్లు చేయు, శ్లాఘింపఁజేయు

ద్వి చెచ్చెర దేవచిత్తంబు వడసి, మెచ్చించు
వాఁడ నమ్మికఁ బాపు మనుఁడు ...
రం రా యు. 312 పే 11 పం,

కం. . సంగ్రామాచలమున నిదె నను మె,
చ్చించెద వే నఘదు నిన్ను నేఁటా సందున్.
హ. 7.63

ద్వి. మెచ్చించె శివదేవు మీ రొక్కమాటి.
కిచ్చు నవ్వుట సాలదే నన్ను మనువ .
బస. పు, . 908 పం

2 సంతోషపెట్టు

సి. బ్రేల్మిడిఁ జాణూరు విఱిచి లోకముల
మెచ్చించినట్టి యాజగజెట్టి యితఁడె ..
భార. ఉద్యో. 3. 175

శా నీతోడ్పాటున నేఁ ద్రివిష్టపముల న్గెల్వంగ
నూఁకింతు నా,చేతం గర్ణుఁడు రూపుమాలి
చను మెచ్చింతున్ నినుఁ జూడుమీ ...
భార. కర్ణ. 3. 130

సీ. ... ఇటమీఁదఁ బరమేశ్వరుఁడు తండ్రి
గాకున్న జన్మంబు కసటు వోదు ..

గీ. తగవు మెచ్చ కర్దేవుండు తండ్రి గాఁడు.
గాన మెచ్చింతుఁ డపముచేఁ గానలోన ...
ఉ. హరి 5 6.

శా .. దైవత, శ్రేష్ఠున్ విష్ణుని బ్రహ్మపార
నుతి మెచ్చించెన్ సముద్యత్తపో, నిష్ఠాత్మ
ప్రవరుం డితండు ఐ రాహా 1 1.7.

మెచ్చు స. క్రి. (క. త మెచ్చు) 1 శ్లాఘించు. పొగడు.

మ. రమణీ! పుత్రుల కర్థి నే నిడనవిక్రాంతాది
నామంబు లెల్ల ముదన్ మెచ్చవు నీవు రాజ
తనయాలంకారముల్ గ వాకో
మార్క. 5. 107.

గీ. దిట్టతనమున బిచ్చెము దేహి యనుచే,
వాడవాడల భిక్షించేకూడదుగాని. యిట్టి
దివ్యాన్నములు మెచ్చునే శివుండు ..
హర. 5. 16

మ .. భావోదయ, స్ఫుటభేదంబు లెఱింగి
తద్రసగతుల్ శోధించి యచ్చొఘుమె,
చ్చుటకున్ చాపః మై చళుక్యపతి సంతో
షిల్లు నెల్లప్పుడున్ ...
కావ్యా 3 138

2 గారవించు

వ కల్మాషపాదుండు శక్తి యనుమహామునిం
గని తెరువు దొలంగు మని రాజాభిమానం
బున మెచ్చక పలికిన
భార. ఆది 7 110.

ఉ. ఎక్కుడుమోహదృష్టి తిర నిచ్చుఁ దలంపక
వచ్చి వేఁడినం, జక్కనివాఁడు కాఁ డనుచు
జక్కెరవిల్తుని మెచ్చ రన్నచో
దశా 1 90.

3, లక్ష్యపెట్టు, సరకుసేయు

ఆ. ప్రొద్దు నేఁడు పెద్ద వోయె నిత్యము నిటు
తెచ్చి యిచ్చు బలియుఁ దెచ్చి యీఁగ,
నొల్ల కెలుఁగు లిచ్చుచున్నవాఁ డమ్మను,
జాధముండు మెచ్చఁ డయ్యె ననుచు.
భాం. ఆది 6. 290

సీ. మెచ్చక యెదురైనమృత్యువు మెడ ద్రొక్కి
క్రొవ్వాఁడి కోఱలు ద్రెవ్వ తాచి .
నృసిం. 2. 119.

కం. గుబ్బములపరువు మెచ్చని,నబ్బులఁ గట్టిన
రథంబు . భాగ. 10. పూ 894.
మనుచ 1 50.

4 గణించు, లెక్క వేసి చెప్పు.

మ, కనియెం బ్రస్ఫుటసర్వ లక్షణశుభాకారుం
గుమారాగ్రణిన్, జనిలగ్నగ్రహచార సంప
దలు మెచ్చం బంచె దైవజ్ఞులన్ ...
కళు 4 35.

అ క్రి. సంతోషించు, ప్రియపడు

ఉ. దు,ర్యోధనుఁ డర్థిఁ జూపఁగ సహో
దరవీరులుఁ దానుఁ జూచి ఆ,తీర్థఁ మూర్తి
యెంతయును మెచ్చె మనంబునఁ దద్వి-
భూతికిన్ ... భార సభా. 2 162.

గీ ధర్మపరులు వరాటికా దానమాత్ర, లాభమున
కైన మెత్తు రుల్లముఁలోన ..
నైష 2. 77.

గీ వదలి శౌర్యంబు విద్యలివానికరణి, నింద్ర
జాలంబు పన్నెదవే బలీంద్ర, యిదిగో
వజ్రంబు మెచ్చి యిచ్చెదను గొనుము .
దశా 2. 408

వి. 1 శ్లాఘ, పొగడ్త.

కం. నొచ్చియుఁ జెనఁగినఁ గృపయును, మెచ్చుఁ
గదిరి విప్రుతోడ మెయికొని పోరి, ట్లచ్చు
పడ నేఁటి కని వి,స్మచ్చుఁడు గ్రేడించి
యొండువలనికి నడచెన్
భార. భీష్మ 2. 307.

మ. ... దేవి య,గ్గలికం బెద్ద పెనంగి డస్సి
తిటు లింకం జాలు నిల్మంచు మెచ్చులు
దోడ్తోడ మనంబునం బ్రియము లై సొంపారఁ
బ్రేమంబునన్ హరి. ఉ 4. 159.

చం. పఱ పగునారికేళవనపంక్తులు మామిడి
తోఁపులుం గడున్, మెఱయుచు నాత్మకు
నుమ్మదము మెచ్చును నచ్చెరువున్ ఘటింపఁ
గన్ .. కళా. 2 134.

సీ. కాంతిసంపద నిశాకరుతోడ నొరసిన మెచ్చు
మీఱఁగ నొర వచ్చువాఁడు ...
దశకు 1 75.

సీ. ఇచ్చ నెచ్చినకోర్కు లిచ్చు మెచ్చులపట్టు...
సమీం. 6. 80. ఆం భా, 1. 111.

2. శ్లాఘించువాడు. ఒట్టు,

ఉ. క్రచ్చుఱఁ బారిజాతలతికావనదేవత జంభ
వైరిపై, మచ్చికఁ గూర్పఁగా నవసుమప్రకరం
బుల వేల్పుశేటిలో, విచ్చినపైఁడిశామరల

వెడి వచ్చిన కమ్మగాడ్పులజన్, మెచ్చుల రతిఁ గోకిలకమీఁద డీకొన లిచ్చె నొప్పుగన్. హర. 6 10.

3. బహుమానము

ద్వి. అనఘ దశ నిర్మించి యర్థిఁ దెమ్పులయు, నతనికి మెచ్చు ప్రియంబున నొసఁగి ... రం. రా. యుద్ధ కాం. 18. పం.

చం. .. కద్దలిఁబంది నొందు వెన్నుఁ జే, యదరక ముప్పిడిం బొడిచి యంటఁగఁ బట్టుచుఁ గోలఁ గొట్టినన్, మెచ్చఁగనీక తెచ్చినను మెచ్చు లొసంగెను రాజు వానికిన్ . యయా. 2 11.

ద్వి. మెచ్చులు వేయును వచ్చె నొం డొల్లి, నిచ్చమై విస్మయం బేర్పడ వినుము . బసవపు. 3 545 పం.

4 సంతోషము.

ఉ. ప్రముచ్చిర నేల యేఁ గలుగ ముద్దియ నాకు వృకోదరుండు వివ్వచ్చుఁడుఁ దోడుగాఁగ జనవంద్యుఁడు ధర్మసుతుండు పంప నీ, మెచ్చుగ శత్రుసంక్షయము మేకొని చేసెద. భార. ఉద్యో 3 120.

ఆ. తనుం దాఁగి భవదుదారవాగ్భంగికి, మెచ్చు వచ్చె నాత్మ నిచ్చువాఁడ, వేఁడు మొక్క వరము విభునిజీవిత మొక్కటియును దక్క నేదియయిన నొండు .. భార. ఆర 7. 223.

ఆ . . మహిమధన, యిష్టపూర్తఫలము లెల్ల కాంచు బుచు, మెచ్చుతోడఁ దమకు నిచ్చుచుణ్డ. ఉర్వాసిశాసనము. (S 997,) Ep. Ind. 4.45.

5 అనురాగము, ప్రీతి.

గీ. వెండిగుబ్బలిపై వేడ్క వీడుకొల్పి, మేకవగ రాజుపై జాల మెచ్చు వదలి . భీమ. 6 11.

కం. వచ్చినయక్కౌశికునకు, మెచ్చుగఁ బూజలిడి బత్తి మీఱఁగ మఱ్ఱాల్, గ్రుచ్చిన సింగపు పీఁట నిశ్చలముగ నిల్పి పత్తె నేర్పు వలిప్పన్. అచ్చ రా బాల 89

గీ మిగుల వేఁకనితో దవులు మెచ్చు నడల, గర్భసంపద నొప్పి రక్కమేఁ ముఖులు విక్ర 1 168

6 అద్భుతము

కం అందబులు నందంబులఁ, గదులు గరుల హారులు హారులఁ గాల్వురు మఱిగా, లవ్వరఁ దాఁకి పెనఁగె గకుఖీ, నంకులు మెచ్చే దేవ గగనవరఁకున్. భార. శల్య 1 120

విశే. 1 శ్లాఘాపాత్రము

కం. చచ్చిన మఱి గెల్వఁ గొనన్, చచ్చినె తన యొడలు గలుగ వైరుల గెలువన్, వచ్చిం దఱి వచ్చిన నగు, మెచ్చు జయార్థులకు మరుద మిత్త్రోధ్వంసీ. భా. కర్ణ 3 17.

గీ. అకట సర్వలోకంబుల కభయ మిచ్చి, కావఁ జాలినవాఁడవు కన్నతల్లి, ఇంద్రుఁ డిట్టార్తిఁ దరలఁగఁ దలఁపకునికి, మెచ్చు గాదు నావాక్యంబు లిచ్చగింపు ... హరి పూ 8 157

గీ పొందు గానిపొందు పొసఁగ దెక్కువయేల, యొకతమున నెవ్వఁడేని యొకనిఁ, దనము కాని దానిఁ దాను పిల్చుట యది, మెచ్చుగాదు వాఁడు ముచ్చుగాని .. [illegible] 4.

వ. పిన్న ముచ్చుకు దొంగల మమునాఁటి గృహిణులకు మెచ్చు గాదు ... కాశీ 7 165

జ. మెచ్చికొను, మెచ్చుకొను, మెచ్చుకొల్పు, మెచ్చులాడి, మెచ్చులాఁడు, మెచ్చుగసేయు, మెచ్చువచ్చు, మెచ్చుకాఁడు, మెప్పించు, మెచ్చుపడు, మెఱమెచ్చు

మెచ్చు². వి. పడయ, చెలమ, స్వాంతము.

సీ ... వెలయును మెచ్చు నాఁ బరగు మచవఁ గను బడె యనఁగ, నావాలనామంబు ... ఆం భా 1. 168.

మెచ్చుకొను స క్రి. (మెచ్చు+కొను. స్వార్థ

మున) శ్లాఘించు.

గీ. అట్టు లరుగుదెంచినట్టియచ్యుతునకు, సతులం
గతుల నతులు నుతులుచేసి, యతిపినీతి నున్న
క్షితితలపతిభృతి, మతిని మెచ్చికొనుచు మౌను
లనిరి

దశా. 1 171

మెచ్చుగోల్పు. స. క్రి. (√మెచ్చుకొను) మెచ్చుకొనఁజేయు, మెప్పించు

శా. సందర్భంబు నవార్థగర్భ మగుచుం జాటు
క్రియన్ మించఁగాఁ, జిందుల్ ద్రొక్కుచు
నిండి యంతట రసశ్రీ మెచ్చుగోల్పఁగ నా,
నందాంభోధి తరంగముల్ వెలెఁ బ్రబంధంబుల్
భువి న్నిల్పి   వాల్మీ 1 12

మెచ్చులాఁడి వి. (మెచ్చులు + ఆఁడి) మెచ్చుకొనఁదగిన స్త్రీ.

సీ. ఒఱపుఁజూపులఁ గాంచనోత్తరీయమునకు
మీనంచు వ్రాయునే మెచ్చులాఁడి .

కకు 1. 2.

వ. నిలింపపతికొలువు వెలచెలువుల చెలువంబులు
మెచ్చని మెచ్చులాఁడులు .

ఉ రా 5 24

విశే. మెచ్చుకొనఁదగినది (శ)

మెచ్చులాఁడు. విశే. (మెచ్చులు¹ + ఆఁడు) మెచ్చుకొనఁ దగినవాఁడు (శ.[illegible])

మెచ్చులుసేయు అ. క్రి (మెచ్చులు¹ + చేయు) సంతోషము కలిగించు

వ. మెచ్చుపెరుగు నచ్చుపుఁబచ్చడి చాయలు
మెచ్చులుసేయఁ బచ్చికల మ[illegible] విచ్చుల
విడిఁగ్రచ్చుకొని మెసవ నుంకించు వంకివు
రాజింక .   [illegible]సు. 3 11.

మెచ్చువచ్చు. అ. క్రి (√మెచ్చు¹) స్తుత్యమగు, శ్లాఘాపాత్రమగు.

గీ. అంత నద్దశకంధరుం డంతలోనఁ, దెలిసి హాను
మంతుఁ జూచి నీబలము మెచ్చు, వచ్చె నీదు
వ్రేటునఁ బంక్తివదనుఁ డమఁ, వై[illegible] ప్రేత
లోకముఁ జూచి వచ్చె నౌర

భా రా యు 82[illegible].

మత్తకోకిల. మెచ్చువచ్చుకడాని బంగరు మేటి
మంచముమీఁదటన్, హెచ్చుపుష్పపుఁబాన్పు పైఁ
బడి యొంతయున్ విరహార్తతోన్

ఇందు. ౬. [illegible]

మెచ్చువడు అ. క్రి (మెచ్చు¹ + పడు) మెచ్చు పడు శ్లాఘనొందు.

చం ... పరిపూర్ణవిలాసము లద్భుతంబుగాఁ, సు-
నుల కెల్ల మెచ్చువడఁ జూపి వరంబు లొసంగి
విత్తమున్, నిజముగ సంగ్రహించి యట నేను
కుబేరున కప్పుదీర్చెదన్.   హే. మా. 5 [illegible]

మెటిక¹ (కె) వి. అంగుళిపర్వము, వ్రేలిగనుపు

కం చెలువుఁడు మాటాడిన మెటికలు పెళ్లున విఱిచి
తిట్టి కనలుచు నింతింతలు గాకుండం బొడిచిన,
కలహప్రియురాలు దీనిఁ గంటె సుధీంద్రా.

సానందో. 5. 19[illegible]

సీ. పినతల్లి మెటికలు పెళ్లున విఱుచును నన్న
దమ్ములు చూడ రతులకరణ ...

హంస 3 150

జ. మెటికవిఱుచు

మెటిక² = మెట్టిక వి. సోపానము

సీ మెటిక మెట్టనఁగను మెఱయు సోపా
నంబు...   ఆ భా. 3. 22

మెటికవిఱుచు. స క్రి. (మెటిక¹ + విఱుచు) ఏవగించు.

కం. అని మగని మెటికవిఱుచుచుఁ, జనుదెంచిన
యతిథికోటి సంబంధిజనుల్, వినఁ దిట్టి శాపె
కుడుచుచు, నవయంబును నిట్టినింద కలుకక
యుండెన్.   శేష. 1 95

మెట్ట. వి (క. మిట్టు) 1 కొండ, పర్వతము.

ద్వి. వట్టియాకులు గాలివడిఁ దూలుఁ గాక,
మెట్టలు దూలునే మేటిగాడ్పునకు

బ: పు. 7.571 పం.

చ. జలవిధులైన మెట్టలగు శైలములైన నడంగు
నవ్వియ, త్రిలమయినం దలంబ యగు ..
హరి పూ 1. 117.

సీ చిన్నారిజాబిల్లి సేసక్రొవ్వెదపువ్వు మెట్ట రాచ
బిడారు పట్టిరిల్లు . రసిక. 1. 2
ఆ. భా 2 27

2 నీరులేనిభూమి

గీ మెట్ట మెరక గునంగను మెఱయుచుండు,
స్థలికి సజ్ఞలు . ఆం. భా 2 5.

సీ విషరాశివిష మానువిషధరంబుల రోసి మెట్టకు
నరుగుక్రొమ్మెఱుంగు లనంగ .
దశా 2. 238.

3 పాదము, కాలు

గీ. చుట్టువాలును నెవ్వ పోంగొట్టువాలు, బిట్టు
గాలుపసిండిక్రొంబట్టుపేలు, మెట్ట జాలు
మొగిల్పన మెట్టంజాలు, నట్టిడాలును గల జెగ
జెట్టిం దలంతు. అచ్చ. రా. బాల 3

గీ. మెట్టదమ్ముల వందియల్ బిట్టు మొరయ,
దిట్టతనమునం జెలరేంగి పట్టపగలె, నెట్టుకొని
యొల్లవ్రేతలనట్టులందు, గుట్టు లరయుచు
మెలంగు నప్పట్టి మఱియు. నీరా. 1. 75.

విశే. ఉన్నతము, ఉత్తానము (జలప్రదేశము).

గీ. మెట్ట యన మిఱ్ఱు నాంగను మెండు నాంగం
దోంచు నుత్తాననామంబు ..
ఆం. భా. 1 158

స మెట్టకెందమ్మి, మెట్టచెంగల్వ, మెట్టజీలుగు,
మెట్టతమ్మి, మెట్టతామర, మెట్టపంట, మెట్ట
వాల్పిట్ట . మెట్టాడు

మెట్టకెందమ్మి వి (మెట్ట + కెందమ్మి) మెట్ట నేలం బుట్టెడి యెఱ్ఱదామర (వృ. వి.), దాని పూవు

వ. .. కలిగొట్టుచెట్టులపట్టున నిట్టలంబుగాం
బుట్టుమెట్టకెందమ్ములకు .. ఉ. రా. 6 24.

మెట్టచెంగల్వ వి. (√మెట్ట) మెట్టనేల మొలచెడి యెఱ్ఱగలువ

గీ మెట్టచెంగల్వపువ్వాడుల్ మెట్టి మెలంగు,
చలువతెమ్మెర యమ్మేటిశ్రమము మాన్చె
ఉ. రా. 4 167

మెట్టజీలుంగు. వి (√మెట్ట) సస్యవిశేషము.

ద్వి మెట్టజీలుగుమేలు మెట్టపాలయ్యె ..
(విష్ణు. పూ 8 ౪ ర.

మెట్టత(ద)మ్మి వి. (√మెట్ట) మెట్టనేలం బుట్టెడి తామర (వృ వి), స్థలపద్మము.

గీ. నిలుతు రొకచోట మెట్టతమ్ములు జనింప
ఉ రా 1. 170

సీ ఇది చెల్వ చెల్వంబు గదిసి పైం బద మూంది
మేను తేర్చనకమ్మ మెట్టదమ్మి ..
రా. వి. 4 14.

గీ తెలిమెట్టదమ్ముల వెలింబెట్టంగాం జాలుశ్రవ
ణాంతకాంతనేత్రములవాని .. దశా 3 27.

మెట్టతా(దా)మర వి. (√మెట్ట) స్థలపద్మిని (వృ వి.), స్థలపద్మము

సీ. ... జీలుగు మెట్టదామర వెట్టిసెనగ జంబీరము
కాంచి నల్లకాంచి .. హంస 4. 10

చం. కురిసినక్రిందిపువ్వాడులం గొంచు నగంబుల
మీందికై పిశం, గరుచులం గొన్ని పెల్లైగనె
గాడ్పులసుశ్రుతి మాధవుండు రా, నెఱవుగం
బూవుసొ మ్మిడి వనేందిర భూమికి వెండి
మెట్టదా, మరం వణంబు తాంగొన భ్రమద్గతు
లౌమలుచుట్టులో యనన్ ఆము. 5. 124.

సీ. స్థలపద్మ మగు మెట్టతామర యనం బైండి
తామరయనం బచ్చతామర యన, నేల
తామర యన ... ఆం. భా 2 69

సీ, జనకకన్యపిసాళి జళుకుకందోయితో సరిదైన
మెట్టదామరలు కొన్ని .. ఉ. రా. 6. 29.

మెట్టపంట. వి. (√మెట్ట). 1. జలమక్కఱ లేకయే పండుపంట.

సీ. సకలదైవతబుభుక్షాపూర్తి కెవ్వాండు పుట్టు

గానని మేరి మెట్టపంట ... మనుచ 1 [illegible]

2 వర్షాధారమువలనఁ బండుపంట

(వ్యవ.) ఈయేఁడు వర్షములు లేక మెట్టపంటలు పోయినవి

మెట్టబందారి. వి. వృక్షవిశేషము (వృ వి).

సీ. నేల, తంగేడు మెట్టబందారి దుండుగ
ప్రహ్లాదండి భూతుల సెల్లడండి
హంస 4 10

మెట్టవా(లుపి)ల్పిట్ట. వి. (మెట్ట + వాలు + పిట్ట) కోడి. చరణాయుధము.

గీ. మెట్టవాల్పిట్ట రామేలిదిట్టవేల్పు, క్రచ్చలోడఁ
గూర్చ మము నిచ్చఁ గాచుఁగాత ..
విచ్చి రా బాల. 8.

మెట్టాడు అ. క్రి. (మెట్ట + ఆడు) త్రొక్కుడు లాడు (మిట్టాడు. శ ర.).

వ. అనుచుఁ దలంగిపోక యిట్టునట్టుం జుట్టు మెట్టాడు చిట్టివడుగుల నానట్టు నగవునుం గోపంబుఁ గదురం నదలించుచుం దనమేళగాండ్ర నాలోకించి .. ప్రభా 1. 107

మెట్టించు. స. క్రి. (√మెట్టు¹) 1. ఆయత్తపఱుచు, సిద్ధపఱుచు.

సీ. బండ్ల మెట్టింపు పై బరువులెక్కింపుమీ దళ్లను
బూన్పు కాళ్లవ నునుపు .. హరి పూ. 6. 21

2 త్రొక్కించు.

కం. . కాంతల యిడుగు లెత్తి చేతుల, మెఱుఁ
కువ శశి సన్నెకల్లు మెట్టించె [illegible] .
శశాం 5 141.

కం. త్రిపదంబులచే సురలను, విపదంబుధిఁ దేల్చి
నట్టి విష్ణుని చే న, ప్తపదంబులు మెట్టించిరి, ..
ముకుంద 3 295

మెట్టిక–మెటిక². (మెట్టు¹ + ఇక. స్వార్థమున) సోపానము, తాప

శా. పన్నీటిముస్నీటిబల్, త్రోవం గట్టిన
పచ్చమెట్టికలపైఁ దోడ్తోడఁ గ్రీడింపఁగాన్.
రా వి 3 79.

చం. అని జననేత తత్ప్రియసఖాగ్రణికేల్కయిదండఁ
బూని చక్కనితెలిమిన్న మెట్టికలుగట్టినత్రోవ
నగేంద్ర మెక్కె . చంద్రి 2. 5.

సీ. పైఁడిమెటిక లెక్కి పైకేఁగి చేఁతగట్టఁదు
దాఁగురుమూఁత లాడి యాడి .
యయా 3. 53

సీ. మెటిక మెట్టనఁగను మెఱయు సోపానంబు.
ఆం భా. 2. ౬౨, పాంచా. 4 21.

మెట్టికొను. స. క్రి. (మెట్టు¹ + కొను, సారమున) తొడిగికొను.

గీ. విటునివలె హరి సొగసుగ వేస మెసఁగఁ, దాల్చి
విటకత్తెవలె నుండుతరుణిఁ గూడి పాదుకల
మెట్టికొంచు నాప్రథితయిల్లు. వాటిఁ జేరంగఁ
జూచుచు వచ్చుచుండె ... వేం మా 1. 156.

మెట్టినయిల్లు, వి. (√మెట్టు¹) అత్తవారియిల్లు.

గీ. ఆవిభునిదేవి శ్రీవెంగళాంబ పుట్టి, నిల్లు మెట్టిన
యిల్లు వర్ధిల్లఁజేసె ... వసు. 1. 63

ఉ. పుట్టినయింటి కెంతయు సమున్నతి చల్లఁ
దనంబు మీఱఁగా, మెట్టినయిల్లు గహ్వరము
మీఱియు వెండిఁ బ్రసిద్ధికెక్క ...
శశాం. 1 14.

మెట్టియ(ట్టె) = మట్టియ, మట్టె వి. (త మెట్టి) స్త్రీలు కాలిరెండవ వ్రేల ధరించుభూషణ విశేషము.

సీ. ఆరగింపుఁడు మీర లని ప్రియంబాడెడు పోలు
పున మెట్టియ లులంకరిప పారి 2 19.

గీ. భువన సమ్మోహనాకాంక్షఁ బుష్పధన్వి,
పొన్నమెట్టియ నెత్తమిశ్ర పూవునడుమఁ,
బ్రాణమై డాఁచె ననఁగఁ గట్టాణిముత్తి,
యంపుముంగరం విలసిల్లె నబ్జముఖికి
సుద 5. 144

సీ. గిలుకమెట్టెలడాలు చలువకుచ్చెలలపై జాళు
వాబంగారుసరిగఁ గూర్చ .. ఉశా 2. [illegible]

గీ. . మెట్టెలు పిల్లాండ్లు మొదలుగాను,

బుజమి [illegible] లు నవరత్నభూషణములు.
దశా 3 57

మెట్టు¹ [illegible] క్రి [illegible] మెట్టు 1 త్రొక్కు-
టిగడ ఎనయు ప్రాణపదంబుగా దలచి తివి తీవ
తలంగ మెట్టుకు పాం 4. 16

గీ మెట్టచెంగల్వపుప్పొడుల్ మెట్టి మెలగు,
నలుకతెమ్మెర యమ్మెయి శ్రమము మాన్చె
ఉ రా 4 167

ఆ మడులు దీగ మెట్టి యిరు ఱన్న నో యని
యొడుతమి [illegible] గాడుపడి .
ఆము. 6 12 వాల్మీ 149

2. అణగద్రొక్కు-

మ .. పె, ట్టినపాదంబున దైత్యభేది బలిమెట్టెన్
వామనాకారుడై .. వరాహ 0. 65

గీ దివిజు మెట్టినయాపొట్టిదిట్ట వీవ, .
పారి 1 49

గీ. జుట్టువాలును నెవ్వ పోగొట్టువాలు, బట్టు
గ్రాలుపసిండి క్రొంబట్టునేలు, మెట్టజాలు
మొగిల్పస మెట్టజాలు, నట్టిడాలును గల
జగజెట్టి దలతు. అచ్చ రా బాల 3

(ఇట నౌపమ్యవాచకము.) ఉ. రా 1 107.

3. (అడుగు) పెట్టు, మోపు.

గీ. విభుడు ప్రాహ్ణాతనక్రియావిధికలాప, మీవి
ధంబున దీర్చి సద్భావ మొప్ప, భామినీ
భావభిజ్ఞాప భావపద్మ, యుగము నిశ్శబ్ద
ముగ మెట్టు చొయ్య వచ్చె. నైష 8. 33

4. తిరుగు, సంచరించు.

శా. పట్టె ననేకవ్రతములు, పెట్టె మహీదేవులకు
నభీష్టాన్నంబుల్, కట్టె నుపవాసముచే,
మెట్టెం బుణ్యస్థలములు మెలతలు దానున్.
వరాహ 3 176.

గీ గట్టిపుప్పొడిమిట్టలు మెట్టి మెట్టి, యలసి
చెమటలు వాయ సోలాడ దలచి, యంద

ఱును గూడి కొంతద వ్వరిగి యచట.
యయా 3 53

5 చొచ్చు, ప్రవేశించు

వ ఇవ్విధంబున వసుదేవనందనుండును నేమును
చదగమనోచితం బగుపథంబున . మ్లేచ్ఛంబు
మెట్టి ఉ హరి 2. 37.

గీ జలధి [illegible] బాలు హరియును జడధి
యగుచు, గట్టు మెట్టును బులితోలు గట్టు
దంట ... దశా. 1 238.

సీ. పంవనివైచి మెవ్వరితోడ గొలగాదు మెలగి
ధూర్తుల యిండ్లు మెట్ట జనదు .
నీతి. 11.

6 (పాదుకలు) తొడుగుకొను

శా. ఈలాతంబున వ్రాయ బట్టణము తా సిపా
దుకల్ మెట్టగా, నేలోకంబునకైన నేగ సుల
భంబు .. విక్ర 2 7.

గీ గౌరి శ్రీవిశ్వనాథుండు కనకరత్న, పాదుకలు
మెట్టి చెట్టలు పట్టుకొనుచు
భీమ 2. 147.

గీ మినుకు దంతంబుపానలు మెట్టిగట్టి, విల్లు
నమ్ములు చేపట్టి .. దశా. 8 16
అచ్చ రా సుం 34.

అ క్రి 1 నటించు

లయవిభాతి. తాండవ గీతిరుతి మేలితతివాద్యరుతి
సాల రసవంత మయి యొాలి నులియ బ్రో,
త్తాలగతి మెట్టుచును ..
కు సం 2 234

2. ఏతెంచు, వచ్చు

క. పే రెయ్యది, యూ రెయ్యది, మీ రెయ్యెడ
కేగ దలచి మెట్టితి రిట కం, చాదసి
యడిగిన బాడబ, సారసలోచనకు వేడ్క
బతురుం డని యెన్ ... హంస. 3 149

వి. 1 త్రొక్కుడు. (చూ మెట్టాడు.)

2 కొండ. పర్వతము.

గీ. ఇన్నగంబునఁ బ్రవహించు సన్నపాటి, నిర్ఝ
రమువోలె మందాకినీస్రవంతి, గాన నీ మెట్టు
మోక్షంబుకట్టుమట్టు, కనుడు గీర్వాణవరు
లార కన్నులార వరాహ. 6. 87.

గీ. మరుని నాళీకసాయకోత్కరము కరము,
ధరముఁ దరవిడి మెఱము చేయకిది సౌరిది,
నుఱిగి నవి మెట్లు తెగఁగోయునురునదీఝ,
రంబుల జనింపవో శతారములు గావొ .
వసు. 2 114.

కం. తొడిగినపాముల విసమును, మెడవిసమును
నొసలిచిచ్చు మెట్టులవడయున్, ముడివడఁగా
పడికాలము, గడపుట కడుఁగడిఁది యయ్యోఁ
గఱకంఠునకున్ . ద్వా. 9 12.

3. తిప్ప.

గీ. మిట్టుఁ బల్లంబు గట్టును మెట్టు నొక్క, మిట్ట
మై యది నునుపారు మహిత మైన, యక్కొ
లన ... భార అను 1. 220.

4. సోపానము.

సీ. తనశోణ కమలాంఘ్రితలరుచుల్ మగఱాల
తెలిమెట్లఁ గెంపుమెట్టుల నొనర్ప ..
ఉ రా 5 154.

సీ, పుడమివింతలు చూడ నడరుకోరిక గన్న
మిన్నేగు దిగుటకు మెట్టు దొంకె ...
శశాం. 1, 10.

సీ మెటిక మెట్టనఁగను మెఱయు సోపా
నంబు ఆం భా 2. 22.

5 ఆశ్రయము, ప్రాపు.

సీ కంబాలు మెట్టు గ్రక్కునఁ గదల్చె...
పారి. 1 23

సీ. శూద్రులకును మెట్టు శూరులవిడపట్టు మంత్రి
వర్గములకు మనికిపట్టు ... శివధ. 1. 16.

6 సుంకము తీసికొనెడిచోటు, ఘట్టమ్ము (శ. ర.).

7 శిరస్సు, తల

చూ మెట్టుఁద్రాలు.

8 మొత్తము, వెఁసి.

గీ. నీవిచార మే నెఱిఁగితి గారవమునఁ, దొడరి
నన్నుఁ బంపించి నీకొడుకు రాజుఁ, జేసి మధుర
నేలింపఁ జూచెదవు జాల్మ, మెట్టునకుఁ బన్నె
తరములు వెట్టి చూడ. హరి పూ 8. 70.

సీ. నిగరంపుఁజనుకట్టు నగరంపురవికెమేల్ సరిగ
కుట్టులమెట్టు సడల నిక్క ....
రా. వి 2 125.

9 బండి యిటు నటు గదలకుండ బండిక్రిందఁ
గట్టెడుకఱ్ఱ

సీ పంకరుహంబులు బండికన్నులు చంపకంబులు
నొగలుత్పలంబు లిరుసు, .. కేతకుల్
మెట్టులు .. కు. స. 4 489.

10. కాలు

సీ నిండు బంగరుపట్టు కొండ వంచినమెట్టు
వెలయువాని శుకాత్మ నొఱయువాని ..
చంద్ర 5. 57.

11 వీణసరకట్టు, వీణాదండమున కుండు మెట్టు.

గీ .. నార, దుండు వీణగవుసెనను దొలఁగఁ
జేసి, మెట్లు తడఁబడ దుడుకుగా మేళ
వించి, ... కువల. 5. 59

ఉ ... దంతపుమెట్లవెంబడిం, జేవడి వీణ మీటు
టయు .. ఆము. 1. 62.

సీ మేళవించినవి సుమ్మి దీని మెట్లని మానసలాఁ
సంబున మహతిఁ జేర్చి ... పారి. 5. 86.

గీ. సారె మెట్టన సోపానసంజ్ఞ దనరు
ఆం. భా. 1 126

12. చెప్పు, పాదరక్ష.

సీ అట్ట లెత్తినప్రాంతమెట్టులు కడగుటంబటి
చాలికలతోడి వరువకాళ్లు, ..
వేం. పంచ. 1. 598

సీ పచ్చిఱ్ఱితో లక్కఱ్ఱచుచ్చాలమె ట్లందికొనఁ దాని
యూరెల్ల గుత్తవట్టి ... ఆము. 6. 69

సీ. నడునెత్తిసికలు గిర్మాణంబు లెకవాఱ

మెట్టులు గ్రొవ్వాఁడి మెఱుఁగుసురెలు ....
రసిక. 1. 63.

సాం. వి. మాన. 44., ఆం. భా 2. 298. 18. పాదుక.

సీ. సింహాగతి మీఱువసురాజుచెంత నొక్క, తోయ
ధరవేణి పాదము లుడిచి మెట్లు, వెట్ట నొక
కన్య హస్త మర్పింప వచ్చె, సలిల భవనంబు
నకుఁ బ్రజోత్సవము మెఱయ ...
వసు. 5. 77.

విశే. ఉన్నతమైనది, ఎత్తైనది.

(చూ. మెట్టువేల.

జ. మెట్టించు, మెట్టిక, మెట్టికొను, మెట్టినయిల్లు, మెట్టుఁబ్రాలు, మెట్టుగుదె, మెట్టునేల, మెట్టులుగొను, మెట్టువరి, మెట్టువిల్వేలుపు, మెట్లగుంటక.

మెట్టు². వి. పులికడుగు, అభిషుతము. (పులి, మజ్జిగ' అని శ ర)

గీ. .. మెట్టనఁగ మెడ దనంగఁ బులిమెట్టనంగఁ
దెలఁగుచుండు నభిషుతాఖ్య ...
ఆం. భా. 2. 250.

మెట్టుఁబ్రాలు. వి. బ. (మెట్టు¹ + ప్రాలు) తలఁబ్రాలు.

కం. తదనంతరంబ హర్షము, పొదలుమదిన్ మెట్టుఁ
బ్రాలపుట్టికల నెడన్, గదియన్ బట్టిన పెందెరఁ,
గదియించిరి బంధుజనులు కన్యావరులన్ ..
మనుచ. 5. 79.

ఉ ... వధూవరులం గడానిబం,గారపు మెట్టుఁ
బ్రాలపుటికల్ గదియించిరి గొందఱై
దువల్ ... విజ వి. 3 112.

మెట్టుగుదె. వి. (మెట్టు¹ + గుదె.) ఒకవిధమగు శకటావయవము.

సీ. సింధువారంబులు సీలలు గేతకుల్ మెట్టులు
మొల్లలు మెట్టుగుదెలు ... కు సం, 4 439.

మెట్టునేల వి. (√మెట్టు¹) మెట్టభూమి, మెరక నేల ...
ద. భా. 4. 1248.

మెట్టులుగొను. అ. క్రి. (మెట్టులు¹ + కొను.) మెట్లవలె నేర్పడు, సోపానము లగు.

లయగ్రాహి. విట్టడరి కేల మెడ నుట్టి తెగ నెత్తు
వడు నట్టలు శిరంబులును మెట్టులుగొనం బ్రో,
వెట్టు ... కు. సం 12. 953.

మెట్టువరి. వి. (మెట్టు¹ + వరి) బుడుమ, జిలమ మున్నగు వర్షాధారమునఁ బండెడు వరిసస్యము.
ద. భా. 4. 1384.

మెట్టువిల్వేలుపు, వి. (మెట్టు¹ + విల్లు + వేలుపు.) శివుఁడు, గిరిధన్వుఁడు.

దండకము. అరిదిబిరుదా నీవు రాయంచతేజీ
వజీరుండ వై చుట్టు వాల్దాల్పవై మెట్టువిల్వే
ల్పవై ... అచ్చ. రా. యు. 161.

మెత్రిలు. అ. క్రి. ప్రసరించు, తొలఁకు.

చం తొలఁకెడు తత్తరంబు పగతోఁ దొడినిగ్గు
హిజారుమీఁద మె,త్రిలవడి నొంటికట్టున ఘటిం
చివచీర సగంబు మూఁపుపై, నలవడ బోఁటి
దట్టి మొదలై నవి తేఁ దిరుమంజ నంపువే,
శలు దరితప్పె నంచు నవలా భయమందుచు నిల్లు
వెల్వడున్ శుక. 3. 16,

(ప్రయోగాంతరము గానరాదు.)

మెట్లగుంటక. వి. (మెట్టులు¹ + గుంటక) ఒక విధమగు గుంటక ఒకానొక సేద్యపుఁ బనిముట్టు (శ. ర.).

మెడ వి. (త. మిడఱు.) 1. కంధరము, గ్రీవము. అఱ్ఱు.

గీ త్రుంచి తోడన ముప్పదితూపు లతని, యొడల
నాఁటుడు హయముల మెడలు సూతు, గళము
నజ్జనపతికుత్తుకయును దునిమె, ఘోర భల్ల
షట్కముత్రినఁ గుంభభవుఁడు.
భార. ద్రో 5. 59.

చం .. సిరుకో, శ్రొక్కకొఁమంచు గ్రుంకు మెడ
గుంపులవంపులు దోఁప .. ము. 1 71.

సీ. మెడ యెత్తి కలయంగ మింట నరయు ..
మనుచ. 3 16. ఆం. భా. 2 141.

2 కుత్తుక గళము,

ద్వి మృడునకు నరమాంసమే కాని యొండు.
మెడకుఁ జొరదయ్యోనే మే లయ్యె ననుచు.
బస. పు. 4 635 పం

సీ. ఎండెండ నపలందు వెండి మీ ల్మెసలంగ మ్రింగి
మెడ ల్సాఁచు కొంగగుంపు ...
ఇందు 3 94.

మెడగట్టు = తప్పించుకొన శక్యముగాకుండునట్లు కూర్చు

శా. ఆలుఁ బిడ్డలుఁ దల్లిదండ్రులు ధనం బంచు
న్మహాబంధనం, బేలా నామెడఁ గట్టినాఁ
డవు . కాశీ. 4, 9

మెడఁజుట్టుకొను = తప్పించుకొన శక్యము గాకుండ నేముకొను

గీ ఆస లన్నియు మొదలంటఁ గోసి యున్న,
గోఁచికట్టిన కటువంటిగొడవ గడవ, రాక మెడఁ
జుట్టికొనియె నూరక యకార్య, కరణ శీలుర
కెప్పాటఁ గలదె సుఖము. పాండు 5. 288.

జ మెడకాయ, మెడతెరువులు, మెడనూలు, మెడవంపు, మెడవల.

మెడకాయ = మెడ (శ ి.)

మెడతెరువులు. వి (మెడ + తెరువులు) పికిలి పిట్టలు మున్నగువాని మెడలమీఁది చాఱలు.

సీ మెడతెరువులు పల్లిపొడలు కాలిసీలు సోగ
లాగలు నిక్కుఁగాగికాళ్లు ... ప్రబంధ. 130.

మెడద. వి. వనము, అడవి.

సీ మెడద వాటిలుకిత్తు వెడదవా వడిఁ గ్రోలి
బెడద వాపెడు గొత్పయెడద వాఁడు ...
ప్రబంధ. 217.

మె(ణ్ణా)డనూలు. వి. ఔ. (మెడ + నూలు.) కంఠాభరణ విశేషము. (బ. మెడనూలులు, మెడనూళులు, మెడనూళ్లు.)

సీ. వ్రేలివలంబున వ్రేతెడు మెడనూళ్లు జాళువా
ముంజేతి జతులప్రాళ్లు .. రా వి. 2 44.

సీ. కమ్మల పచ్చల కడియాలబొట్లును పతకాలు
మెడనూళ్లు బాహుపురులు .. ధనా 3. 87.

లయవిభాతి చిలువ మెడనూలు పనిమలపు తొలి
చూలు మొల నలరునునుపాలు మెకు మెలయు
వలకేలున్ .. అచ్చ రా బాల. 216.

సీ మెఱుఁగఁచు కమ్మలు మెణ్ణూలు గెఱల
ముక్కర యడ్డబుడగలు కట్లసరులు ...
హంస. 4. 168., ఆం. భా. 2 148.

మెడవంపు వి (మెడ + వంపు.) గ్రీవాగ్ర భాగము, మెడ కొనభాగము

సీ మెడవంపు నాఁగను మీఱు గ్రీవాగ్ర
భాగము ... ఆం. భా 2. 142.

మెడవల వి (మెడ + వల) జాలభేదము, ఒక విధమగు వల

కం మెడవల సన్నపువల త్రో,వుడువల డొంక వల
మిట్టముక్కిడివల దాఁ,టుడువల సింగితమను
కువ, తెడవల కుందెవల మొదలయిన బలువల
లన్. హంస 4. 185.

మెడిదము. వి ధ్వని, చప్పుడు

గీ. గొరగొరం జనుపందుల ఘుర్ఘురంపు, మెడిద
ములఁ బుడమియు వడవడ వడంక, నెపుడు
నెడయాని చీకట్లు నివము గొనుచు, నొంటిఁ
జొర రానియట్లుగా నుండె మఱియు.
యయా 1. 116.

(శ ర. పా., బెడిదము. ముద్రి. పా.)

మెడుకు అ. క్రి త్రుళ్లు, ఎగిరిపడు

వ. ... జడియుచు నొడియుచుఁ గదలుచుఁ బొదలుచు మిడుకుచు మెడుకుచు వ్రేయుచు రోయుచు ... ప్రబంధ. 788.

మెడుద. వి. పులికడుగు, అభిషుతము

గీ, ... మెట్టసఁగ మెడుద,నంగఁ బులిమెట్టవంగఁ

తెంగుచుండు, నభిషుతాఖ్య ...
ఆం. భా. 2. 250.

పులిమజ్జిగయని శ. ర.)

మెణకరి. వి. (మెణకు + అరి³) నేర్పరి, చతురుఁడు, ('బ్రహ్మచారి' అని శ. ర.)

సీ. మీఁదఁగ్రిందఁజే గుజ్జుమెణకరి గొన్న భూగగనంబు
లేలంగఁ గలిగె నాకొ ... ఉ. హరి. 5. 26.

మెణకు వి. నేర్పు, చాతుర్యము

ద్వి. తొడిమతోఁ దొడిమ పొందుపడంగఁ జుట్టి,
మిడ్రేఁల్లనందుమై మెణకుగా వైచి ....
ద్వి. పరమ. 4. 268 పా.

జ. మెణకరి.

మెణ(డ)త. వి. ఈఁతబద్దలు వెదురుబద్దలు మొదలగువానితో నల్లిన యావరణము, మెల్లె.

ద్వి. మెండుగా ననులకు మెణత గావించి ...
పల్నాటివీరచరిత్ర (శ. ర.).

మెతుక = మెదుక విశే. (సం. మృదు, త. మెదు) 1 మృదువైనది

ఉః మెతుకనేల

2 మందము

ఉ. మెతుకయెద్దు (శ. ర.)

వి. తలవెండ్రుకలయందుఁ జెమట మున్నగువానిచే నేర్పడు ముఱికి (వా.)

మెతుకు = మెదుకు వి. (త. మెదుక్కు) అన్నకణము, సిక్థకము

గీ. మీఁదియన్నంబులోఁ గొన్ని మెతుకు లెత్తి,
ధర్మరాజాయ చిత్రగుప్తాయ యనుచు,
భూమిపై జల్లి పిదప నాపోశనంబు, గొనుట
ధర్మంబు విప్రుండు గుడుచునపుడు.
విజ్ఞా. 1. 68.

గీ. .. మెతుకన సిక్థకమ్ము మీఁలు ...
అం. భా. 2. 257.

మెత్త వి. (సం. మృదుః. త. మెత్తై.)

1. తల్పము, పఱుపు

గీ. కారుక్రొమ్మెఱుంగులవంటి కాంతలాయి,
తంబు చేసిరి నవలతాంతములమెత్త ...
వరాహ. 4. 156.

చం. .. నవభూరుహపల్లవరాజి మెత్తగా, ధనద
సఖుండు దేవవనితాతతితోఁ బవళించు ముందటన్ ...
కాళ. 1. 99

గీ. ... శయ్యాఖ్య చెల్లు సెజ్జ, పఱుపు తలిమము
దబ్బము పాన్పు మెత్త, యన
అం. భా. 2. 163.

2. గుఱ్ఱపుఁబల్లము క్రింది పఱుపు

వ. .. పట్టుపచ్చడలు విడిచి పల్లంబుల వలయు వెలవులం గట్టి మెత్తలార్చి కళ్లెంబులతోన తురంగంబుల మందురాగారంబులకుఁ దిగియు వాహకుల పరస్పరభాషణంబులు.
వరాహ. 4. 120.

3 గుఱ్ఱపుఁబల్లము.

సీ. పసిఁడిపక్కెర జరిజాజు మెత్తయు ముత్తియంపు
జొంపములు చొక్కంపుఁగెంపు .
రసిక. 1. 85 (శ. ర. పా.)

(మెత్తాముత్తియంపు ముద్రి. పా.)

4 సాగరము మోసెడియెద్దులగంతమీఁదిపఱుపు. (శ. ర.)

విశే. (క. మెత్తన్న.) 1 మృదువు, సుకుమారము

(కర్ణాటభాషయందు దీనికి నిగాగమము నైకలికము

కం. చని తద్వృత్తాంతము మెత్తనిపలుకులఁ జెప్పె
నింద్రతనయునితోడన్ ..
భాగ. విరా. 4. 13

లయగ్రాహి. బిత్తరముం దిగిచి మెత్తమెదడు
లొల్లనసి గుత్తగొనుచుఁడ భయవృత్తిఁ గల
నొప్పెన్ .. భాగ. 6. 373.

వ. ...కాల్గట్టి విడువ వెత్తంబున మెత్తని గఱిక

మేసి పోసరించి .. ఆము. 4 95.

సీ మెత్తనివిద్యలు మేలుగా నెఱిఁగించి ..
దశకు 5 14.

చం. పలుచనిచెక్కులుం జిలుకపల్కులు మెత్తని
మేనుఁదీఁగలున్ ... విక్ర. 1. 79.

2. సరసము, రసార్ద్రము.

ఉ రాతికిఁ దోడువోయినది రాసుతుడెందము
మెత్తగాదు ... సారంగ 2 87

3 అల్పము, కొంచెము.

శా అత్యార్త్యర్థిత్వుఁ డప్పు డాగ్రహసహావ్య
గ్రాత్ముఁడై దానవున్, మొత్తెన్ మెత్తని వీఁక
దక్షిణకరాంభోజంబునన్
పాండు 5 109

క్రి. విశే. మృదు మందముగా

మ .. కెందమ్మిపూమొగ్గచేఁ, దను వైవంగని
భర్త గుబ్బ యని మెత్త మ్మోర నొత్త న్నితం,
బిని సీత్కారముతోడఁ జొక్కుచును గప్పెం
బైఁట నున్నిగ్గునన్. దశా. 4 21

చూ మెత్తఁజేయు, మెత్తఁదనము, మెత్తఁబడు,
మెత్తఁబాటు, మెత్తఁబాఱు, మెత్తకన్ను,
మెత్తగిల్లు, మెత్తన

మెత్తఁజేయు స. క్రి (మెత్తన్ + చేయు) రసార్ద్రము గావించు.

చం పూ, విఱుతున కెంతదొడ్డపని వెన్నెల బిట్టని
కాయునంతలో, పలన కెరఁగి పొంగు పసి
బాలురచిత్తము మెత్తఁజేయఁగన్
పాండు 5 212

వ. అని సర్వంబునకు సర్వేశ్వరుండు గలండు
ప్రజల రక్షింప నేను సమర్థుండనే యని విర
క్తుండై పలికిన నతనిచిత్తంబు మెత్తంజేయం
జాలక వెచ్చనూర్చుచు నచ్చెలువ వేఁడియు
నిల్లనియె. కుచే. 1 85

మెత్తఁదనము. వి. (మెత్త + తనము) మృదుత్వము, మార్దవము.

సీ. నెత్తమ్మి రేకులమెత్తఁదనము దెచ్చి యచ్చు
నఁ బెట్టినట్లుండ మొంది ...
భార. విరా. 2. 52.

సీ. వనరాశిఁ దగుమెత్తఁదన మెర్గియేచు శేబల
మని బాడబానలముఁ దెగడు ..
కు సం. 10 526.

మెత్తఁబడు అ. క్రి. (మెత్తన + పడు)

1. మృదువగు, బింకము విడుచు.

సీ. గోగ్రహణంబునఁగోలె నెంతయు మెత్తఁ
బడ కుండుదురె వారు పద్మనాభ ..
భార ఉద్యో. 3 92.

గీ. .. మహేంద్రుని ధైర్యాతిశరిన మైన,
చిత్తము తెక తెక నుడికి మెత్తఁబడియె .
పరమ 1 114

వ వెన్నెలపులుఁగుల మొత్తంబుల బిత్తరంపుం
బనులకు మెత్తంబడి .. నీలా 2 10.

2. లొంగు, వశమగు

కం. అను నప్పలుకుల కయ్యం, గన కోపము గదిరి
నీచుగావున జంకిం,చినఁ గాని మెత్తఁ బడి పోఁ,
డని మనమునఁ దలఁచి యిట్టు లనియెం బెలు
చన్. భార. విరా. 2 54.

గీ మఱియు నెన్నియొ బిసబిసిమాట లమరఁ,
బ్రియము చెప్పియు బెదరవైచియు హితాను,
వృత్తిఁ దెలిపియు నొకకొంత మెత్తఁ బడఁగఁ
జేసి కేల్వట్టి తిగిచె నాచెలువఁ గదల.
ప్రభా. 5 27.

3. తగ్గు, క్షీణించు

కం. మెత్తుము గదె మన మెపుడుఁ ది,లోత్తమ
చక్కఁదన మీశలోవరియెదుటన్, మెత్తఁ
బడె దానిచెలు వని, యత్తఱి గునగుసలఁ
బోయి రచ్చర లెల్లన్. విజ. వి. 3 107,

4. రసార్ద్రమగు.

కం. అత్తఱి బిత్తరిఁ గని భూ,భృత్తనయోత్తముఁడు
దత్తరిలు చిత్తమునన్, మెత్తఁబడి క్రొత్తవల
పులు,హత్తఁగ నత్తెఱవ కిట్టు లనియెం బ్రేమన్.
రసిక 3 76.

మెత్తఁబాటు వి. (√మెత్తఁబడు) 1 మృదుత్వము, మార్దవము, బింకములేమి.

గీ. పిటికితనము నేమఱుటయు నొంటవతనము,
మెత్తఁబాటువఁ గార్యంబు వత్తెఱంగు, నేర
మియు విషయంబులఁ గూరుటయును, గలుగు
పతికి ముండడు సిరి దొలఁగి పోవు.
భార. ఆర. 6. 34.

మత్త వానరోత్తము లెత్తటిన్, మెత్తఁ బా
టొకయింత లేక క్రమింపఁగాఁ దమ పాటు
పేర్చెత్తి పోవక క్రోవకున్ ఫలియించు
కాలము వచ్చినన్. రామా 6 69.

వ. యాజ్ఞవల్క్యుయు ననేక ప్రకారంబులం
బ్రార్థించి యతనివలన మెత్తఁబాటు గానక
మున్ను తననేర్చిన వేదంబులు రుధిరరూపం
బుగా ఛర్ది చేసి. వి. పు 4. 88

కం అత్తఱి నీల్గక చిక్కన, నెత్తురు ద్రావుడుల
వలన నెవ్వడిఁ దాల్పన్, గుత్తుకల రక్కసుఁడు
విని, మెత్తంబాటూని లోన మిగుల నడలు
చున్. అచ్చ. రా. యు. 196.

2. మాంద్యము.

సీ మొన మెత్తఁబడు కల్వమొగడలు బరికించుఁ
బరికించి కడుమెత్తఁబాటుఁ గాంచు ..
చంద్రా. 5 42.

మెత్తఁబాఱు. అ. క్రి. (మెత్తన + పాఱు) మెత్తఁబడు

మ .. సత్త్వగరిమన్ మధ్యంబు గన్పట్టఁగా,
వడఁ జన్నుంగవ మెత్తఁబాఱెఁ గరిన వ్యాపాం
వల్లే కదా .. చంద్రా 5. 42.

మెత్తకన్ను. వి. (మెత్త + కన్ను) చేనుకోసిన తరువాత నిలిచియుండు చొప్పదంటు.

మ పెసరుంగాయకు మెత్తకన్నులకునై పేఁటాడు
మన్ గొఱ్ఱెలన్, ముసలం జూచుచు దోసచేల్
చెఱకుచాల్ మగ్గాడుచున్ ..
రా. వి 2. 65.

మెత్తగిలు(ల్లు). అ. క్రి. (√మెత్త) మృదువగు, మెత్తనగు

కం అని యదరవైచి వన్నడిగిన వానిం జూచి
మెత్తగిలఁబడఁ గంటిన్, నిను నెవ్వఁ డెఱుఁగు
నెటు పో,యినవాఁడో నీకుమారు నెవ్వం డెఱుఁ
గున్. వేం. పంచ. 1 609

మెత్తడము. వి (√మెత్తు) మెత్తుట. ('మంటి మెత్తడము' శ. ర.)

గీ. మృత్తికాగేహములు మంటి మెత్తడముల,
దృఢము లగుగతి పార్థివ దేహచయము, పార్థి
వములైన గోధూమ ఫలయవాఖ్య, పోష్య
మాణంబులై దార్ఢ్యమునఁ జెలంగు.
వి. పు. 3. 362.

మెత్తడి. వి. (త. మెత్తంపారై.) ఒకజాతి చిన్న చేఁప (శ. ర., బ్రౌ.).

మెత్తన. వి. (√మెత్త. త. మెత్తణవు.) మృదుత్వము, మెత్తఁదనము.

చం మును దనకీమ చేసికొని ముల్లిడి గుద్దట వెండి
చేని మె,త్తనకయి వేరు వెల్లఁకియుఁ ద్రవ్వెడు
కర్షకునట్లు ... ఆము 4. 219.

విశే. మృదువు

చం. . గొంతి ముద్దునే,యుకొడుకు మేను లేఁత
దనయుల్లము మెత్తన యిట్టియాఁతఁ డె
ట్లొకో యొరు నాశ్రయించు ...
భాం విరా. 1. 98.

కం. ఒత్తికొనుమ రానీఁ జన, దెత్తివరోగముల
రిఫల నింద్రియముల నుత్పత్తి సమయములఁ
జెలుపక, మెత్తనగా రాదురాదు మీఁదఁ బయిఁ
కన్ భాగ. 10. పూ 167

క్రి. విశే. ద్ర మెల్లగా, ఒయ్యన

కం ఆమూర్తి యట్టితేజం, బామహిమ నిజాంతరంగ
మద్భుతభీతి, వ్యామోహితంబు సేయం,గా
మెత్తనఁ గొంతసేపు కనుఁగొని యలుకన్.
హరి. పూ. 5. 146. 4. 217.

కం. అత్తఱి గంధర్వవిభుం, డత్తామర సాక్షివదన
మక్కునఁ గృపతో, నొత్తి మొగ మెత్తి.

యత్రులు, మెత్తనఁ గొనగోరఁ బాఱమీటుచుఁ బలికెన్. మనుచ. 3. 137.

(దీనియామ్రేడితరూపము మెత్తమెత్తన.)

గీ. మెత్తమెత్తన నఱచేత నొత్తుకొనుచు ... హర. 2. 95

గీ. తెర రుడిపి వ్రీడజాడ్యంబు వదలఁ జేసి, కాంత నొగి మెత్తమెత్తనఁ గౌఁగిలించె .. ప్రభా. 5. 44

వ. అప్పురిటిపట్టి నల్లనల్లన పట్టుకొని పోయి మాలినీనది సైకతంబున నేకతంబునఁ బద్మపత్రంబులు పొత్తులుగా నమర్చి మెత్తమెత్తన నునిచి దివంబున కరిగె. పి. శకుం. 2. 146.

మెత్తినగోడ. వి. (మెత్తిన + గోడ.) లోపల నెముక లుంచిపెట్టినగోడ (శ. ర.)

మెత్తు. స. క్రి. (క. త. మెత్తు. మ. మెత్తుగ) దట్టముగఁ బూయు, లేపనము చేయు.

సీ. బండికందెన చాయపైసి మాలిన మేన మెదడు గందపురొంపి మెత్తినాఁడు ... మనుచ. 4. 78.

సీ కరముల మెత్తిన కర్పూరరేణువుల్ కస్తూరికాగురుకణము లయ్యె .. విక్ర 1 139.

సీ నెత్తిఁ దంగేడాకు మెత్తి రేచకి నిమ్మపంటి పుల్సున నూటి పట్టు పెట్టి . కాల. 3 110.

(ఇటఁ గట్టి యని భావము)

ఉ చారుపటీరపంకమునఁ జాలఁగఁ బన్నీరు పోసి మంచికస్తూరిని మేళవించి తమ చొక్కపు మేనుల మెత్తుకొన్న నొ,య్యారపుబాగు మించెఁ గుసుమాయుధుఁ డుగ్ర సువర్ణకారుఁడై, మీఱెడువన్నెకై పటిక మెత్తిన హేమశలాకలో యనన్ చిత్ర. భా 3 18.

వి 1 పూఁత, మన్ను లోనగువానితో దట్టముగాఁ బూసినపూఁత

సీ. మూసి ముల్లడఁచి గుమ్ములకొల్చు పైమెత్తులూడ్వఁడు పస్తైన మండుఁ గాని ... పాండు. 4. 149.

సీ తండుల మాషముద్గముల గాదెల నించి మీఁద విళ్ల లమర్చి మెత్తువెట్టు .. శుక. 3 348.

2 ప్రాపు, ఆశ్రయము

గీ. ఎడమచేతను బాతాళ మణఁగఁ బట్టి, మీఁద దక్షిణహస్తంబు మెత్తుఁ జేసి, ధరణి యుబ్బూఁత లూఁచె నాదైత్యవిభుఁడు, కల్ప విసరంబువేళ దిగ్గజమువోలె. శేష 4. 95,

జ మెత్తడము, మెత్తినగోడ. మెత్తుకొను.

మెత్తుకొను. స. క్రి (మెత్తు + కొను, స్వార్థమున.) దట్టముగాఁ బూసికొను

ఉ చంట విషంబు మెత్తుకొని చంపుదు నర్భకు నంచు వచ్చి ము, వ్వంటులనాఁడు, పూతన యవారణ నెత్తికొనంగఁ జన్నుఁబా,ల్గొంటయుఁ బ్రాణముల్ దిగిచికోలును ... హరి 4. ఉ. 233. చిత్రభా. 3. 21.

మెదడు. వి (సం మేదః, క. మెదడు) మస్తిష్కము, తలయందుండుక్రొవ్వు.

గీ .. ప్రథనభూమి, మెదడుప్రోవులమయమయ్యె మిక్కుటముగ ... హరి. ఉ 10 55.

చం కఱచినపీనుఁగు న్వేడఁదకప్పెరయు న్మొలఁ బచ్చితోలులున్, బుఱియలపేరులున్ మెదడుపూఁతకు ఝుమ్మని మూఁగునీఁగలున్ ... ఉ హరి. 2 126.

సీ మస్తిష్కనామంబు మను మెదడం చవ ... ఆం భా 2. 133.

సీ. ఎలనీటిబొండలంబులువోలె మెదడెల్ల జుఱ్ఱి వైచిన డొల్లుపుఱ్ఱెగములు ... అము. 6 17, భార. భీష్మ 2. 71.

జ. మెదడువట్టు.

మెదడువట్టు. అ. క్రి. (మెదడు + పట్టు) క్రొవ్వుపట్టు, మస్తిష్కపూరితమగు.

ఉ తొట్టినరోషవిస్ఫురణతో ధరణిం గల పక్కణ

స్థలుల్, బట్టబయల్గా మెదడు వట్టినపాండు
కపాలఖండముల్, గట్టిన వెండి నారములకై
వసి నటట ఖురాంచలంబులన్, మట్టి నిషాద
మస్తములు మాఁ మణీరమణుండు కల్కియై .
వరాహ. 8 75

మెదపు. స. క్రి (√ మెదలు.) కదల్చు, చలింపఁ
జేయు.

సీ. ఎవ డింది మది మొంది గడ నంది రొదఁ జెంది
జొడనంది పెదపంది మెదపు నొక్కఁడు
చంద్రా 2 58

వ్యవ. వాఁడు సభలో నోరు మెదపలేఁడు

మెదలాడు అ. క్రి (మెదలు + ఆడు. స్వార్థమున.) మెదలు, సంచరించు.

సీ. చెలఁగె దిక్తటులఁ గోయిలరావముల సౌరు
మెదలాడె గండుతుమ్మెదల బారు ..
కృష్ణ. 4 42.

మెదలించు. స క్రి (√ మెదలు.) కదల్చు, మెదలఁజేయు.

కం. వదనము విదుర్చుకొను చది తుదినాలుక
యెత్తుచేతఁ దూపొడుచు క్రియన్, కదలించు
తొడ లొరగన్, మెదలించున్ దగ్గు మ్రొగ్గు
మేదినిఁ బొరలున్ .. ద్వా. 1. 271.

చం. .. అతిసాధు మునీంద్రుఁడువోలె వేత్రముల్,
తెలవక జాకివోరు మెదలింపక జైనుక వట్టి
నంచు .. భాగ. 9. 207

చం. నగవులకుం బ్రసాదవచనం బొక టాడఁడు
మ్రోల నిల్చినన్, మొగ మటుపెట్టుఁ గేల్మొ
గిచి మ్రొక్కినఁ జే మెదలింపఁడు ...
వేం. పంచ. 1. 434

మెదలిక. వి. (√ మెదలు.) మెదలుట.
(శ. ర.)

మెదలు. అ. క్రి. 1. కొంచెము కదలు, కదలు.

ఆ. ఎత్తికొని చనఁగ ని మ్మగునట్లుగా, మెదలు
చున్న వ్రయ్య లదిమి రెంటి ...
భార. సభా. 1. 147.

సీ. తలల పెందఱచులో మిలమిల మెదలెడుకర
పదంబుల నవఖండములును ...
భార. ద్రో. 1. 386.

గీ. మీనశృంగంబునను నావ మెదలకుండ
గట్టిగాఁ గట్టవైచి యుత్కంఠ మెఱయ ...
దశా. 1. 208.

ఉ. గాడ్పుదా, నీఁ దన వచ్చునే మెదలనీ
దనలాకృతి వేఁడి సూపుచున్ ..
సారంగ. 2. 125.

2. సంచరించు, తిరుగు.

చం. ఇవి కడుఘోర మైనవన మిక్కడ నక్కడఁ
దాపసోత్తముల్ . మెదలరు దుష్టరాక్షస సమీ
పము గావున .... భా రా. అర. 1. 40.

మ. అదె నక్తంచరు లిందు నందును మహోగ్రా
కారులై క్రందుగా, మెదలం జొచ్చిరి ..
భార అర. 7. 254.

సీ సంచారమా చెంత నించుకంతయు లేమిఁ
జెదలుఁ బ్రువ్వులు నేల మెదలఁ దొడఁగె ...
వాల్మీ 3 140.

3. వీచు.

రగడ. మెదలె మలయాచలసమీరములు సొర
ములు . రాఘవ. 2 6.

4. వర్తించు, ఉండు.

చం అదియును గాక పూర్వకృత మైనయఘం
బులు వ్యాధిరూప మై. పొతివినఁ దాను
గై కొనక పోవునె చచ్చినఁ గర్మశేష మై,
వదలక క్రమ్మఱం దగిలి వచ్చుట సిద్ధము
పాపయుక్తిమై, మెదలినఁ గీడు తప్పుఁ దుదిమే
లొదవున్ విను నిక్కమింతయున్.
భోజరా. 1. 106.

ద్వి. మసలి పల్లెలఁ జొచ్చి మనుజులఁ బట్టి,
మెసఁగఁ జొచ్చిన నిండ్ల మెదలంగ వెఱచి,
వెసఁ గాపురంబులు విడిచి వచ్చితిమి ...
ద్వి. హరిశ్చ. పూ. 522 పం

జ. మెదవు, మెదలాడు, మెదలించు, మెదలిక, మెదలుచు

మెదలుచే(ల్చు) స క్రి. (√ మెదలు) మెదలించు, కదలుచు

కం . వాయుతనూజుం, బిడికిటఁ బొడిచిన గ్రుద్దులు, మిడుకఁ గెడసి కాలు చెయ్యి మెదలుపకున్నన్ . జై భా 8 26

ఉ వీరలు గంగలోఁ బులినవేదులమీఁద బ్బసీ నివిష్టులై, నోరు వృథా మెదల్చుచుఁ గనుంగవ మోడ్పడ నక్షమాలికల్, సారెకుఁ ద్రిప్పుచున్ ప్రబోధ 2 8

మెది(యి)ంచే = మెదుచే స క్రి (√ మెదుగు) మేదించు, కలియఁగలపు

సీ విరిదేవెలోనఁ గప్పురము వోసి మెదించి తడయ బొక్కుమ్మడిఁ ద్రావుదావ . రసిక. 4 85.

గీ కూర్మి జిల్లేడుదూదిని గోళఫలరసమునను మెదిగించి వత్తిగాఁ జక్కఁ జేసి, కుసుమనూనెను గిసంబు బోసఁగఁ బెట్టి, చూపలోనాదు రెటువంటి సుదతులైన హంస 5 130.

సీ మేనఁ బొక్కులు వొక్క మెదియించి సున్నంబు మెత్తఁ జెల్లునె మీకు మెలఁతలార ... సీలా. 3. 34.

మెదుక = మెతుక విశే (సం. మృదుః, త మెదు) మందుఁడు

సీ మెచ్చ మన్నించెనా మెదుకపాలసుఁడైన దొంతనంబున నిల్చి పరిభవించు పాండు. 1 74, 5. 63

వి. తలవెంట్రుకలయందుఁ జెమట మున్నగువానిచే నేర్పడుముట్టికి, పింక ..

సీ. పాలు పేది మెదుకకంపును నీనుసిగయును బల్లి మీసములును బిల్లికనులు ... హరిశ్చ. 4. 103

ద్వి. మెదుక పట్టినతల మెడ గండమాల, నుదుటి మీఁదటి నుడి ముడిగొన్న బొమలు .. ద్వి హరిశ్చ ఉ. 1081 పం.

జ. మెదుకగొను.

మెదుకగొను. అ క్రి. (మెదుక + కొను) చెమట మున్నగువానిచే జిడ్డుకట్టు.

వ ... ముడుక వెన్నలంటికొనుట మెదుకగొని మొదుకనయి పిడిచినం బోల పలచుచుండు తలలును. హరి పూ 5 142.

మెదుకు వి మెతుకు (వా శ ర)

మెదుగు. అ క్రి 1 నలఁగు

గీ కాంచి యీ నాని యగుఁ దురంగములు నీరు. ద్రావునది గాక యుత్న నుదయ్యత్తురప్ర. కాండముద్రిలచేత సంకలిత మగుచు, మృదురజో రాజి మెదుగ నేరదు పథంబు జై భా 2. 8.

కం ఇది మార్గ మిందుఁ జన నున్నది వలుందట నర్ధయోజనంబునఁ జాలన్, మెదిగిన తెరువం దరుగుము, మది మొదవ నిరంతరాయముగ శీఘ్రమునన్ .... శ్రీరం 3. 518.

2. ధాన్యము పొట్టుపోవునట్లు నలఁగు.

(వ్యవ) వడ్లు బాగుగ దంచినఁ గాని మెదుగవు.

3 బలహీనుఁడగు

కం పచ్చినయమ్మున్ గని నూఁబక, పుచ్చినఁ గోపించుఁ గాని .. పోవిడువఁడు దా,నిచ్చెద ననినను గన్యలు, మెచ్చరు వార్ధకముచేత మెదిగిన వానిన్. వి. పు 5. 137.

జ మెదించు, మెదుగుడు, మెదుచు, మెదుపు

మెదుగుడు వి (√ మెదుగు) మెత్తనిగుడ్డ ('పాఁతగుడ్డ' అని శ. ర.)

సీ జలకమార్చు నఖంపచస్వచ్ఛజలములఁ దడియొత్తుఁ గడు మెదుగుడులఁ బోదివి .. పాండు. 2. 19.

మెదుచే. స. క్రి. (మెదుగు) 1. నలఁగఁ

గొట్టు.

ద్వి కాకేని సప్తసాగరములు గలఁచి, మేదినీ
ధరముల మెదిచి నుగ్గాడి, యూరసంబున దిగ్గ
జేంద్రకుంభములు దాకించి మేదినీతనయ
నాడెతు
రం రా. అర 169 పు. 17 పం.

2 మేదించు, మర్దించు

సీ తేటి ముట్టిచిపువ్వుఁదేసియఁబుప్పొడి మెదిచి
పాదంబుల మెత్తి మెత్తి. విక్ర 4 162.

గీ. ... అడవిపసవులు మెదిచి పై నలఁదుతలిసి,
కన్నియలపిండు లెంతయుఁ గలుగుదాని ...
యయా 2. 48.

సీ. మదను మైపూఁతకు మెదిచినకస్తూరితో నొవ్వు
కప్పంపుసాన యనఁగ ... పరమ. 3. 281.

3. కాటుక మొదలగువాని నొకచేతివ్రేలిపైనుంచి వేఱొకవ్రేలితో రాచు ...

గీ చీరి నేతితోఁ గాటుక చిక్కమెదిచి ...
శు. సం. 8. 99.

మెదుపు. స క్రి (√ మెదుగు.) 1. నలఁగఁ గొట్టు.

కం. వేగ నరేంద్రుఁడు రాకే, కాగా యిటు
చనఁగ వాఁడిపలుమొనసోఁకన్, భోగంబుల
నిను మెదుపదె, భోగిని చైనపుడు చేరఁ
బోరాదనుమీ సారంగ. 2. 27.

2. మేదించు, మర్దించు, కలయఁగలుపు.

గీ. ... నీరజాప్తు, సానఁబట్టినరాపొడి చల్లి
మెదిపి ... మనుచ. 2. 36.

గీ. ... రాలినట్టి, పొడుము నూతనఘటముతో
నిడి ప్రభాత, సమయమునఁ బ్రత్యహంబు
నాశ్యమున మెదిపి, వేసరక చిన్నమెత్తు సేవిం
చునరుని, నాలుకను గాపురంబుండు నలువ
చెలువ. అప్ప 2. 431.

మెదువు. విశే. (సం. మృదుః, త. మెదు.) మెత్తనిది.

వ .. ఇసుకమెదువు నెలవులం బన్నినపనపు
టాకుంజప్పరంబులలోనం గుప్పవించిన కప్పు
రంబుతోడి కురువేరు పరిమళంబులును ...
పాండు. 4. 16.

2. మందము (శ. ర.).

మెనుపు. స. క్రి. (కవ్వముతో) ఎనుచు, కలియఁజేయు (శ. ర.).

మెప్పించు = మెచ్చించు స క్రి. (√ మెచ్చు¹)
1. మెచ్చునట్లుచేయు, శ్లాఘింపఁజేయు.

గీ. ... పంత మలరంగ నిన్ను మెప్పింతుఁగాన ..
పారి. 1. 131.

సీ మఱియు రసమంజరీముఖ్యమధురకావ్యరచన
మెప్పించికొంటి గీర్వాణభాషను ...
ఆము. 1. 13

గీ. ... అగజ నీవు, నింత మెప్పించుకొంటి నీ
కెవ్వరీడు ... ప్రభా. 1. 132.

2. రంజించు, సంతోషపెట్టు.

సీ. ఏరాజునకుఁ జెల్లు నింద్రుని మెప్పించి నవరత్న
సింహాసనంబు వడయ, .. విక్ర. 4 44.

సీ. ... భ్రమరికావళుల వర్తనగతులను, ...

గీ. నాడి మెప్పించు నెట్టిచోద్యంబొ తరుణి, ...
కాశీ. 6 169.

మెప్పు¹. అ. క్రి. ఎగురు, దుముకు,

సీ. ఒకపరి యానంద ముప్పొంగఁ జెలరేఁగి
మెప్పుచు వెన్నెలకుప్ప లాడు . .
ఇందు. 2 148.

మెప్పు² వి. (√ మెచ్చు¹) 1. శ్లాఘ, పొగడ్త

కం. తలఁకక మెలఁగెడిమెకములఁ, నలుఁగుల
పాల్సేసి మృగయు తొనని పొంగఁగన్, బులుఁ
గుల వేఁటలు గని మెప్పులు గులుకఁగ
మరలుఁ డనుచు బోయలు దెలుపన్ ..
ఉ రా. 7. 93.

2. సంతోషము.

ఉ అచ్చటి రత్నమందిరము లాస్మకు మెప్పొనఁ

గూర్చునే కదా .. ఉ రా 2. 251.

3 వరము

సీ. నీ వొసంగెద నన్న నెఱమెప్పు లిప్పుడు మఱచినాఁడవు లోన నెఱుక మాలి .. అచ్చ. రా అయో. 31.

విశే. శ్లాఘాపాత్రము, మెచ్చఁదగినది.

ఉ. ... ఆ యొయ్యప్పులకుప్ప మెప్పుగుకులోదయ వైభవలీల ంజిలన్ . ఇందు. 5. 98.

మెయి¹ = మయి¹, మై¹. వి. (క త మెయ్)

1. దేహము, ఒడలు.

గీ మేను నెమ్మేను మై మయి మే మెయి యొడ, లన శరీరంబు దగు .. ఆం. భా. 2. 134.

సీ. అతఁడు పండ్రెండు వాలమ్ము లాబీభత్సు మెయిఁ గ్రుచ్చి ... భారం. శల్య 1. 122.

కం. కాంచనపాంచాలికవలె, మించిన యశ్కాంచ నాంగి మెయిజిగి పలు వ్యాపించం గాంచిన తరువులు, కాంచనతరువుల తెఱఁగుఁ గైకొన నదటన్ ... ఉ రా 2 125.

సీ ఘనసారకాశ్మీర గంధసారోదార మృగమద పంకంబు మెయిఁ దనర్ప . విక్ర 1. 6.

2. పార్శ్వము, ప్రక్క

వ. . . నిస్త్రరాత్రదినంబుగాఁ దనంగు సైన్యద్వితయంబు మంచరముఖతాంబుధిచంద్ర బగుట కుంగి యుచ్చిపోయెడు శరంబులు సిరు మెయిప గెలిచిన కుంతతురకాదులును ... భార భీష్మ. 1. 267.

ఉ .. శిష్యులం క్తి యమ్యాగ్రణులల నిర్మలయుల యందుఁ దనుం గొలువన్ మహోన్నతిన్ ... విక్ర 6. 5

3 వెంబడ

కం ఏకసమయక్షేత్రము, నేకౌషధిరసమయంబయి నయట్ల సుమీ, యేకవిధ మైనబుద్ధియ, నేకము లగుకర్మములఁ మెయిం బోకన్నృపా .. భార. శాం. 4. 195.

శ్లో. యథా హ్యేకరసా భూమిరోషధ్యర్థాను సారిణీ, తథా కర్మగతా బుద్ధిరంతరాత్మాను దర్శినీ .. సం. భార. శాం 204. 17.

గీ. మేఁతకై పోవుకదుపుల మెయి వడిన కళింద కన్యాతటంబుల నిందునందు, నాడుచును పాడుచును వల్లవాన్వితముగ, నరిగె బలదేవుఁడును తోన యరుగుదేర .. హరి పూ 7 8.

4. విధము, రీతి

కం. మనలోన నెవ్వఁ డెమ్మెయి, వనివెంటను విరటు మనము పడయుదము . . భార. విరా 1, 65.

సీ. హిమరుచి కీమెయి యెందుండి వచ్చె నితాంత సుధాపూర్ణకాంతి దనర ... కు సం 5. 600.

గీ తండ్రిపిమ్మట నిది యేమితగిన భంగిఁ, బంచుకొన నేర కిమ్మెయిఁ బ్రతిదినంబుఁ, బోరుచున్నారము ... విక్ర 2 8, నైష 1 45.

జ. మెయికొను, మెయికోలు, మెయితాలుపు, మెయిపాలు, మెయిమఱపు, మెయిమఱువు, మెయివడి, మెయివెట్టు, మెయిసిరి

మెయి² = మయి² మై², ప్ర. ప్రు. 1 కొన్ని యెడలఁ దృతీయావిభక్తియందు వచ్చును

చం. . . సంజయుం, డనిచె మహారణంబు పంపాటి మెయిన్ సకలంబుఁ జెప్పఁగన్ భారం. భీష్మ. 1. 7.

ఉ. ఏల దురంత వేదన మెయిన్ బొరలాడెదు తాల్మి దక్కి మే,లే లలితాంగి .. మనుచ 3. 64.

ద్వి. మేఘవాహనుఁ డొంటిమెయిఁ సూడఁ జూచి, మేఘనాదుఁడు మాయ మిగులఁ గావించె ... రం రా ఉ 79 పా 7 పం. కు సం. 4. 441.

2. కొన్ని యెడల సప్తమీవిభక్తియందు వచ్చును.

చం. ... అప్పని మెయి నగ్నిచేత నగుఁబాటగు నన్నెలతో భవద్దయా, వనవిధి నాశ్రయించు

ఓకు వచ్చితి . భా॰ అను 1. 251

మెయి³ వి (సం. మహీ) భూమి.

క॰ ఆ యమునాద్వీపమున న, వేయుండు కృష్ణుడు పుట్టె మెయిఁ గృష్ణ ద్వైపాయనుఁ డనఁ బఱఁగ . భా॰ ఆది 3. 45

చం వి రైలులుఁ గౌరవులును, భాండులును గౌరవులను పాండవులు ననన్, విను లయి పరగి రది నయ, వాఁగ భవదీయవంశపరిపాటి మెయిన్ భా॰ ఆది. 4 118.

గీ నరుఁడు నారాయణుండు ననంగఁ బరగు, నిత్యపురుషులు నీవును నేను జుమ్ము, భువనహిత మాచరింపఁగాఁ జూచి వేడ్క, వచ్చి యిమ్మెయిఁ బుట్టినవార మనఘ

భా॰ శాం 6. 419.

మెయికొను = మయికొను, మైకొను స. క్రి. (మెయి¹ + కొను) 1 కలుగు. పుట్టు

గీ. మెఱయుచెయ్యుల రాగంబు మెయికొనంగ, నెడఁద సొగయించుమాటల నెలమి మిగుల, నిన్ను ననురక్తిఁ గొలుచు నన్నెలఁత లుండ. నీరసాకార సైరంధ్రిఁ గోరఁదగునె

భా॰ విరా 2 64

కం సోలినచిత్తము వనలో, మేలుకనం దోన తెలివి మెయికొనునట్లు, న్మీలితనయనసరోరుహుఁ, డై లక్ష్మణుఁ జూచి దుఃఖితాత్ముం డగుచున్.

భా రా యు 592.

సీ ముంగేల వంచినమొగ మెగయించుచో మెయికొను నేత్రనిమీలనంబు .. కవిక. 3. 212.

2 సమ్మతించు, కష్టపడు

కం అరయ విస్మృతస్వర్గ, ద్వారము రాజులకు నాహవం బందుమహో, దారులు దొల్లియు నరిగిరి, మీరీమార్గమున నడవ మెయికొను టొప్పున్. భా॰. భీష్మ 1. 98.

వ . అయ్యుమామహేశ్వరుల తపోభంగంబు సేయు మనిన దానికి మెయికొని వచ్చితి . .

కు సం 4 416.

కం .. నే నొక. వనితారత్నంబుఁ జూచి వలచితిఁ దనుఁ బట్టిన బ్రహ్మరాక్షసుని కస,మున మెయికొన దదియు సంగమున కెబ్భంగిన్

దశకు. 11. 50.

3. పూను, ఉద్యమించు

కం. నానాపికభూతమయము, మే నగిచరాచలము మనము మెయికొని నిక్కం, బేవరునకుఁ జెల్లి నం, గా వగు సత్యంబు నదుపు క్రమ మట్లుండెన్ భా॰ విరా॰ 1. 193.

సీ. జగము లన్నియు నొక్కమొగి సమయింపంగ మెయికొని గమకించు మృత్యువొక్కొ ...

భా. రా యు. 1467.

సీ. మెట్లకుఁ దగమిక్క మెయికొంట యాయింతి కుచములప్రతిఁ జూపఁగోరు టెల్ల ...

కవిక. [illegible]. 49.

4. లభించు.

కం. అది బెట్టిదంపువెరవున, మృదుభూతోపాయమునను మెయికొనదప్రభుం, బొదువ వలయు నాజ్ఞాసంపద గలసాళతముతోడఁ బతి యవహితుఁడై ... భా॰. శాం. 3. 170.

5. ఇష్టమగు, రుచించు.

కం. కాలము సేరినరోగికి, మే లగుఔషధము లెందు మెయికొనునె మదిన్, జేల చెడ నున్నతఱి వినఁ, జోలునె దగుబుద్ధు లల్పబుద్ధుల కెందున్. భా. రా. అర, 2 13.

స. క్రి 1. అంగీకరించు, ఒప్పుకొను.

కం. తగ విదురుఁ బంచి యాతని, మగుడఁగఁ బిలిపించె నాయమయుఁ దనయునకున్. వగయును గూర్మియు వెంపును, మిగిలినవచనముల సంధి మెయికొనఁజెప్పెన్ భా॰ ఉద్యో 4 82.

గీ. ఇట్టివానిఁగ నన్ను మీ రెఱిఁగి యిచటి, కింద ఱును వచ్చి యక్కటా యిట్టు లడుగ, మీకుఁ బ్రియ మైనకార్యంబు మెయికొనంగఁ, గనుట కంటెను సుకృతంబు గలదె నాకు

భా॰. భీష్మ. 3. 502.

2. పొందు.

కం. వేఱుగఁ గనినం బ్రకృతికిఁ, జూఱవిడిచినట్ల తనదుసుజ్ఞానము నహంకారము విడిచి తన కంటెను, మీఱ నొకటి లేమిగాన్పు మెయికొనఁ వలయున్. భార. అను. 4 202

('అంగీకరించు' అని శ. ర.)

మెయికోలు = మయికోలు, మేకోలు, మైకోలు వి. (√ మెయికొను)

(పూనిక, ఉద్యమము.)

కం. తమతమదేశంబులకై, మిముఁ గొని పాండవుల గెలుచు మెయికోలున భూ, రమణులు గొందఱు వచ్చిరి. భార. భీష్మ 1. 31

మెయితాలుపు. వి (మెయి^{1} + తాలుపు) శరీరధారి, ప్రాణి.

రగడ. తవిలి యొన్నఁడు నేని నిమ్మెయితాలుపులకును గీడు సేయక ...
అచ్చ రా. యు. 64

మెయిపాలు. వి. బ (మెయి^{1} + పాలు) సమభాగము.

(బ. మెయిపాలులు, మెయిపాళ్లు.)

కం. పెక్కండ్రు పూఁటవారలు, తక్కొని మెయి పాళ్ల వరువఁ దగు నొకచాయం, జెక్కండ్రు పూఁటయగుచో, నొక్కనిచే నైన నర్థ మొడయండు గొనున్ విజ్ఞా. 3. 66

శ్లో. బహవః స్యుర్యది స్వాంశైర్దద్యుః ప్రతిభువో ధనమ్, ఏకచ్ఛాయాశ్రితే ష్వేషు ధనికస్య యథారుచి. సం. విజ్ఞా. వ్య. (శ. ర.).

గీ. పెండ్లిచేసిన నిలుచెడి పేద లైన, కూఁతురకుఁ దల్లిధనమైనఁ గొనుట యుచిత, మందఱును నొక్కభంగివా రగుదు రేనిఁ, దారు మెయిపాలు గొనుటయ ధర్మ మెందు ... విజ్ఞా 3 127.

మెయిమఱపు = మయిమఱపు, మైమఱపు వి. (మెయి^{1} + మఱపు) పారవశ్యము, ఒడలెఱుంగమి (శ. ర.).

మెయిమఱువు = మయిమఱువు, మేమఱుగు, మైమఱువు. వి (మెయి^{1} + మఱువు) కవచము. (శ ర).

మెయిమెయి. మయిమయి, మైమై. క్రి. విశే. (దు.
1 అనాయాసముగా.

ఆ. మెయిమెయిం బెనఁగి మెప్పించి ముక్కంటిచే వరంబు గొని విశిష్టదివ్య, కర్మదీప్తుఁ డైన గాండీవి నోడఁ డాఁకెఁ, జెనయఁ జాలకునికి సెప్ప నేల. భార. ద్రో. 1. 45

గీ మతరహస్యంబు చెప్పక మగుపచంద, మెల్ల నేర్పడ మెయిమెయి నెఱిఁగి రమ్మ...
దశకు. 6. 167.

2. నిరుపద్రవముగా

కం. ఏ నపుడు ధర్మపాశా, దీనుఁడ నై కోపమునకు దీ కొనరింపం,గా నేరకున్న మెయి మెయిఁ, బో నయ్యెంగాక యింకఁ బోమ్మా యిచటన్ ... భార విరా. 5. 91.

కం నాకన్నుల యెదురం బడి, యేక్రియ మెయి మెయిన బ్రదికి యేఁగెదు నింకన్ ...
భా. రా. యు. 1558.

వ అమ్మొనసలి .. యక్కుమారు నుక్కుఁదండ సంబులువోలెఁ దనరెండుకోఱలం బిట్టూఁది కఱపక మెయిమెయిం గబళించి కనుగంద కుండ జలాధిదేవతాసమీపంబునకుం దెచ్చుటయు .. కాశీ. 4 68.

మెయివడి = మయివడి, మైవడి వి. (√మెయి^{1}) 1. సమ్మతి, ఒప్పుదల.

గీ పలుకు తేర్పడ విని మెత్తబడినయట్లు, సుభగ మెయివడి చూపుగాఁ జూచి తనదు, హృదయ మెఱిఁగించుతెఱఁగున నిట్టు లనియె ...
భార. విరా. 2. 259.

2. విధము.

సీ. భావించి నీముద్దుఁబలుకుల మెయివడి బలపడఁ గఱచు రాచిలుక లివియు ...
కు సం 6 687.

ఆ కయ్యమునకు వలదు కాల్ద్రివ్వ నధిప సా,
మమున భేదమునను మార్తు మనము, మెత్తఁ
జేసి చెఱుచు మెయివడిఁ దప్పించు,కొనుతెఱం
గెఱింగికొనుట మేలు ..
భార. శాం. 2. 282.

3 సౌమ్యత

మ. ... ధర్మనందనుం డతనియుద్ధతికిం బుయి
లోఁడి మెయివడి గలనడవడిం బ్రవర్తిల్లు
చుండియు జూదంబువెంట మోసపోయి తొడరి
చిక్కనం బడియె ... భార. ఉద్యో. 1. 22.

మెయివెట్టు. అ. క్రి. (మెయి¹+పెట్టు) మేను పెంచు, పుష్టిఁజెందు.

గీ. హర్షమందస్మితముతోడ నమ్మురారి, యపుడ
హయముల మెయివెట్టునట్లు సేసి, తఱిమి
నీళులఁ ద్రావించి తడవి మగుడఁ, దెచ్చె ..
భార. ద్రో. 3. 163.

మెయిసిరి. వి. (మెయి¹ + సిరి) నాట్యగతి భేదము.

కం. లయకొప్పు దృష్టియును వళి,నయ ముదుటు
దురమ్ము మోడి నయ మున్నతిరే, కయును
బ్రమాణము హారువున్, మెయిసిరి యపఘంకము
మురువు మెలఁకువ యమరున్. ప్రబంధ. [illegible]

మె(యిదు)ద్దు. అ. క్రి. పటవళమగు.

శా. సారాచారవిచారదక్షులు . అట్టి నిన్ను
నెనయన్ భావించి దుర్వాసన, సారాం
భోనిధి నీఁది మెద్దు నుమహాసౌఖ్యాత్ములై
మర్త్యులా, ధారాధేయవిముక్తి యుక్తు లగు
దుర్ దారిద్ర్యవిద్రావణా ..
కు. సం. 10. 46

మెర. వి. 1. సంశయము.

చం. వెఱ మెర లేనియట్టి ఒలువీరుఁడు కృష్ణ
కుమారుఁడొక్కచేఁ, జఱచి ...
భాగ. 10. పూ. 662.

2. విధము.

కం. రోమలతారాహు వదన, యామవతీనేతఁ
బొదువు దమచను కాఁగాఁ, గామాహితుఁ
డీకుండెడు, నామెర వెలఁదికిని ద్రివళు లతి
శయ మయ్యెన్ ... ప్రబంధ. 295

మెరక. విశే. మెట్ట. (వి. మెట్టనేల. శ. ర.)

గీ. మెట్ట మెరక యనంగను మెఱయుచుండు.
స్థలికి సంజ్ఞలు ... ఆం. భా. 2. 5.

మెరకు స. క్రి. త్రిప్పు.

ద్వి. దండిదై యామ్యహస్తంబున గోరు, గొండి
వప్పటికంటికొల్కిలో నునిచి, యల్లనఁ గంటి
గ్రుడ్డనియక యుండ, మెల్లనఁబుట్టును మెరకి
పెకల్చి. పండితా. మహి. 251 ప్రా

మెరమెర¹. వి. 1. వ్యథ, దుఃఖము

సీ. ఆమ్మహాత్ముని హృదయమునకు మెర మెర
పుట్టింప నేటికిఁ బోయి కాంచి ...
భార. మౌ. 157.

కం. మురముర దివిజుల హృదయము, మెరమెం
యిదె యడఁగు ననుచు మెఱసెన్ హరి
యున్ ... భాగ. 10 ఉ. 161.

చం. మెర మెర యేల నీకు హరిమిత్ర సుతుండు
[illegible] మిత్రుఁ డుత్తమ, స్థిరమతిఁ బొల్చు నొక్క
[illegible]ఁడు ... [illegible]

2 సంశయము: సంభావన.

కం. అరివధము పాప మని మది, మెర మె[illegible] గలి
గను దగిన మెయిఁజేయుము భూ,పా ప్రాయ
శ్చిత్తము .. భార. శాం. 1. 2[illegible].
భార. అశ్వ. 4. 171.

3. భేదము.

కం. పురుషుఁడన వేఱొకండే, పురుషోత్తముఁ డైన
యేన పురుషోత్తమతా, స్ఫురణకుఁ బ షత్వం
బను, మెర మెర గల దదియకాదె మెయి
కొనుఁ గ్రియకున్. భార. భీష్మ. 1. 199

4. మాలిన్యము.

ద్వి. పరమ మాహేశ్వర పట్టభద్రుండు, మృడుని
భక్తులలోని మెర మెర వోవఁ, గడిగి నిర్మల

ములు గావించుకతన ...
ప్రభు. 2. 60 పు. 22. పం.

రి. క్రౌర్యము.

సీ. మీనాక్షిపై నింత మెరమెర సేతువే చెలి
మీనాంక రక్షింతుఁగాక ... తపతీ. 4. 26.

జ. మెరమెరపడు, మెరమెరపాటు, మెరమెర
లాడు.

మెరమెర². వి. తళతళ మనుకాంతి.

రగడ. మెరమెరని కొలనిదరి మీ లంచు లకు
ముకులు, మరగె నీకనుదోయి మాయింపు చక
చకలు ... మనుచ. 3. 84.

మెరమెరపడు. అ. క్రి. (మెరమెర¹ + పడు)
సంశయపడు.

వ. అని చిత్తమోహంబు దిరస్కరించుచు నిజాశ్ర
మంబునకు వచ్చి తనమనంబున మెరమెర
పడుచుండును ... వా. రా. 4. 110.

మెరమెరపాటు. వి. (√ మెరమెరపడు) సంశయ
పడుట, మెరమెరపడుట.

ద్వి. సరకుసేయుదునె యీ సామ్రాజ్యపదవి, మెర
మెరపా టేల మీకుఁ జిత్తముల ....
ద్వి. హరిశ్చ. పూ. 1515 పం.

మెరమెరలాడు. అ. క్రి. (మెరమెర¹) వ్యథ
నొందు, బాధపడు.

వ్యవ. ఎదుటివాని సంపద చూచిన మనస్సు మెర
మెరలాడును, కన్ను మెర మెరలాడు
చున్నది.

మెర్వు = మెర్గు, మెఱుఁగు, (చూ. మెర్వుడు
పుర్వు.)

జ. మెర్వుడుఁబుర్వు.

మెర్వు(ఱువు)డుఁబుర్వు. వి. (√ మెర్వు.)
మెఱుఁగుడుఁబురుగు, ఖద్యోతము.

సీ. కమలబాంధవునితోఁగదలు మెర్వుడుఁబుర్వు
దేవతాకుజముతోఁ దెల్లదుమ్మ ...

గీ. పాటిరానట్టిపగిది ... చెన్న. 5. 71.

మెఱచే = మెఱయు. అ క్రి. తళుక్కునఁ
ప్రకాశించు.

ఉ. ఘనతటిల్లతలయ క్రొమిమిరి దంష్ట్రలు మెఱ
వంగఁ బండులు గొఱికి పెలుచ ...
భార. ఆది. 6. 201.

గీ. పలకయును వాలునుం గొని యలఘుజవము,
మెఱయ నేలకు లంఘించి మెఱుఁగుమెఱచి,
నట్లు నని . భార. ద్రో. 4. 101.

గీ. చిలుకమావులు గట్టిన చిగురుతేరి, పసిఁడిబలు
మీనుపడగ యెద్దెసలమెఱవఁ, జెఱకు విల్లు
పూవమ్ము లేర్పఱ ధరించి, గట్టి బిగిసి యే
తెంచె నక్కడిమిమగఁడు .
హరి. ఉ. 6. 58.,భీమ. 6. 2. 9

జ. మెఱపు, మెఱపుఁదీఁగ.

మెఱపు. వి. (√మెఱచే. క. మెరవు.)
1. విద్యుత్తు, మించు.

సీ. మదచకోరమరాళమండలి చెలరేఁగఁ బఱచు
చేడియ లను మెఱపు లడఁగ ..
పారి. 2. 49.

సీ. ఒఱపునేఁ బోలుకారుమెఱపుచేవ నదల్చు కలి
కంఠి కంటిచూపులబెడంగు ...
పరమ. 3. 125.

2. ప్రకాశము, తళుకు.

సీ. జింకతాలుపరియు జింకతాలుపరియు మఱఁ
దియు ననుఁగునై మెఱపుఁ బూత.
అచ్చ. రా. బాల. 3.

ద్వి. నెఱవైన కవిత వర్ణింప నం దెసఁగు, మెఱ
పుల చందాన మెఱపులు వొదవె.
ఆ. మ. క. 2. 72 పు. 2 పం

మెఱపుఁదీఁగ వి. (మెఱపు+తీఁగ)తీఁగవలె నో
డైన మెఱపు (శ. ర.).

2. జ్యోతిష్మతీలత (శ. ర.).

మెఱ(ద)ము. అ. క్రి. 1. (నాఁటినశల్యాదికము)
ఇటునటు మెదలు.

వ. నెఱఁకులమెఱుఁగుటమ్ములు మెఱమిన తెఱంగున నతని చరిత్రస్మరణంబులు చిత్తోత్కంపంబు నొనరింప ... నృ.సిం. 5. 4.

సీ. మొనసి మేనులు చుఱుక్కని పొక్కఁగాఁ దూఁకి మెఱముచు విసరు తెమ్మెరకుఁదోడు. యయా. 5. 81.

చం. . ఝ్ఝాజను లాడెడిమూడ ఉమ్ములై యురువడిగుండెలో మెఱముచున్నవి సోదరులార యిట్యోడవ్ .. ఉ. రా. 6 211 , ఆము [illegible]. 40

2. చెలరేఁగు, విజృంభించు.

గీ. హరిహరబ్రహ్మగాఢ మానాపహారి, త్రిభువనసుర్విహారి పరీతకుండు, కమ్మవిలుకాఁడు మెఱమశృంగారవనము, లోనిగురివెందపొద క్రిందవాని మనిచి. విక్ర. 8. 57.

స. క్రి. 1. మెదల్చు, కదల్చు.

శా. కంఠోపాంతము దౌడలున్ మెఱముచుం గాలాగ్నిచందంబునన్, గుంఠీభూతుఁడుగాక. భాగ. 10. పూ. 449.

మ. గవిలో బెబ్బులి డాఁగి గ్రుడ్లు మెఱమంగాఁ గాంచి రా జేసె మనుచ. 4. 46.

2. ఇటునటుఁ ద్రిప్పు, (కత్తితోఁ బొడిచి, ఇటునటుఁ ద్రిప్పు.

సీ. శిఱిమెన సంధించి మెఱమినక్రియ, సప్తద్రుమకోటు లున్మూలితములు గాఁగ .. భోజరా 7. 44

ద్వి. మెఱుఁగుఁగైదువు గ్రుచ్చి మెఱమినట్లుండ, మలికి భూపాలుఁ డాయుగ్మలిఁ జూచి .. ద్వి. హరిశ్చ. ఉ. 2[illegible] పం.

వ. చక్రంబులఁ ద్రుంచుచు సబళంబుల నొంచుచు నురయల మెఱముచు శూలంబులఁ దుఱుముచు ... భాగ. 6. 370.

3. భేదించు.

కం. సురవీరుఁ డొక్కశరమునఁ, గంఘాలము గ్రుచ్చెఁ జక్కఁగా వాలమునన్, గరి దుస్సియపలఁ దురగం, బురగముక్రియఁ ద్రెళ్లి డొల్లనుఱము న్మెఱమెన్. అ. వి. 2. 84.

4. బాధించు.

గీ. మరునినాళీకసాయకోత్కరము కరము, ధరముఁ దరమిడి మెఱము చేయరిది సొరిది నుఱిది నవి మెట్లు తెగఁ గోయునుం నదీఘు, రంబుల జనింపవో శతారములు గావొ. వసు. 2. 114.

వి. 1. తలక్రిందుగా వేసెడుదుముకు, పిల్లమెఱము.

చం. పెఱుకుదు మింక లంక నని పేర్చి కపీంద్రులు దిక్కు లార్పులం, బఱియలు సేయుచున్ భ్రమరి పాఱుచుఁ గేరుచుఁ గ్రేళ్లు దాఁటుచున్, మెఱములువైచుచు న్నెగసి మేఘము లంటుచు .. భా. రా. య. 283.

సీ. కడలినీటను చెంటి కరడు పొర్లువిధాన కుఱుచగా ముంగలి మెఱము వైచి .. ప్రబంధ 109.

కం .. వనజాతునియెదుర మెఱము వైచిన భంగిన్ . జై. భా 3. 103.

2. గంతు.

* మెఱములు వైచుచు మింటికి నెగయుచు, [illegible]ప్పటుల్ చఱచుచుఁ గుప్పించుచు .. అచ్చ. రా. యు. [illegible]0.

రగడ. పాఱుమాలి నృపాలసుర వనపాలు [illegible]డు నుఱు [illegible] లు డాఁచెను, రాలుపూలబరాలు చెప మెరాలు తేజవరాలు వైచెను చంద్రా. 4. [illegible]34.

మెఱమెచ్చు. అ. క్రి. (మెచ్చు^{1} + మెచ్చు^{1}) మిక్కిలి మెచ్చు

సీ . పోయి వచ్చెద వని మెఱమెచ్చఁ బలికి. వేం. మా. 5. 149.

వి. 1. ఇచ్చకమునకైన పొగడ్త.

చం. మనమున మాటలం గ్రియల మన్నన లీనొక నాఁడు నెట్టి కామినులకు గారవంబు మెఱ మెచ్చులకై పచరింతుఁ గాని పాయని యనురక్తి నీయెడన వగ్గలమై కనుపట్టు నాకు .
పారి. 1. 118.

('మిక్కిలి మెచ్చు, అని శ. ర.)

2. మిక్కిలి మెచ్చు.

వ. [illegible]ద్వేషంబు చేయం [illegible] భావించి మెఱ మెచ్చుల కిట్లంటి ... శుక. 8. 72.

కం. నిరుపేదల రక్షించెడు, సరసుఁడు నెఱదాత గాక సంపన్నులఁ దా, భరియించువాఁడు దాతయె, మెఱమెచ్చులదాత యతఁడు మేదిని వేమా. వేమన. 2. 198.

విశే. ముఖప్రీతి కొఱకైనది.

కం. నయగారపుఁదమిఁ గపట, ప్రియముల మెఱమెచ్చుఁ బల్కరింతల మిథ్యా, చయములను జైపచారపు, నయమున మునిఁగూడి కొన్నినాళ్లు రమింపన్. విప్ర. 4. 13.

సీ. అగుణార్ణవుని యిల్లాలికి మెఱమెచ్చుఁగూర్మితో వండినకూర వెట్టు ... శుక. 2 557.

మెఱయించు. స. క్రి. (√ మెఱయు) ప్రకటించు, బయలుపఱచు.

కం. ఉఱుము మెఱిమినట్లు భరముం, దరితీపుమిటారి పలుకువారనయంబున్, మెఱయింప నేర్తు రిప్పుడు, నెఱమద్దెలకాండ్రు వాద్యనినదప్రౌఢిన్. చం. రా. 3 66.

సీ. [illegible] దొంగఁ దేల్గుట్టిన ట్టిని డాఁచి కొంచుఁ బోపక మెఱయించు నెట్లు ...
కళా. 2. 79.

గీ. [illegible]బరీంద్రునితోడి నెయ్యంబుఁ గోరి, తేని యూడిగ సేవకవృత్తిగాని, దొరతనంబులు మెఱయింప దొరక దింక, నీకు నెటువలెఁ దోఁచు నో నిర్జరేంద్ర. దశా. 2. 1'2.

మెఱయు అ. క్రి. 1. (మెఱపు) తళుక్కువఁ బ్రకాశించు, ప్రకాశించు.

సీ. పాలపంబు మెఱసి దిక్కులఁ గాంతి పూరించు క్రొక్కారు మెఱుఁగుల నుక్కడంచి.
భా. [illegible]. 2. 83.

కం. మెఱయంగ మొసురు గురియఁగ, నుఱుముం బురపీదులం బయోధరవేళం, దెఱపెల రమణుల యొద్దకు, నెఱపోఁడి [illegible] శమపున్ .. [illegible]. 3. 88.

గీ. వశిశచే వంత దాఁగణీల్లకు [illegible] మెఱసినరీతి భ్రమించుచుండి, పథిక దిక్కులఁ దానయై యనుపమాన, మానమున నిట్లు లనియె సమ్మోదిఁ గాంచి .... దశా. 6. 116.

సీ. కాంచనాంచలదివ్యకౌశేయచేలంబు మనకటీతటమునఁ గరము మెఱయ ... విక్ర. 1. 3.

2. ఒప్పు, శోభిల్లు.

ఆ. ఇందువంశవిభుఁ డుపేంద్రుఁ డింద్రప్రస్థపురము సొచ్చె నతివిభూతి మెఱసి ...
భార. ఆది. 8. 215.

సీ. సమరనృత్యోచిత చమరవాలంబును గతపాలయు భుజాగ్రమున మెఱయ ...
పారి. 1. 44.

చం. పఱపగునారికేళవనపంక్తులు మామిడితోపులుం గడున్, మెఱయుచు నాశ్రమకు న్నుదము మెచ్చను వచ్చెరువున్ ఘటించఁగన్ ...
కళా. 2. 1[illegible]. ఆ. రా. 3. 33.

3. ప్రకటితమగు, వెల్లడియగు.

గీ. [illegible] చక్రాంక దీప్రసయమునఁ మెఱయ .
హార. 2. 119.

సీ. ప్రవాసక[illegible] [illegible]కం బుల యంగు రూఢి మెఱయ .. [illegible] 1. 20.

4. [illegible], చెలరేఁగు.

కం. ముంమును [illegible] మెఱ[illegible] [illegible]యుననే.
భా. 10. ఉ. 161.

గీ. తక్కుఁగలసైనికుల నెల్ల నుక్కడంచి, మిగుల
సంగ్రామభూమిలో మెఱసినట్టి, రిపుయముని
తీవ్రతకును సైరింపలేక, వెఱచి చోళావనీ
భర్త విఱిగి చనియె. పరమ. 4. 159.

ఉ. ఎఱుఁగుదు మున్ సుకేశుఁడు మహేశు కృపన్
విభవాభిరాముఁ డౌ, టెఱుఁగుదు వానిపుత్రకు
లహీనవరంబులు బ్రహ్మ యీయఁగా, మెఱసి
జగత్త్రయంబునకు మీకును బాధకు లౌట ...
ఉ. రా 1. 327.

5. పూను, ఉద్యమించు.

గీ. మెఱసి యుపకార మొనరింప మేలు వచ్చుఁ,
గీడు వచ్చు మనంబులో నోడ వలదు ...
కాశీ. 2. 107.

6. అతిశయించు.

కం. ప్రాకటనవరసకలనా, సాకల్యము మెఱయు
మధురసమధుద్రాక్షా, పాకప్రబంధరచనన్,
జోకం దగుతిక్కయాయజూకుం దలతున్.
విప్ర. 1. 11.

ద్వి. చిఱునవ్వు నవ్వి వసిష్ఠుఁ డాగ్రహము,
మెఱయఁ గౌశికసంయమి కిట్టు లనియె ...
ద్వి. హరిశ్చ. పూ. 352 పం.

7. ప్రసరించు.

గీ. ఆకసంబు నుండి విహంగరాజు, భక్తి నెఱ కల
నీడ నప్పద్మనాభు, మీఁదఁ బచరించె వితెండ
మెఱయకుండ .... హరి. పూ. 7. 189.

స. క్రి 1. మెఱయునట్లు చేయు, మెఱపు మెఱయించు.

సీ. మఱి మూఁడవది నిల్పి మెఱసి బిట్టుఱిమి, శీకర
వారి సృష్టిఁ జీకటిగ నలమ ...
ఆము. 4 61.

2. ప్రకటించు, బయలుపఱుచు.

ఆ. రాజసుతుః తోడ రమణఁ బాండవధృత, రాష్ట్ర
సుతులు వృద్ధరాజులొద్దఁ, దద్దయును ముద
మునఁ దమతమవిద్యలు, మెఱసి రెల్ల జనులు
మెచ్చి పొగడ. భార. ఆది. 6. 11.

ఆ. అరులగుణములైన నగ్గింతు రెప్పుడుఁ, గలయ
బెరసినపుడు గలితనంబు, మెఱయుగురు
మహాత్ము లెఱుఁగఁడు తుదిమొద, లెట్టివారి
నితఁడు బెట్టు పలుకు
భార. విరా. 4. 228.

ద్వి. వలనైన తనవైభవంబెల్ల మెఱసి, కొలువుండె
నుత్తరగోపురంబందు ...
రం. రా. యు. 350 పా. 1 పం.

కం. అని యిట్లు గురుపుసన్నిధిఁ, దనగర్వము
మెఱసి విప్రతతులను నిందించిన నావైశం
పాయన, ముని మండుచు యాజ్ఞవల్క్యముని
కిట్లనియెన్ ... వి. పు. 4. 84.

ణ. మెఱయించు, మెఱవడి.

మెఱవడి(టి). వి. (√ మెఱయు. బ. మెఱవడులు, మెఱవటులు, మెఱవట్లు.) 1. అతిశయము.

సీ. మిత్రప్రతాపంబు మెఱవడిఁ గుదియించి యతి
తపఃస్ఫూర్తిఁ జయ్యన హరించి ...
చంద్రా. 4. 27.

కం. వడి వేయువేఱుశిరసులు, గడిగి బెడం గయిరి
కుంతి కాంచినకొడుకుల్, వెడవింటిజోదు
మెఱవడిఁ, గడిగిన నారాచపంచకంబో యనఁ
గన్. పాంచా. 4. 14.

గీ. జిగిబిగి మెఱవడియు వడిసొగసులంద. చంద
ములు నందచందమ్ము లన్నాదులు దెలియక
వితాంకవితల రాజహంసకవులఁ, గదిసి కావు కా
వనెడి కాకవులు కవులె. ప్రబంధ. 16.

2. ధైర్యము.

ద్వి. కాళ్లను రెండు నతుణము గుత్తులకుఁ, గడికండ
లుగఁగొట్టి కలుషంబు పుట్టి, మృడుని
ముందఱఁ బెట్టి మెఱవడిఁ బట్టి ...
పండితా. పురా. 90 పా.

ద్వి. మిఱుమిండ వయనారుమెఱపణి మెచ్చి ...
బస. పు. 4. 1025 పం.

3. నేర్పు.

సీ. మెప్పించినాఁడవు మెఱవడిఁ గర్ణాటనరనాయకుని వీరనారసింహు .... మై. 1. 18.

కం. పనిమెఱవడి నలరుగరుడపచ్చలచవికెన్ ..
యయా. 4. 86.

చం. కరచరణాదు లందఱికిఁ గల్గినయంతటనే సమర్థతన్, మెఱవడిఁ గాంచనేర్తురె మనీషివరుల్ ...

కృష్ణ. 2. 104., ఉ. రా. 4. 291.

4. ప్రకాశము, శోభ.

గీ. మంచిగుణములు గలయట్టి మనుజునందు, స్వల్పగుణ మైన నది ప్రకాశంబు నొందు, శ్వేతగిరిశిఖరంబుపై శీతకరుని, కిరణజాలంబు మెఱవడిఁ బొరయుకరణి. నా. పంచ. 1. 351.

5. విధము.

వ. ... తగరుల నన్నల దాఁకొన్నవీఁక, తులువలపోట్లాటమాడ్కి రక్కుము పుంజులు కఱచి కాట్లజట్లు గఱచుక నారెలు దుస్సి పాఱు వరుస ప్రేటిలువేసిన మెఱవిడిని ...
ప్రబంధ. 788.

6. ఉద్రేకము, విజృంభణము.

వ. అని మఱియుం జెఱకువిలుతుని మెఱవడిఁ దరపిన నెఱబిరుదు లెఱుంగుపడన్ ...
భాగ. 8. 396.

(ముద్రిపా. మెఱవడి నెఱసిన. శ. ర. పా.)

7. గౌరవము.

కం. వెఱవకు నీవు సురేశ్వర, యెఱుఁగుదు నే నాదురాత్ము నిప్పుడ వానిన్, మెఱవడి యొనర్చి బుద్ధులు, గఱపి వరం బిచ్చి శాంతుఁ గావింతు రహిన్. శేష. 4.

(శ. ర. మెఱవడి యొనర్చు = గౌరవించు.)

8. ఊరేగింపు (శ. ర.).

విశే. ప్రకాశించునది, శోభిల్లునది.

కం. నెఱ వగ్గలింపఁ జుక్కలు, తఱచై పొడముటయు గగనతల మొప్పారెన్, మెఱుఁగారు ముత్యములచే, మెఱవడి యగునల్లపట్టు మేల్కట్టు గతిన్. విక్ర. 6. 64.

సీ. బంగారు మెఱవడిపల్లనంబులతోడఁ గెంబట్టుకీలు పక్కెరలతోడ ... పి శకుం 1. 111.

ద్వి. కుఱుచ కెంజడలు బాగుగ నెత్తి చుట్టి, మెఱవడిగా భూతిమెయినిండ నలఁది ...

ద్వి. హరిశ్చ. పూ. 64 పం.

మెఱికలు. వి. బ. ఇంచుకపొట్టు వీడినబియ్యము.

గీ. అమరికలఁ గల్గి సంకటి తమిదరొప్పై, వేఁటపొట్ల జెన మినుపపిండిమెఱిక, లొడికముగ బొక్కి దగఁ దీరఁబడ్డకోళ్లఁ, గఱచికాటులగెల్చు రక్కాముకోళ్లు. ప్రబంధ. 132.

మెఱియ. వి. గుండ్రాయి.

కం. కఱకంఠుభక్తివెలిగాఁ, గొఱగా వెవ్వియును నవియుఁ గొన్నిటినాళ్లల్, మఱి పిండకూడు వెట్టిన, మెఱియలక్రియ మెఱచు మీసమెదుకుల మెఱపుల్. శివ. సా. 197.

చం. మెఱియలవంటిరక్కసులు మిక్కిలి తెక్కరు మీఱి క్రొవ్వు నే,త్రైరయుఁ దలిర్పఁగా ...
ప్రభా. 1. 81.

బ. మెఱియఁడు, మెఱియత.

మెఱియఁడు. విశే. (√ మెఱియ) గుండ్రాతివంటివాఁడు, కఠినుఁడు. ('చలింపనివాఁడు' అని శ. ర.)

గీ. త్రిమ్మరి గదా సదాగతి తెలిసిచూడ, మెఱియఁడుగదా యనఁగుఁడేతఱి మఱి మడి,యఁడుగదా యల్లకైవాత్మ్యకుఁడు దలంప, నిట్టి చెడుగులచే బాధ కెట్టులోర్తు. సారంగ. 2. 127.

మెఱియత. విశే. (√ మెఱియ) గుండ్రాయివంటిది, కఠినాత్మురాలు.

కం. నీ విచ్చో మెఱియత వై, శావరమున వలసి

నట్లు గయ్యాళింపంగా వెఱచి పేద మొఱగా, నే వీని వారిఁ దగిలి యేల వచింతున్.

కళా. 3. 222.

మెఱుఁగంచుకమ్మ. వి. (మెఱుఁగు + అంచు + కమ్మ) ఒకవిధ మగుకర్ణాభరణము.

సీ. మెఱుఁగంచుకమ్మలు మెణ్ణాలు గెఱల ముక్కర యుడ్డబుడగలు కట్లసరులు . .

హంస. 4. 138.

మెఱుఁగారు. అ. క్రి. (మెఱుఁగు + ఆరు1) మిక్కిలి ప్రకాశించు.

కం. స్మరమందిరమ్మె శోభాకరముగ మెఱుఁగారు పసిఁడికంబము లనఁగాఁ, గరమొప్పు నగతనూజకుఁ, గరభోరులు వొలుచు మదనకరికర లీలన్. కు. సం. 3. 291.

వ. మెఱుఁగారు తమతమసిడంబు లుల్లసిల్లం జెలువు మిగిలి చనుదేరన్ ...

భార. భీష్మ. 1. 95.

మెఱుఁగారుఁబోఁడి(ణి). వి. (మెఱుఁగారు + బోఁడి) మిక్కిలి సౌందర్యము గల స్త్రీ.

ఉ. ఆమెఱుఁగారుఁ బోఁడిజిగి యబ్బెడుగుబ్బలచాకచక్యమా, యేమని చెప్పవచ్చు జగతీశ్వర శాశ్వతరూపసంపదల్ ... హంస 1. 58.

ద్వి. ... తెలిగన్నులనీరు, మీఁటుగు వేడు నామెఱుఁ గఁబోఁణి ... నవ. 1. 70 పొ. 3 పం.

మెఱుఁగిచ్చు. అ. క్రి. (మెఱుఁగు + ఇచ్చు) వన్నెపెట్టు.

చం. గొనకొని సామగానమునకున్ మెఱుఁగిచ్చు చతుస్స్వరంబులం, దెనకొని మ్రోయ వీణె మొరయించుచు ... కు. సం. 3. 325.

మెఱుఁగిడు. అ. క్రి. (మెఱుఁగు + ఇడు) వన్నెపెట్టు.

చం. ... వేదవా, క్యవిహితవృత్తిమై నభినవాభ్యుదయం బొనరించి దర్థి మాధవుఁగొని యాటలం దమకృతంబులకున్ మెఱుఁగిడ్డయట్లుగన్. భా. అశ్వ. 4. 174.

మెఱుఁగీఁటె. వి. మెఱుఁగు + ఈఁటె) ఒకవిధమగు వేఁటసాధనము, వాఁడియగునీఁటె.

చం .. ముకుందుబల్లెముల్, తలముడు లుర్లుబోనులు తెరల్ మెఱుఁగీఁటెలు బ్రోఁగు చుట్టలున్, ... దనరంగ వెంబడిని బొంగి చెలంగుచు నేఁగి రొండొరుల్ ... ఇందు. 2. 58.

మెఱుఁగు(ర్గు). వి (త. మెరుకు) 1. మెఱుపు, విద్యుత్తు.

ఆ. మెఱుఁగు మొగిలు సొచ్చు తెఱఁగున నాట్యమం, దిరము సొచ్చి తనదుగురువుకడకు, వరిగి నెమ్మి నిట్టులను నింతి ..

భార. విరా. 4. 27.

కం. మెఱుఁగుల కచిరత శశికిం, గఱయును మణికనకములకుఁ గాఠిన్యము లేఁ, బొఱకుం గాష్ఠము దక్కఁగ, మెఱుఁగెల్లను వచ్చి గిరిజమేనన నిల్చెన్ .... కు. సం. 3. 318.

ఉ. కన్నులు గండుమీలుఁ దొలుకాఱుమెఱుంగులుఁ గాముబాణముల్ ..

విక్ర. 3. 49., నీలా. 1. 56.

2. తళతళమనుకాంతి ; కాంతి, ప్రకాశము.

గీ. మిన్నమిడుఁగురులై రెండు మెఱచుచున్న, మెఱుఁగు లోకవుట్టలో నున్న నెఱుగ కేను, బుట్ట గ్రొప్పించి యారెంటి పొడవు గావ, కుడిగి వచ్చితి విస్మయపడి మనమున ...

భార. అను. 3. 179.

సీ. మెఱుఁగులు దూఁగెడుమృదుకరపల్లిక లల్లాడఁ జల్లుపోగాడి యాడి . నిర్వ. 8. 49.

సీ. మెఱుఁతమేనిమెఱుంగు మెఱయంగ కారుమెఱుంగు .. ప్ర. 1. 119.

3. నెయ్యి మొదలైనవానిజిడ్డు

సీ తొలఁకి మింటికిఁ బొంగుదుగ్ధపాథోరాశికరడుమీఁది మీఁగడల మెఱుఁగు ...

మనుచ. 5. 38., అం. భా. 2 259.

4. వన్నె, ఉత్కర్షము.

తే. కానఁ గవితాభిముఖుఁడైన కవివరునకు, మిశ్ర
కావ్యంబె కావ్యమై మెఱుఁగుఁ దెచ్చు ...
కవిక. 1. 10.

5. వాఁడి, తీక్ష్ణత. (చూ. మెఱుఁగుసాన.)

విశే. 1. తళతళమను కాంతి గలది, కాంతి గలది.

సీ. భావింపనరుదైనభావమర్మంబులు మెఱుఁగుఁ
జూపులలోన మేళవించి ... విక్ర. 2. 61.

సీ. నీలమేఘముడాలు డీలుసేయఁగఁ జాలు
మెఱుఁగుఁ జామనచాయమేనితోడ ...
ఆము. 1. 16.

ఉ. హాటకకలశంబులకును, జాటియగు వధూటి
మెఱుఁగుఁ జాలిండ్లు .... నైష. 2 17.

గీ. .. నీలత్వమున సరిగావు తెలియ, నెఱిగలిగి
యొక్కమొత్తమై నిడుదలై దళమ్ములై
మెర్గులై కారుక్రమ్ముచున్న, వికచకమలాక్షి
నునుసోగవెండ్రుకలకు ...
విజ. వి. 1. 35., పారి 1. 37.

2. తీక్ష్ణము, వాఁడియైనది.

కం. నూతనమొకమణితుసము, ద్యోతితశార్ఙ్గము
మెఱుంగుఁదూపులుఁ బడసెన్. కళా. 5. 20.

ద్వి. మెఱుఁగుఁగోఱలతోడి మృత్యువునోరు, తఱలక
డాకాలఁ దన్ని దట్టించి ...
హరిశ్చ. పూ. 82 పం.
ద్వి. హరిశ్చ. ఉ. 214 పం.

జు. మెఱుఁగంచుకమ్మ, మెఱుఁగారు, మెఱుఁగారుఁబోఁడి, మెఱుఁగిచ్చు, మెఱుఁగిడు, మెఱుఁగీఁను, మెఱుఁగుఁగంచము, మెఱుఁగుఁబోఁడి, మెఱుఁగుగడ్డి, మెఱుఁగుజెట్టి, మెఱుఁగుడుఁబురువు, మెఱుఁగుడునూనె, మెఱుఁగునల్లలు, మెఱుఁగురిక్క, మెఱుఁగువెట్టు, మెఱుఁగుసాన, మెఱుఁగెక్కు.

మెఱుఁగుఁగంచెము. వి. (మెఱుఁగు + కంచెము) దొమ్మరివిద్య కుపయోగించునొక విధమైన కంచెము.

చం. ... మెఱుఁగుఁగంచెము లభ్రితలోన్నతంబు
లౌ,గదలు గుడార్లుపగ్గములు కత్తులబోనులు
గడ్డపాఱలున్, వడిఁ గొని మేటిదొమ్మరులు
వచ్చిరి బిల్లమహేశుపాలికిన్.
చెన్న. 2. 209.

మెఱుఁగుఁబోఁడి (తి). వి. (మెఱుఁగు+బోఁడి

బ. మెఱుఁగుఁబోఁడులు, మెఱుఁగుఁబోండ్లు) మెఱుపువలె మనోజ్ఞురాలగు వాఁడుతి ; ఆఁడుది.

కం. చలదింద్రనీలగోళా, మలకోమలతారతార
మండలములుప, క్ష్మలములు ప్రాంశుశ్వేతం
బులు చపలములౌర మెఱుఁగుఁబోఁడి నయన
ముల్ .. నైష. 3. 164.

చం. ... మేడలసోరణగండ్లవెంట రేల్, చని
యుడురిక్కమొత్తమును జక్కఁగఁ జూచి
మెఱుంగుఁబోఁడులి, చ్చనులిడికిళ్లఁ బట్టి ...
నీలా. 1. 29.

గీ. మిగులభయమునఁదమతమమెఱుఁగుఁబోండ్లు,
చేరి తముఁదామె కౌఁగిటఁ జేర్చ ...
దశా. 1. 191.

మెఱుఁగుగడ్డి. వి. (మెఱుఁగు + గడ్డి) తృణవిశేషము, ఒకవిధమగు గడ్డి (వృ. వి.)

సీ. .... ఎఱగొయ్యి వెణుతురు మెఱుఁగుగడ్డి.
హంస. 5. 45.

మెఱుఁగుజెట్టి. వి. (మెఱుఁగు + జెట్టి) ఒకవిధమగుజెట్టి (శ. ర.)

మెఱుఁగుడుఁబురు(గు, ర్గు, ర్వు)వు. వి. (√ మెఱుఁగు. త. మిన్మినిప్పుచ్చి) మిడుఁగుఱుఁబురుగు, ఖద్యోతము.

వ. ... మొకరితుమ్మెదలు రొదలు గల మెఱుఁ
గుడుంబురువులట్లు మిసమిసని మెఱవ ...
మనుచ. 3. 28.

చం. సురవరవర్ణినీమణులు శోభిలుమిట నటించు
వేళఁ దత్పురిహారనీలహర్మ్యరుచిఁ బొల్చిన
చోటులఁ ద్రోవ గానమిన్, గరమరుదంది
తత్తఱిని గాఢతమఃపటలప్రచారులై, యుగుతర
దీప్తులన్ మెలఁగుచుంద్రు మెఱుంగుడుఁ
బుర్వులో యనన్ భల్లా. 1. ఆ. (శ. ర.).

మెఱుగుఁడునూనె. వి. (√మెఱుఁగు) పెట్టెలు మొదలగు వానికి మెఱుఁగుఁ దెచ్చుటకై పూయునట్టి యొక విధమైననూనె, కఱ్ఱనూనె. (శ. ర.).

మెఱుఁగుడునల్లలు వి. బ. (√ మెఱుఁగు) ఎడనెడ బంగారుకట్లు గ్రుచ్చిన నల్లపూసలు (శ. ర.).

మెఱుఁగురిక్క. వి. (మెఱుఁగు + రిక్క.) 1. పగడము. 2. తళతళయనుకాంతి గలనక్షత్రము (బ్రౌ. శ. ర.).

మెఱుఁగు(ఁబె)వెట్టు. అ. క్రి. (మెఱుఁగు + పెట్టు) ప్రకాశమును గలిగించు.

ఉ. పాండురియగ్రనందనుఁడు పాలడుగం దగ
నీఁడయేని మా, కొం డన నేల మేలది సుయో
ధనుఁ డింతకు మున్ను పెక్కులు, ద్దండతఁ
దాను జేసినవిధంబుల కెల్ల మెఱుంగు వెట్టిన,
ట్లుండెడు .... భార. ఉద్యో 2. 184.

క. నునుజాతమెఱుఁగువెట్టిన, కనకప్రతిమయును
బోలెఁ గన్నియ యొప్పెన్ ...
నైష. 6. 42.

క. రవిశశిముకురములు శరద్ద్యుతి మెఱుఁగుఁ
బెట్టుభూతియో యనఁ బర్వెన్ ....అము.4.142.

మెఱుఁగుసాన. వి. (మెఱుఁగు + సాన) ఆయుధాదులకు వాఁడి గలిగించుఱాయి.

గీ. చెఱకువిలుకాఁ డురం బను మెఱుఁగుసాన,
పైని మొనయిడు కాంచనాంబకమురేఖ ...
దశా. 2. 282.

(నిదాఘవర్ణనము.)
సీ. మదనవిస్ఫూర్తికి మాఱటముక్కంటి మిహిర
బింబమునకు మెఱుఁగుసాన...చంద్రా. 2. 16.

మెఱుఁగెక్కు. అ. క్రి. (మెఱుఁగు + ఎక్కు) వన్నెగాంచు. ఉత్కర్ష వహించు, పెంపొందు.

క ... అతనియున్న యెడ గోధనమున్, మెఱుఁ
గెక్కి పాఁడి నేమిం, గొఱఁత వడకయుండఁ
జేఁపి కురియుచునుండున్ ...
భార. విరా. 1. 108.

ఉ. మానుగఁ దప్పులున్న ననుమానము సేయక
మోదమానస, న్మానసులైనవారు పలుమాఱు,
పరీక్షలొనర్చి తీర్చినన్, హీనకవిత్వమైన,
మెఱుఁగెక్కదె ... ద్వా. 1. 15.

సీ. ఒఱగంట మెఱుఁగెక్కు నొరయంగఁ గల
తొక్క హొన్నంచుపక్కెర యుదుటు
సూప .. దశా. 2. 66.

మెఱుకు. స. క్రి. పెఱుకు, ఉత్పాటించు.

సీ. మెడ మెట్టి గోర్గొండి మెఱికి వుచ్చుఁడు వీని
గ్రుడ్లు చెక్కుల నెత్తురులు స్రవింప ..
కాశీ. 3. 152.

శ్లో. ఉత్పాటయాస్య నేత్రే త్వం నిధాయ చరణౌ
గళే .. సం. కాశీ. 3.

గీ. మృత్యుదేవత మునిపండ్లు మెఱుకఁ జాలు.
కాశీ. 2. 47.

మెఱుము[1] అ. క్రి మెఱచు, తళుక్కని ప్రకాశించు.

క. ఉఱుముచు మెఱుముచుఁ బిడుగులు, వఱఁగ
వలుగడలఁ బడ నవారితవృష్టుల్, గుఱుకొని
కురియఁగఁ బంచెను, మఱియును నయ్యనలు
మీఁద మఘవుండలుకన్.
భార. ఆది. 2. 270.

క. మెఱుము ధనుర్దండము గుణ, ముఱుముఁగ
విశిఖతతి దొరుఁగ నొక్కటఁ దఱచై, పఱవ
రుధిరంపుఁగాలువ, లఱిముఱి ఘనభుజుఁడు
ద్రోణుఁ డడరె నరేంద్రా.
భార. ద్రో. 1. 234.

వి. మెఱపు, విద్యుత్తు.

(వ్యావ.) నట్టి యుఱుములు మెఱుములే గాని వాన లేదు.

మెఱుము² స. క్రి. 1. కొట్టు, ప్రహరించు.

వ. .. ప్రతిపక్షులం దఱిమియు వాలంబుల మెఱిమియు ముష్టిహతులం గ్రుమ్మియు... సీతావి. 3. 106.

2. పొడుచు.

వ. ... ఇరువురు మెయి మలంచి పాసియు డాసియు ... లాసియు వ్రేసియుఁ దఱిమియు మెఱిమియు నొండొరుల దేహంబులు రుధిరాసారంబునం దడిసి ... ఉ. హరి. 3. 64.

మెలఁకువ. వి. (√ మెలఁగు) 1. వర్తనము.

కం. చనువాని చేయు కార్యం,బున కడ్డము సొచ్చి నేరుపున మెలఁగుచుఁ దా,నను బయిఁ బూసికొనుట దన,మును మెలఁగిన మెలఁకువకును ముప్పగుఁ బిదపన్. భార. విరా. 1. 125.

చం. అలరుచుఁ గేళివేళఁ బ్రియునాస్యముఁ గన్గొని సిగ్గుచే మదిం, గళవళ మందఁగాఁ జివర కన్నులు రెండును మూసికొన్న నా, మెలఁకువకుం గవుంగిలిడి మెచ్చును ... శివధ. 1. 5., సుద. 2. 94.

2. భద్రముగా వర్తించుట.

బంధురవృత్తము. ... ఏనికపోఁ జనియెడు వఱ పగునల తఱిమలచేతం దగఁ ద్రచ్చి మెలంకువ సంతనగలిగిన గెలుపుల సిరినెలఁతన్ దక్కంగైకొని ... యయా. 4. 165.

కం. జలతైలబిందు వయి నా,మెలఁకువ వెల్లివిరియైన మేలగునే ... ఉ. హరి. 5. 198.

3. జీవనము.

చం. చలనము లేక యీనృపతి శయ్య నహర్నిశమున్ సుఖించునా, మెలఁకువ హానిచేయుటకు మేకొని రాఁ దగునయ్య ... నా. పంచ. 1. 315.

4. సంచారము, స్వేచ్ఛాసంచారము.

కం. మెలఁకువ లగుచోటుల మను,కుల కందువలను జలంబుఁ గొనునెడలను మేఁ,తల పట్టుల మృగముఁకును, వల లొడ్డుచు వేఁటకాండ్రు వల నుగఁ జనఁగాన్. ద్వా. 3. 24

కం. మెలఁకువలు చాలి తమతమ, నిలయంబుల కెగసి వచ్చునెమళుల పింఛో,జ్జ్వల రుచులు ... కవిక. 4. 80.

5. ధైర్యము, దిట్టతనము.

ద్వి. మెలఁకువ చెడి తోఁక మెడమీఁద వైచి, సొలసి కెలంకులఁ జూచుచుఁ బాఱి .. రం. రా. కిష్కిం. 20౭ పా. 3 పం.

6. స్థలము, చోటు.

కం. తగువారలు దానును నా,మృగములు విహరించునట్టి మెలఁకువ గని లో,నిగురొత్తెడు వేడుక న,జ్జగతీశుఁడు సన్నఁజేసి చంచుల కనియెన్ ... చిత్రభా. 3. 131.

7. ప్రౌఢత్వము, నేర్పు.

కం. చిలుకల పిలుకలపలుకుల, కులుకులు గల మెలఁకువలకుఁ గొఱత ఘటించుం, జిలిబిలి పలుకులు వలుకుచు, జలకము కలికికి నొనర్పఁ జనిరి పొలంతుల్ ... అచలా. 2. 31.

చం. తెలుఁగునఁ జెప్ప నేర్చిన సుధీజనులెల్ల సెబాసు ధూర్జటీ, బళి యనఁ దళ్కు గుల్కువగ బాఱిలు తేట మెఱుంగుమాటలన్, మెలఁకువ గాంచు బెళ్కుజిగిమించు ప్రబంధతతుల్ ఘటింతువౌ ... కృష్ణ. 1. 27.

8. నాట్యగతిభేదము.

కం. .. మెయిసిరి యవఘళము మురువు మెలఁకువ యమరున్ ... ప్రబంధ. 108.

9. తెలివి, జ్ఞానము ; ప్రబోధము, అవబోధము.

ఆ. మోడ్పుకేలు ఫాలమునఁ జేర్చుకొని యున్నఁ, గరుణ నతఁడు నన్నుఁ గాంచి పలికె, నన్నెఱింగి వందనం బొనర్చితి నాత్మ, మెప్పువుట్టె నీదు మెలఁకువకును. అప్ప. 1. 33.

సీ. ... మేలుకొంట యనఁగ మేలుకంట యనఁగ, మేలుకాంచుట యనఁగను మెలఁకువ యన ...

అవబోధ మొప్పు ... ఆం. భా. 1. 142.

(వ్యవ.) దొంగ యిల్లు దాఁటి పోవువఱకు వారికి మెలఁకువ రాలేదు.

10. మల్లవిద్యా సంబంధమగు పదునాఱు ఉపవీతములలో నొకటి.

వ. అప్పురుండు దండనిల్కడ కదలుమెలఁకువ [illegible] ఘనంబు లాదియాషోడశోపవీతంబుల రీతుల నేర్పి ... హంస. 1. 206.

మెలఁకువకాఁడు. విశే. (√ మెలఁకువ) జాగరూకత కలవాఁడు.

సీ. ... జాగరూకాభిధాన, మలరు మెలఁకువకాఁడన ... ఆం. భా. 3. 11.

మెలఁకువఁపడు. అ. క్రి. (మెలఁకువ + పడు) జాగరూకత వహించు, దూరదృష్టి కలిగియుండు (వ్యవ.) మీ రావనిలో ముందే మెలఁకువ పడితిరి కనుక నెఱవేఱినది.

మెలఁగాఁడు. అ. క్రి. (మెలఁగు + ఆడు స్వార్థమున) సంచరించు.

ద్వి. వెలుఁగొందు నవరత్న విమల శృంగముల,
మెలఁగాడు కస్తూరి మృగములగముల ...
నవ. 4. 206 పొ. 13 పం.

మెలఁగించు. స. క్రి. (మెలఁగు) 1. వర్తింపఁజేయు, నడపు.

కం. ... వీరిన్, సరిఁ దనకొడుకుల మెలఁపిన, తెరువున మెలఁగింప వలదె ధృతరాష్ట్రవిభున్ ... భార. ఉద్యో. 1. 359

ద్వి. కాంచనభూమి పై కర్మజాలములు, మేరల సకలంబు మెలగించువాఁడు ..
రం. రా ఉ. 89. 32 పం

కం. సంగడి లోకము లన్నియు, మ్రింగుచుఁ గ్రక్కుచును బయఁట మెలఁగించుచు ను, ప్పొంగెడు వేడుకకాఁడటు, మ్రింగుడువడె బకునిచేత మీఁదెఱిఁగి నృపా. భాగ. 10. పూ. 446.

2. త్రిప్పు, తిరుగఁజేయు.

కం. ... నీ,కోమలిక మెఱుఁగుటకునై, రాముఁడు మెలఁగించి చూచె రమణీ నిన్నున్ ...
భా. రా. అర. 1. 148

మెలఁగు = మెలవు. అ. క్రి. 1. ప్రవర్తించు, నడచుకొను, అనుకూల్యముతోఁ బ్రవర్తించు.

కం. ఆరయ నెన్నండైనను, మీరలు నా కెగ్గు గాఁగ మెలఁగుటలేదో, పాండవులార భార. ఆశ్ర. 1. 94.

కం. పతికనుసన్నల మెలఁగుము . విక్ర 4 . 98

కం. ఇల్లాలు మెలఁగకున్నను, గుల్లా సౌఖ్యంబు పతికిఁ గొండంతైనన్, ఇల్లాలు మెలఁగుచున్నను, గొల్లా సౌఖ్యంబు పతికి గోరంతయినన్. శేష. 1. 139.

2. వర్తించు, ఉండు.

చం. కలిమికి నొప్పుగాఁగ బలగం బయి నీకడ నాతనూభవుల్, మెలఁగఁగ జూడఁ గావన యమేయభుజాబలశాలి విక్రమోజ్జ్వలుఁడు సుభద్రపట్టియును నమ్మయిపోయె .. భార. సౌ. 2. 29.

గీ. మీనరాశిని సూర్యుండు మెలఁగుచుండ ...
భీమ. 6. 38.

కం. మెలఁగుదురు గాక కడుపునఁ, గలకాలము జాతకాగ్నిఁ గమలి బలీంద్రా ...
దశా. 2. 385., ఇందు. 3. 72.

3. సంచరించు, తిరుగు.

సీ. మిఱుఁ బల్లెంబునై మెలఁగంగఁ దనరథప్రముఖ వాహనములఁ బఱప ననుపు, గాఢసన్న మేదినిఁ గడునమ్మస్థలిఁ గాఁగ వెరపున నొనరించి ... భార. ద్రో. 2. 211.

ఆ. కుడిచినపుడు నిద్ర గూరినయప్పుడు, మేలుకొనినయపుడు, విష్ణుకీర్తనంబు మెలఁగినప్పుడు విష్ణుచింతయుఁ గాని, పలుకఁ దొడుబుద్ధిఁ దలఁపఁ డొకఁడు. నృసిం. 3. 150.

కం. మెలఁగక మృగములు విహగము, లులియక లేఁబొలలఁ జిగురు లొత్తక ... నెలవుల, నడవుల వనములవెఁ వ్రీలాటవిపోలెన్.

కు. సం. 5. 468.

4. (పొట్టతో మెల్లమెల్లన) జరగు, ప్రాకు.

సీ. పొలుపారఁగా తోరగిలి పాన్పువాల్గు మూల
లకును వచ్చును మెలఁగి మెలఁగి
హరి. పూ. 5 190.

5. ప్రసరించు, వ్యాపించు.

సీ. పతివిలోకనములు పదఁతుకమైఁదీవఁ గల
యఁగాఁ బలుమఱు మెలఁగుచుండు..
భార. విరా. 5. 395.

6. ప్రవహించు, పాఱు

కం. గుఱ్ఱముఁ గొనిపో బుద్ధుల, కుఱ్ఱఁడ మీతాత
యొద్దకున్ సీతంద్రుల్, వెఱ్ఱులు నీ తైరదె
యీ, మిఱ్ఱున గంగాజలంబు మెలఁగ శుభ
మగున్. భాగ 9- 215.

7. వీఁచు.

కం. తలిరుటతుదఁ జినుకులు జల, జల వడియఁగఁ
దడిసి మెలఁగు చలికరువలిను, నొప్పలపమున
విరియు పరువపుఁ, దొలుమొగడలవలపుఁ
దెలుపు తోఁటలలోనన్. పారి. 5 103.

సీ కమనీయ తపనీయ కదళికావవనంబు కదళికా
వవనంబుఁ గలసి మెలఁగె ...
వసు 1 149.

ఱ. మెలఁకువ, మెలఁకువకాఁడు, మెలఁకువపడు,
మెలఁగాఁడు, మెలఁగించు, మెలపు, మెలన.

మెలఁత వి. (√ మెలయు) స్త్రీ, ఆఁడుది

సీ. ఎలమి నమ్మెఁ[illegible] న స్నేలయింపఁ దివిరిన
[illegible] గాదె ..
భార. విరా. 2. 86.

గీ. అలక తిమిరాభిదృశ్య ఫాలార్ధచంద్ర, మెలఁత
యిది కృష్ణపక్షాష్టమీత్రియామ.

ఉ. అపురిమించుటోవరుల నాడు మెలంతలగాన
మాధురిన్, బ్రాపితజీవ లయ్యెను దదగ్రమణి
ప్రతిమల్ ...
హా. వ. 1. 8., సునుచ. 6. 66.

సీ ... మెలఁతుక వెలఁది మెలఁత ....

గీ .. ముద్దుగుమ్మ యన స్త్రీ, నమాఖ్యలు ...
ఆం. భా. 2. 104.

మెలఁతుక. వి (మెలఁత + ఉక. స్వార్థమున.)
ఆఁడుది, స్త్రీ

చం. మెలఁతుక లప్పురిన్ నిడుదమేడలఁ గ్రీడలు
సల్పుచుండి మిం, చులు జళిపించు కన్గవల
సోరణగండ్లమంజూడ నీ దగున్ ....
వి. శకుం. 1. 73.

గీ మెలఁతుకలమిన్న నిద్దంపుమేల్పసిఁడి, గలుగ
కుడిన .. నిప్పచ్చరంబు, విడుచు చెటులు...
నీలా. 2. 36.

సీ. ... మెలఁతుక వెలఁది మెలఁత ..

గీ. .. ముద్దుగుమ్మ యన స్త్రీస, మాఖ్యలు ...
ఆం భా. 2. 104.

మెలఁ(చే)పు స. క్రి. (√ మెలఁగు) మెలఁగఁ
జేయు, నడపు.

కం. పంచారికులై యుండుదు, చిరివర్గప్రఖ్యాతికర
మున కగుదురు వీరిన్, నరిఁ దనకొడుకుల
మెలఁపిన, తెరువున మెలఁగింపఁ దగదె ధృత
రాష్ట్రునకున్ .. భార. ఉద్యో. 1. 259.

(చి. వి., భా. ల. వ్యా పా "తనకొడుకులు
మెలఁగిన తెరువున" ముద్రి. పా.)

వ. దవ్వుచేరువు లనిర్ధారణ్యంబులుగా మెలఁగన్
దేశికాళ్వఁబు మెలఁపుచు ...
మనుచ. 4 115.

మెలకు. అ. క్రి జ్వలించు, మండు.

వ. .. హాలాహలదహనంబు జగంబులం గోలా
హలంబు సేయుచున్నసమయంబున మెలకు
సెగల మిడుకం జాలక నీ త్రైన దేవ
తలను. .. భాగ. 8. 216.

మెలన. వి. (√ మెలఁగు) నడక, ప్రవర్తన.

గీ. నాతి మగవాని నమ్మట రోత గాదె, వాని
మెలన తా వద్దంబులోని ముడుపు.
Miscell. 7. 557. Line 9. (తా.)

మెలపాడు. అ. క్రి (√మెలపు) నర్తించు, నృత్యము చేయు.

సీ. రంభాదిహరిణనేత్రలు మెలపాడిరి పాడిరి
కిన్నరాబ్జాతముఖులు ..

హ. వ. 2. 114.

మెలపారు. అ. క్రి. (మెలపు+ఆరు) మృదు వగు, మెత్తనగు.

సీ. తలిరాకుకంటెను మెలపారునడుగులు ధర
మీఁద మోపుడుఁ దెరలి పోవు ...

కు. సం. 6. 670., కు. సం. 5.502.

మెలపు. స. క్రి. (√మెలయు) మెలయఁజేయు, ప్రవర్తింపఁజేయు, నడపు.

కం. మును సరసీరుహగర్భుఁడు, తనమదిలో మత్త్వ
నిర్మితప్రజ ధర్మంబున మెలపఁ జాలుపురుషుం,
డనవద్యుం డొకఁడు వలయు నని చింతింపన్.

వరాహ. 7. 14.

కం. ... నృపతి మన సీయక కడుఁ, జను వీయక
మెలపవలయు సమ్ముఖచరులన్ ...

కవిక. 2. 18.

సీ. సింధుజ నెద నుంచి సిరుల మించినఁ గాని
మిహికాంశుఁ గనుసన్న మెలపరాదు ...

వసు. 3. 94.

కం. పగవాని పక్షమునవాఁ, డగపడినం గాచెనేని
నత్యాసన్నుం, డుగ మెలపఁ దగదు మెలపినఁ,
దెగు నుపమర్దుండపోలె ధీతహితుండై.

నా. పంచ. 3.308.

వి. = మెలుపు, మెల్పు. 1. జాగ్రత్త, అప్రమత్తత.

గీ. ఇట్లు దమతమవర్తించు నెడల సకల, జనము
లకు హృదయానురంజన మొనర్చి, తాల్మి
పుయితోట యడఁకువ తగవు మెలపు,
నెఱిదెఱంగును జాటింప నేర్పు గలిగి.

భార. విరా. 2. 8.

ఆ. మీరు నిదుర దక్కి మెలపున నాచర, ణంబు
లొత్తుచునికి నాకుఁ బ్రియము ...

భార. అను 2. 300, పారి 2. 12.

2. చాతుర్యము, నేర్పు.

గీ. అలరునెత్తావి పొలివోని యలరు లేఱి, మెలపు
నలవాటు నెడఁదల మేకొనంగఁ, బ్రణయ
సఖులకుఁ గన్నులపండు వగుచుఁ, జతురముగ
నొర్తు పుష్పాపచయము చేసె.

నిర్వ. 8. 38.

ఆ. రాజకీరములకు రసవంతముగఁ బల్కు,
మెలపు దెలుపుకరణిఁ బలుకఁగఱచె ...

కు. సం. 3. 275., రాఘవ. 2. 6.

3. సౌందర్యము, చక్కఁదనము.

సీ. ఒఱపుమించినవాని నెఱిమించు నెఱిమించు
మెలపుఁ గందించు నెమ్మోనివాని ...

చంద్రి. 3.79.

గీ. కడిఁది జడదారిసిగపూవు కళలప్రోవు, మెల
పులకు సీమ కాముని మేనమామ, కట్టివేల్పు
మఱంది భోగములగొంది, దిక్కుగమిమక్కువ
దొఱంగు రేవెలుంగు

కృ. శకుం. 1. 22., గంధ. 1. 74.

4. మార్దవము, మెత్తదనము.

సీ. ఆజగన్నాథుల నవలోకవోలెఁ గన్గొని దక్షిణ
మునకుఁ జన నజుండు, మెలపుతో మృత్యువ
మృత్యువ యెట వోయె దని పలుమాఱు
సాంత్వనము దోఁప

భార. ద్రో 2. 166.

ద్వి. పాలిండ్లపయ్యెద బయలుపర్చితినొ, మేలపు
మాటల మెలపు దప్పితినొ ..

పండితా. పురా. 125.

5. ఉల్లాసము, ప్రమోదము.

చం. చలువులపుట్టినిండ్లు నవసౌరభలక్ష్ముల కంత
రంగముల్, మెలపులకు న్నివాసములు
మెచ్చులచేరుగడల్ విరక్తతా, కలనల కెత్తు
కోళ్లు తమకంబులకుం గయిదండ లామనిన్,

మలయుచు వచ్చె గంధగిరి మంథర బంధురగంధవాహముల్. కవిక 4. 12.

6. నడక, సంచారము

ఉ. కాఱుమెఱుంగులో మెలపుఁ గైకొననేర్చిన పైఁడిబొమ్మలో, మారుని దీములో కలికిమాటలచంద్రికలో చెలంగుశృం, గారరసాధిదేవతలో కమ్మనిక్రొవ్విరి తీఁగెలో యనన్, వారిజపత్త్రలోచనలు వచ్చిరి మోహవిలాసమూర్తులై. వి. పు. 5. 146.

7. చాంచల్యము, కదలిక.

సీ. మృగమదంబును మదమృగమును హసియించు గాయంపువలపు కన్దోయి మెలపు ...

అని 2. 26.

8. స్థైర్యము

సీ కడుఁబేద యగుకౌను గమనవేగంబున మెలపేది జవజవ జలదరింప ...

కవిక. 3. 151.

9 మాంద్యము, మెల్లఁదనము.

సీ పూఁదీఁగఁబోఁడిచూపులు చంచలము లని మెలపు నెన్నడపున మేళవించె ....

విక్ర. 4. 17.

10 విధము, రీతి.

వ తనయందు నివి మొదలయిన తీర్థంబులు గలవని యవనీజనంబులకుఁ దెలుపు మెలపున వెలుంగుచు .. కాళ. 1. 142.

మెలయు = మెలియు. అ. క్రి. 1. వర్తించు, ఉండు,

(చూ కలయు. ఇది కలయు ధాతుపూర్వకముగానే ప్రయోగములయందుఁ గానవచ్చుచున్నది.)

గీ. కాంతలిద్దఱు నచ్చటఁ గలసి మెలసి, సంభ్రమంబునఁ బుష్పావచయ మొనర్చి ...

రాజ. చ. 3. 42.

గీ. మాటలాడుచుఁ బాడుచు మంద మంద, గమనములఁ గామినీమణుల్ గలసి మెలసి, వనవిహారంబు గావింప వారిఁ గూడి, యలరె వనమన్మథునిలీల నచ్యుతుండు

ఉ. రా. 3. 209.

గీ. అనుచు ననిచినకూరిమి నణఁగి మణఁగి, కలిమి లేమిని భర్తతోఁ గలసి మెలసి, హెచ్చు తగ్గుల నొకరీతి నెసఁగ మెసఁగ, వెలసె విలపితకీర్తుల వెంగమాంబ.

కృ. శకుం పీఠి. 1. 78.

2. జాగరూకతతోనుండు (శ. ర.).

3. పెనఁగు (శ. ర.).

ఇ. మెలఁత, మెలఁతుక, మెలపాడు, మెలపారు, మెలపు.

మెలరారు అ. క్రి. 1. మనోహరమగు, ఒప్పిదమగు. (ఈ రూప మొక్క కు సం. నందే గానవచ్చుచున్నది)

సీ. మెలరారు క్రేఁగంటి మెఱుఁగు దీఁగల దుల్లు కారాకు లొక్కొ క్రొక్కారు మెఱుఁగు,లు...

కు. సం. 7. 903.

సీ తెలిమోముపైఁ బర్వి తొలఁకాడుచాయలో మెలరారు కనుఁగవ మెఱుఁగు లడరు...

కు. సం 8. 9.

2. చలించు, త్రుళ్ళు

కం ఎలమెడు జలజాతంబులు, మెలరారెడు జలచరములు మేలిల్లెడుని,క్కాల నుండ...

కు, సం. 10. 391.

మెలవు = మెలఁగు. అ. క్రి.

(మరలు, తిరుగు.)

వ ... దీనిపడుమట వడగొండియేఱు ఉత్తరమించి మెలవినమెలవంక కొల్లిప్రోలును మల్లిప్రోలును గూడినచోటి పుట్టయసీమము...

పి. శా. శ. 1024. Ep. Ind. 5.

మెలి వి. (√ మెలియు సం. మిశ్రితం) మెలిక, పెన.

శా. శైలాంచత్కచపాశిఁగూర్చి మెలు లొందం

జుట్టి మేల్పాగలన్.. రా వి. 2 51.

2. చిక్కు.

సీ. జన్నిదంబులు ముత్తెసరులు జిక్కులుపడ్డ
మెలికలు విప్పుచుఁ గొంత మేల మాడి...
మృ వి. 2. 88.

మెలిక వి (మెలి + ఇక, స్వార్థమున, మెలి, పెన వ్యైన) పాఁకములు మెలికలు పడినవి.

మెలికించే స క్రి. (√ మెలిక) మెలిపెట్టు, పెనవేయు.

సీ. బహుమార్గముల నందిపడగలు గట్టిరి మెలి
కించి కట్టిరి మేలుకట్లు...
వీర. 3. 118.

మెలిగొను అ. క్రి. (మెలి + కొను) 1. పెనగొను, చిక్కువడు.

సీ. నవమైనకృష్ణాజినముతునక మెలిగొన్న ధవళ
యజ్ఞోపవీతంబు మెఱయ....
ద శా. 5. 81.

చం. ... తాళగతి బంగరుగాజులు మ్రోయ హార
ముల్, మెలిగొన నూర్పు లుప్పతిల ...
అలికులవేణి యోర్తు శిర సంటెను తెంజిగు
రాకుఁబోఁడికిన్. కవిజ. 3. 26.

2 వంకర దిరుగు.

సీ. ... ఇనుపకడెంబులు నింగలంబు, గురిసెడు
మిడిగ్రుడ్లు నెఱచూపులను నేపుమీఱెడు మెలి
గొన్న కోఱమీసలు ...
ఉ హరిశ్చం. 4. 157.

మెలిదారము వి (√ మెలి) జాతిపనివాండ్రు దిండు ప్రక్క కొయ్యలకుఁ గట్టెడు బిగిదారము.
(శ. ర.).

మెలిపె(వె)ట్టు స. క్రి. (మెలి + పెట్టు) పెనవేయు.

సీ. మెలిపెట్టి చుట్టిన తెలిపచ్చంగిముడాసు పైఁల
పేటాకబ్బుపనుపుఁ జెలఁగు, బంగరువ్రాఁతల
కట్టుహిజారు ... శుక. 2. 426.

మెలియు = మెలయు అ. క్రి. పెనఁగు (శ. ర.).

జ మెలి, మెలిక, మెలికించు. మెలిగొను, మెలిదారము, మెలిపెట్టు, మెలివడు, మెలుచు. మెలుపు.

మెలివడు అ క్రి. (మెలి + పడు) మెలిగొను.
(శ. ర.).

మెలుత = మెలఁత మెల్త, వి నెలఁత, స్త్రీ.

కం. ... అమ్మౌని, లోకము సేరుటయు నమెత్త
లుఁత యెలుఁ గెసఁగన్ . .
భార. అను 3. 221.

ద్వి. మెచ్చ దింద్రాదుల మెలుఁత యీనంబి
మెచ్చునే యెలుఁగమే మీఁదాసికొలఁది ...
పండితా మహిమ 281 పా.

(క్రొత్త ప్రతిపా. మెలఁత ప్రాఁత ముద్రి పా.)

మెలుచు స. క్రి (√ మెలియు) మెలివేయు, పెనవైచు.

ద్వి. అనుమాన మేల రమ్మని చెట్టఁబట్టి, మెలు
చుచు బంగారు మేడలోపలికిఁ. బోలఁగనీయక
వెంటఁ దోడ్కొని పోయి . .
ద్వి. శ. సా. 1 509 పం.

(మెలఁచుచు అపముద్రి.)

చం. ... కేలఁ గేల్, మెలిచిన బెట్టువేడిసల
మిన్నలచిన్నెల వెన్నుదన్నుబల్, సొలపుల
చూలపుత్తుకలఁ జొత్తిలఁ జూచె అతాంగి
నాథునిన్. ర. స. 1. 2.

మెలుపు = మెలపు, మెల్పు వి (√ మెలియు)
(మార్దవము, సౌకుమార్యము)

సీ. అఖసఘావంబున పొలుపును మెలుపును
గలుగు నగ్గిరికన్య తలఁచి [illegible] ...
[illegible] 7.

కం. మెలుపును గెంపును సుస్థి[illegible], [illegible] దేని
లేదు తను కుసుమపేశనన్, [illegible] నని
తప్పక, తలపుల నెలసె [illegible]
వొల్పున్. కు. సం. [illegible]. 85

కం వనితలు మేలుపుమెయి [illegible]

నొప్పువాఁడములు మొదలగు ప్రశ్నలి తొడ
వుల గ్రద్దలు దివి, య వరేంద్రులు గొంద
ఱునికి యచ్యుత కంటే.

భార. స్త్రీ. 2. 17., కు సం. 5 13.

(మెల్లఁదనము.)

సీ. ... గౌరి వచ్చి, వెనుకదిక్కున మెలుప్పనఁ
జేరి మోమున కలఁచిన వ్రేనుమడచెలువు
నొసఁగఁ, దమ్మిఱేకుల నుల్లసమ్మాడు తన
మృదుకర యుగ్మమునను శంకరునినేత్ర,
యుగ్మమల్ల మూసి ...

భార అను. 4 419

(చాతుర్యము, నేర్పు.)

సీ. ఆసీనుఁ డయి తదీయాంఘ్రి పద్మంబులు తన
చారుపాణి పద్మముల మెత్త, మెత్తన
యొత్తుచు మెలు పొందఁ గర్జంపుఁబలు
కులఁ జిత్తవిభ్రమము మాన్చి.

భార. మౌ. 1. 73.

చం. చెలువను గౌఁగిలించుకొని చెక్కును జెక్కున
సంఘటిల్లఁ దో, ట్రిలుచుఁ బదంబు లొక్క
టొకటిం బెనఁగన్ మెల పొప్పఁ దార్చె తేఁ,
దలిరుల సొంపముల్ గలుగు దట్టపుఁ
బూఁబొదరింటి లోనికిన్.

కళా. 3. 34.

(చక్కఁదనము, సౌందర్యము.)

సీ. భద్రనిద్యోతాతపత్రంబు గ్రాలుచు మిన్నేటి
ఠింఁగల మెలుపు గొలుప ...

భాగ. 6. 260.

మెలుసు వి (సం. మిశితమ్?) మెలిక, పెన.

గీ. బిఱుగు మెలుసులకలఁకలు గలిగకొనుచు,
మెఁ చెట్టెక్కలిని దగులక మిఱిలివెలఁగు,
వెలుఁగు వెలుఁగఁగఁ జేయుచుఁ గఁయ
వెలుఁగుఁ, బరమపరిపూర్ణ నిర్గుణబ్రహ్మమునకు.

సీతారా. 2 6.

వ. అప్పుడు నెప్పుడు గాకుండఁ దప్పటడుగు
లిడుచు నినుపగొలుసుల మెలుసులు పిడిసఁ
బాలఁబులు మహోత్తాలుం డయిన బిడ్డనిఁ
నడ్డంబు గాక కీ లూడి పీడిపడ ...

భాగ 10 పూ. 142

మెల్కువ. వి. జాగరూకత, మెలఁకువ.

ఉ ...తద్గణ, స్తోమము గాంచి భక్తి మదిఁ
దొల్కఁగ సంగయ పల్కె మెల్కువన్ ...

చెన్న 3. 274.

మెత్త = మెలుఁత వి. ఆఁడుది, స్త్రీ

ఉ . సా, రంగముఁ బాయఁ డీయవసరంబున
మే లని మెచ్చియో సుమీ, క్రింగియుఁ
గ్రాయు నచ్చిలువ మెత్త విధుం గసుగంద
కుండఁగన్. నైష. 3. 173.

ఱ: మెల్తుక.

మెల్తుక వి (మెత్త+ఉక. స్వార్థమున) ఆఁడుది, స్త్రీ.

ఉ. .. మేదినీ, పుత్రి మదాశ్రమ స్థలము పొంత
వనంబునఁ ద్రోచి వచ్చె సా, మిత్తి) తపస్వి
బాలకులు మెల్తుకఁ గన్గొని వచ్చి నాకుఁ
ద.స్మాత్ర నెఱుంగఁ జెప్పుటయు.

నిర్వ. 10. 131.

చం. మెలఁగుచు నున్నవానిఁ గని మెల్తుక యొక్కతె
ఘూనురుండ కాఁ, దలఁచి ...

మార్క. 5. 13.

మెల్పు = మెలుపు.

సౌకుమార్యము, మార్దవము.)

చ. .. విదురాది సజ్జనులబుద్ధికి రా ముచితంబు
తోడి మె,ల్పునఁ బరుసందనంబునను భూతతు
లెల్ల నెఱుంగ నాడుమీ ...

భార. ఉద్యో. 3. 23

సీ. భాంతి ఁడపాడు పదగతు లవ మెల్పు దల
కొని క్రాలు పదక్రమములు ...

కు. సం. 6. 713.

(మాంద్యము, మెల్లఁదనము.)

ఉ. అప్పు డొకర్తు కొంచె మగు నాభరణంబులు

సన్నపూఁతయున్, గొప్పిడి త్రిప్పి లోఁ జెరివి
కొన్న నడంగిన పూవులుం బయిం, గప్పిన
చేలకొంగు నునుఁగప్పును మెల్పున నేఁగు
మెట్టెలేఁ, జప్పుడు చెన్నుఁ జేయు గతి చందము
వింతఁగఁ జొప్పు నయ్యెడన్.

నిర్వ. 6. 58.

శా. ధేనుగ్రాసము మాన్ప దోస మని సందేహిం
చినన్ సత్య మెం,తే నష్టం బగు నైన నేమి
మఱియున్ వి త్తంగ యామంబులో, నా
నన్నన్ మునుపెల్ల మిక్కిలియు నేఁ డాఁ
కొందు రిధేనువుం, దానో మానము దప్పి
మేసినది యింతం దోలెదన్ మెల్పునన్

వరాహా. 10 40.

ఉ. గంధవహుండు వీచె వెనకంబున నాత్మజు
మీఁద మెల్పునన్ ....

భా రా యు 1718.

(నేర్పు)

సీ. కాఁడిన విషకంటకములు మెల్పునఁ బుచ్చి
తన పెచ్చు పాదపద్మములు గాఁచి ...

జై. భా 6. 85.

(రీతి, విధము,)

చం. నిలువక మెల్లఁ దాటు నట్లు నిల్పిన మెల్పు
నటించుఁ బట్టఁ జే,యలఁతికిఁ జేరినం జిదిమి
నట్టులు దూరము దాఁటు ...

భా రా అర. 2. 46.

మ. .. మాయఁ బన్ని పెలుచం గోళంబులో
వాలు మె,ల్పున రాజిల్లుచు మాట మెత్తఁ
దనమున్ లో వాఁడియు న్నెరపడన్ ...

భాగ. 10. పూ. 223.

మెల్ల¹. విశే కొంచెము వంకరైనది (కన్ను. చూపు) కేకరము.

(వ్యవ) ఆ పెండ్లి కుమారునికి మెల్లకన్ను. అట్లు మెల్లచూపు చూడకు.

జ, మెల్లకంటి, మెల్లకంటివాఁడు.

మెల్ల² విశే. (త. మెల్. కర్మధారయమున నిగాగమము.) 1. మందము, వేగము లేనిది.

ద్వి మెల్లనినడపులు మృదుభాషణములు, వల్ల
భత్వములు చిత్తోల్లాసములును .

పండితా. పర్వ. 335 పు

2. శాంతము, ప్రసన్నము.

ఉ .. మెండుగ మ్రోయుగజ్జెలును మెల్లనిచూపులుఁ
మందహాసముల్. చాటువు

3 మేలైనది.

(వానిపని యిప్పుడు మెల్ల శ. ర.)

క్రి విశే. ద్రు. 1. మందముగా, త్వరపడక

(దీని యామ్రేడితరూపము మెల్లమెల్లన్, మెల మెల్లన్, మెల్మెల్లన్.)

శా. ఏమే చెల్లె బిటీన రాఁగదవె యేలే జాగు
యోసక్క లోఁ, తేమోనే వెఱతున్ భళా
యెఱుఁగమే యీబూటకా లమ్మలా, రా
మెల్లం దిగరమ్మ .. ఉ హరిశ్చ. 3. 37

ఆ నల్లగ్రోల నిచ్చి మెల్లనె చివ్వంగి నోరి జిక్కఁ
దివియు నేరు పొదవు, వేటకాఁడు వోలె ...

ఆము. 4 193.

మ. కర మొప్పారు నిశానవోఢకు నిశాకాం తుండు
మెల్మెల్లనే, కరముల్ సాఁచి తమోవినీలపట
ముత్కంఠం దొలంగింప ...

కవిజ 3 77

గీ అలరు మెల్లఁగ వన శైత్య మగుచు ...

ఆం. భా. 3 76

2. బిగ్గరగాకుండ, ఉచ్చైర్ధ్వని లేకుండ.

(వ్యవ) మామకు నిద్రాభంగము గలుగును, మెల్లఁగాఁ జరుపుకొనుము. పెద్దలతో మెల్లఁగా మాటాడ వలయును

జ, మెల్లన.

మెల్ల³. వి. ఊరబయలు.

సీ. ...మెల్లన నికర్షణ మొప్పు ...

ఆం. భా. 2. 23

మెల్లకంటి. విశే. (మెల్ల^{1}+కన్ను) కేకరాక్షుఁడు, కొంచెము వంకర యైనచూపు గలవాఁడు, కడకంటి కొంగిన కనుపాపగలవాఁడు, కలది వి వాయసము, కాకి. (బ్రౌ.)

మెల్లకంటివాఁడు. విశే. (√మెల్లకంటి) కేకరుఁడు,

గీ ... మెల్ల, ంటివాఁ డనఁ గేకరాఖ్య
యగు .. ఆం భా 2 120.

మెల్లన. వి. (√మెల్ల^{2}) 1. అల్లన, మాంద్యము. మందస్వరము.

సీ భోగించువారలఁ బుల్కుపుల్కునఁ జూచి
మెల్లన గ్రుక్కిళ్లుమ్రింగువారు ..

నైష 7 59.

సీ మనముకక్కుఱితి మెల్లన లేచి చేతులఁ గాంతుని
జబ్బుగాఁ గౌఁగిలించు ...

మనుచ. 3. 123

కం. తనరెడు లజ్జాభయవా, సన లుద్బోధమునఁ
దనర సతి గనుఁగొని మెల్లన నిలుఁ డని
యావ లిడన్, జనిరొకొక్కకనెపముఁ జెప్పి
సకియ లిరువురున్.

ప్రభా. 5. 37.. నీలా. 2. 11

2 శైథిల్యము, సడలు.

సీ అంగంబు మెల్లన వక్కుఁ దేర్పనె గాని మించి
బిగ్గరఁ గౌగిలింప రాదు ...

దశా. 2. 311.

మెల్లము. విశే. ఉపశమిల్లినది, తగ్గినది.

ద్వి మీఱినతాపంబు మెల్లంబు సేసి ...

ద్వి. పరమ. 5. 41 పా.

మెల్లా. వి. చవిక. (క ర., బ్రౌ)
(వ్యవ.) వారా మెల్లాలోఁ గూర్చుండి మాట లాడుచున్నారు.

మెల్లె. వి. చివక, చువ్వ.

సీ. పెండె గట్టెడుచోటఁ బెనుపగడుపుఁదీఁగ లీత
మెల్లెలు దుల్య మెపుడు నృపతి ...

రా. వి. 3. 41.

మెళవ. వి. ఒంటిపాటు, ఏకాకిత్వము.

గీ. ఒంటిమైనేఁగు చలముల నుడుగరమ్మ, మెళవ
లిడరమ్మ కవగూడి మెలఁగరమ్మ, తగినజత
గూడి తలఁపులు దలఁచరమ్మ, యేను దెలిపిన
చందమే యున్నరమ్మ.

చంద్రా. 4. 197.

మెసఁగు = మెసవు. స. క్రి. 1. తిను, భుజించు, మ్రింగు, కబళించు.

సీ. తివుటఁ జుక్కలతేని దినగోరు మెసఁగిరి ...

నైష. 7. 82.

గీ ఎంగిలికి రోఁత పడక మెసంగువారు, గావ
విద్యలపైఁ బ్రేమ గలుగువారు, విష్ణునామ
త్రయజపంబు విడుచువారు, నిరయమార్గాను
వర్తులు నిశ్చయంబు. శేష. 3. 44.

గీ ...మంచిపనసపండుల మెసంగు, జాణలకు
మావిపండులు చవియ కావె ..

నీలా. 2. 31.

వ. పంచతన్మాత్రసహితం బైన యమ్మహామాత
సంబు నిద్రాసమయంబుఁ గబళించుచాడ్పున
నహంకారంబు గబళించు, నయ్యహంకృతి
మహాబుద్ధి మెసంగు. సీతారా. 2. 158.

2. అనుభవించు.

కం. శివయోగినింద విని యుడి, యవివేకులు తనువు
వెడల నంతమునందున్, దవిలి నరకంబు
మెసఁగుచు, భువి చనునంతఁక యమునిపురి
నుందు రొగిన్. శివధ. 3. 89

మెసవు = మెసఁగు. స. క్రి. తిను, భుజించు; కబళించు, మ్రింగు.

గీ. వేఁడి యగుదాఁక నోరుప మాఁడు గలిగెఁ,
బులిసినది గల్గె నన్నంబు పోఁకయంత,
యొసఁగి తుత్తార్పు వెసఁ జల్ది మెసవనైన,
పాప ముడిపించుకొందుఁ దపంబుకలిమి.

పాండు. 4. 158.

కం. ... నిలింపవిరోధీ, నామెయిమేదోమయద్ర

ప్రామిషములు మెసవు మన్న నతఁడును
నార్తిన్ .. అము 6. 53.

కం. ఘాలాతుఁడు కబళింపఁగ, హాలాహల విషము
కొంత యవశిష్టం బై, తూలగ నది వృశ్చి
కములు, వ్యాళంబులు మెసవి విషవ దాఖ్యల
వెలసెన్. దశా. 2. 222.

గీ. కలువపిశితంబు మెసవురాకాని కాళి...
కాళి 2.49., ఆం. భా. 3.118.

మే

మే = మేను వి 1. దేహము ఒడలు

ఉ ... పరిశ్రమ పారవశ్యముం, గూడి ప్రమాణ
కోటి వనఘుండు సమీరణనందనుండు మే,
యాడక నిద్రవోయె ...
భార. ఆది. 5 170.

శా. విధి నామేఁ బ్రాణముల్ నిల్పె .
భార. శల్య. 2. 21.

కం. మే నిమిరి శిరముమూర్కొని, దానవపరిపంథి
యొంతధన్యనో నియత ధ్యానపరు లయిన
మునులుం, గాననినినుఁ గంటి మంటి గత
కల్మష నై పారి. 3.26
ఆం. భా. 2. 134.

2. విధము, ప్రకారము.

ఉ .. పాండవుల్, మిక్కిలివారు నీతలఁపుమే
రెలుకన్ వశమే మహీశ్వరా ..
భార. ద్రో. 6 124.

3. తెగ, సంఘము.

చం. అనునినసూనుమాట విని యందఱుఁ గన్గొని
పెద్దతల్లి ని, న్ననుమతి సేయ సైన్యముల
నన్నిటఁ బన్నఁగఁ బంపు రెండుమేఁల నడత
మీత్రిగర్తులబలంబుల ముందటఁ బంచి
వానిపో,యిన మఱునాఁడు పోద మని యొం
గురునాథుఁడు దుస్ససేనుతోన్ ...
భార. విరా. 8. 123.

(రెండుమైల శ. ర పా.)

4. పార్శ్వము

శా. ... ఇ,ర్మేలం బాయనివేల్పుచాలు గల
సామిన్ వెన్నునిం గొల్చెదన్ ...
చంద్ర 5 58.

శా. .... ఇర్మేలన్ జేర్కొనువేల్పుచాలు నెద
నెమ్మి న్నిల్వఁ బూఁజాలు నే,వేళం బూతల
మేలుమేలును గలావెన్నున్ నిముం గొల్చె
దన్.. ప్రబంధ. 154.

జ: మేకాను, మేకాలువు, మేకోలు, మేగలి,
మేతాలుపు, మేపుట్టువు, మేమఱుఁగు,
మేవడి, మేవడికాఁడు.

మేండుఁడు సం వి అ. పుం. మేతుఁడు, మావటీ
వాఁడు (త్రి వి.).

మేంఢ్రించు. న క్రి. పోఁగొట్టు, నశింపఁజేయు
(భేదించు అని శ. ర)

శా. మింటన్ మ్రోసినమ్రోఁత చాలిమిని లో
మేంఢ్రింప మున్ నీవు నా,యింటం బుట్టెద
వంచుఁ గంసుఁడు దొడిన్ హింసించె నీ
యన్నలన్... భాగ. 10 పూ. 124.

మేంధి, సం. వి. ఈ స్త్రీ మేంధిః, మేంతి(వ్ర. వి.).

మేఁక వి. (సం మేకః) 1. ఛాగము, అజము

గీ ఓమే యేమే యి దే మేమే లేమ యేమే.
మేఘపుష్పంబు దే వంచు మేలమాడ,
మేమేమేమేలు దఱి చయ్యె మేలుమేలు,
మేఁక మేఁకన సభవారు మిగుల నగిరి.
సై ష. [illegible] 11.

మ. ... మేఁ, కెరువుం గుంపటమంచ మెక్కొరి
ప్రభుత్వైకాప్తి రెడ్లజడిన్ ...
అము 4. 134.

2. చింబు, ఛాగి, ఆఁడుమేఁక.

సీ. .... మేఁక చుచ్చును చింబు మీఱు ఛాగి.
ఆం. భా. 2. 165.

మేకవన్నెపులి = మేఁకవలె పైకి సాధువుగాఁ
గనఁబడుచు లోపల పులివలె క్రూరస్వభావము
కలవాఁడు, కలతి.

ఉ. అక్కట మేఁకవన్నెపులు లంగన లెన్నిట నిన్నె చూచినన్... కవిరా. 1. 134.

జ. మేఁకతిండి, మేఁకపోతు, మేఁకసొరము.

మేఁకతిండి వి. (మేఁక + తిండి) అజాదనము. తోఁడేలు (శ. ర.)

మేఁకపోతు వి. (మేఁక + పోతు) ఛాగము, మగమేఁక.

(వ్యవ.) వానిది వట్టిమేఁకపోతు గాంభీర్యము.

మేఁకసొరము వి. (మేఁక + సొరము) స్వరవిశేషము, గాంధారము (శ.ర.).

మేఁగు = మ్రేఁగు స. క్రి. పూయు, లేపనము చేయు.

సీ. కమ్మగొజ్జఁగినీటఁ గలయంపి చల్లిరి మేఁగి
మెత్తిరి క్రొత్త మృగమదంబు.
శివరా. 2. 53.

ద్వి. . పెన్నలవు, మించి కందెననూనె
మేఁగిన ట్లున్న, మొగమునఁ జీకట్లు ముడి
పడఁ గల్గు.
ద్వి. హరిశ్చ ఉ 1390 పం.

సీ. . సమూంబువులు పైనఁ జిలికి కప్పురము
పీనుల నూఁది మేలిచందన మెద మేఁగి తాళ,
పృథులంబు చేఁబూని.
చెన్న. 4. 21.

మేఁడి. వి (సం. మేధీ, ప్రా. మేఢీ. ఇది శ. ర. ననుసరించి సానుస్వారముగా గ్రహింపఁబడినది కాని సిద్ధాంకప్రయోగము లేదు) మేఁడితోఁక.
సీ. కి .. ముష్టి సంగ్రాహ్యదారువు పోలుచు
మేఁడి, యనఁగ ... ఆం. భా 2. 232.

ఉ. మేఁడియు సీరమున్ భుజము మీఁద ధరించుచుఁ
బోతునెద్దుతోఁ, గూడఁగఁ గాఁడిఁ
బూన్చి మునికోల కరంబునఁ బట్టి పగ్గపుం,
బ్రాడును మోకు వాతెనయు దాలిచి
ముందట వెన్కఁ ఱంగు వ్రేలాడఁగఁ గాసె
కట్టుకొని యకుటిలాత్మకుఁ డేఁగెఁ జేని
కిన్.
శేష 4. (శ. ర.)

జ: మేఁడికోరు, మేఁడిచీల, మేఁడితోఁక, మేఁడిపాలు, మేఁడిసోఁగ.

మేఁడికోరు. వి. (√మేఁడి) సేద్యగానికి వచ్చు ధాన్యభాగము.

మేఁడిచీల. వి. (√మేఁడి) మేఁడి జాఱి రాకుండ వేసిన చీల (శ. ర.)

మేఁడితోఁక, వి. (√మేఁడి) దున్నువాఁడు పట్టుకొనుటకు మేఁడిచివర అడ్డముగాఁ జెక్కిన చిన్నకొయ్య (శ.ర.).

మేఁడిపాలు వి. (√మేఁడి) సేద్యగానికి వచ్చు ధాన్యభాగము (శ. ర.).

మేఁడిసోఁగ వి. మేఁడితోఁక (శ. ర.).

మేఁత, వి (√మేయు) పశుపక్ష్యాదుల యాహారము

(ఇది మనుష్యుల విషయమునఁ గూడ నుపయోగింపఁబడును)

సీ తనసంతతికి మేఁతఁ గొని వచ్చురీతి దిక్కరి
కరీరంబుల గఱుల వాను ...
దశా 1. 289.

గీ. మఱియుఁ గలదివ్యసరసులు నెఱయఁ జెఱిచి,
తనదు కేళీదీర్ఘికలందుఁ గనకనళిన, జాతులెల్ల
నాఁటించినాఁ డాతఁ డింద్ర, యటు చవక
మేఁత వడచునే హంసములకు.
ప్రభా 1. 120.

చం. కొంకొలమంచు మేఁతలకు గూఁడులు వెల్వడు
పక్షిరాజముల్ .. పారి. 2. 69

సీ. మినుకుటూర్పులవాని మిసిమిమేఁతలవాని
మెఱుఁగుఁజామని చాయమేనివాని ...
పాండు. 1. 213.

సా: పేఁటియాఁతకు లంకమేఁతకు సరి.

మేఁతకాఁడు. విశే. (మేఁత + కాఁడు) తిండిపోతు, మేఁతరి.

సీ. కోలాహలాభీలహాలాహలజ్వాల మెడబంటి
మెసఁగిన మేఁతకాడు... వరాహ. 11. 14.

మేఁతరి = మేఁతరీఁడు. విశే. (మేఁత + అరి.)

1. తిండిపోతు, ఘస్మరుఁడు.

కం. ... అ, ప్పాలమేఁతరిచెలి ద్రిమ్మరు, పాల
మేతటినైన వేలుపులు సొరరసుమీ ...
అచ్చ రా. బాల 113.

2. ముఖ్యుఁడు.

సీ. అంతట చామయ్య యనుదొమ్మరిలమేఁతరి
తనవీడును దాను గదలి ..
చెన్న. 2. 204.

మేఁతరీఁడు = మేఁతరి. విశే. (మేఁతరి + ఈఁడు
స్వార్థమున) (ముఖ్యుఁడు.)

మ. కనియెం దొమ్మరిమేఁతరీఁడు ... ఉద్యాన
మున్ .... చెన్న 2 214.

మేఁ(తా)తలాడు = మేపాడు. అ. క్రి. మేఁతలు + ఆడు.) మేఁతమేయు.

సీ. మిన్నేటిదరులందు మేఁతలాడుచు నున్నయు
దుటురాయంచతేఁగొదమ యనఁగ ...
పారంగ. 1. 122.

కం. ఆకాకి సాకపథమున, నేకాకిత మేఁతలాడ
నీరముగములం, గీశామండల మగుసర, యూ
కాననమునకుఁ బోవ మన్నెడ నటకున్ ...
వేం, పంచ. 2. 7.

మేకము. సం వి, అ. పుం. – మే అని కూయునది,
మేఁక, ఛాగము.

(కల్పద్రుమాది కోశములం దీపదము రా. ని.
లో నున్న దని కలదు. కాని రా. ని. లో లేదు.
వ్యుత్పత్తినిబట్టి వ్యాకరణముచే సాధువు గాన
గ్రహింపఁబడినది) .

మేకలకన్య. సం. వి. అ. స్త్రీ. నర్మదానది,

మేకలము. సం. వి. అ. పుం. ఒకానొక పర్వతము,

మేకు. వి. ఇనుము మున్నగువానితో చేసిన చీల
(శ. ర)

ద్వి మొన చూపి నన లొత్తుమొగడల దనరి,
మినుకుఁదేఁటులతోడ మేకులు చేసి, యూని
వగలి నాకు నిగురుఁబక్కొమ్మ, గానరాకుండ
వల్గడ విఱ్ఱవీఁగి ...
ద్వి. పరమ. 4. 266 పా.

సీ. .. మేఁకన నెసఁగు శంకు ...
ఆం. భా. 2. 218.

మేకొను = మైకొను. స క్రి. అ. క్రి. (మే+కొను)
అంగీకరించు, ఒప్పుకొను.

కం. ఉన్నారు మంచి యేర్పన, మిన్నలవలె రాజు
పంపు మేకొన కిఁక మీఁ, రెన్నఁటికి మీవిలా
సము, లిన్నియు నెన్నటికిఁ జెప్పరే చెలు
లారా ... రామా. 2.83.

ద్వి. ధారుణిపై నవతారంబు సేయ, మీరును
దోడ్పాటు మేకొనవలయు ...
రం రా బాల. 18 పా, 30 పం.

ఉ. ఆక్కట కౌరవాన్వయ మహార్ణవ మింకెడు
నట్లు పుట్టె నిం, దొక్కరుఁ డైనఁ గేశవు
హితోక్తికి మేకొనఁ డయ్యె ...
భార. ఉద్యో. 4. 54.

ఉ. పె, తల్లి తినవేడ్క నవ్వనమహీరుహముం
దవసో మ్ము సేఁతకై, మెత్తవ వేడెఁ జిత్తవిభు
మేకొని యచ్చతురుఁడుఁ జెచ్చెరన్ ...
హరి. ఉ. 1 204

స. క్రి. 1. పొందు.

కం. మృత్యుఁ డంట పుట్టుఁ బెరుఁగును, మృత్యుఁడంట
వేఱొకఁడు గుడువ మేకొనుఁ దృప్తిన్
నైష. 7. 75.

కం. ఇనుమంతగాని లేఁ డీ, నసిగా లుఁడు కాఁడు
గూటిప్రాయమువాఁ డీ, శ్లైపర మహోఘత్వ
రాసులు, మెసఁగెడి వినుపఁడు ప్రతిష్టి
మేకొనఁడు గదే పాండు. 4. 150.

ఉ. భూరిజటల్ ప్రవాహముఁ బోల్పఁ గనన్
ఘనబాహుశాఖలన్, మీఱి సుపర్ణ పర్ణపంచి

మేకొనఁ గ్రొన్నెలరేక కోరకా, హారముఁ
బూన నీలగళకాంతులు తేఁటులనీటుఁ జెంద
మ-, దారముఖీల శూలి ధననాథునకున్
గనుపించి యిట్లనున్ ... ఉ. రా. 2. 315.

2. చేయు, ఒనర్చు.

ఉ. మించి ముఖాబ్జ చుంబనము, మేకొని నవ్వు
విభుఁడు నేర్పునన్ ... నైష. 7. 183.

అ. క్రి. 1. పూను, ప్రయత్నించు.

ఉ. మ్రుచ్చిర నేఁ డేఁ గలుగ ముద్దియ నాకు
వృకోదరుండు వివ్వచ్చుఁడుఁ దోడు గాఁగ
జనవంద్యుఁడు ధర్మసుతుండు పంప నీ,
మెచ్చుగ శత్రుసంక్షయము మేకొని చేసెదఁ
గాక . భార. ఉద్యో. 3. 120

ఉ . . మీ, మీనిపుణత్వముల్ దెలియు మేకొని
యమ్ముని లోను చేసినన్ ...
వాల్మీ. 3. 69

చం. చలనము లేక యీనృపతి శయ్య నహర్ని
శమున్ సుఖించు నా, మెలఁకువ హాని చేయు
టకు మేకొని రాఁదగునయ్య ...
నా పంచ. 1. 315.

2. ఓర్చు, తాళు, సహించు.

చం. ఇది గడుముద్దరాలు పను లేమియుఁ చేయఁగ
నేర దెంతయున్, మృదు వాకకీడుపాటునకు
మేకొనఁ జాల దుదాత్తచిత్త ...
భార. విరా. 1. 103.

3. కలుగు, సంభవించు.

ఉ మిత్త్రులఁజెయ్దులన్ సుఖము మేకొనునంటయుఁ
జెందు దుఃఖముల్, శత్రులఁజెద్ది నంటయును
సన్మతి దా ధనమూల మంటయున్ ....
భార. శాం. 2. 207.

దండకము. ... మేకొన్న పేరల్కతోఁ బుష్కలా
వర్తకాబ్దంబులం బంపఁగా ...
పారి. 3. 33.

4. తహతహపడు.

క. ఇనుఁ డెఱిఁగె ననుచు సమయాం, గన నీల
పటంబు దాల్చి కలయాశల మే, కొని యొడు
జారిణికై వడి, వనఁ జీకటి పుడమిఁ జెంగె
నతిబహుళంబై ... బిల్హ 2. 22.

(ఇది కొన్ని యెడల పాదపూరణమునకై ప్రయో
గింపఁబడును)

ఉ. మేలున సంతసిల్లునెడ మేకొని యాపద లొందు
నాపదల్, తూలఁగఁ బూని సౌఖ్యములు
డోఁచు ... భార. అర 5. 341.

ఉ. మేకొని నీదుభక్తి కుది మెచ్చితి దక్షిణలిచ్చి
నట్లు కా. త్వా కనుఁగొంటి నీదగు కృతజ్ఞత
యింతియ చాలు ...

ఇందు 1. 177.

మేకొలుపు. స. క్రి (√మేకొను) 1. మేకొనఁ
జేయు, అంగీకరింపఁజేయు,

చం మెయివడి గౌరినీశ్వరుఁడు మేకొలిపెన్
రతికిం గ్రమంబునన్ ...
కు. సం. 9. 345.

కం. అని ప్రియము గడల్కొనఁ బల్కిన నెంతయు
హావభావలీలాగతులన్, దనచతురోక్తులచే
నా,యనమది మేకొలుప లేక వ్యాకుల
మతియై . . సారంగ 2. 85.

2. కలిగించు.

ఉ. ... కర, శ్లాఘఁగనీక మంథనగ మాడిన నాఁటి
పరిశ్రమక్రమా, ప్రమేడితవేగవాసనలు మేకొలి
పెన్ బళిరే తదస్త్రముల్ ...

రామా. 7. 108.

3. పొందించు.

సీ. పులితోలు విడిపించి జిలుగుదుప్పటపురింగుల
వల్లెవాటు మేకొలుప వచ్చు ...

రామా. 2. 110. (ధరింపఁ జేయవచ్చునని
భావము.)

మేకోలు = మయికోలు. మెయికోలు, మైకోలు.
వి. (√మేకొను) 1. సమ్మతి, అంగీకారము.

మ. అని యామాక్షికి వార మిచ్చుటయు సాంద్రానందముం బొంది మా,నిని మేకోలునఁ గుండలావదనమున్ వీక్షింప నయ్యంబుజా,నన కానిమ్మని పల్కఁ గృత్రిమ విమానం బెక్కఁగాఁ జేసి య,ద్దనుజాధీశుఁడు తా నదృశ్యుఁడయి చెంతం బోయె సంతుష్టుఁడై ... కువల. 4. 91.

మ. .. పూదోఁటలోఁ, దనమేకోలున వచ్చి యున్న యుపనాథప్రౌఢు సాధ్వీకమా,నిని రూఢప్రౌఢిమానురాగ మిసురొందం గూడి క్రీడింపఁగన్. శుక. 2. 389

సీ ఇయ్యకో లొప్పికో లీకోలు మైకోలు మేకోలు సమకోలు మేము దొడఁబడిక యొడఁబాటనుట కనుపట్టుచునుండు సమ్మతి పేరు ... ఆం భా. 1. 104.

2. కోరిక, అభీష్టార్థము.

గీ తగులు గానిచ్చు పీఠమర్దవిటచేట, కులకును విదూషకులకు మేకోలు నడపి, తండ్రి గడియించినట్టి విత్తంబు వోవ, లొల్లగాఁ దయ్యె నవ్విప్రవల్లభుండు. శుక. 4 111

3. పూనిక, ప్రయత్నము.

మేఖల సం. వి అ స్త్రీ. 1. నడికట్టు, మొలనూలు మొలత్రాడు. 2. ద్విజులు ధరించెడి మౌంజి, ఉపనయనమందు ధరించెడి తృణవిశేషముతోఁ జేసిననడికట్టుకట్టు 3 పర్వతనితంబము, కొండనడుము 4. కత్తి పట్టుకొనుటకై కట్టిన త్రాడు 5. గుఱ్ఱము కడుపుక్రిందనుండి జీను మొదలగునవి కట్టెడితోలుపట్టె, టంగువారు. 6 నర్మదానది. 7 పృశ్నిపర్ణి, ఉమ్మెత్త. (వృ.వి.)

మేఖలము సం. వి. అ. పుం. ఒకానొకకొండ.

మేగలి = మైగలి. విశే (మే+కలి) శూరుఁడు (వి. పూనిక అని శ. ర.)

కం. ఆటోప మడఁగి యచ్చటి, మేటిమగలు ఱిచ్చపడిరి మేగలి కర్ణుం,డే టలవికిఁ గవిసె ధనుర్జ్యాటంకృతి సెలఁగఁ బాండవాగ్రజుఁ గెలుచన్. భాం. కర్ణ. 2 136.

(శ. ర. కరాళప్రతిపా. మెయిగలి. ఆనంద ప్రతిపా. మేగ. జ. పా అని అన్యప్రతి. మేకల భా. ల. వ్యా)

మేఘంకరము సం. విశే (అ. ఈ. అ) మేఘముఁ గలిగించునది.

మేఘకఫము సం. వి. అ. పుం. కరక, వడగల్లు.

మేఘచింతకము. సం. వి. అ. పుం. చాతకపక్షి.

మేఘజాలము. సం. వి అ న. 1 మేఘసముదాయము, మబ్బులగుంపు. 2 అభ్రకము

మేఘజీవనము. సం. వి అ. పుం. చాతకపక్షి

మేఘజ్యోతిస్సు. సం వి. · న. మెఱపు. విద్యుత్తు.

మేఘడంబరము. సం. వి. అ పుం. ఉఱుము. గర్జితము

మేఘదీపము. సం. వి. అ పుం. మెఱపు. విద్యుత్తు.

మేఘద్వారము. సం. వి. అ. న. మొగులుదారి, ఆకాశము.

మేఘనాదము సం వి. అ పుం. 1. మేఘధ్వని, ఉఱుము 2. పలాశవృక్షము. 3. తండులీయము, చిర్రికూర (వృ. వి).

మేఘనాదానులాసకము. సం. వి అ పుం. మయూరము, నెమలి

మేఘనాదానులాసి సం వి. న్ పుం మయూరము. నెమలి.

మేఘనాదుఁడు. సం వి. అ. పుం. 1. వరుణుఁడు. 2 రావణునికొడుకైన యింద్రజిత్తు.

మేఘనామ సం. వి. న్. పుం. ముస్తకము, ముస్తె (వృ. వి.).

మేఘనిర్ఘోషము సం. వి. అ పుం ఉఱుము

మేఘపథము సం. వి అ. పుం. మేఘమార్గము. ఆకాశము.

మేఘపుష్పము సం. వి. అ న. జలము, నీరు

మేఘభూతి సం. వి ఈ స్త్రీ. పిడుగు, అశని.

మేఘమార్గము. సం. వి. అ పుం. ఆకాశము,

మేఘము. సం. వి. అ. పుం. 1. మబ్బు 2. (సంగీ.) రాగభేదము 3 ముస్తె (వృ వి) వ అభ్రకము,

మేఘయోని. సం. వి. ఇ. పుం పొగ, ధూమము

మేఘరంజి సం. వి న్. న. ఒకానొకరాగము

గీ. అనిలసుతుఁడు త్రిలోకమోహనము గాఁగ,
మేఘరంజి యొనర్చి యమేయుతాన, లహరిఁ
జెంగటిగండోపలంబు గరఁచె ..

సమీర. 6. 213

గీ. ... శంక, రాభరణమును శోకవిరాళి మేఘ,
రంజి గుజ్జరి పంతువరాళి నాట

ప్రబంధ. 97, హంస. 5 124

మేఘవన్నె. మి. వి. ఒకవిధమగు వస్త్రము, మబ్బురంగుబట్ట.

గీ. .. మేఘవన్నెలు పచ్చపట్టు, గరుడపచ్చలు
నేత్రముల్ తురగవళ్ళు, హంసవళ్ళును
బదాశ్రలు హాటిణవళ్లు, మొదలుగా వల్వలు
ధరించి ముదిత లపుడు ...

ప్రబంధ. 272.

మేఘవర్ణ సం. వి అ. స్త్రీ.. నీలిమందుచెట్టు

మేఘవర్ణము. సం. వి. అ. పుం. న. వస్త్రవిశేషము

న తోఁపులు మేఘవర్ణంబులు పచ్చపట్టులు
చీనీలు సాలువులు కళ్యాయులు నడికట్లు చాద
రులు హాసావళులు తగటిపాగలు ...

ప్రబంధ. 605.

మేఘవహ్ని. సం వి. ఇ. పుం. మెఱపు. విద్యుత్తు.

మేఘవాహనుఁడు. సం. వి. అ. పుం ఇంద్రుడు, మబ్బురౌతు.

మేఘవిస్ఫూర్జితము. సం. వి. అ. న. 1 మేఘధ్వని, ఉఱుము. 2 (ఛంద.) వృత్తభేదము.

మేఘవేశ్మము సం. వి. న్ న. ఆకాశము, మొగులుపట్టు.

మేఘసారము. సం వి. అ పుం. ఒక [illegible] కర్పూరము, చీనకర్పూరము (వాచ.).

మేఘసుహృదము. సం. వి. ద్. పుం. మయూరము, నెమలి.

మేఘాఖ్యము సం వి అ. న. అభ్రకము.

మేఘాగమము. సం. వి. అ పుం మబ్బులరాక, వర్షర్తువు, వర్షాకాలము.

మేఘానంద సం వి అ. స్త్రీ. ఒకజాతికొంగ, ఒక విశేషము

మేఘానంది సం వి. న్. పుం. మయూరము, నెమలి.

మేఘాస్థి. సం. వి. ఇ న. కరక, వడగల్లు.

మేచకము, సం. విశ. (అ. చికా. అ.) నల్లనిది. నలుపురంగు గలది.

వి. అ. పుం. 1. నలుపు. 2. నెమలికన్ను. 3. మేఘము. 4. పొగ. 5. చనుమొన.

వ. 1. చీకటి 2. స్రోతోంజనము.

మేటు. వి. ప్రవాహముచే కొట్టికొనివచ్చి కమ్ముకొనిన యిసుక (శ. ర).

మేటరి విశ (మేటి + అరి^{3}. స్వార్థమున) మేటి, శ్రేష్ఠుఁడు

శా జ్యోతిశ్శాస్త్రులకెల్ల మేటరివి ...

భాగ. 10 పూ. 285.

మేటి విశ (క మేటి) 1. గొప్పవాడు.

(క) పరాక్రమమున.

కం. గురుపుత్త్రుఁడు తేజోనిధి, సురాసురుల కైనఁ
జేఁటిచూడ నరిది సం,గరమున నీతని నీశ్వర,
వరజనితుఁడు మేటి భాగవవ్యూహమునన్.

భార. విరా. 5. 8.

(చ) ధనమున.

సీ అచటిమేటికిరాటు లలకాధిపతిసైన మును

సంచి మొనలిచ్చి మనుప దఱులు ..
మనుచ. 1 50.

(ట) పరిమాణమున.

గీ. మేటినక్రంబు సందిటఁ ద్రాటఁ బట్టి ...
కాశీ. 4 69.

కం. పోటరివై రణములోన భుజబల మెల్లం,
దేటపడఁ జూపి కుండిన, మేటియశం బెల
కలుగు మీరాజునకున్ . విక్ర. 4. 69.

గీ. పెటిలె బ్రహ్మాండభాండంబు చిటిలె దిక్కు,
లుఱిలె పాతాళభువనంబు లుదిలె నభము,
మేటి ధాటీజనిత కాలకూటవిషము, చిమ్చ
వెలువడి యంతంతఁ బెచ్చుపెరుఁగ
భీమ. 4 61.

(త) విద్యలయందు.

కం. చాటు ప్రబంధరచనా, పాటవకలితుఁడవు
శబ్దపరిచితియందున్, మేటివి దీనిం దెనుఁ
గునఁ, జాటించి రచింప నీవ ప్రౌఢుఁడ వర
యన్, రాఘవ. 1. 12.

(వ) కులాచారములయందు.

శా. ... దుశ్శీలాగారము వారయోషితము నిస్సీ
మేటి వాటించునే ..
పాండు. 3. 42.

2. అధిపుఁడు, ప్రభువు.

గీ. అంబురాశి నదంబుల కచలములకు, నాహి
మాద్రి పతులకుఁ గశ్యపసుతుండు, మేటియై
యొప్పక్రియ సురకోటి కెల్లఁ, బ్రభుఁడ వీ
వొక్కరుఁడ కావె పద్మనాభ
హరి. పూ. 7. 206

3. శ్రేష్ఠుఁడు

మ. ...ఇం కేల చిం,తిల నీపుత్త్రిలయందు మేటి
యనఁగా దీపించు విద్యాగరిష్ఠులలో శ్రేష్ఠుఁడు
బ్రహ్మనిష్ఠుఁడు గనిష్ఠు డింపుబిం బావనా ·
ఉ. రా. 2. 184.

సీ. ... కన్నాకు మేల్పంతి నికరము మేటి మేలు,
. తనరు శ్రేష్ఠము .. అం. భా. 3. 15.

వి. (క. మేదె) (కసవు, వామి, (గడ్డి) కుప్ప,
(శ. ర).

జ. మేటరి, మేటితనము, మేటిల్లు.

మేటితనము వి. (మేటి + తనము) గొప్పతనము

కం. తనువు గలయాత్మ లెల్లన్, దనవశముగఁ
దనరుదండధరుఁ డట్లు విచే,తనుఁ డయ్యె,
మద్భుజాఘా,తన కింతియు చాలు మేటితనమని.
యొలమిన్ హరి. ఉ 10. 141

మేటిల్లు అ. క్రి. (√ మేటి) అతిశయించు

కం. ఏమి మడివాల యేమీ, భూమీశ్వరు నర్థి గానఁ
బోయెదము సభా,భూమికిఁ జనియెదు వారికి-
శ్రీ మేటిల్లంగ మంచిచీరలు వలయున్. హరి
పూ. 9, 18.

మేటుల సం. వి. ఆ. స్త్రీ ఆమలకి, ఉసిరికచెట్టు
(వృ. వి)

మేఠి సం వి అ. పుం 1. స్తంభము, 2 కళ్లము
మధ్యమున నెడ్లను గట్టెడిరాడు. (స్తంభము)

మేఠుఁడు సం వి అ. పుం. మావటివాఁడు, ఏనుఁగును
నడుపువాఁడు.

మేడ వి, 1 సౌధము

సీ. మేడల ముత్యాల మేలుకట్టులు గట్టి రత్న
దీపిక లగారముల నుంచి .. విక్ర. 4 136.

సీ. మేడన సజ్జన మేలుమచ్చునఁగను నుప్పరి గన
సౌధ మొప్పుచుండు ... అం. భా. 2. 17

సీ. మలయజం బెవిటఁ దొలుఁకెక్క డులిచి మేడల
కిడ్డమిగులు ధూములకు డిగ్గు ... ఆము, 2. 3.

2 దేవళము, దేవగృహము.

సీ. అదె కుక్కుటేశ్వరం బయ్యాపాంతముమేడ
హుంకారిణీ దేవియోలగంబు .... భీమ 3.56.

మేడి వి. అత్తి, ఉదుంబరము (వృ. వి.)

గీ మేడిపండ్లును మొదలుగాఁ గూడిమాడి, చెంచె
తలు దెత్తురిత్తు విచ్చేయవయ్య...కాశ. 3.69.

దండకము ... నీమెయి వ్నల్వ్రగుడ్డుంగముల్

మేడిపండ్లున్ వలెం బ్రోవులై యుండు...నీలా 2 41.

సీ, . అత్తిమేడి యనంగ నవు నుదుంబరంబు. . ఆం భా. 2. 42

మేడికాయబోనము = సారహీనము.

కం. రాగంబు నొడిచి ముక్తి, శ్రీ గౌరవముల కపేక్ష చేయుమునులకున్, నాగేంద్రయాన యైహిక, భోగం బిది మేడికాయబోనము సుమీ. విప్ర. 2. 80.

మేడించు = మేదించు స క్రి. (సం. మృద్) మర్దించు.

సీ పూఁదేనెఁ జిలికి కెంబుప్పొడి మేడించి చుక్క బొట్టుగ దిద్ది నొక్క చెలికి .. చమ 1 77.

మేడు వి. 1. అజ్ఞానము.

(చూ. మేడుపడు.)

2. వంచన. మోసము.

(చూ మేడ్పెట్టు).

జ మేడుపడు, మేడ్పఱచు, మేడ్పెట్టు.

మేడుప(డ్ప)డు అ. క్రి. (√ మేడు) అజ్ఞతనొందు.

కం. ఈగికిఁ గలుచు హారిద్రా, రాగం బది నిల్వదె యిది రతి మేడ్పడి సం, భోగగతిఁ గలుచు విటు నివి, రాగం బది నిల్చు భావంన జనవంబై . కు. సం 8 163.

గీ చదరుఁ డై మేడ్పడి యడుగువాఁడు... దశకు. 6 133.

ఉ. మేడ్పడి రాజ్యగర్వమున మీఁదు తలంపవు గాక . . ఉ హరి 5. 198

ద్వి ప్రామిడి యై మేడుపడి యెడుదావఁ, గామి నీ వెఱుఁగవే కడయింటిపొడువ ... బస పు 4. 503 సం.

(ప్రామిడిమై మైదుబడియెడు దానఁ, గామి ... ప్రాఁతప్రతి పా)

మేడెము¹ వి (క. మేదె) 1. గుంపు, సంఘము

సి. రథికహస్తిపకతౌరంగికుల్ వలగొని మేడెమై కనుఁజూపుమేర నడవ ...

ఉ. రా. 3. 196. (మేడమై శ. ర. పా).

2 యుద్ధము,

కం ఓరోరి వంకముక్కున, నూరుపు దెళ్ల డిఁకఁ నేల యోడితి నన్నున్, వాకః మేడెముఁ బొడుతురె .. బస. పు 6. 25 (ప్రా).

(మేడము పొడతురె శ. ర. పా.)

ద్వి ఒడితి నన్నను మేడెము పొడువఁ, జాడితే బస. పు. 6 58 సం.

మేడెము² వి. చెక్కడపు జమికీయంచు వనితనము (శ. ర, ప్రా.).

మేడెము³ వి. గుదస్థానము

సీ. వాఁడికొఱ్ఱుల నాఁటవైచి మేడెముతోన . . వి పు. 8. 471.

మేడ్పఱచే–మేడ్పెట్టు స క్రి. (√ మేడుపడు) వంచించు.

సీ. ... దవాశ్యంతరమున. కరిగి మేడ్పఱచి-కామాతురుఁ జేసి యిమ్మునినాథు నిట దెచ్చె ముదముతోడ ... దశకు. 5 35.

మేడ్పెట్టు–మేడ్పఱచే స. క్రి. (మేడు+పెట్టు) వంచించు.

సీ. మును వసుపాలితుధవము పెద్దునఁ గొన్న తరుణి మేడ్పెట్టెడు మెఱపు గొఱలి ..దశకు. 5.88..

మేఢ్రము సం. వి. అ. పుం. జొట్టేలు, గొఱ్ఱెపోతు.

వ శిశ్నము, పురుషుని గుహ్యావయవము

మేణత వి. ముట్టడి.

మ . కృష్ణరాయమహారాయలు పుదయగిరి దుగన్ంమీద విడిశి ప్రతాపరుద్రగజపతిని కొండ వీడు పర్యంతం విరుగంబొడిచి పుదయగిరిదుర్గానకు మేణత చేయించి దుర్గం పుచ్చుకొని ... నె, శా. 3. 1886.

మేతాలుపు(ల్పు) వి (మే+తాలుపు) శరీరధారి

సీ పొర యూని మేతాలుపులఁ జిఱ్ఱుమని వెఱ కొలుపుచు రెండునాల్కలు దనర్చ ... అచ్చ. రా బాల. 106.

కం తల లేక నిరుపు లగుచే,తులు గ్రాలఁగ నతవి లోన దొంకినమేతాల్పుల. నెల్లఁ బట్టి

క్రమింగెడు, పాలమేపరి నొకనిఁ జూచి పొది
లిన కినుకన్. అచ్చ. రా. అర. 117

మేథి. సం. వి. ఇ. పుం. కళ్లమునందు పశువులను కట్టుటకు పాఁతినరాడు.

మేథిక. సం. వి. ఆ. స్త్రీ. తృణవిశేషము. మెంతి (వృ. వి.)

మేథిని. సం. వి. ఈ. స్త్రీ. = మేథిక, తృణవిశేషము (వృ. వి.).

మేధ. సం. వి. ఆ. స్త్రీ. ఒకానొక ఓషధి.

మేదకము. సం. వి. అ. పుం. 1 పిండితో చేసినకల్లు. మద్యపిష్టము.

మేదకుఁడు వి. వెట్టికాగులవాఁడు.

గీ. ... మతి లేనిమేదకుండు, మౌనివర్యులఁ జది
వించుమట్టినీడఁ, బంచముఖుపీట మే నొస
రించెనేని .. పాండు. 1. 101

ద్వి. ఒకవిచారము మాకు నొదవె నీరాజు, సుక
వాసి పనిపంద చూపుగుట్టంబు, మామిడిక్రింది
సోమరి మేదకుండు ...
ద్వి. హరిశ్చ. ఉ. 1497 పం

సీ. మితభాషి యగువాని మేదకుండని పల్కు
జడుఁడంచు వచియించు శాంతిపరుని
రామలిం. 32.

మేదజము. సం. వి. అ. న. ఒకజాతి గుగ్గిలము.

మేదము. సం. వి. అ. పుం. 1 ఒకానొక సంకరజాతి 2. అలంబుష యనెడి యోషధి (వృ. వి.)

మేదర. వి. వెదురుతడకలు, చాపలు మున్నగునవి అల్లుకొని జీవించు ఒకజాతి (శ. ర.)
జ. మేదరి, మేదరిసాని.

మేదరి. వి. (మేదర + ఇ^3) మేదరవాఁడు, వెదురు బద్దలతో చాపలు లోనగునవి యల్లెడి యొకజాతి వాఁడు.

ద్వి. వీఁగుచుఁ జేటలవేమయ్యభువిని, దాఁ గాక
మఱియు మేదరులు గొందఱకు, జీవితంబులు
చేసి చేటలు చాలఁ, గావించి ...
పండితా. పురా. 162 పొ.

ద్వి. తనతోడిజోడుమేదరులు సోదరులు ...
ద్వి. పరమ. 2. 127 పొ.

మేదరిసాని. వి. (మేదర + సాని) మేదరవాని భార్య.

సీ. కొడుకుఁగుఱ్ఱఁడు చన్నుఁ గుడువ కట్లుంట
విచారించి మేదరిసాని యపుడు ...
పం: మ. 1. 1'9.

మేదస్తేజస్సు. సం. వి. స. న్. అస్థి, ఎముక.

మేదస్సు. సం. వి. స్. న. వప (సప్తధాతువులలో నొకటి.)

మేదావి వి. 1. బ్రహ్మచారులు మేధావీభూయాసమ్ అను మంత్రమును జెప్పుచు అగ్నికార్యాంతమందు ధరించుబొట్టు.

గీ. దబ్బవ్రేలియుంగరము మేదావిబొట్టు, మడుఁగు
పేటిక పిరచుట్టు బెడఁగుఁ గాఁగ, పడుగు
చందఁబు హర. ఉ. 10. 338.

సీ. మూర్తిత్రయీమధ్య మునివర్ణ మిదియ నాఁ
త్రిపుండ్రమధ్య మేదావి యొనర ...
రా, వి. 2. 36

2. అగ్నికార్యభస్మము.

వ. .. బొట్టునకు మేదావి మేధినలవాటునఁ గందిన యంగుళీద్వితయంబు దేఁటి గుట్టినం బృథగ్వర్ణమూర్తు లగుసంపత్తికలు గలుగు రుహంబనఁ బ్రశస్తం బగు హస్తం బెత్తి స్వస్త్యస్తుతే యని యాశీర్వదించుట.
పాండు. 4. 152

మేదించు = మేడించు. స. క్రి. (సం. మృద్.)

1 మర్దించు.

సీ. మంచిపన్నీట మేదించినసారంగనాభి పంకం
బున నాభిదీర్చి ... వరాహ. 3. 109

సీ గోడలు పూయింగఁ గుమ్మ గందంబున మేదిం
చినట్టి జవ్వాదియడుసు ... యయా. 1.119.

సీ. గొజ్జంగిపూఁదేనె కులికి మేదించిన కమ్మ
కస్తూరి మేనఁ గలయ నలదు ..
కాశీ 3 118

2. నేర్పు, అభ్యసింపఁజేయు, మప్పు

సీ కోడె లన్నింటిని గూడంగఁ దోలించి
మేదింప దుక్కికి మెదుకలైన, ద్రుచ్చు
గిత్తలఁ బట్టి ముకుద్రాళ్లు గుట్టించి ..
నా పంచ. 5 13

మేదిని సం. వి ఈ స్త్రీ 1. భూమి. 2 ఒకానొక సంస్కృత నిఘంటువు. 3 మేద(వృ.వి.)

మేదినీద్రవము. సం. వి అ పుం దుమ్ము, ధూళి. (త్రి ని)

మేదినీపతి సం వి ఇ పుం భూపతి, నేలఱేఁడు.

మేదిరము. వి. (సం. మేదస్) మెదడు

సీ హరునిచే మడిసిన యంధకాసురు నాఁడు
వెసఁగనే కడుపార మేదిరములు ..
మైరా. 3. 145

మేదు. స త్రి. 1. పూయు

సీ లోకపాలోన్నత ప్రాకారములయందు మృగ
మదపంకంబు మేదిరొక్క . భోజరా. 2 101.

2 మెదుపు.

ప ... బొట్టునకు మేదావి మేదునలవాటునం
గందినయంగుళీద్వితయంబు దేఁటి గుట్టినం
బృథగ్వర్గమూర్తు లగుసంవర్తికలు గలజల
డుంబం బన .. పాండు 4 152.

మేదుఁడు. సం. వి అ. పుం. ఒకానొక రాక్షసుఁడు

మేదురము సం విణ (అ. ఆ. అ.) సాంద్రము. దట్టమైనది.

మేదురితము. సం విణ (అ. ఆ. అ.) దట్టమైనదిగాఁ జేయఁబడినది, సాంద్రీకృతము.

మేదోజము. సం. వి అ. న. అస్థి, ఎముక.

మేదోర్బుదము. సం వి. అ. న. మేదోధాతువు.

మేధ సం. వి ఆ. స్త్రీ (సు, దుర్, వ్యతిరేకార్థకమగు నఞ్ అ, పూర్వపదముగా నుండిన బహువ్రీహిసమాసమున మేధస్ అని మారును ఉ సుమేధస్, దుర్మేధస్, అమేధస్ .

1 ధారణశక్తిగల బుద్ధి. 2 తెలివి, బుద్ధి.

మేధము. సం వి అ. పుం. 1 యజ్ఞము. 2. హవిస్సు (కల్ప)

మేధాజిత్తు. సం. వి. త్. పుం. కాత్యాయనుఁడు (త్రి. ని.).

మేధాతిథి. సం వి ఇ. పుం మనుస్మృతిపై వ్యాఖ్యానము రచించిన యొక పండితుఁడు

మేధారుద్రుఁడు. సం వి అ. పుం. కాళిదాసుడు (త్రి. ని)

మేధావంతుఁడు. సం విణ (త్. వతీ, త్) తెలివిగలవాఁడు, బుద్ధిమంతుఁడు.

మేధావి సం విణ (న్. నీ న్.) 1. చాలబుద్ధిమంతుఁడు, మంచిజ్ఞాపకశక్తి (ధారణ) గలవాఁడు. 2. తెలివి గలవాఁడు, బుద్ధిమంతుఁడు

వి న్. పుం 1 శుకము, రామచిలుక. 2. మద్యము, సారాయి.

మేధావిని. సం. వి. ఈ. స్త్రీ. బ్రహ్మభార్య, సరస్వతి.

మేధి. సం వి. ఇ స్త్రీ = మేథి.

మేధ్య. సం. వి ఆ. స్త్రీ మండూక్యాది

శ్లో మండూకీ బ్రహ్మజా శంఖపుష్పీ జ్యోతి
ష్మతీ మునిః, విష్ణుక్రాంతా వచా శ్వేతా
మేధ్యాయాం సప్త సమ్మతాః (రా. ని.)

మేధ్యము. సం విణ. (అ. ఆ. అ) 1. యజ్ఞమునకుఁ దగినది. 2 పవిత్రమైనది.

వి అ. పుం. 1. ఛాగము, మేఁక. 2. ఖదిరవృక్షము, సండ్రచెట్టు. 3. యవధాన్యము.

మేన. విణ. (√మేను) స్త్రీకి తోడఁబుట్టినవాని యొక్కయు పురుషునకు తోడఁబుట్టిన దాని యొక్కయు స్త్రీ పురుషులకు తండ్రి తోడఁ

బుట్టిన దాని యొక్కయు తల్లితోఁబుట్టిన వాని యొక్కయు దేహసంబంధము కలవాఁడు: కలది.

(దీనికి వ్యస్తప్రయోగము లేదు.)

ఉదా: మేనల్లుఁడు, మేనత్త, మేనమామ

మేన. సం. వి. అ. స్త్రీ. హిమవంతుని భార్యయగు మేనక.

మేనక. సం. వి. ఆ. స్త్రీ. 1. ఒకానొక యప్సరస్త్రీ. 2. హిమవంతుని భార్య.

మేనకాత్మజ సం. వి. ఆ. స్త్రీ. పార్వతి.

మేనకోడలు వి. ఔ. (మేన + కోడలు) పురుషునకు తోఁబుట్టినదాని కూఁతురు: స్త్రీకి తోడబుట్టిన వాని కూతుఁరు

(వ్యావ) ఆమె తనమేనకోడలినే కొడుకునకు చేసికొనవలె నని గట్టిపట్టు పట్టినది.

మేన(య)త్త. వి. (మేన + అత్త) తండ్రితోఁబుట్టినది

సీ. ... పద్మనాభుఁ, గావఁగఁ జనుదెంచి కడుఁ
బ్రీతి ని ట్లను నవఘ యే మీకు మేనత్త
మగఁడ... హరి. 1 136

ఛ. అతివికృతస్వరూపధరుఁ డైన కుమారకుఁ
బ్రీతితోఁడ సాత్వతిఁ దమమేనయత్తను
ముదంబునఁ జూడఁగఁ గోరి యద్భుత,
ప్రతిభులు రామకేశవులు పన్నుగ నేఁగిరి...
భార. సభా. 2 55.

మేనబావ. వి. (మేన + బావ) తనకంటె పెద్దవాఁ డగుమేనమామకొడుకు, మాతులేయుఁడు, తనకంటె పెద్దవాఁ డగు మేనత్త కొడుకు.

కం నిను నెఱుఁగ కుండి యాదవుఁ, డని సఖుఁ
డని మేనబావ యని యే సహభో, జనములు
సల్లాపంబులు, నొనరించుచు మేలమాడు
చుండుదు నెపుఁడున్.. భార. భీష్మ. 1. 217.

ద్వి. కురునాయకుని కొఱకొఱమాటలకును, హరి
మేనబావను నాత్మఁ గైకొనక ..
అ. మ. క. 5. 255 పా. 2 పం.

సీ. మేనబా వని మేర మాని యుండక బుద్ధి
బలదేవునెడ భక్తి మెలఁగవమ్మ ...
ముకుంద. 3 309.

మేనమఱఁదలు. వి. ఔ. (మేన + మఱఁదలు) తనకంటె చిన్న దగుమేనమామ కూఁతురు, మేనత్తకూఁతురు.

సీ భరతకులాగ్రణి పాండవసింహంబు సర్వ
ధర్మజ్ఞుఁ డాసవ్యసాచి, తనమేనమఱఁదలి
ధవళాక్షిఁ దోడ్కొని చనియె నాతని కది
చనదె చెప్పఁడ ..
భార అది. 8. 209.

ఉ. ఇది వీరభవద్భుజ వీర్యశుల్కయే, మిన్నక
కాదు నీదయినమేనమఱందలు నీక చేరె నీ,
యన్నుఁ బరిగ్రహింపుము ..
హరి. పూ. 6. 168.

మ. ... సందర్శనక్షోణిపా, ద్యనుజన్ మేన
మఱందలిన్ విమలలోలాపాంగన్ ... వన
జాతాక్షుఁడు పెండ్లియాడె నహితవ్రాతంబు
భీతంబుగన్ ... భాగ 10 ఉ 145.

మేనమఱఁది వి. (మేన + మఱఁది) తన కంటెఁ జిన్నవాఁడగు మేనమామకొడుకు, మేనత్తకొడుకు

చం భువనము లొక్కపెట్టు మృతిఁ బొందిన
జీవము లావహింప నేర్తు వలచినట్టులైన
గుణరూఢుఁడు మేనమఱంది పౌత్రుఁ డా,
వవిడుతె ... భార అశ్వ 3. 177.

మేనమామ. వి. (మేన + మామ) తల్లితోఁ బుట్టినవాఁడు, మాతులుఁడు

కం. మధుమథనుఁ డాక్షణంబున, మధుర గుఱిచి
కదలి మేనమామఁ దగఁ దడీ, యధరిత్రికి
వీడుకొలిపి యధికప్రమదంబుతోడ వన్నయుఁ
దానున్... హరి. ఉ. 1. 169.

గీ. మిసిమిపఁసీమ వలరాజు మేనమామ ...
మనుచ 1. 18.

కం. కంచికిఁ జని బహువిభవస, మంచిత మగు మేనమామమందిరము ప్రవేశించి తనవనితఁ గనుఁగొని, సంచలత వహించి గుండె జల్లన నున్నన్ ... విక్ర 7 126.

మేనఱికము వి (మేన + ఱికము) 1. మేనమామకూఁతురు మేనత్తకొడుకున కిచ్చి చేయు పెండ్లిసంబంధము

(తోడఁబుట్టిన దాని యొక్కయు తండ్రితోడ బుట్టిన దాని యొక్కయు, దేహసంబంధభావము. శ ర)

(వ్యావ.) వారిపిల్ల వానికి మేనఱికమే కాని పై సంబంధము చేయరు.

2. పరిహాసము.

ఉ. గిరిశ గళమూలహాలాహల కాలకాంతితో, మేనఱికంబు లాడుతనమేటి త్రిశూలముఁ బూని యుద్ధతిన్
మనుచ 4 96.

మేన(య)ల్లుఁడు. వి (మేన + అల్లుఁడు బ. మేనల్లురు, మేనయల్లురు) పురుషునకుఁ దోఁడఁ బుట్టిన దానికొడుకు, భాగినేయుఁడు, స్త్రీకి తోడఁబుట్టిన వానికొడుకు.

మ. హరిమేనల్లుఁడు గొంతికూర్చుమనుమం డస్త్ర త్తనూజుండు ...
భార. ద్రో. 2. 236.

సీ. అమ్మహాసురుని మేనల్లుఁడు లవణుండు మధుదైత్యతనయుఁ డున్మాద బలుఁడు ...
హరి. పూ. 5 59.

కం. నినుఁ బట్టి పాండుపుత్రులఁ, మేనల్లురఁ దొఱంగె ధరణీశ్వర . .
భార. కల్యా. 1. 79.

శా. నా మేనల్లురు బాహుసత్వవికసన్మాహాత్మ్యవిఖ్యాతు లా, రాముం గృష్ణునిఁ జూచు వేడుక మనోరంగంబునం దాడెడున్ ...
హరి పూ. 8 75.

మేవాదము సం. వి. అ. పుం 1. మయూరము, నెమలి. 2. పిల్లి 3 మేఁక

మేని వి కాంతి (శ. ర.)

మేను = మే. వి ఔ 1. శరీరము.

(కొన్ని యెడల దీనికి హల్లు పరమగునపు డుత్వలోపము

సీ అతఁడు పంద్రెండు వాలమ్ము లాబీభత్సు మెయిఁ గ్రుచ్చి కృష్ణుని మేనియందుఁ. బది వాలు తూపులు వఱపిన మదిలోన నగ్గించి ...
భార. కల్యా 1. 212.

సీ. మెలఁత మేనిమెఱుఁగు మెఱయు కారు మెఱుంగు చిగురు కెంపులక్రోవి చిన్ని మోవి.
విక్ర 1. 119.

ఉ .. న, న్మఱఁగ జానిసీని నొకనిం బురిఁ గానని యట్లు గాఁగ మేన్, గాఱియ పెట్టియైన నొడికంబుగ వండుదు నెల్ల గూరలున్ . భార విరా. 1. 77.
ఆం భా. 2. 134.

2. జన్మము, పుట్టువు.

సీ. ఏమిటఁ జూచిన నీయింతి తొలుమేన సుకృతంబు సేయుట ప్రకటమయ్యె ...
విక్ర 4. 198.

కం. విను ప్రద్యుమ్నునిఁ దక్కన్, మనము నే నొరు వరించ మాట విడువు మా, ఘనుఁ దొల్లకున్నఁ బెందుదు, మనసిజ శిఖఁ దనువు ప్రేల్చి మఱునటి మేనన్ ...
ప్రభా. 3. 102.

గీ. కోరి తొలుమేనఁ దన కైన కొదవలెల్లఁ మాన్పుకొన వచ్చి ... పారి. 1. 17.

3. పార్శ్వము, ప్రక్క.

(ఇరుమేను = రెండుప్రక్కలు.)

గీ. తఱిమి సాత్యకి గృతవర్మ దాఁక నతఁడు,

వేచి మార్కొన నిరుమేను పూచి యొప్పు,
మిగుల మోదుగుమ్రాఁకులపగిది గాఁగ
నడరె, మార్కొన్న రెండు వాలంపగముల.
భార భీష్మ. 1. 251.

కం పెంటో తద్దాసరి యప్పుం బదహాతులను
గపోతపోటుల నిరుమేనం బొడుముచుఁ
బెనగుచు బోవం బట్టి పటంబుఁ జేర్చి వాఁ
డట్లని యెన్. ఆము 6. 24

మేనుపూను = జన్మమెత్తు, అవతరించు

మేనుమఱచు = ఒడలెఱుంగకుండు. పరవశమగు.

సీ మరువంపువలపుఁ బల్మలు క్రోలి క్రోలి కన్
మ్రాల్చి యూఱక మేనుమఱచుఁ గొన్ని . .
పాండు 1. 181.

మేనువైచు = పండుకొను, శయనించు.

వ ఆయ్యింతి ... ఏకాంత భవనంబున విరహ
శయ్యపై మేనువైచి చింతాక్రాంతయై
యుండె శివరా. 2 22

గీ. జన్నెఁపుఁ గూటిదొరల, మాటకయి మేను
పూనిన మేటివేల్పు .. నీలా 3. 51.

జ; మేన, మేనకోడలు, మేనత్త, మేనబావ,
మేనమఱఁదలు, మేనమఱఁది, మేనమామ,
మేనరికము, మేనల్లుఁడు.

మేపరి విశే (మేపు + అరి^{3}, తినువాఁడు.
(చూ పాలమేపరి.)

మేపాడు. అ క్రి (మేపు + ఆడు) ఆహారము
గొను.

కం. పోఁముని మేపాడి కపిం, జల మత్తెఱి మఱలి
వచ్చి శశము నివాస, స్థలిఁ గనుఁగొని ...
వేం. పంచ. 3. 108

(మేఁతాడు, శ ర సా)

మేపు. స. క్రి (√మేయు) పశుపక్ష్యాదులను
ఆహారము తినునట్లు చేయు.

(ఇది మనుష్యాహారవిషయమున నిందాద్యోతక
ముగా నుపయోగింపఁబడును.)

సీ. ... వత్సముల్ మేపుచు వత్సన్నృపుడు ...
దశా. 6. 155.

కం. ... తృప కృప, చాలుం గారాకు మేసి
చంపకు ప్రజలన్ . ఆము. 2. 32.

(వ్యవ.) చిన్నతనమునుండియు వీరి కుటుంబము
నంతయు శెగనేపఁగా తుఁకు వి[illegible]న్యు
లైనారు వానిని అత్తవారు చాలాకాలము
మేపినారు

వి 1 (పశుపక్ష్యాదుల) ఆహారము, తిండి.

కం. రేపకడ నీరు ద్రావక, మేపు గొనక మున్న
గోవు మిక్కిలి భక్తిన్ .
భార. అను. 2. 18.

కం గోపకుమారకశేఖరు, నేపున సంఘంబు గఱచు
టీక్షించి పగన్, మేపులకు దొలఁగి గోవులు,
వాపోవుచు నుండె పృషభ వత్సంబులతోన్.
భాగ. 10 పూ 647.

చం కనుకని తెల్లవారుననుక ప్రతి గోరెడు పల్ల
వాళిమే, ల్గనుగొని వెడెముగలుపు లాహిరి
మేపుల నిద్రబుద్ధి చెం,దన ఓఱునవ్వుతో
నవుడె నిద్దురలా యని వింతపైఁడి పట్టిన
వెలముద్దుగుమ్మలు పడన్ శయనించిరి చప్ప
రంబులన్ కువల 2 112.

2. దోసె పిండి మొదలైనవానికి నూఱి కూడఁ
జేర్చెడు మినపపప్పు లోనగునది (శ. ర)

మేపుట్టువు వి. (మే + పుట్టువు) 1. కుమా
రుఁడు, ఆత్మజుడు

ఆ అనిచి నోఁకు జూని యనుఁగు మేపుట్టువుఁ,
బొదివికొనిన వాఁడు నుదరి లేచి, వ్రేల్మి
పోవఁబెట్టి వ్రేల్మిడిఁ దే రెక్కి కడిఁది పగ
తనంబుఁ గడలుకొనఁగ ...
అచ్చ. రా. యు. 340.

2. కూతురు, తనూజ (శ. ర).

మేపుఁడు. విశే. (√మేయు) మేయునది.

కం. గాలికవణంబు మేపుడు. చాలుపులంబోలి

తరకసంబున నొఱపూ, న్మెఱి యపరంజిపిం
జల, వాలారుందూపు లుఱక వామిగ
చేసెన్. అచ్చ. రా. యు. 293.

మేమఱుఁగు వి (మే + మఱుఁగు) మైమఱువు కవచము.

సీ. మైమఱు నసఁగను మేమఱుఁ గనఁ గత్తళ
మ్మనఁగా బొందళం బనంగ. జో డనఁ గవ
చంబు శోభిల్లు .. అం. భా. 2. 204.

మేము. అ క్రి. స క్రి. అంగీకరించు, ఒప్పుకొను.
(చూ. మేముడు.)
జ. మేముడు)

మేముడు వి. (√మేము) అంగీకారము, ఒప్పుదల

సీ. ఇయ్యకో లొప్పుకో లీకోలు మైకోలు మే
కోలు సమకోలు మేము నొడఁబడిక
యొడఁబాటనుట కనుపట్టుచునుండు సమ్మతి
పేరు .. అం. భా. 1. 104.

మేమెయి = మయిమయి, మేమే, మైమై వి అనాయాసము.

“క్రి విశ అనాయాసముగా” అని (శ. ర.)

ఉ. వాలి యెలుంగు సూపి కృతవర్ముఁడు
సైన్యము నిల్వరించి యు, న్మీలితవిక్రముం
డగుడు మేమెయి నాతనిఁ దాఁకె నస్త్రవి,
ద్యాలసితుండు సాత్యకి ...
భార. శల్య 1. 322.

గీ. వారి మేమెయిఁ గొనియాడువారికోర్కి,
లొనర జంగమమల్లికార్జునుఁడు నొసఁగు ...
కు. సం. 12. 1004

ఉ. ఆటున మూర్ఛపోయిన బ్రహస్తుఁ గనుం
గొని యింకఁ దాఁకినన్, గీ టడఁగించు
నర్జునుఁడు గేవలుఁడే యని భీతచిత్తులై,
మేటిమగల్ సలం బెడలి మేమెయి
మార్కొన లేక పాఱినం, గాటుకకొండ
వోలె దశకంఠుఁ డెదిర్చె మహీమహేం
ద్రునిన్. నిర్వ. 7 52

మేమే¹ = మేమెయి.

మ. ... ఇద్దరున్ భుజబలాటోపంబుమై నొండొ
రున్, మిగులం జాలక కొంతసేపువడి మేమేఁ
బోరి రుగ్రాకృతిన్
భార. విరా. 2. 348.

మేమే² వి. రాసవాదులయందు దుఃఖమువలన కలుగుధ్వని కనుకరణము.

కం. సామీ యల్లదరాసురు, సామీకృతదేహుఁగా
వచఃకళచేతన్, మేమే శిక్షించుతఱి, స్మేమే
యన విడిచినాము మిము దూరుటచేన్.
పార్వ. 5. 128.

మేయము సం విశ (అ ఆ. అ.) 1. కొలువఁ దగినది 2 జ్ఞేయము, తెలియఁ దగినది.

మేయించు. సం స క్రి. ఊహించు, అనుమానము సేయు.

కం ఆయెడ నిద్దఱుమిండలఁ, బాయక రతిసల్పు
గాఁపడఁతుక యెటులన్, మేయించి బొంక
వలెఁ జెపు, మా యని చక్రాంగవంశ మండన
మనినన్ హంస. 4 161.

మేయు స క్రి. (పశ్వాదులు) తిను, భక్షించు.

చం. నునుఁజిగురాకు మేయుతఱి నోరికెలంకులఁ
దేఁటి గుట్టినన్, వనతరుశాఖలన్ గువకువ
ధ్వనిఁ బాలుపికాంగనన్ ...
మనుచ. 3. 82.

సీ. ... ఎల్లకడల, మెలఁగుచు నసి నెల్ల
మేయుచు గోడలు వెలుగులు పెండెముల్
విఱుగఁ ద్రొక్కి ... నీలా. 2 43.

వ. తియ్యనివోరం జేదు మేయుట న్యాయంబు
గాదు ... ప్రభా. 1. 90.

2. అనుభవించు.

కం. మౌని యయినాఁడ రాముని,చే నొగచేపట్టు
మేసి చిత్తంబున కు, ధ్యానారామపదం బవ,
సానవిరామాహ్వయంబు జుకు కగు ననినన్.
చం. రా. 5. 60

3 నోటనుంచు.

మ. కలుచం గోశబిలంబు వెల్వడి యదఃఖడ్గా
హిపై వచ్చుచోఁ, జలనం బించుక లేక
యాతనిరిపుక్ష్మాపాలసంఘాత మో, చెలి
హస్తాంబురుహాంగుళీమయమహాసిద్ధౌషధీ పల్ల
వాం, చలము ల్మేసి భజించుఁజూఁగుకతన్
సంగ్రామరంగంబునన్. నైష. 5 157.

జ మేఁత, మేఁతకాఁడు, మేఁతరి, మేఁతరీఁడు, మేఁతలాడు, మేపరి, మేపాడు, మేపు, మేపుడు.

మేర వి 1 ప్రదేశము, చోటు. (సం మిరా, ప్రా. మేరా, క మేరె.)

సీ నిట్టలు ద్రోమచు నెరవులకలమేర లెల్లను
బిగిమెక్కి యేర్పడంగ ...
భాం. విరా. 1 245.

చం. మదగజరాజకుంభముల మచ్చరికించు నురోజ
కుంభముల్, గదిసి కలంతమేరయునుఁగైకొని
యున్నవి యెల్లవారికిన్, విదితముగాఁగ ...
నైష. 8. 65.

సీ ఒకమేర సుకుమారసకుమార కరవీరవరవీర
తరుసముత్కర మెసంగ....
ఇందు. 3. 30.

2 క్రమము, విధము

సీ. సూకరపతిమేర నేకపద్ధతిఁ బోని యలరు విల్తు
నిభంగి యతనుతఁ గని ...
ప్రబంధ 6.

మ, ఆమలాత్ముం డగునట్టిధీరునకు సింగాధీశతి
మ్మావనీ, రమణీనాథకుమార తిమ్మమనుజేంద్ర
స్వామిరంగతమా, రమణు ల్గల్గి ధరిత్రి దాళ
రథిమేర ల్దాల్చినారు. భామ. 1. 23.

సీ. భయభక్తియుక్తి నెప్పటిమేరఁ దనయాజ్ఞఁ
బాలింప దయ్యెను జారకులము . .
దశా. 2. 51,

3. ధర్మము, న్యాయము.

చం .. అమృతంబు సురాళికిఁ బంచిపెట్టె ని
కెటువలె నమ్మవచ్చు జగదీశ్వరుఁడే యొక
యింత మేర లే, కిటువలెఁ జేయఁ జూచె మన
కెయ్యది తప్పు గణించి చూడఁగన్ . .
దశా 2 382.

గీ. అప్పుడట నుండ మేర గా దనుచు మేము
విడిది కిమెను దోడ్కొని వెడలి రాఁగ, నతఁడు
చనవల దం చని యడ్డగింప.. పార్వ 4 160.

శా. చేఁన్ బోవఁ బ్రధాను లడ్డమయి యాక్షే
పించి యడ్లేఁగఁగా, మేరా నీ వెటఁ బోయె
దెవ్వఁడవు . ఉ రా 3 250

4. ఏర్పాటు

కం ఏమిటఁ నీకేఁ దక్కువ, నామేరకు నడ్డపడితివి
... భార. ఉద్యో. 3 296.

గి. ఆమేర లెల్లను వజ్జుం డెఱిఁగి, నామీఁద
గోపించి నయ మింత లేక ...
రం రా యు. 293 పు 5. పం

గీ. వెఱచి పలుమాఱుఁ బాఱెడివిష్ణుభటులు,
విమ్ము నెగచుట దైవంబుమేర గాదె, మనకు
నెప్పుడు దైవంబు మంచి దదును, నాఁడు
గెలుతము పగవారి నేఁడు వలదు.
భాగ 3 616

5 మర్యాద, హద్దు.

ఉ. అంబుధి మేర తూర్పునకు నబ్ధియ పీ మటు
యామ్యదిగ్విభా, గంబునకుం బ్రతీచికిని
గౌతమి సీమ ... భీమ 5. 76.

శా. .. ఔ, రౌరా యానకు మేర లే దనుట
సత్యంబే కదా ధారుణిన్..
దశా. 2. 246., అం. భా 2. 191.

(తుద, అంతము అని భావము)

6. దూరము

వ. మహానుభావులం గొంతమేర యైనం గొలిచి
వచ్చుట భాగ్యంబు కాదే. .
శశా. 1. 53.

మ. ఇరువై నాలుగుమూళ్ల మేర యని గోనెక్కి-
పఁగా నేల ... 1, 53.

7. పద్ధతి

కం. మీ రరయని ధర్మంబుల, మేరలు నెఱుకలును
గలవె మీకుం దగవే, నారాయణభక్తి పరత,
వారించెద ననుట యిట్లు వైదికవర్యా...
నృ సిం. 5 17.

మేరకంబము — సరిహద్దు దెలుపుటకు పాతిన కంబము.

మ స్వగతక్షోణికి మేరకంబములు ప్రాకైశ్యంబు
వస్త్రాద్రియున్. కవిక. 3 146.

మేరమానిసి = మర్యాదగల మనుజుఁడు, పెద్ద మనిషి.

గీ మేరమానిసి సా దుపకారి గోల, నిఁగ్ర
లుండు .. సారంగ. 2. 264.

మేఁ(లు)మీఱు = అధికమగు.

సీ. వారాశిగర్వంబు మేఁమీఱె ...
మనుచ 3. 23.

ఉ. ... విషాదహర్షము మేరలుమీఱుట లేర్పడన్
బడన్. జొచ్చె వక్షస్సఁత్ను నిషూదను
చూడ్కుల నీఱు నివ్వులన్ ...
కకు. 2 128.

మేరవెట్టు = కట్టడసేయు

ఆ. శిఖలు చూపకుండ శిక్షింప హుతికినై, నోరు
దెరవకుండ మేరవెట్టి, వేఁడి యెల్ల నుడిపి
విబుధారి కినుకమై, భీతిపాత్రుఁ జేసె వీతి
హోత్రు నృసిం 2 118.

జ మేరగట్టు.

మేరకుఁడు సం వి. అ. పుం విష్ణుశత్రువు

మేరగట్టు వి. (మేర + గట్టు) చక్రవాళ పర్వతము

సీ. చుట్టుకొం డన మేరగ ట్టనఁ జక్రవాళాచల
సంజ్ఞలై యలరు ... ఆం. భా. 2. 28.

మేరు(వు), సం వి. ఉ. పుం. హేమాద్రి, సుమేరు పర్వతము.

మ, బలవన్మేరుశరాసనంబును బరబ్రహ్మాస్త్రము.
గల్గుబ, శ్వేలుకానిం దృణ మైన చాపమున
గాలిం బోవువేయల్గులం, బలమానించి సగంబు
చేసి తవు నౌ సంకల్ప సిద్ధుల్ గొనం, బలుమేరు
న్నిరసింప లేఁజిగురుఁగొమ్మం జేవ గాకుండునే
వసు. 3. 173.

ఉ. అక్కట దిక్కులేమి రజతాచల మొక్కఁడు
పెల్లగిఁచె వే, ఒక్కఁడు వంచె మేరు మఱి
యొక్కఁడు వింధ్యము నేల ఱాచె ...
చంద్రా. 1. 15

మేరుకము. సం. వి అ. పుం ధూపము, యక్ష ధూపము (వాచ).

మేరుధాముఁడు. సం. వి న్ పుం శివుఁడు.

మేరుపృష్ఠము. సం. వి. అ న. 1. స్వర్గము.

2. ఆకాశము.

మేరువు వి. 1. వీణాగ్రము.

ఉ. .. పచ్చలం. బన్నినయట్టి మేరువును బాగగు
తంత్రులు మించ నొప్పమే, శ్కిన్నర జెంతఁ
జేరి యొకకిన్నరకంఠి యొసంగ నయ్యెడన్.
చంద్రి. 2. 95 ఆం. భా. 1 126.

2. ఎక్కుటకును బరువెక్కించుటకు పొడుగుగా కట్టవలె వేయించెడియిసుక లోనగు వానిదిబ్బ. సారువ

కం మేరువః తీరు కురుఁజుల, సౌరు వితానప్రతాన
చతురపతాకా, చారువిపణి గారుడమణి,
తోఁణఘృణి యేమి చెప్పుదుం బుఁలోనన్.
రా. వి. 5. 48.

ఉ. వేడుక నిట్ల గణ్యరుచివిభ్రమధన్యయగేంద్ర
కన్య రాఁ, జూడఁ దలంచి నిల్చిరి వసుక్షితి
పాలపురీపురంధ్రికల్, మాడువులన్ హజార
ముల మచ్చుల సజ్జల గోపురంబులన్, మేడల
నాట్యశాలికల మేరువలన్ భువనేశ్వరంబు
లన్, వసు. 6. 64.

గీ. ఎచటఁ జూచిన వాణిగా నేర్పరించి, పెద్ద

ముత్యాల ముగ్గులు పెట్టువారు, నెదు
బగరుపుమేగుపు లెత్తువారు, నైరి వీటను
గలిగినవార లెల్ల
యయా. 4 81., విజ. వి 2 69.

7 హారము మధ్యమందు ప్రేలెడుమణి (శ ర)

మేల సం. వి. ఆ. స్త్రీ 1. సంగమము, కూడిక 2. సభ, పెక్కండ్రు కలిసినసంఘము 3 సుర్మా, కాటుక. 4. నీలిమందుచెట్టు. 5 మసి, సిరా 6. రాగానుగుణముగ స్వరస్థానముల యందు మెట్లు కుదుర్చుట, శ్రుతి సరిపెట్టుట

మేలగొను. అ. క్రి (మేలము + కొను) పరియాచకములాడు, మేలమాడు.

సీ. నునువెడంద యురంబునను జీనిసరిపెణలిమ్రన్న
జన్నిదముతో మేలగొనఁగ .
దశా 1 27

మేలనము. సం. వి. అ. న. 1. కూడిక, సంగమము కలయిక, 2. సభ పెక్కండ్రు కలిసిన 3. కలుపుట 4. యుద్ధము, తాఁకుట.

మేలమాట. వి. (√మేలమాడు) పరిహాసముచేయుట.

చం. గురుతర సుందరాననము కోమలికంబులు
ముద్దుమాటలు, వన్నెరపు లతిప్రసంగములు
నప్పట నప్పట మేలమాట లం,తరత కళా
నిధానములఁ దాడనపీడన భాషణంబులున్,
బరువడి నొందనేర్పు ప్రియభాషలు గల్గు
వరేంద్రభామకున్ వీథి. 6

మేలమాడు. అ. క్రి. (మేలము + ఆడు) పరిహాసించు, గేలిసేయు.

క. నిను నెఱుఁగ కుండి యాదవుఁ, డని సఖుఁ
డని మేనబావ యని యే సహాభో, జనములు
సల్లాపంబులు, నొనరించుచు మేలమాడు
చుండుదు నెపుడున్.
భా. భీష్మ. 1. 217.

గీ. ఓమె యేమె యిదే మేమె లేమ యేమె
మేఘపుష్పంబు దే వంచు మేలమాడ.
మేమెమే మెలు దలుచయ్యో మేలు మేలు.
మేఁక మేఁ కన సభవారు మిగుల నగిరి.
నైష. 6 114.

కీ. కలహంసగమనల కన్నులబెళుకులు మీన
పఙ్క్తులతోడ మేలమాడ అని. 2 56,
(ఇట నుపమాద్యోతకము)

మ. ... తమలము బుష్పంబులున్ లోనుగా
లలితద్రవ్యము లెల్ల నా కొసఁగె మేలం
బాడుచున్ ప్రీతితోన్ ... దశకు. 4. 20.

మేలము. వి. 1 పరిహాసము.

క. వనితలు మేలుపుమెయి మెలు, పునఁ దిగిచిన
నొప్పుహారములు మొదలగు ప్రసన్నితొడవులు
గ్రద్దలు తివి, యనరేంద్రులు కొంద ఱుసిఁ
యచ్యుత కంచే. భా. స్త్రీ. 2 17

ఉ. అన్నాకినివహంబును మేలంపుమాటలకై పడి
హంసగమన హంసాభిముఖి యైన యాత్రఁ
[illegible] ..
నైష. 2. 46.

గీ. మేల మన మందె మేల మనఁగఁ, బొలుచుఁ
బరిహాసములు .
ఆం భా. 1. 1 9

2 పరిహాసోక్తి

కం. రాజునకుఁ దియ్య మెసంగెడు, పూజావచన
ముల నెయ్యపుంబలుకులఁ జేరోజుమెయి
ఒంఘమిత్రసమాజములకు మేమ్ములఁ గుమా
రులకుఁ దగన్ ...
భార. ఉద్యో. 3 179.

చం. బలిదనుజేంద్రుఁ గట్టె నని పల్కఁగ వింటిమి
గాని నేఁడు మా, చెలి యదె పుష్పదామక
ముచే నినుఁ గట్టఁగఁ గంటి మింక నె, మ్మెలు
పచరింప రా దనుచు మేలము లాడెడు సత్య
బొంట్ల సన్నల నెసకొల్పుచుం గెలన
నవ్వెర ధర్మజభీమ ఫల్గునుల్.
పారి. 5. 81.

3 జాగరూకత

కం. ఆలోనన తా మేల్కని, బాలారత్నంబు కూర్మిపతి కౌఁగిటిలో, నాలిధ యగుటఁ గదలక, మేలమ్మున నుండె విభుఁడు మేల్కను వనుచున్. కృ. శకుం 3.59.

జ మేలగోను, మేలమాట, మేలమాడు.

మేలము సం వి అ పుం కలయిక, మేలనము.

కం. అమ్ముదిత రత్నకటకచ,య మ్ముదితసినాద మయ్యె నయ్యెడఁ జల మేళ మ్మని పతితోఁ దగు మేళ మ్మని సహజానురక్తి లాలించు క్రియన్. ఏసు 6. 80

సీ. పాలుపొంపి నలగుణంబులపై క్రుతు ల్గూర్చి సారెఁ దన్మేళప్రకార మరసి...హా న. 2. 63.

2 నివాసము

సీ. రమణ లక్ష్మీమందిరమ్ము మేలమ్ముగాఁ గని సదాశి గుణమ్ముగా గ్రహించి .బిల్హ. 1. 44.

మేల(క)ము సం. వి అ పుం 1. సమావేశము, కలయిక. 2. ఐకమత్యము 3. అంగడి, బజారు, సంత 4 సంఘము 5. సభ

మేలాంధుకము. సం. వి అ. పు. మసిబుడ్డి, సిరాబుడ్డి

మేలాంబువు. సం. వి. ఉ. పుం. మసిబుడ్డి, సిరాబుడ్డి (వై. ని).

మేలానందము సం వి. అ. పుం. మసిబుడ్డి, సిరాబుడ్డి (వై. వి.).

మేలిగాఁడు. వి. (మేలిమి+కాఁడు) శ్రేష్ఠుఁడు.

సీ. నలువెతూ పరివోసి బలిమిమై నద్దోసకారి రక్కసు మేలిగానిమీఁద, నేసిన ..
అచ్చ. రా. యు 267.

మేలిమి (ల్మి). వి. (మేలు+ఇమి) 1. శ్రేష్ఠత; ఆధిక్యము.

చం. ... ఏ,మిగతిఁ దలంచినం బగకు మేలిమి లేమి ధ్రువంబు కేశవా ...
భార. ఉద్యో 3. 21.

ఉ .... ఆజికిఁ, బూనితి నిల్వ మింక నెటఁ బోవఁగ వచ్చు భవద్దిగీశల, ఉన్మనితవద్య భోగముల మేలిమికిం దుది యయ్యె నియ్యెడన్ ... హరి. ఉ. 3.261.

కం. వేలిమి సేసె మృగాంకుని, మేలిమి గను గతు యిడె సుమేధుఁడు మదుటన్ ..
దశా. 5. 75.

చం. చదువుఁ మేలు సాముపస చక్కఁదనంబు తెఱంగు సంపదం, బొదలెడుమేల్మి పేర్మిగల భూరిభుజాబల శౌర్యధైర్యముల్, సద యతయు స్వివేకసంస్థితు లాకృతిఁ జెందెనో యనన్ శుక 1 263.

2. అపరంజి ప్రశస్తమైన బంగారము.

ఉ చొక్కపు రత్నపుందళుకు పోయగపున్నెర మేల్మితొట్లలో, ముక్కువ నుంచి తేట పగ మాటలు నీ వెనయన్ సువర్ణస, మ్యక్కర కింకణధ్వనులు మాన్పలయం గొలుసుల్ గదల్చుచున్, జొక్కుచు రాజనందనకు జోలలు పాడుదు రంగనామణుల్ ..
ఇందు. 2. 140.

సీ. ... అతిశుద్ధచామీక రాఖ్యలు చనఁ గడాని, మేలిమి యపరంజి జాళువా కుందనం బుదిరి నా .... ఆం. భా 2. 279.

3 వలపు, ప్రేమ

గీ. అనిన విని యావిశాల యాశౌర యనుచు, మెచ్చి తనమదిలోఁ గలమేలి మెల్లఁ, దెలిసితివి జాణ వౌ దని పలికి ...
హంస 3. 228

విశ 1. శ్రేష్ఠము, ఉత్కృష్టము.
(దీనికి వృత్తియం దంత్యవర్ణము వికల్పముగా లోపించును.)

వ. ... కయ్యంబు గజిబిజిగాఁ దలంచుచు వాని పిన్నతమ్ముండు మేలిమిరథంబునం దగు తురంగంబులం బూన్చికొని...
భార. ద్రో. 4 285.

ద్వి మీ రానతిచ్చిన మేలిమిమాట, వారు వీరన కెల్లవారికి హితము ...
రం. రా. అయో. 66 పా. 16 పం.

సీ ... సభాపర్వంబు విని హావిష్య, మిడువది యారణ్య మింపార విని తనిపండ్లును మేలి దుంపలును శీత, జలకుంభములు గలసర్వకామ సమృద్ధి గలిగించునన్న మిం పొలయ నొసఁగఁ, గీపసు ... హరి ఉ. 10. 300.

గీ . పాలఁ బుట్టినమాత్రాన మేలిగుణము, నేఁడు నీ కేల గల్గు నో నీరజారి ..
మనుచ. 3. 41.

2 శుభప్రదము, మేలుకలిగించునది.

ద్వి మేదినీవిభుఁ గాంచి మేల్మియక్షతలు, వేద మంత్రముల దీవించి యిచ్చుటయు ...
ద్వి. హరిశ్చ. పూ. 444 పం.

మేలిమిగట్టు వి (మేలిమి+గట్టు) మేరుపర్వతము, బంగారుకొండ

సీ జగముల దిగుల నిచ్చలపు మేలిమిగట్టు ...
అచ్చ రా. యు 204.

మేలిల్లు అ. క్రి (√మేలు) శ్రేష్ఠమగు, ఒప్పు.

కం. ఎలమెడు జలజాతంబులు, మెలరారెడి జలచరములు మేలిల్లెడుని, కొక్కెల మంద నెందుఁ బోయెనో జల మనునాశంక శేయు జలమ మలరుచిన్ ... కు సం 10. 391.

సీ. మేలిల్లునీలతమాలమేల్ ధూమసంహతు లవఁ దనరు నత్యసితభాతి ...
కు. సం. 5. 561., 1.36.

కం. మడియిల్లు తత్వముల వెను,బడక నిజాజ్ఞా ప్రశస్తి భావింపఁగఁ జొ,ప్పడు సాత్వికగుణ సంగతి, మృడుఁ డనునామంబు నీకు మేలిల్లు శివా ... శివ పా. 82.

వి. ఒప్పు, సొగసు.

గీ. ... చెల్లుఁబైమేడ యొప్పు మేలిల్లనంగ ...
ఆం. భా. 3. 48.

మేలిల్లు^{2}. వి (మేలు+ఇల్లు) చంద్రశాల, పైమేడ.

గీ ... చెల్లుఁ బైమేడ యొప్పు మేలిల్లనంగ ...
ఆం. భా. 3 48.

మేలు వి దే. అనా. (క. మేలు.) 1. శ్రేష్ఠత. గొప్పతనము, ఆధిక్యము

(బ. మేలులు. మేళులు, మేళ్లు, దీనికి కొన్ని పట్ల హల్లు పర మగునపు డుత్వలోప మగును.)

వ. ... కొదమతామేళ్ల మేళ్ల నగుమీఁగాళ్లతో ... ఆము. 6. 98.

చం. అనిన సువందపల్కు విని యాయెలనాగ మఱొక్కరాజుమేల్, వినగఁ దలంచి వేడ్కఁ బదవే పదవేగలి చిత్రలీలతోఁ ...
ఇందు. 5. 130.

శా. ఏయేభూములు చూచినావె కొరవంజీ రూపలావణ్యరే, భాయుక్తిం దగుకొమ్మ లెందుఁ గల రీజ్యామండలిన్ హావభా, వాయత్తైక విలాసవైఖరులమే లం దెవ్వరిం జెందు ... శుక. 1. 17

2. వరము, దేవతలవలన నగులాభము.

మ. ... సరోజాక్షా తపస్సిద్ధికిం, దగుమేలిచ్చుటఁ గాదు పూర్వవిహితార్థం బింత కిం తేటికిన్ ... ఉ. హరి. 2 200

3. ఉపకారము.

కం. తను లోకము గొనియాడఁగ, విని యుబ్బఁడు సజ్జనుండు వెండియు గడుమే, లొనరించుఁ గీ డొకించుక, యును దవదెసఁ దోఁపనీక యుడుపుచు వచ్చున్.
భార. ఉద్యో. 2.48.

గీ. మీకులముచేటఁ జేపట్టి మీవిరోధి, యైనపులిఁ జెంది మైచర్మ మూనెఁ గాదె, యట్టిమేలైన నెఱిఁగి యాహరుని పేర నెసఁగుసొంగ ధరుఁ జూపుఁ డేణులార. సారంగ. 3 235.

4 సుకృతము, పుణ్యము.

ఉ .. శరీరధారులకు నాపద వచ్చిన వారి
యాపదల్, గ్రన్నన మాన్చి వారికి సుఖం
బులు సేయుటకన్న నొండుమే, లున్నదె ..
భాగ 9 647

5 సుఖము

కం గ్రక్కునఁ జని యక్కలతోఁ, జక్కెరవిలు
కానికేళిఁ జతురుఁడవై నేఁ, డక్కాంతల
నిద్దఱ నిరు. ప్రక్కల నునిచికొని మేలు వడ
సెద ననుచున్ .. శుక 2, 346

ఉ. . ఎలఁ బ్రాయపుముద్దుగూఁతుమే లెన్నక
యిచ్చితిం బడున కే వని నీజనకుండు చింతి
లున్ .. దశా 6 37.

గీ కామసుఖదివ్య సుఖములు కాంతు దొఱఁగు,
మేలిషోడశాంశంబునఁ బోలలేవు, గాన
కామము నిను శత్రుకరణిఁ జంపి, బ్రహ్మ
పురమున నుండెద రాజుఁబోలె
భార. శాం 4 53

శాంతి పర్వణి శ్లో. యచ్చ కామసుఖం లోకే
యచ్చ దివ్యం మహత్సుఖం, తృష్ణాక్షయ
సుఖస్యైతే నార్హతః షోడశీం కలాం. అని
గీతయు దున్నందున మూలభూతభారతాను
సారమున మేలుశబ్దమున కిట సుఖమర్థము.

6 లాభము.

గీ సింధురమహాశ్వ ముఖ్యముల్ చేర్పుదాల, దీవి
వణిజుల కూళ్లు సద్గృహములు పురిఁ.
గొలువుఁ దేశంబు వెల మేలు గలుగఁ
బ్రాఁత, వారిఁగాఁ జేయు నరి నవి చేరకుండ.
ఆము. 4 258.

సీ. మేలు చేరిన మహీపాలున కెఱిఁగించి
యనుభవించుట నీతి .. దశకు. 6. 17.

7. శుభము.

ఉ. మేలున సంతసిల్లునెడ మేకొని యాపద
లొందు ... భార అర. 5. 341.

ఉ ... వి, శ్వేశ్వర మేలుకుప్ప నిను నెవ్వఁడు
గోరి భజించు వాఁడపో, శాశ్వతలక్ష్మి
మృత్యుంజయ సౌఖ్యయుతుండు ..
భాగ 10 పూ 127.

వ. ఇంతనుండియు మీకు మేలయ్యెడు ...
హర. 3 19

8. శ్రేయస్సు, క్షేమము.

శా. ఈ యర్థంబు ఘటింపవన్న నృప నీ కెంతేని
మేలయ్యెడున్ ... నైష 3. 70.

కం. ఓవెఱ్ఱులార యేఁటికి, నీవెడఁగు విచారములు
సహింపఁగ రాదా, యేవారి కైన మేలా,
చావులు తర్కితము లుగ్ర సంగ్రామములన్.
భీమ. 4 52.

9 హితవచనము, మంచిమాట.

వ. నాకు నీవు సుయోధనునట్ల కావున మే
లాడెద ... భార ద్రో. 1.51.

10. న్యాయము, పాడి

ఉ. మంచికుమారులం గుసుమమంజుశరీరులఁ దెచ్చి
చెల్లరే, యంచితవజ్రసారులు మహాద్రి కఠో
రులు సైనమల్లురం, గ్రించుఁ బెట్టి రాజు
పెనఁగించుచుఁ జూచుచు నున్నవాఁడు మే
లించుక లేదు ...
భాగ 10. పూ. 135

11. అందము, చక్కఁదనము.

సీ. కేళిమై నొక్కట లీలఁ గ్రేళ్లసఁగెడువాలు
గు నోగలమేలు డించి ...
భార విరా. 2 83.

సీ. అడుగుఁదమ్ముల కాంతి విడివడి పగడంపు జిగురు
టాకుల మేలు చిందు సేయు ...
జాహ్నవీ. 4. 21

12. మదము.

ఉ. ... మస్తకమంటుచు దృష్టిదండగ, వ్పట్టిన
కర్ణచామర మపారపుమేలును మేలు మేలనం
బట్టపుదంతి నిల్పె నరపాలుని చెంగట మావటీఁ
డొగిన్. రా వి. 2. 45.

మ. తలిరుంబోంపపుడాలు పూరజపునిద్రాజాలు
గత్తేంటిగం, టలచాలున్ విరితేరెమేలు తరు
లంటం బ్రాంకు లేఁదీఁగ చేఁక్కల వారీలు ...
వలరాచంతుల కైవడిన్ పవము బ్రోవన్
బ్రిమ్మరున్ దెమ్మరల్. చంద్రా. 4. 38.

13. వలపు, మోహము.

గీ మీకు నామీఁద మిక్కిలిమేలు గలిగె, వేని
దేవరయాడిగం బిచ్చవచ్చి, నట్టు గాలింప
కుండ నే నంతకుమతి, నయ్యు.. వి.పు. 2,219.

ఉ. చెప్పెడి దేమి నాకుఁ గలజీవన మంతయు నీక
కూర్చి యెల్లప్పుడు నిన్నుఁ బాయక ప్రియా
చరణం బొనరింప నేర్తు నీ,చొప్పున కీవు నియ్యకొ
కొని చొక్కపుఁజక్కవగుబ్బలాడి మేల్, దప్పక
యంతరంగమునఁ దారిచి నన్ను వదీనుఁజేయవే.
వసు 2. 130.

గీ వలపు కూరిమి మేలు నా నలరుఁ బేళ్లు
మోహమునకును శారదాంబుదనిభాంగ ...
ఆం. సం. మాన. 47

14. సొంము, నిగ్గు.

శా .. ఈసభామండప, శ్రీవిస్ఫూర్తికతంబున
న్మిగులనాచిత్తంబు నానందము, న్ద్రావైచిత్రిఁ
గరంచుచున్న యది యేతద్ద్వారకా పట్టణం,
బీవిశ్వంబునఁ గల్గుమే లిదియపో యెందు
న్వివేకించినన్. కళా. 2. 12.

కం, నటనాహంకృతిఁ దమలోఁ, జిటిపొటిజగడంబు
లూర్వశీరంభలకుం, బొటమిన మే లేర్పఱుపఁగ,
నిట నిను రప్పించె నిర్జరేశ్వరుఁ డధిపా.
విక్ర. 2. 87.

15. పై భాగము, ఉపరిదేశము.

చూ. మేలిల్లు, మేలుకట్టు.

16. భద్రము, జాగ్రత్త.

సీ. మే లుప్పరంబు తుమ్మెదమందరొద మందటిలు
పొదల్ దూఱుచోఁ గలువకంటి ...
చంద్ర. 3. 148.

విణ. 1. మంచిది, ఉచితము.

శా ... ఏ, మేమీ కృష్ణుఁడు మందలో బలెనె తా
నింద్రద్రుమోత్పాటనం. బీమై నిచ్చటఁ జూవ
వచ్చె నిది మేలే ... పారి. 4. 60.

ఉ. ఏల దురంతవేదన మెయిన్ బొరలాడెదు తాల్మి
దక్కి మేలే లలితాంగి యొంతపని లెమ్ము. ...
మనుచ. 3 64.

గీ. తాము చేసినయవి యెల్ల ధర్మములఁట, మేము
చేసిన విధుమఁట మేలు గాదె, యు కరణి వచ్చె
వారల కింతయగ్ర, గణ్యతయు మాకు నింత
లాఘవము జగతి దశా. 1 254.

(ఇందు వ్యతిరేకలక్షణచే అనుచితమును దెల్పును)

1. శ్రేష్ఠము.

చం. నుతజలపూరితంబులగు నూతులు నూటిటి
కంటె నూనృత, వ్రత యొక బావి మేలు....
భార. ఆది. 4. 96.

కం. అతిసంభ్రమమునఁ ద్రిజగ,త్పతి నర్చన సేయఁ
దలఁచి పరిమళమంద. స్మితకుసుమ మృదుల
పల్లవ, తతిలో మే లేఱికొని ముదం బొదవ
మదిన్ .. కు సం 5. 501.

గీ. దీవులం దెల్ల నేరేటిదీవి లెస్స, భరతఖండంబు
మేత్తదంతరమునందు .. హం 2. 9.

3. శుభప్రదము, క్షేమంకరము.

ఆ. మంచివారి కెల్ల మంగళప్రదలయ్యుఁ గల్లరు
లకు మేలు గానియట్టి, తనువు లెన్నియైనఁ
దాల్చి లోకములకు, నేమ మెల్లప్రొద్దుఁ జేయు
దీవు ... భాగ. 10. 93.

కం. దానవనాయక నీకుం, గానుకగా మేలువార్త
గలిగినఁ జెప్పం,గా నరుదెంచితి ... వరాహ.
11. 39., ఆము. 5. 120.

4. అధికము; ఎక్కుడు; అధికురాలు.

శా. శైలోత్తుంగ శరీరుఁడైన రిపుమస్తం బుగ్రదం
భోళికిన్, మేలై పేర్చుకఠోర ముష్టినిహతి న్నిర్భి
న్నముం జేయఁగా ... హరి. పూ. 7. 104.

మ. పరిహాసాస్పదవాద మోహమదిరాపానంబుచే మత్తులై, హరి మే లంచు హరుండు మేలనుచు నాహా కొంద ఱీపెం దెఱుం, గరు కైలాసనగంబునందు మును లేకత్వంబు భావించిరి. ... ఉ హరి 2. 68. ఆము 6. 80,

ఉ. అరయ నెజ్జప్రోలని కులాంగ్గన గొమ్మమ మేలు సీతకున్, వారిజబంధు కాంత్తకును వాసవు కాంత్తకు లక్ష్మిదేవికి ... భా ప మ. 5 4 7 పొ.

6 బాగు, లెస్సయైనది.

సీ మా ... ఆంధ్రకవిత్వంబు నందుఁ బ్రబంధంబు మేలుగాఁ దజ్ఞులు మెచ్చఁ జెప్ప...విక్ర 1 20

క్రి. విశే. సంపూర్ణముగా.

సీ పరశురామునకు మేల్సరియైన తనయందుఁ గలిగె భంగంబు శిఖండిచేత .
భార. భీష్మ 1 47

అవ్య. 1. ప్రశంసను దెలుపును
(దీనియామ్రేడిత రూపము మేలుమేలు.)

ద్వి. మేలు నీమాటలు మెచ్చి రందఱును జాలుఁ బురే రిత్తసంవాద మేల. . ద్వి. హరిశ్చ పూ, 840 పం.

ఉ సింగారము బాపురే బవరగడ్డము మేలు నుఃస్థలోరుని, స్తారముచాఁగురే... శుక.1 268

కం. .. వీరులు సూచి మేలు మే లని పొగడన్... భార. ఆది. 6, 32.

2. పరిహాసమును దెలుపును.

గీ. ఓమె యేమె యిదే మేమె లేను యేమె మేఘపుష్టంబుఁదే వంచు మేలమాడ, మేమె మేమెలు దలు చయ్యోమేలుమేలు. మేఁక మేకవ సభవారు మిగుల నగిరి ... నైష. 6 114

మ. ... యా,మికుఁడో నాఁ దిరిగెన్ గొలంకురమకు న్మే లెంత హీనంబో ...

చూ. మేలిమి, మేలిమిగట్టు, మేలిల్లు^{1}, మేలిల్లు^{2}. మేలుకట్టు, మేలుకను, మేలుకనుపు, మేలుకమ్మిచీర, మేలుకాంచు, మేలుకొను మొ.

మేలుక(ల్క)ట్టు వి. (మేలు + కట్టు) 1. ఉల్లెడ, వితానము

సీ అరుదార మేలుకట్లాయితంబై చూడ నొప్పారి తను పగుచప్పరములు .భార ఉద్యో. 1.96.

కం. సరోవరలక్ష్మికిఁ, గట్టిన కెంబట్టు మేలుకట్టుం బోలెన్ .. కు. సం. 10. 886

సీ మృదులాంబరంబుల మేలుకట్టుల దీత సరిలేని ధూపవాసనల చేత . జై భా 5 157.

ఉ ... పచ్చఱా పలక పీటలు మేలివకాను కుట్టు మేల్. కట్టులు గ్రొత్తనెత్త పలకల్ తెరలుం బిళదారిజారువా, బిట్టలగూండ్లు .. వాల్మీ 3 84..

సీ పట్టుఁబుట్టముల మేల్కట్లు లమర్చి కిపిని బయళులను గొల్లెనలు వన్ని .. నీలా 3 48. ఆం భా 2. 158

2. మెట్టు

ద్వి. స్పటికంపు మేల్కట్లపై నెక్కవేని, కుటిల కుంతల యెట్లు గుట్ట లెక్కెదవు . . ద్వినల. 2 భా. (శ ర).

మేలుక(ల్క)ను = మేలుకొను అ. క్రి. (మేలు + కను) నిద్రనుండి లేచు, మెలకువ నొందు

కం. . ప్రస్పదిత పారకసవముల, క్రందున ధర్మజుఁడు మేలుకనియె నరేంద్రా. భార ద్రో. 3. 6.

సీ. తాఁకినవాఁడు దత్తఁపాటుతో మేలుకని బ్రముచ్చుబ్రముచ్చంచుఁ గళవళించె . . కాశీ. 4. 124.

కం. అనిలసుతుం డంతన మేల్కొని నిల్గుడు నతని వజ్రఘనకాయముఁబొం, దినలతికాజాలము తెల్లను ద్రెస్సె ... భార. ఆది. 5. 172.

మ. అనఘా యింత తదీయసుప్తిదళ కర్షంబైన కాలంబు మేల్కనుచందం బిది నా నెఱుంగఁ డొకఁడుం ... హరి. ఉ. 9. 92.

మేల్కనినిద్దుర = పెద్దనిద్ర, చావు

ఉ. వాలుమగం డతం డనఁగ వానికి నెక్కు దశాస్యు శక్తిచే, నేలకు వ్రాలి మేల్కనని నిద్దుర నొందితి వయ్య తమ్ముఁడా. భా. రా. యు 1587

మేలుక(ల్క)నుపు స. క్రి. (√ మేలుకను) మేలుకనఁజేయు, మేలుకొలుపు

గీ. ఇట్టిదురవస్థఁ బొందితి నేమి సెప్పఁ, గలదు కుంభకర్ణుని మేలుకనుపుఁ డింక .. భా. రా. యు. 854.

సీ. దుగ్ధాబ్ధి లోపలితోయజాతుల మేలుకనిపి తీరంబున కనుపకున్న ... భోజరా 1. 29.

సీ కాంచీపురోపాంత కంపాతరంగిణీ నాళీకావన రాజి మేలుకనిపి . . కాశీ 1. 130
(ఇట వికసింపజేయు అని భావము)

కం అని తనుఁ గౌశికముని మేల్కనుపంగా లేచి ప్రథమకాలవిధులు దీర్చి .
భా. రా. బాల 338

మేలుకమ్మిచీర. వి. (మేలు+కమ్మి+చీర) ఒక మూఁడంగుళముల వెడల్పు చాయనూలితో నేసిన అంచులు గలకోక (శ. ర.).

మేలుకా(ల్కా)ంచు = మేలుకొను. అ. క్రి. (మేలు+కాంచు) నిద్రనుండిలేచు.

గీ. మంజుపాఠకరవమును మధురమాగ, ధస్వనంబును వినుచు మాధవుఁడు మేలు కాంచి ...
భార. శాం. 2. 128.

గీ. మృదులభస్మాంచితశయ్య మేలుకాంచి, యమల రుద్రాక్షధారణ మాచరించి.
హర. 7. 30.

సీ ఏను వడ్డింపంగ నింపారఁ గుడిచి మెత్తని శయ్య నిద్రించి విమతభద్ర, గీ. గావకరిబృంహితముల మేల్కాన్చునట్టవారు ...
భార. ఉద్యో. 3. 188.

గీ. వెన్నెలలు గాసెఁ గన్నులవిల్తువయ్య, నిదుర మేల్కాంచెఁ గడలి వయ్యాదమునందు ...
అచ్చ. రా. కిష్కి. 69.

మేలుకొ(ల్కొ)ను = మేలుకను, మేల్కాంచు. అ. క్రి. (మేలు+కొను) నిద్రనుండి తెలివి నొందు, జాగ్రదవస్థనందు.

గీ, మేలుకొనఁగదె రాజన్యమీనలక్ష్మ, కాలకంఠ సమర్చనాకాల మయ్యె .
నైష. 8. 12.

మ. అనినం బెబ్బులి చిన్నవోయి మఱి యొండాలాపము ల్మాని యుండె నరేంద్రాత్మజుఁ డంత మేలుకొనియెన్ డెందంబునన్ . .
విక్ర. 3. 94.

గీ. నిదుర మేల్కొని వేదము ల్నెమకి కానఁజాల కంభోజభవుఁడు ... దశా. 1. 202.

మ. జయ శీతాంశుకులావతంస నిషధస్వామీ మహారాజ యవ్యయధైర్యాకర నిద్ర మేల్కొనుము సంధ్యావేళ యేతెంచె ..
నైష. 8. 3.

2. రాఁబోవుకష్టము తప్పించుకొను, జాగ్రత్తపడు.

ఉ. . . అవసానపు వేళల దండధారచే, జడ్డలె కాని మేలుకొన సాగ దయో తలపోసి చూచినన్, బిడ్డలు లేనివాని కడవిన్ మృగజన్మము రోఁత పుట్టదే ...
వి. పు. 5. 102.

(వ్యవ.) అతఁ డావిషయమున ముందే మేల్కొన్నాడు.

స క్రి. మోహించు.

ఉ. రా. 4. ఆ. (శ. ర.)

మేలుకొ(ల్కొ)లుపు(ల్పు) స. క్రి. (√మేలుకొను) 1. మేలుకొనఁ జేయు.

గీ. ఎందు ద్విజరాజు నా మించు చందమామ, మనల నిద్రాంధకారాబ్ధి మునుఁగఁ జేసె, మేలుకొలిపె నినుండు . . ఉ. రా 4. 248.

వ. చని తదీయగేహదేహళీ ప్రదేశంబున నిలిచి పరిచారికల మేలుకొలిపి ... విక్ర. 7. 159.

గీ. మేల్కొలిపి యుంద బిఁజా్య మెల్ల మెల్ల
హర. 7. 121.

సీ. నిలుచుండి వీణచేతులఁ బూని తెఱగంటి
బయకాఁడు మేల్కొల్పుపదముఁ బాడ ..
కువల. 2 125

2. వ్యక్తీకరించు, స్పష్టపఱుచు.

గీ. అతివ పీతావదాతారుణాసితమణి, దీప్తికల్పిత
దేహోపదేహ యగుచు, పాంగోరోచనా
గంధసారఘుసృణ, మృగమదాలేపపునరుక్తి
మేలుకొలిపె ... నైష. 5. 6

మేలుకోలు. వి (√మేలుకొను) 1. మేలుకొనుట.

సీ. మేలుకోలును జగ మేలుకీలును కల్మిఁజాలు
నాలును గలలీలవాఁడ ...
ప్రబంధ. 224.

2 మేలుకొనుట, అవబోధము (శ. ర.).

మేలుచే(యి) వి, (మేలు+చే) హెచ్చు

చం. అనితల నీవి పాండుతనయావలి కెప్పుడు
మేలుచేయు నా, తనయులకుం బరాక్రమము
తక్కువయుం బ్రకటింప విందు ..
భార భీష్మ. 2. 258.

(మేలుచేయి. శ ర. పా.)

విశే. హెచ్చైనవాఁడు.

సీ. త్రిదశేంద్రుఁ డాత్మీయపదపరిభ్రష్టుఁ డై
యదితిఁ గానఁగఁ బోయి యాహవమున,
బలి మేలుచే యైనభంగియు వజ్రంబు గై
కొన్న తన్ను లాకాశవాణి, పలదన్నలె
అఁగును వరుసతోఁ జెప్పిన ...
హరి. ఉ 10. 191

ఉ. హేమధరాధరేంద్రముప కెక్కటి పెద్ద
ధృతిన్ భుజంగమ, స్వామికి మేలుచేయి
పటువాగ్విభవంబున ... నైష 1. 28.

గీ. అట్లు దనవారు మేలుచేయైనభంగి, వినినధృత
రాష్ట్రుఁడు ... భార. భీష్మ. 23.

గీ. ఖండనంబునఁ బార్థుచేఁ బడక నేఁడు
మేలుచేయైతివేనియు మృత్యువునకు, నెన్నఁ
డును నగవడ ..
భార కర్ణ. 2. 107.

(గెలుపుకలవాఁడు. అని. శ. ర.).

మేలుప(ల్ప)డు = మేలువడు. అ. క్రి (మేలు+పడు) వలపుగొను, మోహమందు.

ఉ. ఎవ్వనిఁ జూచి మేలు పడితే యరవింద
దళాక్షి నీమనం, బెవ్వఁడు సొచ్చెఁ జెప్పఁ
గదవే మదకోకిలవాణి ... విజ వి. 3. 31.

గీ. ... మేలుపడినకోమలులచేష్ట, లట్టుకాఁగద
ప్రాణనాయకులయెడల ...
కవిరా. 5 37.

మ. ... సఖిహితోక్తులపరాకున్ మీఱనిక్కొమ్మ
యొక్కనిపై మేల్పడి యేఁగుచున్నపొలపుం
గాన్పించె నాచూడ్కికిన్ ...
ఉ రా. 4. 193.

సీ. పాలేటిచూలి యై యాలగాపరిపయి దద్దయు
మేఁప్డుముద్దరాలు ...
అచ్చ భా. 1. 1 పా.

మేలుబ(ల్బ)ంతి. వి. (మేలు + బంతి) 1. విద్యార్థులు ఒరవడి వ్రాయు మాదిరికి మీఁద మొదట వ్రాసిన అక్షరములపంక్తి, ఒరవడి. ఒజ్జబంతి (శ. ర.).

ఉ. కన్నులు దీర్ఘముల్ నగుమొగం బవురా
తలకట్టు తమ్మిపూ, పున్నమచందమామలకుఁ
బొక్కిలిచక్కఁదనంబుఁ జెప్పగా, నున్నదె
మేలుబంతులు పయోధరముల్ మఱి కౌను
సున్న యా, నెన్నిక కెక్క వ్రాఁతఫల
మివ్వరవర్ణినికి న్నిజంబుగన్ ...
విజ. వి. 2. 104.

(ప్రశస్తమైనచెండ్లని వాచ్యార్థము.)

2. ఒరవడివంటిది, ఒకపని ఇతరులు నేర్చుటకు మొదట చూపుమాదిరి.

గీ. తొంటినీవంశకర్తలపొందితపముఁ, బ్రబలు సచ్చరితంబులు బాపికాల, మేదినీనాథులకు నెల్ల మేలుబంతి, గాఁ బ్రవర్తింపకెల దుష్కర్మ వైతి వి పు. 2 109.

గీ అతని యుత్తమ చారిత్ర మఖిలవిష్ణు, భక్తజన ముఖ్యులకు మేలుబంతి యగును ది శా. ౬. 1౨2.

మ జననీ నీవు మహాపతివ్రతవు నీచారిత్ర్య మిల్లాంద్ర కెల్లను మేల్బంతి రమూర్వ్యహాంఘ్రి యుగళీల గ్నాత్మవై యుండుమీ . ఉ. రా. 6. 274.

ఆ. భట్టి నీకు హితుఁడు పరమవిశ్వాసియు, భట్టి బుద్ధి మేలుబంతి నీకు . . విక్ర. ౩ 1౩౬.

ఆ. హీనజన్మ మఱుట యెవ్వఁడే నొకప్రాణి. సంతసిలుట ముక్తి పొంతగనుట, మేలె కాదె శిబియ మేల్బంతి గాఁడె నశ్వరపు దేహ మమ్మి పరము గొనుట ... ఆము. 6. 29.

విశే. శ్రేష్ఠుఁడు, శ్రేష్ఠురాలు.

గీ. ...అవ్వలంతి, మన్నువేలుపు మేల్బంతి మదికి మీఱ. .. నీలా. 2 4౬.

కం. సైకము నడుము విలాసర, సైకము నెమ్మొగముదీనిమృదుమధురోక్తుల్, సైకముఁ దెగడున్న సిలా, సైకములో నెల్ల మేలుబంతిది బళిరా.. విజ. వి. 2. 107

కం ఇంతీ మదనుని పట్టపు, దంతీ యొసపరిమిటారి తండములో మేల్బంతీ యేమే రతిపూ, బంతీ దయఁజూచి నన్ను బ్రతికింపఁగదే...
సారంగ. 2. 211.

మేలు(ల్మ)మచ్చు వి. (మేలు+మచ్చు) 1. ఉప్పరిగ, సౌధము.

సీ. అచ్చఁల్ గొలువఁ గొల్వై చెల్వు గనువారి మేలు మచ్చులమీఁద మెలఁగువారి ... ఉ. రా. ౩ ౩౨౬.

సీ. విష్ణుస్థలమణులవెలఁ దీర్చు బలుబచ్చు శ్రీల తాంగి వసించు మేలుమచ్చు .. ఘటికా 1. 140.

సీ. మేడన సజ్జన మేలు మచ్చవఁగను నుప్పరి గన సౌధ మొప్పుచుండు . ఆం. భా. 2. 17

కం. అచ్చటి యిరువంకల మేల్మచ్చులపై బారు దీఱు మగువల మొగముల్, నిచ్చలపు మేలుకట్లం, గ్రుచ్చిన యద్దంబు లని తగుల్చడు జగముల్. రా. వి. ౫. 66.

సీ. పచ్చడాల్ హెచ్చురాగచ్చు రాణించు డాల్మచ్చటల్ మేచ మేల్మచ్చగములు . కృష్ణ. 2 127.

౨. బాలక్రీడావిశేషము.

కం. అచ్చన్ని చెలువ చాఁగన, గ్రుచ్చిళ్లను నాల్గుకంబముల యాటలు మేల్మచ్చులును గచ్చకాయలు, నచ్చనగండ్లాడు పరపయస్యలతోడన్.
పాంచా. 1 57.

మేలుము(ల్మ)సుఁగు వి (మేలు + ముసుఁగు) సువాసినులు వేసికొను ముసుఁగు, అవకుంఠము,

చం. అనవరత ప్రయైధర యహీన సమీర విధూప శాల్మలీ, ఘనతర తూలరాశి పయిఁ గన్పడఁ బర్వ్వమహోరజోమిషంబునఁ బోలుపొందె నొక్కౌ వెలిపుట్టము మేలుముసుంగుఁబూని యద్దినమణి కార్తిఁ దెల్పి సురదీర్ఘికఁ గ్రుంకెడఁ బోవుచాడ్పునన్.
పె. శకుం. [illegible]. 234.

సీ. సలిలాబ్జపాణి యచ్చపు మేలుముసుఁగు నా ఫేనపంక్తులు దరిసాని యొసఁగ ...
శుక. 3. 320.

వ. .... బహ్వాగతంబులగు జటిమానుష కదంబంబులవయిం గముపట్టు మేల్ముసుంగుల తెఱంగున రంగుమిగిలి ఖరకరుం డురుకిరణ నికరంబులు పఱపి ... విప్ర. ౨ 14.

మేలురా. అవ్య. (√మేలు) ఆశ్చర్యార్థకము.

శా. ఔరా మైజిగి మేలురా నగుమొగంబన్నన్న కన్నుల్కల, య్యార్యరే చన్గవ సైక పుంగవునకే రఘూరె యేలోకమం, దీ రామామణిపాటిఁ బోలఁగలదే యెవ్వానిఁ గాంక్షించువో, వారిం

తెప్పవశంబె యిజ్జగతి దైవానుగ్రహం బెట్టిదో.
ఇందు. 5. 114.

మేలురాక. వి (మేలు+రాక) స్వాగతము

ఆ. ... సంప్రీత జనలోక, రాకవచ్చె మేలురాక యగుచు. ..
భాగ. 10. పూ. 963.

మేలురాసి. వి (మేలు+రాసి) తూర్పెత్తిన ధాన్యపు ప్రోగు (శ. ర., చి. ని., బ్రౌ.).

మేలువడి విశే. (√. మేలు) ఋజువు.

వ. అతండును గొండరామాలి సేయు సత్కారం బంగీకరించి ముహూర్తమాత్రంబు విశ్రమించి మేలువడిచూపునం జూచి ప్రస్తావనోచితంబుగా నిట్లనియె,
హర. 4. 17.

శ్లో. ఉమాం స పశ్యన్నృజునైవ చక్షుషా .
సం. కు. సం. 5.32

మేలువడు=మేలుపడు. అ. క్రి. (మేలు + పడు) వలపుగొను

చం. కమలదళేక్షణా యమరకాంతు జయంతుఁడు
నేను గూడియుం,టిమి కద నాఁతు వాని నెఱ
నీటు ల వెక్కుడ వాని వింతయుం, దముఁకు
వాని యిచ్చకపుఁ దల్కులకున్ మఱి వానిమేని
డాల్, కొమరున కేను మేలువడి గుత్తకు
నిచ్చితి నేమి చెప్పుదున్.
కువల. 4 176.

మేలువాఁడు. వి. (మేలు+వాఁడు) 1. వల్లభుఁడు. వలపుకాఁడు.

గీ. .. అంబుదపుడంబు మీఱుగాత్రంబు వాని,
మేలు సమకూర్చు నలమేలు మేలువాని .
ఘటికా. 2. 195,.

గీ. .. భువనసుందరి యనియెడు భోగసతికి, మేలు
వాఁడు .. సారంగ, 3. 125

2. జారుఁడు.

కం. వలచివసతి కేచిన్నెలు, గలవో యచ్చిన్నెలెల్లఁ
గనుపించుచు న,వ్వెలవెలఁది సోమదత్తుని, వలను
వ్లోఁబఱిచి మేలువానిం జేసెన్.
శుక. 3. 52.

గీ. .. జారుపేరు మేలు,వాఁ డనఁగ మిండఁడన
మిండగీఁ డనఁదగు .. ఆం. భా. 3. 115.

విశే. 1. శ్రేష్ఠుఁడు.

గీ. మేదినీంద్రులలో నెల్ల మేలువాఁడు ....
సారంగ 3. 125.

2. శుభకరుఁడు.

సీ. మను మేలువాఁ డనఁగను శుభకరసంజ్ఞ...
ఆం. భా. 3. 3.

మేలైవచ్చు. అ క్రి (మేలు+ఐ+వచ్చు.) అచ్చివచ్చు.

సీ. అచ్చివచ్చె ననంగ నైవచ్చె ననఁగ మేలైవచ్చె
ననుట యా ...
ఆం. భా. 3. 94.

మే(లుక)ల్కత్తి వి. (మేలు + కత్తి) ఖడ్గము, అడిదము

సీ వాలు ఖండా కరవాలు మేల్కత్తి తరవారి
నరాజి పిరంగి యడిద, మన ఖడ్గనామ మై
యలరుచునుండును ..
ఆం. భా 2. 214.

మేల్తరము. విశే. (మేలు + తరము) శ్రేష్ఠము.

చం సరిగ మెఱుంగుఁ జంటకుబుసంబునఁ జగ్గవ.
పిక్కటిల్లి మే, ల్తరమగు కావిపింజియ పదం
బులఁ జిందులుద్రొక్కఁ ...
వాల్మీ. 2. 130.

ఉ విండ్లకు మేల్తరంబు ఘనవేణి కనుంబొమ
దోయి బంగరుం, గిండ్లకు మేటిసాటి తులకించు
చనుంగవ ... హంస. 1. 61.

మేల్దాపరి. వి (మేలు+దాపరి) వేశ్య

సీ. పడవుఁజాన గడించు పడఁతి మేల్దాపరి
భోగవుఁజేడియ పొత్తుటాలు ... నా వేశ్య
వెలయు ... సాం. ని. మాన. 13.

మేల్పని. వి. (మేలు+పని) శుభకార్యము.

ఆ. అప్పు డడను దెయ్యపు బలరించి పక్షి యొబ్బయు నమ్రతుఁ డవఁగఁ బరఁగు బ్రెగ్గడయును మేల్పనికిఁ గడంగి కూరుపఁ దగు, సరకుతెల్ల సంతసమునఁ గూర్చి. అచ్చ. రా. అరణ్య. 44.

మేళ(ము). సం. వి. అ. పుం. వేశ్యాది జనసమూహము (ఈ యర్థమునకు సంస్కృత గ్రంథములయందుఁ బ్రయోగము గానఁబడదు.)

రగడ .. మిగులఁ దనసికి నించె మేళములఁ దాళములు, రాఘవ. 2 6.

గీ మేళములఁ గూడి విటులతో మేళమాడి, కొసుము వత్తురు వెలజాతికొమిరె లెవుడు .. ప్రబంధ. 19.

వ . . రామలింగసాని సర్వసాని సైతమైన మేళ 1 కి, కాకాండిని గ్రామం ...
తిరుమలఅమ్మంగారి చెన్నుకీంద పరిమడి. ఖం. దశా 702.

మేళగాఁడు. వి. విశ. (మేళము+కాఁడు)

1, మేళము వాయించువాఁడు (శ. ర.).

2 నర్తకసంఘమున నుండువాఁడు.

వ అనుడుఁ దలంగిపోక యిట్టునట్టుం జుట్టు మెట్టాడు చిట్టివడుగుల నానట్టు వగవునం గోపంబుఁ గదుర నదలించుచుం దనమేళగాండ్ర నాలోకించి ...
ప్రభా. 1. 107.

మేళగి(వి)ంచు. స. క్రి. (√మేళము) 1. జతపఱచు.

చం. ప్రహరిచరింతు రెప్పుడును భైరవు లర్ధనిశాగమంబులన్, గహాకహా నిష్ఠురాట్టహాస గర్జిత కంతకఠోరహుంకృతుల్, బహుల భుజాదమడ్డు మరుఘాంకృతినాదము మేళగించి దిక్కుహరము లోర్చుహాటకపుఁగోటల మీఁదట దక్షవాటికన్. భీమ. 1. 108.

2. కలుపు, మిశ్రముచేయు.

ఉ. భావము పల్లవింప నొకపంకజలోచన ప్రాసె నొక్కలఁ, జ్ఞావతి మించుగుబ్బవలి చన్నుల పై మకరికలాపమున్, ... వావిరిఁ గమ్మనీరు మృగనాభిరసంబున మేళవించి ...
నైష. 3. 102.

గీ. తేనెయును గోఘృతంబును దిలలు మేళవించి సౌభాగ్యపతయే యటంచు వేల్చి ...
వరాహ. 9. 59

వ. ... పరితుణ్ణకాశ్మీరకేసరాసారంబులు, పరిమృదితకైతేయసారంబులఁ బసిమి యొసఁగ సగఁ జాలు మేళవించి...
వసు. 2. 11.

గీ వీణ లోనగువాని తీగములనుగువని స్వరానుకూలముగ నమర్చు

సీ. మేళవించినవి సుమ్మీ దీనిమెట్లని మాంసలాంసంబున మహతిఁ జేర్చి ...
పారి. 5. 86.

శా ... ప్రఖ్యాతాయాతవాతాహతా, లోలత్తంత్రుల మేళవింపఁగదవే లోలాక్షి దేశాక్షికిన్...
మనుచ. 3. 57.

సీ. వినికి వేళయి దంచు వీణె మెచ్చుగ మేళవించి తెచ్చిన గానవిద్యదాని . .
ఉ. రా 4 223,

అ. క్రి. కలియు. మిశ్రమగు.

సీ చూపుల నిగురొత్తుసోలంబుతోడన సోలంబు తనువున మేళవింప ... విక్ర. 1. 166.

సీ. గిల్కు గిల్కున ప్రమోయు కింకిణీకుణ్రంబు తాళమానంబుతో మేళవింప ..
క్రీడా. 1. 136.

కం. పతత్త్రిత్రయము నొకచో, భూతలమున మేళవించి పొగడొందుట మ, చ్చేతోగతి దోఁపదు సము, పేతావృతి ముకురకుటినిభమును బోలెన్.
పాండు. 1. 155.

మేళము. విశ. స్వరాద్యనుకూలముగా నమర్పఁబడినది.

శా. వాలారుం గొనగోళ్ల నీ వలసతన్ వాయించుచో నాటకున్, మేళం బైనవిపంచి నిన్ను

మొదలుచ్ నీ వంటమిం జేసి యా,యాలా
పంబె యమేళఁ బల్కెడు ...
మనుచ. 3. 57.

వి 1 సన్నాయి మొదలగు వాద్యముల జత

ఉ. మేళము ఘుమ్మనన్ శ్రుతి సమేతమునన్ జత
గూర్చి మద్దెలన్, దాళము లావజంబులును
దండెలు జంగులు నొక్క మ్రోఁతగా.
శ్రీరం మా. 4. 153

2. రాగానుగుణముగ స్వరస్థానములయందు మెట్లు కుదుర్చుట.

సీ. పాలు పొంద నలగుణంబులపై కుత్రు ల్గూర్చి
పారెఁ దమేళ ప్రకార మరసి ...
హ న 2 63.

జ మేళగించు.

మేళరామక్రియ. సం. వి. ఆ. స్త్రీ. (సంగీ.) ఒకానొక రాగము, ముప్పదిరెండు నపుంసక రాగములలో నొకటి

సీ. . మేళరామక్రియ గౌళ నారాయణ
గౌళ ... హంస. 5. 124

సీ రామక్రియయు మేళరామక్రియ వసంత
సామంత శుద్ధవసంత మధ్య, మాదులు ...
ప్రబంధ. 96.

మేవ. వి. మత్స్యవిశేషము, ఒకవిధమగు చేఁప. (శ. ర., బ్రౌ.)

మేవడి వి. (√మే) నమ్రత.

ఆ. అతినృపాలు పెంపు నాత్మీయశక్తియు, నెఱిఁగి
మూర్ఖవృత్తి నెదురుపడక, యుచితవృత్తి నతని
యుద్ధతి మేవడిఁ, గడపి హీనబలుఁడు నెడక
నిలుచు... భార. శాం. 3. 90.

2. ఉపాయము.

ఆ. కయ్యమునకు వలదు కాల్ద్రివ్వ నధిప సా, మ
మున భేదమునను మార్తుమనము, మెత్తఁ జేసి
చెఱుచు మేవడిఁ దప్పించి, కొనుతెఱం గెఱింగి
కొనుట మేలు. భా. శాం. 2. 282.

సీ. తెఁసిః మేవడిఁ సరుల గాయపు గని కన్నుల
చెన్నున వన్నుఁ గాంచి ... నిర్వ. 8. 72.

విశ. ఉచితము.

చం. ప్రియ మెసఁగం దగం బిలిచి పెట్టెడికూడది
లెస్సకూడు ద, క్కయవయహీనతం దమకు
నాపద యైనెడ నిట్టు నట్టు నే, మియు వనలేనికూ
డదియు మేవడి యై చను ...
భార. ఉద్యో. 3. 222.

చం. తనమది లజ్జ వాపి వసుధాపతి మేవడియైన
మాటపొం,దువఁదగఁ జేరికోరికలు దోఁచుతెఱం

గెఱుఁగం దలంచి యెల్లన యడుగంగ సమ్మద
విరాసము నేర్చెలి నెమ్మొగంబు నూ, తనరుచి
నొప్పఁగా వికచతామరసానన వేడ్క ని
ట్లనుక్. నిర్వ. 8 68.

మేవడికాఁడు విశ. మేవడి + కాఁడు) 1. నమ్రత కలవాఁడు (శ. ర.)
2. ఉపాయము కలవాఁడు (శ. ర.),

మేవీది. వి. (మేలు + వీది) రాజమార్గము.
ద్వి. మేవీది నడి బండ్ల మీఁది కెత్తుచును.
ద్వి. పరమ. 7. 516 పం.

మేవు = మేఁగు (శ. ర.).

మేష. సం వి ఆ. స్త్రీ. చిన్నయేలకులు.

మేషకంబలము. సం, వి. అ. పుం. రోమముతో నల్లిన గొంగళి, ఉన్నికంబళి.

మేషము. సం. వి అ. పుం 1. పొట్టేలు, గొఱ్ఱె. 2 మేషరాశి.

మేషాండుఁడు. సం. వి. అ. పుం. ఇంద్రుఁడు.

మేషి. సం. వి ఈ. స్త్రీ. 1. ఆఁడుగొఱ్ఱె. 2. తివిశము, నెమ్మి (వృ వి.). 3. జటామాంసి (వృ. వి.).

మేహఘ్ని. సం వి. ఈ. స్త్రీ. పసుపు

మేహనము సం. వి. అ. న. మూత్రవిసర్జనము, ఉచ్చపోయుట. 2. మూత్రము. 3. శిశ్నము.

మేహము. సం. వి. అ. పుం. 1. మూత్రమువిడుచుట. ఉచ్చపోయుట. 2. మూత్రము, ఉచ్చ. 3. ప్రమేహరోగము. 4. పొట్టేలు, గొఱ్ఱె.

మై

మై = మయి. వి 1 శరీరము.

సీ. సుదతి నీమై చక్కఁజూచుట కోరెదఁ గను
బాటు నోరయునో యని తలంచి ...
భార. విరా. 2. 47.

చం. ..కాంతకు గొజ్జఁగినీటిచేటచే, జలకము లార్చి
మైఁ గలయఁ జందనపంక మలంది యొంత
యున్ ... విక్ర. 1. 136.

సీ. ఉత్సాహ మొదవ మై నుబ్బించె నేనియుఁ బచ్చి
గోడలజాడ విచ్చు దిశలు.
ఉ. రా. 2. 196. పారి. 2. 49.

2 జన్మము.

కం. ఇల నొఱగె నట్లు భుజగం, బులు పెనఁగొని
రాముఁ డాదిపురుషుం డయ్యున్, బలి మును
బంధించినయా, ఫణి మొకమైఁ గుడువ కేల
పాయు ననఁగన్. భా. రా. యు. 567.

3. పార్శ్వము

మ. . . వీఁడె పతి చేర్పం జేరె నంచున్ మదిన్,
దొలఁగం గోరి యొకింత ¦యోరసిలి కాంతుం
డున్నయా మైకిఁ జేరె లతాతన్వి విభుండు
తా నపుడు తార్చెన్ సెజ్జకున్ ....
చంద్రా. 6. 138.

ఉ. వేత్రముఁ గేలఁ బూని ... నిశ్చలులై
యిరుమై మానాత్మమ, ద్గాత్రులదంతి వక్త్రిల
శతంబు వినీతి భజింప ...
ఆము. 6. 96.

4. విధము.

కం. తలకొని నీకుం బ్రాణం, బులు దాపక మోపి
నట్లు పోరఁగ నిమ్మైఁ, బలుకఁ దగునె ...
భార. భీష్మ. 3. 175.

కం. ఒడ లెంతయుఁ బులకింపఁగఁ, బుడుకుచు
మేఃముల మోసపుచ్చుచు నమ్మై, జెడఁగు
సిలుగులం బెట్టిరి, పరఁతుక లాబుశ్యశృంగుఁ
బార్థివముఖ్యా ..
భా. రా. బాల. 79.

శా. ... ఏ,మేమీ కృష్ణుఁడు మాదలోఁ బలెనె
తా నింద్రద్రుమోత్పాటనం, బీమై నిచ్చటఁ
జూప నచ్చె నది మేలే ... పారి 4 60

. , డవ

ఉ. చిత్తము లుల్లసిల్ల నలసింహకిశోరము
లొక్కమై మదో, న్మత్తగజావళిం బొదువు
మాడ్కి ... భార. ఉద్యో 2. 140.

6. మీఁదు.

ద్వి. అతనితోడిద లోక మరి కూడు నీళ్లు, మఱిఁ
దలంపక నేలమై శయనించు ..
ద్వి పరమ. 4. 311.

ద్వి. పసుపడఁ గదళికాపత్రముల్ పఱచి, యం
దుమై వేర్వేఱ నావిడు లునిచి -
ద్వి. పరమ. 4. 267.

ఇ. మైకొను, మైకోలు, మైగవి, మైజాఱు,
మైజాఱుచీర, మైతాలుపు, మైతెంచు,
మైపూఁత, మైమఱచు, మైమఱపు, మైమఱువు.

మై. ప్ర. 1. తృతీయావిభక్తియందు వచ్చెడి
ప్రత్యయము.

ఆ. ఒంటిమైఁ గళింగు నరవడిఁ దలపడి, పుత్ర
సోదరాప్తభూరిసైన్య, హీనుఁ జేసి ...
భార. భీష్మ. 2. 84.
(ఒంటిమై = ఒంటిగా)

మ. అయకాలంబునఁ బ్రాణిజాతము ననాలస్యం
బుమై మ్రింగ వేఁ,డి యుగ్రోద్ధతిఁ దోఁచు
దండధరుమాడ్కిన్ వచ్చుదుర్వారని, శ్చయు
నాశాత్రవుఁ గాంచి ...
హరి. ఉ. 1. 151.

మ. ... చెప్పెద సమాధానంబుమైఁ గార్యముం,
గముఁగొమ్మాహవభూమి రాముఁ డెవయంగా
రాదు ... భా రా. అర 1. 247.

2. చతుర్థీ విభక్తి ప్రత్యయము.

చం. అడవికి వేఁటమై నరిగి యాతఁ డొకానొక నాఁడు ... పాండు 5. 14.

వ. మకరకేతనుతండ్రిమై నంకితముగ, నొక కొన్నిపద్యంబు లొనరించి మఱియు ... ద్వి. పరమ. 3 165 పు.

3. సప్తమీవిభక్తి ప్రత్యయము.

సీ. రాత్రిమైఁ దాఁకి క్రూరతఁ బోరి మగఁటిమి వాసిన యంగారపర్ణకంబు ... భార. కర్ణ. 2. 24.

ఉ. అప్పుడు కర్ణసైన్యమమరాధిపనందనుఁ జుట్టుముట్టఁ దే, రుప్పరవీథిమై వలయ మొప్ప వెసం బఱపించి క్రీడి ... భార. విరా 5. 98.

ఉ. ఎవ్వఁడు రోరి తాను నొకరొక్కఁడు వీరుఁడపోలె రాత్రిమైఁ, జివ్వకు వచ్చి ముచ్చి మిగఁ జేరినవాఁడు ... ఉ. హరి. 3. 48.

మైందహనుఁడు సం. వి న్. పుం. మైందుని జంపినవాఁడు, కృష్ణుఁడు.

మైందుఁడు. సం. వి. అ. పుం. కృష్ణునిచేఁ జంపఁబడిన యొకానొక రాక్షసుఁడు.

మైకము = మయికము. వి. మత్తు.

ద్వి. ఉడుగనిమదముల నొలయు తుమ్మెదలు, కడు నొప్పు నమ్మదకరు లెల్ల నిపుడు, కడు మేనుకిల్ల మైకంబులతోడ, మెడ లెత్తుకొని ప్రసుక్కి మెదలకున్నవియు ... రం. రా. యు. 290 పు 22 పం.

మైకొను = మయికొను. మేకొను. స. క్రి. అ. క్రి. (√మై^{1}.)

1. సమ్మతించు, అంగీకరించు.

శా. .. విఖలస్త్రీరత్నమున్ నీకు నే. నావాహించితి మీరు సన్మిథునచర్యాసక్తి మైకొన్నా, శోవిశ్వోదయ కార్యసిద్ధియగు .. కు. సం. 1. 72

మ. ... ఉ, న్మదుఁడై యింతి వధింపఁ గాదవక యన్యాయంబు మైకొన్న నా, పద లేతెంచుట కేమి సందియము... భా. రా. యు. 1413.

కం. మమకారదూరునకు మిత్రములు గళత్రములు నన్నదమ్ములు ననుబంధములపరిష్వంగము ధర్మమె మైకొన మణుఁగు సగము మైలయు సగమే ... పాండు. 5 220 కు. సం 410.

స. క్రి. పొందు.

సీ. అల్లదనంబున యచువు మైకొనఁ జూచునడపు కాంతికి వింతతొడవు గాఁగ... భార. విరా. 1. 245

అ. క్రి. కలుగు.

సీ. లలితమాణిక్యశలాకలలాగు మైకొన స్తనము ర్చన భంగిఁ గొమ్ము లొప్ప ... భా. రా. అర. 2. 24.

మైకోలు = మయికోలు. వి. (√మైకొను) సమ్మతి, అంగీకారము.

శా. ... సీ, వాలేఖర్షభునాజ్ఞ నేయఁ దగదే యజ్ఞాతి మైకోలు మైన్ ... నైష. 3. 125.

సీ. అల్లయాచెలి మంచి దని మెచ్చుకోఁ గోపగించ మైకోలు గాంచు నేర్పు .... కువల. 5. 35.

సీ. ఇయ్యకో లొప్పికో లీకోలు మైకోలు మేకోలు ... ఒడబా టనుట కనుపట్టుచు నుండు సమ్మతిపేరు... ఆం. భా. 1. 104.

మైగలి = మేగలి. విశే. (√మై^{1}) కూరుఁడు.

ఉ. ధీరజనోత్తముండు సహదేవుఁడు మైగలి దుస్పసేనుఁడున్, వీరులు పిచ్చలింపఁ బ్రజవిన్నద్రువం బోరి నార్వఁ బోరుచో .... భార. కర్ణ 1. 116.

మైజాలు = మయిజాలు. వి. (మై^{1} + జాలు) ఒకవిధమగు పైఁటకొంగు. (కొంత యొడమెడముగా నడ్డకమ్ములు పాఱించిన యాఁడుదాని చీరకొంగు. శ. ర.) చూ. మైజాలుచీర.

మైజాలుచీర. వి. (మైజాలు + చీర) ఒకరకమగు పైఁటకొంగు గలచీర.

సీ. గొంటుపూసలు రెండు గుండ్లముంగరంబులు
మైజాలు చీరలు పెనసన్నగొలుసు ...
శుక. 2. 332.

సీ. కాసెకట్టది యేల కప్పురుగా మైజాలుచీరఁ
దాల్పు మటంచుఁ జిమ్మరేఁగు..
శుక. 2. 456.

మైతాలుపు. వి. (మై^{1} + తాలుపు) ప్రాణి, శరీరి (శ. ర.).

మైతెంచు. స. క్రి. (√ మై^{1}) ధ్యానించు.

మ. శివు గౌరీసహితంబు సన్మనములం జింతించి
మైతెంచి భైరవు యోగీంద్రులఁ గొల్చి ...
కు. సం. 9. 327.

మైత్రము. సం. విశే. (అ. ఈ. అ.) మిత్రుని సంబంధమైనది. వి. అ. పుం. ఒకానొక సంకరజాతి. న. 1. మైత్రి, స్నేహము. 2 అనూరాధా నక్షత్రము. 3. ఆదిత్యలోకము (వాచ.). 4. పురీషోత్సర్గము. 5. ఉష్ణకాలము.

మైత్రావరుణి. సం. వి. ఇ. పుం. అగస్త్యుఁడు.

మైత్రావరుణుఁడు. సం. వి. అ. పుం. అగస్త్యుఁడు.

మైత్రి. సం. వి. ఈ. స్త్రీ. 1. దయ.

కం. మైత్రిం బోలెడు ధర్మము, ధాత్రీదివిజులకు
లేదు... భార. శాం. 5. 102

శ్లో. జప్యేనైవ తు సంసిధ్యే ద్బ్రాహ్మణో నాత్ర
సంశయః, కుర్యా దన్యన్న వా కుర్యా న్మైత్రో
బ్రాహ్మణ ఉచ్యతే.

2. స్నేహము, చెలిమి. 3. అనూరాధా నక్షత్రము.

మైత్రుఁడు. సం. వి. అ పుం. 1. గొప్ప బ్రాహ్మణుఁడు, బ్రాహ్మణశ్రేష్ఠుఁడు. 2. స్నేహితుఁడు

మైత్రేయము. సం. వి. అ. పుం ఒకసంకీర్ణ జాతి.

మైత్రేయిక. సం. వి. అ. స్త్రీ. మిత్రయుద్ధము, స్నేహితుల యుద్ధము (త్రి. ని.).

మైత్రేయుఁడు. సం. వి. అ. పుం. 1. ఒకానొక ముని, 2. బుద్ధదేవుఁడు .

మైత్ర్యము సం వి. అ. న. స్నేహము, చెలిమి.

మైథిలి. సం. వి ఈ. స్త్రీ. సీత.

మైథిలుఁడు. సం. వి. అ. పుం. మిథిలాధిపతి.

మైథిలులు = మిథిలాజనులు.

మైథునము సం. విశే (అ. ఈ అ) 1. దంపతులుగానైనది, జతయైనది.

2. వివాహముచేఁ గలిపినది. 3. రతిసంబంధమైనది వి. అ. న. రతి, సురతము, (దీనియంగములెనిమిది.)

శ్లో. స్మరణం కీర్తనం కేళిః ప్రేక్షణం గుహ్యభాషణం, సంకల్పోఽధ్యవసాయశ్చ క్రియానిష్పత్తిరేవ చ, ఏత న్మైథున మష్టాంగం ప్రవదంతి మనీషిణః.

2 వివాహము. పెండ్లి, 3. పరస్పరము కలియుట, కలయిక, కూడిక. 4. అగ్న్యాధానము, దంపతులగ్నిని స్థాపించుట.

మైద^{1} వి (సం. మదః) మత్తు, మైకము.

చం తనుశం నిత్యపుష్పితలతాతతిలోనన యుండి
నిద్రమైదను బడి రేప మేల్కను మదారం
మధువ్రత నాథుభంగి .. హరి. పూ. 6 40.

మైద^{2} వి కురంటకము, గోరంట (వ్య.వి.).

సీ మైద గోరంట నా మనుఁగురంటక సంజ్ఞ ...
ఆం. భా. 3. 57.

మైదు. = మయిదు. వి. 1 మాయ.

2 మైకము.

3. చొక్కుపొడి (శ. ర.).

మైనపుజిడ్డి వి. (మైనము + జిడ్డి) మైనపుగుడ్డ (శ. ర.)

మైనపువత్తి వి (√మైనము) దీపము వెలిగించుటకు మైనముతోఁ జేసినవత్తి (శ. ర.).

మైనము = మయినము. వి. (సం. మదనః) సిక్థకము, మధూచ్ఛిష్టము.

సీ. బూది బ్రుంగిన మొగంబున గౌదకట్టు మైనపు
మైలప్రాఁ జొత్తు నా వెలుంగ ...
అము. 6. 80.

చం. కలికి వరాటరా జపుడు గప్పు వీడెము పెట్టి
నవ్వుచు, న్నలు నడపంబు వానికి ఫణాధరపల్లి
దళాంతరంబునన్, బలితపుఁదేలు మైనమునఁ
బన్ని యతం డది సూచి భీతిఁ ద,మ్ముల మిం
వైచిన న్నగిరి మూఁగిన రాజకుమారు లంద
ఱున్ నైష. 6 141

గీ. ... మైన మనఁగ, బొలుచు సిక్థంబు .
ఆం. శా. 2. 280.

జ: మైనపుజిడ్డి, మైనపువత్తి

మైనాకస్వస. సం వి ఈ స్త్రీ. పార్వతి, మైనాకుని తోడఁబుట్టువు.

మైనాకుఁడు సం. వి. అ. పుం హిమవంతుని పుత్త్రుఁడు (పర్వతవిశేషము).

మైనికుడు సం వి. అ పుం. జాలరి, కైవర్తుఁడు (శ. ర.).

మైపూఁత వి. (మై^{1} + పూఁత) కలపము, అంగరాగము.

గీ. చెమటచిత్తడి మైపూఁత దెమలి చనిన, నెమ్మ
నంబునఁ దమకంబు నివ్వటిల్ల ...
విక్ర. 4. 226.

సీ పుడమిపై నిచ్చలుఁ బొరలుచో మెదలిన
బూడిద మైపూఁతబూది గాఁగ...
అధ్యా. రా. సుం. 28.

మైపూఁత పసపు = ఛాయ పసపు.

సీ మైపూఁత పసపును మధుకంబు సైంధవ
లవణంబు చిత్రమూలంబు బరడు . .
అప్ప. 2. 431.

మైపోక. విశే. తేలిక కాశీ. 6. (శ. ర.)

మైమయి = మయిమయి, మైమేయి, మైమై.
వి. అనాయాసము.

మ ప్రగుణోత్సాహులు యాదవోత్తములకుం
బ్రత్యర్థులై తొల్లి యే,మగలున్ మైమయిఁ
బోరొనర్చిరె వృథామానాతులుం డైనయీ,
వగతుం డెంతటివాఁడు...
హరి. ఉ. 6. 131.

ఉ . . ఆ భూవిభుఁ డుండు నీవు ననుఁ బొందక
పోదుమె నన్న మైమయిన్, బోవఁగ నేఁ
యిత్తునని పూని నృపాత్మజ వంటఁబట్టి ...
భోజ. రా. 4 225.

మైమఱచు. అ క్రి. (మై^{1} + మఱచు) ఒడలెఱుఁగకుండు, పారవశ్యమునొందు.

ఉ. . ప్రాణవిభుఁ డిప్డు మైమఱచి నిదుర
వోవఁగ ... దశా. 1 275.

వ. ఇట్లు వారసీమంతినీకృతనిరంతరరతాంత
రలీలావంతోషితస్వాంతుం డై మై మఱచి
విక్ర. 6. 107.

2. మూర్ఛిల్లు.

గీ. మైమఱచెఁ గడపట్టై సొమ్మసిల్లె ననఁగ మూర్ఛ
కాన్ సాం. ని. మాన. 42.

మైమఱపు వి (√ మైమఱచు) 1. మూర్ఛ.

సీ. ... మైమఱపు భ్రమరి, యనఁగ మూర్ఛా
వ్యాయం బలరారుచుండును .
ఆం. శా. 2. 223.

2. పారవశ్యము (శ. ర.).

మైమఱువు = మేమఱుఁగు. వి. (మై^{1}+ మఱువు) కవచము, తనుత్రాణము.

గీ. భల్లముల గట్టి మైమఱువెల్లఁ జించి, యతని
నెత్తుటిలో ముంచె శితశరముల ...
భార. భీష్మ. 2. 54.

పీ ... మావుల రెంట మైమఱువు నొకట, నాత
పత్త్రము రెండు శాతశరంబుల ఘనరయం
బునఁ ద్రుంచి ... భా. రా. అర. 1. 221.

కం. తామసుఁడును దుర్మిలుఁడు, నై మైమఱవు
లును వాండ్లు నమ్ములు గదలున్ ...
మార్క. 5. 111.

ఆం. భా. 2. 204.

మైమెయి = మైమయి. వి. అనాయాసము.

చం. ... ఎంత భీ,కరబలు లయ్యు వహ్నిఁ బడి
కాలక మైమెయిఁ బోవ నేర్తురే ..
కు. సం. 12. 338.

మైమై = మైమయి, వి. అనుపద్రవము.

కం. ధర్మాత్మతనూభవుదెస దుష్కర్మము రూపించి
సభ నొకండును మైమైఁ, జేర్చి నెడక పో నేర్చునె.
భార. ఉద్యో 1. 25.

మైరేయము. సం. వి. అ పుం. న. ఒకదినుసు మద్యము, ఆసవము.

మైల = మయిల విశే. (సం మలినమ్) 1. మలినము. మురికియైనది.

సీ. పరవధూటుల మైలపరిధానములు గట్టి
చూలాండ్రఁ గొందఱు నోఁకుఁ డనియు.
వరాహ. 11. 131.

2. అశుచి (శ.ర.).

వి. . . మలినవస్త్రము, మురికిగుడ్డ.

కం. ... నేఁ, బ్రాకట భూసుర కన్యక. నీ కట్టిన
మైలఁ గట్ట నేర్తునె యనినన్ ...
భార. ఆది. 3.155.

ఉ. ... చేబలు వొప్ప నోఁకుడుం, బట్టము కట్టు
కొన్న వృషపర్వుని కూఁతుర నట్టినేను నీ,
కట్టినమైలఁ గట్టుదునె కావరమేఁటికి వచ్చె నీ
కనన్ ... యయా. 3, 75.

ద్వి. ఉడికించి విదిలించి యుదికి ఘట్టించి, మడ
చుట మైలలు మడుగు నేయఁగను.
పండితా. దీక్షా. 86 పు.

2. మాలిన్యము. మురికి.

ఉ. ... ఒక్కప్పుడు మైల దోఁప నడయాడదు
రాధ ముకుందు చెంగటన్ ... దశా. 8.220.

3. మడ్డి

సీ. బూది బ్రుంగిన మొగంబున గౌదకట్టు మైనవు
మైల పాఁజౌత సా వెలుంగ ..
ఆము. 6.60.

4. చీకటి, అంధకారము.

చం. జిలిబిలిమైల నర్దెసలఁ జేకొనియెన్ జనియెన్
మరీచికల్ ... హంస. 4. 4.

5. ఎఱుపు తెలుపు పసుపు నలుపు కలిసిన రంగు.

ఉదా – మైలావు.

జ, మైలక్రోవి, మైలచాయ తొండ, మైలపడు.
మైలసంత, మైలారి, మైలారు, మైలావు.

మైలక్రోవి. వి. (మైల+క్రోవి) మురళి (శ.ర.).

మైలచాయతొండ వి. (మైల+చాయ+తొండ) ఒకదినుసుతొండ (శ.ర.).

మైల(ప)వడు అ క్రి. (మైల+పడు.) 1. మాలిన్యమునొందు, కళంకితమగు

చ. ... నిజవంశము మైలపడఁగఁ జేసి తింటి
జగడ మింటిలోనె హావణింపక నీవిటులొంటి
వచ్చుటన్ .. జై. భా. 6. 28.

2. కాంతి హీనమగు.

ఆ. అగ్ని సల్లనైన నబ్జమిత్రుఁడు మైల,పడ్డ నుర్వి
వొరలఁబడిన మేరు, నగము సంచలించినను
బొంకు వొరయునే, సాదుపలుకు నెమ్మనమున
నమ్మ. భార. అశ్వ. 1.38.

మైలసంత. వి. (మైల+సంత) మత్స్య మాంసాదులు విక్రయించు సంత

గీ ఇంతులకుఁ బ్రీతిగా మైలసంతలోన...
క్రీడా 77

మైలారి = మయిలారి. వి. (మైలారు) ఒకానొక క్షుద్రదేవతను బూజించువాఁడు

వ మైలారి మన్నెరితలారి తురకపింజారి విప్ర
వినోదులును
హంస. 3 29.

మైలారు. వి. (√మైల) ఒకానొక క్షుద్రదేవత

గీ సందులను నారసంబులు సలుపువారు, నెడము
గుడిచేత నారతు లిచ్చువారు, సాహసము
మూర్తిగై కొన్న సరణివారు, ధీరహృదయులు
మైలారు పిరభటులు
క్రీడా 142.

సీ గొంగడై మైలారుఁ గొనియాడు వొకవేళ
నొసలిపై బండారు పసుపు దాల్చి.
కాశీ. 7.230

మైలావు వి (మైల + ఆవు) ఎఱుపు+పసుపు+తెలుపు+నలుపు గలసినరంగు గల ఆవు. (పొగచాయ గల ఆవు అని శ.ర.)

మైలుతుత్తము = మయిలుతుత్తము. వి. (సం. మయూరతుత్థమ్) ఒకనొక మందు వస్తువు(శ.ర.).

మైవడి = మయివడి విశే. అనుకూలము.

వ. ... నెఱ సంగడీలకై వడి నెల్లనడవడికి మైవడియై మెఱయు చిఱుఁదొడలును ..
నృసిం. 3. 14.

వి. 1. సమ్మతి

వ. అంత వసంతకుం డక్కుసుమకోమలి నూరార్చి కుసుమాయుధుపురవతారంబునకు నుద్యోగింపు మని మైవడి నూలుకొలిపి.
కు. సం 5. 581.

ద్వి వడ్డింపఁ దపసి మైవడి నారగింప.
బస. పు. 6. 499 పం.

గీ బెదరి చేరని బలియుని బిగియఁబట్టి, కతని మైవడినే వచ్చి హత్తఁ జేఁత, క్రమము పెనఁగెడు బలుమీను త్రాటఁ జేఁదు, నొడ్డుగాలంపు వేఁటకాఁ డుపమ గాఁడె.
ఆము. 4 251.

2. ఆనుకూల్యము

చం. వెలయు నుమామహేశ్వరులవీర్యమునందు దయించునట్టి దో, ర్బల కలితుండు గాని సుర పాలకవిద్విషుఁ డారకాసురున్, గెలువఁడు పోరిలో మకరకేతనుఁ బంపుఁడు వారికిం దప,శ్చలనము సేసి మైవడిఁ బ్రసంగము సేయు జగద్ధితంబుగాన్.
కు. సం. 4. 389.

3 నేర్పు.

చం. ... తగిన పల్కులమైవడిఁ గల్పసుందరిన్, జనపతియందుఁ జాల విరసం బగు చందముఁ బొందఁ జేసితిన్ ...
దశకు. 7. 52.

4 విధము, రీతి

కం. మేలపు మైవడి నగవున, మేలువులం దోడి వారి పితుంచి ...
నైష 3 67.

మైసరి = మయిసరి వి జక్కిణి యను నాట్యము నందలి యంగవిశేషము.

సీ. లాఁగు మైసరియుఁ బల్లటియుఁ గత్రియు బెక్కు విలసిల్లు జక్కిడివిధ మొకర్తు.
ఉ రా 6. 139.

మొం

మొంటె = మొరిటె.

సీ. ... మొంటె మొరిటె యనఁ బ్రహ్వాశూర్వాఖ్య యలరుచుండు ...
అం భా. 2 240

మొండరి. విశే. (మొండి + అరి^{3}. స్వార్థమున) మొండివాఁడు. మూర్ఖుఁడు.

ద్వి. ఒకవిచారము మాకు నొదవె నీరాజు, సుకవాసి పనిపంద చూపుగుఱ్ఱంబు .. మొండరి చల్ల చప్పుడు గోడచేర్పు, చండిపో తనునట్టి జాడ నున్నాఁడు.
ద్వి. హరిశ్చ. ఉ. 1466 పం.

ద్వి బండఁ డనక కడుమొండరి యనక, రెండు చేతులు లేని మొండి వీఁ డనక.
పండితా పురా, 101 పొ.

మొండి = మొండు. విశే. (సం. ముండమ్. ప్రా. మొండం) 1. చేతులు కాళ్లు తెగిన వాఁడు, తెగినది, కాళ్లు చేతులు లేనివాఁడు.

ద్వి. మొండి యైనెత్తుట మునిఁగి యున్నాఁడ, దండించి బేతాళ తల ద్రుంచి పొమ్ము.
ద్వి. శ. సా. 2. 787 పం. (శ.ర.పా.)

ఉ. ... చీకొఱమాలిన మొండివాని కే,చొప్పునఁ జిక్కెనో తరుణి చుట్టలలోఁ దలవంపుచేసె.
భోజరా. 5.297.

సీ. ... మొండి నా నపదుఁ డెసఁగు ...
అం. భా. 2. 122.

2 కొంతతెగినది (కాలు, చేయి మొ.)

ఉ: తనమొండిచేతులు తలమీఁదఁ జేర్చి, కొని నమస్కృతు లొసంగుటయు . .
ద్వి. తి. సా. 2.39 పా.

సీ . మొండి, మొఱ్ఱిన ఛిన్నత్వ మొనరును·
ఆం భా. 2. 124.

3 మొక్కపోయినది

ఉదా — మొండిగంటము, మొండికత్తి. మొ॥.

4. మూర్ఖుఁడు, మూర్ఖురాలు.

సీ. నక్క చిక్కులమారి పెక్కుకురూపి దూబర
దిండి బొంకులబాన మొండి. చెన్న 2. 24.

5. బోసిదైనది, వట్టిది, ఆభరణాదిశూన్యము.

ఉదా :— మొండిమెడ, మొండిచెవులు మొ.

జ: మొండరి, మొండికట్టె, మొండికెత్తు, మొండివాఁడు, మొండీఁడు.

మొండికట్టె. విణ. (మొండి) మొండితనము కలవాఁడు, కలది, మూర్ఖుఁడు; మూర్ఖురాలు.

సీ. ఆకతాయి బికారి యడిబండ గుండఁడు మొండి
కట్టె గులాము ముప్పెగోవు.
హంస. 5. 118.

గీ ....మొండి, కట్టె నాఁగను గుణనాఖ్యగాఁ
దెలంగు ...
ఆం. భా. 8. 7.

మొండికెత్తు. అ. క్రి. (√మొండి) బండతనము కలవాఁడగు.

(వ్యవ.) వాఁడు ఎంతకొట్టినను మొండికెత్తి కదలకున్నాడు

మొండియము = మొండెము. వి. కబంధము, తలలేని దేహము.

ఉ. గం డొకపంటితోఁ దొడుకం గడకం బెల
వంది గొట్టిన, నొక్కండియ మూడి కుక్కతల ...
పడిన న్వరాహ మా, యండలఁ జెట్టు గుట్ట
యన కన్నిటి రాచిన మూడ దయ్యె ...
కకు. 4. 81.

మొండివాఁడు విణ (మొండి + వాఁడు)

1 చేతులు లేనివాఁడు

ద్వి. ఒం డేమి నీదుదోర్దండసంగతిని, మొండివానికి
వచ్చె రెండు చేతులును
పండితా పురా. 10. 4 పా.

2. మొండితనము కలవాఁడు, మూర్ఖుఁడు

(వ్యవ.) మొండివాఁడు రాజుకంటె బలవంతుఁడు

మొండీఁడు వి. జ. (మొండి + ఈఁడు స్వార్థమున. మొండితనము కలవాఁడు, మూర్ఖుఁడు

కం. మొండీఁడు పాపకర్ముఁడు, చండాలుం డాడి
నీచజనుఁ డుత్తమవం, శుద్ధైనవాని వడచిన,
దండు వుడిగి చంపు టుచితధర్మము పతికిన్ ...
విజ్ఞా. 2 124(

కం తలుసంటి దన్ను నెదిరిని, నెఱుఁగఁడు దన
కొలఁది పుడుకలేఁడు మొండీఁ, డఱజాతి...
కు సం. 7.880.

మొండు = మొండి (శ. ర.) విణ. కొంత తెగినది (కాలు, ముక్కు మొ.)

ద్వి క్రుక్కక రామానుజుండు శూర్పణఖ,
ముక్కును చెవులును మొండుసేయుటయు...
రం. రా బాల. 6 పా 16 పం.

(చి.ని.పా. మోడుసేయుటయు ముద్రి. పా.
మొండిసేయుటయు శ. శ. పా.)

మొండెపుగాము. వి. (మొండెము + గాము) కేతు గ్రహము. (రాహువు. అని. శ.ర..

మొండెపు రక్కసుఁడు. వి. (మొండెము + రక్కసుఁడు.) కబంధుఁడు.

కం. రెండు మొనవాఁడికోలల, రెండుబుజ బు
లను వానిరిం గూర్చి కడుం, గొంచెపలెనున్న
యబ్బులు, మొండెపు రక్కసునిమేను మురియలు
చేసెన్. అచ్చ రా అర 118.

మొండెము = మొండియము. వి. (సం. ముండమ్, ప్రా. మొండం) తల లేని శరీరము.

కం. రెండమ్ములఁ గరయుగ్మము, ఖండించి సటు

ప్రచండకాండం బోకటన్, గుండెలదీప్తుల తోడను, మొండెము భువిఁ ద్రొళ్లఁ జేసి ముదమున వార్చెన్ హరి. ఉ. 4 129

మ. అలకాధీశవిదూత నిట్లతఁడు ప్రాణాంతంబు నొందించియా, తలయున్ మొండెముఁ గొల్వులో మెలఁగుభృత్యశ్రేణి పాల్చెసె... ఉ. శా. 2 822.

సీ. మొండెముల్ మొసళులు కండలు కప్పలు మెదడస లేసుంగుపదుపు దీవు, లు.. ఆచ్చ. రా. యు 482

అం. శా. 2 225.

జ. మొండెపుగాము, మొండెపు రక్కసుఁడు.

మొకబంగము వి. (సం. ముఖభంగః) మొగము విఱుపు, కోపము.

ద్వి. మక్కువ వేమాఱు మామాఱు గాఁగ, మ్రొక్కి తోకొని రమ్ము మొకబంగ మెడయ... ద్వి పంమ. 4.318.

మొకమాలు = ముకమాలు. వి. (హిం. ముహమాల్) ఒకవిధమగు మేలుజాతిపట్టు.

సీ. పగడంపుఁగంబము ల్పచ్చరాబోదెలు గొనవారు మొకమాలుగోడబారు.

గీ. కలికి . అలరారుదేరాహజారమువను ... రసిక. 3.141.

చం. సకినెలి పట్టెమంచమునఁ జాయవ కాసితివాసి పైఁ దురఁ, గి మొకమాలుతేపున నొగిన్ శయనించి మనోభవవ్యథన్ .. హంస. 1.69.

మొకము = మొగము. వి. (సం. ముఖమ్. ప్రా. ముహం) ముఖము, వదనము.

చం. .. ఊరక ననుఁ గన్నుఁ బ్రామి విధి రత్నపు బొమ్మల నాఁచికొన్న నా, మొకమున వ్రేలుచున్న యవి ముప్పురమూర్తులు నంచు నార్తుఁ డై. ఉ. హరి. 2. 6.

ద్వి. చిలికిచూపులు నునుతెక్కులముద్దు, మొకము కెంపులమోవి మొలకనవ్వులును... రం. రా బాల. 60 పా. 15 పం.

చం. .. మీ, సకియ వివాహవేళఁ బురశాసను పాణిఁ బరిగ్రహించుచో, మొకమున బుస్సు మంచు నహి ప్రమోగిన నెట్లు భయంబుఁ జెందనో... హర. 4. 27.

మొకమజ్జనము = ముఖమార్జనము, మొగము కడుగు కొనుట.

కం. మొకమజ్జన మై సంధ్యా, దికకృత్యము లాచరించి.. సారంగ 3. 156.

మొకమెఱుక = ముఖపరిచయము, కొంచెము స్నేహము.

కం. మొకమెఱుక గలదు గదవే, మకరాంకుని యనుఁగుమేనమామకు నీకున్, దికమకలు సేగు వల దను, మకటా మేతపయి కేఁగునపు డైనఁ జెలీ. విజ వి. 2. 199.

జ. మొకమోట, మొకమోడు, మొక్కట్టు.

మొకమాట (ము) = మొగమోటు. వి. (మొకము + ఓట) 1. దాక్షిణ్యము, పరచిత్తానుకూలవర్తనము.

చం. అని కడుఁ దెంపుచేసి సుతుఁ డాడినమాటకు మాఱుపల్క నే, రనిమొకమోట నాన్నృపతి రత్నము కొండొక వెచ్చనూర్చి... భోజరా. 4. 46.

కం. పాటి గలదె పసరమునకు, వ్రేటలవిం గదిసి నపుడె విఱువక నేన, మ్మాటల జేలుపడితి మొక, మోట దరిద్రత్వమునకు నోగిఁ బొత్తయ్యెన్... భోజరా. 6. 55.

2. సంకోచము

కం. వికసితశిరీషకోరక, సుకుమారశరీర సారశోభాన్వితలన్, మొకమోట మింత గలుగక, యకటా మోదంగఁ జేతులాడెనె నీకున్... హరిశ్చ. 2. 158.

మొకమోడు. అ. క్రి. (మొకము + ఓడు) దాక్షిణ్యపడు, సంకోచించు.

కం. అకటా తగ దని పలికిన, మొకమోడక నన్ను బన్నములఁ బఱచి రోగిన్... దశకు 3. 12.

కం ఒకనిని ఐ పను జెఱపను, బ్రకటితముగఁ బ్రోవ
నెఱిఁగి బలవంతుఁడు వానికి నడ్డపడక
యున్నను. మొకమోడక పణసహస్రముం
గొనవలయున్ విజ్ఞా 2 101

మొకరము = మొక్కరము వి. స్తంభము.

ఉ వచ్చి నృపాలకేళిగృహవాటము నెచ్చెలి పిండు
చాట్నవం, జొచ్చి మెఱుంగుదేఱు తొగచుట్ట
పుఱా మ్మొకరంబు మాటుగా నచ్చపలాక్షి
నిల్వ... వసు. 6 26.

(శ. ర పా. మొగరము మ్ముద్రి. పా.)

సీ. రమణ మాటుగ నున్నరతనంపుమొకరంబు
డంబుగా నవలఁ గ్రొందెంబు సెప్ప...
చమ. 3. 90

మొకరి. విశే. (సం. ముఖరమ్) 1 మ్రోయునది, ధ్వని చేయునది.

సీ. మొకరి మట్టెలమ్రోత ముద్దుచూపఁగ రంభ
కనకంపు గొడుగుబాగాలు దొడిగె...
హర. 7 187.

మ వలిపంపుదేఁ మాటులం దిరుగు జాళ్వామేలి
కీల్పొమ్ములం, దెలనాదుల్ విరివందువా
మొకరి లేఁదేంట్లార్పుటు శ్వేత్రహస్తులు
సామంతులు గొల్వ దెల్పుబలుసుద్దుల్ చామర
గ్రాహిణీ, వలయారావము వందిమాగధులకై
వారంబు తోరంబుగన్. చం. రా. 2.56.

కం. అదొర యెగరి వారల,వా దుడుపన్ వలయు
వింటివా వినలేదో, పైదలి యనినఁ బ్రభావతి.
మోదము వెలిఁజిలుకఁ జిలుక మొకరికిఁ
బలికెన్, శుక. 2.89.

(చిలుకమొకరి, విశేషణోత్తరపదకర్మధారయసమాసము).

2. అగ్రేసరము, ముందునడచునది.

సీ. ఇరుఁగోపులను దుమ్ము లెగయించునది సితే
ముస్తీబు గలకాలు మొకరిపోఁజు...
కువల 2.127.

3 అసంబద్ధవచనము లాడుఁవాడు, పొసఁగని మాటలాడునది.

ద్వి కుఱుమున దగ బొమముడి పెట్టుకొనుచు
మొకరియై పెఁగి యేపున మల్లచఱ్
ర. రా. సుం.

(శ ర)

జ. మొకరితనము.

మొకరితనము వి (మొకరి + తనము) వాచాలత, అసంబద్ధవచనములాడుట.

చం. మొకరితనంబుతో వెనుక ముంద రెఱుంగక
తామె గానవి, ద్యకుఁ బ్రభు వైనలీల దుర
హంకృతిఁ బోరెడు వీరతోడ ..
సమీర 9.138.

మొక్క^1 = మోక వి. (సం మాలికా) 1. మొలక అంకురము.

సీ. మొలక మొలవ మొక్క మోక మోసికక
మొటిక వా నంకురం బొప్పచుండు
ఆం. భా. 2 85.

ఉ. మీసపుమొక్క నిక్కునకు మిక్కిలి దొల్కరి
వాన కుంతలా, ళమురపాల సీలమణిలీలకుఁ
గ్రొన్ననుపాన... రా. వి. 2.25.

శా. కానీ రం దని కేకరాశ్చరుచిమొక్క ల్ప్రక్క
లన్.. కారన్. ఆము 2.26

2. పల్లవాంకురము, చిగురుమొలక

సీ. ముందట నెలమావిమొక్కల నలరింపఁ గర్తదా
నగు చెలికాఁడు వడువ... హరి.ఉ. 6.58.

3. వి. ఒకజాతి జొన్నలు. (శ. ర)

జ: మొక్కజొన్న, మొక్కమామిడి.

మొక్క^2 వి. 1. మడఁగినమొన.

గీ. ఖరునిఁ దునిమిన శితసాయకంబు మొక్క
దీర్చుచున్నాఁడు కంటి పై దేహివిభుని...
భా. రా. యు. 381.

సీ. గురుకుచాకుచపాతకుంభాంగజాంబుజాస్త్రముల
మొక్కలు దిద్దుచున్న యనఁగ...
రా. వి 3 30.

శా. వేనుం డీగతిఁ బాపకర్మములు గావింపంగ సాక్షి
డునన్, వాన లెల్లఁగ మానె నారబము లెండన్
జొచ్చెఁ బెక్కువదల్, గాన న్వచ్చె సమస్త
దేశముల మొక్కల్ దాఁక నన్యోన్యదు,
ర్మానక్రోధమునం బ్రజ లెడ్డడిరి తాము బయ్యో
నానాఁటికిన్. వి పు. 2. 107

మ ...ఉద్భటా, చలకూటోపలకోటిరూపు చెడ
నిచ్చల్ రాయఁగా నైన మొక్కలు
.. భూకాంతకు నున్నదయ్యె.. మనుచ. 1 : 5,

విశే. (సం మోఘః) 1. వ్యర్థము (శ ర)
2 మొనచెడినది, వాఁడి చెడినద.

ద్వి. అక్కజంబగుచు వజ్రాయుధం బుండ, మొక్క
సురియకును మోహించినట్లు ..
బస పు. 7 661 పం.

(మొక్కంసురియ క్రొత్తప్రతి. పా.)

3 లేఁత, చిన్న.

ఉ. ...గ్రక్కునఁ బోడము మొక్కనగవుల మోము
దమ్ములకు వేఱొక్క వింత తెలివి యొక్క.
ఆము. 4.35.

జ. మొక్కపడు, మొక్కపఱచు, మొక్కపాటు,
మొక్కవుచ్చు. మొక్కపోవు. మొక్కలుపోవు.

మొక్కఁడు విశే 1. బలసినవాఁడు.
(శ. ర. బ్రౌ.)
2 దృఢచిత్తుఁడు. పట్టినపట్టు విడువనివాఁడు.
(బ్రౌ.)

మొక్కకట్టు = మొలకకట్టు.

మొక్కచె (సె)డు అ. క్రి. 1. అశాభంగమునొందు.
వ. .. చక్కెరవింటి చక్కనిసామి ... పువ్వు
ముల్కలేసి చిక్కువఱుప జక్కవజవరాలు
మొక్కపెడి యిక్కడక్కడం దిరిగి...
ప్రద్యుమ్నచరిత్రము. 3.75.

2. అవమానము (శ. ర.)

మొక్కట్టు వి. (మొకము + కట్టె) ముఖవైఖరి.
(శ. ర. బ్రౌ.)

మొక్కజొన్న వి. మొక్క¹ + జొన్న) యవనాళ
భేదము, ఒకజాతి జొన్న (వ్య. వి.)
(వ్యవ ; ఈ సంవత్సరము మొక్కజొన్న
బాగుగా అంటలేదు. 2. బ. ఒకజాతి జొన్నలు.
(వ్యవ) ఇప్పుడు మొక్కజొన్నలను గూడ
ఆహారముగా నుపయోగించుచున్నాము.

మొక్కడి = **మొక్కళి** వి. చిన్నదంతములు గల
ఏనుఁగు శ. ర.

జ మొక్కడీఁడు.

మొక్కడీఁడు వి. (మొక్కడి + ఈఁడు స్వార్థమున)
మొక్కడి.

సీ. ... మొక్కడీఁ డన సల్పదంతగజాఖ్యదనరు. .
ఆం భా. 2.194.

మొక్కపడు అ క్రి (మొక్క + పడు) 1 మొన
మడఁగిన దగు.

సీ. కరముఁ గోకిలభటోత్కరముచేఁ జగురుఁ
గ్రొంబదనువంకిణి మొక్కపడఁగఁ జూచి.
చంద్రా 3.117.

2. భంగపడు, చెడు.
(చూ. మొక్కపఱచు.)

మొక్కపఱ (లు) చు మొక్కవుచ్చు స. క్రి
(√మొక్కపడు.) 1. మొనపోవఁజేయు,
కుంఠితముచేయు.

సీ. రాజుపైఁ గోలుగానిరహిఁ జూచి తనవాలు
మొక్కపఱచునగు మోముఁ దలఁచి... జులకఁ
జేసినవాఁడిచూపుఁ దలఁచి... రా వి. 3.139.

సీ పరికించి చొరలేక పైవైచి వజ్రాది బహుశస్త్ర
ములు మొక్కపఱచుటకును...
దశా. 10.9.

2. భంగపఱుచు, పరాభవించు.

గీ. ...ఆబల్లిదుండు, వారి నందఱఁ బెక్కు
క్రొవ్వాఁడిములికి, మొత్తములచేతఁ దద్దయు
మొక్కపఱచి... అచ్చ. రా. యు 332.

వ. ...చుక్కలఁజిగి మొక్కపఱుచునఖచక్రవాళ
చంద్రికల... ఆము. 6.98, కుశ. 2.200.

3. చెఱుచు, భగ్నముచేయు.

కం. దక్కసిమగువలయూలువు, మొక్కపఱిచెదవ...
పారి. 1. 50.

గీ. పొలసుమేఁతరిక్రొన్నన్నబోఁడితెగల, యూలు
వులు మొక్కపఱిచియు మేలికత్తి, లాని పై
నెక్కి మొనసి పాఁసుల నెల్లఁ, జిదుమఁగల
బల్లిదుఁడ వటె గదటె తండ్రి.
అచ్చ. రా. బాల. 159.

మొక్కపాటు వి. (√మొక్కపడు.) భంగపాటు, పరాభవము.

ఉ. కల్లరి చేరఁజాఁబు విటకంటకి మిక్కిలితత్తనూ
జయుం, దల్లి నతిక్రమించినను దాను వహించు
కొవంగ జాలది, ట్లల్లవఁ జేరఁ దీసి యిపు
డాచెదు గెక్కడ మొక్కపాటు దే, నుల్లము
వందలంచినదొకో... విప్ర. 4. 88.

మొక్కపుచ్చు = మొక్కపఱచు స. క్రి. (మొక్క^{2} + పుచ్చు) మొక్కపోవఁ జేయు, కుంఠితము గావించు, భంగపఱచు.

ఉ. ... అడ్డము,న్నాఁడు మదాతిరేకమున నా
కవరోధము సేయ వేఁడి య,వ్వాఁడిమి మొక్క
పుత్తు నని వక్షమువన్ బఱతెంచి తాఁకినన్...
భా. రా. సుం. 28.

మొక్కపో (వో) వు. అ. క్రి. (మొక్క^{2} + పోవు)

1. వాఁడిచెడినదగు, మొఱవపోవు, కుంఠితమగు.

మ. కదనోద్దత నొక్కయమ్మునైనన వ్రక్కల్ సేసె
నవ్వాలి నా,ప్రదరం బిప్పుడు మొక్కపోదు
నిను ద్రుంపం జాలుఁ గ్రొవ్వాడి మిన్...
భా. రా. కిష్కిం. 4, 24.

సీ. గురుగోత్రతటములు గోరాడ నును మొక్క
పోయినవలిగొమ్ముదోయి మెఱయ...
హరి. ఉ. 7. 79.

2. భంగపడు, పరాభవము నొందు.

గీ. మునులమనసులు నొప్పించి మొక్కవోయి,
బైసిదొలఁగినవా రెంతలేసివారలు ...
పి. శకుం. 2. 37.

సీ. భృంగంబ చెలిచూపుతెఱకులో నిలువుమీ
మొక్కలంబున నొంటి మొక్కపోక...
వాల్మీ. 3. 86.

సీ. భూమిధరారాతిచే మొక్కవోవనియరిది బిడ్డనిఁ
గాంచినట్టిమేటి ... విజ. వి. 1. 127.

వ. అంత నక్కడఁ గంసుఁడు పూతన పోయిన పోక నిజాప్తు లగు దనుజులచేత విని నందగోపతనయు దెస శంకించి మున్ను కాళికాదేవిచేతి పరిభూతి వలన మొక్కవోయి లజ్జించి యున్నవాఁడు.
హరి. పూ. 5. 168.

(ఇట శౌర్యహీనుఁడయి అని భావము.)

3. నశించు, చెడు.

వ. ... పేరుగల బిరుదుమాస్టీలఁ బెక్కండ్ర జయించి యెక్కడను మొక్కవోనిమానుషంబున ననూనగర్వుండ వగుచు...
కళా. 8. 106.

4. హానిచెందు, కీడొందు.

గీ. లక్కయిలుచెంత నొక్కింత మొక్కవోక,
వెక్కసపుఁ గౌరవుల నెల్ల లెక్కఁగొనక, కన్యఁ
గైకొంటి రిఁక మేలు గలుగు ననుచు, నతని
నూరార్చ సబలుఁడై చనియె శౌరి.
పాంచా. 2. 18.

ఆ. కిక్కసంబుచేతఁ గాలునిచేతను, మొక్కవోదురు
తుది మొనసి వేమ... వేమ. 7. 124.

మొక్కమామిడి. వి. (మొక్క^{1} + మామిడి.)

1. జీడిమామిడి, ఆమ్రబీజము (వ్య. వి.). (శ. ర.)

2. విత్తనము నాఁటి పెంచిన మామిడి, అంటుమామిడి కానిది (వ్య. వి.) (వా.)

మొక్కము. వి. (సం. ముష్కకః) వృక్షవిశేషము, మోక్షము (వ్య.వి.). (శ. ర.)

మొక్కఱము. వి. 1. గడెమ్రాను, గడియ, అర్గళము

గీ. .... నీ మనసులోన, గడియ సడలించు తలుపు
మొక్కఱము దిగిచి... విప్ర. 4. 62.

కం. ... మత్తచకోరాక్షి కేళి మందిర మపుడు,
దవ్వృత్తిఁ జొరంగఁ బాఱి మూసిన, ముత్తెమునకెఁ
దలుపుబూసి మొక్కరం మిడియెన్
శుక 2 1·6

2 నిరోధము, ఆటంకము

ఉ చుక్కన నొక్కటిం గఱచి మొక్కర
మేమియు లేక పాఱి తా,నొక్క శిలాశకంబు
పయి నుండి రయంబున మెక్కవచ్చి,,
నా. పంచ 1 224

3 స్తంభము (శ రం.).

మొక్కరము^{2} = మొక్కలము. వి. శౌర్యము

సీ. కరము వా దిడుమాషయుఁదము వాలించు
మొక్కరము వా నిమేలి కరమువాఁడ
ప్రబంధ. 2. 217

మొక్కలపడు అ. క్రి. (మొక్కలము + పడు) ఔద్ధత్యమువహించు, మిడిసిపడు. (చూ. మొక్కలపాటు.)

మొక్కలపాటు. వి. (√ మొక్కలపడు) ముష్కరత్వము.

ఉ. పెక్కు తెఱంగులం గరనిపీడన మే నొనరించి
వంచినన్, బ్రుక్కక మిట్టిమిట్టి తలఁ జూపుచు...
మొక్కలపాటుఁ జూపెదవు...
చంద్ర. వి. 2. 129

మొక్కలము = మొక్కరము^{2} మొక్కలి వి. (సం. ముష్కరః, ప్రా. మొక్కలం) 1. మూర్ఖత, మొఱకుతనము.

చం. . శౌరి మొ,క్కలమున యాదవుల్ వెనఁ
గఁగాఁ గని మాన్పఁ డుపేక్ష సేసె...
భార. మౌ. 112.

కం. నిక్కము హరిదాసులకును, మొక్కలమునఁ
గీడు చేయ మొనసిన యేనిన్. బ్రుక్కెదె వాసవు
పట్టిన, చొక్కపుఁ బలకైనఁ బెద్దకూలం బై
నన్. నృసిం. 4. 116.

చం. తొలఁగఁగదమ్మ నాకు నిటు దోసము గట్టకు
మమ్మ యింత మొ,క్కల మిది యేఁటికమ్మ
కొఱగాని కులంబునఁ బుట్టినట్టి నా,వలనఁ
బ్రయోజనం బొకటి వచ్చునె చెప్పఁగదమ్మ.
భోజరా. 2 105.

2 మోటుతనము

ఆ. కావు గలిగి మొక్కలమ్మునఁ గీచకా, రాతి
నొంచి ధార్తరాష్ట్రవెంక, వలన నొచ్చుచున్న
వాఁడు గావున దర్మసంగరమున నిది జయము
గొనుట భార. శల్య 2. 270.

ద్వి॰ విప్రుండ వై యిట్లు విపులకోపమున, నీప్రాణి
నొప్పింప నేల నా కనక, తక్షక నీకుక్కతల
ప్రయ్యవాఱ, మొక్కలంబుగ నీకు మోదంగఁ
దగునె. రం. రా. ఉ. 158 పొ. 8 పం.
కపిక. 8 105.

3. ఔద్ధత్యము, మిడిసిపాటు.

ద్వి. వాఁడి తేజముతోడ వచ్చుకౌశికుని, కనలెడు
తెంపు మొక్కలమును జఱముఁ, గనుగొని
చిత్తంబు గలఁగి భూవిభుఁడు.
ద్వి. హరిశ్చ. పూ. 1169 పం.

4. శౌర్యము.

సీ. శరభంబునైనను సరభసంబున గిట్టి మూట
కట్టుగఁ గట్టుమొక్కలములు... విక్ర. 1.77.

చం. .. బొందడీ, తలి రెలమాలి యంపసాది
తారెడు తెమ్మెర చుట్ట మిట్టనీ, కలవడుచెట్లు
మొక్కలపుటందము లబ్బర మెంచి చూచి
నన్. యయా. 5, 80.

2. ధైర్యము.

చం. నలినదళాక్షి నీవు బలినందన కూఁతుఁ బిట్టి
నిన్ను మొ,క్కలమున నొక్కరుండు దన
కౌఁగిటఁ జేర్చునె.... ఉ. హరి. 5. 87.

కం. అక్కట బలితపుటడవిన్, మొక్కలముగఁ
గోల నునిచి మోమోడకనీ, విక్కడకు రాఁగ
నెదలో, నక్కటికం బేల పొడమ దయ్యోం
జెపుమా. అచ్చ. రా. అర. 79.

6. ఉత్సాహము.

సీ. ... మూఁపు మూఁపుననుండి మొక్కలమున,

వనీంబు లేదును నంచె లంచెలుగట్టి యాకాశ
వీథి నందంద నడవ. కాశీ. 1. 131,

చం. ... పన్నిదంబునకు మేషములం దలపెట్టఁ
జూచుచో, మెలఁతుక మేష మాఖలుని మేషముఁ
దాఁకి వధించెఁ జూచి, మొక్కలమున నాతఁ
డాతగరు కాయము నొచ్చె జయాభిలాషియై
భోజ. రా. 5. 260.

సీ. ప్రణయానులాన సంపత్తిలోఁ గొంకకమున్నాడి
యే తెంచు మొక్కలంబు.. కావ్యా. 3.41

7. అతిశయము, ఆధిక్యము.

గీ. ... మొక్కలంబు, దోఁపఁ దోతెఁచు దీప్తుల
తోడి దివియ, గాఁడవంబునఁ గనుఁ గొని చేరఁ
బోయి. దశకు. 7. 102.

కం. ఉపకార ముత్తముఁడు తన, కృప మొక్కల
మున నొనర్పఁ గిల్బిషుఁ డొకప్రత్యుపకారము
వెదకం డొక, యపకారమె రోయు నొండె
నాపదఁజేయున్. కేయూర. 3. 110.

8. బ. ఉత్సాహవచనములు.

కం. ఎదురుకొని వీడుఁ బట్లకు, ముదమారఁగఁ
దాన యనిచి మొక్కలములు నిం, పొద వించు
నట్టివియుఁ గా... భార. అశ్వ. 4. 156.

మ. బలియుం డుగ్రుఁడు యౌవనాశ్వధరణీ
పాలుండు తత్సైన్య లాభుల ముక్కాఁకల
నారితేజీవమహాశూరుల్ చలంబెత్తి మొక్కల
ముల్ పల్కుతి... జై. భా. 1. 87.

(ఇట ముష్కరవచనములు అని శ. ర.)

విశే. 1. అప్రతిహతము, అకుంఠితము.

చం. నను గని యొండుసత్త్వము మనంబున
బెగ్గిలి పెంచునప్పు డిమ్మునివరుఁ డిట్లపోలెఁ
గృప మొక్కలమై శరభంబు గాఁగఁ జేయునో
తగ దాని వట్లయిన నుద్ధతి నాకుఁ జరింప
లేదు ... భార. శాం. 3. 95

సీ. పోయగవుఁ జిత్రరూపంబుఁ జూచుచోట, వేసరు
విలోచనంబులు వికృతదైత్య, లత్య మీటించు
టలు మొక్కలింపులై గెలుపు, గైకొనియె సత్య
భామ సంగ్రామసీమ ఉ. హరి 1. 161.

2 ముష్కరము, ముష్కరుడు

ఉ... వాకితోడ వీఁ, డెక్కటి పోరికిం దొడరు
టెక్కడ యెక్కడి సంగతంబు లీ, మొక్కల
పుంబ్రసంగములు మోసము దెచ్చు దురూహ
లేకదా చం. రా. 2. 64.

కం తగిన సహాయము గలిగిన, పగతుని యెడ
మొక్కలంపుఁ బని గా దనినన్, జిగురు విలు
కాఁడు రతి నను, బెగడించెదు నీవు సహాజ్ఞీరువ
వగుటన్.

ప్రబోధ 1 52.

3 ఉద్ధతుఁడు, మిడిసిపాటుగలవాఁడు.

కం ఎక్కడి ధర్మరహస్యము, లెక్కడి చుట్టరిక
మింక నేఁటివినయముల్, మొక్కలపు శత్రుఁ
డొంటిన్, జిక్కినఁ జంపుటయె నీతి సిరుల
వలసినన్. వి. పు. 8 406.

చం కలువలదాయ వంగడపు గామిడిచామను
దెచ్చినట్టి మొక్కలపుఁ బిసాశిరక్కసుని
గట్టిగ లో నిడుకొంటి వింక రా, నెల కడిమిం
గలఁచుఁ గవ నిన్నుమచున్ దమ జేని కేడ్చెడన్,
దెలుపఁగ నేఁగె నాఁ బలుచెఁ దెల్లగ నేలులు
నీటివామికిక్ ఆచ్చ రా. కిష్కిం 64.
ప్రబంధ. 605.

జ. మొక్కలపడు, మొక్కలపాటు, మొక్కలి, మొక్కలించు, మొక్కలింపు, మొక్కలికాఁడు, మొక్కలీఁడుఁ, మొక్కలితనము, మొక్కలుఁడు.

మొక్కలి = మొక్కలము, మొక్కళి. విశే. (√మొక్కలము.) 1. ఉద్ధతము, ఉద్ధతుఁడు, పొగరుఁబోతు.

ఉ. వెన్నెలబైటి కేఁగు నది వెచ్చగఁ దోఁచిన
నైచలేక లేఁ, బొన్నలనీడఁ జేరు నట
మొక్కలి తేంట్లు మొఱంగ....సుదం.శా.2.162.

సీ. కెలనఁ జరించు మొక్కలిగడిరాజులఁ జెఱ
నుంచు గుహలలో శిఖరికులము.
సత్య. సాం.. 1.74.

2. మూర్ఖము.

చం. .. ఆకెమం,దులు దల కెక్కి బుద్ధిచలితుఁ డగు
వృద్ధుఁడు పెక్కు సేయు మొ,క్కలి వగఁ బైన
మయ్యెడవ్వ కానకు భానుకులీనశేఖరా.
చం. రా. 4 40.

వ. ఇక్కైక వడి నమ్మొక్కలివగ రక్కసిచుక్కల
రాజుచేత నొక్కవడువున విడువంబడి..
ఉ. రా. 4.221.

3 శౌర్యముగలవాఁడు' శూరురాలు.

వ .. ముక్కంటిపండుల మెక్కు మెక్కలిని గన్న
ముక్కంటిపొగడిక నమరిన ప్రోడ..
ప్రబంధ. 2.16

సీ. ప్రబలదిగ్గజములు ప్రతిఘటించినఁ గాని
మొక్కలిజంతయై మూలఁ ద్రోయు...
ఘటికా 1. 50.

మొక్కలించు. అ. క్రి. (√మొక్కలము.)

1. ఉత్సహించు, పూను.

సీ లంఘనలాఘవోల్లసనంబుమై మొక్కలించి
వార్ధులు చౌకళింపకుండ .. కవిక. 1. 14.

1. ఔద్ధత్యము చూపు.

సీ. రా వదేమిర యింత కావరమా యని మొగిఁ
దిట్టి యమునిపై మొక్కలించె. సీతా. 2. 156.

మొక్కలింపు. వి. (√మొక్కలించే) ముష్కరము చేయుట (క్షేత్రయ. శ. ర.).

మొక్కలికాఁడు విశ. (మొక్కలి + కాఁడు. స్వార్థమున) ఉద్ధతుఁడు, పొగరుఁబోతు.

కం. మొక్కలికాఁడౌ టొకచే, తక్కిన గుణము
లను గానదైవతములచే, మ్రొక్కులు
గొనఁగా వీనికి, నెక్కడ వ్రాసితిరో యోగ
మేమందు నిఁకన్ పార్వ. 2. 102.

ఆ. మూఢులైనవరులు మొక్కలికాండ్రయా ..
వేమ. 2. 229.

మొక్కలితనము. వి (మొక్కలి + తనము) ముష్కరత్వము, మూర్ఖత.

కం. చక్కనివనితా పురుషుల, కెక్కడివాపులు
మనోజుఁ డెక్కడ నున్నాఁ, డక్కడఁ దగపులు
వడచునె, మొక్కలితనమేల మేలములు వల
దింకన్ శుక 2. 531, 3. 26.

మొక్కలీఁడు. విశ (√మొక్కలము.) 1. ముష్కరుఁడు, మొఱకువాఁడు.

సీ. మంత్రి విద్వేషంబు మాన్యపరాభవంబును
బ్రజాపీడనంబులును గలిగి, మొక్కలీఁ డగు
టయు మ్రుచ్చిలి మంత్రులాతనిఁ జూచి...
భార. అశ్వ. 1. 18.

ద్వి ముక్కుమో మెఱుఁగక మోమోటపడక,
మొక్కలీఁ డనుచందమున విడనాడఁ,
కాడియే నీకు.
అ. మ. శ 2. 92 పొ. 15 పం.

2 శూరుఁడు, ధీరుఁడు

సీ. చేఁదు భోజనముచేసిన మొక్కలీఁడు దక్షా
ధ్వరధ్వంసదీక్షాధికారి ...
వరాహ 6. 89.

కం. రక్కసులలోన మాటికి, నొక్కనిగా నేర్పరించి
యుంచెను గాఁబో, లుక్కుపొడి శాలుచున్నది,
కక్కసపున్ మొక్కలీంద్రఁ గమఁగొను పట్లన్.
మల్లువు 2. 7.

మొక్కలుఁడు. విశ. (√మొక్కలి) (సం. ముష్కర, ప్రా మొక్ఖలో). శూరుఁడు

ఉ ఎక్కడివారో గరుడుఁ డెక్కుడుగాఁ
గలవారు వీరపో, యెక్కుడువారు లోకుల
కనేకవిధాకరభీకరాకృతుల్, ముక్కుట మూవు
రిక్కడకు మొక్కలులై యరుదెంచి రంచుఁ
బేరుక్కున యాదవత్రయ రణోద్భటులై
చటులైకవిక్రముల్.
ఉ. హరి. 6. 37.

మ. అలుకం జేర్చి ప్రలంబమర్దనుఁడు దా వవ్విరు

కంఠంబునన్, హల మత్యుగ్రతతోఁ దగిల్చి ముసలం బంకించి యందంద మొక్కలుఁడై వ్రేయఁగ నంగముల్ వదలి రక్తం బుచ్చి మూర్ఛిల్లి బెట్టిలపైఁ బచ్చిన యట్లు వ్రాలె మగధుం డివేళ నజ్ఞానసా.
పద్మ. 9. 354.

మొక్కలు(ల్వో)వోవు = మొక్కపోవు.

అ క్రి. (మొక్కలు + పోవు)
మొనలు మడఁగిన దగు, కుంఠిత మగు.

సీ. వలరాచ తూపులవలను మొక్కలువోవ వాలుగ్రేఁ గన్నులవాఁడిమియును ...
హరి. ఉ. 7. 47.

శా. మొక్కల్వోయిన తెక్కు మొక్కగమితో మూర్ఛాలసత్వంబుతో, జిక్కుల్వడ్డ లతాప్రసూనావళులతో శీర్ణోపలశ్రేణితో, నకోమలాహాల ముర్వి వ్రాలియును... వసు 2. 165.

ఉ. అక్కట దోఁప నీ వతనియాదల కేలున నంటి యాజడల్, చిక్కులు వాయ దువ్వి కయిసేసెదవే యటు సేయఁ బోయినన్, మొక్కలు వోలె నీ చిలుక ముక్కులవంటి నఖాంకురంబులు ... రామా. 6. 153.

మొక్కళి. వి. కెంపునందలి అధికకాంతి.

సీ. పద్మరాగాభిధఁ బరఁగు కెంపున... తత్కాంతి విడి యనఁ దనరుచుండు, నాకాంతి మెండైన నలరు మొక్కళి యన... ఆం. భా. 2. 277.

2. మొక్కడి. గజవిశేషము, చిన్నదంతములు గల ఏనుఁగు.

ద్వి. భీమంపురవములఁ బేర్చు రౌద్రంబు, మోములఁ గలిగిన మొక్కళీల్ కోటి...
రం. రా. యు. (చి. ని.)

గీ. గజవిశేషంబు ముందు వెక్కలను జూడ, నట్టి వాఁడును గెంపులయందుఁ జాట, మునఁ దళుక్కుమణిగి దగు మొక్కళియన.
ఆం. భా. 3. 64.

విశే. మొక్కలి. పొగరుబోతు, ముందు వెనుకలు చూడనివాఁడు. ఆం భా. 3. 64

మొక్కన. వి. ఒకజాతి చెట్టు, వృక్షవిశేషము.

సీ. రేఁగు తక్కిలి ములువేఁగి భూచక్రముమొక్కన కొక్కెన మొల్ల మ్రాను. హంస. 4. 11.

మొక్కు = మ్రొక్కు అ క్రి. నమస్కరించు, దండముపెట్టు (శ. ర.).
వి. 1. నమస్కారము శ. ర.).

2. మొక్కుబడి.

(వ్యవ.) అతఁడు మొన్ననే తిరుపతికి వెళ్లి మొక్కు చెల్లించుకొని వచ్చినాఁడు.

జః మొక్కుబడి.

మొక్కుబడి = మ్రొక్కుబడి. వి. (√మొక్కు) దేవతాప్రార్థన.
(వ్యవ.) సంక్రాంతి మొదలగు పుణ్యదినములలో మొక్కుబళ్లు చెల్లించుట వాడుక.

మొగ¹. వి. (సం. ముఖమ్, ప్రా. మొహమ్.)
1. అప్రాణి ముఖము

కం. పొగరు మొగకడలి యక్కలిఁ, దగిలి నిలువఁబడిన గనపతరియుం బోలెన్ ...
కాశీ. 1. 133.

2. ద్వారము.

ద్వి. త్రిగుణాత్మకమైన దేదీప్యమైన, ముగురు వేలుపులకు మొగ యోకసంబు.
రం. రా. ఉ. 9 పా. 29 పం.

కం. తమవారిం బిలిచిన వైళమ చని వారందఱున్ బోలనుమే పరికల్గు మొగం బాపిన పెనుఝాయి మొగిం బడఁ దన్ని లోని కేఁగి కడంకన్. అచ్చ. రా. యు. 445.

3. మొదలు. ప్రారంభము.

చం. ... లెక్కకున్, మిగిలిన సేన నొక్కఁ డహమించి వధించుట యెట్లు వారిలో, మొగఁ దగువాని కింత మసిమోవక త్రుంగుట యెట్లు సైన్యముల్ .... జై. భా. 2. 43

మొగజోదు — యోధాగ్రేసరుఁడు.

సీ. హాలపాణి ప్రథముఁ డాహవశాలి సాత్యకి
నేను రెండవవాఁడ నిట్టివాఁడ, మొగజోదు
కృతవర్మ మూఁడవవాఁడు నాలవవాఁడు
నిశరుఁడు   ఉ. హరి 4. 200

జ. మొగకటు, మొగకొను, మొగకొలుపు, మొగచాటము, మొగచాళి, మొగడల, మొగపాశము, మొగపు, మొగపులతీఁగె, మొగమాడువు, మొగరము, మొగరాడు, మొగలివాకిలి, మొగవాడ, మొగవాటము.

మొగ² = మొగ్గ వి. ముకుళము

రగడ. మొగలివిరుల్ పూమొగ లివె నెచ్చెలి.
యయా. 4. 25.

మొగకట్టు అ. క్రి. (√మొగ.) 1 అభిముఖమగు.

కం. అదలిచి ద్రోణుఁడు భీష్ముఁడు, మదమున నిలు
నిలు మనంగ మఱియును మొగక, ట్టద సేన
భీమసేనుఁడు, గదిసి పిఱుఁద నంటవార్వఁ
గౌరవనాథా.   భార భీష్మ. 2.113.

2. క్రందుకొను, అతిశయించు.

ఉ. కంకణనిక్వణంబు మొగకట్టఁగఁ గౌనసియాడ
రత్నతా, టంకవిభూషణంబులు వడంకఁ
గుచంబులు రాయిడింపఁగాన్...
నైష. 6 102

("మ్రోఁగు" అని శ ర.)

మొగకొను. అ. క్రి. (మొగ¹ + కొను) అభిముఖమగు.

కం. పెనుగాలిని వెసఁ గూలిన, వనముక్రియం
బడిన పాండవబలముఁ గంటే, విను మింక
నెన్నడును మొగ, కొన రీయోడిచనువారు
గురుకోత్తలకున్.   భార. ద్రో. 1. 301.

న. క్రి. పొందు.

కం వినుఁ డీసుఖమును దుఃఖము, ననిత్యములు
గావ వానియాగమకాలం, బున ముదమును
శోకము మొగ, కొనమియ చు మ్ములవు
శాంతి గోరుజనులకున్. భార. శాం. 1. 189.

(మొగకొననీయమి (శ్రా. పా.).

మొగకొ(లుపు)ల్పు స క్రి (√మొగకొను) అభిముఖము చేయు, ప్రోత్సహించు.

చం. భీతికిం, దెరు నగునట్ల చెప్పి కడుదీనత
తోఁపఁగ నాడి సంధి క్కురుపతిఁ దమ్ము
ప్రోవు మొగకొల్పఁగఁ జాలన నాకు
భీష్ముఁడు, న్గురుఁడును దోడు చెప్పిరి.
భార. అశ్వ 3 31.

ఉ. అమ్మెయి నూరకుండ ననుయాయిజనమ్ములు
పెక్కు లాడి చి, త్తమ్ము కలంకదేర్చి యుచిత
క్రియకున్ మొగకొల్పి బంధుసం, ఘమ్ముల
నిందుఁ దెత్తెమొ..   భార. మౌ. 167

మొగచాటు విశే. (మొగము + చాటు) మొగము మొత్తునది. వెగటైనది.

కం పదునాల్గుమహాయుగముల, ముదు కగు
భీమేశ్వరునకు మొగచాటై యుం, డదు సాని
పెండ్లి యెప్పుడు...   భీమ. 2. 112,

మొగచాళము, వి. (√మొగ¹) స్వరవిశేషమును దెలుపు వీణతీఁగెలలో నొకటి.

ద్వి. తవరుచు మొగచాళమును నవరాణ, మును
మఱి నవరాణమును దీపు బెఱయ...
లీల సారణయుఁ దలిర్చు. బస. పు 3.
325 పం

మొగచాళి వి. (మొగ¹.) మల్లబంధవిశేషము.

వ.. పిడుగులు బిడుగులు గదిసిన చందంబున
మొగచాళిఁ బూని వారలపై ధాణుధారలుం
జూప నప్పట్టునఁ జుట్టి...   ప్రబంధ. 788.

మొగడ = మొగ్గ¹ వి. (√మొగడు) సం. ముకుళమ్. 1. కోరకము.

సీ. మొగడతమ్ముల నేల మూసితే సతి మూయఁ
దగదె మానసభూనిధానము లవి...
వసు. 1. 109.

కం ఈగడితలోఁ గెందామర, మొగడలుగనుపట్టెఁ
జాల మూఁకై చూడం. దగి మున్నిటం దేలుచు

జగడపువా వ్యాపృతగ్రీష్మిల పోసెన్.

యయా. 1 30

ద్వి హరిశ్చ ఉ 66 పం.
అం. భా. 2. 40.

2 తలుపులు ముంజూరు మొదలగువానిపై నిర్మించునుబ్బు, బొగడ.

సీ. తగఁ బద్మరాగంపుమొగడలఁ జెలువొందు
వైదూర్యవలభులు వన్నెఁ జూప

భాగ 3. 308.

మొగడులు చెప్పింద శ. ర. పా.
మొగడులు = ఇంటివడికొప్పులుఁ (శ. ర.).

ద్వి పగడంపు వాచూరుఁ బద్మరాగములు, మొగ
డలు వైదూర్యముల మందిరములు ...

ద్వి హరిశ్చ పూ. 176 పం.

3 బట్ట అంచున మొగ్గవలె నిర్మించిన చిత్ర విశేషము

సీ. అపరదిక్పతి కట్టినట్టి సాగరమను పుట్టంబు తుది
వ్రాఁత మొగడ యనఁగ ...

ప్రభా. 1. 54

మొగడు = మొగుడు. అ. క్రి. ముకుళించు. (చూ. మొగడుదామర).

ఉ. మొగడ, మొగడుదామర.

మొగడుదామర = మొగుడుదామర. వి. (√మొగడు.) నమస్కారి (వ్య. వి.).

సీ. ... ముణుఁగుదామర నా మొగడుదామర
నమస్కారి చెలగు ...

అం భా. 2. 68

మొగత(ద)ప్పు. అ. క్రి. (మొగము + తప్పు]) మొగము మఱియొక వైపునకుఁ బెట్టు, అభిముఖుఁడు కాకుండు, వెనుదీయు, వెఱుదివియు.

చం. నడిఁకెదువాఁడు గాఁడు గురునందనుఁ డక్కట
తండ్రి చావున,ప్పుడు మొగతప్పి యొండుగకఁ
బోరుచు నుండెనో ...

భార. ద్రో. 1. 92.

సీ మొగదప్పితిమి [illegible]ణమున మన మకట మువ్వు
రము నారాజు నొక్కరునిఁ గాంచు తనయులు
సమవారుఁ దా ను శక్రంద్రు గూడి చట్టును
ముట్టి గల్లపఱచి రి .

భార శా 1. 27.

సీ . పొదివి యున్నాను గాగ మొగగప్పు
నడంచ మోఁలు నులుపుదు ననువాఁడు
సై గొల్ల అచట నచట .

హరి పూ. 8 133

శా. దట్టించుం గొలిచి నవ్వి రద ముద్దం
డాగ్రతుండంబునన్, బట్టుం గ్రిందికి నెత్తు నెత్తి
మొగదప్పం ద్రిప్పు దర్పంబునన్, గిట్టున్ ...

భా. రా అర 2. 129,
వా. పంచ. 3. 162.

మొగతిరుగు అ. క్రి (మొగము + తిరుగు) మొగదప్పు, పెడమొగముపెట్టు, వెనుదీయు.

గీ. కటకటా సృష్టిఁ జీకట్లు గవిసె నింది
రాధవుఁడు సైతమును గానరాకపోయె
ననుచు బ్రహ్మాండభాండ మధ్యమున బ్రమసి
తిరుగ నారదముని మొగతిరిగె నపుడు.

వరాహ. 9. 113.

సీ. .. గుహునిమీదఁ గొలిపినఁ బైఁబెట్ట కది
మొగతిరుగుడు నమరనాథుఁ, డంకుశముచే.
మడమ కు. సం. 19. 499

కం. అలిగి దశార్ణాధీశుఁడు, గొలిపెను భగదత్తు
మీఁదఁ గ్రూరగజము నుజ్వలము లగునతని
తోమర, క్షములఁ దాఁకున నది చలించి మొగ
తిరిగె వెసన్ ...

భార. భీష్మ. 3. 151.

మొగదల. వి. (మొగ^1 + తల) 1. ముందటి భాగము

వ. ఇట్లు రౌద్రంబుగాఁ బఱతెంచు నతని మొగదల
నిలువ వెఱచి గోపాలురు కనుకనిం బఱచి
కృష్ణువెనుక కొదిగిన ...

పద్మ. 9. 188.

2 ఎదురు (శ. ర.).

మొగపడు స. క్రి. (√ మొగము) చూచు (అంగదుని వచనము)

కం. ఏ నిటు సీల్గుట విన్నన్, మానసమున దుఃఖ మొంది మరణంబొందున్, గాన మును దార మొగపడి, మానుగఁ గుశలంబు లడిగి మఱి నేర్పుమరన్.

భా. రా. కిష్కిం. 679

ద్వి. వచ్చి సుతాఘుఁ డన్వాఁడు లంకేంద్రు, నచ్చుగా మొగపడి యతనితో నసియె ..

రం. రా. ఉ. 57 పు 4 పం.

వ. కంసుండు మీనిమిత్తంబున మీ తండ్రిదెసం బరుసనై యున్నవాఁడు తన్ను మొగపడక ముందర నతనిం గనిన నెంతయుం గలుషించు .. హరి పూ 8 204.

అ. క్రి కనఁబడు, అగపడు.

చం మొగపడెనేని యిద్యోడ సముద్ధతి గైకొని కాతు నాతనిన్ ... దశకు. 4. 113.

మొగపాళము = మొగవాళము. వి (√ మొగ) నిస్సరణము (శ. ర.).

మొగపీటిక వి. (మొగము + పీటిక) కూర్మము, తాఁబేలు,

గీ. మొగపీటికఁ గాంతప్రపదముల్ దగులఁ దోపు . హ న 4. 43.

మొగపు వి (మొగ¹ + పూస.) 1. హారము మున్నగు భూషణములందు చీల యుంచుకొనుట కేర్పఱిచిన వస్తువయైన పూదె, కొలికి పూస

సీ. ధాత్రీమహాదేవి తాల్చిన మున్నీటి మొలనూలి రత్నంపు మొగ పవంగ ... ప్రభా. 1. 54.

సీ. .... ముంజేకడెంబుల మొగపు లరసి ..

దశా. 2. 183.

2. ఒడ్డాణము మున్నగువానియందు కూర్చెడు బిళ్ల.

ద్వి. పోలింపఁ దగుమొగపులతోడ దెసలు, డాలించు మణుల యొడ్డాణంబుఁ బెట్టి

ద్వి. పరమ. 4. 274 పు. 11 పం.

ద్వి మొగపుల మొలనూలు ముత్యాలకుచ్చు ..

ద్వి పరమ 2. 94 పు 3 పం.

3. హారాదుల ముఖభాగము.

మ తనరూపంబు క్రమక్రమంబున దళద్బ్రహ్మాండభాండంబు నిం, డినచో భాస్కరుఁ డౌదలకు న్మొగపు మాణిక్యంబు గా సప్తవా, రినిధానీ పరివేష్టితాఖిలధరిత్రీమానము క్రమ్మఱఁ బెట్టిన పాదంబున దైత్యభేది బలి మెట్టెన్ వామనాకారుఁడై . వరాహ. 8 25.

4 మొగపుతీఁగె, ఆభరణ విశేషము

కం అందముగ మీఁద దినమణిఁ, బొందించి విభాత మలనభోరమ కిడఁగాఁ, గుందనపు మొగపుఁ గూరుచు, చందంబున నంతపూర్వ సంధ్య జనించెన్ ... కవిక. 4 195.

మొగపు(ల)తీఁగె (గియ. వె.) వి (√ మొగపు) స్త్రీల కంఠాభరణ విశేషము

సీ. ముత్యాల పేరులు మొగపు దీఁగెయు బవన్న సరములు గీలించె జాణ యోర్తు ...

యయా. 4. 89.

కం. పడతుక యొక్కతె యపు డా, యొడయనిఁ బొడ గనఁగ వచ్చె నొడ్డాణము వే, మెడ నిడి మొగపుల తీఁగియ, నడుమున నిడి యలఁతి వలపు నాటుకొనంగన్.

రసిక. 1.89.

ద్వి. కటుకుగాఁ బౌఁజుల కమ్మలు దాల్చి, తెలివిగా మొగపులతీవ లంకించి.

ద్వి. పరమ. 2. 55 పు. 4 పం.

మొగపెట్టు. స. క్రి. (మొగము + పెట్టు) ఎదిరించు.

చం అలవడ వానితోడిపగ నబ్జుఁడుఁ గందఁగ నీయలంతి వీఁకుతె మొగపెట్టె నాసురవిరోధికి నోడినవార వోరులన్ ...

కు. సం. 4. 371. 12. 953.

మొగబీఱ వి (మొగము + బీర) ములుగోలిమిడి, ఒకవిధమగు పూలచెట్టు.

సీ. ముయ్యాకుబొన్నయు మొగబీఱ తుత్తిరి
బంకతుత్తిరి హంసపాదిగంటె, కామజీలుగు ...
హంస 4 1

సీ. సందిఁ గట్టిన చంద్రశేఖరుఁడు వెలయఁ

(గీ.) బెట్టె మూఁకుడులో మొగబీఱపత్రి, మట్టి
ధూపార్తి దీపముఁ బెట్టు చమురుఁ, బొందు
పఱుచుక మునిమాపు పూజ సేయ.
హంస 1 182.

మొగమగు. అ. క్రి. (మొగము + అగు.) మొగము పెట్టు, మొగము త్రిప్పు, అభిముఖమగు.

సీ ఘనతర ద్రోహిఁ గొల్వవకు రానీయక
మొదలు వంచకునకు మొగముగాక...
నీతి. 49.

గీ. ... క్రమ్మఱ వచ్చి తలుపు, మూసి గడె
వెట్టి యిఁక ముని ముచ్చుకాన, యిటు
మొగంబైన నాకొద్ది యెఱిఁగె దముచు,
నింటికిని వచ్చె నవ్విటకంటకియును.
విప్ర. 4. 31.

మొగమాట. వి. (మొగము + ఆట) బాలక్రీడా విశేషము.

సీ. తూరవ తుంకము ల్బూనిగానిగ చిడుగుడు
మొగమాట చిల్లకట్టె ...
హంస 3 146.

మొగమాడువు. వి. (మొగ^{1} + మాడువు) ద్వార మందలి మేడ, గోపురము

మధ్యాక్కర ... దమతాత మల్లపరాజు వేరె
ఱుదానుం గట్టించెం, గ్రమంబున దానిక
కలశ బి డ్డట్లుగా మొగమాడు, వమరంగ
శ్రీయుద్ధ మల్లుడెత్తించె నమితతేజుండు.
శా. ప. మ. 2. 5.

మొగమానికము. వి. (మొగము + మానికము) రత్నములలో ప్రధానమయినది, వజ్రము.

ద్వి. మూల తెన్మిది రైన మొగమానికముల,
డాలించు విమల తాటంకముల్ పూని
ద్వి, పరమ 5 429 పొ.

మొగమిచ్చెమాట. వి. (మొగము + ఇచ్చు + మాట) ముఖము నెదుట సంతోషము కలిగెడునట్లు పలికెడి పలుకు ఇచ్చకము.

ఉ ఈనయగారవుం బ్రియము లీపన లీమొగ
మిచ్చుమాట లే,లా. . పారి 1. 125.

మొగమిచ్చు. అ. క్రి. (మొగము + ఇచ్చు) సుముఖత నొందు, ప్రసన్నత నొందు.

చం. చలిఁబడి యున్న పేరలుక కయ్యవయి న్మొగ-
మీనికాంత లా, తొలుకరివేళ కామజయ
దుందుభిఘోషము వోనిగర్జకుం, గళవళ మంది
బిట్టు తముఁ గౌఁగిటఁ జేర్చఁగఁ బ్రాణ
వల్లభుల్ఁ, దెలియఁగ నేర రాత్మలఁ దదీయ-
విశుద్ధవిదగ్ధభావముల్.
కవిక. 6. 18.

మొగము వి (సం. ముఖమ్, ప్రా ముహం, క. మొగ, ముగమ్) 1 వదనము

సీ. అలచెందొవలవిందుచెలు వొందు వెసఁజిందు
మొగమున నొక వింతజిగి దొలంకె.
పారి. 1. 56.

గీ. . మొగంబున రౌద్రంబు మునుకొనంగ,
విజయపాలుని చిత్తంబు విహ్వాలింప.
విక్ర. 3. 80.

గీ. మగువ మొగమున కెన గాక మిగులఁ బొగిలి,
తొగలి చెలికాఁడు పదియాఱు తునియ
లయ్యె ..
నీలా. 2. 21., ఆం.భా 2. 142.

2. నోరు.

ఉ. నారదుఁ డప్పు డానృపతి నల్వ మొగంబున
దీని కారణం, బారసి విందు మన్న.
కకు. 2. 90.

3. ఎదురు, సమ్ముఖము.

చం...భీష్ముఁ డా, దిగఁ గురుసేవలోనగణుతింపఁగఁ
చేర్చిన యోధకోటి నా, మొగమునఁ బడ్డ
నెట్లడరి ముట్టెదనో యటుసూచుచుండుమీ ...
భార. భీష్మ. 2 17.

-చం. ...బలవంతుఁ డొకం డిటు చేసె నంచు నీ,
మొగమునఁ దెల్పి నీ హృదయమున్ నొగి
లించుట కార్తిఁ జెందెదన్ .
ఉ రా. 4 270,
భార. ఉద్యో. 4. 270.

4. అగ్రభాగము

-ఆ. అగ్గురుఁ డొండొక, యరద మెక్కి యల్ల
వరిగె సేన, మొగమునకు రయంబు మిగుల...
భార. ద్రో. 4. 155.
భార. భీష్మ 1 116.

5 ద్వారము

ఉ. ... నిత్యుల, శ్రీలతికాలవాల మగుజీవస
మంతయు నీమొగంబ కాఁ, బాలన సేయు
మిప్పురము భామిను లెల్లను నిన్నుఁ గొల్వఁ
గన్... భార. విరా. 2 253.

ఆ. మాకు నింపు గాపు మాను మీసుద్దులు,
కలహముల మొగంబ కలియుగంబ.
నైష. 7.107.

టి. దీనితృతీయావిభక్తిరూప మైన 'మొగమున' అనునది కొన్ని భావార్థకధాతుజ విశేషణముల కనుప్రయుక్త మై తోడనే వెంటనే యనునర్థ మిచ్చును

కం. పోయినమొగమున వచ్చుటఁ, జేయుతెఱంగెల్ల
నీకుఁ జెప్పితి... భార. ఉద్యో. 1 369.

విశే. ప్రధానుఁడు, ముఖ్యుఁడు.

కం. సేనమొగ మీతఁ డైనం, బూని మహీశ్వ
రులు నీకుఁ బొడిచెదరే...
భార. ఉద్యో. 4. 244.

ఉ. ఆహరివీరవాహముల కన్నిటికి న్మొగ మై
మరుత్సుతుం డాహవదోహలుం డమరె...
భార. అర. 7.42.

మొగమొగములు చూచు = ఒకరిమొగ మొకరు చూచు.

గీ. అర్హదనుశాసనమున కనర్హ మైన, కల్లు
ద్రాగుట కాదని క్షపణకుండు, జోగియెంగిలి
రోఁతని సౌగతుండు, మొగమొగంబులు చూడ
సిద్ధగురువరుఁడు. ప్రబోధ. 3.53

ఉ. ...ఇంతెచాలుఁ బో, గ్రక్కున నక్కట న్మొగ
మొగంబులు చూచుకొనంగఁ గల్గెఁగా..
శుక. 2.83

ఒక్క మొగమగు = ఒక్కపనికై పూనుకొను, ఏక కార్యాసక్తు లగు.

సీ సచరాచరం బైనజగము లెల్ల (గీ) నొక్క
మొగమై కడంగినఁ జిక్కువఱచు, దివ్యబాణ
జాలంబుల దీటుకొలిపి...
భార ఉద్యో. 4. 229.

చం. ...సేనలు దండనాథులో, సురవడిఁ బేర్చి
యార్చుచును నొక్కమొగంబయి దైత్యు
లమ్మహీ, వరు నలయించి పట్టుకొనువారయి.
భా. రా. అర. 1. 208,

ఉ. అంధకకాలకేయ మహిషాదులు దైత్యులు
బాహుళైలద, త్వాంధులు గూడి యొక్క
మొగమై వడి దొమ్మి యొనర్చి వైద్యుని,
ఁబంధము సేసి కైకొనిరి .. మణికమ్రసుధార
సహేమకుంభముల్. హర 6 95.

మొగమింత చేసికొను = 1. సంతోషముచే ముఖము వికసింపఁజేసికొను

గీ. చెలఁగి తొగకొమ్మ మొగమింతచేసికొనఁగ...
కువల, 1. 25.

2. లజ్జాదులచే ముఖము ముడుచుకొను.

(వ్యవ,) నే నామాట తలపెట్టఁగనే వాఁడు మొగ
మింత చేసికొనియెను.

ఏ మొగమున = సంకోచింపక, సిగ్గుపడక.

సీ. అదె వచ్చె నిదె వచ్చె నని నా కెదురుచూచు
నీకు నీకుంతు వే వేమొగమున...
కాశీ. 5. 323.

ఇశ్లే. ఏ మొగముతో

కం కాంతుం డెఱిఁగిన నాతని, పొంతకు
నేమొగముతోడఁ బోయెదు చెపుమా..

శుక. 2. 93.

జ. మొగచాటు, మొగతప్పు, మొగతిరుగు, మొగపడు, మొగపిఱికి, మొగపెట్టు. మొగబీఱ, మొగమగు, మొగమాట, మొగమానికము, మొగమిచ్చుమాట, మొగమిచ్చు, మొగముట్టు, మొగమువాఁచు, మొగముసెదరు, మొగమూర్పు, మొగమోట, మొగమోటకాఁడు, మొగమోడు, మొగఱా, మొగవడము, మొగవిచ్చు, మొగవీణె, మొగసరి, మొగసిరి

మొగముట్టు వి మొగము + ముట్టు) అశ్వముఖాలంకారము.

సీ. మురు వైనచక్కని మొగముట్టు సవరించి
నవరత్నమయఖలీనం బొనర్చి ...

సారంగ. 1 81.

సీ. మగఱాల మొగముట్టునిగనిగ ల్వెలయార్చు
వలురుమంజి ముత్తెంపు సరిపెణీలు.

చంద్రా. 2 69.

సీ మొగము ట్టవఁగ నశ్వముఖవిభూష దనరు..

అం భా 2 199.

మనుచ. 4. 28.

మొగమువాఁచు. అ. క్రి. (మొగము + వాఁచు) మిక్కిలి యపేక్షచే బాధపడు.

కం. మన మలరించుచు నెమ్మెయిఁ, జనువాఁ
డావలను నూపె జనవర నాకం,బున కిది
పొరుదల యేజగ,మున వాఁడును మొగము
వాఁచుఁ బో యుండుండున్. కకు. 2. 72

(వ్యవ.) ఈ కఱవు కాలములో ప్రజలు కూటికి గుడ్డకుకూడ మొగము వాచినారు.

మొగముసెదరు. అ క్రి. (మొగము + చెదరు) వైమనస్యము కలుగు, మనసులో నొప్పి కలుగు.

కం. తగ వెఱిఁగి మానఘనుఁ డై, నెగడి యవవ
లిప్త మార్గనిష్ఠుఁ డగుబుధున్, మొగము
నెదరఁగఁ బలుకుట, జగతీసుర వధము
తోడ సరి యని రార్యుల్.

హరి పూ 8. 89.

మొగమూర్పు. వి. (మొగము + ఊర్పు) ముఖవాయువు.

గీ. ... నన లిచ్చె గత జరత్తు, మంపు వావిలి
మొగమూర్పు నింప నోర్తు ...

ఆ. ము 5. 134.

మొగమోట (ము) = మొకమోటము

వి. (√ మొగమోడు) 1. దాక్షిణ్యము, పరచిత్తానుకూల వర్తనము

కం కొనవయ్య గోవు మాచే, నన విని మొగ
మోట మనము నార్ద్రితఁ జెనువన్ ...

భార. అను. 2. 279.

కం. అని చెప్పిన, మొగమోటన మనుపు
చుఁ డి మూసితి నబలా ..

హరి. పూ. 5. 222.

కం. అనవుడు హలధరుఁ డచ్చటి, జనపాలక
సుతులఁ జూచి సత్యము వలుకుం, డని
యడిగిన వారలు రు,క్మినిహితులై పలుక
రైరి మొగమోటమునన్.

భాగ. 10. ఉ. 298

కం. మగఁ డింటికిఁ జనుదెంచిన, మొగమోటము
వట్టి మోహమును జిత్తములో, నిగురొత్త
మొఱుఁగుఁ జూపులఁ, జిగురాకుంబోఁడి
పూజసేసె న్నగుచున్.

విక్ర. 8. 30, వి. పు. 1. 144.

2 సంకోచము, ముఖభీతి.

చ. . నా,కు నెఱుఁగఁ జెప్పి పొమ్మనుటకుం
దగనే మొగమోట లేక మ,న్నవయొడనైన
రాజులమనంబులు ద్రిప్పఁగ ఖల్మి గల్గునే...

నిర్వ. 9. 27.

ద్వి. ముద మంది మదిలోన మొగమోట లేక,
మదిచలింపక సభామధ్యంబునందు ..
రం రా. అయో. 111 పా. 18 పం.

మ. మొగమోటంబున నీవు వారియెదురన్
ముఖ్యంబు యుద్ధంబ కాఁ, దెగనాడన్
వెఱతేవి .. ఉ. హరి. 4. 169

సీ. . ముఖభీతి దగు మొగమో టనంగ ..
ఆం భా 1 133
దశకు. 3 9

మొగమోటకాఁడు వి. (మొగమోట + కాఁడు) దాక్షిణ్యము గలవాఁడు

సీ తనలోఁతుపాఁతుసైతము గానరాఁ గూర్మిఁ
గలసిన మొగమోటకాని వదలి .
వరాహ 1 32,

(ఇట ఆదికూర్మమని వ్యంగ్యార్థము)

మొగమోడు అ. క్రి (మొగము + ఓడు)
1. దాక్షిణ్యపడు.

(ఇది యుభయయతులలోనిది)

తే. అన్నినయట్ల యుమ్మునిసురాధిపులం జెడ
నాడుచున్ననీ. యున్నతికంచె నాకు మొగ
మోడి సహించిరి గాక .
కు సం. 2. 163.

కం, మాడకు మిక్కిలి యడుగము, చేడియ
మత్స్వామి ముమ్ము చేసినమేరల్, జాడఁగ
నడపఁగఁ దగు మొగ, మోడంగా రాదు
మాకు మొగి నెవ్వరికిన్ ...
హరిశ్చ 5. 94

మొగమోడక చెప్పితిఁ గౌరవేశ్వరా ...
భార. ద్రో. 1 305

కం నీ మంచితనపు నటనల, నే మొగమోడుచు
నెఱుంగ కిట్లుండితిఁ గా, కేమిటికి నాకు
నీదువృ. థామాధురి .... ప్రభా. 1. 86.

2. సంకోచించు.

చం. ... కూడుద మీఁతఁడు నొవ్వకుండగా,
మనమును నీతనిన్ బలసమగ్రుల మై యటు
గాక యోడి రం,చునికి ప్రమాద మేను.

కం. తగవరి యగుజా నొంచినఁ, దగుదండము
రాజు వాని దఁడింపఁ దగున్, మొగమోడి
విడిచె నేనియు, నగుబాటగుఁ బాప మొందు
నరనాథునకున్. విజ్ఞా 2. 122.

చం ... సత్యము ధర్మ మెఱింగి యుండియున్,
దెగ మొగమోడి యున్న జననిందితు లొందుదు
రెం దధోగతుల్ ... ఉ రా. 7. 237.

మొగరంటము వి, తుమ్మెద (చి. ని., శ. ర)
(వేశ్యాంగనావర్ణనము.)

సీ. పక్కు లెత్తిన గోటివసలు సిబ్బెపుఁ బోడల్
భ్రమరకఁబులు మొగరంటములను ...
చంద్రా. 1 32,

మొగరము^{1} = మొగ్గరము. వి. వ్యూహము
(చి, ని, శ ర.).
జ : మొగరించు.

మొగరము^{2} = మొకరము వి. (మొగ^{1} +
రాడు ?) మొగరాడు.

సీ ... మొగరాడు మొగరంబు నాఁగను దగు
నికేత, నాగ్రిమ స్తంభాఖ్య ...
ఆం. భా. 2. 220

మొగరాడు వి (మొగ^{1} + రాడు) గృహాగ్ర
స్తంభము, మొగరము.

సీ. .. మొగరాడు మొగరంబు నాఁగను దగు
నికేత, నాగ్రిమ స్తంభాఖ్య ....
ఆం. భా. 2. 220.

మొగరించు. స. క్రి. (√ మొగఁము^{1}) ఎదిరించు. (ఆక్రమించు. శ. ర.)

కం. అగనో కావో నరములు, డిగవిడువఁగ రాదు
హంస డింభకుల నమ్మన్, మొగరించిన వారు
నయినను, జగ మెఱుఁగఁగఁ దోలి తమ్ముఁ
జంపెద ననుమీ. ఉ. హరి. 4. 167.

మొగజా. వి. (మొగము + జాయి) వజ్రమణి,
ప్రభానమణి.

మ. మొగలిం గేదఁగిరేకు వంకకుహాళి న్మత్తత్వంబు చ్రటాళిలో, మొగజాత కృనఁటిన్ మిటార కపురంపుంబలుకృ గారాకు దీవగమిన్నెజిగు రుక్మవిల్లునటు లీవై దేహు యాగక్రియా, జగతిం బాల యొకర్తు సీత యను సంజ్ఞ గల్గి వర్ధిల్లఁగన్. చం. రా. 3. 71.

మొగలి. వి. కేతకి, గేదఁగి(వృ వి.)(బ. మొగలులు, మొగళులు, మొగళ్ళు. దీని భేదములు తెల్లపూ మొగలి, పచ్చపూ మొగలి.)

ఁగడ ... మొగలివిరుల్ పూమొగ లివె నెచ్చెలి.
మయూ. 4. 25.

ద్వి. మోదుగు కలజువ్వి మొగలి సంపెంగ, గేదఁగియును నాఁకెడము వారిజము.
ద్వి. క. సా. 2. 658 పం.

సీ .. మొగలిపువ్వున ముండ్లు మొలచినట్లు.
వైజ. 3. 125.

చం... నవగంధలుబ్ధ భుజగీపరివేష్టన నా మొగళ్లపిం, డునఁ దెలిగెం బసిండి తగడుం దెగడుం బుపురేకు మొత్తముల్ ... ఆము. 4. 95.

ఆం. భా. 2. 79.

జ. మొగలిత్రాఁచు, మొగలినార, మొగలిపనస, మొగలిఱేఁకు, మొగవేలు,

మొగలింగ, వి ఉలిమిరి, వరుణము (వృ వి.).

సీ. ముక్కుడాఁడిమి బీర మొగలింగ కోఁదాడు నేఁదాడు ఖర్జూర మీఁత వేల, తాడి ...
హంస. 4. 11.

సీ వరుణనామము బలిమిరి యన మొగలింగ నాఁగ నిసుకక్రమాను నాఁగ దనరు ....
ఆం. భా. 2. 48.

మొగలిత్రాఁచు. వి. (మొగలి + త్రాఁచు) మొగలి చెట్లలో నుండు తెల్లని చిన్న విషసర్పము (వా.).

మొగలినార. వి (మొగలి+నార) మొగలియాడలనుండి తీయునార. (వ్యవ.) మొగలినారతో నులక పేని మంచము నేయుదురు.

మొగలిపనస. వి. (మొగలి+పనస) అనాస, ఒకానొక పండ్లచెట్టు (శ. ర.).

మొగలిఱేకు. వి. (√మొగలి) 1. మొగలిఱేకు వలె నుండు స్త్రీల శిరోభూషావిశేషము. (శ. ర, వా.).

2. కంఠ మందలి నఖక్షత విశేషము.

సీ నరవి నఖక్షతస్థానముల్ వివరింతు ... మెడ నున్నయవియె మొగలిఱేకు లనఁ దగు ...
వేంక. మాన. 1. 75.

మొగలివాకిలి. వి. జా. (మొగ¹ + వాకిలి, వ్యత్తిని వర్ణాధిక్యము.). 1. ముఖద్వారము, తలవాకిలి

సీ, దక్షవాటికయందుఁ దరుణేందుమౌళికి మొగలివాకిట ధామమును రచించె. భీమ. 1. 74.

1. హాజారము, ఆస్థానమండపము.

చం...అ, వ్వనజదళాక్షి నిన్ మొగలివాకిటి కిడిచి తెచ్చి చోరందం, డన మొనరింపఁ జూడఁగ ...
భల్లా. 5. (శ. ర.).

మొగలు వి. మహమ్మదీయులలో నొకతెగ.

గీ. పాదుషావారి మీఱుబరిదుసైదు, ధక్కను మొగల్గరీబుపఠాణు లాదిః పౌఁజులు పలాయన మొనర్చువటిమ గల్గు, తురకదొరలము . .
రంగా 2. 39.

మొగలేలు వి జా. (మొగలి + ఏలు.) సువర్ణముఖరీనది, కేతకీనది

కం. బాలక యిచట శిలావట, మూలంబునఁ గొండవఁడ మొగలేటిదరిన్, శైలసుతాపతి భక్తుల, పాలిటిపెన్నిధి వసించు భక్తిం గొలుమీ.
కాఁ. 8. 56 , 1 66.

మొగవడము వి. (మొగము + వడము. సం ముఖపట,) ముఖాచ్ఛాదనము, ముఖకవచము, (ఏనుఁగుమీఁదఁ గప్పెడు వల్లకంబళము, శ. ర.)

కం. జలధారలు మదధారలు. జలదంబులు మొగవడములు చండానిలవి, హ్వాలగహ్వార రవములు గర్జలు గా గిరు లమరె సమదసామజసమతన్. హరి. పూ. 6. 108.

వ. తదనంతరంబున యుద్ధసన్నద్ధులై గజంబుల మొగవడంబు లెత్తించి.

కు. సం. 11. 704

మొగవాడ. వి. (మొగ + వాడ, దేవాలయాదులలో దేవుఁడు మొదలగు వారికి ముందుఁ గట్టెడు అడ్డుతెర.

ద్వి. అంకకాఁడునబోలి హరిభక్తు లలర, నటి మఱి మొగవాడ దెఱచి వీక్షింప ..

బస పు. 4. 202 పం 7, 203 పం.

మొగవాళము మొగపాళము. వి. (√మొగ^{1}).

1. ఇల్లులోనగు వానిముందు భాగము.

సీ. మొగవాళ మన గను దగుతు నిస్సరణము ...

ఆ. భా 2. 23.

2. కాలెము గూడ మున్నగువానితో తోడు నీళ్ళు పాఱెడుకాలువ మొదటి పచ్చికపెల్లలు మొదలగువానితో నేర్పఱచిన యెత్తు ప్రదేశము, మొత్త

ద్వి అగపడి కావేరియంబు పూరంబు, మొగవాళమునఁ గుంభమున ముంచి ముంచి, యొడపడకుండ నీరెత్త ... ద్వి పరమ. 4 288

మొగవిచ్చు అ. క్రి (మొగము+విచ్చు ముఖభాగమున వికాసము గలదగు, అగ్రభాగమున వికాసము గలదగు.

సీ మొగవిచ్చు పసిఁడిగేదఁగిఱేకుగమి మించు విశదచ్ఛదములను విద్రిచి విద్రిచి ...

పాండు. 4. 220.

మొగవీణె. వి. (మొగము + వీణె సం. ముఖవీణా) వాద్యవిశేషము (శ. ర, వా.).

మొగసరి. వి. (మొగము + సరి) మొగముట్టు అశ్వాదుల ముఖాలంకారము

గీ. జిగిదొలఁకు తేజ పాలాసి మొగసరియును, ఖూని సాహిణి యొకకత్తలాని దెచ్చె.

చంద్ర. 2. 17.

సీ మొగసరి కైరవంబులకు నుద్ఘాటన కలిత యంత్రం బంధకారమునకు ...

వరాహ 1 23.

సీ. జిగి మించు చౌదంతి మొగమునఁ గీల్కొన్న హరినీలము మొగసరియనంగ ...

భాను. 3 17.

మొగసల = మొగసాల (శ. ర)

మొగసాల = మొగసాల వి (సం ముఖశాలా)

1. రాజగృహము, తలవాకిటి చావడి, మోసల, అజారము

ద్వి మొనసి యారావణు మొగసాల గాచి,కొని యుండ్రు రొక్కంత కోటిరాక్షసులు ...

రం. రా. యు. 203 పు. 28 పం.

వ నాలుగు యోజనంబుల విస్తారంబు గలుగ రచియించి మొగసాలలు వరుఁగులు పసిఁడిన దీర్చి యతని మందిరం బర్ధయోజనవిస్తీర్ణంబై విరజం బనుపేర ... హరి ఉ 4. 211.

ఉ ...పులస్త్య మహర్షి ... అద్దరా, కాంతునివీటికేఁగి కుతుకం బెసఁగన్ మొగసాలనిల్చినన్ ...

ఉ రా 2. 259, ఆం. భా, 2 14.

2 తలవాకిటిపంచ.

గీ ఓ లతాతన్వి శివయోగి యొకఁడు లేఁడు, నేఁడు మొగసాల నిదియేమి మూఁడె నాకొ ..

హర 2. 39.

కం. వగ దప్పి తిరిగి విఱిగిన, పగిదిన్ దలవాంచి యెల్లబంధులు దెగడన్, మొగసాల వచ్చి నిలిచిన, వగ సాలక జనని దొడుకవచ్చెన్ దానిన్..

ప్రబంధ. 6. 77.

సీ. అగు నన్న నల్లేని మొగసాల నుండుఁ డాయన యూరలేఁడు .. పాండు. 4. 153.

మొగసిరి. వి. (మొగము + సిరి) 1. లోకమోహన మగు ముఖశోభ.

ద్వి. అరయ నందఱకంటె నహిరాజశైల, మురవైరికిటువంటి మొగసిరి గలదా ...

ద్వి. పరమ. 3. 167 పు. 14 పం.

2 వశీకరణౌషధము.

కం. చప్పట్లువెట్టి చేతులు, విప్పుచు మంత్రించి కుంచె విసరుచు రాగం, బొప్పఁగ మొగసిరి కాటుక, గప్పిన కనుఁగవలఁ గొలువు కలయఁగఁ జూచెన్‌... వా. రా. 2. 221.

సీ. మృగము చేరఁగ వచ్చు మొగసిరి చూర్ణంపుఁ దిలకంబు లలికసీమల ఘటించి ...
పి. శకుం. 1. 113.

ద్వి. ఒగి ఫాలమున నొప్పుచున్న రుద్రాక్ష, మొగసిరి మసిబొట్టు ... ద్వి. పరమ, 2. 31 పు.

మొగి. వి. 1. పూనిక, ఉత్సాహము.

కం. సాధులకుఁ దేవవారల కెగ్గుల్‌, మొగిఁ జేయు దుర్వినీతుల, కగు ననిమిత్తాగమంబు లయిన భయంబుల్‌ ... భార. ఆది. 1. 85.

కం. విప్రుఁడొకఁడు నూతన కావ్యం, బది గైకొని చెంతకుఁ జని, ముదమున నాశీర్వదించి మొగి నిట్లనియెన్‌ ... ఘటికా. 1. 12.

ఉ...పంక్తికంఠుఁ డాఖిలభుజా ప్రతాపమును దెంపును మీఱఁగఁ బోరె వారితోఁ, రేలుఁ బగళ్లు నాక నలిరేఁగి మొగిన్‌ బదిరెండు మాసముల్‌. ఉ. రా 3. 375.
భార. సభా. 1. 214.

2. తడవ, పర్యాయము. (ఈ యర్థమున ఒక్క-శబ్దపూర్వకముగనే కానవచ్చుచున్నది)

కం. తనరినయంబంబతీర్థం, బున కరిగె నగంబు లొక్క-మొగి గ్రక్క-దలన్ . .
భార. ఆది. 2. 70.

చం. తఱిమి సుశర్మఁ గిట్టి యతిదారుణ భంగి రణంబు సేయ వాఁ, డుఱక నిశాతసాయకము లొక్క-మొగిం బది మేలియందుఁ గ్రిక్కిఱియఁగఁ జేసి ... భార. విరా. 3. 215

ఆ. వార లోన్నమశ్శివాయ యంచుఁ బఠించి, రొక్క-మొగిని దిశలు పిక్క-టిల్ల ...
భీమ. 6. 18

మ. కలంకన్ ఘూర్ణిలు ఘోష మొక్క-మొగి దిక్చక్రంబులం గ్రమ్మినన్ .. వసు. 2 142.

3. మొత్తము (ఇది ఈ యర్థమునను తఱచుగ ఒక్క- శబ్దపూర్వముగనే గానవచ్చుచున్నది.

సీ. తడవిండ్లు సేపట్టి తడయక యొఱుకులై యార్చుచు భూతము లాత్మసతుల గీ. నెఱకుసతులఁ గావించి యయ్యొఱుకరాజు, ముందటం బక్కి-యల నొక్క-మొగిన నిలిచిరి.. భార. అర. 1. 300

కం. వాసవనందనుఁ డెంతయుఁ, గాసిలి యున్నాఁడు మనలఁ గని యుంచుకయుం, డా సైరణ సేయఁడు గను, మోసము తే కొక్క-మొగిన ముసరఁగ వలయున్ ...
భార. విరా. 4. 230.

కం. విని కడఁగి యసుర లెనుబది, యొనిమిదివే లొక్క-మొగిన యెత్తిన హరియుం, గినిసి ...
ఉ. హరి. 1. 147.

ద్వి. మున్నీరు తరువంగ మొగి నైనవెన్న తిన్నయో యన నొప్పు తెలిదీవినడుమ ...
అ. మ. క 1 19 పు. 14 పం.

4. విధము, రీతి

శా ... ప్రద్యుమ్నుం డాహవకేళి సేయునెడఁ దోడ్తో భూతముల్‌ ప్రీతితోఁ, నామ్నాయాగతభూపమానములు చేయారంగఁ గూర్చున్ వెసన్, నిమ్నోన్నతావతలంబు లొక్క-మొగిగా నిండార బండారముల్‌.
ఉ. హరి. 6. 69.

ఉ. జవ్వని యించుకే మొగముచాటున నుండఁ గుబేరసూతి యా, దవ్వున నుండి నాపెదవి తప్పక కన్గొన నే నెఱింగి లోఁ. నువ్విళులూరు ముద్దుమొగి యూరక తా బయలానినందు కీ, నవ్వఁగ దాను నవ్వి సురనాథకుమారునిఁ బిల్తునా యనున్. కువల 5.16.

ద్వి. జగములు భయమందె సకలభూతములు,

మొగి దప్పె జను లెల్ల మూఢాత్ములై రి
రం. రా. ఉ. 164 పు 23 పం

5 మొవ్వు, లేఁత ఆకుమొలక,

కం మొగి విరిసి కఱకు గూడక, పగులక, వెడలు పునునిడుపుఁ బసిమియుఁ గలలేఁ, జిగురుఁ టాకులు పెట్టిరి, దిగదిగ నద్దేవియాజ్ఞ దివ్య పురంధ్రుల్ . భీమ 2 128

ద్వి కనుపట్టె వెన్నుచెంగటి నీలవేణి, యన టెక్కె మ్మొగిమీఁదియళిపంక్తిఁ దెగడి
ఆ మ. క. 2 64 పు 16 పం

అవ్య ద్రు. 1 పూర్వము, మునుపు

2 పురోభాగము, ఎదుట.

సి మున్మున్న మునుముందు మొగి ముంగల యనఁగఁ దగును బురఃపురార్థములుగాను
ఆం భా 3. 73.

(పై రెండర్థముల కిదియే యుదాహరణము)

3 కొన్ని యెడల వాక్యాలంకారముగా ఉపయోగింపఁబడును.

ఉం. ఒగి విల్లు సూతుతలయుం, దెగి పడ నొక టొకట వారులు ద్రెళ్ల నిరుగవన్, మొగి రెంట మూఁట నిరుసులు, నొగలు విఱుగ నొకట వాని నోసేయుటయున్ ...
భా రా అర 1. 336

కం ఒగదుపకారార్థముగా, మొగి రుద్రులు రుద్ర లోకమున నుండి భువిన్
శివ సా. 1 74.

చం. ఎఱకలు దిద్ది కంధరము లెత్తి మొగిం జర లాట మున్నగాఁ, బఱచుచు లేఁతవెన్నెలలు పారణసేయుచు . .
పి. శకుం 3. 159

మొగి(యి)ంచు. స క్రి (√మొగియు) మొగియఁజేయు, ముడుచు.

గీ. కేలుదమ్ములు మొగియించి కెలన మన్న, చిన్నముద్దులసిరియాళసెట్టి కనియె ...
హర. 2. 73.

గీ. పృథులగతి మించి తమపేరు లేర్పరించి, నేరి పొడగాంచి వేర్వేఱ చే మొగించి
ల, వి. 1. 64

మొగిడించు. స. క్రి (మొగుడు + ఇంచు) మొగుడఁజేయు, ముకుళింపఁజేయు

చం. వదనసరోజపంక్తి శరవర్షమునన్ మొగిడింపఁగాన న,య్యో ద దశకంధరుం డిచట నెచ్చట లేఁడు తనూజుఁ జూపి శ్యామ దొలఁగి యున్నావాఁడు ... నిర్వ. 6 150

చం .. వనజాతపీఠిఁ గ, న్నర మొగిడించి సృష్టికరణాయతి మూలఁకుఁ ద్రోఁచి భారతీ, చరణశిఖాంతవిభ్రమసంబులఁ బ్రస్తుతి సేయు ధాత వేం పంచ 1 ?, వీర 3 57.

వ. అమ్మహర్షులు పరమేశ్వరానుమతంబున నిజార్హస్థానాసీనులై కరకమలంబులు మొగిడించి .. కు సం. 4 ?13.

కం తమ్ములు మొగిడించినఁ దను, కొమ్మలు లోఁ జిక్క నిక్కుకూరిమిఁ జట్టన్, ద్రిమ్మరు మగతుమ్మెద లా, నెమ్మది వగ గాక యున్నె నెలఁతలఁ బాయన్, యయా. 2. 74.

(మొగడించు. శ ర పా.)

మొగియు అ. క్రి 1, కవియు, వ్యాపించు.

చం గగనము తారకాగ్రహవికాసవిభాసితమై వెలింగెడున్, మొగిసి వచీకటిం జెఱచి ముంగలి దిక్కులు తెల్లఁ జేయుచున్ ... నెగడెడు నింగిఁ ఇందురుఁడు. భా రా. బాల 324

2 పూను యత్నించు.

చం. .. శూరశూన్య మీ,నగరము లంక నింకఁ గదనం బనుమాటలు సిక్కె నేగతిన్, మొగి యఁడు పంక్తికంఠుఁడు సముద్ధతిఁ బెంపఱి యుద్ధకేళికిన్. భా. రా యు. 1128

గీ. పరవినీతప్రబంధముల్ భంగపఱుప, మొగిసి ప్రాసంబుచేతనే మోసపోవు, సాధుజన సంచిత పదార్థచౌర్యరతుఁడు ...
రా. వి. 1. 13.

జ : మొగించు.

మొగిలు = మొగులు వి. ఔ. మేఘము
(బ. మొగిలులు, మొగిళులు, మొగిళ్లు.)

ఆ. మెఱుఁగు మొగిలు సొచ్చు తెఱఁగున వాట్య
నుం, దిరము సొచ్చి తనదుగురువుకడకు,
నరిగి నెమ్మి నిట్టు లను ...
భార. విరా. 4. 27

చం. గగనతలంబు నెత్తురులఁ గండలు నెమ్ములు
నొక్క యుమ్మడిన్, మొగిళులు లేక యుం
గురిసె మొత్తము లై పెనుగ్రద్దలాడె
భార. ద్రో. 1. 162

ఉ. . గార్మొగిళ్ళగొదతోఁ జెఱలాడెడు
బొబ్బరింతగా, ద్రుబ్బి విసంజ్ఞ గాఁగఁ
జెవులూఁదిన వల్లవుఁ దుర్వఁ గూలఁగా,
బెబ్బులిగోఁతుక్రోల్గఱచి ... ఆము. 6. 20

సీ. మూఁక లై పొడ వైన చీకటిగ్రమ్మఁకులచాళ్లు
గార్కొన్న మొగిళ్లు గాఁక .
యయా. 4. 4

సా. మొగిలులోపలినీళ్లునమ్ముట = ఎపుడో రాఁ
బోవుసందిగ్ధ మైనఫల మపేక్షించుట.

ద్వి. పనుపడ మొగిలులోపలినీళ్లు నమ్మి, దొన
నీళ్లఁ జల్లువేఁదురు తెందుఁ గలరె . .
ద్వి. హరిశ్చ. ఉ. 4. 20 పం

జ. మొగిలుత్రోవ, మొగిలుపగవాఁడు.

మొగిలుత్రోవ వి. (మొగిలు + త్రోవ.)
ఆకాశము

కం. చేసిన నాతఁడు తొల్లిటి, దోసంబులఁ బాసి
మొగిలుత్రోవను జేజే, వేసంబున నరుగుచు
రా, కానఁబడొం సన్నదారి కన్నినఁ దెలి
పెన్ ... అచ్చ. రా. అర. 118.

(శ్లే: మొగిలుదారి)

కం. జేజేరాజాజాబాజుజ, గాజిక నొగిఁ దెగడి
నెగడఁగాఁ జాలెడుమే, త్తే జూనెడు
కుత్తుక గల, జేజేకు నొమ్మొగిలుదారిసిగ జేజేకున్ .
అచ్చ. రా. బాల. 26

మొగిలుపగవాఁడు. వి. (మొగిలు + పగవాఁడు.)
వాయువు

క. మిగిలిన చెట్టుం గ్రిమ్మరి, జగబంటులు నందు
నందుఁ గని రటువలెన, మొమ్మొగిలు పగవాని
కూనయు, నొగిఁ గొందఱఁ గూడి యరుగు
చుండెడు చెడలన్.
అచ్చ. రా. కిష్కిం. 87

(మొగిలుపగవానికూన = వాయుపుత్రుఁడు.
హనుమంతుఁడు).

మొగుచు = మొగుడుచు. మొగుడ్చు
స. క్రి. (√ మొగుడు) మొగడఁజేయు, ముకు
ళింపఁజేయు

కం. మొగిచిన చేతులు ముందల, నిగిడించి నితాంత
వినయనీతిం జాఁరన్, దగ విన్నవించి
సిగ్గిని భార. విరా. 3. 79.

సీ. అంబుమూర్తి, మిగులఁ దెలుపెక్క
మొగిచిన మీఁగికంటి, తెప్ప పద్మరేణువు
లెక్క నొప్పు మిగిలె, నభమునకు గంగసలిల
విహారకేళి, హరి. ఉ. 7. 74

ఆ. ఒక్క యొఱుకుఱేఁడు నక్కకొమ్మును నిట్టి,
గోఱుజుట్టు జున్నుఁ జాలపప్పు, బీలిగఱుల
యంపకోలలు సెలవిండ్లుఁ, గాను కిచ్చి
కరయుగంబు మొగిచి. మనుచ. 4. 14

క. వ్యాపన్మణి సూత్రాకృతి యగు, చిన్మూర్తిఁ
బురాణపురుషు శేషావాసున్, గన్మొగిచి
లోని మావున, సన్మాన్యుఁ డతఁడు చూచు
సమయమునందున్. పాండు. 4. 76

మొగుడు = మొగడు అ. క్రి. ముకుళించు.
సంకుచితమగు

కం. మిడికెడిఁ బెదవులు వ్రేళులు, మడిగెడుఁ
గనుదోయి మొగిడె మాయెదురఁ గడున్,
వెడవీఁక యొడలు చేసెదు, కడపల జపము
నక సేఁడ గలదో లేదో.
ఉ. హరి. 4. 44, ఆము. 4. 12.

కం. కోకనదంబులు మొగుడన్, గోకంబులు విడిసి దిశలకుం జన ... కు. సం. 8. 64

గీ. వారి ముఖమండలములతో వారిజములు, మొగిడె శోకతమంబుతో నిగిడెఁ దిమిరపటలి ... భార. సా. 1. 19

మొగుడఁబాఱు = ముకుళించుట కుడ్మలమగు, మొగుడ నారంభించు.

గీ. మొగుడఁబాఱిన యరవిందములను బాసి, గములు గములుగ మత్తభృంగములు గూడి [illegible]

జ. మొగిడించు, మొగుచు, మొగుడుచు, మొగుడుదామర, మొగుపు, మోడుచు, మోడుపుఁగేలు, మోడ్పుఁజేయు.

మొగుడుచే(డ్చు) = మొగుచు. స. క్రి. (√ మొగుడు) మోడుచు, ముకుళింపఁజేయు.

కం. ఇదె నీరాయనిఁ దెచ్చెద, నెద నుమ్మలికంబు మాని యెలనాఁగరో నెమ్మది నుండు మింక నని చేయిదోయి మొగిడిచి జోహారులిడి చను సెడలన్ అచ్చ. రా. సుం. 17..

సీ. హరియు నమ్మౌని యనుమతి నర్ఘ్యపీఠమున సుఖాసీనుఁడయి కరములు మొగిడ్చి ... పారి. 1. 46.

చం. .. అయోధ్య కేఁగుదెంచిరి వినయంబు మించ రఘుశేఖరుఁ గాంచి ప్రణామముల్ ఘటించిరి కరముల్ మొగిడ్చిరి వచించిరి. యిట్లని యందఱొక్కటన్ ... ఉ. రా. 8. 258.

మొగుడుదామర = మొగడుదామర. వి. (మొగుడు + తామర) ముడుగుదామర, నమస్కారి (వృ. వి.) 1 (శ. ర.)

మొగుపు. వి. (√ మొగుచు) మోడ్పు, మొగుడుట

గీ. కొలువు వందున్న యాదవకోటి యెల్ల, మొగుపుఁగేలు ఫాలంబున మోచి యుండ. ఉ. హరి. 1. 120

ధగడ బామాళికిలో గణుతికి వెక్కిన శ్రీనృసింహునకుఁ జేతులమొగుపని. హంస. 4. 218.

మొగులు = మొగిలు, మొయిలు, మొయులు. వి. దే. సం. మేఘః. త. ముహిల్. బ. మొగులులు, మొగుళులు, మొగుళ్లు. కొన్నియెడల దీనికి హల్లు పరమగునపుడు డుత్వలోపము నగు) మేఘము

సీ. ముయ్యేడువారకంబు లకాలవర్షంబుఁ గురియింపఁ బంపు మొగుళ్ళగములు ... హరి. 2. 15.

కం. నిలువక తరగుల్మాంతరంబులలో పడిఁబాఱు నప్పుడు మొగుళులు వాఱంగ, [illegible] వెలుఁగుచు నెడనెడఁ, బలుమఱు జందురుఁడు దోఁచుపగిదిం దోఁచున్ భా. రా. అ. 2. 54.

సీ. గగనపద్మము కట్టు మొగులుతో నుదయించెఁ గామదిక్కువఁ దోఁచె శక్రధనువు ... విక్ర. 4. 27.)

సీ. కాఱొప్పిన్న కటికి చీకటి మొగుల్మొత్తంబు గుదిసిన వడగండ్ల గుంపు లనఁగ ... పారి. 2. 68, జం. భా. 2. 71

మొగులుముట్టు = మేఘమును తాఁకు, మహోన్నత మగు

సీ. మొగులుముట్టిన మహామూర్ధంబు ధర మోవఁ బాదాంబుజములకుఁ బ్రణుతిఁ జేసి ... కాశీ. 1. 99.

జ: మొగులుకడిమి, మొగులుధారి, మొగులువిరి.

మొగులుకడిమి. వి. (మొగులు + కడిమి) ధారాకదంబము, నీటికడిమి (వృ. వి.). (శ. ర.)

మొగులుదారి. వి. మేఘద్వారము, ఆకాశము. (శ. ర.).

మొగులువిరి. వి. (మొగులు + విరి) మేఘపుష్పము, జలము.

గీ. మొగులువిరి నీరు నాఁగను దగు జలంబు. ఆం. భా. 153.

మొగ్గ¹ = మొగడ వి. ముకుళము

గీ ... లేఁబొండు మల్లెపొదల, తుదల నప్పట
లై కడుదొడ్డ లగుచుఁ, బొడమె మొగ్గ లగము
లగ్గి బొబ్బలట్లు .. ఆము. 2. 56.

సీ క్రుచ్చినట్టుగ జాదుకొన్న మొగ్గలగుంపు
ప్రకటపాటలబిందుపాళి గాగ ....

గీ. ... వాహ్యాళి వెడలు మదను, మదపుటేనుఁగు
బోలె నామని దనర్చె ...
రాఘవ. 2. 5

సీ మొల్లమొగ్గల నెనయు పల్వొవలవాఁడు ..
నీలా 1. 83 ఆం. భా 2. 40

మొగ్గచెమటలు = మొగ్గవలె నుండు చెమట బిందువులు.

కం. డగ్గఱి జలపానాగత, దిగ్గజకటగళితమదన
దీసౌంభన, మృగ్గంధవహము తనువుల,
మొగ్గచెమట లాఱ విసర ముదితాత్మకులై
వరాహ 7. 56

జ: మొగ్గతొడుగు, మొగ్గవిచ్చు

మొగ్గ². వి. వేశ్యాదులు తల పాదములతో చేరు వట్లు విల్లువలె వెలికిల వంగుట.

(శ. ర. బ్రౌ. చూ. మొగ్గతిలు, మొగ్గవాలు.)

జ: మొగ్గతిలు, మొగ్గవాలు.

మొగ్గతిలు. అ క్రి. (√మొగ్గ²) మొగ్గవాలు.

ఉ. ఉ గ్గడలించివైవ నెఱికొప్పిడి ముంజె
అఁగుం బదాంగుళిన్, మొగ్గతిలం దగుల్పడఁగ
మూపునఁ గ్రొమ్ముడి వేగ హత్తుకో, దిగ్గన
లేచి... ఉ. హరిశ్చ. 4. 26.

మొగ్గతొడుగు. అ. క్రి. (మొగ్గ¹+తొడుగు) కోరకితమగు, మొగ్గలు పొడమినదగు.

(వ్యవ. మల్లెతీఁగె ఆకులు దూసిన మొగ్గ తొడుగును.

మొగ్గరము = మొగరము. వి. 1 వ్యూహము, సేనాసన్నివేశవిశేషము.

కం. అగ్గలిక మెఱసి కడఁగుచు, మొగ్గంములు
గడచిపోయి మునుమున మఱదిన్, మొగ్గ
తిలఁజేసి దీనికి, సిగ్గువడని నిన్ను నేమి
చెప్పదుఁ జెపుమా ... నిర్వ 5. 123

సీ .. పాండవసేనఁ దఱిసి మందాకినీ తనయుఁ
డేచి, గీ. చేదిపాంచాల కేకయులాది గాఁగఁ,
గల్గుభూపాలకోటి మొగ్గరము లెల్లఁ, గలఁగఁ
దిరుగుడువడ ... భార. భీష్మ. 1. 293.

సీ. వ్యూహంబు వెలయుచునుండు మొగ్గర మన
నొడ్డణ మంచన నొడ్డవంగ ...
ఆం. భా. 2. 110.

2. గుంపు

కం. డగ్గఱి పిశితాశను లొక, మొగ్గర మై కోట
నొర సముద్ధతు లైనన్ ... నిర్వ. 4. 57

ఉ ముందు పసిండితమ్మిబలు మొగ్గలమొగ్గర
మావగించు ... చందనగంధి చన్నుఁగవ
చంద్రుఁడి .. కృ శకుం. 2. 12.

3. యుద్ధము

కం మొగ్గరములోన యిరువుర, యగ్గలికలు
మెఱసె గదలు నాకస మంటన్ ..
ఉ హరి. 3 61

ఆ. మూఁడుశరము లతఁడు ముదలించి యట
వాని. మూఁడుతలలఁ ద్రుంచె మొగ్గరమున...
మొ. రా. అర, 18.

మొగ్గలము. విశే. అతిశయించినది, మిక్కుటమైనది.

ఉ మొగ్గలమైనకోర్కి దుదిముట్టఁగ మత్సవ
లీలఁ జూడ నా, కగ్గముగాఁగ వంశము
సుధాంశుఁడు గల్గినరాత్రివోలె నీ, విగ్గురు
గర్భసంపద వహించియుఁ జెప్ప వదేమి
నావుడున్, సిగ్గును లేఁతనవ్వుఁ గదిసెం
గమలాననముద్దుమోమునన్.
నిర్వ, 8. 82.

మొగ్గవాలు అ. క్రి. (మొగ్గ¹ + వాలు) మొగ్గ వేయు. తల పాదములతో చేరునట్లు విల్లువలె వెలికిలా వంగు

కం. అని యడుగుచుండ బాలిక, కను నులుముచుఁ
బెంచి విటివి కటకటవాపో, యెను మొగ్గ
వాలు చందంబున నడు మొగనెత్తికొనుచుఁ
గొత్తులమీఁదన్ . కళా 6. 160.

మ...ముత్యాలపేరులు వక్షోజతటిం బుటం
బెగయంగాఁ ద్రోపాడఁ జన్నుల్ కటి
స్థలిపై వేసలి మొగ్గవాల చదుగుల్ చండింప...
సాం గ 3 44 (ఇట 'వర్తింపన్' అని
భావము)

మొగ్గవిచ్చు. అ క్రి (మొగ్గ + విచ్చు) 1. వికసించు,

2. యథాయథలగు, చెల్లాచెదరగు (శ. ర.)

మొగ్గు = మొగ్గు. అ క్రి వ్రాలు, ఒరఁగు (ఇది శ. ర లో 'మ్రొగ్గు' గా గ్రహింపఁబడినది. అయినను పెక్కుగ్రంథముల రేఫవర్జితముగా నుండుటఁబట్టి ప్రత్యేకముగా గ్రహింపఁబడినది)

ఉ. అగ్గజరాజ కుంభకుచయందము చందము
డెందముం దమిన్, మొగ్గఁగఁ జేయఁడాయఁ
జను . కవిశా 5. 88,

సీ. తలిరాకుపై మొగ్గునలరు మొగ్గ యనఁగ
మోవిపై ముక్కుఅముత్తె మమర ..
శుక. 3 433

సీ అటమున్నె వాకిట కరుదెంచి మదదంతి డిగ్గి
పాదములపై మొగ్గినట్టి, రాజహంసునిఁ
బట్టె రా వి. 5 73.

కం. త్రాసును వేశ్యయు నొకసమ, మౌ సందే
హింప వలవ దవనీస్థలిలో, వీసం బధికం
బిచ్చుట, నోసరి గా కందుమొగ్గు చుండును
సుమతీ సుమతీ. 66 (బ్రౌ.)

2. నేలఁగూలు, క్రిందఁబడు.

చం. పొడిచిన మొగ్గి యప్పొలసు బోనపు మేటి
మగండు బీర మేర్పడ వడి లేచి..
అచ్చ. రా. యు 305.

వి హెచ్చు, ఆధిక్యము

ఉ చూడరె వీఁడరే యొవరు శోభనవేళఁ దగ్గు.
మొగ్గుగా, జాడ తెలుంగఁగా వలదె .
చెన్న, 5, 108.

మొటిక = మొట్టిక, మోటిక. వి. 1. మొలక, అంకురము.

(వ్యవ) మొన్న పెరటలో పాఁతినకంద అప్పుడే మొటికలు వేయుచున్నది

సీ. మొలక మొలవ మొక్క మోక మోసిరిక
మొటిక నా నంకురం బొప్పుచుండు ..
ఆం భా 2 35,

సీ ఎన్ని నేర్చినది తా నిన్నటి మొటికగా యా
కొమ్మ కిడఁక బొమ్మనఁ గదమ్మ ...

కువల 28 (నిన్నటి మొటిక = 'పసి బాల' యని భావము).

2 తునుక (శ ర, బ్రౌ.)

మొటికాయ = మొట్టికాయ వి. తలమీఁదఁ బిడికిటితో బొడుచు పోటు. (చూ చీఁకటిమొటికాయ).

మొటికిళ్లు వి (√ మొట్టు. బ మొటికిళ్ళు) మొట్టికాయ.

(చూ. చీఁకటి మొటికిళ్లు)

మొటిగిడి. వి నీచుఁడు.

కం కుటిలుఁ డపకారి జూదరి, లోటలోటకాఁ
డాగడీఁడు లోభి ఖలుఁడు దుర్విటుఁడు
బలురోగి తక్కరి, మొటిగిడి కాపనగరాను
ముట్టకు మబలా....
ప్రబం. 644.

మొటిమ. (మె), వి యౌవనమున మొగము మీఁద లేచెడు బొటిమ, అరగండము

సీ... మొటిమె నా వదనకర్జువు సంజ్ఞ వఱలు
చుండు...
ఆం. భా. 2. 129.

మొట్ట వి. మత్స్యవిశేషము, ఎగిరి యెగిరి పడెడు చేఁప, శఫరము.

అ పరిక మొట్ట రొయ్య పరిగ యుఁగిలికము

చీకటింపు జెల్ల నారజెల్ల, కుంటముక్కు మొదలుకొని కలవన్నియు బంటువారి కెల్లఁ బంచి యిచ్చె. ద్వా. 1 221.
(ప్రాఁతప్రతి. పా. మొట్టె. అని శ. ర పా.)

సీ. ప్రోష్ఠి మొట్ట యవ మీను...
అం భా. 1. 159

మొట్టమొదలు వి ఔ. (మొదలు+మొదలు) మిక్కిలి మొదలు అత్యంతము, ఆది.

ద్వి చిట్టివాఁ డెలుఁగునె శివభక్తి పథము,
అట్టి గాదని పువ్వుముట్టిన చెయ్యి, మొట్ట
మొదలికిని గొట్టఁడే త్రెవ్వ.
పండితా పురా 97 పా.

మొట్టి విశే పొట్టి

సీ. పొట్టి మొట్టి గిటక పొదిటి పొదరు...
తింగణా యనఁగను వామనాఖ్యదవరు...
అం. భా. 2. 128.

(ప్రాఁత ప్రాఁతప్రతి పా. మొటిమ శ ర.పా. మొటిమె బ్రౌ. పా.)

మొట్టిక = మొటిక (శ. ర.).

మొట్టికాయ = మొటికాయ. వి. (√మొట్టు) తలమీఁద పిడికటితోఁ బొడుచుపోటు. (చూ చీఁకటి మొట్టికాయ)

మొట్టు అ క్రి. (క మొట్టు) తలమీఁద పిడికటితోఁ బొడుచు, పిడికటితో పొడుచు.

ఆ. తిట్టెనేని మొట్టు మొట్టెనేఁ గొట్టును, గొట్టె
నేని యముఁడు కొద్దిపఱచు... వేమ. 8. 58.

ఉ కిట్టి వెడంద పేరెర ధకీరున మొట్టితి వోరుఁ
గొట్టితిన్, గట్టిడిదిట్ట కూళముని గర్వ మడం
చుట నాకు భారమే... చంద్రా. 8. 34.
(ఇట పొడుచు అని భావము)

వి తలమీఁద పిడికటితోఁ బొడుచు పోటు.

(వ్యవ) పిల్లవానిని నాలుగు మొట్టులు మొట్టి కూర్చుండఁ బెట్టెను.

జ మొటిక, మొట్టికాయ. మొట్లమారి.

మొట్లమారి విశే (√ మొట్టు) మొట్టికాయలు తినుస్వభావము గలవాఁడు (స్తవవర్ణనము.)
సీ ఁముసగ్రకలశముల్ చక్రవర్తు లటంచు మొట్ల
మారులసరి మొనపఁ దగునె చంద్రా. 4 127

మొడికట్టు. వి విధము. రీతి

సీ. ముత్తియంబుల తీఁగె మొడికట్టు పనులచేఁ
బట్టు మేల్కట్టుల వరలు విరుల...
ఇలా. 2. 13. (బ్రౌ)

మొడుచు. స. క్రి. మెదుచు, మేదించు.

సీ కాటుక మొడుచుచు కన్నుల నిడఁబోయి
పొత్తిక గళమునఁ బూసికొనుచు...
కు. సం. 8. 66.

మొడ్డ. వి. మేఢ్రము, మగగుఱి (వా.)

వ...ఇది విఘ్నము సేసినవాండు గాడిది మొడ్డ
తిన్నవాండు.. (కొణిదెన శాసనము)
ద శా. 4. 629.

మొత్త. వి. 1 వాకిటి లోపలి ప్రక్కగోడ. (శ. ర., బ్రౌ.)

2. కాలెము గూడ మున్నగుదానితో తోడు నీళ్లు పాఱెడు కాలువ మొదట పచ్చిక పెల్లలు మొదలగువానితో నేర్పఱుపఁబడిన యెత్తు ప్రదేశము మొగవాశము] (శ. ర.).

3 అధఃకాయము (పొట్ట అని బ్రౌ.)

(వ్యవ.) అతఁడు మొత్త కదుపుకొన లేకున్నాఁడు.
జ మొత్తపిరి.

మొత్తగాఁడు వి. (మొత్తము+కాఁడు) సేనానాయకుఁడు. (నారదుఁడు.)

సీ. భవదూర పథమునఁ బరమ భాగవతుల
మూఁకల నడిపించు మొత్తగాఁడు...
వరాహ. 6 26.

మొత్తపిరి. (మొత్త+పిరి.) పితవు కడవక్రింద మెత్తగా నుండుటకై అరిణ మొదట నుంచెడు అల్లికపిరి (శ. ర.).

మొత్తము. వి. 1. సమూహము.

కం అత్తఱి పాషాణంబులు, నెత్తురు నెమ్ములను గురిసె నిష్ఠురనినదా, యత్తమయి నభము పిడుగుల, మొత్తంబులు వడిజెను నగరమున నెల్లెడలన్. భార. ఉద్యో. 4. 160.

కం సోమకునకు పూనూర్వరు సుతు, లాముఖ్యాయణులు జంతుఁ డాదిగఁ గీర్తి, శ్రీమహితులైర ప్పృషతుఁ, డామొత్తంబునకు నెల్ల నపరిజుఁ డధిపా. హరి. పూ. 3. 98

సీ సెలయేటి యిసుకలంకల వరాహంబులు మొత్తంబులై త్రవ్వి ముస్తె లెత్త.
వసుచ 2 7, ఆం. భా 2 100.

2 సేన

జయవిభాతి పఱచి హనుమంతుఁ డెడఁ దఱుము బలు మొత్తముల కుఱికి యరదంబు లఱి, ముఱి ధరణి ద్రెళ్లి. భా. రా. యు. 661.

గీ బలము లడఁగినఁ దమ కెదుర్పడఁగఁ దెరపి, గలుగుటకుఁ బొంగి యార్చి శంఖంబు లొత్తి, తాఁకి రెక్కటి రెండు మొత్తముల దొరలు. నోర్చి ఫణిపతి తలలు నుఱ్ఱూఁతలూగ
కవిక. 2. 198.

3. బాహుళ్యము, తఱచు.

ఉ.. మోమున దైన్య మొందఁగా, బ్రముచ్చిలి వందుచు న్వగల మొత్త మెదం గలపంగ నాత్మలోన్.. మార్క. 6. 10.

4. వెఱసి, అంతు

ఉదా లెక్క మొత్తము

విణ సాంద్రము, తఱుచైనది.

కం అందంబులు పొడి పొడియై, హరులగములు మగ్గుమూచ మై మొత్తపుఁగా, ల్వురు సిదురుప లై పడ ని,ష్ఠుఁగతి విహరించె వాయు సూనుఁడు గదలోన్. భార. భీష్మ. 2. 367.

ఉ.. కర్ణుఁ డొప్పె నరుణోజ్జ్వల మండల కాంతి పూరము, న్మొత్తపు దీప్తులం దగ నిమం దపరాత్రి వెలుంగు చాడ్పునన్...
భార. కర్ణ 3. 339.

వాడుకలోని కొన్ని విశేషార్థములు.

1. మొత్తముమీఁద వాఁడు చాల శాంతుఁడు. మొత్తముమీఁద=అన్ని విషయములు ఆలోచించి చూడఁగా.

2. మొత్తమున కాకార్యము జరుగలే దన్నమాట. మొత్తమునకు=ఎంత శ్రమపడినను.

జ: మొత్తగాఁడు.

మొత్తించు. స క్రి. (√మొత్తు) మొత్తఁ జేయు, కొట్టించు.

శా .. దైత్యస్వామి నేఁ డక్కటా, మోహాంధించుక లేక పుత్రు నెటులన్ మొత్తించఁ బంచెన్ ... దశా. 4. 172

మొత్తు స క్రి (త. మొత్తు) 1 కొట్టు, తాడించు

చం హిమగిరిరాజనందన మహేశ్వరు మొత్తె మధూళికాపరా, గములు శశాంకశేఖరుని కన్నుల మూఁటను జిందునట్లుగన్ ...
హర. 1. 25.

ఆ. దొంగకాముఁ డంత బొందడిఁ జిగురాకు, వాలు వెఱికి యుఱికి వారి మొత్తె....
భాగ. 9. 26, ఆం భా. 3. 124

2. ఇది కొట్టు ధాతువువలె కొన్ని ధాతువుల తుమున్నంతముల కనుప్రయుక్తమై ప్రేరణార్థము సూచించును

గీ. అనవధానత యావగింజంత చూపె, పర్వతం బంత యపరాధభరము కొలిపి, కాళ్ల వెడలంగ మొత్తిరఁ గాసిఁబొంది, తిరుగుచున్నాఁడ నిదె యేమ దిక్కుమాలి. భీమ. 2. 157.

ఉ చిత్తరు వన్న నిశ్చయముచే నెదు రుండి మొగంబు చూడ మో, మెత్తును సత్యపుం బ్రథమ సమృద్ధిని గ్రమ్మఱుఁ దత్ క్షణంబులో, నొత్తుచుఁ దత్తరంబుఁ ద్రపయున్ మగుడంగ నిరీక్షణేచ్ఛఁ బో, మొత్తును భర్తచూపు దమ మోఁచుట దోఁచిన నోసరిల్లుచున్.

ప్రభా. 1. 039.

3 అడచు. క్రుంగఁజేయు.

గీ మిత్తి మొత్తిన ముమ్మొన మేటివాలు, వాఁడు
కాశీవిహారి విశ్వప్రభుండు, కనికరంబున నెదుట
సాక్షాత్కరించె .. పె శకుం 1. 18.

సీ. అడుగు లొత్తినపట్లఁ బిడుగు మొత్తినయట్ల
బహుమహోపలములు పగిలి పడఁగ...
రామా. 6 88.

కం అత్తోరణంబె కొని నడు, నెత్తి వగుల సూర్య
భానునిన్ మొత్తినచోఁ, దుత్తుమురై వాఁడిలఁ
బడె . ఉ రా. 3. 26

4 నఱకు

చ. ..యప్పిసాళిపై, నుఱికి చలంబు మీఱఁ దల
యూడఁగ మొత్తెను వాఁడికత్తియే, వెఱఁగు
దలిర్పఁ బుచ్చుకొని వేల్పులు నింగిఁ జెలంగి
యార్వఁగన్ . అచ్చ. రా సు.. 115.

ఉ ... భీకరకరాసి వెసన్ ఝళిపించి దేవకిన్,
ముందలపట్టి వంచి తెగమొత్తఁ గడంగిన ...
వి. పు 7. 9.

5. పగులఁగొట్టు

ఉ చంపుదుమే కృతాంతు శిఖి చండమయూఖుల
బారిగొందుమే, దంపుదుమే కుభృత్పరివృఢం
బుల మొత్తుదుమే యజాండమున్ ...
కాశీ. 7 34.

6 వాయించు, మ్రోగించు

ఉ. మొత్తిరి దుందుభుల్ ప్రమథముఖ్యులు హర్షిత
చిత్తవృత్తులై ... కాశీ. 6 145.

అ క్రి. గ్రుచ్చుకొను, నాఁటు.

గీ ముల్లు తీసినయెడఁ గొఱ్ఱు మొత్తినట్టు, లొకటి
సేయంగఁ బోయిన నొకటి యయ్యె.
అహ 2. 109.

వి. దెబ్బ, క్షతి, కొట్టు.

(వ్యవ) వానిని నలుగురును నాలుగు మొత్తులు మొత్తినారు.

తలమొత్తు = నెత్తిపై చేతినుంచు, (ప్రమాణము చేయునపుడు ఇతరులపై చేతి నుంచెదరు.)

కం తనుఁ దుముమఁ దలఁచు తత్కా, మిఁకెన్నఁడు
మున్నె యతఁడు మిసిమికటారిన్, దునిమి ఒలి
యొసఁగె సాహస, మెనయన్ దల మొత్తి
బాసయిచ్చెద ననుచున్ శుక 2. 77

జ : మొత్తించు, మొత్తులాడు, మొత్తుపడు

మొత్తులాడు అ క్రి (మొత్తులు + ఆడు) కొట్లాడు.

గీ శక్తిలో నీవు నీలోన శక్తి యొప్పుడు, బాయ
కుండెరు భాస్కరప్రభలవోలె, నీరహస్య ము
మదిలోన నెఱుఁగలేక, మొత్తులాడుదురూఁక
మత్తిగాండ్రు. వరాహ. 11 6.

చం రయమున వృష్టికై యొదిఁగి రవ్వలపై విధి
యితు రుగ్రతన్, హాయపతిమీఁద దంతిపతి
నాతనిపై నృపతిం గజాదినిర్ణయముల మొత్తు
లాడుదురు .. సమస్త దిశాగతులైన
యధ్వగుల్ ... ఆము. 4. 131.

చం. చిలుకుల గట్లఁ గైదువులఁ జెట్టుల ద్రుడ్ల
వొడళ్ళు నజ్జుగాఁ, దలకొని మొత్తులాడి బెడి
దమ్ముగ నెత్తురు లేఱులై చనన్ జలమునఁ
బోరుచో .. అచ్చ. రా. యు 199.

మొత్తుపడు అ. క్రి (మొత్తు + పడు) కొట్టుపడు, దెబ్బతిను.

వ. ఇట్లు మొత్తుపడి యమకింకరులు శంకర కింక
రులకుం బ్రతిఘటింపక సుకుమారుం బరివేష్టించి.
శివరా. 4 60., నైష 8. 79

మొదటిపల్కులు. వి బ. (మొదలు + పల్కులు) వేదములు

సీ బలుసంజడంబు కెంబట్టుపల్లము గాఁగ మొదటి
పల్కులు ముద్దపదువు గాఁగ.... ప్రబంధ. 51.

మొదటివేల్పు. వి. (మొదలు + వేల్పు) సురజ్యేష్ఠుఁడు, బ్రహ్మ

సీ. అచటివిప్రులు మెచ్చ నఖిలవిద్యాప్రౌఢి ముది
మది దప్పినమొదటివేల్పు .. మనుచ. 1, 50.

మొదయము. వి. తృణవిశేషము, ఒకజాతిగడ్డి మొ

గీ. పరిక ముల్లాచి మొదయము బైటితుంగ

మొదలుగాఁ బూరి రవలింపఁ బోదలు వె॰లు ... ప్రబంధ. 201

మొదలంటు అ. క్రి (మొదలు+అంటు) సమూలమగు, పూర్తియగు,

ద్వి. ముక్కును జెవులును మొదలంటఁ గోసె, నక్కామరూపిణి యక్కజం బొదవ ... రం. రా. బాల. 27 పు 19 పం.

గీ. ఆస లన్నియు మొదలంటఁ గోసి యున్న, గోఁచికట్టున కటువంటి గొడవ గడవ, రాక మెడఁ జుట్టుకొనియె .. పాండ. 5 258

గీ. స్వామి యుత్తరపథిక పాశ్చాత్యు లెల్ల వేదముల సుద్ది మొదలంట విడచి రొక్క చోట నెదైనఁ గలిగినఁ గూటికొఱక ... ప్రబోధ. 2 46

మొదలారి, వి (త ముదలియార్) అరవశూద్రులలో నొకతెగవాఁడు (శ. ర.)

మొదలార్చు. స. క్రి. (√మొదలాఱు) సమూలముగ నశింపఁ జేయు, క్షీణింపఁ జేయు,

కం. పాదు గొత్తి పితికి క్రేపుల, మొదలార్చుట ప్రజల నధికముగ వరి గొనుటట్, కదుపులఁ బెనుచుట తగ నరి, యదనం గొని ప్రజలఁ బ్రోచు టవనీపతికిన్. రుక్మాం 3. 20

మొదలాఱు. అ. క్రి. (మొదలు+ఆఱు) సమూలముగ నశించు.

కం. ఉదకము గప్పును నీడలు, మొదలాఱఁగ దలఁకు మృగసమూహంబులయా, పద తెఱఁగి యుట్టి యమృతా స్పదమై కడుఁజల్లనైన చంద్రునిఁ జేరెన్... ద్వా. 9. 10

మొదలిజేజే వి. (మొదలు+జేజే) పూర్వదేవుఁడు, రాక్షసుఁడు.

సీ. మొదలిజేజేబంటు లుదుటు మీఱఁగ వారిఁ బోదివి చేయాఁకెలఁ బొడిచి...
అచ్చ. రా. యు 480.

మొదలిపేరు. వి. (మొదలు+పేరు) అగ్రగణ్యుఁడు, తొలుతఁ బేర్కొనఁ దగిన వాఁడు, అగ్రగణ్య, మొదటఁ బేర్కొనఁ దగినది,

సీ. కడుపుచల్లఁగ మేలి కొడుకులఁ బడసిన సుదతుల కీచాము మొదలి పేరు .
కేయూర. 1 36

మొదలిప్రోలు వి. (మొదలు+ప్రోలు) రాజధాని, ముఖ్యపట్టణము.

ఆ. దండుతోడఁ గూడి తరలి గొబ్బున నదిమ నేల కరిగి మొదలిప్రోలు సొరక, మిత్తి వేఁటకాని తత్తడియూర నిం,పెసఁగ నిలిచి ప్రజలు వేలుచుండె అచ్చ. రా. అయో. 115.

మొదలివేలుపు(ల్పు). వి. (మొదలు+వేలుపు) ప్రధానదైవము, శివుఁడు

గీ. మొదలివేలుపుఁ బొడఁగంటి మ్రొక్కఁ గంటి
ఉ. హరి. 2 178

ఆ. కాలిప్రేలఁ గన్నగారాబు కూఁతురు, మొదలి వేల్పుఁ గూడి మురియుచుండ.. ద్వా 4. 22.

మొదలు. వి. ఔ (త. ముదల్, క, మొదలు) ఆది, ప్రారంభము.

చం. ఎదలక బుద్ధి నంతరరివర్గము నోర్చి జితేంద్రియుండవై, మొదలన దేశకాలబలమున్ మఱి దైవబలంబు గల్గి భూ, విదితబలుండవై యహితవీరుల నోర్వఁగ నుత్సహింతె ...
భార. సభా 1. 53.

సీ. నీమహాయజ్ఞంబు నిర్వర్తితంబు గాఁ దత్పరి మతి భారతప్రసంగమున విష్ణువంశంబు మొదలిఁ టను డియు నేను గీర్తించితి సిద్ధపుణ్య ..
హరి ఉ. 8. 312.

సీ ఉదయాచలేంద్రంబు మొదల నెవ్వనికుమారతకుఁ గ్రౌంచాచలరాజ మయ్యె ...
మనుచ. 1. 11., ఉ. రా. 5. 16.

2. పూర్వము, తొల్లి.

గీ. ... అంతయొఱుక, యొదఁ గలిగెనేని యొఱిఁగింపు డేను మొదల, నెవ్వతె నటన్న ...
ఆము. 5. 75.

3. వృక్షాదుల దిగువ భాగము, ప్రకాండము.

సీ. కోరి ఫలార్థులై వారలయెక్కిన మ్రాఁకుల
మొదళ్లు వీఁకఁ బట్టి. భార. ఆది. 5 166

గీ. పంచభూత సుధాకర భాస్కరాత్మ రూప
మగురూపు నీరూపు రుచిర, రూపమొఱఁ గెదవె
మాకు వేళ్ళతో మొదలు చూచి, చెట్టెఱుఁగు
వారి కాకులు చిదుమ నేల ఉ. హరి. 4 95

సీ తుద మొదళ్లకుఁ జిక్కఁదునిసి పాఱఁగ మోరఁ
గులశైలములఁ జిమ్ముఁ గొంత తడవు.
భాగ 3, 637., ఆం భా 2. 36

4 మూలకారణము.

కం. ఇది యేమి తెఱఁగు దీనికి, మొద లెయ్యది
నాకుఁ దెల్లముగఁ జెప్పుఁడు తీ,ర్చెద.
భార. ఆది 6. 262

కం. అవ్వకు మొద లగు పాపవు, జవ్వన మెదిరించె
జిగి తొసఁగ నామేనన్... మనుచ 6. 43

ద్వి మూఁడుమూర్తులకును మొద లైన మూర్తి ..
పండితా దీక్షా. 53 పా., భోజరా 5. 302

5. మూలధనము.

ఆ. కర్షకునకు నేల కాల మెఱుంగుట, యిట్టు కాని
కేది సంభవించె, వందు విలువమొదలనగు లాభ
మును నెడ,వ్యయము గల్గుటయు శివప్రదములు.
భార. అను. 5. 75.

కం. జనకుఁడు గొన్న ఋణముఁ ద, త్తనయుఁడు
వడ్డియును మొదలుఁ దా నరువఁదగున్..
విజ్ఞా. 3. 84.

(వ్యవ.) తన్ను మాలినధర్మము మొదలు చెడ్డబేరము
లేదు

విశే. 1 ప్రథమము. తొలుతటిది.

కం. శరనిధి పరివృత విశ్వం,భరఁగల భూపతులు
పాండుపతికృతమునఁ గిం,కరులై ప్రతి సమ
కల్పిత, కరువై రది మొదలు గాఁగఁ గౌరవ్యు
లకున్ భార ఆది 5. 40.

ఆ. మొదలిరాజు సభయముగ నిట్లు సమరంబు,
డొఱఁగి చనియె వట్టి పెఱబలంబు, దొరలు
నిలిచి పోరు టరది ... భార కర్ణ 2 397

గీ. మొదలిపక్షంబు విదియయం దుదయమైన,
చంద్రరేఖయుఁబోలె నా చంద్రవదన ...
విక్ర. 7 41.

కం వదనైక స్తంభకనక, సదనము సిరి కొఱ
కొనర్చు స్రష్ట నిలుపు న, మొదలింటి శంఖ
శంకువో, యిది యనఁగాఁ గంబుకంఠ మింపు
వహింపన్ పాండు. 2.40 , ఆం. భా 3.24

2 ప్రాక్తనము. తొల్లిటిది, తొల్లిటివాఁడు,
పూర్వుఁడు.

ఆ. మొదలి పెక్కుజన్మములఁ బుణ్యకర్మముల్.
భార, ఆది. 3 120.

చం ... మా, మొదలిటువా రొనర్చు విధముం
గొనియాడితి మేము నియ్యెడన్ ...
భార విరా 1. 179.

3 (క. మొదలిగ) ముఖ్యుఁడు, ప్రధానుఁడు.
...కులోత్తుంగ రాజేంద్ర చోడయరాజుల
ముదిసెలి గుద్దవాది మొదలి భీమినయకుణ్ణు ...
ద శా. 4. 1054.

అవ్య. ప్రభృత్యర్థకము, ఆరంభించి, మొదలుకొని..

శా. ... విపంచి నిన్న మొదలున్ నీ వంటమిం జేసి
యా, యాలాపం బెయవేళఁ బల్కఁడు ...
మనుచ. 3. 57.

సీ. కనుగొన్న మొదలు తక్కినమాట లాలింప
బుద్ధి పుట్టని పుట్టుభోగి విడిచి ...
వరాహ. 1. 32.

వ. ఇది మొదలు నాకు మీరు లత్తమామ లైతిరి...
కళా 6. 186.

జ: మొట్టమొదట, మొదలుపల్కులు, మొదటి
వేల్పు, మొదలంటు, మొదలాఱు, మొద
లార్చు, మొదలిజేజే, మొదలిపేరు, మొదలి
ప్రోలు, మొదలివేలుపు, మొదలుకొను,
మొదలు పెట్టు, మొదలు ముట్టు, మొదలాడు,
మొదలెత్తు, మొదల్చెడు

మొదలుకొ(ల్కొ)ను. అ. క్రి. (√మొదలు)

1. ప్రారంభముచేయు, ఉపక్రమించు.

కం. వినినదియును నెయ్యెడ నేఁ, గనినదియును మునికృపం బ్రకాశంబై తోఁచిన యదియును విశదంబుగ, వినిపించెద మొదలుకొని సవిస్తారముగన్ భాం. భీష్మ. 1 73.

(ఇట 'ఆదినుండియు' అని తాత్పర్యము.)

కం అనుటయు వైశంపాయన, ముని జనమేజయ నృపాల ముఖ్యునితో ని, ట్లనుఁ దత్కథా ప్రపంచము, వినిపించెద మొదలుకొని వివేకనిధానా .. ఉ. హరి. 4. 5.

సీ. ... ఎచట, నుండి తది మొదలొక్కటి చెప్పుము విద యనిన ... కళా. 3. 275.

2. సమూల మగు, మొదలంటు

గీ. కొనలు దెలియంగ వలె ననుకోర్కిఁ జేర్చి, మొదలఁ బొదవిన పదిలంపుటి నమర్చి, మొదలుకొని మేనులు చెమర్చి మద మెలర్చి, గదలరొద లార్చి గగనంబు గదల నార్చి.
జై. భా. 2. 83.

(ఇట నాపాదమస్తకము అని భావము.)

స. క్రి. ప్రారంభించు, తొట్టు.

(వ్యవ.) నన్నయ మొదలుకొని చిన్నయ వఱకును గల కవులందఱును ప్రామాణికులు.

మొదలుపెట్టు. స. క్రి. (√మొదలు) ప్రారంభముచేయు, ఉపక్రమించు.

(వ్యవ.) నెల దినముల క్రిందటనే యిల్లు కట్టుట మొదలు పెట్టినారు.

మొదలుముట్టు. అ. క్రి. (√మొదలు) సమూలమగు, మొదలంటు.

చం. ... గొల్లనిఁ బిలిపించి నీవు పదిలంబుగఁ గోడెలఁ బట్టుకున్న నామువఁ దనరారుచున్ మొదలు ముట్టఁగ మేయును బైరులన్నియున్.
నీలా. 2. 59.

మొదలూడు. అ. క్రి. (√మొదలు) నిర్మూలమగు, మొదలంటఁ బోవు.

ఉ. ఉల్లము చల్ల నయ్యె మొదలూడె మనోరథముల్ జగంబుపై, నొల్లమి పుట్టె ...
కవిక. 6. 211.

మొదలెత్తు. అ క్రి. (√మొదలు). మొదలంటఁ బోవు, సమూలముగ నశించు.

చం. ధరణిపు చక్కి కట్టెదురఁదామది సాక్షికిఁజేష్ట నష్టతఁ, బొరసె మనోనురాగ పరిపూర్తి నోకించుక సేపు నిర్భరం, స్మరశర పుంఖ సంఘటిత షట్పరణ ప్రమాదాగరుచ్ఛటా, స్ఫురదనిలావతారమున బోరనఁ దా మొదలెత్తెనో యనన్.
నైష. 6. 7.

మొదల్చెడు. అ. క్రి (√మొదలు) చచ్చు, మరణించు.

సీ. ... నీల్గుట మొదల్చెడు టడంగుట ...మీఱును మరణము ... ఆం. భా. 2. 225.

మొదవ. వి. బల్బజము, ఒక జాతి తృణము 1 (చి. ని., శ. ర.)

మొదవు. వి. పాఁడియావు, ఆవు.

మధ్యాక్కర సదమల శశదిందు శంఖనిభ మైన చాయయుఁ గలుగు, మొద విది నిధి సేరినట్లు సేరె నిమ్మునికిఁ బుణ్యమున ...
భార. ఆది. 7. 93.

సీ. అదనుతోఁ జేఁపి చన్నవిసి యోషధుల మన్మొదవు కొండల కెల్లఁ బిదుక నెఱిఁగె ...
మనుచ. 2. 11.

ద్వి ప్రొద్దు నేఁడిదె గ్రుంకెఁ బొలమున నుండి ముద్దు లేఁగలు వచ్చి మొదవులఁ గలసె ...
ద్వి. హరిశ్చ. ఉ. 188. 4 పం

వ. ... రాభిషేకము... మొదలియడపున నావ బోల సోమనివసమున మొదవులు ...
ద. భా. 4. 1138.

కం. ఉదకము చేతనె కపటపు, మొదవు మడిసె మొదల నుదకములచేన తుదిన్, బ్రదికె నుద కంబు ధరలో, నది గాన విషామృతాహ్వయంబులు దాల్చెన్. వరాహ. 10. 61.

సీ. అశిగినఁ గొదుకక పుడమి వేల్పులకు నిచ్చలుఁ
బాఁడి మొదవులఁ జాల నొసఁగు ...
సీలా. 1 49

2 తొలి చూలి యావు.

సీ. ప్రథమ గర్భిణి పేరు పరుగును మొదవన
ఆ భా 2 582

మొదుక విశే. 1 కఱకు, బిఱుసు (కర్మధారయంబున దీనికి నిగాగమము బహుళము)

సీ. పొదివిన నంద్రప మొదుకని యఱచేత పీఁకతో
మోటలు వ్రేసి వ్రేసి హరి పూ. 6 161

2. సాంద్రము, వట్టమైనది (శ ర).

జ : మొదుకన

మొదుకన వి (√మొదుక.) 1. కఱకుఁదనము (దీని యామ్రేడిత రూపము మొదు మొదుకన)

వ . ముదుకవెన్న లంటికొనుట మొదుకగొని
మొదుక నయి పిడిచినం బోల వలచుచుంచు
తలలును ... హరి పూ 5 142.

సీ మువ్వన్నెచాఱల మొదమొదుకన యైన
మేనిచాఁ పత్యుగ్రమై వటింప ...
సుద. 5 53

2. బరువు.

వ .. కరవాలంబు కుండాల కుంభస్థలంబులు
వగులవ్రేసిన మెద డంటి మొదుకనైనఁ గేతు
దంతంబులు నఱికి చులకంజేయుచు
భార. భీష్మ 2. 71

మొద్ధుఁడు. విశే. (సం. ముగ్ధః) 1 మూఢుఁడు (శ ర.).

చం ...తా, నిటువలె నెద్దు మొద్దనికి నేమిటికిం
దగులంబు సేసె .. సురా 60.

2 లావైనవాఁడు (శ. ర.)

మొద్దు విశే. (సం ముగ్ధః) 1. మూఢుఁడు, మూఢురాలు.

కం ఎద్దు సుమీ యిదికూడని, పద్దు సుమీ నాదు
మాట పాలించితివా, ముద్దుసుమీ యీ సానిది,
మొద్దుసుమీ. చంద్ర వి. 3 42

2 వాఁడిచెడినది, మొనపోయినది.
(చూ. మొద్దువోవు)

3. లావైనది, స్థూలము.

సీ. మొద్దు మ్రోడులు దాఁకి మొనగోళ్ల మట్టుకు
మురిసి పోయిన కాళ్ళ మొద్దువ్రేళ్ళు ..
సురా 57.

ద్వి. బప్పిక్కలు నట బలిసినతొడలు, మొద్దుఁ
బాదంబుల ముడిగినవ్రేళ్ళు ...
ద్వి హరిశ్చ ఉ. 1090 పం.

వి 1 కొమ్మలు విఱిగినమ్రాను, స్థాణువు.

సీ మొద్దు మ్రోడులు దాఁకి మొనగోళ్ళమట్టుకు
మురిసిపోయిన కాళ్ల మొద్దువ్రేళ్లు ...
సురా 57

2 చెట్టుకొమ్మలక్రింది భాగము, ప్రకాండము.

గీ. .. పో ప్రకాండము మొద లొద్దనఁ గను. .
ఆం. భా. 2 36.

జ. మొద్దువోవు.

మొద్దువోవు అ. క్రి (మొద్దు+పోవు) వాఁడి లేనిదగు, మొన చెడినదగు

సీ వజ్రహస్తుని చేతి వజ్రాయుధము జాగ్రదుద్దీప్తి
పాడఱి మొద్దువోయె.. భీమ. 4. 107

గీ బుద్ధ నీగట్టిహృదయసంపుటముఁ దాఁకి, కుంతి
తము లయ్యె మరునంపకోల లెల్ల, మొద్దు
వోయి కదా యుష్ణ ముఁ విరోధి, యలరు
లెల్లను వర్తులాస్యంబు లయ్యె...
నైష 8. 139

మొన వి (క. మొనె త. మునై.) 1. సైన్యము

కం. విను కొంచ తైనఁ గడుఁ బెంపున మార్కొని
కడిమి మీఱి పొంగి యడరినన్, మొన యొంటి
దైన పిఱుగుం, జనునే కయ్యంబు వాడుః
శక్తులకైనన్. భార. శాం. 3. 17

ఉ . నిన్ని మ్మొనతోడఁ బో విడుచునే గుహు
డిప్పుడు సూడు మంతయున్ ...
భా. రా. అయో. 245

శా. ఆలోకించెను శార్జ్ఞముక్తపటుబాణౌఘంబుచే నీ మొనల్, నేలం గూల. ఉ. హరి 4.195.

2 వ్యూహము.

కం. మొన దీర్పు వెరవు యంత్రము, లనేకము లొనర్పు నేర్పు .. సేనాపతికి సైన్యములు గావలయున్. భార. శాం. 3. 360.

కం. ఎనుబది యొనిమిదిఁ తఱిఁ, దనుజులు రాక్షసులు నడువ దమసైన్యంబుల్, మొనలై పది యక్షౌహిణు, లనూనగతి నడువ వడిచి రా నృపతనయల్. ఉ. హరి. 4 222

గీ. అవధరింపుము జనమేజయక్షితీశ, వరుస నిట్లను సమ్మోహనివల్లభుఁడు, దైవసైన్యంబు లీరీతిఁ దనతరంబ, వెడలి మొన లేర్పరించి యుద్వేల వృత్తి. పారి. 5. 2.

3. దురము, పోరు.

కం. నడచి మొనచేయ నాయిత,పడి విడు విడు మనుచునున్న ప్లవగబలంబున్... భా. రా యు. 6. 51.

ఉ ... పంచశర సుందరరూపుల జారవీరులన్, గ్రొన్నన వింటివాని మొనకుం గదియించెద నంచు నెంచుచున్. హంస. 3. 208.

4 సేనాముఖము, నాసీరము

సీ. ... పొల్పు సేనాముఖము మొన యనఁగ... ఆం. భా 2. 210.

5. అగ్రము, కొన

కం. సకలక్షత్ర భయంకరు,నకు శార్ఙ్గ్రథికి ననిమొనన్ మార్కొన నో,పక వలియం బాఱఁడె యీ, ముకుందుఁడు భయాతిరేకమునఁ బది మాఱుల్. భార. సభా. 2 46.

సీ. మొన లావులించి వాసన సల్లఁ బసిగొని లేఁదేఁటిగము లెంగిలిం కుఁడ,... గిరిజ పూజించెఁ బసిఁడి తామరల వరదు... కు సం. 3.351.

సీ చిగురుఁ దామరపంటు జివ్వంచుఁ జనుదోయి మొనల గ్రొవ్వేఁడిని మునుఁగబాఱ ... నైష. 2. 119.

చం. ... పట్టఁ బ్రోవ నాఁ,గలిమొన హస్తినాపురి పెకల్చితి కౌరవవీరు లెల్ల బెగ్గిల నాఁ రేవతీరమణికిం బతివై యదువంశమౌక్తికా హరి. ౫. ౬6.

ఆం. భా. 2 37.

6. శస్త్రవిద్యా విశేషము, ఒక విధమగు సాధన.

సీ ... సాదకాఁ డనఁగను శస్త్రధరుఁ,

గీ డలరు దద్విద్య సాధన యనఁగ నెగడు, నలుకు పరుపడి గాయమానంబు విసరు, మొన లనఁగను దద్భేదములు చెలంగు .. ఆం భా. 2 205.

వ. ...అటిమీటు మొన నెటిమీటు మొన సరి తాలంపు మొన లాదిగాఁ గల పదిరెండు మొనలు. ప్రబంధ 78.

7. ఖడ్గాదులధార, వాదర.

మహాస్రగ్ధర .. వై,చిన చక్రం బా విరోధిక్షితిపతి నడఁగించెం జలంబున్ దహించెన్, మొనలన్ వేయింటన్... వరాహ. 5. 41.

8. బాణాగ్రము.

మ ఇనవంశోత్తమ నీ మొనం దునిసి పోనే వాలినో సప్తసాలినో మారీచుని తల్లినో... చం రా. 6. 45.

9. ముందు, పురోభాగము.

లయగ్రాహి. ఆ యొలుఁగుచేఁ బలుఁగురాయనికిఁ జోడగు జటాయు వమరాలి పగదాయకు మొనైయో, రియొచటికిం జుణిఁగి పోయెదు పలాశపశదా యని... చం. రా. 5. 72.

(విశే. ఎదురు, ప్రతి?)

ద్వి ముందర నీడేరి మొనకు రా వనుచు .. ద్వి. శ., పా. 2. 517 పం.

మొనలకైదువ-త్రిశూలము.

కం. మఱి యూరుఁ బడమి తేరును, గలిగిన నెఱవేల్పు మొనలకైదువు తాల్పు ... అచ్చ రా. అయో. 118.

ఇక్లే , మొనలవాలు, మొనవాలు.

ఉత్సాహ. మొలను దోలుఁ దలను జాలు మొనల

వాలు నిండు వెన్నెలలఁ బోలు నొడలి డాలు...
నీలా. 1. 119.

సీ. ఒక కేల మొనవాలు సికపట్టు విను జాలు మొన
తోలు నెమ్మేనఁ దెలుపు డాలు ...
చెన్న. 4. 80.

ఇ. మొనకట్టు, మొనకాఁడు, మొనకాలు, మొనకెక్కు, మొనకొను, మొనగాలు, మొనగుబ్బ, మొనగురువు, మొనగోరు, మొనచేయు, మొనదేలు, మొనపడు, మొనపల్లు, మొనయిడు, మొనలిడు, మొనలెత్తు, మొనవ్రేలు, మొనసెలవి

మొనకట్టు అ. క్రి. (√మొన) 1. మూర్కొను, ప్రతిఘటించు.

వ. వాఁడు పడినం దక్కటి రాజులుం గౌరవులు నీకు మొనకట్టరు... భార. కర్ణ. 3. 127.

2. ఉత్సహించు, ఉత్సాహపడు.

కం. వనరుహగర్భున కైనను, వనరుహలోచనున
కైన వనరుహాఁపుజా, టునకైనఁ దరము గాద,
మ్మునివరు కోపాగ్ని కెదిరి మొనకట్టంగన్.
హంస. 1. 208

3. గుంపుగూడు.

చం. కలువలు నిక్కఁ దమ్ముల మొగంబులు
ముచ్చముడుఁగ నింగిఁ జుక్కలు మొనకట్టి
మొత్తములుగట్టి విహంగమ పంక్తి నీడముల్,
నెలకొని చేర.. ధనా. 3. 28.

వి. 1. ఉత్సాహజనకమగు మూలికా విశేషము. (ఒకానొక స్తంభనమూలిక శ. ర.)

సీ. మొనకట్టు నెత్తమ్మి మొత్తమ్మునకు రచ్చపట్టు
రమావధూ పరివృఢునకు ...
చంద్రా. 5. 120.

(విశే. ఉత్సాహకరము. అని శ. ర.)

సీ. చనవుతోఁ దారికట్టును మొనకట్టును దెలుపు
వారల మనవులు ఫలించె ... కువల. 5. 56.

2. ఉత్సాహము. (శ. ర.)

మొనకా(గా)ఁడు. విశే. (మొన + కాఁడు. బ. మొనకాండ్రు, మొనకాండ్రురు. మొనకాలు)

1. శూరుఁడు

కం. ఎట్టి మొనగాండ్రు లేనియుఁ, గట్టిగ నా
యెదుట దిటము గలఁగఁగఁ జెఱతు, న్నెట్టు
కొని నేఁడు మిగుల, న్బొట్టెఁడ వీ వెట్లు నిలిచి
పోరెదు చెపుమా... అచ్చ. రా. బాల. 202.

2. ముఖ్యుఁడు, ప్రధానుఁడు (శ. ర.).

వి. సేనాధిపతి.

కం. అని యతఁడు వల్కఁగా నింద్రుని మొగ
మును జూచి నారదుఁడు మే లింకన్, మొన
గాండ్రకు మద్దతుగ, నసి సేయఁగ వేల్పు లొజ్జ
నంపఁగ వలయున్. మల్లు. పు. 2. 10

మొనకాలు. వి. (మొన + కాలు) పాదాగ్రము, కాలికొన.

గీ. కఠినవక్షోజశైల సంఘట్టనమునఁ, దిరిగెఁ దరఁ
గలు భూమి భృద్వరుల, సత్త్వగరిమ యెంచని
బలు మొనకాళ్ళమీఁద, నడరు జడమూర్తులకు
గెలు పగునె యెందు. ఘటికా. 2. 126.

మొనకెక్కు అ. క్రి. (√మొన) అధికమగు హెచ్చు.

కం. మనసు గరగించు సిగ్గులు, మొనకెక్కని కోప
ములను ముచ్చటగా నూతన భూషణములు
గోరుచు, మొనయుట మొదలైన వెల్ల ముగ్ధల
చేష్టల్. గంధ. 1. 38.

మొనకొను. అ. క్రి. (√ మొన) 1. తోఁచు, స్ఫురించు.

కం. చని యమ్మునిని గనుఁగొనఁగను, దనపాదాం
గుష్ఠమునను, ధర వ్రాయుచు నిల్చిన నెవ్వతె
వీ వనినను, మునివర చిత్తమునఁ దెలియ మొన
కొను ననియెన్ .. ఆధ్యా. ఉ. 224. పా.

2. సమీపించు, చేరువగు.

కం. వినవైతి రిట్టి హేతువు, జనియింపఁగ వలసె
మనకు సాంఘాతికమై, మొనకొనియె
మరణకాలం, బనుమానం బింక నేమి యనవుడు
నంతన్. రంగా 3 155.

మొనగాలు వి. (మొన + కాలు) అశ్వగతి విశేషము.

గీ. పొలుచు నాస్కందిత విశేషము మొనగా
ననఁగ. ఆం. భా. 2. 198

ఉ. వీతకళీనమై యతులవేగమున న్మొనగాలు
ద్రొక్కు తృష్ణా తురగంబు నెక్కి యలసస్థితిఁ
జెప్పడకుఁడు వానికి, జేతఁడు నేల మేరుగిరి
సింధువు వత్సపదంబు దూఁటతృష్ణాతనుఁ
డైనవానికి నిజాంతర్గతార్థము దవ్వు పెద్ద
యున్. వేం. పంచ. 2. 150

మొనగుబ్బ. వి. (మొన + గుబ్బ) స్తనాగ్రము.

చం. ఒకనికి మోముచుంబనము లొక్కనికిన్ మొన
గుబ్బ పోటు.. హంస 4. 59.

మొనగురుపు వి. (మొన + కురుపు) వ్రణవిశేషము

కం. కని దీని నెత్తఁ దోడ్పడు, మనుజుని దలఁ
పగఁ బసులమారిరో వచ్చె, న్మును గండ
మాల మీఁదను, మొనగురుపుం బుట్టె నన్న
మోసం బాయెన్. ద్వా. 1. 53.

మొనగోరు వి. (మొన + గోరు) నఖాగ్రము

వ.. మచ్చరంబున విచ్చలవిడిఁ గదిసి పయింబడి
జెడిదములగు నిడుద మొనగోళ్ళ గ్రుచ్చినఁ
దామును నెదిరి పైకొని కొట్టుతఱి ...
చంద్రా. 2. 84.

(ఇది భల్లూక వర్ణనము)

మొనచే(సే)యు స. క్రి. (మొన + చేయు)
వాఁడిచేయు, పదనుబెట్టు

ఉ. చిత్తజుఁ డల్గి తూపు మొనచేసినఁ జేయఁగ
నిమ్ము పైధ్వజం, బెత్తిన నెత్తనిమ్ము వచియిం
చెదఁ గల్గినమాట గట్టిగా విజ. వి. 3. 15.

అ. క్రి. 1. ఉదయించు, పొడచూపు.

ఉ. తోయజవైరి మాసె రవి దూర్పుదెసన్ మొన
చేసెఁ జుక్కలుం, జాయలు దీసె ...
కృ. శకుం. 3. 54.

మ. కటి దొడ్డైన నౌటఁ గన్గవ కటాక్ష శ్రీల
గర్వంబు చూపుటఁ జన్నుల్ మొనవేసి
యుంటఁ బగడంబున్ దార్కొనన్ మోది
పూనుటఁ దారుణ్యపు బందుకట్టగుట మేమం
దీపకుం జెప్ప నెచ్చటికో పోయె మిటారి
బాల్య వయస్సమాత్ర ప్రాప్త దౌర్బల్యమై.
చం. రా. 6. 72.

2. మోహరించు.

సీ. మోహరించె ననఁగ మొనఁ జేసె ననితోఁచు ..
ఆ. భా. 3. 101.

మొనదేఱు అ. క్రి. (మొన + తేఱు) నిశితమగు
వాఁడి కలది యగు.

గీ. నృపుతలఁపు రేఁపె నప్పుడు మాధు పదపాంగ,
సాన మొనదేఱినయనంగశరమనఁగ.
రా. వి. 3. 130.

మొనపడు అ. క్రి. (√మొన) ఆవృతమగు, కప్పఁ
బడు.

కం. విని కడఁగి యసుర లెనుబది, యొఁమిదివే
లొక్క మొగిన యెత్తిన హరియుం, గినిసి
విశిఖంబు లేసిన, మొనపడె గగనంబు మొయిలు
మూఁగిన మాడ్కిన్.. ఉ. హరి. 1. 147.

మొనపల్లు వి. ఔ. (మొన + పల్లు) దంతాగ్రము.
పంటికొన

సీ. చక్కెర కెమ్మోవి చవిచూడనే కాని మొన
పల్లు చుఱుకున మోపరాదు.. దశా. 2. 311.

సీ. మొనపంట మడుపు వేఁడిన నీక యొసంగ
నందుచుఁ జఱుక్కని మోవి నొక్కుదాని....
ఉ. రా. 1. 319.

మొనపు. అ. క్రి. (√మొనయు) 1. కలుగు, పుట్టు.

గీ. తనతనూజుని బిరుదగాథలు వినంగ, మొనపు
వెఱపున సురరాజు మొగము, తెల్లఁబాఱు
నీఁకనని తెలిపెడు భంగి నాస, తిలలామంబు వద
నంబు తెల్లఁబాఱె ... వరాహ. 3. 5.

సీ. గళలిప్తకస్తూరికారేఖ లొరిబలు నునుఁజెక్కుల
జవాది మొనపుమదము.

గీ. అంగసంభవుమదపుచేనుంగు లనఁగ, వఱలు
దురు వీరుఁ బణ్యలావణ్యవతులు...
చంద్రా. 1. 32.

2. ప్రకాశించు, ఒప్పు.

గీ. తోఁచె హరిణాంకబింబంబు నాఁచుతోడి,

దొడ పుగతీ . చిలువ, చిలువసిరువిధాన వెన్నెలలు మొనపె .. వరాహ. 4. 147.

3. హెచ్చు, అతిశయించు.

కం. అరుదెంచినఁ బనిచెపములఁ, బరిచారిక లెల్లఁ దొలఁగఁ బార్థివుఁడు మహో, హాంపర్యంకమునకు నా, తరుణిఁ గరము పట్టి తిగిచి తమకము మొనపన్. వరాహ. 4. 180.

చం. .. మంత్రి పురోహితదండనాథశా, సనధరులాక్షణాబ శుభసంభ్రమ సన్నహనానులాపముల్, మొనపగ నమ్మహానగరముం గయి సేయఁగఁ బంచి రెంతయున్... వసు. 5. 63.

స. క్రి. 1. మొనయఁజేయు, పూనఁజేయు

సీ. సముద్రగకలశముల్ చక్రవర్తి అటంచు మొట్ల మారుఁసరి మొనపఁ దగునె .

గీ. గబ్బిమన్న ఋగవకు. చంద్రా. 4. 127.

2. కలిగించు, పుట్టించు.

మ. వనిత ల్నవ్వఁగఁ గౌఁగిలింపఁగ నిశ్వాసింప గానం బొనగ్పు నదల్పం బలుక న్మధూసవము గూర్పం దన్న నంటన్ననల్, మొనపుం బొన్న కురంటకంబు తిలకంబు న్సిందువారంబు ప్రేం, కణము న్పంపగి గోఁగును న్వకుళముం గంకేళియు న్మావియున్. రామా. 1. 190.

సీ. జోడన ల్దూఁటించుచోఁ గవ్వపుంగొండ వెను వెంటఁ బుట్టచెండనువు మొనప ..బహు. 3.6

మొనయించే. స. క్రి. (√మొనయు)

1. మొనయఁజేయు, కలిగించు.

గీ. మల్లికాయోగ మంది సంపఁగి సువర్ణ, పుష్పములు పెక్కు మొనయించెఁ బొలఁతిమాడు...
ఉ. రా. 1. 171.

3. వ్యాపింపఁజేయు.

సీ. వినుఁగెంపు వగఁజాలు మనుఁగెంపు తెగడాలు మొనయింపుకుండలంబులు వెలుంగ ....
ఉ. రా. 1. 99.

మొనయిడు. స. క్రి. (√మొన) వాఁడి గలిగించు. పదనుపెట్టు.

గీ. చెఱకువిలుకాఁ డురం బనుమెఱుఁగుసాన, పైని మొనయిడు కాంచనాంబకము రేఖ ...
దశా. 2. 232.

మొనయు. అ. క్రి. 1. యత్నించు, పూను.

కం. చని ఖాండవంబు గాల్పఁగ మొనపి మహా హాస్తియూథముఁబోని ఘనా, ఘనములచే బాధితుఁ డయి .. భార. ఆది. 8. 249.

గీ. సత్యమును శౌచమును...కలిమి పుణ్యవృత్తం బిది గలుగువరుఁడు, మొనయు దీనినూఁతగఁ గొని మోక్షమునకు ..భార. అశ్వ 1. 192.

గీ. మూఁడులోకంబులను గావ మొనసినట్లు, నేత ముమ్మొనకయిదువు చెన్నుమీఱ . .
హరి, ఉ. 6 34

ద్వి. మునిశాపభయమున మునిఁగి యొండాడ, మొనయక యూఁకొట్టి మొక్కుచునున్న..
ద్వి. హరిశ్చ. పూ. 1417 పం.

2. కలుగు, జనించు, పుట్టు,

చం. అనుటయు నాదిదేవుఁ బరమాత్మ, గనుంగొన నెమ్మనంబులన్ మొనయుకుతూహలాంకురము మోడ్పడ... నృసిం. 1. 83.

కం. అవ విని ధర్మతనూజుఁడు, జనపతులుమ గృష్ణుఁ జిత్తసరసిరుహములం, దునిచిరి పులకాంకురములు, మొనయఁగ నానందబాష్పములు వెడలంగన్... ఉ. హరి. 2. 61.

కం. అనుమాటలోను వెలిగా, మొనసిన పేరాస వారముఖ్యయుమఱి తజ్జననియు నొంశొరుఁ, గడవం, జని దిగ్గనఁ దలుపు దీసి సంభ్రమ మొదవన్. విప్ర. 4. 63.

3. సంభవించు. తటస్థించు.

మ. ..విఘ్నంబు పూజావిధిన్, మొనయున్ దానవచంద్రుఁ డద్భుతరసాంభోరాశిమగ్నాత్ముఁడై.
ఉ. రా. 3. 219.

సీ. దైవంబుకృప లేక తను బ్రోవఁడెవ్వఁడు, మోహ మగ్గల మైన మొనయుఁగీడు. ..
రామలింగ. 10, సారంగ. 2. 117.

4. అవతరించు.

కం. మోహము లేక జగంబుల, మోహింపఁగఁ

చేయ నేర్చి మొనసినకృష్ణున్, మోహింపి చెద
మని యెడి, మోహమున విధాత దాన మోహి
తుఁడయ్యెన్. భాగ. 10 పూ 5-3

కం. అని పలుకుచుండ నిద్దఱు. వనితలు తత్పూర్వము
వెకలి వలరాయనిపూ, దోననుండి వెలికి మొన
సిన,కనదనుపమగంధిలాస్త్రశికలొ యనఁగన్.
సుద. 6 21.

5, ఒప్పు, శోభిల్లు.

సీ. ముత్యాలముగ్గులో మొనయుసత్త్వస్థలఁ దమ
యంగసంగ సౌఖ్యములవలన

గీ. అల్లతపసి, యింతులును నేర్పుమై సేవ్వగి తు
రన్న .. రామా. 1 124

కం ఆలవడ శబ్దార్థములకు, తెలువాలగు నన్య
క్తృప్తిస్ఫురియించి సముజ్జ్వల దుత్ప్రేక్షావ్యంజన,
ములచే నుత్ప్రేక్ష యనఁగ మొనయుం గృతు
లన్ .. కావ్యా. 5. 44.

గీ మొనసె నొకకడ సామిసంపుల్లమల్లి, పాటలీ
చంపకోత్పల ప్రౌఢిమములు... పారి 3 46.

6 ప్రత్యక్షమగు, గోచరించు.

కం. తొల్లిటిమునులు తపంబులు, మొల్లముగాఁ
జేసిరి శౌరి మొనసినపిదపన్, సల్లలితంబుగ
వేఁడరె, యుల్లములకుఁ బ్రియములైన
యుచితార్థంబుల్ ... కుచేల. 1. 95.

7. రూపొందు

సీ. తనయత్వశక్యత నడుమనె తాల్చి సాంగరై
మొనసినయతను సమ్మోహవిద్య ...
వసు. 2 27.

8 నశించు, అణఁగు.

చం. తనదగు సంతతిన్ గనలి, తానె వధించిన
పాపముల్ చెడన్, మునిగెఁడునాగుణాగ్ర కిణ
ముల్ మొనయంగ శమంతపంచక, మ్ముననఁ
క్షితృతర్పణోచ్ఛలనమున్కలు వెట్టు భవద్భుజా
యుగం, బున కిదె వందనంబు భృగుపుంగవ
రూప విహంగవాహనా. మనుచ. 6 109.

9 సిద్ధమగు, ఉన్ముఖమగు.

గీ. . పెఁకిఁ, తెవఁగి యుర్వను బ్రభవింప
మొనసి యున్న . భా. అని 5 56.

10. వ్యాపించు, అలము.

మ. అనిలో గైరిక దైత్యవైరి దరహాసాంకూరము
ల్మోవిపై, మొనయం గొండొక నిల్చి
పారి. 4 12.

సీ మొనయు సంపతులకు మోహమీవై బరి
ననుమాడ్కిఁ జీకటు లలమె దిశల....
దశా. 7. 152.

కం చిత్తజుఁడు జగముపైదం, డెత్తును నరియిద్ద
మంపు చేసుఁగనంగా, హత్తుకొనె దిశలఁ
దిమిరము, ముత్తెపుఁ జాడోలి యనఁగ మొన
సెం దారల్ రసిక. 4 98.

11. జరుగు

కం వెనుకకు మొనసి కదింబనఁ. బెనఁచి తిరిగి
నిఖిలలోక భీకరుఁడగు న,ద్దనుజేంద్రు ననా
యాసంబునఁ జంకిట నిఱికి యింద్రపుత్త్రుఁ
డచలుఁడై . నిర్వ. 7 89.

12. ఆది కొన్నిచోట్ల వాక్యాలంకారముగఁ
బ్రయోగింపఁ బడును.

గీ. మొనసి మొలనూలి మువ్వల మొరప మమరె,
కు. సం. 8. 179.

ద్వి. మోసమై మీచేత మొనసి కోల్పడితి, నో సం
యమీశ్వర యోవరబ్రహ్మ.
రం. రా. బాల. 44 పొ. 31 పం.

స. క్రి. ఆచరించు, చేయు.

సీ. మునులమై తపములు మొనయుదమా యని
మౌనులై యుందురు మాట లేక....
భాగ. 10. పూ. 454.

కం. తనమునఁ బుట్టినశోకము, లనయము భక్షింప
దనకు నాఁకలి బెడదే. విను మును సోదర
పోషణమున కెవ్వఁడు కష్టవృత్తి మొనసెం
జెపుమా. నా. పంచ. 2.135

అ. క్రి, స. క్రి మార్కొను, ప్రతిఘటించు.

చ. అనుపమదివ్యశస్త్రధరులైన యమర్త్యుల
కాహవంబులో, మొనయక కాలకేయులు

సముద్రముఁ జొచ్చి.. భార. ఆది. 3. 9.

గీ. కనిమపెఱిగిన యంతకుకంటె యంత్యకాల
రుద్రునిదిర్ప మకాండమృత్యుముఖము నుగ్ర
భావముదోఁచు మొనయు వీరసమితిఁ దెగ
టార్చునప్పు డాశల్యునందు.
భార. శల్య. 1. 252.

గీ. ముజ్జగంబులు నొక్కటి మొనసె నేని, మీఱి
నీదాఁక రాసిత్తుమే నిశాచ, రేంద్ర నీసత్త్వ
మొగిని నీ వెఱుఁగ వెందు, నిన్ను మార్కొని
మర్త్యులే నిలుచువారు రాజ. చ. 2. 57.

గీ. సత్కవీశ్వరు నెదురింగఁ జాల కవలఁ, జెదు
కూఁతలె కూయును జెనఁటి మొఱకు, మత్త
కర కుంభవిదళ నోద్వృత్త హరిని, మొనయ
లేకను గుక్కలు మొఱుఁగు నటుల ...
భోజసుతా 1. 13.

జః మొనవు, మొనయించు.

మొనలిడు. అ. క్రి (√మొన) అంకురించు, మొలకెత్తు.

సీ. తీఱిమీఁద లేఁతకెంగే లిడి తడవుచో మొనలిడు
నొండొక ముద్దుఁజెలువు... కళా. 6. 196

మొనలెత్తు అ క్రి. (√మొన) మొలకలెత్తు.

కం. ననలు మొనలెత్తెఁ దేనెలు, చినికెం జిగురాకు
గందెఁ జెదరె వలితతుల్, దనువున నిపూఁదీఁ
గకు, ఘనమైన నృసింహుపొందు గలుగఁగ
బోలున్ వరస 5 175.

మొనల్పడు. అ. క్రి (√మొన) మొనలేర్పడు.

చం. కొనలు మొనల్పడఁ గొఱడు కోలవిదంబున
దూయఁ జెక్కు చక్కని కుఱుమట్టపుం జి
ఱుతకట్టియ నోరు కొసంగి కొట్ట నెత్తిన
మునికాళ్ళ గోళ్లుపడఁ ద్రెంచి తటాలునఁ
గుక్కపట్టెడం, గొని పువిఁ గట్టు పట్టి నృప
కుంజరు చెంగట నొక్కఁ డుద్ధతిన్.
చంద్రా. 2. 95.

మొనవ్రేలు. వి. బొ. (మొన+వ్రేలు) అంగుళ్యగ్రము, వ్రేలికొన.

మ. లలనాచిహ్నము నొయ్య నొయ్య మొనవ్రేలన్
నేల వ్రాయించి నిశ్చలవృత్తి స్వరవర్ణపూర్ణఫల
కాసంగబు నొందించి. నెయ్యంపు టొజ్జలు
. వసు 3 100.

మొనసెలవి వి (మొన + సెలవి) సెలవి మొన, సృక్వాగ్ర భాగము

కం మొనసెలవి యొత్తి ప్రియు నాననమున్
మూర్కొనుచు వట్టు నా కెడు వేళన్. .
మనుచ. 6 78.

మొన్న. వి. బొ (మొదలు+నాఁడు, క. మొన్నె)

1 కడచిన దినమునకు పూర్వదినము.

కం నిన్నన మొన్నన నావలి, మొన్ననఁ బ్రకృత
తిథిముందు మూఁడు వరుసగా నెన్నఁగ సరివడి
వచ్చును... ఆం భా. 1 92.

చం అన విని యుత్తరుండు దగ నజ్జనపాలకు తోడ
నిట్లను, న్మనకొక రాజ్యముం గలదె నన్నును
నిన్నును నిన్న మొన్న పీ, రనితర సాధ్యశత్రు
విజయంబునఁగాంచిన యప్డు గల్గఁ జేసినయది
దక్క.. భార. విరా. 5. 349.

ఉ. అతఁడు మొన్న నున్నతమదాంధత దాడిగ
నేఁగుదెంచి యాస్పోతర మేమి చెప్ప వను
బూఁతకిఁ గైకొన కప్సరోవధూ, వ్రాత నిశాత
పాణినుహవారి సలాలస నవ్యపల్లవా, కై
తవరాయనందన మహావనిలో విడియించె సేన
లన్. ప్రభా. 1. 72

2. అచిరభూతకాలము, కడచిన కొలఁది కాలము.

ఉ. వింటిరె తమ్ములార యొకవింత వినంబడె
మొన్న యేమొ ముక్కంటిఁ గవంగ నెల్ల
తెఱగంటి దొరల్ మును లేఁగి మ్రొక్కి
మీ, బంటుల మమ్ము నొంచెదరు బాధలఁ
బెట్టి సుకేశపుత్త్రి, లక్కంటకులన్ వధించి
మముఁ గావఁగదే శివ యంచు వేఁడినన్.
ఉ. రా. 2. 4.

ఉ. అమ్మక చెల్లి యే మెఱుఁగ దాఁయ మొన్నటి
చిన్నబాల యీయమ్మ... ఇందు. 2. 4

మొప్ప వి. ఒకవిధ మగు జలజంతువు. (బ్రౌ.)

ఉ. చేఁప మెడ కిరు ప్రక్కల నుండు ద్వారములు
(శ. ర..

మత్స్యాదుల శ్వాసకోశములు [బ్రౌ]

మొప్పె. విశే. మూర్ఖుఁడు.

ఆ. ఎద్దుఁ దెలుప వచ్చు నేఁడాదికైనను, మాని దెలుపవచ్చు మాసమందు, మొప్పెఁ దెలుప రాదు ముప్పదేండ్లకునైన... వేమన. 2. 68.

గీ. మణులుఁ గోకలుఁ గస్తూరి మలయజంబుఁ, గప్పురంబును హరియించు మొప్పె లెల్ల, నేకవింశతియుగము లనేక నరకముల వసించియుఁ గాకులై పుట్టుచుండు. శేష. 4. 25,

సీ. అతతాయ బిగాది యడిగుండ బండఁడు మొండికట్టె గులాము మొప్పె గోపు... హంస. 5. 117.

జ. మొప్పెతనము.

మొప్పెతనము. వి. (√మొప్పె.) మూర్ఖత.

కం. ముప్పది యాఱేండ్లది కుం, దెప్పుడు నొక్కరుని నెఱుఁగ దేలాగున నీ, విప్పుడు దిద్దుకొని యెదో, మొప్పెతనము మాన్పవే యు ముంద అవనిలో

చంద్ర. వి. 2. 106.

మొయి(యు)లు = మొగులు. (త. ముహిల్ - బ. మొయిలులు, మొయిళులు, మొయిళ్లు) మేఘము, మబ్బు

కం. మాసె నభోమణి నక్కలు, గూసెం గలయంగ దెసలకుం బలుసాయల్, సేసెం బఱమొయిళు లడరి, మ్రోసెం దమయంతిఁ దూర్యము లుపధ్వనులై. భార. విరా. 4. 66.

కం. ... హరియుగ్ర, గినిసి విశిఖంబు లేసిన, మొనపడె గగనము మొయిలు మూఁగిన మాడ్కిన్... ఉ. హరి. 1. 147

గీ. ... మొయిలు మొగులు మబ్బన మేఘాఖ్య లగును ... ఆం. భా. 1. 71.

మొర = మోర. వి. పశ్వాదులదీర్ఘముఖము.

సీ. కరమూలమున వెండి మొరవంక కడియంబు మూఁడు మూలల లింగ ముద్ర లొత్త... క్రీడా. 101.

మొరడు వి. మోడు, స్థాణువు.

కం. మఱియు కళాకృషి బీజము, మఱియు ధనఫల ప్రదతమాజము తలఁపన్, మఱియ చెలిమఱియ చుట్టము. మతిహీనులు చూడ మొరడుమ్రాఁకులు ధాత్రిన్... కేయూర. 2. 124

సీ. మొరడు వంగిన సెట్టిముసకకు జవరాలి మోము గాననివాని ముకుర మయ్యె వే. పంచ. 5. 165

(ఇట మొరడువంటిది గావున నడుమును గౌణముగా 'మొరడు' అని కవి వాడియున్నాఁడు.]

మొరపము¹. వి. (√మొరయు) ధ్వని, మ్రోఁత

తే. .మొనసి మొలనూలి మువ్వల మొరపమమరె. . కు. సం. 8. 179

చం. . గడ్డమున గూఁడులు పెట్టిన పక్షికోటి పెన్, మొరప మెఱుంగ రెట్లు మునిముఖ్యుని యాతను వంచుఁ దాపసుల్ .. వరాహ. 10. 65,

సీ. చరణంపు సరిపణి మొరపంబు విన్న రంతుల కట్ల యెదురు నిఁతులకుఁ దొలఁగి... ఆము. 9. 64.

మొరపము² వి. శర్కర, గులకఱాయి.

సీ, ...మొరప మనంగ శర్కర దనర్చు.... ఆం. భా. 2. 29.

(క్రొత్త. ప్రాఁత ప్రతిపా. మొరప యనఁగ ప్రాఁత ప్రతిపా.)

మొరము(ర్ము). వి. 1. శర్కర, గులకఱాయి,

ఆ. మొరపవాన పెల్లుగురిసె నుల్కాతతి, డొల్లెఁ బడియెఁ బడుగు నెల్ల కడల... భార. ద్రో. 3. 36.

సీ. మృదుశయ్యపై నున్న మెలఁతకా పల్లేరు ముండ్లు దట్టంబైన మొరప నేల... ప్రభులిం. 2. 24.

2. గరకైన చూర్ణము. [మొరుము అని వా.]

సీ అనువొంద నందంద యల్లార్చు బలుగద శత్రు

దేహంబులు చఱిపి, చదిపి, చదలు మొఱ్మగఁ బరవశక్తి శూలాదులఁ బఱపి పీనుఁగు లుర్వి నెఱపి నెఱపి... హరి. ఉ. 7. 17.

పిండిమొఱుము, పసుపు మొఱుము (వా).

మొఱయించు. స. క్రి. (√మొఱయు) 1. మ్రోగించు, ధ్వనింపఁజేయు.

ఉ. మొఱయించున్ మరుఁ డిక్షుచాప మనిశంబున్ ఉత్సవాటీ మహాపురమధ్యంబున ముజ్జగంబు గెలువన్... భీమ 1. 68

క. వెండియు రాముఁడు...సాం, బుండును శంఖంబు లప్పుడు మొఱయించి రొగిన్.. చిత్రభా. 7. 67.

సీ. తరుణీమణి యొకర్తు తంబురా మొఱయించ వెలఁది యొక్కతె ముఖవీణె యూఁద... వాల్మీ. 3 125.

2 చాటించు.

సీ. మముఁ జొచ్చినా రెఱుంగుము సుమ్ము రిపులని మొఱయించుగతి మాఱుమ్రోసె గిరులు.. కవిక. 2 83.

మ. ... సిద్ధపురీశుపైఁ జమటకు న్మోహాద్రికోత్తంసని,శ్చితవేళన్ మొఱయింపఁ బంచుటయు... విక్ర. 4. 49

మొఱయిక. వి. (√మొఱయు) మ్రోఁత.

క. పదమా మొఱయిక చెలియా,పద మాటికి నీకు బ్రహ్మపదమా... రా వి 4 64

మొఱయు. అ. క్రి. 1 మ్రోయు, ధ్వనించు.

మ. ...రత్నాలతాటంకముల్, మొఱయు న్నూపుర మేఖలా వలయముల్ మ్రోయంగ .. హర 6. 117

మ. కురిసెన్ ఝల్లున నింగిమ్రాని విరిచిప్పుల్ దేవతాదుందుభుల్, మొఱసెన్ ... ఉ. హరిశ్చ. 4 89.

సీ. మొఱయు మేఖలతోడి గురునితంబతటంబు మందయానమునకు వంద మొసఁగ— ప్రబోధ. 1 71.

2. (పక్షులు మొ.) కూయు.

మ. కృకవాకుల్ మొఱసెన్ గృహోపరిఁ ద్రిభంగిన్ ఘర్ఘర ఖర ధ్వనిన్ ... మనుచ. 3.55,

మ. ..త్రిభంగిగా మొఱసెఁ జెంతం దామ్రచూడోపముల్... వసు 4 128.

చం. పరువడి భేకముల్ మొఱయఁ బ్రాగ్దిశనుండి కడంగి తెమ్మెరల్, నెరయ.. శుక. 1. 166.

3 (ధ్వని ప్రవర్తిల్లు, కలుగు

మ. మొఱసెం దివ్యమృదంగనిస్వనము సమ్మోదానుసంధాయి యై... 1. 180.

కం. కురిసె విరిసోనవానలు, దొరసె సుధాంధోవధూమధురగానంబుల్, మొఱసె దివిఁ దూర్యరవములు, విరిసె న్మౌని మానసారవిందము లంతన్. రామా. 3. 117

జ : మొఱయించు, మొఱయిక.

మొఱళి. వి. మోరటి, ప్రియాళము, ఒకానొక చెట్టు.

సీ. దినములోఁ గ్రొత్తయొత్తిన కజ్జెజవ్వాది ముక్కులు మురియని మొఱళిపప్పు... పి శకుం, 1. 98

మొఱసు. వి 1. మొఱము, గులకఱాయి.

చం. పరుషము లిడంగ నాశ్మ ఖురపాతములం గనకాద్రి చెగటన్, గర మపరంజిరా మొఱసు దట్ట ఘనేలలు చూర్ణితంబులై, ఖురశికలట్ల యౌట ...కవిక. 2. 100.

సీ. మొఱపనేల యనంగ మొఱసునేల యనంగ శర్కరిలాపనీసంజ్ఞ వెలయు... ఆం. భా. 2 8.

2. కాఁపులలో నొకతెగ

గీ. పంట మోటాటి పెడగంటి పాకనాఁటి, యర వెలమ లాదికొండారె మొఱసుగోన, కొణిదఁ గాపులు మొదలైనట్టిఁ దనరు, కాఁపులకు నెల్ల మిన్న యక్కాఁపు కొడుకు...హంస. 4. 136. (బ్రౌ. పా.)

విశే. మోటు. మూఢము.

గీ. మొఱసు వెరసు పిశాళి నా మూఢుఁ డొప్పు . ఆం. భా. 3. 8.

మొరిఁటె = మొంటె వి. బాలిక లాడుకొను చిన్న చేట.

కం. అమ్మరో రావే బంగరు, క్రొమ్మొరిఁటెను ముత్తియములు గొని తేవే... సమీర 2. 70.

సీ చేట నా శూర్పంబు చెలఁగు మొంటె మొరిఁటె యనఁ బ్రహ్మశూర్పాఖ్య యలరుచుంతు...
ఆం. భా. 2. 240.

మొఱ = మొఱ్ఱ వి. [క. మొఱె] ఆర్తధ్వని.

గీ మొఱ్ఱ యన మొఱ యనఁగ వాపోక యనఁగఁ, గూయి వాఁ గూఁత నాఁగ నాక్రోశ మొప్పు ... ఆం భా. 1. 115.

కం, ఆమొఱఁ వేమఱుఁ జెవి నిడి
మనుచ 4. 87

గీ. ఏను మీచెలి నిం తేల యొరవు సేయ, ఎంత వారైన మొఱ యాలకింతు రకట, ప్రాణ సఖులరె కావరే ప్రాణ మిచ్చి. మమత విడువక మాన్పరే మధుపబాధ... పి శకుం. 2. 75.
వరాహ. 8, 34.

జ. మొఱయిడు, మొఱవెట్టు, మొఱవైచు.

మొఱఁగు స. క్రి. 1. వంచించు, మోసగించు.

సీ. .. అనిమిషసంఘంబు నొక కారణమునఁ బావకుఁడు మొఱఁగి. ఆయరిగి తనదు గుప్తి యర్థించి గోవుల, నాశ్రయించె... భార. అను. 3. 101.

మ, కమలాభర్త భవద్విరోధిపయి చక్రంబుం బ్రయోగింప నుత్తమశస్త్రం బది యాత్మ నామ కఖిదాదర్పాంధు నిన్నున్ మొఱంగి మహోరాహువుఁ దున్మియుం దుమును కేఁగెం గాక చక్రంబు చేఁ,దుమురై పోవని వారలుం గలరె నీ దోషంబు గాదే శశీ. వసు. 4. 31.

కం. విను ముత్తమురాలుసుమీ, జనపాయక జనకతనయ సందేహపడం, బనిలేదు మాకుఁ దెల్లము, జనులకు మము మొఱఁగ రాదు సకలక్రియలన్. భార. అర. 7. 183.

ఆ. నీడఁ గడవఁ బాఱ నేఁకు వెలి గాఁగ, నడుగు వెట్టి తిరుగ నాత్మ మొఱఁగి, యొకటిఁ దలఁప నరుల కొదవిన నొదవ దే,కరణి మృత్యుదేవిఁ గన్నుఁ బ్రామ.. మనుచ. 4. 106.

2. కప్పిపుచ్చు, మాటుపఱచు : పొంచు

గీ. పంచభూత సుధాకర భాస్కరాత్మ. రూప మగురూపు నీరూపు రుచిరరూప, మొఱఁగెదవె మాకు వ్రేళ్ళతో మొదలు చూచి, చెట్టెఱుఁగు వారి కాకులు చిదుమ నేల. ఉ. హరి 4 95.

పీ, లీలతో నా మొఱాలింపఁడే మొఱఁగుల మొఱ లెఱుంగుచుఁ దన్ను మొఱఁగుఁవాడు
భాగ 8. 87.

గీ. ఇంతదడవును నాయొద్ద నిచట నుండి, యరిగెఁ జదువంగ నని భర్త కతివ మొఱఁగు...
కాశీ. 4 85.

వ. ...ఒక్కతరుషండంబు మఱుంగున మొఱంగి యేపునం దూపు సంధించి...
రామా. 5. 318.

వి. 1. వంచన, మోసము.

ఉ .. ఓరి మెఱుంగుఁబోఁడులే, కైపడినైన వేఁడు దురు గాదె మొఱంగు లెఱుంగఁ గోరువా, రై వినరానిమాట లకటా మగవానికిఁ జెప్ప వచ్చునే... వేం. పంచ. 4. 466.

2. మోసపుఁబలుకు, వంచనావచనము.

గీ. ఈవు గోత్రాల వైయుండెదే కుమారుఁ, డుదయ మొందక పోవునో యువిదసుతుఁడు. కలిగినప్పుడు కోడలు కలదె నీకు, వనుచు నేరిమి మొఱఁగు లిట్లాడుటయును...వి. పు 6. 226.

వి॥. మొఱవెట్టువాఁడు.

సీ. లీలతో నామొ ఱాలింపఁడే మొఱఁగుల మొఱ లెఱుంగుచుఁ దన్ను మొఱఁగు వాఁడు...
భాగ. 8. 87.

జ: మొఱఁగుడు.

మొఱఁగుడు. వి. (√మొఱఁగు) వంచన, మోసము

సీ.... వంచన మెనంగు.

గీ. జడుఁగు క్రుక్కు కిటుకు పిక్కుఱుఁగు మొఱఁగు, డనఁగ.... ఆం. భా. 292.

మొఱక. వి 1. మొక్క, మొన, వాఁడి.

కం విఱుగుట గానక నెరయం,దఱతఱకలు వాఱఁ
గొంతదడ వడి గొఱికెన్, గొఱికిన నొగులదు
పగులదు, చిఱుమొఱకలు బోయెఁ నుల్లసిలె
దంతంబుల్ ... వేం. పంచ. 4. 540.

2 న్యూనత, తక్కువతనము [శ. ర.]

విశే న్యూనము, తక్కువయైనది. [శ ర.]

మొఱకడము వి. [√మొఱకు] దౌష్ట్యము.

సీ....క సుని మొఱకడములు.
గీ తలఁపవచ్చినఁ జంపక తొలఁగు నెవ్వఁడు...
హరి. పూ. 9. 170.

మొఱకు (ర్కు) విశే. (సం. మూర్ఖః)
1. మూర్ఖుఁడు.

కం. వెఱఁగంది శౌరి యిట్లనుఁ, దెఱవా మీతండ్రి
నిట్లు దెగి చంపిన యా, మొఱకు శతధన్వ
నిప్పుడ, నఱకెద మోమోట లేక నాచక్రమున
నన్. వి. పు. 6. 283.

మ. మొఱకై యెప్డుఁ బ్రచండకోపుఁ డగుచున్
బోనాడుభూభర్త కొ,క్కరుఁ డాత్మీయుఁ డనం
గలాఁడె... మల్ల. 1. 47.

గీ. పెద్దతెల్లఁ బ్రతిష్ఠించుపిదప లింగ,మూర్తి
యగుఁ గాని శిలయను మొఱకు గలఁడె...
చెన్న. 2. 175.

1. పరుషము.

ద్వి. మొఱకు వెంట్రుకలును ముదురు మీసములుఁ,
గఱకునల్లనిమేను గలచోరు నొకని... ద్వి.
హరిశ్చ. ఉ. 2269పం.

3. క్రూరుఁడు.

సీ. అనుచు నాళాళి పలికినయాగడంపు, ముచ్చటల
కబ్బురం బంది మొఱకుతురక, కఱకుఁదన
మూఁది... రంగా. 2 36.

4. ఒకానొకయాటవికజాతి.

ఉ. పాయక వేరు వెల్లకియు...కానలో, నేయెడఁ
దార యై పొలుచు నెర్కలు మొర్కలు నేక
పాడులన్... కు. సం. 6. 692.

జ మొఱకడము మొఱకుఁదనము.

మొఱకుఁడు = మొఱకు. విశే మూర్ఖుఁడు.

కం ...తల్లిదండ్రులు, మునుకొని చెప్పఁగ వినియు
మొఱకుడై వచ్చినపిదప నిల్పఁగను నం,గన
వశమా చనినఁ జనియెఁగా కనువారన్
భో. రా. 6. 107.

ఆ ముఱికినాఁటివారు మొఱకులు గనపరు, లఱవ
వారు ద్విజుల కాన పెద్ద యనును దేశభాషలను
గుఱిఁబును దిట్టు,నతఁడు దండు దచ్చు శత
పణములు. శృం. 2. 68.

గీ. దీని తేనియఁ ద్రావినమానవులకు. జరయు రుజ
యును దప్పియుఁ జావుఁ గలుగ, దనఁగఁ
గొందఱుబోయలు విని కడంగి, యుఱక
మొఱకులై చఱిఁ బడ నుఱికి రవుడు.
భార. ఉద్యో 2. 278.

మొఱకుఁదనము. వి. (√మొఱకు) మూర్ఖత.

కం. మొఱకుఁదనంబునఁ బెఱచెలిఁ జెఱఁగొని
నీమనుఁ డుఱకఁ జెడఁ బాల్పడె రూ,పఱి యని
నలువకుఁ దెల్పఁగఁ, జఱచెననన్ మింట నంచ
బారులు సనియెన్ అచ్చ. రా. కిష్కిం. 61.

వ. ... మొఱకుఁదనంబున మీఁది కుఱికి బెట్టుగాఁ
బదఘట్టనంబులు పరగించురట్టడి దనుజులును...
ఉ. రా. 4. 291.

మొఱమొఱ. వి. (సం. మర్మరః) బట్టలు లోనగు
వాని మ్రోఁత కనుకరణము.

ద్వి. మురువైనకుచ్చెల మొఱమొఱ మెఱయ
ద్వి. పరమ. 2. 56 పా.

జ; మొఱమొఱలాడు.

మొఱమొఱలాడు. అ. క్రి (మొఱమొఱలు + ఆడు)
(వస్త్రములు మున్నగునవి) మొఱమొఱయని ధ్వని
చేయు (శ. ర.).

మొఱయించు స. క్రి. (√మొఱయు) మ్రోగించు
ధ్వనింపఁజేయు.

సీ. కెంజడల్ పైవ్రాలి కెంపు లీన విపంచి మొఱ
యించు నారదముని యనంగ... రా.వి. 3.9

గీ నాకి మొఱయించి తెగవిండ నాఁ దిగివి
దశా 7. 1. 206., వేం. మా 8 8.

మొఱయిక వి (√మొఱయు) ధ్వని, మ్రోఁత.

సీ మొఱయికనిడుతంతి మొఱయ నానందాబ్ధి
మునిఁగి కన్ఱెప్పలు మోడ్చి మోడ్చి ..
మల్లుపు. 2. 89.

(మొఱయికనిడు = మొఱయించు.)

మొఱయి(లి)డు. అ. క్రి (మొఱ + ఇడు) ఆర్తనాదముచేయు, మొఱపెట్టు.

కం. ఏయెడఁ బతిఁ బొడగానక, ... కూయిడు
మొఱయిడు... కు. సం. 5. 547.

కం. అఱపు లుడిగి పోపో నీయఱ చేతికిఁ బంట్లు
వచ్చినప్పుడు మమ్ముం, గఱచెదవు గాని తగు
నెడ, మొఱయిడు మది యెట్టిదైవములు విని
యెడినో. కళా. 3. 218.

గీ అఱచె వాపోయె నేడ్చెను మొఱలిడె ననఁ
దనరు రోదనమును జేసె ననుట కాఖ్యలు...
ఆం. భా. 3. 84., దశా 4. 84.

మొఱయు. అ. క్రి. ధ్వనించు.

సీ మొఱయికనిడుతంతి మొఱయ నానందాబ్ధి
మునిఁగి కన్ఱెప్పలు మోడ్చి మోడ్చి...
మల్లువు. 2. 89.

జ: మొఱయించు, మొఱయిక.

మొఱవ విశే. వాఁడిచెడినది. (చూ. మొఱవవోవు.)

జ: మొఱవవోవు

మొఱవవోవు అ. క్రి. (మొఱవ + పోవు) 1. వాఁడి చెడిన దగు, మొక్కవోవు.

సీ. మొఱవవోయెనొ వక్రముఖనక్రహరమహాసం
పర్కనిర్వక్రచక్రధార... సిం. నార. 4.

2. క్షీణించు,

సీ. ముదిమి నింద్రియశక్తి మొఱవవోకుండంగ మైథు
నక్రీడ యేమఱమి యుఱవు... కాశీ. 6. 88.

మొఱ(లు)పెట్టు. అ. క్రి. (మొఱ(లు) + పెట్టు) 1. ఆర్తనాదముచేయు, కూపెట్టు.

మత్తకోకిల. ఎంతయున్ మొఱపెట్టె వేగము
లీశ్వరా మము దేవతాహృఁతచేఁ బడకుండఁ
బ్రోవవె యంచు.. దశా. 1 273.

2. కష్టములు చెప్పికొను.

కం. వగఁ బొగులు దీనజనముల, ఖగగమనుఁడు
ప్రోవకున్న గతి యెవ్వరిఁకన్, మగువ విను
రాజు గొట్టఁగ, మొగసాలకు మొఱలు పెట్టు
మూఢులు గలరే... కుచేల. 1. 75.

3. పెద్దగా ధ్వనిచేయు.

వ. ... కనపుఁ గఱచి చే యెత్తి మొఱవెట్టుట
కరులయంద...

ఆము. 4 157. (ఏనుఁగు పక్షమున.)

మొఱవైచు. అ. క్రి. (మొఱ + వైచు) మొఱపెట్టు, ఆర్తనాదముచేయు; పెద్ద ధ్వనిచేయు.

ఉ. ... సమస్త నిర్మాణ ధృతిప్రణాశకరు మాధ
వునిం జెనకంగఁ బోవు గీర్వాణుల బోకుఁ
డంచు మొఱవైచెనో కో యన మ్రోసె నంత
నిస్సాణము పాకశాసనుహజారమునం గదనాభి
శంసియై... పారి. 4. 83.

మొఱసడము. వి. ఉడుపకుక్క, ఉడుములు మున్నగువానిని వేఁటాడెడు శునకము.

ఆ. కాలుద్రవ్వి యునికిఁ గని కొమ్ముటుడుములఁ,
గఱచి తిగిచెఁ గొన్ని మొఱసడములు ...
చంద్ర. 2. 45.

కం. జాగిలములు మొఱసడములు, సాగెఁ గలిసి
చాపముక్త శరగతి వంకా, జాగిలము లెదిరెఁ
బందులకై గోధాదికముగాలి కడరె నితర
ముల్ ... మనుచ. 4. 41.

మొఱి (ఱి) విశే. మొఱ్ఱి (శ. ర.).

మొఱుఁగు = మొఱువు. అ. క్రి. 1. (కుక్క) కూయు, అఱచు.

సీ. ...పెక్కు లయ్యుఁ గుక్క, లిభకుంభదళన
మహిష్ఠనిష్ఠురనఖముఖుఁ డగు హరి మీఁద
మొఱిఁగి యేమి, ఆ. పేయవోవు ...
శార. సభా. 2. 88.

చం ... దవుదవ్వులఁ గన్గొని సారమేయముల్, మొఱుఁగఁగఁ బౌరబాలకులు మూఁకలు గట్టి పిఱుంద రాఁగ. .తూఁగుచు వచ్చె నొకండు భిక్షుకున్ ..

భోజరా. 3. 43., ఆం. భా. 1. 123.

2. ప్రేలు, ప్రలాపించు.

కం. మఱి శివుఁడు భక్తిఁ గొడుకుం, దఱిగిన చిఱుతొండనంబిఁ దనవాఁ డనుఁగా, కెఱుఁగక యేఁటికిఁ గారులు, మొఱఁగెదు నీ మంత్ర తంత్రములు పేకొనునే... శివ. సా. 483.

వి 1 కుక్కకూఁత, భషణము (శ. ర.)

2 ప్రలాపము, ప్రేలుట.

(వ్యవ.) ఇంక నీ మొఱుఁగులు కట్టిపెట్టు.

జ: మొఱుఁగుడు.

మొఱుఁగుడు. వి. (√మొఱుఁగు) కుక్క కూఁత' భషణము (శ. ర).

మొఱువు = మొఱుఁగు (శ. ర.).

మొఱో = మొఱ్ఱో. వి. (భయదుఃఖాదులచే చేయు) ఆర్తధ్వనికి అనుకరణము

మ. పని లే దేఁటికి బాధపెట్ట ననునబ్రహ్మణ్య మైతో మొఱో, యని యుచ్చైర్ధ్వనిఁ గూఁత వెట్ట ముఖశాలాగ్రంబునన్ శ్రాద్ధదేవునిఁ గట్టించెను వీరభద్రుడు .. కాశీ. 7. 89.

మొఱ్ఱ = మొఱ వి. ఆర్తధ్వని.

చం. తగవులు నిల్పఁ జాల్పడిన దైవము వక్కట నీవు ముచ్చవై, మగువల మాత్రకున్ బయిసి మాలిన చేఁతకిఁ జెప్పికొందు మి,జ్జగమున రాజుగొట్ట మొగసాలకొ మొఱ్ఱ పవిత్ర కీర్తియన్, బొగడికఁ గన్ననీవ తలపోసి యొఱుంగుట కాక యచ్యుతా... పరమ. 4. 110.

గీ. మొఱ్ఱ యన మొఱ యనఁగ వాపోక యనఁగఁ, గూయి నాఁ గూఁత నాఁగ నాక్రోశ మొప్పు.. ఆం. భా. 1. 115.

మొఱ్ఱి వి. అంగన్యూనత.

(వ్యవ.) ఆ పెండ్లికొడుకునకు కొంచెము గ్రహణపు మొఱ్ఱి యున్నది.

సీ. మొఱ్ఱన భిన్నత్వ మొనరును...

ఆం. భా. 2. 134.

విశే. 1 అవయవలోపము కలది, మొఱి.

(చూ. మొఱ్ఱవోవు)

2. న్యూనము, (సందర్భాదుల) కొఱఁత కలది

వ. ... ఒరే నీవు నక్కకు వెఱ్ఱిమొఱ్ఱి చేష్టలు చేసిన భంగము సుమీ యనిన మన బ్రతుకే వెఱ్ఱిమొఱ్ఱి దై యున్నది .. మృ. వి. 2. 82.

జ. మొఱ్ఱివోవు.

మొఱ్ఱివో(పోవు). అ. క్రి (మొఱ్ఱి + పోవు.) అవయవలోపము కలది యగు

(వ్యవ.) ఆ కుండ మొఱ్ఱిపోయినది.

మొఱ్ఱో. వి. (భయ దుఃఖాదులచేఁ జేయు) ఆర్తనాదమున కనుకరణము.

గీ. ఒడితేనియుఁ బట్టి మొఱ్ఱో యనంగ, లింగమును గట్ట కుడుగము ... ఆము. 4. 60.

ద్వి. మొక్కలంబుగఁ గుయ్యో మొఱ్ఱో యనంగ, బిగువు పగ్గంబుల బిర బిరఁ దెచ్చి, తగనంటఁ గట్టి రాస్థానంబునందు.

ద్వి. శ. సా. 3. 158. పం.

కం. అందువఁ జావక మిగిలిన, కొందఱు పఱతెంచి యసురకొల్వున మొఱ్ఱో, యందఱ బ్రింగెను దానవు, లందఱకును పీఁడు దారుణాంతకుఁ డనుచున్. మొ. రా. సుం. 132.

మొల.¹ వి. 1. చీల, కీలము.

సి. గఱి గావ నొడళుల విఱిగెడు వస్త్రముల్ దొలఁగు సంధుల కిచ్చు మొలలు గాఁగ...

కు సం. 11. 692.

(నక్షత్ర వర్ణనము.)

సీ. ఇనకరముక్తమై యిలఁబడు నభమని వలువ చాఁచిన వెండిమొల లనంగ...

శివలీలా విలాసము కొమ్మన. 1.

గీ. చిత్తరవుగుబ్బ లేఁపునఁ బెరుఁగు నంచు, నెంచి
మును వల్కి మొనలను నినుపమొలలు, నించ
నవి యంత నిలువక నెరయఁ బెరుఁగఁ,
బొలఁతి నెఱిఁ గంచెల బిగించఁ బోలుఁ జుమ్మి.
అచ్చ. రా. ఆ. 24.

కం. అరపైకంబును జేయని, హరివాసరమునకునై
నిజాత్మజుఁ డనుమన్, గరవాలుఁ జేతఁ
బూనిన, కరణి యినుపమొలకు మేడఁ గాల్చుట
సుమ్మీ. రుక్మాం. 5. 148.

2. త్రాసుముల్లు (చూ. మొలత్రాసు.)

జ. మొలత్రాసు

మొల² వి. 1. నడుము, కటిప్రదేశము

కం. తలుగులపోది యొకదెసఁ బెయ్యలదామెన
యొక్కవలన ననువై యుండన్, మొలమోపి
పెక్కుచుట్లన్, బలుత్రాటం జుట్టి గోపభావం
బమరన్... భార. విరా. 1. 275.

చం. కలచివపీనుఁగు న్వెడఁదకప్పెరయున్ మొలఁ
బచ్చితోళులున్... ఉ హరి 2 126.

గీ. వలదు కుక్కల విడువంగ వలన దేయ, వడిచి
మొలపిడియమ్మునఁ బొడువ వచ్చు...
మనుచ. 4. 20 , ఆం. భా. 2. 136.

2. కట్టుబట్ట.

సీ. తల వీడ మొల వీడ నలుగడఁ బఱచినఁ బూరి
గ్రసించినఁ బోవనీక... దశా. 6. 135,

జ. మొలకట్టు, మొలకత్తి, మొలగులికి, మొలత్రాడు, మొలపూస, మొలవంకి, మొలవిడి.

మొలక(ల్క) = మొలవ మొక్క. (√మొలచే)

క. మొలకె. త ముత్తై,) 1 అంకురము, మొక్క.

సీ. మొలక మొలవ మొక్క ... మొటి కనంగ
నంకుర మొప్పుచుండు... ఆం. భా. 2. 35.

సీ. తోరణమాలికాహీరాంకురచ్ఛాయ వెలఁది
లేఁజిఱువవ్వు మొలక గాఁగ... నైష. 6 82.

గీ. మొనలు చూపినముత్యాలమొలక లనఁగ,
నొఱపు తోఁడుతఁ జెలిపలువరుస దనరె...
యయా. 4 58.

సీ. తనతల నెలమొల్క తళతళ జిగిగుల్క వెలయు
ము త్తెపుతురాబెళుకు గాఁగ.. ఇందు. 1 7.
(నెలమొల్క = బాలచంద్రుఁడు)
ఉ. రా. 1 138,

2. అంకురితబీజము, మొలకెత్తినవిత్తు.

వ. ...చతురవాలికుండు సల్లుపరువంపు మొలకల
చెలువునఁ బెల్లుడుల్లు ఫల్గునాశుగసంతాడనవి
కీర్ణశత్రుశేఖరవజ్రవజ్రంబులవలనను...
భార. విరా 5. 6.

3. మూలవ్యాధి, అర్శము.

సీ. అర్శంబు మొలక యం చనఁగ వెలయు...
ఆం. భా. 2 198.

4. వ్రణమునందలి దుర్మాంస విశేషము (శ. ర.).

విశే. లేఁత, చిఱుత, చిన్న.

సీ. ఈరేడు భువనంబు లేలు సంపదచేడె మొలక
చందురుఁ దాల్చు ముద్దరాలు.. భీమ 1. 4.

కం. మొలకలు రాజకుమారులు, తల్లిదండ్రులు
లేనివారు దయకర్హులు భూతలమునఁ గల ప్రజ
లందఱు, నొలిచిన నొలి నాడెదరు సుబోధను
బాధన్... జై. భా. 1 68.

శా. జీవంజీవసుహృత్కళాధరుఁడు లక్ష్మీభర్త
యుం దక్క న్యయ్యాక్ష వాచంయమవంశ్య
యుమొక్కలక ప్రాయంపున్నరుల్ నేర్తురే,యావి
శ్లైక్కడ... శామా. 4. 86.

సీ. పలుకఱగ నేర్తురు పాటలాధరముల మొల్క
లేనగవులు ముద్దుగురియ... భీమ 1. 94.

మగమొల్క = పురుష శిశువు.

ఉ. ...నాదు సంపదకు దిక్కగుచున్ మగమొల్క
నీకుఁ గన్, బుట్టునో యంటిమే నిలవిపోఁడిమి
గంటిమ... కళా. 4. 74.

మొలకకట్టు = మొక్కకట్టు. న. త్రి. (మొలక +

కట్టు) మళ్ళలో చల్లుటకై విత్తనములు మొలకెత్తుటకు తడిపి ముడియఁగట్టు.

గీ. అంకురదేనియ నానిచి మొలకకట్టి. శర్కరా బీజముల సుధాశాదభూమి, భావజుఁడు విత్త.. పాండు. 3. 191

మొలకట్టు. వి. (√మొల.^{2}) 1. మొలత్రాడు, కటసూత్రము.

ఆ. బంగరు మొలకట్టురంగు మీఱంగ నా,నాగ భోగ మద్రినడుమఁ జుట్టి ... దశా. 2 16,

సీ. వాలుగడ్డంబులు కేల జాడింపుచు మొలకట్ల గచ్చడంబులు చెరుపుచు.. చెన్న. 5 328

2. కట్టుకోక, అంతరీయము.

సీ. మొలకట్టు పాఱుటాకులు జాఱకుండఁగ దీటి కట్టిన బలుతీవకట్టు... చంద్రా. 2. 39.

(శ.ర. వ్రాఁతప్రతి పా. మొలఁగట్టు ముద్రి. పా.)

మొలకకెంపు. వి (మొలక + కెంపు.) రత్నాంకురము, లేఁతకెంపు.

ద్వి, మొలక కెంపులపిడి మొలవంకిఁ జెక్కి... రఘునా. 7 పా. 13 పం

మొలకత్తి వి. (మొల^{2} + కత్తి) బాకు, మొలను చెక్కుకొను కత్తి.

సీ. కిసలయాధరం మేలిపసపుడాల్దుప్పటి కాసె నొప్పగు మొలకత్తి యమర...శశాం. 5 14

మొలకబంగారు. వి. (√మొలక) పుట్టలలో పురుగుల వలన కలుగు బంగారము. (శ. ర., బ్రౌ.)

మొలకబేడలు వి. బ (మొలక + బేడలు) నీట నానఁబెట్టి పొట్టు తీసిన కాయధాన్యముల దళములు.

సీ. శాల్యోదనంబులు సద్యోఘృతంబులు మొలక బేడల పప్పు మోదకములు, తలవంటకంబు లప్పళములు వడియంబు లతిరసంబు వడలాము వడలు ... బ్రహ్మో. 3. 330.

మొలక(కె)లెత్తు అ. క్రి. (మొలకలు + ఎత్తు) కలుగు, అంకురించు.

ఆ. అట సుశీలమగఁడు నరుదెంచి యొకకొన్ని, దివసములకు దొరలఁ దిరియునాసఁ, గోపి తన కులంబు వాసియు వన్నెయుఁ, దలఁచుకొనుచుఁ దెలివి మొలకలెత్త. పాండు. 4. 207.

గీ. ముచికునానంద కందముల్ మొలకలెత్త, రావణాగ్రిప్శ్రిత ప్రథరాతలంబు, శైత్య మొందంగ .. దశా. 7 1. 18,

మొలగ. వి ఒక జాతిచెట్టు.

వ. ....వెలఁగల మొలగల బీఱల గారల వేముల బ్రేముల.. పి శకుం. 2 14

మొలగులికి. వి. (మొల^{2}+కులికి) 1. సస్య విశేషము.

2. జ. ధాన్యవిశేషము (శ. ర.)

మొలకొలికి, మొలకొలుకులు (వా. శ. ర.)

మొలచే(ల్చు). అ. క్రి 1. (వృక్షాదిస్థావరాదికములు) పుట్టు, జనించు.

(క) వృక్షాది స్థావరములు

చం వలపదు రోయఁ బాండవుల వారొక యూఱట లేని త్రిమ్మటన్, బలమఱి వన్య సత్త్వముల పాల్పడి చచ్చినచోటఁ బూరియున్, మొలవదె ...భార. విరా. 3 95,

చ ... తొ,య్యలిహృదయాల వాలమునయం దనురాగ లతా వితానముల్, మొలచె వెలిఁగి యంగజుఁడు మోహనబాణము నారిఁ గూర్చినన్. విక్ర. 4. 146. మనుచ. 2. 10

(చ) సంతోషాదిమనోధర్మములు.

కం తదనంతరంబ రాముఁడు, మొదలగు యాదవుల కెల్ల మోదము వెఱఁగున్, మదిమొలవఁ జక్రధరుపై, వదలక వినువీథిఁ బుష్పవర్షము గురిసెన్. ఉ. హరి. 1, 122.

చం పొలఁతుక గంగచేరువ తపోవన భూములు

చూడ నీమదిన్, మొలచిన కౌతుకంబు దగి
ముట్టఁగ లక్ష్మణదేవు పిన్న నం,దులకు మనో
ముదం బెసఁగఁ దోకొనిపో నియమించితిన్...
నిర్వ. 3 132.

సీ. చూర్ణాలకంబుల స్రుక్కుఁ జక్కఁగఁ దీర్చి
నలువు నెమ్మనములో మొలవఁ బెట్టు...
నైష 7. 172.

(ట) మానవాది జంగములు.

చ. చలువవెలుంగు వేల్పుల రసాయనపుం దొన
పాలవెల్లిలో. మొలచిన ముద్దుపంటపండు కుము
ద్వతి వేడుకకాఁడు తమ్మిలోఁ, గిలిగల చంద్ర
బింబముఖికిన్ సయిదోడు చకోర భోజనం,బుల
నెఱదాత చందురుఁడు పూర్వదిశాస్థలి నొప్పె
నయ్యెడన్. కవిరా. 5. 130.

శా. పుట్టం బుట్ట శరంబునన్ మొలవ నంభో
యాన పాత్రంబునన్, నెట్టం గల్గను గాళిఁ
గొల్వను బురాణింపన్ దొరంకొంటి..
భాగ. 1. 7.

సీ తమ్మిఁ దాల్చినవానిఁ దమ్మిఁ దొల్చినవానిఁ
దమ్మి మొల్చినవాని, దాసించు...
నరస. 1 64.

2 ఆవిర్భవించు, ప్రత్యక్షమగు.

కం. అచ్యుతురాననసూనుం, డచ్చటఁ దా నపుడు
మొలచి యాశీర్వాదం, బిచ్చెనె యింద్రుఁడు
మెఱుఁగులు, దెచ్చెఁగదా ప్రాయమునకు దీవన
వనివన్.... కకు. 3. 45.

3. ప్రాప్తించు, సంభవించు.

మ ... ఇపుడు కక్ష్యాఖ్య ప్రసాదంబుచే, మొల
చెన్ గర్భము నాగమారమణి కాముగ్ధన్ విచా
రింప నే,తలపుం జెంద నెఱుంగనట్టి యబలం
దప్పించుచే తప్పగున్... చెన్న. 1. 202

ద్వి మొలచెఁ గాళ్లను రెండు మును గురుభక్తి.
పండితా. పురా. 109 పా.

కం. ఆలుకయు మదమును గర్వము, నొలుకు
నకారణవిరోధ మొందుజనులచెయ్యుల కెక్కుడై నయాపద, మొలచేను మదబిందుకళా
ములచందమునన్.. కేయూర. 2. 109.

జ: మొలక, మొలకకట్టు, మొలకకెంపు, మొలక
బంగారు, మొలకబేడలు, మొలకలెత్తు, మొల
తెంచే, మొలవబెట్టు, మొలవేయు.

మొలతెంచే. అ. క్రి. (మొలచే + తెంచే స్వార్థమున) కలుగు, పుట్టు.

కం. మునివర నాదగుచిత్తం,బునఁ గౌతూహలము
సాల మొలతెంచి తలి,ర్చున నెలరారెడు..
భార. అను 4. 447

కం. ఏనుఁగు జేయుకెలం గెద,లో నాలోకించి
ధర్మలోభము ధర్మ,గ్లాని కర మయ్యె నని
య,జ్ఞాననఁ బొందుటకు సంశయము మొల
తేరన్. దశకు 592.

సీ తరణికూటమున మే యురలి పద్మిని మేన
మొలతెంచు మధుమద మొలుకకుండ...

గీ. గిరిజ పూజించెఁ బసిఁడితామరల వరదు...
కు. సం 3 351.

మొలత్రాడు. వి. వా. (మొల^{2} + త్రాడు) కటి సూత్రము, మొలకు కట్టుకొనుత్రాడు.

సీ. ముందటిది కూన్కుడి మొలత్రాటఁ దవిలిన
తోఁకగోఁచులవెంటఁ దూలువారు...
ఉ. హరి 1. 102.

గీ. జమిలి మొలత్రాట నినుపకచ్చడ మమర్చి....
విక్ర. 2. 97.

ద్వి. ముప్పిరి యగుదొడ్డ మొలత్రాడుగట్టి...
పండితా. పురా. 100 పా

మొలత్రాసు, వి. (మొల^{1} + త్రాసు) ముల్లు గల త్రాసు.

చం. ధమనియు శ్రావణంబు మొలత్రాసును
బట్టెట నీరుకారు శాణము పటకారు మూస
లు నాణెపరీక్షలమచ్చు లాదిగా, నమరగ భద్ర
కారక సమాహ్వయుఁ డొండొకఁడుండు
నప్పురిన్... హంస. 2, 181.

మొలనూలు వి. ఔ (మొల^{2} + నూలు, స్త్రీలు అలంకారార్థము ధరించెడు కటిసూత్రము, రశన

సీ .. మొలనూలిమువ్వలమ్రోఁత నిగుడ
విక్ర. 8 39

సీ. ధాత్రీమహాదేవి తాల్చినమున్నీటి మొలనూలి
రత్నాఁపుమొగ పనఁగ... ప్ర. ఖా. 1. 54.

సీ. ముత్యాలపేరులు మొలనూళ్ళు .
ధనా. 2 67, ఆం. ఖా. 2. 150

మొలపించు. స. క్రి (√మొలచు) మొలచునట్లు చేయు

ఉ. ఏ యెడ నెన్నఁడున్ గననియుంపును గుల్కెడు
తద్గళస్వనం, బాయతమైనకాతుకము నద్భుత
మున్ మొలపింప... కళా. 1. 92

సీ. కండచక్కెరదీవి దండకెంపులదీవి మొలపించు
చెంగావిమోవిదాని... ఉ. రా 2. 266.

మొలపూస వి. (మొల^{2} + పూస) మొలత్రాటి యందుఁ గట్టెడిపూస, బాలుర కటిసూత్రము నందు గ్రుచ్చుబంగారు మొదలగువానిఘుటిక.

గీ. ఘోరవాలంబు దలపోయ మేరు వయ్యె,
ఘూరితారావళులు మొలపూస లయ్యెఁ, గమ
లినీనాయకుఁడు బొడ్డుఘంట మయ్యె. ననుచు
రాఘవునకుఁ దోఁచె నట్టివేళ.
సీతావి. 2 160.

మొలవ వి. అంకురము.

సీ. మొలక మొలవ మొక్క మోక మోసిరిక
మొలక నా నంకురం బొప్పుచుండు...
ఆం. ఖా 2. 65.

మొలవంకి. వి. (మొల^{2}+వంకి) మొలలో చెక్కుకొను కత్తి.

సీ. మొలవంకికొద్ది బెబ్బులిని గెల్చిననాఁడు గలిగె
నీ ముంజేతి గవ్వదండ... చంద్రా. 2. 57.

చం. అసి మొలవంకి దుస్సి సమరాంగ్భటిఁ జావడి
క్రిందికిన్ గుఖా,లున దుముకన్...
అహ. 1. 104.

మొలవఁబెట్టు. స. క్రి. (మొలవన్ + పెట్టు) నాఁటు.

సీ. ఈ నీఁజానన బావ కుదురుచేసి వలయు బీజము
లెల్ల మొలవఁబెట్టె... కు. సం. 7. 850

మొలవిడి. వి. (√మొల^{2}) పశురోగవిశేషము.

ద్వి. మొలవిడి సెలతెవుల్ ముకుబంతి కవట, తల
యేరు తొడకు వాతము కల్లవాపు, ... అదిగా
నెన్నఁ, గలపసరాలరోగములకు నెల్ల...
నవ. 1. 41 పొ. 3 పం

మొలవేయు. స. క్రి (మొలక+వేయు) నాఁటు, కాకరగింజలు మొలవేసితిని. (శ. ర)

(వ్యవ) చింతగింజ మొలవేసినాఁడు = చాలకాలము నివసింప సంకల్పించినాఁ డనుట.

మొలాజీమతు వి. (హిం. ములాజిమిత్) ఆశ్రయించుట.

శా. రంగారాయఁడు మా మొలాజమతుకై రా
కేఁటికిం జిక్కె ... రంగా. 2. 89.

ఉ. ... మీ,యాదరణన్ మొలాజుమతుకై చను
దేరఁ దలంచినాఁడు స,మ్మోదముచేత రమ్మ
నెడి ముఖ్యముగాఁ దమకౌలు వచ్చినన్...
రంగా. 2. 167.

మొలాము = మలాము, మొల్లాము, మోలము, మోళము వి. (హిం. ములమ్మా) 1. బంగారు, వెండిమొ. వానిపూఁత (శ. ర.).

2. పుండ్లకు పూసెడిమందు (శ. ర.)

మొలుగు(గ్లు) = మోలుగు. వి. వృక్ష విశేషము.

సీ. జువ్వి మామిడి జీడి నురుగుడు మొలుగు పాపట
చంద్ర పసిరిక పాల రేల...
వేం. పంచ. 4. 522.

సీ. గరగుకాయయు మొల్గుకాయ యందుగు
కాయ ఉసిరికెకాయలు మస్తెకాయ,

గీ. ఆది, దైన యూరుఁగాయలు గల వతనియింట,
హంస; 4. 135.

ఆ. పక్కి వేళ్లపిట్ట పరగంగ వెణుతుకు వేరివట్ట.

మిరెము వెల్లులియును. నూరి నీర్పఁ ద్రావి
నూనెయు మొలగాకు, రసము గొనఁగ నెలుక
విషము లడఁగు. (చికి, చి. ని.)

మొల్ల వి. కుందలత, బొడ్డుమల్లె (వృ. వి.)
1. బొడ్డుమల్లెపూవు.

సీ. మొల్ల యనఁ గుందము చెలంగను
ఆం భా 2. 52.

సీ. సన్నజాజులు నురుపొన్నలు గలిగొట్లు మల్లెలు
సంపఁగెల్ మొల్లవిరులు.. ఉ. రా. 3 201

చం ...దృక్తరళకాంతులు నుత్తర మిచ్చు వంత
రాం, తరముల నవ్వులుం గలువతండము
మొల్లలు నంచు ఆము. 2. 20.
పారి. 3. 51.

జ: మొల్లమ్రాను, మొల్లసుగంధి

మొల్లమి^{1}=మొల్ల^{1}ము. వి 1. సాంద్రత, తఱచు

ఉ వాల్లికముల్ సనిద్రకములై పొరలన్ జల
జాత జాలముల్, మొల్లమి నుల్లసిల్లఁ దమ
ముల్ దమముండటిచోటి కేఁగఁగా, బల్లునఁ
దెల్లవారె షవఖల్లరణార్థుఁ గుండె ఝల్లనన్.
రా వి 1. 78.

వ. అవిరళదళకిసలయవిలసితలతావితానంబులు
మరకతకురువిందనిచయఖచితంబులగు సిగ
తులపగిదిఁ జూపట్ట సమకట్టు పల్లుల మొల్లమి
నుల్లసిల్లుచు .. కళా 6 224.

2 వర్గము, గుంపు.

కం. చల్లని కమ్మఁ దెమ్మెరలఁ, జల్లెడు ననుకూల
పవనసంతతు లెసఁగన్, మొల్లమి గని యష్ట
మది, గ్వల్లఘు నాఁబోతు అంకెవైచె న్మింటన్.
రామా 7. 165

గీ. తుటుము మొల్లము మొల్లమి తుట్టె వర్గ,
వనఁగ వర్గము తగు... ఆం. భా. 2. 100.

విశే. సాంద్రము, దట్టమైనది, తఱచైనది.

కం. మొల్లల వైచినలక్ష్మి, వల్లభసుతుఁ గాల్పవే
యవారితవృత్తిన్, మొల్లమిగ జాల వైచిన,
యల్లగణాధిపన కీవె యపవర్గ మజా.
శివ సా 449.

వ .. మొల్లమిగ నంతకంతకు దిగంతంబులు
దంతంబును దీటిచిన యిడుపులంబోలెఁ
దీండ్రింప.. మనుచ. 6 28.

మొల్లమి^{2}=మొల్ల^{2}ము వి. ధనము.

కం అని యిట్లు పలికి మంతన, మున కాతనిఁ
బిలిచి మీరు మొల్లమి గలవా, రని కంసుఁ
డెఱిఁగి యుండును, జన దిచ్చట నుండ నొండు
చాయకుఁ జనుఁడీ. వి పు 7. 103.

గీ తల్లులను దండ్రియును దాము మొల్లమి గని,
మెల్ల సంతోషములఁ జెంది యుల్లసిలఁగ.
దశా 6. 26.

మొల్ల^{1}ము=మొల్ల^{1}మి. వి. 1 మొత్తము, గుంపు

ఽఽధరం బన నెద్ది పొలపంబు పుట్టించు నిల్లాలి
మెఱుఁగుఁ మొల్లములకు.. పాండు. 5. 261.

గీ తుటుము మొల్లము మొల్లమి తుట్టె వర్గ
వనఁగ వర్గము తగు.. ఆం భా. 2. 100.

రగడ. చాలు చాలు నీసంపెఁగ మొల్లము, జాల
కంటవే పాదరి మొల్లము... కువల. 3 127.

2 తఱచు, సాంద్రత

వ.. కొండగోఁటియమఱుగుడుబొందులకు సంద
డించుకంకగృధ్రావళుల మొల్లంబుల మునుఁగు
పడు పల్లంబులును. మనుచ 4 37.

3 పెంపు, అతిశయము

ఉ. పెల్లుగ గుబ్బచన్గవలు పెంపెసలారఁ గడింది
వేడుకల్, మొల్లము మీఱఁ గ్రొత్త తెలి
ముత్తియపున్ రతనంపు సేసప్రాల్, చల్లుచుఁ
బేరటాండ్రు ధవళంబులు పాడిరి కొంద
ఱయ్యెడన్... రసిక. 6. 200.

వ.. అల్లంబు మొల్లంబును... కాశీ 7. 165.

విశే. 1 సాంద్రము, దట్టమైనది.

ఉ. మొల్లపు మొల్లపూఁ బొదల మొగ్గల నగ్గల
మైనతీవలం, దల్లనఁ జల్లనై యొలయు

నందపు గంధవహుఁ గొండ గాడ్పుచే, నల్లిక బిల్లి
కన్ దనరు నామిడిమామిడిక్రింద భూమిభృ,
త్తల్లజుఁ డల్లజాలరిపిధంబునఁ బొంచి హరించె
డెందమున్ ... కృ శకుం. 2. 220.

ఉ ఇల్లొక పట్టునం గడచి యేఁగఁగ నేరని చుంచు
కుట్టులన్, మొల్లపుఁగాఱు కోవలకు మున్న
రకం గొనిపోవఁ జూతురే ...
అచ్చ. రా బాల. 104.

2. అధికము, హెచ్చు.

శా. ...బ్రహ్మాండ భాండంబు భే,దిల్లన్ బెట్టుగ
నార్చి పేర్చి ప్రళయోద్వృత్తాంతకాకారుఁడై,
మొల్లం బైన బలంబులం బొలిచె సమూర్జ
త్ప్రతాపంబునన్ .. భా. రా. యు 1. 374.

గీ మొల్ల మగుకీర్తివాఁ డేఁడి మొల్లలార, శుక
నిగదితునిఁ జెపుఁడు కింశుకములార.
భాగ. 10. పూ. 1015.

ఉ. ఎల్లవిధంబులన్ వినుతికెక్కిన యీపృథు
కూర్మి పత్నివై, మొల్లము లైన సంపదలు
మోచి వెలుంగుచు నున్న నాకు నీ,తల్లి సపత్ని
నౌదు వని తాఁ బలుమాఱును వచ్చి నాకడం,
బ్రల్లదముల్ వచించు నది పల్కులు నే వినఁ
జాల నెన్నఁడున్ ... వి. పు. 2. 12.

మొల్ల²ము = మొల్ల²మి. వి (సం. మూల్యమ్)
ధనము.

ఉ. ఎల్లధనంబు నోటుపడి తిందుకులేశ్వర యింక
నొడ్డఁగా, మొల్లము నాకుఁ జూపుమని ముందట
పారెలు ద్రోచి యాడఁగా, నొల్లక యున్న
సౌబలునకు. . భార. సభా. 2. 194.

కం. నాయింటి మొల్లమునకును, నా యొడలికిఁ
బ్రాణములకు నావారికిఁదా, నాయికరైయె .
దశకు. 5. 55.

ద్వి. తనమొల్ల మతయుఁ దత్కారణమున, సమ
యుడు బస. పు. 4. 897.

మొల్లమ్రాను వి (మొల్ల + మ్రాను) వృక్ష విశే
షము.

సీ. ... మొక్కపు కొక్కెన మొల్లమ్రాను ..
గీ. మొదలుగాఁ గల్గు బహువిధభూరుహములు.
హంస. 4. 11.

మొల్లసుగంధి. వి. విశ (√మొల్ల) మొల్లపూవు
వంటి పరిమళము గలది

ఉ మొల్లసుగంధి నామనసు మోహము నాఁటి
పెట్టి నీవు న,న్నొల్లక పీడనాడెద వయోతగవా
వి. పు 2. 263.

మొల్లా వి. (హిం. ముల్లా) మహమ్మదీయ పురో
హితు లుచ్చరించు మంత్ర విశేషము

మ. . .పై కారవం,బుల మొల్లా పఠియించుచున్
మధుజలంబుల్ జల్లి వేగాడ్పు ఖా,నులచేఁ
జైత్రపు సైదుజీర్ణదళ వహ్నుల్ గంపె
త్రొక్కింపఁగన్ ... చంద్రా. 4. 208.

మొల్లాము = మొలాము.

ద్వి పసిఁడి మొల్లాము గుబ్బల కవాటములు.
ద్వి. పరమ. 3. 146.

మొవము = మొగము. వి.

సీ. మొవమున కెగయు చన్గవపైని నునుమోవి
తళుకుఁ గుంకుమ వసంతములు చల్ల ...
దశా. 2. 273

మొవలి. వి. మొగలి. (వ్య.వి.) పి. శా. శ. 1024

మొవు = మొవ్వ వి. మోవు.

ఉ. నాసిక పేరురిమవ్వపుటవంటికిఁ జై బొమలాఁ
లయ్యె నుల్లాసము చూపుతేఁత మొవు లాఁ
మెయిం దిలకంబు గల్లెడున్ ...
కవిక. 6. 209

మొవుడు = మొగుడు. అ క్రి. ముకుళించు.

కం. కవిసర్ప గారుడం బను, కవితా లత
మొనర్చి గర్వితమద దుష్కవి సర్పంబు
మొగములు, మొవిడించి కలంచి ముంచ మ
దుగ నేర్తున్ ... కవిస.

మొవ్వి. వి. ఒకానొకచెట్టు.

వ. ప్రోఁగువాఱించి రావుల మోవుఁ జువ్వల మొవ్వుల రేఁగుల గోఁగుల రేలలఁ జాలల నొద్దుల మద్దుల విరుగుల నిరుగుల నెమ్ముల ఉమ్ముల   పి. శకుం 2 14

మొవ్వ = మొవ్వు వి మోవు. అరఁటిచెట్టు లోనగు వానియందు పుట్టెడు ముడుతవీడని లేఁత ఆకు మోక.

రగడ. మెఱచు మొవ్వుల వంటి మోవులను మోవులను.   భాను 2. 63

మొసడి వి = మొసలి

తరళము.. విస్మిదియ కా దిది యేను తీర్థము లీసముద్ర తటంబునన్ విదితముల్ దురితాపహంబులు వీని నెన్నఁడు నాడనో, డుదురు సన్మను లీఁదుఁ గోల్మొసడుల్ గొనున్ వడిఁ జొచ్చుడున్.   భాం ఆది 8 148.

మొసరు వి (క మొసరు) 1 పెరుఁగు, దధి

గీ అన్యదైవవితతి నర్చించి కొలువు తాఁ,డిడి ఫలంబు గొనుట పడయఁ గనెడి, సద్వరిష్ఠ. ఫలదు జంగమ మల్లికార్జునునికొలుపు మొసరు మునుఁగఁ గొనుట   కు సం 1. 12.

కం. పెసరుంబప్పేమిటి కని. కసరు న్నెయి గొనఁడు పండుగను గాయకూరే, కొసరుం బలుచని చల్లయె. మొసరుం గనఁ డతనిలోభమున కేమందున్.   బహు. 5 8.

మొసలి. వి. (బ మొసలులు, మొసళులు, మొసళ్లు) నక్రము, జలజంతువిశేషము

ద్వి కని మనఁగుచుఁ దీవ్రగతి వంటి నొక్క, మొసలి యేతెంచి సముద్ధతిఁ బట్టు,కొని పోవదరి నున్న కొడుకు వాపోవ . .

పండితా. మహిమా. 287 పొ.

ద్వి పసనిల్లు వెడలిన భయపడుతల్లి, మొసలి కొప్పించి యిమ్ముల మనఁ గలెనె

పండితా. మహిమా 287 పొ.

గీ. ... ఉడుములన రేల్తిరిగెఁ గుక్క,పిసికి బావులఁ బడుటకుఁ బసులెయొగవు, పెఱలకు మొసళ్లు ...

ఊము 2. 53 , ఆం. భా. 1 160.

మొసలి టెక్కెముజోదు = మకరకేతనుఁడు, మన్మథుఁడు

సీ. కలువఱేచెలికాఁడు గాదిలిసైదోడు మొసలి టెక్కెముజోదు ముద్దుకొడుకు ..

జాహ్నవీ 1 6

మొసలిడాలువే(ల్వ)ల్పు(లుపు) = మకరకేతనుఁడు, మన్మథుఁడు.

కం గోలపయి న్వాలారుం, గోలలఁ బరగించి మరులుగొల్పుచు మిగులం, దూలించుట కిఁకఁ దాళఁ, జాలము నీయాన యో మొసలిడాల్వేల్పా.   నీలా 3 41.

ఇట్లే మొసలి సిడమువాఁడు.

చం కిసలయశయ్య డిగ్గియొకక్రేవ శకుంతల నిల్చియుండఁ దత్కుసుమనవాంక మంటుకొని క్రొత్తవిరుల్గనుపట్టె నెంతయు, న్మొసలిసిడంబువాని నవమోహనవల్లి యొ యంచు రాజు నిం, పొసఁగఁగఁ జూచుచుండె మధురోల్లస దుగ్గములైన చూపులన్ ...   పి శకుం. 3. 74.

జ. మొసలికాటు, మొసలి దోరణము, మొసలిపట్టు మొసలిపోగులు, మొసలిరాసి, మొసలివా మొసలివాతమ్మఁట్లు, మొసలి వాపోగులు మొసలి వాయొఁట్లు, మొసలి బొమ్మలు.

మొసలికాటు వి. (√మొసలి) మకరముఖరూపము గల కత్తి పిడికొన, చిమట,

సీ. పరుఁజుతోపలఁ జీల పట్టించువలుఁగువా యమరువ యోగ్యమైనట్టికావు, మొసలికాటనఁగను మొసలివా యనఁగను జిమట యనంగను తెలఁగుచుండు...   ఆం. భా. 2. 216.

మొసలిదోరణము. వి (√మొసలి) మకరతోరణము.

గీ. మొసలిదోరణ మెక్కియామునఁ దెలంగు,చున్నఁ

బోలియక చెక్కిన యుఱియ బంట్లు, పఱచి
తొలివేల్పు జేని కత్తెఱఁగు దెలుప...
అచ్చ. రా. సుం. 101.

మొసలిపట్టు. వి. (√మొసలి) మకరాలయము, సముద్రము.

కం. పంతమునఁ బ్రొద్దుపస యుక్కిగింతుమొ సత
మొసలిపట్లఁ గినుక నిగుడ నిం,కింతుమొ...
అచ్చ. రా. యు. 16.

మొసలిపోఁగులు. వి. బ. (√మొసలి) మకరకుండలములు.

సీ. మొసలిపోఁగుల నిగ్గుటొ సపరిసాము కూటము
లైన చెక్కుటద్దములవాని ...
చం. రా. 2. 5.

మొసలిరాసి. వి. (మొసలి) మకరరాశి. (చి. ని., శ. ర.)

మొసలివా(యి) వి. (మొసలి మోముతూపముగల కత్తిపిడికొన, మొసలికాటు,

మ. ... జాళువా మొసలివా దీప్తార్చి గాఁగజ్జలా,
న్వితధూమానితరేఖ పైయలుఁగుగా విజ్ఞాన
దీపాంకురా,కృతి నందంబగు వందకం బఘలతా
శ్రేణిచ్ఛిదం జేయుతన్. ఆము. 1. 6. ఆం. భా. 216.

మొసలివాతమ్మంట్లు. వి. బ. (మొసలి + వాయి + తమ్మంట్లు) మకరకుండలములు, మొసలిమోము చెక్కిన కర్ణాభరణ విశేషము.

సీ. మిసమిసల్ నిడిగించు మొసలివాతమ్మంట్లు నొక
కేలఁ బద్మంబు నొకట గదయు ...
విప్ర. 5. 65.

మొసలివాపోఁగులు. వి. బ. (మొసలి + వాయి + పోఁగులు) మకర కుండలములు.

గీ. మొసలివాపోఁగు లింపెసఁగ వీనులఁ బెట్టి తలలి
హొంబొమిడిఃల్ దనర నిల్పి ...
అచ్చ. రా. సుం. 34.

మొసలివాయొంట్లు. వి. బ. (మొసలి + వాయి + ఒంట్లు) మకరకుండలములు.

సీ. మొసలివాయొంట్ల కెంపుల కెంపు దృక్కోణ
సంరక్తరుచులతో సంధిసేయ ...
ఉ రా 280

మొసలిసొమ్ములు. వి. బ. (మొసలి + సొమ్ములు) మకర కుండలములు.

ద్వి. ముద్దుల మొసలి సొమ్ముల చకచకలు, తద్ద
యుఁ జెక్కుటద్దముల నర్తింప...
ద్వి. పరమ. 2. 122 పా.

మొహదా. వి. అడ్డకత్తి, పట్టిసము

సీ. మిహిపసిండి పరుంజు మొహదా కెలంకులతావు
గుజ్జరినేఁత కేవడంబు... మనుచ. 4. 28.

సీ. పట్టిసతామము ల్పట్టె మన మొహదా యన
నడ్డకత్తి నా నలరుచుండు ...
ఆం భా. 2. 215.

మొహరి(రీ). వి. (హిం. మొహర్) ముప్పది చిన్నముల యెత్తు బంగారు నాణెము.

(వ్యవ.) పూర్వకాలమున ధనికులు మొహరీల
పేర్ల నెక్కువగా ధరించెడివారు

మొహరు. వి. (హిం. ముహర్) ముద్ర.

గీ. మీఁగాళ్ళపైఁ బింజె జాగైనదోవతుల్ జిగి
తరం బైన ఫార్షి మొహర్లు... వేణు. 59.

మొహళము. వి. ఒకవిధమగు కూరాకుచెట్టు (శ.ర.).

మో

మోఁకఱ(రి)ంచు = మోఁకారించు. అ. క్రి. (√మోఁకాలు) మోఁకాళ్లు నేలకానువట్లు ముందఱికొఱగు.

గీ. మ్రొక్కమైతిమి భవుఁ డని మోఁకఱించి...
కాశ. 4. 110.

వ. వాఁడు భయభక్తితాత్పర్యంబులతోడ మోఁక
ఱించి నరంబులు నేల సూఁది నమస్కరించి...
వి. పు. 7, 381

మోఁకఱ(రి)ంచుకొను. అ. క్రి. (మోఁకఱించు +

కొను=స్వార్థమున) మోఁకాళ్లు నేల కానునటు ముందటి కొఱగు

వ ... ఘోటకంబు వెగ్గలంబుగ మ్రొగ్గియు నగ్గలిక చెడక మోఁకటించుకొని ...
మనుచ. 4 115.

మోఁకటిల(ల్ల)ఁబడు. అ క్రి. (మోఁకటిల్లన్ + పడు స్వార్థమున) మోఁకటించు, మోఁకాళ్లు నేల కానునట్లు ముందటి కొఱగు.

సీ. ఆర్చి యొకవంక సాత్యకి యడ్డగింప, వాసు
దేవుండు వేఱవంక వచ్చి యుఱము, వ్రేయ
నవ్వీరుఁ డచ్చోట వ్రేసెఁ దత్తఱించి
పౌండ్రుఁడు ధర మోఁకటిల్లఁబడియె
ఉ. హరి. 2. 65.

వ. అమ్మేదినీపతి పార్శ్వభాగంబు బెట్టడఁచిన మోఁకటిలంబడియును . .
భార. శల్య 2 267

*శ. ర. పా 'మ్రోఁకరిలంబడియును' ముద్రి. పా
శ్లో. స విహ్వలః ప్రహారేణ జానుభ్యా మగమ
న్మహీమ్ సం. భార. శల్య. 58 56

కం వీఁక సెడి ఘనగదాహతిఁ, దోఁకయుఁ గద
లింపలేక దుస్సహపీడన్, మోఁకటిలఁబడియె
నేలను, సోఁకోర్వక డగ్గఱంబు నుడినుడి
గొంచున్. భాగ 3. 561

మోఁకటి (రి) ల్లు (లు) = మోఁకటించే. అ క్రి. (√మోఁకాలు) మోఁకాళ్ళు నేలమీఁద నానునట్లు ముందున కొఱగు.

చం. వన మఱి మోఁకటిల్లి రథవాజులు మాఁము
దప్పి నిల్చినన్. భాగ. 10. ఉ 1105.

మోఁకారించు = మోఁకటించే. అ. క్రి మోఁకాళ్లు నేల కానునట్లు ముందటి కొఱగు.

కం, ఒకచేతఁ బట్టి త్రిప్పిన, నొకయింతయుఁ గదల
కున్న నొగి మోఁకారించుక బలిమి రెండు
చేతులఁ, బెకలింపఁగఁ బూనుటయును భేదిల
కున్నన్. కా 4. 73.

కం. పుడమిన్ మోఁకారించిన, వడితోఁ జేయూఁది
శ్రీనివాసయగారే, యడియే వని యొండొరు
లుఁ, బడి దయగాం డ్రసలు పెంటపట్టన కచ
టన్ .. పాంచా. 1. 72.

మోఁకాలు వి. జా. (మోఁదు + కాలు. మోఁద + కాలు శ. ర క. మొణకాలు) జానువు. (బ. మోఁకాలులు, మోఁకాళులు, మోఁకాళ్లు)

సీ ... వచ్చినట్లు, మూర్ఛవోయి మోఁకాళులు
మోవఁబడియె... భార. ద్రో 4. 45

కం శి సుండఁగ మోఁకాలను సేఁలు వెట్టుట,
బేలతనము గాక మీకుఁ బెద్దఱికంబే. .
ఉ. హరి. 1 96,

గీ. ... గాడుపుకుఱ్ఱఁ డవ్వాలునడుమఁ, బట్టుకొని
కిన్క మోఁకాలఁ బెట్టి విఱిచె ...
అచ్చ. రా. యు. 242.

ద్వి మోఁకాళ్ళ మోచేత ముష్టి వందంద, దాఁ
కి చి పడఁదీసి తలలు ద్రొక్కించు ...
రం. రా యు. (చి ని.)

గీ ముడుము మోఁకాలు నాఁగఁ జెన్నడరు జాను,
ఆం. భా. 2 105.

(శ్రీ) రా మోఁకా లొడ్డుట = ఐశ్వర్యము కలుగుచుండ వారింప నెంచుట.

కం. కౌరవనాయక పాండుకుమారులు నీతోడఁ
బొత్తు మనియెద మనఁగా, (శ్రీ) రా మోఁకా
లొడ్డిన, వాఁడవిధముకాదె నీవు వల దనుటెల్లన్.
భార. ఉద్యో. 3 348.

జ మోఁకటించు, మోఁకటించుకొను, మోఁకటిల్లఁబడు, మోఁకటిల్లు

మోఁచెయ్యి(యు)మోఁచేయి వి మోఁదు + చెయ్యి మోఁద + చెయ్యి. శ ర) కూర్పరము.

ద్వి అణుమూర్తియను భక్తుఁడతఁడు మోఁచెయ్యి,
గణనాథ పాదపైఁ గదియించి త్రిప్పియ...
పండితా. పురా. 125 పా.

సీ. కూర్పరంబు మోఁచెయ్యి నా ...
ఆం. భా. 2. 198.

మోఁచేతిమ (డుపు) డ్పుటిల్లు వి (మోఁ చేయి + మడుపు + ఇల్లు) మోఁచేతిమడుపువలె కట్టిన కట్టడము

(రెండిండ్లు కలిపి కట్టిన కట్టడము. శ ర.)

మోఁచేయి = మోఁచెయ్యి వి ఔ (మోఁదు + చేయి. మోఁడ + చేయి శ ర.) కూర్పరము.

గీ. చిత్తజలజంబులో నున్న శివుని వీడి, వెలి నవసి
యుంచువేల్పు సేవించు టెల్లఁ, బాణి నున్నట్టి
కబళంబుఁ జాఱవైచి, కడఁగి మోఁచేయి
నాకుట గాదె తెలియ .. శివధ. 2 118

వ. హాంతకారులపైఁ బడి మడఁగి రెండుమోఁ
చేతుల పోటుల. ప్రబంధ 7౦.

ద్వి. మోఁచేతఁ బగులంగ మొగములు బొడిచి.
పూఁచిన శస్త్రాస్త్రములు పొడిచేసి
రం, రా. యు (చి ని)

మోఁత వి (√మోయు) 1. మోయుట, వహించుట

ఆ. పుస్తకములు జడలు పులితోలు చర్మంబు, కతు
పాలలు వదిలకు లైన, మోఁతచేటె గాని
మోక్షంబు లేదయా... వేమ ? 196

2. బరువు, భారము (శ. ర).

మోఁద. వి. (√మోఁదు) మోఁదుచేత కట్టిన నెత్తురుగడ్డ (శ ర).

మోఁదకట్టు, అ క్రి. (మోఁదు + కట్టు) మోఁదుచేత నెత్తురుగడ్డకట్టు. (శ. ర.)

మోఁదు స క్రి. కొట్టు, ప్రహరించు

గీ. .. శేషించి మెఱసిన ప్రతిభటాలి, మీఁద గవిసి
తుంగలఁగొని మోది నిరవ, శేషముగఁ జేసె
భార. మౌ. 1. 61.

కం రాఁ దిగుచు నెగుచు నగుచుం, బోఁ దట్టుం
బట్టుఁ దిట్టుఁ బోకిఁ బోతి రోఁజున్, మోఁదు
మెడ ద్రొక్కు నెక్కును, మీఁదికి నెగయుఁచు
వంచు మెయి సారించున్. ఉ హరి 6 108

ఉ వేఁదుఱు గొన్న మానవుని వేమఱు గంటియు
విట్టు గాల్చియున్, మోఁదియు నీటఁద్రొక్కి
యను మునొగ్గఁ తీర్పఁ గడంగువెజ్జు న, ట్లేఁదగ
నిన్నిచందముల నీపలిఁ దీర్పుటకై పెనంగితిన్,
ఏమి సేయుదున్. నృసిం 5. 13

2 దెబ్బ, ప్రహారము.

మ. అని నీకే నటు మోఁదులం బడి కడుం బ్రాణా
ర్తుఁడై పాఱిపోయిన సుగ్రీవుఁడు..
భా రా కిష్కిం 203.

ఉ మోఁదుల కోఁక నన్ను జూపినన్
దశకు 4 12

జ మోఁకాలు, మోఁచెయ్యి, మోఁచేయి, మోఁచేతిమడ్పుటిల్లు, మోఁద, మోఁదకట్టు, మోఁదులాట, మోఁదులాడు

మోఁదులాట వి (√మోఁదు) కొట్లాట దెబ్బలాట.

గీ .. వృష్ణిభోజాంధక వీరు లెల్ల, మునివర
నిర్దిష్ట ముసలాత్మకము లైన ముయ్యాంచు
తు గల మోఁదలాటఁ.

సీ జేప్ప యొడొటుప్పలఁ బరిమార్పుటయును ..
భారం మౌ 9౦.

మోఁదులాడు అ. క్రి (మోఁదులు + ఆడు) దెబ్బలాడు

చ . .బోఁటులం, దొడలను వీపులున్ దలలు
నొప్పఁగ డిందిగ మోఁదులాడుచున్ ..
అచ్చ. రా. యు. 194.

మోక = మొక్క, మొలక. వి 1 అంకురము.

సీ మొలక మొలవ మొక్క మోసిక మొటక...
నాకు నంకురం బొప్పుచుండు..
ఆం. భా. 2. 35.

2. వృక్షకము, చిన్నచెట్టు.

గీ ధవళకేతకిధూళి గాత్రమునఁ జఱచి, మోక
మామిడి కొక కొంత ద్రొక్కి నిలిచి, యొడ
లిలోఁ జక్కసగము నా కొసఁగు మనుడు.
నద్రికకన్య తల వాంచె హరుఁడు నవ్వె.
ఉ హర. 5. 56.

సీ లిలకంబు బలు తేనియలఁ బోఁక మోకల

పుష్పుఁ బాకలఁ దావిఁ బుక్కిలించి
భీమ. 1. 97

ఉ. కా యను మేటితప్పు కొడుకా యను సిద్ధపుఁ
బూఁతమోవి మో,కా యను ...
అచ్చ. రా అయో 60

మోకు. వి. లావుత్రాడు, తాడి మొదలగు చెట్లెక్కుటకు నుపయోగించు లావుత్రాడు.

సీ. అనుఁడు రిక్కను లతనిఁ దోడ్కొని తొలఁగి
నేఁగి మోకులు పగ్గము లెన్నియేని, గూర్చి
బిగఁగట్టి తద్దయు వార్చికొనుచుఁ, దప్పెటలు
మ్రోయఁ బ్రోలెల్లఁ ద్రిప్పి మఱియు
అచ్చ రా సుం 65

వ. ఇట్లు తాఁ దెచ్చిన యెద్దు నెనుపోను మెడఁగాడి
గీలించి ప్రచ్ఛన్నరూపంబునం బాదరక్షలు
తోలుమోకు మునికోలయు నంటఁగట్టి పెద్ద
మేడికోల యమర్చిన నాఁగలి భుజాగ్రంబునం
దాల్చి. శేష 5 139

కం. మోకును నిచ్చెనయును దా,టాకుల బందంబు
మెత్తనగు చడదోలున్, జోకగు కత్తుల దోన
యును, దూకంబునఁ బూని నిల్చెఁ దొయ్యలి
యెదుటన్... సురా. 53.

మోక్షకుఁడు సం. విశే. (అ. క్షీ. కా. అ) 1. విడుదల చేయువాఁడు, విడిచిపెట్టువాఁడు

2. ఉద్ధారకుఁడు, కష్టములనుండి తొలఁగించి రక్షించువాఁడు.

మోక్షణము. సం.వి.అ.న. 1. విడిచిపెట్టుట, వదలి వేయుట, 2 నిర్బంధమునుండి తొలఁగించుట, కష్టమునుండి కాపాడుట, 3. (కన్నీరు) కార్చుట, 4. అమిత వ్యయము చేయుట, 5, బాణము మొ.. విడుచుట, వేయుట.

మోక్షద్వారము. సం.వి.అ.న. సూర్య మండలము.

మోక్షపురి. సం. వి. ఈ. స్త్రీ. కాంచీపురము.

మోక్షము. సం. వి. అ. పుం. 1. విడుపు, విడుదల. 2. కష్టమునుండి తొలఁగుట. 3. ముక్తి, జన్మపరంపరనుండి విడుదలయగుట (ఇదియ నాల్గవ పురుషార్థము, 4 మరణము, చావు. 5. (జ్యోతి) రాహుకేతువులు సూర్యచంద్రులను విడుచుట గ్రహణకాలమున విడుపు, గ్రహణము యొక్క సమాప్తి 6 మొక్కపుఁజెట్టు. 7 పాటల (వృ.వి.)

మోక్షి. సం. విశే (న్ జీ. న్.) మోక్షము గోరువాఁడు, ముక్తి పొందువాఁడు

మోఘ సం. వి ఆ. స్త్రీ 1 పాటల కలిగొట్టు. (వృ.వి) 2 విడంగము, వాయువిళంగము (వృ వి)

మోఘపుష్ప. సం. వి. ఆ. స్త్రీ. గొడ్రాలు, వంధ్య

మోఘము. సం విశే (అ. ఆ. అ.) వ్యర్థమైనది, నిష్ప్రయోజనమైనది, 2 సోమరియైనది, అలసము. 3 దినము వి అ పుం. ఆవరణము, కంచె, వెలుగు.

మోఘాలి సం. వి ఇ. పుం. ఆవరణము, వెలుగు. కంచె

మోచ సం వి. ఆ స్త్రీ. 1 కదళీవృక్షము, అరఁటిచెట్టు. 2 బూరుగుశాల్మలి, (వృ వి). 3 నీలిమందు చెట్టు

మోచక. సం. వి. ఆ. స్త్రీ. ముచ్చె, ఒకవిధమగు పాదరక్ష (శ ర.. స సం.)

సీ. పువురుల గెలువఁ దాల్చిన కెంపు జోడుల కఁటి
నంఘ్రుల మోచకలు రహింప...
కృ. శకుం. 3 27.

('మోచికలు'ముద్రి)

మోచకము. సం. విశే. (అ. చికా. అ.) 1 విడిచిపెట్టునది 2. విడిపించునది. వి. అ. పుం. 1. మోక్షము, మొక్కపుచెట్టు. 2. శోభాంజన వృక్షము.

మోచనపట్టంకము. సం. వి. అ. పుం. నీళ్లు మొదలగునవి వడియఁగట్టు సాధనము.

మోచనము. సం. విశే. (అ. ఈ అ.) విడుపు గలిగించునది, నిర్బంధము మొదలగువాని నుండి తొలఁగించునది (సాధనము). వి. అ న. 1. విడుపు. 2. గర్వము, తలతిక్క. 3. వంచన, మోసము.

మోచని. సం వి. ఈ. స్త్రీ మీఁగాలు గుదికాలు

సైతము కప్పుకొని యుండెడు పాపోసు, పార్ష్ణిత్ర (శ. ర).

మోచము. సం అ పుం 1. కదళీవృక్షము, అరఁటి చెట్టు. 2 శోభాంజనవృక్షము.

మోచయిత. సం విణ (ఋ త్రి ఋ విడుచువాఁడు, వదలి పెట్టువాఁడు.

మోచాటము సం. వి అ. పుం 1. రంభాస్థి, అరఁటి దూట 2. చందనము. 3 కృష్ణ జీరకము, నల్లజీలకఱ్ఱ.

మోచికొను స త్రి (మోచు + కొను – స్వార్థము) ఎత్తికొను, వహించు

కం. మోచికొని వాసవాత్మజుఁ, డాచెలువందేరి
నిట్టు లరిగి పురము దృగ్గోచర మగుటయుఁ
దమ్ములఁ, జూచుచు వారలకు ధర్మసుతుఁ డిట్ల
నియెన్... భార. విరా. 1, 155

మోచితము సం విణ. (అ. ఆ అ.) విడిపింపఁబడినది (శ. ర.).

మోచు=మోయు. స. త్రి. 1 వహించు.

సీ. పౌండ్రభూవర నీవు భావంబునందు మకీ
యాంకములు మోవఁ దివిరితేని, నాపాలి
కేతెంచి నమ్రుఁడ వై యేను నీవాఁడ నా
కిమ్ము నీదు చిహ్నముల
హరి. ఉ. 6 203.

గీ. అడుగుఁ జెంది భోగావతి యతిశయిల్లఁ, బరిఖ
లక్ష్మీశుకరణిఁ జూపట్టె ననియె, దాను బురి
కోట యాకాశతటిని మోచి, సమధికోన్నతి
గౌరీశుచంద మొందె... విక్ర. 1 65.

ద్వి. మోవ నోపినవస్త్రములు మోపుగట్టి, లావునఁ
గొనిపోయి లంకియ కిచ్చె ..
పండితా. దీక్షా 74 పు.

ఉ. భూపముఖ్యసన్నిధికిఁ బోయెడు మామిడి
పండ్ల పుట్టికల్, మోవఁగఁ గూలి పుచ్చుకొని
మూఢతఁ గుక్కెడు గ్రామ్య చేష్టితం, బావ
హిలంగ నేఁగి... కళా. 6. 158.
ఆం. భా 3. 119.

2 ఎత్తికొను

ఆ. అకట మనము వచ్చినది కడుదవ్వు నేఁ, డప్పు
డుఁబు సొత్తమని తలంచి, తఱిమి నడచితిమి
లతాతన్వి యిది వడ, గొనియె మోచి కెమ్ము
కొంతదవ్వు. భార విరా 1. 151

కం. వినుఁ డీతగుసంబంధపు, టొసయికఁ గని
మోచి తెచ్చి యిచ్చె వనరె చుల్కని నరులు
కాన మాపుర, మునుకున్ విజయంబు సేయఁ
బుత్రిక నిత్తున్. అము. 6. 119

తాఁకు, స్పృశించు

ఉ. పూచిన తీఁగెలన్ మధురభూరిఫలంబుల వ్రేఁ
గునన్ మహిన్, మోచిన కొమ్మలుం గలిగి..
ఒప్పు వింధ్యాచల పార్శ్వ కానన మవన్యవనీ
విభవోపమాన మై కేయూర. 3 10

గీ. కమియ నామూలచూడంబుగా ఫలించి, యంబ
రము మోచి యున్న యుదుంబరములు..
కాశీ 1 91.

ద్వి. అని పెక్కుభంగుల నారాజుదేవి దనుమోవ
నాడిన దుర్వాక్యములు..
ద్వి హరిశ్చ ఉ 1182 పం.
పాండు 3 1[illegible]

మ. ఒఱిమి ద్రెంపఁగఁ బోలెఁ బాయవడుచుం
బర్యాయశంగాబునన్, గలనూ లెల్లను వంటు
మోపఁదెగి... ఆము 4 3.

(అటుమోవన్ = అతుకువఱకు)

4. అను, ఆక్రమించు

శా. నీ వింకనన్, బాధం బెట్టకు వాఁడి సూది
మొన మోవం జాలు నంతైన నే, నీధాత్రీతల
మీను వారలకు .. భార. ఉద్యో. 2. 251.

5. అంటుకొని పోవు.

చం. కనుఁగవ ప్రామ్నవ్వడంగ నెఱక ల్వివరియంబడఁ
బోర మోవ నెండిన వదనంబులం దెఱచి
పిక్కనయట్టులు దల్లడించుటల్, గనఁబడ
నూరుపు ల్ఘనముగా నిగుడ న్వడఁ గుంది

యారెలుఁ, గునఁ దమవాని బిలుచ్చుచు శకుం
తము లయ్యెడ నిల్చె బ్రమాఁకులన్ ...
పారి. 4. 21.

6 పొందు.

గీ. ... అట్టి వానికి నింద మోవఁ, జేసెఁగా విధి
కటకటా దోసకారి. సారఁగ. 2. 263.

ఉ. ఎల్ల విధంబులన్ వినుతికెక్కిన యీనృపు
కూర్మిపత్ని నై, మొల్లము లైన సంపదలు
మోచి వెలుంగుచు నున్ననాకు నీ, తల్లి సపత్ని
నౌదు వని తాఁ బలుమారును వచ్చి వాకడన్,
బ్రల్లదముల్ వచించు నది పల్మరు నే వినఁజాల
నెన్నఁడున్. వి. పు. 2. 12.

ఉ. ఆవసుధామరప్రభువు నమ్ముని యిట్లను వత్స
విన్ము నా, భావ పథంబునన్ నిను నపాపునిఁగాఁ
గనుఁగొంటి నాగ్రహ, వ్యావృత చిత్తవృత్తి
నిటు లాడితి మీఁ దరయంగ లేక నా, యీవచ
నంబు తప్పు దనయం బెద మూర్ఖత నన్ను
మోచుటన్. పాండు. 5. 259.

7. పోషించు.

ద్వి తన్ను మోచినచోటఁ దగ వట్టె పెట్టి,
మిన్నక సురఁగిన మెత్తురే జనులు ... ద్వి.
హరిశ్చ. ఉ. 2.477 పం.

8 లక్ష్యముగాఁ గొను గుఱిసేయు.

ఉ. చిత్తరు వన్న నిశ్చయముచే నెదు రుండి
మొగంబు చూడ మో, మెత్తును సత్యపుం
భ్రమ సమృద్ధిని గ్రమ్మఱుఁ దక్షణంబులో,
నొత్తుచుఁ దత్తఱంబుఁ ద్రవయున్ మగుడంగ
నిరీక్షణేచ్ఛఁ బో, మొత్తును భర్త చూపు దను
మోచుట దోఁచిన నోసరిల్లుచున్
ప్రభా. 1. 139.

9. క్రి. ఆనుకొను.

సీ. నిమ్మలు మాదీఫలమ్ములు నతిరమ్యముగఁ
బండి నేలపై మోచి యుండు. ...
కు. సం. 7. 930.

2. నిండు

చం... కంజభవాండము మోవ లీల మైఁ, బెనిచిన
దంభహామను నుపేంద్రుని నిన్ను సమాశ్రయిం
చెదన్. మనుచ 6 111.

ఆ ఇతనిఁ జూచి మీకు నెంత మోహము గలు,
దంత కంటె మాకు నధిక మైన, మోహరసము
మూరి మోచియున్నది యాకు, మారుఁ డొక్క-
రూప మాకు మీకు వి. పు. 7 100.

3. మొదలుకొను, ప్రారంభించు

గీ .. శంకరాద్రి, కాననము మోచి మందరాగంబు
దాఁక, ఫౌజుపెట్టి తన్మూలబలము దొరలు.
మనుచ 5 44.

తలమోచు-శిరసావహించు.

సీ. .. ప్రచండమేఘ, కులము లాతని యాజ్ఞ దల
మోచి యతని యాయుధము చిహ్నంబగు
నొడలు నొప్ప హరి. పూ 7 125.

జ. మోచికొను, మోపరి, మోపరిగాఁడు, మోప
రిఁడు, మోపు, మోపుకాఁడు, మోపుకొమ్ము,
మోపుకొలుపు, మోపుదల, మోపెట్టు.

మోజా వి. ఒక జాతిచెప్పు, పాదరక్షావిశేషము

సీ పాదరక్షాభిధ పరగును జెప్పన మలకడమ్మనఁగ
సమ్మాళి యనఁగఁ, దద్విశేషమ్ములు తగుఁ
జాయపోసు పాపోసూడు పుద్దము ముచ్చె
మెట్టు, కవును మోజా యనఁగ.
ఆం. భా 2. 298.

గీ. చరణముల లేఁత చిగురుమోజాలు దొడిగి,
కటిభరంబునఁ గురువేరు కలయఁగట్టి, పాగ
డలును బొడ్డుమల్లెలు పొన్నవిరులుఁ, జొన్ను
వను నాల్గుదిక్కులఁ బఱచివైచి...
పి. శకుం. 3. 41.

మోట. విణ (సం. మూఢ.) 1 మూర్ఖుఁడు, మొద్దు.

ద్వి చదువును సంధ్యయు జపమును వేల్మి,
మొదలు ముట్టఁగఁ బోయి మోట నై బదరి...
ద్వి. నారిశ్చ. ఉ. 1252 పం.

2 స్థూలము, బలిష్ఠము.

ద్వి. మాటున నసుర గ్రమ్మఱ వచ్చి తాఁక, మోటతా డెత్తుక మోఁదె వావాలి...
రం. రా కిష్కిం. 209 పు 8 పం.

వి. కపిలె, ఎడ్లను కట్టి నీరు తోడెడుయంత్ర విశేషము.

సీ. ఏత మనఁగ ఘటీయంత్ర మెసఁగుచుండు మోటనఁగను దద్భేద మొనరు ...
ఆం. భా. 2. 293.

చూ. మోటకత్తి

మోటకత్తి. వి. (మోట+కత్తి) మచ్చుకత్తి, చెట్టు కొమ్మలను గొట్టు పెద్దకత్తి.

ఉ. కట్టినసీలిదిడ్లు సెల కట్టియవిండ్లును విండ్లగా సెకల్, చుట్టి నొసళ్ళపై నిడినజుంజుఱుఁ బల్లసిగల్ కటీతటిన్, బెట్టిన మోటకత్తులును
మనుచ. 4. 33.

ద్వి. మలయంగ నెడరొండిమయి నోర గాఁగ, మొలత్రాటఁ జెక్కిన మోటకత్తియును...
ద్వి. పరమ (చి. ని.)

మోటకము. సం. వి. అ. పుం, న. మాత్ర, గుళిక. న. శ్రాద్ధకాలమున నీయఁబడిన భగ్నకుశ పత్త్రద్వయము, విడదీసిన రెండు దర్భపుడకలు.

మోటనము సం. వి. అ. న. వలఁగఁగొట్టుట, పిండిచేయుట, బద్దలుకొట్టుట. పుం. వాయువు, గాలి.

మోటపాటి = మోటాటి వి. రెడ్లలో నొకతెగ (శ. ర)

మోటబరి వి. బరువు మోసెడియెద్దు (శ. ర).

మోటాటి = మోటపాటి వి. రెండ్ల (కాఁపుల) లో నొకతెగ

గీ. పంట మోటాటి పెడకంటి పాకనాఁటి, కొణిదె కాఁపులు మొదలైన శ్రేణిఁ దనరు, కాఁపులకు నెల్ల మిన్న యక్కాఁపు కొడుకు...

మోటించు. స. క్రి. పోటిగా నిలుపు.

(వ్యవ) దూలము పడకుండ స్తంభమును మోటించినారు (శ. ర)

మోటిక = మొటిక. మొట్టిక వి. అంకుశము, మొటిక.

ఉ ... పరిపాటిగఁ గెంజిగు గద్య దక్షుఁడన్, మోటికలెత్తి క్రొవ్విరులు మొగ్గలు వెగ్గలమయ్యె నయ్యెడన్ (మోటికలెత్తు = అంకురించు అని భావము)... విప్ర 2. 23.

మోటు. వి (సం. మూర్ధః) 1. స్థాణువు, మోడు.

సీ. పాట పాడుదు రొక్కచోట మోటులు సల్లించి కోయిలలకు విందు సేయ ..
ఉ. రా. 1. 170.

ఉ. కాలిన మోటువంటికొలఁగాని శరీరము పల్లవెంట్రుకల్ . వి. పు. 2. 134.

సీ. మోడు మోటనఁగ నొప్పును స్థాణునామంబు.
ఆం. భా 2. 36.
దశా. 9. 19.

2. మాటు, వేఁటకాఁడు పందివేఁటలో దాఁగుటకయి ఉపయోగించుతెర, పల్లము మొ॥

సీ. పట లెత్తుకొని యొత్తుకిటి న మోటాసపడి యేయఁ బోడుతు నీపాద మూవ ...
మనుచ. 4. 64.

సీ. పాదిగువ్వలు మోటుపలకలు పోటుగుంజలు చిక్కములు నురుల్జాగిలములు ...
శుక 1 165.

గీ. జాఁకిడిపంక్తులకు మోటు .. హంస. 2. 84.

గీ మొద్దుగుఱ్ఱము, మూర్ధకహాయము.

ఉ. .. నడకగుఱ్ఱపుమోటుల వేసడంబులం, బెల్లుగ నెక్కి పౌరజనబృందము వోఁ బురి నైదువాళ్ళు భూ, వల్లభుఁ డుండి తాఁ గదలె వాయుజ ముఖ్యులతోడ వేడుకన్... జై. భా. 2. 113.

3. మూర్ధకహాయంబు వెలయును మోటునాఁగ....
ఆం. భా. 2. 186.

విశే 1. పెద్ద, స్థూలము, దట్టమైనది.

గీ. మోటుపలుక నిజాంగంబుమాటు గాఁగ, వెలయ... రావి. 5. 20.

2 పరుషము, కఱకైనది

(వ్యవ.) వాఁడు తఱచు మోటుమాట లాడును

3. మూఢుఁడు

గీ మొఱకు మోటు పిసాళి నా మూఢుఁడొప్పు...
ఆం భా. 3 8.

జ. మోటుకన్ను. మోటుకాఁడు, మోటుపఱచు, మోటువడు

మోటుకన్ను వి. (మోటు+కన్ను) మొద్దువాఱిన కన్ను, ఒక విధముగాఁ జెడినకన్ను

ద్వి. తూఁటు గట్టినకన్ను దూలగొన్నకన్ను,
మోటుకన్నును బాపమునిగినకన్ను
పండితా. మహిమ. 273 పా.

మోటుకాఁడు విఙ (మోటు+కాఁడు. బ. మోటుకాండ్రు. మోటుకాఱు) మోటు పెట్టుకొని వేఁటాడువాఁడు

ఉ ఆత్తఱి వేఁపికాండ్రు యమునాంబుతరంగ పరం
పరాకృతిన్, ముత్తర మైనసూకరసముత్కర
మున్ గని మోటుకాండ్రు వి,ల్లెత్తకమున్న
శాజుమది కెక్కెడునట్లుగ దీని మిత్తికిం, బుత్త
మతుంచు బట్టెడలు బోరన దుయ్యక భయంక
రాకృతిన్.. మనుచ. 4 4'.

మోటుపఱచు, స. క్రి (√మోటుపడు, 1. నఱకు ఖండించు

గీ మెఱసి సీదుసవాండిరి ముక్కుసెవులు,
మోటుపఱచినఖడ్గంబె మ్రోఁ గ్రాల ...
భా. రా. యు. 361.

(మోడుపఱచు. శ. ర. పా.)

2. కొట్టు, ప్రహరించు.

కం. మోదిన నప్పాలబోనపు, జోదులు వెండి
యును వాఁడిసురియల గుదెలం, గైదువుల
నారసంబులఁ, బాదుకొని కలంచి మోటుపఱ
చిరి వారిన్.
అచ్చ. రా. యు. 133.

మోటువడు. అ. క్రి. (మోటు + వడు) మొద్దువాఱు, చెడిపోవు.

ఇవ్విధంబున నావిద్య లెల్ల మోటు, వడినఁ
జెట్టెక్కి చేతులు విడిచినట్లు, శోకచింతా నిమ
గ్నుండ నై కురంగ,నయన కృపఁ జూచి రక్షించు
నన్నటంచు.
వరాహ. 1. 86.

మోట్టాయితము సం, వి. అ. న. విరహకాలంబునఁ బ్రియునికథాదులయందు మనసు దగిలియుండుట ను దెలియఁజేసెడు స్త్రీయొక్క శృంగార చేష్టా విశేషము.

మోడము వి మేఘావరణము, మందారము.

గీ ... మోడ, మన గ మందారం మనఁగ మేఘా
వృతి దగు ...
ఆం భా 1 71.

మోడామోడి వి ఒకానొక స్వరస్థాయి.

ద్వి. కుఱుడి మోడామోడి .. అడిగా సొగయు
తాయములు. బస. పు. 3 942 పం

మోడి¹ వి గణికాదులు మొగ్గవాలి కాలికి సమీపమందుంచిన వస్తువు చేకొనుట.

క. ఉయ కోపు దృష్టియును వళి,నయ ముదుటు
దుమ్ము మోడి నయ మున్నతి రే,కయును
బ్రమాణము హరువున్. మెఱసిరి యవఘళవ్య
ముదువు మెఱుకువ యమరున్.
ప్రబంధ. 108

మోడి² విఙ. (సం మూఢః, క. మోడ) మొండి మూర్ఖుడు

గీ వారసతు లైన యీ సీమ వారివలెనె, మోఁ
మానిసి నైన నే గోడు లేదు ...
వై జ. 2. 95

వి. 1. అనాదరము

(చూ. మోడిసేయు)

2. చలము, పట్టుదల.

గీ. కొమ్మ నిను దక్కి దక్కించుకొనెడి యా
ముమ్మరమ్ముగ నన్నేఁచ మోడి దగునె .
ప్రబంధ. 73

3 కోపముచేఁ దాల్చు మౌనము, కోపము.

గీ. మోడి యనఁ గోపమౌనంబు పొల్చు నతవ...
ఆం. భా. 1. 135.

గీ. కోపరీతులు మోడి నాఁ గొఱలుచుండు ...
ఆం. భా. 3. 53.

సీ. మ్రొక్కి వేఁడినఁ గాని మోడి మానని వాఁడు
పెక్కులు బతిమాలి వేఁడసాగె ...
కలు. శ. 84.

సీ. చూడవే కన్నెత్తి వీడవే మోడి నీ వీడ వే రావె
నీవాఁడ నేను... శశాం. 4 84.

2 బింకము

గీ. పంచకము బొమ్ముల విరివియై పరిధవిల్ల, మోడి
శిర సెత్తుటయుఁ గల్గి మొయిలులోని, జలము
తే నోపు పాదరసంబువంటి. యుత్తమాశ్వంబు
సాహిణి యొకఁడు నిలిపె
సారంగ. 1. 81.

చం. బొమ ముడిపాటు జంకెనయు పూనికయున్
మురిపెంబు మోడి పంతము చిరునవ్వుదోఁప...
శశాం. 3. 68.

జ: మోడిసేయు

మోడి³. వి. నకిషీవైఖరి, వైఖరి, విధము.

సీ. ..రే జోతిబాగోడ జాలుటాకు, చేకొని
పొన్నుకాన తీఁగె మోడివములఁ జిత్రపటముల
తళుకు వెలసి...

గీ. కళుకు బంగారు రేకుల కుళుకు మీఱ, తళుకు
తెఱమానిఃపు జగతులను సోయగంబుడం
బగు వైజయంతంబులోన. ఘటికా 2 66.

గీ. మోముఁ జూచిన శశిరేఖ మోడి యమరె,
మాటబోడిమి జూచిన మంజుఘోష ..
శశాం. 3. 50.

చం. పలుకుల నేర్పులున్ జిలుఁగుఁ బయ్యెద
జార్పులు వింతమోడి నవ్వులు ...
శశాం. 2. 107.

మోడిసేయు అ. క్రి (మోడి² + చేయు) అనాదరము చూపు.

గీ. పసిడి చీరలు గోవులుఁ బసులుఁ గొంచె,
నూళులిండ్లును బండ్లును నోలి నొసఁగ, నేయు
నివియెల్ల నొసఁగి యవ్వలన మోడి, సేయు
కెంతయు సంతుష్టి సేయవలయు,
హరి ఉ 10. 316.

మోడు¹ = మ్రోడు. వి. 1. స్థాణువు.

సీ. మోడు మో టనఁగ నొప్పును స్థాణు
నామంబు... ఆం భా. 2. 36.

2. ఉండవలసిన యవయవాదులు పోవుటవలన మొద్దువలె నుండు పదార్థము.

గీ. కామఁ గాసిన కమలంబు కరణిఁ బొలుచు.
కర్ణుతల యిలఁ బడియు సుదీర్ఘకాంతి, నొప్పు
నట్టియుఁ జూచి కలుషించు సిడము, ద్రెప్పి
మోడైన యరదంబు ద్రిప్పె నధిప.
భార. కర్ణ 3. 371.

మోడు². విశే. (మూఢుఁడు.)

సీ. బొగ్గునం దైలంబు బుట్టంగ నేర్చునే యిలమీఁద
మోడు నిగ్గేల తలఁచు ... నీతి. 73.

(చంద్రవర్ణనము.)

చం. గురుసతిఁ గూడు రట్టునకుఁ గొంకని మోడు
వియోగినీస ముత్కరముల కీడు ..
వరాహ. 4. 24.

జ. మోడుపడు,

మోడుచు(డ్చు). స. క్రి. (✓ మొగుడు) 1. (చేతులు) జోడించు.

ఉ. మ్రొక్కెద వాసుదేవునకు మోడ్చెదఁ జేతులు
సవ్యసాచికిన్ ... భార. ఉద్యో 1 302.

ఉ. తోడికుమారులున్ సఖులు దూరమునంద కరార
విందములన్, మోడిచి ఫాలభాగమున మోపి
నమస్కృతు లాచరింపఁగా .. కాశీ 6. 5.

ఉ. మ్రొక్కు లొనర్తుఁ గేలుగవ మోడిచి ...
నీలా 1. 7.

ద్వి మోడ్చుఁడు చేతులు మ్రొక్కుఁడు సాఁగి
పండితా మహిమ 298 పొ.

2 (కన్నులు) మూయు

చం. మొలచిన కూర్మిఁ గన్నుఁగవ మోడ్చి నయస్ఫుట
దజ్ఞసఖావనా, బంధమున నాన్పపాలకుఱిఁ
బాయక చూతురె మర్త్యభామలు...
నైష. 137.

చం. .. జలదేవత హా యని కన్ను మోడ్చెనా,
వనరుహముల్ ముడింగె.. పారి. 232.

సీ. ఆవులు నాకఁగ నున్న అమ్మోడ్పు పలులను
బులుల చన్గుడు వఁగఁ బోవు లేళ్లు
కళా. 3 10.

3. (పువ్వులు) ముడుచు.

క కలపములు గూర్చి బహువిధ, తిలకంబులు వెట్టి
వింతతెఁగువ బలు పువ్వులు గట్టి కట్టి మోడ్పఁ
గఁ, దల ముడువఁగ సరులు గ్రువ్వఁ దద్దయు
నేర్తున్ భార. విరా. 1. 620.

మోడుప(డ్ప)డు. అ. క్రి (మోడు + పడు)

1. తునుఁగు, తెగు.

కం. మోడుపడిన చేతుఃతోఁ, గీడగుదశఁ బొంది
శాక కిన్నరగీతా, మ్రేడిత ముద్భుజ సంప,
త్క్రీడలు నీ కకట యిప్పుడు దెలియఁగ నగునే.
హరి. ఉ. 8 178

2 బోడియగు, కొమ్మలు ఆకులు లేక యుండు.

గీ అర్ధ్వగులు కోడిగములకై యాకులెల్ల, ద్రెంచి
శాఖా వితానముల్ ద్రుంచివైవ, మోడుపడి
యుండె నది నిల్వ నీడ పట్టఁ, గొమ్మయును
లేమి తనయందు గుదురకొనఁగ
శుక 2 499

3 మొక్కపోవు.

చం. అనుటయు నాదిదేవుఁ బరమాత్ముఁ గనుంగొన
నెమ్మనంబులన్, మొనయు కుతూహలాంకు
రము మోడ్పడఁ గోపము చిచ్చు తాఁకునన్,
ఘనతర బోధపల్లవము గందఁగ సైరణ
యవశ్రవహ్రవతం,బుకకు విఘాత మొందర ముని
పుంగవు లొక్కట నుగ్రమూర్తులై ...
నృసిం 1 87.

4 మ్రానుపడు, నిశ్చలమగు

ఉ. వీరలు గంగలోఁ బలినపేములమీఁద బ్రుపిని
విష్టులై, నోరు వృథా మెదల్పుచుఁ గనుంగవ
మోడ్పడ నతమాలికల్, సారెకుఁ ద్రిప్పుచున్
ప్రబోధ. 2. 8.

మోడుపు(డ్పు). వి. మోడుచే) ముగుడుట,
ముకుళించుట

మ మిక్కుటంపుఁ దమి సొక్కి నాల్గంత కన్మో
డ్పువన్ . దశా 8 77

కం. పెన్నెరుఁగఁ జెమట మోడ్పుం, గన్నులు
వదలుకవుఁగిళ్లు గలవారలకున్, బన్నిరు గ్రోలు
టయు నంత నిద్దుర పోవుటయు హితంబై
యుండెన్ ... సారంగ 2 151

సీ. ఆలాపగతిఁ జొక్కి యరమోడ్పుఁ గనుదోయి
ఁదివారి పశ్య విభ్రమముఁ దెలుప ...
మనుచ. 2. 27.

మోడుపు(డ్పు)గేలు. వి (మోడుపు + కేలు)
దోసిలి, అంజలి.

గీ. మ్రొక్కి నిలుచుండి నుదుటిపై మోడ్పుఁగేలు,
భక్తిఁ గదియించి యిట్లని ప్రస్తుతించె.
భార. ద్రో. 5. 409.

మ. అని కీర్తించి తపస్వికేసరి యఖండానంద
దుగ్ధార్ణవం, బునఁ గ్రీడించుచు ఫాలభాగమున
మోడ్పుంగేలు గీలించి కాశ. 1. 147.

మోడ్పుఁజేయి. వి. (మోడ్పు+చేయి) నమస్కా
రమునకై చేసినయంజలి

సీ అంతరాంతరముల నాకాశచరకోటి మోడ్పుఁ
జేతులు మస్తముల ధరింప... నైష. 3. 6.

మోణము. సం. వి. అ. పుం. 1. ఎండినపండు.
శుష్కఫలము.

2 పాములపెట్టె, పాములబుట్ట, 3. వక్రము 4.
మక్షికము, ఈఁగ. (మే ని.)

మోతాదు వి (హిం మోతాద్) ఒకసారి యిచ్చు
మందు, అనల్పానధికమగు పదార్థము, హెచ్చుతగ్గు
కాని పదార్థము.

(వ్యవ) వైద్యులు మూడు మోతాదుల మం
దిచ్చెను.

శా ముం దెల్లప్పటికిం గళింగమునకున్ మోతాదు
కాఁగన్ జమా,బందీ ద్వాదశలక్ష రూపికల
కేర్పాటున్నది... రంగా 2 7.

మోతుకు = మోదుగు వి పలాశము. 1.

ద్వి. జాతిగా గళములు చాఁచి చెరంగి, మోతుకు
మొగ్గఁ మురువు వటించు ...
నవ 1. 10 పా 1 పం.

మోద వి ఇన్నూరు తమలపాకుల కట్ట (శ. ర. వా)

మోదకము సం విణ. (అ. దికా. అ) 1. సంతోషించునది, ఆనందించునది 2. సంతోషింపఁ జేయునది, ఆనందింపఁ జేయునది, వి పుం. న 1 ఉండ్రము. 2 గుడము, పుం. క్షత్రియపురుషునకు శూద్ర స్త్రీయందుఁ బుట్టిన సంకరజాతి

మోదనము. సం. వి. అ. న. 1 సంతోషము, ఆనందము 2 సంతోష పఱచుట, ఆనంద పఱచుట 3. మైనము

మోదమానము స. విణ. అ. ఆ. అ । సంతోషించుచున్నది (శ. ర.)

మోదము సం. వి. అ. పుం 1 సంతోషము ఆనందము, ఉల్లాసము 2. పరిమళము, సువాసన.

మోదయంతి సం వి ఈ. స్త్రీ ఒకజాతిమల్లె, వనమల్లిక (వృ వి)

మోదయము. వి తృణవిశేషము, బల్బజము (శ ర)

మోదర. వి. ఖండము (చూ. మోదరలాడు) జ. మోదరలాడు.

మోదరలాడు. స. క్రి (మోదరలు + ఆడు) తునకలు సేయు, ఖండించు

సీ. విలువు కంఠాస్థుల నుఱిచి చివ్వంగుల మొత్తి
మోదరలాడు మత్తకరుల ...
పి శకుం. 2. 12.

ద్వి. ... భటుల బందరను, మొత్తి మోదరలాడి
మొనః గుంజెలకు నెత్తురు దిగఁదన్ని పీల్చెల్లఁ
జెఱచి ద్వి పరమ 6. 461 పా

మోదాఖ్యము. సం. వి. అ పుం ఆమ్రవృక్షము, మామిడిచెట్టు

మోదా(ద)లు. వి బ మొదవులు, ఆవులు. (ఇది శాసనములందు మాత్రమే గానవచ్చుచున్నది.)

వ ..జాయపనాయకుండు అఖండ దీపమునకుఁ బెట్టిన మోదాలూ 25 Ep ind. No 3 No. 15 (year S 1153)

వ. .. అవవున బ్రముచె కొమ్మనబో అని ఆ (ద్వ్యము స,ఁల ఎఱ్ఱబోతు... వసమునం బెట్టిన మోదాలు 50 నిత్యపడి అడువగల త్రిభువనాంకుశ .. ద. శా 4 102. A.

వ స్వస్తి 11) శ్రీ (శకవర్షబు)లు 1175 అగు ప్రమాది సంవత్సర జ్యేష్ఠ శు(ద్ధ) 7 మ, పిన్నిమల్లె పెగడ గణపయ శ్రీదాక్షారామ భీమనాథ దేవరకు ఆనవలకిచ్చిన మోదలు ..
.0. ద శా 4 1047.

మోదించు సం అ క్రి 1. సంతోషించు.

ద్వి [illegible] తె [illegible] వనుఁడు,
మొం[illegible] చిఱునవ్వు మొలకలు నిగుడ
రం రా అయో. 96 పా. 7 పం.

శా. ఈ యాఖ్యాన మెఱిగి చిత్తమునయం దే, ప్రొద్దు
మోదించుచువాఁ, డాయుష్మంతుడు శ్రీ సమే
తుఁడు హరి పు. 2. 264.

2. క్రీడించు, విహరించు

ద్వి అందంద నందమై యాపర్ణశాల, ముందఱ
మృగ మిట్లు మోదించుచుండె..
రం. రా. అర 172 పా. 19 పం.

మోదిని. సం వి ఈ స్త్రీ 1. అజామోద (వృ వి) 2. మల్లిక వృ వి.) 3 యూధికయనులతావిశేషము 4. కస్తూరి. 5. మద్యము

మోదిలు(ల్లు) = మోదించు. సం అ క్రి. సంతసించు.

కం ... అ, వ్వేదమయు మొగము గనుఁగొని,

మోదలి మృదువునుఁ వాక్యముల నిట్లనియెన్
వా రా 1 5

ద్వి అలి వల్క రాముడు నాలక్ష్మణుఁడు, ...న
కాదులును సభాసదులు మోదిలిరి..
రం రా. బాల 62 పు. ...

మోదుగ(గు,వు) వి కింశుకవృక్షము, చీఁత్తు
సీ .. నెగడు గింశుకము మోదుగ యనఁగ
ఆం. భా 2. 41

గీ. ఎలమిమై జాజి యీరంపు ఓసుఁగు ను,
నోఁచునామని యనుతెలనోరి మెకము, గోంపు
వంగము దగుమోదుగులను మొగ్గ, మరె దమ
గంగు మిన్నెల్ల నలముకొనఁగ ..
యయా. 4 5

గీ. అతఁడు మృగకృత్తి పెళ పెళ యనఁగఁ ఒసుపు,
గోఁచి గట్టిన మోదుగుల నెగయ .
ఆము 4. 63

కం ఈ చందంబునఁ దెఅపులు, వేచియు ...యుఁ
బూఁచి లాఁచి వేసియుఁ బైపైఁ ద్రోచురు
దిరమునఁ దడిసిరి, పూచిన మోదవుఁ తోడ
బుట్టువు లనఁగన్. ఉ వాం 5 ...

చూ మోదుగతొడిమలు, మోదుగుమాడు

మోదుగతొడిమలు వి బ. (మోదుగ + తొడిమ) ధాన్యవిశేషము

సీ. గరుడసరు లొన్నితుగంటరాజనములు ...మోదుగ
తొడిమలు ముదుకసరులు
హంస 1. 128

మోదుగుమాడ వి. (√మోదుగు) మోసుగు విత్తు (శ ర)

బ. శాలిధాన్య విశేషము (శ. ర).

మోదెన వి శివమల్లిక (వృ. వి).

(రూ. మోదెనము శ. ర. పాశుపతము చి. ని)

మోపరి. విశే. (మోపు + అరి^{3}) భారమును వహించువాఁడు.

చం. తరుణుల కౌఁగిట వ్వనుమతమ్ము వృథా విరు
లెత్తఁజేసె మోపరులుగఁ జైత్రుఁ డంచు ..
ఆము 5 126
చం రా. 2. 10

సీ మోపరియొం తైన మోవ వేసాఁడు సోఁది
నాదాయమే చూచుఁ గాని .
సీతి 47.

ద్వి మోపరి కనుతగ్గ మొగ్గులభరము, మోపించు
కొనునట్టిముగ్ధన కగునె ..
ద్వి. భాగ. 2 స్కం (...)

సీ భారవాహకుపేరు పరగుచుండను బెస్త
మోపరి బోయ డు బోయ నాఁగ
ఆం భా 2 288.

మోపరిగాఁడు విశే మోపరి + కాఁడు) సీచుఁదగు మోచువాఁడు

ద్వి గడిభ్రుకుతుల్ మోపరిగాండ్లై మోవంగ .
పండితా దీక్షా 29 పు

మోపరీఁడు విశే (మోపరి + ఈఁడు, స్వార్థమున) మోయువాఁడు.

సీ పుడమినివార్గంటి నిడువాలు పడగగుఁపునను
నెత్తుక మోయుమోపరీఁడు ల వి 1 65.

మోపాది వి మోపు + ఆది) అపాయము.
(చి ని, బ్రౌ, శ ర ఇది యేడాదివంటిది)

మోపి వి ముండమోసినది, విధవ చి ని., బ్రౌ శ ర.)

మోపించు. స క్రి. √మోచు) మోయఁజేయు.

కం కోపించు సురల వెలువడఁ, ద్రోపించె సురారి
బలిమి ధూర్జటి నీళ్ళన్, మోపించె విష్ణుఁ
బసులం గాపించెను మీకు నౌరయు గడి దాపిం
చెన్ .. కు. సం. 4 881.

కం నడవం జాలనివారలఁ, దడయక మోపించి
తెచ్చి ధరణీశుఁడు తాఁ, దడ వోర్వని కార్య
ములకు, నెడసేయక పాడి నిర్ణయింపఁగ వల
యున్ ... విజ్ఞా. 3. 18, కాశీ 5. 62.

మోపిక వి. (√మోయు) భారము (శ. ర).

మోపిడు స. క్రి (మోపు + ఇడు) 1. ఎక్కుపెట్టు.

ఉ. అపుపువింటిజోదు మధుపావళి నారి యొనర్చి చక్కఁగా, మోపిడి పట్టి జుమ్మనుచు మ్రోయఁగ మీఁటుచు నున్నవాఁడు. . పి. శకుం. 2 130

ఉ. కొందఱొకింత యెత్త నొక కొందఱు మోపిడ లేక దక్కఁగాఁ, గొందఱొకింత యెక్కుడుచు. భాగ. 10 ఉ 1090

2. మూటగట్టు.

ద్వి మోపిడి తవమోవ నోపినన్నియును, నేపారఁ గొనివచ్చి యిచ్చె లంజియకు ... బస. పు ౬. 88

మోపిళ్లు. వి. బ. బాలక్రీడా విశేషము.

సీ గోట దొర్లుడుకాయ గొబ్బిళ్లు మోపిళ్లు... హంస. 3 146

మోపు స. క్రి. (√మోచు) 1. వహింపఁజేయు మోవఁజేయు

గీ. మరల నొమ్మిచ్చుటకు .. పూఁటకాఁ పైన హారిని. జట్టు మోపి ౘనంగఁ గచ్ఛపముమీఁద గట్టు నిల్పె సురాసురగణము లపుడు ... దశా 2 197.

2. ఆనించు, అనునట్లు చేయు

గీ. శాంతి వొందుటకై ధర్మ సంవిభాగ, కరణ మొనరింప వచ్చిన కమలనాభు, వాక్యవృత్తిఁ బాటింపక వాఁడిసూది, మోపి వంతైయుత్వి నీ మోప వంటి... భార. శల్య 2. 74.

ఉ. . . గాఢతరక్షతిఁ దూలి నేలపై. జానులు మోపి మాగధుఁడు సత్త్వ మఱం బడి సొమ్మ వోయినన్... హరి. ఉ 1. 128

కం. విను మాయావిధ మిట్టిది, యని యాఁచియ వెరవు గలుగ దవనిం జరణం, బనఘా మోపని జంతువు. సముచొప్పరయంగ రాని చందం బొందున్... భార. శాం. 4. 190

చం. చనుఁగవ వ్రేఁకమున్ జఘన చక్రభరంబును మోవ లేక యొ,య్యనఁ బదపంకజంబు లల సాలసవైఖరి మోపుచుం జనా,ర్దనుభుజ మూఁతగాఁగ వనితామణి యేఁగెఁ బరస్ప రాంగ మే,ళనమున రోమహర్షముకుళవ్రజ మొండొరుమేను నిండఁగన్.

పారి. 4 25., హర. 2 117.

3. చేర్చు.

చం తిరిగి కవుంగలించి జగతీవిభుఁ డక్కమ లాయతాక్షి నె,మ్మొగము మొగంబునం గదియమోపు భార. విరా. 1. 247

సీ కొంకిలికివేసంపుగూనిమూపులమీఁద మూఁడు పంగల యూఁతె మోపినాఁడు ... మనుచ 4. 73

సీ కదియ నాసాశిఖాగ్రమునఁ దర్జని మోపి ... నైష. 5. 9

4. లేనిది కల్పించు, ఆరోపించు.

గీ వైష్ణవులమీఁద ముచ్చు లన్యాదు మోపి, యధిపునకు నెడ సేయుద మనుచుఁ జెప్పి... పరమ. 3 55.

గీ. తల్లి నామీఁద వఁట లేనితప్పు మోపె, నఁట యలయనుఁగుఁ దండ్రి దా నదియె నిశ్చయంబు సేసెనట. సారంగ. 2. 273.

గీ . నే డొక్క ముచ్చుఁ, దనము నామీఁద మోపవంతనె తలార్లు . శుక. 3 208.

5 గ్రుచ్చు, నాఁటఁజేయు, దోఁపు

సీ చక్కెరకెమ్మోవి చవి చూడనేకాని మొన పల్లు చుఱుకన మోపరాదు దశా. 2 311.

సీ. చరమరంభాపుటాంచలటంకశిఖరంబు లుద యాద్రిచటి జాఱకుండ మోపి . కాశీ. 1 126.

కం. తలగులపాది యొకదెసఁ బె,య్యలబామెవ యొక్కవలన నను వై యుండన్, మొలమోపి పెక్కుచుట్లన్, బలుత్రాటం జుట్టి గోపభావం బమరన్... భార. విరా. 1. 175.

వి. 1. మోచుట, వహనము.

వ. .. తమతమకై యెడపడనికావటి మోపుల కతనం గంది కాయలు గాచివంగిన వలుద మూఁపులను... హరి. పూ. 5. 142.

2. కట్ట

గీ. ముదురుదీవెల బిగువుగా మోపు గట్టి...
హం. 1. 20

గీ బిసము లాదట నందఱుఁ బెఱికి రొంపి, వోవ
నీటఁ దెమల్చి మోపుగ నమర్చి ...
భార. అను 3. 223.

3. సమూహము, గుంపు.

సీ మెఱుఁగారు కెంజాయ మెఱసిన యెఱకల
మోపున నెసఁగు పెన్ మ్రోఁతతోడ ...
భార. సౌ. 1. 16.

చం .. తమ్మికెంపు పెన్, దొడవుల మోపు పఱైరచమంగవచక్కి నొకింత చూపఁగా, వడి మగుడంగ నేఁగుచెలువం గని నవ్వుచు నింతు లింపునన్... యయా. 5. 14.

సీ. తనగాలి యింతసోఁకిన జారుదిగ్గజంబుల మోపు
గని శేషభోగి ములుగ... రా వి. 3. 50.

4. మూట

ఆ ...త,త్కరుణ వడసి పసిఁడిఁ ద్రవ్వితండ,
ములు నృపాల పెక్కుమోపులు దెత్తము, రమ్ము
భారవహులఁ దెమ్ము చాల ...
భార. అశ్వ. 1. 62.

మ. బలియుం డొక్కపటానిరౌతు తనబాహా
మూకుచున్ రెండువీ,థుల మాష్టిలతలల్
కరాసిలతికం దుఁడించుచుం జుట్టి రా, నలరెం
దత్తనువుల్ దరం బడుట భూపాజ్ఞప్తిచే
వెట్టిమో,పులు నేలంబడవైచి కూలబడుకాఁపు
లోఁవెతె నప్పట్టునన్... కువల. 2. 141.

ఉ ... విడియంపుఁ జొక్కుతో, మైలలమోపు
వీఁపున నమర్చిన రేవుగజాని నెక్కి....
శుక. 3. 103., భార. అశ్వ. 3.157.

5. భారము, బరువు.

సీ. క్రొవ్విరు లెసఁగి పూగొలలమో పోపక నవకంపు
లేఁదీఁగె నెవులునట్లు... కు సం. 8. 9.

ఆ. సూతపుత్ర యితఁడు సాతలఁ బెద్దమో, పెత్తి
నమ్మి యున్నయట్టిచోటఁ, గ్రందు సేయ
వాఁడు గాదని సైరించి, యున్న బ్రదికి తింక
యూరకుండు. భార. ఉద్యో. 4. 351.

చం ...ట,క్కరి బలుమోపు మోచు నయగారి
తనం బది యుట్టిగట్టినన్ ...
ఉ. హరి. 4. 46.

6 బరువైనవస్తువు.

మ పటుమారల్ బలభేదిదొట్టిసురలన్ బాధించు
టం జేసి వ్రాఁ,లు నాకుం దలచూప నోడుదురు
శూరశ్రేష్ఠు లన్యుల్ జగ,ంబుల తే రెవ్వరుఁ
గయ్యప్నగ్గలవునన్ బొంచెన్ ద్రిలోకేశ
బా,హులు వే యాఱడిమోపులై యెటుల పోషిం
పుం దలం కయ్యెడున్... హరి ఉ. 7. 16.

ఉ. ఆపరమోపకారనిధి యప్పుడు వేల్పులరా
యబార మ,మ్మోపు వహించి ...
నైష 3. 76.

సీ కమల యేనిశ్చఁ రమణులేకడకు మోపై నిల్చి
యతని పేరడుగఁ బఱిచె... వసు. 1. 66.

7. ఎక్కు, జ్యాసంధానము.

కం ... రిపుభంజనము రత్నభూషిత రూపం,బును
గురుదేశాహ్లాదన,మును నగునిజకార్ముకంబు
మో పెడలించెన్... భార. విరా. 1. 170

8. బాధ్యత, పూచి.

సీ. కన్నులు లేనిమాకన్నులుఁ గాఁపులు నీవకదన్న
మాఖిలవంశ ఆ. మును సముద్ధరించుమోపు
నీయదియ క,దన్న... భార. ఆం. 7. 261

కం. .. పృథివీపతి సీ,తలన తన కార్ముకఖడ్గం,బుల
మో పెక్కించె రిత్తవోవునె నీకున్ ...
భార. విరా 5. 28.

వి. అధికము.

ఉదా: అవువెల మోపైనది.

మోపుకాఁడు వి. (మోపు+కాఁడు) భారవాహి.

కం. నీ వేటి మోపు కాఁడవు, నా వెరవున నిన్ను
వడపినను గర్వం బేలా వెడఁగ ....
భార. ఉద్యో. 3. 320.

మోపుకొను. స. క్రి. (మోపు+కొను, స్వార్థమున) చేర్చు, పెట్టుకొను.

వ. ఆబ్రహ్మచారి దెచ్చినపుస్తకంబుఁ బుచ్చుకొని శిరంబున మోపికొని కన్నుల కద్దుకొని తిరుగ నతనిచేతిక యిచ్చిన... కళా. 4. 59.

మోపుకొలుపు(ల్పు) స. క్రి. (√మోపుకొను) మోపుకొనఁజేయు, ఆవేశింపఁజేయు.

గీ. చేరిక లొనర్చి తేనియ ల్చిలుకఁ బలికి, మోహ
మూరించి తరితీపు మోపుకొల్పి, యతనిమీఁదను
బతికిని హితము వొడమ, మున్నె యొనరించి
వానితో ముఱియఁ దొడగె...హంస. 2. 169.

మోపుదల. వి. (√మోపు) 1. ఆరోపణము. 2. భారము (శ. ర.).

మోపెట్టు స. క్రి. (మోపు + పెట్టు) ఎక్కుపెట్టు, జ్యాసంధానము చేయు.

కం. ఎవ్వరికిని మోపెట్టను, దివ్వను శక్యంబు కాని
దృఢకార్ముకమున్... భార. ఆది. 7. 25.

మ. .. పాలిక గర్వంబులాఁడిన నిక్కంబగు నల్క
నర్జునుఁడు గాండీవంబు మోపెట్టఁ గృష్ణుని సార
థ్యము నై జగత్త్రితయసంక్షోభంబు గాకుం
డునే... భార. విరా. 1. 266.

మ. మతశక్తిన్ నృపసూనుఁ డట్టిధనువున్ మోపెట్టి
యైంద్రాయుధో,ద్ధతి పాథోదనిరాసియయ్యె...
రాఘవ. 2. 108.
ఆం. భా. 2; 112.

మోము = మొగము. వి. ముఖము.

కం. భూమీశుఁ డపుడు మంత్రుల, మోములు
గనుఁగొని సగర్వమున నిట్లనియెన్...
భార. విరా. 5. 241.

ఉ. మొగ్గతిలంబడెం జెమట మోమునఁ గ్రమ్మెఁగ
ద్రావిడోత్తముం,డు... హర. 1. 21.

గీ. మోముదమ్మిని జిరునవ్వు మొలకలెత్త...

శా. ... అయ్యా మీతండ్రి గడింపలేదుగద
వెయ్యాల్లెన్నఁడుం జాలు మీ, మోముల్
దింతురుగాక యింకనుచు వీఁపుల్ చిట్లపోఁ
గొట్టుచున్... శుక. 3. 277
ఆం. భా. 2. 42.

(ఇటు నిందాద్యోతకము.)

మోమునవ్రేలు = ఎల్లప్పుడు కన్పడుచుండు.

సీ. ... కర్ణభీతి, నుల్లల నుకుకుచు నుండుదుఁ
గర్ణుఁడు విడువక మోమునవ్రేలు నాకు...
భార. కర్ణ. 3. 33.

మోముచూచు = మోమోటపడు.

ద్వి. తెమ్ము మా కవి యని దేవిమై నున్న,
సొమ్ము లన్నియు మోముఁజూడక యొలిచి....
ద్వి. హరిశ్చ. పూ. 1527 పం.

మోముముడుచుకొను = కోపగించు.

సీ. మీఁదఁ జల్లక మాన మిట్టిమీనై పడ్డ ముంతు
నిఁతకు మోము ముడుచుకొనిన ...
బహు. 2. 61.

మోమువిచ్చు = ముఖవికారముచేయు.

చం. ... దళనకోరకముల్ వెలయంగ మోవిమె,
ప్పలరఁగ మోమువిచ్చుచును వద్దముఁ జూచి
నొకర్తు వేడుకన్... నృసిం. 2. 86.

జ. మోముట్టు, మోముపట్ట, మోముముట్టు, మోమోట, మోమోటపడు, మోమోటమి, మోమోటము, మోమోడు.

మోముట్టు — మోముపట్టు. మోముముట్టు. వి. (మోము + ముట్టు) అశ్వాదులముఖాలంకారము.

సీ. గండుఁలానిగ్గు చోకాటంపు మోముట్టు తొగ
రికలపతాణి దుమికియాడ ...
ఉ. హరిశ్చ. 3. 131.

(మన్మథాశ్వవర్ణనము.)

వ. అగస్త్యేకం గన్నేరుల ఱొమ్ముట్టు మల్లెవిరుల జాలంబు మంకెన పూఁబెంకె వన్నెలు దాపవంబుల పక్కెరలును. .
పానండో. 5. 136 (91 పే 21 పం)

మోముపట్టు — మోముట్టు (√మోము) అశ్వాదుల ముఖాలంకారము.

చం. .. మోముబట్టనీ, ఓలరిచి రాజమ్రోలకు హయం బొకసాహిణి దెచ్చెఁ జెచ్చెరన్.
పె. శకుం. 1. 117.

మోముముట్టు—మోముట్టు. వి (మోము+ముట్టు.)

ఉ. చక్కసి మోముముట్టు మణిశాలిఖలీనము మేలుజాళువా, పక్కెరపీలిఱుచ్చు లిరుప్రక్కల నెక్కడి చేర్చుసింగిణుల్... రామా. 2 20.

ఉ. బంగరుజల్లులున్ బికిలిబంతితలాటము ముత్తియంబులున్, రంగుగ మోముముట్టు నవరంజి ఖలీనము పట్టుపల్లమున్, సింగిణి విండ్లు తూణములు చిల్కులకోలలు పట్టెయంబులున్, సంగతి పార్శ్వభాగములఁ జక్కఁగఁ బూనిచి పాది నిల్చినన్.
ప్రబంధ. 182.

మోమోట = మోమోటమి. మోమోటము. వి. (√మోమోడు.)

1. దాక్షిణ్యము, కనికరము.

గీ. అకట మోమోట లేక తా రంత చేసి, బ్రతికి పోయిరె పులి పేదవడిన బసుల, వాండ్రె యొక్కడి రనుకత వచ్చె వాకు ...
ఉ. హరి. 4. 102.

మ. ఇతఁ డాపాపనియట్ల వెంట్రుకలు మోమింపారు కన్నుల్ జగన్నుతుఁ డజ్జాతుని పోలికైనయురమున్ మూర్ధంబు మోమోటముం, బ్రతి యేమే నొకదైవ సంఘటనమైఁ బ్రాణవ్యపాయంబు లేక తగం బుత్రుఁడు వచ్చె నొక్కొ వను మాంగళ్యంబు నొందింపఁగన్...
హ. ఉ. 5 203.

మ. జగతీమౌళివతంసభూషణము విశ్వఖ్యాతముం గాశికా, నగరంబు న్నెడఁబాసి నీకును జగన్మాత్రైక్యకచారిత్ర యీ, చిగురుంబోఁడికి వాకునుం గటకటా చేడ్పాటు వాటిల్లె నీ, ముగురుం గూర్చిన ముందదైవమునకున్ మోమోట లేదోసుమీ... భీమ 3. 6.

2. ప్రీతి.

సీ. మోమోట వలరు తమ్ముల తావు లగలింపఁ గనుసన్న మను ఝషకముల నలఁప...
వేం. పం. చ. 4. 122.

3 మనస్సంకోచము.

శా. నీమోమోటలు మాని నీరజముఖి నిక్కం బెఱింగింపవే... పారి. 1. 33.

శా. మోమోటేమియు లేక దూఱెదరు మీ మోసంబు చింతింపరు ...
భాగ. 10 పూ. 326.

మోమోటపడు. అ. క్రి. (మోమోటము + పడు.) మనస్సంకోచమునొందు.

సీ. మోమోటపడక తమ్ములఛాయ నిరసించి పలు తెఱంగులఁ గుందముల హసించి ...
పె. శకుం. 1. 43.

ద్వి. ముక్కు మోమెఱుఁగక మోమోటపడక, మ్రొక్కతీఁ డనుచందమున విడనాడ...
అ. మ. క. 2. 92 పే. 14 పం.

మోమోటమి = మోమోట. మోమోటము. వి. (√మోమోడు) మనస్సంకోచము

కం. మోమోటమిచే మీతో, నేమియు ననలేఁ డితఁ డిప్పుడు మీ రా, రాముని కానల కనుపుఁడు, నేమంబున బుడమి ఱేనిఁ జేయుఁడు భరతున్... అచ్చ. రా. అయో. 49.

మోమోటము — మోమోట, మోమోటమి వి. (√మోమోడు) మనస్సంకోచము.

కం. రాముని దెస కట్టేఁగిన, ప్రేమావేశమున మనసు బెగడ వివేకం, బేమియుఁ దోఁపఁ దగవును, మోమోటము దక్క యలుక ముద్దియ వలికెన్.... భా. రా. అర. 2. 72

శా. ఆ ముక్కంటి దరస్మితంబున సుపర్వాధీశు
లన్ జూచి మీ,తో మోమోటము లేక తెల్పెద....
ఉ. రా. 1. 318.

కం. లేమా నీవెత మానుప,లేమా మోమోటమున
నశింపఁగ నిపుడే, లే మాఱుమాట యొసఁ
గుము, వేమాఱును దలఁక నేల వేఁడుటు
మీఱన్.
నీలా. 2 93.

మోమోడు అ. క్రి. (మోము + ఓడు)
1. దాక్షిణ్యపడు.

కం. ఆడిరి ప్రమోదవృత్తము, పాడిరి మంద్రక
మహాప్రబంధమ్ముల మో, మోడిరి తైర్థికులకుఁ
గో,ల్లాడిరి కైవల్యలక్ష్మి నమరులు మునులున్.
కాశీ. 2. 37.

దండకము ... ఈ తావకస్తోత్ర మెవ్వారికిన్
పాతమౌ వారికిన్ ఘోరకారాలగచ్ఛృంఖలా
బంధముల్ వీడు మోమోడు భూపాలుఁ
డాలంబులో వైరిసంఘంబు లోడున్.
వరాహ. 11. 110.

2. సంకోచించు.

గీ. మొదల నప్రియ మయ్యును దుది గరంబు,
పథ్య మగుపల్కు ప్రియులందు బలిమినైనఁ,
బలుకవలయు మోమోడక యొలసి యట్టి,
వాఁడు దగుసహాయుండు భూవల్లభునకు.
భార. శా. 2. 192.

కం. అక్కట బలితపుటడవిన్, మొక్కలముగ
గోల నునిచి మోమోడక నీ,విక్కడకు రాఁగ
నెదలో, నక్కటికం బేల పొడమదయ్యెన్
జెపుమా. అచ్చ. రా. అర. 79.

శా. సాహంకారత శంకరుం డలిగి నేత్రాగ్నిన్
పయిన్ బంపినన్, స్వాహాకాముకుఁ డౌట ని
న్నతఁడు గావంబోలు మోమోడి...
మనుచ. 3. 47.

మోయించు. స. క్రి. (√ మోయు) మోవఁ జేయు,
వహింపఁజేయు,

గీ. మందరాద్రిని మోయించి మాధవుండు, పట్టి
తెప్పించె నిర్జరప్రతతిచేత... హర 6. 49

వ. ... కొందఱు కులుకులాఁడులు తమకులుకు
గుబ్బలం బోలకున్న నీళ్లు మోయించి రతఁ
జాలు జాలువాగిండ్లు పూని...
ఉ రా. 5. 248.

మోయీను. వి. (హిం. మోయిను. మి, ప్రా.)
బత్తెము.

సీ. మోయీను కుగ్రాణమును జెప్ప వడ్లగింజలకు
బరాతముల్ సరవి వ్రాయు. వేణు. 65.

మోయు. స. క్రి. 1. వహించు.

గీ. తోయజాతుండు బాహాచతుష్టయమున, మూట
మాత్రనె మోయఁడే మందరాద్రి.
హర. 6. 48.

మ. ...పొల మంబళ్మోయుచుం బట్టి పె,న్మసురం
దీఁగెడు కాపు గుబ్బెతల... ఆము. 4. 133.

2. అంటు, తాఁకు.

గీ. మెదడు ముద్దలు గావించి మెసవి మెసవి,
కుతిగ మోయఁగ నెత్తురుల్ గ్రోలి గ్రోలి.
దశా 2. 435.

గీ. ... తన్నృపతి బలశ్రీ గలంగ, నరిగి మునిఁగెఁ
దశాకాండచయంబులోన, మునిఁగి యాఁగెను
జనమేను మోయకుండ, దాని తిరమైన
శాస్త్రంబు ధర్మపటిమ. రాఘవ. 4. 236.

ఱు: మోఁత మోపిక. మోయించు.

మోర. వి. (క. మోరె, త. మురై) 2. పశ్వాదుల
దీర్ఘముఖము, ముట్టె.
(పందిముట్టె.)

సీ. మును మించి నిడుమోర ముంచి దూటిత
మహాజలధిపూరము దలకెడపు గాఁగ...
హరి. పూ. 4, 16.

చం. బల మిఁక నేమి సెప్ప నిను పందువెదుళ్లవ
లీల మోరత్రో,పులఁ బడఁ ద్రొప్పు వంచుకొను
శాలిక వంచి తదగ్రధాన్యముల్, సెలవుల ఫేన
ముట్టిపడ జిట్టలతోడనె చప్పరించు న,ప్పొలము

వరాహపోతములు భూవర తొండము లేని యేనుగుల్. మనుచ. 4. 98.

శ్లో. ... మోర నా ముట్టె నా వెలయును ముఖ విశేష,ము లగు .. అం. భా. 2. 142.

(పశుముఖమునకు.)

సీ. అరచేత మోరలు చఱచియుం దఱిమి..
నీలా. 3 74.

(నకుల శునకముఖములకు.)

వ. ముంగిస మోఁలంబోని మోరలు సంసారె సారెకు నెత్తి మనుచ 4 27.

కం. మోరలు పై కెత్తుచు ఘో,ణాంములతోఁ జెలంగె భషకము లప్పుడు... రసిక 1 107.

(ఉష్ట్రముఖమునకు)

ఉ. నురువు లురువు వెడదవోళ్లతోఁడుత మోరఁ లెత్తికొనుచు వేఁదు జెత్తినట్టు, లుబ్బురేఁగి యున్న యుష్ట్రములును
భా రా యు. 5.8.

(భల్లూకముఖమునకు)

వ. మృగాంకమండలంబు సగము కబళించిన రాహుగ్రహభూమికల చందంబున నందంద తిరుగు బొల్లి మోర భల్లూకంబులును.
పార 2. 67

(అశ్వముఖమునకు.)

వ. ... వివిధవిశిఖపరంపరలు వరఁగింప ముందటి కాళ్లు దునిసిన మ్రొగ్గతిలంబడియును మోరలు పఱియలైన నెఱి దప్పం గూలియు .. అనేక ఘోటకంబులు రూపఱిన.
భార. భీష్మ 3. 239.

(కొన్ని యెడల ముఖసామాన్యముగ నుపయోగింపఁ బడినది.)

సీ. దక్షవాటికఁ జూచి దక్షప్రజాపతిఁ బొగడె వలోష్మర్ల వంభోజభవుఁడు... భీమ 3. 135.

శ్లో. బ్రహ్మా తుష్టావ సంతుష్టశ్చతుర్భి ర్వదనైరపి.
సం. భీ. మ.

సీ. కూఁడనిత్తునె మాఱుకొని మోర యెత్తిన గది మెద... బహు 2 61.

సీ. జోదుల తనువులు భేదించి మోరలు గళ్యాల తోడఁ జెక్కలుగఁ జేసి..
భార. కర్ణ. 1. 140.

జ. మోరకొట్టు, మోరతెల్పుమెకము, మోరతోపు. మోరత్రోపుఁదనము, మోరపక్కియ, మోర మెకము

మోరకొట్టు. వి (మోర + కొట్టు) చపేటము, చంపకాయ

కం. కొసరు వగమాట లలుకలుఁ, గుసిగుంపులు
తిట్లు మోరకొట్టులు జారుం, డనమసుఖంబుగఁ
గైకొను, బసవె ద్దగుమగఁడు మండిపడుఁ
గుసుమాంగీ... శుక. 1. 441.

మోరటు. సం వి. ఆ. స్త్రీ మూర్వా, వింటినారికై యుపయోగించెడి నారచెట్టు, చాఁగ (వృ వి.)

మోరటము సం. వి అ. పుం 1. తియ్యనిరసము గల చెట్టు 2 క్రొత్తగా ఈనినయావుపాలు, ముఱ్ఱుపాలు, జున్నుపాలు. న. 1. ఇక్షుమూలము, చెఱకుమొదలు, 2. అంకోలము, ఊడుగు(వృ.వి).

మోరటి. వి ప్రియాళము. (శ. ర.) (వృ వి).

మోరటిలు(ల్లు). అ. క్రి మోము మీఁది కెత్తు.

ద్వి. ఏనొక్కరుండ వన్నిటఁ దో డొకరిఁ, గానక బెగడి నల్గడలు చూచుచును, బడలుచు గగ్గోలు వడి మోరటిలుచు ...
విష్ణు. పూ. 3 అ. (శ. ర.).

మోరడి. వి. హెచ్చరికపదము. ప్రబంధ. 605.

మోరడు—మోరడు. వి. మోడు, మొద్దు, స్థాణువు.

(బ మోరడులు, మోరళులు, మోరళ్లు.)

సీ. అమృతంపుసోన పై నడరినట్లీ పాట చెన్నున మోరళ్ళఁ జివుకు లెత్తె ...
వృసిం. 2. 88.

మోరతెల్పుమెకము. వి. (మోర + తెల్పు + మెకము) భల్లూకము, ఎలుఁగు.

గీ. అంతఁ గొందఱు కోఁతిబంట్లా తెఱంగు, దాము
కడ కేఁగి తెలుప నారాచమిన్న, మోరతెల్పు
మెకపుఱేఁడు మొదలు గల్గు, బల్లిదుల నేర్చి
పోరికిఁ బనుపుటయును ...
అచ్చ రా యు. 298.

(మోరతెల్పు మెకపుఱేఁడు = జాంబవంతుఁడు.)

మోరతో(త్రో)పు వి (√మోర) అనాలోచనము, అనాలోచనచేష్ట.

ద్వి మునియనుష్ఠాన మిమ్ములఁ జేయఁ బోవ,
మునివేల్పులను బట్టి మోరత్రోపునను, వనధి
లోపలఁ బాఱవైచె వనలుఁడు.
రం. రా. యు. 311 పు. 22 పం.

ఉ. ... చూపు నీ, వీరతఁ గాందిశీకపదవీరత
వృత్తిని మోరత్రోపునం, బాఱెద వన్నఁ బోవి
డఁడు స్వర్ణవిలోచనుఁ డంచు నుగ్రుఁడై ...
దశా. 3. 200.

ద్వి. కడుకోపమున విటకంటికి పలికె, వల దన్న
నేఁటికి వచ్చెద వింక, పాలసు వైవఁగ నదె
పోపొమ్ము కొండఁ, దల నెత్తుకొన నీకుఁ జను మె
యిం దేలఁ, దొలఁగరా యీమోరతోపు లేమి
టికి. ద్వి పరమ. 4. 509

మోరత్రోపుఁదనము వి (మోఁత్రోపు + తనము స్వార్థమున) అనాలోచనము, అనాలోచనచేష్ట

గీ. ... దైవతసైన్యము నాఘనంబు, గురియు శర
వర్ష మొక్కింత సరకుగొనక, మోరత్రోపుఁ
దనంబున మోఱకించి, తాఁకె పెనుబోతురా
కాసి నాకవిభుని. వరాహ. 11. 64.

ద్వి. తూలగించక మోరత్రోపుఁ దనంబు. చాలింపు
మనవుడు సచివనందనుని ...
నవ. 1. 41 పు. 10 పం.

మోరప(క్క)క్కియ. వి. (మోర + పక్కియ³) మత్స్యవిశేషము, ఒకజాతిచేఁప.

గీ. మోరపక్కియ దొండును గూరముప్ప, పుల్ల
రుజు గెచ్చె గెండెయు బొమ్మిడాయ..
హంస. 4. 187.

మోరపాక = ఓరపాక. వి పంచను దూలములు లేక గోడపైనుండి ప్రక్కకు దింపి రాడుల యాధారమునఁ గట్టినశాల (శ ర).

మోరము వి మోర, ముఖము

కం. నాటకశాలను మోరపుఁ, బాటకు మాతండ్రి
యచలవరుఁ డుంచుట నెచ్చోటికి నిజముగఁ
జనినం, జీటియ్యఁడు సంబళంబు చెల్లెడిచోటన్
పార్వ 2 168

(మోరపుఁబాట = నోటిపాట, కంఠగానము)

మోరమెకము వి (మోర + మెకము) వానరము.

ఆ. అంతఁ బ్రొద్దుచూలియానతిఁ గడలకు, దఱు
ల మోర మెకపుదాఁటు లేఁగి.
అచ్చ. రా. యు. 81

మోరిజా వి. (హిం. మోర్జా. మి. బ్రా) తుపాకులు పిరంగులు పెట్టుకొనుచోట.

చం. బలముల నెచ్చరింపుచుఁ దుపాకులమూఁకలు
దంథమాలు నిట్టలముగ మోరిజా ల్బురుజు
డాయఁ గిలార్పుచు రంగా. 3. 77.

మోరు¹ వి (త మోర్, క. మోసరు మ. మోర్.) చల్ల, దండాహతము

గీ పాలు ఫలములు నెడనీళ్లు పానకములు, మారుఁ
బిం డ్లూరుఁగాయలు తైరు గొంతి, పాంకుల
వణంబు జంభలఫలరసములు, నించఁ దగునీరు
మో రావగించి లేచి. ఘటికా 2.16.

ఉ వడ్డన జూపి రంత చెలువల్ తెలియోగిర
మొల్ప బప్పు మెం, డొడ్డినకూరగాయ ఘృత
ముక్కెర చక్కెర తేనె లడ్డువా, లిడ్డెవ నాన
బాలు చలియించనితైరులు మోగమేరుపై,
గిడ్డిఁ దలంచిరోయనఁగ గేస్తుల కబ్బె సమస్త
భాగ్యముల్. పాంచా. 4. 42.

సీ. గారెలు బూరెలు చారులు మోరులుఁ గమ్మని
మాఁసివల్ ఘుమఘుమనఁగ ...
ఉ. రా. 6. 122.

జ; మోరుండ

మోరు². వి. (పర్వత) శిఖరము.

వ. ఇవ్విధంబున నమ్మేరునగంబునం దొక్క మోరు నీఱగుటయు... ఉ. హరి. 6. 78.

సీ. దరులతడివండు పొదవుమూపురములంటు,
ఘల్లుగంటల నాఁబోతు లుల్లసిల్లె, గిరుల
మోరులు నవి సముద్గీర్ణసలిల జలధరచ్ఛేదములు
వ్రాలఁ జెలఁగు కరణి... ఆము. 4. 156

వ. తనసముద్దామతేజోభరంబునన్ జడిసిన మేరుగిరి మోరులుం బోలె... మనుచ. 5. 71.

గీ. పొలుచు శిఖరపుఁగొన పేరు మోరు నాఁగ...
ఆం. భా. 2. 18.

మోరుండ. వి. (మోరు¹ + ఉండ) భక్ష్య విశేషము.

సీ. ఒడ్డువంబులు చక్కిలాలు మోరుండలు
ఖండంబు చెలిమిడి మండపప్పు ...
హర. 6. 55.

వ. .. తిమ్మనంబులు పాలకాయలు చక్కిలంబులు మోరుండలు మనోహరంబులు ..
ప్రబంధ 1. 113.
హంస. 1. 105.

మోఱకకత్తె(త్తియ.) వి. (మోఱకము + కత్తె) మూర్ఖురాలు. కృషా. ర. (శ. ర.)

మోఱకము వి. (√మూఱకు సం. మూర్ఖతా) మూర్ఖత్వము.

సీ. అఖిలలోకేశ్వరుం డగురమాధిపుతోడ విడువని
వైరంబు దొడరునట్టి, మేఱక యేటికో
మొలచె దైత్యునిబుద్ధి... నృసిం. 1. 20.

సీ. ఇక్కొమ్మ నడపించునెడ వీరిఁ బఱపుదు ననుట
మోఱక మగు నని తలంచి... దశకు. 5. 91.

సీ. చంపంగ వచ్చినజమునిదూతలకు లంచము
పెట్టి వచ్చెనో చావ నొల్లఁ, బొమ్మని మోఱ
కంబునఁ ద్రోచి వచ్చెనో...
భోజరా. 4. 58., పద్మ. 10. 67

విణ. మూర్ఖత

ఆ. చర్మభావ మొంది సంస్పర్శసుఖముల, కాస
జేసి నీవు ననుదినంబు, గజమువేడ్కఁ దగిలి
గజము లోఁబడుభంగిఁ. గట్టువడకు మోఱ
కంపు మనస... వా. రా. 4. 146.

మోఱకించు. అ. క్రి. (√మోఱకము) మౌర్ఖ్యమవలంబించు.

గీ. ... దైవతసైన్య ఘనాఘనంబు, గురియుశర
వర్ష మొక్కింత సరకుగొనక, మోరత్రోపుఁ
దనంబున మోఱకించి, తాఁకె నెనుపోతు రాకాసి
నాకవిభుని... వరాహ. 11. 64

మోఱకుఁ(డు) = మోఱకు. (సం. మూర్ఖః)

విణ. మూర్ఖుఁడు.

ఉ. పాఱగ నమ్మహీపతియుఁ జాయక తోడన
పాఱెఁ జాఱ న,క్కాఱడవిం గిరాతతతి కాపుర
ముండెడుపల్లె చొచ్చి పె,న్మోఱకు భంగి మాంస
ములు ముక్కునబంటిగ మ్రింగుచుండ దై,వా
ఱెడుభక్తి నత్రిమునిపట్టియ కామదిలోఁ దలం
చచున్... భోజరా 1 115.

కం. అగు దేశకాలబలయుత, ముగఁ జేసినపోర
వ్యర్థములు మోఱకు లై. తెగబాఱి తమ్ము నెది
రిని, వగవక తొడరుటలఁ గీడు వర్తిల్లుఁదుదిన్.
భా. విరా. 4 208.

శా. మో మడ్డఁబు గదల్చి మోఱకుఁడునుంబోలెన్
శివారాధకుండు... హర. 2. 57.

వ. అప్పుడ మ్మోఱకుండు పురోహితులం బిలిపించి.
నృసిం. 4. 90.

జ: మోఱకకత్తె, మోఱకము, మోఱకించు.

మోలము = మొలాము. వి. బంగారులోనగు వాని పూఁత (శ. ర.).

మోలుగు = మొలుగు. వి. నల్లచాయచెక్క.

వ. ... మోలుగుమడ్డిం దోఁచి మూర కొక్కండును జాన కొక్కండును గాఁ గట్టినదొల్లి టుల్లారు లుల్లసిల్ల... ఆము. 4. 25

మోళంగి. వి. ములక (వృ. వి.) (శ. ర.)

మోళము = మొలాము. వి. బంగారులోనగు వాని పూఁత.

గీ. జమునినాలుకతో నెకసక్కెమాడఁ, దమక
పడు క్రొత్తపైఁడి మోళముకటారి...
నైష. 6. 64.

మోవి^{1}. వి. పెదవి, ఓష్ఠము.

కం. ... తమ్మికెంపుగుంపును, ముగుదనిగారెం
పుఁదొగరుమోవికి దొరయే . నీలా. 2. 22

లయవిభాతి ... చిగురుజిగి నెగచుమోవిన్, నగవు
నిగుడన్... మనుచ. 4. 117.

గీ పరగుఁ బల్కుప్పు మోవి వాతెఱ పెదవియు
నాఁగ నోష్ఠంబు... ఆం భా. 2. 142

సీ. మెలఁతమేని మెఱుంగు మెఱయుకారు
మెఱుంగు చిగురుకెంపులక్రోవి చిన్నిమోవి..
విక్ర. 1. 119.

మోవి^{2}. వి. ఒకజాతి యడవిచెట్టు

(ఇది పనస వంటి యాకులు గలిగి యుసిరిక లంత పండ్లు గలిగియుండు. ఇది శ్వేతనీల భేదంబులచే ద్వివిధంబు. నల్లమోవి పండ్లకంటెఁ దెల్లనివి మిక్కిలి మధురంబు లయి యుండు. ఈ వృక్షంబులు వేంకటాద్రి లోనగు ప్రదేశంబులఁ గలవు చి. ని.)

తోటకము. మోవులు రోవులు మోఁదుగు లొద్దుల్
రావులు నిప్పలు రాణ దలిర్పన్...
యయా. 2. 48

సీ. వెలగపండులు పుల్ల వెలగపండులు మోవి
పండ్లు నంకెనపండ్లు బలుసుపండ్లు ...
శాళ. 3. 69

సీ. ఎలమి పల్వరుసల నీమోవి ఫల మందనొరిది
నీకును జవి నూపఁగలమ... విప్ర. 3. 19.

మోవి^{3} వి. చిన్న మట్టిపాత్రము.

సీ. కాంతు దంతక్షతిఁ గాంచని మోవియు
మోవియే చల్లమ్ము మోవి గా .
ఆహా 3. 28

మోవి^{4} వి. అగ్రభాగము.

ద్వి. నులిగాయ లెడను గానుగుగింజమోవి, మలిచిన పేరు చన్నులమీఁద బెళఁక...
అ. మ. క. 1 26 పా. 20పం

మోవు వి. ముడుత పీడని లేఁత ఆకు మొలక; అట్టి తాడిచెట్టు మొలక.

రగడ. మెలచు మొవ్వుల నంటిమోవులను మోవులను. భాను 2 68.

గీ విలసితోరుల సనఁటిమోవు లెనయించి, లలిత
పదములఁ జిగురాకు లలవరించి, యందమగు
మేనఁ బన్నీటిగంద మలఁది, సలిపి రింతికి
శైత్యోపచారవిధులు. ఇందు. 3. 19

గీ. ... మోవు, నాఁగఁ శాఖాగ్రతరుణపర్ణంబు
చెలఁగు... ఆం. భా. 2. 77.

మోషకుఁడు. సం వి. అ. పుం. దొంగ, చోరుఁడు.

మోషణము. సం. వి. అ. న. 1. దొంగిలించుట, అపహరించుట, 2. నఱకుట, వశింపఁజేయుట.

మోషము. సం, వి. అ. పుం. చౌర్యము, దొంగతనము.

మోస = మోసము. (క. మోస) 1. దొంగతనము.

గీ మోసఁ దర్కించి యవ్వైశ్యముఖ్యుఁ డేడ్చె...
కాశీ. 5. 68.

2. ప్రమాదము.

గీ కాన నెంత రహస్యంపుఁగార్య మైన, నొరు
లెఱుంగరు వన్నని యునికి మోస...
భార. అను. 3. 214.

చం. ముదితల నమ్మి యేమఱుట మోసముమీ యని
బుద్ధి చెప్పుచున్.. కాశీ. 9. 9.

ఉ. ఉర్వి నేలునాతఁ డుద్ధరింపఁడు నెయ్య
మెసఁగ భ్రాతృజనము నింత దెలియ, నేర
కునికి యధిప నీమోస భ్రాతృపుత్రులకు నేల
మీఁదఁ గలుగుఁ బొందు. మార్క. 8. 14.

3. అసత్యము.

సీ. ఇది భోగమోక్షసంపదలకు మూలంబు
మోస లే దది ఘనంబులకు ఘనము...
ప్రబోధ. 1. 21.

4. అడ్డు.

గీ. రాజు పరిసరవర్తులు రాష్ట్రజనము, మున్న
నశియించి చనుటకు మోస లేదు, గాన సర్వజ్ఞుఁ
డనఁగ లోకంబుచేత, వినుతిఁ బొందినరాజు
వివేక మమరు. నా పంచ 1 138.

5 వంచన

గీ. మోస గాకుండ నపరాధములకుఁ దగిన, శాస్తి
యన్నింటి కిబ్భంగి సంభవించె ..
నైష 7. 192.

జ మోసకారి, మోసపుచ్చు, మోసపోవు

మోసకారి విశ. (మోస + కారి) వంచకుఁడు, మోసము చేయువాఁడు

గీ. . అప్పుడచ్చెలువ మోస, కారి పెనిమిటి యో
వన్నెకారి మగఁడ, యేల చూపితి విప్పుడ
యీధనంబు, ధనపిశాచము లివి యథార్థమ్ము
సుమ్ము శుక. 3. 223.

మోసనాలు. వి. బ. ధాన్యవిశేషము

వ. కూటికుప్పలు శాలుసంపెఁగలు కందర్ప
భోగులు గజపతిలాగీలు బొందడీలు పునుఁగుఁ
దావులు తేనెతోలలు మోసనాలు గుజ్జుపుఁ
దోఁకలు తేటచలములు. ప్రబంధ. 112.

మోసపుచ్చు స. క్రి. (√మోసపోవు) వంచించు, మోసముచేయు.

చం....వికటవర్ముని నెంతయు మోసపుచ్చి..
దశకు. 7. 129.

కం. అని తపసి తత్పుళిందుఁడు, ధనమడుగక
మోక్ష మడుగఁ దలఁచిన నీలాఁ,గున మోస
పుచ్చి యేఁగిన, వెనుక నియమపరత నాటవిక
వల్లభుఁడున్. వరాహ. 7. 94.

గీ. హాఁణ మై రామపర్ణశాలాంచితవన, భూముల
బెడంగు దృక్పర్వముగ మెలఁగుచుఁ, బ్రబలు
మార్తాండసంతతిప్రభువు మోస,పుచ్చుటకు నంచి
తా మోద మచ్చుపడఁగ. రాఘవ. 3. 85.

మోసపోవు. అ. క్రి. (మోసము+పోవు) 1. భంగపడు, వంచితుఁడగు.

గీ. పటువినీతప్రబంధముల్ భంగపఱుప, మొగిసి
ప్రాసంబుచేతనే మోసపోవు. రా వి 1 13.

చం ... ఈ, యఱవకు వాశి యింతయుఁ రి యా
వని కానక మోసపోయితిన్. వై జ 4. 95.

ఆ. మనము మోసపోయి యనిమిషపతిసూతి,
తోడఁ బోడిచితిమి యదోషవృత్తి, నతఁడు
సమయకాల మంతయుఁ గడచిన, వచ్చెనో
యెఱుంగ వలయు నిజము
భార. విరా. 5 372.

కం. తనచేసిన పురుషార్థము, తనసొమ్ముగ నెఱిఁగి
నరుఁడు దానపరుం డై, యనుభవి యై మన
వలదా, దినములచే మోసపో కతిస్థిరభక్తిన్...
విక్ర. ౪. 185.

గీ. ఏమఱుటఁ జేసి యిటువంటి యొడరు పుట్టె,
మోసపోయితి మెఱిఁగిన మోస గలదె...
నా పంచ. 3 94.

మోసము–మోన వి 1. వంచన, దగా.

కం. ... మోసంబు గాక ధర్మజుఁ డట్లు,బ్రివఁ
బోనిచ్చుటరాధా,తనయునకున్ బుద్ధియగునె
తప్పెం దప్పెన్. భార కర్ణ. 2, 3.

గీ. కంటిరే వీరవరులార కార్య మంత, మోస
మయ్యెను సురల నమ్ముటను నేఁడు...
దశా. 2 381.

2. ప్రమాదము, పొరపాటు.

ఉ. ముక్కు మొగంబు చూడ కొక మోసపు
మాటకు విశ్వనాయకుం, డెక్కడికైనఁ బొమ్మ
నుచు నెట్టనిచూపులఁ జూచె వల్కతోన్ ...
భీమ 3. 8.

కం. విని తద్గ్రంథార్థము నె,మ్మనమున నూహించి
తెలసి మ్రాన్పడి కడకుం, దనమోసమునకు భయ
పడి, జనపతి యటు చనఁగ నిలిచి సంతాపము
నన్... అము. 2. 77.

సీ...మోస మనఁ బరా కనఁ జనుఁ బ్రమాదము...
అం. భా. 1. 188.

3. అసత్యము.

కం. అనుఁగయు వా రందఱు హాం, సునితో
నిట్లనిరి రాజమాయ మునకు మీ, జనకుఁడు
దొడఁగినఁ జాలును, మునుముట్టిన వత్తు మిఁదు
మోసము గలదే... ఉ హరి, 4. 40.

ఉ. నీసరి యైన దేవతటినిం గలఁగించెద నీ వడం
పుమా, నా నరి శేషపన్నగఫణానివహంబు
నటంచు నప్పురిం, బాసలు చేసికొన్న వన
ఖాసిలు సాలశిఖాశిఖేయమున్, మోసమె యైన
విష్ణుపదమున్ బలిపీఠముముట్ట నేఁటికిన్. విజ.1.5

4. తప్పు, అపరాధము

ఆ. కాలఁ జేతఁ జేద గావు నీయట్టివాఁ, డకట
యుండఁదగిన యాలయంబు, మున్ను జేసి
కొనని మోసాన నీపాట్లు, పడగవలసె నిట్లు
వడికి రేయి కేయూర 3. 277.

5. భంగము, అపాయము.

శా. ... తా నందఱన్, మోహాయత్తులఁ జేసి
నాఁడు మనకున్ మోసంబు వాటిల్లె నీ, దక్ష
త్వంబునఁ జక్కఁజేయ వలయున్ దైతేయ
వంశాగ్రణీ. భాగ 7. 251.

కం. ... కాలంబు న్నరులకు వయసుఁ బుచ్చి
మోసము దెచ్చున్. ఆము. 2. 79.

ఉ. .. ఇవ్విభుఁ డివ్విధి నీల్గునట్లుగా, మున్నొక
మౌని దిట్టుటయు మోసము నేఁడిటు గల్గె...
కవిక. 1. 52.

6 అవమానము.

కం నీమాట నమ్మి పోయిన, నా మోసముఁ జెప్ప
నేల... కాళ. 3. 163.

7. అజ్ఞానము

కం. తనయందఁ దోఁచువిషయము, లనుభవగో
చరము లగుట యది మాయాసం, జనిత
స్వప్నం బై యాత్మునికిం దనుఁ గానలేని
మోసము దెచ్చున్... భార. శాం. 4. 123.

మోస(సా)ల = మొగసాల. వి. (సం. ముఖశాలా)

1. నగరి తలవాకిటిపంచ.

ద్వి. జనకజఁ బాసె నాజననాథుఁ డంచుఁ
జనుదెంచి యరిగి మోసల దేరు డిగ్గి...
ర. రా. ఉ. 125 పొ 23 పం.

కం రాసుతుఁ డని తోడిఁబడఁ దెగి, గాసిని బెట్ట
కడియాసఁ గాచుక మన మీ, మోసాల నున్న
నెక్కడ, మోపా లౌనోయటంచు ముంచినభీతిన్.
సారంగ. 3. 34.

సీ మోసల ల్దడవి లోముంగిళ్లు గముఁగొని
గొందులు పరికించి కొల్లఁ గాంచి...
అచ్చ. రా. సుం. 8.

2. ముంగిలి, ఇంటిముంగిలిసాల.

సీ. డుంఠివిఘ్నేశుఁ డుండుప్రదేశ మీక్షించి
లోలార్కు నగరిమోసాల వెదకి.. కాశీ.2. 41.

ఉ. అతరలాక్షి యొక్కతెయ యానడురాతిరి
పెక్కుమోసలల్, వే తఱియంగఁ దూఱెయట
వీథికి వెళ్వడి సందిక్రంతగా, నాతనియిల్లు
సొచ్చి... వా. రా. 2. 177.

సీ. హాజారము హజార మనునవి రెండును
మోసాల మొగసాల మోస లనెడి,నివి మూఁడు
నంతైదు నెసఁగునుముఖశాలకు...అం.భా.2.14

3. తలవాఁకిలి, వోరు.

సీ. పెనుజాఁగరైయె ప్రోఁగుచునున మోసలకు
నేఁగు వలు మొగంబుల వేల్పు చెలువ దొరయు
... సీలా. 1. 52.

(1. 3. అర్థముల కుదాహరణము.)

మోసు. వి. మొలక, అంకురము.

చం. మలయసమీరణాభిహతి మ్రాకుల నాకులు
డుల్లి డుల్లి క్రొ, మ్మొలకలు సాఁగి సాఁగి విరి
మోసులు గెందలిరొత్తి యొత్తి..కు.సం.4.443.

సీ. మొలక మొలవ మొక్క మోవ మో పీరిక
మొటిక నా నంకురం బొప్పుచుండు ...
అం. భా. 2. 35.

శా. ఆసుద్దుల్ విని చేఁ గృపాణిఁ గొని బాహా
యుగ్మ మీక్షించి బల్ ,మీసంబుల్ వడిఁ గొల్పి
బల్మి నగవుల్ మీఱన్ దృగారుణ్యముల్

మోసుల్ బూనఁగ మానసాంమహిపాలుం
డాప్తుఁడుం గాంచి యో.వో సూరుం డరుదెంచె
నంచుఁ బలికెన్ హుంకార మేపారఁగన్...
రా వి 4 125

2 మోవు, మొవ్వ

చం. మొలక లొకింత గావఁబడి మోసులు మెల్లనె
వెళ్ళ బోగలై. సారంగ. 3. 257.

ద్వి తునిసిన మొండిచేతులు రెండు నపుడు,
మొలచి యంకురములై మోసులు సాఁగి...
పండితా. పురా 103.

కం ... ముదిత కనుబొమల్, ముడివెట్టె నాలి
సిగ్గున, ముడివెట్టెన్ నారి చెఱకుమోసున
మరుఁడున్.. మనుచ. 5. 94

3 అందము

సీ. నాభినామంబు నెన్నడుమఁ గస్తురిరేఖ
మోసుగాఁ జాపట మోయఁ దీర్చి...
వైజ. 4. 30.

ఙ: మోసులెత్తు.

మోసు(సె)లెత్తు. అ. క్రి. (మోసులు + ఎత్తు)

1. మొలకలెత్తు, అంకురించు.

మ. బలిచూడామణు లందు విష్ణుపదజుల్ పాటిం
చుధావ్యంపుది, ప్పలు చంద్రామృతసాంద్ర
సేకమునఁ బైపై మోసులెత్తంగ....
వసు. 1. 100.

మ. మొదలం బీజము గల్గి యుండఁగఁ గదా
మోసెత్తిమూలంబుతో,విదితస్కంధము మించి.
వి. పు. 3. 152.

చం పొలుపుగ మోసులెత్తుచను పూపలు జొమ్మెవ
నిక్క ... శుక. 2. 154.

2. పుట్టు, కలుగు.

గీ. మోహా మెంతయు నెమ్మది మోసులెత్త, నహహ
వల పంత బలవంత మయ్యె ననుచు...
చంద్రా. 4. 146.

గీ. ఆమహాదేవి కుడుగక యనుదినంబు, మ్రొక్కెదము మ్రొక్కెదము భక్తి మోసలెత్త ....
మార్క. 6. 132.

3 కొంచెము కొంచెముగా పైకివచ్చు.

ఉ. అంకుశభిన్నమై కుపితమైనను దాఁకి
యురంబు దూర్చి వజ్రాంకునిదంతిదంతము
లుదగ్రగతిం బెకలింపరాక యాతంకము
నొందఁగా విఱిగి తచ్ఛకలంబులు మోసు
లెత్తఁ గీ, ర్త్యంకురలీలఁ దాల్తు నిఁక నవ్వల
నా కెదు రెవ్వ రెయ్యెడన్ ...
రామా. 7. 171.

మోహణము. సం.వి. అ. న కత్తి లోనగువాని పిడి.

ద్వి. అలుఁగు మోహణమున హస్తంబు దొడిగి ...
బస పు. 5 444 పం.

మోహన. సం వి. ఆ. స్త్రీ. (సంగీ) ఒకానొక రాగము. (శ. ర.)

మోహనపునరులు. వి. బ. ధాన్యవిశేషము.

సీ. సాలంక లలుఁగురాజనములు సంభావు లవ
సరదార్లు మోహనపునరులు ...
హంస 4. 128.

మోహనము సం విణ. (అ. ఈ. అ.) మోహమును గలిగించునది.

(సాధనము.)

వి. అ పుం. 1. మన్మథబాణములలో నొకదాని పేరు 2. ఉమ్మెత్తచెట్టు, 3. త్రిపురమల్లిక, బొడ్డుమల్లియ, (వృ.వి.) 4. స్పృక్క (వృ.వి.) న. 1. సొమ్మ, మూర్ఛ. 2. శత్రువు కలవరపడుటకై (మోహపడుటకై) చేసెడి యైంద్రజాలకమంత్రము, అభిచారికమంత్రము.

మోహము. సం. వి. అ. పుం. 1. స్మృతి తప్పుట, మూర్ఛ. 2. కలవరపడుట,తబ్బిబ్బగుట. 3.అవిద్య. 4. నివ్వెఱపాటు, ఆశ్చర్యము, 5. అజ్ఞానము, 6. దుఃఖము, 7. ధర్మ విమూఢత్వము, 8. శత్రువును భ్రాంతిపెట్టుటకు లేక కలవరపఱచుటకుఁ జేసినయైంద్రజాలిక (మంత్రశాస్త్ర సంబంధమైన) క్రియ.

9. వలపు, కామానుబంధము.

గీ. మోహినిపై మోహమునఁ బెక్కుదివసముల్
దన్నుఁ దా నెఱుఁగక యున్నవాని...
విప్ర. 4. 44.

ఉ. మొల్లసుగంధి నామనసు మోహము నాఱడి
వెట్టి నీవు న, న్నొల్లక వీడనాడెద వయో
తగవా... విప్ర. 2. 233.

మోహరము. వి. 1. వ్యూహము, మొగ్గరము.

కం. అరయుదము గాని యిమ్మో,హరమునకును
డాపరించి యరదముఁ బోనీ, మ్మురవడి నత
నిక యుఱికెద, వరుదుగ నెబ్బంగి నెవ్వ రడ్డం
బైనన్... భార. విరా. 4. 246.

చం. మునుమును వీఁకఁ దాఁకి యొక మోహర
మచ్యుతుచేత మ్రగ్గుటన్, మొనలు గలంగినన్
గని సముద్ధత వృత్తి నదల్చి వెన్నుద,న్ని నిలిచె
దానవేశ్వరుఁడు .. నిర్వ. 3. 13.

ఆ. మూలబలముతోడ మోహరంబుగఁ దీర్చి
సుమతి సుతుఁడు సైన్యసమితి నడపె ...
విక్ర. 4. 84.

2. సేన.

కం. మోహరములు రెండును స,న్నాహంబునఁ
దారసించినన్ ఫల్గున సే,నాహంకృతి యుడి
వోను,త్సాహంబున శౌరి పాంచజన్యం
బొత్తెన్... చిత్ర భా. 7. 66.

3. సమూహము.

మ. వరునిం గన్నుమొఱంగి యి ల్వెడలి పోవం
బోయి జారోప భో,గరతిం జొక్కఁగఁ
జొక్కఁ జోఁ దలవరుల్ గద్దించినన్ డాఁగ
డా,గి రయోదారత నిల్లు సేరి సతి భంగిం
గుట్టుతో బంధు మో,హరముం జెందఁగ నవ్వ
ధూమణి మదోన్మాదంబు తోరంబుగన్...
శుక. 2. 508.

(బంధుమోహరము దివవెచ్చము వంటిది)

వ. వీథివీథుల జగన్మోహంబుగా నటించు వాహనంబుల మోహరంబులు చూచుచు ..
కుచేల. 2. 10.

మోహరాత్రి. సం. వి. ఇ. స్త్రీ. కాళరాత్రి, ప్రళయము పట్టురాత్రి. కుచేల. 2 10.

మోహరించు. అ. క్రి, స. క్రి. ఎదుర్కొను, ప్రతిఘటించు.

గీ. మూఁడుకన్నుల వేల్పుతో మోహరించి, నేఁడు
దేహంబు లేక యున్నాఁడు దాను ..
నైష. 4. 28.

వ. నానాదేశరాజన్యులం గూర్చి యేడక్షోహిణులబలంబుతో మోహరించె నయ్యవసరంబున.
పద్మ. 10. 49.

శా. నాచిత్తంబున నిత్తఱిం గె పొడమెన్ నాగారి
మున్నై చనన్, ప్రాచీదిఙ్ముఖుఁడైన నాకు
సరసం బ్రద్యుమ్నుఁడున్ నీవు హే,లాచాతు
ర్యము దాపలన్ వలపలన్ లావై పచారింప
ధా,త్రీచారంబున మోహరింతము పురారిం
జేరవై తిమ్మెయిన్... ఉ హరి. 6. 65.

సీ. దేహసౌరభ్యంబు మోహరింపఁగఁ జాలు
బహువిధపుష్పసంపదలతోడ ...
సుద. 5. 149.

అ. క్రి. వ్యూహముగా నేర్పడు.

కం. ఐనను క్రౌంచవ్యూహవి, ధానంబున మోహ
రించి దారుణచారు, స్థానక మై ..
భార. భీష్మ 2. 25.

ఉ. .. వేలుపుల్, ముప్పదిమూఁడుకోటు లొక
మూఁకయి వెల్వడి మోహరించినన్ ...
వరాహ. 11. 60.

ఉ. వారల మోహరింపుఁ డని వాసవుఁ డేఁగె
నుపేంద్రుఁ గాన... నిర్వ. 6. 82.

సీ. మోహరించె ననఁగ మొన సేసె నని తోఁచు...
అం. భా. 3. 101.

స. క్రి. మోహించు, ప్రేమించు.

గీ. సమయభేదంబు లాత్మరాగములు గనుక, చూచి
యడుగవినిను మెచ్చఁ జూచినానె, దయకు

రమ్మని చేసాంని పాయుటం ద్రివ్య. మోహిని తలంపులో నిను మోహారింప ... ప్రబంధ. 716.

మోహరీ వి మొహరీ (శ. ర.)

మోహించు. సం. అ. క్రి 1. అజ్ఞానముపొందు. 2. మూర్ఛిల్లు 3 వలపుచెందు, మోహపడు.

శా. ముస్నాబ్రహ్మ మృగాక్ష్మతిన్ దినయకున్
మోహించి క్రీడింప నాసక్తుం డౌవాఁగఁ జూచి
పాటుపగిదిన్ భాగ 1. 145.

స. క్రి వలచు, ప్రేమించు

తే. హంసతూలికాతల్పంబునందు మేను, సేర్చి
వప్పుడు నేత్రరాజీవయుగముఁ, జేర్చి ముదించి
మోహింపఁజేయ నతని, నగివ నిద్రయు నీవు
నేమాడు రో [illegible]. నై ష. 2. 88.

మోహింపించు. సం. స. క్రి మోహింపఁజేయు.

మ. ఎలమిన్ దైత్యుల నాఁడురూపమున మోహి
పించి పీయూషమున్, జలితాపన్నుంకన్ సురో
త్తములకున్ జక్క నిక్షేపించి నిర్మలరేఖన్
విలసిల్లు శ్రీపిషుని దనాశ్రయా వధూయాం ముప
దల్చుతున్.. భాగ 8. 409

మోహితుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) మోహము నొందినవాఁడు (శ. ర.).

మోహిని. సం. వి. ఈ. స్త్రీ. 1 ఒకానొక యువతి. 2. అమృతము పంచిపెట్టునప్పుడు రాక్షసుల మోసపుచ్చుటకై విష్ణువు తాల్చిన యొక సుందరి స్త్రీ రూపము. 3. ఒకజాతి మల్లెపూవు. 4. ఉపోదకి, మట్టుబచ్చలి (వృ.వి.).

మోహీము. వి హిం. మోహిము. మి. (బ్రౌ) దండు విడిసెడిచోటు

సీ. అపుడు [illegible] ప్రథమ [illegible] పడసి, [illegible]
కొన కేఁగి పడవాళ్లు దండువెంట, గడి [illegible]
యించి పైనముల్ గండటంచు, [illegible] నికుల
కెల్ల మోహీము పాటించుఁడు... ర. గం. [illegible].

మోహోపమ సం. వి. ఆ. స్త్రీ. (ఉపమానోపమేయముల భేదము తెలియకుండఁగ చేసెడి) ఒక కావ్యాలంకారభేదము.

శ్లో. శశీత్యుత్ప్రేక్ష్య తన్వంగి త్వన్ముఖం త్వన్ము
ఖాశయా, ఇందుమప్యనుధావామీత్యేషా
మోహోపమా మతా ...
కావ్యాదర్శము. 2 25

మౌ

మౌంజము. సం. విశే. (అ. ఈ. అ.) ముంజ యను గడ్డితోఁ జేయబడినది.

మౌంజి. సం. వి. ఈ. స్త్రీ. ముంజగడ్డితో ముప్పేటలుగా వేయఁబడి బ్రాహ్మణుఁ డుపనయనాది కాలములయందు ధరించునడికట్టు

శ్లో. మౌంజీ త్రివృత్సమా శ్లక్ష్ణా కార్యా విప్రస్య
మేఖలా, క్షత్రియస్య చ మౌర్వీ జ్యా వైశ్యస్య
శణతాంతవీ, ముంజాలాభే తు కర్తవ్యాః
కుశాశ్మంతకబల్వజైః త్రివృతా గ్రంథినైకేన
త్రిభిః పంచభిరేవ వా. సంస్కారతత్త్వమ్
(వా. చ.).

మౌంజీబంధనము సం. వి. అ. న. మౌంజి కట్టుట.

మౌండ్యము. సం. వి. అ. న. 1 ముండనము, వపనము, గొరుగుట

మౌకలి సం. వి. ఇ. పుం. కాకి.

మౌకులి సం. వి. ఇ. పుం. కాకి.

మౌపల్యుఁడు సం. వి. అ. పుం. బట్టలుకుట్టుట, రంగువేయుటచే జీవించు వైదేహకుఁడు, రామకుఁడు (వై. ని.).

మౌక్తికప్రసవ. సం. వి. ఆ. స్త్రీ. శుక్తి, ముత్తెపుఁ జిప్ప.

మౌక్తికఫల. సం. వి. ఆ. స్త్రీ. తెల్లయుప్పి (వృ.వి.) (శ. ర.).

మౌక్తికము సం. వి. అ. న. ముత్తెము.

మౌఖరి. సం. వి. ఈ. స్త్రీ. ముఖరభావము, ముఖరత్వము (శ.ర.).

మౌఖర్యము. సం. వి. అ. న. వదరుబోతుతనము, వాగుట, వాచాలత్వము.

మౌఖ్యము. సం. వి. అ. న. ముఖ్యత, ప్రాధాన్యము.

మౌగ్ధ్యము. సం. వి. అ. న. 1. తెలివిలేమి, అవివేకము, 2. అందము; ఇంపు.

మౌఢ్యము. సం. వి. అ. న. 1 మూఢత్వము, తెలివిలేమి. 2. ఆత్మవిషయక మయిన యజ్ఞానము, అవిద్య. 3. (జ్యోతి.) గ్రహములకు సూర్యసంబంధము.

మౌద్గీనము. సం. విణ. (అ. ఆ. అ.) ముద్గార్హము, పెసలు చల్లఁదగినది (పొలము.).

మౌనము సం. వి. అ. న. 1. మాటలాడ కుండుట, నోరు మూసికొనుట. 2. అన్యులకు తాపము కలిగింపనిమాట.

శ్లో. నాన్యోపతాపి వచనం మౌనవ్రత మితీర్యతే.

మౌని. సం. విణ (న్. నీ. న్.) 1. మౌనవ్రతము గలవాఁడు, మాటలాడకుండువాఁడు. వి. న్. పుం. ఋషి, ముని.

మౌరజికుఁడు సం. విణ. (అ. ఈ. అ.) మద్దెల వాయించువాఁడు.

మౌరి—మవురి వి నాగసర మనువాద్య విశేషము

వ వీణె ముఖవీణ వాసెగ్రోలు డోలు మౌరి
భేరి. ఆము. ౪. ౩౫.

మౌర్ఖ్యము. సం. వి. అ. న. మూర్ఖత్వము, అవివేకము. తెలివిలేమి.

మౌర్యము. సం. వి. అ. పుం. చంద్రగుప్తుఁడు మొదలగువారి వంశనామము.

మౌర్వి. సం వి ఈ. స్త్రీ. 1 వింటినారి, అల్లెత్రాడు. 2 క్షత్రియులు ధరింపఁదగిన మూర్వియను తృణవిశేషముతోఁ జేసిన వడికట్టు త్రాడు. ౩ అజశృంగి, జుట్టువు (వ్య. వి)

మౌళి. సం. విణ (ఇ) మొట్టమొదటిది, శ్రేష్ఠమయినది, మొదటిది. వి. ఇ. పుం. 1. శిరస్సు, తల. 2. తలకిరీటము. తలశిఖరము ౩. అశోకవృక్షము. పుం స్త్రీ. 1. కిరీటము, తురాయి. 2. సిగచూడ. వి. ఈ. స్త్రీ. భూమి, నేల.

మౌలుఁడు. సం. విణ. (అ. ఆ, ఈ. అ.) వంశ పరంపరగా రాజసేవయందుఁ బెరిగినవాఁడు, వంశపరంపరగా నున్నవాఁడు.

మౌల్వీ. వి. (హిం. మౌల్వీ) తురుష్కపండితుఁడు.

సీ. వినుతింప శాస్త్రజ్ఞవిద్వాంసు లేఁటికి వీలుగా
మించు మౌల్వీలె కలరు... సిం. నార. 41.

మౌష్ట. సం. వి. ఆ స్త్రీ. గ్రుద్దులాట, మల్లయుద్ధము

మౌహూర్తికుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) జోస్యుఁడు జ్యోతిష మెఱిఁగినవాఁడు.

మౌహూర్తుఁడు. సం. వి. అ. పుం ముహూర్తజ్ఞుఁడు. జ్యోతిషము తెలిసినవాఁడు, జోస్యుఁడు.

మ్నా

మ్నాతము. సం. విణ. (అ. ఆ అ) 1. ఆవృత్తి చేయఁబడినది, వల్లెవేయఁ బడినది. 2. చేదువఁబడినది, అధ్యయనము చేయఁబడినది.

మ్రు

మ్రుంగ = మంగి (వ్య. వి) (శ. ర.).

మ్రుంగఁబడు. అ. క్రి. (మ్రుంగన్ + పడు. స్వార్థమున) క్రుంగు, వ్రాలు.

ఉ అంగనయంగదీప్తియమృతాంశుమయూఖ
తరంగరేఖ నుప్పొంగుచు దీప్తమై యచటఁ
బొల్పెసలారెడు బ్రహ్మతేజమున్, మ్రుంగఁ
బడంగఁ జేసె నభిరామగుణం బిఁకఁ జెప్పనేల
య, య్యంగజదివ్యతేజమున కడ్డమె యావెడ
బ్రహ్మతేజమున్ ఎల్లన ౩. ఆ (శ.ర.)

మ్రుంగు. అ. క్రి. క్రుంగు.

వ. .. అంతర్నిమగ్నంబు లయినసపక్షక్షోణీధరం
బులు ఱెక్కలు ముణుఁచుకొని మ్రుంగి యణంగి
తరంగంబుల నొదగ దుగ్ధార్ణవంబు ఘూర్ణ
మానం బయ్యె. భీమ. 4. 60.

చూ: మ్రుంగఁబడు

ప్రమంద వి. ఒకవిధమగు నేత్రరోగము

ద్వి. బొందకన్నును బొం[illegible] బొంగుకన్ను,
ప్రమందకన్నును బెక్కుమాదిరికన్ను
పండితా. మహిమ 273 పు

ప్రమందించు. స. క్రి. (√ప్రమందు) 1. చంపు. వధించు.

కం. ముందఱ శిఖండి సంక్రందన నందనుఁడు సేరి
గంగాతనయున్, ప్రమందించె గసేమున
భా. కర్ణ. 1 59

కం. క్రందఱి తనసే ముగఁ బు, [illegible] దెలిసి
గలుగ రాక్షించరనిన్, ప్రమందించె విక్రమా
ర్కుఁడు, సు[illegible] ము [illegible]మున సొం[illegible]
నటించెన్.. ద్వా. 5 [illegible]

వ. మార్తుఁ నిదె యిట్టు ప్రమందించి వచ్చెద మని
నొడివిన వడువునన్ .. [illegible] రా 1 [illegible]91

2. అడఁచు, చెఱుచు, పాడుచేయు.

కం. మనకును నితనికి సైంధవుఁ, డను[illegible]దున
నయ్యె జూద మధికోద్ధర్య, [illegible] [illegible]లపుము
చిరకాలము, మనమున రాజాజునలుఁ ప్రమం
దింపఁ దగన్. భా. ద్రో. [illegible] 14

మ. భువనంబు లున్నతిటినుల్ [illegible]
ప్రమదించు సత్త్వసపన్నుల్ [illegible] [illegible]
గిరు లుద్యద్వృష్టి నొంచున్ [illegible].
ఉ రా 2. [illegible]

3. నొప్పించు, బాధపెట్టు.

కం. నందనవనవాసినులఁ బు[illegible] [illegible]
నచ్చరలఁ [illegible], ప్రమదించె [illegible]
నముని, బృందంబుల [illegible]డు [illegible]డు సిన్న
తనమునన్. ఉ రా. 2. 198

ప్రమందిపోవు. అ. క్రి (ప్రమందు + పోవు, సా[illegible]
మున) చెడు.

గీ. మంత్ర మాస్తసనంపన ప్రమందిపోవు, నఖిల
కార్యంబులకు విఘ్న మాపహిల్లు ....
నా. పం. చ 3. 44.

ప్రమందిలి. విశే. నొచ్చినది (శ. ర.).

ప్రమందు అ. క్రి 1. చచ్చు.

గీ. అప్పుడు నిశ్చేష్టితంబులై హాయము లవనిఁ,
జాపకట్టుగఁ బడియె మత్స్యక్షితీశ, నంద
నుఁడును నొగలపై ప్రమందినట్లు, ప్రమొగ్గతిలఁ
జాఁగి బలితంపు మూరఁ బొందె ...
భార. విరా. 4 173

చం. రథముల నేమిప్రమోఁతల ధరావలయం
బద్రువంగఁ దోలుసా,రథులతలఁ[illegible] తెల్లటుల
రథ్యము లోజకు వచ్చి మెచ్చఁగా, రథులు
గడగ వానరులు ప్రమందియు వానరు లేపు
చూప.. భా. రా. యు. 699

కం. ఒడ్డారించి విషంబున, కడ్డము చనుదెంచి కావ
నధికులు లేమిన్, గొడ్డేలు ప్రమంది రాలన,
బిడ్డన నెడ లేక జనులు పృథ్వీనాథా.
భాగ. 8. 217

2. నొచ్చు, బాధపడు.

చం. [illegible] నస్త్రనిచయదారితాంగులయి చచ్చు
చిని[illegible]ధర్మ[illegible]ధుల్, మనుజులు గాక రోగ
ముల ప్రమది[illegible] [illegible] [illegible]
నిలుగు కష్టులు న్నరుతె మార్క. 8. [illegible]

.. [illegible]నుగ్రమహోగవంబునన, ప్రమందఁ
గఁ జేయుచున్ ప్రమథమండలి నెల్లను ద్రుంచి
యుద్ధతిన్. మార్క. 6 10

3. చదియు, నలఁగు.

చ. నిగచముఁ జూడ నయ్యురగపల్లభు రజ్జునఁ
గట్టి [illegible]చ్చి యమ్మగువకుఁ జూపి దీనిఁ దల
ప్రమందఁగ మోఁదెద .... భార. అను. 1 6.

4. సోలు, వివశత్వమునొందు.

ఉ. కోపనతాపనవ్యథిత గోల్మసఁగం గసుగంది
ప్రమంది తత్తాపము నాఁపలేక తిమిధాముని
ప్రమిఁ గూలి తూలుచు, భావహారాజ్యలక్ష్మి
వేఁ వాఁగఁ దేల్చెనె...
పాండు. 2. 57.

దండకము. . . ఎల్లవేళన్ మనోజాగ్నిచేఁ గంది

లోఁ గుందఁగా మ్రంద నీమందటల్ చాలు
ముం జేఁటికిన్ గంటివే ..
భోగినీదండకము. 14 పా. 10 పం.

4. కాలు, దగ్ధమగు

ఆ. ఆలతాంగి నన్ను ననురక్తిమైఁ గూర్పు, మన్మ
థాగ్ని నేను మ్రందకుండ...మార్క. 2 162.

చం హారునెఱఁగంట మ్రందినలతాంతశరున్ భవ
దీయమైన బిత్తరి కడకంటిచూపులు సదా
సృజియించు. .   వరాహ. 11. 37.

జః మ్రందించు, మ్రందిపోవు.

మ్రక్కఁబడు. అ. క్రి (మ్రక్కన్ + పడు. స్వార్థమున.)

1. తేజోహీనమగు.

చం. అతనికి వత్సలుం డగుట నంబుజగర్భుఁడు
వెన్న పైపయిన్, వితతము గాఁగ జిహ్వలకు
వ్రేఁగగునట్లుగఁ జాల వైచినన్, బతగవరేణ్య
మ్రక్కఁబడుఁ బావకుఁ డయ్యెడ ...
భార. అను. 1. 253

2 నవయు, బాధపడు.

చం ఉఁగులు స్రుక్కి మ్రక్కఁబడిరి...
కు సం. 12. 836,

మ్రుక్కించు = మక్కించు. స క్రి. (√మ్రుక్కు)
1. చంపు

గీ. నరపతుల నెల్ల వరుసతో నిరువదొక్క, మాటు
మ్రుక్కించి నెత్తురుమడువు లయిదు, నిలిపి
కోపంబు మాని...   హరి. పూ. 4. 55

దండకము ... పూతనాఘాతనారీకుచం బగ్ర
హస్తంబునం బట్టి తత్ప్రాణనిర్వాణ శంఖంబు
పూరించుచందంబునం గ్రుక్కల న్నొక్కి
మ్రుక్కించియున్ ...   పారి. 7. 28.

మ్రుక్కిడు. స క్రి (√మ్రుక్కు) నవయించు, బాధ
పెట్టు.

సీ. హరుఁడు లోకములు సంహారంబు సేయంగఁ
దలఁచుటకంటెముందఱగడంగి, బ్రహ్మాండములు
మ్రోల వ్రాలి మ్రుక్కిడుభంగి మొగిఁ జెఱలం
దుల మ్రుక్కువారు.   కు సం 11. 664.

మ్రక్కు. అ. క్రి 1. తేజోహీనమగు.

ఉ. చొక్కపుటుక్కు క్రిక్కిఱిసి స్రుక్కక పెక్కువ
నక్కజంపుట. నెక్కక చక్కనై బ్రతుకునిక్క
నెఱింగితిరేని శాత్రవుల్, మొక్కలమేఁది
మ్రక్కి యని మ్రొక్కుఁడు   కావ్యా 6. 16.
కావ్యా 1 100

2. క్షీణించు, తగ్గు.

సీ మలినమై పెనురేయి మ్రక్కినతేజంబు దొంటి
చందంబునఁ దొంగలింప ...
భాగ. 8 734.

3. నవయు, బాధపడు.

ఉ .. స్రుక్కిరి సాధ్యసంఘములు సోలిరి పన్నగు
లాజిభూమిలో, మ్రక్కిరి దివ్యకోటిగడు మ్రగ్గిరి
యతులు. .   భాగ. 6 387

విశ. మలినుఁడు, కలుషాత్ముఁడు

కం. తఱుఁటి దన్ను నెదిరిని, నెఱుఁగఁడు దన
కొలఁదిపుడుక తేరఁడు మొండిఁ, డఱజాతి
మ్రక్కు...   కు సం. 7 880.

జ॰ మ్రక్కఁబడు, మ్రక్కించు, మ్రక్కిడు.

మ్రక్షణము సం. వి అ. న 1. తైలములతో శరీ
రము పూయుట, దేహమునకుఁ జమురు రాచుట.

2 ప్రోఁగుచేయుట, రాశిగాఁ జేర్చుట.

3 చేమురు, తైలము.

మ్రక్షము సం. వి. అ. పుం స్వదోషగూహనము
(త్రి. ని.).

మ్రగ్గంబడు. అ క్రి. (మ్రగ్గన్ + పడు—స్వార్థమున)
అడఁగు

మ. ధరణీచక్రము గ్రుంగి దిక్కరిటిసంతానంబు
పైడిందదు,ర్భరభారాతురభోగిరాట్ఫణతతుల్
మ్రగ్గంబడన్ గూర్మక,ర్పరభేదంబునఁ దూలి
బిట్టు సకలబ్రహ్మాండముం గంపముం, బొరి
యన్ ...   హరి. ఉ 2. 118.

(మ్రంగఁబడన్ శ. ర. పా.)

మ్రగ్గించు స. క్రి. (√మ్రగ్గు) 1 నశింపఁజేయు; చంపు

కం. అగ్గలిక దూఁకి దరికొను, నగ్గితెఱం గమర
నప్పు డర్జునుఁడు గడున్, డగ్గఱి మెఱుంగు
టమ్ముల, మ్రగ్గించె వియచ్చరోత్కరం బగ్గిం
పన్. భా. భీష్మ 2 163.

2 కూల్చు

కం. తరు వొకటి పెఱికి లాంగలి, ధరఁ దుద్ధతిఁ
బూంచి హయరథధ్వజసుభటోత్కరముల
మ్రంగింపఁగ న,న్నెఁకపులు విచ్చుటయు మేది
నీధరుఁ డలరెన్. హరి. ఉ. 8 93.

మ్రగ్గు అ. క్రి. 1 చచ్చు

ఉ ... కుంభముఁ దన్నుఁ దరించి యెదిర్చి
యొంటిమై, మ్రగ్గెడువాఁడు నై కురుధరా
వరుసైన్యము రూపు మాయఁగన్.
భా. ద్రో. 2 355.

చ. వగఁటివి సేఁగి రాక్షసులు మ్రగ్గి నీవెనుఁ
బ్రాపనమ్మి భా. రా. అర. 1 178

సీ ... క్రుంగె నేఁగెను బోయె డింక వేసెను
మ్రగ్గె ననఁ జెప్పు ననుమాట కాఁకయ్యె లయ్యె
ఆ. భా. 5 67.

2. విధ్వంసమగు, వినాశత్వమునొందు

చం. మరుగతి మదుపోవిని మ్రగ్గి పెలుచెడు
జీవకపంకటంబునఁ బొదులుం గనుఁగొనినన్ వడి.

ఉ. అగ్గల మయ్యె మ్రోఁత జగదంతరమందునఁ
దద్భయంబునన్, దిగదంతి ప్రెగ్గె వలితేఁకువ
తో సమస్తదిపముల్, మ్రగ్గె
సీతావి. 1. 21

గీ ముప్పదియు మూఁడుకోట్లముఖము మ్రగ్గి,
స్వేదమై నిర్వైరోమాంచవిస్వరాశ్రు, కంపముల్
ప్రలయ స్తంభకము లనఁ జను,సాత్త్వికభావ
ములచేత జడిసి చలిసి. హంస. 4. 87.

3. అడఁగు, లీనమగు.

సీ ఒకవానరుఁడు నఖ మూర్ధనఁ బూనఁగ లేక
మైనాకశైలంబు మ్రగ్గె జలధి ...
కృ. శకుం. పీఠి 1 83.

సీ. వెలయ మంథానాద్రి వేళ్లతోఁ బెకలించి
మైనాక మబ్ధిలో మ్రగ్గఁజేసి ..
వసు 5. 191.

చం. మనసు సుషుప్తియం దవసి మ్రగ్గిన నేనియుఁ
దోఁపకుండు న,మ్మన మటు మేలుకొన్నను
సమస్తజగంబులు గల్గి తోఁచు .
సీతారా 3. 49.

4. తేజోహీనమగు.

మ గజతాఘోటకహాటకప్రముఖముల్ గప్పం బు
లొప్పించుచున్, విజితారాతులు మ్రగ్గ దిక్కుల
హిమానీకాశనీకాశమై, నిజకీర్తుల్ నిగుడంగ...
హరి పూ. 1. 16.

5. కూలు, నేలఁబడు.

కం అగ్గలిక నతఁడు హయములు, పగ్గంబులు సడల
విడిచి పటుయమున నా,మొగ్గఁము దఱియఁ
బఱపిన, మ్రగ్గెను రథపంచశతము మత్స్యాధి
పుచేన్. భా. విరా. 3. 180.

సీ కుప్పలుగా నేనుఁగులు మ్రగ్గె దంతకుండా
దండకుంభకర్ణములు దునిసి ...
వరాహ 5. 23.

సీ శాంతవాఁడలచే సైన్యంబు మ్రగ్గఁగ ... ములు
పఱపించుఁ ధీశవగులు .. అని 5. 11.

6 కాలు, దగ్ధమగు.

సీ. .. వాఁడమొన శల్లఁ గడక నొంప్పఁగ, పెట్టి
త్రోచిన గూఁది కిట్టలపైఁ బ్రాఁకు నగ్గిచందం
బున మ్రగ్గఁజేయు, నగ్గురుఁ దాఁకి ...
భా. ద్రో. 1. 293.

మాలిని. కుపితశమనచతుఃక్రూరదంష్ట్రాంకిలాస్థ
పుటిత ముగపిహ్నం ఉద్ధివాక్తియల్ మ్రగ్గి
పడియె... పాండు. 3. 90.

మ ... దైత్యకుమారుజ్ఞానమటులం బోకెంత
యున్ రూఢ మొ,టను దావానలీల మించె

నరిషడ్వర్గాటవుల్ మ్రగ్గఁగాన్ ..
దశా. 4 138

7. ఆఱిపోవు.

గీ. చాతకంబుల మనములు చల్ల నయ్యె, మలయు
దావానలంబులు మ్రగ్గిపోయె, సస్యజాతంబు
నానాఁట సఫల మయ్యె, విమల మైనట్టి వర్షా
గమమున నధిప. చిత్రభా. 2 18.

8. కనఁబడకుండు, అగోచరమగు.

చం. జలజల మంచునీ రొలుకఁ జల్లనిగాడ్పులు
వీవఁ దారక, లమ్మలమల మ్రగ్గ ...
ద్వా. 5. 82.

మహాస్రగ్ధర. గజఘోటస్యందనాళీకబళితధరణిం
గాఁ వేయాధిరాణ్మూర్ధజరత్నశ్రేణు లంత
ర్మార్గవిలసపతులై మ్రగ్గ .. అము. 5 185.

వి. 1 జీర్ణము, శిథిలమైనది

సీ. తలలుఁ జీరలను గవలు వట్టికొని గాసిగా
మ్రుగ్గుండవులఁ గాటువడియు ...
నిర్వ. 4. 76.

2, చెడినది, వికలమైనది.

ద్వి. నుగ్గునూచంబులై నుఱుములై జడిసి,
కస్తులై మ్రగ్గులై కకవిక లగుచు, నీవిధంబుగ
మాగధేంద్రు సైన్యంబు.
అ. మ. క. 3. 172 పా. 15 పం.

ఱ. మ్రగ్గఁబడు, మ్రగ్గించు.

మ్రదిమము సం. వి న్. పుం. మెత్తన, మృదుత్వము.

మ్రబ్బు=మబ్బు వి 1. మేఘము

శా. మ్రబ్బుంజాయల కీలుగంట్లు చెవియోరం
జాలుకొన్ మ్రోగులు . రా. వి. 2 60.

2. మైకము, మత్తు

ఆ. మ్రబ్బు గొలిపి యోగమాయ నిద్రించిన,
యో పరాత్మభూమ యోగిరాజ...
భాగ. 10 పూ 565.

గీ. అనుచుఁ గోపించి చెప్పినయట్లు నిద్ర,వోవు
చుండు నీ పని పల్కు నావుభింత, లదరఁ జెను
మ్రబ్బు వొడమిన నపుడ మ్రాతె...
భా. రా. యు. 873.

మ్రా

మ్రాఁకు=మ్రాను. వి. (త మ్రాకు) వృక్షము, చెట్టు.

సీ. మ్రాఁకు మా నసఁగ ననోకహసంజ్ఞ యౌ . .
ఆం భా 2. 35

సీ. వీఁకతోఁ గడుఁబూచు మ్రాఁకుల విఱుపును
వల్మీకమాత్రపర్వతము నెత్తికొని.
భారం సభా 2. 41.

వ. . తోంట్టనేల ఒకప్పట్టిముత్తుముపడ్ల పట్టు
వేయి మ్రాంకులతోడం గూడంగ .. ఇచ్చిరి.
ద. శా. 4 1016.

పోంక్కతోంట్ట ముణ్ణువేలమ్రాంక్కల పట్టు
రెణ్డువేలుమ్రాంక్కలతోడ మాతల్లిదండ్రు
లకు... ద. శా. 4 1021.

మ్రాఁగన్నిడు అ క్రి. (మ్రాఁగన్ను+ఇడు) సుఖదుఃఖాదులచే వివశత్వమునొంది కన్ను మోడ్చు

కం. అని తనచావున కెంతయు,మనమున నాశ్చర్య
పడుచు మ్రాఁగన్నిడుచుం, దనసఖు లాక్రం
దింపఁగ, దనుజాంగన ధర్మదేవతాపురి కేఁగెన్.
భోజరా. 5. 117.

మ్రాఁగన్ను(ను) వి. (మ్రాఁగు+కన్ను) సుఖదుఃఖాదులచే వివశ మయి మ్రాలినకన్ను.

ఉ. ఉన్నత నింటివారు నపకీర్తికి నోర్వక నిర్ద
యాత్ములై, యన్నములో విషం బిడిన నంగ
నయున్ భుజియించి తేచి మ్రాఁగన్నుగ లాల
గ్రమ్మ పడఁగా విష మంచు నటంచుఁ బొర్లుబో
డన్నలు వేగ మందిడి విషాన్నము వెల్వడఁజేసి
రయ్యెడన్ ... ఉ హరిశ్చ. 4 54.

సీ. కడుపార మేసి మ్రాఁగను వేసి నీడల నెమరు
వెట్టుచు నుండ నీమృగముల.. పి. శకుం. 3.4.

మ్రాఁగన్నుపడు అ క్రి (మ్రాఁగన్ను + పడు) మ్రాఁగన్ను కలదియగు.

సీ. మ్రాఁగన్ను వడి వెడదూఁగు మేనున మిడుట నొఱ
గుచుఁ బడఁ జాఱి యులికి తెలియు ..
కవిక. 4. 163.

మ్రాఁగన్నువెట్టు అ క్రి (మ్రాఁగన్ను + పెట్టు) మ్రాఁగన్నిడు.

గీ. ఇచట జంతువులలోపల నెద్దియైనఁ, బెద్దనిద్రకు
మ్రాఁగన్ను వెట్టెనేని దాని కబ్బు విమానక
తంబు గొలువ, బ్రహ్మయోగీంద్రలోక
సామ్రాజ్యపదము
వరాహ. 6. 49, కాశీ 2. 53
భాగ 5 2 125.

మ్రాఁగు అ. క్రి సోలు, వివశత్వము నొంది వ్రాలు.

ద్వి .. సనకాండపు నేమములను, క్రాఁగియుఁ
దీర్ఘయాత్రాప్రవాసముల, మ్రాఁగియు జపముల
నేరు నిష్కళంక, పరమవైష్ణవదివ్యభవ
వంబు .. విష్ణు పు. 3 అ శ ం.

జ. మ్రాఁగన్నిడు, మ్రాఁగన్ను, మ్రాఁగన్నుపడు, మ్రాఁగన్నువెట్టు.

మ్రానిపసు(స)పు. వి. (మ్రాను + పసుపు) దారుహరిద్ర, ఒక విధమగు పసుపు.

సీ. గంటుభారంగియుఁ గంకుష్ఠమును మెంతి
మంజిష్ఠ బిలిగట్టి మ్రానిపసుపు ...
హం స. 2. 229.

సీ. చెంగల్వకోష్ఠును జీలకఱపిప్పలియును మంచి
యోమపుఁబొట్టు మ్రానిపసుపు ...
అప్ప. 2. 431.

మ్రానిపోటుఁబులుఁగు. వి (మ్రాను + పోటు + పులుఁగు) దార్వాఘాటము, వడ్రంగిపిట్ట.

కం. తులువకు నాపద మూడినఁ, జెలి యై తగు
వాఁడు చక్కఁజేయుట యొల్లం, బులి
కొకమ్రానిపోటుఁ, బులుఁ గుపకారంబు
సేయఁబోక యగుఁ దుదిన్.
కేయూర. 3 112.

సీ. మ్రానిపోటు బులుఁగు నా నొప్పుచుండు
దార్వాఘాటనామంబు... అం భా 2 93.

మ్రాను—మాను వి నా (బ. మ్రాఁకులు) వృక్షము. చెట్టు

సీ. మ్రాను పేరేటిచే మడఁగునో మడఁగదో
మడఁగుపేరేటి నీమ్రాను మడఁచె ...
ఉ. హరి. 2. 178.

కం. బలవంతుల బలముఱుఁగా, మలువక మన్మ్రాని
పాట మాయాధమ వి,మ్ముల్లఁ జేసిన మోపె
ట్టఁగఁ, గొలఁదియె యని డాయరైరి కొందఱు
దానిన్. భార. ఆది 7 176.

చం. .. భూసురు లన్నదిలోన వార్చి మ్రాఁకుల
తుద లెక్కి చప్పటలు గొట్టి యదల్పఁగ ...
ఆము. 3 22.

సీ. ఉరగపల్లి గాఢపరిరంభణంబులఁ బోఁక
మ్రాఁకులఁ గెంపు పొదలఁ గొనఁగ .
కాశీ. 1 91 . అం. భా. 2 35.

(కొందఱు కవులు బహువచనమున 'మ్రానులు' అని వాడినారు.)

సీ. నునుమేను అలసి మ్రానులమీఁద నొరగుటల్
తీవలు వ్రాఁకిన తెఱఁగు దెలుప .
కవిక. 4. 21.

జ. మ్రానిపసుపు, మ్రానిపోటుఁబులుఁగు, మ్రానుగోయిల, మ్రానుటిక్క, మ్రానుదేలు, మ్రానుద్రిమ్మరి, మ్రానుపట్టు, మ్రానుపడు, మ్రానుపాటు, మ్రానుపిలు, మ్రానుపెట్టు, మ్రానుపొక్కిటికాఁడు, మ్రానుసెందు, మ్రాన్పడు, మ్రాన్పఱుచు, మ్రాన్మాకి, మ్రాన్మౌనము.

మ్రానుగోయిల. వి. (మ్రాను + కోయిల) వడ్రంగిపిట్ట దార్వాఘాటము. (శ. ర.),

మ్రానుటిక్క. వి. (మ్రాను + ఇక్క) వానరము, క్రోఁతి

గీ. తెగ్గి కెక్కువ యగుమ్రానుటిక్కుటొరలు,
గఱచ, బలుజోదు లాతనిఁ గొలుచువాఁ, లట్టి
ఎలియుఁడు మీకు బంటయ్యె నేని, యగయ
నీకేడుజగముల వడ్డు గలదె ...

అచ్చ. రా. కిష్కిం. 14.

మ్రానుదేఱు. అ. క్రి. (మ్రాను + తేఱు) మ్రానుపడు, స్తంభించు.

గీ మందిరాభ్యంతరము సొచ్చి మ్రానుదేఱి, భీత
మృగనేత్ర ప్రియసఖిప్రేకణమున.

విక్ర. 4. 219.

మ్రానుద్రి(ద్రి)మ్మరి. వి. (మ్రాను + త్రిమ్మరి) వానరము, క్రోఁతి.

గీ. మఱియుఁ దక్కినమ్రానుద్రిమ్మరికడింది, మగ
లుఁ దమతమ పేర్మికిఁ దగినకొలఁది, గట్టు
చెట్టును గొని తెచ్చి కడలియందు, వైచుచుండిరి
యొకమీఁదు నూది మెచ్చ ...

అచ్చ. రా. యు. 87.

మ్రానుపట్టు. అ. క్రి (√మ్రాను) ఆకులు రాలి చెట్లు మ్రోడు లగు.

చం. చిలువ సుధాంసుసోదరలచేఁ బ్రువుఁబుక్కిటి
తావిఁ దీయనై, వలపుల నందుతప్పియుల
వక్త్రవిషజ్వలనోష్మ నొత్తినై, వెలువడి
తద్గుణద్వితయవేధఁ జమీ యన మ్రాను పట్టు
టల్, తలిరులు పుట్టుటల్ గలుగఁ దార్కొనెఁ
జందనశైలవాతముల్. ఆము. 5. 107.

మ్రానుప(వ)డు = మ్రాన్పడు. అ క్రి. (√మ్రాను) స్తంభించు, కొయ్యవారు.

చం. ... అ,ద్దనుజవిభేది మ్రానుపడి తా నొక
పల్కును బల్క కత్తఱిన్ ...

హరి. ఉ. 4. 83.

సీ. ఎలమిఁ బ్రాణేశున కెదు రేఁగె నుగ్మలిప్రా
ణంబు లన మేను మ్రానుపడియె ...

కు. సం. 9. 248.

కం మే నెఱు గకున్నయుండిన, నానాభయ
హర్ష గద్గదస్వరశ్రవణమునన్, మ్రానుపడి యురికి
చేష్టాహీన స్తంభంబు నాఁగ నెఱుఁగఁగ వల
యున్. కావ్యా 1 31.

గీ. వేఁట లాడంగవచ్చినవేడు కెల్ల, నక్కటా
తండ్రి కెఱిఁగింప నంపలేదు, మ్రానుపడి యుండ
వేఁటికి మేను మఱచి, యేల మాఱాలి మాన్పవే
యెఱుకపఱచి ...

కాశ. 3 76., శివధ 1 54.

మ్రాను(న్పా)పాటు. వి. (√మ్రానుపడు.) స్తంభనము, కొయ్యవాఱుట.

చం. .. మెయి మ్రానుపాటుతోఁ, నెలుఁగున
రాలుపాటొదవె.... ఉ. హరి. 5 112

చం. అలికులవేణి యొక్కతె మురారిఁ గనుంగొని
మ్రానుపాటు మై, నెలకొన నున్నచో సడలు
నీవిక లేఁజెమ రంట నిల్చె.... పారి. 3. 16.

గీ. సడలెను గదమ్మ లావు కాంచనకలాప, పరి
చయము మానెనమ్మ దెప్పరపువంత, వాడెను
గదమ్మ మాతోడ నాడదమ్మ, కొమ్మ
మ్రాన్పాటు కెట్లోర్చుకొనఁగవచ్చు.

వేం. పంచ. 4. 112.

చం. విని బలుజీవి వోయి మది విహ్వలమై మెయి
మ్రానుపాటు నొం,ద నునికి .

భాగ. మౌ. 71.

మ్రానుపిలు(ల్లు). అ. క్రి (√మ్రాను) ఘనీభవించు ('స్తంభించు'అని శ. ర),

కం. వచ్చిన మునిపతి కర్ఘ్యము, మిచ్చినపిదపన్
మహీశు లెల్లను వినఁగా, మచ్చరిపువాసు
దేవుఁడు, పెచ్చారితవంబు మ్రానుపల నిట్లని
యెన్. ఉ హరి. 3. 10.

మ్రానుపెట్టు. అ. క్రి. (మ్రాను + పెట్టు) మ్రాను . పడఁజేయు, స్తంభింపఁజేయు.

కం. అంగీకృతరంగన్మాత్రాంగీమదగంధమగుచుఁ
దద్దయు వేడ్కన్, సంగీతవిశేషంబుల,

శృంగిగణ మెుప్పె మ్రాను పెట్టెడిమాడ్కిన్.
భాగ. 8. 32

మ్రానుపొక్కిటిగాఁడు వి. (√మ్రాను) పక్షివిశేషము

సీ. మ్రానుపొక్కిటిగాఁడు మాలకాకి జెనాసి
పాపెర గొరవంక పందికైరి .. యాదయైన
పక్షులతఁడు గర్చు హ. . 12

మ్రానుసెందు. అ. క్రి. (మ్రాను + చెందు) మ్రానుపడు, నిశ్చేష్టమగు.

క. తదనంతరంబ యప్పతి, పిడుగుశబ్దము మ్రానుసెంది
విస్మృతిరహితమై, నిదురమెయి నొఱఁగి
యున్నపగిది నుండం జూచి యగ్ని [illegible]
నడపన్. భార. ఆశ్రమ. 1. 63

మ్రాన్పు స. క్రి. మూయు.

సీ. మరువంపువాసన బల్మరు క్రోలి క్రోలి
కన్మోడ్చి యుండక మేను మఱచు..
పాండు. 1 151

మ్రాన్ప(న్వ)డు = మ్రానుపడు అ. క్రి. (√మ్రాను) స్తంభించు, నిశ్చేష్టత నొందు

కం. అన విని నిరుత్తరుఁడయి, మనుజేశ్వరుఁడు
గొంతసేపు మ్రాన్పడి తలఁపుల్. [illegible]
సిద్రావాసనిం, దను వలయగ [illegible]
దాని ట్లనియెన్. భార. ఉద్యో. 2. 55.

కం. విని తద్గ్రంథార్థము నెమ్మనమున నూహించి
తెలిసి మ్రాన్పడి.. [illegible]ము 2. 77

శా. ఏణీమాణవకాంతి యీసగిది నుత్పన్నోక్తులం
గేళీసీప్రాణేశున్ వినుతించి పూజనల నారా
ధించి యాచెంతఁ బూఁ. [illegible] వేడుక
నూడిగంబు [illegible] లుపన్ బూవి టి, జేశకన్,
వ్రాణాచారము వడ్డ లీల వివశయ్యెం జేరమై
మ్రాన్పడన్. కృ. శకుం. 2. 182
శుక. 3. 448.

మ్రాన్పుటుచే. స. క్రి. (√మ్రాన్పడు.) మ్రాన్పడఁజేయు, స్తంభింపఁజేయు

కం. అదరిపడి విడుచు ధైర్యము, చెదరన్ మ్రాన్ప
ఱుచు వెఱఁగుఁ జెంది తహతహన్, బొదలుచుఁ
దర్జని నాసికఁ, గదియం దలయూఁచి దైన్య
కలితాననుఁడై. ఉ. హరివం 2 2. 96

మ్రా(నుమ)న్మనికి వి. (మ్రాను + మనికి.) కోఁతి, వానరము.

ఉ. ఓరి వెకంగు మ్రాన్మనికి యొంటిగ కాన తలఁకు
మాలియు, ట్లూఁక బల్లిదంపుఁ బొలయోరెపు
మూఁకలలోని కెట్టుగాఁ, జేరితివి ..
అచ్చ. రా. యు. 101

మ్రా(నుమె)న్మెకము వి. (మ్రాను + మెకము) శాఖామృగము, కోఁతి

క. మిగుల నొప్పింపఁ గనలి మ్రాన్మెకపుబిరుదు,
లొక్కమొగి వాండ్రఁ బోనీక చిక్కఁబట్టి
మసి [illegible]డు.. అచ్చ. రా. యు 180

మ్రాలు అ. క్రి. సోలు, వ్రాలు

[illegible] మనము వలరిఁ జూడ్కులఁ గడు మ్రాలఁ
జెవులు, వ్రాల హాటకాంగనలు రాగలోల
లగుచుఁ, జెర హరిణేంద్రునెమ్మోము మూరు
కొనుచు, నవ్వు వాకుచు నున్న నాహరిణ
[illegible]డు మార్క. 6. 82

చూ. మ్రాలుదెంచు, మ్రాల్చు.

మ్రాలుదెంచు అ. క్రి. (మ్రాలు + తెంచు, స్వార్థమున) మ్రాలు, సోలు.

[illegible] గై వ్రాలినతమ్మి తేకులకుఁగి వాలారుఁ
జూపులు మ్రాలుదేర.. నిర్వ. 7 102.

మ్రాల్చు(లుచు). స. క్రి. (మ్రాలు) మ్రాలఁజేయు సుఖదుఃఖాదులచేత వివశత నొందించు

సీ. [illegible]యిమాలికపుదివ్వెలతోడఁ [illegible]లు మ్రాల్చ
నీదేవుని మలకపాన్పు.. ఉ. హరి. 2 144.

మ్రి

మ్రింగనగొండి. విశే. (√మ్రింగు, తిండిపోతు, ఘస్మరుఁడు.

ద్వి. చనుదెంచి యర్థించి చంపించినట్టి, మనసిజారి
యును మ్రింగనగొండి యయ్యె
బస పు 4 641 పం.

ద్వి. వీఁక లోకముల సేవించిన పండ్ల ప్రాఁకు
వోకున్నదే ప్రళయాగ్నిరుద్ర, మ్రింగన
గొండివై మ్రింగితి బసవ, లింగకుమారుఁ బాలిత
శివాచారు. పండితా. మహిమ 307 పా

మ్రింగికొను. స. క్రి. (√మ్రింగు.) 1. చంపుకొను.

గీ కురుకుమారుల నని మ్రింగికొనకు మొరుల,
సొమ్మునకు నాసపడఁదగ దిమ్ము వారి,పాలు .
భారం. ఉద్యో. 1. 378.

2, అడఁచికొను.

కం. అని మనమునఁ దలపోయుచుఁ, దనతమ్ముని
వల్ల నెత్తి దండడ దొరఁగం, జనుదెంచు
నశ్రుపూరము, కనుఁగవలో మ్రింగికొనుచుఁ
గామిని పలికెన్. భార. విరా. 2 79.

మ్రింగు. స. క్రి. 1 కబళించు.

గీ. అల్పుఁ కు మ్రింగఁ జే దైవ హాలాహలము,
భంగిఁ బొంగెడుకోపంబు మ్రింగికొనఁగ, నీల
గళు వెర్రి ని న్నెన్నఁబోలు నట్టి, నీవు సాలి
నఁ గా కేల నెగడుఁ బేరు ...
భార. ఉద్యో. 1. 333.

చం. గుమురలు గట్టి యారికలు గుట్ట ప్రవాళము
వట్టి కింకతో, నమలక మ్రింగి..ఆమనిని రేయుఁ
బవల్ వడిఁ గూయుఁ గోవిలన్ ...
కు. సం. 4. 483.

ఉ. మీఁటగుమీల నెల్ల మును మ్రింగి ...
ఆము 2 54.

2. వశింపఁజేయు.

కం. మాపట్టణమున నుండక, పోపో నిమఁ జన
రాదు పొత్తునవాఁడై, భూపాలకుసిరి మ్రింగితి,
పాపాత్మా చుట్ట మైతి పగవారలకున్ ...
ఉ హరి. 4. 191.

కం. నేసి మఱి తాన క్రమ్మఱ, గ్రాసము గొను
నేఁతపురువుగతి నీకలుగం, జేసిన యావిశ్వ
మును ర,మాపతి మ్రింగుదువు నీవ మరలన్
లీలన్ కవిక. 6 172.

3 చంపు

గీ ఉన్నసాధనగతుల సాధ్యుండు గాక, మ్రింగఁ
బలితెంచు శత్రువు మిత్రుఁ జేయు. దానము వ
నాత్మవశగులు గానివారి, లితరు లెవ్వార
లిఁక త్రితయమునను కవిక. 2. 9.

ద్వి బంగారువంటిపాపని మెడఁ బిసికి, మ్రింగ
నెచ్చటనుండి మృత్యువై వచ్చె ..
ద్వి హరిశ్చ. ఉ. 1390 పం

4. అడఁచు

ఆ భువనభరిత మగుచుఁ బొదలు ప్రభాతవి,
స్ఫురణ వడఁచుమంచువోలె మ్రింగె, విభుని
మనసులోని విశ్వభూచక్రాధి, సత్యసమ్మదము
నపత్యకాంత. కవిక. 1. 35.

సీ పంకదంభమునఁ బాపములు మ్రింగినసీటి పెద్ద
నవ్వుఁ గీల ఫేన మలరి. పాండు 1. 134.

5 ఆచ్ఛాదించు, కప్పు

కం అతఁడును దద్వార్తలు విని, యతిభీషణ
మైనయట్టియాత్మధ్వజినీ, తతితోడ వచ్చి తాఁ
కెం, బ్రతివీరుల దిశల ధూళిపటలము మ్రింగన్.
కళా 8. 108.

శా త్వంగద్వాహఖురాగ్రభిన్న ధరణీతత్త్వంబు
రేణ్వాకృతిన్, మ్రింగెన్ వారిధులన్.
దశా 2 379.

6. క్రి ఊరకుండు

ఉ మోము మటు త్రిప్పఁబోదు కయి మోడ్చిన
మెచ్చును మెచ్చి మ్రింగఁడే, కామిత మైన
సీఁగలఁడు కా దనఁ డొప్పను దప్పు గల్గినన్,
రామనరేంద్రుఁ డట్టిప్రశాంతమ్ము శాశ్వతకీర్తి
గల్గఁగా, నేమిటి కీనరాధముల కిత్తురో
యుత్తమకావ్యము లక్కవుల్ ...
సమీర. 1. 27.

బ. మ్రింగఁగొండి, మ్రింగికొను, మ్రింగుడు,
మ్రింగుడుపడు

మ్రింగుడు. వి. (√మ్రింగు) కబళనము, మ్రింగుట (శ. ర).

మ్రింగుపడు. అ, క్రి. (మ్రింగుడు + పడు) కబళిత మగు.

కం ... ఉప్పొంగెడువేడుకఁ గాంచెడటు, మ్రింగుడు పడె బకునిచేత మీఁ దెఱిఁగి నృపా...
భాగ. 10. పూ. 416

మ్రు

మ్రుక్క¹. వి తునక, ఖండము

ఆ. తోఁచు శకలసంజ్ఞ తునక తుండెము తునుకె, తుండు తుంట పఱియ తునియ మ్రుక్క
ఆం భా. 1 79.

మ్రుక్క². విశే. (√మ్రుక్కు) పాఁ[illegible]న దైనది

ఉ. అన్నలినాక్షి భక్తి యిడునవ్విలు గైకొను మ్రుక్కధాన్యముల్. పాండు 4 117.

మ్రుక్కిడి విశే అల్పము, క్షుద్రము.

కం నడపించి పంచవటమున, విడియించెను పిడుచోరవీరులు గని యొక్కుడుధనములు గల వీమ్రుక్కిడిప్రజలో తేరు దీనిఁ గాసి గ యోధుల్.
భా. [illegible]

వ ఎఱుకపడ్డవా రుత్తమజనంబులు దెబ్బది యాఱుకోట్లు నిరువదివేలును మ్రుక్కిడి మూఁక యిరువదినాలుగువేలు మున్నూట యిరువంద్రదు దెగిరని చెప్పిన ...
భార స్త్రీ 1. 16[illegible].

మ్రుక్కు — మ్రుక్క² అ క్రి. పా[illegible]వమగు (చూ మ్రుక్క²)

స. క్రి (క. ముక్కు².) మూయు. (తోయు')

సీ. హరుఁడు..., బ్రహ్మాండములు మ్రోల వ్రాలి మ్రక్కిడుభంగి మొగిఁ దెలలందుల మ్రుక్కువారు. కు. సం 11. 664

[illegible]; మ్రుక్క².

మ్రుగ్గు. వి 1. రంగవల్లి.

సీ. రాజులసందడి రాసినతొడవులు మురిసి రాలిన పొడి మ్రుగ్గు గాఁగ... భార. విరా. 3. 74.

కం. అలుకుఁడు మృగమదమున మ్రుగ్గులు వెట్టుడు గప్పురమునఁ గుంకుమమున. గోడలు పూయుఁడు . భార. ఉద్యో. 3 152

సీ క్రుంకి యానీటికెలఁకులందును వన్నెమ్రుగ్గు వెట్టెడు వేల్పుముద్దియలును ..
యయా. 2 48
వరాహ 4. 541
ఆం. భా. 2 73

2 రంగవల్లిని నిర్మించుటకు సాధనమైన చూర్ణము (వా).

జ. మ్రుగ్గుకట్టు, మ్రుగ్గులుపెట్టు.

మ్రుగ్గుకట్టు వి. (మ్రుగ్గు+కట్టు) మ్రుగ్గుతో నేల మీఁద గీచిన రేఖ.

సీ. ముంగిట గోమయంబున గోముఖము దీర్చి కడలు నాలుగ మ్రుగ్గుకట్టు వెట్టి ..
కాశీ. 7. 141.

మ్రుగ్గులుపెట్టు అ. క్రి (మ్రుగ్గులు + పెట్టు.) లేనిపోనికల్పనలు చేసి కలహముపెట్టు.

(వ్యవ.) ఆమె కాపురమునకు వచ్చి యత్తవారింటఁ జాల మ్రుగ్గులు పెట్టినది.

మ్రుచ్చిమి. వి (మ్రుచ్చు) దొంగతనము.

గీ. అతఁడమమతి లేక కోయంగఁ దగునె. మ్రుచ్చిమియ కాదె యిది పాప మచ్చుపడియె.
భాగ. శాం. 1 160.

కం కట్టాట ఱంకు మ్రుచ్చిమి. యిట్టివివాదముల చోట నెవ్వరికైన, న్నెట్టన సాక్షిఁగఁ గొనఁ జను. నట్టియెడన్ సాక్షిగణము లరయరు పెట్టల్. విజ్ఞా. 3. 103.

సీ. శౌనకాదీశ్వరు కన్యకారత్నంబుఁ గామించి సాంబుడు గజపురంబు. సొచ్చి మ్రుచ్చిమి సేయఁ జూచిన నెఱిఁగి ...
ఉ హరి. 1. 9.

మ్రుచ్చిమిపోటు. వి. (మ్రుచ్చిమి + పోటు) నిద్ర పోవుచుండఁగాఁ బైఁబడి చేయుయుద్ధము.

గీ. భూరిభుజశక్తి మ్రుచ్చిమిపోటు గాఁగ,
మేదినీభర్తపాళెంబుమీఁదఁ బడిన ..
కు. వల. 3. 9.

(మ్రుచ్చిలిపోటు. శ. ర. పా.)

మ్రుచ్చిరు — ముచ్చిరు. అ. క్రి. దుఃఖించు.

ఉ. మ్రుచ్చిర నేల యేఁ గలుగ ముద్దియ నాకు
వృకోదరుండు బీభత్సుఁడుఁ దోడుగాఁగ జన
వంద్యుఁడు ధర్మసుతుండు పంప నీ, మెచ్చుగ
శత్రుసంక్షయము మేకొని చేసెదఁ గాక
భార. ఉద్యో. 3. 120.

మ్రుచ్చిలి వి (మ్రుచ్చిలి) చౌర్యము, దొంగతనము.

సీ. దొంగటిక మనంగ దొంగతన మనంగఁ
చౌర్యంబు చెల్లు... ఆం. భా. 2 292

ఉ. ... ఊర్పు లొక్క మొగి వెల్వడ మోమున
దైన్య మొందఁగా, మ్రుచ్చిలి వండుచున్
వగలమొత్త మెదం గలంపఁగ నాత్మలోన్
మార్క. 6. 10.

మ్రుచ్చిలించు=ముచ్చిలించు. స. క్రి. (√ముచ్చిలు) దొంగిలించు.

కం. ... కుక్కఁ జేకొని తిరుగన్, మతి రోయమి
నయ్యెడుదుర్గతి దూఁడులు మ్రుచ్చిలించు
కష్టునకు నగున్. భార. అను. 3. 228

సీ. మేర లెంచక నూరివారిండ్లఁ జేఁగి పాల్పెరుఁగు
వెన్నలు మ్రుచ్చిలించె ననుచు .
శుక. 2 347.

గీ. ప్రతియుగంబున ద్వారకాపట్టణంబు ముంపి
రత్నము లెల్లను మ్రుచ్చిలించి, కొంచుఁ
బోయెడుకతమునఁ గువలయాక్షి, యబ్ధికొడ
గూడె రత్నాకరాహ్వయంబు .
కాశీ. 3. 117.
పి శకుం. 2. 81.

మ్రుచ్చిలికొను. స. క్రి. (√మ్రుచ్చిలు) దొంగిలించు.

వ. . రాజునర్థంబు మ్రుచ్చిలికొని మ్రుచ్చు
లారెకులచేత ననుగమ్యమానులై ..
భార ఆది. 4. 261

సీ. కన్యాపురంబునఁ గనకసౌధంబుపై నిద్ర
నేమఱి యున్న నిమ్నుఁ గదిసి, తనచెయ్దములు
సూపి మనము మ్రుచ్చిలికొని యరిగిన మ్రుచ్చు
నబ్జాయతాక్షి .. హరి. ఉ. 7. 132

మ్రుచ్చిలితనము. వి (మ్రుచ్చిలి + తనము స్వార్థమున) చోరత్వము, దొంగతనము.

ద్వి. ... దశాననుఁడు, తనదేవి మ్రుచ్చిలితనమున
నెత్తికొనిపోవ వాని మార్కొని త్రుంచివైవఁ,
జింతించి నీతోడిచెలిమి వాటింప, నెంతయుఁ
దలపోసి యేతెంచె నిటకు.
రం. రా. కిష్కిం. 201 పు. 7 పం.

మ్రుచ్చిలిపోటు = మ్రుచ్చిమిపోటు వి. (√మ్రుచ్చిలి) నిద్రపోవుచుండగాఁ బైఁబడి చేయు యుద్ధము.

(చూ. మ్రుచ్చిమిపోటు. శ. ర.)

మ్రుచ్చిలు=ముచ్చిలు. స క్రి 1 దొంగిలు, అపహరించు.

కం. బలవంతుఁడు పైనెత్తిన, బలహీనుఁడు
ధనము గోలుపడినయతఁడు మ్రుచ్చిల వేచు
వాఁడుఁ గామాకులచిత్తుఁడు నిద్ర లేక
కుందు రధిపా. భా. ఉద్యో. [illegible]. 21

గీ. కల్లుఁ ద్రావుట గురుపత్నిఁ గవయుటయును,
విప్రుఁ జంపుట బ్రహ్మస్వవిషయమైన, మ్రుచ్చి
లుటయు నివి గలక్రూరజనులఁ, బ్రీతిఁ
బొందుటయును మహాపాతకములు
భా. శాం. 1. 168

సీ. గతి మ్రుచ్చిలఁగ వేచుగాలిఁ ద్రావఁగఁ గాము
నిన్నాళ్ల నడఁగాలికడియ మమున ....
పారి. 4. 76.

2. మోసముచేయు, వంచించు.

కం, మచ్చిక్కినపుడు వానిని, నిచ్చెన యిడి
తొలఁగ బుచ్చి నెమ్మదితో నే, మ్రుచ్చిల

క్రిందటియిండ్లన్, విచ్చలవిడిఁ బిలుచుకొంటకు
ఓటుల నితరులన్. కేయూర. 2 60.

చం. ఎనయఁగ జారకామిని.. సిజేశుని మ్రుచ్చిలి
జారపూరుషున్, ధనపతిగాఁ దలంచుగతి....
భాగ. 4 424.

చం. ... నగుఁడు దక్కొన నేర్చునె తన్ను
మ్రుచ్చిలన్ భాం. ఆది 4 79.

జ మ్రుచ్చిమి, మ్రుచ్చిమిపోటు, మ్రుచ్చిలి. మ్రుచ్చిలించు, మ్రుచ్చుకొను, మ్రుచ్చిలితనము, మ్రుచ్చిలిపోటు, మ్రుచ్చు. మ్రుచ్చుఁదనము, మ్రుచ్చుగోర, మ్రుచ్చుచూపు, మ్రుచ్చుప్రొద్దు

మ్రుచ్చు. వి. (√మ్రుచ్చిలు) 1. దొంగ.

ఉ .. మదిన్, మ్రుచ్చులఁ గిట్టి పట్టుదురు
నొంటుదు రేమిన ముచ్చు రాజులన్
నైష. 8. 67

చం. ... మగండుఁ బున మత్తుఁగాఁబు నెక్కి మ్రు
చ్చుగతి ధూటిఁ గోటుఁ ప్రోటఁ జొక్కడి
పోయినవాఁడు చూచితే. విప్ర. 6 76.

2 అంటఁబువ్వులలోనివస్తువిశేషము

గీ. ... పొంగలికోపిన నడంచు, కొన్న యాఁదొంక
పాటును గొప్పు విప్పు. మెఱయుగోర్మ్రుచ్చు
లును గెంపు గుటులు గావె ఆము. 5 60

సీ. అరఁటి యరఁటి యటంటి యవఁట యనంటి నాఁ
గదళికావ్యాయము లై పొదలుచుండు, తత్క
సరాంతర్గతాచ్ఛసూచి...

గీ. కాంచిభాంశలబు మ్రుచ్చవఁగాఁ దెలుగు...
అం భా. 2. 58.

విజ. వంచకుఁడు.

గీ. ... ఇనుడుఁ దొచ్చుడాల్ గట్టుకొనుము సిమ్రుచ్చు
తెల్ల.. మనుచ. 3. 73.

కం. అచ్చులు ప్రాసులుఁ దూములుఁ, బొచ్చెం
బుగఁ జేసి కపటమున వమ్మెడియా మ్రుచ్చు
వడిజు లొక్కొక్కడ, యచ్చుగఁ బంగ్రెండు
మాడ లరుపఁగ వలయున్. విజ్ఞా 2. 65.

మ్రుచ్చుఁదనము. వి. (మ్రుచ్చు + తనము) చౌర్యము, దొంగతనము.

సీ ఏమి మ్రుచ్చులమె యూహింప మ్రుచ్చు
దనాల పుట్టినయిండ్లు మీకోంట్లె కాక...
ప్రభా 1 108.

ఉ. మ్రుచ్చుఁదనంబు నాపయిన మోపక యుండితి
సెట్టిబిడ్డవే, వచ్చునె నీకుఁ గూడుఁ గుడువఁ
గులకామిప్రక్కఁ బండెదే వేం. పంచ. 1.714.
అచ్చ రా కిష్కిం 80.

మ్రుచ్చుగోర. వి (మ్రుచ్చు + కోర) పెద్దదొంగ.

ఆ. అశ్వమేధమునకు నర్పితం బైనయీ యశ్వ
రాజు నిట్టు లపహరించి, మ్రుచ్చుగోర యీ
సముద్రదేశంబున, వోట వెడఁద లేక యున్న
వాఁడు. భార. అర. 3. 63 (శ ర. పా)

మ్రుచ్చుచూపు వి (మ్రుచ్చు+చూపు) ఇంచి ఇంచి చూచు దొంగ చూపు.

సీ. ముంగాళ్ళఁ జాఁగి పై మ్రుచ్చుచూపులు పగ్గ
బోమి, తెత్తుచుఁ జాటపోవు కునుకు.
ఆము 6. 18.

మ్రుచ్చుప్రొద్దు వి. (మ్రుచ్చు + ప్రొద్దు) అర్ధ రాత్రము (శ. ర.)

మ్రే

మ్రేఁగికొను. స క్రి (మ్రేఁగు + కొను స్వార్థమున) అవరించు.

గీ. మందహాసంబు చేసి యమందరవము, మిగిలి
రిపుతూర్యారవములు మ్రేఁగికొనఁగఁ, గాంచ
నవర్ణంబుఁ దెలుచఁ బూరించి శార్ఙ్గగుణము
సారించి దానవగణముఁ జూచి ...
నిర్వ. 3. 8.

మ్రేఁగు-మేఁగు, మేవు. స. క్రి. 1. ఆవరించు

ఆ. అఁ ని చాఁపకట్టు వడి మగ్గుమూచ మై, బయలు
గాఁగ ధూళి బయల మ్రేఁగ, వడరి మిన్ను
మన్ను నగచరు లిట్టట్టు, తిరుగ వై చివట్టి
తెలుఁగు దోఁచె. భా. రా. యు. 22.

2. పూయు (శ. ర).

అ. క్రి 1. అధికమగు.

చం. ... వాలము మీఁది కెత్తి మ్రేఁగిన బలదర్ప
మొప్పఁ బెబ్బికెం బృథివీస్థలి వ్రయ్య నయ్యెడన్.
భా. రా. యు. 1113.

2 నవయు, నకనకపడు.

గీ. అప్రమత్తుండ వగుచుఁ బద్మాక్ష నీవు, మ్రింగు
దువు చాల నాఁకట మ్రేఁగుచుండి, నాలుకలు
గ్రోయుభూరిపన్నగము వాతఁబడిన యెలుకను
భక్షించువగిది వనఘ... భాగ. 4. 729.

ఊ. మ్రేఁగికొను

మ్రేవు-మ్రేఁగు, మేఁగు. స. క్రి పూయు, రాచు.

గీ. . ఆమలప్రమాణ, మృదులమృత్పిండఖండంబు
మ్రేవి మ్రేవి, గంధలేశక్షయావధిగా నొనర్చి,
వఱయు శౌచంబు మది కెక్కఁ గలశజన్మ.
కాశీ 5. 195.

మ్రొ

మ్రొంగు అ క్రి, 1. ఎగసిపడు, త్రుళ్లు.

కం మ్రింగెడు నాకాశంబును, బొంగెడు నమ
రాద్రికంటెఁ బొడవై వీఁడున్, మ్రొంగెడుఁ
గాలాంతకుక్రియ భంగించును మరలఁబడ్డఁ
బంకజగర్భున్ భాగ. 8. 453.

2 బుసకొట్టు

కం. మ్రొంగెడుకృష్ణోరగముల, భంగిన్ బెబ్బులుల
క్రియ నిగుడుచు నకవణిక్, సింగములభాతి నల
వడు, సంగతితోఁ గదిసి రెల్లజనులున్ బొగడన్.
ద్వా. 7. 65.

ఱ: మ్రొంపు.

మ్రొంపు. వి. (√మ్రోఁగు) త్రుళ్లుపాటు, ఎగసిపాటు (సర్పములు).

సీ. పొరలదేహమున నిబ్బరపుమ్రొంపులతోడ తోల
తఁ గ్రాలు నాలుకలతోడ... నృసిం. 4. 41.

మ్రొక్కించు-మొక్కించు స. క్రి. (√మ్రొక్కు) మ్రొక్కఁజేయు.

సీ. అ వ్వాసుదేవుని యడుగుఁ గెందమ్ముల మ్రోల
మ్రొక్కించి సమ్మోహవివశ యగుచు..
హరి. ఉ. 1. 167.

సీ. రాజు రేఁ జికురభారము నెజ్జ మోవంగ
మ్రొక్కించుకొనుఁ బాదములకు నలిగి..
నైష. 7 191

మ్రొక్కు-మొక్కు అ క్రి, స క్రి. నమస్కరించు.

కం. దేవానాంప్రియుల మ్రొక్కి తెలతుఁ గుణవు
లన్. రాఘవ. పీఠి 5.

ఉ మ్రొక్కిన నాదరింపక నరుండు ...
జై. భా 5 169.

కం ... అతనికి, నెంతయుఁ బ్రియ మొదవ
మ్రొక్కి యిట్లని పలికెన్. విక్ర. 1. 115.

గీ. తెలచె నెరఁగె నెఱంగెఁ జాగిలెను మ్రొక్కె,
నన నమస్కారమును జేసె ననుట యొప్పు
ఆ. భా. 3 128.

వి 1. నమస్కారము.

ఉ. మ్రొక్కులు కూర్మిచిక్కు లతిమోహ మహో
హము... విక్ర. 3. 29.

సీ. ప్రస్థాపితాశ్వచే భానుమంతునిచేత గురు
భావమున మ్రొక్కుఁ గొనెడువారి...
భాగ. 4 41.

సీ. .. మ్రొక్కు దడము కేలుమోడ్పగఁగను,
నాఁగఁ జెన్నొందు నున్నతి ..
ఉం. భా. 2. 175.

2. దైవమునకు సమర్పింప నిశ్చయించుకొనెడి
వస్తువు

గీ. కోరి మ్రొక్కులు చెల్లించుకొఱకుఁ గాఁగ
నాతఁ డేఁటేటఁ దిరుపతి కరిగి వచ్చు...
శుక. 2. 548.

ఱ: మ్రొక్కించు, మ్రొక్కుడు, మ్రొక్కుబడి,

మ్రొక్కులదేవర, మ్రొక్కులయ్య, మ్రొక్కువేయు

మ్రొక్కుడు వి (√మ్రొక్కు) నమస్కారము... "మ్రొక్కుడుగేలు" .. పాండు. 1 ఆ (శ ర)

మ్రొక్కుబడి = మొక్కుబడి. వి (మ్రొక్కు+బడి) దేవతాప్రార్థన (శ ం.).

మ్రొక్కులదేవర. వి. (మ్రొక్కులు + దేవర) సూర్యుఁడు.

సీ. ముప్వేలపులయిక్క మ్రొక్కులదేవఁ గాముల ఱేఁడు జక్కవలఱేఁడు ..

ఆం. సం. దేవ 1౯.

మ్రొక్కులయ్య. వి (మ్రొక్కులు + అయ్య) సూర్యుఁడు.

శ్లో. అభిషేకప్రియ శ్శివః అలంకారప్రియో విష్ణుః, నమస్కారప్రియః సూర్యో బ్రాహ్మణో భోజనప్రియః.

మ్రొక్కువేయు. అ క్రి (మ్రొక్కు + వేయు) నమస్కారము చేయు.

సీ. [illegible]ఁడు గణోత్తమముఁ దెచ్చి యంకుశంబు [illegible]లితో మ్రొక్కువేయ .

కువల 4 [illegible]

మ్రొగ్గఁబడు-మొగ్గఁబడు. అ. క్రి (మ్రొగ్గన్ + పడు స్వార్థమున.) 1 ముందునకుఁ బడు

కం. పడగొం[illegible]లు గాని పడఁ, బొడిచిరి కుంతధరు లుగ్రఘూర్ణంబెం చే[illegible] వాయి గజఘటతతి సొరిగి పడి మ్రొగ్గఁబడ మిట్టిపడ రథ్యములన్ కు స. 11. 718.

2. మ్రొగ్గు, వ్రాలు.

మ. ధరణీచక్రము గ్రుక్కినగదలఁ దిగ్గంతావళశ్రేణి కంధరముల్ మ్రొగ్గఁబడన్ [illegible] ముక్కచెక్కలుగా నిబలం, బుడులం బాఱఁగ భీష్ముఁ డేఁగవిసె... భార. భీష్మ. [illegible]

గీ. ముక్కు వ్రాలుట కర్ణముల్ మ్రొగ్గఁబడుట, రదనవైవర్ణ్యము ... సూచకములు సద్యోమృత్యుగోచరతకు... భార. శాం. 6. 128.

మ్రొగ్గతిల(ల్ల)ఁబడు అ. క్రి. (మ్రొగ్గతిలన్ + పడు. స్వార్థమున.) మోఁకరిల్లఁబడు.

వ. వివిధవిశిఖపరంపరలు పరఁగింప ముందటి కాళ్లు దునిసిన మ్రొగ్గతిలఁబడియును మోరలు పఱియలైన నెఱి తప్పం గూలియు.

భార. భీష్మ. 3 232.

ఉ. పవ్వన రెండుచేతులను నిమ్ముగఁ బట్టి యమర్చి యెత్తఁగా, నొవ్వక మ్రొగ్గతిల్లఁబడి యుద్గతఘర్మజలార్ద్రదేహుఁ డై భార. అను. 3. 329

మ్రొగ్గతిలు(ల్లు) అ క్రి. (√మ్రొగ్గు,) 1. మోఁకరిల్లు

కం అగ్గలికఁ మెఱసి కడఁగుచు, మొగ్గరములు గడచి పోయి మునుమును మఱఁదిన్, మ్రొగ్గతిలఁ జేసి దీనికి, సిగ్గువడని నిన్ను నేమి చెప్పుదు జెప్పుమా. నిర్వ 5. 123

చం ... దిక్తటాంతవారణము లు మ్రొగ్గతిల్లఁగ ధరావళయంబు వడఁకుపట్టగన్

[illegible]

ఉ వెగ్గలమైనపొంగునఁ గడుంబికన యెత్తఁగఁ బోయి ముందఱన్, మ్రొగ్గతిలం బడెన్...

పం 1. 21.

చం. అప్పుడు ధరాతలం బదరె నద్రులు మ్రొగ్గతిలెన్ దిశాతటిఁ, ద్విపములు దిర్దిరం దిరిగె..

రంగా. [illegible]. 54

2 చతికిలఁబడు.

గీ .. మత్స్యకేతుఁ, డంగనుఁడును నొగలపై మ్రందినట్లు, మ్రొగ్గతిలఁ జాగి బలితంపు మూర్ఛ నొందె భార. విరా. 4 173.

కం. ... అ, వగలాడినాస యాసం, పఁగి మొగ్గం బగలఁ ద్రొక్కఁ బగ మ్రొగ్గతిలన్...

అహ. 2 56

మ్రొగ్గు అ. క్రి. 1. ముందునకుఁ దూలు.

వ. ... ఘోటకంబు వెగ్గలంబుగ మ్రొగ్గియు నగ్గలిక చెడక మోకరించుకొని ...

మనుచ. 4. 115.

సీ. ఎదురువానకుఁ దల యెత్తక యేఁగుచో
ముందఱ గానక మ్రొగ్గువారు ...
చంద్ర. 5. 39.

2 కూలు.

సీ. శిరములు తెగిపడ ధర మ్రగ్గువారును మొగి
పాదములు ద్రెవ్వ మ్రొగ్గువారు ...
భా. రా. యు. 1494.

ఉ. మ్రొగ్గెడు వాహనంబులను మోములు
వాకఁగ వాహనంబులన్, డిగ్గి తలంగునై వికుల
నేలకుఁ గష్టపుఁజొప్పు సొప్పడన్ ...
భార. కర్ణ. 2. 355
భార. విరా. 3. 163.

3. కమరు, ఉడుకు.

ఉ. నన్ను నీ,కొమ్మలు నమ్మినారు మరు
కోలల కగ్గముచేసి పోవఁగా, ముమ్మర మైన
తాపమున మ్రొగ్గెదరోయవఁ దంబుజాతుఁడు...
భాగ. 10. పూ. 1214.

4. మోకరిలు.

ఆ. పాఱ లేక చాలుపడ డొల్లె భటకోటి,
కరులు గిరులు గూలుకరణి మ్రొగ్గె ...
నిర్వ. 3. 22.

సీ. . కరిని వైచిన నది సురసుర మ్రుక్కుచు
ధరణిపై మ్రొగ్గిన తత్క్షణంబు ...
దశా. 2 437.

5 కుంగు.

కం, పొంఁబోరి నెగయుచు మ్రొగ్గుచు, ధరణీస్థలిఁ
బొ[illegible]దుముఁ దలకొని శిఖం, బోఁసిన
పయ్యోవాయంబులు, భరియింపవు కొంత
తడవు పల్యాణంబుల్. పారి. 4. 68.

6 తొట్రుపడు, తడఁబడు.

ఉ. దగ్గినచెక్కులుం జెమట గాఱెడు మోములు
వాడి వత్తలై, తగ్గినమేనులు న్వణఁకు
దార్కొనుకౌనులు సారెసారెకున్, మ్రొగ్గెడు
పాదముల్ మదుల ముంచినఖేదము తెండ
సోఁకుడుక్, వెగ్గలమైనయూడ్పులును విన్నని
మోములు గానిపింపఁగన్. విప్ర. 2 53.

7. వెల్లివిరియు.

గీ. క్రాఁగుపై మ్రొగ్గు తెలినిగ్గుఁ గ్రాఁగి పొంగ,
పొంగుపాలని పై నీరుఁ జల్లి చల్లి, యల్లు
కొనునట్టివెన్నెల నల్లుకొన్న, యన్నుమిన్నలు
విహరించి రన్నివగల. రా వి, 3 13.

8 ఎక్కువ, ఆధిక్యము.

వ .. నిచ్చలపుటగ్గలికలం దగ్గుమ్రొగ్గులు లేక...
కళా. 3. 278.

జ మ్రొగ్గఁబడు, మ్రొగ్గతిలఁబడు, మ్రొగ్గతిలు.

మ్రొద్దు—మొద్దు. వి. స్థాణువు

కం. విను మిఁక మ్రొద్దుమ గాడిద, నెనుపోతును
లొట్టిపిట్ట నెక్కిన నన్నం,బును బిండియు
నువ్వులు గలఁ, దివఁ గన నగుఁ గీడు వసుమతీ
వరతిలకా. ద్వా. 9. 77.

మ్రో

మ్రోఁక. వి. (సం. గోముఖమ్.) అలుకు.

సీ కస్తూరి మ్రోఁకపైఁ గప్పురమౌక్తిక పంగ
వల్లులు నొప్పె నంగణముల ..
కు. సం 8. 42.

మ్రోఁకరించు = మ్రోఁకరిల్లు. అ క్రి. మోఁకాలు
భూమికిఁ దగులునట్లు పడు.

ద్వి మ్రోఁ[illegible]ంచుచు [illegible] నేఁగ.
[illegible]. 7. 16 పం.

మ్రోఁకరిలు = మ్రోఁకరించు. అ. క్రి మోఁకాళ్లు
నేల కానునట్లు ముందఱి కొఱఁగు.

వ. జరాసంధు సంధిబంధంబు బెట్టు వ్రేసి జెడి
దంపుఁ బిడికిటం బొడిచి యుఱఁగ యఱచేతం
బఱచిన మ్రోఁకరిల్లం బడి తూలుచు నతండు
నేతిగద ప్రిదిలి పడ... హరి. ఉ. 1. 136.

మ్రోఁకాలు = మోఁకాలు. (మ్రోఁదు + కాలు.)

వి. ఔ. జానువు. (చి. ని. బ. మ్రోఁకాలాలు, మ్రోఁకాళులు, మ్రోఁకాళ్లు.)

ఉ. ... నేలపయిం బడం దిగిచి నిష్ఠురభంగి నుర,
స్థలంబు మ్రోఁ, కాల నొగిల్చి యేపున మొగం
బతిదారుణ ముష్టి నొంచె ...
భార. సౌ. 9. 149.

సీ. నేలయు నింగియుఁ దాలముల్ వాయింప
నెండమావులఁ బట్ట బండతలయు, మ్రోఁకాలు
ముడివెట్ట... కు. సం. 8. 125.

గీ. స్కంధపీఠంబుమీఁద నాఁగలి దిగిల్చి, కట్టి
పగతుని నిల బోరగిలి పడఁగఁ, గడిమిఁ దిగిచి
మ్రోఁకాళులఁ గలయఁ గ్రుమ్మి, చదిమి
నెత్తురు మెదడును జెదరఁ జంపె.
హరి. ఉ. 1. 184.

మ్రోఁగు. అ. క్రి. 1. మొరయు, శబ్దించు.

కం. మేదురితరాట్టహాసము, రోదసి పగులంగ నట్లు
మ్రోఁగుమ ఘంటా, నాదితరథుఁ డగువాఁడు
మహోదరుఁ డను యాతుధానుఁ డుర్వీనాథా.
భా. రా. యు. 797.

వ. అల్లనల్లన యోగపాదుకాయుగళంబు గల్లు
గల్లున మ్రోఁగ... హం. 5. 51.

2. బుసకొట్టు.

ఉ. త్రొక్కుడువడ్డభోగిగతి మ్రోఁగి ఘృణా
వహుతిఁ గొన్నయగ్గియ ట్లొత్తుకలు మం...
కవి [illegible]

కం. [illegible]
[illegible] మ్రోఁగుచు [illegible]
[illegible] బట్టెన్ ... [illegible]

3. గుఱ్ఱుపెట్టు.

చం. ... అతిభీకరదుస్స్వప్నపుండరీక ముఖ్యపుఁ దన
నిద్ర మేల్కొనినపోలిక మ్రోఁగుచు బిట్టు లేచి
యవ్వెడఁ గగు విప్రుఁ గూయిడఁగఁ జేసి
మృతుం బొవరించి మ్రింగె ...
కేయూ. 3. 33.

4. పశువులు మొదలగునవి కూయు.

మ. ... శివాశృంగముల్, చిటికల్ వైచిన
మ్రోఁగుపారువములుం జేకానుకల్ సేయు
చున్. వేం. పంచ. 5. 192

5. మొఱుగు.

వ. ఘనఘనాఘనఘర్ఘరధ్వానసమధ్వనులు చెలంగ
మ్రోఁగుచు... మనుచ. 4. 37.

6. కేకలు వేయు.

కం. మ్రోఁగుచుఁ దూపులు తూపుల, నాఁగుచు
దుస్తరశరక్షతారుణవారిం, దోఁగుచు మూర్ఛా
దశలం, దూఁగుచు రేఁగుచుఁ జెనఁగ దొంగకొని
రాజిన్. రామా. 8. 117.

7. పలుకు, మాటాడు.

ఉ. లోఁగక వారు లవ్వనములో విహరించి రొకొ
శ్లోకశ్లక్ష్ణకై, యేఁగుచుఁ గమ్మపూఁ [illegible]
తీఁగుచుఁ దేనియసోనవానలం, దోఁగుచు
దూఁగుటుయ్యెలలఁ దూఁగుచు నొక్కత్రె
కోయుగుత్తికి, న్మ్రోఁగుచుఁ గంతువీణె లన
మ్రోఁగుచు నొండొరుచేతు లాఁగుచున్.
కళా. 3. 17

మ్రోఁత (√మ్రోయు) ధ్వని.

సీ. శ్రవణపుటంబులు వ్రయ్యఁగఁ దాఁకి సంఘో,
షంబు గావించె గుణము మ్రోఁత ...
భార. విరా. 4. [illegible]

ఉ. ... పూవులు గోట మీఁటుతఱిఁ బోయెడి
త్రెంటుం మ్రోఁత... [illegible]
కుపల. [illegible]

మ్రోఁదుప్పు. వి. మోదుగు, పలాశము [illegible]
శి. శా. శ. 1094. Ep. Ind. [illegible]

మ్రోకు - మోకు. వి. 1. లావుత్రాడు, పగ్గము.

సీ. పసకప్పు మ్రోకునఁ దనరెడుమెడపంతమాచిక్కి-
ముత్ఫల్ల దామమున పమరి .
హరి. ఉ. 2. 82.

కం. అలుకను రాముసు బందలు, [illegible]

తెంచి చూచి భర్జించును మ్రోఁకులఁ జావని
ఘనసంధులు, బలువుగ బంధించి పట్టి పైపైఁ
దివియన్. భా. రా. సుం. 416.

సీ. వంకదారఁకుఁ జేరి వాకిటిదద్దడంబులు పేర్చి
కొమ్మల మ్రోఁకు వైచి
ఉ. హరి. 3. 34.

2. నాఁగటికిఁ గట్టుత్రాడు.

సీ కలప మనంగను హల మొప్పు ... గఱవ నాఁగ
మీఁదుఁ దదుపకరణ మాబంధమ్ము బరగు మ్రోఁ
కనఁగను. ఆం. భా. 2. 231

మ్రోడు-మొరడు, మోడు. వి. స్థాణువు, కొమ్మలు పోయినచెట్టు.

చం. ...ధూర్జటికంటికడిండిమంటలో, నడపొడ
గానరాక తెగటారియుఁ గాలినయట్టి మ్రోడు
కై, వడి రతిలోచనాంబువులవాన నిగిర్చితె...
మనుచ 3 46

2 మొన మణఁగినభాగము, మొక్కపోయిన భాగము.

ఆ. ఏకముఖాముఖుండు దనకర్ణఘోణలు, మ్రోడ్గ
గ్రుమ్మరించు ముదురునెత్తు, రెల్ల యొడలుఁ
దడుప నెఱసంజఁ బడమటి, పొన్ను వెలిఁగి
నట్లు మేను వెలుఁగ రామా 5 149.

విణ మొండి, కొంతభాగము తెగినది

కం. కరఘాతలు మీఁగ భీముఁడు, పరభసముగ
నేయువారి సంబులు మ్రోడై, దరిఁ బడి రూపటి
పను దిన,కరుకిరణములఁ దనము పరియఁగ తో
దోఁచె నృపా భా. భీష్మ 1 66.

మ. ... అప్పరిమాత్రంబు ప్రశస్తమై చని వెన్
బాహాపనంబంతయున్, మురియఁజేసి శిరంబు
లెల్లఁ దునిమెన్ మ్రోడై తదీయాంగ మప్పౌరు
షారంభవతొంటి నిల్కడన నిల్చెన్ గొంత సే
పద్దివిన్. హరి. పూ. 4. 175.
హరి ఉ. 9 188.

జః మ్రోడుపడు.

మ్రోడుపడు అ క్రి (మ్రోడు + పడు) మొండి
యగు, అవయవరహితమగు, చెడు.

కం పఱసి రథికులను సూతుల, వఱకిన మ్రోడు
పడి యుండె నానారథముల్ ...
భార భీష్మ. 2. 39

ఆ. ... కర్ణనాసికములు కరతలంబు, మ్రోడు
పడఁగ. దశకు 10 81.

ఉ తేరుల యొప్పు మ్రోడువడ దేఁకువ లేని
పదాతిపంట నుగ్గె రుధిరంబులో మునుఁగ .
భార. ద్రో. 1 273.

మ్రోయించు స. క్రి. (√మ్రోయు.) 1. మ్రోయఁ
జేయు

ఉ. అంచితతాళకేతుకిరణాళి మెఱుఁగులు గాఁగ
మౌర్వి మ్రోయించుట గర్జచందముగ నేచి
విరోధిదవానలంబు మాయించు శితాస్త్ర
వర్షమున. భార భీష్మ. 1. 62.

మ. ఇటు రా చూతువు చేతిబాణము మ్రోయిం
చెన్ గుణం బప్పుడున్. ఉ హరి 1. 45.
ఉ. రా 3. 170

2 ప్రకటించు

గీ తాను పెఱయవు దాదియు దక్కఁ బుట్టి
నాతను డయ్యు నీకార్యమన్య తెలుఁగ
కుండ సుతుఁ డని మ్రోయించె యుక్తి పేర్మిఁ,
బెనుచు బెరఁగి యక్కన్య జవ్వనము జెంది...
కేయూర. 1. 74

ఎ [illegible] శ్రీ [illegible] బువ [illegible] చిరిబాలజన, దరష్టంబు
ప్రాపింపఁ గలదని వార్త మ్రోయించె .
[illegible] 8 63

మ్రోయు అ. క్రి. 1. ధ్వనించు, శబ్దించు, గర్జిల్లు

ఉ ఒక్కట ఢక్కఘూర్ణురోత్తముల్ గుడిచిన, మొనసి
[illegible] దాన మ్రోయు శంఖ, మొక్క నిమిష
మేని యుడుకగ మ్రోసె న,య్యధ్వరోత్సవంబు
నన్నివాళి. భార. సభా. 2. 115.

మ ... రత్నాల తాటంకముల్, మొరయ

న్నూపురమేఖలావలయముల్ మ్రోయఁగ.
హం. 6. 117.

కం. మ్రోసెం దమయంతఁ దూర్యము లపధ్వనులై.
భార. విరా. 5. 86.
భార. ద్రో. 5. 103.

2. కూయు, అఱచు.

పంచచామరము ధరంబు లొడ్డగిల్లఁ ద్రెళ్లఁ దార
లాఱె నగ్ని భాస్కరుఁడు మాసె మ్రోసె
జంబుకంబు లంబురాసుల్, బ్బురింబు గాఁగఁ
గ్రాఁగి పొంగె... దశా. 2. 168.

గీ. ఎట్టకేలకు నలుక రేయెల్లఁ దీర్చి, యువిద
యధరామృతము గ్రోలుచున్న నాకుఁ బాన
విఘ్నంబుగా మ్రోసెఁ బాపజాతి, జాతి
చండాల మైనవేసడపుఁగోడి. క్రీడా. 59.

3. రొద సేయు.

చం. అడుగులమీఁద వ్రాలె దివిజాగ్రణి తత్పుళ
లంబె నెమ్మితో, వడిగెడురీతి మౌళికుసుమా
గతషట్పదపంక్తి మ్రోయఁగన్. పారి. 3. 5.

చం ... తుమ్మెద లొక్కలఁకుల మ్రోసి...
నీలా. 2. 44.

4. (శబ్దరూపమున) వ్యాపించు.

చం. ఘనచరణాభిఘాతములఁ గంసుశిరోమణు
లుర్వి రాల్చి యి,య్యనుపమశౌర్యుఁ డుగ్రబు
నఖరాభిహతిం గరికుంభపీఠభేగన వెంపని ది
మౌక్తికవితానము రాల్చు మృగేంద్ర [illegible]
ముంబు ననుకరించెఁ దిక్కులు మ్రో [illegible]
న్నవి లోకపుబ్బ్రాలన్ ....
[illegible]. ఉ. 4. [illegible].

చం. ...అప్పలు కెల్లెడ మ్రోసె నత్తటిన్.
వశకు. 7. 1[illegible]8.

శా. అనిష్టానిధిగేహసీమ నడురే యాలించినన్
మ్రోయు నెం,తే నాగేంద్రశయానుపుణ్య
కథలుం దివ్యప్రబంధానుసం,ధానధ్యానము
నాస్తి శాకబహుతా నాస్త్యుష్ణతా నాస్త్య

పూ,పో నాస్త్యోదనసౌష్ఠవం చ కృపయా
భోక్తవ్య మన్నాటలున్. అము. 1. 84.

స. క్రి. పలుకు, చెప్పు, బోధించు

అయవిభాతి. తొడఁగి శ్రుతి మ్రోయునది పెడ
చెవులఁ బెట్టి యనుగడుగడకి నేఁటి గతి కడపట
నుమేలా. భోజరా. 7. 11.

ణి: మ్రోఁత. మ్రోయించు.

మ్రోల. వి 1. ముందు, పురోభాగము.

ఆ. ...రౌద్రయామ్యసామగాన, ముఖరితాస్యుఁ
డగుచు మ్రోల ధౌమ్యుం డేఁగె, సకలజనులు
శోకజడధిఁ దేల. భార. సభా. 2. 301.

సీ. వీఁకి సమరసమాటోప మొదవ నాభీల శంఖము
దన మ్రోల మ్రోయ.... భార. కర్ణ. 1. 60

మ. ...దీర్ఘకరాబ్జంబుల నానదీజలములం గట్టెన్
వడిన్ నీరు మ్రో,లకుఁ బెల్లుబ్బి రసాగతుం
డయిన యాలంకేశుపైఁ దొట్టఁగన్.
భాగ. 9. 432.

2. ఎదురు, సమ్ముఖము.

సీ. కాలాగ్నిరుద్రుని మ్రోల నిల్చుట యొట్లు కోఱి
విని దల గోఁకికొనఁగ వగునె ...
జాహ్నవి. 1. 117.

గీ. ఒలికినరసంబు లురిలినఫలము లధిపు మ్రోల
నిడి పల్కు రుద్యానపాలు రపుడు ...
వసు. 1. 1[illegible]3.

3. సమీపము.

సీ. [illegible] నేగ్రిరి యున్నిదంతుల మ్రోలఁ బాగ
నకులముల ముత్యాల సడులు ..
భీమ. 1. 40.

మ. ... [illegible]ద్వేషిసాంతాదిసేన, దనులు స్వాత్యకి
ముఖ్యసోదరులు నానాబంధుసంతానమున్,
దవ మ్రోల వ్యసియింప... పారి. 2. 18.

మ్రోవు-మ్రోఁగు, ధ్వనించు.

చం. ...ఒకకొంతసేపు మఱిగొబ్బున మిన్నులు
మ్రోవ నుద్ధుర,ధ్వనిఁ బఠియింపఁ జొచ్చెఁ

ప్రణవంబునఁ గూర్చినమంత్రరాజమున్..
కాశీ. 2 147.

చం. ... పెన్. దొడవులు మ్రోవఁ బయ్యెద
చనుంగవ చక్కి నొకింత చూపఁగా, వడి
మగుడంగ నేఁగుచెలువం గని నవ్వుచు నింతు
లింపువన్ యయా. 5. 14.

మ్లా

మ్లానమనసుఁడు సం. విణ. స్. అధైర్యపడిన మనస్సు గలవాఁడు, (మనమున) అధైర్యపడిన వాఁడు.

మ్లానము. సం. విణ. (అ. ఆ. అ.) 1. వాడినది. 2 దుర్బలమైనది, నీరసముగానున్నది. 3 నల్లనిది 4. మురికిది, మలినము

వి. అ. న. వాడుట, మ్లాని

మ్లాని సం. వి. ఇ. స్త్రీ. 1 వాడుట, శోషిల్లుట 2. మురికి, పరిశుభ్రత. 3. కాంతిక్షయము.

మ్లాయత్ సం. శత్ర వాడుచున్న

మ్లిష్టము. సం. విణ. (అ. ఆ. అ.) 1. అస్పష్టముగాఁ బలుకఁబడినది, స్పష్టముగానిది (మాట.) 2 వాడినది

మ్లే

మ్లేచ్ఛకందము. సం. వి. అ. పుం. వెల్లుల్లి (వృ. వి.).

మ్లేచ్ఛనము. సం. వి. అ. న. 1 అస్పష్టముగా మాటలాడుట 2 అపశబ్దములతో మాటలాడుట.

మ్లేచ్ఛభోజనము. సం. వి. అ. న. 1. గోధూమము 2. యావకాన్నము, యవలయన్నము.

మ్లేచ్ఛము. సం. వి. అ. పుం. 1 ఒకానొకదేశము, ప్రత్యంతదేశము

వ. .. మచల్లకంబు మట్టి మ్లేచ్ఛంబు మెట్టి దరందంబు దాఁటి. ఉ. హరి. 2. 37.

2 అపశబ్దము, సం. వి. అ. న. రాగి, హింగలము, ఇంగిలీకము.

మ్లేచ్ఛముఖము. సం. వి. అ. న. తామ్రము, రాగి

మ్లేచ్ఛాఖ్యము. సం. వి. అ. న. రాగి, తామ్రము

మ్లేచ్ఛాశము. సం. వి. అ. పుం. గోధుమలు

మ్లేచ్ఛాస్యము సం. వి. అ. న. తామ్రము, రాగి

మ్లేచ్ఛితము. సం. విణ. (అ. ఆ. అ.) 1. అస్పష్టముగా (అవ్యక్తముగా) సంభాషింపఁబడినది (పలుకఁబడినది), అనాగరకులరీతినిఁ బలుకఁబడినది.

వి. అ. న. 1 ద్వీపాంతరభాష, దేశాంతరభాష. 2 అపశబ్దము

మ్లేచ్ఛుఁడు సం. వి. అ. పుం. 1. అనాగరకుఁడు, అనార్యుఁడు, ద్వీపాంతరమునుండి వచ్చినవాఁడు, ద్వీపాంతరాగతుఁడు 2 నీచజాతివాఁడు, గోమాంసభక్షకుడై విరుద్ధసంభాషణము చేయుచు సర్వాచారములను వదలినవాఁడు 3. పాపి, పాపాత్ముఁడు దుష్టుఁడు.

య

ఇది ఒకానొక యక్షరము

య సం. విణ. (అ. ఆ. అ.) వెళ్లునట్టివాఁడు

వి. అ. పుం. 1. వాయువు 2. యశస్సు, కీర్తి 3 సంయోగము, కలయిక. 4. గతి, గమనము. 5. వాహనము. 6 త్యాగము. 7. ఆటంకము, అడ్డు 8 సంయమము, ధ్యానము. ఆ. స్త్రీ లక్ష్మి

యంత సం. విణ. (ఋ. త్రీ. ఋ) నియమించువాఁడు వి. ఋ. పుం. 1. హస్తిపకుఁడు, మావటీఁడు. 2. సారథి. రథము, బండి మొ॥నడపు మనుజుఁడు.

యంత్రకము. సం. వి. అ. న. 1. (వైద్యము) కట్టు. 2. [illegible] మొగదొడ్డ, తరిమిణిపట్టు పనిముట్టు.

యంత్రకరండిక. సం. వి. ఆ. స్త్రీ. ఇంద్రజాలము చేయువాని బుట్ట లేక తట్ట లేక సంచి.

యంత్రకుఁడు సం. వి. అ. పుం. యంత్రవిద్యయందు నేర్పరియగు మనుష్యుఁడు.

యంత్రగృహము. సం. వి. అ. న. గానుఁగ

యంత్రగోలము. సం. వి. అ. పుం. ఒకజాతి బటాణి గింజె

యంత్రణ సం. వి. ఆ. స్త్రీ 1. నిరోధించుట 2. బంధించుట, కట్టుట. 3. నిర్బంధము, ఆటంకము. 4 నిర్బంధమువలనఁ గలిగినశ్రమము, బాధ 5 రక్షించుట, పోషించుట.

యంత్రణము. సం. వి. అ. న. యంత్రణ

యంత్రణి సం. వి. ఈ. స్త్రీ యంత్రిణి (అని విల్యమ్సు.)

యంత్రతోరణము సం. వి. అ. న యంత్రముగాఁ గట్టఁబడినతోరణము (గృహద్వారము) ఇటువటుఁ గదుపుటకు మరలతో లేక దారము మొదలగు వానితోఁ గట్టఁబడిన తోరణము.

యంత్రపాతితము సం. వి. అ. పుం. భక్ష్యవిశేషము, జంతిక

యంత్రపేషణి. సం. వి. ఈ. స్త్రీ పిండి విసరుకొనుటకై తిరుగలి, చేతితోఁ ద్రిప్పెడి యంత్రము

యంత్రము సం. వి. అ. న. పెద్దపనులను అల్పకాలములో (సుళువైన శ్రమతో) నిర్వర్తించుట కేర్పరచిన సాధనవిశేషము (ఉదా ఘటీయంత్రము, తైలయంత్రము మొ). బీజాక్షరచక్రము, దేవాద్యధిష్ఠానము 3 (వైద్య.) పాత్రభేదము 4. బంతికలు వేసెడు సాధన విశేషము. 5. తిరుగలి.

పుం. 1 యంత్రణము 2. ఎఁద్రి (క ం)

యంత్రించు. సం. స. క్రి. నియమించు.

మ. భృగువంశోద్భవుఁడైనయాదిమునికిన్ బ్రేమన్
మహామూర్తితో, జగదండం బఖిలంబు నిచ్చి మగు
డన్ సర్వంబు నవ్విప్రుఁడున్, దగఁ జూడంగ
వెలార్చె నట్టి రచనాతంత్రంబు యంత్రింప
బుద్ధిగరిష్ఠాత్ములఁ బంచెనే వరదుఁడు...
హరి. ఉ. 5. 198.

వ. అనిన నవ్వేలంది వీఁడు దమకించి యున్నవాఁడు. నా యంత్రించుమాటలకు మున్న కదియంబడినఁ గర్జంబు దప్పునని విచారించి.
భార. విరా. 2 258.

అ. క్రి. యంత్రమువేయు.

సీ. అహికులాధిపు వ్రాసి యంత్రించి దక్షిణ గంధ
వాహము రాక గట్టువఱతు. కవిక 3. 110

యంత్రిణి. సం. వి. ఈ. స్త్రీ. భార్యయొక్క చెల్లెలు (అని విల్యమ్సు.)

యంత్రితము. సం. విశే. (అ. ఆ. అ) 1. అడ్డగింపఁబడినది 2. అణఁచఁబడినది. వశపఱచుకొనఁబడినది 3. కట్టఁబడినది బంధింపఁబడినది.

యకృత్తు సం. వి. త్. న. 1. కడుపులోఁ గుడిప్రక్కనుండెడి కారిజ మనెడి యొకభాగము. కాలఖండము 2 యకృద్భాగమునఁ గలిగెడి రోగము.

యకృదాత్మిక సం. వి. ఆ. స్త్రీ. 1. తైలపాయిక, బొద్దింక 2 గబ్బిలము.

యకృద్వైరి సం. వి. న్. పుం. వృక్షవిశేషము రోహితకము (వృ. వి.)

యక్షకర్దమము సం. వి. అ. పుం. కర్పూరము, అగురు, కస్తూరి, తక్కోలము సమభాగములుగాఁ జేర్చి చేసిన కలపము (కొందఱ యభిప్రాయప్రకారము చందనము, కుంకుమపువ్వు కూడఁ గలుపవలెను).

యక్షగానము సం. వి. అ. న. పూర్వకాలము సామాన్యజనరంజనమునకై నటులు అభినయముతోఁ బాడెడి రగడభేదములుగల పురాణగాథ. (ఉదా—గరుడాచలము. సీతాకల్యాణము. మొ.)
అప్ప. 4. 207.

యక్షతరువు. సం. వి. ఉ. పుం. మఱ్ఱిచెట్టు, వటవృక్షము (వాచ.).

యక్షధూపము సం. వి. అ. పుం. గుగ్గిలము, ధూపద్రవ్యము.

యక్షము. సం. వి. అ. పుం. 1. పిశాచము. 2. ఇంద్రునిప్రాసాదము, వైజయంతము 3. కుక్క (వై. ని.). 4. పూజించుట, పూజ.

యక్షరసము సం. వి. అ. పుం. ఒకవిధమైన మద్యము, పుష్పరసము.

యక్షరాజు సం. వి. అ. పుం. కుబేరుఁడు.

యక్షరాట్టు సం. వి. జ్. పుం. కుబేరుఁడు.

యక్షరాత్రి. సం. వి. ఇ. స్త్రీ. దీపావళిరాత్రి (అ. ని.), కార్తికపూర్ణిమ (వాచ.).

యక్షాక్షి. సం. వి. ఈ. స్త్రీ. భూకజంబుక, గుచ్ఛ (వృ. ని.). పద్రసనిఘంటువు.

యక్షామలకము, సం. వి. అ. న. పిండఖర్జూరఫలము ముద్దఖర్జూరపు పండు.

యక్షావాసము. సం. వి. అ. పుం. వటవృక్షము (రా. ని.). మఱ్ఱిచెట్టు.

యక్షి. సం. వి. ఈ. స్త్రీ. కుబేరునిభార్య.

యక్షిణి సం. వి. ఈ. స్త్రీ. 1 యక్షభార్య, యక్షస్త్రీ. 2 కుబేరునిభార్య (చూ. జక్కిని). 3. ఒకానొకవిద్య, ఇంద్రజాలమునకు సంబంధించినది.

యక్షుఁడు సం. వి. అ. పుం. దేవయోనివిశేషము 2. కుబేరుఁడు.

యక్షోదుంబరకము సం. వి. అ. న. అశ్వత్థఫలము (వా. చ.).

యక్ష్మ(ము) సం. వి. అ. న్. పుం. 1. శ్వాసకోశసంబంధమైన రోగము, క్షయరోగము 2. వ్యాధి, రోగము అ. పుం. పూజనము (కే. ని.).

యక్ష్మఘ్ని సం. వి. ఈ. స్త్రీ. ద్రాక్ష

యచ్ఛత్. సం. శతృ 1. దానము చేయుచున్న 2. నియమించుచున్న.

యజత్ సం. శతృ యాగము చేయుచున్న.

యజతము. సం. వి. అ. పుం. యజ్ఞద్రవ్యము (కే. ని.)

యజతి సం. వి. ఇ. పుం. యాగము.

యజతుఁడు. సం. వి. అ. పుం. ఋత్విక్కు. 2. చంద్రుఁడు

యజత్రము సం. వి. అ. న. అగ్నిహోత్రము విచ్ఛిత్తిలేక యెప్పుడును జేయుచుండుట. విణ. (అ. ఆ. అ.) యజ్ఞోపకరణము (కే. ని.).

యజత్రుఁడు సం. వి. అ. పుం. అగ్నిహోత్రి, అగ్నిహోత్ర మెప్పుడును జేయుబ్రాహ్మణుఁడు.

యజనము సం. వి. అ. న. 1. యజ్ఞముచేయుట. 2 యజ్ఞము 3. యజ్ఞముచేసినచోటు, యజ్ఞస్థానము 4. ఈశ్వరునిమూర్తులలో నొకటి (వా. చ.).

యజనించు సం. అ. క్రి. యజ్ఞముచేయు

> సీ. ... కృతదక్షిణంబు లగ్నిష్టోమములు పెక్కు యజ
> నించునట్టి పుణ్యాత్మునకును భీమ. ౨ ౬౩.

యజమానుఁడు సం. విణ. (అ. ఆ. అ.) యజ్ఞము చేయుచున్నవాఁడు వి. అ. పుం. హోతమొదలగు ఋత్విక్కుల నియోగించిన పురుషుఁడు 2 గృహస్థుఁడు. ఇంటిపెద్ద.

యజము సం. వి. అ. పుం. యజ్ఞము (వై. ని.).

యజాతుఁడు సం. విణ. (అ. ఆ. అ.) దాత, ఔదార్యవంతుఁడు.

యజి సం. వి. ఇ. న్. పుం. 1 యజ్ఞముచేయువాఁడు. యజ్ఞకర్త 2. యజము. 3 ధాతుభేదము.

యజి(యి)ంచు. సం. స. క్రి. పూజించు

> వ. ... వినుము సకలఫలప్రదానపరాయణు నారా
> యణుం గృతయుగంబువారు శుద్ధసూక్ష్మ
> స్వరూపుం డని భావింతురు త్రేతాయుగంబుల
> వారు యజ్ఞమూర్తియని యజింపుదురు
> వరాహ. 10. 12.

> సీ. .. నీకు నాపుణ్యతిథిఁ బవిత్ర, హవ్యంబుచే
> నిన్ను యజియింప సంతృప్తిఁబొందుఁ జరాచర
> భూతకోటి. వరాహ. 5 87.

యజుర్వేదము. సం. వి. అ. పుం. వాజసనేయి లేక శుక్లయజుర్వేదము, రెండవవేదము. ఋక్సామభిన్నమైన వచనమంత్రాత్మకవేదము. ఇది రెండు విభాగములు కలది. 1. కృష్ణయజుర్వేదము. (తైత్తిరీయము.) 2. శుక్లయజుర్వేదము (వాజసనేయము)

యజుష్పతి సం. వి. ఇ. పుం. విష్ణువు (యజ్ఞరక్షకుఁడు) (ఆ. ని. విల్యమ్సు.)

యజుస్సు సం. వి. స్. న. 1 యజ్ఞసంబంధమైన మంత్రభేదము (ఋక్సామభిన్నము), 2 యజుర్వేదము 3. యజ్ఞోత్సవము పుం. అగ్ని స్త్రీ న. న స్త్రీ 1 అధ్వర్యుఁడు 2 యజమానుఁడు 3 శిష్యుఁడు (కే. ని.)

యజ్ఞక్రతువు. సం. వి. ఉ. పుం. యాగసామాన్యవాచకము (వై. ని.)

యజ్ఞజాగిరము. సం. వి. అ. పుం. తృణవిశేషము. కుశగడ్డి (వై. ని.)

యజ్ఞపతి. సం. వి. ఇ. పుం. యజమానుఁడు. 2 విష్ణువు,

యజ్ఞపశువు. సం. వి. ఉ. పుం. యాగమునఁ జంపఁబడెడి పశువు 1 మేఁక 2 అశ్వము, గుఱ్ఱము.

యజ్ఞపాత్ర(ము.) సం. వి. అ. న. యాగసంబంధమైనపాత్ర, కుండ (మొ.)

యజ్ఞపురుషుఁడు. సం. వి. అ. పుం. విష్ణువు.

యజ్ఞబాహువు. సం. వి. ఉ. పుం. అగ్ని (విల్యమ్సు),

యజ్ఞభూషణము సం. వి. అ. పుం. తెల్లదర్భ

యజ్ఞము. సం. వి. అ. పుం. యాగము, క్రతువు, వైదికకార్యము (పంచమహాయజ్ఞములు, బ్రహ్మయజ్ఞాగి) బ్రహ్మయజ్ఞము, దేవయజ్ఞము, పితృయజ్ఞము, భూతయజ్ఞము, మనుష్యయజ్ఞము, అనియవి యైదు, 3 అగ్ని, 4. విష్ణువు (వాచ.), 5 శివుఁడు, 6. అగ్ని (శ. ని.).

యజ్ఞయోగ్యము సం. వి. అ. పుం. యాగోపయోగి—ఉదుంబరవృక్షము, మేఁడిచెట్టు.

యజ్ఞవల్లి సం. వి. ఇ. ఈ. స్త్రీ సోమలత.

యజ్ఞవాటము. సం. వి. అ. పుం. యాగస్థానము, యాగమున కేర్పఱచిన ప్రదేశము

యజ్ఞవృక్షము. సం. వి. అ. పుం. మేఁడిచెట్టు, ఉదుంబరవృక్షము, మఱ్ఱిచెట్టు (రా. ని.)

యజ్ఞశ్రేష్ఠ సం. వి. ఆ. స్త్రీ. సోమలత.

యజ్ఞసారము. సం. వి. అ. పుం. యజ్ఞోదుంబరము (వృ. వి.)

యజ్ఞసూత్రము సం. వి. అ. న. యజ్ఞోపవీతము. జన్నిదము

యజ్ఞసేనుఁడు సం. వి. అ. పుం. ద్రుపదమహారాజు, ద్రౌపదితండ్రి, పాంచాల దేశపురాజు

యజ్ఞాంగము. సం. వి. అ. న. యజ్ఞసాధనము, యజ్ఞమునకుఁ గావలసినది పుం. 1 ఉదుంబర వృక్షము 2 ఖదిరవృక్షము. 3. బ్రహ్మయష్టి, చిఱుతేఁకు (వృ. వి.) ఆ. స్త్రీ సోమలత.

యజ్ఞాంతము. సం. వి. అ. పుం. 1. యాగసమాప్తి. 2. యజ్ఞాంతమునఁ జేయఁబడెడి యవభృథస్నానము. 3 యజ్ఞశేషము.

యజ్ఞారి సం. ఇ. పుం. 1. యజ్ఞరిపువు, శివుఁడు, 2. రాక్షసుఁడు

యజ్ఞార్హము సం. విశే. (అ. ఆ. అ.) యాగయోగ్యమైనది. వి. కృష్ణసారమృగము. (కే. ని.)

యజ్ఞికము. సం. వి. అ. పుం. పలాశవృక్షము. మోదుగుచెట్టు.

యజ్ఞియదేశము. సం. వి. అ. పుం. యజ్ఞములు గల దేశము, యజ్ఞములకు యోగ్యదేశము.

శ్లో॥ కృష్ణసారస్తు చరతి మృగో, యత్ర స్వభావతః,
స జ్ఞేయో యజ్ఞియో దేశః (వాచ.).

యజ్ఞియము సం. విశే. (అ. ఆ. అ.) యజ్ఞమునకుఁ దగినది యజమునకు హితమైనది. వి. అ. పుం. 1. ద్వాపరయుగము, 2. ముంజదర్భ (వై. ని.)

యజ్ఞియశాల సం. వి. ఆ. స్త్రీ. 1. యజ్ఞశాల, యాగశాల.

యజ్ఞీయబ్రహ్మపాదపము, సం. వి. అ. పుం. (స్రువాది యజ్ఞసాధనముల కుపయోగపడు) వికంకతవృక్షము (రా. ని.).

యజ్ఞీయము సం. విశే. (అ. ఆ. అ.) యజ్ఞసంబంధమైనది. వి. అ. పుం. ఉదుంబరవృక్షము, మేడిచెట్టు.

యజ్ఞేశ్వరుఁడు సం. వి. అ పుం విష్ణువు

యజ్ఞేష్టము సం వి అ. న దీర్ఘరోహితతృణము, ఒకదినుసుగడ్డి (రా. ని)

యజ్ఞోదుంబరము. సం వి. అ పుం. ఉదుంబర వృక్షము

యజ్ఞోపవీతము సం వి అ న జన్నిదము, యజ్ఞసూత్రము.

శ్లో॥ ఊర్ధ్వ తు త్రివృతం కార్యం తంతుత్రయమధో
వృతమ్. త్రివృతం చోపవీతం స్యాత్తస్యైకో
గ్రంథి రిష్యతే (వాచ.).

యజ్యువు సం విశే (ఉ) యజ్ఞము చేయువాఁడు, యజమానుఁడు వి ఉ, పుం యజుర్వేదాధ్యయనము చేసిన పురోహితుఁడు, అధ్వర్యుఁడు.

యజ్వ. సం. విశే. (న్.రి న్.) యజ్ఞము చేయుచున్నవాఁడు. వి. న్ పుం. విధిప్రకారము యజ్ఞము చేసినవాఁడు.

యత్. సం స. ద్. ఎవఁడు, ఎవతె, ఏది. (దీనికిఁ దెనుఁగున వ్యస్తప్రయోగ ముండదు.)

కం. మనమున కెద్ది శుభాశ్రయ, మనఘ యెఱిఁగిం
పుమటి సమస్తాధారం బనఁ జనను యద్వ
స్తువు యన్మరన మశేషోరు దుఃఖమండలిఁ
దెలుచున్. ఆము 3 76

యతనము. సం. వి అ న. ప్రయత్నము.

యతమానము. సం. విశే. (అ. ఆ. అ.) ప్రయత్నించుచున్నది.

యతము. సం. విశే (అ ఆ అ.) 1. ఆఁపఁబడినది, అడ్డగింపఁబడినది, బద్ధము 2 ఉపరతము. వి అ న 1. ఏనుఁగు నెక్కినవాఁడు తన కాలితో నేనుఁగును దన్నుట లేక తోలుట (హలా. ని.) 2. నియమనము (కే. ని.). 3. నియతము

ద్వి ఆగ్నియు ధరియించి యనయంబుఁ గొల్చి
యగ్నిశ్వమది దనయతముగాఁ బడసె.
పండితా. దీక్షా. 19 పా.

యతి సం. వి. ఈ. స్త్రీ. 1. ఆఁపుట, జయించుట, వశపఱుచుకొనుట. 2. (సంగీ) తాళప్రాణ కళావిశేషము 3. విశ్రమము, వళి 4. విధవ, విగతభర్తృకస్త్రీ 5. రాగము 6. సంధి (వాచ) 7 వాద్యాగంప్రబంధభేదము. (వాచ.) 8. కారాగృహము. (కే. ని) వి. ఇ పుం. 1. సన్యాసి 2. విష్ణువు. వి న్. పుం 1 సన్యాసి, పరివ్రాజకుఁడు. 2 జితేంద్రియుఁడు.

యతిచాంద్రాయణము సం. వి. అ. న సన్యాసులు చేయవలసిన వ్రతభేదము. శ్లో॥ అష్టావష్టౌ సమశ్నీయాత్ పిండాన్ మధ్యదినే గతే నియతాత్మా హవిష్యాశీ యతిచాంద్రాయణం చరన్ (వాచ.).

యతితము సం విశే (అ. ఆ అ) ప్రయత్నింపఁబడినది

యతిని సం వి ఈ. స్త్రీ విధవ, వితంతువు.

యతుక సం వి ఈ. స్త్రీ.. వృక్షవిశేషము (వాచ)

యతూక సం వి. యతుక. (వాచ.)

యత్తము. సం విశే. (అ ఆ. అ) యత్నించునది

యత్నము. సం. వి. అ. పుం 1. ప్రయత్నము, పూనిక. 2. అభినివేశము, పట్టుదల 3. శ్రమము, పాటుపడుట

యత్నించు. సం అ క్రి. కడఁగు, ఉద్యోగించు.

వ. ... ఇంక వివిక్త ప్రదేశంబున నిలిచి నైష్ఠి
కుండనై మోక్షార్థము యత్నించెద
మార్క 2 31.

యత్రత్యుఁడు సం. విశే (అ. ఆ అ.) ఎక్కడనున్నవాఁడు, ఏదేశమున నివసించువాఁడు.

యథా. సం అవ్య. (ఇది తెలుఁగున సమాసపూర్వపదముగనే ప్రయోగింపఁబడును 1 ప్రకారము. (ఉదా—యథాపూర్వము. మొ.) 2. అనతిక్రమణము (ఉదా—యథాశక్తి మొ) 3. అనుసారము. (ఉదా—యథేచ్ఛ మొ.)

యథాకామము. సం. క్రి. విశే. ఇచ్ఛానుసారముగా, మనస్తృప్తియగునట్లు.

యథాకామి. సం. విశే. (న్. ఈ న్.) స్వేచ్ఛగలవాఁడు, ఇష్టానుసారము తిరుగువాఁడు.

యథాకాలము. స. క్రి. విశే. సరియగు కాలమున, అదనున.

యథాక్రమము. సం. అవ్య. క్రి. విశే. క్రమానుసారముగా, వరుసగా.

యథాగతుఁడు. సం. విశే. (అ. అ. అ) తెలివి లేనివాఁడు, అవివేకి, మూర్ఖుఁడు.

యథాజాతుఁడు సం. విశే. (అ. అ. అ) అవివేకి, మూర్ఖుఁడు 2. నీచుఁడు, నీచజాతివాఁడు, అనాగరికుఁడు

యథాతథము. సం. అవ్య. క్రి. విశే. 1 సరిగా, హెచ్చుతగ్గులు లేకుండగా, 2 తగునట్లుగా, ఉచితమైనట్లు, 3. నిజముగా జరిగినట్లు

యథాపురము. సం. అవ్య. క్రి. విశే. వెనుకటివలె, పూర్వకాలమందువలె.

యథాపూర్వము. సం. అవ్య. క్రి. విశే. వెనుకటివలె, ఎప్పటివలె.

యథాప్రాణము. సం. అవ్య. క్రి. విశే. బలానుసారముగా, శక్త్యనుసారమున, యావచ్ఛక్తిని.

యథాభాగము. సం. అవ్య. క్రి. విశే. ఒక్కొక్క విభాగముల ప్రకారము, వాటాల వంతుప్రకారముగా. 2. తగినచోట, అర్హస్థలమున.

యథామతి సం. అవ్య. క్రి. విశే. బుద్ధ్యనుసారముగా, బుద్ధికొలఁది.

యథాముఖీనము. సం. విశే. (అ. ఆ. అ) అభిముఖముగా నున్నది, ఎదురుగా నున్నది.

యథాయథము సం. అవ్య. క్రి. విశే. 1. సరిగా 2 క్రమప్రకారముగా, 3. చెల్లాచెదరు

కం. క్రమానికి బోటియకు సలిల, స్థానమునకుఁ
గాకవి వరసజ్జలచరముల్, లో నెఱిఁగిన క్షితిఁ
బసిం, దానిఁ గమంగొని యథాయథముగాఁ
బఱచెన్. వేం. పంచ. . 177.

యథాయథలు. సం. అవ్య. వి. చెల్లాచెదరు.

కం. అంకలియు నీరువట్టును, దాఁకిన రాజకులము
డిగి యథాయథలుగనే, ప్రాఁకులకుఁ జేరి.
దశకు. 10 3.

చం. దశములు వీనిఁ గన్గొని యథాయథలయ్యె
మరాళకేతనాదులు సమరస్థలిం బడి రెదు
రొక్కని నీవును నేను వీనితోఁ దలపడి పోర
నున్నఁ బనితప్పు నిజంబు ..
జై. భా. 7 181.

సీ. కరమెత్తి ఘీంకారభరవృత్తి పరువెత్తి యశిక
యథాయథలయ్యెఁ గరులు. రా. వి 5 15

యథార్థనాముఁడు సం. విశే. న్. సార్థకమైన పేరుగలవాఁడు పేరును సార్థకపఱిచెడి పనులు చేయువాఁడు. శ్లో. పరంతపో నామ యథార్థనామా, రఘువంశము. 6. సర్గ.

యథార్థము. సం. విశే. (అ. ఆ. అ) 1 సత్యమైనది, సరియైనది. 2. అన్వర్థమైనది, అర్థమునకు సరిపడినది, ఉచితము, సార్థకమైనది. అవ్య. క్రి. విశే. 1 సత్యముగా 2 సరిగా, ఉచితరీతిని.

యథార్థవర్ణుఁడు సం. వి. అ. పుం. చారుఁడు, వేగువాఁడు (వాలా. ని)

యథార్థీకరించు. సం. స. క్రి. సత్యముగాఁ దలంచు.

గీ. మంత్రులకు నైజములు మృదుమధురఫణితు,
లవియ థార్థీకరించి వాయసముఁ జెంచి, యేల
చెడిపోయెదవు... వేం. పంచ. 3. 243.

యథార్హము సం. క్రి. విశే. గుణానుసారముగా లేక విలువ ననుసరించి.

యథార్హవర్ణుఁడు. సం. వి. అ. పుం. చారుఁడు, వేగువాఁడు, దూత.

యథావిధి. సం. అవ్య. క్రి. విశే. విధిప్రకారముగా, శాస్త్రానుసారముగా, తగునట్లు, శాస్త్రప్రకారముగా.

యథాశక్తి. సం. అవ్య. క్రి. విశే. శక్త్యనుసారముగా, శక్తికొలఁది.

యథాశాస్త్రము. సం. అవ్య. క్రి. విశే. శాస్త్రమునందుఁ జెప్పఁబడినరీతిగా, ధర్మశాస్త్రప్రకారముగా

యథాశ్రుతము. సం అవ్య. క్రి విశ. 1 వినినట్లుగా, వినిపింపఁబడినట్లుగా, తెలుపఁబడినట్లుగా. 2 వేదానుసారముగా. వేదప్రకారముగా. విశ అ. ఆ అ. వినిపింపఁబడినదానిని ననుసరించినది, తెలుపఁబడినదాని ననుసరించినది

యథాసంఖ్యము. సం. వి. అన. అర్థాలంకార విశేషము. అవ్య క్రి. విశ. సంఖ్యనుబట్టి. సంఖ్యాప్రకారముగా, వరుసగా,

యథాసంభవము. సం. విశ (అ. ఆ. అ) సంభవించినది, సాధ్యమైనది.

యథాసుఖము. సం అవ్య క్రి విశ. సుఖముగా, ఆనందముగా, ఆనందమిచ్చునట్లు. వి పుం చంద్రుఁడు (వై ని.).

యథాసుఖుఁడు. సం వి. అ. పుం. చంద్రుఁడు.

యథాస్థితము. అవ్య. క్రి విశ. 1 నిజముగా, సరిగా. 2, ఉన్నదియున్నట్లు

యథాస్వము. సం అవ్య. క్రి. విశ. 1 ఉచితముగా 2 సరిగా, తనమాటప్రకారముగా,

యథేచ్ఛము. సం. అవ్య. క్రి. విశ 1. కోరికప్రకారము, ఇష్టమువచ్చినట్లు. 2 కావలసినంతగా, మనస్తృప్తిగా, తృప్తియగువఱకు

యథేప్సితము. సం. అవ్య. క్రి విశ. యథేచ్ఛము

యథేష్టము సం. అవ్య. క్రి. విశ. యథేచ్ఛ.

యథోచితము. సం. అవ్య. క్రి విశ సరియగునట్లు, తగినట్లు.

యథోత్తరము సం. అవ్య. క్రి. విశ. వరుసగా, ఒకటి తర్వాత నొకటిగా.

యదర్థము సం అవ్య. క్రి. విశ. ఎందునిమిత్తము. ఎందుకు, దేనికై.

యదా, సం అవ్య. ఎప్పుడు, ఏకాలమున. (తెలుఁగున సమాసపూర్వపదముగనే ప్రయుక్తము.) ఉదా. యథాకృతము, యథాగతుఁడు,

యదీయము. సం విశ, అ.ఆ.అ. ఎవనిసంబంధమైనది, ఎవనిది, దేనికి సంబంధించినది, దేనిది.

యదువు సం వి ఉ పుం 1. యయాతిదేవయానులకుఁ బుత్రుఁడును యాదవుల కాదిపురుషుఁడునగు నొక రాజు 2. మథురాపురమునకుఁ బ్రాంతమునందున్న నొక దేశనామము, దశార్హదేశము 3, యదువంశీయుఁడు 4 మనుష్యుఁడు (కే. ని).

యదృచ్ఛ. సం. వి. అ. స్త్రీ. 1. ఇచ్ఛచొప్పున, ఇష్టము వచ్చినట్లుచేయుట. 2. ఆకస్మికముగా సంభవించుట, ప్రయత్నములేకయే ప్రాప్తించుట.

యదృచ్ఛాభిజ్ఞుఁడు సం. వి అ పుం, తనంతటతానే వచ్చినసాక్షి, ప్రయత్నములేకయే వచ్చిన సాక్షి. డబ్బాటుసాకిరి.

యదృచ్ఛాశబ్దము సం వి అ, పుం. గుణాదులను దెలుపని నామవాచకము, సంజ్ఞాశబ్దము, సంజ్ఞావాచకము, (డిత్థ. డపిత్థాదికము.)

యదృచ్ఛికుఁడు. సం వి. అ. పుం. స్వయందత్తుఁడు, పుత్రునిగా స్వీకరింపుమని తనంతటతానే వచ్చినవాఁడు,

యదృవిష్యుఁడు సం వి. అ. పుం తన ప్రయత్నములేకయే కావలసినది యగునని యూరకుండువాఁడు (వై ని).

యద్వదుఁడు. సం విశ (అ ఆ అ) అనుత్తరుఁడు, సమాధానము చెప్పనివాఁడు (వై. ని).

యద్వృత్తము సం. వి. అ. న సాహసకార్యము. (విల్సమ్సు)

యభనము, సం వి. అ. న. రతి, సురతము

యమకము, సం. వి. అ, పుం. సంయమము. 1 (వ శబ్దాలంకారభేదము 2. యుగళము, జంట 3. కవలలు, యమలులు. 4. నూనెతో కలిసిన నేయి పేరు (వై. ని.) విశ, (అ. ఆ అ) నియమించువాఁడు (కే. ని.).

యమకింకరుఁడు. సం. వి అ, పుం. యమదూత.

యమకీటకము సం. వి. అ. పుం. 1, అడవిపేను. 2 వానపాము. ఎఱ్ఱ (విల్సమ్సు). 3. కుమ్మరిపురుగు. (శ ర) 4. జలజంతువిశేషము, ఘుఘ్ఘురి (రం.ని.).

యమకీలుఁడు సం. వి. అ. పుం విష్ణువు (విల్యమ్సు)

యమకుఁడు. సం. విణ. (అ ఆ అ) కవలపిల్లలలో నొకఁడైనవాఁడు. వి. అ. పుం. 1. కవలతో నొకటి, జంటలో నొకఁడు, జతగా నుండువాఁడు.

యమకోటి సం. వి. ఇ. ఈ. స్త్రీ. లంకకుఁ దూర్పుదిక్కున నున్న పురాణప్రసిద్ధమైన పట్టణము, దేవనిర్మితమైనది.

యమఘంటము సం. వి. అ. పుం. (జ్యోతి) యోగవిశేషము..

యమజుఁడు. సం. విణ (అ ఆ అ) కవలలుగఁ బుట్టిన వారిలో నొకఁడు

యమదంష్ట్ర. సం. వి. ఆ. స్త్రీ. 1. యమునికోఱ, యముని దంతము. 2 మృత్యుముఖము. (ఇవి ఆశ్వయుజమాసమునఁ దుదియెనిమిది దినములును కార్తికమాసమంతయును యమదంష్ట్రాదినములు) ఇవి రోగదినములుగా నెంచబడినవి యమదశనములు (వాచ.).

యమదగ్ని. సం. వి. అ. పుం జమదగ్నిముని (వాచ.).

యమదలము. సం. వి. అ. పుం. ఒకానొక వృక్షము, అశ్మయోని (రా. ని.).

యమదూత. సం. వి. అ. పుం 1. మృత్యుదూత, యమభటుఁడు. 2. కాకి (విల్యమ్సు).

యమదూతకుఁడు. సం. వి. అ. పుం 1 యమభటుఁడు, యమదూత. 2 కాకి.

యమదూతిక. సం. వి. ఆ. స్త్రీ. చింత తింత్రిణీ.

యమదేవత సం. వి. ఆ. స్త్రీ. భరణీనక్షత్రము

యమద్రుమము. సం. వి. అ. పుం. శాల్మలీ వృక్షము, బూరుగుచెట్టు (వాచ.).

యమద్వితీయ. సం. వి. ఆ. స్త్రీ. కార్తికశుక్లద్వితీయ, భ్రాతృద్వితీయ, ఆఁడుతోడఁబుట్టువులు అన్నదమ్ములకు భోజనము పెట్టఁదగిన దినము.

యమధాటి. సం. వి. ఈ. స్త్రీ. ఆయుధవిశేషము, జముదాడి.

యమధారము. సం. వి. అ. పుం. రెండువైపుల వాఁడిగల యొకవిధమగు కత్తి, అట్టియాయుధము.

యమనము సం. విణ. అ. ఈ. అ. నియమించునది. వి. అ. న. 1. ఆఁపుట, అణఁచుట. 2 బంధించుట. 3 దమించుట. 4 నియమించుట, ఏర్పఱచుట

యమనిక సం. వి. ఆ. స్త్రీ. = యవనిక, తెర, తిరస్కరిణి.

యమనుఁడు. సం. విణ. అ. ఈ. అ. నియమించువాఁడు. వి. అ. పుం. యముఁడు, మృత్యుదేవత.

యమపాశము సం. వి. అ. పుం. యమునిపాశము. యముఁడువేయు నురి.

యమప్రియము సం. వి. అ. పుం. వటవృక్షము, మఱ్ఱిచెట్టు

యమభగిని సం. వి. ఈ. స్త్రీ 1 యమునానది 2 పార్వతి (వై. ని.).

యమము సం. వి. అ. పుం. 1 అణఁచుట 2 వశములో నుంచుకొనుట 3. ఇంద్రియసంయమము ఇంద్రియముల స్వాధీనతలో నుంచుకొనుట 4. అహింసావ్రతము 5 యమనియమాసనప్రాణాయామప్రత్యాహారధ్యానధారణసమాధు లను నెనిమిది యోగాంగములలో మొదటిది 6, కాకి. 7 రెండుసంఖ్యకుసంకేతము న. 1. కవ, జంట — భరణీ నక్షత్రము. 2. (వ్యాక.) ప్రాతిశాఖ్యప్రసిద్ధమైన వర్ణవిశేషము. 3. అష్టవిధములగు నశ్వగతులలో నొకటి (కే. ని.).

యమరథము. సం. వి. అ. పుం. 1 మహిషము. 2. యమునిస్యందనము (కే. ని.).

యమరాట్టు. సం. వి. ట్. పుం. యముఁడు, మృత్యుదేవత.

యమలపత్రము. సం. వి. అ. పుం. కోవిదారము, అశ్మంతక వృక్షము.

యమలము. సం. వి. అ. పుం. రెండుసంఖ్యకు సంకేతము, జోడు. అ. న. జత. కవ.

యమలి. సం. వి. ఈ. స్త్రీ 1. జత, జోడు, కవ. 2. రెండు ముక్కలుగల బట్ట.

యమలుఁడు. సం. విణ. (అ. ఆ. అ) కవలలో నొకఁడు. ద్వివ కవలు.

యమళిక. సం వి ఆ. స్త్రీ. చర్మవాద్యవిశేషము, జమళిగ (శ. ర.)

యమవ్రతము సం. వి. అ న. రాజధర్మవిశేషము, పక్షపాతము లేక పాపులను శాసించుట (రం ని).

యమసూర్యము. సం వి. అ న పడమర ముఖముగల గది యొకటియు నుత్తరముఖముగల గది యొకటియుఁ గల పెద్దయిల్లు. (విల్యమ్సు).

యమస్వస. సం. వి. ఋ. స్త్రీ. 1. యమునానది 2. దుర్గాదేవి.

యమి. సం. విశే. (న్. న్. న్.) సంయమము కలవాఁడు. వి. న్. పుం. 1. కామాది వికారముల నణఁచినవాఁడు, ముని 2. హంస. (అము. 4 శ. ర.) ఈ. స్త్రీ యమునానది.

ద్వి. ద్యావాపృథువులు, భూమ్యాకాశములు

యమించు సం. స. క్రి. అణఁచు.

ఉ. నిక్కమునట్ల కాన తగునీతిపరుల్ సురలుక్కి
వంబునన్, మిక్కిలియైన వారిని యమింపక
తక్కుదురే ధనేశ్వరుం డక్కట, లెస్సనేసె వడి
యానసెడన్ దిగధీశుఁడొక్కఁడున్, ద్రిక్కక
యుండఁ ద్రుళ్ళడఁపఁ ద్రిమ్మరిఁబోవలసెం గ్రమం
బునన్. నిర్వ 4. 42

యముఁడు. సం. విశే (అ. అ. అ) 1. కవలలో నొకఁడు, ఒకమారు ఒకగర్భమునఁ బుట్టిన వారిలో నొకఁడు, ఒకటె (మే.ని.) 2 సహవాసి, సహచరుఁడు. వి అ. పుం. 1. మృత్యుదేవుఁడు. అంతకుఁడు. 2 శని బ. యములు, అమడలు, కవలు.

కం యము లమితశౌర్యులిరినృప, యము లమల
చరిత్రనిరతు లనఁగా... భార. ఆది. 6. 96.

యమున. సం. వి. అ. స్త్రీ. 1. యమునానది, యమసోదరి. 2. దుర్గాదేవి.

యమునాభిదుఁడు. సం. వి. ద్. పుం. బలరాముఁడు.

యమునాభ్రాత, సం. వి. ఋ. పుం. యముఁడు మృత్యుదేవుఁడు.

యయాతి సం. వి. ఇ. పుం. నహుషుని కుమారుఁడగు నొకానొక చంద్రవంశపు రాజు, షోడశ మహారాజులలో నొకఁడు.

యయావరము. సం. వి. అ. పుం. యాయావరము.

యయావరుఁడు. సం. వి అ. పుం యాయావరుఁడు.

యయి సం. వి. ఇ ఈన్. పుం 1. అశ్వమేధ యాగమున కుపయోగించెడి గుఱ్ఱము. 2 అశ్వము, గుఱ్ఱము. 3. బాట, దారి. 4 మేఘము (వి.న్ పుం.) 1 శివుఁడు (విల్యమ్సు) 2. సూర్యుఁడు. 3. బ్రాహ్మణుఁడు. 4. మోక్షమార్గము (కే ని స్త్రీ.) 1. ఆప్తి, పొందుట 2 దివ్యదృష్టి. 3 దీర్ఘదృష్టి (కే. ని.).

యయువు సం. వి ఉ. పుం. 1. యాగమున కుపయోగించు గుఱ్ఱము. 2. గుఱ్ఱము. 3. మోక్షమార్గము 4. బ్రాహ్మణుఁడు (రం. ని) 5. ప్రాప్తి. (వై. ని.) స్త్రీ. 1. పొడుగుదండము. 2. పొందుట (వై ని.) వ. వాక్కు (కే. ని.)

యవ సం వి. అ. స్త్రీ. 1 రశ్మి, కిరణము. 2 మనీష, తెలివి

యవ(ము) సం. వి. అ. పుం. 1. యవధాన్యపుగింజ. 2 ఆఱు ఆవగింజల యెత్తు 3 అదృష్టమును సూచనచేయు చేతివ్రేళ్ళపై నుండెడి యవగింజ వంటి రేఖ. బ. వ ధాన్యవిశేషము.

యవకము. సం వి. అ. పుం యవలు అనెడి ధాన్యవిశేషము. 1. అలసందెలు. 2. కారుమినుములు (శ ర.).

యవక్యము. సం వి. అ. న. చిన్నయవలు పండెడి నేల (హాలా ని.)

యవక్షారము. సం వి. అ. పుం. సురేకారము, పెట్లుప్పు, యవలవలన కలుఁగు ఉప్పు.

యవక్షోదము సం వి అ. పుం. యవలపిండి.

యవచూర్ణము. సం. వి అ. న. యవలపిండి.

యవజము. సం. వి. అ. పుం. యవక్షారము, సురేకారము

యవతిక్త. సం. వి. ఆ. స్త్రీ. శంఖినియను లతావిశేషము (వాచ).

యవనద్విష్టము. సం. వి. అ. పుం. గుగ్గిలము (రాజని).

యవనప్రియము. సం. వి. అ. న. మరిచము, మిరియము (హేమ. ని).

యవనము. సం. వి. అ. పుం. 1. పందెపు గుఱ్ఱము లేక వేగముగల గుఱ్ఱము. 2. వేగము, వడి. 3. గోధూమము. 4. తృణవిశేషము, గడ్డి తృణము. 5. ఒకానొకదేశము. విశే. (అ. ఆ. అ.) వేగముగలవాఁడు (వాచ). న. మిశ్రణము (కై. ని.)

యవనాచార్యుఁడు. సం. వి. అ. న. జ్యోతిశ్శాస్త్రమును రచించిన పండితుఁడు (వాచ.).

యవనాలి. సం. వి. ఈ. స్త్రీ. యవనుల లిపి, యవనభాషాలిపి.

యవనారి. సం. వి. ఇ. పుం. కృష్ణుఁడు.

యవనాలము. సం. వి. అ. పుం. ధాన్యభేదము.

యవనాలజము. సం. వి. అ. పుం. యవక్షారము.

యవని. సం. వి. ఈ. స్త్రీ. 1. యవనస్త్రీ. 2. తెర. 3. ఒకానొక ఓషధి (వాచ.).

యవనిక. సం. వి. అ. స్త్రీ. తెర, తెరచీర.

యవనుఁడు. సం. వి. అ. పుం. 1. గ్రీసుదేశస్థుఁడు. 2. ద్వీపాంతరవాసి, మ్లేచ్ఛుఁడు (కే. ని.). బ. 1. గ్రీసుదేశజనములు. 2. గ్రీసుదేశపు జ్యోతిశ్శాస్త్రజ్ఞులు.

యవనేష్ట. సం. వి. అ. స్త్రీ. ఖర్జూరి.

యవనేష్టము. సం. వి. అ. పుం. ఒకరకము వెల్లుల్లి. 2. వేపచెట్టు, సీసపుఖనిజము. అ. న. 1. సీసము. 2. నీరుల్లి లేక వెల్లుల్లి. 3. మరిచము, మిరియము (వృ. వి.).

యవఫలము. సం. వి. అ. పుం. 1. వెదురు (వృ. వి.). 2. జటామాంసి (వృ. వి.). 3. కుటజ (వృ. వి.), కొడిసిచెట్టు. 4. ప్లక్ష, జువ్వి (వృ. వి.).

యవమధ్యము. సం. వి. అ. పుం. 1. వాద్యవిశేషము (విల్యమ్సు). న. 1. తపోవిశేషము, చాంద్రాయణవ్రతభేదము. 2. పొడవు, కొలత (విల్యమ్సు). స్త్రీ. (వైదిక.) ఛందోభేదము (పం. ని.).

యవలాసము. సం. వి. అ. పుం. యవక్షారము, సురేకారము.

యవశూకజము. సం. వి. అ. పుం. యవశూకము (రా. ని.).

యవశూకము. సం. వి. అ. పుం. యవక్షారము, సురేకారము, పెట్లుప్పు.

యవసము. సం. వి. అ. న. పసవు.

మ. [illegible] జూడఁ బుడమి న్పాళిల్లిపై విప్పులై,
యవసంబంచులనాడఁగా నెగసె వాత్యాళిన్ గజ
శ్చన్ద్రముల్. ఉము. 2. 48.

యవసురము. సం. వి. అ. న. యవలనుండి తీసిన సారాయి.

యవాగువు. సం. వి. ఊ. స్త్రీ. 1. గంజి, అన్నపుగంజి, ఇతరధాన్యములనుండి తీసిన గంజి, జావ.

యవాగ్రజము. సం. వి. అ. పుం. 1. యవక్షారము, సురేకారము, పెట్లుప్పు. 2. యవాని (దుష్టయవము).

యవాని. సం. వి. ఈ. స్త్రీ. 1. దుష్టయవము (వాచ). 2. ఓమము. (వై. ని.) విశే. వడిగలది (శ. ర.)

యవానిక. సం. వి. అ. స్త్రీ. యవాని.

యవాపత్యము. సం. వి. అ. న. యవక్షారము, సురేకారము.

యవామ్లజము. సం. వి. అ. పుం. పులిసిన యవల గంజి, ఆరనాళ(ము).

యవాషము. సం. వి. అ. స్త్రీ. పంచదారలో నొక భేదము.

యవాసకము. సం. వి. అ. పుం. 1. ఒకజాతి ఖదిర

పృథుకము. 2. తీటకసింద (వృ వి) ఆ స్త్రీ. ఒకానొక తృణము, గూడాసిని

యవాసిని. సం. వి. ఈ స్త్రీ యవాసదేశమున నొక మండలము (విల్యమ్సు).

యవాహ్వము. సం. వి. అ పుం. యవక్షారము

యవిష్ఠుఁడు సం. విశే. (అ. ఆ. అ) చాల చిన్నవాఁడు వి అ పుం. 1. అనుజుఁడు, అందఱికంటె చిన్నతమ్ముఁడు 2 అగ్ని, యోగాగ్ని.

యవీయసి సం వి ఈ స్త్రీ 1 కొమ్మపొట్ల (రం. ని.). 2 చెల్లెలు, అనుజ.

యవీయసుఁడు. సం. విశే. (స్ సీ. స్) 1. మొగటివానికంటె చిన్నవాఁడు 2 యువకుఁడు. వి. స్ పుం 1. ఒకనికంటె చిన్నవాఁడైన సోదరుఁడు, అనుజుఁడు 2 శూద్రుఁడు (ఆ ని.)

యవ్యము. సం. విశే. (అ ఆ. అ) యవలు చల్లఁదగినది, యవలుపండునది వి. అ. పుం. 1 మాసము, నెల. న. 1. యవలపొలము

యశఃపటము. సం. వి. అ పుం. వాద్యభేదము, ఢక్క

యశదము. సం. వి అ న. ధాతువిశేషము.

యశము సం వి స్ న 1. కీర్తి ప్రఖ్యాతి. 2. మాహాత్మ్యము. 3. ప్రతాపము. 4. సత్త్వము, బలము. 5 ధనము. 6 సిరి. 7 జ్ఞానము. 8. జలము, నీరు (కే. ని.).

యశశ్శేషము సం వి. అ పుం చావు, మరణము.

యశశ్శేషుఁడు సం. విశే. (అ. ఆ. అ.) కీర్తిశేషుఁడు, మృతినొందినవాఁడు.

యశస్కరము. సం. విశే. (అ. ఈ. అ) కీర్తిని కలిగించునది, పేరుతెచ్చునది.

యశస్కరి సం. వి. ఈ. స్త్రీ. పాలకూర, జీవ (వృ. వి.) (రం. ని.)

యశస్య సం. వి. ఆ స్త్రీ 1. పాలకూర జీవంతి (వృ వి.). 2. గంధద్రవ్యవిశేషము. బుద్ధి (రం. ని.).

యశస్యము సం. విశే. (అ ఆ. అ) 1. కీర్తికరము. 2 ప్రఖ్యాతిగలది.

యశస్వి. సం విశే (స్. ఈ స్.) కీర్తిగలది. ప్రఖ్యాతిగలది

యశస్విని సం వి. ఈ స్త్రీ 1 అడవిప్రత్తిచెట్టు 2. మినేరుతీఁగె, జ్యోతిష్మతి (వృ వి) యవతిక్త (వృ. వి.). (రాజ ని)

యశస్సు. సం = యశము

యశోద. సం. వి ఆ స్త్రీ 1 నందుని భార్యయుఁ గృష్ణుని తల్లియగునామె 2. ఒకానొక ప్రేతకర్మలో నుపయోగించు నిష్టకలు (కే ని)

యశోదము. సం. విశే. (అ ఆ అ.) కీర్తిని నిచ్చునది, కీర్తిగలిగించునది వి అ. పుం పాదరసము

యష్ట సం వి ఋ. పుం. యజ్ఞము చేయువాఁడు

యష్టి సం వి. ఇ, ఈ పుం, స్త్రీ 1. దండము, కఱ్ఱ. 2. ఊఁతకఱ్ఱ, భుజదండము 3. చేతికఱ్ఱ 4 జెండాకఱ్ఱ, ధ్వజస్తంభము 5 ఆయుధవిశేషము. 6 హారము, సరము పేట 7 లత తీఁగ. 8. యష్టిమధుకము అతిమధురము 9 వృక్షవిశేషము భార్గి (వాచ.) 10 తోమరము 11 తరవారి, ఒకానొకయాయుధము (కే ని.).

యష్టిక సం. వి. ఆ స్త్రీ నూఱుపేరులహారము. (శ ర) 1. కఱ్ఱ దుడ్డుకఱ్ఱ 2 ముత్తెములహారము, ముత్తెములపేట. 3. వాపి, దిగుడుబావి. 4. యష్టిమధుకము, అతిమధురము (వృ వి.)

యష్టికము. సం. వి. అ. పుం. నీటిపక్షులలో నొకటి, జలపక్షివిశేషము.

యష్టిప్రాణుఁడు సం. విశే. (అ. ఆ. అ) 1. దుర్బలుఁడు, బలములేనివాఁడు, శక్తిలేనివాఁడు. 2 శ్వాసములేనివాఁడు.

యష్టిమధుక(ము) సం. వి ఆ. స్త్రీ న. అతిమధురము (వృ వి).

యష్టిమధువు. సం. వి. ఉ. న. యష్టిమధుకము (వృ వి.)

యష్టికము సం. వి. అ. న. యష్టిమధుకము (వ్య. వి.)

యష్టిపుష్పము. సం. వి. అ. పుం. ఒకానొకచెట్టు, పుత్రంజీవవృక్షము (వాచ.).

యష్టిమధు సం. వి. ఉ. పుం. యష్టిమధుకము (వ్య. వి.)

యా

యాగము సం. వి. అ. పుం. 1. దేవతలకు హవిర్భాగము లిచ్చుట, యజ్ఞము. 2. శైవులు మున్నగువారు వేయు సర్వతోభద్రాది మండలము (శే. ని.).

యాచకుఁడు. సం. విణ. (అ. త్రి. అ.) 1. భిక్షుకుఁడు, బిచ్చగాఁడు. 2. ప్రార్థించువాఁడు, మనవిచేయువాఁడు.

యాచన సం. వి. ఆ. స్త్రీ. యాచనము.

యాచనకుఁడు. సం. విణ. యాచకుఁడు.

యాచనము. సం. వి. అ. పుం. 1 అడుగుట, ప్రార్థించుట 2 మనవి, ప్రార్థన, విజ్ఞాపన.

యాచించు స. క్రి. అడుగు.

గీ. శరణమనిన నాస్తికునకుఁ బాషండునకును,
గర్మముగ విడిచి యాచించు గర్వితునకు, నీ
పనము గోష్యమో పుత్త్రి యోపుత్త్రి, తప్పి
దాయు నెఱిఁగింపఁదగవుగాదు
పాండు. 211

యాచిత సం. వి. ఋ. పుం. 1 యాచకుఁడు 2 ప్రార్థించువాఁడు

యాచితకము సం. వి. అ. న. 1 యాచనవలన సంపాదింపఁబడినవస్తువు, 2. ఎరవు తెచ్చుకొనిన వస్తువు.

యాచితము. సం. విణ. (అ. ఆ. అ.) అడుగఁబడినది. 2. యాచించువాఁడు (వాచ.) వి. అ. న. 1 యాచావృత్తి, యాచన.

యాచిష్ణువు. సం. విణ. (ఉ.) యాచనాస్వభావము గలవాఁడు, యాచ్ఞాశీలుఁడు.

యాచ్ఞ, సం. వి. ఆ. స్త్రీ. 1 వేఁడుట: అడుగుట. 2 భిక్షావృత్తి, భైక్షజీవనము 3. అనుకర్తనము (కే. ని.)

యాజకము సం. వి. అ. పుం. 1. రాజసంబంధమైన యేనుఁగు 2 మదపుటేనుఁగు, మత్తగజము (రం. ని.).

యాజకుఁడు. సం. వి. అ. పుం. 1 యజ్ఞము చేయువాఁడు, ఋత్విక్కు.

యాజనము. సం. వి. అ. న. యాగముచేయించుట.

యాజన్యము. సం. వి. అ. పుం. యజ్ఞము. (కే. ని.)

యాజన్యుఁడు. సం. వి. అ. పుం. క్షత్రియుఁడు (కే. ని.)

యాజము సం. వి. అ. పుం. 1. వండినయన్నము, ఆహారము 2. యజ్ఞభూమి (రం. ని.)

యాజయిత సం. వి. ఋ. పుం. యాగము చేయించెడి ఋత్విక్కు.

యాజి సం. వి. ఇ. స్త్రీ. యాగము, క్రతువు. విణ. (న్. నీ. న్.) (సమాసాంతమున) యాగము చేయుచున్నవాఁడు. (దేవయాజి).

గీ. ప్రాణాగ్నివేదికయందు సమిద్ధమూర్తి వెలుఁగు
చుండు దేహమందు వ్రేల్చుఁ బ్రాణములను
యాజియట్టంతరమున నొనర్చు, యాగమున
హతకల్మషుఁడై వెలుంగు. భార. శాం. 5.149.

యాజుఁడు సం. వి. అ. పుం. యజ్వ, యజ్ఞము చేసినవాఁడు (విశ్వము).

యాజుషము. సం. విణ. (అ. ఈ. అ.) యజుర్వేద సంబంధమైనది.

యాజుషుఁడు సం. వి. అ. పుం. యజుర్వేదప్రకారము కర్మములు చేయువాఁడు.

యాజ్ఞవల్క్యుఁడు. సం. వి. అ. పుం. ఒకానొక ముని (యాజ్ఞవల్క్యస్మృతి), ధర్మశాస్త్రకర్త, శుక్లయజుర్వేద ప్రవర్తకుఁడు.

యాజ్ఞసేని సం. వి. ఈ. స్త్రీ. యజ్ఞసేనుని కూఁతురు, ద్రౌపది.

యాజ్ఞికము. సం. విణ. (అ. ఈ. అ.) యజ్ఞసంబంధమైనది. వి. అ. పుం. (కుశ.) తృణవిశేషము.

2 యజ్ఞోపయోగివృక్షము. అశ్వత్థము, ఖదిరము, పలాశము.

యాజ్ఞికుఁడు. సం వి అ. పుం. 1 యజ్ఞము చేయువాఁడు, యజ్వ, యజమానుఁడు. 2 యాజకుఁడు, ఋత్విక్కు. విశే. (అ ఆ.అ.) యజ్ఞవిద్య చదువువాఁడు, తెలిసినవాఁడు (కే ని.).

యాజ్యము. సం వి అ న 1. యాగదక్షిణ 2. యాగేంధనము. (రం. ని) 3 యజ్ఞమున కుపయోగించు స్థలము మొ. (వాచ)

యాజ్యుఁడు. సం. విశే. (అ.ఆ.అ.) 1. యజ్ఞసంబంధమైనవాఁడు. యజ్ఞమునఁ బ్రధానముగా నుద్దేశింపఁబడినవాఁడు. 2. శాస్త్రప్రకారము యజ్ఞము చేయుట కర్హుఁడు. వి. అ. పుం 1. యజ్వ, యాగము చేయువాఁడు. 2. ఇతరునికై యజ్ఞము చేయువాఁడు.

యాత సం. వి ఋ స్త్రీ 1. తోడికోడలు, మగని సోదరునిభార్య వి. ఋ పుం. 1. పథికుఁడు, బాటసారి, వెళ్లువాఁడు, 2. అత్త, భార్య తల్లి 3 మేనమామభార్య (రం ని.).

యాతన(ము). సం వి ఆ స్త్రీ. 1 తీవ్రవేదన, బాధ 2. నరకదుఃఖము.

యాతము సం. విశే (అ ఆ.అ) కడచినది, గతించినది, గతము. వి.అ న. 1. అంకుశముతో నేనుఁగను దోలుట, నడిపించుట. 2. గతకాలము, కడచిన దినములు

యాతయామము. సం. విశే. (అ.ఆ.అ.) 1. పాసినది, రుచిచెడినది 2. ఉచ్ఛిష్టమైనది, తిన మిగిలినది. 3. జీర్ణించినది, వయసుమరలినది.

యాతవ్యుఁడు సం. వి. అ. పుం. శత్రువు, యుద్ధార్థము వెళ్ళఁదగినవాఁడు. విశే. (అ. ఆ.అ.) గంతవ్యుఁడు (వాచ.).

యాతుఘ్నము. సం వి అ. పుం. గుగ్గులు. (రాక్షసులఁ బోఁగొట్టునది)

యాతుధానుఁడు సం. వి. అ. పుం. 1. రాక్షసుఁడు, 2 నిరృతి (శ ర).

యాతువు. సం. వి ఉ. పుం 1. బాటసారి, పాంథుఁడు. 2 వాయువు. గాలి 3 సమయము, వేళ. 4 యముఁడు (శ ర) వి ఉ. న. 1 పిశాచము, రాక్షసుఁడు వి వెళ్లువాఁడు. 5 పాపము (కే.ని.)

యాతృకుఁడు సం. వి. అ పుం బాటసారి, మార్గస్థుఁడు

యాత్ర సం. వి. ఆ. స్త్రీ 1 ప్రయాణము వెళ్లుట, గమనము 2. సేన వెడలుట, దాడి వెడలుట 3. తీర్థమునకుఁ బోవుట 4. మహోత్సవము. 5. ఉత్సవదినము. 6 జాతర. 7. జీవిక, జీవసాధనము 8. (కాలము) కడపుట 9. త్రోవ 12 ఉపాయము. 13. సాధనము.

యాత్రసంచి. వి. (యాత్ర+సంచి) అసిమి సంచి, ఒకవిధమగు చిన్న గోనె (బ్రౌ ని.).

యాత్రికము. సం. విశే (అ. ఆ. అ.) యాత్రకు సంబంధించినది. (నక్షత్రము, సాధనము మొ.)

యాత్రికుఁడు. సం. వి. అ. పుం. 1. బాటసారి, మార్గస్థుఁడు. 2. తీర్థవాసి. తీర్థయాత్ర చేయువాఁడు.

యాథాకథాచము. సం. విశే. అ. ఆ. అ. 1 ఏసందర్భమునకైనఁ దటస్థించినది. ఏసందర్భమునకైన వచ్చినది 2 అప్పుడపుడు సంభవించినది, తాత్కాలికమైనది.

యాథాకామి సం వి న్ పుం. తనయభిప్రాయప్రకారము పనిచేయువాఁడు, తనయిష్టము వచ్చినట్లు పనిచేయువాఁడు.

యాథాకామ్యము. సం వి అ. న. తనయిష్టము వచ్చినట్లు పనిచేయుట, తన యభిప్రాయప్రకారము పనిచేయుట.

యాథాతథ్యము సం. వి అ. న. 1. సత్యత్వము, యాథార్థ్యము, సరళత, తిన్నఁదనము.

యాథార్థ్యము. సం వి. అ న. 1. సత్యత, వాస్తవికత్వము. 2. న్యాయము! ఆర్జవము.

యాదఃపతి. సం. వి. ఇ. పుం. 1 సముద్రుఁడు, సముద్రము. 2. వరుణుఁడు (సీ. తీ. ప్రసు.)

యాదము. క్రి విశే. గాఢముగా.

సీ. అమృతాబ్ధి సొచ్చి యాదము నిద్రవోయిన
పీతాంబరుఁడు బిట్టు బెదరి లేవ.
కు. సం. 11 57

యాదవము. సం. వి. అ. న. 1. యాదవులకు సంబంధించినది. 2 గోమహిషాదికధనము, పశుధనము

యాదవి సం. వి. ఈ. స్త్రీ. దుర్గాదేవి.

యాదవుఁడు. సం. వి. అ. పుం. యదువంశమునఁ బుట్టినవాఁడు, యదువంశపురాజు. 2. శ్రీకృష్ణుఁడు.

యాదస్సు సం వి. స్. న. [illegible] జలజంతువు, నీటిజంతువు.

యాదృక్షము. సం. విశే. (అ. ఈ. అ.) దేనివంటిది. ఏవిధమైనది.

యాదృచ్ఛికము సం. విశే. (అ. ఈ. అ.) 1. తనంతటఁ దానే తటస్థించినది, ప్రయత్నము లేకయే వచ్చినది. 2 ఆకస్మికమైనది. అనుకొనకయే సంభవించినది.

యాదృశము. సం. విశే. (అ. ఆ. ఈ. అ.) యాదృక్షము.

యాదోనాథుఁడు సం. వి. అ. పుం. 1 సముద్రుఁడు. 2 వరుణుఁడు.

యానకము. సం. వి. అ. న. వాహనము, బండి మొ.

యానపాత్రము. సం. వి. అ. న. నౌకాభేదము. ఓగు జనులెక్కిపోయెడి యోడ.

యానము. సం. వి. అ. న. 1. గమనము, ప్రయాణము. 2. శత్రువులమీఁదికి వెళ్లుట, దాడివెడలుట. (రాజ్యతంత్రము నందలి యానగుణములలో నొకటి). 3. వాహనము. (బండి, రథము, పల్లకి, అశ్వము, గజము మొ.) ఇది పంచవిధము. 1. సంధానయానము. 2. ప్రసంగయానము. 3. విగృహ్యయానము. 4. సంభూయయానము. 5. ఉపేక్ష్యయానము.

క. కరితురగరథపదాతులు. ధరణీదేవునకు గంగపాలి
నిచ్చినభూ, వరుఁడు రవిబింబ శతఘా, సుర
యానములెక్కి తిరుగు సురలోకమునన్
ఉ. పం. వి. 1 5 7

యానముఖము సం. వి. అ. న. బండియొక్క ముందుభాగము. కాడి కట్టెడివైపు, చోటు.

యాపకము సం. విశే. (అ. ఆ. అ.) యాపనము చేయునది.

యాపన. సం. వి. ఆ. స్త్రీ. యాపనము

యాపనము సం. వి. అ. న. 1 వెళ్లునట్లు చేయుట, పంపుట. 2 వెడలగొట్టుట, బయటికి త్రోసివేయుట 3 కాలక్షేపము చేయుట, కాలము గడుపుట

యాప్త. సం. వి. ఆ. స్త్రీ. [illegible]

యాప్తకములు సం. వి. అ. పు. ద్వి. వ. పునర్వసూనక్షత్రములు (వై. ని).

యాప్యము. సం. విశే. (అ. ఆ. అ.) 1 త్రోసివేయఁదగినది, నిరాకరింపఁదగినది. 2. నీచమైనది. అధమమైనది. 3. నింద్యమైనది 4. వ్యాధివిశేషము

యాప్యయానము. సం. వి. అ. న. పల్లకి, సవారి

యాభము. సం. వి. అ. పుం. మైథునము. సురతము

యామకుఁడు. సం. విశే. (అ. ఈ. అ.) వెళ్లువాఁడు. పోవువాఁడు. వి. అ. పుం. పథికుఁడు, బాటసారి (కే.ని.).

యామఘోషము. సం. వి. అ. పుం. 1. కోడిపుంజు. 2. ఆ. స్త్రీ. (ప్రతిజామునకు గంటలు కొట్టెడు) ఘటికాయంత్రభేదము. ఒకానొక యంత్రము.

యామనాలి. సం. వి. ఈ. స్త్రీ. యామఘోషము.

యామము. సం. వి. అ. పుం. జాము అహోరాత్రకాలములో నెనిమిదవ భాగము. మూఁడు గంటల కాలము. 2 యమము, యోగవిశేషము 3 సంయమము, నిగ్రహము. 4. సామభేదము (కే.ని.).

యామలము, సం. వి. అ. న. 1 జత. యుగళము. జంట. 2. తంత్రశాస్త్రభేదము.

యామవతి. సం. వి. ఈ. స్త్రీ. త్రియామ. రాత్రి.

యామాత. సం. వి. = జామాత

యామి. సం. వి. ఇ ఈ. స్త్రీ. 1. స్వస. ఆఁడుతోఁబుట్టువు 2 రాత్రి, రేయి. 3 కోడలు. స్నుష (ఆ. ని.) 4. పూజ్యస్త్రీ, కులస్త్రీ యముని భార్యలలో నొకతె. (వాచ.) 5 దక్షిణదిక్కు. 6. యమయాతన. 7 భరణీనక్షత్రము

యామిక సం. వి ఆ స్త్రీ 1. రాత్రి. 2. పసుపు (ఆ. ని.).

యామికుఁడు సం వి అ పుం కావలివాఁడు, ఆరక్షకుఁడు. రాత్రి కావలి కాచువాఁడు.

యామిత్రము. సం. వి. = జామిత్రము.

యామిని సం వి ఈ. స్త్రీ 1. రాత్రి. 2 పసుపు.

యామినీపతి. సం వి. ఇ. పుం. 1. చంద్రుఁడు. 2. కర్పూరము.

యామీర. సం. వి ఆ. స్త్రీ రాత్రి

యామీశుఁడు సం. వి అ పుం చంద్రుఁడు

యామునము. సం. విణ (అ. ఈ. అ.) యమునానదీసంబంధమైనది వి. అ న నీలాంజనము, ఒకవిధమైన కాటుక.

యామునాచార్యుఁడు వి. వైష్ణవాగ్రేసరుఁడు, ఆళువందారు, వైష్ణవమతోద్ధారకుఁడు.

గీ. యామునాచార్యుఁ డొక్కఁడు నీమహాత్ముఁ
డొక్కఁడును గాదె మనమతం బుద్ధరించిరి.
అము. 4, ౭౯.

యామునేష్టకము. సం వి. అ. న సీసము.

యామేయుఁడు సం. వి అ పుం భాగినేయుఁడు, మేనల్లుఁడు.

యామ్య. సం. వి ఆ స్త్రీ. 1. దక్షిణదిక్కు. 2. రాత్రి.

యామ్యము. సం విణ (అ. ఆ. అ) 1. దక్షిణదిక్కున నున్నది. 2. యమునిసంబంధమైనది. వి అ పుం. 1. చందనము. 2. ఏనుఁగు (శం. ని.) 3 భరణీనక్షత్రము.

యామ్యాయనము. సం. వి. అ న. దక్షిణాయనము.

యామ్యుఁడు. సం. వి. అ పుం. 1. యమభటుఁడు. 2. అగస్త్యుఁడు.

యామ్యోద్భూతము. సం వి. అ పుం. [illegible], శ్రీతాళము (వ్య.వి.).

యాయజూకుఁడు సం వి అ పుం పలుమాఱు యజ్ఞములు చేయు స్వభావము కలవాఁడు. యజ్వశీలుఁడు. పలుమాఱు యజ్ఞములు చేయువాఁడు.

[illegible] నియమముల వీచె గ్రొన్ననతావి గలి, యజుయచు
యాయజూకాగ్నిహోత్రములు. వలగొను శిఖ
[illegible] దొప్పు మిగలె
ద్వి పఁమ 3. 149 పా 15 పం.

యాయావరము సం వి అ పుం. 1. అశ్వమేధయాగము నిమిత్తమై యొసఁగఁబడిన గుఱ్ఱము 2 రాజశేఖరుఁ డను నాలంకారికుఁడు పుట్టిన వంశము పేరు. వి అ.న. ఆయవారము, ఇంటింటికిఁ దిరుగుచు ధాన్యమునుగాని బియ్యమునుగాని యాచించుట.

యాయావరుఁడు. సం. విణ (అ. ఆ అ) [illegible] తిరుగువాఁడు, త్రిమ్మరియైనవాఁడు స్థిరనివాసము లేనివాఁడు వి. అ. పుం. 1. తిరిగెడి భిక్షుఁడు, ముని 2. జరత్కారుఁడను పేరుగల ముని

యాయి. సం. విణ. (న్. నీ. న్) వెళ్లుచున్నవాఁడు, గామి.

యావకము సం వి. అ పుం, న. 1. యవాన్నము యవాహారము 2. లత్తుక ఎఱ్ఱరంగు 3. సగము పండినయవలు (వై. ని.). 4. కాఱు మినుములు

యావచ్ఛక్తి. సం. అవ్య. క్రి విణ శక్తికొలఁది సాధ్యమైనంతలో

యావజ్జీవము. సం అవ్య. క్రి విణ బ్రతికియున్నంతవఱకు ప్రాణమున్నంతకాలము.

యావత్. సం విణ (త్. తీ. త్.) (ఇది తెనుఁగున సమాసపూర్వపదముగనే ప్రయుక్తము.) సాకల్య

మున ఉదా. యావజ్జీవము పరిమితి-యావచ్ఛక్తి సామర్థ్యము—యావద్ధనము

యావన. సం వి. ఆ స్త్రీ నింద (కే ని)

యావనము సం విశే. (అ. ఈ అ) యవన సంబంధమైనది. వి అ. పుం ధూపద్రవ్యము. [illegible]మడ్డి.

యావనాలము. సం. వి. అ పుం. సస్యవిశేషము, జొన్న

యావనాలి. సం వి ఈ స్త్రీ యావనాలములనుండి చేసిన శర్కర

యావనాళశరము సం. వి అ. పుం శరభేదము.

యావన్మాత్రము. సం విశే. (అ. ఆ అ.) ఎంత పరిమాణముగలది, ఎంతదూరముగలది

యావము. సం. విశే (అ ఆ అ.) యవసంబంధమైనది. యవలతో జేసినది వి. అ పుం. 1 యవాన్నము 2. ఉత్తుక—ఎఱ్ఱరంగు 3. లక్క. 4 మాసము (కే. ని) 5 మాషము

యావశూకము. సం. వి. అ. పుం. యవక్షారము సురేకారము. పెట్లుప్పు (శై ని).

యావసము. సం. వి. అ. పుం. 1. గడ్డిమేటి. 2 గోగ్రాసము, మేత. 3. మిత్రుడు (కే.ని.).

యాష్టీకుడు సం. విశే. (అ. ఈ. అ) దుడ్డుకఱ్ఱతో యుద్ధము చేయువాడు. కఱ్ఱ యాయుధముగా గలవాడు. వి. అ. పుం. దుడ్డుకఱ్ఱ యాయుధముగా గల యోధుడు.

యాస. సం. వి ఆ. స్త్రీ. [illegible] (ఆం.ని.).

యాసము. సం. వి అ. పుం. ప్రయత్నము, పూనిక (ఆ. ని.). తీగకసింద. యవసము (వ్య వి.).

యాస్కుడు. సం. వి. అ. పుం. నిరుక్తము రచించిన యొకగ్రంథకర్త

యు

యుయక్షువు. సం. విశే. (ఉ) యజింప నిచ్ఛగలవాడు. యాగము చేయగోరువాడు.

యుయాసువు. సం విశే. (ఉ) పోవనిచ్ఛగలవాడు. వెళ్లగోరువాడు

యు

యుంజానుడు సం వి. అ పుం సారథి, [illegible] తోలువాడు 2 బ్రహ్మముతో నైక్యము [illegible]గింప యోగాభ్యాసము చేయుచున్న బ్రాహ్మణుడు 3 బ్రాహ్మణుడు

యుక్త. సం వి. ఆ. స్త్రీ [illegible]విశేషము [illegible] (వ్య వి)

యుక్తము. సం విశే. (అ. ఆ అ) 1. కూడుకొన్నది, కలిసికొనినది. 2 న్యాయ్యమైనది 3 ఉచితమైనది 4 లెక్కకలియకూడినది. వి. అ. న [illegible].

యుక్తరథము. సం. వి. అ పుం కదినుసు రసాయనము (వీర్యము)

యుక్తిరస సం. వి. ఆ స్త్రీ [illegible] శాస్త్రము (వ్య. వి)

యుక్తరూపము. సం. వి. (అ ఆ. అ.) తగినది యోగ్యమైనది.

యుక్తాయసము. సం. వి. స్. న. కాష్ఠ, కుద్దాలము, కఱ్ఱగుద్దలి (ఆం. ని.).

యుక్తి. సం. వి ఇ. స్త్రీ. 1 కూర్పు, కలయిక 2. ఉపాయము, సాధనము 3. పన్నుగడ. యోజన. 4. న్యాయము, సకారణముగా విషయములను తెలుపుట. 5. ఊహ. అనుమితి 6. కారణము. హేతువు. 7. వ్యవహారము. 8. అర్థాలంకారము. ఉద్దేశమును సూచించుట. ఉద్దేశమును మఱుగుగా జెప్పుట. 9. నాటకాంగ విశేషము 10. విధము (ఈయర్థమాంధ్ర గ్రంథములలో కానవచ్చుచున్నది.)

క. చూడగ శివభక్తుని గని, వేడుక గొని
యాడదేని వృథయాతని మిథ్యాడంబర దేవ
ర్చన, యోడునబోసిన జలంబు యుక్తిని హేశా
శివసా. 154

సంఘటన, యోగము

కం. కురుముఖ్యులు ధృతరాష్ట్ర విదురభీష్ములు
గురులు మాకు ద్రుపదప్రభుఁడున్, గురుఁడు
మురాంతకుఁడు జగద్గురుఁడే వలమతిమునను
నగున్ శుభయుక్తుల్. భార. అర. [illegible]

యుక్తికరుఁడు. సం. విశ. (అ. ఉ. అ.) 1 తగినవాఁడు. అర్హుఁడు (యుక్తి చేయువాఁడు. వ్యు. అర్థము) 2 ఋజువుచేయఁబడినవాఁడు, నిరూపింపఁబడినవాఁడు.

యుక్తుఁడు. సం. వి అ. పుం. పరబ్రహ్మముతో నైక్యముచెందిన యోగి బ్రహ్మైకాత్మ్యానుసంధానముగల సన్న్యాసి. విశ (అ ఆ. అ) నియుక్తుఁడు, అధికారమున నియోగింపఁబడినవాఁడు అధికృతుఁడు

ఉ. ధర్మసుతుఁడు పెంచె ననుఁ దాన తురంగమ
శాస్త్రశిక్షకుం, గర్మరుఁ జేసి యాత్మతు
రంగంబులకెల్లను నన్ను యుక్తుఁగా నర్మిలి,నిల్పి
భార. విరా. 1 267

యుగంధరము. సం. వి అ న 1 బండిలోనగు వానిచౌగ, కూబరము కాఁడికట్టెడి [illegible] 2. పర్వతభేదము (వాచ) 3. సాల్వదేశములోని యొకరాష్ట్రము (వై ని).

యుగకీలకము సం, వి అ పుం కాఁడిసీల బండి సీల)

యుగపత్ అవ్య. (దీనికిఁ దెనుగున వ్యస్తప్రయోగము లేదు.) ఒకమాఱుగా, ఒకపర్యాయముగా

యుగపత్త్రకము. సం. వి. అ. పుం. యుగపత్త్రము.

యుగపత్త్రము సం. వి అ. పుం. కోవిదార వృక్షము. తుమికిచెట్టు, ఎఱ్ఱకాంచనము.

యుగపార్శ్వగము. సం. వి. అ. పుం. మరపుఁజుఁ గాడి మోసెడుయెద్దుల దాపునఁ గట్టెడి యెద్దు

యుగము. సం. వి. అ. పుం. 1. బండి,నాఁగలి మున్నగువాని కాఁడి (న) 2, జత. కవ 3. యుగ్మము, ఏకాన్వయముగల రెండుశ్లోకములు. 4. ప్రపంచకాలవిశేషము. (కృతత్రేతాద్వాపరకలియను యుగములు నాలుఁగు) అనేక సంవత్సరముల కాలము. దీర్ఘకాలము. 4. నాలుగు సంఖ్యకు సంకేతపదము. 6 నాలుగు మూరల పరిమితిగల కొలత: హారం. 7. ఒకానొక యోషధి వృద్ధి

యుగలకము. సం. వి. = యుగలము.

యుగలము. సం వి అ. న 1 జత. కవ, ద్వయము. 2. ఏకాన్వయముగల శ్లోకద్వయము.

యుగలాక్షకము. సం. వి — యుగలాఖ్యము

యుగలాఖ్యము సం. వి. అ. పుం. [illegible] బర్బూరము

యుగలి సం వి ఈ స్త్రీ — యుగలము.

యుగవర్తకుఁడు. సం. వి. అ. పుం శని. (వై. ని.)

యుగాంతము. సం వి అ. పుం యుగము యొక్క అంతము. ప్రళయకాలము, మహాప్రళయము, మధ్యాహ్నము.

యుగాంశకము. సం వి అ. పుం సంవత్సరము ఏఁడు ఏడాది.

యుగి, సం వి. న్ పుం సాంగవేదవేత్త (వై. ని).

యుగ్మకము సం వి అ. న యుగ్మము.

యుగ్మపత్త్రము. సం. వి అ పుం. కోవిదార వృక్షము, ఎఱ్ఱకాంచనము

యుగ్మపత్త్రిక సం వి ఆ స్త్రీ. శింశుపా వృక్షము

యుగ్మము సం విశ. (అ. ఆ. అ) సరసంఖ్యగలది వి అ న జత, యుగలము. 2. కూడిక, కలయిక. 3. కవలు, 4. ఏకవాక్యముగా నుండెడి పద్యములు. 5. మిథునలగ్నము 6. తిథివిశేషయోగము (వాచ)

యుగ్యము. సం. విశ. (అ. ఆ. అ.) కాఁడికట్టఁదగినది, గుఱ్ఱము, ఎద్దు. మొ. వి. అ. పుం 1 కాఁడికట్టఁబడిన ఎద్దు మొ, రథాశ్వము, రథముకుఁగట్టెడు గుఱ్ఱము. అ. న. 1. వాహనము, బండి. మొ. 2. శివునివిల్లు., శివధనుస్సు. (వై. ని.)

యుజము. సం. విణ. (జీ. 1 సహాయకము 2 సరిసంఖ్యగలది (శ. ని.)).

యుజినుఁడు సం. వి. అ. పుం. వాయువు, గాలి (వై. ని.).

యుజుఁడు సం. వి. జ్. పుం. సమాధిలోనున్నవాఁడు.

యుతకము సం. వి. అ. న. 1 జత, కవ, 2. మైత్రి, చెలిమి 3. అరణము. పెండ్లికాలమున వధూవరుల కిచ్చినసొమ్ము (పెండ్లి బహుమతి) 4 స్త్రీ ధరించెడి యొకరకము వస్త్రాదికము. 5 స్త్రీ వసనాంచలము, ఆడుదాని పైటకొంగు. 6 స్నేహమేర్పఱచుకొనుట, 7. ఆశ్రయము శరణము దిక్కు, 8 శూర్పాగ్రము చేటయంచు 9 పాదాగ్రము కాలిముందుభాగము 10 సంశయము.

యుతము సం. విణ (అ. ఆ. అ.) 1. కలిసినది. మిశ్రితమైనది 2 కలిగియున్నది కూడినది 3 విడఁదీయఁబడినది వేఱుపడ్డది 4 లెక్క కలియఁగూడినది. వి. అ. న. 1 పోరు సమూహము 2. గ్రహయుద్ధము

యుద్ధరంగుఁడు సం. వి. అ. పుం. కార్తికేయుఁడు, కుమారస్వామి (శ. ని.)

యుద్ధసారము సం. వి. అ. పుం. గుఱ్ఱము (శ. ని.)

యుద్ధము సం. వి. ధ. స్త్రీ. యుద్ధము, కయ్యము. పోరు

యుధానుఁడు. సం. వి. అ. పుం. 1. యోధుఁడు, క్షత్రియుఁడు. 2 శత్రువు. వైరి.

యుధిష్ఠిరుఁడు. సం. వి. అ. పుం. 1. యుద్ధమున స్థిరుఁడు (జంకనివాఁడు.) పాండవజ్యేష్ఠుఁడు, ధర్మరాజు. 2. ఇంద్రుఁడు (వై. ని.).

యుధుఁడు. సం. వి. ధ్. పుం. యోధుఁడు వీరుఁడు.

యుధ్మము. సం. వి. అ. పుం. 1. యుద్ధము. 2. బాణము, అమ్ము 3 ధనుస్సు, విల్లు. (విల్యమ్సు)

యుధ్ముఁడు. సం. వి. అ. పుం. యోధుఁడు. (విల్యమ్సు).

యుయుత్స సం. వి. ఆ. స్త్రీ. యుద్ధము చేయవలయు ననెడి యిచ్ఛ, కయ్యమునందలి కోరిక.

యుయుత్సువు సం. విణ. ఉ. యుద్ధముచేయవలయునని కోరుచున్నవాఁడు. పోరాసిగలవాఁడు. వి. ఉ. పుం. పోట్లాడువాఁడు కలహశీలుఁడు జగడమాడెడివాఁడు.

యుయుధానుఁడు. సం. వి. అ. పుం. 1 ఇంద్రుఁడు. 2. క్షత్రియుఁడు, యోధుఁడు 3 సాత్యకి

యుయువు సం. వి. ఉ. పుం. అశ్వము, గుఱ్ఱము.

యువ. సం. విణ (న్. న్. న్.) 1 ప్రాయపువాఁడు, పడుచుఁదనముగలవాఁడు. (పదియాఱేండ్లు మొదలు ముప్పదియేండ్లవఱకుఁగల వయస్సుగలవాఁడు) 2 బలవంతుఁడు, ఆరోగ్యవంతుఁడు 3 శ్రేష్ఠుఁడు. మంచివాఁడు. వి. న్. పుం. 1 పడుచువాఁడు తరుణుఁడు. 2 (వ్యాక.) పెద్దవాఁడు బ్రతికియుండునప్పుడు ఆవంశమునఁబుట్టినవారిలోఁ జిన్నవాఁడు 3. అఱువది సంవత్సరములలో నొకటి. ధాత, తరువాతిది.

యువఖలతి సం. విణ (ఇ. ఈ. ఇ) యౌవనమునందు బట్టతలగలవాఁడు, బట్టతలగలది.

యువగండము. సం. వి. అ. పుం. పోత్రపుబొంటిమె పడుచువాండ్రకు గండస్థలమున బయలుదేఱు పొక్కు.

యువతి సం. వి. ఈ. స్త్రీ. 1. పడుచుఁదనముగల గల స్త్రీ తరుణవయస్కురాలు. (పదియాఱేండ్లు మొదలు ముప్పదియేండ్లవఱకుఁగల వయస్సుగల స్త్రీ. 2. కన్యారాశి. 3. పసుపు.

యువతీష్ట. సం. వి. ఆ. స్త్రీ. స్వర్ణయూథిక (వాచ.) (వృ. ని).

యువరాజు. సం. వి. అ. పుం. చిన్నరాజు. పట్టమహిషికిఁ బ్రథమపుత్రుఁడై పట్టాభిషేకమునకర్హతగల రాజపుత్రుఁడు.

యుష్మద్. (సమాసాదియందుఁ బూర్వపదముగా నుండి మీరు అను నర్థమిచ్చెడి) మధ్యమ పురుష సర్వనామము. ఉదా. యుష్మదాగమనము. యుష్మత్కారుణ్యము మొ.

యుష్మదీయము. సం. విశే. (అ. ఆ. అ) మీసంబంధమైనది భవదీయము

యుష్మాదృశుఁడు సం. విశే. (అ ఆ అ) మీవంటివాఁడు, భవాదృశుఁడు.

యూ

యూక. సం. వి. ఆ. స్త్రీ. పేను.

యూకము. సం. వి. అ. పుం. పేను.

యూతి సం. వి. ఇ. స్త్రీ. మిశ్రముచేయుట. కలుపుట ఏకమగుట.

యూథనాథము సం. వి. అ. పుం. తెగకు ముఖ్యమైన యేనుఁగు పరికాఁడు, గజరాజము.

యూథపము సం. వి. అ. పుం. యూథనాథము.

యూథము. సం. వి. అ. న. మంద. సజాతీయ పశుపక్షిసమూహము. (గొఱ్ఱెలమంద. పశులగుంపు.)

యూథి సం. వి. ఈ. స్త్రీ. యూథిక (వృ. వి)

యూథిక. సం. వి. ఆ. స్త్రీ. 1. ఒకజాతిమల్లె అడవిమొల్ల (వృ. వి) 2. పెద్దగోరంట. (వృ. వి) .(శ. ర.).

యూపకటకము. సం. వి. అ. పుం. యూపస్తంభముపై నుంచెడి గుండ్రనికఱ్ఱబిళ్ల.

యూపకర్ణము. సం. వి. అ. పుం (యూపమునకుఁ జెవివంటిచోటు.) నేతితోఁ దడుపఁబడెడి యూపస్తంభ భాగము.

యూపద్రుమము. సం. వి. అ. పుం. ఖదిర వృక్షము: చండ్రచెట్టు.

యూపద్రువు. సం. వి. ఉ. = యూపద్రుమము.

యూపము సం. వి. పుం. 1. యజ్ఞపశువును గట్టుటకై పాతినకొయ్య. 2. జయస్తంభము. జయమును సూచించు స్తంభము. 3. గంగరావి చెట్టు.

యూపు. సం. వి. ఉ. పుం. యూపము (వై. ని).

యూష. సం. వి. ఆ. స్త్రీ. 1 ఛాయ 2 హింస. (కే. ని.).

యూషము సం. వి. అ. పుం. 1 హింస (కే. ని.) 2 బ్రహ్మదారు వృక్షము. (వాచ.) 3. వ. ఏదైన పదార్థమువేసి కాచిన చారు పులుసు, పప్పుకట్టు

యొక్క అవ్య. షష్ఠీవిభక్తి ప్రత్యయము (ఆదిసమాసవిగ్రహవాక్యములయందే కానవచ్చుచుండును) 1 సంబంధార్థకము ఉదా—వాని పుస్తకము = వాని యొక్క పుస్తకము. 2 కర్త్రర్థకము

సీ. కోరి ఫలార్థులై వారలయొక్కన ప్రాఁకుల మొదళులు వీఁకఁబట్టి భార. ఆది 5 168 (వారలయొక్కన ప్రాఁకులు—వారలయొక్క యొక్కన ప్రాఁకులు – అనఁగా వారి లెక్కన ప్రాఁకు లని భావము)

కం. నీవగచిన యీయర్థము. భార. ఆది. 5 121.

కం అనిలజు పుట్టినదివసము, నన యఁట దుర్యోధనుఁడు భార. ఆది. 5 105.

యోక్త సం విశే. (ఋ. త్రి. యు) యోజన చేయువాఁడు, యోగకర్త

యోక్త్రము సం వి అ న 1. త్రాడు. పలుపు. పగ్గము 2. అంగుళి (కే ని.)

యోగక్షేమము. సం. వి. అ. న సంపద సంపాదించుటయును సంపదను పదిలపఱుచుటయును.

యోగజము సం. వి. అ. న. అగరుచందనము పుం. (న్యాయ) అలౌకికసన్నికర్షవిశేషము. విశే. (అ.ఆ.అ.) యోగమువలన జన్మించినది.

యోగదానము. సం. వి. అ. న. మోసముగల దానము.

యోగనిద్ర. సం. వి. ఆ. స్త్రీ. 1. యుగాంతమున శ్రీవిష్ణుని నిద్ర. 2. దుర్గాదేవి.

యోగపట్టము సం. వి. అ. న. యోగి ధ్యానసమయమున వీఁపుమీఁదనుండి మోఁకాళ్లమీఁదికి జుట్టు

పెట్టుకొనెడిబట్ట, అవసక్థము. యజ్ఞోపవీతమువలె యోగి ధరించఁదగిన సూత్రభేదము.

యోగపట్టె. మి. వి. (యోగము+పట్టె) యోగులు జందెమువలె వేసికొనెడి పట్టలో వగువానితో నేసిన పట్టె.

సీ. పంచవన్నెల యోగపట్టె పొందుగవైచి ప్రొద్దు
నిద్దపుమేనఁ బూఁదిఁ బూసి సారంగ 3 181.

యోగపట్టకము. సం. వి. అ. న. యోగపట్టము.

యోగపీఠము. సం. వి. అ. న. దేవతలయొక్క ఆసనము

యోగమాయ. సం. వి. ఆ. స్త్రీ. 1. ప్రపంచసృష్టినిమిత్తమగు భగవంతుని శక్తి 2 దుర్గాదేవి

యోగము. సం. వి. అ. పుం. 1 కలయిక, కూటమి; యుక్తి, కూర్పుట. 2 ఉపాయము. 3. కవచము 4 ధ్యానము, చిత్తవృత్తినిరోధము. 5 ఇంద్రియనిగ్రహము 6 ఐక్యానుసంధానము, జీవాత్మను పరమాత్మయందైక్యము చేయుట. 7. అపూర్వవస్తులాభము 8 దేహస్థైర్యము. 9. శబ్దయోగము. 10. భేషజము, ఔషధము 11. ఒకానొక శాస్త్రము (రాజయోగము 12. ద్రవ్యము ధనము 13. కార్మణము, చిల్లఁగి 14. సముదాయార్థమున ననుకూలమైన వ్యుత్పత్తికలుగుట, అవయవశక్తి 15. అన్యథాయాత్రిసంపాదనము. 16. జ్యోతి. 17. సయోగవిశేషము; సంబంధవిశేషము. (సిద్ధయోగము, అమృతయోగము) 18. ఛలము, మోసము 19. (వ్యాక.) సూత్రము 20 (జ్యోతి) గ్రహకూటమి. (రాజయోగము, సాధనయోగము.) 21. వేగము (శే. ని.)

యోగరంగము. సం. వి. అ. పుం. నారంగము నారంజ (వ్య. వి.)

యోగరూఢము. సం. వి. (అ. న.) అవయవశక్తి సముదాయశక్తి, రెంటిచేతను గూడ నర్థమును దెలుపు పదము. పంకజము ఆతపత్రము మొ.

యోగవాగ(ము)లు. మి. వి. బ.) (యోగము+వాగ(ము)లు) అంతరిక్షమార్గమున బోయెడి యోగసిద్ధులు మెట్టెడు పావకోళ్ళు.

ద్వి. యోగవాగలు మెట్టి ముదయుక్తుఁడగుచు,
వాగలు గిరులపైఁ బడిలమే యనుడు.
పండితా. పర్వ 394 పా.

సీ. ... పైకప్పుకొనుగోరు పడమువ్రజ.

గీ. కవచముగఁ జేసి యోగవాగములు పాల,
పయనమును మఱి స్వర్గవేదియు నొసంగి
చెన్న. 87.

చం. పదముల యోగవాగలను పాణితలంబున
నాగబెత్తమున్, నుదుట విభూతిరేఖయు
మనోజ్ఞకటీతటిఁ గావిచీరె. అహ 3. 5.

ద్వి. ఘనమైన యోగవాగఁబులఁ దొడిగి, తన
చేఁగఁ జికిలిబెత్తముచేతఁబట్టి
ద్వి. శ సా 2 920 పం (ప్రౌ పా.)

యోగవాహము. సం. వి. అ. పుం. (వ్యాక.) విసర్జనీయజిహ్వామూలీయోపధ్మానీయానునాసిక్యముల ధ్వని.

యోగవాహి. సం. వి. న్. పుం. 1. క్షారము 2 పాదరసము

యోగసారము. సం. వి. అ. పుం. అన్నిజబ్బులను గడతేర్చెడుమందు సర్వరోగహరమగు చింతామణి.

యోగాచారుడు. సం. వి. అ. పుం. విజ్ఞానమువలె నిత్యత్వమును బోధించు బౌద్ధమతావలంబి.

యోగాధమనము. సం. వి. అ. న. మోసముగల తాకట్టు, వంచనగల కుదువ.

యోగారూఢుడు. సం. విణ. అ. ఆ. అ. నిశ్చలమగు సమాధియందున్నవాఁడు.

యోగాసనము. సం. వి. అ. న. నిశ్చలధ్యానము చేయుటకుఁదగిన యాసనము. (స్వస్తికాసనము మొ.)

యోగి. సం. విణ. (న్. నీ. న్.) 1. అన్వితుఁడైనవాఁడు. కలిగియున్నవాఁడు, 2. యోగమభ్యసించువాఁడు, యోగాభ్యాసము కలవాఁడు వి. న్. పుం. 1 ధ్యానవిష్ఠుఁడు, సన్యాసి; మంత్రశాస్త్రజ్ఞుఁడు, మాంత్రికుఁడు 3. యోగమతానుసారి, యోగ

మహావలంబి 4 పంకగజాతివిశేషము. 5. నారంగము, నారింజ (వృ. వి.) యావశూకము. ఒకానొకయుప్పు (కే. ని.).

యోగించే. తెం స. క్రి కూర్చు

గీ. శుష్కములు దెప్పలేకున్నచోట నార్ద్రకంబు
నినుమడి యోగింపఁగలుగుగుణము
భేషజకల్పము 21. పా

యోగిని. సం వి. ఈ స్త్రీ 1. మాంత్రికురాలు మంత్రకర్త్రి. 2. భక్తురాలు, సన్యాసిని 3. శివపరిచారికల లేక దుర్గాపరిచారికలజాతి 4 దుర్గ.

యోగీశ్వరి. సం. వి ఈ. స్త్రీ 1 మంత్రకర్త్రులలో ముఖ్యురాలు, మాంత్రికశ్రేష్ఠురాలు 2 దుర్గ

యోగీశ్వరుఁడు, సం వి. అ పుం 1 యాజ్ఞవల్క్యమహర్షి 2. యోగిశ్రేష్ఠుఁడు

యోగుడు సం వి. అ పుం 1 విశ్వాసఘాతుకుడు 2 చారుడు 3. నైయాయికుడు.

యోగేశ్వరి. సం వి ఆ. స్త్రీ 1 దుర్గ 2. వంధ్యాకర్కటి (వృ. వి).

యోగేశ్వరుఁడు. సం. వి అ. పుం శ్రీకృష్ణుడు

యోగేష్టము. సం వి అ. న. సీసకము.

యోగ్య సం. వి. ఆ. స్త్రీ 1. అభ్యాసము. 2 శాస్త్రాభ్యాసము (మానయోగ్య, ధనుర్యోగ్య అస్త్రయోగ్య మొ. 3. సూర్యుని భార్య 4, గుణనము, హెచ్చువేయుట. 5. ఎఱ్ఱగలిజేరు. రక్తపునర్నవ. (వృ. వి.) 6. భరణీ నక్షత్రము (కే ని.)

యోగ్యత. సం. వి. ఆ. స్త్రీ (న్యాయ) అర్థశక్తి. ఒకపదార్థమునకు మఱియొకపదార్థము కలిసినపుడు బాధలేకపోవుట, "అగ్నినా సించతి" అనుచోట యోగ్యత లేదు.

యోగ్యము. సం. విశ. (అ. ఆ. అ) అర్హమైనది, తగినది, ఇంద్రియగ్రాహ్యము, ఇంద్రియములచేఁ దెలిసికొనఁదగినది. వి. అ. పుం. 1. పుష్యనక్షత్రము. న. 1. యానము, వాహనము, బండి 2. చందనము, గంధద్రవ్యవిశేషము. 3. రొట్టె: అపూపము. 4. పాలు 5. యంత్రము. న స్త్రీ. బుద్ధి. 2. ఒకానొక గంధద్రవ్యము, భరణీనక్షత్రము (కే. ని.).

యోగ్యుఁడు. సం విశ. (అ. ఆ. అ.) 1. తగినవాఁడు. అర్హుఁడు. 2 సుగుణములు కలవాఁడు. 3. ఒకపనికిఁ దగినవాఁడు 4. యోగమునకుం దగినవాఁడు. 5. నిపుణుఁడు, ఉపాయముగలవాఁడు.

యోచించు. సం. అ. క్రి ఆలోచించు (శ.ర.)

మ. అనివాతూలుఁడు శేషుఁ డాగాపము చేయుం
బూను వాక్యంబులన్, విని యోచించి వినోద
ముగ్గనుట కావేళన్ ఁ మేఘుండు హారని వారిం
పక... వేం. పూ. 4 51.

ఇట్లు ప్రయోగమున్నదిగాని యోచనాశబ్దము సంస్కృతమున కానరాదు

యోజకుఁడు. సం. విశ అ. ఆ అ యోజనము చేయువాఁడు

యోజన సం. వి. ఆ స్త్రీ. 1 సంధానము, కలుపుట. 2 వ్యాకరణానుసారమైన యన్వయము 3 నిర్మించుట, కట్టుట, కూర్చుట 4. స్థితి

కం రాజా యేమని చెప్పుదు, నాజగతీసురుని
మొదటి యణఁకువకును ధా, త్రీజనులు రోయు
నప్పటి, యోజన శాశ్వన్నమయ్యె నొక
పర్వతమై. నిం. ౬. 14. 2.

ఆలోచన

గీ. అట్టి నన్ను సురేశ భయంబులేని, పొలుపుతో
నున్న దీపువుఁ బోణిచెంత, ననుచు గవుకున
బట్టరా దరయవలయు, యోజన యొనరిచి
సేయుట రాజనీతి. శుక. 2. 249.

యోజనము. సం. వి. అ. న. 1. కలుపుట. సంధానముచేయుట. 2. అన్వయించుట, వాక్యార్థము నన్వయించుట. 3. నాలుగుక్రోసులదూరము ఆమడ. 4. సంయోగము. 5. పరమాత్మ, పుం. నూదిగొంటువక్క.

యోజనగంధ. సం. వి. ఆ. స్త్రీ. 1 కస్తూరి 2. వ్యాసుని తల్లియగు సత్యవతి. 3. సీత

యోజనగంధిక. సం. వి. = యోజనగంధ

యోజనపర్ణి. సం. వి. ఈ. స్త్రీ. మంజిడి, మంజిష్ఠ (వ్యు. వి.).

యోజనవల్లి. సం. వి. ఈ. స్త్రీ. యోజనపర్ణి.

యోజనీయము సం. విణ. అ. ఆ. అ. యోజనము చేయఁదగినది.

యోజయిత. సం. విణ. ఋ. ఈ. ఋ. యోజకుఁడు

యోజించు. సం. స. క్రి. ఆలోచించు.

క. యోజింపుమనుచుఁ జెప్పిన, నాజానికిఁ బునకు
వచ్చి యమ్మంత్రివరుం, డేజాడఁ బ్రియ మొన
ర్చెద, రాజున కని తలఁచుచ బునకుఁ
డగన్. రామా. 2. 7

అ. క్రి. కూర్చు, యోజనసేయు.

శా. . హారుండు జంతువులకుం బ్రాణాంతకాలం
బునం, దోంకారాదిసమంత్రరాజము చెవిన్
యోజించు నెల్లప్పుడున్. కాశీ 3. 95

యోటకము. సం. వి. అ. పుం. నక్షత్రమేళనము, నక్షత్రముల కూడిక.

యోత్త్రము. సం. వి. అ. న. యోక్త్రము.

యోధనము సం. వి. అ. న. 1. యుద్ధము, పోరు. 2 ఆయుధము,

యోధనుఁడు. సం. వి. అ. పుం. యోధుఁడు, వీరుఁడు, యోద్ధ.

యోధము సం. వి. అ. పుం. యుద్ధము, కయ్యము.

యోధి సం. వి. న్. పుం. యోధుఁడు, పోటరి, యుద్ధభటుఁడు, సిపాయి, జగడమాడువాఁడు

యోధుఁడు. సం. వి. అ. పుం. (యుద్ధము చేయువాఁడు) వీరుఁడు, పోటరి, యుద్ధభటుఁడు, సిపాయి.

యోద్ధ. సం. వి. ఋ. పుం. యోధుఁడు, యుద్ధభటుఁడు.

యోని సం. వి. ఇ. ఈ. స్త్రీ. పుం. 1. స్త్రీగుహ్యము, ఆఁడుగుఱి 2. జన్మస్థానము, ఉత్పత్తిస్థానము. 3. ఆకరము, గని. 4. గృహము, ఉనికిపట్టు 5 కారణము. 6. పూర్వఫల్గునీ నక్షత్రము 7. జలము, నీరు 8. తామ్రము.

యోనిజము సం. విణ. (అ. ఆ. అ.) 1. యోని నుండి జన్మించినది, జరాయుజము 2. అండజము వాచ.)

యోనిముద్ర. సం. వి. అ. స్త్రీ. 1. (తంత్ర) దేవీపూజాంగమైన ముద్రావిశేషము అంగుళసన్నివేశవిశేషము 2. రతిబంధవిశేషము, మూలబంధము.

యోనిరంజనము. సం. వి. అ. న. ఋతుస్రావము, ముట్టగుట.

యోనిసంకరము. సం. వి. అ. పుం. అశాస్త్రీయమైన వర్ణసంకరజాతి వివాహముచేత వర్ణసంకరమగుట.

యోనిసంబంధము. సం. వి. అ. పుం. వివాహసంబంధము, స్త్రీపురుష సంబంధము.

యోష సం. వి. ఆ. స్త్రీ. స్త్రీ, ఆఁడుది.

యోషణ. సం. వి. ఆ. స్త్రీ. కన్యక, చిన్నపిల్ల.

యోషిత సం. వి. ఆ. స్త్రీ. యోష.

యోషిత్తు సం. వి. త్. స్త్రీ. యోష.

యోషిత్ప్రియ సం. వి. ఆ. స్త్రీ. పసుపు.

యౌకము. సం. వి. అ. పుం. శ్వాసనిరోధకరోగము, ఊపిరికట్టు.

యౌక్తికము సం. విణ. (అ. ఈ. అ.) 1. యోగ్యము, తగినది. 2 యుక్తియుక్తమైనది.

యౌక్తికుఁడు. సం. వి. అ. పుం. రాజుయొక్క నర్మసచివుఁడు.

యౌగపద్యము. సం. వి. అ. న. ఏకకాలమందు సంభవించుట.

యౌగికము. సం. విణ. అ. ఈ. అ. యోగమునకు తగినది. 2. వ్యుత్పత్తిగలది, వ్యుత్పత్త్యర్థముగలది.

యౌగికరూఢము. సం. విశ. అ. ఆ. అ. రూఢార్థమందే కాక యౌగికార్థమందుకూడ ప్రయోగము కలది.

యౌగుఁడు. సం. వి. అ. పుం. యోగమతావలంబి, యోగమతము ననుసరించువాఁడు.

యౌతకము. సం. వి. అ. న. అరణము, పెండ్లికాలమున వధువున కిచ్చిన ద్రవ్యము.

యౌతవము సం. వి. అ. న. పరిమాణము. కొలత, తూనిక.

యౌతుకము. సం. వి. యౌతకము.

యౌధేయుఁడు. సం. వి. అ. పుం. యోద్ధ.

యౌనము. సం. విశ. (అ. ఆ. అ.) 1. యోనిసంబంధమైనది. 2. వివాహసంబంధమునఁ గలిగినది. వి. అ. పుం. 1. యోనిసంబంధమువలన కలిగిన పాపము. న. గర్భాధానము, షోడశకర్మలలో ప్రథమసంస్కారము (లై. ని).

యౌనికము సం. వి. అ. పుం. వాయుభేదము, స్వేదమును హరించునది (లై. ని)

యౌవతము. సం. వి. అ. న. యువతీబృందము. యువతీసమాజము,

యౌవనకంటకము సం. వి. అ. పుం. న. వ్రణభేదము, యువగండము.

యౌవనము. సం. వి. అ. న. 1 యువభావము' పడుచుతనము. తారుణ్యము (పదునారేండ్లు మొదలు ఏఁబదియేండ్లవఱకుఁ గల ప్రాయము.)

యౌవనలక్షణము. సం. వి. అ. న. లావణ్యము 2. కుచము. స్తనము.

యౌవనాశ్వుఁడు. సం. వి. అ. పుం. యువనాశ్వుని పుత్రుఁడగు మాంధాత.

యౌవరాజ్యము. సం. వి. అ. న. యువరాజత్వము. లేక యువరాజు యొక్క హోదా.

యౌషిత్యము. సం. వి. అ. న. స్త్రీత్వము. స్త్రీధర్మము.

యౌష్మాకము. సం. విశ. అ. ఆ. అ. మీసంబంధమైనది, మీది. యుష్మదీయము.

యౌష్మాకీనము. సం. విశ. అ. ఆ. అ. మీసంబంధమైనది మీది యుష్మదీయము.

య్వాగులి. సం. వి. ఈ. స్త్రీ. మండిగ, అన్నము వండితిసిన కల్లు. (వై. ని).

య్వాగుల్య. సం. వి. ఆ. స్త్రీ. పుల్లగంజి (వై. ని.)

ర

ర. ఉభ. ఒకానొక అక్షరము,

ర. సం. వి. అ. పుం. 1. అగ్ని. 2. కామము. కామాగ్ని 3. క్షయము, నాశము 4. వజ్రము 5 హస్తము. 6. ఋతువు న. 1 రుధిరము. నెత్తురు. 2. శిరము. తల. 3 ధాన్యము. 4. ప్రకాశము. 5. గ్రుడ్డు, అండము. 6. కడుపు, కుక్షి. 7 వక్రము 8. భయము. ఆ. స్త్రీ. 1 బంగారము, 2. శాల 3. దానము 4. నడచుట. విశ. 1. విరసము. రసహీనమైనది, 2. తీక్ష్ణము, ఉగ్రమైనది. (దీనికి తెనుఁగున వ్యస్తముగా ప్రయోగము కనబడదు)

ర = రా¹ అవ్య. ప్రశంసాదులను తెలుపును.

(క) ప్రశంసకు.

(వ్యవ) నీవు ర సత్పుత్రుఁడవు.

(చ) ఆశ్చర్యమునకు,

ఉదా:— అద్దిర, బళిర.

(ట) సంతాపమునకు,

గీ. అతనిరాకఁ దలంపక యధికభీతి
పోవుటయు విచ్చపడి ముండపెంకిగు లకటం
మోసపుచ్చెర నన్నని డాసి ఓ..., యలిగి
మతిమంతుమెడ బిగ్గ నులిమి చ...

కేయూర. 3. 74.

(త) సంభావనకు.

కం. నలకూబరుఁడు రంభం గలయుట విని చిన్నఁ
బోవు కలభాషిణిరీ, తుట దిరిగిచూచి దీనిం
గలఁచెర యివ్వార్త తాపకరమై యనుచున్.

కళా. 3. 74.

(ప) వాత్సల్యమునకు.

చం. జననముఁ జెప్పి యేఁ దెలుప సత్యమునమ్ముర
కుంతిభాషణం, బనితనుజత్వజాత కృప నంబుజ
మిత్రుఁడు వల్కె... భార. శాం 1. 58

(గ) సంతోషమునకు.

ఉ. నీ చెలిఁ బాసి పోయి రజనీచర చక్రి భజింప
ముక్తిపొం, దేచెర యేచెలిం దవుల నే నిఁక,
[illegible] ము [illegible] 45.

(జ) కోపమునకు

సీ. ఎవ్వఁడవు రోరి నీవు నా యెదుగఁబాఱు, పంచి
నేఁటితి బాహుదర్పంబు మెఱసి, యెఱుఁగవుర
యోరి నన్ను... వా. 1. 50

మ. ....చారూపముం దాల్చి వం, చన నెవ్వాఁడుర
చేరినాఁ డట దురాశన్ రంభ నంచున్ వెసన్.
శా. 3. 2[illegible]2.

(డ) నిందకు.

క. వంచన రామునేవిఁ గొలిపచ్చిన యట్టులు
గందు రోరి వ, స్త్రుచర
[illegible] 4

(ఢ) ప్రార్థనకు.

ఉ. ఏలరం యీచలం బుడిగి యేలర
మనుచ [illegible].

రంకుఁడు. సం. విణ. (అ ఆ. అ.) 1. దరిద్రుఁడు. దీనుఁడు 2. మందుఁడు, త్వరలేనివాఁడు.

రంకుటి సం. వి. ఇ. స్త్రీ. ఒకానొకవృక్షము (వై. ని).

రంకువు, సం. వి. ఉ. పుం. 1. ఇఱ్ఱి, జింక. (తెల్లనిచెంద్రుకలును మెత్తనితోలునుగల ఇఱ్ఱి) 2 నీవృక్షేరము.

రంగఁడు వి. శ్రీరంగనాథుఁడు (శ. ర.).

రంగజము. సం. వి. అ. న. సిందూరము.

రంగజీవకుఁడు. సం. వి. అ. పుం. 1. నటుఁడు, నాట్యజీవి. 2. రంగులువేయువాఁడు, చిత్రకారుఁడు, శిల్పి.

రంగద. సం. వి. ఆ స్త్రీ. స్ఫటిక (వాచ.)

రంగదము. సం. వి. అ. పుం. 1. వెలిగారము, టంకణము. 2. ఖదిరసారము, కవిరి.

రంగదాయకము. సం. వి. అ. పుం. 1 కంకుష్ఠము. 2. ధాన్యభేదము (వాచ).

రంగపత్త్రి. సం. వి. ఈ. స్త్రీ. నీలివృక్షము, నీలిమందుచెట్టు

రంగపుష్పి. సం. వి. ఈ. స్త్రీ. రంగపత్త్రి.

రంగబీజము, సం. వి అ న, రజతము, వెండి.

రంగభూతి సం వి. ఇ స్త్రీ. ఆశ్వయుజ శుక్ల పూర్ణిమ

రంగభూమి సం. వి, ఇ. స్త్రీ, 1. నాటకరంగస్థలము, నాటకశాల. 2, యుద్ధస్థానము, సాముచేయుబయలు

రంగమల్లి. సం. వి. ఇ స్త్రీ. వీణ. (అ. ని).

రంగమాత. సం వి. ఋ. స్త్రీ 1 లక్క, ఎఱ్ఱరంగు. 2. కుట్టని, తార్పుకత్తె.

రంగము సం. వి అ పుం. 1. రంగు, వన్నె 2. నాటకరంగము, నాటకమాడెడుచోటు 3. స్థలము, ప్రదేశము. 4 దర్పము, గర్వము. 5. యుద్ధరంగము, కయ్యపునేల. 6. నృత్యము 7. (శిక్ష) అచ్చును అనునాసికముగాఁ బలుకుట, 9. ఖదిరసారము. 10. వెలిగారము (వాచ.) పుం. న. 1. తగరము. 2. శ్రీరంగపట్టణము.

రంగము. వి. సోదె (శ. ర.)

రంగ (గా) రి. వి (రంగు + అరి^{3}.) రంగులువేసి జీవించు ఒకానొకజాతి. (శ. ర.)

రంగరించు = రంగలించు.

ఆ. పిడకబూడిదయును జెంపొందుకలబంద
రసము నాముదమును రంగరించి, తలకు నంట
నిలుచుఁ దఱుచైనవెక్కులు, వగకుఁ బొన్న
కాయ వరుసఁ గూర్చి. (చి. శి. చి. ని)

రంగలరు. అ. క్రి. (రంగు + అలరు) శోభిల్లు, ఒప్పు.

వ. హరిద్రాచూర్ణసువర్ణఁబోవర్ణ విశీర్ణాభ్యర్ణవ
యోరుహపరాగరంజితార్ణో నిషిక్తంబులైన

చలువ నిగనిగని జిలుగుపావడలు హేమాంబ
రమ్ముల తెఱఁగున రంగలర...
ఇందు. 3. 58.

రంగలాసిని. సం. వి. ఈ. స్త్రీ నల్లవావిరి, శేఫాలిక.

రంగలించు = రంగరించు స. క్రి (క. రంగళిసు) ద్రవ ద్రవ్యమునందు మఱియొక వస్తువునుజేర్చి వ్రేలితో కలయమెదపు, కలయఁగలుపు.

వ. రంగుమీఱుకూఱరంగరంగత్కుడుంగంబు లంత
రంగంబునకు వేడుక రంగలింప మరాళమంద
యానాధవళవర్ణశరిపూరితంబై
చంద్రి 4 38.

రంగవల్లి సం. వి. ఈ. స్త్రీ ముగ్గు, శ్వేతచూర్ణాదికముతో లతాద్యాకారముగా రచింపబడు చిత్రము.

రంగశాల సం. వి. ఆ. స్త్రీ. నృత్యశాల, నాటకశాల.

రంగాజీవుఁడు. సం. వి అ పుం రంగజీవకుఁడు

రంగాయించు. స. క్రి. (√రంగు.) రంగుచేయు (శ. ర.).

రంగారి. సం. వి. ఇ. పుం. కరవీరము. గన్నేరు (వృ. వి.)

రంగారు. అ. క్రి. (రంగు + ఆరు) 1 ప్రశస్తమైన వన్నెగలుగు.

సీ. రవలపావడదాని రంగారుబంగారు తమ్మెలఁ
గేరుహస్తములదాని దశా. 2.16.

గీ. పొలుచు రంగారు బంగారు పొదల బెడఁగు.
దశా. 1, 203,

వ. రంగారుబంగారుబొమ్మల ప్రతిబింబంబులకు.
ఉ. రా. 1. 188

2. ప్రకాశించు, ఒప్పు.

సీ. బంగారువ్రాఁత చెఱఁగుల రంగారుపట్టు
దుప్పటి కటిఁగట్టువాని. ఘటికా. 2. 178.

సీ. బంగారువలువున రంగారుకటిమీఁదఁ జక్కఁగా
నొక్కహస్తంబు చాచి. కళా. 8 148.

2 విలాసయుక్తమగు.

ద్వి. రంగారఁగా బొంగరాలాడు చపుడు, సంగ
డింద్రడనఁగూడి చరియించుచుండ.
ద్వి. శ. సా. 1. 48 పం.

రంగావతారకుఁడు సం వి. అ. పుం. నటుఁడు, నాటకజీవి.

రంగావతారి సం. వి. న్. పుం రంగావతారకుఁడు.

రంగి సం, విశే. న్. ఈ. న్. రంగిణి. స్త్రీ రూ. 1 రంగువేయువాఁడు 2. అనురాగముగలవాఁడు. 3. నాటకరంగమున నాడువాఁడు.

రంగిణి. సం.వి ఈ.స్త్రీ, 1. శతమూలి, పిల్లిపీఁచర. (వృ వి)

2 కైవర్తిక, తుంగముస్త (వృ. వి.)

రంగిల్లు అ. క్రి (√రంగు) రంజిల్లు, ప్రకాశించు.

సీ క్రొవ్విరిఁ జునప్పు వప్పువాతెఱకాంతి రంగిల్ల
సితరుచుల్ దొంగలింప కు. సం. 5. 520.

రంగు వి. (సం రంగః, క రంగు. హిం. రంగ్)
1. సొంపు

గీ ఒదవెఁ గడు రంగు రక్తియు మదనవీర, కదనజ
యభద్రకాహళీకలకలాను, కరిణచణ కోకిలక
లాపక రవలిత, కాకలికలందును బలాళికలిక
[illegible]. చం. రా. 6. 7.

ఉ. రంగగుసీనిజాకృతితెఱం గెఱుఁగంగ నిజంబు
పల్కుమా, యంగననిన్నుఁ గన్గొనినయంత
ననంగుఁడు సంగడించెడిన్ భాగ 5, 28

శా. ఆయీరమ్ముల్ బొల్పుకొమ్మల బెడంగా పల్ల
వశ్రేణిరం, గాయూకావుల మించు పూఁబఱవు
లాహా యొన్నఁగా శక్యమే. వసు. 1 138.

2 రంజనము, రాణి.

సీ. రంజనమగు రాణ రంగు రక్ష మన
అం. భా. 2. 237.

3. శుక్లాదివర్ణము.

శా... అప్పట్టునన్, బుట్టుంగెంపున నింపుమీఱు
రవిపెంపుం బెంపి దట్టంపు కెం, బట్టుంబుట్ట

మురంగు నింగిరమ కాపాడించు దివ్యప్రభా,
ధట్టం బొక్కటి పుట్టెఁ గట్టెదురం సంధ్యాలక్ష్మి
కిన్ జుట్టమై. వసు 4. 55.

ఉ. విఁగడమైన యొక్కవనవీథిఁ గనుంగొనె నీడ
నున్నపున్, రంగుటరు గుచ్ఛల యరం
గయిపో వెలిదమ్మి బావికిన్, జెంగట నుల్ల
సిల్లు తులసీవనసీమ శుభాంగి నొక్కబా, లం
గురువిందకందళ దళ ప్రతిమాంఘ్రికరోదరా
ధరన్ అము. 5 4.

4. ఒప్పు, శోభ

మ అనుడుం గెంపు మెఱుంగుకన్నుఁ గవచా
యన్ జేవురింపం గనుంగొని యొక్కింతుక
జాలు పయ్యెదచెఱంగున్ రంగుగాఁ జెర్చి కొ,
ప్పును జక్కన్ సవరించి పిప్ర. 2. 83.

కం ఆమెడ యానడ [illegible], యామేలిమెఱుంగు
రంగు లలవియె పొగడన్ శుక. [illegible]. 23.

ఉ. రాజుల రాజ్యలక్ష్మి [illegible] రంగు [illegible]హించిన
య ప్రయోజ[illegible] ప్రకరణ నిట్లు [illegible]యయి.
ఉ రా. [illegible]

6 [illegible]

సీ. ద[illegible]

నీలా. 1 56.

సీ కపవన్నెతలకు బంగరుకో[illegible] [illegible]

[illegible] సవదర[illegible]. దశా 1 [illegible].

సీ. తరుణాంగుళిచ్ఛాయదంతపుసరకట్టు లింగి
లీకపవింత[illegible] గు లీవ. మనుచ. 1. 5

7. విధము, రీతి.

కం సంగీతవిద్య కెలమిన్. సంగడి సాహిత్యవిద్య
పరిగా రెండున్, మంగళవతి కలిగిన యా,
రంగు వచింపంగఁ దరమె లావణ్యనిధీ.
విప్ర. 1. 120.

వ. ఒక్కచోట కొంగరంగుబురంగున మిలమిలం దిరు
గుచు. కువల. 4. 92.

విశే 1 శ్రేష్ఠమైనది.

కం. గంగాసాలగ్రామము, లం గలుగు విశేషతీర్థ
లక్షణములు నా, కుం గఱపి తింక నింకో,
రంగగు వ్రతమెద్ది పలుకు రాజీవాక్షా.
శేష. 3 142.

సీ రంగుబంగరువు మెఱుంగుటంగలు...
సీలా. 1. 27.

రగడ. రంగుగఁ దనర్చు నారంగములు సంగములఁ,
బింగళతఁ జెందె మదభృంగముల యంగములు.
రాఘవ. 2 6.

2. ఇంపైనది, మనోహరమైనది.

వ. .. రంగగుత్తు లెసంగ నభినయించుచు ...
ఉ రా. 5 248.

3. రంగుకలది.

కం. వంగము పదింటి కొక్కటి, యంగజహరు
వీర్యమిచ్చి హరితాళము న, ట్లుం గలయఁజేసి
నూరిన, రంగయి భస్మంబు రోగరాజి వణం
చున్. (చి. క. చి. ని)

జ రంగగి, రంగలగ. రంగాయించు, రంగారు,
రంగీలు. రంగుపాణి.

రంగుపాణి. విశే. (√రంగు) ఎఱుపురంగువేసినది.
(శ రు) ఎ. రంగుపని (చి. ని).

రంగేశుఁడు. సం. వి అ పుం శ్రీరంగనాయ
కుఁడు.

వ. శ్రీరంగంబునకు రంగేశు సేవింపఁ దోడుకొని
పోయి.. అము. 6 60.

రంగేష్టాలుకము. సం. వి. అ. న. స్వస్తికము
(వృ. వి.) (త్రి. ని.)

రంగోపజీవి. సం వి న్. పుం. రంగజీవుఁడు.

రంఘస్సు. సం. వి. స్. స్త్రీ. వేగము. ఐది.
రంహస్సు, త్వర.

రంచె వి. ఏనుఁగుమీఁది అంబారి.

వ. ...రంచెలు డించి కదళికాకు థకంరరజ్ఞుఘంటిక
ప్రచ్ఛిత్తోత్రాంకుశహస్తులై సాహిణంబులకుఁ
దెచ్చి గంధసింధురంబుల నాలానంబుల బంధించు

మాపుతుల యుత రేత రాలాపంబులు.
వరాహ. 4. 120.

రంజేకము. వి. తుపాకి చెవిని కాల్చుటకు పెట్టెడు మందు.

వ. ...సివంగులు చుట్టుకొనుహరువున సరవత్తుల
వేగమున రంజకంబు వినుసున సురటి విప్పినట్లు.
ప్రబంధ. 788.

సీ. బాదరునాఁగను బరఁగుఁ దుపాకిలోపలను జావకి
త్రాఁడు నిలుపుతావు, చుఱుకైనమందు పేర్ప
రఁగు రంజక మన. అం. భా. 2. 212

రంజకము. సం విణ అ ఆ అ

1. రంగువేయునది. 2. కామము నుబెంచునది, కామోద్రేకము గలిగించునది. 3 సంతోషపఱుచునది, ఆనందింపఁజేయునది.

వి. అ. న. 1. హింగులము, ఇంగిలీకము. 2. ఒక ఓషధి, కాంపిల్లము, రోచని (వృ. వి.). 3. ఏరండము, ఆముదపుచెట్టు (రం. ని.).

రంజకుఁడు. సం. వి. అ. పుం. 2, రంగులు వేయువాఁడు, చిత్రకారుఁడు,

రంజణ.=రంజణి వి. గాదెవంటి కాఁగు. (శ. ర.)

రంజణి=రంజణ.

గీ. గాదెపోలికనుండెడి కాఁగుపేరు, రంజణి
యనంగ వెలయు అం. భా. 3. 35.

రంజన. సం. వి. ఆ. స్త్రీ. రంజనము (కే. ని).

రంజనము. సం. విణ. (అ. ఆ అ.) 1. రంగు వేయునది. 2 ఆనందపఱుచునది, సంతోషపెట్టునది. 3. కామాది వికారము నుద్రేకింపఁజేయునది.

వి అ. న. 1 రంగువేయుట. 2 రంగు, చాయ. 3. సంతోషము, ఉల్లాసము. 4. ఆనందపఱుచుట, ఆనందము గలిగించుట. 5, రక్తచందనము, ఎఱ్ఱచందనము. 6. ముంజగడ్డి, తృణవిశేషము. 7. హింగులము, ఇంగిలీకము. 8. కట్ఫలము, శేకు, (వృ వి).

రంజని. సం వి. ఈ. స్త్రీ. 1. నీలివృక్షము నీలిమందుచెట్టు. 2. పసుపు. 3. మంజిష్ఠ, మంజిటి 4 గుండారోచనిక, కంపిల్లము (వృ. వి.) 5. మణిశిల, మనశ్శిల (కే. ని.).

రంజసానువు. సం. వి. ఉ. పుం. 1. మేఘము 2. ధర్మము (కే. ని.).

రంజితము సం. విణ (అ. ఆ అ) 1. రంగు వేయఁబడినది, వర్ణము వేయఁబడినది. 2. సంతోషపఱుపఁబడినది, ఉల్లాసపఱుపఁబడినది

రంజిల్లు అ. క్రి. ఎఱ్ఱనగు.

మ. వలిఁ గేల్ దమ్ములచాయఁ గెంపులబలెన్
రంజిల్లు నముత్తియంబులు రాపాడుచు
దోయిలింపుచును మోమ్ముం జందుటన్ నవ్వు
వెన్నెల అల్లల్లన సోఁకగాను మిగుల
న్నిక్కంగ నొక్కుమ్మడిన్, దలఁబ్రాలొవ్వె
నెలంత రాచనెలకున్ దార్కొన్న కోర్కెన్
దగన్. యయా. 4. 111.

రంజిల్లు. (లు) సం. అ. క్రి. 1 అనురాగము పొందు (శ. ర.).

2 ఒప్పు, ప్రకాశించు

చం. సలలితచర్చ భర్తృపదసారసభక్తిజితాగ్ర్య
యార్య రంజిలు నల సీనయార్యసతి సీతమశీత
మయూఖకీర్తియై. శశాం పీఠి. 1. 63.

సీ. మెఱుఁగించు కమ్మలు దొడయవం చటుడించి
మణుల రంజిల్లు కమ్మలు ధరించి
హంస. 1. 217.

వ ... వ్యాప్తియకంపమ్మున రంజిల్లు ననుందామ
రాగరసమకరందమ్మున మనుచ 2. 87.

3 సంతోషించు.

ఉ. ముచ్చటలుం బ్రసంగములు మున్నటి రాజుల
చర్యలుం గథల్, చెప్పం సానతి మ్మనినఁ
జిత్తము రంజిల నాతఁడత్తటిన్.
హంస. 1. 11. హంస 1. 51.

రండ. సం. వి. ఆ. స్త్రీ. 1. నింద్యయగు స్త్రీ, దుర్మార్గురాలు

సీ. ఏజంత భోధి చెనే నిన్ను నోతల్లి కాన పాషం
డసంగతుల మెలఁగ, ఏరండ భ్రమయించెనే
నినుఁ దల్లిధర్మంబు మోక్షం బబద్ధంబు లనుచు.
ప్రబోధ 3. 5.

2 విధవ, భర్తృహీన

శ్లో॥ రండా పీనపయోధరా ... ... నోగాఢ
మాలింగితాః. సం. ప్రబోధ 5. 18.

3. మూషకపర్ణి, ఎలుకచెవిచెట్టు

రండకము. సం. వి. అ. పుం. గొడుచెట్టు, కాపులేనిచెట్టు, న. స్నేహబంధ ధర్మశూన్యమగు అంతఃకరణము

రండుఁడు సం. విశే. (అ. ఆ. అ.) వికలాంగుడైన వాఁడు, అంగచ్ఛేదముచేయఁబడినవాఁడు. 2 ధూర్తుఁడు, మోసగాఁడు

రంత సం. విశే. (అ. ఆ. అ.) రమించువాఁడు, క్రీడించువాఁడు

రంతిదేవము సం. వి. అ. పుం. శునకము, కుక్క

రంతిదేవుఁడు సం. వి. పుం. 1. భరతునితర్వాత నాల్గవ పురుషుఁడగు చంద్రవంశపురాజు. 2. విష్ణువు

రంతు = ఉ.తు. వి. (సం. రంతిః) 1 క్రీడ. ఆట.

మత్తకోకిల. రంతుసేయుచు వాతధూతకరాళ
భంగురభంగదుర్దాంతసంతతసాగరోదక తల్ప
మొంద వసించు బ్రహ్మ తివానిని బొడ్డుఁదమ్మిని
నాఁచి కాచిన నేర్పరిన్ భాగ. 6. 328.

ఉ. అప్పుడు బారసాఁచి తనయర్మిలివిందులు
వెళ్ళిరంచు నవ్వొప్పఁగఁ జీరుతల్లి దెస కొత్తిలి
కృష్ణుఁడు రంతుసేయుచు, న్నెప్పటి వచ్చి
చనుడుచును. భాగ. 10. పూ. 302

2. రతి, కామకేళి

గీ. బాహుబవవీథి శీతాంశుధరువిరతు, శౌరి
గోపాలకామినీ చౌర్యకేళి, కామరసభావ
ములు మించి కానఁబడఁగ, దీర్చి యిడుపుల
యందుఁ జిత్రించినారు. నైష. 7. 151

3. ఒప్పిదము.

సీ. చూపుచున్నది తోగిణీపంతురంతుగా రంభ
నాట్యగృహాంతరంబునందు. కవిదా. 3. 88.

4 కలకలము, అలబలము, శబ్దము, సద్దు,

ఆ. ... పురములోన ఘనముగా రంతయ్యె, నాతి
కులము దివియ లందుకొనుచు, గల్ల బుట్టె
ననుచు నెల్లదిక్కులఁజాడ, లరయఁజొచ్చి రతి
విహస్తులగచు ద్వా. 10. 125.

కం. .. రంతుసేయని విద్వద్వ్రాతంబుఁ జూచి
లాఁతుల, మాతరవాయుడుగ మాటలాడుం
డనుచున్ ఆము. 5. 4.

5. మనవి, విన్నపము

ఉ. అంతటఁ బ్రొద్దుగ్రుంకుటయు నాశశకంబు
గజేంద్ర రోహిణీ, కాంతునిఁగొల్వుచూచు
టకుఁగాఁ దోడితెచ్చితిఁ జూడుమంచు నిశ్చిం
తతఁ జేరి దంతికి శశిప్రతిబింబముఁ జూప
మ్రొక్కుచో రంతులు చిత్తగింపు మపరాధము
సైపు మటంచు వేఁడుచున్.
నా. ప.చ. 3. 112.

6 సింహనాదము, పెద్దమ్రోఁత. (ఆంజనేయ
స్వామి.)

సీ. రంతుచూపినపట్ల వంతుమోపినయట్ల గుహాలు
ప్రతిధ్వనుల్ గ్రుమ్మరింప. రామా. 6. 88

సీ. రట్టు రట్టడి రవ్వ రద్ది రద్దుప్పత రంతుగోహరు
గోరపన వెలయు, వాఘోషణసమాఖ్య.
ఆం. భా. 1. 115.

7. కలహము, వాక్కలహము, రచ్చ.

శా. ...తీ, పార న్నేఁ జననీమియు నగ్రగిడి నీ వా
రామియుం దెల్ల మే, లా రంతుల్ వలు పల్కు
లంత్యకుల యేలా చింత లేలా వగల్.
ఆము. 6. 41.

8. మిడిసిపాటు:

మానినీవృత్తము. అంతమదింపకువే యని పల్కిన వంత మదింపకువేయనుచున్, గంతు లడంచెద లెమ్మని పల్కిన గంతు లడంచెద లెమ్మనుచున్, రంతుల నేమి ఫలంబని పల్కిన రంతుల నేమి ఫలం బనుచున్. కళా. 3. 185.

బ. రంతుఁగత్తె, రంతుకాఁడు.

రంతుకత్తె. విశే. (రంతు+కత్తె) క్రీడాపరురాలు.

సీ. బవనీల జవనికపాటల నిల్లాంద్రరమణఁ ద్రుళ్లాడించు రంతుకత్తె: క్రీడా. 128.

రంతుకాఁడు. విశే. (రంతు+కాఁడు) క్రీడాపరుఁడు.

వ. అతండు నిర్జితుం డగుట మనకుఁ గీర్తికరంబనిన యారంతుకాండ్ర కలుపులు విని రుక్మి వారుమం దానును. హరి. ఉ. 3. 228.

(ఇట ద్యూతక్రీడాపరాయణు లని భావము)

రంతువు. సం. వి. ఉ. పుం. 1. మార్గము, దారి 2. నది, ఏఱు:

రంధనము. సం. వి. అ. న. 1. పాకము, వంట వండుట.

రంధి. వి. ఏకచిత్తత, తత్పరత. (ఇది జబుఖివంటిది)

గీ. పసిఁడియందెలు గల్లనఁ జాఱిపాఱి, మెచ్చు వద్దేవి పని సేయకొచ్చె నవక, ఘుటిక ద్రిమింగిన సిద్ధునియటుల నుండు, నినజపరిపంథి యతనిక దేటి రంధి. పాండ్వ. 2. 158.

రంధితము సం. విశే. అ. ఆ. అ. 1. పాకము చేయఁబడినది, వండఁబడినది.

రంధ్ర. కంటము. సం. వి. అ. పుం. బర్బురవిశేషము, జలబర్బురము (వృ. వి.) (వాచ.)

రంధ్రబభ్రువు. సం. వి. ఉ. పుం. ఉందురము, ఎలుక.

రంధ్రము సం. వి. అ. న. 1. బెజ్జము, కన్నము, ద్వారము. 2. నిద్ర, దూఱు, 3. తప్పు, అపరాధము. 4. (జ్యోతి) తొమ్మిదని సంఖ్యకు సంకేతపదము.

రంధ్రవంశము. సం. వి. అ. పుం. కీచకము బొంగు వెదురు (వృ. వి.).

రంధ్రాగతము. సం. వి. అ. న. గుఱ్ఱములగళరోగభేదము, గుఱ్ఱముల కంఠరోగము (అ. ని.).

రంధ్రాన్వేషి. సం. విశే. (న్ జీ. న్.) రంధ్రములు వెదకువాఁడు, లోపములు కనిపట్టువాఁడు.

రంధ్రుఁడు సం. వి. అ. పుం. సాంకరజాతివాఁడు (కే. ని.)

రంపు వి. రాయిడి, ఒరపిడి

చం. రతిపతి యంపఱంపముల రంపునఁ గంపము నొంది నేను మున్, రతికయి వచ్చి మచ్చిక లొనర్చిన జెచ్చెరనొందనేరకే, ఋతుదివసంబు దప్పెఁ గడకేఁగు మటంటివి. అహల్యా 2. 75.

సీ. ..రాయిడి రారాపు రంపనంగ, నను మర్దనం బొప్పు ఆం. భా. 2. 233

రంపె (పియ) వి. 1. మాదిగవాఁడు తోలుకోసెడి సాధనవిశేషము (శ. ర.) 2. తాటాకులు మల్లగించికోసెడు సాధనవిశేషము (ర. [illegible])

రఁపె (పియ) వి. దారుణకృత్యము (చూ. రంపెలాఁడి) బ. రంపెలగొట్టు, రంపెలాఁడి

రంపెలగొట్టు విశే. (రంపెలు² + గొట్టు²) దారుణకృత్యములు గలవాఁడు. దారుణకృత్యములుగలది.

ఉ. ...... విరాళిగాఁ డయ్యె రంపెలగొట్టుగాక బలురాయిడి క్షత్రియగాక యెప్పుడున్. సోపహాసయుంతలేని యొక జూదరిక్షత్రియగాక యొంతయున్, ధనాభి. 2. 60

రంపెలాఁడి విశే. (రంపలు² + ఆఁడి) దారుణకృత్యములు గలది. ఆఁడుది)

సీ. దిం[illegible]వైపుమెలాసి చీ[illegible]ప్పనఁ గటీముఖఁ గ్రైసేయ దా[illegible] పెలాఁడి. వేం. పంచ 3. 182.

(శ. ర. పాఠము పుణ్యాఁడి ముద్రిత పా)

రంభారూళ్లు. వి. బ. ఇక్కట్టులు.

ద్వి మమ్మునిందాఁకరంభారూళ్లు సేసి, లెమ్మన్న
లేవక [illegible] నాకింక, నతనితోడిద లోకమని
కూడు[illegible], మతిఁదలంపక నేలమై శయనించు
ద్వి. పరమ 4. 311. (చి ని. పా. రంభా రాముళ్లు వా)

రంభ సం. వి ఆ స్త్రీ 1. కదళీవృక్షము అరటి చెట్టు. 2. గౌరి. 3 ఇంద్రుని సభలో మిగుల సౌందర్యవతియని ప్రసిద్ధికెక్కినదియు, నలకూబరుని భార్యయు నగు నప్సరస్త్రీ. 4 లంజె, వేశ్య 5. ధ్వని, పలుసుయార్పు 6 ఆవులయఱపు 7. ఒకజాతి బియ్యము. 8 ఉత్తరదిక్కు. (వాచ) 9. మోత్రాడు. (శే ని)

రంభచెక్కిళ్లు. మి. వి బ ఒకవిధమైన ధాన్యవిశేషము.

వ. పసపుముద్దలు మంచివరిగలు రంభచెక్కిళ్లు చిలుకముక్కులు. ప్రబంధ 112.

రంభము. సం వి అ. పుం. 1. ధ్వని, ఉసుఁయార్పు మొదలైనవి. 2 దండము, కఱ్ఱ 3 వెదురు. 4. దుమ్ము

రంభాతృతీయ. సం. వి ఆ. స్త్రీ. మార్గశీర్షశుక్లతృతీయ, ఆనాఁడుచేయు వ్రతము.

రంహస్సు. సం వి స్ న. 1. వడి వేగము

రకము. వి (హిం. రకం) 1 సౌందర్యము.

చం [illegible] చెక్కులారుచు [illegible] ముక్కునఁ
బ [illegible], ఫలయుగరంబు సొక్కనొకజాల
శుకంబు [illegible] బుఁజూచినా, ఒళిమి నవ్వుచున్
విరులబంతి నెంటుకదాని సేసె.
[illegible]. శకుం. 2 33.

సీ. ఉపధానంతకరస్థితోత్తమాంగోత్తుంగముకుట
రత్నప్రభల్ రకముఁ జూపె. ఘటికా. 1. 81.

మ. .... చైత్రుఁ డొంపుదు [illegible] మోగుణో
వ్నతు [illegible] దోఁచెం బిగుళ్లు [illegible] రకం
బయ్యెడు బ్రొవ్విరుల్ విరులపిట్లన్ ప్రవాలు
శృంగంబులున్,
చం రా. 6. 4., శుక. 2. 241.

2 శ్రేష్ఠత.

వ...వావిలి యిందుగు మొదలగు తరుల ఏటలు
పొదల రొదలఁ బొదలు రకముగల మేకము
లడరు జాడ లరసి తత్తదుచితస్థలంబులఁ దెర
వెత్తించి వలలు హత్తించి.
ఇందు 2 60.

3. విధము

సీ. అచటికోటలు పేటలు నలరుఁదోఁటలు, అచటి
చిన్నెలు వన్నెలు వనుఁగుఁ గన్నె. అచటి
శుకములు పికములు నళుల రకము, లేమనఁగ
వచ్చు నగవచు, నెంతు మనిన [illegible] 40

4 రంగు, రంజనము.

వ. [illegible] రంజన మగు రాణ [illegible] గు [illegible] మన..
[illegible] భా. 2 [illegible]6.

విశే. సుందరము.

చం. [illegible]లువలసేలు చూపులు [illegible] మా చెలి
మోముముంగలన్, నిలుపఁగలేక వెల్లనయి
ఇందు. [illegible]4.

మ. .. త్రివేణిగళిన్, రకమౌ నాకధునిం గనుం
గొని... దశా. 4. 18.

కం. మకరములను లోఁజెట్టుక, రకముగవరశాల్మ
లను ధరం బడవైచెన్, [illegible]కింఫిక అని
యొంతయు, ప్రకటించెం గాహళులు [illegible] పంక్తుల
దిశలన్. బిల్హ. 2. 116.

సా. రవణము చొక్కము రకము చౌకాటము.

క చొక్కటించిన వెలయు మంజులసమాఖ్య
అం. భా. 3. 14.

2. శ్రేష్ఠము.

సీ. నవనకోరములు నయనముల్ కోకములు
దంతములు రకము పురివేణి ప్రబంధ. [illegible]7.

సీ. రకపుదంతపుహజారంబునకును బచ్చతోరణం
బులు అసద్దుత్తుౘ నిప. ఉ హారిశ్చ. 1 [illegible].

రక్కసి వి (సం. రక్షస్) 1. రాక్షసుఁడు, రాక్షసి.

సీ పసిదిండి మెకపురక్కసితోలు మొలఁజుట్టి.
నీలా. 1. 13

కం. రక్కసి మగువలయాలువు, మొక్కపరచె దీప.
పారి. 1 50.

ద్వి. పలుగాకిగాక యీపాప మెందైనఁ, గల
దమ్మ యెంత రక్కసి యనువారు.
ద్వి శ. పా. 3 186. పం.

2. నైరృతుఁడు.

గీ. ... పాలసు,తిండి రక్కసి రాతిరిదిరుగుమేటి.
యనఁగ నైరృతి దగు. ఆం. భా. 1. 50

జ. రక్కసిగొంగ, రక్కసిదాయ, రక్కసితేఁడు
రక్కసులగొంగ

రక్కసిగొంగ. వి (రక్కసి+గొంగ) దైత్యారి
విష్ణువు

ఉ. రక్కసి గొంగ పైఁ గడుఁ దిరంబుగ నిల్పిన
డెంద మింకఁ దా,ఁడక్కరినొక్కనింగవయుట
న్నెఱిఁగోరునె. నీలా. 2 115.

రక్కసిదాయ. వి. (రక్కసి + దాయ) దైత్యారి,
విష్ణువు

రగడ. రామ తెలసె నీ రక్కసిదాయకు, నీమ్మృష
అన్నియు నిజ మని దాయకు. చమ. 1.1[illegible]4

రక్కసియ(సె). వి. (సం. రక్షః) రక్కసి.

సీ. కదలక పెన్నిధి గాచు దయ్యంబులు రచ్చ
రావుల బొమ్మరక్కసియలు.
కవిక. 4. 110.

(ముద్రి. పా రక్కసిలు అని రక్కసీఁడు అని
గ్రహించిన శ. ర. పా.)

గీ ఒల్లఁ బొమ్మన్నఁబోదె తా మల్లసముల, నేఁప
పది రక్కసియ యాట యెగ్గె...
అము. 5. 51.

రక్కసితేఁడు వి (రక్కసి + తేఁడు) రాక్షస
రాజు.

కం. విను మో దేవ రావణుఁ, డను రక్కసి
తేఁడు చెనఁటియై నీ పాలతిం, గొనిపోవఁ
వానిం బై, కొని యని యొవతింప నిట్టి
గొడనలు సెందెన్. అచ్చరా. అర. 111.

రక్కసుఁడు. వి (సం. రాక్షసః) 1. రాక్షసుఁడు.

ఉ. ఉక్కటి యిట్లు మధ్యము మహోగ్రశరం
బులుదాఁక నోర్వ కా, రక్కసులెల్ల నాహవ
పరాఙ్ముఖులైన... భాగ అర. 4 12.

ఉ. ... పె, వ్వాలుగవై మహా[illegible]వం దొలుఁ
బల్కుల దొంగ రక్కసున్, ఒ[illegible]వంక వాఁడి
గజ్ఞ వచ్చి వెస న్నిగమాలిఁ దమ్మిపూ, చూలి
కిఁ దెచ్చి యీవె త్రిదశుల్ గొనియాడ
మురాసురాంతకా. పారి. 3 28.

గీ. ... రక్కసుతో దైన్యవిరహితముగ, ధర్మ
మెఱిఁగించు సూక్తి నాతండు వలికె.
అము 6. 27.

ఉ. కావున ముచ్చురక్కసుని గ్రక్కున నొక్కట
నుక్కడంచి... దశా. 1. 276.

2. నైరృతుఁడు.

మ. [illegible] గ్గజము డు రక్కసుఁడు నీరై[illegible]
తాల్పు రాగాడ్పు,జక్కుల ఱేండ్లున్నీసదారి
తాలుపును బల్కు బోటిగేస్తుండుఁ బు,ల్గు
రాడాల్ దొరయు నొమ్మిద ల్గలుగ వేల్ప ల్గొల్వ
న వ్వెండిగు,బ్బలిపైనుండి జగంబు లేలు బలు
వేల్పా గట్టువిల్దాలుపా. నీలా 2 118.

రక్కసులగొంగ వి. (రక్కసులు + గొంగ).
రక్కసిగొంగ (శ. ర.).

***రక్కాముకోళ్లు** వి. అరణ్య జంతువిశేషము.

గీ. అమరికలఁ గల్గి సంకటి తమిఁదరొట్టె, వేఁట
పొట్టెవ మినుపపిండ మెఱిక, లొడికముగ
బొక్క దగదిరఁ బడినకోళ్ళఁ, గఱచి కాటుల
గెల్పు రక్కముకోళ్లు. [illegible] ధ. 132.

రక్కెస. వి. (సం. రాక్షసః) 1. రక్కసి.

కం. రక్కెసకుఁ దాను పెక్కుడు, రక్కెసరాయ
కృష్ణుఁ డిట్లు క్రౌర్యావేశ, బక్కణముగఁ

ప్రచరింపఁగ, న క్కుటిలాసురియుఁ గెడసె హాయనుచు భువిన్. హరి. పూ. 5 151.

కం. ఏతెంచు పాండుపుత్రుని, కేతమునముండి పోరి కిన్ వ[illegible]ము న, వ్యాతూలసుతుని గని సం, జాతస్మరణముల రెక్కొనసలు తమలోనన్. జై. భా. 5 187

2. గయ్యాళి, ధూర్తస్త్రీ.

సీ. యువతినేసిన యపూర్వోపచారమునకు వెస మిన్నుముట్టియహమ్మనలిసెట్టి, యిచ్చ వచ్చెరు వంది ముచ్చటైనను మొగం బీసి రెక్కస దను దాన వచ్చి, నను నిట్లు కౌఁగిలించినది నేఁడిం దుకుఁ గారణం బేమేనిఁ గలుగవలయు. వేం. పంచ. 2. 302.

3. వృక్షవిశేషము. (శ. ర.)

విశే. 1. అయుక్తము.

ఉ. రెక్కొనమాట లాడెదరు రాజును దమ్ములు వానిలోన నీ, వొక్కటియైనఁ గాదనక యూకొను చుండుట యంతకంటె మేలు.. భార. ఉద్యో. [illegible]

కం. ఆలంబులోన రెక్కొన, మేలంబులుగలవె... ఉ. హరి. 6. 54. రాజ. చ. 2. 48.

2. దుస్సహము.

ఉ. నెట్టన యిట్టియల్క మదినిల్పితి రెక్కొన తాల్మిఁ జిచ్చొఁడిం. గట్టినయట్లు పెద్దయును గాలము దీనికి హాలుచున్నఁడుం, బుట్టదు దుష్టనిగ్రహము పూని యుగంబులుగాచువట్టి తోఁ[illegible]వు నీవుఁ దేజమునఁ బొల్చిన భర్తలుఁ గల్గ వచ్చునా. భా. ఉద్యో. 3. 118.

రక్కొను. రెక్కొను. అ. క్రి. 1. కలుగు, జనించు.

సీ. కపురంపుఁబలుకులు గలగల రాలుట క్రొత్త చిట్టములు రెక్కొనుట నెఱప. కకు. 7. 63.

సీ. మును పుష్యరాగంపు మొనల రెక్కొనిమించు వైడూర్యశాఖల పచ్చరాద, డమ్ములు... ప్రబంధ. 208. 2. వర్ధిల్లు.

కం. అని యెంచి యుంచువిలువి, రుని యలుగుల గుంపు తుది చుఱుక్కున నాఁటన్, జనియించిన తమకము ర, క్కొని ముంచినఁగఱఁగి తెప్పి కోల్ ధృతిమించన్. కువల 3. 34

3. సిద్ధించు, నెఱవేఱు.

ఉ. ... కోరికల్, రక్కొనఁజేయు శ్రీ వరద రాజులఁ గొల్వఁగఁ జేరి చేరువన్. ఘటికా. 2. 222

4. తేఱుకొను, తెప్పిఱిలు.

ఉ. చక్కెరవిల్తురాజు నగచాపునితో నెదిరించి వచ్చినాఁ, డెక్కడనుంటి వీవు మఱువెక్కడ నుండెను మందమారుతం, బెక్కడ నుండె సిగ్గుపడరే మిపుడాతఁ డదృష్టరేఖచే, రెక్కొని క్రమ్మఱం బ్రతికిరాఁగ నజీర్ణలయిచారుగా శశీ. విజ. వి. 3 54

రెక్కొల్పు

రక్కొల్పు. (లుపు). స. క్రి. (√. రెక్కొను) రెక్కొనఁజేయు.

మ. రజనీకాంత వియత్తలంబు చవుటన్ రెక్కొల్పు దీప్రాసిత, ధ్వజకాదంబము మచు పేర రవబర్వన్. చంద్రా. 5 60.

రక్త నం. వి. అ. స్త్రీ. 1. లక్క, 2. గుంజలత, గురివెందతీగ, 3. మంజిష్ఠ, మంజిటి (వ్య. వి.) 4. అగ్నిజిహ్వలలో నొకటి.

రక్తకంఠము. నం. విశే. (అ. ఈ. అ.) ఇంపైన కంఠముగలది., శ్రావ్యమైన కంఠముగలది.

వి. అ. పుం. పికము, కోకిల. (విల్యమ్సు).

రక్తకంఠి. నం. విశే. (స్. ఈ. స్.) రక్తకంఠము.

రక్తకందము. నం. వి. అ. పుం. 1. ప్రవాళము, పగడము. 2. రక్తాలువు, ఎఱ్ఱదుంప, తియ్యదుంప. 3. రక్తపలాండువు, ఒకజాతినీరుల్లి.

రక్తకందలము. నం. వి. అ. పుం. ప్రవాళము. పగడము.

రక్తకంబళము. సం. వి. అ. న. చెంగలువ.

రక్తకమలము నం. వి. అ. న. ఎఱ్ఱతామర, చెంగలువ.

రక్తకము. నం. విణ. (అ. ఆ. అ.) 1 అనురాగము గలది, మోహించినది, వలచినది. 2. సంతోషకరము, ఉల్లాసపఱుచునది.

వి. అ. పుం. 1. ఎఱ్ఱబట్ట. 2. అమ్లానవృక్షము, పెద్దగోరంట (వృ. వి.) 3. బంధూకము, మంకెన (వృ. వి.).

న. 1. నెత్తురు. 2. ఎఱ్ఱబట్ట, తోపుచీర

రక్తకరవీరము. నం. వి. అ. పుం. ఎఱ్ఱ గన్నేరు (వృ.వి.).

రక్తకాంచనము. నం. వి. అ. పుం. కోవిదారము (వృ. వి.)

రక్తకాండ. నం. వి. ఆ. స్త్రీ. రక్తపునర్నవ. ఎఱ్ఱ గలిజేరు (వృ. వి.

రక్తకుండలము నం. వి. అ. న. కోకనదము, చెంగలువ (వై. ని.)

రక్తకుఁడు. నం. వి. అ. పుం. 1 కాముకుడు, క్రీడాసక్తుఁడగు మనుష్యుఁడు

రక్తకుసుమము నం. వి. అ. పుం. పారిభద్రకము (వృ. వి.).

రక్తకేసరము నం. వి. అ. పుం. ప్రవాళ వృక్షము, పగడపుఁజెట్టు. 2. నమేసవృక్షము, పున్నాగము (వృ. వి.), 3. పారిభద్రము (వృ. వి.).

రక్తకైరవము నం. వి. అ. న. చెంగలువ పువ్వు

రక్తకోకనదము నం. వి. అ. పుం. చెంగలువ పువ్వు.

రక్తగంధకము. నం. వి. అ. న. గోపరసము, పరిమళముగల యొక యెఱ్ఱనిబంక

రక్తగ్రహుఁడు. నం. వి. అ. పుం. రాక్షసుఁడు. (వై. ని.).

రక్తఘ్నము నం. వి. అ. పుం. రోహితక వృక్షము, ములుమోదుఁగుచెట్టు

రక్తఘ్ని నం. వి. ఈ. స్త్రీ. దూర్వాతృణము.

రక్తచందనము నం. వి. అ. న. 1. ఎఱ్ఱచందనము

రక్తచిత్రకము. నం. వి. అ. పుం. 1. ఎఱ్ఱ చిత్రమూలము (వృ. వి.) 2. ఈ. వ, పసపుం (వాచ.)

రక్తచూర్ణము నం. వి. అ. న. సిందూరము.

రక్తచ్ఛర్ది. నం. వి. ఇ. స్త్రీ. రక్తము (నెత్తురు) క్రక్కుట, రక్తవమనము.

రక్తజిహ్వము. నం. వి. అ. పుం. సింహము.

రక్తఝింటి నం. వి. ఈ. స్త్రీ. ఎఱ్ఱగోరంట.

రక్తతుండకము. నం. వి. అ. పుం. భూనాగము, వానపాము.

రక్తతుండము. నం. వి. అ. పుం. చిలుక, రామచిలుక, భూనాగము, వానపాము (రా. ని.).

రక్తతృణ. నం. వి. ఆ. స్త్రీ. ఒకానొకతృణము, గోమూత్రిక (రా. ని.)

రక్తతేజస్సు నం. వి. స్. న. మాంసము (ప[illegible]ము)

రక్తదంతి నం. వి. ఈ. స్త్రీ. దుర్గాదేవి

రక్తదంతిక నం. వి. ఆ. స్త్రీ. దుర్గాదేవి.

రక్తదల. నం. వి. ఆ. స్త్రీ. నలి, గువ్వబుత్తి. (వృ. వి.)

రక్తదృశము. నం. వి. అ. పుం. పా[illegible]ము, [illegible]క్రాక్షము. ఇట్లే రక్తదృష్టి.

రక్తధాతువు నం. వి. ఉ. పుం. 1. గైరికము (ఎఱ్ఱనిధాతువు, ఎఱ్ఱమన్ను) [illegible] తామ్రము, రాగి. 3. రుధిరము నెత్తురు.

రక్తనాలము. నం. వి. అ. పుం. జీవశాకము (వృ. వి.) (రా. ని.).

రక్తనాసికము నం. వి. అ. పుం. [illegible]ము. గ్రుడ్డిగూబ (ప[illegible]).

రక్తప నం. వి. ఆ. స్త్రీ. 1 జలగ, రక్తము త్రాగునది. 2. డాకిని, రాక్షసి.

రక్తపక్షము సం. వి. అ. పుం. గరుడపక్షి, గరుత్మంతము (విల్యమ్సు).

రక్తపత్రిక సం. వి. ఆ. స్త్రీ. 1 నాకులి (వృ.వి.) 2. రక్తపునర్నవ (వృ. వి.).

రక్తపము సం. వి. అ. పుం. పిశాచము, దయ్యము.

రక్తపల్లవము సం. వి. అ. పుం. అశోకవృక్షము.

రక్తపాకి సం. వి. ఈ. స్త్రీ. బృహతి, వాకుడు (వృ. వి.)

రక్తపాణిపము సం. వి. అ. న. ఉత్పలము, కలువ (వై. ని.).

రక్తపాత సం. వి. ఆ. స్త్రీ. 1 జలగ (అ. ని.).

రక్తపాతము సం. వి. అ. పుం. రక్తస్రావము, ప్రాణహాని.

రక్తపాదము సం. వి. అ. పుం. ఎఱ్ఱని పాదములుగలపక్షి, చిలుక.

రక్తపాది. సం. వి. ఈ. స్త్రీ. 1. లజ్జాలువు ముడుగుదామర (వృ. వి.). 2. హంసపది (వృ. వి.) (వాచ.)

రక్తపాయి సం. వి. న్. పుం. మత్కుణము, నల్లి (విల్యమ్సు)

రక్తపాయిని సం. వి. ఈ. స్త్రీ. జలగ.

రక్తపారదము సం. వి. అ. పుం. న. ఇంగిలీకము.

రక్తపిండము సం. వి. అ. న. 1. ఎఱ్ఱనిమొటిమ ఎఱ్ఱగ చర్మముపై బయలుదేఱెడికాయ. 2. ముక్కునుండియు నోటనుండియు నాకస్మికముగా రక్తము కాఱుట (విల్యమ్సు). 3. పుం. ఓఢ్రపుష్పము, దాసనము (వృ. వి.) (త్రి. ని.).

రక్తపిత్తము. సం. వి. అ. న. రోగభేదము. పిత్తమున బయలుదేఱిన రక్తము క్రమము తప్పిపోవుట (రక్తస్రావమగుట).

రక్తపుచ్ఛిక సం. వి. ఆ. స్త్రీ. నలికండ్లపాము.

రక్తపుష్పము సం. వి. అ. పుం. ఎఱ్ఱని పువ్వులుగలచెట్టు, కరవీరము, రోహితకము, దాడిమము, బంధూకము, పున్నాగము మొ.

రక్తపుష్పి సం. వి. ఆ. స్త్రీ. 1. పాటలివృక్షము. 2 జపాలత. 3 ఆవర్తకీలత 4 నాగదమనీలత. 5 కరుణీవృక్షము 6. ఉష్ట్రికాండీలత. 7. బ్రాహ్మణి, ఒకానొకకీటము (వాచ) (కే.ని.).

రక్తపుష్పిక సం. వి. ఆ. స్త్రీ. 1. లజ్జాలువు. ముడుగుదామర (వృ. వి.) 2. రక్తపునర్నవ (వృ. వి.) 3. భూమిపాటలము (వాచ.)

రక్తపూరకము. సం. వి. అ. న. వృక్షామ్లము (మారేడు, చింతచెట్టు)

రక్తఫల. సం. వి. ఆ. స్త్రీ. 1 బింబిక దొండతీగ. 2. స్వర్ణవల్లి.

రక్తఫలము. సం. వి. అ. పుం. 1. వటవృక్షము. మఱ్ఱిచెట్టు 2. దొండ.

రక్తబిందువు సం. వి. అ. పుం. రత్నదోషము. క. నెట్టనమణిపై నెత్తురు, పెట్టినయట్టున్న రక్తబిందువు, గానం, బట్టకు ... రత్నపరీక్ష 61.

రక్తబీజము సం. వి. అ. పుం. రూ. రక్తబీజము, దాడిమవృక్షము, దానిమ్మచెట్టు.

రక్తభవము సం. వి. అ. న. మాంసము.

రక్తమంజరము సం. వి. అ. పుం. ఎఱ్ఱగన్నేరు నిచులవృక్షము.

రక్తమండలము. సం. వి. అ. న. కెందమ్మి, చెంగల్వపువ్వు.

రక్తము. సం. విశే. అ. ఆ. అ. 1. రంగువేయఁబడినది. వేఱురంగు కలుపఁబడినది, చిత్రితమైనది. 2. ఎఱ్ఱనిది, కెంపువన్నెగలది. 3. వలచినది, అత్యాసక్తమైనది. 4 క్రీడాసక్తమైనది.

వి. అ. పుం 1. ఎఱుపురంగు, కెంపువన్నె. 2 కుంకుమపుష్పము. 3. హిజ్జలము. 4. పరాగము, పుప్పొడి. 5. రంగు వర్ణము, న. 1 నెత్తురు. 2. తామ్రము, రాగి,

3. ఇంగిలీకము. 4. కుంకుమపువ్వు. 5. సిందూరము. 6. పద్మకము (వృ. వి.). 7. ప్రాచీనామలకము (వృ. వి.). 8. రాగము, ఎఱుపు. 9. ఆర్తవము, ముట్టునెత్తురు. 10. రంగు, వర్ణము.

రక్తమూల. సం. వి. ఆ. స్త్రీ. లజ్జాలువు, ముడుఁగుఁదామర (వాచ.).

రక్తమూలకము. సం. వి. అ. పుం. దేవసర్షపము. (వృ. వి.) (వాచ.)

రక్తమేహము. సం. వి. అ. పుం. మూత్రముతో రక్తము పడుట, మేహరోగవిశేషము.

రక్తమోక్షణము. సం. వి. అ. న. రక్తస్రావము, నెత్తురుకాఱుట.

రక్తయష్టి. సం. వి. ఇ. స్త్రీ మంజిష్ఠ, మంజిటి (వృ. వి.)

రక్తరాజి. సం వి. ఇ స్త్రీ ఒకానొక నేత్రరోగము. ఒకరకము కంటిజబ్బు (విల్యమ్సు).

రక్తరేణువు. సం. వి. ఉ. పుం. 1. సిందూరము. 2, పున్నాగవృక్షము. 3. కోపి, కోపముగల మనుష్యుడు. 4. పలాశకలిక, మోదుగుమొగ్గ.

రక్తల. సం. వి. ఆ. స్త్రీ. కాకతుండి (వృ. వి.).

రక్తవటి సం. వి. ఈ స్త్రీ. మసూరిక (మసూచకము), అమ్మవారిజబ్బు.

రక్తవరటి, సం. వి. ఈ. స్త్రీ. రక్తవటి.

రక్తవర్గము. సం. వి. అ. పుం. 1. లాక్ష, లక్క. 2. దాడిమవృక్షము, దానిమ్మచెట్టు. 3, కుంకుమపువ్వు. (దాడిమాదిసమూహము అని వాచ.).

రక్తవర్ణము సం. వి. అ. పుం ఇంద్రగోపము. ఆరుద్రపురుగు.

రక్తవర్ధన. సం. వి. ఆ స్త్రీ. వార్తాకి, ములక (వృ. వి.).

రక్తవాను. వి లేఖరి, వ్రాయసకాఁడు.

గీ. రసికుఁడైనట్టి కాలంపు రక్తవాను, తనర
బ్రహ్మాండ మను పెద్ద దవతిలోన, శాయి
నిండారఁబోసిన చందమునను, గారు తిమిరంపు
గుంపు సొంపారఁ బర్వె. హంస. 1. 141.

రక్తవాలుక. సం. వి. అ. స్త్రీ. సిందూరము.

రక్తవాలుకము. సం. వి. అ. న. సిందూరము

రక్తవృంత. సం. వి. ఆ స్త్రీ శేఫాలిక, వావిలి (వృ. వి.).

రక్తశాలి. సం వి. ఇ. పుం రక్తవర్ణధాన్య విశేషము.

రక్తశీర్షకము, సం వి. అ. పుం 1 ఒక జాతినారాయణపక్షి. 2. సరళద్రుమము. 3. కర్పూరతైలము. (వై ని)

రక్తశీర్షము సం. వి అ పుం. శ్రీపిష్టమను నిర్యాసము, ఒకవిధమగు మ్రానిబంక (కే ని).

రక్తశృంగికము సం వి అ న ఒకవిధమైన విషము.

రక్తసంకోచకము. సం. వి అ న ఎఱ్ఱతామరపువ్వు. కెందమ్మి.

రక్తసంకోచము. సం. వి. అ. పుం. కుంకుమపువ్వు.

రక్తసంజ్ఞము సం. వి. అ. న. కుంకుమపువ్వు.

రక్తసందంశిక. సం. వి. అ. స్త్రీ. జలగ.

రక్తసంధ్యకము. సం. వి. అ న 1 చెంగల్వ 2. కెందమ్మి

రక్తసరోరుహము సం. వి. అ. న. 1. ఎఱ్ఱదామర. 2. కుంకుమపువ్వు.

రక్తసర్షపము. సం. వి. అ పుం. రాజిక, నల్లఆవ (వృ వి.)

రక్తసారము. సం. వి. అ. న. రక్తచందనము, ఎఱ్ఱచందనము.

రక్తాంగ. సం, వి. ఆ. స్త్రీ. కాంపిల్లము, రోచని (వృ. వి.). 2. జీవంతి, పాలకూర (వృ వి) (కే. ని.).

రక్తాంగము. సం. వి. అ. పుం 1. మత్కుణము, నల్లి. 2. కంపిల్లము (వృ. వి). 3. గ్రహమండలము. న. 1. పగడము. 2. కుంకుమపువ్వు.

రక్తాంగుడు. సం. వి. అ. పుం 1. అంగారకుఁడు

రక్తాకారము. సం. వి. అ. పుం. ప్రవాళము, పగడము.

రక్తాక్తము సం. వి. అ. న. రక్తచందనము, ఎఱ్ఱచందనము

రక్తాక్షము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఎఱ్ఱనికన్నులు గలది 2. భయంకరమైనది, వెఱపుగలిగించునది. వి. అ. పుం. 1 మహిషము, దున్నపోతు. 2. పారావతము, పావురము. 3. సారసము, బెగ్గురుపక్షి 4. చకోరపక్షి.

రక్తాక్షి. సం. వి. న్. పుం. అఱువది సంవత్సరములలో నొకటి. రుధిరోద్గారికి తరువాతిది.

రక్తాతి (తీ) సారము. సం. వి. అ. పుం. రక్తవిరేచనము

రక్తాధారము. సం. వి. అ. పుం. చర్మము, త్వక్కు.

రక్తాపహము. సం. వి. అ. పుం. బోలము, గోపరసము, పరిమళముగల యొక బంక

రక్తామ్రము. సం. వి. అ. పుం. కోశామ్రము, కొండమామిడి

రక్తార్బుదము సం. వి. అ. పుం. రక్తగ్రంథి, శరీరమునుండి బయలుదేరెడి యెఱ్ఱని కాయ, రోగవిశేషము.

రక్తార్శస్సు సం. వి. స్. న. ఒకవిధమైనరోగము. మూలశంకురోగములలో నొకజాతి.

రక్తాలువు. సం. వి. ఉ. పుం. తియ్యదుంప, ఎఱ్ఱదుంప

రక్తాశోకము. సం. వి. అ. పుం. ఎఱ్ఱని పువ్వులుగల యశోకవృక్షము

రక్తాశ్మము సం. వి. న్. పుం. కావిఱాయి (శ. ర.).

రక్తి. సం. వి. ఇ. స్త్రీ. 1 మనోహరత. 2. రాగము, అనురాగము.

రక్తిక. సం. వి. అ. స్త్రీ. 1. గుంజాలత, గురివెందతీఁగ. 2. తూనికలో నుపయోగింపఁబడెడి గురివెందగింజ. 3. బంధూకము, మంకెన (వృ. వి.) (కే. ని.).

రక్తిమ(ము). సం. వి. న్. పుం. రక్తవర్ణము, ఎఱుపురంగు.

క్తైరండము. సం. వి. అ. పుం. పేరాముదపుచెట్టు.

రక్తోత్పలము. సం. వి. అ. న. ఎఱ్ఱకలువ.

రక్తోపలము, సం. వి. అ. న. 1. ఎఱ్ఱసుద్ద, ఎఱ్ఱమన్ను, గైరికము.

రక్ష సం. వి. ఆ. స్త్రీ. 1 రక్షించుట, భద్రపఱుచుట.

గీ.. విత్తరక్షకుఁ గడుమేలు వృత్తరక్ష.

భార. అర. 4.130.

2 కావలి, కనుపెట్టియుండుట 3 కాయెత్తు, బిడ్డలకు రక్షణకై కట్టెడి యంత్రము వేసిన వస్తువు 4. నొసటఁ బెట్టుకొనఁబడెడి భస్మము, విభూతి. 5. శ్రావణపౌర్ణమాస్య యందు(నితరసమయములయందునైనను) రక్షాబంధముగా ముంజేతఁ గట్టుకొనఁబడెడి పట్టుత్రాడు లేక పట్టుగుడ్డ. 6. లక్క.

రక్షకుఁడు, సం. విశే. (అ. ఆ. అ.) 1 కావలియుండెడివాఁడు. 2. రక్షించువాఁడు. సంరక్షకుఁడు

రక్షణ సం. వి. ఆ. స్త్రీ. రక్షించుట, కాచుట.

రక్షణము. సం. వి. అ. న. రక్షించుట, భద్రపఱుచుట.

రక్షణారకము. సం. వి. అ. పుం. రోగసంబంధమైన మూత్ర నిరోధము (విల్యమ్సు).

రక్షణి సం. వి. ఈ. స్త్రీ. 1. కళ్లెపువారు, కళ్లెము. 2. త్రాయమాణ, కలుఁగానుగు (వృ. వి.) (వాచ.).

రక్షణీరకము = రక్షణారకము. సం. వి. అ. పుం. (విల్యమ్సు).

రక్షణుఁడు. సం. వి. అ. 1. రక్షించువాఁడు. 2. విష్ణువు.

రక్షము సం. వి. అ. పుం. భద్రపఱుచుట, రక్షించుట.

రక్షస్సభము. సం. వి. అ. న. రాక్షస సమూహము.

రక్షస్సు. సం. వి. స్. న. పిశాచము, దయ్యము.

రక్షాకరండకము = రక్షాకరండము. సం. వి. అ. పు

రక్షాకరండము. సం. వి. అ. పుం. భద్రపఱిచెడుభరణి, డబ్బి, తాయెతు, యంత్రమువేయఁబడిన రక్షకు గొట్టము.

రక్షాగృహము. సం. వి. అ. న. పురిటిల్లు. ప్రసవగృహము.

రక్షాధికృతుఁడు. సం. వి. అ. పుం. 1. రక్షణముకొఱకై యేర్పఱుపఁబడిన యధికారి, ఏలువాఁడు 2. న్యాయాధిపతి. 3. రక్షకభటులలో ముఖ్యాధికారి.

రక్షాపత్రము. సం. వి. అ. పుం. ఒకజాతి భూర్జపత్త్రి వృక్షము.

రక్షి. సం. విశే. (న్, ఈ న్) రక్షిత.

రక్షించు. సం. స. క్రి. గుప్తపఱచు, కాపాడు.

కం. రాజునకు విజయమూలము, రాజితమంత్రంబు సుస్థిరంబున దానిన్, రాజాన్వయ రక్షించితె...
భార. సభా. 127.

రక్షించుకొను. సం. స. క్రి. (రక్షించు+కొను) కాపాడుకొను (చూ. రక్షించుకోలు)

రక్షించుకోలు. మి. వి. (రక్షించుకొను) రక్షించుకొనుట.

మ...ఎ, య్యది దిక్కెక్కడఁ జొత్తు మెవ్విధమునన్ ప్రాణంబు రక్షించుకో, లోవవున్ దైవమయంచు గోపనివహం బుద్వేగమొం దెన్మదిన్.
హరి. పూ 7. 164.

రక్షిక. సం రక్ష.

రక్షితుఁడు. సం. వి. అ. పుం. రక్షకుఁడు

రక్షిత సం. విశే. (ఋ ఈ. ఋ.) రక్షకుఁడు.

రక్షితము సం. విశే (అ. ఆ. అ) రక్షింపఁబడినది.

రక్షితవ్యము. సం విశే (అ ఆ అ) రక్షింపఁదగినది (శ. ర)

రక్షివర్గము. సం వి అ పుం. అంగరక్షక సమూహము (శ. ర).

రక్షోఘ్నము. సం. వి. అ. పుం తెల్లయావాలు, శ్వేతసర్షపము న. 2. కాంజికము, పులిగంజి 3. భల్లాతకము, నల్లజీడి (వృ.వి.) 4 సూక్తభేదము (ఋగ్వేదము). విశే అ.ఈ. అ. రాక్షసులను చంపునది (రక్షోహవనము, అమనుష్యకర్తృకమైనపుడే ఈరూపము).

రక్షోఘ్ని. సం. వి. ఈ. స్త్రీ వచ, వస (వృ వి).

రక్షోజనని సం వి. ఈ. స్త్రీ. రాత్రి (విల్యమ్సు)

రక్షోహము సం వి న్. పుం. 1. గుగ్గులము. 2 తెల్లఆవాలు (వాచ).

రక్ష్ణము. సం. వి. అ. న రక్షణము.

రక్ష్యము సం. విశే. (అ. ఆ అ.) రక్షింపఁదగినది (శ ర).

రగులు. అ. క్రి. మంటయెత్తు, మండు

చం. రగులదె నల్వఁగ్రుద్ధుగమి రామునకించుక కీడుగల్గినన్.
అచ్చ. రా అర. 47.

జ: రగులుచు.

రగు(వు)ల్చు(లుచు). స క్రి (√రగులు) రగులఁజేయు, మండఁజేయు

చం మగలమనోనివాసముల మానిని దృష్టిద నాస్త్రపావకున్, రగులుకొనన్ రగిల్చి చెలువవ్వను గంధపుఁ గొండగాడ్పుచేఁ, బొగలెగయించి పల్కు నెయివోయుచు మండఁగ మాయకట్టెచే, నెగసనఁ ద్రొంచి యార్పఁదగు నించుక యించుక కూర్మితు పఁడన్.
కా. 4. 24

రఘుపతి సం వి. ఇ. పుం రఘువంశీయులలో శ్రేష్ఠుఁడు. శ్రీరాముడు ఇట్లే రఘువరుఁడు, రఘువంశతిలకుఁడు, రఘునందనుఁడు, రఘూద్వహుఁడు. మొ.

రఘువు. సం. వి. ఉ. పుం దిలీపుని కొడుకును, నజుని తండ్రియు నగు సూర్యవంశపురాజు. బ. రఘులు వంశమునఁ బుట్టిన రాజులు. న. రఘువంశమను పందొమ్మిది సర్గల మహాకావ్యము (వాచ.)

రచన సం. వి ఆ స్త్రీ 1. ఏర్పాటు. విన్యాసము. 2. నిర్మాణము, సృష్టి. 3 కృతి, గ్రంథరచనము. 4. కల్పన, ఊహ

రచనము. సం. వి. అ. న రచన.

రచయిత సం. వి. ఋ (పు. స్త్రీ. ఋ) 1. రచించువాఁడు, నిర్మించువాఁడు 2. గ్రంథకర్త, రవి.

రచి(యి)ంచు సం. స. క్రి. ఏర్పఱచు, నిర్ణయించు.

వ. ద్రుపదుఁడు తన కూఁతును...అభిమతుండైన
రాజపుత్రునకు వివాహంబు సేయం గావక
స్వయంవరంబు రచియించుచున్న వాఁడు.
భార. ఆది.7. 4

2. చేయు, నిర్మించు.

సీ. చిన్నారి పొన్నారి చిఱుతకూఁకటినాఁడు
రచియించితి మరుత్తరాట్చరిత్ర, కాశీ. 1. 7.

వ. చంద్రాంగదచరిత్రానుబంధం బగు నొక్క
మహాప్రబంధంబు నవరసనిబంధబంధురంబుగా
రచియింపఁ బూని. చంద్రా. 1. 7.

3 పన్ను, సిద్ధపఱచు.

రచితము. సం, విణ, (అ. ఆ. అ) 1. ఏర్పఱుపఁబడినది. చేయఁబడినది నిర్మింపఁబడినది,

రచ్చ[1]. వి. 1. (గ్రామములో) పెద్దమనుష్యులు గూర్చుండు చావడి, మొగసాల.

సీ. కావున నాచారగతి వింట గడులెస్సరాజ
మార్గంబున రచ్చ మంద, మూత్రపురీషవిమో
క్షంబు సేయమి ... భార. శాం. 4 117.

ద్వి. రచ్చలు నంగళ్లు రాజమార్గములు, నచ్చుగాఁ
జెన్నారు నారామములును
రం. రా. ఉ. 148 పం. 1 నం.

చం. [illegible]యమున వృష్టిపై యొదిగి [illegible] నిధి
యుంతు రుగ్రతన్, హాయఁ తిమిరద [illegible]
నాతనిపై నృపతిం గజాదిని[illegible]
లాడుదురు... అశ్వగుల్. ఆము. 4. 151.

2. కొలువు, సభ.

మ. స్ఫురణంబాసిన సజ్జనుండు ధన[illegible]డైన
రాజున్ నిర, తురుఁడై యూసరి రచ్చలో
ఖలుఁడు నిష్కంటకంబుతో తోయముల్ .
మల్హ. భూ. 1. 48.

కం. రంభకు నహహా యొకప్రతి, రంభ గలిగి తిగిచి
తెచ్చె రచ్చల కని సం స్తంభింపనీరు హాహ్యా,
రంభణ మీపోరు నిర్జరవిటుల్ వగుచున్.
కళా. 3. 243.

3. రాజమార్గము.

ఉ.. తారకగణస్ఫురితద్యుతిఁ దాల్చిపొల్చుసం,
ధ్యాంగనవోలె నొక్కవనజానన భోరనవచ్చె
రచ్చకున్. కు. సం. 7. 125.

సీ. శచిమాఱుమనువు రచ్చలఁబెట్టె యొందఱే
నింద్రుల మనువారతేఁగి రహహ. గీ.
చూడనివి యెల్ల యుగ చర్య సుద్దులయ్యె.
హంస. 1. 150.

మ...నాకాన్పు ర, చ్చల కెక్కెంగద యింక
మానుదురె యీ సాధ్వుల్ వనుం దూఱఁగా
శుక. 441.

4. స్థానము, ఉనికిపట్టు.

చం చెలువమురచ్చ కాముకుల జీవన మంగజ
రాజ్యలక్ష్మిభూ, గులు గనవట్టసద్గతి మరు
ద్గణికామణిసోమయాజుల, న్వలవఁగఁజేయు
నౌషధము స్వర్గవిభూషణ మంబురాశి స,
త్కులభవ పుణ్యరాశి నలకూబరు ప్రాణ
పదంబు రంభదాన్. చిత్రభా. 2. 64.

5. గోష్ఠి.

చం.. శృతిహితస్వరవైఖరు లుచ్చరించుచున్,
మనుకుభదీప్తిదీప్త భువనద్విజరాజుల రచ్చ
లచ్చటన్, గనుఁగొని సాంద్రవిస్మయవికాస
విభాసిత మానసాబ్జుఁడై.
హ. నల 2. 31. (హరిశ్చంద్రపతమున)

చం ... ఇంటిగొల్చికదడయ్యెఁ రచ్చల గెల్వఁ
బోవలెన్. ఉ. రా. 3, 145.

6. [illegible]ము

చం... శ్రుతిహితస్వరవైఖరు లుచ్చరించుచున్,
మనుకుభదీప్తిదీప్త భువనద్విజరాజుల రచ్చ
లచ్చటన్, గనుఁగొని సాంద్రవిస్మయవికాస

విభాసితమానసాబ్జుఁడై.

హ. నల, 2.31. (నలపక్షమున)

7. కలహము.

ఉ.. వివేకములెల్లను వెచ్చఁబెట్టివీ, రిచ్చట
దొమ్మిగూడి కలహించిన తేరుగడేలబుట్టు నీ,
రచ్చలణంపఁగావలయు రాయని యింద్రుఁడు
చేయమర్చుచున్.

అహ. 1. 105

కం. అటుఁ డరుగుదెంచి గురునిన్, రజనీకరుఁ గాంచి
యిట్టి రచ్చలుగలవే, గజిబిజి వలదనితారా,
గజయానం జేరఁబోయి గ్రక్కునఁ బలికెన్

శశాం 5. 127.

8. సమ్మర్దము.

వ... మొగులు తెగలరచ్చలనచ్చటం బెచ్చుపెరుగు
జాంబూనదాంబుజకదంబ తాలంబ కాదంబ
కాడంబరములు వాశించుచు వసు 2 140

బలుపచ్చబెసఁగునిగ్గుల రచ్చతుదఁగల్గు ఘన
కిరీటము మస్తకమునలర్ప ఉ. హరిశ్చ 1.55.

9. బాధ, ఉపద్రవము (చూ. రచ్చసేయు)

జ. రచ్చకొట్టము, రచ్చగొను, రచ్చపట్టు కొట్టము, రచ్చబండ. రచ్చమ్రాను, రచ్చయుండు, రచ్చయొనర్చు, రచ్చరావి, రచ్చబాయి, రచ్చసేయు

రచ్చ². వి. (సం. రక్షా) కాపు, రక్షణము (చూ. రచ్చసేయు)

జ. రచ్చసేయు.

రచ్చకొట్టము, వి. (రచ్చ+కొట్టము) 1. రచ్చచావడి (మండపము), సభామందిరము.

సీ. సత్రంబుసాలయుఁ జలిపందిరియు రచ్చకొట్టము
ద్రవ్వుట గురుజనముల, నిందించుట...
నిరయహేతువులు. భాగ. అను 2. 61

గీ. క్రోధలోభాత్ముఁడై రచ్చకొట్టమును సురాల
యంబును బ్రపయును గూలఁద్రోచి, వతని
కీర్తిఁ ల్చెదరు లోభియైన సకల, సుకృత విక్రయ
ముఁజెదర ర్యాడు మధిప. మార్క. 2. 88.

కం. దేవగృహముకడ వీథిని, గోవాటమునందు
రచ్చకొట్టము పొంతన్, భూవర సస్యములను
వి, ష్ఠాపించుట మొప్పదంద్రు చారిత్రవిదుల్.

భార. అను 498.

2. ధర్మశాల

సీ రచ్చకొట్టంబు నారామంబుఁ గూపంబుఁ
బ్రపయుఁ గావించుట... భార. అను. 2.64.

గీ. నానావనీ సమాయాత పథికు, లమరఁ గనుపట్టు
రచ్చకొట్టమున కరిగె. శుక. 3. 188.

ద్వి .. రచ్చకొట్టమె నాయున్న కొలువు,
కూటమి, ఇక్కడ నాయింట నీరీతియైన,
దిక్కులే కొట్టు వర్తిలు మదియాజ్ఞ.

ద్వి. పరమ, 3. 310 పు.

రచ్చగొను అ. (క్రి. రచ్చ¹+కొను) గుంపుగూడు.

వ అచ్చెరుపడి వియచ్చరులు వచ్చి రచ్చగొని
యాడ. రామా 5 188.

రచ్చపట్టు వి. (రచ్చ¹+పట్టు) కొలువుకూటము, సభాభవనము.

సీ. మొనకట్టు సెత్తమ్మి మొత్తమ్మునకు రచ్చ
పట్టు మానధూపరివృఢునకు.

చంద్రా 5 120.

(సూర్యోదయ వర్ణనము)

వ. అచిత్రరేఖయుమ్మచ్చెకంటి పచ్చవిలుకురచ్చ
పట్టయిన పాన్పువం బవళించియున్న నచ్చో
టికిం బోయి... ఉ హరి. 5. 138.

2 గోష్ఠిస్థానము.

గీ కనకగమిసీమఁ గల్పవృక్ష [illegible] బచ్చరా
చట్టుగమి రచ్చపట్టు [illegible] ఏనుగ. 2.43.

3 ఉనికిపట్టు, ఆశ్రయము.

మ. దండకుఁగ్రుదువ దావకేళి [illegible] శుద్ధికిం
జన్మభూమి యుదాత్తము రచ్చపట్టు ...
గొబ్బున నారసింహమనుజేంద్రస్వామి సామా
న్యుఁడే. రామ. 1.82.

చ . [illegible] చ్చపట్టు జలజంబులతుట్టు విరాలి

కల్కిక్రొంగుల కనుకట్టు జక్కవల గొట్లు చకోరుల మేలియట్టు. . రా. వి. 3 8

రచ్చపట్టుకొట్టము=రచ్చపట్టు వి. (రచ్చపట్టు+కొట్టము) సభామండపము.

వ ... పచ్చరాబంతులంగను పట్టుకోటవాకిటరచ్చపట్టుకొట్టంబున నట్టనడితెరవుం ఒట్టుకొని ... ఉ. రా. 3. 22

రచ్చబండ. వి (రచ్చ¹+బండ) రచ్చసేయు కాలమందు పదిమంది కూర్చుండెడిబండ, రచ్చబాయి (శ ర.).

రచ్చమ్రాను. వి ఔ. (రచ్చ¹+మ్రాను) జనులు గోష్ఠిసేయుచోట నీడకై పెంచిన చెట్టు, చైత్యము.

గీ. విడువకెప్పుడు పెనుగాలి వీవఁ దొడఁగెఁ, దోచె దక్షిణ దిక్కున ధూమకేతు, వసురకన్యలు పూజింపవరుగుత్రోవ, నున్నతంబైన రచ్చమ్రాను నొఱగి కెడసె ఉ. హరి. 5 37.

సీ. పలుపుదూలము కొప్పెముల సోగరాగాడి మచ్చుముంగిట రచ్చమ్రాను, లీను గోడగ వెగురింటి బిడ్డలు మూళ్ల తార్పులు నూపపాతెలఁగొలుచు.

వేం. పంచ. 4 116.

రచ్చయుండు అ. క్రి. (రచ్చ+ఉండు) సభచేసి కూర్చుండు, కొలువుండు

గీ. ఇచ్చటనెకాదె యచ్చరాగచ్చు దన్ని, ముచ్చటలు మీఱ మెచ్చుచు రచ్చయుండ.

ఇంద్ర. 3 33.

రచ్చయొనర్చు అ. క్రి. (రచ్చ¹+ఒనర్చు) కొలువు సేయు; నివసించు.

ఉ. పచ్చిపచ్చని యుండు కొలుతపాయముగల్గు వెలుంగునిచ్చలో, రచ్చయొనర్చునదలి పరాకునదేలుచు వేడ్క నేలుచున్ పాండు. 4 48.

రచ్చరావి. వి. (రచ్చ + రావి) పెద్దమనుష్యులు కూర్చుండుచోట నీడకై వేసిన రావిచెట్టు.

చం. విపులధరాధరాగ్రమున వెలుఁగ[illegible] కలరచ్చరావిది, వ్యపరిమళంబుతోఁ గడవలంతలు పండుల విఱ్ఱవీగు... వరాహ. 10.120.

సి. కదలక పెన్నిధిఁగాచు దయ్యంబులు రచ్చరావుల బొమ్మరక్కసియలు గీ. అంజతల్లు ల వఁగ... కవిక 4. 110

రచ్చబాయి. వి. (రచ్చ¹ + బాయి) రచ్చచేయు కాలమున పదిమంది కూర్చుండు బాయి, రచ్చబండ.

సీ అచ్చమైవాకిట రచ్చబాయి మెఱుంగు పంచతిన్నెలు గొప్ప పారిగోడ. శుక 2. 407

రచ్చసేయు¹ అ క్రి. (రచ్చ¹+చేయు)

1. గోష్ఠిసలుపు.

కం. ఈరీతినెల్లవారలుఁ, జేరి హలాంకుండు రచ్చసేయఁ దదీయాం, భోరుహముఖ సరకాపుటొ, యారులఁ గూడికొని నిజగృహాంతర సీమన్.

శుక 2. 418.

2 గుమిగూడు సభచేయు.

గీ. స్థూల పరిపక్వకానన్ దుంబరాగ్ర, రంధ్రముల వానసీరు సొరంగవెడలె, మశక పంక్తులు దావ ఘూమంబు లణఁగ, రచ్చసేయంగ వెడలె విశ్రాంతి కనఁగ. ఆము. 4 111.

3 కలహించు

ద్వి. రచ్చాలకుప్పయో రాజీవనేత్ర, రచ్చాంగి సీతోడ రచ్చచేసినది. ద్వి.శ.సా. 1768 పం.

స. క్రి. 1. బయలుపఱుచు.

గీ. రవి బిగియించు నదియును నవలవైచి, కుంకుమపుఁ బూఁత చిమచిమకొనెడుచిన్ని, పచ్చికొనగోటికాఁకులు రచ్చసేయ, గుబ్బయరగానరాఁబైఁట కొంగువైతు కువల. 4. 159.

2. బాధించు

గీ. రచ్చసేయుఁగ దొరకొనురాత్రులందు, ముని కుమారుల బెదరించికొనఁగఁ దొడఁగుఁ, గామినీమోహవాడు నిక్కముగఁ జేసె, నిందు రమ్మన్నచోట నిల్లల్లఁగొనుట. కువల. 2. 2..

రచ్చసేయు². అ. క్రి. (రచ్చ² + చేయు) కాచు, రక్షసేయు

సీ. క్రేవల పలవుఁగొల్చెడు దిస్సమొలవాత్తి గచ్చ
కయలత్తి రచ్చసేయ. ఘటికా 128

రజ్జి. సం. రజ్జు శ. రజ్, రజ్జువు, త్రాడు

సీ. పశుభాగముల వెంబడి కుథంబులు జాఱిపోవ
రజ్జ్ ప్రయ్యఁ బొంగిపొంగి.
వేం. పంచ. 1 62.

రజఃపుష్పము. సం. వి. అ. పుం. కేతకి, మొగలి (వృ. వి.).

రజక. సం. వి. అ. స్త్రీ. చాకిత, చాకలది.

రజకము. సం. వి. అ. పుం. 1. చిలుక, కీరము

రజకి. సం. వి. ఈ. స్త్రీ. 1. చాకిత, చాకలది

రజకుఁడు. సం. వి. అ. పుం. బట్టలుతుకువాఁడు, చాకలివాఁడు.

విణ. (అ. ఆ. అ.) మృగముల నానందపఱచువాఁడు.

రజతప్రస్థము. సం. వి. అ. పుం. కైలాసము, వెండికొండ.

రజతము. సం. విణ. (అ. ఆ. అ.) 1. తెల్లనిది, శ్వేతమైనది.

వి. అ. పుం. న. 1. వెండి 2. బంగారము 3. ముత్తెములసరము, ముక్తాహారము. 4. రక్తము, నెత్తురు 5. దంతము 6. పర్వతము. 7. ఏనుఁగు. 8. రూప్యము. 9. తెలుపు. 10. హ్రదము (కే. ని.)

రజతాద్రి. సం. వి. ఇ. పుం. వెండికొండ, కైలాసపర్వతము. ఇట్లే రజతాచలము మొ.

రజన. వి. గడన, సంపాదనము (శ. ర.)

రజనము. సం. వి. అ. న. 1. రంగువేయుట 2. కుంకుమపువ్వు. 3. రాగద్రవ్యము (కే. ని.).

రజని. సం. వి. ఇ, ఈ. స్త్రీ. 1. రాత్రి 2. పసుపు. 3. లక్క. 4. దుర్గాదేవి. 5. కుంకుమపువ్వు. 6. జతుకృత్తు, కోరింద (వృ. వి.) (కే. ని.) 7. నీలి ఒకానొక ఓషధి

రజని (నీ) కరము. సం. వి. అ. పుం. కర్పూరము.

రజని (నీ) కరుఁడు. సం. వి. అ. పుం. చంద్రుఁడు.

రజని (నీ) చరుఁడు. సం. వి. అ. పుం. 1. రాత్రించరుఁడు, రాక్షసుడు, పిశాచము 2. చోరుఁడు, దొంగ. 3. రాత్రికావలి యుండెడివాఁడు. 4. చంద్రుఁడు

రజని (నీ) జలము. సం. వి. అ. న. రాత్రి పడెడి మంచు, తెల్లమంచు

రజని (నీ) పతి. సం. వి. ఇ. పుం. చంద్రుఁడు.

రజని (నీ) ముఖము. సం. వి. అ. న. నిశాముఖము, సాయంకాలము, ప్రొద్దుకుంకువేళ.

రజము. సం. వి. అ. పుం. రజస్సు, ఆర్తవము. 2. రజోగుణము. 3. పాంసువు, ధూళి (కే. ని.).

రజసానువు. సం. వి. ఉ. పుం. మేఘము. 2. దేవుఁడు. 3. హృదయము. 4. ధర్మము (వై. ని.).

రజస్వత్వము. సం. వి. అ. న. రజోగుణము కలిగియుండుట.

రజస్వల. సం. వి. ఆ. స్త్రీ. 1. ఋతుమతియగు స్త్రీ. ముట్టుచున్నయాఁడుది. 2. పెండ్లియీడు గలకన్నె.

రజస్వలము. సం. విణ. (అ. ఆ. అ.) 1. దుమ్ముగలది దుమ్ము క్రమ్మినది 2. ఉద్రేకము గలది, రజోగుణముగలది. వి. అ. పుం. మహిషము, దున్నపోతు.

రజస్సు. సం. వి. స్. న. 1. దుమ్ము, ధూళి. 2. పుష్పపరాగము, పుప్పొడి. 3. సూర్యకిరణములో కనఁబడు అణువు, పరమాణువు 4. దున్నఁబడినభూమి, సేద్యము చేయఁబడిన పొలము. 5. త్రిగుణములగు సత్త్వరజస్తమో గుణములలో రెండవదగు (రజో), గుణము 6. ఋతురక్తము ముట్టునెత్తురు. 7. కుంకుమపువ్వు. 8. తగరము. 9. శరదృతువు. 10. నీరు. 11. పూలమాల. 12. తేజస్సు. కాంతి. 13. రాత్రి. 14. తేజస్సు, వీర్యము. 15. పగలు. (కే. ని.).

రజాయి వి. చలికిఁ గప్పుకొనెడు దుప్పటి (శ. ర.).

రజోబలము సం. వి. అ. న. అంధకారము, చీకటి.

రజోమత్త్వము = రజస్వత్వము.

కం. సాత్త్వికులకు దివము రజో,మత్త్వకలితవర్తనులకు మన్యభువనవా,సిత్త్వముఁ దామసులకు నీ,చత్వాశ్రాధోజగంబు సంప్రాప్తమగున్.
భార. అశ్వ. 2. 128.

రజోరసము. సం. వి. అ. పుం. అంధకారము, చీఁకటి.

రజ్జాడు = రిట్టలాఁడు అ. క్రి. (√ రజ్జు.) వ్యర్థవచనములాడు

గీ. [illegible] తెస్సయఁ [illegible]కున్న, నెటఁ గెడవుగాక రజ్జాడనేల యిపుడు.
కాశీ 2 193.

రజ్జు స. క్రి. ప్రేలు పదరు.

కం. [illegible] వాఁడే, మత్తగజాయుతబలుండు మాటికి యిని నురవృత్తుఁడగు దుస్ససేనుని, [illegible] ప్రేలు రావు నీవు [illegible].
భార. ఉద్యో. 4.204.

రగడ చెయుఁదే [illegible] కొనఁగె కన్లైనఁ గూళ్లు గొట్టఁగ, యెఱుఁగ నిది పుం వందనేల యిటు రజ్జాగ.
మనుచ. 3.84.

అ. క్రి. ఆత్మ[illegible]చేయు.

చం. నిను [illegible] కాఁటయుఁగ నెమ్మది నమ్మినవాఁడు కంసుఁడె, య్యమునుఁ గ్రుస్సిపోక బలమంతయుఁ జూపి గాని [illegible] దీఱునే వెడఁగ, చండి[illegible] పుగన్నని, యనుపమకీర్తి [illegible] వచ్చితిన్.
[illegible] పుం. 6. 10.

(రజన = [illegible] = ప్రేలఁగానే, రజ్జవఁజని దీఱునే క్రొత్త [illegible]).

విశ. వ్యర్థము.

సీ. రచ్చ[illegible] రజ్జుఁ జేతల సరివారిలోపలఁ దలవంపు [illegible].
భాగ. 6. 185.

(రజ్జుఁజేతల = వ్యర్థకార్యములచే)

వి. 1. వ్యర్థభాషణము.

చం. అలువడిగ గ్లైనేని నిలద్రొల్లను నేఁగఁ జాలు వేయుర,జ్జులు విను రాజు నేర్పరియు మూరుఁడుఁ గావలయుం జుమీ. భార. శాం. 3 163.

సీ. అని యదల్చినను వారలవాయి గొనక యవ్వలుకు అన్నియును రజ్జులుగఁ గొనుచు.
భార. మౌ 165.

2. దుర్భాషణము

కం...సిరజూ,నముల గొని రజ్జుఁ లేటికి, సమయం. బరుదెంచెఁ దొంటి చందముగలదే
భార.విరా. 4.1930

ద్వి. రజ్జు లాడెదవు నారాయుడిఁగలఁగి.
ద్వి హరిశ్చ. పూ. 2110 పం.

గీ. అమ్మనేఁ జెల్ల జాఁపవయ్యా మహేమి,రజ్జు లాడెదు మంచి గురస్తువగుదు. చేరి మాటాడి వపుడె నా సిగ్గువోయె, నౌర యంటివి తెస్స నాగా యెఁగాదు. శుక. 2.423.

3. ఆత్మశ్లాఘము, డంబము.

మ. తగవే రజ్జులు నేఁడు నీదగు మహాస్థానంబులో నింతటన్, పగవా రక్కడ ప్రుక్కురే...
భా. రా. యు .112.

గీ. ఒకటనైనను వారియం దొకరిలోని, చిదుర పాలును బోలఁడు సిగ్గులేక, పాండవుల గెల్తు నేనని పలుకుచుండు, వీనిరజ్జులు తులువలు విండ్రు దగిలి. భార. ఉద్యో. 2. 181.

అ సకల బలుకు దీవు సరిలేరు నాకని,నిదె రణంబు వచ్చె నెల్ల వారి గెలుఁగవచ్చు దీనఁ బోఁచోట రజ్జైన యట్లు పూరగింప వగునె యిచట.
భార. విరా. 5. 88.

ఉ. వాయపు రజ్జులేల మునివల్లభ వృద్ధుఁడ వౌండెఁ గావుతేఁ, బ్రాయపువాఁడ వద్రివత రమ్యములైన యనేక దేశముల్, ధీయుత యల్పకాలమునఁ ద్రిమ్మర శక్యమె నీకు నెమ్మెయిన్ మార్క. 4.217.

4. దురభిమానము, తగని గర్వము.

కం. ఆ వెత్తుకొంటి రక్కల, నేనియుఁ దలమాను
వోని నెత్తురుకుడుమున్, సేనానిఁ జేసి రజ్జున,
దానవపతిమీఁద నడవఁదగునే నీకున్.
కు. సం, 10. 530.

5. అతిశయము.

వ..చింతగ్రొజ్జురజ్జునుఁ జేలపిండి మెండును ఇప్ప పూమొగ్గల యగ్గలికయు... కాశీ.7. 185.

చూ: రజ్జాడు, రజ్జులాడు, రజ్జులాట.

రజ్జులాఁడు విశే. (రజ్జును + ఆఁడు) 1. వ్యర్థభాషణుఁడు, వదరుఁబోతు.

కం. మందెడు బలునారసముల, వెండియు నా
రజ్జులాని వివ్వచ్చుండు, ద్దండత నేసిన యొశ
నవి, ఖండించెను గురుసుతుఁడు గర్వంబలరన్.
భార. ద్రో. 4. 245.

2. ఆత్మస్తుతిపరుఁడు.

ఉ..... వాఁడభూరిశౌ, ర్యాయుధనైపుణక్రియలయం
దు బదాఅవపాలుఁ బోలఁడీ, వాయుపురజ్జులాఁ
డధిప...
భార.అర.6 63.

రజ్జులాట. వి (√రజ్జులాఁడు) డంబములాడుట.

కం...రణశ్రీవిక్రమంబు నెఱపఁగ, ఢావింపుము
రజ్జులాట రాకోచితమే. విక్ర. 4.72.

రజ్జువు సం. వి. ఉ. స్త్రీ. 1. దామము, త్రాడు, దారము. 2. వేణి, అల్లిన వెండ్రుకల కుప్ప. 3. అష్టహస్తప్రమాణము, ఎనిమిది మూరల కొలత (శే.ని.).

రటంతి. సం. వి. ఈ. స్త్రీ. మాఘకృష్ణచతుర్దశీ తిథి.

రటనము సం, వి. అ న. 1. కేకలువేయుట, మాటలాడుట.

రటితము. సం. వి. అ. న. అఱపు, కలకలధ్వని.

రట్టడము. వి. (సం రాష్ట్రకూటం) సత్రము, ధర్మశాల

వ.. వీరడిపుఱనాంటికొల్లిమె (వి) లిఁట్టడము యష్టభోగం సర్వ్వనపదలతోం గూడవిలిచి...
దశా 4.1281.

రట్టడి¹ వి. గ్రామాధికారి.

ఉ...సుతలఁదిమ్మమరంగమ లింగగోపమన్, రట్టడి
కాకుమారి పెద రంగయ సోముఁడ గాంచె
వేడుకన్. అప్ప.1.80

కం ... శివుని భక్తిం పూజింపుఁడు మీ, రోజనెడి
వడవకుండుఁడు, రాజులు రట్టళ్లనగుట రావె
ల్లిటకిన్. శివ. సా. 200

వ. స్వస్తి శ్రీమతుదిన్యాపక వర్షంబులు 1030 యగు నేండుగుండిడఅతిశగటూరి రట్టడియైన త్రికాటబోయని మన్మణ్ణుపగుకబోయని ఎత్తిచ్చినగుడి. 1035 గుజి ఇనుమెళ్ల శాసనము.

వ...నడుకుదిరి సురపరట్టడియు అండపురి బతమ రట్టడియు... బెండనిపూండి కామిరట్టడియు.
దశా 4 1194

చూ రట్టడికము.

రట్టడి² వి 1 రట్టు, నిద

సీ. కడతేని రట్టడి కొంకిగట్టుకొనియైనఁ గములారి
గురుతల్పగతుఁడు కాఁడె. ప్రబోధ. 1. 50.

2. ఆగ్రహము
(యమదండన)

వ ఎగురులాడుచు ముష్టిఘాతంబుల బాధించుచు బెట్టురట్టడిఁ గొట్టుకొనిపోయి తన్నగఁ దక్షిణ దిగ్భాగంబున, సౌన దో. [illegible]. 128.

విశే. నింద్యుఁడు, నింద్యము

ద్వి. వడిఁజాటి యుచటికివచ్చినఁ జూచి, రట్టడి
మంత్రులీ రాజ్యంబునాకు, గట్టిగ తియ్య కాని
కపటమే నెఱుఁగ.
సం. రా. కిష్కిం. 205 పా వ పం.

కం. బిట్టలిగి ప్రేత లోగిఁ దన, గట్టడిచందములు
దెల్పి. నీలా. 1 98.

3. దుష్టుఁడు, దుష్టురాలు

వ. రట్టడివిరుఱకుఁ దోబుట్టువులై బాలయును

ఒప్పొత్తుకట్టియన్. అవందగు వన్నెలు చెన్ను
వహించిర. ఉ. రా. 1. 300.

ద్వి. పెక్కసంబున మూర్లు వేలు వప్పిచ్చి, ముట్టి
జిక్కినవేః ముట్టిచేపట్టు, రట్టడై తిరిగి పత్రం
బులుగొనుచు. ద్వి. హరిశ్చ. ఉ. 480 పం.

ద్వి. రట్టడి ముక్కిడి రక్కసి మఱియు, దిట్టరై
బలములఁ దెచ్చెఁ గావలయు,
రం. రా. అర. 161 పు. 28 పం.

3. వ్యర్థము

క. ఇలిపిల వ్యాపయము లారసి, రతికలన నేర్పు
తేరి రట్టడిరూపున్ జతురతయు జవ్వనంబును,
వితయుచు మీ యడవిఁగాయు వెన్నెలరీతిన్
శశాం. 3. 78.

చూ. రట్టడితనము.

రట్టడికము. వి. (√ రట్టడి) గ్రామాధికారము.

వ. ఆచంద్రార్కము నడచునట్లుగా గంగగొండ
చోళకై రాగియాణ్డా, రిత్వేతం బుత్తెంచిన
నుంటయిరు ండ్లు వడలకుంటగు వెలగాం తే
కొని అణ్ణమూర రట్టడికము
ద. శా. 4. 1186
ద. శా. 4. 1029.

రట్టడితనము. వి. (రట్టడి + తనము) కోపపు వచనము.

ఆ. రాకు రాకు మనెడి రట్టడితనములు, పోకు పోకు
మనెడి పొగరుపగలు, పొడువుపొడువు మనెడి
వైఁద ప్రబీరముల్, విడువు విడువు మనెడి వీఁక
లెసఁగ. వి. జ. వి. 3. 150.

రట్టణము. వి. నాట్యవిశేషము.

ఉ. దేశిపథ బు రట్టణము దిక్కులఁ జూపియుఁ గోల
చాళ్ళె, లారసి. శ్రీరం. మా. 4. 182.

రట్టు. వి. 1 నింద, దూఱు

ప. వాఙ్భోగి జగము జాగునన్న రట్టు.
శివగా. 3. 71.

గీ. పాపురాభోగవార్తి పై పవుడవారి, మదిఁ
బోడమఁ డలపోసి రట్టని యటంచుఁ, తెలువ
సంకోచవిభవవై చిక్కఁ బరఁగఁ, బరఁగు నా
నగరంబు గన్నట్టఁ జూచి.
రాఘవ. 2.38 (రామాయణార్థము)

గీ. పేరు ఋషిగాని మాతంద్రిపేరు పెంపు, గల
మహారాజమణి యట్టఘను కడుపున, బుట్టియే
విట్టిరట్టోడిఁ గట్టుకొన్నఁ, జెట్ట యని తిట్టరే
తోడిచేడెలెల్ల. ఉ. రా 1. 183.

2. అపకీర్తి

గీ రాజవై నేఁడు కడపట నోఃమాలి, తెచ్చికొంటి
విపాయని తిట్టురట్టు, నకటయిఁకనైన నా చెప్పి
నట్లు చేః, దేవతాచార్యునకుఁ దారఁ దిరుగ
నిమ్ము వరాహ. 7.26.

ఉ అట్ట మదీయమైన వపురాశ్రయలోభ మహాపరా
దమే, గట్టిగ లేచివచ్చుటకుఁ గారణమైనది
నాకు దోసముల్, గట్టెదు నీ మృషాచటువికా
రముఁ జూడఁగఁజేసి యిప్పుడున్, దిట్టునురట్టు
వర్థమగు దీనికి నిన్ననఁ జెల్ల దేమియున్.
ప్రభా. 5. 128.

ద్వి. పట్టుఁదిట్టునా కెనఁగకయుండ, బోరన ముని
పుత్రుఁ బ్రోఁతిగాన.

ద్వి. హరిశ్చ. పూ. 2419 పం.

3; ఉపద్రవము. ఆపద.

ఉ గొట్టుతనానఁ దన్ వెడలఁగొట్టిన దిట్టను రట్ట
డంచుఁ దోఁబుట్టువనాట నొండవకపోయితి.
ఉ. రా. 2. 309.

ఉ. రాచకుమారుపోరు భువి రట్టని యెంచక నైజ
వంశమున్, నీచతఁజెందువం చనక నెమ్మది
మామయశోవిలాసనా, రోచితవృత్తియుం దెగి
యనోపకవశైను నీలలోహితుం, జూచిన చూపె
శాపమునఁ జూచుచుఁగాఁ పమిటారి యేపునన్.
ఉ. హరిశ్చ. 4. 35.

(ఉపద్రవకరమని భావము).

ఉ. హత్యకురోయఁజాతురె దురాత్ములై చరి
యించు రాతున, ప్రాతుర్యలు పితివంకవగు

రట్లఁకు దిట్లకుఁజెట్లకోర్చునా, ద్ధత్యవిశేష మెక్కుడిది చం రా. 2. 85.

4. మొఱ (ఫిర్యాదు).

దండకము ... వెన్న చేమాటుగొల్లాడఁగా గొల్లయిల్లాండ్రు వందారవిందాస్యలో రట్టు గావించినన్. పారి. 3 39.

5. గోల, అల్లరి.

పి. పచినతలపోఁత దాఁచెదమంటిమా సిట్టూర్పు గాడ్పులు రట్టు సేయు. వరాహ. 4. 19.

గీ. తనదు చిన్నెలకై యానఁ దలపుసేయ, నడుగ వచ్చిన మనసు రానట్టివాని, రట్టుగావించి మగనాలిఁ బట్టడాసి, తౌర మొఱ్ఱోయటని దుమ్ముత్ర తూరుపెత్తు శుక. 2. 105.

6 చొరవ, సాహసము.

కం. చుట్టలికి మొంతగల్గిన, రట్టునరారాని యొకకురా వాకలపై, నెట్టి సుబుద్ధుల కైనను, బుట్టును రోషంబు దానఁ బుట్టుం జెట్టన్. హంస. 5 39.

సా. అట్టుపిట్టునాసాదివారిది రవ్వరట్టు గంగావమ్మది.

జ. రట్టుకత్తె రట్టుపడు,

రట్టుకత్తె. వి. (రట్టు + కత్తె) సాహసికురాలు. చొరవకత్తె

సీ. అలిగియొంతటిరాజు నాంధ్రయైననుబట్టి పుట్టుపాపలజేయు రట్టుకత్తె. క్రీడా 129.

రట్టుపడు అ. క్రి. (రట్టు+పడు) రవ్వపడు.

కం. చెట్టునను మోనవచ్చిన, పట్టున ధైర్యంబు వదలి పలుమఱుమిగులన్, రట్టుపడి తమకి మదిలో, నట్టిట్టనెనేని నవ్వరా సరివారల్, హరిశ్చ. 4 114.

గీ. బాలభువిదట్టుపడి హరిశ్చంద్రుచేత, లీల భూచక్రమెల్ల సేవించుటకును, నిలఁ దనదు పుణ్యమటుబంచి యిచ్చుటకును, గారణం బేమి గాధికుమారునకును. ఉ. హరిశ్చ. 478.

రడి = రడ్డి. (శ. ర.)

రడ్డి = రడి. వి. (సం. రాట్.) శూద్రులలో నొకతెగవాఁడు.

వ ... శ్రీమతుకారపరతి నచ్చయరడ్డికొడుకు సూరయరడ్డి ద శా. 4 1152.

కం ఎడ్డెతనపుఁ గయిసేతల, రడ్డులు నడచిరి పురస్సరద్వార్యముగా, గుడ్డంబుచక్కఁగట్టఁ, బడ్డమహాశక్తి దివ్యభవన బునకున్. పాండు 3 75.

సీ శూద్రవాసులు శోభిలు. తద్విశేషమ్ము తెనరుఁ గమ్మని వెల్మయని రెడ్డియని రడ్డియని వచింప. ఉం భా 2. 282.

గీ. రాజశేఖరుఁడగు నెల్లరడ్డిరాజు, భూరి సద్గుణనికురుంబ పోచమాంబ శివ న. 1. 07.

వ ...బుధవారమునాఁడు శ్రీమద్దాక్షారామ భీమేశ్వర దేవ(రకు కొండిపత్తిదా ప డ్డి కొడుకు పోతిరెడ్డి తల్లిదండ్రులకుం దనకు ధ(ర్మార్థముగా) బోలు పలువురు బాట్టుగా మూడ పునడపున .. ద శా 4 1185. సాటింగ 2 115.

రణతూర్యము. సం. వి అ న యుద్ధవాద్యము.

రణత్కారము. సం. వి అ. పుం. 1. ఠణఠణధ్వని, గడగడధ్వని, గణగణమనుధ్వని, గలగలలాడుధ్వని, ఘల్లుఘల్లుమనుధ్వని. 2 సామాన్యధ్వని 3. ఝుంకారము, తుమ్మెదల ధ్వని,

రణవెండ్లికొడుకులు. మి వి. బ. ధాన్యవిశేషము

సీ... గౌర, కుంకుమల్ రణపెండ్లికొడుకులు పిమ్మకిగోళ్ళు ప్రయాగలు గొజ్జఁగ్రాలు. హంస 4 128.

వ ...పీతాభోగాలు గౌరికుంకమలు నాగమల్లెలు గొబ్బికాయలు రణపెడ్లికొడుకులు ఈశ్వరప్రియములు .. ప్రబంధ. 112.

రణప్రియము. సం వి. అ. పుం. డేగజాతిలోఁ జేరినపక్షి. (యుద్ధమందిష్టముగలది) (విల్యమ్సు)

రణము. సం. వి అ. పుం. న. 1 యుద్ధము. కయ్యము. పుం. 1. ధ్వని, చప్పుడు 2 ఋణము, 3. గతి, గమనము.

రణరంగము సం. వి అ. పుం. యుద్ధరంగము, యుద్ధస్థలము

రణరణకము. సం. వి అ పుం. న 1. ఉత్కంఠ, ఉద్వేగము

వ ...అని యనేక ప్రకారంబులం బ్రలోచనుండు రణరణక వ్యథాకులిత హృదయుండగుచు నుండె నంత...

కు సం 6 356

2 వియోగము (కే ని.)

రణరణకుఁడు. సం. వి. అ. పుం మన్మథుఁడు, కామదేవుఁడు (కే. ని.).

రణసంకులము. సం. వి. అ న యుద్ధవ్యాకులత, దొమ్మియుద్ధము.

రణాంగణము సం వి అ న యుద్ధరంగము.

రణితము సం. వి. అ. న. మ్రోత.

విశే మ్రోసినది (శ. ర.).

రతకీలము. సం. వి. అ. పుం. శునకము, కుక్క (విల్యమ్సు).

రతకూజితము సం, వి అ. న. మణితము

రతగురువు సం వి. ఉ. పుం. మగఁడు, ప్రియుఁడు.

రతజ్వరము. సం. వి. అ పుం. కాకి (త్రి. ని.).

రతతాలి సం. వి. ఇ. పుం కాముకుఁడు, భోగలోలుఁడు ఈ స్త్రీ. వేశ్య. లంజె

రతనపుగని వి. (రతనము+గని) రత్నాకరము, సముద్రము

కం. విను మనుమఁడ మానుడువులు, వినుమునుపు దలిర్ప నీవు వేటాండు తలఁ, పునమునుండిన నీ రతనపు, గని యిందిక నొరుఁడు దాఁటఁ గలఁడే చెపుమా.

అచ్చ. రా కిష్కిం 82.

రతనపువిల్లు. వి (రతనము + విల్లు) ఇంద్రధనుస్సు (శ. ర.).

రతనము. వి (సం రత్నము) రత్నము, మణి.

చం. రతనపుఁ గోటఁ గ్రుమ్మినను రాలెడు కెంపుల గద్దలోపలన్,

దశా. 1 86.

కం సుతుఁ డనుమఁ దగునె ముద్దుల, రతనమ్మైన యో యిదే దొరతనమ్ము నృపా.

సారంగ 3 61.

ఉ. తెల్లని దీవి తమ్మినెలదేఁటి వలెన్ దగునొక్క బంగరిన్, వల్లని వాని లచ్చిఁ తనంబును మచ్చ యెదం దలిర్ప రంజిల్లెడు వానిఁ జుట్టు లగుఁ జిందమునందినవానిఁ బెంపుసొంపెల్లెడఁ గల్గు పాల్కడలి యిల్లటపల్లునిఁ గాంచి రయ్యెడన్.

రామా 3 44.

(రతనము = కౌస్తుభము)

గీ. మానికము రతన మనంగ మణి చెలంగు.

ఆం. భా 2. 278.

జ. రతనపు విల్లు, రతనాల కుప్పె.

రతనారీచము. సం వి అ. పుం. 1. కుక్క. 2. రతికూజితము, మణితము. (రతనారాచము)

రతనారీచుఁడు. సం. వి. అ. పుం. కామదేవుఁడు, మన్మథుఁడు. (రతనారాచుఁడు)

రతనాలకుప్పె వి. (రతనాలు+కుప్పె) భూషణవిశేషము.

సీ రతనాల కుప్పె సౌరపు జడకుచ్చులు శశిపూల చందురుల్ సరిగెలు చెవులను ...

చెన్న. 2. 207.

రతనిధి. సం. వి. ఇ పుం. కాటుకపిట్ట.

రతము సం. విశే. (అ ఆ.అ.) 1 అనురాగముగలది. 2. ఇష్టముగలది. 3. తదేకాయత్తమైనది.

వి అ న 1 ఆనందము, సంతోషము. 2 రతి, మైథునము 3 గుహ్యావయవము

రతవ్రణము సం. వి. అ. పుం శునకము (త్రి ని),

రతహిండకుఁడు. సం. వి అ పుం. 1 స్త్రీని బలాత్కరించువాఁడు, స్త్రీలఁ జెఱుపువాఁడు.

రతాంఘ్రి సం. వి. ఈ. స్త్రీ. కుహేళి, మూడమంచు (త్రి. ని.)

రతి వి రత్నముల తూనికయం దుపయోగించు పరమాణ విశేషము, ఒకానొక యెత్తు.

సీ. అతివినోదముగాఁగ రతుల మెప్పించు నీ పచ్చల
కడియాల పద్మగంధి.

విజ. వి 1 16.

రతి. సం వి ఇ స్త్రీ. 1 ఆనందము, సంతోషము 2. ఆసక్తి, తత్పరత 3 పరమప్రీతి. 4 వలపు, ప్రేమ, శృంగారరసస్థాయి భావము. 5 రత్యానందము, రతిసుఖము. 6 సురతము, మైథునము 7 మన్మథుని భార్య యగు రతీదేవి, 8. యోని, ఆఁడుగుఱి. 9. చంద్రుని పదియాఱు కళలలో నాఱవదియగు కళ.

రతికుహరము సం. వి. అ న. స్త్రీ గుహ్యము, ఆఁడుగుఱి, యోని

రతిపతి సం వి. ఇ పుం కామదేవుడు, మన్మథుడు

రతిప్రియుఁడు సం. వి అ. పుం కామదేవుడు మన్మథుఁడు

ఇట్లే రతిరమణుఁడు మొ.

రతిబంధము. సం. వి అ పుం. సురతమందలి భంగిమ.

(నాగపాశము, లతావేష్టము మొ.)

రతిమందిరము సం. వి అ. న 1. స్త్రీ గుహ్యావయవము, ఆఁడుగుఱి. 2, మైథున గృహము. ఇట్లే రతిగృహము మొ

రతిమద సం వి ఆ స్త్రీ అప్సరస. ఇట్లే రతేమద (వై ని).

రతిలక్షము. సం వి. అ న మైథునము, సురతము.

రతిత్వర. సం వి ఆ. స్త్రీ. ఒకానొక ఓషధి. వాచ.

రతిబు వి ఆహారము.

పంచచామరము,

రతీశబాణసంపదన్ నిరాకరించుమే వహో, రతీ
శకామినీ మనశ్శరవ్యవింటియల్లెకా, రతీర్వరుల్
కురుల్, మనోజరాజసైంధవాళికిన్, రతీబొసంగు
మోవి యప్పురంధ్రి నెన్న శక్యమే.

చంద్రా 4. 142.

మ .. పెం, దొగలేఁ దూఁడు రతిబు వారువవ్రు
బల్ తూ పేసి వారించుచున్ చంద్రా. 6. 86.

రతువు సం వి ఉ పుం. వార్తాహరుఁడు, దూత

స్త్రీ 1. నది 2. బంధనము 3. మార్గము.

రత్నకందళము. సం. వి. అ పుం. ప్రవాళము, పగడము

రత్నకంబళము. సం వి. అ పుం ఒకరకపు కంబళి.

వ. ... రత్నకంబళములు దుద్దుకంబళులు జముకాణంబులు తివాసీలు పట్టుచాఁపలు

ప్రబంధ 805

రత్నకంబళి (డ). మి. వి. రత్నకంబలము, ఒక విధమగు తివాసి.

సీ. రవలపావలు చామరంబులు రత్నకంబళ్లు
నీరాజనభాజనములు, గీ. మొదలుగాఁగల
వస్తుసముత్కరములు, కరముఁ [illegible] వెడలిరి
సరసిజాక్షులు. [illegible]. 4 122.

చం. విరితొగ చందువా తెగల పేడు యానడి
యంగణంబులోఁ, బఱచిన రత్నకంబళిని
బాగుగ నూరెపుటంపుగద్దియన్, పజలు
మెఱుంగు బంగరపువన్నె జగబుకు సాలి
వాసిపై, ధరణిజతో వసించెఁ బతి తత్కృత
లాలనచేతులూనుచున్. ఉ. రా. 6 128.

సీ. [illegible] బళ్లు సూరుత్తుకుత్తిరి పట్టుదిండ్లు

సేమంతి పూచెండ్లు గంద, వొడులు
సావంవో. 1. 1,9.

రత్నకేళితములు వి. బ. వస్త్రవిశేషము.

వ ... ద్రౌపదీ స్వయంవరంబులును ... వసంత విలాసంబులునురత్నకేళితంబులును.
ద్వా 3. 188.

రత్నకూటము. సం. వి. అ. పుం ఒకానొక పర్వతము.

రత్నగర్భ. సం. వి ఆ స్త్రీ. వసుంధర, భూమి.

రత్నగర్భము, సం. వి అ పుం. సముద్రము.

రత్నగర్భుఁడు. సం. వి. అ. పుం. 1. కుబేరుఁడు. 2 సముద్రుఁడు

రత్నద్వీపము. సం వి. అ పుం. న సుధా సముద్రమందున్న ఒక ద్వీపము (వాచ).

రత్నధేనువు. సం వి ఉ. స్త్రీ. ఒకానొక మహా దానమునకై నిర్మింపఁబడు మణిమయమైన గోవు (వాచ)

రత్ననిధి సం. వి ఇ. పుం. 1 సముద్రము 2 విష్ణువు 3. మేరువు. 4. కాటుకపిట్ట (విశ్వము).

రత్నము సం వి అ న 1 మణి, మాణిక్యము, వజ్రమౌక్తికాద, 2. అమూల్యవస్తువు, ప్రియపదార్థము. 3 (సజాతీయుఁడు) శ్రేష్ఠమైన పదార్థము. ఉదా :— పుత్రరత్నము, స్త్రీరత్నము మొ 4. అయస్కాంతము, సూదంటురాయి. 5 వజ్రము (రాజ. ని.). 6. నీరు, జలము (కే. ని.).

రత్నముఖ్యము సం. వి అ. న. వజ్రము

రత్నవతి. సం. వి. ఈ స్త్రీ రత్నగర్భ భూమి.

రత్నవరము. సం వి. అ. న. బంగారము. (వై. ని.).

రత్నసరులు తె. వి. బ. ధాన్యవిశేషము.

సీ. వరిక రాజనాలీశ్వరప్రియములు రాచపూరాజ
నాల్ రత్నసరులు. హం. స. 4 129

వ. .. రామబాణాలు కటకసరులు రత్నసరులు జీనిసరులు. ప్రబంధ. 112.

రత్నసానువు. సం. వి. ఉ పుం. మేరు పర్వతము.

రత్నసువు. సం. వి. ఊ. స్త్రీ. రత్నగర్భ, భూమి.

రత్నహస్తుఁడు. సం. వి. అ. పుం కుబేరుఁడు (వై ని.)

రత్నాకరము. సం. వి. అ. పుం. 1. మణుల గని. 2. సముద్రము.

రత్నాచలము. సం. వి. అ. పుం దానార్థము కల్పించిన మణిమయపర్వతము.

రత్నాభరణము. సం. వి అ. న. రత్నభూషణము, రత్నములతో జేసిన నగ.

రత్నావళి. సం. వి. ఈ. స్త్రీ. 1. రత్నహారము, మణిసరము. 2. రత్నసమూహము. 3. శ్రీహర్ష రచితమగు నొక నాటిక

రత్ని. సం. వి. ఇ. పుం. స్త్రీ. మూర, మోఁచేయి మొదలు పిడివఱకుఁగల ప్రదేశము. పిడివెలితి మూర.

రత్యంగము సం వి. అ. న. స్త్రీగుహ్యము, ఆఁడుగుఱి.

రథకడ్య. సం వి ఆ. స్త్రీ. రథసమూహము.

రథకారుఁడు సం వి అ. పుం. 1. రథములు చేయువాఁడు, తేరుచేయువాఁడు 2. వడ్లవాఁడు. 3. క్షత్రియునివలన సంకరజాతి స్త్రీయందుఁ బుట్టినవాఁడు, సంకరజాతివాఁడు.
(వై. ని.)

రథకుటుంబి. సం. వి న్. పుం. సారథి, తేరునడపువాఁడు

రథగర్భకము సం. వి. అ. పుం. పాలకి

రథగుప్తి సం. వి. ఇ. స్త్రీ. సంఘర్షణము (తాఁకుడు) వలనఁ గాపాడుటకై రథముపై గఱ్ఱతోఁ గాని యినుముతోఁ గాని కట్టిన యావరణము. శత్రుశస్త్రాదులలోపలఁ బడకుండఁగ కాపాడఁబడిన (ఆవరణకట్టఁబడిన) రథమధ్యభాగము

రథచరణము. సం. అ పుం. 1. బండిచక్రము, 2. చక్రవాకపక్షి ఇట్లే రథపాదము మొ

రథచర్య సం. వి ఆ స్త్రీ రథోపయోగము, రథ ప్రయాణము.

రథద్రువు. సం. వి. ఉ. పుం. తినాసము (వృ వి).

రథనీడము. సం. వి అ. పుం. రథముయొక్క చివరిభాగము (వై.ని)

రథము. సం. వి. అ పుం. 1 తేరు, బండి, శకటము 2 పాదము, అడుగు. 3. అవయవము 4. శరీరము, దేహము. 5 రెల్లు. 6. తినిశము (వృ. వి) (వాచ) 7. చక్రవాకము(వై ని).

రథయాత్ర. సం వి ఆ. స్త్రీ రథోత్సవము, రథముపై దేవతావిగ్రహ ముంచి యూరేగించుట.

రథసప్తమి సం. వి ఈ స్త్రీ. మాఘశుక్లసప్తమీ తిథి.

రథాంగనామము. సం వి న్. పుం చక్రవాకపక్షి ఇట్లే రథాంగాహ్వయము మొ.

రథాంగపాణి సం వి ఇ. పుం. చక్రపాణి, విష్ణువు.

రథాంగము. సం. వి. అ న. 1. బండిచక్రము, 2 విష్ణునియాయుధమైన చక్రము 3. కులాల చక్రము, కుమ్మరిసారె. పుం. చక్రవాకపక్షి.

రథాభ్రము సం. వి. అ. పుం. రెల్లు. (వృ వి). వేతసము, నీటిప్రబ్బలియని (వాచ).

రథాంగాహ్వయము సం వి. అ. పుం. చక్రవాకము. (శ. ర.).

రథి సం. విణ (న్. సీన్) 1. రథముపైనెక్కి పోవువాఁడు 2. రథాధిపతి.

వి న్. పుం 1. రథిరుఁడు, రథయజమానుఁడు, 2. రథముమీఁదనుండి యుద్ధముచేయు యోధుఁడు.

ఈ. స్త్రీ. ఎద్దులుగట్టిన బండి, గంత్రి (కే. ని.).

రథికుఁడు. సం. విణ. (అ. ఈ అ) 1. రథము (బండి) మీఁద వెళ్ళుచున్న వాఁడు, రథముపైఁ బోవుచున్నవాఁడు, 2. రథయజమానుఁడు, రథముగలవాఁడు.

రథిని. సం. వి ఈ స్త్రీ రథసమూహము, బండ్ల మొత్తము.

రథినుఁడు సం. విణ (అ ఆ అ) రథి

రథిరుఁడు సం వి అ. పుం = రథినుఁడు

రథోపస్థము సం వి. అ. న. రథమధ్యము

రథ్య. సం వి ఆ. స్త్రీ 1. రథములుపోవుమార్గము. పెద్దత్రోవ, రాజమార్గము. 2. పెక్కుత్రోవలు కలసికొనెడిచోటు, అవత్తి 3. రథసమూహము. బండ్ల సమూహము.

రథ్యము సం వి అ పుం. 1 రథాశ్వము, తేరు గుఱ్ఱము బండిగుఱ్ఱము 2. రథావయవము. రథముయొక్క యొక భాగము, చక్రము మొ.

రదచ్ఛదము సం. వి అ. పుం. పెదవి, పెదవి.

రదనచ్ఛదము సం వి అ. పుం. పెదవి, పలు కప్పు (శ ర)

రదనము సం వి అ. పుం రదము

రదము. సం. వి. అ పుం 1 పగులువాఱుట, బ్రద్దలగుట 2 గోఁకుట, గీఱుట 3. దంతము 4. ముప్పదిరెండు సంఖ్యకు సంకేతపదము.

రది సం. వి న్ పుం. దంతములుగలది, దంతి, ఏనుఁగు.

కం. రదిఁగొను మచ్చొటనులే, పొదప్రాణాపత్తి
లోకమున ననవుడు ... భా. అను 1.72.

రద్ది. వి. 1. అల్లరి, గోల.

కం ముద్దుల కొమరుని ద్రేతల, [illegible]ద్దుఱక్త తల్లి
ఱోల రజ్జునఁ గట్టన్, బద్ధుఁ డు [illegible],
మద్దులవంటఁ గూల్చె జనన[illegible] [illegible]డన్.
[illegible] 177.

సీ .. [illegible] యెవ్వతె[illegible] జెప్పకొండు,
నంటి నామటి వీనికంటె [illegible]వెక్కుడగు
వాఁడు లేఁడు ... [illegible] 138.

2 [illegible].

సీ. [illegible] రద్దిగాఁ దెలంగింపక పలుమాఱు
వెఱ్ఱినె పలుకుచుండు. అని. 3 16.

రద్దు వి. 1. అల్లరి.

ద్వి. పుట్టు గొడ్రాలిని పురవీథి నడుమఁ, బట్టి యీడ్చుచు రద్దు పద్దుచేయుఁగను
ద్వి శ. సా. 3 166 పం.

సీ. కోళ్ళసాఁకిన బొంతకుండలో విష్ఠించుఁ గొద్ది తొత్తులపొందు రద్దుకీడ్పు. వేణు. శ. 15

2. కొట్టివేఁత, తీసివేఁత. (శ. ర.)

రపరము నం. వి అ పుం. మండూకము, కప్ప. (కే. ని.)

రపరుఁడు నం విణ (అ ఆ అ) విద్వాంసుఁడు (కే. ని)

రవణము వి. 1 గర్వము

ద్వి. పోఁడి ప్రజంఘచాయలఁ గ్రిందుపఱచి, కపు రంబు చవచవగా నాడిమంచు, రపణంబు విడియించు రమణఁ జెన్నొందు, నహిరాజ శయనంబు నందు ద్వి. పరిమ 4 304 పా.

2 ఉత్సాహము.

మ. అపుడాంగీరసముఖుండుఁ దత్సతియు నత్యానంద సంధానతన్, వ్యాసకాంతాజనముల్ మహీసుర పురంధ్రీరత్నముల్ గొల్వఁగా, రపణం బుప్పతిలం దదంఘ్రివిభవారంభంబు గావించియు, చ్చపలాక్షీమణికి న్వివాహ మొనరించం గార్య మూహించుచున్. శుక. 1 364.

విణ గొప్పది ఘనము

సీ రపణంపుఁజెమ్మ ముత్తెపుఁ గంటసరితోడ మెడకప్పు కస్తూరి పెడఁగుతోడ.
పాంచా. 3. 76.

రవము. వి 1. అధికారము.

కం. చెపమేమియు లేక యె తన, రపమైతము బాధ పఱుప రాక్షసుమీఁదన్, గుపితాత్ముఁ దపసులు, శపియింపగఁజాలరైరి జలజుమహిమన్. సీతావి. 1. 25.

2 చెల్లుబడి

చం. ... భువనబంధుఁడులేని యరాజకంబుచేఁ, దన రపమై చరించె వసుధాస్థలి చీకటి పాలెగాఁడొగిన్. అని. 3. 8.

సీ. చెల్లుబడికిఁ బేరు చెలఁగును రపమన...
ఆం. భా. 3. 32.

విణ. 1. అధీనము.

చం విరహులఁజంపసాగితివి వేయన నేమిడికూరు ముక్కఁడిన్, బరఁగినదోఁడుఁబోతులరవం బనుమాట నిజంబెపో శశీ. హంస. 5. 285.

2. ప్రచురము.

ఆ. ఇరులుగొనుచు దిక్కులెల్లఁ దిక్కువపడఁ దమ రపం బనంగ దట్టమగుచు, చేతికందివట్టు చెన్నువింతగఁ దోఁచె, నంబు గర్భనూతనాంబుదములు
శివలీలావిలాసము (కొమ్మన) 1. ఆ.

వ. ... అవరాహంబు.

చం. ... ఎల్లెడం, దన రపమై చరించునతిదారుణ లీలవనాంతరంబునన్. విక్ర. 2. 128.

కం. అమరఁగలతికలు,దరువులు,దమరపమై పసిమి మిసిమి దగ్గరమిగులం, గొమరై ప్రౌఢాక్ష ఛాయల, గుములై యెలదోఁట యనఁబుగొన లుం చాటెన్. విప్ర. 2. 24.

రవ్వ. వి రాయివంటి గట్టివస్తువు. (ఇది రాయితోఁ గూడి ప్రయోగింపఁబడును, గాని స్వతంత్ర ప్రయోగము లేదు)

చం. పయిఁబయిఁ బండుకొల్చు విరిపైఁడియు గట్టి దినుసు రాయిరవ్వయు మఱిబంటుజాని నలుఁబైరముఁ బెయ్యముఁ జేనుఁజెట్టులో, నయిన సమస్తసంపదలు... కళా. 6 86

కం. ఇదిరాయిరవ్వపల్లం, బిదిమిట్టిది మాకుమఱ్ఱి యిదిపామిదిగా,మిదియని వివరింపఁగఁజెట్టి దమై యొప్పెసఁగునక్కటికి చీకటిలోన్.
వెం. పంచ. 4. 244.

రప్పించు. స. క్రి. (√వచ్చు) 1. రావించు, రాఁజేయు.

కం. నటనాహంకృతిఁ దమలోఁ, జిటపొటి జగ
డంబులూర్వశి రంభలకుం, బోటమిన మే తెర్పు
ఉపఁగ, నిట నిను రప్పించె నిర్జరేశ్వరుఁ
డధిపా. విక్ర. 2. 37.

సీ. పతికలావతి యనుజాలిఁ బద్మనయన, దమ
సహోదరి గారాపుదాదికూఁతు, నంతికమునకు
రప్పించి యాదరించి, వర్మసాక్షిణిఁ గావించి
నగుచు పలికె. నైష. 3. 54.

కం క్రమమున ధరణీశరణ, క్షమమగుతద్ధర్మనీతి
చాతుర్యవిశేషము శేషమరసి యధిక, ప్రమ
దుఁ డయి ప్రసంగవశత రప్పించి తగన్.
రాఘవ 3. 5.

2. కలిగించు.

ఉ. ఉంచినయగ్రహారముల నున్నతవైఖరి విద్య
లెల్ల, రప్పించిన విప్రవక్త్రముల, బెంచిన
వన్యవనోత్కరంబులన్, నించిన బత్తటాకముల
నెమ్మిగనందగు వెంగళాంబ, యఖ్యాంచిత
కీర్తిసౌధవిశదాక్షర సూనమరాళ రాజమై.
వసు. 1. 64.

ద్వి. మానంబు దప్పించి మనసు నొప్పించి. దీనత
రప్పించి దిగులు దెప్పించి.
ద్వి. హరిశ్చ పూ. 1613 పం.

రప్పు హిం. వి. పోగుతీయుట (శ. ర)

రబాబు. వి. (హిం. రబాబ్) వాద్యవిశేషము.

గీ. గోటివాద్యంబు కిన్నరమీటుబడ్డి, వాద్యము
రబాబు వగలు సర్వంబు మెఱయ, దురుసు
గతిఁ జూపఁ బార్వతీవరుఁడు మెచ్చి, జాయసరి
గంచుపయ్యంటఁ జక్కఁగఁ జేర్చి. కువల. 4. 112.

గీ వేటుగజ్జెలు మద్దెల వీణచెంగు, ముంశిసాంగంగి
తిత్తి కిన్నెరరబాబు, శంఖకాహళాది వాద్యములొ
సరసరీతి, పాటశ్రుతిఁగూడి నాదమేర్పాటు
సేయ. మల్లుపు. 4. 64.

వ. ... పికిళులు బచ్చికోళ్లు రుద్రవీణియలు
స్వరమండలంబులు తంబుఱులు కిన్నెరలు
రావణ హస్తంబులు బాబులు ...
ప్రబంధ. 605.

రభసము సం. విణ (అ ఆ అ.) 1. ఉగ్రమైనది, తీవ్రమైనది. 2 తొందరగలది, అతిత్వరగలది. 3. సంతోషము గలది, ఆనందముగలది.

4. గొప్పది.

వి అ పుం. 1. తొందర. 2. ఆలోచింపక పని చేయుట. 3 కోపము, కోపావేశము. 4. హర్షము. సంతసము. 5. ఔత్సుక్యము. ఉత్కంఠ.

రభసుఁడు సం. వి అ. పుం. మ్లేచ్ఛుఁడు. (కే. ని)

రభస్సు సం. వి. స్. న. రభసము.

రభువు. సం. వి. ఉ. పుం. వార్తాహరుఁడు, దూత. (వై. ని).

రమ. సం. వి. ఆ. స్త్రీ. 1. విష్ణుభార్యయగులక్ష్మి. ధనాధిష్ఠానదేవతయగు లక్ష్మి. 2. సంపద.

3. శోభ, కాంతి.

రమకుఁడు సం. విణ. (అ. ఆ. అ) క్రీడాపరుఁడైనవాఁడు, ఆటలాడువాఁడు.

వి. అ. పుం. ప్రియుఁడు, ప్రేమపాత్రుఁడు.

రమరధ్వని. సం. వి. ఇ. పుం. ఇంగువ, హింగువు.

రమరము. సం. వి. అ న హింగువు, ఇంగువ.

రమరుఁడు సం. విణ. (అ. ఆ అ.) క్రీడనశీలుఁడు. (కే. ని)

రమణ—రాణ. వి. (సం. రమ్యామ్) 1. ఒప్పిదము.

క. ...రమణను వైశ్రవణు చైత్రరథమునకు
సమానముగా దీనిని... భా. ఆది. 4.15.

మ. తమవక్త్రాధరకేశయౌవనయశోద్దామ ప్రభా
వంబులన్, రమణం బోలుదుమన్న ...
కు. సం. 7. 333.

2. ప్రేమము, ప్రీతి.

ఆ. అతులమగుచు దివ్యమైన యా మోక్షమా,
ర్గంబు చూపవే యు రమణతోడ.
భాగ. 5 172.

మ. రమణం గెక్కె సరోవరం బనిఁ జూన్ రాజీవ
రాజీవ, సత్సమదాళివ్రజ చక్రవాకబకహంస
క్రౌంచనాదంబులన్. భార ఆది. 6. 172.

గీ. రాజనందనపాలికి రమణ నరిగి
దశకు. 6 167.

గీ. రాము డాదిత్యకులభర్త రమణ వచ్చి, కరుణ
సేయ నంతకఁ దగుగట్టితాల్మి.
రాఘవ. 3 35.

3. ఆనందము, సంతోషము.

సీ. మందాకినియును గాళిందియు నిరుచక్కి
రమణంబై వింజామరంబు లిడిరి. హర 4. 62.

ఆ. రాజసుతులతోడ రమణఁ బాండవధృత,
రాష్ట్రసుతులు వృద్ధరాజులొద్దఁ, దద్దయును
ముదమునఁ దమతమ విద్యలు, మొనసి రెల్ల
జనులు మెచ్చి పొగడ. భార. ఆది. 6 11.

గీ. రమణ నారామలక్ష్మి యారామవిభుని, బూజ
గావించు చందానఁ బొల్పె నపుడు.
ఉ. రా. 6. 25.

4. ఆసక్తి.

ఆ. పొలుచు ద్రుపదరాజపుత్త్రీస్వయంవర, రంగ
మునకుఁ జనిరి రమణతోడ.
భా. ఆది. 7. 165.

ఆ. . హృదయహారి వివిధ, రత్నరాజి సుంద
రంబైన మగధేశు, రథము పంపఁ బనిచె రమణ
తోడ. భార. సభా. 1. 214.

5 ప్రసిద్ధి

సీ. బ్రహ్మభాగవతాది పదునెనిమిది పురాణము
లలో స్కాందంబు రమణఁ గాంచు. సురా. 8.

6. విధము.

సీ. కప్పారు రేణువు కమలాప్త బింబంబు రాహు
మండలమున రమణఁ గప్పు
భా. భీష్మ. 1. 242.

వ. .. యోగంబులం దాత్మయోగంబు రమణ
నోషధులయందు యవల నొప్పఁగను.
భాగ 12. 48.

కం. శ్రీరామ మంత్రి వరద సు, ధీరత్న ముకుల
వధూటి దీపించు య, శోదార రమణీరమణ విష్ణు,
శ్రీరంజిత కొండమాంబ చిరపుణ్యమున్
పాండు. 1. 56, భార. శాం. 4 62.

7. ఇది కొన్నిచోట్ల వాక్యాలంకారముగ నుప
యోగింపఁబడును.

గీ. జనులు నిగ్రహానుగ్రహశక్తుఁడైన, రాజు
శాసనముఁ జేసి రమణతోడ, నోలిఁ దమతమ
మర్యాద లొక్కనాఁడుఁ, దప్పవోఁడుదు రిమ్మ
హితలమునందు భార అర 3 350.

ఆ. రమణతో వనాంతరమున రేతస్స్కంద,
మయ్యె నవనిపతికి నెయ్యమొనర.
భార. ఆది. 3 27.

సీ. .. రాక్షసంబు నాసు, రంబు గాంధర్వంబు
రమణఁ బైశాచంబునను నెనిమిది వివాహముల
యందు. భార. ఆది. 4. 54.

రమణవోలె—విధముగా.

సీ. దేవతానదికి శోభావహమ్ముగ హేమరాజీవ
ముదయించు రమణవోలె.

ఆ. మానినీలలామ మేనక కుదయించె రాజవదన
శైలరాజకన్య కు. సం. 3. 272.

చూ: రమణకెక్కు. రమణించు.

రమణ సం. వి ఆ. స్త్రీ 1. భార్య. గృహిణి.
2 మనోజ్ఞ స్త్రీ. ఇంపైన యాడుది.

రమణకెక్కు అ. క్రి. (రమణకు+ఎక్కు) వన్నె
కెక్కు, శోభిల్లు

సీ. కరగత చక్రవిక్రమశక్తి నెవ్వాని రాజరా
జత్వంబు రమణకెక్కు. వసు. 1. 13.

రమణము సం వి. అ. పుం. 1. గార్దభము, గాడిదె.
2. వృషణము. 3. మహారిష్టము, వేము (వృ. వి).
న. 1. క్రీడ, ఆట. 2. సరసము, ముద్దులాట.

వినోదము. 3. రతి, మైథునము 4. ఆనందము, సంతోషము. 5. జఘనము. 6. జంబూద్వీపమందలి నవవర్షములలో నొకటి రమ్యకవర్షము. 7. పటోలీమూలము, పొట్లవేరు.

రమణి సం. వి. ఈ. స్త్రీ. 1. మనోహరురాలగు యువతి. 2. భార్య, గృహిణి. 3 స్త్రీ, ఆఁడుది. 4. కలబందచెట్టు, బాల (వృ. వి.).

రమణించు = రవణించు. అ క్రి. (√రమణ) ఒప్పిదమగు, ఒప్పు.

గీ. అప్పురంబున రమణించె హర్మ్యచయము.
నిర్వ. 1. 52.

రమణీయము. సం. విశే. (అ. ఆ. అ) 1. మనోహరమైనది, అందమైనది.

రమణుఁడు. సం. వి. అ. పుం. 1. ప్రియుఁడు, భర్త. 2. కామదేవుఁడు, మన్మథుఁడు 3 అర్జునుఁడు

రమతి. సం వి. ఇ పుం. 1. కామదేవుఁడు, 2. ప్రియుఁడు, నాయకుఁడు. 3. స్వర్గము. 4. సమయము. 5 వాయసము, కాకి. 6. కాముకుఁడు (వాచ.) 7. పఠ (కే. ని.).

రమము. సం. విశే. అ. ఆ. అ. ప్రియమైనది, ప్రేమాస్పదమైనది.

వి. అ. పుం. 1. సంతోషము, ఆనందము 2 అశోకవృక్షము (వృ. వి.),

రమరమి = రమారమి. వి. క్రమము (శ. ర.).

రమాకాంతుఁడు. సం. వి. అ. పుం. విష్ణువు, లక్ష్మీపతి. ఇల్లెంమాపతి, రమాప్రియుఁడు మొ

రమాప్రియము. సం. వి. అ. న. పద్మము, తామర పువ్వు.

రమారమి = రమరమి. వి. క్రమము.

పంచచామరము. రమాకుమారసారె పాంథశాలి
మెంచనిట్లులీ, రమ్యాయుమాధినాధుతోడ రాయి
డించి మించినే, రమాని తార నీకునుం దురంగ
మొక్కకీరమా, రమారమిన్నెలంగ కౌరరవ్వ
సేయ సాఁమా. కృష్ణ. 4. 81.

రమి(యి)ంచు సం అ క్రి. 1. క్రీడించు.

ఉ. భూవిభుఁ డెప్డు భూమిసతిఁ బొంది రమింప
మహోన్నతుం డగున్ భార. శాం. 3. 125.

2 ఆనందించు

కం. సమరమునప్పుడు నీకీ, యమృత పదప్రాప్తి
హేతువగు సమ్యగ్బోధము వివరించితి
వచలత, రమింపు మిందెపుడు శమధురా
ధుర్యుఁడవై. భార. అశ్వ. 1. 224.

స క్రి. సంభోగించు.

మ. జనరాంద్రన్ రమియింపఁ గానరతి భాస్వ
చ్చంద్రికారాత్రులన్, సవిశేషంబగు విద్య
నైన నసినైన న్వైరులం గెల్చి ప్రాభవమొప్పన్
యశమొందఁ గానరు జనుల్ . ..
మల్ల భూ. 3. 46.

రముఁడు. సం. వి. అ. పుం. 1. ప్రియుఁడు, భర్త 2. మన్మథుఁడు కామదేవుఁడు

రమ్య. సం. వి. ఆ. స్త్రీ. 1. రాత్రి. 2 స్థలపద్మిని (వృ. వి.).

రమ్యకము. సం. వి. = రమ్యము.

రమ్యపుష్పము. సం. వి అ. పుం. శాల్మలివృక్షము, బూరుగుచెట్టు (వృ. వి)

రమ్యము. సం. విశే. (అ. ఆ. అ.) మనోహరమైనది, అందమైనది.

వి అ పుం. 1 చంపక వృక్షము 2 బక పుష్పము (వృ వి.)

వి. అ. న. 1. పురుషుని శుక్రము. 2. పటోలీమూలము, పొట్లవేరు. 3. జంబూద్వీపాంతర్గతమైన నవవృషములలో నొకటి.

రయము. సం. వి. అ. పుం. 1. నదీప్రవాహము, ప్రవాహము. 2. వేగము, వడి, త్వర.

రయి. సం. వి. ఐ. న. 1. ధనికుఁడు, డబ్బున్నవాఁడు. 2. జలము, నీరు.

రయిక. — దేశ. వి. అవిక, కంచుకము (వా., శ. ర.).

రయిష్ఠుఁడు సం. వి. అ. పుం. 1. కుబేరుఁడు. 2. అగ్ని 3. బ్రాహ్మణుఁడు (అ. ని.)

రరాటము సం. వి. అ. పుం. లలాటము, నొసలు

రల్లకము సం. వి. అ. పుం. 1. ఉన్నిబట్ట. రోమవస్త్రము, కంబళము 2. నేత్రలోమము, కనురెప్పవెండ్రుక. 3. మృగభేదము.

రవ¹—రవ్వ¹. విణ. 1. చిఱు, అల్పము (దీని యామ్రేడిత రూపము రవరవ).

సీ. ఒకచోట సాలభంజికలు గీలు వన్నిన ము
పెంపురవ గొండ్లి పంథవింప నైష. 7. 150

మ. పొంతీచూపులె తేఁటి ఱెక్కలు గాడ్పుం
బోదతేఁదాఁకుడో, కలవెజాలు మెఱుగు
పుప్పొడులరేకల్ మీఱగుత్తులై, ... రుం బెజ్జపుమావిజంతికలఁజెన్నారన్.
చంద్రా. ... 109.

ద్వి. రవ పగానుప్పు వగూడి సొంటి, లవణ
మైన చల్లని మజ్జిగయును
అ. మ. క. 5. 248 పొ.

2. సన్ననిది, సున్నితము.

సీ. చిత్రముకూలంబు చెలువుమీఱఁగఁ గట్టి పైపైడి
మొగ్గలఱవిడదొడఁగి. చెన్న. 2. 238

వి. (సం. లవః) 1. వజ్రము

సీ. రవలపాదల దావి రంగారు బంగారుతమ్ములఁ గేలు
హస్తములదాని. గీ. ఒక్కవిద్యాధరుని గాంచె
యోగివరుఁడు. దశా. 2. 10.

కం. కవిలేని రాజు కీర్తియు, రవిలేని నభంబు రూప
రసభావములం, జవిలేని భామపొందును, రవలేని
విభూషణంబు రహి నరసింహా. నరస. 5. 109.

ఉ. ఆ రమణీలలామ రవయందెలు ఘల్లుమనంగ లేచి.
ఇందు. 2. 109.

సీ. రవయుంగరంబుల రత్నాల దీప్తులు వాలారు
గోళ్లపై తళుకొత్తర. హం. 5. 44.

2. ఖండము.

కం. రవరవలు వెలపునీలఁపు, రవఁణముతోడఁ
జెలియ రాకకచంబుల్, కవకవనవ్వున్ పలిజ,
క్కవకవఁగలకంఠ, కంరి కరినకుచంబుల్.
విజ. వి. 1. 85.

గీ. నుంటి గాడ్పులనుదుటి కస్తూరిబొట్టు, రవలు
రాలంగ నాతఁడా రాజుఁ జూచి కువల. 2. 48

గీ. తళుకు వజ్రంపురవలయందంబు గులుకు,
పలుకుదురు తేట ముకురబింబములవంటి, చెక్కుఁ
గనవచ్చి కెంపుల చొక్కడంపు, గమ్మెమ గ్రమ్మఁ
బలికె నాకలికి యుపుడు. ఆని 3. 68, 7. 3.

3. ... రేణువు

... సన్నిటి జొబ్బిల్లు పచ్చ ప్రవ్వఁదినె మీఁద పుప్పొడి
రవ పాదుకొల్పి యయా. 5. 89

... చిమ్మిరేఁగెడు కప్పురంపుఁ వఁ జెందు నీ యేడా
... శుక. 1. 1..

జ. ఏకాణము, రవపాళము, లవసెల్ల.

రవ² (సం. రవః) ధ్వని.

విభవేంద్రుండు విరూరిశాసన మహావిఖ్యాతి
రామానుజ, ప్రభువేదాద్రిలిఖించు ప్రాయసము
తౌరా పెద్దసంగావనీ, విభుచిత్తంబు నెఱింగి గంట
మురవల్ విద్యావధూనూపుర, ప్రభవప్రౌఢరుఘళం
ఝుళాంఘటి సౌభాగ్యంబు గల్పింపఁగన్.
పాండు. 1. 81.

జ. రవమంచము.

రవ³. వి. రవగాలు, అశ్వగతి విశేషము.

సీ. సింగంపుఁగొదమ తేజీరావు రవద్రొక్క పొగరెక్కి
త్రిశిఖుండు దగిలివెడలె రామా. 8. 93.

జ. రవగాలు, రవనడ.

రవ సం. వి. అ. స్త్రీ. ప్రత్తిచెట్టు (వై. ని.).

రవకారము. వి. (√రవ¹.) పలుచని గచ్చుపూఁత (శ. ర.)

రవగాలు వి. (√రవ³) అశ్వగతి విశేషము.

చం. జనవర మౌళి కొంతవడి సాహిణిని వ్వెఱఁగంది
చూడ జో, దవరవగాలు చూపుచు హుటాహుటి
నేఁగి పరాకు వీరుపీ, రనితము దెల్ప వందఱు

రయంబున వెంబడ వాగెనల్లిరియు. య్యనఁగను
మూసికన్ దెఱచునంతటిలో మునిసీమఁజేరఁగన్.
శువల. 2. 58.

చం. పతియలతేజి నెక్కి వరపాలురు గొల్వ హయాధి
రోహపాండితిసరిదాఁట్లు జోడనలు నిబ్బరమున్
రవగాళ్లు వేడెముల్. జతురతఁజూపి ...
చంద్రా. 2. 70.

సీ. రవగాలుఱుకు సాటిరాక గాడ్పుపటాణి పొదలు
సిగ్గునఁబోయి పొదలఁజొచ్చె. ఉ. రా. 1. 68.

రవడి. వి. అప్పు. ఋణము (శ. ర.).

రవణ=రమణ వి. (క. రవణి. త. ఇరణి) ఒప్పిదము.

సీ. కువలయాధీశుఁడై రవణఁజెందుచునె గాని చక్రాభి
రక్షణోత్సవము లేదు. ఇందు. 4. 40.

రగడ. రవణరంజిల్లెడు పరాగముల రాగముల, నవవిల
సనములఁ బున్నాగముల నాగముల. భాను 2.68

రవణకము. సం. వి. అ పుం. రవణము.

రవణము. వి. 1. భూషణము.

సీ. వేల్పుటింతులలోన విట్టవీఁగుచు మేవ నవరత్న
రచనల రవణ మెఱఁగె మనుచ. [illegible]. 11.

మ. ఇవి నాసొమ్ములు వీనిలోన మగఁడా యేమేమినీ
విచ్చినాఁ, డవునా తల్లియుఁ దండ్రి బాంధవులు
వేడ్కల్ మీఱఁ జేయించి రీ, రవణంబుల్ విను వీని
లోన నొకటారంబై వనీ జాలనీ, చెవులాకుల్ పగ
నేయవచ్చితివి నీవే నింతనే నోర్తునే.
రుక్మాం 4 122.

వ. సుశర్మయు నేలినవాని పనిఁబూన జోడు పక్కెర
కై దువు బిరుదురవణంబు మొదలైన సవరణంబులం
గూడ వక్కజంబుగాఁ గూడి భార. విరా. 3 131.

2. కాంతి

కం. రవరవలు నెఱపునీలంపు, రవరవణము తోడఁ
జెలియరాళకచంబుల్, కవకవనవ్వున్ వలిజక్క
వకవఁ గలకఁరకఁరి కరివకుచంబుల్.
విజ. వి. 1. 65.

3. పాటి, సామ్యము.

వ. ... అంగజ భసితాంగరాగ సంగత గంగాధరాంగ
రంగద్విభా విభవంబుతో రవణంబుగని ...
ఉ. రా. 4. 163.

జ రవణించు, రవణింపు, రవణిల్లు.

రవణము. సం. విణ. (అ.ఆ.అ.) 1. అఱచుచున్నది. పెద్దకూఁత కూయుచున్నది 2. మ్రోఁగునది, ధ్వని చేయునది 3. తీక్ష్ణమైనది పాఁడిగలది, వేఁడి గలది 4. చపలమైనది, స్థైర్యములేనిది.

వి అ పుం 1. ఉష్ట్రము, ఒంటె. 2. పికము. 3. మేలుజాతి గుఱ్ఱము. 4 పొట్లవేరు. 5 పటోలము, పొట్ల (వృ వి.) 6. గర్దభము, గాడిద. 7. భ్రమరము. 8 శబ్దము. ధ్వని (కే. ని.)

న కంచు.

రవణించు—రవణించు అ క్రి (√రవణము) ఒప్పిదమగు.

సీ. అమరేంద్రముక్త మేఘములఁ దెచ్చుక్రమంబు
రవణించ మించు వాయువులు విసరె
దశా 7. (2) 78. 231 పా.

రవణింపు వి. (√రవణించు) ఒప్పిదము.

సీ. రవికోటిరుచి పెంపు రవణింపు మణికిరీటంబు
వాఁడు సుబ్బలాటంబు వాఁడు వైజ. 1. 32.

రవణిల్లు అ క్రి. (√రవణించు) ఒప్పిదమగు.
కవికంఠభూషణము. నవరత్న విశ్రమమునన్
సజసాసజగంబులన్ గవుల్, కవికంఠభూషణముగా
రచియింతురు మాటి మాటికిన్, రవణిల్లు కల్యమున
నందక మాణిమపేంద్రరుక్మిణీ, ధవుసత్కథాసుధలఁ
దత్పరులైన మహాత్ములట్లుగాన్
అప్ప 4. 230 పా.

రవనడ. వి (రవ+నడ) అశ్వగతి విశేషము.

గీ. . జోడనవద్ద వేడె, మురవనడ చుట్టు పేరెము
పరువులనఁగ, బంచధారల జెన్నగుఁ బంకజాక్ష.
[illegible] 81.

రవపాళము వి (√రవ^{1}) పిక్కిలి సన్నపాటుది
(వస్త్రము). శ. ర.

రవమంచేము. వి. (√రవ^{2}) సకినలమంచము.
(ఈ పదము సంస్కృతమని శ ర.).

రవము సం. వి అ పుం 1. పక్షుల కరధ్వని,
2. చప్పుడు, శబ్దము

రవరవ. వి. 1. ధ్వన్యనుకరణము.

గీ ఓరచూపుల విటులఁదా నూరడించి గిల్కు
మెట్టెల రవరవల్ గుల్కరింప, చికిలిచేసిన
తామ్రంపుఁ జెంబు బూని, వీథి నేతెంచె సాతాని
వెలఁది యొకతె. వీథి 17

కం. కవకవనై పదనూపుర, రవరవ లా గుబ్బ
కొన్న రతిపతిగతులం, జివచివనై విటుచెన్నెకు,
రవళిన్ రతిసల్పురతుల రవరవఁ గనియెన్
భాగ, 6. 100

కం. వవవవ సౌరభముల సెక్కువకువలయ వర్ష
మపుడు గురిసెన్ మొరసెన్, రవరవ మురజ
రవంబులు. దివి దివిషజ్జలజముఖులు దెలిసి
నటింపన్. మనుచ 4. 118.

2. స్పర్ధయందగు ననుకరణము

కం. వవవవ మను నెమ్మోములు, రివరివ మను
మధ్యములు ద్విరేఫశ్రేణుల్, జవజవ మను
వేణికిమది, రవరవ మను మరుఁడు వారి
రంగులు గనినన్ చమత్కా 2. 108

3. స్పర్ధ, జగడము.

చం. కులమును రూపము న్మగని కూరిమియుం గల
దానవంచునీ, వల వల రుక్మిణీ రమణివాసిఁ
బెనంగఁగ సత్యభామయున్, గులమునురూప
ము న్మగని కూరిమియు న్గలదాన వంచు
నావఁ బచరింపఁగా రవరవల్ పొడమెన్
మది వారికెంతయున్. పారి. 1 42.

కం రవరవలు నెఱపునీలపు, రవరవణముతోడఁ
జెలియరాళకచంబుల్, కపకవనవ్వున్ పలిజ,
క్కువకవఁ గలకంఠకంఠి కరివ కుచంబుల్
విజ. వి. 1. 85.

సీ. తివిరివేల్పులమీఁద రవరవల్ నిగుడించు వడు
పున నూర్పులు గడలుకొనఁగ.
4. అచ్చ. రా. సుం. 11.

4. కాంతి విశేషము.

కం. రమణునికడకనుప మనో,రమకున్ మజ్జనము
దీర్చి రవరవ కచపిఁ,ధమునకుఁ గాలాగరు
ధూ,పమువెట్టి జవాది నంటువాపి నిపుణతన్.
6 మనుచ. 9 4.

గీ. రవరవల గుబ్బలొండొంటి రాయుచుండ
ప్రబంధ 18.

రవలి=రవళి వి. ధ్వని

కం దినమునకు నేఁగి చిక్కన, యవయవములి
తోడ నర్ధరామరుఁ డుండం, గవకాచు దేవ
దూతలు, రవలిం జనుదెంచి యమర రాజ
రుదందన్. శేష. 1. 112,

సీ. మణితులాకోటి కోమల ఝుణత్కారంబు
రవలిమట్టెల ప్రోఁత యవఘుళింప.
భీమ, 1. 104.

చం. మొగములతమ్మి వాసనకు మూఁగెడు తేఁటు
లఁదోలు కేలికై, చిగురుఁమేపరుల్ గదియఁ
జిల్కెడు పల్కులఁజేర గీరముల్, బెగడఁ
గమించునందెరవలిఁగల హంసలు రాస
సైన్యమై, తగు మరుమిఁచుఁబోఁణి కెనఁ
దాలుతు రిచ్చటి శాలిపాలికల్.
చం. రా. 3 98

రవళి=రవలి. వి. (క. రవళి). 1. ధ్వని.

మ కలపఁ బెంతయు వింతగా నలఁది చెంగల్వ
త్నెఱిన్మించవే, నలిఁగీల్కొల్పి పసిండి యందె
రవళిన్ రాయంచ లంతంత రాఁజెలులుం
దానును సత్యభామ సముదెంచె న్నాథుఁ
డుప్పొంగఁగన్. పారి. 3. 14.

గీ. అత్తెఱంగున నదిరిపాటూరజంపు, వన్నెఁ
బోడకట్టి తాఁబాడు సన్నరవళి, పాటలళి
ఝంకృతి శ్రుతిఁబాదుకొనఁగఁ, జూడకయ
చూచు చూపుతో సుడియుటయును.
మనుచ. 6. 32.

(సన్నరవళి = సూక్ష్మధ్వని)

మానిని. అంచుమనంబున వద్భుతమందుచు నా
సరసీరుహామంటినఁ గోపించి ఘనాఘనభీకర
గర్జల పెంపునడంచెడు పెన్ రవళిం, గొంచెపు
మానిసి కొంచకదల్చిన గొఱ్ఱున సారథి
గూలఁగవీక్షించి నృపాలుఁడు చేష్టలుదక్కి
మషీసమదేహరుచి న్నిలువన్. వరాహ 8.78.

మహాస్రగ్ధర. ... వాతాఘూత ఘూర్ణద్వనధుఁ
రనళుల్ వాద్యముల్ మీఱఁగా ...
అము 4. 185.

2, హుంకారము, గర్వధ్వని

సీ. పడతియబ్బురపుఁబెండోడల నిగారింపు రంభా
పటుత్వంబు రవళిగెల్చు. రసిక. 2 77

(ఇట నుత్కర్షమని భావము.)

జ, రవళించే.

రవళించే. అ. క్రి (√ రవళి) ధ్వనించు

ద్వి. ప్రవిమలరత్నదర్పణ తోరణములు, రవళించి
దాఁటు సాంబ్రాణి తేజీలు.
ద్వి. హరిశ్చ. పూ. 125. పం.

రవసెల్లి. వి (రవ¹+ సెల్లి) మిక్కిలి సన్నపాటి సెల్లా.

గీ. పసిఁడిచెఱఁగుల రవసెల్లి పైనివేగ, పొదు
పుగాఁ గప్పికొని పూలపొద మఱుఁగున, నిలిచి
యళుకుచు బెళుకుచుఁ జెలులఁ జూచి, చిలుక
వలె ముద్దుపల్కులఁ బల్కె నిట్లు.
వేం. మా. 4. 261.

రవాణా. హిం. వి. పంపుట (శ. ర.).

రవాయి. వి. కృత్రిమ పద్మరాగ మణి.
(చి. ని., శ. ర.)

రవాలు—రవగాలు. వి. 1. అశ్వగతి విశేషము.

కం. మిత్తియుఁ బితరుల ఫేఁడు, న్మత్తిలితిరుగంగఁ
జూచినలిఁ బోగరడగన్, మొత్తిన తెలిగిత్త
రవా,ల్తత్తడి నెఱరౌత వల్దలల దొరతాతా.
అచ్చ. రా. కిష్కిం. 108

2. అశ్వము, గుఱ్ఱము.

గీ. తత్తడి రవాలునడగఁడు కత్తలాని, తురికి
బాబా యనఁగ నొప్పుఁ దురగమునకు.
సాం. ని. తిప్ప. 71.

రవాళి. వి రవళి, ధ్వని.

ఉ. గుత్తపు గుబ్బలాఁడి సుమకోమలి ముద్దుల
గుమ్మ మల్లిపూ,గుత్తి మెఱుంగుఁదీఁగెలతకూన
మనోజ్ఞరవాళి జాళువా, ముత్తెపుఁ గోల...
నిరఁ. 4. 82.

సీ. కేళి నెమ్మలు సేయు కేకారవంబులు
లాపుకలెత్తు నీలల రవాళి చంద్రా. 2. 81.

జ. రవాళించే.

రవాళించే అ. క్రి. (√ రవళి) రవళించు, ధ్వనించు (శ. ర.)

రవి సం వి ఇ పుం. 1. సూర్యుఁడు. 2. పర్వతము. 3 జిల్లేడుచెట్టు 4 పండ్రెండు సంఖ్యకు సంకేతపదము

రవికాంతము సం. వి అ పుం. సూర్యకాంతము, సూదంటురాయి

రవిజుఁడు సం. వి అ పుం 1 శని గ్రహము. 2. కర్ణుడు. 3. వైవస్వతమనువు. 4. సావర్ణి మనువు (వాగ) 5 యముఁడు 6. సుగ్రీవుఁడు
ఇట్లే రవితనయుఁడు.

రవిణె వి. గంట (ఇది యింద్రునితో సూర్యుని యన్నమాట)

సి. శివుఁ డొంకనాఁడు దేశికిమెచ్చి నాకిచ్చెఁ
బెద్దపట్టుపుఁ గుచ్చుబిరుదుఁ రవిణె. వాత్మ. 3.38

రవినేత్రుఁడు సం వి. అ పుం. విష్ణువు
ఇట్లే రవిలోచనుండు మొ.

రవిప్రియము. సం వి. అ. న 1 ఎఱ్ఱతామర పువ్వు, కెందమ్మి. 2. బ[illegible]ము (వై. వి.). 3. తామ్రము, రాగి

ఇట్లే రవినా[illegible]ము, మొ.

రవిరత్నము సం. వి. అ. న. మాణిక్యము, కెంపు

రవిరేక=రావిరేక. వి బిడ్డలు కూకటియందు

ధరించెడి రావాకువంటి పతకము.

సీ. మొలకకూకటిఁగ్రాలు ముత్యాల రవిరేక భసి
తంపుబొట్టుతో బాదరింప. కాశీ 3. 240.

రవిలించు. స. క్రి. (√రవులు) రగుల్చు. మండించు.

చం. గుడుగుడిఁ ద్రాగబంగు జడఁగూర్చిన చిల్మి
గుడాకుముద్దపైఁ, బడి రవిలించి క్రోవి పొగ
వచ్చెడు రీతిని మించఁ గీలముల్, పొడువును
గాక యగాజియును బోవకనేర్చిన వీతిహో
త్రుఁడు, చెడుగుఁ గొల్చు.. పార్వ. 2. 78,

గీ. అగ్గి రవిలించి యావాలు గుగ్గిలంబు
అచ్చ. రా. యు. 438

గీ. నిప్పుకలువెట్టి రవిలింపఁ గప్పులెదవు, జాణ
మంటలు వెదచల్లఁ జాగెమిగుల.
అచ్చ. రా. సుం. 166.

రవిలోహము సం. వి. అ. పుం. (రవిప్రియలోహము) తామ్రము, రాగి.

రవివారము సం. వి. అ. పుం. ఆదిత్యవారము, ఆదివారము ఇట్లే [illegible] మొ.

రవీషువు సం. వి. ఉ. పుం. కామదేవుఁడు, మన్మథుఁడు.

రవుతు. వి. (సం. రాహుత్తః) సాది, రౌతు.

చం. .. తటిమాలరాక వెలుఁగునొందిన పత్రముల
కైవడి నాఘనయోధు లుండ నీ, రవుతులు
జోదులున్ రథికరాజియు వారిమొవల్
గలంపఁగన్. భార. ద్రో. 1. 378

గీ. ఇవిగదా తెలిమావు రవుతు సంతుపిసాళి తొడ
సెజఁ బవళించు నొడయ లయ్యె.
ముకుంద. 1. 34 పా. 1 పం.

మ. మదదంతపళదంతముల్న ఆకు నమ్మావంతులు
ద్యాత్రి లతన్, బెదరన్ జల్లము గుఱ్ఱమున్
రవుతునున్ పేటాలుతుఁడెంబులై, చెదరంగా
వడిద్రవేయువీరరథికశ్రేణిన్ బలౌఘంబులన్,
గుదియంబేయుభటాలిఁ ద్రుంచు విలసద్దోర్దాసి
ధారాహతిన్. విక్ర. 6. 78.

రవులు=రగులు. అ. క్రి. మండు, ప్రజ్వలించు (చూ. రవులుకొను).

జ. రవిలించు, రవులుకొను, రవులుకోలు.

రవులు(ల్కొ)కొను. అ. క్రి. (రవులు + కొను. స్వార్థమున.) మండు, రగులుకొను.

సీ. .... అవులనాపొట్టూర్ర రవులుకొనియె.

గీ. ... కృష్ణ, రాయబాహు ప్రతాప జాగ్ర
న్మహాగ్ని. మనుచ. 1 37.

సీ. ... అవులనాపొట్టూర్ర రవులుకొనియె.

గీ. ...ఔర నీదు రవగాహ, ఖేలదుగ్ర ప్రతాపాగ్ని
కృష్ణరాయ. ఆము. 1. 36

చం. కువలయపత్రనేత్ర కనుఁగొల్కులయందు దట
యించె బాష్పబిందువులు ధరాసురుఁడు తనుఁ
దోడ్కొని పోకయుపేక్షసేయున, న్నవదర
విందచక్రమిథునంబుల సహ్యావశాఁగ జాగ్ని చే,
రవులుకొనంగఁ బుట్టిన నిరంతర ధూమము
సోఁకియో యనన్. శివరా. 7. 122.

కం. చనదెంచి మ్రొక్కి నిలిచిన, వనితామణిఁ
జూచె దివిజవల్లభుఁడు రవుల్కొనుకోప
వహ్నికీలల,ఘను బొమముడి ధూమపంక్తి
కొదువం దీఁపన్ నిరం. 4. 108.

ఉ. గబ్బుమదంబు వందము పొకాలిపికాలి శుకాలి
అంతులా, గుబ్బలుఁ రేఁగ బుప్పొడులు
గొబ్బున జబ్బన రాలుచుండగా, మబ్బున గుబ్బుఁ
గెంజిగురు మావిడి చూచి చలించె గబ్బిలే, గుబ్బ
తకంతుచే బిరుసుఁ గ్రోవి రవుల్కొనెనంచు
నయ్యెడన్. కళ. 3. 64.

రవులుకోలు. వి. (√రవులుకొను) రవులుకొనుట.

సీ. ఇల్లిల్లుఁ దిరుగ నొక్కింత బువ్వ శిఖ యవ్వనే
నింటిలోఁ బూరియిడివిసరక, రాఁజదు రాఁ
జిన రవులు కోల్వాసాలఁగాని కల్గదు మఱి
దానఁగలిగె, నేని కూడగుటమందు ...
ఆము. 4. 127 (వేదం. పా.)

రవ్వ¹=రవ¹. వి. వజ్రము.

సీ. కురులు కూడనివాఁడె యిలుగ్రాసినమేని రా
కాసి సేసిన రవ్వయితఁడు. ఐహ. 4. 82.
(ఇట వజ్రమువంటివాఁడు, దిట్టరి అని భావము).

రవ్వ² = ఱవ్వ వి. 1. నింద, దూఱు.

ద్వి. రాచకూఁతునుగొని రవ్వగాకుండ, దాఁచిన
మీమూల ధనమెల్లఁబెట్టి.
ద్వి. హరిశ్చ. ఉ. 1050. పం.

కం. రవ్వకుమొదలగు పాపవు, జవ్వన మెదిరించె
జిగిదొసఁగ నామేనన్. మనుచ. 6. 42.

2. దౌష్ట్యము.

ఆ. నమ్మి నిదురవోవ నా పట్టిచుంచుమా, లేఁగ
తోఁకతోడ లీలఁగట్టి, వీధులందుఁ దోలె వెలఁది
నీ కొమరుండు, రాచబిడ్డఁడైన రవ్వమేలె.
భాగ 10 పూ. 332.

రశన. సం. వి. ఆ స్త్రీ. 1. త్రాడు, దారము. 2 కల్లెపువాఱు, కల్లెపు పగ్గము. 3 నడికట్టు, ఒడ్డాణము, కాంచి, 4. నాలుక, జిహ్వ.

రశ్మి. సం. వి ఇ. పుం. 1. త్రాడు, పగ్గము. 2 కళ్లెపువాఱు, కళ్లెపు పగ్గము 3. సూర్యకిరణము. 4. నేత్రలోమము, కను ఱెప్పవెండ్రుక. 5. రాఁబడి, ఆదాయము, ఆస్తి.

సీ. బలము తక్కువయైనఁ బైబట్ట బరువగు సంచార
ముడిగిన సడలు రశ్మి. రామలిం. 50

(ఈ యర్థమునఁ దెలుఁగునందే ప్రయోగము కన్పట్టుచున్నది.)

ఆ. ... మేము కడిపెఁడు బిడ్డల, వారమెట్లు
బ్రతుకువార మనుజ, నీవెఱుంగకుండ నే వంక
నైనను, గలుగు రశ్మిగలదె తెలుపు మాకు.
భోజరా. 6. 144.

వ పద్మము, తామరపువ్వు. స్త్రీ. జ్వాల.

రస సం. వి. ఆ. స్త్రీ. 1. రసాతలము, పాతాళము. 2. భూమి, పుడమి. 3. జిహ్వ, నాలుక. 4. ద్రాక్షపండు. 5. అందుగు, (వృ. వి.) 6 చిఱుబొద్ది 7. కొట్టిలు. (శ. ర.) 8. దూర్వ (వృ. వి.).

రసంగి. వి. ధాన్యవిశేషము (శ. ర.)

రసకము. సం వి. అ పుం. 1 కుశి. ఇనుముతో చేసినవస్తువు. 2. ఒకానొక జాడము. 3 మాంసాది క్వాథము.

రసకర్పూరము. సం. వి. అ పుం. న కర్పూరరసము

రసకేసరము సం. వి. అ న. 1 కర్పూరము. 2. వకుళము, పొగడ (వృ. వి) 3. వేధకము (వృ వి.) 4. నాగపుష్పము, నాగకేసరము (వృ. వి)

రసగంధకము. సం. వి అ. పుం. . 1 గోపరసము, పరిమళముగల యొకానొకబంక జాతె త బోళము 1. గంధకము

రసగంధము సం. వి అ పుం న. రసగంధకము

రసగర్భము. సం. వి. అ. న. 1. రసాంజనము. 2. ఇంగిలీకము.

రసగుండు మి. వి. (రసము+గుండు) పాదరసము పూసిన గోళాకారవస్తువు (చి. ని., శ. ర.)

రసఘ్నము. సం. వి. అ. పుం. వెలిగారము.

రసజము. సం. వి అ పుం 1. గుడము, బెల్లము. 2. మద్యకీటము, మద్యము పులియబెట్టుటవలనఁ బుట్టెడి పురుగు. న. రక్తము, నెత్తురు ఇట్లే రసభవము మొ.

రసజ్ఞ. సం. వి. అ. స్త్రీ. జిహ్వ, నాలుక.

రసజ్ఞత. సం. వి. అ. స్త్రీ. 1 కావ్యరస గ్రహణ కౌశలము. 2. రుచుల నెఱుఁగుట, రుచిజ్ఞానము. 3. వివేకము. (గుణదోష) జ్ఞానము.

రసజ్ఞత్వము. సం. వి. అ. న. రసజ్ఞత.

రసజ్ఞము. సం. వి. అ. పుం. 1. అయోభేదము, 2. ఆయస్కారము. (కే. ని)

రసజ్ఞుఁడు. సం విశ. అ. ఆ. అ. 1 రుచినెఱిఁగినవాఁడు 2. వస్తుసౌందర్య మెఱిఁగినవాఁడు, కావ్యసౌందర్యవేది.

వి. అ. పుం. 1. రసమెఱిఁగిన మనుష్యుఁడు, విమర్శకుఁడు, కవి. 2. రసాయనశాస్త్రజ్ఞుఁడు. 3. వైద్యుఁడు.

రసజ్యేష్ఠము. సం. వి. అ. పుం. తియ్యఁదనము, మధురము. 2. శృంగార రసము.

రసతేజస్సు. సం. వి. స్. న. రక్తము, నెత్తురు.

రసదాడి. (?) వి. (సం రసదాళికా) ఒకజాతి యరఁటిచెట్టు: ఆ యరఁటిపండు.

సీ. చిన్నజాబిలిదాల్పు సింగిణి రసదాడికేస్వామి శుభ
కరం బిభకరంబు. చం. రా. 1. 41.

గీ. వారుచెట్టునఁ దనుదానయారబండి, నట్టిపరువంపు
రసదాడి యరఁటిపంటి, గొలలు చక్కెరనెయ్యి
మక్కువ నొసఁగ. శుక. 2. 37.

సీ. చక్కెరఁ బొంలించి చాలించు రసదాళ్లు కడఁ
ద్రుంచియుంచిన కమ్మవడయు. పాంచాలీ. 4 58,

గీ. అవఁటగొలనుండి పండి తనంతఁదానె, యవని
రాలిన రసదాళి యువతిపంప, ఖటికల కొలది
నవసుధాఘుటిక లనుచు, గుటుకు గుటుకువ మ్రింగె
నజ్జటికులఁబు బహు. 4. 48.

2. ఒకజాతి చెఱకు.

చ .. చెన్నగురసదాడి గుంపులు పురాంతికసీమల...
వసు. 1. 113.

రసదాళిక సం. వి అ. స్త్రీ. పుండ్రేక్షువు, ఒక విధమగు చెఱకు. (వృ.వి.) (వాచ.).

రసధాతువు సం. వి ఉ. పుం. పాదరసము.

రసధేనువు. సం. వి ఉ పుం. దానమిచ్చుట కొఱకు ఇక్షురసముతో నిర్మించిన ధేనువు (వాచ.).

రసన సం. వి. ఆ. స్త్రీ. 1. జిహ్వ, నాలుక. 2. కాంచి, మొలనూలు, 3. త్రాడు. 4. ఒకానొక లత, రాస్న. (వృ. వి.). 5. ఆస్వాదన, చవిచూచుట (కే ని.).

రసనము. సం. వి. అ న. 1. చప్పుడు, ధ్వని. 2 అన్నము. 3. రుచి, కమ్మఁదనము. 4. రుచిని గ్రహించెడి రసనేంద్రియము. జిహ్వ. 5. కషాయము, ద్రవరూపమగు ఔషధము. 6. స్నేహము జిడ్డు. 7. విషము 8 ఫలము, పండు. 9. నిర్యాసము, జిగురు. 10. బంగారము 11. రూప్యము, వెండి (కే.ని.).

రసనేత్రిక. సం. వి. ఆ. స్త్రీ. ఎఱ్ఱపాషాణము, మనశ్శిల.

రసపాకజము. సం. వి. అ. పుం. 1. గుడము, బెల్లము 2 రుధిరము, నెత్తురు.

రసఫలము, సం. వి. అ. పుం. నారికేళవృక్షము, కొబ్బరిచెట్టు. (వృ.వి.).

రసమాణిక్యము. సం. వి. అ. న. పాదరసముతోఁ జేయఁబడిన మాణిక్యమువంటి ఒక వస్తువు.(వాచ.)

రసము సం. వి. అ. పుం 1. పసరు, పుష్పాదుల రసము. 2 ద్రవము. 3. నీరు. 4. మద్యము, త్రాగుడు పదార్థము. 5 పేయౌషధము, త్రాగఁదగిన మందు 6 రుచి, చవి. (రసములారు: కటు ఆమ్ల మధుర లవణ తిక్త కషాయములు.) 7 రుచిగల పదార్థము 8. ఒకవస్తువు నందలి యభిరుచి, ఇష్టము, వాంఛ. 9 ప్రేమ, అనురాగము. 10. (కావ్యాదులయందు) శృంగారాది—శృంగారము హాస్యము, కరుణము, రౌద్రము, వీరము, భయానకము, బీభత్సము, అద్భుతము అని ఎనిమిది రసములు. శాంతము చేర్చి తొమ్మిదని కొందఱనిరి. వాత్సల్యము చేర్చి పదిగా నెంచఁబడినవి. 11. సారము, చేవ. 12. దేహధాతు విశేషము. 13. వీర్యము, శుక్లము 14. పాదరసము. 15. విషము, విషముగల త్రాగుడు పదార్థము. 16. చెఱకురసము. 17. అమృతము. 18. పులుసు, చేరు. 19 ఆఱుసంఖ్యకు సంకేతపదము. 20. రసనేంద్రియము, నాలుక. 21. గోపరసము. గంధద్రవ్యవిశేషము. 22. సువర్ణము, బంగారు. 23. అన్నము. (వాచ.) 24. శబ్దము, ధ్వని. 25. చెట్టునుండి వెడలుబంక. 26. లశునము, వెల్లుల్లి. 27. ఫలము ప్రయోజనము. 28. భోజనము. 29. స్నేహము. 30 ఇంగిలీకము. 31. హరిద్వర్ణము. 32. మాంసము 33. పులికడుగు. 34. ఏనుగు. 35. మండము. (కే. ని.).

రసయోని. సం. వి, ఇ. స్త్రీ. వెలిగారము (వై.వి.)

రసరాజము. సం. వి అ. పుం. 1. రసాంజనము. ఇట్లే రసనాథము మొ.

రసలోహము సం. వి. అ. పుం. 1. రసాంజనము. 2. పాదరసము.

రసవతి. సం. వి. ఈ. స్త్రీ. వంటసాల, వంటిల్లు.

రసవర్గము సం. వి. అ. పుం. ఆహారపదార్థము.

చ. అచలితవృత్తి నిట్లువిడియం దళవాయి పలాశి వీఁడు
మెచ్చుచు నంకోటకేఁగు జలసూత్రపుఁ జోటు
లెఱింగి యడ్డకట్టుచు రసవర్గ మచ్చట గడున్ వడిఁ
జెంగనీక యూరతా, రచనలఁ జిల్లరల్ సలుపు
రక్కసిపాలియుగాంగ్రఁ గొట్టుచున్. కువల. 3. 2.

రసవాదము. సం. వి. అ, పుం. పాదరసమును కట్టు బంగారము చేసెడి విద్య (శ. ర.).

రసశోధనము. సం. వి. అ. న. 1 వెలిగారము 2. పాదరసశుద్ధి.

రససింధురము సం. వి. అ. న. 1. తుత్తనాగమునుండి తీసిన ఇంగిలీకము 2. పాదరసము. 3. మైలతుత్తము. 4 సూరేకారము, పెట్లుప్పు.

రససిద్ధుఁడు సం. విణ. అ ఆ అ 1. కవిత్వమున నిపుణతగలవాఁడు, శృంగారాది రసములయందు నేర్పుగలవాఁడు. 2. రసాయనశాస్త్రమునఁ బ్రవీణుఁడైనవాఁడు.

రసస్థానము. సం. వి అ. న. ఇంగిలీకము

రసాంజనము. సం. వి. అ. న. 1. అంజన విశేషము.

రసాగ్రజము. సం. వి. అ. న. రసాంజనము.

రసాఢ్యము. సం. వి. అ పుం ఆమ్రాతకి, అంబాళము (వృ. వి).

రసాతలము, సం. వి. అ. న. 1. పాతాళములోని లోకము, అధోలోకములలో నొకటి

రసాధిక. సం. వి. ఆ. స్త్రీ. కాకోదుంబరము, కాకిమేడి (వృ. వి)

రసాధికము. సం. వి. అ. పుం. వెలిగారము.

రసాభాసము. సం. వి. అ. పుం. 1. బాహ్యదృష్టికి రసమువలెఁ గాన్పించుట, రసమను భ్రాంతి. 2. రసము ననుచితరీతిగా స్పష్టపఱుచుట.

శ్లో॥ ఏకత్రైవానురాగశ్చే త్తిర్యఙ్మ్లేచ్ఛగతో౽పి వా, యోషితో బహుసక్తిశ్చే ద్రసాభాస స్త్రిధా మతః

రసామ్లము. సం వి. అ. పుం. చుక్రము, చింతపండు.

రసాయనఫలము. సం. వి. అ న. హారీతకి, కరక (వృ. వి) (త్రి ని).

రసాయనము సం. వి. అ న. 1 జీవనౌషధము, సంజీవిని. 2. సంజీవినివంటి పదార్థము. ఆనందపఱిచెడి లేక తృప్తిపఱిచెడి పదార్థము.

ఉదా: శ్రోత్రరసాయనము, కర్ణరసాయనము మొ. 3. వెండిబంగారములుచేయు విద్య లేక రసవాదశాస్త్రము 4. కొన్నిమందు దినుసులు కలసిన పదార్థము. 5 తక్రము, చల్ల. 6 ఒకానొక విషము, 7. పిప్పలి.

పుం. ఒకానొక ఓషధి, విడంగము (వృ. వి)

రసాయనములు నారికేళ—, గుడూచి—, శిగ్రుపుష్పాది, చూతఫలాది రసాయనములు, లోహరసాయనాదులు.

రసాయనశాస్త్రము. సం. వి. అ న. కెమిస్ట్రి.

రసాయనుడు. సం వి. అ పుం. గరుత్మంతుడు.

రసాల సం. వి. ఆ. స్త్రీ. 1. నాలుక. 2. ద్రాక్ష 3. గఱిక. 4. చెక్కెర సుగంధిద్రవ్యములు కలిసిన పెరుఁగు

రసాలము. సం. వి. అ న. 1. శల్లకీద్రవము. 2. రసగంధము.

పుం. 1. చెఱకు. 2. మామిడి.

రసాలస సం. వి. ఆ. స్త్రీ [illegible], ధమని.

రసావళ్లు(ళులు) మి (ఏకవచనము, రసావళి) అపూపమువంటి భక్ష్యవిశేషము.

కం. తనయుంటనవ్వు డాయిత, మొనరిచిన సమ్మ
దావులోలుకు రసావళ్లను మిసుపవసలు
జావట్లను గోదుమపిండివంటలున్ గలవ
నినన్. విష్ణు. 3. 377.

రసి. సం. విశ. న్. రసముగల.

రసి. దే. వి పుంటిచీము (శ. ర.).

రసిక సం. వి. ఆ. స్త్రీ. 1. రసికురాలు. 2 నాలుక 3 చెఱకురసము. 4. రశన, మొలనూలు.

రసికము. సం విశ 1. రుచిగల. మధురమైన 2. రసవంతమయిన 3. అందమైన 4 రసగ్రహణశక్తిగల 5. చతురతగల 6. కాముకమైన. 7. ఏదేనొక విషయమునందాసక్తిగల.

ఈయర్థమునందు సమాసములోనే ప్రయుక్తము) క్రీడారసికుఁడు.

రసికుఁడు. సం. వి. పుం. 1. రసజ్ఞుఁడు. 2. ఏనుగు 3. గుఱ్ఱము. 4 సారసపక్షి, బెగ్గురు

రసికత సం. వి ఆ. స్త్రీ. రసజ్ఞత

రసికత్వము సం వి అ న. రసికత

రసికేశ్వరుఁడు సం. వి. అ పుం. రసికురాలి నాథుఁడు, కృష్ణుఁడు (విల్యమ్స్).

రసితము సం. వి. అ న. 1. ద్రాక్షారసము. 2. ధ్వని, అఱపు, గర్జనము

విశ. 1 రుచిగల. 2 రుచిచూడఁబడిన 3. మొలాము చేయఁబడిన. 4. ధ్వనించిన.

రసీదు ఆంగ్ల. చెల్లుపత్రము, ఏదేని ముట్టినట్టు వ్రాసి యిచ్చెడు పత్రము.

రసునము. సం. వి. అ. పుం. ఽటిక

రసేంద్రము సం. వి అ పుం. పాదరసము

రసోత్తమము సం. వి. అ. న. పాలు

రసోద్భవము. సం వి. అ న ముత్యము

రసోన(క)ము. సం. వి అ. పుం. వెల్లుల్లి.

రసోపలము సం వి. అ. న. ముత్యము

రస్తా హిం వి దారి.

రస్తు దే. వి. వస్తుసంభారము.

ఉ. ... వారలు ఘనంబుగ మార్గము లడ్డగించినన్
సన్నుతశౌర్య రస్తు మన సైన్యముఁ జేరుట
దుస్తరంబగున్. కృష్ణ. 3. 67.

చం. పరఁగెడు రస్తు కొట్టడులు భద్రముగా నొగి
బిగముద్రలన్, గరిమ నొనర్చి...
హంస 1. 109.

రస్న = రసన.

రస్యమానము. సం. విశ రుచిచూడఁబడుచున్నది.

రహటము వై. వి. (√అరఘట్టము, మహారా. రాహాట) ఘటయంత్రము, నూతిరాట్నము, గిరక.

రహటు. వై వి రట్టు.

రహణము సం వి. అ న. ఎడబాటు, విడువల.

రహదారి. హిం. వి స్వేచ్ఛగా అందఱును పోఁదగిన దారి.

రహము. సం. వి అవ్య. చూ. రహస్సు, రహస్యము.

రహస్య. సం. వి ఆ. స్త్రీ ఒకనది

రహస్యము. సం. వి. అ. న. 1. ఏకాంతము, గుట్టు, 2 మంతనము. కందువ 4. సైగ.

విశ. దాఁచఁదగిన, ఉపగూఢము.

మ అలినీలాలక నీవు నీపతిరహస్యక్రీడ వర్తించు
వేళ ... పారి. 1. 60.

రహస్సు. సం. వి. స్. న. 1. రహస్యము. 2 సురతము

రహి. దే వి 1 అందము

మ. .. వినయంబాఱిన గొజ్జెఁగల్గురియు మున్నీ
రైన యక్కమ్మనీరుఁ రహింగూడిన నేర్పరిం
చుగముత్తై రోలంబకాదంబముల్.
అము. 5. 121.

సీ. పొడుపుఁగెంపు వహింపు బెడిదంపు వినుఁ
గెంపు రహినింపు కెంతహారంబు వాఁడు.
ఉ రా. 1. 18.

2 బాగు.

కం. . గంధవహములు, శరీరముల సేదఁదీర్పఁ
జనుదెంచె రహిన్. పారి. 2. 102.

మ. ... మహావాల్లభ్య సౌభాగ్యవ, ర్తనసర్థేశ
కుమారుఁడంత రహిగాఁ దన్నేలుకోఁబోలు

నాయన దానిత్తఱివట్టివల్లభకు దన్నైవ యొందు
మన్నాఁడొకో. కళా. 3. 48.

3. విలాసము.

చ. సరసులనర్మ మింపులు నొసంగఁ గదంబపు
దండ,గట్టుచోఁ గరఁగుటఁదెల్పు దృక్తరళ
కాంతులు నుత్తరమిచ్చు నంతరాం,తరముల
నవ్వులున్ గలువతండము మొల్లలు నంచు
మిన్నుగ్రుచ్చి రహినిరిత్తనూ లొసఁగి సిగ్గు
వహింతురు పుష్పలావికల్.ఆము. 2. 20.

4. ఆనందము, సంతోషము.

కం జంభాహితుఁ డూర్వశిపై, రంభపయిం గరుణ
కలిమి రహిఁ దన్నట నో,జృంభణల తార
తమ్యము, సంభావించుటయె కాని చాలఁడు
తెగడన్. విక్ర. 2. 77.

గీ. తానవంబుగ దొరఁజేయువారిమంత్ర,మునకు
వేగమె లోఁజేయఁజనదు వాఁడు,క్రొత్త మన్న
నరహి ననుఁగులకు జెప్పనయిన నది చెడు.
ఆము. 4 260.

5. ఉల్లాసము, మనోవికాసము.

సీ. ఒక యిక్కనిది వితర్దిక నిక్కమని పదా
గ్రమునిక్కి రహినెక్కఁగాఁ దలఁతు
వసు. 4. 73.

6. ప్రేమము, అనురాగము.

సీ. నెఱికవట్టి పసిండి నీటిప్రాఁత దెఱంగువెలి
పట్టు రహిఁగట్టె వెలఁదియొర్తు.
ఆము. 6. 128.

7. ఆసక్తి.

కం. ఆ విభుననంతరంబుధ, రావలయముఁ బూని
తీవు రహిమైఁ దిరుమల్, దేవియును నన్న
పూర్ణా,దేవియుఁ గమలాబ్జముఖులు దేవేరు
లుగాన్. ఆము. 1. 33.

చం. తన మృదుగీతికాపరిణతధ్వని వైఖరిఁ బల్కు
మంచు మిం,చిన రహిఁ జేతివీణియకుఁ జెక్కులు
గీఁటుచు నేర్పుచున్నదో,యన నఖరాంకురంబుల
నయమ్ముగఁ దంత్రులు మీఁటి గానమిం,పొస
రఁగఁజేయు వాణి ... పారి. 1. 5.

కం. రాయైనఁ గొంతమేల్ వా,రాయణ మీ
మనసుకంటె రహి నిక నెపుడున్, మీయంత
దడివెదరె యని, యాయంగన యితనిపాద
మల్లనఁ బట్టెన్ కళా. 4. 115.

8. రక్తి

సీ. రహిపుట్ట జంత్రగాత్రముల జాల్ గరఁగించు
విమల గాంధర్వంబు విద్య మాకు
మనుచ. 2. 43.

9. కాంతి, శోభ.

చం. ... తారభటాళితో నిశా,ధిపుని బలంబు
లేఁగిఁగతిన్ రహి వీడెను బాండుచంద్రికల్.
వసు. 4 125.

ఉ. ...జక్కవ లొక్కట జోడుగూడె వే, వేయుతి
యాడఁదోడ రహి వీడె వినిర్మల సాంద్ర చంద్రి
కల్. చంద్రా 5. 113,

10. సత్త్వము, బలము.

కం. అహితుని నాశ్చర్యకర, ప్రవహణవిధిఁ
జాలడీలు వఱచె నతండున్, రహిఁ దిరుగఁ
దెచ్చుకొని వి,గ్రహచేష్ట లడంగ నొంచెఁ గరు
వలిపట్టిన్. రాఘవ. 4. 163.

11. ప్రసిద్ధి, కీర్తి

కం. శ్రీరంగరాజు రామ, క్ష్మారమణుసిరంగ
రాజుమహిరహికెక్కెన్, ధారాధరఖేచర మం,
దారాధఃకారిదాన ధారానిధియై
రామా. 1. 64.

(రహికెక్కు=ప్రసిద్ధికెక్కు, కీర్తి వహించు అని.
భావము)

12. విధము, రీతి.

సీ. అంజనాచలముపై నరుణాతపము మించు
రహి మేనఁ గనకాంబరము దనర్ప.
ఉ. రా. 2. 42.

సీ. అకసం బంటిన కీకసరాసులు రజతశైలంబుల
రహి వహింప. దశా. 6. 137.

13. పోలిక, సాదృశ్యము.

సీ. జహ్నుజాఝురసరోజ విరాజమానపరాగ ములతో రహివహించు. గీ. విమల కైవల్య పదము శ్రీవిష్ణుపదము ఇందు. 1. 45.

14 ఉత్కర్షము, అతిశయము.

సీ. ఆ రాజు విమలవిఖ్యాతిచంద్రికనిచ్చ రహి కెక్కఁజూచె జారప్రసంగము ...
వసు. 6. 88.

(రహికెక్కన్ = అతిశయింపన్ అని భావము.)
జ: రహించు.

ఁరహియి(ం)చు అ. క్రి. (√రహి). 1 వర్ధిల్లు, పెరుఁగు.

మ ... అరుల్లసిం, చెనురుక్రాంతి జనించె గర్భము రహించెన్ మించె నిట్టూరుపుల్.
ఉ. రా. 1. 181.

సీ. పులకాంకురంబులు పొరలిపాఱెనెరదా చెక్కుటద్దములకు జిగి రహించె. కవిరా. 5. 125.

2. ఒప్పు, శోభిల్లు.

మధురగతిం గడఁ కలిగి ధరిత్రిని ఘనత వహించెను, అలకాపురముకన్న రహించెను.
కుచేల. 1. 23.

సీ. తతమై రహించునితంబబింబముఁ జూచి ...
దశా. 2. 308.

ఉ. ...రోహిణీ, కాంతునిరేఖఁ గ్రొమ్మెయిలు కప్పటఁ జూసి రహించినట్లు త, త్కాంత తనూవిలాసరతికాంత తళుక్కునఁ జెంత నిల్చవన్. శుక. 1. 381.

స. క్రి. వర్ధిల్లఁ జేయు.

కం. ఇందిందిరవనమందిర, యిందిందిరనందనుండ యేలినయెడ నీ, మందిందిరమై తేనియ, మందిందు రహింతుననుచు మదమేమిటికిన్.
రా. వి. 4. 63.

2. పొందు.

సీ. ఆర్యాభిగణ్య సౌకర్యంబును రహించి ...
ఉ. రా. 1. 2.

(ప్రయోగాంతరము లేదు.)

రహితము. సం. విణ. అ. ఆ. అ. త్యక్తమైనది. వదలి వేయఁబడినది.

రా

రా¹. అ. క్రి. వచ్చుధాతువుయొక్క ప్రార్థనార్థక రూపము, ఏతెమ్ము. రమ్ము.

ఉ. రాయనుఁ గాయనుం దొగలరాయనిఁ గేరుని గాఁ పుంగుడా, రాయనుమేటి నాడెపు దొరా యను .. అచ్చ. రా. అయో. 89.

మ. తుదిరాజ్యమ్ము సగమ్ము గొమ్మడవియందుం బేరు వంచించియుం. బదుమూఁడేఁడులు నీవునుం దిఁ గిదాపాలీక పోవచ్చునే...
భా. ఉద్యో. 3. 97.

=ర,

అవ్య. స్త్రీలతో మాటాడునపుడు "ఏ" అనునది అనుప్రయుక్తమగునట్లు నీచమిత్రోద్దేశమున పురుషులతో మాటాడునపుడు ఏకత్వమునఁదును ప్రయుక్తమగును.

(కోపమునకు)

శా.... నా, జింకల్ భుక్తిగొనంగ నేమిటికి రాచేచిట్ట ప్రమోయించియా, తంకంబున్ ఘటియించితి... హర. 1. 4.

(ప్రశంసకు)

కం. వికచాబ్జదళాగ్రంబుల, మకరందము కరుడుగట్టి మణిజాలనిపో, లికనున్నవిరా సఖియా, లికుచస్తనిమృదుపదాంగుళీనఖపంక్తుల్.
వరాహ. 3. 119.

(ఆశ్చర్యమునకు)

ఉ.... ఆ సరోజముఖి... రా, కావిధమెన్నఁడబ్బునో దయామతినానతి యిమ్మనంగనౌ,

రా! వలరాచవేగిరము రామకు నంచఁ జెలంగి నవ్వుచున్. ఉ. హరి. 5 71.

(ప్రశ్నమునకు)

శా. ప్రారంభించిన వేదపారమునకుం బ్రత్యూహ మౌనంచునో, యేరా తమ్ముఁడ! నన్నుఁ జూడఁ జనుదేవు... పాండు. 3 33.

(అనాదరమునకు)

కం. నోరసవినుండకేనో, రోరి [illegible] మూ సమీప పూరనెమనియున్, దూరము వోయితివే నొ, మ్మేరితిని నీకు దక్కనే కానీరా... అము. 6. 82.

(అధిక్షేపమునకు)

కం. ఏరా యోరి నిశాచర, యేరా వృత్రారి నెఱుఁగవే నాతోడన్, బోరాడలేవు పోరా, కోరా యభయంబు నిల్చుకోరా తనువున్... దశా. 2. 407.

కం. ఈ కారణములుగలవను, నాకొందియె వాసుదేవుఁ డదిగాకయుఁ గీ, డే కురువంశమున కతని, రాకయతండేమిచేసెరా పాపాత్మా భార ఉద్యో 3. 171.

ద్రు. "వచ్చు" ధాతువు నుద్యంతరూపము. వచ్చుటకు, వచ్చునట్లు మొ నర్థములు నిచ్చును.

ఉ... ము, న్నచ్చట వచ్చుటన్ జెదరినట్టి బలంబులు దన్నుఁ గూడిరాఁ, జొచ్చినవారితో బలము జొచ్చినలాగును గన్న లాభమున్. విక్ర. 2. 154.

ఉ.... అపదా, ట్వెన్నెవసిండి మేడలకు రాఁ బని యేమిల సౌధనామముల్. విజ. వి 1. 7.

సీ...., తోడిచేడియలు నాతోడి వంతులకు రానయిరింపఁ జాలఁడో సన్నుతాంగి. పాం. 1. 84.

రా2. వి వృత్తియందు 'రాచ' శబ్దములోని 'చ' వర్ణము విభాషను లోపింపఁగా మిగిలిన రూపము.

చ.... వజ్రదోః. పరిఘవశీకృతాన్య నఃపాలకు లప్పురి రాకుమారకుల్. అము. 2, 54.

ఉ. కొండొక సేపు నిల్చిచేను కోరిక రాకొమరుండు,...వటంబునీడఁ గూర్చుండె... విక్ర. 3. 78.

ఉ.. మంచుఁగొండ రా, చూలినిగూడె... సీలా, 1. 1.

ఉ. ...మంచుఁగొండ రా,యల్లునికిం బినాకికిఁ బ్రియంబున నూర్వశి పెట్టె భిక్షమున్. హర. 5. 46.

(కొండరా=పర్వతరాజు, హిమవంతుఁడు)

రా3 వి. (సం. రాజన్.) చంద్రుఁడు

(దీనికి వ్యస్తప్రయోగము కానరాలేదు. ఉదా: రారేక, రారాయి, మొ.)

శా....రా, రాలంగట్టిన తిన్ని యన్నిలిచెమాఱ స్ఫారీతాపార్తితోన్. ఇందు. 3. 65.

జ : రారేక,

రా4=ఱా.

వి. (√రాయి). శిల, పాషాణము.

సీ. నేలయు నింగియు దాలముల్వాయింప... జెనుంగుపురుడో మూరా నారఁగొన గాలిగంటిడ... కు. స. 8 185.

కం. రాకొమరు నెఱులునీలవు, రాకొమడు సిరాకరించు రాకాచంద్రున్, రాకొట్టు మొగము. విజ. వి 1 65.

వ. ... పటికపురాచేట్ట నేలలనెట్టుకొని.... మనుచ. 3. 28.

రా. సం. వి. ఆ. స్త్రీ. 1. బంగారము. 2. విభ్రమము. 3. దానము. 4. ధనము

రాంతలము సం. వి. అ. పుం. కటకము ముళ్ళు. (పల్యమ్ము)

రాంకవము. సం. న. అ. న. మృగరోమముతో నేయఁబడిన వస్త్రము. రోమవస్త్రము. (కంబలము, శాలువ.)

రాంభము సం వి అ. పుం. సన్యాసిధార్యమగు వైణవదండము

రాఁజఁబెట్టు. స. క్రి (రాఁజెన్ + పెట్టు) రాఁజునట్లుచేయు, వృద్ధినొందించు.

గీ. ఏను సంధికిఁ బోయినఁ దాను ధార్తరాష్ట్ర
మానసములఁ బగ రాఁజఁ బెట్టి, నన్నుఁ
బట్టింపఁ జూడఁడె... భార. కర్ణ. 3. 124.

రాఁజు అ. క్రి. 1. (నిప్పు) అంటుకొను. ప్రజ్వరిల్లు

సీ. ఇల్లిల్లు దిరుగు నొక్కింతబ్బుశిఖ యప్పనే
నింటఁబోఁ బూరియిడి విసరక, రాఁజదు రాఁజి
న రవులుకో ల్వాసాలఁ గాని కల్గదు ...
అము 4. 127.

సీ. ఆప్రొద్దు ప్రొయిరాఁజనట్టి నిర్భేదయు
భోగించు నైశ్వర్యము లెనిమిదియు ..
పాండు 1. 101.

చం. పొగయక రాఁజకొక్క మొగి భోరన మంటలు
విస్ఫులింగముల్, నెగసి ... పురారినేత్ర శిఖ
మల్పె మహాశనిపాతభీమమై ...
కు. సం 5. 528.

కం తన మదిలోపల రాఁజెడు, నవవిల్తుని కాఁకచేత
వలనతియగుచున్ మునుకొన్న నెగల కోర్వక,
ననుజాన్పునసున్న రాజునుం గనిచెల్వన్
యయా 5 93.

2. పొగయు, ప్రధూమితమగు

సీ. మొగము రాఁజి దివంబు మిగుల మండెడు నర్త
వహ్ని చేపట్టిన స్వాహాయొంత ...
ఘటికా 1. 42.

3. దుఃఖించు.

చం. అతఁడు సితాంబరావరణమైన మహీమణి
పీఠ మెక్కి యచ్యుతు నిజసింహపీఠ, గతుఁ
జూచి మురాంతక యేఁతచిన్నవో, యితి మది
నెంతవంతగలదీ యదువీరులు నేల చాలధీ, రతఁ
దంలించి చిత్తముల రాఁజెద రన్న మురారి
యిట్లనన్. ఉ. హర. 6. 4

రాఁబట్టు. స క్రి (రాన్ + పట్టు) 1. ఇచ్చిన దాని మరలఁదీయు. 2. సేకరించు; వచ్చునట్లు చేయు. (శ. ర.)

సీ. ఒకటికి రెండుగా నొగి వడ్డి రాఁబట్టి ధనమెల్ల
మూఁను దాఁచుకొనుట .. రామ. 568.

రాక = రాకడ వి. (√వచ్చు). 1. ఆగమనము, వచ్చుట.

మ. వసగన్ వే చని దోర్బలంబున రణప్రావీణ్య
ముం జూపి నీ, వసురానీకముఁ ద్రుంచి భూప్రజ
లకున్ హర్షంబు గావించి రా, కనుమీ రాక
జయంబు లేక ప్రజ దుఃఖం బొందఁ గా రాకనీ
యసువర్గంబుల పోక గా నెఱుఁగు పెక్కాడంగ
నింకేటికిన్. భార. శాం. 2. 433.

కం ... క్రీడే కురువంశమున కతని, రాక యతం
డేమి చేసెరా పాపాత్మా.
భార. ఉద్యో 3 171.

ఉ అకులమయ్యె భోగ విదె యాదల అన్నియు
ప్రసన్నఁ బ్రాణముల్, రాకలఁ బోకలం బోలిసె.
భాగ. 10 పూ 687.

2. ప్రసారము, వీచుట.

చం. ... వేసవిన్, మలయపుగాలి రాకలకు మాన
సముల్ చిగురొత్త దంపతుల్ ...
ఇందు. 3. 112.

కం. ఈ కరణి నన్నృపాగ్రణి, యే కరతీయములు
మాని హిమకరవిలస ద్రాకలకు వ్వాలిదెమ్మెర
రాకలకున్ జాలిగొని విరాళిఁ బడంగన్ ...
కువల. 4. 102.

3 చైత్రయాత్ర, దాడి.

చం. అది మొదలా నృపాలుని శుభాకృతి కన్నులఁ
గట్టినట్లు నా, మది వలపించుచున్నయది మారుని
రాకకు నోర్వరాదుగా... ఇందు. 2. 93.

అ. తంత్రిపాలు మాకుఁ దగునంచు నటియరి,
తనము సేసి రాక తప్పఁగాక ...
భార. ఉద్యో. 1. 250.

అవ్య. (వచ్చుధాతువు యొక్క వ్యతిరేక క్త్వార్థక రూపము.)

1. వచ్చుటమాని.

(వ్యవ.) తాను రాక కుమారునిఁ బంపినాఁడు. 2 వచ్చుటకు) నేరక, చాలక, శక్యముగాక మున్నగు నర్థముల నిచ్చును (ఈ యర్థములను ణ్యంతక్రియల కనుప్రయుక్తమయియే యుండును).

గీ అవులఁదాఁటి పోవను రాకయద్రికరణి, గఠినమై యాఁగె నవు డంధకారపటల, మెంతయును భీతిఁ బొందితి వేను రథ్య, ములునురథ మీడ్వఁగా లేక ముచ్చముడిగి ... హరి. ఉ. 5. 82.

రాక. సం. వి. అ. స్త్రీ. 1. పూర్ణచంద్రుఁడు గల పున్నమ. 2. తొలిసమర్త యాడిన పడుచు. 3. గజ్జి, తీఁట. 4. నదీభేదము, ఒక యేఱు.

రాకము. సం. వి. అ. పుం ఎండ, సూర్యకాంతి. (కే. ని)

రాకట్టు.^{1} వి. (రాయి+కట్టు). 1. శిలారత్నాది నిబద్ధభూమి. వెలకట్టు, కుట్టిమము.

ద్వి. పటికంపురాకట్టుపై నెక్కనలయు, కుటిలకుంతలి యొట్లు గుట్టములు గడచె...
ద్వి. హరిశ్చ. పూ. 1891 పం.

2. రత్నఖచితము, మణులు చెక్కినది.

సీ. పుంజాలదండలు పూదెలకడయాలు ముంగురులక రాట్టుటుంగరములు... ధనా. 3. 37.

రగడ. చౌకట్లుకొంట్లు చేసరులునున్ మొలకట్లు, రాకట్టు చుట్టుంగరములు బల్ చేకట్లు...
హంస. 5. 356.

వ. అవ్విరించి జనకునకు నగణంబు గామించులు గండపెండెరంబులు రాకట్టు మొలకట్టు లుంగరంబులు ముంగై మురారులంగదంబులు· ప్రబంధ. 605·

రాకట్టు^{2}. వి. (రాచే + కట్టు) రాజశాసనము, శాసనము

సీ. వందిమాగధుల కైవారంబువిను చెవి విబుధారి రాకట్టు వినఁగ నేర్చు ... దశా. 2. 112.

రాకడ = రాక. వి. (√వచ్చు.) 1. ఆగమనము.

ఉ. పోకడ రాకడల్ వశముపోవక మన్మథుఁ డావవెట్టి వట్లాకలకఁరి నిల్చె నచలాకృతిఁ జిత్తరుబొమ్మకైవడిన్. కృ. శకుం. 258.

గీ. పలికకుఁ దమరాకడ యెఱుఁగఁజెప్పి ...
నీలా. 2. 47.

2. మల్లవిద్యావిశేషము.

వ. హస్తవీక్షణము, నయనవీక్షణము, లిత, రాకడ, ఏకసరము, పైసరము .... మల్లుపు. 2. 69.

రాకాసి = రక్కసి వి. (సం రాక్షసి.) రాక్షసుఁడు, రాక్షసస్త్రీ.

సీ. ఆకసంబునఁ జాఱు రాకాసుల పురాలుఫాల లోచనుఁ డవలీల గెలిచె .. వరాహ 8. 65.

ద్వి డాకాలి పెండెంబు డమరువుఁ గత్తి, రాకాసి తలలతోరవు వనమాలి ..
ద్వి. హరిశ్చ. ఉ 132 పం.

7. పగిలి రాకాసి దేహంబు మొగవుముత్యమయ్యె ముంగామురారి ముంగైమురారి . .
మనుచ. 6. 115.

గీ, కలుషపిశితంబు మెసవు రాకాసి కాశి,
కాశి. 2. 49

సీ. ... నేత్రైక సర్వాంగలక్ష్మి, నొప్పురాకాసి తద్ద్యుతిమాని శావనయంబు జాత్యుచితరూపంబులైన, దృక్కాణి పదగతుల్ దీపింప....
రాఘవ. 3. 74.

రాకాసిప్రోలు = లంక, రాక్షసపట్టణము.

గీ. విల్చి రాకాసిప్రోలు విభీషణునకుఁ, దిరముగా నిల్చి సెకజాసఁ దేరినట్టి, చాలు పేరింటి పూఁబోఁడి నోలిఁగూడి, తాను దమ్ముఁడుఁ దగ నయోధ్యకును వచ్చె. యయా. 3. 37.

చూ: రాకాసి ములికి.

రాకాసి ములికి. వి, (√రాకాసి). అసురాస్త్రము.

గీ. అట్లు నెఱజోదు లిర్వురు నదరి పెక్కు, గడిఁది తూఁపులఁ బోరాడునెడల నోఁకు, మిన్న రాకాసిములికి యామన్ను జేని, నై నిగిడ్చిన నదిదద్దపఱపుమీఱ. అచ్చ. రా. యు. 378.

రాకించే. స. క్రి. మోఁదు, చిరుకఁగొట్టు.

కం. పోకనడగొట్టితేసియు, రాకించుఁజుమీమొ
గంబు రాచట్టుపయిన్ శ్రీకాళిక వందించిన,
నీకింతట నేలపోవు నీచచరిత్రా.
భీమ. 2. 153.

రాకిడి = రాగిడి వి. స్త్రీ. శిరోభూషణవిశేషము. (జడబిళ్ల అని శ. ర.)

ద్వి. పౌజులకమ్మలు పల్లేరుపూలు, రాజిల్లు
రత్నాలరాకిడివెట్టి...
ద్వి. శ. సా. 1. 258. పం.

సీ. బటువుముత్యముల పాపటబొట్టు రాకిడి జడ
బిళ్లలును గుచ్చులడరి వెలుఁగ ...
వేం. మా. 1 130.

రాకుఁడు సం. వి అ. పుం. సూర్యుఁడు.

రాకొట్టు¹. వి. (రాయి+కొట్టు) రాలునింపిన కొట్టు (చూ. రాకొట్టు², వి.)

రాకొట్టు² స. క్రి. 1. (√వచ్చు.) రారా పో రాయని యేకవచనాంతముగా నుచ్చరించు.

కం. కవులు పొగడువేళఁ గాంతలు రతివేళ, సుతు
లుముద్దువేళ సూరివరులు, రణము సేయువేళ
రాకొట్టిపిలుచుట, పాడి యిదియు మిగుల
భజనకెక్కు. ద్వా 7 65.

2. తిరస్కరించుట

కం. రాకొమరు సెఱలు నిలుఁపు, రాకొమరు
నిరాకరించు రాకాచంద్రున్, రాకొట్టు
మొగము కెంపగు, రాకఁగని పరాకుసేయు
నౌఁపదంబుల్. విజ. వి. 1. 65.

వి. తిరస్కారము.

సీ. కొమ్మపాలిండ్లకుఁ గొండలీడంటి మాత్రతుకెల్ల
రాకొట్టుపాలుచేసె చమ. 2. 40.

రాకొమరుఁడు. వి. (రాచ + కొమరుఁడు. సం. రాజకుమారః.) రాజకుమారుఁడు. రాచబిడ్డఁడు.

కం వాకిలి వెడలి యెఱుంగవు, రాకొమర నియెఱుఁ
గు ఫలి యఁట్ట్యాంతఁ భా, పాకలపం బెట్లొ
దవెను, మాకున్న నిజంబుఁ జెప్పుమా గురు
పుత్రీ. విక్ర. 3. 123. నైష. 2. 22.

రాకొమ్మ వి. (రాచ+కొమ్మ) రాజభార్య

గీ. ముచ్చుఁదనమున రాకొమ్మఁదెచ్చినట్టి, యయ
ఱియ రక్కసుఁ డిదె డాఁగియున్నవాఁడు.
అచ్చ. రా. కిష్కిం. 90.

రాక్ష. సం. వి. అ. నం. లాక్ష.

రాక్షస. సం. వి. అ. పుం. అఱువది సంవత్సరములలో నొకటి, ఆనంద తరువాతిది.

రాక్షసము. సం. వి. అ. పుం. 1. కన్యక యొక్క బంధువుల జయించి బలాత్కారమునఁ గన్యకను హరించికొనివచ్చి చేసికొనెడి వివాహము. (ఎనిమిది విధములగు వివాహములలో నొకటి)
2. (జ్యోతి) ఒకానొక యోగము.

విశే. (అ.ఈ.అ) రాక్షససంబంధమైనది.

రాక్షసి. సం. వి. ఈ. స్త్రీ 1. రాక్షసస్త్రీ, రక్కసి. 2 లంక. 3. శిశిరఋతువునందలి రాత్రి 4. కోఱ, దంతము. 5. చోరపుష్పి, శంఖిని. (వృ వి.). 6 చండిక.

రాక్షసుఁడు. సం. వి అ. పుం. 1. పిశాచము, 2. రక్కసుఁడు.

రాగతాకు. వి (సంగీ) ఒక స్వరస్థాయి.

ద్వి...' అంశుకలలిత, గాఢంబులలి రాగతాకును
బొచ్చు, గాఢంబు మఱి దేశికాకును సింధు. ....
యాదిగా నొగయు తాయములు.
బస. పు 3.940. పం.

రాగఖా(ం)డవము. సం వి.అ.పుం. రాగషాడవము.

రాగచూర్ణము. సం. వి అ. పుం. 1. ఖదిర వృక్షము. 2. సిందూగము. 3. లక్క, లాక్ష. 4. ఎఱ్ఱనిపొడి, బుక్కా, బగ్గుండి.

రాగచూర్ణుఁడు. సం. వి. అ. పుం. కామదేవుఁడు, మన్మథుఁడు.

రాగదాలి. సం. వి. ఇ. పుం. మయూరమనెడి ధాన్య విశేషము.

రాగపుష్పము. సం. వి. అ. పుం. 1. బంధూకము, మంకెనచెట్టు. (వృ. వి.).

2. వాఁడనివియు గుండ్రముగ నుండునట్టివియు నగు పుష్పములుగల చెట్టు, రక్తామ్లానము. (వృ. వి.)

రాగపుష్పి సం. వి. ఈ. స్త్రీ. జప, దాసనము (వృ. వి.).

రాగప్రసవము. సం. వి. అ. పుం. రాగపుష్పము. (వృ. వి.)

రాగమంజరి. వి. ఒకానొక రాగము, ఎనిమిది పురుష రాగములలో నొకటి.

సీ. భైరవి శ్రీరాగ బంగాళ హిందోళ మాళ
వులును రాగమంజరియును... ప్రబంధ. 95.

సీ. భైరవిమాళవి బంగాళ హిందోళ రాగమం
జరియు శ్రీరాగ గౌళ, భూపాళ లెన్మిదిపురుష
రాగంబులు... హంస. 5.128.

రాగము. సం. వి. అ. పుం. 1. రంజనము, రంగు వేయుట, 2. రంగు, వన్నె. 3. ఎఱుపు, రక్తవర్ణము. 4. ఎఱ్ఱరంగువేయు సాధనము, ఎఱ్ఱలత్తుక. 5 అనురాగము; వలపు. 6. ప్రీతి. (సంగీత) భైరవ్యాది.

శ్లో. భైరవః కౌశికశ్చైవ హిందోలో దీపకస్తథా,
శ్రీరాగో మేఘరాగశ్చ రాగాష్షడితి
కీర్తితాః, (భరతుఁడు).

8. కాంత. 9. మాత్సర్యము. 10 (యోగ) పంచక్లేశములలో నొకటి. (అవిద్య, అస్మిత, రాగము ద్వేషము, మరణభయము అనునవి పంచక్లేశములు. కల్ప.)

రాగయుజము. సం వి. జ. పుం మాణిక్యము, కెంపు.

రాగరజ్జువు. సం. వి. ఉ. పుం. కామదేవుఁడు, మన్మథుఁడు.

రాగలత. సం వి అ స్త్రీ. మన్మథుని భార్య, రతీదేవి.

రాగవంతము సం. వి. తో. పుం. పూగము, పోఁక (వృ వి.), (వై.ని.).

రాగవుఁడు. విశే. (సం. రాఘవః) రఘువంశోద్భవుఁడు.

గీ. వినుము కత వేల్పుజేడదారి విన్ను చూలి,
మేనరుల సిట్టుపుట్టువు మేటితపసిఁ, గాంచి
యిట్లమనంత నగ్గట్టుమీఁదఁ, దరలిరాఁగవుఁ
వలికి దాఁటి చనుచు. అచ్చ. రా. అర. 2.

2. శ్రీరాముఁడు.

ఆ. అంతఁ బెద్దబాపనయ్యలు యానతి, వడసి
యొక్క మంచిగడియదోయి, యందు రాఁగ
వునకుఁ బొందుగాఁ దనపట్టిఁ, బెండ్లిసేసె
మఱియు బేర్మితోడ. అచ్చ రా. బా. 192.

రాగశాలవము. సం. = రాగషాడవము. (వై.ని.)

రాగషాడవము. సం. వి. అ పుం. ద్రాక్షదాడిమాది ఫలములతో చేసిన ఒక విధమగు మధురభక్ష్యము. (విల్యమ్సు).

రాగసూత్రము. సం. వి అ న. 1. పట్టుదారము. 2. త్రాసుయొక్క త్రాడు.

రాగాంగి. సం. వి. ఈ స్త్రీ. మంజిటి మంజిష్ఠ.

రాగారుపు. సం. విశే. ఉ. దాన మిచ్చెదనని (ధర్మము చేసెదనని) యాశపెట్టి తుదకీయక యాశాభంగము గలుగఁజేయువాఁడు (విల్యమ్సు.)

రాగాశని. సం. వి. ఇ. పుం. బుద్ధుఁడు.

రాగి^{1}. వి. (క. రాగి. త. ఇరాహి) సస్యవిశేషము తవిఁదపైరు.

2. ధాన్యవిశేషము, తవిఁదలు, చోళ్లు.

సీ. ... రాగులు, గోధుమలును, యవలుగొని
యున్న త్రిగుణమౌ నందుఫలము.
రెట్టమతము 3. 40.

రాగిసంకటి = వండిన రాగి పిండిముద్ద.

చం. కొడ్డుగిన్నెలో, నునుతురు రాగిసంకటి తలో
దరు లద్భుతభక్తిఁ జూపుచున్. శుక. 3. 325.

రాగి^{2}. వి. (సం. రక్తః) 1. తామ్రము, పంచలోహములలో నొకటి

గీ. చక్రి పాదమంగఁ బార్థివ స్థానమయ్యె నోరి మీ
వంశమందుఁ దాఁ గోర్వఁజాలు వారిఁ
జూపుమా కుమ్మరావమున రాగి, ముంత
లేఱంగఁ గలదె నీకింత యేల. ఉ. హరి. ౪.48.

2. ఎఱుపు, రక్తవర్ణము.

సీ. రాగిదేరెడు చౌకాంపు నీలిచల్లడంబు ఁడంబు
చీకట్ల బలము సేయ సారంగ. 3 28.

విశ. 1. తామ్రముతోఁ జేసినది

ఉదా:- రాగిచెంబు. రాగిపళ్లెము. మొ.

2. రాగివలె ఎఱ్ఱనివర్ణముగలది, ఎఱ్ఱనిది. (చూ రాగిజొట్టుపిట్ట).

3. రావి, అశ్వత్థము (వృ. వి) (శ. ర., బ్రౌ)

జ: రాగిజుట్టుపిట్ట.

రాగి. సం. విశ. (స్. జీ. స్.) 1. రంగువేయఁబడినది. 2. రంగువేయువాఁడు. 3 ఎఱ్ఱనిది. 4. ఎక్కువ కామముగలవాఁడు, కామవశుఁడైన వాఁడు 4. రాగాతిశయమునఁ బ్రేమించువాఁడు, అనురక్తుఁడు. 6. ఆనందించువాఁడు, ఉల్లాసపడెడివాఁడు.

రాగిజుట్టుపిట్ట. వి. (రాగి^{2} + జుట్టు + పిట్ట). కోడి, తామ్రచూడము.

రాగిజుట్టుపిట్టతాలుపు = కుమారస్వామి.

ఆ. బొమ్మగాఁడిపాల వమ్ములనేసిన, సొమ్మ
వోయిమేటి కొమ్మమెకవు, విరుదురాగిజుట్టు
పిట్టతాలుపువాలుఁ, గోలఁగొంచగట్టె వోతె
వ్రాలె. అచ్చ.రా. యు 208.

రాగిడి. వి. = రాకిడి. (బ్రౌ., చి, ని., వా.)

రాగిణి. సం వి. ఈ. స్త్రీ. 1. సంగీతాంగమైన రాగభేదము (దీని జాతులు ముప్పది. ముప్పది యాఱు అని కొందరు).

2. విదగ్ధురాలగు స్త్రీ. 3. తృణధాన్యభేదము.

రాగించు. సం. అ. క్రి. రాగిల్లు.

కం. చంచుల కాంతులువెన్నెలఁ, జించి యమృత
ముట్టనొసఁగు చెన్నువకుమ రాగించుచుఁ
జవినొక్కుచుఁ గబళించుఁ జకోరికలు సమ
దలీలాలసలై. నిర్వ. 6 ఆ. (శ. ర.)

రాగిలు(ల్లు) సం. అ. క్రి. = రంజిల్లు. 1, సంతసిల్లు, సంతోషించు.

కం. దమియింపఁ దగినవారల, సమయమున
దమించి వారి సంపదలు మహీ, రమణుండు
దనదు బండారముగా సమకూర్చు జనము
రాగిల్లంగన్. భార. శాం. 2. 395

ద్వి. రాజులు బుధులును రసికులును కవి, రాజులు
గోష్ఠిని రాగిల్లి పొగడ.
రం. రా. బాల. 4 పొ. 27 పం.

శా. ... విషవృక్ష స్ఫూర్తియుం గీర్తితా, రంజి
ప్రౌఢత నట్లయ్యె నుడిపెదవ్ రాగిల్లుఁ డీ
రందఱున్. హరి. పూ 6. 73.

2. అనురాగము కలిగియుండు.

ద్వి. అవెవచ్చెఁ గపిసేనలని కోప ముడిగి, రవి
తనూజుని మీఁద రాగిల్లుచుండె.
రం. రా. కిష్కిం. 223 పొ. 20 పం.

3. ప్రకాశించు, శోభిల్లు.

వ ... కటికచీకటి మొత్తంబు మధ్యంబున నిగ
నిగని నెమ్మేను దీఁగె రాగిల్ల నల్లన వసియించె..
విప్ర. 3. 60.

కం. ... చూడన్, రాగిల్లుచును, దదగ్రిమ, భాగం
బున నున్న కనకపాత్రము లేమిన్. విప్ర.5.4.

4. గర్వోక్తులు పలుకు

ద్వి. రావణుతోఁగూడ రాక్షసప్రతతి, వేవిధం
బుననైన నేమె చంపుదుము, రామభూపాలక
రణమున ననుచు, రామునిముందఱ రాగిల్లు
వారు. రం రా. యు. 282 పొ. 19 పం.

రాగుఁడు. సం. వి అ. పుం. 1. రాజు, ఱేఁడు. 2. సూర్యుఁడు 3. చంద్రుఁడు.

రాగె. వి. అంకవన్నె, గుఱ్ఱము నెక్కుటకు పార్శ్వములయందు త్రాటితో నేర్పఱచిన మెట్టు.

గీ. వాజిగుణమును రాగెయు వాగెభూమి, మాన
మును శరశస్త్ర సంధానములును ...
ప్రబంధ. 184.

ద్వి. రాగెలు బిగియించి రభసంబుతోడ, వాగి
య సడిలి చున్నవరెండుగడలం దాటించి..
ద్వి. పరమ. 2. 260 పా.

ద్వి. ... సిద్ధుఁడు కోపగించి, . , రాగెలు బిగి
యించి రవళినేయనుచు, ...
ద్వి. పరమ. 2. 82 పా.

రాఘవము. సం వి అ. పుం. 1. ఒకజాతి పెద్ద చేఁప. 2. సముద్రము.

రాఘవుఁడు. సం. వి. అ. పుం. రఘురాజవంశమునఁ బుట్టినరాజు, రాముఁడు.

రాచే. వి. (సం. రాజ) రాజున్. (దీనికి సమాస పూర్వావయవముగానే ప్రయోగములు కన్పట్టుచున్నవి. ‘‘విశ’’ అని శ. ర)

ఉదా: రాచేవాఁడు, రాచేఱికము.

జ: రాకట్టు^{2}, రాకొమరుఁడు, రాకొమ్మ, రాౘేకందు, రాౘేకుఱుపు, రాౘకూఁతురు, రాౘకొడుకు, రాచేజడదారి, రాచేజాపిల్లి, రాచజిల్లేడు, రా చేదారి, రాచేనగరు, రాచేనడక, రాచేనెలవు, రాచేపగ, రాచేపదవి, రాచేపట్టె, రాచేపాడి, రాచేపుంపు, రాచేపుట్టువు, రాౘబావఁడు, రాౘమాట, రాౘయీవి, రాౘఱికము, రాౘనన్నెము, రాౘవాఁడు, రాౘవీథి రాౘవేఁట, రాౘవేల్పు, రాౘసింగము, రాౘసిరి, రాచిలుక, రాచిల్కదొర, రాచూలి, రాతబిసి, రానిరాబారి, రాపట్టి, రాపులుఁగు, రాయంౘ రాయంౘగిండి, రాఱేఁడు. రాసాని రాకంగము. రాసిరి.

రాౘేకందు. వి. (రాౘ). రాజకుమారుఁడు.

సీ. జడదారి నెలదండఁ జని క్రచ్చఱగయాళి
రాకానిఁ జెందిన రాౘకందు.
అచ్చ. రా. అయో. 98.

రాచెక్కి. వి. (√రాయి.) రాతిప్రదేశము.

సీ. కనుపట్టె శ్రీశైలమున దక్షకన్యకాధవుఁడు
సామాన్యపుఁ దపసివోలె, నొకపిన్న రాౘ
క్కినుండు నీగిరి వలకాపట్టణంబు పక్కణము
వోలె. వరాహ. 6. 87.

రాచేకుఱుపు. వి. (రాౘ). ప్రాణాంతకముగా వీఁపున లేచెడి మహావ్రణము (శ. ర.).

రాచేకూఁతురు. వి. (రాజే.) రా-కన్య.

చం. శరశతమైదుకైదువుల జంతయటంచువిరాళి.
కొగ్గిడగ్గఱుటయు రాచేకూఁతురుల గాలికి
గిలికి సోఁకశక్యమే. చం. రా. 299.

ఆ. కొడుకుఁగాంచు రాచకూఁతు రెద్దానికి, వట్టి
పనికి నుచితమైన సమయ, మొదవెఁ దడయు
టేఁక నొప్పదు జనములు, వట్లు గాని పురుషు
లనరు మిమ్ము. భార. ఉద్యో. 3. 199

రాచేకొడుకు వి. (రాజే) రాజపుత్రుఁడు.

ఆ. రాజేకొడుకులెల్లఁ జూచుచునుండిరి.
భార. ఆది. 5. 207

రాచజడధారి. వి. (రాచే.) రాజర్షి.

గీ. రాఁజనముఱభమా వేల్పురానులపీదు, రాచసిరి
మానివీనికా రాచబంబు, రాచజావని మాటకు
రాఁజనునొకొ, రాచజడదారిలీల నీరాచే
మాల. ఉ హరిశ్చ. 4. 167.

రాచెట్టు. వి. (√రాయి.) చెట్టురాయి, భూమగ్నశిల, చెట్టు.

కం. సోకనఁ గొట్టితేనియు, రాకింతఁ జమీ
మొగంబు రాచట్టుపయిన్, శ్రీకాళి నిందించిన
నీకింతట నేలపోవు. నీచచరిత్రా భీమ. 3 158.

కం. గట్టగను మూఁగదయ్యము, వట్టివది కాళ
కట్టొ ఒలు రాచట్టో, యిట్టులు మనమింద
జను ను, జట్టుఁ బిలువఁగ నొకిఁత చూడకి
యున్నే. వాల్మీ 8. 118.

రాచేజాబిలి. వి. (రాచే) రాజచంద్రుఁడు. రాజశ్రేష్ఠుఁడు.
గీ. ... పెద్ద, లెన్న నారాచేజాబిలి చెన్నుమీఱు.
సీతా. 1 43.

రాచేజిల్లేడు వి. (√రాచే) రాజార్కము, కాష్ఠీలము (వృ వి)

రాచేదారి వి (√రాజ.) రాజమార్గము, రాచేబాట.
గీ తేరులా కొమ్ముల్మేనుఁగు బారులాప, సారులా
చౌక్కటపు రాచేపారులా కొ, టారులా తీరులా
గొనరాకునౌర, ప్రోలియొయ్యారి మేరిఁ
బొగడవరిది. అచ్చ రా. బాల. 34.

రాచేనగరు వి (రాచే) రాజసంబంధమైన గృహము.
సీ. పన్నీటతోఁ గదంబముఁ జేసి పూసినమృగ
నాభిపస రాచనగరు దెలుప. ఆము 2 75.

గీ గ్రహణ సంక్రమణాదుల రాచనగరఁ, గాసు
వీసంబు లెడలమి గ్రాసమునకు, నాధిపెట్టిరి
క్షేత్రంబులందుఁ గొన్ని, లెస్సయుండునె
గృహకర్తలేని బ్రతుకు. మనుచ. [illegible]. 129

రాచేనెలవు వి. (రాచే.) రాజధాని, రాజు నివసించు చోటు.

గీ. చేరి జేజేలు మఱి జడదారిగములు, పచ్చటలుఁ
గోర్వ వేగమ్ము లతని మొదలి, రాచనెలవేలెఁ
గేల్మనేరాజుతండ్రి, యతఁడు గొనియాడ
నెగడె యయాతి పుడమి యయా. 1. 19.

రాచేపగ. వి (√రాచ.) 1. రాజశత్రువు.

ఆ. ఇట్లుచాలు పేరి యొలనాగఁ బెండ్లియై, గాధి
పట్టి పనిచి కదలి చనుచు, దెగి యెదుర్చు రాచ
పగ నేలవేలుపు, బీరమెల్లఁ జక్కఁబెట్టి యంత.
యయా. 2 13.

2. క్షత్రియుఁడు వహించు విరోధము (వా.)

రాచేపదవి. మి. వి. (√రాచే.) రాజసంబంధమైన ఉన్నతస్థితి.

ఆ. అందంబు ... కంబగట్టుభూమి కానిక గాఁగఁ
బెం, పెసఁగు రాచబదవు లెల్లఁ బడసె.
దశకు 1. 21.

రాచేపట్టి. వి. (√రాచే.) రాజపుత్రుఁడు.
గీ. తనకనలు చేష్టలంత భీతిని ఘటింప, మగిడి శర
ణన్నఁ దన్మహిమయుఁ దదాత్త, తన్మహా
దైన్యము గణించి దయ దలిర్పఁ, గాచె నేమన
వచ్చుడా రాచపట్టి రాఘవ. 2 109.

రాచేపాడి. వి. (రాచే.) రాజధర్మము.
సీ. అక్కటా రాజాన్వయంబునఁ బ్రభవించి నీచుఁడై.
యేమియు రాచపాడి, యెఱుఁగక నడురేయి
యెల్లజనంబులు సుప్తులై యుండ గఁ జోరు
నట్లు, ననుదెంచె నెవ్వఁ డాతనిఁ గోరి వెదకెద.
హరి. ఉ. 6. 149.

(క్రొత్తప్రతి. పా. రాచపాటి. ప్రాతఁప్రతి. పా.)

రాచేపుండు. వి. (రాచే) రాజవ్రణము.

సీ. . రాచపుండనఁగను రాజవ్రణము పేరు తేజ
రిల్లు. ఆం. భా. 2. 150.

రాచేపుట్టువు. వి. (రాచే.) క్షత్రియుఁడు.
కం. రంగుగఁ జూపఱ కోర్కులొ,సఁగన్ డోసంబు
లడఁపఁ జనుదెంచిన యా,గంగం గని మై
యెల్లను, బొంగం దగ్రమొక్కె రాచపుట్టువు
మదిలోన్. యయా. 2. 45

రాచేబాపఁడు. వి (రాచే.) విశ్వామిత్రుఁడు
గీ. రాఁజన సులభమా వేల్పురాచవీడు, రాచ
సిరిమానివీని కౌ రాచలంబు, రాచిబాపని
మాటకు రాజునౌకొ, రాచజడరారిలీల నీ
రాచమాల. ఉ. హరిశ్చ. 4. 167.

రాచేమాట. వి. (√రాచే,) మంచిపలుకు.
సీ జమునిల్లు సొచ్చిన జంతువునైనను గాచు
నెమ్మోయినను రాచమాట
భాం. విరా 2. 204.

రాచేయీవి. వి. (రాచే) రాజులుచేయు దానము.
ద్వి. ఈ చతురోక్తుల కేమికారణము, రాచయీవుల
నమ్మరాదను మాట, యీ చందనమున నిల్చె.
ద్వి. హరిశ్చ. పూ. 1405 పం.

రాచేఱిక(ర్క)ము. వి.(రాచ + ఱికము.) 1. క్షత్రియత్వము.

కం. ... శస్త్రీహతిఁబో,ల్పొందఁగ రాచఱికము నీయందొక్కటఁ దోఁచుచున్నయది తల పోయన్. దశకు. 3. 7.

2. రాజత్వము, రాజధర్మము.

సీ. సచరాచర ప్రపంచమ్మును బాలించు రాచఱికమ్ము కాపాచికాఁడు, వరాహ. 11. 14

కం. కాచము రత్నముపరిగాఁ, బూచు మహా మహుల తపము చూఱలఁబోసి, వేచింతయు మదిఁబెట్టవు, రాచఱికం బింత చెఱుతురా నరనాథా. రాజ. చ. 2. 16.

కం. ఓ చెల్ల విరహిణీవధ, మేచతురత నీకు దురితమే చేయుపనుల్, రాచఱికపు ఫలమో య,య్యోచంద్ర వివేక మెఱుఁగవాకో గురు సేవన్. మనుచ. 3. 36.

గీ. పొలతులెల్ల మెచ్చ భూమి భృత్యాన్వయంబు, సంగ్రహించి విప్రపారసాకి, యద్దిరయ్య వింతయాఁడురాచఱికంబు, నిర్వహించె నతుల ఖర్వమతులు. నిరం. 1. 84.

రాచేవన్నెలు. వి. బ. (√ రాచే.) ధాన్యవిశేషము.

వ... పసుపుముద్దలు మంచివిరులు రంభచెక్కిళ్లు చిలుకముక్కులు మధురములు చామరాలు పెండెముడుపులు రాచవన్నెలు తులసీవనమాలికలు సింధుకర్పూరాలు రాయమెచ్చులు యేరుమల్లెలు. ప్రబంధ. 112.

రాచేవాడు. వి. (√ రాచ.) 1. క్షత్రియుఁడు.

(శ్లే. రాచ = క్షత్రియస్త్రీ.)

గీ. ఏచి పచరింతు రచ్చటి రాచవారు. యయా. 1. 15.

వ. వలరాచ రాచవారికి వనదేవత లొనర్చు నీరాజనప్రదీపాంకురంబులుం బోని. నైష. 1. 95

సీ. వలరాచ రాచవాఁడలి కాతుకను వెచ్చఁగరఁగిన యలకనికరపుఁ జోటు, ... మనుచ 2. 9.

గీ. ... ఓ యమ్మ యగ్రవర్ణుఁ, చెట్టవట్టియుఁ దండంబుఁ బెట్టఁదగునె, రాచవారికి వంచు, నా రాజవదన. దశా. 6. 35.

2 రాజు, పాలకుఁడు.

సీ. పేషణిహనుమంత బిరుదాంకుఁడగు రాచవారికి నెయ్యంపు వరసుతుఁడు ... నైష. 1. 32.

2. రాజబంధువు.

సీ భద్రమా నీకు నీబాహాభృశక్తిఁ ప్రజలకు లెస్సలా రాచవారు... మనుచ. 5. 4.

రాచేవీది. వి. (√ రాచ.) రాజసంబంధమైనవీథి.

వ. వీడుచొచ్చియా రాజు రాచవీథింజనునప్పుడు. యయా. 4. 155.

రాచేవేఁట వి. (√ రాచ.) క్షత్రియులవేఁట, క్షత్రియ సంహారము.

సీ అన్యుల నల్పంబు నడుగంగఁ బాఱెదు రాచవేఁటలఁ జాలరవ్వ దెచ్చెదు ... భాగ. 10 పూ. 377.

రాచేవేల్పు. వి. (√ రాచే.) రాజశ్రేష్ఠుఁడు

చం పొదరిలు వెళ్ళివచ్చె వలపుల్దగ నిండియు రాచవేల్పుతోన్, యయా. 5 149.

రాచేసింగము. వి. (√ రాచే) రాజసింహము. రాజశ్రేష్ఠుఁడు.

చం. కలన నెదిర్చెనేనిఁ దిగకమ్మలవేలపునైపో మూర్కొనం, దలఁపుదురు ... పొలుపు దర్పరే వెలుఁగుప్రొద్దుకాలఁబుల రాచేసింగముల్. నీలా 1. 36.

రాచేసిరి. వి. (√ రాచే.) రాజ్యసంపద, రాజలక్ష్మి.

కం. రాచసిరి యుండియును మది, యా చివికిం బొందునాకు వారికి నిచటి బాల్యాచరణముపై మక్కువ, యేచందమ్మునను మఱవనెన్నఁడు రామిన్. హరి. ఉ 2. 79.

గీ. అనుచు గమనోన్మఖుండైన యధిపుమోము, రాచకీకన్నె తప్పక చూచి చూచి, ప్రాణ

నాయక నిన్నెడఁబాయఁజాలఁ, దోడకొని.
పొమ్ము నన్ను నీతోడనెమ్మి.
కృ. శకుం. 3. 60.

రాచిలుక(ల్క) వి. (రాచే + చిలుక). రాజకీరము, శ్రేష్ఠమైన చిలుక.

చ. పొలఁతుక యొర్తురాచిలుక బోదక
రాగ్రము నందయుండ భూతలపతి దర్శనంబునకు
దత్ప్రాంతం జనుదెంచి నిల్చె ...
విక్ర. 4. 204.

రాచిల్కదొర వి. (రాచిల్క + దొర.) మన్మథుఁడు (కుసుమవర్ణనము)

సీ. స్తుతసంకు మదగంధ చూర్ణసౌరభదాత
రాచిల్కదొర వెల్లి ప్రాపుదెలియ.
రా వి 3 76.

రాచు స. క్రి 1. అఱుగఁదీయు.

చం. ద్రవిడకుటుంబినుల్ పసుపురాచిన రత్నపుఁ
దాపక్రిందనం,బువు తెరవాఱగా నిదురవోయి
గనుత్తతి పచ్చఁబాఱినన్, భవనరోమరాశి
ములు భగ్నమయచ్ఛద గుచ్ఛనిస్ఫుర, ద్ద్విజ
ధునీ మరాళవితతి భ్రమఁబూన్పఁబురిన్
భ్రమించుచున్. అము. 1. 64.

2. సంఘర్షణముచేయు.

మత్తకోకిల. రాచెఁగొమ్మలు నింగిగోఁగులు
రావులుం గడురేవులన్ ...
యయా. 4. 7.

3. (బట్టమున్నగువానితో) తుడుచు, పోఁగొట్టు, రుద్దు

ఉ. . . ఈ, యొప్పెడి చందమామ కిది యొప్పునె
కప్పని పైఁటకొంగలం, దప్పక రాచిచూచి...
దశా. 1. 84.

4. నలఁచు, నలఁగఁజేయు.

కం అఁటని యెంచక మనియెడు, కాలంబునఁ దల్లి
మాట గడవక దానిన్, నేలనిడి కాలరాచితి,
నీలాగున వచ్చుననుచు నెవ్వఁ డెఱుంగున్.
శుక. 2. 447.

సీ. ఉప్పరఁటెగసి వే కుప్పించి రథరథ్యారథికులఁ
దమురఁగా రాచివైచు. రాజ. చ. 2. 75.

5. విచారణచేయు.

సీ. పరవాదినీ శుకపరపుష్ట మధుకరావంబు
లన్నియు రాచి తెచ్చి ...
కు. సం. 3. 321.

6. చెఱచు, నశింపఁజేయు.

ఉ నీచనదోయి సంకుమదనిర్భర వాసనమేన
నూన న,య్యో చిరసౌఖ్యముల్ గనుట
యొండెఁ దపం బొనరించి పాతకముల్, రాచు
ట యొండెఁ గాకిహపరంబుల కూరకదూరమై
నయ,శ్శ్రీ చన రెంటికిం జెడిన రేవడ నాదునె
నీరజేక్షణా. మనుచ. 3. 105.

అ. క్రి 1. అతిశయించు.

ద్వి. తనరార జనులెల్ల ఘనకీర్తిసేయ, రాచిన
సద్భక్తి గోచరుండగుచు.
బస. పు. 6. 962 పం.

2. విజృంభించు, చెలరేగు.

ద్వి. పొడగునమచు శాపంబులిచ్చుచును, రాచిన
మడివాలుమాచయ్యగారు, నాచౌడరాయఁ
డేకాంతరామయ్య. బస. పు. 7. 918 పం.

గోళ్లరాచు = గోళ్లతో గీఱు.

ఉ. అయ్యెలప్రాయమునన్ భవదుదంచితకీర్తియు
గోళ్లరాచఁగాఁ, గాయజుఁ డాకెపై నలిగి
కత్తులనూఱుచునుండు . . కళా. 7. 35.

రూ: రాచుకొను, రాపిడి, రాపు, రాపడు, రాపుడు
రాయి, రాపాడి, రారాపు

రాచుకొను. స. క్రి. (రాచు + కొను - స్వార్థమున) ఒరయు, సంఘర్షణముచేయు.

మ. ... మృగంబులై రాచుకొనం దపస్సులి
దివంబుల్ సద్దినంబుల్ సుమీ.
మల్లభూ. 3. 98.

అ. క్రి. ఒరసికొను.

సీ. భూరిదిగ్భిత్తులతో రానికొన సన్నగఱుకెక్కికప్పారు కంఠమొప్ప. హరి. ఉ. 7. 92.

రాచూలి. వి. (రాచ). రాజకుమారుఁడు, రాజకుమారిక.

కం. రాచూలికి నుచితంబగు, నారాచముగాదె రణమునం దరులఁ దెగఁజూచుచుఁ దిరుగని నడపున, నేచి యమరలోకమునకు నేఁగుట తరుణీ. భార. ద్రో. 2. 322.

గీ. అంత నచ్చట రాచూలినంత బెరయఁ, దోడఁ బుట్టువు గాఁడిన తూపు వెఱికి, వైచి క్రొవ్వేఁడి కన్నీరు వరదవాఱఁ, బలుదెఱంగుల నిట్లని పలువరించె. అచ్చ. రా. యు. 391.

గీ. ఆనుమ జోకొట్టుదురు జవరాండ్రఁగూడి, జోల వాడుచు రాచూలి వోలిబాల, కిసలయ గ్రాస ముదితకోకిలకదంబ, కంఠకలనాద సమధురగాన ఫణితి. పె. శకుం. 3. 85.

గీ. అనిన నుప్పొంగి రాచూలియయ్యలింక, జాగు గావింపనేల యిచ్చటి కయోధ్య, యేలు నొడయనిఁ బెండిలి కిపుడు పిలువఁ, బనుపవలెనని నెయ్యమేర్పడఁగఁ బలికె.

అచ్చ. రా. బాల. 186.

రాజకదంబము. సం. వి. అ పుం. కదంబభేదము. కడిమిలో నొకభేదము (వృ. వి).

రాజకము. సం వి. అ న. రాజసమూహము, రాజబృందము.

విణ. (అ. ఆ. అ) దీప్తిమంతము, ప్రకాశము కలది

రాజకర్కటి. సం. వి. ఈ. స్త్రీ. చీనాకర్కటి. పెద్దదోస (వృ. వి)

రాజకశేరువు. సం. వి. ఉ. పుం. భద్రముస్త, నాగముస్తె (వృ. వి).

రాజకీయము. సం. విణ. (అ. ఆ. అ.) రాజసంబంధమైనది. ప్రభుత్వసంబంధమైనది.

రాజకుఁడు. సం. వి. అ. పుం. చిన్నరాజు, సామంతరాజు.

రాజకూష్మాండము. సం. వి. పుం. వార్తాకి, ములక (వృ వి.)

రాజకోశాతకి. సం వి. ఈ. స్త్రీ. పెద్దబీర (వృ. వి).

రాజక్షవకము. సం. వి. అ పుం. రాజసర్షపము, ఒకదినుసు ఆవాలు.

రాజఖర్జూరి. సం. వి. ఈ స్త్రీ శ్రేష్ఠఖర్జూరము (వృ. వి).

రాజగిరి సం వి. ఇ. పుం. మగధదేశమందలి యొక పర్వతము

రాజగ్రీవము. సం. వి. అ. పుం ఒకజాతి చేఁప (వి. వ్యమ్ము).

రాజఘ్నుఁడు. సం. విణ. (అ ఆ. అ) తీక్ష్ణమైనవాఁడు, ఉగ్రుడైనవాఁడు.

వి. అ పుం. రాజహత్యచేసినవాఁడు, రాజులను జంపినవాఁడు.

రాజవిర్భిటము = రాజచిర్భిటము. సం వి. అ. పుం. కారవేల్లము, కాఁకర (వృ వి.).

రాజచిర్భిటి. సం. వి. ఈ. స్త్రీ రాజచిర్భటము, కాఁకర (వృ. వి)

రాజచిహ్నకము సం వి. అ న. యోని, ఉపస్థ (వి. వ్యమ్ము).

రాజజంబువు. సం. వి. ఈ. స్త్రీ. 1. పిండఖర్జూరము (వృ. వి) 2. పెద్దనేరేడు (వృ. వి).

రాజతము. సం విణ (అ. ఆ. అ.) వెండితోఁ జేసినది, రజతమయమైనది, వెండిది.

వి అ న వెండి.

రాజతరువు. సం వి. ఉ. పుం. కర్ణికార వృక్షము (వృ వి)

రాజతాలము. సం. వి అ. పుం. పూగవృక్షము, పోఁకచెట్టు (వృ. వి.).

రాజతాలి. సం. వి ఈ. స్త్రీ. పూగవృక్షము, పోఁకచెట్టు (వృ. వి.)

రాజతేనిశము. సం. వి. అ. పుం ఫలలతా విశేషము, కర్బూజ (వృ వి.) (త్రి. ని.).

రాజదండము సం. వి. అ. పుం. 1. రాజశాసనము. 2. రాజాజ్ఞ. 3. రాజుచే విధింపఁబడిన శిక్ష. 4. రాజునకుఁ జెల్లింపవలసిన యపరాధ ద్రవ్యము—దండుగ.

రాజదంతము. సం. వి. అ. పుం. దంతరాజములలో నొకటి, ముందుపల్లు. (పైవరుసలో ముందుండెడి రెండు పండ్లలో నొకటి. (వాచ.)

రాజదృషదము సం. వి. త్. స్త్రీ. తిరుగలి యొక్క యడుగున నుండెడి ఱాయి, తిరుగటి క్రిందిఱాయి (విశ్వము.)

రాజదేశీయుఁడు. సం. వి. అ. పుం. కొంచెము తక్కువగ రాజుతో సమానుఁడైనవాఁడు, ఇంచుమించుగ రాజంతవాఁడు. (ఇష్లే. రాజకల్పుఁడు.)

రాజధర్మము సం. వి. అ. పుం. 1. రాజుయొక్క ధర్మము, రాజు చేయవలసిన పని. 2. రాజులకు సంబంధించు ధర్మము, రాజులకు సంబంధించు శాసనము.

రాజధానము. సం. వి. అ. న. రాజధాని.

రాజధాని సం. వి. ఈ. స్త్రీ. రాజనివాసము, ప్రధాన నగరము.

రాజధాన్యము సం. వి. అ. న. శ్యామాకము, ధాన్యభేదము.

రాజధుత్తూరము. సం. వి. అ. పుం. పెద్ద ఉమ్మెత్త (వృ. వి.)

రాజన. వి. శాకభేదము, ఒకానొక జాతి కూర దినుసు.

గీ. రాజనలతోడి శృంగబేరములతోడఁ జిరుగడపుఁ బెండలముతోడఁ జేమతోడ. భీమ. 2. 56.

రాజనము. వి. సస్యవిశేషము.

సీ. బలురాజనంపుఁ బొట్టలు పీఁకవాఱెఁ బో ముద్దియపిక్కల కుద్దిగాక. అచ్చ.రా.అర. 22.

చం. కమ్మఁగొన నయ్యెఁబండి యొరగంబడి యుండెడు రాజనంబు... చంద్రా. 1. 39.

కం. జలముతు ఫలరసంబులు, గలుపంబురుహోత్పలము గరుమలు ముత్యంబులు మీలు మణులు శంఖులు. వలిసస్యము చెఱకు రాజనపుఁ బొలమెల్లన్. కు. సం 2 925.

వి. ధాన్యవిశేషము.

మ. నోరిడిం జేర్చిన తీఁగమల్లియలు ఖర్జూరంబులుం బుష్పమంజరులున్ మామిడిగుత్తులుం గుసుమముల్ సంపెంగలుం బచ్చగన్నేరు పూఁగాశలు గల్గి రాజనపుఁగాంతిం దారుముఁ గ్రాసిచేలరు దారన్నగు బుష్పదోఁటల బలాశానీక దంభంబునన్. ఆము. 1 66.

వ.... మిలమిలని రాజనపుమడుఁగటోఁగరంబులు కాశీ. 7. 185.

రాజనయము. సం. వి. అ. పుం. రాజనీతి

రాజనీతి సం. వి. ఇ. స్త్రీ. రాజు తెలిసికొనవలసిన సామాద్యుపాయ చతుష్టయము, ఆ విషయమును దెలుపు శాస్త్రము.

రాజనీలము. సం. వి. అ. న. పచ్చ, మరకతము (అ. ని.)

రాజన్యకము. సం. వి. అ. న. యోధుల సమూహము, క్షత్రియుల సమూహము,

రాజన్యము. సం. వి. అ. పుం. 1. అగ్ని. 2. క్షీరికావృక్షము, పాలచెట్టు (వృ. వి.)

రాజన్యుడు సం. విశే. (అ. ఆ అ.) రాజసంబంధమైనవాఁడు.

వి. అ. పుం. 1. క్షత్రియవంశజుఁడు. రాజపుత్త్రుఁడు. 2. అగ్ని.

రాజన్వంతము. సం. విశే. (త్. తీ. త్.) మంచి రాజుగలది, మంచి (న్యాయముగల) రాజుచేఁ బరిపాలింపఁబడినది.

(దేశము). (రాజవంతము=రాజు గలది.)

రాజపటోలము. సం. వి. అ. పుం. పటోలము, పొట్ల (వృ. వి.).

రాజపటోలి. సం. వి. ఈ. స్త్రీ. మధురపటోలి తియ్యపొట్ల (వృ. వి.).

రాజపట్టము. సం. వి. అ. పుం. విరాటదేశమందుఁ బుట్టిన మణి విశేషము. ఒకానొక రత్నము.

రాజపథము. సం. వి. అ. పుం. రాజమార్గము.

రాజపలాండువు సం. వి. ఉ. పుం. రక్తపలాండువు, నీరుల్లి (వృ. వి).

రాజపీలువు. సం. వి. ఉ. పుం మహాపీలువు, పెద్ద గోలుగు (వృ. వి).

రాజపుత్రము. సం. వి. అ. పుం. మహారాజ చూత వృక్షము. ఒకజాతి మామిడిచెట్టు. (వృ. వి)

రాజపుత్రి. సం. వి. ఈ. స్త్రీ. 1. రాజుకూఁతురు. 2. రాజపుత్రజాతిస్త్రీ 3. జాతి, మాలతి, కటుతుంబి మొదలగు వృక్షముల పేరు. 4 రేణుక యనెడు సుగంధద్రవ్య విశేషము. 4. గంధ మూషకము, చుంచు. 6. రాజరీతి.

రాజపుత్రుఁడు. సం. వి. అ. పుం. 1. రాజు యొక్క కుమారుఁడు, 2. క్షత్రియుఁడు. యోధులవంశమునఁ బుట్టిన మనుష్యుఁడు. 3. బుధుఁడు (గ్రహము) 4. ఒక సంకరజాతి వాఁడు. 4. రాజపుత్రవంశమని ప్రసిద్ధమగు వంశమునఁ బుట్టినవాఁడు.

రాజపుష్పము. సం. వి. అ. పుం. నాగకేసర వృక్షము. (వృ. వి.).

రాజఫణిజ్ఝకము. సం. వి. అ. పుం. నారంగ వృక్షము, నారింజచెట్టు. (వృ. వి.).

రాజఫల. సం. వి. ఆ. స్త్రీ. జంబూవృక్షము, నేరేడు. (వృ. వి.).

రాజఫలము. సం. వి. అ. న. పటోలము, పొట్ల (వృ వి.).

రాజబదరము. సం. వి. అ. న. 1. రక్తామలకము. (వృ. వి).

2. లవణము, ఉప్పు.

పుం. ఉత్తమకోలి. (వృ. వి.) (వాచ.)

రాజబల. సం. వి. ఆ స్త్రీ. గొంతెమగోరు (వృ. వి.) (శ. ర.).

రాజబీజి సం. విశే. న్. ఈ. న్. రాజసంతతివాఁడు. రాజవంశస్థుఁడు.

రాజభద్రకము. సం. వి. అ. పుం 1 కుష్ఠము. 2. నింబము, వేము. (వృ వి) 3 పారిభద్రకము. (వృ. వి.)

రాజభూయము. సం. వి. అ న రాజత్వము, రాజధర్మము.

రాజభృంగము సం. వి. అ పుం. తెలివిగల కూఁకటి మూఁగపక్షి (వై. ని.).

రాజభోగ్యము. సం. వి. అ. న. జాజికాయ. పుం ప్రియాళువు (వృ వి.).

రాజమార్గము సం. వి. అ. పుం. పెద్దబాట, రాజవీథి, పెద్దవీథి. (ఇట్లే – రాజవర్త్మము, రాజ, పథము మొ)

రాజమాషము. సం. వి. అ. పుం ఒకజాతి కాయ ధాన్యము, బొబ్బర, అలసందె.

రాజముద్ర. సం. వి. అ. స్త్రీ. రాజసంబంధమైన ముద్దర

రాజముద్గము. సం. వి. అ. పుం. ముద్గభేదము, మకుష్టకము, అడవిపెసర.

రాజయక్ష్మము. సం. వి. న్. పుం. క్షయరోగము.

రాజయోగము. సం. వి అ. పుం. 1. జాతకుఁడు రాజుగాఁ దగినట్లు సూచించెడి గ్రహముల యొక్క యోగము. 2. (యోగ) రాజు లభ్యసించుటకై యేర్పఱుపఁబడిన సులభమార్గము.

రాజరంగము. సం. వి. అ. న. రజతము, వెండి.

రాజరాజమాడ మి. వి ఒకనొక నాణెము.

> వ.... శ్రీకరణమాణికము కొడుకు కుడియణ్ణునుం గామాసాని కొడుకు గాపిరట్టడిచేత నిరువది రాజరాజమాడలు పట్టి అలము వలయు చుట్టు నిరువది పుట్లునేల చతుస్సీమములతోఁగూడ... ద. శా. 4. 1288.

రాజరాజు. సం. వి. అ. పుం. 1. సార్వభౌముఁడు. చక్రవర్తి. 2. కుబేరుఁడు. 3. చంద్రుఁడు.

రాజర్షి సం. వి. ఇ. పుం. 1. రాజఋషి, తపస్సు చేయుటచే ఋషిగా నెంచఁబడిన క్షత్రియుఁడు. (జనక విశ్వామిత్రాది.)
2. రాజశ్రేష్ఠుడు (వాచ).

రాజరీతి. సం. వి. ఇ. స్త్రీ. కాంస్యము—కంచు.

రాజవంతము సం. విణ. (త్. ఈ. త్.) రాజుఁగలది (దేశము. శ. ర.)

రాజవంశ్యుఁడు. సం, విణ (అ. ఆ. అ.) 1. రాజసంతతివాఁడు రాజవంశస్థుడు. 2. (మనుష్యులలో) ఒకానొకజాతి పురుషుడు. (వాచ)

రాజవర్తము సం. వి. అ. పుం. గ్రోత్తపట్ట (వై. ని.)

రాజవల్లభము. సం. వి. అ. పుం. 1 ప్రియాలువు 1. రాజబదరము, పెద్దరేఁగు. 3. రక్తామ్రము.

రాజవల్లి. సం. వి. ఈ. స్త్రీ. ఒకానొకలత. "తోయవల్లి." (రం, ని.)

రాజవాహ్యము. సం. వి. అ. పుం. గజరాజము, పెద్దయేనుఁగు.

రాజవృక్షము. సం. వి. అ. పుం. రేల (వృ. వి) (శ. ర.)

రాజవ్రణము. సం. వి. అ. న. (చూ. రాచేపుండు.) (శ. ర).

రాజశాకము సం. వి. అ. పుం. ఒకజాతి కూరాకు, వాస్తూకము, చక్రవర్తికూర.

రాజశాణము. సం. వి. అ. పుం. పట్టము, పట్టునూలు.

రాజశృంగము. సం. వి. అ. న. రాజచిహ్నమైన బంగారుకామగల గొడుగు, శ్వేతచ్ఛత్రము.

రాజశేఖరుఁడు. సం. వి. అ. పుం. 1. శివుఁడు, చంద్రశేఖరుఁడు. 2. ఒకానొకకవి, అలంకారికుఁడు.

రాజసభ. సం. వి. ఆ. స్త్రీ. 1. న్యాయసభ. 2. నృపసమాజము.

రాజసము. సం. వి. అ. న. రజోగుణమువలనఁ గలిగినది. దుర్గర్వము.

ఆ. అనినబాహ్లీకాదులగు కురువృద్ధుల, నాత్మజనకుఁ గృష్ణు నాదరింప, కతఁడు రాజసమున నప్పుడు దిగ్గన, లేచిపోయె సంచలించెఁ గొలువు. భార. ఉద్యో. 3. 373.

కం తనజనకు నఱుతఁ బవనా,'శనశవముఁదగిలి రాజసమునఁ బరీక్షిజ్జనపాలు చనుట కృశుఁడను, మునివలన నెఱిగి కోప మూర్ఛాన్వితుఁడై. భార. ఆది 2. 167.

గీ ...,చేరి యాశీర్వదించినఁ జేయి మొగిచి, రమ్ము కూర్చుండుమనఁ డెంత రాజసంబొ
దశా. 2. 100.

విణ. (అ. ఈ. అ.) 1. రజోగుణముకలది. 2 రజోగుణము ప్రధానముగాఁ గలది.

రాజసర్పము. సం. వి. అ. పుం. సర్పభుక్కు, పెదపాము (హాలా. ని.).

రాజసర్షపము సం. వి. అ. పుం, 1. నల్లావాలు. 2 పరిమాణ విశేషము, ఆవగింజ యెత్తు.

రాజసారసము. సం. వి. అ. పుం. మయూరమ్ము మగనెమలి.

రాజసి. సం. వి ఈ. స్త్రీ. తృణవిశేషము, దూర్వ (వృ. వి.).

రాజసూయము. సం. వి. అ. పుం. న. ఒక రాజు తక్కిన రాజులజయించి సర్వాంగీకృత సామ్రాజ్యమునకు గుర్తుగా సామంతరాజుల సహాయముతోఁ బట్టాభిషేక సమయమునఁ జేసెడి పెద్దయజ్ఞము.

రాజస్కంధము. సం. వి. అ. పుం. అశ్వము, గుఱ్ఱము. (విల్యమ్సు.)

రాజస్వము. సం. వి. అ. న. 1. రాజసంబంధమైన సొమ్ము. 2. పన్ను, సామంతరాజులు చెల్లించెడి కప్పము.

రాజస్వర్ణము. సం. వి. అ. పుం. దుత్తూర వృక్షము. ఉమ్మెత్తచెట్టు (వృ. వి.).

రాజహంస. సం. వి. అ. పుం. 1. ఎఱ్ఱని కాళ్లును ముక్కునుగల హంస, కలహంస. 2. ధూమ్రవర్ణము లైన ముక్కు కాళ్లు ఱెక్కలుగలహంస.

రాజహర్షణము. సం. వి. అ. న. తగరపుష్పము (వాచ)

రాజహస్తి. సం. వి. న్. పుం. గజరాజము, పెద్దదియు నందమైనదియు నగు నేనుఁగు.

రాజాద(త)నము. సం. వి. అ. పుం. ప్రియాల వృక్షము, మోరటి (వృ. వి.).

(దీని పండులోని గింజల పిండితో లడ్డుకలుచేసి రాజులు భుజింతురు.)

రాజాదని. సం. వి. ఈ. స్త్రీ క్షీరిణి, పాలచెట్టు.

రాజానకుఁడు. సం. వి. అ. పుం 1. సామాన్యరాజు, చిన్నరాజు 2. పండితులకును కవీశ్వరులను పూర్వకాలమున నీయఁబడిన బిరుదము.

రాజాన్నము. సం. వి. అ. న 1. ఆంధ్రదేశమునఁ బండెడి ధాన్యవిశేషము, రాజనము 2. రాజువలన లబ్ధమగు నాహారము, రాజానుగ్రహమున దొరికిన యాహారము 3. రాజార్హమగు భోజనము.

రాజాబహాదరు. వి. ఒకానొక బిరుదు.

సీ. సంస్థానము నొసగు సమయంబునందె
ఎంచి క్రమంబుగన రాజాబహాదరు మొదలైన
బిరుదులు ... రంగా. 1. 116.

రాజామ్రము. సం. వి. అ. పుం. మామిడి జాతిలో శ్రేష్ఠమైన చెట్టు, ప్రశస్తమైన మామిడి (వృ. వి.)

రాజార్కము. సం. వి. అ. పుం. కాష్ఠిలము, రాచజిల్లేడు (వెట్టి జిల్లేడు శ.ర).

రాజార్హ. సం. వి ఈ. స్త్రీ. జంబు, నేరేడు (వృ. వి.).

రాజార్హము సం. వి. అ. న. అగరుచందనము, చందనవిశేషము.

విశే. (అ. ఆ. అ.) రాజునకుఁ దగినది.

రాజాలాబువు. సం. వి. ఊ. స్త్రీ. స్వాదుతుంబి, మిష్టాలాబువు (వృ. వి.).

రాజావర్తము. సం. వి. అ. పుం. 1. తక్కువజాతి వజ్రము, ఉపరత్నభేదము (గాజు మొ.)

సీ. ... ఇంపు, పొసఁగు రాజావర్తపుంబారువములకు బొంచు వైదూర్యంబు మించుగన్ను.
రావి. 5. 86.

2. విరాటదేశమునుండి తెచ్చిన వజ్రము.

న. చిత్రపటము, రంగురంగులబట్ట (వై. ని.).

రాజాహి. సం. వి ఇ. పుం. రెండుతలల పెనుబాము.

రాజి సం. వి. ఇ, ఈ స్త్రీ 1. రేఖ, గీటు. 2. పంక్తి. 3. నల్లావలు. 4. సూన, కొండనాలుక, 5. రాజసర్పము, ఒకవిధమగు పాము.

రాజిక. సం. వి. ఆ. స్త్రీ. 1. పంక్తి, శ్రేణి. 2. మడి, చేను, 3. నల్లావలు. 4. (తూనికలో నుపయోగించెడి) యావలు.

రాజికాఫలము సం. వి అ పుం తెల్లఆవ, గౌరసర్షపము (వృ. వి.)

రాజితము సం. విశే (అ. ఆ. అ.) ప్రకాశితము (శ. ర)

రాజిఫల. సం. వి. ఆ స్త్రీ. చీనాంకర్కటి, పెద్దదోస

రాజిమంటము. సం. వి అ. పుం. రాజిలము (వై. ని)

రాజిలము సం వి. అ. పుం. రెండుతలలపాము, డుండుభము (ఇది విషములేనిది).

రాజిల్లు(లు) సం. అ. క్రి. ప్రకాశించు (శ.ర.).

రాజీనకము. సం. వి. అ. పుం. ఒకానొకచేఁప, రాజీవము (వై. ని).

రాజీఫలము. సం. వి. అ. పుం పటోలము, పొట్ల (వృ. వి.) (వై. ని.).

రాజీలము సం. = రాజిలము (వై. ని.)

రాజీవఫలము సం. వి. అ. పుం పటోలము, పొట్ల (వృ వి.).

రాజీవము. సం. వి. అ. పుం. 1. మృగవిశేషము, హరిణభేదము, సారసపక్షి. 3. ఏనుగు. 4. మత్స్యభేదము, ఒకానొకచేఁప.

న. తామర, పద్మము.

రాజు సం వి న్. పుం. (ఇది తఱుచు తత్పురుష

సమాసాంతమున పుంలింగమున అకారాంతమును స్త్రీలింగమున ఈకారాంతమును నగును.

ఉదా: ఖగరాజతురంగః. రాజ్ఞీ, బహువ్రీహిని స్త్రీలింగమున నకారాంత, ఈకారాంత, ఆపారాంతములును నగును.

ఉదా: బహురాజానౌ, బహురాజే, బహురాజ్ఞ్యౌ. మఱియును స్వార్థము ప్రధాన మగునపుడు తెనుఁగున నుత్వడుజ్లోపములగును. ఉదా. విదుర రాజు, రాజు, ఖగరాజు.

స్వార్థప్రధానమగునపుడు త్వడుజ్ఞులగును.

ఉదా; హతరాజుఁడు. ఈ "రాజు" అను పదము, తత్సమమేయని చిన్నయసూరి, తిమ్మకవి మొ. వారి సిద్ధాంతము. వైకృతముగూడ గలదని కొందఱు.)

1. ఱేఁడు, నృపాలుఁడు.

ఆ. విదురరాజు పాండువిభునకుఁ జేయించె, నన్య
లోకహితములైన విధులు. భార. ఆ. 5.137.

ఉ. రాజవివేకియై నిరపరాధమహీసురవత్సుని ...
వధూవ్యాజమునన్ వృథాకుపితుఁడై ... వధి
యింపఁగఁ బంచె... విక్ర. 3. 67.

గీ. రాజుగాఁడన్న కంబమురాయఁడితని, వేస
మును మేలుబాగెనుసేసియుంట, నిపుడు గనుఁ
గొంటిమి ... యయా. 1. 120.

సీ. ... ఒడయఁడుదొర, రాయఁడురాఱేఁడు
రాజెకి మీఁదన పరపాలసంజ్ఞలై పరఁగుచుండు..
అం. భా. 2. 192

కం. కాదనక వేగవేఁగక ... రాజువలచినదే దేవుల
సానియనఁగఁ దెలియమె నిన్నున్.
ల. వి. 4. 80.

2. రాచవాఁడు, క్షత్రియుఁడు. 3. యుధిష్ఠిరుఁడు, ధర్మరాజు. 4. ఇంద్రుఁడు. 5. చంద్రుఁడు. 6. ప్రభువు, యజమానుఁడు. 7. పృథుచక్రవర్తి. 8. యక్షుఁడు. 9. సోమవల్లి (కే. ని.).

విశే. తనజాతియందు శ్రేష్ఠుఁడు, ప్రధానుఁడు.

ఈ యర్థమున నిది సమాసమందే ప్రయుక్తము)

రాజేంద్రుఁడు. సం. వి. పుం. రాజాధిరాజు.

శ్లో. చతుర్యోజనపర్యంతమధికారీ నృపో భవేత్,
యోరాజాత చ్ఛతగుణ స్స ఏవ మండలేశ్వరః,
తస్మాద్దశగుణో రాజారాజేంద్రః... (వాచ.)

రాజ్ఞీ. సం. వి. ఈ. స్త్రీ. 1. రాణి, రాజుభార్య. 2. సూర్యునిభార్య. 3. కాంస్యము, కంచు.

రాజ్యము. సం. వి. అ. న. 1. ప్రభుత్వము, చక్రవర్తిత్వము, దొరతనము. 2. రాజాధికారమునకు లోఁబడినదేశము, రాష్ట్రము. 3. రాజ శాసనము, ఏలుబడి దేశపాలనము. 4. లక్ష గ్రామములపై అధికారము.

శ్లో. లక్షాధిపత్యం రాజ్యం స్యా, త్సామ్రాజ్యం
దశలక్షకే, శతలక్షే మహేశాని, మహాసామ్రా
జ్యముచ్యతే. (వాచ.)

రాజ్యలోభము సం. వి. అ. పుం. రాజ్యాశ, రాజ్య మధికము చేయవలయునవెడి కోరిక.

రాజ్యాంగము. సం. వి. అ. న. రాజ్యపరిపాలనకుఁ గావలసినది. (స్వామ్యమాత్య సుహృత్కోశ రాష్ట్రదుర్గ బలరూపమగు రాజ్యసాధనము.)

రాజ్యాభిషేకము. సం. వి. అ. పుం. రాజ్యమున రాజును స్థాపించుట, రాజుయొక్క పట్టాభిషేకము.

రాటనము = రాట్నము. (సం. రహాటః.) 1. చెఱుకు గానుఁగ.

కం. ఎగయుశిరంబులు వధమున, గొగిఁగ్రమ్మెడు
రక్తజలము లొలుకుచు భువిపై, మగుడఁ
బడుఁజూఁడఁ గడురంగుగ నోలిన రాటనమున
గుండ్రలపోలెన్. కు. సం. 11. 787.

2, నీరుచేఁదుయంత్రము.

ద్వి. కీలుపొందించి యాంత్రికరాటనములు, వాలి
యాడించు నా వడ్రంగియతఁడు.
బస. పు. 4. 65. పం.

3. గానుఁగ.

గీ. అప్రతిష్ఠాఖ్య నరకంబునందు దుష్ట, నరునిఁ
త్రిప్పుదురొగి రాటవములఁగట్టి.
మార్క. 2 68.

రాటము¹ వి. మల్లబంధ విశేషము.

ఉ. వేసిన లేదు బంతియని వేటున వెంబడిఁ
జొచ్చి బిత్తఱిన్. డాసి బెళాన లాగెను తటా
లున వేసి గుణంబు రాటమున్, సీసము ...
మేల్ జెగజెట్ల కైవడిన్. ప్రబంధ, 790

రాటము². వి (సం. రాష్ట్రమ్.) జనసమ్మర్దము (శ. ర.).

రాటవము వి. మల్లబంధ విశేషము

వ. ఖేచరు లగ్గించి యగ్గడింప నగ్గోపకుమారుండు పాటవంబునను రాటవంబునకుం జనివెన్నెక్కి నిక్కిన నక్కంసభటుండు.
భాగ, 10. పూ 1345.

రాటి సం. వి. ఇ. పుం. పక్షి. స్త్రీ. యుద్ధము.

రాటు. వి. (సం. రాష్ట్రమ్) ఉపద్రవము, శ్రమము (చూ. రాట్పడు).

జ. రాట్పడు.

రాట్టు సం. వి. ట్. పుం. రాజు, ప్రభువు

విణ స్వజాతి శ్రేష్ఠుఁడు, శ్రేష్ఠమైనది.

రాట్నము = రాటనము. వి (సం. అరఘట్టః)

1. చెఱకు గానుఁగ.

మ. ఇలకు న్స్వర్గముగాఁ బండి తిరిగినవపుండ్రేక్షు
చ్ఛటల్ దీపు లగ్గమై ప్రాలు మరుస్వనంబు
లెసఁగంగాఁ ద్రిప్పురాట్నంపుగుంపు, గ్రోలునాఁ
దేనెకొలంకులం బోలిపా అన్వచ్ఛపంకేరుహాం,
బులనాడెందలసంపఁ దేఁటివలయంబుల్ తార
ఝుంకారముల్. ఆము. 4 152.

ఉ. ఓసిగయాళికాన వను నుగ్రు నెఱుంగవె రోస
మెత్తివం, దోసమెఱుంగ వీటఁగల తొయ్యలు
లెల్లను గుంపుగూడినం, గ్రాసముచెంద నీ
గళము రాట్నమునం బిగియించి నేతునో,
కోసుకతిందునో. శుక 2 478.

2. నూలువడుకు యంత్రము, ఏకులరాట్నము.

కం. వడిదారము చెవులుం ద్రొక్కుడు పలకయుఁ
దిండు కదురు గుంజలునుం ద్రొక్కుడుబొమ్మ
యునుం ద్రిప్పుడు, పుడకయునుం గలుగు రాట్న
ములు గైకొనుచున్. శుక. 2. 420.

సీ. అనయంబుఁ బుత్రు తిన్నని తొక్కుపల్కు
లాలింపని చెవులు రాట్నంపుఁ జెవులు.
చంద్రా 1. 58.

సీ. తంతు సంతతి .. సముత్పాదనయంత్రంబు
రాట్నమంచనఁగను రహికెక్కు.
ఆం. భా 2 294.

3 ప్రత్తిరాట్నము, ప్రత్తిని దూదిసేయు యంత్రము

గీ. దూదిపాటలఁ దేనియల్ దుముకుచుండఁ,
జేఱుతొడల నంటఁగాఁ గోక నెఱిక క్రిక్కి
ఱియ వడంచుచుఁ గూర్చుండి రెడ్డిసడుచు,
లింగలింగన రాట్నంబుఁ ద్రిప్పుచుండె
ఉ హరిశ్చ. 4 24.

4. జలయంత్ర విశేషము

ఉ. ...కాలువల్, బాయలుగాండ్లు నూతులును
బావులు రాట్నములున్ జలార్థమై, సేయఁగ
నయ్యెఁగాక పని సేయని నాఁడవి లామె
పట్టు చే. ద్వా. 8 70.

రాట్ప(టుప)డు. అ. క్రి. (√ రాట) శ్రమపొందు.

ఉ. **బింబఫలాధరోష్ఠి** మణిభిత్తిపుటంబులయందు
నాత్మబింబంబు గరావలంబన సమగ్రముగా
మదిఁగోరుఁ గేళి, సంధంబులయిన్ సమున్నత
నితంబపయోధర భారగౌరవా, రంబనఁ గోమ
లాంగకము రాట్పడఁ గేళివిహారవేళలన్.
కాశీ. 4. 210.

రార సం. వి. = రాధ (కే. ని.)

రాడి సం. వి. = రాటి.

రాడు వి. దే. (బ. రాడులు, రాళ్లు) గుంజ, స్తంభము.

సీ. .. గీ ... పొలంబు దుండుగలమళ్ల యేఱులఁ దూలిరాడు, చిక్క నేతాలపాడలు సీమఁ జనచు. ఆము. 6. 13.

గీ. ధరనిదాఘవాతాహతి నెరియకుండ, వివిధ మాల మంటపము గావించె నవఁగ, నొప్పె నీలాభ్రపటల మచ్చప్పురమున, రాశులన నెల్ల దెస వానకాఱు లమరె. కు. సం 6 754.

జ, రాపడు

రాఢ. సం. వి. ఆ స్త్రీ. 1 వెలుఁగు, ప్రకాశము. 2. గౌడరాష్ట్రమునఁ బ్రధాన పట్టణము పేరు 3. అందము, శోభ.

రాఢము. సం వి అ పుం పిచులము, ఒకానొక చెట్టు (వృ. వి.).

రాణ = రమణ వి. 1. ఒప్పిదము.

రగడ. పోఁడిమిగ వకుళ కుజపూగములఁ బాగ ముల రాణ దనరారెను బరాగముల,... రాఘవ. 2. 6.

2. రక్తి గానమాధుర్యము.

సీ. నీ విలాసమచర్చికావిశేషమసుమీ సంగీత సాహిత్య సౌరభంబు, నీ కటాక్షశ్రీవిపాక భేదమసుమీ వేణువీణాదుల రాణలెల్ల. ప్రభా. 3. 114.

శా. శశాంకోపలసౌధవీథికలపై నింపొంది చిత్రంబుగా, వీణెల్ కేలధరించి రాగలహరీ విస్ఫూర్తి మైఁజొక్కుచున్, జాణల్ సాధ్యకుమారు లాగమవిధాన స్నిగ్ధగానంబులన్, రాణల్ మీఱఁగ నాలపించెదరు చిత్రప్రీతిమై వింటివే. సుద. 5.19.

3 ప్రేమము, అనురాగము.

సీ. కానలోఁదారు మృగంబుల కైవడిఁ గైకొని యసమాస్త్రకర్మకలవఁ, దవరు చొక్క పురాణ మునిదంపతులు దమకంబులు దేర వెయ్యంబుమీఱ. రాఘవ. 1. 20.

(భారతార్థమున.)

ఉ. వీణియమ్ముట్టుటల్ మిగుల వింతలు పెంపుడు చిల్కబోదలో,రాణదలిర్పఁ బల్కుట గరంబు బవు రూపము... కళా. 6. 212.

4. ఆసక్తి

ఉ. ... శ్రీరంగనివాసుఁ డేఁతయును రాణ దలిర్పఁగ డేఁగవేఁటమై, వంగవలున్న చోటికి నొయ్యారపుబాగులు మీఱవచ్చి ... పరమ. 3. 145

5. వేడుక, కుతూహలము.

సీ ఆనవనక్షోణియందును సరసులగడి నిష్ట పురాణపరిచితిఁ బ్రియమందెడు. రాఘవ.1.19.

(భారతార్థమున.)

6. అతిశయము, ఆధిక్యము.

ఉ. ఆణిమెఱుంగుముత్తెపుటొయారపు మ్రుగ్గులు రత్నదీపికాశ్రేణులు ధూపవాసనలు హృద్య నిరంతర వాద్యఘోషముల్, రాణఁ బొసంగఁ బ్రోలు మిగులం గనువిందొనరించు నిత్యకల్యాణముఁ బచ్చతోరణమునై జనులందఱు నుల్లసిల్లఁగన్. విజ. వి. 1. 19.

సీ. రాణనొప్పారు నిస్సాణరావంబులు కాహళరావముల్ గ్రందుకొనఁగ ... భా. రా. బాల. 687.

సీ. పచ్చని పలురుముంజి పనివాగెపక్కెర పారసి పల్లంబు పట్టమయము, రాణనొప్పారు పైశాణంబు సింగిణితళుకుల కోరుల తరళసంబు. మనుచ. 4. 28.

7. విధము.

వ. ... చెలికాని చేడ్పున విడుదులం బాచుచుఁ దూణంబు రాణ వెముదవిలిపోవుచుఁ పథికజనుం డన పల్లీశ్రక వాసులం జూచి మరలుచు ... చంద్రా. 6. 93.

జ: రాణించు, రణింపు, రాణింపు, రాణిల్లు.

రాణము. సం. వి. అ. న. 1. వస్త్రము, ఆకు. 2. నెమిలితోఁక. (విల్యమ్సు.). పుం. నాదము, ధ్వని.

వ. మఱియు నిక్కులాచల సంతానంబు ... పాడు వేల్పుఁగణిల పాణిరిత మాణిక్యవీణా మధుర రాణామృతంబులఁ గరఁగి .. వసు. 2 11.

రాణి వి (సం. రాజ్ఞీ. ప్రా. రాణీ.) 1. రాజభార్య (చూ. రాణివాసము).

2 భార్య

గీ. పుండరీకాసనమునఁ గూర్చుండి మదికి, నించు వేడుక వీణవాయించుచెలువ, వలువరాణి మహాత్మలో వెలయుఁగాత... మనుచ. 1. 5.

సీ తలవాఁకిటను రాణివిలిపి సమ్మతిఁ జెందెఁ దన రాయసమునకుఁ దప్పుగాదె...ఇందు. 1. 145.

జ: రాణివాసము, రాణివాసి.

రాణిక. సం. వి. అ. స్త్రీ. గుఱ్ఱపుఁ గళ్లెము (ఆ. ని).

రాణించు. అ. క్రి. (√రాణ.) 1. ఒప్పు, శోభించు.

శా. ఆలాపంబులఁ బెక్కు నేమముల తాయంబుల్ ప్రయోగంబులున్, దాళంబుల్ మొరయంగ రాగముల వానాతానమానంబులన్, డాలున్ రక్తియు రేఖయున్ సరళియున్ రాణింపఁ గద్వైష్ణవీ, లీలాచిహ్నితగీతముల్ మహతిఁ బల్కించెన్ విచిత్రంబుగన్. వరాహ. 11 35.

ఉ. ఎంచఁగ మేచకద్యుతివహించుట సోగలవంగఁ బాము రాణించుట నెమ్మిమైఁ గడు గణింపఁగఁ బొల్చుట దావిభూతిచే, మించుట నాలతాంగి మనుమించు కురుల్ సరిరైయెతనర్చియున్, బించ ముశ్రై చరంచె నలిపించె ఘనాఘన చిక్విలాసతన్. విప్ర. 2. 45.

సీ. రమమాడ్కిఁ గమలజారాణి రాణింపంగ వాణి మాడ్కిని లక్ష్మి వలవ మించ. ఇందు. 1. 106.

2. ఇష్టమగు.

కం. ప్రాణేశ్వరుండు గడుని, ద్రాణత నున్నాఁడి దేమొ తన కన్నులకున్, రాణింపనో యితనికి మగఁ, పోణిమియే లేదొ యనుచుఁ బొక్కుచు మదిలోన్. శుక. 1. 202.

3. సంతసించు

ద్వి. అవనిజ ఘనశోకమంతయు మాన్చ, రవిమానుమనసెల్ల రాణింపఁజేయ, వచ్చెనో యనఁగ నవ్వనచరేశ్వరుఁడు, అచ్చుగా నాగిరి యల్లనడిగ్గి. రం రా. కిష్కిం 199. పొ 16 పం.

4. అతిశయించు

గీ. మన్ను గేస్తుఁడు వగ్గియు మిన్ను సిరుఁ, ద్రొద్దు వెలగాడ్పు లేవ్వాని రూపులయ్యె, నట్టి తెలిగట్టు మన్కిపట్టైనదిట్ట, యురవు రాణింపఁ గలలోన నొక్కనాఁడు. నీలా. 1. 12.

(ఇది కొన్ని యెడల వాక్యాలంకారముగాఁ బ్రయోగింపఁబడును.)

కం. రాణించి షడ్జమంజుల, వీణాలిఃక్వణనమలర విలసితవేణు, క్వాణవధురిణమగువర, గాణిక్య మనోజ్ఞ మధురగానము వినియెన్. భా. రా. కిష్కిం. 435.

రాణింపు. వి. (రాణించు) ఒప్పిదము, సొగసు.

ఉ. పెంపరయంగ నొక్కయెడఁ బిచ్చుల మద్యోను మేనధర్మముల్, కంపవలీల నొక్కయెడఁగం టకితంబగు వన్యకామినిన్, సొంపుగనీకు నాయకుఁడు సొమ్ములఁ బెట్టుచుఁ జూచి నంత రాణింపుగ లేమరో యటచనిల్చెనో మానమెఱుంగ లేమియున్. శృం. రస 1. 11 పొ. 20 ప.

రాణింబు=ణింపు. వి. (√రాణించు). ఒప్పిదము, సొగసు.

సీ. బింబంబుడంబు రాణింబు రాణించు కెమ్మోవిని వాఁ డెవరేని రవివాఁడు ఇందు. 4. 22.

రాణిల్లు=రాణించు. (√రాణ) ఒప్పు, శోభిల్లు.

వ. అట్టి సమయంబున నట స్వయంవరోత్సవంబునకు ... గోమేధికత్సరుద్యుతి స్ఫూర్జిత కృపాణి పాణి రాణిల్ల భవదీయవిమత రాజన్యమానసంబుల నెపుడు నెపుడు నెడఁ

ఛాయక యున్న దాననని ...
చంద్రా. 5 124.

రాణివాసము. వి. (రాణి+వాసము). 1. అంతఃపురము, అంతిపురము.

గీ. నవ్యపఙ్క్తి కింకారోహణము లొనర్చి, రాణి
వాసంపునతులు పార్శ్వములఁ గొలువ,
భద్రగజ మెక్కి మారాజు ప్రాభవమున,
నన్మదాశీరవని కేఁగినాఁడు నేఁడు.
ఉ రా. 3 186.

గీ. .. రత్నకాంతులు వెలయఁగ రాణివాస
సతుల సేవలఁ జొక్కు శ్రీపతిఁ గాంచి.
దశా. 4. 103

(ఇట "ము" లోపము చింత్యము)

గీ. ... నగరనఁగ రాజగృహనామ, ధేయమౌ
రాణివాస మంతిపురమనఁగ, నలరు శుద్ధాం
తము, ఆం భా. 2. 18

2. అంతఃపురస్త్రీ, రాజు యొక్క భార్య.

వ ... వ్రతోద్యాపన కనియును, వ్యాధిమాను
కొనరియును తెప్పింప నారాణివాసంబు
గుప్తాగుప్త ప్రకారంబులం బంపుద్రవ్యంబు...
ఆము. 4 53.

సీ. విదితంబుగ విచిత్రవీర్యుని రాణివాసములకు
సడిదెచ్చి చనినవాని. విప్ర. 4. 44.

సీ బ్రహ్మకుఁ బట్టంపురాణివాసంబయ్యె రాజ
సక్రీడాభిరతులఁ బోక. కాళ. 2. 7.

గీ గౌరి యొక్కతె యాకాశగంగ యొకతె
కాళి యొక్కతె దక్షిణకాళి యొకతె, నలుగు
రను శంభునకు లోకనాయకునకు, రాణివాసం
బులను రాగరసము పేర్మి.
భీమ. 3. 95.

3. భాగ్య. పెంప్లము.

ఉ చుక్కల రాణివాసముల సోయగపుంజనుదోయి
త్రెక్కునం, జిక్కనయైన యక్కు యదు
సింహుఁడు బాణపరంపరాహతిన్, వ్రక్కలు
సేయ... పారి. 5. 10.

4. చెఱలఁ జేపడిన జేజే రాణివాసంబుల అతి
నిద్దురలతో నడుగులొత్త. రామా. 9. 144.

రాణివాసి. వి, (రాణివాసము+ఇ^{3}. అని శ. ర.) అంతఃపుర స్త్రీ.

ఉ. ఓసరిపోయె నిల్వెడఁ గుండ నయో వను రాణి
వాసిగాఁ, జేసితొ తొత్తులఁ బనులు సేయఁగ
నిచ్చినఁ బోలదంటనే, వాసికిఁ బోరనన్నుఁ
గడవంబిని పాటలు సేయు వారతే, రి...
వేం. పంచ 1. 249.

రాణువ. వి. 1. సేన

ద్వి. రాచే మొత్తము లొక్క రాణువ యుక్క,
గోచయంబుల దిఁడుకోమట్ల మెండు.
ద్వి. శి సా. 1. 3. పా. ష. పం.

కం. అంతటఁ బెఱరాణువ హను, మంతుం డను
పేరఁ బరఁగు మాస్టిని మదా, క్రాంతుని గెలి
చెదనని నిజ, కాఁతుఁడు చనఁ డొడును
మాలెగద యుపు డనుచున్.

కం. ఓపాపాత్మక లోనికి, పొమ్మని చనవానంగ
రాణువయెల్లదాన్, నీ పార్శ్వంబుగఁ జేసి
మహా పరమాప్తునిగ నడపనాదట నిన్నున్.
సారంగ. 7. 161.

2. పరివారము.

కం. మునుకొని తత్ప్రకృతంబున, దన శక్తియు
దేశకాలధర్మము నృపవర్తము రాణువ
సంచును, గని మాటాడంగవలయుఁగద సభ
లోనన్. శుక. 196.

చం. సరసుఁడు మంచివాఁడు గుణశాలి వివేకి
పరోపకారి యం, దఱికిని హైనవాఁడు నెఱ
దాత మహాత్ముఁడు నేతగాఁడు నేర్పరి యని
రౌతు రాణువలు బంధువులున్ గొనియాడ
నెప్పుడున్, మెఱయుచు నుండుఁ జూచియును
మేమిఁక వేఱ నుతింప నేటికిన్.
మల్లుపు. 1. 25.

రాత. సం. వి. అ. స్త్రీ విహారిణి, తిరుగు వలవాటు గల స్త్రీ.

రాతనము. వి. (రాయి+తనము.) శిలాత్వము, రాతితనము

సీ. సుమనోవతంసమౌచును బుణ్యజనులకీ దని
మిషేంద్రమణి రాతనమదెంద. దశా. 1. 63.

('రాజుతన' మని రెండవ యర్థము.)

సీ. భారతీనాథుండు ప్రణతచింతామణి రాతనం
బూనియు రక్తినెరపు, ... గీ. ఆతని భజి
యింప మనకోర్కులబ్బుటరుదె.
ఉ. రా. 2. 159.

(ఇట రెండవ యర్థమున 'రాజపత్వ' మని భావము)

రాతపము. సం. వి. అ. న. రాగషాడబము. (వై. ని.)

రాతబిసి వి. (రాచ+తబిసి). రాజర్షి, విశ్వామిత్రుఁడు.

కం. అడుగుం దమ్ములు గూరిమిఁ గడిగి తగం
గాఁవించి కరమలరుచు ని,ప్పుడు వచ్చిన పని
యేమని, యడిగిన రాతబిసిఁ జూచి యాయన
తోడన్. యయా. 3. 4.

రాతము. సం విశే. (అ ఆ అ.) ఇవ్వఁబడినది. వి. న. దానము.

రాతి. సం. వి. ఈ. స్త్రీ. = రాత. (కే.ని.).

రాతికొడుకు. వి. (రాయి+కొడుకు). మండూకము. కప్ప.

గీ. విషమశరుఁడేయు తూపుల వేట్ల నెన్న, వాఁడు
వాథూలముని శాపవర్ణతతుల, రాతికొడుకైన
యిల్వలా రాతిచుట్టు, మనసు గరగించి మమ
తలఁకబెదఁగెఁ గాన. పాండు. 5. 314.

విశే. నిశ్చలుఁడు.

గీ. గొంటుబావఁడు తా రాతికొడుకుఁబోలె, నట
నటకులోను గాకయుండుటకుఁ దోడు, నన్ను
నదనద నణఁకించి నలఁచవలసి, వర్ష మిదె
యీఁదయును దాను వచ్చెననుచు.
విప్ర. 3. 56.

రాతిగొరక. వి.(రాయి+గొరక.) మత్స్య విశేషము.

సీ. ... మిసికల్లొరుజుతేలు మీనుదొల్లిక రాతిగొరక
మారవుమును గుంటముక్క,గీ మోర పక్కియ
దొండును... హంస. 4 187.

రాతిపోటు. వి (రాయి+పోటు). త్రవ్వినపుడు భూమిలోపల రాయి తగులుట.

గీ వెల్లితలగాక క్రిఁజెదల్ వేరుపరుపు, రాతి
పోటునులేని భారాటినేల. విప్ర. 2 18.

రాతిబదనికె వి. (రాయి+బదనికె) పర్వతముల పైఁబుట్టు ఔషధి విశేషము.

సీ చేఁబవప్పు పితశిర్జూముల్ ద్రాక్షలు తేనె
కాపళ్లు రాతిబదనికెలు. ప్రబంధ. 133.

రాతియుప్పు వి. (రాతి+ఉప్పు.) సముద్రమందు పుట్టెడియుప్పు, అక్షీబము (శ. ర.).

రాతిరి వి (సం. రాత్రిః) రేయి, నిశి

ఉ రాతిరి మూషకంబు వివరం బొనరించి కరండ
బద్ధమై, భీతిలిచిక్కి యాఁపచెడి పెద్దయు డస్సిన
పాము వాత సం,పాతముఁ జెందె దానిఁ దిని
పాము దొలంగె బిలంబు త్రోవనే
భర్తృ. 1. 83.

గీ. మొగులుమై చీకటుల నెక్కుడిగి మెఱుఁగులఁ
బగలు రాతిరి రాతిరి పగలుచేసె
ఆము. 4. 109.

సీ. రెయిరేయిరాతిరి రేతిరనఁగను రజని పొల్చును.
ఆం. భా. 1. 94.

రాత్రకుఁడు సం. వి. అ. పుం ఒక సంవత్సరము లంజెయింటఁ గాపురముండు వాఁడు (కే. ని)

రాత్రి. సం వి. ఇ. ఈ. స్త్రీ. 1. రాతిరి, రేయి. 2. పసుపు.

రాత్రించరి సం. వి. ఈ స్త్రీ. రాక్షసస్త్రీ.

రాత్రించరుఁడు, సం. వి. అ పుం రాక్షసుఁడు.

రాత్రిందివము సం అవ్య. రేయుంబవలును. అవిచ్ఛిన్నముగా, విరామములేకుండఁగా.

రాత్రిక సం. వి. ఆ. స్త్రీ. రాత్రి.

రాత్రికరము. సం. వి. అ. పుం. కర్పూరము.

రాత్రికరుఁడు. సం. వి. అ. పుం. చంద్రుఁడు

రాత్రిచరి. సం. వి. ఈ. స్త్రీ. రాక్షస స్త్రీ

రాత్రిచరుఁడు. సం. వి. అ. పుం. (రాత్రులఁ దిరుగువాఁడు.) 1. చోరుఁడు, దొంగ. 2 రాత్రులయందుఁ గావలి తిరుగువాఁడు, రాత్రులందు ప్రహరితిరుగువాఁడు 3 రాక్షసుఁడు, పిశాచము.

రాత్రిజము. సం. వి. అ. న. నక్షత్రము (విల్యమ్సు)

రాత్రిజలము. సం. వి. అ. న. మంచే, హిమము. (ఆ. ని.)

రాత్రిజాగరదము. సం. వి. అ. పుం. (రాత్రుల నిద్ర గానీయనిది). మశకము, దోమ,

రాత్రిజాగరము. సం. వి. అ. పుం 1. కుక్కుటము, కోడి 2. శునకము, కుక్క (కే. ని)

రాత్రిపుష్పము సం. వి. అ. న కలువ

రాత్రిమరుఁడు. సం. వి. అ. పుం. యమదూత యగు రాక్షసుఁడు (త్రి. ని.).

రాత్రిమణి. సం. వి. ఇ. పుం. 1. చంద్రుడు, 2, కర్పూరము.

రాత్రివాసస్సు. సం. వి. స్. న. 1. రాత్రులఁ గట్టుకొనెడి వస్త్రము, 2. చీకటి, అంధకారము.

రాత్రివిరామము. సం. వి. అ. పుం. ఉషఃకాలము, అరుణోదయకాలము.

రాత్రివిశ్లేషగామి. సం. వి. న్. పుం. చక్రవాకపక్షి.

రాత్రివేదము. సం. వి. అ. పుం. కోడిపుంజు.

రాత్రివేది సం. వి. అ.పుం. కోడిపుంజు.

రాత్రిసత్రము. సం. వి. అ. న. ఒకానొకయాగము (వాచ.).

రాత్రిహాసము సం. వి. అ. పుం. తెల్లకలువ, శ్వేతోత్పలము.

రాత్ర్యంధుఁడు సం. విశే. (అ. ఆ. అ.) రేచీకటివాఁడు, నిశాంధుఁడు,

రాధ. సం. వి. ఆ. స్త్రీ. 1. గోలోకమందుండు పరమాత్మకు అర్ధాంగియైన శక్తి. 2 కృష్ణుని ప్రియురాలగు గోపిక. 3. కర్ణుని పెంచిన తల్లి—అధిరథుని భార్య. 3. విశాఖానక్షత్రము 4, వైశాఖ శుక్లపౌర్ణమాస్య.

రాధంతరి. సం. వి. ఇ. పుం ఐరావతము ఇంద్రుని యేనుఁగు (వై. ని.).

రాధన. సం వి అ. స్త్రీ. పూజనము.

రాధనము. స వి. అ. న. 1. సంతోషము, తృప్తి. 2 సంపాదించుట, పొందుట. 3 సాధనము,

రాధము. సం. వి. అ. పుం. వైశాఖమాసము. విశే. (అ. ఆ. అ.) విశాఖానక్షత్రమందు జనించినది. (కే ని)

రాధస్సు సం. వి. స్. న 1. అన్నము, 2. ధనము. (కే ని.)

రాధారమణుఁడు. సం వి. అ. పుం కృష్ణుఁడు. (ఇట్లే, రాధాకాంతుడు మొ.).

రాధి. సం. వి. ఈ. స్త్రీ, వైశాఖ శుక్ల పౌర్ణమాసి.

రాధిక సం వి. ఆ. స్త్రీ. రాధ.

రాధేయుడు, సం. వి. అ. పుం. కర్ణుఁడు, రాధాపుత్రుఁడు.

రాద్ధము. సం. విశే. (అ. ఆ. అ.) 1. వండఁబడినది, పక్వముచేయఁబడినది. 2. సిద్ధము చేయఁబడినది.

రాద్ధాంతము. సం. వి. అ. పుం. సిద్ధాంతము, స్థిరపఱుపఁబడిన విషయము.

రాద్ధాంతితము. సం. విశే. (అ. ఆ. అ.) సిద్ధాంతము చేయఁబడినది, సప్రమాణముగా స్థిరపఱుపఁబడినది.

రానిరాబారి. వి. (రాచ + నిరాబారి) రాజర్షి. విశ్వామిత్రుఁడు.

గీ ఎల్ల చెట్టులు నలర నబ్బల్లిదంపు, రానిరాబారి
నెల మన్కిగోన మెఱయు ...

అచ్చ. రా. బాల. 117

రాపట్టి. వి. (రాచే+పట్టి) రాజకుమారుఁడు.

కం. కనుమూసినఁ గనువిచ్చినఁ, గనుపుల విలుకాని
వ్రాయఁ గఱఁగిన నేవేళ్ళను దలఁచిన రాప
ట్టియ, కనుపట్టెడు నెట్టులోర్వఁ గలఁ గలకంఠి
రా వి 4. 22

రాపడు¹ అ. క్రి. (రాయి + పడు) 1 రాయి
యగు రాయివలెవగు

మ. శమి మూర్ధన్యరాణి రాపడినమై జాడ్యంబు
ముక్కోటి చాపమునఁ గల్గు గురుత్వమూమరవ
రావత్వంబుకన్ద్రిప్టి వార్ధి మహోద్య ద్వష
దోషముగ్రదశవక్త్రభృచ్ఛిరోభారమున్, శమ
మొందింపఁగ వెజ్జోరాలయిన కాంతన్ భక్తి
భావించెదన్. చంద్రా 1 2.

చం. చొరని బిలంబులున్ వెదఁకఁ జూడని
క్రంతలుఁ గాలు రాపడం, దిరుగని త్రోవలుం
గలవె చేరిన యీసురకోటి కచ్యుతా ...
ఉ హరి. 1 181.

2. ధృఢపడు, గట్టిపడు.

ఉ.. సూత్రి మోజీకుఁ, ఒట్టుచుఁ దెట్టియల్
దరులు బల్వుగఁ జేర్చుచుఁ గట్ట రాపడన్
మెట్టుచు యోజనార్ధశత మాత్రము గట్టిర
వాఁడు వానరుల్. భా. రా. యు. 272,

రాపడు² అ. క్రి. (రాపు + పడు) రాపిడిపడు,
రాపుడుపడు.

శా పగ్గంపున్ బలుబిల్వ రాపడఁగమన్ బ్రాఁగెంపు
జూచాయలన్. డిగ్గం ద్రావిన వారుణాబ్జ
గృహవాటీభాగ్రమాసంచల, ద్దృగ్గాఢ స్తనకుంకు
మద్యుతులతో ... ఉ. రా. 4 253.

సీ. బింకంపు పానులవంక రాపడి నెవంకపై.
బూనిన వానిమాని . . వసు. 1. 76.

రాపడు.³ అ. క్రి. (రాడు + పడు.) మ్రాన్పడు.
స్తంభించు.

గీ. రాపడియె సామమతి సాంద్రశాపమునఁ గ.
రంగె హేమాభిధాన నిర్జరలతాంగు, లిట్టు
దనుఁజూచి సిగ్గుపాటెనయ వినయ, వినతయై
యున్న వగరాజతనయఁ చేరి. వసు 5. 14.

రాపాడు స క్రి. (√రాయు). రాయు.

మ. నలిఁగేల్దమ్ములచాయఁగెంపులబలెవ్రంజిల్లఁ
నముత్రితియం,బులు రాపాడుచు దోయిలింపు
చును...దలఁబ్రాలోవ్వసె సెంతరాచే నెలకున్
దారొగ్గకర్కొం దగన్. యయా. 4.111.

అ క్రి. ఒరయు.

సీ. తలకెక్కు వలపునఁ దగులు శూర్పణఖ
ముక్కును జెవుల్ రాపాడుకొనిన చోటు.
సారంగ. 1. 109.

అ. అన్నగంబు పొంతఁ బన్నగాభరణుని,నిలయ
మొప్పు వప్రవలయ మొప్పు. గోపురంబుతోడ
నేపున రాపాడు, గోపురంబుతోడఁ గొమరు
మిగిలి. విక్ర. 5. 71.

రాపిడి. వి (√రాచు) సంఘర్షణము, ఒరయిక
(దీని యామ్రేడితరూపము 'రారాపిడి')

సీ. మూలాశ్మ సంఘాతముల రాపిడిని జేసి కమ
రంబు సుఖయించి నన్ను మోడ్చె.హం. 6.60.

శా. రారంపిళ్ల భుజాంగదంబుల మణుల్ రాలంగ
విద్యాధరుల్, గారా మొ సత్తి కొండ్రు
వను... మనువ. 4 26.

రాపు. వి. (రాచు). 1. రాపిడి, సంఘర్షణము.
(దీని యామ్రేడితరూపము. 'రారాపు.')

గీ రంభ గుంభామ్రఫల సమగ్రంబు గాఁగ, నమృత
దివ్యాన్నభిక్షు కామారికొసఁగె రాపుఁ జన్నులఁ
వడము రారాజుపట్టి, పట్టి యొత్తిన నఖరేఖ
బయలుపడఁగ. హర. 5, 43.

చం. ..ఘన్మఁ దమినింగా మ్రొక్కు వగ
తక్కులు చెక్కులు లేని మూక కల
హించి మించు పెనురావులు ఫలు నేఁచ
నెమ్మదిన్. శుక 3. 378.

సీ. రతిదేవి నెప్పగు రారాపుఁ జన్నులు గడు కన్న
లకు నింపుగడలు కొలువ ... నైష. 7. 41.

మ... వారసికే యీడగు రాజుఁ జూచి మయి
పెచ్చ్రున్ మట్టుగాఁకున్ననా, రవికే కాదిది
యేడటోయని సఖిన్ రారాపుఁ జేసెం గడున్.
రా. వి. 5. 62.

కం. రారాపు లేల సేసెదు, రారా ననుఁ బలువ
కలువ రారామేడన్, రారాయని పలిరాకు
జి, రారాయని కేళి నేలరా రాకొమరా .
సారంగ 2 128

2. నింద, అవ్య.

ఆ. ఓ కుమార యిట్లు వోకుమారాపులుఁ, దేకుమా
రహస్యదేశికులకు, నీకు మారమణుని నెయ్యంబె
తగునుగా. నీ కుమారమణుల నెయ్యమేల.
శుక. చరిత్రము 3. 144

జః రాపడు^{2}.

రాపుడు. వి (రాచు) రాచుట (శ ర.).

రాపుడురాయి. వి (√రాపుడు) గోడలు లోనగునవి నునుపగుటకై రాచెడు రాయి (శ ర.).

రాపులుఁగు. వి. (రాచే + పులుఁగు.) కంకము. రాబందు.

గీ. కాకములు రాపులుఁగులును గ్రద్దలును వృకం
బులును మానసము వికలంబు సేయ.
భార. స్త్రీ. 2. 9.

ద్వి. కొక్కెర బెగ్గురుకొంగ రాపులుఁగు...
ద్వి. హరిశ్చ. పూ. 623 పం.

రాపూవు వి (రాయి + పువ్వు) అశ్మపుష్పము.

గీ. ...రాపూవనంగ నశ్మపుష్పంబు వెలయును.
ఆం. భా. 2 61.

రాపొడి. వి (రాపు + పొడి.) ఆకురాయి మొదలగువానితో రాచిన బంగారు మొదలయిన వాని పొడి.

గీ. ... నీరజాప్తు, సానఁబట్టిన రాపొడివల్లి.
మనుచ. 2. 86.

సీ. ... రాపొడి నా ఘృష్టరజము చెలఁగు...
ఆం. భా. 2. 275.

రాబందు వి. రాచపులుఁగు. (శ. ర.)

రాబడి. వి. (వచ్చు.) వచ్చేబడి, ఆయము (శ. ర.).

రాభస్యము. సం. వి. అ. న. 1. సంతోషము, ఉల్లాసము. 2. సాహసము, 3. బలత్కారము, తీవ్రత.

రామ. సం వి ఆ. స్త్రీ. 1. అందకత్తె, మనోహారిణియగు యువతి 2. గీతాదికళలలో నైపుణ్యముగల స్త్రీ. 3. ఆఁడుది, స్త్రీ. 4. ఇంగిలీకము. 5. ఇంగువ 6. ఒక విధము గోరోచనము 7. గైరికము, జేగురు. 8. నది, ఏఱు. 9. అశోకము (వృ. వి.) 10. శ్వేతకంటకారి (వృ. వి.). 11. గృహకన్య, కలబంద (వృ. వి). 12. బాల చిఱుబొద్దిచెట్టు (వృ. వి.) (వాచ)

రామందాడి వి. (రాముని + దాడి) అసంఖ్యము. (చి. ని, శ. ర.)

రామకర్పూరకము సం. వి. అ. పుం. 1. తృణవిశేషము. ఒక విధమగు తృణము.

రామకుఁడు. సం. వి అ. పుం. 1. బట్టలు కుట్టుట చేతను రంగులు వేయుటచేతను జీవించు వైదేహకుఁడు 2. దాస్యముచే జీవించు మాగధుఁడు, (కే. ని)

రామక్రియ వి. (సంగీ.) ఒకానొక రాగము, ఇరువది నాలుగు నపుంసక రాగములలో నొకటి.

సీ. రామక్రియయు మేళరామక్రియ వసంత
సామంత శుద్ధవసంత మధ్యమాదులు...
ప్రబంధ. 69.

సీ. ...రితి, గౌళ రామక్రియ మేళరామక్రియ
గౌళ నారాయణగౌళ... హంస. 5. 124.

రామఖల్లి. వి. (సంగీ.) ఒకానొక రాగము.

ఉ. ...ముఖారి దేవగాంధారి వరాళి కన్నడ
ధనాసరి ఘూర్జరి పూరిబేగడా, యారభి రామ
ఖల్లి మొదలై తగురాగము లింపు మీఱఁగన్...
చెన్న 2. 236.

రామగిరి. సం. వి. ఇ. పుం. ఒకానొక పర్వతము, చిత్రకూటపర్వతము, (వాచ)

రామచంద్రుఁడు. సం. వి. అ. పుం. రఘురాముఁడు, దశరథుని జ్యేష్ఠపుత్రుఁడు.

రామచిలుక. మి. వి. (రామ + చిలుక) ఒక జాతి చిలుక.

కం. కింజాతరాగమణిగణ, సంజాతరుచిచ్ఛటావి
శంకట మగుచున్, తంజిలు పంజరమా నృప,
కుంజరుఁడా రామచిలుకకుం దగనిచ్చెన్ ..
రాజ చ. 189.

సీ ధఁ రామచిలుకతో సరి యాకు చిలుకైనఁ
బడఁతి పల్కుల సరి పైకమగును ...
చంద్రా. 4. 105.

రామరము. సం. వి. అ. పుం వ. హింగువు ఇంగువ
2. అంకోలము, ఊడుగు (వృ. వి).

రామరి. సం. వి. ఈ స్త్రీ. నాడీహింగువు. ఒకవిధ
మైన ఇంగువు

రామణీయకము సం. విశే అ ఈ. అ. అంద
మైనది. మనోహరమైనది

వి అ. న. మనోహరత, అందము.

రామతమ్మ వి. శుకము, చిలుక.

ద్వి. చెంగటి ముద్దరాచిలుక లాలించి, తమ్మఁ
బెట్టెన రామతమ్మ నా ముద్దు, గుమ్మ మా
టాడరా .. ద్వి. పరమ 2 సగ పా.

గీ జీవపదమైన నను౯బాసి సీమగాని, సీమఁజరి
యింపఁ దగునశే రామతమ్మ ... తపతీ. 3.22.

రామతాడు. మి. వి. (రామ + తాడు) పెద్దతాడు.
(వృ. వి.) (శ. ర.).

రామదాసు. వి. పక్షివిశేషము (శ. ర.)

రామదూత. సం. వి. అ. పుం. 1. హనుమంతుఁడు.
వానరము.

రామదూతి. సం. వి ఈ. స్త్రీ. తులసీభేదము, రామ
తులసి.

రామనవమి. సం. వి. ఈ. స్త్రీ చైత్రశుక్లనవమి,
శ్రీరామజన్మదినము.

రామన్న మి. వి. (రామ + అన్న) శుకసంబోధనమం
దుపయోగించు మాట

సీ. రామన్న యిట్టి విరాలితాళఁగఁ జాల సొబగు
చెల్లెలి ప్రేమఁ జూడవోయి, రామన్న చూచి
తిరముగా శుభస్య శీఘ్రంబన్న వార్తలోఁ
గాంచవోయి, రామన్న గాంచి ద్వారవతీ పురం
బున కతివేగశాలివై యరుగవోయి,...
చమ. 3. 21.

రామన్నాట వి. బాలక్రీడా విశేషము.

సీ. ... చెమ'.కా యెత్తుగోడుగు బొంగరములు
రామన్నాట పాడుగుల్లు... హంస 3. 46.

రామపూగము. సం వి. అ. పుం ఒకదినుసు పోఁక.
నిడుపుతొడిమగల పోఁక (వృ వి.).

రామబాణము. సం. వి. అ. పుం 1. మల్లబంధ
విశేషము.

వ. విష్ణుచక్రంబును, రామబాణంబును, నాగ
బంధంబును, తొలకరి మెఱుపును ...
మల్లువు 3. 69.

2 తాటాకు పుస్తకములను గొలికివేయు క్రిమి
విశేషము 3. పుష్ప విశేషము (శ. ర.).

4 ధాన్య విశేషము

వ గంగాజలములు కేసరులు చంద్రవంకలు వెన్న
ముద్దలు దాళువాళు నాఁళ్లు రామబాణాలు
క[illegible]ులు . ప్రబంధ 112.

సీ రామబాణాలు రెక్కాడములు వెన్నముద్దలు
జిల్మెబుడములు దాళువాలు . హంస. 4.128.

రామభద్రుఁడు. సం. వి. అ. పుం రఘురాముఁడు.
దశరథపుత్రుఁడు.

రామము. సం. విశే. (అ. ఆ అ.) 1 అందమైనది.
సొగసైనది. 2 నల్లనిది. 3. తెల్లనిది 4. ప్రధా
నము, ముఖ్యము (కే. ని).

వి. అ. పుం 1 పెద్దదుప్పి, మృగభేదము

న 1 కుష్ఠము. 2. తమాలపత్రము . 3 వాస్తూ
కము, ఒకానొక కూరాకుచెట్టు. 4. రతి క్రీడ.
5. ధ్వజము 6. శబ్దము 7 మేఘ, శిఖ.
8. లక్ష్మి, చిహ్నము (కే సి) ,

రామలక్ష్మణులు. సం. వి. అ. పుం. 4. ధాన్య
విశేషము.

చ. ... జున్నుద్రాలు చిన్నిచుక్కలు కళింగలు
వంగిపరులు జగన్నాథప్రియములు రామ

లక్ష్మణులు కలియుగమహిమలు కానరలు ...
ప్రబంధ. 112.

రామలవణము సం. వి. అం. న. శాంభరి లవణము (వాచ.)

రాములు. వి. బ. మత్స్య విశేషము. (చి ని, బ్రౌ, శ. ర)

రామవల్లభము. సం. వి. అ. పుం. భూర్జపత్ర వృక్షము (వృ.వి).

రామశరము. సం. వి. అ. పుం. శరవృక్షభేదము. (వృ. వి.)

రామసఖుఁడు సం. వి. అ. పుం. సుగ్రీవుఁడు.

రామసాగరములు. సం. వి. అ. పుం. బ. ధాన్య విశేషము శ. ర).

రామసింగు మి. వి. తపాకివంటి యుద్ధసాధనము

సీ. రామసింగుల భీకరములైన మ్రోఁతలు
యుఱపడి యుఱుముల తెఱఁగు నిప ...
(రంగా. 3. 112.)

రామానుజుఁడు సం. వి. అ. పుం. వైష్ణవమతగురువు ఇతఁడు ప్రఖ్యాత సంస్కర్తయు విశిష్టాద్వైత వేదాంత మతస్థాపకుఁడును, బహుగ్రంథరచయిత (కర్త)యు

రామాయణము సం. వి. అ. న. రామచరిత్ర. (ఏడు కాండములుగా నిరువది నాలుగువేల శ్లోకములు గలదియు, వాల్మీకి రచితమును, రామచరిత్రాత్మకమునగు ప్రసిద్ధ కావ్యము)

రాముఁడు, సం. వి. అ. పుం. 1 జమదగ్ని పుత్రుఁడగు పరశురాముఁడు, భార్గవరాముఁడు. 2. కౌసల్యా దశరథుల పుత్రుఁడును, రామాయణ కథానాయకుఁడునగు శ్రీరాముఁడు, రామచంద్రుఁడు, రఘురాముఁడు 3. వసుదేవ పుత్రుఁడును శ్రీకృష్ణ సోదరుఁడు నగు బలరాముఁడు.

రాముని. మి. వి. (రాచ+ముని). రాజర్షి, విశ్వామిత్రుఁడు.

క. నీ రాముని లక్ష్మణుతో, నీ రాముని వెంటఁ
బనుపు వింక నితని చే, నీరజనిచరయగు ధర,
నీరజహితవంశచింత నీ కేమిటికిన్ ..
చం. రా. 2 68.

రామురాము వి. నమస్కారవిశేషము.

రగడ. పార్థ స్థలమున బాగ వసించు పరబ్రహ్మ
మునకు రాము రాములని ... హంస 4. 214.

రాములక. వి. (రాచ—ములక.) సర్పాక్షి (వృ. వి.).

సీ. వాఁకుడు నాఁ బిన్నములకనాఁగను నేల
ములక యనఁగ. రాములక నాఁగ సర్పాక్షి
ప్రబలు... అం. భా. 2. 49

రామేశ్వరము సం. వి. అ. పుం. దక్షిణదేశము నందుఁగల యొక పుణ్యక్షేత్రము

రాయ(ఁడు.) వి. 1. ప్రభువు, రాజు.

క. ఓ రాయఁడ యీ యంగద, కోరువ లేకింతు
వచ్చె నూళ్లన్నియు ... నీలా. 2 58.

సీ. కడిది రాయ కుమార గండపెండేరంపు రవళి
కంచుకిలోకరవముగాఁగ ... సారంగ 2.35.

సీ. చెలికత్తెయగు మంచుమలపట్టి పోరామి గీలు
కొల్పిన రాయగేస్తురాలు... ప్రబంధ. 2
(రాయగేస్తురాలు = రాజపత్ని.)

ఉ. ఆ యెలనాగవేణి మెఱుఁగారు కటారికి
మాసటీఁడగున్, బోయనవచ్చు నమ్మె
ఱుఁగుఁ బోఁడిపిఱుఁదు సమస్త భూమికిన్,
రాయఁ డనఁగవచ్చు ...
విజ. వి. 1. 119.

ఉ. కన్నడరాయ యిక్కొదువఁ గప్పు ప్రియా
పరభుక్తభాక్కథన్... ఆము. 1. 14.

మ. పద్మిని కరాంభోజంబునన్ మందమం,
దసట ద్వాయుచలద్దళాంగుళులు గన్పట్టంగ
నవ్వెల్లు రా, యని రారాయని పిల్చునాఁ దగె
ద్విరేఫాద్యంతదీర్ఘధ్వనుల్.
విజ. వి. 1. 139.

సీ. ఎకిమీఁడు పాదుసా యేలిక మన్నీడు సాహేబు
రాయఁడు సామి పబువు, ... రాయలు ...

ఱేఁడన వర్తిలు నృపుపేళ్లు ...
సాం. ని. మాన. 11.

మ......నలుమోమయ్యా హుటాహుటిం గదలెఁ
జెంతం జేరి జేజేల రా,యలు సాహోయని
హెచ్చరింప... దశా. 2. 67.

(ఇట శ్లేషార్థకము.)

సీ. ... కడలిరాయల లోఁతు గన్న గబ్బి ....
మనుచ. 5 47.

(ఇట శ్లేషార్థకము.)

సీ. దర్పకాకార దాతలరాయ యని వెంటఁబడు
బట్టువారికిఁ జాఱవైచి... శుక. 4, 111.

(ఇట శ్లేషార్థకము.)

2. కొన్ని యెడల సంజ్ఞావాచకముల తుదిని ప్రయోగింపబడు బిరుదము.

మ. ... ముఖం,బున దీర్ఘాయువు నిచ్చుఁగావుత
గుణాంభోరాశికిం గృష్ణరా,యనికి న్వారణ
రాజవక్త్రుఁడు కృపాయత్తైక చిత్తాబ్జుఁడై ...
పారి. 1, 3.

చ. ... ... పాల్కడలి ముద్దులపట్టి నృసింహ
కృష్ణరా,యలఁ గరుణారసంబు నినుపారెడి
చూపులఁ జూచుఁ గావుతన్ .... పారి. 1. 6.

ఉ. .... శాంబరీ, భిల్లుఁడు కృష్ణరాయల కభీష్ట
శుభప్రతిపాది గావుతన్ .... మనుచ. 1.2.

గీ. .... ఆ నృసింహ ప్రభుండు తిప్పాంబవలన,
నాగమాంబిక వలన నందనులఁ గాంచె, వీర
నరసింహరాయ భూవిభుని నచ్యు,తాయ
తాంశజు శ్రీకృష్ణరాయ నిన్ను.
ఆము. 1. 81.

రాయదొంగ = రాజాజ్ఞ వలన దొంగతనము చేయువాఁడు.

ద్వి. అనుపములైన యేకాంగ వీరులను, రాయ
దొంగలఁ జౌర్యరసిక శేఖరుల, నాయొడం బిల్చి
రహస్యంబునందుఁ,బన్ని యీ మూఁడవప్రాసా
దమింక, నెన్ని లాగులనైన నీడేర్పవలయు,
... ద్వి. పరమ. 7. 519.

జ. రాయబారము, రాయబారి, రాయమెచ్చులు, రాయటికము, రాయసము, రాయసరులు.

రాయంచ. వి. (రాచ—అంచ) (సం. రాజహంసః) కాళ్లును ముక్కును ఎఱ్ఱగనుండు తెల్లజాతి హంస.

సీ. రాయంచేయంచుఁ జీరకు జోకయగుఁగాక
నర్బయేనిక తొలుపచ్చడంబు, ...
హర. 4. 28.

క. రాయంచ మందగతిఁ జను, వాయసమతి తీవ్ర
భంగివలను మెఱసి తీ,లాయితము లొప్ప
బహుగమ, నాయాసము నొంది పఱచువగ్గలిక
మెయిన్... భార. కర్ణ. 2,65.

ఉ మించిన వేడ్క వీనులకు మిక్కుటమై మధు
వృష్టి గ్రమ్మ రా,యంచలు కూయఁ గ్రౌంచ
మును నావలఁ గూయఁగడంగు భంగిఁ
బ్రౌ,ఢాంచిత శబ్దసారులు మహాకవు లాద్యులు
కావ్యశయ్యఁ గీ,లించిన కీర్తి సంగసుఖలీలకు
నేమను గాంతుఁ జేసితిన్. నృసిం. పీఠి 13.

రాయంచేగిండి. వి. (రాయంచే+గిండి) రాయంచే వలె నుండు గిండి, జారీ.

సీ. పడమటి పన్నిటి కుడినీరు రాయంచగిండులు
చెంగటఁ గీలుకొల్పి, ... దశా. 7.276.

రాయడి = రాయిడి. వి. (√రాయు.) బాధ ఉపద్రవము.

గీ, అస్మదాదులు సేయు రాయడి సుపర్వ,
లచ్యుతునితోడఁ దెలిపినారని యొ భయముఁ
జెందెదవు గాని ... ఉ. రా. 2, 19.

ఉ. మాయకుఁడైన యస్మదరిమండల నాయకుఁ
డిందుఁ గల్గుటన్, రాయడిపుట్టు నన్న
విధురంబగుబుద్ధి నిరామితక్కఁగన్...
రంగా. 2. 152.

రాయణము. సం. వి. అ. న. బాధ, నొప్పి. (విల్యమ్సు.)

రాయబారము. వి. √రాయ. (సం. రాజభారః.) దౌత్యము, దూతకృత్యము.

ఉ. ఆ పరమోపకారనిధి యప్పుడు వేల్పుల రాయ
బారమున్, మోపువహించి...
నైష. 3. 76.

గీ. అది గణింపఁగ నేమిఁక నమరనాథుఁ, డాది
దిక్పతు లొకరొకరనుప రాయ,బారముల సంచ
రించు నారదునకు, దినము నొకచోట
నిల్వఁగాఁ దీఱదయ్యె ...
ఉ. హరిశ్చ. 2. 48.

గీ. రాయబారంబు వచ్చితి రాజవేంద్ర, యచల
కన్యక పనుప వింధ్యమున నుండి...
కాశీ. 6. 217.

సీ. రాయబారియనంగ రాజదూత యగుఁ దద్భా
వంబు తగు రాయబార మనఁగ, ...
ఆం. భా. 2. 189.

రాయబారి. వి. (రాయబారము + ఇ^3)· రాయ
బారము నడుపువాఁడు, దూత.

గీ. రాజరాజులు పంపిన రాయబారు, లొక్కవంక
విలాసిను లొక్కవంక, బలసి కొలువంగ నతుల
వైభవముతోడ, రమణఁ గొలువుండె జనవయ
రాఘవుండు... వి. పు. 1. 17.

సీ. గజపతి నరపతి క్ష్మాభర్తలంపిన యొడికంపు
రాయబా రొక్కవంక ... తపతీ. 1. 14.

ఆ. రాత్రి గాని కానరా దులూకములకుఁ బగలు
గాని కానఁబడదు మనకు, రాయబారి సంధి
చేయుటకై పోవఁ గాలమెద్ది పొందుగాదు
తలఁప ... నా. పంచ. 3. 35.

సీ. రాయబారి యనంగ రాజదూతయగు ...
ఆం. భా. 2. 189.

రాయమెచ్చులు. వి. బ. (√రాయ). ధాన్య
విశేషము.

వ. మధురములు చామరాలు పెంజెముడుపులు
రాచవన్నెలు తులసీవనమాలికలు సింధు కర్పూ
రాలు రాయమెచ్చులు యేలుమల్లెలు ...
ప్రబంధ. 112.

రాయఱికము. వి. (రాయ+ఱికము.) 1. రాజత్వము,
క్షత్రియత్వము. 2. రాట్త్వము, ప్రభుత్వము.

సీ. రాచఱికమ్మున రాయఱికమ్మున రాజరాడ్భావ
కర్మములు వెలయు. ఆం. భా. 2. 182.

రాయశృంగారములు. మి. వి. బ. (√రాయ) వస్త్ర
విశేషము.

వ. .... వసంత విలాసంబులును రత్నకీలితంబులును
రాయశృంగారంబులును తారామండలంబులును
నాగజావళులును ... అను పేళ్లుగల పుట్టం
బులు ... ద్వా. 3. 188.

రాయసము^{1}. వి. (√రాయ.) క్రివి. రాచక్రివి.

గీ. చలువ దుప్పటి వలెవాటి వెలయ రాయ,సమున
నెదురేఁగి ... దశా. 1. 98.

సీ. తలవాఁకిటను రాణ్నిలిపి సమ్మతిఁ జెందెఁ దన
రాయసమునకుఁ దప్పు గాదె ...
ఇందు. 1. 145.

సీ. హెచ్చు చీరలఁ గన్ననింటికిఁ బంపించి వెనుక
వర్తకుఁ డాడు వెల యొసంగు ...

గీ. రాయసమ్మున్నెలు సరికమ్మ వ్రాయఁదగదు,
విశ్వకర్మకటంచన వినక మీరు, పడుక యిలు
కట్టుడంచని బళువు చాటుఁ, బ్రాథమిక కామినీ
భోగపరత నతఁడు ... పార్వతీ. 1. 62.

రాయసము = వ్రాయసము. వి. 1. రాజలేఖ,
జాబు.

క. జనకనృపు నుత్తరంబని, జనపతికిం దెలిపి
రాయసము వ్రాయ నియోగిని బిలిచి
యొసఁగ నతఁడును, జనపతి కనుసన్న నదియు
సరభసఫణితిన్ ... దశా. 7. 224.

మ. ... శ్రీరంగ రా,యల చిత్తం బిగురింప
రాయసము వ్రాయం జాలితౌనా సుధీ,తిల
కుండక్కయమంత్రి వెంకటపతీ దివ్యత్క్వశా
వాక్పతీ .. ల. వి. 1. 19.

చం. హరిదపధిక మారవణు లా తురగాళి నుదుళ్ల
పట్ట్టముల్, తరువుల రాయసంబుల విధం బున

గన్గొని శ్వేతమానవేశ్వరునకుఁ దెచ్చియిచ్చిన
సువస్తుపరంపర లెక్కఁగూడునె, స్వైరసుల రీతిఁ
దత్పవనవీథిఖురాంకము లుండు నుర్వరన్.
వరాహ. 12. 60.

సీ. కమ్మయనంగ లేఖయగు రాయసమన రాజ
లేఖదగు ఆం. భా. 2. 188.

2. కార్యకర్త పని, వ్రాఁత

సీ. కలితకార్య విచక్షణులు రాయసముల్వ్రాయు
ఘనులు వాఁకిటి దండఁగాచియుండ ...
ఘటికా 1. 11.

విశే. రాయసకాఁడు, లేఖరి

సీ. ... చెవిటి రాయసమైన సేవకుఁ డల్లైన
వారసుగాఁడు దివానునయిన .. వేణు. ౪. 46.

సీ. ఒక చక్కిరాయసాల్ ప్రకట వాగ్వైఖరిఁ
జదురులై దినసరుల్ చదువుచుండ, ..
భోజసుతా. 1. 104.

రాయసరులు (ర్లు). వి. బ. (√రాయ) ధాన్య విశేషము.

పీ. సన్నమూదులు పచ్చగన్నేర్లు కోదండరాము
ముల్ కేసర్లు రాయసర్లు. ... హంస. 4. 128.

వ. దాళువాలు నారళ్లు రామబాణాలు కట
కసరులు రత్నసరులు జీనిసరులు రాయసరులు
పచ్చదినసరులు ... ప్రబంధ. 112.

రాయి = ఱాయి. వి. దే. (బ. రాలు.) 1. శిల, పాషాణము.

క. చేతఁగొని యుప్పు నమలుట, రాతిపయిని
నుప్పుగొనుట రాత్రి దధి మధూ, పేతంబుగఁ
గుడుచుట ధర్మేతరములు రేయి సక్తు వెగ్గు
నరేంద్రా. భార. అను. 4. 110.

ఉ. ఆ రసికాగ్రగణ్యుని సమంచిత రూపగుణ
ప్రసన్నగంభీరతఁ గన్నఁ గామినుల పేరిటి
రాలయినం గరంగు .... విక్ర 4. 144.

ఉ. సాలములో యవందగు రసాలములం బరి
పాకలీలచే, రాలు మెఱుంగు ముత్తియపు రాలు
ఖగంబుల గుంపుఁ దోలఁగా ... దశా. 1. 116.

2. పర్వతము

క సామర్థ్యము గలిగినదీ, కోమలి ధైర్యమున
రాతికూ తురు సుమ్మీ . . సుద. 2.30.

రాతికిడునట్టి గిలిగింతలు = వ్యర్థములు

గీ. అతఁడు పరసౌఖ్యమునె కోరి యానఁ
బొందఁ, డిహమునం దుచ్ఛసౌఖ్యాప్తి కింత
యైన, రాతి కిడునట్టి గిలిగింతలై తనర్చుఁ,
గాని ప్రియురాలి చేష్టలు గలఁచ వతని ..
హంస. 3. 208.

రాయిగొట్టిన గొడ్డలి = మోఁడివాఁడు.

ద్వి. ఘుటిక సిద్ధుఁడు రాయిగొట్టిన గొడ్డ, లట
మటకాఁడు మహామాయలాఁడు, గడుసుతుంటరి
జోగి ప్రక్కిన ముడుసు ...
ద్వి హాస్య ఉ 649 పం.

జ. రా^{4}, రాకట్టు^{1}, రాకొట్టు^{1}, రాచక్కి,
రాచేట్టు, రాతనము, రాతికొడుకు, రాతి
గొంక, రాతిపోటు, రాతిబదనికె, రాతి
యుప్పు, రాపడు^{1}, రాపూవు.

రాయింత. వి. (√రాయు) రాయిడి.

ఉ ఇంతుల మోముఁ దాయలిఁక నెచ్చట లేవుర యో
హిమాంశుఁడా, యింతుల మూపు నీ శరము
లెల్ల నడంచుఁ బువ్వువిల్తుఁడా. యింతుల మేను
చంపకము చేరి హారించునె మత్తభృంగ రా,
యింతలఁ జేయఁగావల వదింతుల చెంతల
సారెసారెకున్. గంధ. 226.

రాయిడి = రాయడి. వి (√రాయు). 1. ఒరయిక.

సీ. ఘనమైన రాగాపు చనుదోయి రాయిడిఁ
దుంబీఫలంబు దుమ్ముడుకుఁ జెంద ...
మను చ. 1. 5.

సీ రామంచ యొఱకల రాయిడిఁ దుప్పంప సల్లెడు
కొలఁకుల చలువలందు ... నృసిం. 3. 75.

సీ ... రాయిడి రారాపు గింపవంగ, నతుమర్దనం
బొప్పు ... ఆం. భా. 2. 223.

2. కలహము, వివాదము

మ. తమతో రాయిడిగొన్న యున్నతుల సద్వా
శంబులున్ రూపఱున్ .... హరి పూ. 6. 85.

ద్వి. రావణుతో వల్గి రాయిడి పుట్టి దేవపీడో
త్కటఁ దేఱంచియున్నాఁడు ...
రం. రా. యు. 300 పా. 15 పం

క. ఘోరముగ నిట్టికారణ, వైరముఁ బూనంగఁ
దగునె వసుధాధిప యీ, యారణ్యులయిన
దనుజుల,తో రాయిడిఁగొనుట మేలె దోర్గర్వ
మునన్. భా. రా. యు. 1. 53.

3. బాధ, ఉపద్రవము.

సీ. క్రోవిగుంటలు దక్కగుల్లలు చిక్కంగ నివిరిన
గొంగరాయిడికి మిడికి .. వేం. పంచ. 1. 294.

క. తారుగనుఁ గొన్న రాచేకు,మారుని సౌందర్య
రేఖ మరులు గొలుపఁగా, మారశరపీడి
తాత్మక లై రాయిడిఁబడుచు నాలతాంగులు
మదిలోన్. వరాహ. 1. 15

క. రక్షణములేక సాధుఁడు, రక్షితుఁడగు నుతఁ
జేసి రాయిడులందున్, శిక్షణములు నెఱుఁగలి
గిన శిక్షితుఁడగు ఖలుఁడు పాపచిత్తుఁ డగుటన్.
భాగ. 10. 277

4. దూఱు, నింద

క. బిట్టలిగి ప్రేఁత లొగి, దవ, ట్టడి వంపుముఁ
దెల్పి రాయిడివెట్టన్ .. నీలా. 1. 79.

రాయిడించు. అ. క్రి. (√రాయు) 1. ఒరయు.

చ. ఇల నిజసామ్యవర్తుల పయిం దమవారిఁ
గదల్పఁ నాత్మహా,స్తలసిత భద్రకుంభములు
దంభమణంపఁగ వంతువోక య,న్యులగతి
నీవు నీవనుచు నొంటక గుబ్బలు రాయి
డింపఁగా, జలకముఁ దేల్చి రిద్దఱలిజాలక
నీలకచాశిరోమణుల్. రా. వి. 5. 54.

క. అంభోజముకుళ సముచ,కుంభంబులు రాయి
డింపఁ గోరిక లలరన్, జుంభావతుల నిముఁ
గడు, సంభావించెదము మాకుఁ జనవీ
వలయున్. హరిశ్చ. 2. 127.

2. కలహించు, వివాదపడు.

ద్వి. తొడరి వసిష్ఠునితో రాయిడించి, కడయక తన
ఘోరతపము పెంపునను, బడయ దుర్లభమైన
బ్రహ్మఋషిత్వ, మదరంగ ...
ద్వి. హరిశ్చ. ఉ. 2870 పం.

పంచచామరము. రమాకుమార సారె పాంథరాజి
మెచ్చనిట్లు బీ,రమా యుమాధినాథుతోడ రాయి
డించి మించి నే,రమానితార ...
కృష్ణ. 4. 91.

ద్వి. వారక నిముఁ గొనవచ్చినవారి,తో రాయి
డించి పోఁదోల నీపాలె, మలకలుమాని యీ
మాలని నేలి, .. ద్వి. హరిశ్చ. ఉ. 1466 పం.

సీ. సాంద్రసావిర్భవన్నవహరి స్తంభగర్భ స్ఫుటీకృత
పటుపటల తోరగి, నవఘుటించి విడంబించి
హా కగించి, రాయిడించి ధణధణాంచనము
రిత్న నానుగుణ (ప్రతిధ్వనులీన వింధ్యు,పటపా
పటల ము చలింపించి పటుచ్ఛయమున. (ఇట
ఉపమాద్యోతకము) వరాహ. 3. 26.

సీ. కనకనూపుర రణత్కారనిక్వాణ జన పల
మెట్టియలతో రాయిడించె. (ఇట ఉపమా
ద్యోతకము). హర. 5. 44.

5. అతిశయించు

గీ. పొసఁగ వజ్రంపుఁ బాగటంచట్టుపెట్టి, రవళి
మెట్టెం ద్రమోఁతలు రాయిడింపఁ, బంచసాయకు
మోహనబాణ మనఁగ, నిందుబింబాస్య మెలఁగు
నమ్మందిరమున .... వి. పు. 6. 14.

స. క్రి. బాధించు.

గీ. అహహాయవి సింధురకవి దేహకవనాయు, జాది
గాఁగల నిఖిలదేశాల నెల్ల, రాయిడించునె
తిరుమలరాయ వేంక,టావనీంద్ర భుజప్రతా
పాగ్ని కరణి ... చంద్ర. 1. 19

రాయిడికత్తె (త్తియ). వి. (రాయిడి + కత్తె)
ఉపద్రవముచేయు స్త్రీ

ఉ. రాయిడికత్తెలైన పెనుఁబ్రామిడి యత్తల
యిండ్లఁ గోట్రముల్, సేయు విలాసిమల్
మునుకు సెందఁగ వేశ్యలప్రక్క దాపులం
బాయని కాముకుల్ ... విక్ర. 6. 73.

ఉ. ... విరాళిగాకయే, రంపెల గొట్టుగాక బలు
రాయిడికత్తియగాక యెప్పుడున్, పోంపోక
యింతలేనియెడ జూదరికత్తియగాక యెంత
యున్ ... ధనాభి. 2.60.

రాయు. అ. క్రి. 1. ఒరయు, స్పృశించు.

సీ. రాజుల సందడి రాసిన తొడవులు మురిసి
రాలిన పొడి ముగ్గుగాఁగ.
భార. విరా. 3. 74.

సీ. వరుసఁ దరతరంబ వనములు సత్ఫలరాసు
లయినభంబు రాయుచుండు ...
కు. సం. 7. 930.

మ .. కీర్తిప్రవాహంబు వారణగండస్థలకుంభ
కూలములతో రాయుం దివారాత్రముల్.
నైష. 2. 42.

2. ప్రతిఘటించు.

గీ. మెఱసి మూఁడులోకంబుల మేటిమగలు, రాయ
నేర్తురె యాదవరాముతోడ. ఉ. హరి. 1. 8.

క. తారకితగగన చక్రము,తో రాసెననంగ రేలు
తొగపువ్వుల నొ,ప్పారె విపులనిర్మల కా,సారం
బులు సారసప్రసవసేవ్యములై.
హరి. పూ. 7. 115.

సీ. తారకా మందార తారాచలంబులతో రాయు
నెవ్వాని చారుకీర్తి.. క్రీడా. 14.

(ఇట నౌపమ్యద్యోతకము).

3. కలహించు.

సీ. తమలోన రాసి భూధవులు చూఱలు గొన్నఁ
గఱములెల్లను బోయి నెలవు వెడలి,
హరి. ఉ. 9. 56.

గీ. రజకితోడ నుదక్యతో శ్రమణతోడ, విధవతో
నాథుతో రాయు వెలఁదితోడ, జెడిపెతోఁ
జాలఁ బోరామి సేయఁజనదు, ప్రాణసంకట
ములను బుణ్యాంగనలకు ... కాశీ. 2. 74.

కం. వైరులు రాయుట హితస,త్కారముగ
యనువులిచ్చెఁ దస్కరుఁడు ....
వేం. పంచ. 3. 217.

కం. భారతవర్షమునకుఁగాఁ, గౌరవులును బాండ
వులును, గాంతం గడుఁబె,ల్లై రాసి యొం
డొరులతోఁ, బోరం దెగి రిట్టి లుబ్ధబుద్ధులు
గలరే ... భార. భీష్మ. 1. 28.

4. రాల్పడు, (గొంతు) కంపించు.

ద్వి. రాసిన యెలుఁగును రథమార్గధూళి, ధూస
రంబగుమేనఁ దూలిపైకొంగ, తుంగస్తనంబు
లఁదోఁగ నుంగంద, దొంగలి ఱెప్పలం దొరఁగు
కన్నీరు ... రం. రా. ఉ. 122. పా. 26.పం.

ఉ. గొంతులు రాయఁ గో యనుచుఁ గూఁతలు
వెట్టిరి గ్రామ్యభూసురుల్ ... పాంచా. 2.52.

5. చొచ్చు, ప్రవేశించు.

చ. అదిమొదలీ వధూటి విరులంటదు కస్తురి
గీరుబొట్టు పెట్టదు పువుఁదోఁట రాయదు
పటంబులు వ్రాయదు .. కువల. 3. 78.

6. ప్రకాశించు.

ఉ. చుక్క యొకింత నిక్కి బలసూదనుదిక్కున
రాయుచుండుటన్, జక్కఁగ వేఁగదిప్పుడు
నిశాసమయం బిది ... క్రీడా. 51.

రూ. రాపాడు, రాయడి, రాయింత, రాయిడి,
రాయిడించు, రాయిడికత్తె.

రాయుఁడు. సం. వి. అ. పుం. రాజు, ప్రభువు.
(విఙ్యమ్సు.)

రారాజు. వి. (సం. రాజరాజః) 1. రాజులకు రాజు,
చక్రవర్తి, సార్వభౌముఁడు. (శ. ర.)

2. కుబేరుఁడు.

గీ. రంభ రంభాభ్రమఫలసమగ్రంబుగాఁగ, నమృత
దివ్యాన్నభిక్ష కామారి కొసఁగె, రావుఁ జన్ను
లనడుమ రారాజుపట్టి, పట్టియొత్తిన నఖరేఖ
బయలుపడఁగ. హర. 5. 43.

3. దుర్యోధనుఁడు.

గీ. ...రారాజనగ్లనిలజునకు, దుస్ససేను మంది
రము పొసగ్గు వరుసతోడ దుర్మర్షణునియును
దుర్ముఖునియు, నిండ్లు గనలకు సంప్రీతి నిచ్చె
నృపతి. భార. శాం. 1. 396.

గీ. చెలఁగు దుశ్శాసనుఁడు దుస్ససేనుఁ డనఁగఁ,
బ్రబలు దుర్యోధనుండు రారాజన భవ...
ఆం. భా. 2. 182.

రారాపు. వి. (రాపు+రాపు) మిక్కిలి యొరయిక, ఉపద్రవము.

శా. ఏ గంధర్వుఁడు దవ్విలాసములు మున్వీక్షించి
లోనెంతయున్, రాగాంధుండయి కోరి పాత్రక
కడున్ రారాపులం గంతుఁడు, ద్వేగం బందగఁ
జేయ నెవ్వగల నువ్విళ్లూఱుచు న్వేగువాఁ, డా
గంధర్వ కుమారుఁ డంగభవవిద్యాపారగుం
డాత్మలోన్. మనుచ. 3. 68.

రారేక¹. వి. (రా³+రేక.) చంద్రరేఖ.

సీ. రారేక నుదుటిపై రత్నాల క్రొందళుక్కు రావి
రేక బెడంగు రహిఁ జెలంగ... ఇందు. 2, 141.

శా. రారేకన్నగు చెక్కుటద్దములు దోరంబార
నానందవుం, బారావారములో మునింగి కులు
కుం బాలిండ్లపైఁ బల్మఱున్, జీరల్జాఱ...
బహు. 3. 58.

రారేక²=రావిరేక. వి. 1. పిల్లలకు ముందు సిగను గట్టెడు రావియాకువంటి యొక నగ.

కం. అక్క ధరపుత్రి వాకున్, ముక్కంటికి వేలు
లేదనుచుఁ దెలుపుటకున్, మిక్కిలి కనుదాల్చిన
గతిఁ, జక్కని రారేక నెన్నొసల దరియించెన్.
వరాహ. 6. 6.

సీ. బుడుత కల్వల విందుఁబోలు నెన్నొసలిపైఁ
జెలువంపు రారేక చిందులాడ, ...
నీలా. 1. 75.

2. కర్ణభూషావిశేషము.

సీ. చెవులపువ్వు బొగడ బవిరె రారేక కుంపెన
రావిరేక మురువనఁగఁ గర్ణభూషావిశేషము
ల్పొచ్చు ... ఆం. భా. 2. 148.

రాఱేఁడు. వి. (√రాచే.) రాజులకు రాజు, చక్రవర్తి.

కం. సదమదమగుచుండిరి యమ్ముదితయు రా
ఱేఁడుఁ గూర్మి ముంచుకొనంగన్ ...
యయా. 5. 152.

రాలకాష్ఠము. సం. వి. అ. పుం. సాలవృక్షము.

రాలఁగొట్టు. స. క్రి. (రాలన్+కొట్టు) రాల్చు, రాలునట్టుచేయు (శ. ర.).

రాలము. సం. వి. అ. పుం. సాలవృక్ష నిర్యాసము, సాలవృక్షము యొక్క జిగురు.

రాలించు. స. క్రి. (√రాలు) రాల్చు, రాలునట్లు చేయు.

సీ. మావితోఁపులు వండి మహిమీఁద రాలించి
మొక్కలు మొలిపించుఁ జెక్కుగాము ...
రామలిం. 94.

రాలు. అ. క్రి. 1. గళితమగు, క్రిందఁబడు.

గీ. రాలియున్న పుష్ప ప్రకరము విదిర్చి, చెమ్మగా
నున్న సేసిన సెజ్జయనఁగ, వేగుటయుఁ జుక్క
లన్నియు విశద, భాతిఁ జెలువొందెఁ జూడ
నంబరతలంబు. భార. విరా. 2. 239.

శా. రారాపిళ్ళ భుజాంగదంబుల మణుల్ రాలంగ
విద్యాధరుల్, గారామొప్పఁగ నెత్తికొంత్రు
వను... మనుచ. 4. 76.

గీ. కృతపయఃపాన నవమేఘ పృథుకములకు
రాలె నొయ్యనవడగండ్ల పాలపండ్లు,...
ఆము. 4. 82.

శా. ... ఈ కంథచే, వేలతుల్ కనకంబు రాలు
విద్రుపన్ విశ్వంభరాధీశ్వరా ... విక్ర. 2. 7.

2. విఱిగిపడు.

శా. వాలోత్క్షిప్తగిరుల్ సురారిపురిపై వ్రాలన్
విశీర్ణంబులై, రాలె న్గోపురముల్ గ్రహంబు
లురలెం బ్రాసాదముల్ నుగ్గులై, తూలెన్ ...

3. పతించు.

శా. నీ బాణంబులు రాల నీ ధనువు ఖండీభూతమై
పోవ నీ, జోబిల్లిన్ ఫణియంట నీబలము లాలా
వీథిపాలై చనన్. నీ బంట్రౌతుతనంబు స్త్రీల
యెడనే నిన్నెవ్వరు న్నవ్వరే. మాబాలామణి
నేఁచఁ బోకు మకటా మర్యాద గాదాత్మజా.
ఇందు. 4. 58.

4. అతిశయించు.

సీ ...గీ. యోగికై వడి మిగుల విరాగిరీతి, వదియె
లోకంబుగానున్న యాపడంతి, నేప రాలెడు
తమ్మిరుమిక్కి పిరిఁగి, వీరుమటు మాయ
మాయింప నేరదయ్యె. స దం శా. 2 157.

జ. రాలఁగొట్టు, రాలించు, రాలుఁగాయ, రాలుఁగాయతనము, రాలుగొను, రాలుచు, రాలుపు, రాలువారు.

రాలుఁగాయ విశే (√రాలు.) తుంటరి, దుష్టుఁడు (చూ. రాలుఁగాయతనము)

రాలుఁగాయతనము వి. (రాలుఁగాయ+తనము) దుండగము.

గీ. వాఁడు నానాఁటి కభివృద్ధి వఱలఁ బెఱిఁగి,
కాఁకఁను దేఱ గడిమీఱి గట్టిపారి, రాలుఁ
గాయతనాన బేజఋపుదారి, నాఱితేఱియుఁ బలు
గుంటమారి యయ్యె.. హం. స. 5. 110.

రాలుగొను అ. క్రి. (రాలు+కొను. స్వార్థమున) గళితమగు, క్రిందఁబడు.

చం. అడరు నవాంబుధారలు జటాటవిలోఁబడి
విభ్రమించి వెల్వడి చనుదెంచి రాలుగొని
పక్ష్మములన్ వెడసిల్చి.. కు. సం. 6. 767.

రాలుచే(ల్చు) స. క్రి. (√రాలు.) 1. రాలునట్లు చేయు.

చం... పాదపంబుల వెస వేళ్లతోఁ బెఱికి పువ్వులు
రాలించి డొల్లఁ ద్రోచి...శా.రా సుం. 383.

సీ. వనదేవతాగాత్రమునను చైత్రుఁడు నించి
కడఁగి రాలిచిన చిక్కన మనంగ ...
ఉ. రా 6. 5.

శా. రక్ష స్సైన్యములోఁ గబంధములు గృధ్రం
బుల్ నటించెన్ ద్రిలో.కక్షోభంబుగ మేఘము
ల్గురిసె నిర్ఘాతాస్థిమాంసాస్రముల్, వక్ష్మ ఙేప
మునొప్ప నిప్పుకలు గూబల్ చూపులన్ రాల్చె.
ఉ. రా. 2. 32.

2. విదళించు, దులుపు.

ద్వి. . తలిరుల రాల్చి పత్రంబుల దుల్చి....
ద్వి హరిశ్చం. పూ. 1211 పం.

గీ. .. రాల్చె జాడించె నసఁగను రహిక నెక్కు,
విదిలిచెనటన్న పలుకగా వేదవేద్య ...
అం. భా. 3. 132.

3 చెల్లు.

మ. .. ద్విజానగుల్ ప్రతిహతావ్యాజామ
లాపంబుతో, నలఘుశ్రీకరశాఖకాంచల వినిర్య
త్కేసరార్ద్రాక్షతంబులు రాల్చెన్నర దేవ
రత్నమకుటీభూషావిశేషంబుగన్.
వసు. 1. 150.

రాలుప(ల్ప)డు. అ క్రి. (ఎలుఁగు) కంపించు.

ఆ. అక్కపోతినాథుఁ డగ్నిలోఁ బడుటకు, శోక
వహ్నిఁ జిత్తమాకులముగ, నెలుఁగు రాలు
పడఁగ నిట్లని పలవించె .
భార. శాం. 3. 329.

గీ. .. స్వరగద్గదికావ్యక్తి కాకు విక్రృతి, రాలు
పడఁ బండ్లిగుల్చుచు దీలుపాటుఁ, బ్రకట
దైన్యంబు దోఁప లోభంబు వచ్చె.
నైష 7 62

కం. చరణములు వడకు [illegible], [illegible]పళమూ
నొడలు రాలుపడు నెలుఁగాపో, మరణమున
నెట్టి చిహ్నము, లరయన్ యాచకుఁడు దాల్చు
నచ్చిహ్నములన్. వేం పంచ. 2. 142.

వ. కొండొకసేపునకు మూర్ఛదేఱి యున్నపాలుం
డెలుంగు రాల్పడ నిట్లనియె ...
భా౦. సౌ. 2 12.

ఉ పసివ నింతినొచ్చి నెలుఁగెంతయు రాల్పడఁ
గోప జృంభణం, జేసి ముఖా[illegible] మొ[illegible]ప్పఁగ.
భో. రా 5. 102.

జ. రాలుపాటు.

రాలుపాటు వి. (√రాలుపడు.) గద్గదము, కంపనము.

చం వెలిచిన కన్నునీరు జేడివెచ్చని చేన్నుల మీఁది
వేఁడియున్, దొలఁకరి ఘర్మతోయములతోఁ
గలసె స్నెయి ప్రమానుపాటుతో, నెఱుఁగువ
రాలుపాటొదవె నెక్కు వివర్ణతతోవ లోపలం,
గలగొనె నారటంపుఁ బులకంబులతోఁ గొడ
తెఁచెఁ గంపమున్.

ఉ. హరి. 5. 112.

రాలుపు వి. (√రాలు.) రాలుట.

సీ. ఆకురాలుపు గండ్ల నానెడు నాస నింతడు
గూఁది బంకంటి యంగలార్చి ...

ఆము 5. 117.

రాలువారు. అ. క్రి (√రాలు) జాఱు, ప్రవహించు.

సీ. ఎర్ణన తెల్లచో వర్ణనకెక్కంగ రసములు
చిలుకొత్తి రాలువారి ... కు సం. 1. 36.

రాపడి = రాఁపడి వి. ఉపద్రవము. (శ. ర)

రావణగంగ. సం. వి. ఆ. స్త్రీ. లంకాపురమునఁ ప్రవహించునది

రావణహస్తము. వి. వాద్యవిశేషము.

వ .. పికిళులు బచ్చికోళ్లు రుద్రవీణియలు స్వర
మండలంబులు తంబురలు కిన్నెరలు రావణ
హస్తంబులు రబాబులు .. ప్రబంధ. 605.

వ కాహాళుల్ డోళ్లు శంఖములు రావణ హస్త
ములు డిండిమంబులు .

(బలరామచరిత్రము) (బ్రౌ ని.)

రావణారి. సం. వి అ పుం శ్రీరాముఁడు, రఘురాముఁడు

రావణి సం వి ఇ.పుం. ఇంద్రజిత్తు, మేఘనాదుఁడు.

రావణుఁడు సం. విశే (అ అ అ.) అఱచువాఁడు, రోదనము చేయువాఁడు.

వి అ పుం రాక్షసముఖ్యుఁడును, లంకాధిపతియు నైన రాక్షసుఁడు.

రావము. సం. వి. అ. పుం. 1. అఱపు, బొబ్బరింత, జంతువుల యఱపు. 2. ధ్వని.

రావి = రాగి. వి. అశ్వత్థము (వృ. వి.).

ద్వి. రావులఁగొట్టి వారణములఁగట్టి మావులఁబట్టి
క్రొమ్మాశ్రవులఁ గట్టి ...

ద్వి. హరిశ్చ. పూ. 1207.

కం. . . . చివురులఁ గెం, పారు నొక పిప్పలముఁ
గని, యా రావిన్వాదసాక్షికై వేఁగొనుచున్.

ఆము. 4. 57.

సీ. రావి మామిడి కొండరావి మేడియు బ్రహ్మ
మేడియు జీడమామిడియుఁ జింత ...

హంస. 4. 11.

జ : రావిరేక.

రావించు. స. క్రి. (√వచ్చు) రప్పించు వచ్చునట్లు చేయు.

కం. రావించి తగవుమై సంభావింపవకాక నాఁడు
పాండవు లలుకం, బోవిడువరె మిగులుడురే,
నీవచనంబునకుఁ బిలిచి నిలుపుమ, హరిన్ ..

భార. ఉద్యో 2. 206.

కం. కావున శ్రీనగమునకేఁ, బోవఁగ నూహించి
మిమ్ము బోధించుటకై, రావించితి నా
కార్యము. భావింపఁగవలయు నిపుడు పర
మార్థమునన్ ... విక్ర. 1. 202.

కం. ... చూతముగా, రావింపు మటన్న నాఁటి
రాత్రి చనంగాన్ ... ఆము. 4. 55.

రావిపూరాజనాలు. వి. బ. ధాన్యవిశేషము.

సీ. ... పలిక రాజనా లీశ్వరప్రియములు రావి
పూరాజనాల్ రత్నసరులు, ...

హంస. 4. 128.

వ. ... వంగాకుబుడమలు ప్రయాగలు పసపు
గన్నేర్లు గుత్తి బలుగుత్తులు రావిపూరాజ
నాలు పొన్న శ్రీరాజనాలు నివ్వరులు ...

ప్రబంధ. 112.

రావిరేక = రారేక^2, రాప్రేక, వి. (√రావి.) 1. పిల్లలకు ముందుసిగయందుంచెడు రావియాకు వంటి ఆభరణవిశేషము.

సీ. ... రారేక నొసటిపై రత్నాల గ్రొందళుకు
రావిరేక బెడంగు రహిఁ జెలంగ ...
ఇందు. 2. 141.

ఉ. మువ్వలు గంటలు న్మ్రోయ ముందటి కూఁకటి
రావిరేకతో, నవ్వనజాతుఁ డాడు ...
హరి. పూ. 5. 191.

2 కర్ణభూషావిశేషము,

సీ. చెవులపువ్వు బొగడ బవిరె రారేక కుంపెన
రావిరేక ముఁద్వఁగఁ గర్ణభూషావిశేషము
లొప్పెలుచు ... ఆం. భా. 2. 145.

రావు. వి. (సం. రాజన్.) రాజు. (ఇది కొన్ని విశేష్యముల కడపటఁ బ్రయుక్తమయి శ్రేష్ఠార్థక మగును.)

సీ. ... సింగపుఁగొదమ తేజీరావు రవద్రొక్కఁ
బొగరెక్కి త్రిశిఖుఁడు దగిలి వెడలె, .
రామా. 8. 67.

రావుతు(ఁడు) = రావుత్తు. వి. రౌతు, సాది.

అయ్యగ్రాహి. రావుతుల తుండములు మావతుల
మగ్గుఁదుర గావలిశవంబులు గజావయవరాశి,
భావభయవస్థలులు ... భార. స్త్రీ. 2 5.

ఉ. గిబ్బపటాణి రావుతుఁడు గెల్పొసఁగుం గృతినేత
కెప్పుడున్ ... చం. రా. 1. 2.

ద్వి. హితులు భృత్యులు పురోహితులును రాజ,
సుతులు బండరులు రావుతులు లెంకలును ...
పండితా. వాద. 172 పు.

గీ రవుతు రౌతు రావుతనఁగ రాహుతుఁడగు ..
ఆం. భా. 2 203.

రావుత్తు (డు) = రావుతు, రాహుత్తు. వి (క. రావుత. త. ఇరావుత్త. మ. రావుత్తు. మహా. రాహుతా) రౌతు, అశ్వసాది.

గీ ... తోలు కారుకలఁక పులుఁగు మావు రావుత్తు
నిలిచె బ్రాహ్మణుని బ్రోల...పాండు. 4 51.

ఉ ఏరికమోముతా లెవలుక నెక్కిన రావుతు
రాజు... భీమ. 1. 2.

రావెడలు. అ స్త్రీ. (రాన్ + వెడలు) పైకివచ్చు, పైకిఁబడు.

కం. జలరాశిఁ దిమి తిమింగలములు నాఁదగు మీల
సత్వములు వివలేదే, కులశైలసుతుఁడె జలచర,
ములతో రావెడల నమియుఁ బుమకల
తోడన్...

రావ్రేక = రావిరేక. వి. పిల్లలకు ముందుసిగయందుఁ బెట్టెడి రావియాకువంటి భూషణవిశేషము

సీ. మొలక కూఁకటిఁ గ్రాలు ముత్యాలరావ్రేక
భసితంపు బొట్టుతో బాదరింపఁ, బాలబుగ్గల
కాంతిపల్లవంబులతోడఁ జిన్ని లేనగవులు
చెలిమిసేయ... కాశీ. 3. 240.

రాశి. సం. వి. ఇ. పుం. 1. ప్రోగు, సమూహము, గుంపు, మొత్తము. 2 (గణిత లెక్కకై వేసిన యంకెలు, వ్యక్తావ్యక్త గణితగము 3 రాశిచక్రము యొక్క ద్వాదశాంశము, మేషాది. 4. పరిమాణవిశేషము, అధకము (కే ని).

రాశిచక్రము. సం. వి. అ. న. మేషాదిరాశుల చక్రము.

రాశిభోగము. సం. వి. అ. పుం. సూర్యాదిగ్రహముల గమనము.

రాష్ట్రము సం. వి. అ. న. 1. దేశము, రాజ్యము. 2. మండలము, దేశభాగము (పంచగ్రామముల పైనున్నది) 3. ఒక దేశపుజనము, ఏకదేశస్థులగు ప్రజలు. 4. ఉపద్రవము. 5 ప్రాణి. జీవి. (వై. ని).

రాష్ట్రిక సం. వి. ఆ. స్త్రీ. నాకుఁడు (స్మృ. వి). (శ. ర.).

రాష్ట్రియుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) రాజ్యమునకు సంబంధించిన వాఁడు.

వి అ. పుం. (నాట్య). రాజస్యాలుఁడు (రాణి యొక్క సోదరుఁడు.).

రాష్ట్రియుఁడు సం. వి అ పుం. = రాష్ట్రియుఁడు.

రాసకము సం. వి అ. న. దృశ్యకావ్యభేదము, ఒకానొక ఉపరూపకము.

రాసభము. సం వి. అ. పుం, గాడిదె, గార్దభము.

రాసభవందిని. సం వి ఈ. స్త్రీ. మల్లిక, మల్లి (వృ. వి.).

రాసమండలము. సం. వి. అ. న. రాసక్రీడ, గోపికలును శ్రీకృష్ణుఁడును మండలాకారముగఁ జేసిన నృత్యము, అట్టిప్రదేశము, మండపము.

రాసము సం. వి అ పుం. 1. అఱపు. కోలాహలధ్వని. 2. (సామాన్య) ధ్వని. 3 సల్లాపము, మాట 4 గోపికలును శ్రీ కృష్ణుఁడును గలసి యాడిన యాట, రాసక్రీడ. 5. పరిహాసము. 6. రసము (శ. ర.).

రాసయాత్ర సం వి ఆ. స్త్రీ. కార్తిక పూర్ణిమనాఁడు జరిగు భగవదుత్సవము (వాచ)

రాసాని వి (రాచే+సాని). రాజుభార్య.

ఉ. పైనపుదట్టి గట్టుకొని బద్దుజవుట్టిక వెంటరాఁగ
రా,సాని పసాని నవ్వునెల జవ్వనిరాఁగని
యొక్కసాని యో,సాని మిటారి నీకు దొర
సాసికి నీవడ చెల్లదించు భూ,జానిపటాసిగా య
వక జిక్కి వెసం దిగికొమ్మకొమ్మనెన్.
రా వి 2. 59.

రాస్తా వి. (హిం. రాస్తా) రాజమార్గము, బాట.

సీ. కలువలదొర చల్లగాలి వజీరులు పూనిరాస్తాను
చపాను గొలువ .. గీ. మదనువాదుసవాదండు
గదలనపుడు. అని. 3. 19.

రాసి. వి. (సం. రాశి). 1. ప్రోఁగు, పుంజము.

శా. . త న్నాశేచ్ఛన్ బిలసానుశృంగములఁ
బూర్ణక్రోధుఁడై కాష్ఠముల్, రాసుల్ గా
నిడి చిచ్చువెట్టఁ బనిచెన్ రౌద్రంబుతో భృత్యు
లన్. భాగ. 10. పూ. 1672.

(ఇట శ స. ప్రాసము)

గీ .. కుప్పయన రాసి యనఁగను గువ్వయనఁగ,
రాశి యగు... ఆం. భా. 2. 101.

2. మొత్తము.

ద్వి... రాసి నీకెదురుత్తరంబులు వల్క, నా సరో
జాతుండు నలుకు నే నెంత...
ద్వి. హరిశ్చ. ఉ 2628 పం.

3. మేషాదిరాశి. (శ. ర.).

రాసికెక్కు=ప్రసిద్ధికెక్కు.

ద్వి. ధరనెవ్వరేఁ బరతత్త్వనిర్ణయముఁ, జేసి యూ
శులకంబుఁ జేకొనుం డనుచు. రాసికినెక్కు
మర్యాదగావించి.
ద్వి. పరమ. 5 657 భా

రాసింగము. వి. (రాచే+సింగము). రాజసింహము, రాజశ్రేష్ఠుఁడు.

దండకము. ... దుర్లభాగతమానధ మత్తే
భయూథంబులం జించిచెండాడు రాసింగ
మున్ సింగభూపాలు భూపాల గోపాల
గోపాలికా కృష్ణగోపాలు .
భోగినీదండకము.

రాసిరి. వి. (రాచే+సిరి). రాజలక్ష్మి.

కం. సిరివంటి బడేబీబీ, విరిబోఁడికి వెన్నుఁడనఁగ
వెయచు మిగులన్, గరగరిలఁదనరెడ రా,
సిరులందు నమీనుఖాను చెలువములగమీ...
యయా. 2 1.

చం. గరుతరమైనలేమి సమకూరిచి యెవ్వరి
కందరాని రా, సిరిగలదండనాథు గృహసీమకుఁ
బోఁడఁగఁబంచి యచ్చటన్ ...
చెన్న. 5. 847.

రాసీరసము. సం వి అ.పుం. 1. రాసక్రీడ. 2. వినోదము, ఉత్సవము 3. జనసంఘము, సమూహము. 4. శృంగారరసము. 5. ప్రసవానంతరమువవా అపరాత్రి 6. పరిహాసము, వేళాకోళము చేయుట. 7. * రసనిద్ధి, రసాయన శాస్త్రము నందలి నిపుణత. * (వాచ.).

రాసీవాసము. సం. వి అ. పుం. = రాసీరసము.

రాసేశ్వరి సం. వి. ఈ. స్త్రీ, రాధ.

రాస్న. సం. వి. అ. స్త్రీ. 1. ఓషధివిశేషము, సన్నరాష్టము (వృ. వి.). 2. ఏలాపర్ణి, కాయపలికి (వృ. వి.). 3. నాకులి, సర్పాక్షి (వృ. వి.). 4. ధేనువు, ఆవు (కే.ని.).

రాహిత్యము సం. వి. అ. న. రహితభావము.

రాహు(వు). సం. వి. ఉ. పుం. 1. సైంహికేయుఁడు, విప్రచిత్తిసంహికల పుత్రుఁడగు నొక రాక్షసుఁడు, తలగాము.

భార. శల్య. 2. 340, అను. 4. 103.

2. గ్రహణము, సూర్యచంద్రులకు అడ్డముగా వచ్చు ఛాయ. 3. త్యాగము, విడుపు. 4. విడుచువాఁడు. త్యాగకర్త. 5. విడుచువాఁడు. త్యాగకర్త. 6 తపస్సు. (వాచ).

రాహుచ్ఛత్రము. సం. వి. ఆర్ద్రకము, అల్లము (వృ. వి.).

రాహుతు(ఁడు). = రావుత్తు. వి. రవుతు.

ద్వి. [illegible]లులైన రాహుతు లేప్రమిటి, తక్కక
చంపిరి తరుచరాధిపుల.

రం. రా. యు. 406 పా. 26 పం.

ఉ. చుట్టములైన రాహుతులు సూరెలఁ బేరెల
మిరె ఉవోజ్జ్వలా, రట్టజవాహరోహణ విశాజి
తులై తనుఁ జేరి కొల్వఁగా ...

విక్ర. 4. 53.

ద్వి. రాహుతులైన యారాక్షసాధిపుల, సాహ
సంబున నేలఁ జమిరిరి కడిమి.

రం. రా. యు. 407 పా 2పం.

రాహుత్తు(ఁడు) = రావుత్తు. వి. రౌతు, సాది.

సీ. [illegible] గూడెఁ దెలుఁగురాయరాహుత్తుండు
[illegible] స్తూ కేరాజుఁ బ్రస్తుతి తు ..

శ్రీనాథుని చాటువు.

రాహుదర్శనము. సం. వి. అ. న. సూర్యచంద్రుల గ్రహణము.

రాహురత్నము. సం. వి. అ. న. గోమేధికము.

రాహుసంస్పర్శము. సం. వి. అ. పుం. సూర్యచంద్రుల గ్రహణము

రాహూచ్ఛిష్టము. సం. వి. అ. న. లశునము, ఉల్లి.

రాహూత్సృష్టము. సం. వి. అ. న. లశునము, ఉల్లి.

రి

రి. సం. వి. అ. పుం. 1. స్రవము, కారుట. 2. క్షయము, క్షీణించుట

రింఖ. సం. వి. అ. స్త్రీ. 1. ప్రాకుట. జారుట 2. నృత్యము చేయుట. 3. అశ్వగతిభేదము. 4. గుఱ్ఱపు డెక్క. 5 దుగదగొండి, దూలగొండి (వృ. వి.).

రింఖణము. సం. వి. అ. న. 1 ప్రాఁకుట, సర్పణము. 2. స్ఖలనము, జారుట.

రింగణము. సం. వి = రింఖణము

రింగు. వి. (క. రింఖ) బాణములు వదలుచున్నపుడగు ధ్వన్యనుకరణము

(దీని యామ్రేడిత రూపము రింగురింగు)

ఉ. బంగరు దుప్పటంబు వలెవాటుగ గొప్ప హ
సన్ముఖాబ్జుఁడై, రింగున నాఁగఁగోల సవరించి
తటాలునఁ ద్రుంచె నా పను, [illegible] ..

చమ. 3. 77.

2. పైకెగురుటయందగు ధ్వన్యనుకరణము.

సీ. నింగికై రింగున నిగుడు తేజులనొగల్ గాఁడి
విమానముల్ గదలఁజాల ...

చంద్రా 6 90.

3. బాణములు విసరునపు డగు ధ్వన్యనుకరణము.

వ. గుంటిప్రోవుల [illegible] ఫెళ
ఫెళలు బాణములు చనచనలు [illegible] రింగు
రింగులు . ప్రబంధ. 788.

4. పిట్ట లెగురునపుడగు ధ్వన్యనుకరణము.

సీ రెక్క గాడ్పులు మింట రింగుమనఁగ.

చాటువు.

రింగులు. వి. బ. (క. రింగ) [illegible] కుచ్చెళ్లు.

ప. పుత్తడి [illegible] దుప్పటవు
రింగుల వల్లెవాటు [illegible] ..

రామా. 2. 110.

ఉ. రింగుల వల్లెవాటు సవరించి మెయిన్ మృగ
నాభినించి.. సారఁగ 2. 218.

సీ. కలువగొంగకు లేవి బలువ గంగను జీనివలువ
వలువ రింగలపైని గలుగువాని ..
ప్రబంధ. 802.

సీ. గోణముపైని రింగులు వారఁగట్టిన వలిపె
దుప్పటి కటిస్థలి రహింప .. చ రా. 2 61.

రింఛోళి సం. వి. ఈ. స్త్రీ సమూహము.

రింజ వి మల్లబంధ విశేషము, కాలు పట్టుకొనుటకుఁ జొచ్చినచో కాలు తప్పించి సందిటఁ మెడఁ బొదివిపట్టెడి పట్టు.

గీ. కళవరావకుఁ జొచ్చి డొక్కరము హత్తి,
చడికిమెఁ బీడఁగొని పట్టసమునఁ దొడరి,
తోరహత్తంబునను బొత్తమూరి జృంభణమున్న
నము రింజవట్టి విన్నాణ మెసఁగ ...
ఉ. హరి. 3. 69
(చి. ని., శ. ర పిరేళ పా)

రింబ=రిమ్మ వి ఉన్మాదము.

సీ. .. రిమ్మ యనంగను రింబ యనఁగ, వెఱ్ఱి
యనఁగను విచ్చ యనగ నున్మాద మనఁగ
నున్మాదసంజ్ఞ ... అం భా. 1. 138.

రికము=ఱికము. అప భావార్థము నందు వచ్చు ప్రత్యయము.

చం. అఁటయఁగఁ దిల్లి టక్కనెలియంద్రకుఁ దక్కు
మ గర్గినట్టి చుట్టరికమువారికిన్ ...
ప్రభా 3. 88.

రికిరించు స క్రి నిక్కఁ బెట్టు.

సీ. పసిఁబట్టి ఫోకలు విసరి తారుచేఁ జెవుల్
రికిరించుకొని దిశల్ రేసి చూచి ...
రసిక 1 113

రికీబు. వి. (హిం. రిఖాబ్) సేవకుఁడు.

గీ. రేయి సుల్తాణి జగమాపరింపఁ దలఁచి,
పొలుచు నిరులను బలురికీబులును బనిచి,
కొలల నెత్తిన సున్నంపుఁ గుండ లనఁగఁ,
జాలఁ గనుపట్టెఁ దారకాసముదయంబు.
విప్ర. 3. 28.

సీ. ఇటు వల్లెత్రాటి మిక్కుటపు చెక్కురికీబు
కెడగొప్ప తిప్ప వీక్షించినాఁడ ...
ప్రబంధ. 149.

రిక్క. వి (సం. ఋక్షమ్.) నక్షత్రము.

క. ఒక్కొక్కటి వేయికోటులు, మొక్కలపుం
గపులు గలుగు మొనలవి ముయ్యే, డొక్కటఁ
గొలువ బోలుచునా, రిక్కలఁ దాఁకిన
పొడువు దరీముఖుఁ డధిపా.
భా. రా. యు 854.

సీ. రిక్కలోయి నిశావురే చామతులముపైఁ
జెగివిన మల్లె క్రొవ్విరులుగాని ...
నైష. 8. 161.

జ. రిక్కదారి, రిక్కదొర, రిక్కరాయఁడు,
రిక్కఱేఁడు

రిక్కదారి వి. (రిక్క+దారి) ఆకాశము.

ఆ ... వెన్ను, నడుగు రిక్కదారి యన నభంబై
తగు .. ఆం భా. 1. 69.

రిక్క(ల)దొర. వి. (రిక్క+దొర) చంద్రుఁడు.

వ. దంష్ట్రాంగదవర్గళ లాలాజలంబు రాహువు
ముక్కాలు గ్రాసంబుగా మెక్కవం జిక్కిన
రిక్కదొర ప్రక్కం దొరఁగు సుధాధారలం
గేరడంబాడ ... రా. వి. 3. 65.

సీ. నెఱయీఁగి బలుజెట్టు నిగనిగల్ గడునవ్వి
రిక్కలదొర రంగు ద్రుక్కఁజేసి ....
రామ. 371.

రిక్కరాయఁడు. వి. (రిక్క + రాయఁడు) చంద్రుఁడు.

సీ. చెక్కు నొక్కెడయంచు దిక్కరిగ్రామణి
యక్కుఁజేరదెయంచు రిక్కరాయఁడు ...
వసు 1. 80.

ఆ. పెక్కు దివియలున్న నక్కవ చెలియున్న,
రిక్కరాయఁడున్న జుక్కలున్నఁ, జిన్నివేడి

చూడ్కి చేడియ నెడఁబాయు, నప్పు డంధ
కారమయ్యె జగము. భర్తృ. 2. 14.

రిక్కరించు. స. క్రి. నిగుడించు, రిక్కించు.

వ. కిక్కినిక్కి వెక్కరింపుచుఁ జెవులు రిక్కరింపుచుఁ బండ్లు గిలింపుచు.. పిక్కటిల్లు మర్కటంబులును .. ప్రబంధ 186.

రిక్కఱేఁడు. వి. (రిక్క + ఱేఁడు) నక్షత్రేశుఁడు, చంద్రుఁడు.

కం. కావున నా విన్నప మో,దేవర నీయొదను
నిలిపి తేఁకువ మీఱం,గా వెంచేయుఁడు
గొబ్బున, నావుడు రా రిక్కఱేఁడు నగుచుం
బలికెన్ ... అచ్చ రా కిష్కిం. 53.

గీ, చొక్కి మిక్కిలి రక్కసి రిక్కఱేఁడ్లు, చక్క
నయ్యకుఁ జిక్కి .. దశా. 2. 304.

రిక్కించు. స. క్రి. నిక్కఁజేయు

సీ. రిక్కించి వీనుల టక్కు లదరఁజేయు ఘుర్ఘుర
ధ్వని ప్రతి ఘోషమురుము .. ప్రబంధ. 218.

మ. తన చూపంబుధిమీఁదఁ బూచి శ్రవణ
ద్వంద్వంబు రిక్కించి వంచిన చంచద్భుజముల్
సముత్కటలటీసీమంబులం బూన్చితోఁ,క నభో
వీథికిఁ బెంచి యంఘ్రి పరియంగాఁ గట్టి
బిట్టూఁద గ్ర,క్కన నక్కొండ యిడఁగఁ
ద్రొక్కి పయికిం గుప్పించి లంఘించుచున్.
రామా. 6. 93.

గీ. మించు రిక్కించె ననఁగ సిక్కించె పనుట.
అం. భా. 187

రిక్కు. వి. త్రిప్పుట యందగు ధ్వన్యనుకరణము.

సీ. రిక్కురిక్కు నఁ దోఁకఁద్రిప్పి జాడించుచు
ఖురపుటంబులఁ దలగోఁకుకొనును ...
హరిశ్చ. 2. 49.

రిక్త. సం. వి. ఆ. స్త్రీ చాంద్రమానపక్షమున చతుర్థీ నవమి, చతుర్దశీ తిథులకుఁ బేరు.

రిక్తత. సం. వి. ఆ. స్త్రీ. 1. దారిద్ర్యము, 2. శూన్యత.

చం. ఘనమగు నాకు రావితిలకం బతిరిక్తత మున్న
వోర్తులోఁ, గనికరమూని ...
ఆము. 5. 135.

రిక్తపాణి. సం. విశ. (ఇ) రిక్తహస్తుఁడు.

రిక్తము. సం. విశ. (అ. ఆ. అ.) 1. శూన్యమైనది, ఏమియులేనిది, 2. నిష్ప్రయోజనమైనది, పనికిమాలినది.

వి. అ. న. 1. శూన్యప్రదేశము, ఆకాశము, 2. అరణ్యము, అడవి

రిక్తహస్తుఁడు సం. విశ. (అ. ఆ. అ.) 1. శూన్యహస్తుఁడైనవాఁడు (పువ్వులు మొ. బహుమానపు బదార్థములేనిచేతులు గలవాఁడు.) 2. నిర్ధనుఁడు, దానములు చేసి దరిద్రుఁడైన వాఁడు

రిక్థగ్రాహుఁడు సం. విశ. (అ. ఆ. అ) దాయము తీసికొనెడివాఁడు.

వి. అ. పుం. దాయాదుఁడు, జ్ఞాతి, వారసు.

రిక్థము, సం. వి. అ. న. 1 దాయము, విభాగార్హమైన పిత్రాదులధనము. 2. ధనము, ఆస్తి.

రిక్థహారి సం. వి. న్. పుం 1. దాయాదుఁడు, జ్ఞాతి, వారసు 2. మేనమామ, మాతులుఁడు. 3. వరిబీజము, మట్టి విత్తు.

రిక్థి. సం. విశ. (న్. ఈ. న్.) 1. దాయమును పుచ్చుకొనెడువాఁడు, వారసైనవాఁడు.

వి. న్. పుం. దాయాదుఁడు, జ్ఞాతి.

రిష. సం. వి. ఆ. స్త్రీ. లిక్ష, ఈపేనుగ్రుడ్డు.

రిటి సం. వి. ఇ. పుం. 1. [illegible] [illegible] 2. [illegible] యుప్పు. 3. సంగీతశాస్త్ర విశేషము 4 భృంగిరిటి, శివుని పార్షదులలో నొకని పేరు. (వైద్యము)

రిట్టు. వి. ఒకానొక చెట్టు,
పి. శా. శ. 1024, Ep. Ind 5.

రితము. సం. వి. అ. న. 1. గతి, గమనము.

వి. (అ.ఆ.అ.) గతము, గతించినది.

రిత్త. వి (సం. రిక్తమ్.) 1. [illegible] అబద్ధోక్తి.

కం. నీయొగు నాడినంతయుఁ, జేయుదు కతఁడో
పు రిత్త సెప్పెడువాఁడే ..
భార. ఉద్యో. 2. 193.

కం. రిత్తలు రజ్జెడువాఁడే, మత్తగజాయుత

బలుండు మారుతియని నుద్వృత్తుఁడగు దుస్ససేనుని, నెత్తురురము వ్రచ్చి త్రావు నీవుం జూడన్ ...
భార. ఉద్యో. 4. 204.

2. వ్యర్థత

ఉ. వంచన లేక యాననము వాంచిన యప్పుడు ఫాల మోరగాఁ, బెంచుడుఁ జెక్కుటద్దములు వ్రీడభరంబునఁ గీలెలింగి చుంబించి మనంబు తాలిమి గభీరత రిత్తకునెత్తఁ బూనినన్, మించి ముఖాబ్జచుంబనము మేకొని నవ్వు విభుండు నేర్పునన్.
నైష 7 183.

విణ 1. వ్యర్థము, నిరర్థకము.

చం. నెమ్మనంబునన్, విపులశమంబు గైకొనని వీరతపస్వి తపంబు నింద్రియార్థ వ్యసని సౌఖ్యమునవ నియోగి వివేకము రిత్త యౌనయన్ ...
సీతారా 3 134

2 వట్టిది, శూన్యము.

గీ. విత్తు సహకారిగాకున్న రిత్తనేల, వంధ్య మగుఁగాక తా ఫలవంతమగునె ...
భార. అను. 1.156.

గీ. అత్తయును మామయును లేని రిత్తయింట, మసువు మనిపెడు నీయింతి మగనితోడ ...
హర. 3. 25.

చం. .. ... దృక్తరళకాంతులు మత్తంబిచ్చు వంతరాంతరముల నవ్వులు గ్గలున తండము మొల్లలు నంచు మిన్ను గ్రుచ్చి రిక్తహాని రిత్త నూలొనఁగి సిగ్గువహింతురు పుష్పలావికల్.
ఆము. 2. 70.

3. కల్ల.

వ. ఇట్లు నిర్భర్త్సింపఁబడి వైదర్భిం జూచి రిత్తయలుకఁ దెచ్చుకొని యుపదేశగురువవగు వాకు రతిరహస్య వార్త సెప్పవైతి, ధూర్తవై నీవు సెప్పకుండు గాకేమి? .. ఇదె చూడుమని.
నైష. 8. 70.

4. ఇతరమైనది.

గీ. ... ఆఱు,నెలల కొకనాఁడు భోజనాదులకుఁ దెలియు,నాఁడు వీఁడజయ్యుఁడు రిత్తనాఁడు దెలుప, బలిమిఁ దెలియనాఁడీ పని బలము దూలు.
భా. రా. యు. 876.

క్రి. విణ. 1 ఊరక, వ్యర్థముగా.

కం రిత్తవడవు గాకుండఁగ, నిత్తటి నాచార్యు తోడ యీసుడిగి వెసం, జొత్తము శకట వ్యూహము, చిత్తంబున నొండు దలపు సేర్పకు మింకన్.
భార. ద్రో. 3. 68.

కం. మాయఁ బ్రకటించుచున వెడ, మాయవు మంత్రములు రిత్త మంత్రించుచు భూనాయక నందన గనుఁగొను, మాయామదిరాక్షి నీ మదాలసయగునే.
మార్క. 3. 81.

సీ. .. , సరసోక్తులకు సదుత్తర మీయకుండుట చూపు లేకయ రిత్త చూచుటయును ...
దశా. 7. 70.

వ. .. ప్రతిఫలిత తారకంబులు ద్రాక్షాఫలంబులని రిత్త చప్పరించువారను ...
వసు 4 23

3. నిష్కారణముగా, ఊరక.

కం. కావున మనుజుఁడు సేయక, దేవుం డీయంగ లేఁడు తెగి యేమియు నానావిధధాన్యము లుండిన, వావిరి వండక యొ రిత్తవంటక మగునే ...
కుచేల 1. 81.

కం. ... తామును పెట్టనిది రిత్త దవకేలబ్బున్ ...
విక్ర, 2. 182.

వ ... రిత్త జంకించువారును ... పారి. 4. 66

జ : రిత్తకత్తె, రిత్తగాఁడు, రిత్తకురిత్త, రిత్తవడు, రిత్తవాఁడు, రిత్తపుచ్చు, రిత్తపోవు.

రిత్తకత్తె. విణ. (√రిత్త) సంబంధములేని స్త్రీ, తేరకత్తె. (శ. ర.)

రిత్త(కా)గాఁడు. విణ. (రిత్త+కాఁడు) తేరకాఁడు, సంబంధములేనివాఁడు.

కం. ఉన్నంత నీవు గలిగితి, బన్నంబులు దలఁక

నింకఁ బగలు నొడుతు మీ, కిన్నరుఁడు రిత్త
గాఁడిటు, గొన్నపురము మున్ను మగుడఁ
గొనఁగావలయున్ ... నిర్వ 3. 92.

రిత్తకురిత్త క్రి. వి. (√రిత్త). 1. కేవలముగా, నిష్కారణముగా.

సీ. కడు విశాలంబుగా వాడలెల్ల వెలుచుచు
మఱఁగి రిత్తకురిత్త సెలఁగి నవ్వ ...
భార. విరా 2. 250.

ఉ. నిందకు నోర్చి దోషము గణింపక రిత్తకురిత్త
శారదానందునిఁ జంపుమన్న నిది న్యాయము
గాదని యెంత చెప్పినన్, మందమతిన్ వినం
దెఱఁగు మాలిన నన్ను మొఱంగ కాచి ...
పద్మ 3. 198.

2. మిక్కిలి వ్యర్థముగా.

సీ. నను జూచె ననుఁజూచె నినుచు, రిత్తకురిత్త
జడలు పట్టుక పోరఁదొడఁగువాడు ...
కువల. 2. 79.

గీ. సింహబలుఁడు గంధర్వులచేత నొక్క, సతికి
గానిట్లు ఘోరంపుఁ జావు సచ్చె, నకట
రిత్తకురిత్త మత్స్యావనీశుబావు గోల్పోయె
సూతకులంబు వాలిసె భార. విరా. 4. 70.

3. తేరగా, అనాయాసముగా.

ఉ. చేతులు మోడ్చి నిల్పి తనచిత్తము నైక్యము
చేసి మద్గురుం, డాతతసత్యశాలి యగుటా
రయ నిక్కము యయ్యెవని నే.రీతి నితండు
వన్నొనంగి రిత్తకురిత్త గ్రహించె విద్య యీ,
రీతిన మోసపోయెడు ధరిత్రి నితండని పల్కె
నల్కతోన్. భోజరా 2. 182

రిత్తపడు అ. క్రి (రిత్త+పడు) శూన్యమగు.

ఆ. చెదరి పాలు నగులు పాపమీఁదిపూసల్లు, రిత్త
వడిన చిపురుబత్తిరియుఁ, దెలుపు వేగువోక
ఎలజేనియూంటు, మసనసానంబిచ్చుట నొకటి
వీట ... కకు. 1 112.

రిత్తవాఁడు విశ (రిత్త+వాఁడు) రిక్తుఁడు, ఏమియు లేనివాఁడు.

కం. దొరికిననను విడచుట కబ్బురపడకుము
నీకుఁ దొడుపోయిన ధరణీసురుఁడొకఁడు
లబ్ధమనుజేశ్వరకన్యక విడిచి రిత్తవాఁడై
చనఁడే. వేం. పంచ 4. 90.

రిత్తపు(వు)చ్చు స. క్రి. వ్యర్థపుచ్చు.

మ. చతురంగంబులునొక్క పెట్ట వివిధాస్త్ర
జ్వాలం గప్పఁగా, నరాంగంబుల గ్రింగెఁ
గ్రోతె ష మాయన్ రూపడంగించెనా, నితఁ
డన్నింటని రిత్తపుచ్చు మదం బేపార
నిమ్మైర రణక్షితియుం బీనుఁగుపెంటఁ జేసె
జెనయం జిట్టాడఁగా శత్రుమే ...
భాగ. ద్రో 3 167.

చ. మానవనాథముఖ్యులకుఁ బోదుదునె దర్ప
ము ... రిత్తపుత్తునే . .
భా. రా. యు. 2087

రిత్త(పో)వోవు. అ. క్రి. (రిత్త+పోవు) వ్యర్థమగు.

కం. ... పృథివీపతి నీతలవ తనకార్యభాగ్యంబుల
మోసపెక్కించె రిత్తవోవునె నీకున్.
భార. విరా. 5. 23.

ఉ. ... పీఁడుబిన్న జనానీకాంము కడు నిక్క
కంబగు వన్నెలంగఁజేసె నిన్ను నింతే
... చిత్తము కొంచి ... త్తవోవునే
ప్రభా 1. 95.

రిథము సం. వి. అ. పుం. 1. ... ము, ... మని.
2 కాంపము, ఎలావు. (ని ర్యము)

రిపుఘాతిని. సం. వి. ఈ. స్త్రీ ... లత.
(వాచ.)

రిపువు. సం. వి. ఉ. పుం. 1. శత్రువు, ఎదిరివాఁడు.
2 (జ్యోతి.) లగ్నము మొదలు ఆఱవరాశి, షష్ఠభావము. 3. ఒకానొక గంధద్రవ్యము, చోరము (వ. వి.).

రిప్ప. వి. పెరిగె, న్యూనము

సీ. ... లొంగి ... నవంగఁ
గప్పు ... దరుఁ బోవ.
యయా 3. 63.

(శ ర. పా. కప్పువిప్పగు. ముద్రి. పా)

రిప్పము సం. వి అ. పుం. లగ్నమునకు ద్వాదశ రాశి, వ్యయస్థానము.

రిప్రము సం వి అ న. 1. పాపము. 2. దుఃఖము. (కే.వి.)

రిమ్మ=రింబ వి త్రిక్క, ఉన్మాదము.

గీ. దండహస్తిమనోజుండు దండవెట్టె, నమ్మహీ
దేవు నెమ్మది రిమ్మవోడమ. శుక. ౨. 453.

సీ. తవరు వేళాకోళమవంగ ద్రిక్కయవంగ
రిమ్మయవంగను రింబయవంగ, వెఱ్ఱియనంగను
బిచ్చియవంగ నున్మాదమవంగ నున్మాద
సంజ్ఞ... అం. భా 1. 136

జ రిమ్మగొను, రిమ్మవట్టు

రిమ్మ(లు)గొను. అ. క్రి (√రిమ్మ) ఉన్మాదము నొందు

వ నెమ్మనంబునం గ్రమ్మిన యుమ్మలికంబు
పెంపున రిమ్మగొని సొమ్మసిలి..
చిత్రభా. 8. 94.

వ. విద్యుల్లతా విలోకంబున రిమ్మలుగొని సొమ్మలు
వోవుచున్న లేంగలు. భాగ 10 పూ. 904.

రిమ్మవట్టు అ క్రి. (రిమ్మ+పట్టు) దిమ్మెక్కు.

ఆ. లొమ్మద్రొక్కి మోము రిమ్మవట్టంగ మోఁది.
భాగ. 5. 2. 157.

మ. ... పార్థుమస్తంబు బిట్టుగలం దాఁకిన రిమ్మ
వట్టి వివశుండై వ్రాలెన మ్మేటియున్.
జై. భా. 5. 76.

రిరంస. సం. వి. అ. స్త్రీ. 1. రమింపనిచ్ఛ, ఆడ
వలయునను నిచ్ఛ. 2. రతి యందలి యిచ్ఛ,
విషయసుఖములు పొంద నిచ్ఛ.

రిరంసువు. సం. విశే. (ఉ) రమింప నిచ్ఛగల వాఁడు. (శ, ర,)

రిరక్ష. సం. వి. అ. స్త్రీ. రక్షింప నిచ్ఛ.

రిరక్షువు. సం. విశే. (ఉ) రక్షింప నిచ్ఛ గలవాఁడు.

రిరి. సం.వి.ఈ.స్త్రీ. కాంస్యము, కంచు (విల్యమ్సు.).

రివట. వి. ఉపశాఖ, రెమ్మ.

కం. ఒక గృధ్ర మెండిపోయిన, యొకచర్మము
గఱచికొనుచు నుడుపథమునరా, నొకఖంగిఁ
బ్రిదిలిపడి యది యొక యెండిన రివట మీఁద
నుండఁగ నెలమిన్. భోజరా 4 23.

సీ. రెమ్మ రెబ్బ రివట రివ్వ నెఱగచివ్వ.. ఒలుగు
గోల బరగు నెఱయన నుపశాఖ చెలఁగను...
అ, భా. ౨ 37

రివరివ. వి. కుచ్చెళ్ల ధ్వని కనుకరణము.

సీ. గమగమ మైకదంబములు గుభాళింప రివరివ
గుచ్చెళ రవణ మెసఁగ... ప్రబంధ, 18.

జ : రివరివమను.

రివరివమను. అ క్రి (రివరివ+అను) కదలుట
యందగు ధ్వని కనుకరణము,

కం. వనవనమను నెమ్మోములు, రివరివమను మధ్య
ములు ద్విరేఫశ్రేణుల్, జవజవమను వేణీమది,
రవరవమనుమరుఁడుగ్రివారి రంగులు గనిరన్...
చమ. 3. 108.

రివ్వ[1]. వి. పక్షి విశేషము.

సీ. మానిపుల్కటిగాఁడు జీనువ యొల్లంకి డాబ
తీతువు నెమ్మ డాయ రివ్వ. (పార్వ. 6.77)

రివ్వ[2]. వి. రెమ్మ, ఉపశాఖ.

కం. చెఱకువఁ బుచ్చక రివ్వలఁ, గఱచిన రసమూ
వనిగతి... కు. సం. 8 159.

సీ. రెమ్మ రెబ్బ రివట రివ్వ నెఱగ చివ్వ.. ఒలుగు
గోల బరగు నెలయన నుపశాఖ చెలఁగును...
అం. భా. 2.36.

రిశ్యము. సం.వి.అ.పుం. ఒకజాతిలేడి, మృగవిశేషము.

రిష్టము. సం. విశే. (అ. ఆ అ.) 1. యాప్యము,
అధమము.

2. దురదృష్టము గలది, అదృష్టములేనిది.

వి. అ. న. 1. హాని, కీడు. 2. దురదృష్టము,
దౌర్భాగ్యము. 3. నాశము, నష్టము.
4. పాపము. 5. మంగళము, మంచి యదృ
ష్టము.

పుం. 1 ఖడ్గము, కత్తి. 2. కుంకుడు చెట్టు,

రిష్టి. సం. వి. ఇ. స్త్రీ. అశుభము. అమంగళము.
పుం. 1. ఖడ్గము, కత్తి 2. రంధ్రము, బెజ్జము.

రీ

రీఢా. సం. వి. ఆ. స్త్రీ 1. నింద, దూషణము. 2. లజ్జ, సిగ్గు 3. అణఁకువ (విల్యమ్సు.)

రీఠ. సం.వి.ఆ.స్త్రీ. రీఠాకరంజము (వ్య.వి).

రీఠాకరంజము. సం. వి. అ. పుం. రీఠ, ఒకానొక వృక్షము.

రీఢ. సం. వి. ఆ. స్త్రీ అమర్యాద, అగౌరవము.

రీఢకము. సం. వి. అ. న. వెన్నెముక (విల్యమ్సు).

రీణము. సం. విశే. (అ ఆ.అ) స్రవించునది, కారునది.

రీతి. సం. వి. ఇ. స్త్రీ. 1 కారుట, ప్రవహించుట. 2. గమనము, చలనము. 3 నది, స్రవంతి. 4. మేర, హద్దు. 5. పద్ధతి. 6 వైఖరి, స్వభావము. 7. వైదర్భ్యాదిశైలి. (వైదర్భి, గౌడి, పాంచాలి. లాటిక, యని నాలుగు విధములు). 8. ఇత్తడి, పిత్తలము. 9. ఇనుపచిట్టెము. లోహకిట్టము. 10. పంక్తి, వరుస. (కే.ని.)

రీతిక. సం వి. ఆ స్త్రీ =రీతికము.

రీతికము. సం. వి. అ. న. 1. లోహపుష్పము, లోహకిట్టము. 2. పుష్పాంజనము.

రీతిగౌళ. సం. వి. ఆ. స్త్రీ ఒకానొక రాగము.

గీ. రీతిగౌళయు నీలాంబరియును ఘనము, దన
రుహాంపీరనాటయు నని నప్పున, కములు
ముప్పదిరెండు రాగములు ...
ప్రబంధ. 97.

రీతిపుష్పము సం వి అ. న. =రీతికము.

రు

రు. అవ. 1. వర్తమానాద్యర్థక ప్రథమ మధ్యమ పురుషముల బహువచన ప్రత్యయము.
('ఇ' కారము మీఁద నిది 'రి' గా మారును.)

ఉదా : వచ్చుచున్నారు, రాఁగలరు, వత్తురు. రారు, వచ్చిరి.

2. ప్రార్థనార్థక మధ్యమపురుష బహువచన 'డు' వర్ణకమునకు ఎదాను అనుప్రయుక్తమగునపుడు ఆదేశముగా వచ్చు ప్రత్యయము

చం. చిలుకకు మావికిం బగలు సేయకురే అత
కూవలార ... కకు. 1 180.

ఉ. ...మల్లియలార మీ పొదల మాటున లేఁడు
గదమ్మ చెప్పరే ... భాగ. 10. పూ. 1011.

3. అల్లుడు మున్నగు శబ్దముల ప్రథమా బహువచన ప్రత్యయము

ఉదా అల్లురు, బాలురు

4. 'కూఁతు' శబ్ద ప్రథమమైకవచన ప్రత్యయము.

ఉదా : కూతుఁరు.

రుంజ వి (త. ఉరుమిల్) చర్మవాద్య విశేషము. డంగురము.

సీ ... డంగురమున రుంజ నా వీరాణ మఱఁగను
వీరణంబు ... ఆం భా. 1. 128.

జ. రుంజకాఁడు.

రుంజకాఁడు. వి.(రుంజ+కాఁడు) రుంజ వాయించుచు కంసాలులను యాచించు నొక జాతివాఁడు.

సీ. వ్యాపారివిత్తంబు వారకాంతలపాలు కల్లు
విత్తము రుంజకానిపాలు .... రామలిం. 28.

విశే. రుంజ వాద్యము వాయించువాఁడు

రుండము. సం వి. అ. పుం. కబంధము, మొండెము.

రుండిక. సం. వి ఆ. స్త్రీ 1. రణరంగము, యుద్ధరంగము. 2. దూతి, కార్యకర్త. 3. ఇంటిగడప. 4. మనుష్యాతీతశక్తి. (విల్యమ్సు.)

రుంద్రము. సం. విశే. (అ. ఆ. అ.) విరివియైనది. (శ ర.)

రుకుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) ఔదార్యము గలవాఁడు, దాత. (విల్యమ్సు.)

రుక్మాముపుంజా. వి. ఒక జాతి కోడిపుంజు.

వ. ...రుశాక్కముపుంజాలు కలచికాట్ల జట్లు
గలచుక నారెలు ఉస్సిపాలు వరుస ...
ప్రబంధ. 788.

రుక్కు. సం. వి. క్. స్త్రీ. 1. బాధ, వేదన. 2 రోగము, తెగులు. 3. ఆఁడుగొఱ్ఱె. 4. కుష్ఠము. కుష్ఠురోగము. (విల్యమ్సు)

చ్ స్త్రీ 1. సూర్యకిరణము. 2. కాంతి. 3 ఇచ్ఛ. (శ ర.)

రుక్ప్రతిక్రియ. సం. వి ఆ స్త్రీ. జబ్బుకుదురుట, మందు పుచ్చుకొనుట, రోగప్రతిక్రియ.

రుక్మకారకుఁడు. సం. వి. అ. పుం. స్వర్ణకారుఁడు, కమసాలి.

రుక్మము. సం. వి. అ. న. 1. బంగారము. 2 ఇనుము. 3. నాగకేసరము, (వ్రా. వి). 4. ఉమ్మెత్తచెట్టు.

రుక్మిణి సం వి. ఈ. స్త్రీ. విదర్భ దేశాధిపతియైన భీష్మకమహారాజు కూఁతురు, శ్రీకృష్ణుని భార్య. ప్రద్యుమ్నుని తల్లి.

రుక్షము సం విశే (అ ఆ. అ) = రూక్షము,

రుక్సద్మము. సం వి న్. పుం. పురీషము, మలము (విల్యమ్సు).

రుగ్ణము. సం. విశే (అ. ఆ అ.) 1. విఘాతము చెందినది, భంగమైనది 2. వంగినది, వంకరయైనది 3. రోగముఁ జెందినది, రుజాయుతము.

రుగ్ణుఁడు సం. విశే. (అ. ఆ. అ.) రోగముఁ జెందిన వాఁడు. జబ్బుగా నున్నవాఁడు.

రుచ సం. వి ఆ. స్త్రీ. = రుక్కు (చ్).

రుచకము. సం. విశే (అ. ఆ. అ.) 1. మనోజ్ఞమైనది, ఇంపైనది. 2. ఆఁకలి పుట్టించునది. 3. తీక్ష్ణమైనది, చుఱుకు మనునది.

వి. అ. పుం. 1. మాదీఫలము. 2. పావురము.

న. 1. దంతము, పల్లు. 2. కాసు, స్వర్ణముద్ర. 3. ఆస్వాద్యమైన రసము, 4. పుష్పమాల, పూలదండ. 5. సౌవర్చలవణము, 6. గుఱ్ఱపు మెడ మీఁద నుండెడి ఆభరణ విశేషము. 7. మాంగల్య ద్రవ్యము 8. సర్జికాక్షారము.

రుచి. సం. వి ఇ. ఈ స్త్రీ. 1. వెలుఁగు, తళతళమను కాంతి. 2. సూర్యకిరణము. 3 కాంతి, అందము. 4. చవి, నోటికింపగుట. 5. బుభుక్ష, ఆఁకలి 6. ఇచ్ఛ, అభిరుచి. 7 అత్యాసక్తి, వ్యామోహము 8. ఒకజాతి గోరోచనము. 9. సిరి, లక్ష్మి. (కే ని.) 10. రీతి, విధము.

(ఈ యర్థమున తెలుఁగుననే ప్రయోగము కన్పట్టు చున్నది)

శా ఆ మందోద్భవబీజషండరుచి సయ్యాటించు
చున్ మక్షికా, స్తోమంబాతతపక్షగుచ్ఛ మగు
చున్ దోతేరఁగా శ్మశ్రుకులం, బై మిన్నొవ్వ
తదంగసంగతి మధువ్యామోహముం జేయు
దో, డ్తో మర్త్యాలికిఁ దద్విహారకలిత ద్రుస్కంధ
వీరుచ్ఛిఖల్. పాండు. 4. 254.

11. కమ్మన.

చం ... అప్పుడు ద్రుపదాధిరాజసుత పొల్పుగ
వండిన శాకమూలముల్, గడురుచి నిష్ట
భోజనసుఖంబున దృప్తియుఁ గూర్చుచుండఁ
గన్. భార. అర. 1. 44.

పుం. 1. ప్రజాపతులలో నొకఁడు. 2. ఆఱెఁగన భేదము.

రుచి(యి)ంచు. సం. అ. క్రి. 1. ఇష్టమగు.

గీ. ....అప్పార్థకోర్కి, యంత సఫలతఁ బొందెడు
నచ్యుతుండు, నెట్లు దనకు రుచించెఁ దా నట్లు
చేయు... భార. ద్రో. 5. 379.

కం. శాంతిం బొందుట నీకుం, గుంతీపుత్రులకు
మేలగున్ దానికయే, నింతయు నాడెద నది
నీ, కెంతయు రుచియింపకునికి యెఱిఁగి యెఱిఁ
గియున్. భార. ఉద్యో. 3. 170.

సీ. ... నీకంటె బాలిశుండు, కలఁడె యెవఁడు
బుత్రుఁ బోలియుంచె నా కృష్ణుఁ డెక్కటి

తద్రాజ్యమెల్లఁ దావ,కొని రిత్తపట్టంబు నిమఁ బూన్చి నతని పెట్టెదు నన్నపిండంబు గుడిచెదకట. గీ. యెట్లుగాఁ బెద్దవాఁడ వైతేమి బ్రతుకు, సిగ్గఱిన భోగమెట్లు రుచించె నీకు, హరికి బంటవుగాక నీవవనిపతివె, యిట్టి రాజధర్మ ధ్వంసి నేను సైప. హరి. ఉ. 2. 25.

2. ప్రకాశించు.

వ. ఉదయార్కబింబ సుందరదేహుండగు తనకు వికీర్ణ కపిల జటావళులు ప్రత్యగ్ర మరీచులయి రుచియింప... హరి. ఉ. 1. 34.

స. క్రి భక్షించు.

కం ఇత్తెఱఁగున నా ప్రశ్నల, కుత్తర మిమ్మీక యూరకుండుదువేనిన్, వ్రత్తుం బ్రేవులు సాదగు నెత్తుటఁ జొత్తిల్ల దాఁచి నేఁడు రుచింతున్. దశకు. 10 69.

రుచిగొను మి. స క్రి (రుచి+కొను) ఆదరించు.

గీ. పరమముని యతివ శతమన్యురతిహేతు, వన మహాశాపహతిఁ జేసి తను విశ్రుతిగ, నున్న నేల యంతవచింప నొగి నరుదని, తత్కథల్ రుచి గొనుచు రాట్తనయులందు. రాఘ. 2. 36.

రుచిర. సం. వి. ఆ. స్త్రీ. 1. ఒకవిధమైన గోరోచనము. 2. ఛందోభేదము.

రుచిరము. సం. విణ. (అ. ఆ. అ.) 1. మనోహరమైనది, సుందరమైనది. 2. మధురమైనది, తియ్యనిది.

వి. అ న. 1. కుంకుమపువ్వు 2. లవంగము. 3. మూలకము, ముల్లంగి దుంప.

రుచిరాంజనము. సం. వి. అ. పుం. శోభాంజనము (వృ. వి.).

రుచిష్యము. సం. విణ (అ. ఆ. అ.) మనోహరమైనది, ఇంపైనది.

రుచ్యము సం. విణ. (అ ఆ. అ.) రుచిరము.

వి. అ. పుం. 1. శాలి. 2. కతకము, ఇండుగు (వృ. వి.)

న. సౌవర్చల లవణము.

రుచ్యుఁడు. సం. వి. అ. పుం. పతి, భర్త.

రుజ. సం. వి. ఆ. స్త్రీ. 1. భంగము, ముక్క. 2. జర, ముసలితనము, 3. మృత్యువు, మరణము. 4. రోగము, తెగులు (కే. వి.).

రుజాకరము. సం. వి. అ. న. కర్మరంగము, శిరాలము (వృ. వి.).

రుటము. విణ. (సం. రూఢమ్) రూఢము

కం అటు ముందట పటుశైత్యోన్నత,దృఢమయి దిటమయి నిగాఢదళసంతతి విస్ఫుటమయి రుటమయి కదునా, వటమయి బటువయిన దొక్క వటముం గనియెన్. ప్రబంధ 207

సీ. వట్టివేరున కీవు వట్టివేరులు సేయ వట్టివేరుఁ ములిఁపైన చెలికి... రా. వి. 3. 106.

2. దృఢము, బలాఢ్యము.

ఉ. భామకులీనుదేవిఁ జెఱపట్ట దశాననుఁ డెంచ బ్రహ్మత, శ్చాపిణసమీరు సౌరపుణ్యయాత్ర కమర్చిన పైఁడి జోడు నెమ్మేని రుటంపు లేటి తల మిన్న వరాణి యనఁగ .. చం. రా. 5. 62.

ఉ. అంగమునం గురంగ మదమందముగాఁగ నలంది మౌళి సం,పంగివిరుల్సిరుల్గన రుమాలు ధరించి రుటంపుటంగిపై, రంగు మెఱుంగు బంగరు చెఱంగుల రెంటెము నాల్గు కొంగులు బ్రింగులువారఁ గట్టి .. బహు. 4. 5.

3. తీక్ష్ణము

గీ. కలికనంగను రుటమనఁ జురుకనంగఁ, దీంద్రమనఁ దీంద్రయనఁగను దీక్ష్ణనామ,ధేయములు.. అం. భా. 1. 84.

వి. 1 రూఢి.

కం. అచ్చెడియ తచ్చనలకు, నిచ్చ మహోత్సాహ మంది యిచ్చెలువకు నే, మిచ్చిన ఋణంబు గాదని, బచ్చె రుటం బచ్చువడఁగ భావించె మదిన్. బహు. 5. 124

2. దార్ఢ్యము.

గీ. ఒక్కమొత్తంబుగా నన్ని యుక్కుమీఁటి, నిగుడి తన మీఁదఁ గవియ నన్నిటికి నన్ని రూపుల

ధరించి వాటిమై రుట మడంచి, పట్టి యొక
క్రాట దేవకి పట్టి గట్టె... సుదంతా. 4. 60.

3. ఒప్పిదము.

సీ. ముడుఁగుఁ దామర క్రింద వడఁగు క్రొంబఱ
పుతో నకినెల పట్టె మంచపు రుటంబు, దగ్గఱ
నేస్తకాంద్రకు నిడ్డఱగపీఁట తళుకు బంగరు
కాసెఁ దగులు తగులు... బహు. 5. 129.

రుట్టు. సం. వి. ష్. స్త్రీ. కోపము, కినుక.

రుణస్కర. సం. వి. ఆ. స్త్రీ. సాధుగోవు, మంచియావు, సులభముగాఁ బాలు పిదికికొన నిచ్చెడియావు (విల్యమ్సు).

రుతము. సం. వి. అ. న. మృగపక్ష్యాదుల అఱపు, కూఁత, ధ్వని.

రుతి సం. వి. ఇ. స్త్రీ. రుతము, ధ్వని.

రుత్త. వి. నాశము. వాని రూపు రుత్తాయెను పో (శ. ర.)

విణ. రిత్త, వట్టిది.

సీ. .. రుత్త లోటారంబు రిత్త చీదు, సొళ్ల
నా రిక్తాఖ్య శోభిల్లుఁ... ఆం. భా. 3 15

రుత్తు. స. క్రి. కొట్టు, ప్రహరించు. (శ.ర., చి.ని.)

రుదనము. సం. వి. అ. న. ఏడ్పు, రోదనము.

రుదితము. సం. వి. అ. న. 1. రోదనము, ఏడ్పు. 2. ధ్వని.

సీ. గిరిగరుత్ఖండన క్రీడాసమారంభ దంభోళిరుది
తముఁ ద్రస్తరించి... పి. శకుం. 3 93.

రుదురక్క = రుదురాక. వి. రుద్రాక్షము.

గీ. పులికళాసముకకపాలఖాదిపూఁత, జడలుఁ
కొత్తంబు రుదురక్కసరులు కావి,పుట్టములు
లాతమును జోగిపట్టియయును, దవర నియ్యెం
తిఁ జేరి దీవన లిడుటయు ...
అచ్చ. రా. అర. 53,

చం. తిరువతి కొప్పులందముగఁ దీర్చిన బూడిద
బొట్లు మంచి వేర్పఱచిన మించునట్టి రుదు
రక్కలపేరులుఁ గావికోకలన్.... శుక. 3 91.

రుదురాక = రుదురక్క. వి. (సం. రుద్రాక్షః) రుద్రాక్షపు పూస.

గీ. ...రుదురాకలిడ్డసంది, నూతసంహిత లిఖకించి
చొరఁదోఁడఁగిరి... అము 4 46.

సీ. గబ్బి సిబ్బెంపుచన్గవ పైన గలగల రుదురాక
పేరుల ఝ్జూఁత లూఁగ... పార్వ. 4. 21.

చం. ... పొన్, పొదివిన యట్టి యేకమొగపున్ రుదు
రాకల దండ సందిటన్, వదనమువన్ మృదు
స్మితమువర్తిలు యోగినిఁ గాంచి భక్తితోన్ ...
అహ. 3. 5.

రుద్దు. స. క్రి. (క. రుద్దు.) 1. మర్దించు, రాయు.

శా. బ్రద్దల్వాటి ధరిత్రి లీల దెలిబాబాఁ జూచి
వేఁటాడుచున్, రుద్దున్ ఘల్లున కొమ్ము
కల్లెగయఁగా నూరారుసన్నల్వఁడున్...
శశాం. 2. 24.

సీ. పడితేచియుండినఁ బరఁగ మేనఁబోసంగఁ
దైలంబుచేత రుద్దంగ వలయు ...
వేం. మా 4. 293.

2 తోము, నిర్మలముచేయు.

గీ ప్రామెఁ దొలిచెను వెలచెను దోమె రుద్దె,
నవఁగ నిర్మల మొనరించెనుట యొప్పు...
ఆం. భా. 3. 127

జ. రుద్దుడు.

రుద్దుడు. వి. (√రుద్దు) తోమకము, తోముట.

సీ. తోముడు ప్రాముడు తుడుపు రుద్దుడు పులుము
డన మార్జన సంజ్ఞ పొలుచుచుండు.
ఆం. భా. 2. 160.

రుద్రజట. సం. వి ఆ. స్త్రీ. జటావల్లి, రుద్రజడచెట్టు.

రుద్రజడ. మి. వి. రుద్రజట, సువాసనగల యొకానొక మొక్క (వ్య. వి.) (వా.)

రుద్రజము. సం. వి. అ. న. పాదరసము.

రుద్రపత్ని. సం. వి. ఈ. స్త్రీ. 1. దుర్గాదేవి. 2. అతసి, నల్లవిసిచెట్టు.

రుద్రప్రియ సం. వి. ఆ. స్త్రీ. పార్వతి, హరీతకి, కరకచెట్టు.

రుద్రభువి సం. వి ఈ. స్త్రీ. రుద్రభూమి, శ్మశానము.

రుద్రవింశతి. సం. వి. ఇ. స్త్రీ. ప్రభవాది షష్టి సంవత్సరములలో చివరి ఇరువది సంవత్సరములు. (ప్లవంగ మొదలు క్షయ వఱకు గలవి)

శ్లో. ఆద్యా తు వింశతిర్బ్రాహ్మీ ద్వితీయా వైష్ణవీ స్మృతా, తృతీయా రుద్రదైవత్యా శ్రేష్ఠమధ్యాఽధమా భవేత్ ... (వాచ.)

రుద్రవీణ. సం. వి. ఆ. స్త్రీ. వీణాభేదము, ఒక విధమగు వీణ.

సీ. ... మంచి, నీళ్ల గిండియు గాజు నిలువుటద్దము రుద్రవీణకిన్నెర వట్టివేళ్ల సురటి.
సురా. 106.

రుద్రవీణె(ణియ) మి వి. ఒక విధమయిన వీణ.

సీ. జాళువా చందువ ల్జాలవల్లిక తమ్మపడిగము నెత్తంపు బలక,రుద్ర. గీ. వీణె వింజామరలు వట్టివేళ్లసురటి... రసిక. 4. 4.

వ .. పికిలులు, బచ్చికోళ్లు, రుద్రవీణియలు, స్వరమండలంబులు... ప్రబంధ. 605.

రుద్రాక్రీడము. సం. వి. అ పుం. శ్మశానము.

రుద్రాక్షపిల్లి. మి. వి. మనోగతమగు భావమును కప్పిపుచ్చి పైకి సాధువుగాఁ గనఁబడు వంచకుఁడు, వంచకుఁడు. (బ్రౌ)

రుద్రాక్షము. సం. వి అ. న. 1. రుద్రాక్షవృక్షము యొక్క కాయ (జపమాలలో నుపయోగింపఁబడును). 2. రుద్రాక్షపూస.

గీ. చెవుల రుద్రాక్షపోఁగులు చవుకళింప.
మనుచ 1.59.

ద్వి వలుద రుద్రాక్షతావళములు నక్ష, వలయంబులను నిడువాలైన జడలు...
వవ. 3. 281 పా.

రుద్రాక్షవన్నెలు. మి, వి. బ. వస్త్రవిశేషము.

వ. ... నిండువన్నెలును ముఱుతచాలలవన్నెలును సురవన్నెలును పుప్పొడివన్నెలును గంటకి వన్నెలును రుద్రాక్షవన్నెలును నాగబంధంబులును .. ద్వా. 3 188.

రుద్రాక్షి. సం. వి ఈ. స్త్రీ సందెమల్లియ (వృ వి.). (శ. ర.)

రుద్రాణి. సం. వి. ఈ. స్త్రీ రుద్రునిభార్య, పార్వతి.

రుద్రారి. సం. వి ఇ. పుం. కామదేవుఁడు, మన్మథుఁడు.

రుద్రావాసము. సం. వి. అ, పుం. రుద్రుని నివాసము 1. కైలాసపర్వతము. 2. వారణాసిపురము, కాశి. 3. శ్మశానము.

రుద్రుఁడు సం. వి, అ. పుం 1. శివమూర్తి భేదము (వీరు పదునొకొండుగురు.)

శ్లో. అజైకపా దహిర్బుధ్న్యో విరూపాక్ష స్సురేశ్వరః, జయంతో బహురూపశ్చ త్ర్యంబకో ప్యపరాజితః, వైవస్వతశ్చహరో రుద్రా ఇతి స్మృతాః. (వాచ.)

2 శివుఁడు. 3. అగ్ని. 4. ఏకాదశ సంఖ్యకు సంకేతము.

రుధిరము పుం. విశే. (అ. ఆ. అ.) ఎఱ్ఱనిది, ఎఱ్ఱరంగుగలది.

వి. అ. న. 1. రక్తము, నెత్తురు. 2. కుంకుమపువ్వు. 3. మణిభేదము.

పుం. 1. ఎఱ్ఱరంగు. 2. అంగారక గ్రహము.

రుధిరోద్గారి. సం. వి. ఇన్. పుం. ఒకానొక సంవత్సరము పేరు. దుందుభి తరువాతిది.

రుద్ధము. సం. విశే. (అ. ఆ. అ) 1. అడ్డగింపఁబడినది, అ[illegible]పఱుపఁబడినది. 2. చుట్టఁబడినది. ముట్టఁబడిన

రుప్పు = రువ్వు[1]. స. క్రి. జాలు మొ. విసరు. (బ్రౌ., వా.)

రుప్పాయీళ్లు వి. చెల్లాచెదరు.

శా. కాయం బెక్కడమందెనేమి వనితా కందర్పుఁ బ్రాణేశ్వరున్, బాయంజాలవు ప్రాణముల్

మనసు రుబ్బాబూళ్లగాఁ జేయుటన్, డాయ
వ్వచ్చుఁగదా పయోధరములంటం గౌఁగిటం
జేర్చి యూ, చాయంబై కొని చెక్కునొక్కి
రతిరాజ్యశ్రీలఁ దేలింపుదున్.
వేం. పంచ 3. 284.

రుబ్బు. స. క్రి (క. రుబ్బు.) నానిన పప్పు మొదలగు వానిని ఱోటిలో వేసి పొత్రముతో మెదుపు.

(చూ. రుబ్బుఱోలు)

జ. రుబ్బుగుండు. రుబ్బుఱోలు

రుబ్బుగుండు. వి. (√రుబ్బు) రుబ్బెడు పొత్రము. (వా) ఇత్లే రుబ్బుపొత్రము (వా)

రుబ్బుఱోలు వి (√రుబ్బు) నానిన పప్పులోనగునవి రుబ్బుటకు ఱాతితోఁ జేసినసాధనము.

గీ. ఇఱుకు మ్రాను పెరంటిలో నెక్కుబావి,
మునుఁగలను జొప్ప పెనువామి జనుము
రుబ్బుఱోలు పిడుకలకుచ్చెల దాలిగుంత ...
శుక. 2. 408.

రుమ. సం. వి అ. స్త్రీ. 1. సుగ్రీవునిభార్య 2. ఉప్పళము, ఉప్పుపండుపొలము.

రుమాలు = రుమాలువు వి. ఉష్ణీష విశేషము, ఒక విధమగు తలగుడ్డ.

సీ తన కెంజడలచిన్నె తళుకు చంద్రిక వన్నె పూల
సైకపు రుమాల్ పొలుపు గాఁగ ...
ఇందు. 1 7.

చం చిటిలిన గంధముం దళుకు చెంపను వ్రేలు
రుమాలుజాఱుదు, ప్పటియును నిద్రదేఱు ముఖ
పద్మము... శుక. 1. 515.

సీ. చెంద్రిక పూవన్నె జిలుగురుమాలుపై జాతి
మిన్నల తురా చౌకళింప... దశా. 1. 71.

జ. రుమాలుగుడ్డ.

రుమాలుగుడ్డ. వి. (రుమాలు+గుడ్డ) చే రుమాలు, చిన్న రుమాలు.

సీ. అలకముల్ మాటి యాదలఁ బాగఁజుట్టి పై
వడ్డకట్టు, రుమాలుగుడ్డ కట్టి... వైజ. 2. 4.7.

రుమాలువు = రుమాలు. వి. ఉష్ణీషభేదము. ఒకవిధమగు తలగుడ్డ.

సీ. ముందర ముడిగొని ముంగొంగు వెలిపెట్టి
మాటుచెంగావి రుమాలువులును.
రా. వి. 2. 44.

చం మినుకుఁ గడాని తాయెతు సమేళపుఁ
గ్రొవ్విరి దిండు దండ డా,ల్పని వలెవాటు
చల్వవలి వంపు రుమాలువు గట్టి ...
కువల. 2. 54.

గీ. మఱిరుమాలువు గాదని మత్స్యనేత, చెపసిగఁ
గెంపు తాయెతు చేరుఁజేర్చె.
పాంచా 1 68.

రుమీచూరకత్తి. వి చిన్నకత్తి, సురియ.

మ. తల నిద్దాతగటీలు పేరణుల పైదట్లున్ రుమీ
చూరకత్తులు జోళ్లుం బదనించినట్టి కటిపే
తుల్ తళుక్కుగుల్కంగ ఏ, క్తులరన్నెత్రకరాళ
వక్త్రములనగ్రక్షోణిఁ గఁఖాణికా, వళికందోళి
సలాముఁ జేయ యవనవ్రాతంబు భూభర్త
కున్. రా. వి. 2. 52.

రుమ్మీపిరంగి. వి. గుండ్రని యొకరకపు పిరంగి.

గీ మేఁత గొనివచ్చు తమ్మి రుమ్మీపిరంగి, దొర
తురంగివిలాసంబు దొఱయఁగొల్చు, గంపవింటి
కిఁ దెచ్చు నాకాపుబిగువు, టొగవగల గుబ్బ
లాడి యొకొక్కక్కవేళ. శుక. 2. 410.

(తమ్మిరుమ్మీపిరంగిదొర = మన్మథుఁడు.)

గీ యోగికై వడి మిగుల విరాగిరీతి, వదియొ
లోకంబుగా నున్న నాపడంతి, నేఁప రాలెడు
తమ్మిరుమ్మీపిరంగి, వీరు మటుమాయ మా
యింప నేరదయ్యె. సుదంతా. 2. 157.

రురువు. సం. వి ఉ. పుం. 1 మృగభేదము, ఒక జాతి లేడి. 2, ఒకానొక రాక్షసుఁడు.

రువాణము. విణ. చక్కనిది, సుందరము.
(వి, కాంతి. అని శ. ర.)

చం. కలకల నవ్వు చక్కనిమొగంబు వెడంద,
యురంబు సింగముం, గలఁచు రువాణపుంగవును
గల్గిన యాకురువీరపుంగవున్ ... విజ. 2 21.

గీ. పిడికిటమ్ముల వీఁపున నిడిన పొదియుఁ,
దెలిరువాణపు వెదురు ముత్తియపు జేరుఁ,
గలిగి యొఱుకు నాయంకుఁ డొక్కండు వచ్చి,
పుడమి రావేల్పురాయని కడనునిల్చి ...
చంద్రా. 2. 40.

రువారము, విశే. 1. సవిలాసము.

ఉ. వచ్చి పురంబు వాకిట రువారపుఁ గోడె
తనంబు తోడఁ గ,న్నిచ్చకు వచ్చు చేడియల
నెచ్చరికించుచు ధూర్తకోటితో, మచ్చరికించు
చున్ . విక్ర. 8 8

2. సుందరము, చక్కనిది.

చం. ... తోఁచెఁబయిఁ గ్రొందొగ రప్పుడు
నెమ్మితో నిశా,వనిత మఱుంగువట్టిన రువా
రపుఁ జెంద్రిక పావడో యనన్ ....
చంద్ర. 4. 72

సీ. వాలు మెఱుంగు రువారంపుఁ గొనగోటఁ
జెక్కిలి నొక్క నొచ్చెవని వేఁడు ...
మల్లుపు. 4 92.

ఉ వచ్చె వసంతకాలము దువారపుఁదేనె పసిండి
నీరువన్, బచ్చవ మాఁటతేఁటి నిను పౌజులఁ
దీరుగ వ్రాసియున్న యా, పచ్చనివిల్లువంచి
సుమబాణుఁడు పాంథుల ధైర్యవర్మముల్ ,
గ్రుచ్చి చనంగ మవ్వమగు క్రొవ్వునఁ గ్రొవ్విరి
తూఁపు తేయఁగన్ ... మద. 2. 45.

3. ఇంపు.

మ. గరుడారోహమొనర్చి మాధవు క్రియన్
గాండావతంసంబు బం,ధురలీలాగతి నెక్కి
రానుతుఁడు! దోర్దోస్సైన్యముల్ గొల్వఁగా,
నోరిదిన్ సన్నరుమాఁలుహాలన్ సరి గెఱచ్చుల్
చెన్నువన్ జౌకశిం,చ రువారంబుగ వాద్య
నాదముల దిక్చక్రంబువన్ నిండఁగన్.
ఇందు. 2. 55.

వి. ఒయ్యారము, విలాసము.

ద్వి. అనగ వాలిగు వారువారంబు, లానీటు
లాపాట లావికాసంబు ..
రఘునా 32. పా. 12 పం.

ఉ. వచ్చినఁ జూచి కీరము రువారము మీఱ ముఖా
రుణద్యుతుల్, బచ్చన పన్న నా నృపతి పాలి
కిఁ బోయెదవేమొ పొమ్ము... శుక 2. 97.

రువ్వ. వి. దమ్మిడి. (శ. ర., బ్రా.)

రువ్వపులుఁగు వి. కాటుకపిట్ట.

సీ. ... కాటుకపిట్ట రువ్వపులుఁ గనఁ దవరు ..
అం భా. 2 91.

రువ్వము వి (సం రూపమ్) తడవ, ఆవృత్తి

కం. పది రువ్వ బులు భక్తిం, బదిలుండై వినఁగ
వలయు భారతము బగ,ద్విదితగుణ వాని
కన్నిటి, కొదవు ఫలము తేర్పఱింతు పోలిక
నీకున్ . హరి. ఉ. 10. 288.

సీ తొలుత రువ్వము వినఁగలుగు నగ్నిష్టోమ
యాగంబు ఫలముఁగామోద్యసిద్ధు, లీలోకము
నఁ గాంచి... హరి. ఉ 10 284.

రువ్వు[1] అ. క్రి. విసరు, వీచు

ద్వి. విడువక రువ్వెడు విషమ వాయువున..
ద్వి. హరిశ్చ పూ. 2157. పం..

=**రువ్వు** స. క్రి 1. విసరివైచు.

మ. ధరఁబాంథుల్ బెగడొందఁ ద్రిమ్మరి యొ భద్ర
శ్రీమహీభృన్మృషా, సరసాలానవసత్య శృంఖ
లిత చంచన్మారుతేభంబు కే,సరసాలా నవపత్ర
ముల్ తులుముచున్ జైత్రాహాజాగ్ర ద్విలా,స
రసాలా నవధిప్రసూన రజముల్ సారెన్ బయిన్
రువ్వుచున్ . చంద్రి. 4. 82.

వ. విద్యాధర సందోహంబుల రువ్వినం జెందిన
మువ్వంపుఁ జెందిరంబును ..
భీమ. 5. 120.

2 చిమ్ము, చల్లు.

ఉ. .... అ, తంకవిధాయి తీవ్రవిశిఖల్ వెద
చల్లుచు నూర్పుగాడ్పు కూ, లంకష నష్టః

సాగరజలంబులు తువ్వరగాఁగ రువ్వుచున్.
వరాహ 7. 7.

3. గ్రుద్దు, పొడుచు

వ. .. పాదంబుల జవురుచుఁ బిడికిళ్ళ రువ్వుచు వఱచేతులం జాదుచు ... వీర 4. 107.

వి ఆక్షేపము, విసరుట.

కం. అని జవ్వను లవ్వనిఁ గ్రొవ్వునఁ బువ్వులు
గోసి కడుదవులొక్కను నవ్వుల్, వనరువ్వులు
కొందఱు మెచ్చని చివ్వలు నివ్వటిల్లఁ జని
యవ్వలనన్ కువల. 4. 143.

కం. ఎవ్వారికి వలచెనొకో యీ, జవ్వని యని రవ్వ
మీఱు హాసోక్తులు లే,నవ్వులు ముడిచినపువ్వుల,
రువ్వులుఁ దనయందె సమధిరూఢము లగుటన్.
పాండు 3. 66.

రువ్వు². వి ఆవృత్తి, వల్లె

ద్వి ఆ తరువాతఁ దా నాతరువాయి, యేతరి
యోజ రువ్వియుఁ బోనంత ...
ద్వి. పరమ. 2. 127. పొ.

సీ వినుము రెండవరువ్వు విని యతిరాత్ర యజ్ఞము
పుణ్యమొందెడి భోగముల నెలమి.
హరి. ఉ. 10 284.

సీ. పదవర్ణ సౌష్ఠవ ప్రకటనం బెంతయు నింపు
మీఱంగ రువ్విచ్చి యిచ్చి ...
కళా. 4. 42.

రువ్వు³ వి. వేగమునందగు ధ్వని కనుకరణము.

కం తూరుపు తెలతెలనై రాఁగా రువ్వున
విసరునీఁద గాడ్పులు నయ్యా సారమును
ముట్టుకొనె ... వేం. పంచ. 1. 483.

చం. విడివడి రువ్వునన్ గగనవీథికి గుఱ్ఱము
చౌకళించినన్ ... కువల. 4. 163.

రుశత్ (శత్రంతము) హాని చేయుచున్నది, అనిష్టమగుచున్నది, అసంతుష్టి గలిగించుచున్నది (మాట.).

రుశతి సం. వి. ఈ. స్త్రీ. అశుభకరమైన వాక్కు. అమంగళమైన మాట.

రుష. సం. వి. ఆ. స్త్రీ. కోపము, కినుక.

రుషితుఁడు. సం విణ అ. ఆ. అ. కోపగించినవాఁడు.

రుష్టుఁడు. సం విణ. (అ. ఆ. అ.) రుషితుఁడు.

రుసి. వి (సం ఋషిః) ఋషి.

సీ. కోపాగ్నిఁ గడుఁ బరితాపంబు నొందెడు
రుసులకు నభయంబు లొసఁగెఁగాన ...
భీమ. 2 12.

రుహా. సం వి, ఆ. స్త్రీ. దూర్వాతృణము.

రుహము. సం. విణ. (హ. అ ఆ. అ.) సమాసాంతమున) మొలిచినది, బయలుదేఱినది.
ఉదా. మహీరుహము.

రూ

రూ. సం. వి ఈ. స్త్రీ. బంగారము.

విణ. కామరూపము కలది (నానార్థరత్నమాల).

రూక వి. (సం రుక్మమ్.) 1. ఒకానొక నాణెము.

సీ మోసపోయితి దీని ముంతవాటునకైనఁ జేకూ
ర్పలేనైతి రూకరుద్ర .. నిరం. 2. 123.

సీ. రూకంతగాని లే దేకైవడి నముంబు వచ్చు
బంగారుమై హెచ్చుడిగికి ... సారంగ. 2.47.

ద్వి. నూఱు మాడలకు మున్నుగ రూకవడ్డి ...
ద్వి. నల. 1. 221.

2. ధనము (శ. ర.).

రూకపొత్కె. వి. ఓషధీ విశేషము.

చ. గురుగెలు బొద్ది చెంచలియుఁ గుచ్చలి చిత్రి
తగిర్స తుమ్మి దుస్సరి బలుగూటి బొద్ది నెలి
చల్మిడి పల్లెరు రూకపొత్కె వెల్వరిగిసె ముగ్గ
వెల్గ ... హంస. 4. 132.

రూక్షగంధకము. సం. వి. అ. పుం. రూక్షగంధము.

రూక్షగంధము. సం క్లీవి. అ. పుం. గుగ్గులువు.

రూక్షణము. సం వి. అ. న. 1. ఎండించుట, శుష్కముగాఁ జేయుట.

రూక్షదర్భ. సం. వి. అ. పుం. తృణవిశేషము. హరిదర్భ (వృ. ని.).

రూక్షపత్రము. సం. వి. అ. పుం. శాఖోట వృక్షము.

రూక్షప్రియము. సం. వి. అ. పుం. ఓషధి విశేషము.

రూక్షము. సం. విణ. (అ. ఆ. అ.) 1. కఠినమైనది, కఱకైనది. 2. ఒగరైనది. (రుచి). 3. ఎండినది, శుష్కమైనది.

వి. అ. పుం. 1. వృక్షము, 2. దంతి, నేపాళము. (వృ. ని.).

రూఢి. వి. (సం. రూఢిః) 1. స్థైర్యము.

కం. వేడుక నమ్మునిముందటఁ, బాడితి మాడి
డితిమి పెక్కు పరిహాసంబుల్, రూఢిగఁ బలికితి
మెల్లుం, జూడఁడు మావలను నీరసుం డవ
మఁడెన్. భార. ఆది. 6. 156.

గీ. పదురంములు వర్తించు రూఢిగాఁగ, పమ్మ
హానిధి ... మార్క. 5. 117.

2. నిశ్చయము.

ద్వి. రూఢిగా రాకుమారుని జంపె ననెడి, యాడిక
తలఁగూడె నభిమాన మెడలె.
ద్వి. హరిశ్చ. ఉ. 2481. పం.

3. ప్రసిద్ధి (చూ. రూఢికెక్కు.).

జ. రూఢికెక్కు.

రూఢికెక్కు. అ. క్రి. (√రూఢి) ప్రసిద్ధికెక్కు.

సీ. నీతోఁబుట్టులు నీఱయిపోయినఁ బాండుసుతులము
చెప్పంగఁ బావ, గీ. లేకపోదె యుబ్బుగిఁ
బల్కి ముకుందు, తోడ నేను మీ రెమ్మెయు
రూఢికెక్కి, వెలుఁగ గోరుట శతమునఁ దలఁచి
దానిఁ బోనుతుఁ డెత్తిపెట్టి నేమనఁగఁగలరు.
భార. ఉద్యో. 1. 168.
దశా. 1. 119.

రూఢము. సం. విణ. (అ. ఆ. అ.) 1. మొలిచినది, మొలక యెత్తినది. 2. పుట్టినది, ఉద్భవించినది. 3. ప్రసిద్ధమైనది, సర్వవిదితమైనది. 4. నిశ్చితమైనది, రూఢియైనది, 5. అవయవశక్తిని అపేక్షింపక క్రొత్తయర్థమందు ప్రసిద్ధమైనది.

(ఉదా. లావణ్యము మొదలగునది).

రూఢి సం. వి. ఇ. స్త్రీ. 1 పుట్టుక, ఉత్పత్తి. 2. ప్రఖ్యాతి, ప్రసిద్ధి.

ఉ. రోహణాగమనురూఢిగా కందిత మహా
నీయరత్నసామగ్రి గలదె ... శు. పం. 3. 246.

3. సంప్రదాయము, ఆచారము, వాడుక
4 వాడుకలో నున్న యర్థము, ప్రకృతి ప్రత్యయముల యపేక్షలేకుండఁగ బోధపడెడి యర్థము. యౌగికము కానియర్థము

రూణించు స. క్రి మల్లు లొక విధముగా బంధించు (చూ. రూణింపు)

జ రూణింపు.

రూణింపు. వి (రూణించే) మల్లబంధ విశేషము.

వ. ... పెట్టాగుమ రూణిపను సరబిత్తరంబును ..
నాదియగు ముప్పదిరెండు విన్నాణంబుల
నాణెంబు పరీక్షించి... హంస. 1. 206.

వ. ...పెట్లాగును రూణింపును సరబిత్తరంబును...
ప్రబంధ. 78.

సీ. రూణింపు బరిపోటు రొండిప్రేటు.

గీ ... మెరపట్టునాఁగఁ జెన్నలరుచుండు, ముప్ప
దియు రెండు విన్నాణములకుఁ జెల్లు.
అం. భా. 2. 209.

రూపకతాలము. సం. వి. అ. పుం. సంగీతతాళభేదము, నియమిత కాలభేదము.

రూపకము. సం. విణ. (అ. ఆ. అ.) మూర్తము, ఆకారము కలది.

వి. అ. న 1. ఆకారము, రూపు. 2. దృశ్యకావ్యము (నాటకము మొ.) రూపకములు పది. ఉపరూపకములు పదునెనిమిది. 3. అర్థాలంకారములలో నొకటి (ఉపమేయోపమానములకు అభేదముగా [illegible].) 4. మూఁడు గురువెందగింజల యెత్తు నాణెము (రూప్యము).

రూపగంధ సం. వి. ఆ. స్త్రీ. మూరుకొండ (వృ.వి.).

రూపగు. అ. క్రి. (రూపు+అగు.)

1. ఏర్పడు, కలుగు.

మ. . వరుల్ భ్రాంతివహించు కేల విశిఖాస్థుల్ గూడి రూపైనమో,హిని యేకాంత్యము కావ రాస పురుషుం డీక్షింపఁ గాంచింపగన్. ప్రబోధ. 4. 12.

చం. వినయక్రశానుకీలముల వేఁడిమిఁ గోడిమి మాఱి వెలిమ్రడిం, గలిసిన భూతధాత్రి మఱి క్రమ్మఱరూపయి నిల్చె... మ.శ.చ 2. 10

2. ప్రసిద్ధి కెక్కు.

చం. విపుల ధరాధరాగ్రమున వేలుపుమూఁకల యుచ్చరావి ది,వ్యపరిమళంబుతోఁ గడవలంతలు పండులు విఱ్ఱవీఁగునా, కిరాతపయోధి ద్రచ్చు నెఁ గేరకన్నై మఱిమాలచెర్వఁ జేరిపడెయోఁ గేతమాఱమన రూపగు వర్షము దానిపేరిటన్. వరాహ 10. 120.

3. సంపన్నుఁడగు.

కం. ఏవిటి రూపగుఁబురుషుం, డేమెయి రూపు సెడు నాకు నెఱిఁగింపుము తేజోమహిత యనిన... భార. శాం. 5. 3.

రూపడఁగు (రూపు + అడఁగు.) 1. నశించు, నిర్మూలమగు.

కం. కోపంబున భృగుపతి ప్రతి,రోపంబులు నృపుని శరధి రూపడఁగించెన్. దశా. 6. 106.

2. చచ్చు.

మ... లెక్కింపఁ జెక్కైకొనకా,ల్వుర మొత్తంబులు రూపడంగె... భార. కర్ణ. 2. 200.

రూపడఁచు. స. క్రి. (√రూపడఁగు.) 1. రూపుమాపు, చంపు

చం. ఉడుగని బాష్పపూరముల నుగ్మలి యచ్యుతు పాదపద్మముల్, దడుపుచు వర్ధరాత్రి శత ధన్వుఁడు తండ్రి నకారణంబ రూ,పడచుట యున్ శమంతక మహామణిరత్న మతిప్రియత్నమే,ర్పడఁ గొని చన్నధార్త్యము సహారవు దుఃఖము తోడఁ జెప్పినన్ ... వి. పు. 6. 282.

సీ. ... వార్ధిఁ గలంచి పాంచజన్యంబు శేపట్టి రూప, గీ. డించె నా జరాసంధుఁ బాండవుల మనిచె ... — ఉ. హరి 2 84.

2. నశింపఁజేయు.

చం. ఎరగలి చిచ్చు గాఱడవి యెల్లను జెల్లుగ నొక్కపాయగా, దరికొని రూపడంచిన విధంబున ... భార. భీష్మ 2. 5.

సీ. కోపంబు మీఱఁగాఁ జాపంబుఁ జేపట్టి రోపంబుచే దాని రూపడంచె ... దశా. 2. 395.

రూపధేయము. సం. వి. అ. పుం. రూపము, ఆకారము

కం. శ్రీయోగ స్త్రీయోగ ప్ర,ణాయితరోమాంచ భూషణ నిరీక్షణ యా,మ్నాయమయభావన కృతా, ధ్యాయస్మృత రూపధేయ దత్తాత్రేయా చంద్ర. 5. 1.

రూపనాశనము సం. వి. అ. పుం. కౌశికము, గుడ్లగూబ. (విల్యమ్సు).

రూపము. సం. వి. అ. న. 1. ఆకారము, రూపు. 2. శుక్లాదివర్ణము 3. సొగసు, అందము. 4. స్వభావము, గుణము. 5. స్థితి, స్వరూపము.

గీ. ... ఉన్నరూప మేర్పడఁగఁ జెప్పుము ... దశకు. 2. 93.

కం. ఉభయ కడుమెచ్చియు తోడ పుత్త్రమ రూపముగోరువారు దాల్తురు దావిన్ ... భార. ఉద్యో. 2. 40

6. సామ్యము, పోలిక.

(సమాసాంతమున ఉదా. తపోరూపము.)

7 విభక్తి ప్రత్యయముల యొక్కయు క్రియా ప్రత్యయముల యొక్కయు చేరికచే మార్పు చెందిన రూపము. 8. ఒకటి, ఏకసంఖ్య. 9. నాటకాది రూపకము, కంఠపాఠము చేయుట, వల్లెవేయుట. 10. ఒకనాణెము, రూప్యము.

11. శబ్దము, పదము. 12 (గణిత.) వ్యక్త రాశి. 13. మృగము, జంతువు. 14. పద్యము, శ్లోకము. 15. పేరు, ఆఖ్య. 16. అగ్ని గుణము.

రూపరి. విణ. (రూపు + అరి) రూపవంతుఁడు, సౌందర్యవతి.

మ. స్ఫురణం బాసిన సజ్జనుండు ధన లుబ్ధుండైన
రాజున్ నిరక్షరుఁడౌ రూపరి రచ్చలో ఖలుఁడు.
మల్లభూ. నీతి 46.

రూపఱు అ. క్రి. (రూపు+అఱు). 1. చచ్చు. మృతి నొందు.

కం. వెలవారి నెల్లఁ దరమికి, నఱకుచుఁ బాండు
క్షితీశనందనులను రూపఱ నేయం జేయూడదు.
భార. ఉద్యో. 4. 150.

ఉ. ... కాలుచేతి బల్లొత్తుక్కల వమ్మను ప్రభృతు
లున్ దుదరూపఱకుండ నేర్చరే. ఆము. 2. 78

సీ. ఒక దైత్యుఁ డొడరి యీ భంగి రూపఱఁ జేసి
రక్షించె నేకచక్రాపురంబు ...
భార. విరా. 1. 74.

2. నశించు, చెడు.

సీ. సోమపాన క్రియ చొప్పులు రూపఱె హుత
ములు కఱవయ్యె హుతవహులకు ...
హరి. పూ. 1. 100.

కం. కోపనుఁడగు దుర్వాసుని, శాపంబున దివిజ
రాజ్య సంపద లెల్లన్, రూపఱిన చంద మబ్జజుఁ,
డా పురుషోత్తముని తోడ వంతయుఁ జెప్పెన్.
వి పు. 1. 169.

సీ. మనుజేంద్ర సంకల్పమునఁ బుట్టుఁ గామంబు
రూపఱు దేహనిరూపణమునఁ ..
భార. శాం. 3. 421.

3. రూపుచెడు, విఱుగు.

చం. జనకుఁడు మెచ్చఁగా హరుని చాపము
రూపఱఁజేసెఁ బెంపుతోఁ, దన భుజవీర్య
శుల్కము కతంబున సీత నయోనిజాత నే
ర్పున వరియించి హైహయ పురోగమ
రాజకులాంబుదప్రభంజను జమదగ్నిసూను
భుజసత్త్వ మపాస్తముఁ జేసె ధీరతన్
వి పు. 5. 320.

4. విరూపమగు.

గీ. ... వృకోదరు పల్కు దప్పకుండఁ దద్గదా
దండప్రచండనిహతి, రెండు దొడలును విఱిగి
ధరిత్రిఁ బెలుచఁ, గూలి రూపఱి రారాజు
ధూళి గ్రుంగె. శల్య. 1. 9

రూపవంతము. సం. విణ. త్. ఈ. త్. 1. ఆకారము గలది, లేక రంగుగలది. 2 శరీర సంబంధ మైనది. 3 మూర్తిమంత మైనది, శరీరము ధరించినది. 4. సుందర మైనది, అందమైనది

రూపసి. విణ. (√రూపు) సౌందర్యవంతుఁడు, సౌందర్యవతి.

కం. ... అంచితగుణుఁడు [illegible] రూపసియునగు,
సుతుఁ గోరుదు నెపుడు నేను సురగణవంద్యా.
భార, ద్రో. 2. 190.

శా. ఈ రూపే కలలోపలం గలసె వన్నె రూపు
నం జేరు నా, కీరూపింతటి మేటిరూపసికిఁ దా
నిల్లాలుగా నోము నగ్గారా మేలలితాంగికిం
గలుగు ... ఉ. హరి. 5. 155.

గీ. రోగశంకా విహీనుండు రూపసియును ....
హర. 2. 53.

క. రక్కసిమగువలయందును, జక్కులచెలులందు
వేల్పుచానలయందుం, బక్కదొరకొలువువలా,
రొక్కమునందైన నిట్టి రూపసి గలదే.
అచ్చరా. రా. అర. 19.

గీ. తిథుల యందైన మఱి యపత్నీకుఁ డనుచు,
బ్రాహ్మణార్థంబుఁ జెప్పరే పాటివారు, నొకతె
రూపసిగాకున్న నోసియున్న, నోయనెడు
మాత్రమునకైన ను డపలయు.
శుక. 3. 315.

ద్వి. బాపురే యమకోనఁ బనిలేమిగాక, రూపింప
వాశంబె రూపసి గదె ...
ద్వి. హరిశ్చ. ఉ. 1036 పం.

రూపాజీవ. సం. వి. ఆ. స్త్రీ. వేశ్య, లంజె.

రూపాయ. వి. ఒక వెండినాణెము. (తారకా వర్ణనము.)

సీ. కాలంబు పేరి చీకటిగొంగకు వణంకి పాఱంగఁ
జల్లు రూపాయ లనఁగ... సుదంశా. 2. 150.

రూపార్చు(ఱుచు). స. క్రి. (√రూపాఱు.) రూపుమాపు.

గీ. గబ్బిబెబ్బులి డాకాల ద్రొబ్బి విరియఁ, బ్రామి
రూపార్చుకున్న నీ బంటఁగాను.

రూపాఱు = రూపఱు. అ. క్రి. (√రూపు) నశించు, చెడు. (చూ రూపార్చు.)

రూపాస్త్రుఁడు సం వి అ. పుం. మన్మథుఁడు.

రూపించు స. క్రి. (√రూపు.) నిర్ణయించు.

శా పెంపేదం దమకిట్టి తక్కువలు రూపింపంగ
నేలా ... భార. ఉద్యో. 3. 103.
భార. ఉద్యో. 1. 25.

2. విమర్శించు.

ద్వి. బాపురే యెంతనేర్పరి యొకో నలుఁడు,
రూపింపఁ బెద్దయు రూఢికినెక్కు, యరుగు
దీర్చిన మాడ్కి నలవడఁ దీర్చె ...
(రం. రా. యు. 316 పు. 14 పం.)

శా. గోపాలత్వ విరూపుఁడైన కతనం గ్రొవ్వ
గ్గలంబై మదిన్, రూపింపం జొరకేమ నిన్ను
నిట సంరోధించి బాధించితిన్ ...
హరి పూ. 7. 199.

రూపిక. సం. వి. ఆ. స్త్రీ. శ్వేతార్కవృక్షము.

రూపు. వి. (సం. రూపమ్.) 1. ఆకారము.

గీ. వినయమున ద్రోణురూపు మన్నన నమర్చి ..
భార. ఆది. 5. 232.

కం. తన యింట నొండెడకు నెందును బోవక
నెమిలిరూపుతో నొప్పెడు కేతనము తనరారు,
చోటికిఁ జని యాసీనుఁడయి యాప్తజనములు
వొగడన్. హరి. ఉ. 7. 21.

2 సౌందర్యము, చక్కఁదనము.

కం. నీ రూపు చూచి వలచితిఁ, గారుణికాగ్రణివి
నన్ను గైకొనుము పరిహారంబునకుం గారణ,
మేరూపునలేదు... హరి. ఉ. 3. 96.

గీ. ధరణిధరకన్య నిందించెఁ దనదు రూపుఁ, బరులు
మెచ్చని చెలువు నిష్ఫలము కాదె .. హర. 4 3

వ. ... సకల సీమంతినీ సీమంతముక్తామణియగు
నాముక్తమాల్యద రూపు నెలప్రాయంబు సాభి
ప్రాయంబుగాఁ జూచి తనలోన ...
ఆము. 6 104.

3. దేహము, శరీరము.

కం. నరతురగద్విరద రథోత్కరము లలో నతని
శరముదాఁకని రూపుం, బరికింపఁ గానం
ద,త్త్వరితత్వంబునకు వేఱవర్ణన యేలా
భార ద్రో. 4 70.

గీ. మన్ను గేస్తుఁడు వగ్గియు మిన్ను నీరుఁ. బ్రొద్దు
నెలగాడ్పు లెవ్వాని రూపు లయ్యె ...
నీలా. 1 12.

చం. దొరఁకొని పూర్వజన్మమున దుర్జనశిక్ష
యొనర్పఁగాని సుస్థిరమతి రాజ్యభోగములు
చేకొనఁగాఁ దలిలేమి నాత్మలో, హరి తలపోసి
సౌఖ్యముల నందఁగఁ దమ్ములఁ జెక్కురూపులై,
సౌరిది జనించె నా నృపతిసూనులు వొల్తురు
శ్రీసమేతులై ... విక్ర. 1. 71.

సీ. ధర్మభూమిధరంబు పలురూపు లాయెనో
యన మించు సద్మహర్మ్యములు గలుగ ...
ఉ. రా. 1. 233

4. విధము.

కం. నారాయణాస్త్ర మిమ్మెయి, వైరిచమూ
సంచయంబు వధియింపకపో, రారాజును ద్రోణి
యుఁ దా, రేరూపున సంచరించి రెఱిఁగింపు
తగన్ ... భార. ద్రో. 5. 391.

కం. ఈ రూపునఁ బొలివోయిన, శిరముతో వృష్ణి
భోజవిభు లేతేరన్, ద్వారవతి కరిగి నిలిచితి ...
ఉ. హరి. 2 35.

కం. మారుఁడు దుశ్చారుఁడు సం,సారమిది యనాది వంశసంరక్షణ మం,భోరుహవదనల చేతిది, యే రూపున జాతిశుద్ధి యేర్పడును నగున్...
నైష. 7. 67.

వ. తనదు సాకార నిరాకారతలు వారికిఁ జూపు జూపున దీపించు వాని... ఆము. 6. 98.

5. స్థితి.

చం. ... దానిది కలరూపెఱుంగ నవనీపతి యుత్సుకుఁడయ్యె నాత్మలోన్ ...
భార. ఆది. 4. 30.

కం. . . కల రూపెఱుఁగంగఁ జెప్పు క్రమ్మఱ నాకున్... భార. కర్ణ. 1. 12.

వ. ... మాయంగుళీయకంబు నీకెట్లు కలిగె? ఉన్న రూపు చెప్పుము... కాశీ. 4. 100.

6. నిజము, సత్యము.

క. వారుగలరు వీరుగలరు, పోరికివని చెప్పెదీవు పొంగారుచు మీ,వారిని మిమ్ము నరేపు గ, దా రూపేర్పడఁగఁ జూచెదం గితవసుతా.
భార. ఉద్యో. 4. 206.

7. కన్నెపిల్ల మెడలోఁ గట్టిన బంగారునాణెము.

ఉ. ... నేఁ, జేరక పూవుదీవియలచెంతనె నిల్చి లతాంగిరూపు క,న్నారఁగఁ జూచి వచ్చితి నవాంబురుహాంబక నీకుఁ దెల్పఁగన్...
వసు. 2. 55.

చూ. రూపగు, రూపడఁగు, రూపడఁచు, రూపరి, రూపఱు, రూపసి, రూపార్చు, రూపాఱు, రూపించు, రూపుమాపు, రూపువిలాపించు, రూపుమాయు, రూపుసెడు.

రూపు(లు)మాపు. స. క్రి. (రూపుమాయు) 1. నశింపఁజేయు.

ఉ. బుద్ధులు సెప్పుచెల్ల నటుపోవిడు మెమ్మెయి నైన సౌఖ్యసం,సిద్ధి యొనర్చు నాకు నెడసేసి నఁ దావము రూపుమాపు ...
భార. విరా. 2. 76.

మ. .. డెందములోన ధర్మపటిమం ద ద్భూప సేనాంగద,ర్ప సముద్రేకము రూపుమాప,గలిత ప్రారంభులై రంతటన్. రాఘవ. 2. 20.

2. చంపు, మృతినొందించు.

మ. ... దుష్టుల నుగ్గునూచంబులై, పొలియం జేసి వరాహసంఘముల రూపుల్మాపి సింగంపు గుంపుల నెల్లం దెగటార్చి... శుక. 1. 176.

రూపుమాపించు. స. క్రి. (రూపుమాయు.) నాశము చేయించు, చెడఁగొట్టించు.

వ. ... పౌండ్ర భూపాలుండు...స్వస్తిక సర్వతోభద్రనంద్యావర్తవిచ్ఛందకాదిహర్మ్య ప్రాసాద సౌధంబులు రూపుమాపించియు ...
ఉ. హరి. 3. 36.

రూపుమాయు. అ. క్రి. (రూపు+మాయు.) నశించు, చచ్చు.

ఉ. మ్రొగ్గెడు వాహనంబులును మోములు వాడఁగ వాహనంబుల,న్డిగ్గి, తలంగు సైనికులు నేలకుఁ గష్టపుఁ జొప్పుసొప్పడన్, గ్రద్గు నిడంబులుం గులముఁ దన్నుఁ దలంచి యెదిర్చి యొంటిమై, మ్రగ్గెడువాఁడునై కురుధరావర సైన్యము రూపుమాయఁగన్
భార. కర్ణ. 2. 355.

రూపుసెడు. అ. క్రి. (రూపు+సెడు.) నశించు, చెడు.

ఆ. అంత నిలక యమ్మహాబలు నిగ్రహింతుఁ, జేసి శత్రుబల విజృంభణంబు, రూపుసెడ హరింతు నేపున నావార,లెల్లఁ జూచి సంతసిల్ల ననుచు...
రాఘ. 4. 197.

కం. ఏమిట రూపగుఁ బురుషుం, డేమిట రూపుసెడు నాకు నెఱిఁగింపుము తే,జోమహిత యనిన నతఁ డా,భూమిపతికి నిట్టులనియె భూపప్రవరా ... భార. శాం. 5. 3.

రూప్యము. సం. విశే. (అ. ఆ. అ.) 1. అందమైనది. మనోజ్ఞమైనది.

వి. అ. న. వెండి. 2 వెండినాణెము. 3. బంగారము.

రూప్యాధ్యక్షుడు. సం. వి. అ. పుం. టంకశాలకు యజమానుఁడు, కోశాధిపతి.

రూషకము. సం. వి. అ. పుం. వాసకవృక్షము.

విణ. మిశ్రితము

రూషితము. సం. విణ. అ. ఆ. అ. 1. ధూళి మొ. వానిచేఁ (పూయఁబడినది,) కప్పఁబడినది. 2. కఱకుగా చేయఁబడినది. 3. రత్నఖచితమైనది.

రె

రె అవ్య. ఆశ్చర్యార్థకమును వాక్యాలంకారమునగు, నఁటా, బాపు మొదలగువాని కనుప్రయుక్తము.

గీ. మైకాఁకకు నుజల్వమందులఁ బెట్టేరు దీనిచేఁ
గాఁకలు దీఱునఁటరె.... కళ. శ. 18.

చం. సత్వములయారె మేలు శ్రుతి బాగురె మూర్ఛన
కంపితంబు బాపురె... ఉ. రా 6. 135.

రెంచే వి. (పాదమునందు) రెండు (శ. ర.).

రెంజితుంజి క్రి. విణ. సంపూర్ణముగా, పూర్తిగా.

ద్వి. దేవహెచ్చరిక దైతేయారి యనుచు, రివిమై
మున్న కట్టికవాండ్రు నడువ, నలరు శంఖధ్వను
లడరంగ దైత్యకులవధూగర్భార్భకుల రెంజి
తుంజి, యటిముటి మురువేప నా వాద్య గతు
లఁ, గుణుచలనిషఁదలఁగూడి వాయింప, సన్న
తెమలింగి యాసన్నకాళియలు, సన్నలోమగఁ
గూడి జిలిమఁబూరింప ....
ఆ. మ. క. 5. 2. 41 పొ. 14 పం.

రెంట. వి. (√రెండు.) 1. రెండగుట.

కం. తారెట్లట్లగఁ దమ్ముల, జేవ ముత్తెంపు సరు
లఁ బేడియచన్నులక్, లో రెంట బుడిపె
ఆము. 5 23.

ఉ. బంటుతనంబు పెంపెసఁగఁ బచ్చరి కాయ్మక
నొక్కవెట్టి యా, రెయి రైనయట్టి శివ
యోగసముద్రము నాదు కోలలన్, రెంటలుచేసి
శీఘ్రమున నిక్కముగాఁ జలికొండ కూఁతువు,
ట్టింటికి వెంట గౌరి చన నీశునితోఁ బఱతున్
సురాధిపా.... వీర. 2. 65.

2. (నీతి) ద్వైధీభావము.

గీ. ... షడ్గుణములగుచుఁ, బేరుకొనఁగాను వగు
సంధిపోటుపోక, యునికి రెంట ననండన సుగ్ర
మూర్తి .. అం. భా. 2. 169.

విణ. రెండర్థములు గలది (వాక్యా.)

గీ. భోగి సహవాస సంబంధములు భజింతు, భువన
ధారి హస్తంబునఁ బోయుమనుచు, రెంట
మాటల బలిఁ బ్రతారించినట్టి, దంభవామన
మామనస్తాప ముడుపు. నైష. 8. 148

రెంటఁద్రాగుడుమెకము. వి. (రెంటఁద్రాగుడు + మెకము) ద్విపము, గజము

గీ. గాలితేజీమెకంబులు క్రోలుపులుల, కొదమ
సింగములే రెంటఁద్రాగుడుమెకంబు, లల త్వ
ష్ట్రధ్వజముని రాజనిలయమునకు, బలకరంబున
జోదుల పగిదిఁ బొలిచె. రామా. 5. 51

రెంటత్రాగుడు. (√రెంట.) వి. ద్విపము, గజము ఏనుఁగు.

సీ. రెంటత్రాగుడు చట్ట రెంటెంపుతాలుపు తల
పువ్వు తండ్రిలో నిలుచు జియ్య ...
ప్రబంధ. 1538

రెంటత్రాగుడుతిండి. వి. (రెంటత్రాగుడు + తిండి.) సింహము

క. ఒఱమున కంటెను బ్రజ్ఞాబల మెక్కుడు గాదె
బుద్ధిబలమునఁ జేరఁజ్ఛలమునఁ గైకొని
వెలిగాఁ దలఁద్రుంతుం జెండి రెంటఁద్రాగుడు
చెండెన్. వేం. పంచ. 1. 347

రెంటపేట వి. (రెండు + పేటలు.) జేములు
(చి. ని.).

రెంటము వి. 1. రెంటెము, జమిలినూలిబట్ట.

ఉ. కుమ్ములు హాస్యవాహములు గుత్తపు సుగ్గడి

తంపుఁ దోఁపు రెంటమ్ముత్తెలు దట్టుపున్గు మృగ
నాభియుఁ జాఁదును నోడె... క్రీడా. 46.

2 పార్శ్వమందలి కట్టు బట్టమడత, రొండి.

సీ. మృతమర్త్య రెంటావ నిడ్డఁజాలక నెత్తురంజిల్లు
వెనుపొట్టముంజివాని ... ఆము. 6. 19.

రెంటాడు స. క్రి. (రెంట + అడు.) ద్వివిధ
ముగాఁ బలుకు.

మ. భయముం దత్తరపాటు దైన్యమును దోఁపన్
స్వామి శ్రీరామ మీ,దయకుం బాత్రుఁడఁ
గానె యేమిటికి నిర్దాక్షిణ్య చిత్తుండవై,తి
యథార్థస్థితి రాజసుం డనియొ భక్తిం గొల్వ
లేదో హిత,క్రియలం దేమఱియుంటినో పలు
కులన్ రెంటాడి కావైతినో.
శ్రీరం మా. 2. 124.

రెంటెము. వి. గెంటెము. జంటనేఁతవస్త్రము.

సీ. పుటియల చౌకీలు పొలుపైన తలపాలు పన్నగ
విసటము బన్నసరము, ఒలుకుల ఖూది క్రొవ్వ
లవులజవ్వాది వేలిమి మెకము పిసాళికుళము,
చాఱలరెంటెంబు సన్నంపు గెంటెంబు ఖాను
పండులచాలు పసిఁడినూలు. వరాహ. 9. 88.

సీ. పులితోలు రెంటెంబు వెలిపట్టు గెంటెంబుఁ
గటిమండలంబున గరిమఁదనర ....
రుక్మా. 1. 29.

సీ. పులుగురాయని చట్టుపలవన్నె నొరవట్టు
పలుంబట్టు జిలుఁగు రెంటెంబుతోడ ...
ఆము, 1. 12. యయా. 4. 3.

రెండర. వి (రెండు + అర) రెండునర. సార్థ
ద్వయము.

ఉ. అర్ధమరేయిఁ బోయిరి శివాయని పల్కుచు
రెండరామడన్ ... కాశ. 4. 55.

సీ. రెండర యేఁట నొక్కండధిమాస మిట్లె
క్కిన యన్నెలలెల్లఁ గూర్చికొనఁ బదు
మూఁడు హాయనములు దప్పక నిన్నటి తోడన
నిండె. ...భార. విరా 4. 232.

(ప్రాఁతప్రతి పా. రెండేఁడులరకు నొక్కండధి
మాసము. అని భా. అ. వ్యా. పా, రెండవ
యేఁట. ముద్రి. పా.)

రెండాడు. అ. క్రి (రెండు + అడు.) 1. రెండు
మాటలాడు, అసత్యమాడు.

కం. నేలయు మదకము తేజము, గాలియు వాక
సము నెఱుఁగఁ గాఁచితి నాకై, కోలిదె
రెండాడఁగ నా, నాలుక మీ కులమువారి
నాలుక లటవే ? ద్వా. 5. 195.

2. నిందించు (ఎదురుచెప్పు, ప్రతిఘటించు.)

కం. రూఢిగ బిజ్జనదను రెం,డాడిన భూపతుల
శిరము లసిముఖమునఁ జెం,డాడుచుఁ గయ్యము
లిసవడె, యేడెన్నఁగఁ బోడిచె జయమహీ
వల్లభుఁడై.

(చూ. ఆ సా. ప. ప. 8.) కోణిదెన శాసనము.

రెండవసూతకము వి. (√రెండు) మృతా
శౌచము, మైల.

సీ. ఎట్టి చుట్టంబైని యింటఁ దేర రెండవ
సూతకముఁ దెల్పి యవలఁ జొనుపు ...
పాండు. 4. 149.

రెండు. వ. బౌ. ద్విశబ్దార్థకము.

(దీనికి వృత్తియందు హల్లు పరమగునపుడు ఇరు
ఇను అనువవియు, అచ్చు పరమగునపుడు ఈరు
అనునదియు, వికల్పముగా నాదేశములగును.
చూ. ఇరు, ఈరు. సమాసమున వర్ణవికారము
వైకల్పికముగానగు. బ. రెండ్లు, రెండులు.)

ఉ. కొండని వేడ్కతోఁ బసిఁడికొండ ధనార్థుల
కెల్లఁ బంచి యీకుండుటఁ దాన ధారకుఁ
బయోనిధుల్ వ్యయింపఁగేమి యీ, రెండవ
కీర్తులం దలధరించినవాఁడు ...
నైష. 1. 51.

మహాస్రగ్ధర. స్వనిలింపావాపదశ్యావశవదతలమిథ
స్త్రాంతమ్యంబు లీ రెం,డును దీనుల్గాంచు నమ్మా
డువులనె ... ఆము. 1. 58

గీ. నాలుగింటను వెండియు నాలుగింట, రెంట
నైదింట మఱియును రెంట వేల్చి, యజ్ఞశీలు
రారాధించు నట్టి విష్ణుఁ, డిష్టదాయి ప్రసన్నుఁ
డయ్యెడును నాకు భార శాం. 4. 222.

కం... పెల్చినయే నమ్ముల నా రెంటిని ద్రెళ్లఁగ
నేసెఁ గడుఁగరిన హృదయుండై ...
భార. అను 5. 49.

కం. రెన్నెలలోన నాకుం, జెన్నొంద వధీనగాఁగఁ
జేయుఁడు .. భా. రా. సుం 204.

కం తనబిడ్డ మడమున జూచివఁ దలలేకున్న
వాఁడు చెల్లను రెన్నెల్లను ...
జై భా. 8. 100.

గీ. ఇంక రెన్నాళ్లు సూచి నీ వంకఁ దెగువ, గలుగ
కుం[illegible] దలఁచి పోవ ...

వి. భేదనము.

చ. పతియెడ రెంటి లేక కులభామలు తారతఁ
డెట్టఁ బైన సమ్మతిఁ జరియించు టొప్పు ....
భా. రా. అయో. 297.

రెండాఱుచేతుల ఱేఁడు = కుమారస్వామి.

మ. ... రెండాఱుచేతుల ఱేఁ డుండిన ఱెల్లు
టిల్లు గనుమా దోషాచరగ్రామణీ ..
ఉ. రా. 3. 62.

రెంటికిఁ జెడిన రేవఁడు = ఉభయభ్రష్టుఁడు.

గీ. అనుదినము నిట్లు ప్రాతికూల్యము భజింపఁ,
జఁడికతమున మని బ్రహ్మచర్యనియమము
వదు గృహమేధి ప్రవర్తనమునకుఁ దొలఁగి, రెంటి
కిఁ జెడ్డ రేవని రీతి యయ్యె ...
జై. భా. 4. 87.

జ. రెంట, రెంటఁద్రాగుడు మేకము, రెంట
ద్రాగుడు, రెంటద్రాగుడుతిండి, రెంట పేట,
రెంటాడు, రెండర, రెండాడు రెండవసూత
కంబు, రెండుదలచు.

రెండుదలఁచు. అ. క్రి. (రెండు+తలఁచు.) కపటముగాఁ బ్రవర్తించు.

సీ. వేదఘోషణలేని వీట నున్న యతండుఁ దఱి
దంద్రులకు రెండుదలఁచు నతఁడు ...
జై. భా. 1. 86.

మ. తలయుం గోకయు వీడఁగాఁ బఱచి సంతా
పంబునం గాశికానిలయం బొక్కఁడ చొచ్చి
చచ్చిన సుతు వీక్షించి శ్రీవిష్ణుభక్తుఁ కున్
రెండుదలంచు ద్రోహులకు యుక్తుల్ గొల్చునే
యంచుఁ దద్భిత్తిపీఠోపలపాత భగ్నశిరుఁడై
ప్రాణంబులం బాసినన్. జై. భా. 8. 112.

రెంబ = రెమ్మ. వి. ఉపశాఖ. (శ. ర.)

రెక్క. వి. 1. పక్షము

గీ. అతివ చన్నులు బక్కవలగుట కేమి, సంది
యందింత దండలచాయ నిగుడ, రెక్కకై
యుండ సొంపువఁ జిక్కటిల్లి, వలిపపయ్యెద
యను చిన్నివలను దగుల. (యయా. 4. 43)

కం. గ్రక్కునఁ జని వ్రాలుదువో, రెక్కలుగట్టు
కొని దివిజరిపు మేడలపై .... ప్రభా. 4. 86.

ద్వి. రెండు హస్తము లెత్తి రెక్కలతోడి, కొండ
రివ్వున వచ్చు కొమరు దీపింప ...
రం. రా. బాల. 27 పా. దశా. 1. 14.

2. పక్షతి, రెక్కమొదలు.

సీ. .... రెక్కనాఁ బక్షతియగు ...
ఆం. భా. 2. 99.

జ. రెక్కచాఁపు, రెక్కతలుపు, రెక్కలతేజి
రెక్కపాయ.

రెక్కచాఁపు. వి. (రెక్క+చాఁపు.) అంతరీయోత్తరీయములజత. (చి. ని.)

రెక్కతలుపు. వి. (రెక్క+తలుపు.) ద్వారమునకిరుప్రక్కలనుండు రెండుపలకలతో నేర్పఱచిన తలుపు. (చి. ని., బ్రౌ., వా.)

రెక్కలతేజి. వి. (రెక్కలు+తేజి.) గరుత్మంతుఁడు.

ద్వి. శ్రీసతీపతుఁడైన శ్రీరంగశాయి, మెచ్చి
రెక్కలతేజిమీఁద సొంపారు, లచ్చితోఁగూడ
నుల్లము పల్లవింప, నారూఢుఁ డగుచు...
ద్వి. పరమ. 7. 494 పా.

రెక్కపాయ. వి. (రెక్క + పాయ) రెపటపాయ. (చి. ని.).

రెక్కొను. అ. క్రి. (రేకు + కొను) 1. వర్ధిల్లు.

[illegible] కాలములు మోచి రెక్కొందమని సుమీ [illegible] కరుల్ చాము గోరాడుమందు ...
[illegible]. 1. 72.

మ. అ[illegible]గైడవు వాలిక [illegible]పై పల్లవ స్వాంతపుం, బులుచే రెక్కొని కొమ్మ యొయార్పు [illegible] ప్రోది సప్తాళి [illegible]పై నెక్కి [illegible]వించదనముం [illegible]ప్రాపాగ్ని ...
చంద్రా 3. 81.

2. రేబుకొను. (శ. ర.)

[illegible] ఒకఁడు జబ్బునడి [illegible]కను రెక్కొనతేమ

రెక్కొలుపు. స. క్రి. (√రెక్కొను.) వర్ధిల్లఁ జేయు.

సీ. అనపి యాపగవారినైనఁ బ్రోవఁగఁ జాలి కుంభమునైన రెక్కొలుపఁ జాలి ...
చంద్రా. 4. 20.

రెక్కోలు. వి. (√రెక్కొను.) రెక్కొనుట. (శ. ర.)

రెచ్చరించు. స. క్రి. (రెచ్చు.) రెచ్చఁజేయు.

గీ. అడవిఁ దడవిల్లుఁ గైకొని యమ్ముఁ దొడిగి [illegible]పై వంచి నిపు రెచ్చరించి మంచి, మెకముఁ బడవేసి నిచ్చలు మెచ్చఁజేయు, నట్టి నాయకురాలిఁ బాయుంగఁ దగునె ...
వాల్మీ. 2. 128.

రెచ్చించు. స. క్రి. (రెచ్చు.) రెచ్చరించు. (చి.ని.)

రెచ్చిల్లు(ఉ). అ. క్రి. (రెచ్చు.) విజృంభించు, చెలరేఁగు. (చి. ని.)

రెచ్చు. అ. క్రి. విజృంభించు.

గీ. మచ్చికలుచేసి దాయుచో రెచ్చిపాఱుఁ, జెలఁగి యగ్గారడంపుఁ బసిండిజింక ...
అచ్చ. రా. అర. 48.

రగడ. మోదు మోదుగపువ్వు రెచ్చెను, ముత్తు మున్నరకైక ముచ్చిరి... వాల్మీ. 3. 114.

పీ త్యాగియైనట్టి సంతానంబులకు తెచ్చి గతిలేమి పెట్టిన గడుసుందనము ష. చ. 2, 32.

జః రెచ్చరించు, రెచ్చించు, రెచ్చిల్లు.

రెచ్చెల. విశే. జెగడాలమారి. (శ ర.)

రెట్ట^1. వి. పక్షిమలము.

[illegible] పెపుపువ్వు దగ దొట్టఁ జని రెట్టఁ వడఁ గొట్టె సుడుపెధి బెళగున్న నొక్కయణుజు ...
మను. 4. 58.

గీ. పవనము నిండి వానలు పవనుగత్తు, రథముపై గూళ్లుపెట్టిన ద్విజగణంబు, రెట్టలో నెత్తుపడి యుండుపెంప శుక్ర శిష్యకేతువు చెక్కులలో చెట్లు మొలచె.
శశా. 4 38.

రెట్టఁబెట్టు = రెట్టవేయు. (పక్షి) మలవిసర్జనము చేయు.

ఆ. అచట రెట్టఁబెట్టి యరొక్కదయముగాఁగఁ, దడయ కరిగెవంత దాని రెట్ట, శిలలసందిఁ బొందె మొలచె నందొక [illegible]ఫలములోని బీజమొకఁడి
కేయూర. 3. 45.

రెట్ట^2. వి. 1. భుజము.

ద్వి. మఱుఁగుఁ జొచ్చిన [illegible]గుమారుఁ, గుదికిలఁబడ రెట్ట గుదియించి [illegible]...
ద్వి. హరి. ఉ. 201 పం.

కం అలి బెట్టిదంబు [illegible], జనపతి చూడంగ సురుచి సతికొడుకుఁ [illegible] రెట్టఁబట్టి పొమ్మని, వెనుకకుఁ బడఁద్రోసి వీఁపు వ్రేసెం బెలుచన్.
వి. పు. 2. 15.

గీ. అలుకవేసుండ బుగ్గలుసుకొని తిట్టి, తొడలు పడి రెట్టి కోదండ మడఁగఁ గట్టి, రెట్ట లెగఁబెట్టఁ బట్టించి తెపుమాపుఁ, గొట్టుబెట్టుగ సజ్జన కోలి దెగను.
హంస. 3. 141.

2. పక్షిరెక్క. (చూ. రెట్టకట్టు.)

జ. రెట్టకట్టు.

రెట్టకట్టు. వి. (రెట్ట^2) రెక్కల యాకృతి విశేషము. రెక్కలకూర్పు.

సీ. వెడదసన్నపుటత్తె వ్రేళ్లుబ్బు చెక్కిళ్లు రెట్ట
కట్టెదురిక మిట్టబోర. ప్రబంధ. 191.

రెట్టి వి॥ ద్విగుణము.

చం. పొరిఁబొరిఁ బ్రీతి రెట్టిగ నపూర్వవిలోకన
మాచరించు.. భార. విరా. 1. 209.

ఆ. ఱూఢి, యద్భుతంబు రెట్టయై జనింప.
హరి. పూ. 8. 192.

సీ. మైనిండు పాలీని మగ్గంపుఁ జకచకల్ బూది
పూఁతకు రెట్టపుట్టసేయ.. చంద్రా. 3. 89.

ఉదా. రెండురెట్లు, మూఁడురెట్లు.

జ. రెట్టించు, రెట్టింపు, రెట్టిత్రావుడు.

రెట్టించు. అ. క్రి. (√రెట్టి) ద్విగుణమగు, ఇనుమడించు

క. నిజభూపజాతపత్రి, ధ్వజకంకటఖండవేష్టితము
లైన కరు, వ్రజగాత్రశకలములు వారిజనాభ
కనుఁగొనంగ రెట్టించె వగల్
భార. స్త్రీ 2 53.

శా. శ్రీరమ్యాంఘ్రియుగంబు గింజుకొనుచుం
జెల్వంబు రెట్టింపఁగన్ ...
హరి. పూ. 5. 170.

కం. నిట్టూర్పులు దఱచయ్యెను, గట్టులదొరకలికి
కలికికన్నులయందున్, రెట్టించె ధవళ
కాంతులు, పట్టుగఁ గనుఱెప్పలలసభావముఁ
జెందెన్ జాహ్నవి. 1. 91.

స. క్రి. ద్విగుణము చేయు, ఇనుమడించు.

సీ. తరువాత నదిమొదల్ దప్పక రెట్టించి ...
అప్ప. 4. 143.

వ. .. ఉత్కృతియందుఁ బుట్టిన సమవృత్త
సంఖ్య రెట్టించి ... అప్ప 4. 139. టీక.

రెట్టింపు వి॥ (√రెట్టించు). ద్విగుణితము.

సీ. రెంటక్రాగుడు చట్ట రెట్టింపుజాలువు తల
పువ్వు తండ్రిలో నిలుచుజియ్య.
ప్రబంధ. 153.

రెట్టిత్రావుడు వి. (√రెట్టి.) ద్విపము, ఏనుఁగు.

వ. ... పదయుగనఖాంచలంబులఁ జించంచ్చు
చూపుటంబుల రెట్టిత్రావుడు బొబ్బమెకము
దచ్చికాళ్లి మెకంబుల నిరికించి కఱచుక
యుప్పరంబున కుప్పరం బెగసి, మల నెలయేళ్లి
పులినతలంబుల వఝగా వఝగాఁ జెండు గండ
భేరుండ కాండంబులును ప్రబంధ. 156.

సీ. ... చెలఁగి అంకెలు వైచు వెలిగిబ్బ మావులో డా
వంక నొఱపౌ మిటారితోడ, రెట్టిత్రావుడు
గాము చట్ట డుప్పలువతో ...

గీ యతునకు మ్రోల హరుఁడు ప్రత్యక్షమయ్యె.
శ్రీరం. మా. 4, 80.

రెట్టు. వి. ముతుకబట్టు. (శ ర.)

రెడి వి. రెడ్డి.

కం. చాలు విసాళింపకుమని, యాఁటి రెడిసాని
మగని వదలించి సుతుం,డాలును నీవును
నిచ్చోఁ, దాలిమి వసియింపుమని యతని
లాలించెన్. వేం. పంచ. 4, 453.

రెడ్డన. వి (రెడ్డి + అన^1) రెడ్డన్న, రెడ్డి.

కం. ఈ రీతినుండి యొకనాఁ, డా రెడ్డన పనికిఁ
దలుగు లమరించుటకై, నారలు గావలెనని
పొరుగూరికినై పోయి మఱ్ఱియూడలు
దేరన్. శుక. 2. 338.

రెడ్డి=రడ్డి. వి. (ఎత్వమునకు నిర్ధారక ప్రయోగము కనబడలేదు.) కాఁపులలో నొక తెగవాఁడు. గ్రామాధికారి.

గీ. దొడ్డయేశ్వర వివకోటరెడ్డి విభుల ...
కాశీ. 1. 24.

గీ. రెడ్డికొడుకైన యొకయెడ్డెబొడ్డిగీఁడు, పొల
ము దోఁకరి కాఁజెనుబోతువంటి, వాఁడయో
దాని మగఁడఁట వాణిమగని, కెంత
చెడిపోయెనో బుద్ధి యెట్లుగూర్చె.
ఉ హరిశ్చ. 4. 12.

మ. ..మేఁ, కెరువుం గుంపటి మంచమెక్కరి
ప్రభుత్వైకాప్తి రెడ్లజడిన్ ... ఆము. 4. 134.

గీ. అనిన నలంతిగఁ గోల్పోక యతఁడు రెడ్డి,
రాజుఁ గమనని... ఆము. 6. 83.

జ, రెడ్డక, రెడ్డిపాలవంకెలు, రెడ్డివంకెలు, రెడ్డి వారి నానఁబ్రాలు.

రెడ్డికము. వి. కూర్చుండుటలోని భేదము. ముడుచుకొన్న యెడమకాలి తొడమీఁది మోఁకాలు మీఁదుగా ముడుచుకొన్న కుడికాలి పాదము మోపి, ఆ కాలిని వీఁపును వస్త్రముతో బిగించి కట్టుకొని కూర్చుండుట. ("రెడ్డిగము" అని శ. ర.).

వ. ... నలువకు రాజధానియైన మనోవత్ నగరంబు దనకు మణికిరీటంబుగా మెఱయు నగరాజంబునకు రెడ్డికంబునుం బోలె నొడ్డునం బదివేల యోజనంబులు పొడవున ముప్పదివేల యోజనంబులునై చుట్టి వచ్చి వియచ్చర ... ప్రవాళంబగు చక్రవాళంబున సూర్యాది గ్రహములు సంచరించు ...
వరాహ. 10. 114.

రెడ్డిపాలవంకెలు. వి. బ. (√రెడ్డి) ధాన్యవిశేషము.

సీ. పచ్చపసుల్ రెడ్డిపాలవంకెలు సుఖభోగులు
పచ్చకర్పూరసరులు ... హంస. 4. 128.

రెడ్డివంకెలు. వి. బ. (√రెడ్డి.) ధాన్యవిశేషము.

వ. ...- పసపుగన్నేర్లు గుత్తివలుపత్తులు రావి పూరాజనాలు పొన్నశ్రీరాజనాలు నివ్వరులు చీకుకాపులు రెడ్డివంకెలు చౌటవరులు ఆ గెమల్లెలు సుఖభోగులు ...
ప్రబంధ. 112.

రెడ్డివారినానఁబ్రాలు. వి. (√రెడ్డి) ఒకానొక యోషధి (వృ. వి.). శ. ర. (ప్రౌ., వా.)

రెపరెప వి. 1. నిప్పు మండుటయందగు ధ్వని కనుకరణము. 2. గాలి వీచుటయందగు ధ్వని కనుకరణము. (శ. ర.).

రెప్ప = ఱెప్ప. వి. నేత్రపక్ష్మము. (శ. ర.).

ఉ. అప్పుడు భీష్ములేమి హృదయంబున నుమ్మలి
కమ్ముఁ గూరఁగా, నెప్పటి చందముల్ విడిచి
యెత్తెఱఁ దక్కిన చూడ్కి నొండొరు,
ఱెప్పలమాటునం బొలయ నీ సుతుపాలికి
వచ్చు రాజులం, దిప్పు డతండు కాఁడవదే యని
కర్ణుఁ దలంచి రందఱున్..
భార. ద్రో. 1. 14.

ఉ. కోరిక ఱెప్పలెత్తుచును గొంకుచు నంపనె రెప్ప
వ్రాల్చుచున్ ... కళా. 2. 276.

రెప్పము. విశే. పూర్ణము.

శా. ఆలోకించెదు · శార్ఙ్గముక్తపటుబాణౌఘంబుచే
నీ మొనల్, నేలం గూలఁగ ఫాలపాలికలతో
నిండారు రక్తంబులన్, గ్రోలం గోలెఁ బిశాచ
బాలికలు గైకొన్నన్ మణిశ్రేణితోఁ, గ్రాలం
బట్టిన వెండికోరల గతిన్ గప్పంబు రెప్పంబు
గాన్. ఉ. హరి. 4. 195.

(శ. ర., వీరేశ. పా. వావిళ్ళపాఠము· కప్పంబు లొప్పంబుగాన్.)

రెపరెపమను. అ. క్రి. (జఠరాగ్ని.) మండు, ఆఁకలి యగు.

వ్యావ. వానికిఁ గడుపులో రెపరెప మనుచున్నది.

రెప్పాల. వి. వన్యవృక్షవిశేషము.

(పాదిరివంటి యాకులు గలది. దీని యాకు కారముగ నుండును. ఈ మ్రానిపలక దంతమువలె ధవళమై స్నిగ్ధమై యుండును. చి. ని.)

ద్వి. గోలపంపములు సంపెంగ తుంబురములుఁ,
బాలమ్రాఁకులును రెప్పాల మ్రాఁకులును.
ద్వి. పరమ. 2. 54 పా.

రెబ్బ. వి. రెమ్మ, ఉపశాఖ.

ఉదా. రెండు కఱివేఁప రెబ్బలు తెమ్ము.

సీ. రెమ్మ రెబ్బ రివట రివ్వ సెంగ చివ్వ ... అవ
నుపశాఖ చెలఁగు... ఆం. భా. 2. 37.

రెబ్బు. స. క్రి. సంహరించు, చంపు.

కం. ఉబ్బఁడు లిబ్బులు గలవని, రెబ్బఁడు రిపు
రాజుగాని రేఖలవఱరా, యబ్బఁడు. పర
భామినికై, యబ్బఁడు శ్రీపాత[illegible]ని యబ్బఁడు
ధాత్రిన్. జహా. 1. 20

సీ. పంచశన్నియడాలు వట్టించెనే రాజు వర వీర
భద్రేభ పటలి రెబ్బ... బహు 1. 55.

ఱెమ్మ = రెంబ. వి. 1. కొమ్మ, ఉపశాఖ.

సీ. సురభిళశ్వసనంబు నెఱపె [illegible] వరవల్లి గ్రుచ్చెఁ
బాపురు సోఁకఁ గ్రొవ్విరెమ్మ...వసు. 1. 156.

సీ. గామితఫలములు ఘటియింప వేలుపుఱేఁడు
పెంచిన చెట్టురెమ్మ కొమ్మ.... దశా. 3. 35.

ద్వి. కులుకుముద్దులగమ్మ గొజ్జంగిరెమ్మ ...
సిం. 1. [illegible]., అం. భా. 2 37.

2. పూఱెకు, పుష్పదళము.

సీ. తేనియ బావ్వ[illegible]బు నూనియ జిగిఁజిమ్మ తమ్మి
పూరెమ్మ దోదుమ్మి కత్తి... ఘటికా. 2. 25.

మ. తఱుచు త్వేయు నిఁకేల యూ తెఱవ యూ
దానిమ్మ పూరెమ్మ యూ, సెజేఁ గప్రంపుటు
వంటి క్రొమ్మొగ్గలక... ఉచ్ఛ. రా. బాల. 139.

ఱెమ్ము స. క్రి. దృఢముగాఁ బట్టుకొను, ఒడిసిపట్టు.

ఉ. ఇగ్గెడు వెన్కకుం బయికి నీడ్చుచుఁ జైఁటఁ
దొలంగఁజేయుఁ గే,లొగ్గెడు రెమ్మి పోఁక
ముడి [illegible] గ్రుంగుడి రెండుకొంగులున్.
విగ్గ [illegible] పడుచు పెట్టెదు ...
విజ. వి. 2 30.

ఉ. [illegible] భర్గగజంబుల మీఁద
[illegible], వెలుగ[illegible] వాని [illegible] ద్రుక
[illegible] రెమ్మ [illegible], బిల్లున వెళ్లు[illegible]
[illegible] గ్రొవ్విని [illegible] పడన్ ...
సాం[illegible]. 1. 7[illegible]

గీ. రెమ్ముచును బొంచములు గూర్చి రెండు [illegible],
[illegible]కి గళకత్తెరలు గట్టు [illegible] కూడ, తిరుగఁ
బడి కురుల తగరుల్ దీకొను గతి, నుఱికి తలఁ
దలఁ దాకించు నొకరి కొకరు. ప్రబంధ. 33.

సీ. కడవనంబుల రెమ్మి పెడమఱ్లుగాఁ జుట్టి
గూమవో వడివీఁపుఁ గొట్టి కొట్టి ...
వాల్మీకి. 2. 96.

సీ. కొదమసింగపుఁదోఁక కొనద్రెవ్వఁ బిగజుట్టి పద
లక పడరెమ్ముకవాలు మగలు ..
సానందో. [illegible]

ఱెల్ల. వి. 1. ఎన్నులోని భాగము, కణిశైకదేశము.

సీ. అవనిప[illegible]ము పొంకమఱి దుఃదుల నయ్యె జొల్లు
ఱెల్లఱఁబువ్వ మొల్లమయ్యె.. పద్మ. 9 [illegible]

సీ. కణిశైకదేశంబు గనుపట్టు రెల్ల నా...
అం. భా. 2 237.

2. సిక్థకము, మెతుకు. (శ. ర.)

ఱేయి = రేయి. వి. రాత్రి.

చం. .... పూర్ణిమలఁ బికాళిఁ గుట్టుసుకు
త్రికఘ్నఁగ ధమ్మపుదాంవట్టు, శేషము ఱెయి
మల్లికాళిరతి చక్కఁగఁ జేయకయుండ నిల్పు
నా,యమ మఱునాఁటికిం గలుగ శాంతగళ
చ్ఛవి గుంభితాశ్రువుల్. ఆము. 5 150.

కం. ఈ తేజోనిధి కర్షమె, [illegible]-
జెందరామి యనుచు ఖద్యోతు ఱాయి సరుచి-
రేఖ విధాత కరిం గడచి సీప్రకాసము [illegible]
ప్రబంధ. 145.

గీ. అవని సురభామయును బోలె నద్దమ ఱెయి
[illegible]మును వచ్చె [illegible] ప్రసాదమునను, గగన
నాథు నొసంగు శ్రీకరిసాధ్వి, [illegible]
[illegible] చాక్రవ్యాధిమమును మెఱయ...
కుచేల. [illegible]

[illegible]. ఱాయ్యను ఎగలును [illegible] గ్రయ్యలఁ [illegible]
వెడ[illegible]వక మేని,తయు[illegible] ...
పద్మ. 3. 15[illegible]

(ఇట. ఱెయి + ఉను. అని పదచ్ఛేదము.)

జ. ఱాయివెల్గు.

ఱెయివెల్గు. వి. (ఱెయి + వెల్గు) చంద్రుఁడు.

చం నెఱ ఱెయివెల్గు చెంగలువ నెచ్చెలి ...చంద్రుఁ
డగున్ మహేశ్వరా... అ. భా 1. 77.

ఱెల్లు. వి. 1. వరి. మొ. వాని యెన్నులో నొక
భాగము. 2. మెతుకు. (శ. ర.)

రే

రే¹ = రేయి. (సం. రాత్రిః) రాత్రి, నిసి.

కం. పలుకులఁ బనిలేదీ రే, తలపెట్టకపోరువా
రుదగ్రత నేనుం, బలము మెఱయఁ బాంచా
లుఁడఁ, బొలియింపక కత్తళంబువుచ్చ నరేంద్రా.
భార. ద్రో. 5 37.

కం. నా విని సుబలతనూజుఁడు, దేవా నీయాన
యేను దెల్లఁబడఁగ రే, యీ నెంచె నెమ్మ
నమ్మున, భావించితి పనియె ....
భార. ఆర. 5. 268.

చం. ... బంగరుపుమేడల సోరణగండ్ల వెంట రే,
ల్చనియెడు రిక్క మొత్తముకు ...
నీలా. 1. 29.

ఉ. ... శక్తికంఠుఁడా, భీలభుజాప్రతాపమును
జెప్పుమ మీఱఁగఁ బోరె వారితో, రేలు బగళ్లు
నా కనలి రేఁగి మొగిం బదిరెండు మాసముల్.
ఉ. రా. 3. 375.

జ. రేకంటు, రేగాము, రేచీకు, రేచీఁకటి.
రేజోతి, రేదొంగ, రేద్రిమ్మరి, రేద్రిమ్మరీఁడు,
రేపులుగు, రేమగఁడు, రేయెండ. రేయేలిక.
రేరా, రేరాచరేక, రేరాచజాయి, రేరాజు,
రేరాయఁడు, రేఱేఁడు, రేవగలు, రేవెలుఁగు,
రేవెలుఁగుతీవ, రేవెలుఁగుజాయి.

అవ్య. 1. ప్రశంసార్థకము

(బళిమొదలగు ప్రశంసార్థకశబ్దముల కనుప్రయుక్తమై యుండును. కొన్నిపట్ల నట్లుకాకయు నుండును.)

కం. ... ఒక్కొకటన, రెంటిం బొదువంగ నల
యు రే వెరవాఁడన్... భార. అను. 1. 223.

2. సంతాపార్థకము.

కం. సైరింపరాని శోకము. కారణముగ నాదు
తనయ కాంతారములో, మారుతసఖు పాల్పడి
యెడు, బూరే... దశకు. 3. 48.

ఉ. కొమ్మను వేలుకొమ్మ కడికుందనమీను సుమమ్ము
రెమ్మరే... ప్రబంధ 700.

రేఁగు¹. అ. క్రి. 1. ఎగయు.

సీ. దూర్లమక్కొక్కి మఁగళ్లి అప్పలు రేఁగు వడు
వున గాలి నాడెడు నెఱులు ...
ఆము. 6. 17.

చం. గుణమున నస్త్రకంబువను గోటియుగంబునఁ
గేలఁ దార భీషణముగ నుప్పతిల్లి రభసంబున
రేఁగినమాడ్కిఁ దీవ్రమార్గణనికరంబులొక్కట
పరాత్మబలంబులఁ గప్ప ....
భార. విరా 5. 60.

గీ. రాజసంబున హస్త్యశ్వరథపదాతి, పాద
ఘట్టన మేరువు మీఁదఁ బసిఁడి, బూడిదలు
రేఁగ నొకనాఁడు దాడివెట్టి ...
వరాహ. 6. 129.

2. విజృంభించు, చెలరేఁగు

కం. ... గాంధారేయులు నెస నొక్కపెట్టు
రేఁగి యతనిపైఁ, గోయచి కవిసిన ...
భార. భీష్మ. 2. 100.

గీ. రాత్రి వచ్చెను జీఁకట్లు రాణమీఱె, మన్మ
థుఁడు రేఁగె నోదూతి మఱుఁగులేల, పూని
యున్నది నాబుద్ధి వానిమీఁదఁ, దగిన పనిఁ
జేయు మీ వేళఁ దాళలేను. గంధ. 173.

కం. ఏ పెసఁగ రేఁగి యట్లు, పాపాత్మకమగు
కిరాతబలము సమగ్రాటోపమునఁ గవిసి వివిధ
ధనాపహరణ మాచరింప నారంభించెన్.
భార. మౌ. 184.

ఉ. రేఁగి చకోరదంపతులఁ బ్రేల్చిన కల్మష
పంక మిందులోఁ, దోఁగినఁగాని పాయదని
తోయజబాంధవుఁ డిట్లు చేసెనో, నాఁగఁ
బ్రకాంతినొంది కిరణంబులు వేఁడిమి దక్కి
శైత్యముల్, గాఁగ రథాంగముల్ బెదరఁగా
నపరాంబుధిఁ జొచ్చెఁ [illegible].
భో. రా 2. 98.

3. ఉబుకు, పైకివచ్చు.

చ. … … గోపుల పాదహతిన్ మహీతలం,
బవయముఁ గ్రుంగి మట్టువడి యప్పురిచుట్టున
నూటఁ రేఁగి బో,రన వట జాలువాఱి పదులై
చను .. కు. సం. 7. 655.

4. కోపించు, ఆగ్రహించు.

చ. అని నను సమ్ముగ్రీ క్రోఁ డసయన్ శపియించిన
రేఁగి సుపర్ణఖుల్, వనువె శపింప నక్కటా!
విచారవిహీనుఁడనై తివో తపం,బును బోలి
యుంచి తీచుగ్రము బుద్ధిశమం భవింప
లేవ. మార్కం. 5 29.

ఉ. . . వాఁడు రేఁగి మఱిపెట్టుదుఁ బెట్టనవంగ
మిట్టఁగూ,పెట్టుచు … ఆము. 6. 70.

చ. అనిమిషనాథుఁ డిట్టి పనికై నను బంపెఁ ద
దీయకార్య మే యడవునై షఁ జేసి హృద
యంబున సంతసమందఁగందునో, ముని
వరు మోసపుచ్చుటకు ముందఱనీవ్వ నతండు
రేఁగి వెమ్మనముఁ గందునో చనుట మానితి
వేని ఒఱారగిందనో. చిత్ర. భార. 2. 11.

5. అతిశయించు, వృద్ధినొందు.

ఉ నుక్కున రేఁగి నెయ్యపుఁ గుమారునిఁ
జ పుట కరా రాజ్యమై, యక్కటికంబు
వుట్టఁటకు కల్పన వచ్చి దవాని ..
హర. 2. 84.

కం. నాఁగఁ కలిచి పగిలిచి, క్రేఁగను రోఁతి
యసుర్పు గ్రోయుమఁ దోడ్తో. రేఁగెడు న ను
జానట,గాఁ గూర్చెను బగఱనెల్లఁ గడుఁ
జోద్యముగాన్. హరి. ఉ. 6. 167.

సీ. సుగుణ చేపట్టిన శూరత్వములు రేఁగు నీచ
వర్తను బొందు నిందకొలుపు … నీతి. 52.

ఉ. పర్వపుఁగాలముల్ జలదపఙ్క్తులతోఁ బవనంబు
రేఁగి యం,తర్వలనంబు సేతయు …
హరి. పూ 5. 44.

6. (పుండు మొదలగునది) ఆఘాతాదులచే నుద్దీపితమగు.

వ్యవ. గోడ తగిలి కుఱుపు రేఁగినది.

జ. రేఁచు, రేఁచుకొను రేఁపు.

రేఁగు² = రేఁ వి. బదరీవృక్షము.

కం. సఁగ డీభంగిని విహరింత
తక్కి బా,నుంగలి పాఱ రేగ
దంగేళ్లఁ గ్రొక్కుకొనుచుఁ దద్దయుభీతిన్.
కళా. 8.

న. .. ఘూర్ణమానంబులగు పరిగె పక్వము
మేసి రేగు నెము . మొదలగు పొదలన్
మనుచ. 1

రేఁగుడు. జ. లింగపొట్ల (వృ వి.). (శ.ర

రేఁచు = రేపు. స. క్రి. (√ రేఁగు¹) 1. ఎగయు జేయు, ఎగుఁగొట్టు.

సీ చలిగాలి బొండుమల్లెల పరాగము రేఁచి
నిబిడంబు సేయు వెన్నెలరసంబు .
మనుచ. 6. 17

సీ. సురగాలి దవదగ్ధతరుపర్ణతతి రేఁపఁ బావు
రాని డేగ పదువు దూఱ … ఆము 2. 48.

2. చెదరఁగొట్టు,

చ ప్రకటమహీరుహాగ్రములు ప్రాఁకుచు జున్ను
లు రేఁచి తేనె గో,పకులకుఁ బోయుచున్….
హరి. పూ. 5. 259.

ఆ. కాన జున్ను రేఁచి తేనియపమకొన్నఁ,
గ్రోలకున్న వాఁడు బేలఁగాఁడె . .
భా రా. యు. 109.

చ. … ఎనుంబున జున్ను రేఁచి తి,య్యని మధు
పానమొల్లక యంబున నొండుల పాలు
సేయుదే … భోజరా. 4. 242.

3. పురికొల్పు, ప్రేరేఁచు.

చ. తనభుజసత్త్వ మెక్కడ యధఃకృతదిక్కరి
విక్రమప్రవ,ర్తను నసుఁ దాఁకు టెక్కడ
విధాత కడుఁజెడ రేఁచెనో సుమీ …
కళా. 6 31.

సీ. పాటఁ బాటిగఁ బాడి పరభృతమ్ముల రేఁచి

కూఁతలువేయించెఁ గొమ్మ యొకతె ...
చంద్రా. 3. 97.

చ. ... ఉపాయపుఁ బ్రేలరి మాటలాడి ధీగుల
మదికైన నూఁక విరోధమొనర్చుచు నుంకు
రాజులఁ, జెలుచని రేఁగి తెచ్చి తలపెట్టు
వినోదపుఁ దీఁటవోవఁగన్ ...
హరి. పూ. 5. 92.

4. కోపింపఁజేయు.

చ. వినుమది జంపనుఁ జెరుప వేచుట లెస్స
ప్రతాపశాపదాంబున వెడనుల్లి కుట్టులను
జొచ్చకుఁ వానిఁ గెంగఁజేసి రేఁచిన దవ
పూర్వపదమ్ము భార. శాం. 3. 20.

సీ. ... సికేమిటి వలనఁ దక్కు, వేల
చెల్వ మాటల నిట్లు వన్ను, రేఁచె దేనిచ్చు
వరము సంప్రీతిఁ గొనుము, పుత్రు జగదేక
విజయుఁ బొందితి గనుము. హరి. పూ. 9. 77.

5. అతిశయింపఁజేయు, ఉద్రేకింపఁజేయు.

సీ. అంటి యంచఁబట్టి తెమ్మని కోర్కి రేఁచి నిబ్బ
రపుటీతల నీడఁదిరుగనేర్పె ..
ఉ. రా. 6. 94.

చం. ఒకపొలదిండి తొయ్యలికి నొయ్యననవ్వుల
నాస రేఁచి యొ,పిక వది యిచ్చరా నెదురు
వెట్టు .. చంద్రా. 1. 26.

6. పుట్టించు, కలిగించు.

చం. కుటిలకటాక్షవీక్షణముఁ గోమలమూర్తికపో
లరాగమున్, జటులసమంచితభ్రుకుటిసంవళ
నంబును జూచువేడుకన్, జిటపొటరేఁచె రాజ
సరసీరుహనేత్రకు... నైష. 8. 42.

రేఁచిపెట్టు = రేఁచు. 1. ప్రేరించు.

కం. కర్ణుండు రేఁచిపెట్టఁగ, దుర్ణయపరులైన
శకుని దుశ్శాసను లీ,నిర్ణయమె మేలనఁగ నీ,
కర్ణములకు నింపునెట్లు కార్యవచనముల్.
భార. ఉద్యో. 2. 248.

(ఇట పురికొల్పు అని యర్థము)

2. అతిశయింపఁజేయు.

సీ. పదిప్రశ్నములకైనఁ బ్రత్యుత్తరముఁ బొందఁ
జూచు పినులకింపు రేఁచి పెట్ట ...
కవిక. 3. 223.

రేఁచుకొను స. క్రి. (రేఁచు+కొను, స్వార్థమున) అతిశయింపఁజేయు.

ఉ. కయ్యపువేడ్క రేఁచుకొని క్రమ్మఱు తమ్మె
దిరించి యేమియున్, డయ్యక కొంతసేపు
పెనుజాకను జేతుఁ బాఁటినిచ్చువాఁ డెయ్యె
డఁ బోటి బంటుపకు నెంతయుఁ గొతుక
శౌరిగాఁడె శ్రీవయ్యకు రేంద్రుఁడతోఁ యని
కాస యొనర్చుట యుక్తి పెన్నఁగన్
ప్రభా. 2. 59.

రేఁకెము = రెంకెము. వి. జంటపోగుపట్టువ, జమిలి నేఁతపట్టు.

మ. ... మంచిముత్యాంపుపేరులు మైఖోగపు రేఁ
కెముల్ పసిఁడితేరుల్ పల్లకుల్ సొనుగా,
నులువా చేసె యయాతిశిం దెఁపులో
మహాంగమం గూర్మితోన్. యయా. 5. 75.

రేఁపు = రేఁచు. స. క్రి. (√రేఁగు¹). 1. రేఁగఁజేయు.

గీ. వృపుతలఁపు రేఁపె నపుడు మాఘపదపాంగ,
పాన మొనదేరిన యనంగశర మనంగ ...
రా. వి. 3. 129.

చం. గురుసతిఁ గూడు రట్టువకుఁ గొంకని మోడు
వియోగి నీసము,త్కరముల కీడుచూచుటకు
దర్పకు రేఁపెడు కుట్టు చేఁడుతె, మేల్కొలుకుఁ
దోడు చిత్రగతి మిన్నులఁ బాఱెడు మాయ
లాడు పె,న్నిరులను పోతుకాలుకొని యేర్చు
వెలుంగుల వీడు వీఁడువో, వరాహ. 4. 24.

2. పుండు మొదలగు వానిని ఆఘాతాదుల వలన నుద్దీపితము గావించు.

వ్యవ. కులుపు రేఁపకు.

3. వి. ప్రేరణము.

ఉ. ... నేఁ, డీమెడ వాఁనివచ్చునని యెంచక
యూరక పిట్టరేఁపుచే, నీయవకన్నుఁగాన కిపు
డిచ్చటఁవచ్చెనె ... సారంగ. 2. 65.

రేక¹. వి. (సం. రేఖా.) 1. గీఱ, గీఁత.

సీ. తిగిరేఁ జేఁప్పక దిద్దిననొసలి నున్వెలిబూది
బొట్టు రంగుల సెలంగ ... నీలా. 1. 60.

కం. జలజంఘదళదరదళ, దొలఁచిన వెన్నెలటి
రేఁకతోఁ సెనసటి యొంతలరునొ నిర్హ్యత్ఖ్ర
కుమ. [illegible] రేఖావిభావి లలనల వగుచున్.
శకు. ౭. 35.

సీ. నడిముక్కుమీఁద నవ్వుపునాభిచాటుంబు నడుమ
మం [illegible] రేక ...
వైజ. 2. 54.

2. (కత్తిమొదలగు వాని) వాటు, ఉతి.
(చూ. రేకమోచు.)

3. నిరంతరపంక్తి, నడుమ నెడములేక యుండు
వ్రాతల వాడుక వరుస.

సీ. సెట్టెంబు సుట్టున నెమ్మిఁబింపించము చంద కొవ
రేక [illegible] గుడియరుఁడ ...
హరి. 6. 45.

గీ. రే-యవఁగను రేఖయై రీతిగాంచు ...
అం. భా. 2. 34.

4. నాట్యగతిభేదము.

క. ఉయ్యాలొప్పు దృష్టియును నభినయముదుటు
దుమ్ముగ జూడ నయమున్నతి రేకయును
భ్రమరణము హరువున్, మెయిసిరి యవ
ఘటము మురువు మెఱుపు యమరన్.
ప్రబంధ. 108.

5. సౌందర్యము.

సీ. అలకొటకములఁజోఁక వశికింపఁదగు రేక గబ్బి
సిబ్బెపుటుబ్బుగుబ్బ లలర ...
చంద్రా. 2. 114.

గీ. .. త్రైలోక్యమోహ, కలిత శృంగారరస
మునఁ గరువుగట్టి మదన రాజీవగర్భుఁడీ
సుదతిఁ జేసెఁ, గాక లేకున్నఁ గలదె యీ
రేక చెలికి. ఘటికా. 2. 87.

ఉ. ఆకడకంటిచూపు టొఱ. పాయపరంజి
మెఱుంగుచెక్కు లా, చైకురచంచరీకరుచి
సంచితమేచకచాకచక్య మూ, రాకరసారాంశు
రాక దెసరాకని రేక నిరాకరించు మో,
మాటకసుందబృంభణ మయారె యొయారికి
దానికే తగున్. రా. వి. ౪. 7.

6. విలాసము.

ఉ. నాకవరాము గాక మఱిగ్రామము పై గయి
సేయు జోఁడటే, రేకల జిన్నఁ బోలగా రే
కలకంఠుల. ... కుమా. ౬. 117.

7. విధము రీతి.

వ. ... పట్టియున్నట్లు [illegible]
గొండ్రకులంబుల జాతిని గాద్యుపై బోవు
చోట్లాకుల రేక ... ప్రబంధ. [illegible]

ఉ. ... పల్లగఁల్లాడ్లా, జోకుచిగ్గుబట్టెడయు
రేకమ ప్రవస్త్రను ఱిమ్మతచీకటుల్ ...
ఉ. హరి. ౨. [illegible]

8. జాడ, తెఱ.

వ్యావ. పెండ్లికై చుట్టములకు రేక పంపుట
యాచారము.

జ. రేకచీరణము, రేకమోచు.

రేక². వి. తాటాకుడొప్ప. (వా.)

రేకంటు. వి. (రే + కంటు.) సూర్యుఁడు. (శ. ర.)

రేకచీరణము. వి. (రేక¹ + చీరణము.) రేకలు
తీర్చెడు చిన్నయులి. (శ. ర.)

రేకణము. సం. వి. స్. న. (రేకణస్.) రూ. రేక
ణస్సు, బంగారము.

రేకము. సం. వి. అ. పుం. 1. సందేహము,
సంశయము. 2. విరేచనము, కల్మషమును
బోఁగొట్టుట. 3. కప్పు.

రేకమోచు. అ. క్రి. (రేక¹ + మోచు.) కత్తి
మొదలగు వాని) వాట్లుతిను, దెబ్బతిను.

వ. ... ఒక్కఁచుక రేకమోవని నాయురస్థ్సలం
బున నీకుచకుంకుమరేఖ అంటించి మీ వారికి
నూడు దీర్చి ... విజ. వి. 3. 158.

గీ. ఔర! పెండ్లికి నేఁగివట్లనికి నేఁగి, యత్తు
తంత్రంబులివి యేటిలతమనుచు, రేక
మోవక గెల్చుట నీకెచెల్లు, సమర నిశ్శంక
రఘునాథ సాహసాంక. (విజ. వి. పీఠి. 40)

రేకలా. వి. (హిం. రెఖా. మి బ్రా) ఒక విధమైన చిన్న పిరంగి.

సీ. ఒక రేకలా దెబ్బ యుద్ధతారాతిరాఁప్రట కుటి
రముల కంబములగదల్చె ... రంగా. 3 185

రేకు=తేకు వి. 1. పుష్పదళము.

సీ. అలి కలభములు పైఁ దొలకించుతని రేకు లలక
లఁ జిన్ని పువ్వై వెలుఁగ ..కు. సం 9. 325.

సీ. చదలు గేదఁగి తూర్పుతుదకొమ్మ నరవిరియై
కానుపించు పూరేకు లనఁగ ...
పారి 2 38.

సీ. నెత్తమిమ్మిరేకుల మెత్తఁదనము దెచ్చి యమ్మునఁ
బెట్టిన ట్లందమొంది. ... శార విరా. 2 52

సీ. రేకులన్నియు విచ్చి రేఖొంద జిగివిండి కర
మొప్పు తెల్లదామరల కంటె ...
భా. రా. అర. 1. 135.

సీ. రేరాచ గేదంగిరేకు క్రొవ్వేదతోడ వెట్టకన్
జేగురుబొట్టుతోడ... పాంచా 3. 76.

2. దళము, ఆకు.

గీ. కగములచోప్పదకమ్ములఁ గడిగి వార్చి, తులసి
రేకులు సేవించి కళుకుఁ బచ్చడాలు తిన్నె
వసించి... ఘటికా. 2. 17.

3. బంగారు మున్నగువాని తగడు.

కం. కాకున్నఁ గెంపు వెన్నెల, రేకులవలెఁ జలువ
గ్రుమ్మరించుచునె తల్లి, యీ కారుమంట లిటు
లన్ నీకు న్నీమహిమఁ జూప నేఁబని వింటిన్,
రామా. 7. 5.

4 దుప్పటిగాఁ గూర్పని వస్త్రము.

సీ. ... దుప్పటి యానూ హాసావళి దువ్వల్వ
వీణము దుప్పటమన ... గీ. వనిమె కూర్పనిచో
రేకులనఁగ వెలయు ... అం. భా. 2. 156.

జ. రెక్కొను, రెక్కొలుపు. రెక్కలు, రేకుమ
డగు, రేకుమణఁగించు, రేకుమణఁచు, రేకెత్తు.

రేకుఁడు. సం. వి. అ. పుం. నిమ్నజాతివాఁడు, నీచ
జాతివాఁడు.

రేకుమడ(ణ)ఁగు = (రేకు+మణఁగు.) అ. క్రి.
అణఁగు.

సీ. అడిదంబుచే రేకుమడఁగఁ గొట్టిన వికాసము
దక్కి కడుస్రుక్కి జరిగెఁ గుముదుఁడు . .
శశా. 4. 101.

రేకుమణఁగించు స. క్రి. (√రేకుమణఁగు) మణఁగఁ
జేయు, మణఁగించు.

సీ. గురుకరంబుల భవత్కువలయంబును రేకు
మణఁగించు ప్రభుపగల్ మాన్పికొనుటో ...
రావి 4 49.

ద్వి. మలయు సంపఁగిరేకు మణఁగించి సొంపు,
గిలుబాడి తిలకంబు క్రియఁ బొల్చు నాస ...
ఆ. మ క. 2. 108 ఖా. 15 పం.

రేకుమణ(డ)ఁచు. స. క్రి. (√రేకుమణఁగు.)
1. అణఁగఁద్రొక్కు, మణఁగించు.

సీ. భ్రమరపంక్తుల వేఁటఁ బరిహరింపకయున్న
భ్రమానిసంపఁగిరేకు మణఁచఁ దగదె ...
భాను 2. 61.

ఉ. లంచముఁబట్టు నంచలబలంగముచే వడలంగ
బంగరుం, గొంచెముగాని మేనితళుకుల్ బెళు
కుల్ బచరించుఁ జూపులున్. మించులఁ గుంచు
మోము రజనీవిటు గుప్పునఁ దవ్వఁ జెంపుమన్,
సంచపు రేకుమడఁచంగను నంగన నక్కుఁ
జెక్కులున్. రా. వి. 4. 9.

2. చంపు, సంహరించు

సీ. తమఁ బిల్చినప్పుడ, విని లోనుపడెనంచుమకరంబు
కరిరేకు మడచునొక్కొ, విభుఁడ కల్గిన మొఱ
వినఁడె లేఁడని దంతిజడిసి ప్రాణములేడ విడుచు
నొక్కొ ... వాత్మీకి. 1 100.

ఉ. యాదవవార్ధి వెల్లివిరియన్ మఱియాఁగెడు
పాటివీరుఁ డి, మ్మేదిని నెవ్వఁ డిందులకు
మీరలు గావలె నేమె చాలమే, పోదుమె కట్టి
తెత్తుమె బుభుప్రభునందనుఁ డెంతవాని తం, ద్రే
దురమం దెదిర్చినను రేకు మడంతుము మాట
లేఁటికిన్. విజ. వి. 3 165.

రేకెత్తు = జేకెత్తు. అ. క్రి. (రేకు + ఎత్తు) వర్ధిల్లు.

గీ. పెంపు సెదెను చామరతంపరయ్యెఁ, బ్రబలె
నెగడెను గొనసాగె బలిసెఁ బెరిగె, వనఁగ
రేకెత్తె ననఁగఁ బేర్లయ్యె వృద్ధిఁ, బొందె ననుటకు. ఆం. శే 5.

రేఖ సం. వి ఆ స్త్రీ 1 గీఁటు. గీత. 2. పాణి పాదతలముల యందలి గీఁత. 3. కొద్దిభాగము, గీఁతంతమేర 4 వరుస 5. లంకాపురమునుండి యుజ్జయినిమార్గమున మేరువు వఱకు జ్యోతిశాస్త్రవేత్తలు గీసిన మొదటి లేక ముఖ్యమైన రేఖ. 6 మోసము, వంచన 7. ఆభోగము, వైశాల్యము 8. మార్గము త్రోవ. 9. రీతి, విధము.

(ఈ యర్థమున తెనుఁగుననే ప్రయోగము కన్పడుచున్నది.

మ. జననీ తుంత్కర గర్భగోళముననే సర్వజ్ఞుఁడై
ప్రజ్ఞచే, ఘనతం బొల్చెను దత్పరాశరుని రేఖన్
భూరవైరాగ్యబో, ధనిరూఢిన్ శుకయోగిచంద
ఘ. న నాదంబందెఁ దా నెన్నఁడే, జననంబొందె
నతం డదే మొదలుగా సర్వంసహామండలిన్.
విప్ర. 1 76.

మ మనుజుం డొక్కఁడఁ బాటులంబడుట
సామ్రాజ్యంబు గైకొంటనుం, గనుఁ దా నేర్ప
రిచేతి కందుకము రేఖన్ బెక్కు చందంబులన్.
... నా. పంచ. 2. 156.

సీ. భరతుని లాగువఁ బరశురామునిభాతి రంతి
దేవునిభఁగి రాముగరిమ, నంగుని రేఖ య
యాతి భావంబునఁ బృథువిధంబున భగీరథుని
మాడ్కి ... విక్ర. 2. 69, వసు. 6. 6

రేఖగొను మి అ క్రి. (రేఖ + కొను.) గీఁతల చేత గుఱుతులు పెట్టుకొను

ఉ అత్తనుమధ్యరూపు కడు నందముగాఁ గుసుమా
యుధుండు నా, చిత్తమునందు రేఖగొని చిత్రము
వ్రాసెనొ ... కు. సం 6. 826.

రేఖాగణితము సం. వి. అ. న. క్షేత్రగణితము.

రేఖాములు, వి. బ. (హిం. రేఖావ = మెట్ట భూమి) ఒకదినుసు మెట్టధాన్యము.

వ. ... కటకసరులు రత్నసరులు కెనిసరులు రాయ
సరులు పచ్చడినసరులు గండిసరులును మద్దిగం
ద్రలు రేఖాములు కాంభోదులు మదనసరులు
... ప్రబంధ 112.

రేగడ = రేవడ వి రేగడి, బంకమన్ను. (శ ర.)

రేగడి = రేవడి. వి. దే. బంకమన్ను.

గీ. పంకమునగొరిజ దిగఁబడఁ బఱపలేవు, మన్ను
లివ్వేళ రేగటిమన్నులందు... మనుచ. 4. 20.

జ. రేగడిదూల.

రేగడిదూల. వి. (√రేగడి) ఒకానొకవృక్షము, కచ్ఛుర (వృ. వి). (శ. ర.)

రేగాము. వి. (రే^{1}+గాము.) రాక్షసుఁడు, పిశాచరుఁడు

పి సనవాగ్నిశిఖలతో దివిఁ బ్రాఁకె రేగాము కలుకు
జుంజులు వెంద్రుకల బెడంగు... ఉ. రా. 1. 83.

రేచకము. సం. విశే. (అ. ఆ. అ.) 1. కల్మషము పోఁగొట్టునది. 2. బేదిచేయునది, విరేచనకారియైనది.

వి. అ. పుం. 1. ఊపిరి విడుచుట, ఒక్క ముక్కురంధ్రము ద్వారా యూపిరి విడుచుట. (పూరకము, కుంభకము, రేచకము.) 1. చిమ్మనగొట్టము, పిచికారు 3 సురేకారము, పెట్లుప్పు, 4. జయపాలవృక్షము. 5. తిలకము (వృ వి.).

న. 1. బేదిమందు, విరేచనౌషధము. 2. కంగుష్ఠము.

రేచకి సం వి. ఈ స్త్రీ. కరకచెట్టు.

సీ. నెత్తిఁ దంగేడాకు మెత్తి రేచకి నిమ్మపంటి
పుల్పువ నూటి పట్టువెట్టి ...
కాళ. 3. 110.

రేచన. సం. వి ఆ. స్త్రీ. 1. ఊపిరి. విడుచుట. 2. బేదియగుట, విరేచనములగుట. 3. విసర్జించుట, నిస్సారణము.

రేచనక. సం. వి. ఆ. స్త్రీ. 1. శ్వేతత్రివృత్తు (వృ. వి.). 2. కాంపిల్లము (వృ. వి.) (వాచ.)

రేచనకము. సం. వి. అ. పుం. 1. కాంపిల్యము, రోచని (వృ. వి.). 2. దంతివృక్షము, జేపాలము (వృ. వి.). 3. కాంపిల్లకము (వృ. వి.) (వాచ.)

రేచనము. సం. వి. అ. న. రేచన.

రేచి. సం. వి. ఈ. స్త్రీ. 1. కాంపిల్యము, రోచని. (వృ. వి.) 2. అంకోలము, ఊడుగు. (వృ. వి.)

రేచించు. సం. స. క్రి. ఊపిరివిడుచు.

కం. [illegible]షమునింపవచ్చెవిరసె, [illegible]ముచెఁ బూరించి
[illegible] యానందముతో, నసుమగఁ జేసిన
[illegible], [illegible] రేచింపవలయుఁ గ్రమముగ
[illegible]డున్. వేం. మా. 3. 119.

సం. క్రి. పాఱఁద్రోలు.

మ. వెలిలోఁ గన్పడు నామరూపవితతిన్ వేమాఱు
రేచించి యిమ్ముల సచ్చిత్సుఖరూపతత్త్వము
మదిం బూరించి యామీఁద నిశ్చలమై తన్మ
యమై తగన్మననము వ[illegible]ంతంబు కుంభించినన్,
[illegible] బుధ సేవ్యమై చను ప్రాణా
యామ యోగంబగున్.

సీతారా. 3. 168.

రేచితము. సం. వి. అ. న. వంకరలేక వేగముగాఁ బోవు నశ్వధారావిశేషము, గుఱ్ఱపుదౌడు.

రేచీకు¹. వి. (రే¹ + చీకు) రాత్రి కన్నులు కన్పడనిది.

సీ. పడఁతి చూపులతోడఁ బాటనవచ్చునే
రేచీకటైన నీరేరుహములు ... తపతి. 2.17.

రేచీకు². వి. (రేపు + చీకు.) కేవలాంధుఁడు.

ద్వి. రెండుగన్నులులేని రేచీకుచేత, నుండు దర్పణ
మట్టు ఉపదేశహీను, శివపూజంబులు
చింతింప ... ప్రభులిం. 2. 48 పా. 5 పం.

రేచీకటి. వి. (రే¹ + చీకటి.) రాత్రి కన్నులు కన్పడని నేత్రరోగవిశేషము, నిశాంధ్యము.

కం. తమ్మాకు రెండుపట్టలు, కుమ్మరి య[illegible]ము
లను గూర్చి వడిచి చాఁ రొమ్ముల్లఁగ ద్రిప్పినం
బులిగొనఁ, బమ్మిన రేచీకటుల్లఁ బాయున్వే
గన్. చికి (చి. ని.)

రేజోతి. వి. (రే¹ + జోతి) చంద్రుఁడు.

సీ. పొడిమగజాచందు కొడిగె నంటినజాతి రేజోతి
జాగోడ జాజటాకు... ఘటికా. 2. 66.

సీ. కెలన రేజోతిరాచలువతిన్నియపొంతఁ బరు
వంపు పూలచప్పరము పన్ని ... ప్రబంధ. 241.

రేటి. సం. వి. ఇ. స్త్రీ. 1. సహిష్ణురటితము, అగ్ని వలన గలుగు ధ్వని. 2. స[illegible]టమగు వాక్కు. 3. తిత్రిణీకము (వృ. వి.). 4. స్పృహ. 5. కాంతి. 6. [illegible] (కే. వి.).

రేణము. వి. మిక్కిలి చిన్నదూడపేఁడ.

వ. ... మొదవుల నోర మురువులుం బెయ్యల
రేణంబులుం బాలకుండల మసలు మున్.
హరి. పూ. 5. 142.

ఉ. దోసెడుకొంపలోఁ బసుల త్రొక్కుడి మందము
దూడరేణమున్, బాసిన వరటకంబు .. శ్రీనా
థుని చాటువు.

రేణి¹. వి. ఉపయోగము. (రేణికివచ్చు = ఉపయోగపడు, పనికివచ్చు.)

శా. దావన్రేణికిరాక తండుకోల రంప త్తాన్నగి
శత్రిశికి, ఖానేకాలుగఘుక్ర చాకచిలముద్య త్వాల
శల్యామణి, శ్రీనే తో[illegible]మొప్పఁ దూటి
విజయశ్రీఁ బెండ్లియై వత్తుఁగా, కేవంచుం
జోరఁగా వారుం డెటిఁగిపోయెం బోయినం
గ్రమ్కఁనన్. కకు. 5. 98.

రేణి². వి. ఒకానొక చెట్టు.

సీ. వేరుపనస గుత్తివెట్టి వారువ రేలపనస కరక
కొమ్మిరె పలుకరేణి ... హంస. 4. 11.

రేణుక. సం. వి. ఆ. స్త్రీ. 1. జమదగ్నియొక్క భార్య, పరశురాముని తల్లి. 2. ఒక దినుసు మందు పదార్థము, గంధద్రవ్యవిశేషము.

రేణురూషితము. సం. విశే. (అ. ఆ. అ.) దుమ్ముచే మలినమైనది, దుమ్ముపడినది.

వి. అ. పుం. గార్దభము, గాడిదె.

రేణువాసము. సం. వి. అ. పుం. భ్రమరము. తుమ్మెద. (విల్యమ్సు.)

రేణువు. సం. వి. ఉ. పుం. 1. దుమ్ము, ఇసుక మొదలగువాని యణువు. 2. పుప్పొడి, పుష్పపరాగము. 3. స్త్రీ. గంధద్రవ్య విశేషము, రేణుక (వృ. వి.).

రేణుసారకము. సం. వి. అ. పుం. కర్పూరము.

రేణుసారము. సం. వి. అ. పుం. కర్పూరము.

రేతజ. సం. వి. ఆ. స్త్రీ. ఇసుక.

రేతము. సం. వి. అ. న. రేతస్సు.

రేతస్సు. సం. వి. స్. న. 1. ఇంద్రియము, పురుషవీర్యము. 2. జలము, నీరు. (కే. ని.) 3. పాదరసము.

రేతిరి = రాతిరి. వి. (సం. రాత్రి) రాత్రి, నిసి.

ఉ. ...దూతి యా రేతిరిఁ బోయి చీఁ నగరప్రతి
రథ్యమునుంగొనర్చి నం, జాతకుతూహలుం
డగుచు జారుఁడు తత్పదనంబుఁ జేరఁగన్.
వేం. పంచ. క. 271.

కం. ప్రాతఃకాలంబువఱ దగ, రేతిరి యేతెంచి వేఁడ
లేనక కడున్ భీతిఁ కలంతఁ యొసఁగితిఁ,
జేతులు దులుపఁ గొనియుంట శివుఁడే యెఱుఁ
గున్. శేష. 3. 256.

(అరరేతిరి = అర్ధరాత్రము.)

సీ. రెయి రేయి రాతిరి రేతి రవంగను రజని బొల్పును.
అం. భా. 1. 94.

రేత్యము. సం. వి. అ. న. కంచు. (విల్యమ్సు.)

రేత్రము సం. అ. న. 1. ఇంద్రియము, శుక్రము, 2. పాదరసము. 3. అమృతము. 4 పరిమళముగల పొడి, 5. సూతకము, జాతాశౌచము.

రేదొర వి. (రే¹+దొర.) నిశాపతి, చంద్రుఁడు

కం. రేదొర మొగమున కెన చిగు, రేదొరపల్వాల్కి
తోడ నిఱిగుబ్బ లయా, రేదొరయున్ జక్క
వకవఁ, జైకలికలు వెన్న నలువగఁదలిరిఁ
దరమే. అచ్చరా. బాల. 135.

సీ. తొలిసేఁ బాల్పు రేదొర విడియుంప నిర్మించిన
మగజాఁ మేన యనఁగ ...
ఉ. హా. [illegible]. 180.

సీ. నిండు రేదొరఁ గేరు నెమ్మోము [illegible],
సమీర. 2. 6.

రేద్రిమ్మరి. వి. (రే¹+ద్రిమ్మరి) రాత్రించరుఁడు, రాక్షసుఁడు.

ఉ. కొమ్ములుఁ దోఁక లేక అతఁడు [illegible]
వృషాఖ్య యింద్ర రేద్రిమ్మరి దొమ్మి [illegible]
మున దిట్టతనం బఱి పూరిమేటితో ...
[illegible]

(అగస్త్యవర్ణనము.)

సీ. వెడమాయ లడరించు గనుసు రేద్రిమ్మరి బొంకి
యొవ్వానికి భోజన బు ...
[illegible] 1. 31, [illegible] 1. 15.

రేద్రిమ్మరీఁడు వి. (రేద్రిమ్మరి + ఈఁడు, స్వార్థమున.) 1. నిశాచరుఁడు, రాక్షసుఁడు (శ. ర.) 2. నిరృతి.

ఆ. మూలఱేఁడు సోకుమూకలఱేఁడు రే
ద్రిమ్మరీఁడు ... అన గన్న, నిరృతి పెళ్లు చెల్లు.
ఆ. పం. దేవ. 20.

రేనాఁడు. వి. దేశవిశేషము.

క. వెలనాఁడు వేఁగినాఁడును బలు,గులనాఁ
డ్పాకనాఁడు పొత్తపినాఁడున్. గలముఱికి
నాఁడు రేనాఁ,డలయక గనుఁగొంటి వచటి
యబలలఁ గంటిన్. హంస. 1. 53.

రేను = రేఁగు². వి. (దీని 'మ' వర్ణమునకు ఏకత్వమున వికల్పముగాను, బహుత్వమున నిత్యముగాను బిందుపూర్వక 'గు' వర్ణము ఆదేశమగును.) వృక్షవిశేషము. బదరీవృక్షము.

సీ. పొన్న బొట్టుగు పోఁక పొగడ దాడిమ మిప్ప
గుముడిందు గురువింద గోను రేను ...
వేం. పంచ. 4. 522.

రేపకడ. వి (రేపు + కడ.) ప్రాతఃకాలము, (వృత్తిని) వర్ణవికారము.

గీ. రేపకడయును బగలును మాపు వరుస. వర్థ
దర్మకామంబుల నాచరింపవలయు ...
భార. అను. 2. 45.

కం. రేపకడ గోవుపంచిత, మేపురుషుం డెవ్వఁ
డైన నెప్పుడు నియమం,బోపి తలఁజల్లు కొని
పాపముచెడుఁ బుణ్యలోకఫలము గ్గలుగున్.
విజ్ఞా. ప్రా. 58.

• . . ఆరేయి గడిపి. ఆ. రేపకడవలేచి పాపవినా
శన,తీర్థమునకు నేగి పార్థివుండు..
ద్వా 7. 131.

రేపము సం విణ (అ. ఆ. అ.) 1. నింద్య మైనది, నీచమైనది 2. కఠినమైనది, క్రూరమైనది, 3 కృపణమైనది.

రేపస్సు. సం విణ. (స్.) 1. నీచమైనది. 2. దుష్టమైనది, చెడ్డది. 3. కృపణమైనది. 4. క్రూరమైనది, ఆరణ్యమైనది.

రేపాడి వి, (రేపు + ఆడి. స్వార్థమున) ప్రభాతము, ప్రాతఃకాలము.

కం. రేపాడి లేచి నియమము, దీపింపఁగ స్నానవి
ధులు దీర్చి రమేశున్, గోపాలుని జాగరణము.
చూపట్టఁగఁ బూజసేయ సుగతి లభించున్.
శేష. 4. 9.

సీ. ... జీమూతడంబ,రంబేచె మధ్యందినంబుల
రేపాడి చినికె దుషారంబు దినదినంబు ...
కాళ. 3. 149.

రేపు. వి. కా. అవ్య. 1. ఎల్లి, మఱుసటి దినము, నేఁటితరువాతిదినము.

మ. వరుసం దెల్లముగాఁగ నీవడుగుమే వత్తున్
స్వసైన్యుండనై,పురసంరోధమొనర్ప రేపకడఁ
గం బూరింపు ముత్సాహతన్ ...
హరి. ఉ. 1. 13.

మ. తలమే బ్రహ్మకునైన నీపగమహత్త్వం బెన్న
నేనిద్యోడం,గల చోద్యంబులు రేపు గన్గొని
యెదన్. మనుచ. 2, 12.

చం. అని కొనియాడి విశ్వభువనైకధురంధర నేఁడు
రేపు నీ,వనితయు నీవు నిచ్చట వశ్యము మజ్జన
భోజనాది పూ,జనములు గైకొనవలయు ...
పారి 3. 39.

2. అచిరభావికాలము, భావికాలము, ముందు.

మ. ఇదిగో రేపె తపఃప్రభావమున వాణీశాను
మెప్పించి మీ,పదముల్ గైకొన మున్న వాఁడు
విజధప్రత్యర్థి సామాన్యుడే ... దశా. 4. 57.

శా. నీపుత్రుం డితఁడంచు దుఃఖపడె దెంతే దేహ
మో ,జీవుఁడో, నీపుత్రుం డిట దేహమాత్రమని
యంచేఁగాదు జీవుండనన్, నీపుత్రుండిపు డైనఁ
గర్మగతినొం దేఁబూర్వముం బుట్టఁడో, రేపుం
బుట్టఁడో యింక నెవ్వరికిఁ బుత్రీభావ మాద్యం
బగున్. దశా. 4. 10.

3. పగలు, దివాభాగము.

గీ. కలుగు నూఱేండ్లలో వర్షకాల మపహ,రించు
నిద్రయె యానిద్ర రేపు మాపు, మాని యుం
డిన జాడ్యంబు మేనఁబొడము ...
దశా. 2. 133.

ఉ. ఆపుటభేద వేంద్రదర్పదావళి కల్పితగోష్ఠ
రాశిపై, నేపున మాపు రేపుఁ జను నిందుదివేం
ద్రులఁ బర్వఁ దద్ద్యుతుల్, బాపురె వీనికిన్
గ్రహణబాధ యపర్వములందు నేక్రియం, బ్రాపి
తమయ్యె నంచు మది భ్రాంతివహింతురు
తాంత్రికోత్తముల్. హంస. 1. 163.

ఉ. ఈపృథివీధరంబున నిభేంద్రకటోదితదానధార
లై, ద్వీపవతీతరంగతట విస్ఫుట శైవల కంద
ళంబులై, తాపసబాలికాశ్రవణదత్తయవాం
కురభూషణంబులై, రేపు దమంబు సేయు
శబరీ కబరీ నిబిరీస నీలిమల్.
వా డు 2. 178.

4. ప్రాతఃకాలము.

చ. అమలనివాతసౌధములయందు మనోజ్ఞ మరాళ
తూలత,ల్పముల శయించి రేపులు శుభస్థితి
మాగధసూత గీతనా,దములఁ బ్రమోదముం
బొరయు ధర్మసుతుండె కఠోర భూమిభాగ
మున శయించి, మేల్కొను సృగాలనినాదవికీ
ర్ణకర్ణుఁడై. భార అర. 5. 329.

ఉ. ... గోకుల మిల్లిలు దప్పకుండ లక్ష్మీపతి
గ్రుమ్మరున్ గడియపేపున రేపున నిచ్చనిచ్చ
లున్ ... ... హరి. పూ. 5. 200

సీ. అరుణోదయమున శౌచాదు లన్నియుఁ దీర్చి
వరుస రేపటి సంధ్య వార్చవలయు ...

విజ్ఞా. ఆచా. 63.

గీ. ఎల్లి చేయుపనులు నేఁడ యింతి మాపొవర్చు
పని రేప చేయుట నా మతంబు...

భార. అను. 5. 238.

జ. రేచీకు^{2}, రేపకడ, రేపాడి, రేయెండ^{2}.

రేపులుఁగు. వి. (రే^{1} + పులుఁగు.) చకోరము, వెన్నెల పులుఁగు.

వ. ... తమతమ సుదతులఁ గవఁగూడి యెదు
ర్కొను రేపులుఁగు కొలము లెదురెక్క-
సమానపతీకమీవ వితానంబులును ...

చంద్రికా. 4. 107

రేఫము. సం. విణ. (అ. అ. అ.) నీచమైనది, నింద్యమైనది.

వి. అ. పుం. 'ర' యనెడి అక్షరము.

రేఫస్సు. సం. విణ. = రేపస్సు

రేమగఁడు. వి. (రే1 + మగఁడు.) నిశాపతి, చంద్రుఁడు.

చ. చలువవెలుంగు రేమగఁడు జక్కవ వెచ్చెలి
జోడుకోడె ... ... చందమామ కడునింగిఁ
జెలంగి వెలింగె నెంతయున్.

రామా. 2. 95.

చ. చలువలొసంగి వేడుక పొసంగ మెఱుంగు
పరంగిపీట వన్నెలఁతలు రాచరేమగని
నిల్పికురుల్ తడియార్చి గోళులం, గలయఁగ
దువ్వుచున్ పహాయలు గానిగ వైచి మెఱుంగు
ముత్యమున్, గులికెడు శాసికంబు దగఁ గట్టి
రుమాలువు గట్టి రంతటన్.

కువల. 3. 91

(రాచరేమగఁడు = రాజశ్రేష్ఠుఁడు. అని భావము.)

రేమిడి వి ఒక జాతివృక్షము.

ద్వి. ... పనస, పండ్లును మొదలై పనంట్లును
వెలఁగ, కాయలు రేమిడికాయలు గలివి
కాయలు ...

పండితా. పర్వ. 348 పొ.

రేయి = రే^{1}. వి. దే (బ రేలు.) రాత్రి, నిసి

చం. ఎడపక రేయియుం బగలు నెమ్మెల
నమ్మలతాల్పుఁ గూడి పూ, వడిదపుజోదు
నిబ్బరపుటాలమునం దమి హెచ్చ ...

నీలా. 1. 103.

కం. రేయుట మండియుఁ గృష్ణునిఁ, జాయు
టకుఁ గలరు గోపభామినులు నిజం, బై
యప్పుడు హరివిరహా, వ్యాయతదుఃఖంబు
దముత్ర నటు పొదువుటయున్.

హరి. పూ. 8. 174.

ఉ. . చల్లని రేయిటి తట్టు ఫన్గళిక్ విందుల
దేల్చ ... అము. 6. 90.

గీ. రెండు వీళ్ల జనంబులు రేలు వివిధ, హృద్య
సంగీతములను ... ప్రొద్దువుత్తురు భరత
ముఖ్య ... భార. భీష్మ. 2. 348

జ. రేయింద్రిమ్మరి, రేయివడకరి, రేరేయి.

రేయింద్రిమ్మరి. వి. (రేయి + త్రిమ్మరి.) రాక్షసుఁడు.

కం. తెలివల కడుపులలో నే, త్రైల బెరిగెడి
ప్రోడ రేయిద్రిమ్మరి దొరపైఁ, గొలకొలు
మార్పులు నిగుడుచు, తెలుఁగున గాటంపు
టూర్పు తెమ్మెర లడరెన్.

అచ్చ. రా. కాల. 82.

రేయినడకరి. వి (రేయి+నడకరి) నిశాచరుఁడు, నిరృతి.

గీ. తూర్పుదొర వేఁడివేలుపు దున్నరౌతు, రేయి
నడకరి సంద్రంపుఱేఁడు గాడ్పు ...

భోజసుతా. 1. 25.

గీ. గండపుంజావళము రేసి కరిన దంత, కాం
డమువఁ బొడ్డి యెత్తిన గావఁబడియె,
సమరనాట్యప్రవణమయసూత్రధరుఁడు, కపట
కిటి మొమ్ము మొన రక్తగప్పవోలె.

వరాహ. 5. 96.

వ. ... మేటి రక్కసులొక్కట రేసి క్రొమ్మె
ఱుఁగు దీఁగెయుఁ గైదువు లంకించుచు ...

భా. రా. యు. 73.

2. అతిశయించుట.

చం. సురపడు తేయు బాణములు సూడ్కి కగోచ
రమై వక్షస్థలం, బలిమిఁ గప్పి రేసి దివ
పాటముఁ జేసిన లీల ...

భాగ. అ. 868.

ద్వి. రేసి చూడఁగరాని రేవు చక్కటికి, డాసిన
బాణంబులో డాఁగ యేమండ ...

రం రా. అయో. 125 పు. 3 పం.

3. అదిరు, పూను.

ద్వి. చప్పట్లు చఱచుచు నద్దు సేయుచును,
చెప్పలు బ్రేయక రేసి చూచుచును ...

ద్వి. తి. పా. 14 పు. 20 పం.

సీ. పసివట్టి తోఁకలు విసరి తారుచుఁ జెవుల్
రిక్కించుకొని దిశల్ రేసి చూచి ...

రసిక. 1. 113.

4. క్రి. ఖండించు.

ఉ. అంతట రాముతమ్ముఁడు దిగంతసమీపగుఁ
డైన యట్టి భాస్వంతు తెఱంగుఁ గాంచి
తవశత్రునికాయము పొంపు మీఱ
వత్యంతము నేసి యేపి తదుదగ్రశరంబుల
రేసి కసి యక్రాంతతఁబోరు జిష్ణురిపు
సత్త్వము నారయుచు న్మనంబునన్.

రాఘవ 4. 171.

రేయెండ¹. వి. (రే+ఎండ) వెన్నెల.

క. ఒక్కరెవు నిటకు వత్తురె. యిక్కట రే
యెండలోన నడుగుఁబమ్ముల్. పొక్కఁగ
జెఱుకలె నిమ్మనం, డెక్కలి గొట్టంగ నేమి
సేయుదుఁ జెప్మా.

యయా. 5. 137., మార్కం. 1.50

గీ. పండురేయెండ కన్నులపండువగుచుఁ, బిండి
చల్లిన తెఱఁగున మెండుమీఱి. యెందుకడ
నైన నెడలేకయుండి యప్పుడంత గొనక
జగమెల్ల నిండుకొనియెను.

అచ్చ. రా. అయో. 20.

రేయెండ². వి. (రేపు + ఎండ) బాలాతపము. లేఁత యెండ

సీ. రేకుఁదన్నియు విచ్చి రేయెండ పగిదిఁడు కర
మొప్పు తెల్లదామరల కంటె. ... అ. ఇతని
కన్నులొప్పు ...

భా. రా. అ. 1. 135.

సీ. క్రొవ్వరితొలకంపుఁ గోమలంబగు మోము
రేయెండ ముట్టిన నొయ్యఁబడ్డ ...

కు. సం. 6. 670

సీ. రేయి వెన్నెలలాని రేయెండ యుదయింప
బెదరు చకోరంపుఁబిల్ల లవఁగ ...

పి. శకుం. 2. 55.

రేయేలిక. వి. (రే¹ + ఏలిక.) చంద్రుఁడు

ఉ. ... పూని రే. యేలిక డాసినైన నొక యేటువ
నేపక నేయనేర్తు ర. ... చమత్క్రియా
కలన పెంపెసఁగరించు పుళిందులుందరల్.

చమ. 3 107.

రేరా. (వి. రే^{1} + రా^{2}.) చంద్రుఁడు.

కం. రేరాపాడుపువఁగన్నీ, రేఱాయను మాతనే
తురెరా మారా ... అ. ల. వి. 4. 72.

రేరాచేరేక. వి. (రే^{1} + రాచే + రేక.) చంద్ర
రేఖ.

సీ. చినుకు వెల్తురు మబ్బుచే వడ్డపాటింతవో
కార్పు రేరాచరేకయవఁగ ...

రా. వి. 4. 119.

రేరాచేఱాయి. (రే^{1} + రాచే + ఱాయి.)

వి. చంద్రకాంతమణి.

సీ. రేరాచేఱాల గూర్చిన రచ్చపట్టులో రహిఁ
జాడు, పాటల రవళి యరసి ...

యయా. 4. 74.

రేరాజు. వి. (రే^{1} + రాజు.) చంద్రుఁడు.

గీ. కువలయాధీశ్వరుఁడు బుధగురుత నెసఁగు,
రఘుమహారాజు జగతిరేరాజు కరణి ..

ఇందు. 1. 158.

సీ. రేరాజు రాకకు రేచాన ముమమున్న సవ
రించు వసితవసన మనంగ ...

ఇందు. 1. 158.

సీ. మదనబాణాళి టాకువదనమంచుంజూపి తమ్మికి
రేరాజు దాయయగుట ....

భాను. 3. 7.

రేరాయఁడు. వి. (రే^{1} + రాయఁడు.) నిశా
పతి, చంద్రుఁడు.

రా. వి. 4. 86.

సీ. రేరాయనికిఁజొక్కు తారావధూమణి కటి
శోజముశా. 5. 19.

మ. అలివేణి పదితోపలం బడునొకంబై యుండె
నోలేదా జే,జుక్కల రేరాయలపట్టి యంత
టనె నీకు న్వాఁడు నిక్కంబుగాఁ, జెలు
వుండే కద ... ఉ. రా. 4. 215.

(ఇట శ్లేషార్థము.)

క. ... రే, రాయఁడు తొలి[illegible] దెర
మ్మ్రగ వెడలెన్ ...

అచ్చ. భా. ౬. 47. పా.

రేరిహాణుఁడు. సం. వి. అ. పుం. 1. శివుఁడు.
2. దొంగ. 3. పిశాచము లేక రాక్షసుఁడు

రేఱేఁడు. వి. (రే^{1} + ఱేఁడు) నిశా[illegible]డు,
చంద్రుఁడు.

సీ. కలితకాశరముపైఁ గన్నె గేదఁగిపువ్వు ఱేకు
తోఁ గూడ రేఱేనిఁ బోదివి ...

నైష. 9. 22.

వ. .... వీడె మనమేడమీఁద రేఱేఁ
డున్నాఁడు. వీనిం బట్టు కొందమని సోపాన
వితానమార్గంబునఁ జనఁ దివురు [illegible]
లోఁడి మౌగ్ధ్య సాహసంబుల కరుదంది ...

మృ. వి. 2. 84.

రేల = ఱేల. వి. ఆరగ్వధము, ఒకానొక చెట్టు.

వ. ... ప్రోగు వారించి రావుల మోవుల
జువ్వుల మొవ్వుల రేఁగుల గోఁగుల రేలల
జాలల నొద్దుల మద్దుల విరుగుల నిరుగుల
నెమ్ముల జమ్ముల ... పి. శకుం. 2. 14.

రగడ. మారేడు వంటికై మగునకఁడు గో[illegible]
చేరరాఁగదె యిప్పచెంత వదిగో రేల ...

ఉ. రా. 6. 61., ఆం. భా. 2. 42.

రేరేయి. (రేయి + రేయి.) వి. అర్ధరాత్రము,
సగమురాతిరి. (చి. ని.)

రేవ. సం. వి. అ. స్త్రీ. 1. నర్మదానది. 2. నీలి
చెట్టు. 3. కామపత్ని, రతిదేవి. 4. దుర్గ,
పార్వతి.

రేవంతుఁడు. సం. వి. అ. పుం. అశ్వశిక్షకుఁడు.

రేవఁడు. విశే. అవివేకి (రేవు¹ + అడు చాకలి వాఁడు అని శ. ర.)

ఆ. ఘనవినాశివౌమగరసీపు ఓటిసికు, నిట్టి
ప్రాణములెల్లఁ బట్టనేల, [illegible] చెడిన
రేవఁడవై వృథా, బోకవైతి వెందుఁ గూడ
వైతి. ప్రబోధ 2. 24.

ద్వి. కుక్కకూతుర మెడ గోసి పోఁగలవు,
రెడు పోనాడిన రేవసిరితి, ను క .
ద్వి. హరిశ్చ. 883.

ఉ. ... ఇహపరంబులకూరక దూరమైనయ, శ్రీ
చన రెంటికిం జెడిన రేవఁడ చౌదునె నీర
జేక్షణా. మనుచ 3. 105.

రేవగలు. వి. టౌ (రే⁴ + పగలు.) రాత్రియుఁ బగలును (బ. రేవగళ్లు, రేవగళులు.)

ఉ. వీఁడును మున్ను రేవగటివేళకు మానిసి
యాట ... అము. 6. 21.

చ ... రవీందుల బండికండ్ల చప్పుడు గతి
మ్రోసె రేవగలు భూరథయంత్రగర్జ లత్త
ఱిన్ ... అము. 4. 85.

ఉ. ఆబ్బలు వేసవిన్ ఘనగుహాంతరసీమల రేవ
గళ్లమైఁ, బ్రబ్బెడు మబ్బ ...
వాల్మీకి. 2. 73.

రేవగుప్తి. వి. ఒకానొకరాగము.

గీ దేశమలహరి సాహరి రేవగుప్తి ...
ప్రబంధ. 97.

రేవటము. సం. వి అ. పుం. 1. అడవిపంది. 2. వెదురుగడ. 3. సుడిగాలి. 4. ఒకజాతిశంఖము. (విల్సను).

రేవడ = రేగడ. వి. బంకమన్ను.

చ. ... ఇచట నల్ల రేవడయ దూరము వోయినఁ
బాండు మృత్తికాకరములు గావము ...
పరమ. 2. 12.

ఆ. కృష్ణభూమి వెలయు రేగడ రేవడ, యనఁగ
విమలకీర్తి సాంబమూర్తి
ఆం. భా. 2. 3.

రేవడి = రేగడి వి. బంకమన్ను. (శ. ర.)

రేవతము సం. వి. అ పుం. 1 జబ్బచెట్టు. 2. [illegible]ము చెట్టు (వ్ర. వి.).

రేవతి సం. వి. ఈ స్త్రీ. 1. ఇరువదియేడవ నక్షత్రము. 2. బలరాముని భార్య. 3. గోవు, ఆవు. 4 ఒకానొక దేవత, మాతృకాభేదము. 5. దుర్గ పార్వతి. 6 ఒకానొకనది.

రేవతీరమణుఁడు సం. వి. అ. పుం. బలరాముఁడు, కామపాలుఁడు.

రేవలచిన్ని వి. ఓషధివిశేషము. (శ. ర)

రేవు1. వి. 1. నద్యాదులందు మనుష్యులు దిగుట కనువుగా నేర్పఱచిన దారి, జలావతారము.

మ. తలఁ బడుచ్చుటఁ గ్రుక్కి బాహువులు కేదా
రంపుఁ గుల్యాంతరస్థలి నిద్రింపఁగఁ జూచి
యారెకు లుషస్స్నాతప్రయాతద్విజా, వలి
పిండకృతిశాటులన్నవిఁ దదావాసంబుఁ జేర్పంగ
రేవుల డిగ్గ న్వెపఁబాయువానిఁ గని నవ్వున్
శాలిగోపౌఘముల్ ఆము. 1. 65.

సీ. వేణ్యాభిధానమై వెలసిన యమ్మహాతటని
నీరేవున దాఁటిపోయి, క్రూరకర్ములు మహా
చోరు లుండెడు నద్రిగిరి చూచి యొక
విభావరి ప్రియమున ..
హరి. ఉ. 1. 43.

ద్వి. రేసి చూడఁగరాని రేవు నక్కటికి, డాసిన
పొదలలో డాఁగి యేనుండ ...
రం. రా. అయో. 123 పొ. 3 పం.

2. సముద్ర తీరమందు సముద్రవ్యాపారము చేయుట కుపయోగించు పట్టణము.

శా. రేవు ల్గావు మతంగజంబులు మణిశ్రీఖండ ముక్తాదియున్, రావాణిజ్యము పెంచి యే లంగతగన్వర్ణంపు వెవ్వన్ రుచిన్, హావళ్లం దిగు నవ్యభూప్రజల రాజాయూరుజాలెల్ల చిలిన్, త్రోవంగాంచగుం దోంట దొడ్డిగను లాప్తుల్ పాడంబంపం దగున్. (ఆము. 4. 245.)

3. సముద్రమునందు సరకులు ఎగుమతి దిగుమతి యగుచోటు.

గీ. వనధిసర్వంకషంబయ్యు వలయునెనికి, రేవు లవకాశ గొంచరాని రీతి వదిప, విశ్వరూపకుం డయ్యు శ్రీవిభుండు ముక్త, రూపములరేవ్పుం డగు నారురుతువులకు. కవిక. 5 77.

4. చాకివాండు ఉదుకుటకై బట్టలు తీసికొనిపోవు తడవ.

క. వెల యొనిమిదియగుపాలును, వెల వాల్గనపాలు నోలి విక్రయింగవలయున్, తొలురేవున మలు రేవునం, జెలువే దంగం జాకిచీర చెఱచిన చోటన్. విజ్ఞా. ప్రా. కాం. 62.

విశేషార్థము. రేవుపెట్టు = మొదలుపెట్టు. "వారినందఱను జంపందలంచి యొక్కొక్కనినే రేవు పెట్టినాండు."

జ: రేపంటు, రేవులువాఱు, రేవుగుజ్జము, రేవుపడవ, రేవుబోయ.

రేవు² = రేంగు¹. అ. క్రి. విజృంభించు, చెల రేంగు.

ఆ. ... త్రిభువనముల, రేవ్వుచున్నవాండు సూవె నీకు గురుశౌర్య, భాసురుండు తారకాసురుండు. కు. సం. 11. 172.

రేవులువాఱు. (రేవులు + పాఱు.) అ క్రి. రోమవీథులేర్పడు.

క. నీవలచిన యలవులు మఱి, నీవే తొలుంగుదువు తెలుప నీతోడుసుమీ, బావాయని తల గడ్డము, రేవులువాఱంగ వడి గొరిగి విడిపించెన్. భోజసుతా. 4. 139.

వ. ... వాండ్రకట్టి బంధించి గడ్డంబును మీసంబును లేయను రేవులువాఱ గొరిగి విరూపింజేసె ... భాగ. 10. పూ. [illegible]

రేవుగు(జ)జ్జము. వి. (రేవు + గుజ్జము) గాడిద.

సీ. ... రేవుగజ్జము గాలిగాండు. గాడిద యనంగను ఖరము రాజిలుచుండు ... వేంక. పంచ. 94.

ఉ. [illegible] నమ్మిన [illegible] యావ్వగ బోవువాండు విమలాపతి తాంగ మిపభూమికిన్. (శుక. [illegible])

రేవుపడవ. వి. (రేవు¹ + పడవ.) నదాద్యుల యిద్దరినుండి యద్దరికి మనుష్యాదుల దాంటించు పడవ. (వా.)

రేవుబోయ. వి. (రేవు¹ + బోయ.) రేవు పడవ నడుపువాండు.

ఉ. అ[illegible] రేవుబోయలం బ్రియంబు మెయిం బిలిపించి దేవికిన్ జయ్యన నోడ పెట్టు మని ... నిర్వ. 9 8.

రేవెలుంగు. వి. (రే¹ + వెలుంగు.) చంద్రుండు.

గీ. వేవెలుంగులవారజోడు రేవెలుంగు .. మనువ. 1. 18.

ఆ రేవెలుంగుచేత రెమ్మినం బదలల్లి, వల్లమట్టు వోలు పెల్లుచీక, చేచి జేసినంటి యెత్తిన యేనిక, తోలుతోడి సాటదోంచె [illegible]. అచ్చ. బా. 3. 44.

రేవెలుంగుతీవ. వి. (రేవెలుంగు + తీవ.) సోమలత.

వ. గాములతెఱగంటిసాముల నెల్లదెసల వెలింగించు రేవెలుంగుతీవ యగ్నిప్రోవులమాటి ... అచ్చ. బా. 2. 26 పొ.

రేవెలుంగుఱాయి. వి. (రే + వెలుంగు + ఱాయి.) చంద్రకాంతమణి.

గీ. మరకతనిబద్ధభూముల మఱియు రేవె, లుంగు చాలిన్నియల చెన్నెసంగు పొగడ, మ్రాని నీడలందగు పొక్కకోవలోన, పుష్పక విమాన మటు పాగిపోక నిలిచె.

ఉ. రా. 3. 66.

రేష. సం. వి. ఆ. స్త్రీ. అలుపు, బొబ్బరింత, గుఱ్ఱపుసకిలింత.

రేషణము. సం. వి. అ. న. అలుపు, బొబ్బరింత, గుఱ్ఱపుసకిలింత.

రేసు. వి ఈర్ష్య, ఈసు. (చులకన — అని, శ. ర.)

ద్వి. సవతి రేసునఁబట్టిఁ జంపింపఁ దలఁచి, సవ
రగా ననృతభాషలు దొంతిచేసి ...

వన. 2. 83 పా. 9 పం. ప్రాఁతప్రతి.

క. నీ సఖ్యమునఁ జరించిన, దోసము మోసము
న నేఁడె తోడన కలిగెం, బోసరమొ పోటి
క్రొవ్వో, రేసో యిట్లాడ నెవ్వరికి నీడేరున్.

వేం. పంచ. 1. 713.

విశే. చులకనిది. (శ. ర.)

రేసుగుడ్డ. వి. చేతిగుడ్డ. (శ. ర.)

రై

రై = రా. సం. వి. ఐ. పుం. 1. ధనము, సొమ్ము. 2. బంగారము. 3. ధ్వని.

రైక = రయిక, తైక. వి. అవిక, కంచుకము.

క. సోకముడి వీడఁ బులకలు, మూఁకలిడం
జెమటగ్రమ్మ మోవి చలింపన్, రైక పెటిల్లని
పెట్లఁగ, రాకేందునిభాస్యఁ గనెఁ బురాం
తకుఁ డంతన్. పార్వ. 33. 5

సీ. జంట ముత్తెపుఁగుట్టు జంటరై కలనంటి నిగి
గుబ్బచన్నులు పిక్కటిల్ల ...

ఉ. రా. 6. 131.

రైతు = రయితు. వి. (క. రైతు) సేద్యగాఁడు. కర్షకుఁడు, పంటకాఁపు.

(వ్యవ.) ఇప్పుడు రైతుల స్థితి చాలా [illegible].

రైత్యము సం. విశే. (అ. అ. అ.) ఇత్తడితోఁ చేయఁబడినది.

రైవతకము సం. వి. అ. పుం. 1. ద్వారకాపట్టణమునకు సమీపమున నున్న యొకానొక కొండ. 2 పారేవతము, ఈడ (వృ. వి.).

రైవతము. సం. వి. అ. పుం. 1. ఒకానొక పర్వతము, స్వర్ణాలు వృక్షము, ఈడచెట్టు.

రొ

రొ = రో. అవ్య. 1. సంబుద్ధియందు స్త్రీవాచక శబ్దంబుల కనుప్రయుక్తం బగునది.

ఉ. బాలరొ పుష్పమంజరులపై భ్రమరంబులు
వ్రాలె ... దశా. 1. 11. 7.

2. ప్రశంసాశ్చర్యార్థములందు స్త్రీవాచకముల కనుప్రయుక్తమగు.

ఉ. అమ్మరొ ధర్మరాజుఁ గొనియాడఁగఁ జెల్లదె
యెల్ల దేశముల్ ... పాంచా. 5. 76.

(కొంద ఱాధునికకవులు పుంవాచకములకు ననుప్రయుక్తముఁ గావించిరి.)

ఉ. తప్పక చూచు మగ్గుచు దాదులు పల్కఁ
గేరి నవ్వు మా యప్పరొ నిద్రపొమ్మనిన
నల్లన బారలుచాఁచు ... (చంద్రహాస విలాసము — పూర్వభాగము.)

(ఆంధ్రకవుల చరిత్రము — ద్వితీయభాగము. 333 పా.)

రొంజుడు = రోఁజుడు. వి. ప్రలాపము

సీ. రోఁజేడు రొంజేడు .. నాఁగఁ జెల్లఁగనౌఁ,
ప్రలాపాభిధ ... అం. భా. 1. 116.

రొండి. వి. 1. నడుము యొక్క పార్శ్వభాగము, కటిప్రోథము.

సీ. అడ్డంబు దిరిగి తలాహతిఁ బడి రొండి
హస్తంబులిడి యుంగలార్చు కపుల ...
ఆము. 6. 18.

ద్వి. కరతలంబులు రొండ్లఁ గదియించు కొనుచు
బిగిసి పెందొడలు పొంపిరి లాయకుండ ....
పండితా. పర్వత. 343 పు.

సీ. రొండి యనం గటిప్రోథ సంజ్ఞ ...
అం. భా. 1. 136.

2. నడుము యొక్క పార్శ్వభాగమున నుండు బట్టముడత.

సీ. ...గీ. చిక్కఁ జిలువావ మొక యింటఁ జేర్చి
తలుపు, చిలుకు ముద్రించి బీగము చేయి
రొండిఁ జెక్కికొను ... శుక. 3. 345.

చూ. రొండివేటు.

రొండివేటు. వి. (√రొండి.) మల్లబంధవిశేషము.

వ. రొండివేటును ఫణంబును గన్నాతును
భారంబు ... నృసింహంబును నాదియగు
ముప్పదిరెండు విన్నాణంబుల నాణెంబు
పరీక్షించి .... హంస. 1. 206.

వ. ... తిల్లియు తుట్టును బరిపోటును రొండి
వేటును పణంబును కరాత్తును ...
మల్లు. పు. 3. 67. ప్రబంధ. 78.

సీ. ... రూఢింపు బరిపోటు రొండివేటు ...
అం. భా. 2. 209.

రొండు. వి. శ్వాసరోగము, రోఁజు.

సీ. రొండు రోఁజు నగర్పు రొప్పన శ్వాసమౌ.
అం. భా. 2. 127.

రొండుడు. వి. రోఁజుడు, ప్రలాపము

సీ. రోఁజుడు రొంజుడు రొద్దుడు రొండుడు ...
నాఁగఁ దెలఁగ నౌఁ ప్రలాపాభిధ ...
అం. భా. 1. 116.

రొంప. వి. 1. పీనసరోగము. (శ. ర.) 2. పడిసెము. (చి ని., శ. ర., వా.)

రొంపి. వి. బురద, పంకము.

క. జొంపములు గొనియె వనములు, రొంపు
లిగిరె నెమిలిగముల రొదలుడిగె నదుల్,
పెంపులకుఁ బాసె నుఱుములు, శంపల సంప
దలు మానె శారదవేళన్.
భాగ. 10 పూ. 764.

సీ. ఏడుసాగరములు నిక్క డక్కడఁ బెట్టి
పలుచని రొంపి మై నలఁది కొనఁగ ...
భార. విరా. 2. 134.

కం. ముంపుఁగొని విరుల వావల, జొంపంబులు
గురియ సురలు సుమనోమధువుల్, తుంపర
లెగయఁ బరాగపు, రొంపుల భూభాగమతి
నిరూపిత మయ్యెన్. భాగ. 8. 510.

మత్తకోకిల. పాయసంబుల రొంపులున్ బహు
భంగి బూరెలు వట్టులున్ ...
హరి. పూ. 7. 152.

చూ. రొంపిదుక్కి, రొంపిమాను, రొంపులెక్కు.

రొంపిదుక్కి. వి. (రొంపి + దుక్కి.) నీళ్లు గట్టి అడుసుగా దున్నుట, దమ్ము. (శ. ర.)

(వ్యతి. — మెట్టదుక్కి.)

రొంపిమాను. వి. (రొంపి + మాను.) రొంపి దున్నిన పిమ్మట మిట్టపల్లములు సరిచేయుటకు మీఁద పాటించెడు మాను, దంతపట్టె. (శ. ర.)

రొంపులెక్కు. అ. క్రి. (రొంపులు + ఎక్కు.) రొంపియగు.

గీ. కుటిల చటుల నఖాంకుశస్ఫుటిత వైరి,
రుధిర కల్లోలవతి మర్వ రొంపులెక్క ...

కంద 20

రొక్కపుటొడయఁడు. వి. (రొక్కము1 + ఒడయఁడు.) ధనాధిపతి, కుబేరుఁడు

క. జోన కడఁకతో వెల్లదీనియు జిడ్డు
కడలియఁ గడిచి రొక్కపుటొడయని,
కడఁ జన .. అచ్చ. రా. యు. 403.

రొక్కపుదొర. వి. (రొక్కము1 + దొర.) ధనాధిపుఁడు, కుబేరుఁడు.

సీ. బచ్చలు వెన్నెలు బిచ్చ రొక్కపు
దొర దళవాయులై కొల్చు చిలువ
తాల్పు ... అచ్చ. రా. సుందర. 41

రొక్కము.1 వి. (సం. రుక్థమ్. క. రొక్క.)

1. ధనము.

ఆ. తోలుదాల్పు నమఁగ తొమ్మిది పాఁతఱల్,
రొక్క మున్న ఁనుచు నిక్కఁగాని ...

నీల. 1. 37

పూర్వ మేమున్నదో మీదు లెక్కసములు
రొక్కములు మీరె యడి మే మెఱుఁగ
మనఘ ... ఉ. హరిశ్చ. 1. 72.

నగదు, అప్పటిచెల్లు. మూల్యము.

.. రొక్కమీఁగలుగువాఁడె మనోజుఁడు కూలి
యాలికిన్ ... కు. సం. 8. 143.

(వ్యవ.) ఈ యుంగరము రొక్కమిచ్చి కొంటివా, లేక, అరువుగా తెచ్చితివా ?

3. సమూహము. (శ. ర.)

క. ... పక్కిదొర కొలపు వవలా, రొక్కము
సంద్రైన నట్టి రూపసి గలదే ....

అచ్చ. రా. అర. 19.

4. వేశ్యాభృతి.

సీ. రో యనఁ బైడన రొక్క మనంగను
వేశ్యాభృతికి సంజ్ఞ వెలయుచుండు ...

ఆం. భా. 2. 303.

జ. రొక్కపుటొడయఁడు, రొక్కపుదొర,
రొక్కరూక, రొక్కరొక్కములు.

రొక్కము.2 వి. నిర్బంధము.

ఉ. ఎక్కడ వెళ్లి లోకముల నెవ్వరుఁ గొంచని
రొక్క వేఁడు మా, తెక్కలిపాటుకై
పొరదేపము వేడఁగ వచ్చినార మే, మెక్కడ
తీవ్ర కర్మగతి యెక్కడ దైవకృతంబు
గాక యీ, రొక్కపుదావ మీ వరుస
రోయక వేఁడుదురే జగంబులన్.

భాగ. 6 స్కం. 349.

జ: రొక్కిఁచే.

రొక్కరూక. వి (రొక్కము1 + రూక.) రొక్కముగా నిచ్చు రూప్యకము.

సీ. ఒకనిని కొక కొన్ని రొక్కరూక లొసంగి
కాసుల లెక్కలో వ్రాసి కొనియె ...

బహు. 5. 96.

రొక్క(క్కా)రొక్కములు. వి. బ. (√రొక్కము1) పెక్కుధనములు.

ఉ. ఈలవు వంగడంబుగల దీజవరాలని యోలి
రొక్కరొ,క్కా లిడి యొట్టి అంకుతడకన్
వరియించితి దీని వక్కటా ...

వేం. పంచ. 4. 507.

సీ. కన్నులల్లార్చి రొక్కారొక్కములు మూల్లొ
వరుసగా గడియించువారిఁ జూచి ...

విప్ర. 4. 16.

విశే. 2. పలువిధముల గలవి

శా. ... రొక్కారొక్కముల్ జెట్టి [illegible] క్రోడమ్ము[illegible]లన్ వలలకుం [illegible] దిక్కుంతు, తత్కేళిలోల రవంబు [illegible] బోధింపంగ చేకెంచివన్ కా. [illegible]

రొక్కించు. అ. క్రి. (√రొ[illegible]ము ?) నిర్బంధించు. కట్టడిచేయు.

ద్వి. తఱలక నా మీఁదఁ దరుపుఁడ [illegible], దఱిమి [illegible]త్తెంచు వత్తలి భవన్నరుఁడు, సత్తుగా నీకు నిచ్చులుమ రొక్కించి, ఒత్తె మిమ్మని నన్నుఁ బలుకఁ డొంటేని ..

ద్వి. హరిశ్చ. ఉ. 1229 పం.

రోజా వి. (హిం. రోజా.) మహమ్మదీయుల యొకానొక వ్రతదినము.

మ. అలనా! మావియలావఁగంతుని రొజాల న్నొగ్గపూముల్కి ని,చ్చలపుం [illegible] మెత్త్రద గుబ్బి పూరజపు నేజానిల్పి పై కారవం,బుల మొల్లా [illegible]రియించుచున్ మధు[illegible]లంబుల్ చల్లి తేగడు, ఖా,నులచేఁ జైత్రపు సైదు జీర్ణ దళవహ్నుల్ గంచె త్రొక్కింపగన్.

చంద్రా. 4, 208.

రొట్టియ(ట్టె) వి. ఒకానొక భక్ష్యము

(శ. ర. వా)

సా. వాని రొట్టె నేతిలోఁబడినది = కోరిక నెఱవేఱనది.

సా. రొట్టెకు రేవేమిటి = ఒక పనిని ఎక్కడ నుండి ప్రారంభించినను ప్రారంభింపవచ్చును.

రొడ విశే. ఎడమ. (వి ని.)

రొడ్డు వి. రొండు. (శ ర.)

రొడ్డుడు. వి రొండుడు. (శ. ర.)

రొద వి. (సం. రుతమ్.) 1. ధ్వని.

ఉ. ... వా,తూలహతిన్ జనించు రొదతోడి గుహావళి నొప్పు ... మనుచ. 1. 3

క. [illegible] సెత్తు[illegible] [illegible] రొద సేయ ... [illegible]ము. [illegible]

2. [illegible]ము, [illegible]

ఉ. దైవ[illegible]యుక్తి[illegible] [illegible] మన [illegible]లోఁ, శావవమా[illegible] యాశపసి ఖామల యారొదవించు వడిప [illegible] [illegible]

చ. [illegible] రొద నేయవేగవని కూడుదు [illegible] దేజి [illegible] తున్ .. [illegible]ము. [illegible]

క. కడుమేటియైన రొదచే, [illegible] మిఁగామ్మ [illegible] [illegible] దివ్యవద్మ్మున్, బెడిదపు రొదచే ఘటింప [illegible]యున్

[illegible] 5, [illegible]

3. చింత

క. మది రాతుల వఱలఁ [illegible] మొదలఁ జెక్కుంద్రు బన్నముఁ [illegible] [illegible] వచ్చె నింకం, బొద మారొ[illegible]మాని [illegible]గఁ బుర వరమునకున్. రసిక 3 152.

జ. రొదపోవు.

రొదపోవు. అ. క్రి. (రొద + పోవు) ధ్వనించు.

ఉ. అవిధి నేఁగి యొక్కతయదాఁ వితో విషమ స్థలంబునం, బోవఁగ వస్తుశ్చప్పట భూరి భరంబునఁ బోవ నందు స[illegible],జీవ[illegible]జాను దేశ మవిసెం బవిసఁదిత శైలశృంగమో, నా వడిఁ గ్రుమ్మ[illegible]క్తమదవన్ రొదపోనటు నేలఁ గూలిచెన్ వేం. పంచ 1. 95.

రొదాళము. వి (సం. రుతమ్.) ధ్వని.

చ. చెలి నడుమారుగేల జఁగిసిత్పెపుఁడన్గవ నిమ్మపండ్లు చెం,తల మొఁ నూలిగంటల రొదాళము పేరిటి వేదమంత్రపుం, బలుకులు గావ్యసేయ వెలత్రాయము కుచ్చెలచే వొయాఁరపుం, గలిమిపాసంగనిచ్చినను గన్నదదించుక కల్మిదానికిన్.

చంద్రా. 2. 128

మ. తెలిపూగద్దియ గాడుపుం గొదమ మస్తే నెక్కిలేఁదేఁటి గుంపుల సందిళ్లు రొదాళముల్ వరవ ... చంద్ర 3. 51.

జ : రొదాళించు.

రొదాళించు. అ. క్రి. (√రొదాళము.) ధ్వనించు. (వేం. పంచ. 1.) (శ. ర.)

రొప్పించు. స. క్రి. (√రొప్పు) రొప్పఁజేయు, త్రోలించు.

ఉ. ... మీఁదనిభేంద్ర పంక్తి రొప్పింతురు ఘోరభంగి .... భా 1. 3 స్కం. 939.

ఉ. ... మీఁదనిభేంద్రపంక్తి రొప్పించితి ధిక్కరించితి శపించితి ...

భాగ. 7. స్కం. 201.

రొప్పు. అ. క్రి. 1. కూయు.

క. అప్పుడు గగనమున మొగుల్ గప్పె మహిం జలచి విసరె గాడ్పులు రొప్పెం, గప్పలు వడగండ్లురిసెం, గుప్పలుగొనసోనవాన గురియం దొడఁగున్. వేం. పంచ. 1. 656.

ద్వి. అనఘుని రఘురాము నట లక్ష్మణుండు, గని వెండి యొలుఁగెత్తి గ్రక్కునఁ బిలిచెఁ, గైకొండుఁ జెలివని కలయఁగ రొప్పి, చేకొని చిఱుతరా చేరువఁబట్టి ...

రం. రా. అర. కాం 195 పు. 16 పం.

క. వనితా! కృష్ణుడు వల్లని, ఘనమనియున్ వేణురవము గర్జనమనియున్, మనమునఁ దలంచి రొప్పుచు, ననవరతము నెమిలి తుటుము లాడెడిఁగంటే.

భాగ. 10. పూ. 784.

2. అఱచు.

తే. ఇంట నెవ్వారయిన భిక్షమిడినముష్టి, పెట్టినఁ గరాళిశేజి యొప్పిదముదోప, నెరిగివడి యుందులకును మీరెవ్వరనుచుఁ, బెద్దపులి వోలె రొప్ప నా బిసరుహాక్షి.

శుక. 3. 346.

తే. తెప్పరెరలంగ బందులేతెంచుచున్న, యవి మహాత్మ తన్నేమిజాతారవములుఁ, గడఁక నెల్లను దలిమి రొప్పెడునరాలి, యుబి పులిని యుల్లమునఁ గడు నులుకుపుట్ట.

భార. అను 4. 318.

సీ. ధనమెక్కుడుగఁ గూర్చి తినలేక, యేడ్చెడు పెనులుబ్ధుఁ డర్థుఁ గనిన రొప్పు ...

వేణు. 66.

3. (పంది) ఘుర్ఘురించు.

సీ. పొదలమాటుననుండి యదరించుచును రొప్పి, కదియంగఁజూచిన, బెదరితొలఁగు, ...

విక్ర. 2. 185.

గీ. పొరలుఁ గెరలు నటించునంబరము దెరల, రొప్పునుప్పర మెగయును గొప్పరించు, ముట్టె బిగియించు ముసమున మూరుకొనును, వడరుసంరక్షితక్షోణి యజ్ఞఘోణి.

భాగ. 3 స్కం. 413.

4. (పులి) గాండ్రుమను.

సీ. రోషభీషణరేఖ రొప్పుచు బీరంబు పొలివోని కడిఁది బెబ్బులు లనంగ ...

హరి. ఉ. 2. 60.

సీ. రొప్పుచు నెదిరించు గొప్పపులుఁగుఁ బోనీక జముదాళ్లఁ బొడిచివైచి ...

ఇందు 2. 62.

5. (ఎలుఁగు) అఱచు.

గీ. ఉల్లము గలంగ న య్యుగ్రభల్లుకంబు, గుటగుట యటంచు రొప్పి యుక్కుటిలుఁ గదిసి.

శుక. 1. 500.

6. (పాము) బుసకొట్టు.

క. ... మహాసర్పము గ్రక్కున నొక్క బొక్క వెలువడి, చనుదెంచెను రొప్పుచున్ విషజ్వాలలతోన్. దశకు. 6 61.

7. విసరు, వీచు.

గీ. ధూళి మినుగప్పె వడిసుడిగాలి రొప్పె, బ్రజల కళ్లయెల్లఁ దప్పె నప్పట్టునందు ...

చెన్న. 527.

స. క్రి. 1. తర్జించు, భయపెట్టు, అదలించు.

ఉ. చెప్పఁడు చెప్పకున్న మిముఁ జిత్రముగా వధియించు నంచు నేఁ, డప్పుడు తమ్ము రొప్పిన భయంబు వహించక యానువర్ణసాం, పొప్పఁగ భర్త కిల్లను ... హంస. 5. 220.

2. బాధించు.

క. తప్పితివో యిచ్చెదనని, చెప్పితివో కపట సాక్షి చేసినమేలున్, దప్పితివో శరణార్థుల, రొప్పితివో ద్విజులఁ బసుల రోగుల సతులన్.

భాగ. 1. 355.

సీ. మొనసి స్వర్గద్వారమునను౦డి పోనీక నిలఁ బడఁ ద్రోయించె నిదిగో యముఁడు, రొప్పుచు ... ఉ. హరిశ్చ. 4. 171.

మ. ... నా ప్రావీణ్యముఁ గోలుపోయి బలిష్ఠుండగు కాముబారిఁబడి నే నెట్లోర్తునే బండిక, త్తెబడిం బాపపుఁదృష్ణ యిప్డు ఉకటా ! శీఘ్రావృతిన్ రొప్పెడిన్.

భాగ. 9. స్కం. 575.

3. నెట్టు, త్రోయు.

ఉ. ... ఒకమ్మ మారీచుఁ దృణాయమానముగఁ ద్రిప్పుచు రొప్పుచు నప్పయోధిలో, వైచె ... అధ్యా. బాల. 15 పుట.

4. త్రోలు, తఱుము.

సీ. ... కంసుండు చెల్లెలు మఱఁదియు మల్లసిల్ల, హారులవగ్గములఁ జేసంది రొప్పఁ దొడంగె ... భాగ. 10. పూ. 20.

చ. అనిలజుఁడు ... పేదదుశ్శాసనులఁ జంప నేల యని మానుగ గోపుఁడు గోగణంబులన్, గొనకొని రొప్పునట్లు అధికుం డెగిచెం బృథుదండహస్తుఁడై.

భార. ఆది. 6. 78.

ద్వి. మును పాఁతఱల ధాన్యములు పొంగుచుండె, గోధనంబులు రొప్పుకొని పోవఁబోవ, ...

పండితా. పురా. 167 పా.

క. కిలకిఁగి వలలు పన్నఁడు, చాలేర్పడఁ దోలుపట్టు చాగుఁడురులన్, గిలించి బోను లొడ్డఁడు, కాలాగక రొప్పి డడవిఁ గజ మృగవితతిన్. చిత్రభా. 2. 155.

క. అప్పడు నమువోఁడ్లకతల్, చెప్పగ నేమిటికిఁ బాటిరి వేత్రధరుల్, రొప్పఁగఁ జిలికె సిట్లుడక, యప్పటి మేక్తియను నచటి కశిదూణముల్. [illegible]

ఉ ... నక్రతామరసగండసమాగతభృంగ సంఘమున్, రొప్పదు నిద్రఁ గ్రౌకొన డుకోణ వరస్పురక్తహారముల్, విప్పడు ....

భాగ. 10 స్కం. 1728.

వి. అధికము, శ్వాసము, వగర్పు.

గీ. ... ఊపిరి నా శ్వాసమెఱుఁ, నొప్పునది దీర్ఘమైన నిట్టూర్పునంగ, నధికమగునది రొఁజు రొప్పనఁదగు ...

హార. అం. భా. 1. 30.

సీ. రొఁదు రొజు వగర్పు రొప్పన శ్వాసమౌ ...

అం. భా. 2. 127.

ణ : రొప్పించు.

రొమ్ము = ఱొమ్ము. వి. (సం. ఉరః.) వక్షము.

సీ. మగలాఁడు వారికి మఱిగి .... పరదేశంబులుడుగక ద్రిమ్మరి ప్రేక్షను రొమ్ముఁబోయి, యాచకులై వేఁడి ... కు. సం. 7. 267.

ద్వి. నీరొమ్ము కొనియాడనేర్తునే చూడ. నీ రాజ్యగతిఁజూడ నేర్తుఁగాకేమ ...

రం. రా. యు. 292 పా. 29 పం.

ఉ. అన్నరపాలువాలుగల కగ్గలమా తెలిసోగ
కమ్మ లా.(ప్రాన్నెల వెన్నెపల్ వెడఁద
రొమ్ము చౌకారపు తేఁటచెక్కులు ...
రా. వి. 4. 20.

రొయి — రొయ్యి. వి. కట్టెలిప్పుమీఁది నిగురు. (శ. ర.)

రొయ్య. వి. మత్స్యవిశేషము.

ఉ. ... పిత్తడికాసు మగ్గుమీఁ,వల్లె యుగండె
రొయ్యపరకాపెగఁ దేఁపలఁబట్టి పెట్టగన్.
ప్రబంధ. 195.

కం. .. అక్కైద ముత్తుపేఁపదు గొ[illegible]నొంపు
[illegible]గె రొయ్యాత్తియపు మీలఁ [illegible]ట్టి నోఁడు.
హంస. 4. 187.

సీ. ... అవిరు రొయ్య యవ తుప్పడాండజ
నామమై .... ఆం. భా. [illegible]. 160.

జ : రొయ్యపువ్వు.

రొయ్యపువ్వు. వి. (రొయ్య + పువ్వు.) ఒక విధమగు రొయ్య చేఁప.

ఆ. రొయ్యపువ్వు గ్రొవ్వి రోధోవసుంధర,
కెగసి తెగిన పగిది నిట్టులేల,
జలతలంబు విడిచి చనుదెంచి వాబుద్ధి,
పువ్వుమేయఁ బెట్టఁ బొందఁగంటి.
వెం. పంచ. 4. 486.

రొయ్యి = రొయి. వి. కట్టెలిప్పుమీఁది నిగురు. (శ. ర.)

రొల్లు. అ. క్రి. ప్రలాపించు. (శ. ర.)

జ : రొల్లుడు.

రొల్లుడు. వి. (√రొల్లు.) ప్రలాపము, రొంజుడు.

సీ. రోజేడు రొంజేడు రొడ్డుడు రొండుడు
రొల్లుడు రజ .... వాఁగఁ జెలఁగనోఁ
బ్రలాపాభిధ. ఆం. భా. 1. 116

రో

రో¹ = రొ. అవ్య. సంబోధనమున తఱచు స్త్రీవాచకముల కనుప్రయుక్తములగు.

ఉ. ... అమ్మరోఁ, రమ్మని బోటికోమలి కర
మ్మనివార్యగతిం దెమల్పఁగన్ ...
[illegible] 130.

క. ఉల్లము జల్లన ముఖమునఁ బెల్లుగ బాష్ప
ములు దొరఁగఁ బ్రేమంబు నహో, వల్లభరో
యనుచును మది, వల్లటిలన్ రాముఁ డుర్విఁ
బడి మూర్ఛిల్లెన్. (భా. రా. కిష్కిం. 55.)

చ. నిటలసుబ్బచన్నులకు నీనెఱిపెన్నెఱులున్న
తీరికన్, సుఖపుం టెలుఁగులకు నియో
గ్రాంసపుఁ [illegible] కిరిరో, యూరుస
ముఖ కప్పురమె యూరికివేసి యొ పట్టుఁ
జీరతే, యూరిసన్నెన పల్లవము లీకపమిత్త
మనోజభోగమే. ఉ. రా. 3. 106.

ద్వి. సిగ్గు లజ్జయుకేవి చెనఁటిరో నన్నుఁ
బగ్గించుచున్నారు పగతురిబ్బంగి ...
రం. రా. యు. 515 పొ. 6 పం.

రో² — రోయి. వి. 1. కుదువ, తాకట్టు, ఆధి.

క. ఇన్నాళ్ల కింత నెట్టక,యున్నను రో దక్కు
వనుచు నాడఁబడు నేఁ దా,నన్నాళ్ల దక్కు
వతనికి, నెన్నఁడు భోగ్యంబు దక్కదే
ధర్మములన్. విజ్ఞా. వ్యవ. 92.

ద్వి. ఇదె వచ్చెఁ బులివలె నీ శివరాత్రి, ముదిత
రో యిశఁబుచ్చె ముత్తెంపుసరుల ...
పండితా. పురా. 122.

2. వేశ్యకిచ్చెడు శుల్కము.

క. రోయిడి యొల్లని భుజగుఁడు, రోయివిడువ
వలయు లంజెరోఁ గొనిముటుకన్, రోయిశఁ
దలఁచిన నిమమడి, పాయక యిచ్చుటయ
తగినపాడి యరయఁగన్.
విజ్ఞా. ప్రా. 109.

శ్లో. శుల్కం గృహీత్వా పణ్యస్త్రీ నేచ్ఛన్తీ ద్విగుణం వహేత్ అనిచ్ఛన్ దత్తశుల్కోఽపి శుల్కహాని మవాప్నుయాత్. (యాజ్ఞ.)

సీ. రో యనఁ బైఁ బడన రొక్క మనఁగను వేశ్యా
భృతికి సంజ్ఞ వెలయుచుండు ...

ఆం. భా. 2. 303.

జ : రోయిడు, రోవాటు. రోవెల, రోవెలఁది.

రో సం. వి = రై.

రోఁకటిపాట వి. (రోఁకలి + పాట) రోఁకటితోఁ దంపునప్పుడు పాడెడిపాట, సువ్విపాట.

ద్వి. వినికల్లిదేవయ్య విప్రులఁజూచి, యనియె
రోఁకటిపాట లట్ల వేదములు ...

బస. పు. 7. 107.

రోఁకటిపోటు వి. (రోఁకలి + పోటు.) రోఁకలితోఁ బొడుచుట.

ఆ. సుజనవినుత గోరుచుట్టుపై రోఁకటిపోటు
దాఁకినట్లు పోతలంప, మొదలశోకజలధి
మునుఁగంగ నందుపై, నీవు పల్కినట్టి నిష్ఠు
రోక్తి. హరిశ్చ. 5. 89.

రోఁకటిబండ. వి. (రోఁకలి + బండ.) 1. శతపది, ఒకపురుగు.

సీ. ఎఱ్ఱ రోఁకటిబండ జెఱ్ఱి మన్దిండి మున్నగు సరి
సృపములం దంతకంబె ...

ఆము. 3. 80.

2. పొన్నులేని చిన్నరోఁకలి. (శ. ర., వా.)

3. క్రోష్టుపుచ్ఛి, నక్కతోక పొన్న (వృ వి.).

సీ. ... క్రోష్టుపుచ్ఛియు నేలపొన్న. నా
నక్కతోఁకపొన్ననఁ బొర్లుగాడివా రోఁకటి
బండనా రూఢికెక్కు. ...

ఆం. భా. 2. 55.

రోఁకలి. వి. జా (సం. గోకిలః) 1 ముసలము, దంచెడు సాధనము.

బ. రోఁకళులు, రోఁకట్లు, రోఁకండులు, రోఁకండ్లు, రోఁకలులు.

చం. పటికపుఱోల ముత్వైదురుఁబ్రా లొగిఁ
బోయుచు గారుకొమ్ము రోఁకటఁ గొని
దంచుచున్ ... కు. సం 6. 704.

ఉ. పిడుగు రేఁగినట్లు రిపుసేనల నెల్లను ముట్టి
రోఁకటన్ మోఁదుచు నాగటం జెగిచి
వ్రాఁచుచుఁ గార్కశముక్తబాణముల్, పైఁ
బొఱఁగించి కూల్చుచును ...

హరి ఉ. 1. 101.

చం. హలమున నమ్మహాస్త్రముల నప్పటికప్పుడు
దుంచుచోఁగ రోఁకలిఁ గయికొంటివౌర ...

దశా. 3, 57.

కం. ఏరీతిం జెనఁగిన నెవ్వా రెఱుఁగరు సీదు
గట్టు వనితామణి రోళ్లా రోఁకండ్లం
జూడిన, కూరము లిపుడింత జూఁచకొన్న
వడఁకునే ప్రభా. 5. 25.

2. గానుఁగలో నువ్వులు మొదలగు వానిని నలఁగఁజేయు సాధనము.

చం. ... పెనుగానుఁగ రోఁకట నిక్షుఖండముల్,
చిదుపుతెఱఁగునం జిదియఁ జేయుఁడు ...

పరమ. 1. 89.

జ ; రోఁకటిపాట, రోఁకటిపోటు, రోఁకటిబండ.

రోఁజు. అ. క్రి. నిట్టూర్చు, ఉచ్ఛ్వసించు.

చం. ... అవవుడు బుట్టలోపలి మహాభుజగేం
ద్రుఁడు రోఁజువట్లు రోఁజె నధిప యవిక్షు
ఖుండు దవచిత్తమువప్పులుకుల్ గలంచి
నన్. భార. శల్య. 2. 94.

ఉ. భంగముపొంది యద్దనుజభామిని దిక్కులు మ్రోయ రోఁజుచున్, ...

క. ఇక్కువచెడి రోఁజి నెత్తురు, ముక్కున వాఁతను స్రవింప ...

భాగ. 11. పూ 1165.

గీ. ... దూరపాత. [illegible] మునపరిశ్రాంతి కతఁ బ్రక్కలెగయంగ రో[illegible] [illegible]ము, [illegible] [illegible].

[illegible]. 1. 153.

వి. అధికశ్వాసము, రొప్పు. శ్వాసము.

సీ. ఈ [illegible] నీరద యపాంగ నెసఁగ శీత- వాయు వూపిరి యూర్పు నా శ్వాసమందు, నొప్పునది దీర్ఘమైన నిట్టూర్పు నంగ, నధిక మగునది రోఁజు రొప్పన దగు హా.

ఆం. భా 1. 60.

సీ. రొండు రోఁజు వగర్పు రొప్పన శ్వాసమౌ ...

ఆం. భా. 2. 127

రోఁజాడు. వి. రొంజుడు, ప్రలాపము.

సీ. రోఁజుడు రొంజుడు రొడ్డుడు రొండుడు ... వాఁగఁజెలఁగ నౌఁ బ్రలాపాభిధ ...

ఆం. భా. 1. 116.

రోఁత. వి. (√రోయు.) 1. ఓకిలింపు. ఏవము, జుగుప్స.

[illegible]మూత్ర పురీషఘర్మజలకీలాలాస్థికల్ భామలం. చేలా రోఁతలువుట్ట నాడుదురు యోగీంద్రుల్ వృథాలాపముల్ ...

నైష. 7. 79.

శా. ...బ,జ్ఞానకూరం బడఁగించినారు తలపోయన్ నాకు రోఁతయ్యె ... మనుచ. 679.

కం. హేయాపాదక వస్తుని,కాయ శ్రవణావలోక కథనంబులచే, నాయతమగు రోఁత మమీ, యేయెడల జుగుప్సయనంగ నింపులఁ దెలుతున్. కావ్యా. 1. 180.

2. రోఁతగలిగించునది దార్థము బాలుని మలము, మొ.

ద్వి. ... చీరపైఁ గిరికిరి చేయ గోరజుఁ, తేర రమ్మనిపిల్చి చేతికిఁ బుత్రు, నిచ్చి యోరతుక యూరోఁతఁ గడిగి, తెచ్చి యిమ్మ[illegible] ...

నవ. 133 బా. పం 20.

[illegible] తెయొకచ్చు[illegible] గపాలమునన్ భుజించి తీ,రోఁతలు పెట్టు, లుండ నిట రోయుదువే యిఁక [illegible]

[illegible]. 103.

3. ఏవగించుమాట. జుగుప్సావహవాక్యము

చం. ... ఈ విధంబున నలయించి పాపయినిఁ బూన్పెను శేరమి యింతరోఁతయున్, విన వలసెంగదా ... సారంగ. 2 [illegible].

4. అపవాదము, నింద.

సీ. ... సడి రోయి రోఁత రొచ్చు, పేరింపు ... నా నపవాద సంజ్ఞయై యరుచుండు.

ఆం. భా. 1. 115.

విశే. ఏవగలిగించునది, జుగుప్సావహము.

రగడ. రోఁతకాపురమునకు వేసరి రొక్క మెత్తి కడంకఁ బూడితిఁ ...

అచ్చ. రా. యు. 64.

ఉ. ఎందఱు రోఁతనేఁత లపుడేగతిఁ జేసిన నిచ్చగించుచున్, డెందము జాయిగాఁగొని గడించిన కష్టపులంజెకూడు నా, కిందక రోసివచ్చితి సహించునె క[illegible]కూడు గ్రక్కునన్. వైజ. 2. 100.

ద్వి. కంజనందనుఁ డతికష్టమైనట్టి,లంజపుట్టువున నీలాగున నమ్మఁ, బుట్టించె నారోఁత పుట్టువుఁ బుట్టి. యట్టె నే గడియింతు నతిహీన ధనము ... ద్వి. పరమ 4. 286 పా.

(శ. ర.) బ. తిట్లు.

రోఁతగించు. అ. క్రి. (√రోఁత.) రోఁతపడు. (శ. ర.)

రోఁతపడు. అ. క్రి. (రోఁత + పడు) అసహ్యపడు, ఎగ్గుపడు.

గీ. ఎంగిలికి రోఁతయుండక మెసఁగువాఁడు, సిరయ
[illegible] ...

శేష. 3. 44.

రోఁతమారి. విశే. (√రోఁత.) ఏవఁగింపు చేయుస్వభావము కలవాఁడు, కలది.

సీ. .... మూసినముఁకి నిర్మోహి స్వామిద్రోహి
దుష్టు రోఁతమారి దోసకారి ...

హంస. 5 113

రోఁక. వి. మూల, కోణము. (శ. ర.)

రోకము. సం. వి. అ. న. 1. రంధ్రము, [illegible]. 2. [illegible], ఓడ. 3. చలనము, [illegible]. పుం. 1. ప్రకాశము, కాంతి. 2. సొమ్మిచ్చి కొనుట.

రోఁకు. వి. వికాసము.

సీ. ప్రవిమల కుసుమసంపదలకు దూరమై రోఁకు
వాసిన మహీరుహాము రీతి ...

నూ. 1. 168.

(శ. ర. పా. రూపుదక్కిన, ముద్రి. పా.)

రోగఘ్నము. సం. వి. అ. న. 1. మందు. 2. వైద్యశాస్త్రము.

రోగము. సం. వి. అ. న. ఓషధి, మూలిక.

రోగభువి. సం. వి. ఈ. స్త్రీ. రోగస్థానము, శరీరము. (విశ్వమ్ము)

రోగము సం. వి. అ. పుం. 1. వ్యాధి, జబ్బు. 2. కుష్ఠౌషధము. (వాచ.)

రోగరాజము. సం. వి. అ. పుం. క్షయవ్యాధి.

రోగశిల. సం. వి. ఆ. స్త్రీ. ఎఱ్ఱపాషాణము.

రోగశ్రేష్ఠము. సం. వి. అ. పుం. జ్వరము.

రోగహారి. సం. విశే. (న్. ణీ. న్.) రోగమును మాన్పువాఁడు, జబ్బు కుదుర్చువాఁడు.

సం. వి. న్. పుం. 1. వైద్యుఁడు. 2. జామచెట్టు. 3. బూడదగుమ్మడి. (వృ. వి.).

రోగి. సం. విశే. (న్. ణీ. న్.) రోగముగలవాఁడు, జబ్బుతోనున్నవాఁడు.

రోగితరువు. సం. వి. ఉ. పుం. అశోకవృక్షము.

రోచకము. సం. విశే. (అ. ఆ. అ.) 1. ప్రకాశింపఁజేయునది. 2. మనోహరమైనది. ఇంపైనది. 3. ఆఁకలి వృద్ధిచేయునది, ఆఁకలి పుట్టించునది.

అ. న. 1. ఆఁకలి. 2. అరటిచెట్టు. 3. రాజపలాండువు. ఎఱ్ఱఉల్లి (వృ. వి.). 4. అవదంశము, ఊరుగాయ. 5. ఒకానొక చెట్టు, గ్రంథివర్ణము (వృ. వి.).

రోచకుఁడు. సం. వి. అ. పుం. గాజుపని, కుందనపుఁ బనిచేయువాఁడు, నగలపైఁ జిత్తరువులు చెక్కువాఁడు. (విశ్వమ్ము.)

రోచన. సం. వి. ఆ. స్త్రీ. 1. సౌందర్యవతియగు స్త్రీ, అందకత్తె. 2 ఒకజాతి గోరోచనము. 3. కెందమ్మి, ఎఱ్ఱతామరపువ్వు.

రోచనకము. సం. వి. అ. పుం. దబ్బచెట్టు.

రోచనము. సం. విశే. (అ. ఆ. ఈ. అ.) 1. ప్రకాశింపఁజేయునది. 2. ఇంపైనది, మనోహరమైనది. 3. ఆఁకలి పుట్టించునది.

వి. అ. పుం. 1. శ్వేతశోభాంజనము (వృ. వి.). 2. పలాండు (వృ.వి.). 3. ఆరగ్వధము (వృ.వి.) 4. దాడిమము (వృ. వి.). 5. కరంజము (వృ. వి.). 6. అంకోష్ఠము (వృ. వి.). 7 కూటశాల్మలి (వృ. వి.).

వ. 1. కోరికను చెందుట, కోరికలీరికలెత్తించుట. 2. ఆకాశము, ఖగోళము

రోచనఫల. సం. వి అ. స్త్రీ. చిర్భిట, దోస (వృ వి.).

రోచనఫలము. సం. వి. అ. పుం. బీజపూరము, మాది (వృ. వి).

రోచని. సం. వి. ఈ. స్త్రీ. 1. ఎఱ్ఱపాషాణము, మణిశిల. 2. గోరోచనము. 3. ఆమలకి (వృ. వి). 4. శ్వేతత్రివృత్తు (వృ.వి). 5. గంధద్రవ్యభేదము.

రోచమానము సం విశే. (అ. ఆ. అ) 1. ప్రకాశించునది. 2. మనోజ్ఞమైనది అందమైనది. వి. అ న గుఱ్ఱపుమెడమీఁద నుండెడి జూలు.

రోచి. సం వి ఈ. స్త్రీ శాకభేదము హిలమోచిక (వృ. వి.).

రోచిష్ణువు సం. విశే. ఉ. 1. ప్రకాశించునది, కాంతిగలది. 2. సొగసుగా నుండునది, అందముగా నుండునది, నవయౌవనము. 3. ఆకలి పుట్టించునది.

రోచిస్సు సం. వి. స్, న. 1. వెలుఁగు, ప్రకాశము, కాంతి.

రోజు. వి (హిం రోజ్) అహోరాత్రము, దినము. (శ. ర., వా.)

రోటిక సం. వి. ఆ. స్త్రీ. రొట్టె, గోధుమాది నిర్మితమైన రొట్టె

రోటు వి. ఈఁచే. (చూ. రోటువోవు) (శ ర.)
జ : రోటువోవు.

రోటువోవు. అ. క్రి. (రోటు + పోవు.) ఈఁచఁబోవు.

ద్వి రోటువోయిన చేయి రొమ్ముమ్రకంపరము,
వాటుఁ గాలును బోటివలెనున్నవడుము ..
ద్వి. హరిశ్చ. ఉ. 1087.

రోడు. అ. క్రి. తగులు, తాఁకు.

ఉ. లాడికి మూఁగు కాకులఁ బలాయనమొందఁగఁ
జేయ వీఁపుపైఁ, ద్రాడువత్రేలు నీఁకె గుది
తాపిన దేహము పేఁడికాళ్ళకున్, రోటి
వశించుతోఁక బలురోమము లంటిన జోటు
టేఁగలున్, గూడిన బంధముం గలిగి కూర్కుచు
నుండొక బక్కగుఱ్ఱమున్. హంస. 5. 80.

రోదనము. సం. వి. అ. న. 1. ఏడ్పు. 2. కన్నీరు.

రోదని. సం. వి. ఈ. స్త్రీ. దురాలభ, తీఁటకపింద (వృ. వి.).

రోదనిక సం. వి. ఆ. స్త్రీ. రోదని (వృ. వి.).

రోదసి సం. వి ఈ. స్త్రీ. 1. భూమ్యాకాశములు, మన్నుమిన్నులు. 2. స్వర్గము. 3. భూమి 4. ఆకాశము .

క. సీచానంబున విస్మితులై దైవతయక్షసిద్ధ లక్షి
వక్షణ మత్యాదరమునఁ జేసెరిదే, రోదసిసమ్మ
ర్దముగ నరుగుదెంచి తగన్.
భార. ఆశ్వ. 4. 240.

రోదస్సు సం. వి. స్. న 1. స్వర్గము, 2. భూమి.

రోదించు. సం. అ. క్రి. రోదనముచేయు, ఏడ్చు. (శ. ర.)

రోధకము. సం. విశే. (అ. ఆ. అ) ఆఁపునట్టిది. అణఁచునట్టిది.

రోధనము. సం. వి. అ. పుం. అంగారకగ్రహము. న ఆఁపుట.

విశే. (అ ఆ. అ) ప్రతిబంధకముచేయునది.

రోధము సం. వి. అ. పుం. 1. ఆఁపుట, ఆటంకపఱచుట. 2. ముట్టడి, ఆవరణము. 3. గట్టు, తీరము.

రోధస్సు సం. వి. స్. న. 1 గట్టు, తీరము. 2. కుడ్యము, గోడ 3 అంతరిక్షము, ఆకాశము. 4. [illegible]ణము, ముట్టడి. 5 ఆఁపుట, ఆటంకపఱచుట.

రోధించు. సం. స. క్రి. అడ్డగించు. (శ. ర.)

రోధో(ధ)వక్ర. సం. వి. ఆ. స్త్రీ. (రోధస్ + వక్ర.) 1. నది, ఏఱు. 2. వేగవతియగు నది, వడిగల యేఱు.

రోధోవక్రము. సం. వి. అ. పుం. వడిగల నది.

రోధ్రపుష్పము సం. వి. అ. పుం. మధూక వృక్షము, ఇప్ప (వృ. వి.).

రోధ్రపుష్పిణి. సం. వి. ఈ. స్త్రీ. మాతకి వృక్షము, ఏఱుజాజి (వృ. వి.).

రో[illegible]. సం. వి. అ. పుం. రో[illegible] (లొద్దుగ. వృ. వి.) పుం. న. [illegible] అంగారదము.

రోపకుఁడు. సం. వి. అ. పుం. రోపణము చేయువాఁడు.

రోపణము. సం. వి. అ. న. 1. లేనిదానిని మోపుట, ఆరోపించుట. 2. పైరుచేయుట. మొక్కలు పాతుట. 3. పుట్టించుట. 4. ఒకానొక యంజనము.

రోపణీవర్తి. సం. వి. ఈ. స్త్రీ. ఒకానొక యంజనము, నేత్రాంజనవటి.

రోపము. సం. వి. అ. పుం. 1. ఆరోపించుట. 2. పైరుచేయుట, మొక్కలు పాతుట. 3. బాణము. న. 1. రంధ్రము. గుహాబిలము

రోపితము. సం. విశే. (అ. ఆ. అ.) 1. పాతఁబడినది, నాటఁబడినది. 2. ఆరోపితము, ఆరోపణ చేయఁబడినది.

రోమంథము. సం. వి. అ. పుం. 1. నెమరు వేయుట.

రోమకందము. సం. వి. అ. పుం. పిండాలువు, చాఱకంద (వృ. వి.).

రోమకము. సం. వి. అ. న. 1. పాంశులవణము. 2. ఒకజాతి సూదంటుఱాయి.

రోమకూపము. సం. వి. అ. పుం. న. రోమరంధ్రము, చర్మముమీఁది రోమరంధ్రము.

రోమకే(శ)సరము. సం. వి. అ. న. సురటి, వింజామరము.

రోమగుచ్ఛము. సం. వి. అ. న. వింజామర, సురటి.

రోమభూమి. సం. వి. ఇ. స్త్రీ. రోమస్థానము. చర్మము.

రోమము. సం. వి. న్. న. దేహము మీఁద నుండెడి వెంట్రుక, ముఖము శిరము దక్కఁ దక్కిన దేహమందుగల వెంట్రుక. 2. పక్షుల యీఁక. అ. పుం. 1. బిలము, గుహ, 2. జలము, నీరు. (విల్యమ్సు.)

రోమరంధ్రము. సం. వి. అ. న. రోమకూపము.

రోమరాజి. సం. వి. ఇ. ఈ. స్త్రీ. రోమావలి, నూఁగారు.

రోమలత. సం. వి. ఆ. స్త్రీ. రోమావలి, నూఁగారు.

రోమవికారము. సం. వి. అ. పుం. పులకరించుట, గగుర్పాటు.

రోమవిక్రియ. సం. వి. ఆ. స్త్రీ. పులకరించుట, గగుర్పాటు.

రోమశము సం. విశే. (అ. ఆ. అ.) రోమములు గలది, బొచ్చుగలది. వి. అ. పుం. 1. గొఱ్ఱెపోతు. 2. పంది 3. పిండాలువు, చాఱకంద (వృ. వి.). 4. [illegible] నాచు (వృ. వి.).

రోమశి. సం. వి. ఈ. స్త్రీ. ములుదోస (వృ.వి.). (శ. ర.)

రోమహర్షణము. సం. విశే. (అ. ఆ. అ.) పులకరింపఁజేయునది, గగుర్పాటు గలిగించునట్టిది, భయము పుట్టించునది. వి. అ. న. గగుర్పాటు, రోమాంచము. పుం. విభీతకవృక్షము, తాండ్ర. (వృ. వి.).

రోమహర్షణుఁడు. సం. వి. అ. పుం. శౌనకునకుఁ బెక్కు పురాణములు వినిపించినవాఁడును వ్యాసశిష్యుఁడు నగు సూతుఁడు, లోమహర్షణుఁడు.

రోమహర్షము. సం. వి. అ. పుం. గగుర్పాటు, గగుర్పొడుచుట.

రోమాంచము. సం. వి. అ. పుం. (ఆనందము, భయము, ఆశ్చర్యము మొదలగు వానివలన) ఒడలు పులకరించుట, గగుర్పాటు, గగుర్పొడుచుట.

రోమాంచితము. సం. విశే. (అ. ఆ. అ.) గగుర్పొడుచునది, లోమాంచితము.

రోమాళి. సం. వి. ఈ. స్త్రీ. 1. నూగారు. బొడ్డుపైభాగమునందు పుట్టుపైనుండెడి వెండ్రుకలవరుస, రోమరాజి. 2. తారుణ్యము, యౌవనము.

రో[illegible]. సం. వి. అ. పుం. సిందువారవృ., వావిలి. (వృ. వి.)

రో[illegible]వృక్షము. సం. వి. అ. పుం. కుంభివృక్షము [illegible] (వృ. వి.).

రోమావళి. సం. వి. ఇ. ఈ. స్త్రీ. రోమాళి.

రోమోద్గమము. సం. వి. అ. పుం. పులకరించుట, గగుర్పొడుచుట, గగుర్పాటు.

రోయి = రో². వి. (సం. రాః) 1. వేశ్యకిచ్చెడి శుల్కము.

కం. రోయిడి యొల్లని భుజగుఁడు, రోయి విడువ
వలయు లంజె రోఁగొని మరలన్, రోయి
దఁదలఁచిన నినుమడి, పాయక యిచ్చు
టయ తగినపాడి యిరయఁగన్.

విజ్ఞా. ప్రా. 109.

ద్వి. పాయక రోయి మాపటఁతికి నిచ్చి, వేయేసి
మాడలు విప్రేంద్ర యనుడు ...

పండితా. మహిమా 281 పు.

ఉ. రోయిడఁ బంచువారు ... ... రోయి
పొల్తులఁ గావఁగ రోయువార
లన్ .. కు. సం. 8. 138.

2. ఉడువ, తాకట్టు.

కం. రోయి[illegible] వడ్డి కిచ్చినఁ, బాయక నెల
నెల వడ్డిభాగము గొనినన్, న్యాయమగు
మిగులఁగొను టన్యాయం బొడఁబడని
చోట నభినవదండీ. విజ్ఞా. వ్యవ. 64.

3. చేబదులు.

కం. రోయిఁ గొని పెట్టఁబాలక, ప్రాయిఁడై
యరుగునతఁడుఁ బరదేశము దాఁ బోయి
నతఁడు మూఁడు నెలల్, పోయిన తుదివడ్డి
సహితముగఁ బెట్టదగున్ ...

విజ్ఞా. వ్యవ. కాం. 69.

4 జూదమునం దొడ్డెడు పందెపు ధనము.

కం. దగయంటి రోయిఁగా జూ, దమున నీతోఁ గాడఁ
గడఁగెదను ... భార. అర. 2. 41.

5. రోయివెలఁది.

రోయించు. స. క్రి. (√రోయు.) రోయఁజేయు, వెదకించు.

ఆ. చరులఁ బనిచి వైరిచరుల రోయించుట,
నెమ్మనమున వెఱఁగి నమ్మకునికి, కాంక్ష
యోగమునకుఁగా శత్రువైనను, నవిశ్రమట్ల
యునికి నయవిధంబు. మార్క. 8. 128.

రోయిడు. (రో² + ఇడు.) స. క్రి. తాకట్టుపెట్టు.

కం. మడివాలోఁడయని వస్త్రము, వడఁబఱచిన
వమ్మిఁకొనినఁ దా రోయిడినన్, బడిదియ
వెట్టినఁ గిట్టిన, వడరఁ బణత్రయము దండు
వరువఁగ వలయున్. విజ్ఞా. ప్రా. 61.

సీ. ఆసి రోయిడి తల్లి నాఁగి బిడ్డల వమ్మి ...
దశకు. 6. 95.

ద్వి. వీరభద్రునియాత్ర వెంఁడులు వోవ, వారి
ముల్ రోయిడి యరిగె మాబిడ్డ ...
పండితా. పురా. 122. ప్రా.

రోయివెలఁది = రోవెలఁది. వి. (రోయి + వెలఁది) భోగముది, వేశ్య.

గీ. భాగ్యహీనుఁడు రిక్తహస్తములు రోయి,
వెలఁది చనుదోయి నిండుకుండలు కులంబు,
తరుణిఫాలంబు చవుతిచందురుఁడు వేశ్యం
నుదురు వానికిఁ బ్రతిపదిందుఁడు నయ్యె.
పాండు. [illegible]. 11.

రోయు. అ. క్రి. 1. అసహ్యపడు, ఏసడు.

కం. మాసిన చంగులు దనుఁ గని, రోసి న డెందం
బుఁగాఁ గడు వెఱుఁగంది, ద్వేషిన మద
నుఁడు ధృతి, వాసిన బెగడొందు సింహ
బలుఁ డిట్టట్టెడన్. (భార విరా. 2. 62.)

సీ. ... వారు సహింప రెగ్గు, సేయుదు రేను
రోసితి వారితోడి పొత్తుల్లఁ గపటంబు
సేయుచు శరీర,భారంబు విడిచెదన్ ...
భార. ఆది. 2. 125.

చం. అనిమిషవాహినీతనయు నస్త్రగురున్ ...
దత్తిఁ గర్ణుని రణధర్మహీనతకు రోయక
చంపిన భంగులున్ ...
భార. శల్య. 2. 385.

ఉ. ... పూఁత యొవర్చుకొంటి శవభూతిఁ గపాల
మునన్ భుజించి తీ,రోఁతలు పెక్కులుండ
నిట రోయుదువే యిఁక భక్తవత్సలా.
కాశీ. 3. 100.

2. వెనుదియు, సంకోచించు.

కం. అనవుడు గురుఁ డిట్లనుఁ గర్ణునిచందము
మున్న గడఁగు రోయఁడు పోఁజన్ ...
భార. ఉద్యో. 4. 285.

ఉ. రోయఁ దొఁకించుకేనియు మరుత్పతి యన్య
కళత్రదూషణా, న్యాయము సేయ మన్మథ
మదాంధత నాశ్రమభూమిఁ గొక్కరో,
కోయని కూయఁడే ... నైష. [illegible] 79.

కం. గోవధము సేయు తుఁకల, దైవంబవు నీవు
మొదలఁ దక్కఁగ పాంథ,స్త్రీ వధము సేయ
రోయుదె, సీ వర్తనమేమి చెప్పు సింహైరి.
మనుచ. [illegible]. 42.

స. క్రి. అసహ్యించుకొను.

దండకము. ... వారిం దగన్ జూచి బిక్కైదు
చందంబులన్ రోసి యుల్లాసి ...
సిలా. [illegible]. 41.

కం. దోసముసకుఁ బనిలేదఁట, నా సొమ్ములు
వీరికిం దివం బని గలదే, రోసితి సంసా
రముఁ దెగఁ,గోసితి మొదలంట బందుగుల
తగులెల్లన్. వాల్మీ. 2. 1[illegible].

కం. ... వనజాతేక్షణల రోసి వసుధేశుఁ డనున్.
విక్ర. [illegible]. 25.

ద్వి. కంతునికోలల రోసి కన్నులు మూసి, చింత
లొక్కటి చేసి శివుఁ దలపోసి ...
ద్వి. హరిశ్చ. ఉ. [illegible]. 64.

2. విడుచు.

సీ. .... మీకు, రోయక యహితంబు సేయ నన్
బంచినఁ జనుదెంచి యేను మీ తనయు
నందుఁ, బతిబుద్ధిఁ దాల్చి ....
భార. ఆది. 6. 211.

తే. పరల సౌమిత్రమ్ముటకు బహు మథనపడిన,
యష్టజాని రోసి పూ ఁకా పైఁ హెరెను,
[illegible]ట్టుమోపి రవంగఁ గచ్ఛపముమీఁద, గట్టి
నిల్చె సురాసురగణము లపుడు.

దశా. 2 197.

కం. ఇల్లోకంబున జనములు, రోళ్లన్ రోకండ్లఁ
బాప రోయక మఱియున్, వెల్లివిరివిగాఁగ
దిరిగిన, గళ్లకు వయగారి మెలఁతుకం గొని
పోయెన్. వరాహ. 7. 22.

సీ. ఆయుధంబులువేసి హుంకారములు రోసి
మ్రొక్కువారును బుట్ట లెత్తువారు ....

వరాహ. 3. 47.

సీ. .... చిలుకపొప్పళి రోసి సరిగంచు పసరు
పొప్పళికుచ్చెల చెఱంగు వలువగట్టి ....

శుక. 1. 257.

3. నిందించు.

చ. ఘనతర శోకవేగమునఁ గన్నుల నీళుల
నించి యాసుయోధను నవిసీఁయుఁ విపవ
ధర్మతనూజుఁడు సంధిగోరి ప్రల్కిన తగవుం
గడంగి యనికిం దలకొన్న నిజోద్యమంబుఁ
దోఁచిన మదిఁ దిట్టుచున్ వినుతిసేయుచు
రోయుచు నుండె నయ్యెడన్.

భార. భీష్మ 3. 156.

కం. వాసవసుతుఁ డాలింగముఁ, బాసి చనఁగలేక
గాసిఁబడియుం దమఁదా, రోసియుఁ బలు
నిట్టూర్పులు, సేసియు నాడెల్ల నుపవసిం
చుచుఁ జనియెన్. కాళ. 4. 84.

చం. ధరణిజ నిందునందును బదంపడి రోసి
వృథార్తి రోసి ధీసురుచిరుఁడైన మారుతి ...

చం. రా. 7. 31

4. వెఱకు

కం. చిరు రోయు తీఁగకాళ్లఁ, బెనఁగెం బావనుమఁ
బొంగి భీమస్రుఁడు

భార. ఆది. 8. 220.

ఉ. ... కప్పుఁ పుచిప్పటనంటులనీడరీఁగు రా,
కన్నెల రోయు నన్నెకుఁ గన్నులు
మూయుచు ... వసు. 1. 112.

ఉ. చుక్కలు తోడుతోడఁ దలచూపఁ
దొడంగె మనోభవుండు వింటెక్కిడి చక్రవాక
ముల యిక్కలు రోయఁగఁ జొచ్చె ...

భార. విరా. 2. 519.

చం. ధరణిజ నిందువందును బదంపడి రోసి
వృథార్తి రోసి ధీసురుచిరుఁడైన మారుతి ...

చం. రా. 7. 31.

5. చొచ్చు, ప్రవేశించు.

మ. ఉఱు కంభోనిధి రోసి వేదముల కుయ్యాల్
దైన్యముం జూచి వేగఱు లల్లార్చి ముఖంబు
సాఁచి బలువీఁకం దోఁక సారించి ...

భాగ. 8. 730.

కం. శ్రీరమణభిఖుహారస, రోరుహసద్గంధలహరి
రోసి చరించున్, సారెకు నై వచ్చుట శిశిర
సమీరము లఖిలైకసుఖముమీఱఁగ నెపు
డున్. వాల్మీ. 1. 72.

6. తలఁచే, భావించు.

కం. శకుని విను సమరథుఁడు పాండుకుమారుల
తోడ నెప్పుడుం బగగొని వారికిఁ గీడ
రోయు ... భార. ఉద్యో. 4. 227.

జ : రోఁత, రోఁతగించు, రోఁతపడు, రోఁతల
మారి, రోయించు.

రోయెలనాఁగ. (రో + ఎలనాగ.) వి. వేశ్య,
పణ్యస్త్రీ.

కం. తనకిని తేల్పు రోదనంబు, నాఁగను దగులు
కొని నాఁడునాఁటికిఁ గోర్కుల్, తీఁగలు
సాగఁగ మన్మథ భోగంబుల మనసు తృప్తిఁ
బొందిన పిదపన్. పి. శకుం. 2. 144

రోరుద. సం. వి. అ. స్త్రీ. అతిశయరోదనము, పెద్దయేడుపు.

రోలంబము. సం. వి. అ. పుం. భ్రమరము, తుమ్మెద

రోలప సం. వి. అ. పుం. పానీయామలకము, నీటియుసిరిక. (వృ. వి)

రోవాటు. వి. (రో² + పాటు.) వేశ్యావృత్తి, లంజెకిచ్చెడి సొమ్ము.

కం. మీ వెలఁది కూడఁబెట్టిన, రోవెలఁ జేయింపు
కొంటిరో మీ కెవరో, రోవాటున నిడిరో
విటుల్, తాఁ బెట్టిదో యనిన వేశ్యతల్లి యతని
త [illegible]

రోవి. వి. వృక్షవిశేషము

ద్వి. [illegible] మోపుల [illegible],
రావులు నిప్పలు రాణఁ దలిర్పన్ ...
యయా 2 18.

రోవెల వి. (రో² + వెల.) వేశ్యకిచ్చు ధనము.

చం. నలపులె యిక్కలంజియల నమ్మిన రోవెల
వంటఁ బెక్కువ, [illegible]పనికిడు .. చకటి పర్వె
మర్వడన్. కవిక. 4. 86.

ఉ. రోవెల్లనీఁగి వేఁడొకని రోయుఁదగన్ ...
కు. సం. 8. 58.

చం .. వెలయాఁడ్రు పిల్తురే, కులజులైన మున్ను
దమకుం బ్రకృతంబుగ నిచ్చువట్టి రో, వెల
కధికంబు నొక్కయిఁ బీసము కాసును జేతి
కిచ్చినన్.
(వైజ. 2. 61. శుక. 3. 64.)

రోవెలఁది. వి. (రో² + వెలఁది) వారాంగన.

చం. పలుఁగడి చల్వఁదాల్చి పయనంపుటలంతలు
నిద్రఁ జెందు రో. వెలఁదుల లేపఁగొంకి ..
కువల 2. 110.

రోషణము సం. వి అ. పుం. 1 ఒరగల్లు, సీటురాయి 2. పాదరసము. 3. ఊషరక్షేత్రము, చవిటనేల.

రోషణుఁడు. సం. విశే. (అ ఈ. అ) కోపశీలముకలవాఁడు, ముక్కోపి, సులభముగా కోపమువచ్చువాఁడు.

రోషము. సం వి. అ పుం కోపము, కినుక.

రోషించు. సం. అ క్రి రోషపడు, కినియు.
(శ. ర.)

రోసగాఁడు విశే. (రోసము + కాఁడు) రోషవంతుఁడు రోషముగలవాఁడు.

ఉ. ఆయన యొంటిగాఁడు వెలయాఁడ్రతగుల్ల
లవారు వాఁడిమిం, బోయినచో. మాట
పాలసొచ్చము సైఁపని రోసగాఁడుగా,
యీయెడ నేమి పుట్టునో ...
శుక. 3 150.

రోసము. వి. (సం. రోషః.) కోపము.

ఉ. ... అంతఁతకు రోస మీసు బెరయన్
ధరణీశుఁడు లేచెఁ జెచ్చెరన్ ...
ఉ. రా. 3 146.

గీ. బేంజపు గట్టి జంత పాతూరిసంత, చలము
సాధించు దిట్ట రోసాలపుట్ట ...
శుక. 3. 18.

సీ. గురుఁడుగాఁడే శస్త్రధరుఁ డధికంబెన్నఁ దశ
కేల నీరోస మనియె వొకఁడు ...
దశా. 3. 152.

ఇ : రోసగాఁడు, రోసించు.

రోసించు అ. క్రి. (√రోసము) రోషి చే, కినియు, రోషపడు.

కం. ఆ సమరప్రౌఢికి మది, రోసించి విదేహావర వసుధ చమూప్రాగ్రేసరులకుఁ జెయివిచిన, [illegible] శకలంబులు [illegible] నొసఁగెన్.

విక్ర. 4. 109.

రోషు. విశ. పలుగాకి, దుష్టుఁడు.

సీ. [illegible] సుమామళమును దూబ కొంపచెఱువు, [illegible] గేసియ చెరువవేట రోసు, బడియ పక్ష్యంబును భ్రష్టు మడియవేట, పెయ్యిక [illegible] నా పెనలమారి.

హంస. 5. 113.

రోసుబడి. విశ రోఁతగొట్టు.

(స్త్రీ..) [illegible]వు ఏమి రోసుబడిగా నున్నావు! (శ. ర.)

రోహంతము. సం. వి. అ. పుం. 1. వృక్షము, చెట్టు. 2. ఒకానొక వృక్షము.

రోహంతి. సం. వి. ఈ. స్త్రీ. 1. లత, 2 ఒకానొక లత.

రోహణము. సం వి. అ. పుం. లంకలోని పర్వత విశేషము.

న. 1. ఎక్కుట, ప్వారిచేయుట. 2. బయలుదేఱుట, ఉద్భవించుట. 3. పురుషుని వీర్యము, శుక్రము.

రోహము సం. విశ. (అ. ఆ. అ) 1. మొలచునది, మొలక యెత్తునది. 2. ఎక్కునది, ఆరోహించునది.

వి. అ పుం 1. ఎక్కుట, ఆరోహణము, 2. మొలక, అంకురము.

రోహి. సం. విశ. (న్. ఈ. న్.) 1 మొలచునది, పెరుగునది. 2. ధార్మికుడు.

వి. న్. పుం. 1. రోహితము. 2. వటము. (వృ. వి.).

న స్త్రీ 1 వృక్షము 2 [illegible]ము, విస్తు

రోహిణము సం. వి అ పుం 1. [illegible]ము. (వృ వి).

2. రోహితకము. 3. భూతృణము. (వృ వి.). పగటి యొక్క పదునైదు భాగములలో తొమ్మిదవ భాగము. (వాచ.)

రోహిణి. సం. వి ఈ స్త్రీ 1. ఎఱ్ఱని యావు. 2. గోవు, ఆవు 3. అశ్విన్యాది వాల్గవ నక్షత్రము. 4. బలరాముని తల్లియు వసుదేవుని భార్యయు నగు రోహిణి. 5. తొమ్మిదేండ్ల సంవత్సరముల వయస్సుగల కన్యక. 6. మెఱుపు. విద్యుత్తు 7. గలరోగభేదము, [illegible]. కటుకరోహిణి (వృ. వి.). హారీతకి (వృ వి.). సోమవల్కము (వృ. వి) మంజిష్ట (వృ. వి.). కాశ్మీరి (వృ వి.). సురభికవ్య (వృ. వి.). రోహిత వర్ణమైన స్త్రీ. (వాచ.)

రోహిణీపతి. సం. వి. అ. పుం 1. చంద్రుఁడు. 2. వసుదేవుఁడు.

రోహిణీరమణము. సం. వి. అ పుం. వృషభము, ఎద్దు. (విశ్వము.)

రోహిణ్యష్టమి. సం. వి. ఈ స్త్రీ కృష్ణాష్టమి.

రోహితము. సం. విశ. (అ. ఆ. ఈ. అ) 1 అగ్నిహోత్రుని వాహనము. 2. ఎఱ్ఱనిది, ఎఱుపు రంగు గలది. - వి అ. పుం. 1. ఎఱుపు రంగు. 2. కేసరి మృగము. 3. ఎఱ్ఱ [illegible]ము. 4. ఒకజాతిచేఁప. 5. రోహితవృక్షము. న. 1. రక్తము. 2. కుంకుమపువ్వు. 3. తిన్నని యింద్రధనుస్సు

రోహితాశ్వుఁడు. సం. వి. అ. పుం. అగ్ని. హరిశ్చంద్రుని పుత్రుఁడు, లోహితాస్యుఁడు. (శ. ర.)

రోహితుఁడు. సం. వి. అ. పుం. హరిశ్చంద్రుని కొడుకుపేరు.

రోహిత్తు. సం. వి. త్. పుం. 1. సూర్యుఁడు. 2. ఒకజాతి చేఁప.

స్త్రీ. 1. లతాభేదము. 2. మృగి, ఆఁడులేడి.

రోహిషము. సం. వి. అ. పుం. 1. ఒకజాతి చేఁప. 2. ఒకజాతి లేడి, మృగభేదము. 3. తృణవిశేషము.

రౌ

రౌక్ష్యము. సం. వి. అ. న. 1. రూక్షత్వము, కాఠిన్యము. 2. శుష్కత్వము, ఎండుట.

రౌచ్యము. సం. వి. అ. పుం. బిల్వదండము, మారేడుదండము. (వైద్యమ్సు.)

రౌచ్యుఁడు. సం. వి. అ. పుం. ఒకానొక మనువు, పదుమూఁడవ మనువు.

రౌతు = రవుతు. వి. (హిం. రాహుత్తః) సాది, గుఱ్ఱపుస్వారిచేయువాఁడు.

శా. ... ధారాపంచకభావనం జెలఁగు గంధర్వంబుఁ ద్రొక్కించు బల్ బీరంపున్ నెఱ
రౌతు .... ఆము. 4. 31.

ఉ. పలుకులు నేయునేల నినుబాల కనుంగొని
పంతనుంపియున్, జిలుకపటాణరౌతు స్వార
చేసె ... ఉ. రా. 1. 200.

రౌద్రము. సం. విశే. (అ. ఆ. ఈ. అ.) 1. తీవ్రమైనది, కోపముగలది. 2. భయంకరమైనది. వెఱపుగలిగించునది. 3. (మంత్రము లేక సూక్తము) రుద్రుని సంబోధించునది లేక స్తుతించునది. - వి. అ. పుం. 1. తీవ్రత, కోపము. 2. రౌద్రరసము. (నవరసములలో నొకటి) న. 1. కోపము, క్రోధము. 2 భయంకరత్వము. (క్రూరత్వము.) 3. వేఁడిమి, ఉష్ణత, 4. ఎండ, ఆతపము.

రౌద్రి సం. వి. ఈ. స్త్రీ. 1. దుర్గ, పార్వతి. 2. రుద్రజట (వృ. వి.). - ఇ. పుం. అఱువది సంవత్సరములలో నొకటి, సిద్ధార్థి తరువాతిది.

రౌప్యము. సం. వి. అ. న. వెండి.

రౌమకము. సం. వి. అ. న. లవణవిశేషము. ఒకరకపు ఉప్పు.

రౌమము. సం. వి. అ. న. లవణభేదము, సాంభరి లవణము.

రౌరవము. సం. విశే. (అ. ఈ. అ.) 1. రురుచర్మము. (కృష్ణ మృగచర్మము)తోఁ జేయఁబడినది. 2. భయంకరమైనది. 3. చంచలమైనది. 4. మోసముచేయునది, ధూర్తమైనది. వి. అ. పుం. ఒకానొక నరకము, నరకవిశేషము. - న. ఒకానొక సామము.

రౌలు = రవులు. అ. క్రి. (నిప్పు) మండు.

ఇ : రౌలుకొను, రౌలుకొలుపు, రౌలుకోలు, రౌలుచు.

రౌలుకొను. అ. క్రి. (రౌలు + కొను.) (స్వార్థమున) రగులు. (చూ. రౌలుకొల్పు)

రౌలుకొలుపు(ల్పు.) స. క్రి. (√రౌలుకొను.) మండునట్లుచేయు, రగులునట్లుచేయు.

చ. నుతులకు చుఱుక్కునం దినువు బోఁకెడు
వన్నెల రౌలుకొల్పుచున్ ... అవఁగఁ
బొచ్చె దెమ్మెగలు ...

చంద్ర. 4. 110. (వ్రా. పా.)

రౌలుకొల్పు. ముద్రి. పా)

రౌలుకోలు = రవులుకోలు. వి. (√ రవులుకొను.) రగులుకొనుట.

రౌలుచు. = రవులుచు. స. క్రి. (√రౌలు.) రగులుకొనఁజేయు.

రౌహిణము సం వి అ పుం 1. చందన వృక్షము 2. కాలభేదము రోహిణము

రౌహిణేయము సం వి అ. పుం. 1. ఆవు దూడ. 2 మరకతము 3. బుధగ్రహము 4. శనిగ్రహము 5. కాలభేదము - న 1. ఉచ్చై మరకతము, రోహిణము.

రౌహిణేయుఁడు. సం. వి అ పుం 1. బల రాముఁడు 2. బుధుఁడు, (గ్రహము) 3 శని.

రౌహిషము సం వి ష. పుం 1 మృగ భేదము, కొండగొఱ్ఱె 2 ఒకజాతి మత్స్యము 3 ఒకజాతి తృణము, కామంచి.

రౌహిషి సం. వి. ఈ స్త్రీ 1. రోహిషజాతి యాఁడుజింక 2. లత. 3 ఒకదినుసు దూర్వా తృణము, దూర్వ. (వృ. వి.)

అ

అ వి ఒకానొక యక్షరము.

(ఇది దక్షిణదేశభాషలందుఁ గనవచ్చుచున్నది)

అంకాట వి (అంకు + ఆట) జారత్వము చేయుట.

సీ. జెటుతిట్టుట మేనుముట్టి నోవడుచుట
నొ...ట అంకాట సాహసంబు, ... జనులు
కోఁవచ్చి సభఁజెప్పుదురు దీనిఁ దెలియనడిగి
ఒభుడు తీర్పుచేయు. విజ్ఞా వ్యవ. 17.

అంకాడు అ క్రి (అంకు + ఆడు) అంకు సేయు, జారత్వము చేయు.

గీ. ఇతఁడు కలఁద్రాగె అంకాడె నెలఁగి దిరిగె,
నిలిచి మూత్రించెఁ జండాలలనఁగూడెఁ,
గూఁతు రమియించెఁ దేఁవాటు గొట్టెఁ బ్రజ
లఁ, జెచురాజుల సేవించెఁ జెటిచెఁ గుంము.
శివరా. 4. 34.

సీ. వలదనఁగా నొరువనితతో నొక్కింత
దాఁ బక్కవేని శతద్వయంబు, వారించు
చెలిఁగియు వారిద్దఱును మాటలాడిరేనియును
అంకాడినట్లు .. విజ్ఞా. ప్రా 116.

ద్వి వేయేల ప్రేవాడ వెన్న మ్రుచ్చిలుచుఁ
బోయి అంకాడదే పొలఁతులతోడ ...
బస పు 6. 880 పం.

అంకు వి జారత్వము.

సీ. జనులొక్క లెక్కఁ దొల్లి సమయంబు ఓ...వఁ
జేసి క్రూరతయు మ్రుచ్చిమియు అంకు,
సైఁపక .. భార. శాం 257.

సీ ఆచార్యుఁ డనక భార్యకుఁ దప్పినప్పుడు పొడు
గల నీఅంకు పొడువదయ్యె ...
పి, శకుం. 3 184.

జ. అంకాట, అంకాడు, అంకుబోతు, అంకు టాలు, అంకుతడక, అంకుతెగులు, అంకు మగఁడు, అంకురాట్నము. అంకులాఁడి, అంకులాఁడి, అంకువెలఁది, అంకెద

అంకుఁబోతు. వి. జారిణి, జారుఁడు.

సీ. అంకుఁబోతునకు సద్వ్రతనిష్ఠలేటికి వానివి
యేమిటికి దుర్వర్తనునకు ... రామలిం. 33.

అంకుటాలు వి. (అంకు + ఆలు) వ్యభిచారిణి, జారిణి. (శ. ర.)

అంకుతడక. వి. (అంకు + తడక) మిక్కిలి జారత్వముగల స్త్రీ.

ఉ. ఈలువు వంగడంబుగల చీఁకవరాలని యోలి
రొక్కరొక్కలిడె యెట్టి అంకుటడకన్
వఁచియించితి దీని నక్కటా ...
వెం. పంచ. 4. 507.

అంకుతెగులు. వి. (అంకు + తెగులు) సుఖ రోగము, మేహ రోగము. (శ. ర.)

అంకుమగఁడు. వి. (అంకు + మగఁడు) ఉపపతి, జారుఁడు.

గీ. మగనిరాక మెఱిఁగి మగువ యొయ్యన లంపు
మగనిఁ బెఱ్ఱ యింటిమఱుఁగున నుంచఁ, గల్లు
నోలెమువను గడియించి యామీఁద. గంప
ఁ బ్ర్యవెట్టెఁ గదలకుండ. (భల్లా. 1.) (శ ర.)

అంకురాట్నము. వి (√ అంకు.) జారిణి, లంజె.

సీ. ... అంకురాట్నాలకును కుంతరండలకను, ..

గీ. ప్రోభిలసమున చేడ్పడి ద్రాజవాని, గడవ
వీండ్ల కెకాక సత్కవుల కవునె ...

వేణు. శ. 88.

అంకులగొండి. విశే (అంకుల + గొండి) అంకుతనపుస్వభావముగలది

ద్వి బొంకుల పిడుగులు అంకులగొండ్లు, ఎన్నె
కత్తెలు నాంచవనితలు మఱియు ....

పండితా. పురా 116. పా.

అంకులాఁడి. (√అంకు) వి. జారస్త్రీ, లంజె.

ఆ దొంగతనము అంకుదొరయను జగతిని, అంకు
లాఁడి కింత శంకపుట్ట, దొంగకెన్న వేవెలుం
గొప్పుగా నట్టి, ... వేమ. 1. 155.

అంకువెలఁది వి (అంకు + వెలఁది) జారిణి.

కం. పంతపురక్కసిమూఁకల, అంతు లుడిగె
నెలమి గనిరి అంకువెలందుల్ ...

అచ్చ. రా సుం. ౪.

అంకె. వి. 1. ఎద్దు మొదలగునవి చేయు ధ్వని.

కం. చెలఁగు పటుసింహనాదములు అంకెలు
గాఁగ వారు పొలిచిరి వృషభంబుల క్రియ
నొండొరులకు మార్కొనలయుచుఁ దాఁకుచు
మదోత్తరభరోజ్జ్వలులై.

భార. ద్రో. 4. 171.

ఉ అంకెలు గర్జలై యుడర యాహ్వానసంబున
నొందుఁ బర్వ నిశ్శంకవిలోక వైకృత
కృశానుశిఖల్ దెసలెల్లఁ గప్పఁగా ...
... యడూద్వహులై ... యఁగుబవన్.

హరి పూ. 8. 44.

ద్వి అంతుగా నాఁబోతు అంకెవేసినను, గంతులు
దక్కునే కంఠీరవంబు ...

వ మిసమిసమెఱయు సస్యంబు లాస్యంబులం
జరిపించి గర్వించి అంకెలువేయు జింకలును.

చిత్రభా. 3. 135.

2. ధ్వని.

మ. .. మహోత్సాహంబువం దేరు వెక్కి
యనేకంబులు తూర్యముల్ దిశల అంకెల్
వ్రేయఁజేయన్ ... రామా 8. 242.

3. కేక, అఱపు.

ఉ. ... కవితసాఁ మెఱుఁగక సారెసారెకు,
స్తంకెలువేయు దుష్కవిజనంబుల నెల్లఁ
దృణీకరించెదన్. రుక్మి. 1 17.

జ, అంకెవైచు.

అంకెత. వి. (అంకు.) జారిణి, జారత్వము గలది

ద్వి. బంకెతల్ అంకెతల్ పచ్చిరక్కసలు

పండితా పురా. 116. పా.

అంకెవైచు. (అంకె + వైచు) అ. క్రి. కేకలు వైచు.

ఆ మీకుఁ చిన్నవాఁడ నేకాఁగవీరుండ, అంకె
వైచిన నెదరింకమైన, నగినఁ గేకరించినను
మీసలంటినఁ, బట్టితివియ నాకుఁ బాడి
గాదె. ద్వా. 7. 41

అంతిలు(ల్లు) అ. క్రి. (√అంతు.) పెద్ద ధ్వని చేయు, (కలకలధ్వనిచేయు, అని శ. ర.)

మం. ద్వి. ఈయావ త్రోవ నీకే యుపాయంబు,
రానలదు మగుడ అంతిలనీకు, అనిన గోవన్న
దా నట విచారించి ...

పల్నాటి వీరచరిత్ర 10. (బ్రౌ.)

అంతు = రంతు. వి 1. కలకలధ్వని, రొద.

ఉ. అంతుఁజుమీఱి మిక్కిలిగ ఱాఁగతనంబున
దొమ్మిసేసి దుర్దాంతపరాక్రమోన్నతుఁలు
దానవదైత్యులు వేల్పువెజ్జు ధన్వంతరిచేతి
దుగ్ధమయవార్ధిసుధారసపూర్ణకుంభమున్, సం
తనకట్టి పుచ్చుకొని చయ్యనవేగిరి నిర్వి
శంకతన్. భీమ. 4. 93.

కం పంకపు [illegible] సిమూఁకల, అంతు లుడిగె
నేఁ మిఁగనిరి అంతువెలందుల్ ...

అచ్చ. రా. సుం. 3.

మ. విని యా అంతు దురంతశైలమథనా విఖ్యాత
సింధూద్ధత ధ్వనియో కాక మహోదక
ప్రళయ [illegible] బు లోకాంతి [illegible]
కాంచెనో ... వసు. 2. 142.

2. గోల.

ఉ. అంతొ [illegible] కీకరము ఱాయిగ నిల్వము
భీకరంబుగా, నెంతయు నిష్ఠురంబు కద ...

నిరం. 4. 54.

దండకము .. విటుండేమి దవ్వా ఘటింగించి
చెప్పించెదో కాక కామానంజ్వా [illegible]
వన్ను నొప్పించెదో యింత అంతేల నీకున్
గొఅంతేల సద్భ్రిక్ష్యముల్ తల్లి ...

భోగినీదండకము.

3. మాట, పలుకు

ఆ ఆలిమాటకొలకు బేలవై కోడలి, గొడుకుఁ
బోవ ద్రోచుకొనియె నితని, కేఁటిమగతనం
బిది కడుఁగొదతేని, అట్టునొందె నింక అంతు
తేల. అచ్చ. రా. అయో. 86.

చం. కెలనొకమాటు దీసి గిలిగింతల అంతుల మబ్బఁ
జేసి ... సత్య. సాం. 3 33

4. ఉచ్చైస్స్వనము, పెద్ద ధ్వని, ధ్వని.
చప్పుడు.

ద్వి అంతుగా నాఁబోతు అంకెవేసినను, గంతులు
దక్కనే కంఠీరవంబు ...

హరిశ్చ పూ. 265.

ద్వి. కదలు [illegible] లు కాళ్ళ [illegible] కుఁ దాఁక, రతి
నాయకుని [illegible] అంతుగాఁ జోటు ..

ద్వి హరిశ్చ. పూ. 919.

ద్వి పొలముల కెడఁబాసిపోయినందుకు. వలి
కెనో యంచు అంతాలకించుచును ...

ద్వి. శ. సా. 1. 67. పొ 13 పం.

5. గజిబిజ, ఉద్రేకము.

ఉ. చెంత. దినంర నింతి కడుఁజేరిక నేఁయగ
[illegible] బునన్, గంతుఁడు అంతొనర్చఁ బర
కాంత యటంచు వధర్మమంచు లో.
నెంతయుఁ జింతనొందు ...

శ శాం. 2. 90.

విశే. పెద్ద ధ్వని కలది.

మ. వరలంగూర్చిన కొప్పుతో, దపవుమిన్నలైఁట
నెమ్మోముతో, గరిమన్నాగముసాని బ్రోలు
తిరుగంగా అంతులై [illegible] మొర
యంగాఁ గడునొప్పె నాక [illegible] ...

వే. పంచ [illegible] 70.

జ : అంతిలు.

అంపకాఁడు. వి. (అంపము + కాఁడు.) అంప
ముతో పలకలు మొదలగునవి కోయువాఁడు.
(శ. ర., అంపకారి. వా.)

అంపటిల్లు(లు) అ. క్రి. (√అంపు) కలహించుగా
పోరాడు.

చం. కటకట పూర్వజన్మకృత కర్మమ దెట్టిదొ తప్పింకితలే దిటుల దురాగ్రహంబు పెం పెత్తఁ యటంచు అంపటిల్లుచున్, ఇటమతి యున్న నన్ను నొకఁ డిట్టియుఁ గొట్టియు నచ్చిత్త మిప్పటికి శాంతిఁ బొందదు యుపాయ... నామదిఁ దోచ దేమియున్. కులశేఖరమహీపాలచరిత్రము. ఆ. 1. (చి.సి.)

అంపము. వి. (సం. కంపటమ్.) కట్టెఁ గోయు సాధనము, క్రకచము.

శా. క్రూరాసిం దెగవేసెనో వఱికెనో క్రొవ్వాఁడి అంపంబుచే ... హ. 7. 69.

గీ. రావణుని ధైర్యలతఁ ద్రుంప అంప మితఁడు. ఉ. రా. 5. 75.

జ : అంపకాఁడు.

అంపిల్లు(లు). అ. క్రి. (√అంపు.) 1. వ్యాపించు.

కం. అంతటఁ గడలందెల్లఁ గొ,లంత యొకింత యనుతేక అంపిల్లె నిరుల్ ... అచ్చ. రా. సుం. 3.

2. అతిశయించు.

కం. అంపిలు వ్యాఘ్రగణికశైల,సంపాతికజాలికాది నానామృగయా,లంపట సుభటాలాపవి,తం పర చెవికింపు నింప రాజటఁ జనుచున్. చంద్రా. 2. 60.

3. విజృంభించు

చం. ... లొజ్జకాని బల్లొనటను దొడ్డసింగిణులు దూఱాని వెన్నకురాని బీరమున్, బొనరఁగ వేల్పుగొంగతొలిబొట్టియ యింద్రజిత్తుండు అంపిలన్. అచ్చ. రా. యు. 70.

సీ. తెగిపనోఁకుడు మూఁక మగుడ నాబలువిద్దె పెంపుచే బ్రదికి అంపిల్లుచుండ ... యయా. 3. 105.

(పోరు. బ్రౌ. వర్ధిల్లు. శ. ర.)

4. వర్ధిల్లు.

ఆ. కాంచి దుష్టపే ప్రథమరజన్యం, యద్యోగ్యఁ గావ దీని యపశ్యమున, రాత్రి చిత్రె కాని అంపిల్లు నీయుల్లు, కలిమి పెంపుఁ గాని పొలియు నశఘు కుక. 1. 457.

5. జుఱుచు, ప్రేలు.

గీ. అజవె [illegible] వెంచయు .. ఆం. భా. ర. 112.

అంపు వి. 1. కలకలము.

చం. చెలి యపాంగజాఁచి తేచి తపచేడియపై వారగున్ జలదప్రగుం, చలములు కమ్మపంజు సుమసానలఁదింఁ బడాలువెన్నె గంధిఉఁ మొదనూలు జాఱఁ జరణంబుల అంపున గిల్లుమట్టియల్, ఘలుఘలుఘల్లనన్ స్వర్ణశిఖామణి యుల్లమ ఝల్లుఝల్లనన్. రా. వి. ఉ. 128.

2. ఉత్కర్షము, గొప్పతనము.

గీ. మంపు సాంబ్రాణిధూపంబు పెంపు పెంపు, వంపు మరువంపు టిందీవరంబు అంపు, గుప్పు మృగమదవాసనల్ గుప్పరింపఁగ, పాటి లేకొప్పు నాయిఁతి జాలుకొప్పు. శశాం. 3. 49.

3. అచ్చ. పోరు ... ... (శ. ర., బ్రౌ.)

జ : అంపటిల్లు, అంపిల్లు, అంపులాడి.

అంపులాడి విశే. (అంపులు + ఆఁడి.) కలహశీలురాలు, జగడగొండి.

సీ. చించివై చులుగాని చీరలిచ్చిపఁ గటరమునఁ గైసేయ దా అంపులాడి ... వేం. పంచ. 3. 183.

ఆ. రోఁతకూటిమనను రోసానకే పెనఁగు, త్రోవగాని యుక్తి త్రోవపట్టి, బోవనీదు దీని బోఁడిమ యామాయ, అంపులాఁడిఁ జూడు రామచంద్ర. రామస్తవరాజము. 1. 212. (బ్రౌ. వి.)

ఱంపె(పియ). వి. 1. మాదిగవాఁడు తోలు కోసెడు సాధనము. (శ. ర., బ్రౌ.)

2. తాటాకులు మట్టగించి కోసెడు సాధనము (శ. ర., వా.)

ఱక్కు. స. క్రి. గీఱు, బఱుకు.

వ్యవ. పిల్లగోళ్లతో ఒకళ్లొకళ్లను ఱక్కుకొన్నారు.

వి. గీఱు, బఱుకు.

ఉ. చెక్కులఱక్కులన్ మిసలఁ జెల్వగు
మోవినిఁ బంటినొక్కులన్ ...
రాజ. వి. 2. 116.

ఱజ్జ. వి. వ్యర్థభాషణము.

(ఇది శకటరేఫయుక్తమని కావ్యాలం. సాధురేఫమని యప్పకవి.)

అ ఱజ్జులాడి యాళ్లెలూనడిసభలోన, తేసిపోరి
లోన ఱిచ్చఁబోరని, తెన్నమడుగు పుడమి
తేఁడ్ల నేల మతింప, మనకు విశ్వనాథుఁ
డొవరియుండ. కావ్యా. 7. 46.

ఱట్టడి = రట్టడి. వి. కలకలము.

సీ. వీన్నృపాలుని సేవ యొనరించు ఱట్టడిరాకుమా
రులను జీకాకుపఱుచు ... రాము. 2. 35.

ఱట్టు = రట్టు. వి 1. అపకీర్తి, నింద.

సీ. గఱిమాలి బిఱియాఱుకౌఁగిలిలేని యాఱడి
కూర్మికే నేల ఱట్టువడితి ...
ఉ. హరి. 5. 117.

సీ. తమ్ములందోషాప్తి గ్రమ్మి మూసిన ఱట్టు
వయసాలులను బొట్టొనర్చు కొఱఁత ...
బిల్హ 1. 37.

ఆ. ఆలిమాటకొఱకు బేలయై కోడలిఁ, గొడుకుఁ
బోవఁదోచుకొనియె నతని, కేఁటిమగతనం
బిసీ కడుఁగొదలేని, ఱట్టునొందె నింకఁ
ఱంతులేల. అచ్చ. రా. అయో. 86.

ఆం. భా. 1. 116.

2. ఆఘోషణము, గోల.

జ. ఱట్టువెట్టు.

ఱట్టువెట్టు. స. క్రి (√ఱట్టు + పెట్టు) వంచించు, మోసపుచ్చు.

గీ. అన్నియు మఱచెఁగాఁబోలు వెన్నుఁ
డాత్మ, గోరి తాఁ జాయనాసైన వారివిడుచు,
నట్టి కృష్ణుఁడు తము ఱట్టువెట్టునవక, యేల
నమ్మిరి పురసతుల్ బేఁలగుచు.
భాగ. 10. స్కం. ఉ. 172.

ఱప్పు. వి. చిన్నఱాయి.

గీ. పూని తమతమ కొనివచ్చుభూరుహముల,
కాయగనరెల్ల వెరఁజాడి ఱాయి ఱప్పు,
దెచ్చువారికి నోరూరఁ దించు వత్తురు ...
భా. రా యుద్ధ. 285.

చం. పఱుఁబయిఁ బండుకొల్చు విరిపైఁడియుగట్టు
దినుస్సుఱాయి ఱప్పయు మఱిబంటు కాని
సలుఁ బైరముఁ బెయ్యముఁ జేనుకెట్టులో,
నయిన సమస్తసంపదలు నన్ను నితిర్ణికి వెచ్చ
పెట్టఁగా ... కళా. 6. 86.

(ఇట చిన్నరత్నమని భావము)

ఱయిక = ఱవిక = ఱైక. వి. కంచెల, కూర్పాసము.

గీ. కొదమగుబ్బలఁ దావికుంకుమపుఁబూఁత,
విభుఁడు చెంగావిఱయికంచు విడువఁ
బోవ ... దశా. 8. 124.

ఱవఱవ. వి. 1. కోపవికారము, స్పర్ధ.

కం. తివిరి కరవాలు సేకొని, ఱవఱవలెసఁగఁగ
నత్తెఱవపై జనుచోఁ, దివజేడల రేఖుద్రిమ్మరి,
పువుఁబోడి యొకర్తు నెయ్యమున నడ్డంబై.
అచ్చ. రా. సుం. 85

చం కులమునకు రూపము న్మగనికూరిమియుం గల
దావనఁచు నీ,వలవల రుక్మిణీరమణి వాసిఁ
బెనంగఁగ సత్యభామయుం, గులమును
రూపము న్మగని కూరిమియుం గలదానవంచు
నా,వలఁ బచరింపఁగా అవఱవ ల్వొడమె
న్మది వారి కెంతయున్

పారి. 1. 42. వసు 6. 9.

2. మండుటయందగు ధ్వని కమకరణము.

సీ. అవఱవమండు నెట్టని చంద్రమల్లెఁచోద్యఁపు
గుండాలు చొచ్చువారు ...

క్రీడా. 1 142.

అవిక = ఱైక వి (క అవికె, త ఇరవిక్కై)
కంచెల, కూర్పాసము

చం అవికయుఁ బట్టుపుట్టము చెఱంగు మఱుం
గయి యుక్కిఁజేసి . నైష. 6 131.

చం. కలయగఁ జంద్రకావిఅవికంబలెఁ గుంకుమఁ
బూసి చూడు మో,పొలఁతుక వాదు
నేర్పనిన ... విజ. వి. 2. 92.

సీ. .. కంచెల అవిక ఱైక యనవడరు ...

ఆం. భా. 2. 155.

అవ్వ వి. నింద, దూఱు.

కం. ఇవ్విధమునఁ బ్రతిదినమును. నవ్వేలఁది
చరింపఁ గొంద అతిదూషకులై, అవ్వలు
సేయుచు నోరుల, గ్రొవ్వునఁ బాపంబు
పంచికొందురు వరుసన్. భోజరా 3. 95.

సీ ద్విజరాజులఁ గులాయవితతిఁగూర్చు మిటారి
దితికి రతిప్రేమఁ దెచ్చు అవ్వ ...

రా వి 3. 3.

(ఇట నిందాహేతువని భావము)

ఉ. ... ఇవ్విధమెల్ల నెచ్చెలుల కేర్పడఁజెప్పిన
దిట్టకూళలై, వవ్వలఁబెట్టి యంగలు వినం
గడు భామునఁ ద్రుళ్లఁకొంచుఁ దా,రవ్వల
అవ్వలంబఱపి యంకిలి సేయక మానవేర్తురే.

రసిక. 4 11.

జ : అవ్వచేయు, అవ్వలాఁడి, అవ్వాఁడు.

అవ్వచేయు. స. క్రి (అవ్వ + చేయు) నింద
పాలుసేయు.

ఉ .. ఇంత యెఱుంగలేక తా,నే నను నవ్వ
చేసినఁ ద్వణీకృతమింతె శరీరమొక్క
మ,ట్లయిన నమానదుఃఖ మెనయం దనకాపుర
మెత్తిపోవదే. శుక 2. 133.

అవ్వలాడి వి (అవ్వలు + ఆఁడి) నిందించు
వనిత.

వ ... శీఁకిఁ నవ్వు జవ్వనంపు అవ్వలాఁడుల ...
ఉ. రా. 4 163.

అవ్వాఁడు స. క్రి. (అవ్వ+ఆడు) నిందించు.
(శ. ర).

ఱా

ఱా. వి. వ్యుత్పత్తియందు 'ఱాయి' శబ్దమునకు మీఁది
వర్ణము లోపింపఁగా మిగిలిన రూపము

కం. ఆ పారావారము ఱా,రూపై రథమరుగు
నంత త్రోవ విడిచివన్ ...

ఉ. హరి. 2. 44.

గీ. అట్లు తడవుగఁ గొల్చి సాష్టాంగ మెరఁగి,
గర్భమంటపిఁ గడిగిన కలుషజలము, లోని
ఱాతొట్టినిండి ... ఆము. 6. 8.

గీ. పచ్చఱా మానికంబుల పళ్లెరములు ...
నైష. 6. 122.

ఱాఁగ వి. (సం. లంఘా) 1. జారిణి, అంకుటాలు.

గీ. పూను మీమెయి భోగంబు భూషణంబు,
నెఱఁక నీవని యీఱాఁగ యొసఁగరాఁగ ...
సారంగ. 2. 84.

విశే. 1 ధూర్తుఁడు, ధూర్తురాలు, ధూర్తము.

గీ. అనుడు నా ఱాఁగ యిట్లను ననఘ వినుఁడు,
జలధి యేనెట్టు లిడనేర్తు జనములోన,
వంటఁగాచితు భుజియించి వలపు నెఱకు,
వేఁడ నా విని సతిఁబల్కు ఱాఁగవడుగు.
పాండు 4 154.

సీ. ఱాఁగలై మే మిటక సవతుల్లఁగూడి
కెలువులి కమ్మసన్నల మెఱంగి ...
పి. శకుం. 3. 190.

చం. కలపసు లేఁగ లేఁగపులితండము నెత్తుటి
గౌఁటకై సూశ్వాసంతిమెయిరాఁగ ఱాఁగ
లయినట్టి వృషకంబులు క్రొంబొదల్
బొదల్, చిలుకుమనీఁగ ...
సారంగ. 3. 117.

2. ఉద్ధతుఁడు, ఉద్ధతురాలు, ఉద్ధతము.

సీ. పోటిసేయఁగవచ్చు భాగీరథి నశంబు ముట్టి
పెన్ ఱాఁగయై మురియకున్న ...
వరస. 1. 90.

సీ. పసరంబు ఱాగైనఁ బసుల బాపరి తప్పు
ప్రజలు దుష్టులైనఁ బ్రభువు తప్పు ...
రామలిం. 43.

చూ : ఱాఁగతనము, ఱాఁగతుంగ.

ఱాఁగతనము. వి. (√ఱాఁగ + తనము.)
1. ఔద్ధత్యము, పొగరుఁబోతుతనము.

ఉ. అంతులమీఱి మిక్కిలిగ ఱాఁగతనంబున
దొమ్మిచేసి దుర్దాంతపరాక్రమోన్నతులు
దానవదైత్యులు వేల్పువెజ్జ ధన్వంతరిచేతి
దుగ్ధమయవార్ధి సుధారసపూర్ణకుంభమున్,
సంతసకట్టి పుచ్చుకొని చయ్యనపోరి నిర్వి
శంకతన్. భీమ. 26.

2. ధూర్తత్వము.

కం. రేఱాఁగతనమునను వదరే రాచిల్కలను
సైఁతురే రాజసుఖుల్ ...
అ వి 4. 72.

ఱాఁగతుంగ, వి. (√ఱాఁగ.) భద్రముస్తకము.
(వ్యా. వి.). (శ. ర.)

ఱాకట్టు. వి. (√ఱాయి.) నెలకట్టు, శిలారత్నాది నిబద్ధభూమి

శా. ఆక్రంపుటవంటి మూఁక నడిచాయన్
మించు పన్నీటి కేళాకూళిం గిలకించి యాద
రని జెల్వంబైన చెంగల్వ రా ఱాకట్టుం
దెలిచల్వ దిన్నెఁ గని యారామొంత సౌఖ్య
ప్రదం బై కన్పట్టిన కీస్థలం బనుచు దైత్య
స్వామి యందుండఁగన్. ఉ. రా. 4. 166.

ఱాగుండియ. వి. (ఱాయి+గుండియ.) ఱాతి వంటిగుండె, కఠినహృదయము.

ఉ. చండకరాన్వయాంబునిధిచంద్రుఁడు భూ
రమణుం డతండుఱా, గుండియవాఁడు వేలు
పులకోట్టుల సంఖ్యలుభూతధాత్రిపై, నుండఁగ
నీక కాశిపురి నొక్కఁడు రాజ్యము సేయు
చెట్టు? లీ, ... కాశీ. 5. 300.

ఱాచు. స. క్రి. రాపుడుచేయు.

ద్వి. ఏచిన గురుభక్తి నెల్లలోకముల, ఱాచిన
కొడుకు నాఱడిఁ బంపుకొంటి ....
రం. రా. అయో. 126 పు. 8 పం.
(శ. ర. పా.)

చూ : ఱాపు, ఱాపుఁదనము.

ఱాతికొఱుకు. వి. (ఱాయి + కొఱుకు.) మత్స్యవిశేషము.

సీ. వాలువ ముకుదమ్ము వల్లెగండెర నత్తెగుజ్జు
బేడిస ఱాతికొఱుకు మడిస ....
వేం. పంచ. 1. 294.

ఱాతిగుండె(డియ). వి. (ఱాయి + గుండె) కఠినస్వాంతుఁడు (శ. ర.).

ఱాతిగొరక వి (ఱాయి + గొరక) మత్స్యవిశేషము.

సీ. మినికెలుపులు జెల్లలు మీను తొల్లిక ఱాతిగొరక
మాపురముకు గుంటమిఱుకు ...

[illegible]

ఱాతినార. వి. (ఱాయి + నార) ఓషధివిశేషము (శ. ర.)

సీ. ... త్రిఫలములు నాగకేసరములు ద్రాక్ష
పండ్లును ఱాతిపువ్వును మంచిఱాతినార ...

చికి. 3 (ఎ ని)

ఱాతిపాచి వి (ఱాయి + పాచి.) ఔషధవిశేషము (శ. ర.).

ఱాతిపువ్వు. వి. (ఱాయి + పువ్వు.) అశ్మపుష్పము, ఒకానొక గంధద్రవ్యము.

ఆ. వరుని విందుచేత వారి గర్భముగట్టె, ఱాతి
పువ్వుచేత [illegible]గట్టె ...

వేమన. [illegible] (ప్రా)

సీ. ... త్రిఫలములు నాగకేసరములు ద్రాక్ష
పండ్లును ఱాతిపువ్వులను మంచిఱా నార.

చికి 3. (ఎ ని)

ఱాతియులి వి. (ఱాయి + ఉలి.) రాచెయులి. (శ. ర.)

ఱాతివదనిక. వి (ఱాయి + వదనిక.) ఱాతియందుఁ బుట్టు వదనిక.

ఆ. వెదుక ద్రావ ఱాతివదనికఁ గనెన్,
జల్లి మెఱపుఱాయిఁ బాఱఁజూచె.

యయా. 1. 31.

ఱాతివాలు. వి. (ఱాయి + వాలు) వజ్రాయుధము.

సీ. నెత్తురులఁ దోఁగి బరవఁపు నేలఁ ద్రెళ్లి,
సోఁకుదొంత యొప్పె గట్టుఁగూడు ఱాతి,
వాలు చేఁబడ్డ జేగురువాఁగుగములతో నెన
యు మేటిగుబ్బలితోఁ దొరయుచు.

అచ్చ రా. యు. 558.

ఱాపు. వి. (√ఱాచు.) ఒరయుట. (చూ ఱాపుఁదనము.)

ఱాపుఁదనము. వి. (ఱాపు + తనము. స్వార్థమున) రాయిడి, ఘర్షణము.

ఉ. అంకెలు గర్జతై యడర ఱాపుఁదనంబున
నెందుఁబర్వి విశృంఖలవిలోక వైద్యుత
కృశానుశిఖల్ దెసలెల్లఁ గప్పఁగాఁ,
బొంకములోడ విస్ఫురద పూర్వవలాహక
ఖంగిఁబొంగి ... హరి. పూ. 8. 44.

ఱాపువ్వు = ఱాపూవు. వి. (ఱాయి + పువ్వు.) అశ్మపుష్పము, ఱాతిపువ్వు.

మ. ... జవ్వాది, పిల్లులు పేల్కుంచెలు పుట్ట
తేనె సవరాలున్ జల్లులున్ బంది, కొమ్ములు
ఱాపువ్వును జీడిపప్పు మయివంబున్ గోరజం
బాదిగన్. ప్రబంధ. 138.

ఱాపూవు = ఱాపువ్వు. (√ఱాయి.) వి. శైలేయము.

గీ ... ఱాపూవసంగ, వశ్మపుష్పంబు వెం
యును ... ఆం. భా. 2. 61.

ఱాబొమ్మ వి. (ఱాయి + బొమ్మ.) ఱాతి బొమ్మ, శిలావిగ్రహము.

క. ఱాబొమ్మకు గిలిగింతలు, నీటికిఁ జేలు పెట్టి
నేడదె చుట్టం,బై బమయింపెను వన్నన్
సాంబా నే ఱాల వాని సరసకుఁ బనుచే.

ప్రబంధ 630.

ఱాఘోరరక్కసుఁడు. వి. (ఱాయి + ఘోర + రక్కసుఁడు) అశ్మవతుఁడు.

సీ. పోనీక తఱిమి ఱాఘోరరక్కసు ఱొమ్ము
బెడిదంపు పిడికిటఁ బొడిచిపొడిచి ...
అచ్చ. రా. సుంద. 104.

ఱాయి. వి. దే. 1. పాషాణము, కల్లు.

కం. నాయుల్ల మఱయ నినుమో, ఱాయో కాకిట్లు
రూపఱక వినవోర్చెన్ ..
భార. భీష్మ 3. 419.

కం ... తద్భాసురతమ హాళిఁ జేసి ఱాలు
చూర్ణంబయ్యెన్. భార. ఆది 5. 114.

ఆ. పిన్ననగవుతోడఁ జెన్నెసలారు సౌభద్రు
మొగముఁ జూడఁబడయకున్న వాఁడ నా
మనంబు ప్రయ్యలై పోదిది, ఱాతఁ జేసినది
యొకో తలంప. భార. ద్రో. 2. 249

శా. ఱాలన్ర్వైచె సురారి యొండొరుల మీఱం
బాఱి యయ్యుద్ధఱున్ ... పోరుచున్.
ఉ. హరి. 1. 173.

2. పర్వతము

కం. నకులునిఁ దాకి వికర్ణుం, డొకపరియైవను
బెనఁగ నోపక తిరిగెన్, సకలబలముఁ
జూడఁగ ఱాతికిఁ బైకొని యడరి తగరు
దెరలిన మాడ్కిన్ భార. ద్రో. 3. 255.

3. వి. మణి, రత్నము.

ఉ. కల్పకుజంబులం దెగడుఁ గామగవిం బ్రహ
సించు వట్టి సంకల్పపు ఱాయి నవ్వు శిబి
కర్ణులభాగము నేవగించు వస్వల్పవదాన్య
విశ్వజనవల్లభుచేసిరి నొందు యక్షరాట్క
ల్పవిదూషకప్రతతి గర్విత రాజసభాంతరం
బులన్. కావ్యా. 2. 91.

సీ. ఇడివట్టి మణిముష్టి గృహుల యారతి కెంపు
రాలనేకలయు ద్వారాలఁ జల్లి ...
ఆము. 6. 94.

సీ. జేజేల రాఱాల చెలువంపు గృహపాళి
కటిక చీకటిగుంపు గరిమనింప ...
దశా. 1. 362.

జ: ఱాఁట్టు, ఱాగుఁడియ, ఱాతికొఱుకు, ఱాతిగుండె, ఱాతిగోరక, ఱాతినార, ఱాతి పాఁచి, ఱాతిపువ్వు, ఱాతియులి, ఱాతివదనిక, ఱాతివాలు, ఱాపువ్వు, ఱాపూవు, ఱాబొమ్మ, ఱాఘోరరక్కసుఁడు ఱావేల్పు.

ఱావేల్పు. వి (ఱాయి + వేల్పు) ఱాతితోఁ జేయఁబడిన దేవవిగ్రహము, శిలాప్రతిమ.

ద్వి. వారకం బోయు వాప్రప్పఁజా-, నేరక
ఱావేల్పు నిలిచినరీతి ..
ద్వి. హరిశ్చ. పూ. 1558 పం..

ఱి

ఱింగు¹ = రింగు¹ వి. వస్త్రపుఁసచ్చె

చం. ... కెంపుమీఱిన నునుఁబట్టుచేలఁ గటి
ఱింగులువాఱఁగఁగట్ట ఘుమఘుమ్యత్ప్రసవము ...
హర. 5. 69.

ఱింగు² = రింగు² వి 1. వింటినారిధ్వని కనుకరణము.

ఉ. ఱింగను మ్రోఁత మ్రోగుచును జెక్కుల
పాములువోలె శారదచే, సింగిణివింట వెల్లి
గొను చిత్రశరంబులు సూతనొంచి ..
పా[illegible] 16.

2. పక్షు లెగురుటయందగు ధ్వని కనుకరణము.

ఉ. ఱెక్కలమీఁద నమ్మునిఁ ఱింగన నుస్వర
వీథనేగి యా,చక్కఁగ బొమ్మ పాద జల
జమ్ముల సన్నిధిఁ జేర్పు నేర్పునన్.
రసిక. 1. 136.

కం. నింగికయి తుంచెఱెత్తి వెసం గోయని
యార్వఁ బక్షసంహతి గడుల్, ఱింగని
ప్రేయ ... వసుచ 4. 59.

3. రాట్నపుధ్వని కనుకరణము.

గీ. ... కూర్చుండి రెడ్డిపడుచు, ఱింగుఱింగున
రాట్నంబుఁ ద్రిప్పుచుండె ....

శ. ప. ఆశ్వ. 4 24.

ఱికము = రికము. అవ. భావార్థమునందు వచ్చు ప్రత్యయము.

కం. తెఱకువఁగుచమండలమును, మఱిపిఱుఁదును
ఘనముచేసి మధ్యమునకుఁ జేదఱిక మొసఁగె
నని యజు వంచఱు దూఱుటమానెఁ
జూలు దాల్చుటవలనన్. భోజరా. 3. 130.

గీ. పాండవులు ధార్తరాష్ట్రులుఁ బుండరీకనేత్ర
చుట్టఱికంబున నీకు నొక్క, రూప ...

భార. ఉద్యో. 3. 126.

ఱిక్క. వి. పశువులను దోలునపుడు నోటఁజేయు ధ్వని (చూ. ఱిక్కవెట్టు. ఱిక్కవైచు).

జ : ఱిక్కవెట్టు, ఱిక్కవైచు.

ఱిక్కవెట్టు. అ. క్రి. (√ఱిక్క+పెట్టు.) పశువులను దోలునప్పు డొక విధమగు ధ్వనిచేయు.

ద్వి. కుక్కలఁ బిలుచుచు ఱిక్కవెట్టుచును,
నెక్కొన నొంగాల నిఱుచుచుఁ జనుచు ...

బస పు. శ. 1120 పం.

ఱిక్కవైచు. (√ఱిక్క+వైచు.) అ. క్రి. అశ్వాదులను దోలుటయందు నోటఁ జప్పుడుచేయు.

సీ. ఱెక్కమొనల్ తాఁచి ఱిక్కవైచినఁజాఁగి
తెఱపుఱు వఱపెడు తేజిపౌఁజు ...

ంగా. 1. 137.

ఱిక్కించికొను. స. క్రి. (ఱిక్కించి + కొను, స్వార్థమున.) నిక్కించుకొను.

సీ. ఱిక్కించికొని యున్న ఱెక్క మొత్తము
తోడి యొడలుజాడించి నెవ్వడి విదుర్చు ...

నైష. 2. 5.

ఱిక్కించు. స. క్రి. (√ఱిక్కు.) నిక్కించు.

సీ. చెవులు ఱిక్కించి చూచి ముఱిగాల్వడి నెత్తి
కొట్టుఁ దేజులఁ జాపకట్టువడఁగ ..

రాజ. చం. 275.

సీ. వనిఁ జీమ చిటుకన్న పడిలేచి చెవులు
ఱిక్కించి తావట్టి యాలించి వినును.

చంద్రా. 292.

ఱిక్కు. అ. క్రి. నిక్కు. (చూ. ఱిక్కించు.)

జ : ఱిక్కించికొను, ఱిక్కించు.

ఱిచ్చ. వి. 1. నిశ్చేష్టత.

ఆ. అజ్జులాడి యూగి తావడి కథలోన, తేసి
పోరులోన ఱిచ్చఁబొఱసి, తెన్నమడుగు
పుడమి తేండ్ల నేల మతింప, మనకు విశ్వ
నాథుఁ డొవరియుండ. కావ్యా. 7. 46.

కం. సారెఁ బగచాటి పలుకం,గా ఱిచ్చలి విఱిగి
పోవఁ గాల్లాడక యా,భూరమణసుతుఁడు
సద్గుణ,హారుం డటనిలిచి యిట్టులనుఁ బటు
బుద్ధిన్. సారంగ. 2 138.

2. విసుగు, నిర్వేదము.

గీ అతివ పూర్ణేందుభీతిఁ దదశ్రశాలఁ, దెండి
యతఁ డందు నిముడి తింద్రఁ దోఁప, మింటి
పఱుమంట కాతని యింటిపైకిఁ దెచ్చు
కొంటి నటంచుఁ బెన్ ఱిచ్చ వెడలు.

అము. 5. 146.

జ : ఱిచ్చపాటు, ఱిచ్చపడు.

ఱిచ్చపా(వా)టు. వి. (ఱిచ్చ + పాటు.) బ్రమాన్పడుట, నిశ్చేష్టత.

ఉత్సాహ ... ... యద్భువిష్ణుఁ డుల్కిచ్చలోనఁ
గందళింప నెందుఁ జొత్తునంచు మేన్,ఱిచ్చ
పాటు నొంద నత్తఱిం జరి చెన్గలడన్.

వేం. పంచ. 1 615.

మ. ... అ,త్యనుషంగస్థితి ఱిచ్చపాటొసఁగ ...

మను. 2. 30.

చం. అన విని ఝిచ్చుపాటు సకలాంగములం గడ
లేని దైన్యమూ,ననమున మన్యువేగము మనం
[illegible] బ్రమ్మసి [illegible] వమ్మహిం[illegible]. ఉ,ల్లను ...
హ. వ. [illegible], అం. [illegible] 1. [illegible]

ఝిచ్చవ(ప)డు అ. క్రి. (√ఝిచ్చ్ + పడు)

1. నిశ్చేష్టతనుపొందు

కం. చిమ్మినతుఁ దోడు గరువలి, వచ్చినక్రియ
భీముఁడదె వాసవి యమ్మెట్రె, వచ్చెన మన
మోఘాపకి, ఝిచ్చ[illegible]మె వా[illegible] [illegible]
[illegible]. భార. ద్రో. 1. 381.
భార. భీష్మ. 2. 340.

ఉ. కన్నుల నీరునించుఁ బులకంబులు దాల్చు
వహించుఁ గంపమున్, విన్నదనంబు నొందుఁ
[illegible]డు విస్వరతం బలవించు ఘర్మబిందుదూ
న్నతిఁజెందు ఝిచ్చవడియుండును మూర్ఛలు
వంత నింతి పైకొన్నటులైన లేచు వగఁ
గుందుచు భూపతి సాత్త్వికార్తిచేన్.
కవిరా. 5. 268

ఆ. వచ్చి ఝిచ్చవడియె వచ్చెరువందుచు, న
చ్చకోరవయవ వచ్చుటరసి ...
కళా. 3. 182.

2. వెనుదీయు, భయపడు.

వ. దుష్యంతుం డలంతులంబోవువాఁడు కాఁడు
వాఁడితూపుల వేఁడిమిఁ జూపక మూఁడు
కన్నులవాఁడు వచ్చిన ఝిచ్చపడండు.
పి. శకుం. 3. 31.

కం. అనిరుద్ధుండును ఝషకేతనుఁడు బలుఁడు
సాంబుఁడు నుదగ్రస్ఫూర్తిన్, ఘనబాణ
జాలముల నొంచిన నాతఁడు ఝిచ్చపడి విచే
ష్టితుఁ డయ్యెన్. చిత్ర. భా. 7. 96.

కం. అచ్చావ నాపతోడము, ఝిచ్చపడక మొనసి
తుదిని త్రొక్కి పడిన్, విచ్చెం జంపకముకు
కము, చెచ్చెర మఱి నువ్వుఁ బువ్వు స్నేహం
బూనెన్. [illegible]క. 2. 85.

ఝిప్పు = ఝిప్పు[illegible]. వి. ఎగురు[illegible] ధ్వని కను
కరణము.

కం. [illegible] ఝిప్పుమని కొమ్మ నెత్తుకొ, ఝి[illegible] [illegible]
[illegible]ను నెగసి కోసిన కడఁకన్, [illegible] జను
లతి [illegible], [illegible]
[illegible]. [illegible] 5.

ఝిముత్తి స. త్రి. (చిమ్మట[illegible])
చిముత్తి. ([illegible] ర.)

ఝివ్వు = ఝివ్వా. వి. 1. పేలుటయందగుధ్వని
కనుకరణము.

సీ. వింట ఝివ్వున నేఁగు [illegible]
దగిలి పేలుపుమూవు నెగులుఁబూన ...
చంద్రా. 6. 92.

2. ఱువ్వుటయందగుధ్వని కనుకరణము.

వ. .... రాళ్ల వడిసెల్లఁ బెట్టి చేకొద్ది త్రిప్పి
ఝివ్వుఝివ్వున ఱువ్వుచు ....
పా[illegible]దో. 2 22.

3. వీచుటయందగు ధ్వని కనుకరణము.

సీ. ... [illegible]వాధి విసము లప్పగముఁ బూనిన
వాయు విసరంబు ఝివ్వున [illegible] ...
చిత్ర. భా. 2. 34.

4. ఎగురుటయందగు ధ్వని కనుకరణము.

సీ. బడివాయ కిల నగప్రతతితో ఝివ్వున నెగిరి
నట్టె తోఁచు మగువలార ...
వసు. 4 59

ఞ

ఞు. అవ. కొన్ని శబ్దములకువచ్చు బహువచన
ప్రత్యయము.

ఉదా: విలుకాఱు. పగఱు. మొ.

ఉప్పు. స. క్రి. విసరివైచు, ఉవ్వు.

చం. కరినిభయాన లోకొక్కమొగిఁ గ్రమ్మఱచుఁ
దమ్ముల ఉప్పఁగోరుచున్, గరముల పార
సారసయుగంబు ధరించిన కన్యకామణీ,
శిరమున హేమకుంభములచే జలమార్చిరి
పాణిపద్మబం,ధురజయలక్ష్మికిన్ ముదముతో
నభిషేకముచేయునైవడిన్.

భాను. 2. 84.

(శ. ర. పా. ఉవ్వఁగోరుచున్, ముద్రిత. పా.)

ఉవ్వు = ఊవు. వి. 1. వీచుటయందగుధ్వని కనుకరణము.

సీ. ... ఉవ్వున వడి నెఱ్ఱబ్బని గాలిలో
గమకురుంగులు చిమ్ము గములు దొరఁగె ...

ద్వా. 10. 44.

ఉ. ఉవ్వున ఘోరలతో నెడుఱొయుంగని వీఁకఁ
[illegible] నిప్పులుఁ [illegible] ఉద్భవత
రారుణ దారుణనేత్రరోచులన్, నివ్వెఱఁ
గంది కాల్కొనఁగనేరక మేదినిఁగూలె ...

భోజరా. 3. 200.

2. కూయుటయందగు ధ్వని కనుకరణము.

కం. తూలుచు సోలుచు వ్రాలుచు, ఊలుచుఁ
జాటి పనరుచును ఉవ్వనఁ గూలెన్ ...

భా. రా. అర. 2. 383.

స. క్రి. విసరివైచు

సీ. ... డిండిమంబుల కుబ్బ గండాల్పదావ
మేఱులుగఁ దద్వహుతూఁల ఉవ్వి ఉవ్వి ...

ఆము. 2. 24.

జ : ఉవ్వఁబులుఁగు.

ఉవ్వఁబులుఁగు. వి. (ఉవ్వు + పులుఁగు.) ఖంజరీటము, కాటుకపిట్ట.

ఊ

ఊవు = ఉవ్వు. స. క్రి. విసరు, విసరివైచు.

సీ. పసలేదు నిలరోయి పాతకులారని దేవా
యుధంబులు ఊవువారు ...

ఆము. 6. 77.

ఎ

ఎక్క. వి. (క. ఎక్కె.) 1. పక్షియొక్క పక్షము, గరుత్తు.

ఉ. ఎక్కలు నించి కంఠమున జేకులు వాపి
శిరంబు వ్రచ్చి చేఁకుక్కనఁ గ్రొంచపుంచమును
నెద్దుగలంగఁగజేసి ...

భా. భీష్మ. 2. 30.

సీ. తేఁటి ఎక్కలకప్పుఁ దెగడెడు కొప్పు
బాగుమీఱఁగ వన్నె పాగచుట్టి ...

విక్ర. 8. 7.

మ. ... ఎక్కలు ముక్కులన్ దుద నప్పా
ళించు సరసిం గాన్పించు నాత్మాంగమే
తిలకించుం బతియంచుఁ గోకి యొకఁడెంతేఁ
గంతు సంతప్తయై. ఉ రా. 4. 158.

2. పర్వతముయొక్క పక్షము.

ఉ. ఎక్కలతోడికొండల నెటిం దన పెడ
వడంచిటొన్న నీ, సెక్కి జలాపి పఁపెనొకొ
యీ జలపూరము పేర్మి యంతయున్ ...

వృసిం. 1. 36.

3. రెండుగా విభజించిన తలుపుయొక్క భాగము. (చూ — ఎక్కతలుపు.)

4. పొగాకు మొదలగువానిలోని యొకభాగము. (గ్రా. వా.) 5. భుజము.

వ. ... గళంబుల ముంజేతులిడి పెడమఱనొక్క
ఎక్కవిఱిచి పడవైచియు ...

కళా. 3. 278.

వాడుకలోని ప్రయోగవిశేషములు. 1. ఱెక్కచాపు = అంతరీయమును ఉత్తరీయమును కలసియుండు వస్త్రము. 2 వాఁడు ఱెక్కలమీఁద జీవించుచున్నాఁడు 3 ఱెక్కాడిన డొక్కాడును. 4. అతఁడు పిలువఁగానే ఱెక్కలు కట్టుకొని వ్రాలును. 5. ఱెక్కలు ముక్కలుచేసికొని కార్యము సాధించినాము.

జ : ఱెక్కకట్టు, ఱెక్కకట్టెఱపక్కి, ఱెక్కఎ, ఱెక్కతీరుపు, ఱెక్కతేజీ, ఱెక్కపాయలు, ఱెక్క ప్రాసంగు, ఱెక్కలపోతు, ఱెక్కలబొల్లఁడు, ఱెక్క సాప్రమాణిదంట.

ఱెక్కకట్టు వి. (ఱెక్క + కట్టు.) పక్షముల కూర్పు. (ఇది మీసకట్టు వంటిది. చూ ఱెక్కకట్టెఱపక్కి.)

ఱెక్కకట్టెఱపక్కి. వి. (ఱెక్కకట్టె + ఎఱ + పక్కి.) గరుత్మంతుఁడు.

సీ తావితాల్పరిపగదాయకూటపుదిండి, ఱెక్క
కట్టెఱపక్కి జక్కివాఁడ ...

ప్రబంధ. 2 అచ్చతెనుఁగు పంచరత్నసీసములు.

ఱెక్క(ల)తలుపు. వి. (ఱెక్క(లు) + తలుపు.) రెండు పక్షములుగల తలుపు.

సీ. ఒకట వేవలిమడ్చి యొక్కకేల ఘృతాచి
గాఱె ఱెక్కలతలుపు గడియపుచ్చె ...

హర 7. 137.

ఱెక్కతీరుపు వి (ఱెక్క + తీరుపు.) సుళకువము

కం. ఇబువెకలి మావవుఁడు తన, తలఁచినతావు
నకుఁ జేరుదాఁకను నేయం, కిలిలేక ఱెక్క
తీరుపు, వలయును శాకునికవరుల వచనవిధ
మునన్. పి. శకుం. 1. 131.

ఱెక్కతేజీ(జి) (√ఱెక్క.) వి గరుత్మంతుఁడు.

సీ. ఱెక్కతేజీలపై నెక్కి మిన్నులుముట్ట నందంద
వడిఁదోలి యాడువారి ...

చిత్రభా. 4. 124.

ఱెక్కపాయలు. వి. బ. (ఱెక్క + పాయలు.) ధాన్యవిశేషము. (శ. ర, బ్రౌ, వా.)

సీ ఱెక్కపాయలు కాకిఱెక్కలు పుష్పమంజరులు
సీతాభోగవరులు ...

హంస. 4. 128.

ఱెక్కప్రాసంగు. వి. (√ఱెక్క.) ధాన్యవిశేషము

వ. .. ఱెక్కప్రాసంగు దొండముకుక్కవడియు ..

కాశీ 3. 23.

ఱెక్కలపోతు. వి (ఱెక్క.) పక్షివిశేషము

సీ. కాకియును గోరవంకయును ఱెక్కలపోతు
నేటిరింతయు దాఁటె నెడమదెసకు ...

ద్వా 1. 231.

ఱెక్కలబొల్లఁడు. వి. (ఱెక్కల + బొల్లఁడు.) ఱెక్కలుగల బొల్లిగుఱ్ఱము, గరుత్మంతుఁడు.

సీ. ... ఱెక్కలబొల్లని నెక్కువేల్పన శేష
శయ్యపైఁ బవళించుఁ జంద్రధరుఁడు ...

వరాహ 9 58.

ఱెక్కసాప్రమాణిదంట. (ఱెక్క + సాప్రమాణి + దంట.) వి. మన్మథుఁడు

మ. ... కావరే యీజపా, కలనాతంద్రు
మునీంద్రు నంచుఁ బొగరెక్కన్ ఱెక్కసా
ప్రమాణిదం, టలివన్ దాఁటుచుఁ దన్మనో
ధనము దండన్ దండ నేతేఁగన్.

చంద్రా. 3. 98.

ఱెక్కాములు వి. బ ధాన్యవిశేషములు.

సీ. రామబాణాలు ఱెక్కాములు వెన్నముద్దలు
జిలకబుడమలు దాళువాలు ...

హంస 4. 128.

ఱెన్న. వి. కలఁత, సంక్షోభము.

ఆ. అజ్జులాడియోగి ఆవడిసభలోన, ఱేసి పోరి
లోన ఱిచ్చబోఱసి, ఱెన్నపడఁగు పుడమి
ఱేండ్ల నేలనుతింప, మనకు విశ్వనాథుఁ
డోవరియుండ. కావ్య 7. 46.

తెప్ప వి. పక్ష్మము, నేత్రచ్ఛదము

ఉ. ఎప్పుడు నెయ్యుడం బొదివి యుందఱకుం
దగనీవు కంటికిన్, తెప్పయుఁబోలె
మాటయి నెఱిం బనలాఁగి యొజ్జచాడ్పువం,
జెప్పుచు .. భార. ఉద్యో 4. 114.

ఉ. తెప్పలువాల్ప కప్పుడమితేని మనోహర
మూర్తి నిచ్చెలుం, దప్పక చూచిచూచి ..
నైష. 1. 67

ఉ. ముప్పిరిగొన్న వాచవుల మోహమొకింతయుఁ
దప్పనీదు కన్, తెప్పల విప్పనీ దొకతఱిం జెమ
రాఱఁగ నీదుమేన ... వసు 6. 98.

సీ ... పక్ష్మంబు వెలయు తెప్పం చవఁగ ...
ఆం. భా. 2. 144.

జ తెప్పపాటు, తెప్పలెత్తు, తెప్పపెట్టు.

తెప్పపాటు వి. (తెప్ప + పాటు.) నిమేషము, తెప్పమూయుట. (శ. ర., బ్రౌ.)

తెప్పలెత్తు అ. క్రి. (తెప్పలు + ఎత్తు.) తెప్పలు విప్పు.

ఉ. పాడదు చల్లఁగా జిలుఁగుఁబాట విపంచి
వహించి యెప్పుడుం, జూడదు కూర్మి నెచ్చె
లుల సోగకనుంగవ తెప్పలెత్తి ...
కవిరా. 3. 75.

తెప్పవెట్టు అ. క్రి. (తెప్ప + పెట్టు.) కనుమూయు, రెప్పవేయు.

గీ. అతిగి విఁవాలుల నలరమ్ము లాడనేసి, కాక కమ
చూడ్కిఁ దన పొడగన్న తెప్ప,వెట్టకుండంగ
ముందఱ బిట్టునొంప, మదముఁడో పువ తలి
రాకఁజూవిఁ బోలె. కు. సం. 9 323.

ఉ. ఆరమణీలలామ హృదయంబున వాదట
నంతకంతకుం, జేరఁగనింపు సంతసముఁ
జెంపువహింపఁగ దెప్పవెట్టఁగా, నేరుపు
లేక వేడుకలు నిట్టలఁద్రోసెడు వాలుఁ
గన్నులన్, వాఁఱలేక క్రోలె జవవల్లభ
సుందరు మేనిచెల్వమున్. (కేయూర. 4. 5.)

తెమ్మ = రెమ్మ. వి. ఉపశాఖ ఒక కొమ్మనుండి పుట్టిన చిన్నకొమ్మ.

సీ. పూరెమ్మవంచుచో జాఱుపయ్యంట గాఁగిలి
మూఁతలాడు గుబ్బలబెడఁగు
విజ. వి. 2. 141. (చి ని)

తెల్లు. వి. కాశము, ఒకజాతిదర్భ (వ్యా. వి.).

సీ తెలు వెల్లలు సిటఁ ద్రెళ్లి ఫేనముపఁడు వయి
పునః ప్రావృడాశయము నొసఁగ ...
ఆము. 4 153.

సీ తూఁడుమేపుడుపుల్లు దూర్వురాయనిజక్కి
మొల్లక్రొవ్విరి యొత్తు తెల్లుపువ్వు ..
అచ్చ. రా యు 592.

సీ. ... కాశము తెల్లువాఁగను దనర్చు ...
ఆం. భా 2. 75.

జ. తెల్లుచూలి, తెల్లుటిల్లు, తెల్లుదీవి.

తెల్లుచూలి వి. (తెల్లు + చూలి.) శరజన్ముఁడు. కుమారస్వామి.

చ. ... తిఁగపేరికల్కి మగఁడు తెల్లుచూలి,
నెమిలిఁబయి కొన్నమన్నీఁడు ... గుహాఖ్యలు.
ఆం. భా. 1. 44.

తెల్లుటిల్లు. వి (తెల్లు + ఇల్లు.) కాశగృహము. తెల్లుదుబ్బులతో నేర్పడిన యిల్లు.

మ. ... రెండాలుచేతుల ఱేఁడుండిన తెల్లు
టిల్లు గనుమా దోషాచరగ్రామణీ.
ఉ. రా. 3. 62.

తెల్లుదీవి. వి (తెల్లు + దీవి.) కుశద్వీపము, శరద్వీపము

సీ. వేసిన కడఁకతో తెల్లుదీవియు జిడ్డుకడ
లియుఁగడచి రొక్కపుటొడయని, కడఁ
జని ... అచ్చ. రా. యు. 403.

ఱే

ఱేఁచు. వి. మృగవిశేషము, సునకము, కుక్క.

సీ. అమరత్రి ఱేచు నూతనసారసాటోప మొం
[illegible] ..
(హరి[illegible]) [illegible] వ. 2. 30.

ఉ. [illegible] ఱేఁచు
[illegible] చం, [illegible] నవల్పితి
గావున నీవుఁ [illegible] యూ[illegible]తో
[illegible] ...
భోజ. రా. 6. 346.

సీ. కుంజరేంద్రంబుపైఁ గుప్పించు సింగంబుఁ జెల్లి
ఱే[illegible] ...
రా. వి. 3. 45.

ఱేఁడు. వి. (సం. రాట్.) బ. ఱేఁడులు, ఱేండ్లు.

1. రాజు, ప్రభువు.

ఉ. ఱెప్పలు వాల్ప కప్పుడమి ఱేని మనోహర
మూర్తి నిచ్చెలుం, దప్పక చూచి చూచి ...
నైష. 1. 65.

మ. అనిలో మార్కొను మార్తుఱేండ్లఁ గడు
వెమ్ర్యాంబొప్పఁగా వేల్పు క్రొ[illegible]పోండ్లం
గఱియఁగఁజేసి ... యయా. 1. 50.

కం. ఓ ఱేఁడ నీవు పరుమఱుఁ, గాఱవపుల వెంట
సస్వకామినికొఱకై, కాటియుఁ బడుచు
న[illegible]వులు, మీఱఁగ నవియుంపఁ బనుచె మేనల
[illegible]గన్. రసిక. 3. 110.

గీ. పుడమిఱేఁడుల నరఁచిన ప్రోడ పిన ...
పారి. 1. 49.

పుడమిఱేఁడు = క్షత్రియుఁడు.

2. మగఁడు, ధవుఁడు.

కం. ఱేని యనుమరణమునఁ దన, మేనుపెఱిసినట్టి
కాంత మేలిపదవికిం, [illegible] నరుండును
నరిగి యస్నూనస్థిరసుగ్రము లందుచుండుటలు
వినుదున్. భార. శాం. 3. 334.

ఱేకు = రేకు. వి. 1. పతులయాక.

ఉ. ఱెక్కలు సింది కంఠమున ఱేకులు వాపి
శిరంబుప్రవచ్చి పేటుప్కునఁ గ్రొంచ చంద
మగు రొడ్డుగలంగ గఁజేసి .
భార. భీష్మ. 2 30.

సీ. ఒంటికాలను నిల్చి యూర్చి మహాపమునఁ
జిగురుఱెక్కల ఱేకు లెగయుచుండ ...
నైష. 1. 100.

2. పుష్పదళము, (చంద్రోదయవర్ణనము.)

సీ. వలువ చెందొవల ఱేకులకు వన్నువెట్టఁ
గోరి కావించిన గుళికయనఁగ ...
భార. ద్రో. 5. 375.

గీ. మెలఁత నిద్దంపుఁ బాముపుమీఁద నలరు, ఱేకు
సోఁకినఁ గందఁబాఱెడు [illegible], మేను
దీవియ యిబ్బలు [illegible]కానలోన, నేలఁద్రిమ్మ
రుచో నెట్టులోర్చెఁ జెపుమ.
అచ్చ రా. అర. 101.

3. లోహపుతగడు.

ఉదా : బంగారు ఱేకు, రాగిఱేకు.

4. అంచుకమ్ములు లేని వస్త్రము. (శ. ర.)

ఉదా : దుప్పటిఱేకు.

జ : ఱేకుమడఁచు, ఱేకెత్తు.

ఱేకుమడఁచు. స. క్రి. (ఱేకు + మడఁచు.)
అణఁగఁద్రొక్కు.

చం. గురుకుచగుబ్బచన్నుఁగవ గోరుపు లాడును
బుట్టచెండ్ల బొంగరముల నొక్క లాగఁ
గొనుఁ గైరవపుం బలు సంగడంబులన్,
దరలక యొత్తిపట్టి జిగిఱాళవుఁ జిప్పలనొత్తి

యాడుఁ డా,మరవిరిమొగ్గగుత్తిఁ బలుమాఱును
ఱేకుమడంచు నెంతయున్.

చంద్రా. 2. 132.

ఱేకెత్తు అ. క్రి. (√ఱేకు.) 1. విజృంభించు, చెలరేఁగు, దళము పైకెత్తినట్లు.

కం. అచ్చాన నాఁగోదను, ఉచ్చపదంబు మొనసి
తుదిని ఱేకెత్తి వడిన్, విచ్చెం బంధకముకు
తనుఁ జెచ్చెఱ మఱి సుప్రయుక్త ప్రహ్లాం
బూనెన్. రసిక. 2. 95.

2. వృద్ధిపొందు.

గీ. ప్రబలె నెగడెను గొనసాగె పరిసెఁ బెరిఁగె,
పనఁగ ఱేకెత్తె నిగుడఁ దేఁగ ద్యో వృద్ధిఁ,
బొందెననుటకు ... ఆం. శే. 5.

ఱేపకడ = రేపకడ. వి. ప్రాతఃకాలము.

గీ. మేదినీధర మిబ్భంగి మిన్నుముట్టి, నిట్టనిలు
మఁడి నూఱె నిక్కమి సద్వృష్టి, దనయనుష్ఠాన
కాలంబుఁ దప్పకుఁడు, బ్రాహ్మణుఁడు
ఱేపకడఁబోలె భానుపాదుపు,

కాశీ. 1. 119.

ఱేపాడి = రేపాడి (ఱేపు + పాడి.) ప్రాతఃకాలము.

ఉ. .... ఎల్లి యేసు ఱేపాడియు చంద్రశేఖరు
నుపాస్తి యొనర్చి యుపాయవంతుతోఁ,
జూడఁగవచ్చువాఁడ నయి చూచుచు
నుండఁగ నీవువచ్చితో, చీటియ ...

హం. 7. 124.

ఱేపు = రేపు. వి. దే. 1. ప్రాతఃకాలము, ప్రభాతము.

ఉ. ఱేపులు భీమలింగము గుఱించి జపం బొన
రించి నిచ్చలున్, మూపటిదాఁకఁ దీర్ఘములు
మజ్జన మాడుచునుండు వానిఁ భీమాపుర
కుక్కుటేశ్వరుని డాయఁగఁబో యెడువాని ...

భీమ. 2. 61.

సీ. అతఁడును దద్భావ మంతయుంగ మదిఁగోరి
రూపించి యొకమరి ఱేపవత్తు,నని పోయి
నడికిరే యర్థితోఁ జనుదెంచు ...

భార. అర. 7. 322.

కం. ... అత్తఱి నొకనాఁడు ఱేపటంతఁ గడం
కన్.

కం. తనకుఁ దగు వేలవేలుపుఁ, బనులెల్లను దీర్చి
ప్రేల్మి పసరముఁ గావన్, వెనుకొని యడవికి
నరిగిన ... (యయా. 3. 115. 116.)

చం. మకరదినేశులం గలుగు మాఘమునందుల
ఱేపు భక్తితోఁ, వకుటిలవృత్తి గోష్పదము
నందుల నీఁమనైన మజ్జనం, బొకపరి చేసి
పాపియును నుత్తమ నాకసుఖంబుఁ బొందు
టల్, ప్రకటితమైన యోగ మిది ...

పద్మ. 2. 163.

2. దివము, పగలు.

కం. అప్పొలఁతి కన్నులందము, తప్పక కన్గొనుచు
నుండి తగ బేడిసమీ, లెప్పుడు వత్తెఱఁగఁ
నవడ, ఱెప్పలు మోడువకయుండె ఱేపు
న్మాపున్. రసిక. 2. 86.

సీ. ... మాపు వచ్చెదనని ఱేపువచ్చు ...

భార. అర. 7. 322.

3. వర్తమానదివమునకు మఱుసటి దినము.

గీ. అనిన హేమావతికి నిట్లనియె హేల,
ఱేపటికి నేఁటిప్రాయంపుఱేపు గలదె,
మోహమెక్కొకనఁ జక్కని ముద్దుజాణఁ
బొనని బిగికౌఁగిటను జేర్చి యుంచవలయు.

హంస. 1. 100.

చూ : ఱేపకడ, ఱేపాడి,

ఱేయు = రేయు. అ. క్రి. 1. విజృంభించు.

చం. కినుకఁ జళుక్యవిశ్వనృపకేసరి ఱేసినచోఁ
గృపాణవంచనమునఁ గల్గుఁబో సురగణ

త్వము తత్పదవారిజాతవం,దనమునఁగల్గుఁబో మనుజనాథ తతద్భట దర్శనావలం,బనమునఁ గల్గుఁబో గహనమధ్య నివాసము వైరికోటికిన్. కావ్యా 7. 58.

వ మయూరధ్వజాదుల నైదైదు బాణంబులఁ గంఠగతప్రాణులం జేసిన ఱేసి వానరసుతుండు వవ్వింవర్మ మర్మంబులు దూఱి పాఱఁ గఱకుకుమ్ములు వఱపిన.

జై. భా. 8. 22

ఆ ఱజ్జులాడి యీఁగి ఱావడి సభలోన, ఱేసి పోఁటిలోన ఱిచ్చఁబొఱసి, ఱెన్నుమడఁగు పుడమి ఱేండ్ల నేల మతింప, మనకు విశ్వనాథుఁ డోవఁడయుండ. (కావ్యా. 7 46).

2 అతిశయించు.

సీ ఱేసిన కడఁకతో ఱెల్లుదీవియు జిడ్డుకడలియుఁ గడచి రొక్కపుటోడయని కడఁజని ... అచ్చ. రా. యు. 403.

కం. అప్పుడమికొమ్ము నెత్తుక, ఱిప్పునఁ జదలునకు నెగసి ఱేసిన కడఁకన్, గుప్పునఁ జను ఱజీ ... అచ్చ. రా. అర. 5.

3. కలహించు.

సుగంధి. ఱేలపూల కేల గోల ఱేయ నిందులోనఁ బో, నేల తాఁకుము ...

యయా. 4. 21.

[illegible]. వి. ఆరగ్వధవృక్షము (వృ. వి.).
సుగంధి. ... ఱేలపూల కేల గోల ఱేయ నిందులోనఁ బో, నేల తాఁకుము ...

యయా. 4. 21.

ఱేవు = రేవు వి. నద్యాదులయందు మనుష్యులు దిగుటకనువుగా నేర్పఱచినదారి.

ఆ. ఒడ యెక్కి వైళ మొప్పఁ నయ్యేఱి, ఱేవు దాఁట చెంచుఱేని నచట, మిక్కుటంపు నెనరు నెక్కొన వీడ్కొని, మువురుఁ గడఁక తోడ నవలఁ జనుచు.

అచ్చ. రా అయో 101.

కం. ఆవనిత చూచుచుండఁగ, వావిరియై పాఱి వాతి వాఁడికరమునన్, జావా మేఱముమూ యని ఱేవులుగా నతని తలగొఱిగి బోవిడిచెన్. వి పు 6. 63.

(ఱేవులుగా = పాయలుగా, అని భావము.)

ఱై

ఱైక = ఱయిక ఱవిక రైక వి [illegible] కంచెల.

చం. కలఁగిన కొప్పుతోఁ జిటులు గంధముతో విడివడ్డ ఱైకతో ... కళాం. 4. 74.

సీ జాఱు పయ్యెంటతోఁ జంటి ఱైకయు లోఁగ గమకించు గుబ్బచక్కవలతోడ ...

దశా 3 44

ఱో

ఱోచ్చె. వి (క. ఓచ్చు.) 1. అనాదరము. తిరస్కారము.

కం. మందులుపెట్టెడియప్పుడు, పొందు వడపి చేత నొడలు పుడుకుచును నయం, బొందఁగఁ బెట్టినఁ గయికొను, సందడి ఱోచ్చెయినఁ గూర్మిచాలదు పసికిన్. (చి. ని.)

వ. ... రఘువరుల సచ్చరితోచ్చయంబు లుచ్చరింపుచుఁ దోచ్చెంబుల ఱోచ్చసేయుచు మెచ్చుచున్ ... రమా 5. 199.

2. అపవాదము.

సీ. ... ఆడిక యేవ మీసడ మీసడింపు ...
దిన తు సడిరోయి రోఁత ఱొచ్చు ...
నా వపసాద సంజ్ఞయై యలరుచుండు ...
ఆం. భా 1. 115.

ఆ. ఇట్టులగుట యెఱిఁగి యెఱిఁగి యేఁయును
నెఱుఁగని బలిమి ఱొచ్చుఁగడిగి, చేయు
పని ఫలంబు సిద్ధింపకుండుట, కొలఁదిఁ బోక
దుఃఖములును గలుగు.
భార. అశ్వ. 2 191.

3. మాలిన్యము 4 సంపర్కము.

సీ. ... ఱొచ్చోర్వ కిటు లోఁగఁ జొచ్చె మేను.

గీ. ... అనుచు జాఱినకరణి బాల్యంబు
జాఱె ఆము. 5 7.

5. క్రుళ్ళినగడ్డి మొదలగువానిచే నేర్పడిన
బురద. (శ. ర., వా.)

ఱొడ్డ విశే. వామము, ఎడమ.

ఉదా ఱొడ్డచేయి (శ. ర., బ్రౌ., చి. ని.)

ఱొడ్డు విశే. అధికము (పులుపు)

ఉదా. ఱొడ్డుపులుసు. (శ. ర., చి. ని.)

ఱొమ్ము = రొమ్ము వి 1. వక్షము. అక్కు.

గీ. వాని దుశ్శాసనుని ఱొమ్ము వ్రయ్యఁజీరి, నీవు
నెత్తురు [illegible] నిన్ను నరుఁడు, సూచు
చు [illegible] ప్రస్తుతింపఁగాక, కవియఁ
జాలెనె [illegible] జననతవయ
భార. శల్య 2. 124.

గీ. ఱొమ్ము గుఱిచేసి యేయ మెఱుఁగులెల్ల,
కదలనింపున వది సని కాఁడుటయును ..
అచ్చ రా. కిష్కి. 46.

వియద్గ్రాహి ... మగల నిమ్ముగను ఱొమ్ముల్,
గ్రమ్మి కరఁగించుచును ... (నీలా. 3. 39.)

2 హృదయము, ఎద

మ. వలచే వజ్రము ఱొమ్ముతో విఱువుగర్వంబుం
బ్రమోదంబు మీఁదలలోనవ్వు నొయ్యారము
దెలఁగ ... దశా. 4. 48

(ఇది రెండర్థములకును ఉదాహరణము)

ఱొమ్మునఁ జేయిడి నిద్రవోవు = దెందానఁ
జెయివెట్టి నిద్రవోవు, చింత లేక సుఖముగా
నుండు.

కం. ఱొమ్మునఁ జేయిడి నిద్రవోయెదు మది
తామ్రండై భాం. ఆది. 6. 62

ఱొమ్ముత్రొక్కు = నిర్జించు.

సీ. జక్కవకవ ఱొమ్ముత్రొక్కి నిల్చిన జాడ
నున్న పీనవలాపయోధరములు ...
విజ. వి 2. 106.

సీ. పొలఁతిచన్నులు చక్రముల ఱొమ్ము వెసఁ
ద్రొక్కె .. బిల్హ. 2. 120.

ఱొమ్మున నమ్మగట్టుకొను = మిక్కిలి మెలఁ
కువతో నుండు.

మ. మరుఁ డెంతేనియుఁ దెప్పనం దెలియు నీమా
ర్గంబు నీకంతె మూఁసరవిన్ ఱొమ్మున నమ్మ
గట్టుకొని యాసాయంత్రప్రరాతంబు నిద్దు.
రయుం గూడును మాని తెల్పినను నీదుర్బుద్ధి
యిట్లయ్యె ... చంద్ర. 1. 141

ఱొమ్ములకుంపటి = మిక్కిలి బాధకలిగించునది.

ద్వి ఱొమ్ములకుంపట్లు రోఁతప్రాపిండ్లు, వన్నె
కత్తెలు వారవనితలు మఱియు ...
పండితా. పురా 116. పా.

ఱో

ఱోలు¹. వి దే. (క. ఒరళు. త ఉరల్.)
ఉలూఖలము.

(ఇట శకటరేఫమునకు నిర్ధారకప్రయోగములేదు
బ. రోకలు, ఱోళ్లు)

చం. కటికవుఓల ముప్వెదురుఁద్రా లోగిఁ
బోయుచు గౌరుకొమ్ము రోఁకటఁగొని
దంచుచున్ ... కు. సం. 6. 704.

గీ. ... పాటఁబాడుచుఁ గూర్చుండి ఓటి
మీఁదఁ, బిండి రుబ్బంగఁ గమ్మలవండు
వయ్యో ... పీఠి. 50.

5. జనయిత్రి ఓటఁగట్టిన వర్జనంబులఁ బడఁ
ద్రోసె వర్జనప్రాయముగను ...
దశా. 8. 198.

ఓళ్లన్రోకండ్లంబాడు = సర్వజనవిదితమగు.

కం. ముల్లోకంబుల జనములు, ఓళ్లన్రోకండ్లఁ
బాడ రోయక మఱియున్, వెల్లివిరిగాఁగఁ
దరిసె గస్లొక నయగారి మెఱఁతుకం గొని
పోయెన్. వరాహ. 7. 22.

జ : ఓలుమ్రాను.

ఓలు². అ. క్రి. బాధపేవఅచు.

ఉ. కాలను రేఁనుం బచి గంధకరిఁ బెగటూర్చు
సింగమం, బోలుచుఁ బేర్చి యాద్రుపదభూప
సుతున్ సముయించె వేదనన్, ఓలఁగ
రోఁటఁగాఁ బలుములుం బొరలంబడి లాలఁ
గ్రక్క న్వాలుమగఁడు వాకప్రేభవంబుఁ
దలఁచుచుఁ గ్రోధఘుర్యుఁడై.
భార. సౌ. 1. 157.

ద. ... చెట్టి రోడల నంతటఁగాలం, దూలుచు
సోలుచు వ్రాలుచు, ఓలుచుఁబాటి వన
రుచును బన్నగూలెన్.
భా. రా. అర. 2. 383.

క. కీలెడసిన జెత్రములన, వ్రాలెం దురగములు
గలన వాసవుచేతన్, గూలిన పర్వతముల
గతి, ఓలుచుఁ గరులొలిగె నెత్తురులు వడిఁ
దొలఁగన్. పద్మ. ఉ. 7. 266.

జ : ఓలుగాలి.

ఓలుగాలి. (ఓలు² + గాలి.) వి. వాతూలము, పెద్దగాలి.

సీ. భవజరామరణ కార్పానకదంబంబుఁ దూలింప
నేవేల్పు ఓలుగాలి ...
వరాహ. 2. 105.

ఓలుమ్రాను. వి. (ఓలు + మ్రాను.)
ఉతక, తలుపుకుని తిరుగుటకై క్రింద నమర్చిన
కొయ్యరిప్ప. కవాటపు మూలాలవాలము.
(శ ర., వా.)

ఔ

ఔ. ఉభ. ఒకానొక యక్షరము.

ఔ. అవ్య. [illegible] ఇది
కర్మాధికరణార్థములం దుపయోగింపఁ బడును.

(కర్మార్థము)

గీ. .... అతఁడు దస్సియును మగిడి దిక్కులను
నొంచి. [illegible] దెసటూర్చు యార్చి
వేర్చె. భార. భీష్మ. 1. 354.

(కరణార్థము)

చం. ... ఒండువిల్లు భీకటతర శిఖలిలఁగొని
కన్నుల నవ్వుచుఁ బాండవాగ్రజుం, దరిబలి
ముక్కుదక్క వడి నాలసమ్మెఁ గుంచెసె శితా
స్త్రముల్. భార. భీష్మ. 1. 255.

సీ. ఆచార్యు దెబ్బదియమ్ముల నాచార్యపుత్రు
నేడింట ... [illegible] వదిసూను వయుస టను
నేసి ... భార. విరా. 5 68

(అధికరణార్థము)

కం. అడవుల బెద్దయుఁగాలం, బిడుమలఁ గుడి
చితిమి ... భార. విరా. 5. 128.

2. తృతీయాది బహువచనప్రత్యయములకు వచ్చు
నాగమము

కం. తపవిద్యాతపములచే, తమపార్జితమైన పేర్మి...
హరి. ఉ. 4. 210

క. ఉత్తమకన్యకకుఁ, నృత్తము గఱపంగ
నాకు నేర్పుగలదు ....

భార. విరా. 1. 88.

(కొన్నిచోట్ల యొక్క లోపింపఁగా సముచ్చయముతోఁ గూడి షష్ఠ్యర్థము నిచ్చును.)

వ. ... బాంధవప్రధానులయు దుర్యోధనాదులైన
పుత్త్రులయు సమక్షంబున ...

భార. ఆది. 8. 519.

క. ... నలుగుర శార్ఙ్గకులయు మోక్షణమెట్లు
నిర్మలజ్ఞాననిధీ భార. ఆది. 8. 293.

ఆ. దివ్యమాల్యములయు దివ్యానులేపనములయు
సౌరభంబు వెలయఁజాల్చి ...

భార. ఆది. 7. 172.

ల సం. వి. అ. పుం. 1. ఇంద్రుఁడు. (మే. ని. దీనికిఁ దెనుఁగున వ్యస్తప్రయోగము లేదు.)

లంక. వి. 1. దీవి.

చం. బలుపిడు నాలకింపు బుధపాళి కలంకఁ దలంక
వార్ధిలోఁ గల దొకలంక లంక యనఁగా
నొక దానవరాజధాని ...

చం. రా. 2. 22.

2. తిలపాకిట ప్రక్కగది. (శ. ర.)

జ : లంకవేయు.

లంక. సం. వి. ఆ. స్త్రీ. 1. రావణాసురుని పట్టణము. 2. వేశ్య, లంజ, ఱంకులాలు. 3. కొమ్మ, శాఖ. 4. ధాన్యవిశేషము.

లంకణ(న)ము. వి. (సం. లంఘనమ్.) జ్వరాదులచే సంభవించెడి యుపవాసము.

(శ. ర., బ్రౌ., వా.)

లంకలు. సం. వి. అ. స్త్రీ. బ. ధాన్యవిశేషము. ఒకజాతి సెనగలు

చం. సవగలు గోధుమల్ పెసలు సజ్జలు
లంకలు కొఱ్ఱసిల్ల వడ్లును ...

ప్రభులిం. 5. 87.

ద్వి. చణకముల్ గోధుమల్ సజ్జలు లంకలు ఆచె
పెసలను యవలను మినుములను ...

ప్రభులిం. 4. 151 పొ. 24 పం.

లంకవేయు. అ. క్రి. (లంక + వేయు.) ముడికవేయు. ([illegible])

లంకాదాహి. సం. వి. ఇ. పుం. హనుమంతుఁడు.

లంకాధిపతి. సం. వి. ఇ. పుం. లంకారాజు, రావణుఁడు, విభీషణుఁడు.

లంకారి. సం. వి. అ. పుం. (లంకా + అరి.) శ్రీరాముఁడు.

లంకించు¹. అ. క్రి. (√లంకె.) 1. లంకెవేయు.

సీ. మంకినాఁ బొంగు బ్రాహ్మణుఁడు ధనేచ్ఛపై
వర్తించు శిక్షింపవలయునట్టి గజ్జపోఁడిని
బట్టగొని ప్రీతి లంకించియుండ లేకయె తోప
గాఁడుమీఁటి ...

2. దొంగిలించుకొను.

క. ఎత్తిన గప లంకించియు, హత్తించియు
భ్రమరి వంగి యడిచియుఁ బయిపై నొత్తియుఁ
దట్టియుఁ బట్టియు, మత్తగజద్వయముఁ
బోలె మలసి రిపువురున్.

ఉ. హరి. 3. 62.

3. తగులు, ఆసక్తమగు.

క. లంకించి యరుంధతీపతి, మంకణునకుఁ జెప్పె
నమఁగుమానుకు గిరికిన్, సంకల్పసిద్ధిదుం
డగు, శంకరుఁ డఖిలార్థి పారిజాతం బను
చున్. భీమ. 3. 162.

4. ధరించు.

ద్వి ... తెలివిగా మొగవుల తీవె లంకించి,
విన్నాణముగ రాల పెండెంబు వెట్టి ..

ద్వి. పద్మ 2. 55. 4. పం.

చూ : లంకించుకొను.

లంకించు². స క్రి. 1. అవమానించు.

సీ. ... గీ. ... చరణ మమ్మాయితల్లి పైఁ
జాచెఁదన్న, దాని కాయము రోషసంతాప
మెసఁగ.

కం. జనని యవశ యుల్లంతయు, నను లంకించి
ఏటు గావునం బదము మహిం, దునిసిపడుఁ
గాక యని పెలుచన శపియించుటయు ..

హరి. పూ. 1. 180.

2. దొంగిలించు, అపహరించు.

ఉ. కొంచక రేయునుం బవలుఁ గోవెల కేతఁడు
పువ్వుదండ లర్పించు నెపంబునం బరిచ
రింపుచునుండి వటుఁడి యొయ్య నే పంచను
బొంచి యర్చకులవద్దఁ దొలంగిన సందుఁ
జూచి లంకించఁగ నేపు నీపసిఁడిగిన్నియ
సంశయమేల దినికిన్. (వై జ. 4 109.)

సీ పొగడల పరిమళంబులు కొన్ని లంకించి
మొల్లల నెత్తావి కొల్లలాడి ..

ఉ. రా. 4. 167.

లంకించుకొను. స క్రి. (లంకించు + కొను.)
ఉపాయముచే స్వాధీనపఱుచుకొను.

సీ. అతని నే చెట్టఁగట్టితి పితఁడెచ్చోట లంకించు
కొనియొ నలంఘ్యమైన, విరహతాపంబునఁ
బొరలుచు నీరాక కెదురుచూచుచునున్న
యే నటుండ ... కళా 3 268.

లంకిణీ వి. ఒకవిధమైన బట్ట. (శ. ర.)

లంకె(కియ). వి (సం. లంగః) 1 తగులము,
అవినాభావసంబంధము.

కం. ప్రాణలు చెడ నెమ్మేనుల, క్షీణి [illegible] న్వి
తేక చెడి బుడుతలు పో, రాణికు లన్నం
బునకును, ప్రాణమునకు లంకెయనెడి పలు
కులు మృషలే. కుచేల. 1. 48.

కం. భావంబు లనిత్యములని, యీ వెఱుఁగవె
వినవె పెక్కు లితిహాసపురాణావళులు పుట్టు
వునకుఁ, జావునకును లంకెయను విచారము
వలదే. ప్రబోధ 5 14.

2. కూడిక.

సీ ప్రచురమై యొకచోటఁ బాటీరకర్పూర
కస్తూరికాదుల కమ్మతావి . రమణ
నొక్కొకచో నుండ్రశాదిమస్త్రముల్ గమ
లించు మాంసంపుగముల కమురు. గీ. గ్రమ్ము
కొని యొక్కచో వంటికాసమర్చు,నా
సముద్భూతమై రేయ వాసనలును, లంకె
దోదోఁపులాడంగ లక్ష్మీదేవి, పండు గేతెంచెఁ
గన్నులపండు వగుచు

వై జ. 6. 80.

3 రెంటిని గూడఁగట్టిన కట్టు.

సీ. వాలాగ్రముల ముళ్లువైచి లంకెలుగ శార్దూల
పోతకములఁ దోలితెచ్చి ....

పి. శకుం. 4. 69.

సీ. మంకి నాఁ బరగు బ్రాహ్మణుఁడు ధనేచ్ఛమై
వర్తించు శిక్షఁపవలయునట్టి, గజ్జుదోయిని
బట్టిగొని ప్రీతి లంకించియుండ లంకియతోన
గండుమీఱి భార. శాం. 4. 40.

గీ. క్రేపు వాపోవఁబట్టి లంకియ కుఁదార్చి, తో
లవియఁగొట్టి మెడ నొక్క కేలఁదొట్టి, మూరి
వెడలించు వడువున మాణవకుఁడు.

పాండు. 5. 245.

4 సంగమము.

ఉ ఇంకొక యేడుపోయిన వరేశ్వరు యాతలి
రేయి నీవు నా లంకెకువచ్చి యాత్మజుల
ఁ గుణవంతులఁ గాంచెదు
భాగ. 9. 418.

ఆ జలజసంభవుండు సతులంచుఁ బతులంచుఁ,
జేసినపుడె లంకెఁ జేసినాఁడు ...
సీమం. 3 164.

లంకెచేయు = లంకెపెట్టు తగులుపాటు కలిగించు.

కం. నీవెంటఁ దోడునీడై, నేవచ్చెదఁ దోడుక
పొమ్ము నీకును నాకున్, దైవంబు లంకె
చేసెను, జైవాతృకపంచశరుఁడు సాక్షిగ
మనకున్ వి. పు. 6. ౬౨.

జ. లంకించు, లంకించుకొను, లంకెపలుపు,
లంకెపాటు, లంకెపీఁట, లంకెమానిసి,
లంకెలునిలుపు, లంకెవెట్టు.

లంకెపలుపు వి. (లంకె + పలుపు) రెంటి నంటఁగట్టు కన్నెత్రాడు.

గీ. బల్లిదంపు లంకెపలుపులు మొల్లముగను
బూని .. నీలా 2. 64.

లంకెపాటు వి. (లంకె + పాటు) తగులపాటు తగులము

సీ తనయాగమునకు దమతలఁకు లంకెపాటని
దుర్గంధపతులు వల్క ... (సారంగ. 1. 4.)

సీ లలనపాదంబుల లంకెపాలై యుండి రాఁజ
ను నే నూపురంబులారా! (రామా. 5. 281.)

లంకెపీట వి. (లంకె + పీఁట.) పశువులను పెనవ్రేసెడి మ్రానిపలక. (శ. ర., బ్రౌ. వా.)

లంకెమానిసి వి. (√లంకె) సేవకురాలు, సేవకుఁడు

కం అదిమొదలు జారశేఖరుఁ, డొదవినయప్పు
డెల్ల గొల్లయుగ్మలి నెంతో, మదనాహవ
మునఁ దేల్చుచు, మదిమీరఁగ మరునిలంకె
మానిసిఁజేసెన్. హంస 2. 109.

కం అదిమొదలుగ నాతనిచే, వదలక మఱి తాప
నంగ వాఁడనఁగా నెమ్మది వేఱులేక తమి న
మ్మదవతి మన్మథుని లంకెమానిసి యయ్యెన్.
శుక 2. 432.

లంకెలునిలుపు = లంకెల్ నిల్పు అ క్రి. (లంకె.) అధికసంబంధము కలిగించు, లంకెలువేయు.

శా. సంకేతంబుల జారులం గలసి తత్సంయోగజ
శ్రాంతితో, లంకెల్ నిల్పెడు [illegible]ముల
రేల్ గాఁగిండ్ల నిద్రించి నిశ్శంకం జేరుదు
రిండ్లు రేపకడలన్ జారాంగనల్ ...
కవి. రా. 4 144.

లంకెపెట్టు స క్రి. (లంకె + పెట్టు) 1. తగులు పఱుచు, లంకెవేయు, బంధించు.

ఆ. విష్ణుభక్తుఁడు విష్ణునందుఁ గలంక మెడల
మనసు లంకెవెట్టి, విహితరాజ్యవృత్తి విడు
వనివాఁడునై యలంతుఁ రాచతపసి యనఁగ
నొప్పె. భాగ. 9 84.

చం. వినుమిఁక నేఁటఁ జేసటన వీతిబలిన్ జమ
దెంచు నర్జునుం, డని నెదిరించి పట్టెద మఖా
శ్వముఁ దోడనె లంకెపెట్టెదన్ ...
జై. భా. 4. 66.

2. పెనవేయు.

గీ పర్వతమువంటి యొకకొమ్ము పందిమీఁద,
మఱికి యొకజాగిలము చెవి యొడిసిపట్టి,
యాదియుఁ దనచాయఁ దిరుగఁ దాఁకఁబై తిరిగె,
లంకెవెట్టిన కైవడి శంకలేక.
కవిరా. 2. 95.

లంకోయిక సం. వి. ఆ. స్త్రీ. పిక్క. (వ్యు. వి. రూ. 'లంకాసిక.') (శ. ర.)

లంఖని. సం. వి. ఈ. స్త్రీ. కళ్లెము యొక్క యొక భాగము.

లంగ. వి. (సం. లంఘః) దాఁటు, లంఘనము.

చం. ఉరుకుచు గుబ్బచన్నుఁగవ గోరుపు జాఱుచు
బ్రక్కెండ్ల బోఁగటముల నొక్కలంగఁ
గొను ... చంద్రా. 2. 122.

జ : లంగగొను.

లంగకుఁడు. సం. వి. అ. పుం. విటుఁడు, జారుఁడు.

లంగగొను. స. క్రి. (లంగ + కొను.) లంఘించు, దాఁటు. (శ. ర.)

లంగము. సం. వి. అ. పుం. 1. కుంటితనము, వంగుత్వము. 2. కూడిక, కలయిక, సహవాసము లేక సంగము.

లంగరు. వి. (సం. లాంగమ్.) ఓడ నిలుచుటకై అడుగున దిగవేసెడు నాఁగలివంటి ఇనుప సాధనము, నౌకాలాంగలము. (చి. ని., శ. ర., వా.)

లంగలము. సం. వి. అ. న. నాఁగలి.

లంగిణి. వి. ఖలీనవిశేషము, ఒకవిధమగు కళ్లెము.

వ. ... భైరవమతంబు ఖారంగి లంగిణి ...
మొదలగు ఖలీనంబుల వినీలంబులైన ఫేనం
బులు దొరుగ ... గంగాతరంబుల తెఱంగు
దాల్చు వారువంబులును ...

ఉ. హరి. 4. 213.

లంగుఁడు. సం. వి. అ. పుం. విటుఁడు, జారుఁడు.

లంగూలము. సం. వి. అ. న. లాంగూలము, తోఁక.

లంగోటి వి. (హిం. లంగోటీ) గోఁచి, కౌపీనము (శ. ర., బ్రౌ., వా.)

లంఘ. సం. వి. ఆ. స్త్రీ. దాఁటు, లంగ (శ. ర.).

లంఘనము. సం. వి. అ. న. 1 దుముకుట, దూఁకుట, దాఁటుట, 2 దాఁటులతో వెళ్లుట, అడ్డముగాఁ బోవుట, గమనము, చలనము. 3 ఎక్కుట, పైకిపోవుట, లేచుట. 4 ముట్టడించుట, పట్టుకొనుట (దుర్గలంఘనము) 5. అతిక్రమించుట, హద్దుమీఱిపోవుట, ఉల్లంఘించుట, మీఱుట. 6. అగౌరవపఱచుట, తృణీకరించుట, నిందతోఁ జూచుట, తేలికగా నెంచుట. 7 అపకారము, తిరస్కారము, అమర్యాద 8. కీడు, హాని 9 మానుకొనుట, [illegible]. 10 అశ్వధారావిశేషము, అశ్వగతివిశేషము.

లంఘనీయము. సం. విశే. (అ. ఆ. అ.) 1. దాఁటఁదగినది, దాఁటవలసినది 2. ఉల్లంఘింపఁబడినది, అతిక్రమింపఁదగినది 3. పట్టుకొనఁదగినది లేక కలసికొనఁదగినది 4. అశ్రద్ధ చేయఁదగినది, నిర్లక్ష్యముచేయఁదగినది, అమర్యాద పఱుపఁదగినది. 5 విడువఁదగినది, మానుకొనఁదగినది, ఉపవసింపఁదగినది.

లంఘించు. సం. అ. క్రి. దాఁటు.

వ. ... అప్పుడా భైరవి .. సింగంబుమీఁద
నుండి లంఘించి వెండ్రుక తొడిసిపట్టి తిగిచి
మండలాగ్రంబున జండముండుల శిరంబులు
ఖండించి యార్చిన ...

మార్కం. 8. 164.

లంఘితము. సం. విశే. (అ. ఆ. అ.) 1. దాఁటఁబడినది 2 అడ్డగింపఁబడినది, 3 ఉల్లంఘింపఁబడినది, మీఱఁబడినది. 4. అమర్యాదపఱుపఁబడినది, అవమానపఱుపఁబడినది, అగౌరవ

పలుపఁబడినది. 5. (జబ్బు మొ. దానిచే) పట్టు కొనఁబడినది, బాధింపఁబడినది.

లంచ. సం. వి. ఆ. స్త్రీ. 1. బహుమతి, కానుక. 2. లంచెము.

లంచగొండి. వి. (లంచము + గొండి.) లంచము పుచ్చుకొనుట మరగినవాఁడు. (శ. ర., వా.)

లంచపంచెములు. వి. (లంచము + పంచము.) లంచెమును [illegible].

సీ. దొర కాపులె కార్యకరణిఁ దెల్పెడి కవిశ్వ
రులకు లంచపంచంబు లొసఁగి ...

కువల. 4. 61.

ద్వి. ... అతనిచేత మీరు లంచపంచ ములు
లావుగా న [illegible] వంచనచేసి విశ్వాస[illegible],
యడఁచిన కీయాట లాడింతు నవిన.

ద్వి. పరమ. 6. 458.

లంచెము. (సం. లంచః.) తనపని చక్కఁబెట్టుటకై యొకనికి రహస్యముగా నిచ్చు ధనము.

శా. కాంచీకం[illegible] జాతా పాగకటకగై వేయభూపా
వళుల్, లంచం బిత్తురు దూతికాతతికి
లీలన్ వెండిపూజన్న నిన్, బంచాస్త్రోపముఁ
దాఁ దాని కవయన్ ... ప్రౌఢేందుబింబా
ననల్. శీను. [illegible]. 77.

సీ. లంచంబుఁగొని సాక్షి వంచించి యనృతంబు
వలి[illegible]పాతకమ్ముఁ బట్టికట్టి ...

భాగ. 6. 155.

ఉ. నీతలఁ జేసినట్టి నాఁడ నేర్పువ కాకి లంచ
మిచ్చి సంప్రీతునిఁ జేసి ...

భార. ఉద్యో. 3. 159.

గీ. ... లంచములుగొని యొకఁ బోవలంగఁ
బలికి ... [illegible]. 5. 65.

చూ: లంచగొండి, లంచములు, లంచము వెట్టుకర.

లంచెమువెట్టు. అ. క్రి. (లంచము + పెట్టు.) లంచమిచ్చు.

కం. నీవెవ్వరు మాంసం బేలా వలసె న్నీకు నేను
లంచమువెట్టన్, నీవు పలుఁగవే మృగపతి,
నావచనమ్మునఁ బ్రయోజనము నీకేలా.

కేయూర. [illegible]. 124

లంజ. సం. వి. ఆ. స్త్రీ. 1. ప్రవాహము వెల్లువ. 2. వ్యభిచారిణి, కులట. 3. లక్ష్మి. 4. నిద్ర.

లంజము. సం. వి. అ. పుం. 1. పాదము. 2. కచ్ఛము. (వా.) 3. తోఁక.

లంజిక. సం. వి. ఆ. స్త్రీ. లంజ, వేశ్య.

కం. రాగంపసాం[illegible] ది [illegible] నావడఁ, సానిరతావర్తము
వడయు నవమధియించంగా గర్జిల్లు దవఁబు నఁ
గాగణరుతు శెయఁగె లంజికావాలికలన్.

కు. సం. 8. 1[illegible]1

లంజె(జియ). వి. (సం. లంజికా. ప్రా. లంజి ఆ) వెలయాలు, వేశ్య.

చం. తలఁకక యోసి యేమిటికి తల్ దలపెట్టినదావ
విచ్చటన్, దెలియదుగాని నీవు పెనుద్రిమ్మరి
కూఁతలదానవే కదా, ఛిళిఛిళి యీనికారం
ములఁ బ్రాంతి యవిఘ్నతఁ జాగి లంజెవై,
యిలవయిఁ బుట్టుమంచు శపియించె మనం
బున వల్కమెచ్చఁగాన్. (కళా. 5. 59.)

మ. ... మేనయ్యో నొడ్డించి లంజియతో
మండఁగవచ్చె నెట్టిదొకోఁగో ...

కు. సం. 8. 1[illegible]9

కం. మునినాథ యేను నితము, నినుఁ జూచి
రమింపఁ జెల్లునే నాకనిపన్ ...

వి. పు. 2. 2[illegible]4.

ఉ. కానొకమాయచేసి యమృతంబు సురాళికిఁ
బంచిపెట్టఁగా, నేనిక మాయచేసి త్రిదివేశుల
నందఱ మాయఁజేసెదన్, మానుషశక్తుఁడే
యహహా మాధవుఁడూరక లంజతక్కులం,
బూనెనె కాక యాయుధముపోటు నెఱుం
గునె చూత మంతయున్.

ద శా. 2. 383.

2. విటుఁడు, వ్యభిచారి.

చం. మాయలన్, అలవలఁ దేల్చుఁ జూచుచు
మగలంజియలం గని వారిపొంతఁ బోవల
వదు రొక్క మీఁగలుగువాఁడె మనోజుఁడు
గూలియాలికిన్ కు. సం. 8. 143.

జ. లంజెకాఁడు, లంజెత, లంజెతనము, లంజెబేడిస, లంజెటికము, లంజెసవరము.

లంజెకాఁడు. విశే. (లంజె + కాఁడు.)

1. విటుఁడు.

ఆ. కన్నియల మొగంబు గిన్నియలమగల్గు, లంజె
కాండ్ర డెందమంబుఁగొనియె ...

అచ్చ. భా. 3. 45 పా.

2. ఒకానొక తిట్టు.

ఉ. తామరచూలి లంజియల తల్లులఁ బంపఁడు
లంజెకాఁడు గా, కేమనవచ్చు వాతని వచేని
విటావలి నిస్తరింపదే .... ద్వా. 4. 255.

లంజెత. వి. (లంజె+త, స్వార్థమున.) లంజియ, వెలయాలు.

ద్వి. లంజెకాయిలసొమ్ము లంజెత లంది ...

శల్లా. (శ. ర)

లంజెతనము. వి. (లంజె + తనము.) అంకు, లంజెటికము.

కం. అకైఁ పుగాక ననుఁ జెంతం దేఁగనీక యెంత
తఱిఁగవ మిరయాళుం జొన్నలు సరిపోవే,
లంజెతనములందుఁ గొమి రెలన్ గెలవవశే.

ఉ. హరి. 1. 75.

లంజెబేడిస వి. (√లంజె.) మత్స్యవిశేషము. ఒకజాతి చేఁప. (శ. ర, బ్రా.)

లంజెటిక(క్క)ము వి. (లంజె + టికము.) వ్యభిచారము, అంకులినము

ద్వి. ... మధ్య లంజెటికంబు సేయంగ. మరి
గెడ మేమంచు ననురక్తి వరుగ .

బస. పు 3. 105 పం.

గీ. ... పంజెమాటలఁ గూడునా లంజెటికము.

ప్రబంధ . 47.

ద్వి. . ఇస్సిరో లంజెర్క మే యిట్లు నీకు.
దుస్సికట్టుదుగాక దొఁతరలెల్ల ...

బస పు 5 48 పం.

లంజెసవరము. వి. (లంజె+సవరము) గొంతెము గోరు, సారణి (వ్య. వి.).

సీ. .... సారణి గొంతెముగోటు లంజెసవరంపు మధ్య
వగుఁ గోరిందయవ జతూక, గీ. వెలయు ....

ఆం. భా 2 70.

లండము. సం. వి. అ. న. మలము, పురీషము.

లండి = లండు. విశే. కుత్సితుఁడు, కుత్సితురాలు.

ఉ. గుండనికిం బసిఁడి పసిగోఁడె బండకు వెండి
తా మెతుల్, లండికిఁ జేడెబు బదిలం
బుగ గుప్పెస్తో కాని కంపలు ... మొఱ
త్రాడులు గుంటెనకాని కియ్యగన్.

హంస. 5. 136.

సీ. పోతెవాఁ డగచాట్లపోఁతు దుర్మార్గుండు
పడిపేటును గరాసు పంద లండి..

హంస. 5. 118.

లండు = లండి విశే. కుత్సితుఁడు.

కం. పండుగ పబ్బంబైనను, గొండని యొకకాసు
నీని కూళు నిపిసి !, లండును వెడలఁగఁ
ద్రోలుము, లండాటము వీనివలపు పనికా
దిచటన్. భల్లా. 5 (శ ర.)

జ : లండుఁబోతు

లండుఁబోతు. విశే. (లండు + పోతు) కుత్సితుఁడు.

ద్వి. లండుఁబోతులఁ దనలాగు పెన్ఁజ్జ,
బండలఁ గొట్టఁ జాటించి తెచ్చి ...

ద్వి. హరిశ్చ. ఉ. 688 పం.

ద్వి. ... లండుఁబోతవు కాకులకుఁగాని
ముష్టి, పండిన నెండిన ఫలమేమి కోరి .

ద్వి. శ. పా. 1. 31 పా 13 పం.

లండ్రము. సం. వి. అ. పుం. లండను (లండ్రెస్) అనెడి ఫ్రెంచిపదమునుండి యీ రూపమేర్పడి యుండవచ్చును.

లంద విశే. పొట్టవాఁడు, తుందిలుఁడు.

సీ .. దొంతన దొండునా దొగ్గుబా లందనాఁ
దుందిల నామమై తోఁచుచుండు ...

ఆం. భా. 3. 120.

లంపట(ము). వి. (త. ఇలఁబడై) శ్రమము. ఆపద.

ద్వి ... శ్రీవిభు కృపఁ గాఖ్యాతులువచ్చి,
యీలంపటులు మాన్చు ...

ద్వి. శ. సా. 3. 110 పా 15 పం.

ద్వి. పెక్కుగాఁ దోఁడేటిపిల్లలుగూడి, జక్క
చింబోతు లంపటపెట్టినట్లు ...

ద్వి. హరిశ్చ. ఉ. 968 పం.

ఆ సూర్యదీప్తి వల్ల శోషించుచున్న పద్మాక
రంబులెల్ల నతిశయిల్లెఁ, బెక్కు లంపటములఁ
జిక్కి వమత్వముల్, మానుకున్న జనుల
మనసులట్లు. వి. పు. 7. 230.

కం. లంపటము నివారింపను, సంపదఁ గృపసేయ
జయము సంపాదింపన్, జంపెడివారి వధిం
పను, సొంపారఁగ నీకచెల్లు సోమార్ధధరా.

భాగ. 6. 320.

జ : లంపటపడు.

లంపటపడు. అ. క్రి. (లంపట + పడు.) శ్రమపడు, బాధపడు.

కం మునుపాకనికి నుండఁగఁ జాలని యాచొప్ప
నిరువు రొదిగి లంపటపడుచే,మని చెప్పపైన
నాయనఁగని చోటిచ్చిరి కృపాధికత వమ్ము
నుల్. పగమ. 1. 68.

శా. హాలశ్యన్ మోచి కోమాళ్లు దున్నఁగఁ దదీయ
క్రాంతి యొంతో మనశ్శల్యంబై కనిపింప
లంపటపడెన్ సంతానబాహుళ్యమాంగల్యం
బొందియు వేల్పుటావనఁగ నింకం బుత్ర
శోకంబు కౌసల్యాదేవికి నేకపత్రకుఁ దరిం
చన్ శక్యమా యక్కటా

ద్వి. పరమ 5. 361 పం.

లంపటుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) 1. ఆశగలవాఁడు, అత్యాశగలవాఁడు. 2. కామాతురుఁడైనవాఁడు. 3. నీతిబాహ్యమైన యానందమునకు లోనైనవాఁడు, విషయాసక్తుఁడు.

వి. అ. పుం. దుర్మార్గుఁడు, పోకిరి.

లంపటా. వి. దాసీపుత్రుఁడు (శ. ర.)

లంపాకము. సం. వి. అ. పుం. ఒక దేశము.

విణ. ఆసగలది (శ. ర.)

లంపాకుఁడు = లంపటుఁడు. సం.

లంపు. వి. దొంగమేఁత, మేఁత.

చ. గునియుచు గుజ్జుమావిచెఱఁగొమ్మల నిమ్ముల వ్రాలి సోఁగ లేఁ,గొనలు దెమల్చి కెంజిగుర గుంపులు లంపులుమేసి క్రొవ్వి పీఁకున నొక్కెక్కుడగ్గువిడు కుత్తుకలం గొదలేని మూతన, ప్పసములు పంచమశ్రుతుల జట్టికొనం గెరలించెఁ గోవెలల్ శ్రీ. రం. ౬. 251.

ద్వి. ... మిసిమిసిలంపులు మేసి తా గ్రొవ్వి దుసరులువాఱి గంతులుగొను లేళ్లు ...

నవనాథ. 1. ౩4 పా. ౨౮ పం.

క. లంపు నా దొంగమేపు చెలంగు నభవ

అం. భా. ౩. ౩౫.

రగడ. లంపులు విరుల తలంపులు బోఁటికి.

యయా. 4. 25.

వ. ... గోపకుమారులు చల్దులు గుడుచునెడఁ గ్రేపులు మేపులకుం జొచ్చిన పచ్చని గఱికి జొంపంబుల గుంపుల కుఱికి లంపులు మేయుచు ఘోరంబగు నరణ్యంబునడుమఁ దోఁతంబగు దూరంబు సనిన వానిం గానక వెఱచుచున్న గోపడింభకులకు ...

భాగ. 10. పూ. 499.

జ : లంపులమారి.

లంపులమారి. విణ. (√లంపు) దొంగమేఁత మేయు స్వభావము గలది.

ఉ. లంపులమారిదాన నిను లాఁచుక మాదిగ వాఁడు గోయ వే, కొంపకుఁ బొమ్ము ...

హంస. 5 66

లంఘనము. సం. వి. అ. న. దాఁటుట, దుముకుట.

లంఘము. సం. వి. అ. పుం. దాఁటు, దుముకుట, గంతు.

లంబ. సం. వి. ఆ. స్త్రీ. 1. దుర్గ 2. లక్ష్మి.

లంబకము. సం. వి. అ. పుం. 1. నిలువుగీటు. 2 అక్షరేఖ.

లంబకర్ణము. సం. వి. అ. పుం. 1 గాడిదె. 2. మేఁక. 3. ఏనుఁగు. 4. [illegible] పక్షి. డేగజాతిలోని పక్షి. 5 పిశాచము, లేక లంబకర్ణుఁడు [illegible] రాక్షసుఁడు. వ్రేలాడెడు చెవులు గలది.

లంబగుణము. సం. వి. అ. పుం. అక్షరేఖ.

లంబజఠరుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) పెద్దపొట్ట గలవాఁడు, స్థూలకాయుఁడు, లావైనవాఁడు.

లంబనిష్ఠ. సం. వి. ఆ. స్త్రీ. చూ. [illegible]

లంబనము. [illegible] అ. పు. [illegible] మైన [illegible] క్రమము. 2. [illegible] వ్రేలాడుట. [illegible] పట. మొ॥ని 2. జోలరు. 3. (నాభివఱకు) వ్రేలాడెడి యొకవిధమైన కంఠహారము. 4. పోరాటపు విధము, యుద్ధరీతి

లంబనుఁడు. సం. వి. అ. పుం. శివుఁడు. విణ. చూ. లంబనము.

లంబమానము. సం. వి. అ. న. [illegible] వ్రేలాడు హారము లోనగునది. విణ. వ్రేలాడునది. (శ. ర.)

లంబము. సం. విణ. (అ. ఆ. అ.) 1. వ్రేలాడు చున్నది. 2. ఒకదానియం దంటియున్నది, అనుబద్ధమైనది. 3. పెద్దది, గొప్పది. 4. విశాలమైనది. 5. పొడవైనది. [illegible]మైనది. వి. అ. పుం. 1. నిలువుగీటు, 2 అక్షరేఖ, అక్షాంశము. 3. లంచము.

లంబరేఖ. సం. వి. ఆ. స్త్రీ. అక్షరేఖ.

లంబస్ఫిక్కు. సం. విణ. చ. పుం. లంబస్ఫిక్కుఁడు. బలసిన పిఱుఁదులుగలవాఁడు, [illegible] ఎత్తైనపిఱుఁదులు గలవాఁడు.

లంబాడీ. వి. (హిం. [illegible]) ఒకానొక యాటవిక జాతి.

లంబి(బీ) = లెంబి వి. కుంబము (శ. ర.)

లంబికా సం. వి. ఆ. స్త్రీ. అంగుడు, లేక కొండనాలుక.

లంబితము సం. విణ. (అ. ఆ. అ.) 1 వ్రేలాడినది 2. కొంతకాలము వఱకు నిలుపుచేయఁబడినది, ఊగులాడినది 3. మునిఁగినది, క్రిందికిఁ బోయినది 4. ఆధారము చేసికొనియున్నది, ఆనియున్నది

లంబు వి. (సం లంబః) 1. స్థౌల్యము.

> ద్వి. అవనిపై భోగమోహాకరంబగుచు, దివి దేవేంద్రునగరిపై తే నగఁ జాలి, కొత్తడంబుల దంబుకోటల లంబు, కత్తలానులకోపు గజములయేపు ..
>
> ద్వి తి పా 1. 2, పా. 26. వం

[illegible] ప్రసవము

> సీ. నవరంబు ... నీలంబు జిగిగాంచి నీలంబు నేను వలరాజు నాఁచు మున్నాఁచుఁ దిఱిని ... శశాం. 3. 48.

లంబుః సం. వి. ఆ. స్త్రీ. పదుపేటలుగల హారము.

లంబెన వి. హారభేదము.

> సీ. పతకము తాళి చేసరము లంబెన సరిపెన సంపెఁగి గొలుసన అలంతి,కావిశేషంబు ...
>
> ఆం. భా. 2. 148.

లంబోదరుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) పెద్దకడుపుగలవాఁడు, బానకడుపువాఁడు. వి. అ. పుం. గణేశుఁడు. వినాయకుఁడు

లం(బో)ష్ఠము, సం. వి. అ. పుం. ఉష్ట్రము, ఒంటె.

లంభనము. సం. వి. అ. న. 1. ప్రాప్తి, పొందుట. 2. పునః ప్రాప్తి, (పోయినదానిని) మఱల సంపాదించుట.

లంభము. సం. వి. అ. పుం. 1. ప్రాప్తి, లబ్ధి, సంపాదన. 2. (ఒకదానితో) కూడుట, కలసికొనుట. 3. పోయినదానిని మఱల సంపాదించుట, పునఃప్రాప్తి 4. లాభము, ఆదాయము.

లభించె. సం. న. స్త్రీ. 1 తిట్టు 2. దూషించె. (శ. ర.)

లంభితము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఉద్భవించినది, పుట్టినది 2 పొందఁబడినది సంపాదింపఁబడినది. 3. ఈయఁబడినది, 4 స్వాధి చేయఁబడినది. 5 పనిలోఁ బెట్టఁబడినది ఉపయోగపఱుపఁబడినది, వినియోగింపఁబడినది. 6. పెంపఁబడినది పోషింపఁబడినది 7. పిలిచి చెప్పఁబడినది సంబోధనపూర్వకముగాఁ జెప్పఁబడినది

లకచము. సం. వి. అ. పుం. ఒకజాతి పనసచెట్టు. తుప్పపనస, చిరిపనస (వ్య. వి.) న. ఒకజాతి [illegible]

లకము. సం. వి. అ. పుం. 1. లలాటము, నొసలు 2. అడవిధాన్యపు వెన్ను.

లకి(క్కి)మి. వి. (సం. లక్ష్మీః) లక్ష్మి.

> కీర్తన లంబోదర లకిమికర ....
>
> లకిమికర = లక్ష్మీకర.

లకుంపటా వి. (దే. వి.) అశ్వాలంకారవిశేషము.

> సీ. పసిఁడిపక్కెరగ . బిరుదుగంటలు సజ్జెలరిది లకుంపటా .. రసిక. 1. 85.

లకుచము సం. వి. అ. పుం. గజనిమ్మ, పెద్దనిమ్మ (వ్య. వి.).

లకుటము. సం. వి. అ. పుం. లగుడము, దుడ్డుకఱ్ఱ

లకుముకి వి. టిట్టిభము, పైనుండి నీటిలోనికిఁ దుముకుచుఁ జేపలనుబట్టు పక్షి.

> మ. ... రథ్యాలకూపంబుల మీలఁ జూచి వలఖి వ్యాసంగితుంగద్రశా,ఖలతోఁ దాఁగి గుబాలున లకుముకుల్ క్రిందై పడున్ లేచు ...
>
> ఆము. 1. 57.

> వ. ... సరోలక్ష్మి వేడుక నాడు కందుకంబుల కైవడిఁ గ్రీడించు పునఃపునరుత్పతన పరా

యణంబులైన లకుముకులం గనుంగొనుచు ....
వరాహ. 3 98.

కం. శకులములకు దుమికెడు లకుముకులగరుత్క
లన నలినముల పుప్పొడి జాలకి యిచ్చట
వెలసెఁ దటాకకమల నీమీఁదఁ జల్లుగఁద
వడి యనన్. ఉ. రా. 6 75.

లకోటా. వి (హిం. లఖోటా) జాబులోన పెట్టుకొనుటకు ఉపయోగించు కాగితపుసంచి.
(శ ర, వా)

లకోరి(రీ) వి. బాణము, క్రూరబాణము.

చం. వెసవిలుకానికిం జెఱకువిల్లును గబ్బి లకోరి
కోలకల్, గడలుకొనంగ సామనియుఁ
గవ్వలిరాయఁడు నిచ్చి మన్నవం, బడ
యుఁడు వాని కెక్కుడుగ మేర్వులు
దాముసు కాన్క తెచ్చెనా, బడిబడి గంధ
లుబ్ధ మధుపంబులు రాఁ జనుదెంచెఁ
దెమ్మెరల్. విజ. వి. 1. 146.

కం. ఈరీతిం గెందలిరుల, కోరి సురతాణి తాఁకఁ
గూర్చు చకోరీ, శారి కేరి మత్తమయూరి
రవములకు మలికి యుగ్మలి మదిలోన్.
చంద్రా. 4. 178.

గీ. ... అమ్ము లకోరి తూపు, కోల యనఁగను
శరము తగును .... ఆం. భా. 2. 212.

సీ. ... తళుకులకోరి కోలల పొసల్ విప్పైన
కళుకుఁ గ్రొంజికిలి సింగాణి విండ్లు.
ఇందు. 2. 54.

ఉ. హెచ్చితకొమ్మవిండ్లఁ గదియించినచూపు
లకోరికోలలన్, ముచ్చముడుంగ నేయుచుఁ
జనుంగవదుర్గముక్రింది పీమలన్, బచ్చెనివింటి
జోయదొర పంపునఁ దెంపునఁ బాంథ
కోటుల, న్గుచ్చెలపట్టునన్ దెరువుఁగొట్టుదు
రప్పురి వారభామినుల్ చంద్రా. 1. 33.

2. పారావతవిశేషము.

సీ. పారావతంబగుఁ బావురాయి యనంగఁ
బారువమనఁగను బావురమనఁ, దద్భేదములు
గాను దవరుచుఁడును నేల పల్లటి గౌతర
పల్లటి సురటిలకోరి బట్టియొడ్డీ కూకి పందారి
దూరబారులనంగ ... ఆం భా 2. 89.

కం. మేలైన లకోరీ లొడ్డీలుం బకతీలు పల్లటీల్
పక్కువలున్, జీలుం బకదార్లును గూకేలు
ననెడు పేరులం దగిన పార్వములన్.
సారంగ. 1 117.

లక్క వి (సం. లాక్షా. క. లాక) 1. జతువు, ఒకానొక చెట్టుబంక

చం .. లక్కయి ల్లతికృశానుశిఖాహతిఁ గ్రాఁగె
గ్రక్కునన్. భార. ఆది. 6. 162.

సీ. ... లక్కయం చనఁగను లాక్ష వెలయు ...
ఆం భా 2 161.

2 లాక్షారసము, లత్తుక.

చం ఇలఁగల వస్తుసంతతుల కెల్లను గబ్బిదుమత్స్య
భావపాటలరుచి యింక వేఱె యొక దాలిడ
వచ్చునె లక్కనీట మమ్మఱమిత దెంతముగ్ధ
యిది యంచుఁ బదాబ్జము లంగుళీముఖంబుల
నగువట్లు మించు నఖము ల్మెఱయన్ గొమ
రారు నింతికిన్. ఆము. 5. 34.

రగడ. ... నెలచట్టుగెంపవయ్యె నీ పాదముల
లక్క ... ఉ. రా 6 61.

జ : లక్కకడ్డి, లక్కచేయు, లక్కతెవులు, లక్కపిడత, లక్కపెట్టె, లక్కబరణి, లక్కబియ్యము, లక్కాకు

లక్కకడ్డి. వి. (లక్క + కడ్డి) లక్కతోఁగూడిన శలాక. (చి. ని.)

లక్కచేయు. స. క్రి. (√లక్క) ముద్రవేయు. (చి ని)

లక్కతెవులు. వి (లక్క + తెవులు) ఒకజాతి చీడ. (శ. ర.)

లక్కనము. వి. (సం. లక్షణమ్.) 1. వ్యాకరణాదిశాస్త్రము.

ఉ. లక్కన మెంచి కైత మొదలన్ సుగుణా
క్షరముల్ ఘటింప కేఁ, తక్కితనేలు నేల

గలయంత్రయు . కవిసర్పగారడము. (శ. ర.) 2. గుఱుతు (శ. ర., బ్రౌ.)

లక్కపిడత. వి. (లక్క + పిడత) లక్కరంగు వేసిన పిల్లలాడుకొను చిన్నదారుపాత్రము (వా.).

లక్కపెట్టె. వి. (లక్క + పెట్టె) చిత్రపేటిక (శ. ర., బ్రౌ.)

లక్కబరణి. వి. (లక్క + బరణి) లక్కరంగు వేసిన కఱ్ఱబరణి (వా.).

లక్కబియ్యము వి (లక్క + బియ్యము.) లక్కపొడి (శ. ర., బ్రౌ.).

లక్కాకు. వి (లక్క + ఆకు) స్త్రీలు చెవులందు ధరించెడి లక్కపూసిన తాటాకు

సీ. చెవులకు జాలని చిఱుతలక్కాకులు కట్టాణి
ముత్యాల కమ్మలెత్తె. ఉషా. 9. 427.

మ. పంచేండ్లు విభుఁడు చన్నపిదపన్ బ్రాణేశు
రాక న్నిరంతరముం గోరుచు మేనుమాసి
చెవులన్ లక్కాకులుం జేతులన్, సోలిదిన్
గాజులు వల్లపూస లఱుతన్ జూపట్టుచుం
డఁగ .. రుక్మా. 4. 89.

సీ. లక్కాకు లివి యేల చౌకఁపుటంచు
కమ్మలు ధరించు మటంచు నలుకఁగాంచు.
శుక. 4. 56.

లక్కిబిక్కిజండ వి. బాల్యక్రీడావిశేషము.

సీ. చిక్కవాలిక్లయు జెల్లెము గొడుగను బిల్ల
బిద్యము లక్కిబిక్కినండ.
హంస. 3. 146.

లక్కుమనుఁడు. వి (సం. లక్ష్మణః. క. లకుమణ.) లక్ష్మణుఁడు, సౌమిత్రి.

కం. లక్కుమనుఁడు సింగాణియు, వక్కజపుం
దొనలు పూని యరుదెంచి కడున్, మ్రొక్కి
లిడియున్న వాతని, మక్కువ కెదలోన నలరి
మఱి యప్పిదపన్. అచ్చ. రా. అయో. 81.

లక్తకము. సం. వి. అ. పుం. 1. లత్తుక. 2. చింపిగుడ్డ, చినిగినగుడ్డ.

లక్తిక. సం వి ఆ స్త్రీ. ఉడుము. (గోధ యని వాచ) ఒల్లి.

లక్ష సం వి. ఆ. స్త్రీ., అ పుం. నూఱువేలు.

లక్షకము. సం విణ (అ. ఆ. అ.) పరోక్షముగాఁ దెలుపునది, అప్రధానముగాఁ దెలుపునది, లక్ష్యార్థమును దెలుపునది. వి అ న. నూఱువేలు.

లక్షణ. సం. వి ఆ. స్త్రీ 1. ఉద్దేశము, అభిప్రాయము. 2. ముఖ్యార్థమునకు బాధకలిగినపు డన్యార్థమును దెలిపెడి శబ్దశక్తి, గౌణవృత్తి. 3 ఆఁడు బెగ్గురుపక్షి.

లక్షణజ్ఞుఁడు. సం. విణ (అ. ఆ. అ) సాముద్రికము తెలిసినవాఁడు, శరీరముమీఁది చిహ్నములు దెలిసినవాఁడు.

లక్షణభ్రష్టుఁడు. సం. విణ (అ. ఆ. అ.) భాగ్యహీనుఁడు, దురదృష్టవంతుఁడు.

లక్షణము. సం వి. అ న 1. గుఱుతు, చిహ్నము, ఆనవాలు 2. స్వభావము, నైసర్గికగుణము 3 విశేషచిహ్నము, ఇతరమైనదాని కంటె భేదమును జూపుగుఱుతు.

లక్షణలక్షణ. సం. వి. ఆ. స్త్రీ. జహల్లక్షణ; ముఖ్యార్థమును విడిచిపెట్టి ముఖ్యార్థమునకు సంబంధించిన యన్యార్థమును దెలిపెడిశబ్దవృత్తి.

లక్షణసన్నిపాతము సం. వి అ పుం. నింద మోపుట, నిందారోపణము.

లక్షణాన్వితుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) శుభసూచకమగు చిహ్నములతోఁ గూడినవాఁడు; మాంగల్య చిహ్నములు గలవాఁడు.

లక్షణుఁడు. సం. వి. అ. పుం. లక్ష్మణుఁడు.

లక్షణ్యము. సం విణ. (అ. ఆ. అ.) 1. గుఱుతుగా నుపయోగపడునది. 2. మంచి చిహ్నములు గలది.

లక్షము. సం. విణ. అ. న. 1. నూఱువేలు. 2. గుర్తు, గుఱి, లక్ష్యము, తుపాకిగుఱిపెట్టుట. నేర్చుకొనువాఁడ్రు పెట్టుకొను గుర్తు. 3. అవ

వాలు, చిహ్నము, గుఱుతు. 4. పైకిఁజూపుట నటనము, మోసము, మాఱువేషము.

లక్షశః. సం. అవ్య. లక్షలకొలందిగా, ఎక్కువ సంఖ్యగా.

లక్షాధికుఁడు. సం. వి. అ. పుం. లక్షగలవాఁడు, తే. ఎక్కుడుగలవాఁడు, లక్షాధికారి.

లక్షించు. సం. స. క్రి. 1 గుఱిచేయు

కం. లక్షించి యేయుమని సూత్రేక్షణు
ద్రోణుండు పనిచె నింద్రతనూజున్
భార. ఆది. 5. 252.

సీ. ఉదకంబు లయ్యేట నొగిఁద్రావఁగా వాని
చప్పుడు లక్షించి శబ్దవేదులగు సాయకము
చేసి ... భా. రా. అయో. 176.

క. భిక్షాకదంబకంబున, నక్షయశారీరవహ్ని
యందును దినమున్, లక్షించి వేల్వఁగల్గిన ...
వి. పు. 4 164.

2. చూచు, పొడగను.

ద్వి. ... యామ్యభాగంబునకు చేఁగి పరికించి
హాయము, లాగొకింతైనను లక్షింపలేక.
రం. రా. బాల. 40 పా. 21 పం.

శా. లంకాదుర్గముఁ జేరి శాత్రవులకున్ లక్షిం
పఁగారాక నిశ్శంక ఖ్యాతిఁ గనంగలారని
గణించన్ .... ఉ. రా. 1. 292.

లక్షితము సం విశే. (అ. ఆ. అ) 1. చూడఁబడినది, కనుపెట్టఁబడినది, గుఱుతుపెట్టఁబడినది 2. సూచింపఁబడినది, తెలుపఁబడినది, 3. వర్ణింపఁబడినది, లక్షణములు చెప్పఁబడినది, ప్రత్యేకపఱుపఁబడినది, అసాధారణలక్షణములతో వర్ణింపఁబడినది. 4. నిర్వచింపఁబడినది, విశేష లక్షణములతోఁ జెప్పఁబడినది. 5. లక్ష్యముగాఁ జేయఁబడినది, 6. లక్షణచేఁ జెప్పఁబడినది, పరోక్షముగాఁ జెప్పఁబడినది, సూచన చేయఁబడినది. 7. పరిశీలింపఁబడినది, విమర్శింపఁబడినది 8. ఆలోచింపఁబడినది, తలఁపఁబడినది, ఎంచఁబడినది.

లక్షీకరించు. సం. స. క్రి. లక్ష్యపెట్టు

వ ... కుంభకర్ణుఁడు .. లక్ష్మణునిఁ లక్షీకరింపక తుంగంబగు శైలశృంగంబునుం బ్రయోగించుచు నతివేగంబున రామునిం జేరిన .. చం రా 8. 89.

లక్షోపలక్షలు సం. వి. అసంఖ్యాకులు పెక్కులక్షలు.

వ. ... హారాత్పలాయనంబుగా వెడలుచున్న వారక్కడనుండి కల వస్తువులు [illegible] లక్షోపలక్షలు కోటానఁగోట్లు దండోపదండంబులు పుంఖానుపుంఖంబులు శాఖోపశాఖలు నేలయీనినటుల ...
ప్రహ్లాద 788.

లక్ష్మణ. సం. వి. ఆ. స్త్రీ. ఆఁడుబెగ్గురుపక్షి.

లక్ష్మణము. సం. విశే (అ. ఆ అ.) 1. చిహ్నములు (గుఱుతులు) గలది. 2. శుభప్రదమైన లక్షణములు గలది, భాగ్యవంతమైనది 3 అభివృద్ధి నొందునది, వృద్ధికి వచ్చునది. వి అ పుం. 1. బెగ్గురుపక్షి. న. 1. పేరు, నామము. 2. గుఱుతు, సంజ్ఞ, ఆనవాలు.

లక్ష్మణుఁడు. సం. వి. అ పుం దశరథునకు సుమిత్రయందు గలిగిన కొమారుఁడు.

లక్ష్మము. సం వి. న్ న 1 గుఱుతు, సంజ్ఞ ఆనవాలు, నైసర్గికగుణము 2 కళంకము, మచ్చ, మఱక. 3. లక్షణము, నిర్వచనము, 4. ప్రాధాన్యము, ముఖ్యత. పుం సారసపక్షి, బెగ్గురు

లక్ష్మి. సం వి. ఈ స్త్రీ 1. లక్ష్మీదేవి, విష్ణుదేవుని భార్య. 2 సంపద, 3. శోభ, 4. కాంతి 5. రాజ్యలక్ష్మి. 6. ఋద్ధియనెడు గంధద్రవ్యము 7. మెట్టతామర. 8. ప్రేంకణము (వృ వి.). 9. శమీవృక్షము. 10. చింతచెట్టు. (రా. వి.) 11. నాగలి, గొల్లజిడ్డు (వృ. వి.)

లక్ష్మీకల్యాణము. సం. వి. అ. న. వివాహ

సమయమున సువాసినులు పాడు పాట. (ఇందు లక్ష్మీకల్యాణము వర్ణింపఁబడును.)

శా.. మంగళాయతనమున్ జేరంగ నేతెంచి చోఁ, గాంల్వారవమత్తకోకిలల జోకన్
మూరెలన్ డాసి లక్ష్మీకల్యాణముఁ బాడి
ఎంతెఁ బురివాంగనాళి యుప్పొంగుచున్
వేం, పం.వ 4. 3౭9.

లక్ష్మీకాంతుఁడు. సం. వి. అ. పుం. విష్ణువు.

లక్ష్మీగృహము. సం. వి. అ. న. కెందమ్మి, ఎఱ్ఱతామరపువ్వు.

లక్ష్మీతాళము సం. వి. అ. పుం. ఒకజాతి తాటిచెట్టు.

లక్ష్మీనాథుఁడు సం. వి. అ. పుం. విష్ణువు

లక్ష్మీపతి. సం. వి, ఇ. పుం 1. విష్ణువు. 2. రాజు. 3. క్రముకవృక్షము, పోఁకచెట్టు. 4. లవంగ వృక్షము.

లక్ష్మీపుత్రము. సం. వి. అ. పుం. గుఱ్ఱము.

లక్ష్మీపుత్రుఁడు. సం. వి. అ. పుం. మన్మథుఁడు, కుశుఁడు, లవుఁడు.

లక్ష్మీపుష్పము సం. వి అ. న. మాణిక్యము కెంపు.

లక్ష్మీపూజ. సం. వి. అ. స్త్రీ. ఆశ్వయుజ బహుళ (పూర్ణిమాంతపక్షమున) అమావాస్య నాఁడు చేయఁబడెడి లక్ష్మీయొక్క పూజ. ఇది ముఖ్యముగా వర్తకులు, ధనవంతులు (వడ్డీవ్యాపారము చేయువారు)ను, వాణిజ్యసంవత్సరమున సంవత్సరాంతదినమగు కార్తిక శుక్ల ప్రతిపత్తునఁ దప్పక చేసెదరు.

లక్ష్మీఫలము. సం వి. అ. పుం. బిల్వవృక్షము, మారేడుచెట్టు,

లక్ష్మీమనోహరాలు. సం. వి. అ. న., పుం. బ. ధాన్యవిశేషము.

సీ. లత్తుకకొత్తులు లక్ష్మీమనోహరా ల్యారతీ
నేసలు బాహుపురులు. హంస. 4. 1౫8.

లక్ష్మీరమణుఁడు సం. వి. అ. పుం. విష్ణువు.

లక్ష్మీవ్రతము. స వి. త్ పుం. పనసచెట్టు.

లక్ష్మీవంతుఁడు. సం. విణ (త్ తీ త్.) 1. భాగ్యవంతుఁడు, అదృష్టవంతుఁడు. 2. సంపద గలవాడు, ధనవంతుఁడు, వృద్ధిలోకి వచ్చువాఁడు.

లక్ష్మీవసతి సం. వి. ఇ స్త్రీ. లక్ష్మీనివాసము, ఎఱ్ఱతామరపువ్వు, కెందమ్మి.

లక్ష్మీవారము. సం. వి అ పుం. గురువారము.

లక్ష్మీవేష్టము సం. వి. అ. పుం. దేవదారు చెట్టు బంక.

లక్ష్మీశము. సం వి అ. పుం. మామిడిచెట్టు.

లక్ష్మీశుఁడు. సం. వి అ. పుం లక్ష్మీపతి, విష్ణువు.

లక్ష్మీసఖుఁడు సం వి. అ. పుం. లక్ష్మికి ప్రియుఁడు. విష్ణువు.

లక్ష్మీసహజము. సం. వి. అ. పుం. 1. కర్పూరము. 2. ఇంద్రాశ్వము, ఉచ్చైశ్శ్రవము

లక్ష్మీసహజుఁడు. సం, వి. అ. పుం చంద్రుఁడు.

లక్ష్మీసహోదరము సం. వి. అ. పుం. 1. కర్పూరము. 2. ఇంద్రాశ్వము, ఉచ్చైశ్శ్రవము.

లక్ష్మీసహోదరుఁడు. సం. వి. అ. పుం. చంద్రుఁడు.

లక్ష్మ్రుఁడు. సం వి. న్. పుం. లక్ష్మణుఁడు.

లక్ష్యక్రమము. సం. వి అ పుం గౌణవృత్తిచే గ్రహింపఁదగినదానిపద్ధతి లేక క్రమము (ధ్వని).

లక్ష్యభేదము. సం. వి అ. పుం లక్ష్యమును కొట్టుట.

లక్ష్యము. సం. విణ. (అ ఆ. అ.) 1 చూడఁదగినది, కనిపెట్టఁదగినది. 2. సూచింపఁదగినది. 3. గుర్తుపట్టఁదగినది, గ్రహింపఁదగినది. 4. గుర్తుపెట్టఁదగినది. నైసర్గికగుణములతోఁ

తెలుపఁదగినది. 5. నిర్వచింపఁదగినది. విశేష లక్షణములతోఁ జెప్పఁబడినది. 6. గుఱియుంచఁదగినది, లక్ష్యముంచఁదగినది, 7. గౌణవృత్తిచేఁ జెప్పఁబడినది. 8 ఎంచఁదగినది, ఆలోచింపఁదగినది. వి. అ. పుం అస్త్రమునపై నుండెడి [illegible]ము. న. శరవ్యము, ఆనవాలు, గుఱిగాఁ జూడఁబడిన యొకగుర్తు.

లక్ష్యవీథి సం. వి. ఈ. స్త్రీ. దృశ్యమార్గము, బ్రహ్మలోకమార్గము,

లక్ష్యవేధము. సం. వి. అ. పుం. లక్ష్యమును [illegible].

లక్ష్యసుప్తుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) నిద్రించునట్లు నటించువాఁడు, దొంగనిద్రపోవువాఁడు,

లక్ష్యహము. సం. విశే. న్. పుం. బాణము.

లక్ష్యహుఁడు సం. విశే. న్. లక్ష్యమునుగొట్టువాఁడు.

లగడ వి. చిమిడిక, అధికపక్వాన్నము.

గీ. చిమిడిక యనఁగ లగడ నాఁ జెలఁగుచుండు,
నధిక పక్వాన్నము ...
ఆం. భా. 2 257.

లగడము. సం. విశే. (అ. ఆ. అ) సుందరమైనది. మనోజ్ఞమైనది.

లగనము. వి. (సం. లగ్నం. క. లగన) 1 శుభముహూర్తము, లగ్నము.

కం. తగువారిఁ బిలిచి యిదిగో, లగనము దా
కొలఁదియె నెల్లి లలిఁబుడమికి ఱే, నిఁగఁ జేయ
వలయు రక్కసి,మగువం దొరిగొన్నవాఁడి
మగసిఁ గడంకన్. అచ్చ. రా. అయో. 8.

కం. తొగనూఁడు గ్రుంకె దట్టం,బుగఁ జీకటు
లొదవె రిక్కమొత్తము వొడమెన్, లగ
నంబు డాసె నిప్పుడ ... నీలా. 3. 80.

2. (మేషాది) రాశి.

సీ ... నాలుగవ లగనంబున నన్నిగాములును
మేల్ చూడ్కులఁ దనరార వేడ్కఁ
బొదవి. అచ్చ రా బాల. 84.

లగాము. వి (హిం. లగామ్ మిశ్ర. గ్రా.) కళ్లెము, ఖలీనము.

లగితము. సం. విశే. (అ. ఆ అ) 1. అంటుకొనినది, తగులుకొనినది, విడువకుండఁగ [illegible]కొనినది. 2. సంబద్ధమైనది, అనుబంధము గలది, కలసికొనినది. 3. పొందఁబడినది, సంపాదింపఁబడినది

లగుడ(ల)ము. సం. వి. అ. పుం. దుడ్డుకఱ్ఱ, కొయ్యకఱ్ఱ

లగుడు వి. శ్యేనభేదము, ఒకజాతిడేగ (బ. లగుళ్లు.)

గీ. మ్రాఁగయు లంతటఁ దెచ్చిరి లగుడు గిద్దు
జాలె జట్టెట్టె కణుజు వేసడము [illegible]
కురుజువారిణ యను డేగకొలము ...
పి శకుం. 1. 110.

గీ. అపుడు విడి వేఁట యిడు మని యానతిచ్చి,
రాజుమూఁగలికడకుఁ జెఱఁగవచ్చి, లగుడు
సాళ్వంబు డేగ లోనుగనుగల్గు,వేఁటపుల్గుల
విడిచిన మింటికెగసి ... యయా. 2.323.

ఉ. మాకుఁ [illegible] నావ మఱుమన్నన [illegible]
లభించె ని[illegible], యాకలబల్మి లో[illegible]
కెక్క శశిల్పములఁ దాల్తుమంచు వే,మో[illegible]
కుర్కురధ్వములు ముట్టవఁ బాలు [illegible]న్
లగు, ళ్లాకడఁ బట్టి యాడె నటు లాప్పుఁగ
నేర్పరులోర్వు తేర్పడన్. కళా. 4. 79.

సీ. సాళ్వము జాలె వేసడము డేగ లగుడు బైరి
కణసాలబు వోరణంబు, లకట్టె గిద్దుచెంచడ
మన శ్యేనభేదములు ... ఆం. భా. 2. 90.

లగువు¹. వి. (సం. లంఘః) దాఁటు. (చి. ని.)

లగువు². విశే. (సం. లఘు.) చులకనిది. లఘువు. (శ. ర.) వి. 1. చులకన. (శ. ర.) 2 లాఘవము, అగౌరవము. 3. చులుకుఁదనము,

చం. ... ఓరి లావు లగువుంగల పోటరివోలెఁ
బ్రేలెదే, మి భాగ. 10. ఉ 896.

(శ. ర పా. బలువు, అముద్రి.)

లగ్గ¹ వి. 1. ముట్టడించి కోట నెగఁబ్రాకుట.

గీ. రక్తధారాప్రపంచపరాసిక్తమైన, ధరణి నరుణిత
కాయులై పరిణమించి, పొరలుచుండియుఁ
గ్రమ్మఱ మరపడించి, లగ్గలకుఁ దూఁగిరి
పరాగు లగ్గలికల [illegible] 113.

రగడ. కొండ లగ్గల సరకుగొనని పేరాయలును,
దండి వనదుర్గభేదకులైన కోయలును.
పి. శకుం 8 225.

సీ. ... లగ్గవఁ బ్రాకారలంఘనంబు ..
ఆం భా 2 212.

2. ముట్టడి.

వ. [illegible]తాపలంకాపురికిఁ దా [illegible]గుట మొద
[illegible]గా శతకంఠునితల [illegible]గులఁబోడుచుట
తుదయనుంగా వంతయు నెఱిఁగించి రేపు
లగ్గకు దయచేయవలయు ననిన హర్షించి
యక్కునం జేర్చి సీతయుం దానును బహు
భంగుల దీవింపుచునుండి రంత నక్కడ.
సీతా. వి 3 73.

ఉ. అట్టియెడన్ సురారి సుభటావళి వాకిట
లగ్గ సేసినం గట్టువకాని దీర్ఘదృఢకా
యుఁడు తత్ప్రతిహార[illegible], డొట్టినమంట
వోలెఁ గడునుగ్రతఁ [illegible] సూర్యభానుఁ
డప్పట్టునఁ దాఁకి దా [illegible] [illegible]యున్
గవిసెన్ దశాననున్ ని వ్వ. 4. 54.

3. కోటగోడ, సాలము.

చం. అసికిరిజోదు లగ్గలిక లగ్గల క్రిక్కిరనఁ గుంత
పంక్తులన్. వసుమతిఁగూల్చియున్ గదల
వైచియుఁ గత్తుల వ్రక్కలించియున్.
రా వి 5 31.

జ : లగ్గదింపు, లగ్గపట్టు.

లగ్గ². ప్రు. విణ. మిక్కిలి. (ఈయర్థమున నీగ్రంథమునసే ప్రయోగములు గన్పట్టుచున్నవి)

చం. అలకలఁ జిన్ని పూవలికినంతన మోము
సెమర్పఁ జమ్మఁగ్రేవల మృదుపత్ర భంగ
ములు వ్రాయుఁడు గౌనసియాడు లగ్గ
న, మ్మెలఁతకు .. కు. సం. 6. 312.

వ చని నిపుణికాది సఖిజనంబులకుం దద్వృ
త్తాంతం బెఱిఁగించిన ... లగ్గిరినందనం గని
లగ్గ బెగ్గలి. కు. సం. 6 311.

లగ్గ(ల)దింపు. వి (లగ్గ¹ + దింపు) కోటగోడ మీఁదనుండి శత్రువులపై దొర్లించెడి ఱాతి బండ లోనగునది

సీ. క్రొవ్వాఁడివసియార్పు గుమిదొరంగా నిడ్డ
బలితంపు లగ్గదింపుల బెడంగు.
రంగా. 2. 29.

సీ. .. గీ. .. గండుమిగిలినరేక లా తండము
లును, లగ్గదింపులు దించ నా లగ్గలముగఁ,
గోట వలుచుట్టులురుపడి మాటలందు, బురుజు
లందును నిలిపి రద్భుతముగాఁగ
రంగా. 3 32

సీ. పాషాణదార్వగ్ని భాండాదికాభిధ లగ్గ
దింపవఁగఁ జెలంగు ...
ఆం. భా. 2 219.

ఉ. ప్రగ్గశతోఁటకోటలకు జైత్రుఁడు గాఁపుగ
నిల్పు పచ్చుఱా, లగ్గలదింపులో యవ శలా
టులు దిటగుఁ గొమ్మకొమ్మలన్ ...
ఉ. హరి. 3. 8

లగ్గ(లు.ల్.)పట్టు. స క్రి. (లగ్గలు¹ + పట్టు)
1. ముట్టడించి కోటనెక్కు.

సీ చెంగలిపట్టుపిఱుంచి లగ్గలువట్టి యాక్రమిం
చిన నాఁటి విక్రమంబు .... బహు. 1 36.

మ. కరఘాతంబులకోర్వలేక హిమసంభూతంబు
శీతక్ష్మాధరదుర్గంబు భజింపఁగా నల జగ
త్కంపప్రదాస్తోక భీకర దోషాయతిశాలిఁ
జుట్టుకొని లగ్గల్వట్టి థట్టింతువం, చన
విందాప్తుఁడుదిచికేఁగెఁ బ్రబలుండై మాని
దాక్షిణ్యమున్. వసు 1 131.

ఏ. అతిక్రమించు, ఏళపఱచుకొను.

ద్వి. అగ్గలికయు లావు నడర వైరులకు, లగ్గ
పట్టఁగరాదు లంకభూనాథ.

రం. రా. యు 281 పొ 21 పం.

చ. అతితతి పోటుఁగూఁత లెగయం బెను
మావులు డిగ్గి చిల్కకొల్కులు నడవన్ మహా
బలము దోడ్తన చుట్టుకొనం దపస్వి నిశ్చల
ధృతి సాలమండలము చయ్యనలగ్గలు పట్టిపట్టి
యా, నెంతయుకోటజుఱ్ఱతటి నిల్చె,
దత్పటుహృన్మహీవిభున్ ...

చంద్రికా 2. 87

చ. [illegible] వణయుగాంతరావటణచక్రము లగ్గలుపట్టు
తోఁపు, నెవ్వఁడు .

వేం. పంచ 1. 871

లగము [illegible]

లగ్గు వి 1. మేలు, క్షేమము.

ఆ. . ఎగ్గు లేదు వారికెల్ల లగ్గు ..

భార. ఆది. 7. 28.

గీ. క్షేమ మగు లగ్గు లెస్స మేల్ సేమ మనఁగ

ఆం. భా. 1. 98.

2. శ్రాద్ధము.

సీ. ... వర్షించుఁ బర్జన్య వరుణమూర్తి, గ్రహ
చక్రవాళంబు గాలి యెప్పుడు మోచుఁ
గొంద్రు సంతృప్తి లగ్గునఁ బితరులు.

భీమ. 4. 83

శ్లో. పర్జన్యో వర్షతి శ్రాద్ధే తృప్తిం యాతి పితృ
వ్రజః.

లగ్నకాలము. సం వి. అ. పుం. శుభసమయము, సుముహూర్తము

లగ్నకుఁడు. సం. వి అ. పుం. జామీనుగా నుండెడివాఁడు, ప్రతిభువు, పూఁట కాపు.

లగ్నగ్రహుఁడు సం. విశ. (అ. ఆ. అ) పట్టిన పట్టు విడువనివాఁడు, గట్టిగఁబట్టుకొనెడివాఁడు.

లగ్నదినము. సం. వి. అ న. శుభదినము, (వివాహాది) శుభకార్యములుచేయ నేర్పఱుపఁబడిన శుభదినము.

లగ్నభుజము సం వి అ. పుం (జ్యోతిశ్శాస్త్రమున) విషువాంశభేదము

లగ్నమండలము. సం. వి. అ. న రాశిచక్రము.

లగ్నము. సం. విశ. (అ. ఆ. అ) 1 తగులుకొనినది, చిక్కుకొన్నది 2 ఆసక్తము. 3. కలిసికొనినది, కూడుకొనినది 4 లజ్జితము, [illegible] వి అ పుం 1 జామీనుదారు, ప్రతిభువు. 2. స్తోత్రపాఠకుఁడు. న (జ్యోతి) మేషాదిరాశుల ఉదయము.

లగ్నముహూర్తము. సం వి. అ. పుం సుముహూర్తము, శుభసమయము.

లగ్నవే(ళ)ల సం. వి. అ స్త్రీ సుముహూర్తము, శుభసమయము.

లగ్నా[illegible] దినము, శుభదినము (వివాహాదిశు) కార్యములు చేయ నేర్పఱుపఁబడిన శుభదినము

లఘాటము. సం. వి. అ పుం. వాయువు గాలి.

లఘిమ. సం. వి. న్. పుం. 1. తేలికయగుట, బరువులేమి 2 చిన్నదియగుట, స్వల్పమగుట, ముఖ్యముకామి, అముఖ్యత 3 నీచత్వము, నీచగుణములు గలుగుట. 4. ఆలోచనలేమి, తెలివిలేమి. 5 అష్టసిద్ధులలో నొకటి తన యిష్టమైనపుడు మిగుల చులకనగాఁగల యమానుషశక్తి.

లఘిష్ఠము. సం. విశ. (అ. ఆ. అ) 1. మిక్కిలి తేలికయైనది. 2. మిక్కిలి నీచమైనది.

లఘీయసము. సం. విశ. స్. 1. (ఒకదానికంటె) తేలికయైనది. 2. నీచతరమైనది.

లఘుకము సం. వి. అ పుం. తోఁటబోఁక (వృ.వి.). (శ. ర.)

లఘుకర్కి. సం. వి ఈ స్త్రీ. మోరవేల యనెడి లతావిశేషము.

లఘుకాయము. సం. వి. అ. పుం. మేఁక, అజము.

లఘుక్రముఁడు. సం. విణ. (అ. ఆ. అ.) వడిగల కాలుకలవాఁడు, వేగముగా బోవువాఁడు.

లఘుగోధూమము. సం. వి. అ. పుం. చిటిగోధుమలు, గోధుమలలోఁ జిన్నజాతివి.

లఘుచిత్తుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) 1. తేలికయైన మనసుగలవాఁడు, నీచహృదయముగలవాఁడు. 2. అప్రయోజకుఁడు, 3. చంచలుఁడైనవాఁడు, స్థిరబుద్ధి లేనివాఁడు, చంచలచిత్తుఁడు.

లఘుచిర్భటి. సం. వి. ఆ. స్త్రీ. కర్కటీభేదము, ఒకవిధమైన దోస (వృ. వి.) (వాచ). పేటీపుచ్చ, వెట్టిపుచ్చ (వృ. వి.).

లఘుచేతసుఁడు. సం. విణ. స. లఘుచిత్తుఁడు.

లఘుచేతస్కుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) లఘుచేతసుఁడు.

లఘుజాంగలము. సం. వి. అ. పుం. లావకము, ఒకజాతి పూరేడుపిట్ట.

లఘుత. సం. వి. అ. స్త్రీ. లాఘవము.

లఘుద్రాక్ష. సం. వి. ఆ. స్త్రీ. కాకలీద్రాక్ష, గింజలేని చిన్నద్రాక్ష.

లఘుద్రావి. సం. విణ. (న్. ణీ. న్.) సులభముగాఁ గరఁగునది.

లఘునామకము. సం. వి. న్. న. అగురుచందనము, (లఘువర్ణయుక్తనామము గలది) (అగురు).

లఘుపత్త్రిక. సం. వి. ఆ. స్త్రీ. రోచనయనెడు లత.

లఘుపర్ణి. సం. వి. ఈ. స్త్రీ. మోరవేలయనెడి లతావిశేషము.

లఘుపాకము. సం. విణ. (అ. ఆ. అ.) సులభముగా జీర్ణమగునది.

లఘుపాకి. సం. విణ. (న్. నీ. న్.) సులభముగా జీర్ణమగునది

లఘుపుష్పము. సం. వి. అ. పుం. భూమికదంబము, నేలకడిమి (వృ. వి.)

లఘుప్రయత్నము. సం. విణ. (అ. ఆ. అ.) సులభమైన యుచ్చారణ గలది (అక్షరము).

లఘుప్రయత్నుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) అలసుఁడు, సోమరియైనవాఁడు.

లఘుబదరము. సం. వి. అ. పుం. ఒకజాతిరేఁగు, చిన్నరేగు (వృ. వి.)

లఘుబదరి. సం. వి. ఈ. స్త్రీ. ఒకజాతిరేఁగు, చిన్నరేఁగు (వృ. వి.).

లఘుభవము. సం. వి. అ. పుం. నీచజన్మము, హీనజన్మము, స్వల్పకారణము అల్పహేతువు.

లఘుమాంసము. సం. వి. అ. పుం. 1. ఒకజాతి కౌఁజు [illegible]

లఘుమూలకము. సం. వి. అ. న. ముల్లంగి (వృ. వి.).

లఘుమూలము. సం. వి. అ. న. [illegible]మికరణమువఁ దక్కువమూలము.

లఘురాశి. సం. విణ. (ఇ.) తక్కువరాసులు గలది.

లఘులయము. సం. వి. అ. న. వీరణమూలము, ఉవురుగడ్డ, సువాసనగల మూలముగలది, వట్టివేరు (వృ. వి.)

లఘువాససుఁడు. సం. విణ. (స్.) చులకని బట్ట కట్టుకొనినవాఁడు, పరిశుద్ధమైనబట్ట కట్టుకొనినవాఁడు.

లఘువిక్రముఁడు. సం. = లఘుక్రముఁడు.

లఘువు. సం. వి. ఉ. స్త్రీ. పిక్క (వృ. వి.). న. నల్లగరు, కృష్ణాగరువు. (త్రి. విణ. శీఘ్రము. విణ. 1. వడిగలది. 2. చులకనిది. 3. చేవలేనిది. 4. ఒప్పిదమైనది.

లఘువృత్తి. సం. విణ. (ఇ.) 1. చెడువడతగలవాఁడు, నీచుఁడు. 2. అల్పుఁడు, తేలికబుద్ధిగలవాఁడు, తుచ్ఛుఁడు. 3. పాడుచేయఁబడినవడి, అనుకూలముగాఁ జేయఁబడనిది.

లఘువేధి. సం. విశే. (న్. నీ. న్.) నిపుణతతో గుఱిపైఁ గొట్టినవాఁడు.

లఘుసముత్థానుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) చుఱుకుగాఁ బనిచేయువాఁడు.

లఘుహస్తుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. చుఱుకైన చేయిగలవాఁడు, పనివాసితనము గలవాఁడు, ప్రవీణుఁడైనవాఁడు. 2 చుఱుకు గలవాఁడు, వి. అ. పుం. నిపుణతగల విలుకాఁడు, నేర్పుగల విలుకాఁడు.

లఘుహృదయుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) లఘుచిత్తుఁడు

లఘూకరించు. సం. స. క్రి. చులకనచేయు: అగౌరవించు.

చం. మతిగల మాల్యవంతుఁడను మంత్రి త్యజింపుము సీత నన్నచో, పతికుపితాత్ముఁడౌ నల దశాస్యుఁడు వాని లఘూకరించి...

చం రా. 8 53.

లఘూకృతము. సం. విశే. (అ. ఆ. అ.) 1. నీచముగా నెంచఁబడినది, తృణీకరింపఁబడినది, నిందింపఁబడినది. 2. సంక్షేపముగాఁ జేయఁబడినది, తగ్గించఁబడినది. 3. పరిమాణములోఁ దగ్గింపఁబడినది.

లఘూక్తి. సం. వి. ఇ. స్త్రీ. సంగ్రహముగాఁ జెప్పుట, సంక్షేపముగాఁ జెప్పుట

లఘూత్థానుఁడు సం. విశే. (అ. ఆ. అ.) లఘుసముత్థానుఁడు

లఘ్యము. సం. విశే. (అ. ఆ. అ.) లంఘనీయము.

లఘ్వాశి. సం. విశే. (న్. నీ. న్.) కొంచెము తినెడివాఁడు, మితభోజి.

లఘ్వాహారుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) కొంచెము తినెడివాఁడు, మితభోజి.

లఘ్వి. సం. వి. ఈ. స్త్రీ. 1. సుకుమారురాలు 2. చిన్నబండి.

లచ్చన = లచ్చనము వి. గుఱుతు.

ద్వి. ... అఖిలంబునకుఁ గర్తయగు పెద్దజియ్య,
చనుదెంచి లచ్చనల్ సగిపిమైఁ జూడ ...

ద్వి పరమ. 4. ఆ19 పొ. 9 పం.

లచ్చనము = లక్షణము. లచ్చన. వి. (సం. లక్షణమ్) 1 వ్యాకరణాదిశాస్త్రము.

కం. లచ్చనమెఱుఁగని కవులను, జిచ్చి యని సుకవివరులు చేపట్టరుగా, మెచ్చఁగ వివేకి నృపతులు, మెచ్చి నయవివేకి నృపులు మిడుకరె రేచా. కవిజనా. అవతారిక 4.

2. చిహ్నము, శుభచిహ్నము.

చం. ... సంచుల మించుకోండ్లు వచ్చినఁ జెయిఁ జూపి లచ్చనముఁ జెప్పుమనున్ సతి పుత్రకాంతచే. సుదంతా. 1. 64

ఉ. లచ్చికి నాటపట్టయిన లచ్చనముల్ పరికించి చూచుచో, నొచ్చెములేని యచ్చెరువు నొందఁగఁ జేసెఁ బురంబువారికిన్ ...

ధరాత్మజా 4. 9.

లచ్చి. వి. (సం. లక్ష్మీః. క. లచ్చి.) 1. లక్ష్మి, విష్ణుపత్ని.

చం. ... ఏముహూర్తవేళను జనియించితో యకట లచ్చికి నమ్మధుకైటభారికిన్ .

నైష. 2. 135.

చం. . నాఁడదియును దేవకార్యమునకయ్యెడు వంచు వహించి క్రోధులా,గగ వటువయ్యు లచ్చిమది చెన్నుఁడుఁ బాయనిజాలి నిండెఁడే

ఆము 6 46.

3. సంపద

ఉ. వచ్చిరి పాంచాలురయి వారు జనార్దనుఁ డేఁగుదేరఁగా, లచ్చితనూవిలాసమున లావు ధనుర్గ్రహణంబు చే,నచ్చుపడంగఁ గాశ్యప మహాముని యజ్ఞసమీపభూమికిన్

ఉ హరి 4 35

కం. కడులచ్చి గల్గెనేనియుఁ, గడుతురు కట్టుదురుగాక ... భాగ 10. పూ. 328.

౨. శోభ

ఉ. వచ్చినఁ గాంచి హంసకులవల్లభుఁ డా తలి
రాకుఁబోఁడియై, లచ్చికి నిచ్చగించి యను
లాపకలాపకళారసజ్ఞతన్, మెచ్చి నృపాలు
పాలికిని మేకొనిపోయెదవేమొ పొమ్మనె.

హంస. 2. 221.

చూ. లచ్చికోడలు, లచ్చిమగఁడు.

లచ్చికోడలు. వి. 1. రతీదేవి, మన్మథునిభార్య.

సీ. లచ్చికోడలి కన్నులకు దీటువచ్చు నీలోత్పల
శరపంక్తు లొనరఁ దాల్చి ..

ఉ. రా. 4. 156.

2. సరస్వతీదేవి

కం. పలుకుఁజెలి లచ్చికోడలు, కలనితవిసితల్లి
తొల్లిఁటిగానపుఁదేజీ గల బోటి యనఁగ
భాషా, జలజాక్షికిఁ జెలులౌ నిశాకరభూషా.

అం. భా. 1. 4[illegible]

లచ్చిమగఁడు. వి. (లచ్చి+మగఁడు) లక్ష్మీపతి, విష్ణువు

కం. జడవారిరాయ.. లచ్చిమగనికత యొక్కటి
యేర్పడఁ దెల్పుమనుచు ...

నీలా. 1. 25.

ద్వి. ఆ లచ్చిమగని విభాప్పులాంబోది, నోల
లాడింపవే యోతండ్రి యనిన ...

అ. మ. క. 1. 10 పొ. 13 పం.

లచ్చివారము. వి. (లచ్చి + వారము) గురువారము (శ. ర.)

లజ్జ. వి. (సం. లజ్జా ప్ర. లజ్జె) సిగ్గు, మందాక్షము.

గీ. సిగ్గు నా లజ్జ యనఁగను సిబ్బితి యన, నావ
యనఁ బుచ్చడీ కనఁగాను లజ్జఁబోలుచు ...

అం. భా. 1. 132.

చూ. లజ్జఱు, లజ్జించు

లజ్జ సం. వి. ఆ. స్త్రీ. 1. సిగ్గు, తప్పుచేయుట మొ॥ వానిచేఁ గలిగిన మనస్సంకోచము. (మనోభావవిశేషము) 2. సిగ్గు, బిడియము, శృంగారాదులయందుఁగలుగు మనోభావము (శృంగార లజ్జ), మనస్సంకోచము. 3. పోకుఁడుముడుఁగు చెట్టు, అత్తిప్రత్తిచెట్టు.

లజ్జక సం. వి. అ. స్త్రీ. అడవిప్రత్తిచెట్టు.

లజ్జరి సం. వి. ఈ. స్త్రీ. తెల్ల పోకుఁడుముడుఁగు చెట్టు, తెల్ల యత్తిప్రత్తిచెట్టు.

లజ్జఱు అ. క్రి. (లజ్జ + అఱు) సిగ్గుచెడు.

ఉ. సజ్జనదర్శనంబును బ్రసాదముగల్గెఁ బరీభవ
వ్యథన్, లజ్జఱి యగ్నిలోఁ బడఁదలంచిన
చక్కని రాజపుత్త్రునిన్, బుజ్జన మేర్పడన్
గరుణఁ బ్రోవఁగఁ జేకుఱెనంచుఁ బ్రీతుఁడై,
యుజ్జయినీజనాధిపతి యొయ్యనవచ్చె నవంతి
భూమికిన్ ద్వా. 3. 124.

లజ్జాకరము సం. విణ. (అ. ఆ. అ.) సిగ్గును గలిగించునది, సిగ్గు పుట్టించునది, అమర్యాద గలిగించునది, అవమానకరమైనది.

లజ్జాలువు సం. విణ. (ఉ.) సిగ్గరి, సిగ్గుగలవాఁడు. వి. ఉ. పుం. పోకుఁడుముడుఁగుచెట్టు.

లజ్జావంతుఁడు సం. విణ. (త్ తీ త్) 1. సిగ్గరి; సిగ్గుగలవాఁడు. 2. కలవరముగలవాఁడు, సంభ్రమము చెందినవాఁడు.

లజ్జావహము సం. విణ. (అ. ఆ. అ.) సిగ్గును గలిగించునది, సిగ్గుపుట్టించునది, అమర్యాదాకరము, అవమానకరమైనది.

లజ్జాశీలుఁడు సం. విణ. (అ. ఆ. ఉ.) సిగ్గరి; లజ్జగల స్వభావముగలవాఁడు

లజ్జించు సం. అ. క్రి. సిగ్గుపడు.

గీ. చన్నుగుబ్బల పోరాటఁ జిక్కువెట్టఁ,
బోయి మధ్యస్థభావంబు పొందలేని, కతన
లజ్జించె ననఁగ మొగాలు వల్లఁ, బాలు గురు
విందపూసల పేరు వైచు.

వరాహ. 3. 115.

లజ్జితుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) 1. సిగ్గుపడినవాఁడు, శృంగారాదులయందు మనస్సంకోచము గలవాఁడు.

లజ్జిలి. సం. వి. ఈ. స్త్రీ. సోకుఁడుముడుఁగు చెట్టు.

లజ్జా. సం. వి. ఆ. స్త్రీ. లజ్జ.

లటకుఁడు. సం. వి. అ. పుం. మోసగాఁడు, పోకిరి, దుర్మార్గుఁడు.

లటత్కా. వి. మ్రింగుట లోనగువానియం దగు ధ్వన్యనుకరణము (శ. ర.).

లటపటము. వి. జగడము.

ద్వి. ..అల్లమ విని నవ్వి యానౌను మాయ, కల్ల
సత్యంబులు కపటకృత్యములు, లటపటం
బులును బూటాబూటకములును ...

ప్రభు (లిం.) 2 55 పా. 8 పం

లటపర్ణము. సం. వి. అ. న. పెద్దదాల్చిన, పెద్ద లవంగపట్ట.

లటభము. సం. విశే. (అ. ఆ. అ.) మనోహరమైనది అందమైనది ఇంపైనది.

లటము. సం. వి. అ. పుం. తప్పు, లోపము.

లటపటలు. వి. బ. డంబములు, బడాయిలు.

కం. వాక్రుడు పరిభావించెద, వీవుడు మొటిఁగి
కాదె యిటి వేటుగ నేఁ, గావించితిఁ జేరికిఁ
దగ, లావించుక గలిగెనేని లటపటలేలా

ద్వా. 7. 29.

లటుఁడు. సం. వి. అ. పుం. 1. మూర్ఖుఁడు, తెలివి లేనివాఁడు, అవివేకి. 2. దొంగ, దోఁపుడు కాఁడు

లట్టము. సం. వి. అ. పుం. 1. కస్పెర, కపాలము (శ. ర.). 2. భిక్షాపాత్రము

లట్టి వి 1. పడియ, నీళ్లునిలుచు చిన్నపల్లము. (శ. ర.) 2. గాడి (శ. ర.). 3. పుండు (చి.ని.).

లట్టుఁడు. సం. వి. అ. పుం. దుర్మార్గుఁడు, దుర్జనుఁడు.

లట్టువ. (సం. లట్వా.) చిటితాము.

చం. కరమున మ్రానిలట్టువయు గళమునసము
నందుఁ జంకిటన్, దిరిపపుగూడయుం గొని
తదీయనివాసము నిర్గమించె ...

నైష 3. 109 (శ. ర., బ్రౌ. పా.)

లట్వ. సం. వి. ఆ. స్త్రీ. 1. ఒకజాతిపక్షి. 2. నొసటి పై గీఁటు, లలాటరేఖ. 3. పిచ్చుక. 4. సంగీత సాధన విశేషము. 5. క్రీడ, ఆట. 6. కుంకుమ పువ్వు. 7. కులట, వ్యభిచారిణి.

లట్వము. సం. వి. అ. పుం. 1. గుఱ్ఱము. 2. సంగీతమున నొకానొక రాగము. 3. ఒకజాతి.

లట్వుఁడు. సం. వి. అ. పుం. నృత్యముచేయు పిల్లవాఁడు.

లడాయీ. వి. (హిం. లడాఈ) పోరు, యుద్ధము.

శా. లాడూఖానుని నివ్వెఁదిన్ విసుంబిలాకేళి
కిన్ ముఖ్యుఁగా, పీడంబోవక నూఱుకొల్పుచు
లడాయీకిన్ వడిన్ మొగ్గరంబై డాయన్
సమకట్టి ... రంగా. 3. 21.

లడారి. వి. ఒకానొక తిట్టు.

సీ. బోజుఁగులాఁడి లడారి బొల్లి పల్గాకి జూదరి
యెబ్బెరాసి గాతలకొట్టారు ..

చెన్న. 2. 24.

లడి వి. నిడుపుగా చుట్టిన సరిగ లోనగువాని చుట్టు (శ. ర., వా.).

లడ్డిగ. వి. (సం. లట్టః) నెయ్యి మున్నగువానిని పోసికొనెడి సన్నని మూతిగల పాత్రవిశేషము.

సీ. పెల్లులోహిండికావళ్ల కొమ్ములప్రేలు గిడ్డి
మొత్తము నేతిలడ్డిగములు ...

ఆము. 2. 97.

సీ. తేనెలడ్డిగ మొత్తమూని యొగ్గులకు నెత్తిన
పగడంపు మంకెనలగుములు ...

చంద్రా. 2. 41.

సీ. సరుకులుంచినమాత్ర సంచిలో నటుఁగట్టిన
యట్టి నేతిలడ్డిగ దనరు ... శుక. 3. 453.

లడ్డు = లడ్డువము, లడ్వము. వి. (సం. లడ్డుకః) చక్కెరపాకముతోఁ జేయు భక్ష్యవిశేషము. (శ. ర., చి. ని.)

లడ్డుఁడు. సం. వి. అ. పుం. లంటకుఁడు.

లడ్డుకము. సం. వి. అ. పుం. (పంచదార, గోధుమపిండి లేక వరిపిండి, నెయ్యి కొన్ని పరిమళద్రవ్యములను గలిపి చేసెడి భక్ష్యవిశేషము.) ఒకవిధమగు మధురభక్ష్యము.

లడ్డువము = లడ్డు, లడ్వము. (సం. లడ్డుకః. హిం. లడ్డూ) ఒకరీతి పిండివంట. చక్కెరపాకము సెనగపిండి మున్నగువానితోఁ జేయు భక్ష్యవిశేషము.

సీ. లడ్డువంబులు చక్కిలాలు మోరుండలు
ఖండంబు చలిమిడి మండపప్పు, గీ. లాగుగా
భక్ష్య చోష్య లేహ్యాదులయిన, బహువిధా
ర్థంబు లర్పించి ప్రాణములయిన్, కొలుపులు
రాతసులును నవ్విమ్మపతికి ...

హర. 6. 55.

సీ. పరమాన్నములఁ జేసె ఫణిగవ్యప్రకరంబు
లిడ్డెనల్ పుంగంబు లడ్డువములు ..

బ్రహ్మో. 3. 230.

కం. బిడ్డగడలిదొంగయులు, బొడ్డుకొనంబోదగెం
గేలి యొద్దు గ్ననలా, బిడ్డ తెలిసిగ్గుపడ్డెన,
వడ్డనకుం దొడ్డలడ్డువాల్ వంచుకొనున్.

బహు. 4. 31.

కం. చలివాలు గన్నులడ్డువములు చన్నులు గనస
తోలలు మోవులు ... నైష. 6. 114.

లడ్డువు. సం. వి. ఉ. పుం. = లడ్డుకము.

లడ్వము = లడ్డు, లడ్డువము. వి. భక్ష్యవిశేషము.

సీ. మిరియంబుతోఁ గూడ మేళవించిన తేనెఁ
దోరంపులడ్వాలు దోఁచితోఁచి ..

నైష. 8. 120.

మ. ఇడినమ్మాని కుపాయనంబులు మనోభీష్టం
బుగా బూరియల్, పాలుం గ్రొక్కెరకజ్జె
కాయలును లడ్వాలుక్కెరల్ ...

రామా. 2. 115.

ద్వి. మునివరా మాపనంబునఁ దెచ్చినార, మను
పమఫలరాజ మనుచు లడ్వములు ...

రం. రా. బాల. 13. పు. 5. పం.

లత. సం. వి. ఆ. స్త్రీ. 1. తీఁగ, ఎక్కుడుదీఁగ. (భుజలత, బాహులత, భ్రూలత, విద్యుల్లత, ఖడ్గలత, అలకలత, మొదలగుచోట్ల, అందము, మృదుత్వము, మొదలగు గుణములఁ దెలుప నుపయుక్తమగు పదము.) 2. శాఖ, కొమ్మ. 3. ప్రియాలులత 4. మాధవీలత. 5. లతాకస్తూరిక, ఒకానొక తీఁగె. 6. కొరడాచేబుకు, లేక కొరడా త్రాడు. 7. ముత్తెపుసరము, ముత్యాలహారపుపేట 8. సన్నాంగి, బక్కపలుచని యాఁడుది. 9. ఆఁడుది. 10 దూర్వాతృణము (వ్య. వి.).

లతకూన. మి. వి. లేఁతతీఁగెవంటి యాఁడుది, లేఁతతీఁగె

కం. లతకూనల కొనలపం,గతిగై కొని రోమరాజి
ఖడ్గలతల్ పొం,తతతి గెలువ మీనాంకుని,
కత యప్పురి వప్రయోజకతఁ జూపట్టెన్.

రామా. 1. 129.

కం. ఆతిశృంగారించి సతిన్, బతికడకుం బిలువఁ
బిలువఁ బవనావలనా, పతదేలాలతనాలో
లతనాలతకూన యొగ్గిలంబడ నగుచున్

చంద్రా. 3. 134.

సీ. తతవయోవిభవ కీలతకూన కాసన్న పున్నాగ
విహతి గొబ్బువనె యబ్బు. వసు. 2. 69.

సీ. కొమ్మ యీలతకూన కిమ్మైన వెల యెంత
కొమ్మన్నచో లతకూన యంత ...

ఇందు. 1. 156.

సీ. లతకూనల సిలతోలప్రవాళములచే వైదేశి
కులకు వీవనలు విసర. చంద్రా. 2. 126

సీ. లతకూనగుసి తగు లక్ష్మితఁ గలంపఁడుగడా
వేఁడితాపులఁ జల్లి వేఁచుగాని.

సారంగ. 2. 126

లతాంగులి సం. వి. ఇ. స్త్రీ. వ్రేలువలె నుపయోగించు కొమ్మ.

లతాంతము. సం. వి. అ. న. పుష్పము, పువ్వు.

లతాంబుజము. సం. వి. అ. న. ఒకజాతిదోస, పందిరిదోస.

లతాకరము. సం. వి. అ. పుం. లతాహస్తము, హస్తాభినయవిశేషము.

లతాకస్తూరి. సం. వి. ఈ. స్త్రీ. (కస్తూరివాసనగల యాకులుగల) యొకానొక తీఁగె.

లతాగృహము. సం. వి. అ. పుం. న. పొదరిల్లు.

లతాజిహ్వము. సం. వి. అ. పుం. సర్పము, పాము.

లతాతరువు. సం. వి. ఉ. పుం. 1 సాలవృక్షము. 2 తాళవృక్షము, తాఁటిచెట్టు. నారంగవృక్షము, నారింజ (వృ. వి.).

[illegible] సం. [illegible] యొకవిధమైన హస్తసన్నివేశము, హస్తాభినయవిశేషము.

లతాపనసము. సం. వి. అ. పుం. ఖర్జూజలత. (పనసకాయలవంటి కాయలుగలతీఁగ.)

లతాపర్ణుఁడు. సం. వి. అ. పుం. విష్ణువు.

లతాప్రతానని. సం. వి. ఈ. స్త్రీ. ఒకటితోనొకటి పెనఁగొన్న తీఁగ లోనగునది (శ. ర.).

లతాప్రతానము. సం. వి. అ. పుం. లతా సమూహము. కొన్ని తీఁగలకుండు వక్రతంతువులు.

శ్లో. లతాప్రతానోద్గ్రథితైః స్సకేశై రధిజ్య
ధన్వా విచచార దావమ్. రఘు. 2. 4.

లతాభవనము. సం. వి. అ. న. పొదరిల్లు.

లతామండపము. సం. వి. అ. పుం. పొదరిల్లు.

లతామణి. సం. వి. ఇ. పుం. ప్రవాలము, పగడము.

లతామృగము. సం. వి. అ. పుం. వానరము, కోఁతి.

లతాయష్టి. సం. వి. ఇ. స్త్రీ. మంజిష్ఠ, వంగదేశమందున్న చిఱువేరువంటి యొక చాయతీఁగ.

లతాయావకము. సం. వి. అ. న. చివురు, అంకురము.

లతారసనము. సం. వి. అ. పుం. సర్పము, పాము.

లతార్కము. సం. వి. అ. పుం. హరిత్పలాండువు, పచ్చనీరుల్లి.

లతాలకము. సం. వి. అ. పుం. ఏనుఁగు.

లతావలయము. సం. వి. అ. పుం., న. పొదరిల్లు.

లతావృక్షము. సం. వి. అ. పుం. కొబ్బరిచెట్టు.

లతావేష్టనము. సం. వి. అ. న. ఆలింగన భేదము, ఒకవిధమైన కౌఁగిలింత.

లతావేష్టము. సం. వి. అ. పుం. రతిబంధవిశేషము.

లతావేష్టితకము. సం. వి. అ. న. ఆలింగనభేదము, ఒకవిధమైన కౌఁగిలింత.

లతిక. సం. వి. అ. స్త్రీ. 1. చిన్నతీఁగ. 2. ముత్యముల హారము.

లతోద్గమము. సం. వి. అ. పుం. తీఁగెయొక్క యెగఁబ్రాకుడు, తీఁగె పైకిఁ బ్రాకుట.

లత్త. వి. (క. లత్తే.) 1. ఆపద. 2. దెబ్బ (శ. ర.).

లత్తిక. వి. ఒలుపును చప్పుడును గల యొకజాతి గచ్చకాయ (శ. ర.)

లత్తిక. సం. వి. అ. స్త్రీ. ఒకజాతి బల్లి లేక ఊసరవెల్లి.

లత్తిచేఁప. వి. మత్స్యవిశేషము (శ. ర., బ్రౌ.).

లత్తుక. వి. (సం. అలక్తః.) లాక్షారసము.

సీ. లత్తుకరసమునఁ జొత్తిల్లఁ బదతలముల వర
[illegible]తుగ మోవిఁ బూసి. కు. సం. 4. 471.

ద్వి. గండభిన్వాసము లత్తుకచాయ మేను, మందర
మేరుసమానగాత్రంబు ...

. రా. యు. 281 పా. 23 పం.

కం. తోఁప లత్తుకచాయల, వారువములఁ గట్టి
మహిషంబు కేతువు నెల్లాఁ సమకట్టితేరా

సారథి గొనితేర సెక్కి సంరంభమునన్.
ఉ. రా. 3. 344

సీ. ... నుదుట లత్తుకరేవి, బెదరిన కెమ్మోవి
జాఱిన చెంగావిచీర నీవి ... దశా. 8 63.

జ : లత్తుక బొమ్మలు = లక్కబొమ్మలు

లత్తుకబొత్తులు. వి. బ. (లత్తుక + బొత్తులు) ధాన్యవిశేషము.

సీ. లత్తుక బొత్తులు లక్ష్మమనోహరాల్ భారతీ
నేసలు బాహుపురులు. హంస. 4. 128.

లద్ది. (క. లది. త ఇలత్తి) గుజ్జుము లోనగువాని మలము (శ. ర.).

జ. లద్దిపిప్పి, లద్దిపురుగు.

లద్దిపిప్పి. వి. (లద్ది + పిప్పి) ఒకవిధమగు చీడపురుగు (శ. ర.)

లద్దిపురుగు. వి. (లద్ది + పురుగు) చివికిన కఱ్ఱలలో నుండెడి తెల్లనిక్రిమి (శ. ర., బ్రౌ.).

లద్దె. వి. (నేయువాఁడు వస్త్రపుఁజివరను విడిచెడి) కచ్చు. (మొదటిరూపము లద్దియ. (శ. ర.)

లపక. వి. ధనము (చి. ని., శ. ర.).

లపనము. సం. వి. అ. న. 1. మాటలాడుట. 2. నోరు, వదనము.

లపితము. సం. విశే. (అ. ఆ. అ) పలుకఁబడినది, చెప్పఁబడినది, వదరఁబడినది, మొ॥

వి. అ. న. మాట, వాక్కు.

లప్ప = లప్పము. వి. 1. రాశి, ముద్ద

గీ. ఉప్పునైనట్టి చక్కెర లప్ప లీడె, [illegible] ఎగ
గల యమృతంపుఁ జెలమ యొవయొ
వనిత గడుఁ దియ్యనౌ నీదు వాతెఱకును.
సా. క 216.

సీ. పచ్చకప్పురపు గుప్పలు [illegible] యొయ్యఁగడినిచు
మర్యాద రాయంచలెల్ల, గుంపుఁగూడిన గతి
గొప్ప గంధంపులప్పలు విప్పఁగా నుంచు
పగిది. ఘటికా 2 145.

ఉ. అప్పువుఁబోండ్లు వెండియుఁ బ్రయత్నముతోఁ
బలుమాఱుఁవీనులం, గప్పురమూఁది
పూవిసనఃజ్జలుఁ గొజ్జఁగనీట మాటికిన్,
దొప్పఁగదోఁచి వీచుచుఁ జనుఁగవపై నరి
కాల్లఁబాణులన్, లప్పలుగాఁగఁ జందనము
లందుచుఁ గొందలమంది రందఱున్
శా. 6 652

2 పాత్రవిశేషము.

ఉ. కప్పురభోగివంటకము కమ్మని గోధమ
పిండివంటలున్. గుప్పెడు పంచదారయును
.. లప్పలతోడఁ గ్రొంబెరుఁగు [illegible]
వర్ఘుల యింట రూకకున్. క్రీడా 167

లప్పము = లప్ప. (సం లేప్యమ్ క. తెప్పవు)
1 మ్రానికెట్టె లోనగువాని సందుగొందులను మెత్తెడు ఒకదినుసు సున్నపుముద్ద (శ ర.).
2 రాశి, ప్రోవు

చం. చక్కెర లప్పముల్ మధురసంబును జున్ను
రసాయనంబులున్, జిక్కని మీఁగడల్
ఫలవిశేషములున్ మునుమున్నె మాకుఁ దా,
నెక్కడ ప్రేమతోడ భుజియింపగఁ బెట్టక
పుక్కిలింపదు ... చను [illegible]

లప్సిక సం. వి. ఆ. స్త్రీ. కృతాన్నము, ఒకవిధమైన సిద్ధాన్నము.

లబిసి. వి. ఒకానొక జాతి.

లబ్ధ. సం. వి. ఆ. స్త్రీ. నాయికాభేదము, నాయకునిచే వంచనచేయఁబడిన స్త్రీ. (ఇది విప్రలబ్ధకు మాఱుగా నుపయోగింపఁబడియుండును)

లబ్ధకాముఁడు సం. విశే. (అ. ఆ అ) 1. పొందఁబడిన కోరికగలవాఁడు, కోరిన వస్తువు సంపాదించినవాఁడు.

లబ్ధకీర్తి సం. విశే. (ఇ.) పొందఁబడిన కీర్తిగలవాఁడు. కీర్తిగలవాఁడు, ప్రఖ్యాతిగలవాఁడు.

లబ్ధచేతు(తను)ఁడు. సం. విశే. న్. పొందఁబడిన చైతన్యముగలవాఁడు, (స్మృతి తప్పినతర్వాత) మాఱుస్మృతి వచ్చినవాఁడు

లబ్ధజన్ముఁడు. సం. విశే. (న్.) 1. పొందఁబడిన జన్మము గలవాఁడు, పుట్టినవాఁడు, ఉద్భవించినవాఁడు

లబ్ధనాముఁడు. సం. విశే (న్.) పేరు పొందినవాఁడు, కీర్తిగలవాఁడు, ప్రఖ్యాతి పొందినవాఁడు

లబ్ధనాశనము సం. వి. అ. పుం. సంపాదించినది పోవుట

లబ్ధప్రశమనము. సం. వి. అ. న. 1. సంపాదించిన వానిని భద్రపఱుచుట.

లబ్ధము సం. విశే (అ. ఆ. అ) 1 పొందఁబడినది సంపాదింపఁబడినది. 2. పుచ్చుకొనఁబడినది, స్వీకరింపఁబడినది. 3. గ్రహింపఁబడినది, తెలిసికొనఁబడినది. 4 భాగహారము చేయఁగా వచ్చినది (సంఖ్య). వి. అ. న. సంపాదిత పదార్థము, లేక పొందఁబడిన పదార్థము.

లబ్ధలక్షుఁడు సం. విశే (అ. ఆ. అ) పొందఁబడిన లక్ష్యము గలవాఁడు. 1. లక్ష్యము (గుఱిని) కొట్టినవాఁడు 2. అస్త్రప్రయోగమునందు నేర్పుగలవాఁడు.

లబ్ధలక్ష్యుఁడు. సం. విశే. (అ ఆ. అ.) లబ్ధలక్షుఁడు.

లబ్ధవర్ణభాక్కు(జుఁడు). సం విశే. (జ్). విద్వాంసులను గౌరవించెడివాఁడు.

లబ్ధవర్ణుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) 1. విద్వాంసుఁడైనవాఁడు, చదువుకొనినవాఁడు. 2. ప్రఖ్యాతి పొందినవాఁడు, ప్రసిద్ధుఁడు.

లబ్ధశబ్దుఁడు సం. విశే. (అ. ఆ. అ) పేరు పొందినవాఁడు, ప్రఖ్యాతి సంపాదించినవాఁడు

లబ్ధసంజ్ఞుఁడు. సం. విశే. (అ. ఆ. అ) పొందఁబడిన చైతన్యము గలవాఁడు, తెలివి వచ్చినవాఁడు.

లబ్ధసిద్ధి. సం. విశే. (ఇ) 1. పరిపూర్ణతను సంపాదించినవాఁడు. 2. కామితార్థమును సంపాదించినవాఁడు, కోరిక నెఱవేర్చుకొనినవాఁడు

లబ్ధాంతరుఁడు సం విశే (అ. ఆ. అ.) సమయము దొరకినవాఁడు, తరుణము కనిపెట్టినవాఁడు 2 పొందఁబడిన ప్రవేశముగలవాఁడు, ప్రవేశమును సంపాదించినవాఁడు

లబ్ధావకాశుఁడు. సం. విశే. (అ. ఆ అ.) 1. (పొందఁబడిన యవకాశము గలవాఁడు) సమయము లేక తరుణము కనిపెట్టినవాఁడు 2 తెఱపి (విరామము) గలవాఁడు, పొందఁబడిన విరామము గలవాఁడు.

లబ్ధి సం. వి. ఇ. స్త్రీ. 1. పొందుట, ప్రాప్తి, సంపా[illegible] లాభము, ఆదాయము. 2 భాగహారలబ్ధము, భాగింపఁగా వచ్చిన సంఖ్య

లబ్ధిమము. సం. విశే. (అ. ఆ. అ) 1. పుట్టినది, ఉత్పత్తి చెందినది బయలుదేఱినది. 2. సంపత్తు పొందినది, అభివృద్ధి పొందినది

లబ్ధోదయము. సం విశే (అ ఆ అ) 1 పుట్టినది, ఉద్భవించినది, బయలుదేఱినది 2. సంపత్తు పొందినది, అభివృద్ధి పొందినది.

లబ్బీ. వి (హిం లబ్బీ) మహమ్మదీయులలో నొక తెగవారు (శ, ర., బ్రౌ, వా)

లభనము. సం వి. అ. న 1. పొందుట, సంపాదించుట మొ॥ది 2. తలఁచుట, భావించుట.

లభసము సం. వి. అ పుం 1. ధనము ఐశ్వర్యము, సంపద, పుం., 2. అశ్వబంధనము గుఱ్ఱమును గట్టెడి త్రాఁడు.

లభసుఁడు సం. వి. అ. పుం. ప్రార్థించువాఁడు. ప్రార్థయిత.

లభి(యిం)చు. సం. అ. క్రి. కలుగు, ప్రాప్తించు.

మ. ... అయ్యస్త్రరాజము నామన్ లభి
యించె ... ఉ. రా. 7. 60

ఉ. కామితదాయినైన నినుఁగన్గొనినంత ననంత
లోకలో. కామిత చింతితార్థము [illegible] యారె
లభింపవె యంచు వేడినన్.

ఉ. రా. 12. 28.

లభ్యము. సం. విశే. (అ. ఆ. అ.) 1. సంపాదింప శక్యమైనది, లేక పొందశక్యమైనది, పొందఁ

దగినది, అందుకొనశక్యమైనది, అందుకొనఁదగినది. 2. గ్రహింపఁదగినది, తెలిసికొనఁదగినది. 3 అర్హమైనది, తగినది, యుక్తమైనది 4 స్పష్టమైనది, చక్కఁగఁ దెలియునది 5 ఆమర్చఁదగినది, సిద్ధపఱుపఁదగినది.

లమకుఁడు సం వి అ పుం ప్రియుఁడు, విటుఁడు, జారుఁడు.

లయ. వి. మోసము, (చూ. లయకారి.)
(శ. ర., బ్రౌ.)

ఉ. లయకాఁడు, లయకారి.

లయకాఁడు. విశే. (లయ + కాఁడు) మోసకాఁడు. (బ్రౌ.)

లయకారి. విశే. (లయ + కారి) మోసకాఁడు

గీ. రంగఁ డని పేరుసైతమెఱుంగఁ జెప్పి, నవ్వెడుగు శిష్యుఁడే తేఁడటంచు నని, గప్పి పెట్టెడి నీ లయకాఱ దొంగ, ఏది గుటి కిల్లతో నిజ మెట్టు లోపు
వైజ 4. 92. (బ్రౌ, శ. ర. పా.)

లయకాలము. సం వి. అ. పుం. (ప్రపంచము యొక్క నాశనకాలము, ప్రళయవేళ.

లయగతము సం విశే. (అ ఆ. అ) కరఁగినది, ద్రవముగా నయినది.

లయనము. సం. వి. అ. న. 1. అంటుకొనుట, తగిలియుండుట. 2 విరామము, తెఱపి, విశ్రాంతి. 3 ఇల్లు, విశ్రాంతిస్థానము

లయపుత్రి. సం వి. ఈ. స్త్రీ నటి, వేషకత్తె, (నృత్యముచేయు స్త్రీ) నర్తకి

లయము. సం వి అ పుం 1 వస్తువొకదానియందు కలసియుండుట లేక కూడియుండుట, అంటుకొనియుండుట. 2. నక్కుట, దాగియుండుట. 3. కరఁగుట, ద్రవరూపముఁ బొందుట. 4 అగోచరమగుట, కనుపడకుండుట, నశించుట, స్వరూపములేమి. 5. మనస్సు ఐక్యమొందుట, తదేకధ్యానము, తదేకాగ్రత, 6. సంగీతమున ద్రుతము, మధ్యము, విలంబితము అని మూఁడువిధములుగల కాలము. 7. సంగీతమున విరామము, నిలుపు. 8. విరామము, విశ్రాంతి, తెఱపి. 9. విశ్రాంతి తీసికొనెడి చోటు, నివాసము. 10. బుద్ధిమాంద్యము, మానసికమాంద్యము. 11. ఆలింగనము, కౌఁగిలి. 12. ఆత్మ, బ్రహ్మము. 13. నృత్యగీతవాద్యముల యొక్క యేకతానతా రూపమగు సామ్యము, తౌర్యత్రిక సామ్యము (ఈ యర్థమున లయ యనియే రూపము)

సీ. లయదప్పకుండ మెల్లనె సొగపురివిచ్చినమిత్రకోదలు పేరణములు ద్రొక్క ....
చంద్రా. 3. 181.

వ. నీటివట్టివేరు (శ. ర.).

వృషభగతిరగడ లలిత లలితమనీయ కరలిన లయము లయమున నాడె నిత్తఱి.
వసు. 3. 149.

లయార(ల)ంభుఁడు. సం వి. అ. పుం. 1. నటుఁడు, వేషకాఁడు, 2. నృత్యము చేయువాఁడు.

లయార్కుఁడు. సం వి. అ. పుం. ప్రళయకాలమందలి సూర్యుఁడు

లయించు సం. అ. క్రి 1. నశించు.

సీ. అఖిలభూతములు నాయం దుద్భవించు వర్తించు లయించు వర్తింప నేను, వానివలనంబున .... భార. అను 1. 378.

2 సక్తమగు

వ. జీవుఁడయిన తన్ను నవ్యయంబయిన బ్రహ్మమందును లయింపంజేసి ... భాగ. 1. 385.

సీ. కమలనాభు ... ఆ. నందు మును లయింప నట్టగుణంబులు మూఁటఁ దొలుత సత్త్వమునకుఁ దోఁపఁ, గలిమి చాన నఁడెఁ గమలోద్భవుఁడు రజ, స్తమము లసురులయ్యె, ధరణీనాథ. భార. శాం 6. 479.

ద్వి. .. మనసు తత్త్వంబున మఱపి లయించి చననేర్చు నతఁడె సుజ్ఞాని యుత్తముఁడు ...
ప్రభులిం. 5. 158 పా. 5 పం

లయ్యి. వి. (సం. లంజా) వేశ్య. (ఇది లక్షణ గ్రంథములయందు వ్రాయఁబడియున్నది గాని దీనికిఁ బ్రయోగము మృగ్యము (శ. ర.)

లలంతిక. సం. వి. అ. స్త్రీ. 1. పొడవైన కంఠహారము. 2. బల్లి, ఊసరవల్లి.

లలజిహ్వము. సం. విశే. (అ. ఆ. అ.) వ్రేలాడు నాలుకగలది వి. అ. పుం. 1 కుక్క. 2 ఉష్ట్రము, ఒంటె.

లలజ్జిహ్వము. సం విశే. (అ. ఆ. అ.) 1 నాలుక వ్రేలాడ్చునది. 2. క్రూరమైనది, భయంకరమైనది. వి. అ. పుం. 1. కుక్క. 2. ఒంటె.

లలతి. సం. క్రి. 1. ఆడుచున్నది, ఆటలాడుచున్నది. 2. కదలుచున్నది, 2. ప్రకాశించుచున్నది. 3. వ్రేలాడుచున్నది.

లలన. సం. వి. ఆ. స్త్రీ. 1. ఆఁడుది, స్త్రీ. 2. స్వైరిణి, వ్యభిచారిణియగు స్త్రీ. 3. నాలుక.

లలనము. సం. వి. అ. న. 1. ఆట, క్రీడ, చెలగాట. 2. నాలుక వ్రేలాడించుట. 3. సాలవృక్షము, కడిమిచెట్టు.

లలనాప్రియము. సం. వి. అ. పుం. కదంబవృక్షము, కడిమిచెట్టు.

లలనిక. సం. వి. ఆ. స్త్రీ. 1. చిన్నదియగు స్త్రీ. 2. దీనురాలు, దుఃఖస్థితిలో నున్న స్త్రీ.

లలముఁడు. సం. వి. అ. పుం. బాలుఁడు, పిల్లవాఁడు.

లలము. సం. విశే. (అ. ఆ. అ.) 1. క్రీడాశీలమైనది, ఆటలాఁడునది. 2. (నాలుక) వ్రేలాడ్చుకొనియుండునది. 3. కోరునది, కోరికగలది.

లలాకము. సం. వి. అ. పుం. శిశ్నము, మేఢ్రము.

లలాటంతపము. సం. విశే. (అ. ఆ. అ.) 1. నుదుటిని మాడ్చునది, లేక నుదురు కందఁజేయునది. 2. మిక్కిలి బాధపెట్టునది, చాల బాధ గలిగించునది.

లలాటంతపుఁడు. సం వి అ పుం. సూర్యుడు.

లలాటతటము. సం. వి. అ న. నొసలు, నిటలతటము, లలాటప్రదేశము.

లలాటపట్టము. సం. వి అ. పుం. 1. ప్రశస్త లలాటము. (వాచ' 2. నొసటి చేదునైన చోటు, చేదునైన లలాటప్రదేశము. 3. ఒకవిధమైన కిరీటము, తలవెండ్రుకలు ఎత్తికట్టు నాడా.

లలాటపట్టిక సం. వి అ. స్త్రీ లలాటపట్టము.

లలాట(క)ము. సం వి. అ న 1 నుదురు, నొసలు. 2. అందమైన నుదురు, ప్రశస్త లలాటము.

లలాటరేఖ సం. వి ఆ స్త్రీ. 1. నొసటిపై వ్రాయఁబడిన పంక్తి, నొసటిగీటు. 2. ముడుతలుగల నొసలు. 3 ముఖముపైఁబెట్టికొనెడి మతసంబంధమైన రంగుబొట్టు, తిలకము బొట్టు.

లలాటలేఖ సం. వి. ఆ. స్త్రీ. లలాటరేఖ, నొసటిపై గీటు లేక పంక్తి.

లలాటాక్షుఁడు. సం. వి. అ. పుం నిటలనేత్రుఁడు, శివుఁడు.

లలాటిక. సం. వి. ఆ. స్త్రీ. 1. నుదుటిపైఁబెట్టికొనెడి నగ. 2. నుదుటిపై మంచిగంధముతోఁగాని యితరమైన పరిమళముగల చూర్ణములతోఁగాని ధరించెడి చిహ్నము.

లలాటూలుఁడు. సం. విశే. (ఆ. ఆ. అ.) ఎత్తైన లేక అందమైన లలాటము గలవాఁడు:

లలామకము. సం. వి. అ. న. నుదుటిపై నుంచికొనెడి పూలదండ.

లలామము. వి. అన్. న. 1. నుదుటి యలంకారము. 2. నగ, అలంకారము. 3. (ఉత్తరపదమైనపుడు స్వజాతిలో శ్రేష్ఠవస్తువు. (ఈయర్థమున నిది చరిత్రాదులలోనిది. ఉదా: సాధ్వీలలామము, అబలాలలామము.)

ఉ.ఈయబలాలలామకెవ యేయుగమందుమగావ...
శశాం. 2. 92.

4. నొసటిపై నుంచుకొనెడిబొట్టు. 5. గుఱుతు, సంజ్ఞ. 6. టెక్కెము, జండా. 7. శ్రేణి, పంక్తి. 8. తోఁక. 9. (గుఱ్ఱము, సింహము మొ॥ వాని) జూలు. 10. ఘనత, గొప్పతనము. 11. అందము. 12. కొమ్ము. అ పుం. గుఱ్ఱము (ఆ ని.).

లలి వి 1. ప్రేమ, అనురాగము.

క. కలమఱఁ దలయ టితగ, న్నలుగిడిదోయిళ్ల
జలమునన్ బోర్కాడించి లలిం జన్నిచ్చుచు
ము,య్యల నూఁపుచుఁ బెనుపఁదొడఁగె
నానఁ శిశువున్ కళా 6. 193.

మ . . వేల్పుంజకోరేక్షణల్, లలి భీమేశ్వరు
రాజశేఖరునిఁగొల్వన్ వచ్చి రొక్కుమ్మడిన్.
భీమ. 5. 108.

2 విలాపము

సీ. మగువ తాటంకయుగ్మంబు మన్మథునకు,
చక్రయుగ్మంబు గాఁబోలు లలిఁ దలంపఁ,
గడఁగి సవ్యాపసవ్యమార్గణము వేయ, నైష
రంధ్రంబు గాదె తదంతరంబు,
నైష. 5. 18.

ద్వి ఇనవంశచంద్రుచే నింద్రారిమోము, వని
శంబు నిటు వాడు వనివచందమున, దశముల
బిగువెల్లఁ దప్పి యుందంద, లలిదక్కుచుమ
గమలంబులు మొగిడె.
రం రా. యు. 285 పు. 6 పం.

3 ఉత్సాహము

ఉ హాళికులెన్నఁడుం దెగని యారుఁచేలును
జొకుమళ్లును,గా లలి నేలసాగిరిఁ గల్గి
పసింగొని పేద మున్నుగాన్.
ఆము. 4. 124.

మ. ... ప్రేపల్లెకున్ లలిపై నేఁగినఁ దన్నివా
సులు మహోల్లాసాత్ములై యమ్మహాంబలు
నంతంత నెదుర్కొనంగ నతఁడున్ బంధుత్వ
ధారేయతన్. హరి. ఉ. 2. 71.

4 క్రమము

సీ లలిఁ జకోరంబుల తలఁపులు గంపింపఁ జక్ర
వాకంబులు సంతసింప. విక్ర. 2. 107.

కం. లలి వలరఁ గొమ్ములమువ, త్రిలిసద్విజరాజ
సంగతిఁ దగి సువర్ణోజ్జ్వలమై సుమనోభి
మతిన్, దలరి పురము కోట తోఁట తనరు
ఘనశ్రీన్. కవిజ. 1. 42.

కం. లలిఁ జాలింతతనంబులఁ, దలరెడు నమ్ముద్దు
నేలదాలుపవవలా, తలమానికముల కటు ల,
న్నెల తేఁప్పఁడఁ దొమ్మిదియును నిండారు
టయున్. అచ్చ. రా. బాల. 83.

5 విలాసము.

సీ. పలుపేఁడులకు పూడు బలియించి పాలి
యించి లలిఁ గేరు వంటవలంతి సరిఁడె

గీ యువ్వెలందుక కని తనయీడుచేడె, లంద
ఱును డెందముల నుబ్బియాడుకొనంగ.
నీలా 1. 52.

సీ .... విలాస మొప్పుచుండు, నవ్యయమై
యేతదర్థంబునందును లలి యన నొకశబ్ద
మలరుచుండు అం. భా. 139.

6. వాక్యాలంకారము.

సీ. పద్మరాగవిభూషణ ప్రతతి మాఱు, లలి
నశోకలతాప్రవాళములు దాల్చి ..
హర. 3. 68.

కం. లలిగంగాస్నానంబునఁ, దొలఁగంగలపాత
కము చతుర్దశభువనంబులు గూడిచేయఁ
జాలవు కొలఁదిదె గంగాతిశయము గుణ
రత్ననిధీ జాహ్నవి. 3. 72.

సీ. లలిఁ దొక్కుఁబల్కులు పలుకనేర్చినవాఁడె
పరికించి సత్యంబు పలుకనేర్చె.

7. అశ్వశిక్షాభేదము.

సీ. లలి గూర్చి లలి చేర్చి లాఁగించి ...
పి. శకుం. 112.

లలిత. సం. వి. ఆ స్త్రీ. 1. ఆఁడుది, స్త్రీ. 2. కాముకురాలు, కామాతురత గల స్త్రీ. 3. కస్తూరి. 4. దుర్గావతారభేదము. 5. ఛందోభేదము. 6. (సంగీ.) ఒకానొక రాగము.

లలితపదబంధనము. సం. వి. అ. న. 1. సొగసైన పదముల గూర్పుట. 2. మనోహరమైన పదములు గల కావ్యము.

లలితపదము. సం. విశే. (అ. ఆ. అ.) సొగసైన పదములు గలది. 1. సొగసుగా రచింపఁబడినది. 2 శృంగారరస సంబంధమైన పదములుగలది.

లలితప్రహారము. సం. వి. అ. పుం. నెమ్మదిగా గాలివీచుట.

లలితము సం. విశే. (అ. ఆ. అ.) 1. క్రీడాశీలము, ఆటలాడునది, సయ్యాటలాడునది. 2 మనోహరమైనది, అందమైనది, సొగసైనది. 3. ఉల్లాసకరమైనది, సంతోషకరమైనది 4. మంచిది. 5. కోరఁబడినది, ఈప్సితమైనది. 6. మృదువైనది. సుకుమారమైనది. 7. వణఁకెడునది, కంపముగలది. వి. అ. పుం. సంగీతమున స్వరభేదము. న. 1 ఆట, సయ్యాట కేళి. 2. శృంగారవినోదము, గమనము యొక్క సొగసు, సుకుమారతచేత నగు అంగవిన్యాసరూపమైన స్త్రీ యొక్క శృంగారచేష్ట. 3. అందము, సొగసు, మనోహరత. 4. స్వాభావిక కృత్యము. 5. నిష్కాపట్యము, అమాయికత్వము.

లలితలలితము. సం. విశే. (అ. ఆ. అ.) మిక్కిలి యందమైనది, అత్యంతసుందరమైనది.

లలితలులితము. సం. విశే. (అ. ఆ. అ.) దుర్బలమైనదియైనను మనోహరమైనది.

లలితాపంచమి. సం. వి. ఈ. స్త్రీ. ఆశ్విన శుక్ల పంచమి.

లలితాభినయము. సం. విశే. (అ. ఆ. అ.) సొగసైన యభినయము గలది.

లలితార్థము. సం. విశే. (అ. ఆ. అ.) అందమైన లేక శృంగారసంబంధమైన యర్థము గలది.

లలితాసప్తమి. సం. వి. ఈ. స్త్రీ. భాద్రపద శుక్లపంచమి.

లలితుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) కామాతురత గలవాఁడు; విషయాసక్తుఁడైనవాఁడు. భోగములయం దాసక్తి గలవాఁడు.

లవంగకము. సం. వి. అ. న. లవంగము.

లవంగకలిక. సం. వి. ఆ. స్త్రీ. లవంగపుమొగ్గ.

లవంగము. సం. వి. అ. పుం. లవంగలత న. లవంగములు.

లవణ. సం. వి. ఆ. స్త్రీ. లావణ్యము, అందము, సౌందర్యము.

లవణక్షారము. సం. వి. అ. న. ఒకదినుసు ఉప్పు.

లవణజము సం. వి. అ. న. సముద్రపు టుప్పు.

లవణజలము. సం. వి. అ. పుం. సముద్రము

లవణజలోద్భవము. సం. వి. అ. పుం. పురుగుల పై చిప్ప, గుల్ల.

లవణము. సం. విశే. (అ. ఆ. అ.) 1. ఉప్పుగా నున్నది. 2. మనోహరమైనది, అందమైనది. వి. అ. పుం. 1. ఉప్పన, (లవణరసము) 2. ఉప్పునీటి సముద్రము. 3. ఒక నరకము. న. 1. ఉప్పు. సముద్రలవణము. 2. కృత్రిమముగాఁ జేయఁబడిన యుప్పు, చేయఁబడినయుప్పు.

లవణమేహము. సం. వి. అ. పుం. మూత్రరోగభేదము.

లవణసముద్రము. సం. వి. అ. పుం. ఉప్పునీటి సముద్రము, సముద్రము.

లవణాంతకుఁడు. సం. వి. అ. పుం. శత్రుఘ్నుఁడు.

లవణాంభస్సు సం. వి. స్. పుం. (ఉప్పునీరు గలది.) సముద్రము, న. ఉప్పునీరు.

లవణాకరము. సం. వి. అ. పుం. 1. ఉప్పుగని. 2. ఉప్పునీటిస్థానము, సముద్రము. 3. సౌందర్యనిధి.

లవణాలయము. సం. వి. అ. పుం. సముద్రము.

లవణి. వి. 1. పాశము, త్రాఁడు.

> వ. ... లోకమాతచేతి లవణి పెట్లచేతం జెల్లాచెదరగు పసిఁడిచిప్పల జోళ్లతోన గులగులలైన శరీరంబులతోడ ...
>
> వరాహ. 11. 105.

2 బిగువు

సీ. బిగియమైన యొడ్డాణంబు లవణిచే నక్కళించిన పొట్ట మక్కళించి ...

మనుచ 1 59.

లవణిమ. సం. వి. న్. పుం. 1. ఉప్పన, ఉప్పతనము 2. సౌందర్యము. అందము, సొగసు.

లవణుఁడు. సం. వి. అ. పుం. మధువను రాక్షసుని కుమారుఁడగు నొకానొక రాక్షసుఁడు ఇతఁడు శత్రుఘ్నునిచేఁ జంపఁబడినవాఁడు.

లవణోత్తమము. సం. వి. అ. పుం 1. జాతియుప్పు, గనియుప్పు. 2. పెట్లుప్పు, సురేకారము.

లవణోదము. సం. వి. అ. పుం. 1 సముద్రము. 2 ఉప్పునీటి సముద్రము.

లవనము. సం. వి. అ. న. వరి, మొ॥ కొడవలితోఁ గోయుట. 2. కొడవలి, కొడవలివంటి కోఁతకత్తి.

లవము. సం. వి. అ. పుం. 1. కోఁత, కొడవలితోఁ గోయుట. 2. (వరి) కోయుట.

లవలవ¹. విశే. భేదిల్లినది, బ్రద్దలయినది.

ద్వి. పటువజ్ర నిష్ఠుర పాదఘట్టనల, లవలవమై కుతలంబు గ్రక్కదల.

ద్వి హరిశ్చ. పూ. 2067.

లవలవ². వి. కదలుటయందలి ధ్వనికనుకరణము.

చం. లవలవఁ జన్నుఁదోయి గదలన్ దొలుకారు
మెఱుంగుఁదీఁగెలం, గవగవ నవ్వుడాలు
తెలికన్నులమించులు చౌకళింపఁగా, నవ
నవ యౌవనంబు గల నాటి భవత్పురుషాయి
తోద్ధతుల్, శివశివ యెన్నిభంగులను జిత్త
ములో మఱువంగవచ్చునే

క్రీడా 1. 217.

లవలి. సం. వి. ఈ. స్త్రీ. ఒకానొక తీఁగ.

లవలేశము. సం. వి. అ. పుం. అత్యంతాల్పాంశము.

మ. అవతంసీకృతశాతమన్యపజయుండై దుర్జయ
జ్యాస్త్రవధూధవళ దర్శితవిధూతకీర్తిసుషమా
ధావళ్యముల్ ముట్టుకొన్న విహగంబులు
చూపఁగా వెలిచి లీనాళైన చందంబునన్,
తా తేజంబును దేకపోదు మహి యెల్లెన్
నుంచుసంచారముల్.

వరాహ. 3. 70.

లవాకము. సం. వి. అ. పుం. 1 కొడవలి, కోఁతపనిముట్టు. 2 కోఁత, కొడవలితోఁ గోయుట.

లవాజామా. గ్రామసేవకుల జీతములకై తీసికొనఁబడు కొద్ది పన్ను. (శ. ర.)

లవాణకము. సం. వి. అ. పుం. కొడవలి, కొడవలివంటి కోఁతపనిముట్టు.

లవి. సం. విశే. (ఇ) వాఁడిగలది వి. ఇ. పుం. లవిత్రము, కొడవలి (ఆ. ని.)

లవించు. సం. స. క్రి. కోయు.

లవిటి¹(టీ). వి. 1. పక్షిపుచ్ఛము.

సీ. లావు లవిటి నా నలరుఁ బక్షిపుచ్ఛాఖ్య ...

ఆ. భా. 2. 99.

వ. ... కిలకొట్టుచు ఱెక్కలార్చుచు లవిటీలఁ ద్రిప్పుచు బింభములు సేయుచుఁ దలలాడింపుచుఁ గటుకుకటుక్కునఁ బల్లుపోఁక బిర బిరం జుట్టుకొని ...

ప్రబంధ. 7. 88.

సీ. బూరుగకాయబోల్ బోరలు లవిటీల కావకత్తెరలకట్లు కొంగిగోళ్లు.

ప్రబంధ. 1. 30.

2. గుఱ్ఱపుతోఁక.

సీ. కంద మనంగను స్కంధంబు దగుఁ దోఁక లవిటి నాఁగను బుచ్ఛము విలసిల్లు.

ఆం భా. 2. 197.

లవిటి². విశే. బధిరుఁడు. చెవిటివాఁడు.

సీ. . లవిటి, గీ. చెవిటి యనఁగను బధిరుఁడు చెలఁగు ...

ఆం. భా. 2. 120.

లవిత్రము. సం వి. అ న. కోఁతపనిముట్టు, కొడవలి.

లవుడి = లవుణి. వి. ఆయుధవిశేషము.

కం. ఆచక్రము హాతమైన ని,లాచక్రముమీఁది
కుటిల లవుఁడు లవుడి జాహాచటులవిభ్రమ
భ్రమ,రిచండిమరేఖ సంతరించుచు విసరన్.
జై. భా. 6. 173.

లవుణి = లవుడి వి. ఆయుధవిశేషము.

ద్వి. తోమరంబులువేసి ద్రుంచు మావుతులు,
లవుణి సారించి పల్లమును గుజ్జమును, రవు
తును జడియ బోరన మోఁదువారు ...
ద్వి. భాగ. 4 71.

లశునపటలము. సం. వి. అ. పుం. రత్నదోషము.

సీ. పాలపైఁ బూసిన లీలనుండెడుడాలు లశున
పటలమని అఱిఁగఁ దెలచు. రత్నపరీక్ష. 15.

లశునము. సం. వి. అ. పుం. న. వెల్లుల్లి. (వ్య. వి.).

లషితము. సం. విశే. (అ. ఆ. అ) ఈప్సితమయినది, కోరఁబడినది.

లష్వుఁడు. సం. వి. అ. పుం. నటుఁడు, నర్తకుఁడు, నృత్యముచేయువాఁడు.

లస. సం. వి. అ. స్త్రీ. 1. కుంకుమపువ్వు. 2. పసుపు.

లసకము. సం. వి. అ. పుం. 1. నృత్యము. 2. నెమలి. 3. కౌఁగలించుకొనుట. న. మేడమీఁదిగది. విశే. 1. లాస్యముచేయునది, ఆటాడునది. 2. ఇటునటు కదలునది.

లసిక. సం. వి. అ. స్త్రీ. ఉమ్మి; నోటిలో నుండెడి యుమ్మినీరు.

లసితము. సం. విశే. (అ. ఆ. అ) 1. ఆటలాడినది, క్రీడాశీలమైనది. 2. కనుపడినది, రూపము దాల్చినది. 3. అవతరించినది, దుమికినది, దిగినది.

లసీక. సం. వి. ఆ. స్త్రీ. 1. చొంగ, ఉమ్మినీరు, లాల. 2. రసి, చీము. 3. చెఱకురసము, చెఱకునీరు. 4. మేదస్సు.

లసుకు. స. క్రి. నశింపఁజేయు.

చం. లసికిరిజోదు లగ్గలిక లగ్గలకెక్కినఁ గుత
పంక్తులన్, వసుమతిఁ గూల్చియున్ గదల
వైచియుఁ గత్తుల వ్రక్కలించియున్,
వసుల వధించియున్ ముసలవర్గములం బిడమోది
నాలుకల్, మసలక వేసి వంచియును మందుల
తిత్తులు గాల్చివైచియున్. రా. వి. 5. 31.

లస్తకము. సం. వి. అ. పుం. ధనుర్మధ్యము, పిడికట్టు, విల్లుపట్టుకొనెడిచోటు.

లస్తకి. సం. వి. న్. పుం. విల్లు, ధనుస్సు.

లస్తము. సం. విశే. (అ ఆ అ) 1. కౌఁగిలింపఁబడినది. 2. ప్రవీణతగలది, నేర్పుగలది.

లస్తరి వి. వస్త్రవిశేషము.

సీ. .... బందరుచీటి లస్తరిలు. హంస. 5. 350.

లహరి. సం. వి. ఇ. ఈ. స్త్రీ. అల, తరంగము, పెద్దయల. ఉదా: ఆనందలహరి, కరుణాలహరి, సుధాలహరి మొ॥

లా

లా సం. వి. ఆ. స్త్రీ. 1. పుచ్చుకొనుట, ఆదానము. 2. ఇచ్చుట, దానము.

లాంగడము. విశే. విశాలము.

వ. ... పంజరమ్మున రంజిల్లు క్రొంజిలుకల జిలి
బిలి పలుకులఁ బోలుపగు లాంగడపు జంట
బవంతి ... ఇఁదు. 1. 17.

లాంగలగ్రహుఁడు సం. వి. అ. పుం. కర్షకుఁడు, దున్నెడువాఁడు, సేద్యగాఁడు.

లాంగలదండము. సం. వి. అ. పుం. నాఁగటికఱ్ఱ, ఏఁడికోల.

లాంగలధ్వజుఁడు. సం. వి. అ. పుం. నాఁగటిచిహ్నము టెక్కెమునఁగలవాఁడు, బలరాముఁడు.

లాంగలపద్ధతి. సం. వి. ఇ. స్త్రీ. నాఁగటిచాలు.

లాంగలఫాలము. సం. వి. అ. పుం. నాఁగేటికఱ్ఱు నాఁగటిదుంపయం దమర్చెడి యినుపపాళము

లాంగలము. సం. వి. అ. న 1. నాఁగలి 2 నాఁగలివలె నేర్పఱిచిన దూలము, 3. తాటిచెట్టు. 4. లింగము, మగగుఱి. 5 ఒకజాతి పుష్పము, (శి ని.) 6. చంద్రుని యొక్క యొక విధమగు రూపము. 7 ఇంటిదూలము, గృహదారు విశేషము (మే. ని).

లాంగలి సం. వి. న్. పుం. 1. బలరాముఁడు. 2. కొబ్బరిచెట్టు 3. పాము. వి. ఈ. స్త్రీ. 1. కొబ్బరిచెట్టు. 2 తరిగొట్టుచెట్టు. 3. నీరుపిప్పలి.

లాంగలికము. సం. విశే. (అ. ఈ. అ) లాంగల సంబంధి, నాఁగలికి సంబంధించినది.

వి అ పుం. ఒకవిధమగు విషము.

లాంగలికి. సం. వి. ఈ. స్త్రీ. విషలాంగల, ఒకజాతిచెట్టు.

లాంగలీష. సం. వి. ఆ స్త్రీ. నాఁగేటికఱ్ఱ, ఏఁడికోల.

లాంగులము. సం. వి. అ. న. 1. తోఁక. 2. లింగము, మగగుఱి.

లాంగూలము. సం. వి. అ. న. 1. తోఁక. 2 లింగము, మగగుఱి (మే. ని.). 3. భావ్యపుఁగొట్టు. పుం. అభినయహస్తవిశేషము. (ఉంగరము వ్రేలిని వంచి చిటికెనవ్రేలిని పైకెత్తి, కడమ మూఁడువ్రేళ్లను ఊర్ధ్వాకారముగా త్రేతాగ్నులవలె పట్టునది) (శ. ర).

లాంగూలి. సం. వి. న్. పుం. క్రోఁతి, వానరము.

లాంగూలిక. సం. వి. ఆ. స్త్రీ. పృశ్నిపర్ణి, కోలపొన్న (వృ. ని.).

లాంఛనము. సం. వి. అ. న. 1. గుఱుతు, నైసర్గికచిహ్నము. 2. కలంకము, మచ్చ, అప్రతిష్ఠాచిహ్నము. 3. చంద్రునికలంకము. 4 పేరు, సంజ్ఞ. 5. హద్దుఱాయి, పొలిమేర ఱాయి.

లాంఛితము. సం. విశే. (అ. ఆ. అ.) గుర్తుపెట్టఁబడినది, భిన్నముగాఁ జెప్పఁబడినది, గుణవిశేషముతోఁ జెప్పఁబడినది. 2. పేర్కొనఁబడినది, పేరుపెట్టఁబడినది, పిలువఁబడినది. 3. అలంకరింపఁబడినది 4 అమర్పఁబడినది, సిద్ధపఱుపఁబడినది.

లాంఠిని. సం. వి. ఈ. స్త్రీ కులట, వ్యభిచారిణియగు స్త్రీ.

లాంపట్యము. సం. వి. అ న. లంపటత్వము. 1 అత్యాసక్తత. 2. కాముకత్వము.

లాఁక. వి. పఱియాఁక. (శ. ర.)

జ : లాఁకకట్టు.

లాఁకకట్టు. వి. (లాఁక + కట్టు) విఱిచికట్టిన పెడచేతులకట్టు (శ. ర.).

లాఁగ. వి. 1. గుహ.

సీ. .. నిడుదలైన, లాంగూలముల నొప్పి
లాఁగలు వెలువడ్డ కంఠీరవంబుల కరణి వెలిఁగి.
భా. రా. యు. 350.

2. రంధ్రము, బొఱియ, కన్నము.

క. లాఁగలు పెక్కులు లోపల, బాగైతను
ముట్టవపుడ పట్టువడక లో, డాఁగి చని
వెలికి వెలువడి, పోఁగను మఱుగలుగువట్టి
బొక్కయొదిరికిన్. కేయూర. 4. 115.

సీ. లాఁగలఁ బుట్టల లోఁగిన శిఖల భుజంగమ
కులముల మ్రింగికొనుచు, వెగడొంది యఱ
చుచు నెగయు బల్పులుఁగులఁ బొగ నూర్ధ్వ
కీలలఁ బొదివికొనుచు... అశ్ర. 2. 151.

సీ. కెడసిన గరిసెల క్రింద లాఁగలఁ గ్రుస్సి
యదువకాఁపురముండు నాఖుతతుల.
ఆము. 6. 13.

జ : లాఁగడాఁగుడు, లాఁగలి.

లాఁగడాఁగుడు. వి. (లాఁగ + డాఁగుడు.) బిలేశయము. పాము.

సీ. లాఁగడాఁగుడు ఱాఁగ ప్రోఁగు లిడెడు
ప్రోడకోలలు దొసంగులు దోలఁచు మేటి ...
అచ్చ. రా. బాల. 8.

లాఁగరి వి. (లాఁగ + అరి³) శ్రోత్రము, చెవి. (శ. ర., శ్రా.)

లాఁగించు. అ. క్రి. (√లాఁగు) 1. లంఘించు ఉత్పతనమగు.

ద్వి. మేదిని చలియింప మెట్టిన ధూళి, మేదురంగతి నెక్కి మిన్నందుకొనఁగ, లాఘవ మెసఁగఁగ లాఁగించుగతుల, మేఘముల్ చెదరంగ మేటి యగ్గలిక, దిగ్గజంబులు మ్రొగ్గ ...
రం. రా. ఉ. 46 పు. 12 పం.

సీ. సుడిగాలి తిరిగెడు వడువున వడిఁజుట్టుకొంచు వైశాన లాఁగించి వ్రేయు. ప్రబంధ. 86.

2. అశ్వశిక్ష చేయు.

సీ. లలిగూర్చి లలి దేర్చి లాఁగించి కుండాలముల నోజ వట్టించి ఖలువు దెచ్చి.
పి. శకుం. 1. 112.

స. క్రి. అతిక్రమించుట.

కం. ప్రాఁగెంపురాల సంపద, లాఁగించు మిటారి గముల లలితాధరముల్. సమీర. 1. 94.

లాఁగు. వి. (సం. లంఘః.) 1. లంఘనము.

గీ. జెట్టుతండంబుతోడఁ జేపట్టి పొంత, కారి పెటిచిన యట్టు లగ్గలిక విటుతు, లాఁగు వేగంబు మెఱిగి బలంబు నెఱసి, మల్లుతనమున మెప్పింతు మనుజవిభుని.
ఖాం. విరా. 1. 81.

2. నాట్యవిశేషము.

ఉ. దేశిపథంబు పట్టణము దివ్యక శాసియు. గోల చారకై,లాసకి పేఁణివిధము లాఁగులు ఉక్కిణి చిందు కొల్వణుల్, బాసలు కోపుఁ జూపులును .. శ్రీరంగమా. 4. 162.

సీ. లాఁగు మైసిరయుఁ జల్లటియు కత్తియు బెళుకు విలసిల్లు ఉక్కిణివిధ మొకర్తు ...
ఉ. రా. 6. 139.

3. మొగ్గ

సీ. గొప్పలై మిన్నందు చప్పరాలెక్కి లాఁగులు వైచుచోఁ జంద్రుఁడు కలవఁగ......గీ......అలరు కొండ్లు, విపుల భరతకళాశాస్త్రనిపుణలైన విరుదు పాత్రలు గలరు తత్పురమునందు.
విజ. వి. 1. 15.

4. మల్లబంధవిశేషము.

వ. ... కిల్లియు బలిబడుటయు రొండివేటును పణంబును కర్నాతును ఖాంరంబును బొంగెణయు పెట్లాగుడు రూణింపును సరిబిత్తరంబును లాఁగును వింటాలంబును ..
ప్రబంధ 78.

వ. ... కక్కికొక్కవ ... సరిబిత్తరంబును లాఁగును ... వృసింహంబును నాదియగు ముప్పదిరెండు విన్నాణంబుల నాణెంబు పరీక్షించి ... హంస. 1. 206

వ. ... సరిబిత్తరంబును లాఁగును వింటాణంబును ... అను విన్నాణంబులు వికదపఱచి,
మల్లుపు ౧ 69.

5. చల్లడము, సగముతొడవఱకుఁ దొడిగికొనెడు గుడిగి.

చం. వలిపపుసాలు వింతవలెవాటులు లాఁగులు రావిరేకులుం, గలిగిన గుజ్జురూపములు ...
సారంగ. 1 116.

జ : లాఁగించు, లాఁగుపడు

లాఁచు. అ. క్రి. 1. పొంచు.

సీ. లాఁచి పాంథులమీఁద లావణి వేసిన గొల్లరు విల్తుని సకుటరి యనఁగ. నవలీ. . 77.

ఉ. చూచినయంతలోఁ దనకుఁ జొప్పడ దాఁక నధిజ్యమున్నదై, లాఁచిన మన్మథుండు కర లాఘవ మొప్పని శాతశస్త్రి నారాచ చయంబు పరల్ పఱపి వ్రయ్యలుచేసెఁ ...కీయ శీలమున్, ... వైజ. . 36.

ద్వి. రాచకూఁతను గొని చవ్వగాకుండ, దాఁచిన మీమూలధనమెల్లఁ బెట్టి, గోఁచినాఁడై దాఁగొనుచు నేతెంచి,లాఁచియున్నాఁడు నీలా గొత్తి చూడ.
ద్వి. హరిశ్చ. ఉ. 10 పం.

2. కవియు

సీ. తనబిడ్డఁ జెఱసిడ్డ దనుజు ద్రిమింగఁగ మఱి లాఁచెనోయని తోఁచె లంకమీఁద .. ... గీ. నవపతాకాలతా కానవస్ఫూర్తి, రాగమునిజాగరాగంబు రతచమూస ముద్రనైవాలమును రామభద్ర నికట, ధూపధూమంబునై నట్టు దుమ్ము రేఁగి. రామా 7. 272.

గీ గబ్బిబెబ్బులి డాకాల ద్రొబ్బి విరియఁ, బ్రమి రూపార్చుకున్న నీబంటుఁగాను, లాఁచి గవిఁజొచ్చి యచ్ఛభల్లములగముల, బడలు వాపకయున్న నీబంటుఁగాను

వేం. పంచ. 2. 194.

(పందివేఁట.) గీ లాచితప్పిన జాగిలము గొట్టి కొట్టునఁ గూడిన పిడుఁగుపాటుఁ గొమ్ము లాడు కకు 4. 77.

3 పెనఁగులాడు

గీ. కాంత పద మొంది యట యూరు గ్రమిత్రకాంచి, మను నెనసి పయోధరశిఖరిదుర్గ, సంగతికి లాచు వృపదృష్టి చక్రశాసనోన్నతస్థాన మపుడుగా యొదవుఁ దనకు.

వసు. 2 65.

4. ప్రియపడు

గీ తెలివ లిటు నీరువోయు పందిరియ చేరి యుపవలఁ గొఱ పిచ్చుగుంపులై యనంగుఁ, దనుపగొనఁజొన్నఁ గల్లగట్టమర వారి, దధ్వగులు లాఁచి యిడు విడియముల పేగ

అము 2. 68.

జ లాఁచుకొను, లాఁపరా, లాఁపు.

లాఁచేకొను. అ. క్రి (లాఁచు + కొను.) (స్వార్థమున) పొంచు

వ మఱియు ప్రమత్తులై యధీరులగు నరులగుఁడు వృకంబుచందంబున నొదిగి లాఁచుకొనియుండి చేష్టించుగాని ధీరులైనవారికిఁ గలిపెలన భయంబులేదు. భాగ. 1 445.

లాఁత వి. (√లాయు) ఉద్రేకము. (చూ. లాఁతసేయు.)

లాఁతసేయు అ. క్రి. (లాఁత + చేయు) లాయు, ఉద్రేకించు.

వ. .. కరాశింపక లాఁతసేయక ... గంగాతరంగంబుల తెఱఁగు దాల్చు వారువంబులను ... ఉ హరి 4 218.

లాఁతి న. అన్యము, అన్యుఁడు, పెఱ.

కం. అది లాఁతియిల్లె నినుఁ దమ, హృదయంబున నెవ్వరేని యెఱుఁగరె ...

భార. విరా. 2. 99.

విశ అన్యుఁడు.

సీ. జ్ఞాతి ద్రోవనివాఁడు లాఁతి పోషించునే యిలుగొన్న దొర మాన్య మిచ్చువాఁడె.

రామలిం 101.

వి. అన్యుఁడు, ఇతరుఁడు

ఉ పొందుతలపోఁతలు రేఁతలు మమ్ము నిమ్మెయిన్, లాఁతులఁగాఁ దలఁపకు నలంకకు చాల నలంగియుండగన్.

ఉ. హరి 4. 98.

చం. అదితి మెఱుంగు కుండలము లాపదకుంచు హరించె వాని నేఁ, గదనములోనఁ ద్రుంచి యవి గైకొని దాఁచితి నాఁటనుండియుం, బదిలముగాఁగ నన్నడుగఁ బంపని కారణమేమి లాఁతినే, యిదె చనుదెంచి యిత్తు ననుమీ శతమన్యునితోడ సంయమీ

పారి. 2. 28.

జ : లాఁతివాఁడు

లాఁతివాఁడు న (లాఁతి + వాఁడు) అన్యుఁడు.

ఉ స్వైరవిహారధీరలగు పౌరసలోచన లున్న చోటికిన్, బోరున లాఁతివారు చొరఁబోయినచో రసభంగము ... వసు. 2. 55.

లాఁతు. విశ మిక్కిలి, అధికము.

చం. కొడుకులు కూఁతులుం గలిగి కూడును గూఁడియుఁ ద్రవ్య తండమై, విడిముడి లాఁతుగాఁగలిగి వెంటయుఁ బైఁడియు నిండ్లలోపలన్, దడఁబడ ... క్రీడా. 256.

లాఁపరా(యి). వి. (లాపు + రాయి) జలద్వారముఖమునఁ దృణాదికము చొరకుండ నమర్చి యుండెడు గండ్లరాయి.

వ. ... గుడిలాఁపరాతూపరాణికడ నిలిచి ...
ఆము 6. 10.

సీ. తూపరాణపుటమ్ము తూమొప్పరము జల
దారియం చనఁగను దనరుమ జల. గీ. నిర్గ
మము తమ్ముఖంబున నీటితోడ, వచ్చుతృణ
ములఁ జొరనీనిక్షి వలక పేరు, లాఁపరా
యంచుజనులు పల్కఁగను వెలయు.
ఆం. భా. 1. 154.

లాఁపు. వి. (√లాఁచు) లాఁచుట.

లాక. వి. 1. అంకురము.

ద్వి. ఆకంజబాణు మోహనపుష్పశాఖ, లాకయో
హేమశలాకయో యనఁగ, ...
అ. మ. క. 4. 183 పొ. 24 పం.

ద్వి. మత్తచకోరాక్షి మరువంపులాక, క్రొత్త
ముత్యపుబొమ్మ ...
వవ. 2. 57 పొ. 22 పం.

ద్వి. ఒక్క మైవడిలాక లొత్తి తలిర్చి, పక్కమ్మ
లిడి పారుపడి చెట్టుగట్టి, ...
ద్వి. పరమ. 4. 266 పొ. 3 పం.

2. పదుగుతం దక్కడక్కడ చొప్పించెడు వెదురుబద్ద.

సీ. కారంపుఁబదుగులుఁ గం డెలకప్పెర గోలము
లాకలు నీలికడవ, ... హంస. 2. 12.

3. పక్షియీఁక (శ. ర., బ్రౌ.).

4. ఱెక్క, భుజము. (చూ. లాకకట్టు.)

ఇ : లాకకట్టు, లాకలొత్తు.

లాకకట్టు. వి. (లాక + కట్టు) వెనుకకు చేతులు విఱిచికట్టుట.

గీ. వెనుక మోచేతులను గట్టిపెట్టు టొప్పు లాక
కట్టు లనంగఁ గైలాసవాసి.
ఆం. భా. 3. 33.

లాకలొత్తు. అ. క్రి. (లాకలు + ఒత్తు) దట్టముగాఁ గలుగు, దట్టముగా నంకురించు.

సీ. ఒత్తెం జరణము లటు దళు, కొత్తం దమి
మునికి లాకలొత్తెం బులకల్, చిత్తజుఁడు
వింటఁ దూపున్, జత్తాయతపఱచి చిత్త
జల్లుగ నేసెన్. విప్ర. 3. 86.

లాకి. వి. ఎఱుపురంగుగల వస్త్రవిశేషము.

(లాఖ = ఎఱుపురంగు. మి. బ్రౌ.)

రగడ సరిసేయరాని హంసావళులు లాకీలు,
మాదళంబులు వెన్నమణుగులు ముసజ్జీలు.
హంస. ౬. 356.

లాకుటికుఁడు. సం. విణ. (అ ఈ. అ) దుడ్డుకఱ్ఱ యాయుధముగాఁ గలవాఁడు.

వి. అ పుం. కావలివాఁడు.

లాక్ష. సం. వి. ఆ. స్త్రీ 1. ఒకవిధమైన యెఱుపురంగు వస్తువు, లత్తుక, అలక్తము, 2. ఎఱ్ఱరంగునిచ్చెడు పురుగు, ఆరుద్రపురుగు, ఇంద్రగోపము (ఆ. ని.).

లాక్షకి. సం. వి. ఈ. స్త్రీ. సీత (విల్యమ్సు).

లాక్షణికము. సం. విణ. (అ. అ. ఈ.) 1. నైసర్గికమైనది, స్వాభావికమైనది. 2. లక్షణార్థముఁ గలది (వాచకవ్యంజకభిన్నమగు పదము). 3. మాటిగా నర్థముదెలుపక అలంకారరూపముగాఁ దెలుపునది. 4. అముఖ్యము, అప్రధానము. 5 పారిభాషికము, పరిభాషగా నేర్పఱుపఁబడినది. వి. అ. పుం. పారిభాషిక శబ్దము.

లాక్షణికుఁడు. సం. విణ. (అ ఆ. అ.) లక్షణజ్ఞుఁడు ; సంజ్ఞలను సాముద్రికచిహ్నములను ఎఱింగినవాఁడు

లాక్షణ్యము. సం. విణ. (అ. ఆ. అ.) 1. శుభాశుభసూచకములైన లక్షణములుకలది. 2. శుభాశుభములను సూచనచేయునది.

లాక్షణ్యుఁడు. సం. విణ. (అ ఆ. అ.) లక్షణములు (శుభాశుభసూచక లక్షణములు) తెలిసినవాఁడు.

లాక్షాతరువు సం. వి. ఉ. పుం. వృక్షవిశేషము. లాక్ష నుత్పత్తి చేయుచెట్టు, రంజనద్రవ్యము నిచ్చెడు చెట్టు. (వృ. వి.).

లాక్షాప్రసాదము. సం. వి. అ. పుం. రక్తలోధ్రవృక్షము. ఎఱ్ఱలొద్దుగుచెట్టు (వృ. వి.).

లాక్షాప్రసాధనము సం. వి. అ. పుం. రక్తలోధ్రవృక్షము. ఎఱ్ఱలొద్దుగు చెట్టు.

లాక్షారక్తము. సం. విశే. (అ. ఆ. అ.) లత్తుకతో రంగువేయఁబడినది.

లాక్షారసము. సం. వి. అ. పుం. లత్తుక. అలక్తకద్రవము

లాక్షికము. సం. విశే. (అ. ఈ. అ.) 1 లత్తుకసంబంధమైనది 2. లత్తుకతోఁ జేసినది. 3. లత్తుకతో రంగువేయఁబడినది. 4 లక్షసంఖ్యకు సంబంధించినది

లాగనృత్తము. సం. వి. అ. న. ఒక విధమగు నాట్యము (విల్సను).

లాగము. వి. (సం. లాఘవమ్) 1 లాఘవము, తేలిక.

ద్వి. గగనయాంత్రికుఁడు లాగవ్వఁబంతి డాఁచు,
పగిది భానుఁడు గ్రుంకెఁ బశ్చిమాంబుధిని.
ద్వి. పరమ. 4 290 పా.

చూ : లాగి.

2. నేర్పు, సులువుగఁ బనిసేయు తెలివి

కం. తేగురుఁ గోరాడిన మద, నాగంబులరీతి
మార్గణవ్రణజాస్ర, గ్రాగములఁ దొప్పదోఁ
గియు, లాగమునకుఁ జొచ్చి యచ్చేలంబునఁ
బెనఁగన్. జై. భా. 7. 167.

లాగి. విశే. (లాగము + ఇ^3) 1. చులుకనిది, లఘువు

సీ. సిగకు సందక వెన్క జీరాడుమరులతో
లాగియా మట్టికుళ్ళాయి దవర.
దశా. 7 (1) 27.

సీ. [illegible]
లాగియా లోని కుళ్ళాయి పెట్టి.
వాల్మీ. 1. 19.

2. మలభము.

చం. సరసవయామభావమునఁ జక్కని చక్కెర
బొమ్మలాగిగా, దొరకెనటంచు నమ్మితిని ...
కళా. 4. 58.

లాగించు స. క్రి. (√లాగు^{1}) 1 లాగికొని పోవు, కొంపోవు

దండకము ..... పతంగేంద్రుఁ డుత్తుంగరోషంబు
వాఁగన్ భుజంగంబు లాగించుభంగిన్ ...
దశా. 4. 282.

2 అపహరించు, దొంగిలించు.

కం .. తానొకనాఁడు మఱి పెట్టికొని మెలఁగని,
యనువైన నమంతపావకీలది లాగించెన్
పారంగ 3. 135.

ద్వి. ఓరి! సజ్జనమాడ్కి - నున్నాఁడ వివ్వు,
డేరిణి లాగించి తీ పైఁడిగిన్నె, గడుస నీ కెటు
వంటి కనుమాయగలదొ ...
ద్వి. పరమ. 4. 329 పా. 11 పం.

3. పెలుకఁజేయు; ఆకర్షింపఁజేయు.

వ ... తరంగిణీ సంగతంబైన రోహణాచల
శృంగంబు బాగు లాగించుచు ...
భాగ. 10. పూ. 1082.

వ. .. ప్రచండంబగు వాని పిచండంబు లాగించి.
భాగ. 10. పూ. 1344.

లాగు^{1}. స. క్రి. ఆకర్షించు, హరించు.

గీ. సాహసపు వల్లెఁ దడరి యుత్సాహలీల
సతతమును లాగు ఖురళికాస్తంభ మనఁగ.
చంద్రా. 1. 10.

కం. అవింటితోన యాతని, లావును వెలితనము
తేజి లాగకొని కడున్, దేవదలిగ్వంగ
నెక్కిడి, వేవేగ లకోరి బూని ద్రెయఁ
దొడఁగినన్. అచ్చ. రా. బాల. 208.

విశే. 1. సమ్మతము, ఇష్టము. (వి. సమ్మతి. శ. ర.)

సీ. తనకు లాగైన నెత్తంబు గైకొని పన్ని పాసిక దాళించి పాచెలిడంగి. ఉ. హరి. 3. 120.

గీ. సారెమోపును బోరలును జదరమైన, నెఱఁగి లాగైనఁ గైకొని యుంచుకఁత, పొసఁగ కుండిన రుక్మిణి బొంకుబొంక, శౌరిఁ బలుమఱు గెలిచె నాసత్యభామ.

ఉ. హరి. 3. 128.

2. బాగైనది.

సీ. పాళినగరిలోని పాత్రలు లాగెత్తు మేలి వజ్రపులాగు మెడ యనఁగ.

రఘునా. 4 12.

వి 1. సొత్తు, సొమ్ము.

ద్వి. సూర్యుఁడు ధరియించి సుమతి భజించి, సూర్యత్వమది తనసొమ్ముగాఁబడసె, లక్ష్మి శిరంబున లలిఁ దాల్చి కొల్చి, లక్ష్మత్వమది తన లాగుగాఁ బడసె.

పండితా. దీక్షా. 19. పా.

2. భక్ష్యవిశేషము.

వ. ... అప్పములు వెన్నప్పములు మఱియ అమృత కలశంబులు లాగులు చక్కెర బురు లుక్కెఱలు .... ప్రబంధ. 112.

3. విధము.

సీ. అమృతాంధసుల నొల్లనను మానవియుఁ గల్గె నీలాగు గంటిమే కాలగతుల.

నైష. 4. 74.

ఉ. ఆ గౌరవంకవంకఁ గమలాతన నెయ్యంపుఁ, జూడ్కిఁ జూచి యే,లాగున నీకు నీబహుకళా కుశలత్వము సంభవించె... విక్ర. 7. 49.

శా. ... ము,న్నీలా గర్భకుఁ జూడనంచు నిటమీ దెట్లంచుఁ జింతించుచున్.

భాగ. 10. 2 71.

4. మర్యాద

ద్వి. పొంకైతి వెండియు నిది పొలుపుగా దనుచుఁ, బలికినవానిన పనిచివఁజూచి, అలవ వెండియు నిది లాగు గాదేల, పలుమాఱుఁ జనుదేర వలదు పొమ్మనుచు.

పండితా. పురా. 113. పా.

5 ఒప్పు బాగు

ద్వి పట్టి మెల్లననెత్తి పాదంబు ఉర్వి మెట్టింప ధైర్యంబు మిగులరాఘుతుఁడు, లాగుగా నూఁది మెల్లనెనడుపాడ.

నవ. 2 132 పా 13 పం.

ద్వి. లాగుగాఁదీర్చిన లత్తుకరేఖ, బాగుగా జిమిఁచే పవడంపుఁదీగె

నవ 2 86. పా 10 పం.

జు : లాగించు, లాగుకొను, లాగులాడు.

లాగు² = లావు¹. వి. బలము, చేవ.

గీ లాగు వేగంబు సౌష్ఠవోల్లాసవిధముఁ, గడక యును మబ్బుఁ డిల్యత్వకరణి మెఱయ, ఘోరమూర్తులై సింహనాదారవంబు, లడరఁ దార్కొని రవ్విరు లాహవమున.

హరి. ఉ. 2. 60.

లాగుకొను. స. క్రి. (√లాగు) అపహరించు, కొను.

ఉదా : ఆ సొమ్మంతయు వాఁడు లాగుకొన్నాడు.

లాగుడికుఁడు. సం. విశే. (అ. ఈ. అ)= లాకుటికుఁడు.

లాగులాడు. అ. క్రి. (లాగులు + ఆడు) పెనఁగులాఁడు.

ఉ పైఁటకు లాగులాడి కటిపై ఘటియించిన చే విదల్పులం, బాటిలి .. పాంచా. 5. 20.

లాఘవము సం. వి. అ. న. 1. చులకన, తేలిక తనము. 2. అల్పత, కొద్దితనము. 3. గాంభీర్యములేమి. 4. అగౌరవము. 5 చుఱుకుతనము. 6. శీఘ్రత. 7. (ఛంద.) హ్రస్వత్వము. 8. (తర్క.) సంగ్రహపఱచుట. వ్యతి—గౌరవము. 9. ఆరోగ్యము.

లాఘవి. సం. వి. న్. పుం. గారడివాఁడు, ఐంద్రజాలికుఁడు (విల్యమ్సు.)

లాచి(చీ) వి. 1. గుఱ్ఱముమీఁదను గాడిదమీఁదను వేసెడి గోనె. 2. చిన్నబండిమీఁదఁ దెచ్చు భారము.

లాజము సం. వి. అ. పుం., ఆర్ద్రతండులము, నానబియ్యము వ. ఉశీరము, వట్టివేరు.

లాజలు. సం. వి. అ. పుం. ఆ. స్త్రీ. బ. భృష్ట ధాన్యము, పేలాలు (మే. ని.).

గీ. తోయజాస్యోదర లాజలు దోయిలించి, ప్రమద
మున వేల్చె నొక కొన్ని చెమట వంక, ప్రేళ్ల
గనుపట్టెఁ గెంజాయ వీతిహోత్రు, నాలుకలు
పాటిరాకున్న నవ్వెనఁగ   మను. 5. [illegible]

లాటకము. సం. విశే. (అ టీకా అ.) లాట దేశస్థులకు సంబంధించినది,

లాటము. సం. వి. అ. పుం. 1. ప్రాఁతగుడ్డ, చింపిగుడ్డ, జీర్ణాలంకారము మొ॥ 2. వస్త్రము, బట్ట. 3. బాలభాష, చిన్నపిల్లలు మాటలాడెడు భాష. 4. ఒకానొక దేశము.

లాటానుప్రాసము, సం. వి. అ. పుం. అనుప్రాసాలంకారములో నొక భేదము. ఒక పదము గాని కొన్ని పదములుగాని తాత్పర్యభేదము గలిగి యేకార్థమునఁ బునరుక్తిని పొందిన లాటానుప్రాస మగును. ఉదా: సీ కమలాక్షు నర్చించు కరములు కరములు శ్రీనాథు వర్ణించు జిహ్వ జిహ్వ.

లాటి. సం. వి. ఈ స్త్రీ 1. కవితారచనా విశేషము 2. ప్రాకృతభాష,

లాటిక. సం వి. అ. స్త్రీ. = లాటి

లాటు. వి. గుంపు, మొత్తము.

సీ, దీనితో గూడ వేల పోనిమ్ము రమ్మని లాటుఁ
దోడ్కొనిపోయె కోట నృపతి (ఇట తన
యనుచర సంఘమువని భావము)
పాంచా. 2. 45.

లాటుఁడు. సం. వి. అ. పుం. 1. లాటదేశాధిపతి. 2. విద్వాంసుఁడు, ప్రవీణుఁడు, విదగ్ధపురుషుడు. బ. లాటదేశ నివాసులు.

లాడము. వి. గుఱ్ఱపు గొరిజలకు కొట్టెడి యినుప తగటిబిళ్ల (శ. ర.).

లాడా విశే. నిడుపైనది.

సీ. ంకపు సామ్రాణి వా ర్లాడా చలాడంబు
చిఱుంతమీసపు నేఁత చిఱుతదట్టి, గీ అలరఁ
గలుకు నా నెలుకునాయకుం డొకఁడు.
చంద్రా. 2. 38.

ప్రయోగాంతరము కన్పడలేదు.

లాడి. వి. 1. బలి

గీ నాకు మొగ మోడి యొకఁ గాదనకు తపస్వి,
లేల యీ మైల పూయక దూల దీని. వత్స
యుతముగ నీవనీవాటమునకు, లాడిగావిం తు
వంత దొలంగు దూలు,   పాండు. 5. 243.

2 వ్రణము, పెద్ద పుండు.

ఉ లాడికి మూఁగు కాకులఁ బలాయన మొం
దఁగఁ జేయ వీఁపుపైఁ, బ్రాఁడును బ్రేలు
వీఁకెగుదితాపిన దేహము పేడి కాళ్లకున్,
రోడి నశించు తోఁక బలురోమము లంటిన
తోఁలు టీఁగలున్, గూడిన బంధముం గలిగి
కూరుకుచునుం డొక బక్కగుఱ్ఱమున్.
హంస. 5. 30,

లాడి(డీ)కుడు. సం. వి. అ పుం. సేవకుఁడు. జానినవాఁడు (విల్యమ్సు).

లాడు. విశే. పెద్ద ?

సీ. ఒఱపుగఁ దిరుపట్టె కురుచ తెత్తఁగ బొంచ
ములు లాడు డింకులుఁ బొంగల మెడల ...
గీ. బలిమి గని పట్టి . .   ప్రబంధ. 82.

లాడె. వి. లాటదేశము.

సీ. నేవమై సగము దీసిన బూదెపండుతోఁ
గూడిన బంగారు లాడెసింగి, గీ. ... విడెము
మీఁద, వీడియముగల్గుదొం పాత లాడె
జోగిఁ, బిలిచికొనివచ్చిపొడ గనిపించుట
యును.   కువల. 2. 88.

లాతము = లాతాము. వి. సన్న్యాసులు చేతఁ బట్టెడు దండము.

శా ఈ లాతంబున వ్రాయఁ బట్టణము తానీ
పాముకల్ మెట్టఁగా, నేలోకంబునకైన నేఁగ
సులభంబు ...   విక్ర. 2. 7.

సీ. బూది కొక్కెఱ లాతమును గమండలువును
బులికలాసము గరంబున వహించి.
హర. 2. 87.

సీ. ... లాతాలఁ గొని మోఁది లజ్జగొంద్రు.
హర. 5. 10.

గీ కని విబుధులార యిగ్గిరి గగనధరణి,మండ
లంబులు నీలాల మట్లు గాఁగ, నున్నదిగదా
సదాశివయోగివరుఁడు, చేతనూదిన పటికంపు
లాత మనఁగ. వరాహ. 6 83.

సీ .. యోగివేత్రాభిద యొప్పు లాత,
మనఁగ ... ఆం. భా. 2 177

లాతము సం. విణ. (అ ఆ. అ.) పుచ్చుకొనఁబడినది, తీసికొనఁబడినది.

లాతాము = లాతము. వి. సన్న్యాసులు ధరించెడు కత్తి.

సీ. కకపాల కేదార కటక ముద్రిత పాణిఁ
గుఱుచ లాతాముతోఁ గూర్చినట్టి ...
మనుచ. 1. 59.

లాతి. సం. వి. ఇ. స్త్రీ. తీసికొనుట, పుచ్చుకొనుట.

లాపము. సం వి. అ పుం. 1. సంభాషించుట, మాటలాడుట. 2. వదరుట, ప్రేలుట.

లాపిక. సం. వి ఆ స్త్రీ. ప్రశ్నోత్తరములు గూఢముగా లోపలనుండునట్లుగాని, ఉత్తరము వేఱు మాటలం దుండునట్లుగాని, అడుగు గూఢప్రశ్న.

లాబ(క)ము. సం. వి. అ. పుం. ఒకజాతి పూరేడుపిట్ట.

లాబగాఁడు. విణ (లాబము+కాఁడు.) లాభము నొందువాఁడు

(దుర్వాసుఁడు) సీ. ఘనకోపవాణిజ్యమునఁ దపోవిత్తజాలముఁ గూడఁబెట్టెడు లాబగాఁడు.
వరాహ 2. 160.

లాబము. వి. (సం. లాభః) లాభము
(చూ. లాబగాఁడు.)

జ : లాబగాఁడు.

లాబుకి. సం. వి. ఈ. స్త్రీ. ఒకవిధమైన వీణ.

లాబువు. సం. వి. ఊ. (ఈ). స్త్రీ. అలాబువు. ఉ న. సొఱకాయ ఆనుగపుకాయ

లాభకరము. సం. విణ. (అ. ఈ అ.) లాభము గలుగఁజేయునది.

లాభకృత్తు. సం. విణ. త్. = లాభకరము. లాభము కలిగించునది.

లాభకము. సం. వి. అ. పుం. 1. లబ్ధి, ప్రాప్తి. పొందుట. 2. ఆదాయము. 3. అనుభవము. 4. జయము, గెలుపు. 5 గ్రహించుట, జ్ఞానము, తెలివి. 6. (జ్యోతి.) లగ్నమునకు పదునొకండవ స్థానము,

లామజ్జకము. సం. వి. అ. న. వీరణమూలము, వట్టివేరు (వృ. వి). (నీటివట్టివేరు. అని శ. ర.)

లాయము. వి. (క. లాయ) అశ్వశాల, వాహనము లుండు చోటు.

గీ. మునివరేణ్యుని సమ్ముఖంబునకు సవన
హాయముఁ దెప్పించె విభుఁడు లాయమునవెదకి,
జై. భా 6. 104.

ఉ. లావున నార్పుచుం గలుఁగు లాయపు తేజీ
వజీరుఁ డంకుశం, బావనజారిపైఁ బఱప
నాతఁడు దావనె యయ్యిభాననున్, దేవడఁ
గుంభమధ్యమునఁ జీరిన మౌక్తిక పాళి
రాలె ... శశాం. 5. 90.

సీ. లాయంబులోఁ బమల్ గావింప రమ్మంచు
వారిణితోఁ గడు వెగ్గలాడి రనుచు.
కువల. 1. 41.

సీ. ... లాయ మంచన మందురాఖ్య వెలయు.
ఆం భా 2. 15.

లాయు అ క్రి ఉద్రేకించు, విజృంభించు.

మ లయకాలోత్థ పతంగ బింబముక్రియన్
లాయున్ యదియోగ్ర నిర్దయనిర్ముద్రసూ

దర్పనాఖ్య పటు చక్రం బిద్ధ దైతేయ పంక్తియ సంక్రీడకు ... హరి. ఉ. 236,

క. లాసియుఁ బొడిచియుఁ దట్టియు, వ్రేసియు
నొడ్డించకొనియు విసరియు మిగులం, డాసియు
నొక్కటఁ గయ్యము, చేసిరి నిజసాధనములు
చిద్రుపలుగాఁగన్.

జై. భా. 7. 166.

జ : లాఁత, లాఁతనేయు.

లాల. సం. వి. అ. స్త్రీ. చొంగ, నోట నూరెడి యుమ్మినీరు.

లాలకుఁడు. సం. విణ. (అ. లిశా. అ.) లాలించువాఁడు, బుజ్జగించేవాఁడు.

లాలనము. సం. విణ. (అ. సీ. అ.) బుజ్జగించునది, లాలించునది. వి. అ. పుం. విషముగల యొక జాతి చిట్టెలుక.

న 1. బుజ్జగించుట, లాలించుట. 2 చేన విచ్చుట. చాల ముద్దుచేయుట. (అ. ని.)

లాలము. వి. ఉల్లారు క్రిందిజాలరు(శ. ర.).

జ : లాలసరి,

లాలస. సం. వి అ. స్త్రీ. 1. అధికేచ్ఛ, తీవ్రవాంఛ, ఆత్రముగల కోరిక, ఔత్సుక్యము, అతిశయేచ్ఛ 2. ప్రార్థన, వేడికొనుట, యాచన. 3. విచారము, దుఃఖము. 4. దోహదము, గర్భిణీవాంఛ. 5. కేళి, క్రీడ, సయ్యాట.

లాలసము. సం. విణ. (అ. అ. అ.) 1. ఆత్రముతోఁ గోరునది, తీవ్రవాంఛగలది, 2. ఆసక్తిగలది, మిక్కిలి యిష్టముగలది, తదేకధ్యానముగలది. వి. అ. పుం. లాలస.

లాలసరి. వి. (లాలము + సరి) గుఱ్ఱముపల్లమునకు రెండుప్రక్కలను వ్రేలెడు పట్టుత్రాళ్లు.

గీ. పల్లముల నిరువంకలఁ బరఁగు పట్టు, త్రాళ్లు
వెలయుచునుండు లాలసరు లనఁగ.

ఆం. భా. 3. 33.

లాలసీకము. సం. వి. అ. న వ్యంజనము, ఊరుఁగాయ మొ॥ నంజుకొనెడు పదార్థము.

లాలాటి. సం. వి ఈ స్త్రీ. నుదురు, లలాటము, ఫాలము.

లాలాటికము. సం. విణ. (అ. టికీ. అ) 1. నుదుటి మీఁద నున్నది, నుదుటికి సంబంధించినది. 2. అదృష్టమువలన బయలుదేఱినది, అదృష్టాధీనమైనది. 3 నిష్ప్రయోజనమైనది, నికృష్టమైనది. 4. జాగరూకతగలది, శ్రద్ధ గలది. వి. అ. పుం. ఆలింగన భేదము, ఒక విధమగు కౌఁగిలింత.

లాలాటికుఁడు. సం వి. అ. పుం. 1. యజమానుఁ డెప్పుడేమి యాజ్ఞచేయునో యని యతని ముఖము చూచుచుండెడి సేవకుఁడు. 2. సోమరిపోతు, శ్రద్ధలేని మనుష్యుఁడు, అప్రయోజకుఁడు

లాలాభక్షము. సం. వి అ. పుం. ఒకానొక నరకము, నరకములలో నొక భేదము (దేవతలకు, పితరులకు, అతిథులకు నొసఁగక భుజించిన వారిందు తమచొంగయే ఆహారముగ బాధల నొందుదురు.)

లాలామేహము. సం. వి. అ. పుం. రోగవిశేషము, మూత్రముతో రసికాఱురోగము.

లాలావిషము. సం. వి. అ. పుం. పాలీఁడు మున్నగు కీటకము.

లాలాస్రవము. సం. వి. అ. పుం. సాలెపురుగు, లూతాకీటము.

లాలాస్రావము సం. వి. అ. పుం. 1. చొంగ కాఱుట. 2. సాలెపురుగు, లూతాకీటము.

లాలి. వి. (క. లాలి). 1. ఉయ్యెల.

గీ. లాలి గట్టిరి గంధోపలాలి శాఖ, లాలి సుమ
సాంద్రచంద్రోప లాలి సౌధ, లాలితస్థలి హరుని
యిల్లాలిఁబాడి, మేలిజవరాలిగములు శాచూలి
కడుపు. సారంగ. 1. 46.

సీ. పిచితన్నెగఁగొట్టు వెక్కసంబగు పుడిగాలి
రక్కసుమీఁద లాలి యూఁగి.

చమ 1. 32.

సీ. ఉయ్యాల యనఁగను నుయ్యెల యన దొల్ల
యన లాలి యన డోల దనరుచుండు.
ఆం. భా. 2. 201.

2 ఉయ్యెలలో బిడ్డలను నిద్రపుచ్చునపుడు పాడెడు పదము.

సీ. లాలిలాలియటంచు లీలావతులు పాడ ...
చారుచంద్రోదయము. ద్రా.

లాలి. సం. వి న్. పుం. దుర్బోధచేయువాఁడు, పాడుత్రోవకుఁ ద్రిప్పువాఁడు.

2. విశ. (న్ ని. న్.) లాలనచేయువాఁడు, బుజ్జగించువాఁడు, బుజ్జగించునది, లాలనచేయునది.

లాలించు. సం. స. క్రి. లాలనముచేయు, బుజ్జగించు.

క. అమ్మహిత రత్నకటకచ, యమ్ముదిత నినాద
మయ్యె నయ్యెడఁ జలమే, యమ్మని పలికితో
దగుమే, యమ్మని సహజానురక్తి లాలించు
క్రియన్. వసు. 6. 80.

(ఈ క్రిందిపద్యమునఁ దద్భవముగాఁ గనఁబడుచున్నది.

రగడ. తలిరాకుఁ దగ మెట్ట దమ్ములఁ గీలించి
పలుమాఱు మూఁగి పైదలిని లాలించి.
యయా. 5. 77.

లాలిక సం. వి. ఆ. స్త్రీ. పరిహాసపు ప్రతివచనము, వేళాకోళపు సమాధానము.

లాలికము. సం వి అ. పుం. మహిషము, దున్నపోతు.

లాలితకము. సం. వి అ. పుం. ముచ్చటైన వస్తువు, ప్రియమైన వస్తువు.

లాలితము. సం. విశ. (అ. ఆ. అ.) 1. లాలనచేయఁబడినది, బుజ్జగింపఁబడినది, ముద్దుచేయఁబడినది. 2. చెడుత్రోవకుఁ ద్రిప్పఁబడినది, చెఱుపఁబడినది. 3. ప్రేమింపఁబడినది. వి. అ. న. 1. సంతోషము. 2. ప్రేమ

లాలిత్యము. సం. వి. అ. న. 1. మనోజ్ఞత, మనోహరత. 2. చక్కఁదనము, సొగసు. 3. (పదముల) మార్దవము (పదలాలిత్యము.).

4. శృంగారాభినయము.

లాలిని. సం. వి. ఈ స్త్రీ. కామాతురత గల స్త్రీ.

లాలు. విశ. (హిం. లాల్) ఎఱుపురంగు గలది, రక్తము.

వ. .... కొదమతట్టువగుంపు కాలికొలంది త్రోలు
లాలు కుంచెలు గీలించిన గవ్వఁగండల గంటల
నలంకరించి [illegible] ము 4 35.

సీ. మధుభూపమౌనిక ముండలి లాలు జెండా లనఁ
జిలిర కుచ్చులు సిగిడె. కవిజ. 2. 8.

లాలుక సం. వి అ స్త్రీ ఒక విధమైన కంఠహారము.

లాళము = లాడము. వి. గుఱ్ఱము మొ. వాని గొరిజలకు కొట్టెడి యినుప తగటుబిళ్ల.

సీ. అడుగంటఁ ద్రొక్కిన యహితప్రతాపకీలములు
నాఁ బసిఁడి లాళములు మెఱయ
చంద్ర. 2 16.

లావకము. సం. విశ. (అ ఈ. అ) 1. ఖండించునది, ముక్కలుచేయునది. 2. విభజించునది. 3 చీల్చునది. వి అ. పుం పూరేడుపిట్ట.

లావణము వి. (క. లావణ) కొలువునకు క్రొత్తగా వచ్చిన కొలువుడుకానిని పట్టికయందు వ్రాసికొనుట.

సీ. కొలువని వ్రాయుట .. లావణము .. నా
వలు ... ఆం భా 2. 228.

లావణము. సం. విశ. (అ ఈ అ.) 1. ఉప్పునిది. 2. ఉప్పువేసి వండఁబడినది, ఉప్పువేయఁబడినది వి. అ న. ఉప్పుతో భావనచేసిన యౌషధము.

లావణి¹. వి పుల్లరిపనులు మేసెడు బీటునేలకై ముందుగా ఇచ్చెడి పన్ను (శ ర).

లావణి². వి దండయాత్ర.

సీ లాచి పొంగులమీఁద లావణి వేసిన యలరు
[illegible] యనఁగ. తపతి 3. 77.

(లావణివేసిన = దండయాత్ర వేసిన అని భావము)

లావణికము. సం. విణ. (అ. ఈ. అ.) 1. ఉప్పు వేయఁబడిన, ఉప్పువేసి వండఁబడినది 2. అందమైనది, చక్కనిది వి. అ. న. 1 ఉప్పు పాత్ర. ఉప్పుబుట్ట. 2 ఉప్పుతో భావనచేసిన యౌషధము.

లావణికుఁడు సం. వి. అ. పుం. ఉప్పువ్యాపారమున జీవించు వర్తకుఁడు.

లావణ్యము సం. వి. అ. న. 1. ఉప్పన. చక్కఁదనము, సౌందర్యము, ముత్తెముల యందలి తరళత్వమువలె నవయవములయందు నీడ ప్రతిఫలించునట్టి కాంతివిశేషము

లావణ్యార్జితము సం. వి. అ. న. పెండ్లికాలమున పెండ్లికూఁతున కత్తమామ లిచ్చిన ద్రవ్యము (విణ. అ. ఆ. అ.) చక్కఁదనముచే సంపాదింపఁబడినది.

లావము. సం. విణ. (అ. ఈ. అ.) 1 ఖండించునది, ముక్కలుచేయునది 2. చీల్చునది, కోయునది, 3 చేఁతపని, పనిచేయునది వి. అ. పుం. 1 ఖండించుట, కోయుట. 2 పూరేడుపిట్ట.

లావరి. విణ. (లావు¹ + అరి³) బలముగలది, బలము గలవాఁడు.

కం. నీ వేల వచ్చితిచటికి, నేవాఁడవు మోసపోక
నేపారెదు నీ, లావరి పలు కెక్కుడియది,
యీవాఁడవ్వఁడవన యెవ్వ రేర్పడఁ జెపుమా.
హరి. ఉ. 4 140

కం. నప్పుడు గల్వాలఘణి, గ్రైవేయక జాగ్ర
దుగ్రగతిఁ గదిసి దశగ్రీవుఁ డసిఁ గసిమసం
గిన, లావరియగు పులుఁగుఱేఁడు లావఱిపడి
యెన్ రామా. 5. 203.

మ. పరుతోఁ బోరఁగఁ బోంచి నావిభునిఁ జంపం
జూడవే నీకు లావరివై నన్ బోదనూపి కయ్య
మున నిల్వంజాలి దోశ్శక్తిమైఁ, బరగం
జంపఁగరాదె... భా. రా. కిష్కిం. 297.

లావాణకము. సం. వి. అ. పుం. మగధదేశ సమీపమందున్న యొకమండలము

లావికము. సం. = లాలికము.

లావిలము. వి. పక్షివిశేషము

సీ. బెళగువ్వ జాతు లావిల మూపకప్పెరగాఁడు
నెమలి పాలకాకి చిలుక.
యయా. 2. 24.

లావు¹ = లాగు² వి. 1. బలము, శక్తి

కం. నీవిద్యోత్సాహమునకు లావునకు ఘనంబు
నకు నశౌర్యమునకు సద్భావమునకు మెచ్చి
వరం, బీవచ్చితి. భార. ఆది. 2. 105.

కం. లావులు వెఱవులుఁ దాల్ములుఁ, జేవలు నస్త్రబలిత
ములుఁ జెల్లుపనులు నానావిధములఁ
జేర్కొనుచుం, బావనివరులఁ గవలఁ బొగడు
పటురవ మెసఁగెన్. భార. శాం. 1. 138.

కం. ఇవ్వింటితోన యాతని, లావును నెఱిఁగెదము
తేజి లాగుకొని కడున్, జేవ దలిర్పంగ
నెక్కిడ, వేవేగ లకోరిఁ బూని ప్రేయఁ
దొడఁగిరన్ అచ్చ. రా. బాల. 208.

2. సామర్థ్యము.

ఆ. ... శివశక్తిభేదంబు, లెఱుఁగ నీకు జదువ
నెంత లావు. కు. సం. 7 884.

ఉ. ... మహర్షుల శాపముచే స్వకీయమౌ, లా
వెఱుఁగండు మత్తకరిలాగున మందుఁ డితండు
రాఘవా. ఉ. రా. 5. 76.

ఆ. మత్ప్రసాదదివ్యమహిమచే నెంతైనఁ, గవిత
చెప్ప లావు గలదు నీకు. వీం. 1. 20.

3. ధైర్యము.

సీ. లావుచాలించి చెల్లాచెదరైరి సారణులు
గుహ్యకులు తురంగముఖులు.
వరాహ. 3. 59.

సీ. వెలవెలఁబాఱు మోములు లావుచలింపఁ
గదలె దిక్కులకునై గరుడకులము. (ఇట
ఱెక్కలని యర్థాంతరము.
దశా. 2. 60

4 సాహసము.

సీ. .. పరమపురుషుఁ, డాదరంబునఁ జూచి
యస్మత్ప్రోత్సాహంబునందు మీచేసినయట్టి లావు.
సామాన్యమే రిపుజయము మీచేతికి వచ్చిన
యది .. హరి ఉ 6. 196.

5. బరువు, గురుత్వము.

శా. దృఙ్నిష్ఠంపతఁ జూచు నన్నుఁ గని తద్ది
వ్యర్షి యేతజ్జలో, న్మగ్నద్రోణిక యెక్కి
వేగిరమె తానంబాడి రమ్మన్న నే, నగ్నా
శ్చర్యముతోడ నెక్క మునిఁగెన్ లావూఁది
వేఁ ద్రొక్క వరాహ. 9 142.

6. ఉపకారము.

కం. సేవకులకు మును చేసిన, జీవితములు చెఱుప
లావుచేసినవారిన్, జేవచెడనాడ విధి నా,
కీవిధిఁ బ్రతికూలుఁ డగుట కెయ్యది గతమో.
భోజరా. 3. 139.

కం. ఈ సకలయూథనాథులు, చేసిన లావునకు
సంతసించితి వారుం, బాసి చనుఁడు మము
నిటుగాఁ, జేసినదైవంబు గడవఁ జెల్లునె
నాకున్. భా. రా. యు. 601.

విశే. 1. అధికము, హెచ్చు.

సీ. గర్వంబు లావైనఁ గల్గుఁ బరాజయం బాశ
హెచ్చైన సౌఖ్యము నశించు.
రామలిం. 50.

ఉ. లావగునట్టి దుర్దశ యలంత సహింపఁగలేక
యశ్రుధా, రావళి గాఱ ...
సారంగ. 3. 115.

చ. ... లావుగాఁగావు గప్పి. మనుచ 4 60.

2. ఘనము, పెద్ద.

గీ. ఈశువరముచేత నెవ్వఁడే నిప్పాట, శూరుఁ
డైన దువ్వఁ జూచి వక్క, యొడలు గాల్చి
కొన్న నడుపున మీరింత, లావుమాటలాడ
లజ్జగాదె. ఉ. హరి. 4. 165.

3. బలిష్ఠము. బలముగలది

సీ. కైలాస మెత్తిన నీలావుకరములుఁ గరములఁ
గల పెంపు గానిగాఁగ ...
భా. రా. అర. 1. 268.

4. బలకరము.

కం. సంజీవ వోడఁ దెచ్చెనిఁక మీఁదం జీట లావు
యాతుధానుల కనుచున్
భా. రా. యు. 540.

5 శక్యము అలవి

ఉ వారలన్, లావె రణంబులో మన
కలంఘ్యబలాఢ్యుల నింక నోర్వఁగాన్
భార సభా. 2. 273.

తరువోజ. ... ఇమ్మెయిఁ జేయుఁ, గానున్న విధి
యేల కడవంగనిచ్చుఁ గర్మవిపాకంబు
గడవంగ లావె భారం. ఆది 6 247.

సీ. ... విప్రునలుకయు విధికృతంబు
ఆ గ్రహమ్మరింప లావె కావున దక్షిణజలధి
తీరమునఁ బ్రశస్తపంచ తీర్థములకు నేఁగి ...
భార ఆది. 8 161.

కం. ... ఆరాజకమయిన ధారుణిప్రజ, కొక
నిమిషంబయినఁ బ్రకృతి నుండఁగ లావే.
భార. ఆది. 4. 248.

6 స్థూలము. (శ ర., వా.)

జ : లావరి, లావుకొను, లావు సేయు, లావెక్కించు, లావెక్కు

లావు^{2}. వి. 1. ఱెక్క, పక్షము, ఱెక్కయీక.

చం. చిడిముడిపాటుతోఁ జెఱకుసింగిణిఁ బూని
మధుప్రియత్వ మేర్పడుగతి లావులున్న హరి
పైన జివుక్కున నెక్కి యుక్కునన్, వెడ
లెడుచందుఁ జూచి తమి నేఁ డిదిగో వధ
మాచరించుఁ జెం, పడరిలతాంగిపచ్చి తురకోఁ
గద యమ్మదనుండు చూడఁగన్.
విజ వి. 3 66.

కం. వలసిన మేపులుగొని కాళ్ల లావులును నిక్క
లించి ..., బులుఁగులు చట్టుపలార్చుచుఁ,
గొలకొలమని కూఁతలిడుచు గూఁడులు
సేరెన్. ప్రబంధ. 61.

సీ. ఉంతేక జిగురులే కొఁగిఁ బల్లురాయని లావు
లతోఁ దెచ్చు లావుకొలంది.
రా. వి 3. 46.

ఉ. దెగవడిం జెని గిట్టిపట్టి మే, సించినఁ గాలిమూలఁ గయిఁ జెక్కముఁ జక్కెర వద్ది యిచ్చి యే, తెంచె నొకండు దాఁవిటి దీటుచు లావులు గూడదువ్వుచున్.

చంద్రా. 2. 105.

2 పక్షము, ఱెక్క మొదలు.

కం ఱెక్కలు విదిల్చి లావులు, ముక్కుకొనం దువ్వి మోదమునఁ గంధరముల్, మిక్కిలి దిక్కు గనుంగొన ... శుక 1. 145

3 పక్షిపుచ్ఛము, పింఛము

సీ లావు లవిటి నా వలరుఁ బక్షిపుచ్ఛాఖ్య యెగుప నాఁగను విహంగగతి దవరు

ఆం భా. 2 99.

వ. పిడుగులు పిడుగులు గదిసిన చందంబున ముఖపాళిఁ బూని వారలపై ధాణుధారలుం జూపు నప్పట్టున జుట్టుపిట్ట లావు నెట్టెంపు దాలుపు బలగంబు స్వస్తికంబున నొడ్డుకొని ... ప్రబంధ. 786.

లావుక(ము) వి. (సం లావకః) ఒకానొక జాతి పక్షి

సీ. కౌఁజులు పూరేళ్లు కన్నెలేళ్ళు నెమళ్ళు లావుక ల్దోరువా ల్లకుముకులను ...

రసిక. 1. 67.

సీ. లంవుక పసిరిక లకుముకి గిజిగాఁడు పూరేడు జీనువు కారుకోడి ప్రబంధ. 234.

సీ . లావు పస లావక మొప్పును ...

ఆం. భా. 2. 97.

సీ. కొక్కెరం పూరేడు గోరవంక లావుక పొన్నంగి కోవెల కన్నెలేడి.

యయా. 2. 24.

లావుకొను అ క్రి (లావు¹ + కొను) అతిశయించు

ఉ రాఘవుఁడు జంభవిరోధి సహస్రనేత్రిలం,జ్జానకిమై కనుంగొనఁగ సానుజుఁడై మునిరాజసన్నుతుల్, లావుకొనంగఁ జొచ్చె మిథిలాపురిఁ గౌశికువెంట నర్మిలిన్.

చంద్రా. 1. 22.

లావుసేయు. అ క్రి (లావు¹+చేయు) బలము చూపు.

కం. మన మెంత లావుసేసిన, బనిదీఱదు పేకులుండు వగతుఁడు లోకంబున దూఱురాదె యితరుల ననిఁ జంపినఁ గానపలవ దాహవ మింకన్. హరి. ఉ. 6 176.

లావెక్కించు. స. క్రి. (లావు¹ + ఎక్కించు) పురికొల్పు, ప్రోత్సాహపెట్టు

శా. ... పౌండ్రకవిభుం డాత్మీయులం జూచి చే, వీచెం ద్రోయుఁడు కోట మేడలు పడన్ వ్రేయుండు డాయుండు రెం, డేచూ ఱెవ్వఁడుగొన్న నిత్తునని లావెక్కించె సంరంభియై.

ఉ. హరి. 3. 32.

లావెక్కు. అ. క్రి. (లావు¹+ఎక్కు) అధికమగు.

వ. ... అసహ్య విషజిహ్వల కలాపంబులు బ్రహ్మాండకర్పరంబు వప్పళింప నిప్పులు చెదరి చేదలు దరికొల్పు మల్కాపాతంబులంబోలె దిక్కులం జరిజర స్రుక్కి లావెక్క సప్తపాతాళ భువన చక్రవాళంబు పురపురం బొక్క వెక్కసంబయి కోలాహలం బుద్భవించిన భీమ. 4. 60.

లాఘుకము. సం. విణ. (అ. శా. కీ. అ) లోభ గుణము కలది, అత్యాశకలది.

లాసకము సం. విణ. (అ. నికా అ.) 1. ఆడునది, కుప్పిగంతులు వేయునది. 2. ఇటునటు గదలునది. వి. అ. పుం. 1. నృత్యము, నాట్యము. 2. నెమిలి. 3. ఆలింగనము కౌఁగిలింత. న. మేడమీఁది గది. పుం. న. ఒక విధమైన ఆయుధము (విల్యమ్సు.).

లాసకి. సం. వి. ఈ. స్త్రీ. నర్తకి, నృత్యము చేయు స్త్రీ

లాసకుఁడు. సం. వి. అ. పుం. 1. నర్తకుఁడు, నృత్యముచేయు పురుషుఁడు. 2. శివుఁడు

లాసము. సం. వి. అ. పుం. 1. దుముకుట, ఆడుట, నృత్యముచేయుట. 2. చెంగాట, సయ్యాట, శృంగారక్రీడ. 3. స్త్రీ అభ్యసించు నృత్యము. 4. పులుసు.

లాసవతి సం. వి. ఈ. స్త్రీ. నాట్యముచేయు స్త్రీ, వేశ్య.

చ. అని కొనియాడ లాసవతు లాడఁ బురంధ్రులు
పాడ బంధువుల్, మునుకొని డాయ ...
చంద్రా. 6. 130

లాసిక. సం. వి. ఆ. స్త్రీ. 1. నర్తకి, నృత్యముచేయు స్త్రీ, 2. వేశ్య, 3. కామాతురతగల స్త్రీ, లంజె. 4. నాటకప్రదర్శన విశేషము.

లాసికతనము. మి. వి. (లాసిక+తనము) ఆటకత్తెతనము

కం. అని కొలిచి యే బృహన్నల, యను నామము
తోడఁ గన్యకాంతఃపురవర్తన మొనరించుచు
లాసిక, తనమున నిపుణుండనై యతని
మెచ్చింతున్. భార. విరా. 1. 89.

లాస్ఫోటని. సం. వి. ఈ. స్త్రీ కఱ్ఱలకు బెజ్జము చేసెడి 'బరమా' యను సాధనము.

లాస్య. సం. వి. ఆ. స్త్రీ వేశ్య, వెలయాలు.

లాస్యము సం. వి. అ. న 1. నృత్యము. 2. నృత్యము చేయుట. 3. గీతవాద్యములతోఁ గూడిన నృత్యము. 4. అభినయముచేతను, ముఖవైఖరిచేతను కామవికారములను తెలిపెడు నృత్యము.

లాస్యుఁడు. సం. వి అ. పుం నర్తకుఁడు, నటుఁడు.

లాహిరి(రీ) వి. 1. మైకము, మత్తు.

కం. తనగంధాఘ్రాణముచే,తనె లాహిరిఁగొనఁగ
దేవదానవు లబ్ధిం, జనియించె మదిర ...
దశా. 2. 28.

గీ. ఔర యుష్మద్గృహీత లమృతలహరి. చెకి
లాహిరిఁగొలుప నా జిహ్వ ప్రహ్వ, [illegible] ...
చం రా. 6 15.

ఉ. విచ్చముకొత్తి యాపయిన వేగుఁజవారయి
రూక్షపాతకల్, హెచ్చినవాని మంత్రము లతఁ
డెట్లన నట్లనె పల్కు యెమ్ముఁగ్, బిక్క
వేయకే మసిబి పాంకు [illegible]
హా, తెచ్చెదనుద్రు హార ఁద తేరి [illegible] పిసికి
లేదు లాహిరిన్. పార్వ 2. 100.

గీ. మదసంజ్ఞ యుల్లసిల్లు, మబ్బు లాహిరి యనఁ
గను మాతృభూత. ఆం భా. 2 [illegible]

చం. ... రాజ్యసౌఖ్యముల్, గడకొను లాహిరి
మఱఁగఁ గ్రమ్మిన మత్తులుగారె భూపతుల్
రాజ. వి 3, 26

2. మైకము గలుగఁజేయు ద్రవ్యము

చం కనుఁగని తెల్లవాఱుదనుఁగన్ గని గోరెడు
పల్లవాళి మేల్గను గొని విడెముం గలువు
లాహిరిమేపుల నిద్రపుచ్చి చెంగిన చెలు
వవ్వుతో నపుడె నిద్దురలాయని వింత పైఁడి
పట్టిన వెలముద్దుగుమ్మలు వడిన్ శయనించిరి
చప్పరంబులన్. కువల. 2. 112.

సీ. బుగ్గ లాహిరియూటఁ బోడము వాసనతోడి
కంబునోటను జొంగ యుంకులింప, గీ. వేగఁ
దనయిల్లు వెడలె నావృద్ధవేశ్య. శుక. 3. 30.

లాహిరిపట్టు = మత్తెక్కు.

వ ... విషంబెక్కినలీల భ్రమఁగన్ను వెట్టిన
లాగున లాహిరపట్టినభాతి మదంబెక్కిన
మాడ్కి మునిఁగిడిగొన్నభంగి నొప్పరిల్లుచు
మమ్మలించుచు నుప్పాముచు నూర్ధ్వశీనందనుం
డూర్ధ్వబాహుడై యుచ్చైస్స్వనంబున.
కాశీ. 2. 138.

జ : లాహిరికాఁడు.

లాహిరికాఁడు. వి. (లాహిరి + కాఁడు) మత్తుఁడు

చం. తొలఁకెడు తావిగందవొడి ధూపపు
వాఱఁగఁ బట్టి మల్లెపూ, వలపులు కొల్లలాడ

హిమవారిఁ గలంచి మెఱుంగుబోఁడ్ల గ్రుబ్బి
పయిచంద్రకావిజిగి గయ్యెదకొంగు వెడల్చి
యీఁదుమై, దెలియక తూలుకొంచు నలి
దెమ్మెర లాహిరికాఁడు త్రిమ్మఁగన్
కువల 1 68.

గీ. ఏఱు గ్రయ్యగ్గ లోవచ్చి యూరు డగ్గ్యఁగ జేసి
మలయు లాహిరికాని మహిమ యెంత. (ఇట
బలరాముఁడని భావము) ఉ రా 1 76

లి

లి సం. వి ఇ. పుం. 1. మార్గాయాసము 2. నాశము 3 ధ్వంసము 4 సామ్యము 5. కంకణము, కడియము

లింగఁడు వి. (సం లింగః) జంగమయ్య

కం బాలునిఁ బాఱకుఁ బిలుచుచు, లీలఁ గరయుగ
ముసాఁచి లేమ యొకతె యిట్టాలింగనిఁ గని
వేగం, బాలింగన మొసఁగవచ్చునటు లరు
దెంచెన్. రాజ లి. 2 134

లింగకట్టుమాత్ర. మి. వి. (లింగము + కట్టు + మాత్ర.) లింగాకారముగాఁ జేసిన రసవస్తువుల గుళిక (శ. ర.).

లింగకము సం. వి. అ. పుం కపిత్థము, వెలఁగ చెట్టు.

లింగకాయ. మి వి (లింగము + కాయ) లింగధారులు లింగమునుంచి కట్టుకొనెడు వెండి బంగారములతోఁ జేసిన సజ్జకాయ (శ ర., బ్రౌ)

లింగదేహము. సం. వి అ. న పంచతన్మాత్రములు, పంచజ్ఞానేంద్రియములు, పంచప్రాణములు, మనోబుద్ధి చిత్తాహంకారములు అను [illegible] ములు కలిసి లోకాంతరమున సుఖదుఃఖముల ననుభవించు సూక్ష్మశరీరము.

లింగదొండ. మి. వి. (లింగము + దొండ) లింగాకారముగ నుండు కాయలుగల యొకదినుసు దొండ (వృ. వి.). (శ. ర, బ్రౌ., చి ని.).

లింగధారి. సం. విశే. (న్. జీ న్) (శివుని) చిహ్నము ధరించినవాఁడు.

లింగనము. సం. వి. అ న ఆలింగనము, కౌఁగిలింత

లింగనాశము సం. వి అ పుం. నేత్రరోగవిశేషము.

లింగపరామర్శము. సం. వి. అ. పుం. (తర్క) లింగము = (స్వాభావికధర్మము) యొక్క యాలోచనము (వహ్ని వ్యాప్యమైన ధూమము గలది యీపర్వతము, అనునది లింగపరామర్శము. వ్యాప్యము పక్షమందుఁ గలదని [illegible]సిపట్టుట)

లింగపురాణము సం. వి అ న పదునెనిమిది పురాణములలో నొకటి.

లింగపొట్ల మి వి. (లింగము + పొట్ల) లింగాకారపు విత్తులుగల ఒక జాతి పొట్ల. లింగబీజ (వృ. వి)
(శ. ర, చి. ని.)

లింగప్రతిష్ఠ సం వి ఆ స్త్రీ. లింగమును స్థాపించుట.

లింగబలిజె. మి. వి లింగధారియగు శూద్రుఁడు.

సీ. ఆలుకోమటిజాతి దక్క జంగమురాలు, బావ
గారిది లింగబలిజకులము, వేణు. శ. 69.

లింగబీజ. సం. వి. అ. స్త్రీ. లింగపొట్ల (వృ. వి.). (శ ర.)

లింగము సం. వి అ. న 1. చిహ్నము, గుఱుతు. 2 కపటవేషము 3 ధ్రువపఱుచుటకు సాధనము 4 (తర్క) అనుమానమునకు సాధనమయిన హేతువు. 5. (వ్యాక) పదసాధుతాప్రయోజకమయి స్త్రీత్వపుంస్త్వాదులను దెలుపు చిహ్నము. (ఉదా: స్త్రీలింగము, పుంలింగము). 6. [illegible]గుఱి. 7 దేవతాప్రతిమ, విగ్రహము 8 పానవట్టముమీఁది శివమూర్తి. 9 లింగదేహము 10. ప్రాతిపదికము 11. (సాంఖ్య) ప్రధానము 12. వక్తయొక్క తాత్పర్యమును నిర్ణయించుటకు హేతువగు పదాంతరసన్నిధి మొదలుగునవి 13. మచ్చ, కలంకము.

లింగరాజు మి వి. కూఁకటిమూఁగపిట్ట, భృంగము. భృంగరాజుపిట్ట.

గీ. ... భృంగాహ్వ వెలయు లింగ, రాజవంగ ...
అం. భా. 2 97

లింగవర్ధనము. సం. విణ. (అ. నీ. అ.) లింగోత్థాపనము గలిగించునది

లింగవర్ధిని. సం. వి. ఈ. స్త్రీ. అపామార్గము, ఉత్తరేను (వృ. వి.)

లింగవిపర్యయము. సం. వి. అ. పుం. పుంలింగాదుల మార్పు

లింగవృత్తి. సం. విణ. (ఇ.) వంచనచేయువాఁడు, మోసగాఁడు, వి. ఇ. పుం. కపటసన్న్యాసి, జీవనార్థమై యతివేషమును ధరించినవాఁడు.

లింగవృత్తుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ధర్మధ్వజి, పొట్టపోసికొనుటకై లింగజటారుద్రాక్షాదులు ధరించువాఁడు.

లింగవేది. సం. వి. ఈ. స్త్రీ. లింగాధారస్థానము, పానవట్టము.

లింగశరీరము. సం. వి. అ. న. లింగదేహము.

లింగసదర్థుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) శివుని విషయమున మంచి కార్యములు చేయువాఁడు.

ద్వి. గణుతింప నింత లింగసదర్థుఁ డయ్యుఁ,
బట్టిన నియమంబుఁ బాయక కన్న, పెట్టు
వర్థ మెకాని ముట్టఁడు సేత
బస. పు. 5 304 పం.

లింగస్థుఁడు సం. వి. అ. పుం. మతగ్రంథము లభ్యసించు విద్యార్థి

లింగానుశాసనము సం. వి. అ. న. వ్యాకరణమందు లింగము నిరూపించు సూత్రసముదాయము

లింగి. సం. విణ. (న్. నీ. న్.) 1. చిహ్నముగలది, గుఱుతుగలది. 2 కపటవేషమును ధరించినది 3. మంచి లక్షణములు కలది 4. శివలింగమును ధరించినది, లింగధారి. వి. పుం. 1. మంచి లక్షణము గలయేనుఁగు. 2 మతగ్రంథములను పఠించు విద్యార్థి, సన్న్యాసి 3. (తర్క.) లింగజ్ఞానముచేఁ దెలియఁబడు సాధ్యము 4. (తర్క.) పక్షము, సందిగ్ధసాధ్యము గలది. 5 పరమేశ్వరుఁడు. 6. మూలకారణము. 7. శైవుఁడు

లింగిని సం. వి. ఈ. స్త్రీ. 1. సన్న్యాసిని. 2 ఒక జాతి తీఁగ.

లింపటుఁడు సం. విణ. (అ. ఆ. అ.) భోగాసక్తుఁడు, కామాతురుఁడు. వి. అ. పుం. విటుఁడు.

లింపము సం. వి. అ. పుం. 1. రాచుట, పూయుట. 2. కప్పుట.

లింపాకము. సం. వి. అ. పుం. 1 దబ్బచెట్టు, నిమ్మచెట్టు 2. గాడిద, గర్దభము 3. దబ్బపండు, నిమ్మపండు.

లింపి = లిపి సం. వి. ఇ. స్త్రీ.

లికుచము సం. వి. అ. పుం. లకుచము గజనిమ్మ (వృ. వి.)

లిక్క సం. వి. ఆ. స్త్రీ. లీక్ష. ఈరు, పేనుగ్రుడ్డు.

లిక్కి వి. గడ్డిలోనగువానిఁ గోసెడు చిన్న కొడవలి, అల్పలవిత్రము.

ద్వి. చిక్కముల్ కాసుల చిక్కముల్ చలిది,
చిక్కముల్ లిక్కులు జిక్కులుం దాల్చి,
యలమిమీఱినయట్లు యమున చెంగటను ...
అ మ. క. 1. 79 పా. 20 పం.

సీ. అల్పలవిత్రాఖ్యయగు రు లిక్కి యనంగ . ...
అం. భా. 2. 231.

లిక్ష. సం. వి. ఆ. స్త్రీ. 1. ఈరు, పేనుగ్రుడ్డు. 2. నాలుగు, లేక, ఎనిమిది త్రసరేణువుల పరిమాణము, అతిసూక్ష్మపరిమాణము

శ్లో. 'జాలాంతరగతే భానౌ యచ్చాణు దృశ్యతే.
రజః త్రైశ్చతుర్భ ర్భవే ల్లిక్షా

'త్రసరేణవో ఽష్టౌ విజ్ఞేయా, లిక్షైకా పరిమాణతః' మనుస్మృతి.

లిక్షికా సం. వి. ఆ. స్త్రీ. ఈరు, పేనుగ్రుడ్డు.

లిఖనము సం. వి. అ. న. 1 వ్రాయుట. 2. చిత్తరువు వ్రాయుట, బొమ్మలువేయుట. 3. గీయుట, గోఁకుట. 4. వ్రాసినపత్రము, చేతి వ్రాత

లిఖి(ఖి)ంచు. సం. స. క్రి. వ్రాయు.

గీ. అష్టదళమైన నవనాభమైన షోడ, శారమైన
లిఖించి తదంతరమున, విష్ణుదేవుని శాస్త్రోక్త విధి
యజించి వరాహ. 12. 46.

వ. మాఱ్మాక్షరంబుల నేను లిఖియించి యుడిన
కనకమయశాసనపట్టిక పుచ్చుకొని చదువు
కొనునది. మార్కం 4 273.

లిఖితము. సం. విశే. (అ. ఆ. అ) 1. వ్రాయఁబడినది. 2. చిత్తరువు వ్రాయఁబడినది. 3. గీయఁబడినది, గోఁకఁబడినది వి. అ. న. 1 వ్రాఁత, వ్రాసినపత్రము (కాగితము) 2 కృతి, గ్రంథము.

లిఖితవ్యము. సం. విశే. (అ. అ. అ) వ్రాయఁదగినది, లేఖ్యము (శ. ర).

లిఖితుఁడు సం. వి. అ. పుం. ధర్మశాస్త్ర గ్రంథకర్త

లిఖ్య = లిక్ష సం. వి. ఆ. స్త్రీ.

లిఖ్యము. సం. వి. అ. పుం ఈరు, పేనుగ్రుడ్డు.

లిగువు సం. వి. ఉ. పుం 1. మృగభేదము, ఒకజాతి జింక. 2. మూర్ఖుఁడు, అవివేకి.

న. 1. హృదయము, ఎద. 2. మనస్సు.

లిద్ది వి. 1. దంచుటచే మిక్కిలి లోఁతుపడిన ఱ్రోనిలోఁటికి కొట్టెడు గూటము.

ద్వి. పెద్దగాఁ దనమేను పెంచిన సిండ, లిద్ది
గొట్టిన యట్టి లీలనై ...
ద్వి. భాగ. 10. (శ. ర)

2. పడిసెముచే ఊపిరిరాక ముక్కు అడఁచుకొనుట (శ. ర.)

లిపము. సం. వి ఈ. పుం పూఁతపూయుట.

లిపి. సం. వి. ఇ. స్త్రీ 1. పూఁతపూయుట. 2 వ్రాఁత, అక్షరవిన్యాసము. 3. అక్షరములు, వ్రాఁతయక్కరములు, వర్ణములు. 4. వ్రాయుటయనెడు కళ. 5. ఉత్తరము, పత్రము మొదలగునవి వ్రాయుట. 6 చిత్తరువు వ్రాయుట, బొమ్మలువేయుట.

లిపి(ం)కరుఁడు. సం. వి. అ. పుం 1. సున్నము పూయువాఁడు, తాపీపనివాఁడు 2 లేఖకుఁడు, వ్రాయసకాఁడు. 3. చిత్తరువులు వ్రాయువాఁడు

లిపికారుఁడు సం. వి. అ. పుం. లేఖకుఁడు, వ్రాఁతగాఁడు, వ్రాయసకాఁడు

లిపికుఁడు సం. వి. అ. పుం. వ్రాయసకాఁడు, లేఖరి.

లిపిజ్ఞానము సం. వి. అ. న. పలువిధములగు లిపులను తెలియుటయను కళ.

లిపిజ్ఞుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) లిపి తెలిసినవాఁడు, వ్రాఁతనేర్చినవాఁడు.

లిపిన్యాసము. సం. వి. అ. పుం. ఎత్తి వ్రాయుట. మఱియొక ప్రతి వ్రాయుట.

లిపిఫలకము. సం. వి. అ. న. 1. వ్రాఁతబల్ల. 2 వ్రాసెడు కాగితము, తాటియాకు మొ॥

లిపిశాల. సం. వి. ఆ. స్త్రీ. వ్రాఁతబడి, అక్షరములు నేర్పు బడి.

లిపిసజ్జ. సం. వి. ఆ. స్త్రీ. వ్రాఁతపనిముట్టు, లేఖనసాధనము

లిపీకరుఁడు. సం. వి. అ. పుం. = లిపికరుఁడు

లిప్త సం. వి. ఆ. స్త్రీ. విగడియలో నఱువదియవ భాగము.

లిప్తకము. సం. విశే. (అ. ఆకా. అ) విషము పూసినది వి. అ. పుం. విషముపూసిన బాణము.

లిప్తము సం. విశే. (అ. ఆ. అ.) 1. పూయఁబడినది, కప్పఁబడినది. 2. మలినముగాఁ జేయఁబడినది, కలుషితము 3 పాడుచేయఁబడినది. 4. విషముతోఁ బూయఁబడినది (బాణము మొ॥)

5. తినఁబడినది, భుజింపఁబడినది. 6. కలసినది, కూడుకొన్నది

లిప్స. సం. వి. ఆ. స్త్రీ. 1 పొందనిచ్ఛ, సంపాదనమందలి కోరిక. 2 కోరిక, ఇచ్ఛ, మనోరథము

లిప్సువు. సం. విణ. ఉ. 1 పొందనిచ్ఛగించువాఁడు. 2. లాభముఁబొందఁ గోరువాఁడు 3. అత్యాశగలవాఁడు

లిబి. సం. వి. ఇ. ఈ. స్త్రీ. లిపి.

లిబి(ం)కరుఁడు. సం. వి. అ. పుం. వ్రాఁతగాఁడు, వ్రాయసకాఁడు, లేఖకుఁడు. ఒకదానికిఁ బ్రతి వ్రాయువాఁడు.

లిబ్బి. వి. 1. నిధి.

సీ. దండి. తొమ్మిది లిబ్బులు దాఁచుకొన్న, వాని కైనను ధనకాంక్ష పోనియట్లు.

ఘటికా. 1. 19.

గీ. తనరు లిబ్బి యనఁగ నిధానసంజ్ఞ

ఆం. భా. 1. 67.

2 ధనము.

గీ. కమ్మఁజెఱుఁ దోఁచుచున్నదిగాని చేతి కబ్బ దద్దంబులోఁ దోఁచు లిబ్బి పగిది ....

శశాం. 4. 71.

కం. ఉబ్బుడు లిబ్బులుఁ గలవని, రెబ్బఁడు రిపురాజుఁగాని రేఖలవలరా, యబ్బఁడు పరభామినికై, యబ్బఁడు శ్రీపాదజేని యబ్బఁడు ధాత్రిన్. బహు. 1. 20.

సీ. లిబ్బి నిబ్బరి పుబ్బు గబ్బిగుబ్బెతమిన్న కలఁగి గొబ్బునఁ నాథుఁ గౌఁగలించె.

దశా. 2 55

3 రాశి, కుప్ప.

సీ. గుబ్బలా యటంచి లిబ్బులా రుచిమించు దిబ్బలా యని పాంథధీసు లెన్న.

హంస 3. 21

లిబ్బిగుబ్బెత = లక్ష్మీదేవి.

సీ. మెడఁగెంపు టూతాళి నిడుకొని వనమాలి లిబ్బిగుబ్బెతఁ బ్రబ్బి యుబ్బుచెల్ల.

ఉ. రా. 6 208.

సీ. గిబ్బడాల్ దొరగుండుకబ్బంబు ప్రోయాలు లిబ్బిగుబ్బెతయబ్బ బొబ్బమేకము.

లిబ్బిగుబ్బెతయబ్బ = పాలసంద్రము)

అచ్చ. రా. యు 592.

లిబ్బిదొర = కుబేరుఁడు

సీ. వంకి లిబ్బిదొం లావంకిలి నందించి కొంగ్ర వాలున గట్లగొంగ గెలిచి.

అచ్చ. రా. యు 474.

ఇట్లే—లిబ్బులదొర, లిబ్బుల జేఁడ

కం. లిబ్బులదొర చెలికానికి, గుబ్బలి యొకిమిని యనుఁగుఁగూఁతుమగనికిన్. సిలా. 1. 18.

గీ. జెముఁదికంటెను జేజేలసామి గంటె, జెంట మోముల వేలుపుకంటెను నీళ్ల. జేసెంతెను లిబ్బుల జేసికంటె, మేటియే రాగవుఁడు నిన్ను మీఱి పోర. అచ్చ. రా. యు. 12.

లిబ్బులచాన = లక్ష్మీదేవి.

గీ. మొదలి వెన్నుఁడు పట్టముగుడిగొడవ, లుడుపు కొఱకు కిర్లగొంగ [illegible] నందు, రాముఁడై పుట్టె లిబ్బులచాన సీత, యై పొడమె వేలుపులు గోఁతులై జనిమ్ము.

అచ్చ. రా. యు. 19.

లిబ్బులజేవరాలు = లక్ష్మి

సీ. లిబ్బులజేవరాలి యబ్బ నల్లుఁడిఁ జేసి తనరెడు నడుగుఁ గెందమ్మివాఁడు. రా. వి. 1. 71.

జ : లిబ్బిపడఁతి, లిబ్బిరాయఁడు.

లిబ్బిపడఁతి. వి. (లిబ్బి+పడఁతి) లక్ష్మి (శ.ర.)

లిబ్బిరాయఁడు వి (లిబ్బి + రాయఁడు) కుబేరుఁడు, ధనాధిపతి (శ. ర.).

లిభి సం. వి. ఇ. ఈ. స్త్రీ. 'లిపి' యొక్క రూపాంతరము.

లిమ్మ. వి. మాంసాదులమీఁద ముసురుకొను ఈఁగలను దోలెడు రెమ్మ.

చం. కనుఁగొని వేగవచ్చి గణకాండము గన్గొని స్వాములార నేఁ, బని విని కాంచివచ్చి తల వాఁడొక యంగడి హేయమెంచక, మున్నను మున నొక్క మీన మిడి మూఁగిన యీఁగలఁ జేతి లియ్యఁ బో, యనుచు దీని గొండు వెల నొమ్మని యమ్ముచున్న వాఁడవన్
చెన్న. 4. 338.
(శ. ర., బ్రౌ. పా. రెమ్మ. ముద్రి పా.)

లియ్యము = లీయము. విణ. (సం. లీనః) మిక్కిలి కలసినది, లీనము.

శా. చేసెన్ గావలయున్ విరించి నిఖల స్త్రీపుంస సంయోజనా, భ్యాస ప్రౌఢిప్రకాశ మొందఁ గడు లియ్యంబైన సంసర్గ మిట్లు .
నైష. 6. 75.

కం. అటుగనుక నీమె చెప్పిన, యటువలె నియ్యకొని లియ్యమై యుండంగా, వటుమేఁద దైవగతియని, యటునిటు వడయంపుచుండి రా చెలు లంతన్. సారంగ. 2. 49.

వి. ఐక్యము, మిక్కిలి కలియుట

ఉ. పుష్పవిలుకాఁ డితోడ సరిపోలెడు చక్కని వాఁడు భూమిలో, నెవ్వఁడు చెప్పుఁడా యనుచు నిష్టవయస్యలఁ గూర్చి యాత్మలో, నవ్విభులూరుచుం బలుకు నొప్పులకుప్ప వలంతు గాఁ డెయ్యం, డెవ్వఁ డనంగ మెచ్చుఁ దరుణేక్షణ వెయ్యము లియ్యమెట్టిదో.
నైష. 1. 75.

కం. ఇయ్యకొని యయ్యమాత్యుల, వెయ్యారుడు గరిలోసంగి వెస విభుఁ డనుపన్, వియ్యము గతి మాఱుపడి, లియ్యంబున విని వినిర్మలిత హృదయుండై రా. వి. 5 47.

లివ. వి. 1. లాఘవము.

మ. .... యీబపా,కలవాతంద్రు మునీంద్రుఁ వచుఁ బోగరెక్కన్ ఱెక్కసామ్రాణి దం, టలిపన్నాఁటుచుఁ దన్మనోధనముదండన్ దండ నేతేఁగన్. చంద్రా. 3. 98.

సీ. లివ హత్తి బిగికౌఁగిలింతలపసివాళ్లఁ గనుపట్టు నెమ్మేను గప్పి కప్పి. ఉ. హరిశ్చ. 4. 49.

సీ. కావిదాఁకెడ నంచుఁ బరితెంచి లివదప్పి జడిసి పైతరుశాఖ కొడిసె నొక్కతె.
బహు. 2. 29.

2. మల్లబంధ విశేషము

వ. .. లివ రాకడ ఏకసరము పైసరము ఝంప పిక్క కరలాఘవంబు మొదలగు వితమ్ములును .. మల్లపు. 3. 69.

వ. . లివ రాకడ యేకసర పైసర ఝంపపిక్క కరలాఘవంబు మొదలగు వితమ్ము లెఱింగి.
ప్రబంధ. 79.

3. అతిశయము

వ. . తవ్విందల సందడియు, గంటుకొట్టి తలుచుచు, గసగస లివయు .. భీమ. 3. 57.

లివలివ. వి. 1 కదలుటయందగు ధ్వన్యనుకరణము.

సీ. లేమగుంపుల లివలివలాడు తేఁగామవంటి చోటికి నెలవరియటంచు. కువల. 1. 20.

ద్వి. ... గుబ్బల ప్రేకంబుతోడ, లేఁగౌను దీవియ లివలివలాడ. ద్వి. పద్మ. 5. 110.

వ. వెండియు జరాప్రాదుర్భావంబున శిథిలంబులై కుదురు పట్టెడ లివలివం గదలురదన పంక్తులును కళిక 5. 110.

2. తవిడాడనేర్చెఁ జెవులకుఁ, జవులుగఁ బలుకంగనేర్చెఁ జరణాభరణారవములు ఘలుఘల్లన, లివలివ నడుగిడఁగ నేర్చె లీలాగతులన్ సుద. 2. 124.

లిష్టము. సం. విణ. (అ. ఆ. అ.) క్షీణించినది. తగ్గినది, వ్యర్థపఱుపఁబడినది.

లీ

లీ సం. వి. ఈ. స్త్రీ. 1. అంటియుండుట, విడువకుండుట. 2. కౌఁగిలించుకొనుట. 3. కరఁగుట.

లీక్ష. సం. వి. ఆ. స్త్రీ. ఈరు, పేను (బ్రౌ. ని.).

లీగు వి. 1. నడుము.

సీ. ... వెలయు మధ్యభాగము నడు మన లీగు
వాఁగను గౌను నా ...

అం. భా. 2. 138.

లీడలికోరికె. వి. తృణవిశేషము.

గీ. కనుము లీడలికోరికె శాకిపెదురు.

హంస 5. 44.

లీఢము. సం. విణ. (అ. ఆ. అ.) 1. ఆస్వాదింపఁబడినది, రుచిచూడఁబడినది, తినఁబడినది, భుజింపఁబడినది. 2. స్పృశింపఁబడినది, తాఁకఁబడినది.

లీనము. సం. విణ. (అ. ఆ. అ.) 1. అంటుకొనియున్నది, తగిలియున్నది. 2. దాఁగియుండినది, పొంచియున్నది. 3. ఆశ్రయించియున్నది. ఆధారపడినది, అనుకొనునది. 4. కరఁగినది. 5. కలసిపోయినది, ఐక్యమొందినది. 6. తదేకాయత్తమైనది. 7. అంతర్ధానమైనది, కన్పడనిది, అగోచరమైనది. వి. న. 1. అంతర్ధానము. 2. కరఁగుట. 3. అంటుకొనియుండుట.

లీయము = లియ్యము. విణ. కలసినది, సక్తము.

ద్వి. ... సౌరభానీకంబుతోడ, లీయమై పద్మ
మేలిమి చూపువోలెఁ, దీయమై యైరమ్మదీ
యమో నాఁగఁ, దళుకొత్తు సరసి ...

ద్వి. పరమ. 1. 11 పా.

లీల. సం. వి. ఆ. స్త్రీ. 1. క్రీడ, ఆట. 2. వినోదము. 3. వేషభాషాదులయందుఁ బ్రియు ననుకరించునట్టి స్త్రీల శృంగార చేష్టావిశేషము. 4. సౌలభ్యము. అనాయాసము, చులకన. 5. కనఁబడు తీరు, ఆకారము, పోలిక. 6. చక్కఁదనము, సొగసు. 7. నటన, మాఱువేషము. 8. విలాసము. 9. రీతి, విధము.

గీ. అనుచు నాగంధవహుని ధౌర్త్యములు దెలుపు
లీల విరిసినవిరులు రాలిన రజంబు, లొలికిన
రసంబు లురిలినఫలము లధిపు, మ్రోల నిడి
పల్కి రుద్యానపాలు రపుడు. వసు 1. 134.

కం. తల్లీ సాధ్వీవంశమ, తల్లీ మది తల్లడిల్లి తరలకు
పరయో, పిల్లోలు దీనిఁ ద్రుంతు మ ఎల్లోక
విక్రోడిఫణిగరుత్మల్లీలన్. రామా. 5 193.

శా. ఈలీలన్ సురలెల్లరున్ గొలువ వాణీశుండు
శీఘ్రంబుగా, ... దశా. 2 68.

లీలాంగుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) అందమైన యవయవములు గలవాఁడు, చక్కనివాఁడు.

లీలాంచితము. సం. విణ. (అ. ఆ. అ.) లీలచే నొప్పునది.

లీలాంబుజము. సం. వి. అ. న. విలాసార్థము పట్టుకొనిన పద్మము.

లీలాకలహము. సం. వి. అ. పుం. ప్రణయకలహము, కపటయుద్ధము, విలాసముగాఁ దెచ్చిపెట్టుకొనిన కలహము.

లీలాగారము. సం. వి. అ. పుం., న. విలాసగృహము, క్రీడామందిరము.

లీలాగృహము. సం. వి. అ. న. క్రీడామందిరము, విలాసభవనము.

లీలాచతురుఁడు సం. విణ. (అ. ఆ. అ.) ఆటలలోఁ బ్రవీణుఁడు.

లీలాతాండవము. సం. వి. అ. న. విలాసార్థమైన నృత్యము.

లీలానటనము. సం. వి. అ. న. విలాసార్థమైన నాట్యము.

లీలామనుష్యుఁడు సం. వి. అ. పుం. కృత్రిమమానవుఁడు, మనుష్యరూపమున నిల్పిన కొయ్యబొమ్మ మొ.

లీలామాత్రము. సం. వి. అ. న. విలాసమాత్రము, పిల్లలాట, కొంచెమైనను పూనిక లేమి.

లీలాయితము. సం. వి. అ. న. క్రీడ, వినోదము.

లీలారవిందము. సం. వి. అ. న. విలాసార్థము పట్టుకొనిన పద్మము.

లీలారతి. సం. వి. ఇ. స్త్రీ. వినోదము, ఆట, క్రీడ.

లీలావంతుఁడు. సం. విశే. (త్. తీ. త్.) 1. ఆటలాడు స్వభావము గలవాఁడు, ఆటకాఁడు. 2. సుందరపురుషుఁడు, అందగాఁడు.

లీలావజ్రము సం. వి. అ. న. వజ్రాయుధమువంటి పనిముట్టు

లీలావతారము. సం. వి. అ. పుం. (విష్ణుదేవుని యొక్క) విలాసార్థమైన యవతారము, వేడుకకై భూమిపై నవతరించుట

లీలావతి. సం. వి. ఈ. స్త్రీ. 1. చెక్కఁదనము గల స్త్రీ. 2. కామాతురత గల స్త్రీ, కాముకురాలు 3 దుర్గాదేవి. 4 భాస్కరాచార్య విరచితమగు గణితశాస్త్రగ్రంథము 5 మయాసురుని భార్య. 6 (ఛంద) ఒకానొక వృత్తము. ([illegible]).

లీలావాపి. సం. వి. ఈ. స్త్రీ. విలాసార్థమైన దిగుడుబావి

లీలావేశ్మము సం. వి. న్. న. విలాసగృహము. ఆనందమందిరము.

లీలాశుకము. సం. వి. అ. పుం. విలాసార్థము పెంచెడు చిలుక, పెంపుడు చిలుక.

లీలోద్యానము. సం. వి. అ. న. 1. ఆనందకరమైన యుపవనము; ధనికులు విహారార్థము చెట్లు నాఁటి పెంచిన యుద్యానవనము. 2. నందనవనము, ఇంద్రుని యుద్యానవనము.

లు

లు. ప్ర. ప్రథమాబహువచన ప్రత్యయము. ఉదా: గోవులు, వనములు మొ.

గీ. ... శైశవక్రీడ లాడిరపుడు, రామకృష్ణులు
గోపదారకులఁ గూడి. వి. పు. 7. 202.

ఉ. ... పరస్పరాత్మలం, దాకలితంబులైన ...
ఆము. 1. 1.

లుంగ. వి. ఎక్కువ (వస్త్రాదుల) భారము.

సీ. జరిగొన్న సమకట్టు జన్నిదంబుల లుంగ
యంటువాయఁగఁ దా నటుతవైచి.
క్రీడా. 43.

సీ. వస్త్రభారము పేరు వఱలు లుంగ యనఁగ ...
ఆం. భా 2. 152.

లుంగము సం వి అ పుం. పుల్లమాదీఫలము. (శ. ర.)

లుంగి వి. యోషాంతరీయము, స్త్రీల కట్టుబట్ట.

సీ. ... లుంగి, యన వంగదట్టము చనఁ జావడ
యనఁగ యోషాంతరీయమై యొప్పుచుఁడు.
ఆం. భా. 2 158.

(కల్లాయి కచ్చాములు చేర్చి కట్టిన పావడ, అని శ. ర. తురకలు కట్టు నెట్టివస్త్రము అని చి ని)

లుంచనము సం. వి అ న 1 తోలు (పై తొక్క) ఒలుచుట. 2. త్రుంచుట, త్రెంచుట.

లుంచము. సం. వి. అ. పుం 1. తోలు (పై తొక్క) ఒలుచుట. 2. త్రుంచుట త్రెంచుట.

లుంచితము. సం విశే. (అ. ఆ అ.) 1 తోలు (పై తొక్క) ఒలువఁబడినది. 2. త్రుంపఁబడినది, త్రెంపఁబడినది.

లుంట. సం వి అ. స్త్రీ. 1 దోఁచుకొనుట. 2. దొర్లుట.

లుంటకము సం. వి. అ. పుం. ఒక విధమగు కూరాకుమొక్క (వృ. వి.).

లుంటాకము. సం. విశే. (అ. ఈ. అ.) దొంగిలించునది, దోఁచుకొనునది.

వి. అ. పుం. కాకము, కాకి.

లుంటాకుఁడు. సం. వి. అ. పుం దొంగ, చోరుఁడు.

లుంఠ. సం. వి అ. స్త్రీ. 1. దోఁచుకొనుట; దొంగిలించుట. 2. దొర్లుట, నేలపైఁ బొర్లుట.

లుంఠకుఁడు. సం వి. అ. పుం. దోఁచుకొనెడువాఁడు; దొంగ, చోరుఁడు.

లుంఠనము. సం. వి. అ. న. దొంగిలించుట, దోఁచుకొనుట.

లుంఠాకము. సం. వి. అ. పుం. వాయసము, కాకి

లుంఠాకుఁడు. సం. వి. అ. పుం. చోరుఁడు, దొంగ.

లుంఠి. సం. వి. ఇ. ఈ. స్త్రీ. దోఁచుకొనుట, కొల్లపెట్టుట.

లుంఠించు. సం. స. క్రి. సంధించు కూర్చు.

క. కంఠేకాలుని చేతం, గుంఠితుఁడగు పెట్లు
మరుఁడు కుసుమాస్త్రంబుల్. లుంఠించి గుణ
వివాదము, తంతమ్మున చాఁనేసె తపరవ
ముఁడవ్. భాగ. 9. 615.

లుండీ. సం. వి. ఈ. స్త్రీ. తగిన నడవడి, అర్హప్రవర్తనము.

లుండిక. సం. వి. అ. స్త్రీ. 1. మన్ను, పేడ, మొ॥ వాని గుండ్రనిముద్ద. 2. సరియైన నడత, యుక్తప్రవర్తనము.

లుంబిక సం. వి. అ. స్త్రీ. ఒకవిధమైన వాద్యము.

లుకలుక. వి 1. పరుగెత్తుటయందలి ధ్వని కనుకరణము.

క. ఒకి మొగముగాక దివిజులు, తికమకగొని
వైరులెల్ల దిక్కొనఁ దమ్ముం, బికపికలై
నకనకలై, లుకలుకఁ బరువెత్తి రోడి
లోఁగొనమతితిన్. భాగ. 6. 275.

2. పురుగులు దొలుచుటయందగు ధ్వని కనుకరణము.

చం. లుకలుకమస్తకంబుఁ జెవులం గృమిదొల్వఁగ.
భల్లా. 2 (శ. ర.)

3. తడఁబాటు.

ద్వి. మగకోకిలములు, ముక్కుల జెక్కులు
మురువుగాఁ దీర్చి, చొక్కంపు తేమావి నుద
కొమ్మలెక్కి, సెలసి తేఁగొనలెత్తి సెలవులఁ
ద్రుంచి. కలిగొన లుకలుకగా నప్పళించి,
రసము పిచ్చిలఁ గూర్చి రమణుల కిచ్చి.
నవ. 1 12 పా. 4 పం.

జ. లుకలుకలాడు

లుకలుకలాడు. అ. క్రి. (√లుకలుక) తడఁబడు. (శ. ర.)

లుక్కా. వి. అశ్వనీచగతి.

సీ. జంగవడపు సాఁగ జంఘాలగతి యొప్పఁ
ననును లుక్కాసఁగ నీచగతి నేఁరు.
ఆం భా. 2. 198.

ఉ. ఉక్కడమైన మంచి మను వొప్పెడు నా
హాయంత్న మెక్కినన్, గక్కసమేమి లేక
రవగాలను జోడన యడ్డవేడెముల్, లుక్కా
దవాళి జంగనడలం గమపించుచు బోయి
పోయి . . సారంగ 1 82.

లుగ వి బాగు. (చూ లుగచెడు)

జ. లుగచెడు

లుగచెడు. అ. క్రి (లుగ + చెడు) బాగు తప్పు. (శ. ర.)

లుఠనము. సం. వి అ న (నేలపై) దొర్లుట. (పొర్లుట.)

లుఠితము. సం. విణ (అ. ఆ అ.) దొర్లినది; నేలపైఁ బొర్లినది.

లుడికీ. వి. (హిం. లుడ్కా.) కర్ణాభరణము

సీ. యాగపాత్రలు దెచ్చి పసౌసుగావడి లుడికీ
చిప్పలుగఁ జేసి కేరువారు. సిం నాఁ. 20.

(లుడికీచిప్పలు = కర్ణాభరణముగా ఉపయోగించు చిప్పలు.)

లుడుగు. వి. ఎద్దు మెడను గట్టు ఒకవిధమగు గంట. (శ. ర.)

లుప్తపదము. సం. విణ. (అ. ఆ. అ.) లోపించిన పదములు గలది, కొన్ని పదములు లేనిది

లుప్తపిండోదకక్రియుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) లోపించిన శ్రాద్ధకర్మగలవాఁడు, ఉత్తర క్రియలు లేనివాఁడు.

లుప్తప్రతిజ్ఞుఁడు సం. విణ. (అ ఆ అ) లోపించిన ప్రతిజ్ఞ కలవాఁడు, భ్రష్టప్రతిజ్ఞుఁడు, అడిన మాట తప్పినవాఁడు.

లుప్తప్రతిభుఁడు. సం. విణ. (అ. ఆ అ) లోపించిన ప్రతిభగలవాఁడు, నవనవోన్మేషమైన బుద్ధిలేనివాఁడు.

లుప్తము సం. విణ. (అ. ఆ. అ.) 1 విగులఁ గొట్టఁబడినది. 2. అతిక్రమింపఁబడినది, ఉల్లంఘింపఁబడినది 3. నశింపఁజేయఁబడినది. 4. పోయినది అగోచరమైనది. 5. దోఁచుకొనఁబడినది, కొల్లపెట్టఁబడినది 6 (వ్యాక.) లోపింపఁజేయఁబడినది. 7 తీసివేయఁబడినది, అ[illegible]ర్ధచేయఁబడినది. 8. ఉపయోగములో లేనిది, వాడుకలో లేనిది.

వి. అ. న. దోఁచుకొనఁబడిన సొమ్ము.

లుప్తోపమ. సం. వి. ఆ. స్త్రీ. ఉపమానోపమేయ సమానధర్మవాచకములను నాలుగింటిలోఁ గొన్ని లోపించిన యుపమాలంకారము.

వ్యతి. పూర్ణోపమ. (చూ. ఉపమ)

లుప్పరము. వి. దెబ్బలు [illegible]లికెడు హెచ్చరిక పదము

లుబ్ధకము. సం. వి. అ. పుం. 1. ఒకానొక నక్షత్రము. 2. వెనుకభాగము.

లుబ్ధకుఁడు. సం. వి. అ. పుం. 1. బోయవాఁడు, వేఁటకాఁడు 2. లోభియైన మనుష్యుఁడు. అత్యాశగలవాఁడు. 3. కాముకుఁడు, విటుఁడు.

లుబ్ధత్వము సం. వి. అ. న. లోభిత్వము, పిసినిగొట్టుతనము.

లుబ్ధుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) 1. లోభి, అత్యాశగలవాఁడు. 2 [illegible]వాఁడు, అత్యాసక్తిగలవాఁడు. (ధనలుబ్ధుఁడు మాంసలుబ్ధుఁడు. గుణలుబ్ధుఁడు. మొ॥)

వి. అ. పుం. 1. వేఁటకాఁడు. 2. విటుఁడు, చెడునడతగల మనుష్యుఁడు.

లుభితము. సం. విణ. (అ. ఆ. అ.) కలఁపఁబడినది, క్షోభపడినది.

లులాపము. సం. వి. అ. పుం. లులాయము, మహిషము, దున్నపోతు.

లులాయము సం. వి. అ. పుం. మహిషము, దున్నపోతు.

లులి. వి. లోటు, తక్కువ

సీ. తనకు లాగయినవెత్తంబు [illegible] పాసిక
దాలించి పాఱెటిఁగి, లోపాటంబులు మాని
లులిఁ గన్నఁ బడకున్నఁ బడఁడా మఱి పోవుఁ
బలుక యిచ్చి. ఉ. హరి. [illegible]

ద్వి. లులియను లులియును లాగును బాగు, నలవును మేలవఁ బ్రఖ్యాతి విఖ్యాతి.

పండితా. ద్వి. [illegible] పా.

జ. లులివడు, లుల్లిగాఁడు, లుల్లుఱుకు.

లులితము. సం. విణ. (అ. ఆ. అ.) 1. కదలినది. (ఇటు నటు జరిగినది చలించినది.) 2. కంపము నొందినది, తరంగములు గలదిగాఁ జేయఁబడినది. 3. కలఁతపెట్టఁబడినది, నశింపఁజేయఁబడినది. 4. చెదరఁగొట్టఁబడినది, రేఁపఁబడినది, హాని కలిగింపఁబడినది. 6. సొక్కినది, అలముచుండునది. 7. మార్గాయాసముగలది, బడలినది. 8. సొగసైనది, అందమైనది.

వి. న. కదలిక, చలనము.

లులివడు అ. క్రి. (లులి+పడు.) అదమమగు, హీనమగు.

రగడ. పొలఁతి సైఁపవు మాకు నీకయిపోలుఁబో
లులివడిన కల్లలు. పారి. 4 18.

లుల్లిగాఁడు. విణ. (√లులి) కీడ్పడినవాఁడు, అధముఁడు (శ. ర.)

లుల్లుఱుకు. వి (లులి+ఉఱుకు). అల్పోల్లంఘనము, చిన్నదుముకు.

చం. కలకరికల్లడంబు కడుఁగట్టఁడి దెమ్మోర
[illegible] మాసగ్రచ్యుతయొసలారు లుల్లుఱుకు
లాడెడి వీటిచ [illegible]జ్జులాఁడు క్రిక్కిఱియుట
నాఁ దెనుఁగునకు నీయభయంబు వశిప్రకా
రమై, మెఱయఁగ విప్రయోగమున మేలు
మెఱింగి రచింప నేర్చునన్. శా. వ్యా. 7. 69.

లుషభము. సం. వి. అ. పుం. మదపుటేనుఁగు.

లూ

లూటి = లూటీ వి. (హిం. లూటి) 1 దోఁపిడి.

ఉ. అంచుఁ బురస్కరించుకొని యందఱు నాయనతోడఁగూడ నే, తెంచిరి ఖానువందనుని తేనియతోఁటకు లూటిచేసి దక్కించుకొవంగ వేళయని కేరుచు దూఱుచుఁ దిట్టి కొట్టి దండించిరి మించి తన్మధువనీపరిపాలకు లడ్డగించినన్. రామా. 7. 9.

సీ. పుట్టతేనియఁ గ్రోలఁ బోదువు చీమల మెక్కి లూటిగైకొనదు భల్లూకగణము. చంద్రా 2. 72.

ఉ. అవశచేతసన్ జలవిహార మొనర్చుచు దర్పమొంది యిందీవరపత్రభంగములు దీర్ణతఁ జేయఁగ లూటియే యి దీనిపత్రభంగములనే గొననేరనె యంచు దత్సరశ్శ్రీ ఉరుల రచించి యందేఁగొనె వారల పత్రభంగముల్. ఉ. రా. 6. 56.

2. ఉపద్రవము.

సీ. చెఱయుఁ గొల్లయు లూటి ఒమలో లేకుండ దండెత్తివేయు శాత్రవులమీఁద నీతి. 30.

3. తప్పుడు.

సీ. లూటి నా దవుడపుండును దండువయుఁ దోఁచు. (వావిళ్ల ప్రతి పా 'దుడుకును దోఁచు'. ప్రాఁతప్రతి; తాళపత్ర ప్రతిపా. ప్రతులలో రెండు పాఠములు గలవు.) ఆం భా. 3. 48.

4 దండువు.

వ్యవ. వానికి లూటి వచ్చినది.

5. ఔద్ధత్యము.

సీ. ... దుడుకు లూటి జులుము దుంప,

గీ. గమ్మనఁగను మద్ధతాఖ్యలా ... సాం. ని. మూవ 42.

6. వ్రణరంధ్రము (శ. ర.)

జ : లూటిసేయు.

లూటిసేయు. స. క్రి. (లూటి + చేయు) బాధించు. రగడ. చామవృతవాటిఁ దిరుగఁజాలఁ జాల సౌఖ్యపూని, రాను మమ్ము లూటిసేయ రాకు రాకుమారినముచు. వరాహ 3. 92.

లూటీ = లూటి (శ. ర.).

లూడుపులు వి. బ. చెప్పులు, పాదరక్షలు. (శ. ర.)

లూత. సం. వి. ఆ. స్త్రీ 1. సాలెపురుగు. 2. చీమ.

లూతాతంతువు. సం. వి. ఉ. పుం. సాలెపురుగు పట్టు, సాలెగూడు.

లూతామర్కటము. సం. వి. అ. పుం. 1. వాలిడి కోఁతి 2 ఒకజాతి మల్లెతీఁగ.

లూతిక సం. వి. ఆ. స్త్రీ సాలెపురుగు.

లూనకము. సం. విణ. (అ. ఆ. అ) ఖండింపఁబడినది విడదీయఁబడినది వి. అ. న. 1 ఛేదనము, విభాగము, 2. గాయము. 3. రకము, విధము, జాతి [illegible] జంతువు.

లూనము సం. విణ. (అ. ఆ. అ) 1. ఖండింపఁబడినది, తెగగొట్టఁబడినది, ఛేదింపఁబడినది. 2 కోయఁబడినది (పుష్పాది). 3. నశింపఁజేయఁబడినది. 4. కొఱుకఁబడినది, కొఱికి తినఁబడినది. 5. గాయపఱుపఁబడినది.

వి. అ. న. తోఁక.

లూమము. సం. వి. అ. న. తోఁక.

లూమవిషము. సం. వి. అ. పుం. (తోఁకను విషముగలది.) వృశ్చికము, తేలు.

లూలామాలము. వి. 1. వంచన, మోసము.

కం. ఆలాగునఁ గొనిపోయి నృపాలప్రియపాన్పు క్రిందఁ బాదుకలిడి యా, లూలామాలపునాలి గయ్యాళి తనుం గానిదానియటువలె నుండెన్. సా. శ. 2. 186.

కం. లూలామాలపుమాటలు, చాలు ననిన వలిగి తననిజంబగురూపం, బాలోనఁ దెలుపవలెనని, నీలగ్రీవుఁడు నిటలనేత్రముఁ జూపన్. కాళ. 3. 170.

2. చేష్టాభేదము.

ద్వి. అల్లమ విని వవ్వి యానౌను మాయ. కల్ల సత్యంబులు కపటకృత్యంబు, లటవటంబులును లూలామాలములును, కుటిల కుత్సితములు కుంచిమారములు, మటుమాయతనములు మందు మ్రాకులును, నటమటంబులును మున్నైనచైదములు.

ప్రభులిం. 2. 50 పా. 8 పం.

లె

లెంక = లేఁక. వి. 1. యోధుఁడు.

సీ. .. గీ. ... భటుఁడు పగఁగు జోదవ లెంకన బంటనంగ ... ఆం. భా. 2. 184.

సీ. సీటార నెదిరిన నేలజేజేదంట తేజెల్ల నడఁచిన దిట్ట లెంక. అచ్చ. రా. అయో. 93.

గద. ... అఘ బలసంపన్నులగు లెంక నాయకులు పి. శకుం. 2. 225.

కం. ... అడరెడు లెంకలకు మున్న యతిరయము వనే ... దశకు. 12. 38.

2. (క. లెంక) పరిచారకుఁడు.

గీ. నాకు ముయ్యేడుతరములనాటనుండి. లెంక నీవన శౌర్ధుఁ డహంకరించి ..

ప్రబోధ. 3. 27.

ఉ. లెంకఁగ నేలుకోఁగలదు లే మగనిం దరితీపు సేసి.

విజ. వి. 3. 34.

జ : లెంకకాఁడు.

లెంకకాఁడు వి (లెంక + కాఁడు స్వార్థమున) సేవకుఁడు, పరిచారకుఁడు

ద్వి. కల్లిబాఘుని లెంకకాఁ డితఁ డనంగ.

పండితా. దీక్షా. 84 ఐ .

లెంగి. వి సేవకుఁడు, దాసుఁడు (దీనికి శైవగ్రంథములందే ప్రయోగము కన్పడుచున్నది)

ద్వి. బసవన్న లెంక నే బసవన్న లెంగి.

పండితా. దీక్షా. 4 పా.

ద్వి. జంగమలింగంబు చనఁజూచి చూచి, వెంగలి కూడునే లెంగిగాఁ దలఁప.

పండితా. పురా. 95 పా.

విశే. క్షుద్రుఁడు, నీచుఁడు

ద్వి. సంగతి లింగప్రసాదైకసుఖులు, లెంగి మనుష్యుల యొ గిల్లు డింద్రె.

పండితా. మహిమ. 398 పా.

ద్వి. లింగవంతులుగాని లెంగుల కతని, యంగణాంతరమున కరుగరా దనుచు.

బస. పు. 2. 393 పం.

ద్వి. లింగవంతులుగాని లెంగుల కీశ్వ, రాంగణమ్మున కెట్టు లరుదేరవచ్చు.

బస. పు. 3. 396 పం.

లెంగిలి విశే. ప్రియమైనవాఁడు, ఇష్టుఁడు.

ద్వి. . సుఖలీలఁ జనివట్టి యశియ, దంగుళిమారయ్య లెంగిలి బంట.

బస. పు. 4. 972. పం.

లెంటు. వి. పట్టికము, ఒకదినుసు తెల్లజాయి.

లెంప. వి. 1. చెంప (శ. ర.).

(వ్యవ.) శాఖలు ప్రేలిన లెంపలు వాయింతురు.
2. ప్రక్క (శ. ర., బ్రౌ.).

జ · లెంపకాయ.

లెంపకాయ. వి. (√లెంప) చెంపదెబ్బ.

(శ. ర., వా.)

లెంబి = లంబి. వి. కుటుంబము. (శ. ర.)

లెక్క. వి. (సం. లేఖా క. లెక్క) 1. సంఖ్య

ఆ. లెక్క కెక్కుడైన మిక్కిలిసిరి గల్గి, నెన్నికోట్లపడగ లెత్తరామి, నపరిమిత ధనంబులను వ్రాలి పడగలు, గట్టు వైశ్యజనముపట్టణమున.

విక్ర. 1. 75.

ఆ. లెక్క కెక్కుడైన రొక్కంబుఁ దడుగని కొలుచుగలదు ప్రోలికోమటులకు

నీలా. 1. 37.

గీ. మీలు తామరపూలు క్రొమ్మెఱుఁగుచాలు.
తరుణమృగి నేలు తరుణి నేత్రముల డాలు,
తొమ్మిదవలెక్క వ్రాలు పీన్దోయి మేలు,
పలుకుల హొరంగు కపురంపుఁ బలుకెసంగు.

కృష్ణ. 4 59.

2. అంకె

గీ. పదియు నెనిమిది విద్యలీ పద్మనయన,
శ్రవణముఁ జేరి యర్థమర్థము గ్రహించె,
నంత తత్కర్ణగంభీరవారిలేఖ, యడిగెదా
వీనులందుఁ దొమ్మిదవలెక్క
నైష. 3. 184.

చం. జలరుహగంధి వీనుల పసల్ నవసంఖ్య
నదేమి లెక్కనున్ ... విజ వి. 1. 73.

3. గణితము.

సీ. ... గణితంబు లెక్క నాఁగన దనర్చు.
ఆం. భా 2. 188

(వ్యవ.) ఈతఁడు లెక్కలలో గొప్పవాఁడు లెక్కల పొత్తము.

4 చొప్పు, వంతు.

కం. శిశువులఁ గంసుని యెగ్గుఁబడి దేవకి నిఖిల
దేవతాంశము దనకేర్పడ నేఁట నొకని
లెక్కను, గొడుకుల నెనమండ్ర నొక్క
కూతుం గనియెను భాగ. 10. పూ. 44.

గీ. ఇఁక మూఁడేండ్లకునుగాని యేఁతవింప, నన్ని
దినములు దిన మొక్కయావులెక్క, ధరణి
దేవోత్తములకును దానమొసఁగు, మట్లు
చేసిన నాకు జయంబు గలుగు,
వి. పు. 6 320.

5. ధనము, సొమ్ము.

ద్వి. కాటిపాపనికేలి కరుణ నీమీఁద, లేకున్న
నాకిచ్చు లెక్కకుఁ జెల్లుఁగైకొందు నిమ్ము
నీకట్టినమినుకు
ద్వి. సారం. ఉ. 2186. పం.

మ. సదలెన్ భానుఁడు పశ్చిమాంబుధికి వైశ్యా
పూఁటకూటింటికిన్, గుడువం బోదమె లెక్క
యిచ్చి కడు నాఁకొన్నార మిప్పట్టునన్
క్రీడా 155.

గీ. ఒకతె గ్రోలియు మైరేయ మొల్ల లెక్క,
మరల నిమ్మని దాని వేమరును గవలె.
శుక. 1. 120.

6. పద్దు, ఆయవ్యయపట్టిక.

ఉ. ఇట్టొనఁగూర్చి వైశ్యునకు నిచ్చి చన న్మతి
ఫుచ్చి, చౌకముల్ వెట్టుచు .. వడ్డి లెక్క
లటు పెట్టుచు ... ఆము 6. 70.

సీ. కొలుచువారల నోరు గొట్టి లెక్కలు వ్రాసి
హారువుమీఱఁగ మణియములు చేసి.
శుక. 3 375.

సీ. లెక్కలు లిఖియింప లేఖకాధిపుఁడు పాంబు
గావింపఁ బావకుండు. శా 6. 128.

7. లక్ష్యము.

గీ. ఇతరదుర్బలమృగపంక్తు లేమి లెక్క.
మనుచ 4 64.

సీ ... అస్త్రములకుఁ, జే. బాణములు వెచ్చ
వెట్టక బ్రతికిపోవ, లేఁడికి నాకు నరుఁ
డేమి లెక్కయనుచు. రాఘవ. 4. 328.

జ : లెక్కకాఁడు, లెక్కకుమిగులు, లెక్క
గొను, లెక్కసేయు, లెక్కించు, లెక్కుడు.

లెక్కకాఁడు. వి. (లెక్క + కాఁడు) గణకుఁడు లెక్కలు వ్రాయువాఁడు

సీ పై లెక్కకాండ్రను బైకొన్న పోషించు
లెంక విశ్వాసంబు బొంకుజేసి.
ద్వా. 11. 98.

లెక్కకుమిగులు. అ. క్రి. (లెక్కకున్ + మిగులు) లెక్కకు మిక్కుటమగు, అసంఖ్యమగు.

చం. ముగురును నాకుఁ జూడఁగఁ ద్రిమూర్తులు
తప్పదు లేఁ [illegible] మున్, బిగరుప నొక్కఁ
డెత్తుక [illegible] నేఁగుట యెట్లు లెక్క
కున్, మిగిలిన యవ్వొక్కఁ డవమానించి [illegible] చుట
యెట్లు ... జై. భా. [illegible] 43.

లెక్కగొను. స. క్రి. (లెక్క + కొను) లక్ష్యపెట్టు.

కం. చక్రధరు లెక్కగొనఁడు పరాక్రమనిధి
యర్జునునకు రాధేయ సుతాగ్రజను మెదు
రుగఁ గొని ... భా. [illegible] 1. 319.

కం. లెక్కగొన వరుఁ గృష్ణుని, నుక్కఱఁగ
బిగించి మూర్ఛనొందించె ధరన్, ద్రొక్కి దల
వైచి హయము, న్నొక్కొనఁ గొనిపోయి జన
కునింగని మ్రొక్కెన్. జై. భా. 7. 190.

గీ తాఁకి బెడిదంపు ములుకులు దఱుచునింప,
నక్కడిఁదిజోదుడాతని లెక్క గొనక, వాని
తేరును మావుల నోనడంచి, యడరుటయు
వాఁడు చంపునఁ బుడమి కుఱికి.
అచ్చ. రా. యు. 366.

లెక్క(లు)వెట్టు. స. క్రి. (లెక్క + పెట్టు)
1. ఎంచు, గణించు.

గీ మృడునిచే నిట్లు కోపానఁబడి కలఁగి, గంగ
దరినుండి నిజశిష్యగణముతోడ మద్గురు స్వామి
సకలధర్మజ్ఞుఁ డపుడు, పృథివిఁగల తీర్థముల
లెక్క వెట్టిచూచి భీమ. 2. 3.

(ఇట వరుసగా అని భావము.)

సీ కాలంబుకొలఁది లెక్కలు వెట్టనేరక చిత్ర
గుప్తాదులు చిక్కువడిరి కాశీ. 1 137.

శా శ్రీశైలంబున సేతుబంధమునఁ గాంచిం
గుంభకోణంబునన్, గాశిన్ ముందరఁ గాళ
హస్తి నిఁక లెక్క ల్వెట్టఁగానేల నా, నా
శైవస్థలులన్ వసించితిమి కాంతా నిన్నుఁ
బోలంగ రా, కాశీతాంబునిభాస్యలం గనము
లోకఖ్యాతశీలంబునన్. వరాహ 6. 18.

2 లక్ష్యముచేయు.

శా. నావారంబులు గూడ నొక్క మొగమై
నానాస్త్రసంతానవృష్టుల్, వైవన్ వారల
లెక్కఁ బెట్టక ప్రభావస్ఫూర్తి శోభిల్లఁగా,
వేవేగంబున శంఖ మొత్తిన భయావిద్ధూతులై
పాఱ .. చిత్రభా 5. 99.

లెక్కసేయు స క్రి (లెక్క + చేయు.) 1 లెక్క
పెట్టు, గణించు.

ఉ. ఎందఱు రాజు లీయవని నేలినవారిఁక నేల
నున్నవా, రెందఱు లెక్కసేయఁ దరమే
పరమేష్ఠికినైన ... కవిరా. 1. 131.

2. లక్ష్యపెట్టు

చం సకలుఁడు కాలకూటసహజన్మ సుధాకరుఁ
డంద్రు నిక్కమా, నాకో యిదియంచు
నోసితమయూఖ నిను దెలియంగఁ గోరి
యూరక యటు చేరినంతఁ దలప్రాణము
తోఁకకువచ్చె లెక్క సేయక తిగ్మ్రమింగెనేని
యకటా యలరాహువు మన్కి గాంచునే.
సారంగ. 2. 174.

చం. వరుఁడని లెక్కసేయఁడు మనంబున శాత్రవు
నమ్మహాత్ముఁచే, యురణముఁ బెక్కుచోట్లఁ
గనియున్ మననాయకుఁ డేమిచెప్ప ...
రాఘవ. 4. 192.

లెక్కించు. స. క్రి (√లెక్క) 1. ఎంచు,
లెక్కపెట్టు.

సీ. కూడి జలక్రీడ లాడుచోఁ గడఁగి యా ధృత
రాష్ట్రతనయుల నతులశక్తి, లెక్కించియుఁ
బడంత్ర నొక్కొక్క భుజమున ...
భార ఆది 5. 168.

గీ ... క్రింద గెలిచిన గ్రావాలు లెక్కింపు మనక,
తప్పనాడక తొల్లింటి దారి చెడక
ఉ హరి 3. 124.

2. ఎంచిచూచు, విమర్శించు.

ద్వి కావున రాఘవజ్యాపాలమణికి, తే వసా
ధ్యంబులు లెక్కింప నెందు.
రం. రా కిష్కిం. 200 పు. 20 పం.

ద్వి లెక్కింప నపకీర్తిలేనిజీవనము, నిక్కంబుగా
నొక్క నిముసంబు చాలు.
ద్వి. హరిశ్చ. ఉ 227 పం.

3. లక్ష్యపెట్టు.

కం. ఎక్కడిమగఁ డెక్కడి సఖు, లెక్కడి నీ
యత్తమామ లెక్కడి చుట్టా, లిక్కొలఁది
దొడ్డ కొంచెము, లెక్కింపకు మరునిహోవళిం
బడువేళన్. హంస. 1. 101.

4 ఆరోపించు.

గీ. పొత్తుగా నాడి యోటమి పొత్తువారి, మీఁద
లెక్కించి వంచన మెఱయువారు.
దశకు. 5. 65.

లెక్కిడు స. క్రి. (లెక్క + ఇడు) లెక్కపెట్టు,
గణించు.

కం. ... మునుకొని లెక్కిడని జపము ముఖ్యం
బగునే. విక్ర. 5. 83.

తెప్ప = తెప్పము¹. వి. (క. తెప్ప) లక్ష్యము, (చ. ని, శ. ర.)

సీ. ... తెప్ప యనంగ గుఱి యనఁగ బతవ
లక్ష్యాభిధానంబు ... ఆం. భా. 2. 212

తెప్పము¹ = తెప్ప. వి. లక్ష్యము, గుఱి

కం. మీ పుష్పగంధి నెయ్యపుఁ, జూపులకును
తెప్పమైన సుకుమారవపు,శ్రీ పెంపునఁ
దనరిన వసు, ధాపతిసుతుసఖుఁడ నింద్ర
దత్తాహ్వయుఁడన్. భోజరా. 3. 240.

కం. అప్పుడు నరపతి యిప్పటి, యప్పడఁతుక
యొందుఁ బోయె నాశ్చర్యం బీ,చొప్పు
కలయొ నిజమొ యనుచు, తెప్పంబయ్యెను
మదనుశిలీముఖములకున్.

కేయూర. 4. 24.

ద్వి. అభిముఖుండై హృదయాబ్జకర్ణికను, తెప్ప
మౌ దన ప్రాణలింగంబు నెజ్జ, నుప్పరిం
చుడు తతియోరులింగంబు.

పండితా దీక్షా 59 పా.

తెప్పము². వి. (సం. లేపః) సున్నము మొదలగు వాని పూఁత.

సీ. ఆయతీశ్వరుఁ డంత నతిరమ్యమైన యా
తెప్పంపుఁ బూఁబోఁడి యొప్పు చూచి.
కళా. 8. 169.

తెమ్మ = తే³. అవ్య. 1. తర్జించుట (ఇది మొదలు తేచు ధాతు ప్రార్థనార్థక రూపమయ్యెను క్రమముగా అవ్యయముగా మారినది)

మానినీవృత్తము అంతమదింపకువేయని పల్కిన
నాతమదింపకువే యనుచున్, గంతు లడంచెద
తెమ్మని పల్కి నగంతు లడంచెద తెమ్మనుచున్.
కళా. 3. 195.

2. కానిమ్ము, కానీ. (పక్షాంతరాంగీకారమును దెలుపును.)

మ. ఇది భోజాత్మజ కిచ్చినం గినుకతో
నేమంచు నూహించునో, మది సాత్రాజితి
దానికే నిపుడు ప్రేమం బంపినన్ దీని నెల్లి
దమంజేసినజాడ దోచునొకో యా తెమ్మిందు
నేమనిక్కఁ జెల్లదువో యేరికిఁ బంపఁగా ననుచు
లీలన్ రుక్మిణీకాంతకున్. పారి 1 54

తెయ్యంబు. వి. (సం. స్నేహః) నెయ్యము, స్నేహము.

గీ. పాలు నేయును గూడినభంగివోలె, నొనరి
తెయ్యంబుతోఁ గూడియున్న భటుడు ...
కు. సం. 11. 623.

తెన్న. వి. 1. క్షేమము, కుశలము.

మ. చెలువంబే విను వీటి నీటరులకున్ జేజేల
కున్ తెన్నయే ... చం. రా. 2. 20.

ద్వి. నీ తెన్న నా తెన్న నీకైనలేమి, నాలేమి
గావ నానావిధంబులను.

రం రా. అయో. 69 పా 16 పం.

గీ. ... అమ్మ కుశలంబె సాధ్వి యనామయంబె
దేవి భద్రంబె తెన్నలా పూవుఁబోడి ...
కాశీ. 2. 71.

గీ. క్షేమ మగు లగ్గు తెన్న మేల్ సేమ మనఁగ.
ఆం. భా 1. 98.

2. మేలు.

గీ. పసిఁడిమృగము నిక్కంబైనఁ బట్టి తెచ్చి,
జనకసుతకోర్కి దీర్చెద నమ్మదమున, లేక
మాయామృగంబైన లీలఁ ద్రుంచి, హిత
మొనర్చెద మునులకు నెట్లు తెన్న.
భా. రా. అర 2. 44.

గీ. ఎఱిఁగినవి నాల్గు నొడువ నేమయిన తెన్న
ఆము. 4. 68.

3. మంచిపని, యుక్తకార్యము

కం. ఆలోక దాన మన భూ,పాల నగగు దీప మీగి
భావము సద్ధ,ర్మాలోకనశీలఁ బగు, నా తెన్న
యొనర్చినట్టి యతనికి నధిపా
భార అను. 4. 18.

విశే. 1. క్షేమయుక్తము

సీ. వేదసంచోదిత విప్రకృత్యంబులు తెన్న
లయ్యెడు నవి లేక యున్నఁ జెడియెడు

లెస్సైనఁ జెడినను రాజున కగుఁ బుణ్య
పాపంబు లగ్గలములు.
భార. శాం. 1. 275.

గీ. .. లెస్సయుండునె గృహకర్తలేనిబ్రతుకు.
మనుచ. 3. 129

సీ ఎంతలెస్సగనున్న నంతవేడుకె కాని ప్రజల
కల్మి కసూయపడుటలేదు.
విజ. వి. 1. 22.

2 యుక్తము, మంచిది

ఉ. ... తల్లీ వినవమ్మ యీ జగములెల్ల సృజింప
భరింపనొంపజాల్దైవత లెట్లు వర్తిలిన లెస్స
వుగా కివి చెల్ల వేరికిన్.
సారంగ. 2. 120.

చం. ... విభేదవృత్తి నామనమున లేదు పాండవ
సమాజము మీరును నొక్కరూప కావున
నిది లెస్సమాట దగవుం దలపోయఁగ ..
భార. ఉద్యో 1. 97.

3 రుచ్యము రుచిగలది.

సీ. లెస్సారయఁగా కదళీశాకపాకముల్ మఱి
హరించెనే దా మనసు గినసు.
రా. వి. 2. 105.

కం చక్కెర గలుపుక తింటే, ముక్కినతవుడైన
లెస్స మోహముగలచో, వెక్కురుజానిన
యైనన్, మక్కువతో దివ్యభామ మహిలో
వేమా. వేమ. 2. 85.

4. శ్రేష్ఠము, ఉత్తమము

చం. ప్రియ మెసఁగం దగం బిలిచి పెట్టెడుకూడది
లెస్సకూడు... భార. ఉద్యో. 3. 222.

కం. అనుటయు వైశంపాయనుఁ, డనఘా లెస్స
కథ యడిగి తచ్ఛ్రుతశుభలాం, ఛనామధామ
మాత్మం, గొనియాడి ...
హరి. ఉ. 5. 103.

ఆ. దేశభాషలందుఁ దెలుఁగు లెస్స.
ఆము. 1. 15.

5. సులభము, సుఖప్రాప్యము.

కం. జ్ఞానమ యింధనముగ విజ్ఞానాగ్నిం బ్రబలఁ
జేయ జరయు మరణమున్ నానావిధదుఃఖం,
బులు, లేని యమృత మధురంబు లెస్సై
తోఁచున్. భార. శాం 4. 317.

6. అనుకూలము.

గీ, మనువు లెస్సయియుండెఁబో మానవతికి.
హర 4. 28.

ప్రా. వి. చక్కఁగా.

ఉ కావక రాజుచిత్తము వకావకలై తెగఁ
జూచునట్టు లాహా విపరీతమైన పలుకాడెద
వంటివి ము న్వినాశకాలే విపరీతబుద్ధి
యని లెస్స బయల్పడఁ జెప్పినారెకానీ
విధి యాడుమీ యనఁగ నీవిధి నాడెదు
సుమ్ము భామినీ సారంగ. 2. 142.

ఉ. అంచు నతఁడు వల్క దరహాసతఁ జెక్కిలి
గొట్టి లెస్స పండించితివోయి దాసరి ...
ఆము. 6. 40.

కం అనిన న్మఱియుం జదివించినయట్లనె
చదువ లెస్స శిక్షింపక చెప్పినరీతిఁ జదువఁ
డని .. దశా. 4. 148.

అవ్య. ప్రశంసార్థకము.

చం. ... లంచమిచ్చి వే, పిలిచి తలార్లచేత నని
పించిన దిట్టుల నీకు వాళముల్. దెలియక
వెఱ్ఱిరాజ యిది లెస్సనిజం బని నమ్మి
నాఁడవే. సారంగ. 3. 207.

(ఇట వ్యతిరేకలక్షణచే నిందార్థకము)

చం. వికవికనవ్వి యక్కపట విప్రకుమారుఁడు
మేలు లెస్స వానికి నయి రాగబంధమును
నిల్పె మదిం దరళాయతాక్షి ...
హర. 4. 27.

సీ. ... ఒగి లెస్స యనఁగ సాధూక్తి దనరు.
అం. భా. 3. 67.

జ : లెస్సఁదనము, లెస్సవాఁడు.

లెస్సఁదనము. వి. (లెస్స + తనము) మంచి
తనము, యోగ్యత.

కం. బాలసఖుండవు నాకును, నీ లెస్సఁదనంబు
వేము నీతివిడిచి దుశ్శీలురమగుటయు శైశవ,
లీల మొదలుగాఁగ మును దెలియదె నీకున్.
భార. ఉద్యో. 1. 878.

లెస్సవాఁడు. విశే. (లెస్స+వాఁడు) యోగ్యుఁడు.

కం. నిను లెస్సవానిఁగాఁగన్, వినినాఁడంగావ
నాణువిభవము సర్వం,బును నీకిచ్చితిఁ జిర
జీవనసౌఖ్యము నొందు మనుండవ యని
నెమ్మిన్. హరి ఉ. 8. 240.

లే

లే¹. అ. క్రి. కలుగుధాతువునకు వ్యతిరేకమున ప్రాయికముగా వచ్చు ఆదేశము.

ఉదా : లేఁడు, లేరు, లేదు, లేక. లేవడి.

(లేనివియగు, లేనివాఁడగు)

గీ. .... నీవును మున్నువోలె, నిలువరింపంగఁ
దగినాఁడు నిలుపులేవ ..
భార ద్రో. 5. 326.

మ. అలినా యేటికి .... వలపేఁడుం గృపలేఁడు
కీడ్పులు దుర్వారంబు లెట్లో కదే ...
భాగ. 10 పూ. 1129.

ఉ. ఎవ్వతె వీవు భీతహరిణేక్షణ యొంటిఁ
జరించె దోటలే, కివ్వనభూమి భూసురుఁడ
నేఁ బ్రవరాఖ్యుఁడఁ ద్రోవ దప్పితిన్,
గ్రొవ్వున నిన్నగాగ్రమునకున్ జనుదెంచి
పురంబుఁ జేర నిం,కెవ్విధిఁ గాంతుఁ దెల్పఁ
గదవే తెరువెద్ది శుభంబు నీకగున్.
మనుచే. 2. 39.

(ఉండదు. ఉండఁడు)

కం. కలవారెల్లను మగిసిం, కలిగియు లేఁడ యెవ్వఁ
గుణకర్ణుఁడు వీరిం, దెలుపుదు నీ ..
భార అర 7. 93.

చం ... సంగరమున లేరు హంసడిభకప్రతివీరు
లనఁగఁ బొంగుచున్.
ఉ. హరి. 4 17.

ఉ. స్వామిహితంబునన్ సమదశాత్రవభంజన
శక్తి బంధురతానుమానీయసంపద వసంత
సమాగమ ఫుల్లమల్లికా, స్తోమ తుషార
పాండుర యశోగరిమంబున ధర్మశీలతన్,
మామిడిమంత్రిఁ బోల మఱి మంత్రులు లేరు
వసుంధరాస్థలిన్. నైష. 1. 24.

కం. ప్రేమానుబంధ మిరవుఁ, గేమాగ్రమునఁ గొదువ
లేదుఁడీ యనినట్లా, భూమిసురు లవ్వరు
నకు, వామాక్షికిఁ గొంతుముడులు వైచిరి
వేడ్కన్. (లేదు + చుఁడీ. ఈ. ఇట చు
లోపము.) ఇందు. 6. 58.

సీ. గుణము వికారంబుఁ గోరికయును లేని నీవలన
జగంబు నెలిజనించుఁ, బ్రబ్బులేదగువంచుఁ
బలుకుట దప్పుగాదు ...
భాగ. 10. పూ 128.

సీ. ... నిందాభినుతులు, హింసయు నాత్మ
ప్రశంసయు లేవు భూతంబులయందెల్ల దయ
ఘటిల్లు. భార శాం 5. 228.

చం .. ఉమ్మలికయు మబ్బు నాదుమది ముందున
కైనను లేదు వాసవా.
భార శాం. 4. 394.

కం. తమ్ముఁ దనతమ్ములను నా, కన్నకొడుకులట్ల
తలఁతుఁ గాని విభేదం, బెన్నఁడు నామది
లేమికి, వెన్నుఁడ దైవంబు సాక్షి వినుము పలి
కెదన్. భార. ఉద్యో. 3. 193.

(మజ్యంతక్రియ ననుప్రయుక్తమయి చాలదు, ఓపదు, చాలఁడు, ఓపఁడు అను నర్థము నిచ్చును.)

కం. పాపంబుఁ బుణ్యమును దృష్టాపరులకు
దుఃఖ సౌఖ్యసంపాదు లగున్. భూపాల
విస్పష్టులు [illegible] రేపు లగుట వా[illegible] లేవా
ఫలముల్. భార. అను 1. 145.

చం. అ[illegible] యధీతి[illegible] ములు నా[illegible] ణంబు ప్రచా
రణంబుగాఁ, గలుగ నుపాధిభేదము[illegible] గాఢ
మతి న్నిగమూదత్రైవ [illegible] పదునాలు
గిటికి నశం దొనరించెఁ [illegible] తత్త్వము,
దెలియగలేము [illegible] ణము దీనికి నెమ్మెయిఁ
జర్చ చేసినన్. నైష 1. 45.

గీ. నెలఁతకుచకుంభయుగళము డియు వియోగ,
జలధి యీఁదింపలేదయ్యె సఖుల నంచు, చున్న
పన్నిట వెల్లిలోఁ గొన్నశతవ, ము పకది లాఘ
వమునఁ దేలింపఁగలదె ఆము 5. 151.

వ త్రి. పొందకుండు.

ఆ. కర్మఫలములేదు కర్మఫలాప్తికిఁ, గారణంబు విధియుఁ గాదవంగ, నెంతయొకులేనె యార్తనై విధిచెడ్డు, కలిసిపలికితిం బ్రియంబు దప్పి. భార. అర 1. 281.

ఎంతకులేఁడు = ఎంతకు సమర్థుఁడుకాఁడు.

ఉ. ఎంతకులేఁడు నారదమునీంద్రుఁడు శౌరి వినంగ రుక్మిణీకాంత వినంగ నేను వినఁగాఁ బలికెన్ బతిఁగూర్చుచావ నా, యంతటివారు లేరని... పారి 1. 60.

పొట్టకులేక = తిండికిలేక.

ఉ. ఎట్టిపురాణముల్ పదియునెన్మిది జెప్పితి వెట్టు పొట్టకులేక తిట్టెదవు పుణ్యగుణంబుల రాశిఁ గాశికన్ కాశీ. 7. 192.

లేనివాఁడు = దరిద్రుఁడు.

ఆ. కంబుకంఠి నీవు కలవాఁడు గలవాఁడు, లేనివాఁడు నీవు లేనివాఁడు. కాశీ. 3. 47.

సా. కలవాఁడు గాదె తీయునప్పటికి లేనివాని ప్రాణము పోయినది.

జ : లేవడి

లే² విశే. లేఁతశబ్దము యొక్క లుప్తశేషరూపము.

ఉదా. లేఁగొమ్మ, లేఁబచ్చిక, లేమావి, మొ॥ (చూ. లేఁత.)

క్రి. విశే. అల్పముగా.

ద్వి. లీలఁ బయ్యెదకొంగు లే జాఱవైచి. ద్వి. పరమ. 4. 294

లే³ = లెమ్మి 1. నిశ్చయమును దెలుపును.

రగడ లేమ జాదిపువ్వు మొగ్గ లేదులే దురాశ గాని, చామవృక్షవాటిఁ దిరగఁ జూడఁ జాలు సొలపుమాని. వరాహ. 8. 92.

ఉ. లెంకఁగ నేలుకోగలదులే మగనిం దిరితీపు చేసి ... విజ. వి. 3. 34.

2. పరిహాసమును దెలుపును.

సీ. చెలి పెండ్లికతఁ జెప్పఁ జెవియొగ్గి వినవేమి కలదులే యని గేలిసలిపె భద్ర. విజ. వి. 3. 28.

3 అనాదరమును దెలుపును.

మ. శివలింగార్చన మెందుఁబోయెడుఁ దపస్విత్వమ్ము నెందే నుపద్రవముం బొందదులే ... హర. 7. 65.

దండకము ... జీవింప,బోరామిఁ గావింపఁగా రాదులే కాదులే వాదులేలా .. భోగినీదండకము.

ఆ. ఈనుబుద్ధిమాట లెంతలేయని పోయె, దీసుబుద్ధి నిడుఁజూమీ లతాంగి. సారంగ. 2 24.

లేండము. సం. వి. అ. న. మూత్రము, పరీషము, మలము.

లేఁక = లెంక. వి. 1. సేవకుఁడు.

గీ. లేకయుండిన విసివి యా లేఁకలు. అచ్చ. రా. యు. 227 (శ. ర. పా.)

గీ. లేవకుండిన విసివి యా లెంక లప్పుడు. మద్రి. పా.

లేఁగ వి. (లేఁత + కానుపు) క్రొత్తగాఁగలిగిన దూడ, తర్ణకము, దూడ, వత్సము.

(ఇది కొన్నిపట్ల వృత్తియందు భావవిభక్తికముగా కన్పడుచున్నది. చూ. లేఁగటిపడ్డ)

గీ. ... తనరు లేఁగ యనంగఁ దర్ణకంబు. అం. భా. 2. 262.

కం. ఒకనాఁడు గో వొకటి లేఁగకుఁ జన్నిచ్చుచును దానిఁ గనుఁగొని ... భార. అను 3. 85.

ద్వి. లేఁగలఁ బుడుకుచు లీలఁ గేతయ్య, మూఁగి యర్చుచు మేఁత ముట్టకుండుటయు ... బస. పు. 7. 625.

చం. ఇది యొకమంచిలేఁగ వినుఁ డెంతయు నొప్పెడు నంచు దాన తత్పదములు దోఁకయుం బిగియఁబట్టి చెలంగి వెలంగ బ్రమానితో, నదియుఁగ నొక్కపెట్టుగొని చంపెఁ గుమారుఁడు లేఁగరక్కసుం, గుదలుకొనంగ బాలకులు కోయని యార్వ నఖర్వలీలతో. భాగ. 10. పూ. 435.

లేఁగంపు. వి. (లేఁత + కంపు) కొంచెము పరిమళము

ద్వి. తుమ్మెదల్ వెన్క వాతులు దొల్పొల్చి
కమ్మనితే గంపు గవియునో యనుచు
పండితా. పురా. 90 పా

లేఁగటా(టియా)వు. వి. (√లేఁగ) లేఁతదూడ గల యావు, ధేనువు

గీ. పేరుకొని లేఁగటావులఁ బిలిచిపిలిచి, పిచ్చ
లించుచు, గ్రేపుల విడుచువాని ...
వి. పు. 7 337.

చం. పసుపడు లేఁగటాలపిఱిఁ బాయని యిండుల
దొడ్డి మందలం దనియఁగ జూపెదన్ ....
చెన్న. 3. 73.

లేఁగటిపడ్డ. వి. (లేఁగ+పడ్డ) క్రొత్తగా యీనిన ఆవుపెయ్య.

ద్వి. ... పదిలక, గొడ్డును లేఁగటిపడ్డయై యపుడ.
గడ్డుగ నిండారఁగాఁ బాలు గురిసె.
పండితా. పురా. 133 పా.

లేఁగవను = లేఁగౌను. వి. (లేఁత + కవను) సన్నని నడుము.

చం. చెదరిన ముంగురుల్ తఱుచు చెమ్మటఁ
దోఁగిన తళ్కుఁ జెక్కులున్, వదలినకప్పుఁ
గొప్పు పసివాడిన మేనొకయింతజాఱుప,
య్యెద యసియాడు లేగవును నిట్టటుఁ
దొట్రిలు పద్ద్వయంబుఁ బెల్లొదవెడి
యూర్పులుం గల తలోదరిఁ గన్గొని
రాముఁ డిట్లనున్. ఉ రా. 6. 65.

లేఁగసవు. వి. (లేఁత+కసవు) బాలతృణము (వ్య. వి.). (శ. ర.)

లేఁగారము. వి. (లేఁత + కారము) కొలఁదికారము, అల్పమైన కారము.

సీ. కమ్మవీడెంపు లేఁగారంబుగల మోవి కండ
చక్కెరపానకంబు లిచ్చి. వాల్మీ. 2. 79

లేఁగౌను = లేఁగవను వి. (లేఁత + కౌను) సన్నని నడుము.

కం. లేఁగౌఁదీఁగె నితంబము, వ్రేఁగునఁ ద్రెవ్వు
టయుఁ గని విరించి బిగింపన్.
అము. 5. 28.

సీ. కృశదైన్యజాతి వర్ధిలు నిటులనురీతిఁ గల
కంఠి లేఁగౌను బలితమయ్యె.
ఉ రా. 2. 137.

లేఁజిగు(వు)రు. (లేఁత + చిగురు) మృదుపల్లవము.

సీ. కొమ్మ లేఁజిగురాకుఁ గెమ్మోవి చవిగొని
యమృతంబు నీరసమని తలంతు
శుక. 3. 48.

లేఁజూపు. వి. (లేఁత + చూపు) మృదువైన చూపు.

గీ. దమ్మికేలుండఁ బెర కేల దండయిచ్చి, లేము
లుడిపెడు లేఁజూపు లేమతోడ
ఆము. 1. 12.

లేఁజెక్కులు. వి. (లేఁత + చెక్కులు) కోమలము లగు కపోలములు.

సీ. తొలిచూలి జవరాలి తళుకులేఁజెక్కుటద్ద
ములతోఁ దులఁదూఁగు దంతరుచులు.
దశా. 2. 229.

లేఁజెమరు. వి. (లేఁత+చెమరు) చిఱుచెమట.

చం. అలికుల వేణి యొక్కతె రతాంతమునం దవ
యంగవల్లికన్. పులకలు చొక్కు లేఁజెమరు
పుట్టఁగ నేగి నరేంద్రుఁ జూడ నా ఫలకలు
చొక్కు లేఁజెమరుఁ బోవక యిట్టులనుండె.
మనుచ. 5. 66.

లేఁజెఱకు. వి. (లేఁత + చెఱకు) కోమలమగు చెఱకు, ఏపుగల చెఱకు.

కం. చిలుకల తేరును గోకిల, బలములు లేఁజెఱకు
విల్లుఁ బ్రసవాస్త్రములున్, దొలఁగించిన
మరుఁడో యన, విలసితగతి నృపు రాజవీథిఁ
జరింపన్ శుక. 1. 121.

లేఁత విశే. 1. పసి, తరుణము. (దీనికి తరుణమైన అనియే యర్థమైనను వ్యుత్పత్తియందు కొంచెము, చిన్న, తిన్న, తేలిక, పలుచ, మెత్త, సన్న

మున్నగు ననేకార్థములు వచ్చును వృత్తియందు దీని మొదటివర్ణముమాత్రము శేషించును. అవు డుత్తరపదము పరుషాదియగునేని దీనికి నుగాగమంబడును

ఉదా: లేఁత + కొమ్మ = లేఁగొమ్మ, లేఁత + కప్పు = లేఁగప్పు మొ॥

సీ. బలుపాఁపతలచుట్ట లలవరించినవారు లేఁత చందురులఁ దాలిచినవారు.
పాండు. 1. 165.

(శ్రీకృష్ణుఁడు) గీ. జాంబవతియను దేవికి సాంబుఁ గనియెఁ, నక్కుమారుండు లేఁతప్రాయంబునందు, వీథి నొకనాఁడు సఖులతో విహృతి సలుప. కాశీ. 6 3.

చం. ఒదవెడు జవ్వనంబు వెలికొత్తఁగఁ బయ్యెద సిగ్గుఁగూడి బిట్టదుమగ లేఁతలౌట దిగ నాఁకకు మీఱమలేక వక్షపుం, జదమునఁ బ్రక్కల న్మొఱసి చప్పటలై మఱి లావు గూడఁ బైఁ, బొదలెననంగఁ బిక్కటిలెఁ బొల్తుక చన్నులు నాఁడునాఁటికిన్
ఆము. 5. 21.

2. సుకుమారము, కోమలము.

సీ. జేవురించిన లేఁత చెక్కుటద్దంబులఁ దాటంక యుగళంబు తన్నియాడ. హర. 3. 92.

3. మృదువు, మెత్తనిది.

సీ. కనకకుంభ స్తని కక్షద్వయము గబ్బుమాత్రంబు గలిగుండు మనసు లేఁత
కళాశాస్త్రము 1. 20.

సీ. చిన్నిబుగ్గల లేఁత చిఱుతనవ్వు వెలర్ప సిరి యాళుఁడు మొగిడ్చెఁ జేయిదోయి.
హం. 2. 115.

4 అల్పుఁడు, అల్పము.

చం. తనుశతకోటు లెత్తి బహుధర్మవినిర్మితిఁ బేర్మిఁ గాంచినన్, ననుఁ గనలేనిలేఁతలకు నాతియ భోగ్యము భాగ్య మీవ ప్రాగ్జననమునం దొనర్చితి వొకానొకయర్చన నన్నుఁగూర్చి దానవన సమకూరెఁ జుమ్మ సుజనవ్రజవందిత చర్య నీదెసన్. పాండు. 4 191.

ఉ ప్రాఁతల మేము నీకుఁ బలుజాములఁ బొందకయున్న నాఁటి నీ చేఁతలు గాఁటి మందలకుఁ జిత్తముల న్వెలిఁదోఁచు మాఁతలుం, బూఁతలు నీవ యొండు దలపోతలు లేఁతలు మమ్ము నెమ్మెయిన్, లాఁతుఁబోఁగాఁ దలంపకు నలంపకు చాల వలంగియుండగన్. ఉ. హరి 4. 9

వి 1. లాఘవము, చులుకన

చం. ... ముదితచళుక్యవల్లభుని ప్రోలఁ దవర్చుట చూచి నెచ్చెలుల్, మదనుని చేఁతకుం దరుణి మానము లేఁతకు నొచ్చి రిచ్చలన్.
కావ్యా. 5. 48.

ఉ. పూఁతపసిండివంటి వలపుంబచరించు కులంబు నీతికిన్, లేఁతగదమ్మ యిత్తెఱఁగు ...
మను. 3 38.

2. ఆందోళికా దండము యొక్క దోషవిశేషము

వ. లేఁత ముదురు సన్నము గమకము నీలధవళ రక్త హారిద్వర్ణంబులు మొదలుగాఁగల దుర్గుణంబులులేక ... ప్రబంధ. 605.

జ : లేఁగ, లేఁగంపు, లేఁగటావు, లేఁగటిపడ్డ, లేఁగవును, లేఁగసవు, లేఁగారము, లేఁగొమ్మ, లేఁజిగురు, లేఁజూపు, లేఁజెక్కులు, లేఁజెమరు, లేఁజెఱకు, లేఁతనగవు, లేఁతనవ్వు, లేఁతనెల, లేఁతమాట, లేఁదలిరు, లేఁదీఁగ, లేఁదెమ్మెర, లేఁదొండ, లేఁబగలు, లేఁబచ్చిక, లేఁబట్టి, లేఁబరువు, లేఁబల్కు, లేఁబురులు, లేఁబెయ్య, లేఁబైరు, లేఁబొఱ, లేఁబొల, లేఁబోఁక, లేఁబ్రాయము, లేగాడ్పు, లేజవ్వనము, లేజాఱు, లేనగవు, లేనడ, లేనవ్వు, లేనురువు, లేనెన్నడ, లేనెల, లేబోఁడుమల్లె, లేమరులు, లేమావు, లేమావి, లేయెండ, లేవంక.

లేఁతనగవు = లేఁతనవ్వు. (లేఁత + నగవు) మందహాసము, చిఱునవ్వు.

కం. అనితలఁచి లేఁతనగ హా,సనమునఁ దగ శంభుఁ
డాసనము డిగ్గక మున్, దన వామపదాంగు
ష్ఠం,బున నదిమె దశాస్యహస్తములు క్రిందు
వడన్. ఉ. రా. 3. 83.

లేఁతనవ్వు = లేఁతనగవు, లేనగవు. వి. (లేఁత+నవ్వు) చిఱునవ్వు, మందహాసము.

ఉ. అల్లన మేలమాడు వచలాత్మజమాటకు లేఁత
నవ్వు సంధిల్ల ... మనుచ. 1. 2.

లేఁతనెల. వి. (లేఁత+నెల) బాలచంద్రుఁడు.

చం. ... అవ్విరిం, దననెఱిగొప్పునం జెరివి వ
వ్వలిగుబ్బలిముద్దుపట్టి లేఁతనెల ధరించిన
ట్లమరెఁ దద్దయు మోహన కాంతి సంపదన్.
పారి. 1 55

లేఁతమాట. వి. (లేఁత+మాట) నికృష్టవచనము.

ఉ. బొందులు వేఱుగాని తలపోయఁగఁ
బ్రాణములేక మంత్రిలం, గొందఱు లేఁత
మాట లవి కూరిమిపట్టువనంచుఁ బ్రాణ
ముల్, బొందులు నేకమైరనఁగఁ బొల్పగు
శంకరుని నృపాని వస్పందితభక్తిమైఁ గదిసి
బ్రాహ్మణపుంగవుఁ డానతాంగుఁడై.
భోజరా. 6. 220.

లేఁదలిరు. వి. (లేఁత+తలిరు) లేఁజిగురు.

మ. .... శీతక్రియల్, పొనరింపన్ సమకట్టు
లేఁదలిరులన్ బుష్పంబులన్ బూఁతలన్.
దశకు. 3. 123.

లేఁదీఁగ. వి. (లేఁత+తీఁగ.) లేఁతలత.

సీ. జుంజువెంద్రుకలెత్తి చుట్టున లేఁదీఁగ పన్ని
గాధీశ్వరుపగిది మెఱయు. విక్ర. 2. 123.

లేఁదెమ్మెర. వి. (లేఁత+తెమ్మెర) పిల్లవాయువు.

సీ. ఒలసిన లేఁదెమ్మెరల యెమ్మె గను కమ్మ
బంగరుపూఁదోఁటపజ్జన్ ...
ఉ. రా. 3. 66.

లేఁదొడ. వి. (లేఁత+తొడ) సుకుమారమైనతొడ.

ద్వి. పన్ని కాళియల సంపదముట్టుకోలు, గొన్న
నిగ్గులనోవఁ గురియు లేఁదొడలు ...
ద్వి. పరమ 1. 15 పా.

లేఁబగలు. వి. (లేఁ + పగలు) సూర్యోదయము మొదలుకొని పదిగడియల ప్రొద్దెక్కువఱకు నుండు కాలము.

గీ. .. సమిధలుగొని మహాప్రాజ్ఞుఁ డతఁడు,
వచ్చు లేఁబగటికి నిజావాసమునకు ...
పాండు. 2. 17.

లేఁబచ్చిక. వి. (లేఁత+పచ్చిక) లేఁతనైన వల్లగఱిక.

శా. ప్రాతర్వేళల మంచుచిమ్ముగమి జొంపంబైన
లేఁబచ్చికల్. ఉ. రా. 5. 286.

లేఁబట్టి. వి. (లేఁత+పట్టి) పసివాఁడగు కొడుకు; అట్టికూఁతురు.

సీ. ముక్కంటితలపువ్వు మున్నీటిలేఁబట్టి కైట
భారాతిడాకన్నదమ్మి. నైష. 3 201.

శా ... ముఖలక్ష్మికి న్ముకురమై యుండల్లు లేఁబట్టి
కిన్ మాణిక్యయతవం బొనర్చె గిరి
యాత్మశ్రీ ప్రభావంబునన్. వసు. [illegible]. 34.

లేఁబరువు. విశే. (లేఁత+పరువు) నూతనము.

చం. అఱవిరి వెండిచెంబుల నయంబునఁ దేనియ
పానకంబు లేఁబరువగు గుజ్జుమావి చవి
పందిరులన్ లతకూన లియ్యఁగాఁ, నరుదుగఁ
గ్రోలియ న్ననసిజాస్త్ర[illegible] గఁడుఁ
దేఁటి నిబ్బరపుగు జాళిమై నధఃపల్లవ
మంటులుఁ గట్టవే చలి. కువల 3. 122.

లేఁబల్కు(లుకు). వి. (లేఁత + పలుకు) లేఁత మాట, మృదువాక్కు.

సీ. ఘనవరాతపభక్త కథలు పిప్వసుల వెలఁడి
లేఁబల్కులు వినఁగఁగోరు.
చన్న. 2. 242.

లేఁబురులు. వి. (లేఁత+పురులు) బాల్యము.

ద్వి. బుద్ధు లెఱుంగ లేఁబురులు ప్రాయమున,
సిద్ధంబు భక్తుల శిష్టునిగాఁ దలఁచు.
బసవ. 1. 424 పం.

లేఁబెయ్య. వి. (లేఁత + పెయ్య) చిన్నదూడ, లేఁగదూడ.

గీ కొసరఁ గాఁబోతు నాఁబోతు గ్రుమ్ములాడ,
నడిమి లేఁబెయ్యగతి వచ్చె నాకు నిపుడు
కాశీ 2. 104.

లేఁబైరు వి (లేఁత + పైరు) తరుణమైన సస్యము, లేఁతచేను

గీ. పలుకుల వెలంది తళుకుఁజెక్కుల విచిత్ర,
పత్రముల వ్రాయ నేర్చినపాణి ననిల, సుతుని
నెమ్మేను నిమిరిన శోషదీఱె, వాఁడు లేఁబైరు
వానచే వలెఁ జెలంగె ఉ రా. 5 1 8.

లేఁబోఱ వి పల్లవము, చిగురు

కం. మెఱుఁగుల మించిన శశికిం గఱయుము మణి
కనకములకుఁ గారిన్యము లేఁబోఱలకుం
గాఠ్యము దక్కఁగ, మెఱుఁగెల్లను వచ్చి
గిరిజ నేసినన్ నిల్చెన్ కు సం 9. 119.

సీ. పూర్వదేశమున లేఁబోఱల వీచోపులు వెంపు
పాటించి గానించువారు. దశకు 3 124.

కం లేఁబోఱల సోయగంబును, లేఁబోకల విచ్చు
తమ్మివిరిచెలువంబున్, లోఁబడఁగొని సేసిన
క్రియ, బూఁబోఁడికిఁ బోలుఁ జరణములు
మృదులములై.
సూన యుదయనోదయము. 4. 657.

లేఁబోల వి (లేఁత + పోల) లేఁతదగు చేప
పొట్టు.

సీ మలివాడు నాఁచువల్లుల గొంతాగర్చి లేఁ
బోల వల్చు గాలి వేపోక నెఱఁగి.
అము. 2. 53.

లేఁబోక వి. (లేఁత + పోక) మందగమనము, చిఱువడక

కం. పూఁబోఁణులకును విటులకు, లేఁబోకలఁ
దేరు సొంపువీడ్కొలుపుఁబురిన్, లేఁబోకఁ
బోఁకతోఁటల, పూఁబాళల కమ్మతావిఁ
బొగలినగాడ్పుల్. భీమ. 1. 85.

లేఁబ్రాయము. వి (లేఁత + ప్రాయము) తరుణ వయస్సు.

శా శీలంబున్ గులమున్ శమంబు దమముం
జెల్వంబు, లేఁబ్రాయమున్ మనుచ. 1 55.

లేఁబ్రొద్దు వి (లేఁత + ప్రొద్దు) అపరాహ్ణము.
(శ. ర.)

లేక¹ అవ్య. (ఉండు కలుగు ధాతువునకు వ్యతిరేక క్త్వార్థకరూపము) 1. ఉండక

కం .. ఆధారము లేకను [illegible] బుష్ప
వ్రేలెడు [illegible] లోకమున తెరువుసన్
భార ఆది 1. 112.

శా [illegible] లేక
[illegible]

నైష 3 [illegible]1.

గీ. దివ్యమణిగేహ [illegible] లేక, [illegible]
కుడ్యాదులగు పదార్థములు లేక యుక్కి
పడియు [illegible] బహుకాల మొప్పెదఱిగి,
విగతదీప్తిలాసుఁడై వేల్పుఱేఁడు.
హరి 6 50.

2. చాలక, ఓపక.

ఆ అలిగి యాఁడుగఱచి యాకట పెలుచన,
నిలుపలేక యుసురు నింగిదాఁక
భార ఆది 6. 201.

గీ. పశుపుచేతఁ బుడిసిట్టఁ గడయలేక,
చాపలమునవర్తించు చామరములు.
నైష. 2. 10.

3. పుట్టక.

(వ్యవ.) వానికి లేకలేక యొక పుత్రుఁడు పుట్టినాఁడు.

4 లేనియెడల, కానియెడల, కాక.

గీ. స్వర్గమర్త్యపథూటుల చక్కఁదనము, తచ్చు
మని నాగకన్యలతోడి కలహమునకు
గాల్ద్రివ్వెదవా లేక పోటవ్రేలఁ, బుడమి
వ్రాసెద వదియేల పువ్వుఁబోణి.
దశా. 2. 474.

ఉ. కంతుఁడో కాక యా రజనికాంతుఁడో
లేక జయంతుఁడో యితం, డెంతవిలాసము ...
సారంగ. 2. 37.

గీ. దిగ్గజంబులు మ్రొగ్గ ధాత్రీశిరోగ్ర, మదరఁగఁ గ్రొక్కుదునో లేక యంబరమున, కెగుర వైతువో. దశా. 2. 159.

కం. ఈ కరణిఁ దలంచుచు నా, శ్రీనిభానన నెదన్ నిలిపి రేఁగడఁ జెన్, లేకెటుల నిద్రపమ్మున్, రేఁగు నయ్యెవిన నెనను నిల్పినవాఁకన్. విజ. వి. 1. 151.

లేక². వి. (సం. లేఖః) 1. జాబు.

కం. నీపతి నీకై పంపెను, నా పేరను లేఖ యంపి నాఁడని యిది నే, నాపులుఁ గవఁడనఁ దెలిసి ము, దాపూర్ణత నబ్బ విడిచి యనిపితి దాలిన్. ప్రభా. 4. 48. (శ. ర. సా. లేఖ ముద్రి. పా.) 2. ఎడములేక మిక్కిలి చేరువయగు వృక్షాదుల వరుస (శ. ర.).

జ : లేకరి

లేకరి. విశే. (లేఁ + అరి³) లేఖకుఁడు, వ్రాయసకాఁడు (శ. ర.).

లేకి. వి. రాలిన ధాన్యపుగింజ.

ఉ. లేకివిధిప్రకారంబు లనలేశము కాంచనభూధరంబు ర, త్నాకరరత్నరాశు లడుగంట్లు మనస్మణి కామధుక్సురా, నోకహముల్ ప్రయోజిత వినూతనవస్తువు లిట్టివట్టి వ, న్యాకుల కందరాని పురవైశ్యుల సంపద తెల్పి చూపుచోన్. కవిక. 1. 11.

విశే. అప్రయోజకుఁడు (శ. ర.).

జ : లేకిబ్రతుకు, లేకివాఁడు.

లేకిబ్రతుకు. వి. (లేకి + బ్రతుకు) ఉంఛవృత్తి. లేకిగింజలేరుకొని బ్రతికెడు బ్రతుకు (శ. ర.).

లేకివాఁడు. విశే. (√లేకి) 1. లేకిగింజలేరుకొని బ్రతుకువాఁడు.

ద్వి. వక్కసేయని లేకివాఁడవు నీవు. ద్వి. హరిశ్చ. ఉ. 1418 పం.

2. అప్రయోజకుఁడు (శ. ర.).

లేఖ. సం. వి. ఆ. స్త్రీ. 1. రేఖ, చాలు. (విద్యుల్లేఖ, ఫేనలేఖ మొ॥) 2. గీఁత, నాఁగేటిచాలు, 3. పంక్తి 4. గీఁతలు గీయుట 5. చంద్రకళ. 6. ఆకృతి, రూపము 7. గుర్తు, ఆనవాలు. 8 పోలిక, సాదృశ్యము 9 మడిచికుట్టిన యంచు, అంచు 10. శిఖ, కొప్పు.

లేఖకదోషము. సం. వి. అ. పుం. వ్రాయసగాని తప్పు; వ్రాఁత తప్పు.

లేఖకప్రమాదము. సం. వి. అ. పుం. వ్రాయసగాని పొరపాటు, వ్రాఁతపొరపాటు, వ్రాఁత తప్పు.

లేఖకము. సం. వి. అ. న. 1. వ్రాయుట, ఒకదానికి ప్రతివ్రాయుట 2. జాబు (విలేఖ్యము).

లేఖకుఁడు. సం. వి. అ. పుం. వ్రాఁతగాఁడు, వ్రాయసగాఁడు, ఒకదానికి ప్రతివ్రాయువాఁడు 2. శిల్పి, చిత్తరువు వ్రాయువాఁడు.

లేఖనము. సం. విశే. (అ. ఈ. అ.) 1. వ్రాయునది; చిత్తరువు వ్రాయునది, బొమ్మలను వేయునది. 2. గోఁకునది. గీరునది. మొ॥ వి. అ. పుం. కలమునకై యుపయోగపడెడి యొక జాతి రెల్లు. న. 1. వ్రాఁత, చూచివ్రాయుట, ప్రతివ్రాయుట. 2. గోఁకుట, గీఱుట. 3. తాఁకుట, తగులుట. 4. సన్నముగాఁ జేయుట 5. శస్త్రవైద్యమున కోయుట, గంటులు వేయుట. 6 వేదము, శ్రుతి 7 గోఁకుకొనెడి పనిముట్టు 8. వృక్షవిశేషము, భూర్జపత్రవృక్షము. 9. (వ్రాయుట కుపయోగించెడి) తాళపత్రము, తాటియాకు. భూర్జపత్రపు పట్ట మొ॥

లేఖనికుఁడు. సం. వి. అ. పుం. 1 జాబులు తీసికొనిపోవువాఁడు. 2. వ్రాయనేరక వ్రాఁతకు బదులుగా నొక గుర్తు నేర్పఱుచుకొనెడివాఁడు 3. వ్రాయసగాఁడు, లేకరి.

లేఖము. సం. వి. అ. పుం. 1. వ్రాఁతమూలము, ఇచ్చిపుచ్చుకోలు పత్రము. 2 జాబు.

లేఖర్షభుఁడు. సం. వి. అ. పుం. వేల్పుఱేఁడు, ఇంద్రుఁడు

లేఖాక్షరము. సం. వి. అ. న. వ్రాఁత

లేఖాధికారి సం. వి. న్. పుం. (రాజనోద్ధ) ఉత్తర ప్రత్యుత్తరాదులు వ్రాయు నధికారి.

లేఖార్హము. సం. వి. అ. పుం. శ్రీతాళము. (స్త్రీ) వి 1. ఒకజాతి తాటిచెట్టు

లేఖాహారి సం. వి. న్. పుం. జాబులు తీసికొని పోవువాఁడు.

లేఖహారకుఁడు సం. వి. అ. పుం. = లేఖాహారి

లేఖని. సం. వి. ఈ. స్త్రీ 1. కలము పేనా. 2. గంటె, దర్వి

లేఖుఁడు సం. వి. అ. పుం. వేల్పు దేవత.

లేఖ్యకృతము. సం. విశే. (అ. ఆ. అ.) వ్రాఁత యందుంచఁబడినది, వ్రాఁతమూలముగ జేయఁబడినది.

లేఖ్యగతము సం. విశే. (అ. ఆ. అ.) చిత్తరువుగా వ్రాయఁబడినది, చిత్రీకృతము.

లేఖ్యచూర్ణిక. సం. వి. అ. స్త్రీ 1. బొమ్మలు వేయు కుంచె. 2. లేఖని, వ్రాఁతపుడక, కలము, పేనా

లేఖ్యపత్రము. సం. వి. అ. న. 1. జాబు 2. వ్యవహార సంబంధమైన (ఇచ్చిపుచ్చుకోలు) పత్రము 2 తాళపత్రము, తాటియాకు పుం. తాటిచెట్టు.

లేఖ్యము. సం. విశే. (అ. ఆ. అ.) 1. వ్రాయఁదగినది, గీయఁదగినది, చిత్తరువు వ్రాయఁదగినది 2. గీఱఁదగినది, గోఁకఁదగినది. 3. వేల్పులకుఁ బ్రియమైనది వి. అ. న. 1. వ్రాఁతయను [illegible] 2. ప్రతివ్రాయుట 3. వ్రాసినది, జాబు, పత్రము, ఇచ్చిపుచ్చుకోలు పత్రము. 4. వ్రాసిన పుస్తకము. 5. శాసనము, శిలాదులపైఁ జెక్కిన వ్రాఁత. 6 చిత్తరువు వ్రాయుట. 7. చిత్ర ప్రతిమ, చిత్తరువు బొమ్మ.

లేఖ్యస్థానము. సం. వి. అ. న. వ్రాసెడిచోటు. కచ్చేరి.

లేఖ్యారూఢము సం. విశే. (అ. ఆ. అ.) వ్రాఁత యందుంచఁబడినది.

లేగాడ్పు వి. (లేఁత + గాడ్పు) మందమారుతము.

మ. ... మలయంపుం గమ్మలేగాడ్పు తేరన
నేతెంచు లతాంతబాణునకు ...
ఆము. 5. 101.

లేచు. అ. క్రి. 1. ఉత్థితమగు, నిలువఁబడు.

సీ. శ్రీకాంతుఁ బొడఁ గాంచిన లేచి మ్రొక్కు
నంజలికి నింద్రుండు వక్కాలువుఁ గోర.
ఆము. 1. 59.

గీ. ననుఁ గనుంగొనినప్పుడె వినయమునను
లేచి కూర్చుండు మనెడి నిలింపవైరి
దశా. 2. 100.

2 మీఁదికెగయు

మ. ... మహిమీఁది లోహరజముల్ పైఁబర్వి
నా లేచె వాత్యలఁ బ్రాగ్గావమషు ల్మోగి
ల్మోదల గ్రద్దంతై దివిన్ లేచినన్.
ఆము. 4. 80.

మ. లకుముకుల్ క్రిందై పడున్ లేచు ...
ఆము. 1. 57.

సీ. వడి నూర్ధ్వగతిని లేవకయుండఁ దన నాగ
బెత్తాన మూర్ధంబు మొత్తిమొత్తి.
కళా. 8. 79.

శా. బాహాసంభృత కాలదండజనిత స్ఫారస్ఫులిం
గాళికిన్, సాహాయ్యంబు ఘటించి కోప
రసఘూర్ణన్నేత్రదీప్తుల్ పయో,వాహాంతర్గత
వైద్యుతప్రభల లేవం గోప వాహద్విష,
ద్వాహోత్తంసము నెక్కి పోరి కడరెన్
వైవస్వతుం డుద్ధతిన్. పారి. 4. 79.

3. మేలుకొను.

చం. నలుఁగిడి చల్వఁదాల్చి పయినంపుటలంతల
నిద్రఁజెదు రో,వెలఁదుల లేప గొంకివతి
వింతగుడాఁపు పారివారి గం,టలరొద
కులికి లేవఁ జిఱునవ్వులతోఁ దమవారిఁ
గూడ యిం,పులతమి దీటినన్ నిదురవోయిరి
నున్పుబోజుంగు లత్తఱిన్. కువల. 2. 110

సీ. ... ప్రత్యూష పవనాంకురములు పైకొనువేళ
వామనస్తుతి పరత్వమున లేచి
మనుచ. 1. 54.

4 పూను ఉద్యమించు
క. లేలెమ్ము బిరుదవై ..., మ్మా ... మునకు ..
భా... 2. 79.

ఉ. ఇంచినవేడ్క నాత్మహృదయేశ్వరిఁ గన్గొని
శౌరి మందహాస, సాంచితనేత్రుఁడై జలక
మాడఁగ లెమ్మని పైఁడిచేఁ గొంగించుక
జాలు .. పారి 2 6.

5 శ్వసించు
కం. లోనన పాతకులగమి, నేరి తెలిసి క్రుమ్మ
నాజ్ఞ యిడ కతఁడు చెలం, బోలాంతి
సి... నయముకమెం, లేలేవదె శూలప్రధుపణి
జ్యాప్తియమునన్. ఆము 4. 298.

లేజవ్వనము వి (లేఁత + జవ్వనము) నవయౌవనము, లేఁత యౌవనము.

మ. దనుజాధీశ కుశధ్వజుం డను తపోధన్యుండు
మున్నొక్కనాఁ, డయన వేదంబు పఠించువేళ
ముఖయంబై నేను వాపోవఁగా, నను,
ప్రేమంబునఁ జూచి వేదవతియ న్నామంబు
గావించి పెంచిన లేజవ్వన ముప్పతిల్లుటయు
తేతేలున్ మునుల్ రాజులున్
ఉ. రా 3. 109.

లేజాలు. అ క్రి (√లేఁత) ఇంచుక జాలు.
ద్వి. పాలిండ్లు లఱఁగాను పడ నొక వింత, లీలఁ
బయ్యెదకొంగు లేజాలువైచి.
ద్వి. పరమ. 4. 294 పా.

లేట. వి చెట్టుకొమ్మ, శాఖ.
సీ. మాని మ్రాఁ మూట మరుని గెల్పులకోట
పండు వెన్నెల లేట పసిఁడిలేట.
అచ్చ. రా. బాల. 126. శ. ర. పా).

లేటమొగము వి విముఖత్వము, పెడమొగము
(చూ లేట మొగముపడు.)
వ. వెఱఁగుపడి బాణుఁడు లేటమొగంబుతోఁ
జేయునదిలేక విన్ననయి యున్న యెడ ...
భాగ. 10. ఉ 423 (చి. ని. పా లేట
మొగంబువడి ముద్రి. పా.)

జ లేటమొగముపడు.

లేటమొగముపడు. అ. క్రి (లేటమొగము +
పడు) పెడమొగము పెట్టు.
సీ. దేవదత్తాభీలరావంబు వెసఁ గర్ణముల
దీటుకొన లేటమొగముపడుచు
భార విరా 4 243.
కం. ఏటున వాటున వ్రేటునఁ, గోటున దశ
ముఖుఁడు రౌద్రముగ నడుమఁ యన్,
లేట మొగమువడ యతులు, కోటసారంబాటి
ఁ నుంకోటి మొగవఁగన్ నిర్వ 4. 48.

లేటి = లేడి వి కృష్ణసారాదిమృగము.
కి. ఇట్టు వెన్నాడ యేసి కాదిది మృగంబు,
మాయమో యేమొ దైన నేమాయె
వనుచుఁ, గదలి చనకమయోగ్రాశుగంబు
వఱపఁ, లేటిరాకొమ్ము నడుచక్కి నాఁటు
కొనిన. రామా. 5. 164.
ఉ. .. ముకుందవేణుకల నాదపుటీకకు లేటి
మొత్తమై. ఆము. 5. 68
2. మృగి, ఆఁడులేడి.
సీ. పాలయించి నీచూచు వలఁతికి మెడయెత్తి
కొని చూచు రాలేటికొదమ లివియు.
కు. సం. 6. 687.
3. మగజింక.
కం లేటిం దాచుకొనవో ము,న్నీట నుండయాడ
లేదో నిను ద్విజరాజం, చేఁటికిఁ బలకం
గోకా, ఖేటకపాటవకిరాతకేసరివి ...
పా చా 3 68.
చీ. ముని పట్టుఁబుట్టముల్ చినుఁగువ ను సివంగి
లేటిమైఁ దనగోట మీఁటు వనుకు
చంద్రా. 3. 71
జ : లేటివల.

లేటివల వి (లేటి + వల) మృగములను బట్టు
కొనెడు వల.
వ. తెఱచీరకట్టలు ప్రోఁగుచట్టలు దొడ్డివల లేటి
వల కుందేటివల మొదలుగాఁ గలయువలలును.
కాశ 3. 46.

గీ. లేటివలలును మఱియుఁ గుందేటివలలు, నెలుక
వలలును సపంజవలలు దొడ్డి,వలలుఁ బందిటి
వలలును ... యయా. 1 110.

లేడి = లేటి. (బ. వ. లేడులు, లేళ్లు). 1. మృగము.

చం. పులిఁ గనుఁగొన్న లేడులను బోలె విభ్రాంతిఁ
గలంగఁ బ్రాఁకు .. భార. విరా. 3. 6.

చం. పులిఁ బొడగన్న లేళ్లగమివోలె సుయోధను
నుగ్రసైనికుల్, ఉలికి కలఁగ . .
భార. భీష్మ 2. 157.

చం. ప్రకటబలాఢ్యులౌ లొక్కటఁ దిరంబయి
పల్వురువీరు భూమిపాలకులు సిద్ధమైనఁ
దవులంబడి పూష్మని నోరి కంద నాఁచి
కొనిన ప్రచండ బెబ్బులిపశేషము దోఁపఁగఁ
బార్థపట్టిసాయకముల నొంచినం దెరలి
యందఱు లేళ్ల పిండునాకృతిన్.
భార. ద్రో. 2. 25.

సీ. బెళుకుఁజూపుల లేడి గెలిచెకైకొని యనో నాఁ
గ్రిందఁ గృష్ణాజినంబు వేయ.
ఉ. రా. 5. 103

2. మృగి

కం. మనసిజరాగంబునఁ బెనఁగినయట్టిని లేడిఁ
జూచి కృతహస్తుఁడు పెల్చన యేనమ్ముల
నారెంటిని ద్రెళ్లఁగనేసెఁ గడుఁ గఠినహృద
యుండై. భార. ఆది 5. 59.

3. లేడికంటి.

లేడికంటి. వి. (లేడి + కన్ను) లేడికన్నులవంటి కన్నులు గల స్త్రీ, మృగాక్షి (శ. ర.).

లేతము. సం. వి. అ. పుం., న కన్నీరు, బాష్పము.

లేదా అవ్య. (లేదు + ఆ⁴) లేనిచోన్, లేని పక్షమున.

(ఆంజనేయుఁడు) ఉ. చూచుటలే దశోకవనిఁ
జొచ్చి యటుం జని చూడఁగాఁగదా, యా
చపలాక్షి మజ్జనని యచ్చటనుండిన యేని
లెస్స లేదా చతురాననుఁడు మొదలైన
సుపర్వు లెఱుంగఁ జిచ్చులో, నై చెదఁగాక
యీ యొడలు వానరవీరుల ప్రోలనైతునే.
రామా. 6. 120.

శా. వీరుండై జనియించినప్పుడ రణోర్విన్ వైరు
లన్ దోర్బలో, ద్ధారత్వంబునఁ గెల్వఁగా
నేయు లేదా యొమ్ము గాయమ్ముఁగన్, వీర
స్వర్గము గాంచఁగానేయ. దశా. 4 9

లేదుబంతి. విశే. లేనిది. (వి. లోంకు అని శ. ర.)

చం. తెలియఁగఁజూచినట్లనె మదిన్ బహు లాంచి
తప్పుసిపయిన్, గలదని లబ్ధిబోలె గుచ
యుగం బటు బట్టబయల్గ చేసి యీ యలికవ
లేదుబంతి యన వందఱచెందము ని ప్రియంబు
పెంపారయఁగఁ గిల్లిలో నిజ మొఱ్ఱ
డుగాఁ దంబోసి మాచినన్

సారం. 1. 21. (అసత్యము అని భావము.)

సీ. ఎంతమాత్రం బిది యాక్షణంబున లేదుబంతి
గావించెఁ బ్రజ్ఞ మీఱ నిరం. 4. 71.

(లేదుబంతిగావించు = పోగొట్టుకొను అని భావము.)

ఉ. .. అన్నృపతిపాలికిఁ బోయెదవేమొ పాపన్మ
నీ,యిచ్చకువచ్చినట్లు రమియింపు మొకా
నొకమాట పుట్టినన్, నెచ్చెలిలేదుబంతియను
నేర్పున దిద్దుకొనంగఁజాలినన్. శుక. 2. 97.

(లేదుబంతియను = పోగొట్టుకొను)

వ. ... ... తురంగంబు నాట దోలి గంటియుడి
వెంటంబడుటయు గెంటించి లేదుబంతి
యన్నట్లల్లంతనుండ ... మనుచ. 4. 115.

చం. జలరుహగంధివిమలపసల్ వవసంఖ్య నదేమి
లెక్కనున్, జెలియ నఖాంకురాళి నెల
చేడియసైకముఁ దాను జుక్కనున్, బోలఁ
తుక గబ్బిచన్నుఁగవ పువ్వులచెండ్లను లేదు
బంతినున్, కలికిముఖారవిందమల కల్వల
రాయనిఁ దోసిరాజనున్. విజ. వి. 1. 57.

(ఇట ఔపమ్యవాచకము పోలు అని భావము.)

లేనగవు = లేఁతనవ్వు, లేనవ్వు. వి. (లేఁత + నగవు) చిఱునవ్వు, మందహాసము.

సీ. పలుకంగనేర్తురు పాటలాధరములు మొలక
లేనగవులు ముద్దుగురియ. భీమ 1. 94.

ఉ. ... ఆ,యన్నుల కులుకు లేనగవు లచ్చిపు
వెన్నెల లంచు .. నీలా 1. [illegible]

లేనడ వి (లేత + నడ) మందగమనము.

చం. కనివ్యాపయంబు ఝల్లుమన ఘల్లుమన గం
బడాంగదంబు డిగ్గన వెస లేచి లేనడ
యొయారముతోం దెంచాలుం జేరెం గామిని
కలికి త్తెతత్తరము మెక్కొన గద్దియం దెచ్చి
యుంచమిం, చివలమి నందుమీంద నివసించె
ధరావరుండాదరాత్మండై. కువల. 2 59.

లేనవ్వు = లేనగవు. వి (లేత + నవ్వు) మందహాసము.

మ. ... మమ్మాతమ్ములంబ్రోవ నా యమరుల్ నీ
కెదురే జయింపగదవయ్యా యన్న లేనవ్వు
డాయ మరుల్ కొల్పుచు వానివీడ్కొలిపి
దైత్యచ్ఛేదనోద్యోగియై. ఉ రా 1 [illegible]

లేని. (కలుగు ధాతువునకు వ్యతిరేకార్థక విశేషణ రూపము.) విశే. 1. ఉండనిది.

చం. బలమును నొవ్వు బుద్ధియును ప్రౌఢతయుం
గలవారు లేనివారల నవశ వేయొక్కతంగి...
భార. శాం. 4. 395.

సీ. సకల దైవత బుభుక్షాపూర్తి కెవ్వానిపుట్టు
కామని లేని మెట్టపంట. ఆము 1. 19.

2 చాలనిది, ఒకనిది.

గీ. శాస్త్రతత్వ మెఱుంగక సంశయాత్ము,
డగుచుం బరమార్థ మిట్టిద యనంగ లేని, యట్టి
వాండు ... భార. శాం. 5. 446.

3. ప్రాప్తింపనిది, దొరకనిది

గీ. దర్భపోటులం దిని లేనితఱులమైత్రి, పెంటి
పిత్రుశేషము భుజించి ... ఆము. 6. 69

4. సంభవింపనిది, జరుగనిది

సీ. ఇది లోకమునలేనియది యేమి సేయంగనగు
నని చింతాకులాత్మయైన
భార. ఆది. 7. 209

లేనివాండు = దరిద్రుండు

క. కలవాండు లేనివాండు సబలుండు దుబలుండు
మూఢబుద్ధి ప్రౌఢుండనంగా
భార శాం 5 278.

ఆ. కంబుకంఠి నీవు కలవాండు కానివాండు లేని
వాండు నీకు నేలివాండు [illegible] 47.

జ. లేనిది.

లేనిది వి (లేని + అది) అసత్యము (ఇది 'కలుగు' ధాతువునకు వ్యతిరేకవిశేషణమైనను క్రమముగా నీయర్థము కలిగి విశేష్యమైనది)

గీ. అనుడు ధరణీశుండాతపోధనునిం జూచి,
వింటివా దొరయి యూమచెప్పెంటి యాడి,
వట్టిమాటలు తెలియ నేమైన నింకం, గలది
లేనివి గలిగిన పలుకవలయు విప్ర. 5 49.

లేనురువు వి. (లేత + మరువు) అల్పడండీము.

ద్వి. ఒలయు లేనురువు చిట్టుముల బిట్టయ్యె ...
ద్వి పదమ. 1. 67 పా.

లేనెత్తు = లేవనెత్తు.

ద్వి. పడియున్న వతిదయాభావామృతంబు, కడ
కంటం గెడగూడం గొడుకు లేనెత్తి.
బస. పు. 1 569 పం.

వాడుకలోని ప్రయోగములు పొగ యింటి
కొప్పునుండి లేచినది.

తోంక త్రొక్కిన తాచువలె లేచినవాండు

జ : లేపు1

లేనెన్నడ. వి (లేత + నెన్నడ) మందగమనము.

సీ. నెఱనీటు గులుకు లేనెన్నడల్ పరికించి
కడు మందగతిం గాంచె గంధకరిణి.

ఏ శా. 2. 202.

లేనెల. వి (లేత + నెల) బాలచంద్రుండు.

ఉ. ... ముంచుంగొండరా, చిగాలినిగూడి పేడకలంగ
జొత్తరడు లేనెలతాల్పుం గొల్చెదన్.

నీలా. 1. 1.

గీ. ... ఈనెలంత లలాటంబు లేనెలంత ...
విజ. వి. 1. 130.

లేపకరుఁడు. సం. వి. అ. పుం. తాపీపనివాఁడు, సున్నపుఁబనివాఁడు. సున్నముపూయువాఁడు.

లేపకుఁడు. సం. వి. అ. పుం. 1. తాపీపనివాఁడు, సున్నపుఁబనివాఁడు. 2. పాత్రములు మొదలగువాని యచ్చుపోయువాఁడు

లేపనము సం. వి. అ. పుం. ధూపద్రవ్యము, సామ్రాణి. న. 1. రాచుట, పూయుట 2 లేపనపదార్థము, పూయుట కుపయోగించెడి వస్తువు. 3. సున్నపుగచ్చు, వెల్ల. 4 మాంసము.

లేపభాగి సం. వి. న్. పుం. ప్రపితామహుని తండ్రి, తాత, ముత్తాత, తండ్రి మొదలుగా నాలుగైదాఱుతరములవాఁడు, పిండభాక్కు.

లేపభుక్కు. సం. వి. క్. పుం. లేపభాగి.

లేపము సం. వి. అ. పుం. 1. పూయుట. రాచుట. 2. గాయము మొ॥ వానికి రాచెడి తైలము. 3 సున్నము మొ॥ పూయుట. 4. పితృపితామహ ప్రపితామహులకంటె పూర్వులగు మూఁడుతరములవారికి నొసఁగఁబడు పిండశేషాన్నము. 5. మచ్చ, కళంకము 6 పాపము. 7. ఆహారము.

లేపి. సం. విణ. (న్. ఈ. న్.) పూయునది, రాచునది, కప్పునది. వి. పుం. తాపీపనివాఁడు.

లేపించు. సం. స. క్రి. లేపనముచేయు, పూయు.

సీ. వత్తేరుకణిక గంధము తేనె వగ నూటి లేపించి
కూడిన లేమ వలచు. హంస. 5. 121.

లేపు[1]. స. క్రి. (√లేచు) లేచునట్లుచేయు మేలుకొలుపు.

చం. నలుఁగిడి చల్వదాల్చి పయనంపుటలంతల
నిద్రఁజెందు రోవెలఁదుల లేపఁ గొంకి ...
కువల. 2. 110.

లేపు[2]. వి. 1 పాన్పుపై పఱచు దుప్పటి.

సీ. ... శయ్యాఖ్య చెల్లు సెజ్జ, పఱపు తలిపము
దడిబము పాన్పు పెత్త, యనఁ బదాచ్ఛాది
యొక్క లేపనఁగ శయ్య.
అం. భా. 2. 163.

2 పడకమీఁద పఱచెడు పఱపు.

చం. సకినల పట్టెమంచమునఁ జాయనగాసు
తివాసిపైఁ దుప్పటిక మొకమాలు లేపున
నొగిన్ శయనించి మనోభవవ్యథన్.
హంస 1 69.

చం ... జాఫరా జినుఁగు లేపునఁ జెందుపలంగు
పోషుత,క్కికగల జాళువా గొలుసు గిల్కొను
మంచముపై మహోన్నతిన్.
హం. 1. 240

3 ఏనుఁగుమీద పఱచెడి చిత్ర కంబళము; జూలు.

సీ. ... కుథముజాల్ లేపనఁ గొఱలుచుండు ...
అం. భా. 2. 195.

లేప్యమయి. సం. వి. ఈ. స్త్రీ. మట్టితోఁజేసి సున్నము పూసిన (బిడ్డలాడుకొను) బొమ్మ.

లేప్యము. సం. విణ (అ ఆ. అ.) 1. గచ్చుచేయఁదగినది, పూయఁదగినది 2. పోఁతపోయఁబడినది. వి. అ. న. 1. పూఁత.

లేబరము. విణ. 1. వ్యర్థము.

గీ. లేబరము కాదె బిడ్డలులేని బ్రతుకు.
ఉ హరి. 2. 16.

సీ. పరగు లీనరము లేబర మన వ్యర్థంబు ...
అం భా. 5 24

2. శూన్యము.

సీ. స్రావితో వర్షంబు సమకూఁడకుండుటఁ బంట
లేబరమయ్యెఁ బాఁడితోడ.
కాశీ. 1. 137

సీ. అట్లతిబాధచే హాహాస్వనంబుతో భువన సంక్షో
భంబు పుట్టె మిగుల, గీ. బంటలును బాఁడితోడ
లేబరములయ్యె. తపతీ 5. 76.

3. దీనము.

గీ. లేదు పెట్టలేమనియెడు లేబరంపు, బలుకు
దన ప్రజలో వినఁబడియెనేని, నితకంటె

మిక్కిలి ధరణీశ్వరులకు, నెద్ది యవమాన
మది మాన్పు మిపుడు నీవు.
హరి ఉ. 2 16.

4. దారిద్ర్యము.

చం. వసువసు యెల్లధర్మములు నష్టము లయ్యెను
దానఁ జేసి లేఁబరములు సర్వదేశములఁ
దాటిరె ... వి. పు. 2. 157.

లేబొండుమల్లె. వి. (లేత + బొండుమల్లె) లేత బొండుమల్లె (వ్యు. వి.).

గీ. మెండుమీఱిన పగటి బీఱెండ దాఁకి, యొల్లఁ
బోయిన లేబొండుమల్లెపొదఁ, దుదలఁ
జప్పబడి కడుదొడ్డలగుచుఁ, బొడమె మొగ్గ
లగము లగ్గిబొబ్బలట్ల. ఆము 2. 56.

లేమ. వి. (సం. రామా) స్త్రీ.

గీ. శ్రీ నాయుంచట రాతేమపాలసిరఁ జూడ్కికిఁ
జుట్టని చూఱగాదె. భార. విరా. 2. 66.

ఉ. లేమ యొకర్తు వేడుకట్టు నళీకనళీకరణంబు
జాతిగా ... నైష. 3. 98.

ఉ. పూఁతపసిండివంటి వలపున్ బచరించు
కులంబు నీతికిన్, లేఁతగదమ్మ యిత్తెఱఁగు
లేమ సురాంగనలెల్ల నిట్టి నీ చేఁతకు మెత్తు
రమ్మ ... మనుచ. 3. 33.

సీ. పవలా మగువ నాతి, నాతుక యాఁడుది లేమ
గోల యువిద చామ చాన.
అం. భా. 2 104.

విశే. లేఁత (శ. ర.).

లేమరులు. వి. (లేఁత + మరులు) ప్రథమానురాగము.

శా. లేమా లేమరులే మరల్పక విరాళిం దూలి
సోమాన్వయోద్ధామున్ గోముప నాము
కొంటివఁటవే తానై హితాలాపముల్,
ప్రేమం గోమల కోమలాతురముగాఁ బెక్కాడి
సొక్కింప వక్రాక్రమిం గామిని కామినీ
మనసిజున్ గైకొంటి నాకాఁగిటన్.
కృ. శకుం. 3. 92.

లేమాపు. వి. (లేఁత + మాపు) సాయంసంధ్యా కాలము.

కం. ఈమాఱ్కిని వనోత్సవ్యం, బేమాత్రము
తెలియకుండ నిచ్చావృత్తిం, గామిని ము
నాఁటిదినమున, లేమాపవఁ గోడ లింట
లేకుండు వెడన్. హంస. 5. 179.

లేమావి. వి. (లేఁత + మావి) బాలరసాలము. (వ్యు. వి.).

వ. గజ్జు లేమ [illegible] [illegible]ంచు గొంగి
యాంబుల .. ఉ. రా. 6. 24.

లేమి. వి. (లేదు ధాతువుయొక్క వ్యతిరేకార్థకరూపము.) 1 అభావము, లేకపోవుట.

ఉ. మహాలింగని వానవేమియును లేమికిఁ
జొక్కి పమళ్ళిపాయ స్వాయంగల కార్యమెద్ది
యొకొం[illegible] విచారవ [illegible] యాత్ర[illegible].
కాళ. 1 59

చం. కుసుమములెల్లఁ గామినుల కొప్పుల నుండ
నటుండలే [illegible] సిగ్గొందఁగ వంగివట్లు [illegible]ని
యుంచెనవల్ ... కింశుకిన్. ఆము. 5. 113.

చం. సుస్థిరమతి రాజ్యభోగములు చేకొన గాఁ
దఱిలేమి నాత్మలో, హరి తలపోసి సౌఖ్య
ముల నందఁగఁ దత్పురిఁ బెక్కురూపులై,
సొరిది జనించె నా వ్యజితినామలు వెల్గురు
శ్రీసమేతులై. విక్ర. 1. 71

2. దారిద్ర్యము, పేదఱికము.

వ. ... కొం[illegible] దుష్టవశంబున లేమిఁ గుందు
వడిన [illegible] [illegible] [illegible] పచరించి
సర్పిర్లవణ[illegible]తండులాదులకై [illegible]
తురు. కాశీ 2. 79.

గీ. అధికదౌహ్యదసంపద నా సరోజగంధి
వడిమిఁ బెదరికంబు మానెఁ దనట్టిద
యొట్టివారలకునైన, లేమిగాఁపురము దువే
భూమిలోన. వరాహ. 3. 8.

జ. లేమిడి, లేమిపడు.

లేమిడి. వి. (√లేమి) దారిద్ర్యము, పేదఱికము.

ఉ. ... సూర్యవంశజుల్, లేమిడిఁ జెందకుండ
యును లేదమవాక్యముఁ లేబల్కి [illegible] దున్.
ఇ. దు. 1. 181.

చ: బడుగులు గల్గు దుర్భరము గానిన ప్రాణము లుత్తరించు లేమిడి నొదవించు వేదనలు మీఱఁగ ... రత్నాకర. 77 ప.

లేమిపడు. అ. క్రి. (లేమి + పడు) పేదపడు, పేదఱికము నొందు.

సీ. పల్లవుల్ తుది లేమిపడి యుంటిచాయరా మొగి లంపశల్లులు మూల్గినట్లు
కవిరా. 2. 84.

లేయము. సం. వి. అ. పుం. సింహరాశి.

లేయెండ. వి. (లేఁత + ఎండ) లేఁతయెండ, ప్రొద్దుటియెండ, బాలాతపము.

కం. లేయెండ వేఁడియయ్యును, దోయజషండమున కింపు తొలఁకించుక్రియన్, నీ యలుక పరుసమయ్యును, నామోదముకు వేడ్క సేయు నళినదళాక్షీ
నైష. 8. 46.

కం. పసపాడిఁ డంచు గిళలు ప్రక్కదలఁగ లేయెండచాయఁ గడు నుగ్రములై, యెదురం గొందఱు గలరని, మదినించుక సరకగొనక మదమున నడచెన్.
నిర్వ. 6. 93.

లేలిహ. సం. వి. అ. స్త్రీ. అంగుళీసన్నివేశవిశేషము, అభినయభేదము, అభినయవిశేషము, ఒక విధమగు ముద్ర.

లేలిహము. సం. వి. అ. పుం. సర్పము, పాము.

లేలిహానము. సం. వి. అ. పుం. సర్పము, పాము. విణ. (అ. ఆ. అ.) మరలమరల నాలుకను జాఁచునది, లేక నాకునది.

లేలిహానుఁడు. సం. వి. అ. పుం. శివుఁడు.

లేవ. వి. గుఱ్ఱపు పిలాటము.

సీ. ఒలితపుఁ బులు దిండిమలదాయ జాచెక్కడపు గోవపని చొక్కటంపు లేవ.
చంద్రా. 2. 69

గీ. జిగిబొంకు లేవ పాలాసి మొగసరియును, బూని సాహిణి యొక కత్తలానిఁ దెచ్చె.
చంద్ర. 2. 16.

లేవంకి. వి. (లేఁత + వంకి) చిన్నకత్తి.

సీ. నిలువుటలేవంకితో నిగ్గుఁబాగా మివరిన్వవ స్థితి తేటపఱుప ననియె.
కకు. 4. 41.

లేవడి. వి. (లే¹ + వడి) 1. అభావము; కార్శ్యము.

సీ. నిడుదలేవడిఁ గెంపునెఱయు నిగ్గతోడఁ బొడపాడియైన పైపూఁతతోడ.
విని. 5. 80.

గీ. వేలుపుల లేవడులు కడువేగఁ దొలఁగఁ, బడఁతుకల నెన్నడముల లేవడులు దొలఁగె.
అచ్చ. రా. బాల. 77.

2. దారిద్ర్యము.

సీ. వెనుక ముందఱ లేదు నెనరైన చుట్టాలు లేవడి యెంతేని జీవనంబు.
నైష. 1. 17.

కం. పేదలు దానము సేయఁగ, లేదనదా నిమ్ము వాగు లేవడిచె దిక్కదన్ప్రిసంఘమున, కేదారియు ద్రోవగతో యొగిపు హరి.
శేషధ. 1. 151.

ఉ. లేపుమీఁద బాగసలు లేనికతంబున నూరకుండవన్, బోవమి నప్పసప్పలకుఁ బోవుట వేలుగఁ దోఁచెనేమొకో ...
శుక. 2. 175.

3. కష్టము.

గీ. వేలుపుల లేవడులు కడువేగఁ దొలఁగఁ, బడఁతుకల నెన్నడముల లేవడులు దొలఁగె.
అచ్చ. రా. బాల. 77

విణ. అల్పము, కృశము.

రగడ. పొగడ ప్రాఁకియె పోనె లేవడి, సిగరు బోఁడికా నెంతయు లేవడి.
రాజ. చ. 2. 149.

ద్వి. మెఱుఁగు లేవడియైన మించు నడలినను, నెలచందనము నకుఁ గొఱఁత దోఁచినను.
బస. పు. 4. 872 పం.

లేశము. సం. వి. అ. పుం. 1. లవము, అత్యల్పభాగము. 2. అల్పత్వము, కొంచెపుఁదనము. 3. అణువు. 4. రెండు కళల పరిమితిగల కాలము.

అత్యల్పకాలము. 5. ఒక విధమగు పాట (విల్యమ్సు). 6. (అలం.) ఒకానొక యలంకారము.

శ్లో॥ లేశ స్స్యా ద్దోషగుణయో ర్గుణదోషత్వ
కల్పనమ్. (చంద్రాలోకము.)

లేశోక్తము. సం. విణ. (అ. ఆ. అ.) సూచింపఁబడినది, జాడ చూపఁబడినది.

లేశ్య. సం. వి. ఆ. స్త్రీ. ప్రకాశము. (సూర్య) కాంతి (విల్యమ్సు.).

లేశ్యము. సం. వి. అ. పుం., న. ప్రకాశము, (సూర్య) కాంతి. (విల్యమ్సు.)

లేష్టుభేదనము. సం. వి. అ. పుం. మంటిగడ్డలు పగులఁగొట్టెడి పనిముట్టు.

లేష్టువు సం. వి. ఉ. పుం. మంటిగడ్డ.

లేసికుఁడు. సం. వి. అ. పుం. ఏనుఁగుపై స్వారి చేయువాఁడు.

లేసు వి. (సం. లేశః) 1. చులుకన. 2. సులభము. (శ. ర.).

లేహనము. సం. వి. అ. న. 1. నాలుకతో నాకుట. 2. పెదవులతోఁ బీల్చుట.

లేహము సం. వి. అ. పుం. 1. పెదవులతోఁ బీల్చుట, కొంచెము కొంచెముగాఁ ద్రాగుట. 2. రుచిచూచుట. 3. నాలుకతో నాకెడుమందు, లేహ్యము 4. ఆహారము. 5. సూర్యచంద్ర గ్రహణములు సంభవించు పదిమార్గములలో నొకటి (విల్యమ్సు.).

లేహి సం. వి. ఈ. స్త్రీ. చెవులకొనయందుఁ బుట్టెడి రోగవిశేషము.

లేహినము సం. వి. అ. పుం. వెలిగారము.

లేహ్యము. సం. విణ. (అ. ఆ. అ.) పెదవులతోఁ బీల్చఁదగినది, నాలుకతో నాకఁదగినది.

వి. అ. న. 1. నాకి యనుభవింపఁదగిన యాహార పదార్థము. 2. ఆహారము. 3. అమృతము.

లై

లైంగము. సం. వి. అ. న. పదునెనిమిది మహా పురాణములలో నొకటి.

లైంగికము. సం. విణ. (అ. ఈ. అ) 1. లింగము (గుఱుతు = అనుమాపకచిహ్నము) పై నాధారపడునది. 2. లింగసంబంధమైనది. 3. అనుమితము, ఊహింపఁబడినది.

లైంగికుఁడు. సం. వి. అ. పుం విగ్రహములు చెక్కువాఁడు.

లైంగేయుఁడు. సం. వి. అ. పుం. శివలింగమువలన జనించినవాఁడు.

ద్వి॥ లింగమధ్యములోని లైంగులు సరియె.
బస. పు 3. 84 పం.

లొం

లొంక = లోఁక. వి. గుహ; గుహాంతర్భాగము.

ఆ. గరణిపాలుఁ డంపఁ దురగంబు నచ్చోటఁ,
గట్టి పాలుఁ గేలఁ బట్టికొనుచు, లొంకఁ
జొచ్చె నాత్మ గొంకక వాలుఁడు, గదిసి
దివియవట్టి వెదకుమాడ్కి. ద్వా 3 44.

లొంగ. వి వస్త్రాదిభాగము, మూల.

సీ. ... భయంబు లేక, కాలుగట్టుక చనఁగా
బిట్టు నేతెంచు కుక్కల నొరలొంగ గొనక
మాన. ప్రభు. 1. 93.

లొంగు = లోఁగు అ. క్రి. లోఁకువగు, వశపడు.

కం. ... సుమచాపునకున్ లొంగి మానసంబునఁ
బొగడెన్ దశా. 2. 266.

ద్వి. తనువున వడఁకఁ జెంతను లొంగియున్న.
కలవాణి సతి జూచి కలకఁ నవ్వి.
మృ. పి 2 73.

లొండు. వి. జలాశయవిశేషము, ఒక విధమగు నీటిపట్టు.

కం. తిరుకొలము నూయి లోయయుఁ, జెఱువు
మడువు లొండు కుంట చెలమ నదియ
కో, నెలు బుగ్గ వాఁగు దొనలు, వరి గుండము
కాల్వ డిగియబావి దొరవులన్.
హంస. 4. 210.

లొంప. వి. అల్పగృహము, కొంప.

సీ. ... అల్పగృహము కొంప లోంపనఁ దగు ...
ఆం. భా. ౩. 11.

లోంపి = రొంపి. వి. బురద, పంకము.

సీ. క్రొవ్విగుంటలు దక్కి యుల్లలు చిక్కంగ
నివిరినఁ గొంగరాయుడికి మిడికి, కొరదయుఁ
గడిసె పాపర మల్లు ముచ్చుంగి కొంచె
ముక్కున లోంపి గ్రుచ్చుకొనియె ....
వేం. పంచ. 1. 394.

లోంపు వి. ఒకతెగ (శ. ర.).

లొగ్గడి వి. కలగుండు, క్షోభము (శ. ర.). (సం. కీర్ణము, కలిసిపోయినది. వా.)

జ : లొగ్గడిల్లు.

లొగ్గడిల్లు అ. క్రి. (√లొగ్గడి) కలగుండుపడు, క్షోభపడు (శ. ర.).

లొగ్గు = లొంగు, లోఁగు. అ. క్రి. వశమగు.

ఆ. సకలమైన రాజసంఘంబులకు లొగ్గి, యాత్మఁ
జో [illegible] యలికి, యేలమటించునట్టి
యైశ్వర్యములకంటె, నాకుఁ జూడ లేమి
నయము కృష్ణ. కుచేల. ౨. 49.

చం. అదివఱ కెల్లఁ దత్పురి సుయజ్ఞుని యాజ్ఞకు
లొగ్గి భీతులై, యొదుగుచుఁ దల్లిలేని ప్రజలో
యననుండిరి గాని నాగరుల్, మఱి నఱ
లే [illegible] రాజునకు మాటికి వందనముల్ ఘటిం
పుచున్, వదనముఁ జూచి చేరి యనివారి
తులై తగఁ బల్కి రందఱున్.
ఉ. హరిశ్చ. 1. 78.

లొచ్చు = లొజ్జ విశే. కొఱఁతయైనది, తక్కువయైనది

శా. ... కీర్తనీయసుగుణస్తోమంబులం దేమియున్,
రామస్ఫూర్తికి లొచ్చుగాక సరియైరాజిల్లె.
హరి. పూ. 1. 30.

గీ. తక్కువ కొఱంత పొచ్చెము తగ్గు కుందు,
కొదవ లొచ్చు కొదుక యనఁ బొదలు
న్యూనము ... ఆం. భా. ౩. 24.

చం. హరమకుటావతంసమగు వర్ధసుధాకరుఁ
డష్టమీ నిశాకరుఁ డెదిరించి లొచ్చుగుట
గానఁబడంగ నపాంగమాలికా, పరిచితకాళి
మన్ నీల పాళికై నిడి మోయఁబోలునీ,
సరణి వనన్ బొమల్ మెఱయు జన్యునికిన్
నెలవంక బాగునన్. చంపూరా. ౨. 78.

లొజ్జ = లొచ్చు. విశే. తక్కువ.

మ ... ఇచ్చెలు లెల్లన్ ముసలత్వనాసతికి లొజ్జ
సమస్తమ్మాత్మీఁకన్. చమ. ౨ 9.
(ముద్రి పా. లొచ్చే. శ. ర. పా.)

చం. .. లొజ్జగాని ఒక్ దొనలను దొడ్డసింగిణులు
దూకొని వెన్కకు రాని బీరమున్, బొసంగ
కెల్లుగొంగ తొలిబొట్టువు [illegible] డు
డు పిలన్. అచ్చ. రా. యు. 70.

కం. నానయు వెలుగును వేడ్కయు, లోనెర
యఁగ వలని మెచ్చి లొజ్జించుకయుం,
బూనని నెయ్యమ్మొక [illegible]
సామిఁ గన్గొని పలికెన్.
అచ్చ. రా బాల. 178.

లోటు = లొట్టు. విశే. అణఁగినది.

ద్వి. కొడుకు నేడకొ దాఁగ గఱుతుగా నంపి,
కడు నుగ్రభుజగంబు గఱచినదనుచు, వెడ
యేడ్పు లేడ్చుచు వెదకుచు నందు, వెడలి
పోఁజూచెదో వేసాలు వన్ని, లోకంబులో
లేని లోట తాఁటకత్తె.
ద్వి హరిశ్చ. ఉ. 1903 పం.

(లోటతాఁటకత్తె = బయటికి మంచిదానివలె అణఁకువ కలిగియుండునది, అని భావము.)

లోటకజిట్ట. వి. లొట్టకన్ను జిట్ట, పక్షివిశేషము.
(శ. ర.).

లోటలోట. వి. 1. శీఘ్రముగాఁ బోవుటయందగు ననుకరణము.

కం. ఇటునటుఁ గనుఁగొని లోనికి, లోఁ లోటఁ
జని మంచమెక్కి లోలత నది తత్తట
మునఁ గూర్చుండిన నక్కుటిలాత్ముఁడు
కౌఁగిలించుకొని యిట్లనియెన్.
చంద్ర. వి. 3. 74.

2. పదరుటయందగు ధ్వని కనుకరణము.

కం. తొటతొట పుర్వులు దొరఁగఁగ, లొట
లొటమనుకొంచు నిండ్లలోనికిఁ జన ...
భల్లా 2. (శ. ర.).

జ : లొటలొటకాఁడు.

లొటలొటకాఁడు. వి. (√లొటలొట) లొట లొటయను ధ్వనిచేయువాఁడు, వదరుఁబోతు.

కం. కుటిలుఁ డపహారి జూదరి, లొటలొటకాఁ
డాగడీఁడు లోభి ఖలుఁడు దుర్విటుఁడు
బటారోగి కగ్గుఁడు, మొటుకిడి జాపనగరాను
ముట్టకు మబలా. ప్రబంధ. 644.

లొటలొటమను. అ. క్రి. (లొటలొట + అను) లొటలొట యని ధ్వనించు. (శ. ర.).

లొటారము. వి. సారాభావము, సారములేమి.

చం. పతి యతిశౌర్య మొంచి యుపభర్తరతాప్తికిఁ
జేరకున్న, సమ్మతమగు ధైర్య మిచ్చుచు
వయో మగవాఁడవటంచు నెట్లు పుట్టితి
విఁక నేమి తిమ్మజపటిష్ఠత లోన లొటార
మింతె నీ, వశబికిఁ గొంకనేలని భయస్థితి
మాంచి రమించుఁ దద్రతిన్.
శుక. 3. 161.

పా: లోన లొటారము, పైన పటారము.

ఉ. ... లోన లొటార మౌట మది లోకు
లెఱుఁగరె వేయునేఁటికిన్. తపతీ. 2. 23.

2 తొర్ర, సుషిరము.

సీ. లొట్ట లొటారము లొత్తయుం చనఁగను
తోఁబిల్లుమాఁడును సుషిరసంజ్ఞ.
ఆం. భా. 1. 146.

విణ రిత్త, వట్టిది.

సీ. గుత్త లొటారంబు రిత్త బీడు, సొళ్లు
వాఁక్రాఖ్యగ తోఁబిల్లు ... ఆం. భా. 3. 15.

లొటిపిట(ట్ట) వి. ఉష్ట్రము, ఒంటె.

సీ. ఒంటె యనఁగను లొట్టియ యనఁగను
లొట్టె బాగ, లొటిపిట యనఁగను లొటి
పిట్ట యనఁగను లొట్టిపిట్ట యనఁ గన్పట్టు
నుష్ట్రము ... ఆం. భా. 2. 265.

లొటుక్కు. వి. కలఁగుటయందగు ననుకరణము.

కం. పిలిచిన గుండె లొటుక్కనఁ గలఁగుచు
వ్యాపారి వెడలఁగా నెటులనుచున్, దలఁ
చినచో వెఱవకుమని, నిలిచిన దార్ఢ్యమున
మానినీమణి వేడ్కన్. హంస. 2. 60.

లొట్ట=లొత్త వి. 1. మగగుఱి. (శ. ర.). 2. రుచ్యములగు పదార్థములను తినునప్పుడు నాలుక నంగిటఁ జేర్చి కలిగించెడి ధ్వని (శ.ర., వా) 3. పల్లము (శ. ర.). 4. రంధ్రము, కన్నము.

గీ. వామనుఁడు దర్భగిండిలో వారిధార, కడ్డ
మై యున్న శుక్రుని యక్షిఁ బొడువ, మిట్టి
పడి కన్నుపోయిన లొట్టపోయె, ననుచు
నగుచును జే సాఁచి యడుగుటయును.
దశా. 5. 108.

(లొట్టపోయెను=కన్ను మేరలే [illegible] ము)

విణ. 1 అణఁగినది

ద్వి. బుఱ్ఱముక్కును లొట్టపోయినకన్ను.
ద్వి. హరిశ్చ. ఉ. 108. 6 పం.

2. నిస్సారము.

ఉ. లొట్ట యిదేటిమాట ... చాటువు.

జ : లొట్టకంటివాఁడు, లొట్టకన్నుజిట్ట, లొట్టకాయ, లొట్టవేయు.

లొట్టకంటివాఁడు. వి (√లొట్ట) భిన్నాక్షుఁడు.

గీ. .... లొట్టకంటివాఁ డనఁ గ్రిన్నచ్ఛిన్నాక్షము
మథవ. ఆం. భా. 2. 120.

లొట్టకన్నుజిట్ట = లొటకజిట్ట వి. (√లొట్ట) పక్షివిశేషము. (శ. ర.).

లొట్టకాయ. వి. (లొట్ట + కాయ) మగగుఱి.
శ. ర., (బ్రౌ. వా.)

లొట్టపోవు అ. క్రి. అణగు.
(వ్యవ.) వానికి కన్ను లొట్టపోయినది.

లొట్టవేయు అ. క్రి. (√లొట్ట) రుచ్యములగు పదార్థములను భుజించునపుడు నాలుక నంగిటం జేర్చి ధ్వనిపుట్టించు (శ. ర.)

లొట్టి. వి కల్లుతీసెడు ముంత.

మ మొలచుట్టు వ్రేఁడదోలు దాన నగు ఒల్లె
కాసయుం గ్రొత్తుత్తులు నూఱున్ ముసలంబు
వామభుజమందున్ దానికిర్వంకలన్, గలు
లొట్లెండెడఁగట్ల నిచ్చెన పిఱుందం గొమ్ము
కాళ్ళందమున్, దల గోరాముకిగడ్డమున్
నవరఁ బ్రాతఃకాలమం దెప్పుడున్.
చెన్న. 5 252.

సీ కల్లు లొట్టెఁడు ద్రాగి కైపెక్కి తెలియక
వదరుచుంతనె శాస్త్రవాదిగాఁడు. సెని. శ. 7.

జ : లొట్టిముచ్చు.

లొట్టిపిట్ట(ట) వి. (లొట్టియ + పిట్ట) తె, ఉష్ట్రము.

కం వినుమీఁక మొద్దును గాడిద. నెప పోతును
లొట్టిపిట్ట నెక్కిన నన్నుం బాలుసు వి...యము
నువ్వులు గలఁ దినఁ గననగుఁ గీడు వసుమతీ
వంతి కా. ద్వా 9. 77.

లొట్టిముచ్చు. వి. (√లొట్టి) త్రాగుఁబోతు.
(శ. ర., బ్రౌ)

లొట్టియ = లొట్టె వి. ఒంటె.

ఆ బలిమిఁగొనిన ధనము పదివేలు లొట్టియల్,
పెటికి రాఁగ వైరిభీకరుండు, వచ్చె నకులుఁ
డధిక వాహినీపదహతిఁ, గల్లడిల్లుచుండ ధరణి
తలము. భా. సభా. 1 267.

చం. మఱిమఱి యాముకేనుఁగుల మావుల లొట్టి
యలం గడిందిగా, మఱి మొనరించి పెచ్చ
రిక నూల్కొనఁ దేరులు పిండిసేయుచున్.
అచ్చ. రా యు. 131.

సీ. ... లొట్టియ నాఁగను లొట్టె నాఁగ ... ...
కన్పట్టు నుష్ట్రము ... ఆం. భా 2. 265.

జ : లొట్టిపిట్ట.

లొట్టె = లొట్టియ.

జ : లొట్టెనుఁగు.

లొట్టెనుగు. వి. (లొట్టె + ఏనుఁగు) ఒంటె.

సీ. అర్థించినది యేమి యనిన నా లొట్టెనుఁ
గొప్ప నామెడ శతయోజనప్రమాణంబగుట
కోర్కి వాణీశ నావుడు ..
భా. శాం. 2. 82.

కం లొట్టెను గంతపొడవున దట్టముగా వెలుగు
వెట్టఁ దగు నూరులకుం, జుట్టును దిరుగఁగఁ
జేలకు, నట్టిపొలము మేసెనేని నగు బందె
గొనన్. విజ్ఞా. 2. 5.

సీ అలరును లొట్టెమఁ గవ మహోష్ట్రాభిధ ...
ఆం. భా. 2. 265.

లొడపెట్టు స. క్రి. ద్రవద్రవ్యమును చేతఁ గల పెట్టు (శ. ర., బ్రౌ.)

లొడలొడ. వి. 1. కాఱుటయందగు ధ్వని కనుకరణము. (శ. ర., బ్రౌ)

(వ్యవ.) కత్తి తాకి నెత్తురు లొడలొడ కాఱుచున్నది.

2. వదరుట మున్నగువానియందగు ధ్వని కనుకరణము.

(వ్యవ.) వాఁడు లొడలొడ మాటాడుచున్నాఁడు. విశే. వదులు, బిగువుకానిది. (శ. ర., బ్రౌ)

లొడిత. వి. లొడితిలి, ప్రాదేశము.

గీ. వాసిదయ్యము నీవె వెయ్యేసియైన, తలలుఁ
జేతులుఁ గన్ను లజ్జలును గలిగి, యలర
లొడితెఁడు మగవాఁడ వగుచు నేల, యెల్ల
నాఁగుదువని మిన్కు లెన్నఁగదవె.
అచ్చ. రా. యు. 159.

సీ లొడిత యంచనఁగను లొడితిలి యంచన
జుట్టి యంచనఁగను జుట్టె యనఁగఁ బ్రాదేశ
నామమై పరగు ... ఆం. భా. 2. 140.

లొడితిలి. వి. లొడిత, పరిమాణవిశేషము.

లొడుగు వి. ఆవుమెడకు కట్టెడు ఘంటావిశేషము. (శ. ర.) విశే. దీనము (బ్రౌ.).

లొడ్డ. వి. రొడ్డ (శ. ర.).

లొడ్డు. విజ. ఒడ్డు (శ. ర.).

లొత్త = లొట్ట. వి. సుషిరము, రంధ్రము.

సీ. లొట్ట లొటారముఁ లొత్త యంచనఁగను తొఱ్ఱిల్లు
చుండును సుషిరసంజ్ఞ.
ఆం. భా. 1 146

(పల్లము శ ర)

లొద్ద వి ప్రోవు, రాశి

ద్వి. అమృతాంశు ముద్ద తియ్యంబుల లొద్ద విరి
వాలల బలిమంటు విబుధుల పంట
పద. 2. 116 పా 1 పం.

సీ. గుబురు గుమురు గుంపు గుమిగమి పిండు
మొత్తము తెట్టె పైకము దాటె లొద్ద,
తుటుము మొల్లము మొల్లమి తుట్టె వర్గ
మన గ వర్గము దగు .. ఆం. భా. 2. 100.

లొద్ది. వి. లోయ.

గీ. లోయ యన లొద్ది యనఁగఁ బొల్పొందు
చుండు, నచలమధ్యధరాఖ్య.
ఆం భా. 2 31.

లొద్దుగు. వి. (సం. లోధ్రః) గాలవము, ఒక జాతి చెట్టు. (దీనిభేదములు ఎఱ్ఱలొద్దుగు, తెల్ల లొద్దుగు.)

సీ. గోఁగులు రేఁగులు క్రోవులు మోవులు
మద్దులు నిమ్మలు లొద్దుగులును.
అచ్చ. రా సుం 25.

సీ కడపలో డిల పాలకొడి, తెల్లలొద్దుగు చిరి
శేఁకు లొద్దుగజీడిపాల. హంస. 4. 11.

లొబ్బస. వి లలంతికావిశేషము, హారవిశేషము. (శ. ర.)

లొల్ల. వి. దున్నినవేల మిట్టపల్లములు లేకుండఁగ సరుదునట్టి బల్ల. (శ. ర, బ్రౌ.)

జ : లొల్లకాఁడు

లొల్లకాఁ(గా)డు. విజ. (√లొల్లి) దరిద్రుఁడు

గీ. చల్లఁగాఁ జేతికాసెల్ల డుల్లి లొల్ల, కాఁడవై
యుఁకనైన నీ కాఁపురంబు, బ్రదుకు వని
విచారింప కేపనికిఁ జొరగఁబడిన వానికి
నెఱడి భాగ్యబుద్ధి. నిరం. 2. 128.

సీ. . తండ్రి గడియించినట్టి విత్తంబు వోవ,
లొల్లఁగాఁడయ్యె నవ్విప్రవల్లభుఁడు.
శుక. 4, 111.

లొల్లి విజ. తఱచు, ఘనము.

క. లొల్లియగు వగల త్రొక్కన, నిల్లుగ్గులు
గానవచ్చు హృదయములోనన్, మల్లామడి
యగు మ [illegible], మెం [illegible] గూర్చుండెఁ
దాల్మి మినుకును కనఁగన్

ఉ హరి. 5 166. (శ. ర. వీరేశ. పా. వెల్లియగు. వావిళ్ల పా.)

లో

లో¹ = లోపల. ప్ర ప్రధ. షష్ఠీవిభక్తి ప్రత్యయము.

1. నిర్ధారణార్థకము.

కం. ... వారిలో విశ్రుతకీర్తి నపించెఁ దుర్వా
సుఁడు గుణసాంద్రై. ఆము. 1. 22.

చం. దీనిఁ దాల్చి యిప్పటి తులలోఁ గనఁ
గొను మహామహామహిమానుభావముల్.
పారి 1. 61.

2. అధికరణార్థకము.

చం. అడిగినయంతలోన సహస్రాన్నములన్ సమ
కూర్చు ... పారి. 1 61.

సీ. ధ్రువ వసిష్ఠాగుంధతులఁ దనుచ్ఛాయయుఁ
గావనివాఁ దేఁటిలోనఁ గడచు.
జై. భా 6. 98

3. అపాదానార్థము.

చం. ... నూతిలో, వెలువడఁ గోమలిం దిగిచె
విశ్రుతకీర్తి యయాతి ..
భా. ఆది 3. 144.

లో². వి లోను, లోపల శబ్దము యొక్క లుప్త శేషము (అంతఃకరణము).

ఉ. .. అవు డెప్పటి యూరడించి సుదంత లో,
గుందుట మానె జాంబవతి గోప మడంచెను
మిత్రవిందయున్. పారి. 1. 69.

చం. ... పేఁగె లో, నొగులుచు నొక్కటొక్కట వ
యునుండు సనన్ ... వసు. 4 9.

(అంతర్భాగము.)

మ. దలమై లో వెలిఁ దానె యన్నిఁట వెలిసె
న్నారాయణంబు .. ఆము. 1. 11.

కం. కరువునఁ బూరితమై లో, హానము లోఁ
గాలునట్టు లంగజు [illegible] గను
విమ్మగఁ, గరఁగియుఁ బొడవఁక లోనఁ
గాలుచునుండెన్. కు. సం. 5 578.

లోఁకి = లోనికి.

సె. దీనిఁ దగిలించుకొనవలెఁ దియ్యవిలుతు,
దురము లోనికి నేఁడు ముద్దుగ నటంచుఁ,
దలఁచునంతటిలో జాణతనములాడి, లోఁ
బలచి వానిఁ దోడ్తెచ్చె లోలనయన.
హంస. 4. 49.

లోఁత. వి. లోపలిప్రదేశము.

కం. ... మ్రాఁకుఁ కుఁ జేగ యేటుల, లోఁతఁ కుం
జనిరి దీవిలోపలఁ గలయన్.
దశకు. 10. 65

లోఁకువ. విశే 1. అధీనము, వశము.

ఆ. చెట్టుబట్టుదనుకఁ జేలోఁకువై యుండు,
రంతఁ దాడుగట్ట నగడుగండ్రు.
వేమ. 3. 564.

2. తక్కువ (శ. ర).

లోఁగడ. వి. (లోను + కడ.) 1. అంతరాగము. దేశములయు కాలములయు నడిమిభాగము.

కం చెడవిఱిగియడలిఁ బడి యొర, నెడ గట్టుల
తుదలఁ గోటి యిడి లోఁగడకున్, దడుకు
వొడిపించి యాకుల,గుడిసెల వసియించె
మంత్రి గురుభటయుతుఁడై. ఆము. 3. 17.

2. గతకాలము. (శ. ర., బ్రౌ., వా.)

లోఁగన్ను. వి. దే. (లోను + కన్ను) అంతర్దృష్టి, జ్ఞాననేత్రము.

వ. ... ముక్కంటి లోఁగంటం గనుంగొనుచు
నిశ్చల ధ్యానయోగాను సంధానంబున మాధు
ర్యంబు భుజించెవో ... కాశీ. 2. 44.

లోఁగలి = లోఁగిలి. వి. దే. (లోను + కలను)
1. గృహము (శ. ర). 2. గృహాంతర్భాగము.

చం. పటువిటకాండ్ర పాలిటను జారుల చెంతను
వేశ్య లిండ్ల లోఁగటను మిటారి తొత్తుల
తెగన్ ససగూఁటుల వీడుపట్టులన్, బటు
వగు జూదగాండ్రకడఁ బ్రల్లదకాండ్రెడ
[illegible]
పోకడవెట్టుకొనెన్ మదంబునన్.
భల్లా. 3. (శ. ర.)

లోఁగించు. స. క్రి. (√లోఁగు) లోఁగఁజేయు, లొంగఁజేయు.

ద్వి. దీకొని హరివానిఁ దిణిగించివైచి, పైకొని
జరటంబుఁ బట్టి లోఁగించి.
ఆ. మ. క. 3. 151 పొ. 26 పం.

లోఁగియాడు. అ. క్రి. (లోఁగి + ఆడు. స్వార్థమున ఆడు:) లోఁగు.

చం. మగఁడపరాధియై కుచము మక్కువనంట
గటాక్షమాలికల్, చిగురుకొనంగఁ జూచె
నటు చిట్టునఁ గోపముతోడఁ బ్రోడ
యింపుగ నగలొందు మేలయిన ముచ్చట
పల్కియు నంత వింతగా, మగువయుఁ
బ్రీతిఁ బూనె నవమన్మథకేళికి లోఁగి
యాడుచున్. గంధ. 1. 160.

లోఁగిలి = లోఁగలి. వి. దే. (√లోను.)

1. గృహము, ఇల్లు.

సీ. అంతఁ బోవక యవి యాగోపముఖ్యులోఁగిటి
లోని కుటికి యక్కేశలీల.
హరి. పూ. 6 138.

ఉ. కౌఁగిటి కానచేసి నొడికారితనంబున
నిమ్నఁ దేల్చి రా, రాఁగొలగానివాఁడనయి
రామలలో నగుఁబాటు దేను నీ, కేఁగలుగంగ
సంపదల కేల విచారము పద్మగంధి నీ,
లోఁగిటఁ జేర్పనే యుభయలోకసుఖంబులు
నన్నుఁబొందినన్. ఉ. హరి. 1. 64.

గీ. ... దారువర్మ్మని లోఁగిలి దఱియఁజొచ్చి.
దశకు. 3. 77.

2. ఇంటిలోపలి భాగము.

సీ. కేశవస్వామి లోఁగిలి పరామర్శించి కాల
భైరవదేవుగవను జూచి. కాశీ. 2. 41.

కం. లోఁగిటికి రాని రూపముఁ, గోఁగిటికిన్
రానిపొందుఁ గారింపంగా, మూఁగిన
కుసుమశరంబులఁ, జేఁగఱకఱనందె నతివ
చిత్తం బంతన్. ఉ. హరి. 5. 101.

3. వాస్తు: ఇల్లుఁగట్టు స్థలము.

ఉ. ... లోఁగిలి యన వాస్తుసంజ్ఞయై తనరు
చుండు. ఆం. భా 223.

లోఁగు = లొంగు. అ. క్రి. 1. వశమగు.

ఉ. బాల విరాళి నిట్టుసుమబాణశరాళికిఁ
జంద్రచంద్రికా, పాళికి సన్నగాలికిని భావజు
తేజివయూళికిన్ రవో, ద్వేలమదాళికిన్
బ్రసవదీప్తవనీఋతుమాళికిన్ సదా, లోలత
గుట్టుపట్టగల లోఁగి వచింపుచు నార్తిఁ
జెందఁగన్. ఉ. హరిశ్చ. 444.

వ. ... వ్రేఁగి లోఁగువారును గంది కుందువారును
వ్రాలి కూలువారును వెఱచి పఱచువారును
నై పలుదొసంగుల నెసంగుచుండి రప్పుడు.
అచ్చ. రా. యు. 364.

ఉ. ... ఎవ్వానికి లోఁగ కెంత తోరవచ్చినఁ
గాచెద నిన్నుఁ గూరిమిన్.
హరిశ్చ 4. 108.

2. అడఁగు; అడఁగారు, నశించు.

కం. లోఁగుఁ దరమైన సోదరుల, నాఁగిన శకు
వంబ తలఁచు నడుగడుగునకున్, డాఁగఁ
గెల వరయు ... కు. సం. 5. 492.

గీ. తపనుఁ డుదయింపఁ దద్బింబదర్శనమున,
లోకపాతకపటలంబు లోఁగి పఱచి,
యతఁడు గ్రుంకినఁ జనుదెంచె ననఁగ బర్వి,
యంధకారంబు జగమెల్ల నాక్రమించె.
కాశ. 4. 89.

ద్వి. లోపలు వెడలక లోఁగినవాని, లోవక
చొచ్చి లోలోవఁ గ్రుమ్మియును
హరిశ్చ. పూ 609.

కం. మూఁగిన ఘనములు తారిం, గ్రాఁగినధరణీ
త[illegible] సెకతెల్లన్, లోఁగినఁగఁ గుంభ
ద్రోణము,గాఁ గురిసెం జాము వ్రేఁగట్టిన
తేపన్. విప్ర. 3. 61.

3. అడఁకువకలవాఁడగు, వినయవంతుఁడగు.

ఆ. ద్వారపాలు [illegible] శాంతిమైం
నూరకున్నఁ జూచి వారి వెఱచి, లోని
కెఱుకఁ జేసి లోఁగుచు [illegible]ద, న్ననుప
నరిగె నృపగృహంబు నేఁ.
భార. శాం. 6. 263.

కం. ఆ లో నాలోలశిఖి, జ్వాలోపమకోపశీలి
వాలి వడిం బా, తాలోకితుఁడై [illegible]
లోఁగెడు నా[illegible]యిన్ దురాలోచనుఁడై.
చం. రా. 6. 25.

4. క్రుంగు.

దండకము మన్మూకశరాకాని బల్ కూటువల్.
మోవఁగాతేం పెన్ప్రేఁగుసన్ లోఁగు
నమ్మున్మున్నఁబూఁబోఁడికై ... సిలా. 2. 41.

5. వెనుదీయు, సంకోచించు.

ఉ. లోఁగక సంగరస్థలములోనఁ బరాక్రమ
కేళి చూపుచున్, మూఁగిన దైత్యదానవుల
మొక్కల ముక్కవఁ జక్కు చేసి తా,నీఁగల
తిండిగాఁ జదిపె వేపున నచ్యుతపూర్వ
జుండుపై, నాఁగలిపోఁచి రాఁ దిగిచి నాగ
రథాశ్వపదాతి సంహతిన్.
ఉ. హరి. 6. 181.

మధ్యా. ... నిన్నుఁ బోరిలో నోర్వఁగా నున్న
వీరుండ నొండు దక్క లోఁగక చక్క
నిలుము. భార. ఆది. 7. 200.

ఉ. తాఁగడు వేగిరించెఁగద సద్గతి నీవు నెఱుంగ
సిగ్గునన్, లోఁగుచు సి[illegible]నుండి యిఁక
లోనుగ నొల్లక పట్టఁబట్టఁగా, నేఁగుమఁ
గోరు నీ బలిమి నీప్సితసిద్ధి వీపుగావ
రా, డాఁగుటి దీనిపేరు నిబిడం బిది జాలిక
కెల్ల నాత్మలోన్. ప్ర. భా. 5 1

6. జంకు, భయపడు.

గీ. విరహవిభ్రాంతి నొక్కొక్క వేళయందుఁ, గంధవహవీచిక భాషల కతన నవ్వు, డెవ్వడో యొక్క మాయావి యేఁగుదెంచె, నంతి పురమున కని లోఁగి రబ్జముఖులు. నైష. 8 36.

చం. ... చిగురుకెందుల సిరిగయాళికిన్ [illegible] హంగుళికాడు [illegible] నాళికి వాళికి లోఁగి యం[illegible]లోన్ వసు. 4 119.

సీ. తెరలఁ బ్రావిప్రావిక దీపించు పులుకు మరి లోఁగుఁ జందురుమచ్చ యిట్టి తూలాడు పడగల తుదల తాఁకున నల్కి పారి తేరి [illegible] శృం. 4 998.

7 పరితపించు, బాధనొందు.

వ. ... సవాగ్నిసవ్యభిమణిరథంబునఁ దోడు తోడం దొరలెడు మందరగండశైలంబులు దాఁకిన లోఁగువాడును పరావ. 7. 59.

కం. వేలాగుల నన్యవధూ,లోలుఁడవై నాన యుడిగి లోఁగెదు ధరణీ, పాల విను "కాము కన్యకు,తో లజ్జా" యనెడు నుడువు తుది నిజమయ్యెన్. రసి 3 113.

సీ. తనదిక్కు లేమికై తల్లడిల్లుచు నాత్మలోపల మిక్కిలిలోఁగి లోఁగి. మొ. రా. సుం 41.

8 చొచ్చు

(మహావనము) [illegible] లాఁగలఁబుట్టల లోఁగినళిఖల భుజగములు [illegible] ప్రమింగుకొనుచు. భార. అర. 2 151.

ఉ. .. వా [illegible] వచ్చినా, లోవివరాంతరమ్ము నకు లోఁగిన మత్కుణనాథుఁ గావక ... నా. పంచ 1. 323.

గీ. భంగమున దాఁగి పంకంబు పాల లోఁగి, సరసులకుఁ గాక యెఱుకలు సడల నెంచు, లేఱుము జడాశయంబుల నెపుడు మెలఁగు, కుకవినికురుంబముల లెక్కఁ గొనఁగ నేల. రసిక. 1. 14.

9. లోపలకుఁ బోవు.

సీ. అజ మొకం డడవిలో నరుగుచుఁ దాఁ గర్మ ఫలమున నూతిలోపలికి జాఱి, లోఁగెడి భాగి నాలోకించి కామియై కొమ్మనదరిఁ గొంత గూలఁద్రోచి. భాగ. 9 568.

సీ. జాలుపయ్యెఁటతోఁ బంటిరైకయు లోఁగ గమకించు గుబ్బచన్గవలతోడ దశ 8 44.

జ. లోఁగించు, లోఁగియాడు, లోఁగు.

లోఁగొను స. క్రి. (√లోను + కొను) .. లోపలికిఁ దీసికొను.

సీ. కన నెంతవాని లోఁగొనుట నావర్తంబు నెమ్మొగంబగుట సాధింపఁ గలదె. ఆము. 2. 30.

(వశపఱచుకొనుట అని రెండవయర్థము)

ఉ. వేగ నతిక్రమించి లయవేళ మహాబ్ధివిలోల మీనక, ల్లోలకరాళమై జగము లోఁగొన వచ్చినమాడ్కి ఖడ్గ జిహ్వాలభుజాభుజంగ వలనాకులముం బటహాది నిస్వనా, భీలముగాఁ గడుంగడఁగి పేర్చి నిశాచరసేన, ద్రోచు వన్. భా. రా. యు. 529.

ఉ. లోకము లెన్ని యన్నియును లోఁగొని యుం దవలేమిఁ జూపు నీ యాకృశమధ్య భాగ మిపు డీక్షణలక్ష్యము గాదటంచు నే, నో కమలేక్షణ లేదనుట యుక్తముగాఁ దల బ్రహ్మఁ గన్న నా, ళీకముతోడి పొక్కిలికి లేమి ఘటిల్లెడు నట్లు గావునన్. కవిక 6 201.

2. వశపఱచుకొను.

ఉ. వీంగు నపారసత్త్వగుణవిస్ఫురణన్, ... తద్దయున్, లోంగొని పేర్మితో నఖిల లోకములుం దగఁ గాచుచున్న వే,దాంగ వసంతు విష్ణుఁ గమలాధిపు సంస్తుతిఁ దేల్చి సమ్మతిన్. కు. సం. 1. 4.

చం. ... లలితావనేందుమండల పరిశోభితామృత విడంబిత సస్మిత సుప్రసన్నతా, ఫలరుచిర

ప్రదాపముల భామినిభర్తమనంబు లోఁగొనెన్.
భాగ. 3. 510.

గీ. మోహినీకాంత సౌందర్యమును గణింప, నసుర
వరులనె లోఁగొన్న పసవలిర్చె.
దశా. 2. 298.

సీ. మును ధర్మముఁ బూని మాటవు లోఁగొని
[illegible] నావటించి [illegible]. [illegible]. 44.

[illegible] మునిగా దలఁచు

వ. . . . రాం గాంభీర్యశీలురు సంక్షోభమునొందు
వారి నెచటన్ లోఁగొంచు వర్తించె.
పారి. 4. 29.

ద్వి. [illegible] గక చేసితి నెల్లతప్పులను, మఱచి
లో గొని నన్ను మన్నింపు మనుచు
ద్వి హరిశ్చ పూ. 1 08 పం.

ఉ. లోఁపము తల్లడిల్లు నిఁక లోఁగొనవే రఘు
[illegible] నాంగా, నీకడలి స్వైనుం గొలున
నిప్పుడ వచ్చునటంచుఁ బల్కఁగన్
రామ. 7. 113.

4. [illegible] సైరించు.

సీ. తానేమి బిడ్డలఁ గానదా సపత్నాలికొడుకు
తప్పొకటి లోఁగొన్న నేమి
కాశీ. 4. 266.

ద్వి. లోఁత నా తప్పు లోఁగొని మనసు, జాలి
బ్రోవిటచి యూపాగ్రమాఖ్యలక్ష్మి, నెమ్మదిఁ
గైకొని నెటి మహీప్రజల, నిమ్ముల రక్షింపు
మిఁక. హరిశ్చ. ఉ. 2728.

చం. దుపెంల శేఖరుం డతఁడు ... అమ్మహా,
పురుషుని నాశ్రయింపుము విభుండును నీ
దగు తప్పు లోఁగొనున్.
భార. ఆర. 6. 209.

లోఁచు. స. క్రి. (√లోఁగు) లోఁగఁజేయు వశపఱుచుకొను.

సీ. అదిత్యుపనయాంచి హాలహాలంబును లోఁచి
హూతవహుగర్వ ముఱ్ఱాఁతలూఁచి.
కళా. 1. 76.

చం. కఱుఁగసఁగట్టివట్టి కుదుకల్ దలఁగించి
మృగాళినెల్లఁ గ్రన్ననఁ గనిపించి పో
విడిచివన్ వెఁవొప్పఁగఁ దాటి మూఁగి
మూఁగి సిగడి లాఁచి పట్టుకొనఁ [illegible]గాఁ
వెనుదేరిగుఁ పులన్, వినుతపరాక్రమశాలులగు
వేఁటసివంగులు రాజు మెచ్చఁగన్.
చిత్రభా. 3 148.

గీ దైత్య [illegible] మాయ తెన్ని
[illegible] చేర్చు [illegible]వాని, నైన లోఁతు
[illegible] గనలఁతు
తెచ్చోటనైన
హరి [illegible]. 3 24.

లోఁజెయ్యి = లోఁజే వి. (లోను + చెయ్యి) అఱచేయి

కం. లోఁజెయ్యన వఱచెయ్యనఁగాఁ జెల్లును
వేళ్లు రెండు కరతలముఁగన్.
[illegible] సం. సూచ 21.

లోఁజే(యి) = లోఁజెయ్యి వి (√లోను)

1. [illegible]

ఉ. ... లోఁజే వడ నిప్పు దూర్చరిని చేయుచి
యం[illegible] నవ్వఁ జేయనే [illegible]
నను గావుమటంచను [illegible]
[illegible] 3 44.

2. అఱచేయి

సీ. పెదచేతలోఁ జేతఁ బుడమియు నాకాశ
మడఁతు మే పొడిపొడియగచు రాల.
సితావి 2 161.

సీ పతిసొమ్ము దిని యవ్వపతికి లోఁజే [illegible]
కలుషచిత్తుని వన్ని గడుగలేదు
రుక్మా 2 14

లోఁజేయు. స. క్రి (లోను + చేయు.) 1. అంతరంగికునిగాఁ జేయు

గీ తానవంబుగ దోఁజేయు వానిమంత్ర, ము
వటు వేగమె లోఁజేయఁ జనదు ..
అము. 4. 261.

2 వశపఱుచుకొను

గీ. తనకళత్రంబు లోఁజేసికొనుట యెఱిఁగి,
యమితనేత్రము లొసఁగ గౌతముఁడఁగాను.
దశా. 2. 41.

సీ. తృణముగా లోఁజేయు నెంతటివాని నీ
నీలాల ముంగఱ నీలవేణి. విజ. వి. 1. 16.

లోఁడు న. క్రి. వ్రేలులోనగువానితో కెల్లగించు. (శ. ర.).

లోఁతిఁడి విణ. (లోఁతు + ఇఁడి) లోఁతు లేనిది (శ. ర.).

లోఁతు వి. 1 అగాధత్వము, నిమ్నత,

సీ. కడనిధుల్ లోఁతుసూప రసాతలము దోఁపఁ
జిలువరాచెలులకంటెలు చలిఁచె
ఉ. రా. 2 44.

సీ. కదళిరాయల లోఁతు గన్న గబ్బి.
మనుచ 5 47

సీ. తనలోఁతుపాఁతుసైతము గానరాఁ గూర్మిఁ
గలసిన మొగమాటకాని వదలి
వరాహ 1. 32.

(ఇట గాంభీర్యమని రెండవ యర్థము.)

2. గాంభీర్యము, గుట్టు

చం. ఎదిరి మనంబు లోఁ తెఱుఁగ కేమిటి కీవల
వంతఁ దల్లడించెదు ... సారంగ. 2. 101.

ద్వి. మఱి యంత బసవన్న మనసులోఁ దరయఁ,
బోఁచి గిన్నెరుప్రాణమును దమలోన,
డాఁచుడు ... పండితా. దీక్షా 82 పొ.

(గంగ) వ. ... మానిని యన లోఁతుమావక
గరితయన సడిచప్పుడుసేయక ముగుదయన
బయలుపడక ... భాగ. 9. 230.

(ఇట నిమ్నత్వమని రెండవ యర్థము)

విణ. 1. పల్లము, నిమ్నము.

సీ. శీర్షంబు వలుఁదయై చెక్కిళ్లు లోఁతులై ......
కాశీ. 6. 41.

చం. ...అతఁడప్పుడు ముందటనుయ్యి వెన్కలోఁ
తగు గొయి యున్నలాఁగయినఁ దల్లడ
మందె నతంతుమేనుతోన్. విక్ర. 2. 81.

2. గంభీరము, గూఢము.

మ. ... విద్వన్మణీ, భజనప్రావక పాదపంకరుహా
మీభావంబు లోఁ తంచు నీ, రజనాభుం
బ్రణుతించి చెప్పుడు గభీరప్రౌఢసూక్తంబు
లన్. కళు. 5. 185.

జ : లోఁతిఁడి

లోఁబట్టు వి. (లోను + పట్టు) లోపలిభాగము, అంతర్భాగము

ఉ. చుట్టి బిగించి పట్టి పురసూదన యా నగ
రాగ్నిఁ గంధరా, ఘట్టనమందు నిల్పు మతి
గాక దిగంబడనిచ్చితేని లోఁబట్టున నున్న
లోకముల భస్మము సేయు వెలార్చితేని
వెల్పట్టుననున్న లోకముల భస్మము సేయు
నిజంబు చెప్పితిన్ భీమ 4. 64.

లోఁబడు. అ. క్రి. (లోన్ + పడు) 1. వశమగు, అధీనమగు.

చం. అడరిన దానవుండు గరుడాకృతిఁ గైకొని
మాయతోడ లోఁ, బడ భుజగంబులం బొదివి
పట్టఁ దయంబున మ్రింగి యప్డు చే,ద్పుతు వరు
పట్టి కఁరముఁ గృపాణమునం దెగవైవ ...
భార. భీష్మ. 3. 105.

గీ. కినిసి పాణి నాళీకంబు సోముపుటయును,
వంత లోఁబడ కతియు మోహప్రకటన,
మాని తన్ననిచిన యతి మానతుంగ, తఱు
నెనసితోన గ్రహణగోచరతఁ దొలఁగె.
హ. న. 2. 47.

కం. మీరింత వంది కంద భ,యాతులతం బొంది
నిర్గతైశ్వర్యులరై, రాకుఁ గారణమేమి
త్రి,లోకాహిత దనుజతతికి లోఁబడరువరే.
కు. సం. 4. 365.

2. అడఁగు, క్రుంగు.

గీ. ప్రళయజలనిధిక్రింద లోఁబడినయట్టి, యుర్వి
దంష్ట్రాంకురంబున నుద్ధరించి.
శివరా. 1. 64.

3. హీనస్థితినొందు, దైన్య మొందు.

కం. భూకాంత నీరువట్టుకుఁ, గాక వదన మిఱు
రింపఁగాన్పించిన పం, ట్లోకానవ వెలి

వుచ్చులు, లోకమ్ముల్ గాచె నిట్టులోఁబఱచె జనముల్. వరాహ. 10. 30.

లోఁబఱచు స. క్రి. (√లోఁబడు) వశముఁ జేయు.

వ ... అమ్మహాశాతవైరుల లోఁబఱచి మునుముచు ... ఉ. రా. 2. 61.

లోకంపృణము. సం. విణ. (అ. ఆ. అ.) లోకమును నిండించునది, లోకమంతటను వ్యాపించునది.

లోకకంటకుఁడు. సం. వి. అ. పుం. లోకమునకు బాధ కలిగించువాఁడు, దుర్మార్గుఁడు.

లోకకథ సం. వి. ఆ. స్త్రీ. సర్వసాధారణమైన పురాణకథ, నీతికథ, జనులందఱు నెఱిఁగిన పురాణగాథ.

లోకకర్త. సం. వి ఋ. పుం లోకమును సృజించువాఁడు, భగవంతుఁడు.

లోకకల్పము సం. విణ. (అ. ఆ. అ.) 1. కొంచెము తక్కువగా ప్రపంచమువలెనున్నది. 2. లోకముచే గారవింపఁబడినది. వి. అ. పుం. ప్రపంచము నిలిచి యుండు కాలవిశేషము.

లోకకాంతుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) లోకమున కిష్టుఁడైనవాఁడు, సర్వజనసమ్మతుఁడు. వి. ఆ స్త్రీ. ఓషధివిశేషము (రా. ని.).

లోకగతి సం. వి. ఇ. స్త్రీ. జనుల నడవడి, లోకుల ప్రవర్తనము.

లోకగాథ సం. వి. ఆ. స్త్రీ. జనులందఱు పాడెడుపాట.

లోకచక్షువు(స్సు) సం. వి. స్. న. జగముకన్ను, సూర్యుఁడు

లోకచారిత్రము. సం. వి. అ. న ప్రపంచపు నడవడి

లోకజనని సం. వి. ఈ స్త్రీ. లక్ష్మి.

లోకజిత్తు. సం. వి. త్. పుం. 1. బుద్ధుఁడు. 2. లోకమును జయించిన పురుషుఁడు. 3. సన్యాసి.

లోకజ్ఞుఁడు. సం విణ (అ ఆ అ.) లోక స్వభావ మెఱిఁగినవాఁడు, లోకజ్ఞానము గలవాఁడు

లోకడుపు. వి. (లోపల + కడుపు) కడుపు లోపలిభాగము.

కం. లోకంబుల సృజియించను, నాకలితము
గాఁగఁ ద్రోచి యన్నియు విడచన్, లో
కడుపున నడఁగింప మహాకర్ముఁ డితఁ
డచింతితాత్ముఁడు మహిమన్.
హరి. ఉ. 5 223.

లోకతంత్రము. సం. వి అ. న. ప్రపంచపద్ధతి.

లోకతత్త్వము. సం. వి. అ. న. ప్రపంచనిజస్థితి, ప్రపంచజ్ఞానము.

లోకతుషారము. సం. వి. అ. పుం. కర్పూరము.

లోకత్రయము. సం. వి. అ. న. ముల్లోకములు, స్వర్గ మర్త్య పాతాళ లోకములు.

లోకత్రయి = లోకత్రయము. సం. వి. ఈ స్త్రీ.

లోకద్వారము సం. వి అ. న. స్వర్గద్వారము, స్వర్గలోకపు వాకిలి

లోకనము. సం. వి. అ. న చూచుట.

లోకనాథుఁడు. సం. వి. అ. పుం. 1. బ్రహ్మ. 2. విష్ణువు 3. శివుఁడు. 4. రాజు, చక్రవర్తి. 5. బుద్ధుఁడు. 6. వేలుపు, దేవత. 7. సూర్యుఁడు

లోకపథము = లోకపద్ధతి. సం. వి. అ. పుం

లోకపద్ధతి. సం. వి ఇ స్త్రీ లోకమార్గము, పదుగురు నాచరించు రీతి.

లోకపాలుఁడు. సం వి. అ. పుం 1 లోకము నందలి యొకదిక్కును పాలించువాఁడు, దిక్పాలకుఁడు. 2. చక్రవర్తి, సార్వభౌముఁడు.

లోకపితామహుఁడు సం. వి అ. పుం బ్రహ్మ.

లోకప్రకాశనుఁడు. సం. వి అ పుం. సూర్యుఁడు.

లోకప్రవాదము. సం. వి. అ. పుం జనశ్రుతి, కింవదంతి, అందఱును చెప్పుకొనెడి మాట.

లోకప్రసిద్ధము. సం. విణ. (అ. ఈ. అ.) అందఱకును దెలిసినది, లోకమునఁ బ్రసిద్ధికెక్కినది.

లోకబంధువు. సం. వి. ఉ. పుం. లోకబాంధవుఁడు.

లోకబాంధవుఁడు. సం. వి. అ. పుం. 1. సూర్యుఁడు. 2. శివుఁడు 3. విష్ణువు.

లోకబాహ్యుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) 1. వెలివేయఁబడినవాఁడు, జాతినుండి బహిష్కరింపఁబడినవాఁడు. 2 లోకమునకు వేఱైనవాఁడు, లోకవిరుద్ధుఁడు.

లోకభావనుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) లోకక్షేమమును దలంచువాఁడు, లోకక్షేమమును వృద్ధి పొందించువాఁడు.

లోకమర్యాద. సం. వి. అ. స్త్రీ. లోకాచారము, వాడుక.

లోకమాత. సం. వి. ఋ. స్త్రీ. లక్ష్మి.

లోకము. సం. వి. అ. పుం. 1. స్వర్గాదిభువనము. (స్వర్గము, మర్త్యము, పాతాళము). (ఊర్ధ్వలోకము లేడు భూలోకము, భువర్లోకము, సువర్లోకము, మహర్లోకము, జనలోకము, తపోలోకము, సత్యలోకము. అధోలోకము లేడు: అతలము, వితలము, సుతలము, రసాతలము, తలాతలము, మహాతలము, పాతాళము) 2. భూలోకము. 3. జనము. 4 ప్రజ, పాలితవర్గము. 5 సమూహము. 6. రాష్ట్రము, భూభాగము (ఉదా : ఆంధ్రలోకము.) 7 లోకవ్యవహారము. (వ్యతి.) వైదికవ్యవహారము 8 సామాన్యమానవజీవితము. 9. సప్తసంఖ్య, ఏడు.

లోకములకన్ను. మి. వి. (లోకముల + కన్ను) జగచ్చక్షువు, సూర్యుఁడు

గీ. కవుఁజముంగొంగు హొన్ను లోకములకన్ను,
పచ్చగుఱ్ఱపువఱ్ఱేఁడు పగటిఱేఁడు

ఇందు. 4. 71.

లోకయాత్ర. సం. వి. ఆ. స్త్రీ 1. లోకవ్యవహారము, ప్రపంచ జీవనమార్గము. 2. సర్వజనసామాన్యపద్ధతి, పదుగురు నడచుకొనురీతి 3. లోకస్థితి, జీవయాత్ర. 4. జీవిక, జీవనాధారము, బ్రతుకుతెరువు.

లోకరంజనము. సం. వి. అ. న. ప్రపంచమును సంతోషపఱుచుట, ఎల్లవారిని సంతోషపెట్టుట

లోకలేఖము. సం. వి. అ. పుం. సర్వజనవిదితమైన వ్యావహారికపత్రము.

లోకవాదము = లోకప్రవాదము. సం. వి. అ. పుం. కింవదంతి.

లోకవార్త. సం. వి. ఆ. స్త్రీ. జనప్రవాదము, కింవదంతి.

లోకవిద్విష్టుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) లోకముచే ద్వేషింపఁబడినవాఁడు జను లసహ్యించుకొనువాఁడు.

లోకవిశ్రుతి. సం. వి. ఇ. స్త్రీ. 1. ప్రపంచకమంతటను వ్యాపించినకీర్తి 2 నిరాధారమగు వార్త, కల్లవార్త, అసత్యప్రవాదము.

లోకవృత్తము. సం. వి. అ. న. 1. లోకమునఁ బదుగురు నడచుకొను రీతి, లోకాచారము. 2. పనిలేని మాటలు, వ్యర్థసంభాషణము.

లోకవ్యవహారము. సం. వి. అ. పుం. 1. ప్రపంచపద్ధతి, లోకాచారము. 2. ప్రపంచపు కార్యపద్ధతి. విణ. (అ. ఆ. అ.) వాడుకలో నున్నది. సర్వజనోపయోగమునందున్నది.

లోకశ్రుతి. సం. వి. ఇ. స్త్రీ. 1. జనశ్రుతి, కింవదంతి. 2. ప్రపంచమంతట నిండిన కీర్తి

లోకసంగ్రహము. సం. వి. అ. పుం. 1. లోకము మొత్తము. 2. లోకక్షేమము. 3. లోకానుభవము. 4. ప్రజలనందఱను బ్రసన్నులనుగావించుకొనుట.

లోకసంసృతి. సం. వి. ఇ. స్త్రీ. విధి, భవితవ్యత. (ఆ. ని.)

లోకసాక్షి. సం. వి. న్. పుం. 1. బ్రహ్మ. 2 అగ్ని 3 సూర్యుఁడు.

లోకసాక్షికము. సం. విశే. (అ. ఆ. అ.) లోకము సాక్షిగాఁ గలది, ఎల్లవారు సమ్మతించినది.

లోకసిద్ధము సం. విశే. (అ. ఆ. అ.) 1. జనుల వాడుకలో మున్నది, మామూలుగా నున్నది. 2. అందఱిచేత నంగీకరింపఁబడినది

లోకహితము సం. విశే. (అ. ఆ. అ.) 1. జనోపకారమైనది, అందఱకును మేలు కలిగించునది. వి. అ. న. సర్వజనక్షేమము.

లోకాంతరము సం. వి. అ. న. అన్యలోకము, భవిష్యజ్జన్మము

లోకాచారము. సం. వి. అ. పుం. లోకము నందలి వాడుక, పదుగురు చేయుపని, ప్రపంచపద్ధతి

లోకాతిగము. సం. విశే. (అ. ఆ. అ.) ప్రపంచమును మించినది, అసాధారణమైనది.

లోకాత్మ సం. వి. న్. పుం. సమష్టిజీవుఁడు. కూటస్థుఁడు.

లోకాధికము. సం. విశే. (అ. ఆ. అ.) ప్రపంచమునకంటె నధికమైనది, అసాధారణమైనది.

లోకానురాగము సం. వి. అ. పుం. 1. మానవకోటియందు గల సమానప్రేమ, సర్వజనహితాభిలాషము. 2. సర్వజనుల యొక్క ప్రేమ.

లోకాపవాదము. సం. వి. అ. పుం. లోకనింద, పదుగురు నిందించుట.

లోకాభిభావి. సం. విశే. న్ (ఇ న్.) 1 లోకమును మించువాఁడు 2 లోకమంతయు వ్యాపించునది (వెలుఁగు మొ॥)

లోకాభ్యుదయము. సం. వి. అ. పుం. ప్రపంచక్షేమము.

లోకాయతము. సం. వి. అ. న. అనాత్మవాదము, నాస్తికమతము, చార్వాకమతము.

లోకాయతికుఁడు సం. వి. అ. పుం. చార్వాకమతస్థుఁడు నాస్తికుఁడు, అనాత్మవాది

లోకాయతుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) నాస్తికవాదము చేయువాఁడు ఆత్మ లేదనువాఁడు. వి. అ. పుం. నాస్తికుఁడు.

లోకాలోకము సం. వి. అ. పుం. (ఒక పార్శ్వమున సూర్యకిరణసంపర్కము గలదియును ఒక పార్శ్వమున సూర్యకిరణస్పర్శము లేనిదియు నగు పర్వతము) చక్రవాళపర్వతము.

లోకేశము. సం. వి. అ. పుం. పాదరసము.

లోకేశుఁడు సం. వి. అ. పుం. 1. బ్రహ్మ. 2. ప్రపంచాధికారి, రాజు.

లోకోత్తరుఁడు సం. విశే. (అ. ఆ. అ.) ప్రపంచమును మించినవాఁడు, అసాధారణుఁడు. వి. అ. పుం. రాజు.

లోకైషణ సం. వి. ఆ. స్త్రీ. స్వర్గాభిలాష, స్వర్గకామము.

లోకోక్తి. సం. వి. ఇ. స్త్రీ 1. సామెత. 2. సామాన్యవచనము, పదుగురాడుమాట

లోక్యము. సం. విశే. (అ. ఆ. అ.) 1. లోకమును వ్యాపించినది 2 ఆచారప్రాప్తమైనది, మామూలైనది. 3 సరియైనది, యథార్థము, ఉత్తమలోకమును సంపాదించుట కనుకూలమైనది. 4 స్వర్గసంబంధమైనది 5. స్వాతంత్ర్యమున కవకాశము నిచ్చునది.

లోగము. సం. వి. అ. పుం. మంటిగడ్డ, మంటిబెడ్డ.

లోగుట్టు వి. (లోను + గుట్టు) గుప్తమంత్రము, రహస్యమైన యాలోచనము.

ఆ. బలము తెగఁగ దైవబలమును గలిగి లోగుట్టు
చేటులేని యట్టి నృపతి,వలన మత్సరంబు
వలదు ... భార. ఆశ్ర. 1 71.

లోగృహము. మి. వి. (లోపల + గృహము) లోపలియిల్లు, అంతర్గృహము.

శా నే పాత్మించ ఖణించి లోగృహములో
నిద్రించు ధర్మ్యుఁడు ... మల్ల. కృ. 97.

లోగ్రుక్క (లోను + గ్రుక్క) మణితము, రతి కూజితము.

సీ. [illegible] శ్రై [illegible] కాపురాపలుక్క
లట [illegible] గూఁకపుఁబుక్క [illegible] వనఁగ వసిరెము, లో
గ్రుక్క వెతిగ్రుక్క [illegible] జెలఁగుము . .
ఆం. భా. 2. 160.

లోచకము. సం. వి. అ. పుం. 1. కనుపాప, నల్లగ్రుడ్డు నడుమనుండు రంధ్రము. 2. దీపపు మసి, కాటుక 3. ఒకవిధమైన కర్ణాభరణము. 4 నీలవస్త్రము, నల్లబట్ట 5. వింటినారి, మౌర్వి. 6 స్త్రీల అలాటాభరణము, నుదుటఁ బెట్టుకొను [illegible] 7. మాంసపుముద్ద, మాంసపిండము. 8 [illegible] ప్రతిచారము. [illegible] మైన చర్మము 10. కదలీవృక్షము, అరఁటిచెట్టు.

లోచకుఁడు. సం. వి అ పుం. మూర్ఖుఁడు

లోచనగోచరము. సం. వి అ పుం దృష్టిపథము, నేత్రమార్గము

విణ దృష్టివిషయము, కంటికగపడునది.

లోచనపథము. సం వి అ. పుం. లోచనమార్గము.

లోచనమార్గము. సం వి. అ. పుం దృష్టిపథము, నేత్రమార్గము

లోచనము. సం. విణ. (అ. ఈ. అ.) 1. ప్రకాశింపఁ జేయునది, కనఁబడునది. 2. దృశ్యమైనది. వి అ న. 1 చూపు, చూచుట. 2 నేత్రము, కన్ను.

లోచనహిత సం వి ఆ. స్త్రీ. తుత్థాంజనము, మైలుతుత్తము.

లోచమస్తకము. సం. వి. అ. పుం. ఓమము. (శ. ర.).

లోచము. సం. వి. అ. న. కన్నీరు, బాష్పము.

లోచూపు. వి. (లోపల + చూపు) 1. జ్ఞానదృష్టి.

సీ. ఏవస్తువుల్ మునుమాని లోచూపుగా మిన్నుఁ
గడలఁ దోఁచు వెలుఁగు గాంచువారు
యయా. 2 43.

మ. .. ప్రాజ్ఞుల్ నిక్క లోచూపునన్, గను
నానందము నీవెకావె విను రత్నశ్రీ
లామీఁదటన్. ఉ. రా. 2 135.

కం రేచకపూరక కుంభక, సూచకముల రాజ
యోగి సుస్థిరమతియై, లోచూపు చూడ
నొల్లక, వాచాబ్రహ్మంబు పలుకవద్దుర వేమా,
వేమ 3 200.

2. క్రేఁగంటి చూపు.

ద్వి [illegible] అకంపడకంటి [illegible] చూపులును. తెఱవ
లోచూపులు తీతీపులాడ.
ప్రభు (లిం) [illegible] 2 పా. 3 [illegible]

లోజతనము. వి. (లోపల + జతనము) హెచ్చరిక పదము.

వ బెస్తలు సిస్తుగామోచి నిబ్బడుగుముఁడ్వ
డియుం గాలజడుపువై పరంబోరడయడుగు
లోజతనము మోరడి బలిమికం బొద్దిక
బొట్టడి. ప్రబంధ. 1 605.

లోట. వి. 1. జలాశయ విశేషము.

కఁ. తిరుకోళము నూయి లోటయు, జెలువు
మడువు లొండు కుంట చెలమ పడియ
కో,నెలు బుగ్గ వాఁగు దొనతల,వరి గుండము
కాల్వ డిగియబావి దొరువులన్.
హంస. 4. 102.

2 (హిం. లోటా) చిన్న పాత్ర (శ. ర.).

లోటనము. సం. వి అ. న. దొర్లుట, పొరలుట

లోటు విణ. (క. లోట్టు) తక్కువ, న్యూనము. వి 1. న్యూనత. 2. నష్టి (శ. ర.)

జ · లోటుపోటు.

లోటుపోటు. అ. క్రి. (లోటు + పోటు) లోటు వచ్చు, తక్కువగు (శ. ర.).

లోఠము. సం. వి. అ. పుం. నేలపైఁ బొర్లుట, దొర్లుట.

లోడనము. సం వి అ న. క్షోభపడుట, సంచలించుట.

లోడి=లోడీ². వి. (సం. లగుడః) మల్లవిద్యాసాధనము.

చం. కరికలభంబు కొమ్మపుడు గైకొని బిట్టునఁ
ద్రిప్పి లోడి వైఖరి గిరియెత్తు సంగడము
కైవసి నవ్వలయాద్రిఁ బట్టు గోఁపురహిని
మత్తఖడ్గిని బలర్చి రవంబుగఁ గొట్టు ...

రా వి 2 27.

సీ. సంగడాల్ బూన బుజాఁపురాయింపు బరి
లోడ ద్రిప్పు మేల్ బరుల యుబ్బు

ప్రబంధ 82.

మ. ... సమీరమల్లుఁ డనువొంద వ్యావిపూ లోడిఁ
ద్రిప్పు మెయిన్ గోకిలబాలుఁ డెంచికొను
సొంపుల్ గుల్కు నాదంబులన్.

శశాం. 2. 117.

సీ. మనును జెట్టి యనంగ మల్లాభిధానంబు ...
తత్సాధనంబులై తగు గంబము లొనత కిట్టిక
లోడి సంగడము బాల. గీ. సంగడమ్ము నీల
గోళా మనంగ ... ఆం. భా. 2 203.

లోడీ¹ వి వస్త్రవిశేషము.

రగడ. హొంబట్టు లోడీలు హొనలా దుకూలాలు,
కబ్బాయికలు డాలు గల్గు జరబాబీలు

హంస. 5. 386.

లోడీ²=లోడి వి. మల్లవిద్యాసాధనము (శ. ర.)

లోడు. వి (క లోడు) ఉపధానము, ఒఱగు దిండు (శ. ర.).

లోణారము. సం. వి. అ పుం లవణభేదము, ఒకవిధమైన ఉప్పు ఉప్పునుండి పుట్టెడి యొక విధమగు క్షారము (రా. ని.).

లోతక్కువ. విశే. (లోపలి + తక్కువ) శేషము, మిగిలినది (శ. ర.)

లోతమి. వి. (లోపల + తమి) లోపలితమి, అంతరంగిక కుతూహలము.

(శానేరి-ర్ణనము) వ. ... జాహ్నవి నిహ్నవించి
గౌతమి యంతమి యడంచి సౌరవంబు గౌర
వంబుడిచి యన్యసరిన్నివహంబు నపహ
సించి .... శ్రీరం. 1. 132.

లోతము సం. వి. అ. పుం. 1. కన్నీరు, బాష్పము. 2. గుఱుతు, ఆనవాలు, చిహ్నము.

న. 1. కొల్లగొట్టిన సొమ్ము, దొంగిలించిన సొమ్ము.
2. ఉప్పు.

లోత్రము. సం. వి. అ. న 1. కొల్లగొట్టిన సొమ్ము, దోఁచుకొన్నధనము. 2. కన్నీరు.

లోదొడ. వి (లోపల + తొడ) తొడకు లోపలి భాగము.

చం. ... గిటకొను గాలి వల్వ దొరఁగి పిఁగె
వేలుపుఁబంతి లోహొడల్, నెఱికసివోలెఁ
గెంపుగమి నద్దెఁ గ్రొమ్ముత్తనూలి డాల్
గనెన్

లోధము సం. = లోధ్రము

లోధ్రము సం వి. అ పుం ఎఱ్ఱని పువ్వులు గాని తెల్లని పువ్వులు గాని గల యొకజాతి వృక్షము లొద్దుగచెట్టు.

లోనిచూపు. వి. (లోను + చూపు.) అంతర్దృష్టి.

కం. వ్యావృత్త సూత్రాకృతియగు, చిను స్త్రీ
బురాంతపుర శేషావాసు, గన్నిగిడి
లోనిచూపు సమ్మానమ్మునఁ దత్తుడు చూచు
సమయమున మన్. పాండు 4 '6.

లోనిచ్చు. అ. క్రి. (లోను + ఇచ్చు) గుట్టుచెప్పు.

సీ. రిపులకు లోనిచ్చె నపర యుద్యోఁ వీఁడని
యమ స్త్రీల చెప్పు లరసి [illegible]డఁచు. గీ. భువన
మరి దండ నా కళాపూర్ణుఁ [illegible]డు.

కళా. 8. 200.

లోను. వి దే. అనౌ. 1 లోపలు, అంతర్భాగము, మధ్యము.

శా. . . కాతర స్వాంతత్రాసకరంబు నై దురభి
వేశంబైన యాలోను నిశ్చింతుఁడై సతికేలు
వట్టుకొని చొచ్చెన్ భీముఁ డత్యుగ్రతన్
భార. విరా. 2. 327.

కం. వంచన మనంబు లోన నొకించుకయును లేక
యమ్మహీంద్రముమీఁదన్. పంచానన మధ్యం
బునఁ, బాంచాలీవల్లభుఁడు తపం బొనరించెన్
హర. 7. 6.

ఆ ఎంతనిష్ఠ గలిగెనేనియు మానంబు లోని
యడఁ చెక్కుడైనదినము, లధిప యుప
వసింపనగు. భార. అను. 4. 151.

సీ అట్టి యాలోను కడుఁదయం బారఁజొచ్చి,
యొయ్యఁ దే యపి చక్కన నొదిఁగియుండెఁ
బగతుఁడును వెనువెంటన పాఱుతెంచి, కనియె
నిద్రాయమాణు నమ్మనునాథు
హరి. ఉ. 2. 186.

చ పరఁగ సువర్ణబంధమృదుభావము గల్గియు
లోన చూడఁగాఁ బొంపగు చిత్రరూపమును
బోలెడ సత్కవికావ్య మిమ్మహిం, బరగు ...
కు. సం. 1. 37.

కం కాలం బగుటయు నృపులకు, నామును సమ
కూరెఁ దీనిఁ డలకు మది నీ వాలోకింపఁగ
వలసిన, నే లోనికి దివ్యదృష్టి నిచ్చెదఁ బుత్రా.
భార. భీష్మ. 1. 6

చం. .. లోనికి మణిపట్టబంధసరణిన్ ధరణీ
సురుఁ డేగెఁ గెంగటన్ మనుచ. 2. 21.

కం .. పూర్ణేందుముఖి చూచి మీలో,నం దెవ్వఁడు
వాడిచి యొడిచె నతనిన వలతున్.
భార. ఆది. 8. 110.

లోనందు = లోపలను, మధ్యను.

కం. సుందర మా యిద్దఱ,లోనం దెవ్వరి నేతు
నెప్పుమా యనవుడు భార. ఆది. 8. 110.

ఆ. అగ్నిలోన బయల నప్పుల నప్సరో,గణము
మ్రోలఁ జేసెఁ గడిఁది తపము
కళు. 1. 164.

అగ్నిలోనన్ = పంచాగ్నిమధ్యను

చం వినియె . ఆత్మఁగీలొన్న నల విప్రుఁ
డాద్విజులలోన సుభాషితముఁ బఠింపఁగా.
ఆము. 3. 76.

2. మనస్సు, అంతఃకరణము

కం. అత్తెఱఁగంతయు నూర్వశి, చిత్తంబున నెఱిఁగి
వాఁడు చేతోజాతా, యత్తుఁడై తనఁ బిలువం,
బుత్తెంచుట తెలిసి లోనఁ బూనిన లజ్జన్
ఉ హరి. 1, 59.

కం అని హరిఁ దలఁచుచుఁ దన లో,నను జింత
యొనర్పు బ్రహ్మవాసాంద్రం,బున ...
దశా. 3, 180.

3 లోఁకువ

సీ. ఏనిఁదలకు సామి లో నీకు మనియెంత చాటు
చెప్పితి నను పోటుబంట్లు రా. వి 4 124.

విశే. 1. ఆది, మొదలు

గీ. స్థావరములు జంగమములు ధాత లోను,
గాఁగఁ బ్రళయంబు నొందినకాలమునను,
నిలుచు నెవ్వఁ డొకండ యానిత్యసత్య, లలితు
శార్ఙ్గి బ్రసన్నుఁగాఁ గొలుతు నియతి
భార. శాం. 4. 219.

ఉ కారణ మానవత్వమునఁ గంసుఁడు లోనుగ
దుష్టదైత్యులన్, బేరడగింపఁ బొంటె నిటుఁ
బృథ్వి జనించినవాని నాదిపం,కేరుహనాభుగా
నెఱిఁగి ... హరి ఉ. 1. 40.

కం. ఏమను మదీయశిష్యులు, లోనుగ వంచించి
కొలసిలోపల ... దశకు. 11. 59.

2 అధీనము, లొంగినది.

చం. తనమది నొక్కయుమ్మలిక, దక్కిన మంచిది
దానిఁ బాపఁగా, నని తలపోసి చేయు పని
కక్కట యేమను లోనుగానె ...
నిర్వ. 9. 27.

ఉ. భీముఁడు ధార్తరాష్ట్రకుల భీషణలోముఁడు
చిత్త మెప్పు డెల్లి మదమెత్తునో యతని
యుగ్రహవృత్తికి లోనుగాక ...
భార. విరా. 1. 177.

(లోనగు = లోఁబడు)

కం. మిడిబోమలఁ గాలుచ్చులఁ బడఁదోలియుఁ
లోఁగు లోను పఱచియు శేళ్లన్, వడిగల
జింకలనెల్లన్, బొడిచిరి కడుఁ జెంచు లాలు
వులఁ జద లడరన్. యయా. 2 19.

సీ. కిఱిరించి రిచ్చిపుచ్చుకొనుచోటుల వారలాఁ
కకలోనుగా కవ్వలిఁక. మనుచ 8. 129.

1. ఆలోనన్ = ఆసమయమందు.

సీ. అరదంబుపై వ్రాలి యాలోనఁ దెలిసి తన్నేసి
వాతనిఁ బడనేయువారు
భార. విరా. 8. 169.

కం. ... పురుషుఁ డొకం, డాలోక దుస్సహుండై,
యాలో జనియించి కీలివడుఁకుచు నెదురన్.
హరి పూర. 1 106.

కం. ఆలో నౌకనాఁడు మహీపాలుని ప్రియ
సుతుఁడు విజయపాలుండను దక్షుఁడు
మృగయాలోలత, వ్యాలమృగాకీర్ణమైన
వనమున కరిగెన్. విక్ర. 3. 72.

2. అంతలోపల.

గీ. ... మగిడి, వచ్చునాలోన నీరూపు వచ్చె నాకు.
ఆము. 6. 85.

కం. ఆదారి నత్త కినిసెనొ, లేదో యాలోన
నమ్మళించుతుఱ నే నిం, కేదియుఁ జెప్పవ
నిక్కము, గాదేకద యంచు గోపకామిని
యీడ్చెన్. శుక. 2 576.

ఇ: లోఁగడ, లోఁగన్ను, లోఁగలి, లోఁగిలి.
లోఁగొను, లోఁజెయ్యి, లోంజే, లోఁజేయు,
లోఁబట్టు, లోఁబడు, లోఁబఱచు, లోగుట్టు,
లోగ్రుక్క, లోనిచూపు, లోనిచ్చు, లోను
చేయు, లోనుగఁజేయు, లోనుపడు, లోను
పఱచు, లోలోనిచవి, లోలోను, లోవంక,
లోహాటము.

లోనుచేయు స. క్రి. (లోను+చేయు) లోఁబఱచు

ఉ. ... మీ, మీనిపుణత్వముల్ దెలియు మే కొని
యమ్ముని లోనుచేసితన్.
వాల్మీ 3. 69.

లోనుగఁజేయు. స. క్రి. (లోను+కన్+చేయు)
లోఁబఱుచు, వశముచేయు.

చ. పయికొని వమ్ము సిట్లు మరుబాఱికి లోనుగఁ,
జేయఁ బూని యే నియతియొ పట్టి సంది
యము నీకొనరిఁపఁగఁబోలు
కళా 7 226.

లోనుపడు. అ. క్రి (లోను + పడు) వశమగు.

సీ తను బిల్చినప్పుడ విని లోనుపడెనంచు మక
రంబు కరి రేకు మడఁచునొక్కొ, విభుఁడు
గల్గిన మొర వినఁడె వేడని దంతి జడిసి
ప్రాణములేడ విడచునొక్కొ.
వాల్మీ. 1. 100.

లోనుపఱు(ఱ)చు. స క్రి. (√లోనుపడు)
లోఁబడునట్లుచేయు, వశపఱుచు.

కం. ననుఁ గుచ్చితంపుఁ బనులకుఁ, బనుపక యొంగి
లికి లోనుపఱుపక తగు మన్ననతోడ నరయు
వారల, ననురాగము నెఱపి నడతు రస్మత్ప్రభు
లున్ భార. విరా 1 829.

సీ. వీని చంద్రికలు ద్రావిన చకోరికలకు మ్రింగుట
భారమే యింగలంబు, వీని జన్మస్థానమైన
వార్ధికి లోనుపఱచుట భారమే బాడబాగ్ని
వరాహ. 4. 33.

ఆ ఇంద్రియముల నిగ్రహించి కామంబును లోభ
మోహములను లోనుబఱిచి, యుపవసించి
శీత ముష్ణంబు దలపక, తపము సేయ కేల
తక్కదేను కుచేల. 3 41.

లోప. సం. వి అ స్త్రీ. అగస్త్యమహాముని భార్య
లోపాముద్ర.

లోపగతుఁడు వి. (లోపల + పగతుఁడు) అంత
శ్శత్రువు

కం. ఏర్పడ లోపగతుల నెలార్పక లోకంబు
సఱుఁ దొలంగక గుట్టపై, నేర్పు నవఃపవన
ముఖం, గూర్పక యోగీశ్వరుండగునె యే
కంగిన్ శివయోగ ఉ. భా 1. 18.

లోపనము సం. వి. అ. న. 1 అతిక్రమించుట, ఉల్లంఘించుట. 2. లోపింపఁజేయుట, తొలఁగించుట

లోపము. సం. వి. అ. పుం. 1. అపహరణము కొల్లగొట్టుట 2 నాశము 3. ఛేదనము, తెగఁగొట్టుట 4 రద్దుపఱుచుట, తొలఁగించుట. 5 అతిక్రమించుట, మీఱుట. 6 అభావము 7. పరిత్యాగము, విడిచిపెట్టుట. 8. (వ్యాక.) ప్రసక్తమయిన వర్ణముగాని పదముగాని కనఁబడకుండుట (అదర్శనం లోపః) 9 కఱవడపాటు

లోపల. వి. వై. 1 అంతర్భాగము

గీ వెలుపలను లోపలను నుండుఁ దలిరుఁబోఁడి.
కాశీ 1. 117.

మ వియద్గంగాప్రవాహంబు లోపలికిం
బోయి మరిష్యమాణుఁ డగుచుం బ్రాయోప
వేశంబునన్ భాగ. 1. 496.

మ జలిత్తైకేయ భయాంధకారభరితబ్రహ్మాండ
గేహంబు లోపలఁ జైమండెడు తత్ప్రతాప
మయదీప జ్వాల డిందన్.
ఆము. 4. 24.

2 అంతఃపురము, అవరోధము.

గీ. బయలుతేరిన సుతుఁడు లోపలనుపతియుఁ,
గాని యమ్మలు తేరైరి ఖచరపతికి.
శశా. 2. 51.

3. మనస్సు, అంతఃకరణము.

కం. వాతెఱవృథఁ దమలోపల, వేఁడుకొని ...
ఆము. 3. 15.

ప్రత్య. అవ. 1. నిర్ధారణషష్ఠియందు బహువచన ప్రత్యయము.

ఆ. పూజనీయులైన పురుషులలోపల, నెవ్వఁ
డయ్యెఁ గృష్ణుఁడు. భార. సభా. 2. 11.

చం. ... కల్మసం,జనితవిశేషతం గలుగు భాయుల
లోపల నెత్తి యవిశ్వుం, గరుటకు నర్హ్యము ...
భార. శాం. 5. 408.

2 అధికరణార్థకము, అందు.

కం. చని పట్టి పాలవట్టికఁ, గనుపట్టెడు కనక
పత్త్రికావిలిఖిత నూ,తనవిరుదాక్షరములు
వే,ర్కొని లోలోపలనె చదువుకొనె వివ
రముగన్. కై భా 4. 6.

లోలోపలన్ = మనస్సునందు

అంతలోపలన్ = ఆసమయమునకె.

ఉ. హాయని మోహినీమహిళ యద్భుతరోష
కషాయితాక్షియై, హా యను నంతలోపల
సహస్ర సహస్ర సహస్ర దీధితిచ్ఛాయ
సహస్రధారమగు చక్రము వ్రాలె గళాంబు
జంబునన్ దశా 2 368.

జ: లోకడుపు, లోచూపు, లోజతనము లో
తక్కువ, లోతమి, లోదాడ, లోవగతుఁడు,
లోకాద, లోవిత్తరి, లోమొన, లోవాఁడి.

లోపాకము. సం. వి అ. పుం సృగాలము, గుంటనక్క

లోపావకము = లోపాకము. సం.

లోపాముద్ర. సం. వి. అ. స్త్రీ. అగస్త్యముని భార్య. విదర్భరాజు కూఁతురు.

లోపాయకారి. విశే. రహస్యముగా నొకరి పక్షమున నున్నది. (శ. ర.).

లోపాశకము = లోపాశము. సం.

లోపాశము సం. వి అ. పుం గుంటనక్క. సృగాలము.

లోపి. సం. విశే. (న్. వి. న్.) 1. హానిచేయువది. 2. లోపముగలది.

లోపించు. సం. అ. క్రి 1. మఱుఁగుపడు.

శా. లోకత్రైతజనించుచున్ మెఱఁగుచున్ లోపించు
వాక్యసు,శ్రీకాంతున్ హరిఁ గూర్చి యాగ
ములు సేసెన్ నాహుషుం డిమ్ములన్.
భాగ. 9. 562.

2. తక్కువపడు (శ. ర.).

లోపు. విశే. స్వీయము, తనది

కం. సురగరుడోరగ విద్యా, ధరపురవరసతులతోడ
దనుజేశ్వరకిం, కరులు రమింతురు దోషా,
చరులకు వెలి లోపు గలదె చతురాననుఁడా.
కు. సం. 4. 374.

జ : లోపుసేయు.

లోపుసేయు స. క్రి. (లోపు + చేయు) లోఁబఱచు.

వ. ఇట్లు త్రిణయనున్ దన వయనవాగురలకు
లోపు సేయుచు. కు. సం. 5. 514.

లోపౌద. వి. (లోపల + పౌద) పౌదలోపలి భాగము.

సీ. దూరోద్గమద్దావధూమము లంబుదబుద్ధి నెమ్మి
లోపౌదనుండి నిక్కిచూచె
పాండు. 1. 186.

లోప్త్రము. సం. వి. అ. పుం. అపహరించినసొత్తు, స్తేయధనము.

లోబిత్తరి. వి. (లోపల + బిత్తరి) మల్లయుద్ధగతిభేదము.

వ. ... పదఖండనంబును సురిత్రాడును లోబిత్తరియు వెలిబిత్తరియు సర్పాంకుశంబును మొదలుగాఁగల పదిరెండు గాయమానంబులును. ప్రబంధ. 78.

వ. ... పదఖండనంబును లోబిత్తరి వెలిబిత్తరి సర్పాంకుశంబు మొదలుగాఁగల పదిరెండు గాయమానంబుల భేదంబులు విచారించి....
హంస. 1. 206.

లోభనము. సం. విశే. (అ. ఈ. అ.) ఆకర్షించునది, మోహింపఁజేయునది, ఆశ గలిగించునది. వి. అ. న. 1. ఆకర్షణము, మరులుకొలుపుట, మోహింపఁజేయుట. 2. బంగారము

లోభనీయము. సం. విశే. (అ. ఆ. అ.) మరులుకొలుపునది, ఆశ గలిగించునది, ఆకర్షించునది.

లోభము. సం. వి. అ. పుం. 1. అత్యాశ = దురాశ, పరద్రవ్యాపహరణేచ్ఛ, పిసినారితనము. 2. ఆసక్తి, (ఒకదానియందలి) కోరిక. 3. లోభగుణము అరిషడ్వర్గములలో నొకటి.

లోభి సం. విశే. (న్. నీ. న్.) 1. లోభముగలవాఁడు. దురాశగలవాఁడు 2. కోరికగలవాఁడు, ఆసక్తిగలవాఁడు. 3. మరులుకొలుపువాఁడు, మోహపెట్టువాఁడు.

లోభించు సం. అ. క్రి. లోభమునొందు, అత్యాశనొందు, ఆకాంక్షించు, కోరు.

శా. ... మోహాంధులై దీని కేలా లోభింతు
రెఱింగియున్ ... మల్ల. వై. 71.

శా. ... ఆరాజన్యుఁడు ... ... పారస్పారచతు
ర్విధాన్న ఫలమజ్జాపాయసాపూపసన్, ల్గారా
ద్యుత్తమభుక్తి మానసమునన్ లోభింపఁ
డింతేనియున్. కృ. శకు. 8. 3.

లోభ్యము = **లోభనీయము** సం. విశే

లోమకర్ణము. సం. వి. అ. పుం. శశకము, కుందేలు.

లోమకీటము. సం. వి. అ. పుం. పేను.

లోమకూపము. సం. వి. అ. పుం. రోమకూపము, రోమముల మొదలనుండు బిందురూపమయిన గుంత

లోమఘ్నము. సం. వి. అ. న. తలవెండ్రుకలను లోఁగొట్టు నొకానొక రోగము.

లోమపాదుఁడు. సం. వి. అ. పుం. అంగదేశపు రాజులలో నొకఁడు.

లోమమణి. సం. వి. అ. పుం. రోమములతోఁ జేయఁబడిన తాయెత్తు.

లోమమార్జారము. సం. వి. అ. పుం. పునుఁగుపిల్లి.

లోమము సం. వి. అ. పుం. తోఁక. (వి. న్. న.) దేహమందలి వెండ్రుక, రోమము.

లోమరాజి. సం. వి. ఇ. స్త్రీ. నూఁగారు, లోమావలి.

లోమవాహి సం. విశే. (న్. నీ. న్.) 1. ఈఁకలుగలది. 2. వెండ్రుకను సైతము నఱకునంతటి వాఁడికలది.

లోమశ. సం. వి. అ. స్త్రీ. 1. ఆఁడునక్క. 2. వాలిఁడికోతి. 3. అన్నభేది. 4. కాకి దొండ (వృ. వి.) 5. జటామాంసి (వృ. వి.). 6. వస (వృ. వి.). 7. గూలగొండి (వృ. వి.) 8. మహామేద (వృ. వి.) 9. పెరుఁగు తోఁటకూర (వృ. వి.). 10. పెద్ద జనుము (వృ. వి.) 11. ముత్తవపులగము (వృ. వి.).

లోమశపుష్పకము. సం. వి. అ. పుం. శిరీష వృక్షము, దిరిసెన చెట్టు (వృ. వి.).

లోమశము. సం. విణ. (అ. ఆ. అ.) 1. వెండ్రుకలు గలది, బొచ్చుకలది. 2. రోమములతోఁ జేసినది, రోమమయము. 3. గొఱ్ఱెలు మున్నగువాని బొచ్చు ఆస్తిగాఁ గలది. 5. పచ్చికలిసినది. వి. అ. పుం. పొట్టేలు

లోమశ్యము. సం. వి. అ. న. 1. బొచ్చు గలిగి యుండుట, వెండ్రుకలుగలిగియుండుట. 2. గఱుకుఁదనము, కర్కశత్వము.

లోమసారము. సం. వి. అ. పుం. పచ్చ, మరకతము.

లోమహర్షణము. సం. విణ. (అ. ఆ. అ.) గగుర్పాటు గలిగించునది. వి. అ. న. గగుర్పాటు.

లోమహర్షి సం. విణ. (న్. ఈ. న్.) గగుర్పాటు గలవాఁడు, గగుర్పాటుగలది.

లోమహృత్తు. సం. వి. త్. పుం. తాళకము, హరిదళము, పర్వతములందలి ధాతువిశేషము

లోమాంచము. సం. వి. అ. పుం. 1. రోమాంచము, గగుర్పాటు. 2. సన్నబొచ్చు, మెత్తని వెండ్రుకలు గల తోఁక.

లోమావలి = రోమావలి. సం. నూఁగారు

లోమాశము. సం. వి. అ. పుం. సృగాలము, గుంటనక్క.

లోమా(శ)శిక. సం. వి. ఆ. స్త్రీ. ఆఁడుగుంటనక్క, సృగాలి

లోమొన. వి. (లోపల + మొన) మల్లవిద్యావిశేషము

వ. లోమొన వెలిమొన యసిమొన సరి తాఁకంపుమొన యాదిగాఁగల పదిరెండు మొనల నారితేఱి .. హంస. 1. 208.

వ. .. లోమొన వెలిమొన యసిమొన సరి తాఁకపుమొన లాదిగాఁగల పదిరెండు మొనలు . ప్రబంధ. 78.

లోయ వి. 1. సొంయ, రెండుకొండల మధ్య భాగము

సీ. పలుపడి పెను లోయఁబడిన క్రొన్నెలరాల చఱులలో నిరుగడఁ దఱచు మెఱచు. వసు. 3. 21

సీ. కులిశధారాహతి సొలపునఁ బైనుండియడుగు మోవఁగ జేసుకైవతటులఁ, గమిపట్టు లోయ గంగానిర్ఝరము వాఱఁ జలువనొవయ్యోటి కెలకులందు. మనుచ. 2. 19

క. లోయ యన లొద్ది యనఁగఁ బొల్పొందుచుండు, నచలమధ్యధరాఖ్య ... ఆం. భా. 3. 31.

2 ప్రదేశము

సీ. ఒకలోయ ఖగనాయకకుదాయ సముదాయ మొకచాయ సురగాయక కృతగేయము ... ప్రబంధ. 45.

లోల సం. వి. ఆ. స్త్రీ. 1. లక్ష్మి. 2. మెఱుపు. 3. నాలుక.

లోలజిహ్వుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) చలించెడి నాలుక కలవాఁడు, జిహ్వాచాపల్యము గలవాఁడు, తిండికై యల్లాడువాఁడు.

లోలము సం. విణ. (అ. ఆ. అ.) 1. కదలునది, చంచలము. 2. కలఁతనొందినది, క్షుబ్ధము. 3. అస్థిరము, క్షణభంగురము. 4. మిక్కిలి యాసక్తిగలది, తృష్ణతోఁ గూడినది.

లోలాయపడు. అ. క్రి. (లోలాయము + పడు) శ్రమపడు [illegible].

లోలాయము. వి. శ్రమము. (చూ. లోలాయపడు.)

జ. లోలాయుడు.

లోలార్కుఁడు సం. వి. అ. పుం. కాశీపురమందుఁగల సూర్యమూర్తి విశేషము.

లోలితము. సం. విణ. (అ. ఆ. అ.) చాలితము, చలింపఁజేయఁబడినది, కదల్పఁబడినది.

లోలుగు వి. ముచుకుందవృక్షము (వ్యా. వి.).

లోలుప సం. వి. ఆ. స్త్రీ. మిక్కుటమైన కోరిక, తీవ్రేచ్ఛ.

లోలుపము. సం. విణ. (అ. ఆ. అ.) అత్యాసక్తిగలది, ఉత్కటమైన యిచ్ఛ కలది.

లోలుభము = లోలుపము. సం

లోలాంక. వి. మల్లబంధవిశేషము (శ. ర.).

లోలోనిచవి వి. (లోలోను + చవి) తనయందలి జ్ఞానామృతము యొక్క రుచి.

కం. బాలకుఁడు బ్రహ్మవిద్యాశీలుండై చిత్సు
ధాభిషేచనమతితో, లోలోనిచవుల మిక్కిలి,
లోలుండై బాహ్యరుచులు లోఁగొనకుండెన్.
వి. పు. 2. 42.

లోలోన. వి. (లోన + లోను) (లోనుశబ్దము యొక్క ఆమ్రేడితరూపము) 1. అభ్యంతరము.

వ. .. హితుఁడుమంబోలె లోలోన బోధించి ...
కాశీ. 6. 62.

2. మనస్సు.

సీ. లోలార్కునకు నీకు లోలోననేమేనిఁ బోటి
పుట్టదుగదా మాటమాట భీమ. 2. 88.

లోవ వి. 1. లోయ రెండుకొండల మధ్యభాగము.

ద్వి. లోవలు వెడలక లోఁగినవాని, లోవక
చొచ్చి లోలోనఁ గ్రుమ్మియును
ద్వి. హరిశ్చ. పూ 619 పం.

శా. ప్రాకారంబులు దాఁటి పెగ్గడులు యోగాల్
వట్టి యట్టిట్టవో, వాకిళ్లెల్లను దాఁటి చప్ప
రము లోనం జేరి రాజయ్యెడన్.
బహు. 3. 2.

2. చూరు.

సీ. పులిదిండ్ల ముత్తములలోవ లమరించి
స్పటిక సోపానముల్ సంఘటించి
ఉ. రా 2. 292.

చం. జగమగలాడు దెంచికలు చక్కని సీసపుఁ
బల్కుచాల్ మెఱుంగగు తెలిమిన్నులోవ
యును దచ్చపుబంగరు పేరుఁగుఁగువన్, దగఁ
గనుపట్టు నొక్కవిడి సన్మణిమండప మప్పు
దోఁపఁగన్ చంద్రికా. 2. 28.

ఉ. బంగరు మేలికంబములఁ బాటిలు పాటవపు
మధ్యరంగమున్, తెంగట నీలరత్నముల
చెక్కడపుంబవి మించు నెజ్జయిల్, ముంగల
వజ్రపుంజలకలోవ పొసంగిన నొప్పు చప్పర,
మ్మంగల భావచిత్రనవమోహనకేళిగృహాం
తరంబు నన్. విజ 3 189.

3. రత్నపీఠము క్రింది చట్టపు అంచు.

సీ. పగడాల పంబాల జిగిమించు పుష్యరాగపు
లోవ వైడూర్య ఘంటికలును
వసు 1 144.

జ : లోవరి

లోవంక. విణ. (లోను + వంక) లోపలికి వంగినది.

వ. ... తెప్పలసంకులు లోవంక భుజంబులు
కొంకిసిగలు గావి దుప్పటులు నొప్పి. ...
ఆము. 4. 86.

లోవరి. వి. (లోవ + అరి) తొట్టికట్టు, దుర్గ. (శ. ర.)

లోవాఁడి. వి. (లోపల + వాడి) అంతస్తీక్ష్ణత, మనఃకాఠిన్యము.

కం. లోవాఁడియు వావాఁడియుఁ, జేవాఁడియుఁ
గలిగి విసుగ కిసగాము గ్రామాగ్రహార
జనత, దేవస్థానంబులను ద్రిమ్మరుచు
కతసన్. ప్రబంధ. 767.

లోవి. వి. వంటకుండ, స్థాలి.

సీ. పాఁప పెపరి పచ్చపన్నాతలోవులఁ గలుగు
గుజ్జెనకూళ్లు గుడుచు టుడిగి,
[illegible]. 8. 147.

గీ. ...లోవిలోని, శిష్టశాకాన్నలవము ప్రాశించి....
భాగ. 1. 364.

ద్వి. మూలపన్నారుల యాలోవిలోవఁ, బోలె
లున్నవి పంప పోయి తెచ్చెదను.
బస. పు 3 427 పం.

లోవిడి. విశే. పూర్వపుది, మునుపటిది (బ్రౌ. ని.).

లోవ = లోఁగు. అ. క్రి. వెనుఁదియు.

ద్వి. లోవలు వెడలక లోఁగినవాని, లోవక చొచ్చి
లోలోనఁ గ్రుమ్మియును.
ద్వి. హరిశ్చ పూ. 920 పం.

లోవై(వయి)నము విశే. కడచినది (శ. ర.).

లోష్ఠకము. సం వి అ. పుం. మంటిగడ్డ, మట్టిబెడ్డ. పుం న. 1. మచ్చ, మఱక. 2. గుర్తుగా నుపయోగపడెడి యొకానొక పదార్థము 3. ఇనుపత్రుప్పు. అయసకిట్టము.

లోష్ఠఘ్నము సం. వి. అ. పుం. లోష్టభేదనము,

లోష్ఠభేదనము. సం. వి అ. పుం. న. మంటిగడ్డలు నలఁగఁ గొట్టెడి సాధనవిశేషము, పాపటము.

లోష్టము సం. వి. అ. పుం., న. మంటిగడ్డ. న. ఆయసకిట్టము, ఇనుపత్రుప్పు.

లోష్ఠువు. సం. వి. ఉ. పుం. లోష్టము, మంటిగడ్డ.

లోసబురు. వి. ఒడ్డునకు దూరముగ సముద్రయానము చేయుట. (వ్యతి వెలిసబురు)
(చి. ని., శ. ర.)

లోహండి వి. వంటసేయుపాత్రము, స్థాలి, లోవి.

వ. అయస్థిపేటికయు లోహండియుఁ దండులంబులుఁ గంబళంబులుం దగిన సంబడంబును వహించి యొక్కరుండును దెరువుతోడునం బెక్కుదేశంబులు గడచి ...
కాశీ. 5. 62.

సీ. పెల్లులోహండి కావళ్లకొమ్ములవ్రేలు గిడ్డి
మొత్తము నేతిలడ్డిగలును. ఆము. 2. 97.

సీ. రాగిలోహండినన్ బ్రాయి లేకుండంగ వండి
తించిన యుపుర్వంటకంబు. కాశీ. 3. 121.

లోహకంటకము. సం. వి. అ. పుం. వృక్షవిశేషము, మంగచెట్టు. పుం న. ఇనుపముల్లు, ఇనుముతోఁ జేసిన ముల్లువంటి సన్నని వాఁడిగల వస్తువు.

లోహకాంతము. సం. వి. అ పుం. సూదంటురాయి.

లోహకారుఁడు. సం. వి. అ. పుం. కమ్మరి = ఇనుపపని చేయువాఁడు.

లోహకిట్టము. సం. వి అ. న. ఇనుపత్రుప్పు.

లోహఘాతకుఁడు. సం. వి. అ. పుం. కమ్మరి.

లోహచూర్ణము. సం. వి. అ. పుం. 1. ఇనుపరాపొడి. 2. లోహకిట్టము, ఇనుపత్రుప్పు. (రా. ని.)

లోహజము. సం. వి. అ న. 1. కంచు. 2. లోహకిట్టము.

లోహజాలము. సం. వి. అ. న. ఇనుపచిక్కము, కవచము.

లోహజిత్తు. సం. వి. త్. పుం. వజ్రము, రత్నభేదము.

లోహటము. వి. (లోను + హటము) మనస్సునందలి పట్టుదల.

సీ. లోహటంబులుమాని లులిఁగన్నఁ బడకున్నఁ
బరదాశ మని పోవుఁ బలక యిచ్చి.
ఉ. హరి. 3. 120.

లోహద్రావి. సం. వి. న్. పుం. వెలిగారము.

లోహపృష్ఠము. సం. వి. అ. పుం కంకము, రాపులుఁగు.

లోహప్రతిమ. సం. వి. ఆ. స్త్రీ. 1. పట్టెడ, కంసాలిదాగలి. 2. ఇనుపవిగ్రహము.

లోహబద్ధము. సం. విశే. (అ. ఆ అ) ఇనుముతో నతుకఁబడినది.

లోహమారకము. సం. విశే (అ. ఇకా అ) లోహమును భస్మముగాఁ జేయునది. వి. అ. పుం ఒకజాతి కూరాకుమొక్క.

లోహము. సం. విణ. (అ. ఆ. అ.) 1. ఎఱ్ఱనిది 2. రాగిది, రాగితోఁ జేయఁబడినది. 3. ఇనుపది, ఇనుముతోఁ జేయఁబడినది. వి. అ. పుం. న. 1. తామ్రము, రాగి. 2. ఇనుము. 3. ఉక్కు. 4. బంగారము. 5. లోహసామాన్యము. 6. నెత్తురు. 7. ఆయుధము. 8. చేఁపలను బట్టు గాలము. పుం. ఎఱ్ఱమేఁక. న. 1. ముసాంబరము. 2. అగురు.

లోహరాజకము. సం. వి. అ. న. రజతము, వెండి.

లోహలము. సం. విణ. (అ. ఆ. అ.) 1. ఇనుముతోఁ జేయఁబడినది, అయోమయము. 2. లోహము నాకర్షించునది, లోహగ్రాహకము. 3. అస్పష్టముగ మాటలాడునది.

లోహలింగము. సం. వి. అ. న. రక్తముతో నిండిన కురుపు, రక్తపూరితమైన వ్రణము.

లోహవరము. సం. వి. అ. న. బంగారము.

లోహశ్లేషణము. సం. వి. అ. పుం. వెలిగారము.

లోహసంకరము. సం. వి. అ. న. ఇత్తడి మున్నగు మిశ్రలోహము.

లోహాభిసారము. సం. వి. అ. పుం. రాజులు యుద్ధయాత్రకుఁ బోవునపుడు చేసెడి శస్త్రనీరాజనము.

లోహాభిహారము = లోహాభిసారము. సం.

లోహిక. సం. వి. ఆ. స్త్రీ. అయస్పాత్రము, ఇనుపమూఁకుడు.

లోహితకము. సం. విణ. (అ. తికా. అ.) ఎఱ్ఱనిది. వి. అ. పుం. 1. పద్మరాగము, కెంపు. 2. అంగారకగ్రహము. 3. ఒకజాతి బియ్యము. న. 1. కంచు. 2. ఇత్తడి (రా. ని.), ఇత్తడి భస్మము.

లోహితకల్మాషము. సం. విణ. (అ. ఆ. అ.) ఎఱ్ఱని మచ్చలు గలది.

లోహితగ్రీవుఁడు. సం. వి. అ. పుం. అగ్ని.

లోహితచందనము. సం. వి. అ. న. 1. కుంకుమపువ్వు. 2. రక్తచందనము.

లోహితపుష్పకము సం. వి. అ. పుం. దాడిమవృక్షము, దానిమ్మచెట్టు (వృ. వి.)

లోహితము. సం. విణ. (అ. తా. హినీ. అ.) 1. ఎఱ్ఱనిది, ఎఱుపురంగుగలది. 2. రాగిది, రాగితోఁ జేయఁబడినది. వి. అ. పుం. 1. ఎఱుపురంగు. 2. అంగారకగ్రహము. 3. సర్పము, పాము. 4. మృగభేదము, ఒకజాతి జింక. 5. బ్రహ్మపుత్ర యనెడి నది. 6. మత్స్యభేదము, ఒకజాతి చేప. 7. ఒకవిధమైన బియ్యము. 8. కనుఱెప్పలలోఁ బుట్టు రోగభేదము. 9. పద్మరాగము. న. 1. రాగి. 2. నెత్తురు. 3. కుంకుమపువ్వు. 4. యుద్ధము. 5. రక్తచందనము. 6. ఎఱ్ఱగంధము. 7. హరిచందనము. 8. ఇంద్రధనుస్సు యొక్క యసంపూర్ణాకారము (విల్యమ్సు) 9. అగరుగంధపుఁజెక్క. 10. మర్దనము, నూరుట.

లోహితమృత్తిక. సం. వి. ఆ. స్త్రీ. ధాతువిశేషము గైరికము; జేగురుమన్ను.

లోహితాంగము. సం. వి. అ. పుం. 1. కంపిల్లవృక్షము, ఒక [illegible]చెట్టు. 2. అంగారకగ్రహము.

లోహితాక్షము. సం. వి. అ. పుం. 1. ఎఱుపురంగు 2. ఒకజాతి పాము. 3. కోకిల. న. 1. చంక. 2. తుంటి (విల్యమ్సు).

లోహితాక్షుఁడు. సం. వి. అ. పుం. విష్ణువు.

లోహితాననము. సం. వి. అ. పుం. ముంగిస. ముంగిస (రా. ని.).

లోహితాయస్సు. సం. వి. స్. న. తామ్రము, రాగి.

లోహితాశ్వుఁడు. సం. వి. అ. పుం. అగ్నిదేవుఁడు.

లోహితిమ. సం. వి. న్. పుం. ఎఱుపురంగు, రక్తిమ

లోహితుఁడు. సం. వి. అ. పుం. అంగారకుఁడు. (శ. ర.) ఇట్లే **లోహితాంగుఁడు.**

లోహితోదము. సం. విణ. (అ. ఆ. అ.) ఎఱ్ఱని నీరు గలది.

లోహిత్యము. సం. వి. అ. పుం. ఒకవిధమగు బియ్యము. 2 బ్రహ్మపుత్ర యనెడి నది.

లోహిని. సం. వి. ఈ. స్త్రీ. ఎఱ్ఱని చర్మముగల స్త్రీ, ఎఱ్ఱనియాఁడుది.

లోహోత్తమము. సం. వి. అ. న. బంగారము.

లౌ

లౌకాయతికుఁడు. సం. వి. అ. పుం. లోకాయత మతము ననుసరించువాఁడు, చార్వాక మతానుసారి, నాస్తికుఁడు

లౌకికజ్ఞుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) లోకాచార మెఱిఁగినవాఁడు, లోకవ్యవహారములు తెలిసినవాఁడు.

లౌకికము. సం. విణ. (అ. ఈ. అ.) 1. లోకసంబంధమైనది, భూలోకసంబంధమైనది. 2. సర్వసామాన్యమైనది, వాడుకలోనున్నది. 3. ప్రతిదినమున జరుగునది, ఆచారముగా నున్నది. 4. లోకములోనిది, (వాక్యము మొ.) 6 లోకవిదితము, పదుగురకుఁ దెలిసినది. 7. లోకహితము, లోకమునకు మేలుచేయునది

న. లోకాచారము, జనుల వాడుక.

లౌకికుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) 1. లోకవిదితుఁడు, అందఱకుఁ దెలిసినవాఁడు. 2. లోకహితుఁడు. లోకమునకు మేలుచేయువాఁడు.

లౌకికులు. బ. వ. లోకమందలివారు, సామాన్యజనులు.

లౌక్యము. సం విణ. (అ. ఆ. అ.) 1. ప్రపంచసంబంధమైనది, మనుష్యసంబంధమైనది. 2. సర్వసామాన్యమైనది, వాడుకలోనున్నది.

లౌడి=లవుడి. వి. పరిఘము, ఒకానొక ఆయుధము.

క౦. కేడెము కత్తి తుపాకి, లౌడియు నిండమ్ము
లుఁగెలంగొని తొలుతన్, జోదులు దాలిచి
చేమలు, జోదులు తమకన్న లేదు సూనవి
కినుక ప్రబంధ. 782.

వ. ... లౌడి వంకిణి సబళ యీఁటె సెలకట్టె
సిల్లము ద్వాత్రింశదాయుధంబులు ...
ప్రబంధ. 78.

లౌణి=లౌడి. వి. పరిఘము.

ద్వి. వాలముల్ జళిపించి వడి లౌణు లెత్తి.
రం. రా యు. 268. పు. 12. పం.
(శ. ర. పా. లౌడు లెత్తి ముద్రి పా.)

లౌల్యము. సం. వి. అ. న. 1. చంచలత, చపలత, స్థైర్యములేమి. 2. ఉత్కటమైన కోరిక, లుబ్ధత, భోగేచ్ఛ, విషయాసక్తి.

లౌహ. సం. వి. ఆ. స్త్రీ. కాఁగు, నీరు కాఁచుపాత్ర.

లౌహకారుఁడు. సం. వి. అ. పుం., కమ్మరి.

లౌహజము. సం. వి. అ. న. లోహకిట్టము, మండూరము.

లౌహబంధము. సం. వి. అ. పుం న. ఇనుపగొలుసు, ఇనుపసంకెల.

లౌహభువు. సం. వి. ఊ. పుం. కాఁగు, నీరు కాఁచుపాత్ర.

లౌహము. సం. విణ. (అ. ఆ. అ.) 1. లోహమయమైనది, ఇనుపది 2. రాగిది, రాగితోఁ జేయఁబడినది. 3. లోహముతోఁ జేయఁబడినది. 4. రాగియొక్క రంగుగలది. ఎఱ్ఱనిది.

వి. అ. న. ఇనుము.

లౌహాత్మము. సం. వి. న్. పుం. కాఁగు, నీరు కాఁచుపాత్ర.

లౌహితకము. సం. విణ. (అ. ఆ. అ) ఎఱ్ఱనిది.

లౌహితము. సం. వి. అ. పుం. శివుని త్రిశూలము.

లౌహిత్యము. సం. వి. అ. పుం. 1 బ్రహ్మపుత్ర యనెడి నది. న. ఎఱుపు.

http://teluguthesis.com/index.php

శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు

ఏడవ సంపుటము

పునర్ముద్రణ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పక్షాన
ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి ప్రచురణ

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి
కళాభవనము, సైఫాబాదు, హైదరాబాదు.

http://teluguthesis.com/index.php

Reprint of 1958 edition
Copies - 5000
January 1982

© Government of Andhra Pradesh.

Price Rs 15/-

Paper used for the Printing of the book was made available by the Govt of India at concessional rate

Published by
Andhra Pradesh Sahitya Akademi
on behalf of the Government of
Andhra Pradesh

Printed by
Chary & Co.,
9-4-9, Charles' Street,
Secunderabad.

http://teluguthesis.com/index.php

తొలిపలుకు

శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు పునర్ముద్రణ చేయవలెనని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నిశ్చయించి యీ బాధ్యతను ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీకి అప్పగించినది. మొత్తము ఎనిమిది సంపుటాలలో నాలుగు సంపుటాల పునర్ముద్రణ కార్యము తేది 28-1-1979 నాటికి పూర్తియైనది. మిగిలిన నాల్గు సంపుటాలను ఈనాడు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, ఆంధ్ర మహాజనులకు అర్పిస్తున్నది

శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు మొదటి నాలుగు సంపుటాలు స్వర్గీయులైన శ్రీ రావు వేంకట కుమార మహీపతి సూర్యారావు బహద్దరుగారి అండదండలతో, సంపూర్ణ ఆర్థిక సహకారముతో, స్వర్గీయ జయంతిరామయ్య పంతులుగారి పర్యవేక్షణలో సిద్ధమై 1939 సంవత్సరములో కాకినాడ ఆంధ్ర సాహిత్య పరిషత్తు పక్షాన ప్రకటితమైనవి తర్వాత 5, 6, 7 సంపుటాలు 1957 సంవత్సరములో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాయముతో ముద్రితమైనవి. ఏడవ సంపుటము అనుబంధము మాత్రము ముద్రణ కాకుండగా, 1965 వ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, రూ. 5000/- ఆర్థిక సహాయము గావించి దీని ముద్రణకు తోడ్పడినది ఈ అనుబంధ సంపుటము 1974 సంవత్సరము హైదరాబాదు నగరములో, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వేదికపైన ఆవిష్కృతమైనది. ఆ సందర్భములో అకాడమీ అధ్యక్షులు డా. బెజవాడ గోపాలరెడ్డిగారు, శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు అన్ని సంపుటాలు మరొక పర్యాయము నిర్దుష్టంగా ప్రకటించవలసి యున్నదని భావించి ఆపని నిర్వహించవలసినదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమును కోరినారు అప్పటి ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావుగారు ఈ కోరికను అంగీకరించి అందుకు కావలసిన ఏర్పాట్లు చేయగలనని వాగ్దానము చేసినారు,

ముఖ్యమంత్రిగారి వాగ్దానాన్ని అనుసరించి,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఈ విషయాన్ని పరిశీలించవలెనని ప్రభుత్వ పురావస్తుశాఖ డైరెక్టర్ డా. రమేశన్‌గారి అధ్యక్షతన, డా బి రామరాజు, ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగు శాఖాధ్యక్షులు, శ్రీ దేవులపల్లి రామానుజరావు, అప్పుడు కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, శ్రీ ఎన్ వెంకటస్వామి, డైరెక్టర్, తెలుగు అకాడమీ, డా. పి.యస్.ఆర్. అప్పారావు, అప్పుడు ఆఫీసర్ ఆన్ స్పెషల్‌డ్యూటీ, గార్లతో కూడిన ఒక సంఘాన్ని నియమించినది. ఈ సంఘము సమావేశమై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పక్షాన శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు అచ్చుకావలెననీ, అచ్చుపర్యవేక్షణ ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీకి అప్పగించవలెననీ, తొలిముద్రణములోని అచ్చుతప్పులను సవరించవలెననీ, ఇందుకు కావలసిన పూర్తిడబ్బును ప్రభుత్వము యీయవలెనని సిఫారసుచేయగా, ఈ సిఫారసును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అంగీకరించినది తత్ఫలితంగా ఈ సంపుటాల పునర్ముద్రణ కార్యక్రమమును ఆంధ్రప్రదేశ సాహిత్య అకాడమీ చేపట్టినది ఈ నిఘంటువులలోని అనుబంధాలను గ్రంథభాగములో చేర్చవలెననికూడ పై సంఘము నిర్ణయించినది ఈ నిర్ణయానుసారము ఆయా సంపుటాలలోని అచ్చుతప్పులను సవరించి అనుబంధభాగాన్ని గ్రంథములో చేర్చే బాధ్యత మొదటి నాలుగు సంపుటాలమట్టుకు శ్రీయుతులు ఎన్. సి. యస్. పార్థసారథి, బి వి శ్రీనివాసాచార్యులు, చీమకుర్తి శేషగిరిరావు, ఎన్ ఎస్. సుందరేశ్వరరావుగార్లకు అప్పగించనైనది మిగిలిన నాలుగు సంపుటాలు అనగా, 5, 6, 7, 8 సంపుటాలను సవరించే బాధ్యత డా. నిడదవోలు వెంకటరావుగారు, అకాడమీ కోరికపైన నిర్వహించినారు. వీరందరికి అకాడమీ పక్షాన కృతజ్ఞతలు.

http://teluguthesis.com/index.php

ఈ సంపుటము **అచ్చుపని బారీ అండ్** కంపెనీ, సికందరాబాదు, వారికి అప్పగించి, ముద్రణ పర్యవేక్షకులుగా శ్రీ చీమకుర్తి శేషగిరిరావు, శ్రీ పి. తిరుమలరావుగార్లను నియమించనైనది వీరందరికీ అకాడమీ పక్షాన కృతజ్ఞతలు.

ఈ బాధ్యతను ఆంధ్రప్రదేశ్ సాహిత్య **అకాడమీకి అప్పగించి** కావలసిన డబ్బును **పూర్తిగా** మంజూరు చేసి, అకాడమీకి అందజేసి సాహిత్య **అకాడమీ** పట్ల విశ్వాసము ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమునకు **అకాడమీ** పక్షాన ధన్యవాదాలు.

ఇరివెంటి కృష్ణమూర్తి
కార్యదర్శి
ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి.

హైదరాబాదు
8-1-1982

http://teluguthesis.com/index.php

శ్రీ

సూర్యరాయాంధ్ర నిఘంటువు

ఏడవ సంపుటము

వ - వ్రై

పండిత సాహాయ్యమున

కాకినాడ

ఆంధ్ర సాహిత్య పరిషత్తు

వారిచేఁ బ్రకటింపఁ బడినది.

❖

శంకర్ ప్రింటర్స్ ముద్రాక్షరశాలలో ముద్రితము

మద్రాసు.

1958

All Rights Reserved

http://teluguthesis.com/index.php

మహారాజా రావు వేంకట కుమార మహీపతి
సూర్యారావు బహద్దరు C.B.E. గారు

http://teluguthesis.com/index.php

http://teluguthesis.com/index.php

సంకేతములు	వివరణములు
అ	అకారాంతము – ఇట్లే – ఆ, ఇ, ఈ, చ్, జ్. మొదలగునవి తదంతములుగా గ్రహించునది.
అ. ఆ, ఈ అ	పురుషలింగ విశేషమైనపుడు అకారాంతము, స్త్రీలింగ విశేషమైనపుడు ఆకారాంతము లేక ఈకారాంతము నపుంసకలింగ విశేషమైనపుడు అకారాంతము. స్త్రీలింగములతో విశేషణములున్నప్పుడు అవి సూచింపబడినవి చివరి యచ్చులనుబట్టి యవి తత్తదంతములుగా గ్రహించునది ఉదా – (1) అంకకుండు విశే (అ కికా ఆ) ఇట స్త్రీలింగరూపము ఆకారాంతమగు 'అంకికా' (2) అంతర్ధాత విశే (ఋ త్రీ ఋ) ఇట స్త్రీలింగరూపము ఈకారాంతమగు 'అంతర్ధాత్రీ' (3) అంకి. విశే (న్ నీ న్) ఇట స్త్రీలింగరూపము ఈకారాంతమగు 'అంకినీ' (4) అపటువు విశే (ఉ ఉ ట్వీ ఉ) ఇట ఉకారాంతమగు 'అపటువు'ను ఈకారాంతమగు 'అపట్వీ' యును స్త్రీలింగరూపములు (5) అనామము విశే (న్ న్, మ్నీ, ఆ, న్) ఇట నకారాంతమగు 'అనామ'యును ఈకారాంతమగు 'అనామ్నీ'యును ఆకారాంతమగు 'అనామా'యును స్త్రీలింగరూపములుగా నెఱుంగునది.
అ క్రి	అకర్మక క్రియ
అనౌ	అనౌపవిభక్తికము
అప	అపదము (ఆగమము మొదలగునవి)
అలం	అలంకారశాస్త్రము
అవ్య	అవ్యయము.
ఆమ్రే	ఆమ్రేడితము
ఉదా	ఉదాహరణము
ఉప	ఉపపదము (చూ అసి-తెలుగు)
ఉభ	ఉభయము. (సంస్కృతమును తెలుగును)
ఏ.	ఏకవచనాంతము
ఔ.	ఔపవిభక్తికము
క	కన్నడము
కరాంసా	కరాలపాటి రంగయ్యగారి భాంతసారము
కు	కుయిభాష
క్రి	క్రియ
క్రి. విశే.	క్రియావిశేషణము,
క్షేత్రగ	క్షేత్రగణితము
గణిత	గణితశాస్త్రము
చూ	చూడుడు.
ఛంద.	ఛందశ్శాస్త్రము.
జ.	జన్యము
జ్యోతి.	జ్యోతిశ్శాస్త్రము
తమి.	తమిళము.
తంత్ర.	తంత్రశాస్త్రము.
తర్క.	తర్కశాస్త్రము.

http://teluguthesis.com/index.php

సంకేతములు.	వివరణములు
తు	తులుభాష
ద్రు.	ద్రుతాంతము
ద్వి	ద్వివచనాంతము
ధర్మ	ధర్మశాస్త్రము
న	నపుంసక లింగము
నాటిక.	నాటక పరిభాష
నాట్య	నాట్యశాస్త్రము
పా	పాళీ భాష
పీ	పీఠిక
పుం	పుంలింగము
పుం న	పుంనపుంసకలింగము.
పుం. స్త్రీ	పుంస్త్రీలింగము
ప్ర.	ప్రత్యయము.
ప్రా	ప్రాకృతము.
బ	బహువచనాంతము
బీజగ	బీజగణితము
భా ల వ్యా.	భారతము లక్ష్మీపతి శాస్త్రిగారి ఆంధ్రభారత వ్యాఖ్య
మంత్ర	మంత్రశాస్త్రము
మ	మలయాళము
మహా.	మహారాష్ట్రము
మి	మిశ్రము—సంస్కృతపదము సంస్కృతేతర పదముతోఁగాని తెలుఁగు కృత్ప్రత్యయముతోఁగాని తెలుఁగు తద్ధిత ప్రత్యయముతోఁగాని కలిసిన పదము
మొ.	మొదలైనవి
యోగ.	యోగశాస్త్రము.
రూ	రూపాంతరము
వా	వాడుక
వి	విశేష్యము.
విశే	విశేషణము
వీరేశ పా	కందుకూరి వీరేశలింగముగారి పాఠము
వేదము పా.	వేదము వేంకటరాయ శాస్త్రిగారి పాఠము
వేదాంత	వేదాంతశాస్త్రము
వైద్య	వైద్యశాస్త్రము
వ్యతి	వ్యతిరేకార్థకపదము
వ్యవ	వ్యవహారము.
వ్యాక.	వ్యాకరణశాస్త్రము
శత్ర	శత్రంతము.
శ. సం,	శకసంవత్సరములు
శ్లో	శ్లోకము
స	సర్వనామము.
సం.	సంస్కృతము.

http://teluguthesis.com/index.php

సంజ్ఞా వివరణ పట్టిక

సంకేతములు.	వివరణములు
సంగీ.	సంగీతశాస్త్రము
స. క్రి.	సకర్మక క్రియ.
సా	సామెత
స్త్రీ	స్త్రీలింగము
హిం.	హిందూస్థానీ భాష
√	(మూలచిహ్నము) ఇది జనకపదములకు ముందుపయోగింపఁబడును.
=	(సామ్యచిహ్నము) ఇది రూపమునందుఁగాని యర్థమందుఁగాని సామ్యముఁగల పదముల నడుమ నుపయోగింపఁబడును.
వృ. వి	చెట్టు, లత మొదలగువాని గుర్తు.
	ఇది విభిన్నార్థమును తెలుపును
	సమానార్థమును తెలుపును

(తక్కినవి స్పష్టము)

http://teluguthesis.com/index.php

ఆంధ్రగ్రంథ సంకేత పట్టిక.

ంఖ్య	గ్రంథసంకేతములు	గ్రంథ నామములు.	గ్రంథముల యందలి ఆశ్వాసాదుల సంఖ్య	గ్రంథకర్తల నామములు.
1	అచలా	అచలాత్మజా పరిణయము.	ఆ 3	వేంకటాచార్యకవి.
2	అచ్చ భా	అచ్చ తెలుఁగు భారవి	ఆ 5.	శ్రీరామకవి
3	అచ్చ. రా	అచ్చతెనుఁగు రామాయణము		కూచిమంచి తిమ్మకవి
		బాల బాలకాండము		
		అయో. అయోధ్యాకాండము.		
		అర అరణ్యకాండము	కాం 6	
		కిష్కిం కిష్కింధాకాండము		
		సుం సుందరకాండము		
		యు. యుద్ధకాండము		
4	అధ్యా.	అధ్యాత్మ రామాయణము (బాలకాండాదులు ఆఱును ఉత్తరకాండమును కలిసి ఏడు కాండములు)	కాం 3	కోటమరాజు నాగయామాత్యుఁడు.
		ఉ ఉత్తరకాండము		
5	అని	అనిరుద్ధచరిత్రము.	ఆ 5	కనుపర్తి అబ్బయామాత్యుడు
6	అప్ప	అప్పకవీయము (లక్షణగ్రంథము).	ఆ 5	కాకునూరి అప్పకవి
7	అ.మ. క	అష్టమహిషీకళ్యాణము (ద్విపద)		తిరువేంగళనాథుఁడు
8	అహ	అహల్యాసంక్రందనము	ఆ 3	సముఖము వేంకట కృష్ణప్ప నాయుడు
9	ఆం చ	ఆంధ్ర చంద్రాలోకము		అడిదము సూరకవి
10	ఆం భా	ఆంధ్ర భాషార్ణవము. (నిఘంటువు)	కాం. 3	నుదురుపాటి వేంకనార్యుఁడు
11	ఆం శే	ఆంధ్రనామశేషము (నిఘంటువు)		అడిదము సూరకవి
12	ఆం. సం	ఆంధ్రనామ సంగ్రహము (నిఘంటువు)		పైడిపాటి లక్ష్మణకవి
		దేవ దేవవర్గు.		
		మాన. మానవవర్గు		
		స్థా స్థావరవర్గు		
		తి తిర్యగ్వర్గు		
		నా నానార్థవర్గు.	వర్గులు 5	
13	ఆం పద.	ఆంధ్ర పదాకరము		
14	ఆము	ఆముక్తమాల్యద.	ఆ. 6	శ్రీకృష్ణదేవరాయలు
15	ఇందు	ఇందుమతీ పరిణయము	ఆ 6	కుమార ధూర్జటి
16	ఇందు రా	ఇందుమతీ పరిణయము	ఆ. 4	తెనాలి రామభద్రకవి
17	ఉ రా.	ఉత్తర రామాయణము	ఆ. 8	కంకంటి పాపరాజు
18	ఉ హరి.	ఉత్తర హరివంశము	ఆ. 5.	నాచన సోమనాథుఁడు
19	ఉ. హరిశ్చ	ఉత్తరహరిశ్చంద్రోపాఖ్యానము	ఆ 4	తక్కెళ్ళపాటి లింగన

http://teluguthesis.com/index.php

సంఖ్య	గ్రంథ సంకేతములు	గ్రంథనామములు	గ్రంథముల యందలి ఆశ్వాసాదుల సంఖ్య	గ్రంథకర్తల నామములు
20	కకు.	కకుత్స్థ విజయము	ఆ. 5.	మల్లె అనంతభూపాలుఁడు
21	కలు శ	కలువాయి శతకము		డబ్బీరు వరను.
22	కవిక	కవికర్ణ రసాయనము.	ఆ 6.	సంకుసాల నృసింహకవి
23	కవిచౌ శ	కవిచౌడప్ప శతకము.		కవిచౌడప్ప.
24	కవిజ	కవిజనరంజనము.	ఆ 3	అడిదము సూరకవి
25	కవిజనా.	కవిజనాశ్రయము. (లక్షణ గ్రంథము) సంజ్ఞా. సంజ్ఞాధికారము వృత్తా. వృత్తాధికారము జాతి. జాత్యధికారము దోషా. దోషాధికారము.	అధికారములు 4.	వేములవాడ భీమకవి
26	కవిరా.	కవిరాజ మనోరంజనము	ఆ. 5.	కమపర్తి అబ్బయామాత్యుఁడు
27	కవిస	కవి సర్పగారుడము. (లక్షణ గ్రంథము).	ఆ 2	కాచన బసవన్న
28	కళా.	కళాపూర్ణోదయము.	ఆ. 8.	పింగళిసూరన్న
29	కార్తిక.	కార్తిక మాహాత్మ్యము		కుందుర్తి వేంకటాచలపతి
30	కావ్య	కావ్యాలంకార చూడామణి (లక్షణ గ్రంథము)	ఉల్లాసములు. 9	విన్నకోట పెద్దన్న.
31	కాశీ	కాశీఖండము	ఆ. 7.	శ్రీనాథుఁడు
32	కాళ.	కాళహస్తి మాహాత్మ్యము.	ఆ 3.	ధూర్జటి.
33	కాళ శ	కాళహస్తీశ్వర శతకము.		ధూర్జటి
34	కిరా.	కిరాతార్జునీయము.	ఆ 5	గోపాలుని సింగయ
35	కుచేల	కుచేలోపాఖ్యానము	ఆ 3.	గట్టు ప్రభువు.
36	కువల.	కువలయాశ్వ చరిత్రము.	ఆ 5	సవరము చిననారాయణకవి
37	కు. సం	కుమార సంభవము.	ఆ. 12.	నన్నెచోడుఁడు
38	కృ క	కృష్ణ కర్ణామృతము	ఆ. 3.	వెలగపూడి వెంగన
39	కృ. శకుం.	శకుంతలా పరిణయము	ఆ 3	కృష్ణకవి
40	కృష్ణ	కృష్ణరాయ విజయము	ఆ 4.	కుమార ధూరటి
41	కృష్ణ శ	కృష్ణ. శతకము.		నృసింహకవి
42	కృష్ణా	కృష్ణాభ్యుదయము.	ఆ 5	గోంతేటి సూరన్న
43	కేయూర	కేయూర బాహుచరిత్రము.	ఆ 4.	మంచన.
44	క్రీడా	క్రీడాభిరామము	ఆ 1	వల్లభరాయకవి
45	గంధ	గంధవహము	ఆ. 1	మంచర్ల వాసుదేవకవి
46	గాంధే	గాధేయోపాఖ్యానము.		చిత్రకవి అనంతామాత్యుఁడు.
47	గోపి.	గోపీనాథ రామాయణము		గోపీనాథ వేంకటకవి
48	ఘటికా	ఘటికాచల మాహాత్మ్యము.	ఆ. 3	తెనాలి రామకృష్ణుఁడు.
49	చంద్ర	చంద్రభాను చరిత్రము	ఆ. 5.	తరిగొప్పుల మల్లన్న.
50	చంద్ర వి	చంద్రరేఖావిలాపము	ఆ. 3.	కూచిమంచి జగ్గకవి
51	చంద్రా	చంద్రాంగద చరిత్రము.	ఆ. 6.	పైఁడిమఱ్ఱి వేంకటపతి.

http://teluguthesis.com/index.php

సంఖ్య	గ్రంథ సంకేతములు	గ్రంథ నామములు	గ్రంథముల యందలి ఆశ్వాసాదుల సంఖ్య	గ్రంథకర్తల నామములు
52	చంద్రి	చంద్రికాపరిణయము.	ఆ 6	శ్రీ సురభి మాధవరాయప్రభువు.
53	చం రా	చంపూ రామాయణము	ఆ 8	ఋగ్వేదికవి వేంకటాచలపతి
54	చమ	చమత్కార మంజరి.	ఆ 3	సింహాద్రి వేంకటాచార్యుఁడు.
55	చిత్ర భా	చిత్రభారతము	ఆ 8.	చరికొండ ధర్మన్న
56	చి ని	చిన్నయసూరి నిఘంటువు వ్రాఁతది.		పరవస్తు చిన్నయసూరి
57	చెన్న	చెన్నబసవపురాణము	ఆ 5.	అత్తనూరి పాపకవి.
58	జాహ్నవి	జాహ్నవీమాహాత్మ్యము.	ఆ 4	ఏనుఁగు లక్ష్మణకవి.
59	జై భా	జైమినీ భారతము (అశ్వమేధపర్వము)	ఆ 8.	పిల్లలమఱ్ఱి పినవీరభద్రుఁడు
60	తపతీ.	తపతీసంవరణోపాఖ్యానము.	ఆ. 5	అద్దంకి గంగాధరకవి
61	దశకు.	దశకుమారచరిత్రము	ఆ. 12	కేతన
62	ద శా.	దక్షిణ హిందూస్థానశాసనములు	సంపుటములు 7.	
63	దశా	దశావతార చరిత్రము.	ఆ. 10	ధరణిదేవుల రామయామాత్యుఁడు
64	దా శ	దాశరథీ శతకము		కంచెర్ల గోపన్న
65	దిలీప	దిలీప చరిత్రము	ఆ 4	కొటికలపూడి వేంకటకృష్ణకవి
66	ద్వా	(సింహాసన) ద్వాత్రింశిక	ఆ. 12	కొఱవి గోపరాజు
67	ద్వి కో భాగ	ద్విపద భాగవతము	సం. 1?.	కోనేఱు నాథుఁడు
68	ద్వి తి సా	ద్విపద సారంగధర చరిత్రము	ఆ 2	కూచిమంచి తిమ్మకవి
69	ద్వి నల	ద్విపద నలచరిత్రము	భా 5	చక్రపురి రాఘవాచార్యులు.
70	ద్వి పరము	ద్విపద పరమయోగి విలాసము.	ఆ 8	తాళ్లపాక తిరువేంగళనాథుఁడు.
71	ద్వి భార.	ద్విపద భారతము (విరాటపర్వము—వ్రాఁతప్రతి)	ఆ. 5	తిమ్మన.
72	ద్వి శ సా.	ద్విపద సారఁగధర చరిత్రము.	ఆ 3	బాణాల శంభుదాసుడు
73	ద్వి భాగ.	ద్విపద భాగవతము. (దశమ స్కంధము).	స్కం. 1	మడికి సింగన్న.
74	ద్వి హరిశ్చ	ద్విపద హరిశ్చంద్ర చరిత్రము	భా 2	గౌరన
75	ధనా	ధనాభిరామము (వ్రాఁతప్రతి)	ఆ 3.	సూరన
76	ధర్మ	ధర్మఖండము	ఆ 9	ఈఁదులపల్లి భవానీశంకరుఁడు
77	ఆం ధా	ఆంధ్ర ధాతుమాల.		పరవస్తు చిన్నయసూరి
78	నరస	నరస భూపాలీయము (లక్షణగ్రంథము).	ఆ. 5	మూర్తికవి.
79	నవ (నాథ)	నవనాథ చరిత్రము (ద్విపద-వ్రాఁతప్రతి)	భా 5.	గౌరన.
80	నా పంచ	పంచతంత్రము	ఆ 5	నారాయణకవి
81	నార	నారసింహ పురాణము (ఉత్తరభాగము).	ఆ 5	హరిభట్టు

http://teluguthesis.com/index.php

సంఖ్య	గ్రంథ సంకేతములు	గ్రంథనామములు	గ్రంథముల యందలి ఆశ్వాసాదుల సంఖ్య	గ్రంథకర్తల నామములు
82	నిరం	నిరంకుశోపాఖ్యానము	ఆ 4	కందుకూరి రుద్రకవి
83	నిర్వ	నిర్వచనోత్తర రామాయణము	ఆ 10	తిక్కన సోమయాజి
84	నీతి	నీతి సీసపద్య శతకము		తాళ్ళపాక తిమ్మయ
85	నీలా	నీలాసుందరీపరిణయము	ఆ. 3	కూచిమంచి తిమ్మకవి
86	నృసిం	నృసింహపురాణము	ఆ 5.	ఎఱ్ఱాప్రెగ్గడ
87	నైష	శృంగార నైషధము	ఆ. 8	శ్రీనాథుఁడు.
88	పండితా.	పండితారాధ్య చరిత్రము (ద్విపద)		పాలకురికి సోమనాథుఁడు.
		దీక్షా దీక్షాప్రకరణము		
		పురా. పురాతన ప్రకరణము	ప్రకరణములు 5	
		వాద వాదప్రకరణము		
		మహిమ మహిమప్రకరణము		
		పర్వ పర్వత ప్రకరణము		
89	పద్మ	పద్మపురాణము (ఉత్తర ఖండము)	ఆ 10	మడికి సింగన్న
90	పరమ.	పరమయోగి విలాసము	ఆ 5	తిమ్మ నృపాలుఁడు.
91	పాంచా.	పాంచాలీ పరిణయము	ఆ 5	శాకమూని మూర్తికవి.
92	పాండు.	పాండురంగ మహాత్మ్యము	ఆ 5.	తెనాలిరామకృష్ణుఁడు
93	పారి	పారిజాతాపహరణము	ఆ. 5	నంది తిమ్మన్న.
94	పార్వ	పార్వతీపరిణయము	ఆ 6.	కోట శ్రీరాయరఘునాథ తొండమాన్ మహీపాలుఁడు
95	పి శకుం	శకుంతలాపరిణయము	ఆ 4	పిల్లలమఱ్ఱి పినవీరభద్రుఁడు.
96	పె శకుం	శకుంతలాపరిణయము	ఆ. 3.	పెద్దాడ నాగరాజు
97	ప్రబంధ	ప్రబంధరాజ వేంకటేశ్వర విజయవిలాసము	ఆ 1.	గణపవరపు వేంకటకవి
98	ప్రబోధ.	ప్రబోధ చంద్రోదయము.	ఆ 5.	నందిమల్లయ, ఘంటసింగయ
99	ప్రభా	ప్రభావతీ ప్రద్యుమ్నము.	ఆ 5	పింగళి సూరన
100	ప్రభు (లిం)	ప్రభులింగలీల (ద్విపద).	ఆ. 5. (ఒక్కొక్క ఆశ్వాసమునకు అయిదైదుగతులు కలవు).	పిడుపర్తి సోమన
101	ప్ర మణి,	ప్రబంధమణిభూషణము		
102	బస. పు	బసవపురాణము (ద్విపద)	ఆ. 7	పాలకురికి సోమన
103	బహు	బహుళాశ్వ చరిత్రము	ఆ. 5	దామరల వేంగళనాయకుడు
104	బిల్హ.	బిల్హణీయము	ఆ. 8.	పండిపెద్ది కృష్ణస్వామి
105	బ్రహ్మో.	బ్రహ్మోత్తర ఖండము.	ఆ. 5.	శ్రీధరమల్లె వేంకటరామకవి

సంఖ్య	గ్రంథ సంకేతములు	గ్రంథనామములు	గ్రంథముల యందలి ఆశ్వాసాదుల సంఖ్య	గ్రంథకర్తల నామములు
106	బ్రౌ.	బ్రౌణ్య నిఘంటువు.		బ్రౌను దొర
107	భర్తృ	భర్తృహరి సుభాషితము నీతి నీతిశతకము. శృం శృంగార శతకము వై వైరాగ్యశతకము.	శతకములు 3	ఏనుఁగు లక్ష్మణకవి.
108	భల్లా.	భల్లాణ చరిత్రము	ఆ 5	వాలేశ్వరుఁడు
109	భాగ	భాగవతము	స్కం. 12	బమ్మెర పోతరాజు.
110	భాను	భానుమతీ పరిణయము	ఆ 4	రెంటూరి రంగరాజు.
111	భార	భారతము ఆది ఆదిపర్వము, ఆ 8 సభా సభాపర్వము ఆ 9 అర. అరణ్యపర్వము ఆ 7. విరా విరాటపర్వము. ఆ 8 ఉద్యో ఉద్యోగపర్వము ఆ 4 భీష్మ భీష్మపర్వము ఆ 5. ద్రో ద్రోణపర్వము. ఆ 5. కర్ణ కర్ణపర్వము. ఆ 3 శల్య శల్యపర్వము ఆ 2 సౌ. సౌప్తికపర్వము ఆ 2 స్త్రీ. స్త్రీపర్వము ఆ 2 శాం శాంతిపర్వము ఆ 6 అను ఆనుశాసనికపర్వము, ఆ 5 అశ్వ అశ్వమేధికపర్వము ఆ.4. ఆశ్ర ఆశ్రమవాసపర్వము ఆ 9 మౌ మౌసల పర్వము ఆ 1. మహా. మహాప్రస్థానిక పర్వము ఆ 1. స్వ. స్వర్గారోహణ పర్వము ఆ 1.	పర్వములు 18	కవిత్రయము (నన్నయ, తిక్కన, ఎఱ్ఱాప్రెగడ).
112	భా రా.	భాస్కరరామాయణము (అచ్చతెనుఁగు రామాయణము కడనున్నట్లు దీనికి కాండము లెఱుంగునది).	కాం 6.	భాస్కరుడు లోనగువారు.
113	భా. శ.	భాస్కర శతకము.		మారద వెంకయ్య.
114	భీమ	భీమేశ్వర పురాణము.	ఆ 6	శ్రీనాథుఁడు.
115	భేష.	భేషజ కల్పము.	ఆ 4	చిలకమఱ్ఱి వెంకటాచార్యుఁడు.
116	భోజరా.	భోజరాజీయము	ఆ. 7.	అనంతామాత్యుఁడు.
117	భోజసుతా.	భోజసుతాపరిణయము	ఆ 5.	కోటీశ్వర కవి
118	మనుచ	మను చరిత్రము.	ఆ. 6.	అల్లసాని పెద్దన.

http://teluguthesis.com/index.php

సంఖ్య	గ్రంథసంకేతములు	గ్రంథ నామములు.	గ్రంథములయందలి ఆశ్వాసాదుల సంఖ్య	గ్రంథకర్తల నామములు.
119	మల్ల.	మల్లభూపాలీయము (భర్తృహరి కడనున్నట్లే దీనికి శతకము లెక్కించునది).	శతకములు 3	ఎలకూచి బాలసరస్వతి
120	మల్లుపు	మల్లుపురాణము. (దేవమల్ల చరిత్రము-వ్రాతప్రతి)	ఆ 4.	నుదురుపాటి వేంకనార్యుఁడు
121	మల్హణ	మల్హణ చరిత్ర	ఆ 3	ఎడపాటి ఎఱ్ఱన్న
122	మార్క	మార్కండేయ పురాణము	ఆ. 8	మారన
123	ముకుంద	ముకుంద విలాసము.	ఆ, 3	కాణాదము పెద్దన.
124	మృ వి	మృత్యుంజయ విలాసము	ఆ 3	గోఁగులపాటి కూర్మనాథుఁడు.
125	మై	మైరావణ చరిత్రము	ఆ 3	మాడయ కవి.
126	మొ రా	మొల్ల రామాయణము (అచ్చ తెనుగురామాయణముకడనున్నట్లు దీనికి కాండము లెక్కించునది.)	కాం. 6	మొల్ల
127	యయా	యయాతి చరిత్రము	ఆ 5	పొన్నగంటి తెలగనార్యుఁడు.
128	రంగా	రంగారాయచరిత్రము.	ఆ 3	దిట్టకవి నారాయణకవి
129	రం. రా.	రంగనాథరామాయణము(ద్విపద) (అచ్చతెనుఁగు రామాయణము కడనున్నట్లు దీనికి కాండము లెక్కించునది)	కాం 6	రంగనాథుఁడు
130	రం రా. ఉ.	రంగనాథరామాయణము ఉత్తర కాండము — (ద్విపద)	కాం. 1	కాచభూపతి, విట్ఠలరాజు.
131	రఘు.	రఘువంశము.	ఆ 10	అవుదూరి కిచ్చయ్య
132	రఘునా.	రఘునాథాభ్యుదయము. (వ్రాతప్రతి.)		విజయ రాఘవకవి.
133	రత్న.	రత్నపరీక్ష		భైరవకవి
134	రస	రసమంజరి. (లక్షణ గ్రంథము)	గుచ్ఛములు. 3	సురతాని కోదండపతి.
135	రసా.	రసాభరణము (లక్షణగ్రంథము)	ఆ 4	అనంతామాత్యుఁడు
136	రసిక	రసికజనమనోభిరామము.	ఆ 7	కూచిమంచి తిమ్మకవి
137	రాఘవ.	రాఘవపాండవీయము	ఆ 4.	పింగళి సూరన్న.
138	రాజగో.	రాజగోపాల విలాసము.	ఆ 5	కాళయ
139	రాజ చ	రాజశేఖర చరిత్రము.	ఆ. 3	మాదయగారి మల్లన్న.
140	రాజ. వి.	రాజశేఖర విలాసము.	ఆ. 3.	కూచిమంచి తిమ్మకవి.
141	రాధా.	రాధామాధవము	ఆ. 5.	చింతలపూడి ఎల్లనార్యుడు
142	రాధికా	రాధికాసాంత్వనము	ఆ 4.	ముద్దుపళని
143	రామ	రామరాజీయము.	ఆ 1	వెంకయ్య
144	రామలిం.	రామలింగేశ్వరశతకము.	ఆ 8.	అడిదము సూరన్న
145	రామా.	రామాభ్యుదయము	ఆ 5	అయ్యలరాజు రామభద్రుఁడు.
146	రామే	రామేశ్వరమహాత్మ్యము.	ఆ. 5	ఏనుగు లక్ష్మణకవి.
147	రా. వి.	రాజవాహన విజయము	ఆ. 5.	కాకమాని మూర్తికవి.

http://teluguthesis.com/index.php

సంఖ్య	గ్రంథ సంకేతములు	గ్రంథనామములు	గ్రంథముల యందలి ఆశ్వాసాదుల సంఖ్య	గ్రంథకర్తల నామములు
148	రుక్మా	రుక్మాంగదచరిత్రము	ఆ 5	ప్రౌఢకవి మల్లన్న.
149	రుక్మి	రుక్మిణీపరిణయము	ఆ 5.	కూచిమంచి తిమ్మకవి.
150	లక్షణ	లక్షణసార సంగ్రహము.	ఆ 5	చిత్రకవి పెద్దన్న
151	ల వి	లక్ష్మీవిలాసము		రాయసము వేంకటపతి.
152	వన వి	వనమాలివిలాసము	ఆ 12.	నాగన సూరన
153	వరాహ.	వరాహపురాణము.		నంది మల్లయ్య, ఘంట సింగన్న
154	వసు.	వసుచరిత్రము	ఆ 6	రామరాజభూషణుఁడు
155	వా. రా	వాసిష్ఠరామాయణము	ఆ. 5	మడికి సింగన.
156	వాల్మీ	వాల్మీకిచరిత్రము	ఆ 3	రఘునాథభూపాలుఁడు
157	విక్ర	విక్రమార్క చరిత్రము.	ఆ. 8	జక్కన
158	విజ వి	విజయవిలాసము.	ఆ. 3	చేమకూర వేంకటకవి
159	విజ్ఞా	విజ్ఞానేశ్వరీయము	కాం. 3	కేతన.
160	వి వ	విజయనందనవిలాసము	ఆ 3	మంగళగిరి ఆనందకవి.
161	వి పు.	విష్ణుపురాణము	ఆ 8.	వెన్నెలకంటి సూరన
162	విష్ణుమా.	విష్ణుమాయానాటకము		చింతలపూఁడి ఎల్లనార్యుఁడు.
163	విప్ర.	విప్రనారాయణచరిత్రము	ఆ. 5	చెదలవాడ మల్లయ్య
164	వీథి	వీథి నాటకము		శ్రీనాథుఁడు.
165	వీర.	వీరభద్ర విజయము	ఆ 4	బమ్మెర పోతన్న.
166	వేంక	వేంకటేశాంధ్రము (నిఘంటువు)	వర్గలు 5.	గణపవరపు వేంకటకవి.
167	వేం. పంచ	పంచతంత్రము	ఆ 5.	వేంకటనాథుఁడు
168	వేం మా,	వేంకటాచల మాహాత్మ్యము	ఆ 6	తరిగొండ వెంకమ్మ
169	వేణు	వేణుగోపాల శతకము		
170	వేమన	వేమన శతకము.	భాగ 3	వేమనయోగి
171	వైజ	వైజయంతీ విలాసము	ఆ 4	సారంగు తమ్మయ్య.
172	శ ర	శబ్దరత్నాకరము. (నిఘంటువు)		బహుజనపల్లి సీతారామాచార్యులు
173	శశాం	శశాంక విజయము.	ఆ 5.	శేషము వేంకటపతి
174	శా. ప మ	శాసనపద్యమంజరి		
175	శివధ	శివధర్మోత్తరము	ఆ. 8	మల్లారెడ్డికవి
176	శివర.	శివరహస్య ఖండము.	ఆ 10	కోడూరి వేంకటాచలపతి
177	శివరా.	శివరాత్రి మాహాత్మ్యము	ఆ 4	శ్రీనాథుఁడు
178	శివ సా	శివతత్త్వ సారము.		మల్లికార్జున పండితారాధ్యుఁడు.
179	శుక	శుకసప్తతి	ఆ 4	కదిరీపతి నాయకుఁడు.
180	శుక చ.	శుక చరిత్రము	ఆ. 5	పరశురామపంతుల రామమూర్తికవి.
181	శృంగా	శృంగార రసమంజరి		సురతాని కోదండపతి
182	శేష.	శేష ధర్మము.	ఆ 5	తామరపల్లి తిమ్మయ.
183	శ్రీరం.	శ్రీరంగ మహాత్మ్యము.	ఆ 5.	భైరవకవి.
184	శ్రీరం.మా	శ్రీరంగ మాహాత్మ్యము.	ఆ 10.	కట్టా వరద రాజేంద్రుఁడు

http://teluguthesis.com/index.php

సంఖ్య	గ్రంథ సంకేతములు	గ్రంథనామములు	గ్రంథములయందలి ఆశ్వాసాదుల సంఖ్య	గ్రంథకర్తల నామములు
185	ష. చ	షట్చక్రవర్తి చరిత్రము	ఆ 5	మల్లారెడ్డికవి
186	షోడ	షోడశకుమార చరిత్రము	ఆ 6	వెన్నెలకంటి అన్నయ్య.
187	సకల స	సకలనీతి సమ్మతము		మడికి సింగన
188	సత్య సాం	సత్యభామా సాంత్వనము		లింగనమఖి. కామేశ్వరకవి.
189	సమీర	సమీరకుమార విజయము	ఆ 7	పుష్పగిరి తిమ్మన.
190	సర్వ. సా	సర్వలక్షణసార సంగ్రహము		కూచిమంచి తిమ్మకవి
191	సహ్యా	సహ్యానందము		
192	సాం. ని	సాంబ నిఘంటువు	వర్గములు 5.	కస్తూరి రంగకవి
193	సాంబో	సాంబోపాఖ్యానము.	ఆ 5	రంగంరాజు
194	సానందో	సానందోపాఖ్యానము	ఆ 5	శివరామకవి
195	సారంగ	సారంగధర చరిత్రము	ఆ. [illegible]	చేమకూర వేంకటకవి.
196	సిం. నార	సింహాద్రినారసింహశతకము.		గోగులపాటి కూర్మనాథుడు.
197	సీతా. తా	సీతారామాంజనేయసంవాదము	ఆ 3	పరశురామపంతుల గురులింగమూర్తి
198	సీతావి	సీతావిజయము (శతకంఠ రామాయణము)	ఆ 4	మార్గనకవి.
199	సీమం	సీమంతినీ కల్యాణము	ఆ. 5	పెనుమళ్ళ సోమమంత్రి
200	సుద.	సుదక్షిణాపరిణయము	ఆ 5	తెనాలి అన్నయ్య.
201	సుదంతా	సుదంతా పరిణయము (వ్రాతప్రతి)	ఆ 4	[illegible]
202	సురా	సురాభాండేశ్వరము	ఆ 1	గట్టుప్రభువు
203	సు శ.	సుమతిశతకము.		బద్దెనకవి.
204	సేతు	సేతుఖండము	ఆ 6	వక్కలంక వీరభద్రకవి
205	హంస	హంసవింశతి	ఆ 5	అయ్యలరాజు నారాయణామాత్యుడు
206	హ. వ	హరిశ్చంద్రనలోపాఖ్యానము	ఆ 5.	రామరాజభూషణుడు.
207	హర.	హరవిలాసము	ఆ 7	శ్రీనాథుడు.
208	హర వి.	హరభక్త విలాసము.		
209	హరి.	హరి వంశము		ఎఱ్ఱాప్రెగడ.
		పూ - పూర్వభాగము	ఆ 9	
		ఉ - ఉత్తర భాగము	ఆ 10	
210	హరిశ్చ	హరిశ్చంద్రోపాఖ్యానము	ఆ 5	శంకరకవి.
211	హ. వరాహ	వరాహపురాణము.	ఆ. 5	హరిభట్టు

(కడమవి స్పష్టము)

http://teluguthesis.com/index.php

సంస్కృతగ్రంథ సంకేత పట్టిక

సంఖ్య	గ్రంథ సంకేతములు	గ్రంథ నామములు	గ్రంథముల యందలి సర్గాదుల సంఖ్య	గ్రంథకర్తల నామములు
1	అమర	అమరసుధ		భానుజీ దీక్షితులు.
2	ఆ. ని	ఆప్తి సంస్కృతాంగ్ల నిఘంటువు		వామన శివరామాప్తుఁడు.
3	ఉ చ	ఉత్తరరామ చరితము	అంకములు 7	భవభూతి
4	కల్ప	శబ్దకల్పద్రుమము (నిఘంటువు)		సర్ రాజారాధా కాంతదేవ బహాదరు
5	కాదం	కాదంబరీ కావ్యము	భాగములు 2	బాణకవియుఁదత్సుతుఁడును
6	కావ్యాద	కావ్యాదర్శము	పరిచ్ఛేదములు ౩	దండికవి
7	కే ని	నానార్థార్ణవసంక్షేప నిఘంటువు	కాండములు ౬	కేశవమిశ్రుఁడు
8	గీత	భగవద్గీత	అధ్యాయములు. 18	వ్యాసమహర్షి
9	గీతగో	గీత గోవిందము.	సర్గములు 12	జయదేవుఁడు
10	త్రి. ని	త్రికాండశేషము (నిఘంటువు)	కాండములు 3	పురుషోత్తముఁడు
11	పరా	పరాశరస్మృతి	కాండములు ౨	పరాశరమహర్షి.
12	భట్టి	భట్టి కావ్యము	సర్గములు ౨౨	భట్టి.
13	భామినీ.	భామినీ విలాసము	ఉల్లాసములు 4	జగన్నాథ పండితరాయలు
14	మను.	మనుస్మృతి	అధ్యాయములు 12	మనువు
15	మహా	మహావీర చరిత్రము	అంకములు 7.	భవభూతి
16	మాలతీ	మాలతీ మాధవము	అంకములు. 10.	భవభూతి
17	మాళవి	మాళవికాగ్నిమిత్రము.	అంకములు 5.	కాళిదాసుఁడు
18	ముద్రా	ముద్రారాక్షసము	అంకములు. 7	విశాఖదత్తుఁడు
19	మురా	అనర్ఘ రాఘవము	అంకములు 7	మురారి.
20	మృచ్ఛ	మృచ్ఛకటికము	అంకములు 10	శూద్రకుఁడు
21	మే ని.	మేదిని నిఘంటువు		మేదినికరుఁడు
22	మేఘ	మేఘ దూతము.	భాగములు 2.	కాళిదాసుఁడు.

సంఖ్య	గ్రంథ సంకేతములు	గ్రంథ నామములు	గ్రంథములయందలి సర్గాదుల సంఖ్య	గ్రంథకర్తల నామములు
23	యాజ్ఞ	యాజ్ఞవల్క్యస్మృతి ఆచా ఆచార కాండము ప్రా ప్రాయశ్చిత్త కాండము వ్యవ వ్యవహార కాండము	కాండములు 3	యాజ్ఞవల్క్యమహర్షి.
24	రత్నా	రత్నావ	అంకములు 4	శ్రీ హర్ష దేవుడు.
25	రస	రసగంగాధరము		జగన్నాథ పండితరాయలు
26	రా ని	రాజ నిఘంటువు.	సర్గములు 12.	నరహరి పండితుడు
27	వాచ.	వాచస్పత్య నిఘంటువు		తారానాథ తర్కవాచస్పతి
28	విక్రమో	విక్రమోర్వశీయము	అంకములు 5.	కాళిదాసుడు.
29	వి ని	విశ్వనిఘంటువు		మహేశ్వర సూరి
30	విల్యమ్సు	విల్యమ్సు సంస్కృతాంగ్ల నిఘంటువు		సర్ మోనియర్ విల్యమ్సు
31	వేణీ	వేణీ సంహారము.	అంకములు 6.	భట్ట నారాయణుడు.
32	వై ని	వైజయంతీ నిఘంటువు	కాండములు. [illegible]	యాదవ ప్రకాశుడు
33	శాకుం.	అభిజ్ఞాన శాకుంతలము	అంకములు 7.	కాళిదాసుడు
34	శా. ని.	శాశ్వత నిఘంటువు.		శాశ్వతుడు
35	శిశు	శిశుపాలవధము.	సర్గములు 20	మాఘకవి
36	సం కిరా	కిరాతార్జునీయము.	సర్గములు. 18	భారవి
37	సం కు సం	కుమార సంభవము.	సర్గములు 17.	కాళిదాసుడు.
38	సం చం,రా	చంపూ రామాయణము.	కాండములు 6	భోజరాజు, లక్ష్మణసూరి.
39	సం దశకు	దశకుమార చరిత్రము.		దండికవి
40	సం నైష	నైషధీయ చరితము	సర్గములు. 22	శ్రీ హర్షకవి.
41	సం పంచ.	పంచతంత్రము.	తంత్రములు	విష్ణుశర్మ.

http://teluguthesis.com/index.php

సంఖ్య	గ్రంథ సంకేతములు	గ్రంథ నామములు	గ్రంథముల యందలి సర్గాదుల సంఖ్య	గ్రంథకర్తల నామములు
42	సం. ప్రబోధ	ప్రబోధ చంద్రోదయము.	అంకములు 6	కృష్ణమిశ్రకవి
43	సం భర్తృ.	భర్తృహరి సుభాషితము	శతకములు 3.	భర్తృహరి
44	సం భాగ	భాగవతము	స్కంధములు 12	వ్యాసమహర్షి
45	సం భార.	భారతము	పర్వములు 18.	వ్యాసమహర్షి
46	సం రఘు.	రఘు వంశము.	సర్గములు 19	కాళిదాసుడు
47	సం. రామా.	రామాయణము.	కాండములు 6	వాల్మీకి మహర్షి
48	సా ద.	సాహిత్య దర్పణము.	పరిచ్ఛేదములు 10	విశ్వనాథ కవిరాజు.
49	హలా. ని.	అభిధాన రత్నమాలా నిఘంటువు	కాండములు 5	హలాయుధుడు
50	హితో	హితోపదేశము	భాగములు 4	నారాయణ పండితుడు
51	హేమ. ని	అనేకార్థ సంగ్రహము (నిఘంటువు)	కాండములు 7	హేమచంద్రుడు.

(కడమవి స్పష్టము)

http://teluguthesis.com/index.php

శ్రీ

సూర్యరాయాంధ్ర నిఘంటువు

వ

వ ఉభ ఒక యక్షరము

వ సం వి అ పుం 1 సాంత్వనము, ఓదార్చుట.
2 వాయువు
పుం న. వరుణుఁడు. (మే ని)
అవ్య. ఇవార్థకము.
(దీనికిఁ దెనుఁగున వ్యస్తప్రయోగము లేదు)

వంక¹ – వంకర (√ వంగు సం వక్రః వంకః ప్రా వంకో క వంక త. వంగమ్)
1 వక్రత

గీ కోరగించిన కడకంటి కొలికిఁ జూచి, వాఁడి వాలిక పూఁదూపు వంకఁదీర్చు, చొరగి రతిదేవి పాలిండ్ల నొత్తిగిలిన, యుంచువిలుకాని వ్రాసినా రిడుపునందు నైష 7 150

సీ ఇవ్విధంబునఁ గుబ్జ యిచ్చిన లేపంబు లన్నయుఁ దాను దేహమున నలఁది, కొని ప్రసన్నత నొంది కుబ్జమువ్వంకల యొడలు సక్కఁగ నొత్తి యునుపఁదలచి. భాగ 10 పూ. 1277

ఉ ... దిద్దు నెవ్వఁడిల నేఱులవఁకలు వారి డొంకలున్...ఆము. 6 117.

2. వంపు

ఉ దిగ్గియ నంచదూఁడు గొని తీరవనేతువు వంక మీఁదుగా, నగ్గెడ పుల్లకేసరమునందు వసింపఁగ నెక్కుమాలి ను,న్ప్రిగ్గము నందఁగాఁ దరుమరంద సరోమకరంద గోష్ఠికిన్, వెగ్గల మూడు తేంట్లు మరువింటికిఁ బూనె గుణద్వయత్వమున్ ఆము. 5 122

3 వంకరపని, కుత్సితపు పని

గీ. కవు లెటులు నిన్ను వర్ణింపఁ గడఁగిరొక్కొ, రహిఁ గళల్ గుల్కు చక్కని రాజ వనుచుఁ వంక జనియించె నీ వంక శంకలేదొ, వంక లిఁక నైన మానవేవా శశాంక. ఇందు 4 43

4 తప్పు,

వ . . అవ్వెంగలివిత్తు లఱచు వీఱిడి యఱపులకు వంకలొత్తి మాఱు సెప్పుటయు ... భార ఉద్యో 3 235

(వంకలొత్తు – అన్యథానయనము చేయు)

ద్వి బాడిగ నీ కిచ్చి పతిభక్తి సేయ, జాడలన్నియు నీదు సంగడి నేర్చి, నీవు వంకలు దీర్చ నీ వంపు పనులు, గావించుచుండెదఁగాక వేగిరమె ద్వి. హరిశ్చ ఉ 1192.

ఉ . ఆగమశాస్త్రపురాణము ల్నిరా,తంకమునం బఠించునెడఁ దాపసపుత్రులకుం గవుళ్ళొగిన్ .. హరిశ్చ. 2. 53

5 సెలయేఱు

సీ. ఈ వంక నే వంక నెనసిన తుహినాంబు లీ వంకఁ బూఁదెప్ప నీఁదవలయు... వసు. 2. 58.

http://teluguthesis.com/index.php

సీ తలఁప మీగతులు తమ్ముల వేరువిత్తులు వర్ణింప మీరొక వంకవార...గి లు , పొంచి యుండక చనుఁడు రాయంచలార ... చంద్రా 4 61

సీ ఒక మాట చాలదే యుల్లోలకల్లోలముగఁ దేనె వంకలు నిగుడఁజేయ వాల్మీ 3 127

గీ పలుఁదరాయంచగమియు వంకల నణంగె, మధుపకుల మెల్లఁ దమ్ముల మఱుపు సొచ్చె చిత్రభా 3 103

విణ వంకరకలది, వక్రమైనది

చ మడవక ముష్టియోగ్యమగుమధ్యముతో నెల వంకయైన యప్పడఁతుక భ్రూలతాధనువు పట్టి మనోభవుఁడు . నైష 5 12

క ఆ ముఖలక్ష్మికిఁ బెట్టెడు, చామరలన దృఙ్మరీచి జలనిధిలహరీ, స్తోమమనఁ బొలుచు నగజకుఁ, గామధనుఃఖండభాతిఁ గఱివంక బొమల్ కు. సం 3 68

వ. ... సుమకోదండవల్లీమతల్లులగు కఱివంక బొమలును ... ఒప్ప . హర 3 23.

వంక² వి ప్రక్క, వైపు, దిక్కు,

ఉ. బాల్యాంకవిచేష్టఁ దుండమున నవ్వలి చన్గబళింపఁబోయి యా, వంకఁ గుచంబుఁగాన కహివల్లభహారముఁ గాంచి మనుచ 1 4.

ఉ పొంకముతోడ విస్ఫురదపూర్వవలాహక భంగిఁ బొంగి యే, వంకలఁ జీకటుల్ గవియ వచ్చె యదూర్వహుపై రయంబునన్ హరి. పూ. 8 45

సీ తలచూపె నొకవంక దరదళ త్సేమంతికా గంధి నీహారకణభరములు ... పారి 3 46

గీ ఏనొకఁడఁ బోయి యొక వంక నెత్తికొంటి, నాతఁ డొకవంక నెత్తె మో వద్రితనయ హర 2 11

క ఇరువంకలఁ దన్నుఁ బొదవి, గొరవంకలుఁ దుమ్మెదలును గోయిలలుం డ, క్కరిచిలుకలుఁ బరివులుఁగులు,గొరగొర రా మరుఁడు వెడలెఁ గొమ్ముఁ గలంపన్ నీలా. 3. 11.

ఉ బాలురు వీర లిద్ధరణిభాగము క్రిందను మీఁదు దిక్కులున్, మూలలు నెంతయుక్కొలఁది ముందర నిక్క మెఱింగి కాక యుక్కిలయి యిట్లు సృష్టిపనికిం దమకింపఁగఁజన్నె యున్న వా, రోలిన యన్ని వంకలకు నొక్కటి వారయ నేఁగి రందఱున్ హరి పూ 1 72

ద్వి వారిజాప్తుఁడు దూర్పువంకఁ గ్రుంకినను. ద్వి హరిశ్చ పూ 332 పం

క కేవలసూతుల తోడన, పోవుటగని వారిఁ జేరఁ బోవక యదియుఁ,కే వంకఁ బోవునొకొయను, భావనఁ బోయితిమి .. భార విరా 3 84

2, పక్షము, ఎడ

గీ ఎదురుగా నేఁగుదెంచుచో నింట్రుమయ్యెఁ, బెండ్లి యిరువంక చుట్టంపుఁ బెద్దలకును . నైష, 6 84

ఉ. పంకజనాభ మాపడినపాటులు రాజ్యము గోలు పోకయుం, గింకకు మూలమైకడఁగి గెల్చు కిరీటికి నీఁ దలంచి యీ, వంకకు వ్రాలి భక్తజనవత్సలతన్ రథచోదకుండవై, తింకిట మమ్ముఁ గావు మని యేటికిఁ జెప్పఁగ మాటిమాటికిన్ భార ద్రో 2 13

మ . నీ కిప్పుడా, సుడివాల్దాలుపుకన్న వేఱు కలరే చుట్టంబు లేవంకలన్ . నీలా 1 95

3 స్థలము, చోటు

ఉ వారక కాశియందు నలువంకలఁబెట్టెడు దుర్నిమిత్తముల్ . కాశీ 6 63

ఉ ... ఆ, వంకఁ దపోధనుల్ హృదయవత్సలతం బ్రియమంది చూడఁగన్ . హర 3 61

4 కారణము, నిమిత్తము

శా . తథ్యంబు నావంకకై, శా డస్పెన్ నవలా యటంచు నొఱగెన్ దల్పప్రమాణంబునన్ ... వసు. 4 94

ఉ ఏము పతివ్రతాత్వము వహించిన వారల మేని నిన్నినా, శ్లేమికొఱంతలేక చరియించితిమేని మదీయమానముల్, కామవశాత్ముఁడై చెఱుపఁ గాఁ బనిఁ బూనిన యీ దశాస్యుడున్, గామిని వంకనే యడఁగుఁగాక సుతానుజబంధుకోటి తోన్ ఉ రా 4 95.

http://teluguthesis.com/index.php

ఉ .. ఆ, దోసము వంక మేదిని నధోభువనం బునుండు రాకు కైలాసముఁ జూడనన్న వికలత్వము నొందుచుఁ గాళనాగమున్ కాళ. 4 161

సీ ఖరకరుం డతిశీతకరలీల దనయందు వహియించె నీతని వంకఁగాదె, మును దిస్సమొలసామియును రాజశేఖరత్వము దాల్చె నీతని వంకగాదె విప్ర. 3 35

5 నెపము, వ్యాజము.

(వ్యవ) అతిథుల కన్నము పెట్టకుండుటకు కఱవు వంక దొరికినది

(వ్యవ) కట్నముచాలదని వంకపెట్టి అత్తవారి యింటికి వెళ్లుట మానివేసినాఁడు

6 విషయము, ఎడ

ఉ గాసిలి భర్తవంకఁ గొఱగాములు పల్కి యిదేమి సిద్ధి యా, భానున కేల చొప్పడుఁ దపఃఫలసంచిత భాగ్యసంపదల్ .. విక్ర 3 7

7 విధము

శా పరకాంతం దెచ్చితీకార్యమే, వంకం గీడిది యేల పుచ్చు మరలన్ వైదేహి భా. రా. యు 427.

గీ ఒంటరెంటను జెఱిచినాఁడె, యెల్ల వంకలఁ జెఱిచెఁగా నింద్రు నజుఁడు ... దశా 7 110

8 ఒద్ద, సన్నిధి.

గీ దర్పితేల్వలవాతాపిదమన మీరు, పెక్కుకాలాలు గడపిన పెద్ద లగుటఁ, గ్రొత్తలేమైన మీ వంకఁ గొన్నిగలుగ,వలయు నవి నాకుఁ జెప్పుడు తెలియ ననిన వరాహ 9 182

ఉ వాసనఁ గేతకీదళము వంకఁ గళంకములేని పైఁడి యు,భ్యాసము చేసెనేని యగువప్డు సమానము గంధసారచ,ర్చాసురభీకృతం బగుచుఁ జారుతటిల్లతికామతల్లికా, భాసురవర్ణమైన నరపాలతనూభవదేహయష్టిలోన్ నైష 6 43

వంక³ వి కష్టము, ఇబ్బంది

ఆ కొంకులేనివెతలఁ గుందెడిముగుదల, డంకతనము మీర జంకులేక, బింకమునఁ గలఁచె దింకనెన్నఁడు నీకు, వంక గల్గ దోటు జింకతాల్ప నీలా 3 21

(ఇట 'వక్రత' అని రెండవ యర్థము.)

వంకదార వి (√ వంక¹.) కోటవాకిటికి ముందుండు వంకరదారి

సీ పుంజీభవించినభువనగోళముభంగి సంకులాంగణమైన వంకదార ... క్రీడా 112.

స్వాగతవృత్తము శంకలేక శరచాపధరుండై, యంకుశాహత మహాకరితోడన్, వంకదారకడ వాకిట నిల్చెన్, బింక మొప్ప సురభేదివిభుండున్ సుద 6 85,

సీ. వంకదారకుఁ జేరి వాకిటి దద్దడంబులు సేర్చి కొమ్మల ద్రోఁకువైచి ఉ హరి 3 34

ద్వి కోటయుఁ గొమ్మలుఁ గొత్తడంబులుఁ గ, వాటంబులును దగువంకదారలును, బెట్టించి ... బస. పు 3 501 పం.

వంకము¹ వి అశ్వశిక్షా భేదము.

సీ వలనంబు పుట్టించి వంకంబు వలయించి డిల్లాయి ప్రకటించి రేవఁజూపి. పి. శకుం 1 112

వంకము² వి (సం. వక్రః) నుఱుచునపుడు కసవును క్రిందు మీఁదుగా త్రిప్పివేసెడు వంకర కొయ్య. కొంకికఱ్ఱ. (శర)

వంకము సం వి అ పుం 1 ఏటివంపు, వంపు, వంకర 2 ఏటి రెండుదరుల నడుము, పాత్రము 3 గుఱ్ఱమునకు జీనుకట్టెడు చోటు

వంకర – వంక¹ వి (√వంగు) 1 వక్రత, వంపు (వ్యవ.) ఆ వీథి యెక్కడను వంకరలేక నిబ్బరముగా నున్నది

2 వక్రోక్తి, వంకర మాట.

ఉ బోఁటి ప్రియంబుచే నిపుడువోఁ బనిలేదు భుజంగ భీతిచే, వాటముదప్పెనో ప్రియుఁడు వంకర లాడుచు నల్కవూనెనో, యేటికి రాకపోయెనని యింతికుచంబున నున్న గేదఁగిన్, బాటిలు పుప్పొడుల్ వడిన భంగిని గన్నులనించె బాష్పముల్ గంధ, 1 122.

వంకరకొంకర విణ (వంకర - కొంకర) మిక్కిలి వంకరయైనది

గీ వైపు దప్పిన చేతులవాఁడు మొద్దు,వ్రేళ్ళ వంకర కొంకర కాళ్లవాడు ... వరాహ 2 45.

వంకరకొంకరల్ వోవు అ క్రి. (√ వంకర కొంకర.) మిక్కిలి వంకరయగు

http://teluguthesis.com/index.php

ద్వి. కుఱుచలై వంకర కొంకరల్ వోక, సల్లలై
చక్కనై సవరనై పెరిగి, వెల్లవోవని పండు
వెదురులు చూచి .. ద్వి పరమ 2 66 పొ.

వంకరటింకర విశ (√ వంకర) పలువిధముల వంకరయైనది, నానావిధవక్రము (శ ర, వా)

వంకరటోను వి (√ వంకర) మృగాదులనుబట్టు వల

క. మఱితెరలఁ జిక్కములు వంకర టోనులు
త్రాళ్ళు నురులుకాలురులును జేగురు గండెలు
తలముళ్లన్, గఱిచిలుకులు విండ్లు లోనుగాఁ
గొంచు వెసన్ యయా. 1 42

వంకరవోవు అ క్రి (√ వంకర) వక్రమగు (శ ర వా)

వంకలుదిద్దు అ క్రి (√ వంక¹) వంకలు తీర్చు; ఆక్షేపించు

సీ ఈ సాధ్వి వర్తన కిట్టట్టు వంకలు దిద్దఁ జూడ
కుము .. కళా 4 143

వంకలుదీర్చు స క్రి (వంకలు¹ - తీర్చు) చక్కదిద్దు

శా పంకేజాతములన్ దిసంతులడఁచున్ బాలామణీ
పాదముల్, వంకల్ దీర్చు మనోజసాయకము
లన్ వాల్చూపు లేణాంకునిన్, శంకల్ సేయు
మొగంబు జక్కవకవన్ జక్కట్లు దిద్దుం గుచా,
హంకారంబు మదాళి మాలికల నూటాడించు
వేణీరుచుల్ విజ వి 2 16

(ఇట సాదృశ్య వాచకము)

వంకలునొక్కు అ క్రి (√ వంక¹) వంకరలు తీర్చు

ఉ. పేరుక్కున నేఱు నిక్కచన నొక్కఁడు
వంకలు నొక్క శక్తుఁడే ... పాండు 5 218.

వంకవంక విశ (√ వంక¹) మిక్కిలి వంకరయైనది

గీ స్తుతియు నభయంబుగా మున్ను దోఁచి పిదపఁ,
దోడుతో వంకవంకయై దొరుకు పలుకు, కవులు
వక్రోక్తి యన నొప్పుఁ గబ్బములను, కల్పనీ
యార్థవశమునఁ గానవలయు కావ్యా 5 99

వంకనన్నములు వి. బ (√ వంక¹), శాలిధాన్యవిశేషము (శ ర., వా)

వంకాము — వంకము (శ ర)

వంకాయ వి. (వంగ + కాయ) వార్తాకము, వంగకాయ

క. వంకాయవంటి కూరయు, లంకాధిపవైరివంటి
రాజుం గలఁడే (చాటువు)

సీ తచ్ఛలాటువుఁ బల్కఁ దగును వంకాయన
ఆం భా. 2 59

వంకి¹ — వంకిణి¹ వి వక్రశస్త్రము, వంకకత్తి

చ. కదసి వెడందబల్లెములఁ గైదువులన్ జముదాఢ్ళ
వంకులన్, గుదియల నీఁటెలన్ సురెల గోలల
గొడ్డళులన్ బోరింబోరి, నెమ్మదడును బున్క
లెమ్ములును నెత్తురు నంజుడు క్రొవ్వు ప్రేవులున్,
బ్రిదిలి కడిందిగాఁ బుడమిఁ బేర్కొన మోఁదిరి
కోఁతిబంటులన్ అచ్చ రా యు 127.

సీ ఈవంకి నే వంక నే వంక వోకుండఁ గోటానఁ
గోటులు కుమ్మినాను ... ష చ 2 29

గీ. జిలుగుచెంగావి దట్టిపైఁ జెక్కుకొన్న, వంకి దుల
కించఁ బసిఁడి దుప్పులువవల్లె,వాటు నెఱనీటు
గులుక బావాలు మెట్టి, రాజదేవేంద్రుఁ డంతః
పురంబు వెడలె ఉ రా. 7 395

జ వంకుటుంగరము

వంకి² — వంకిణి² వి 1 (జవాది) క్రోవి

చ. బొగడలసాన రా చిలుక పుత్తడిపావలుతావి
దూపపుం, బొగలు జవాదివంకి తెలిముత్తెపుఁ
జిప్ప పసిండిగిండియుం, బగడపుఁగోళ్ల మంచము
జమల్పఱపుం గపురంపుఁ జిన్నికెం,పుగములజాల
వల్లికయుఁ బువ్వుల మించుల నిల్వుటద్దమున్
యయా 5. 12

గీ చూచె నొక దివ్యరత్ననిస్తులగృహంబు,నందు
హేమావతీకన్య నలరు ధన్య, వరలు సొంపుల
కెంకి జవాదివంకి, జాతి రతిలీల నారాజదూతి
హేల. హంస 1 81

వ . పింగాణి గిన్నియలు పన్నీరు చెంబులు
గంధపు బ్రమాఁకులు జవాది వంకులు .
ప్రబంధ 605

2 కెంకి, ఉనికిపట్టు

ద్వి చలువలవంకి వాసనల పూకెంకి, చెలియలి
మేల్బంతి చిత్తజుదంతి ... ద్వి నల. 1. 575,

వంకి³(కి) వి స్త్రీలు సందిట ధరించెడి భూషావిశేషము

గీ పార్వతికి నొక్క నెచ్చెలి బాహుపురులు, తాయె
తులు వంకులుంగరాల్ తనరఁ జేసెఁ, గాని యది

http://teluguthesis.com/index.php

రత్నమయములౌ కటకములను, దాల్పఁజేసితి నేనంట తంటగాదె పార్వ 5 137

సీ. బంగరు కడియముల్ పచ్చలచేకట్లు రత్నాల వంకీల్కరముల వెలయ వేం మా 1 150

వంకిణి¹ — వంకి¹ వి బాకు

సీ కరము గోకిలభటోత్కరముచేఁ జిగురుఁ గ్రొంబదను వంకిణి మొక్కపడఁగఁ జూచి చంద్రా 3 117

చ వెడ విలుకాఁడు నెమ్మనము వేమఱుగేదఁగిఱేకు వంకిణిన్, బొడువఁగ మేనుపానుపునఁ బొందక నిన్నభయప్రదానమే, నడిగెద రామా 6 149.

వ లౌడి వంకిణి సబళ యీఁటె సెలకట్టె సిళ్ళను ద్వాత్రింశాయుధంబులు ... ప్రబంధ 78

వంకిణి² — వంకి² వి పరిమళద్రవ్యము లుంచుకొనెడి పాత్ర విశేషము

ద్వి వలపారు గోవజవాది వంకిణులు, గల వంపు గోర నున్గస్తురి పెట్టె ద్వి తి సా 1 11 పొ

వంకియ వి ఏనుఁగును శిక్షించు సాధన విశేషము. అంకుశము

వ ఆఁడ యేనుంగు నాము వలపుగల చదలేటి యొడ్డున కేగ నడరి మావటీంద్రు లెక్కఁగొనక నాటిన నెఱవాఁడి వంకియలు తలలు దులిపి దొలఁగమీటిన మేటిగారులును అచ్చ భా 3 38

వ ఓరల దారుల నాము ఏనుఁగు గాలిం గనలి మావటీంద్రు నాఁటు వంకియలఁ గొంకక బాఁటి యెదలఁ జిక్కిన మక్కువ పెక్కువ నెట్టకేని నెట్టినడచు నేనికలును అచ్చ భా 3 38 పొ

(ఈ పద మీగ్రంథమందే కనవచ్చు చున్నది.)

వంకిలము సం వి అ పుం ముల్లు, కంటకము

వంకుటుంగరము వి (వంకి¹ - ఉంగరము వృత్తిని వర్ణవికారము) అంగుళీయక విశేషము ఒక విధమైన యుంగరము

ఉ నల్లనికమ్మిపచ్చడము నామపుబొట్టును గుచ్చుటద్దముల్, తెల్లరుమాలువల్లె మొలఁ దిత్తికరంబునఁ గోలవ్రేళ్ళ సంధిల్లిన వంకుటుంగరము తీరగుపూజల జంటగుండ్లు రంజిల్లఁగ రెడ్డివచ్చి తనచెల్వను వాఁకిలి దీయఁ బిల్చినన్ హంస 4, 163

వంకె(కియ) వి 1 చిలుకకొయ్య 2 సస్యవిశేషము (శ. ర) 3 భూషణవిశేషము (బ్రౌ ని) ఉదా పులిగోళ్ల వంకెలు

వంకెలు వి బ ధాన్యవిశేషము

సీ పదుకట్టులు వంకె లిసుకరాజనములు పులిగోళ్ల వంకెలు బొగడసరులు ... హంస 4. 128

వంక్యము సం వి అ న పాగ మొ తగిలించెడు చిలుకకొయ్య (శ ర)

వంక్రి సం వి. ఇ పుం (స్త్రీ అని కొందఱు) 1 ప్రక్కయెముక, పర్శువు 2 ఇంటి వాసము సంగీత సాధనవిశేషము

వంక్షణము సం వి అ పుం పొత్తికడుపునకును తొడకును నడిమిసంధి, గజ్జ

వంగ వి వంగయనంగను వార్తాక నామమౌ . ఆం. భా 2 59

ద్వి దొంగల చీరల కొంగులనున్న, వంగకాయలు ప్రాణలింగంబు లయ్యె ... పండితా పురా 104 పొ

సీ తనయిల్లు దోఁచవచ్చిన తస్కరులు గాల్చు వంగకాయలొనర్చె లింగములుగ ... చెన్న. 5 310

జ వంకాయ, వంగపండు, వంగవరులు, వంగాకు బుడమలు,

వంగఁదీయు స క్రి (వంగన్ - తీయు) వంచు, వంగఁజేయు

వంగజము సం వి అ న 1 సింధూరము 2 ఇత్తడి

వంగజీవనము సం వి అ న వెండి

వంగడము వి వంశము, వంగసము

లయగ్రాహి ... జహ్ను మునిపుంగవ విశాలో, త్సంగ శిశువుం గపిలునిం గలపుఁ జూపుసెకలం గలయు నాసగరు వంగడము మోక్షోత్తుంగమణి సౌధమునకుం గడపు తాప పారి 2 93

క అంగజహారుని ప్రసాదమునం గలుగుచు వచ్చె సుతుఁడు వాఁడాదిగ మా, వంగడమున నది యిప్పుడు, వెంగడమై కూఁతు రుద్భవించె న్నాకున్ విజ వి 2 8,

http://teluguthesis.com/index.php

క .. వలనుగ నత్తమ్మిచూలివంగడపుం జా, బలియలఔనిం గని నీలా 1 88,

సీ సంతు కొలము వంగసము వంగడము పదుగన వంశ సంజ్ఞయై యలరుచుండు . అం భా 2 170.

2 (వ్యాక) వర్గము

క. తుదనున్న ఙ ఞ ణ న మ ములు, వదలిన యా క చ ట త ప ల వర్గాక్షరముల్, వొదఁ దన వంగడములలో, నదికిన నవ్వాళులు వర్గజాఖ్యము లయ్యెన్ కావ్య 7 38.

విశ. సంబంధి.

చ అని తన వంగడంబగు ధరాధిపమంత్రిపదాతి వర్గమున్, బనిపడి కూడఁ బెట్టి శతభారసువర్ణము దండ మెవ్వఁడై, నను దగ వాసుదేవుఁడనునామ మునన్ననుఁ బిల్వకున్నఁ జా, యనిపగ వాసుదేవుఁడని యాదవు బిల్చినఁ జాటిచెప్పితిన్ ఉ హరి. 3 5.

వ . చిచ్చఱపిడుగులంబోని యమ్ములు దిఙ్ముఖమ్ముల దీటుకొల్పుచు మేటిజోదులు కన్నాకులయి తమతమ వంగడంబులఁ బురికొలిపిన నిరువాగు నద్భుత సంప్రహారం బొనర్ప నందు హరి. ఉ. 6. 124

వంగపండు వి (√ వంగ) 1 వార్తాకఫలము 2 పక్షి విశేషము

సీ. కొంజు బెగ్గురు నీరుకాకి కంకణమును గొంగడాబయు గువ్వ వంగపండు . యయా. 2. 24.

సీ. జిట్టవ మునుగ పూజిట్టువ గిజిగాడు వల్లడ పొడిపిట్ట వంగపండు ... గీ . ఆదియైన పక్షులతఁడు దీర్చు... హంస 3 12

వంగము సం వి అ పుం 1. ప్రత్తి 2 ఒక జాతి వంగ (వృ వి)

న. 1. సీసము 2 తగరము 3. దేశవిశేషము

వంగరేడుకూర వి సముద్రతీరమున నిసుక తిన్నెల మొలచు నొకవిధమగు మొక్క (వృ వి) (బ్రౌ ని)

వంగవరులు వి బ (√ వంగ) ధాన్యవిశేషము

వ ... పెడాకుమొలకలు గుజ్జరులు బిరుసుల్లు జున్నుఁబ్రాలు చిన్నిచుక్కలు కళింగలు వంగవరులు జగన్నాథప్రియములు ప్రబంధ 112

వంగశుల్బజము సం వి అ న కాంశ్యము, కంచు

వంగసము వి వంశము, వంగడము

ద్వి మీవంగసములోన మేదినియందు, నీవన్న బుద్ధి వెన్నికకన్న దొరవు ద్వి శ సా 1 819 పం

సీ ఇసుమంత మాని వంగసము బాలల కిన్నెరల మ్రోఁతలకు మారువలుకు గవులు . ప్రబంధ 115.

సీ సంతు కొలము వంగసము వంగడము పదుగన వంశ సంజ్ఞయై యలరుచుండు ... అం భా 2. 170

వంగాకుబుడమలు వి బ (వంగ - ఆకు - బుడమలు) ధాన్య విశేషము.

సీ చంద్రవంకలు జీనిసరులు కాంభోజులు వంగాకు బుడమలు పొంగుఁబ్రాలు . హంస 4 128

వ.. ఈశ్వరప్రియములు యేలకిరాజనాలు పిచ్చుకగోళ్ళు వంగాకుబుడమలు ప్రయాగలు పసపుగన్నేర్లు ప్రబంధ 112

వంగారి సం వి ఇ పుం హారిదలము

వంగు అ క్రి (సం వక్) వక్రమగు వమ్రమగు

చ వలవలనైన దంతములు వంగినమేను వణంకు మస్తమున్ విక్ర 3 155

ఉ కుసుమకార్ముకశృంగము వంగఁ జేయు నీ, యీ కరపంకజాతము రతీశ్వర నైష. 1 137

చ బలసినహల్లకచ్ఛటలపైఁ దమ ఝుంఝురు ముండ్లు రాయఁగాఁ, గలమములుండుఁ బండి యెలుగంబడి నీరెడలింపఁ దృష్ణలోఁ, దలకొన వంగి ముజ్జలము త్రావెడు క్రిందటి వేళ్లు మీఁదట, న్నిలిపి మరంద మానుకరణి న్నికటోపవనానిలాహతిన్ ఆము 1 67

క పనుల కొడల్వంగక కా, మిను బిడ్డలుఁ గూడి గోళ్ళు మీఁటుచు . శుక 2 338

(ఒడలు వంగక – శరీరము స్వాధీనముగాక)

జ వంక, వంకదార, వంకరకొంకర, వంకరకొంకరల్ పోవు, వంక్ళుదిద్దు, వంకలుదీర్చు, వంకలు

http://teluguthesis.com/index.php

నొక్కు, వంకవంక, వంకసన్నములు, వంగఁదీయు, వంచు, వంచుకొను, వంపు, వాంచు

వంగుడు వి రోగమువలన దేహమునందుఁ గలుగు పగులు

సీ పగులుడు బీఁటిక వంగు డనఁగ, గీ స్ఫోటము దనర్చు. ఆం భా 2 130,

వంగులు వి బ పడవలో అడ్డవాసములు (బ్రౌ ని)

వంగుళ్లు వి బ నట్టొట్టు, జలధారలోనగునవి నిరంతరముగాఁ బడి యుడిగిన వెనుక నచ్చోట నిలిచి నిలిచి పడెడు బొట్లు

గీ దవులఁ జల్లని తూఱ నంతకు మునుపటి, జల్లు నీరానివచ్చు నా జల్లు, మొదలి, గాలి యెల గోలుచేఁ గొమ్మగదలి జల్లు దలపడక మున్న వంగుళ్ళఁ దడిసెఁ దరులు ఆము 4 130

సీ గొబ్బున జల్లు పైఁకొన్నఁ జెట్లను జేరి వంగుళ్లు ఘనమైన వణఁకువారు చంద్ర 5 39

గీ వానవెలిసియుఁ జూరునఁ బడిన నీరు, బొట్టు వంగుళ్ళు నాఁగ నట్టొట్లు నాఁగఁ, బేరులు వహించు ఆం భా 1 75,

వంచే¹ వ. ఒకటి, ఏకము

క అత్తీవంచయు తిగ దుగ, సత్తావచ్చొకవంచే చౌవంచీరై,దిత్తిగ యిద్దుగ బద్రలు, చిత్తంబున దలఁచినట్లు చేతికిఁ దెచ్చున్ ఉ హరి 3 121

వంచే(ము)² విణ ముఖ్యము

ఉదా గరువంచ పొలము (శ ర)

వంచే³ వి కోణము

చూ మువ్వంచ, మువ్వంచాకు

వంచే⁴ వి ఒక ప్రదేశము (బ్రౌ ని)

వంచకము నం వి అ పుం 1 గుంటనక్క 2 చుంచు 3 పెంపుడుముంగిస

వంచకుఁడు నం విణ (అ ఆ అ) 1 మోసము చేయువాఁడు మాయ చేయువాఁడు వంచించువాఁడు 2 ఖలుఁడు, చెడ్డవాఁడు

వంచథము నం వి అ పుం 1 పికము కోకిల వంచనము, మోసము

వంచథుఁడు నం విణ వంచకుఁడు, మోసకాఁడు.

వంచేన వి (నం వంచనా) మోసము

రగడ అలసగమనముఁ జూపి చెలి నీ వంచ వంచన సేసి పట్టితి పారి. 4 16.

వంచన నం వి ఆ స్త్రీ 1 మోసము 2 కుట్ర, ప్రతారణము 3 భ్రాంతి, భ్రమ 4. నాశము, నష్టి

వంచాడించే అ క్రి లక్ష్యపెట్టు (చి ని. 'బెదరు' అని శ ర)

క వంచాడించక తాలిమి, డించక బిగువెడలి తల్లడించక మదిలో, నించుక హైనను దాఁ జలి, యించక యాగట్టివాయి యిట్లని పలికెన్ సారంగ 3 206.

వంచి న వంచే, ఒకటి

ద్వి వనిత మెచ్చవు వంచి వైచిన ననుచు, ననఘుఁడు చౌవంచి యను దాయమాడు పండితా పురా. 1 15 పా

వంచించే నం న క్రి వంచనచేయు, మోసపుచ్చు

వ ఆ సురియగు మాయెడం బ్రయోగించి వంచించి యపహాసించితివి ..మనుచ 5 19

వంచితము నం విణ (అ ఆ అ) 1 మోసపుచ్చఁబడినది, వంచింపఁబడినది. 2 నశింపఁజేయఁబడినది

వంచే (√వంగు) వంగఁజేయు

చ అనుపమదివ్యవిక్రమసమగ్రుడు రామవిభుండు జిష్ణుఁడా, యనితరభేద్య రౌద్రధను వక్రమభంగిగ వంచి బాహుబీ,ల నెరపె. రాఘవ 2 55.

సీ కల్యాణగోత్రంబు గరిమ వంచినదూరు సరసులనింకించు పరుసఁదనము. వసు 1 107

సీ బటువు పెందొడలు రంభల వంచుచే చిత్రమిథహస్తములరీతి నేపు చూప దశా 2 268

(ఇట నౌపమ్య ద్యోతకము)

2 వశపఱచే, లొంగఁదీయు

ఆ. యోగి ముహూర్తార్థ, మింద్రియానుషంగమింతలేక, ప్రాణములను వంచి బ్రహ్మరంధ్రము చించి, బ్రహ్మమందుఁ గలయుఁ బౌరవేంద్ర భాగ 2 29

3 క్రుమ్మరించు,

http://teluguthesis.com/index.php

చ. పతియభిషేకవేళఁ గరభావిత కుంభకురం
గభృన్మణి, ప్రతిమలు నిర్జరీసుముఖభావము
గన్గొని సీరువంచి యయ్యతివలు సిగ్గునంగవలి
యాస్యము వంచిన నూరకుండె వసు 1 78

సీ. తరుణులు వెలిపట్టు తెరవట్టఁగా నశ్వతరుఁడు
దేవి పసిండి తలుకు గిండిఁ, బన్నీరువంప
భూపాలు పాదాబ్జముల్గడిగి కువల 5 96

తే. నెలఁతఁ గుచకుంభయుగళ ముండియు
వియోగ, జలధి యీఁదింప లేదయ్యె సఖులు
వంచుచున్న పన్నీటివెల్లి లోఁగొన్నకతన
ఆము 5. 151

4 నశింపఁజేయు, పోఁగొట్టు.

క సంపద చెడియును దైన్యముఁ, గంపంబును
లేక తొంటికంటెను జెంపుం, దెంపును నెలు
కయు ధైర్యము, వంపని సురవైరిఁ జూచి
పటుఁడిట్లనియెన్ భాగ 8 640

5 వడ్డించు

క పులిచారు వంచె నొక్కతె, పులిచాఱల చీరఁగట్టి
భోక్తలకేకా, వళిచారు చంచరీకా, వళిచారు
లసత్కచాళివహిమఁహిబొగడన్. బహు 4. 25

క జిడ్డుగడలిదొరయల్లుం, డొడ్డుకొనం దొడఁగెఁ
గేలియొడ్డున్నవలా, లిడ్డ తెలినిగ్గుటిడ్డెన, వడ్డనకుం
దొడ్డలడ్డువా ల్వంచుటకున్ బహు 4 31

వంచుకము సం. విణ (అ ఈ అ) మోసము చేయునది, వంచించునది

వి అ పుం గుంటనక్క.

వంచే(చి)కొను స క్రి (వంచు+కొను-స్వార్థమున).

1 వంగఁజేయు

గీ ప్రాణమై నన్ను రమ్మని పొమ్మను నృపాలు,
నెదురఁ దలవంచికొని యుండ నెట్లు నేర్తు
నైష 2 66

(తలవంచుకొనుట మానభంగసూచకముగాన నట్లు ప్రయోగింపఁబడెను)

సీ భుజమూల మీక్షింపఁ బోదలు సిగ్గున నీకు
వడ్డింపనని కేలువంచికొనుచు దశా 2 358

2 వశపఱచుకొను, స్వాధీనముచేసికొను

సీ. ఆలిని వంచుకోఁ జాలక తగవర్ల బ్రతిమాలు
కొనువాని బ్రతుకు రోఁత. వేణు 18

వంచె(చియ) వి అల్లెడ, తూమెడు గింజలు పట్టెడు గోనె

(కసవులోనగునవి కోయువారు వాని ముంచుటకు వెనుక పిఱుఁదుల మీఁద జారఁగట్టుకొనెడి యొడి శ ర)

సీ వంచె యనంగ నల్లెడ యంచన నాఢకమిత
గోణి తగు అం భా 2 266

వంజ1 వి (సం వంధ్యా ప్రా వంఝా) 1 గొడ్డుటావు, వశ

సీ వంజెలనైనను వల నేర్పడఁగ నొక భంగిఁ జేఁపఁ
గఁ జేసి పాడిగొనఁగ...భార విరా 1 101

2 గొడ్రాలు

ద్వి వంజెలై తిరిగెడు వారకాంతలకు, (Pal
337 శ్రా ని)

వంజ2 వి గొడుగులోపలి శలాక కూఁతగా నేర్పఱచిన కమ్ములు

చ గొడుగుగఁ జేసె గోవులకు గోపకుమారులకు
న్నగంబు నిట్లొడఁబడ వచ్చుఁ జొమ్మనఁగ
నొప్పెడు వ్రేళులు వంజెమాడ్కినై, యడరిన
మీఁద మేఘతతి యావృతియై శిఖరంబు
గుబ్బయై, కడుఁ బెడఁగొందు హస్తమును కామ
దిరంబుగఁ దాల్చి పోల్చుటన్ హరి పూ
7 178

వంజరము — వంజు వి ఒకవిధమగు చేఁప (శ ర. శ్రా ని)

వంజుల సం వి ఆ స్త్రీ ఎక్కువగా పాలిచ్చెడియావు

వంజులప్రియము సం. వి అ పుం వేము

వంజులము సం వి అ పుం 1 అశోకము (వృ వి) 2 తినిశము (వృ వి). 3 వేతసము, ప్రబ్బ (వృ వి) 4 స్థలపద్మము (వృ వి) 5 పక్షి విశేషము విణ (అ ఆ అ) వక్రము, వంకరయైనది

వంజువాఱు అ క్రి (క వంజె) బలహీనుఁడగు

ద్వి కరములు నొచ్చి యంగములు నొచ్చియును,
శరవహ్నిఁ జొచ్చియు శరణు జొచ్చియును,
వడిఁగూడఁ జాఱియు వంజు వాఱియును, జడ

http://teluguthesis.com/index.php

బుద్ధి మీఱియు సఖులఁ జేరియును ద్వి భార
విరా 4 69 పా.

వంట వి. (√ వండు²) పాకము, వండుట (చూ వంటయిల్లు)

వంటకట్టె (ట్టియ) వి (√ వంట). వంటకై పొయ్యి మండుటకు వేసెడు కట్టె, వంటచెఱకు

గీ వంటకట్టెల కని తెచ్చి వాము లిడిన, యగరు
మ్రాఁకులపై నిండ పేరఁబెట్టు, కప్పురంపు
టనంటులు గలిగి మెఱయు, నెఱకుపల్లియ లోక
కొన్ని యెదుటఁ గాంచి యయా 1 47

ఆ. బియ్యములును నేయుఁ బెరుగును గూరగా
యలును వంటకట్టియలును గడ్డి, కవణములును
బెల్లుగా నొడఁగూర్చి ని, గూఢవృత్తిఁ దాను
గూడ నిలిచె భార ఉద్యో 1 93

క ఉరులింగము బోధించిన, కరణిన్ గ్రుమ్మరుచు
వంటకట్టియ లోక మో, పరుదుగ వారల గేహో,
పకరణములో బయలనుండి వైచుచునుండెన్
చెన్న 5 224

గీ గంధసారాగురుద్రుమ కాష్ఠఖండ, చయము
దమయింటి వంటకట్టియలు గాఁగఁ, జేయుదురు
కాపురంబులు సేయునపుడు, చెంచెతలు చెంచు
అనుగూడి చిత్రలీల కాళ 3 4

వంటక(త్తె)త్తియ విశే (వంట - కత్తియ) వంట చేయునది, పాచకురాలు (శ ర)

వంటకము వి (√ వండు²) 1 పాకము

సీ గుడిమ్రాని పొంతను గుహలోన నుండుచు దంప
కములకు వంటకములకును, గీ భోజనములకుఁ
దటియైన ప్రొద్దు గడపి, భిక్షగొను . భాం,
శాం 5 393

క . అదియు, దనయం గనుఁగొని వంటక,
మొనరింపుము పీఠికని నియోగించుటయున్
దశకు, 10 104

2 అన్నము, ఓగిరము

చ కని భ్రుకుటీమహోగ్రపరికంపితఫాలభయం
కరాస్య సం, జనిత నిదాఘవారికణజాలవిజృం
భణరౌద్రమూర్తియై, యనియెఁ గణంగి యోరి
మనుజాధమ నిచ్చలుఁ దెచ్చు వంటకం, బును
మలివేఁడికూరలు నపూపములుం గొనిరాక
హంకృతిన్ విక్ర 5 219,

సీ అపుడు వసిష్ఠసంయమి వచ్చి ధర్మాత్మ కట
కటా స్వస్తి భక్షణము నీకు గీ నుచిత
మే యన్న నేమి చేయుదు మునీంద్ర, యిన్ని
నీకైన వంటకం బించుకైనఁ, దొల్లి దానంబు
చేయని దుష్కృతమున, నిర్భరక్షుత్పిపాసలు
నిలువ వనిన. వరాహ. 12 88,

3 ఆహార పదార్థము.

క కోరిన వంటకములు నా, నేరిమిఁ దగ నెఱపి
కొలుతు నిశ్చలభక్తిన్ భార విరా 1.
219

సీ సిరియిల్లు మేల్కానఁ జేసి జేజేలకు వంటకంబిడు
కన్నదంటవాఁడు...రా వి 1 71

చ కుడువఁడ వంటకంబుఁ గనఁ గోర డొకించుక
నూనకయ్య ..విజ వి. 2 12

వంటకము సం వి అ పుం 1 పంచిపెట్టుట, భాగములప్రకారమిచ్చుట 2 వాటా, భాగము

వంటకుఁడు సం విశే (అ ఆ అ) పంచిపెట్టువాఁడు, భాగములప్రకార మిచ్చెడువాఁడు

వంటకూలి వి (వంట + కూలి) వంటచేసి పెట్టువారల కిచ్చెడు కూలి

గీ అలరు నొక వంటకూలి యొయ్యారియిల్లు .
శుక 4 4

(వంటకూలియొయ్యారియిల్లు—వంటపూటి దానియిల్లు.)

వంటకొట్టము వి (వంట + కొట్టము) వంటసాల మహానసము

సీ. వంటకొట్టము చిలువాన ముంచిన మిద్దె పట్టి
మంచముతోడి పడుకయిల్లు శుక. 3 477

వంటచేమురు వి (వంట + చేమురు) పిండివంట చేయగా బాణలిలో మిగిలిన చమురు (శ ర)

వంటచేలిమిడి వి (వంట + చేలిమిడి) భక్ష్యవిశేషము, పాకపు చలిమిడి.

గీ గారె లరిసెలు బొబ్బట్లు గరిజెకాయ, లట్లు
బూరెలు జంతికచుట్లు మణుగు, బూలు వెన్న
ప్పములు చిటిబూరె లిడ్డె, నలు మనోహరములు
వంటచేలిమిడియును చెన్న 4 358

వంటచెఱకు వి (వంట + చెఱకు) 1 వంటకట్టియ

గీ వంటచెఱకులు లేకున్న వాములైన, వస్త్రములు
తైలమున ముంచి వహ్నిఁగూర్చి హర. 2. 30.

http://teluguthesis.com/index.php

క విఱుతునో మ్రింగుదునో తల,దఱుగుదునో
యేను జ్వరుఁడఁ దాను జ్వరుఁ డా, కఱకంరు
నేయ విల్లగు, చెఱకుం జెఱకైన వంటచెఱకుం
జెఱకే ఉ హరి 6. 109

క. ఈజాడలేమిచేఁ గడుఁ, దేజము చెడి వంటచెఱకుఁ
దెచ్చుచుఁ బర నా,రీజనుల కమ్మి యాతడు
శుక 3 246

2 గుడపాకయోగ్యమగు రసముతో నిండియుండు
నిశువు, చెఱకు

క వానిశిఖ వంట చెఱకుల,చే నఱ నవి వెండి వంట
చెఱకులె యగుటం, బోనంబు ప్రజకు జక్కులి,
బోనంబులె యయ్యెఁ బొయ్యి పొగయమి
వృష్టిన్. ఆము 4 125

వంటనము నం వి అ న పంచిపెట్టుట

వంటపని వి (వంట + పని) వంటవండుట,
పాకముచేయుట

గీ వచ్చుతెరువరు లందఱు వంటపనికి, నన్ను
మెత్తురటంచు నందములు నూపి శుక 4 7

వంటపూటవాఁడు విశ (√వంట) అన్నవిక్రేత

సీ పాచకుం డొప్పు సువారంపువాఁ డనఁగను
బూటకూళ్ళవాఁ డనఁగ వంట,పూటవాఁ డనఁ
గను . ఆం భా 2 286

వంటపూటిల్లు వి (√వంట) అన్నవిక్రయము చేయు
గృహము

సీ వంటపూటింటి కెప్పంటికంటెను బాలు పెరుగునే
గూర లంపెడు తెగువలు ఆము 8 71

వంటము నం వి అ పుం 1 భాగము 2 కొడవలి
మున్నగువాని పిడి

వంటయుప్పు వి (వంట+ఉప్పు) వండినయుప్పు,
విడంగము (శ ర)

వంటరాయి వి (వంట+రాయి) మన్ను వండి చేసిన
కృత్రిమ రత్నము (శ ర)

వంటరి విశ. (వంట+అరి^{3}). పాచకుఁడు, వంట
చేయువాఁడు (శ. ర)

వంటలక్క వి (వంటలు+అక్క.) వంటవండెడి
స్త్రీ

ఆ. నేత వేఁచినట్టి నిడుపుఁ గాకరకాయ, వరున
నిడియె నొక్క వంటలక్క పాంచా 4 46

క ఆరీతిఁ బాకగేహముఁ జేరిన యా వంటలక్క
చిలుకం దఱుగం,గోరి...శుక 3 57

వంటలక్కతనము వి. (వంటలక్క+తనము) వంట
చేయుస్త్రీ ధర్మము

గీ హుతవహాభిఖ్య రూఢి యన్మతి ఘటింప, గార్హ
పత్యాదియగు పావకత్రయంబు, వంటలక్క
తనంబె రావణుని యింట, జరిపెడు ఘనాఘన
ఘనాథ జలజనాథ చం రా 2 29

వంటలవాఁడు (√వంట) విశ వంట చేయువాఁడు,
పాచకుఁడు

చ వలలుఁడన న్విరాటుకడ వంటలవాఁ డయి
భీముఁడున్. భార ఉద్యో 4. 200

గీ. ఏను వంటల వాఁడనై యా నరేంద్రుఁ, గొలిచి
గరగరగాఁ గూడు గూర చిత్తమునకువచ్చిన
చందంబునన యొనర్చి, నేర్చి మెలఁగుదుఁ
గరము వినీతి మెఱసి భార విరా 1 78

వంటవాఁడు–వంటలవాఁడు (శ ర)

వంటసరకు వి (వంట+సరకు) వంటకట్టియ.
(శ ర)

వంటసాల వి (వంట+సాల) మహానసము

గీ...అహితశాలుఁ, డోలి గోపురమును వంట
సాలయు గణ,జంబుఁ గట్టించుటకు మానసమునఁ
దలఁచె పరమ 5 46

వంటా(డా)లము నం వి అ పుం 1 వీరుల
యుద్ధము. 2 పాఱ, త్రవ్వుగోల (మే ని)
3 పడవ, నావ (మే. ని)

వంటి విశ సదృశము బోఁటి
(ఇది తఱచుగా షష్ఠీ విభక్తితో సమసించును
కొన్నికొన్ని యెడల ద్వితీయా విభక్తితోఁ గూడఁ
గూడియుండును)

ద్వి నీవంటిప్రియురాలి నీవంటిసఖిని, నీవంటి
నయగుణనిధి నెందుఁగాన రం రా అయో
90 పా 27 నం

క మీవంటి భాగవతులుం, బావనులుగఁ జేయ
రేని ఆము 6. 55

క. సావిని ముని యిట్లను వ,త్సా విను మావంటి
తైర్థికావళి కెల్లన్ మీవంటిగృహస్థులసుఖ,
జీవనమునఁగాదె తీర్థసేవయుఁ దలఁపన్,
5 ఘనుచ 1. 6

http://teluguthesis.com/index.php

చ . పలుకవు నిన్నువంటి కులభామలఁ గానవు వారి కాత్మనాథులపయి జాలి లేదొ తమి దొట్టిన పట్టున మట్టుపెట్టరో కువల 3 43

సీ నూఁగుబూవువంటినాసికయు హర 3 23

వంటి(టయి)ల్లు వి దే (వంట + ఇల్లు) మహానసము, వంటచేసికొను గృహము

సీ వంటిల్లు యామినీశ్వరకలామౌళికిఁ దరిచోటు నిఖిలబృందారకులకు భీమ 3 51

ఉ బుద్ధికి జూడ్కికిన్ వెలుఁగుఁబూన్చె గృహాంతుని వంటయిల్లనన్ . ఉ రా 3 385

శా ... డాఁగఁబోయినఁ దలారిల్లయ్యెనేఁ డేడకుం, బోనౌఁ జిక్కితి వంటయింటిశశమై పోనంపుఁ బెన్గాటికిన్ దశా 1 297

ఉ .. వంటయింటి కుందేలిది యెందుఁబోఁ గలదు విజ. వి 1 6

సీ వంటయిల్లనఁగను బొసఁగ చుండును మహానస సమాఖ్య ఆం భా 2 242

వంటు వి అనుకూల్యము

ఆ వంటుదప్పువేళ వంటకము విషంబు, కంటఁ జూడఁగానె కంటగించు (బ్రౌ ని , శ ర)

వంటుఁడు నం విజ (అ ఆ ఆ) పెండ్లి కానివాడు

వి అ పుం బ్రహ్మచారి

వంటెము వి సీమైకదేశము

సీ వంటెమంచనఁ గను సీమైకదేశమై చెలగు చుండు (ఆం భా 2 7)

('తాలూకా' అని బ్రౌ ని)

వంఠము నం వి అ పుం చిన్న యీఁటె

వంఠరము నం వి అ పుం 1 లేఁతవెదురు పై నుండెడిపొర 2. తాటిచెట్టుమొలక 3 మేఁకను గట్టెడు త్రాడు 4 కుక్క 5 కుక్కతోఁక 6 మేఘము 7 స్తనము

వంఠుఁడు నం విజ (అ ఆ అ) 1 పెండ్లి కాని వాడు అవివాహితుఁడు 2. మఱుగుజ్జు పొట్టివాడు 3 కుంటివాడు

వి, అ పుం 1 బ్రహ్మచారి 2 సేవకుడు, భృత్యుఁడు 3 మఱుగుజ్జువాడు

వండ — వండలి, వండు¹ వి 1, చెఱువు లోనగు వానియందడుగున నుండెడి యొండిన బురద. (శ ర) 2 ఆపద, కష్టము (శ ర)

వండ నం వి ఆ స్త్రీ రండ వ్యభిచారిణి యగుస్త్రీ (మే ని)

వండము నం వి అ పుం తోఁకలేనియెద్దు

వండరుఁడు నం వి అ పుం 1 లోభి పిసినారి నపుంసకుడు

వండఱు అ క్రి. (వండు¹ + అఱు.) బురద విఱుగు, తేఱు, నిర్మలమగు.

వ. దోన దొరగిలం జారెఁ బయ్యెర విసరె వారి వండఱియెఁ గరిమదంబుఁ గురిసె కాశీ 3 23

వండలి వి చెఱువు లోనగువాని యడుగున నుండెడి బురద, వండ (శ ర)

వండు¹ — వండ వి బురద

సీ తురగఖురోద్ధూతధూళి తన్పొరసిన వననిధి పిండలి వండుగాఁగ భార విరా 3 156

సీ వానకాలమునాఁడు వండు వట్టిన నీటి కాలుష్య ముడిపెడు కతకఫలము ... కాశీ 160

గీ అతని తపమున లోకంబు లడరె గిరులు, వడఁకె జలధులు పిండలివండులయ్యె, ధరణి కంపించె సూర్యచంద్రరుచు లడఁగెఁ, దారకంబులు రాలె దిక్తటులు ప్రీలె చిత్ర భా 2 53

జ వండఱు

వండు² అ క్రి పాకముచేయు, వంటచేయు

శా సేవాదక్షత యొండుమై నెఱుఁగ నీచిత్తంబున న్మెచ్చున, క్లేవండం గడునేర్తు భార. విరా 1 218

గీ, వండనలయందు వేవురు వచ్చిరేని, నన్నపూర్ణకు నుద్దియౌ నతనిగృహిణి . మనుచ 1. 56

వండినకుడుము — ఇది భోగ్యపదార్థము సిద్ధముగా నున్న దనుట కుపమానముగా గ్రహింపబడినది

క తిండి కతంబునఁ గండలు, మెండుగఁ దాఁ బెంచి మగఁడు మెదలఁ డనుచు ను,ద్దండత నదిమిండనికిన్, వండినకుడు మనఁగ దుడ్డువైఖరి మెలఁగున్ శుక. 2 102

జ వంట, వంటకట్టె, వంటకత్తియ, వంటకము వంటకూళి, వంటకొట్టము, వంటచమురు, వంట చలిమిడి, వంటచెఱకు, వంటపని, వంటపూటవాఁడు, వంట పూటిల్లు, వంటయుప్పు, వంట

http://teluguthesis.com/index.php

రాంబు, వంటరి, వంటబక్క, వంటబక్కతనము, వంటలవాఁడు, వంటవాఁడు, వంటసరకు, వంటసాల, వంటిల్లు

వండుఁడు సం విణ (అ ఆ అ) 1 వికలాంగుఁడు, అంగవైకల్యము గలవాడు 2 పెండ్లికానివాఁడు 3 నపుంసకుఁడుఁగాఁ జేయఁబడినవాఁడు 4 లింగాగ్రచర్మము లేనివాఁడు

వంత¹ వి ఏఱు, నది

క వంతలఁ బొంతలఁ బడిపలు, వంతలఁ గాసిలఁగఁ దగునె వలిగొజ్జఁగిపూ,బంతీ యింతీ సొగసుల, దొంతీ మము నింతఁ గలఁప దోసముగాదే అచ్చ. రా. అర 99

క సుడివడి యడలుచు బన్నము, వెడచూపక పొడమవంత వెలయఁగఁ గడు లో,నుడుకుచు నుండెడివారల,యెడ దొరలకుఁ గినియఁబోలునే యెకిమీఁడా అచ్చ రా యు 77.

(ఇట 'మనోవ్యథ' యని రెండవ యర్థము.)

ద్వి వాఁగువంతల నోరవరలు నీరంబు నవ, 2 102 పా. 10 వం

వంత² వి 1 సంతాపము చింత.

సీ సంతోషయుతుఁడనై వంతయు భయమును శీతాతపంబును వాతగతియు, నెఱుగక భార. ఆది 5. 60

సీ వంతఁ బానుపుమీఁద వైచె మేను ఘృతాచి ... నైష. 3 36

చ . పెల్లలము వియోగవహ్ని భవదంతర సైకతపంక్తిపొంత వం,తలఁ బొరలించి తొదు శమనస్వన వుగ్రమయూఖనందనీ ఆము 5 70

2 బాధ

క . మి,క్కుటమగు వంతలఁగుందుచు నీలా 2 71

సీ. వంత,గాసి వెతారము కాఱియ వెత చను వ్యథ ఆం భా 1 150.

3 పడుపు

గీ వంతఁ బొందుచుఁ ,బలు వృత్తాంతమెల్ల, నెఱుఁగఁ జెప్పుటయును మృపాకృప దలిర్ప, నాసహోదరి వీవు కాం,తాలలామ, యేద్వఁగా నేమిటికి నీకు నివ్విధమున హరిశ్చ 5 114

(ఈ యర్థ మితరగ్రంథములయందుఁ గానరాదు) (శ ర)

జ వంతచేయు

వంతచేయు అ క్రి (వంత² + చేయు) దుఃఖపడు

చ ఆ తపసి పొల్వడి మిక్కిలి వంతచేయు దో, యని యనిశంబు దద్దయు భయంపడు చున్నది లోకమింతయున్, కు సం 7 23

వంతు వి భాగము

సీ పంపు పాల్ వంతు నా భాగంబు విలసిల్లు . ఆం భా 2 275.

ఉ కొంతని కాదు చాలఁ దొడుఁగుల్ మడుఁగుల్ గొడుగుల్ సువర్ణముల్, దొంతిగ నుప్పుతోఁ గఱుగు తొమ్మిదియుం గొని యేఁటికేఁటికే, వంతుగ నాపెచే మనని వారలు లేరు నిజంబుగా . . ఘటికా 1 43.

క అంత నొకవారమునఁ దన, వంతగుటయు నిశితబుద్ధివహనము ధీర, స్వాంత మొక ధూర్త శశకము,దంతి|పతిపతికడకుఁ దనియించుటకున్ వేం పంచ 1 345

2 పోటి, స్పర్ధ

ఉ . వతిఁ గూర్చుదాన నా,యంతటివారు లేరని యహంకృతి నెప్పుడు విఱ్ఱవీఁగుచున్, వంతున వచ్చు సత్య గరువం బిఁకఁ జెల్లదటంచు మానినీ పారి 1. 80

రగడ. వంతేఁటికి గోరంతే మల్లెల, వంతున కానే వంతులఁ జెల్లెల, . యయా 4 25

గీ, మాచిపత్రియుఁ గురువేరు మరువకంబు, దవనమును గగ్గెరయు బిల్వదళము లాది, యైన పూజార్హవస్తువు లపుడు దెచ్చి, వంతులకుఁ గొండపొడవుగా వైచుటయును. ఉ రా 3 204,

3 సామ్యము.

వ . వంతుమీఱు చేమంతుల చెంత నండ గొన్న బొండుమల్లియలం గలసి ఉ. రా 6 24

వింతలె నిన్నువంటియవివేకిను లెందఱు లేరు వారినే, వంతుకుఁ దేను నా మనసు వచ్చినజాణ యొకర్త తారయే, కాంతుని పజ్జమాని వగకాఁడగు చంద్రునిఁ గూడ నేల ,.. దశా. 7, 83

4, వరుస,

http://teluguthesis.com/index.php

గీ చిగురువిలుకాని జాతర సేయఁబూని, కోలము
సాములనందఱఁ గూడఁబెట్టి, వంతుగలయంగ
బువ్వంపుబంతివిందు, పెట్టి రెలమిఁ జకోరపుఁ
బేరఁటాండ్రు పారి 2, 48

రగడ బంతులాడుదము వంతుల గట్టుక, చెంతతు
రమ్మి చెలిఁజేపట్టుక బిల్హ 2 29

వంతువోవు - భాగముతెగు

చ ఇల నిజసామ్యవర్తులవయిం దమవారిఁగదల్చు
నాత్మవహ, స్తలితభర్మకుంభముల దంభ మణం
పఁగ వంతువోక యన్యులగతి నీవు నీవనుచు
నొంటక గుబ్బలురాయిడింపఁగా, జలకముదేల్చి
రిద్ద అలిజాలకనీలకచా శిరోమణుల్ రా వి
5 54

జ వంతువడు

వంతువడు అ క్రి. (వంతు + పడు) వంతులు వేసికొను

గీ దివిజరాజాదిదిక్పాలదేవతాక, విశిఖముల నిట్లు
దైతేయవిశసనంబు, సలిపి రిక్ష్వాకు సుకుమారు
లలయ కెలమిఁ గొంతవడి వంతువడి మరు
తోఁకటి వాగడ కకు 2 118

వంతెన వి ఏఱులోనగు వానికి నీళ్ళుపోవుటకు తూములు విడిచి మీఁద నడచిపోవుట కనువుగాఁ గట్టిన కట్ట (శ ర)

వంద^1 – **వందె, వదియ వదె** వి ఒక విధమగు తృణసముదాయము, తృణతతివిశేషము

సీ వంద వదియ వదె వందె యంచనఁ దృణతతి
విశేషంబొప్పు . ఆం భా 2 77

వంద^2 స నూఱు, శతము (శ ర., బ్రౌ, వా)

వంద నం వి ఆ స్త్రీ 1 యాచకురాలు. 2. వేఱొక చెట్టుపై మొలచెడు తీఁగ బదనిక

వందశము నం, వి అ పుం. చిఱుతేఁకు. (వ్వ వి) (శ ర)

వందకుఁడు నం వి అ. పుం, 1 స్తోత్రపాఠకుడు, వంది

వందథుఁడు నం వి అ పుం 1 స్తోత్రపాఠకుఁడు, వంది, బట్టు 1 స్తోత్రపాత్రము, స్తుతింప నర్హుఁడైనవాడు. (విల్సమ్సు)

వందన నం. వి అ పుం 1 పూజ 2 స్తుతి, స్తోత్రము

వందనమాల (లిక) నం వి ఆ స్త్రీ తోరణము ఉత్సవములందు గుమ్మముల కడ్డముగాఁ గట్టు తోరణము (హలా ని)

వంగనము నం వి అ న 1 నమస్కారము, పాదములను స్పృశించుచుఁ జేయు నమస్కారము, దండప్రణామము 2 గౌరవము 3 స్తోత్రము 4 ఒక విధమైన చర్మరోగము గండమాల వ్యాధి

వందని నం. వి ఈ స్త్రీ 1 పూజ, 2 స్తోత్రము. 3 ప్రార్థన 4 సంజీవని, చనిపోయినవారిని బ్రతికించెడి నోషధి

వందనీయ నం. వి ఆ స్త్రీ గోరోచనము,

వందనీయము నం. వి అ పుం పచ్చగుంట గలిజేరు. (వృ. వి)

వందనీయుఁడు నం విణ (అ ఆ అ) నమస్కరింపఁదగినవాఁడు

వందఱ వి ఖండము

(ఇది వాక్యమున 'చింతఱ' శబ్ద పూర్వకముగానే కన్పడుచున్నది. చూ చిందఱ వందఱ)

జ. వందఱలాడు.

వందఱలాడు స క్రి (వందఱలు + ఆడు) చెల్లాచెదరు కావించు.

(ఇది 'వ్రచ్చు' ధాతువుతోఁ గలసియే కానవచ్చుచున్నది.

క. ర, తులఁ గులిశనిశాతనఖా, వలిఁ బతీం
ద్రుండు వ్రచ్చి వందఱలాడెన్ భారం ఆది
1 100

సీ ప్రబలబలాహకప్రకరంబు వ్రచ్చి వందఱలాడుఁ
బటుమారుతంబు మాడ్కి . నృసిం, 2 126

సీ. వారలఁ గరచక్రధారల వ్రచ్చి వందఱలాడె
హరి వరాహ 6. 117

ద్వి. అచ్చుగా నార్చుచు హరుఁ డీభదైత్యు, వ్రచ్చిన
గతి వ్రచ్చి వందఱలాడు. బస, పు, 4 99. వం

వందాక – **వందాకము**. నం వి ఆ స్త్రీ.

వందాకము నం వి, అ. పుం. వంద, బదనిక.

వందాకి నం. వి. ఈ స్త్రీ. వంద

వందారము - వందాకము,

http://teluguthesis.com/index.php

వందారు(డు)వు. సం విణ ఉ 1 స్తోత్రము చేయువాఁడు 2 గౌరవపాత్రము. వి. ఉ న. స్తోత్రము, పొగడ్త.

వుం బట్టువాఁడు, స్తోత్రపాఠకుడు

వంది సం వి. న్ వుం 1 స్తోత్రపాఠకుఁడు, బట్టువాఁడు (శూద్ర స్త్రీయందు క్షత్రియునకుఁ బుట్టినవాడు)

2 కైదీ, చెఱలో నుంచఁబడినవాడు

వందించు సం న క్రి. 1. నమస్కరించు. 2. స్తుతించు.

క. ఇఁదాఁక వాఁడు బ్రదికిన, సందేహము లేదు దేహచాతుర్య వయస్సౌందర్యంబుల లోకులు వందింపఁగ నితని యంతవాఁడఁగుఁ జుమ్మీ. భాగ 10 ఉ 33

వందితుఁడు సం. విణ. (అ ఆ అ) 1. నమస్కరింపఁబడినవాఁడు 2, స్తుతింపఁబడినవాఁడు.

వంద అ క్రి. 1 సంతాపించు.

క. మనమున సహింపనోపక, వనరుచు ధృతరాష్ట్రసుతులు వందిరి తమలోన్ భార ఆది 5 247

క. ఇదియేమి శోకమున వందెదు పుట్టినవారికెల్లఁ దెరువారయఁగా, నిదియ భార శాం. 4 8

చ దుష్టరాక్షసావలియెడ నిర్భయుండు మది వందకు నీ సుతువజ్రవర్ష్మమై, యలవడఁగాచి తెచ్చెద సమగ్రతరంబగు మేలు నిచ్చెదన్ భా. రా బాల 177

2 దుఃఖపడు.

ఉ చచ్చె ఘటోత్కచుడు మన సైన్యములెల్లఁ గరంగి వల్గడ, న్విచ్చుటఁ జూచి యేము వగనెక్కొన వందెద మిప్పు డెమ్మెయి,న్వచ్చెఁ బ్రమోదము . భార, ద్రో 5. 138

క అని వందుచు లంగనదెస, వనటకు సామ్రాజ్య వివిధ వర్తనమునకున్, దనచిత్తము పొక్కఁగ న,మ్మనుజేంద్రుఁ డుదాత్తవృత్తి మహి నేలు నెడన్ నిర్వ 9 93

సీ కొడుకు సుద్యుమ్నుండు ఘోరాటవులకేఁగ వందుచు మనువు వైవస్వతుండు, దనకు బిడ్డలు గల్గఁ దపమాచరించెను .. భాగ 9 స్కం 33

చ. .. విరక్తచిత్తుఁడై,యనుదినమున్ ధనంబుఁ గలయ న్వెదచల్లుచు నొయ్యనొయ్య ని,ర్ధనదశనొంది వందియును దాపమునొందుచుఁ గందికుందుచున్ ద్వా 5 288

3. వాడు మ్లానమగు

చ దినముననెల్ల నుష్ణకరదీప్తులు పర్వి రసంబుఁ బీర్వ వం,దిన సకలౌషధిప్రవితతిం దెలివొందఁగ జేయునేర్పు గల్గిన తనరశ్మిజాలమున లీలఁ జకోరముల న్మనింపఁజే,యనుదయమై వెలింగె నమృతాంశుఁడు సేనకుఁ దన్పు సేయుచున్ భార శాం 2 126

సీ కొంకక క్రొమ్మెఱుంగుం బోడిగావున జాత నిర్ఘాంతజీమూతవేళ వందక శీతాంశువదన గావున దీర్ఘయామినీఘోరనీహారవేళఁ, గీ దపముగావిఁప వెడలె వత్సరసహస్ర,ములు .. వరాహ 6 16

4 వివర్ణమగు, వెలవెలఁబాఱు

గీ చిరమివైచిన నెత్తమ్మిఁ జెనసి వాడి, వందినది నీముఖంబు వివర్ణతారకంబులై యొప్పుసెడినవి కన్నులిట్టి, శూన్యభావమే మెమ్మెయిఁ జూతు మనఘ హరి పూ 9 148

5, చచ్చు

వ కందర్ప దర్పంబున నలందురి వందుదునని నవ్వెలంది వెండియు నిట్లనియె భార విరా 2 68

శ్లో "యదీయమనవద్యాంగి, న మామద్యాపి కాంక్షతే, చేతసాభిప్రపన్నేన, గతోస్మి యమసాదనమ్" సం భార విరా 19. 6

వందురు అ క్రి 1 దుఃఖపడు

క శాపభయమునన్ మాద్రి కడున్, వందురి వారింపఁగ బలిమిం దత్సంభోగసుఖసమీహితుఁడయ్యెన్ . భార ఆది 5. 145.

క కొడుకులదెస నెవ్వగఁజే,డ్పడి వందిరియున్న యా నృపాలునడుగులం,బడి .. భార. భీష్మ 1 45

క ఎందునుగానక తద్దయు, వందురి యెలుఁగెత్తి పిలిచి వనజముఖి నీ, వెందున్నదానవే యా,

http://teluguthesis.com/index.php

చందంబునఁ బిల్వఁ బల్కఁజనదే నీకున్.
భోజరా. 5 54

చ. మనమునఁ జింతనొందక యమానముతోఁ
జనుతార నీవు నీ, వనితలు నన్న వందురుచు
వాలినిఁ గౌఁగిటఁజేర్చి భా రా కిష్కిం.
216.

2 సంతాపించు, పరితపించు

క బాలలుఁ దరుణులుఁ ప్రౌఢలు, మూలెడు
వికలాంగకములతో డెందములన్, వాలిన
విరహానలమున,పాలై వందురెద రొక్క భంగిన
యకటా భార స్త్రీ 2 51

ఉ వారలు శౌరిఁ గానమికి వందురుచున్ దురపిల్లి
యక్కటా, శ్రీరమణీమనోహరుఁ డశేషజనా
వనతత్పరుండు మా, కోరిక నీయఁడయ్యె
ఘటికా 2 239.

3 క్లేశపడు

ఉ తల్లి మొగంబు గాన కటు తండ్రికి దవ్వయి
గంటలోఁ గడుం, దల్లడమంది పుర్వుల విధంబున
వందురుచున్న మమ్ము ను,త్ఫుల్ల దయామతి
న్విగతదుఃఖులఁ జేసితి . మార్కం 1 62

గీ. . ధరిత్రి, యఱువదేడు లనావృష్టియైన
కతన, దద్ద వందురి కడు నుపద్రవము నొందె
కాశీ 5 266

క. వందుః వగలన్ దేహము, పొం దెడలఁగఁ
జూచు నన్నుఁ బొడగని దివిఁ దా, నెందుల
కేఁగుచునో గిరి,నందన దిగి వచ్చి కరుణ నా
కిట్లనియెన్ మనుచ 6 55

వి వ్యథ నొగులు

సీ వంత గాసి వెతారము కారియ వెత, బారి
సెంగులు నొప్పి బాధ నెగులు నొవ్వి వందురు
దురపిల్లు కొందలంబు, ఎలుపు నోవి యనంగఁ
జను వ్యథ . ఆం, భా 1 150,

వందె – **వంద**^{1} వి తృణతతివిశేషము.

సీ వంద వదియ వదె వందె యంచనఁ దృణతతి
విశేషం బొప్పు ... ఆం భా 2. 77

వందొండు వి మత్స్యవిశేషము (శ ర)

వంద్య సం. వి. ఆ స్త్రీ 1 వంద, బదనిక 2
గోరోచనము

వంద్యుఁడు సం. విశే (అ ఆ అ) 1 గౌరవింపఁ
దగినవాఁడు 1 నమస్కరింపఁ దగినవాఁడు 2
శ్లాఘ్యుఁడు, కొనియాడఁదగినవాఁడు

వంధ్య సం వి ఆ స్త్రీ గొడ్రాలు

వంధ్యము సం విశే (అ ఆ అ) నిష్ప్రయోజనము,
నిష్ఫలము, వ్యర్థము
వి అ పుం పండ్లుపండనిచెట్టు

వంధ్యా(ధ్య)కర్కోటకి సం. వి ఈ స్త్రీ గొడ్డుఁ
దనమును పోఁగొట్టునది, గొడ్డుఁగాఁకర (రా ని)

వంపు స క్రి (√వంచు) వంగునట్లుచేయు,
నమ్రముగాఁ జేయు, వంచు

సీ పరువంపుమంకెన విరివంపు నరవంపు వాతెఱ
చెంద్రంపు వాన గురియు.. ఆము 5 67

వి 1 వంగుట

సీ తలకొన్న ధారుణీస్థల మెడవంపులఁ బడ
నుల్కిపడి మ్రొగ్గిపడ నహీంద్రుడు కు. సం.
11 3

2 వంకర, వక్రత

వ. ధనుర్లతలవంపుదింపులకుఁ దెచ్చు కొనురు
గల కనుబొమలును గమలదళవిదళనాకహా
చరిత్రంబులగు నేత్రంబులును ... చం రా.
3 98

చ. నీరుకోళ్, కొలకొలమంచుఁ గ్రుంకు
మెడగుంపులవంపులుదోఁప . పురాతన తీర్థ
కుండముబ్ ఆము 1 71.

3 పార్శ్వము, ప్రక్క.

ఉ వాచవులీఁగడంగి నలువంపులఁ దుంపురులీను
తేనెఁ జె,ల్వై చలివాకచే వనపుటాకునఁ
గాంతులఁ బొల్చి పూఁచి పె,ల్లెచినగుజ్జు
మావికడ నెల్లెడ నీడలు గానవచ్చు రే,రాచ
మెఱుంగుటాజగతిఁ గ్రమ్మిన కమ్మని తమ్మి
పాన్పునన్. రా వి. 4. 76

విశే వంగినది.

గీ పంపుగుడిసెల సామగ్రి దంపురోళ్ళు, కురచ
రోఁకండ్లు చిన్నదాఁగరులు మొదలు,గాఁ
గలుగు వస్తుజాతంబు గార్దభములు, మోచితే
వెంట సూకరములు చనంగ చెన్న. 2 204.

వంపుడు విశే (√వంపు) వంగినది

http://teluguthesis.com/index.php

ఉ వెచ్చనితీర్థమాడి నులివెచ్చపదార్థము లారగించి బల్పచ్చడము ల్ముసుంగులిడి పైఁ జలిసోకని కమ్మటిండ్లలో, ముచ్చముడింగి యింటిపని మున్నరమెల్లను దీర్చి పక్కకున్, వచ్చిన ప్రౌఢయాంధ్రకురువంపుడు బల్పను గొండలూస ఊమ్మిచ్చి కవుంగలించి సుఖయించిరి ప్రౌఢగృహస్థు లయ్యెడన్ కవిరాజ 4 29

వంశకరినము సం వి అ పుం వెదురుడొంక, వెదురు పొద

వంశకఫము సం వి అ పుం గాలిలో నెగిరెడి యొక జాతి దూదిగల గింజ.

వంశకము సం వి అ పుం. 1 ఒకజాతి చెఱకు 2, వెదురుగనువు 3 ఒకజాతి చేఁప న అగరు

వంశకరుఁడు సం విణ (అ ఈ అ) 1 వంశకర్త, వంశస్థాపకుఁడు 2, వంశమును శాశ్వతముగా నిల్చునట్లు చేయువాఁడు. వి అ పుం 1 పుత్త్రుఁడు 2 పూర్వికుడు, ప్రాచీనపురుషుఁడు

వంశకర్పూరరోచన సం వి ఆ స్త్రీ. వంశరోచన, వెదురులో నుండెడి కర్పూరమువంటి వస్తువిశేషము. (వెదురు బియ్యము.)

వంశకృత్తు సం వి త్ పుం వంశకర్త, వంశస్థాపకుఁడు

వంశక్రమము సం వి. అ పుం వంశపరంపర, తరతరము

వంశక్షీరి సం వి ఈ స్త్రీ — వంశరోచన

వంశచింతకుఁడు సం వి అ పుం వంశపరంపరను (వంశ వృక్షమును) విమర్శించు పురుషుఁడు

వంశచ్ఛేత్త సం విణ (ఋ. త్రీ ఋ) వంశమునకు తుదివాఁడు

వంశజ సం వి ఆ స్త్రీ — వంశరోచన

వంశజము సం విణ (అ ఆ. అ.) 1 వెదురునఁ బుట్టినది 2 వెదురుతోఁ జేయబడినది 3 మంచి వంశమునఁ బుట్టినది

వి అ పుం 1 సంతతి, 2 వెదురువిత్తనము 3. వెదురుబియ్యము.

వంశతుండులము సం వి. అ. పుం. వెదురుబియ్యము

వంశధరుఁడు సం విణ (అ ఆ. అ) 1 కుటుంబమును స్థిరపఱచువాఁడు 2. కుటుంబపోషకుఁడు.

వంశనర్తి సం వి న్ పుం. హాస్యగాడు, పరిహాసకుఁడు

వంశనేత్రము సం వి అ న చెఱకువేరు

వంశపత్త్రకము సం వి అ పుం 1. రెల్లు 2 తెల్ల చెఱకు 3 మత్స్యవిశేషము 4 ఒక జాతిచేఁప

న తాళాకము

వంశపత్త్రపతితము సం వి. అ పుం (ఛంద) ఒకానొక వృత్తము

(దీనికి ప్రతిపాదమందును భ, ర, న, భ, న, లగములతోఁ బదునే డక్షరము లుండును.)

వంశపత్త్రము సం వి అ న వెదురాకు పుం రెల్లు

వంశపరంపర సం వి ఆ స్త్రీ వంశక్రమము, వంగడమువరుస

వంశపూరకము సం వి అ న చెఱకువేరు.

వంశభోజ్యము సం విణ (అ అ అ) వంశపరంపరగా ననుభవింపవలసినది తరతరములనుభవింపఁ దగ్గది.

వి అ న వంశపరంపరగా వచ్చెడి యాస్తి

వంశము సం, వి అ పుం 1 వెదురు 2 అన్వయము, వంగడము 3 అమ్ము, బాణము 4 పిల్లనగ్రోవి వాద్యభేదము 5 సజాతి వస్తు సమూహము.

వంశరో(లో)చన సం వి ఆ. స్త్రీ. వంశ కర్పూర రోచన, వెదురుబియ్యము

వంశవితతి సం వి ఈ స్త్రీ 1 వంశపరంపర 2 వెదురుపొద

వంశవృక్షము సం వి అ పుం వంశపరంపర,

వంశశర్కర సం వి ఆ, స్త్రీ వంశక్షీరి, వెదురు బియ్యము

వంశశలాక సం వి ఆ. స్త్రీ 1. వెదురుచీల, వీణ క్రింది తుదను వేయఁబడు చిన్న వెదురుచీల 2 అవురుగంటివేరు, ఉశీరము

వంశాంకురము సం. వి. అ. పుం వెదురుమొలక, కరీరము

వంశానుచరితము. సం వి అ. పుం. 1. వంశము యొక్కచరిత్రము. 2. పురాణములందు వర్ణింపఁబడు ప్రాచీనరాజవంశముల చరిత్రము

http://teluguthesis.com/index.php

వంశి నం. వి. ఈ. స్త్రీ. 1. పిల్లనగ్రోవి 2 రక్తనాళము. 3. వెదురుబియ్యము. 4. పరిమాణవిశేషము. (క.) నాలుగు కర్షముల యెత్తు, (చ.) నాలుగు స్తోమముల పరిమాణము, 384 అంగుళముల పొడవుగల పరిమితి

వంశిక నం వి ఆ. స్త్రీ. పిల్లనగ్రోవి.

వంశికము నం విశ.(అ. ఆ. అ) వంశసంబంధమైనది, వంశపరంపరగా వచ్చునది.

వి. అ న. అగురుచెక్క

వంశీధరుడు నం వి. అ పుం 1 కృష్ణుఁడు. 2. పిల్లనగ్రోవి యూఁదువాఁడు.

వంశీధారి నం వి. న్. పుం — వంశీధరుడు

వి. అ. న. అగురుచెక్క.

వంశ్యము నం విశ. (అ. అ అ.) 1 వెన్నుబద్దకు సంబంధించినది. 2. వెన్నెముకతోఁ గలసియున్నది. 3 సద్వంశమునకుఁ జెందినది 4. వంశపరంపరకు సంబంధించినది.

వి అ పుం. 1. వాసము. 2 చేతియెముక, కాలి యెముక, 3. కనుపాప.

వంశ్యుఁడు నం. విశ (అ ఆ అ) సద్వంశమునఁ బుట్టినవాఁడు

వి అ పుం వంశస్థుడు, సంతతివాఁడు, 2 పూర్వుఁడు 3, పదుతరముల వెనుక వాఁడును, పదుతరముల ముందువాఁడును నగు జ్ఞాతి.

వకవకలు—పికపికలు, పికాపికలు, పకాపకలు

వి బ 1 చెదరుటలు.

త ఒక మొగము గాక దివిజులు, తికమక గొని వైరులెల్ల దీకొని తమ్ముం, బకపక నగ వకవకలై, లుకలుకఁ బరువెత్తి రోడి లోఁగొను ఫిలిన్. భాగ. 8. 285 (శ ర. పా)

2 బ్రద్దలు, ముక్కలు

ద్వి. ...నోరు శిరము, వకవకలై పోవ వాపోయి... ధర్మా. 1. భా. (శ. ర.)

సీ కరికాండతుండద్రుఘనతాడనంబుల వకవకలై కృకాటికలు పగుల...రంగా. 3 219

వకారుడు విశ. వగ్గు (నామైక దేశగ్రహణము)

ఉ. మిన్నక యిట్లు భర్త తనమీఁద విరాళి వహింపకున్న నా,కన్నియ చూచి యీ ముదివకారునితోఁ బనియేమి నా కటం,చు న్నిరసించి పంచశరసుందరరూపుల జారవీరులన్, గ్రొన్నన వింటివాని మొనకుం గదియించెద నంచు నెంచుచున్. హంస. 3 208.

వకాలతు వి. (హిం. వకాలత్.) న్యాయవాది, వకీలు

సీ ...వరుస బశీచిత్త వైకల్యుఁడైనను గడు దీర్ఘవర్తి వకాలతైన . వేణు శ. 46

వకావకలు — పికపికలు, పికాపికలు, వకవకలు

వి బ. 1 బ్రద్దలు

మ. కకుబంతంబులు మాసె మ్రోపె సకలాకాశావకాశంబులన్, శకునంబుల్ శకునంబులయ్యెఁ గులటాచంద్రాస్య కజ్జంబు కో,రకమయ్యెన్ రకమయ్యెఁ గైరవము చక్రశ్రేణి గుండెల్ వకా,వకలయ్యెన్ సెకలయ్యెఁ బాంధజనతాస్వాంతంబు లంతంతకున్. బహు. 3 43

2. చెదరుటలు.

సీ. ఘణి ఘణిల్లని పావకటక నిక్వణనముల్ ప్రతులధైర్యము వకావక లొనర్ప . . ఘటికా. 2 213.

ఉ. ఆ నగినాటి నవ్వుటయు నంతట నా మహిమంబు తూలెనో, కాని వసుంధరాధిప వకావకలై చెడిపోయె బ్రహ్మవి,జ్ఞానము వేదశాస్త్రసరన ప్రతిభావిభవంబు గానవి, ద్యానిపుణత్వముం దపము ధర్మవిధిజ్ఞతయున్ వివేకమున్. వరాహ 1 85

సీ క్రొవ్వాఁడికొమ్ములకొనల చిమ్మ్ము సవలాహకసమూహము వకావకలు గాఁగ అని 4. 35

చ దురితలవానుసారి భవదుఃఖకదంబము రామనామభీ,కరతరహేతిచేఁ దెగి వకావకలై చనకుండ నేర్చునే .. దశ 81.

జ. వకావకలు సేయు

వకావకలుసేయు స క్రి (వకావకలు చేయు.) బ్రద్దలు సేయు.

http://teluguthesis.com/index.php

సీ. తనశతకోటి పర్వనిశాంతమహిమ యంతిక
నగంబుల వకావకలు సేయు .. వసు. 6 45.

వకాసుకుట్టు వి. ఒకవిధమగు కుట్టుపని.

ఉ. పట్టుగుడారముల్ చికిలిబంగరువ్రాతల చిక్కు
వీగపుం, బెట్టెలుఁ బచ్చరావలక పీటలు
మేలిన కాసుకుట్టు మేల్కట్టులుఁ గ్రొత్తనెత్త
పలకల్ తెరలుం బిక దారిఁబారువా, పిల్లల
గూండ్లుఁ గ్రొమ్మెత్తలుఁ గుబిందెలుఁ గొందఱు
తెచ్చి రయ్యెడన్. వాల్మీకి. 3 84.

వకీలు వి 1 న్యాయవాది

సీ. . వెంటనే కేలు మొగిడ్చి వకీలు చెప్పు వేణు
శ, 16.

2. వాదము.

ఉ ఏలనెజాలి సర్వజగదీశ్వరుఁడైన సురేశ్వ
రుండు ని, న్నేలఁదలంచె మేలుగనవే
విననే యఱచేతి కబ్బు లి, జ్బేలను బేలనుంబలె
బలేవలుకం దొరకంటి వైన నీ, కీలువొకిం
తెఱుంగుదు వకీలొనరింతు వికీలు వేటుకే. ఆహ
3. 30

వకులము సం. వి. అ. పుం. పొగడ (వృ వి)

వకోటము సం. వి అ. పుం వక్కుకొంగ,
బకము (త్రి. ని)

వక్క వి (సం వల్కమ్) పూగఖండము,
పోఁకచెక్క

ద్వి. వక్కసేయని లేకివాఁడని నన్ను, లెక్క
సేయక కరాళించె నీరాజు ద్వి హరిశ్చ ఉ.
1474 పం.

సీ హెచ్చువాసన వక్కలిచ్చి చుట్టిన యాకు
ముడుపు లీఁదివిరెడు నడపదాని ... ఉ. రా.
4 228

క వక్కాకు.

వక్కణ(ము) — వక్కాణము, వి. (సం. వ్యాఖ్యా
నమ్ ప్రా. వక్ఖాణమ్.)

1 వ్యాఖ్యానము, వివరణము.

గీ. మఱియు నొకకొందరకు సుధామధుర వాక్య.
సమితి భారత రామాయణములు దెలియ,
వరుస వక్కణ మొనరించు వ్యాస శిష్యు, వాగ్వి
రాజితు సుగ్రశ్రవసునిఁ జూచి రుక్మా. 1, 52.

గీ పంచమపుఁ దంతి బయకాడు పట్టిమీట,
గమ్మనమనునాదమును గ్రమ్మఁకరణిఁ గాఁగ,
వెలితిఁ బోసిక రసికులు వినుచు మెచ్చ,
వక్కణలువెట్టి యెడ్చె నప్పణఁతి యిట్లు
పార్వ 3. 57.

2 జాబునందు మొదట వ్రాయుపద్ధతి, మతలబు,

శా వ్రాయుం గమ్మల వక్కణల్ వరుసనే
పద్దెంబు లౌనట్లుగాఁ, జేయున్ సత్కృప
బాంధవాప్తసుజన శ్రేణుల్ ప్రహర్షిం
పఁగా . భోజసుతా. 1 41

గీ. తనయులును దాము రావలె ననచుఁ జాలు,
మానసలు దశరథరాజమౌళితోడఁ, దెలి
పెడిదియను వక్కణ కలిగినట్టి, యుత్తరంబును
వినిపింప నుత్సహించి దశా 7 225

3 జాబునందలి వృత్తాంతము.

గీ ఇపుడు భవదీయ నందను నిటకుఁ బంప
వలయు శీఘ్రమ్ముగ వివాహవైభవంబు,
దనరు ననియున్న వక్కణ విని ప్రహర్ష, మలర
మంత్రులతోడ నిట్లనియె నతఁడు ఇందు
5 16

వక్కణించు అ క్రి (√ వక్కణము) వచించు,
పలుకు

సీ మ్రొక్కుదు నీ పాదములకు జిహ్వావీథి నీనామ
ములు వక్కణింతు నెపుడు పాండు 4 92
(శ ర పా 'వక్కాణింతు' ముద్రి. పా)

వక్కరము విశ (సం వక్రమ్) వంకరైనది

వి వంకర (శ ర)

జ వక్కరాలు, వక్కరించు

వక్కరాలు వి (వక్కరము + ఆలు) కుటిలబుద్ధి
కలది, వంకరబుద్ధిగల యాఁడుది

చ .. ఆ, పెనుపరివక్కరాలు మొఱ పెట్టుచు
నీడిగిలంగ నందలం, బున వడిఁ గట్టువైచికొని
పొండని చెప్పె సుదేవుఁ డంతటన్ జై. భా
2. 111

క. అని యచ్చటి పైకావలి, వెనురక్కసి వక్క
రాంగ్రఁ బిలిచి తినుఁ డి, వ్వనిత నిఁక రెండు నెల
లగు, దనుకం జూచి యని చెప్పి దైత్యుఁడు
పోయెన్. రామా. 6.171

http://teluguthesis.com/index.php

వక్కరించు - వక్కళించు (√ వక్కరము)

అ క్రి ప్రతిఘటించు, మాఱుమలయు

సీ కరికుంభముల మీఁదఁ గాలు ద్రవ్వటగాక జక్కవకవతోడ వక్కరించు విక్ర 8 44

గీ. మృదులగోధూమసరులతో మేళవించి, వన్నె కుచ్చుల పేరుతో వక్కరించి, పుష్పదుండు శకంబుతోఁ బొత్తువచ్చు, పడఁతి పాలిండ్ల పైనొప్పు పసిఁడిపేరు శివరా 2 61.

ద్వి. వలదన్న మానవు వక్కరించెదవు . పండితా. పురా 116 పు.

న. క్రి విడుచు

గీ, ఆత్మవంశపరంపరాయాతమైన, వైదికాచార మార్గంబు వక్కరించి, యారజము రాచఱిక మును నలవరించి, నగరివీథులఁ జరియించుఁ బ్రగడ సుతుడు శివరా. 2 90

వక్కళము వి. ప్రతిఘటించుట, మాఱుమలయుట

వ .... వక్కళంబు గానీక ఉ హరి 3 64.

జ వక్కళించు.

వక్కళించు - వక్కరించు అ. క్రి (√ వక్కళము). ప్రతిఘటించు, మాఱుమలయు

సీ చాలనిగ్గులుగుల్కు పాలఱెక్కల కుచ్చు వామ కర్ణంబుతో వక్కళింప... క్రీడా 1 223.

సీ కరులతొండములసంగడి నిక్కు తాలాంకు వలుద నాఁగటితోడ వక్కళింప... ఉ హరి 6 60

వక్కాకు వి వక్క+ఆకు తాంబూలము

క. వక్కాకిడి సద్భక్తిని, మ్రొక్కి కనుంగిటి శకునములు చూడు వరుం, డెక్కార్యంబున కేఁగెనొ, యక్కార్యము తెసఁగ సఫలమౌనో కావో. హంస 4 53

క. నీ కీవఱ కెన్నఁడు వఁక్కాకున కీలేదు నిర్దయామతి వేలా, కోకొమ్మా యని పిడికెడు, రూక లొడిం జల్లి యాతురుండై మఱియున్ శుక 2 25

సీ వేల్మివేల్పినచేత వెస నీకు వక్కాకు లిచ్చినఁ గాదషే యిందువదన శుక 2 476

వక్కాణ వి. - **వక్కాణము** (శ ర)

జ వక్కాణించు

వక్కాణము — **వక్కణము, వక్కాణ.**

వి. 1 జాబునందు వ్రాయఁబడు వృత్తాంతము.

క. దేవరయానతిఁ దప్పిన, యావివరం బేదియని స్వహస్తలిఖితలేఖావాచికంబుఁ జూపిన, నా వక్కాణంబుఁ జూచి యద్భుతపడఁగన్ జై.భా. 8. 89.

2 వైఖరి, రీతి.

క చూపులవక్కాణంబున, నాపుష్పకరండకాఖ్యుఁ డరుదెంచిన మా,యోపాయపుఁ గార్యస్థితి, దీపించినఁ బరిణమించి తిలకించి మదిన్. విక్ర. 8 26.

వక్కాణించు స క్రి. (√ వక్కాణ) 1. వ్యాఖ్యానముచేయు, వివరించి చెప్పు.

గీ, పట్టియేదర్శనంబైనఁ బ్రతిభకలిమి, పలసినట్లు వక్కాణింప వచ్చియుండు. నైష. 7 78.

శా గంధర్వోపనిషద్రహస్యములు వక్కాణింతు రాలాప సంబంధప్రస్ఫుటఝుంటఝుంట పద గుంభస్థాపవర్గావళీ, సంధానక్రమ దివ్య మంత్రకములన్ సాయాహ్నకాలంబులన్, గంధర్వాప్సరసల్ పురోపవనికాకల్పద్రుమచ్ఛాయలన్. భీమ 1 90

2 వచించు, చెప్పు

మ బలుమీసల్ వడిఁగొల్పుచున్ బిగువుతోఁ బౌలస్త్యుఁ డేమంటివో, వలసల్ దీసెనె యూర్ధ్వలోకములు దేవర్షీంద్రంయమైన నందులకేఁగం బనియేమి శౌర్యమున నన్నుం దాఁకి పోరాఁ డఁగాఁ, గలవా డెక్కడ నుండు నిక్కముగ వక్కాణింపవే నావుడున్ ఉ రా. 5. 200.

3. ప్రకటించు

వ .. దాని దేవలోకంబునందు వక్కాణింప నారదుం బనిచె. . భార. ఆది. 1 66

సీ పరమార్థతత్త్వానుభవము వక్కాణించు సమధిక బ్రహ్మవర్చసమువాని కృ శకుం 3 73.

4. స్తుతించు, వర్ణించు.

మ కవులం బంకజగర్భసన్నిభుల వక్కాణింతు వల్మీకసంభవునిన్ వ్యాసునిఁ గాళిదాసు బిలహణున్ బాణున్ మయూరున్ శుకున్ జై.భా 1 6.

http://teluguthesis.com/index.php

సీ శాకపాకంబులచవులు వక్కాణించుగతి గంకణం
బులు గల్లుమనఁగ... పారి. 2. 19

వక్కి విశే బక్క, కృశము. (శ. ర.)
జ వక్కికట్టె.

వక్కికట్టె(ట్టియ) విశే (వక్కి+కట్టె) బక్కటిల్లిన వాఁడు, కృశుఁడు (శ. ర)

వక్కు^{1} – వగ్గు^{1} అ క్రి 1 లోఁబడు, అధీనుఁడగు.
క. .. నీ, దిక్కెఱిఁగిన దృఢభక్తుడు, వక్కం
డెవ్వరికిఁ గార్యభారమున శివా శివ సా. 163.
2 బక్కటిల్లు, కృశించు.
ఆ. మునిఁగి మునిఁగి మునిఁగి ముద్దయై ముద్దయై,
వనరి వనరి వనరి వక్కివక్కి, తిరిగి తిరిగి తిరిగి
దిమ్మరై యుండును వేమ 2 413

వక్కు^{2} – వగ్గు^{2}. వి. (సం బకః) ఒకజాతి కొంగ.
గీ. బకము విలసిల్లు వారణపక్కి వక్కు, వగ్గ
టంచన.. ఆం, భా 2.93

వక్కుపులుఁగు వి. వక్కుకొంగ బకము. (శ ర)

వక్త సం విశే (ఋ త్రి. ఋ) 1. మాటలాడెడు వాఁడు, చక్కఁగా మాట్లాడువాఁడు 2. వాగ్ధాటి గలవాడు 3. బోధించువాఁడు, బోధకుఁడు

వక్తవ్యత సం వి స్త్రీ ఆ. నింద, అపవాదము. నిందింపఁదగియుండుట

వక్తవ్యత్వము సం వి అ. న – వక్తవ్యత

వక్తవ్యము సం. విశే. (అ ఆ అ) 1. చెప్పదగినది, పలుకఁదగినది, ప్రకటింపఁదగినది 2. నింద్యమైనది, నిందింపదగినది. 3. నీచమైనది, కుత్సితము. 4 ఉత్తరవాది, పూచీపడినది 5 దుష్టము, చెడ్డది
వి. అ న 1. పలుకుట, పలుకు, మాట 2. శాసనము, రాజాజ్ఞ. 3. నింద, దూఱు.

వక్త్రఖురము సం వి అ. పుం దంతము, పల్లు

వక్త్రజము సం వి అ పుం నోటఁబుట్టినది. పల్లు, దంతము

వక్త్రజుఁడు సం. వి. అ పుం. బ్రహ్మముఖమునఁ బుట్టినవాడు. బ్రాహ్మణుడు

వక్త్రతుండుఁడు సం వి. అ. పుం. గణపతి, విఘ్నేశ్వరుఁడు.

వక్త్రదలము సం. వి. అ. న అంగుడు

వక్త్రభేది సం. విశే. (న్. నీ. న్) 1. తీవ్రమైనది. కారముగలది 2 చేఁదైనది.
వి న్ పుం. చేదు, తిక్తరసము.

వక్త్రము సం వి అ న. 1 నోరు. 2. ముఖము. మోము. 3. పంది మొదలగువాని ముట్టె 4 పిట్ట ముక్కు. 5 ప్రారంభము, మొదలు. 6. అమ్ము మొన 7 నీరుపోవుగొట్టము 8 ఒక విధమైన వస్త్రము 9 అనుష్టుప్పుతో సమానమైన యొక ఛందస్సు, ఛందోభేదము 10 (గణిత) శ్రేఢులలో మొదటిది (చూ శ్రేఢి)

వక్త్రరంధ్రము సం వి అ. న ముఖద్వారము.

వక్త్రవాసము సం వి అ పుం 1. నారంగము. నారింజ (వ్య. వి.) 2 ముఖమువాసన

వక్త్రశోధనము సం వి అ న 1. నోరుశుభ్రపరచుట. 2 తాంబూలాదికము 3. నిమ్మకాయ, దబ్బకాయ.

వక్త్రశోధి సం. వి న్. న 1. తాంబూలము మొదలగునవి 2. దబ్బకాయ, నిమ్మకాయ పుం. దబ్బచెట్టు, నిమ్మచెట్టు

వక్త్రాస్రవము సం వి. అ పుం. అధరరసము (త్రి ని)

వక్రకంటకము సం వి అ, పుం 1 ఖదిర వృక్షము చంద్రచెట్టు, బదరీ వృక్షము. (రా. ని)

వక్రఖడ్గము సం. వి అ పుం మిక్కిలి వెనుకకు వంగిన మొనగల పట్టాకత్తి వంపుకత్తి.

వక్రగతి సం. విశే ఇ 1 వంకరగా బోవునది. వంకరయైన గమనముగలది 2 మోసముచేయునది.
వి ఇ స్త్రీ వంకరనడక, చుట్టువడక.

వక్రగ్రీవము సం వి అ పుం. వంకరమెడ గలది-ఉష్ట్రము ఒంటె. (త్రి.ని)

వక్రచంచువు సం. వి ఉ. పుం. వంకర ముక్కుగలది శుకము చిలుక.

వక్రత సం. వి. ఆ. స్త్రీ. 2 వంకర. 2. అంగారకాదిగ్రహముల వక్రగతి, వెనుకకు నడచుట 3. తప్పిపోవుట. 4 వంకరబుద్ధి, కుటిలస్వభావము.

వక్రతుండము. సం వి. అ పుం. శుకము, చిలుక.

వక్రతుండుఁడు సం. వి. అ. పుం. విఘ్నేశుడు, గణపతి.

వక్రత్వము సం. వి. అ న. – వక్రత

http://teluguthesis.com/index.php

వక్రదంష్ట్రిము సం. వి. అ. పుం. వరాహము, అడవి పంది

వక్రదృష్టి సం విణ ఇ. 1 మెల్లకన్ను గలవాఁడు, వంకరచూపు గలవాడు. 2 చెడుదృష్టిగలవాడు. 3 సహనము లేనివాడు, చూపోవనివాడు
వి ఇ. స్త్రీ మెల్లచూపు, వంకరచూపు.

వక్రనాసికము సం వి అ పుం. గుడ్లగూబ, ఉలూకము

వక్రపుచ్ఛ (చ్ఛిక)ము సం వి అ పుం కుక్క. (త్రి ని)

వక్రపుష్పము సం. వి. అ. పుం. పలాశము. మోదుగుచెట్టు

వక్రమము సం. వి. అ పుం అవక్రమము. క్రిందికి దిగుట.

వక్రము సం విణ (అ ఆ అ) 1. వంకరయైనది 2 చుట్టు తిరిగినది 3 చుట్టుకొన్నది. 4. మర్యాద లేనిది, అనార్జవము 5. క్రూరము
వి అ పుం. 1 అంగారక గ్రహము 2 శని గ్రహము
న. 1 ఏటివంపు 2 గ్రహముల వక్రగమనము

వక్రయము - అవక్రయము 1. వెల. 2 అద్దె 3 అద్దెకిచ్చుట. 4 రాజునకిచ్చుపన్ను. 5 కూలి, జీతము

వక్రవక్త్రిము సం. వి అ పుం. అడవిపంది. వరాహము

వక్రాంగము సం వి అ న వంకరదేహము వంకరయవయవము.
పుం 1. బాతు. 2. రాజహంస, రాయంచే 3. సర్పము
విణ (అ. ఆ ఈ. అ) వంకర యవయవములు గలది

వక్రాంగి సం. వి ఈ. స్త్రీ కటుకరోహిణి (వృ. వి) (శ. ర).

వక్రి సం. విణ (న్ జీ న్.) 1. వంకరయైనది. వంపుగలది
2. వెనుకకు నడచునది. (కుజాదిగ్రహము.)
వి (న్) పుం జైనుడు.
విణ (ఇ) 1. సందిగ్ధముగా మాటలాడువాడు. 2. అసత్యము చెప్పువాడు.

వక్రించు సం. అ. క్రి 1. వెనుకకు నడచు, మఱలు
ద్వి. వక్రించె గుళికసంభవ రాహువిపుడు... ద్వి. హరిశ్చ ఉ. 869. పం,
ఆ. నెఱయ గురుడు రోహిణీమధ్యమున నుండి, వక్రయుక్తుడైన వాన లేదు, వాయుతారలందు వక్రించి నిలిచిన, వారిమయముచేయు వసుధ యెల్ల సస్యానందము 4 16 పా
2 ప్రతిఘటించు, మార్కొను
మ ధరణీమండలి నెందునుం దొడరి దోర్దర్పోద్ధతిం గ్రాలు భూవరులం బలువ్విర ముక్కడంచితి గడున్ వశ్యాత్ములై వారు నా, కరిగా నాత్మ ధనావళుల్ వరుస బ్రత్యబ్దంబు నర్పింతు రె, వ్వరు వస్మత్పటువిక్రమస్ఫురణకున్ వక్రింప రెక్కాలమున్ హరి ఉ 6 89

వక్రితము సం. విణ (అ ఆ అ) వంకరగాఁ జేయబడినది, వంపబడినది.

వక్రిమ(ము) సం. వి న్. పుం 1. వంకర, వంపు 2 రెండర్థము లగునట్లు చెప్పుట, సందిగ్ధముగా జెప్పుట 3. కాపట్యము, వంచన 4 డొంక తిరుగుడు

వక్రుడు సం వి. అ పుం 1 అంగారకుడు 2 శనైశ్చరుడు (శ. ర.)
విణ 1 వంకరయినవాడు 2. క్రూరమైనవాడు.

వక్రోక్తి సం వి ఇ స్త్రీ. 1. ఒకానొక అర్థాలంకారము.
శ్లో. వక్రోక్తిః శ్లేష కాకుభ్యాం మపరార్థప్రకల్పనమ్ చంద్రాలోకము.
2. సందిగ్ధముగాఁ జెప్పుట, సూచన 3 అపహాస్యము వేళాకోళము

వక్రోష్ఠి సం. వి. ఇ, స్త్రీ చిఱునవ్వు.

వక్రోష్ఠిక సం. వి ఆ స్త్రీ — వక్రోష్ఠి

వక్షణ సం వి ఆ స్త్రీ. 1 కుక్షి, కడుపు, జీర్ణకోశము 2 పార్శ్వము, ప్రక్క. 3 నదీగర్భము, 4. నది, ఏఱు.

వక్షణము సం వి అ. న 1 వక్షస్సు, ఱొమ్ము. 2 విశ్రాంతి, అలసట దీర్చుకొనుట 3 అగ్ని.

వక్షము(సు) సం వి స్ న ఱొమ్ము, హృదయము.
పుం వృషభము, ఎద్దు, (విల్యమ్సు)

వక్షోజము సం. వి. అ. పుం. కుచము, చను

http://teluguthesis.com/index.php

వక్షోరుహము సం. వి. అ. పుం. - వక్షోజము,

వగ వి. (√ వగచే) 1 దుఃఖము

సీ కుందంగ నడలుట మందబుద్ధిత్వంబు వగఁ గీడు
మానునే వలవ దబల. భార శాం 1. 118

ఆ కాలకల్పుఁడైన కౌశికుఁ డేతెంచి, శిశిరవారి
వారి సేన దేర్చి, యేల నేలఁ బడఁగ లేలెమ్ము
నృప యీగ, రాని యప్పు వగల నీవకున్నె
మార్కం. 1. 204.

గీ. పెక్కువగల లొందెద వదేమి బిసరుహాప్త, చిన్న
వోయెద వదియేమి శీతకిరణ... దశా 2. 75

ఉ. రోదన మాచరించు వగఁ గ్రోధమనోభవ కామ
లోభమో, హాదుల గూడి తీరములయం దఘ
ముల్... కాశీ 5. 43,

2. సంతాపము

సీ. ...నారదుఁగని భక్తితోడ, మ్రొక్కిన మమ్ము
నమ్మని నూచి యుల్లేల వగఁబొంది కందిన
వార లనియు, నడిఁగి.. భార. ఆది. 8. 161.

3. వలవంత.

క. ఆ తనువుల వేరుగదా, నాతులు మఱికాక
కలిగినన్ వగ తిర్యగ్జాతికి నీజాతికిఁ గల, యీ
తీవ్రత గలదె. ఆము. 5. 42.

4. శోకము

ఆ. వలస బెదర నృపతి కలఁగక ప్రజవగ, లార్పఁ
బనిచి. ఆము. 3 72.

క. ఇది నాకయ్యెం గాఁగల, యదియై యను గాథ
నిశ్చయం బెవ్వనికె,మ్మదిఁ గలుగు మబ్బు వగ
సంపద యాపద గలుగ వట్టి పుణ్యునకింద్రా
భార. శాం. 4. 414.

5. ఆలోచన, తలఁపు

క. వరపుల్లఁ గలసి తనయులు, పరువడిఁ దుడు
వంగఁ గృష్ణఁ బనుచు వగన్ భా. సురరాజ్యదర్ప
మొప్ప విదురుఁ జెచ్చెరఁ బంచె దానిఁ
దోడ్కొని తేరన్. భార. సభా 2. 200

6. అభిలాష.

ఉ. వారలఁ జూచి కేశవుడు వచ్చినకార్యము సెప్పుఁ
డన్న న, కౌరవనాథుఁ డిట్లనియెఁ గయ్యము
చేయువగన్ సహాయముం, గోరి భవత్సకాశము
నకుం జనుదెంచితి... భార. ఉద్యో. 1. 69

7. విలాసము.

చ. గగనము దాఁకి చిత్రగతకాననసంహతిఁ
బొల్చు హర్మ్యముల్, నగములు సావి యూఁగిన
మనంబులఁ బూర్ణసరోవరంబులన్, వగ జలకేళి
సల్పనని వచ్చి యెఱింగి వియచ్చరాంగనల్,
మగుడుట చూచి నవ్వుదురు మాడువులందు
రమించు దంపతుల్. కు. సం. 7 948.

8. ఉపాయము

క. ఏవంక మనము సీతా, దేవిని వెదుకఁదగు
నెవ్విధిన్ ఖలుని దశ, గ్రీవు వధింపుద మీవగ,
యేవగ మాన్పెదవు తెలుపు మిపు డినతనయా
రామా 5 286.

9 విధానము.

సీ మును ధాత కల్పాంతమున నిద్రదెలిసి లోక
వినిర్మితికి వగ గానలేక, సంతుష్టుఁడైన రజస్త
మోగుణము లుద్రేకంబుఁ జూపె... వరాహ.
7. 36

10 గతి, దిక్కు.

క వెలయాలివలపు గడు కో, వెలకున్ వగ లేక
వాఁడు వెసఁ జీకటులన్, గలవారియిండ్లఁ
జెలులకుఁ, గలవారపుసొమ్ము వెరఁజి గైకొనఁ
జొచ్చెన్. శేష. 4. (శ ౦)

11. విధము.

క. అవ్వల నొకనికి మీదుఁగ, జవ్వన మిటు గట్టి
యున్న జలజేక్షణలో, నెవ్వగఁ బలుకులు
పలికిన, నెవ్వగయే కాని చేరవేరవు కోర్కెల్.
కువల 3 39

క తోఁచినవగ రచియించెదఁ, దోఁచనిచోఁ జలువ
గట్టుదొర తోడై వా, యాఁచ కనె యాన
తియ్యగఁ, దోఁచ దసాధ్యంబు కవన ధోరణి
పట్లన్ ప్రబంధ. 2 25.

12. రకము

ఉ మైనపుటంటు పల్వగల మచ్చులచా లొరగల్లు
కట్టెలున్. శుక 1 421.

13. రసము, రుచి.

తే. ఉప్పనైనట్టి చక్కెరలప్పలీడె, చేఁదువగ గల
యమృతంపుఁ జెలమ యెనయె, పుల్లమంటెడు
తేనెకరుళ్ళు నరియె, వనిత కడుఁ దియ్యనా
నీదు వాతెఱకును. సారంగ. 2. 206.

14. వర్ణము, గుంపు.

http://teluguthesis.com/index.php

వ. ఒక్కవగ ఘంటాకర్ణమహోదరులును.. కాశీ. 6 35

15 ఒద్ద, దగ్గఱ

ఉ ...ఈ, ముద్దియ నాదుకోడలిట ముందట నావగ నెమ్మినుండనీ. హర 1 9.

16. యోగ్యత.

ద్వి వగదప్పి మృతిఁబొందు వారికి రాజ, మొగి సముద్రము చూడ మోకాలిబంటి... ద్వి. శ సా 1 857 పం.

17 శక్తి సామర్థ్యము.

సీ పందెమొగ్గినఁగూడఁ బగఱగెల్చు కటారి యిది దీనివగ నిశ్చయింపఁగలిగె... కువల 2. 45

విశే విలక్షణము, ఒకవిధమైనది.

క. ...పురిన్, దగఁ గోటకొనలఁ గట్టిన, వగ జిగిముత్తెముల చందువాచందమునన్ అని 1 57

వగకత్తె విశే (వగ+కత్తె) విలాసిని, (శ ర)

వగకాడు విశే. (వగ+కాడు) 1. విలాసవంతుఁడు

ఉ ...తారయే, కాంతుని పజ్జమాని వగకాఁడగు చంద్రుని దక్కనేల. దశా 7 83

క ఎన్నఁడొకద వగకాని కింపుమెఱయఁ, గంతు కేళిని వింతలు గానుపించి, హావుసు చెల్లింతు అహల్యా 3. 52.

చ చూచుచున్, గదియఁగఁ గొంకు వీథివగకాఁ డెవఁడైన మెలంగెనేనియున్. ఉ హరిశ్చ 4 17

2. వల్లభుడు.

ఆ ఇరులగొంగ తమ్మివిరిబోఁడి వగకాఁడు, ప్రొద్దు తూర్పుమలను బొడమె నపుడు. నీలా. 3. 45.

వగచే అ. క్రి. 1 దుఃఖించు.

సీ. శుభలక్షణాంగి యీ సుందరి సైరంధ్రియగు ఎట్లొకోయని వగచువారు.. భార. విరా 2 146.

గీ చెన్నుదఱిగిన సొగసుతో విన్ననైన, దేవయానఁ గనుంగొని తెగచి వగచి. యయా 3 83.

2, ఏడ్చు, విలపించు.

అ. ఎఱిఁగి నాకుఁ జెప్పు మిదియేమి యెవ్వరి, వలన నింత యయ్యె వగవనేల భార. ఆది. 6 243

గీ. ఇంక నెవ్వరి వేఁడుదు నేది దిక్కు, హా విధీ యెంతచేసితి వనుచు వగచి.. దశా 2 48

క కీనాశునిసమ్ముఖమునఁ, దా నూనిన ప్రతినఁ దలఁచి దశరథసూనుం, డాననము వంచి ధైర్యవి,హీనుండై దీనవృత్తి నిట్లని వగచెన్. ఉ. రా 8. 213.

3. పశ్చాత్తాపపడు

తరలము. వగవనేటికి నింకనైనను వారలం బిలిపించి యీ, జగతి నెప్పటియట్ల యేలుచు... భార సభా 2 314.

క మదిమఱపునఁ జాపము తన, కొదవుటయును బిదప వగచి యొకసగమును నే, నిదిసేయ నింక ననియెడు, నుదిపెఱ సగమునుగ నరుఁడు మలపు నఘంబున్ భార. ఆర 5 41.

చ వగవకు మీయఘంబు చన వాసవ వైష్ణవ యాగ మంచితం,బుగ నొనరింపు. ఉ రా 4 34

4. సంశయించు, సందేహపడు

చ వగవక మాకు నేపురకు వారిజలోచనఁ గృష్ణ నీఁదగున్ . భార ఆది 7 250

స క్రి 1 భావించు

క నీ, వారకములుగాఁగ మమ్ము వగవుము బుద్ధిన్ .. భార ఆది. 3 152,

గీ. అన్న డాజంత పలుకు వాక్యంబులెల్ల, మనములోపల నిక్కంబు లనుచు వగచి విప్ర. 3. 8

2. తలఁచు, తలపెట్టు.

క. తనవగచిన కార్యము దొర, కొనుటకు ధృతరాష్ట్రపుత్రకుఁడు పొంగి.. భార. ఆది 6. 137

3. ఆలోచించు

సీ అసుర, గీ. వలను నూడ కొందు వగవక యొప్పటి, యట్ల కుడుచుచున్న నలిగి బకుఁడు భార అది 6 292.

చ వగవఁక నద్రిరాజు హిమవంతుడు తండ్రి... కు. సం. 7. 852,

http://teluguthesis.com/index.php

క. తగువరుని బిలిచి కన్యకఁ, దగనయిలంకారమిచ్చి ధారాపూర్వం, బుగఁ బెండ్లిసేయుటయు నిది, వగవఁగ బ్రాహ్మంబనెడి వివాహం బయ్యెన్ విజ్ఞా. ఆచా 95.

4 విమర్శించు, పరిశీలించు.

క. అగు దేశకాలబలయుత,ముగఁ జేసిన పోర వర్థములు మోఅకులై, తెగఁబాటి తమ్ము నెదిరిని, వగవక తొడరుటలఁ గీడు వర్తిల్లుఁ దుదిన్. భార. విరా 4 208.

క. తగు నిది తగ దని యెదలో, వగవక సాధులకుఁ బేదవారల కెగ్గుల్... భార ఆది. 1. 85

జ, వగ, వగకత్తె, వగకాఁడు, వగదెంచు, వగదెగు, వగపించు, వగవు, వగలాఁడి, వగలాఁడు

వగదెంచు స. క్రి (√ వగదెగు) పరిష్కరించు, నిర్ణయించు

చ. పరుఁ డిపుడే వధూటిఁ జెఱపెట్టిన వాని వధించి సాధ్వి యీ,తరుణి యటంచుఁ జేకొనుట ధర్మువుగా వగదెంచె రాఘవే,శ్వరుఁడు.. ఉ రా 6. 211 (శ ర. పా.)

క అని రట్టు సేయ నచ్చటి, జనములు పొమ్మ్మియ కునికి చన దని వగదెంచిన దానిఁ దోడుకొని పో,యె నంత డింటికిని రొక్క మిచ్చెదననుచున్ శుక 3 41.

వగదెగు అ. క్రి (వగ + తెగు) పరిష్కృతమగు, నిర్ణీతమగు (శ. ర క్రొ)

వగపించు స. క్రి (√ వగచు.) 1 ఏడిపించు, విలపింపఁజేయు.

వ. ... వనాంతసఖులగు కిన్నరరాజకన్యల వగపించుచు...

2 దుఃఖింపఁజేయు.

గీ. వృద్ధవేశ్యల వగపింతు రుద్ధతప్రవర్తు లగు ధూర్తవిటులు దుర్వారనటులు వైజ 3. 72.

వగపు వి. (√ వగచు) 1. దుఃఖము, వగ

క వగ పుణ్యగతికి మూలమె, వగ పెల్లవిధముల మడుగవలయు నరేంద్రా భార. స్త్రీ 1. 20.

ఉ, ... దైవమె యిట్లు చేసినన్, విన్నఁదనంబుఁ జెందఁ దగునే వగపేటికిఁ బామరుండవే, యన్నగలంకదేహ వతఁ డర్కకులేశ్వర వారిమాటలన్. ఉ. రా. 2. 208

2 శోకము.

క జననీజనకులును సుహృ,జ్జనులును దెగునపుడు గావఁ జనమి తెలియదే, ధనములు వారలకంటెనె, మనుజేశ్వర వగపు వాని మగిడించునొకో భార శాం. 3 29.

3. కీడు.

ఉ. ఈ కరుణాకటాక్ష మొకయించుక నాపయి నిల్పి యున్నచో, నేకడ మేలుగాక వగ పేటికిఁ గల్గెడు దానవేంద్ర... దశా 2. 127.

4. విధము

వ .. ఊడిగంపుచేడియలు బలువగపులఁ దమ్మారడింపుచు మరందంబు లాను మిళిందబృందంబుల యందంబున విరిపడుపునం బొలుపెన్నెరులు సందెళ్లం బట్టి . మృ. వి 2 84.

వగరము - వగరు వి. (వగర్చు) వగరుపు, శ్వాసరోగము.

చ. పలుకనిమోముఁ దొట్రుపడుపాదములున్ వగరంపుటూర్పులన్, వలవలనైన దంతములు వంగిన మేను వణంకు మస్తమున్, నిలుపఁగరాని యుక్కినయు నెమ్మొయి నెక్కొను దప్పిపెంపుఁ జే,వెలుఁగునఁజూచు చూపుఁగల వృద్ధమహీసురుఁ డమ్మహీశ్వరున్ . విక్ర 2. 155.

వగరించు అ క్రి (√ వగరు) వగర్చు, నిట్టూర్చు.

సీ, వేఁటకుక్కలుడస్సి వివృతాస్యములు నిల్పి వగరించుచున్నవి దగలుదొట్టి ... పి శకుం. 1. 128.

వగరు - వగరము వి శ్వాసరోగము, ఉచ్ఛ్వసము, శ్వాసము.

క .. వళి, పలితంబు లయ్యె వగరును, దలయేరును నుక్కినయును దలకొనుదెంచెన్. భార. ఆది: 3. 191

ఆ. వగరు పుట్టె నంతఁ బిగళె దంతంబులు, మక్కినయును దగ్గు బిక్కటిల్లె, శిరమునొవ్వఁ దొడగెఁ జెదరె మనం బంతఁ, గడిదియైన ముప్పుకాలమునకు భాగ, 6. 61.

ఛ. ఆటఁ బరదేశికుల్ ... దప్పిశోషణం[illegible]

http://teluguthesis.com/index.php

వాడఁగా వగరు పుట్టఁగవచ్చిరి వెచ్చనూర్పు
చున్. . . ద్వా 11 10.
వ. ... ఏచినమహాతపోష్ణంబునం దృష్ణపొడమి దగ
నిగుడ వగరడరి ... తూలు కౌలేయ
కమ్ముల ... మనుచ. 4. 60.

వగరుపు(ర్పు) వి. (√ వగరుచే) 1. శ్వాసము.
సీ. రొంతు రోఁజు వగర్పు రొప్పన శ్వాసమౌ
ఆం. భా. 2 127.
2. శ్వాసరోగము (శ ర.)

వగర్చు(రుచే) అ క్రి నిట్టూరుచు
ఉ. కొమ్మ మెఱుంగుఁజన్నుఁగవకోత్తల భిన్నము
లైన యాత్మకుంభమ్ములఁ జూచియా సతి
సొబంగుఁ దొడల్ దొడరన్ వగర్చు హా, స్త
మ్ములఁజూచి తన్మృదుపదమ్ములు పుష్కర
మూన ప్రాలు నా,గమ్ములఁ బ్రోవ జాల గజ
గామినియ న్బిరుదంబుఁ గైకొనెన్. కృ.
శకుం. 2. 16.
చ. అనుజునిఁ జూడ శోకము దశాననుఁజూడ
వగర్చురోషముం, బెనఁగొన రామభూవిభుఁడు
పేర్చి ... దశా 7. 146
జ వగరము, వగరించు, వగరు, వగరుపు.

వగలాఁడి వి (వగలు + ఆఁడి) విలాసములుగల
యాఁడుది, విలాసవతి, ఒయారి.
సీ. వగలాఁడి యిచట సువర్ణము గ్గలుగునే .
ఉ. రా. 1 72.
ఉ పవగఁ బ్రోచిన న్విడువ దీ వగలాఁడి బళారె .
శశాం. 3. 75.
గీ ఎఱుక వగలాఁడి కోరినవెల్ల నొసఁగి, . . శుక
1 111.
ద్వి. వగలాఁడి బహుమాయవాద మూహించి, వగ
డంపుఁ గంబంబు పట్టుకలేచి ... ద్వి. శ సా.
1 39, పొ. 15. పం.

వగలాఁడు వి (√ వగ) విలాసములుగల పురుషుఁడు.
(వా) విఙ. వగకాఁడు (శ. ర.)

వగవగ వి (ఇది "వగ"కు ఆమ్రేడిత రూపము)
పలువిధములు, రకరకములు
సీ. వగవగ కూరలు వరుగు లప్పడములు నొలుపుఁ
బప్పునుమింతు టోగిరములు ... ఉ. శా.
6. 121.
విఙ రకరకములుగల, పెక్కురకముల.
సీ. ... క్రొత్త, రంగుల అవికెలు బంగారుఁ
బూఁగొప్పు సవరముల్ వగవగ సన్నచీర,
గీ. అద్దముల్ పరిమళములు నాదిగాఁగ ... దశా.
6. 34.

వగాహము సం. వి. అ. పుం. — అవగాహము.

వగ్గము వి (సం వర్గః=ఋగ్వేదము నందలి యధ్యా
యముయొక్క యొకభాగము – ఆ ని.) వేద
భాగము
మ. పిగ దువ్వన్ ముడివైచు దువ్వ మఱియుం
జేఁదోయి బిట్టెత్తుచున్, బిగియు న్నిక్కుచుఁ
బెక్కుచేష్ట లొలయన్ బిట్టావలించున్ నఖా,
గ్రగతిం జీరి తటుక్కునం బయిఁబడన్ ఘుర్మాం
బువుల్ చిమ్ముచున్, వగగా వగ్గము నుగ్గడించు
ఘనరావస్ఫూర్తికంఠధ్వనిన్...ఘటికా 2. 30

వగ్గు[1]-వక్కు[1] అ క్రి బక్కటిల్లు, కృశించు
(శ ర)
విఙ బక్కటిల్లినవాఁడు, కృశుఁడు, బక్కటిల్లినది,
కృశము.
గీ ఉగ్గడించి మమ్ము నొంటివగ్గులఁ గనుం,
గొనుము వంత దీర్పు మనియె నధిప.... భార.
అశ్వ. 1 6
చ లలన యొకర్తు వగ్గుకృకలాసముఁ జేరఁగఁ
దెచ్చి వంచనన్, వలునకుఁ గుంచెవట్టు నెలనాఁగ
పదద్వయమధ్యమంబునన్, నిలిపిన... నైష.
6 111.
క జననాథ యేమిచెప్పుదుఁ, గనలుచు నవ్వగ్గుతపసి
కటము లదరఁగాఁ, దనచేతి నాగబెత్తముఁ,
గొని పసరముఁ గొట్టినట్టు గొట్టె నదయుఁడై .
మనుచ 4. 85.
సీ. ... ఓసిచెల్లి యిమ్ముసలివగ్గు, నీకుఁ తోడై
వచ్చునో కలదో మఱియేమైన ననుచు .. కళా
3. 127
జ వగ్గుఁదనము, వగ్గుపడు.

వగ్గు[2]-వక్కు[2] వి. (సం బకః) 1 ఒకజాతి కొంగ.
తే బకము విలసిల్లు నారణపక్కి వక్కు, వగ్గ
టంచన ... ఆం భా 2 93.

వగ్గుఁదనము వి. (వగ్గు[1]+తనము) కృశత్వము, బక్క
టిల్లుట.

http://teluguthesis.com/index.php

ఉ వగ్గుఁదనంబునంజనెడు వాయుసుతుం గని నీవు నవ్వినన్, భగ్గునమండి నన్నుఁగని పల్కె నతం డతిరూక్షవీక్షణన్ .. సమీర 2 21

వగ్గువడు అ క్రి. (వగ్గు¹ + పడు స్వార్థమున) వగ్గగు, బక్కటిల్లు, కృశించు

వ. జిగిదెగి బిగి వదలి ప్రగ్గి వగ్గువడి తరంగితాయమానంబైన సర్వాంగీణ చర్మంబును కవిక 5 110

వగ్గెర వి వల.

క. పులుఁగులఁ దిముఁగుకిరాతుఁడు, వలఁదవులఁగఁ దిగిచి తగ్గి వగ్గెరపగ్గం, బలఘుతరకీలమునసం, వలనముఁ గావింపుచుండె వలసిన భంగిన్. వేం. పంచ 2 12

వగ్రహము సం వి అ పుం అవగ్రహము.

వచ సం వి ఆ. స్త్రీ 1 మనుష్యునివలె మాటలాడెడి పక్షివిశేషము, ఒకజాతి పిట్ట 2 పరిమళముగల యోషధివిశేషము, వస (వృ) వి

వచనకరుఁడు సం. విశే (అ ఈ అ) విధేయుఁడు, పనిచినదానిని చేయువాఁడు

వి అ. పుం సూత్రకారుఁడు. ధర్మనిబంధన గ్రంథకర్త,

వచనకారి సం. విశే (న్ జీ. న్)—వచవకరుఁడు.

వచనగ్రాహి సం విశే. (న్. జీ న్) విధేయుఁడు, ఆజ్ఞాప్రకారము చేయువాఁడు

వచనమాత్రము సం వి అ న మాటమాత్రము, నిరాధారవాక్యము

వచనము సం వి అ న. 1 కథనము, చెప్పుట. 2. మాట, పలుకు, వాక్యము 3 ఆవృత్తిచేయుట 4 సిద్ధాంతము

(శాస్త్రవచనము, శ్రుతివచనము, స్మృతివచనము మొ) 5 ఆజ్ఞ.

క. నావచనమున నపత్యముఁ. గావించును గుంతి నీకుఁ గడునెయ్యముతోన్ . భార. ఆది. 5. 181

క వసునిభుఁడు పైతృకంబగు, వసుధారాజ్యంబు భీష్మవచనమున గత,వ్యసనుఁడయి శాల్పెఁ దేజం, బెసఁగంగ విచిత్రవీర్యుఁ డిద్ధయశుండై. భార. ఆది. 4. 196.

6 ఉపదేశము, ఆలోచన, సలహా 7 ప్రకటన 8 వర్ణోచ్చారణము, అక్షరముల పలుకుబడి 9 (వ్యాక) ఏకవచనాది, (ఏకవచనము, ద్వివచనము, బహువచనము) 10 సొంటి, శుంఠి 11 చెప్పినపని చేయుట

తరలము చెడకు నా వచనంబు సేయుము వెచ్చెరన్ ధరణీశులన్, విడిచిపుచ్చుము . భార సభా 1 192.

వచనవిరోధము సం వి అ పుం శాస్త్రాది వాక్యములకుఁ బరస్పరవిరోధము - అసంగతత్వము

వచనీయము సం విశే (అ ఆ అ) 1. చెప్పఁదగినది, పలుకఁదగినది 2 నింద్యమైనది, నిందింపఁదగినది వి. అ న నింద, దూఱు

వచనే(న)స్థితుఁడు సం. విశే (అ. ఆ. అ) విధేయుఁడు, చెప్పినట్లు చేయువాఁడు

వచనోపక్రమము సం వి అ పుం. ఉపోద్ఘాతము, అవతారిక.

వచరము సం వి అ పుం కోడిపుంజు

వచరుఁడు సం. వి. అ పుం. శఠుఁడు, దుష్టుఁడు

వచసాంపతి సం వి. ఇ పుం బృహస్పతి, బృహస్పతి గ్రహము

వచస్సు సం వి స్ న 1 మాట, వాక్యము 2. ఆజ్ఞ, శ్రుత్యాదివచనము 3 ఆలోచన, ఉపదేశము, 4. వేదమంత్రము 5 పక్షిగానము. 6. (వ్యాక.) ఏకవచనాది

వచించు సం న క్రి 1. పలుకు, భాషించు, వాక్రుచ్చు

మ. సముఖాయంచును వేత్రహస్తులు వచించన్ డిగ్గివన్ లేచి రఘా. 2. 124.

2 చెప్పు, వర్ణించు

క హరిదినమున కే ధర్మము, పరిగా దే తీర్థములును సరిగావు గుణాకర యొందునుపోషణ జాగరములనగుపుణ్య మలవిగాదు వచింపన్. జాహ్నవీ. 3 93

వచోగ్రహము సం వి. అ. పుం చెవి, శ్రవణము.

వచ్ఛ వి 1 చెట్టునకు పట్టి బొత్తిగా నాశముచేసెడి యొక దిమను చీడ. 2. ఇచ్ఛ, కోరిక. (శ. ర.)

http://teluguthesis.com/index.php

వచ్చు అ క్రి (క ర్త ర్థ వర)
(దీనికి ప్రార్థనాద్యర్థమునందు రమ్ము, రారండు అనురూపములును, తుమున్నాద్యర్థము నందును, వ్యతిరేకార్థమునందును రాన్, రాఁడు, రాక, రామి మున్నగు రూపములును గలుగును)
దరిచేరు, డగ్గఱు, ఏతెంచు

క నారదుఁడువచ్చుఁ దద్వచ,నారంభుల రగుఁడు మీర లని కఱపి మహో,దారుఁడు వారల వీడ్కొని, నారాయణుఁ డరిగెఁ దక్షణమ తనపురికిన్ .. భార ఆది 8 88

క దేపర యావతి యిచ్చిన, యీ వాక్యము లెస్స నాఁడు నీవ యుపేక్షం, బో విడిచితి నింకను నీ, చేవత్తురు వారు వీరిచే టొప్పదురే భార ఉద్యో 2 202

ఉ అంతట నొక్కనాడు ధవళాంబుజ నేత్రుడు వచ్చి పారి 1. 43

గీ అనుచు నడలెడుతల్లి నూరార్చి యంప, దొనలు విల్లును గయికొని చనఁ దలంచు, నెడల నడ్డంబుగా వచ్చి పుడమికాన్పు, వలపుగులుకంగ మెల్లనఁ బలికె నవుడు అచ్చ రా అయో 69

చ ఈ యఘమయాత్ముని ఘోరవిధి న్వధించిర, మ్మనవుడుఁ బూరుపార్థముగ నవ్విభుతోడ ఒహుశ్రుతుం డనున్ విక్ర 3 62,

సీ వ్రాసి పంపితిమి భూవరులకు మత్పురంబునకు వేవేగరమ్మనుచు వేడ్క... ఇందు 5 16

రగడ వేమాకందము లేమాకందము, రామా మెల్లన రామా కందము. . ఇందు 3 35

(ఇందు 'రమ్మా' యనుటకు మాఱుగా 'రామా' యని ప్రయోగింపబడెను)

మ . ఎల్లరున్, వినఁగాఁబల్కి కుమారునిందెలసి రండీయంచు రా బంపినన్... సారంగ 3 8

శా .. ఇం,దేలా యాటలు సాలుపాలు నిఁక రారేయంచు వా రేఁగుచున్ . ఉ రా 1 173.

ఉ సోరణగండ్ల రాఁగొదమచుక్కలు పట్ట నతు ల్కవాటముల్, చేరప... ఆము 2 13

2. సంభవించు, తటస్థించు.

ఉ .. నపుంసక జన్మ మవశ్యభోగ్యమై, వాఁడిమి గల్గుశాపమున వచ్చె.. భార విరా. 1, 238

శా. లోకాలోకనగంబు దాపలకుఁ గల్లోలాహతాంభోధి వే,లాకుంజంబులకుం జనంజనఁగ నాలావెంత చింతాభరం,బాకంపంబు మనంబునం బెనుపఁగా నైరావతోచ్చైశ్శ్రవ, స్వీకారంబున దిక్కులం దిరుగ వచ్చెన్ దేవకీనందనా. ఉ హరి. 1, 133.

3 లాభించు,

గీ దుష్కరంబైన తప మిట్లు దొడరి చేసి, మేను డయ్యించుకొనఁగ నేమిటికి వచ్చె.. హర 4 23,

4 కలుగు, ఉద్భవించు

క ఆ సాత్యకి వేఱొకవి, ల్లాసురగతి నెత్తి యుగ్రమగు నారాచం, బేసిన నాతఁడు కేతువ్యాసక్తుండయ్యె మూర్ఛవచ్చి నరేంద్రా. భార భీష్మ. 3 210.

సీ ఇట్టి బంధులఁ బాసి యేనొకండ, రాబుద్ధి రాదు తారకరాజశేఖర... హర 2 139

క తమతల్లి పురంధ్రీ జా,తమతల్లి గదా తదీయ తనుజుఁడనఁట హో, రమణీ యేతటినైనను, రమణీయేతరగుణంబు రానేర్చు నొకో సారంగ 2. 104

మ బెరసెన్ మేన నిగిడ్చినట్లు వళులు... వృద్ధాలికిన్, మరలం బ్రాయము వచ్చెఁ దత్తరుచల న్మందానిలా సంగతిన్... పారి 5 46

గీ విబుధనాయక నీ వెంత వేఁడికొనిన నాకు దయ రాదు దశా 2 39

5. (పండ్లు) మొలచు, అంకురించు

సీ పలు రాకమును వచ్చి బాలువేలుపు మన్నఁ బండ్లు లేకుంట నభావ్యుఁ డనియె, బండ్లు రాఁజూచి డింభకుని వేలుపుమన్నఁ బడిపండ్లు రామి నభావ్యుఁ డనియె భాగ 9. 196

క అలుపు లుడిగి పోపో నీ, యఱచేతం బండ్లువచ్చి నప్పుడు మమ్ముం, గఱచెదవుగా వి తగునెడ, మెఱయుడు మదియెట్టి దైవములు వినియె డనో. కళా. 3 230.

6 లభించు, దొరకు.

http://teluguthesis.com/index.php

ఆ. అభిచారిభువగరాంబు దూషితరుజ్ని రంత
రాద్రిగహావ దంతురోగ్ర, కీకటోర్వి మేరుగిరి
సమార్ఘమువచ్చు, నేని చోరకు పంపె యిడుము
కొనగ ఆము 4 268

చ. వెలుపల వడ్డికిచ్చినను వీసము వచ్చునట్టు
లాయెనో శుక 2. 579

క. కోపమునఁ జూచి యపుడా, భూపాలకుమారుఁ
డను సుబుద్ధికి నౌనౌ, పోపా మూర్ఖరకవలవని,
పాపముఁ గట్టెదవు చాలుఁ బదివేల్ వచ్చెన్.
సారంగ. 2. 17,

7. చెందు, ముట్టు

అ. కాన విష్ణుఁడైనఁ గానిమ్ము రాముతో, నిగ్ర
హంబెకాని వినయమెుల్ల, నసికిఁ జాలు దేని
చను చాలవేని నీ, పోటు వచ్చె నిదురవోవఁ
బొమ్ము భా రా యు 895.

ఉ అండజయాన నీయొసఁగునట్టి సపర్యలు మాకు
వచ్చె... మనుచ 2 48.

8. (గ్రహాదులు) ఆవేశించు, పూను.

గీ అట్టయెడ వేల్పు వచ్చిన యట్లమేను, వొంగ
నలిరేగి పాండవపుంగవుండు, మత్స్య నృపనంద
నుని బలుమాటతోడి, యేపు చెవికిని జాడ్యకి
నింపునొసఁగ. భార విరా 5 40

చ. ... అ, వ్యవనరుహాలోచనల్ సివమువచ్చిన
యందముఁ జూపి రందఱున్ శుక 3 119

9. ఇష్టమగు, అనుకూలమగు

(ఈ యర్థమున నీశబ్దమునకుఁ బూర్వము 'మనసు'
అను నర్థముగల నదము వచ్చును)

గీ. ఏను వంటల వాడనై యా నరేంద్రు, గొలిచి
గరగరగాఁ గూడు గూర చిత్త,మునకు వచ్చిన
చందంబువన యొనర్చి. నేర్చి మెలఁగుదుఁగరము
వినీతి మెరసి. భార. విరా 1 76

చ. . రెండుదిక్కుల హితంబును బెంపును గల్గు
నట్టి చొ,ప్పున విదురాది సజ్జనుల బుద్ధికిరా నుచి
తఁబుతోడి మె,ల్పునఁ బరుపసందనంబునను
భూపతులెల్ల నెరుఁగ నాడుమా భార ఉద్యో.
3. 23.

వ అది యొఱఁగి వసిష్ఠుండు గనలి యోరి నీవు
తండ్రి చిత్తంబునకు రామియు గురుదోగ్ధ్రి
వధంబును నప్రోక్షితమూంసోపయోగంబును
నను మూడు తెరంగుల హృదయ శంకువులు
గావించితివి త్రిశంకుండ వయితివి... హరి పూ
2. 45

గీ వనిత నీచిత్తమున కేను వత్తునేని, కామతంత్రం
బునకు సంచకర్వుగాఁగ, జుంబనము సేయని
మ్మోష్ఠబింబ మిపుడు, గండుఁ గోయిల చిగు
రాకుఁ గమిచినట్లు శివరా 3. 68

ఉ . ఆ నృపతి పాలికిఁ బోయెదవేమొ పొమ్మ
నీ,యిచ్చకు వచ్చినట్లు రమియింపుము... శుక
2 67

10 ప్రసన్నమగు

చ సరసతరోక్తి నేఁగి మునిసత్తముఁ జిత్తము
వచ్చునట్లుగా, వఁ ఁకులఁ బెట్టి తెచ్చెదరు వార
విలాసిను లెన్నిభంగులన్... భా రా బాల
63

సీ .. భార్గవులచే బలి యెట్ట కేలకు బ్రదికె హరి.
చిత్తంబు రాఁ గొల్చి శిష్యుఁడై వర్తింప ..
భాగ 8 439

సీ. హెచ్చుమాటల కేమి యింక నొక్కటి మనేదా
రులు దారినఁ ద రసిలినఁ, బంపుచేతనె పారఁ
బట్టించినపుడుగద స్వామివారి చిత్తంబువచ్చు. .
రా వి 5, 49

క ఆ యోగవిద్య నౌరులకు, నో యామున తే
దొకింతయను గావున నీ, వాయనచిత్తము రాఁ
బ్ర, జ్ఞాయుక్తిం గొలిచి దాని సాధింపఁ దగున్.
పరమ 5. 193.

11. అలవడు, అభ్యస్తమగు

గీ వానికిరేడువిద్యలు వచ్చియుండు నైష. 6
25

ఉ . విద్యలు వచ్చునంచు నేఁ, గ్రొవ్వున విప్రు
లక్ సరకుకొక తిరస్కరణంబు చేసినన్. వరాహ
7 84

ఉ అక్కట పొట్టచించిన నొకక్షరమైనను రాదు
బెక్కులుం, డక్కులె కాని యమ్మనిన ధమ్మన
నేరఁడు.... శుక. 2 437.

http://teluguthesis.com/index.php

12. అగు.

చ. ఇతని కితండె సాటియగు నీతని కితఁడె సాటి వచ్చు.. ఉ హరి 4. 257

చ ...నిన్నొరసి తా రెనరాక కదా నిలింప భూ, జములు వహించు దుర్యశము.. ఆము 1 43.

చ. దుర్జయుఁడగు నా నృపాలుని పరాక్రమ శీలకు రాజులెల్ల నారయ సరి షోడశాంశమును రారు జై భా. 8 34

13 సాటియగు

సీ కడుమృదురీతి నీనడపాడుగతికిరా నని క్రాలి నడచు రాయంచ లివియు. కు సం 1 687.

14 ప్రవర్తించు, నడచుకొను.

క నేరిచిన నేరకున్నను, గూరుచుకొని రాక మీరె కోపించిన దశా. 2 37

ఉ నారదమునీంద్రుడు .. పలికెన్...బతిఁ గూర్చుదాన నా, యంతటివారు లేని యహంకృతి నెప్పుడు విఱ్ఱవీగుచున్, వంతున వచ్చు సత్యగరువం బిఁక జెల్లదటంచు మానినీ. పారి 1 80

15 ప్రసక్తమగు.

వ. . ఇంకఁ బ్రకృత కథ వచ్చుచున్నది యాకర్ణింపుము. కళా 4 40.

16 వర్ధిల్లు

క వరుసన యెడతెగక యిట్లువచ్చిన వంశం, బురుభుజ భార. ఆది 4. 221

17 సమర్థమగు

సీ భ్రూభంగములు లేవె యాభీల వింధ్యగర్వ స్తంభకమునకు రావుగాక పాండు. 5 176

18 నెఱవేఱు, సిద్ధించు

మ, ... ప్రపితామహప్రతతుల స్నాకంబు నొందగ దెచ్చితి నాకాపగ నింక నీ ప్రతిన వచ్చెన్. భా రా బాల. 461

19. కాఱు, స్రవించు.

సీ ఇందాఁక నెఱుగక యేమి యంటినొ మిమ్ము వనుచుఁ గన్నీళ్ళురా నడచుకొనుచు, కళా 4. 171.

20. పొంగు, నిండిప్రవహించు.

వ్యవ. గోదావరి వచ్చినది

ఆ, ఎందుఁ జనఁగరాని యిక్కట్టు ప్రాప్తించె గృష్ణరాఁ దొడంగెఁ గృష్ణరాయ, లివలఁ దఱుమఁ జొచ్చె...కృష్ణ 3. 43

21 తగు, యుక్తమగు

(ఈ యర్థములందు అన్నంత క్రియలతోఁ గూడి కానవచ్చును

అ ఎల్లభూములను నేలుటకైనను, నిట్టి క్రూరకర్మ మెట్టు సేయ, వచ్చుఁ గడఁగి యెదిరి వా రేమి సేసిన, మాఱుసేయ నాకు మనసురాదు భార భీష్మ 1. 185.

క అనవుడు మునివాయకుఁ డిట్లనియె నృపతి నిన్నుఁ బంపునఁట వినుము విరోచన పరులకు నిది యీవచ్చిన విచ్చేద దాఁచనేల చెప్పుమటన్నన్ వరాహ 5, 11

(ఈవచ్చున్ – ఈయఁదగును)

ఉ బుద్ధియ కగ్గెనేని కొనిపోకుడు ధర్మము సూక్ష్మమీ యసంబద్ధములైన న్యాయములఁ బంతము వచ్చునె మేము దెంపుమై, యుద్ధము సేయఁజాలకయ యోహరిసాహరి నెంత చెప్పిన, న్నిద్ధరణీతలామరువి నీరు చలంబున మీకుఁ దక్కునే శివరా, 4 62

ఉ రాజులేపార ననేకమార్గముల నప్రియులం, దగఁజూతు రేర్పడన్, వారి నెఱుంగఁగా వలయు వచ్చునె నమ్మగ నెందు రాజులన్ భా రా కిష్కిం 11.

గీ శివకళత్రమునకు శివక్షేత్రమునకు, శివుని మూర్తికి శ్రీసదాశివునికీర్తి, కితరతీర్థంబు సరి పోల్ప నెట్లు వచ్చు, దక్షవాటంబునకు మహాస్థానమునకు భీమ 3 129.

ఉ. అచ్చపుబ్రహ్మచర్యము ప్రయత్నమునం జరియించుచుండి నేఁడొచ్చెల శూద్రభామినికి నువ్విళులూరి పథంబు దప్పఁగా, వచ్చునె తెడ్డునాకి యుపవాసము మాన్పికొనంగ నేటికిన్ విక్ర 1. 150

ఉ .. ఇం, దుండఁగరాదు, పోవలయు నూరికి నింటికి . మనుచ. 2 48.

22 శక్యమగు, వలనుపడు

http://teluguthesis.com/index.php

గీ ఇమ్మహాస్త్రంబుఁ గడిమిమైఁ గ్రమ్మరింప, నెవ్వరికి రామిఁజేసిఁగా కేము శక్యమైన నూరక యుండుదుమయ్య .. భార. ద్రో. 5. 387,

క. కావున వంచన బాహిరం, పోనకయుండంగ మన రిపుం బరిమార్పం, గావచ్చునేని యట్టిద, నా వలపటుగాక తక్కినను వలదు సుమీ భార. శాం 2. 287,

గీ దురితకరముల యని వానిఁ దొడరకుండ, వలదె లెస్సగ నెఱిఁగిన వచ్చుఁ దొలఁగ భార శాం 5 600.

ఉ ఎవ్వరికైనఁ జేరఁ జొర నెన్నఁడు రాని నిశాచరాస్పదం, బివ్వన భూమి... హరి. పూ. 7 89.

క. మిహిరలవంబులఁ దారా, గ్రహ నక్షత్రముల వచ్చు గణుతింప భవ, న్మహిమార్ణవ గుణ రత్నము, లహిభూషణ యెవరికైన నలవియె పొగడన్ భీమ. 5 127

గీ తివిరి యిసుమునఁ దైలంబుఁ దీయవచ్చుఁ దవిలి మృగతృష్ణలో నీరు ద్రావవచ్చుఁ, దిరిగి కుందేటికొమ్ము సాధింపవచ్చుఁ, జేరి మూర్ఖుల మనసు రంజింపరాదు. భర్తృ. నీతి. 5

23 సిద్ధముగనుండు

గీ. నీ పందెమాడుకో మేల్మల యాలసింప నీ యాట యోడవచ్చినది యనియె కళా 6 117

క తనరాష్ట్రము చెడవచ్చిన, ననిమిషపతి విప్రుఁ డనక యాచార్యుఁ ద్రిశీర్షునిఁ దునుమఁడె... ఆము. 3, 37.

24, పూను. ఉద్యమించు, యత్నించు

(ఈ యర్థమున నిది తుమున్నంతమునకును ప్రయుక్తమగును)

ఉత్సాహ ఎన్న నేవరించు నురుసమిన్మహావనంబులో, నన్నగారి గినిసినను ఘనాతిచండ కాండ వృష్టి న్నలంపవచ్చు జగదజేయ దండ నుండు మా, యన్న బ్రాహ్మణునకు విరచితాంజలియగు భక్తితోన్ రాఘవ 2. 105

పంచచామరము ... త్రిమ్మరీ మఱిట్లు వచ్చి సారె సారె నన్నుఁ గెల్లఁజేయ రాక పొమ్మిఁకన్ విప్ర. 4 59.

క అతివా ముదియఁగ ముదియఁగ, మదిదప్పెనొ కాక నీకు మనమున నియమ, వ్రతపరుల శూద్ర రమణీ, రతికై బోధింపవత్తురా యిదితగవా విక్ర 1 144.

గీ. మాకు, బుద్ధిచెప్పఁగ వచ్చితే ప్రోడయనుచు నలిగి... దశా. 4 201

25 తొడఁగు ఉపక్రమించు.

సీ. . దాన గర్వ ముదయింపవచ్చిన నుడువంగ వలయు గర్వంబున గురుసమారాధనంబు, వదలిన... భార అను 3 321.

26 తలఁచు.

గీ, కోరి తొలుమేనఁ దనకైన కొదువల్లి. మాన్పుకొనవచ్చి భువనైకమాన్యలీల. పారి 1.17.

27 ఇది కను, విను మొదలగుధాతువుల కను ప్రయుక్తమగుచోఁ గర్మార్థక 'పడు' ధాతువు నర్థమిచ్చును

కానవచ్చెన్ - కనబడెను

గీ. ఎడపఁదడపఁ దనూభవుం డెచట నుండుఁ, గాన రాఁడని గృహభర్త కాంత నడుగ, నింతదడవును నాయెద్ద నిచట నుండి, యరిగెఁ జదువంగ నని భర్తకతివ మొఱఁగు కాశీ. 4 85.

సీ హరిబహిఃప్రాణంబ వగట నేఁ డెఱుగంగ వచ్చె నీ కిపు డిది యిచ్చెఁగాన .. పారి. 1. 58

(ఎఱుఁగంగవచ్చెన్ – ఎఱుఁగంగఁ బడెను.)

మ. అందొక్క గలస్వనంబు వినవచ్చెన్ మాధురీ ధుర్యమై వసు 2 13.

28 ఇది కొన్నిపట్ల 'పోపు' మున్నగు ధాతువులకు వాక్యాలంకారముగా ననుప్రయుక్తమగును

సీ పరమ కల్యాణి యో భాగీరథీగంగ వార్థి భామిని పోయివత్తునమ్మ కాశీ 2 136.

గీ మీ రిరువురు, నీ యొరుక మరచెదరు సూ పోయివత్తు ప్రభా. 3 64

సీ. ... అందుఁ ద్రేతాయుగమునకు సమకాల ధర్మముల్ జరిగివచ్చుఁ, గీ గృతయుగాద్యవస్థలు లేవు సతతమును మనోహరములైన రాజధానులు వనములు, నంబుజాకరములు నెన్నియైనఁ గలవు వి పు. 8 51.

http://teluguthesis.com/index.php

గీ అంతకంతకు గతివేగ మగ్గలింప, రాక వాగె యెచ్చరిక పరాకు, జియ్యా యను జనులు ఱిచ్చవడి తమపని మఱవఁగఁ, బఱఁగు నమ్మోటి నెఱరాతు ప్రౌఢికతన ప్రభా 2.33.

వాడుకలోని విశేషప్రయోగములు

1. ప్రొద్దు క్రుంక వచ్చినది
2 మొత్తములో కొంతసొమ్ము లోటు వచ్చినది
3. వారికి ఓ అన్న న రాదు
4. వానికి భూములమీఁద పదివేల రూపాయిలు వచ్చును
5 నిష్కారణముగా నూఱు రూపాయిలు దండుగ యిచ్చుకోవలసి వచ్చినది
6. మాటమీఁద మాట వచ్చును.
7 వానికి జ్వరము వచ్చినది
8. ఎందుకు వచ్చిన గొడవ యిది?
9. ఈ పిల్లవాడు తప్పక పనికివచ్చును

విశ. విపులము

ఉ. ఒయ్యన వెల్వ సూపి జడి నుబ్బరవోయెడి ప్రాణికోటికిన్, దయ్యము నెత్తికోలు తుది దాఁకఁగఁ దూరుపు తెల్లవాఱె తెల్పయ్యెను నీరవీథిఁబడి యంబుధి కేఁగె నదీ ముఖంబు నన్, బయ్యరవట్టె మేఘములు వచ్చుగఁ బాఱె నుదఙ్ముఖంబులై హార 2 24

జ రప్పించు, రాఁబట్టు, రాక, రాకడ, రాకాపోక, రాకొట్టు^{2}, రాబడి, రావించు, రావెడలు వచ్చుబడి, వచ్చురాములు.

వచ్చుబడి వి. ధనాగమము, ఆయతి, (శ ర)

వచ్చురాములు వి బ (వచ్చుట + రామి), వచ్చుటయు రామియు

గీ వాఁడు మఱునాడు నవ్విప్రనందనుండు, ధాత మాటలచందంబు దానవారి, తనకడకు వచ్చురాములుఁ దలఁచి తలఁచి, ముచ్చటల యేటి తరగల మునిగి మునిగి పాండు 4. 66

వజె వి (సం. వచా క. వజె. బజె) వస, ఓషధీ విశేషము.

గీ వసయన వజెయనంగ, వచకుఁ బేరు చెలఁగు ఆం భా 2. 55

వజీరు (ఁడు) - వజ్జీరు(ఁడు) వజ్రీడు, వి. (హిం. వజీర్. బ వజీరులు, వజీర్లు.)

1. యోధుడు, శూరుడు.

గీ చిల్కసామ్రాణి తేజివజీరుఁ గేరు, కృష్ణ మంత్రీంద్రు చెలువు వర్ణింపఁదరమె దశా 1 71

సీ. జగమెల్ల గెలువఁ గెంజిగురుటాకుజిరా వజీరున కిదిగదా జీవగఱ్ఱ చం. రా 3 45.

గీ పచ్చవన్నియచిల్క బాబావజీరుఁ, డుల్లముల్లోలముగఁ జేయఁ దల్లడించు శుక. 1 113

ఉ ముంగు పసిండి తమ్మిబలు మొగ్గల మొగ్గర మాచరించు మేల్చిందెడు వేల్పు గుబ్బలి వజీరునిజీరు నధఃకరింపఁగాఁ, గ్రొందలిరాకుబాకు దొరకున్ దొరకించు భవంబు చెల్లరే చందన గంధి చన్నుఁగన చంద్రుఁడో యింద్రుడో యాయుపేంద్రుఁడో కృ శకుం 2 12

2 మంత్రి, సచివుఁడు

మ ...నిజామాదుల్ వజీరుల్ భజింతురు నమ్రత్వముఁ గానలో ముసలిమానుల్ గా వితర్కింపగన్. వసు 1 44

సీ కలువలదొర చల్లగాలి వజీరులు పూనిరాస్తానుచసాను గొలువ.... గీ. . మదనుపాదుషహా దండుగదలె నపుడు అని 3 19,

3 సామంతరాజు

క గడి దుర్గంబులకోటల, నిడురాణపుదొరల కెల్ల నెప్పుడు జెల్లే, పుడమియు మన్నెవజీర్లకు, నడుచు ముఖాసాలుగాక నగరి ధరిత్రిన్ ఉ. హారిశ్చ 1. 66.

వజు విశ ఇంపైనది, మనోహరము

మణిమాల. అజపాత్పయోదధి ఘృతమ్ము లమ్ముచు మురారిఁ బాడి రెలమిన్, వజుఁగాఁ దదీయ చరణాప్తనస్యహృదయారవింద లగుచున్ అప్ప 4 155

వజ్జ వి 1 ఉపాయము, వెంవు. (శ ర)
2 ఉపమ, పోలిక (శ ర)

వజ్జెము వి (సం వర్జ్యమ్) విషఘటికాక్రాంత సమయము

ద్వి. వజ్జంబో వారంబో వారిసాజుంబో, వెజ్జుఁ జూపించరు వేల్పుల కిడరు . ద్వి. పరమ. 3 154 పా 19-20 పం

వజ్జీరము వి. సముద్రపు మత్స్యవిశేషము. (శ. ర)

వజ్జీరు(ఁడు) - వజీరు.

గీ .. ఎల్లరు వెఱఁగంద నలరు నెపుడు, మేలు
వజ్జీరు గమికొండ గోలకొండ. యయా. 1. 8

గీ ఎట్టివజ్జీర్లు నెన్నంగ నీడుగారు. . యయా. 1 19

వజ్ర సం. వి. అ స్త్రీ. 1 చెముడు, ఒకజాతిచెముడు (వృ వి.) 2. తిప్పతీఁగ. 3 దుర్గాదేవి.

వజ్రకంటుఁడు సం. వి అ. పుం. హనుమంతుఁడు

వజ్రకము సం వి అ న 1. చర్మరోగములను బోఁగొట్టెడు వలుతెఱఁగుల మూలికలతోఁ జేసిన తైలము 2. కంటి కగపడు నొకానొక యోగాశ భాగము

వజ్రకాలిక సం వి. ఆ. స్త్రీ బుద్ధునితల్లి పేరు.

వజ్రకీటము సం. వి. అ పుం. సాలగ్రామము లోపల నుండి తొలిచెడు పురుగు (శ. ర)

వజ్రకీలము సం వి. అ పుం పిడుగు.

వజ్రకూటము సం వి. అ. న. వజ్రములు శిఖరమందుఁగల యొకానొక పర్వతము

వజ్రకేతువు(ఁడు). సం. వి. ఉ. పుం. నరకాసురుఁడు.

వజ్రగార – వజ్రగారె (వజ్రము+గార[1])

ద్వి గోమేదకంబుల కొణిగలు బవిరి, గా మల్చి
పై వజ్రగార యొసంగి. రం రా బాల
73 పా 8 పం)

వజ్రగారె - వజ్రగార (వజ్రము+గారె) మి. వి వజ్రము పొడి కలిపి తయారుచేసినగారం

మ వజ్రగారెలఁ జెన్నొ నొకగట్టిచప్పరములో
రేరాచరాతిన్నెపై . . దశా 4 49.

వజ్రగోపము సం. వి అ పుం ఇంద్రగోపము, ఆరుద్రపురుగు

వజ్రచంచువు సం వి ఉ పుం రాపులుఁగు

వజ్రచర్మము సం. వి న్. పుం గండకము. ఖడ్గమృగము

వజ్రజిత్తు సం వి. త్ పుం. గరుడుఁడు. గరుత్మంతుఁడు.

వజ్రజ్వాల సం వి. ఆ. స్త్రీ విద్యుత్తు. మెఱుపు

వజ్రతుండము సం. వి. అ పుం. 1 రాబందు, రాపులుఁగు 2 మశకము, దోమ

వజ్రతుండుఁడు సం. వి అ పుం 1. గరుత్మంతుఁడు. 2 విఘ్నేశ్వరుఁడు

వజ్రదండము సం వి అ. పుం వ్రణములో పుట్టెడు పురుగు. (బ్రౌ, ని)

వజ్రదంతము సం వి అ పుం, 1, సూకరము, పంది, అడవిపంది 2 ఎలుక.

వజ్రదంష్ట్రము సం వి అ పుం. కీటభేదము ఒకజాతి పురుగు

వజ్రదశనము సం. - వజ్రదంతము.

వజ్రదేహుఁడు సం విశే (అ ఆ. అ) కఠినమైన (గట్టి) దేహము గలవాఁడు,

వజ్రద్రువు సం వి. ఉ పుం. ఆకుజెముడు (వృ వి.) (శ. ర)

వజ్రధరము సం వి అ. పుం గుడ్లగూబ.

వజ్రధరుఁడు సం. వి. అ. పుం ఇంద్రుఁడు

వజ్రనాభము సం వి అ పుం కృష్ణుని చక్రము, సుదర్శనము

వజ్రనిర్ఘోషము సం. వి అ. పుం పిడుగు యొక్క ధ్వని.

వజ్రనిష్పేషము సం - వజ్రనిర్ఘోషము.

వజ్రపట్టులు (వజ్రము+పట్టులు) మి వి బ వస్త్రవిశేషము. ఒక విధమగు పట్టుబట్ట.

వ .. ఉదయరాగపట్టులును నేత్రపట్టులును వజ్ర
పట్టులును నను పేళ్లుగల పుట్టంబులు గట్టు
కొని ద్వా. 3 188.

వజ్రపాణి సం వి ఇ. పుం 1. ఇంద్రుఁడు. 2. గుడ్లగూబ

వజ్రపుఁదళుకులు వి బ (వజ్రము+తళుకులు) ధాన్యవిశేషము.

సీ. వజ్రపుఁదళుకులు వాసనరాజనాల్ జవ్వాజి
వంకెలు గన్నసరులు.. హంస 4 128

వజ్రపుటము సం వి. అ. న. ఔషధములు వండెడి యొక విధమగు పాత్రము

వజ్రపుష్ప సం. వి. ఆ స్త్రీ. శతపుష్ప. సదాప (వృ. వి)

వజ్రపుష్పము సం వి. అ. న 1 నువ్వు పువ్వు. 2. ప్రశస్తమైన పుష్పము.

వజ్రభృత్తు సం. వి. త్. పుం. ఇంద్రుఁడు.

http://teluguthesis.com/index.php

వజ్రమయము సం. విణ అ. ఈ. ఆ. 1 వజ్రములతోఁ బ్రచురమైనది 2 వజ్రమువలె కఠినమైనది, కఠిన హృదయము గలది 3 క్రూరమైనది.

వజ్రము సం. విణ అ ఆ అ 1. కఠినమైనది 2. క్రూరమైనది 3 పాయలైనది 5 అడ్డముగానున్నది.

వి అ పుం 1. వ్యూహభేదము, ఒక విధమైన మొగ్గరము 2. ఒక జాతివర్భ (వృ వి) 3 ఒక విధమగు స్తంభము 4 ములుగోమిడి. (వృ వి)

పుం న 1 వజ్రాయుధము, పిడుగు 2 వజ్రాయుధము వంటి వినాశకరమైన యాయుధము. 3 రత్నములకు బెజ్జములు వేయు వజ్రపుసూది 4 నవరత్నములలో నొకటియగు వజ్రమణి 5 పులిగంజి 6 కఱ్ఱల నతికించు బంక, సర్వీసు

న 1 ఉక్కు. 2 ఒక విధమైన అభ్రకము 3 పరుషభాషణము 4 బాలకుడు. 5 ఉసిరికాయ, ధాత్రీఫలము 6 మవ్వ పువ్వ 7 (జ్యోతి) ఇరువదియేడు యోగములలో నొకటి. 8 ఒక విధమగు గట్టి సున్నము

వజ్రరదము సం వి అ. పుం సూకరము, పంది, అడవి పంది

వజ్రలేపము సం. వి అ పుం ఒక విధమైన గట్టి సున్నము

వజ్రలోహ(క)ము సం వి అ పుం. సూదంటురాయి, అయస్కాంతము.

వజ్రవల్లి స వి ఈ స్త్రీ. నల్లేరు (వృ వి)

వజ్రవ్యూహము సం వి ఆ పుం ఒక విధమైన మొగ్గరము, యుద్ధమున సైనికులను వరుసగా నిలుపుటలో నొక భేదము.

వజ్రసారము సం విణ అ ఆ అ. వజ్రమువలెఁ గఠినమైనది

వజ్రహృదయము సం. వి అ న వజ్రము వంటి మనసు, కఠిన హృదయము.

వజ్రాంగము సం వి. అ పుం. సర్పము, పాము.

వజ్రాంగి సం వి న్. పుం. వజ్రమయ కవచము. (శ ర)

వజ్రాంగిజోడు (వజ్రాంగి+జోడు) మి వి. వజ్రమయమయిన కవచము

గీ. వత్స నీవు పదాతివి వారు రథికు, లెట్లు పంపుదు
నిను మదిగట్టిచేసి, యనిన నీ కృప నాకు
వజ్రాంగిజోడు, చింత వలవదు పనుపు మాజి
కిని వనుచు జై. భా. 2. 52.

వజ్రాఘాతము సం వి అ పుం 1 పిడుగుదెబ్బ 2 ఆకస్మికదుఃఖము.

వజ్రాభ్యాసము సం వి. అ పుం (గణిత) ఒక విధమగు గుణకారము

వజ్రాసనము సం. వి అ న (యోగ) ఆసన విశేషము, యోగులు కూర్చుండు విధములలో నొక భేదము.

వజ్రి సం. వి న్ పుం 1 ఇంద్రుఁడు 2 గుడ్లగూబ.

వజ్రిక సం వి ఆ స్త్రీ ములువెముడు (వృ వి) (శ ర).

వజ్రీఁడు—వజీరుఁడు వి 1 వజ్జీరుఁడు, యోధుఁడు.

గీ కవుల ముంగొంగు హొన్న లోకముల కన్న,
వచ్చగుజ్జువు వజ్రీఁడు పగటిజేడు ..
ఇందు 4 31.

2. ప్రభువు, ఱేఁడు

శా. విదేహాత్మజా, కాంతుం గోసలమాత్ర
ధాత్రికిఁ బతింగావింప రా జాత్మలోఁ,జింతించెన్
జగమెల్లఁ దాల్పఁగల జేజేగట్టు వజ్రీనినై,
శాంత స్తంభధురంధరత్వ మెనయుచుంబూను
చందంబునన్ చం రా 5. 3.

వటకము సం. వి అ పుం 1 భక్ష్యవిశేషము, గారె 2 గుండ్రని చిన్నముద్ద, ఉండ, మాత్ర

వటగ విణ. నేర్పరి సమర్థుఁడు (శ ర)

వటపత్ర సం. వి ఆ స్త్రీ బొండుమల్లె త్రిపురమల్లి (వృ వి)

వటపత్రము సం వి అ న సితార్జకము. తెల్ల తులసి (వృ. వి)

వటము సం. వి అ పుం 1 మఱ్ఱిచెట్టు 2 గవ్వ 3 చిన్నగోళము, ఉండ, మాత్ర 4 పూర్జబిందువు, నిండు సున్న. 5 గారె 6 జనప త్రాడు 7 ఆకారసామ్యము, పోలిక 8 (చదరంగములో) బంటు

వటర విణ 1 వదరుఁబోతు, వాచాలుఁడు, వాచాల

http://teluguthesis.com/index.php

ద్వి. మటుమాయలాడి ద్రిమ్మరిగబ్బితొత్తు, వట
రయై చంచలవాణి నాఁబరఁగు ... పరమ.
4 322. పా. 20 పం

2 సమర్థుడు, నేర్పరి.

సీ. వటర యంచనఁగ నేర్పరి యన రవ రన
దంటసా జాణనాఁదగు సమర్థుఁడు .. ఆం. భా.
8. 3

('వటగ' శ. ర. - ప్రాఁత ఆం భా)

వటరము సం వి అ పుం. 1 కోడిపుంజు 2. చోర 3 తలపాగ, శిరస్త్రాణము. 4 కవ్వము 5 సువాసనగల తృణవిశేషము

వటరుఁడు సం. విశే. అ. అ అ దుర్మార్గుఁడు, దుష్టుఁడు

వి అ పుం దొంగ, చోరుఁడు, బందిపోటు దొంగ.

వటవట¹ వి క్షీణించుటయం దగు ననుకరణము (చూ వటవటనగు).

జ వటవటనగు.

వటవట² వి వాఁగుటయం దగు ననుకరణము

వ్యవ ఎండు కట్లు వటవట వాఁగెదవు

వటవటనగు అ క్రి (√వటవట¹) తగ్గు, క్షీణించు.

చ కిటకిటనయ్యె నెన్నడుము కేసరిమధ్యకు నాఁడు
నాఁటికిం, బుటపుట నయ్యె నారు కడుఁబొల్పు
వహించెఁ దనూలతాద్యుతుల్, నిటనిటనయ్యె
సోలము జనించి విశాలవిలోచనంబులున్,
వటవట నయ్యె సొంపుగల వాతెఱ కెంపును
బూఁటపూఁటకున్ పి శకుం. 4 54

వటాకరము సం వి అ పుం దారము, త్రాడు

వటారము-వటారు వి. నగరు

క అని వర్ణించుచు సజ్జా, సముఁడు సుధాంధసులుఁ
దాను సపులకకలికా,తనులై తత్కధరాగ్రం,
బునకు నరిగి హరువటారము గనుంగొనుచున్
వరాహ 6. 88,

ద్వి వడి వ్రేయ వచ్చినవారి వారించి, పుడ
మీశుఁ డాతనిపోలికఁ దెలిసి, దరహాసమిగు
రొత్తఁ దనవటారముకు, నరిగి మంత్రులు మొద
లగువారి ననిపి. నవ 4. 131 పా. 16 సం.

వటారి-వరారి విశే సమర్థము.

వ . . వటారితనంబునం గటారుబు వెఱికి కొని...
ఉ హరి 6. 129.

(శ ర పా 'వరారితనము' - వీరేశ పా)

వటారు-వటారము వి నగరు, రాజభవనము

ద్వి తల్లి చెప్పినమాట తన మదిలోన, తలపో
యప్పుడు తన వటారునకు, వచ్చిన పరువడి
Pal 200 (బ్రౌ)

సీ ఆవాంటాసీపురాధీశ్వరువటారు
గన్నఁబెట్టి చొచ్చి హరిశ్చ 5. 112

(శ ర పా 'ఆవాంటాసీపురాధీశునగరిలో' ముద్రి పా)

వటారుబంటు వి నగరు సేవకుఁడు

ఉ. ... రమణీయ విశాలవిలోచనంబులు, న్జక్కఁ
మించు రాసుతుఁడు సాదుకపుంగిటఁ గాపు
రంబున, న్జిక్కిల నేల నేమకరచిహ్నము వాని
వటారుబంటుగన్ ... తపతి. 3 52

(వతారు పట్టుగన్. ముద్రి పా.)

వటి సం వి ఈ స్త్రీ 1 త్రాడు, దారము. 2 ఉండ, మాత్ర, పెద్దమాత్ర

వటించు అ క్రి పస్తుపడు, ఉపవసి చే. (శ ర. బ్రౌ)

వటిక సం వి ఆ స్త్రీ 1 ఉండ, మాత్ర. 2 చెదరంగపుబంటు 3 భక్ష్యవిశేషము, వడ

వటికము సం వి అ పుం చదరంగపు బంటు

వటివేరు వి వట్టివేరు, ఉశీరము.

రగడ ఏకాంత మని తొలఁగె దిండు నీవఁ జె వేఱు
చేకొనవె మున్నాడి చెలువ యీవటివేరు...
మనుచ. 3. 84.

సీ వటివేళ్ళసురటి జవ్వాది పక్కెనతట్టు పునుఁగుఁ
బిఁగాణి కప్పురపుఁగ్రోవి . వైజ 3 74.

వటుకుఁడు సం వి అ పుం 1. బాలుఁడు, కుఱ్ఱవాఁడు 2 బ్రహ్మచారి 3 అవివేకి, మూర్ఖుఁడు

వటువు సం వి ఉ పుం 1 బాలుఁడు, కుఱ్ఱవాఁడు. 2 బ్రహ్మచారి

వట్టు¹ వి చెఱకు గానుఁగకు వేసెడి అడ్డమ్రాను.(శ ర)

వట్టు² వి బ వృషణము, అండకోశము. (బ్రౌ)

వట్టము వి 1. తక్కువతనము, న్యూనత.

http://teluguthesis.com/index.php

సీ ...ఏడు వాడలవార మేముగలసి, వర్తిల్లుదుము
వాసి వట్ట మేమియు లేక... హర 2. 139.

గీ దానివెన్నెలమెఱుఁగుఁదాఁబూనఁగడఁగి, పుత్తడి
వెలంది చిద్రుపలైముద్రవోసి, యొఱసి వట్టంబు
వడికాఁగి నెఱయఁజిమిడి, కరఁగి నీరయిపోవును
గలువకంటి హంస 3. 195

ద్వి అట్టును గా కుత్తమాధమనదులు, వట్టంబు
దోఁచువే వారాశిఁగలయ .. పండితా దీక్షా
74 పా

2. చిల్లర మార్చునపుడు పెట్టునష్టము, తరుగు

గీ. .. వట్టమంచనఁగ వెలయు, హేయ దీనా
రముఖ భాగధేయసంజ్ఞ .. ఆం భా 2 192

గీ క్రొత్తతిరువాదిఁగని ప్రాఁతరూక యంచుఁ
బ్రాఁతపణఁ జూచి తాడెంపుఁబణమటంచు
నాణెమొరయంచు నొరయైన నాగరంబు, ధవళి
నెడ వెట్టటంచు వట్టంబుఁదివియు బహు
5 14

వట్టి విశే. (√ వట్టు) 1 రిక్తము, శూన్యము, ఏమియు లేనిది

ద్వి. కలకంఠు శ్రీపాదకమలంబు మీఁద, తెఱ
గొప్ప నీ మౌళి శేఁటియై వ్రాలు, వట్టి నీమస్త
కం బకట యిచ్చోట, వట్టినేలను గూలవలసె
నేమందు. రం. రా కిష్కిం. 215 పా 20 పం

గీ తజ్ఞునం దెర్గ నగుఁ గవితావిశేష, మజ్ఞునందేమి
యెఱుంగఁగ నగు సమస్త, కనకవర్ణోత్కరంబునఁ
గానవచ్చు, వన్నె తెఱఁగంగఁబోలునే వట్టి
రాత కు సం 1 32

గీ రమణి మఱికొంతవడిదాఁక రథముఁజూచుఁ,
దరుణి మఱికొంత సేపు కేతనముఁజూచుఁ, గాంత
మఱిమీఁద రథపరాగంబుఁజూచుఁ, బడఁతి మఱి
యంతటను వట్టి బయలుసూచు. ఉ రా
6 299

2 ప్రయోజనము లేనిది, నిష్ఫలము, వ్యర్థము

< హృదయము లెప్పుడు గ్గదియకే తలచౌవెడ
కౌఁగిలింతలున్, గదిసెడు మేలు కార్యములఁ
గల్గక మాటలయందె కల్గి పె, న్దురులు వట్టి
శైత్యములుఁ జాలఘనంబయి మందువేసవిన్,
బోదలఁగ నిల్చె దంపతుల పొందు ,లనార్యుల
పొందుకై వడిన్ . ఆము 2. 62

గీ అని పలికి రెండుమూఁడునా ళట్ల యనిపె,
నల్లునొద్దకుఁ బుత్రిక నపుడతండు, నాది నేభావ
మునఁజూచె నట్ల చూచె, వట్టిరాకపోక లొనర్చె
వానిసతియు కళా 4 64

ద్వి. వడుగు చేసినభక్తి వట్టి పాటగునె, నొడువరి
తనమునఁ గడువనాడెదవు .. బస. పురా.
1. 219.

గీ గర్వితారాతిరాజన్యకాండకరిన, కంఠలుంఠన
జాతరక్తాంబుపూర, మజ్జన వ్రతదీక్షాభిమాన
ఘనులు, రావువారలు వట్టివారా తలంప
రంగా 2 107.

3 కారణముమాలినది, నిష్కారణము.

గీ వెడలిపోయితి నివ్విధి వెంటవరుగు, పెండ్లి
వారిలఁజూడ నా పిన్నతనము, గూల నింతటిలో
వట్టికోపమెత్తి, తలుపు బిగియించె మగఁడేమి
తలఁచినాఁడొ శుక 2 131

గీ మొలకసిగ్గులు వట్టి కొంకులును వలపు, చాటు
నిలుకడ లలఁతివేసములుఁ జూపు, గడియలో
వాని దారునఁ గన్నయపుడు, కొమ్మ మాఱుని
జంత్రంబుబొమ్మకరణి శుక 2 434

4 శుష్కము, ఎండిపోయినది

గీ. ఎలమిఁ గూర్చుండి యెలుఁగెత్తి యింపు
మిగుల, వట్టి ప్రమాఁకులు చివుళులు పెట్ట నతివ,
పాడె . మార్కం. 1. 26

వ అనికిం దనివిసనక వెనుకం దవిలి వట్టియడవి
ముట్టి యేర్చు కార్చిచ్చుచందంబునం జతురంగ
బలంబులు బారినమరిన .. భార ద్రోణ. 2. 60

ద్వి కనుఁగొని బసవయ్య కన్నుల నగుచు, వట్టి
యాకులు గాలివడిఁ దూలుఁగాక, మెట్టలు
తూలునే మేటిగాడ్పునను . బస పు 192.
పా 20 పం.

5. పా లుడిగినది

ఉదా వట్టిగొడ్డు

సా వట్టిగొడ్డుతాకట్టు, వట్టిగొడ్డు ఁరుప్పులచేటు.

వట్టికాలు వి (వట్టి + కాలు) పిక్క వెలుపటి కాలు
(శ. ర. బ్రౌ)

వట్టిపోవు అ క్రి (√ వట్టి) ఎండిపోవు, వాడిపోవు

పి చెక్కుపైఁ జేర్చనచిగురు కెంగేలును వట్టిపోయిన
యట్లి వాతెఱయును ... హరిశ్చ. 5. 71.

http://teluguthesis.com/index.php

వట్టిమాట వి. (వట్టి + మాట) లేనిమాట, అపవాదము. (శ ర)

వట్టివరి వి (√ వట్టి) సస్యవిశేషము, అడవి గోధుమ (వృ వి)

ఇ ధాన్యవిశేషము, అడవిగోధుమలు (శ ర.)

వట్టివేరు వి ఉశీరము (వృ వి)

గీ. వట్టి, వేరునాఁగ నుశీరంబు వెలయుచుండు. ఆం భా 2 75

సీ మరు వమ్ము నొందింపుమా నన్నుఁ జేపట్టి వట్టివే రేటికే పనరుహాక్షి. రామా 1 148

ఉ .. నేఱుపుమీఱఁగ వట్టివేళ్ళ గావించిన తాళ వృంతమున వీచుచునుండె .. నైష 6 117

వ తమతమ మేనితావు కు దాపలంబగు వట్టివేళ్ళ సురఁటుల కమ్మనెత్తావులు తాళవృంతానిలంబుల నొలయింప . ఉ రా 7 248

వట్టు అ క్రి 1 ఇఁకు

క బలరిపుఁడు నాకు నిచ్చిన, యఁఘునిశాత ముఖశోషణాస్త్రమ్ము విని, గ్రశదవిరళజలధారా,వళినెల్లం దత్క్షణంబు వట్టఁగఁ జేసెన్ భార అర. 4 67

ఆ వరము వడసిరైన శరము ప్రయోగించి, వట్టఁ జేసిరైనఁ గట్టిరైన, వనధిదాట నెట్లు వచ్చుఁబో . భా రా యు 14

ద్వి. మడుఁగులు గడువట్టె మణిగె లోకములు, నిడుములు దఱుచయ్యె నెల్లవారలకు . రం రా ఉ. కాం 164 పు 25 పం.

2 శుష్కించు , ఎండు

క ఏన చని వట్టిపోయిన, కానలఁ గార్చిచ్చు గాల్చు కైవడి బాణా, నలమున నావరులమ భా రా యు 762.

వ విప్రయోగ వేదనాదూయమానమానసు డై పదనంబు వఱువట్లు వట్టన్ కాశీ 2 141

3 కృశించే

ఉ దు, ర్వారవిచార భావమున వట్టుచు మోమున దైన్యమొందఁ బూ, జారిపధూటి వచ్చి జలజాయతలోచనఁ జేరి యిట్లనున్ విక్ర 6 124

క అతుల నిరాహారతపో, వ్రత దారుణనియతి నొడల వట్టివరము లు,న్నతిమై తోఁపగ మరణేప్సితమతి నయ్యబల దొట్టి పెద్దయునార్తిన్. మార్కం. 8 139.

క. మెట్టక పెట్టక వట్టక, గిట్టక తీర్థముల ముక్తికిం జనరాదే, తొట్టక పోరక యిమ్మెయిఁ, గట్టెదుటను శ్రీనగంబుఁ గన్నం జాలున్ ద్వా 8 140.

ఉ పయ్యరవట్టె మేఘములు వచ్చుగఁ బాఱె నుదఙ్ముఖంబులై హం 2 24

4 (పశువు) పాలు లేనిదగు

లయవిభాతి విసరెఁ బెనుగాడుపులు మసలె జలదాగమము వసిమిచెడె సస్యములు కసవు దిన లేమిం, బసరములు వట్టె . వరాహ 10 28.

వి 1 పక్కు

ద్వి. మెదటి వట్టులుగట్టి మెలికలు గొన్న, ముదురు జుంజుఱు మీసముల నులికొల్పి హరిశ్చ పూ 2062 పం

2 వరుగు, శుష్కశలాటువు, ఎండుకాయ

గీ మనును శుష్కశలాటునామంబు వట్టు, వరుగనంగను ఆం భా 2 39

3 దూలము లోనగువానికి బలమునకయి వేసెడు కట్టు (శ ర)

ఇ వట్టి, వట్టికాలు వట్టిపోవు, వట్టిమాట, వట్టివరి, వరువట్టు, వఱువట్టులు, వఱువట్లుగొను

వట్నము వి ధాన్యాదులు నించిన గోనె (శ ర)

వట్రు విణ (సం వర్తులమ్ శ వట్ర) వర్తులము గుండ్రము (శ ర)

ఇ వట్రన, వట్రించు, వట్రిలు

వట్రన వి (√ వట్ర) వర్తులత్వము గుండ్రన (శ ర)

వట్రుపడు (వట్రము + పడు) అ క్రి తక్కువగు.

చ సరియగు నాకు దివ్యశరజాలములం దలపోసి చూడ న,న్నరుఁడు దృఢత్వలాఘవ గుణంబులఁ దక్కువ దూఁ పాతవి, స్ఫురణఁ గరంబు వట్రుపడు భూవర సౌష్ఠవరేఖ నేమియుం, దొరయఁడు ధైర్యశౌర్యపటు దోర్విభవంబుల హీనుఁ డెంతయున్ భార కర్ణ 1 231.

గీ సిద్ధమునికోటి గొనియాడ జిష్ణుబలము, వర్ధనము నొందఁ దమలోన వట్రుపడక ... హరి. ఉ 10 182.

http://teluguthesis.com/index.php

క జననాథ యిదె శకుంతల, యనసూయారుం
ధతులకు నణుమాత్రం బై, నను వట్రపడదు
శీలం, బున నీయెడకింతి ననిచి పుత్తెంచుటయున్
పి శకుం. 4 109

వట్రుపెట్టు స క్రి (వట్రము + పెట్టు) 1 తక్కువ పఱచు, తగ్గించు 2 లక్ష్యపెట్టు
ఉదా వాఁడు నామాట వట్రపెట్టఁడు (శ. ర)

వట్రము వి వక్కాకుతిత్తి.
ఉ మైనపుటంటుపల్వగల మచ్చులచాలొరగల్లు
కట్టెలున్, దూనిక నాలుగేన్వారలతోఁ దగు
వట్రములోన నున్న నా, నానగరోద్భవంబులగు
నాణెము లుండెడు సంచిఁ గొంచు బే, రానకు
వచ్చు నన్నయధురంధరుఁ డంగడికిన్ గణింపఁ
గన్ శుక 1 420

చ మెలివడు తీఁగచుట్ల జిగిమించినపాగ జిసుంగ
పచ్చడం, బలవడు చల్వదోవతి యొయారపుగంద
వుఁబూఁతడొల్లు పో, గులు మణిముద్రిక ల్వలపు
గుల్కెడువీడ్యము చంకవట్ర మం, త్రఘులతుద
ముచ్చెలున్ వెలయు గుప్తగుణుండను వైద్యుఁ
డొప్పగున్. హంస 1. 233

వి. హ్రస్త్వము, పొట్టిది. (చూ వట్రపడు)
జ వట్రపడు, వట్రపెట్టు

వట్రించు అ క్రి (√ వట్ర) తిరుగు, పరాఙ్ముఖమగు.
గీ వాహనము నెక్కి కైదువువలమ మిగులఁ, బట్టి
మొనతల నెంతయు భయరసంబు, గదిరి
వట్రించు నృపులకుఁ గలుగు భ్రూణ, హత్యఁ
బోలుపాపం బవి రాదిమునులు. హరి ఉ 1 105

వట్రిలు (ల్లు) అ క్రి (√ వట్రించు.) 1 ప్రవర్తిల్లు.
చ. నినుఁ గొనియాడనేర్తు నన నిక్కువ మెవ్వఁడు
శక్తియుక్తుఁ డె, వ్వనిమనము న్మనీషయును
వట్రిలు నెవ్వనిజిహ్వాసాగు నే, యనువు ప్రశంస
చెప్పు సకలార్థ సహిష్ణుఁడ వీవు ... హరి ఉ
6. 50

ద్వి వంగకాయలు కట్టుకొంగులఁ బొదివి, లింగ
సన్నిహితుల భంగి వట్రిల్ల! బస పు.
2. 391.

ద్వి. అక్కజం బొలయ నుదాత్తత వెలయ,
నిక్కంబు సంధిల్ల నియతి వట్రిల్ల .. పండితా.
పురా. 137 పా.

2 కలుగు, జనించు
క. దమఘోషసుతుఁడు తద్విభవము సూచి
సహింప కలుక వట్రిలఁగాఁ బీ, రముడిగ్గి నిలిచి
నిజహ, స్తము నెత్తి మనోభయంబు దక్కిన
వాఁడై భాగ 10 ఉ 786

ద్వి. అనవుడు హర్షించి యాశివద్విజుని, పనిత
పుత్రులు నాకు వట్రిల్లి రేని, నంబిపేరిడుదు దావలి
నెందరైన పండితా మహిమా. 287 పా

ద్వి పువ్వు వట్రిల్లనోపునో కంటిపోటో... బస.
పు 66 పా. 30 పం

3 తిరుగు
ఉ వట్రువగుబ్బలుం దొగయవాతెఱయుం జిఱు
నవ్వువెన్నెలల్, దొట్రిలుముద్దుమోమును దళు
క్కనుమేను వెడందసోగయై, వట్రిలు కన్నుఁ
దోయి నిడువాలుఁగురుల్ .. విజ. వి 2. 46.

వట్రువ వి. వ్యంజనముతోఁ జేరిన ఋకార చిహ్నము.
గీ వట్రువయు ద్విత్వమును గల వ్యంజనంబు,
ప్రాసమై యుండునెడఁ బెఱప్రాసములకు, వ్యంజ
నంబు సమాక్షరంబై నఁజాలు, వాని పై
నేస్వరం బైనఁ బూనవచ్చు అప్ప. 3. 293

వి గుండ్రము, వర్తులము
సీ. నడుము వట్రువగాఁగ వెడఁదయై కఱకెక్కి
యొప్పార వెలసి పేరురము దనర హరి.
పూ. 6 177

క తూమెఁడు రసమునకుం దగ, వామెఁడు
పుండ్రేక్షులతలు వట్రువగలతా, దామములఁ
గట్టి హర 2 9

క అనుటయు రసలింగము నిడు, తనవట్రువ
ప్రేఁపసజ్జ దంతపుబరణిన్ . మనుచ. 1. 78.

క్రి వి గుండ్రముగా, వర్తులముగా.
ద్వి మరఁటి వట్రువగాలి సుడియంగఁ ద్రిప్పు
హరిశ్చ. పూ 782

వట్రువముస్తె వి చక్రల (వ్యు. వి.) (శ ర)

వట్రువసుడి—వట్రువ, వట్రుసుడి (శ. ర.)

వట్రుసుడి—వట్రువ వి వ్యంజనముతోఁ జేరిన ఋకారమునకు గుర్తు
గీ కొమ్ముత్రిశ్రకారలు మఱి ద్వివర్ణమ్ము లగుట,
వానియెడమవి గురువులు వట్రుసుడులు,
ప్రాణములు గాన వానిడాపలను గల్గు, నక్క
రములెల్ల లఘువులు నిక్కముగను. అప్ప
4 49.

http://teluguthesis.com/index.php

వఠర వి. (వటర?). సమర్థుడు, నేర్పరి.

ద్వి వఠరవై కొంచెపువారిపైఁ జూపు, వటన
మామూందఱ నడవ దెల్లపుడు .. ద్వి భాగ.
8 స్కం.

('రవర' కు మాఱు రూపము. శ. ర.)

వరరము సం వి అ పుం నీటికుండ.

వరరుఁడు సం విశే అ ఆ అ 1 మొద్దు, మంద బుద్ధి, మూఁఢుడు 2... దుష్టుఁడు

వి ఆ పుం 1 బుద్ధిహీనుఁడు, అవివేకి, మూర్ఖుఁడు.

2 శఠుఁడు, దుష్టుఁడు. 3 వైద్యుఁడు

వఠారి–వటారి విశే సమర్థము.

సీ. మకరంద మాని మైమఱచిన గొనయంబు వెడ
మ్రోయఁ గడివోనివింటితోడ, జలజ కేసరరాజిఁ
జల్లెడు మూఁకగా దాఁటు వఠారిరథ్యముల
తోడ, .. శీ ... నిండునెలతోడ వలరాజు
నిర్జరేంద్రు, సఖకు వేతెంచె భుజబలోత్సాహ
మెసఁగ ఉ హరి. 2 194

వడ¹ వి 1 వేఁడిమి, పరితాపము

సీ అడరునిట్టూర్పులు వడచల్లఁగా ముక్కు పుటము
లొండొంట నుప్పొంగి తనర . హరి ఉ.
9. 225.

వ సత్యభామ సానూయంబుగ వాసుదేవున కిట్ల
నియె.

క కలిగె నొక జాంబవతి వెన్నెల వడఁబడె దేల
వలపు నీతల వేగెన్, బులియకు వేసవతులుగల,
పొలఁతులచే పాటువడక పోరా దనియెన్.
ఉ. హరి 3. 115.

సీ ఉడివోనివేఁడినిట్టూర్పుగాడుపుల బల్ వడలఁ
గెంజిగిమోవి వాడువాఱ . నీలా 2. 83.

మ. కమలాప్తోన్న మదంశుజాలములు దిగ్భాగం
బులం గ్రమ్మినం, గుముదాంతఃస్థితలక్ష్మి యెండ
వడసోఁకుల్ సైఁపఁగాలేక పత్రముల న్మాటుగఁ
జేసి కప్పుకొనియెన్ ... పారి. 2. 68

2 వేఁడిగాలి

మ. స్ఫురదారణ్య మహీధరాపరసముద్భూతోగ్ర
జీవానలో,త్కరవిస్ఫారశిఖాలిఁ గూడి ... ప్రేచ్చె
వడ... లోకుల్ భీతిఁ గంపింపఁగన్ కు. సం.
6 793

3 తాపము.

ఉ ...నృపాలతనూజుఁడు చిన్నవోయి మ,ధ్యం
దిన వేళ ... అగళపూరిత తోయమందుఁ
దృ,ప్తిం దురగంబుఁ దాను వడఁదేఱి మహా
తపభీతి నయ్యెడన్. విక్ర 3 77.

సీ వేఁడిమి వెదచల్లు వెన్నెల వడకునై చెయ్యి
మోమున మాటు చేసికొనుచు .. యయా.
5 118.

ఆ వేల్పుగట్టుగవుల వెలువడి వడదేఱఁ జదలు
వాఁకనీట జలకమాడి ... పారి. 4 44.

4 శ్రమము, బడలిక

క .. కవేర దుహితృ మ,రాళీధ్వను లెపఁగు
గాడ్పు ప్రతివడ యుడిపెన్ ఆము 6 92

ఉ తేలెడు కన్నుదోయి వడదేఱెడు ముద్దుమొగంబు
సారెఁ గై, వ్రాలెడు గొప్పకొప్పు వసివాడెడు
నన్నువగౌను కాఁకలం, దూలెడు లేఁతమేను
వయి తొట్రిలు నమ్మగవాలు . పాండు.
3 65.

వ. వెండియు నక్కుండలికళయనుండు ... భీతుల
వడఁదీర్చుచు నూతులఁగడతేర్చుచు .. ఉ రా
2 61.

5 ఆఁకటిబాధ, క్షుద్బాధ

చ .. ఇప్పుడొక కాటియచే వెతఁజెందివాఁడ
వి,ద్దినమున నీకుఁ గల్గు వడఁదేఱఁగఁ గర్కరికా
ఫలావళుల్. శుక 3. 417.

6 దప్పి, దాహము.

చ. తొడిఁబడ నమ్ము యక్క యని తూలుచు దీనత
దోయిలొగ్గుచున్, వడమఱి తేఱఁ దేఱ వల
వాక్యము లెన్నక ఆము 2. 59.

చ చెలినుమోవిపానకముచే వడఁదేఱక మోము
మోమునం, బలుమఱు జేర్చి.. ఉ రా 3. 122.

రగడ కొడిసె తింత్రిణీకులము విదిర్చె, వ్యడపింది
జనావళివడఁ దీర్చెన్ ... బహు 2 13.

7 హిమము, మంచు

ద్వి. మడువులలోన హేమంతకాలమున, వడఁజల్లు
తఱిఁ బంచవహ్నిమధ్యమున ,.. ద్వి. పరమ.
2 50 పా. 16 పం.

http://teluguthesis.com/index.php

విశే ఉష్ణము, వేఁడియైనది (చూ వడగాలి)

జ వడఁబలి, వడగాలి, వడగోము, వడదాఁకు, వడఁదేలు, వడపప్పు, వడపిండె, వడముడి,

వడ² వి గారె

సీ పొల్పు మాషాపూపము వడయనంగను అం భా 2, 255

సీ ఖండశర్కర జున్ను కండచక్కెరలు దోసెలు వడత్సెమెపాసెములతోడ భీమ 1 60

2 మిరెపకాయలు లోనగు సంబారువులు చేర్చి చేసిన గారె.

సీ కలవంటకము లిడ్డెనలు వడ లప్పము లతిర సమ్ములు తేనియలు ఫలములు ఉ రా, 6 122

మ కలమాన్నంబులు పప్పు లప్పడములున్ గారెల్ వడల్ బూరెలున్, ఫలముల్ చక్కెర లుక్కెరల్ సిగరలుం బచ్చళ్లు సద్యోఘృతం, బులుఁదేనెల్ పరమాన్నముల్, పలురసంబుల్ కూరలు నమ్మన్నగాఁ, గల నానావిధభక్ష్యభోజ్యములు వేడ్కన్ సీతవడ్డించినన్ సమీర 5 115

వడ నం వి అ స్త్రీ భక్ష్యవిశేషము, గారె

వడంబలి వి (వడ¹+అంబలి) ఒక విధమైన అంబలి, తాపమును పోఁగొట్టునట్టి అంబలి

వ ...పుండ్రేక్షురసపానకంబులు వడఁబలి బేడలు వేపుడుసెనగ లనుపగుగ్గిళ్లు .. ప్రబంధ 112

వడఁకాడు అ క్రి (వడఁకు+ఆడు స్వార్థమున) కంపించు, వడఁకు

క సమరాంగణంబు కడుఘోరముగా నిరువాఁగుఁ బోరు రభసంబున ది, క్కుమితి వడఁకాడె భార. భీష్మ 2 290

క వెడవిలుతుకీర్తిజాలము, వడువునఁ జంద్రాతపంబు వాలుటయును ము,న్నడుకెత్తివడెంత ముతో, వడఁకాడెడుధైర్య మెడల వగలఁ బొగులుచున్ భా రా. యు 38.

క వెలఁదికి మన మొనరించెడు, చలువలు దవి మేనినైన శైత్యము నొందున్, బలుకులు వేయును నేఁటికి, వలిగొని వడఁకాడుచుండు వైశ్వానరుఁడున్ పి శకుం 3 45

శా . వహ్నాయ, త్యంతంబున్ శిశిరత్వ మొంది నను గోత్రాళుల్ వడంకాడినం, గుంతీసూనుని చేతఁ గర్ణన కనిం గోళ్ళాటు వాటిల్లునే భార కర్ణ 3 275,

వడఁకు-వణఁకు (రూ వడంకు) అ క్రి. కంపించు

సీ పడఁతి సీకరములుపట్టంగఁ దివిరి శంకించి వడంకెడుఁ గేలుసూడు భార విరా 2 47

ఉ ధాక నరాతు లెల్లను వడంకుచుఁ గప్పము తీక యానతు, ల్గాక విప్ర 1 43

క మేను గరుపాఱఁ దమి న,మ్మౌని జపముఁ దపముఁ దన్ను మఱచి యనంగ, గ్లానిఁబడి కదిసి వడఁకుచు, హీనస్వర మెసఁగఁ బ్రోవవే నన్నను చున్ మనుచ 6 34

క. ఉసు రసురనుచుం బొరలును, గసరును బన దటిఁగి వెసను గడగడ వడఁకున్ ... నీలా 2. 84

వి 1 కంపము

సీ వైవర్ణ్యములు సెంది వడఁకులు దొడరి యశ్రులు జాటి గద్గదికలు కడంగి .. హరి పూ 8 183

సీ చిలువమేపరి పుల్గు బలు చట్టు పలఁబుట్టు గాడ్పుచే నొదవిన కాళ్లవడఁకు ... ఉ రా 2 214

మ బెరసె న్మేన నిగిడ్చినట్లు వళు లుబ్బెన్ దుర్బలాంగంబు లం, కురము ల్వ్రాసె రదంబు లంఘ్రులవడంకు ల్దిఱ నాలారులై ... పారి 5. 46

క. శిశిరమరుదెంచె నంతట, నిశలాయతగతివహించె నెత్తమ్మితెగల్, కుశలత డించె దినంబులు, కృశియించె వడంకుముంచె నెల్లజనములన్. ఉ. రా 5 279

సీ వడఁ కనఁ గంపాఖ్య యడరును ... అం భా 1 143

2 హిమము, మంచు.

(చూ వడఁకుగుబ్బలి, వడగల్లు.)

జ వడఁకాడు, వడఁకుఁగొండ, నడఁకుమల, వడఁకుగుబ్బలి, వడఁకుమెట్టు, వడగల్లు, వడగవ్వ, వడవడఁకు, వడవడఁకులుగొను

వడఁకుఁగొండ వి (వడఁకు+కొండ) చలిమల, హిమవత్పర్వతము

http://teluguthesis.com/index.php

ఉ ...కయ్యపుం, బబ్బము లాచరించు మునిఁ జాలఁగఁబట్టివడంకుఁగొండ పేరుబ్బడఁగించి ... రామా 1 26

వడఁకుమల వి (వడఁకు+మల.) చలిమల, హిమవత్పర్వతము

మత్తకోకిల .. మరుమేపుకందొర మామగా, నేటి నీటి తపంబుచేసెనొ యీవడఁకుమలంచుఁ దాఁ, మాటికిం గొనియాడుచుంజని మన్న జేఁడట ముందటన్ యయా 2 41

వడఁకుగుబ్బలి వి (వడఁకు+గుబ్బలి). చలిమల, హిమవత్పర్వతము

సీ కలశ పారావారకన్యకామణి వాఁగఁ గమ్మ దమ్మివసించు గట్టువట్టి, వడఁకుగుబ్బలి రాచవారి కుమారి నా సింగంబు నెక్కెడు సింధుతనయ.. వరాహ 9 58

సీ తనమేను గరుపారఁ దమి మీఱ శశిధారి వడఁకు గుబ్బలికన్నె వడఁకుఁదీర్ప. ఉ రా 2 28

క ఉడుగక పొడమెడుభయమున, వడఁకుల గుబ్బలికుమారి వడవడ వడఁకెన్. హర 7 78.

వడఁకుమెట్టు వి హిమగిరి.

మ. పడవాలున్ ఘటియింపు మంచు దివిజుల్ ప్రార్థింప నవ్వహ్నియుం, దొడుకుం దత్తడి జోదుతేజము సుధాంధోవాహినీవారి నిల్పుడు నయ్యెఁబు వడంకుమెట్టకడ ఝల్లుందార్ప నా ఝల్లునం, బొడమెన్ చం. రా 3. 6

గీ చారు లెఱిగింప వింటి దుర్వారభయద, మైన యీ వార్త నీవుఁ నా యాజ్ఞవడసి, తడయకించుక యిప్పుడివ్వడఁకుమెట్ట, దొర గడియ నేఁగి నీ నేర్పు కరము మెఱయ. పి. శకు 1. 236.

వడఁబోయు సం క్రి (వడియన్+పోయు,) వడిఁ గట్టు, వడియఁగట్టు (శ. ర)

వడగల్లు వి జౌ (వడకు+కల్లు) బ వడగండ్లు, వడగండులు. వర్షోపలము, వానకురియునపుడు పడెడి రాయి , వానరాయి

మ వడి నమ్మేఘచయంబులం దొరఁగు దుర్వారాద్భుతాసారముల్, వడగండ్లుం దెరయంగఁ దీవ్రవిసరద్వాతూలుతోఁగూడి... హరి.పూ 7, 164

చ తరుణులు చంచలాలతలు తత్కరఖాండని కాయ మంబుదోత్కరములు పాలుఁ దేనెలు ఘృతంబులు వాస లఖండ ఖండ శర్కరలును ద్రాక్షపండ్లు వడగండ్లును శోభనభుక్తి వేళ దొల్కరిసమయంబు పేరెలమిఁ గైకొనకుండునె భోక్తృసస్యముల్ నైష 6 121.

వ అప్పటప్పటి కుప్పతిల్లు కప్పురంపుటురవడి వడగంటి చాలునేలుకొన ... సమీర 6 152.

క పుడమిఁ దనయాజ్ఞ సేకొని, నడపిన దంపతుల మీఁద నలి మరుఁ డింపేర్పడఁ బుష్పవృష్టిఁ గురిసిన, వడువునఁ దొలువాన గురిసె వడగండుల తోన్. కు. సం 8 855

సా దరిద్రుఁడు తలఁగడిగిన వడగండ్లవాన

వడగవ్వ వి (వడఁకు + గవ్వ) మత్స్య విశేషము. (శ ర)

వడగాలి వి (వడ^{1} + గాలి) వేసవియందు పడమర నుండి వీచు నిప్పుగాలి

సీ వడగాలియైన నప్పడఁతియూర్పులచెంతఁ బరఁగిన మలయాద్రి పవను బోలు భా రా అర 278

సీ తనలోన బడబాగ్ని దరికొని మండియు వడగాలి మీలపై సుడియనీక .. ద్వా. 2. 190

సీ పగలింటి . , వేసవి వడగాలి నోసిన లేఁదీఁగ క్రొక్కారుఁ గని మవ్వమెక్కునట్లు. కు సం 7 897

వడగొను అ క్రి (వడ + కొను) వేసవిని వీచు నిప్పుగాలిచే తాపమునొందు

ఆ. అకట మనము వచ్చినది గడుదవ్వు నేఁడప్పురంబు సొత్తమని తలంచి, తఱిమి నడచితిమి లతాతన్వి యిది వడగొనియె మోచితెమ్ము కొంతదవ్వు. భార. విరా. 1 151

వడచే—వడుచే స క్రి. (√ వడియు) పోయు, కార్చు (శ ర.)

వడదాఁకు అ. క్రి (వడ + తాఁకు) నిప్పుగాలి సోఁకు

క కొండవడ దాఁకి వాడి యొకొండును దెస లేక యేడ్చు కోమలతను నాఖండలసమానుని శిశువు, నిండినకృపగోరి చేరి నెఱినంబుదముల్, హరి. ఉ 9 9

http://teluguthesis.com/index.php

క ఉడురాజదీధితులఁ దిరు, గుడువడి తపియించుచును శకుంతల యుండెన్, బుడమి జనంబులు వెన్నెల, వడదాఁకనుమాట నిక్కువం బై యుండెన్ పి శకు 3 174

వడఁదేఱు అ. క్రి (వడ1+తేఱు) శ్రమనొందు.

ఉ తేఁకువ దప్పి దప్పి వడదేఱెడుఁ గన్నులు మున్నువంటియా, తూఁకువ లేక మేను గడుఁ దూలియయున్నది పి శకు 3 69

వడదోలు వి (వడము+తోలు) 1 గవుండ్లవాఁడు మొలకు కట్టుకొనెడు నిడుపుతోలు.

క మోకును నిచ్చెనయును దా, టాకులబందంబు మెత్తవగువడదోలున్, జోకగు కత్తుల దొనయును, దూకంబునఁ బూని నిల్చెఁదొయ్యలి యెదుటన్. సురాభాం 58

మ మొలచుట్టున్ వడదోలు .. తనరఁ బ్రాతః కాలమం జెప్పుడున్ . చెన్న 5 252

2. వేఁటకాఁడు శరీరమునకుఁ గప్పుకొనెడు నిడుపుతోలు.

క. వడతోళ్లను ముప్పిళ్లను, నడిదంబులు వెడఁదవాతియలుఁగుల పొదలున్, దడవిండ్లుఁ బందిగోళ్లును, గెడలుం ధరియించి శటులు కెలఁకులఁ గొల్వన్ భల్లా 3 (శ ర)

వడప వి కొబ్బరి మొ చెట్ల మొదళ్ళను చుట్టియుండు వలవంటికప్పు (బ్రౌ ని)

వడపప్పు (వడ1 + పప్పు) శ్రమపరిహారార్థమై నానఁబెట్టిన పెసరపప్పు

సీ . కప్పులేటిన వడపప్పుతోడ .. అము 2. 73.

సీ బడలినవారికి వడపప్పు పానకా లనఁటి పండ్లోపినయన్ని గలవు ప్రబంధ 57.

వడపిండె వి (వడ^1+పిండె) 1 తాపము తీఱుటకై వాడెడు ఊరఁబెట్టిన మామిడిపిండె.

చ. అరుణగభస్తిబింబ ముదయాద్రిపయిం బొడతేరగిన్నెలోఁ, జెరుగును వంటకంబు వడపిండెలునుం గుఘువంగఁబెట్టి . . కాశీ 4 114.

(వడపిండెలను విశాఖమండలమున నీరు కాయలందురు)

చ. పలుచని యంబళుల్ చెఱకుపా లెడనీళ్లు రసావళుల్ ఫలంబులును సుగంధిశీతజలమ్ముల్ వడపిండెలు పీరుఁ జల్లయున్ . . అము. 1. 81

రగడ కొడిసె తింత్రిణీకులము విదిర్చెన్, వడపిండె జనావళి వడఁ దీర్చెన్ బహు 2 13

2 వేఁడిచేత రాలిపోవు పిండె. -

క పల పలుమాట లనిమిష,పాలక యెల్లింట వేఁట ఫలియించు తదు,త్తాలతపఃకల్పకమున, రాలెడు వడపిండె నీదురాజ్యం బనఁగన్. కవిక. 6 42

వడపు వి కొండపై పణుకుక్రింద నుండు గుహవంటి చోటు (బ్రౌ ని)

వడపోయు స క్రి. (√ వడియు) వడియఁగట్టు, నీళ్లు లోనగునవి గుడ్డతో తేర్చు

వ వడపోసినట్లున్న వెన్నెలనిగ్గు నాటుకొన్నట్లు విరహపాండురంబగుతనువు తనపయిం జేర్చుకొని మృ వి 2 84

వడభి సం వి ఇ ఈ స్త్రీ - వలభి.

వడము వి దండ

సీ ముత్తియములు, కట్టువడంబులు గట్టినూళ్లను సుద్ది సరితీఁగె మినుకులు సందిదండ,లు ఉశకు 3 77

ద్వి తిరముగా నిడుపట్టైతిరునామములును, దిరుమణివడములుఁ దిరుచూర్ణములును,... ద్వి పరమ 3 187 పా

జ . వడదోలు.

వడముడి వి (వడ^1+ముడి) (శత్రువులకు) తాపము కూడించుచోటు, భీముఁడు

సీ. వడిముడియును నీవు వాయువాసవుల శక్తులు ధరియించిన దుర్జయులరు భార శాం. 1 140

క. వడముడి యరిగినతెరు వే,ర్పడఁ గని వేవేగ రథము వఱపెం గదియన్

వ ఇట్లు భీమసేనుఁ జేరంబోయి ... భార భీష్మ 2 368, 369.

సీ పెనఁగి వాయుతనూభవుని నివ్విధమ్మునఁ బడవేయ నవ్వడముడియుఁ గినిసి . జై . భా. 2. 85

వడలు అ క్రి పుష్పాదులువాడు. (శ ర , బ్రౌ. ని)

వడవడ వి. వడఁకుటయం దగు ననుకరణము

http://telugutHesis.com/index.php

గీ. ధూళి పెల్లుగ నెగయంగ నేల గోడి, వడఁగఁ
జనుమూఁకఁగని వడవడ వడఁకి... భార విరా
5 286

క. వడవడ వడఁకుచుఁ గ్రమ్మఱ, నడుగుల పైఁ
బ్రాలి యీ మహామతి యే నెక్కడ కర్మశేష
మెక్కడ, నెడలింపఁ గదయ్యె దురిత విషనిధి
వలనన్. భోజ రా 3 87.

గీ. గొలగొలం జను పందుల ఘుర్ఘురంబు, బెడి
దములఁ బుడమియు వడవడ వడఁక. నెపుడు
నెడయాని చీకట్ల నివము గొనుచు, నొంటిఁ
జొర రానియట్లుగా నుండె మఱియు యయా
1 44

వడవడఁకు వి (వడఁకు+వడఁకు) మిక్కిలి వడఁకుట.

సీ వడఁకనఁ గంపాఖ్యయడరును వడవడఁ కిన నతి
కంపంబు దనరుచుండు ఆం. భా. 1 153

(చూ వడవడఁకులుగొను)

వడారము క్రి విశ బొత్తిగా (శ ర)

వడవడ(ణ)ఁకులుగొను అ క్రి. (వడఁకు+వడఁకు+కొను) మిక్కిలి వడఁకు.

క కుడిచేత మాంసఖండము, లెడ కేలను మద్యరస
సహితమగు కంచుం, గుడుక యు ధరించి ముద
మున, వడవడఁకులు గొంచు నతఁడు వచ్చెం
గుడికిన్. శివరా. 4 38

వడసాలె వి తంతువాయ భేదము, సాలీలలో నొక తెగ

వ .. కమ్మరి వడ్రంగి కాసె కంచర యగసాల
వారును అణికారి వడసాలె సాలె సాతుసాతీన
సాతాని కటికవారును ... హంస 3 28

వడి1 వి 1 వేగము.

చ. . వడిగొని వార్ధి నిట్లు దరువం దరువన్ విష
ముద్భవిల్లి ... భార ఆది. 2 15

క. ఆ రథనివహంబులు న, వ్వారణములుఁ దెరలి
మరలి వడిఁ బఱచుటయున్. భార. భీష్మ 2
294

ఉ ... కృతాభ్యసనలౌటను దంతపు మెట్ల వెంబ
డిం, జేవడి వీణె మీటుటలు.. ఆము 1 62.

(చేవడి—చేతివేగము.)

క. కావేరి దరులు గట్టంగ, వేవే పల్లవుండు దవదు
వెట్టికి రామినిం, ధా ఘానినుదుటి కనువోం,గా
వడిం గరికాలవిభుండు గాలం దుడిచెను
కొణిదెనశాసనము శ స. 1146

2. శౌర్యము

చ ... ఎంతయు భీతిఁబొంది రా, హరియు
నరుండు గర్ణువడి కంత విఘాతృఁడు దప్పె వాని
కిన్. భార కర్ణ 3 377

క. ఉడుపతి దరమిన వడిచెడి, గుడిగుండంబుల
మరుంగుగొని యలశశియున్, బడమటి కరిగిన
వెనుకను బడి చను తమమనఁగ నీడ ప్రాగ్దిశఁ
దిరిగెన్ రా వి 3 22.

సీ విభవంబు గలనాఁడె వెనువెంటఁ దిరుగుట వడి
యున్ననాఁడె మావార లనుట రామ శ
77.

3. శక్తి, సామర్థ్యము

క తడిగంట నెపుడుఁ దఱుఁగక కడి దఱుఁగఁగ
వడియుఁ దఱిఁగి గాసిం బుడమిం, బడినఁ గన
రాక మంచపుఁ, దొడుగఱ్ఱలె రట్టె రుజలతో
నేమందున్ మనుచ 3 131

శా అన్నా నే ముదివాఁడ లేవ వడి లే దెందెందొ
నీ వేఁగఁగా, సన్నాహంబున వచ్చినాఁడవు
గదా .. సమీర 7 65

ద్వి దడదడఁ దాఁకుచుఁ దగులుచు మతికి, వడి
దెచ్చుకొనుచుఁ బోవక నిల్చి కొనుచు ..
పండితా వాద. 202

4 తైక్ష్ణ్యము

క ఎండవడిచేత వాతెఱ, యెండ వడి న్నడచి
మారు తేరితలహరి, మండలతాండవఖండన,
పాండిత్యమునం దనర్చుపాలేటిదరిన్ పరమ
4 223

5 కాలము

సీ వడిసావి యెఱుకు విన్బడి గంటబలుమబ్బు
కొకుల్ గుంపుల కిడ్డ కొఱుకులనఁగ .
చంద్రా 5 52

క ఇంత యెఱుంగవు సైన్యము, లింతవడిం దలలు
చీరి లెఱుఁగక మోహా, క్రాంతంబు లయ్యె ..
భార విరా 5 215

సీ పల్లభ చూచితే వైధవ్య మొక్కింత వడియైనఁ
గైకొన వలసె నాకు .. భా రా. యు 392,

http://teluguthesis.com/index.php

క. వెడఁగు వడి యచటఁ బెద్దయు, వడి నిలిచి తలంచుకొని యవశ్యంబును నిప్పు డితనిఁ దెగఁ జూడక చొప్పడునే యావిప్రశిశువు ప్రాణం బనుచున్ నిర్వ 10 78

సీ ఇందిరాధిప వాకు నింక నొక్క విచిత్ర రూప విలాసంబు చూపుమనినఁ, దాపసోత్తమ వన్నుఁ దప్పక యించుకవడిఁ జూడు మన మౌనివరుఁడు నట్లు, చూడంగ... వరాహ 9 111.

(కాల మనునర్థమునం దిది ఇంచుకాదిశబ్ద పూర్వకముగానే ప్రయోగింపఁబడు ఉదా ఇంచుకవడి)

6 దారము మొదలగువాని పిరి.

సీ నులిగొన్న చెలఁది పుర్వులనూలివళ్లునా నమరెడు ముడుతకన్బొమలవలన... కళా 3 83

క. వడి దారము చెవులుం ద్రొక్కుడు పలకయు దిండు కదురు గుంజులుమం ద్రొక్కుడు బొమ్మ యునుం ద్రిప్పుడు, పుడకయునుం గలుగు రాట్నములు గైకొనుచున్ శుక. 2 419.

చ కాటిసెన్నడుము బిగించి పొగజతనంబునఁ గైఁగరమంటి మీసముల్, వడినిడి యంగి చేతు లెగవైచుచు వచ్చి రమాత్యు లత్తఱిన్ ... రా వి 5 37.

7. పురిబిగువు. (శ ర.)
8. పురిబిగువుఁ బడుచిక్కు. (శ. ర.)
9. వడియఁబోఁత

ద్వి కడివోనివసన్నిటఁ గడుఁబెక్కుమార్లు, వడులు దేరిచి మించ వాసనంగట్టి, నవనీతంబు చాయఁ, గలిగి వెన్నెలసోగకణికలో యనఁగఁ, దెలివొందు నిడువాలు తిరుమణుల్. . ద్వి పరమ 188. పా. 10. పం

10. కొన్నియెడల నిది వాక్యాలంకారముగా నుపయోగింపఁబడును.

సీ వాహినియగు దానివడి మూఁట గుణియింపఁ బ్రుతననాఁ బరగు . . భార. ఆది 1 80

విశేష ప్రయోగములు

1. వడిగుప్పిగంతులు. బ బాలక్రీడా విశేషము

సీ వామనగుంటలు వడిగుప్పిగంతులు చెఱకుల పందెముల్ చిమ్మఁబాయి . హంస. 3 146.

క్రి. విశ. వేగముగా.

చ కడుపున శూలమెత్తి వడి గాసిలి ప్రాణము లేఁగువట్లయై, తొడిఁబడ హంస 1 254

జ వడికట్టు, వడికాఁడు, వడికాలము, వడిగలతనము, వడిగలవాఁడు, వడిగొను, వడిగోలువు, వడిచుట్టు, వడిపెట్టు, వడియెక్కు, వడిపడు, వడివేయు

వడి^{2} వి (సం వళి. - ఛంద) — యతి.

చ వడియును బ్రాసము న్గణము వర్ణ వలర్థము శబ్ద మొప్పునే, కడమయు లేదు మత్కృతికి రుక్మా 1 27

వడిఁగట్టు స క్రి (వడియన్ + కట్టు,)(శ ఒడిఁగట్టు) (ఒక పాత్రముఖమున గుడ్డకట్టి నీళ్లలోనగు ద్రవ పదార్థములను) వడియుఁబోయు (శ ర) సిద్ధపడు అనునర్థమున ఒక కవి 'ఒడిఁగట్టు'నకు అపరూపముగా దీనిని ప్రయోగించినాఁడు

క గడిదేఱి జారవిద్యకు, వడిఁగట్టి దురంత కంతు వనజశరాళిన్, బడఁజాలనికతమున నావడువున నత్తొగటి బోటి వర్తిలఁ దొడఁగెన్ హంస 2 25.

వడిఁబెట్టు స క్రి (వడియన్ + పెట్టు) పాత్ర ముఖమున గుడ్డకట్టి నీళ్లలోనగువానివి వడియఁగట్టు

చ మానసంబున నెలకొన్న క్రోధరసమున్ వడిఁబెట్టుచు నున్నకైవడిన్ . పారి 1. 113.

క మడుగులు బావులు కొలఁకులు, వడిఁబెట్టిన యమృతరసము వడువున నిండా, రెడు నిర్మల జలములచేఁ గడు రమ్యంబయి జగతి నెగడు పొగడొందెన్ భోజరా 3 185.

సీ. వడిఁబెట్టిలోఁ జెఱకడము సాఁబాలూన్పఁ జెలఁగు సంబారంపుఁ జింతపండు... ఆము 2 97

వడకట్టు వి (√వడి1) కుండలపై నిర్మించు నకిషీపని.

గీ తిత్తిపూదెలు కులుకులు త్రేటగట్లు, గెఱల మురువులు వడికట్లు కిఱుదుకట్లు, బొద్దు టీనలు నునుపులు మొదలుగాఁగఁ, బనులు నిర్మించుఁ గుండలపై నతండు హంస. 5 18

వడిఁకాఁడు విశ (వడి^{1} + కాఁడు.) 1. వేగవంతుఁడు 2. శౌర్యము కలవాఁడు. (శ. ర.)

వడికాలము వి. (వడి^{1} + కాలము) వేసవి.

http://teluguthesis.com/index.php

క తొడిగినపాముల విసమును, మెడవిసమును నొసలిచిచ్చు మెట్టులవడియున్, ముడివడఁగా వడికాలము, గడవుట కడునరిదియయ్యెఁ గఱకంఠునకున్ ద్వా 9 13

వడిగలతనము వి (√వడి^{1}) శౌర్యము, శూరత్వము

క. వడిగలతనాన నీగిన, విడిముడి పసఁ బ్రాభవమున విజయనగరిలోఁ, గడునెన్న నేర్చఁగలమేల్, నడకలఁ బెదవేంకటాద్రినరవరుఁ డొప్పున్ రాఘవ పీఠి 1 37

వడిగలవాఁడు వి (√ వడి^{1},) శూరుఁడు.

సీ వడిగలవారిని బడబాది బలమిట్లుగడలఁబోవఁగ నీక నడపుదాత . రా వి 5 8.

(ఇచట సముద్రపరముగాను రాజును శ్లేషించినాఁడు.)

వడిగొను అ క్రి (వడి^{1}+కొను.) 1 వేగముగలుగు, త్వరపడు

చ. వనజాయతేక్షణునిమట్టఁదలంచి మహోగ్రహుంకృతుల్, వడిగొనఁ గొమ్ము లొడ్డికొని వాతులువిచ్చి ఖురాగ్రపాతనం, బుడమిఁ బగుల్చుచున్ హరి. పూ 6. 87.

క ఎడఁబడక యహోరాత్రులు, వడిగొని చదివింప నిట్లు వలయునె శిష్యుల్, గడునిద్ర లేమి నెంతయు, జడమతులై చదువుదప్పఁ జదువుచు నుండన్ శార. అర 3 288

2. మెలిగొను.

'వడిగొన్న సకులతో' క్షేత్రయ (శ ర.)

3 వడియు, కాఱు, స్రవించు

వ మృదుదళపుటాంతరంబుల వడిగొనిన తేటతేనియన్ . వసు. 4 23.

వడిగొలుపు(ల్పు) స క్రి. (వడి^{1}+కొలుపు) వడిగొనఁజేయు, మెలిపెట్టు, వడివేయు.

మ బలుమీసల్ వడిగొల్పుచున్ బిగువుతోఁ జాల స్త్యుఁడు. ఉ. రా. 5 200

పీ వడిగొల్పి యొక కేల ముడిచిన క్రొమ్ముడి గొబ్బునఁ గటిఁ జుట్టుకొన్న చేల,ము ... కాళ 1. 47

వడిచుట్టు వి. (√ వడి^{1}) చిక్కు, ఇక్కట్టు

ఉదా. ఈమధ్య వానికి చాలవడిచుట్లు వచ్చినవి,

వడిపె(వె)ట్టు స క్రి 1 మెలిపెట్టు

ద్వి గొనకొని వడిపెట్టు కోకచందమునఁ, బని లేని నెఱసులు వట్టఁదొడఁగె . హరిశ్చ పూ . 1423

చ. చెలఁగికటారి చిత్తరము చిమ్మ వికారపు నవ్వ నవ్వుమీసలు వడిపెట్టు నూరక మజాయనుఁ దన్నయంబు విక్ర 8 18

సీ తఱితీపు పుట్టించి తక్కుచేకానెల్ల వడివెట్టిరాఁదీయువారిఁ జూచి విప్ర 4 16

వ కొటికత్తెలు పుడికినం దేఁటిదాఁటునకు నెరసులేకుండ నొడికంబుగా వడివెట్టిన తావికుప్పలం బోలె నొప్పి పూచినయశోక భూజాత పోతంబులును కేయూర. 4. 50

2. నులుము

సీ గీ అలుకచేనుండ బుగ్గలు నులిమి తిట్టి, తొడలు వడిపెట్టి కోదండ మదరఁ గట్టి, రెట్టలెగఁబెట్టఁ బట్టించు రేపుమాపుఁ, గొట్టిబెట్టుగ సజ్జన కోలదెగను హంస, 3. 141

వడియఁగట్టు స క్రి (వడియన్+కట్టు శ ఒడిఁగట్టు) వడియఁబోయు. వడిఁగట్టు

సీ తగువాసనావాసితములైన పద్వళ్ల వడియఁగట్టిన యానవాల పెరుఁగు విక్ర 4. 188

వడియఁబోఁత వి (√ వడియఁబోయు) వడియఁబోయుట (శ. ర)

వడియఁబోయు స క్రి (వడియన్+పోయు.) బియ్యములోనగువానిని కడిగి నీళ్లుపోవునట్లుంచు. (శ ర)

వడియము వి (సం వటకః) (ప్రా వడయ) వటకము, భోజనములో నంజుకొను వ్యంజన విశేషము

చ నాలుగేన్, పొగపిన కూరలు వ్వడియముల్ వరుగుల్ పెరుఁగుల్ ఘృతప్లుతిన్ ఆము 1 80

వ . పచ్చడులుం గిచ్చడులును బజ్జులుం గిజ్జులును వడియంబులు గిడియంబులును. . కాశీ 7 185

వ వఱుగులు వడియంబులు పెరుఁగువడియంబులు .. హంస 1. 105

http://teluguthesis.com/index.php

వడియు అ క్రి. 1 కాఱు, స్రవించు

క. అత్తఱిఁ గడుఁ బెల్లుగఁ గ్రొన్నెత్తురు వడియుటయు నతఁడు నిర్భరమూర్ఛాయత్తుఁడగుడు .. భార కర్ణ 1 196

చ కడఁక దలిర్ప నీవు మధుకైటభదైత్యులఁ జక్రధారచే, మెడలు దెగంగ వ్రేయునెడ మిక్కుటమైన తదీయరక్తముల్, వడిసిన యోడికల్ నెరయ వ్రాసిన లత్తుకభంగిఁ జోద్యపుం, దొడవుగ నొప్ప నీతొడవు తోరపుటొప్పుఁ దలంతు మీశ్వరా నృసిం 3 33

క ఆడినఁ గూడినకిముకన్, వీడినజడముడియుఁ బొగలువెడలినచూపుల్, పోఁడిమి గోను నిట్టూర్పులు, వాడినడెందమును మేనవడియు చెమరునై. పాండు 5 204

సీ కుచసురాద్రి గరంగె ఘోర తాపార్చినా వడియు పుప్పొడి తోడివలపుఁజెమట వసు 3 110

క గడగడ వడఁకుచు నశ్రులు, వడియఁగఁ జేదోయి మొగిచి స్వామీ కోపం, బుడుగుము శాపంబునకున్, విడుమర యెన్నఁడగుఁ జెప్పవే కృపతోడన్ భోజరా. 6 249

క. తలిరులతుదఁ జినుకులు జల,జల వడియఁగఁ దడిసి మెలఁగు చలికరువలి ను,న్పొలపమున విరియు పరువపుఁ, దొలుమొగడల వలపుదెలుపు తోటలలోనన్ పారి 5 103

2 ఇంకు, శోషిల్లు

సీ దళితారిరక్తాపగలు నిండి పాఱమి వారిధులిట మీఁద వడియకున్నె ... రాజ చ 2 12

3 కృశించు, చిక్కు

సీ గీ వడియు నెమ్మేని కొంక వింత బెడఁగు నెఱపు, సరిగచెంగావిపావడ చలువవలువ, చెలువు గులుకంగ దశా 8 378

జ వడఁబోయు, వడచు, వడపోయు, వడిఁగట్టు, వడిఁబెట్టు, వడియఁగట్టు, వడియఁబోఁత, వడియఁబోయు, వడుచు, వడుపు

వడియెక్కు ఆ క్రి (వడి^{1}+ఎక్కు.) వడిగొను, మెలిపడు

క విడువని యభ్యసనంబున, వడియెక్కిన స్నేహసూత్ర వల్లులఁ బెనుపం,బడిన ఘన మోహపాశము, విడిపించుకొనంగలేక వేఁగెద నని నన్ ప్రబోధ 5 27

వడిలము సం వి అ న - బడిశము

వడివడు అ క్రి (వడి+వడు) వేగముచెడు

మహాస్రగ్ధర పాండురంగావనిఁ బౌవః పున్యజన్య వ్యవహృతిఁగవ వేవంక దుష్పంకశంకన్, నరరాశింజొచ్చు నేత్రై వడి వడియడఁగున్ వారిజభ్రూణసూతి. పాండు 3 128

వడివేయు స క్రి (వడి+వేయు) వడిపెట్టు వ్యవ. వాఁ డూరక మీసలు వడివేయుచున్నాఁడు. (శ ర)

వడిసెల-ఒడిసెల

చ వడిసెలచేతఁ బట్టుకొని వావిరి చక్కని పైట జాఱఁగా. దొడదొడ మంచమెక్కె నొక దొడ్డమిటారపు రెడ్డి కూతురున్. వీథినాటకము 30 ప్ర.

వడుకు స క్రి కదురు మున్నగువానిని త్రిప్పి దూదిని నూలుగా తీయు

సీ కాలచక్రముఁ ద్రిప్పు కమలనాభునిశక్తి నా నూలు వడుక రాట్నంబుఁ ద్రిప్పు .. శుక 2 410

ఉ ప్రత్తినిఁ బ్రోఁజుమన్ వడికి బ్రాహ్మణుఁడిచ్చు పవిత్రతంతువుల్ .. ఉ హరిశ్చ 4. 70

సీ సంతలోఁ బ్రత్తిబిచ్చముఎత్తి నూఱాఱు వగల జన్నిదములు వడికివడికి . శుక 4 109

జ వడుకుడు

వడుకుడు వి (√ వడుకు) వడుకుట (శ ర)

గీ వడుకు డనఁగను దంతుసంభవనపోతు,క్రియ ఆం భా 2 294.

వడుగఁడు వి (సం వటుకః ప్రా వడుఅ) బ్రహ్మచారి.

ఆ గోఁచి బిగియఁగట్టుకొనిన యావడుగని, మత్తి కాని రతికి మరపవలయు .. భాగ. 9 688

క వడుగఁడవై మూఁడడుగులు, అడిగితివో భళిర భళిర . కృష్ణ శ 41,

వడుగు వి. (సం వటుః) 1 వడుగయిన బాలుఁడు. బ్రహ్మచారి

http://teluguthesis.com/index.php

క ఒడల ననలుకొను నెత్తురు, గడిగి రఘూద్వహుని సమ్ముఖముచేయుదు ని,వ్వడుగు నని తన రథముపై, నిడుకొని చనియె న్నఖాశ్వ మేఁగెడు దెసకున్ జై భా 6 128.

గీ. దబ్బ ప్రేలి యుంగరము మేధావిబొట్టు, మడుఁగు పేలిక తన కెడమడుగుగాఁగ ... హరి. ఉ. 10 233

ఆ. బ్రహ్మయైనఁ గూఁతుఁ బట్టకమానఁడు, వడుగు కింతి పొత్తు వలదు వలదు . భాగ 7 422.

గీ. వలుగుదామెనఁ బెనచిన గళముతోడ, జంట వెన్నాడు క్రేపుతోఁ జాల వలసి, నడచు ధేనువు నొకచిన్న వడుగురొప్ప, నయుతు నాశ్రమవాట మయ్యతిథికాసి. పాండు 5 190

2. ఉపనయనము

సీ. పంద్రెండు మొదలు నిర్వదినాల్గుతుదగాఁగ వడుగు చేయఁగఁ దగు వైశ్యులకును విజ్ఞా ఆచా. 18

ద్వి వడుగని యిదియేమి గడియించె దీవు, బడుఁడ వెళ్లెశివీశ్వరునిఁ గొల్చియును . బస. పు 1. 426

ఆ ముద్దుకొమరు లెలమిఁ బ్రొద్దు ప్రొద్దున కొక్క, వన్నె యలరఁ బెరుగుచున్న వడుగు లదను మెఱయఁజేసి చదువుసాములు మొద,ల్గలుగు విద్దె లెల్లఁ గఱపి యంత. అచ్చ రా బాల 86.

వడుచే-వడచే స క్రి (√ వడియు) 1 నూనె లోనగు వాని దించి

సీ అలఁతి దఁతంపుఁ గాములపిలి సురటులు శోధించి వడిచిన జుంటితేనె . పి శకుం 1 98

సీ కలువపుప్పొళ్ళచేఁ గసమైన వెన్నెల వలిప వెన్నెలలోన వడిచితేర్చి పారి 2 48.

2 కార్చు, స్రవింపఁజేయు.

సీ తళుకు నిద్దంపుటద్దపు మోము కళదప్పె వలవల కన్నీరు వడువకమ్మ. అని 2 86

వడుపు వి (√ వడియు) వడియుట

గీ బుగులుకొను తావి సిరము కప్పురముతోడ, వడుపు దివ్వని ఘుసృణ ద్రవంబుతోడఁ, బొందుగా మేళవించిన చందనంబు, నాతి కొండొక కలకంఠి నలుగుఁబెట్టె. వేం పంచ. 4. 310

చ. కరఁగినడెందముల్ వడుపుఁగానని కోర్కులు పారవశ్యమున్, బొరసిన మిట్టచూపులు ... పాండు 3. 69

(విడుపుఁగానని - ముద్రి పా)

వడువు[1] వి విధము, రీతి.

క ఉరగమవై యుండి మునీ,శ్వర వేషము దాల్చి యున్న వడువెంతయున,చ్చెరువిది .. భార ఆది. 1 15.

క అడవులదవశిఖదరికొను, వడువున నిట్టరి బలం బవారణఁబొడిగా, వడరియతఁడాతె . భార ద్రోణ. 1. 77

క. తొడిగిన కుప్పస మూడ్చిన, వడువున నా రాజు భోజరా 1 137

సీ వేలావనమునందు విలసిల్లు విద్రుమవల్లిక యుదయించు వడువొలె కు సం. 3. 272

క. బొత్తెంచి రాముపడువ,చ్చొత్తిన చందమునఁ దనువులొప్పఁగ రూపా, యత్తంబులైన జనముల, చిత్తములు వికాసమొంద సీతా తనయుల్. నిర్వ 10 118

క వనవాసము సేసియుఁ ద్రిభు,వన రాజ్యము సేయునట్టి వడువున సంతో,షనిబద్ధబుద్ధియగు యమ, తమూజునకు భక్తి నెఱఁగి తానిట్లని యెన్ భార అర 1 66.

సీ కడుఁజిట్టినట్టి బంగరుపూఁత పొక్కిళ్ళ వడువుఁ జూపెడు మేనివళులవలన . కళా 3 91

వ ఫణిభూషణున కద్దురవస్థ నడువన్ బరువు విడుచున్న వడువున దవ్వుల మిడిసిపడ ఉ. రా 3 78

గీ .. వాపవుఁడు బలుఁడును బోరువడువుదోఁప, నట్లు గదిసి జయోల్లాస మతిశయిల్ల ఉ. హరి 1 34

క వడిఁబాముద్రేలఁగట్టిన, వడువున వలుగడల మునరి వార్వాహంబుల్ జడివడిఁ గురియం దొడఁగెను, వెడ వెలువును లేక పాండవేయుని మీదన్ హర 7. 168

వ. బిలంబు తెఱచిన వడువునఁగురిసె హర 2. 23.

http://teluguthesis.com/index.php

వ తుదముట్టంజదివె నేసియు సముత్పన్న విజ్ఞానుండై . అలబ్ధమధుండు సిక్థకంబును విడుచువడువున విడువవలయు .. ఆము. 1. 78.

వ మిన్నువిఱిగి పయింబడిన వడువున . . మనుచ. 3 9.

క. జడియక యిపుడా సతి యే, వడువున బొంకంగ వలయు వనరుహాగంధీ, యడుగుందప్పిన యప్పుడె, పిడుగుందప్పు ననుమాట పేర్కొన వినవే హంస 1 247.

క గడిదేఱి జారవిద్యకు, వడిఁగట్టు దురంతకంతు వనజశరాళిన్, బడఁజాలనికతమున నా, వడువున నత్తొగట బోటివర్తిలఁ దొడఁగెన్ హంస 2 25.

వ పులియడుగు తపసికొడుకు వెనుకొనెడు పాలకడలి వడువన వసంతసమయంబు ననుసరించు కుసుమసముదయ సమృద్ధిపగిది చంపూ. రా 3 25.

గీ. వఱదఁగాష్ఠముల్ గూడిన వడువె బంధు, సంగమంబు వివాసిన చాడ్పు తద్వి,యోగ మింత చూచినవాని నుమ్మలికము, వొరయనేరదు దానవవరతనూజ భార శాంతి 4. 56.

గీ .. మురువురీవియు నామోదమును జవంబు వడువునొప్పఁగ గంగమ్మ నడుపుమమ్మ ... భీమ. 4 175

సీ వలరాజు సచివుల వడువున బెడఁగగు కర్కశ స్తనములఁగగమువాడి, చూడ్కుల. భార ఆది 8. 74

సీ ఉడుపతి సంగతి నెడపి తాఁజనలేని వడువున నడలందు జడనుదోఁప శశాం 5 121.

క వారుగదా గణములుపతి, వారలలోఁగలసి మెలఁగు వడువున నయ్యో, వారి తెఱఁగెఱుఁగ వలయును భార శాం 3 39

వడువు²—వడుగు వి (సం. వటుః) 1 బ్రహ్మచారి.

సీ. ధర్మాభి వృద్ధిగాఁదగు వడువుకు నీ నిల్లవ బ్రహ్మచే నిడఁగఁబడిన, యిక్కన్య . భార ఆది. 6 248.

గే ఒసఁగి యెడ పేర్పులోఁగాఁగు చున్నయాల, పాలువడ్డించుటయు మౌని పాలవేళ, మనవి వారలచేతికి నందియిచ్చు, వడువున భుజించెవడు విపుర్వ్యంటకంబు . పాండు. 4. 174

వ .. వాచంయమవంశకంఠీరవంబ యీ శరీర సాదంబునకు నాదికారణంబగు నీ హృదయంబని యుచ్చరించుటన నోరుపొక్కుచున్నయది. ఉన్నయట్లు నొడువు మనవుడు నవ్వడు విట్లనియె. పాండు 5 198

2. కుమారుఁడు

ద్వి. జడియుచు వచ్చియుఁ జాలబాలెంత, వడువున నందుని వడువు నీక్షించి . అ. మ క. 1. 27. పొ 1 పం

వడును వి మోటుతనముగా చలువ చేయుటచే వస్త్రమునందు వడుగుపేకలు సందిచ్చి వంకరగా తొలఁగుట (శ ర)

జ వడునుపోవు.

వడుసుడి వి (వడుసు + సుడి) (రాజులిచ్చు) దండువు (శ ర)

వడుసుపోవు అ క్రి (√ వడును) వస్త్రము వడుసు కలదియగు

వ్యావ చాకలి యీ క్రొత్త బట్టను వడుసు పోవునట్లు చేసినాఁడు.

వడె(డియ) వి చిలుకకొయ్య, నాగదంతకము

గీ చిలుక కొయ్యన వడెనాఁగఁ జెలఁగుచుండు, నాగదంతకము ఆం భా 2 30

వడ్గు—వడుగు వి బ్రహ్మచారి

ద్వి తెఱఁగొప్పఁ జంద్రమతీ దేవితోడ, గుఱుతులు సెప్పి వడ్గులు చనిరంత ద్వి హరిశ్చ ఉ 1839. పం

వడ్డగి వి. వడ్రంగి

వడ్డగికి ఖ 2 (వృత్తి) చే శా శ. 1185

వడ్డన—వడ్డెన వి (√ వడ్డించు) వడ్డించుట

శ జిడ్డుంగడలిదొరల్లుం, డొడ్డుకొనం దొడఁగెఁగేలి యొడ్డున్నవలా, లిడ్డ తెలినిగ్గు టిడ్డెర, వడ్డనకున్ దొడ్డులడ్డు వాల్ వంచుటకున్ . బహు 4 81.

సీ అన్నాదివ్యాస మలరు వడ్డనయన . ఆం భా 2. 260.

వడ్డవారము వి మందవారము, శనివారము

http://teluguthesis.com/index.php

చ. . పౌష్యమున సితేతరార్కదిశా(సౌ)8 దినంబున .

వ. .. నేంటి పౌష్య బహుళసప్తమి వడ్డవారమున (1081) నా శా 666 (1050) చే. శా 747

వడ్డవి–వడ్రంగి.

వ వడ్డవిపేరు 1 ట్టికి చి 8 కు 47 డా. శా 1384.

వడ్డి వి. (సం వృద్ధి క బడ్డి) అప్పిచ్చినవానికి అప్పు పుచ్చుకొన్న వానివలన నెలకు నూటి కింత యని పెచ్చుగావచ్చు ధనము

క. కాలంబు జనంబుల వడ్డికిచ్చు వాతని, వల వల వడఁ బోదివి తనకు వశ్యులఁ జేయున్ .. భార శాం 4. 443

ఉ ఆ సభలోనఁ గొన్న ఋణమంతయు నీఁగఁగఁ గంటి వడ్డితో . భార కర్ణ 3 195

గీ నిచ్చ నిచ్చ వడ్డి నెల నెల వడ్డోడఁ, బాటి వడ్డి వడ్డిపైని వడ్డి, యనఁగ నాల్గు దెఱఁగులయ్యె నా వడ్డి దాఁ, దగవుతోడ నెక్కుఁ దరతరంబ. విజ్ఞా వ్య 66.

గీ అనితంబవిలంబి కాలాహికల్ప, ఘనకచ గ్రంథి నచటి శృంగముల కసిత, దీధితులు వడ్డికొనఁగుచు దేవపూజ,విరులుచిదిమెడి కపటభూసురునిఁ గనియె మనుచ 3 88

సీ గీ వడ్డి తేమాన మనఁగను వఱలు వృద్ధి... ఆం భా 2. 227

జ · వడ్డికాసులస్వామి, వడ్డిబ్రతుకు.

వడ్డించే స క్రి 1 భోజ్య పదార్థములను పాత్రము నందుంచు

ఉ సంచిత బాహుమూల రుచి సంపద పొంపిరి పోఁ గెలఁకులన్, గుంచె యెకర్తువై వనోక కోమల పల్లవ పాణిలీల వడ్డించె నృపాల మౌళికిఁ గటీతట హాటక మేఖలాసమం,శ్యంచిత కింకిణీ రవము నందియ మ్రోఁతలు సందడింపఁగన్ రాజ చ. 2 130

ద్వి పాలుమాలింగంబు పల్లెరంబునను, వడ్డించుకొన నమవ్రతము నావుదును .. పండితా మహిమా 289. పా 5 పం.

సీ ఏ తల్లి వడ్డింప నింపుతో భుజియించు జనులకు మాతృవిస్మరణ మొదవు .... దశా 1 50

సా · వడ్డించువాఁడు తన వాఁడైన కడపంక్తిని గూర్చుండు మన్నాఁడు

1 కఱ్ఱలోనగు వానితోఁ గొట్టు

క. కాదేని జేతిరోఁకట, వాదులు వారించి లెస్స వడ్డించినచో,నీ దిక్కున నీ కెవ్వరు, రా దిక్కని పల్క నవ్వి యతఁడిట్లనియెన్ ...విప్ర 4 60.

జ వడ్డన, వడ్డించుకొను

వడ్డించేకొను స క్రి (√ వడ్డించే) భాజనము నందుంచుకొను

ద్వి. కుడువఁజిక్కిన కాయకూరలన్నంబు, వడఁకక మఱిమీఁద వడ్డించుకొనిన . పండితా దీక్షా 33 పా 11. పం.

వడ్డికాసులస్వామి వి (√ వడ్డి) వేంకటేశ్వరుఁడు.

వ తలక్రిందఁ జేతు లిడుకొని యోవడ్డికాసుల స్వామీ యీమాఱు గాచిన బిడ్డలంగని మీ పేరుఁ బెట్టెద మని మ్రొక్కుచుఁ గమ్మలు మోడ్చుకొని యుండువారును ప్రబంధ 788

వడ్డిబ్రతుకు వి (వడ్డి+బ్రతుకు) వృద్ధిజీవిక, వడ్డికిచ్చి బ్రతికెడు బ్రతుకు, సొమ్ము వడ్డికిచ్చి యా వడ్డి వలన జీవించుట. (శ ర)

వడ్డెన–వడ్డన వి (శ ర, బ్రౌ.)

వడ్డోలగము ("ఒడ్డోలగము" నకు అపరూపము.) వి నిండు కొలువు

ద్వి. ఆరుదగు శ్రీ మల్లికార్జును దివ్య, వర మంటప స్థలి వడ్డోలగమున . పండితా దీక్షా. 3 పా 23. పం.

వడ్రంగము వి వడ్రంగిపని. (శ. ర, వా)

వడ్రంగి–వడ్లంగి వి (సం వర్ధకిః) 1. కఱ్ఱపని చేయువాఁడు

ద్వి. కీలువొందించి యాక్రియ రాటనముల, వాలి యాడించు నా వడ్రంగి యతఁడు బస పు. 4 65.

2 ద్వారాఘాటము, వడ్రంగిపిట్ట

సీ జిట్టగొబడి డాఒజీను వడ్రంగి ఆం భా 2 98

జ వడ్రంగి పిట్ట

వడ్రంగిపిట్ట వి (వడ్రంగి+పిట్ట) పక్షి విశేషము ద్వారాఘాటము

http://teluguthesis.com/index.php

వడ్రము వి కఱ్ఱపని, వడ్రంగిపని
గీ . వడ్రమునఁగఁ బరగు వర్ధకి కరత్రంబు
ఆం భా 2 284
జ వడ్రవాఁడు

వడ్రము సం విణ (అ ఆ అ) పెద్దది, గొప్పది (వాచ విల్యమ్సు)

వడ్ర(డ్ల)వాఁడు వి (√ వడ్రము) కఱ్ఱపని చేసి జీవించు కులమువాఁడు, వర్ధకి
సీ. వడ్రవాఁడనంగ
గీ వర్ధకి విరాజిలుచునుండు ఆం భా 2 284

వడ్ల వి కఱ్ఱపని (శ. ర)

వడ్లంగి=వడ్రంగి వి 1 పక్షి విశేషము
సీ పిచ్చుక కేరిజ బెగ్గురు వడ్లంగి చీడ చెమరుగాకి
చిల్క . ప్రబంధ 234
2 వర్ధకి
సీ వడ్లంగి వడ్రవాఁడనంగ
గీ వర్ధకి విరాజిలుచునుండు ఆం భా 2 284

వడ్లకంకణము వి (√ వడ్లు) ఒకజాతి కొంగ (శ ర.)

వడ్లచిలుక వి (√ వడ్లు) ఒక్కజాతి ఱెక్క పురుగు. (శ ర, వా)

వడ్లత వి వర్ధకి స్త్రీ, వడ్లది (శ ర)

వడ్లు వి బ (ఏ వరి) శాలిధాన్యము
సీ . . వ్రీహిసామాన్యంబు వరివడ్లు నాఁగను
వఱలుచుండు ఆం భా 2 238
వ వడ్లుడంచ్చెడు ఆణ్డువాణ్డ్రు (కు 36)
దా శా 1288
వ .. వడ్లుం బ్రాలునుండంచ్చి యెంగిల్లెత్తి
దా. శా 1015.
సా వడ్లను పెరుగును గలుపుట
గీ కణఁగివడ్లును పెరుగును గలుపుశంగి, వకట
వికటంబులగు ప్రశ్నలడిగె నదియు వాసిష్ఠ
2. 132.
సా వడ్లతోఁ దట్ట యెండుట=ఒకరితోపాటు మఱియొకరు బాధపడుట
గీ ఇట్టివానికి మావారలిచ్చినపుడె, వడ్లతోఁ దట్ట
యెండఁగావలసి వచ్చె కలువాయిశ 86,
జ . వడ్లకంకణము, వడ్లచిలుక.

వణఁకాడు అ క్రి. (వణఁకు + ఆడు స్వార్థమున) కంపించు.
క వాలిక మెఱుఁగుఁ దూపులు, నాళీకాసనుఁడు
గినుక నారాయణుపైఁ, గీలుకొనఁ జేసి
యార్చెను, నాలుగు మోములను త్రిభువనము
వణఁకాడఁ శివరా 1 86
గీ మిగులనలముట తన్పని మేటి తరఁగ,
గలుఁగునను మాటికిని వణఁకాడఁజొచ్చె
అచ్చ భా 3 42 పా

వణఁకు=వడఁకు అ క్రి (క ఒణఁకు) 1 చలించు, కంపించు
క అరచెందురుడెందములోఁ, జొరఁబాఱి వణంకు
తోఁకఁచుక్కయపోలెన్, నరకుండేసిన బాణము,
హరినిటలతటంబు నాఁటి యల్లలనాడెన్ ఉ
హరి 1 153
గీ పాఱుఁదెంచి కీరంబులు పండ్లుగఱవ,
వణఁకు దాడిమిఁ జూచె భూవరుఁడు వేడ్క
నైష 1 96
వ వలవల నైన దంతములు వంగిన మేను
వణంకు మస్తమున్ విక్ర 2 155
2 భయపడు
సీ లేదువో గృహిణిపై మోదంబు లోకాప
వాదంబునకునైన వణఁకవలదె నిరం
2 98
వి 1 కంపము, వేపథువు
ఉదా అతనిని చూడఁగనె శరీరమున వణఁకు పుట్టినది
ఉ కగ్గినచెక్కులుం జెమటగారెడు మోములు వాడి
వత్తలై, తగ్గినమేనులున్ వణఁకు దార్కొను
కౌనులు సారెసారెకున్ విన్ననిమోములు
గానిపించినన్ విప్ర 2 58
2. భయము
ఉదా . రణరంగమును జూడఁగనే వీరలకు వణఁకు గలిగినది. ఎవరితోఁ జెప్పినను నాకు వణఁకు లేదు
3 మంచు, హిమము (చూ. వణఁకుగుబ్బలి)
జ వణఁకాడు, వణఁకుగుబ్బలి

http://teluguthesis.com/index.php

వణఁకుగుబ్బలి వి (వణఁకు + గుబ్బలి) హిమవత్పర్వతము

చ. విరచితభోగభాగ్యముల విశ్రుతి కెక్కిన యాది శక్తికిన్, గురుతరమైన యావణఁకుగుబ్బలి పట్టికిఁ గోరి మ్రొక్కెదన్... ధనాభి 1. 6

వణఁకుగుబ్బలిపట్టి = హైమవతి, పార్వతి

వణఁకుగుబ్బలిరాచేవారు = హిమవంతుఁడు.

సీ వణఁకుగుబ్బలిరాచేవారికూరిమికన్య భీమయ్య శుద్ధాంతభామఁ గొలిచి భీమ 3 184

వణికము విశే ఒప్పిదమైనది, మనోహరము

సీ వణికమౌ మాణిక్యశోణిగలఁ జెన్నొందు పుష్యరాగపు వలభుల నెసంగి ... ఉ. హరిశ్చ 2 149.

వణిక్కర్మము సం వి న్ న వాణిజ్యము, బేహారము

వణిక్కు సం. వి క్ పుం 1. బేహారి, వర్తకము చేయువాఁడు 2. తులారాశి,

స్త్రీ వాణిజ్యము. బేహారము

వణిక్క్రియ సం వి. అ స్త్రీ వాణిజ్యము, బేహార

వణిక్పథము సం వి అ పుం 1 వాణిజ్యము, వర్తకము. 2 అంగడి, దుకాణము 3 తులారాశి

వణిక్సార్థము సం. వి అ పుం. వర్తకసమూహము బేహారులగుంపు

వణిజము సం వి అ పుం తులారాశి

వణిజుఁడు సం వి క్ పుం (ఋత్విగాదిగణ మందలిది) వర్తకుఁడు

క ఆ వణిజుఁడు ధర్మస్థితి, దేవతలును మెచ్చునట్లు తెలియఁగఁ బలికెన్, . భార శాం 5 278

వణిజ్య సం వి అ స్త్రీ = వణిజ్యము

వణిజ్యము సం. వి. అ. న వర్తకము, బేహారము

వణితము వి. 1 రాజ్యభాగము, జిల్లా, తాలూకాము

క. ఈ రీతిఁ జిత్రసేనధ, రారమణుం డల్లునకు నర్ధణ మొసఁగి కుమా, రీరత్నమునకుఁ బసుపున, కారసి యొక వణితమొసఁగి యనిచె నృపతికిన్ చంద్రా. 6 53.

2. సీమైకదేశము.

సీ .. వణిత మంచనఁగను సీమైకదేశమై చెలఁగుచుండు ... ఆం. భా. 2 7

వతంసము సం వి అ పుం = అవతంసము

వతువు సం వి ఉ స్త్రీ ఆకాశగంగ పుం 1 బాట, దారి 2 నేత్రరోగము (విల్సమ్సు)

వతోక సం = అవతోక 1 ఆకస్మిక ప్రమాదమువలన గర్భస్రావమైన యావు, లేక అట్టి స్త్రీ 2 గొడ్రాలు (వాచ)

వత్త వి వరుగు (ఇది "వాడి" పదపూర్వకముగనే ప్రయోగములఁ గానవచ్చుచున్నది)

ఉ. కగ్గినచెక్కులుం జెమటగాఱెడు మోములు వాడివత్తలై, తగ్గినమేనులున్ . విన్నని మోములుఁ గానిపింపఁగన్ విప్ర 2 53

ఉ ఎన్నిభవంబులం గలుగు నిత్యశరాసనసాయకవ్యథా, ఖిన్నత వాడివత్తలయి .. మనుచ. 2 57

గీ మంచిగందంబు కమల, నాళములు వాడివత్తలై డీలు వడియె....రసిక. 4. 155.

ద్వి. వాడివత్త యిదేమి వాంఛచేసితివి .. విష్ణు. ఉ. క. (శ ర)

వత్తి వి (సం. వర్తి, వర్తిః) దీపపువత్తి, దీపము వెలుఁగుటకై దూది మొదలగువానితోఁ జేసి యుపయోగించువస్తువు, దశ

సీ. వానలేనికతాన వాడివత్తులవలె సకల సస్యంబులు పమసిపోయె ... వరాహ. 7. 52

ఉ చిత్తజుపుష్పుఁదూపులరచించిన తుమ్మెద ఱెక్కగాలిచే, నత్తఱినేకువత్తియగు నంగన దూలినఁ దూలెఁ గాక... నైష. 6 9.

సీ. బద్దెయంచనఁగను వత్తియనంగను జేక మంచనఁగను జెలఁగుదశలు ... ఆం భా 2. 153

ద్వి అనందభరితహృదబ్జంబె వత్తి,గా నొనరించి... ద్వి పరమ 1 45 పా 11 పం

వత్స సం, వి అ. స్త్రీ 1. ఆఁడుదూడ. పెయ్య. 2. కన్నె, బాలిక.

వత్సకము సం వి అ పుం 1 లేఁగ, దూడ. 2 శిశువు. 3 కుటజము. కొడిసెచెట్టు న పుష్పకాసీసము అన్నభేది.

వత్సకామ సం వి అ. స్త్రీ లేఁగకై యత్యాశ పడునట్టి యావు. 2 బిడ్డపై మిక్కిలి ప్రేమముగల స్త్రీ.

http://teluguthesis.com/index.php

వత్సతంత్రి సం వి ఈ స్త్రీ దూడలనుగట్టెడు త్రాడు, కన్నెత్రాడు పలుపు

వత్సతరము సం వి అ పుం మోయుటకును, దున్నుటకును వనుపఱుపఁదగిన వయసుగలకోడె, దమ్యము, పాలు విడిచిన దూడ.

గీ రత్నములుఁబోని వత్సతరంబులకట, త్రేలు
చున్నవి లొట్టెస్గువెంటఁ దగిలి . భార శాం. 4 40

వత్సతరి సం వి ఈ స్త్రీ అవుపడ్డ, ఆఁబెయ్య

వత్సదంతము సం వి అ పుం బాణవిశేషము, లేఁగ పంటివంటి మొనగలబాణము

వత్సనాభము సం వి అ పుం 1 వృక్షవిశేషము. 2 ఒకానొక విషము, విషభేదము

వత్సనాభి సం వి ఈ స్త్రీ వసనాభి, విషభేదము

వత్సపాలుఁడు సం వి అ పుం. 1 దూడలను గాచువాఁడు 2 కృష్ణుఁడు. 3. బలరాముఁడు.

వత్సము సం. వి అ పుం 1 లేఁగ, దూడ 2 సంవత్సరము - ఏఁడాది 3 దేశవిశేషము కౌశాంబీపురము రాజధానిగాఁగల దేశము, న ఱొమ్ము,వక్షస్స్థలము

వత్సరము సం వి. అ పుం ఏఁడాది, పండ్రెండు నెలల పరిమితిగల కాలము

వత్సరాంతకము సం. వి అ పుం ఫాల్గున మాసము (రా ని)

వత్సల సం వి ఆ స్త్రీ తన దూడపై అత్యాసక్తిగల యావు 1 బిడ్డలను మిక్కిలి ప్రేమించు స్త్రీ

వత్సలము సం వి అ పుం గడ్డినిప్పు పుం న ప్రేమము

వత్సలుఁడు సం విణ (అ ఆ అ) 1 బిడ్డలపైఁ బ్రేమగలవాఁడు 2 ప్రేమము గలవాఁడు, దయగలవాఁడు.

వత్సశాల సం వి అ స్త్రీ పసులసాల

వత్సాదనము సం. వి అ పుం తోడేలు

వత్సాదని సం వి. ఈ స్త్రీ తిప్పతీఁగ

వత్సిమ(ము) సం వి న్ పుం శైశవము బాల్యము

వత్సీయుఁడు సం వి అ. పుం పసులకాపరి.

వత్సుఁడు సం వి అ. పుం 1 శిశువు, పసిబిడ్డ 2. బాలుఁడు, కుఱ్ఱవాఁడు. 3. కుమారుఁడు, పుత్త్రుఁడు,సంతానము, సంతతి. 4 వాత్సల్య సూచకముగా సంబోధనాంతమై ప్రయోగింపఁబడుపదము బ వత్సదేశ నివాసులు.

వద = వద్ద వి సమీపము

చ పలితమిషంబునన్ ముదిమి భానుకులాగ్రణి
యైనరాజువీ, నులవదఁ గేకయాధిప తనూజ
భయంబున నల్లఁజేరి నీ, పలలిత రాజ్యలక్ష్మిని
నొసంగుము .. రఘు 7 3

ఉ భూరివిరాడ్వికారగతిఁ బూర్వకుభృచ్ఛరమా
ద్రులన్ బదాం, భోరుహముల్ ఘటించుకొని
పోకల రాకలమేన్ మలంచి వి,ద్యారుచిఁ
జొక్కుచోఁ జెవివదన్ రవి పోఁగునఁ గెంపు
వోలెఁ జె,న్నారు మహోన్నతిన్ మెఱయు
నక్షరు నక్షరిపున్ భజించెదన్ వేం. పంచ 1 8

చ ఇది నిజమిందు కాఱునెల లిమ్మెడ మిట్లొవ
రింపకున్న నీ,వదఁబదమూన కేను వనవాస
మొనర్చెద నన్న రాజు స,మ్మదమువహించి
యోవిమలమానస. వేం. పంచ 1 84

వదంతి సం వి ఈ స్త్రీ 1. సంభాషణ, మాటలాడు 2. జనశ్రుతి, జనప్రవాదము (విల్యమ్సు)

వదనము సం. వి అ న 1 ముఖము, మోము. 2. నోరు, వచనేంద్రియము 3 ముఖవికారము, మోముజాడ 4 ముందుభాగము- అగ్రము 5 పరంపరలో మొదటి వస్తువు 6 (గణిత.) త్రిభుజములోని మీఁదికొన 7.కథనము, చెప్పుట, పలుకుట.

వదనాసవము సం వి. అ. పుం. చొంగ, చొల్లు.

వదనిక = బదనిక వి (శ. ర.)

సీ బదనిక వదనిక బవనిక యవవందచను... ఆం
భా 2 54

వదన్యుఁడు సం విణ = వదాన్యుఁడు

వదర విణ (√ వదరు. సం. వద) 1, వదరుబోతు, ప్రేలరి.

క. అనిన నౌడుగఱచి యమరద్విషుం డోరి,వడుచ
నాకుఁబుట్టి చెడుగవైతి, పేర్చినోరు మూయు
పెడతల వాపోయె, దిట్టవదర గలఁడె యెచట
నైన నృసిం 4 37

క పదునాలుగు లోకంబులు.... వదరలఁ జేయు
దురు భేదవాదులనెల్లన్... ఉ. హరి. 2. 69

http://teluguthesis.com/index.php

2 నీచుఁడు, దుష్టుఁడు

గీ వాపివర్ణంబు మాలిన వదర యతఁడు, శాస్త్రములఁ జెప్పఁబడిన దోషంబులెన్ని,యన్ని యును జేసె. శివరా 4 16

వదరు^{1} అ క్రి (సం వద్) 1 వ్యర్థవచనములు పలుకు, ఉపయోగములేనిమాట లాడు, ప్రేలు

క అది యట్లుండె నీతో,వదరం బనిలేదు నాకు. భార. శాం 4. 409.

ద్వి కందుచుఁ గుందుచుఁ గళవళింపుచును, వందుచు వదరుచు వడిఁగొట్టికొనుచు .. ప్రభు లిం 2. 56 పా. 18 పం

2. చెప్పు, పలుకు

ఉ ...బాపఁడా, యిచ్చటఁ జల్లువిత్తు ఫలియించునె వేళ గుణం బెఱింగి నా, యిచ్చకు మెచ్చుగా వదరు మిప్పు డనన్విని యాతఁ డుబ్బుచున్ శుక. 2. 443

మ వదరుం దత్తడి సానిచెంతఁ గడురేవన్ వచ్చు లేమావిక్రొం, బదనుం గెందలి రాకుడాల్వ లపు బాబా యెక్కుడుం గందుదేఁ,టిదునే దలఁ వెండిగండిగమిసూటిన్ మించు పూఁదేఁనెసఁ, పద వొక్కించుక విచ్చు క్రొంబొగడ జొంపంబుల్ వనీవీథులన్. చంద్రాం. 4 86.

3. డంబములుకొట్టు, దంభవాక్యములు పలుకు

క. బ్రదుకొల్లకున్న రారా,మ్మొదురుగ నిటువంటి మాట లిమ్మోయి నేలా,వదరఁగ... కళా. 6 22.

4 అఱచు, కూయు

రగడ వదరెఁ గడుఁ గ్రొవ్వి పికవారములుఁ గీరములు.. రాఘవ. 2 6

వి. 1 వ్యర్థవచనము, ఉపయోగములేనిమాట, ప్రలాపము, ప్రేలుడు

సీ. ... పైఁబ్రల్లదము వదరుపదావళి నాఁగఁ జెలఁగ నొఁబ్రలాపాభిధ.. ఆం భా 1 116.

తే అట్టి కాంతాజనాంతకు నట్టిశైల, జాధిపద్రోహి నట్టిమహోఘచిత్తుఁ, జెప్పనే మున్న దీఁక నీవు చేరినట్టి, వార్త వినిపింపఁ గదరోరి వదరు బేల... సీతావి. 3 56

2 దంభవచనము, డంబము.

చ వదరులు పల్కినంతటనె వచ్చునె ధైర్యము శౌర్యవృత్తినీ, కొదవినఁ జక్కనై నిలువు మోరి నిశాచర యున్నగంబునన్ రుక్మాం 5 33

3 పక్షివిశేషము, ఒకజాతిపిట్ట

గీ పికి నేలనెమిలి పెనుగువ్వ ఒకదారి పావురాయి సివడు పలువరింత, చేదలుకోడి గువ్వ వదరు తోఁకలవేడి, యాదులైన పక్షులతఁడుదీర్చు హంస 3 13

వదరుపల్కులు = ప్రలాపములు, అర్థములేని మాటలు

సీ వదరుపల్కులు గాక తుది సాటివచ్చునే కిన్నెర కాయలీ చన్నుఁగవకు... హంస 1 210.

వదరుమాటలు = ప్రలాపములు, అర్థములేని మాటలు

సీ. వదరుమాటలు గాక వచ్చునే సరిచేయఁ గిన్నెర కాయలీ చన్నుఁగవకు... వరాహ 9 101

జ వదర, వదరుఁబోతు, వదరుకొను, వదావళి.

వదరు^{2} అ క్రి అడరు, అతిశయించు.

సీ. వదరుచీఁకట్లలో వ్రాలుచుక్కలు వోలె వేణీభరమ్ములో విరులువ్రాల ఉ. హరి 5 276 (శ ర. పా ("వలుద చీఁకట్లలో"), వావిళ్ల పా "వఱలు చీఁకట్లలో", వీరేశ. పా)

వదరు^{3} వి 1. చేఁదిసొర (వృ వి) (శ ర)

2 సొరకాయ, అలాబువు

ఆ. వరదుఁడైన యీశు వరమున నిదియొక్క, వదరు పుట్టె నెట్టి వరమొ యనుచు, దానిఁబార వైవఁగానున్న నాకాశ,వాణి యిట్టు లనియె వసుమతీశ భార ఆర 3 54

ఆ. శకనరేంద్రచంద్రచరణాబ్జసంసేవ, విడిచి యా విదర్భవిభునిఁ గలసి, వచ్చుటోడ విడిచి వదరు పట్టుటసుమీ. విక్ర 4. 64.

తే అనిన మనుజేంద్రుఁ డిట్లను మునివరేణ్య, మత్కులాచార మెడలి యా మానవతులఁ, గూడియుండుట వివరింప నోడవిడిచి, వదరు పట్టిన యట్లపో త్రిదశవంద్య.హరిశ్చ 2. 182.

జ వదరుకాయ, వదరులాఁడు

వదరుఁబోతు (వదరు^{1} + పోతు) విశ ఊరక ప్రేలువాడు, ప్రేలరి (శ ర.)

వదరుకాయ వి (వదరు³+కాయ) సొరకాయ.
ఆ గానభిక్షు వేడ హీనస్వరంబున, వదరుకాయ లందివచ్చినట్టి, వీణియలకు లయలు విప్పి చెప్పిన భంగి, నందు ముగురువాడి రందముగను ద్వా 8 168

వదరుకొను అ క్రి (వదరు¹+కొను స్వార్థమున)
1 ప్రేలు
సీ. ఫలపరంపర లెల్ల నులిచివైచితి మింకఁ గొదమ చిల్కల వెంత వదరు కొనునొ ... వసు 3 151
2 చెప్పుకొను
గీ. ఎడమదెవ దొడ్డుగా వైచి యేకులెల్లఁ, గెలసఁ బలువగ వేఁపుడుగింజ లునిచి, చేవ పీటలమీఁద నాసీనలైన, వారలై వావివరుసలు వదరికొనుచు శుక 2 420

వదరులాఁడు విజ (వదరు³లు+వాఁడు) సొర కాయలూఁదెడువాఁడు
గీ జెన్నిదంబుగఁ బెనుఁబాము సవదరించి, యంఘ్రి కటకంబు ఘల్లుఘల్లనుచు మొరయ, నాహితుండికగళవిద్యాధిరాజు, వచ్చెఁబాముల మెంగఁడు వదరులాఁడు క్రీడా 223

వదలించు స క్రి. (√ వదలు) విడునట్లుచేయు
సీ చేయింతు నిరతంబుఁ జిత్తసంభవు పూజ వదలింతు నితర దేవతల పూజ.. చంద్రా 8 82.
ద్వి ఓపినరీతిఁ బ్రియోక్తుల నెదిరి, కోపము వదలించి కుశలంబు మీఱ హరిశ్చ పూం 127
వ ... నరంబుల వదలించుచు. ఉ రా 2 61

వదలు అ. క్రి 1 శిథిలమగు, పట్టువీడు, సడలు.
క తల వడఁకఁ దొడఁగె నింద్రియ,ముల గర్వ మడంగె నంగములు వదలె వళీ,పలితంబు లయ్యె... భార. ఆది 3 191
క మది రోష మొదవ దోవతి, వదలిన బిగియించు కొనుచు భాగ 10 ఉ 408
సీ అంగదాభరణంబులందుఁ గీలించిన వజ్రాలకీలన వదలకుండ . హర 9 45
2 వీడిపోవు
గీ ... కొమరుమేనొప్పు సారెకుఁ గొప్పువదల, నేమిటికినైనఁ దామున్న యేఁగి యేఁగి, తొల్గ పనులు నొవర్చె నిం పెనక మెసఁగ .. కళా. 4. 99
చ వదలినకేశపాశములు వాడిననిద్దపు మోము దమ్ములుం, బదనెరవైన వాతెఱలుఁ బైకొను నూర్పులు నుల్లసిల్లఁగాఁ, గదిసిన యయ్యనంగ వతి గాదిలిబోటులతోడ నిట్లనున్ .. విక్ర. 5 37
మ లజ్జఁ బోవిడిచి యేకాంతంబుగా వల్దెపల్, గనుచుం బైఁటదొలంగ నీవి వదలన్ గామాంధ కారమ్ము నెమ్మనముం గప్పినఁ గమ్నగానళ. సారంగ 2 89
3 జాఱు
సీ కదలెడు నెఱివేణి వదలెడు పువ్వులఁ జెమటఁ గరంగు కుంకుమపు బొట్టు ..
గీ ... పుంభావ సురతమయ్యతివసలిపె. హంస 2 53
4 క్షీణించు, తగ్గు, నశించు
గీ అమృతధారారసాస్వాదసముపజాత, తృప్తి యును బోలె నాహార తృష్ణవదలె... కాశీ 4 207.
క. ఈ భవోద్యానంబుల, ... నందన, వైభవ మందెట్లు ప్రేమ వదలదొ నీకున్... కళా 2 171
సీ. ... వలకాఁక పెనుదప్పి వదలుచెట్లు. . నీలా. 2 36
సీ వరవంశవైఖరి వదలెనే రవిసుతాపతి యైన దైతేయభంజనునకు వసు. 2 137.
5 ఎడతెగు
(ఈ యర్థమున దీనికి వ్యతిరేకమునందు మాత్రమే ప్రయోగమున కనఁబడుచున్నది.)
చ. నదినొక్కటఁ గ్రుంకిడి వత్తురెందఱే, వదలక యాతనింట శనివారమునం బరదేశి వైష్ణవుల్ . ఆము 1 83
చ మదకలకుంభికుంభ నవమౌక్తికముల్ గనుపట్టు దట్టమై, వదలక కృష్ణరాయ కరవాలము నందగు ధారనీట న,భ్యుదయము నొంది . మనుచ. 1. 41,

http://teluguthesis.com/index.php

చ వదలక మీచరిత్రములు వర్ణనచేసిన సంస్మరించినన్, జదివిన వ్రాసినన్ విని ప్రసంగవశంబునఁ జేరకొన్న విక్ర 2 65

(స క్రి, 1 విడుచు, త్యజించు

సీ. సాధుబృందావనసరణి నాఁడును నేఁడు వంశానురాగంబు వదలఁడయ్యె .. పారి పీఠి. 18

సీ వీరమాహేశ్వరాచారంబు వదలక . హం 2. 139

సీ తనుఁబాసి చను మెఱుంగని క్షీరపానంబు వదలి వెన్గొనుసీలవనద మనఁగ దశా 2 267

2. శిథిలముగావించు, సడలించు

వ ఆ భూపాలుండు హస్త పల్లవంబులు వదలి రాజహంసంబ పొమ్ము సుఖంబుండుమని విడిచి పుచ్చె .. నైష 1 103.

విణ శిథిలము, బిగువుకానిది.

క అంగన యీ తొడవులునీ, యంగములకుఁ జాల వదలులై యుండినవే, మంగళముగఁ దాల్పఁగ భూ, రంగమునను వైచిచనితె రయమున నకటా భా రా కిష్కిం 63

క. లేఁగొఁ దీఁగె నితంబము, వ్రేఁగునఁ ద్రెవ్వుటయుఁగని విరించి బిగింపన్, లోఁగ్రుముడి యుడియె వదలుఁగ, నా ... ఆము 5 28.

వి శైథిల్యము, విడుపు

ఉ దానికి వర్ధశానముఁడు . బాణహతి నాతని ఫాలమునొంచె మూర్ఛకున్, లోనయి చాప ముష్టి వదలుం గనుమూఁతయుఁగల్గు నట్లుగన్, భా రా యు 887

జ వదలించు, వదల్చు

వద(లుచే)ల్చు స క్రి (√ వదలు) 1 విడునట్లు, చేయు

గీ .. మ్రొక్కుచు వదల్చినను పోకముడి వదల్చి కరఁగఁజేసిన యటుమీఁదఁ గౌఁగలించు కువల 4 194

ఉ కుప్పసముల్ వదల్చి రిఱిగుబ్బలవొత్తిలి హ[illegible] వేగుజా, మిప్పుఁడలర్చు గాడ్పునకధీశు ఆము 5 104.

చ .. కమ్మదా,మరలఁ గదల్చి వారిచర మండలి సొంపు వదల్చి రంగనల్ . వేం. పంచ 4 141.

మ . సుదతీ చిక్కిలి వెందుఁ బోయెద వటంచుం గంచుకంబున్ వదల్పఁదొడంగన్ ఉ రా 6 48

వదవద వి వణఁకుట యందగు ననుకరణము

క మృదులతరచంద్రహాసముఁ, గదలించు చళుక్యవిభునిఁగని భీరువులై, మదవిమతులు వదవద వణఁకుదు రాతఁడుపేంద్ర పుత్రకుఁడు గానం జమీ కావ్యా 1 40

వదాన్యుఁడు సం. విణ (అ ఆ అ) 1 వాగ్ధాటి గలవాఁడు, వాగ్మి 2 మర్యాదగా మాటలాడువాఁడు 3 ఔదార్యవంతుఁడు, దానశీలుఁడు వి అ పుం గొప్పదాత

వదామము సం వి అ పుం బాదముకాయ

వదాలము సం వి అ పుం 1 నీటిసుడి, జలావర్తము 2 మత్స్యభేదము, పాఠీనము, ఒకజాతి చేఁప

వదావదుఁడు సం విణ (అ ఆ అ.) 1 వాగ్ధాటి గలవాఁడు బహువక్త 2 వదరుఁబోతు, వాగువాఁడు

వదావళి వి (వదర + ఆవళి) వదరుఁబోతుతనము (శ ర)

సీ రోఁజుడు రొంజుడు రొడ్డుడు రొండుడు రొల్లుడు రజ్జు ప్రేలుడు పలుము ప్రలవరింపు పైజు ప్రల్లదము వదరువదావళి బజారమునాఁగఁ జెలఁగనొఁ ప్రలాపాభిద ఆం. భా 1 116

వది వి 1. పసుఁగులోనగు వానిని బట్టుటకై త్రవ్వఁబడి ముండ్లు మున్నగువానిచేఁ గప్పఁబడిన పల్లము (శ ర, చి. ని, ప్రౌ.)

సీ వదులనోదాలఁ ద్రోవక దేవకరిఁ బట్టి యొరిజ వైవక యెక్కు నుదుటుఁదనము. రా వి 3 46

(శ. ర పా వనులనోదాల, ముద్రి పా)

2 పల్లము.

క ఇది హూణమండలంబ,వ్వది నున్నది చెంచుపల్లె వనమధ్యమునన్, మదవనిభ యూపులిందా, స్పదంబు వెలివాడ .. శివరా 3 56

(పసులను బట్టుటకై త్రవ్వఁబడి ముండ్లులోనగు వానిచేఁ గప్పఁబడిన పల్లము ఇట "వల 'యను పాఠము శ ర ములో "పసగంగొను" శబ్దము చూచినఁ గనుపట్టును)

http://teluguthesis.com/index.php

క పసులకు నొడ్డిన వదియై, మసంగిన యవ్వాన పశుసమాజము నెల్లన్, బసగరగొని .. హరి పూ 7 167.

3. మఱుఁగు, మాటు.

మ ఇదె వీక్షింపు చకోరశాబకనిభాక్షీ దీర్ఘికా హంసయు,న్నుదకాంతః ప్రతిబింబితున్ గగన మధ్యోపస్థితుం జంద్రునిన్, వది నీక్షించి నిజాధినాథుఁ డనుచున్ వాత్సల్య మేపారఁగాఁ, బదురొప్పం బరిచుంబనం బొనరుచుం జంచూపుటాగ్రంబునన్ నైష. 8 191

వి॥ అధికము, మిక్కుటము

క వదరెడి మేనును జెక్కునఁ, గదిసిన కెంగేలు గ్రాలఁగా విప్రుఁడు రే, నిదురెఱుఁగని నికంటం బడి, వదియగుదురు మంటమంటపమ్మున నుండెన్ వేం పంచ 4 144

జ వదిగొను

వదిగొను అ క్రి. (వది+కొను) వెలకొను, కడఁగు.

ద్వి అదిగాక హరుఁ డిరువదియొక్కదినము, వదిగొని కంచిలో వాన గుర్పింప . బస పు 4 599 పం

ద్వి తుది యత్పరాత్పరతో శివయనఁగ, వదిగొను నుపనిషద్వాక్యముల్ వినరె. పండితా వాద. 234 పొ.

చ మృదుగతి మంచి తావులకు మెచ్చు సదా వనిఁ బావనాళి దా, వదిగొని రోయు వంకలను వంచకసంచయ మట్టిదే కదా, చదురు ఘటిల్లఁ జూచు సరసప్రసవంబులఁ జంచరీక పుం, గదుపులు నిచ్చలున్ వెదకుఁగా కుణపంబుల నక్కలేర్పడన్ వేం పంచ 1. 17.

వదిన—వదినె వి. 1 భార్యయక్క

ఉ. నావుడు సంతసిల్లి వదినం దగులాగుల బుజ్జగించి లీలావతితో ... విక్ర 8. 98

2 అన్నభార్య (సం. వధూనీ)

ఉ అన్నయశాలి వానిహృదయం బలరంగ బహూకరించి మా, యన్నకు నెమమె వదిన హర్షముఁ గాంచునె పుత్రులెల్ల సౌఖ్యోన్నతులే కదా , ఉ. రా 2. 401,

వదినె(నియ) వి (సం వధూనికా, వదూనీ)

1 అన్నభార్య, జ్యేష్ఠుని భార్య

ఆ అనఘ వశముగాదు మనసు గోడండ్ర మీ, వదినెఁ జుట్టములను సదనములకుఁ, బుచ్చ మనియె . భార శల్య. 1. 11.

సీ. వదినె యంచునొకింత వాత్సల్యముంచక పౌలోమి ముందలఁ బట్టువారు ... రశా. 3 96

క నన్నుఁగని కోడలనుచును, గన్నులఁ గప్పుకొని ప్రియము గావింతురు మీ, యన్నయు వదినెయు నటువలె, మన్నింపఁగఁ దగదె నీవు మామవు గావే .ఉ రా 4 209

2 భార్యకు అక్క (శ ర)

3 తనకంటె పెద్దదియగు మేనత్త మేనమామల కూఁతురు (శ ర)

వదియ(దె) వి తృణతతివిశేషము, ఒక విధమగు గడ్డిమోపు

సీ వందవదియ వదెవందె యంచనఁ దృణతతి విశేషం బొప్పు ... అం భా. 2. 77

వదుఁడు సం వి॥ (అ ఆ అ.) మాటలాడువాఁడు, చక్కఁగా మాటలాడువాఁడు

వదులు అ. క్రి బిగువు తప్పు, సడలు.

ఆ. భాగ్యహీనునకుమ బరుసవేది దొరుక, వదియు నిల్వ దపుడు వదులు గాక, వానలోడవచ్చు వడగండ్లు నిల్చునా, విశ్వ ... వేమ. 3 26.

వి॥ బిగువుతప్పినది, సడలినది

మ మదిరాపానమదాంధుఁడాత్మపటమున్ మైనుండినన్ జాఱినన్, వదులై ప్రేలినఁ జూడఁడు .... సీతారా. 8. 171.

జ . వదులుడి

వదులుడి వి. (వదులు+ఊటి సంధిని వర్ణవికారము) బీటిక, స్ఫోటము. (శ ర.)

వద్ద వి జొ. ఒద్ద, సమీపము.

ద్వి అంత దూషణుఁడు మత్తారిభీషణుఁడు, వంత నొందుచుఁ దనవద్ది యోధులను .. రం. రా. అర 164 పొ 10 పం.

ఉ . . మద్గురుండు . కడకాలమైనఖ, ట్వాగతుఁడై తనూభవుల వద్దికి నల్వురఁబిల్చి యిట్లనున్ ... ద్వా 9. 102.

http://teluguthesis.com/index.php

క. గద్దియ వడి డిగ్గుమఁ దన వద్ద సభాసదులు లేచి
వారని భక్తిన్, సద్దడక నతులొనర్పన్, దద్దయు
వందనముఁ జేసెఁ దా ముని కొనుచున్
ఉ. హరిశ్చ 1 8

ఉ. ఆగతి వజ్రదంతుఁ డెగఁబొడ్చిన దైవతముల్
వద్దకున్, వేగమె చక్రముఖ్యులకు వేల్పులు
కిన్నరసిద్ధసాధ్యర, క్షోగరుడాహిదేవ ఋషి
కోటులు కల్పకపుష్పవృష్టిన, భ్యాగతులైరి
మల్లుపు 2 50.

వద్దు¹—వలదు అ. క్రి ('వలయు' ధాతువ్యతిరేకార్థక రూపము ఇది సామాన్యముగా అన్నంతక్రియల కనుప్రయుక్తమై కానవచ్చుచున్నది ఉదా చేయవద్దు, చూడవద్దు మొ)

ఉ. చక్కని వారిలో మిగులఁ జక్కని దానవటంచు
వేడ్కతోఁ, జొక్కుచుఁ జెప్పి రందులకుఁ
జూచిన యందుకు నా మనోరథం, బక్కట సిద్ధ
మయ్యె ఫలమబ్బెను హోయిటులుండ వద్దెయో,
చక్కెర బొమ్మ యంచు సరసప్రతిభాషల నిచ్చ
గింపుచున్ హంస. 1. 84

ఉ. భార్గవరామ నీవు నొక పౌరుషశాలివి బోతె
మచ్చుమూ, వర్గముతోడఁ బోరెదవు వద్దిఁక
సాహసము దశా. 6 117.

వద్దు² విశ మొద్దు, లావు, స్థూలము

ద్వి. వద్దుమొగంబులు వలిపెంపుజెముక, బద్దెలఁ
గూర్చినపచ్చడంబులును .. పండితా. పర్వ
344 పా 3 పం

ద్వి. వద్దు మొగంబును వలుదచేతులును, బ్రద్దచిరు
దొడలు బరదుప్రక్కలును పండితా దీక్షా
40 పా. 9 పం

వద్యము సం విశ, (అ ఆ అ) 1. చెప్పఁదగినది, నిద్యముగానిది 2 నల్లనిది
ఉదా వద్యపక్షము = కృష్ణ పక్షము
న మాట, ఒకదానిని గుఱించి చెప్పుట

వధ(ము) సం వి అ పుం (ఇయ్యాది చరిత్రాది గణములలోనిది) 1 చంపుట - మారణము, హత్య.

క. దోషమరసి కామంబును, రోషంబును లేక తగిన
రూపునఁ జేయన్, భోషకమగు ధర్మమునకు,
వైషమ్యవిహీనమైన వధము గుమారా భార.
శాం 5 297

2. దెబ్బ, ఘాతము 3 పక్షవాతము 4 అంతర్ధానము, మాయమగుట 5. (గణిత) కూడిక, కలుపుట

వధకుఁడు సం విశ. (అ. ధికా అ) చంపెడివాఁడు, ఘాతుకుఁడు, హంతకుడు, అపాయకరుఁడు.
వి అ పుం. 1 ఉరితీయు తలవరి
2 రోగము 3 మృత్యువు

వధజీవి సం వి న్ పుం 1 వేఁటకాఁడు
2 కసాయివాఁడు

వధదండము సం. వి అ పుం 1 దెబ్బలశిక్ష, చేబుకుతోఁ గొట్టుట మొదలగు శరీరసంబంధమైనశిక్ష
2 ఉరిశిక్ష

వధాంగకము సం వి అ న చెఱ, కారాగృహము

వధావధ సం వి అ పుం. పలువిధములుగఁ జంపుట

వ మఱియు ద్రమ్యాదినవవిధదంతవధలను
చతుర్భుజంబు లిట్లు ప్రచ్చి వధావధ సేయు
చుండె కు సం 11 708

ద్వి తలపడి పోరుచోఁ దపనుండు గ్రుంకెఁ,
గ్రుంకినఁ బోక యుక్కున సేన రెండు, వంకలఁ
దెగి వధావధలుగాఁ బెనచి ద్వి భార.
విరా 1 22 పా.

వధించు సం స క్రి మారణముచేయు, చంపు. (శ ర)

వధువు సం వి ఉ స్త్రీ 1 పెండ్లికూఁతురు 2 భార్య 3 కోడలు 4 స్త్రీ ఆఁడుది 5. తనకంటెఁ జిన్నవాఁడైన జ్ఞాతిభార్య. చిన్నదియైన స్త్రీ బంధువు 6 పశుపక్ష్యాదులలో ఆఁడుది 7 సుగంధి (వృ వి) 8 చిన్న కచోరము (వృ వి) 9 సుగంధిద్రవ్యము (మే ని)

వధూజనము సం వి అ. పుం భార్య స్త్రీ జనము

వధూటి సం వి ఈ స్త్రీ 1 ఆఁడుది 2 కన్యక

ద్వి ఈ విధి రంగమహీనాయకుఁడు, రీవిమైనల
వధూటిని వరియించి ద్వి పరమ 5 433
పా 12 పం

3 కోడలు

వధూపక్షము సం వి అ పుం పెండ్లికూఁతు పక్షమువారు, పెండ్లికూఁతు వైపువారు

http://teluguthesis.com/index.php

వధూ(గృహప్రవే)శము సం వి అ పుం పెండ్లి కూఁతు రత్తవారింటఁ బ్రవేశించెడి మహోత్సవము

వధూవస్త్రము సం వి అ న పెండ్లికూఁతు వస్త్రము (మధుపర్కమని వాడుక.)

వధోదర్కము సం విణ (అ ఆ అ) చావు ఫలితముగాఁగలది, ప్రాణాంతకమైనది

వధోద్యతుఁడు సం విణ (అ ఆ అ) ఘాతుకుఁడు 2 రహస్యముగాఁ జంపువాఁడు

వధ్య సం వి ఆ స్త్రీ చంపుట, మారణము, హత్య

వధ్యపటహము సం వి అ పుం. ఉరితీయునపుడు వాయించెడు వాద్యము

వధ్యభూమి సం వి ఇ స్త్రీ ఉరితీయు చోటు

వధ్యమాల సం వి ఆ స్త్రీ ఉరితీయఁ దగిన జనుని మెడలో వేసిన పూలదండ

వధ్యము సం విణ (అ ఆ అ) 1 చంపఁదగినది, చంపవలసినది

2 ఉరిశిక్ష వేయఁదగినది 3 గాయపఱుపఁదగినది, దెబ్బలు మొ శరీర శిక్షకుఁ దగినది, ఛేద్యమైనది

వి అ పుం బలి, దేవతకుపహారము,

వధ్యశిల సం వి ఆ స్త్రీ ఉరితీయుట కేర్పఱిచిన శిల

వధ్యుఁడు సం వి అ పుం శత్రువు, చంపఁదగినవాఁడు

వధ్రము సం వి అ న 1 తోలువాఱు, చర్మరజ్జువు 2. సీసము

వధ్రి సం వి ఈ స్త్రీ తోలువాఱు చర్మరజ్జువు.

వధ్ర్యము సం వి అ పుం చెప్పు, పాదరక్ష

వనకణ సం వి అ స్త్రీ అడవిమిరియము (వృ వి)

వనకోలి సం వి ఇ స్త్రీ అడివిరేఁగు (వృ వి.)

వనఖం(షం)డము సం వి అ న అడవి, చిట్టడవి

వనగవము సం వి అ పుం అడవియెద్దు. వనవృషభము.

వనగహనము సం వి అ న అడవియందు దట్టముగాఁ జెట్లుగలచోటు

వనగుప్తుఁడు సం వి అ పుం గూఢచారుఁడు (విల్యమ్సు)

వనగుల్మము సం. వి అ. పుం, అడవిపొద.

వనగోచరుఁడు సం వి అ పుం 1 వేఁటకాఁడు. 2 వనౌకసుఁడు, అరణ్యవాసి

వనచందనము సం వి అ న 1 దేవదారు వృక్షము. 2 అగురు చందనము (వృ వి)

వనచంద్రిక సం వి. ఆ స్త్రీ ఒక జాతి మల్లెతీఁగ. (రా ని)

వనచరము సం విణ (అ ఆ అ) అడవిలో సంచరించునది

వి అ పుం. 1 శరభమృగము, ఎనిమిది పాదములుగల జంతువు

2 అడవి జంతువు, వన్యమృగము.

వనచరుఁడు సం విణ (అ ఈ ఆ) అరణ్యమున సంచరించువాఁడు, బోయజాతివాఁడు

వనచర్య సం వి ఆ స్త్రీ అడవిం దిరుగుట, అరణ్యసంచారము

వనచ్ఛాగము సం వి అ స్త్రీ 1 అడవి మేఁక, వరాహము, అడవిపంది

వనజ సం వి ఆ, స్త్రీ 1 అడవియల్లము. (వృ వి) 2 అడవిప్రత్తి (వృ వి) 3 చిన్న కచ్చోరము (వృ వి) 4 పెన్నేరు (వృ వి) 5. పెద్దసోపు (వృ వి) 6 అడవి మట్టుబచ్చలి (వృ. వి) 7 అడవి పెసర (వృ. వి)

వనజము సం విణ (అ. ఆ అ) 1 అడవిలోఁ బుట్టినది

వి అ పుం 1 అడవి యేనుఁగు 2. తుంగముస్త. (వృ వి) 3 అడవి మాదీఫలము (వృ వి.)

న పద్మము, తామర పువ్వు.

వనజీవి సం వి న్ పుం ఆటవికుఁడు, అడవి మనుష్యుఁడు

వనజ్యోత్స్న సం వి ఆ స్త్రీ ఒక జాతి మల్లెతీఁగ. (వృ వి)

వనటు వి (√ వనరు) 1. దుఃఖము, శోకము.

చ. నీమనంబునఁ గల చింతయంతయును
బుచ్చెద నాకడఁ జేరి తింక నీ, వనటఁ దొలంగఁ
బెట్టి గరువంబుగఁ జెప్పుము దీని మూలమున్ .
భార ఉద్యో 4 295

గీ అనిన మునియట్ల చేసెద నధిప చెపుమ, వగవఁ
గత మేమి నీకు నెవ్వండ నేను, వనట యెవ్వని
దగునొక్కొయని వివేక, దృష్టిఁ బరికింపు నిను
నీవె తెలిసికొన్నుము. మార్క. 3 293.

http://teluguthesis.com/index.php

క. సుతులు మును నాకు లేమిని, మతి నెంతయు
వనటఁ బొంది భా రా బాల 46.

2 బాధ, కష్టము

క చని కందమూలఫలములు, తిని వనటలఁ జాల
డస్సి ధీరాత్మకులై, వనములఁ దపములు సలి
పెదు, వనవాసులు వెఱ్ఱులమ్మ వారిజనేత్రా.
వీర. 2 231

ద్వి వ్రతములఁ గడుడస్సి వనటలఁ గ్రుస్సి, యతి
దుఃఖములఁ గుంది యాత్మలోఁగంది . రం
రా సుం 247 పొ. 6 పం

సీ పటువనాటక వింభట మహోర్భటులచే వనమార్గ
మార్గముల్ వనటఁజెంద . ఉ రా 1 111

వనధి నం వి ఇ పుం సముద్రము, కడలి.

వనతిక్త నం. వి ఆ స్త్రీ పార, చిఱుబొద్ది (వృ వి)

వనతిక్తము నం వి. అ పుం 1 అడివియుసిరిక (వృ వి) (విల్యమ్సు) 2 కరక చెట్టు

వనదము నం వి అ పుం మేఘము జలదము

వనదీపము న వి అ పుం వనచంపకము, ౹డవి సంపంగి

వనదేవత నం వి ఆ స్త్రీ. అరణ్యాధిష్ఠాన దేవత.

వనధార నం. వి ఆ స్త్రీ రెండు చెట్లవరుసల మధ్య భాగము

వనధేనువు నం వి ఉ స్త్రీ 1 ఆఁడు గవయ మృగము. 2 అడవియావు

వనపల్లవము నం వి. అ పుం శోభాంజనము మునఁగ. (వృ వి)

వనపాంసులుఁడు నం వి అ పుం వేఁటకాఁడు, వ్యాధుఁడు

వనపు వి (√ వవరు) వనరుట, పరిదేవనము (శ ర.)

వనపూరకము నం వి అ పుం అడవిదబ్బ (వృ వి)

వనప్రవేశము నం వి. అ పుం వానప్రస్థాశ్రమమునఁ బ్రవేశించుట

వనప్రస్థుఁడు నం విశ (అ అ అ) వనవాసి జీవితము గడపువాఁడు, గృహస్థాశ్రమమును విడిచి యడవిలో భార్యతోఁ గూడికాని, భార్య లేకగాని, నివ్వరి ధాన్యపుటన్నమును గాని కందమూల ఫలములనుగాని భుజించుచు తపస్సు చేయువాఁడు

వనప్రియము నం వి అ పుం. 1 కోకిల 2 ఛాఱ (వృ. వి)

న దాల్చినచెక్క, లవంగపు పట్ట

వనబీజ(క)ము నం వి అ పుం అడవిదబ్బ (వృ వి)

వనమక్షిక నం వి అ స్త్రీ. దంశము అడవి యీఁగ

వనమాల నం వి అ స్త్రీ ఎల్ల ఋతువుల పుష్పములతోఁ గూర్పఁబడి మోఁకాళ్ళవఱకును వ్రేలుచు నడిమిభాగమున నించుక స్థూలముగా నుండు పూలదండ

వనమాలి నం విశ (న్ నీ న్) వనమాల ధరించినవాఁడు.

వి న్. పుం శ్రీకృష్ణుఁడు, విష్ణుదేవుఁడు

వనమాలిని నం వి ఈ స్త్రీ 1 ద్వారకాపురము 2 పాచితీఁగ, వారాహీలత

వనము నం వి అ న 1 అడవి, చెట్లగుంపు 2 తామరతీగలు మున్నగువాని గుంపు 3 నివాసస్థలము, ఇల్లు 4. సెలయూట 5 జలము 6 కలప 7. అరణ్యవాసము. 8. వెలుఁగు, కిరణము. 9 పూజించుట

వనము(క్కు)చము నం విశ (చ్) నీటిని విడుచునది

వి చ్. పుం. మేఘము.

వనముద్గము నం వి అ పుం 1 అడవి పెసరు (వృ. వి) 2 పిల్లిపెసరు (వృ వి)

వనమూర్ధజ నం వి ఆ. స్త్రీ వృక్షవిశేషము, కర్కటశృంగి, మాచికాయచెట్టు (వాచ)

వనరాజము నం వి అ పుం సింహము, మృగరాజము

వనరాజి నం. వి ఇ. ఈ స్త్రీ 1 వృక్షపఙ్క్తి, చెట్లవరుస 2 అడవిలోని త్రోవ

వనరు అ. క్రి 1 శోకించు, దుఃఖించు,

క. అనిలాత్మజుబలమును, ... మనమున సహింఁ
నోపక, వనరుచు ధృతరాష్ట్ర సుతులు వంది
తమలోన్ .. భార ఆది. 5 247.

ఆ నీకు నితరులట్ల శోకింపఁదగునె యెవ్వరి
దలఁచి యింక వనరువాఁడ, నీవు ... భా
స్త్రీ 1 9

గీ, చచ్చినకబంధుఁ డేటికి శబరి తెలిఁగుఁ, జె
నది యేటి కినసూనుచెలిమిఁ దెల్పె, వాలి ప
నేల సుగ్రీవుఁడేల నేల, మనము రావేల ఋ
నేల వనరనేల చంపూరా. 6 84,

http://teluguthesis.com/index.php

2 విలపించు

గీ. అనుజుఁ బొడఁగాన కెంతయునడవివెదుకఁ, బోవునప్పుడు కానలోఁ బొగిలిపొగిలి, తండ్రిఁ జేర్కొని వనరుచు ధరణిఁ బొరలుచున్న తమ్మునిఁ బొడగాంచి యుమ్మలించి వాసిష్ఠ 4 39

గీ. కొడుకుఁగుఱ్ఱలపీనుగుల్ కుంభకర్ణు, మొండెమును బంధుతనుఖండములును బడిన, పొలికలని లోన మూర్ఛలు పోవుకొనుచు, వచ్చి నిజనాథుపై వ్రాలివనరిచనియె రామా 8 233

3 దీనాలాపములాడు

ఆ. శరణ మగుఁడు సుతులఁ గరుణతో రక్షింపుఁ, డనుచుఁ గుంతి వగచి వనరుచుండె. భార ఆది 7 207

గీ వనరు శాకాయ లవణాయ వాయటంచు .. పాండు 5 149

4 ఒప్పు

గీ సకలభూషణమణిరుచినికరకిరణ,రాజి గడుమించ నిజమందిరంబు వెడలి, పొడువు గుబ్బలి నడుమను వెడలువట్టి, వనజ బాంధవ వైఖరి వనర నపుడు ప్రబంధ 178

5 ఉండు, వర్ధిల్లు

క తనగుణము తనకు నుండఁగ, నెనయంగా నొరునిగుణము నెంచును మదిలోఁ, దనగుణముఁ దానుదెలియక, వనరియొరుని ననెడువాఁడు భ్రష్టుఁడు వేమా వేమా 1 65.

వి 1 శోకము, దుఃఖము

సీ కందర్పశరవృష్టి నందనోపక ఘృష్టి వనవాసమునఁ గ్రుస్సి వనరుసూపె మొ రా శా 22.

2 వీలు, అవకాశము

గీ వనరు గలిగెను మనకు రావణునిఁ జంప, వినుఁడు మీరెల్ల నామాట వేడ్కమీఱ, దశరథుండను రాజు సంతానకాంక్షు, నొనర జన్నంబు గావించు చున్నవాఁడు మొ. రా బాల 32

రూ. వనట, వనపు.

వనలక్ష్మి సం వి ఈ స్త్రీ. కదళి, అరఁటిచెట్టు (వృ వి)

వనవహ్ని సం వి ఇ పుం దావాగ్ని, కార్చిచ్చు

వనవాసనము సం వి అ పుం పునుఁగుపిల్లి

వనవాసము సం వి అ పుం 1 అడవియందలి యునికి 2 వన్యజీవనము ఊరూరు తిరిగెడు బ్రతుకు

వనవాసి సం వి ఇ (న్ సీ న్) అడవిలో నివసించువాఁడు, అరణ్యవాసి
న్ పుం వానప్రస్థుఁడు

వనవృంతాకి సం వి ఈ స్త్రీ 1 అడవి నీరువంగ 2 వాకుడు 3 నేలమునఁగ (వృ. వి)

వనవ్రీహి సం వి ఇ పుం నివ్వరి ధాన్యము

వనశృంగాటము సం వి అ పుం పల్లేరు (వృ వి)

వనశోభనము సం వి అ న పద్మము, తామర పువ్వు

వనశ్వానము సం. వి న్ పుం 1. గుంటనక్క 2 పెద్దపులి 3 పునుఁగుపిల్లి

వనసంకటము సం వి అ పుం కాయధాన్య విశేషము, మసూరము

వనసమూహము సం వి. అ పుం దట్టమైన యడవి.

వనసరోజిని సం వి ఈ స్త్రీ 1 అడవి ప్రత్తిచెట్టు. 2 వన్యపద్మలత (వృ వి)

వనస్థ సం వి అ స్త్రీ అశ్వత్థవృక్షము రావిచెట్టు. (వృ వి).

వనస్థి సం వి ఈ స్త్రీ రావిచెట్టు

వనస్పతి సం వి ఇ. పుం 1 పూవులు పైకిఁగనఁబడక ఫలించెడు వృక్షము, పూవక కాచెడు చెట్టు. 2. చెట్టు (మఱ్ఱి మొ) 3 చెట్టు మొదట నుండి కొమ్మల మొదళ్ల వఱకు నుండెడి భాగము, స్కంధము 4 స్తంభము. 5 యూపస్తంభము, 6 కఱ్ఱతాయెత్తు 7 పరవంజా 8. సన్యాసి యతి

వనాంతరము సం వి అ పుం 1 అరణ్యప్రాంతము 2 అరణ్యప్రదేశము

వనాఖుకము సం వి అ పుం ముద్గము, పెసరు(వృ వి)

వనాఖువు సం వి ఉ పుం చెవులపిల్లి, కుందేలు

వనాటము సం వి అ. పుం వనమునందు చరించు జంతువు (శ్రా ని)

వనాబ్జిని సం వి. ఈ స్త్రీ నీటితామరతీఁగ

వనాయుజము సం విశే (అ ఆ అ) వనాయు దేశమునఁ బుట్టినది,
వి ఆ పుం వనాయుదేశమునఁ బుట్టిన గుఱ్ఱము, ఉత్తమాశ్వము

వనాయువు సం. వి ఉ పుం దేశ విశేషము, ఒకానొక దేశము

వనారిష్ట సం వి ఆ స్త్రీ అడవిపసుపు మ్రాను పసుపు

వనార్చకుఁడు సం వి అ పుం పూల దండలు గ్రుచ్చువాఁడు, మాలాకారుఁడు

వనాలక్తము సం. వి అ న ఒకవిధమైన యెఱ్ఱమన్ను

వనాలిక సం వి ఆ స్త్రీ 1 ప్రొద్దుతిరుగుడు చెట్టు, సూర్యానువర్తిని (విల్యమ్సు) 2 హస్తిశుండి (వృ వి) (వా చ)

వనాశ్రమము సం. వి అ పుం వనవాసము, వానప్రస్థాశ్రమము

వనాశ్రయము సం వి అ పుం ఒకజాతి కాకి, కాకోలము, మాలకాకి

వని సం వి ఇ. పుం 1 అగ్ని 2 రాశి, ప్రోగు. 3 యాచన, వేఁడికోలు
స్త్రీ ఇచ్ఛ, కోరిక.
ఈ స్త్రీ అడవి, చెట్లగుంపు
న్ పుం. 1. వనప్రస్థుఁడు, వానప్రస్థాశ్రమమున నున్నవాఁడు, యతి 2 చెట్టు
విశే ఇ యాచించువాఁడు, అడుగువాఁడు (వాచ)

వనిక వి పత్రిక, చీటి, జాబు

సీ రతి చిల్క తనకుఁ దత్పతి ముద్దుచిల్కతో వనిక
వ్రాయించుట వినవె హారిణి .. చంద్రా. 3. 67

వనిక సం వి ఆ స్త్రీ చిన్నయడవి

వనిత సం వి ఆ స్త్రీ 1 ఆఁడుది స్త్రీ 2 భార్య, ఇల్లాలు గృహిణి 3 ప్రియురాలు, వలచినకాంత 4 పశుపక్ష్యాదులలో నాఁడుది

వనితము సం. విశే. (అ. ఆ అ) 1. యాచింపఁబడినది, అడుగఁబడినది. 2 సేవింపఁబడినది, కొలువఁబడినది.

వనిష్ణువు సం విశే (ఉ) యాచించువాఁడు, అడుగునట్టివాఁడు

వనీ(య)కుఁడు సం వి అ పుం యాచకుఁడు, బిచ్చగాఁడు

వనీపకుఁడు సం వి అ పుం యాచకుఁడు, బిచ్చగాఁడు

వనీపుఁడు సం వి అ పుం వనమును పాలించువాఁడు, తోఁటమాలి

వనేకింశుకములు సం వి. అ పుం బ వ "అడవిలోని కింశుక వృక్షములు" యాదృచ్ఛికముగాఁ గనఁబడిన పదార్థము ఇశ్లే, "వనే బిల్వకములు" (విల్యమ్సు)

వనేచరము సం వి అ. పుం 1 అడవి మృగము. వన్యజంతువు 2 వనదేవత

వనేచరుఁడు సం. విశే (అ ఈ. అ) వనము నందు సంచరించువాఁడు (బోయ మొ)
వి అ. పుం 1 వనవాసి, కిరాతుఁడు 2 వనప్రస్థుఁడు, తృతీయాశ్రమమున నున్నవాఁడు

వనోత్సాహము సం వి అ పుం ఖడ్గమృగము

వనోద్భవ సం వి. ఆ స్త్రీ అడవి ప్రత్తి (వృ వి)

వనోపప్లవము సం వి అ పుం. దావాగ్ని కార్చిచ్చు

వనౌకసము సం వి స్ పుం క్రోఁతి అడవి జంతువు

వనౌకసుఁడు సం విశే స్ అడవియందు వసించువాఁడు,

వన్నియ[1] = వన్నె వి (సం వర్ణః,) 1. శ్వేతాది వర్ణము, రంగు.

గీ. వేలుపుల ఱేఁడు తనకొక వెల్లమొదవె, కల
దనుచు నిక్కు నింతియకాని యిట్లు, కలవె పలు
వన్నియలగిడ్డికదపులనుచు, నీలా 1 48

2 కాంతి, శోభ

గీ వినుఁడు. దచ్చికడల, నెన్నదఁగ వన్నియల
కెల్ల నిక్కయగుచు,. నీలా. 1 26

ఉ . మృదుపల్లవకోమలతత్పదద్వయీ, పాట
లకాంతి మౌళిమణిపంక్తికి వన్నియవెట్ట నా జగ,
న్నాటక సూత్రధారి యదునందనుఁ డర్మిలి
మ్రొక్కె మ్రొక్కినన్ పారి 1 120.

సీ. ... నెఱిమించుచుండు వన్నియచెక్కడపు
బొమ్మచికిలి దంతపుఁబాదుకలు దొడగి...దశా ,
1, 98.

http://teluguthesis.com/index.php

3 చక్కఁదనము, ఒప్పిదము

ఉ కిన్నరసిద్ధసాధ్యముని ఖేచర భూచర దేవ దైత్యులం, బన్నగ... మానససృష్టియందుఁ దా, వన్నియగా సృజింప... వి పు. 2 260

క. . వనజంబుల కెంపుగలసి వన్నియ మిగులం, దనుఁగని లోకం బలరఁగ... దశకు 6. 64

4 ఇంపు

ఉ కిన్నర మీఁటు వీణఁ బలికింపఁగ గీతములుం ప్రబంధముల్, వన్నియఁ బాడఁజెప్ప నని వారిత చాతురిగల్గునట్టుగాన్ వసు 3 33

5 రంగుపూఁత (శ ర)

6 వస్త్రవిశేషము, రంగుచీర

గీ సర్వశృంగారముల జిరుజౌకములును, చిన్ని కస్తూరిమల్లును జిలుకజాళ్లు, వన్నియలు మంచి బొమ్మంచువన్నియలును, మొదలుగాఁ గల చీరలు ముదముతోడ దనాభి 3 38

సీ నిండారు ప్రాఁత వన్నియఁ దాల్చునొక వేళ జిగి పట్టుబొమ్మంచు చీరఁగట్టు. ఉ. హరిశ్చ. 4 16

7 బంగారము యొక్క మేలిమి, నిగ్గు

సీ. పదివన్నియలకోట పసిఁడి యొడ్డణముగా సౌధ శృంగములు రోజములుగాఁగ. దశా 3 116

8 ప్రసిద్ధి

మ. శ్రుతులన్ వన్నియ కెక్కె శాస్త్రములచే సొంపగ్గలించెన్ ... విక్ర 1 35

ఉ తన్నినవాఁడు తచ్చరణతామరసంబుల ప్రాలి సిగ్గువోవునా, వన్నియ సన్నమౌ . వేం పంచ 4. 463

గీ . . శూర్పణఖ మేనగోడలో చూడ లంక, జితనూజమొ యనఁగ వన్నియకు నెక్కె . శుక 3 20.

9. ప్రశస్తి, ఉత్కర్ష .

వ. ...మరాళకులాధ్యక్ష వళక్షపక్షంబులకు వన్నియ పుట్టించి ... ఉ. రా 4 163

10 వర్ణన.

సీ. పాలింతు నేఁగటిస్పర్శవైభవమునా నేత్రావ్యాయంబు వన్నియకు నెక్క . వసు. 6 85

ఉ. . వన్నియ మీఱఁ జిల్కరా, తేటి దువాళిఁ దోలిగడ దీటివదారి మిటారి . . దశా 2. 300

11 రీతి, విధము

ఉ ఎన్నఁడుఁ గాసు వీసమొక టిచ్చినవాఁడవుగావు వీట నీ, వన్నియ కోడెగాండ్రు తగ వారవధూటులకై యొసంగునా, చిన్నెలు నీవు చూచియు నిసీ తలవంపఁగ నేర వన్నిఁటం, బిన్నతనంబు దాల్చితివి పెద్దగ నిన్నిఁక నాడ నేటికిన్ విప్ర. 4 27

12. (వ్యాక) ప్రత్యయము

(వ్యతి.) ప్రకృతి (శ ర)

13. అలంకారము (శ ర)

వన్నియ² వి అంకవన్నె (శ ర.)

వన్ను వి (సం వర్ణః) రంగు

సీ మణిభూషణప్రభ దరహాసరుచివరాధర కాంతి మాన్పున న్వడువునఁ గెమ్మోవి వన్ను పూన్చి .. కు సం 9 209.

వన్నువ వి విధము, రీతి

ద్వి అలరుచుఁ జెందుచు వలచినవన్ను, వలఁబ్రసాదామృతవనధి నోలాడి జన పు 7 167

అ క్రి (√ వన్నువ) రంగువేయు.

వ అంతం దనుపంతాపంబు వాపనోపక పరమేశ్వరు రూపు చిత్రించి చూచిన నైన నూఱటయగునో యని సలక్షణంబుగాఁ జిత్రించి వన్నువ గొలిపి కండెఱ దెఱచిన కు. సం. 5 597

వన్నువు వి (సం. వర్ణః) వన్నె, రంగు

చ అలకలకాంతిఁ గప్పె లలితాక్షవిభూతి . . అన్నిఁటికి వన్నువు పెట్టినమాడ్కిఁ బొల్పుగాన్ కు సం 9 210

చ జలనిధులేడు నీకొలనిఁ జాలవు .. నెలవు వన్నువు నీరనివాదు సేయు పేరులివఁ దెల్లనం జెలఁగుచుండు మదాళివిహంగ సంగముల్ . కు సం 10 392

వన్నె¹ = వన్నియు వి. శ్వేతాదివర్ణము, తెలుపు మొ. రంగు

సీ ధరణీజగుల్మలతావితానము పల్లవములకుఁ గట్టెఱ్ఱ వన్నె యొసఁగి . భార ఉద్యో. 2 114

సీ చంద్రిక పూవన్నె జిలుగు దువ్వలువను దడియొత్తె నొక్కకాంతాలలామ . పారి 2. 12.

http://teluguthesis.com/index.php

మ జిలుగుంజెంద్రికవన్నెచేలును గాశ్మీరాంగ
రాగంబులున్, మెఱయఁగా వేల్పుం
జకోరేక్షణల్, లలి భీమేశ్వరు రాజశేఖరునిఁ
గొల్వన్వచ్చి రొక్కుమ్మడిన్ భీమ 5 108

2 కాంతి, శోభ.

సీ విమలవర్తనమున వేదశాస్త్ర పురాణ వాక్యార్థ
సరణికి వన్నెవెట్టె ... విక్ర 1 44

సీ అనలాక్షుఘనజటావనవాటి కెవ్వాఁడు వన్నె
వెట్టుననార్తవంపుఁబువ్వ మనుచ 1 18,

3 చేక్కఁదనము, ఒప్పిదము.

వ. మెఱుంగుఁ జన్నులఁ గన్నెతమ్మిమొగ్గల వన్నె
నటమటంచి మనుచ 5 101

క వన్నె మెఱయంగ నాసతి,యున్న గృహంబప్పు
డరసి యుచితస్థితితో, విన్ననువునఁజని యచ్చో,
సొన్నాటంకంబుపోలుసుదతిని గాంచెన్ విక్ర
8. 50

ఉ . తత్క్రియోచితా,హారము నెమ్మినిచ్చుచు
నసామయధన్యులఁ జేసె వన్నెగాన్. మనుచ
6. 13.

4 రంగుచీర

సీ. తవ్వంగి వలిపంబుఁదాల్చి వచ్చినరీవి వన్నెగట్టిన
వాఁటి చెన్నుఁదన్ను . విజ వి 3 13.

5 బంగారముయొక్క మేలిమి, నిగ్గు

గీ తజ్జ్ఞనందేరనగు కవితా విశేష, మజ్జ్ఞనందేమి
యెఱుఁగంగనగు సమస్త,కనక వర్ణోత్కరంబునఁ
గానవచ్చు, వన్నె తెలుఁగంగఁ బోలునే వట్టి
రాత కు. సం. 1 32

ఉ .. నిద్దపుఁజాయ మెఱుంగునం బదా,ర్వన్నె
పసిండితోడ నోరవచ్చు నృపాలుని యంగ
కమ్ములన్ .. నైష 6 50

చ . మేలిపదియాఱవన్నెపసిండితోడ వే,ల్పుల
దొరమానికంపు రవఁ బొందుగఁ గూర్చిన చంద
మౌఁజుమీ... నీలా. 2 30

వ. ... కడవన్నె పసిఁడి గద్దియ నధివసించి.. దశా.
1 14.

6 విలాసము, శృంగారచేష్ట.

గీ. వారిచొక్కులు చెక్కులువారివగలు, వారి
వన్నెలు చిన్నెలు వారినటలు, వారి హరువులు
మురువులు వారి కళలు, వారి వరపులు సొల
పులు వళమె పొగడ. ఉ రా 6 166

సీ వన్నెలు పచరించి కన్నుసన్నలుచేసి వెడ మాట
లను బ్రేమ గడలు కొలిపి... ప్రబోధ. 1 75.

8. అలంకారము

గీ గరగరికగాఁగఁ దనొన్నమఁ గలుగుటయును,
బ్రేమ మీఱఁగ వన్నెలు పెట్టుటయును, కురులు
గొప్పునఁగూడెడు కొమరు వయసుఁ, దెలిపె
నానాటగన్యకాతిలకమునకు దశా 8 82

8 ప్రశస్తి, ఉత్కర్షము

సీ దీనిపాలిండ్లుబ్బుఁగానె కారతచేతి కిన్నెర
ప్రోఁతకు వన్నెగలిగె... ఆము, 6 105

గీ అమ్మ భవదీయ చిత్రగుణాతిశయము, వలన
మాకెల్ల వన్నెరా మెలఁగవమ్మ వసు 6 56

గీ పడగ లెత్తక పడుకులఁ బట్టి యడఁగి యున్న
ఫణిజాతి కిప్పుడు వన్నె గలిగె ఉ రా 1
150

9 ప్రసిద్ధి

సీ కులములో వన్నె తక్కువ యయ్యోనే గాధి
పట్టికి మేనకచుట్టరికము. మనుచ 2 73

చ యౌ,వన భరరూప సంపదల వన్నెకు
నెక్కుటఁ జేసి ... రాజ చ 3 54.

ఉ. . కన్నియ నన్ను వల్లభుఁడు గన్నులఁ గప్పు
కొనంగ నుండి యౌ, వన్నెయు వాసియుం
దఱిఁగి వారు ననుం దలత్తి చూడఁగా .
పారి. 1 88

రగడ. తనువలగ్న మీఁదఁ దేఁటి దాఁటు దాఁటి
జెట్టువంప, వనిత యొట్లువచ్చె వన్నె వాసి
వాసినం జరింప వరాహ 3. 92

10. వర్ణన, పొగడ్త

క. సుబలతనయ గుణమహిమన్, బ్రబలి తనకు
దారధర్మపాలనలీలన్, సొబగొంది వన్నెఁ
దేఁగా, విబుధస్తుతుఁ డవ్విభుండు వెలసెన్ ధర
ణిన్. రాఘవ 1. 4.

క చ్చిన యింటికిఁ దగని, న్నిచ్చిన యింటికిని
వన్నె యేచందమువన్, దెచ్చెదవో చూచెదఁ
గా,నిచ్చలు మవవంగడంబు నిమ్నం బొగడన్,
యయా 5 131

11. విధము, రీతి.

http://teluguthesis.com/index.php

సీ ఫణిరాజతల్పంబుపైఁ బద్మనాభుండు తిన్నఁగా శయనించు వన్నెఁదెగడి హంస 5 313.

అవ్య విధము, రీతి

ఉ క్రొన్నెలశాల్వ ముద్దియను గూర్చి యొనర్చిన నోము లిప్పుడే,వన్నెను బండునో నలువ వ్రాఁత తెఱంగిఁక నెట్టులుండునో సీలా 1. 106

విశే. అందమైన

గీ రార నా వన్నెవడుగ రారా తనూజ హర 2 133.

జ వన్నెకత్తె, వన్నెకాఁడు, వన్నెకారి, వన్నెకుఁదెచ్చు, వన్నెకెక్కు, వన్నెకోక, వన్నెగుడ్డ, వన్నెచెట్టు, వన్నెపులుఁగు, వన్నెపూలు, వన్నెమణుంగులు, వన్నెమీఱు, వన్నెలాఁడి, వన్నెలాఁడు, వన్నెవెదరు

వన్నె^{2}=వన్నియ వి అంకవన్నె, గుఱ్ఱమునెక్కుట కిరుప్రక్కల నమర్చిన యినుపమెట్టు

ఉ ఉక్కడమైన మంచితనువొప్పెడు నా హయరత్న మెక్కినన్, గక్కసమేమి లేక రవగాలును జోడన యడ్డ వేడెముల్, లుక్కుదు వాశి జంగ వడలుం గనిపించుచుఁబోయి పోయి రా,జక్కడ వన్నెసోఁక నటిపోయనిన గదలెన్ జరిలువన్ సారంగ 1 82

వన్నెకత్తె విశే (వన్నె^{1}+కత్తె) విలాసవతి

ద్వి వన్నెకత్తెలు వారవనితలు మఱియు, చపలముల్ తగులముల్ చంచలత్వములు, పండితా పురా 116 పొ 20 పం

వన్నెకాఁడు విశే (వన్నె^{1}+కాఁడు) 1 అందగాఁడు, సౌందర్యవంతుఁడు.

మ. మా,విజయుం జేరెడు వన్నెకాఁడు మదివావేశించు నెల్లప్పుడున్ భాగ 1 218

2. విలాసవంతుఁడు.

సీ ఏ వన్నెకాని కీలావణ్యవతిగోటిచెనకులు గళలూరఁ జేయునో క్కొ. ఉ రా. 4 194.

సీ వంగడికాఁ డిందుఁ జనుదెంచెనా యని వాకిలి ద్రొక్కని వన్నెకాఁడు హంస 5 217

గీ. వాని యిల్లాలికై ధనవంతుఁడనెడి, వన్నెకాఁడట్టి మదివట్టి వలపుఁ జెందు శుక. 2 64,

3 నేర్పరి

గీ మహతి నారాయణాత్మక మహితమంత్ర, వర్ణములు సారెఁ బల్కించు వన్నెకాఁడు రంగా 1 69

వన్నెకారి విశే (వన్నె^{1}+కారి) విలాసవంతుఁడు

గీ చిలుక యిట్లనునప్పు డచ్చెలువమోస,కారి పెనిమిటియో వన్నెకారి మగఁడ, యేలచూపితి విప్పుడ యీ ధనంబు, ధనపిశాచమ్మె లివియథార్థమ్మె సుమ్మె శుక 3 223

వన్నెకుఁదెచ్చు స క్రి (వన్నెకు+తెచ్చు) ప్రసిద్ధికెక్కించు, ప్రఖ్యాతికలిగించు

ఉ. రంగయరాఘవమంత్రి నిచ్చలుఁ, వన్నెకుఁదెచ్చు నిచ్చు నభివాంఛితవస్తువు లర్థికోటికిన్ . . పాండు 1 54

(ఇట 'వంశమును'' అధ్యాహార్యము)

వన్నెకెక్కు అ క్రి (వన్నెకు+ఎక్కు) ప్రఖ్యాతి వడయు

సీ భ్రమరకీటన్యాయభాతి నేకవిరాజు వాగ్దేవిదానయై వన్నెకెక్కె . వరస 1 8.

వన్నెకోక వి (వన్నె^{1}+కోక) చిత్రవర్ణము గల వస్త్రము, పలురంగులచీర

సీ అరుదైనతిపిరికిన్నెరతమ్మపడిగంబు వన్నెకోకల చందువాపిరంగి ప్రబంధ. 623

వన్నెగుడ్డ వి (వన్నె^{1}+గుడ్డ) రంగువేసిన గుడ్డ

ఉ దట్టపువన్నెగుడ్డ కటిదట్టిపొరన్ సవరించి పట్టెపై, గట్టి కటారిజల్లి మడికాసుల కట్టుల యొక్కువిండ్లుపె,న్నెట్టెపుగట్ట నెట్టుకొను నిద్దపు వీఁపుదొనల్ నటింప మై, పుట్టిన నల్లచెబ్బులు లెపోయనఁ బోయిరి బోయబల్లిదుల్ రా వి. 2. 55

వన్నెచెట్టు వి (√ వన్నె^{1}) వర్ణపుష్పము, ఒక జాతి చెట్టు (వృ. వి) (శ. ర.)

వన్నెపులుఁగు వి. (√ వన్నె^{1}) జీవంజీవము, చకోరము (శ. ర.)

వన్నెపూలు వి బ (√ వన్నె^{1}) శాలి ధాన్య విశేషము (శ ర)

వన్నెమణుంగులు వి. (√ వన్నె^{1}) వస్త్రవిశేషము.

http://teluguthesis.com/index.php

వ పీతాంబరములు నీరాదులు బురుసాలు వన్నె మణుంగులు చందురుకావులు ప్రబంధ. 605

వన్నెమీఱు అ క్రి (వన్నె¹+మీఱు) ప్రకాశించు, ఒప్పు.

సీ. కన్నెగేదఁగి కన్నఁబొన్న చాయనెయున్న సన్నజాజులచెన్ను వన్నె భాఱె. దశా 3, 8

క మిన్నేటి పసిఁడి తామర, క్రొన్ననలను వన్నెమీఱఁగోయుదు రెపుడున్ నీలా 1. 33

వన్నెలాఁడి వి (వన్నెలు¹+ఆఁడి) విలాసవతి, విలాసములు కలది

ఉ వెన్నెల వన్నెలాఁడి సెలవిన్నెల కొల్పెడు నవ్వుఁ బువ్వుచాల్, క్రొన్నెల కున్నెలాగునఁ దళుక్కను నిక్కునయన్ను నెన్నొసల్ రా వి. 4 91.

సీ నీ ప్రాణనాథుఁడై నినునేలు భాగ్య మెవ్వానికిఁ గగ్గెనే వన్నెలాఁడి ఉ రా. 3 102

వన్నెలాఁడు వి (వన్నెలు¹+వాఁడు.) అందగాఁడు.

గీ ..., మీఁగడ పెరుఁగు పాల్వెన్న జున్ను, అన్నియును గొల్ల లాడు నవ్వన్నెలాఁడు .. నీలా 1 76

సీ కలికిరో యాతఁడే కులుకుఁ బ్రాయపు గొల్ల కన్నెల వలపించు వన్నెలాఁడు ..

వన్నెవెదురు వి (√ వన్నె¹) వృత్తపత్రము, వృక్షవిశేషము

గీ వన్నె వెదురన మను వృత్త పత్త్రి మశవ ఆం. భా 2 73.

వన్య సం. వి ఆ స్త్రీ. 1. అరణ్య సమూహము 2. నీటివెల్లువ 3 ముద్గపర్ణి, పిల్లపెసర (వృ వి.) 4 పెద్దసోపు (వృ వి) 5 గురివెంద (వృ వి) 6. తుంగముస్త (వృ వి) 7 ఆడవికచోరము (వృ. వి.) 8. బుడమ (వృ వి.)

వన్యము సం. విణ (అ. ఆ అ) 1. వనసంబంధమైనది వనమందుఁ బుట్టినది 2. ఆరణ్యకము, పెంపఁబడినది 3 కట్టిది

వి అ. పుం అడవి మృగము, అడవిచెట్టు

న 1 దాల్చిన చెక్క, లవంగపు పట్ట 2 అడవి కంద

వప సం వి ఆ స్త్రీ 1 అస్థిసారము, మజ్జ 3 రంధ్రము, కన్నము 3 పుట్ట, వల్మీకము 4 ఆంత్రము (ప్రేగు) పైనుండు పలుచని పొర, కడుపులో బొడ్డుక్రింద నుండెడి యుల్లిపొరవంటి పలుచనిపొర

వపనము సం వి అ న 1 విత్తులుచేల్లుట 2 ముండనము, గొఱుగుట 3 శుక్రము, రేతస్సు

వపని సం వి ఈ స్త్రీ 1 మంగలికత్తి. 2 క్షౌరశాల, వపనశాల 3 నేఁత పనిముట్టు, తురి, నాడె 4 తంతుశాల, నేఁతశాల

వపము సం వి అ పుం 1 విత్తులుచేల్లుట 2 ముండనము, గొఱుగుట 3 నేఁత, నేయుట

వపునము సం వి అ పుం దేవత (వాచ)

వపుర్ధరుఁడు సం. విణ (అ ఆ అ) 1 శరీరము ధరించువాఁడు, 2. సుందరుఁడు అందగాఁడు

వపుష్మంతుఁడు సం విణ (త్ తీ త్) 1. శరీరము గలవాఁడు, శరీరముధరించినవాఁడు, అవతరించినవాఁడు 2 సుందరుఁడు, అందగాఁడు.

వి. త్ పుం. విశ్వేదేవులలో నొకఁడు

వపుస్సు (వు) సం విణ (స్) సుందరము, చేక్కనిది

వి. స్ వ 1 దేహము, ఒడలు.

క శ్రుతియును నిన్ను మృగేంద్రా, కృతియని కీర్తింపఁగలదు కేశవమృగసం, తతికి మృగాధిపు క్రియదే,వతలకు నెల్లను నృసింహవపు వెక్కువగుఁ హరి. ఉ 9. 227.

2, తత్త్వము, స్వభావము 3 సుందరాకారము.

వప్త సం విణ (ఋ త్రీ. ఋ) విత్తులు చల్లువాఁడు,

వి ఋ పుం 1 కృషీవలుఁడు, సేద్యగాఁడు 2 జనకుఁడు, తండ్రి 3 గొఱుగువాఁడు, మంగలి.

వప్పు 1 గంటు, గాయము.

ద్వి కలయంగఁబులి నీళ్ళు గ్రమ్ముచున్న, వలుద చన్నుల మీఁది వప్పులు చూసి ... వన 2 91. పా 22 పం

2. శకలము, తునక.

http://teluguthesis.com/index.php

వ దుప్పులు కుప్పించి తతోత్కటర కుటీరంబుల
నున్న పన్నగంబులఁ గొమ్ములం గ్రుమ్మి
వెడల నుమియ వెలయుతత్ఫణామణిగణంబు
గ్రొవ్వాడి వప్పుల గొప్ప కుప్పలంబలుచు నెడల
మెత్తగాలువడి ... (ఇది యాఖేట వర్ణనము). చంద్రా 2 84

వప్రకము సం వి. అ పుం చక్రము పైవారము (చుట్టుకొలత)

వప్రక్రియ సం — వప్రక్రీడ

వప్రక్రీడ సం వి ఆ స్త్రీ, గజవృషభాదులు పటి యొడ్డు మున్నగువానిని ఉత్సాహమునఁ గొమ్ములతోఁ గ్రుమ్మి యెగఁజిమ్ముట

వప్రము సం వి అ పుం న 1 అగడ్తలో నుండి యెత్తి ప్రాకారమునకు చుట్టును బలకరముగా పోయు మట్టిదిబ్బ 2 గజవృషభములు కొమ్ములతోఁ బొడిచెడు మట్టిదిబ్బ 3 పర్వతమునం దేటవాలుగా నుండెడి స్థలము 4 పర్వతశిఖరము, కొండకొన 5 నదీతీరము, తీరము 6 ఇంటి పునాది 7 కోట మొదలగు వానిచే సంరక్షింపబడు పట్టణము యొక్క ద్వారము 8 కందకము 9 గోళము యొక్క చుట్టుకొలత 10 విత్తులు చల్లిన పొలము, పొలము 11 గజవృషభాదులు తటము మున్నగువానిని గ్రుమ్ముట, 12 రేణువు, దుమ్ము

న సీసము

వప్రాభిఘాతము సం వి అ పుం నదీతీరమునుగాని, పర్వత ప్రదేశమును గాని, క్రుమ్ముట, తటాఘాతము

వప్రి సం వి ఇ. పుం 1 పొలము, క్షేత్రము 2 సముద్రము 3 దుర్గతి, దుస్థితి, కష్టదశ

ఈ స్త్రీ — మంటిదిబ్బ

వప్రుఁడు సం వి అ పుం 1 జనకుఁడు, తండ్రి 2 ఒక ప్రజాపతి

వమథువు సం. వి. ఉ పుం 1 క్రక్కుట, ఉమ్మి వేయుట 2 ఏనుఁగు తొండమునుండి పైకిఁ జిమ్మబడిన నీరు

వమనము సం వి అ న 1 బయటికి పంపుట 2 క్రక్కుట 3. తీసికొనుట 4 మర్దించుట 5 వమనము చేయించుమందు 6 బలి యిచ్చుట 7 నొప్పి, బాధ.

పుం గంజాయి చెట్టు (వృ వి)

వమని సం వి ఈ స్త్రీ జలగ, జలూక

వమనీయ సం వి ఆ స్త్రీ ఈఁగ

వమనీయము సం విణ (అ ఆ అ) 1 క్రక్కఁదగినది 2 వెళ్లఁగొట్టఁదగినది

వమి సం వి ఇ పుం 1 అగ్ని 2 ఉమ్మెత్త (వృ వి) 3 దుష్టుఁడు.

స్త్రీ 1 వమనము, వమనేచ్ఛ 2 వమనములు చేయించుమందు.

ఈ స్త్రీ డోకు, వమనము, వమనేచ్ఛ

వమ్ము విణ 1 వ్యర్థము

సీ అధిప సర్వాస్త్ర ఘాతిమై యతిశయిల్లు, నస్త్ర
మునఁ జిత్రముగఁ దెగయందతునిమె, వమ్మ
హాస్త్రంబు నట్లది వమ్ముగాఁగ, నెఱిఁగి వెఱఁ
గంది హారికతఁ డిట్టులనియె భార ద్రోణ
3 205

పీ. రహినిహా పర సుఖప్రదుఁ బుత్రు నెత్తని వర
పుణ్యహీను భవమ్ము వమ్ము... రాఘవ. 1 46.

ఉ ఆ సమయంబునన్ జకితమై మెక మెవ్వని
మీఁదఁ బాఱె వాఁ,డేసిన యమ్ము వమ్మయి
మహింబడకొక్కటి కొండ చాలి వీ,తాసులఁ
జేయ ... మనుచ 4 49

2 నష్టము, చెడినది

ఉ మానవకోటి నిట్టివిసుమానపుఁ బీముఁగులైన
వారి నెం,దైనను గంటిమే యకట యాఱడి
వమ్మయి పోయె దుర్జయం,బైనబలంబు ...
భార విరా 3 7

చ అనఘ కుడుచుఁ గట్టుదొడుం దనయిచ్చ
నొక్కఁడున్, దనయ సతీస్నుపాదులకుఁ
దానిడఁ డెన్నడుఁ గూడుచీరయే, జనులకుఁ
బెట్టఁడన్నరుని సంపద యూతని తోనవమ్ము
గుణ మార్క 5 119

ఉ . తునిసి వమ్మగు ఛత్రము లాడునట్టులున్,
దూలెడి ధూపులున్ దొరఁగుతోరపు నెత్తురు
చేటులందుఁబైఁ, దేలెడు పీనుఁగుల్ గలిగె
ధీరతఁ బోరెడు రెండు సేనలన్ ఉ రా.
3 12

http://teluguthesis.com/index.php

వి. 1. నాశము.

క ఇమ్మైఁ బలుకఁ దగునె యక్కట నా వలనం
గల భక్తియెల్ల వమ్మునఁ గలయఁగ భార.
భీష్మ 3 175

ఉ ఇమ్మెయి నర్థమెల్లను వ్యయింపఁ బురింగల
వైశ్యులందఱున్, నెమ్మిఁ బురందరుం గదిసి
నీవు వణిక్కుల వర్తనంబు సర్వమ్మును
వమ్మునం గలిపి . విక్ర 2 166

2 వైయర్థ్యము

ఉ వమ్మొకయింత లేక నిడువాలిక బాగుమ సోగ
లాగుమన్, గమ్మ నవీనకాంతి గతిఁ గ్రమ్మఁగఁ
జేసి దివానిశంబులుఁ, నెమ్మి లతాంతసాయ
కుఁడు నిక్కముగా నవరించు వింటికిన్,
బొమ్మలఁ బెట్టునట్టి కనుబొమ్మలు చూడఁగ
వొప్పె బాపురే చిత్ర భా 3. 67

ఇ. వమ్ముపఱచు, వమ్ముపోవు, వమ్ముసేఁత, వమ్ముసేయు

వమ్ముపఱచు స క్రి. (వమ్ము+పఱచు)

సీ. . గీ. మమ్మునందఱఁ బోరిలో వమ్ముపఱచి,
దుష్ట రావణుఁ బ్రాణంబు తోడడించి, పావ
మంబైన తమ్ముఁడు నీవుఁగూడి, పోయి
తటవయ్య రాఘవ మాయఁదగిలి. మై 2 48

వమ్ముపోవు అ క్రి (వమ్ము+పోవు)

1 నష్టమగు, చెడు

సీ మాతండ్రి కొలువులో మానినీ తిలకంబ రమ్మను
నాపేరు వమ్ముపోయె ఉ హరి 5 72

2. వ్యర్థమగు (శ ర)

వమ్ముసేఁత వి (√ వమ్ముసేయు) వ్యర్థపుచ్చుట.

గీ. వెలఁది జూదంబు పానంబు వేఁట పలుకు, ప్రల్ల
దంబును దండంబు పరుసదనము సొమ్ము నిష్ప్ర
యోజనముగ వమ్ముసేఁత, యనెడు సప్తవ్యస
నములఁ జెనదు తగుల భా. ఉద్యో 2. 44.

వమ్ముసేయు స క్రి (వమ్ము+చేయు) వ్యర్థము చేయు. చూ. వమ్ముసేఁత.

వ్రమకూటము సం.=వ్రమీకూటము

వ్రమము సం. వి అ. పుం = వ్రమి

వ్రమి సం. వి. ఇ. స్త్రీ. చెదలు

వ్రమీకూటము సం. వి అ. పుం. వల్మీకము, పుట్ట

వయఃపరిణతి సం వి ఇ స్త్రీ వయస్సు ముదురుట, పెద్దవయస్సు

వయఃప్రమాణము సం వి అ న 1. జీవిత పరిమితి 2. జీవితకాలము, బ్రదికెడుకాలము

వయనము సం. వి అ న వేయుట

వయస్కరము సం విశే (అ ఈ అ) బలారోగ్యములను గలిగించునది ఆయుస్సును వృద్ధిచేయునది

వయస్థ సం వి ఆ స్త్రీ 1 వయస్య, చెలికత్తె, సఖి 2 కరకచెట్టు 3 చిన్న యేలకికాయ

వయస్థుఁడు సం విశే (అ ఆ అ) 1. యువప్రాయమువాఁడు, పడుచువాఁడు (పదియాఱేండ్లు మొదలు ముప్పది యేండ్లవఱకునుగల వయసు గలవాఁడు) 2 ఈడువచ్చినవాఁడు, బాల్య మతిక్రమించిన వాఁడు 3 సహజమైన దేహదార్ఢ్యము గలవాఁడు

వి అ పుం స్నేహితుఁడు, చెలికాఁడు.

వయస్య సం వి అ స్త్రీ స్నేహితురాలు, చెలికత్తె

వయస్యుఁడు సం విశే (అ ఆ అ) 1 సమాన వయస్సు గలవాఁడు 2 సమకాలికుఁడు

వి అ పుం మిత్రుఁడు, నెయ్యుఁడు

వయస్సంధి సం వి ఇ పుం 1 జీవితమున బాల్యాది దశలలో నొకదానినుండి మఱొకదానికి మాఱెడి కాలము 2 బాల్యము వదలి యౌవనము వచ్చు కాలము, యౌవనారంభము.

వయస్సు(స్) సం వి స్ న 1. ఈడు (బాల్యాదికము) 2 యౌవనము, పడుచుఁదనము. 3. పక్షి పిట్ట. (ఈ యర్థమునఁ దెనుఁగున వ్యస్త ప్రయోగము కానరాదు) 4 (సహజమైన) దేవదార్ఢ్యము 5 ఆరోగ్యము

వయారము వి ఒయ్యారము

క. మెలఁగున్ దలఁగున్ భయమునఁ, గలఁగు
మలఁగున్ లతాంగి కపటారభటిన్, తెలఁగు
వలగొను నెవరున, నలఁగున్ దొలఁగున్ నగు
వయారము మీఱన్. కృ శకుం 2 136

వయాళి వి. (సం. వాహ్యాళి) విహారము, అసివాఱ

చ .. మహీతలేశ్వరుఁడు రథస్థుఁడై కుసు
మాలి వనాళివయాళి వెల్వడెన్ కృ. శకు
1 59.

http://teluguthesis.com/index.php

ఉ. , గిబ్బవయాళి తేజి దుమికించుచు వచ్చె మహేశుఁ డత్తఱిన్ దశా 2 69

సీ మొసలితేజి వయాళి మురిపంపు జగరౌతు సామిగా నేఁచు నాళకుసుమేఱు చంపూరా 6 78

వయిచు=వైచు స క్రి 1 త్రోయు

శా ఆరూఢోన్నత వప్రవహర్మ్యతతితో నవ్వీడు దుర్వారగ, ర్వారఖంబున గంగలో వయిచు వాఁడై . హరి ఉ 4 10

2 విసరివైచు

చ మఱదల రావె యంచు నొక మానిని యొక్కతెఁ జీరవచ్చున, త్తఱి విరిచెండ్లు చన్నుఁగవ దాఁక వడిన్ వయిచుం దటాలునన్... కవిరా 4 75.

ద్వి. వయిచుఁ డాయయగారి వాకిట శవము, దయ సేయ కదియెట్లు తప్పింపవచ్చు పండితా పురా 149 పొ. 12 పం

వయినము—వైనము (సం వ్యాఖ్యానం)

వి 1 వివరణము

క దేవర సృజియించితిరే, యీ విశ్వము దీనిఁ బ్రోవ నింద్రుని యడఁపన్, గావ్రజదంతు నది సరి, యావయినము దెలియలేక యమరులు గడకున్ మల్లువు 2 57.

మ వయినం బింతయె బాలనెమ్మెయిని దావం బొంద సౌమ్మచ్చపుం, బయిఁడౌటన్నసితం బుగా వయనసేవం జేయమామ న్నిజ, కుయ మంచున్ విరహాగ్ని మీఱ శశి జ్యోత్స్నల్ నించె నల్దిక్కులన్. పార్వ. 5 16

2 క్రమము

ద్వి దయ నుపదేశించి తగ సృష్టిసేయు, వయినంబు బోధించి, వాక్సిద్ధి నొసగి . విష్ణు పూ 3 (శ ర)

వయునము సం వి. అ. న 1 జ్ఞానము, తెలివి, గ్రహణశక్తి. 2 గుడి, దేవాలయము. 3. శాసనము, ఆజ్ఞ, 4 ఆచారము, సంప్రదాయము, 5 పరిశుభ్రత, శుచిత్వము

వయోగతము సం విశే. (అ ఆ అ) 1. వయస్సును పొందినది, వయసునకు సంబంధించినది. 2. సంవత్సరములో ముందైనది, వయసులో ముందైనది

వి. అ. న పడుచుఁదనము పోవుట

వయోతిగుఁడు సం విశే (అ ఆ అ.) 1. వయసుచే నతిక్రమించినవాఁడు, వయస్సునఁ బెద్దవాఁడు 2. వయస్సు దాఁటినవాఁడు, వృద్ధుఁడు ఇట్లే వయోతీతుఁడు

వయోధికుఁడు సం విశే (అ ఆ అ) వయసుచే బెద్దవాఁడు

వి అ పుం వృద్ధుఁడు, ముసలివాఁడు

వయోరంగము సం అ న సీసము

వయోవృద్ధుడు సం విశే (అ ఆ అ) వయసుచేఁ బెద్దవాఁడు

వయోహాని సం వి ఇ. స్త్రీ ప్రాయము కడచుట 2 యౌవనోత్సాహము పోవుట

వయ్యంది వి కుంపటి, అంగారధానిక (శ ర)

వయ్యము—వాయము విశే. వ్యర్థము

క ఎయ్యది కర్తవ్యమొకో, యియ్యెడ నాలోచనమున కెవ్వఁడొకో తో, డయ్యెఁడు వాఁ డీకార్యము, వయ్యము గాకుండఁ జేయవలయు వెరవుతోన్ భోజరా 4 272

ఉ తియ్యనివిల్లుఁ బువ్వములఁ దీర్చినయమ్ములు శౌర్యసంపదల్, వయ్యముగాఁగ భూమిఁ బడవైచె నిలింపులు చూచి బెగ్గిలన్ హర 3 66

వయ్యారము వి. ఒయ్యారము, విలాసము.

గీ ఎండచేఁ గంది దండనాథుండుదాను, నందనమునకు వెడలి యానందలీల, వచ్చి వనిఁజొచ్చి చల్లని వసతులందు, బడలికలఁదేలి వయ్యారమడఁ నపుడు ప్రబంధ 282

వయ్యాళి వి (సం వాహ్యాళిః) స్వారి, విహారము.

ఉ మాళవదేశవల్లభుఁ డమానుషతేజుఁడు లీలతోడ వయ్యాళికి వచ్చునట్లు మగధాధిపుపై వెసవెత్తి వచ్చినన్ .... దశకు 7 9

ఆ వినుము ధర్మరాజు మనములో దాచక, తెలియఁ జెప్పవలయుఁ జేటపడఁగ, వాజిచచ్చుదాఁక వయ్యాళి గలుగునే, మొదపి వీరి కింక ముక్తి యెపుడు .. హానందో. 4 117

ద్వి మేలిమితురగంబు మీఁదట నెక్కి, లీల వయ్యాళిఁ దోలిన బడలికయె ద్వి పరమ, 2 124 పొ, 9 పం.

http://teluguthesis.com/index.php

క ... గయ్యాళి చిలుకతేజీ, వయ్యాళి పిసాళి
యాళి వలెనున్నంతన్ . సారంగ 1 136.

వర వి 1 సస్యవిశేషము
ద్వి కట్టెండకావర కావరంబడఁగె విష్ణు పూ 3 (శ ర.)

వర నం వి ఆ స్త్రీ 1 త్రిఫలవృక్షములు కరక తాడి, ఉసిరికచెట్లు 2 పరిమళ ద్రవ్యవిశేషము 3 వసుపు

వరండ నం. వి. ఆ స్త్రీ 1 బాకు, కటారి, కత్తి. 2 దీపపువత్తి 3 గోరువంక.

వరండకము నం విణ (అ ఆ అ) 1 పెద్దది, విశాలమైనది, విరివియైనది 2 భయపడినది. 3 దుఃఖకరమైనది 4 చెడ్డది, దుష్టమైనది 5 వర్తులము, గుండ్రనిది
వి అ పుం 1. మంటిదిబ్బ 2 ఏనుగుపై యంబారి 3. గోడ 4. మొగము మీఁది పొక్కు.

వరంతకము నం వి అ పుం 1 సమూహము, గుంపు 2 మొగము మీఁది మొటిమ, పొక్కు. 3 వసారా, ఇంటిపంచాది 4 గడ్డిమేటి. 5 గాలము త్రాడు 6. వస్తువుల కట్ట. 7 అతర వేది, ఏనుఁగుల పోరాటము నందేర్పరచిన నడిమి దిబ్బ. (వాచ)

వరండాలువు నం. వి ఉ. పుం ఆముదపుఁజెట్టు

వరఁకు = **వరను**

వరఁగలించే స క్రి ప్రకాశించు, వరలు. (శ.ర.)

వరఁత వి. వ్రంత, ఏఱు (శ ర)

వరకము వి. కఠినముగా పనిచేయించు శిక్ష. (శ. ర, వా.)

వరకము పం వి అ పుం 1 కోరిక. ప్రార్థన 2. (దేవుఁడిచ్చు) వరము. 3 ఉత్తరీయము, పైబట్ట 4. వనముద్గము, అడవి పెసరు
న. పడవ పై కప్పుగా నుపయోగించు వస్త్ర విశేషము, 2 తుండుగుడ్డ.

వరకు వి 1 బంగారులోనగు వాని రేకు (శ ర) 2 (శ. వరకు) మొలాము. (శ ర)

వరకుఁడు నం. వి అ పుం కన్యార్థి, తన్నుఁ బెండ్లాడుమని కన్నెను గోరువాఁడు.

వరగ వి. 1. పెద్దారుగు పైరు.
ద్వి వెలువడం బుడివోయె వెరఁగయ్యె వరగ విష్ణు పూ 3 (శ ర) 2 బ ఆ ధాన్యము. (శ ర.)

వరగోఁగు మి. వి వృక్ష విశేషము, ఒక జాతిగోఁగు (వృ వి)
సీ కాకి తూకందుగు కానుగ వరగోఁగు గోఁగు
బొట్టుగు చిక్కగోగుకొండ, గోగు హంస 4 11

వరచందనము నం వి అ న 1 ఒక జాతి సుగంధ వృక్షము, మ్రాని పసుపుచెట్టు 2 దేవదారు వృక్షము. (వృ వి)

వరట వి పేఁడ యెండిన చెక్క (శ ర, బ్రౌ)

వరటము నం వి అ పుం. 1 హంస 2. ఒక దినుసు ధాన్యము, కుసుమ ధాన్యము 3 ఒక జాతి కందిరీఁగ
న కుంద పుష్పము, మొల్లపువ్వు

వరటలు వి బ తికమకలు, చిక్కులు.
ద్వి పసిఁడి, వాపులు దుష్టులు వరటలు గ్రుత్తి,
రూపులు బరులువిరోధులు మృత్యు. కన్నెలు
పంగుల గద్దరుల్ రిత్త, వన్నెకత్తెలు వారవని
తలు పండితా పురా 116

వరణ నం వి. ఆ. స్త్రీ కాశీపట్టణమున కుత్తరపు దిక్కున గంగానదిలోఁ గలియు నొకానొకనది

వరణమాల నం వి ఆ స్త్రీ పెండ్లికూఁతురు పెండ్లికుమారుని మెడలో వేయు పూలదండ ఇట్లే వరణమాలిక
ద్వి వర పశ్చిమాంగన వరుణుపై వైచు, వరణ
మాలిక పోలె వ్రజి ధర్మంబు అ. మ. క. 2 70 పా 8 పం

వరణము నం వి అ న 1 ఎన్నుకొనుట, ఎంచుట 2 యాచించుట, ప్రార్థించుట, వేఁడుకోలు 3 చుట్టువాఱుకొనుట, పరివేష్టించుట 4. కప్పుట, మూయుట. 5 కన్యను వరించుట 6 (ఋత్విగాదులను) పూజించుట. 7. నివారించుట, నిషేధించుట
పుం 1 ప్రాకారము, ప్రహరి, చుట్టుగోడ. 2 వంతెన 3 వరుణ వృక్షము. 4 వృక్షము, చెట్టు 5 ఒంటె 6. ధనుస్సుపై నుండెడి యలంకార విశేషము.

http://teluguthesis.com/index.php

వరతనువు నం విశే ఉ ప్రశస్తమైన (చక్కని) దేహముగలవాఁడు.

వి ఉ. స్త్రీ. సౌందర్యవతియగు స్త్రీ, అందకత్తె

వరత్ర నం వి అ స్త్రీ 1 వాఱు, పట్టె 2 గుఱ్ఱమునకుఁ గాని యేనుఁగునకుఁ గాని నడుము క్రింది నుండి కట్టెడి జీను, అంబారి కట్టెడి వాఱు, టంగువాఱు

వరత్వచము నం వి అ పుం నింబవృక్షము, వేఁప చెట్టు (వృ వి)

వరద నం వి ఆ. స్త్రీ 1 నదీ విశేషము, ఒకానొక నది. 2 కన్యక 3. పెన్నేరు 4. దుర్గ

వరదక్షిణ నం వి ఆ స్త్రీ కన్యాదాత వరునకిచ్చెడు ధనము

వరదాచతుర్థి నం వి ఈ స్త్రీ మాఘ శుద్ధ చతుర్థి

వరదుఁడు నం విశే (అ ఆ అ) 1 వరము నిచ్చువాఁడు 2 ప్రసన్నుఁడు, అనుగ్రహము గలవాఁడు

వి అ పుం 1 ఉపకారి 2 శాంతి హోమములు చేసెడి యగ్ని

వరద్రుమము నం. వి అ పుం అగరు గంధపు చెట్టు. (వృ వి)

వరను=వరకు వి ఔ (బ. వరఁకులు దీని నువర్ణమునకు ఏక వచనమునందు నిత్యముగాను బిందు పూర్వక 'కు' వర్ణ మాదేశముగా వచ్చును) చిక్కుచ స్థిరమతి ఋశ్యశృంగు వరఁకుల బెట్టి తెచ్చెదరు, వారవిలాసిను లెన్నిభంగులన్ భా రా. బాల 63

వరప్రద నం వి ఆ స్త్రీ లోపాముద్ర

వరప్రస్థానము నం వి అ న వరుఁడు కన్యాదాత యింటికి తరలివెళ్లుట, పెండ్లికిఁ దరలి వెళ్లుట

వరఫలము నం వి అ పుం నారికేళము, కొబ్బరి చెట్టు (వృ వి)

న శ్రేష్ఠమైన ఫలము

వరబడి వి కఱవు, క్షామము (శ ర)

వరము నం విశే (అ ఆ అ) 1 శ్రేష్ఠమైనది, ఉత్తమమైనది.

2 ఒక దానికంటె మంచిది, ఒక దానికంటె మేలైనది.

వి. అ పుం 1 ఎన్నుకొనుట 2 ఎన్నిక 3. దేవాదులవలనఁ బొందఁబడిన కోరిక 4 బహుమానము, కానుక, పారితోషికము 5 ఇచ్ఛ, కోరిక 6 ప్రార్థన, వేఁడికోలు 7 బిచ్చము, ఈవి, దానము. 8. చుట్టువాఱుట, పరివేష్టించుట. 9 ఆటంకపఱుచుట. 10. అరణము 11 ఊరఁబిచ్చుక

న 1 కుంకుమపువ్వు 2 అల్లము 3. కురువేఱు

వరయాత్ర సం వి. ఆ స్త్రీ వరప్రస్థానము

వరయిత నం వి ఋ పుం తన్నుఁ బెండ్లాడు మని కన్నెను బ్రార్థించువాఁడు

వరరుచి నం. వి. ఇ పుం 1 పాణిని సూత్రాలపై వార్తికములు వ్రాసిన కాత్యాయనుఁ డనెడి యొక ముని 2. విక్రమార్కుని సభలోని నవరత్నములలో నొకఁడగు పండితకవి.

వరల నం వి ఆ స్త్రీ 1 ఆఁడుహంస 2 ఒకజాతికందురీఁగ.

వరలబ్ధము నం విశే (అ. ఆ అ) 1 పొందఁబడిన వరముగలది, వరమును బొందినది 2. వరమువలెఁ బొందఁబడినది

వి. అ పుం చంపక వృక్షము

వరలము నం వి అ పుం. ఒక జాతి కందురీఁగ

వరవ వి నీళ్లు వచ్చుట కేర్పఱచిన కాలువ.

వ. జాహ్నవీ సమాహ్వయంబు మెఱయనరిగి సాగరుల బయింబఱవ నయ్యేటి వరవ నమ్మేటి యఱువదివేవురు నరేంద్రనందనులు సంక్రందనపురంబుఁ బొందిరి చం రా 7 25

సీ నవ రసంబులకు దానవుదానజాలంబు పరసులకునునైన వరవగాఁగ.. బహు 1 59.

వరవత్సల నం వి ఆ. స్త్రీ. అత్త భార్య తల్లి

వరవర్ణము నం వి అ న బంగారము

వరవర్ణిని నం వి ఈ స్త్రీ 1 శ్రేష్ఠమైన శరీరకాంతి గల స్త్రీ 2 పతివ్రతయగు స్త్రీ (మే వి) 3 స్త్రీ 4 పసుపు 5 లక్క 6 లక్ష్మి 7 దుర్గ 8. సరస్వతి 9 గోరోజనము 10 ప్రియంగులత 11. పీతవర్ణము పచ్చని రంగు

వరవాళులు వి. ప్రవాహములు

తరువోజ . బలువిడిగొని జాఱు వాఃప్రోదకముల, బాలకన్గవ వేఁడి వరవాళు లొప్ప.. కు సం. 5. 588

http://teluguthesis.com/index.php

వరవు=వరవుడు వి. (సం. భరటః) సేవకుఁడు, దాసుఁడు, సేవకురాలు, దాసి

గీ. కడిమి మెఱయంగఁ బోరు త్రిగర్తనాథు, రథముఁ గనుగొని కడఁగి విరాట విభుఁడు, వరవునకు నల్గినట్టుల సరకు గొనక, యతుల రథ సాతిరేకత వతనిఁ దాకె భార విరా 3 185

గీ ఒనరఁ పాథేయములు మోవనోపు వట్టి, వరవు నొకయూర విలిచి ముప్వురును గూడి దశకు 10 128

ద్వి సురభిచింతామణి సురభూరుహములు, వరవులై యుండంగ వరమిగియంత . బస. పు 2 375

ద్వి. రాజులు వాటించు రాణి వాసముల, నోజతో నూడిగంబొనరింపఁ దమకు, వరవులఁగాఁ జేసి వరుస వర్ణింపఁ, బురిలోనఁ బలుకాసి పురుపుల తరమె ద్వి. హరిశ్చ ఉ 462

వరవుదానికి— సేవకురాలికి, దాసికి

చ ఈ పడుచు దక్కకపోయిన గన్న మాకు,న త్తరువు గదమ్మ నీవరవుదానికి నిట్టియవస్థ వచ్చుట,చ్చెరువు గదమ్మమమ్మ దరిఁ జేరుపు మమ్మ త్రిలోకమాతృకా... వేం పంచ. 1. 123

జ. వరవుంబడు, వరవుఁదనము

వరవుంబడు అ క్రి (వరవు+పడు. వృత్తిని వర్ణాగమము.) ప్రాణాచారముపడు, అనశన వ్రతము పూను.

వ .. అడుగులొత్తు నిందివరకు వరవుం బడియున్న రాహువనన్ ... ఆము, 6 98

వరముపడు— వరవుపడు వరవు—దాసుఁడు అ క్రి. ప్రాణాచారము పడు (శ ర) 'వరముం బడియున్న' వే వ్యా పా ఆము. 6 98.

వరముపడు=ప్రాణాచారముపడు గుం. మం. వ్యా.
ఇందిరకుం బరము పడియున్న (వ్రాఁత ప్రతి.)
వరముం బడియున్న (ముద్రి.)
వరము బండియున్న (ముద్రి వ్యాఖ్య.)
దండము పెట్టుచున్న (వ్రాఁతప్రతి వ్యాఖ్య.)
ప్రాణాచారము పడియున్న (ముద్రి వ్యాఖ్య)

వరముపడు— అనశన వ్రతమాచరించు. (అని బ్రౌన్)

వరవుఁదనము వి (√ వరవు) 1 సేవకత్వము, దాస్యము

చ అనిలుఁడు నర్కుఁడున్ శశియు నైనను గానరు మున్ను దన్ను న, త్యనుపమ రాజ్య భోగమహిమాతిశయంబున నట్టికాంత నే, డిన కుల రత్నమై వెలుఁగు నిట్టి సుతుండును దాను సాకతం,బున వరవుందనంబునకుఁ బోయెనె యేగతిఁ బోదు దైవమా మార్క 1 219

వరవుడము వి (√ వరవుడు) దాస్యము

చ .. నీ చెలియల్ చరించుని,వ్వరవుడపుం జరిత్రమున వచ్చునె నీకొక పేర్మి భార ఆను 1 209

చ వరవుడమోసి చేయుదునొ వారికి మాధవ నిశ్చయింపుమా . భార ఉద్యో 3 112

గీ వరవుడంబనఁ బనుపన బానిస మన, దాస్య నామంబులై యుండు... ఆం. భా. 2 288,

వరవుడు=వరవు వి (సం భరటః) 1 దాసుఁడు, సేవకుఁడు, దాసి, సేవకురాలు

చ వరమున కేమఁ దాసుఁడని వల్కఁగఁ బ్రాపుఁ డఁగాను మత్సుతన్, హరునకు నిత్తు నా వెఱవ నయ్యె సపుత్ర కళత్రమేను మీ వరవుడ మిమ్ముఁ గొల్వ గలవాఁడ కు సం. 7 970

బ వరవుడులు, వరవుళ్లు

చ అరుదగు నీ తపమ్మునకు నమ్ముడువోయితి నేలు కొమ్మనీ, వరవుడనంచు శూలి ప్రియ వాక్యము లందగ గారవింపఁగా ... హర. 4. 36.

క వరవుళ్లగలసి తనయులు. పరువడిఁ దుడువంగఁ గృష్ణఁబనుచు వగన్ భాసురరాజ్య దర్ప మొప్ప వి,దురుఁ జెచ్చరఁ బంచెదానిఁ దోడ్కొని తేరన్ . భార. సభా 200

గీ వరవుడుల నూర్వురను మేలివాజు లిరువ, దింటి నూళులుపదునాల్గు నిత్తునీకు . భార కర్ణ. 3 149.

సీ. నాఁటి తప్పునకు నీనవలోండ్లతో నాకు వరవుడై యున్న దీవాలుగంటి .... యయా. 4. 56.

http://teluguthesis.com/index.php

ఆ. ఇచ్చెదేని చయ్యవ వెలచెప్పు, వరపుడెట్లు, మాకు వలయునని ... మార్క 1. 213

2. దాస్యము.

ద్వి. భక్తుఁడై లింగంబు ప్రకృతిఁ జేకొన్న వ్యక్తిగా బసవన్న వరవుడు సేయు బస. పు 1. 110.

చూ వరవుడము, వరవుడుపని

వరవుడుపని వి (వరవుడు+పని) దాసీ కృత్యము దాస్యము

సీ బాములఁబడి సందె జాముపోయినదాఁక వరవుడు పనులు సర్వంబుఁ దీర్చి హరిశ్చ. 5. 55

వరసంది వి ఒక జాతిగట్టు

సీ వరసంది చేరువ కట్టకత్తువ కరగనిమయనఁగ, సేతువిశేషంబు చెలఁగును ఆం భా 2 8

వరసము వి అశ్వశిక్షాభేదము

సీ వరసంబు నొందించి పల్లంబు కల్పించి నిగుడంబు సమకొల్పి నెఱపు నెఱపి పి శకుం 1 112

వరసురతుడు సం విశే (అ ఆ అ) 1 మిగులఁ గామము గలవాఁడు 2 రతిరహస్యము లెఱిఁగిన వాఁడు

వరహా=వరా (సం వరాహః) వరాహ ముద్రగల యొక బంగారు నాణెము

ఉ పట్టంచుల పచ్చడాలు వరహాలు సరాలు గుబ్బాలు పల్లకీల్ యయా 1 28

వరహా—దీనికి ద్వితీయయందు ని ఆగమము.

గీ కాటిఱేనికి మీఁదుగాఁ గట్టియున్న, గట్టివరహాని వరహానిగాఁగఁజూడ, కాడఁ బోఁగూడ కొక్కమాటాడకుండ, గుండనికి రంగుబంగారు గోరు సేసె శుక 3 50.

వరా=వరహా వి వరాహ ముద్రగల ఒక బంగారు నాణెము

చ . వారవనితామణి పిల్చిన నీటు వెట్టుచుం, బలుకదు తొంటి పైఁడి తన పాతిక మాటకు మాటలాడ రూకలు పదియైదు నిద్దురకు గట్టి వరాయను నట్టి దండునన్ రా వి 2 72

మ పొరుగూళ్లం దిరునాళ్లు సాగిన భరంపు స్నానిసి నోళ్లను నిష్ఠుర వృత్తిన్నను జూపి సుంకముల టంచున్ గూలియంచున్వరాలు రయం బారఁగ మోచి శుక 3 404

వరాంగ(క)ము సం విశే (అ (ఆ) ఈ అ) శ్రేష్ఠమైన యవయవములు గలది

వి అ పుం ఏనుఁగు

న 1 తల 2 శ్రేష్ఠమైన భాగము 3 సుందరాకారము 4 స్త్రీ గుహ్యము, యోని 5 లవంగపు పట్టఁ దాల్చిన చెక్క

పుం యేనుఁగు (శ. ర)

వరాంగుఁడు సం వి అ పుం 1 విష్ణువు. 2 మన్మథుఁడు.

వరాకము సం వి అ న యుద్ధము, పోరు.

వరాకుఁడు సం విశే (అ ఈ అ) 1 దరిద్రుఁడు, 2 దీనుఁడు, దురదృష్టవంతుఁడు 3 నీచుఁడు, అల్పుఁడు 4 అపవిత్రుఁడు, అపరిశుద్ధుఁడు

వి ఆ పుం శివుఁడు

వరాటకరజస్సు సం వి స్. పుం. నాగ కేసరము (వృ వి)

వరాట(క)ము సం వి. అ పుం 1. గవ్వ 2. తామర పువ్వులోని దుద్దు. 3 రజ్జువు, త్రాడు

వరాటిక సం వి ఆ స్త్రీ గవ్వ.

వరాణసి=వారాణసి సం వి. ఈ స్త్రీ

వరానన సం వి ఆ స్త్రీ మనోజ్ఞమైన ముఖముగల స్త్రీ, స్త్రీ,

వరారకము సం వి అ న వజ్రము, నవరత్నములలో నొకటి (వివ్యమ్ము)

వరారోహ సం వి ఆ స్త్రీ ప్రశస్తమైన జఘనము గల స్త్రీ, సుందరి, అందకత్తె.

వరారోహము సం వి. అ పుం బాగుగా స్వారి చేయుట

వరారోహుఁడు సం విశే (అ ఆ అ) 1. అందమైన తుంట్లు గలవాఁడు 2 బాగుగా స్వారి చేయువాఁడు

వరార్హము సం విశే (అ. ఆ అ) 1 వరమునకుఁ దగినది. 2 చాలఁ బ్రశస్తమైనది 3. చాల విలువ గలది

వరాల(క)ము సం వి వి. అ పుం. లవంగము

వరాళి వి. రాగవిశేషము, ఒకానొక రాగము

http://teluguthesis.com/index.php

ఉ తుంబురుండు శా, గౌళవరాళి నాటలను గాయవరూఢికి నాటి చూపినన్ ... శ్రీరం మూ 4 153

ఉ. భైరవినాటతోడి సిరిపాళి దిశాదిశి దేశి మారువా, గౌరిబిళావళి లలిత కన్నడ గౌళముఖారి దేవగాం, ధారి వరాళి కన్నడ ధనాసరి ఘూర్జరి పూరిబేగడా, యారభిరామకళ్లి మొదలై తగు రాగము లింపు మీఱఁగాన్. చెన్నబ 2. 236.

సీ .. సలలి, తబిలహారి కురంజి ధన్యాసి పూర్వి గౌళవరాళినాట భల్లాతకి. హంస 5 123

2 శోకము, ఏడుపు.

క అడుగక మెల్లిగ వరాళి కారంభించెన్ పార్వ 3. 74

వరాళి (సి) సం వి ఇ పుం ముదుగుబట్ట

వరాసనము సం వి అ న 1 శ్రేష్ఠమైన పీఠము, కుర్చీ మొ సింహాసనము 2 ముఖ్యాసనము, గౌరవాసనము 3 జపాపుష్పము

వరాననుఁడు సం వి. అ పుం 1 ద్వారపాలకుఁడు 2. విటుఁడు, ప్రియుఁడు

వరాహకందము సం వి అ పుం ఒక జాతి యాహార యోగ్యమైన దుంప

వరాహకర్ణము సం వి అ పుం. బాణ విశేషము, ఒక విధమగు బాణము.

వరాహకల్పము సం వి. అ పుం విష్ణువు వరాహావతార మెత్తిన కాలము

వరాహకాంత సం వి అ స్త్రీ ఒకజాతి యాహార యోగ్యమగు పెండలపు దుంప

వరాహకూర్చము సం వి అ పుం న. (వా వరాకట్ట) అడవిపంది వెంట్రుకలతో కట్టబడి ఆభరణములను తోముటకు వాడుకొనుకుంచె (బ్రౌ ని)

వరాహక్రాంత సం వి అ స్త్రీ సోఁకుడు మునుఁగు చెట్టు, అత్తపత్తిమొక్క (వృ వి)

వరాహద్వాదశి సం వి ఈ స్త్రీ విష్ణుప్రీతికై మహోత్సవము చేయఁబడెడు మాఘ శుక్ల ద్వాదశి

వరాహమిహిరుఁడు సం వి అ పుం. బృహత్సంహితా గ్రంథకర్తయగు ప్రసిద్ధజ్యోతిశ్శాస్త్రవేత్త విక్రమార్కుని సభలో నుండిన నవరత్నములలో నొకఁడు

వరాహము సం వి అ 1 పంది, అడవిపంది. 2 పొట్టేలు, గొఱ్ఱపోతు 3 ఎద్దు 4 మేఘము 5 మొసలి 6 పంది యాకారముగా నేర్పఱుపఁబడిన సేనా వ్యూహము 7 పరిమాణ భేదము, ఒక విధమైన కొలత (మే ని) 8. పదునెనిమిది పురాణములలో నొకటి వరాహపురాణము 9 పెండలమువంటి యాహార యోగ్యమైన యొక జాతిదుంప 10 ద్వీప విశేషము పదునెనిమిది ద్వీపములలో నొకటి

వరాహుఁడు సం వి అ పుం 1 విష్ణువు, వరాహావతారుఁడు

2 వరాహమిహిరుఁడు.

వరి వి 1 శాలిసస్యము

సీ చామల కెందు నీ సరసత గలదె తొయ్యలి యన వరియింపు నిలిచి చూడు రసి 1 58

2 శాలి ధాన్యము.

సీ వీడెంపు బలుకెంపు విరిసి వెన్నెల గాయ వరి గింజ నొకటఁ బల్వరుసఁ దోమ ... ఆము 1 60.

జ. వరి మడి, వరి వంటకము

వరి సం వి. ఈ స్త్రీ 1 సూర్యుని భార్యయగు ఛాయాదేవి 2 శాఖా వరి (వృ వి)

వరి(యి)ంచు సం స. క్రి 1 పరిగ్రహించు

ఉ. వి, ఖ్యాతుఁ బురోహితప్రవరుఁగా వరియించిరి భక్తితో భార ఆది 7 157

గీ అసుర కింకర కోటిచే నతులకవళ, శిబిక లందుఁ దెప్పించిన విబుధ కన్య, లందఱను వృష్ణివృద్ధుల యనుమతమున, దాను వరి యించి నాఁడయ్యెఁ దత్క్షణంబ హరి ఉ 4 218

2 అడుగు, వాంఛించు, ప్రార్థించు

ఉ నావిని వటునాథుఁడా నవనాథుఁ జూచి మెచ్చితిన్ సుకృత వర్ధన- వేఁడు వరంబొసంగెదన్, వావుడతండు. నిన్నువరింప నెద్దియున్ జాహ్నవి 2 34

వరిగ వి (సం. వరకః) 1 సస్యవిశేషము

వ. వరిగె వెరిగె కాశీ 3 23

ద్వి. వరిగలు కొఱ్ఱలు పాలు నేతులును, విరివిగాఁ దెప్పించి వివిధరూపముల ... ప్రభు, 4. 162

http://teluguthesis.com/index.php

సీ గోధుమల్ వరిగలు కొఱ్ఱలు నెయ్యాని గొని.
రెట్టమతము 3 42

వరిబీజము వి వృషణవ్యాధివిశేషము, ఒక ప్రక్క వాఁచిన వృషణము. (శ ర., ప్రౌ)

వరిమడి వి (వరి+మడి) కేదారము, వరిపండు భూభాగము

సీ వాహినీ నాథుతో వరిమళ్ళ కాలువ వ్యాళ
నాయకునితో వానకట్టె చెన్నబ 5 71

వ తిరుమలం మంగారి చెర్వుక్రింద వరిమడి
కా శా 702.

వరిమము సం వి న్. పుం ప్రాశస్త్యము, శ్రేష్ఠత

వరివంటకము వి (వరి+వంటకము) శాల్యన్నము

ఉ పుట్టుగు దెల్పుకొన్న గతిఁబూని సఖుండని
చూడ వచ్చినన్, వట్టి ప్రియంబులాడి వరి
వంటక మించుక పెట్టెఁగాని నా, యొట్టినలేమిఁ
జూచి తడి యొత్తుల దోవతియైన యీఁడయే,
పట్టునఁ బేదవారలకు బాంధవు లెక్కడివారు
చూడఁగన్ పద్మ 10 246

వరివసి(స్యి)తుఁడు సం విశే (అ ఆ అ) పూజింపబడినవాఁడు, గౌరవింపఁబడినవాఁడు

వరివస్య సం వి ఆ స్త్రీ 1 పూజ, అర్చన 2 సేవ, ఉపచారము

వరిష్ఠము సం విశే (అ ఆ అ) 1 శ్రేష్ఠమైనది, మిక్కిలి ప్రశస్తమైనది 2 మిక్కిలి పెద్దది. 3 మిక్కిలి విశాలమైనది 4 మిక్కిలి బరువైనది. 5 అతి హీనమైనది, అతిదుష్టము

వి అ పుం 1 ఒకజాతి కముజు 2 నారింజ చెట్టు. (వృ వి) 3 తిత్తిరి పక్షి, తీతువు,

న 1 రాగి, మిరియము

వరీయము సం విశే (స్. యసీ స్) 1 ఒక దాని కంటె మేలైనది. ప్రశస్తతరము 2 మిక్కిలి మంచిది 3 ఒక దానికంటె పెద్దది, ఉరుతరము, విశాలతరమైనది

వి న్ పుం (జ్యోతి) విష్కంభాది 27 యోగములలో నొకటి

వరీవర్దము—బలీవర్దము సం వి అ పుం వృషభము, ఎద్దు

వరుఁడు సం వి అ పుం 1. పెండ్లికుమారుఁడు. 2. భర్త, పెనిమిటి 3. తన్నుఁ బెండ్లాడుమని కన్నెను గోరువాఁడు ప్రార్థయిత 4. అల్లుఁడు. 5 విషయాసక్తుఁడు. భోగలంపటుఁడు 6 విటుఁడు. 7 జారుఁడు, ఉపపతి 8 ప్రభువు, ఱేఁడు.

ద్వి వరుఁడు లోపల నమ్మవారితో నంతి, పురమున
నేకాంతమున నున్నవాఁడు ద్వి పరమ.
3 189 పా 5 పం,

ద్వి ఇంవొంద నీ కార్య మెఱిఁగింపకున్న, వరు
నిచే నడి నాజ్ఞ వచ్చుఁబొమ్మనుచు ద్వి పరమ
3 180 పా 18 పం

వరుగు వి 1. తఱిగి యెండవేసిన కాయదినుసు, ఎండిన మాంసపుముక్క మొ

గీ మనుమ శుష్కశలాటు నామంబు వట్టు, వరు
గనంగను అం. భా 2 39

గీ చెలిమి మీతోడఁ జేయుట చెట్టతనము, దానఁ
గీడెంత పుట్టినఁ దగిలెనాకు, ననుభవింపక
పోవునే యక్కటకట, వరుగులోఁ దాఁగరయు
నెండవలసివట్టు ఉ హరి 4 54

గీ శ్వాపదంబుల పదహతి ప్రవస్నవలచు, వరుగు
దఱచగు ముకుత్రోవ వరిగి యెదుట ... ఆము.
6 17.

(ఇట నొకజాతి గ్రద్దయర్థమని శ. ర)

2 చమురులో వేయించి పొగపిన యెండిన కాయ
ముక్క.

చ . నాలుగేన్, పొగపిన కూరలున్ వడియ
ముల్ వరుగుల్ పెరుఁగున్ ఘృతప్లుతిన్ . .
ఆము 1 80.

సీ వగవగకూరలు వరుగు లప్పడములు నొలుఁపు
బప్పును మించుటోగిరములు ఉ రా. 6
122

మ. తిరువారాధన మిట్లొనర్చి ధరణీదేవాన్వయ
శ్రేష్ఠుఁడా, హరి కర్పించుటఁ బావనంబులగు
శాలన్నయంబులున్ నేతులున్, వరుగుల్ చేరులు
పప్పులప్పడములున్ దాలింపులుం బూపముల్,
పరమాన్నంబులుఁ బెట్టు నెట్టన భుజింపం దల్లికిం
దండ్రికిన్ పాండు 2 24

విశే సారహీనమగునది, బలహీనమగునది.

గీ. సనవకృతంబులడఁగిన నవసినవసి, వానవాదిను
నర్వులు వరుగులై జ,గల్లబామూల కంఠంబు
గమలనాథుఁ,డున్నకడ కేగి యాదశ విన్నవింప
వరాహ. 7. 52,

http://teluguthesis.com/index.php

జ వరుగుఁ జేఁప.

వరుగుఁజేఁప వి (వరుగు+చేఁప) శుష్క మత్స్యము: ఎండుచేఁప

సీ. అలరును శుష్కమత్స్యం బుప్పుఁజేఁప.

సీ. అలరును శుష్కమత్స్యం బుప్పుఁజేఁప నా వరుగుఁ జేఁపన . భా 1 160.

వరుజు వి మడియొక్క గనిమ, మడికిఁజుట్టును నేర్పఱచిన చిన్నకట్ట

క వరుజు బడి రొంపిద్రొక్కన్, జరణంబులఁ బెనఁగి పసిఁడి చాయకడుపులన్, బొరి నీరు కట్టె లమరెను, బిరుదులు పోలికలు దున్నఁ బెట్టిరొయనఁగన్ ఆము 4 125

వరుటు అ క్రి కృశించు, చిక్కిపోవు.

సీ. అశ్వగోమహిషరూప్య సువర్ణ వస్త్రంబులెన్ని హెచ్చించిన నేమిఫలము, సంతతంబును కృచ్ఛ్ర చాంద్రాయణాదుల వరుటుచునుంట యెవ్వరికి మెచ్చు భీమ 4 32

సీ జఠరాగ్ని నెల్లను జల్లార్చి మిక్కిలి వరిటినాఁడు మహోపవాసములను కుచేల 1. 27

సీ మిగుల వరిటిన కొంకిబికి మేనివాఁడు, మన కుచేలుఁడు కుచేల 3 11

వరుడము నం వి అ పుం నీచ జాతి భేదము, నిమ్న జాతులలో నొక తెగ.

వరుణదైవతము నం వి అ న శతభిషఙ్నక్షత్రము

వరుణపాశము నం వి అ పుం 1 మత్స్య భేదము, సొఱచేఁప 2 వరుణుని చేతనుండెడి పాశము

వరుణము నం వి అ పుం 1 సముద్రము 2 ఖగోళము 3 వరుణవృక్షము, ఉలిమిరి 4 నీరు (తె. ని) 5 అష్టాదశ ద్వీపములలో నొకటి 6 పగటి పదునైదు భాగములలోఁ బదునాల్గవ భాగము పేరు

వరుణాత్మజ నం వి ఆ స్త్రీ వారుణి, మద్యము (సముద్రమునఁ బుట్టినది)

వరుణాని నం వి ఈ స్త్రీ 1 వరుణుని భార్య

వరుణాలయము నం వి అ పుం. సముద్రము ఇట్లే వరుణావాసము.

వరుణుఁడు నం. వి అ పుం 1. మిత్రునితోఁ గలసి యుండు రాత్ర్యభిమానియైన ఆదిత్యుఁడు 2 పశ్చిమదిగధిపతియు సముద్రాధిపతియునగు దిక్పాలకుడు. 3 సూర్యుఁడు

వరుత్రము నం వి అ న ఉత్తరీయము, పైబట్ట.

వరుమానము వి రాఁబడి, ఆదాయము (శ ర, వా)

వరువట్టు వి (వట్టు+వట్టు) అధికముగాఁ దడియారుట

సీ వలవంత వరువట్టువట్టిన నాలుక తలముద్దు మాటల మెలఁగియాడ కు సం 5 634

క విరులుఁ జిగుళ్లుమ జొదువుగ, సిరిగంద పుటస లొకింత చిలచిలమనివే,గిరమ వరువట్లు గొనఁ గడుఁ, బొరలెడు తరలాక్షి తాపముం గని కలఁ కన్ కళా 6 255.

ద్వి. తటితటి తనువులఁ దాపంబు దోఁప, వరలుచు నధరముల్ వరువట్టు పట్ట పండితా మహిమా 280 పొ.

ద్వి పావిరి నూతులు వరువట్లు పట్టె .. బస. పు . 7 339

వరువరువులు వి 1 బ (వరువులు + వరువులు) మిక్కిలి వరుగులు, అధికముగ ఎండినవి

క ఎరవలి పట్టిన కొండల, కురువడిఁ జనికాకి మూఁక లొక్కటఁ గొఱవుల్, వరువరువులైన పిడకలు, తటిఁ గైకొని పోయి ధీరతన్ దరి కొల్పన్ వేం పంచ 3 297

వరు(ఱు)వాత వి (నం ప్రభాతః) ప్రాతః కాలము

సీ కంపించి శేషునికడ కేగియో భోగికుల నాథ యీ యద్రికూట మొకటి, వైనవే యీ మహా వాతూల వరువాత వరువాత నిముఁ బ్రతివాసరంబుఁ, దలఁచి యేము భుజించెదము గాని... రామా 3 82

క వరువాతలేచి యీ బుధ, వరువరవుడుఁ బోల్పఁ దగిన వారివలన (శ్రీ), వరుఁ గీర్తింపుచు వాకిలి, పరుసన్ ముంగిళ్ళు దుడిచి వారని భక్తిన్ ఘటికాచల 2 20

క. వఱువాత లేచి నీతగు, కొఱగాములు చక్కఁ ద్రోచికొనఁ బోయెదినం, బఱుగు వడిపోయె నీ పమ, లఱజాతివి నిన్ను నేమి యవనేర్తు సుతా. హరి పు 5 239.

http://teluguthesis.com/index.php

“కొట్టు” అరువు వరువు పుట్టి 1 ట్టీక చి 6 ద. శా 4 1384.

జ. వరువరువులు

వరుస వి 1 క్రమము

గీ. మణిమయమ్ములుఁ గలధౌత మయములును సువర్ణ మయములు నాదిగా వలయునట్టి, యడ్డసాళులు గలవు నా కభిమతముగ, వానిఁగొని పోయిచూపుదు వరుసతోడ భార విరా 1 72

చ వరుసను బ్రాహ్మణోత్తముఁడు వర్ణచతుష్టయ జాతకన్యలం, బరిణయమౌట ధర్మమని పల్కుదు రాది మునీంద్ర ముఖ్యులు . విక్ర 1 155

గీ విష్ణుఁ డాదిత్యులకు వసువితతి కగ్ని, జలములకుఁ బాశపాణి వేల్పులకు నింద్రుఁ, డసురకోటికిఁ బ్రహ్లాదుఁ డంతకుండు, పితృ సమూహంబునకు నధిపతులు వరుస హరి పూ 1 92

2 పంక్తి.

ఆ వార లట్లు సేసి వరుసగాఁ గూర్చుండి, పసిఁడి పళ్లెరములు పన్నికొనఁగ హర 6. 116

క. గురివెందఁ జైత్రుఁ డొందఁగ, గరములు కన్నావి యవుడు కఱచిన సుమవా, తెరమీఁదఁ గాన వగు పలు, వరుసయనన్ వనలు పల్లవము పై మొనసెన్ పారి 3 48, ఆము 1 60.

క పలువరుస చక్కఁదనమే, పలువరుస న్మెచ్చ వచ్చు బాలామణికిన్

3 వంతు

సీ ఇందుల కాఁపుల నందఱఁ దొల్లి యిల్వరుస మ్రింగుచు మున్న . భార ఆది 6 264

క తనకు నెలవరుస వచ్చిన, నినరథవహనమున కాతఁడేఁగినవాఁడు భార శాం. 6 566

సీ వరుసలు వెట్టి దువాళింప సుడివడి వెలిమావు మోపడు వెనుక కాలు . వరాహ 10 15

క తరుణీశతకము బింబాధరమాధుర్యంబు లామతటిఁ దమలోనన్, బరమేష్ఠినాల్గు మోములు వరుసలు వెట్టుకొనుఁ జెప్పవశమే కూర్మిన్ కాశ. 2 19

4 పరంపర

క నిరతంబు బ్రహ్మమొదలుగ వరుసన యొకతెఱక యిట్లు ... భార. ఆది. 4 221.

సీ. వరుస వేనుంగులు గురిసిన దానధారావళిదగు కలయంపిగాఁగ భార విరా 74

5 బంధుత్వక్రమము

క అరుదెంచి పలికె నిట్లని, గురువుల సతిపెట్టు వేసి కొంటివి నీకున్, వరుసా కటకటదోషా,కర యీ పాతకము సేయఁగాఁ గాదు సుమీ వరాహ. 7 25

చ మిమ్మువంటి పెద్దలె తగు వావియున్వరుస దప్పిచరించిన నమ్మచెల్లిగా ఉ రా 4 205.

6 పర్యాయము, తడవ

క పదియగు వరుస వినిన య,భ్యుదయఫలమునకు గొలఁది యూహించి నిజం, బిదియన హరి. ఉ 1 309

7. సామ్యము, సాటి, తుల్యత

సీ . గోవు సద్విప్రునకు నీగితద్రోమనికర సంఖ్య, ఆ వరుస నాకలోకవాసంబు గావించు . భార అను 5 191

చ తనరు నిజాన్వవాయగురుధర్మదవృత్తి నరుంధతీ సువాసిని వరుసన్నుతుల్ బుధ విశిష్టసతం గను నట్టి సద్గుణై,కనిధినిజాగ్రధార రాఘవ 1 43

గీ వాఁడు నిషధేశ్వరుండు మా వరుసవాఁడు, కలి మహారాజ మన్నింతుగాక వాని .నైష 7.105

8. నియమము

గీ వర్ణములు నాశ్రమంబులు వరుసఁ దప్పె, వేదములు నాగమంబులు విన్నఁబోయె కాశీ 6 86

9 (రాగముల) వరుస, పాటలోని స్వరముల భేదము

సీ తావ వరుసలు పెంచు గంధర్వగాయ,కులము జతగూడు వట్టువకులము వారి దశా. 1 264

10 విధము, రీతి.

క. నరనారీ సంబంధము, వరుసగదా పురుషునకును బ్రకృతికి నన్యో,న్యరమణము... భార శాం. 6 25

http://teluguthesis.com/index.php

సీ .. యవ్వసుదేవుఁ డుండెడు విధమును నర
యుచు నయ్యింతియుంటకుండ, వాడెడు
వరుసలు సాధానసమయంబు మొదలుగా
గర్భంబు మోచు నెలలు, నెఱిఁగి హరి. పూ
5 94

౨ మల్లురుచేయు సాధన విశేషము

వ .. సురటిపల్లటి మొదలగు లాగు వరుసలును
జాలసంగడపు వరుసలును వింటాఁకపు మొదల
గుగాతాము వరుసలును మల్లుపు 3 69

విశ మంచిది, యుక్తము

క అనుటయుఁ బ్రవరుం డిట్లను, వనజేక్షణ యిట్లు
పలుక వరుసయౌ వ్రతులై, దినములు గడపెడు
విప్రుల, జనునె కామింపమది విచారము వలదే
మనుచ 2 52

జ వరుసగొను, వరుస మొగ్గరము

వరుసగొను అ క్రి (వరుస+కొను) బారుదీరు, పంక్తిగా నేర్పడు

వ. . . నిండారఁ బూఁచిన కనక చంపక శాఖల
వైఖరిని వరుసగొని విలుసులు మెఱుపు నెఱ
పఁగొడిగొని నలుగడల తెగక నిగిడించు బహు
విధ కౌతుకాగ్ని యంత్రచిత్రంబులకు జైమి
ని 5 74

వరుసము వి (సం వర్షః) సంవత్సరము

ద్వి వేయేండ్లు ధరియించి వెసదానిఁ బుచ్చి, నా
యతి నా కిచ్చెనట నేను వేయు, వరుసముల్
ధరియించి వారకయున్న తఱినీవు పుత్ర సంతా
నేచ్ఛ వన్నుఁగుఱిచి వేఁడితి గానఁ గోర్కి
దైవాఱ రం రా ఉ 92 పా 10 పం

వరుస మొగ్గరము వి (√ వరుస) దండవ్యూహము, పంక్తులుగా నేర్పడిన సైన్యము (శ ర)

వరూథము సం వి అ పుం రథమును గాపాడుటకై వ్యాఘ్ర చర్మాదులతో నిర్మించిన రథముపైకప్పు, రథగుప్తి 2 కోకిల 3 సమయము, వేళ

న 1 కవచము 2 డాలు, కేడెము. 3 సమూహము, గుంపు 4 ఇల్లు, గృహము

వరూథి సం విశ. (న్ నిన్) 1 కవచధారి, కవచము గలవాఁడు 2 కప్పుగలది (రథాది) 3. సంరక్షించునది, కాచునది 4 సేవచేఁ బరివేష్టింపఁ బడినది 5 రథము మీఁదనున్న వాఁడు, రథికుఁడు.

వి న్ పుం 1 సారథి 2 అపాయమునుండి రక్షించు పురుషుఁడు

వరూథిని సం వి ఈ స్త్రీ, సేన

వరే అవ్య "కదా" అనునర్థము నిచ్చును, ప్రశ్నార్థకము

క మీకింత వందికందళ,యాకులతం బొంది నిర్గ
తైశ్వరు లరై, రాకకుఁ గారణమేమి మిత్రి, లోకా
హిత దనుజ తతికి లోబడరు వరే కు సం
4 365

వరేణ్యము సం విశ (అ ఆ అ) 1 కోరఁదగినది. అభిలషింపఁదగినది 2 శ్రేష్ఠమైనది, ప్రశస్తమైనది 3 ప్రధానమైనది, ముఖ్యమైనది,

వి ఆ న కుంకుమ పువ్వు

వరేణ్యుఁడు సం విశ (అ అ అ) ముఖ్యుఁడు, శ్రేష్ఠుఁడు (శ ర , బ్రౌ)

వరోటము సం వి అ పుం మరువము (వృ. వి)

న మరువక పుష్పము, మారువపు పువ్వు

వరోరువు సం వి (ఊ. ఊ) స్త్రీ, ప్రశస్తమైన తొడలుగలది సుందరాంగన, అందకత్తె

వరోలము సం వి అ పుం ఒక జాతి కందురీఁగ.

వర్కరకర్కరము సం వి అ పుం తోలు, వాఱు, తోలుత్రాడు మేకపిల్లనుగాని గొఱ్ఱెపిల్లనుగాని కట్టెడు తోలుత్రాడు.

వర్కరము సం వి అ పుం. 1 పశు శాబకము (గొఱ్ఱె పిల్ల, మేఁకపిల్ల, జింకపిల్ల, లేఁగదూడ మొ) 2 మేఁక 3 వినోదము, క్రీడ, ఉల్లాసము 4 పరిహాసము, వేళాకోళము

వర్కరాటము సం వి అ పుం 1 ఓరచూపు 2 నఖక్షతము 3 పూర్వాహ్ణమందలి సూర్యకిరణము.

వర్కుటము సం వి అ పుం 1. కొయ్యచీల, అడ్డుగడియ

వర్గఘనఘాతము సం వి అ పుం

(గణిత) ఒక వర్గమును ఆ వర్గమూలముయొక్క ఘనముచే గుణింపఁగా వచ్చిన మొత్తము, ఉదా 4×8=32

వర్గఘనము సం వి. అ పుం (గణిత) ఒక వర్గమును ఆ వర్గముచేత ముమ్మాఱు గుణింపఁగా వచ్చు సంఖ్య

http://teluguthesis.com/index.php

ఉదా 4×4×4=64

వర్గణ సం వి ఆ స్త్రీ (గణిత) గుణనము గుణకారము, హెచ్చవేయుట

వర్గపదము=**వర్గమూలము** సం వి అ న

వర్గప్రకృతి సం వి ఇ స్త్రీ (గణిత) బీజగణితమునందలి యొక విధమగు గణనము

వర్గము సం వి అ పుం 1 సజాతీయ సమూహము, సంఘము 2 పక్షము, వైపు 3 తరము, పురుషాంతరము 4 ఒక గుంపుగాఁ జేర్పఁబడిన పదముల సమూహము (మనుష్య వర్గము, వనౌషధి వర్గము మొ) 5 వర్ణసమామ్నాయమున సవర్ణములగు హల్లుల సమూహము (ఉదా కవర్గము చవర్గము మొ.) 6 గ్రంథభాగము, అధ్యాయము 7 ఋగ్వేదమున నధ్యాయమునందలి భాగము 8 (గణిత) ఒక సంఖ్యను దానిచేతనే గుణింపఁగా వచ్చు సంఖ్య (ఉదా 2×2=4 9. బలము శక్తి. 10 మండలము, గోళము. 11 త్యాగము, విడుచుట

వర్గమూలము సం వి అ న (గణిత) ఒక సంఖ్యను ఆ సంఖ్యచేతనే గుణింపఁగా వచ్చిన సంఖ్యవర్గము ఆ వర్గమునకు మూలము (మొదల)యినట్టి సంఖ్య. ఉదా 9 కి 3 వర్గమూలము, 16కు 4 వర్గమూలము

వర్గవర్గము సం వి అ పుం (గణిత) ఒక వర్గమును ఆ వర్గముచేత గుణింపఁగా వచ్చిన సంఖ్య ఉదా 2×2=4, 4×4=16.

వర్గాంత్యము సం వి అ న కవర్గాదుల తుదివర్ణము, అనునాసికము

వర్గి సం విశే (న్ నీ న్)
ఒక జాతికి సంబంధించినవాఁడు, ఒక పక్షమునకు సంబంధించినవాఁడు

వర్గించు సం స క్రి వర్గముగా నేర్పఱుచు.

వ. మరణభాజులగు భూభుజుల కర్హంబులగు నగర్హిత స్వర్గంబులు వర్గించి దివిజపతి విభజించుచున్నాఁడు హరి పూ 8 121.

వర్గీణము సం విశే (అ ఆ అ) వర్గమునకు సంబంధించినది ఒక జాతికి లేక ఒక పక్షమునకు సంబంధించినది.

వర్గీయుఁడు సం విశే (అ ఆ అ) 1. ఒకజాతికి సంబంధించినవాఁడు 2 ఒక తరమునకు సంబంధించినవాఁడు

వి అ పుం సజాతీయ పురుషుఁడు

వర్గు(వు) సం వి (ఉ పుం న) సమూహము, గుంపు.

క ఇది దేవవర్గు దీపిక, జదివిన వ్రాసినను వినిన
జనులకు నిత్యాభ్యుదయమ్ము లొసఁగు
చుండును, వదలక కాశీనివాస వాసుఁడు పేర్మిన్
...ఆం సం దేవ 42

క నవముగ ధరలో నీమా, నవవర్గువు వేడ్కఁ జది
వినను వ్రాసిన మానవులకు ననవరతంబును,
శివుఁ డవిముక్తేశ్వరుఁడు చెలువం బొసఁగున్. .
ఆం సం. మాన 81

వర్గోత్తమము = **వర్గాంత్యము** సం. వి అ న. (జ్యోతి) పుం నవాంశభేదము

వర్గ్యుఁడు సం విశే (అ ఆ అ) సజాతీయుఁడు, సమానజాతివాఁడు

వి అ పుం 1 సజాతీయుఁడు 2 సహాధ్యాయుఁడు, సహపాఠి

వర్చస్కము సం వి. అ న 1 ప్రకాశము, తళతళకాంతి 2 శక్తి, బలము, వీర్యము 3 మలము, పురీషము

వర్చస్వి సం విశే (న్ నీ న్) 1 శక్తిగలవాఁడు, బలము గలవాఁడు, చుఱుకైన వాఁడు. 2 ప్రకాశముగలవాఁడు, కాంతిగలవాఁడు.

వర్చస్సు సం వి స్ న 1 బలము, శక్తి 2 తేజము, కాంతి, ప్రకాశము, తళతళమను 3 రూపము, ఆకారము 4 మలము, పురీషము. 5 శుక్రము, వీర్యము

వర్చోగ్రహము సం వి అ పుం రోగవిశేషము, మలబంధము, విరేచనము కాకపోవుట

వర్జకము సం విశే (అ ఆ అ.) 1 చేరకుండఁజేయునది, త్రోసివేయునది బహిష్కరించునట్టిది 2 విడుచునది, తప్పించుకొనునది (సమాసమునందుత్తర పదముగానే యుండును)

వర్జనము సం వి అ న 1 విడుచుట, వదలిపెట్టుట. 2 వినాయించుట. 3 గాయపఱుచుట 4 హాని కలిగించుట 5 చంపుట

http://teluguthesis.com/index.php

వర్జనీయము సం విణ (అ ఆ. అ) వర్జింపఁదగినది

వర్జము సం వి అ పుం విడుచుట, వీడుట

వర్జించు సం స క్రి విడుచు, పరిత్యజించు

గీ విద్యచే భూషితుండయి వెలయుచున్నఁ, దొడరి
వర్జింపఁదగు సుమీ దుర్జనుండు, చారు మాణిక్య
భూషితశస్తమస్త, కంబయినపన్నగము భయంక
రము గాదె భర్తృ 1. 43

వర్జితము సం విణ (అ ఆ. అ.) 1. వర్జింపఁబడినది, విడువఁబడినది 2 వివాయింపఁబడినది 3 మానబడినది 4 బహిష్కరింపఁ బడినది, 5 లేకుండఁ జేయఁబడినది

వర్జ్యము సం విణ (అ. ఆ అ) 1 విడువఁదగినది, వర్జింపఁదగినది. త్రోసివేయఁ దగినది లేకుండఁ జేయఁదగినది

వి అ న చాంద్రమాన ప్రకారము నక్షత్ర కాలమున కార్యారంభమునకు విడువఁదగిన కాలము

వర్ణక సం వి ఆ స్త్రీ 1 వేషము 2 హరిదళము. 3, చిత్తరువు వ్రాయుట కుపయోగపడు రంగు 4 సిందూరము 5 ఇంగిలీకము 6 మేలిమి బంగారము 7. ఉత్తరీయము, పైబట్ట 8 మంచి గంధము 9 పిండి 10 స్త్రీలుపయోగించు పరిమళ ద్రవ్య విశేషము.

వర్ణకము సం వి. అ పుం 1 నటుని వేషము, వేధము. 2 చిత్తరువు వ్రాయుట, చిత్తరువు వ్రాయుట కుపయోగించెడి రంగు 3 రంగు పదార్థము 4 సిందూరము 5 చందన వృక్షము, మంచి గంధపు చెట్టు 6 అక్షరము, వర్ణము 7. (ఆం వ్యాక) ప్రత్యయము, డు ము. మొ.

వ 1 ఛాయ, వన్నె, రంగు 2 చందనము, మంచి గంధము 3 అధ్యాయము, గ్రంథములో భాగము 4. గోళము, మండలము

వర్ణకుఁడు సం వి అ పుం స్తోత్ర పాఠకుఁడు, బట్టు.

వర్ణకూపిక సం. వి అ. స్త్రీ మసిబుడ్డి, సిరాబుడ్డి

వర్ణక్రమము సం వి అ. పుం 1 బ్రాహ్మణాది వర్ణముల క్రమము, 2 రంగుల క్రమము 3. అక్షరముల క్రమము

వర్ణచారకుఁడు సం. వి. అ పుం చిత్రకారుఁడు, ముచ్చి.

వర్ణజ్యేష్ఠుఁడు సం వి. అ పుం బ్రాహ్మణుఁడు

విణ (అ ఆ అ) తన వర్ణముకంటె పైవర్ణమునకు సంబంధించిన వాఁడు

వర్ణతూలి సం వి ఇ ఈ స్త్రీ లేఖిని, పేనా, కలము, రంగులు వేయుకుంచె

వర్ణతూలిక వర్ణతూలి, సం. వి ఆ స్త్రీ

వర్ణదము సం విణ (అ ఆ అ) రంగు గలిగించునది రంగు నిచ్చునది

వి అ. న కాలీయకము నల్ల అగలు, లేక పీత చందనము

వర్ణదాత్రి సం వి ఈ స్త్రీ పసుపు (వృ వి)

వర్ణదూత సం వి అ పుం (అక్షరరూపముగు దూత.) 1 జాబు, వార్తా పత్రిక 2 లిపి (వాచ)

వర్ణదూషకుఁడు సం విణ (అ. ఆ అ) వర్ణభేదముల నుల్లంఘించు వాఁడు

వర్ణధర్మము సం వి అ పుం. బ్రాహ్మణాది వర్ణముల కేర్పరుపఁబడినధర్మము

వర్ణన=వర్ణనము సం వి ఆ స్త్రీ

1. చిత్తరువు వ్రాయుట 2 వర్ణించుట, ఒక యంశమును వివరించి చెప్పుట. 3. వ్రాయుట. 4. చెప్పుట 5 స్తోత్రము.

వర్ణనకెక్కు అ క్రి (వర్ణనకున్+ఎక్కు) ప్రసిద్ధి నొందు

సీ వర్ణనలెల్లచో వర్ణన కెక్కంగ రసములు
దలుకొత్తి రాలు వాలు కు సం 1 36.

వర్ణనము సం వి అ న 1 చిత్తరువు వ్రాయుట 2 ఒక యంశమును వివరించి చెప్పుట 3. వ్రాయుట 4 చెప్పుట 5 స్తోత్రము

వర్ణపాతము సం వి అ పుం అక్షరము లోపించుట

వర్ణపుష్పము సం వి. అ పుం. వన్నెచెట్టు (శ ర)

వర్ణమాత సం వి. ఋ స్త్రీ లేఖిని, కలము

వర్ణమాతృక సం వి. ఆ స్త్రీ సరస్వతి.

వర్ణమాల సం వి ఆ స్త్రీ 1. అక్షర సమామ్నాయము.

2. (మంత్ర) అంతర్యాగమునందు పంచాశద్వర్ణాత్మకమైన వర్ణ రూపాక్ష మాల.

http://teluguthesis.com/index.php

వర్ణము సం వి. అ పుం 1 నీలాది వర్ణము. వన్నె 2 చిత్తరువుల రంగు, చాయ 3 కాంతి, దేహచ్ఛాయ, ఒడలిరంగు 4 బ్రాహ్మణ్యాదిజాతి (చాతుర్వర్ణ్యము) 5 రకము, విధము 6 అక్షరము 7 పదము 8. ప్రఖ్యాతి, కీర్తి 9 మంచిగుణము, సుగుణము 10 స్తుతి, పొగడ్త 11 అలంకారము 12 ఆకారము, రూపు. 13. ఉత్తరీయము, పైబట్ట 14 మూఁత, కప్పు 15 సంగీతక్రమము 16 శీలము, స్వభావము, లక్షణము 17 మత సంబంధమైన కర్మాచరణము 18 తెలియని పరిమాణము, తెలియని మొత్తము. 19. ఏక సంఖ్యకు సంకేతము. 20 అంగరాగము, ఒడలికి పూసికొను పరిమళద్రవ్యము 21 బంగారము 22 తాళభేదము (వాచ.)

న 1 కుంకుమపువ్వు 2 రంగుగల యంగరాగము 3 రంగుల తైలము

వర్ణరే(లే)ఖ సం వి ఆ స్త్రీ కఠిని, బలపము.

వర్ణవర్తి సం వి. ఇ స్త్రీ 1 రంగువేయుకుంచె 2 లేఖని, పేనా, కలము

వర్ణవర్తిక=వర్ణవర్తి వర్ణవర్తి, సం వి ఆ స్త్రీ

వర్ణవిపర్యయము సం వి అ పుం వర్ణవ్యత్యయము, అక్షరముల తారుమారు

వర్ణవిలాసిని సం. వి ఈ స్త్రీ పసుపు. (వ్య వి.) ఇక్లే వర్ణవతి

వర్ణవిలోడకుఁడు సం వి అ పుం 1. కన్నగాఁడు. 2 శ్లోకముల నపహరించు వాఁడు, చోర కవి.

వర్ణశ్రేష్ఠుఁడు=వర్ణజ్యేష్ఠుఁడు సం.

వర్ణసంకరము సం వి అ పుం 1 వివాహముల ద్వారమున భిన్న వర్ణములు కలియుట, జాతుల సాంకర్యము

2 రంగులు కలియుట

వర్ణసమామ్నాయము సం వి అ. పుం అక్షరమాల, వర్ణమాల.

వర్ణస్థానము సం వి అ న అక్షరముల యుచ్చారణ స్థానము (కంఠాది)

వర్ణహీనుఁడు సం. విణ. (అ ఆ అ.) 1 జాతిభ్రష్టుఁడు. 2 తక్కువ జాతివాఁడు

వర్ణాంక సం వి. ఆ స్త్రీ లేఖని, కలము, పేనా

వర్ణాటుఁడు సం. వి. అ పుం 1 చిత్రకారుఁడు. 2 గాయకుఁడు 3. స్త్రీకృతాజీవుఁడు, భార్య సంపాదనచే జీవించువాఁడు 4. వల్లభుఁడు, ప్రియుఁడు (విల్యమ్సు)

వర్ణాపేతుఁడు సం విణ (అ ఆ అ) వర్ణమునుండి తొలఁగిన వాఁడు. జాతిబాహ్యుఁడు

వర్ణార్హము సం వి అ పుం ముద్గము, పెసరు (వ్య వి) (శా ని)

వర్ణి సం విణ (న్ నీ న్) (సమాసాంతమునందు.) 1 రంగు గలది 2 జాతికి (వర్ణమునకు) సంబంధించినది

వి న్ పుం 1 చిత్రకారుఁడు 2 వ్రాయసకాఁడు, వ్రాతగాఁడు. 3 బ్రహ్మచారి 4 బ్రాహ్మణాది చతుర్వర్ణములలో నేవర్ణముననైనఁ బుట్టిన వాఁడు

వర్ణించే సం స క్రి స్తుతించు, పొగడు

క అనఘా పరువిందించుట, దనువర్ణించుకొను టనుచితము లెయ్యెడలన్ ... భార శాం. 5 453

శా వాచాగోచర మప్రతర్క్యము వినిర్ద్వంద్వం బసాధారణం, బాచోద్యం బఖిలోక మప్రతిమ పర్యాయంబు వర్ణింపఁగా, నీ చెల్వంబు శ్రీ కాళ 2 13

వర్ణిక సం వి ఆ స్త్రీ 1 నటుని వేషము 2 రంగు, చాయ 3 మసి, సిరా 4 లేఖని, కలము 5. కఠిని, బలపము

వర్ణితము సం విణ (అ ఆ అ) వర్ణింపఁబడినది 1 రంగువేయఁబడినది 2. వివరముగాఁ దెలుపఁబడినది 3 స్తుతింపఁబడినది

వర్ణిని సం వి ఈ స్త్రీ పసుపు (చూ వర్ణి).

చ అనుడు ప్రలంబవైరికి మురాంతకుఁ డిట్లను సిగ్గిరిప్రవణం,బను నగరంబు గాచికొని యాహవనీయము మండుచుండు న,య్యనలము చాయఁ జూవె మనమందఱము న్వరవర్ణినీ ఘన, స్తనవర వర్ణినీద్యుతికిఁ దావల మైతిమి ప్రీతి మీఱఁగన్, ఉ హరి 6 30 (రెండర్థములకు నిదియే యుదాహరణము)

వర్ణిలింగి సం వి న్ పుం ఉదరపోషణమునకు బ్రహ్మచారివలె వర్తించువాఁడు, కపట బ్రహ్మచారి.

వర్ణువు సం. వి. ఉ పుం. 1 సూర్యుడు 2 ఒకానొక నదము (వాచ)

వర్ణ్యము సం విణ (అ ఆ అ) 1 వర్ణింపదగినది 2 అలంకార శాస్త్ర గ్రంథములయందు 'ప్రస్తుతము' అను నర్థమున బ్రయోగింప బడును

వి అ న కుంకుమ పువ్వు

వర్తక సం వి ఆ స్త్రీ వెలిచె పిట్ట.

వర్తకము వి వాణిజ్యము, క్రయ విక్రయ వ్యాపారము

(శ ర. దీనిని సం. గా గ్రహించెను)

మ తమకుం జాలివర్తకం బతనిచేతం గామినోశంఖ పద్మమహాపద్మములర్థపున్ విడిచి ప్రేమం దత్పురివైశ్యస త్తములం జేరెననంగ. కవిరా 1 72

అ పైరువలన మనము బ్రతికెదు వారము, గాము విపణివర్తకంబుచేత, జీవనంబునడప మావులే దైవంబు, లనుచునుందు వారమగుటఁజేసి వి పు 7 22

వర్తకము సం విణ (అ ఆ. అ) 1 జీవించుచున్నది. 2 అభినివేశము గలది

వి ఆ పుం 1 వెలిచెపిట్ట 2 గుఱ్ఱపుడెక్క 3. వాణిజ్యము, వణిగ్వ్యాపారము

ఆ పైరువలన మనము బ్రదికెదువారము, గాము విపణి వర్తకంబుచేత, జీవనంబునడప మావులేదైవంబు లనుచునుందు వారమ గుటఁజేసి వి పు. 7 229

న లోహవిశేషము

వర్తకుడు సం. వి అ పుం వణిజుఁడు, క్రయ విక్రయ వ్యాపారము చేయువాఁడు

(వ్యవ) ఈ యుద్ధకాలమునఁ జాలమంది వర్తకులు మంచిలాభమును బొందినారు

వర్తనము సం విణ (అ ఈ అ) 1 వసించుచున్నది. జీవించుచున్నది ఉన్నది 2. స్థిరమైనది, నిలకడ కలది, చలనము లేనిది

వి అ న (ఇది చరిత్రాదులలోనిది కావున ముపర్ణకలోపము వైకల్పికము)

1 జీవనము, బ్రదుకు 2 ఉనికి, స్థితి 3 వృత్తి, జీవిక, వ్యాపారము 4 జీవనాధారము, జీవనోపాయము 5 గుఱ్ఱము ధూళిలో దొర్లుట, గుఱ్ఱము దొర్లెడు తావు (విల్యమ్సు) (కే ని) 6 చుట్టచుట్టుకొనుట 7 ఏర్పఱుచుట, పని పెట్టుట 8 నడవడి, ప్రవర్తనము, నడచు పద్ధతి 9 బత్తెము, జీతము, కూలి 10 వాణిజ్యము 11 నూలువడకు కదురు మొదట నమర్చెడు బిళ్ల, తర్కుపిండము 12 గోళము, మండలము 13 తఱచు పలుకు మాట (కే.ని)

వర్తని సం. వి ఇ పుం 1 భరతఖండమునఁ దూర్పువైపు దేశము, తూర్పుదేశము 2. (మంత్రరూప) స్తోత్రము

ఈ స్త్రీ 1 బాట, మార్గము, కాలిజాడ. 2 పక్ష్మము కనుఱెప్ప వెండ్రుకలు 3 చక్రము పోయినజాడ 4 పేషణము, నూరుట, చూర్ణీకరణము (వాచ) 5. నూలు వడకెడు కదురు బిళ్ల

వర్తముడు సం వి అ పుం మఱుగుజ్జువాఁడు, వామనుఁడు

వర్తనుడు సం విణ (అ అ అ) 1. పొట్టివాఁడు 2 వర్తించువాఁడు (శ ర)

వర్తమానము సం విణ (అ అ అ) 1 ఉండునది 2 జీవించియున్నది 3 చుట్టు తిరుగుతున్నది 4 నివసించుచున్నది

వి అ పుం 1 (వ్యాక) జరుగుచున్న కాలము ప్రారబ్ధాపరిసమాప్తక్రియాశ్రయమగు కాలము 2 వృత్తాంతము, సమాచారము

చ. విను మిటులుండంగాఁదిమిరవేణి కుబేరుఁడు కమ్మ పంపఁగా, దినసరి చీటులందుగడిదేరు జయంతునివర్తమానముల్, విని నలకూబరుండు . . కువల 4 169.

న సాన్నిధ్యము

వర్తము సం వి అ పుం (ప్రాయికముగా సమాసాంతమున నుపయుక్తము

ఉదా కలవ్యర్తము) జీవిక, జీవనాధారము

వర్తరూకము సం వి అ పుం 1 పల్వలము, పడియ, నీరుగల చిన్నగుంట 2 నీటి సుడి, జలావర్తము. 3 కాకిగూడు 4. ఒకానొకనది

వర్తరూకుడు సం వి అ పుం ద్వారపాలకుఁడు.

http://teluguthesis.com/index.php

వర్తి సం విశే (న్ సీ న్) (ప్రాయికముగా సమాసాంతమున నుండును)
1 నివసించుచున్నవాఁడు, ఉన్నవాఁడు. 2. ప్రవర్తించువాఁడు
(క.) వెళ్లుచున్నవాఁడు
(చ.) పనిచేయుచున్న వాఁడు ప్రవర్తించుచున్న వాఁడు
(ట.) ఆచరించుచున్న వాఁడు
వి ఇ ఈ స్త్రీ 1 చుట్టచుట్టుకొనిన వస్తువు, చుట్ట 2 పలువిధములగు సువాసన ద్రవ్యములతో తయారుచేయఁబడిన అంగరాగము, మేపూఁత 3 అంజనము 4 దీపపు వత్తి, 5 బట్టయంచు, బట్ట చివరజాలరు, వస్త్రాంచలముగా నుండు దారము 6 పాత్రముల అంచు 7 ఇంద్రజాల సంబంధమైన దీపము 8 శస్త్రవైద్యమునం దుపయోగించు సాధన విశేషము 9. రేఖ, గీఁత 10 కంఠమువాపు 11 లోపలఁ బగులుటచే పైని వాచుట

వర్తించు=వర్తిల్లు సం అ క్రి 1 ఉండు.
సీ నేల నాలుగుచెఱఁగుల నృపులకొలువు, లందు నేను వర్తించితి నవనినాథ, యగ్గలించి నా యెదుర బాహాప్పళించి, కడఁగఁజాలెడు మల్లుఁ గాన నెందు. భార విరా 2 7
2 నడచు, సంచరించు
వ కౌంతేయులంగానక సంకేత స్థలంబునంగూడి కొని మావర్తించిన తెఱంగుదేవరకు నెఱింగించి . భార విరా 3 87

వర్తిక సం వి ఆ స్త్రీ 1 చిత్తరువు వ్రాసెడి కుంచె 2 దీపపువత్తి 3 రంగు 4 మీలవల్లంకి పిట్ట 5. జట్టుపు మొక్క (రా. ని)

వర్తిధూపము సం వి అ పుం అగురువత్తి (శ ర)

వర్తిల్లు=వర్తించు సం అ క్రి 1 ఉండు
వ శుక్ర మతంబునఁ బంచమోపాయంబైన యుపేక్ష వర్తిల్లుదానిం బ్రయోగించు భంగియుం జెప్పెద భార శాం ,2 417
2 సంభవించు, కలుగు
క అగుదేశ కాలబలయుత,ముగఁజేసిన పోర వర్తములు మోఱకులై, తెగఁబాఱి తమ్ము నెదిరిని వగవక తొడరుటలఁ గీడు వర్తిల్లుఁ దుదిన్. భార విరా 4 208
3 నిలఁబడు, ఆధారపడు.
ఆ వార్తయందు జగము వర్తిల్లుచున్నది, యదియు లేని నాఁడ యఖిలజనులు, నంధకార మగ్నులగుదురు . భార సభా 1 50

వర్తిష్ణు(డు)వు సం విశే (ఉ) వర్తించు స్వభావము గలవాఁడు, వర్తనశీలుఁడు

వర్తులము సం విశే (అ ఆ అ) గుండ్రనిది, వట్రువైనది
వి అ పుం 1 ఒక విధమగు కాయధాన్యము, బటాణి. 2 కందుకము, బంతి.
న 1 మండలము, గోళము 2. వెల్లుల్లి (వృ వి)

వర్తులాభరణము సం వి అ న (బవిర) వర్తులాకారమైన కర్ణాభరణ విశేషము

వర్త్మని సం వి ఇ. ఈ స్త్రీ మార్గము, బాట (వాచ)

వర్త్మపాతము సం. వి అ పుం త్రోవ తప్పుట

వర్త్మబంధ(క)ము సం వి అ పుం కను ఱెప్పల జబ్బు, ఱెప్ప లంటుకొనుట

వర్త్మము సం వి. న్ న 1 మార్గము, బాట. 2 పద్ధతి, వాడుక, మామూలు 3 అవకాశము, సందు, ఎడము 4 పక్ష్మము, కనుఱెప్ప వెండ్రుక. 5 అంచు, అంచలము

వర్ధకము సం విశే (అ అ అ) 1 వృద్ధి పఱుచునది, పెంచునది 2 నిండించునది 3 నఱకునది, ఖండించునది
వి అ పుం బ్రాహ్మణయష్టిక, గంటు బారంగి (వృ వి) (వాచ.)

వర్ధకి సం వి ఇ న్ పుం వడ్రంగి

వర్ధకుఁడు=వర్ధకి సం వి అ పుం.

వర్ధనము సం విశే (అ ఈ అ) 1 పెరుగునది, వృద్ధిపొందునది 2 వృద్ధిపొందించునది, పెంచునది
వి అ పుం 1 పంటిమీదఁ బుట్టెడి రెండవ పల్లు, దొంతరపండ్లలోఁ బైది
న 1. పెరుఁగుట, వృద్ధిపొందుట. 2 అభ్యుదయము 3 ఔన్నత్యము, ఉన్నతి 4 ఉత్సాహము 5 విద్య నేర్పుట 6 పోషించుట

http://teluguthesis.com/index.php

7. ఖండించుట, త్రుంచుట, ఛేదనము, నాభివర్ధనము. 8. బలకరమైన మందు. 9 నిండించుట.

వర్ధని సం వి ఈ స్త్రీ 1 చీపురుకట్ట 2. పాడె, శవవాహనము 3 మూతి సన్నముగా నుండెడి యొక విధమయిన పాత్రము, జారి

వర్ధనుఁడు సం వి అ పుం 1. ఐశ్వర్యమిచ్చువాఁడు, అభివృద్ధి గలిగించువాఁడు 2 శివుఁడు 3. విష్ణువు

వర్ధమాన సం. వి. ఆ. స్త్రీ ప్రకృతము బర్ద్వాన యనఁబడెడి మండలము

వర్ధమానకము సం వి అ. పుం శరావము, మంటి మూఁకుడు.

వర్ధమానము సం. వి (అ ఆ అ) పెరుఁగుచున్నది, వృద్ధిపొందుచున్నది

వి అ పుం 1 ఆముదపుఁజెట్టు 2 గూఢప్రశ్న, ఒక విధమైన పొడుపుకథ 3 ప్రకృతము బర్ద్వాన యనఁబడు దేశభాగము

వర్ధమానుఁడు సం వి అ పుం 1 విష్ణువు 2 అర్హతులలో (జైనమతావలంబులలో) నొకఁడు

వర్ధము సం. వి. అ పుం 1 నఱకుట, ఛేదించుట 2. వృద్ధిపొందించుట, వృద్ధి పొందుట 3. వృద్ధి 4 నిండించుట.

న 1 సీసము 2 సిందూరము

వర్ధాపనము సం వి అ న. 1 ఛేదనము, ముక్కలు చేయుట 2 నాభిచ్ఛేదము, బొడ్డుకోయుట 3. జన్మదివసోత్సవము, పుట్టిన దినము పండుగ 4 అభివృద్ధి కాముఁడై హోమాదికము చేయు సంస్కార విశేషము.

వర్ధితము సం విశే (అ ఆ అ) 1 పెంపఁబడినది వృద్ధిపొందింపఁ బడినది 2 విరివి చేయఁబడినది 3 ఖండింపఁబడినది 4. నిండింపఁబడినది

వర్ధిల్లు సం అ క్రి వృద్ధిపొందు

క. క్రేపులు వర్ధిల్లుటయును, నోపి పసులు పాలు
గురియుచునికియు నన్నంబే సారమునకుఁ గలి
మియు, నా పరమేశ్వరుని యోగి యని
యెఱుఁగుమనా హరి పూ 7. 127

వర్ధిష్ణువు సం విశే (ఉ) అభివర్ధన శీలమైనది, వృద్ధి పొందునది

వర్ధ్రము సం వి అ న 1 తోలు 2 సీసము

వర్ధ్రి సం. వి. ఈ స్త్రీ తోలువాఱు, టఁగువాఱు

వర్ధ్రిక(=వర్ధ్రి) సం వి ఆ స్త్రీ

వర్మణము సం వి అ పుం నారింజ (వృ వి)

వర్మము సం వి న్ న 1 కవచము, బొందలము. 2 కాపు, రక్షణము 3 చెట్టుపట్ట

పుం 1 క్షత్రియుల నామాంతమునఁ జేర్పఁబడెడి పదము.

ఉదా ఇంద్రవర్మ, సింహవర్మ మొ

వర్మహరుఁడు సం విశే (అ ఆ అ) 1 కవచధారి, కవచము ధరించువాఁడు 2 కవచము ధరించుటకుఁ (అనఁగా యుద్ధము చేయుటకు) దగిన వయస్సు గలవాఁడు

వర్మి సం విశే (న్ ఈ న్) కవచి, కవచము ధరియించువాఁడు

వి ఇ పుం ఒక జాతిచేఁప.

వర్మితుఁడు సం విశే (అ ఆ అ) 1 సన్నద్ధుఁడు, చేయఁబడ్డ సన్నాహము గలవాఁడు 2 ఉద్యుక్తుఁడు, పూనుకొన్నవాఁడు

వర్య సం వి ఆ స్త్రీ 1 తనంతట మగని వరించునట్టి కన్యక 2 పెండ్లికానిది

వర్యుఁడు సం విశే (అ ఆ అ) 1 వరింపఁదగినవాఁడు, ఎన్నుకొనఁ దగినవాఁడు 2 శ్రేష్ఠుఁడు, ప్రశస్తముఁడు 3 ముఖ్యుఁడు

(కడపటి రెండర్థములయందును సమాసాంతమునఁ దఱచుగా నుపయుక్తమగును)

వి అ పుం మన్మథుఁడు

వర్వటము=బర్బటము సం వి అ పుం రాజమాషము, బొబ్బరులు

వర్వణ సం వి ఆ స్త్రీ నీలమక్షిక, నల్ల ఈఁగ

వర్వర సం. వి ఆ స్త్రీ 1 మక్షికా భేదము, ఒక విధమైన యీఁగ 2 ఒక విధమైన తులసి, నల్ల తులసి

వర్వరము సం విశే (అ ఆ అ) చుట్టలు చుట్టలుగా నున్నది

వి అ పుం 1 ఉంగరాల జుట్టు. 2. ఆయుధములు ఒకదాని కొకటి తగులుట వలనఁ గలిగిన శబ్దము 3 నాట్యవిశేషము 4 కృష్ణార్జక వృక్షము

న 1 పీతచందనము పచ్చ మంచిగందము 2 సింధూరము 3 బాలెంత బోళము

http://teluguthesis.com/index.php

వర్వరి=వర్వర సం వి ఈ స్త్రీ

వర్వరీకము సం వి అ పుం 1 చుట్టలుగాఁ జుట్టుకొనిన జుట్టు 2 తులసీ భేదము, ఒక విధమైన తులసి 3 ఒక జాతి మొక్క, గంటుబారంగి (వృ వి) 4 వాయింట మొక్క (వాచ)

వర్వరుఁడు సం విశే (అ ఆ అ) 1 నత్తిగా మాటలాడెడి వాఁడు 2. అరణ్యకుఁడు, అనాగరకుఁడు, మోటువాఁడు 3 బుద్ధిహీనుఁడు, మూర్ఖుఁడు 4 జాతిభ్రష్టుఁడు, వర్ణభ్రష్టుఁడు

వర్వుపని=వరవుడుపని వి దాస్యము

సీ శ్రీ వాక్ఛచీసురసిద్ధ విద్యాధరదనుజాంగనల
వర్వుఁ బనులు గొనఁగ. కు. సం 7 882

వర్ష సం వి ఆ స్త్రీ (సంస్కృతమున బహువచనము) 1 వానకాలము, వర్ష ఋతువు

వర్షకరి సం వి ఈ స్త్రీ ఇలకోడి, కీఁచుఱాయి.

వర్షకోశము సం. వి అ పుం మాసము, నెల (వాచ)

వర్షకోశుఁడు సం వి అ పుం జ్యోతిశ్శాస్త్రజ్ఞుఁడు.

వర్షగిరి సం వి ఇ పుం వర్ష పర్వతము

ప్రపంచమున వేఱువేఱు భూభాగముల నొక దానితో నొకటిని విభజించు సరిహద్దు కొండ ఇవి యేడు

1 హిమవంతము 2 హేమకూటము 3 నిషధము 4 మేరువు 5 చైత్రము 6. కర్ణి 7 శృంగి అనునవి

శ్లో. హిమవాన్ హేమకూటశ్చ నిషధో మేరు
రేవచ, చైత్రః కర్ణీచ శృంగీచ సప్తైతే వర్ష
పర్వతాః.

వర్షణము సం వి అ న 1 వర్షించుట, కురియుట, వర్షము 2 పుష్పములు మొ చల్లుట 3 ధారాళముగా నిచ్చుట

ఉదా ద్రవ్య వర్షణము.

వర్షణి సం వి ఇ స్త్రీ 1 వర్షము, కురియుట, వాన. 2 యజ్ఞము, యజ్ఞక్రియ 3. కార్యము, పని. 4. వర్తనము, ఉనికి (విల్యమ్సు)

వర్షధరము సం. వి అ. పుం 1 మేఘము 2 వర్ష పర్వతము

వర్షపర్వతము=వర్షగిరి సం వి అ పుం

వర్షపాకి సం వి న్ పుం. 1 మారేడు (వృ వి) 2 ఆమ్రాతకము. అంబాళము. (వృ. వి)

వర్షపతిబంధము సం వి అ పుం. అవగ్రహము, వానలేమి, వఱపు

వర్షప్రియము సం వి అ పుం. చాతకపక్షి

వర్షము సం వి అ పుం న. 1. వాన, వాన కురియుట 2 (పుష్పాదులను) చల్లుట (ఉదా) శరవర్షము, శిలావర్షము, లాజవర్షము మొ 3 వీర్యస్రావము, శుక్రము కాఱుట 4 ఏఁడాది, సంవత్సరము. 5 ప్రపంచ భాగము (కురు, హిరణ్మయ, రమ్యక, ఇలావృత, హరి, కేతుమాల, భద్రాశ్వ, కిన్నెర, భారతములను తొమ్మిది వర్షములు) 6 జంబూ ద్వీపము, భారత వర్షము (మే ని) 7 మేఘము మబ్బు.

వర్షవ(ధ)రుఁడు సం వి అ. పుం నపుంసకుఁడు, కంచుకి, అంతఃపురపుఁ గావలివాఁడు

వర్షవృద్ధి సం వి ఇ స్త్రీ జన్మదినము, పుట్టిన దినము

వర్షాంగము=వర్షాంశము సం వి. అ. పుం

వర్షాంబుదము సం వి అ పుం వర్షించు మేఘము.

వర్షాంబువు సం వి ఉ న వాననీరు

వర్షాంశ(క)ము సం వి అ పుం మాసము, నెల

వర్షాకాలీనము సం విశే (అ ఆ అ) వర్షాకాలమునకు సంబంధించినది వర్షాకాలమునఁ బుట్టినది

వర్షాప్రభంజనము సం వి అ పుం ఝంఝా మారుతము

వర్షాభువు సం వి ఊ స్త్రీ 1. ఆఁడుకప్ప, చిన్నకప్ప. 2 గజ్జెరుపల్లిక (వృ వి)

పుం 1. కప్ప. 2 ఆరుద్ర పురువు 3 ఎఱ్ఱ, వానపాము

వర్షాభ్వి సం వి ఈ స్త్రీ ఆఁడుకప్ప, భేకి

వర్షామదము సం వి అ పుం నెమిలి, మయూరము

వర్షారాత్రము సం. వి అ పుం 1 వానకాలపు రాత్రి. 2. వానకాలము

వర్షార్చిస్సు సం వి స్ న అంగారక గ్రహము.

వర్షావసానము సం వి అ న శరత్కాలము

వర్షాశనము సం వి అ న రాజులు మున్నగువారు పండితులు మొదలగు వారికి సంవత్సరమున కొకమారిచ్చెడి సంవత్సర గ్రాసద్రవ్యము

http://teluguthesis.com/index.php

వర్షించు సం. అ. క్రి కురియు

సీ. ఎచట నెవ్వరుఁగోర నచటనే వర్షించుఁ బడు
గింజలనె పండుఁ బుడమి యెల్ల .. దశా 4. 121

ద్వి గడలతాఁకుల మౌక్తికములు బిట్టెగసి, వడిఁ
దదంగణ భూమి వర్షించుచుండ . . ద్వి. పరమ. 8 144

వర్షితము సం వి అ న వర్షము, వాన

వర్షిష్ఠుఁడు సం విశే (అ ఆ. అ) అందరికంటెఁ బెద్ద వాఁడు.

వర్షీయుఁడు సం విశే న్ (యస్) న్ 1 ఒకని కంటె ఎక్కువ యేండ్లు గడచినవాఁడు 2 మిగుల వృద్ధుఁడు

వర్షుకము సం విశే (అ ఈ అ) వర్షించునది, కురియునది.

వర్షోపలము సం వి అ పుం. కరక వడగల్లు

వర్ష్మము సం వి. న్ అ న 1 శరీరము, ఒడలు 2 చక్కని రూపము, మనోజ్ఞరూపము 3. ఎత్తు, ఉన్నతి 4 వైశాల్యము

వర్స వి. "వరుస" యొక్క రూపాంతరము

1. క్రమము. వర్సవెంబడి ద్ర వంతుల ప్రకారముగా, క్రమానుసారమున

గీ రాజకులవర్యుఁ డాత్మభార్యాచతుష్క, సీయ
ముల వర్సవెంబడి నిద్ర సలుపు శు 3 540

2. పంక్తి

ద్వి తెలుపారి మెఱుఁగెక్కు పలువర్సఁ దలఁచు . పండితా పురా 128 పా

ద్వి ఇలువర్స దప్పుట యెగ్గు బొమ్మనక పండితా దీక్షా. 43 పా

వర్హణము = బర్హణము సం వి అ న.

వర్హము = బర్హము సం వి అ పుం న

వర్హి = బర్హి వి బర్హిన్ సం వి ఇ పుం న్ పుం

వర్హిణము = బర్హిణము సం వి అ పుం

వర్హిస్సు = బర్హిస్సు సం వి స్. పుం

వఱ వి (క వరె త వరై) మేర, హద్దు

సీ. ఈ వఱకును సామియిచ్చలోఁ జరియించు
మన్ననఁ బురుషులు మాన్యచరితు, లలభర
ద్వాజ కశ్యప గౌత మాత్రికౌశిక జమదగ్ని
వసిష్ఠమునులు ... ఘటికా. 2 99.

వఱకు అవ్య. దనుకన్.

క. దేవరకంటెను మించువొ, దేవఁకు సమానుఁ
డగునొ తెలియఁబడదు మే, మీవఱ కావిభుఁ
బోలిన, భూవరుఁ గని యెఱుఁగ మనిన బుద్ధి
చలింపన్. ఉ. రా 3. 226

కొన్ని తావులఁ బర్యంతార్థమున దనుక దాఁక శబ్దములతో చేరియుఁ బ్రయోగింపఁ బడుచున్నది.

క కావరమునఁ గానవు నీ, కావర మఱఁడిచ్చె
ననుచు నది చెల్లెను నీ, కీవఱకును విడువు
మిఁకన్, నీవరదర్పము నణంగ నేఁడు
మృగాంకా. శశాం 5 61.

జ వఱగొడ్డెము

వఱగొడ్డెము = ఒఱగొడ్డెము వి. (వఱ + గొడ్డెగము) మర్యాదమీఱిన మాట, వంకర మాట

సీ వరునితో నేప్రొద్దు వఱగొడ్డె మాడుట భర్త
మర్మంబు లేగ్పఱచు చుంట . భల్లా 4. (శ ర)

వఱడు^{1} వి ముదినక్క, నక్క

క ధృతరాష్ట్రు నగ్నిహోత్రా, యతనంబున
నఱచె వఱడు లగ్నులు శాంత, ద్యుతులయ్యెఁ
గొంపత్రి, తద్విహృదయము లధికశోక తప్తము
లయ్యెన్ భార సభా 2. 251.

బ వఱళులు, వంళ్లు

క వఱళులు మన చేరువఁ బెల్లఱచుట వెట్టెదురు
గాలి యడరుట గ్రద్దల్, తఱచయి యాడుట
వికృతపు, టఱపులతో రేఁగికాకు లఱచుట
గంటే

భార కర్ణ 2 116 ఆం భా 2 83

గీ అశ్వశకరికలభాదుల యందుఁ గానఁ, బడుగ
వంకుల వాపోవుఁ బట్టపగలు, మొగి వఱళ్లు
మహోత్పాతములకు శాంతి, చూడనద్దేవి
మరలఁ బుచ్చుటయ లెస్స భా రా యు 84

క వఱడు లఱచె నుల్కలు పడె, నెఱిచెడి సురగాలి
విసరె నిలువక పెలుచన్ ఉ హరి 2 24

http://teluguthesis.com/index.php

చ ఇనుఁ డుదయంబు సేయ వఱ డెవ్వనికై యెదు
రేఁగు నిష్ఠుర, ధ్వని సెలఁగఁగ వాఁడు
యమాలయగామి భూవరా . మార్క
3 351

ద్వి. వయసెల్ల దిగజాఱి వఱడు చందమున, భయ
పెట్టు పెంపుడు పడుచుల తోడఁ, గలహించి
కొన్ని వెక్కసము లాడినను . సారంగ 2
68 పా 16 పం

వఱడు^{2} న క్రి మఱాముచేయు

వ వహిండి నీరు వఱడిన కొ(ము)ల వెంజామరలు
2 ఞు దా శా 11 90

వఱద వి ప్రవాహము

గీ వఱదఁ గాష్ఠముల్ గూడిన వడువబంధు, సంగ
మంబవి నాసిన చాడ్పు తద్వి, యోగము
భార శాం 4 56

మ నెఱయం బున్నమచందురుం జెనయునీ .
వఱదంద్రోవఁగఁ జేసెనే యకట దైవం బెందుఁ
జొత్తున్ సుతా . భార ఆర 7 342

ఆ పఱవ పఱద వఱద పఱతి పఱత వఱ్ఱు నాఁగ
నిటు ప్రవాహనామ మొప్పు ఆం భా.
1 156

వఱదఁగలియు—1. చెడు

సీ జడియక కానేపు జాబిల్లినీరూపు పదియాఱు
తునియలై పఱదఁగలియ . . కలువాయిళ
14

2 వ్యర్థమగు

సీ నిష్ఠించి యిశ్భంగి నీ కేము సెప్పిన వాక్యంబు
లెల్లను వఱదఁగలసి, పోయెనే భార అశ్వ
1 12.

వఱదఁగలుపు=పాడుచేయు (వఱదన్+కలుపు)

గీ తనకు నదనైన మెయిమెయిఁ జనఁగనిచ్చు,
నయ్యు యితరుల ననఁగ నయ్యువనివిభుని,
వ్రతము లన్నియు గొనిపోయి వఱదఁ గలిపి,
చిత్తమంతయు గసిబిసి చేసి విడిచె భోజరా
7. 100.

వఱదఁగూర్చిన చింతపండగు=చెడు,నశించు.

సీ చింతింప వఱదఁ గూర్చిన చింతపండయి నీటఁ
గూడె హిమాంశు నేర్పులెల్ల ... చంద్ర.
2 168

వఱదగొను అ క్రి (వఱద+కొను) ప్రవహించు,
వఱదవాఱు.

లయవిభాతి తఱుచు రుధిరచ్ఛటలు వఱద గొనఁ
గుంభములు పఱియలయి కుంజరము లొఱ
లుచుఁ బడన్ భా. రా యు 661

వఱదపాలగు=నశించు

సీ నాయెల్లి నీడననరలోక మేలుదు ననులావువఱద
పాలయ్యె నన్న ... ఉ హరి. 4. 300

సీ వర్షాశనంబులు వఱదపాలై పోయె మలవ
తీలను ప్రజల్ మాసి చనిరి .. రామలిం. 89

వఱదపాల్ చేయు=పోగొట్టు, చెఱుచు

ద్వి అరయంగనగు సూర మవ్వక యనఁగ, సాధు
మార్గమున నిచ్చట నుండియుండి, వైధవ్యవర్త
నల్ వఱదపాల్ చేసి...పండితా దీక్షా 39 పా

వఱదఁబోవు=పోవు (వఱద+^{1}పోవు)

సీ విడువమా యిన్నాళ్లు విడిచిన నది పోయి
యేటికిఁ జిత్రాంగి యింట వ్రాలె, వ్రాలిననది
యట్టె వఱదఁబో నిమ్మని యూరక యేమిటి
కుండనైతి. సారంగ 2 145

జ , వఱదగుడి, వఱదవాఱు, వఱదలుగట్టు.

వఱదగుడి వి (వఱద+గుడి) సూర్యాదిపరి
వేషము (శ ర)

వఱదవాఱు అ క్రి (వఱద+పాఱు) ప్రవహించు

ఆ త్రిప్పి నేలవైవ డిగ్గన రక్తంబు, వదనగహ్వ
రమున వఱదవాఱ... భాగ 10 పూ 1368

గీ అంత నచ్చట రాచూలి వంత బెరయఁ, దోడఁ
బుట్టువుగాఁడిన తూపు వెఱికి, వైచి క్రొవ్వేఁడి
కన్నీరు వఱదవాఱఁ, బలు తెఱంగుల నిట్లని
పలువరించె . అచ్చ రా యు 391.

వఱదలుగట్టు అ క్రి (వఱదలు+కట్టు) వఱదలు
వాఱు, ప్రవహించు

చ మఱియు బహుప్రకారముల మర్మము లెత్తుచు
నత్తదిట్ట ని,వ్వెఱఁగువ నాశ్రమ స్థలము
వెల్వడి సత్వరయానలీలఁ గ్రి,క్కిఱిసిన చన్ను
దోయిచలియింపఁగ వచ్చె దృగంబుపూరముల్,
వఱదలు గట్ట నేడ్చుచు విలాసవతీమణి పుట్టి
నింటికిన్ వరాహ 2 186

వఱపు వి వానలేమి, అవగ్రహము

http://teluguthesis.com/index.php

సీ వహ్నియు భయమును వఱపును గఱవును నాది
గాఁగల యెగ్గు లడఁగెఁ బుడమి భార సభా
1 2 71.

క వఱపున సస్యము లేదవమి, నఱిముఱి
దైవంబు చెద్ది నాఱేఁడులు పెన్, కఱవైన
భూమిఁ గల ప్రజ . దశకు. 10. 75, నా
పంచ. 2 144

వఱల వి. వృద్ధతపప్వి అ ప్ర (శ. ర)

వఱలు అ క్రి 1 ప్రకాశించు, ఒప్పు.

సీ. మెఱుపునుం బోలెను వఱలు నుత్పలగంధి
బహుతరతను సౌరభంబు గలుగు . భార ఆది
7 159

సీ వంది కందిన నింత వఱలెడు ముఖరోచు లెల
మిన నెంత సల్లలిత మగునొ ... కు సం.
7 838 హరి పూ 1 131.

2 ప్రవర్తించు

క. గుఱు తెఱిఁగి వస్తుచయమున, కొఱఁగెడు నా
దీపవర్తియనుబోలె నిజం, బెఱిఁగి కృత వస్తు
సమితికి, వఱలఁగ మదినెఱుఁగు విబుధ
వర్గముఁ దలఁతున్ కు సం. 1 26.

సీ పలుమఱుఁ జలువశాఖలఁ జేరి పొరలుచు
వంకర నడలచే వఱలియరిది. అచ్చ. రా బాల.
106.

3. వ్యాపించు

క ఉఱుములతో మెఱుములతో, వఱచెడు పెను
గాలితోడ వడగండులతోఁ, దఱచగు పిడుగుల
తోడను, వఱదలపై వఱద లెగయ వర్షము
గురిసెన్ పరమ 1 81.

4 కొన్నిపట్ల వాక్యాలంకారము.

క ఉఱుముచు మెఱుముచుఁ బిడుగులు, వఱలఁ
గనలు గడలఁ బడ నవారిత వృష్టుల్ భార
ఆది 8 270. భార , ఆది. 6 114., భార.
సభా 1 211

వఱువట్లు వి బ (వట్టులు + వట్టులు) మిక్కిలి యెండుటలు

క. ఒదవెడు తృష పెల్లిదమున, వదనము వఱువట్లు
వట్టె . . భార విరా 2 88

సీ. వాతెఱ తడిలేక వఱువట్లు వట్టంగఁ బెదవులు
దడుపుచు బెదరి చూచు విజ్ఞా వ్య కాం.
45

క. విరులుఁ జిగుళ్లును జొరువుగ, సిరిగందపుటస
లోకింత చిలచిలమని వే,గిరమ వఱువట్లు
గొనఁ గడుఁ, బొరలెడి తరలాక్షి తాపముంగని
కలఁకన్. కళా 6 255

వఱువట్లుగొను అ. క్రి (వఱువట్లు + కొను) మిక్కిలి యెండు

క విరులుఁ జిగుళ్లును జొరువుగ, సిరిగంద పుటస
లోకింత చిలచిలమని వే,గిరమ వఱువట్లుగొనఁ
గడుఁ, బొరలెడి తరలాక్షి తాపముం గని కలఁ
కన్ కళా 6 255. (శ. ర)

వఱ్ఱియ(ఱ్ఱి) వి టీటిక (శ ర)

వఱ్ఱు వి జౌ అనా ప్రవాహము, వెల్లి

ఉ. . వ్రేటులఁ గ్రీడసల్పి పృథివిం బడు వీరులఁ
ద్రొక్కికొంచు నె,చ్చోటుల నైన నగ్గలికఁ
జొత్తురు నెత్తురు వఱ్ఱు సేయుచున్ భార విరా.
3 163

క హీనప్రజ్ఞుఁ డకార్యము, లైనవి సేసి తుది
వగచు నతులప్రజ్ఞా, సానుమదారూఢుఁడు వగ,
మానఁడు దురితమనువఱితి కోడక యునికిన్
భార. శాం 3 352

వ మిన్నేటి పెన్నీటి వఱ్ఱున మునుంగ కుండ ...
మనుచ. 3. 9

విజ అధికము, మిక్కుటము

ఉ గొఱ్ఱెలు పాడిపైరములు కోకలుదూకలు
ముందు ముందుగా, వఱ్ఱుగనిచ్చి వచ్చి తల
వాకిలిఁ గాతురు రేతిరింబగల్, గుఱ్ఱ వయస్సు
మల్లరపుఁగోఁడెలు సైరికరాట్కుమారకుల్.
వైజ 2 72

క పూనివడిఁ దిగిచి యష్టము,హో నాగమ్ముఁలను
మిద్దియలుగా వ్రేళ్ళన్, మానుగఁ గొందఱు
దాల్తురు, వాని ఫణామణుల రుచులు వఱ్ఱుగఁ
బ్రమథుల్ శివతత్వ 336 ప

వఱితిపాలు = ప్రవాహాధీనము, వ్యర్థము

ఉ నీదుసం, భావన లన్నియున్ వఱితి
పాలుగఁ జేయుట నాకు మంచిదే, జీవిత కాంతు
గాదు .. భా రా యు 1619

వఱుతఁగలయు = ప్రవాహమునఁ బడిపోవు, చెడు. నశించు

http://teluguthesis.com/index.php

క కనుఁగొని సింహద్విపా, వనినాథుఁడు తన తపంబు వఱుతం గలయన్, మనసిజభీషణ సమ్మోహ, హనబాణపరంపరాభిహతమానసుఁడై వరాహ 8 123

క మున్నొనరించిన పాపము, లగ్నియుఁ బెను వఱుతఁ గలయు నవగాహన సంపన్నులకు . విక్ర 2 214

జ వఱ్ఱేఱు, వఱ్ఱోడి, వఱ్ఱోడు

వఱ్ఱేఱు వి (వఱ్ఱు+ఏఱు) మంచి ప్రవాహముగల నది

ద్వి ఒరవంగ వఱ్ఱేట నోడ యుండంగ, వద రూఢి నట్టు లీవసుమతిలోన బస పు 201 పా 20 పం

ద్వి చక్కడ్చ రారోటఁ ద్రొక్కి దేహంబు, గ్రక్కున వఱ్ఱేటఁ గలువంగఁ జూచు .. పండితా పురా 144. పా

వఱ్ఱోడ(డ్డి)=వఱ్ఱోడి వి ప్రవాహము

ఉ వారణ దానవాహినులవఱ్ఱోడిఁ దేలుచు నున్న వాఁడు . కు సం 11. 671

ఆ అతిరయమునఁ బఱచు నయ్యేటివఱ్ఱోడి, పోయె దవ్వుగాఁగ భూవిభుండు మార్క. 5 230

వఱ్ఱోడి=వఱ్ఱొడి (√ వఱ్ఱోడు) ప్రవాహము

సీ. బెడిదంపు వఱ్ఱోడిఁ బడిన పేరడవి చందంబున బహుల పదాతిచయము .

గీ వికటముగఁ ద్రెళ్లె వలుగడ విచ్చె నొక్క, పెట్ట వెస డొల్లెనిలఁ జాఁపకట్టుబడియె భార ద్రోణ 8 62

గీ విలసితోత్తుంగశశికాంతశిలలఁ గదిసి,యరుగు శశిఁ గని శిలలెల్లఁ గరంగి పెరిగి, తెరలి పరతెంచు వఱ్ఱోడిఁ దేలిపాఱు, నుడుగణేశుండు వెండి పేరోడవోలె. కు సం 3 253., భార అను 2 446 , భార. శాం 3 307

వఱ్ఱోడు అ. క్రి (√ వఱ్ఱు) ప్రవహించు

క తేనియముసురో యమృతపు, వానయొ పుండ్రేక్షురసము వఱ్ఱోడిన పెల్లో నాఁ దుంబురునారద, గానరసం బతవు నోలగంబునఁ బర్వెన్ కు. సం 9. 235.

వల^1 వి (క బలె త బలై) 1 జాలము, చేఁపలఁ బట్టు సాధన విశేషము

(దీని భేదములు—అనుకువల, ఎడవల, డొంకవల, త్రోపుడువల, దాఁటుడువల, మెడవల, సన్నవల మొ (శ ర.)

ఆ వానినెల్లఁ ద్రుంచి వల వ్రచ్చికొని లీల, నిగుడు చోఱవోలె వెగడు వడక, తఱిమి రక్తనదులు వఱపె భార కర్ణ 3 158

క నీవలకుఁ జిక్కె లోకము, లీవల నీవలకుఁ జిక్కదే జలరాశిన్ దశా 1 160

2 గాలము.

ఉ ధీవరులార గాలము తుదిం బదిలంబుగ నెఱ్ఱి గ్రుచ్చి మీరీ వగనైచినం దగులనేటికి నాకిది వింత మాంసముం, గావలెనంచు వచ్చితిని గావున నీవలనేఁడు మీహాయ, గ్రీవుని గ్రుచ్చి వైపుఁడు దశా 1 280

3 మృగములు పక్షులులోనగు వానిని పట్టెడు వాగుర, ఉచ్చు

క వెలివాఱును గాలురులును, వలలుఁ దెరలు దీమములును వడిఁదీరిన కుక్కలు నారెగోలలును మండల గ్రోవులు వేఁట కారడంబుఁ జెనుపఁగన్. ఉ హరి 4 22

ఆ ... మూతి నరప మీనముల బోయముదుసళ్లు, పంది వలలు మోచిపరచిఱపుడు మనుచ. 4 36

4 మాయ

క నీ వలకుఁ జిక్కె లోకము,లీవల నీ వలకుఁ జిక్కదే ... దశా. 1 160

వలలఁబడవైచు = మోసముచేసి వశపఱచుకొను.

గీ తరుణులందెల్ల సముఁడైన దక్షిణుండు, నేరములుచేసి పెక్కు నివారణంబు, లొందియును జేరుధృష్టుండు సుందరులను, వలలఁ బడవైచు వాఁడెందు వెలయు శరత. గంధ. 1 180

జ వలత్రాడు, వలరాయఁడు^{2}, వలవాఁడు.

వల^2 వి కామము, వలపు

క కాదంబరిఁ ద్రావింతును, జూదంబాడింతు వలలఁ జొక్కులఁ బెట్టం, బైదలుల నియోగింతును, వైదర్భతనూజమీఁది వలపుడిగింతున్. నైష. 7. 120.

http://teluguthesis.com/index.php

క వ్రాలని నీ చన్నులతో, వ్రాలెదు జక్కవలు
సరియె వలలం బెట్టం, జాలెదు నీ కన్నులతో,
జాలకి నదృశములె వలలఁ బడు మత్స్యంబుల్.
క్రీడా 1 91

క ఈ రీతిఁ గొంతకాలం, బారామమహా మహీధ
రారణ్యములం,దారామవలలఁ దగిలి వి,హారము
సలుపంగ గర్భమై తఱియగుడున్. మనుచ
6 37

జ. వలకాఁక, వలకాఁడు, వలకారి, వలకాఱి
తనము

వల^{3} విశే కుడి, అపసవ్యము.
(వలనుశబ్దమునకు వృత్తియందు అంత్యవర్ణము లోపింపఁగా మిగిలినరూపము)
చూ వలకన్ను, వలకేలు మొ

వలంబము = అవలంబము సం వి అ పుం.

వలఁకు = వలను వి 1. దిక్కు.

క నాలుగువలఁకుల నవఘన, జాలంబులు వ్రాలి
కురిసె ఝంఝానిలవే, గాలోలముతై బహుళ,
స్థూలపయోధార లోలిఁదుములంబులుగాన్
భార. అర 4. 135

చ కొలఁకులు దేఱెఁ బద్మినులకుం గనువేఁదురు
దీఱె మేఘముల్, వలఁకులఁ జేఱె డొంకలను
వంకలఁ బంకములాఱె ... కృ. శకుం 1 44

క పొంకించుఁడు మీ యుబ్బులఁ, గొంకుల
పీసంపుగుండ్లఁ గొమ్ముల మరులం, బొంకించి
దిగువ గాలివలంకుల బండంగి బండ్లు వఱ
వుండనుచున్ ... కకు. 4 73.

2. పార్శ్వము

ద్వి వలఁకుల వ్రాసిన వన్నె చిత్రములు, దలలు
గదల్పఁ జైతన్యముం బొరసి . . ద్వి హరిశ్చ
పూ 972

3 ఒప్పిదము

చ వలకుఁగ మిన్ను మానికపువంగడవుం దొర
లెన్నఁడేనిఁ బాలుల యెడ వల్లబోదు రె యెఱుంగ
మిసైన బెడంగుడాల్గనీ . . అచ్చ రా. బాల.
205

వలఁకువు వి వలఁకు, దిక్కు (శ ర)

వలఁతి విశే 1 ప్రవీణుఁడు, నేర్పరి.

మ హిత మిళ్ళంగిది మాకు ధర్మము తెఱం
గిట్లుండు నంచేను నీ, మతి బోధింప వలంతినే...
భార ఉద్యో 3 80

ఆ . వలఁతివి నా తోడ, నాడు మనిన భాగి
యను మతమున దళకు 5 68

2. సమర్థుఁడు, సమర్థురాలు.

మ కురువీరాగ్రణి బాహ్లికుం డలిగినం గోదండ
పాండిత్య మె,వ్వరుఁ జూపంగవలంతులే . ఉ
హరి 4. 123

గీ ఇతని కియ్యమకును విను మేనచువ్వె, వలఁతి
శుశ్రూషసేయంగ వత్స భార ఆశ్ర
1 148

3 అనుకూలము

గీ వరుణునకు డాఁగికొనఁ జోటు వలఁతియగుట
నుదధి నాయక భావంబు నుపకరించె హరి
5 12

జ వలఁతితనము, వలఁతియీఁటె

వలఁతితనము వి (వలఁతి+తనము) ప్రావీణ్యము, నేర్పు

గీ . అజ్జన్నిగట్టుఁ, గొలము తలమానికము తన
వలఁతితనము, గనఁబడఁగ నిట్టులని తెల్పఁగాఁ
దొడంగె ...

వలఁతియీఁటె వి (వలఁతి+ఈఁటె) ఒక విధమగు ఈఁటె, కుంతవిశేషము

గీ. వలఁతియీఁటెలు ధరియించి వచ్చి రలర, రక్ష
కులు శాతతరముల ప్రాఁతవారు పి
శకుం 1 113

వలకట్టు స క్రి (వలను+కట్టు) అనుకూలపఱచుకొను

వ. అతఁడు దాను విద్యార్థికుండు కాకుండుటం జేసి నిజగౌరవశైథిల్యభయంబున నితరులగు విద్యార్థికులకు రాజగృహంబునఁ బ్రవేశంబులేక యుండ దౌవారికాది సకల పరిజనచక్రంబును వలకట్టుకొని యుండుటయు.. కళా 6 155

వలకడ వి (వలను+కడ) దక్షిణపు దిక్కు. (శ. ర)

వలకన్ను (వల^{3}+కన్ను) కుడికన్ను. దక్షిణ నేత్రము.

http://teluguthesis.com/index.php

సీ పచ్చవార్వపుజోదు పచ్చవార్వపుజోదు వలకను కొడుకునై పలవు గులుక అచ్చ రా జాల 3

వలకాఁక వి (వల^2+కాఁక) మన్మథాగ్ని, విరహతాపము

సీ సకియనుం గెమ్మోవిచక్కెర ల్జుఱ్ఱక వలకాఁక పెనుదప్పి వదలు జెట్లు . నీలా 2 36

వలకాఁడు విశ (వల^2+కాఁడు) కాముకుఁడు (శ ర)

వలకారి విశ (వల^2+కారి) కాముకుఁడు, వలపించువాఁడు, వలపించునది.

వ .. నారులంబు నారతరంబులకు వెలయించి కొనిపోవువలకారుల జారుకొప్పుల దొరఁగు విరిగుత్తులతో .. వసు 4 23

సీ ఎఱుగు నాయనఁ గూడ దిప్పుడిప్పుడు కొంత గడిదేఱలే వలకారి వగల ... కువల 3 92

గీ తలిరులకటారి వలకారి ఘాటిఘోటి, చిలుక చిలుకలకొలికి ముంగలను నిలిచె అచలా 2. 94

సీ వక్ర భావంబులు వలకారి బాగులు వలపి మొల్లములును వట్టిపసలు పాండు 3 43

వలకారితనము వి (వలకారి+తనము) కాముకత్వము

సీ పలుమాఱుఁ దనమ్రోల కలికి చేఁతుల కోడి వలకారి తనమున వన్నెఁ బెట్టు ... వి పు 6 19

వలకేలు వి (వల^3+కేలు) కుడిచేయి

మ వలకేల్దాపలికిం గుచస్తబక సేవాలోలతం బోవ కళా 1 3

వలక్షము సం విశ (అ ఆ అ) తెల్లనిది, శుక్లము వి అ పుం తెలుపు, శుక్లవర్ణము

వలగండ వి. శూద్రులలో నొక తెగ

వ వెలమ వేకరి పట్రగొల్ల బలిజ కుమ్మర వలగండ బెస్తల చిప్పె తొగట గాండ్ల వారును... హంస. 3 29

వలగాక అవ్య (వలనగు ధా. వ్యతిరేకక్త్వార్థకము) వలముపడక, పీలుపడక

మ దనుజాధీశ తపోనలంబు త్రిజగద్దాహంబు గావింప నెం,దును నిల్వన్ వలగాక వచ్చితిమి తోడ్తో వహ్నివారింపుము .. దశా 4 76

వలగొను స క్రి (వలను+కొను) 1 ప్రదక్షిణించు, చుట్టుతిరుగు

క వినయంబున మ్రొక్కి బంధువితతిం బ్రీతిన్ భా రా సుందఁ 20

క వలగొని యాలింగనముల, నలరించుచు వారిచేత నాశీర్వాదం, బులు గైకొనుచును. భా రా సుంద 21

చ చెలఁగి వివాహ వైభవముచేకొని రాముఁడు సీతయున్ శిఖన్, వలగొని వచ్చి సప్తముని వందనమున్ గురువృద్ధబంధు మం,డల యుగపత్ప్రణామము నొనర్చి పరస్పరలజ్జాత్మరం, జిలఁ దగువారితోడుత భుజించిరి బువ్వమునన్ వధూవరుల్ రామా 4 127

క అని పలికి యపుడ యనలము, ఘనముగ దరికొల్పి మది వికాసముఁ బొందన్, దన వల్లభుఁ దలఁచుచు వల,గొని లీలం జొచ్చి యతనిఁ గూడం జనియెన్ .. భార శాం 3 335

2 చుట్టుకొను, పరివేష్టించు

సీ ప్రతిరోధి వరణవర్గముఁ ద్రోచి తన్మహా భోగశాలి క్షేత్రములు హరించు, వలగొన్న బహురాజ వంశ గుల్మంబులఁ బలుదెఱంగుల గ్రుచ్చి పాఱవైచు . వసు 1 68

సీ మినువాఁక వలగొన్నగొనబువిన్గొప్పుపైఁ గలిగి కొన్నెల వంక వెలయువాఁడు పె శకుం 1 13

క చెలుతెల్లఁ దల్లడిల్లుచు, వలగొని దరినిలిచి యకట వలవంత నెకల్, బలువయ్యె ... నీలా 3 31

వలగొల్పు(లుపు) స క్రి (√ వలగొను) వలగొను, వలగొనఁజేయు, వలయాకారముగ మంచు

చ ఉవిద తదుక్తి కంత చెవియొగ్గక పోఁబెనఁగన్విభుండు కే,ల్దవిలిచి చుట్టునించుక యొడన్ భుజముల్ వలగొల్పి పొమ్మనవ్, సువదన వెల్వడందిరుగ శ్రోణిభుజస్తన వేణికాభర, శ్రవణకపోలముల్ పతిని సారెకు సోఁకుచుఁ దేల్చెష్టివులన్ ప్రభా. 5 41

http://teluguthesis.com/index.php

వలగ్నము = అవలగ్నము సం. వి. అ. పుం. న. మధ్యము, నడుము

వలచు¹ స. అ. క్రి. (సం. వల్) 1. అపేక్షించు. కోరు.

క. వేవురఁ బోలెడు వాని మహావీర్య గుణాఢ్యు నొక్క యాత్మజుఁ బడయంగా వలతు నపేత గుణుల్, వేవురు సుతులయ్యు నెందు విఫలము కాదే. భార అర 2 350

ఆ. ఎల్లవారు నెఱుఁగ నొల్లని ధర్మువు, జేల నీకుఁ జెప్పనేల వలసె భార సభా 2 228

గీ. నీవు చక్కనిదానవు నెలఁత ధైర్య, రహిత చిత్తులు మగవారు రాజు దీనిఁ, దలఁచి భయమంది నిన్ను నీ వలఁచు నెడకు, నరుగునట్లుగఁ బ్రార్థించి యనుపు మనియె .. భార విరా 3. 69

వలచు, కోరు, ఇచ్చించు దీనికి వ్యతిరేకార్థము లందు 'ఒల్లి' అనునది విభాష నాదేశం బగును

ఉదా. వలవఁడు = ఒల్లఁడు

చ. ఉరవడిఁ బోరికై కవచ మొల్లరు మంత్రము లందుఁ దక్క ఆము. 2 34

చ. .. పవినయత్వము ధైర్యము చిత్రమయ్యె నీ, వలచినకోర్కు లిత్తు వనివార్య బలోజ్జ్వల వేఁడు మిచ్చెదన్. బ్రహ్మోత్తర 4 289

చ. వలచినయేని సద్భువనవంద్యునకున్ శివయోగినేతకున్, బోలకయిగారవం బయిన పుత్రకుఁ డొక్కఁడ .. హర. 2. 68.

2 కామించు, మోహించు.

క. సుందరి మా యిద్దఱలో, నం దెవ్వరి వలతు సెప్పుమా యనవుడు .. భార ఆది 8. 110.

చ. తన మది వల్లభామినికి దక్కిన నిక్కఁపు మోహిఁ బోలెనే, మనుజుఁడు బుద్ధి నిల్పు మురమర్దన దివ్యకథానుభూతిపై, వనిశము మత్ప్రియుం డతఁడ యట్లగుటన్ వినుపింతు నీకునేఁ, గని వినియున్న గోప్యమున గమ్యమునైన యథాప్రపంచమున్. పాండు 2 219

మ. తొలుతన్ మేనాన కింతసేపు వెనఁగున్ దోడ్తోడ నాసక్తిమై, నలుపున్ సిబ్బితి వబ్బియున్ వలభమిన్ సైరించి యంతన్ ధృతిన్, దొలగించున్ బ్రియముప్పతిల్ల రతులన్ సొక్కించి, మల్లభూ 2. 24

చ. .. వలవఁగఁ జేసె భూసతిని వశ్యవిధిజ్ఞుఁడు గాన నేర్పునన్ పారి పీఠి 22

ద్వి. ధర్మమా జగతిలోఁ దనయుని వలచు, దుర్మార్గురాలని దూషించువారు . సారంగ. 3 107 పా 1 పం

అ. క్రి. 1 తగు, యుక్తమగు

గీ. వనమునకు వచ్చి నవయంగవలవ దుడుగుఁ డనిన నుడుగక మీతోన యరుగుదెంతు, మనిరి బ్రాహ్మణుల్ భార అర 1 36

క. వలవని ప్రేలరిమాటల, నలిగింపకు నన్ను నేమి యాడిన నింకం, దల ద్రెవ్వ నేయుదున్ భార ద్రోణ 5 370

చ. వలవదు తల్లి నీకుఁ దగువాని వయోగుణ రూపవంతు నీ, వలచిన వానిఁ జేసెద నవశ్యము నీవు దపంబు సేయఁ బోఁ, దలపకు మమ్మ ... కు సం 6 664

2 అక్కఱయగు, ఆవశ్యకమగు

వ్యతిరేకములందే యీ యర్థమున దీనికిఁ బ్రయోగము

క. ... ఇందులకై, నీయత్నము వలవ దవల నేను న్నాఁడన్ ... ఆము 2 93

సీ. గజరాజగమనసింగారంబుఁ గనుగొనవలవదే కన్నులు గలుగు ఫలము .. దశా 2 307

క. ఇక్కడ నిను వీఁ డెవ్వఁడొ, యిక్కరణిన్ మోపవుచ్చి యేలుకొనంగా, నక్కట వలవని శంకల, నక్కడనే పాడుకాపు లాగతిమంటిన్... కళా 3 260

3. సమర్థుఁడగు

ఆ. ద్రోణకర్ణశల్యదుర్యోధనులుఁ గృప, బాహ్లికులును జముఁడు పట్టికొన్న, వానినైనఁ గావ వలతురు వలచిన, నొల్లకున్న నెట్టులొకొ యెఱుంగ ... భార ద్రోణ 2. 290

(వలఁతులు భా ల వ్యా. పా)

సీ. మనలోన నెవ్వరే మాత్రంబు దాటఁగా వలతురో కనుఁగొన వలయు దశా. 9 10

4. ప్రియపడు.

గీ. చాల వలచితి నతనినే సత్యమిదియ ...
నైష 2 26

గీ వలతునే భక్తకోటికి పారిజాతి, లలన యా
భక్తకోటియు వలచు నాకు హర 2 13

ఒల్లనయ్యెద అ క్రి ఒప్పనైతి.

చ. అన్నవచనవృత్తి నాదగు మనంబున
నెక్కొని యునికిఁ జేసి యాహవమున కొల్ల
నయ్యెదఁ బ్రియంబులు గావొకో మీకుఁ
బ్రాణముల్ భార అశ్వ 4 7

జ వల^{2}, వలదొర, వలపించు, వలపు^{1}, వలపుగోలుపు, వలపుకత్తియ, వలపుకాఁడు, వలపుకీలు, వలపుటిక్క, వలపుదేవర, వలపురాయఁడు, వలపులరాచజోదు, వలపులరాజు, వలపులఱేఁడు, వలపులాఁడి, వలరసము, వలరాకటారి, వలరాచపని, వలరాచరాచవాఁడు, వలరాచలచ్చి, వలరాచవాఁడు, వలరాజు, వలరాచెక్కెము, వలరాయఁడు, వలఱేఁడు, వలవంత, వలవంతతనము

వలచు^{2}(లుచ్చ) అ. క్రి 1 (వాసన) గొట్టు

క పొలవలచు నేమికీడొకో, కలిగెడు నని తలఁచి
మనసు గలఁగఁగ . భార శాం 3 500

తరలము తనువు మీన్బోల వల్చు జాలరి దావ
నట్లును గాకయే, ననఘ కన్యక .. భార ఆది
3 40

సీ. పఱచుంచుఁ దలలును ..
ఆ .. గదురు వలచు కంపుగాలిమచ్ఛాయయుఁ,
గలుగు నెఱుకు ముసిఁడి గనిరి సతులు ... కు
సం 6. 694

చ. . లే జవరాలు చెక్కుగీఁటిన వసవల్చు బాల
కుఁడు డెందమునం గలఁగంగ నేర్చునే నైష
1 17

సీ ... త్రోళ్లు వ్రేలాడెడు తుంటిపై బ్రహ్మ
కమ్మల చింపి దోవతి ముఱికి వలవ,
గీ. ముసలిబ్రాహ్మణుఁడై వేదములు చదువుచు . .
వరాహ 6. 17

వల్వమి వి వల్చుధా వ్య భా.

ద్వి కాయధూపం బొందుగంపు వల్వమియుఁ,
గాయంబుతోడన కైలాసమునకు ... అరుగు
చెంతయును జోద్యము గాదె ... పండితా.
పురా. 137 పా

2 పరిమళించు, సువాసన గొట్టు

గీ వలచుఁ గస్తూరి నిగరాల తలుపు దెఱవ, గాజు
టోవరిలో ధూపగంధలహరి ... నైష.
7 154

సీ కసటువో బిఱెండఁ గరఁగి కజ్జల వంటి గమగమ
వలచు చొక్కపు జవాజి . మనుచ 2 55

ద్వి .. బుగ బుగ వలచు కర్పూరంబుఁ
బునుఁగు ద్వి హరిశ్చ పూ 683. పం

3 దుర్వాసనవేయు, దుర్గంధముఁగొట్టు

గీ పదహారి వ్రస్సివలచు, వరుగుఁ దఱచగు
ముఱుబ్రోవ వరిగి యెదుట, .. ఆము 6. 17.

వ వలపు^{2}, వలపుదాల్పరి, వలపుమోపరి, వలపుకొండ.

వలచుట్టు స క్రి (వలను+చుట్టు) పరివేష్టించు, చుట్టుకొను

క. సురకామిని దన నయనము, లరుదుగ వల చుట్టి
వచ్చునట నిజముగాఁ, దిరుగుచుఁ బరిమండలి
తాం, బరపల్లవయై నటించె మరుగొడుగు
క్రియన్ ద్వా. 1 134

(వృత్తిని వర్ణలోపము)

ద్వి అలమౌనిసుతుఁ డున్నయట్టి కుంజంబు, వల
చుట్టియుండిరి వలచుట్టినట్లు . ద్వి పరమ.
2 66 పా. 15 పం

అ క్రి

ఉ నావలచుట్టి హర్షకలనావలమానమనోంబుజం
బుతో, నావలవైరిఁ బల్కి వచలాగ్రణి ...
వసు 5 26

ద్వి చనుదెంచి యాహస్తిశైలవాసునకు, వలచుట్టి
రాఁగ యాళ్వందారు వారిఁ, దెలియంగఁ
గన్గొని .. ద్వి పరమ 8 591. పా 5 పం

వి వలగొనుట. (శ. ర)

వలచూడ్కి వి (వల^{3}+చూడ్కి) కుడికన్ను

సీ అలిగి బలారి సౌరాష్ట్రంబు నిగిడింప నదికారి
వలచూడ్కియందు డిందె ... పారి. 5. 30

వలచే=వలచేయి వి. (వలను+చే) కుడిచేయి.

చ. ... అడరుచు నట్టహాసముఖుఁడై వలచే గదఁ
ద్రిప్పుచున్ హరిన్ ... భాగ. 10 ఉ 916,

http://teluguthesis.com/index.php

ఉ ... వరాధమున్ సమరకుంభినికిన్ బలియిత్త
మంచుఁ గా,ర్చిచ్చునబోలె మండి వలచే భిదు
రంబు ధరించి సాహిణుల్, దెచ్చిన కత్తలాని
జవధిక్కృతగంధవహంబు నెక్కినన్ వరాహ.
3 40

వలచేయి = వలచే వి (వలను + చేయి) కుడిచేయి.

మ వలచేతన్ వరిగింజ గిల్లి సదయత్వంబొప్ప నా
విప్రము, ఖ్యులపై నాతఁడు వైచె. పర.
2 119

వలజ సం వి ఆ స్త్రీ 1. చక్కని చూపుగల ఆఁడుది. 2 భూమి (శ ర.)

వలజము సం వి అ న 1 వరిమడి 2 పైరు 3 ధాన్యరాశి 4. పురద్వారము 5. యుద్ధము (శ ర)

వలతి వి స్థానము

ద్వి వసువులు ధరియించి వారకకొల్చి, వసుపదం
బది దమవలతిగా గొనిరి. పండితా దీక్షా
18. పా

గీ వచ్చె నలకూబరుండున్న వలతి కతివ ...
యయా 2 99.

(శ ర పా "వలని కతివ" ముద్రిపా)

వలతీరు వి (వలను + తీరు) కుడివైపుగా వెడలుట

గీ గొనకొనంగోటి యేత్రింత కొంకినక్క,
నెమిలి యీ నాలుగిటిదర్శనంబు లిస్స,
వీని వలతీరుఁ బలుకు నుర్వీజనులకుఁ, గొంగు
బంగారమండ్రు శాకునికవరులు క్రీడా. 52

వలత్రాడు వి. (వల + త్రాడు) వల్లెత్రాడు, పశు బంధనరజ్జువు

క వలత్రాళ్ళు వైచి యయ్యెడఁ, బలుమాఱును
దఱిమి ... నీలా 2 65

వలదిక్కు వి (వలను + దిక్కు) దక్షిణ దిక్కు.

ద్వి అమితతపోధనుండగు కుంభతనయుఁ, గ్రమ
మొప్ప వలదిక్కుకడకుఁ బంచినను. ద్వి
పరమ. 1 27 పా

వలదిరుగు అ క్రి (వలను + తిరుగు) ప్రదక్షిణము చేయు (త్రా ని)

వలదు విశ 1. అధికము.

ఉ చక్కిలిగింత వెట్టినను సారెఁ గిరాకిక నవ్వుచున్
బయిం, బక్కఁబడంగఁ జక్కని కుమారుని ...
నక్కట ముద్దులాడ వలదా వలదా యిటువంటి
భాగ్యముల్ సారంగ 1 11

(శ. ర 'కలదా యిటువంటి భాగ్యమున్' తాళ
పత్ర ప్రతిపా)

వలదొర వి (వలపు^{1} + దొర) కాముఁడు, రతి పతి.

చ తొలుకుల కెంపు సొంపు రహిగుల్కెడు తారల
నీలిమంబు కన్, బెళుకు మెఱుంగులుం గలసి
పెంపమరెన్ హరిణాక్షి చూపు లవ్వలదొర
ముజ్జగంబు గెలువన్నవ చూతదళంబు మేచకో,
త్పల మరవింద మొక్క మొగిఁ బట్టి ప్రయో
గము సేయు కైవడిన్ అని 2 29

చ వలదొర మెచ్చఁగా ఘన సువర్ణ పలాశక వాస
నాగతిన్, గలసి రజస్స్ఫులింగములు గ్రక్కుచు
నీవలివేగ చేరిరా, నలినిభయావఁ దాఱెనసి
నెమ్మది పూనికంటివే, నలినిభయావ దారెనసి
వవ్వంలతల్ తెలిపూల చాలుచేన్ చంద్రి 4 58

వలన ప్ర ద్రు పంచమీ విభక్తి ప్రత్యయము

1 విశ్లేషము, ప్రభవము, ప్రమాదము

క ఒక్కచూత ఫలంబ,య్యవనిజము వలన
నమ్ముని, ప్రవరుపృథూత్సంగ తలముపై వడిఁ
బడియెన్ భార సభా 1 142

ఆ మనునిభుండు ధర్మతనయుండు దాస్యంబు,
వలనఁ బాయవలయు వసుమతీశ .. భార
సభా 2 259

ద్వి తనరుగంగామహత్త్వంబు గౌతముని, వనితను
శాపంబువలనఁ బాపుటయు .. రం రా
బాల. 7. పా 1. పం

క దీని తెఱఁ గెఱిఁగి వట్లమ, హానిపుణుఁడు
విదురుఁ డురువిషాగ్నులవలనన్, మానుగ
నేమఱకుండని . భార ఆది 6 151

చ నరవరుఁడైన భీమువలనం ప్రభవించె హిడింబ
కున్ సుతుం, డురుతర భీమరూపుఁడు . భార
ఆది 6 232

2 భయము

చ .. దేవతా,దుల వలనన్ భయంబు ద్రుపదుం
డెఱుఁగండు తదీయ దేశముల్, దలరక
యొప్పె. భార ఆది 8 8

http://teluguthesis.com/index.php

క. ... అర్జును వలన భయమునెడి యొమ్మునఁ జేయిడి నిద్రవోయె ముదిమాత్సుండై ... భార. ఆది 6 72

3 త్రాణము.

క పరికించుచు బాహాభ్యం, తరజనములవలన సంతతము నిజరక్షా, పరుఁడవయి పరమహీశుల, చరితము వీక్షింతె నిపుణచర నేత్రములన్. భార సభా 1. 48

గీ ఇంద్రియంబులు దమయిచ్చ నిట్టునట్టు, దిరిగెనేనియు దుఃఖముల్ వెచ్చు నవియ, కట్టువడి సుఖ మొనరించుఁ గాననాత్మఁ గావవలయు నింద్రియ చోరగణమువలన భార శాం 4 186

4. గ్రహణము

చ ... దేవనీ. వలన వరంబు లిట్లుగొని . హరి పూ 4 22.

క బహుభాషల బహువిధముల, బహుజనముల వలన వినుచు భారతబద్ధ. స్పృహులగు వారికి నెప్పుడు, బహుయోగంబుల ఫలంబు పరమార్థమగున్ భార ఆది. 1 17

ఆ. . అతని, వలన నాదుకూర్మి చెలి శుభాశుభములు, గోరి వినుట నా మనోరథంబు దశకు 5 6

5 ఉపయోగము

క. కావున మృతసంజీవని, దేవలయును శుక్రు వలన ధృతిఁ బడసి తప, శ్శ్రీవిభవ భార ఆది 3 105

సీ భీష్మకుఁ డనంగఁ, దనరారు నృపతికిఁ దనయుఁడు రుక్మియహార్యధైర్యుఁడు ద్రుముఁడను నరేంద్రు, వలనఁ గృతాస్త్రుఁడై వెలసి బ్రహ్మాస్త్రంబు జమదగ్ని సూనుచే నమరఁ బడసి, గీ శౌరితో నెల్లనాఁడు మచ్చరముసేయుచుండు . హరి ఉ 3 5

6 హేత్వర్థము

గీ కనకభూషణ జాలంబు కతన గజము, లెరవులు వోవుకొండల నెనసి యొప్పె, వల్గనంబుల హేషల వలనలబ్ధి, ఘనతరంగంబులనఁ దురంగములు వొలిచె భార భీష్మ 1 83

గీ ఆలమందలో మనిచి నిత్యార్చనంబు, సేయుచుండంగ నప్సరం స్త్రీయొకర్తు, గోప కామినీ రూపయై కోరి యతని,వలన గర్భంబు దాల్చె నీశ్వరుని యాజ్ఞ హరి ఉ 2 112

సీ. సంధిల్లి

గీ చొక్కుమిగిలి, విటజనంబులపైఁ బరివేడలు నట్లు, కొలను వెడలిరి జలకేళి వలనఁ దనిసి... కు సం 9 290

7 అధికరణార్థము

ఉ చిత్తము మెచ్చి నావలనఁ జిక్కఁగ నెండియు నా లతాంగి య,చ్చొత్తిన యట్లు నాకుఁ దన యుల్లము దెల్లము సేయకున్కి.. భార విరా 2 84

సీ వారిద మార్గంబువలన మహానీల వైజయంతీ విభవంబు వెలయ . భార అర 1. 345

మ అరయం ద ప్పొకయింత నావలన లేదా ధర్మపుత్రుండు లాఁ,దరి వెంటం దమకించి సౌబలుని చేతం భూమి గోల్పోయె భార ఉద్యో 3. 358

గీ ఆ నృసింహప్రభుండు దిప్పాంబవలన, నాగమాంబిక వలన నందనులఁ గాంచె ఆము. 1 31

8 విషయము, ఎడ

గీ, బుద్ధిమంతునివలన దుర్బుద్ధు లధికు, వలన హీనులు రూపసినలనఁ గొనటి, వార సూయలు సేయుదు రిరసమున . భార శాం 3 70

వలనగు అ. క్రి. (వలను+అగు) వీలుపడు, వలనుపడు

మ. దనుజాధీశ తపోనలంబు త్రిజగద్దాహంబుఁ గావింప నెం,దును నిల్వన్ వలగాక వచ్చితిమి దశా 4 76

వలనము వి అశ్వశిక్షాభేదము

సీ వలనంబు పుట్టించి వంకంబు వలయించి డిల్లాయి ప్రకటించి రేవఁజూపి . పి శకుం 1 112.

వలనము సం వి. అ న 1 కదలుట, చలించుట. 2 వలయాకారముగాఁ దిరుగుట. 3 (జ్యోతి) దృక్కర్మాది సంస్కారాంగమగు సంవరణము. 4. కలఁత, సంక్షోభము

http://teluguthesis.com/index.php

వలను = వలఁతు, వల్ల వి ౙా 1. దిక్కు, వైపు

గీ .. సమీరణపుత్రుఁ డగ్రజుండు వోయిన దెస దప్ప నొండువలన, సమదవారణ పతిగమనమున మత్స్య,ధరణి వల్లభు సభచేర నరుగుటయును. భార. విరా 1 211

ఆ. . అసుర,వలనుసూడ కొండువగవక యొప్పటి, యట్ల కుడుచుచున్న నలిగి బకుఁడు ... భార. ఆది 6 282

క కావున నింద్రియ చేష్టల, నేవలనికిఁ బోవనిమి యింతకు ముఖ్యం,బు ... భార శాం 6. 87

చ .. ఇదె పావని పోవుచున్నవాఁ,డుడుగణ వీథి లంక వల నొక్కఁడు ... భా. రా సుం 26

2 ప్రక్క, పార్శ్వము

క. తలుగుల పొది యొకదెసఁ బె,య్యలదామెన యొక్కవలన నమరై యుండన్, మొలమోపి పెక్కుచుట్లం, బలుద్రాటం జుట్టి గోపభావం బమరన్ ... భార విరా 1. 275

సీ కెలన సాత్తని వైష్ణవులు ద్రోపుద్రోపాడ వలన సంకీర్తన పరులు చనఁగ విప్ర 5. 10

3. పక్షము

క . ఎ,వ్వలనఁ గలుగు ధర్మం బ,వ్వలనికి జయమంగళము లవశ్యముఁ గలుగున్ ... భార. ద్రోణ 5 266

క. ... పఁగురుపతి కి,చ్చిన ప్రాణం బొండు వలనఁ జేర్పఁదగునే ... భార భీష్మ 1 165

4 ఎడ, విషయము

సీ అమ్మెయి నడపెడు నప్పాండవాగ్రజు వలన నిజాత్మజువలని కంటె, నక్కురురాజు ప్రియం బందు భార ఆశ్ర 1 16

మ. . చెంతం బొంచి పీడించి పో,యిన సాత్రాజితి బోటి నా వలనఁ దా నే మేమి కల్పించెనో. పారి 1 103.

క ... మనమున వగవకు మిట్టి,ట్టని సొలవకు రాజువలనఁ గైకేయి దెసన్ . భా రా అయో. 86 , భార. అను 5 43

5. ఆనుకూల్యము.

సీ. ఎక్కుఁడు వలనైన యెడలడ్డగించిన చఱులనుగ్గడపుఁడు సక్కఁద్రొక్కఁక, రానితిప్పలు చొఱఁ ద్రవ్వఁ డిరములైన మ్రాకులు బోదలును మ్రగ్గఁబొడువుఁడు .. హరి ఉ. 1 83.

గీ శుకముఁ జదివింప నందంబు చూడ గంధ, మలఁదఁ బయ్యెద సవరింప వలనులేక . విప్ర. 7. 63

సీ. మొగమోట తెగఁజూచి తగవు దూరము వేసి కులము గీటునఁబుచ్చి వలనుదప్పి దశకు.. 3 9.

6 ఉపాయము.

క వలనుగలమంత్రివరులం, బిలిచి పృథా నందనులకుఁ బ్రియముగ మీరు . భార ఆది. 6 131

క తెలియనివి గొన్ని సెప్పితి, తెలియంగలవెల్ల నింకఁ దెలుపుము కృష్ణా, వల పెఱిఁగి మెలఁగ వలయును, నలినాసనజనక భక్తనతపద యుగళా భాగ. 11 108

గీ నడుమ విఘ్నంబుగాకుండ నడిచెనేని, జయము చేకురు ననయంబు సంగరముల, వనియెఁగావున వేఁడు నా కట్లు చేయ, వలయు నీపగ దీర్పంగ వలను గలుగ భార. యు 15 75

7 నేర్పు

సీ వంజులనైనను వల నేర్పడఁగ నొక భంగిఁ జేపఁగఁ జేసి పాఁడి గొనఁగ ... భార విరా 1 101

గీ భువనవాసులఁ బిలిచి మీ రవికలముగ, వలయునని వేఱువేఱ మీవలను మెఱయ, నిద్ధరాదోగ్ధ్రిఁ ద్రేపుల నెలమిఁ జేర్చి, పితికి కొమ్మఁడని వనిచె సమ్మతము మిగుల హరి పూ 1 131.

క అవలచించుక వెడలిన, నావలఁ బోనీక చెంచులపు డడ్డంబై, యావల నుఱుమాడినఁ గని, యావలను విభుండు మెచ్చి హర్షము నొందెన్. పారంగ 1 104.

8 శకునము

గీ వలను లెస్సైన మిక్కిలి నలరుకొనుచు, వచ్చి యెఱుకులు వేఁటాఁడఁ జొచ్చిరపుడు యయా 2. 3

http://teluguthesis.com/index.php

9 ప్రదక్షిణము

ద్వి అమరేంద్రు దెస విరూపాక్షుంబు గాంచి, ప్రమదంబు మీఱంగ వలనుగా వచ్చి . ద్వి రం. రా బాల 41. పా 10 పం

10 ఒప్పిదము

సీ వలరాచతూపులవలను మొక్కలువోవ వాలు గ్రేఁగన్నుల వాడిమియును, బాల పల్లవముల లీలలు పాలివోవ మించారు కెంగేలి మేలిమియును. హరి ఉ 7 47

గీ అనుఁగుఁదల్లికి వందనం బాచరించి, వరుస నిలువేల్పులకు మ్రొక్కి వలను మిగుల, బ్రాహ్మణులచేత దీవెనల్ వడసి పుణ్య, భామలిచ్చు హేమాక్షతప్రతతిఁ దాల్చి నైష 3 107

సీ వలనంది దరుల గ్రేవల వొందికొనుచు నావల వగల్చు మహోర్మి వలన మరయ వసు 6 61.

ఇది కొన్నిపట్ల వాక్యాలంకారముగ నుపయోగింపఁ బడును

చ ఒంటి పాటునన్, వలనుగఁ గంటికింపయినవానిఁ గనుఁగొని ప్రేమ హెచ్చుఁగా, బలిమిని జేరు జారవలెఁ బైకొనఁ గోరెదు నీకు మేరయే దశా 3 69

క. పలు తెఱఁగుల దీవనలిడి, వలనుగ నత్తమ్మి చూలివఁగడపుంజా, బిలియల తేనింగని . నీలా 1 86

11. విధము

క ఆ వంతయైన వరలకు, మేవలనను దేవ విప్రహితకార్యంబుల్ హర 7 146

సీ వలఁ జక్కవలు చిక్కువల నొప్ప మృదువల్కలంబునఁ గుచలికుచంబు లొరయ ఉ రా 3 103

క ఆ విధుఁ డిట్లను దుఃఖం, బేవలనను గలుగ నేర దిహపరసౌఖ్య. (శ్రీ) విభవంబులకెల్లను. దావక సందర్శనము నిదానం బగుటన్ జై భా 5 93

గీ ... జననాథ యెవ్వరి నెచటనుండు, వారలను వార మమ్మాట వలను నెపును . . భార శాం 6 195

12 శక్తి, సామర్థ్యము

గీ. ... తెలిసి యుత్తర మీ వాకు వలనులేమి ... నైష. 3 21.

క కులగిరులు జిఱ్ఱఁ దిరిగిన, జలరాసులు మేర దప్పి చనుదెంచిన నీ, వలనెఱిఁగిన దృఢశక్తుఁడు, చలియింపఁడు శివతత్వ 62.

సీ జంటైదుతలలరాక్షసునిఁ గూల్చిన వాఁడు వానితమ్మునిఁ బ్రోచు వలనువాఁడు . . కృష్ణ 1 14.

13 కారణము

ఆ ... ఇదియసుమ్మ మాకు విచ్చలోఁ గలకోర్కి, వొసఁగ నీదువలనఁ బొందు పడియె భాగ 6 223

14 వివేకము.

క కార్యము తెఱఁగిట్టిది నీ, వార్యచరితమునకుఁ జొచ్చి యాడెదు నీకా. దుర్యోధను నవినయమని, వార్యంబని యెఱుఁగరామి వలనో వెడగో భార ఉద్యో. 1 318.

15 మర్యాద

చ తల్లిదండ్రుల రుచిమాన్చి బంధులకు రోఁత యొనర్చుచు జారవాంఛలన్, వల నతివత్కులాంగనలు వత్తురె లోకులు నూచి మెత్తురే భాగ. 10 పూ 977.

16 ఉచిత్వము

గీ వాక్చి వాఙ్మనోనియతితో వలను గలిగి, ఉత్తరం బొండెఁ దూర్పు దిక్కొండె జూచి, జానుమధ్యంబునందు హస్తంబు లుండఁ, గుడుచునది పవిత్రాన్నంబు గుణవరేణ్య మార్క 3. 228

విశ 1 కుడి, దక్షిణము

సీ పంద్రెండు రూపులై పగలింటి రాజుగా వలఁతి యేదేవుని వలమఁ గన్న . ఉ. హరి. 2. 141

"వలనౌ హస్తంబునన్" శ్రదా 1 (శ ర)

2 యుక్తము.

అ . జానకీధవుండు సంతసిల్లి, వారి నాదరించి వలనైన సత్కృపఁ, జూచి మందహాసశోభి యగుచు . భా. రా యు 2. 471

చ వలనగు నమ్మహోతటనివారి నవారితకేళి పల్వకాంతల ... వసు 1. 112.

http://teluguthesis.com/index.php

ఉ. నామొగమోటకై వలని నాటకముల్ ఘటి
యించి .. పారి 1. 89.

మ వెలయేఱుల్ గడలొత్తఁ జేయుచు లతాసీ
మంతినీనర్తనంబులు గల్పించుచు మత్తబర్హి
రుతముల్ పొల్పొందగాఁ జేయుచున్, వలనై
కావనమారుతంబు దనకున్ వాంఛామురూపం
బుగా ... పారి ఉ 1 57

3. శక్యము, సాధ్యము

గీ అంధువుల సంఖ్య లెక్కింపనలవి గాదు, కుండ
ములసంఖ్య లెక్కింపఁ గొలఁది గాదు, వాపికల
సంఖ్య లెక్కింప వలను గాదు, పద్మలోచన
కాశికాపట్టణమున కాశీ. 7. 205.

4 శరణ్యుఁడు

మ చెలివై చుట్టమవై మనస్థితుఁడవై చిన్మూ
ర్తివై యాత్మవై, వలనై కోర్కుల పంటవై
విభుఁడవై వర్తిల్లు నిన్ను .. భాగ. 8. 728

క వల^2, వలకట్టు, వలకడ, వలకన్ను, వలకేలు, వలగొను, వలగొల్పు, వలచుట్టు, వలచూడ్కి, వలచే, వలచేయి, వలతీరు, వలదిక్కు, వలదిరుగు, వలవగు, వలను పఱచు, వలను మించు, వలను మీఱు, వల నొప్పు, వలపల, వలపలగిలక, వలపలించు, వలతాఱు, వలమురి, వలమురితాలుపు, వలమూపు, వలతెక్క, వలవంక.

వలనుపఱచు వ క్రి (వలను+పఱచు) అమర్చు, ధరించు

సీ వ్రణి దుష్టరక్తపత్వమున మించు జలూకవా
మహస్తంబున వలనువఱచు ... దశా 2.
290

వలనుమించు అ క్రి (వలను+మించు) ఒప్పు.

సీ. రమమాడ్కిఁ గమలజురాణి రాణింపంగ వాణి
మాడ్కిని లక్ష్మి వలను మించ ఇందు 1.
106.

వలనుమీఱు అ. క్రి (వలను+మీఱు) ఒప్పు.

గీ తన యజత్వంబు దెల్ప రాట్తనయమౌళి, రాజ
సమెలర్ప ఘనపద్మరాగకలిత, వర్తుల మృగేంద్ర
పీఠిపై వలను మీఱి, రాజహంసాశ్రయప్రౌఢి
రంజిలంగ. ఇందు, 5 94

వలనొప్పు అ. క్రి (వలను+ఒప్పు) అనుకూలపడు.

సీ. తెఱగంటిదొరయింటి తెలిమ్రాఁకు లెగఁబ్రాకి
వలనొప్పఁ దెలిదీవి కెలన మెలఁగి . నీలా
1 45.

ద్వి వలపలికడఁ బంటవలఁతినెచ్చెలి, వలనొప్పఁ
దమ్ముఁ డవ్వల నొప్ప ద్వి పరమ 3. 218.

వలపల వి ఔ (వలమ+పల) కుడిభాగము, దక్షిణ పార్శ్వము.

క వలపలిదిక్కున కించుక, మలఁగంగాఁ దుఱుమిడి
కుఱుమాపుడుఁ బుట్టం, బలవడఁ గట్ట జరరవ,
ల్కలమున నెవ్వఁగుఁ జన్నుఁ గవ గప్పితగన్.
భార విరా 1 291

చ వలపలికన్ను నీకు రవి వారిజలోచన చందు
రుండు దాపలినయనంబు కర్ణుఁడును బార్థుడు
దత్ప్రియనందనుండుఁ దత్కులజుఁడు వీ రొకం
డొకనితోఁ గలహింప సహించితి రెట్లొకో
నైష 8 133

వ వలపటఁ గృపాశ్వత్థామలును దాపటం గృత
వర్మ మద్రేశ్వరులును వెనుక బాహ్లీక సోమ
దత్త భూరిశ్రవసులును భార భీష్మ.
103

గీ కళుకు విడికెంపురవల చెక్కడపు మేడ, వల
పట నెసంగు శృంగారవనములోన .. దశా.
1. 4 102

వలపలగిలక వి (వలపల+గిలక) రేఫమునకు వేఱొక చిహ్నము (రేఫముయొక్క రూపాంతర నామము) (శ ర)

వలపలించు స. క్రి (√ వలపల)

1 వలపలగా తిరుగు, కుడివైపుగా తిరుగు

వ. గాంధారీనందనుండు వలపలించి చుట్టుకొనిరా
నది సరకుసేయక ఒకవైరి భార శల్య 2
267

2 వలఁగొను, ప్రదక్షిణముసేయు

గీ మొవయువలిపిల్లలా పుల్లమునకుగాని, బొల్లి
నెమ్మోము దవరారు పుల్గు రేని ప్రబంధ
802 107.

వలి = శైత్యము, (ప్రసిద్ధము)

కాని యీ ప్రయోగమునఁ గాలి, యనునర్థమున
నుపయోగింపఁబడినది

http://teluguthesis.com/index.php

సీ. చూతాటవీవాట శోభమానంబైన పులుగుర్తి సోమేశు వలపఱించు ... భీమ. 3. 89

వలపించు స క్రి (వలచు¹.) 1. ప్రీతినొందించు, సంతుష్టునిఁజేయు

ఉ. .... వాసుదేవునిన్, ప్రీతిమెయిన్ భజించి వలపించితి ధన్యుఁడనైతి నింక నీ, నీతులు గీతులుం జదువునేర్పులు గిర్పులు నాకు నేటికిన్ వి. పు 2 295

2. కామింపఁజేయు.

సీ వలపింప నేర్తురు వలరాజు గెలిచిన పెద్దకాలము వేల్పు భీమనాథు భీమ. 1 94.

క ... భుజిక్రియ, వలపించెం బెండ్లివారి వనితయుఁ బోలెన్ ... నైష 6 134.

సీ చిఱుతప్రాయపు గొల్లతెఱవల వలపించి మఱవక పసులఁ బల్మఱునుగాచి . నీలా 1. 3.

వలపు¹(ల్పు) వి (√ వలచు,) 1 వాంఛితము, కోరిక

క కావవ వంచన బాహిర, పోవకయుండంగ మనరిపుం బరిమార్పం, గావచ్చునే నియట్టిద, నా వలపటుగాక తక్కినను వలదుసుమీ భార విరా 2. 287

తోటకము. వలపుల్ గను గోవలపుల్ గొలువన్, దొలుకారు మెఱుంగులతో నెనయై వలరాచ సిరుల్ వలె వారొకచోఁ, దలుకొ గురువెందల పందిరిలోన్ యయా 4 23

క ... మెలఁతకుఁ బతికిన్, వలపు సమంబగుట జన్మవాసన చెలియా ... మనుచ 6 66

2 మోహము

గీ వలపు నటియించుచును వారవారం దనకుఁ, దాన వారికి వారికి నైనయట్లు హార 6 103

గీ భ్రాంతి దన వల్పులంజియఁ బాయలేక, ప్రీడయించుక లేని చేబోడిబోజుఁగు .... కవిక 4 99

గీ. కాఁతితనమున లంజియఁ బాయలేక, ప్రీడయించుకలేక ... (చూ. చేబోడి. శ. ర.)

రగడ. మితిలేక పరఁగె రతిమెలపులును వలపులును, నతివ లెంతయు మఱచి రలపులును సొలపులును. రాఘవ. 2. 6.

వలపు²(ల్పు) వి. (√ వలచు.) సువాసన

చ. అలరుఁ బురంబునం దొగల నంతరచామరఁ ప్రాఁచిఁ గప్రపున్, వలపులు మీఱ . . పురాతన తీర్థకుండముల్ . ఆము. 1 71

సీ వలపులు గులుకు చెంగలువ క్రొవ్విరుల తేకులు గానరా సేస కొప్పు ముడిచి . వరాహ. 3 109.

క . . చలికరువలి ను, న్వొలపమున విరియు పరువపుఁ, దొలు మొగడల వలపు దెలుపు తోఁటల లోనన్ . పారి 5. 103.

ఆ. కంపు గబ్బు గపులు గందంబు వలపవ గంధ మెప్పు . ఆం భా 1 106 మనుచ. 6 31

సీ నులివాడు నాఁచు వల్లులగొం తొగర్చి తేఁబోల వల్పుగాలివే పోకయొత్తఁగి ... ఆము 2 53.

వలపుల వింటివాఁడు = పుష్పధన్వుఁడు, మన్మథుఁడు.

చ వలపుల వింటివాని దళవాయి వసంతుని జోడుకోడె పాటుల బడకుండఁ గుండలి కుటుంబము నాఁకలిఁ దీర్చు చందనాచల గృహమేధి యొప్ప వడచల్లని చల్లనిగాడ్పు వీటఁ జెల్వలరతి కాంతకాంతుల యలంతలు మానుచుఁ బ్రాణబంధుఁడై . రామా. 1 151

చ వలపుల వింటివాని దళవాయి చకోర మనోరథంబు రే, వెలఁది మగండు పాల్కడలి వెన్న నిలింప గణాన్నరాశి చుక్కల దొర శూలి మౌళి మణి గల్వలవిందు తమంబుగొంగ చల్వలగని జింకడాలువు కళానిధి తూర్పునఁ దోఁచె నత్తఱిన్. తె శకుం 2 187

వలపుఁగొల్పు స. క్రి (వలపు¹ + కొల్పు.) మోహింపఁజేయు.

సీ. వ్రేఁతల వలపుఁ గొల్పెడు దిస్స మొలవాత్తి గచ్చకాయల తిత్తి రచ్చపేయ .... ఘటికా. 1. 128.

వలపుకత్తియ విశే. (√ వలపు¹.) కామము గలది, కాముకి.

సీ. తోఁడ్రోపులకును బోదురజొ యెఱుంగరా వలపుకత్తియలుంట కలువకంటి ... శా. వి. 5. 65.

http://teluguthesis.com/index.php

వలపుకాఁడు విణ (√ వలపు^{1}.) కాముకుఁడు, కామము గలవాఁడు. (శ ర.)

వలపుకీలు వి (వలపు^{1} + కీలు) పోఁకముడి, నీవి

గీ ... అనుచుఁదగ బుజ్జగించి హస్తాంబుజమున, వలపుకీలు దెమల్చు భూవల్లభుండు నైష 7 176.

వలపుటిక్క వి. (√ ^{1}వలపు.) కళాస్థానము

ఉ అక్కలకంరకంఠి తెలియంగని నప్పుడె ధిక్కరింపుచున్, జక్కెరఖాణ పుందురికి సాహిణి చాయల జంటదారిమేల్, చొక్కపు వాఁడి చెంగలువ సూరికటారినిఁ బోటుప్రేటుపెం, పెక్కఁగ నొక్కటన్ వలపుటిక్కవఁ బిక్కన రేచియార్చి వన్, ఉ హరిశ్చ 2 56

(వలిపు టిక్కవ) అపముద్రి

వలపుదాల్పరి వి (వలపు^{2} + తాల్పరి) వాయువు

సీ బలితంపు వలపు దాల్పరి దిడిగమిరావు గల దొరవాకిట నిలుచువాఁడ ప్రబంధ. 217 లో 5 పుట 76

వలపుదేవర వి (√ వలపు^{1} + దేవర.) వలరాజు, మన్మథుఁడు

చ పాదిరి మీఁదికి మాటిమాటికిన్, దిరిగెడుఁ దుమ్మెదల్ వలపుదేవర పచ్చుల మేడయెక్కియ, చ్చెరువుగఁ దుంటవింట వడిఁ జిమ్మెడు కస్తురి యుండలోయనన్ యయా 5. 56,

వలపుమోపరి వి (వలపు^{2} + మోపరి) గంధవహుఁడు, వాయువు.

సీ వలపుమోపరి జియ్యవల మూల దయ్యంబు గుండుల తలకట్టు పండుదండి .. అచ్చ రా బాల 8.

వలపురాయఁడు(లు) వి (√ వలపు^{1}) రతిపతి, మన్మథుఁడు

గీ చల్లులాడంగ నప్పుడు చదలనెగసి, మగుడు తెలినీటి తుంపరల్ దగియెఁజూడ, వారి నీరాటకును మెచ్చి వలపురాయఁడాని కురియించు పువ్వుల వానలనఁగ ... యయా. 8. 68. యయా 5. 112.

గీ. ఇటు చతుర్విధ దశము లుద్భటము గాఁగఁ ఛాయఁ గాముని దళవాయి దాయ వలపు, రాయలారామమున డిగ్గె రహివియోగి, సముదయ వనతతి పలాయనములు గాఁగ. ఉ హరిశ్చ 3. 13

వలపులకొండ వి (√ వలపు^{2}) మలయ పర్వతము.

చ వలపుల కొండడిగ్గి కుజవారములో వటు లుత్తరంబుగా, వెలువడి వేగనేఁగ వెడవిల్తుని కార్యముగాఁగ వచ్చుచోఁ, జిలువల కోఅలంజిదిమి చేరు వనంబులగంటి దంతఁ దుమ్మెలు పొడకట్టె నీ శకునముల్ వితగాదుగదా మదానిలా. కృ శకుం 2 207

వలపులరాచజోదు వి (√ వలపు^{1}) మన్మథుఁడు

చ. చెలంగి చెలంగి మానవముచిల్కులు వోవఁగనేసె బాలికన్, వలపుల రాచజోదు ప్రసవంబుల పేరము గొర్వి కోలలన్ పి శకుం, 3 169

వలపులరాజు వి (√వలపు) మన్మథుఁడు

చ వలపుల రాజు తూపులగు వారిరుహంబుల నొక్క యెత్తునన్, గెలుపుగొనంగఁ జాలు మృగనేత్ర యపాంగ నిరీక్షణద్యుతుల్ . విక్ర 6 26

చ. వలపులరాజు దండునకు వైచిన త్రోఁవ గుడారు నాఁగ వెన్నెల జలకంబుఁగాంచ రజనీ గజయానకు మోడ్పుదమ్మి గుబ్బ సమయాళి ముందెనెరిఁబట్టిన చందురు కావినా సముజ్జ్వల తరసాంధ్యరాగరుచి సంధిలె సౌమనసాధ్వ పీఠికన్ రా. వి 4 40

వలపులతేఁడు వి (√ వలపు^{1} + తేఁడు) మన్మథుఁడు.

క.. దేవర జాణయమీనుఖాన వలపుల తేఁడా .. యయా 5 1.

వ వలపుల తేని చివురుటరిగెల పొలుపు దెలుపు రత్నతాటంకంబుల ధర్మఖండము 3 178

వలపులాఁడి విణ (√ వలపు^{1}) కామముగలది, కాముకి

గీ దొరసి యొండొంటి నొరసి క్రిక్కిరిసి మెఱసి, యగణితస్ఫూర్తి మొగమునకెగయు నీదు, వలుదవలిగుబ్బచన్నులో వలపులాడి ... వరన. 5. 118.

వలబాఱు అ. క్రి. (వలను + మీఱు) పార్శ్వమునకుఁ దాటు.

http://teluguthesis.com/index.php

ద్వి. చతురుఁడై యతఁడర్ధ చంద్రబాణమున, నితని విల్లుట్రుంచె నేడు దూపులను, వక్షంబు నేయుచో వ్యాఘ్రంబుఁ గన్న, ఋక్షంబు వల కాలు రీతిఁ దేరుడిగె... భార విరా 4 73.పా.

వలభి సం వి ఇ ఈ స్త్రీ 1 కొణిక, మంజూరు 2 ఇంటి నడికొప్పు (హలా ని) 3 శిరో గృహము, చంద్రశాల. (విల్యమ్సు)

వలమానము సం విణ (అ. ఆ ఆ) 1 తిరుగుచున్నది. 2. చలించుచున్నది, కదలుచున్నది

వలము విణ 1 అధికము

చ పొలకయి గారవంబయిన పుత్రకుఁడొక్కఁడ యేల మాంసమున్ వలముగ మీరు నేను నగు వారమెకామె హర 2 68

ఉ తమ్ములతావితానములఁ దావలమై వలమైన గాలితో, యమ్ముల కామతింపఁ జటు లాలసయై వనకేళిసేయఁగాఁ, దమ్ములతావి తానములఁ దావలమైవలమైన గాలితో, యమ్ముల కామతింపఁ జటులాలసయై వనకేళి సేయఁగన్ కృ శకుం 2 165

2. స్థూలము, లావైనది,

క ఆరెలు వలములు దొడలును, దోరము బలు మెడయు దశకు. 9 81.

క ... నిడుదలగు తొడల బెడగున్, గడువలమగు నడుము గలుగు కలికిది బళిరా . . చంద్ర వి. 1. 75. కళాశాస్త్రము 1 15

వి 1 స్థౌల్యము

సీ వ్రేలి వలంబున వ్రేలెడు మెడనూళ్లు జాలు వాముంజేతి జతులత్రాళ్లు . రా వి 2 44

2. వైశాల్యము, విరివి

గీ .. ముప్పది యోజనముల, పొడువు వది యోజనమ్ముల నడిమివలము, గలుగునగ్గిరి తరు మృగావలులతోడ, ధరణితల సమానంబుగా ధరణిఁ గ్రుంగె ... శా రా సుం. 519

వలమురి వి (వలమ+మురి) దక్షిణావర్త శంఖము, శంఖము

చ. విలసిత మౌక్తికంబులు సవిభ్రమ రేఖలునుక్కుపాటిరాఁ, దలఁచి మహోద్ధతిన్మ్రోసి తన్మ్రొదు నాద విలాసకౌశలం, బలవడమిన్ ముడింగి గరమై తనలో వివరం బెఱింగియా, వలమురి దాఁ బ్రదక్షిణము వచ్చెనొ యాసతి కంఠ లక్ష్మికిన్ వసు 2 43

క వలమురి జిగినగు మెడికలు, వల మురిపెముఁ జూపు చూపు వనజాతమునా, వలమురి యించు మొగముకై, వలమురి విహసించు వేణి వనితకుఁదనరున్ . చంద్రా 4 144

క అందంబున వల వలమురి, చిందంబు ముకుందుఁ డర్థిఁ జేఁబట్టినదా, నిందగ నెఱుఁగము ... విప్ర 2 42.

వలమురితాలుపు వి (వలమురి+తాలుపు) శంఖమును ధరించినవాఁడు, విష్ణువు

చ వలమురి తాలుపింక నిటవచ్చుట మానుము మచ్చకంటినా, నిలిచి . . పాండు 5. 133

క వలమురి దాలుపు దొరయా, వలఁబిలువఁగ నీలవలదు వలదని పెనఁగన్, జెలికత్తె గదిమి నీకిటు, వలెఁగూడదటంచుఁ దలుపు వడిగాఁ దీసెన్ ... మృ వి 3. 35

సీ గట్టురా విల్లును కడలిబత్తలికయు వలమురి దాలుపు వాడి తూపు .. రామలిం 1

వలమూఁపు వి (వల^3+మూఁపు) కుడిమూఁపు

ఉ నీవలమూఁపు లావు మునునేల వహించిన నాగ కూర్మగోత్రావని భృద్దిశాకరుల భారయ నూటట పట్టుగాదె ... భార విరా 2 193

గీ కలఁచి కబళించి కడువడి బలిమి మించి, గెలిచి యార్వీటి వేంకట క్షితిపు తిర్మ, లేంద్రు వల మూఁపునను నిల్చి యిరవు కొనియె, రాజనుతు లొప్ప ధరణీ వరాహమూర్తి .... రామ. 387

వలయపుఁగత్తి మి. వి (వలయము+కత్తి) చక్రాయుధము

ద్వి వలమురి నెఱవాఁడి వలయపుఁగత్తి, బలసి చూపట్టెడు పాణి యుగ్మమును ...ద్వి. పరమ. 2 94 పా

వలయము సం. వి అ పుం న

1 కడియము, హస్తపాదకటకము, మురుగు, అందె. మొ 2. చుట్టు 3. స్త్రీలనడికట్టు; ఒడ్డాణము. 4. (సమాసాంతమున) మండ

http://teluguthesis.com/index.php

లము, గుండ్రముగా నుండు వస్తువు. 5. ఆవరణము, కంచె, ప్రహరి

పుం. 1 శాఖ, కొమ్మ 2 గొంతుకనొప్పి

వలయించు స క్రి (√ వలయు²) వలయాకారముగఁ ద్రిప్పు, చుట్టు త్రిప్పు, త్రిప్పు.

సీ వలనంబు పుట్టించి వంకంబు వలయించి డిల్లాయి
ప్రకటించి రేవచూపి . పి శకుం. 1. 112.

క ఏలాగున వలయించెదొ, యేలాగున నీల విభుని
నెలయించెదొ ... చంద్ర వి 3 80.

వలయితము సం విశ (అ. ఆ అ) 1 చుట్టు వాఱుకొనఁబడినది 2 గిర గిర వేగముగ చుట్టును ద్రిప్పఁబడినది 3 మెలివేయఁ బడినది.

వలయు¹ అ క్రి (ఇది అసంపూర్ణ క్రియ దీనికి భూతార్థక ప్రథమ పురుషైక వచన బహువచనములందును తద్ధర్మార్థక ప్రథమ పురుషైక వచనమునందును వ్యతిరేకార్థమునందును క్త్వార్థమునందును భూతతద్ధర్మార్థక విశేషణముగాను టవర్ణకాంతముగాను ప్రయోగములు గానవచ్చుచున్నవి వ్యతిరేకమున వలదు వలవదు అని రూపద్వయము కన్పట్టుచున్నది. ఇంకను విశేషములు ప్రయోగానుసారముగా గ్రహించునది)

1 ఆవశ్యకమగు

గీ ధర్మమార్గ ముల్లంఘింపఁదగదుగాన, వలసె
నిష్కృతి కులమెల్ల వెలసె నీ క,తమున సుర
ముని పితృతర్పణములు సేయు, మఱిగి
బాహుదా పుణ్యతోయముల ననఘ భార
శాం 1. 166

గీ భోగమనుభవించు, నెడమ బహిరంతరరు
లపై దృష్టివలయు ఆము 4 241

గీ. వలని సిగ్గున వెఱపునఁ గలసి మెలసి, యుండ
కుంటకు మాటోటు లోర్వఁగలరె కాశీ 3.
62

క. .. అన్నరు వత్యద్భుత విక్రమ, పరిణతి సూడఁ
గముదోయి పది వేల్వలయున్ . . భార. కర్ణ
2. 283.

ఉ మున్ను నిన్నెఱుఁగ నా వలదా నను నీ
తెలుంగఁగన్ .. భార శాం 4. 396.

గీ. వలదు కుక్కల విడువంగ వలవ చేయ, వడిచి
మొలపిడియమ్మునఁ గొడువవచ్చున్. మనుచ
4 20

గీ. పెండ్లికని పిలవఁబంచినఁ బ్రియము తోడ, నేఁగు
దెంచితి మిన్నాళ్లు సెల్ల యొప్పి,దములఁ జూచితి
మియ్యెడఁ దడవుగాఁగ, నిలువఁ దీరదు పోయి
రావలయుమాకు. భార ఉద్యో 1. 42.

ఆ. వలయు పదవియందు నిలిచి సారాజ్యమంత
యును జక్కఁబెట్టి నయమువిక్ర, మంబు నడపు
నంత మానిసివై యుండి, కుచ్చితంపు బ్రదుకు
కోరఁ దగునె భార. విరా. 1 282.

ఉ ... ఎల్లి వా,డుందనవారిఁ దోకానికడున్ రథ
నంబునఁ గూడి నార్తకున్, ముందఱఁబోయి
గోధనము ముట్టుకొనన్ వలయున్ మహో
గ్రతన్ . భార విరా. 3 126.

గీ. . పరుషములు త్రిదివుల రాయబారు లెదుటఁ
బలుకకుము సంధియొక వేళ వలసియుండు ...
ఆము 4 267.

క. ఈరీతిమండ మచ్చిక, దేరన్వలసినవి యొల్లఁ
దెప్పించుటకై వారసతులు బొజుఁగులతోఁ,
గోరామి యొనర్పఁ బసుల పొంగలి వచ్చెన్
భార ఆది (4.176) కుక. 2 562

క ఈ రెండు ప్రకారంబుల, వారలకును మమత
విడువ వలయుట సరి... భార శాం. 5. 98.

క జముఁడైన వచ్చి వానిని, దమియింపఁగ లేమి
నిశ్చితంబేమి యుపా,యము గలదొ కముఁడు
మీ భావము నందిటఁ బ్రజలు మీకు వలసిర
యేనిఁ హరి పూ 6. 126

ఆ ఎల్లవారు నెఱుఁగ నొల్లనిధర్మువు, బేల నీకుఁ
జెప్ప నేలవలసె .. భార సభా 2 228.

గీ. ఏమిరా వాసుదేవుఁడ నేన యనుచుఁ, జెప్పి
కొన వచ్చునేయింకఁ దెపుమ నాకు, నిన్ను
గన్నపద్ద చక్రాగ్ని నీఱు సేయ,వచ్చు మూద
లించుటకింత వలసెఁ జేయ. హరి. ఉ. 6. 217.

2. తప్పనిదియగు

క. వీరెవ్వరయ్య ద్రుపద మహారాజులె యిట్లు
కృపణులయి పట్టువడన్, వీరికి వలసెనె
యహహ మహా,రాజ్య మదాంధకార మదితాలె
కొకో. భార. ఆది 6. 89

http://teluguthesis.com/index.php

వ. . తక్షకుండను దుష్టోరగంబు సేసిన విఘ్నంబున నింతమనల వలసె వినుఁడు... భార. ఆది. 1. 117.

పడవలయు = పడుట తప్పనిదియగు

గీ .. వెఱచి తాత, విడిచి నా పుత్రులందఱు విఱిగి యడవి, గలిసిరో కో యాతనికిఁ బడవలసె నకట . భార భీష్మ 1 58

సీ .. అనయముఁ బ్రతి .

ఆ. కోటిలేని నాదు కొమరున కిప్పాటు, వలసెనకట యిది యవార్యమనుచు, వేఁగు వాని చావు విని యంతజిష్ణుండు, ఖండితారిపంక్తికంథరుండు రాఘ 4. 148

చంపవలయుట = చంప సంభవించుట.

ఆ సురనదీ సుతుఁడు పరలోకగతి నిరీక్షించుటకును దాను గృతకవృత్తిఁ, జంపవలయుటకును సవిషాదమానసుం, డగుచు నిట్టులనియె నచ్యుతునకు భార భీష్మ. 3. 104.

చ అమరహితంబుఁ గోరియ సురాంగముల న్విదళించునట్టి మూకమరులఁ ద్రుంపఁగా వలసె నక్కట నేఁడని సిగ్గుజెందు చందమున . పారి 5. 7.

3. విహితమగు = విధియగు

క. ఇనుఁ డస్తమింపఁ బోయిన, వనఘా బోధింప వలసె .. భార. ఆది. 2 159

క. వినుమలసుండును గర్వియు, ననర్థ భాషియును మత్సరాభిధుఁడుఁ గ్రోధముఁడును గావలవదు .. భార శాం. 5 454.

(ఇట నిషిద్ధము)

గీ ఎల్లవారలఁ బిలిచి మీరే సుకృతము, నాచరింపఁ గవలదు నా నాధ్వరముల, తెరువుపోకుఁడు .. హరి. పూ 1 98.

ఆ కొడుకుఁబోలె నరయ గురుఁ బోలెఁగొలువంగ, నగ్నిఁ బోలె నిష్ఠనర్చితుఁడుగఁ, జేయ వలయు విప్రుఁ జెప్పెద వేదసంహిత మేక బుద్ధి నాదరింపు భార అను 1 160

క. పితృ సంకల్పము సేయఁగ, సుతులకవశ్యము న్వలయు ... భార. సభా, 1. 93,

ఆ గంగ నాడవచ్చి నీవు, వలవదనిన మఱుగువారముగాము నీ, విఘ్న వచనములకు వెఱతుమెట్లు .. భార. ఆది 7 41

శా . యత్నించి ధృతియులేక విష్ణుసహితుం గీర్తించు చున్నాఁడు వర్ణించుం జెప్పినమానఁ డంగమున భాగ 7. 187.

4 యుక్తమగు, తగు, అర్హమగు

క వెలయ విధిదృష్ట నయమున, వలయుఁ బరాక్రమము సేయ వసుధేశ్వర యగ్గలమగు బుద్ధియుఁ గడఁకయుఁ గల పురుషుల కది యచూవె కర్తవ్యమిలన్ భార సభా 1. 180.

గీ. . . వందపీయులు చెనకంగ వలదు వారి .. కాశీ 3 157

వలయువాఁడు = తగినవాఁడు

క. గోవులకు మేలుచేసిన, యావేలుపు గొల్లవారి యర్చనలకు నెచ్చోవలయువాఁడు గావున, దేవేంద్రునిఁ గొలుతు మేము దృఢతరభక్తిన్ . హరి. పూ 7 126.

గీ చెలిమి గలదానిపైఁ దలఁపుమాన, వలదుసుమి మంచి పనసపండుల మెసంగు, జాణలకు మావి పండులు చవియ కావె నీలా 2 31.

చ బవరము సేయుచుండియును భాషణముల్దగఁ బల్కుచుండగా, నవినయ వృత్తిమై వలవ దాయుధ మార్చుటఁ దాఁకి పడ్డగైదువు వడివం దొలంగినను భార. భీష్మ 1. 148

చ. ... వస్తులన్, వవరఁగ వేడ్కయయ్యెడివో వర్దిటువంటి కుబుద్ధు లివ్వనంబున గోనమేపు నీళ్లుఁ గలవో పతిమన్నన నీకుఁ జాలదో .. వేం. పంచ. 4 519

5. ఇష్టమగు

చ . పీవిలోననీ, వలసిన వస్తువుల్ గొను ధ్రువంబుగ నిచ్చెద నీకు నావుడున్ ... భార. ఆది. 5. 200.

“నీవలసిన” అనుచో ప్రౌ వ్యా కార. 15 సూత్రమున నీ శబ్దమునకుఁ గర్త్రర్థమున యొక్క విభక్తియు 16 సూత్రమున లోపము నగు

http://teluguthesis.com/index.php

క. కుడువుఁడు కట్టుఁడు గైకొమఁ డడుగుఁడు మీ
వలయునట్టి యర్థములర్థుల్, కడమ యొకిం
తయు వలదని, యెడపక ఘోషింపఁ బనిచె
నెల్లెడ నెలమిన్ ... హరి ఉ 3. 170,

క. మావలికినట్టి వన్నియు, నా పుత్రునియందు
వలదు వరవరధర్మ, వ్యాపారము మనుమనియం,
దాపాదింపుదురు కానియని పలుకుటయున్.
వి. పు. 6 135.

గీ. పట్టయే దర్శనంబైనఁ బ్రతిభకలిమి, వలసినట్లు
వక్కాణింప వచ్చియుండు నైష. 7 73

6. సంభవించు, తటస్థించు.

ఆ అట్టి చెట్టనిన్ని, దినములిట్లు దొడరి పెనఁ
గియు నీచేత, నేఁడు వినఁగ వలనె వేఁడిపలుకు...
భార భీష్మ 3 177.

గీ. అప్పుడొక చారుఁడేతెంచి యసురనాథ, నీకు
జయపెట్టుచున్నారు నిఖలజనులు, కొదవ
వలదెందు. దశా 5. 30.

గీ. .. అనఘ, సవిత్రు నుదయాస్తమయముల
నయన మెగ్గు, నిట్లు గూర్చుండు నెడమేలు
నెపుడు వలయు. మార్క 3 236

7 పుట్టు, కలుగు

ద్వి పొలఁతుక నీతోడి భోగేచ్ఛనాకు, వలయుటఁ
దలపోసి వచ్చితి ననిన రం. రా బాల.
50 పు 12 పం

గీ ద్వాదశక్షేత్ర శివలింగ దర్శనంబు, మొదలఁ
జేయంగ వలయుట ముఖ్యపతు, మానతీఁదగు. .
భీమ. 3 69

(చేయంగ వలయుట = చేయఁగోరుట.)

సీ న,హాల్య ప్రాణేశుఁ దహాల్య కాల్యన్నంబు
వలసినవారికి వలసినంత, ఘృతసూప ఫలదధి
క్షీరయుక్తంబుగాఁ దలఁచినప్పుడె పెట్టె.
వరాహ. 10. 33.

వ నీవు మమ్ము వలసినవాఁడ వగుదేని యివ్వి
ధంబున కియ్యకొను మనిరి. హరి పూ.
7 212.

వలయు² అ. క్రి (√ సం వల్) చుట్టతిరుగు

క. విడివడి జల మధ్యమునకుఁ, గడువేగమ కమర
మేగ గ్రక్కున బొక్కం, బడెనెలుక వాని
బొడఁగని, వడిగాకము నెగసె మృగము
వలయం బాఱెన్. వేం. పంచ. 2. 235
(శ. ర పా)

"మృగముఁ బాఱెన్ దవులన్" (వా. రా శా.పా)

వలరసము మి వి. (వలపు+రసము) మోహము

చ . రాగులన్, వలరసమందఁ బ్రోషితులు
వందఁగ వల్మదమంద వచ్చె ... కు. సం.
6 789.

సీ ఆ, తరుణి వలరసంబు దఱిమి పైఁబడమన్న,
నెఱ వెఱింగి కూడ నేరకేల, బేలనైతి ...
కు. సం. 6 819.

వలరాకటారి (వలపు¹+రాచే+కటారి) వి మన్మ
థుని కత్తి.

చ .. కే,వలము కటారి కారియని వాఁడి కదున్
వలరాకటారికిన్. చంద్రా 4 183.

వలరాచేపని వి (వలపు¹+రాచే+పని) గ్రామ్య
ధర్మము, సురతము, మైథునము.

క. చెలువున వృషపర్వుండను, బలియుని గారాపుఁ
బట్టి పసిబిడ్డసుమీ, వలరాచపనులువెలిగాఁ, గలి
గిన సొంపులను వడపఁగాఁదగు దీనిన్ యయా.
4 148

సీ తలిరుఁ బాయపు ముద్దుఁ జెలువలఁ గనుగీఁటి
వలరాచ పనులకు వలసి పిలుచు ... నీలా
1 76

వలరాచేరాచేవాఁడు వి (వలపు¹+రాచే+రాచే+
వాఁడు.) మన్మథుఁ డనెడు క్షత్రియుఁడు

సీ వలరాచ రాచవాఁడలికాతు కమవెచ్చఁ గరఁ
గిన యల కనికరపు చోటు ... మమచ.2 9.

వలరాచేలచ్చి (వలపు+రాచే+లచ్చి) వి మన్మథ
లక్ష్మి

సీ + బిలువ కన్నియలతోఁ జెలిమిగావింపఁగా
వచ్చిన వలరాచ లచ్చియనఁగ ... యయా
3 41

వలరాచేవాఁడు వి (వలపు+రాచవాఁడు) మన్మ
థుఁడు

సీ. సికగార మమరంగఁ జికిలి చేయించిన వలరాచ
వాని పూములుకు లనఁగ ... యయా 1 81.

వలరాజు మి వి (వలపు+రాజు) మన్మథుఁడు.

గీ శాతకుద్ధాంత కామినీ రత్నరాజి, దీముగావించి
వలరాజ ధీరునేసె ... నైష. 3 92,

http://teluguthesis.com/index.php

క వలరాజు మూలబలమగు, నళికుక పికములకుఁ
చైత్రుఁ డభిమత భోజ్యం,బులఁగూర్చె ...
విక్ర 5 4.

వలరాజుడాగులు = మన్మథాంకములు
విక్ర 8 7

వలరాటెక్కెము (వలపు¹+రాచ+టెక్కెము) వి. మన్మథుని ధ్వజము.

మ వలరా టెక్కెపు మీనమో సురలఁ బ్రోవ
న్మించు మీనంబవో . దశా. 1 156.

వలరాయఁడు¹(లు) వి (వలపు¹+రాయఁడు) మన్మథుడు

క ఱేఁడు రెండవ, వలరాయనిపగిది వచ్చి
వాకిట దిగియెన్ ... యయా. 4. 102.

క వలదాళుగశిఖకీలల, వలదాళుగ తిన్నగుడ్వ వల
రాయఁడ . వసు 4. 88.

ఉ అంగన యంగరాజ్యమున హస్తయుగా వర
కాంతరంబునం,దుం గొమరొందు చారు కుచ
దుర్గములన్, వలరాయ లాక్రమిం,చం గది
యించు గాంతిజిగి సంచపు నిచ్చెన మెట్లలీలఁ
జూ,డం గనుపట్టె నమ్మరె మిటారి వళీతతి
మోహనాకృతిన్ ఉ హరిశ్చ 3 84

వలరాయఁడు² వి (వల¹+రాయఁడు) జాలరి, బెస్త

చ ... క్రమ్మఱఁ గూడఁబాలు మో,హన గుణ
శక్తి నివ్వటిలు నవ్వలరాయని వేర్పు పెంపు
నన్ వసు 3. 51

(మన్మథుఁడని రెండవ యర్థము)

వలఱెక్క వి (వలను+ఱెక్క) కుడిఱెక్క.

సీ. గవనివెల్పట బెరికయుఁబోతు వలగొనె వల
ఱెక్క మూపెఁ జేవలఁతిఁ జెమరు... పి. శకుం
1. 132.

వలఱేఁడు వి (వలపు¹+ఱేఁడు) మన్మథుఁడు.

గీ కినిసి వలఱేఁడు దండెత్తఁ గేతువగుట, మీన
మిలఁ దోఁచు టుచితంబ ఆము 5 98

గీ మేలివెలిదమ్మిరేకుల నేలఁ జాలు, కన్నుఁగవ
వాని వలఱేనిఁ గన్నవాని, వన్నియల కెల్ల
మిన్నయై యున్నవానిఁ, గాంచి యిట్లని
యగ్గింపఁగడఁగి రపుడు అ రా శాల 62.

వలవంక వి (వల³+వంక) కుడిదిక్కు, కుడివైపు

గీ ఆర్చి యెడవంక సాత్యకి యడ్డగింప, వాసు
దేవుండు వలవంక వచ్చియురము, వ్రేయ
నవ్వీరుఁ డచ్చోట వ్రేసెఁ దత్తు,అంచి పౌం
డ్రుఁడు ధర మోఁకటిల్లఁ బడియె ఉ. హరి.
3 65

వలవంత వి (వలపు¹+వంత) 1 మన్మథ వ్యథ

గీ. .. అంత, కంత కగ్గలమగు వలవంతఁ దూల,
పోయెఁ జావకుఁ డేమి సెప్పుదు నరేంద్ర ...
భార అను 1 48

సీ ఎలమి ముఖాంభోజ మలరు నొక్కొక మాటు
వలవంత నప్పుడ వందికందు కు. సం 5.
539

శా కోమలి యోర్వలేక వలవంతం బద్మినీ
జాతికిం, గీడౌను గ్రశిఖామణిం బలికె నతీదాను
లాపంబులన్ . వసు 4 26

2 చింత వ్యథ

ఉ. . ఆవలవైరిఁ బల్కు నచలాగ్రణిమామ
కశోక వార్ధికిన్, నావ లతాంగి నబ్ధిరశనా వల
యేశ్వరు కేలఁ గూర్చెదే, నావలవంతఁ
దీర్చెద వసు 5 26

సీ. కదలి యహంకారగతివశంబునఁ జాల వివ
శుఁడై బోధకు విపరీయైన, వానికి నీరితి వల
వంత కర్మప్రచారంబులను మీఁదఁ జక్కనైన
భాగ 6 232.

ఉ ధరణీతల మంతయు భారఁబోసిప, ల్వం
తలఁ జెందువేళ . . 3 32 బ్రౌ ని

సీ చిలువ పోగులను వ్రేల్చవులఁ గీలవచేసి వల
రాచ పీఱు మైఁ గలయ వలఁది ... హర. 5
55.

3 మాయ, మోసము.

మ. ఈ, వలవంతల్ పచరింపనేల కుహనావై
పారిణాగ్రామణీ . దశా 1 156

వలవంతతనము వి (వలవంత+తనము. స్వార్థమున) మన్మథవ్యథ

తరు ... ఇంత వలవంతతన మాఁడువారికిఁ
దగునె . . కు సం 6 678.

వల్లవల వి 1. వద్ముటయుం దగు నమకరణము

http://teluguthesis.com/index.php

క కలకంఠకంఠి మదిలోఁ, బలి దుఃఖం బాపలేక
బాష్పజలంబుల్, జలజలజల ప్రవహింపఁగ,
వలవల నత్తఱిన నమ్ర వక్త్రాంబుజయై
వ . ఏడ్చుచున్న నవ్యధూరత్నంబుఁ గాంచి
నిరం 2 61 62

2. కన్నీరు మొ. కారుట యందగు ననుకరణము
చ వలవలఁ గన్నులం దొఱఁగు బాష్పకణంబులతో
రఘూత్తముం, బలువుఱుఁ జూచుచున్ నిలిచి
పంచితివే రఘురామచంద్ర మా,స్థలముల
కంచు మూఢుల విధంబున నేడ్చుచుఁ బోయి
రెంతయున్ ఉ రా 5 308
సీ తళుకునిద్దంపుటద్దపుమోము కళ దప్పె వలవల
కన్నీరు వడువకమ్మ . . అని 2 86

3. వళావళి యందగు ననుకరణము.
చ. చలిగాలి ప్రాలితో,య్యాలి వలయించెఁ
జిల్కల గయాళివిగాక నవాళి నీవునున్, వలవల
మన్వశావళి నవాళి దువాళిగ మేళవింతురే.
లక్ష్మవి 4. 78

4 ప్రాలుట యందగు ననుకరణము
చ. ... నేలపై, వలవల ప్రాలెఁ గ్రెడలి
ప్రాలిన పుత్తడి బొమ్మ కైవడిన్ .. భాగ.
10 ఉ. 288 (శ. ర, పా)
("వలవటి" అని ముద్రి పా)

వలవలన విశే వదలినది, విశ్లథము
సీ జలధరప్రకరంబు వలవలనై తోఁచె వెలరాని
దిక్కులు విశదమయ్యె . పద్మ. 9. 226
చ. వలుకని మోముఁ దొట్రుపడు పాదములున్
నగరంపు టూర్పులున్, వలవలనైన దంతములు
వంగిన మేను వణంకుమస్తమున్, నిలువఁగరాని
యుక్కినయు వెమ్మెయి నెక్కొను దప్పి పెంపుఁ
తే,వెలుఁగువఁ బూచుచూపుఁగల వృద్ధమహీ
సురుఁ డమ్మహీశ్వరున్.
వ కాంచి . విక్ర. 2 155

వలవాఁడు విశే (√ వల¹) వాగురికుఁడు, ఉచ్చు
లొగ్గువాఁడు
గీ వాగురిక సంజ్ఞయవు వలవాఁడనంగ అం.
భా 2 286

వలస వి (సం పరదేశః)
1 రాజోపద్రవాదులచే స్వదేశము విడిచి పర
దేశమునందు నివసించుట
చ. .. అవార్యతమిస్రమునేఁడు తత్పురిన్, విల
సితశర్మహర్మ్యరుచి వేమఱు నల్గడపారి
వెళ్లఁగా, వలసలు సేయఁగాఁ దొడఁగె దారక
తద్ఘనగహ్వరంబులన్ తపతీ 1 47
గీ అష్టమహిషులపై పదియాఱువేల, సతులతో
నీకు వలస కెచ్చటి కరిగెదు ... సిం నార. 11.
సీ. ఉదయగిరి మీఁదఁ గోపురం బుండి నిగుడు,
నహితరవి రశ్మిచే బద్ధుఁడగుచుఁ దోడి, బలగమై
నట్టి చుక్కలవలస ప్రోవఁబాప నేతెంచెనన
వేఁగుఁజుక్క వొడిచె. మనుచ. 3. 54
గీ వలసయనఁ బ్రవాసాఖ్యగా వఱలు ... అం
భా. 2. 223

2 రాజోపద్రవాదులచే దేశము విడిచి పరదేశము
నకుఁ బోయిన ప్రజ
ఆ. వలస వెదర నృపతి కలఁగక ప్రజ్ఞవగ, లార్పఁ
బనిచి . ఆము. 3. 27

వలసవచ్చు = శత్రుభయమున స్వదేశము విడిచి
వచ్చు.
సీ ఏను లతాంగులవృత్తాంత మెఱుఁగుదు విను
మందరాచలంబునకు నికట,మునసున్న పాట
లంబను పురంబున వేలుపులకు నాతంకించి
వలస వచ్చి, గీ నిలిచి యెప్పుడు నీదురాకలకు
నెదురు, చూచు హేతి ప్రహేతుల సుతలు ..
వరాహ. 3 131
జ : వలసపాటు, వలసపోవు, వలసలుచేయు, వల
సలుతీయు, వలసల్పాగు, వలసరి

వలసపాటు వి (√ వలస) వలసపోవుట
గీ ఓడి గంధర్వులూడనిఁ బాడి రచ్చరలకుఁ జెఱ
లుప్పతిలె మహారాజులకుఁ, గలిగెఁ దలగంప
దింపని వలసపాటు, రాక్షసులు సేయురాయిడి
రఘువరేణ్య . ఉ. రా 1. 285.

వలస(లు)పోవు అ క్రి రాజోపద్రవాదులచే దేశము
విడిచి పరదేశమునకుఁ బోవు.
వ . ఉభయస్యందనతురగ ఖురక్షతరథనేమి
ఘట్టనసముద్ధూతంబగు రేణుపటలంబు రాయిడి
కోర్వక పుడమి మింటికి వలసపోవు చందంబున
నెగసె . . భా. రా. యు. 2 25.

http://teluguthesis.com/index.php

చ. అలఘుబల ప్రతాపయుతుఁడై యతఁ
డమ్మెయి వచ్చు దండు వా,ర్తలు వినుచుం
దదగ్రదిశ రాజులుగొందఱు ముక్తమార్గులై, వల
సలుపోవు వారుఁ దగు వస్తువు లర్పణ పంపు
వారుఁ గే,వల వినయంబుతోఁ గొలుచు
వారును నైరి యథోచితస్థితిన్. కళా. 8. 46.

గీ. జలజవని మండి తుమ్మెద వలసఁ బోయెఁ గువ
లయవనీదళాంతరగుహలు చేర. ఘటికా.
2 140.

వలసలుచేయు అ. క్రి. (వలసలు+చేయు) సంచరించు, పోవు, గమించు

వ. ఉపరి లోకంబుల వలసలుచేసి మరలి తమ
తమ యగారంబులం జేరు వారి నాలోకిం
చుచు.. దశా. 1 261

వలసలుతీయు అ. క్రి. (వలసలు+తీయు) రాజోపద్రవాదులచే దేశము విడిచి పరదేశమునకుఁ బోవు, వలసపోవు

చ. ఎలనగ వంకురింప ముని యిట్లను రావణ
యింక నేమి విం,తలు వివరింతు నీవిజయ
ధాటికిభీతిలి యూర్ధ్వలోకముల్, వలసలు దీయ
సాగె బలవంతుఁడ వన్నను నీవెకాక నీ,కిల
నొకరుండు సాటిగలఁడే యన బెట్టుగఁ గేరి
నవ్వుచున్ ఉ. రా. 5. 199.

వలసల్సాగు అ. క్రి. (వలసలు+సాగు) రాజోపద్రవాదులచే దేశము విడిచి పాఱిపోవు

మ. అనుచుం గాలకరాళ కాలహార ఫాలాక్షిల కీలా
కులా, శనిలీలాపరిలోల శూలము భుజాస్థానిం
జెలంగ న్మహా,జవలోకంబుల వారు చూచి
వలసల్ సాగం దపోవాసు లొ,య్యనఁ గేలోడ్పఁ
గ.. దశా. 4. 99.

వలసరి విశే. (వలస+అరి³) వలసపోవువాఁడు, వలసపోవునది

క. చెలువా పిలువక ముందట, వలసరి మా యింటి
కేల వచ్చితి చెపుమా, పిలువని పేరంటము పని,
గలవారునుబోలె సిగ్గు గాదే రాఁగన్ ... వీర.
1 139

వలానకము సం. వి. అ. పుం. 1. కోకిల. 2 కప్ప, భేకము.

వలాహకము=బలాహకము సం. వి. అ. పుం.

వలి వి. 1. శైత్యము, చల్లందనము

వ. .. వలిమించు గ్రీష్మంబు రొదులీఁదియాఁది.
మనుచ. 3. 28.

చ. చెలిమల మున్ను మేరుతనుజాతయనం దగు
మేని చెక్కు చ,న్నుల వలినిక్కునుం గల మనో
రమఁ జేకొని కాంచె. చంపూరా. 3 3

సీ. వలిదేరు పన్నీరు వంకల వంకల గాలితేజీల
నిల్కడల కడల. సారంగ 3. 232.

2 చలి.

చ. వలికయి విల్లువంకఁగని వ్రాసెడి యొక్కటి
లెక్కయక్కునం, దలయిడి రెంటి లెక్క యిడి
వాఁడు ముడించిన కాళ్ళసొంపుచే, నిలిపెడు
మూటిలెక్కబళి నిద్దురపోవుచు లెక్క మావఁ డీ,
బలకరపుందవు ల్గలిగి బక్కనియోగియటంద్రు
తద్భటుల్ రా వి 2 71

చ. వలియును మంచు నెండయును వానయు
గాలియుఁ జేరనీని బ,ల్కలుగటు చేయఁబంచి
యదిగన్నడ కుండఁగఁ బుట్టలుంబొదల్, బలు
వుగ సంఘటింపుఁడని పల్కి నిజాకృతి డించి
చొచ్చియం, గదలయుచున్న వాఁడిపుడు
వాన్యగుఁ దూసరవెల్లి రూపునన్. ఉ రా.
6. 366.

3. కంపము, వణఁకుట

క. చలిగాడ్పుల మునురుల మెయి, వలిగొని ధాత్రీ
పురంధ్రి వలిఁ బచ్చని కం,బళిఁ గవిసి కొన్న విధ
మునఁ, బొలుపునఁ జిప్పరలు గలిసె భూతల
మెల్లన్. కు సం 6. 757.

క. కని వలిగని దొరలదొరల, నమపమగతి నను
ప మదముఁ డాలోవాలోఁ, జననున్న వారిఁ
గమఁగొని, మిను కెవయన్ బొగరు మేన మేనక
వలికెఁ. చంద్రాంగ. 3 80.

4. చలిగాలి

క. విసవిస నెప్పుడు నుడుగక, విసరెడి వలిచేత
వడఁకు విడువక. భాగ. 10 ఉ 11

సీ. సౌధవీథికలలోఁ జరియించు పుష్పకోమల లేడ
మల లేడఁ దలిరుబోఁడి, చీనచీనాంబర శ్రీఁ
జెందు బాలికావలు లేడ వలు లేడ వామన
యన నరస 5. 145

౫. గాలి; వాయువు.

http://teluguthesis.com/index.php

గీ మొవయువలిపిల్లలా వుల్లమునకుగాని, బొల్లి
నెమ్మోము దవరారు వుల్గు రేని . . ప్రబంధ
802. 107

వలి = శైత్యము, (ప్రసిద్ధము)
కాని యీ ప్రయోగమునఁ గాలి, యనునర్థమున
నుపయోగింపఁబడినది
ద్వి వలివేగమున వచ్చి వచ్చి యెంతేని బస.
పు 5 205. పం.
ద్వి వలివేగమున నవివారితవృత్తి బస. పు.
4 121 పం.
6. వడి, వేగము.
ద్వి నలిన శక్త్యాలోకనాచ్చేవ యనఁగ, వలిఁ
బదార్థానివావర్జయేత్తనఁగ పండితా. పర్వ
337
విశ 1. శీతము, చల్లనిది
గీ అల్లవలిగాలి యుల్లంబు దల్లడిల్ల, బహువన
ప్రసవోదిత పరిమళంబు, లలమి తెచ్చి పైఁ
బొలసి .. భా. రా అర. 2. 426.
చ. పొలుపుగ నందుఁ బెండ్లిపడుపుల్ వడుపున్
వలినాలి తెమ్మెరల్ విజ. 1 78
సీ పుడుకు మ్రాన్వలికావి పువ్వుతేనియ
లాను నీలా. 2. 76
సీ. పెంపార వలిజిలిబిలిపాటఁ బాడుచు నింపుగా
వీణ వాయింపవేమి రసి 4 21.
(ఇట "మనోహరమైన" యని యర్థము)
2. గుండ్రనిది, వర్తులము
సీ వలిపకంచెలలోని వలిచనుంగవ మించి జక్కవ క
వళంగి సంభ్రమింప ... విక్ర 2 89
సీ. వలిజక్కవల పెక్కువలు దక్కవగ నిక్క
చనుదోయి కొకవింత చాయదోఁచె పారి
1. 59.
సీ గురుగోత్ర తటములు గొరాడ నునుమొక్క
వోయిన వలిగొమ్ము దోయిమెఱయ, ఘన
మేఘ తటములు గాల్ ద్రవ్వ కొమ్మెఱుఁగుల
వన నూనిన గొరిజలొప్ప హరి ఉ 7. 79
3 గొప్పది (గ్రా ని) (చూ వలితనము)
జ · వలిగట్టు, వలిగుబ్బలి, వలిగొను, వలిచంద్ర,
వలిచుట్టు, వలితనము, వలిపని, వలిష్ఠిరి, వలిపిరిగొట్టు, వలిమల, వలిమిన్న, వలిమిరి, వలిమెట్టు,
వలిమొలక, వలివెలుఁగు.

వలి సం. వి ఇ ఈ స్త్రీ 1 ముదిమిచేఁ జర్మముపై
నేర్పడు ముడుత. 2 స్త్రీల కడుపుమీఁది
ముడుత 3 ఇంటికప్పుయొక్క వెనుబద్ద
4 సుగంధి తైలముతో శరీరముపై గీసినగీఁత.

వలికి వి. గోనర్దము, ఒకానొక పక్షి,
గీ . గోనర్ద మలరు, వలికి యనఁగను ... ఆం.
భా 2, 67.

వలిగట్టు వి (వలి+గట్టు) హిమాద్రి
క అవఁ దనయు రామచంద్రుని, ముని పరమేశ్వ
రున కిచ్చె మోహముతో న,జ్జననాథుఁడు జాలి
ల్లిన్, వననిధి వలిగట్టువల్లువారికిఁ బోలన్.
రామా. 4 14
సీ. ఏ సామి సామేన నేప్రొద్దు వలిగట్టుదొర పట్టి
పర్మెలి తోడఁ బూనె .... నీలా 1 12.

వలిగుబ్బలి వి (వలి+గుబ్బలి) హిమవత్పర్వతము.
చ అవ్విరిం, దననెటి గొప్పునం జెరివినవ్వలి
గుబ్బలి ముద్దుపట్టి లేఁ,త నెల ధరించిన ట్లమరెఁ
దద్దయుమోహనకాంతి సంపదన్ పారి. 1 55
సీ అంద్రకొంచగిరికి రంధ్రాన్వేష మొనరించి వలి
గుబ్బలికి వింతవడఁకుఁ గూర్చి . నరస.
5. 191

వలిగొను అ క్రి (వలి+కొను) చలిగొను, గడగడ
లాడు
క. ... పలుకులు వేయును వేటకి, చలిగొని పడఁ
కాడుచుండు వైశ్వానరుఁడున్ ... పి శకుం.
3 45
క చలిగాడ్పుల ముసురుల మెఱు, వలిగొని ధాత్రీ
పురంధ్రి వలిఁ బచ్చని కం,బలిఁ గవిసికొన్న
విధమునఁ, బొలుపుగఁ జిప్పరలు గవిసె భూతల
మెల్లన్ కు. సం 6 757

వలిచేంద్ర వి (వలి+చంద్ర) ఒకానొక చెట్టు.
ద్వి బలుసుముల్ మోదుగు పచ్చారె యారె, వలి
చంద్రములు చంద్ర వాడగన్నేరు ద్వి.
సారంగ. 2. 80. పా 4 పం.

వలిచుట్టు న క్రి (వలి+చుట్టు) వలయాకారముగ
చుట్టు

http://teluguthesis.com/index.php

సీ వలిచుట్టి పూదండ వెలిచుట్టుగవ నొప్పుకప్పు
చిప్పిలు పాముకొప్పు దనర ... వాల్మీకి
3 13

వలితనము వి (వలి+తనము) గొప్పతనము.

గీ తేరుఁ దవఁ దెచ్చి తత్సూతుఁ డూరు పేర్చె,
నక్కబంధంబు, లెదురెక్క నొక్కవడిన,
వ్రేటు వాటును వాయును వ్రేటు చూప, కవనిఁ
గలయక వలితవం బిపుర దనుచు కళు 5 49.

వలితము సం విణ (అ ఆ అ) 1 చలించినది, కదలినది 2 చుట్టుతిరిగినది 3 గుండ్రముగా వంపఁబడినది. 4 చుట్టుకొనఁ బడినది, పరివేష్టింపఁ బడినది 5 ముడుతలు పడునట్లు చేయఁబడినది 6 త్రోసివేయఁ బడినది

వలినము సం విణ (అ ఆ అ) ముడుతలు పడినది, వళులుగలది, వదులయినది, బిగిలేనిది

వలిపని వి (వలి+పని) శైత్యోపచారము (శ. ర.)

వలిప(ల్ప)ము విణ 1 తెల్లనిది (వృత్తియందు 'ము' వర్ణలోపము వైకల్పికము) (కొన్ని ప్రతులందు "వలిపెము" అనురూపము కన్పట్టుచున్నది నిర్ధారకము కానరాదు)

గీ. తారకాధీశుకిరణకదంబకంబు, చిలికెఁ బలు
చని వలిపంపు జిలుగుమంచు పారి 2. 47

సీ. కలువ పుప్పొళ్ళచేఁ గసటైన వెన్నెల వలిప
వెన్నెలలోన వడిచి తేర్చి. పారి 2 48.

సీ పలుచగా వండిన వలిపంపుఁ జాఁపట్లు పెసర
పప్పులతోడఁ బెనఁచి పెనఁచి ... నైష
6 120

2 పరిశుద్ధమైనది

చ మలయజవారిసేకముల మౌక్తిక నూతనహార
శీలలన్, వలిపపుసన్న కావులను వారిరుహాకు
లవీఁగుఁజన్నులన్, గలిగిన చల్మిరిన్ బ్రదికెఁ
గాక జనావళి యిట్టి వేసవిన్, గలఁడె శరణ్య
మన్య మనఁగాఁ గడుఁ బేర్చె నిదాఘదాహ
ముల్ నృసిం 3 68

3. సన్నమైనది, సూక్ష్మము.

వ ... మత్కుచకర్కశతకీవలిపమడుం గెట్లు
సహించు నన్నట్లు వల్కలాంబరంబులు ధరి
ఘ్లుంచి .. మ్మ వి 2. 39.

మ. . సుభటోద్యత్ఖడ్గకాంతిచ్ఛటల్, వలిపంపుం
దెలిచల్వపావడలు వైవన్ దుందుభుల్
మ్రోయఁగన్ .. దశా 2 67.

చ తడిసినవల్పపయ్యెదలు దాకొని పైపయినంటి
యుండఁగా, నుడువనగోచరం బగు విశాత్మ
విలాసత నొప్పె నప్పుడు కవిరా. 4. 102.

వి 1 ధౌతవస్త్రము, చలువబట్ట.

చ పలుచని సన్నకావివలిపంబులు గట్టఁగ నిచ్చి
నెచ్చెలుల్ విక్ర 1 136.

క తడియొత్తి సన్నవలిపం,బిడి మణిపీఠస్థయైన
యింతి. ఆము. 6 127.

2 సన్నవస్త్రము

మ వలిపంపుందెరమాటునం దిరుగు జాళ్వా మేలి
కీల్పొమ్మలన్, దెలనాథుల్ విరి చందుశా
మొకరి శేఁదేంట్లార్భటుల్ వేత్రహస్తులు
సామంతులు కొల్వుదెల్పు ... చంపూరా.
2 56.

చ వల్పముల నెచ్చెలి యొక్కతె తెచ్చి యిచ్చి
నన్ సుద 5 45.

3. తెల్లబట్ట

చ వలిపము గట్టి హారములు వైచి పటీరము మై
నలంది జాదులు నెఱికొప్పునం దుఱిమి త్రోవనె
పోయితిమేని దాఁకియుం,దలఁచెదు వారులేరని
మనంబుకలంకలు చేర్చి జారకాం,తల సమయ
స్థలంబులకుఁ దార్చిరి దూతికలట్టి వెన్నెలన్
పారి 2 51.

వలిపి(ల్పి)రి వి (√ వలి) 1 జల్లు, వాన కురియు నపుడు చిందిపడు నీటితుంపర.

గీ పల్లమామూల వలిపిరి చల్లునిచట, మరియు
నీచాయ నిద్రమై నుందు నచట, మహిత
రామానుజోదీర్యమాణభాష్య, ముఖ బహు
గ్రంథ సామీప్యమునకుఁ జనకు విప్ర 3.77

శా. సంపెంగల్పరు వంది క్రొవ్విరులచే శంపా లతా
లక్ష్మినోం, ఢింపం బాదపము ల్ఘనంబు లయి
పూఁదేనె ల్దువాలించి వర్షింప న్వల్పిరి చల్లి
పాంథ జనరాజుగ్నమ్మగాడ్పు ల్చలిం, పింప
న్మాధవుఁడంబుదాగతి విడంబించెన్ విజృంభించు
చున్. ఫి శకుం. 3. 127

http://teluguthesis.com/index.php

2. శైత్యము, చల్లఁదనము, చలి.

సీ. గుడిసె నెన్నఁడు చక్కఁగుడుప వల్పిరిఁ గొన్న
గడలు దుట్రిల వడవడ వడఁక ... రాజవా
హన 2. 70.

3. వణఁకు, కంపము (శ. ర)

విశ. శీతము, చల్లనిది.

ద్వి వలిపిరి గాలితో వడి మీఱిమీఱి, బలువిడి వాన
యంపాచారమైన ... ద్వి పరమ. 4 (చి ని.)

వలిపిరిగొట్టు విశ. (వలిపిరి+గొట్టు) వణఁకువాఁడు.
(శ. ర.)

వలిభము = వలినము సం విశ. (అ ఆ. అ)

వలిమల వి. (వలి+మల) హిమాద్రి, శీత నగము.

క. .. వలిమల, కానందపమూనునదితి గనియె
శుభంబుల్ .. దాశా. 5 44

మణిగణనికరము కలువలదొర కొఱగల తల
విరిగా, వలిమలలలి, నిలువఁ గడఁగు బసగాఁ
గలుములచెలువమగఁడు గడుఁ జెలిగా మల
యుచు జగముల మనుచు నొడయఁడా అ రా.
అయో. 119.

వలిమలయల్లువాఁడు శివుఁడు.

చ. చెలిమదురున్ గడున్ దొరయ సేమముతో నెల
కుండఁ గల్గెన, వ్వలిమలయల్లువానితల వాడని
పువ్వయి ... యయా 4. 43

చ. వలిమలయల్లువాఁడు తలవాఁక ధరించిన పూవు
గుత్తి .. పారి పిరి 6.

వలిమిడి వి పశువులకు కాలిమడమల యందుఁ గల్గు
రోగ విశేషము. (శ ర.)

వలిమిన్న వి. (వలి+మిన్న) చంద్రుఁడు

సీ కననింపుఁ గూర్చు చక్కనిమోము వలిమిన్న
మనసార ముద్దు గైకొనఁగఁ దివురు చంద్రికా.
4. 20.

వలిమిరి విశ శీతము

గీ కర్షకుఁడు మెచ్చె వలిమిరి గాడ్పు హెచ్చె
ఉ. రా. 1. 103

వలి(లీ)ముఖము సం. వి అ పుం వానరము, క్రోఁతి
ఇట్లే వలి(లీ) వదనము.

వలిమెట్టు వి (వలి+మెట్టు) హిమాచలము.

సీ. వలిమెట్టు నాకుఁ గావలిపట్టు దేవరసామి
గట్టుకు నేను సామినొడయ ... చంద్రాంగ.
2. 45.

వలిమొలక వి (వలి+మొలక) 1. వడముడి,
భీముఁడు.

సీ . అనిలజుఁ డలరును వడముడి వలిమొల
కన ... ఆం భా 2 182

2. ఆంజనేయుఁడు, హనుమ.

వలియు అ క్రి 1. డయ్యు, శ్రమనొందు

క సకలక్షత్ర భయంకరు,వకు కార్ష్ణద్రధికి నని
మొనన్ మార్కొననో,పక వలియం బాఱఁడె
యీ,ముకుందుఁడు భయాతిరేకమునఁ బది
మాఱుల్. భార సభా. 2 46.

సీ. ఎదిరినపోతుల నెవ్వానినైన నవారణ నోడించి
వలియఁదోలు ... హరి. పూ 6. 124

ద్వి వలియఁదాఁకెడు శిలావర్షంబుచేతఁ, బలు దెసఁ
జెడిపాఱు పశులో యనఁగ రం. రా. యు
445 పౌ 8 పం

సీ హరిరథంబు, గడపెడు నలె పరికర మిట్టదై
యుండ నెట్టు కర్ణునకోడి యిట్టు వలియఁ,
బాఱు తెంచితినీవు భార. కర్ణ 3. 61

2 సన్నగిల్లు

సీ. వాకలఁ బడి నీరువలియఁ బాఱఁగ మిట్టు
లొండొండవెలసి తృణోత్కరముల,తుదలుపచ్చ
దినంబుతోఁ దలమూపఁగ . హరి. పూ
7 186.

వలిరుఁడు సం విశ. (అ ఆ అ) 1. ఓర చూపు
చూచువాఁడు 2 మెల్లకన్నువాఁడు.

వలివెలుఁగు(ల్గు) వి (వలి+వెలుఁగు) శీతకిరణుఁడు,
చంద్రుఁడు

వ .. మందయానల చెక్కుల వెలుంగు వలి
వెలుంగుం జూపి మీ మొగముల మిలమిలలు
గిలుకాడవచ్చెఁజుమీ వెన్నెల బచ్చు ముచ్చు ...
వసు. 4 23.

సీ వలివెల్గుజూ వెల్లువలు వాఱి మదనవహ్ని జ్వాలి
కలవేఁడి నిగుఱఁబోలు ... వసు 4 66

వలిశము = బడిశము సం వి అ. న

వలి(లీ)కము సం వి, అ న కొణిగ, ముంజూరు

వలఁద(ల్ద) విశ. స్థూలము

http://teluguthesis.com/index.php

సీ. వక్రాలకంబుల వలుఁదపిఱుందుల దర్పగద్గద
భాషితములఁ జేసి, జనులచిత్తములకు సంక్షోభ
మొనరించు కామినీ జనములు కలిగి భార
ఆది 8. 74

చ . జాలపై, వలువెడలన్ బయల్పడియె వర్ధకు
చంబులఁ గకుయుగ్మమున్ భార ఆది
4. 43

చ తొంటిలా, గునఁ దవ కాయకంబు కొఱకుం
జని చాలవలుంద మీలఁ గైకొని చనియొక్క
వీధి వెలకుం దగనమ్ముచు మన్న యత్తరిన్ .
చెన్న 4 336.

మ. .. తీరైన ఫాలంబు బి,త్తరపుం జూడ్కి
వలుంద గుబ్బకవ వంతల్ గూర్పుఁ దన్వం
గికన్ ... కృ శకుం 2. 17.

చ. జల జల దుల్లు పర్ణముల చప్పుడు లక్కడఁ
జూడఁ జూడఁ బై, నెన మెదు వర్ధమోను
లుమ నేర్పడు కెందలిరాకుఁజొంపమున్ కు
సం 6. 787.

సీ వలుఁద చీకట్లలో వ్రాలు మక్కలు వోలె
వేణీభరమ్ములో విరులు వ్రేల ... ఉ హరి
5 276.

వలుకు = వళుకు వి తగుపు

క డగ్గఱఁ బోరా దగ్గికి, వెగ్గలమై యున్న దొర
వీరల తేజం, బగ్గలిక పలుకు వలుకుల, సిగ్గుల
చేటయ్యో నేమిసేయుదమింకల ఘటికా
2 112

వలుము వి. మోసము.

సీ దుగుణంబు సేసిన తోడనే మాఁడని వాకొంచి
వేదని వలుముసేసి . ఉ హరి 3 122

వలువ(ల్వ) = వలువు వి వస్త్రము, సన్న వస్త్రము

సీ కల్పవృక్షంబులు గలుగఁగ వేఁటికి వలువలకై
తంతువాయ సమితి ... కాశీ. 3 201.

గీ. వస్త్రనామంబు చెలఁగును వలువవలువు ...
ఆం. భా. 2. 151.

రగడ. వలిచలువలు చనువలువలు చొచ్చెన్,
జలిపచ్చడములు చలి పొరలెచ్చెన్, మూల
కొదిగెఁ దుది ముదుగుంగోకల్ ... బహు.
2. 18.

చ అని మదనాతురుండగు నిజాధిపు చెప్పిన మాట
యేర్పడన్, విని వినయమ్ము భక్తియు వివే
కముఁ బ్రీతియు నగ్గలింప న,వ్వనిత కడుం
బ్రయత్నమున వల్వ దృఢంబుగ గట్టి లంకె
కున్, ధనమొదువంగఁ బుచ్చికొని నాథుని
మూఁపునఁ దాల్చిచెచ్చెరన్ మార్క 2 164.

గీ తొడల బెడఁగారు నునువల్వతోడ నెడువు, రతి
కళాపించి వచ్చిన రమణ మెఱయఁ, గొలమ
వెలువడివచ్చిరాజలజముఖులు . విక్ర
5 61

సీ ఎడపక గీమున కేతెంచు విందుల కెలమి వల్వ
లును సొమ్ములు నెసంగు నీలా 1. 49

వలువు = వలువ వి బట్ట, వస్త్రము

సీ బంగారు వలువున రంగారు కటిమీఁదఁ
జక్కఁగా నొక్కహస్తంబుసాచి .. కళా
2. 158.

మధురగతిరగడ. పదియార్వన్నియ బంగరు వలు
పును మెదలెడి తళుకుల మేఖల చెలువును .
కళా 8 232

గీ వస్త్రనామంబు చెలఁగును వలువవలువు ..
ఆం. భా 2. 151.

వలూకము సం వి అ. పుం పక్షివిశేషము, ఒకజాతి
పిట్ట
న. తామర దుంప.

వలె అ క్రి. ("వలయు" నకాదేశముగా వచ్చు
రూపము) ఆవశ్యకమగు
(ఇయ్యది తఱచు అన్నంత క్రియలతో నమ
ప్రయుక్త మగుచుండును)

ఉ. భా,షావరు పాలికిం జని నిశాట వరేణ్యుల
బాధచెప్పి దే,వావలె మాకునొక్క దళవాయి
ధరాధర వైరికిన్ మహా,దేవచమూకదంబక
పతిత్వము దాల్చుట బెట్టు గావునన్. నరావ.
6 80.

క. . పసిఁడి వళ్లెరమైనన్, కెరువంగఁ బోటి వలె
నని, చేరితినిను నాదు కోర్కిఁ జింతింపుమదిన్..
విక్ర. 1. 111.

(వలెనను = వలెన్ + అను)

http://teluguthesis.com/index.php

క జాలరులు దానిఁజచ్చిన, వాలువగా నిశ్చయించి వలెననక నరి, తూఁకలమునకుఁ ద్రోచి నము, ద్వేలగతిన్ దిక్కులంబు ప్రీలన్ లీలన్ వేం పంచ. 1 67.

క. ఒప్పగునో తప్పగునో, యిప్పటికిం దోఁచు కార్యమిది నృపతులకుం, జెప్పవలె నాప్తమంత్రులు, చొప్పడునే మనకు రాజసూయము చేయన్ ఉ హరి. 4 130

క. . వలిపములిఁక నరగఁ జేయవలెనని మఱియున్ నీలా. 3 31

అవ్య. 1 ఉపమా వాచకము

క. . క్రీడియనికి వచ్చిన వాఁడిదె పులివలె మార్కొన రాదే కర్ణసేనకుం బ్రియ మొనఁగన్ .. భార. విరా 6. 22

క ఉండి భుజంగముఁ గన్గొని, మండూక కులంబు నెల్ల మడియించితి మిత్రుండు వలెనుండి తగున్, యొండొరులకుఁ గీడు సేయుటొప్పునె మనలోన్ కేయూర. 3. 253.

2 ప్రకారార్థకము

క ఇటుచూచివఁ జెలిపైఁ దప్పటు చూచిన సుతుని నేరమువుఁగా దవఁగా, నెటువలె వచ్చునో మీఁదట, వటమటమో లేక నిజమొ యది యెఱుఁగముగా. సారంగ 2. 253.

క అనవుడు నా నక్కిరుఁడు, మునుపటి వలెఁ దప్పటన్న ముక్కంటియు నాతనికనియెన్ గిరి తనయా, ఘనకచ భారంబు సహజ గంధం బనుచున్. కాళ. 3. 168.

3. వాక్యాలంకారము.

క. నరుఁడరువది వేలేడు తీతర దైవత దర్శనమునఁ దాఁ గనుఫలమున్, బొరయు నలవోక వలె కాంకరి యీ క్షేత్రోత్తమంబుఁ గనుగొన్నంతన్. పాండురంగ. 2 83

వలెత్రాడు=వల్లెత్రాడు వి పశుబంధరజ్జువు

ఉ ... కోడలా యిసుక మేదినిఁ బుట్టదటంచు నెంచియో, తెచ్చితి వంచు నాగ్రహమతి న్నెమకె న్వలెత్రాడు ముంగిటన్ .... శుక. 2. 571.

సీ మెడలపైఁ గర్నాధులిడి పులుల్ వలెద్రాటఁ జిక్కి నఖమ్ములఁ జిమ్ముఁగరణి ... ప్రబంధ 1. 86.

వలెవాటు=వల్లెవాటు వి 1. రజ్జువు వలె మెలిపెట్టి యుత్తరీయమును వైచుకొనుట

గీ తమ్మిదోదుమ్మి జోదుసాదవల హారువు, ప్రాఁత పని దుప్పటీ వలెవాటు వైచి . కువల 2 4.

క. వడిఁ బుడమి జేఁడు వలెవాటిడుకొన్న పసిండి ప్రాఁత నెసఁగెడు వలువన్, నడుము బిగియించుకొని మఱి, యడుగులపై ప్రాలి లేచి యతఁడును దానున్ యయా. 4 66

సీ. వలెవాటు వైచిన సుళువుఁ జెందిర కావి వలిపముల్ పదపల్లవముల జీర .... చంద్రి 1 107.

2 రజ్జువువలె మెలిపెట్టి వైచికొన్న యుత్తరీయము

క. సిగనంపెఁగ పూలొనపరి, నగకస్తురి నామ మెఱపువలెవా టౌరా, సొగసిటులుండఁగ వలెనని, సొగసి లతాతన్వియతని సొగసు నుతించెన్ విజ 1. 64.

ద్వి వసుధపై జీరాడు వలెవాటుతోడ, వసివాళ్లు వాడిన వదనంబుతోడ, . రం రా. సుం 247 పా 11 పం

వల్కతమవు నం వి ఉ పుం. వృక్ష విశేషము, భూర్జపత్ర వృక్షము

వల్కద్రుమము = వల్కతరువు సం. వి అ పుం.

వల్కము నం వి అ పుం న 1 చెట్టుపట్ట. 2 చేప పొలుసు. (మే ని) 3. ఖండము, తునియ. (వి. ని)

వల్కలము నం వి అ. పుం న 1. చెట్టుపట్ట 2 నారబట్ట, నార చీర. 3 వృక్షము, చెట్టు (రా ని)

వల్కలోధ్రము అ. వి. అ. పుం. ఒకజాతి లొద్దుగ చెట్టు (రా ని.)

వల్కిలము నం వి. అ. పుం ముల్లు, కంటకము. (విల్యమ్స)

వల్గ నం. వి. అ స్త్రీ. 1. కళ్లెపు వాఱు, పగ్గము.

వల్గనము నం. వి. అ. న, దుముకుట, లంఘనము; దాటు తీయుట.

http://teluguthesis.com/index.php

వల్గితము సం. విణ. (అ ఆ అ) 1. దుముకినది, గంతువేసినది.

2 చలింపఁ జేయఁబడినది, నటింపఁ జేయఁబడినది

వి. అ న 1 అశ్వధారా విశేషము, గుఱ్ఱపుదౌడు.

2. బడాయి చెప్పుట, బహు భాషణము 3 గమనము, నడక

వల్గుపత్రము సం వి అ. పుం వనముద్గము, అడవి పెసరు (వృ వి)

వల్గులిక సం వి ఆ స్త్రీ 1. బొద్దీఁక, బొద్దింక. 2 గబ్బిలము (వాచ)

వల్గువు సం. విణ (ఉ) 1 మనోజ్ఞము, సుందరమైనది· ఇంపైనది 2 మధురమైనది, తియ్యనిది 3. అమూల్యము, ఎక్కువ విలువగలది

వి ఉ పుం ఛాగము, మేఁకపోతు

న 1. చందనము 2 వనము. 3 పణము, (వాచ)

వల్మి సం వి ఈ స్త్రీ చెదలపురువు, చెదలు

వల్మికము=వల్మీకము సం. వి అ. పుం న

వల్మికి=వల్మీకము సం వి ఇ పుం.

వల్మీకము సం వి అ పుం న. పుట్ట, చీమలు (చెదల పురువులు) పెట్టిన పుట్ట పుం. రోగ విశేషము. శ్లీపదము, ఏనుఁగు కాలు, పుట్టకాలు.

వల్మీకశింబి సం. వి ఈ స్త్రీ పుట్టతమ్మ (వృ వి) (శ. ర)

వల్మీక శీర్షము సం వి. అ. న. ఒక విధమైన నేత్రాంజనము (సుర్మా) (విల్యమ్సు).

వల్మీకుఁడు సం. వి. అ. పుం. వాల్మీకికవి.

వల్మీకూటము సం వి అ పుం. వల్మీకము, పుట్ట.

వల్ల¹=వలను విణ యుక్తము

చ అకట యదేమియో యెఱుఁగ నయ్యెడఁ
దొయ్యలి దక్షిణాంస చూ,చు కనయన
ప్రకంప గుణసూచన లేమియు వల్లకావు ...
పారి. 1 73

ఆ వల్లవైపు లేక వాగ్దత్తమటు చేసి, యదిగో
యిదిగో యనుచు నాసబెట్టి, గడువుబెట్టి రేపు
గడియగా నిమ్మని, గడియలోనఁ బఱియెఁ
గదరవేమ .... వేమ. 3. 28.

వి. నైపుణ్యము, నేర్పు.

ద్వి. అనవుడు తరుణి కిట్లనియె నర్జునుఁడు, వనిత
సారథ్యంబు వల్లనే నెఱుఁగ, నీవు వచ్చిదిగాన
నీవేడ్కనాకుఁ గావింపకుండుటగా దెన్ని
విధుల ... విరాటపర్వము 2. 81. పా.

జ. వల్లగట్టు.

వల్ల=వలన ప్ర ప్ర పంచమీ విభక్తి ప్రత్యయము

గీ. ఆ రమణివల్ల సంశయం బేరుపడక, పడకయిలు
వెళ్ళి వచ్చి భూపాలు డప్పడు. సారంగ 3,
154.

సీ. తనవల్ల బుట్టిన దనక మహామాయ వాదిని
చేపట్టి పోయినెందె ... పార్వ 4 102.

సీ వల్లవాధర యల్ల మొల్లతీవల వల్లనెల్ల తావులఁ
దావులుల్లసిల్లె ... దశా. 3 8

గీ అదియు నావల్ల దెలిసి యయ్యధిపవర్యు. కటక
మని తెల్పనరిగితి గాదె మున్ను .. కువల,
4. 164

వల్లకాడు వి దౌ (వల్లడి+కాడు) దశా.
3 8. శ్మశానము.

(వల్లడి . అకారణమైన యాపద)

గీ. అఖిల తీర్థప్రదేశంబు లడవులిండ్లు, యజ్ఞ
వాటికవల్లకాడను విభేద, మించుకయు లేదు
భీమనాథేశుభూమి, జంతువులు శంభులగుదురు
చచ్చినపుడు భీమ. 4 34

గీ. అబ్బెనే నేఁడు మీకు మధ్యాహ్నభిక్ష
బ్రహ్మపురివాడఁ గాశికా పట్టణమున, నబ్బదో
నాక[illegible]పోలె మహర్షులార, వాడ వాడల నీపెద్ద
వల్లకాట .. కాశీ 7. 168

చ. ... దుష్కరమగు వల్లకాటి కధికారము
వచ్చిన దుష్టబుద్ధికిం, గరుణదలంప నెక్కడిది
గంధగజేంద్ర. సమానగామినీ ...హరిశ్చంద్ర 5.
92

వల్లకి సం. వి ఈ స్త్రీ వీణ వీణియ.

వల్లగట్టు స. క్రి (వల్లం+కట్టు) శుచిగాఁ జేయు పరిశుద్ధ పఱుచు.

ద్వి చల్లగాఁ బూవు వానన కట్టితెచ్చి, వల్లగట్టిన
రసావళ్లు వంబళ్లు ... అ. మ. శ. 5. 246
పా. 24. పం.

వల్లడ వి. పక్షి విశేషము.

http://teluguthesis.com/index.php

సి జిట్టువము పూజిట్టువ గిజిగాండు వల్లడ పొడిపిట్ట వంగపండు హంస 3. 12.

వల్లడి వి అకారణమైన యాపద.
2. కొల్ల (శ. ర)
(చూ. వల్లడికాఁడు)
జ వల్లకాడు, వల్లకాఁడు.

వల్లడికాఁడు విణ. (వల్లడి+కాఁడు)
1. అకారణమైన యాపద చేయువాఁడు (చ. ని, శ ర)
2 కొల్ల పెట్టువాఁడు,
సీ. దొంగ తెక్కలికాఁడు దొరకోలు సన్నాసి ముచ్చెత్తు బరికాఁడు ముడియవిడుపు, తెరువాటుకాఁడు, కత్తెరదొంగ చేవాఁడికాఁడు వల్లడికాఁడు కన్నగాఁడు, మునిముచ్చు గడిదొంగ యనఁ దస్కరాఖ్యలౌ అం నం. మాన 11

వల్లభ నం వి ఆ స్త్రీ ప్రియురాలు, భార్య, ఇల్లాలు

వల్లభపాలుఁడు నం వి అ పుం గుఱ్ఱపువాఁడు, అశ్వరక్షకుడు

వల్లభము నం వి అ పుం మేలిజాతి గుఱ్ఱము.
విణ (అ ఆ అ) ప్రియమైనది.

వల్లభాయితము నం వి. అ న పురుషాయితము, ఉపరతి

వల్లభుఁడు నం విణ (అ ఆ అ) 1 ప్రియుఁడు, ఇష్టుఁడైనవాఁడు 2. ఉత్తముఁడు, గొప్పవాఁడు.
వి అ పుం 1 ప్రియుఁడు, భర్త, రమణుఁడు, 2 పై విచారణ చేయువాఁడు 3 పెద్దగొల్ల, గొల్లలలో ముఖ్యుఁడు

వల్లము=వల్లువము వి. వలవేల జూలె.
ఉ. ఉల్లము జల్లనం గలఁగి యొక్కెడ దక్కెడ కోలవైచి వీఁడొల్లడొకాని విద్యలని యుంటిఁగదా యని కొంత చింతతో, వల్లము పాఱవైచికొని వైశ్యుని జూడ నిజంబు గావకన్ జిల్లరబేరము ల్విడిచి చేరి కుమారునిఁ దండ్రి యిట్లనున్. బహు 5 155.
ఉ. అల్లన మందభాగ్యుఁడగు నాతడు వేవిధులం గృశించియున్, వల్లము పచ్చుగాక వసివాడిన మోమునఁ దా నివృత్తుఁడై, తెల్లముగా సుహృత్తతులఁ దెమ్మని వేడిన వంచనామతిన్, గల్లలఁ బల్కి నాతడెలుకల్దినెఁ ద్రాసని యాసపెంపునన్. వేం. పంచ 1 774.
సీ. వల్లంబు పోనాడు వైశ్యుని శేవను...
గీ. చికిలి నెఱవన్నె కాండ్రకు శివములెత్త వెనసి చరియించు వీఁట నా హేమరేఖ. హంస. 1. 220.

వల్లము నం. వి. అ పుం 1. ఆచ్ఛాదనము, కప్పు. 2. మూఁడు గురివెంద గింజల యెత్తు 3. (వైద్య) ఒకటియువర గురివెంద గింజల యెత్తు, రెండు గురివెంద గింజల యెత్తు. (రా ని) 4. మాష మెత్తు వెండి 5 నిషేధము.

వల్లరము నం. వి. అ న 1. అగురుచెక్క. 2. కుంజము, పొదరిల్లు. 3 గహనము, సాంద్రారణ్యము 4. పూలగుత్తి మంజరి.

వల్లరసి వి ఒకానొక చెట్టు. (శ ర.)

వల్లరి నం వి. ఇ ఈ స్త్రీ. 1. తీగ, లత. 2 మంజరి, పూలగుత్తి 3 చిత్రమూలము (వృ. వి) 4 మెంతి వృ. వి. (రా ని)

వల్లవి నం. వి ఈ స్త్రీ గొల్లత, గోపాంగన

వల్లవుఁడు నం. వి అ పుం. గొల్ల గోవుఁడు. భీముఁడు 3. వంటవాఁడు.

వల్లి నం వి. ఇ ఈ స్త్రీ 1. లత, తీఁగ. 2 పుడమి, భూమి. 3. ఓమము వృ వి.

వల్లించు స క్రి 1 ఆమ్నాయము చేయు.
ద్వి పలుమరు మునివ్రేళ్ళ పసలెన్నుచును, వల నొప్ప సారెకు వల్లించుకొనుచు ద్వి పరమ 2 126 పా
2. అభ్యసింపఁ జేయు, నేర్పు, కఱపు
మ. . . వల్లించు శ్రీరామ నామసుధా మాధురి సాధురీతి ... బింబోష్ఠి రాచిల్కకున్ ... పాండు 4. 227
జ : వల్లింత.

వల్లింత వి. (√ వల్లించు) తిట్టుంబోతు, ఒకానొక తిట్టు
సీ. తచ్చవగొండి పోతరకత్తె కల్లరి వల్లింత మాయల జెల్లికటికి ... చెన్న బ. 2. 24.

http://teluguthesis.com/index.php

వల్లిక వి మత్స్యభేదము, ఒకజాతి చేఁప
సీ వాలువముకు బొమ్మ వల్లిక గండెకల్లరుజు
బేడిస .. వేం పంచ 1. 294 (బి ని పా)

వల్లిగము వి బొక్కెనమీఁది యినుప వలయము (శ ర బ్రౌ.)

వల్లియ=వల్లె వి వల్లెత్రాడు, పశుబంధన రజ్జువు

గీ వల్లియలు వైచి యోదములెల్ల ద్రవ్వి,
తార్పివే సరియురు లొగ్గి తఱచు డయ్యఁ, దోలి
యోటమి పోనీక దొడ్డినాఁగి, పొదువ నడువను
నలుదెసఁ బొంచియోడి ... హరి పూ
6 128

క వల్లియలు ద్రెంచుకొని బల, మెల్లను జెల్లగిలఁ
జొచ్చి యెంతయు నలుకన్, గెల్లువడి సురభి
హుంకృతి, మల్లడిగొను ప్రజలమారి మనఁగఁ
దొడంగెన్ పద్మ 7 288

2. ఆకర్షకము, వశీకరణము.

వ అరవిరి విరులఁ గొఱలి యితర సౌరభలోలు
ఖద్విరేఫంబులకు వల్లియలగు బొండు మల్లియ
లును .. విప్ర 2 25

జ వల్లియత్రాడు, వల్లియత్రాడు దాల్పు

వల్లియత్రాడు=వల్లెత్రాడు వి (వల్లియ+త్రాడు)
1. పశుబంధన రజ్జువు

ద్వి తరిత్రాళ్ళు వల్లియ త్రాళ్ళు జల్లెడలు, నురి
త్రాళ్ళు పగ్గంబు లుగ్గంబులురులు .. అ మ క
1. 45. పా 20. పం.

2 వరుణ పాశము
(చూ వల్లియత్రాడు దాల్పు)

వల్లియత్రాడుదాల్పు వి. (వల్లియ త్రాడు+తాల్పు) వరుణుఁడు

క కలఁచి వేల్పుతేని మడిగంబులఁ బూన్చితివగ్గి
వజ్జమున్, గెలిచితి సోఁకు పెద్దపడఁగించితి వల్లి
యత్రాడు దాల్పుఁ జిక్కులబెఁయించితిన్ ..
అ. రా యు 496.

ఆ మేటినీరుచూలి మెయితాలుపులసామి, వల్లె
త్రాడుదాల్పు నీళ్ళరాయఁ డేటి కోఁటిమగల
యెకిమీఁడు పడమటి, దొరయవంగ నొప్పు
వరుణుఁ డీశ. అ.. సం. దేవ. 21.

వల్లిసూరణము సం వి అ. పుం పుల్లబచ్చలి (వృ వి) (శ ర)

వల్లీజము సం వి అ న మరిచము, మిరియము

వల్లీబదరి సం వి ఈ స్త్రీ. నేలరేను (వృ వి)

వల్లీదూర్వ సం వి ఆ, స్త్రీ తృణవిశేషము, ఒకజాతి గడ్డి

వల్లీముద్గము సం వి అ పుం. వనముద్గము, అడవి పెసరు (వృ వి)

వల్లీవృక్షము సం వి అ పుం సాలవృక్షము, మద్దిచెట్టు

వల్లురము సం వి అ న 1. పొదరిల్లు. 2. గహనము, దట్టని యడవి 3 మంజరి, పూలగుత్తి. 4 సేద్యము చేయని పొలము 5. నిర్జన ప్రదేశము 6 పచ్చిక బయలు

వల్లువము=వల్లము వి వరపాల ముల్లె

ఉ పల్లవతస్కరుం డొకఁడు ప్రాక్సముపార్జిత
తారపంక్తితో, వల్లువ మెత్తికొంచుఁ బెడ
వాఁకిట వెళ్ళిన నాటినుండి పా,టిల్లిన శంక...
క్రీడా 6 71.

చ . పెనంగ వల్లువముఁ ద్రెంచి .. ద్రోఁపు
నొల్పిపోన్ ... ఆము 6 81 (7 17)

వల్లూరము సం. వి అ పుం 1 ఎండిన మాంసము.
2 సూకర మాంసము (అడవి) పంది మాంసము
న 1 గహనము, దట్టని యడవి 2. నిర్జన ప్రదేశము 3 సేద్యము చేయని పొలము. 4 ఊషర క్షేత్రము, చేవుటినేల.

ల్లె^{1} వి 1. పశుబంధన రజ్జువు, రజ్జువు, త్రాడు

గీ వల్లెవైచు వారెవ్వరు మల్లరాల, లంపుగల
తొట్టులను గూయ లావుగలదె; యేర్పు దాఁటు
లలోఁ దొలఁగెయుఁగఁ ఒడునె, పరికరము
కోడెలమ్మెడు పాటిగలదె. ఉ హరి 4. 308

2 వాగుర, ఉచ్చు

గీ. వచ్చిమాయున్న పొలమెల్ల వల్లెవైచు, చంద
మునఁ జుట్టుకొనివఁ బో సందులేక, చలిత చర
ణంబులును బరాసన్నదృష్టి, గలిగి యుండిరి
మచటఁగా కవులకరణి వేం పంచ 2 200

3 మరలమరల పరించుట
(చూ వల్లెవేయు.)

http://teluguthesis.com/index.php

జ. వల్లెతాలుపు, వల్లెత్రాడు, వల్లెవాటు, వల్లెవేయు. -

వల్లె^{2} అవ్య. అంగీకారార్థకము

క తొల్లిటి దోషములైనవి, యెల్లను సైఁచితిమి మాకు నింకిట తానే, వల్లెయని నడచి . కు సం. 10 490

క. వల్లెయని రాజనందను, లెల్లను సమకట్టి . భార ఆది 6 64.

వ భస్మం బిచ్చిన వల్లెయని యందుకొని .. హర 1. 19

గీ మంచిది యనఁగాను వల్లెయనంగను, రెండు సమము లౌచునుండు . ఆం భా 3 75

వల్లె^{3} వి మత్స్యవిశేషము

సీ వాలువముకు దొమ్మ వల్లెగండియు నల్లెగుజ్జ బేడిస జాతికొఱుకు ... వేం పంచ 1 294

వల్లెతాలుపు(ల్పు) వి. (√ వల్లె^{1}) వరుణుఁడు, పాశి.

వల్లెత్రాడు = వల్లియత్రాడు వి (వల్లె^{1}+త్రాడు)
పసుపుఁగట్టెడి త్రాడు, త్రాడు

సీ దామెనలును వల్లెత్రాళ్లును బలుపులుఁ గవ్వముల్ గొడవలి కత్తి .. హరి పూ 6 21

గీ ఇవ్విధంబునఁ దనపోఁక లెఱుఁగనీక, మగని జోకొట్టి నెరివచ్చి సొగసుజెట్టి, వాడలోఁ గూడు జారుల వల్లెత్రాడు, చెలువున మెలంగు నక్కొమ్మ సొలపుగ్రమ్మ శుక 3 163.

శా ... వల్లెత్రా, డెంతే గైకొని హేయటంచు గదిమెన్ హేలా వినోదంబునన్ ... దశా. 8 16.

సీ. పిల్లఁ గ్రోవులు నెక్కువెట్టిన విండ్లు కంబళ్ళు దుప్పట్లును వల్లెత్రాళ్ళు .

గీ. మొదలుగాఁ గల పరికరంబులఁ గొఱంత, లేక భూమిరుహచ్ఛాయలే గృహాళి, గాఁగ వాఁ డాలమందలఁ గాచు బాళి, నడవి మానిసియై తిరుగాడు నెపుడు. శుక. 2. 545

వల్లెత్రాడులాఁడు = వరుణుఁడు ఆం. భా 1. 51.

వల్లెలు వి బ. వస్త్రవిశేషము

సీ. వల్లెలు విడ్డంచు వలిపాలు జరులును పట్టు జబ్బులు మంచి పరకశాలు ... ధనా 3. 38

వల్లెవాటు = వలెవాటు వి (వల్లె+పాటు.)

1. ఉత్తరీయమును రజ్జువువలె మెలిపెట్టి వైచికొనుట

చ వల్లెవాటుగ భుజాగ్రము నందగు మేలి జాళువా, జినుఁగు మెఱుంగు బంగరుపుచేల చెఱంగు ... దశా 2 34

2. రజ్జువువలె మెలిపెట్టి వైచికొన్న యుత్తరీయము

సీ బంగారు జిగురు దుప్పటి హొయల్ జిగిబిగి నీటు మీఱఁగ వల్లెవాటువేసి రామ 10.

గీ. జిలుగు చెంగావి దట్టిపైఁ జెక్కికొన్న, వంకి దులకించఁ బసిఁడి దువ్వలువ వల్లెవాటు వెలి నీటు గులుకఁ బావాలుమెట్టి, రాజ దేవేంద్రుఁ డంతఃపురంబు వెడలె ఉ. రా 7 395

సీ. చెలువ గట్టినచీర మొలఁగొంతఁ గట్టి యా సగముపై వల్లెవాటుగ నమర్చి . వైజ 2 45.

వల్లెవేయు స క్రి (‘‘ వల్లె^{1}) మరలమరల పఠించు.

ఉ మెల్లన వానిడగ్గఱి సమేలపు మాటలు వల్లెవేసి నీ, యుల్లసితాంఘ్రిపద్మముల గొప్పన చేసెద నేల చింతిలన్ . . తపతీ. 3 62

వల్లే = వల్లె అవ్య అంగీకారార్థకము

క అని యానతియ్య వల్లె, యనుచు నుశీనరధరావరాగ్రణి ప్రమదంబును జెంది కవిజ. 3 24.

వల్వము = వలువ వి వస్త్రము

గీ పసుపుఁబొడి తోలువల్వంబు నెసక మెసఁగ, ఆము 6 6

(శ. ర. వేదం. పా, ‘‘తోలు పళ్ళంబు’’ వావిళ్ళ పా, ‘‘తోలు వల్వయు,’’ వ్రాతప్రతి. పా.)

వళంద వి ఒకానొక పట్టణము

గీ ఈడము వళంద బందర యింగిలీషు, కలము మొదలైన పేఁటల గారలెల్ల సౌరభద్రవ్యములు జేర సారమాడఁ, బిలువనంపిరి తమ తమ పేఁటలకును హంస. 1. 112.

వళాగ్రము వి. ఒకజాతి వక్క, క్రముక భేదము. (శ. ర.)

వళావళి వి. కుతూహలము, వేడుక

ఉ అంబురుహాక్షి నాసిక నిజాన్వయ శత్రువుఁ జంపక ప్రసూనంబుఁ గరంబు గెల్చుట మనంబునఁ బెట్టి తదీయపార్శ్వయుగ్మంబున నిత్య

http://teluguthesis.com/index.php

సేవకతఁ గ్రాలెడు నీతుణతార కాఖ్యరో, లంబ కదంపతుల్ పెను వళావళి నెంతయు సంభ్రమించుచున్. ప్రభా 2. 70

2. విజృంభణము

చ అళులకు డాఁగుటో హాల హాలాహల భీకర మత్తకోకిలా, వళులకు డాఁగుటో విపులవైరి మదాళుల నేయుని వ్వళా, వళులకు డాఁగుటో ... భామను 3 26

సీ కినిసి మాటలు నేరవనుచు శిక్షించితే చిలుక కేటికి వళావళి యొనర్ప ... వేం పంచ 4. 173

3 చప్పుడు, ధ్వని

సీ అంచనేతెంచు రాయంచజాడ నదల్చు కళుకు టందెల వళావళులతోడ .... ఇందు 3 27

వళుకు వి 1 తగవు, వివాదము

చ చిలుకకు మావికిం బగలు సేయకురే లత కూనలారవే, వళుకులు వచ్చు మీఁద బలవంతుఁడు కంతుఁడు . కకు 1. 130.

ద్వి మనవారి వళుకు సమ్మతిని తీర్చెదను ద్వి. పరమ 6. 477

2 అపవాదము.

గీ చుట్టముల కెల్ల వళుకులు గట్టి యురక, ప్రజకు బందెలు గొల్ప గఁ బ్రౌఢుఁడీవు, పాములకుఁ బాలు పోసినపగిది నీకు, మేలు చేసినఁ బొమ్మింకఁ జాలు భద్ర శేష 3 192.

వ. ఎదురువారలు బలిమి వళుకులు వైచి పంతముల కొలారిక లంపెడి జిత్తులును ... ప్రబంధ. 1. 78.

3 మోసము

ద్వి. ... అమ్మోని వల్లభుఁడు, దిచ్చరి యగునట్టి దీని మాటలకు, వచ్చెనా నిలువెల్ల వళుకుల పుట్ట ... ద్వి పరమ 4. 337 పొ

సీ. అనుమానమైన వాఁడర్థంబు లిచ్చిన వళుకుగా నెంచు విశ్వాసపడఁడు ... నీతి. 76.

విశే. వదులైనది

సీ. సెట్టి చేతంగాని చేతడియారదే ముక్కెర వదిలమే. ముకురవదన, యొరవుల సొమ్ము వారిడి వది వళుకింత యిటుల చేవీత్తకే చటుల నయన, నీమీఁది చూపె మన్నె కొమాళ్ళ కొకవింత గుట్టుతో నుండవే కుందరదన రావి. 6 66.

వశ సం. వి అ. స్త్రీ. 1 స్త్రీ, ఆఁడుది. 2. భార్య 3 కూఁతురు 4 భర్తతోఁ బుట్టినది ఆఁడుఁబడుచు, ననంద. 5 ఆవు 6. గొడ్రాలు, వంధ్య 7. గొడ్డావు 8 ఆఁడేనుఁగు, కరిణి.

వశంవదుఁడు సం విశే. (అ అ అ) విధేయుఁడు, లోఁబడినవాఁడు

వశక్రియ సం. వి. అ స్త్రీ జయించుట, లోబఱుచుకొనుట.

వశగ సం. వి ఆ స్త్రీ విధేయురాలగు భార్య, చెప్పినట్లు చేయు పెండ్లాము

వశగుఁడు సం విశే (అ అ అ) విధేయుఁడు, లోబడినవాఁడు

వి అ పుం భృత్యుఁడు, సేవకుఁడు

వశమగు మి అ క్రి సమర్థమగు

వశముగావు=సమర్థములుగావు.

క. వినుమలుక వొడమి మిక్కిలి, కనుదెఱచిన త్రిపురవైరికై వడియీ యర్జునునందుఁ దోఁచుచున్నది, మన మొనలున్ వశము గావు మరలుపు మింకన్ . . భార భీష్మ 2 93

వశము సం విశే. (అ ఆ అ.) 1. లోఁబడినది, స్వాధీనమైనది (సమాసాంతమునందు) 2 విధేయమైనది, చెప్పినట్లు చేయునది 3 మచ్చిక చేయఁబడినది. పెంచఁబడినది 4 మంత్రతంత్రాదులచేత వశము చేసికొనఁబడినది 5. శక్యము

క శ్రుతివిహితకర్మజాత, స్థితియోగ్యుఁడవైన నీకుఁ జేయఁగ వశమే, యతిలోకజ్ఞాన సమన్విత యతిజన కృత్య మటు వివేకింపు మెదఱ్ . భార శాం. 1 61

వి. అ. పుం. స 1 ఇచ్ఛ, కోరిక 2. ప్రాబల్యము, ప్రాభవము, స్వాధీనత, లోకువ, లోఁబడుట 3. మచ్చికయగుట. 4. పుట్టుక.

పుం. వేశ్యాగృహము.

వశవర్తి సం. విశే. (న్. నీ. న్.) విధేయుఁడు, లోఁబడినవాఁడు.

విశే. పుం. భృత్యుఁడు, సేవకుఁడు.

వశానుగుఁడు=వశవర్తి సం. విశే. (అ. ఆ. అ.)

అ. పుం. భృత్యుఁడు, సేవకుఁడు.

వశి సం విణ (న్ సి న్) 1 ప్రాబల్యము గల వాఁడు 2 ప్రాభవము గలవాఁడు, లోఁబడిన వాఁడు, విధేయుఁడు 3 ఇంద్రియ నిగ్రహము గలవాఁడు, ఇంద్రియములు జయించినవాఁడు

వి ఇ. పుం 1 లోఁబఱుచుకొనుట, వశపఱుచు కొనుట 2. మంత్రించుట. న పరతంత్రత

వశితము సం విణ (అ ఆ అ) ఉత్తది, శూన్యమైనది

వశిత సం వి. ఆ స్త్రీ 1. లోఁబఱుచుకొనుట, స్వాధీన పఱుచుకొనుట, మంత్రముచే వశపఱుచుకొనుట

వశిత్వము=వశిత సం వి అ న

వశిని సం వి ఈ స్త్రీ. శమీవృక్షము, జమ్మిచెట్టు

వశిరము సం వి అ పుం ఒక దినుసు మిరియము న. సముద్రపు టుప్పు,

వశీకరణము సం. వి అ న 1. లోఁబఱుచుకొనుట, మంత్రాదులచే వశము చేసికొనుట. 2. ఆకర్షించు సాధనము లేక మరులు కొలుపు సాధనము

వశీకరించు సం స. క్రి లోఁబఱచు, స్వాధీనము చేయు.

ద్వి ఆరయ సజాతీయులగు వారిచేత, చిరజీవ తతుల వశీకరించెదను . ద్వి పరమ 1 25 ఠా

వ ఇట్లు వశీకరించి యందఱం గళింద కన్యా తీర కాంతారంబుల కెలయించిన . హరి పు 8. 13

వశ్య(శ.) సం వి. ఆ స్త్రీ విధేయురాలగు భార్య.

వశ్యము సం అ అ. న. లవంగము

వశ్యుఁడు సం విణ (అ. ఆ అ) 1. వశము చేసి కొనఁ దగినవాఁడు, లోఁబఱుచుకొనఁ దగినవాఁడు 2 లోఁబడినవాఁడు, విధేయుఁడు

వి అ. పుం సేవకుఁడు, భృత్యుఁడు

వశ్యౌషధము సం వి అ న పెట్టుమందు (శ ర)

వషట్కారము సం వి అ పుం వషట్ అని యుచ్చరించుచు హవిస్సును హోమము చేయుట

వష్క(స్క)యము సం వి. అ పుం ఏఁడాది యీడు గల దూడ, తఱపిదూడ,

వష్క(స్క)యి(య)ణి=బష్కయిణి

సం. వి ఈ స్త్రీ. చిరకాలముక్రిందట నీనిన యావు, తఱపి దూడగలయావు

వస¹ వి (సం వచా) ఓషధీ విశేషము, ఉగ్రగంధ (వృ వి)

చ . తేజవరాలు చెక్కుఁ గీ,టిన వసవల్చు బాలకుఁడు డెందమునం గలఁగంగ నేర్చునే .. నైష 1 17

క . చెక్కడిచిన వసరాలెడు, నిక్కము వాకొలుతలకు నిలువఁగఁ గలవే ... విక్ర. 6 88.

గీ బిట్టు మొరసెదు వస త్రాగినట్టు ... సీతా 3 29

(వ్యవ) వసత్రాగిన పిట్ట

వస²=వసము విణ వశ్యము, వశము. (సం. వశః)

క .. అలిగంగ నిసుక నెప్పటి,వలె ఘటముం జేయఁ బోయి వసగాకున్నన్ ... దశా 6 77

క తన కా స్త్రియైన తానము, లనియని వసకాక కాఁక నతివిహ్వలుఁడై, మునియున్న ... సమీర 6. 218

ద్వి రసికుండ వేనియు వసదక్కి యాత్మ, నుసిలిన మఱిమీఁద నోరెత్తఁ గలవె . . పండితా. పురా 114. పా

వస సం వి ఆ స్త్రీ 1 మజ్జ, క్రొవ్వు, కరఁగిన క్రొవ్వు 2 మెదడు, మేదస్సు

వసంత వి. రాగవిశేషము

సీ గౌళనారాయణ గౌళవసంతవరాళి పున్నాగవరాళి శంక, రాభరణము... రామక్రియయు మేళ రామక్రియ వసంతసామంత శుద్ధ వసంత మధ్య, మాదులు. ప్రబంధ 1 96.

వసంత కుసుమాకరము సం వి అ. పుం. ప్రమేహములను బోఁగొట్టెడి యౌషధవిశేషము

వసంతగంధము సం. వి అ పుం తుంగవృక్షము (శ్రా ని.)

వసంతఘోషి సం. వి న్ పుం కోకిలము, కోయిల. (శ్రా ని)

వసంతజ సం వి ఆ స్త్రీ 1 వాసంతి, మాధవీలత, బండి గురివెంద (వృ వి) 2. వసంతోత్సవము.

వసంతతిలక సం వి ఆ. స్త్రీ (ఛంద) ఒకానొక వృత్తము.

వసంతతిలకము సం వి. అ న (ఛంద) వృత్తభేదము ప్రతిపాదమునను వరుసగా త, భ, జ, జగణములు రెండు గురువులును పదునాలు గక్షరములునుగల యొకానొక వృత్తము

http://teluguthesis.com/index.php

వసంతదూత నం వి అ పుం 1 కోకిలము 2 చైత్రమాసము, 3 హిందోళ రాగము (దీనిని శిశిర వసంత ఋతువుల సంధిని పాడుదురు) 4 చూతము, మామిడి చెట్టు

వసంతదూతి నం వి ఈ స్త్రీ 1 పాటలీవృక్షము 2 ఆఁడు కోకిల 3 మాధవీలత, బండి గురివెంద తీఁగ.

వసంతద్రుమము నం వి అ పుం ఆమ్రవృక్షము, మామిడిచెట్టు.

వసంతపంచమి నం వి ఈ స్త్రీ మాఘశుక్ల పంచమి.

వసంతబంధువు నం వి ఉ. పుం మన్మథుఁడు

వసంతము వి. పసుపు సున్నము కలిపిన యెఱ్ఱని జలము

రగడ .. సతతమును గంధపు వసంతములుఁ బంతములు, వ్రతులకును నయ్యె రసవంతములు కాంతములు .. రాఘ 2 6

క. అంతట నాగసరంబుల, నింతులు తానముల మిగుల హెచ్చింపుచు సామంతము పరవన్ బువులువ, సంతములోను గనుఁగొనుచుఁ జనుదే మఱియున్ యయా 4 158

సీ. మొవమున కెగయు చన్గవపైని నునుమోవి తళుకు గుంకుమవసంతములు చల్ల దశా. 2 278

జ వసంతములాడు.

వసంతము నం వి అ పుం. 1 చైత్రవైశాఖ మాసాత్మకమైన యొకానొక ఋతువు 2 (సంగీ) రాగవిశేషము 3. అతిసారము, రోగ విశేషము

వసంత(మా)ములాడు అ. క్రి (వసంతము+ఆడు) వసంతము చల్లుకొను

చ . ఇందఱము ధన్యులమైతి మటంచుఁ బుట్టముల్, చపలతఁ ద్రిప్పి పువ్వుల వసంతములాడుచుఁ బాడుచున్ గత,త్రపులయియాడుచుం బ్రజలు దద్దయుఁ బండుగ సేసిరెల్లెడన్ ... భాగ. 9 318

స క్రి చల్లుకొను

గీ తగవుదప్పని జగడమీ తరుణులందు, నూటివడె మేలుమేలని జోకఁ జెలులు, సరసమాడంగ విరుల వసంతమాడి,రా లతాంగులు పంకేరుహాకరమున. కవిరా, 4 98,

(వసంతము, పారాణి కలిపిన నీరు వివాహాది శుభములందుఁ బరిహాసార్థము వసంతము చల్లుకొనుట యాచారము)

మ కటి,స్థలిపై వేవలి మొగ్గ వ్రాలనడుగుల్ చండింప నేత్రాంబుజం,బులు గన్నీట వసంత మాడ నరిగెం బూఁబోఁడి ఖేదంబునన్ ... సారంగ 3. 44.

(ఇట స్నానముచేయుట అనిభావము)

వసంతయోధుఁడు నం వి అ పుం. మన్మథుఁడు.

వసంతవిలాసములు నం అ పుం వి బ వస్త్ర విశేషము

వ . నాగ బంధంబులును బూజాబంధంబులును జలపంజరంబులును కామవరంబులును ... ద్రౌపదీ స్వయంవరంబులును ... వసంత విలాసంబులును రత్న కీలితంబులును ... ధరియించి ద్వా 8 206

వసంతసఖుఁడు నం వి అ పుం మన్మథుఁడు

వసంతావతారము నం వి అ పుం వసంత ఋతువు రాక, వసంతప్రారంభము

వసంతుఁడు నం వి అ పుం 1. మన్మథునికి సహచరుఁడుగా నెంచఁబడెడు నొకదేవుఁడు 2 నాటకములందు విదూషకుని మాఱుపేరు

వసతి నం వి ఇ ఈ స్త్రీ 1 వసించుట, ఉనికి. 2. వాసస్థానము, ఇల్లు. 3 ఆస్పదము, స్థానము 4 శిబిరము, మార్గమధ్యమున నాఁగెడి బస. 5 రాత్రి 6 జైనమఠము

వసథము నం. వి అ న 1. బస, మార్గమధ్యమున ఆఁగెడు చోటు

2 పిట్టగూడు

వసది వి (నం వసతిః) బుద్ధాలయము

ద్వి అరయ నేకాంత రామయ్య శాపమున, సది వబ్బలూరి వసది గూలినట్లు . పండితా మహిమా 257

ద్వి వసదులన్నియు వచ్చివైసించెగాదె .. బస. వు 144. పా 15 పం.

వసనము నం వి. అ. న. 1. వసించుట, బస చేయుట.

http://teluguthesis.com/index.php

2. ఇల్లు, గృహము 3. బట్టలు ధరించుట. 4. వస్త్రము, బట్ట. 5. స్త్రీకటిభూషణము, మొలనూలు మొ.

వసనాభి వి విష విశేషము. వత్సనాభి (బ్రౌ ని.)

వసపడు అ క్రి (వసము+పడు) శక్యమగు

క. వసుధం బుత్తరదిశ దు,ర్వ్యసనము సైతమును దండ్రి వారించుటకున్, వసపడదంట మఱి రాజ్య, వ్యసనము వారింప నెంత వాఁడెవ్వాఁడున్ ఆము 4 192.

వసపోవు అ క్రి (వసము+పోవు) శక్యమగు, వశమగు.

సీ. పవిచేత వసపోనిదివిజేంద్రరిపుతపోవితతికి నిది గదా వేఱువిత్తు .. చం రా 3 45.

మ. ... ఎదిరింపన్ వసపోక భీతిలిరి దేవేంద్రాదు లుర్వీశ్వరా ... ఉ రా 4. 326

సీ. వడిగాలి వడినిల్వ వసపోక బలితంపుసరిపెణల్ దువియ వేపరక నిగుడు ... శుక. 1. 170

(దీనికిఁ బ్రాయికముగా వ్యతిరేకార్థమునందే ప్రయోగము కానవచ్చుచున్నది)

వసము=వస² (సం. వశ) 1 వి అధీనము

ద్వి. కసిమసంగిన శత్రుగణముల నాముని, వసము చేయుచు బరవసము చూపుచును .. ద్వి పరమ. 6 465. పొ.

వ. వల్లియలువైచి కోడెలం బట్టి పెనచి కారూళ్ల జట్టి కాఱులకు వసంబుచేయు బరవసం బెసంగ . హరి. పూ. 5. 142.

సీ. వెనరాహుతులతోన వసమఱిహాయములు గెడసి యొయ్యెడలను బుడమిఁ గప్పె . భార. అర. 6 225.

(వసమఱు=స్వాధీనత తప్పు)

క. అసురజవని కడునార్తిని, వసమఱి యుట నేయఁదగునె వాసవ యనఁగా . . హరి. పూ 1. 86

చ. తరుణియొకర్తు కంఠమునఁ దాల్పఁగఁ దావ సమేదిహారముల్, కరములయందుఁ బూని పతిఁ గన్గొనవచ్చె రయంబుమై... కవిక. 3 152.

2. శక్యము

క. అసమాలంబమశబ్దము,రసగంధస్పర్శరూప రహితంబగుటఁ, బసరించు నింద్రియములకు, వసంబుగాదొందఁ బరమవస్తువు పుత్రా. భార శాం. 4 174.

మ ...కుమతధ్వాంతార్క బింబంబుదు,ష్ప్రసహం బెవ్వని చక్రమట్టి హరికిం బ్రత్యర్థియై నిల్వఁగా, వసమే యెంతటివానికిన్ వెఱతు నవ్వైరస్యముం బూనఁగన్ హరి. పూ 3 215.

గీ . దుసికిలఁగఁ గాదె సవరింప వసముగాక, పుష్పబాణుని చెఱకువి ల్పొడమిఁ బడియె ఆము 2 65.

జ . వసపడు, వసపోవు.

వసల(లా) వి కొయ్యకు అదుకు వేసెడికొయ్య (శ ర, వా)

వసార(రా) వి పంచోది. (శ. ర వా)

వసాచ్ఛట సం. వి. ఆ స్త్రీ మెదడుముద్ద

వసాఢ్యము సం వి అ పుం. శిశుకము, ఒకజాతిచేప.

వసాపాయి సం వి న్ పుం. కుక్క

వసి¹ వి. 1 కొనచెక్కినకొయ్య, కొయ్య.

ఆ ఉరులు జిగురుగండె దెరలును బోనులు, వారు వారెవలును వసులుగనులు మిళ్లువలలు పేట్లు గోళ్లు దీమంబులు, నాదిగాఁగఁ దెచ్చిరాటవికులు. పి. శకుం 1. 116

సీ. వసులుగనులుపోగు వాఱువెంద్రుక త్రాళ్లు బలువిండ్లునమ్ములు బల్లెములును ... హరిశ్చ 2. 6.

సీ. వెస అంపమున నిడ్డ వసిగఁ గొన్నిటిని సుమంతలుగా మఱుమాడియాడి ... భార విరా 5 35

2. మొనమీఁదుగా నాఁటిన మేకు

చ. లసికిరి జోదులగ్గలికలగ్గల కెక్కినఁ గుంతపంక్తి లన్, వసుమతిఁ గూల్పయున్ గదల వైచియు గత్తుల వ్రక్కలించియున్, వసుల వధించియున్ ముసలవర్గములం బడ మోది వాలుకల్, మః లకవేసి వంచియును మందులతిత్తులు గాలి వైచియున్ రావి. 5 31.

సీ. . వసిగసిమేనక వసుధకంటు

గీ. . . భేద నామంబులగుచు శోభిల్లుచుండు ఆం భా 2. 218

3 ముల్లు.

http://teluguthesis.com/index.php

సీ ములు వపియనఁగను జెలఁగుఁ గంటక సంజ్ఞ .. ఆం. భా 2 38

ఆ విరహిణీజనంబు వీఁడెపో నొప్పించు వసుల మూట యిట్టి వానిఁ బట్టి, పగలు తీర్తమంచుఁ దొగ జేనిఁ బొంతురు, నగరి సౌధశృంగనలిన ముఖులు 'రామా 1 143

4 ప్రాపు, ఆశ్రయము, అవలంబము

క. చెందిన తత్పుణ్యము వసి,గం దరుణీయుండు మింకఁ గల్పతుయమో, నందాక బ్రహ్మ లోకము, వం దవ్యయదివ్యసుఖసమన్విత వగుచున్ ... ఖై. శ్రీరంగ 4.793

ఆ: వసికొయ్య

వసి² విశ మిక్కిలి. (వాడు, వాఱు, తాఁకు మున్నగు వానికి ముందుఁ గానవచ్చుచున్నది.)

క బెడిదమగు నెండసోఁకునఁ, దొడిమలు వసివాడి నవలు దొరఁగె లతల నెల్లెడ .. పారి 4. 19

క. ఒడలు వసివాళ్లు వాడన్, వెడయూర్పు నిగిడ్చ . సారంగ 2. 216

జ వసియాడు, వసియార్పు, వసివాడు, వసి వాళ్లు, వసివాళ్లువాడు

వసి³ వి (సం వశము) ఉత్సాహము, పూనిక

వ ... ఇవ్విధంబున న య్యూర్వసియు వసి మాలఁ జెనంగి .. హర 7 134

ద్వి వసిగుర్చు కృతులు వా వడ్లను బెరుగు, బిసుగు చందపు బిలిబిలికృతుల్ కృతులె పండితా దీక్షా 6. పా

జ వసిగొను

వసి సం వి ఇ పుం. 1. వస్త్రము, బట్ట 2. వాస సానము ఇల్లు 3. ఉనికి

వసి(యి ంచు సం. అ క్రి ఉండు, వడు

క. వినుచిల్ల యిడిన యాయుధ,మును విషలిప్తమగు శస్త్రమును నెట్టి యమి,త్రునిపై వైవఁ బ్రయో గిం,చిన నరపతి నరకమున వసించు నృపాలా భార శాం 2. 420.

ద్వి. ఆపురి నెలకొనిచిరార్థములు, వసియించి యటమీఁద వసుధపైఁ గలుగు, నసమాస్త్ర గురుని దేహములుఁ దీర్ఘములుఁ, గనుఁగొంచు . ద్వి పరమ 3 171.

ద్వి బసవేశ్వరుండు నశ్వాలుని యంద, వసియించి సత్యంబు వరదుఁడై యునికి ... పండితా పురా 168. పా.

వసికొ(గొ)య్య (వసి+కొయ్య) వి కొనచెక్కిన కొయ్య.

సీ. పందిళ్ళు వెట్టించి పైఁగొమ్మ లెగయించి గుండు దూలము వసి కొయ్యఁ గూర్చి . . ఉ హరి 2 92

సీ మసక తిత్తులు తుంగకసవు చాపలు వసి గొయ్యలు జనప మోకులును వలలు ... చెన్న 2 204

వసిగొను అ క్రి (వసి³+కొను) పూను, ఉత్సహించు.

ద్వి వసిగొని హరియు దేవతలు నెత్తంగ, వెసనోపి రేయక్ష వినిహిత తృణము . బస. పు. 6 899 పం.

ద్వి. కనవుమో పుత్తమాంగమున నుండియును, వసి గొని పై మర్లఁ గసవు క్రిందటను, వరదనారగ మీఁద వానయుఁ గురియ . పండితా దీక్షా 50 పా.

ద్వి బసవతీర్థం బేఁగు పరస యనంగ, వసిగొని యిటఁ గ్రిక్కిఱిసి వచ్చువారు ... బస పు. 2 145

వసితము సం. విశ (అ ఆ అ) 1 ధరింపఁబడినది 2 నివసించుచున్నది. 3 నిలువచేయఁ బడినది (ధాన్యాది)

వి అ న నివాసము, ఇల్లు

వసియాడు (వసి²+ఆడు అ క్రి. మిక్కిలి తిరుగు

సీ వ్రచ్చి వందఱలాడు వాహరిపులఁ .

గీ. జేసి వసియాడు శశములగుంపుకుఱికి, చించి చెండాడు కణుజుల . దుష్యంత భూవ .. పి శకుం 3 12.

వ . వసియాడు చిన్ని యడుగులతో . ఉ రా. 4 221.

వసియార్పు వి (√ వసియాడు) మిక్కిలి యాడించుట

మ జిగురంబళ్ళ పెనంబులున్ దిలరస స్నిగ్ధోష్ణ కుంభంబులున్, పొగ బాణంబులుఁ జిచ్చుబుడ్లు వసి యార్పుందారు ఖండంబులున్ ... రంగా, ౩. 33.

http://teluguthesis.com/index.php

వసిరము సం వి అ న సముద్రపుటుప్పు

వసివాఁడు అ. క్రి (వసి² + వాడు) మిక్కిలి వాడు

క. ఏవంవిధఘనసాత్త్విక, భావావృతి నా లతాంగి భావోదిత లజ్జావనతానన నీరజ, యై వసి వాడంగఁ జెలులు హాసోన్ముఖులై చంద్రా 5. 28

చ చెదరిన ముంగురుల్ తరుచు చెమ్మటఁ దోఁగిన తళ్కుఁ జెక్కులున్, వదలిన కప్పుఁ గొప్పు వసి వాడిన మే నొకయింతజాఱు పయ్యెద యసియాడు లేఁగవును నిట్టటుఁ దొట్రిలు పద్ద్వయంబుఁ బెల్లొదవెడి యూర్పులుఁగల తలోదరిఁ గన్గొని రాముఁడిట్లనున్. ఉ రా 6 65.

ఉ తేలెడు కన్నుదోయి వడదేరెడు ముద్దు మొగంబు సారెఁ గ్రై వ్రాలెడు గొప్ప కొప్పు వసివాడెడు నన్నువ కౌను కాఁకలం, దూలెడు లేఁతమేను నయి తొట్రిలు నమ్మగనాలి .. పాండు 3 65

వసివాళ్లు వి బ (√ వసివాడు) మిక్కిలివాడటలు

గీ కందకుండంగ వసివాళ్లు జెందకుండ, వాఁగల కుండఁగ శిఖరులు దగలకుండ, ననుచ ఁతి రాజ పూజనాయత్త చిత్త, కలనఁ బుష్పోపచయసము త్కంఠలగుచు చంద్రా 4. 233.

సీ. లివహత్తి బిగికౌఁగిలింతల వసివాళ్ళఁ గనుపట్టు నెమ్మేను గప్పి కప్పి ఉ. హరిశ్చ4 49

వసివాళ్ళ(ళులు)వాడు (వసివాళ్లు + వాడు) అ క్రి మిక్కిలివాడు

క. వసివాళ్లువాడి యప్పుడు, వసంతసమయంపు టెండవలనన్నెటివోఁ, గనుగందలు గందిన నవ, కుసుమలతికవోలె మిగులఁ గోమలి యొప్పెన్. కళా. 4. 106.

మ ... అప్పుస మెవ్వాఁడో యొకండు రాత్రి సురతప్రౌఢిం దనుం దేల్చినన్, వసివాళ్వాడుచు వచ్చుచున్నయది కర్ణాటాంగనఁ జూచితే .. క్రీడా 1. 86,

సీ. క్రొవ్విరులెనఁగి , వీఁగారుచముఁగవ ప్రేఁగునఁ గొఁటీగవడువసివాళులు నాడుచుండు ... కు సం 8 9.

వసి(శి)ష్ఠుడు సం వి అ పుం బ్రహ్మమానస పుత్త్రులలో నొకఁడును, సూర్యవంశపు రాజులకులగురువు నగు ఋషీశ్వరుఁడు, (సప్తర్షులలో నొకఁడు)

వసుంధర సం వి ఆ స్త్రీ భూమి.

వసు(సూ)కము సం వి అ పుం 1. అర్కవృక్షము, జిల్లేడు చెట్టు 2 అగిసె చెట్టు

న 1 సముద్రపు టుప్పు 2 భూమి నుండి త్రవ్వి తీయఁబడిన యుప్పు

వసుకీటము సం వి అ పుం. బిచ్చగాఁడు, యాచకుఁడు.

వసుద సం. వి ఆ స్త్రీ భూమి

వసుదేవత సం వి. అ స్త్రీ 1 ధనిష్ఠానక్షత్రము 2 నవమీ తిథి, పక్షములలోఁ దొమ్మిదవ దినము ఇట్లే వసుదేవ్య

వసుదేవుఁడు సం వి అ పుం యదువంశస్థుఁడైన శూరుఁడను నతని పుత్రుఁడును, శ్రీకృష్ణుని తండ్రియునగు క్షత్రియుఁడు (కుంతీదేవి సోదరుఁడు.)

వసుధ సం వి ఆ స్త్రీ 1 భూమి 2 నేల, ప్రదేశము

వసుధాధరము సం. వి. అ. పుం పర్వతము, కొండ.

వసుధాధిపుఁడు సం వి అ పుం రాజు, పుడమిఱేఁడు

వసుధానగరము సం వి అ. న వరుణుని పట్టణము

వసుప్రభ సం వి ఆ స్త్రీ అగ్నిహోత్రుని సప్తజిహ్వలలో నొకటి.

వసుప్రాణుడు సం వి అ పుం అగ్ని ,

వసుమతి సం వి ఈ. స్త్రీ భూమి,

వసులు అ క్రి తొలఁగు, అపసరిల్లు (శర) ఇ. వసుల పాతర

వసులపాతర వి (వసులు + పాతర) ఒకజాతి పందెపు కోడిపుంజు (ఆ పుంజులవంటి వారు)

గీ వసులపాతరలై వీరుసులనీయరు...సారంగ. 2 127

(ఇట "వసులపాతర" వంటివారు. అని భావము)

వసువు సం విబ (ఉ) 1 మధురమైనది. 2 ఎండినది.

వి ఉ న. 1. ధనము 2. రత్నము 3 బంగారము 4 నీరు 5 పదార్థము, ద్రవ్యము 6 సైంధవ లవణము 7 వృద్ధియనెడి మందు దినుసు 8 ఒకజాతి సీమ చిక్కుడుగింజ

http://teluguthesis.com/index.php

పుం. 1. ఎనిమిది సంఖ్య 2 కుబేరుఁడు 3, శివుఁడు 4 అగ్ని 5. వృక్షవిశేషము, అగిసెచెట్టు 6 మడుగు, జలాశయము 7. కళ్లెము 8 పలుపు 9 ఉరిత్రాడు 10 కిరణము. 11. సూర్యుఁడు ఐ అష్టవసువులు ఆపుఁడు, ధ్రువుఁడు, సోముఁడు, ధరుఁడు, అనిలుఁడు, అనలుఁడు, ప్రత్యూషుఁడు, ప్రభాసుఁడు అనువారు

స్త్రీ 1 కిరణము 2 ప్రకాశము, కాంతి 3. వృద్ధి యనెడి మందు దినుసు

వసుశ్రేష్ఠము సం వి అ న 1 మేలిమి బంగారము. 2 వెండి, రజతము

వసుషేణుఁడు సం వి. అ పుం 1 విష్ణువు 2 కర్ణుఁడు

వసూర సం. వి అ స్త్రీ లంజె, అంకులాఁడి.

వసూలు వి (త హిం వసూల్, క వసూలు) జేమ, పోగుచేయుట. (శ ర, వా,)

వస్కరాటిక సం వి అ స్త్రీ వృశ్చికము, తేలు.

వస్తము సం వి. అ. న వసతి, నివాసము

పుం ఛాగము, మేఁక

వస్తాదు వి. 1 జెట్టి.

సీ బిరుదు వస్తాదులఁ జేర్వేర నాడాడ ముస్తాదుగా నిల్వఁ గుస్తరించి ... రంగా 2 198

2. ఉపాధ్యాయుఁడు, యజమానుఁడు (శ ర)

జ. వస్తాదుతనము

వస్తాదుతనము వి (వస్తాదు+తనము) బంటుతనము.

గీ. రవివికసనంబు లేనట్టి దివస మేల, ధైర్య మొదవని వస్తాదుతన మదేల. వేణు 42.

వస్తి సం వి ఇ స్త్రీ. 1 వసతి, నివాసము 2 పొత్తికడుపు 3 పొత్తికడుపు చుట్టు నుండెడి యస్థిపంజరము, వస్తికము 4. మూత్రాశయము, ఉచ్చతిత్తి 5 చిమ్మన గొట్టము

వస్తిమలము సం. వి అ న మూత్రము

వస్తిశోధనము సం వి అ న మూత్రాశయమును శుద్ధిచేసెడి మందు, మూత్ర వర్ధకమైన మందు.

వస్తుకవిత సం. వి అ స్త్రీ వర్ణింపఁబడు వస్తువు కన్నుల కగపడునట్లు చేయు రచనా విశేషము

క. భారవియు వస్తుకవితను, భారవియును బరఁగి రుదయపర్వతశిఖరా, గ్రారోహణేంద్ర కీలన, గారోహణ వర్ణనల జనారాధితులై కు సం 1. 20

వస్తురచన సం వి అ స్త్రీ శైలి, అంశముయొక్క కూర్పు, ఫక్కి

వస్తువు సం వి ఉ న. 1 సత్యపదార్థము, నిజమైన పదార్థము 2. పదార్థము 3 సొత్తు, ధనము. 4 తత్త్వము, స్వభావము 5 వస్తుసాధనము, కారణము 6 నాటకము నందలి యితివృత్తము, కథాంశము 7 వస్తుసారము 8. కల్పన, పన్నుగడ

వస్తూపమ సం వి అ స్త్రీ ఉపమాలంకార భేదము, ధర్మలుప్త

వస్త్యము సం వి అ న ఇల్లు, గృహము

వస్త్రకుట్టిమము సం వి అ న 1 పటగృహము, డేరా 2 గొడుగు

వస్త్రగృహము సం వి అ. న పటగృహము, డేరా.

వస్త్రగ్రంథి సం వి. ఇ పుం నీవి, పోఁకముడి

వస్త్రనిర్ణేజకుఁడు సం వి అ పుం. బట్టలుతుకువాఁడు, చాకలి

వస్త్రపుత్రిక సం వి అ స్త్రీ ఆటబొమ్మ

వస్త్రపూతము సం. విశే (అ అ అ) గుడ్డతో వడియఁగట్టఁబడినది, వస్త్రగాలితమైనది

వస్త్రభేదకుఁడు సం. వి అ పుం. బట్టలు కుట్టువాఁడు, కుట్టుపనివాఁడు

వస్త్రభేది=**వస్త్రభేదకుఁడు** సం. వి న్ పుం

వస్త్రము సం వి అ న 1 బట్ట, వలువ 2 దుస్తు, ఉడుపు

వస్త్రయోని సం. వి ఇ. పుం వస్త్రములకు సాధనమైన దూది, ఉన్నె, పట్టు మొ

వస్త్రరంజనము సం వి అ న కుసుంభము, రంగు (వాచ)

వస్త్రాంచలము సం వి అ పుం చీరచెఱఁగు, బట్ట యంచు ఇట్లే వస్త్రాంశము.

వస్త్రాగారము సం వి అ. పుం న. 1. పటగృహము, డేరా 2. బట్టలయంగడి (విల్యమ్సు)

వస్త్వభావము సం వి అ. పుం 1 సత్యములేమి, యాథార్థ్యము లేకుండుట

http://teluguthesis.com/index.php

వస్ననము సం వి. అ న కటిభూషణము, మొల నూలు, ఒడ్డాణము మొ.

వస్నము సం. వి అ న 1. కూలి 2 జీతము. 3. బత్తెము 4 ధనము 5 వస్త్రము 6 చర్మము 7 మృత్యువు, చావు
పుం న. మూల్యము, వెల

వస్నస సం వి ఆ. స్త్రీ స్నాయువు, నరము.

వస్నికుఁడు సం విణ (అ ఆ అ) కూలికిఁబని చేయు వాఁడు.

వస్వౌకసార సం వి ఆ స్త్రీ 1 ఇంద్రుని పురము, అమరావతి 2 కుబేరపురము, అలకాపట్టణము, 3. అమరావతికి లేక అలకాపురమునకు సమీపమునఁ బ్రవహించెడినది

వహా సం వి ఆ స్త్రీ, నది

వహంతము సం వి. అ పుం. 1 వాయువు, గాలి. 2. శిశువు

వహతము సం వి అ పుం వృషభము, ఎద్దు

వహతి సం వి ఇ పుం. 1 ఎద్దు 2 గాలి 3 మిత్రుఁడు, సలహా చెప్పువాఁడు.
ఈ స్త్రీ 1 నది.

వహతుఁడు సం వి అ పుం 1. బాటసారి, పాంథుఁడు.

వహనము సం వి అ. న 1 తీసికొనిపోవుట, మోయుట, 2 పోషించుట, బ్రోచుట 3 ప్రవహించుట 4. బండి మొదలగు యానము. 5 ఓడ, పడవ

వహము సం వి. అ పుం 1. మోయుట, తీసికొని పోవుట. 2 పోషించుట 3 ఎద్దుమూఁపురము, వృషభస్కంధము 4. బండి మొదలగు యానము 5 అశ్వము 6 వాయువు 7 బాట, మార్గము. 8 పదము 9. నాలుగు ద్రోణముల పరిమాణము 10. ప్రవాహము

వహి1 వి. 1. విధము.

ఉ పంటవలంతినోముగమి పంటవహిన్ రహిమించు వాని వ్రా,ల్గంటివడిన్ హరించి తెలుగంటి వజీరుల త్రుళ్లడంచెదన్ .. చం రా 5 56

చ గెలిచినగెల్పు లర్థితతికిన్ దిన మిచ్చిన యీవు లన్వహుల్, తలఁచిన విక్రమార్కు లోక లక్షయుఁ గర్ణులు కోటియుంగదా, కలిగిన నీడ వత్తురు విజ. వి. పీఠిక. 14.

సీ మకరవైఖరి వైరినికరంబు చెలరేఁగ వనజనాభుఁడు వార్ధి వహి వహించె — ఉ. రా 2 50.

2. ప్రసిద్ధి

ఉ. అన్వహమున్ బ్రవృద్ధమగు నంబుజనాభ పదారవిందభ,క్తి న్వహికెక్కుచున్ వసుమతీ సుర వంశవతంస మెల్ల వా,రు న్వినుతింపఁ బెంపెసఁగుఁ బ్రోది యొనర్చుచుఁ దల్లి తండ్రి వెం,దు న్వివిధానురూపతను దోహదభోజనపూజనాదులన్ పాండు. 2. 12.

ఉ లక్షణ లక్ష్యకోటి వదిలంబుగ మేటికవుల్ నుతింప శ్రో,త్రక్షమసంస్కృతాంధ్ర కవితా పదవిన్ వహికెక్కె శబ్ద వై,చక్షణిమించు నన్నని విశారదుఁడై తగు తిక్కయజ్వ .. వాల్మీకి. 1 11

రగడ .. మంచు ముంచుకొన మావులుస్రుకెక్కెన్, మంచినీళ్ళరుచి మహి వహికెక్కెన్ బహు, 2 13

వహి2 వి. (క ఒహి) లెక్క పుస్తకము 2. పుస్తకము (శ ర)

వహి(యి)ంచు సం స క్రి 1. మోయు.

క మహనీయ భవత్పదవీ, మహితుండై నహుషుఁ డేచి మదమున ధర్మ, స్పృహదక్కి తన్ను నిప్పుడు, వహియింపఁగ సన్మునీంద్రవర్గము బనిచెన్. భార ఉద్యో 1 195

2. పొందు, ప్రాపించు

క. విహతాశుండై లజ్జా,మహితత్వంబగు సాశదొఱఁగు మదితో సకల, స్పృహయును నెవ్వని యందును, వహింపని యతుల మైనవ్రతముం బూనెన్ భార శాం. 3 165

క చైతన్య శక్తి బురుష స,మేతత్వవిశేషమున వహించుఁ బ్రకృతి త,జ్జాత యగును బుద్ధి తదు,ద్భూత మహంకార మదియుఁ బొరయుం జిత్తున్ భార శాం 4 270

3 అవలంబించు

ఉ. ఏమెయినైన వంచన వహించి తొలంగుట మత్స మీహితం,బు .. భార విరా 1 177.

వహించుకొను (వహించు+కొను) సం అ క్రి. పక్షమవలంబించు.

http://teluguthesis.com/index.php

ఉ. ఏ నటు వేఁటఁ బోవఁ గని యిందులకున్ వెఱు
కావగింజ యంతైనను లేక చేయనగు నా తగు
నా యన కేఁతచేసెనే, వానికిఁగా వహించుకొని
వచ్చితివా సారఁగ 3 69

వహి(త్ర)కము సం వి. అ న ఓడ, పడవ.

వహే(హై)డకము సం వి అ పుం విభీతకము, తాండ్ర చెట్టు.

వహ్ని సం వి ఇ పుం 1. అగ్ని, అగ్ని దేవుఁడు. 2 జఠరాగ్ని. 3. నల్లజీడిచెట్టు 4. చిత్రమూలము 5. రేఫము 6 యాజకుఁడు

వహ్నికరము సం విశే (అ ఈ అ) 1. నిప్పంటించునది (గలకొనఁ జేయునది 2 జఠరాగ్ని వృద్ధి పొందించునది.

వహ్నికాష్ఠము సం వి అ న. దాహాగురువు, ఒక విధమగు అగురు చెక్క

వహ్నిగంధము సం వి అ. పుం 1 ధూపము. 2 గుగ్గిలము, యక్షురసము

వహ్నిగర్భము సం వి అ పుం 1. శమీవృక్షము, జమ్మిచెట్టు 2 వెదురు (వృ వి)

వహ్నిదీపకము సం వి అ పుం కుంకుమ పువ్వు.

వహ్నినామము సం వి న. పుం 1 నల్లజీడి చెట్టు, చిత్రమూలము (వృ వి)

వహ్నిబీజము సం వి అ న 1 బంగారము 2 నిమ్మచెట్టు, 3. జీరకము, జీలకఱ్ఱ. 4 రేఫాక్షరము

వహ్నిభోగ్యము సం వి అ న ఘృతము, నెయ్యి

వహ్నిమిత్ర(త్రుడు)ము సం వి. అ పుం వాయువు

వహ్నియిచ్చు మి అ క్రి అగ్ని సంస్కారముచేయు

క పలుమాఱును రామికిను,త్తలపడియెను దాన
నిట్టిదశ నతఁడొందెం, జెలియగుట నితనిదొక్కటికి,
నలఘువిధిన్ వహ్నియిచ్చి తది మేలకదా భార
శాం 3 515

వహ్నిరేతస్సు(ము) సం వి స్ పుం. బంగారము

వహ్నిరేతుఁ(తసుఁ)డు స. వి. అ పుం శివుఁడు.

వహ్నిలోహ(క)ము సం. వి. అ న 1 తామ్రము, రాగి, 2 కంచు, కాంస్యము (వా చ.)

వహ్నివర్ణము సం వి అ న. ఎఱ్ఱకలువ, రక్తోత్పలము.

వహ్నివల్లభము సం వి అ పుం. గుగ్గిలము.

వహ్నిశిఖము సం. వి అ న 1 కుంకుమపువ్వు. 2 కుసుంభము, ఒక విధమగు రంగు.

వహ్నిసంజ్ఞకము సం వి అ పుం చిత్రమూలము

వహ్నిసఖుఁడు సం వి అ పుం వాయువు

వహ్యము సం వి అ న 1 రథము, తేరు. 2 పాలకి, బండి మొదలగు యానము
విశే (అ ఆ అ) 1. వహింపఁదగినది, మోవఁదగినది 2. కొనిపోఁదగినది.

వహ్వా అవ్య ప్రశంసను దెలుపును అరరే, బళి అహహా

మ అరరే శౌరి బళీ ధ్రువుం డహహా భద్రా
శ్వుఁడు వహ్వా తలో, దరి ప్రహ్లాదుఁడు మేలు
వరాహ 8.93

వా

వా = వాయి వి (సం వాక్) 1 మాట

సీ. ఎదిరివా ఖండించు టిది దెప్పరము సుమ్మి జలగ
జంపులు జోగి జంగకాలము . హర 2. 51

2 నోరు

గీ వాకల దటంచు నెన్నేని వదరుచుండ, శిక్షఁ
జేయక యుంట యుపేక్షగాదె . వాల్మీకి.
3 23

క. నా పేరు శంభుమిత్రులు, వ్యాపారము విద్య
లెల్ల వనజాసనుఁడున్, నా పాటిగాఁడు ..
సుద. 2. 28

చ .. ఇప్పుడు నరుఁ గాంచి మీ రతని పోటును
తించుచు భీతి నిట్లు వా, విడిచి యనేక భంగిఁ
బృథివీపతి పీడఁడిఁ జేయు టొప్పునే ... భార.
విరా. 4 200

3 ఆహారము.

ఉ అప్పుడు దేవదారువిపినాంతరసీమవసించు సంయ
ముల్, విప్పగు భూమివన్నము ఫలింపక చెట్టులు
నెండిపోయె వా,తప్పినఁబోవుఁ బ్రాణములు
తప్పదురం డని మున్ను గౌతముం, జెప్పఁగ విన్న
వారగుటఁ జేరిరి తచ్ఛుతశృంగశైలమున్.
వరాహ 10 31.

4. నూయి గోయి మున్నగువాని ముఖము, అగ్ర
భాగము,

http://teluguthesis.com/index.php

సీ. ... సగము దుమ్మునఁ బూడి చిగిరింత వా
మూయఁ బెరిఁగిన నూతిపాఁతరంబోటియల ....
ఆము 6 18.

5. ఖడ్గధార, కత్తివాదర.

ద్వి ఈ రీతి కౌశికునింద్రజాలంబొ, వాతప్పినదొ
చేతివడిదప్పి చనెనొ, చూత మీతోయ మీచోద్య
మీలీల, నసివోవ వచ్చు నాయసివోకయనుచు...
ద్వి. హరిశ్చ. ఉ. 2557 పం.

ఉ. . . వా, తప్పక వ్రేసె నొక్కమొగిఁ దార్కొని
భీముశిరంబు వక్షమున్ ... జై భా 2 79

జ వాకట్టు, వాకలివె, వాకల్వకాయ, వాకాటు, వాకిలి, వాకొను, వాకొలుపు, వాక్రుచ్చు, వాగంటిపులుఁగు, వాగళ, వాచఱచు, వాచవి, వాచూరు, వాతప్పు, వాదోడు, వాపుచ్చు, వాబిఱుసు, వాయిదువు, వాయోడు, వావాఁడి, వావాదము, వావాదు, వావిడుచు

వాఃకిటి సం. వి ఇ పుం శిశుకము, ఒకజాతి చేఁప, ఉలూపి.

వాఃపసఖి సం ఆ స్త్రీ వరుణసఖ.

చ. అజుసఖఁ జెప్పు మింద్రుసఖ నాడుము వాఃప
సఖ న్గణింపుము హరి. ఉ. 6 106.

వాఃపుష్పము సం. వి అ న. లవంగము.

వాంచు=వంచు స క్రి (√ వంగు) వంగఁజేయు.

ఆ. పతులపిఱుఁద మందగతి ముక్తకేశయై, పోవు
దాని ద్రుపదపుత్త్రిఁ జూచి, యంతఁ గౌర
వేంద్రు నంతిపురంబున, వారలెల్లఁ దలలు
వాంచి రడలి. భార సభా 2. 298.

మ. అనినన్ మోమరవాంచితిన్ వినయలజ్జా
యత్తచిత్తుండనై . . ఉ హరి 2 21.

క తల వాంచి మగుడ మునుఁగిడె ... పారి.
1. 111

వాంఛ సం. వి అ స్త్రీ ఇచ్ఛ, కోరిక, మనోరథము.

వాంఛచేయు మి అ క్రి (వాంఛ+చేయు) కోరు.

సీ. ద్వీప మేలెడువాఁడు తేజస్వియై మహీవలయ
మెల్లను నేల వాంఛచేయు ... ప్రబోధ 2. 64.

వాంఛనము సం వి అ న కోరుట, ఇచ్ఛగించుట, అభిలషించుట.

వాంఛి సం. విశే. (న్ నీ న్) 1. కోరువాఁడు 2. కాముకుఁడు.

వాంఛించు సం న. క్రి కోరు.

గీ . అనుడు నా జిష్ణుఁ డిమ్మహాత్ముని తెఱంగు,
సెప్పఁ జిట్టలు వినఁగ వాంఛించితేని, వినుము
చెప్పెద నని యిట్టు లనియెఁ బ్రీతి . భార.
శాం 2. 429

వాంఛితము సం. విశే. (అ. అ అ) కోరఁ బడినది అభిలషింపఁబడినది.

వి. అ న కోరిక ఇచ్ఛ.

వాంఛిని సం వి. ఈ స్త్రీ కామాతురత గల స్త్రీ.

వాంతము సం విశే (అ ఆ అ.) 1. క్రక్కఁబడినది, ఉమియఁబడినది 2. పైకిఁ ద్రోయఁబడినది వెడలఁగొట్టఁబడినది

వాంతాదము సం వి. అ పుం శునకము, కుక్క.

వాంతాశి సం విశే. (న్ నీ న్.) క్రక్కిన దానిని దినువాఁడు, మలభక్షకుఁడు

వాంతి సం వి ఇ స్త్రీ 1. వమనము, క్రక్కు. 2 వెడలఁగొట్టుట

వాంతికృత్తు సం విశే (త్) వమనకరమైనది, వాంతి చేయించునది.

వాంతిదము సం విశే (అ అ అ) వమనకరమైనది, వాంతి చేయించునది

వాంశము సం విశే (అ ఆ అ) 1. చెఱకునకు సంబంధించినది 2 వెదురుతోఁ జేసినది, వెదురునకు సంబంధించినది

వాంశి సం వి ఈ స్త్రీ. వంశరోచన, తవక్షీరము, వెదురుపాలు

వాంశికుఁడు పుం. వి అ పుం 1 వెదురుకఱ్ఱల నరుకువాఁడు, పిల్లంగ్రోవి యూదువాఁడు

వాఁక¹ (సం అవగా) 1. ఏఱు.

క నడకట్ట లిసుకతిప్పలు, మడలుఁ దరులు వాఁక
లును గ్రమంబున నొకఁడున్, గడవఁబడకుండఁ
గృష్ణుఁడు పడతులకును యమున యాటపట్టుగఁ
జేసెన్. హరి. పూ. 8 37.

సీ వడిఁజాలు విరితేనె వాఁకల దరుల వెంబడి
ఘుమ్ముమను మృగమదము తావి . ఉ. రా
3 66

క ఏఱన వాఁక యన నదికి సెఁగును బేర్లై .
ఆం. శే. 45.

http://teluguthesis.com/index.php

2 సెలయేఱు

గీ ... వాఁకయనఁగ, వాగనఁగ సెలయేఱు వా
క్రంత యనఁగ, నచలనది యొప్పు ఆం భా
2. 30

జ. వాఁక దాలుపు

వాఁక² విశే. (సం వక్రః) వంకర

గీ అంతఁ బరికాలుఁ దేలచూచు తాఁకె వాఱెఁ,
గలువడవిఁ బేర్చునొక వాఁక కనుమలోన
పరమ. 4 205

వాఁక³ వి 1. ప్రదేశము

చ వలిమల యల్లువాఁడు తలవాఁక ధరించిన
పూవుగుత్తి పారి పీఠి 6

2 పార్శ్వము, ప్రక్క

ద్వి మూఁకచింతలఁ బడుమేక మామిళ్ల, వాఁక
నొప్పెడు సరోవరము వీక్షించి బస. పు
105 పా 30 పం

వాఁకదాలువు వి (వాఁక¹ + తాలుపు) గంగాధరుఁడు, శివుఁడు

ఉ. ... వే, గ్రుచ్చి కవుంగలించి వలిగుబ్బలి పట్టియు
వాఁకదాలుపున్ పాండు 1. 199.

వాఁకుడు వి కంటకారిక, ఓషధి విశేషము

గీ వెలగ వాఁకుడు వల్లేరు ములక వేఁప, నగిరె
నీర్గొబ్బి మొదలుగా జగతిఁ గల్గు, కంపలన్నియు
వేవేఁగ గడచి కడచి . హంస 4 9

సీ. .. బృహతియో వాఁకుడునా . ఆం భా
2. 59

వాఁగడ వి (వాయి+కడ) ముఖప్రదేశము

గీ దంష్ట్రికలు పాదమునఁ గొని తన్ని సంధి, మున్న
యెముకను సంచుక నూదిపట్టి, పాపి కదిలించి
వెటికి యాపతీ యధిక, వేగమునఁ బులివాఁగడ
వెడలిపోయి కేయూర 3 120

వాఁగడుపు వి. (వాపు + కడుపు.) వాఁపు గల కడుపు.

సీ. మిదనరాలతోఁ బెరుఁగువాఁగడుపులో బల్ల నల్ల
దలందుఁ ద్రుళ్లిపడఁగ ... శుక 3. 30

వాగరత(ర్త) వి సముద్రతీరము (శ ర., బ్రౌ.)

వాఁగించు స క్రి (√ వాఁగు) మ్రోగించు, ధ్వనింపఁజేయు

వ .. ప్రచండంబగు వానిపిచండంబు వాఁగించి
కాలం గాలు గిలించి. భాగ. 10 పూ 1345.

వాఁగు అ క్రి (సం గవచ్) 1 వదరు, ప్రేలు

సీ వేదాంతయుక్తులు వినిరెండు నేర్చుక వాఁగి
నాతఁడు రాజయోగి గాఁడు ... వేణు. గో.
శ 7

2 మ్రోఁగు, ధ్వనించు.

ఉ చెంగున దాఁటుఁ జూపులిరు చిక్కని జేడిస
లేమొ మీఁటినన్, గ్రంగన వాఁగు గుబ్బలు
చోకారపుఁదాశము లేమొ,... విజ వి 1 118.

వి 1 సెలయేఱు,

చ కదిసిన భీతి వానరులు కన్కనిఁ జాఱియు గహ్వ
రంబులం, దొదిఁగియు వాఁగుప్రంతఁ బడి
యుఁడియు... భా రా. యుద్ధ. 912.

గీ నెత్తురుల దోఁగి బవరంపు నేలఁ ద్రెళ్లి, సోఁకు
దొర యొప్పె గట్టులసూఁడు జాతి, వాలు
చేఁబడ్డ జేగురు వాఁగుగముల, తో నెనయు మేటి
గుబ్బలతో దొరయుచు అచ్చ. రా యు 658.,
అము. 673.

2 నది

ఆ మేఘమార్గ మెక్కి మేరుశైలముదాఁటి, మింటి
వాఁగు నొరసి మిగుల మెఱసి .. తపతీ 3 20.

మ దినవాథప్రతిరూపుఁ డాతఁ డెలమిన్ దేశాంత
రాసక్తి మైఁ, జని యాశ్చర్యకరంబులౌ పురము
లున్ శైలంబులున్ వాగులున్, వనమధ్యంబు
లుఁ జూచుచుం దిరిగి.. ద్వా 9. 91

3 సైన్యము

క, వెలుగుగని కడఁగి యిరువాఁగులుఁ బోరికిఁ
జొచ్చె .. భార విరా 3. 198.

చ . శావశా, ప్రతిహతబాహుః తు యిరువాఁగును
జూడదె పాండవోత్తమా .. భార. కర్ణ.
3 120

చ నడచెఁ గుమారువాఁగు భువనంబు సమస్తము
నొక్కపాయగాన్ .. క సం 11. 595.

4. పక్షము, వైపు

వ. వైరాగ్యానుబంధంబు లుడిగి యియ్యిరు వాఁగు
వారును.. హర 6. 110

5 వి అలలు.

http://teluguthesis.com/index.php

చ. గిరిఁథ మెక్కి తమ్ము లిసు గ్రేవ గిరిద్వయ మట్లు దవ్వులన్, దురమునఁ దేరులై యెదవఁ దోఁబడి వాఁగులు వచ్చులీల రాల్, గురియఁగ దేరిమీఁది పురికోటల కేతనదండ కోటులన్, దిగిగివనింగి మేన వడిసెం బయిపై నవ రక్తపూరముల్. కకు 5 114.

జ వాఁగించు, వాఁగుడు.

వాఁగుడు వి (√ వాఁగు) 1 ప్రేలుట, వదరుట.

(వ్యవ) నీవాఁగు డింక చాలించు

2. మ్రోఁగుడు, మ్రోఁత (శ ర)

వాఁచు అ. క్రి. 1 మిక్కిలి అపేక్షించు, ఏఁకరు.

శా ప్రారంభించిన వేదపారమునకున్ బ్రత్యూహమౌ నంచునో, యేరా తమ్ముఁడ నన్నుఁ జూడఁజనుదే వెన్నాళ్లనో యుండి చ, క్షూరాజీవ యుగంబు వాఁచె నినుఁ గన్గోకున్కి పాండు 3 33

ఉ .. కన్నులు వాఁచు నీ మొగము గానక యెప్పుడుఁ జూడకున్న నా, యన్న యిదేటికిన్ దమకమారసి చూచిన వింత వాఁడవే. యయా. 3. 145, వి. పు 6 102

2. వాయించు

ఉ. సొంపునిం,ప న్నటియించియుం దివిరి మద్దెల వాఁచియుఁ బ్రొద్దుపోక యా, కన్నెలు కేళికావని నొకానొకనాఁడు మెలంగి రయ్యెడన్. చం రా 2. 98.

సీ సరసిజాక్షియొకర్తు స్వరమండలము వాఁచబోటి యొక్కతె దండ మీఁటి పాడ. వాల్మీకి 3 125.

3. రోగముచే నుబ్బు

(వ్యవ) వానికి జబ్బుచేసి కాళ్ళు వాఁచినవి.

ఒడలు వాఁచు = పొగరెక్కు, ఉద్ధతుఁడగు

(వ్యవ) ఈ మధ్యన వాఁడు బొత్తిగా ఒడలువాఁచి పెద్దవారి నెదిరించుచున్నాఁడు.

జ : వాఁగడుపు, వాఁపి, వాఁపిరి, వాఁపిరి గొట్టు, వాఁపు.

వాఁడి వి. 1. తీక్ష్ణత, పదను, నైశిత్యము.

అ. వాఁడిఁ బొడలు జఠర వైశ్వానరుఁడు....ఆము. 4. 280.

ద్వి వాఁడును గోపించి వసుధేశు మేన, వాఁడి తూపులు నాటె వడి నైదుపదులు . ద్వి భార. 1 22

క . అహా యేమి కోఱబల్ వాఁడి సెడిన ... ఆము 4 235.

2 క్రూరత్వము

క నారిజనముల కాజ్ఞా, కారియగు ధటుండు మరుఁడు గాఁబోలుఁజుమీ, వారి కటాక్షము సోఁకిన, వారియెడల వాఁడిఁ జూపి వర్తించుఁ గదా ధర్మ 2 11

సీ ఈ వాఁడి చాలించి మావాడ నలివేణి చేదోడుగా నుండు చిలుక నీకు ఇందు. 4 59.

3 కాఠిన్యము

లోవాఁడి = లోపలవాఁడి

మ కోశంబులో వాలుమె, ల్పున రాజిల్లుచు మాట మెత్తఁ దనమున్ లో వాఁడియు న్నేర్పడన్ ... భాగ 10. 223

4 పరాక్రమము, శౌర్యము.

ద్వి. వేఁడు మీ ధర్మాత్మ నెఱవేఱఁ గలిగె. వాఁడిచేఁ బెండ్లాడి వచ్చెద ననుచుఁ,గడఁగి దుశ్శకునముల్ గనిపింప నిటకు నడచితి. ద్వి నల. 2 609.

మ . రణం.బునఁ బాడిన్ రిపుగెల్చు వాఁడియుఁ బ్రజాపోషంబు ధర్మంబు రాజునకౌ ... ఆము 3 61

చ. కొడవలి వ్రేలివట్టి దొర కూఁతురికిన్ వెననిడ్డ నాభిచం, దడరఁగఁ గాంచి పంరచవి శిఖాశిఖ్య తురుష్కలంబు వాఁడి,కెక్కుడు సమయం బటం చదరు గ్రోవులు గాల్పఁగఁ బిట్టు మందు చిం. దెదు పొగనా నజాండమున నిండె నఖండ తమః ప్రకాండముల్. రా. వి 4 41

విశ. 1. పదనై వది, నిశితము. రాఘవ. 2. 21

క ... దేవ. వ్రతు మీఁదను సాళ్వుఁడేసె వాఁడి శరంబుల్ ... భార ఆది. 4. 204.

వ. వాఁతులగు కత్తులన్ దిత్తు లొలిచి ... మనుచ. 4. 60.

గీ. ... వాఁడి పండ్లు బిగించి చేవలఁతి యొగిరి .... హార. 1. 20.

2. తీక్ష్ణము.

http://teluguthesis.com/index.php

క వాఁడి యగు నలుకలోకము, పోఁడిమి సెడఁ, గయ్యమట్లు పొడిచివనటమై... భార.శాం 1 63.

ఉ కొందఱు మంతనంబులను గొందఱు జంకెన వాఁడి చూపులం, గొందఱుఁ జేతి సన్నలఁ దగుల్పడఁ జేయుచు .... పారి. 1 108., శశాం 5 74

3 క్రూరము

క. వాఁడగ్ని లోనఁ ద్రోచిన,వాఁడ వకట యంతఁ బోక వల్లభనిమ్మైన్నె నేఁడడవిఁ ద్రోచి తెదఁగడు, వాఁడిగదె నీకు రాఘవ కులప్రవరా ... నిర్వ. 10 129.

4 వేడియైనది

ఉ వాఁడిమయూఖముల్ గలుగువాఁడపరాంబుధిఁ గ్రుంకె ... భార ఆది 3 112

జ , వాఁడి చెఱుచు, వాఁడితనము, వాఁడి మగఁడు వాఁడిమి, వాఁడివెట్టు, వాదర

వాఁడిచెఱుచు స క్రి (వాఁడి+చెఱుచు) పరాక్రమహీనుని చేయు

సీ. బ్రహ్మత్వమును బొంది పరఁగు విధాతను వాణికై యెవ్వఁడు వాఁడి సెఱిచె భాగ 10 ఉ 10

వాఁడితనము వి (వాఁడి+తనము) తైక్ష్ణ్యము, పరుషత్వము

ఆ అతివఁ జంపఁ బాపమని యూరకుండిన, నోరి కొలఁదులాడె దొర నన్ను, వనితకింత వాతి వాఁడితనం బేలఁ బ్రభుల నోట లేక పలుకు లేల ... భా. రా. సుం 202

2 పరాక్రమము

చ. భయంబునఁ బాఱితి పెక్కు మార్లు వంచన మధురాపురి న్విడిచి సాగర మధ్యము నందు డాఁగనే, వనరుహనాభనీ బిరుదు వాఁడి తనంబును నాకు వింతయే భాగ 10. ఉ. 729.

వాఁడిమగఁడు విశే. (వాఁడి+మగఁడు)1.శూరుఁడు.

క. వీఁడొకఁడు కురుబలంబున, వాఁడి మగం డనఁగఁ జాలువాఁడు ... భార. విరా. 5. 111.

క. తగువారిఁ బిలిచి యిదిగో, లగనము దాకొ నిరొవెల్లిలకిఁ బడమికి తే.నిఁగఁ జేయవలయు రక్కసి, మగువంబోరి గొన్నవాఁడి మగనిఁగ దంకన్. అచ్చ. రా. అయో. 8.

క ధరలో శూరాహ్వయములు, పరంగును మొనకాఁ డనంగ బంటనఁగాఁ బో,టరియన వడిగల వాఁడన బిరుదనవాఁడిమగఁడనఁగ భీమకపర్ది ఆ. సం మూన 51.

వాఁడిమి వి. (వాఁడి+ఇమి) 1 తేజము, ప్రతాపము

ఉ నేఁడు ప్రసూతికాలమున నీవు గదాధర మద్గృహంబునన్, వాఁడిమి తోడ నుండి జము వాకిలి వట్టి మదీయసంతతిం, బోఁడిమితోడఁ గాంచి ఉ హరి 2 17

ఉ వింటిరె యొక్క వార్త మన వెఱ్ఱులు చెప్పిరి కాము కన్నులం, గంటి మటంచు నీతబిసి గాండ్రు మదీయమహోగ్రమాయకై ,దంటతనంబునం జని ఋతుధ్వజు సైన్య సమేతుఁ దేర నా, బంటుతనంబుఁ జాపుటకుఁ బన్నిన వాఁడట వాఁడు వాఁడిమిన్. కువల 2 101

క. వేఁడికొని కృపణులై కను, పోఁడిమి యదియేల రాజు పుత్రులదమమై, వాఁడిమి దప్పిన నిప్పులు, వేఁడిమి సెడినట్లు జనులు విని యులుకుదురే భార. ఉద్యో 3 197

2. పరాక్రమము.

ఉ. .. పోరిలో, వాఁడిమిఁ గొంతకాల మిల వ్రాలుట లావరియేట ఆము 6 21

3. తీవ్రత.

ఉ. . వాఁడిమి గల్గు శాపమున వచ్చెఁ బురాకృత కర్మ భావ్యమె, వ్వాఁడును నేర్చునే ... భార విరా 1. 238

క, పోఁడిమి చెడియునుఁ దనమది, వాఁడిమి సెడ నీక బద్ధవైరాగ్యుం డై, వాఁడతి నియమంబునఁ బదు, మూఁడేఁడు దాఁక ధ్యానమున నుండం గన్. ద్వా 10 114

4. శౌర్యము.

క. మూఁడవవి శైత్య నదియుఁ, బోఁడిమి చెడిపోవ నసుర పాలుపరి యలుకన్, వాఁడిమి తొనఁగఁగ నొకగద, వేఁడిమితో వైచె వృష్ణివిభునతిమీఁదన్. హరి. ఉ 4. 157.

ద్వి. వాఁడిమి మెరసి దుర్వారుఁడై కడఁగి వాఁడె దుర్యోధన వచ్చినవాఁడు ... ద్వి. భార. 2. 28. సౌ.

http://teluguthesis.com/index.php

5 వాఁడి, పదను, నైశిత్యము

సీ వజ్రాయుధంబు క్రొవ్వాఁడిమి మెచ్చని ఖర
నఖంబుల నొప్పు చరణయుగము ... భా. రా.
అర 102.

వాఁడివెట్టు స. క్రి. (వాఁడి+పెట్టు) వాఁడి కలిగించు.

ఉ. నాకులభీకదానవగణంబులతో సరిపోలు వారె
వీఁ,డేకుల వాఁడివెట్టెఁ దన యెద్దును దాను
వీటుండి వీని ము,న్నేకతమంత మజ్జముని
యింటికి నంచుఁ గకుత్స్థుఁ దాఁకి రా, లోకము
లగ్గి సల్ల నెటులో యట నెవ్వరో యంటి వేని
యున్,.. కకు 5 45.

వాఁడు స (క. అవను, త అవన్) తచ్ఛబ్దార్థకమగు (అ) అను సర్వనామశబ్దముయొక్క మహత్ప్రథమైకవచనరూపము ప్ర బ వారు, వాండ్లు, వాఁడు. ద్వి ఏ వానిన్, ద్వి బ వారిన్, వారలన్, వాండ్రన్. మొ. వ హర్షించి వారు సవిస్మయ స్వాంతులయి .. ఆము 1. 18

గీ మెఱసి యుపకార మొనరింప మేలువచ్చుఁ,
గీడు వచ్చు మనంబులో నోడ వలదు, వాఁడు
చేసిన ధర్మంబు వానిఁ గాఁచుఁ, గీర్తి యొక్కటి
చాలదే కేవలంబ కాశీ 2 107.

ద్వి. వాఁడును చనుదెంచి వరుసఁ బాండవులఁ,
బోఁడిగాఁ బురమున మును దోడితెచ్చి . ద్వి
భాం 1 16

ఉ నావుడు వాఁడ లమ్మనుజనాథున కిట్లనిరి...
ఆము 3 56

2 సంబంధార్థమున పదములకు ప్రయుక్తము

మ. వడుగా యెవ్వరివాఁడ వెవ్వఁడవు ... భాగ.
8 549

(ఇట స్వస్వామి భావసంబంధము)

ఉ ఎక్కడివాఁడో యక్షతనయేందుజయంత వసంత
కంతులన్, జక్కఁదనంబున న్గెలువఁ జాలెడు
వాఁడు .. మనుచ 2 35.

(ఇట ఆధారాధేయభావసంబంధము)

ఉ. నల్లనివాఁడు పద్మనయనంబులవాఁడు ...
భాగ. 10. పూ. 1010

(ఇట ధర్మధర్మిభావసంబంధము.)

ఉ .. నవ్వురా, జిల్లేఁడు మోమువాఁడు ..
భాగ 10. పూ 1010

(ఇట అవయవావయవిభావసంబంధము.)

వాఁత వి. తెగులు గొంటైన పశ్వాదులకు వేయు చూఁడు (శ. ర., వా.)

వాఁపి విశే (వాఁపు^{3}+ఇ) శోఫి, వాఁపుగలవాఁడు

గీ ఫి వాపి యన నుబిపి యన నుల్పడన శోఫి,
శోభిలు . ఆం. భా 2 128.

వాఁపిరి (వాపు+ఇరి) మిక్కిలి కాంక్షించుట, పేకరుట. (శ ర, వా.)

వాఁపిరిగొట్టు విశే (వాఁపిరి+కొట్టు) వాఁపిరివాఁడు, పేఁకరువాఁడు (శ ర, వా)

వాఁపు వి (√ వాచు) రోగాదులచే శరీరము ఒకవిధముగా లావగుట, పొంగుట (ఇది సానుస్వారమని. శ.ర విర్థాంకము)

క ఊపిరి వెడలక కడుపున, వాఁపొదవినఁ బాము
ప్రాణవాతంబులు సం, తాపించి .. భాగ
10 పూ. 480.

వాకట్టు స క్రి (వా+కట్టు) వాగ్బంధముచేయు.

ద్వి దాదివాకట్టి భూతలనాథు పట్టి, వాదట నీ
కిటి వత్తొత్తి చంప . హరిశ్చ ఉ 2 411.

సీ వాకట్టుతిని వాసవప్రముఖాదితేయుల ...
ప్రభులిం 7. 72. (ప్రా.)

దం హోమమంత్రంబులన్ మారు తంత్రంబు
లన్ జిక్కఁడే సొక్కఁడే దిక్కులం జిక్కులం
బెట్టు వేధన్ మహావేధ నైనన్ విరోధించి
వాకట్టు నీతిన్, బలారాతి మంత్రిన్ ప్రమో
హించు . భోగినీ దండకము

గీ. అనుచుఁ దమ వేలుపుల నెల్ల నమరఁ దలఁచి
వేఁడుకొని మ్రొక్కి వాకట్టు వేళ్లు గొనుచు,
వలను లెస్సైన మిక్కిలి నలరు గొనుచు, వచ్చి
యెలుకులు వేఁటాడ. జొచ్చిరపుడు ...
యయా 2 3.

వి. 1 వాగ్బంధము చేయు మందు మొ.

గీ మూలికల్ మణుల్ వాకట్టు మొదలుగాఁగఁ,
జోరసంగ్రహణీయ వస్తువులు గొనుచు... దశా
1. 260.

ద్వి కుక్కల వాకట్టుఁ గొంకి వారసము.. బస.
పు 5. 388 పం.

2. వాగ్బంధము.

http://teluguthesis.com/index.php

సీ. కలకంఠనికురుంబములకును వాకట్టు విడిపింప వచ్చిన వెజ్జనంగ. విక్ర. 5. 3.

గీ. అతిథిపిసరంబునకు నీవినట్టి తెనుప, కడుపు లేఁగల గమికి వాకట్టు లేసఁగె ... ఆము 4 123

వాకబుచేయు స. క్రి. తెలిసికొను (శ. ర., వా.)

వాకము వి. వాటము, జాలువుగా నుండునది

ద్వి. ఈ కొండ పడమట నీకొండ క్రేవ, వాకమౌ నొక పెద్ద వటముమూలమున శ. ర., రం. రా. అ.

వాకము సం. వి. అ. పుం. వచనము, పదము మాట

న. బకముల సంఘము, కొంగల గుంపు

వాకలివె వి. (వా+కలివె) ఒకానొక చెట్టు

ద్వి. చిఱుపాల బూరుగుచిల్ల చెన్నంగి, కుఱుముసిడియు గొండగోఁగు వాకలివె ద్వి. శ. సా. 2 80. పా. 2, వం.

వాకల్వెకాయ వి. (వాకలివె+కాయ) వాకలివె కాయతో పెట్టిన యూరుఁగాయ

సీ. తేకరకాయయు వాకల్వె కాయయుఁ జిఱునెల్లి కాయయుఁ జిల్లకాయ. అది, యైన యూరుగాయలు గల వతనియింట హంస 4 185

వాకాటు వి. (వా+కాటు) వాగ్వాదము, వాక్కలహము.

క. అకాశదివ్యమునులును, నాకౌకః ప్రత్యనీక నాయకమునులున్, వాకాటులకుం జొచ్చిరి పాకంబులు దప్పినట్టి పటురోషములన్. భీమ. 4 183. శివరా. 4 70

వాకిలి వి. (వా+ఇల్లు) 1 గృహద్వారము, ద్వారము

ఆ. వచ్చి పర్ణశాలవాకిట నిల్చి య, త్తన్విఁ బిల్చె ... భార. అర. 1 75.

క. అకులగతి నలుదెసలం, గాకులక్రియఁ జెదరి కడు వెగడుపడి రక్షో, నీకములులంక యొనిమిది వాకిళ్లం దూఱెఁ జౌర వర్గము దలఁకన్. భార. అర. 7 106.

సీ. ... అమ్మొన్న ఖేదింప నభిమన్యుఁ డోపుఁ బొమ్మని యెడు తలఁపు నాకపుడు పుట్టె.

ఆ. వానిఁ బిలిచి నీవు వాకిలి బుచ్చుమం, డఱము మొగ్గరంబు దఱియఁ జొచ్చె,దము ... భార. ద్రోణ 2 270

చ. తొలితొలి యేఁగి భూరిభుజభుర్యత యొప్పఁగ నింద్రుపిటివా,కిలి తలుపుల్ ప్రగాఢపరికీలిత ముష్టిహతిం బగిల్చి వే,వెలలుము కయ్యమిమ్మని సవేగసముత్థిత సింహనాద సంకలితము గాఁగ... హరి. ఉ. 4 16

2 ఇంటికి ముందటి భాగము, అంగణము,

వ. పర్ణశాలవాకిట హవిశ్శేషంబయిన హవిష్యనీవారపాయసాన్నం బల్లనల్లన లేడిపిల్లలకు మేపుచుండె ... హర. 1. 3 (శాప.)

వ. రఘువీరునగరివాకిట నుండియు జలధి ఘోషం బేల బెలతనంబున నేర్చితిరని . ఉ. రా. 1 138

వ. స్వస్తి సమస్తరాజన్య చూడామణి కిరణ రంజిత పాదసర—సిజా(తుం)డగు కాకతియ్యరాధీశుశ్రీవాకిలిక సంగరక్షకులై ద. శా. 952

వ. (కా) కతియ్యరుద్రమహాదేవరాజుల చప్పఁటము వాకిటి అంగరక్ష బొల్లి నాయంకులు .. ద. శా. 705

వాకు=వాక్కు సం. వి. చ్. స్త్రీ. 1 పలుకు, మాట

క. . సౌ,మ్యాకృతులుగానివారల, వాకులు శిఖలు నుపద్రవంబులు గావే భార. ఆది 8 41

క. వాకును మనసును గాయము, నేకాయన వృత్తి శౌచమెడలని తపముం, జేకొనునది యది బోధ, శ్రీకి ఘృతంబునకు వెన్నక్రియ జనకమగున్ భార. శాం. 4. 333.

సీ. వడుగు వాకుగ బలినడుగువాకువఁ జేరియడుగు వాఁడఁగఁ ద్రొక్కు నడుగువాఁడ ... ప్రబంధ (అచ్చ తెనుఁగు) 3.

2 భాష.

గీ. వాకునా భాషయౌ నఱవంబు తెనుఁగు, కన్నడంబు నమలి యిట్లు కొన్నిదేశ, భాషలై యొప్పు.. అం. భా. 1. 110.

http://teluguthesis.com/index.php

3 సరస్వతి

వాకులము సం. వి. అ. న. పొగడ పువ్వు

వాకొను స. క్రి. (వా+కొను) చెప్పు, వచించు

క. నీ కిప్పుడు గానంబడె, నాకులకును సురగపతి వివాకుల కైవన్, వాకొనఁగం దలపోయను, రాకుండు మదీయరూపరమ్యత్వంబుల్ భాగ 8. 326

క. వాకొను తెరవుఁ జలంబున, బోకతెఁవు వినక వాదుపుట్టినచోఁ దా, నాకును సాక్షియు నేలా, యేకం బనుభవమె చాలు వేర్పడఁ దెలుపన్ విజ్ఞా 3 36

ఉ. వారివిహారముల్ సలుప వాంఛ జనించెను తేర రాఁగదే, వారిజమిత్రపుత్రి యని వాకొని పిల్చిన ద భా 8 128

2. అను, పేర్కొను, వాక్రుచ్చు

క. కనుఁగొని పలుఁ దెఱఁగులవా, కొనిలేపఁగ అచ్చ రా యు 226

వాకొలుపు స. క్రి. (√ వాకొను) వాకొనఁజేయు

సీ. .. గీ పరువులిడు మారపందుల ముటికిగవులు, చేఁప తట్టల గదురుతోఁ జెనసి చుట్టఁ, గూఁత వెట్టుచ జనుల వాకొలుపఁజేయ, భయము గొల్పెడు నొక బోయపల్లె గాంచి వాల్మీకి 2 85.

క. నాకముఁ గూల్పుటకో భూ,లోకముఁ గాల్పుటకొ ... వాకొల్పెడు కోఁతిపోరు వాక్రువ్వకుమీ రామా 8 140

గీ. పరులఁ జూపులు వాకొల్పఁ బ్రసభలీల నైష 7 61

వాకోవాక్యము సం. వి. అ. న. ఉక్తి ప్రత్యుక్తి రూపమయిన సంభాషణము

క. మీకును మీపతియానతి, మాకును మా భర్త యాజ్ఞ మన్నింపఁదగున్, వాకోవాక్యమ్ముల వెడ, వాకాట్లం బల్పుజంబు వలవదు సేయన్ శివరా 4 70

వాక్కలహము సం. వి. అ. పుం. మాటలతోఁ బోరాటము

వాక్కిరుఁడు సం. వి. అ. పుం. వేడుక మాటలతోఁ గీరమువలె సంతోషపెట్టువాఁడు, భార్య తోడఁ బుట్టినవాఁడు, శ్యాలకుఁడు.

వాక్కు (కు) సం. వి. చ్. స్త్రీ 1. పదము, శబ్దము, 2 మాట, పలుకు 3 భాష 4 ధ్వని 5 చెప్పుట 6. వాగ్దానము, మాటయిచ్చుట 7 సామెత, లోకోక్తి 8 సరస్వతీదేవి

వాక్చపలుఁడు సం. విశే. (అ. ఆ. అ.) పనికిమాలిన మాటలు పలుకువాఁడు, మంచిచెడ్డ లాలోచింపక మాటలాడెడి వాఁడు

వాక్చాపల్యము సం. వి. అ. న. వదరుట, వదరుఁబోతుతనము

వాక్ఛలము సం. వి. అ. న. మాటలయందమర్యాద, తప్పించుకొను జవాబు, నిజముచెప్పకుండఁ దప్పించుకొనుట

వాక్పటువు సం. విశే. (ఉ.) మాటాడు నేర్పుగలవాఁడు, మాటలయందు నేర్పరితనము.

వాక్పతి సం. విశే. ఇ. గొప్పవక్త

వి. ఇ. పుం. 1 బృహస్పతి. 2. పుష్య నక్షత్రము

వాక్పారుష్యము సం. వి. అ. న. 1 భాషాకాఠిన్యము, మాటలయందలి కఱకుఁదనము 2 నిందించుట

వాక్ప్రచోదనము సం. వి. అ. న. వాఙ్మాత్రమైన యాజ్ఞ, మాటలతోఁ దెలుపఁబడిన యానతి

వాక్ప్రతోదము సం. వి. అ. పుం. మాటయనెడి యంకుశము అంకుశమువలె బాధించు మాట

వాక్యఖండనము సం. వి. అ. న. వాదము ఖండించుట.

వాక్యపదీయము సం. వి. అ. న. గ్రంథవిశేషము, భర్తృహరి విరచితమగు నొక గ్రంథము.

వాక్యభేదము సం. వి. అ. పుం. వేఱుగాఁ జెప్పుట, విరుద్ధముగాఁ జెప్పుట

వాక్యము సం. వి. అ. న. 1 మాట, పదము 2 పరస్పర సంబంధముతోఁ గూడి యేకార్థత్వము గలిగి క్రియతోఁగాని తదితరముతోడఁగాని సమన్వయించు పదసమూహము, యోగ్యత, ఆకాంక్ష, ఆసత్తి, గలపదసమూహము. 3 (తర్క.) వాదము. 4. సూత్రము, నీతివాక్యము, విధివాక్యము

వాక్యరచన సం. వి. ఆ. స్త్రీ వాక్యమునఁ బదములకూర్పు

వాక్యవిన్యాసము సం. వి. అ. పుం. = వాక్య రచన

http://teluguthesis.com/index.php

వాక్యవిశారదుఁడు సం విణ (అ ఆ. అ) మాటలయందు నేర్పుగలవాఁడు మాటలాడుటయందు చాతుర్యముగలవాఁడు

వాక్యశేషము సం వి అ. పుం 1 వాక్యము తర్వాయి, సమాప్తి కాని వాక్యము 2 ఒక భాగమున లుప్తమగు వాక్యము.

వాక్యార్థోపమ సం వి ఆ స్త్రీ. ఉపమాలంకార భేదము.

వాక్యాలాపము సం వి అ పుం సంభాషణము.

వాక్రుచ్చు స.క్రి (వా + కూర్చు) (త వాయ్కొలుత్త్) (సంధిని వర్ణ వికారము)

1 పేరుకొను, పేరుచెప్పు, పలుకు.

ఉ మెచ్చి యొకింత గౌరవము మెచ్చక యుండి లఘుత్వలేశమున్, దెచ్చుటకున్ సమర్థులె కృతిప్రియకున్ గుకవిత్వ గర్వితుల్, తచ్చరితంబు పేక్ష కుచితంబగుఁగాక నగంగనైన వాక్రుచ్చియజాగళ స్తనసగోత్రుల వారల నెన్న నేఁటికిన్ కళా 1. 6 7

క తగునయ్య వనితకు, వనితలదుశ్చేష్టితములు వాక్రువ్వంగన్ ... భార అను. 2 169.

2 వచించు, చెప్పు

సీ కలిగె లేకుండె నిట్ల లఘు గుణంబులు వాక్రుచ్చి మీయంతవార లిట్లు, గొనియాడ ... భార శాం 1 376.

సీ నృపుల చేబట్టి కానికలు దెచ్చిన సొమ్ముకొలఁది యెవ్వరికి వాక్రువ్వరాదు. విక్ర. 5 120.

సీ . వాక్రుచ్చె నుడివెను బలికె నాడె, వసెనవఁగ వచించె నంచును విలసిల్లు ఆం. భా 3 119.

ద్వి. వారక తలపోయ వాక్రువ్వఁజాల .. హరిశ్చ. పూ 1257

క . అంబికేయు చరితము దుర్యోధను కొలఁ గామియు నెవ్వారును వాక్రువ్వంగ వెఱతురు కురుప్రవరా ... భార. ఆశ్ర. 1 15

ద్వి వరమిచ్చు నప్పుడు వాక్రువ్వఁ డయ్యె నరులఁ గావనవాఁడు నరులచేఁ జచ్చు ... రం. రా. బాల. 17 పొ 7 పం.

మ. ఈవు మానవులతో నేవేళఁ బోరాడఁగాఁ, గృతకంబొందె మదీయకౌతుక మదేమీయన్న వాక్రుచ్చెదన్ . ఉ రా. 3 301.

మ సరసగోష్ఠిన్ బోటియుం దాను నవ్వవ జాతాయతనేత్ర శౌరిగుణముల్ వాక్రుచ్చి వర్ణించుచున్ . పారి 1 71

గి వానిచెలువంబు మడువులకేనికైనఁ, బూనిదిటముగ వాక్రువ్వఁబోల దెందు నీలా 1 82.

మ అని సంకల్పితవైకసాతులగు శయ్యావేక సంభోగ చిహ్నావళిన్ భూపతి ప్రత్యభిజ్ఞకొలుకై యందంద వాక్రువ్వ నవ్వనితారత్నము వాలుఁగన్నులఁ బతిన్ వారించుచున్ నైష. 8 87.

దండకము, నీవుగావించు చెయ్వుల్ నెఱింగి బూని వాక్రువ్వ నెవ్వారికిం దీరు ... నీలా 2 41

సీ వాక్రుత్తు తిక్కయజ్వప్రకారము రసాభ్యుచిత బంధముగ నొక్కొక్కమాట కాశీ 1. 13

శా భద్రాశ్వకేతుపాల చేష్టితి భవత్ప్రశ్నానురూపంబుగా, రుద్రాంభోరుహగర్భ ముఖ్యులకు వాక్రువ్వంగరా కద్భుతో, న్నిద్రంబైన మహేతిహాసమిదియే వరాహ. 9 20.

వాక్సంయమము సం వి అ పుం వాక్కును నిరోధించుట, మౌనమవలంబించుట.

వాగ సం వి పాదుక

ద్వి. యోగవాగలు మెట్టి యొకపాద మూది, బాగుగా నొవపరి బాగునటించు హరిశ్చ. ఉ 135

వాగ సం వి ఆ స్త్రీ కళ్ళెము

వాగంటిపులుఁగు వి (వా + గంటి + పులుఁగు) చిలుక, కీరము

ఉ తుంటఁట కార్ముకంబు కరదొట్టిన తేంట్లఁట వింటినారిచే, యంటినవాఁడు తూపులఁట యప్పులపాలఁట కేతనంబు వా,గంటి పులుంగు గుఱ్ఱమఁట కాయము లేదఁట నీకు లోకముల్, కొంచెతనంబునన్ గెలిచికోలిది యచ్చెరియంబు మన్మథా కృ శతకం 2 179.

వాగపహారకుఁడు సం. విణ. (అ తి తా అ.) 1. మాటలు దొంగిలించెడివాఁడు 2. నిషేధింపఁబడిన గ్రంథములు చదువువాఁడు.

http://teluguthesis.com/index.php

వాగము వి వాగె

వ మొగలిరేఁకులపలుకయుఁ గలువకాఁడియుఁ గురువేలు వాగంబులును సంతరించి వసంత సారథి తిన్ననై యున్న క్రొన్నన మునికోలఁ గదల్చి యదల్చినం గెరలి చెరలికొట్టుచు మిన్నుల పై బారు చిలుక వారువంబులు. శ్రీరం 2 294

వాగరము సం. వి అ పుం 1 గీటుఱాయి, బంగారు మొదలగువాని వన్నె చూచెడి యొరగల్లు 2. విఘ్నము, అంతరాయము 3 నిశ్చయము 4 బడబాగ్ని 5 తోఁడేలు

వాగరుఁడు సం వి అ పుం 1 ఋషి 2 పండితుఁడు. 3 వీరుఁడు 4 ధీరుఁడు

వాగలి వి (వాయు+కత్తి) ముచ్చివాఁడు చిత్తరువు వ్రాయుతూలిక. (శ. ర, బ్రౌ)

వాగళ(ళ్ళ)ము వి (వా+కళ్లెము) కళ్ళెమునకుముందు భాగము: ఖల్యాముఖము. (శ ర, బ్రౌ)

వాగాడంబరము సం వి అ పుం ఎక్కువ మాటలు మాటలాడుట, పదాడంబరము

వాగాయిత్తము వి. (సం వాగ్వివాదః) వాగ్వివాదము, మాటలపోరాటము (శ ర)

వాగారువు సం. విశే (ఈ) ఆడితప్పిన వాఁడు: కృతఘ్నుఁడు, కృతఘ్నురాలు

వాగియ=వాగె వి. గుఱ్ఱము నోటికళ్ళెమునకుఁ దగిలించెడు పగ్గము

ద్వి రాగెలు బిగియించి రథసఁబుతోడ, వాగి, యనడలి చువ్వన రెండుగడల. ద్వి పరమ 3. 280 పా.

వాగీశుఁడు సం వి. అ పుం. 1 బ్రహ్మ 2 బృహస్పతి. 3, గొప్పవక్త.

వాగీశ్వరి సం వి ఈ. స్త్రీ సరస్వతి, పలుకుఁజెలి

వాగీశ్వరుఁడు సం వి అ. పుం 1 గొప్పవక్త, వాగ్ధాటిగల మనుష్యుఁడు 2. బ్రహ్మ.

వాగుజి సం వి ఈ. స్త్రీ. కారుగచ్చ. (వృ వి.) (శ ర)

వాగుర సం వి ఆ స్త్రీ వల, పాశము, ఉరిత్రాడు

వాగురావృత్తి సం. వి ఇ. స్త్రీ. వేఁటవలన జీవించుట పుం వాగురికుఁడు, వేటకాఁడు.

వాగురికుఁడు సం వి అ పుం వలలు, ఉచ్చులు ఒగ్గి జంతువులను వేఁటాడు జాతివాఁడు, వేఁటకాఁడు

వాగురువు వి (సం వాగురా.) ఉచ్చు, ఉరిత్రాడు.

గీ దురితమృగశాబకముల వాగురువు గురువు. వరాహ 4 110

వాగృషభుఁడు సం వి అ పుం భాషయందు సమర్థుఁడు, గొప్పవక్త

వాగె(గియ) వి (సం. వాగా) గుఱ్ఱపునోటి కళ్లెమునకుఁ దగిలించెడి పగ్గము

చ అరయఁగ రాజధర్మము సమాశ్రయమై నడపుం త్రివర్గమున్, గురుతర మోక్షధర్మమునకుం దలఁపం దనప్రాపయూఁత భూవర వినుఘోటకంబునకు వాగెయుదంతికి నంకుశంబు నే, కరణి నివారకంబులు జగంబుల కట్టుల తాము నెమ్మెయిన్ భార. శాం 2. 158.

సీ వాగెలు గుదియించి రాగసన్నలు సేయహారణ పుటంబుల నౌఘళించు చిత్రభా 4. 86

సీ వశ్యాపథపుఁ దీగె వాగె తోడ. కళా 362

జ వాగెవదల్చు

వాగెవదల్చు అ క్రి (వాగె+వదలుచు) స్వేచ్ఛగాఁ బోవిచ్చు.

చ మనమున నీవు గోరు నృపమన్మథుతో నిముఁ బెండ్లిసేయ నీ, జనకుఁడు సంభ్రమించె నదె సమ్మద మొందుదు గాక జేలవై, వనరుహపత్త్రనేత్ర! యిటు వాగె వదల్చిన కోర్కులన్ మనో, జున కెరయిచ్చి డిల్లపడఁ జూచినఁ జూచినవారు మెత్తురే కవి క. 3 399

వాగ్గుదము సం. వి. అ పుం అజినపత్త్రి, ఒక జాతి పిట్ట (తలక్రిందుపక్షి అనివాడుక)

వాగ్గులి సం. వి ఇ పుం (రాజులు మొ వారికి) తాంబూల మిచ్చెడివాఁడు, తాంబూల కరండవాహి.

వాగ్గులికుఁడు సం వి. అ పుం = వాగ్గులి

వాగ్డంబరము సం వి అ. పుం 1 నిరర్థక పదపుష్టి. 2 శబ్దచాతుర్యము గలభాష.

వాగ్దండము సం. వి అ. పుం 1 చీవాట్లు, తిట్టు

http://teluguthesis.com/index.php

నిందా వాక్యము. 2 వాక్సంయమము, వాఙ్నిర్బంధము.

వాగ్దత్త సం వి ఆ స్త్రీ వాగ్దానము చేయఁబడిన కన్యక, పెండ్లి చేసికొనుట కిచ్చెదనని యొకనికి మాట యీయఁబడిన కన్యక

వాగ్దత్తము సం విశే (అ ఆ అ) మాటచే నీయఁబడినది

వాగ్దరిద్రుఁడు సం. వి అ పుం మాటల పేద, మితముగా మాటలాడెడివాఁడు

వాగ్దలము సం వి అ న పెదవి, మోవి,

వాగ్దానము సం వి అ న (ఒక పని) చేసెదనని మాట యిచ్చుట.

వాగ్దుష్టుఁడు సం విశే (అ. ఆ అ) 1 దూషించెడివాఁడు, తిట్టెడివాఁడు. 2. వ్యాకరణ దుష్టమగు భాష నుపయోగించువాఁడు

వి. అ పుం 1 పేరు చెఱచు మానవుఁడు 2. యుక్త కాలమున నుపనయనము కాని బ్రాహ్మణుఁడు

వాగ్దేవి సం వి ఈ స్త్రీ సరస్వతి

వాగ్దోషము సం వి అ పుం. 1 నోటితప్పు, మాట తప్పు 2 నిందించుట 3 వ్యాకరణ విరుద్ధమగు పదము

వాగ్మి సం విశే. (న్ నీ న్.) 1 వాగ్ధాటి కలవాఁడు, ఉపన్యాసకుఁడైన వాఁడు 2 వదరుఁబోతు, వాచాటుఁడు. 3 మంచి మాటలు గలది, ప్రశస్త పదములు గలది

వి న్ పుం 1. గొప్ప వక్త, యుక్తియుక్తముగా మాటలాడెడివాఁడు. 2 బృహస్పతి

వాగ్యతుఁడు సం విశే (అ ఆ అ) వాక్కు నరికట్టినవాఁడు, మౌనము గలవాఁడు

వాగ్యము సం విశే (అ ఆ అ) 1 మితముగా మాటలాడునది, జాగ్రత్తతో మాటలాడునది 2 సత్యము మాటలాడునది.

వి. అ. పుం అణఁకువ, వినయము

వాగ్యాముఁడు సం వి అ పుం నోరులేని వాఁడు, మూగవాఁడు

వాగ్యుద్ధము సం వి అ న వాక్కలహము, తీవ్రవాదము

వాగ్రోధము సం. వి అ పుం వాఙ్నిరోధము, మౌనము

వాగ్వజ్రము సం వి అ పుం పిడుగు వంటి మాట కఠినవాక్కు, కఠినభాష

వాగ్విదగ్ధ సం వి ఆ స్త్రీ తియ్యని మాటలాడెడి స్త్రీ, మాటలచే మోహింపఁ జేసెడి యాఁడుది

వాగ్విభవము సం వి అ పుం 1 మాటల సంపద 2 భాషాసంపత్తి, వర్ణనశక్తి

వాఙ్నిబంధనము సం విశే (అ ఆ అ) వాక్కులపై నాధారపడునది

వాఙ్నిష్ఠ సం వి ఆ స్త్రీ మాట పట్టుదల, ఆడినమాట తప్పకుండుట

వాఙ్మనఃకాయములు స వి అ పుం త్రికరణములు, వాక్కు, మనస్సు, శరీరము

గీ నరుఁడు గంగ, నాడి శుచిఁజేయు జూచిన
యంతమాత్రఁ, బాచు వాఙ్మనః కాయ పాప
తతుల .. భార అను 2 110

వాఙ్మనసములు సం వి ఆ న.

ద్వి మాటయు, మనస్సును ...

శ్లో అద్వైనంతుష్టువు స్తుత్య మవాఙ్మనస గోచ
రమ్ రఘు 10 15

చ దళిత విరోధి యిట్టిదని దాని తెలం గెఱుఁ
గంగ బ్రహ్మకుం, గొలఁదియె కానవాఙ్మనస
గోచరము భార సభా 1. 79

వాఙ్మయము సం విశే (అ ఈ అ) 1 వాక్ప్రచురమైనది మాటలు మెండయినది 2 భాషా స్వరూపమైనది. 3 భాషా సంపన్నము వాగ్ధాటికలది

అ న 1. సారస్వతము, భాషా ప్రపంచము

వ అందుఁ దొలుత యోగసాంఖ్యంబులం దదా
చార్యులను సృజియించి మహావ్యాహృతిత్రయం
బున లోకత్రయంబుల నుత్పాదించి నిజ శరీరా
ర్ధంబుననఖిల వాఙ్మయమూర్తియగు సుందరిఁ
గలిగించి హరి ఉ 9 153

2. సాహిత్యము, కావ్యనాటకాలంకారాది

క. మును మునిముఖ్యులు భక్తిం, గొనియాడగ
నిఖలనిగమగోప్యంబై యొప్పిన వాఙ్మయమున
నిట్లని, వినుతించె ననంతమహిము విఖ్యాతున్
హరిన్. హరి ఉ 10 210.

http://teluguthesis.com/index.php

3 వక్తృత్వము

వాఙ్మాత్రము సం వి అ న మాట మాత్రము (క్రియశూన్యము)

వాఙ్ముఖము సం వి అ న 1 మాటల ప్రారంభము, ఉపన్యాస ప్రారంభము 2 ఉపోద్ఘాతము, గ్రంథము యొక్క భూమిక

వాచ సం వి ఆ స్త్రీ 1 వాక్కు. 2. భాష 3 శ్రుతి, సూత్రము 4 శపథము

వాచఃపరుషత సం వి. ఆ. స్త్రీ వాక్పారుష్యము, పలుకుఁ బ్రల్లదము.

క. వాచఃపరుషత క్రోధం, బాచార విధిజ్ఞులఘుము లంద్రు కుమారా. భార. అను 4. 114

వాచంయముఁడు సం విశ (అ ఆ అ) మాటల నరికట్టినవాఁడు

వి అ పుం 1 మౌనవ్రత మవలంబించిన సన్న్యాసి. 2 మౌని.

వాచకము సం విశ (అ చికా అ) 1 చెప్పునది, తెలుపునది, వివరించునది 2. వాచ్యార్థమును దెలుపునది (పదము), 3 నోటఁజెప్పినది, వ్రాఁత మూలముకానిది 4 భావగర్భితమైనది (పదము)

వాచకుఁడు సం వి అ పుం 1 వక్త 2. పాఠకుఁడు, చదువరి

చ మునికొని పోవకెంతయును ముట్టక నిల్పక భావమున్ రసం,బును వెలయం దగుల్పడక పొందుగ వాక్యవిభాగ మొప్పఁగా, నెనిమిది స్థానకంబులను నేర్పడి వర్ణము లుల్లసిల్ల నిం,పెనయఁగ వాచకుండు కడునింపగు రీతిఁ బఠింపఁగాఁ దగున్. (హరి. ఉ 10. 297)

3. రాయబారి, దూత.

వాచనకము సం వి అ. న, కట్టుకథ, పొడికథ, కఠిన ప్రశ్న

వాచనము సం వి. అ. న 1 చదువుట, పఠించుట, చదివించుట 2 కథనము, చెప్పుట

ఉదా, స్వస్తి వాచనము

వాచనికము సం. విశ (అ. కీ. అ) నోటితోఁ జెప్పినది. 2 మాటలతో నయినది

వాచము సం వి అ పుం 1 ఒకజాతిచేఁప. 2. మదనవృక్షము.

వాచేరము వి (√ వాచారు) పరిదేవనము, విలపించుట

సీ వాచారపం బన వాచరం బనఁగను దేవురింపనఁగను దేవు రనఁగ, బరఁగుఁ బరిదేవనము... ఆం భా 10 118

వాచేఱమే అ క్రి (వా+చఱచు) నోరు కొట్టుకొను, మొఱ పెట్టుకొను

చ. విఱిగెడు రూపులున్ విఱిగి వ్రేలెడు రూపులుఁ దల్లడిల్లి వా, చఱచెడు రూపులుం గలయఁ జాల్పడు రూపులు నొచ్చి నేలపై, నొఱఁగెడు రూపులుం జెలఁగ నూర్చెడు రూపులువస్త్రఘట్టన,న్నలుమగు రూపులుం బ్రధురణంబున నగ్గల మయ్యె నయ్యెడన్ కు సం 11 700

క పావలుఁ జెప్పులుఁ దొడుకొని, దేవ శివాలయములోనఁ ద్రిమ్మరు పాపుల్, వావిడిచి నిగళబంధము, తో వాచఱచుచును గాలుదురు నరకాగ్నిన్ శివ సా 291

ద్వి తెట్టపై మూతులువెట్టి యన్నగరి, చుట్టును వాచర్చు శోకంబు లడర .. బస పు 200 పొ 10 పం

చ వెఱచినవాని దైన్యమున వేఁడురు నొందినవాని నిద్రమై, మఱచిన వాని సౌఖ్యమున మద్యముఁ ద్రావిన వాని కావు మంచు వాచఱచిన వానిఁ గామినులఁ జంపుట ధర్మముగాదు ఫల్గునా భాగ. 1. 155

వాచేవి విశ (వా+చవి) జిహ్వా ప్రీతికరము

క కీచకుని యింట నెప్పుడు, వాచవి యగు బహువిధంపు వారుణి గలుగున్, వేచని యుచటికిఁ గొని ర,మ్మా చూతముగాని నీ గమనవేగంబున్. భార విరా 2. 89

ఉ వాచవియైన గడ్డిఁదిని వాహినులందు జలంబు ద్రావఁగా .. భాగ 1 420

సీ దర్వీకరస్త్రీలు దన్నువాచవి చూడగందంబుఁ గొండ చెంగట షుఖంచి. పి శకుం 2 132

ద్వి వాచేరఁ బట్టి భూవఁకుమారునకు, వాచవిగా సిద్ధవరుఁడు ద్రాగించి. సారంగ 2. 97. పొ. 18 పం.

http://teluguthesis.com/index.php

చ. ఇలు గలనైన వెల్వడని యీలువుటాండ్రకుఁ
దాఁపికత్తెవై, యిలు కెడలించి శౌరి తను
యోగవు వాచవిఁ జూపి మీఁదఁ బెల్లలము
వియోగవహ్ని భవదంతరసైకత పంక్తి
బొంత వం, తలఁ బొరలించి తౌదు శమనస్వస
పుగ్రమయూఖనందినీ ఆము 5 70

వాచస్పతి నం వి అ పుం 1 బృహస్పతి, దేవగురువు 2 పుష్యనక్షత్రము.

వాచస్పత్యము నం. వి. అ న. వక్తృత్వము, వాక్పటిమ.

వాచాలుఁడు నం విణ (అ ఆ అ) వదరుఁబోతు, పనికిమాలిన పెక్కు మాటలు మాటాడెడు వాఁడు.

వాచారపము వి (√ వాచారు) పరిదేవనము, విలాపము

సీ వాచారపం బన వాచరం బనఁగను దేవురిం
పనఁగను దేవు రనఁగ, బరఁగుఁ బరిదేవనము
ఆం భా 1 116

వాచారు అ క్రి పరిదేవనముచేయు

ద్వి చమనె మాటలఁ బ్రొద్దు జరుపుచు నిల్వ, ముని
తనూజుఁడు జలమ్ములకు వాచార ద్వి
హరిశ్చ పూ. 19 48 పం

క ఈ చిల్లర నేఁతలకే, వాచారెద రోర్వలేక వల
దుడుగుడు సానందో 4 28,

దండకము కండలున్, దొబ్బలున్ మాంసముం
గ్రొవ్వు అందంద వాచారు నానా మహాశాకినీ
ఢాకినీభూత భేతాళరించోళికన్ బ్రేయుచున్,
దశా. 4 232

జ వాచరము, వాచారపము

వాచాలుఁడు నం. వి. (అ ఆ అ) 1 అఱచువాఁడు 2, వాచాటుఁడు, వదరుఁబోతు 3 డంబములు పలుకువాఁడు,

వాచి నం విణ (చ్. వి చ్) (సమాసాంతమున) చెప్పునది, తెలుపునది.

వాచించు నం స క్రి 1 వచించు, చెప్పు

క. ఆ చెలువంబున నది గని, యాచెలువ ప్రియంబు
వంద నది గని, వనితా, నేచనిన వార్త విను
మిడె, వాచించెద ననుచుఁ గిరవర మిట్లనియెన్.
ముకుంద. వి. 3. 14

సీ ఇల్లు మంచములేక వెల్లిపైఁ దేలాడ ద్రానాథుఁ
డౌట వాచింప నేల .. చంద్రా 1 28

2 చదువు

మ . భవత్కుమారి పదివేల్ వర్షాలు జీవించు
నెం, టిక పద్మార్ఘ్యయోటఁ జెందుఁ బతిగండం
బంచు వాచించినన్ ... చంద్రా 3. 14

(ఈ ప్రయోగము ఇతర గ్రంథముల యందు మృగ్యము)

వాచికపత్రము నం వి అ న 1 జాబు, ఉత్తరము 2. వార్తాపత్రిక

వాచికము నం.విణ (అ. ఆ ఈ అ) వాక్సంబంధి, మాటలకు సంబంధించినది 2 నోటఁ జెప్పఁబడినది.
వి అ న 1 వర్తమానము, చెప్పి పంపిన సమాచారము 2 వార్త, వింతలు

వాచికహారకుఁడు నం వి అ పుం రాయబారి, జాబులు తీసికొని పోవువాఁడు.

వాచూరు (వా + చూరు) వి ఇంటి ముంజూరు

ద్వి పగడంపు వాచూరు బద్మరాగముల, మొగ
డలు ద్వి హరిశ్చ. పూ 176 పం

ద్వి ముత్తెంపు వాచూర మొగడల మంచు,
గుత్తంపుఁ జవికెల గ్రొత్త బాగొదన ... నవ
నాథ 1 25 పు 12 పం

వాచోయుక్తి నం విణ (ఇ) మాట నేర్పు గలవాఁడు
వి ఇ స్త్రీ. మాటలకూర్పు, మాట నేర్పరితనము 2 ఉపన్యాసము, మంచి యుపన్యాసము

వాచ్యచిత్రము నం వి అ న అధమ కావ్యభేదము

వాచ్యత నం వి. ఆ స్త్రీ 1 నింద దూఱు. 2 అపకీర్తి, చెడ్డపేరు

వాచ్యము నం విణ (అ ఆ అ) 1 పలుకఁదగినది, చెప్పఁ దగినది 2 వర్ణనఁ జేయఁ దగినది 3 అభిధాశక్తిచేఁ దెలుపఁ దగ్గది, (వాచ్యార్థము) లక్ష్య వ్యంగ్యార్థ భిన్నమైనది 4. నింద్యమైనది, నిందింపఁ దగినది
వి అ న 1 నింద, దూఱు 2 ఆఖ్యాతము, క్రియ 3 ఆఖ్యాతముచేఁ జెప్పఁబడు భావ, కర్మ కర్తలలో నొకటి

వాచ్యార్థము నం వి అ పుం అభిధాశక్తిచేఁ దెలుపఁబడ్డయర్థము, లక్ష్యార్థవ్యంగ్యార్థములు శానిధి,

వాజి వి. రెక్క, పక్ష.

http://teluguthesis.com/index.php

సీ దేవురించుచు వాజిదేరెడు మొగమును బడబారు
చుండెడు బడుగు టొడలు హరిశ్చ 4 103

విశ 1 రోఁత పుట్టించునది, ఏవ కలిగించునది

ద్వి ఓజమాలిన వాజి హెూరి పోవ్రాత్య,నీజన్న
మంతయు నేఁడు ఫలించే ద్వి పరమ.
2 132 పొ 19. పం

2. మంచిది, యుక్తము

క ఈ జాడ లే మెఱుంగమె, వాజో మాపట్ల చారు
వాకంబు లహా, ల్యాజారుఁడైన యింద్రున,
కేజీవన మిట్టి పనుల కిచ్చుట తగునే బలరామ.
1 284. (శ్రా.)

వాజజము నం వి అ న 1 ఘృతము 2 కవ్యము, పితృదేవతల కిచ్చెడి యన్నము 3 అన్నము 4 నీరు 5 యజ్ఞమును ముగించు మంత్రము 6 యజ్ఞము 7 బలము 8. ధనము 9. వేగము 10. నెల, మాసము.

వాజపేయము నం. వి అ పుం న ఒకానొక యజ్ఞము, యాగవిశేషము

వాజము నం. వి. అ పుం 1 ఇల్లు మొదలగు వాని పార్శ్వభాగము. 2 పక్షి ఱెక్క, పక్షియీఁక 3 బాణమునకుఁ గట్టెడియీఁక. 4 యుద్ధము, పోరు. 5 ధ్వని.

న 1 నేయి 2. హవిస్సు. 3 అన్నము 4 నీరు 5 యజ్ఞము 6 యజ్ఞాంతమునఁ బఠించే మంత్రము 7 బలము. 8. ధనము 9 వేగము 10 నెల

వాజసని నం వి ఇ పుం సూర్యుఁడు

వాజసనుఁడు నం వి అ పుం 1 విష్ణువు 2. శివుఁడు

వాజసనేయి నం. వి న్ పుం 1 యాజ్ఞవల్క్యుఁడు 2 వాజసనేయి, శుక్ల యజుర్వేద శాఖానుసారి

వాజసనేయుఁడు నం వి అ పుం = వాజసనేయి

వాజి నం. విశ (న్ నీ న్) 1. వేగము గలది వడి గలది 2 బలముగలది

వి న్ పుం 1 గుఱ్ఱము 2 బాణము 3 శుక్ల యజుర్వేద శాఖానుసారి 4 ఇంద్రుఁడు 5 బృహస్పతి

వాజిదంతము నం. వి అ. పుం అడ్డసరము (వృ. వి) (శ. ర.)

వాజినము నం వి అ న 1 బలము, వీర్యము 2 యుద్ధము 3 ఆమిక్షానిస్సృతజలము, పాల విఱుగుడు పై నీరు.

వాజిని నం వి ఈ స్త్రీ 1 గోడిగ, ఆఁడుగుఱ్ఱము 2 ఉషఃకాలము, ప్రభాతము

వాజిభక్షము నం. వి అ. పుం చణకము, సెనగగింజ.

వాజీకరణము నం. వి అ. న కామోద్దీపనము, వీర్యవృద్ధికరమయిన యౌషధ విశేషము.

వాజీకరము నం. వి (అ ఆ. అ.) కామమును వృద్ధి చేయునది.

వాటధానుఁడు నం వి అ పుం భ్రష్టుఁడైన బ్రాహ్మణునకు బ్రాహ్మణ స్త్రీ యందుఁ బుట్టిన సంతతి వాఁడు (మనుస్మృతి)

వాటపడు (వాటము+పడు.) అ క్రి అనుకూలపడు

తే వారువము నెక్కి మితపరివారుఁ డగుచుఁ,
బోఁటికాండ్రును వడిగల యాటకాండ్రు,
వాటపడి వెంట నరుదేర వేఁటగదలె, మందర
మున కవనిపుఁ డమందగతిని ద్వా. 8. 22

వాటమగు అ క్రి (వాటము + అగు) వీలుపడు, వలనుపడు

ఉ మాటల జాగుసేయకుము మన్మథవేదనఁ దాళఁ
జాలనో, పాటలగంధి నీదు కుచపాళికఁ
జేర్పుము తెల్లవాఱినన్, వాటము గాదు దశా
7. 125

వాటము విశ 1 ఏటవాలైనది, జాలువుగా నుండునది

క కొలఁదికి మీఱిన లక్ష్మికి, నలరెడుభోగం బెరతు
యారసి చూడన్, జలపూర్ణతటాకమునకు, నల
వడఁగా వాటమైన యలుఁగుంబోలెన్ .
విక్ర 2. 180

చ వనితకుచాద్రులం బొడమి వాటపుఁ బొక్కిలి
నిండి యుబ్బి జాల్గొని కటిచక్ర మాని మెఱుఁ
గుం దొడలై విరవాసి వచ్చునూ, తన కిరణా
మృతౌఘముల ధండహాలాంక పదోత్థితం
బులై, మను మడివోనిగర్భకలమంబులు గావె
లతాంగి జంఘికల్.. వసు. 2 74.

2 అనుకూలమైనది

http://telugathesis.com/index.php

ఉ. దోచకో, నిక్కడ వాటమంచు మది నెంచఁగ వారికి వక్కడక్కడన్ .. కాశీ. 4 66

ఉ. .. సుందరి యేరతి నానచేయునో, వాటము గాఁగ నారతుల వారక తేల్చెద నంచుఁ బల్కఁగన్ వీర. 2 282

మ వడియం బప్పడ మొప్పు నింపువరుగుల్ వాటంపు మారీచపుం, బోడి రా వి. 2 100 యయా 1 49

3 పొందికయయినది

సీ. వెడదవాఁదెఱచి యేర్పడ దవానలు మ్రింగు వెడఁదవాటంపుఁ బెరెడఁదవాని ... చంద్రా. 1. 84.

చ. వదలివద్రిండు తొంటిగతి వాటముగా బిగియించి మోమునన్, జెదరిన ఘర్మవారిఁ గొన చేలమునన్ దొలగించి జై భా 2 86.

సీ వాటమై దవనంపుఁ దోఁటకంప వెలుంగుఁ దొలఁగివో నెవ్వరో త్రోసినారు . శుక 1 287.

4. నక్తమైనది

గీ. మఱియు నెవ్వరిచిత్త మెత్తెఱఁగునందు, వాటమై యుండునది యెల్లవలయునట్లు, చేసి విహరింపుడు : భార ఉద్యో 2 127

గీ. చెలులు చుట్టలు దమ విడిచినను దాను, వారి విడువంగఁ జాలక వగచుచున్న, వాఁడు నెయ్యంబు మనమున వాటమైన, దివ్విథం బింత యును నిదియేమి యొక్కొ మార్కం 6. 22

5. ప్రసిద్ధము

సీ. . ...

గీ ... ఇవియె చిహ్నంబులగుఁగాన నిమల పేళ్ళ, వాటమైయుండు ధర వాని వాని వలన .. కాశీ 6. 27

సీ. మేటిజూదరియన వాటమై తివుటమై వాడు చుండుదు నే నహర్నిశములు ద్వా 10.88

వి 1 ఆనుకూల్యము

ఉ. బోటి ప్రియంబుతో నిపుడు వోఁబనిలేదు భుజంగ భీతిచే, వాటము దప్పెనో . గంధ. 1. 122

2. ప్రదేశము.

చ పెద్దలకును బెద్దయై తనరు తండ్రికిఁ దక్కువపాటు దెచ్చితిన్. గుల మెరియించితిన్ జననిఁ గూల్చితి శోకములోఁతువాటమున్. హరి ఉ 7 105

3 ఏటవాలుతనము, ప్రవణత, అభిముఖ్యము

చ సమముగ మిట్టపల్లములు చక్కఁగఁజేయుచు నట్టినీరు వాటముఁ గని నాల్గువంకల గుడారము లెత్తిరి చీనిపట్టుపగ్గములు బిగించి . వాల్మీ 8 96

ఉ అతఁ డేటికి రాజసతామసంబులన్, వాటముఁ బొందె భూశరము వారితమౌ టది యెవిధంబు భాగ. 9. 429

4 సూటి, నిబ్బరము

ద్వి వాటమై యీమాట వడినమ్మువోలె, నాటి యున్నది నేఁడు నామనంబునను . హరిశ్చ ఉ 1475

5 రీతి, విధము

సీ గుడుగువాల్ మబ్బుతావిడుగు వానకుగట్టు గొడుగువాటము దాల్చు వడుగువాఁడ .. ప్రబంధ 1 3

మాలిని. విధిశివసనకాదుల్ వేదముల్గాడి నిన్నో, మధుమథన యితం డిమ్మాడ్కి వాఁడంచు నెన్నన్, విధురు లయినచోటన్ గాఢమోహం, బుధివడి పడుచున్నా బోఁటి నీవాట మెన్నన్ పాండు. 4 81

జ వాటపడు వాటమగు, వాటముచేయు

వాటము సం వి అ పుం న 1 ఆవరణము, ఆవరణము చేయఁబడిన కొంతభూభాగము 2 ఉద్యానము, చిన్నతోఁట 3. బాట, మార్గము 4 గజ్జె, వంతుణము 5 ఒక దినుసు ధాన్యము

వాటముచేయు స క్రి (వాటము+చేయు.)

1 అనుకూలపఱుచు.

వ తారకారాజు పఱపు చీటంబు వాటంబు సేయు లలితకటాక్షవీక్షావిక్షేపమ్ములను హర 5 89.

2 ఓరవాకిలిగా వేయు

వ. నిజకుటీరద్వారంబులకవాటంబులు, వాటంబులు చేసి చనిన . వి పు. 7. 12.

వాటా వి భాగము, పాలు (వా)

http://teluguthesis.com/index.php

శా నాళీకారికి నొక్కజింక నొకయేణం బంజనా కామికిం గాళీకాంతున కొక్క లేడి యిడి యింకంగూడునే మూడువా, టాలుం బెట్టిన చెంగనాలు మము ముట్ట న్నాకుఁడున్ రీతి మీ, రేలా పోయెద రేణులాఁ విలువుండీ వానుతుం జూపుఁడీ సారంగ 236

(వాటము. సం వి అ పుం అని, శ ర)

వాటి సం వి ఈ స్త్రీ 1. ఇంటి స్థలము, వాస్తువు, 2 ఇల్లు, గృహము 3 దొడ్డి, ఆవరణ గలస్థలము 4 ఉద్యానము 5. దారి 6 గజ్జ, 7 ధాన్య విశేషము.

వాటిక సం వి అ స్త్రీ. 1 ఇంటి స్థలము వాస్తువు. 2. ఉద్యానము

వాటు వి. (√ వైచే) 1 వైచుట (బ వాటులు, వాట్లు)

సీ. ఒక దాయమాడిన నున్న దాయం బాడు మనక వాటులు రెండు గొని చెలంగి ఉ హరి 3 128

వ జేందెపువాటుగా నీటు గానఁబడ మెకల వెండి గొలుసుల సజ్జగు సజ్జలు ప్రబం 1 78

2 దెబ్బ, హాని

సీ. సుత్తివాటుల వారు లెత్తని సొమ్ము సొంపల రించె నెవ్వాఁడు సాంబునకును రా వి 1 9

(శౌరి యొక పాషాణముతో విచక్రుని వైచెను)

క వాటునన మూర్ఛ వోయెం, బోటరి దైత్యుండు . ఉ హరి 4 235

ఉ. చక్కెర మోవికాటు, దమపానుల చీరల వల్లెవాటు, లేఁ, జెక్కులగోటునీటు, మెయిఁజెల్వగు కీల్జడవాటు శార్జపుం డెక్కు ఘటింపఁ గుంకుమ పటీరకురంగమదాదివాసనల్, సొక్కు లిడ న్నడ న్వీటులు సోలుదు రచ్చటి వేశ్యవాటులన్ చంపూ రా 3 67.

సీ పుక్కిటి విడెమీయఁబోయి తిలోత్తమా వనజలోచన ముచ్చెవాట్లు పడియె కువల 1 39

3 విధము

సీ బడవ వాటునఁ జాటుబడ్డఁ జన్గజవిమ్ము కాయ గాచినచెయి కాయగాచె,(బడవ = భృత్యుఁడు) ।వబం 755

వాటుఁగాలు వి జొ. (వాటు + కాలు) నడుచునపుడు ప్రక్కవాటుగాఁ బోయెడు కాలు

సీ నరవెంద్రుకనరాదు నాఁడెల్ల జగడించు వాటుఁగా లనరాదు చేటుఁదెచ్చు శుక 3 21

ద్వి రోటుపోయినచేయి రొమ్ము కంపరవా, వాటుఁ గాలును జోటివలెమున్న నడుము .. ద్వి హరిశ్చ ఉ 1088

వాటుబల్లెము వి (వాటు + బల్లెము) పొడుచునట్టి యొకానొక ఆయుధము, కుంతము

వ . అందంద లతాకుంద బృందంబులకు దూరంబారు నిందిందిరావళి యిందిరానందనుం డిందీవరగంధులపై వైచువాటు బల్లెం బని చాటుచు .. రా వి 3 114

వాటురా(ఱా)యి వి (వాటు + రాయి) దొంగలు విసరుట కేటి తీసికొనిపోవురాయి

ద్వి ఒలుకుం బూడిదయును వాటు రాలు బస పు 6. 337 పం

ఉ కత్తియు నిలిచీరెయును కంకటిరజ్జువు నారసంబుముల్, గొత్తియు వాటు రాళినుము గొంకియు వఱత లొల్కి బూదియున్ చెన్న 3 294

వాటులాడు అ క్రి (వాటులు + ఆడు) కొట్లాడు

సీ కరమొప్ప

ఆ వె ... ప్రణయమ, మొదవ నంకులముగనొండొరుతో వాటు, లాడువారుఁ దన్నులాడువారు. కుమా సం 9 279

చ ఇరువురు నీలనీరజనిభేక్షణ లించిన వేడ్కతోఁ బరస్పర మెదిరించి కాంచనపు బంతులఁ దచ్చువవాటులాడఁగా, ధరణిపుఁ డద్దమై చనుడుఁ దద్భుజ దండముఁ దాఁకి మిట్టి బిట్టు రవడిఁ జెండు గ్రమ్మఱిన మబ్బం పోయిరి భామినీ జనుల్ శృ నైష 3 95

ఉ కొంచెపు మంచు పట్టుగతి గుబ్బల మేవలఁ జెక్కులం గదం, బించుచు ఘర్మ బిందువులు పిచ్చిల బంతులవాటు లాడఁగన్, వరాహ. 3 93

వాట్యపుష్పము సం వి ● న 1 చందనము;మంచి గంధము 2 కుంకుమ పువ్వు.

http://teluguthesis.com/index.php

వాట్యము సం విణ (అ ఆ అ) ఉద్యానవన సంబంధమైనది

వాట్యాలకము సం వి. అ పుం ముత్తవ పులగము. (శ. ర)

వాట్లీఁడు విణ (వాట్లు+ఈఁడు) దెబ్బలాడువాఁడు, కొట్లాడువాఁడు

గీ వాదులాని తోడ వాట్లీనితోడను, బూతుతోడఁ దిండి పోతుతోడ, నటమటీని తోడ నడియరి తోడను, వెలకు నెత్తమాడ వెరవుగాదు ఉ హరి 3 112

వాడ^1 వి (సం వాటః క వాడె.) 1 వీథి

శా . అ,వ్వాడం బౌర జనంబులెల్ల నితఁడెవ్వాఁ డొక్కొ? నేత్రోత్సవం,బై డాయం జనుదెంచె నంతటను మాయంబయ్యె . శృ నై 3 82

శా ఏడా ద్వీపములేడు వాడలుగ సర్వేలాతలం బెల్లఁ బె,న్వీడై పోఁడిగ నేలుచున్ . భాగ. 9 560

తే గీ వాడఁజను చాకిక ధరించు వలువవైచి, తెట్టు తాఁగట్టు పుట్టంబుఁ గట్టి తనుచుఁ, బోరుగు సతిదాల్పు చీరపైఁ బోరె నొకతె, యధిక మధుమత్తతా వృత్తి నట్టి రాత్రి రా వి 3 15

2 ఇండ్ల వరుస

ద్వి. భూజనంబులు మెచ్చి పొగడు వాడలును, వేడుక మదికొదవించు వీథులును హరిశ్చ పూ. 110

ద్వి. గరుడోరగామర గంధర్వసిద్ధ, వరసతుల్ చెలులున్న వాడలుచూచి . రం రా సుం కాం 245 పు 3 పం.

తే. గీ కోడలా యింక బంగరు గోడలేల, మేడలేటికి రతనంపు వాడలేల, మాడలేటికి బలురాచ జాడలేల, వాడలో నీవు ద్రిమ్మరనోడి చనిన అ రా అయో 9 7

3. వరుస, పంక్తి

వ సహకార మహీరుహంబుల వాడల నీడలఁ గ్రీడలు సలుపుచు వరాహ. 3. 64.

చ హయము నదల్చి ధేయనుచు నాజికిఁ దోలుట యొండు దోఁచెన, వ్యయరయ శక్తివంత మటి వచ్చిన త్రోవయుఁ బోయినట్టి త్రో,వయు నొకటంగనం బడద వాడలు వాడలుగా నతండని, క్రియలను జక్కచేసిన హరిద్విరదాదుల చేతఁ దక్కఁగన్ కళాపూ. 8 64

జ వాడకట్టు, వాడవదినె

వాడ^2 వి (త. వాడై) తావి, పరిమళము

సీ. పరిమళ వీథులు వాడయించవ మీఱు . అం. భా 8 59

జ వాడగన్నేరు, వాడగాలి, వాడపసుపు.

వాడఁబాఱు అ క్రి (వాడన్+పాఱు) మ్లానమగుట కున్ముఖమగు, బడలి పోవుట కున్ముఖమగు

సీ ... ...

గీ చేతనా ప్రాప్తి వొందె, పరసిజాతా యతాళి తచ్ఛుద్ధిమాత్ర, వాడఁ బాఱిన సస్యంబు వానఁ బోలె . కాశీ 5 184

సీ

గీ కమలవైరి, తన కళాస్ఫూర్తి యంతకంతకుఁ దొలఁగ, వరుణదిగ్వధి కడఁజేరి వాడఁబాఱె... రాజ చ 2 68

ఉ ప,ద్మంబులు వాడఁ బాఱెఁ,గుముదంబులు సొంపున కెక్కెనిక్కుచున్ ద్వా. 4. 922

వాడకట్టు వి (వాడ+కట్టు స్వార్థమున) వీథి, వాడ.

సీ . తే మేనమామలు కావలుగాని వానిఁ, గాఁగఁ బోతురు మూ వాడకట్టువారు, కంటగింతురు వన్నంచెఁ గమలజాతు, వ్రాఁత ఫలమేమియో కాని వనజగంధి హంస. 3 150

వాడకము వి (√వాడు) చిల్లరసామానులు అరవుతీసికొనుట

సీ .. అప్పులిచ్చిన చోట నటమటించిరి డాఁచికొనిన పత్రంబులు చినిఁగిపోయె, వాడకంబులు గొన్న వార లేగిరి తోఁటలెల్లను బరులచేఁ గొల్లవోయె శుక 2. 360

వాడగన్నేరు వి (వాడ^2+గన్నేరు) ఒకా నొకచెట్టు, పచ్చపువ్వుల గన్నేరు

ద్వి. బలుసుముల్ మోదుగు వట్టారె యారె, వలిచంద్రములు చంద్రవాడ గన్నేరు .. ద్వి. శ సా 2 80. పొ. 4. పం.

వాడగాలి వి (వాడ^2+గాలి) మలయ మారుతము. (శ. ర)

వాడపసుపు వి (వాడ^2+పసుపు) పరిమళముగల పసుపు.

http://teluguthesis.com/index.php

గీ. గునియు జార్సిగ చెక్కుటగోరు మోవి, కెంపు
లత్తుక మదురగంధపు చిటులు, వాడ పసుపంటు
వలువతో వచ్చినట్టి, పుత్త్రి యిది కాని వడతకు
పులుకు గాదె. ప్రబంధ 6. 63

వాడబము = బాడబము సం వి అ. పుం. బడబాగ్ని, సముద్రములోపలి నిప్పు

వ. అఁడు గుఱ్ఱముల సమూహము, తర్ఫీదుచేయు గుఱ్ఱములుంచఁబడుచోటు

వాడవదినె వి. (వాడ¹+వదినె) జారిణి.

సీ. అత్తమామల కెదురాడు దుశ్చారిణి వావివర్తన
లేనివాడవదినె, కొండెల గంపలు గూర్చు
పాతకురాలు బలిభిక్ష మిడని నిర్భాగ్యురాలు ..
శ్రీ. రం. మా. 5. 34.

సీ. .. గీ. నీకుఁ బరదానతుఁడనైతి నేత్రశిఖిచ,
కోర నన్నిచ్చలో వేలకోరనైతి, వందురాత్మ
ప్రపంచకులైన జారు, లెదురు లాకైన నవ్వా
డవదినెఁ గూర్చి వేం పంచ 3 252

వాడించు స. క్రి. (√ వాడు) మ్లానత నొందించు, వాడఁజేయు.

సీ. ఉస్సని నిగిడించు నూర్పుల బలువేఁడి నించి
కెమ్మోవి వాడించు వాని . ఉ రా. 6. 205.

వాడిక¹ వి చెప్పకయు చూపకయు ఉంచిన యిల్లడ, ఉపనిధి (శ స.)

వాడిక²=వాడుక వి. (√వాడు) పోషణము

సీ. ... గీ ... ఈడ విడిచిన మైఁదీఁగె యింత
నయము, గలిగియున్నది వాడిక గలిగెనేని,
నెంత నవకమై యుండునో ... కు. సం. 7.
333

వాడు (త వాడు) అ. క్రి 1. వడలు, మ్లానమగు.

క పరిమళము సెడదు వాడదు. ఈ కుసుమ రాజ
మంబు జవతవా పారి 1 59.

సీ. వానలేని కతాన వాడివత్తుల వలె సకల సస్యం
బులు సమసిపోయె . వరాహ 7 52.

సీ. ... ఎండచే వాడిన యెల దీగెయును బోలె
నిద్దంపుఁ దనువల్లి నిగ్గు సడల. విక్ర 7 102.

2. అలయు, బడలు.

సీ. నిస్వనంబులు రేచి నిగుడు కాతర నేత్ర శంబ
రంబులు వాడు శరశగండ,కములు దూలెడు
చిత్రకాయ లిలలు .. 8. 111.

రగడ వనిత వనితరుణశల యలరుల వాడి
వాడితి కొవ్వు ప్రేఁగుః . వసు. 3. 149.

3. ఖేదపడు

క. ఆడినఁ గూడిన కినుకన్, వీడిన జడముడియుఁ
బొగలు వెడలెడిచూపుల్, పోఁడిమిగొను నిట్టూ
ర్పులు, వాడినడెందమును మేనపడియుఁ జెమ
రునై . పాండు 5. 204

చ. వరుణుఁడు విప్రయోగమున వాడడె .
నైష. 4 65.

సీ . గీ ఇతరసుమనస్సులార మీ రిటులవాడి,
యుండ నేటికి నామోదముడిగి యనిన.. దశా.
2. 75

(ఇది 1. 3 అర్థములకుదాహరణము)

4. ఎండ, శుష్కించు.

ద్వి వెలయ వసంత మవ్వేళ నెల్లెడలఁ, గలయంగఁ
బదనింకి కడపళ్ళువాడి, జిగిదప్పి చెఱఁగులు చిరు
బీటలెత్తి పగులుచు బిరుసనై పలఁకిన వాట.
నవనాథ 1. ఆ. 11. పు. 5. పం.

స క్రి 2. ఉపయోగించు.

ఉ పాల్పెరుగు నెయ్యిని వాడెడు కోడె
కాంద్రపై, వెన్నెల సోగలిన(న్) రా. వి.
2 61

రగడ నామ కుముద దామకంబు వాడ వాడ
వైతి నౌనె ... వరాహ 3. 92

సీ. కన్నంబుఁ ద్రవ్వు తస్కరుఁ డింటి వారికి వాత
లేదని ముంతవైచి చనునె . రామ. లిం 30.

2. చెప్పు, వచించు

ఉ అప్పుడు యౌవనాశ్వ సుతుఁడైన సువేగుఁడు
కీచకాంతకున్, దప్పక చూచి తానును గదా
ఘనదండము కేలఁ గ్రాలఁగాఁ, ద్రిప్పుచుఁ జేరు
డిగ్గి పఱతెంచి పడిందవ పేరువాడినా, తప్పక
వ్రేసె నొక్క మొగిఁదార్కొని భీముశిరంబు వక్ష
మున్ జై భా. 2 79

సీ, . అర్చుచుఁ బేర్వాడి యదలింపుచుఁ గడంక
నెఱపుచు బుజేములు సఱచు కొనుచు అ రా.
యు. 195

సీ. గంధర్వ పతులు చొక్కపు పాట వాడిరి వాడిరి
తద్భవ్యవార్త మయులు... చంద్రి. 3. 148.

http://teluguthesis.com/index.php

3 గౌరవించు, సన్మానించు.

ఉ. ఆడికలైన నేమి మగఁడాఁడఁ బెట్టిన నేమి
చుట్టము ల్వాడిక యున్ననేమి సరివారలు
నవ్విననేమి . . కళా 4 37

4 చెక్కుఁ బఱచు, చెక్కుఁబెట్టు.

క. అలన యిలువాడి నాథుఁడు,వలచినచవి వంటక
ములు వండి యిడి .. భార అను 5. 290

చ ధన రహితుండు పుత్త్రి సముదాయ సమేతుఁ
డుపాయశూన్యవ,ర్తనుఁ డరయంగ వాడ్వి
జుఁడు తత్ప్రియ భామయు బుద్ధిహీన జీవన
మొనరింప నేర దిలువాడ నెఱుఁగదు ..
భోజరా 2. 4

5 అలుక

క. ఇలువాడి మ్రుగ్గిలిడి కూరలు గూర్లమరించి
యేల రాడాయెనోకో, వెలలెంప్రొద్దని యటనీ,
చెలియలు నేఁడెదురు చూచు సేవించుటకున్
వేం పంచ 4. 56

వి 1 వాడుట వడలుట

సీ . చిత్తంబు తలపోఁతచే వాడు పొదివినఁ
జెలువ నీ నెమ్మోము చిన్నఁబోయె .. భార.
విరా. 2 156

సీ. వక్షస్థలంబున వైచిన నవకంబుఁ దులసి దండకు
వాడు దోఁపకుండ హర. 6 45

2. కఱవు

సీ. తే. దుక్కిలో నుండి మనరాచ చిక్కఁతేని,
యక్కఱకుఁ బట్టినట్టి యా యనుఁగుఁబట్టి,బెండ్లి
యాడంగ నేతెంచు పిన్న యతఁడు, చూడఁగద
రమ్మ కన్నులవాడు దీఱ బహు 4 82.
చంద్ర 4 94

నులివాడులువాడు = ఇంచుక వాడు

క. కలహమున సురలు దొరకొను, ప్రళయానల
రూపము దిరిపడి యొక్కొకమా, ర్దలచిన మీసలు
గడ్డము,నులిపాడులు వాడుచుండు నొందినకీతిన్.
కు సం 10 466

జ : వాడఁబాఱు, వాడకము, వాడించు, వాడిక^{2}, వాడుక, వాడుకపడు, వాడుకొను, వాడుచు, వాడుదల, వాడుదెంచు, వాడుదేఱు, వాడుపడు, వాడుపఱచు, వాడువాఱు

వాడుక వి. (√ వాడు) 1 ఉపయోగము 2 వ్యవహారము
(ఉదా నన్నె చోడుని కాలములో ఈ పదములు వాడుకలోఁ గలవు)
3 అభ్యాసము, అలవాటు.

ద్వి కేవల సాధనకృతి బాహ్యపూజ, వాడుకయై
యుండ వసుధ నందఱకు,కూడ నంతఃపూజ
గురుకృప లేక ప్రభు(లిం) + 4. అ
117 పా 19 పం

సీ పుట్టు జన్నంగళ్లఁ బెట్టించు వాడుక
కోమట్లు మాకెల్ల గొడ్లు సుమ్మ సారంగ.
1 73

వాడుకపడు అ క్రి (వాడుక + పడు) అలవడు, పనుపడు (శ ర , వా)

వాడుకొను స క్రి (వాడు + కొను) 1. (జనులు ప్రచారముగా) చెప్పుకొను 2 ఉపయోగ పఱచుకొను (శ ర)

వాడుచు స క్రి (√ వాడు) వాడఁజేయు, వాడించు (శ ర.)

వాడుదల వి (√ వాడు) వాడుక,అభ్యాసము (శ.ర.)

వాడుదెంచు అ క్రి (వాడు + తెంచు, స్వార్థమున) మ్లానమగు

సీ ... పగలింటి సెగలచే సొగటొందు పూఁ దీఁగె
వడువున నెమ్మోము వాడుదెంచె ... అని. 3.
121

వాడుదేఱు అ క్రి (వాడు + తేఱు స్వార్థమున) వాడు

ఉ. నీటను దేమయెక్కి సనినిల్చి యొకించుక వాడు
దేఱియ, ప్పాటున వేరువాఱి ధృతి పాటవ
మొప్ప నతండొనర్పు న,ప్పాటునఁ జెన్నుమీఱి
పరిపాటిగఁ గెంజిగు రక్కడక్కడన్, మోటిక
లెత్తి క్రొవ్విరులు మొగ్గలు వెగ్గలమయ్యె
నయ్యెడన్. విప్ర. 2 23.

వ . వాడు దేఱెడి నెమ్మోములును .... కళా:
6 224

వాడువడు అ క్రి. (వాడు + పడు) వాడు, మ్లానమగు. (చూ. వాడు పఱుచు)

వాడుపఱుచు స. క్రి (√ వాడుపడు)వాడఁజేయు.

సీ .. వెలలేని కళలతో వెలయు నీ నెమ్మోము
వనితయే వికలుండు వాడుపఱిచె ఉ రా
4 227

వాడువాఱు అ క్రి (వాడు + పాఱు) వాడు, వాడు పడు

సీ కదుపుతోఁ బాసిన కోదమ జింకయుఁ బోలె
వాడు వాఱిన నవవల్లిఁ బోలె .. భా. రా.
యు 2 287.

సీ తొలుకాఱు మెఱుఁగుఁ దీఁగెల నేలు కన్నులు
వడఁవాఁకి యొక్కింత వాడు వాఱ . . కాశీ
1 90.

సీ లవలీదళము లట్ల సవరైన చెక్కులు వాడు
వాఱఁగ ముద్దులాడియాడి ఉ. రా 4
217

వాడె వి ఇక్ష్వగ్రము, దవ్వ

సీ . చెరివిన పూఁపులు చే నంట నిచ్చిన వాడెలు
గూర్చిన భద్రకాళిఁ బంపిన ప్రబంధ 1.
738.

సీ వాడె దవయన నిక్ష్వగ్ర మొప్పు . ఆం భా
2 75

ఆ. .. తవరు దవ యనంగఁ దల వాడె నాఁగఁద,
దగ్రమున కభిఖ్యలగు గిరిశ . ఆం సం స్థా 9.

గీ వఱలు నిక్ష్వగ్రమిల దవవాడె యనఁగ .
ఆంధ్రపదాకరము అచర 66

వాణి సం వి ఈ స్త్రీ 1 వాక్కు, పలుకు, విద్య 2 భాషాశక్తి, వాక్పటుత్వము 3 ధ్వని. 4 కృతి, గ్రంథము 5 స్తుతి, పొగడ్త 6 సరస్వతీ దేవి

ఇ స్త్రీ 1. నేఁతనేయుట 2 సాలీని మగ్గము నందలి తాకుడు పలక, వాయదండము 3. వాక్కు, పలుకు, విద్య 4 సరస్వతి.

వాణిజకుఁడు సం వి అ పుం 1 వ్యాపారి, బేహారి. 2. శఠుఁడు, దుష్టుఁడు (ఆ ని)

వాణిజుఁడు సం. వి. అ పుం వ్యాపారి, బేహారి.

వాణిజ్యము సం వి. అ. న వ్యాపారము, బేహారము, వర్తకము ఆము 4. 245.

వాణిని సం వి ఈ స్త్రీ 1. నేర్పరి యైన యాఁడుది. 2 నర్తకి, ఆటకత్తె 3 మత్తిల్లిన స్త్రీ, కామాతుర యగు స్త్రీ.

వాతృ సం వి ఋ పుం వీచునది, గాలి, వాయువు.

వాతకము సం వి అ పుం వృక్ష విశేషము, సోమిదపుచెట్టు

వాతకర్మము సం వి న అపాన వాయువును విడుచుట, పిత్తు

వాతకానివాఁడు వి బట్టలకు రంగు వేయువాఁడు. (శ ర)

వాతకి సం విఇ (న్ నీ న్.) వాత రోగము గల వాఁడు.

వాతకుండలిక సం వి ఆ స్త్రీ మూత్రరోగ విశేషము, మూత్రము తక్కువగాను బాధతోను గాఱుట

వాతకుంభము సం వి. అ పుం ఏనుఁగు నొసటిపై బుడిపి

వాతకుఁడు సం వి అ పుం జారుఁడు, ఉపపతి

వాతకేతువు సం వి ఉ పుం ధూళి, దుమ్ము.

వాతకేళి సం వి ఇ పుం 1 శృంగార సల్లాపము, కాముకుల గుసగుసలు, 2. నాయికా నాయకుల శరీరము మీఁది నఖక్షతము

వాతగుల్మము సం వి అ పుం 1 పెనుగాలి, ప్రచండ వాయువు 2 వాతరోగ విశేషము, వాత నిమిత్తకమైన గుల్మరోగము

వాతఘ్ని సం వి ఈ. స్త్రీ. పులుగండు (వృ. వి. (శ ర) (పుస.)

వాతచక్రము సం వి అ న గాలిసుడి, ఇది శుభా శుభములను దెలుపును.

వాతజ్వరము సం వి అ పుం చెడిన వాతధాతువు వలనఁ గలిగిన జ్వరము

వాతదొమ్మ మి వి (వాతము + దొమ్మ) ఒక విధమైన పశురోగ విశేషము.

క. చావవి సోలెండడ్డెడు, తానకముగ గోవు పంచి
తంబును గూడన్, మానుగఁ గడుపున నిడినను,
ధేనువులకు వాత దొమ్మ తెప్పున వడఁగున్.
సహదేవశిక్ష 1. 12. (చి ని)

వాతధూత సం వి. అ స్త్రీ. 1 పెనుగాలి, ప్రచండ వాయువు. 2 తీవ్రమైన వాతరోగము. 3. ఒక విధమైన స్ఫోటకము, మసూచికా రోగభేదము. 4. మనోజ్ఞురాలగు స్త్రీ

http://teluguthesis.com/index.php

వాతధ్వజము సం. వి. అ. పుం. 1 మేఘము, మబ్బు 2. ధూళి, దుమ్ము

వాతపిత్తము సం. వి. అ. న. ఒకవిధమగు వాత రోగము.

వాతపుత్రుఁడు సం. వి. అ. పుం. 1 శఠుఁడు, దుష్టుఁడు 2 భీముఁడు 3 హనుమంతుఁడు

వాతపోథ(క)ము సం. వి. అ. పుం. పలాశము, మోదుగు చెట్టు

వాతప్పు అ. క్రి. (వా+తప్పు) 1 మాట పొరపాటు నొందు, మాట పొరఁబడు

ఉ. .. దురాశల మాయలాఁడి వాఁతప్పక యింకఁ
దత్తదుచితంపుఁ గుయుక్తుల మాట లెన్నియే,
వొప్పుగ నాడుకో నెఱుఁగకుండనె యిట్టిది
చెప్ప నేటికిన్ కళా 3 198.

క. అప్పురి సౌధములం గల, యెప్పును కొండవును
దనర్పు నూహించుచు వాఁ, తప్పఁడె కల రూపె
ల్లను, జెప్పెడుచో రెండువేల జిహ్వల
వాఁడున్... విక్ర 1 68.

క. ఇప్పుడు నను నీ వడిగిన, చొప్పున నేతద్రహస్య
సూత్రంబులు వాఁతప్పక ప్రశ్న మొనర్చినఁ,
జెప్పితి వినుతత్కథా విశేషము లనఘా ... వి.
పు 4 107

2 పొరపడు, ప్రమాదము నొందు

ఉ. అప్పుడు యౌవనాశ్వసుతుఁడైన సువేగుఁడు
కీచకాంతకున్, దప్పక చూచి తానునుగదాఘన
దండము కేలఁ గ్రాలఁగాఁ, ద్రిప్పుచుఁ దేరు
డిగ్గి పఱతెంచి వడిం దన పేరు వాడివా, తప్పక
వేసె నొక్క మొగిఁ దార్కొని భీము శిరంబు
వక్షమున్ జై 2. 79.

3 మాట పొరపాటు

ఉ. తప్పు గణించికా దొరలు దండన సేయుదు రొద్ది
వారి వాఁతప్పిన కల్గి మందికలదాన నటంచును
మారు మాపులన్, గుప్పితి వీవు ఉ. రా.
6 105

సీ. గీ. తన వచోదోషము క్షమింపుమనెడు
వాఁడె, యేమనిన లేని వాఁతప్పు లెంచసాగె.
కువల 2. 24

వాతప్రమి సం. వి. ఈ. పుం. స్త్రీ వడిగల జింక

వాతమండలి సం. వి. ఈ. స్త్రీ సుడిగాలి,

వాతమజము సం. వి. అ. పుం. వడిగల జింక

వాతము సం. విశే. (అ ఆ అ) 1 ఊఁదఁబడినది 2 కోరఁబడినది

వి. అ. పుం. 1 గాలి 2 వాయుదేవుఁడు. 3 వాత పిత్త శ్లేష్మములలో నొక ధాతువు. 4 వాత రోగము 5 కీళ్ల నొప్పి, సంధులవాపు

వాతమృగము సం. వి. అ. పుం. వడిగల జింక

వాతరంగము సం. వి. ఆ. పుం. రావిచెట్టు.

వాతరక్తము సం. వి. అ. న. రోగ విశేషము

వాతరట్టు వి. (√వాయి) వదరుపోతు.

సీ. ఎంచఁగా మీ జాతి కొంచెపు వదకరి వసుధ
నెన్నఁగ మీరు వాత రట్లు, తెలియంగ మీ కూట
ములు వేశ కొలఁదులు చూడ మీరలుగండి
చోరవకాండ్రు ...

(ఇది రాయంచల విషయము) .. చంద్రాంగ. 4.
61

ద్వి. పెలుచఁ గోవెలయన్నఁ జెంపుడుఁ జేయ,
కెలయు కీరంబు మిక్కిలి వాత రట్టు, తలపోయ
నట తుమ్మెదలు గూడ గొంట్లు .. ద్వి.
పరమ 3 247. పా

వాతరము సం. విశే. (అ. అ అ) 1 పెనుగాలిగలది, తుపాను గలది 2 వేగము గలది, వడి గలది.

వాతరాయణము సం. వి. అ. పుం. 1. బాణము, 2 వింటిదెబ్బ. 3. పర్వత శిఖరము, కొండ కొన. 4 అంపము, క్రకచము. 5 సరల వృక్షము, దేవదారువు. (వృ వి)

వాతరాయణుఁడు సం. వి. అ. పుం. 1. ఉన్మత్తుఁడు, పిచ్చివాఁడు 2 సోమరి, అలసుఁడు.

వాతరూపము సం. వి. అ. పుం. 1, పెనుగాలి 2 ఇంద్రధనుస్సు. 3 లంచము. (మే ని)

వాతరోగము సం. వి. అ. పుం. వాతధాత్వాధిక్యము వలనఁ గలుగు రోగము.

వాతర్ధి సం. వి. ఇ. స్త్రీ (వాత+ఋద్ధి) 1 వాతాతిశయము, ఎక్కువ గాలి. 2 దుడ్డుకఱ్ఱ, ఇనుపదుడ్డు.

వాతలము సం. విశే. (అ ఈ అ) 1 పెనుగాలి గలది తుపాను గలది. 2 ఉబ్బినది

వి. అ. పుం. 1. గాలి, వాయువు, చణకము, సెనగ

http://teluguthesis.com/index.php

వాతవస్తి నం వి ఇ స్త్రీ మూత్రనిరోధము.

వాతవృద్ధి నం వి ఇ స్త్రీ వాచినయండము, అండవృద్ధి

వాతవైరి విఅ వి న్ పుం ఆముదపుఁ జెట్టు

వాతశీర్షము నం వి. అ. న పొత్తికడుపు.

వాతశూలము నం వి అ న రోగభేదము ఉబ్బుతోఁ గూడిన కడుపునొప్పి.

వాతసహుఁడు నం విఅ (అ అ అ) వాతరోగము గలవాఁడు,

వాతసారథి నం, వి ఇ. పుం అగ్ని.

వాతాండము నం వి అ పుం వృషణరోగము, వృషణములు పెద్దవగుట

వాతాటము నం వి అ పుం 1 వాతమృగము, జింక, 2 సూర్యాశ్వము

వాతాతిసారము నం వి అ పుం. వాతధాతువు చెడుట వలనఁ గలిగెడి గ్రహణి, రోగవిశేషము

వాతాదము నం వి అ. పుం బాదాముచెట్టు.

వాతాపి నం వి. ఇ పుం అగస్త్యునిచే మ్రింగఁబడి జీర్ణింపఁజేసికొనఁబడిన యొక రాక్షసుఁడు, (ఇల్వలుని సోదరుడు)

వాతాపిసూదనుఁడు నం. వి అ పుం అగస్త్యుడు

వాతాప్యము నం వి. అ. న 2 పులియుట, 2. సోమము 3. నీరు

వాతామోద నం వి ఆ స్త్రీ కస్తూరి

వాతాయనము నం వి అ పుం గుఱ్ఱము న 1. గవాక్షము, కిటికి 2 తలవాకిటి వసారా, 3 మండపము

వాతాయనము నం. వి అ న. పర్ణము, ఆకు

వాతాయువు నం వి ఉ పుం. వడిగల జింక, వాతమృగము, జింక

వాతారి నం వి ఇ పుం 1 ఆముదపుజెట్టు. 2. శతమూలి = పిల్లితేగలు (వృ వి) శేఫాలిక = శాళిచెట్టు (వృ వి.) యవాని = ఓమము (వాము) (వృ వి.) భార్గి = గంటు బారంగి (వృ. వి) స్నుహి = జెముడు. (వృ వి) విడంగ = వాయువిడంగములు శూరసణ = కూరకంద (వృ. వి) జతుక = పద్మావతి. (వృ వి.)

వాతాలి నం వి ఇ. ఈ. స్త్రీ . సుడిగాలి.

వాతాశ్వము నం వి అ, పుం. వడిగల గుఱ్ఱము

వాతాహతి నం వి ఇ. స్త్రీ 1. గాలిదెబ్బ 2 ప్రబలవాయువు.

వాతి నం వి ఇ పుం. 1. సూర్యుడు, 2. గాలి 3. చంద్రుఁడు (విల్యమ్సు)

వాతికము నం విఅ (అ ఈ అ) 1 పెనుగాలి గలది, తుపాను గలది, 2. వాతరోగము గలది. 3 వెఱ్ఱిది, ఉన్మత్తము

వి అ. పుం వాతదోషము వలనఁ గలిగిన జ్వరము.

వాతికాసు వి. (వాయి + కాసు) 1. వాతిపాతిక. (గ్రా) 2 అంచేము. (శ. ర.)

వాతిగణము నం వి అ. పుం వంగచెట్టు, వంగకాయ.

వాతిగమము నం వి అ పుం. వంగచెట్టు, ఇట్లే వాతిగము

వాతిగముఁడు నం వి అ పుం. ఖనిజశాస్త్రజ్ఞుఁడు, ఇట్లే వాతికుఁడు

వాతిపాతిక వి. (వాయి + పాతిక) చితియందుంచిన శవమునోట వేయుబంగారము

ద్వి. వసుధామరునిఁ గాంచి వదలక వేఁడి, వలయు మాడయు మఱి వాతిపాతికయు, వల నొప్పఁగొని రమ్మన వడి నిట కనిన ... హరిశ్చ 2261. పం.

వాతిబియ్యము వి. (√వాయి) దహనము చేయునపుడు పీనుఁగు నోట వేసెడి బియ్యము.(శ ర, గ్రా.)

వాతివాఁడి వి (√వాయి) వాక్పారుష్యము గల స్త్రీ.

మ సుర సేవించినవాతి వాడియయినన్ సొమ్మెల్లఁ
గోనాడినం, బురుషద్వేషిణియైన గొడ్డయిన
నెప్డుం గూఁతులం గన్నమైఁ, బరపౌరోగము
లున్న ధూర్తయయినన్ భార్యం బెడం బాసి
య,ప్పురుషుం డొం డొకపెండ్లి యాడినను
నొప్పుం దప్పు లే దేమియున్ విజ్ఞా. 1 .118.
వాతవాడి. (శ. ర పా)

వాతీయము నం విఅ (అ. అ అ.) పెనుగాలి గలది.

వి. అ న కాంజికము, గంజి,

వాతుఁడు నం. వి. అ పుం. 1 ధృష్ట నాయకుఁడు. 2 వాయుదేవుడు

వాతులము నం. వి ,అ. పుం. సుడిగాలి.

వాతులి నం. వి. ఇ పుం పెద్ద గబ్బిలము.

వాతూలము = వాతులము; వాతులుఁడు.

http://teluguthesis.com/index.php

వాతూ(తు)లుఁడు సం విణ (అ ఆ అ) 1 వాత రోగముగలవాఁడు 2 వెఱ్ఱివాఁడు, ఉన్మత్తుఁడు

వి. అ పుం సుడిగాలి.

మ దుర్వారాద్భుతాసారముల్, వడగండ్లుం బెర
యంగఁ దీవ్రవిసరద్వాతూలుతోఁగూడి దం,
దడిఁ దోడ్తోడఁ బ్రవృద్ధిఁ బొంది ... హరి పూ
7 164

వాతెర(ఱ) వి (వాయి + తెర) రదనచ్ఛదనము, పెదవి

క గురివెంద జైత్రుఁ డొందఁగఁ, గరములు
కన్నాతి యవుడుకఱచినను వా, తెరమీఁదఁ
గాననగు పలు, వరుసయనన్ననలు పల్లవముపై
మొనసెన్ పారి 3. 48

సీ తెలిదమ్మివిరియింటి తెలిగంటికెంపు వాతెర
సొంపె పవడంపుఁ దీఁగెగుంపు దశా
1 164

చ నెఱి గురులున్ విలోలసిత నేత్రయుగంబును
నొప్పు తెప్పవా, తెఱయును . . భార ఆది.
7 73

క. పలుచేని వా తెఱ మెఱుఁగునఁ, బలు మెఱుఁ
గులు సందడింప . . మనుచ 4. 70

వాత్య సం వి ఆ స్త్రీ వాత సమూహము, సుడిగాలి, పెనుగాలి, తుపాను

వాత్సకము సం వి అ న వత్ససమూహము, దూడల గుంపు

వాత్సల్యము సం వి అ న 1 (పుత్రాది విషయక) ప్రేమము. 2. ప్రేమము, స్నేహము, చెలిమి 3 అత్యంత ప్రేమము, దయ.

వాత్సి సం వి ఇ ఈ స్త్రీ బ్రాహ్మణునకు శూద్ర స్త్రీ యందుఁ బుట్టిన కూతురు.

వాత్స్యాయనుఁడు సం వి అ. పుం 1 కామసూత్రములు రచించిన యొకానొక ఋషి 2 గౌతమ న్యాయసూత్రములకు భాష్యము రచించిన యొక ముని

వాద వి (క వాద) జలాశయము, నీటిపట్టు

తే. ముంచుకొను వాదనీరుల మునిఁగి మునిఁగి,
గుల్లగుల్లను వేల్పులఁ గొలిచి కొలిచి, భాత
మాటలుబట్టి ఛాందసముబట్టి, యలయుచే కాని
పాపంబు తొలఁగదయ్యె శ్రీరం మా. 5
112

వాదకుఁడు సం వి అ పుం 1 గాయకుఁడు, సంగీతము పాడువాఁడు 2 వక్త, ఉపన్యాసకుఁడు

వాదడుచు అ క్రి (వాదు + అడుచు) వివాదపడు.

క. ఒక్కయెడం దమలో నొక, కొక్కకు వాదడిచి
శశకము కపిఁజలముం, గ్రక్కునఁ బఱతెంచి
పులికి, మ్రొక్కుచు నిజవాద మిరువురుం జెప్పు
టయున్ కేయూర 2 91

క ఊరక పుడకలు విఱుచుట, వైరంబున నొరుల
తోడ వాదడచుట దుర్వారగతిఁ జరుగు
వాఱుట, గోరన్ గో కొలుచుటల్లఁ గొఱ
గాదుసుమీ వి పు 4. 233,

వాదనము సం వి అ న 1 వాయించుట 2 వీణ మొదలగు సాధనములమీఁద పాడెడి పాట

వాదము సం వి. అ పుం 1 పలుకుట, చెప్పుట 2 మాట, పలుకు, 3 రూఢిగాఁ జెప్పబడిన సంగతి 4 కథ, చరిత్రము 5 వాదించుట, పరస్పర వ్యతిరేక భావములు తెలుపుట 6 సమాధానము, ప్రత్యుత్తరము 7 వివరణము స్పష్టపఱచుట 8 సిద్ధాంతము, వాదానంతరము నిర్ణయించిన విషయము 9 ధ్వని, చప్పుడు 10 కింవదంతి, జనప్రతీతి 11 ఫిర్యాదు, అభియోగము, తగవు

వాదయుద్ధము సం వి. అ న పట్టుదలతో వాదము చేయుట

వాదర వి (వాడి + ధార) (ఖడ్గాదుల) తీక్ష్ణధార.

వ ... అంతకంతకు నెక్కుడగుకోపంబున నాటో
పంబు దీపింప వాదరఁ జిక్కిన యొముకతును
కలుగోఱ దౌడలకై వడి గలిగి భార. సౌప్తి.
1. 176.

వాదర సం వి ఆ స్త్రీ. ప్రత్తిచెట్టు

వాదరంగము సం. వి అ. పుం అశ్వత్థ వృక్షము, రావిచెట్టు.

వాదరతుఁడు సం. విణ (అ ఆ అ) వాదమునందాసక్తిగలవాఁడు

వాదరము సం. విణ (అ ఆ అ) దూదిగలది, లేక దూదితోఁ జేయఁబడినది

వి అ న దూదిబట్ట

http://teluguthesis.com/index.php

వాదరి వి॰ (వాదు+అరి^{2}) జల్పాకుఁడు, వదరుబోతు

మ. క్షమతో నుండ భయస్థుఁ డంద్రు కినియన్
గయ్యాళివాఁడంద్రు మౌనమిడన్ మూఁగ
యటంద్రు వాక్పటిమచెందన్ వాదరిం
చంద్రు పార్శ్వమున న్నిల్వ మదాంధుఁ
డంద్రు . సుల్లభూ నీతిశ 47

వాదవాది సం॰ వి॰ న్ పుం॰ జైనుఁడు

వాదసాధనము సం॰ వి॰ అ॰ న॰ వాదమును సాధించుట, చెప్పినదానిని నిలబెట్టుకొనుట.

వాదాడు అ॰ క్రి॰ (వాదు+ఆడు) వాదించు.

మ. మనకీపాటులువచ్చెఁ జూచితిరె నామాటల్ వృథా
హంకృతిన్, వినఁగానొల్లకయల్లరాత్రి యిచట
న్నీరెల్లవాదాడ యుం,చిన యాశాకము రెట్టలో
మొలిచె హెచ్చెంజూవె యీమట్టి . కేయూర
3. 48

వాదానువాదములు సం॰ వి॰ అ॰ పుం॰ ద్వి॰ 1. ఒక విషయమును జెప్పుటయు దానిని ఖండించుటయు, వాద ప్రతివాదములు. 2 పరస్పర వ్యతిరేకాభిప్రాయములు దెలుపుట

వాది సం॰ వి॰ (న్ సి న్) 1 పలుకువాఁడు, సంభాషించువాఁడు. 2. స్థిరముగాఁ జెప్పువాఁడు. 3 వాదించువాఁడు

వి॰ న్॰ పుం॰ 1 వక్త, ఉపన్యాసకుఁడు 2 ప్రతివాది, ప్రతిపక్షుఁడు 3 అభియోగము తెచ్చినవాఁడు, నేరము మోపినవాఁడు 4. బోధించువాఁడు, ఉపాధ్యాయుఁడు 5. (వీణ) మెట్టు

వాదించు సం॰ అ॰ క్రి॰ (√ వాదు) 1 వాదాడు. 2. తగవాడు. (శ ర.)

తే. ఒండొకఁడవైన నిపుడ నీపిండి యిడమె,
బ్రాహ్మణుఁడవౌట మాచేత బ్రదుకుఁ గంటి,
తడవఁబనిలేదు నిన్ను గౌతమునిగోవ,వనుచు
వాదించి విడిచిన నాగ్రహించి, మనుచ 4 90.

వాదితము సం॰ వి॰ (అ ఆ. అ) 1 పలికింపఁబడినది 2. వాయింపఁబడినది, ప్రయోగింపఁ బడినది

వాదిత్రగణము సం॰ వి॰ అ॰ పుం॰ సంగీతపు మేళము, మృదంగాది వాయిద్యముల వాయించువారి మేళము

వాదిత్రము సం॰ వి॰ అ॰ న॰ 1 తతము, ఆనద్ధము, సుషిరము, ఘనము, అను వాద్యచతుష్టయము వీణాగానము మొదలగునది

వాదు వి. (సం వాదః) 1. వాదము, వాక్కలహము

గీ. ఒలసి నీపుత్త్రులెల్ల నొండొరులతోడ, నెట్లొ
డంబడి యుండుదు రట్లు చేయ, వలయుఁ దమ
లోన జూదంబు వాదు నగుటఁ, గలహ
మూలంబ యెట్టి శాంతులకునైన భార సభా
2, 131

ఉ. వాదున గెల్వలేక పురవైరి లలాటము కన్నుఁ
జూపఁ దాఁ, బాదమునందుఁ గన్ను ప్రతిపక్షతఁ
జూపెను ... ప్రభా. 1 12

సీ. వాదనఁగ వాదంబు చెలఁగు . ఆ భా,
1 113

2 కలహము

వ . విష్ణుఁడు సర్వలోకగురుఁడు, తత్పత్నీ హరణంబు కొఱగాదు, వాదులు ప్రోదులు చేయు మునిముచ్చు బోధనంబులు వినంబనిలే దని చెప్ప . వరాహ 11 57.

3 మాట

క. కాదేని చేతిరోకట, వాదులువారించి లెస్స
వడ్డించినచో, నీ దిక్కున నీ కెవ్వరు, రా దిక్కని
పల్కునవ్వి యతఁడిట్లనియెన్ విప్ర. 4 60

4. నింద

దండకము . మముం జేరనీఁడే నిమం జేరరాఁడే
ప్రవేశింపరాడే ప్రమోదింప వాదే ... భోగినీ
దండకము

వి॰ అసత్యము, కల్ల.

క. ఏ దెసఁ జూచిన నాదెస, నాదృష్టికిఁ దావ
యగుచు నామది నెపుడున్, వైదేహి పాయ
దొందెడ, వైదేహిం గంటి ననుట వాదో
నిజమో భా. రా. సుంద 564

జ. వాదడుచు, వాదరి, వాదాడు, వాదించు, వాదుకుఁబోవు, వాదుగొను, వాదుపెండేరము, వాదులాఁడు, వాదులాడు, వాదువెట్టు

వాదు(ల)కుఁబోవు అ. క్రి. (వాదులకు + పోవు) వాక్కలహముచేయు.

http://teluguthesis.com/index.php

ఉ కారణ మేమి లేకయె వికావిక నవ్వును నిర్ని
మిత్తమె, వ్వారల నైనమం బిలిచి వాదుకుఁ
బోవుమ . సీధురస విభ్రమమైనమృగాడి
యత్తటిన్ కవిరా 5 186

సీ అతని నెవ్వరు దూఱనాడిన వారితోఁ జెల
పట్టి పట్టివాదులకుఁ బోదు ... కువల 4.190

వాదుగొను స క్రి (వాదు+కొను) నిందపడు

క ప్రోడిఁ గొనదగిన పుష్పఫలాదుల గొడ్డట
వ్రచ్చి యవనిజము నెడన్, వాదుగొమనల్ల
ధూర్ప్రవణ, బాధించిన వేల కలుగు పతికి
గోరుల్ కవిక. 2. 17

వాదుపెండేరము వి (వాదు+పెండేరము) వివాదమున గెలుపును సూచించు బిరుదు చిహ్నము

ద్వి అలస యానముల రాయంచలం గెలిచి,
పెలుచఁ బెట్టిన వాదుపెండేర మనఁగఁ, గమ
లాప్త బింబంబుగతి నొప్పు మణుల, రమణీయ
మగు నూపురము బొందుపఱచి ద్వి పరమ
5 430 పొ

వాదులాఁడు విశే (వాదులు+వాఁడు) వాదమాడువాఁడు, వాదించువాఁడు.

ఆ. వాదులానితోడ వాక్లేనితోడను, బూతు తోడ
తిండిబోతుతోడ, నటమటీనితోడ వడియరి
తోడను, వెలకు నెత్తమాడ వెరవుగాదు ఉ
హరి 3 112

వాదులాడు అ క్రి (వాదులు+ఆడు) వివాదము చేయు

ఉత్సాహ ... ఈయన నమం బరాకుపఱచి యాట
గెలుపు తనదిగా, వెనుక వాదులాడ నేను
వినఁగఁ జాలనని తగన్ . కళా 6 118.

వాదువెట్టు (వాదు+పెట్టు) అ. క్రి. నిందమోపు

రగడ ... కలికి కలిత యీసు నెమ్మదిఁ గ్రమ్మఁ
గ్రమ్మఱ వాదువెట్టకు .. వాల్మీకి 3 114

వాదోడు విశే (వా+తోడు) మాటాడుటకు సహాయపడువాఁడు, సహాయపడునది

శా బంగారందియ ముక్కునం గమిచి పై
పైనంచే యల్గింపగా, సింగారంబగు ముద్దు తన
కుం జేదోడు వాదోడుగాన్ . విజ 2 157

గీ దాస్యవృత్తికి నిటువంటి దానిఁ జేర్చి, కావఁ
గొదువలేదు వలదుబొమ్మనఁగ వేల, యిది
యదృచ్ఛాప్త లాభమై యొదవెఁ దోఁట, పనికిఁ
జేదోడు వాదోడు పాటుపడును వైజ 2 106.

వి పనులకు నాలిక చేతులలోనుగాఁగల తెవుళ్ళను బరిశీలింప నోటఁ జొప్పించి నోరు తెఱపించుటకై యేర్పఱచిన దార్వాయసరూప యంత్ర విశేషము

సీ దామెనలును వల్లె త్రాళ్లును దలుగులు గవ్వ
ముల్ గొడవలి కత్తిసూఁదు ...

తే గొడుపు వాదోళు మొదలుగాఁ జెడకయుండ,
వలయు ముల్లెల్లఁ దెమ్ము హరి పూ. 6.
21

వ . చూఁడు గొడుపులును వాదోళ్లును
బంతులు మొదలుగాఁ గలసాధనంబులు గొని
వచ్చి తెవులు గొంటులఁ జికిత్సించువారు హరి.
పూ. 5 142

వాద్యకరుఁడు సం వి అ పుం వీణాదికమును వాయించు పురుషుఁడు

వాద్యభాండము సం వి అ. న 1 వీణాది వాద్యముల సమూహము 2 తతము, అవద్ధము మున్నగు సంగీతపరికరము.

వాద్యము సం వి అ న 1 వీణ మున్నగు సంగీత సాధనముల ధ్వని (విల్యమ్సు.)

వాధు(ధూ)క్యము సం వి అ. న. 1 వివాహము, పెండ్లి.

వాధ్రీణసము సం వి అ పుం ఒక జాతి యడవి మృగము, ఖడ్గమృగము

వాన వి 1 వర్షము

చ తరుణులు చంచలాలతలు తత్కర కాండని
కాయ మంబుదో, త్కరములు పాలు దేనెలు
ఘృతంబులు నలు . . వాభుక్తి వేళ దొల్కరి
సమయంబు పేరెలమిఁ గైకొనకుండునె
భోక్తృసస్యముల్ ... నైష. 6 121.

వానయగు అ. క్రి వానవచ్చు, వాన కురియు,

ఆ. వానయైన నెండ వచ్చిన గొడు గవశ్యంబు
వలయు రాత్రి యడవిలోనఁ, దిరుగునపుడు
గుదియ ధరియింప వలయును, గాలఁజెప్పు లిడక
కదలరాదు. వి పు. 4. 245.

2. వర్షకాలము.

http://teluguthesis.com/index.php

సీ. వానయు సీతను వర్జించి ముందు వేసవిగాక
మున్న సస్యముల పంట, లోదవెడు తఱి నెత్తు
పది శత్రువయి భార. శాం 3 8

ఉ వానకరంబు దీటుటయు వానరనాథుఁడనేక
సేవతో, మానవనాథుఁ గాంచి బహుమానవన
చోగతి కుబ్బి జానకీ, మానవతిం గనంగ వస
మానవనాటులఁ బంప ఉ రా 1 104

ఎనుపోతుపై వాన=ఎన్ని చెప్పినను లక్ష్య పెట్టని వాఁడు

ద్వి. ఒక విచారము మాకు పొదవె నీరాజు, సుక
వాసి పనివంద చూపుగుత్తంబు, మామిడి
క్రింది సోమరి మేధకుండు, బూమెతుంటరి
యెనుపోతుపై వాన ద్వి. హరిశ్చ ఉ.
1498. పం.

జ వానకట్టె, వానకాళులు, వానకోయిల, వానగొట్టు, వానజాఁతి పులుఁగు, వానతఱి, వాననెచ్చెలి, వానపడె, వానపాము, వానపేగు, వానరాయి.

వాన సం వి అ. స్త్రీ మీలవల్లంకిపిట్ట.

వానకట్టె (వాన+కట్టె) వి అలగర్దము, పీరుకట్టె

సీ. .. వాహినీనాథుతో వరిమళ్ల కొలువ వ్యాళ
నాయకునితో వానకట్టె .. చెన్న 5 71

వానకాళులు(ళ్లు) వి బ (వాన+కాళులు) దూరము నుండి చూచువారికి మేఘములందు కాళ్ళవలె కన్పడు వర్షధారలు.

గీ. ధర నిదాఘవాతాహతి నెరయకుండ, విధి
దమాలమంటపము గావించె ననఁగ, నొప్పె
నీలాభ్రపటల మచ్చుప్పరమున, రాళు లన నెల్లె
డెస వానకాళు లమరె కు సం 6 754

గీ. వుట్ట వెడలి వభోభిత్తిఁ బట్టు శక్ర, కార్ముకవుఁ
బెద్ద పలువన్నె కట్లజెట్టి, దైన నడచెడు కాళ్ల
గుంపనఁగగాలి, కార్కొని దిగంతముల వాన
కాళ్లు నడచె ఆము 4. 89

క. సలిలంపువృద్ధజలధర,ములు పూనిన యూఁత
కోలమొత్తములక్రియన్, దొలు వానకాలు
లెసఁగెన్, గలహంసకులంబులెల్లఁ గలఁగంబడఁ
గన్ పాండు. 4 25.

వానకోయిల (వాన+కోయిల) (వాన చినుకులఁ ద్రావు పక్షి) వి 1 చాతక పక్షి.

గీ. అలుత దోరెవుఁ ద్రాడుచే సత్తెమమరఁ,
దళుకుచేఁ దొత్తి వానకోయిలలఁ దునిమి,
ఖైరిచే వెన్క కొంగలకాలుఁ గొట్టి, సాళువము
చేతఁ గుందేళ్ళఁ జీరెవంత ప్రబం 1. 232

సీ . తొలు మొగుల్నడు చిన్కు లెలమిఁ
గ్రోల్వాన కోయిల బలుమంచు సోనలకుఁ
జను నె .. నీలా 2 76.

2 సర్ప విశేషము (శ ర)

వానగొట్టు వి (వాన+కొట్టు) వానదెబ్బ, వాన తాఁకు

ఉ అక్కడ నుండ నేల ధవళాయతలోచన వాన
గొట్టునం, జిక్కితిగా యిఁకం దడవు సేయక
నా చిగురాకు శయ్య యీ, దిక్కున నున్న
దీ విటు మదీయపదంబులదండ నుండు . వి
ప్ర 3 76

వానజాలిపులుఁగు (వాన+జాలి+పులుఁగు) వి. హంస

చ ...సఖుం గమతాగ్రణి నవ్విధంబునన్, గొని
యల వానజాలిపులుఁగు ల్గగనంబునఁ బోవఁ
ద్రోవ లో,చనమహా మాచరించె విదిశా నగ
రంబు .. వేం పంచ 1 568.

చ అని యల వానజాలిపులుఁ గావనజాక్షునిఁ జేరి
వేడినన్, విని తలపోసి చూచి యిది వింత
సుమీ తెలియంగలేను నే,ర్పున వది భర్తృకింపు
మదిఁ బుట్టఁగ నెట్టులు బొంకెఁ జెప్పవే, యనఁ
గలహంసవంశకలశాంబుధిచంద్రుఁడు కాంత
కిట్లనున్ హంస. 4 61.

వానతఱి (వాన+తఱి) వి వర్షాకాలము, వర్ష ఋతువు

గీ. కోఁతిరాయఁడ మాపయిఁ గూర్మి నిలిపి, వాన
తఱియెల్ల నగములలోన నుండఁ, దపసి
రూపులఁ ద్రోళ్లకుఁ దవిలిరాఁగ, మాకుఁ బోసఁ
గదు పొమ్ము మఱాక రమ్ము అ. రా కిష్కి.
54

వాననెచ్చెలి వి (వాన+నెచ్చెలి) 1 వానకోయిల. (శ. ర.)

2 వరుణుఁడు

http://teluguthesis.com/index.php

గీ. వానచెచ్చెలి పడమటి వంక కేఁడు, వల్లెత్రాడు గలాఁ డన వరుణుఁ డొప్పు . ఆం. భా 1 51

వానపడె వి (వాన+పడె) వాననీరు నిలిచెడు చిన్న గుంట

సీ. అమానసామానసీమానటదనూనమాన సౌశము బోనె వానపడెకు ... ముకుందవి 2 145.

వానపాము వి (వాన+పాము) ఎఱ్ఱ, మహీలత (శ ర , బ్రౌ వా)

వానపేగు వి (వాన+పేగు) ఎఱ్ఱ, మహీలత (శ ర)

వానప్రస్థము సం వి. అ. పుం. 1. మధూకము, ఇప్ప చెట్టు. 2. పలాశము. మోదుగు చెట్టు

వానప్రస్థుఁడు సం వి. అ పుం 1 వనవాస వ్రతమును (వానప్రస్థాశ్రమమును) అవలంబించిన పురుషుఁడు, తృతీయాశ్రమమునం దున్న యతఁడు 2. పరివ్రాజకుఁడు, సన్న్యాసి, యతి

వానము సం విశే (అ ఆ అ) 1 ఊఁదఁబడినది 2 ఎండినది. (కాయ లోనగునది,) 3 అరణ్య సంబంధమైనది, అడవి సంబంధమైనది

వి. అ. న 1 ఎండిన ఫలము 2 ఊఁదుట. 3 జీవించుట. 4 గాలినుడి 5 పరిమళము, సువాసన 6 ద్రాక్ష తీఁగల తోఁపు 7. నేయుట 8 గడ్డిచాప. 9 ఇంటి గోడలోని కన్నము 10 గతి, నడక (మే ని)

వానరప్రియము సం వి అ పుం. పాలచెట్టు

వానరము సం వి అ పుం క్రోఁతి

వానరాక్షము సం వి అ పుం అడవి మేఁక

వానరాఘాతము సం వి అ పుం లోధ్రము, లొద్దుగ చెట్టు

వానరాయి వి (వాన+రాయి) వడగల్లు, కరకము (శ ర., చి ని)

వానరి సం వి ఈ. స్త్రీ ఆఁడు క్రోఁతి

వానలము సం. వి. అ పుం కృష్ణ తులసి. (వృ వి)

వానస్పత్యము సం వి అ పుం పూచి కాచెడి చెట్టు, పూవునుండి పుట్టిన ఫలముగల మామిడి మున్నగు చెట్టు, వనస్పతి.

వానాయుజము సం వి అ పుం వనాయు దేశమునఁ బుట్టిన గుఱ్ఱము (అరబ్బీ గుఱ్ఱము)

వానాయువు=వనాయువు సం వి అ పుం భరత ఖండమున వాయవ్య దిక్కున నుండెడి దేశ విశేషము, వనాయ దేశము (అరేబియా)

వాని=వాఁడి విశే నిశితము, తీక్ష్ణమైనది

క అనిన విని వాని మరి దోఁప నిరంకుశ విజయ భేరిభాంకృతు లెసఁగన్, మొన లేర్పరించి తోడనె, జననాథుఁడు గదలె సమరసంరంభమునన్ జై భా 4 52.

వానియము వి (సం వాణిజ్యమ్) వర్తకము

ఉ చీనపుదీవి నిన్నును బసిండియుఁ దుల్యమటన్న వచ్చుటన్, వానియ మాడఁ బోదమని నావల వేలకొలఁ దాయితంబుగాఁ, బూని ఘటింప నందిమము పూర్ణముగాఁ గొని నెట్టు లిద్దఱున్, ఫేన తరంగ భంగుర గభీర పయోనిధిలోన నావపై కేయూర 3 169

వానీఁడు వి (వానె+ఈఁడు) 1 వానె కులమువాఁడు, 2 కుబేరుఁడు

సీ వానీఁడు రారాజు వడచక్కి యొకిమీఁదు తత్తడి నెక్కుడు దంటయనఁగఁ . ధనదు పేళ్ళగు ... సాం ని. దేవ 14

వానీరకము సం వి అ పుం ముంజగడ్డి, ఒక జాతి కసవు

వానీరము సం వి అ పుం. వేతసము, నీటి ప్రబ్బలి చెట్టు

వాను స త్రి కుండలుచేయు

ఉ ... అజాండ భాండముల్, వానను ఆము. 1 4

సీ గూనమూయంగ మూకుఁడు తానుగాకను కలఁడె వానను దటాకంబు మూయ ... రామ. శ 92

వానె వి ఒకజాతి కోమటి

క ఆనందవనమునం దొక, వానెవణిజు నింటనుండి వైశ్యుండు పదార్థానయనార్థము పోయెన్. . కాశీ 5 63

వ ... అవ్విటిమేటి సాలెయగసాలె పటుసాలె వానెవైజాతి సాఁతులేతుల కొమిరెలు ..., ఆము. 4 86.

http://teluguthesis.com/index.php

జ వానీఁడు, వానెత

వానెత వి (√ వానె) వానెజాతి స్త్రీ (శ ర)

వానేయము సం వి అ న తుంగముస్త, పరిమళము గల యొకజాతి తృణమూలము.

వాపదండము సం వి అ పుం సాలెవాని నేఁత పలక, వేమము

వాపనము సం వి అ న 1 విత్తులు చల్లించుట 2 క్షౌరము, గొఱుగుట, గొఱిగించుట

వాపము సం వి అ పుం. 1 విత్తులు చల్లుట 2 నేయుట 3. క్షౌరము, గొఱుగుట

వాపాఠము మి వి. (వాయి+పాఠము) కంఠపాఠము, ముఖస్థముగానుండుట, నోటిపాఠము

ద్వి భరత శాస్త్రంబు వా పాఠంబు వీణె, పరి పరి విధములఁ బలికింప నేర్చు. ప్రభు 1 4. 27. పా

వాపి సం వి. ఇ. ఈ స్త్రీ బావి, దీర్ఘిక, ఒక విధమయిన జలాశయము

సీ ... బహువిధాగారముల్ ప్రమదవనంబుల వాపుల దీర్ఘికావలుల వెలసి . భార. సభా 1 282

వాపితము సం విశే (అ. ఆ అ.) 1. విత్తులు చల్లఁబడినది. (క్షేత్రాది,) చల్లఁబడినది (బీజాది) 2 క్షౌరము చేయఁబడినది, గొఱగఁబడినది.

వాపి(పీ)హము సం వి. అ పుం చాతకపక్షి

వాపు వి వాయింపు

సీ. వాయింపు వాపన వాదనమగు . ఆం భా 1 126

(ప్రాఁత ప్రతి పా శ ప్రా)

వాపుచ్చు సం. క్రి (వా+పుచ్చు.) 1. నోరు తెఱచు

ఉ చచ్చినపుత్రు నెత్తుకొని జానపదుం డొక విప్రుఁ డార్తుఁడై, వచ్చి నరేంద్రుమందిరము వాకిట నాలును దాను నిల్చి, వాపుచ్చి, మహోష్ణబాష్పములు బోరనఁ గ్రమ్మఁగ నేడ్చి యేడ్చి క,న్నిచ్చుచు మోదుచున్. నిర్వ 10 53

క చూపుల శ్రీపతిరూపము, వాపోవక త్రావిత్రావి హర్షోద్ధతమై, వాపుచ్చి మంత మధురాలాపంబులఁ బొగడె నదితి లక్ష్మీనాథున్ ... భాగ. 8 482.

ఉ చచ్చిన సత్తపస్విసతి సన్నులు మోమును మోదుకొంచుఁ బై, వెచ్చనికన్నునీ రడర వీడిన వేనలితోడఁ బెల్చ వా,పుచ్చి తనూజులం బనవఁ బొంచి కనుంగొని పోయె విప్రుఁడై, యచ్చటికిన్ సురాధిపతి యాతనిఁ జూచి లతాంగి వెక్కుచున్ భార అను 1 299

ఉ వచ్చె ఘనాఘనంబు లివె వల్లభు లేలొకో రారటంచు వి,ద్యుచ్చలనోద్యతద్యుతుల కులుకుచుఁ ద్రోవలు నిక్కిచూచి వా,పుచ్చక నెవ్వగ న్వగపు పుట్టఁగఁ బాంథసతుల్ నిగుడ్చు పె,న్వెచ్చనియూర్పుల న్వరిసె విన్నపయిం బ్రథమాంబువాహముల్ కవిక 6 13

వాపోక వి (√ వాపోవు) 1. అఱచుట 2 ఏడ్చుట (శ ం)

వాపోవు ద్వి అ క్రి. (వాయి+పోవు) 1 అఱచు. (వాయి - ప్రకృతి - వాక్)

క ఏయెడఁ బతిఁ బొడగానక ... వాయుడుపక చీరునేడ్చు వడి వాపోవున్ కు సం 5 547

సీ ఆ గీ వాయు వెదురు వీచె వాపోయె వఱదులు భార అర. 1 182.

క ఉఱుమక పిడుగులు పడియెడి, వఱకులు వాపోవఁ జొచ్చె వాహినికెదురై, యొఱలందు నాయుధంబులు, విఱిగిపడఁ దొడంగెఁ బుట్టె విపరీతంబుల్. జై. భా అశ్వ 6 188.

సీ కులపర్వతావళి కులిశభయంబున బెదరి వాపోవు వల్లెదురు సెలఁగె ... భార ఉద్యో 4 116

2 ఏడ్చు

ఉ రావణుబారిఁ జిక్కినధరాసుత చాడ్పున భీతి నొంది వా,పోవుచుఁ బోవుచో నృపతి పుత్రునకుం దనపోక చెప్ప భూ,దేవికి లంచ మిచ్చిన గతిన్ సురవైరి యెఱుంగకుండ రా,జీవదళాక్షి యప్డు వయిచెం దనమైతొడవుల్ క్రమంబునన్ భోజరా 5 52

క ఈ పగిది నీవు వగలన్, వాపోవఁగఁ జూచి యకట వారింపంగా, నోపినవిలుకాఁ డొక్కం, డీపురి లేఁడయ్యె నయ్యె యిది పాపముగన్ భాగ 10 స్కం ఉ 1284.

http://teluguthesis.com/index.php

శా. వాపోవున్ క్షుధఁ గుంది బాల సుతు లవ్వా
బువ్వ బువ్వంచు ని,ల్లాపెన్ మల్లిఖా
వైరాగ్య శ 21

వాప్యము నం వి అ న చెంగల్వ కోష్టు (వృ వి) (శ ర)

వాబిఱుసు వి (వా+బిఱుసు) నోటికాఠిన్యము, వాక్పారుష్యము

సీ ప్రతిపక్షియని తిరస్కృతిఁ జేసితే సాధు
పికమున కేల వాబిఱుసుఁ జూప . వేం
పంచ 4 187

వామ నం వి ఆ స్త్రీ. 1. స్త్రీ ఆఁడుది 2 సౌందర్యవతియగు స్త్రీ 3 గౌరి 4 లక్ష్మి 5 సరస్వతి

వామకము నం విఱ (అ ఆ అ) 1 ఎడమది 2. వ్యతిరేకమైనది, ప్రతికూలమైనది

వామదేవుఁడు నం వి అ పుం. 1 ఒకానొక ఋషి 2 శివుఁడు

వామనగాయ మి. వి. (వామన+కాయ) 1 లేత చింతకాయ

క మునుజిగురునఁ బువ్వైన వా,మనగాయల దోర
పండ్ల మఱి యారఁగఁ బం,డినపండ్ల నెల్ల
కాలము, దనియఁగఁ జవులొసఁగ నొండు తరు
వులు గలవే ద్వా ప్రథమ 1 158

2 ఊరుఁగాయ కుపయుక్తమైన కాయ (చూ వామనములు)

వామనగొమ్ము మి వి (వామనము+కొమ్ము) ఊరవేసిన వామనగాయ ఖండము (శ ర)

వామనపాతు = **వామనపాతుకాఁడు** వి ఒకానొక పిట్ట.

సీ. వెలిచె కాటుకపిట్ట బెళవ వామనపాతు పసి
డిక లకుముకి పావురాయి ... పాద్మ. 6 77

వామనపాతుకాఁడు = వామనపాతు వి (వామనపాతు+కాఁడు స్వార్థమున) ఒక జాతి పక్షి

సీ . వంగపండు పిక్కిలి వామనపాతుకాఁడు
ల్లంకి .. అం భా 2. 98

వామనపురాణము నం వి అ న పదునెనిమిది పురాణములలో నొకటి.

వామనము నం విఱ (అ ఆ అ) 1 (అ) పొట్టిది, హ్రస్వము, కుఱుచయైనది. (ఆ) చిన్నది, అల్పము. 2 నమ్రము, వంగినది 3 అధమము, నీచమైనది. వి అ పుం 1 దక్షిణదిగ్గజము 2 మానమున రెండు మూరలు తక్కువైన యేనుఁగు 3 అంకోలము, ఊడుగుచెట్టు

వామనములు వి బ వామనగాయలు

రగడ వామనములు నవామలకములు వామగ
తిడిగ వామయలుకకు చంద్రా 4 284

వామని నం వి ఈ స్త్రీ 1 పొట్టియాఁడుది. 2 గోడిగ, ఆఁడు గుఱ్ఱము 3 ఒక జాతి స్త్రీ 4. భగరంధ్రమందలి రోగవిశేషము

వామనుఁడు నం వి అ పుం 1 పొట్టివాఁడు. 2 విష్ణువు 3 విష్ణుని పంచమావతారము 4 పాణిని సూత్రములకు వ్యాఖ్యానమగు కాశికావృత్తి రచించిన పండితుని పేరు

వామపార్శ్వశృంగి నం ఈ స్త్రీ. వి మల్ల విద్యా విశేషము

వ గజదండ, శృంగిదండ, వామపార్శ్వశృంగి,
దక్షిణ పార్శ్వ శృంగి . మల్లుపు, 3 69.

వామభ్రువు నం వి. ఊ స్త్రీ అందమైన కనుబొమలు గల స్త్రీ

వామమార్గము నం వి అ పు = వామాచారము

వామము నం విఱ (అ ఆ అ) 1 ఎడమది, దక్షిణేతరమైనది, కుడిది కానిది 2 ఎడమవైపున నున్నది 3 (అ) వక్రమైనది, విపరీతమైనది, ప్రతికూలమైనది, అనుకూలము కానిది (ఆ) వ్యతిరేకముగాఁ జేయునది, వ్యతిరేకస్వభావము గలది. (ఇ) వక్రబుద్ధిగలది, కుటిల స్వభావము గంది. (ఈ) లొంగనిది, మొండి కెత్తినది 4 నీచమైనది, చెడ్డది 5 అందమైనది, ఇంపైనది 6 పొట్టిది
వి అ పుం 1. జంతువు, ప్రాణి 2 పాము 3 పశువుల పొదుగు, చనుకట్టు 4 నిషిద్ధ కార్యము, చేయఁగూడని పని (ప్రాగుడు మొ) 5 ధనము, సొత్తు

వామలూరము నం వి అ పుం పుట్ట

వామలోచన నం వి. ఆ స్త్రీ అందమైన కన్నులు గల స్త్రీ

వామశీలుఁడు నం విఱ. (అ ఆ అ) కుటిల స్వభావము గలవాఁడు లేక వ్యతిరేక స్వభావము గలవాఁడు.

http://teluguthesis.com/index.php

వి అ పుం కామదేవుఁడు, మన్మథుఁడు

వామాచారము సం వి అ పుం వేద విరుద్ధమైన యాచారము, తంత్రోక్తమైన మద్య మాంసాది సేవన రూపమైన దురాచారము

వామాపీడనము సం వి అ పుం పీలువృక్షము, గోఁగుచెట్టు

వామావర్తము సం వి అ పుం కుడినుండి యెడమ వైపునకుఁ దిరిగిన సుడిగలశంఖము

విశే (అ ఆ అ) కుడివైపునుండి యెడమ వైపునకుఁ దిరుగునది

వామి వి తృణతతి, గడ్డిమేటి

సీ వామియటంచన వఱలును దృణతతి ... ఆం భా. 2 77

ద్వి హేమంత మనుమేఘ మెల్లెం నిండి, వామిగా వడగండ్లు వర్షించె నవఁగఁ, గురిసిన పెనుమంచు కుంభినియెల్ల, నెరసి యొప్పారె ఘనీభవించుచును రం రా. అర 153 పొ 11 పం

సీ .. వాములుగా వారువంబులు వ్రాలెఁ గంధర వాల మధ్య పాదములు ద్రెవ్వి. ప్రోవులుగా రథంబులు ద్రెళ్లె . వరాహ 5 23, కేయూర. 3 14

వామి సం వి ఈ స్త్రీ 1 గోడిగ, ఆఁడు గుఱ్ఱము 2. ఆఁడుగాడిద, గర్దభి 3 ఆఁడేనుఁగు, కరిణి 4 సృగాలి, ఆఁడునక్క

వామిలుఁడు సం విశే (అ ఆ అ) 1 అందగాఁడు, సుందరుఁడు 2 గర్వించినవాఁడు (మే ని) 3 వంచకుఁడు, మోసగాఁడు

వాము = ప్రాము, పాము న త్రి ఔరు (శ ర)

వాముఁడు సం వి అ పుం 1 శివుఁడు 2 మన్మథుఁడు

వామోరువు సం వి ఉ ఊ స్త్రీ అందమైన తొడలు గల స్త్రీ.

వాయ వి (సం భాగః) దంచుట రుబ్బుట మున్నగు వానికై యొకతూరిపోసెడు ధాన్యాదికము (శ ర, వా,)

వాయకుఁడు సం. వి అ పుం నేఁతగాఁడు, సాలీఁడు, తంతువాయుఁడు

వాయదండము సం వి అ పుం వేమము, నేఁత వళక, సాలీని.

వాయన(క)ము సం వి అ న వ్రతకాలములయందు దేవతకు, విశేషించి బ్రాహ్మణునకు నిచ్చెడి భక్ష్య రూపమైన యుపహారము

వాయము విశే వ్యర్థము

ఉ. వాయపు రజ్జులేల మునివల్లభ! వృద్ధుఁడ వౌండెఁ గావులేఁ, బ్రాయపువాఁడ వద్రివన రమ్యములైనయనేక దేశముల్, ధీయుత! యల్పకాలమునఁ ద్రిమ్మరశక్యమె? నీకు నెమ్మెయిన్, వేయును నేల నమ్మ నెద నీ పలు కన్న మునీంద్రుఁడిట్లనున్ మార్కం 4 217.

ఉ మాయలు నింద్రజాలములు మాధవుఁ డిందును గొన్ని వన్నినన్, వాయపు రజ్జులెప్పుడు నవారణ నీ వెటులాడి తేనియున్, వేయును నేల భార ఉద్యో 4 201

వాయము సం వి, అ పుం నేఁత, నేయుట

వాయవము సం విశే (అ ఈ అ) 1 వాయుదేవునికి సంబంధించినది, వాయుదేవునిచే నియ్యఁబడినది 2 గాలి సంబంధమైనది

వాయవి సం వి ఈ, స్త్రీ వాయవ్య దిక్కు, పశ్చిమోత్తరదిక్కుల మధ్యభాగము

వాయవీయము సం విశే (అ ఆ అ) వాయు సంబంధమైనది

వాయవ్యము = వాయవీయము సం విశే (అ ఆ అ)

వాయసము సం వి అ. పుం 1 కాకి 2 మంచి పరిమళముగల అగురువు, అగురువృక్షము (వాచ)

వాయసారాతి సం వి ఇ పుం గుడ్లగూబ

వాయసాహ్వ సం వి ఆ స్త్రీ ఒక జాతి కూరాకు మొక్క, కాకశాస.

వాయసేక్షువు సం వి ఉ పుం కాశతృణము, ఒక జాతిరెల్లు

వాయసోలి సం వి. ఈ స్త్రీ కారుకొల్లి, కాకోలి (వృ వి) (శ ర)

వాయి = వా వి ఔ (సం. వాక్ త వాయ్) 1 నోరు, వదనగుహ.

ఉ ఆతనిఁ బట్టి యెత్తి నిహతాహిత వీరుఁడు వాని ముక్కునన్, వాతను గర్ణరంధ్రముల వారక శోణితధార లొల్కఁగా, వాతసుతుండు వీచె . భార సభా 1 209.

http://teluguthesis.com/index.php

చ . మహోగ్రహుంకృతుల్, వడిగొనఁ గొమ్ము లొడ్డుకొని వాతులు విచ్చి ఖురాగ్రపాతనం, బుడమిఁ బగల్చుచున్ . హరి పూ 6 87

క. జ్యోతుల ముంటం బొడిచిన, వాతుల నెత్తురులు గురిసె వసుధేశ భట, వ్రాతముల కెల్ల వచ్చుట భాగ 9 స్కం 52

గీ ఒక్క వ్రేటున నూర్లు వే లోలిఁ గూల, వ్రేయుచును గాళ్లఁ జమరుచు వాయి దెఱచి, మ్రింగుచును గౌఁగిటను బిగియంగ నొత్తి, నలియఁ జేయుచునున్న బిట్టలుకతోడ ఆ. రా యు 238

2. (కలశాదుల) ముఖము

గీ శాలసర్పంబు నొక్కటిఁ గడవఁ బెట్టి, వాయిఁ గట్టి ముద్రించి య వ్యాసుదేవుఁ, డొక్క దూతచే నిచ్చి యయ్యుగ్రరిపుని, పాలి కెంత యునరుదుగాఁ బనుపుటయును హరి ఉ 2 124

సీ. తొడిమలవరుమవాత లొకింత గనవచ్చె రావ న నన అంకురంబునొందె పి శకుం 2 126

3 అగ్రము, కొన

చ నిలువక వచ్చివచ్చి ధరణీంజెలు వెంచికలు న్వసుంధరం, గలసిన గోడలుం జిలికి గంపలఁ గాచిన వెల్లిసొల్లులు, వలు చిగిరెంతగంట గమి వాతులు గప్పిన పూడుపాతరల్, గల యొక యూరిపాడు గనుపట్టిన . వేం పంచ. 1 467

4 నోరు

చ. ఇంచుక వాయివిడ్డ తామరమొలు వెట్టి పెట్టి పలుమాఱును వాకిలి దాఁటి యాగుచున్, మొరయ విపంచి మీటుగతి మ్రోసియళుల్ వెడలెఁగొలంకులన్. మను 3 60

5. ఖడ్గాదిధార, వాదర

ఆ అన్ని వెడఁదవాతియమ్ము లద్భుతముగ, నొక్క ముష్టిఁ దొడిగి గ్రక్కునంగ, నతఁడు లీలఁ దునిమె నందఱతలలును .. భార. విరా 5 149.

ఆ వాఁడియైనకత్తి వాతియమ్మునఁ గొని, పగతుశిరముచెక్కు తెగయ గొఱిగి, నరులకెల్లఁ జూడ నవ్వగునట్లుమఁ, గలయనైదుకూఁ కటుల కొనర్చె భార ఆర 6 150

ఉ నీతనయుండు సింహకమనీయతరం బగు భీమునల్ల స,త్కేతన మర్ధచంద్రశరతీవ్ర హతిన్ మణికింకిణీనినా,దాతిశయంబు తోడఁ బడునట్లుగ నేసి శరాసనంబు లల్, వాతిశరంబునం దునిమె వారివరూధిని యేపడఁగఁ గన్. భార. శల్య 1 240

6 వాయువు, వాతరోగము (చు కొరవాయి. వాయివిళంగము)

గీ . . వాయినాఁగను వాయువువలలు . ఆం భా 2 125

జ వాఁగడ, వాతరట్టు, వాతికొమ, వాతిపాతిక, వాతిబియ్యము, వాతివాఁడి, వాతెర, వాపారము, వాపోక, వాపోవు, వాయిగట్టు, వాయిదార, వాయివిళంగము

వాయించే స క్రి (సం. వాద్) మ్రోగించు —

ఉ. సంచితభూరిబాహుబలసంపద పెంపున నారజంబు వా,యించి యనేకశంగుల నమేశుఁ ద్రిలోకశరణ్యు నాత్మ మె,ప్పించి. భాగ 10. స్కం. ఉ 314.

సీ ... ఆ వాద్యశంగిజలము వాయించి వాయించి, పాడిపాడి కెరలి యాడియాడి హరి పూ. 6 101

సీ గీ. .. మదికి, నింపువేడుక వీణవాయించు చెలువ, నలువరాణి మహాత్మలో వెలయుఁ గాక ... మనుచ 1 5

జ : వాయింపు

వాయింటు వి బర్బర, ఒకజాతికూరాకు (వృ వి.)

పి . వాయింటయనఁగ బర్బర చెలంగు ఆం భా. 2 67

వాయింపు వి (వాయించే) వాయించుట

పి .. వాయింపు వాదన వాదనముగు ఆం భా 1. 126

వాయిగట్టు స క్రి (వాయి+కట్టు) సంచి మొదలగు వానిని కట్టు.

http://teluguthesis.com/index.php

క అశరువుమచ్చులగుదిక,ర్ణి కానువర్ణంబు మధుపనికషముగలత, మ్మికవిలసంచి దివస వై,శ్య కులాగ్రణి వాయిగట్టె సంధ్యావేళన్ వరాహ 4 138

వాయిదకాఁడు విశ (వాయిదము + కాఁడు) వాద్యము వాయించువాఁడు
ద్వి. కరమర్థి వాయిదకాండ్రు ముంగలిని, బిరుదుకాళియలచేఁ బెల్లు నాదింప .. ద్వి పఁమ 7 561 పొ

వాయిదకారి విశ (వాయిదము + కారి) వాద్యమొవర్చువాఁడు, వాయించువాఁడు
చ అరుదుగ వాద్యవిద్య బిరుదందినవాయిదకారులత్తఱిన్, కరములురెండు నొక్కసరిగా మురజంబులు ముట్టి దిమ్మనన్, మొరయఁగఁజేసి . వై జ 1 128

వాయిదము వి (సం వాద్యమ్) వాద్యము
వ . నీరుపోరులాతనికి మేలివాయిదంబులనగు సఁతసం బలవడ(ంజేయ) అచ్చ తె భార వి 2 31 పు.
సీ. ... పలుదెఱుంగుల కోరుకలుగు వాయిదములు గడితంపుటుఱుము చేప్పుడులుగాఁగ అ రా కాల 164., నీలా 3 48
జ వాయిదకాఁడు, వాయిదకారి

వాయిదార వి (√వాయి) (త వాద్యారై) వంకలుగల కత్తి.
సీ వాయిదా రవఁబకు వంకలుగలకత్తి . ఆం భా. 2 218

వాయివిళంగము వి. (√వాయి) క్రిమిఘ్నము, విడంగము (వ్య వి) (చి ని శ. ర., వా,)

వాయుకేతువు సం వి ఉ పుం ధూళి, దుమ్ము

వాయుగండము సం వి అ పుం (అజీర్తిచే) కడుపుబ్బుట

వాయుగుల్మము సం. వి అ పుం 1 తుపాను, పెనుగాలి 2 జాలావర్తము, నీటిసుడి

వాయుగోచరము సం వి అ పుం వాయువు సచరించెడి ప్రదేశము.

వాయుజాతుఁడు సం వి. అ పుం 1.హనుమంతుఁడు. 2 భీముఁడు
(ఇశ్లే వాయుతనయుఁడు, వాయుతనుజుఁడు మొ)

వాయుడుపు అ క్రి (వా+ఉడుపు) నోరుగట్టు
క ఏ యెడఁ బతిఁ బొడగానక పలుమఱు, వాయుడుపక చీరు నేడ్చువడివాపోవున్ కు సం 5 547

వాయుదారువు సం వి ఉ పుం గాలిచేఁ జీల్పఁబడినది మేఘము, మబ్బు (వాచ.)

వాయునిఘ్నుఁడు సం విశ (అ అ అ) 1 వాయువుచేఁ బాధింపఁబడినవాఁడు 2 స్థిర బుద్ధిలేనివాఁడు, వెఱ్ఱివాఁడు

వాయునివృత్తి సం వి ఇ స్త్రీ 1 శాంతి, నిశ్చలత. 2 వాతరోగము మానుట.

వాయుపురాణము సం వి అ. న. పదునెనిమిది యుపపురాణములలో నొకటి (చూ ఉపపురాణము. సూ ని)

వాయుఫలము సం వి అ న 1 వడగల్లు, వర్షోపలము 2 ఇంద్రధనుస్సు

వాయుభక్షణము సం వి అ పుంసర్పము, గాలిమేపరి, (ఇశ్లే, వాయుభక్షము)

వాయుభక్షుఁడు సం వి అ పుం గాలి యాహారముగాఁ జేసికొని బ్రతుకుచు తపస్సుచేయు ఋషి. (ఇశ్లే, వాయుభక్షకుఁడు)

వాయుభుక్కు సం వి క్ పుం. 1 వాయుభక్షణుఁడు 2. వాయుభక్షణము.

వాయువర్త్మము సం వి న్ పుం న వాయుపథము, ఆకాశము

వాయువాహము సం. వి అ. పుం పొగ. ధూమము

వాయువాహిని సం వి. ఈ స్త్రీ శుద్ధరక్తనాళము, శరీరమందలి వాయుసంచారము గల నాడి.

వాయువు సం వి ఉ పుం 1 గాలి. 2 వాయుదేవుఁడు. (పశ్చిమోత్తర దిక్కుల మధ్య దిక్కున కధిపతి). 3 ప్రాణవాయువు (ప్రాణాపానవ్యానోదాన సమాన భేదమునఁ బంచవిధనగు వాయువు.) 4 రోగసంబంధమైన వాయువు, వాతధాతువు చెడుట

వాయుసఖుఁడు సం వి అ పుం అగ్నిదేవుఁడు

వాయుసమము (సం విశ. అ. ఆ. అ) వామాఙ్గంవమైనది, వాయువేగము గలది

http://teluguthesis.com/index.php

వాయోడు అ క్రి (వా+ఓడు) 1 పలుకవెఱచు, మాటాడవెఱచు

క. .. మాయయ్య పెద్దకాలువున, వాయోడక యిట్టనంగవలయుంజుమ్మీ ... భార ఉద్యో 1 389.

సీ పదిరి యేఁగోపింప భయము వొందు, భర్జించినను మాఱు పలుకక వాయోడు బుద్ధిహీనుఁడనైన బుద్ధిసెప్పు భాగ 4 స్కం 815

2. సంకోచించు, వెనుదీయు

సీ గీ విరహిజనముల పాలింటి వేఱువిత్తు, దురితముల కేల వాయోడుఁ దుహినకరుఁడు. పి శకుం. 3 182.

వాయ్వాస్పదము సం వి అ న గాలి సంచరించు తావు, ఆకాశము

వార 1 ఎనిమిది పుంజముల మాలు 2 (శ ర, గ్రా) (పన్నులోని) కొఱఁత (చి ని)

సీ న్యాయంబు కేలు తప్పని కోరువారి తీర్వలవల్ల వచ్చు ధాన్యములు సువర్ణాదాయములును .. ఉ హరిశ్చ 1. 67

2 తారతమ్యము, హెచ్చుతగ్గులు (శ ర, గ్రా)

వారంగము సం వి అ పుం 1 కత్తిపిడి, ఖడ్గముష్టి. 2. పిడి యమర్చుట కేర్పఱచిన సన్నని కొన

వారక అవ్య. (√ వారు) 1 మిన్నక, ఊరక.

క. ఈరాజకుమారుఁడు దను, గారవమునఁ జెనపఁ జెఱిఁగి కదుఁ గ్రొవ్వికదే, వారక వాఁడిటు చేసెను, మీరిమొదల తెలుఁగ రివియె మీదు విమర్శల్ భోజరా 5 302

2 తప్పక, అవశ్యము.

క. : బ్బం, వారక యువతీలోచన, వారులు వెస నింకుఁగాక వారక యుంకన్ హరి ఉ. 4, 101

3. అడ్డు లేకుండఁగా

ఉ. వారల బాణవర్షములు వారక నిల్పుచుఁదాను వారిదు, ర్వారశర ప్రతానపరివారిత దేహులఁగా నొనర్చున్, వారిజనాభుఁడు . హరి. ఉ 3. 143

4 ఉడుగక, నిరమింపక

చ ఉచిత మనోనురాగదహనోష్ణభరంబున వాలకాంగికిన్, హృదయమునందు జొబ్బిల వహించిన చందనకర్దమంబు బుద్బుదముల నీనెఁ గల్పితవిభూషణ జాలమృణాలవల్లరీ, వదనములం దమందగతి వారక పిచ్చిలఁ జొచ్చె ఫేనముల్. నైష 2 114

ఉ ... విజ్ఞానము భక్తియు స్థైతము శాంతియు దాంతియు నొప్ప నంతరా, ధ్యాపితశంభులింగ సముదాయము వారక సంభజించుచున్ కాశీ 4 301

వారకము 1 దే వి లేని కాలమందు ఇతరులకు వాడుకొనుటకు ఇచ్చి కలిగిన కాలమందు మరలఁ బుచ్చుకొనెడు ధనాదికము.

క వారణఘోటకభాండా, గారంబులు మొదలు గాఁగఁగల ధనములతో, సూరిమత యిందఱము నీ, వారకములు గాఁగ మమ్ము నగవుము బుద్ధిన్ భార ఆది. 8. 162

ద్వి వలసిన జీతంబు వారకంబులును, కొఱఁది మీఱఁగ నిచ్చి కూడిక నుండు .. ప్రభులిం 1. 4 26

(గ్రా. పా. వాడకంబులు ముద్రిపా.)

2 కాకట్టు

సీ. ... పలుకుల చెలువంబుఁ గలికి కీరములకు వారకం బిచ్చితే వనజగంధి.. విక్ర 7. 62

సీ. కాకట్టు కుదువ యుద్దర వారకం బీడనంగను నాధి చెలంగుచుండు ... ఆం. భా 2 229

వారకము సం విశ (అ. ర్థకా అ) అడ్డు పెట్టునది, ఆటంక పఱచునది

వి అ పుం. 1 ఒకజాతి గుఱ్ఱము 2. గుఱ్ఱము. 3 అశ్వగతి విశేషము, ఒక విధమగు గుఱ్ఱపు నడక.

వ 1 నొప్పి పెట్టు చోటు, కష్టస్థానము 2 హ్రీబేరము, కురువేరు, ఒక దినుసు పరిమళద్రవ్యము.

వారకి సం. వి. న్ పుం 1 ఎదిరివాఁడు, శత్రువు 2. సముద్రము. 3 మంచి లక్షణములుగల యొక జాతి గుఱ్ఱము 4 పర్ణాశనుఁడు, ఆకులు తిని జీవించుచు తపస్సుచేయు ఋషి.

http://teluguthesis.com/index.php

వారకీరము సం వి అ పుం 1 బడబాగ్ని 2 దువ్వెన 3 పేను 4 పందెపు గుఱ్ఱము

వారకీరుఁడు సం వి అ పుం కీరమువలెఁ జమత్కారముగాఁ బలుకువాఁడు 1 శ్యాలకుఁడు 2 భారవాహకుఁడు, బరువుమోయువాఁడు, కూలివాఁడు

వారట సం వి. ఆ స్త్రీ = వరట

వారటము సం వి అ న 1 క్షేత్రము, పొలము 2 క్షేత్రసమూహము కొన్ని పొలములగుంపు

వారడ వి (√ వారు) తాటాకు వారిన చివ్వ. (శ. ర.)

వారడి వి. నష్టి, లోపము

వ్యవ. ఆ వారడి యిందు కలిసివచ్చినది. (శ ర.)

వారడు స. క్రి. చాలించు (శ ర)

వారణ సం వి ఆ స్త్రీ చెలియలి కట్ట (శ ర)

వారణబు(ష)స సం వి ఆ స్త్రీ కదళి, అరఁటి చెట్టు

వారణము సం. విశ (అ ఈ అ.) నివారించునది, అడ్డగించునది

వి అ న 1. నివారించుట అడ్డగించుట, అడ్డము 2 విఘ్నము, ఆటంకము. 3 ప్రతిఘటనము, ఎదిరించుట 4 పాలనము, రక్షించుట

పుం. ఏనుఁగు. పుం. న కవచము

వారణవల్లభ సం వి ఆ స్త్రీ కదళి, అరఁటిచెట్టు

వారణసి సం. వి ఈ స్త్రీ = వారాణసి

వారణావతము సం. వి. అ పుం న పాండవులు నివసించిన యొకానొక పట్టణము

వారత్రము సం వి అ న తోలువాఱు, తోలుపట్ట

వారది వి. (సం వారధిః) వంతెన చి ని) (వారధి అని. శ. ర, బ్రౌ.)

వారధి సం వి ఇ పుం వంతెన

వార(లు)పట్టు స క్రి ఆచమించు, త్రాగు.

సీ ... గీ అమరమతముగజారణ్యమది మదీయ,
వసతి యిహసౌఖ్యమంతయు వారపట్టుఁ,
నీ సొమ్ము నిజమని పలికి చనియె .. శేష 4 197

సీ. రథచక్ర నేమినిర్గత ఘూరణోరాజివార్ధులో
కుక్కుమ్మడి వారపట్ట . . జై భా 5 3

(ఇట నించుక, అని భావము)

ఉ. వార లసంఖ్యకోటు లనివారితవిక్రమశీల వాలి
పా, ఘోరుహ గర్భసర్గము వధూమయమయ్యె
వనంగ నిండి దే, వారి చమూ సమూహముల
నాజిఁ ఒడల్పడఁ గొట్టి నెత్తురుల్, వారలు వట్టి
రప్పుడు బలక్షయమైన రురుండు తెంపునన్.
వరాహ 11 124

వారపోయు స. క్రి త్రాగుటకు పోయు.

వ్యవ. గ్రామ దేవతకు కల్లుఁ వారఁ బోయుట కొందఱ యాచారము

వారబు(బూ)ష సం వి ఆ స్త్రీ కదళి, అరఁటిచెట్టు

వారము సం వి అ పుం 1 మూఁత, కప్పు, ఆచ్ఛాదనము 2 సంఘము, సమూహము. 3. రాశి, ప్రోవు 4 మంద, పశువుల గుంపు 5 భాన్వాది వారము (భానువారము, సోమవారము. మొ.) 6. వంతు 7 తడవ, పర్యాయము 8 తఱి, తరుణము, అదను 9 ద్వారము 10 నదియొక్క యావలి యొడ్డు

న. 1 మద్య భాండము, కల్లుకుండ 2 జల సంఘము, నీటి మొత్తము

వారముఖ్య సం. వి ఆ స్త్రీ వేశ్యలలో ముఖ్యురాలు, పలువురు గౌరవించెడి వేశ్య

వారయాత్రికుఁడు సం. వి అ పుం పెండ్లి కుమారునితో వచ్చిన చుట్టము

గీ వార యాత్రికు లమమోదవంతులగుచు,
వలచి భుజియించి రొగిఁ బిండివంటకములు ...
నైష 6. 120

వారల సం వి ఆ స్త్రీ 1 కందురీఁగ 2 వరట, హంసి

వారవాణము సం. వి అ. పుం. న కవచము, యోధుల మైమఱువు

వారవాణి సం వి ఇ పుం 1. వాంశికుఁడు, పిల్లనగ్రోవి యూఁదు వాఁడు 2. గాయకుఁడు, పాటగాఁడు 3 న్యాయాధికారి, తీర్పరి 4. సంవత్సరము

స్త్రీ ఇ ఈ వేశ్య

వారవిలాసిని సం వి ఈ స్త్రీ = వారాంగన

వారవృష సం వి ఆ. స్త్రీ 1 ధాన్యము 2. అరఁటిచెట్టు

http://teluguthesis.com/index.php

వారవేల సం వి ఆ స్త్రీ. భానువ్వాది వారములందు వర్జ్యకాలము, దుర్ముహూర్తము శుభ కార్యారంభము చేయఁ గూడని కాల విశేషము

వారసు వి. (హిం వారిస్) జ్ఞాతి, దాయాదుఁడు
సీ చెవిటి రాయసమైన సేవకుఁడట్లయిన వారసుగాఁడు దివాను నయిన వేణు శ 46

వారసేవ సం వి ఆ స్త్రీ 1 వేశ్యావృత్తి లంజెటికము.

వారాంగన సం వి ఆ స్త్రీ సర్వజనమునకు సామాన్యాధి కారముగల స్త్రీ, గణిక, వేశ్య

వారాంనిధి సం వి ఇ. పుం సముద్రము

వారాణసి సం వి ఈ స్త్రీ - వరణ - అసి. అను నదుల నడుమనుండు పురము కాశీపురము

వారాశి సం వి ఇ పుం నీటి ప్రోవు — సముద్రము

వారాహకందము సం వి అ పుం పంది గడ్డలు (వ్యు. వి)

వారాహకల్పము సం వి అ పుం బ్రహ్మమానమున నొక మాసమునందు వచ్చు ముప్పది కల్పములలో నొకటి, శ్వేత వరాహ కల్పము
(కల్పములు — 1 శ్వేత వరాహ కల్పము. 2 నీలలోహితకల్పము. 3 వామదేవ కల్పము. 4. గాథాంతర కల్పము 5 రౌరవ కల్పము 6. ప్రాణ కల్పము. 7 బృహత్కల్పము. 8. కందర్ప కల్పము 9 సత్యకల్పము. 10 ఈశాన కల్పము 11 ధ్యాన కల్పము. 12 సారస్వత కల్పము 13 ఉదాన కల్పము. 14. గరుడ కల్పము. 15 కౌర్మ కల్పము 16. నారసింహ కల్పము 17 సమాధి కల్పము 18 ఆగ్నేయ కల్పము 19. విష్ణుజ కల్పము 20 సౌర కల్పము 21. సోమ కల్పము 22. భావన కల్పము. 23 సుప్తమాలి కల్పము 24. వైకుంఠ కల్పము. 25. అర్చిష కల్పము 26. వల్మి కల్పము 27. వైరాజ కల్పము. 28. గౌరి కల్పము. 29. మహేశ్వర కల్పము 30. పితృ కల్పము అనునవి ముప్పది ఒక్క కల్పము బ్రహ్మదేవున కొక దినము

వారాహపురాణము సం వి అ న పదునెనిమిది పురాణములలో నొకటి, వరాహ పురాణము

వారాహము సం విశ (అ ఈ అ) వరాహ సంబంధి, అడవి పందికి సంబంధించినది.
వి అ పుం 1 పంది, అడవి పంది. 2 మహాపిండీతకము, నల్లరంగుగల పెద్ద మ్రంగ చెట్టు

వారాహి సం వి. ఈ స్త్రీ 1 ఆఁడు పంది. 2. భూమి 3 వరాహావతార మెత్తిన విష్ణుని శక్తి, సప్తమాతృకలలో నొకతె. 4 పరిమాణము, కొలత

వారి సం వి ఇ న 1 నీరు, జలము, ద్రవద్రవ్యము. 2. కురువేరు, హ్రీబేరము.
ఇ. పుం 1 ఖైది, చెఱఁబడ్డ వాఁడు. (విల్యమ్సు).
ఇ ఈ. స్త్రీ. 1 ఏనుఁగును గట్టెడి చోటు. 2. గజశృంఖలము, ఏనుఁగును గట్టెడి గొలుసు శేకత్రాడు 3 ఏనుఁగును బట్టుకొనఁ ద్రవ్విన గొయ్యి. ఏనుఁగును బట్టుకొనెడు బోను 4 నీటి కుండ. 5 సరస్వతి 6. మాట, వాక్కు.

వారించు సం న క్రి నివారించు, అడ్డగించు
అ ద్వారపాలురచట వారింప శాంతిమై, నూరకున్నఁ జూచి వారు వెఱచి, లోని కెఱుక చేసి . భార శాం. 6 263
క మదిలోపలఁ దలకుచు, నభ్యుదయం బైనట్టి లగ్నమున గద్దియపైఁ, బదమిడు నెడ వారించుచుఁ, బదియాఱవ బొమ్మ భోజపతి కిట్లనియెన్ ద్వా. 7. 2

వారికర్పూరము సం వి అ పుం మత్స్య విశేషము, ఒకజాతి చేఁప

వారికుబ్జము సం వి అ పుం శృంగాటక వృక్షము.

వారిక్రిమి సం వి ఇ పుం. జలగ.

వారిచరము సం విశ. (అ. ఈ అ.) నీటిలోఁ దిరుగునది
వి అ పుం 1. చేఁప. 2 నీటి జంతువు, జలచర జంతువు

వారిచామరము సం వి అ. న నాఁచు, శైవాలము.

వారిజము=వారిదము వి. పారిభద్రకము (వ్యు. వి.)
సీ ... వారిజే మంచనఁ బారిజే మంచన పారిభద్రాఖ్యమై మీఱు నెమ్మి.. ఆం భా. 2. 48

http://teluguthesis.com/index.php

వారిజము సం విణ (అ ఆ అ) నీటిలోఁ బుట్టినది
వి అ. పుం 1 శంఖము 2 ఆలిచిప్ప, కప్పచిప్ప, శంబూక
న 1 పద్మము 2 ఒక దినుసు లవణము (ద్రోణి లవణము) 3 గౌరి సువర్ణమను నౌకానౌక మొక్క 4 లవంగము

వారిణము వి మత్స్య బంధన విశేషము, చిన్న చేఁపలను బట్టెడు సాధన విశేషము. (శ. ర)

వారిణ(ర్ణ)ము వి ఒకజాతి డేగ
క మఱియు సాళువంబుల శని శరంబులు వారిణంబులు బేపడంబులు జలకట్టెలు తఱుకుమించు మొదలగు డేగలం గరంబులఁగల బెత్తంబుల హత్తించి ఇందు 2 60
గీ వారిణంబును జలకట్టె బైరిగిద్ద, చంచడము సాళువము శనిశరము మించు, వేష్ట్రిమును తఱుకాదిగ వేలవేల, నొప్పుడేగల జత గూర్చుకుండుటయును. ప్రబం 1 171.
సీ. వార్ణము భైరిజావళము సాళ్వము డేగగూడ జాతుల్లింగి కుఁదశేలి యాదియైన పతులతఁడు దీర్చు . హంస 3 18

వారితస్కరము సం వి అ పుం. 1 మేఘము 2 ముస్త (వృ వి)

వారితస్కరుఁడు సం వి అ. పుం 1 సూర్యుఁడు. 2 మేఘుఁడు

వారిత్ర సం వి అ స్త్రీ. ఛత్త్రము, గొడుగు

వారిదము = వారిజము వి. కొండబూరుగు, పారిభద్రము
క. మదిఁగొలకొల నిగుడఁగ వ,ప్పది మొగములఁ జోడుజేనిపై నూఱ్మలుకుల్, చేద ల్రదువ నేసి విరివారిదము తెలంగొందజేఁసి వేల్మిడి నొంచెన్ అ. రా యుద్ధ 504

వారిదము సం వి అ పుం మేఘము, మబ్బు న ముస్త (వృ వి)

వారిధరము సం వి అ పుం మేఘము, మబ్బు

వారిధి సం వి ఇ పుం. 1. సముద్రము. 2 కలశాదికుండ మొదలగునది.

వారినాథము సం. వి. అ. పుం 1 సముద్రము. 2 మేఘము. 3. పాతాలలోకము.

వారినిధి సం వి ఇ పుం సముద్రము

వారిపర్ణి సం. వి ఈ స్త్రీ నాఁచు (వృ వి.) (శ ర.)

వారిప్రవాహము సం వి అ పుం సెలయేఱు, నిర్ఝరము, కొండ కాలువ.

వారిబాలకము సం వి అ న. హ్రీబేరము, కురువేరు (వృ వి)

వారిభవము సం వి అ న సౌవీరాంజనము.

వారిము(ర్ము)చము సం. వి. చ్ పుం. జలదము, మేఘము, మబ్బు.

వారిరథము సం వి. అ పుం ఓడ, పడవ.

వారిరాశి సం. వి ఇ పుం 1. నీటిప్రోవు, సముద్రము. 2 జలాశయము, మడుగు.

వారిరుహము సం. వి అ న పద్మము, తామర

వారివాహ(న)ము సం వి. అ పుం. 1 మేఘము. 2 ముస్త (వృ. వి)

వారిశుఁడు సం. వి అ పుం నీటపైఁ బరుండువాఁడు, విష్ణువు

వారిసంభవము సం వి అ పుం 1 లవంగము. 2 సౌవీరాంజనము 3 ఉశీరము, వట్టివేరు

వారీశుఁడు సం వి అ పుం. 1. సముద్రుఁడు. 2 వరుణుఁడు

వారు అ క్రి 1 ఉడుగు. (దీనికి 1. 2. అర్థములలో వ్యతిరేకక్త్వార్థక వ్యతిరేకార్థక విశేషణ రూపములే కానవచ్చుచున్నవి)
ఉ వారక వడ్డిచ్చి కుడువన్వెర వారిన దావశీలు భార భా 5 249.
ఉ. వారని మంచుపైఁ బొదివి వచ్చిన పోయిన చొప్పు మాసినన్, ఘోరనఖాగ్రముత్తమయి పొల్పగు ముత్తెపుఁ జాలు వెంటఁద, చ్చారణు లేఁగి కాంతురు హత ద్విపకేసరి పాద వేశలం, దారొక వాసికాంద్రు వలెఁ దక్కఁగ నూల్కొనఁ జేయుకానముల్ పి శకుం. 2 105
ఉ. శ్రీ రఘువీర శేఖరుఁడు చిత్తము రంజిలఁ బల్కుచిల్క ముం, జే రహియింప సీతఁగని చెల్వరో పీయధరంబు బింబికా, శ్రీరసమొల్కఁగా చిలుక చేరెడు నంచునో జిల్గునవ్వులన్, వారక మాటు సేసెదవు వంచవ నేతురె యాశ్రయించి వన్ ఉ రా 6 50.

http://teluguthesis.com/index.php

2 తక్కువయగు

చ మహాధనరాశి వేల్మి వాఁగని విభవంబు తోడ ధృతరాష్ట్రుడు సేసె శతాశ్వమేధముల్ భార ఆది. 5 42

చ . వాఁరని కృప నట్టు లిచ్చితి వంబని యాయమ పల్కె నత్తఱిన్ కళా 4 166

చ. ... మన్మథభూ, వరుండు దగంగ రాఁబనిచి వారని మన్నన నాదరించుచున్ . నిర్వ 1 2

ఆ ఒడియ వ్యా॥ గంజి వారెను

స. క్రి. 1 (తెర మొ) పట్టు

మ కలధౌతద్రవచిత్రము ల్మెఱయముక్తాస్యూతమౌ మేచకాంచలపుం బెందెఱ వారి లగ్నము సమాసన్నంబుగా వేల్పుఁ బెద్దలు వంపన్ . ఆము. 7 67.

(6 131 ప్రాఁత ప్రతి)

క మెఱయంగా మధుపర్కము. కఱకంఠుని కిచ్చి వెనుక కమనీయముగా, మఱిఁగట్ట నిచ్చి కన్యకు, మఱుపుగఁ దెరవారఁ బంచె మహితాత్ముకుఁడై. నీర 3 1 67

3. రెండు చేతులతో తాటాకు ఒంచిపుచ్చు (శ ర)

ఎ సొట్ట, నొక్కు

సీ. ... సుత్తెనాటుల వారు సెత్త సొమ్ము సొంపలరించె నెవ్వాఁడు సొంబునకును ... రా వి. 1 7

చూ వారక, వారడ, వారుకొను, వారుచే

వారుండము సం. వి. అ. పుం. సర్పశ్రేష్ఠము, మేలుజాతి పాము

పుం. స. 1 కంటిపుసి, నేత్రమలము 2 చెవిలోని గులిమి, శ్రోత్రమలము 3 ఓడలోని నీరు తోడెడి తొట్టి

వారుఁడు సం. వి. అ. పుం. శివుఁడు

వారుకొను స. క్రి. (వారు+కొను) రెండు చేతులతో నాకర్షించు

వ. ... అరవిందబాంధవోపలబృందంబులఁ దిలకించి మందానిలస్పందిత గళితలలితమందార కోరకంబు లని వారుకొనం బోవు బృందారక సుందరుల సాంద్రతర సంభ్రమంబుల కచ్చెరువడి ఇందు. 1 157.

వారుచే(ర్చు) అ. క్రి. ఆచమించు

క చనదు మిసినవార్చకునికి సతుతుఁడైనన్... భార అను 4 115

గీ. ప్రీతి మంచంబుపై నుండి పీఁట నుండి, చెప్పు పావలు దొడి తలచీరచుట్టి, నవ్వుచును మాటలాడుచు నడిచి నడిచి, వంగి శయనించి నిలుచుండి వార్చఁ జనదు విజ్ఞా 1. 53

ఉ ... నవ్య వస్త్రంబు ధరించినప్డు దురితంబులు చూచినయప్డు పుణ్యకార్యంబుల యప్డు హేయముల నంటిన యప్పుడు వారు వందగున్ కాశీ 5 204

గీ చంద్ర పుష్కరిణీ తటస్థలిని దేవ, విభుని నిలబెట్టి శంకాని వృత్తిఁ నేర్చి, వచ్చి వారిచి మరఁగంగఁ బుచ్చుకొనగ, నొడిగి యుంతైనఁ గదలింప నోప లేక శేష. 4 283.

స క్రి. 1 (సంధ్యను) ఉపాసించు.

గీ స్నానమాడెనె వార్చెనే సంధ్య యగ్ని, హోత్ర మొనరించెనే యింతి పుత్రుఁడనిన . కాశీ. 4. 86

చ ... జాహ్నవీ తటమున సంధ్య వార్చి జప తత్పరుడై తగువాని యామినీ, పటకుల శేఖరుం గొనుచు ... విజ 1 78

క వేదము చదివిన ఫలమున్, వాదించిన ఫలము సంధ్య వార్చిన ఫలమున్, బైదలి నీకు నొసంగెద శుక 1 408

2 ప్రక్షాళించు, కడిగికొను.

మ కలయం జేతులు వార్చి యున్న తొండ బాగా లిచ్చి దశా 7 280.

క ఎంగిలి వార్వగ నీళ్ళిడె, బంగరు సెఱగిండి తోడఁ బరువడి నొక సారంగ విలోచనయా నృప, పుంగవులకు మదిని గూర్మి పొంగారంగన్ . రసి. 1 77

క నవ్వినఁ గమఁగొని పొదవిన, నివ్వెఱ చేతులను వార్చి నృపవరుఁడంతన్, నివ్వటిలు సందియంబున, జవ్వాదు మనంబుతో హజారము చేరెన్. శుక 8 231

3. ప్రతిష్ఠించు.

http://teluguthesis.com/index.php

గీ అనఘ నారాక వార్చి నీవధిక నిష్ఠ, నిట్టులుని కికిఁ గారణమేమి భార శాం 6 573

మ కలశం బెవ్వరు గూర్చి తెచ్చినను నిక్కంబొల్లఁ జెల్లప్పుడున్, జలకంబాడి మదాగమంబు మదిలో వన్వార్చుఁ గంనుండు రా, జెలమి న్మెచ్చిన గట్టు వాలిది యవన్ హరి వృ. 9 28

4 అపేక్షించు

ఉ. అతఁడు ముఖ్యజాతిగని నంతన పాయుచు నెండ గాలి నెం, తో తడవుం బ్రసాద వినియోగము వార్చి వసించుచున్ ఆము 6 7.

5. అభిలషించు, కోరు.

ఉ. ... మాపున నన్నియు తచ్చనేకిచే, నక్కిలి కేలి తక్కుకలమారయు మంతుతు శేయు వేఁగివన్, బెక్కువగ న్మదిం బొడమి బిడ్డల నేమము వార్తు భూవరా మార్కం 8. 66.

6. కెడయు, వీడు, ఎడయు

సీ. . వార్చె నాఁగడిగె నుపాసించెఁ గెడసె నుద్దేశించె నాఁగను దేజరిల్లు ఆం. భా. 3 186.

వారుచే(ర్చు) స. క్రి. (౹ వారు) వడియజేఁయు

వ్యవ వంటలక్కగంజి వార్చెను.

జ. వాప్పు

వారుణము సం వి (అ ఈ అ) 1 వరుణ సంబంధి. 2. వరుణునికి మీఁదు కట్టబఁడినది 3 వరుణున కియ్యబడినది.

వి అ పుం భరతవర్షము నందలి తొమ్మిది భాగములలో నొకటి.

న. 1 జలము, నీరు, 2. శతభిష నక్షత్రము

వారుణి సం వి. ఇ పుం 1 అగస్త్యుఁడు 2. భృగు మహర్షి.

ఈ స్త్రీ 1. పశ్చిమదిక్కు 2 మద్యము 3. శతభిష నక్షత్రము. 4. దూర్వా, గరిక (వృ వి) 5. వరుణుని భార్య

వారువపుజన్నము వి (వారువము + జన్నము) అశ్వమేధయాగము

గీ. అనుచు నిటులొజ్జ చెప్పినయట్టు లతనిఁ, దోడు కొని వచ్చి వేల్పులఁ దొలుత దనియ, బాలు లుగఁ బాలులనుగూర్చి వాజిపంపు, జన్న మొనరించి యారాచమిన్న మఱియు అచ్చ రా జాల. 58

వారువము = వావురము వి 1. గుఱ్ఱము

ఆ వారువంబు నొక్క వసుమతీ రుహామునఁ, గట్టి నీడనొరగి కన్ను మొగిచె .. వరాహ. 8 66

క తోరపు లత్తుక చాయల, వారువములుగట్టి మహిమవర కేతువు నె, త్వార సమకట్టి తేరా, సారథి గొనితేర నెక్కి సంరంభమునన్ ఉ రా 3 348.

సీ. గీ. .. వాయుజవములు తవితేరి వారువములు .. కాశీ 2 10

2. వాహనము

ఉ తెల్లనిహాము పాముపును తెల్లని వార్వము నెక్కు బిడ్డఁడున్, తెల్లని దివిపై విడిది తెల్లని తమ్ముల మీరు కన్నులున్, తెల్లని మోము గుఱ్ఱమును తెల్లని మామయు తెల్ల కైదువున్, తెల్లని కోడలుం గలుగు తెల్లని కూఁతురితంఁడిఁ గొల్చెదన్ రుక్మాం 1. 60

చ. బలు తెలిపుల్గు వారువము బంగరు వీణెయు... నీలా 1 6

జ వారువపు జన్నము

వారువు సం వి ఉ. పుం. విజయకుంజరము, యుద్ధపు ఏనుఁగు

వార్క్షము సం విణ (అ ఈ ఆ.) 1. వృక్షములు గలది, వృక్ష సంపన్నమైనది 2 వృక్షములచే నేర్పడినది, వృక్షసంబంధి 3 చెట్టు పట్టతోఁ జేయఁబడినది, నారది

వి అ న వృక్షసమూహము, అడవి.

వార్ధిషుఁడు సం. వి. అ పుం బ్రాయసగాఁడు, లేఖకుఁడు

వార్త సం వి ఆ స్త్రీ. 1. ఉనికి 2. వృత్తాంతము, సమాచారము 3 జీవిక, వృత్తి 4 వైశ్యవృత్తి, వాణిజ్యము, సేద్యము, కృషి. 5. అన్వీక్షక్యాది విద్యలలో నొకటి, దీనియందు లాభాలాభములు తెలియవచ్చును. 6. వంగ చెట్టు, 7. దుర్గ. 8. (అలం) వర్ణనావైభవము

వ. ...వార్తలేని కవిత్వంబు వోలెఁ జెన్నుదఱిగి...

http://teluguthesis.com/index.php

(ఈ క్రింది యర్థము లాంధ్ర గ్రంథములయందు మాత్రమే కానవచ్చు చున్నవి)

1 ప్రసిద్ధి, వార్తకెక్కు = పేరుపడు

సీ తే తుంగభద్ర ప్రసంగ ముత్తుంగభద్ర, రాజి
రాజిల్లు గౌతమి యోజ మఱియు, వార్త
కెక్కిన తీర్థప్రవర్తనముల, స్వామి వినిపించె
వింధ్య సంస్తంభయితకు పాండురం 1. 148.

చ తెగిన మనోభవుం దిరుగఁ దెచ్చి కుజంబుల
కెల్లఁ బ్రాయముల్, మగుడఁగనిచ్చి యన్య
భృత మండలి మూగతనంబువుచ్చి ము, జ్జగముల
వార్తకెక్కిన వసంత భిషగ్వరుఁడాప్తుఁ డయ్యె
నుం, ద్రగుగతి మాన్పలేఁడ మఱి దక్షిణ
వాయువునందు జాడ్యముల్ కవిక 4 4

2 లోకోక్తి.

ఆ మోక్షమునకుఁ బోవ మొగలెత్తుకొనిపోయె,
ననెడు వార్త నిక్కమగు నటంచుఁ, గ్రుంక
వెఱతు రెవ్వరును ... విజ వి 2 43

ఆ. ఒక్కనక్క వల గతుక్కునఁ గొఱికి తానవలఁ
జనఁగ వెంటఁ దవిలె బలము, వసుధ నక్కఁ
గన్నవాఁడెల్ల వేఁటకాఁ, డనెడు వార్తనిక్క
మయ్యె ననఁగ. శుక 1. 166

3. నీతి.

చ నిగమసుభాషితాభ్యసననిష్ఠలు గల్గిన పండి
తోత్తముల్, మగువల పొందు నింద్యమని
మాటికి వార్తలు చెప్ప నేర్పరుల్ ..., భర్తృ
2 71

నీలివార్త = అసత్యపు ప్రతీతి

వార్తము సం.విశ (అ ఆ అ) 1 ఆరోగ్యవంతము, నెమ్మదిగానున్నది. 2 అసారము, దుర్బలమైనది 3. వృత్తి (జీవిక) ననుసరించినది

వి అ. న 1 క్షేమము, ఆరోగ్యము. 2. ప్రావీణ్యము, నేర్పు. 3 పొట్టు, ఉముక.

వార్తాకము సం. వి. అ. పుం. వంగచెట్టు.

వార్తాకి సం. వి. ఇ. ఈ. స్త్రీ. న్. పుం. వంగచెట్టు.

వార్తాకువు సం. వి. ఉ. పుం. స్త్రీ. వంగచెట్టు.

వార్తామాత్రము సం. వి. అ. న. 1. కేవలము, వదంతి చెప్పుకొనుటయే. 2. యేవిషయములో నైనను పైపై తెలివి, అల్పజ్ఞానము.

వార్తాయనుఁడు సం. వి అ. పుం. వార్తాహరుఁడు, దూత.

వార్తారంభము సం వి. అ. పుం వ్యాపారము, వాణిజ్యము.

వార్తావహుఁడు (సం వి అ. పుం) దూత, రాయబారి.

వార్తావృత్తి సం వి ఇ. పుం కృషి వాణిజ్యముల వలన జీవించువాఁడు, వైశ్యుఁడు

వార్తావ్యతికరము సం. వి అ పుం సామాన్యవదంతి, అందఱు చెప్పుకొనుట

వార్తాహరుఁడు సం వి అ పుం. = వార్తావహుఁడు.

వార్తిక సం వి. ఆ. స్త్రీ. పక్షి విశేషము, మీలవల్లంకి పిట్ట

వార్తికకారుఁడు సం వి. అ పుం. కాత్యాయనుఁడు, పాణిని సూత్రములకు వార్తికము రచించిన ముని.

వార్తికము సం విశ (అ ఈ అ) 1 వార్తకు సంబంధించినది, వృత్తాంత సంబంధమైనది 2 వార్తను దీసికొని వచ్చునది 3 వివరించునది, టిప్పణ రూపమైనది

న ఉక్తానుక్తదురుక్తార్థవ్యక్తికారి

సూత్రముల యందుఁ జెప్పఁబడిన యర్థమును వివరించునదియు ననుక్తమగు దానిని చెప్పునదియు, దురుక్తము (భిన్నముగాఁ జెప్పఁబడిన దానిని) సరిగాఁ జెప్పునదియునగు సూత్ర ప్రాయమైన గ్రంథము

వార్తికుఁడు సం. వి అ పుం. 1 సందేశ హరుఁడు, దూత 2. కృషివలన వాణిజ్యమువలన జీవించువాఁడు, వైశ్యుఁడు.

వార్త్రఘ్నుఁడు సం వి అ పుం. ఇంద్రపుత్రుఁడు, అర్జునుఁడు.

వార్దము సం వి అ పుం. మేఘము, జలదము

వార్ధరము సం. వి. అ న. 1 నీరు 2. పట్టు. 3. వాక్కు, మాట 4. గురివెందగింజ. 5 గుఱ్ఱము మెడమీఁది సుడి. 6. దక్షిణావర్త శంఖము. (మే. ని.)

వార్ధకము సం. వి. అ. న. 1. ముదిమి, వృద్ధత 2. ముదిమి వలనఁ గలిగిన యశక్తి 3. వృ సమూహము. 4. వృద్ధునిపని.

వార్ధక్యము సం. వి అ. న. 1. ముదిమి. 2. ముదిమి వలనఁ గలిగిన యశక్తి.

వార్ధి సం. వి. ఇ. పుం. సముద్రము.

వార్ధిభవము సం. వి అ న సాముద్రము, సముద్రపుటుప్పు

వార్ధుషి సం. వి ఇ. న్ పుం వడ్డి వలన జీవించువాఁడు, అన్యాయమైన వడ్డి కప్పిచ్చువాఁడు.

వార్ధుషికుఁడు సం వి అ పుం. = వార్ధుషి.

వార్ధుష్యము సం. వి అ న వృద్ధికై (వడ్డికై) అప్పిచ్చుట, అన్యాయమైన వడ్డి.

వార్ధ్రి సం వి ఆ స్త్రీ. వాఱు, తోలు పట్ట

వార్ధ్రిము సం వి. అ న = వార్ధ్రి

వార్ధ్రీణసము సం వి అ పుం 1 ఖడ్గమృగము. 2 పొడువైన చెవులుగల యడవి మేక

వార్పు(రుపు) వి (√ వారుచు²) 1 అన్నరసము. గంజి.

సీ .. వలలు నన్నరసంబు వార్పు గంజి, యనఁ
గాను ... ఆం భా 2. 25

2 ఆచమనము.

సీ. . . ఆచమనీయాఖ్య యలరు వార్పనఁగను...
ఆం. భా. 2. 178.

3. (గంజి) వడియఁ చేయుట

సీ. పని వంటవార్పుల బాధలించుక లేక తీరిన
మంచి సంసార మొదవె .. హంస 4 146

సీ. నిలనీని వంట వార్పులు వత్తమామల పోరను
లేని కాపురము గలిగె ... శుక 3 600

వార్భటము సం వి. అ పుం మొసలి

వార్మణము సం వి అ న. కవచధారుల సమూహము, మైమఱువులు తొడిగిన యోధుల గుంపు

వార్ముక్కు(చము) సం. వి చ్ పుం మేఘము, మబ్బు

వార్యము సం. విశే (అ ఆ అ) 1. నివారింపఁదగినది, అడ్డగింపఁదగినది. 2 వరింపఁ దగినది, కోరఁదగినది.

వార్లేకము సం. వి. అ. పుం. కలగ.

వార్వణ సం. వి. ఆ. స్త్రీ. మక్షికావిశేషము, ఒకజాతి యీఁగ.

వార్వపుటగ్గి వి. (వార్వము + అగ్గి) బడబాగ్ని.

క. అగడితలోఁ గెందామర, మొగడలు గనుపట్టెఁ
జాల మూఁకై చూడన్, దగి మున్నీటం దేలుచు,
బెగడని వార్వంపుటగ్గిపిల్లలు పోలెన్ యయా.
1. 80

గీ. అరయఁ దీవంచవార్వంపు టగ్గిపట్ల, నడుమ
నడరొందు నాఁడెంపుఁ బుడమిఱేఁడు, లిల్లఁ
గదలింపలేని యుర్విల్లు దునిమె, విప్పుడితని మగ
తనం బెన్నఁదరమె అ. రా బాల 184

(వార్వపుటగ్గిపట్టులు = సముద్రములు.)

వార్వము వి వారువము.

గీ. వలలు నేనిక తిండి వార్వమును దొలుత,
గాఁగఁ దానెక్కి .. కళా. 3. 62.

జ. వార్వపుటగ్గి

వార్షము సం విశే. (అ. ఈ అ) 1 వర్షసంబంధి, వర్షాకాల సంబంధమైనది. 2. సంవత్సరమందైనది, ప్రతిసంవత్సరము వచ్చునది.

వార్షికము సం విశే. (అ ఈ అ) 1 వర్షముల సంబంధమైనది, వర్షాకాలసంబంధి 2. ప్రతిసంవత్సరము వచ్చునది 3. సంవత్సరమునకు వచ్చునది, ఏడాదికి సరిపోవునది

వి అ న ఒకానొక మందుదినుసు చెట్టు

వార్షిల సం వి ఆ స్త్రీ వర్షోపలము, వడగల్లు.

వార్షుకము సం విశే (అ ఈ అ) వర్షించునది, వర్షించు మేఘము.

మ. ... లవణాబ్ధి స్నీరము న్గ్రోలి వార్షుకము
ల్దియ్యనినీరముల్ గురియునే చోద్యంబుగా
కెయ్యెడన్ .... దశా. 1. 88.

వార్ష్ణేయుఁడు సం వి. అ పుం 1 వృష్ణి సంతతివాఁడు. 2. కృష్ణుఁడు 3 నలుని సారథి

వాఱంటువిల్లు వి (వాఱు + అంటు + విల్లు) రాళ్ళపనివాండ్ర వాఱుకట్టిన పెద్దవింటికోల. (శ. ర)

వాఱు వి. (త. వార్.) సన్నగాఁ గోసినతోలు.

సీ. ... హారంబు బరు వని యలయు లతాతన్వి
వాఱుల నెట్టికై వడిధరించు .... చిత్రభా.
8. 111.

వ. ... కురువేరువాఱులును తమ్మితూండ్ల ప్రక్కల
పల్లంబులును గల పచ్చపెక్కల పాలమాయి
నెక్కి ... సానందో. 5. 136.

http://teluguthesis.com/index.php

జ. వాలింటువిల్లు, వాయుకోల చంద్రా 2 38

వాయుకోల వి (వాయి+కోల) కళ, కొరడా

వ ... గిలుకలుగదల్చి తగు వాయుకోలలువైచిన వీథి వీథుల జగన్మోహనంబుగా నటించు నాహవంబుల మోహరంబులు చూచుచు. కుచేల 2 10.

వాఱెన వి. 1 వేఁట కుపయోగించు సాధనము

ఆ ఉరులుజిగురు గండెడెరలును బోనులు, వాయు వాఱెనలును వసులు గసులు, మిట్లుపలలు పేట్లు గోళ్లు దిమంబులు, నాదిగాఁగఁ దెచ్చి రాటవికులు. పి శకుం 1. 116

2 ఒకవిధమైన పగ్గము, బలమైన త్రాడు.

ద్వి. భోరునమ్రోకులు గోరెవాఱెనలు, గోరె యనుచు వింత గూడబెట్టుచును పండితా దీక్షా 40 పా

సీ. . జలజనాభుండు కోదండ చతురుఁడగుచు, గుఱ్ఱములతోడ సారథిఁ గూలనేసి, వాఱెనయుఁ జక్రరతుకద్వయముఁ ద్రుంచి, కల్లుబిల్లలుచేసి వెగ్గలమునవ్వె ఉ హరి 3 99

ఉ. పగ్గపుం, ద్రాడును మోకువాఱెనయుఁ దాలిచి ముందఱ వెన్కఁజుంగు వ్రేలాడఁగ. శేష 4 ఆ.

వాఱెనపీఁట వి (√ వాఱెన) పఁడికోలకును కాఁడికిని నడుమ చేరికగానుండు కొయ్య (శ ర)

వాల నం వి ఆ స్త్రీ 1. కొబ్బెరచెట్టు. 2 పసుపు (వ్యు వి). 3 మల్లెతీఁగ. 4 త్రుటికాలము

వాలంపఱ వి (వాలు+అమ్ము+పఱ) బాణసమూహము

క కాళింగుని కరిఘటలం, గ్రాలి కలము దూల నడచు ఘనపవనమున, ట్లాలంబున వాలంపఱఁ, దూలించిరి దోర్విలాసదుర్గము లగుచున్. హరి. ఉ 3. 123.

వాలకతనము వి (వాలకము+తనము) మోసము.

గీ. వాలకతనంబుమాని నిశ్చలకులగతి, కోకిలా యేకడల నీడుకాకలివి, రావములరంగ నీభోజ రాజసహాజ, వినయ మెనయంగఁ గొల్చుమీ వేడుకలర. ఇందు. 4. 59.

వాలకము వి. 1. వేషము.

సీ. .. ఒకవేళ మాయువాలకముతోవసి సహాయంబుగాఁ బురశోధనం బొనర్చు .. కువల. 1 98

గీ. వేషమగు వాలకమ్మువాఁగ, వేన మన. ఆం భా 2 149

ఉ ప్రాజ్ఞుఁడు తజ్ఞుఁడుత్తముఁడు పావనమూర్తి మరుత్సుతుండు స,ర్వజ్ఞుఁడుగానిచోఁ దపసివాలకముల్ విలునమ్ము లున్న వం,చజ్ఞత నమ్మకున్న పవనాత్మజు నమ్మఁగఁ బల్కి మమ్ము మా,ప్రజ్ఞ లెఱింగి సత్యమృదుభాషల సంధిఘటింపనేర్చునే సమీర 3 8.

వ ... ఇబ్బాలకులు మనవాలకపు సొమ్ములందు నేమేనియు నపహరించుటకు వఱ్ఱాడుచున్నవారు ప్రభా. 1 107

2 మోసము

చ శుకుఁడను దూత పంక్తిముఖచోదితుఁడై చనుదెంచి కీశసై,నికనికరంబు పెంపు ధరణీవరుతెంపును జూడవాని వా,లకమొకవీర వానరలలాముఁడు కన్గొని పట్టితెచ్చి కా,ముకయుడ రాఘవుండు కృపనూల్కొనఁగా విడిపించి పంచివన్ రామా 7 162

జ వాలకతనము.

వాలఖిల్యుఁడు నం. వి అ పుం = బాలఖిల్యుఁడు, ఒకానొక ఋషి.

వాలధి నం వి ఇ పుం ఏనుఁగు, గుఱ్ఱము మొదలగు వాని తోఁక (శ. ర)

వాలపాశ్య నం వి ఆ స్త్రీ జడబిళ్ల, పారితథ్య (శ. ర)

వాలము వి. (నం వ్యాళః) బెబ్బులి, వ్యాఘ్రము.

క వాలమ్ముల దంష్ట్రాకర, వాలమ్ముల నెత్తి పెలసి వాలమ్ముల పెం,జాలమ్ములఁ దగిలిన కిటి, జాలమ్ముల దూఁచె నింద్రజాలమ్మనఁగన్. సారంగ. 1 102

వాలము నం. అ పుం 1. ఆచ్ఛాదనము. 2. జుట్టు. 3 గుఱ్ఱము, ఏనుఁగు మున్నగువాని తోఁక వెండ్రుకలు. 4. తోఁక. 5. అయిదేండ్లఁ యీడుగల ఏనుఁగుగున్న. 6. గుఱ్ఱపుపిల్ల. 7. మత్స్యవిశేషము.

http://teluguthesis.com/index.php

వాలయించు = వాలాయించు స. క్రి. నిర్బంధించు.

క ... ఏవారికి నిన్ను వాలయింపఁగ నేలా .... భోజ. 5. 352

వాలఱుగుడు వి (వాలు + అఱుగుడు) వాలిఁడి క్రోఁతి, తోకలేని క్రోఁతి (శ. ర)

వాలహస్తము సం వి అ పుం 1 వెండ్రుకలు గల తోఁక 2 వెండ్రుకల సమూహము (శ ర.)

వాలాయము వి 1 నిర్బంధము, నిరోధము

శా త్రైలోక్యంబు భుజాప్రతాపమున నిర్వక్రంబుగా నేలుచున్, హేలావాలంకృతిఁ గామగత్రి నగరీవ్యాద్యప్రచారంబులన్, వాలాయమ్మున మమ్ము వెట్టిగొనుచున్ వర్తింపుచున్నారు మీ,రాలస్యం బొనరించినన్ బ్రతుక శక్యం బెట్లు మాబోంట్లకున్. భీమ 4. 119

శా రావై రాగ్యముఁ బూని నీవు కడునిర్దాక్షిణ్య చిత్తంబునన్, రావై తేజేవిగాని యిందులకు వారాహారిగాఁ బోరియే, లా వాలాయము సేయఁగా బ్రతుకు నీవాచారమంతుండవై . మను 3 94.

2. ఎల్లప్పుడు

శా .. కేళిం దేలఁగ నేను దుంబురుఁడు సంగీత ప్రసంగంబులన్, వాలాయంబుఁ గరంగఁ జేయుదుము దేవద్వేషి నుర్వీశ్వరా భాగ 7. 102

విశే. 1 అనివార్యము

శా పౌలస్త్యాన్వయ చంద్రశూరులకు సౌభ్రాత్రంబు బాంధవ్యమున్, వాలాయం బన వచ్చునే . ఉ రా 2 227

సీ ... మతులు పుట్టిరయేని మతులకు మృత్యువు వాలాయమై వెంట వచ్చెనేని, బ్రహ్మచేతను వీఁడు పాశేమియును లేక యుండునే నదుపాయ మొకటి లేదె .. భాగ. 10 పూ. 88.

2. అనుకూలము.

క. జలు పతిసౌఖ్యములకిల, వాలాయంబైన దాని యాలవ వచ్చున్, అలాగువఁ గాకుండినఁ, గాలుని పెనుదూత కదర కదియఁగ వేమా. వేమ. 3. భా. 209.

3. నిరంతరము.

సీ. .... ఆ వేలుపు శేలికఁ జుట్టి రావేను చేతు,అ వెడల్పు నేల వాలాయంబుగాఁ గన పూడ్చి యల్కి భజించుచున్న జనుల, చేతఁ బూజలు గొను బూతనా బూతవారి భర్త . పాండు. 5 67

4. యథావిధి, విధివిహితము

సీ. వత్సరార్ధమునందు వాలాయముగఁ జేసి రన్న సంప్రాశనం బర్భకునకు . కాశీ 4. 13

5. అవశ్యము, తప్పక

క. వేలం బాతిన నన్న్యుల, పాలవు ధనమొండె ప్రముచ్చ పాలవు ధరణీ, పాలునిపాలవుఁ గావున, వాలాయముఁ గుడువ విడువ వలయు న్ధనమున్ విక్ర 2 178

క. ఏ యెడ నవదలమొుఱ వా,లాయము విన వలయు దుర్బలప్యబలంరా,జా యన వినవే ధరణీ, వాయకులకు నార్తరక్షణంబులె క్రతువుల్ మనుచ 4 74

క దూలాలు సెంకినుండిన, వాలాయము చేటు వచ్చు వసుమతిలోనన్, లోలాక్షి విడిచిపెట్టిన, మేలిమిగా బ్రతుకవచ్చు మేదిని వేమా వేమన 3. భా. 247

జ వాలాయించు.

వాలాయించు అ క్రి అభినివేశమూను, పట్టు పట్టు

శా. ... వాలాయించి యొనర్తురా జనులు దేవబ్రాహ్మణారాధనల్ ... విక్ర 2 145

క వాలాయించి వనమ్ముల, నేలమ్మ తపంబు సేయ నిభకుంభకుచా ... వీర 2 223

స. క్రి = వాలయించు (√ వాలాయము) నిర్బంధపఱచు

క వాలుంగంటి నిలువుమని, వాలాయింపంగ నేఁగ వలయు ననుచు న,వ్వాలు మగఁడు మెఱుఁగారెదు, వాలుసహాయముగ మగిడి వచ్చెం బురికిన్. ద్వా 4 284.

వ. ... నీవు ప్రియంబుగూర్చి రమ్మని వాలాయించెదరు మదీయప్రకారంబు వినుము ... ధనాభి 2. 72.

వ. .... వాలాయించి యడిగినప్పు డియ్యకొని యిప్పు డిటుచేత నా భాగ్యంబు కాక మీ రేమి సేయుదురు ... భోజరా. 7. 94.

http://teluguthesis.com/index.php

వాలారు (వాలు+ఆరు.) విశే 1 దీర్ఘమయినది

సీ. తానిఁ గైవ్రాలిసతమిమ్మ రేకులభంగి వాలారుఁ
జూపులు మ్రాలుదేర . . విక్ర. 7. 102

శా. . వాలారుం గన్నుల మీఁదు చూచుతటి ...
ఆము 5 11

మ అంభోజాక్షి వాలారు జూ,పులఁ దేలిం
చుచుఁ బల్కు .. దశా 2 364

2. మనోహరము, ఇంపైనది.

మ బెరసె న్నెమ్మన నిగిడ్చినట్లు వళు లుబ్బెన్దుర్బ
లాంగంబు లం,కురములూన్చెపె రదంబు
లంఘ్రుల వడంకు ల్దిఱె వాలారులై, కరజంబు
ల్సగిరించె ... పారి. 5 48

సీ జలజసంహృతిక్రిఁగాఁ జనుదెంచు రయమునఁ
దొరఁగిన చెమట బిందువు లనంగ, గహ్వరస్థలి
విత్తఁగాఁ దెచ్చి నెఱపిన వాలారుఁజలివిత్తనా
లనంగ, లలి మించు శాందలక్ష్మిఁ బాఱఁగఁ
ద్రోలి లిఖియించు వరజయలిపు లనంగ ...
చంద్రా 4. 55

3 వాఁడియైనది

సీ వలరాజు పాటించు వాలారుటమ్ములు గామినీ
రూపంబుఁ గాంచె నొక్కొ . భా రా, అర.
2 86

మ మరువాలారుశరంబులం దొరఁగు కమ్మం
దేనెతోఁ గూడి . నైష 2 99

శా వాలారుంగొనగోళ్ల నీ వలసత న్వాయించుచో
నాటకు, న్మేళంబై నవిపంచి విన్న మొదలు న్నీ
వంటమిం జేసి యా, యాలాపంబె యవేళఁ
బల్కెడు . మనుచ 3 57

అ క్రి 1. ఒప్పు

అసంబాధ — వాలాయంబున్ సత్కవిజనములు
వాక్రువ్వన్. వాలారున్ గోవిందవరదధ్రువ
వాత్సల్యా, కాళిందీప్రాణేశమత నసగగ
ప్రాప్తిన్, జాలాభాస్వద్విభ్రమమునను వసం
బాధల్. అప్పక 4 221

2. ఉపశమిల్లు, క్షీణించు

గీ డప్పి దీఱంగ మధురకాండంబుఁ గ్రోలి, కడుపు
నిండంగఁ దూఁడుఁ దీఁగలు భుజించి, యెండ
వాలారు నంతఁ నాకఁ నిండు కొలని, తీరమున
మఱ్ఱినీడ నిద్రించెనతఁడు శివరా. 3. 27,

క పలికి సింగప యచ్చో, సోలుచు విరహానలార్తి
స్రుక్కి వగచుచున్, జాలింబొందుచు నేడ్చుచు,
వాలారుచు నింక నేటి వల పనుకొనుచున్ ..
చంద్ర. 2 85

వాలార్చు స క్రి (√వాలారు) 1 కత్తులు ఝళి
పించు

సీ హరిరాజ సమమధ్య లంకించి వాలార్చఁ గరి
కుంభకుచలు పరాకుఁ దెల్ప వీర 1 126

2 పరీక్షించు

ద్వి వడిగొని డగ్గరి వాలార్చి చూచి బస పు
5 559 పం

వాలి సం వి ఇ. పుం న్ పుం. సుగ్రీవునియన్న.
అంగదుని తండ్రి.

వాలించు సం క్రి (√వాలు) 1 వాఁడిఁజేయు, నేలఁ
గూల్చు, ఖండించు

మ అరుదారం బరగండభైరవుఁడు వీరాకారుఁడై
వైరి భూ,వరుఁ దుండించి ఘృతాచికిం బ్రియు
నిగా వాలించు కావ్యా 2 113

సీ. కరము వాదిదు మామయుఁరము వాలించు
మొక్కరము వాఁని మేలికరము వాఁడ ...
ప్రబంధ 1 217

2 తర్జించు.

క. వ్రాలిన చెల్లాచెదరై, నేలం దిల లొలికెనంత
నివ్వెఱఁగున న,న్నిలాలక చూచునెడన్, వాలిం
పక నళికిఁ బ్రాణవల్లభుఁడనియెన్. వేం పంచ.
2. 104

వి నేలఁ గూల్చుట

పీ తలతలతల మంచుఁ దలమించు వలిమించు
వాలించు వలిప పావడలు గట్టి . రా వి.
3 117

(ఇట సామ్యద్యోతకము)

వాలిఁడి వి. (వాలు+ఇఁడి) తోఁక లేని కోతి
విశే. తోఁకలేనిది (శ. ర.)

వాలిక విశే (√వాలు). 1 దీర్ఘము, పొడుగు

మ ప్రకటస్నేహ మెలర్ప నాతనిపయిం బద్మావతీ
కాంత వా,లిక క్రొవ్వాఁడిమెఱుంగుఁ జూపులని
శాలిం జెంగు వాలించుచున్. విక్ర. 8 24.

http://teluguthesis.com/index.php

క. పనిపూని కాశికిం జని, వనరుహలోచనుఁడు
వెడఁద వాలికకమ్మున్, తనకుఁగల ఫలము
గనియెం,బనివడి తద్విభవలక్ష్మిఁ బరికించు
నెడన్ కాశీ 6. 70.

క. వాలికలై విరిదమ్ముల, యేలికలై భావభవుని
యెలదూపులకుం, బోలికలై యుత్కలికల,
మాలికలై యబలఁ దాఁకె మతి నృపుచూపుల్.
పి శకుం 2. 88.

2. వాఁడియైనది.

సీ. వెడఁద యమ్మున నేసి వెండియు మూఁడు
వాలిక యమ్ముల నొడలఁ గీలించి . భార
భీష్మ 1 272

ఉ. వాలిక దొడ్డనారసము వజ్రము శైలముదాఁకు
నాకృతిన్, ఫాలము మీఁదఁ దాఁకిన(న్)
భార. ద్రోణ 1. 358.

సీ ప్రణతుల కాయువుల్ వ్రాయు తూలికనాఁగ
వాలికతూ పొక్కకేల నమర .. వాల్మీకి
3 150

వాలికనడ వి (వాలిక+నడ) అశ్వగతి విశేషము

వ ఇట్లిచ్చి యనిపి పోడియము జంగనడయు వాలిక
నడయునుం గలుగు వారువంబు నదలించి వాగె
వదలి జిరాగనగనం గదలించి తోలిన ద్వా
8 71.

వాలు అ. క్రి 1. విజృంభించు

ఉ. వాలి యతండు బాహువిభవం బలరించినఁ బేర్చి
రౌద్రతం, గూలు గజంబులుం గెడయు గుఱ్ఱపు
తండము .. భార శల్య 1 155

చ. ... దేవ నీవలన వరంబు లిట్లుగొని వాలిన
దైత్యుఁడు మమ్ము నింక నే, క్రొలఁదుల నైఁ
చునే ... హరి పూ. 4 22,

సీ. . తిమిరారి దోఁచిన దీనత పెంపునఁ దెమలిన
చీకటిగము లనంగ,

గీ వాలి చరియించుఁ బరి మదవారణములు,
దారుణాహవాంభోనిధితారణములు విక్ర
1 85.

2. అతిశయించు.

ఉ వావిరిఁ జెప్పఁగా వలసె వాలిన దుఃఖము
దాల్మిఁ గ్రాఁచివన్ ... భార. శాం 1 117.

చ మల్లిదేవఁడ,చ్చెరు వగుచున్న పొత్తపియ
చెన్నగు పిడుగ వాలి పాకనాఁ, టిరువదియొక్క
వేయిఁ జననేలుచు ఆ. పా వ ప. 8.

ద్వి వాలిన తేజమ్ము వమ్ముగా జేసి, యేలయో
దీనోక్తు లిట్లాడ నీకు . రం రా అయో.
99 పు 31 పం

క ఈలీల దుర మొనర్పఁగ, వాలినదర్పమున
బభ్రువాహనధరణీ పాలుండు తేరు గదియం,
దోలించి సురేంద్రతనయుతో నిట్లనియెన్ జై
భా. 5 178

3 (పక్షి) కాలూను, క్రిందికి దిగు

గీ ఈగ వాలిన నందంద యెలుఁగు లోసఁగు, వట్టి
సకినెల మంచములు మనుచ 6 3.

సీ ఇది మింటఁ బఱచు పక్షీంద్రుఁ జూపిన నీడబడి
వాలునందాకఁ బఱవఁజాలు మనుచ. 4. 31

4 ఒఱఁగు, కూలు.

వ్యవ మామిడికొమ్మ యింటిమీఁదికి వాలినది

సీ. సురపథం బొకవేళ సోలి వాలినఁ గాని క్షితిరాఁ
గయై యఱచేతనొడ్డు ... ఘటికాచల. 1. 50.

5 ప్రసిద్ధికెక్కు

చ అరుదగు చున్నజన్మసమయగ్రహయోగబలంబు
పెంపునన్, వరరుచియై దిగంతములవాలుఁ జతు
ర్దశ సంఖ్య విద్యలన్ . విక్ర 1 172.

క ఫాలాక్షుని చాపము బా, హోలఘుసత్త్వమున
విఱిచితని జను లన్నం, బోలమహేంద్రాద్రిని
విని, వాలిన నీలావు చూడవచ్చితి నిటకున్ భా
రా బాల. 726

సీ హరిహరాబ్జజుల ముప్పురఁ దనూజులఁ జేసి
వాలిన యది పతివ్రతయ కాదె భోజరా
6 197

ద్వి నీలావు లావుగా నిఖిలలోకముల, వాలుదు
వెందు దుర్వారుఁడ వీవు రం. రా. యు.
5389 పు 2. పం

6 ఆసక్తమగు.

క భాగ్యమనై యిహపర పరిభోగ్యార్థమనై యగ
ణ్యపుణ్యమనై వై,రాగ్య జ్ఞానోన్నతులగు,
యోగ్యతములపాల వాలియుండుదుఁ జుమీ
పాండు 4 108.

http://teluguthesis.com/index.php

7. ప్రకాశించు.

చ. ... బాహుబలార్జితశత్రుమండలో, జ్వలధన వంతులై మహిమ వాలుదు రప్పురిరాజ సత్తముల్ భా. రా. బాల 31

చ. తల గడుగంగ మర్దనము ధౌతపటావరణంబు సంస్కృతో, జ్వలకలమాన్నభోజనము చందన చర్చ ప్రసూనదామకం,బును కపురంపువీడ్యమును భూషణవంక్తులు కల్గి నిచ్చలున్, బులుగడుగంగబడ్డ ననుముత్యము బోలుచు వాలుచుం బురిన్ పాండు. 3 9

సీ. గీ కాక భూపాలుచే వాలు కలకువాలు, కరివ శితకోటిశతకోటిగాఁ దలంచె, నేమొ ... దశా 1 115

8 వ్రేలు.

సీ ప్రాయమింకిన వాలుపాలిండ్ల వెలయాండ్రు పడుపు పుట్టక మూలఁ బడి కృశింప ... వేం. పంచ 4 220

క. లోలయగులోలలోచన, వాలుంజమదోయిఁ గేల వడిఁ బట్టుక ను,య్యాలో జంపాలోయని, వ్రేలుం గృష్ణుండు పఖులు విక విక నవ్వన్. దశా 8 195

9 ప్రవేశించు.

క ఇప్పుడు, వానలు వెలిసెను శరత్తు వాలఁగఁ జొచ్చెన్ భా. రా కిష్కిం. 485.

("శరత్తు' అని ముద్రిపా)

10 పడు

ద్వి రాక్షసుండవు గాక రాజవానీవు, వాలు వైరులమీఁద వాలునీవాలు, వాఁగంటులం ద్రుంప వాలె యీవాలు .. ద్వి. హరిశ్చ ఉ 2484 పం.

న క్రి వహించు

ద్వి వాలియు నేనును వడినొక్కవంక, వాలికి మొకవంక వాలినవారు, సురగరుడోరగాసుర సిద్ధసాధ్య, వరు లందఱును క్షీరవారిధిఁ దరువ రం రా కిష్కిం 203. పా 23. పం

వి (సం వాలః) 1. కత్తి.

క. వాలుపయి నడచునట్లు, బ్యాళిక ... భార ఆది. 2 156

క పలకయు వాలును గొని ఱె,క్కలు గల పెను బాముపగిదిఁ గవిసిన . భార భీష్మ. 2.191.

సీ శశికాంతి చెంగావి దశమలంచినకేల స్వర్ణత్సరువు వాఁడివాలు మెరయ . ఆము. 2 75

2 తీక్ష్ణత

సీ. మార్పెట్ట నోపని మ్రాఁకులేర్చుట యెంత వాలగునని వనవహ్ని నవ్వ . కం సం 10 526.

గీ పదివిసుబాలు కనువాలు నిట్టికేలు, వేది తోర్చిర మెడచార యెముకకోర, యేది నెలకూన పామేన నిడిన చాన,యితఁడు శేశేల దొరయని యెటుల నందు. చెన్న. 3 53.

3. ఏటవాలుచోటు

క కైవాలు పండుపంటల, కైవాలు మెకమ్ములామికైవాలుటచో, నీవాలువ నీవాలున, నీవాలున నీప్రశస్తి నెఱపఁగవలయున్ ప్రబంధ 169

4. ప్రవాహము

వ పూఁదేనియ కాలువ వాళ్లసుళ్లంబడి వడి వడిం దిరుగు మరునికెంపు బొంగరంబులుం బోని మెటఁదామర మొగడలును .. యయా 4.13.

5 తడవ, తూరి, పర్యాయము

చ ... బలాఢ్యులు రాత్రిచారు లె,య్యెడఁ దగ దీరసంబు బలహీనులకున్ మనబోటి వారికిన్ .

క ఈ వాలువచ్చి రేవం, బావం,గానున్న వారిఁ బంపెద రహితుల్, దేవా సంధియనూన శు,భావహ మొనరింపు మస్మదాదేశమునన్. వేం. పంచ. 3. 18.

క ఆలమ్ముల వాలమ్ములు, గీలమ్ములఁ గప్పు నసురఁ గినిసి యొకఁడు క్రొ,వ్వాలున నొక వాలునఁ గర, ఖేలనమునఁ గేలుఁ గాలుఁ గీలెడలించెన్. లక్ష్మి వి 2. 81.

6 దైర్ఘ్యము, పొడుగు (శ. ర)

విశ 1 దీర్ఘము

సీ. వాలుగాఁ గైవ్రాలు వేలువు పూబంతిచాలు ఫేలైన వాసనలు గుప్ప ... రాఘా 1. 122.

http://teluguthesis.com/index.php

సీ సొగసువాలు మెఱుంగుచూపు లాశావీథి కలఁ
గల్వ విరిమేలుక ట్లమర్చ ఉ రా. 2.124

సీ. . . ఎడఁదకాఁపురపుఁ బుత్తడి బొమ్మనిడు
వాలుకన్నులా యీ వాలుగన్ను లరయ
దశా, 1 164

2 అధికము

ఉ వాలుమగంటిమిన్ దనుజవల్లభుఁ డల్క
వహించి యెవ్వఁడో, శైలమునన్ గుణస్వనము
సల్పెను బాపురే వంటయింటఁ గుం,దేలిది
చొచ్చె రక్తములు తీవ్రతఁ గ్రోలఁగఁ గల్గె
వంచు ను,త్తాలశరాసనాంచిత గదాతురి కాసి
ముఖాయుధాఢ్యుఁడై రుక్మాం 5. 20.

3 క్రూరము

ఆ వాల్మృగములఘోరవన మని వగవక,
మఱచి యుండి రేమి మాడ్కి యొక్క .
భార అది 6 178

ద్వి ముదమొప్ప రాజ్యాంగములు పరీక్షింతె, వద
లక నిర్జింతె వాలుశాత్రవుల ... రం రా
బాల 53 పా 22 పం

సీ ... గీ ... వాలువైరులఁ జెండాడు వాలు
వాని పద్మనాభుని వీక్షించెఁ బద్మ యపుడు.
దశా 2. 257.

ఉ ద్వైతవనంబునట్టి సుఖవాసము గోవులకెందు
లేదు ధా,త్రీతలనాథ యిప్పుడు ప్రదీప్తములై
సతతంబుఁ బేర్చి గో,వ్రాత భయంకరంబులగు
వాలు మృగంబులు సంచరించు మీ,కా తెఱఁ
గెల్లఁ జెప్పుటకునై యిటవచ్చితి నేను జెచ్చెరన్.
భార అర 5. 360

4 మనోజ్ఞము.

గీ గొప్పకన్నులు నిడువాలుఁ గురులఁ జెలఁగు,
కొను నీలా. 1 88

గీ. చూడ వేటికి నిడువాలు సోఁగమీల, సూడు
పట్టంగఁ జాలెడు చూపుఁ గొనల . . నైష
8 50

వ సోమ సూర్యాత్మకంబులగు వెడందనిడువాలు
తెట్టు నెరలకన్నులం గెందమ్మితేఁకుల వెద
చల్లువాని . ఆము 6. 98

క. వారిద్దఱువాలమ్ముల, బారిం బడి యర్జునునకు
బ్రదుకవశమె . భార ఉద్యో. 4 191.

ఆ. అట్టియెడ శిఖండి యాపగాసుతుమీఁద, వాలు
టమ్ము లేయ వానివేయ భార భీష్మ
3. 379

చ.కులిశసముజ్జ్వలద్విశిఖకోటులమాలిశరాళిఁ ద్రుంచి
త,జ్జలదవిభాంగమున్ గదియ శార్ఙ్గి మెఱుంగులఁ
బోలువాలుఁ దూ,పులు నిగుడింపఁగా నవియుఁ
బోయి తదీయ శరీర రక్తమున్, బలువిడిఁ
గ్రోలెమున్న మృత పానము సేయు సురౌఘముం
బలెన్ ఉ రా. 2. 73

6 మృదువు.

(తారాది కామినులు.)

ద్వి వాలిగూలినమాట వజ్రమైతమదు, వాలు
గుండెలునాఁట వసుధపైఁ గూలి .
రం రా కిష్కిం. 214 పా. 12 పం

జాబిలినవ్వువాలు = చంద్రహాసము అచ్చ.రా.సుం
34

జ వాలంపఱ, వాలఱుగుడు, వాలారు, వాలార్చు, వాలించు, వాలిండి, వాలిక, వాలికనడ, వాలుఁగంటి, వాలుఁగన్ను, వాలుకొంగ, వాలుగడుపు, వాలుచు, వాలుచుక్క, వాలుచూపు, వాలువు, వాలుప్రొద్దు, వాలుమగఁడు, వాలుమీను, వాలుమెకము, వాలురమ్ము

వాలుఁగ(ల్గ)ంటి వి (వాలు + కన్ను) 1 దీర్ఘములైన కన్నులుగల యాఁడుది

సీ. . నాటితప్పునకు నీనసబోండ్లతో నాకు వర
వుడై యున్న దీ వాలుఁగంటి .. యయా.
4 57.

శా. వాలుంగంటికి నింటియాతఁడు మనోవాంఛా
ప్రదానక్రియా, హేలాలోలుఁడు హరిశ్చ.
3 164

ద్వి రాజసుండవుగాక రాజవానీవు, వాలు వైరుల
మీఁద వాలునీవాలు, వాలుఁగంటులఁ ద్రుంప
వాలెయీవాలు . ద్వి హరిశ్చ ఉత్త 2484

ఉ వింటగుణంబుఁ గూర్చి రఘువీరుఁడు వంటవలంతి
నన్నవా,ల్గంటిఁ బరిగ్రహించు క్రియ
చంపూరా 3 109

మ .. ఆ, వలఁపుంగ్రొవ్వుదీవి యామగువ యా
వాల్గంటి నికేతగున్ . నీలా 2 28.

2. భార్య

http://teluguthesis.com/index.php

ఉ. ఇంటికిఁ దెచ్చి యోగి పరమేశునకున్ వణిజుండు తాను వాల్గంటియు భక్తియున్భయము గౌరవ మున్వినయంబు నాత్మలో, నంటికొనన్ ... హర 2 89

వాలుఁగ(ల్గ)న్ను వి (వాలు+కన్ను) సోగకన్ను

సీ దీర్ఘలోచనములు వాలుఁగన్నులనంగ వఱలు చుండు ఆం భా 3 60

సీ .. అసమాన నీలోత్పల సమానరుచులొంది కలికిసోయగపు వాల్గన్నులలర ఉ రా 1 254

వాలుక సం వి ఆ స్త్రీ 1 ఇసుక. 2 చూర్ణము, పొడి 3. కర్పూరము. 4 ఒకజాతి దోస, నూఁగు దోస (వృ వి) 5 (వైద్య.) యంత్రభేదము. 6 కాలజ్ఞానమున కుపయోగించు యంత్రవిశేషము, వాలుకాయంత్రము

వాలుకాత్మిక సం వి. ఆ స్త్రీ శర్కర, చక్కెర.

వాలుకాస్పర్శ వి రత్నదోషము

ఆ పటియిసుకవంటి నెరుసులుగలిగియు, మహిని వెలుఁగునీల మణియునైదు, వాలుకాస్పర్శనా వరలుచునున్నట్టి, దానిఁబూన మేలు దొలఁగి పోవు

(ఈ పద్యమున యతిగణభంగములు గలవు) రత్న పరీక్ష, 66

వాలుకి సం వి ఒకజాతిదోస, నూఁగుదోస (వృ వి)

వాలుకొంగ వి (వాలు+కొంగ) వక్కుకొంగ, బకము (శ. ర.)

వాలుగ(గు)=వాలువ(వు) వి చేఁప, మత్స్యము

క గాలపుటెర యిచ్చికవా, వాలుగలం దిగిచికొనుట వక్రరిపుఁడుదా, నేలోఁబడునంతకు బల,శాలి యుదాపంబుఁ జూపఁ జనునొక్కయెడన్ కవి 2 42

గీ అనుచుఁ బలికిన జనపతి మనుచువేడ్కఁ, బెనుచు వాలుగ మేలుగాఁ గనుచునవియె .. దశా 1 136.

ఉ. వాలుగమీలనేలు నిడువాలు కనుంగవ మేలి జాలువా, డాలుగఅంచుమేను రసిక 3 55

సీ. దరహాసరుచి గాంగఝురిగీలుకొనవాలుగల లీల బెళుకు వాల్గన్నులలర ఉ. రా 6 181.

సీ. కేలిమైనొక్కట లీలఁ గ్రేళ్లుఱికెడు వాలుగు సోగల నేలుదెంచి ... భాం విరా. 2 63

గీ వాలసిప మోను వాలుగు వాలుగ యన . ఆం భా 1 159

జ వాలుగకంటి, వాలుగటెంకి, వాలుగడాలు, వాలుగగన్ను, వాలుగపాము

వాలుగకంటి వి (వాలుగ+కన్ను) మీనాక్షి, స్త్రీ

సీ బలిమివానపుచెట్టు నులిమి వాకిటఁబెట్టు కలిమి వాలుగకంటి చెలిమివాని .. చంద్రా 1. 84

వాలుగటెంకి వి. (వాలుగ+టెంకి) మత్స్యవిశేషము (శ. ర.).

వాలుగడాలు వి (వాలుగ+డాలు) మన్మథుఁడు, మీనకేతనుఁడు (శ. ర).

వాలుగ(ల్గ)డుపు వి (వాలు+కడుపు) బొజ్జ (శ ర, బ్రౌ)

వాలుగన్ను వి (వాలుగ+అన్ను) 1 ఆఁడుచేఁప

గీ చంద్రుసైదోడు పూఁబోడి జళుకుతళుకు, వాలు గన్నుల బెళుకుల వైపుసూపు, వాలుగన్నుల వలపింపవలయు ననియె, దేవమాయపుమీన మైతివి పయోధి దశా 1. 212

2 ఆఁడు వాలుగచేఁప

సీ . స్త్రీ మత్స్య భేదముల్ దీర్ఘలోచనములు వాలుగన్ను లనంగ వఱలుచుండు ఆం భా. 3 60

వాలుగపాము వి. (√వాలుగ) మత్స్య విశేషము (శ. ర)

వాలుచే(ల్చు) స. క్రి (√వాలు) 1 వాలఁజేయు, వంచు.

ఉ బాలిక మోము మత్తవనబర్హికిశోర కలాస్య లీలఁబై, వాలిచి పచ్చ కప్పురపు వాసనతోడి ముఖారవింద తాం,బూలము మోవి మోవిపయి మోపుచు రాధకు నిచ్చు ధూర్త గో.పాలుఁడు ప్రోచుఁగావుత యపారకృపామతి మంత్రి యన్న నిన్ భీమ. 1 3

ద్వి వాలిన కిన్కమై వాలునీవాడి, వాలువజిహ్వాలు వాలుతు ననిన ... హరిశ్చ పూ 1042

వ. తలవాల్చి యేడ్చుచున్నం గనుంగొని ..., కృ నైష 4. 88

http://teluguthesis.com/index.php

ఉ, చెప్పులు వాల్చకప్పుడమి జేని మనోహరమూర్తి నిచ్చలుం, దప్పక చూచిచూచి .. శృం. నైష. 1 67

2. ప్రవణము చేయు.

సీ. కాంత పుష్పాది భోగంబులిం పెసఁగిన వైరాగ్య విధిఁ దావాల్చుఁ జిత్త,(ము) .. శివరాత్రి. 2 18

3 అతిశయింపఁ జేయు

సీ ... గీ కదియఁ గూర్చితి బ్రహ్మాండ కర్పరంబు, పరిధిగా వాల్చితిని మహావరణ జలము . శివరాత్రి 1 75.

వాలుచే(ల్చే)క్క వి (వాలు+చేక్క) శుక్రుఁడు.

ద్వి అంత నిశాచరు లతిఖేద మొంద, వింతగ వాల్చుక్క వెడలియా వేళఁ, దెలతెలగాఁ దూర్పుదెస విస్తరిల్లె .. ద్వి శ. సా 3. 99. పా 2 పం

వాలుచూ(ల్చూ)పు వి (వాలు+చూపు) ఓరచూపు

సీ . వీ చాయఁ జూచిన నిందీవర శ్రేణి వెలయించు వాలుచూపుల విలాస,(ము) .. దశా 2. 239.

సీ. వాలు చూపనఁ బొల్చు వక్ర దృష్టి ... ఆం భా 2 144

క. డాలా మెఱుఁగులు గ్రొంబొగ, డాలా నెత్తావి మోవిడంబులు శోదం,డాలా కమలోమలతమని,డాలా వాల్చూపు లన మిటారి రహించున్ హంస 2. 338

సీ ... కలువ రేకుల యేపు ఖంజనంబుల రూపు నిరసించు వాల్చూపు నీటుదాని . ఉ రా. 2 266.

వాలుడు వి వాకారి (వ్యు వి)

సీ .. చీ సిగ్గు గాదొకో చేర మాకాటదియన్నఁ జెల్లెలు వావి యనెదు వారు ...

గీ. కోరి వాలుడు తైలంబుఁ గ్రోలువారు. కుములు కుంపటి శాకముల్ గోరువారు, నైరి యొక కొంద అచ్చలి వేం. పంచ 1 688

వాలు(ల్పు)పు వి. (√ వాలుచే) వాలుచుట, మోడ్పు

ఛ పులకల జగ్గునెమ్మి నెఱపుఁ జిగి నైమ్మోయి నిగ్గుఁ జెయ్యువలన్, వలగొను సిగ్గు వింతయర వాలుపుఁ జూపుల కగ్గు . బిల్హ. 2 160

వాలుప్రొద్దు వి (వాలు+ప్రొద్దు) అపరాహ్ణము. (శ. ర.)

వాలుమగఁడు విశే. (వాలు + మగఁడు) శూరుఁడు

ఉ. . అ,వ్వాలు మగండు శాక్వరిశవంబుఁ దలంచుచుఁ గ్రౌర్య ధుర్యుఁడై భార సౌప్తి 1 157.

సీ. రాయఁడ విను మతికాయుండు మొదలగు వాలు మగల్చెక్కు వేలు రక్కసుల జేని కొడుకులు అచ్చ రా యు 71

ఉ వాలుమగం డితం డనఁగ వాసికి నెక్కి దశాస్య శక్తిచే, నేలకు వ్రాలి మేల్కనని నిద్దుర నొందితి వయ్య తమ్ముఁడా . భా రా యు 1587.

వాలుమీకేశుఁడు మి వి. (సం వాల్మీకేశః) వాల్మీకి ప్రతిష్ఠితుఁడగు నొక దేవుఁడు.

ద్వి ఆవాలుమీకేశుఁ డాత్మఁ గలంగ ...బస. పు. 4. 763 పం

(ఇట్లే, "వాల్మీక దేవ దేవుఁడు," మొ)

ద్వి. దేవ మున్నెఱుఁగవే యీ వాలు మీక, దేవ దేవుఁడల సత్ప్రీతి దొల్కాడ బస. పు 4. 736 పం

వాలుమీను వి. (వాలు+మీను) వాలుగ, ఒకజాతి చేఁప.

ఆ వాలు మీలఁబోలు వామాక్షి చూపులు, సోము సాముగోము భామమోము .. హంస 3 69

వాలుమృ(ల్మృ)గము మి వి (వాలు+మృగము)

1. పులి, వ్యాఘ్రము

ఉత్సాహ. వాఁడి మగఁడు నిద్రపోవు వాలు మృగముఁ బోలెనై, వీఁడె బాహ్లికుండు .. భార స్త్రీ 2. 98

శ్లో ప్రాతిపేయం మహేష్వాసం, హతంభీమేన బాహ్లికం, ప్రసుప్తమివ శార్దూలం, పశ్య కృష్ణ మనస్వినమ్ ... సం. భార. స్త్రీ 22 5

2. క్రూర జంతువు

ఉ పూచిన తీఁగెలన్ మధుర భూరి ఫలంబుల వ్రేగువన్ మహిన్, మోచిన కొమ్మలుం గలిగి మూఁక అ గట్టిన ఘోఁకమోకలన్, రాచిన్న

http://teluguthesis.com/index.php

వాల్మృగంబులు దినంబడి వర్ణన సేయ నొప్పు
విం,ధ్యాచల పార్శ్వకానన మవన్యవనీవిభవోప
మానమై కేయూర. 3 10.

వాలుమె(ల్మె)కము వి. (వాలు+మెకము) వరాహము, అడవిపంది, క్రూరజంతువు.

సీ . వాలుమెకము
గీ పంది సలు గేకల మ్మనఁ బరగు ఘృష్టి ..
ఆం భా 2 82

క అల్లదె కంఠే పొనపొవ, తెల్లని గట్టుబుత
మబ్బు దేఱెడు పొలమం, దెల్లెడఁ జూచిన
ధరణీ, వల్లభ సీరాముసేన వాలు మెకంబుల్.
మమచ. 4. 16

క కైవాలు పండుపంటల, కైవాలుమెకమ్ము
లామికై వాలుటచో, నీవాలున నీవాలున నీవా
లున నీప్రశస్తి నెఱపఁగవలయున్ ప్రబం
1 169

ఉ . వేఁటలాడుకోఁ, జయ్యనఁ బోయి యా
యడవి చాయలఁ గంటిమి వాల్మెకంబులన్ ..
సారంగ 1 66

ద్వి వన్నెల పులుఁగులు వాల్మెకంబులును,
వీక్షింప వెఱపును వెఱఁగును గాఁగ . ద్వి
హరిశ్చ పూ 516 పం

వాలురమ్ము (వాలు+అమ్ము) వి వాఁడిగలబాణము

తే వంక యొత్తిన మన్మథువాలురమ్ముఁ, బోలె
నెమ్మేను చక్కనై పొలుపు మిగిలె ... హరి
పూ 9 35.

వాలువ(వు)=వాలుగ వి. మత్స్యవిశేషము

సీ. వాలువముకురమ్ము పల్లె గండెర వత్తెగుజ్జు
బేడిస జాతి కొఱుకు మడిస . వేం. పంచ.
1. 294

చ. వడిఁ బుటమెత్తి వ్రాలు నిడు వాలువ చాలువు
లింత వంతపై, నిడుతెలిగుంచెలం దెలుప ..
వేం. పంచ 4 133.

క కోలగతి వడిచి యెత్తినఁ, గేలోగిఁ దెగి
యెలుఁగుతోవ కేళ్లెగసి వడిన్, దూలె జల
వాయ సంబా, వాలువుఁ గఱచుకొని దివికి వడి
నెగయు క్రియన్ . కు సం 11 725

సీ కొఱ్ఱ మీనులఁ దండ్రి కొలువు లెంకల కిచ్చె
వాలువులను సంగడీల కిచ్చె . . ద్వా 1. 221.

వాలువగ్గము విణ మిక్కిలి వశమైనది

ద్వి ధైర్యంబు దూలి వెన్కయుముందుఁ
దోఁచక మూల, గూలి నీ చెలులతోఁ గూడుక
మరుని, వాలమ్ములకు వాలువగ్గమై పొట్లఁ,
బడిపడి బెండై తీఁ బాలకి యనిన,నుడురాజ
వదన ని మ్నడికించినట్టి, ఘనుఁడల్లమ విభుండె
కాని కాఁడొరుఁడు ప్రభులింగ 2 46 పా
23 పం

వాలూరు అ క్రి ఆలస్యమగు.

ద్వి. పలిన పతికార్య మెడరైన యెడమ, వాలూర
నటు చేయువాఁడు మధ్యముఁడు .. రం. రా
యు కాం 279 పా 11 పం

వాలెము = వాలాయము క్రి విణ 1. నిరంతరము, ఎల్లప్పుడు

క నీవార మనుచు నమ్మిక,తో వాలెము గొలుచు
వారి దొసఁగుల పాలం,బో విడిచి నిరాబారులఁ,
గావించు చెనంటి పీవె కద పరికింపన్ ..
అచ్చేరా యు 259

2 అత్యంతము

ద్వి దానికై నగరిలో ధరణీశ్వరుండు, లేనిచోనైన
వాలెము బంకు లేక . వి సారంగ 1. 13
పు. 3 పం

క పలినవాఁడను సింగఁడ, వాలెంబును దానిఁజూచి
వలచినవాఁడన్ . చంద్రరేఖా విలా. 2. 104

3 అవశ్యముగా

చ నేలతాల్పయి,ప్పనిఁ దలఁబూని రక్కసుని
బాలెము వాలెము జొచ్చి చేడియం, గనుఁగొని
యుంగరం బొసఁగి క్రన్ననఁ నొఁ దలమానికంబుఁ
గై,కొని పఱతెంతు .. అ రా కిష్కిం 82.

వాల్కము సం విణ. (అ. ఈ అ) చెట్టు పట్టతోఁ జేయఁబడినది

వాల్కలము సం విణ (అ. ఈ అ) చెట్టుపట్టతోఁ జేయఁబడినది.

వి అ న నారబట్ట

వాల్మీ(ల్మి)కి సం విణ పుం శ్రీమద్రామాయణము రచించిన ఋషి

వాల్మీకుఁడు సం వి అ పుం = వాల్మీకి

వాల్లభ్యము సం వి అ న వల్లభుని ధర్మము, ప్రేమ, అనురాగము, వలపు.

http://teluguthesis.com/index.php

వాళి వి. 1. పసులు పోవుదారి (శ ర.)
2 వాడుక.
వ్యవ. ఈ పని మనకు వాళిలేదు

వాళించు స క్రి. వాడఁజేయు, మ్లానతనొందించు
క. లాలించి స్వామి బిరుదులు, పాలించితిరనుచు
నపుడె పదరక యుంటిన్, వాళించి విడుతు
గర్వము, చాలించి సనంగ దాని సరి వారు
వగన్ వాల్మీకి 3 26.

వాళ్లపఱచులు వి బ (వాళ్లు+పరచుట) స్రుక్కఁ
జేయువారు, మ్లానత గల్గించువారు
ద్వి కుపితము లాలముల్ క్రూరముల్ వాళ్లు, పఱ
చులు వికృతముల్ శ్రమితలు స్రుచ్చు.లు ...
పండితా పురా 116 పే 21 పం

వావదూకుఁడు సం వి బ (అ ఆ అ) బహుభాషి,
పదరుఁబోతు
వి. అ. పుం వాగ్మి, వక్త, ఉపన్యాసకుఁడు

వావాఁడి వి (వా+వాఁడి) వాక్పారుష్యము
క లోవాఁడియు వావాఁడియుఁ, జేవాఁడియుఁ
గలిగి మిగుల సీమారామా, గ్రామాగ్రహార జన
పద, దేవస్థానాటవులను ద్రిమ్మరుకతనన్.
ప్రబంధ 767

వావాదము మి వి (వా+వాదము) వాగ్వాదము.
క. నా విని ధర్మాధికృతుల్, వావాదం బేలయేను
వారము లెడ మీ,రే వివరము నాఁడవనాఁ,డావి
ష్కృత బుద్ధిఁ దెలుపుఁ డరుగుఁడు మగుడన్ .
వేం పంచ. 1 725.

వావాదు వి (వా+వాదు) ఉపన్యాసము
సీ ... వావాదనంగను బరగునుపన్యాసము ..
ఆం. భా 1 113

వావి దే వి శాస్త్రీయమైన సంబంధయోగ్యత, అను
కూలమైన సంబంధ యోగ్యత.
ఆ వావిగానియట్టివనితఁ బొందిన పాప, మాఱు
నెలలఁ బాయు నార్ద్రవస్త్రు, ధరణశయన్మశయవ
పరతఁ బాటించుచు, నియతినుండెనేని నృపవ
రేణ్య. భా శాం 1 313.
గీ నీకునేనాటి తల్లిని నిజముసెపుమ, యమర
లోకంబు వేశ్యలమైనమాకు, నిట్టితగవులు నడవ
కహీనబాహు, వీర్య యిచ్చుట వావియు వెరవఁ
జమనె. భార అర. 1 362.

ద్వి వావిఁ దమ్ముఁడఁగాని వాలి నీ కేను, సేవ
కుండ సుతుఁడఁ జెప్పనేమిటికి . రం రా.
కిష్కిం 205 పు 10 పం.
చ. మఱది యటంచు బావయని మామ యటంచును
నల్లుఁడంచు నందఱకును నన్ని వావులిడి తచ్చ
నలన్ మటుమాయసుద్దులన్ దశా. 2 366

వావింట=వాయింట వి బర్బర, ఒకదినుసు కూరాకు
మొక్క. (వృ వి) (శ. ర)

వావిక వి కుత్తుక మొదటఁగల గుంట (శ ర, బ్రౌ)

వావిడుచు అ క్రి. (వా+విడుచు) 1 నోరెత్తు
క. అడిగితినే నిను నా క,వ్వడి భుజబల మెట్టిదని
యవారణ నీవి,ప్పుడు నృపులెల్లను వినవా,విడిచి
పొగడెదిట్లు వంది విధమున పతనిన్ భార
కర్ణ 2 99
(వావిడిచి=బిగ్గరగా, అని భావము)
క. .. దానవ, వల్లభుఁడట్లఱచుచుండె వా విచిడి
వడిన్ . నిర్వ. 4 94
2. దుఃఖించు
క దైవికములైన పనులకు, వావిడువఁ డవార్య
ధైర్యవంతుఁడు. . వేం పంచ. 2. 25

వావిరి^{1} వి. 1 క్రమము.
క ఆవల నాచేయంగల, యావిధమును మన్న
యదియ యని మునుముట్టన్, వావిరి చెప్పఁగ
నేలా, నావుడు నవ్విభుఁడు భీషణ స్ఫురణము
నన్ హరి ఉ 1 163
క. శావుప మనుజుఁడు సేయక, దేవుండీయంగలేఁడు
తెగి యేమియు నా,నావిధధాన్యము లుండిన,
వావిరి వండకయరిత్త వంటకమగునే. కుచేల.
1 91
క ఈ వరుసఁ ద్రయస్త్రింశ,ద్భావములకు లక్షణము
లుదాహరణంబుల్, వావిరి నొనర్తు నీయెడఁ,
గేవలశృంగారసూత్రకీలిత ఫణితిన్ నరస
3. 49
2. అనుగతి
క పోవఁగ న య్యగసాలియు, వావిరిఁ దోడరుగ
నొక్కవన మధ్యమునన్, గేవల పక్వఫలంబుల,
ప్రోవై యొక వెలగ యుండఁబొడగని
వేడ్కన్. భోజరా. 5. 240.

http://teluguthesis.com/index.php

ఉ కావున సిద్ధ్యసిద్ధుల వికారముఁ బొందక ద్రోహమెయ్యెడన్, వావిరిఁ జేయకేలు భువనంబు భవత్కుల ధర్మరక్షికై భార శాం. 1 150.

3 ఆధిక్యము

ఉ. మనోరథభోగసౌఖ్యముల్, వావిరిఁ బొందుచున్ నృపతివంద్యపదాబ్జము లొప్పసర్వథా, శ్రీవలయంబు నేలెడు భా. రా సుం 514

ఉ వావిరిఁ గమ్మ నీరు మృగనాభిరసంబున మేళవించి నైష 3 102

విశే 1 ఉత్కృష్టము, గొప్పది.

చ వగవఁగ నేమియుం దగని వారికినై హృదయంబు గుందఁగా, వగచెదు బుద్ధిమాటలును వావిరి నాడెదు నీవు భార భీష్మ 1 195

చ వడిఁ ద్రిదశాలి నోర్చుడొక వావిరి వీరము గాఁగ ... కు సం 10 561

ఉ మారుతసూతి నేను హనుమంతుఁడ రాముఁడు పంపఁగాఁ బయో, వారిధి కేగుచో నొదవె వావిరియై జలతృష్ణ నాకు . భా. రా యు 1634.

ద్వి రావణుండెంతయు రఘురాముమీఁద, వావిరి యమ్ముల వానలు గురిసె .. రం. రా యు. 525 పు 27 పం. (బ్రౌ)

2 ధూర్తుఁడు

చ వలదని యెంతచెప్పినను వావిరివై కడువేగపాటుమైఁ, బలుమఱు నెల్లెడం దొడరఁ బాఱెదు భార విరా 2 260

(ఇట "అనుగంతుఁడు" అని (శ ర)

క ఆ వనిత చూచుచుండఁగ, వావిరియై పాఱువాతి వాడిశరమునన్, బావా మేలము సూయని, ఈవులు గానతని తలఁగొఱిగి పో విడిచెన్ వి పు 8. 62

3 అత్యంతము

ఉ వావిరిఁ జెప్పగా వలసె వాలిన దుఃఖము దాల్మిఁ గ్రాఁచివన్ . భార. శాం 1. 115.

చ. ... వర్మబంధముల్, మురియఁగఁ జాపముల్ దునియ ముద్గర తోమర శక్తులాదిగా, వరుసననేకము ల్మడియ వావిరిఁ దోరిచేలంబు పెంపువన్ ... హరి. ఉ. 2. 57

ఉ. వావిని సంతసిల్లి వటునాథుఁడు దానవనాథుఁ జూచి నీ, పావనశీల సంపదకు భక్తికి సత్యవచోనిరూఢికిన్, వావిరి మెచ్చితిన్ సుకృతవర్ధన వేడు వరం బొసంగెదన్, నావు దతండు పల్కె సుజన ప్రియ నిమ్ము వరింప నెద్దియున్. జాహ్నవి 2 34.

వావిరి^{2} వి =వావిలి శేఫాలిక (వృ. వి)

సీ. . వావిరి నిట్టూర్పు వావిరి నిడి యొడికంబుగ నడితిలకంబుఁ జూచి ఇందు 3. 51.

ద్వి దేవదారువు కల్వె దేవ కాంచనము, వావిరి రేలముష్వంచు పంచాది ద్వి సారంగ 2 29 పు 21 పం

వావిలి వి. శేఫాలిక (వృ వి)

(దీని భేదములు – తెల్లవావిలి, నల్లవావిలి)

చ. వినఁగవరాని పల్లవిక వృత్తి మెయింగెడఁ గూడి యక్కటా, కనుగొన నయ్యె వావిలి తగన్ మఱి దీనికి వావిలేదొకో . చంద్రాంగ 4. 223

క వలనుగ నమ్మొద్దుం బై,దలి వలి నిట్టూర్పు కమ్మ తావులచే వా,విలి వనిచెనఁగ నిడి వే,ల్పులము న్నెవ్వారి నెట్లు పూజించె నొకో. రసిక. 3 127

సీ . వావిలి యన సిందువార మమరు . ఆం భా 2 51

వావురము =వారువము వి అశ్వము, గుఱ్ఱము

సీ పరఁగు నశ్వంబు బాబా వావురము వారువము జక్కి తత్తడి మావు గుఱ్ఱము ఆం భా 2. 196

సీ గి మురువు గలిగిన తొడుకు వావు మునెక్కి . వరాహ. 9 88.

స్రగ్ధర .. నయ్యంశుమాలిన్, వనమాలిన్ గిలిఁగేలిన్ వడి గడఁగి నగున్ వావురంబుల్ దినంబున్. భోజసుతా 1 74.

వావృత్తము సం. విశే· (అ ఆ అ) వరింపఁబడినది ఎన్నుకొనబడినది

వాశకము (సం. విశే అ శకా అ.) అఱచునది, ధ్వని చేయునది.

వి. అ. పుం అడ్డసరము (వృ· వి.)

వాశనము సం వి. అ న. 1 అఱవు, బొబ్బరింత, బొబ్బ 2. పక్షికూఁత. తుమ్మెదల రొద, ఝుంకారము.

http://teluguthesis.com/index.php

వాశి నం వి. ఇ. పుం అగ్ని, అగ్నిదేవుఁడు. ఈ. స్త్రీ. బాడిస, వడ్రంగి పనిముట్టు

వాశిత నం వి ఆ. స్త్రీ. 1. ఆఁడేనుఁగు, కరణి. 2 ఆడుఁడి, స్త్రీ

విణ. వెదపోయినది (ఆవు, ఏనుఁగు మొ.) పొర్లుటకు సిద్ధమైనది.

వాశితము నం వి అ న 1. పక్షికూఁత. 2 పిలుచుట, ఆహ్వానము

వాశ్రము నం. వి. అ పుం 1 దివము 2. ఎద్దు

న. 1 ఇల్లు 2. చతుష్పథము. నాలుగు వీథుల మొగ 3 పేఁడ

వాస=**వాసము** వి ఇంటిమీఁదఁ బఱచెడు పట్టె (శ. ర.)

వాసపోయు

వాసఃకుటి నం వి ఈ స్త్రీ. పటకుటీరము, డేరా

వాసంతకుఁడు నం వి అ పుం 1. (నాటకమున) విదూషకుఁడు, హాస్యగాఁడు 2 వటుఁడు

వాసంతము నం. విణ (అ. ఈ అ) 1 వసంతఋతు సంబంధి, వసంత ఋతువునఁ బుట్టినది 2 నడిమి వయస్సున నున్నది, నవయౌవనము గలది.

వి అ పుం 1 ఉష్ట్రము, ఒంటె 2 పిల్లయేనుఁగు, ఏనుఁగు గున్న 3 కోకిల 4 చిన్నపిల్ల జంతువు 5. మలయమారుతము, తెమ్మెర. 6 ఒక దినుసు చిక్కుడు. 7. ముద్గము, కృష్ణముద్గము (వాచ) 8. మ్రంగచెట్టు.

వాసంతి నం వి ఈ స్త్రీ 1 మాధవి, పూవుల గుంది వెంద (వృ వి.) 2 అడవి మొల్ల 3. పిప్పలి. 4. కలిగొట్టు చెట్టు. 5 వసంతోత్సవము

వాసంతికము నం విణ (అ ఈ అ) వసంత ఋతు సంబంధి, వసంత ఋతువునందుఁ బుట్టినది

వాసంతుఁడు నం విణ (అ తీ అ) 1 నవయౌవనము గలవాఁడు, నడిమి వయస్సున నున్నవాఁడు 2. (తన పని నేర్పుట యందు) శ్రద్ధ గలవాఁడు. 3. భోగలంపటుఁడు 4. విటుఁడు (వి. ని.)

వాసకము నం. విణ (అ. నకా. నికా అ.) 1. సువాసన గలిగించునది. 2. నివసింపఁ జేయునది.

వి. అ. న. వస్త్రము.

వాసకర్ణి నం. వి ఈ స్త్రీ యజ్ఞశాల. 2. నాట్యము మున్నగు వినోదముల జరుపుశాల. (విల్యమ్సు)

వాసక సజ్జ నం. వి ఆ స్త్రీ = వాసక సజ్జిక

వాసక సజ్జిక నం వి ఆ స్త్రీ ఒక శృంగారనాయిక, తన దేహము గేహమును నలంకరించుకొని ప్రియుని రాక కెదురుచూచు నాయిక

వాసగృహము నం. వి అ న గర్భాగారము, పడకటిల్లు.

వాసతాంబూలము నం వి. అ న సుగంధి ద్రవ్యములతోఁ గూడిన తాంబూలము

వాసతేయము నం విణ (అ ఆ. అ) నివాస యోగ్యమైనది

వాసతేయి నం వి ఈ స్త్రీ రాత్రి

వాసన నం వి. ఆ. స్త్రీ 1. ఆశ, అపేక్ష. 2 జ్ఞానము. 3 స్మృతికి హేతువగు సంస్కారము, భావన. 4. పురాకృత సుకృత దుష్కృతముల వలనఁ దనంతటనే మనస్సు నంటిన సుఖదుఃఖ కారణమైన సంస్కారము 4 ఊహ, ఆశయము 5 మిథ్యాజ్ఞానజన్యమైన సంస్కార విశేషము. 6 గౌరవము. 7. సుగంధీకరణము, పరిమళము గలిగించుట.

వాసనకెక్కు (వాసనకు+ఎక్కు) మి అ. క్రి వాసన కలుగు, పరిమళించు

చ. మలయసమీరణా భహతి మ్రాఁకులనాకులు డుల్లి డుల్లి కుసుమంబులు వాసనకెక్కి యెక్కి కు. సం. 4. 443.

వాసనకొడుపు మి వి. ఊదువత్తి పుడక, సాంబ్రాణి వత్తి

వ జిల్లతైలంబున వాసనకొడుపులం బూసిన మణుంగు చంద్రిక చేలలె రవణంబులుగా ... ఆము 4 35

వాసనము నం వి. అ న 1 ధూపనము, సుగంధికరణము, పరిమళము కల్గించుట. 2 నానబెట్టుట 3 నివసించుట 4 ఇల్లు, నివాసము 5 ఒక వస్తువుమంచుట కాధారమైన పాత్రము, పెట్టె, కుండ, మొ. 6. జ్ఞానము. 7. వస్త్రము. 8. (సంచి) ఆచ్ఛాదనము, కప్పు. 9. సగుణధ్యాన సమయమున మునులు అభ్యసించు నొక విధమైన స్థితి, ధ్యానావస్థా భేదము.

వాసనరాజనాలు మి. వి. బ. ధాన్య విశేషము,

http://teluguthesis.com/index.php

సీ .. వజ్రపుఁ దళుకులు వాసన రాజనాల్జవ్వాజి
వంకెలు గవ్వసరులు ... హంస 4 128

వాసపోయు అ క్రి (√ వాస) వాసములు పఱుచు
సీ. . వాస పోసెడిచోట వాసనగల వాసమే పె
వాసము నొకఁడింతె మహిప . రా.వి 3 40.
సీ. .. తళుకు చేమంగు దంతముల దూలములెత్తి
వారాహి దంష్ట్రిల వాసపోస్తి . దశా. 8 39
మ. జవనాశ్వంబు నితండఖండ సమరక్ష్మా మండలి
ష్నాకి వేమిన్కల వాసపోయు నిలువా
రంబై పయి న్నిల్వఁగన్... చంద్రాం 5 142.

వాసభవనము సం. వి. అ న నివాసగృహము, కాపురముండెడి యిల్లు
(ఇల్లె వాసమందిరము. మొ)

వాసము వి ఇంటిమీఁదఁ బఱచెడి పట్టె
సీ . . వాసపోసెడు చోట వాసనగల వాసమేపె
వాసము నొకడింత మహిప . రా వి 3. 4
సీ ఇల్లిల్లు దిరుగ నొక్కింతబ్బ శిఖయబ్బనే
నింటిలోఁ బూరియిడి విసరక, ర్యాఁజదు రాఁజిన
రవులుకోల్వాసాలఁ గాని కల్గదు మఱి దావఁ
గలిగె, నేని కూడగుట .. ఆము 4. 127

వాసము సం వి అ పుం. 1 పరిమళము, సువాసన
2. నివాసము, ఉనికి
ఈ యర్థమున కాలవాచకము కాని, హలంత అదంత శబ్దముల సప్తమి కీ శబ్దము పరముగా నున్నప్పుడు సమాసమున సప్తమికి అలుక్కు వికల్పముగా వచ్చును.
ఉదా. గ్రామేవాసము, గ్రామవాసము
3 గృహము, ఇల్లు. 4. ఇంటి స్థలము, నివేశన స్థలము. (ఆని) 5. వస్త్రము.

వాసయష్టి సం. వి ఇ స్త్రీ. పక్షులు రాత్రులు వసించెడి దండెము.

వాసయోగము సం వి అ పుం. పరిమళముగల యొక విధమగు చూర్ణము, గందవొడి.

వాసరము సం. వి. అ పుం న. దినము, దివసము.
పుం. నాగభేదము, ఒకానొక సర్పము.

వాసవదత్త సం. వి అ. స్త్రీ 1 సుబంధు కవిచే రచింపఁబడిన వాసవదత్తా చరితమును దెలుపు గ్రంథము. 2. బహు కథల యందలి కథానాయిక.

వాసవము సం. విణ (అ ఈ. అ.) ఇంద్రసంబంధమైనది
వి అ న ధనిష్ఠా నక్షత్రము.

వాసవి సం. వి ఈ. స్త్రీ వసువు కూతురు, వ్యాసుని తల్లి, సత్యవతి

వాసవుఁడు సం. వి. అ. పుం ఇంద్రుఁడు.

వాససజ్జ సం వి ఆ స్త్రీ =వాసక సజ్జిక.

వాసస్సు సం వి. స్. న 1 వస్త్రము 2. శవము మీఁది గుడ్డ. 3 తెర, యవనిక.

వాసాగారము సం వి అ పుం న గర్భగృహము, పడకటిల్లు

వాసి వి (క.త. వాసి) 1 తారతమ్యము
క ఆనేనకు నీసేనకు వాసియడిగె దీవునన్ను..
భార. ఉద్యో 2 308
క రామునకు నీకు హస్తికి, దోమకుగల వాసి ..
భా రా అర 2. 100.
క . . ఔనొక్కట నిందు వాసు లరయఁగ వల
యున్ . ఆము. 3. 48
2 భేదము
గీ జలధి మధ్యస్థుఁ డాతఁడు జలధి తీర, వాసి
యితఁడును నొకమాట వాసిగాక, పద్మ
నాభుఁడు మగదల పద్మనాభుఁ, డఖిలలోకా
వనమున నన్యోన్యసములు దశా 1. 46.
ద్వి వారికి వారికి వలసి నంతైనఁ, గోరిగైకొని
తమకుం దామె రాజులై యల్పులధికులు నను
వాసిలేక, రాయిడింపుచుఁ బ్రతిగృహదాన
ముఖ్య, ధర్మంబు లన్నియుఁ దప్పి. నవ. 5.
217 పు 14 పం,
3 ఆధిక్యము.
ద్వి. వాసవునన్నాక వాసుల తోడ, వాసిఁ దప్పిం
పవా వాసికి నెక్కి ... రం రా. యు. 287.
పు 15. పం.
చ నలినజు రాణివాన మొకనాఁడువ నుందవచేతి
ప్రోదిరా, చిలుకను వాదుకుంగవిత చెప్పఁ
గఁదా నియమించి యందునా, పలుకులఁ గొంత
వాసిఁగని భావమునం గడు మెచ్చుచున్ సభాం,
చలమున నాముకెక్కనులి చక్కఁగ దువ్వుచు
గారవించుచున్ ప్రభా. 2. 92.

http://teluguthesis.com/index.php

చ కులమును రూపమున్నగని కూరిమియుంగల దాన నంచునీ, వలనన రుక్మిణీ రమణీ వాసిఁ బెనంగఁగ .. పారి. 1. 42

4. లాఘము

సీ వర్తిల్లుదుము వాసి వట్టమేమియు లేక ... హార 2 139

5 ప్రసిద్ధి, కీర్తి

మ. రతికిన్ భారతికిన్ వినోద కథలన్ ప్రాగల్భ్యముం జూపి తత్పతులం గూరిచి మాట వాసిఁగను పెద్దల్ గారెమీ వారలా, చతురత్వం బిటగొంత గానఁబడ నీచంద్రాననన్ గూర్చి నన్, బ్రతికింపం గదెముద్దుఁగీరమ సుధాబంధూ భవద్గిరమా విజ 2 184

చ. వాసిగ నీకృతి రత్నమే మహా, మహునకు నంతసంబున సమర్పణ సేయుదు . ఉ. రా. 1. 18. హంస. 1 125

6. గొప్పతనము

ఉ. సం,గ్రామములోన నొక్క నరుగానికి వాసి దొఱంగఁ డీశ్వర,త్మామహిళా మనోహరుని సాటియె యీశ్వరుఁ డెన్ని భంగులన్ పారి. పీఠి 9

గీ. కపటములు పన్ని యిపుడు నన్ గన్న మొఱఁగి, సుఖఁగఁ జూచెద వేమఱఁజుమ్ము నిన్నుఁ, గని కరము మానసంబునఁ గదియనీక దాసిగాఁజేసి యేలుదు వాసి యుడిపి హారిశ్చ 4 151

గీ. ఇట్టి కారడవిలోన, గాసిఁజెందంగ నిందేమి గలిగె వాసి . దశా 5. 38

7. అందము, చక్కఁదనము

క. ఎడమ కరంబుననే య,య్యెడ మకరముఁబట్టి బైటికీడిచివైవన్, వడిభూమికఁ జూపిన కై,వడిఁ దొల్గిటి రూపువాసి వాసియొసఁగన్. విజ 2. 45,

8. పరాక్రమము

గీ. బంటు నెఱుఁగవు గాన మిమ్మంటెఁ గనరె, దవసరము వచ్చె మముఁ జూడు మనెడు వారు,సైరి మగధేంద్రు పాలెంబునందు రిపులు, దాసిచేవాసి యొలజాలు చేసినపుడు. రా. వి. 5 5.

9. విధము, పోలిక.

గీ చచ్చిపోయిన వారికై చాల వగల, దుఃఖపడుదురు మఱునాఁడు దొడరిచనరొ, తాము బ్రతుకుటకేది తథ్యంబు తడవ, వనిత క్రిందాకు మీఁదాకు వాసి గాదె కుచేల. 1 80

10. ఔన్నత్యము.

సీ. .. వాపినాఁ బొడవునా వఱలు నున్న,తుండు ధర్మంబుగానిది దోఁచు నొకటి అం. భా. 2 123.

11 పరిమితి (శ. ర)

వ్యవ ఈ గ్రంథము నందు ముక్కాలువాసి అచ్చుపడినది (శ ర)

విశ 1 దీర్ఘము, నిడుద.

క నిడుదయనన్ వాసి యనఁగ నెగడును దీర్ఘంబు అం భా 3 18.

2. ఉత్కృష్టము

వ్యవ దానికంటె నిదివాసి. (శ. ర)

3. స్వస్థము.

వ్యవ, ఇపుడు నాకు నొడలు వాసిగా నున్నది (శ. ర.)

4 బాగు

క కాశీమహిమము మీచే, వాసిగ విని సంశయములు వాసితిమి . కూర్మ 4 శ ర

జ వాసికెక్కు, వాసితనము, వాసిమీఱు

వాసి నం విశ (న్. సి న్.) ఇది కాలవాచక భిన్నమగు హలదంత సప్తమికి పరముగానున్నపుడు సమాసమున సప్తమికి అలుక్కు వికల్పముగా వచ్చును

ఉదా గ్రామేవాసి, గ్రామవాసి, మొ నివసించువాఁడు, కాపురముండువాఁడు

వి. ఇ వుం స్త్రీ 1. బాడిస, వడ్రంగి పనిముట్టు 2. నివాసము, ఉనికి

వాసించు నం స క్రి 1 వాసనకట్టు, భావనచేయు.

క వివు కుసుమంబుల వాసిం,చిన నొప్పుని కంపు విడిచి చెందుమ సౌర,భ్యనిరూఢిందిలలు ... భార. శాం. 5. 418.

2 పరిమళింపఁజేయు.

సీ. హిమధామధాతు మిశ్రములగు శశికాంత జలములు వాసించి జలకమార్చి ... కు. సం. 5. 624.

http://teluguthesis.com/index.php

3. నిలుపుకొను, జరపుకొను

క. భూసుర వేషముఁదాల్చిన, వాసవునీక్షించి యెదురు వచ్చినతుల్ తాఁ, జేసి పదాబ్జము లంటుచు, వాసించె సుశర్మ తనదు వ్రతధర్మంబున్. శేష. 1. 127.

అ. క్రి 1 భావనయగు

వ వాసించి పరిమళించునడవి పసుపు సుమఁ బూఁతయు . కాశీ 3 36.

2 పరిమళించు

ద్వి వాసించుబాగాలు వడివాకుమడుపు,లాసతీ జన మణి కందిచ్చెనొకతె . రం రా బాల 64 పా 17 పం.

వాసికాఁడు వి ఉన్నతుఁడు.

ఉ. వారనిమించుపైఁ బోదివి వచ్చినపోయిన చొప్పు మాసినన్, భూరినఖాగ్ర ముక్తమయి పొల్పగుముత్తెపుఁ జాలువెంటదఁ, చ్చారణులేఁగి కాంతురుహతద్విపకేసరి వాదవేళలన్, దారొక వాసికాండ్రవలెఁ దక్కఁగనూల్కొన జేయు తానముల్. పి. శకుం 2 105.

వాసికె(కినె)క్కు అ క్రి (వాసికిన్+ఎక్కు) ఖ్యాతి నొందు, ప్రసిద్ధివడయు.

సీ వేదశాస్త్రపురాణ విద్యానిరూఢులై వాసికెక్కినతోడివారిఁ దలఁచి కాశీ. 4 91

2. పెంపుమీఱు, అతిశయించు

ఉ వాసికినెక్కుకూర్మి జనవల్లభుఁ డిచ్చెను వైరసేవికి నైష. 6 92

ఉ వెన్నెల కుప్పసంబిడిన వింతవిలాసము వాసికెక్కఁగా .. నైష 6 50

వాసిత నం వి ఆ స్త్రీ. =వాశిత.

వాసితనము వి (వాసి+తనము) గొప్పతనము, ఘనత

గీ పలుకుతేటికి దావీర పత్నియేని, మీఁచిదేవి తనదు ప్రాణేశుఁడైన, మఘవు నటఁబంపి సత్యభామా విధేయు, వలన మరలంగఁ గొనుటెపో వాసితనము. పారి 4. 58.

వాసితము నం విశే (అ. ఆ అ.) 1. సువాసన గలదిగాఁ జేయఁబడినది. 2. స్నానఁబెట్టఁబడినది. 3. తాలింపు పెట్టఁబడినది. 4. దుస్తులు ధరించినది. 5. కాపుర ముండునట్లు చేయఁబడినది 6 సంపన్నమైనది, కలిగినది. 7. ప్రఖ్యాతమైనది, ప్రసిద్ధికెక్కినది

వి. అ. న 1 పక్షులధ్వని, పక్షికూఁత 2 జ్ఞానము (పురాకృత సుకృత దుష్కృతముల వలనఁ దనంతనే మనస్సునంటిన సుఖదుఃఖ కారణమయిన సంస్కార విశేషము)

వాసిమీఱు అ క్రి. (వాసి+మీఱు) ప్రసిద్ధివడయు.

క తాతకు మమ్మఁడవై పొల, మేతరి తెగలందు వాసి మీఱితనరునీ, కేతెఱఁగునఁ గొదుగకనెఱ, నాతిం దమి నిగుడఁదాకొనం దగవగునే ఉ. రా. అర. 70.

వాసిల్లు నం అ క్రి పరిమళించు

ద్వి చెలువార వాసిల్లు శీతలోదకము పండితా దీక్షా. 42. పా

వాశి(సి)ష్ఠము నం విశే (అ ఆ అ) వసిష్ఠుని సంబంధమైనది, వసిష్ఠునిచే రచింపఁబడినది

వా(శి)సిష్ఠి నం. వి ఈ స్త్రీ గోమతీనది, గంగానది, యను నదులలో నొకటి

వా(శి)సిష్ఠుఁడు నం. వి అ పుం వసిష్ఠుని సంతతి వాఁడు, వసిష్ఠగోత్రుఁడు

వాసుకి నం వి అ పుం సర్పముల రాజు, శేషాహి సోదరుఁడు

వాసుకేయుఁడు నం వి అ పుం = వాసుకి. (విల్యమ్సు)

వాసుదేవుఁడు నం వి అ పుం 1 వసుదేవుని సంతతి వాఁడు 2 కృష్ణుఁడు

వాసుర నం వి. ఆ స్త్రీ 1 భూమి 2 రాత్రి 3 స్త్రీ, ఆఁడుది 4 ఆఁడేనుగు

వాసువు నం వి ఉ. పుం 1 జీవుఁడు 2 విశ్వాంతర్యామి, పరమాత్మ 3. విష్ణువు . 4 పునర్వసు నక్షత్రము

ఊ స్త్రీ. (నాటక) కన్యక, చిన్నది

వా(సియ)సె వి (సం. వంశః) పిల్లనగ్రోవి.

మ. ఎలమిన్ దుమ్మెద మ్రోతవాసె రవమై యింపొంగ మత్తిల్లు కో,వెల సీకారులు కూఁక పాట లమరన్ వేవేడ్కతో నాలి గాఁ,డ్పుల పేరంగల నట్టువల్ గఱప, గోవుల్ చూపు లేఁదీవ పాత్రల కయ్యామిని పూవుముత్తెపు సరుల్ దాల్పంగ నిచ్చెంగడున్. యయా. 4. 12.

http://teluguthesis.com/index.php

జ. వాసెకాఁడు, వాసెగ్రోలు

వాసెకాఁడు వి (వాసె+కాఁడు) ఒకానొక విధమైన వాద్యమును వాయించువాఁడు.

మద్దెలకానికి 52 వాసెకానికి 52 పాడేవారికి ఒక్కొకడ్లకు 52 శె శా. శ 1135.
Ep Ind. Vol. 5. No 17

వాసెగ్రోలు వి (వాసె+క్రోలు) పిల్లనగ్రోవి. మురళి.

వ. .. మృదంగం ఉపాంగంబు .. ఉరుమ కిన్నెర సన్నగాళె వీణె ముఖవీణె వాసెగ్రోలు.. లోనగు నసంఖ్యాత వాదిత్ర త్రితయ పఁం పరలు .. ఆము. 4 35

వాసెన వి కుండమూతి మూయఁ గట్టిన గుడ్డ

సీ. ఆజ్యతైల ఘటంబు లన్నియు వాసెనల్ గట్టి
యందనిచోట నట్టినుంచు .. శుక. 3 345.

ద్వి వలిపంపుఁ బావడ వాసెనగట్టి, పొలుపారఁగా
శిరమ్మునఁ గొందువలచి . ద్వి పరమ. 3 255 పొ 2 పం చి. వి.

ఉ. ... వాసెనకట్టుగట్టి నిడువాలిక గస్తురి బొట్టు
వెట్టి ... పారి 1 99.

జ. వాసెనకట్టు, వాసెన కుడుము.

వాసెనకట్టు వి (వాసెన + కట్టు) వాసెన గుడ్డ కట్టువలె తలకు కట్టెడుకట్టు.

ఉ. మాసిన చీరగట్టుకొని మౌనముతోడ నిరస్త
భూషయై, వాసెన కట్టు గట్టి పారి. 1 99.

సీ. తెరగుఁ జూపెడు నూనె ముడిలోనుగా నంటఁ
గట్టిన వాసెనకట్టుతోడ ... శుక 4 38

సీ. తలచూపఁ బాసెనందఱలోన దనకన్నకైవడి
వాసెన కట్టుకట్టి . సారంగ. 2. 150

వాసెనకుడుము వి (వాసెన+కుడుము) ఇడ్డెన, ఒక విధమగు పిండివంట (శ. ర, బ్రౌ వా)

వాస్తవము నం విశే (అ ఈ అ) 1. యథార్థము, నిజమైనది. 2 స్థిరపరుపఁబడినది, నిశ్చితమైనది.

వి అ న నిశ్చితమైన పదార్థము సత్య పదార్థము

వాస్తవికము నం విశే (అ ఈ అ) 1 యథార్థమైనది, నిజమైనది

2 సిద్ధాంతీకరింపఁబడినది, నిజము

వాస్తవ్యము నం విశే (అ.ఆ అ) 1 నివసించునది 2 నివాసయోగ్యము, నివసింపఁదగినది

వి. అ. న. 1, నివసింపఁ దగిన చోటు. 2 వసతి, నివాసము

వాస్తవ్యుఁడు నం వి. అ పుం. నివాసి, కాపురముండు మనుష్యుఁడు.

విశే (అ అ అ) నివసించువాఁడు

వాస్తుసూత్రము నం వి అ న ఒకజాతి కూరాకు, చక్రవర్తము (వృ వి) (శ ర)

వాస్తుయాగము నం వి అ పుం ఇంటికిఁ బునాది (మూలబంధము) కట్టు సమయమునఁ జేయఁదగిన హోమాదికము

వాస్తువు నం వి ఉ పుం న 1 ఇల్లు మొదలగునవి కట్టఁ దగినచోటు, నివేశన స్థలము. 2. ఇల్లు, వాసస్థానము

వాస్తుసంశమనము నం వి అ. న ఇంటికిఁ బునాది వేయునపుడు, విశేషించి గృహ ప్రవేశము చేయునపుడును చేయఁబడెడి శాంతి కర్మము.

వాస్తేయము నం విశే. (అ ఈ. అ) 1. నివసింపఁ దగినది, వాసయోగ్యమైనది 2. వస్తిసంబంధి, పొత్తి కడుపునకు సంబంధించినది.

వాస్తోష్పతి నం వి ఇ పుం. 1 వేదమందు నివేశన స్థలమున కధిష్ఠాన దేవతగా నెంచఁబడిన దేవత. 2. ఇంద్రుఁడు.

వాస్త్రము నం విశే (అ ఆ అ) వస్త్ర నిర్మితము, వస్త్రముతోఁ జేయఁబడినది

వి అ పుం గుడ్డకప్పు వేయఁబడిన బండి

వాస్పే(బాష్పే)యము నం వి. అ పుం. నాగకేశర వృక్షము

వాహకుఁడు నం వి అ పుం 1 బరువు మోయువాఁడు, భారవాహకుఁడు 2. రథము, గుఱ్ఱపుబండి తోలువాఁడు, సారథి. 3. గుఱ్ఱపువాఁడు.

వాహద్విషత్తు నం. వి త్ పుం. మహిషము, దున్నపోతు

వాహద్విషము నం. వి ష్. పుం. వాహద్విషత్తు, దున్నపోతు.

వాహనము నం వి. అ. న 1 మోయుట, తీసికొనిపోవుట 2 గుఱ్ఱము మొదలగువానిని తోలుట, నడపుట 3 ఎక్కఁ దగిన యేనుఁగు మున్నగునది. 4. యానము, బండి మొ.

http://teluguthesis.com/index.php

వాహము సం విశే (అ ఆ అ) (సమాసాంతమున) మోయునది

ఉదా. అంబు వాహము

వి అ పుం 1 మోయుట, తీసికొనిపోవుట 2 బండి మొ లాగెడి జంతువు, బరువుమోయు జంతువు 3 గుఱ్ఱము 4 ఎద్దు. 5 దున్నపోతు 6. యానము, బండి మున్నగునది 7. బాహువు 8 వాయువు 9. నాలుగు భారములకు సరియగు పరిమాణము.

వాహశ్రేష్ఠము సం వి. అ పుం అశ్వము, గుఱ్ఱము

వాహసము సం వి. అ పుం. 1 ఏఱుమున్నగు జల ప్రవాహముల యుత్పత్తి స్థానము 2 అజగరము, కొండచిలువ.

వాహి వి ప్రసిద్ధి

గీ. గంగకన్నను గడు వృద్ధగంగ యనెడు, వాహిని
వహించు నా పుణ్యవాహినిఁగని, వినతులఁ
జెలంగి తత్తీర్థమున మునింగి, మునివరేణ్యులు
సమ్మోదమునకు బొంగి . ఘటికా. 2 164

వాహి సం. విశే. (న్. నీ న్) (సమాసాంతమున) మోయువాఁడు, తీసికొని పోవువాఁడు

వి న్ పుం రథము, తేరు.

వాహికము సం వి అ. పుం 1. ఢక్క (ఢంకా) 2. ఎడ్లబండి

వాహికుఁడు సం వి అ పుం. బరువుమోయువాఁడు, భారవాహకుఁడు.

వాహితము సం. వి అ. న, పెద్దబరువు, మహాభారము.

వాహిత్థము సం వి అ న. ఏనుగు కుంభస్థలము యొక్క క్రిందిభాగము.

వాహిని సం. వి. ఈ. స్త్రీ 1 సేన 2. సేనావిశేషము, ఎనుబదియొక్క రథములును, ఎనుబదియొక్క ఏనుఁగులును, ఇన్నూటనలువదిమూఁడు గుఱ్ఱములును, నన్నూటయేవురు కాల్వురును గలసేన 3. నది, ఏఱు.

వాహినీనివేశము సం. వి. అ పుం. సేనదిగిన చోటు, శిబిరము.

వాహినీపతి సం వి ఇ పుం 1 సేనానాయకుఁడు. 2. సముద్రుఁడు.

వాహుఁడు సం. వి అ. పుం. బరువు మోయువాఁడు.

వాహ్యము సం. విశే. (అ ఆ. అ.) వహింపఁదగినది, మోయఁదగినది

వి అ. పుం బరువుమోసెడి జంతువు, గుఱ్ఱము, ఎద్దు మొ న. బండి.

వాహ్యాళి సం స్త్రీ. ఈ యర్థమున సం లో ప్రయోగ మున్నట్లు తోఁచదు

గీ. సముచితానల్ప పరివార సహితుఁ డగుచు, నవని
నాథసుతుండు వాహ్యాళి వెడలె ... వైష
1 86.

ఉ పాలును నీరు వేఱు పరుపంగల మావుల వేదవీథి
వాహ్యాళి యొనర్చునే యలికులాలక .. రామా.
1. 8

వి

వి న "అవి" శబ్దముయొక్క ఆద్యక్షరము లోపింపఁగా మిగిలిన రూపము, సంబంధమును దెలుపు నపుడు అనుప్రయుక్తమగు

సీ వారివి ధమ్మిల్ల భారావకలిత దివ్యామోద
నవపుష్పదామములయు ... భార. ఆది.
3 156.

అవ. 1 భూతార్థక మధ్యమ పురుషైక వచన ప్రత్యయము

సీ ఎంచిరంటివి గాని యీసారి గట్టిగాఁ దెగుఁ
గార్యమను వార్త దెలుపవైతి ... విజ. వి.
పీఠి. 1. 41

2 ప్రథమాంతమగు యుష్మదర్థ విశేషణములకు ఏకవచనమునఁ బ్రాయికముగా వచ్చు నాగమము

మ. .. నిన్నీశుఁగా, స్తవముల్ సేయు శ్రుతుల్,
సమస్త జగదంతర్యామివి న్నీవ ... మనుచ.
2 75

3. అమహాదర్థమునందు వర్తమానమున ఉన్నానుబంధముమీఁది ప్రథమపురుష బహువచన రువర్ణకమునకు ఆదేశముగా వచ్చు ప్రత్యయము.

ఉదా . చిలుకలు పలుకుచున్నవి

వి సం. వి ఇ. పుం 1. పక్షి 2. గుఱ్ఱము. 3. యాత్రికుఁడు, బాటసారి. 4 కళ్లెము

http://teluguthesis.com/index.php

అవ్య. 1. విశ్లేషము 2 అతిశయము 3. అత్యంతము 4. ఇంచుక 5. వ్యతిరేకము, మున్నగు వర్థములనిచ్చును

ఉదా 1. వియోగము 2 వికీర్ణము 3 విస్పష్టము. 4. విలోకనము 5. విస్మృతి, విక్రయము మొ

వింఖము సం. వి అ పుం గుఱ్ఱపుడెక్క.

వింగడము విఐ (సం వికంకట) (క వింగడవు)

1 విశాలము, విస్తృతము

ఉ వింగడమైన యొక్కవనవీథిఁ గనుంగొనె నీడ నున్నపున్, రంగుటరంగుపచ్చలయరంగయి పో వెలిదమ్మిబావికిన్, జెంగటమల్లసిల్లు తులసీ వనసీమ శుభాంగి నొక్కబాలం ఆము 5 4

2 సుందరము

సీ వింగడంబైనట్టి ముంగిట సెలకొన్న బృందావనికి ముగ్గు పెట్టుదాన . ఆము 4. 50.

3. విపరీతము.

క అంగజహరుని ప్రసాదము, సం గలుగుచువచ్చె సుతుఁడు నాఁడాదిగ మా,వంగడమున వది యిప్పుడు, వింగడమై కూఁతురుద్భవించెన్నాకున్ విజ, వి 2. 8

క. చెంగటికిఁ జేరి ప్రియని,రో యంగన నీవున్న వితము నరసిన మాకున్, వింగడ మైనదియున్న తెఱం గెఱిఁగించెదవో మమ్ముఁ బాపిడియెదవో. భోజసుతా 3 84

4 వేఱు, భిన్నము

(చూ. వింగడించు.)

జ : వింగడించు, వింగళింపు

వింగడి(ళి)ంచే స క్రి (' 'వింగడము.)

(క. వింగడిసు) వేఱుపఱచు

చ. అమరవరక్షమామనవరాంచిత వృత్తులు వింగడించి నేర్పుమరఁగ నాసురూప వినుతాఖిల సద్గుణపాత్రతానిధిన్, విమల సుగంధమాల్యమణి వేషవిభూషితుఁజేసి ... హా. వ. 2. 118.

అ. క్రి. దుముకు.

చ. విడిచిన యంత ఘుల్లులటు వెన్కకుఁ దెంగున వింగడించుచున్, బడిబడి మీసలంటి మెలిఁ బట్టుచు దండలనిల్పి కమ్ముచున్, బిడికిలులూది పట్టుకొని బిట్టుగఁ గేకలు వేయుచున్ బొమల్, ముడిగొనఁ బండ్లు గీటుచు సముద్ధతిచేఁ జెయిసోఁక మీటుచున్. ప్రబంధ 1 84.

ఆ. వింగళించి యాటవెలఁదిచందంబున, కోపులందు మీఱి యేపుతోన, మిత్రగణము లతివిచిత్రితంబై కొన, దైవగణము లెదురఁ దారసించె ప్రబంధ 791.

వింగళింపు వి (√వింగడించే) మల్లబంధ విశేషము

వ . దండ నిల్కడ కదలుదుటుకలయు మెలకువ వి గళింపు ప్రబంధ 78

వ ... వింగళింపు దశావదిశపాదవీక్షణము నయన వీక్షణము మల్లుపు 3 69

వించే అ క్రి (√ విను^{1}) వినవచ్చు, వినఁబడు

క ఖలుఁడీ దుర్యోధనుఁ డెగ్గులతోడన యుత్పవిల్లెగోమాయురుతంబులు వించె దుర్నిమిత్తంబులు పెక్కులువుట్టె వీని పుట్టిన వేళన్ భార సభా 2 178

చ. చెలువుగఁ బుష్పవృష్టి గురిసెన్ సహదేవు పయిన్ దివంబునన్, దెలియఁగ సాధువాదములు వించె సభాసదులెల్ల విస్మయా, కులిత మనస్కులైరి. భార సభా 2 31

వింజకోన వి (వింజము + కోన) వింధ్య పర్వతము యొక్క లోయ

సీ గాసినారము రాజ కలశంబు బిడ్డఁడు క్రొవ్వడంచిన వింజకోన లెల్ల ఇందు 2. 50

వింజము వి (సం వింధ్యః) వింధ్య పర్వతము

క ఆ కొలువువారు గరము చలాకృతి నొక పలుకు లేక యందఱు వింజం, బాఁకిడిన కరణి నవశము, దాకారిత చిత్ర వృత్తులై యుండంగన్ భార ఉద్యో 3 255

వ ... అది .. తన పలుకులా స్థానంబెల్ల సావధానంబగుచు వింజెమూఁకిడి నట్లు వినుచుండ నన్నరేంద్రచంద్రునకు నిట్లని చెప్పందొడంగె. శశా. 5 9.

క. అద్దశముఖుఁ డట్లొందు విపద్దశ పరికించి తీవ్రవడి మంత్రులు దాఁ, రెద్దియును బల్కకుండిరి, పెద్ద తడవు వింజె మూఁకవెట్టిన భంగిన్ ...భా రా యు 7. 28.

http://teluguthesis.com/index.php

వ ... వింజెమాఁకిడిన భంగి నూరకుండిన నైష. 4. 16

మత్తకోకిల ఉగ్రశంకర భక్తవత్సల సోమ యీ
మఖ సేమలో, నగ్రపూజ లొసర్తు నెవ్వని కావ
తిమ్మని పల్కసా, నుగ్రహంబుననా సుమేరుధ
నుర్ధరుండు సమస్త దే,వాగ్రగణ్యులు వింజె
మాఁకిడి నట్లు నిల్వనలున్ వనున్ వరాహ. 10 10

వింజామర(ము) మి వి (వెల్ల + చామర త వెణ్బామరై.) తెల్లని చామరము

సీ గీ .. భార్యవింజామఁరిడ నొప్పుపొందుఁ గనిరొ. ఆము 4 58

వ .. గంగా యమునలు వింజామరలిడ .. హర. 4 89

సీ వింజామరలు వైచు వేల్పుఁబూఁబోఁడుల కంకణ క్రేంకార కలనకంబె . ఉ రా. 7 291.

సీ. చామరం బొప్పు వింజామర యనఁగను .... ఆం భా 2. 193

క. గొడుగులు వింజామరములుఁ, ఒడగలుసుం దాలవృంత పట వాసములున్, మృదుని కొసంగిన ధన్యుఁడు, పుడమిని నైకాతపత్రముగఁ బాలించున్ కాశీ. 7. 124.

సీ. కంకణంబులు మ్రోయఁగా నీళయును ధరా రమణియు వింజామరములు వైవ .. దశా. 3 144.

వింజామర క్రోవి వి (వింజామర + క్రోవి) ఒక విధమగు బాణసంచు.

మ. ద్యుమణింబోలిన పంజులుం బగలువత్తుల్ మంచి యాకాశ బా,ణము వింజామర క్రోవులుం బరుసులున్ బ్రహ్మాండము న్నిండఁగన్ బహు 4 76.

క. పంజులును పగలువత్తుల, పుంజము లాకాశ బాణములచే బిరుసుల్, వింజామరక్రోవుల చా,లుం జెలువు వహించె లోక లోచనములకున్ .. రా: వి. 5 61

వింజామరము నం వి అ. న. కంటి తెలుపు

ఫింజిలి వి. మత్స్య విశేషము. (శ. ర., బ్రౌ)

వింజోవి నం వి ఇ. ఈ. స్త్రీ పంక్తి, వరుస

వింట వి (√ విన్ను^{1}) వినుట

గీ ... ఇట్టి యన్యాయమే జాతి నెన్నఁడైనఁదొంటి కతలందుఁ జెప్పఁగా వింటగలదె .. సారంగ. 2 238.

వింటాలము వి మల్లబంధవిశేషము, ముప్పది రెండు విన్నాణములలో నొకటి.

సీ. వింటాలము పణమ్ము పెట్లాగు పాలమ్ము డొక్కర మ్ముత్తరడొక్కరము ఆం 2. 209

వ ... కక్కుకొక్కన డొక్కరముత్తెర ... వింటాలంబును కాశనిల్కడయు నృసింహంబును నను ముప్పది రెండు విన్నాణంబుల నాణెంబు వరీక్షించి హంస. 1. 206.

వ. గళకత్తెర నృసింహంబును కాసె నిల్కడయు వింటాలంబును విశదపఱచి మల్లుపు. 3. 69.

వింటికోల వి (విల్లు + కోల) రాల్పని వానిధనురాకారమగు సాధన విశేషము. (శ. ర.)

వింటిజోదు వి. (విల్లు + జోదు) ధానుష్కుఁడు, విలుకాఁడు

క. నలినంప కయ్యమప్పుడు, సొలయక బలమేచి వింటిజోదులు వెలుచన్, నలువఁగ నెచ్చెలులు వమునకు, వెలయఁగఁ బెల్లార్చిరపుడు వేలుపు లెల్లన్ ... పిర. 4. 152

వింటితెర్వరి వి. (√ విన్ను) దేవత, గగనచరుఁడు, వేలుపు.

సీ. వింటితెర్వరి మేటి వెల్ల గారును నిక్కుచెవుల నీలని నెక్కి చెలఁగు తెల్ల ... ఉ రా 5 208

వింటిపట్టు = వింటిపెట్టు వి (విల్లు + పట్టు) ధన్వాంతరము, నాలుగుమూరలు కొలఁదిగల నేల (శ ర)

వింటిపెట్టు = వింటిపట్టు అమ్మువేటు నేల.

ద్వి పిఱుఁదికి నొకవింటి పెట్టొసరించి, అలచేతఁ బఱచె బిట్ట సురారి శిరము ... రం రా ఉ 17 పొ 7. పం.

వింటిబ(బ్ర)ద్ద వి (√ విల్లు) 1. ధనుస్సు

ఆ. వెట్టి చెఱకుఁ గోల వింటిబద్దకు మల్లె, తీవనారిఁ జేసి భావభవుఁడు, పఱచు పువ్వుఁబోండ్ల పెఱచోటులన్ మెత్త, విరుల తూఁపులేసి మ్మరుల్లు గొలిపె. వై ఱ. 2. 35.

http://teluguthesis.com/index.php

2. వింటిరూపమగు వెదురు చీలిక

సీ. తనవింటిబ్రద్దఁ దిట్టె నటంచు నగ్రజు దూషించి నట్టి పార్థుని హసించి .. దశా. 1 54.

వింటిరాసి వి. (విల్లు+రాసి) ధనూరాశి.

వింటివాఁడు విశే. (విల్లు+వాఁడు. త విల్లాణ) ధానుష్కుఁడు, విలుకాఁడు.

క మనవీటన కాద యర్జునునకు సరివింటి వానిఁ జూడఁగ లోకంబున నెందులేమి దెల్లంబు .. భార. ఉద్యో. 2. 167

గీ ఇంత ప్రొద్దు కిరీటి కట్టెదుర నిలువ, వెఱవకున్నప్డు ద్రోణుండ వింటివాఁడు .. భార విరా. 5 136

విండ్లమ్ములాట వి (విల్లు+అమ్ము+ఆట) బాలక్రీడా విశేషము.

సీ. ... ఒడ్డు, విడుపునెట్టుడుగాయ విండ్లమ్ములాటలు పులిజూదములు కట్టె పుట్ట చెండ్లు ... హంస 3. 146

విండ్లవారు వి. (√ విల్లు) ధనుర్ధారులు

వ. ... అరదంబులకుం దురంగంబులకు విండ్లవారు విండ్లవారికి వద్ధాయుధులు వడ్డంబగు తెఱంగున నిలువ . . భార. భీష్మ. 1. 103.

వింత వి. 1. సొగసు, అందము.

మ. కలపం బెంతయు వింతగా నలఁది చెంగల్వ ల్నెఱిన్నించవే, నళిఁ గీల్కొల్పి. పారి. 2. 14.

2. అద్భుతకార్యము.

గీ. ... దొంతరగ నన్న కఱినేల్పు వింతలెల్ల . నీలా. 1. 101.

3. అపూర్వ విషయము.

ఉ. వింటిరె తమ్ములార యొక వింత వినంబడె ఉ. రా. 2. 4.

ఉ ఒక్కెకె రెడ్డిప్రక్క వినయోక్తుల వింతలఁ గాఁగిలింతలన్, జక్కిలి గింతలన్నెరసిజంతతనంబునఁ బ్రొద్దుఁ బుచ్చుచో ... శుక. 2. 336.

4. చమత్కారము.

సీ. ఘన భర్తృహరి శతక త్రయంబునఁ బ్రతి శ్లోకంబునను వింతఁ జూపుసొబగు ... దశా. 1, 43,

గీ. విలసదుపమాద్యలంక్రియల్ వింతఁదెలుప. . దశా 1. 11.

5 ఆశ్చర్యము

శా. అంతం గాంచిరి వారి చూడ్కికన వద్యప్రోద్యదుద్యానముల్, వింతల్ సేయుచునుండఁగా... వాల్మీకి 2 22

6. వినోదము.

క ఇవ్విధమున నవ్వేలుపు, జవ్వనియును వవ్విభుండు సరివలపులతో, నివ్వటిలం బువ్విలుతుని, యవ్వంతలఁ గొంతకాల మట్లు మెలఁగఁగాన్. కవిశా 5 237.

విశే 1 అపూర్వము, క్రొత్తది

సీ వెడవెడ నూఁగారి వింతయై యేర్పడందేరని వళులలో నారు నిగుడ ... భార విరా. 1 245.

ఉ. వింతయె మాగధుండు మును వీఁడును వాని సుతుండ కాఁడె .. దశకు 12. 51.

ఉ. ..వింత మాంసమున్,గావతెనంచు వచ్చితిని... దశా. 1 280.

చ. . భయంబునఁ జాఱితి పెక్కుమార్లు వం,చన మధురాపురిన్ విడిచి సాగర మధ్యమునందు డాఁగవే, వనరుహనాభ నీ బిరుదువాఁడితనంబును నాకు వింతయే. భాగ 10 ఉ 729

2 అన్యుఁడు

సీ. విని కోసలేంద్రుండు కనుకని వీరఱఁగలయ నొప్పింపఁగ వలవ దుడుగు ...

గీ వింత లెవ్వరు మనకిందు వీరి నీవు, భీమ వేత్రాహతుల నడ్డపెట్ట నేల . భా రా. యు 2328

సీ .. దాఁచ, నేటికిఁ జెప్పుమా యే నంత దాననె దయలేదొ నామీఁద ... దశా 2 365

3 ఆశ్చర్యకరము.

చ. వెలవెలఁ బాఱు దీవియఱ వింతరుచిం గలిగించు తమ్ములు ... విక్ర. 2 106.

ఉ వెన్నెలకుప్పసం బిడిన వింత విలాసము వాని కెక్కఁగా ... నైష 6 50

మ. నరలోకంబఁట సిద్ధసాధ్యఫణిగంధర్వాంగనా సేవనా, పరిపాకం బఁట యెంత వింతయమమ్మం బల్మాలు వీక్షించి ... వసు. 4 69,

4. అరుదు.

ఉ వీణియ ముట్టుటల్ మిగుల వింతలు పెంపుడు చిల్కబోధతో,రాణ దలిర్పఁబల్కుట గరం బపురూపము .. కళా. 6 217

ఉ ఏ నొక వింతయే రఘుకులేశ్వర యాదిమ విష్ణుమూర్తివై. యీ నిఖిలావనీతలము నేలెదునిన్ గనుఁగొంటి . సుద. 1 99

జ వింతకజ్జము, వింతకాఁడు, వింతతనము, వింతరాలు, వింతవాఁడు.

వింతకజ్జము వి (వింత+కజ్జము) పరిహాసము నకుఁగాను అభక్ష్యవస్తువులతోఁ దయారుచేయు అపూపము

గీ సఖులు వడ్డించు వింతకజ్జములు మర్మ, మెఱిఁగి త్రోయుచు .. దశా 7 278.

వింతకాఁడు వి (వింత+కాఁడు) ఆశ్చర్యకరుఁడు

క. నావుడు న వ్వైశ్యాంబిక, యా వటునింజూచి పిలువ నంపఁగ తే మ,య్యా వింతకాఁడు తా నెటఁ, బోవునొ తా నెఱుఁగ మెటకుఁ బోదు మటన్నన్. వైజ 4 14

వింతతనము వి (వింత+తనము) భేదము, అన్యత్వము.

గీ పుట్టినింటికేను బోయి యొక్కించుక, యూరడిల్లి వత్తు మవిదనీవు, వింతతనము లేక విభునకుఁ ప్రియము నా,మాఁటుగా నొనర్చి మనుము నెమ్మి హరి. పూ 1 170.

వింతరాలు విజ (వింత+ఆలు) అన్యురాలు

సీ. ముంగొంగుఁ బసిఁడియై మూల్గు పుణ్యాంబుల విఱ్ఱవీఁగుదు రెట్టి వింతరాండ్రు .. భాగ 6. 255.

వింతవాఁడు న. (వింత+వాఁడు) 1 క్రొత్తవాఁడు

వ. ఓ యుత్తమవిలాసిని నిన్నితర వారవనితల యట్లసత్యవాదిఁగాఁ దలంప నంత వింతవాఁడనే . కళా. 4. 25.

2 అన్యుఁడు, పరుఁడు.

గీ. ఇవ్విధంబునఁ జనుదెంచి యిగురుబోఁడి, విభునిఁ దన వెక్కమంచుక వింతవారు, లేరుగా యంచు సదనంబుఁ బాఱఁ జూచి, యలబలము లేని నిజమందిరాంగణమున శశాం. 3, 100,

గీ. ... వింతవారలు లేరుగా యింతనంత, నువిద మనవారలేకదా యున్నవారు ... నైష. 4. 17.

విందు వి. 1. చుట్టము, బంధువు

వ ఆ సైనికోత్తములు సాత్యకిం గడచి యాచార్యుం గదిసిన

క. విందులఁగనిఁ నట్లాతఁడు, మందస్మితుఁడై యెదిర్చి మార్గణజాల, స్పందితులఁ జేసెవారల భార. ద్రో. 3. 275.

క. విందులకును బ్రహ్మసుఖా, నందంబై భక్తగణమునకు దైవతమై, మందులకు బాలుఁడగు హరి ... భాగ. 10. పూ 482.

గీ అన్నఁగంటి దండ్రినిఁగంటి నయ్యఁగంటి, విందురావయ్య విందులు విందు లనుచు ... హరి పూ 5 190

సీ. విందులు విందులు విందు లంచును బలవరించి.. దశకు 6 157

క ఎందుండి యేమి పనికై, యిందుల కరిగెదవు భూసురేశ్వర ప్రీతిం, బొందితి నినుఁగని తగ యెదు, విందవయితి నాకు నీదువిధముం జెపుమా భార. శాం. 3. 479

2. అతిథి

క భూసుర కైతవకుసుమశ, రాసన మాయింటి విందవైతివి ... మనుచ. 2 46.

సీ ఎడపక గీమున కేతెంచు విందుల కెలమి వల్వులను సొమ్ములు నొసంగు. నీలా. 1 49.

గీ .. విందవ నతిథి నామమై వెలయుచుండు... అం. భా 2 172.

3. బంధు భోజనము

చ .. నేఁడు పడంతుల యొద్దనుంగడున్, నెగడెడు విందు గల్గెనని నెమ్మది మెచ్చుచు వచ్చెఁ జెచ్చెరన్ ... కళా. 3. 197

క విందారగింపఁ దగు గో,విందాంఘ్రిమిళింద మనవి విని చనుదెమ్మీ, విందాక రాచకలువల, విందా ముఖనిందితారవిందానందా. రా వి 2. 93

ఆ. ప్రియములేని విందు పిండివంటకు చేటు, భక్తిలేని పూజ పత్రిచేటు, పాత్ర మెఱుఁగ నీవి బంగారు చేటురా, విశ్వదాభిరామ వినుర వేమ వేమ. 2. 49.

http://teluguthesis.com/index.php

వ్యవ. ఒకనాఁడు విందు, ఒకనాడు మందు, విందైన మందైనమూఁడు పూటలకు గుణముతెలియును.

4. అతిథ్యము.

ద్వి అందుకు కౌశికుం డనుమతించుటయు, విందు సేయుటకునై వేగంబ యతఁడు ... రం రా. బాల. 53. పా 16 పం

శా. విల్లుందానును భిల్లుఁ డొక్కఁడరుగన్ విందింట దుగ్ధాన్నమున్, భిల్లుం డన్యుఁడు వెట్ట ..ఆము. 4 223.

సీ. శబరి యిచ్చిన పండ్ల చవి భరద్వాజుల విందొక్క రీతి భావింపలేదె ... ఉ. రా 7. 15.

సీ .. విందు, నాఁగ మనుష్య యజ్ఞము పొల్చు... ఆం. భా 2. 171

విణ సంతోషము, ప్రియము.

ఉ. .. క్రొం, బట్టుఁ బసిండిసిబ్బిలపుఁ బయ్యెద కొం గొకయింత జారి చ, న్గట్టు అలాటలోచ మని కన్నులు మూఁటికి విందు సేయగన్ హర. 5 47.

శా . అందైన ని ,దైన విం,దైనాదం బొవఁ గూర్చునే మదికి నిట్లానంద సందోహమున్ వసు 2 16.

జ విందుపురుగు, విందువచ్చు

విందుపురుగు(వు) వి (√ విందు) ఒకజాతి సాలె పురుగు.

సీ. పాదొట్టనఁగ లూత పరగుఁ దద్భేదంబు తోఁచు నీగపులి విందుపురు వనఁగ ... ఆం. భా 2 87

విందువచ్చు అ. క్రి (విందు+వచ్చు) అతిథియయి వచ్చు

వ. ఇందుధరుండు మన మందిరమునకు విందువచ్చినాఁడు హర 1. 19.

విందువు నం విణ ఉ 1 బుద్ధిమంతుఁడు. 2 దాత, ఈవి గలవాఁడు.

వి. ఉ. పుం బిందువు

వింధ్యి నం వి ఆ స్త్రీ. 1. లవలీలత 2. చిన్న యేలకి తీఁగ

వింధ్యకూట(కు)ముఁడు నం. వి. అ. పుం అగస్త్యుఁడు

వింధ్యకూటుఁడు నం, వి అ పుం. = వింధ్య కూటనుఁడు.

వింధ్యము నం వి. అ. పుం 1. పర్వత విశేషము, సప్త కులపర్వతములలో నొకటి

వింధ్యవాసిని నం వి. ఈ స్త్రీ వింధ్యపర్వతమందు నివసించు నొకానొక దేవత

సీ. వింధ్య వాసిని కేకవీరకు మున్నుగా నెల్ల వేల్పులకు వందించి మ్రొక్కి ... హ్యా. 4 259.

వింధ్యాటవి నం ఈ స్త్రీ వింధ్య పర్వతము మీఁది పెద్ద యడవి.

వింశకము నం వి. అ పుం ఇరువది. (సంఖ్య)

వింశతి నం వి ఇ. స్త్రీ ఇరువది

పింశతికము నం విణ (అ ఆ అ.) ఇరువదికి దగినది, వింశతి సంఖ్యకు యోగ్యము.

వింశతితమము నం విణ (అ ఈ అ) ఇరువదియవది

వింశతీశి నం వి న్ పుం ఇరువది గ్రామముల యధికారి.

వింశతీశుఁడు నం. వి అ పుం. = వింశతీశి.

వింశము నం విణ (అ ఈ అ) ఇరువదియవది.

వి అ. పుం ఇరువదియవ భాగము

వింశి నం వి. న్ పుం. 1. ఇరువది. 2. ఇరువది గ్రామముల కధికారి

వికంక(టు)తము నం వి అ పుం. వృక్షవిశేషము ములు వెలమ (వృ. వి.)

(దీనికఱ్ఱతో తెడ్లుచేయుదురు.) "పుల్ల వెలఁగ" అని (కొందఱు.)

వికంపము నం. విణ (అ అ అ) 1. ఉబుకునది, పైకి లేచునది 2 చంచలము, స్థైర్యము లేనిది.

వికంపితము నం విణ (అ. అ అ) 1 వడఁకింపఁబడినది, వణఁకునది. 2 అదరునట్టిది. 3. చంచలమైనది

వికచము నం విణ (అ ఆ. అ) 1. వికసించినది. 2. వ్యాపించినది, ప్రసరించినది. 3. కేశములేనిది, వెంట్రుకలు లేనిది 4 మూర్తిమంతమైనది, స్పష్టముగాఁ గాన్పించునది.

వి. అ పుం ధ్వజము, టెక్కెము

వికట నం. వి అ స్త్రీ వజ్ర వారాహి యను దేవత

వికటకవి నం వి ఇ పుం వికటముగా మాటలాడు వాఁడు, హాస్యకరుఁడు. (శ ర)

http://teluguthesis.com/index.php

వికటపీఠము సం. వి. అ. పుం. న. మౌక్తిక దోషము.

సీ. వికట పీఠంబులు విలసిల్లు బుడుపులు జాగుడై
జిగిచెడ్డ జారరంబు ... రత్నపరీక్ష. 50 ప

వికటము సం. విణ. (అ ఆ అ) 1 వికృతమైనది, చూడ నసహ్యమైనది 2. అంగవికారమైనది. 3. భయంకరమైనది. 4 విశాలము, పెద్దది, విరివియైనది 5 గర్వము గలది 6 సుందరమైనది, చక్కనిది 7 ముఖము చిట్లించుకొనునది, కనుబొమ్మలు ముడివేయునది 8. గూఢమైనది, తెలియనిది 9. మాఱిన యాకారము గలది 10 పెద్ద పండ్లుగలది, మిట్టపల్లములు గలది

న. కుఱుపు.

వికటించు సం. అ. క్రి. ప్రతికూలించు

సీ. కాంత నీ వేకవాక్యముగ వర్తించుచువికటింప
నేల యో శుకవతంస భాను 3. 56

వికత్థ సం. వి. అ. స్త్రీ. 1. డంబములు చెప్పుకొనుట, ఆత్మస్తుతి 2 స్తుతి, పొగడ్త 3 నిందాస్తుతి 4 ఉద్ఘోషించుట, బిగ్గరగాఁ జెప్పుట

వికత్థనము సం. వి. అ. వి. 1 ఆత్మస్తుతి, డంబము చెప్పుకొనుట 2 వ్యాజస్తుతి 3 స్తుతి, పొగడ్త

వికత్థనుఁడు సం. విణ. (అ ఆ అ) 1 ఆత్మస్తుతి చేసికొను వాఁడు, డంబము చెప్పుకొనువాఁడు. 2 వ్యాజస్తుతి చేయువాఁడు

వికము సం. వి. అ. న. ముఱ్ఱుఁబాలు, అప్పుడే యీనిన యావుపాలు

వికరము సం. వి. అ. పుం. రోగము, జబ్బు

వికరాలము సం. విణ. (అ ఆ అ) మిగుల కరాళమైనది, మిక్కిలి భయంకరమైనది

వికర్ణుఁడు సం. వి. అ. పుం. 1 ధృతరాష్ట్ర పుత్రులలో నొకఁడు, ఒకానొక భారతవీరుఁడు. 2 కర్ణ పుత్రుఁడు.

వికర్తనము సం. వి. అ. పుం. అర్కవృక్షము, జిల్లేడు చెట్టు.

వికర్తనుఁడు సం. వి. అ. పుం. 1 సూర్యుఁడు. 2 తండ్రిరాజ్యమును బలాత్కారముగా లాగుకొనిన కొడుకు

వికర్మము సం. వి. న్. న. 1. అన్యాయకార్యము, నిషిద్ధకృత్యము, అపవిత్రకార్యము, 2. విభిన్నకార్యము.

వికర్మస్థుఁడు సం. విణ. (అ ఆ అ.) నిషిద్ధమైన పనులు చేయువాఁడు, కుత్సితాచారముల కలవడిన వాఁడు

వికర్మికుఁడు సం. విణ. (అ ఆ అ) 1 చెడుపని చేయువాఁడు, దుష్టుఁడు. 2. వేఱు వేఱు పనులలో వినియోగింపఁ బడినవాఁడు, వివిధ కర్మలుగల వాఁడు

వి. అ. పుం. అంగడి పారుపత్తెకాఁడు, దుకాణముల మీఁది పన్ను వసూలు చేసెడి యధికారి

వికర్ముఁడు సం. విణ. న్. 1. చెడ్డపని చేయువాఁడు. 2. పనిమానిన వాఁడు

వికర్షణము సం. వి. అ. పుం. మన్మథుని బాణపంచకములో నొకటి.

వి. దూరముగా లాగుట. 2. (మల్లయుద్ధమున) అడ్డముగాఁ ద్రోయుట.

వికర్షము సం. వి. అ. పుం. 1 దూరముగా లాగుట, ప్రక్కగా నీడ్చుట. 2 బాణము, అమ్ము

వికల సం. వి. ఆ. స్త్రీ. (జ్యోతి.) కలలో నఱువదవ వంతు. (చూ. కల)

వికలము సం. విణ. (అ ఆ అ) 1. ఒకభాగము, లేక యవయవము లేనిది, లోపముగలది, అసంపూర్ణమైనది 2 బెదరినది, భయపెట్టఁబడినది 3 శూన్యమైనది, వట్టిది. 4 క్షుబ్ధమైనది, కలఁతనొందినది, అధైర్యపడినది. 5. నిరుపయోగము, నిష్ఫలమైనది. 6 తప్పినది 7. క్షీణించినది, కృశించినది.

వికలాంగుఁడు సం. విణ. (అ ఆ ఈ. అ.) వికలమైన యవయవములు గలవాఁడు

వికలీకరణము సం. వి. అ. న. 1. వికలముగాఁ జేయుట, వికలాంగునిగాఁ జేయుట 2. కలవరపెట్టుట, క్షోభపెట్టుట.

వికల్పజాలము సం. వి. అ. న. వలవలె నుండెడి సంశయము, ఎట్లును తోఁచని స్థితి

వికల్పనము సం. వి. అ. న. 1 సంశయమునొందుట, విచికిత్సపడుట. 2 అనిశ్చయము, నిశ్చయము లేమి

వికల్పము సం. వి. అ. పుం. 1 సంశయము, కోటిద్వయాత్మక జ్ఞానము, విచికిత్స 2 ఊహ, భావన 3 కల్పనము 4. విధము. 5. అజ్ఞానము. 6 తారతమ్యము 7 (వ్యాక.) పక్షప్రాప్తి (కలుగుట, కలుగకుండుట.)

http://teluguthesis.com/index.php

వికల్పోపహారము సం వి. అ పుం. ఐచ్ఛికమైన దానము.

వికల్మషుఁడు సం విశే. (అ. ఆ అ) 1 మాలిన్యము లేనివాఁడు, కలంకము లేనివాఁడు 2. పాపములేని వాఁడు, తప్పు (అపరాధము) లేనివాఁడు

వికవిక వి. 1 నవ్వుటయందలి ధ్వని కనుకరణము.

క. అనుచు సురగురుఁడు పలికిన, విని బ్రహ్మసురేంద్రుఁడూఁచి వికవికనగి . పార్వ. 2. 103

చ. వికవిక నవ్వియక్కపట విప్రకుమారుఁడు మేలు లెస్సవా,నికినయి రాగబంధమును నిల్పె మదిం దరశాయతాతి మీ,నకియ .. హర 4 27

2. తెగడుటయం దగు ధ్వని కనుకరణము.

ద్వి దీకొల్పి వికవికఁ దెగడువల్లియలు, చేకొని వారింపఁ జేరుగోపికల . అ. మ. క 2 124. పు 11. పం.

వికష(స) సం వి అ. స్త్రీ మంజిష్ఠ- మంజిడి. (వ్య. వి.)

వికసనము సం. వి అ న వికాసము.

వికసించు సం అ క్రి. వికాసముపొందు.

క. జనపతియు నా మకేళి,వనితావదనంబు ఱెప్ప వాల్పక పీఠిం,చెను రాకాచంద్రోదయ,ముదఁ గలువల పగిది నయనములు వికసింపన్ ... వరా 3 112.

వికసింపించు సం న. క్రి. (√వికసించు) వికసింపఁ జేయు.

సీ ... నవ్యగీతులఁ బ్రేంకణము వికసింపించి వనిత యొక్కతె ప్రసవములుగోసె పి శకుం. 2. 138.

వికసితము సం విశే. (అ అ.అ) వికసించినది, విరిసినది. (పుష్పము మొ.)

వికసిల్లు సం. అ క్రి 1. వికాసముపొందు

చ అనవుడు నట్లకాకయని యా వరనాయకుఁ డాత్మ నమ్మతిం,చిననెడ విశ్వవేది వికసిల్లుచు మార్కం 8. 26.

(ఇట "ఆనందించు" అని భావము)

గీ. అనిన విని వికసిల్లి యిట్లనియె నింతి... ధశకు, 5. 27

2. ఒప్పు, ప్రకాశించు.

క. సుకవి నిరూపణములచేఁ, బ్రకటిల్లుచు రూపకములు బహుళాకృతులై, వికసిల్లువాని తెఱఁగులు, నికటంబులు దెలియవలయు వివిధస్మృతులన్ కావ్యా 5. ఉల్లా. 22.

వికస్వ(శ్వ)రము సం. విశే (అ ఆ అ) 1 వికసించునది, విరియునది 2 బిగ్గరయైనది, స్పష్టముగా వినఁబడునది.

వికారము సం వి అ పుం 1. ఆకారమున మార్పు, స్వభావమున మార్పు, స్వాభావిక స్థితినుండి మాఱుట 2 రూపాంతర ప్రాప్తి, మాఱుపాటు 3 రోగము, వ్యాధి. 4 చిత్తవృత్తి, మనోవ్యాపారము 5 బొమలు ముడుచుట, చిట్లించుట. మొ ముఖచిహ్నము 6 (సాంఖ్య) మూల ప్రకృతి నుండి పుట్టినది. (మహదాది) 7 గాయము.

వికారహేతువు సం. వి ఉ పుం ఆకర్షణము, ఆందోళనము గలిగించు కారణము.

వికారి సం విశే (న్. జీ న్) 1. వికారముగలది, మార్పునొందినది 2. మాఱునది. 3 చెఱుచునది.

వికారితము సం విశే (అ ఆ అ) వికారము గలదిగాఁ జేయఁబడినది, మార్పఁబడినది

వికాల(ళ)ము సం వి అ.పుం. అసురసంధ్యాకాలము. (ఇది దేవపిత్రాది కర్మల కనర్హకాలము.)

వికావిక సం. వి ఆ స్త్రీ. కాలమును దెలుపు ఘటీయంత్ర విశేషము

(నీటిమీఁద నుంపఁగాఁ గ్రమముగా నిండుటచేఁ గాలపరిమితిని దెలిపెడి ఛిద్రముగల రాగిపాత్ర)

వికావిక విశే చెల్లాచెదరైనది.

క. .. నుగ్గులయి యవ్వురుసవ్వురయి, గగ్గులుకాడై వికావికలయి యమర్త్యుల్ ... కాశీ. 7 87.

క. ... తత్పరిజనము వికావికలయ్యెన్.దశకు. 2. 64

వికావిక వి నవ్వుటయం దగుధ్వని కనుకరణము.

క ... కులశీలంబులు వఱదం, గలపితివిఁక నేమి యని వికావిక నగుచున్ ... వేం. పంచ. 3. 146.

ఉ. కారణమేమిలేకయె వికావిక నవ్వను ... కవిరాజ. 5. 186.

http://teluguthesis.com/index.php

వికాస(శ)నము సం. వి. అ. న. 1. స్పష్టపఱచుట, స్పష్టముగాఁ జూపుట 2 (పువ్వు మొ.) వికసించుట, విరియుట

వికాస(శ)ము సం. వి. అ. పుం. 1 స్పష్టపఱచుట, స్ఫుటముగాఁ జూపుట 2 (పువ్వు. మొ.) వికసించుట, విరియుట 3 ఋజుపద్ధతి, సరళమార్గము. 4. వక్రపద్ధతి, కుటిలమార్గము 5 సంతోషము 6. ఆకాశము 7. ఆతురత, తీవ్రవాంఛ 8. ఏకాంతము. 9 వృద్ధి, పెరుఁగుఁదల

వికాసి(శి) సం. విణ. (న్. సి. న్.) 1. దృశ్యమగునది, స్పష్టముగాఁ గనఁబడునది. 2 వికసించునది, విరియునది. 3. ప్రకాశించునది

వికాసించే = వికసించే సం. అ. క్రి. వికాసము నొందు.

శా. అంతస్స్నానము మాన్పఁగా వలయునల్లై
వంబ్రియం బాఱఁ జే,యింతున్ వీనికి రెట్ట
సొమ్ములు మనం బెంతే వికాసింపఁగన్.
రుక్మాం. 4. 113.

క. భూమీసురుఁ గనుఁగొని నగు,మోమున నిట్ల
నియె డెందము వికాసింపన్ . . శ్రీరం. 2 98.

వికిరణము సం. వి. అ. న. 1. చెదరఁగొట్టుట, ఇటునటుఁ జల్లుట 2. అంతటను వ్యాపింపఁ జేయుట. 3 చీల్చుట. 4 హింసనము, చేంపుట. 5. జ్ఞానము. పుం అర్కవృక్షము, జిల్లేడు చెట్టు

వికిరము సం. వి. అ. పుం. 1. చెదరిన భాగము 2. విఘ్న శాంతికై చల్లబడిన దూర్వాంకురాదికము

శ్లో. లాజచందన సిద్ధార్థ భస్మ దూర్వాంకు
రాక్షతాః, వికారా ఇతి సందిష్టాస్సర్వ విఘ్నా
వినాశనాః (తంత్రసా. వాచ)

3. అసంస్కృతులై, మృతులయిన పితరుల నుద్దేశించి శ్రాద్ధమునందు దర్భలపై నుంచఁబడు నన్నము.

శ్లో. అసంస్కృత ప్రమీతానాం యోగినాం కుల
యోషితాం, ఉచ్ఛిష్టం భాగధేయంస్యాత్,
దర్భేషు వికిరశ్చయః. (అ త వాచ.)

4, పక్షి. 5. నూయి. 6. వృక్షము.

వికీర్ణజ్ఞము సం. వి. అ. న. పరిమళ ద్రవ్య విశేషము.

వికీర్ణము సం. విణ. (అ ఆ అ) 1. చెదరినది. విడిపోయినది 2 చెల్లఁబడినది. 3. ప్రసిద్ధమైనది.

వికుంఠము సం. వి. అ. న. విష్ణులోకము.

వికుంఠితము సం. విణ. (అ ఆ అ) 1. మొద్దైనది, మొఱపోయినది, మొద్దుగాఁ జేయఁబడినది 2 మూఢము, మూర్ఖము

వికుర్వాణుఁడు సం. విణ. (అ. ఆ. అ) 1. మార్పు పొందినవాఁడు 2 సంతోషించినవాఁడు

వికు(క)స్రుఁడు సం. వి. అ. పుం. చంద్రుఁడు.

వికూజనము సం. వి. అ. న. 1 పావురముకూఁత పక్షికూఁత 2 పేగులార్పుట.

వికూణనము సం. వి. అ. న. ఓరచూపు

వికూణిక సం. వి. ఆ. స్త్రీ నాసిక, ముక్కు.

వికృతము సం. విణ. (అ ఆ అ) 1 మార్పుచెందినది. మాఱినది 2 తెవులు గలది 3 అంగవికారము గలది, విరూపమైనది 4 అసంపూర్ణమైనది 5. మనోవికారము గలది, భావోద్రేకము గలది. 6. ఇష్టము లేనిది, విసిగినది. 7 అసహ్యమైనది, చీఁదఱైనది. 8 అసాధారణమైనది 9 స్వాభావికముగానిది, స్వభావ విరుద్ధమైనది. 10. పాడు చేయఁ బడినది, చెఱుపఁ బడినది 11 రోగయుక్తము, వ్యాధిగ్రస్తము

వి. అ. న 1 మార్పు 2 హీనస్థితికి మాఱుట. 3. తెవులు, రోగము. 4. ఇష్టములేమి, వసుగు.

వికృతి సం. న. ఇ. స్త్రీ 1 ఉద్రేకము, మనస్సు, రూపము మొదలగువాని మార్పు 2. స్వభావ విరుద్ధస్థితి 3 రోగము 4 మానసికోద్రేకము, కోపము, రోగము మొ. 5 భావము, చిత్తవృత్తి. 6. బలాత్కారముగఁ బట్టుకొనుట 7 పులిసిన కల్లు 8. భూతము, దయ్యము (విల్యమ్సు) 9 ప్రభవాది సంవత్సరములలో నొకటి.

వికృష్టము సం. విణ. (అ. ఆ. అ) 1. దూరముగా లాగఁబడినది, ఈడ్వఁ బడినది, ఆకర్షింపఁబడినది. 2 పొడవుగాఁ జేయఁ బడినది. 3 ఉద్ఘోషింపఁబడినది, చాటఁబడినది, మొఱపెట్టఁ బడినది. 4. కఠినమైనది, నిర్దయము, క్రూరము 5. చక్కఁగా దున్నఁ బడినది,

http://teluguthesis.com/index.php

వి. అ. న. 1. మొఱ్ఱ 2 నింద.

వికేశి సం. వి. ఈ. స్త్రీ 1 విరియఁబోసికొనిన జుట్టుగల స్త్రీ. వీడిన కొప్పుగల స్త్రీ. 2 వెంట్రుకలు లేని యాఁడుది 3 వేణి, జడ 4 అష్టమూర్తియైన శివునికి మహీరూపమున నున్నపుడుండు భార్య.

శ్లో సూర్యోజలం మహీవాయుర్వహ్నిరాకాశ
మేవచ, దీక్షితో బ్రాహ్మణ స్సోమ ఇత్యేతా స్తన
వక్రమాత్॥ సువర్చలాతథై వోషావికేశీ చాప
రాశివా, స్వాహాది శ స్తథా దీక్షా రోహిణీ చ
యథాక్రమమ్. (మార్క. వాచ)

వికేశుఁడు సం. విశే. (అ. ఆ. ఈ. ఆ.) 1 వీడిన వెంట్రుకలు గలవాఁడు. 2 వెంట్రుకలు లేనివాఁడు.

వికోశ(ష)ము సం. విశే. (అ. ఆ. అ.) 1. పొట్టు లేనిది. 2. కోశము లేనిది, ఒఱలేనిది.

విక్కను అ. క్రి. (విక్కు+అను) విక్కుమను ధ్వని కలుగు.

ద్వి. ప్రక్కలై కూడఁ జారాడెడు మేను, విక్కన
విరియుడు విరివిరి యనుచు ... బస. పురా
185. పా. 20 పం.

విక్కము సం. వి. అ. పుం. పిల్ల యేనుఁగు, గజశాబకము.

విక్కవిరియు అ. క్రి. (విరియు+విరియు) మిక్కిలి విరియు, మిగుల సంతోషించు.

వ. సమ్మోదంబున విక్కవిరిసి రక్కసుని
యురంబున ... భాగ. దశ. పూ. 276.

విక్కు అ. క్రి. 1 విశ్లథమగు, వదులగు

ఉ. క్రిక్కిఱి చెన్నుఁదోయి యురుగ్రేవల
కాంతియుఁ బంచబాణుఁగ్రొ, వ్వెక్కఁగఁ జేయ
హస్తయుగమెత్తి విహారభరంపుఁ జేర్మికిన్,
విక్కప్రసూనము ల్గురియువేనలి వీడిచి కొప్పు
వెట్టుచోఁ, జొక్కులఁ బెట్టె భూవరుని
చూపులఁ గోమలి బాహుమూలముల్. నైష
7. 194.

2 గర్వించు

ఉ. చక్కెర విల్తు పక్కెరల జిక్కినటంచును విక్కి
విక్కివే, డెక్కుడు మాటలం బదరె దింతియ
కాని యవారియాన హ్వాల్పుక్కెరఁ బెట్టి రామ
కతఁ జెక్కగ నేర్చుచుఁ బెంచి నట్టి యా,
యక్కను జూడవైతివి గదా ప్రమదాళినిగూఢ
కీరమూ రా. వి. 4 66

ద్వి. విక్కుచుఁ జొక్కుచు విఱ్ఱవీఁగుచును, మిక్కిలి
తమకంబుమే కొనఁ క్రొత్త, సింగారమూనె
శి. సారంగ 1. 5 పా. 4. పం.

3 విజృంభించు.

క. అక్కొమ్మ మెకపు బోదులు, విక్కుచు
నక్కొండ యెక్కి విరిదేనియలన్, జొక్కటపుఁ
దియ్యపండుల, జెక్కరి తెలినీళ్ల నలువు సడ
లించి తగన్ అచ్చేరా. కిష్కిం. 89

4. నిందించు, అధిక్షేపించు.

క. తక్కిన పాండుకుమారుల, విక్కుచు శస్త్రంబు
చేత విడిచిన గురునిం, ద్రొక్కి తలఁద్రుంచు
వానిన్, స్రుక్కక రణవీథిఁ బొడుతుఁ
జోద్యముగాగన్ సేతుఖం. 3 98. పా.

(ఇది యశ్వత్థామ యనుమాట.)

వి. 1 గర్వము

ద్వి. దాని చెక్కుల టెక్కు దాని బల్ విక్కు, దాని
మోము మెఱుంగు దాని తెఱంగు ... శి.
సారంగ 1. 7. పా 9. పం.

2. విరియుట యందగు ననుకరణము.

ద్వి విషయ వాసన మదివీడ్కొన్న యపుడె,
విషయషడ్వర్గంబు విక్కవవిరియు ... ప్రభు
లింగ 5 157 పా. 16. పం

3 విఱుగు నప్పుడగు ధ్వని కనుకరణము

ద్వి విపులేంద్రముని వీఁపు విక్కన విఱిగె ... బస
పు 158 పా 18 పం.

విక్రమ సం. వి. అ. పుం. ప్రభవాది సంవత్సరములలో నొకటి.

విక్రమణము సం. వి. అ. న. విష్ణుదేవుని యంగ.

విక్రమము సం. వి. అ. పుం. 1 అడుగు, అంగ 2 అడుగులు వేయుట, నడచుట. 3 గెలుచుట, జయించుట 4. వీర్యము, పరాక్రమము. 5 బలము, శక్తి.

విక్రమాదిత్యుఁడు సం. వి. అ. పుం. సుప్రసిద్ధుఁడైన యొకరాజు.

(ఇట్లే, "విక్రమార్కుఁడు.")

http://teluguthesis.com/index.php

విక్రమి నం. విణ. (న్. జీ. న్) 1 పరాక్రమము గలవాఁడు, శౌర్యవంతుఁడు 2. బలవంతుఁడు, శక్తిగలవాఁడు.

వి. న్. పుం 1 సింహము 2 శూరుఁడు 3. విష్ణువు.

విక్రమించు నం. అ. క్రి 1 పరాక్రమము చూపు

ఉ. ... రాజుల, యాదవు ముందటన్ జయ జయ ధ్వను లిచ్చిరిగాని వాని శౌర్యోదయ వృత్తి కట్టెదురనోపర యెవ్వరు విక్రమింపగన్ భార సభా. 2 97.

వ. అనవరతాన్యోన్యసంగతంబు లగు చక్రంబుల నతిక్రమించెడు క్రమంబులఁ గుచంబులు విక్రమింప నిజకరాఘాతంబులఁ...శుకచరి 2 20

(ఇట 'నతిశయింప' నని భావము,)

చ. అపుడు సుమాలి ... విపులశతాంగమున్ మెఱయవేచని మార్కొని విక్రమించినన్ ఉ రా. 2 65

విక్రముఁడు నం. వి అ పుం 1 ప్రఖ్యాతుఁడైన యుజ్జయినీ పట్టణపు రాజు, విక్రమాదిత్యుఁడు, విక్రమార్కుఁడు 2. విష్ణువు.

విక్రయము నం. వి. అ పుం అమ్మకము.

విక్రయానుశయము నం వి. అ పుం 1. అమ్మకము రద్దుచేయుట (ఆ. వి.) 2 అమ్మకము రద్దు చేసి కొనుటకైన వివాదము (వాచ.)

విక్రయి నం విణ. (న్ జీ న్) వ్యాపారి, అమ్మువాఁడు

విక్రయించు నం స. క్రి. అమ్ము

మ. .. కలత్రమున్ వరకుమారుం గాశిలో విక్రయించి నిరూఢంబగు సత్యముర్వరఁ బ్రతిష్ఠించెన్ .. జై భా 4 128.

విక్రయికుఁడు నం. విణ. (అ. ఆ. అ) వ్యాపారి, అమ్మువాఁడు.

విక్రాంత నం. విణ. (ఋ. క్రీ. ఋ) పరాక్రమము గలవాఁడు.

వి. ఋ. పుం. 1. వీరుఁడు. 2. సింహము.

విక్రాంతము నం. విణ. (అ. ఆ అ.) 1. అంగవేయఁబడినది, దాఁటఁబడినది, 2. బలము గలది, పరాక్రమము గలది. 3. జయించినది, గెలిచినది,

వి. అ. పుం. 1. సింహము.

న 1 అంగ 2 వీర్యము, పరాక్రమము 3. వైక్రాంతమణి

విక్రాంతి నం వి. ఇ స్త్రీ 1 అడుగువేయుట, అంగవేయుట 2 గుఱ్ఱపునడక 3 పరాక్రమము, వీర్యము

విక్రాంతుఁడు నం వి అ. పుం వీరుఁడు, యోధుఁడు

విక్రియ నం వి. ఆ స్త్రీ 1 మాఱువు. 2 మనోవికారము, కోపము, రాగము, అసంతుష్టి మొ 3 వైకల్యము 4 కనుబొమలు ముడుచుట మొ ముఖచిహ్నము 5 ఆకస్మికమగు గగుర్పాటు మొ.

విక్రేత నం వి ఋ పుం విక్రయించువాఁడు

విక్రేయము నం. విణ. (అ ఆ అ) అమ్మఁదగినది.

విక్రోశనము నం వి అ న. 1 మొఱపెట్టుట, ఉద్ఘోషించుట. 2 నిందించుట

విక్లబము నం విణ. (అ. ఆ అ.) 1. భయమునకు లోనైనది భయపడినది 2 పిఱికి, ధైర్యము లేనిది 3 పరవశమైనది, (ఒకదానికి) లొంగినది. 4 కలవరపడినది, క్షోభపడినది. 5 బాధింపఁబడినది, దుఃఖము కలుగఁజేయఁబడినది 6 విసిగినది, విసుగు చెందినది 7. తొట్రుపడినది

విక్లిన్నము నం విణ (అ ఆ అ.) 1. మిగులఁదడిసినది, తేమగలది 2. క్షీణించినది, వాడినది. 3. ముదిసినది.

విక్లిష్టము నం విణ (అ ఆ అ.) 1. మిక్కిలి బాధింపఁబడినది, మిగుల క్లేశపెట్టఁబడినది 2 హాని కలుగఁజేయఁబడినది.

వి. అ. న ఉచ్చారణము నందలి లోపము.

విక్లేతము నం వి అ. పుం 1 పూర్తిగాఁదడియుట. 2 కరఁగిపోవుట

విక్షతము నం. విణ (అ ఆ. అ) 1. గాయపఱుపఁబడినది, కొట్టఁబడినది. 2. ముక్కలుగాఁ జేయఁబడినది.

వి అ. న. 1. గాయము చేయుట. 2. గాయము.

విక్షావము నం వి. అ. పుం. 1. కాసరోగము, దగ్గు. 2. తుమ్ము. 3. ధ్వని, చప్పుడు.

http://teluguthesis.com/index.php

విక్షిప్తము సం విణ (అ. ఆ అ) 1. చెదరినది. చెదరఁగొట్టఁబడినది 2 (ఉద్యోగము మొ. దానినుండి) తొలఁగింపఁబడినది 3. పంపబడినది 4. కలవరబడినది. 5 (వాదము) ఖండింపఁబడినది. 6 (యోగ) చిత్తము యొక్క స్థితి విశేషము "క్షిప్తం, మూఢం, విక్షిప్త, మేకాగ్రం, నిరుద్ధమితి చిత్తభూమయః."

విక్షిరము సం, వి. అ పుం అర్కవృక్షము, జిల్లేడుచెట్టు

విక్షేపణము సం. వి అ. న 1. త్రోసివేయుట, (బాణము) ప్రయోగించుట 2. చెదరుట, ఇటునటుఁ బోవుట 3 కలవరపడుట. 4 దూరీకరణము, ఉద్యోగాదులనుండి తొలఁగించుట.

విక్షేపము సం వి. అ. పుం 1. దూరముగాఁద్రోయుట, చెదరఁగొట్టుట 2. ప్రయోగించుట, (బాణము మొ) విడుచుట. 3 అలల వలెఁగదలుట, కంపమొందుట 4. ఇటునటుఁ గదుపుట, ఆడించుట. 5. కలవరపాటు. 6. భయము 7. వాదఖండనము. 8. ధ్రువరేఖ. 9 స్త్రీల సత్త్వజమైన యలంకార విశేషము 10. కార్యాంతరమిషచే వాదమును నిలుపుట, నిగ్రహస్థాన విశేషము.

విక్షేపశక్తి సం వి ఇ స్త్రీ (వేదాంత) అవిద్యాశక్తి విశేషము, లేనిదానిమున్నట్టు కనఁబడఁజేయు మాయాశక్తి.

విక్షేపించు సం స క్రి త్రోయు, చిమ్ము

శా. శ్రేణీభూతములై దిగంతముల విక్షేపించు సౌమిత్రి దోః స్ఫూర్జాగ్రోక్షిత...బాణములు వర్షింపంగ ... భా రా సుం 443.

విక్షోభము సం. వి అ పుం 1 కదలుట, చలించుట. 2 మానసిక క్షోభము, కలవరపాటు, భయము. 3. బాధ, నొప్పి.

విక్షోభించు సం. అ. క్రి. బాధపడు.

శా. హాలాపానము మాంసభక్షణము నత్యాసక్తిఁ గావింప హృచ్ఛూలాది ప్రరుజా వ్యథల్ గలిగి విక్షోభించుచున్ ధాత్రిఁ జం, డాలత్వంబు భజించె సువ్రతము లిష్టాపూర్తముల్లేమి ... బ్రహ్మోత్తర 2. 98

విఖండితము సం విణ (అ ఆ అ) 1 ఖండింపఁబడినది, పగులఁగొట్టఁబడినది, విభజింపబడినది. 2 రెండు ముక్కలుగాఁ జేయఁబడినది 3. వికలాంగముగాఁ జేయఁబడినది 4 (వాదము) ఖండింపఁబడిసిది

విఖండించు సం. స క్రి. నఱకు.

గీ రాక్షసుఁడు వైచినట్టి యాప్రబల శక్తి, శక్తి వైచి విఖండించె శంభుశక్తి ... కాశీ. 6 244.

విఖా(ఖ)నసుఁడు సం వి అ. పుం. 1. వానప్రస్థుఁడయిన ఋషి 2. ఒకానొకముని.

విఖాన సం వి. అ స్త్రీ జిహ్వా, నాలుక. (విల్యమ్సు)

విఖురుఁడు సం వి అ. పుం. 1 రాక్షసుఁడు 2 చోరుఁడు, దొంగ

విఖు(వు) సం విణ. (ఉ.) ముక్కుఁడి, ముక్కు లేనివాఁడు

విఖ్యాతము సం విణ (అ. ఆ. అ.) 1. ప్రసిద్ధమైనది, పేరుపొందినది 2. పిలువఁ బడినది, పేర్కొనఁబడినది 3. ఒప్పుకొనఁ బడినది, అంగీకరింపఁబడినది.

విఖ్యాతి సం. వి. ఇ. స్త్రీ. ప్రసిద్ధి, కీర్తి

విఖ్యాపనము సం వి అ న. 1. ప్రకటించుట, ఉద్ఘోషించుట 2. వివరించుట, స్పష్టపఱుచుట. 3. ఒప్పుకొనుట, అంగీకరించుట.

విఖ్ర(ఖు)ఁడు సం విణ. (అ. ఆ అ.) ముక్కిడి, ముక్కులేనివాఁడు.

విగంధకము సం వి. అ. పుం. ఇంగుదీవృక్షము, గారచెట్టు

విగడము విణ (సం. వికటః) వికటము

వ ... దిట్టమాటలం బుట్టిన విగడంబులై యుద్ధపతదంతంబులగు పంతంబులం గుంతంబులం గొని పి. శకుం 1. 86.

విగడియ వి (సం. విఘటికా) గడియలో నఱువదవ భాగము.

క. ... ఒక్క విగడియలోనన్ ... రామా. 8. 64 (శర)

విగణనము సం. వి అ. న 1 లెక్కించుట. 2. ఆలోచించుట. 3 ఋణముతీర్చుట

విగతచక్షువు సం. విణ. (స్) కన్నులు లేని వాఁడు గ్రుడ్డివాఁడు, అంధుఁడు.

http://teluguthesis.com/index.php

క మఱునాఁడు విగతచతుని, తెఱఁగున నొక
పంచఁజేరి దీనతదోఁపన్, గొఱమాలిన యొక
పెంచిక, యఱచేతం బట్టికొని నతాననుఁడగు
చున్ భోజరా 2 184

విగతము సం విణ (అ ఆ అ.) 1. పోయినది, నష్టమైనది 2 విడిచిపోయినది. 3 చనిపోయినది 4 శూన్యము, లేనిది. 5. చీఁకటియైనది, మబ్బుపడినది వి అ న పక్షిగతి, పిట్టలెగురుట

విగతలక్షణుఁడు సం విణ (అ ఆ అ) శుభలక్షణములు లేనివాఁడు, అదృష్టహీనుఁడు

విగతస్పృహుఁడు సం విణ. (అ ఆ అ) అపేక్ష లేనివాఁడు.

విగతార్తవ సం వి అ స్త్రీ రజస్సుపోయిన స్త్రీ, ముట్టుడిగిన యాఁడుది

విగమము సం వి. అ పుం 1 విశ్లేషము, వీడిపోవుట. 2. సమాప్తి, ముగింపు 3. త్యాగము, విడుచుట. 4 నాశము, కనఁబడకపోవుట 5 చావు, మరణము 6 విడిపోవుట, విభక్తమగుట.

విగరుఁడు సం వి అ పుం 1 దిగంబర సన్న్యాసి 2 మితభోజి, మితముగా భుజించువాఁడు

విగర్హణ సం వి ఆ స్త్రీ నింద, దూఱు.

విగర్హణము సం వి అ. న =విగర్హణ

విగర్హించు సం స క్రి నిందించు

శా. . ఇ,శ్లేవేళం బురిఁ ద్రిమ్మరుచ్ మజములెం
తేఁదన్ విగర్హింపఁగన్ ధర్మ 8 132

విగర్హితము సం విణ (అ ఆ అ) 1 నిందింపఁబడినది 2 నిర్లక్ష్యము చేయఁబడినది 3 నిషేధింపఁబడినది, నిషిద్ధము 4, అధమము, హీనమైనది, 5. చెడ్డది, దుష్టము. వి అ. న. నింద.

విగల(ళ)నము సం వి అ. న మిక్కిలి జాఱుట, విస్ఖలనము

విగలితము సం. విణ (అ ఆ అ.) 1. కాఱినది, స్రవించినది 2 జాఱినది. 3 పోయినది. 4 కరఁగినది. 5. చెదరినది. 6 వదులైనది. 7 (తల) విరియఁబోసికొన్నది.

విగాఢము సం విణ. (అ ఆ అ) 1. స్నానముచేసినది, మునిఁగినది. 2 లోఁతైనది.

విగానము సం వి అ న. 1. నింద, దూఱు, అపవాదము 2. పూర్వోత్తర విరుద్ధముగాఁ జెప్పుట.

విగాహము సం వి అ పుం. 1. స్నానముచేయుట, మునుగుట 2. లోతునకుఁ బోవుట

విగాహించు సం అ క్రి మునుఁగు, క్రుంకు. (శ.ర.)

విగాహితము సం విణ (అ. ఆ. అ) మునిఁగినది.

విగీతము సం. విణ (అ ఆ అ) 1. నిందింపఁబడినది, విగర్హితము 2. పూర్వోత్తర విరుద్ధమైనది.

విగీతి సం. వి ఇ స్త్రీ 1. నింద, దూఱు. 2. పూర్వోత్తర విరుద్ధముగాఁ జెప్పుట.

విగుణము సం విణ (అ ఆ అ) 1. సుగుణములు లేనిది, చెడ్డది. 2 నిర్గుణము, సగుణము లేనిది, గుణరహితము. 3 సారము లేనిది.

విగుర్వించు అ క్రి (√విగుర్వ. శ. విగుర్వము) 1. గర్వించు.

వ అనేక బ్రహ్మాండ విఖండఖండన వ్యాపారమునకు నేమేము చాలుదు మనుచున్న గణంబులందు గణముఖ్యులు దలతలమని వెడలి విగుర్వించి... కు సం 2. 189.

2 యత్నించు.

క. గర్వించి పలికి తగునీ, గర్వము భుజవీర్యమును
బ్రకాశంబుగ నీపర్వత వివరము తెర్చివి, గుర్విం
పుము చూత మనిన గోత్రభిదుండున్. భార.
ఆది. 7. 273

విగుర్వ వి. ప్రయత్నము

ఉ హారతుషార శంఖవిమలాభ్ర మహోజ్జ్వలకీర్తిఁ
జాలం బొల్పారిన బుద్ధమండలికి నగ్రసుతుం
డగు మన్మమండ(ం) డాచారపరుండు
నాదెండ్లం జారుతరంబగు వెండికొండనాం, గౌరి
శశాంకమౌళికి విగుర్వనతో గుడినిల్పె...
1061 ద శా. 4. 672.

విగుర్వించు.

విగూఢము సం విణ. (అ. ఆ. అ) 1. రహస్యమైనది, దాఁచఁబడినది. 2. నిందింపఁబడినది, విగర్హితము.

విగృహీతము సం విణ. (అ. ఆ అ.) 1. పట్టుకొనఁబడినది. 2. ఎదిరింపఁబడినది. 3. ఆటంకపఱుపఁబడినది. నిర్బంధింపఁ బడినది. 4. (వ్యాక) విగ్రహము చెప్పఁబడినది. (సమాసము.) (వాక్యమున అర్థము వివరింపఁ బడినది.)

http://teluguthesis.com/index.php

విగ్గోరు వి ఒకజాతి లత (వృ. వి)

సీ. క్రొవ్విరు లెసఁగి ... విలసిల్లు నిండారు వెన్నెలలోఁ గారు విగ్గోరుఁ దీగెలు వెలుఁగునట్లు .. కుసం. 3. 9.

విగ్రహము సం. వి అ. పుం 1 చాఁచుట, వ్యాపింపఁ జేయుట. 2. ఆకారము, రూపు. 3. శరీరము 4. కలహము, ప్రణయ కలహము 5. యుద్ధము, పోరాటము (సంధికి వ్యతిరేకము) 6. రాజ్య తంత్రము నందాఱు గుణములలో నొకటి 7 నిర్దయత, దయలేమి. 8 భాగము 9 (వ్యాక.) సమాసార్థమును వివరించు వాక్యము

విగ్రహవంతుఁడు సం. విశే. (త్ వతీ త్) శరీరము గలవాఁడు మూర్తిమంతుఁడు, అవతరించినవాఁడు

విగ్రహించు సం అ. క్రి. కలహించు, విరోధపడు

గీ. . వేయికన్నుల వేల్పుతో విగ్రహించి వనిత యింకేమి కానున్నవాఁ డొమరుఁడు నైష. 4. 23.

అ. అనుచు జనులు నాశ్చర్యభరితులై, చూచుచుండ నిందు సుందరాస్య, యాత్మ యోగవహ్నికాహుతిఁ గావించె, విగ్రహించి తనదు విగ్రహంబు. మూర్తిత్ర. 5. 75.

సీ. గీ నీర. జాతములను గిరిజాతములను, విగ్రహింపనీని విరహంబె తోడుగా, వెలఁది వెడలవిపిన వీథులకును .. వసు 3. 132

విగ్రీవుఁడు సం విశే (అ ఆ అ) పోయిన మెడగలవాఁడు—శిరశ్ఛేదము చేయఁబడిన వాఁడు, తల గొట్టఁ బడినవాఁడు.

విగ్రుఁడు సం. విశే. (అ. ఆ అ.) ముక్కిఁడి. ముక్కు పోయినవాఁడు.

విఘటనము సం వి అ న 1. విడఁగొట్టుట. 2. నశింపఁజేయుట, చెఱుచుట

విఘటించు సం. అ క్రి తప్పిపోవు, చెడు

సీ. గీ. మొదల సంఘటియించినఁ బొందికార్య మవల విఘటించెనేని గౌరవము దప్పి... నైష. 2. 66.

వ. దీని విఘటింపం జేయుదునని భూసురాకారుండై వచ్చి పూర్వులంగాంచి ... భార. అను. 1. 295.

విఘటిక సం. వి ఆ. స్త్రీ. 1. గడియలో నఱువదవ భాగము, విగడియ. 2. విడఁగొట్టునట్టి (వియోగము నొందించు) స్త్రీ

విఘటితము సం. విశే (అ ఆ అ.) 1. విడఁదీయఁబడినది, వేఱుచేయఁబడినది 2. విభజింపఁబడినది, పంచిపెట్టఁబడినది. 3. పగులగొట్టఁబడినది. 4. విశేషముగాఁ గూర్పఁబడినది. (వాచ.)

విఘట్టన సం వి. ఆ. స్త్రీ 1 ఎడఁబాపుట, విడఁజేయుట. 2 ఒరయిక, రాపిడి. 3 విడఁదీయుట, వదులుచేయుట 4 అపాయము గలిగించుట.

విఘట్టనము సం వి అ న. = విఘట్టన.

విఘట్టించు సం స. క్రి (మోకాళ్ల మొ వానిచే) పొడుచు

స్రగ్ధర చించెం జెండాడె మట్టెం జిదిమె విఱిచెఁ గ్రొచ్చెన్ విఘట్టించెదంచెన్, .. కాశీ 6 176

విఘట్టితము సం. విశే (అ ఆ అ) 1 వియోజితము, ఎడఁబాపఁబడినది, విడఁజేయఁబడినది, 2. విడఁదీయఁబడినది తెఱవఁబడినది, వదులుచేయఁబడినది 3 రాచఁబడినది, ఒరసికొనఁబడినది 4. చలింపఁజేయఁబడినది, కదల్పఁబడినది. 5. హానిగలిగింపఁబడినది

విఘనము సం వి. అ. పుం కొయ్యసమ్మెట, సమ్మెట.

విఘసము సం వి అ పుం 1. సగము నమలిన కబళము 2 దేవతలను, పితృదేవతలను ఉద్దేశించి యిడిన యన్నమున మిగిలిన భాగము 3 భుక్తశేషము, తినగా మిగిలిన యన్నము 4. ఆహారము అన్నము.

న. మైనము

విఘసాశి సం విశే (న్ + నీ న్) దేవతలను పితృదేవతలను ఉద్దేశించి యిడిన యన్నమున మిగిలిన భాగమును భుజించువాఁడు

విఘసాశుఁడు సం. విశే (అ ఆ. అ) = విఘసాశి.

విఘాతము సం వి. అ. పుం. 1. నాశము. 2. చంపుట, హింసించుట. 3. అడ్డంకి, విఘ్నము, వ్యాఘాతము. 4 పెద్దదెబ్బ 5. త్యాగము, విడుచుట.

విఘాతసిద్ధి సం. వి. ఇ స్త్రీ. విఘ్నములఁ దొలఁగించుట, అడ్డంకులఁ ద్రోసివేయుట.

http://teluguthesis.com/index.php

విఘాతి సం. విణ. (న్. నీ. న్.) 1 తొలఁగించువాఁడు, నివారకుఁడు 2 నశింప జేయు వాఁడు, నాశకుఁడు.

విఘాతించు సం. స. క్రి. 1 చంపు, సంహరించు

మ. మేదినికిన్ భారముడింప దైత్యుల విఘా
తింపంగఁ గ్రీడార్థమై జనియించెన్ భవదీయ
సూనుఁడు.. హరి. పూ. 6. 15.

2 చెఱుచు (శ. ర.)

విఘూర్ణితము సం. విణ. (అ. ఆ. అ.) విశేషముగాఁ ద్రిప్పబడినది. (కన్ను)

విఘృష్టము సం. విణ. (అ. ఆ. అ.) 1 మిక్కిలి యొరయఁబడినది 2 మిగుల నూఱఁబడినది, మిక్కిలి మర్దింపఁబడినది 3 ఎక్కువగా రుద్దఁబడినది.

విఘ్నకరుఁడు సం. విణ. (అ. ఈ. అ.) అడ్డుపెట్టువాఁడు విఘ్నము గలిగించువాఁడు

విఘ్నకర్త సం. విణ. (ఋ. త్రీ. ఋ.) = విఘ్నకరుఁడు

విఘ్నకారి సం. విణ. (న్. ణీ. న్.) విఘ్నకరుఁడు

విఘ్నధ్వంసము సం. వి. అ. పుం. విఘ్నములు తొలఁగించుట

విఘ్ననాయకుఁడు సం. వి. అ. పుం. విఘ్నేశ్వరుఁడు.

విఘ్ననాశనుఁడు సం. వి. అ. పుం. విఘ్నేశ్వరుఁడు, గణపతి.

(ఇట్లే విఘ్ననాశకుఁడు)

విఘ్నపడు వి. అ. క్రి. (విఘ్నము+పడు) అడ్డిపోవు, విఘ్నితమగు

క. ఆ జాలియేల నిర్మల, బీజహవిస్సత్ర మేను
బ్రీతి నొనర్పంగా జగతి వఱపునం జెడు, నే
జన్నము విఘ్నపడు 3 యేఁటికివగవన్. భార.
అశ్వ. 4 261

విఘ్నము సం. వి. అ. పుం. 1. అంతరాయము, అడ్డంకి, చెఱుపు. 2. శ్రమము, కష్టము 3 కరమర్దము, కలివెచెట్టు. (వాచ)

విఘ్నరాజు సం. వి. అ. పుం. విఘ్నేశ్వరుఁడు, గణపతి.

విఘ్నవినాయకుఁడు సం. వి. అ. పుం. విఘ్నేశ్వరుఁడు, గణపతి.

విఘ్నహారి సం. వి. న్. పుం - విఘ్నములు పోఁగొట్టువాఁడు - విఘ్నేశ్వరుఁడు.

విఘ్నితము సం. విణ. (అ. ఆ. అ.) 1 విఘ్నములు కలిగినది, ఆటంక పఱుపఁబడినది 2. అడ్డుకొట్టఁబడినది.

విఘ్నేశ్వరవాహనము సం. వి. అ. న. ఎలుక.

(ఇట్లే విఘ్నేశవాహనము మొ)

విఘ్నేశ్వరుఁడు సం. వి. అ. పుం. గణపతి, ఈశ్వరుని పుత్త్రుఁడు, విఘ్నముల కధిపతి

(ఇట్లే విఘ్నేశానుఁడు, విఘ్నేశుఁడు. మొ)

విచ(చి)కిలము సం. వి. అ. పుం. 1 ఒక జాతి మల్లె. (వృ. వి) 2 మదనవృక్షము, మంగచెట్టు.

విచక్షణుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1 సూక్ష్మదృష్టిగలవాఁడు, దూరదృష్టిగలవాఁడు, వివేకశాలి 2 బుద్ధిమంతుఁడు 3 నిపుణుఁడు, నేర్పరి. 4 చదువుకొన్నవాఁడు, చదువరి.

వి. అ. పుం. పండితుఁడు, విద్వాంసుఁడు

విచక్షించు సం. స. క్రి. విమర్శించు దండకము ..

ఇంతింబరీక్షించి బుద్ధిన్ విచక్షించి తన్మాత్రమాయా
పరాభూత జామాత భోగినీ దండకము

విచక్షుఁడు సం. విణ. (న్) - విచక్షుష్కుఁడు.

1. కన్నులు లేనివాఁడు, గ్రుడ్డివాఁడు. 2 కలవర పడినవాఁడు, విమనస్కుఁడు, దుఃఖితుఁడు.

విచయనము సం. వి. అ. న. 1 వెదకుట. 2. పువ్వులు మొ కోయుట (వాచ)

విచయము సం. వి. అ. పుం. 1 అన్వేషణము, వెదకుట 2 పరిశోధనము

విచరించు సం. అ. క్రి. విచారించు, సంతాపపడు.

ఉ. హైదరు జంగు పంపున మహాహవకేళికిఁ గోట
చుట్టి బాహాదృఢ విక్రమోద్ధతిరయమ్మున
సైన్యమువచ్చి నిల్వ నిమ్మేఁది విచారమెట్లు
నియమేయ పరాక్రమ రంగరాయ ధాత్రీద
యితుగ్గతించి విచరించిరి యచ్చటి పెద్ద మాని
సుల్. రంగా. 3. 27.

విచరితము సం. వి. అ. న. తిరుగుట, సంచారము.

విచర్చిక సం. వి. ఆ. స్త్రీ పామ, చర్మరోగ భేదము, గజ్జి.

విచర్చితము సం. విణ. (అ. ఆ. అ.) పూయఁబడినది, రాచఁబడినది, రుద్దఁబడినది.

http://teluguthesis.com/index.php

విచలనము సం. వి. అ. న. 1. మిక్కిలి కదులుట. మిగులఁజలించుట. 2 మార్గము నుండి తప్పుట, తొలఁగుట. 3. చాంచల్యము, స్థైర్యము లేమి, 4. గర్వము, దురహంకారము.

విచలము సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి కదలునది.

విచలుఁడు సం. విణ. (అ. ఆ. అ.) దురహంకారము గలవాఁడు, గర్వి.

విచారకుఁడు సం. వి. అ. పుం. విచారించువాఁడు – 1. పరిశోధకుఁడు, పరీక్షకుఁడు 2 న్యాయాధికారి.

విచారజ్ఞుఁడు సం. విణ. (అ. ఆ. అ.) నిర్ణయింప సమర్థుఁడు, తీర్పరి.

విచారణ సం. వి. ఆ. స్త్రీ. 1 పరీక్ష, పరిశోధనము, సందిగ్ధమైన విషయమును తత్త్వ నిర్ణయమునకై ప్రమాణములతోఁ బరిశీలించుట 2 ఆలోచన. 3. సంశయము, ఎటులును దోఁచనిస్థితి. 4. మీమాంసాశాస్త్రము.

విచారణము సం. వి. అ. న. 1 విచారణ, పరిశోధనము, పరిశీలనము. 2. ఆలోచన. 3. సంశయము, ఎటులును దోఁచని స్థితి.

విచారణీయము సం. విణ. (అ. ఆ. అ.) విచారణ చేయఁదగినది.

విచారపడు మి. అ. క్రి. (విచారము+పడు) సంతాపించు, చింతిల్లు. (శ. ర.)

విచారభువి సం. వి. ఈ. స్త్రీ. 1 న్యాయస్థానము, న్యాయసభ. 2. యమసభ, యముని కొలువు

విచారము సం. వి. అ. పుం. 1. పరీక్ష, పరిశోధనము, సందిగ్ధ విషయమును తత్త్వ నిర్ణయమునకై ప్రమాణములచేఁ బరిశీలించుట. 2. (అభియోగము) విచారించుట, సత్యము తెలిసికొనుటకై సాక్ష్యము మొ. ది వినుట. 3. ఆలోచన 4. వివేకము, యుక్తాయుక్తపరిజ్ఞానము. 5. నిశ్చయము, నిర్ణయము. 6. ఎన్నిక, ఏర్చుకొనుట. 7. సందేహము, ఎటులును తోఁచనిస్థితి. 8. దూరదృష్టి.

విచారముచేయు మి. స. క్రి. ఆలోచించు, విచారించు.

ఉ. మజ్జన భోజనాదులకు మాపుశయించుటకున్ వ్యథామణుల్, సజ్జనగేహ మొక్కటి విచారముచేసి యొనర్చి వాలిపెన్, సజ్జఁదొఱంగి యచ్చటఁ బ్రసన్నత నిల్పిన లింగమున్ శివా, పజ్జలరాశికుంభజుని భక్తి భజింపఁగఁబోవునంతటన్. కాశ. 4. 66.

విచారశీలుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. ఆలోచన గలవాఁడు, వివేకి. 2 దూరదృష్టి గలవాఁడు

విచారస్థలము సం. వి. అ. న. 1 న్యాయస్థానము 2 యుక్తివాదము, యుక్తియుక్తమగువాదము.

విచారి సం. విణ. (న్. ఈ. న్.) 1. తిరుగువాఁడు, ద్రిమ్మరి. 2 తిరుగుబోతు, భోగలంపటుఁడు 3. ఆలోచన కలవాఁడు, వివేకి

విచారించు సం. స. క్రి. 1 పరిశీలించు.

వ. పంచబాణ శరంబులని ప్రమాణంబు విచారించు విరహ పరితాప పరిహరణనిపుణ పురంధ్రీ గణంబుల. ఉ. హరి 5. 136.

వ. మత్ప్రసాదంబున నతీతానాగతవర్తమాన దర్శియగుటం జేసి విచారించి పనుపుమనిన. మార్కం. 5. 154

2. పరామర్శించు.

మ. అగ్నిహోత్రమును నిత్యంబున్ విచారింతువే ... శాం. 4. 8.

3. ఆలోచించు

గీ ఇవ్విధంబునఁ దమతమ యెఱుఁగు తెఱఁగు, లందఱును జెప్పవిని కురునందనుండు, దగ విచారించి కార్యంబు తెగువ గాంచి, యెలమి వారలఁ గనుఁగొని యిట్టులనియె భార. విరా. 3 112

గీ. అమరులట్లోడి వాలఖిల్యాది మునులుఁ, దారు గురునిపాలికిఁ జని దైత్యవరుల, నోర్చు తెఱఁగు విచారించుచుండ వారి, కెలమి మిగుల బృహస్పతి యిట్టులనియె మార్కం. 2. 221.

సం. అ. క్రి. సంతాపించు

వ. పుత్త్రి హత్యాది దోషంబును పుత్త్రి విహీనత్వంబును బ్రాప్తంబయ్యెనే యని విచారించి ... కాశ. 2. 62.

విచారితము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఆలోచింపఁబడినది. 2. పరిశోధింపఁ బడినది, పరిశీలింపఁబడినది. 3. నిశ్చయింపఁబడినది, పరీక్షింపఁబడినది, నిర్ణయింపఁబడినది. వి. అ. న. ఆలోచన.

http://teluguthesis.com/index.php

విచార్యము సం. విణ. (అ అ అ) విచారింపఁదగినది.

విచి=వీచి సం వి. ఈ. స్త్రీ. తరంగము, అం. (వాచ)

విచికిత్స సం వి ఆ స్త్రీ. 1 సంశయము, నిశ్చయములేమి. 2. తప్పు.

విచితము సం. విణ. (అ ఆ అ) వెదకఁ బడినది, పరిశోధితము, పరిశీలింపఁ బడినది.

విచితి సం వి ఇ స్త్రీ 1 అన్వేషణము, వెదకుట 2 పరిశోధనము, పరిశీలనము.

విచిత్ర సం వి ఆ. స్త్రీ తెల్లదుప్పి

విచిత్రకము సం వి అ పుం వృక్షవిశేషము, కొండరావిచెట్టువంటి యొకచెట్టు

న ఆశ్చర్యము, వింత

విచిత్రదేహము సం. విణ. (అ ఆ అ.) మనోజ్ఞమైన (ఇంపైన) దేహముగలది

వి అ పుం మేఘము, మబ్బు

విచిత్రము సం విణ (అ. ఆ. అ) 1. ఆశ్చర్యకరమైనది, వింత యైనది. 2. కర్బురము, నానా వర్ణములు కలది. 3. వివిధము, పలువిధమునైనది. 4. మనోహరము, ఇంపైనది 5. చిత్తరువుగా వ్రాయంబడినది, ఆలేఖ్యము.

వి అ. న 1 శబలవర్ణము, చిత్ర వర్ణము. ఆశ్చర్యము, వింత. 3. ఒకానొక యర్థాలంకారము.

విచిత్రవీర్యుఁడు సం వి అ పుం చంద్రవంశపు రాజు (శంతనునికి సత్యవతి యందుఁ బుట్టిన వాఁడు భీష్ముని తమ్ముఁడు ధృతరాష్ట్ర పాండు రాజులితని పుత్రులు)

విచిత్రాంగము సం. విణ (అ ఆ ఈ. అ.) చిత్రవర్ణమయిన శరీరముగలది

వి అ పుం 1 నెమిలి. 2. పెద్దపులి.

విచిన్వకము సం వి అ పుం 1 వెదకుట, అన్వేషణము 2 పరిశోధించుట, అన్వేషణము. 2. పరిశోధించుట.

విచిన్వకుఁడు సం. వి అ. పుం. వీఁరుడు.

విచీర్ణము సం. విణ. (అ. అ. అ.) 1. ఆక్రమింపఁబడినది. 2. ప్రవేశింపఁబడినది.

విచేతనము సం విణ. (అ. అ. అ.) 1. చైతన్యము లేనిది, ప్రాణము లేనిది, చచ్చినది. 2. జడము, మొద్దుపాఱినది.

విచేతనుఁడు సం. విణ (న్) 1 చెడ్డమనస్సు గలవాఁడు, ఒరులకుఁ జెడుగు కోరువాఁడు 2 విరుద్ధమయిన చిత్తముగలవాఁడు అవివేకి, మూర్ఖుఁడు 3. దుర్మనస్కుఁడు, దిగులొందిన మనస్సు గలవాఁడు.

విచేష్ట సం వి ఆ స్త్రీ, 1 ప్రయత్నము, పూనిక, ఉద్యమము 2 ప్రవర్తనము, నడవడి, 3 నడక, గమనము

విచేష్టించు సం స. క్రి మిక్కిలి చేష్టించు మిక్కిలి చేష్టలుగలదానినిగాఁ జేయు

సీ పురుషోత్తముం డెల్ల భువనంబులును దాన యఖిల భూతాత్మకుండై విహార, లీల విచేష్టించు భార ఉద్యో 2 138

విచేష్టితము సం విణ (అ ఆ అ) 1. చేష్టాశూన్యము చేష్ట లుడిగినది 2. యత్నింపఁబడినది 3 పరీక్షింపఁబడినది, పరిశోధింపఁ బడినది. 4 తప్పుగా చేయఁబడినది.

వి అ న 1. కృత్యము, పని 2. పూనిక, యత్నము. 3. కుట్ర, తంత్రము 4. అభినయము 5 వ్యాపారము, పని, చేష్ట. 6 తంత్రము, కుట్ర.

విచ్చ వి నాలుగు వ్రేళ్లకుఁ జుట్టితీసిన నూలిచుట్టు. (శ. ర. ప్రా.)

విచ్చెఁబాఱు అ క్రి (విచ్చన్+పాఱు స్వార్థమున) పాఱు, విచ్చు

సీ జంతమయూరమా యింత గర్వాంబఁజే విఱిసిమై పొఱలెత్తి విచ్చఁబాఱ కలువాయి. శ 14

విచ్చలవిడి వి 1 స్వాతంత్ర్యము, స్వేచ్ఛాప్రవృత్తి.

క ఎచ్చోటనైన నధముఁడు, విచ్చలవిడి నుండు లేదు వెలి పించుకయున్ భార శాం. 4. 36

చ. . . విచ్చలవిడి నీకునాతనికి సంగతి చేకుఱు ... దశకు. 7. 76.

క. అచ్చుగఁ బ్రయాగలోపల విచ్చలవిడిఁ దనదు మేను విడిచిన మనుజుం, డొచ్చెల్ల యేమి చెప్పదుఁ, జెచ్చెఱఁ గను నిష్ట కామ్య సిద్ధి ధరిత్రిన్. భోజరా. 1. 182.

2. స్వేచ్ఛ.

http://teluguthesis.com/index.php

వ. .. చందురుండు కందర్ప దిగ్విజయస్ఫూర్తియుం బోని యచ్చవెన్నెల విచ్చలవిడింగాయం దొడంగె ... కాశీ. 3. 23

వ. ... విచ్చలవిడిం దిరుగుభుజంగులును . నీలా. 3. 10.

క్రి. విశ. నిరాటంకముగా.

వ. . ఆకృశాంగి మరల కన్నుదామరలు విచ్చి విచ్చలవిడి వెడలెడి యశ్రుజలధారా ప్రవాహంబులు చెక్కుటద్దంబులపై జాలువాఱి .. ఉ. రా 6. 276.

విచ్చేలు వి విచ్చేలవిడి

ఉ. అచ్చర మచ్చెకంటులకునై కడుహెచ్చిన మచ్చరంబుతో విచ్చలుగాను మెచ్చుగు వివేకము తెల్లను వెచ్చఁబెట్టి వీరిచ్చటదొమ్మి గూడి కలహించిన తెరుగదేలఫట్టు నీ రచ్చల నొంపఁగా వలయు రాయని యింద్రుఁడుచే యమర్చుచున్ అహల్యా. సం. 1 109.

విచ్చేవిచ్చేలు అవ్య. యథాయథలు. (శ. ర ప్రా.)

విచ్ఛాయ వి. (సం. విచ్ఛాయా) రత్నదోష విశేషము. (శ. ర)

విచ్ఛికము విశ. దుష్టము

తే. కక్కసపు వంకగోరులఁ ద్రొక్కిత్రొక్కి, కఱకుముక్కున నందంద కఱచికఱచి పూసయొకటయుఁ బోఁగువఁ బొందనీక, చెరిపె ముత్యాల పేరు విచ్చికపుఁబులుఁగు. పాండు 4. 289.

విచ్చిలు(ల్లు)=విచ్చు అ క్రి (√ విచ్చు) విడివడి పాఱు

శా విచ్చితెం, గోలంబుల్ బెదరెంజమూరుగణ మాక్రోశించెఁ బంచాస్యముల్ తాలాంకావరజుండు మందరమహీ ధాత్రీ ధరంబెత్తినన్ హార. 6 46.

విచ్చు అ. క్రి. 1. (పుష్పాదులు) వికసించు, విడుచు.

క. అచ్చోనవాసతోడను, ఱిచ్చపడక మొనసి తుదిని తేకెత్తివడిన్, నిచ్చెంబంపక ముకుళము. చెచ్చెరమఱి నువ్వుఁబువ్వు స్నేహం బూనెన్. రసి. 2 85.

చ. వరుఁడిక వేమిసొమ్మడుగ వచ్చెనటంచును వల్గుదాన నా, సరసకటాక్షబాణములఁ జల్లగ నుల్లము విచ్చఁబాడ నా చరణ సమీపభూములకుఁ బయ్యెనఁజేరఁడె యేమిసేతు సుందరులకు నాథుఁడింతదయ దప్పిన నేమగు వామలోచనా. గంధ. 1 81

చ .. కైశికము రేవఁ బ్రభాతశశాంకు మోపవిచ్చిననవహల్ల కాళిఁగయిసేసి .. ఆము. 2. 16

ఉ క్రచ్చఱఁబారిజాత లతికావనదేవత జంభవైరిపై, మచ్చికఁ గూర్పఁగా వవసుమ ప్రకరంబుల వేల్పుశేటిలో, విచ్చిన పైడితామరల వెంబడివచ్చిన కమ్మగాడ్పులన్ మెచ్చులరీతిఁ గోకిలసమీరణ దీవనలిచ్చె నొప్పుగన్. హార. 6 10.

2 చీలు, ఛేదిల్లు.

క. చొచ్చి చతురంగవితతులు, విచ్చునటులు సేయుటయును వివ్వచ్చుఁడు వేవచ్చితల పడినఁ బురికొని, యచ్చట నిరువాఁగునట్ట లాడంబోరెన్ భార భీష్మ 2. 394

క. తరువొకటి పెటికిలాంగల, ధరుఁడుద్ధతిఁ 'బూంచి హాయరథ ద్విపసుభటో, త్కరముల మ్రగ్గింపఁగన, న్నెరవులు విచ్చుటయు మేదినీధరుఁ డలరెన్. హరి. ఉ 3 93.

3 విరియు, విడిపోవు.

సీ సంసారజీమూత సంఘంబు విచ్చునే చక్రిదాస్య ప్రభంజనము లేక .. భాగ 7. స్కం. 172

చ. ఖురముల నేలఁ ద్రవ్వుచు వకుంఠితవాల సమీరణంబులన్, విరవిరఁబోయి మేఘములు విచ్చ విషాణము లొడ్డికొంచు దు, స్తరతరమూర్తియై వృషభదైత్యుఁడు .. భాగ 10. స్కం పూ. 1142

చ. తెలతెలవాఱెఁ దూర్పువలుదిక్కులవిచ్చెఁ దమంబుపతులుం, గలకలఁ బల్కె.. విల్హ. 3 183.

వ. ... జవ్వనంపుఁ గ్రొవ్వునవివ్వటిల్లి మవ్వంపువాతెఱలు విచ్చనవ్వు ... పరిచారికా సహస్రంబును గూఁతునకు నరణంబుగా నిచ్చి మఱియును... మనుచ. 5. 101.

4. నశించు.

http://teluguthesis.com/index.php

శా. తీవ్రతరాంగసంభవ శరశ్రేణీవిదాహవ్యథల్, విష్వం దీరని భక్తితోహృదయమావిర్భూత మోదంబునన్, నవ్వందీఁగయుఁబోలెఁ జూడ్కులోదవన్ నత్కీరుఁడుత్కంఠతన్ కాళ. 3. 180.

5. బ్రద్దలగు, బ్రీలు.

మ ధరఖర్వాటుఁ డొకండు సూర్యకర సంతప్త ప్రథానాంగుఁడై, త్వరతోడం బఱువెత్తి చేరి నిలిచెం దాళద్రుమచ్ఛాయఁద,చ్ఛిరముం దత్ఫల పాతవేగమున విచ్చెన్ శబ్దయోగంబుగాన్. భర్తృ. 1. 85

6. వికలమగు.

క జనులెట్టిది శత్రువిధం,బని చెప్పుదు రట్టిచంద మారయఁగా దు,ర్జనుఁడ వగునీకు వాయెడ, వినుముకలిగె దీనమనసు విచ్చెంగుటిలా భార కర్ణ. 2. 104

7. తెఱచియుండు

ఉ. ఏమఱుపాటఁ జూచినను నేటితటంబున దానకాంతఁబే, రాముదపాకుచందమున హస్తము విచ్చియ యుండువానికిన్ . కాశీ. 7 234.

స క్రి 1 విప్పు, విడఁదీయు

వ. విన్నపంబుచేసి తమతెచ్చిన విధ్వస్తోపకరణంబులు విచ్చిచూపి . ఉ హరి 1 111

వ ... తదలంకార చామరంబులు రెండును విచ్చపుచ్చుకొని ... కళా. 1. 160.

2. విరియఁజేయు, వ్యాపింపఁజేయు.

చ. పతిఁగని .. పీతకా,యతసితదీధితుల్ గల యనద్రిజ విచ్చెమహేశుమీఁద . . కు. సం. 7. 901.

క. ఎఱకలు విచ్చుచుఁదుండము, తెఱచుచు ... భార. ఉద్యో. 3. 301

క అచ్చటనచ్చట నిడుపుగ, విచ్చిన గుసుమాస్త్రశాస్త్ర వేదుల మనముల్, మెచ్చించుఁదెరల మంజిడి, పచ్చడములు చతురశీతి బంధంబుల తోన్ నైష 7. 155

8 తెరచు.

చ వెడవెడఁగన్నుమూయుఁ గనువిచ్చు నగుందల యూఁచు ... పారి. 1. 101.

ఉ. .. ఇంక నా,హారము గమ్మునాకని గుహాసదృశంబగు నోరువిచ్చినన్ ... భా రా. సుం 48.

4 వికసింపఁజేయు

చ అనవిని మోము విచ్చుచు మురాంతకు నిట్లనుఁ గుంతి పాండు నం,దనులకుఁ దండ్రియు న్గురువు దైవము నారయ నీవకావె . భార. ఉద్యో 3 207.

గీ. నవ్వినట్లల్ల విచ్చెఁ, గలయ మూఁతులు కేతకీ గహనతతులు . . ఆము 4 94.

5. చీలుచు, భేదించు

క విత్తము సంసృతి పటలము, ప్రవత్తముకామాది వైరి వర్గంబులనేఁ, డిత్తము చిత్తము హరికిని, జొత్తము నిర్వాణపదము శుభమగు మనకున్. భాగ. 7 249.

వ ఎడయిచ్చిన వజ్రంబును జను మఱగ్రుచ్చి వెనువిచ్చి చనలేక యచ్చటనే యున్నన్ ... దశా. 2 433.

6 విడిచిపెట్టు, త్యజించు

ఉ. సోరణగండ్ల రాఁగొదమ చుక్కలు పట్టసతుల్కవాటముల్, చేరుప ... ప్రొద్దువోఁ,గా రతిడస్సిగాడ్పులకుఁ గాఁదెఱవం జను విచ్చి మేడలన్. ఆము. 2 13

7 విడఁగొట్టు, తొలఁగించు.

సీ పాలిండ్లు గదలంగఁ బసవు బయ్యెద విచ్చి నచలాధిపతి కూర్మియాఁడు బిడ్డ . కాశీ. 2. 52.

విశ. చీలినది, విడిపోయినది, విదారితము.

సీ. ... శ్రోత్రఘచ్ఛటలు విచ్చుగ రచించితి సూక్తినైపుణి జ్ఞాన చింతామణి కృతి .... ఆము. 1. 18.

వి. వికాసము.

సీ సకల సత్త్వపురాణ సారాంశముల హెచ్చు కైవల్యరమచేతికల్వ విచ్చు .... ఘటికా. 1 140.

జ . విచ్చుఁజూఱు, విచ్చిలు, విచ్చుకత్తి, విచ్చుకొను, విచ్చుటాకు, విచ్చునొగ్గ.

విచ్చుకత్తి వి. (విచ్చు+కత్తి) ఒఱ దూసిన కత్తి.

http://teluguthesis.com/index.php

చ. వెలువడి యెప్పుడెప్పుడరి వీరులఁ దాఁకు
దమంచు విచ్చుకత్తుల బెడఁగుం దళత్తళలతోఁ
దనముందట వచ్చుదేవవీరులకును జేయి వీచు
టయు రోసముతోఁ జని దైత్యవీరులం, దలపడి
రా సురాసురులు దార్కొని రుగ్రతరాగ్ర
హంబునన్ ఉ రా 4 290.

మ. మొనకు న్వచ్చిన విచ్చుకత్తులసివే ముస్తీదు
మేల్ రౌతులం, దునుమాడంగను గల్గిపార్శ్వ
మున యందుం గ్రమ్మి నశ్వంబులం, దనబల్లె
మ్మునఁ గ్రుమ్మి క్రమ్మఱుచు వెన్కన్ దార
సిల్ జోదులన్, గని దూరంబు దోలంగఁ
జేయుఁ బటు దోర్గర్వం బఖర్వంబుగన్ కృష్ణ
3 34.

సీ .. విచ్చుకత్తుల వారు వెంటరా నందలంబున
నిబ్బరంబుగాఁ బోవ నిచ్చు . కువల 5 9

విచ్చుకొను స క్రి (విచ్చు + కొను) విప్పుకొను

క. వచ్చినఁ బోడఁ గాంచి పెనల్, విచ్చుకొని కడుం
దలఁకి విసదారిగముల్, విచ్చునొగ్గయి కడ
లకు, విచ్చలవిడిఁ బఱచెఁ గట్లు వీడం బజేకున్
అ. రా. యు 163.

విచ్చుటాకు వి (విచ్చు + ఆకు) 1. కర్ణపత్రము, చెవ్వాకు.

సీ. శ్రీ విచ్చుటాకు చెవ్వాకన వెలయుఁ గర్ణపత్ర
నామంబు ఆం. భా 2. 148

2 విరిసిన యాకు.

సీ. బలితంపు విచ్చుటాకుల దుద్దుఁ గమ్మలు నిద్దంపుఁ
జెక్కుల నీడఁ జూడ క్రీడా 101.

విచ్చునొ(మొ)గ్గ విశ (విచ్చు + మొగ్గ).

1 చెల్లాచెదరైనది

క వచ్చినఁ బోడఁ గాంచి పెనల్, విచ్చుకొని
కడుం దలంకి విసదాలిగముల్, విచ్చునొగ్గయి
కడలకు, విచ్చలవిడిఁ బఱచెఁ గట్లువీడం బజే
కున్. అ. రా. యు. 163

శా. ... విచ్చునొగ్గ విరాలి మొగ్గయగుచున్
విచ్చేసిరయ్యంగనల్ తపతీ. 4 69.

చ... ప్రమదొప్పక యింతయు విప్ప విచ్చు మొగ్గయి
మఱిపానిపోదురు సమస్త దిశాగతులైన యధ్వ
గుల్ ... ఆము. 4. 131.

మ. కరుణం బ్రోచిన మిత్రుఁడేఁగెను గళంకం
బూను చెల్లప్పుడున్, గురువిద్వేషి నిశాచరుండ
మమలోకుల్ నిందగావించు ని, ష్ఠుర శాపుండరు
దేఱఁ గిడ్పఱచునంచున్ విచ్చు మొగ్గచనెన్,
జరితార్థాత్మకళత్ర వృత్తమగుచున్ జక్రద్విజ
వ్రాతముల్ భోజసుతా 5 10.

సీ .. భ్రమచు చేరువులకు విచ్చు మొగ్గ కళా
3. 81

వి 1 విరియుమొగ్గ. 2 చెల్లాచెదరగుట

సీ . ఎలమిఁ బొల్పగు యూథికలకు సంతలకూట
ములకును మఱి విచ్చుమొగ్గలొదవె ఆము
4 123

(పై రెండర్థములకు నిదియే యుదాహరణము)

విచ్చేయు = విజయముచేయు అ. క్రి 1 (పూజ్యులు) వచ్చు

శా. . నిర్వాణదాన క్రియాశీలుండైన పరా
శరాత్మజుఁడు విచ్చేసెం గృపాలోలుఁడై. భార
ఆశ్వ 3 147

శా . వేదవ్యాసమునీశ్వరుండు గరుణన్ విచ్చేసె
నచ్చోటికిన్ .. హరి. ఉ. 9. 17

క. విచ్చేయుము తల్లికడుపు వెడలిముకుందా.
భాగ 10. 101.

2. (పూజ్యులు) వెళ్లు, పోవు

క. ఆసమయంబున రైభ్య మహాసంయమి యేఁగు
దేర నర్ఘ్యాదివిధుల్, చేసి వసున్నృపతి యెటు
విచ్చేసెదవు మునీంద్ర నాకుఁ జెప్పుమటన్నన్.
వరాహ 2 5

మ అడుగన్నిన్ను వరంబు వేగమ యహల్యా
జార విచ్చేయ నా, కుడురాజార్ధవిభూషణుండు
వరమీనున్నాఁడు యుష్మాదృశుల్, బడుఁగు
ల్వాఁఛిత మీ సమర్థులె కాశీ 4 50.

సీ . పరమేశుఁ డతని సద్భక్తికి మదిమెచ్చి కల
లోన నొకనాఁడు గదిసి వరము, తే. వేఁడికొను
మన్న నిరువుర వేఁడె సుతుల, శివుఁడు నిచ్చితి
నంచు విచ్చేసె నంత. ఉ. హరి 4. 7.

3. ప్రవేశించు, చొచ్చు.

http://teluguthesis.com/index.php

తే. రమణి హృదయంబునను మహారాజ నీవు,
గరిమ విచ్చేసియుండిన కారణమున, దీని వక్షో
రుహంబు లాలోన నుండ, నెడము లేకున్న
మరికదా వెడలెవెలికి. నైష. 8. 66.

4 కూర్చుండు.

క. నిచ్చలు లోపలికాంతలు, మచ్చికఁ దన తోడ
నాడుమాటలు నాకున్, ముచ్చటలు సెప్పు
మెల్లన, విచ్చలవిడిఁ దొడల మీఁదవిచ్చేసినృపా
భాగ. 1. 371

ద్వి. ఇంతకంటెను భాగ్య మెయ్యది యనుచు,
సంతసం బొదవ హజారంబు మీఁద, విచ్చేసి
యుండిరి ద్వి. పరమ 2. (చి ని.)

విచ్ఛంద(క)ము సం వి అ పుం. ఈశ్వర గృహ భేదము, అనేకభూమి కలుగు మేడ

విచ్ఛర్దకము సం వి అ పుం.=విచ్ఛందము.

విచ్ఛర్దనము సం వి అ న క్రక్కుట

విచ్ఛర్దితము సం విణ (అ. ఆ. అ.) 1. క్రక్కఁబడినది, బహిష్కరింపఁబడినది 2 అశ్రద్ధ చేయఁబడినది, నిర్లక్ష్యము చేయఁబడినది. 3. విడువఁబడినది, త్యజింపబడినది. 4 చెఱుపఁబడినది. 5. క్షీణింపఁజేయంబడినది.

విచ్ఛాయ వి. రత్నదోష విశేషము.

క. తనజాడ మెరుగు వెలుగును, దనరక మలినంబు
వెలయు దనకాంతవేలు, న్మణి విచ్ఛాయయు
మేదిని, వొనరఁగ విడుచుదురు దీని ధీయుతు
లెన్నన్. రత్నపరీక్ష, 68. ప

(ఈ పద్యమందు గణభంగమును విశ్రమభంగమును గలవు)

విచ్ఛాయము సం. విణ (అ ఆ. అ) పాలిపోయినది, వివర్ణమైనది, కాంతిలేనిది

వి అ పుం. ప్రశస్తమైన కాంతిగల రత్నము.

న. పక్షులగుంపు నీడ.

విచ్ఛిత్తి సం వి ఇ స్త్రీ 1. నఱుకుట, తునియఁజేయుట, పగులఁగొట్టుట చీల్చుట. 2. విభజించుట, వేఱుచేయుట. 3 కనఁబడకపోవుట, లేకపోవుట. 4. ముగియుట, సమాప్తి. 5. రంగులతోఁగాని సుగంధి తైలములతోఁగాని శరీరము పూయుట, మైపూఁత అలఁదుట 6 (ఇల్లు మొ. వాని) హద్దు 7 పద్యపాదమునందలి నిలుపుచోటు, విరతి. 8 వస్త్రములు నగలు సమృద్ధిగా లేకున్నను శరీర సౌందర్యము చేతనే మిక్కిలి యొప్పిదమును దోఁపఁజేసెడి స్త్రీల శృంగార చేష్టా విశేషము.

విచ్ఛిన్నము సం విణ (అ. ఆ అ.) 1. నఱకఁబడినది, ముక్కలు చేయఁబడినది. 2 చీల్పఁబడినది, పగులఁగొట్టఁబడినది,విభజింపఁబడినది 3 నిషేధింపఁబడినది, ఆటంకపఱుపఁబడినది 4 అంతమొందినది, ముగిసినది. 5. చిత్రచిత్రముగాఁ జేయఁబడినది. 6. దాఁచఁబడినది. 7. సుగంధి తైలాదికములతో పూయఁబడినది. 8. వంపఁబడినది 9. కుటిలమైనది.

విచ్ఛురితము సం విం. (అ ఆ. అ) 1. కప్పఁబడినది, ఆచ్ఛాదితము. 2. కాఁపఁబడినది, స్థగితమైనది. 3 పూయఁబడినది, రాచఁబడినది, రుద్దఁబడినది

విచ్ఛేదనము సం. వి. అ. న = విచ్ఛేదము.

విచ్ఛేదము సం. వి అ. పుం 1. ముక్కలుగాఁ జేయుట, నఱుకుట. 2. విభజించుట, వేఱుపఱుచుట 3 పగులగొట్టుట. 4. విఘాతము, ఆటంకము 5 ఆఁగిపోవుట, అంతమగుట 6. తొలఁగించుట, నివారణము. 7. విరోధము, పగ. 8. గ్రంథభాగ విశేషము 9. అవకాశము, తెఱపి, విరామము. 10. వంశపరంపర యొక్క భంగము, వంశమంత మగుట

విచ్ఛేదించు సం. స క్రి. ఖండించు

శా. సేనానిం బదహస్తమస్తములు విచ్ఛేదించి
మోదించినన్ . జై. 6. 141

విచ్యుతము సం విణ (అ ఆ. అ.) 1. భ్రష్టము, జారిపోయినది. 2. భ్రష్టముగాఁ జేయఁబడినది, తొలగింపఁబడినది 3 (మంచి మార్గము మొవాని నుండి) తప్పినది, తొలఁగినది 4. పక్కుకట్టి రాలిపోయినది.

విచ్యుతి సం. వి ఇ. స్త్రీ 1. భ్రష్టమగుట. పడిపోవుట, జాఱుట, విడిపోవుట 2. క్షయము, క్షీణించుట, నాశము 3, (మంచి మార్గము నుండి) తొలఁగిపోవుట. 4. చెడిపోవుట (గర్భ విచ్యుతి మొ)

విజననము సం వి అ న 1 ప్రసవము. 2. ఉత్పత్తి, పుట్టుక.

http://teluguthesis.com/index.php

విజనము సం. విశ (అ ఆ. ఆ) జనులు లేనిది, ఏకాంతమైనది, నిర్జనమైనది

వి. అ. న నిర్జనప్రదేశము, రహస్యస్థలము.

విజన్ముఁడు సం విశ (న్) వి పుం జారజుఁడు, పరపురుషునివలన జన్మించినవాఁడు

విజపిలము సం వి. అ. న బురద, పంకము (హ ది)

వి(ష్కి)జము సం. వి. జ్. పుం 1. పక్షి 2. పాచిక.

విజయ సం. వి ఆ స్త్రీ 1. దుర్గ. 2 దుర్గ యొక్క పరిచారకురాండ్రలో నొకతె. 3. విశ్వామిత్రుఁడు రామునికుపదేశించిన విద్య 4 ఆశ్వయుజ శుక్ల దశమి. 5 గంజాయి చెట్టు. 6 ఉసిరిక చెట్టు 7. వావిలి చెట్టు 8 మంజిష్ట (వృ వి) 9 ఒక జాతి జమ్మి. 10 నెల్లి చెట్టు 11. విజయద్వాదశి, శ్రవణ నక్షత్రముతోఁ గూడిన శుక్లపక్ష ద్వాదశి.

శ్లో, యదాతు శుక్ల ద్వాదశ్యాం, నక్షత్రం శ్రవణం
భవేత్, తదాసాతు మహాపుణ్యా, ద్వాదశీ
విజయాస్మృతా.

విజయం(యము)చేయు మి. ఆ క్రి (విజయము + చేయు.) 1 వచ్చు, విచ్చేయు.

శ్లో. భవేద్విజయ తశ్చేయు,ర్గతా కర్తృ ప్రపూజనే,
మోరభుఁడో భవేద్బిందుర్వాత దఁతస్యవేం
విచా. (చి ని)

క. పాయక పెక్కుతపంబులు, సేయు తపోనిధుల
కైనఁ జేర నశక్యం, బీయరద మెక్కి విజయం,
చేయుము జగతీశ తడవు సేయక యనినన్
విశ్ర 2 79

మ. అజరుద్రుల్గని పోరు చూచుటకొ యీ
యాదాయ మాశించియో, విజయం చేసితి
రయ్య మీరిచటికిన్ వేవేగ విద్వన్మణీ .. కళు
5. 165.

క విను డీఁదగుసంబంధవు, తెనయికఁగని మోచి
తెచ్చి యిచ్చెననరె చు,ల్కని నరులుగాన మా
పుర,మునకు న్విజయంబు సేయఁ బుత్తిక
నిత్తున్. ఆము. 7 55.

2. పోవు, అరుగు

క. మసలితిరి విచిత్రకథా, రసవృత్తిం దడ
వెఱుంగ రాక యనుష్ఠా,నసమయము య్యె నభో
మ,ధ్య సమీపంబునకుఁ దరణి యరదము వచ్చెన్,
మ విజయం చేయుఁడు నావుడు న్మునులు ....
నిర్వ 7 135.

వ అని వినుతించి గరత్మంతుండు దేవా యేను నీ
తలంపులోనివాఁడ . ఇదె యాయితం
బై తినెక్కు మెక్కడ విజయం చేసెద వక్కడ
నడిచెద ననిన హరి ఉ 8 64

సీ ఆత్మ పట్టణమున కతివఁ దోడ్కొని విజయంబు
చేసెను మహోహర్ష మొప్ప ... ఆము. 7. 71

విజయంతుఁడు సం వి అ. పుం ఇంద్రుఁడు. (చూ. వైజయంతము)

విజయకుంజరము సం వి అ పుం పట్టపుటేనుఁగు, రాజు అధిష్ఠించెడి యేనుగు, యుద్ధమున నుపయోగపడెడి యేనుఁగు.

విజయచ్ఛందము సం వి అ పుం ఏనూఱు పేటలు గల హారము.

విజయడిండిమము సం వి అ. పుం ఢక్క, ఒక విధమగు చర్మవాద్యము (ఇట్లే విజయమర్దలము మొ)

విజయదశమి సం వి ఈ స్త్రీ ఆశ్వయుజమాసశుక్లపక్షదశమి

విజయము సం వి అ పుం 1 జయించుట, గెలుచుట 2 జయము, గెలుపు 3 దేవతా విమానము, దివ్యరథము. 4 ప్రభవాది సంవత్సరములలో నొకానొకటి

విజయసప్తమి సం వి ఈ స్త్రీ ఆదిత్యవారమున వచ్చిన శుక్లపక్ష సప్తమి.

విజయసిద్ధి సం వి ఇ స్త్రీ గెలుపునొందుట.

విజయి సం వి న్ పుం జయశీలుఁడు, గెలుపునొందినవాఁడు

విజయించు సం స క్రి గెలుచు

ద్వి వెసఁ గౌరవుల నేను విజయింప లేమి, వసు
ధేశుఁ డేల యెవ్వరు నెఱుంగుదురు .. ద్వి.
భార. విరా 4. 82 పా

విజయుఁడు సం వి అ పుం 1 అర్జునుఁడు 2 యముఁడు 3 విష్ణుని ద్వారపాలకులలో నొకఁడు

విజయేశుఁడు సం వి అ పుం శివుఁడు.

విజయోత్సవము సం. వి. అ పుం విజయదశమి నాఁడు దుర్గాప్రీతికై చేసెడి యుత్సవము.

http://teluguthesis.com/index.php

విజరము సం విణ (అ ఆ అ) ముదిమి లేనిది 1. ప్రాయమున నున్నది. 2 నూతనము, అభినవము.
వి అ. న (ఆకు మొ వాని) కాఁడ.

విజల్పము సం. వి అ పుం 1 ప్రేలుట, వదరు, వ్యర్థసంభాషణము. 2. మాట, సంభాషణము 3. కోపవాక్యము

విజల్పితము సం విణ (అ ఆ అ) 1. పలుకఁబడినది, చెప్పఁబడినది 2. ప్రేలఁబడినది, వదరఁబడినది.

విజాత సం వి ఆ స్త్రీ పిల్లలఁ గన్న స్త్రీ

విజాతి సం వి ఇ స్త్రీ. 1 భిన్నజాతి, వేరుజాతి. 2. మాఱురకము, వేఱువిధము

విజాతీయము సం. విణ (అ. ఆ అ.) 1 భిన్నజాతులకు సంబంధించినది, వేర్వేఱు విధములు గలది 2 భిన్నజాతికి (వర్ణమునకు) సంబంధించినది 3. సంకరజాతికి సంబంధించినది

విజాతీయుఁడు సం విణ. (అ ఆ. అ) వేఱుజాతికిఁ (వర్ణమునకు) జెందినవాఁడు, అన్యజాతివాఁడు, భిన్న ధర్మావలంబి.

విజాతుఁడు సం విణ (అ ఆ. అ) 1 నీచముగాఁ బుట్టినవాఁడు, పరపురుషునివలనఁ బుట్టినవాఁడు జారజుఁడు. (వాచ) 2. పుట్టినవాఁడు. 3. రూపాంతరము నొందిన వాఁడు.

విజానత్ సం విణ. (త్) = విజ్ఞుఁడు (దీనికి తెలుగున వ్యస్తప్రయోగము లేదు సమాస పూర్వపదముగానే ప్రయుక్తము)

విజిగీష సం. వి ఆ. స్త్రీ 1 జయింపవలె ననెడి యిచ్ఛ. 2 స్పర్థ, పోటీ, ఒకనిని మించవలెననెడి యిచ్ఛ 3 పొట్ట పోసికొనుటకై నింద్యమైన కృత్యమునఁ బ్రవర్తించుట (వాచ.)

విజిగీషువు సం. విణ (ఉ) 1 జయించవలెనని కోరువాఁడు, జయాభిలాషి 2 ఒకనిని మించవలెననెడి కోరిక కలవాఁడు 3 పొట్ట పోసికొనుటకై నింద్యమైన కృత్యమునఁ బ్రవర్తించువాఁడు
వి. ఉ. పుం 1 వీరుఁడు, యోధుఁడు 2 ప్రతిస్పర్థి, ఎదిరివాఁడు, శత్రువు.

విజిత సం. వి ఋ పుం. 1. నిర్ణయించువాఁడు. 2. భాగస్వామి, వాటాదారు.

విజితాత్ముఁడు సం విణ. (న్) తన్నుఁ దాను లోఁబఱుచుకొనినవాఁడు, తన యాత్మను స్వాధీనపఱుచుకొన్నవాఁడు

విజితి సం వి ఈ స్త్రీ విజయము, గెలుపు

విజితుఁడు సం విణ (అ ఆ అ) జయింపఁబడినవాఁడు, లోఁబఱుచుకొనఁబడినవాఁడు.

విజిన(ల)ము సం వి అ పుం న. సరసవ్యంజనము. పలుచని పులుసు

విజిహ్మము సం విణ (అ ఆ అ) మిక్కిలి కుటిలమైనది, మిగుల వంకరయైనది

విజిహ్ముఁడు సం విణ (అ ఆ అ.) మిక్కిలి కుటిలుఁడు, మర్యాద లేనివాఁడు, ఆర్జవ హీనుఁడు.

విజులము సం వి అ పుం. బూరుగుచెట్టు ("శాల్మలీ కందము" అని రా ని)

విజృంభణము సం వి. అ న 1. ఆవులించుట, ఆవులింత, జృంభ 2. (పుష్పము) విరియుట, వికసించుట 3 ప్రదర్శించుట, కనఁబఱుచుట, 4 వ్యాపించుట, వ్యాపనము. 5 వినోదము శృంగారక్రీడ

విజృంభించు సం అ క్రి 1. చెలరేఁగు.

వ ఇవ్విధంబున నమ్మహాదేవిచేత నిజసైన్యంబు
నిరవశేషంబైన విజృంభించి యమ్మహిషా
సురేంద్రుండు .. తదీయగణంబుమీఁదఁ గవిసి.
మార్కం 6 104.

2. వికసించు. (శ ర)

విజృంభితము సం విణ (అ, ఆ అ) 1 ఆవులించినది 2 వికసించినది, విరిసినది 3. ప్రదర్శింపఁబడినది, కనఁబఱుపఁబడినది 4. గోచరమైనది, కనఁబడినది 5 విహరించినది
వి అ. న 1 ఆట, వినోదము 2 ఇచ్ఛ, కోరిక. 3. ప్రదర్శనము, కనఁబఱుచుట 4. కృత్యము పని. 5 ఫలితము

విజ్జన(ల)ము = విజినము సం వి అ న 1. వ్యంజన విశేషము, పలుచని పులుసు మొదలైనవి 2 బాణము.

http://teluguthesis.com/index.php

విజ్జు వి. తన్నుకొనుటయం దగుధ్వని కనుకరణము

సీ. .. చంపకప్రసవవాసన సోఁకి తొలఁదేఁటి కూలి విజ్జునఁ దన్నికొనియె నేని . . పి శకుం. 3. 190.

సీ. ... పల్యాణములఁ గ్రిందఁ బడినరాహుత్తులఁ గూలి విజ్జునఁ దన్నుకొనెడి హరులు జై. భా. 5 192.

సీ. తే విజ్జువిజ్జునఁ దన్నంగ విడువ రెలమిఁ, గఱకు టంఘ్రిల నిఱికించి గజ్జెగదల, గఱికె నెఱినెఱికో లెమ్మకయును విఱుగ, విఱిచె వడిఁ గైజ వౌళ పెద్దవేసడంబు మనుచ. 4. 86

అ క్రి వ్యాపించు, అలముకొను.

సీ కిసలయంబులతోడఁ గెంగేలు దడఁబెట్టి విరులపై నఖకాంతి విజ్జరాల్చి ... ఉ హరి. 5.50.

విజ్జులము సం. వి అ న దాల్చినచెక్క, లవంగపట్ట.

విజ్జులిక సం వి అ స్త్రీ చీకురువాయి, ఒకజాతి గబ్బిలము (రా ని)

విజ్జోడు విశే (వీడు+జోడు,) 1 జోడుకానిది, సరిరానిది

సీ శ్రుతులు విజ్జోడైనచోఁ దంత్రి బిగువుగాఁ బీడించు గిటగిట బిరుడఁద్రిప్పు ... వైజ. 1. 118

సీ మారేడుబుట్టలో మంత్రాక్షతంబులు పదముల విజ్జోడు పాదరక్షలు .. శుక. 2. 442.

2. ఎడఁబాటు పొందినది

శా. చూడంజాలక మిత్రబాంధవుల విజ్జోడై చనం జేయవో ... కవిరా. 3 131.

(చంద్రోపాలంభనము)

విజ్జోడు(ప)వడు అ క్రి. (విజ్జోడు+పడు) భేదిల్లు, భేదపడు

సీ . శారదావదన ప్రతిబింబాది నామకర్మ, కల్పనాకేళిప్రకార మాత్రములైన యన్నదాఖ్యానక్రియాదికముల.

గీ తోడ నెందు నొకింత విజ్జోడువడక, సమమగుట యెట్లో యను విచారము గలిగియు. కళా. 5. 86.

సీ విజ్జోడుపడ నిడ్డ వెంట్రుకజందెంబు వలిగుబ్బ పాలిండ్ల కెలఁకు లొరయ ... క్రీడా, 1. 101.

విజ్ఞప్తము సం విశే (అ. ఆ. అ) 1. గౌరవముతోఁ దెలుపుకొనఁబడినది, మనవిచేసికొనఁబడినది 2. తెలుపఁబడినది

విజ్ఞప్తి సం వి ఇ స్త్రీ. 1 విన్నపము, మనవి, గౌరవముతోఁ దెలుపుకొనుట, ప్రార్థన 2 ప్రకటన, ప్రచురణము. (ఆ ని.)

విజ్ఞాతము సం. విశే (అ ఆ అ) 1 తెలియఁబడినది, గ్రహింపఁబడినది 2 ప్రఖ్యాతమైనది, ప్రసిద్ధికెక్కినది.

విజ్ఞానము సం, వి. అ న. 1 జ్ఞానము, తెలివి, గ్రహణశక్తి 2 ప్రజ్ఞ, సూక్ష్మభేదములను దెలిసికొను బుద్ధి. 3 నైపుణ్యము, నేర్పు 4 లౌకికజ్ఞానము, లోకానుభవమువలనఁ గలిగిన తెలివి (జ్ఞానము=బ్రహ్మజ్ఞానము విజ్ఞానము=తద్వ్యతిరేకజ్ఞానము.) 5. ఉద్యోగము, పని, వ్యాపారము (మే ని.) 6 సంగీతము 7 చతుర్దశవిద్యల జ్ఞానము. 8. (బౌద్ధమతమున) ఆత్మరూపజ్ఞానము

విజ్ఞానస్కంధము సం వి. అ పుం. బౌద్ధమతము నందలి పంచస్కంధములలో నొకటి (స్కంధములు: రూపస్కంధము, విజ్ఞానస్కంధము, వేదనాస్కంధము, సంజ్ఞాస్కంధము, సంస్కారస్కంధము అని యైదు.)

విజ్ఞానికుఁడు సం విశే (అ ఆ అ)=విజ్ఞుఁడు.

విజ్ఞానేశ్వరుఁడు సం వి అ పుం యాజ్ఞవల్క్యస్మృతికి మితాక్షరి యనువ్యాఖ్య రచించిన యతి.

విజ్ఞాపకుఁడు సం. వి. అ. పుం 1 విజ్ఞాపన చేయువాఁడు, తెలుపుకొనువాఁడు 2. బోధకుఁడు, ఉపాధ్యాయుఁడు.

విజ్ఞాపన సం వి. అ స్త్రీ 1. మనవి, విన్నపము, ప్రార్థన. 2 తెలుపుట, తెలియఁజేయుట 3 బోధించుట

విజ్ఞాపనము సం వి. అ న = విజ్ఞాపన

విజ్ఞాపించు సం స క్రి విన్నవించు.

వ కంపాపరాధంబుల ననురోధింపక తదుత్తరక్రియలకు ననుమతింపవలయునని విజ్ఞాపింపు మనిన ... హరి. పూ. 9. 169.

మే ... కళ్యాణి నాకూర్మినందన నీ నాత్మఁ
దలంచి దేవరకు విజ్ఞాపింప నేతెంచితిన్ వరా.
6 34.

విజ్ఞాపితము సం విశ (అ అ అ) 1. మనవి చేయఁబడినది, గౌరవముతోఁ దెలుపఁబడినది 2 ప్రార్థింపఁబడినది. 3. తెలుపఁబడినది 4 బోధింపఁబడినది. [illegible]చేయఁబడినది

విజ్ఞాప్యము సం విశ (అ అ అ) మనవిచేయదగినది, విన్నవింపఁదగినది

వి అ న మనవి, విన్నపము ప్రార్థన.

విజ్ఞుఁడు సం విశ (అ. అ అ) 1 తెలిసినవాఁడు. చదువరి. 2 నేర్పరి, పనివాఁడు

వి. అ. పుం విద్వాంసుఁడు, పండితుఁడు

విజ్వరుఁడు సం విశ (అ అ. అ) 1 జ్వరములేనివాఁడు 2 సంతాపము లేనివాఁడు.

విటంక(క)ము సం వి అ పుం న 1 పావురపు గూఁడు, కపోతపాలిక 2. పర్వత శిఖరము, కొండకొన.

విటంకితము సం విశ (అ అ అ) గుర్తుపెట్టఁబడినది, ముద్రవేయఁబడినది

విటకత్తె మి వి వ్యభిచారిణి, వలపుకత్తె

గీ విటునివలెహరి సొగసుగ వేస మెనగఁ,
దాల్చి విటకత్తెవలె నుండుతరుణిఁగూడి, పాదు
కల మెట్టికొంచు వాప్రథితయఙ్ఞ, వాటఁ
దేరంగ జూచుచు వచ్చుచుండె వేం మా
1 136.

విటకాఁడు మి వి. విటుఁడు.

గీ తనదుప్రాయంబు నెఱి చక్కఁదనముఁ దానె,
కాంచి విటకానిపొంచు కేకారి పొరలుఁ, బట్టఁ
జాలని తమిదొట్టి గుట్టువిడక, హాళికుని కోడ
లౌరౌర జాళితోఁడ ఉ. హరిశ్చ 4 18.

విటకాని మౌనిశయ్యం, దటుకునఁ గూర్చుండఁ
బెట్టి తరుణీమణి చెంగట నుండె హారమౌక్తిక,
ఘటితంబగు కుందనంపు గద్దియ మీదన్ మరా
107.

సీ. విట నామధేయమౌ విటకాఁడు వేడుక కాఁడు
బోటాఁగు నమ్పుకాఁడు లంజె,కాఁడనఁగ ...
అం. భా. 2. 116.

విటతటమార్చు స క్రి (విటతటము+ఆర్చు),
1 తాఱుమాఱుచేయు
ద్వి విద్వేషవాదుల విటతట మార్చి బస పు.
6 193 పొ. 21 పం.
2 తుత్తుమురుచేయు
ద్వి వెస జైనప్రతిమల విటతట మార్చి, వసదు
లన్నియు వ్రచ్చి వైపించెఁగాదె .. బస పు.
3 101 పం

విటతాటనము＝వీటతాటనము విశ తాఱుమాఱు, వ్యత్యాసము

సీ మండితధ్వజదండమండలంబులఁ గిట్టి విట తాటనంబుగా విఱిచి విఱిచి . భార. విరా
5. 56

వ విటతాటనంబులగు హేమకుంభంబులును ఉ. హరి 1 53

సీ ఒక్కొక్కరథముతో నొక్కొక్క రథమున
విటతాటనంబుగా విఱుఁగఁగొట్టి . మొ రా.
మం 141.

విటతా(త)టమాడు స క్రి (విటతటము+ఆడు)
1 తాఱుమాఱుచేయు
ద్వి వివిధాన్యసమయుల విటతాటమాడు ...
పండితా వాద 205, పొ 10 పం.
2 తుత్తుమురు చేయు
ద్వి. వెస జిన ప్రతిమల విటతాటమాడి, యెసఁగు
నాఁడీ జైను లెక్కడఁ జనిరి ... పండితా
వాద 200 పొ

విటతా(త)టము విశ తాఱుమాఱు, వ్యత్యస్తము.

ద్వి. అమరారులను నీరసావనీజములఁ, దమకించి
తా విటతాటంబు సేయు, నని దరిగొను విల
యానిలుపగిదిఁ, దనరు విట్టూర్పులఁ దఱుచైన
దాని రం రా యు. 333· పొ 29 పం

క. పుట మెగసి తాళవృతము, చటులోద్ధతిఁబూని
పెఱికి సారథి ననిన్, విటతటముగఁ బడ
వైచెను. బటుభుజసత్వంబు మెఱయఁ బవనజుఁ
డల్కన్ మై. 3 82

ద్వి కర్మేంద్రియంబులు కమకని పాఱె, వికృతు
లాఱును లోన విటతాటమయ్యె, నికృతి
సత్కృతి మతి నిందానమత్వ, మంతఃకరణముల
కమమతంబయ్యె ప్రభులిం. 4. 137. ఛా.
9. వం.

http://teluguthesis.com/index.php

వి తుత్తుమురు.

వ. చక్రకుంతపట్టస ప్రాసకోదండ గదాదండ శూలాది సాధనంబులు విటతాటంబులు చేసియు ... వి. పు 8 59

గీ కీలు కీలుకు విఱుచుట గేరును విట, తాట మనఁగాను ... ఆం. భా 3. 39

జ విటతటమార్చు, విటతాటమాడు

విటపము సం. వి అ పుం. 1 కొమ్మ, శాఖ. 2. ఆకులు, చివుళ్లు మున్నగు వానిగుంపు, జొంపము. 3. నూతనాంకురము, కొత్త మొలక 4. గుంపు, తోఁపు 5. వ్యాప్తి, వ్యాపనము, విస్తరించుట. 6. స్తంబము, కాడ 7. పల్లవము, చివురు. (వాచ.) 8 ముష్కవంక్షణాంతరస్థానము, అండములకు గజ్జకు మధ్యప్రదేశము. (వాచ)

విటపి సం. వి న్. పుం. 1. వృక్షము, చెట్టు 2 మఱ్ఱిచెట్టు, వటవృక్షము

విటపిమృగము సం వి అ పుం. శాఖా మృగము, క్రోఁతి

విటమాక్షికము సం. వి. అ. న. ధాతుభేదము, ఒక విధమగు ఖనిజము.

విటము సం. వి అ పుం 1 ఎలుక 2, ఖదిరము, చండ్రచెట్టు 3 నారింజచెట్టు 4. చిగురుఁగొమ్మ, 5 ఖనిజ లవణము, జాతియుప్పు.

విటరాయఁడు వి. విటశ్రేష్ఠుఁడు

క పటుతరమగు మద్వీణా,స్ఫుట మధురరవంబు
చెవుల సోఁకిన మాత్రన్, విటరాయఁడైనగానీ,
ఘటదాసుఁడు గాఁడె యొక్క ఘడియట
లోనన్ రుక్మాం 2 126. (శ. ర.)

విటలవణము సం. వి అ. న. ఖనిజలవణము, జాతియుప్పు.

(ఇది మందుల కుపయోగపడును.)

విటి సం. వి. ఇ. ఈ స్త్రీ. పీతచందనము, పచ్చగంధము.

విటుఁడు సం వి అ పుం 1. పల్లవుఁడు, మిండఁడు, జారుఁడు. 2. విషయాసక్తుఁడగు మనుష్యుఁడు. 3. శృంగారనాయకుని యనుచరుఁడు.

(సంగీత సాహిత్య కవిత్వ శిల్పాదులయందు నేర్పరియైన యీతఁడు నాటకముల యందు విదూషకుని వలె నుపయోగించును.)

4. శఠుఁడు, దుర్మార్గుఁడు.

విటుకు వి విలాసము. (చి. ని)

చూ. విటుకులాఁడి

విటుకులాఁడి వి (విటుకులు + ఆఁడి) విటురాలు, కులుకులాఁడి.

క అని చిలుక తేనియలు బో,రని యెదు జడివాన
వెలిసినటువలెఁ బలుకన్, తనయంతనె తా
నిల్చిన, విని కోమటి విటుకులాఁడి వెనవిట్లని
యెన్ శుక 2. 29.

("చిటుకులాఁడి" అని ముద్రి. పా)

విట్కారిక సం వి ఆ. స్త్రీ పక్షివిశేషము, ఒకజాతి పక్షి.

విట్ఖదిరము సం. వి. అ. పుం. వృక్షవిశేషము, వెలితుమ్మ. (వృ. వి)

విట్చరము సం వి అ. పుం. మలభక్షకము, ఊరఁబంది.

విట్ట(ఠ్ఠ)లుఁడు సం. వి. అ పుం పండరపురమున వెలసిన విష్ణుదేవుని యర్చామూర్తి.

విట్టు సం వి ష్. స్త్రీ 1 మలము, పురీషము. 2 వ్యాప్తి,విస్తృతి 3. కన్యక.

విట్పణ్యము సం వి. అ న సరకు, వాణిజ్యసామాగ్రి, సామాను.

విట్పతి సం వి ఇ. పుం 1 ప్రజానాయకుడు, రాజు. 2 అల్లుడు 3 పెద్ద వర్తకుఁడు, పెద్ద బేహారి

విట్సంగము సం. వి. అ పుం (విష్ + సంగము) మలబంధము, విరేచనబంధము

విట్సారిక సం వి ఆ స్త్రీ పక్షివిశేషము, పీతిగోరువంక.

విడంగము సం విశ (అ ఆ. అ.) నిపుణము, నేర్పుగలది

వి అ న కడుపులోని క్రిములను బోఁగొట్టుట కుపయోగించెడి యొకయోషధి, వాయు విడంగము

విడంబన సం. వి ఆ. స్త్రీ 1. అనుకరణము. 2 మాఱువేషము, కపటవేషము 3. వంచన, మోసము 4. వ్యసనపెట్టుట, దుఃఖపెట్టుట 5 బాధించుట. 6 ఆశాభంగము గలిగించుట 7. పరిహసించుట, పరిహాసము, వెక్కిరింత 8 తిరస్కరించుట, తిరస్కారము. (వా చ.)

http://teluguthesis.com/index.php

విడంబనము సం వి అ న. = విడంబన.

విడంబము సం. వి. అ పుం. 1. అనుకరణము. 2 బాధించుట, ఉపద్రవముచేయుట

విడంబించు సం స క్రి. 1 పోలు, అనుకరించు.

వ. ... వికచారవిందదీర్ఘికల విడంబించు రావులును . భార. విరా 3 236.

సీ. బాలార్కబింబ ప్రభాడంబరంబు విడంబించు పీతాంబరంబుతోడ .. వరాహ 1. 57.

2. మోసపుచ్చు (శ ర)

3 వంచించు.

మ. తరుణీచిత్తము భూసురోత్తముని మీఁదం జేర్చి లజ్జాతిరస్కరణీ గుప్తముగా నొనర్చి యుటు లేకాంతంబు దుర్దాంతదుర్భరచింతం బడఁ బంతమమ్మ మును వాక్ప్రౌఢిన్ విడంబింతుగా . విక్ర. 1 131

అ క్రి. అతిశయించు

క ... గోవర్ధనాద్రిఁ దొల్లిఁటి, రావుననిడి మహిమతో విడంబించుటయున్ వి పు 7 254

విడంబితము సం. విశే (అ. ఆ అ) 1 అనుకరింపఁబడినది. 2. పరిహసింపఁబడినది, ఎగతాళి చేయఁబడినది. 3. మోసపుచ్చఁబడినది, వంచింపఁబడినది 4. విసిగింపఁబడినది 5 భంగపఱుపఁబడినది, విఫలముగాఁ జేయఁబడినది 6 అధమము, నీచమైనది

వి. అ న పరిహాసపాత్రము

విడఁగొట్టు స క్రి (విడన్+కొట్టు) విడిచిపెట్టు, పరిత్యజించు

క. చిలుకలు కమ్మఁదెమ్మెరలు శీతమయూఖుఁడుఁ దేఁటులాదిగాఁ, గలవనవిల్తుసాధననికాయము లేలము పట్టులంగనా, కుల మటుగాన దాని విడఁగొట్టక తృట్టెకదొట్ట వీత రాగుల మని విఱ్ఱవీఁగెదరు కొందఱుబోడలు నానగండలై పాండు. 1. 182.

విడఁజిమ్ము స క్రి (విడన్+చిమ్ము) విడుచు.

సీ. పీని నెట్టులనైన విడఁజిమ్మిపోతోడ వంటి నాయకులను ... చెన్న. 1. 136.

విడఁదన్ను స. క్రి. (విడన్+తన్ను) విడఁగొట్టు, పోఁగొట్టు.

సీ. దుర్వాసనల బెట్టు దొసఁగులు విడఁదన్ని యధ్యాత్మవాసన నలరుటొకటి . పాండు. 2. 85.

విడఁద్రొక్కు స క్రి (విడన్+త్రొక్కు) విడివడఁజేయు, విడుచు (శ ర)

విడఁద్రోచు స క్రి. (విడన్+త్రోచు) పరిత్యజించు. విడనాఁడు

చ పడఁబడఁ బాఱుచున్ వడఁకుపట్టిన తల్లిని దండ్రి నేల లో, వెడలనితమ్ముఁ గుఱ్ఱల నవీవకులాంగన నోరులేని యా, తొడుకులబంటుఁ బైదవిడఁద్రోవక ప్రోవఁగ నెందునీక పాల్పడినది కర్ణునోఁదలనె భారతసంహిత నిల్పుచాడ్పువన్ పాండు. 2 38.

విడఁబడు అ క్రి (విడన్+పడు) విడువబడు.

ఆ. . విడఁబడె ననఁగను, దనరు విడువఁ బడియె ననుటకభవ . . ఆం భా 3 116.

విడఁబాఱు అ క్రి (విడన్+పాఱు) విడివడు, విడు

ద్వి విడువిడుమని చెయ్యి విడఁబాఱఁ దిగిచి, వెడమతి తనపాలి విధిఁ ద్రిప్పఁబోవ ... నవ 1. 59 పొ 18. పం

ఉ .. మించునొయారమున్ గులుకు నెన్నడయున్ విడఁబాఱుకొప్పు నొక్కించుక జాఱు పయ్యెదయు నిట్టటుఁదూలెడు హారముల్ మిటారించుకుచంబులున్ జలదరించు వలగ్నముఁ గొల్పుమీఱఁగన్. కళా 2 17.

విడఁబుచ్చు స క్రి (విడన్+పుచ్చు) విడుచు

ద్వి వీటిడిమాటలు విడఁబుచ్చి యనిన బస పు 193. పొ 2 పం (ప్రాఁతప్రతి)

విడనాడు స క్రి (విడన్+ఆడు) 1 విడుచు, త్యజించు

ద్వి. అంతట నృపతి భార్యను విడనాడి చింతించుచును గద్దె జేరికూర్చుండి ... ద్వి సారంగ. 480. (బ్రౌ. ని.)

చ. ... అఖిలభోగముల న్విడనాడి సత్క్రియా, నిరతిని బ్రహ్మచర్యసరణి న్మహనీయ తపోమహత్త్వముం, గొరసినయట్టియిట్టి మునిపుంగవు భావ మెఱుంగవేమియున్. విప్ర. 2. 77.

http://teluguthesis.com/index.php

సీ. గీ చిలువ సొమ్ములు విడనాడిచెలువు మెఱయ, లలిత నవరత్నభూషణంబులు ధరించి ... జాహ్నవి 1. 131.

2 పోఁగొట్టు

సీ. గీ. ఉచితబంధానుబంధత నుండియుండి, ననఁగిపుంభావరీతుల ననఁగిపెనఁగ, దపసికిని నేర్పియతని మౌగ్ధ్యంబునెల్ల, రమణి విడనాడె నతను ప్రౌఢిమ చెలంగ. విప్ర 3 90.

ఉ ఆ నెల దోఁటకేగిన విధంబు మునిం గమఁ గొన్నచందమున్, వానికిఁ గాఁగఁ బన్నిదము వైచినమాటయు బేలువెట్టి య,మ్మౌనిని దోడి తెచ్చిన క్రమంబుఁదమిన్ మొగమాటయొక్క యిం,తైననులేక తల్లి విడనాడినచందముఁ జెప్పి వెండియున్ విప్ర 5 47.

విడము నం వి అ న. ఒక విధమయిన ఉప్పు.

విడవలి వి (నం. వీరణం) అవురు, వీరతరము (వ్య వి) (శ. ర, బ్రౌ)

విడాల(క)ము నం వి. అ పుం.=బిడాలము

విడి విశే 1. ఎఱ్ఱనిది, అరుణము

క. మలయానిలంబు సోఁకినఁ, జలిమిరి సొగయించి భూమిజంబులయొడళుల్, పులకించినట్లు విడిగుము, రులుగొని యీరికలు గడుమురువుగా నెగనెన్. కు సం. 9 294

సీ. ... గీ అక్కుఁ జేరిచి చేన్నిచ్చి చొక్కటంపు, గెంపు విడికెంపు జంపున సొంపునింపు, జాతిమగజాల తొట్లహార్షమునఁ బెట్టి, రమణదాదులు పెనుప నారాచెపట్టె. చంద్రాం 2 3.

1. స్వచ్ఛము, నిర్మలము

గీ కళుకువిడికెంపు రవలచెక్కడపుమేడ, వలపట . దశా 4 102

సీ .. సిగపొందుగ నమర్చి చిన్నారివిడికెంపుతాయెతుల్ చుట్టి కుల్లాయివెట్టి ... శుక. 1. 116.

సీ. ... విడి కెంపుగమపింపు పెదవితోడ ... రాధికా. 1. 9.

ద్వి విడి రత్నములనొప్పు వేలి ముద్రికలు .... ద్వి. శ. పా. 1. 185. వం. (బ్రౌ పా.)

3. ప్రకాశమానము.

ఉ. లీలఁ బళిందుఁ డొక్కఁడు కళిందసుతోర్మి సరోజనీదళాం,తోలితశోకరేఖ తన తోరపు వల్లని దీర్ఘబాహుపై, హాలహలంబపోలె విడియత్తెమునం దల యెత్తిచూచుబల్, సాళువమున్ వడిం జను శశంబు పయి న్విడిచెన్ మహోద్ధతిన్ మనుచ 4 56.

4 విడిపోయిన.

సీ .. విడికచ్చతో నుండు విడువకెపుడు కాశీ 6. 46.

5 ప్రత్యేకమైనది.

సీ విడిమేనులుగ నిల్చి వినువాఁక నీరాడు పన్నగాంగనలను బట్టి పట్టి సత్యభామా 2 29

(విడిమేనులు=దిగంబర దేహములు)

వ. ఒక విడిది పంతరించి విడియైదువలచుట్టరికంబు పొంకించి సత్యభామా 4. 35

(విడియైదువలు=లంజెలు)

క. నోరెఱుఁగని మేకములకై, బారెడుకైదువయుఁ బట్టఁ బాడియె యముచున్, దూఱున్నము విడికేలున, దూరు న్మోకమున్న పాదయదూరుండగుచున్ చంద్రాం 2. 49

(విడికేలు=వట్టిచేయి, ఆయుధములేనిచేయి)

సీ. విడిగాలశౌరి తత్తడివెన్క వే తెంచె నగతులఁ జేఁబూని చారుచంద్రుఁడు . చంద్ర 5. 127

(విడికాలు=వట్టికాలు, పాదరక్షలు లేనికాలు)

6. విడువఁదగినది

ఉదా విడికథ. (శ. ర)

7 పనినుండి విడిచినది

ఉదా విడికోడె (శ. ర)

వి. 1 కెంపు కాంతి

సీ పద్మరాగాభిధ వరగుఁ గెంపన .. తత్కాంతి విడియనఁ దనరుచుండు ఆం భా 2 278.

2 స్వచ్ఛత, నైర్మల్యము

క. విడిగల మానికముం బు,త్తడితోడం గూర్చినట్లు ... వేం. పంచ. 3. 267.

రగడ. దొరయ నొక వరిపాటి దొరలకు దొరకవి విడికెంపు మిన్నలు ... శుక. 1. 222. 10. వం.

8. (శ. శ. విడి.) విసర్జనము, విడుచుట.

సీ. ఉజ్జనమనఁగను మజ్జింపనఁగను విడియన విడువన విడుదలయన ... అలరు విసర్జ నాహ్వయము ... ఆం. భా. 2. 178.

4. తడవ

గీ. శిఖలు వీడఁగ ముఖములు శేగురింపఁ, గటము లదరంగ నొక్క విడిఁగాటులాడి, యొండొరుల మీఁద శాపంబు లుగ్గడించి, హస్తములయందు సలిలంబు లందుకొనిరి. భీమ 4. 184

5. రీతి, విధము (రకము)

తే గీ. చెవుల నెలరాల కామాకు లవటసీమ, సన్నవిడి గొడరుద్రాక్షసరము లమర ... సారంగ 3 180.

గీ. జిలజిలను సన్నవిడిగఁ బట్టెలను దీర్చి, దుడుము మగజాల మెలకువ తొలపు బొబ్బ, మెకము వెమ్మోము దనమున మించు గద్దె, సరిగఁ గూర్చుండుమని పోరి సురవరుండు. పార్వ 2 116

6. ప్రత్తి కాయలోని జీడ

గీ నింగి యనియెడి ప్రత్తి చేనికిని రక్త, బలియుడి రనంగ నెఱ సంజె తొలుత నమరఁ, దఱుచుగా దాన విఱిసిన మెఱుఁగుఁ బ్రత్తి, విల్లనాఁ జుక్క లెంతయు మల్లసిల్లె. కళా 8. 12.

క్రి విశ ఒంటరిగా, విడిగా

క ఆసమయంబున భిక్షుని, వేసమున దశాననుండు విడిచను దేరన్, భూసుత పూజయొనర్చి సుఖాసన మిడి మధుర ఫలము లర్పించి తగన్. అధ్యా అర 80 పా.

జ విడిగోలు, విడిదేఱు, విడినీరు, విడియాకులు.

విడిగోలు వి (విడి+కోలు) మాఱుపు. శ. ర, బ్రౌ. విశ పనిలేనిది (శ ర)

విడిచిపెట్టు స క్రి. (విడుచు¹+పెట్టు) వదలు, వీడు

వ. పట్టువడిన నన్ను విడిచిపెట్టి ప్రాణంబు రక్షించిన యుపకారికిం బ్రియంబు సేయుదునని వేఁర్తునే ... నైష 2. 8.

గీ. విజితుఁ గావించి దయ వాని విడిచిపెట్టె .... ఆము. 3. 6.

విడిచివాటుగుదియ వి. (√ విడుచు¹) భిండివాలము, ఆయుధవిశేషము. (శ. ర.)

విడిదల వి. (విడిది+తల.) 1. విడియుచోటు.

ఆ. వేఁట దోఁట యనుచు విడిదలఁ బడిపోవ, వందు చరులఁ బనిచి వైరితెఱఁగు, లరసి గెలుచు వెరవులన్నియుఁ దలపోసి, విక్రమంబు గారవించు టొప్పు హరి. ఉ 5 124.

సీ. ఇదుగో మీవిడిదల కేనె వచ్చెద నంచుఁ దమకించు యజ్వలఁ దాళఁ బలికి ... ఉ. రా. 4. 175.

2. సేనానివేశనము, దండు దిగిన చోటు.

వ. ... అతండు సైన్యంబుల నివర్తింప నియమించి సమస్తజనపరివృతుండై.

గీ. విడిదలకుఁ బోయె నపుడు . భార. భీష్మ 366.

క. పలుమాటల కిటుమఱుమాటలు వలుకని కృష్ణుతో నడలు మది మొలవం, బలుకుచు ధర్మసుతుని విడిదల కరిగెను మోము వెల్లదనమున గదురన్ భార. ద్రోణ. 2. 231.

విడిదలపట్టు వి. (విడిదల+పట్టు) ఉండుటకుఁ దగిన చోటు.

ద్వి. విడిసిన సేనయు విడియు సేనయును, విడిదలపట్లను వెదకు సేనయును ... రం రా యు 328 పొ. 7. పం

విడిది వి (√ విడియు) 1 సేన బసచేసిన చోటు, శిబిరము.

సీ. . . సంగీత వివిధవాద్యములతోన, కలయ విడిదిలో వీరమద్దెలలు మలసె . కు సం 11. 620

సీ. వేలము పాళెము విడిదిపట్టు బిడారు విడిదియం చనఁగ నివేశమొప్పు ... ఆం భా 2. 194.

2 నివాసస్థానము, బస

గీ. విద్యకై వడి ముక్తికి విడిది యగుచు, నాత్మవిధమున వానందమైనయుచట, మున్న సర్వేశు నౌదల విన్నచంద్రు, నవ్వుచున్నది గంగ ఫేనముల చేత. ప్రబోధ 4 44.

క. వాలీశ్వర భైరవులన్, బాలికలు భజించి భూతపతి సభవుని శ్రీకాశద్వివేశుమదిలోఁ, గీలించుచు విడిది యింటికిం జనిపిదపన్. కాశ. 4. 94.

గీ. విట్టలాధీశుఁ దలఁచి తద్విపుల మహిమ నొడువుఁ బ్రామల్లి క్రీనీడ విడిది ప్రోడ ... పాండు. 1 213.

http://teluguthesis.com/index.php

3. నివాసము, ఉనికి.

ఆ కృష్ణుకొంగు కేలఁ గీలించి నేఁడు మా,యింట విడిదిచేసి యేఁగు డిల్లి, యనిన నేఁడు దీరదరుగుము నీవంచుఁ, బలికి. వి పు 7 38

సీ. తనయిల్లు విడిది సేయనటంచుఁ జల వట్టు కొడుకు చేతులు పట్టుకొనఁగ వలసె ... కువల 1 42

విడిదిపట్టు=విడిది వి (విడిది+పట్టు) విడిదిచోటు, బసచేయుస్థలము.

వ ... విశ్వకర్మ మణిమయంబుగాఁ గట్టిన విడిది పట్టున విడిసి. ఆము 6. 123.

సీ. గీ సకలసౌభాగ్యలక్షణస్వచ్ఛమైన, వీనినెమ్మేను లక్ష్మికి విడిదిపట్టు ... కవిరాజ 2 222.

వ. వీడెంబులు గంధంబులు గోకలు తొడవులు నిడి విడిదిపట్టుల నునిచె. నీలా. 3. 50

విడిదేఱు అ క్రి (విడి+తేఱు) ప్రకాశమానమగు

క విడువని తగు నిర్వ్యం కి,వ్యడుపున వమకరణి నుభయ వస్త్రాంచలముల్, విడిదేఱు నక్షతలతో, ముడిఁబెట్టిరి పంచశరుఁడు ముడిఁబెట్టంగన్. వేం పంచ 4. 365.

విడినీరు వి. ఔ అనౌ (విడి+నీరు) ప్రత్యేక జలము, ఫలము మొ వానిచే తోడి పోయు నీరు

వ. విడినీరం బడ్డిన అయ్యపుట్టి 1 టికి చి 8 జొన్న వేల పుట్టి 1 టికి చి 8. ... దా. శా 1384

విడిపట్టు¹ వి (విడిది+పట్టు) 1 నివాసస్థానము, విడిది

క పడఁతి కాపులకున్ బై,పడ నేఁటికిఁ బొగడ లివియ పంచాస్త్రునకున్, విడిపట్టుసతుల సిగ్గుల, విడిపట్టు గదా యటంచు వెఱతురు చేరన్. చిత్రభా, 2. 126

గీ. ... ఇట్లుగూడిన యోకిమీంద్రకెల్లఁ జెలిమి, మెఱయ విడిపట్టు లొసఁగె నమ్మిథిలఱేఁడు .. అ రా బాల. 165.

సీ. శూద్రులకును మెట్టు శూరుల విడిపట్టు మంత్రివ ములకు మనికిపట్టు....శివ ధర్మోత్త. 1. 16.

2. పల్లె, పేట.

ద్వి. విసనికాయమున గంభీర తోయమున, వనభూనమైన యయ్యమున మార్గంబు, విడిచిన గడతెంచి వేవేగ గొల్లి, విడిపట్టు నడువందు విడిపట్టు సొచ్చి. అ మ క. 1 22 పా. 14 పం

3. వి (విడియు+పట్టు) బసచేయుట, నివసించుట.

చ అమర విభుండు సేరి వినయానతుఁడై విడిపట్టువైజయంతమునను జిత్తగింపు మన నవ్వుచుఁ దద్భుల దైత్యవైరి వా,స్తముఁ గయిదండ గొంచు .. పారి 3 40.

విడిపట్టు² వి (విడు+పట్టు) వీడునట్టిస్థానము

క. పడఁతి కాపులకుఁ, బై పడ నేఁటికి బొగడలివియ పంచాస్త్రునకున్, విడిపట్టు సతుల సిగ్గుల, విడిపట్టు గదా యటంచు వెఱతురుచేరన్ చిత్రభా 2. 126.

విడిపించు స. క్రి (√విడుచు) విడుచునట్లు చేయు

సీ. . , మొగి జరాసంధుచే నిగృహీతులై యుండు పృథివీపతుల విడిపించి చెఱల. భార సభా 1. 214.

సీ. జడలు కంపలు వట్టి జరుగనీకున్నచో విడిపింప శిష్యుల వెదకువారు ఉ హరి 1. 102

మ. అని పౌలోమి మొగంబు చూచి విను మోయజ్ఞాస్య నీకింతమాత్రన విన్నంబడ నేల? పోదు విదె సత్యాగర్వభారంబు దివ్యనగంబు న్విడిపించి వత్తునని సాహంకారుఁడై లేచి చయ్యన శుద్ధాంతగృహంబు వెల్వడి సుధర్మాస్థానమధ్యస్థుఁడై పారి 4 61

ఉ. . లీలావతి యున్న పెట్టె యనలంఘ్య తరంబగు తజ్జాలంబునం, బో విడిపించి ... శుక 1. 466.

విడిమట్టు వి (√విడియు) 1 వాసస్థానము

సీ. గీ. ఎపుడుఁ గాయక యున్న మిన్నేఱు దనరఁ, బెర్మిఁ గొండల ఱేఁడను పేరు మెఱయ, వేల్పుమల వింటి దేవర పొల్పుఁ దాల్చు, జన్నపుండిండి విడిమట్టు చలువగట్టు. యయా. 2. 36

సీ. ... చిత్తనైర్మల్య సంస్థితికిని విడిమట్టు ప్రహ్లాదనమునకుఁ బట్టుఁగొమ్మ ... విప్ర. 1, 84.

2. కాఁపురము.

సీ. విప్రాలయములందు విడిమట్టుగా నుండువాని మంటలలోన నై వలేదు ... రుక్మాం. 2. 7

3. విడిది.

http://teluguthesis.com/index.php

వ. ... తుహినాచలేంద్రుండు తనకు నియమించిన విడిపట్టు ప్రవేశించియుండె ... వీర. 3 160

విడిముడి వి. ధనము

క. వడిగలతనాల నీగిని, విడిముడి పసఁ బ్రాభవమున విజయనగరిలోఁ, గడు వెన్న నేర్పఁగల మేల్నడకలఁ బెద వేంకటాద్రి వరవరుఁ డొప్పున్. రాఘవ పీఠి. 37.

గీ. పొగడకయి నిక్కి తమినోర్తు పూలుగోయఁ, బోకముడివీడఁ గని నెపంబునవె బోటి, యడుగు విడిముడిగలదాన వనుచు విరులు, తెలిసి తానీవి గల దౌట తెలిసె నదియు రామా. 1 194.

క. తొడవులు మానికములు విడి, ముడియున్నా డెంపుఁ బట్టములు ప్రోవులుగా, మడుగరలు దెచ్చి యిడి య,య్యెడయని యడుగుల కెఱఁగి యొప్పుగఁ బలికెన్. అ. రా కిష్కిం. 48.

క. విడిముడియన రొక్కమనఁగ విత్తంబనఁగన్, బుడమిని నామములగు . . ఆం సం. స్థా 30.

2. వీడిన ముడి.

గీ. పొగడకయి నిక్కి తమినోర్తు పూలుగోయఁ, బోకముడివీడఁ గని నెపంబునవె బోటి, యడుగు విడిముడిగలదాన వనుచు విరులు, తెలిసి తానీవి గల దౌట తెలిసె నదియు. రామా. 1. 194

3. విడిముడి పట్టు

విడిముడిపట్టు వి (విడిముడి+పట్టు) ధనగృహము

సీ. విడిముడిపట్టులు వెలిమి గావించి మల్లెసాలలు బిట్టు మండఁజేసి ... అ. రా సుం. 172.

విడియ వి ధనము నించుసంచి, (రొక్కపు) జాలె.

ద్వి. విడియలతో రెండువేలమాడలును ... బస.పు. 5. 275. పం

(సం. వీటీ) తాంబూలము.

ద్వి. అడికినమాడల విడియలుగాంచి .. బస. పు. 5. 291. పం. (292, 299, 311. పం చూ.)

విడియము = విడ్యము, విడెము, వీడియము, వీడెము.

వి. (సం. వీటికా) (క. బీడి. త. విడైయం) తాంబూలము.

గీ. ... కనక కలహంస రాజరాజాకారమైన, విడియపుం బెట్టెఁ దాచి యుర్వీధవుండు.... నైష. 8. 105.

సీ. ... గీ. ... అధ్వగులు లాఁచి యుడువిడియముల పేర ... ఆము 2. 58.

సీ. వెన్నుఁడు కపురంపువిడియం బొసంగిన వౌదిగి కైకొనక యుండెదవు సుమ్ము నీలా. 3 94.

గీ. సొగసు తెలివాలు ననుసోగసొంపుతళుకు, బెళుకు చికిలి యొయారంపుఁ జేరెముదుటు, సొలఁపు విడియంపు దేలింపు చులుకుటోర, కలికి బెదరెచ్చు చూపుల కలికిఁ జూచి. ప్రబంధ. 1 106.

విడియాకులు వి. బ (విడి+ఆకులు) భార్యాభర్తలు విడిపోయినట్లు వ్రాసికొనిన పత్రములు. (వా)

విడియించు స. క్రి. (√విడియు) విడియఁజేయు, బసచేయించు.

చ పడఁతుక యేను రావణుఁడ బాహుబలంబున నింద్రుపీఠిపై, నడచుచునుండి యివ్వగమునన్ విడియించితి సేన నిప్పుడి,య్యెడ కలవోకవచ్చి సొగయించు విధంబునఁ బోవుచున్ననిన్, బొడ గని కాము బల్మితకముల్ నను నిమ్మెయి వెఱ్ఱిఁ జేసినన్. నిర్వ 6 62.

గీ. యమున నిడుపెల్ల విడిదలయ్యె తలిర్ప, బలము విడియించి మగధభూపాలకుండు, మనుజనాథులఁ బిలిపించి మంతనమునఁ, గార్యమంతయు నూహించి కడఁక మిగుల. హరి. ఉ 2 13.

క ధరణీశు లెల్ల వచ్చిరి, వెరవున మన్నించి వారి విడియించితి ... భా రా. బాల. 108

విడియు అ. క్రి. 1 సేనలు బసచేయు, బసచేయు.

సీ. మడుఁగుల పొందుల మ్రాఁకుల నీడల వెలివులఁ గనికని విడియువారు .. కు సం 11. 600.

క. సవరణల నొప్పి యనిఁ బాం,డవబలముల మార్కొనం గడంగుచు నత్యుత్సవమునఁ బేర్చిన సేనల, కవకాశములేదు విడియ హస్తిపురమునన్. భార ఉద్యో. 1 226

ద్వి కడు నొప్పు సేతువుగడచి యిబ్బంగి, విడిసె రాఘవుఁడు సువేలాద్రియందు .... రం. రా. యు. 317. పా. 25. పం.

వ. బ్రాహ్మణుల బకాసురుండు బాధించుటయుఁ దమవిడిసిన యింటిబ్రాహ్మణునకైన యాపదయు ... భార. ఆది. 6. 277.

http://teluguthesis.com/index.php

ఉ యజ్ఞవాటమున జనాధిపులకు మునివ్రాతములకు విడియ నలయునట్టి, మందిరములు. భార. అశ్వ. 4 183.

గీ అనుచుఁ దద్విశేషంబు లత్యాదరమున, వర్ణ కోటికిఁ జెప్పుచు నంబుజాతుఁ, డంతవట్టి వారలఁ దగనల్లి విడియఁ, బనిచెఁదగు ముహూర్తంబున మన మెలర్ప. హరి. ఉ 2. 106.

2. దండెత్తు.

ఆ. భక్తిఁగొలిచి రాఁగఁ బ్రాగ్జ్యోతిషంబుపై, విడిసెఁ దత్పురమున విభుఁ డనంత, బలముతోడఁ బన్ని భగదత్తుఁ డేతెంచి, విజయుఁ దాఁకె సమరవిజయకాంక్ష. భార సభా. 1. 228.

క .... భూపాల జయమవశ్యము నీ, పాలిద నిక్కంబు లంకపై విడియు మిఁకన్ ... భా రా. యు 12.

చ. ... రసాతలంబుపై, విడియఁగ దండుడిగ్గిన ... ఆము 4. 128

3. (నీతి) షడ్గుణములలో నాలుగవదగు నాసనము నాశ్రయించు, సమయము ప్రతీక్షించు.

క. వడపునఁ గొల్చుచ్చుఁగననగు, నెడయు విడిసియుండి చెలఁచు నిక్కయు నీ వేర్పడఁగను ... భార. ఆశ్ర 1. 69.

4. ప్రవహించు.

సీ. వడచి భగవంతు క్షేత్రంబు నడుమఁ జొచ్చి విరజయను సింధు వెచ్చోట విడిసియుండు, నృహరి ప్రత్యక్షమైయుండు నెట్టిచోట, నట్టిచోటను వైష్ణవి యనఁగఁ బరగు . పాండు. 2. 227.

5. వీడిపోవు.

వ అనుటయు నమ్మునీంద్రులు విడియఁబాడందలంచి యతనితోడ ... ఉ. హరి. 1. 98

సీ. ... ధర్మ. విముఖుఁగావింపుము విడియంగ రాదకు ధర్మమార్గైకతత్పరుని నితని ... కాశీ. 5. 319.

6. చోటు.

గీ. అర్థి నన్నంబు గుడుచుచో నందుఁ గలిపి, విషముపెట్టిరి పెట్టిన విడిసివడక, గరముతోఁ గూడ నగరుండు ఘనుఁడు పుట్టి, వరయశస్స్ఫూర్తితోఁ జక్రవర్తి యయ్యె. భాగ. 9. 202.

(శ. ర. పా. "విరిసిపడక" ముద్రిపా)

జ . విడిదల, విడిదలపట్టు, విడిది, విడిదిపట్టు, విడిపట్టు, విడిమట్టు, విడియించు

విడివడు అ. క్రి (విడి+పడు) 1 (నిర్బంధమునుండి) తొలఁగు.

క మెడ బిగియఁబట్టుకొని దిగఁ, బడియొడి బాలకునిచేతఁ బర్వత నిభుచే, విడివడఁ జాలక వాఁడురి, బడిబెగడెడు ఖగము భంగి భయముం బొందెన్. భాగ 10 స్కం 274

క. పడుచున్ లేచుచుఁ బులిచే, విడివడిన కురంగిఁ బోలి విహ్వలు రాలై ... ప్రబోధ 3 74

సీ. ... గీ కుటుల మబ్బున విడివడు మెఱుపులటుల, కమ్మపౌజుల తళతళల్ క్రమ్మకొనఁగ, సభకుఁ జనుదెంచె వెయ్యాఱు సఖులు గొలువ, శ్రీలలితధామ చంద్రమతీ లలామ. ఉ హరిశ్చ. 2. 14.

2. (తెగనుండి) విడిపోవు, వీడు, వీడిపోవు

వ. ... సాలంకారధేను సహస్రంబులు విడివడు నిజవత్సంబులం బిలుచు నంభారవంబుల వలనన్ . పారి. 5 75

చ. కలఁగిన కొప్పుతోఁ జిటుల గందముతో విడివడ్డ ఱైకతో . . కళాం 4 74 (శ. ర. పా "విడఁబడ్డ ఱైకతో" ముద్రి పా)

వ. ఇట్లు దుర్వాసుం డాశీర్వాద పూర్వకంబుగా నొసంగిన కుమార పారిజాతమాల్యం బహల్యాజారుండగు సునాసీరుండు ... ఐరావణ కరటి కుంభ పీఠంబుపై .. వైచిన ... ప్రమత్తుని కైవసమగు రాజ్యలక్ష్మి విధంబున విడివడియు, డస్సియు, గ్రుస్సియు, నొగిలియు, బగిలియు దీనదశకు వచ్చినం గనుంగొని. హర. 6. 16.

3. నిరాతంకముగాఁ బ్రవర్తిల్లు.

చ. మదవశ భీమసేనుఁడును మాగధరాజుఁ గడంగి బెబ్బులుల్, విడివడుఠీల నొండొరుల వీఁపులు మూఁపులునుం బ్రకోష్ఠముల్ ... భాగ. 10. ఉ. 786.

http://teluguthesis.com/index.php

చ. పర్వత సమరేంద్రు బాహుదల పట్టిన రావణి
రోష దీప్తుఁడై, విడివడి మించుమంచిపటువిక్రమ
సంపద నొంపెలర్పఁగా.. భా రా యు. 444.

క. కప్పురఁపుతునకలలవడ, విప్పగ విరితేనెవాన
విడివడి కురియం, జొప్పడర హంస సురపతి,
నెప్పెను హేమావతీకుశేశయ ముఖికిన్ హంస.
2. 73.

4. తెఱవఁబడు.

సీ. . గీ బయిసి మాలించుఁ దన పిన్న వయసు
నాఁటి, పడపుసుద్దులు దల పెట్టి పాఁతజోలి
నోరు విడివడ్డఁ బచ్చి బూతే రచించు, వివిధ,
మాయామయోపేత వేశ్యమాత వై జ 2. 84.

5 జాఱు.

క పిడికిట నడఁగెడు నడుమున్, గడుఁదియ్యని
మేనుశృంగ కలిత గుణంబున్, విడివడని కొప్పు
నేర్పడి, పడఁతుక గతియయ్యె మించి పౌరుష
వృత్తిన్ చిత్రభా 2. 85

6 ప్రసరించు

సీ .., అడుగు దమ్ములకాంతి విడివడి పగడంపుఁ
జిగురుటాకుల మేలు చిందు సేయ... జాహ్నవీ.
4. 21

7. బయలుపడు.

సీ. కరము సాఁచి నవాంబుకలశ మీ విడిపడ్డ కుంకు
మాంకపు ముద్దుఁ జంక మెఱపు ... విజ. వి
2 141.

విడిపాటు వి (√ విడివడు) 1 ఏకాకిత్వము, ఒంటి
తనము

ఉ. పట్టిన కార్యము ల్విడువఁ బాడియె పాడి
యెఱుంగవోటు నేఁ,బుట్టిన నుక్కిచచ్చు విడి
పాటున నొక్కట గాలిఁబోవునేఁ, గొట్టిన పిండి
వాఁడతఁడు ... చంద్రాం 8 60

2. విడివడుట.

మ. ... పెక్కుల్ రూకలున్ రెండుమూఁడు విడె
లాకులు పోకలూడి విడిపాటున్ గోడెలై
తక్కటి, భవన ప్రాంగణ సీమఁ ద్రిమ్మరుడు
రంభ కుంభచేటి విటుల్. వై జ. 2 41.

విడిపాటుబడియ వి. విడిచిపాటు గుడియ.

సీ. ... గీ. భావభవుచేత విడిపాటుబడియదుర్లు ...
కవిశ 4. 94

విడివేఁట వి (విడి+వేఁట) దేగవేఁట.

గీ అపుడు విడివేఁట యిడుమని యానతిచ్చె, రాజు
ముంగిలి కడకుఁ జేరంగవచ్చె, లగడు సాళ్వంబు
దేగలోమగను గల్గు, వేఁట పుల్గుల విడిచిన వింటి
కెగసి. యయా 2. 23.

సీ ... తెగిన మెకంబులఁ దేలేదు విడివేఁట పిట్టల
కును మేఁత పెట్టలేదు ... కాశ. 3. 76

విడిపోవు అ. క్రి (విడి+పోవు) వదలు, విడివడు.
(శ ర)

విడీనము సం వి అ న పక్షుల గతిభేదము.

విడు స క్రి. త్యజించు, విడిచిపెట్టు.

మ. ... విడుకోవంబిదె శాంతిఁ గైకొనుము
వాగ్వివాద మింతేటికిన్ .. హర 7. 59.

మ లలనా రత్నముగాన మాధురికి శైలంబుల్
గరంగెన్ మృగంబులు మేపుల్ విడిచూచు
చుండె .. వాల్మీకి. 3. 133.

క. సమరము నిష్కారణ వైరమునం బాటిల్లె నెల్ల
రాజులు భరతో. త్తములును మడిసిరి విడు
కోపము దీర్ఘ క్రోధుఁడైన పతికి డొందున్.
భార. శల్య 1 55

క ... నీ వింతయేల పెనఁగెదు, నేవిడ నా కన్న
లావ నిపుఁ గూడ కిఁకన్ ... సారంగ.
2 108

అ క్రి. 1 పోవు, అంతమగు.

క. నా చెప్పినట్లు చేసిన, నీ చెఱ విడునట్లుఁ గాక
నిలుపోపక నీ,వేచంపి నన్ను నోఱను, వైచు
కొనిన మానునే భవత్తు త్రెల్లన్ . కేయూర.
4. 105.

2. వీడు, విశ్లిష్టమగు.

సీ ఓహో సరోజంబులోఁడి విడివడియె వేరుగానంగ
వలెనని సకులఁ బిలిచి, ... వరాహ. 1. 5.

చ. ... ఇంచుక వాయి విడ్డ తామర మొఱవెట్ట
పెట్టి పలుమాఱును వాకిలి దాఁటి యాఁగుచున్,
మొరయ విపంచి మీటుగతి మ్రోసి యళుల్
పెడతెం గొలంబులన్ ... మనుచ. 3. 60,

http://teluguthesis.com/index.php

మ. ... దంతుర సంతోష హృష్టుండై దిగధి కాంతుల్ చెంత చింతల్ విడన్ .. కువల. 3. 13.

3. వికసించు.

సీ ... అధ్వన్యచేతో హలుతాళన వ్యజనంబు బుడుత తెమ్మెరకును విడినదంట, రత్యంత కాంత హృద్రసపున స్థితికర్త చిదుమంగఁ దల కెక్కఁ జేయుదంట. (కర్త—క్రొవ్విరి.) రా. వి. 3 76

వీడఁబల్కు=స్పష్టముగాఁ జెప్పు.

ద్వి. ఏ విడఁబల్కిన భావంబుఁ జూచి, భావజ్ఞుఁడ వయేని పోవంగ వలదె ... పండితా. పురా. 114 పా

చూ: విడఁగొట్టు, విడఁజిమ్ము, విడఁదన్ను, విడఁద్రొక్కు, విడఁద్రోచు, విడఁబడు, విడఁబాఱు, విడఁబుచ్చు, విడవాడు, విడిపట్టు, విడివడు, విడిపాటు, విడిపోవు, విడుగడ, విడుగర, విడుచు, విడుదల, విడుమర, విడ్వరుచు, విప్పారు, విప్పు, విప్పుగంటి, విప్పువాఱు, విప్పుసేయు.

విడుగడ వి. (√ విడు) విడుదల, విముక్తి.

చ. ... జనకాను మతంబున నా బలారికిన్, విడుగడసేసె . నిర్వ. 7 13.

క. రాగాదిదోష దూషిత,మై గర్హితమైన చిత్తమది సంసారం, బాగతిఁ బరిభ్రమింపమి, వేగమె కవ బంధములకు విడుగడ గాంచున్. వాసిష్ఠ 2 148.

విడుగర వి. (√విడు) విడుదల, విమోచనము

క. ఉరిద్రెవ్వఁ గోలికి యిప్పుడ, వెవారఁగ నీకు నేను విడుగర సేయం, దొరకొనుట నీకు భాగ్యం, బరిత్వము దొలంగి మైత్రి యలవడుపుమదిన్. భార. శాం 3. 205.

ఆ. అనిన నట్లయగుట నాత్మ నెఱింగియు, కాదె సంధిరైన నాదు బ్రదుకు, నీదు విడుగరయును నిజమగు టూహించి, విన్నుఁ జెందె బుద్ధి నిశ్చయంబు, భార. శాం. 3. 208.

విడుగు అ. క్రి. వికసించు,

క. ముడిఁగెఁ దొగలడఁగె చుక్కలు, విడిగెఁ బద్మాజమ్ము లుడిగె వెన్నెలలటు .... కుమా. 1. 286.

విడుచు¹ స. క్రి. 1. త్యజించు, వదలు.

సీ గుణవంతు లగుచున్న కొడుకులు గలవాఁడు పాంచాలుఁడేల యప్పాండు సుతుల, వినయ సంపన్నుల విడుచువాఁడగు . భార. ఆది 8 25.

ఆ. బాల్య కేళిమీఁది భరముగ్రమంబున, విడువఁ గళలయందు వేడ్కసొనిపి, నయముతోడ వర్తనంబుల శిక్షింపు, నెలఁత కేడుగడయు నీవ కాదె భార. విరా 1 251.

గీ వలునిదక్కంగ వోరునినేఁ దలఁతునెట్లు, విడువు సందేహ మోహంబు విహగరాజ ... నైష 2. 70.

2 (బాణాదులను) ప్రయోగించి

మ . శాత్రవుంగుఱిచి యీగాయత్రి వర్ణావళిం, బ్రతిలోమంబుగ నుచ్చరించి విడువన్ బ్రహ్మాస్త్రమై తాఁకి యా, ప్రతిపక్షుం దెగటార్చు నంగుళి శిఖాగ్రస్ఫోట మాత్రంబునన్ కాశీ 3. 190

సీ కరినాడుఁబట్టు నక్రంబుపై విడిచిన సరసిజాక్షుని చేతి చక్రమనఁగ . బిల్హ. 2 19.

మహాస్రగ్ధర . కోపమ్మైన రోషమ్మయిన విడువు మెల్లైనమేలింక వన్నన్ .. ఆము 3. 30

క. తుదినసురశక్తి వైచినఁ, గదనధురంధరుఁడు జేఁడు గైకొని పైపై, బ్రదరసహస్రము విడిచెం, బోదివడిచెఁ గటారిఁ బొడిచె బొమముడి ముడిచెన్. కళ 2. 143.

3 పంపు

సీ ... గీ పికిలి పిట్టలఁ గోట్లాటఁ బెట్టుచూచు, దిట్టతనమునఁ జెఱకు పందెంబులాడు, డీకొనఁగఁజేసి యనికిఁ బొట్టేళ్ల విడుచు, రంభచుట్టంబు వైభవ ప్రాభవమున. కువల 5 9

ఉ కాయము చిత్రవర్ణములు గల్గి మనోజవమైన యశ్వమే, ధీయహయంబు వాగమువిధిన్ విడువం దగు ... జై. భా. 1 76.

4. దానముచేయు

క. నేలం దాఁటిన వస్తువుల, పాలవు ధనమొండె మ్రుచ్చు పాలవుధరణీ, పాలుని పాలవుఁ గావున, నాలాయముఁ గుడ్డున విడువవలయున్ ధనమున్. విక్ర. 3. 178.

http://teluguthesis.com/index.php

5. విడువఁజేయు, విడిపించు, త్యజింపించు.

సీ . . ఆ మాతనాజీవంబు నను పిదిమేలని, గోఁచి విడచి మృదుదుకూల మిచ్చి ... భాగ. 9 694.

6 (ఇదికొన్ని పట్ల 'విశేషార్థములేకయే క్త్వాంత మునకను ప్రయుక్తమగు)

సీ కోపించెనా మేరుకుధరచాపునినైనఁ దృణముగాఁ జూచి మర్దించి విడుచు జాహ్నవి. 1. 116

(మర్దించి విడుచు=మర్దించి తీఱును, మర్దనక్రియ పూర్తిగఁజేయును)

అ క్రి. 1 (ఊడలు, కొమ్మలు మొ) పుట్టు.

సీ . . గీ. . విసపుఁజెట్టున కూడలు విడిచినట్లు, ఆడలు జనియించి చెఱిచె మస్తమున సీకు. చంద్ర. 8. 24.

2 ఎడతెగు.

క. విడువక మీగావము సొగ,విడుటయు మఱిపాడుఁ డమట యొగ్గె ... అము. 5. 58.

విడిచిపుచ్చు=విడుచు.

ఆ. . . అనుచు నుల్లసంబులాడి ద్రుపదు, విడిచి పుచ్చెగురుఁడు భార ఆది 6 90.

వ . ఆ భూపాలుండు హస్త పల్లవంబులు వదలి రాజహంసంబ పొమ్ము సుఖంబుండుమని విడిచి పుచ్చె ... నైష. 1 108

జ విడిచిపెట్టు, విడిచివాటు గుడియ, విడిపించు, విడువరి, విడుపరితనము, విడుపు, విడువడు, విడ్పించు, విడ్పు, విడ్వఁబడు.

విడుచే న క్రి (√విడు) 1. వీడునట్లుచేయు, విప్పు

క. నీముడిచిన ముడివిడువఁగ,నే మెవ్వరు నేరమింక నీ సౌభాగ్య, శ్రీ మహిమవిఁ బతిఁగూర్పం, గామిని నీ కంటెఁ దెలుఱు కలరే చెపుమా. ఉ హరి 5 104.

ద్వి. పొడిచె నొక్కఁడు తూఁటు వోవఁగనెత్తి, విడిచె దోవతికట్టు వెసనొక్కరుండు ... ద్వి. హరిశ్చ ఉ. 954.

గీ కొదమగుబ్బలఁదావి కుంకుమపుఁబూఁత, విభుఁడు చెంగావిఱయికంచు విడువఁబోవ ... దశా. 9 124.

క. అని పంచాంగము పుస్తకము విడిచి కడం ప్రయత్నమునఁ దిథివారా,దినిరీక్షచేసి ప్రేల్లె,న్ని నిరూపించెన్ గ్రహాది నిఖిల బలంబుల్ కళా 7. 48.

2 విడిపించు, పోవునట్లుచేయు.

సీ ... సీతాయ యొరువున జిడ్డువిడిచి .... హర. 2. 107.

విడుజట్టుగొను అ క్రి. (విడు+జట్టులు+కొను) ప్రత్యేకమైన అమ్మకపు సరకుగాఁగొను.

వ. హారగిరిజ తొండోరుల చిత్తంబులు విడుజట్లు గొని తారసిహారాచలంబుల కరిగిరి ... కు సం. 7. 909,

(ఒకరి మనసు నొక రాకర్షించి యనిభావము)

విడుత వి తడవ, పర్యాయము

ఉ. మాలనిచేతనైన వినుమానిని దానములోలిఁ గొందు దు,ష్కృతచే దురన్నము భుజింతున బద్ధములాడుచుందు నే,వేళల నేటిగట్టుకడ ద్రేలుచుఁ జేతులు చాతుఁగాసుకై, తాలిమి రెండుమూఁడువిడుతల్ గుడుతుం బిరిఁశైత్య కాన్నముల్. జాహ్నవి 4. 116.

విడుదల వి. (√విడు) విమోచనము, విడుపు.

సీ. . గీ ... దొంగలకుఁ జిక్కితింక నే తంగినాకు, విడుదలౌనని చింతించువేళ నెదుట ... వరాహ. 9. 10

వ. వేఁటకాని లాఁగునఁ బరచమూరు శరభచమర కదళీపుండరీకషండంబులఁ బడఁగెడపుచుఁ జెలికాని చోడల్పనఁ జూచుచుఁ దూఱంబురాణ వెనుదవిలిపోవుచుఁ బథికజ మందన వల్మీకవాసులం జూచి మఱలుచు చంద్రా 6. 98

విడువరి విశ (విడుపు+అరి²) త్యాగశీలుఁడు (చూ. విడుపరితనము)

విడుపరితనము వి (విడుపరి+తనము) త్యాగము.

ఈవి

మణిగణనికరము—కలువలచెలి సెగకను గలిగిన య,బ్బలియుని బలుకుల పడఁతుకఁ దెలి గ్రొ,త్త లరుల వలమురిననమున నగుచున్, బలువునఁదగు విడువరితనపు బలి. యయా 5. 159

విడ్పు వి. (√ విడుచు¹) 1. విడుచుట, త్యజించుట,

http://teluguthesis.com/index.php

ఆ. కార్తవీర్య దశముఖ ప్రముఖులు జమదగ్ని తనయ రాఘవాదులైన, పురుష వరులచేతఁ బొలియరే సక్రోధ, వృత్తిఁగాన నలుకవిడుపు మేలు. భార శాం. 6 590.

సీ. అనవుడు ధర్మనందనుఁ డమ్మహాత్మతో విను భక్తియుక్తుని విడుపు బ్రహ్మ, హత్యఁబోలిన పాపమని చెప్పుదురు పెద్దలు భార. మహా. 55.

క. ... అతఁడు శుభమశుభం,బను భేదముఁ బొరయఁడు విడు,పున సమతామ యత్వముంగనుచుండున్ భార శాం. 5. 327.

సీ . ఫణి విషవహ్నిఁ జేద్పడియున్న శశిరేఖ నెఱవిడుపునఁగాంతి వఱలునట్లు ... కు. సం. 7. 897.

2. త్యాగము, దానము.

క లోకము చందము గనికొని, యీశానఁగనగు ధనాదులెల్లను గాల, వ్యాకులతఁ బొందఁ గలయవి, గాకుండమి యెఱిఁగి విడుపుగడుఁ జదురెందున్ భార. శాం 4 37.

గీ. అయ్యయాతి గడఁగి వెయ్యమునఁబుడమి, వేల్పులకుఁ బైఁడి నొసఁగెడు విడుపునీట, నిండి కొదవేమియును లేక యుండెఁ గడలి, యతని దాగంబు లేక వెన్నలవి యగునె. యయా. 1. 95.

3. దిగుమతి

గీ. తురగమునకుఁ బణము పురుషున కరపణ, మాఁడుదానికై వందునగము, వేఁగు ముట్టునందు వేగు విడుపునకు, నోడకూలి గొనుట యుచిత మంత్రకు. విజ్ఞా. ప్రా. 86.

విశే. త్యక్తము, విడవఁబడినది.

ద్వి. . . భూవరులు, నఖిలులై జన్నముల్ సన్నముల్ సేయ, విబుధుల కుడుపులు విడుపులై పోయె . ఆ. మ. క 1 14. పా. 22. పం.

విడుమర వి. (√ విడు.) 1. విడుదల, విముక్తి.

క. ఒకనాఁడేమును నాపద,లకు విడుమరఁ గాంచి విప్రులం జుట్టలఁ బె,ట్టుకొని సుఖముండఁ బడయుదు, మొకొ యిప్పాటెందుఁ గల్గదె ఘోరులెవ్వరికిన్: భార విరా. 1. 49,

క. గడగడ వడఁకుచు నద్రులు, వడియఁగఁ జేదోయి మొగిచి స్వామీ కోపం, బుడుగుము శాపంబునకును, విడుమర యొన్నఁడగుఁ జెప్పవే కృపతోడన్. భోజరా. 6 349

గీ అపుడు మాళవుచేతఁ బ్రహారవర్మ, పట్టు వడి వాని కరుణయ ప్రాపుగాఁగఁ, దనకు విడుమర గాంచి. దశకు 7. 10.

2. ఎడఁబాటు, వియోగము

గీ. గిరిజ నోడఁగూర్చి వరదుచే వరము వడియ, నోపుఁ బొమ్మని నమ్మి నే నున్నచోట, నెట్టి విడుమరవచ్చె నీ కెట్టిదావు, సంభవించెనె మనసిజ చక్రవర్తి కు సం 5. 552.

విడులము సం. వి అ పుం. వేతసము, ప్రబ్బలి (వృవి) (వాచ)

విడువడు అ క్రి (విడుపు+పడు) విడివడు, బయలువడు

గీ. మేటి భాటి జనిత కాలకూటవిషము. చిచ్చు విడువడి యంతంతఁ బెచ్చు పెరుఁగ ... భీమ. 4. 61.

క. కావున నీమహానీయ, గ్రావంబున నంటు వడ్డ క్రతు సైంధవ మిం,కేవిధమున విడువిడిచను, నావిధ మెఱిఁగింపవే దయానిధి యనినన్. జై. భా 4. 84.

విడూరజము సం వి అ న. వైడూర్యము, రత్నభేదము

విడెము=విడియము, వీడ్యము వి (సం. వీటికా) తములము.

మ. . రెండుమూఁడు విడేలాకులు పోకశాళి విడివాటు న్గోడలై తత్కుటీ, భవన ప్రాంగణ సీమఁ బ్రదిమ్మరుదు రంభః కుంభ చేటీవిటుల్ .... వై జ. 2 41

గీ. పొసఁగ విడెమీయ శతపత్ర పూగహారి...దశా. 2. 128.

సీ . మిత్ర విందకుఁ బుక్కిటి విడె మొసంగి ... ఉ. రా 1 44.

విడ్చు=విడుచు స క్రి (√ విడు) విడఁజేయు.

సీ ..దుశ్శాసనుండు, పట్టిన ద్రౌపది గట్టిన పుట్టంబు సభలోనవిడ్చె నాశంక లేక భార. సభా 2 281.

http://teluguthesis.com/index.php

చ. జనులు నుతింపఁగా సుకృత సంపదఁ జేసి
యమర్త్యభావముం, గనియును జెంద కిట్టునికి
కారణమె ద్రౌపది భీమసేను నర్జునుఁ గవలం
ద్యజించుటకు సువ్రత చాకిరి చాలదయ్యె దీ.శువ
కము విడ్వ నిత్తెఱఁగు సూరినుతుం డగు నీకు
నర్హమే. భార మహా॰ 56

ఉ ద్రౌపది బంధురంబయిన క్రొమ్ముడి గ్రమ్మున
విడ్చి వెంట్రుకల్, దా వల చేతఁ బూని .
భార ఉద్యో 3. 114

విడ్డూరము వి (సం. విడ్వరః) 1 మౌర్ఖ్యము. (శ. ర)
2 ఉపద్రవము.

ద్వి. విడ్డూరములు వచ్చె వేగ ప్రాణములకు ...
పల్నాటి వీరచరిత్రము 338 పం. ప్రౌ

విశే మూర్ఖము. (శ. ర)

విడ్గ్రహము సం. వి. అ. పుం. మలబంధము, ఒక విధమగు రోగము

విడ్పి(డిపి)ంచు స క్రి. (√ విడుచు) విడువఁజేయు, వదలించు.

శా. . గంధర్వున్ దర్పితుఁ జిత్రసేను ఖరునిన్
దండించి విడ్పించె .. రాఘ. 3. 117.

విడ్పు = విడుపు (విడుచు) విమోచనము. భార. అను. 1. (శ. ర.)

విడ్యము = విడియము, విడెము, వీడ్యము. వి. తమలము, తాంబూలము.

క. తెలనాకులు బాగాలును, నలమిన పెనిమిటులఁ
గూర్చి యైదువ యెలనాగల కెల్లనిడిరి విడ్యం
మ్ములు దగ నప్పుడమితేఁడు ముదితయుఁ గడఁ
కన్. యయా. 4 119.

సీ. వలపుఁ గప్రపు విడ్యముల వెన్నెల బయళ్ల
సైకతములఁ జల్వచప్పరముల ... కవిరా.
4 15

క. కావున మీరు దలంచిన, శ్రీవారాహంబు
మంచి కృతిమాపేరం, గావింపుఁడనుచు సుము
ఖుండై విడ్యముఁ గప్పురంబు నర్పించుట
యున్. వరాహ 1. 14

విడ్లవణము సం వి. అ. న. వైద్యమునకుపయోగించెడి యుప్పు.

విడ్వఁబడు (√ విడ్చు) స. క్రి. విడువఁబడు.

గీ. రమణియవశముచే నైన రామనామ, మమర
వర్తింపఁ బడుచుండ నఖిలపాతకములచే విడ్వఁ
బడుఁజుమ్మి సుమతి యపుడె, సింహమతి భీత
మృగములచేతఁ బోలె. సీతారా. 1. 58.

విడ్వరము సం వి. అ. పుం ఉపద్రవము.

విడ్వరాహము = విట్చరము సం. వి. అ. పుం.

విడ్వఱచు (విడు+పఱచు) స. క్రి తారు మారు చేయు, మార్చు.

క. ఆ రసికుఁ డెఱిఁగి వచ్చిన, నీ రీతుల నడుమఁ
గలిసి యెఱుకఁపడఁగమా, చీరలు విడ్వఱచి
తిమి వి,చారింపఁగ నేల నాదు జయమగుఁ
గాదో. ద్వా. 11. 56.

విత = **వితా** విశే (సం. వృథా) వ్యర్థము (దీని యామ్రేడితరూపము "వితవిత")

క. అతివల హృదయములారసి, రతికలనన్ దేల్చ
లేని రట్టడిరూపున్, జతురతయు జవ్వనంబును,
వితయ చుమీ యడవిఁగాయు వెన్నెల రీతిన్.
శకు 3. 73

క. కొడుకులు పుట్టని మానిసి, కొడుకులు బల్మి
యును నిండ్లుఁ దొడవులు మాపుల్, పుడమియు
నెక్కుడు మెకములు, విడిముడియుం జుట్టము
లును వితగద తలఁపన్. ఆ రా. బాల 50.

గీ. వారితో నది యోయన్నలార కంట్ర,రా విత
వితగ నన్నింత బట్టుసేసి, కానె తొత్తుల కాంత
మదంబుకతన, నిల్లుపట్టక తిరిగెడు నివ్విధ
మున. శుక. 2. 138.

వితండ సం. వి. ఆ. స్త్రీ. 1. నిరాధారమైన వాదము, శుష్కవాదము. 2. (తర్క.) ప్రతిపక్ష స్థాపనములేని జల్పము స్వపక్ష స్థాపనములేని పరపక్ష నిరాకరణ రూపవాదము. 3. కోపమును బుట్టించెడి విమర్శనము. 4. గరిటె 5. సాంబ్రాణి. 6. గన్నేరు. (వ్య. వి.)

వితండము సం. వి. అ. పుం. 1. పనుగు. 2. తలుపు గడియ.

వితండావాదము సం. వి. అ. పుం. స్వపక్ష స్థాపనము లేక పరపక్షమును ఖండించు వాదము; అడ్డదిడ్డపు వాదము.

(ఈ యర్థమునఁ దెనుఁగువనే ప్రయోగము గన్పడుచున్నది.)

http://teluguthesis.com/index.php

క. ఉండుడు మీరిచ్చోట వితండా వాదములు
మాని శాలిమితో నిట్లుండంగ నోపరేనియుఁ,
బొండిప్పుడు నిజనివాస భువనంబులకున్.
వరాహ. 1. 14.

వితంతువు సం వి ఉ పుం. మంచి గుఱ్ఱము, స్త్రీ ముండమోపి, విధవ.

వితంత్రి సం వి ఈ స్త్రీ తంత్రులు (తీఁగలు) సరిగాఁ బొసఁగని వీణ

వితంసము సం వి అ పుం 1 పిట్టగూడు. 2. పశులను మృగములను బంధించుట కుపయోగపడు త్రాడు మున్నగు సాధనము.

వితతధన్వుఁడు సం విశే. (స.) ఎక్కుపెట్టఁబడిన విల్లుగలవాఁడు.

వితతము సం. విశే (అ ఆ. అ) 2. వ్యాపించినది, విస్తరించినది. 2. పొడిగింపఁబడినది, సాగఁదీయఁబడినది, విశాలమైనది. 3. ఆచరింపఁబడినది. 4. కప్పఁబడినది 5. చెదరినది, వీణ,తంబురా మున్నగు తీఁగలు గల వాద్యము, తతము.

వితతి సం. వి. ఇ. స్త్రీ 1. వ్యాప్తి, వ్యాపనము. 2. సమూహము, గుంపు. 3. పంక్తి, వరుస.

వితథము సం. విశే. (అ. ఆ. అ.) 1. అసత్యము, నిజము కానిది. 2. వ్యర్థమైనది, నిష్ప్రయోజనమైనది.

వితథ్యము సం. విశే. (అ. ఆ. అ) అసత్యము, నిజము కానిది.

వితనువు సం. విశే (ఉ.) 1. సుకుమారుఁడు.
2. మందరుఁడు (ఆ. ని.)
3. శరీరము లేనివాఁడు.

వితమరి విశే (వితము+అరి) కార్యదక్షుఁడు, కార్య పద్ధతి నెఱిఁగిన వాఁడు, పొలమరి.

కలిక. ... నఱిమి తఱిమి చఱిమి మఱుము వక్రు
గెల్చిన వితమరికిఁ గఱచి బఱచి యఱచి పఱచు
కపిని జంపిన నచ్యుతునకు... అప్ప 4. 327.

వితము వి (సం. విధా.) 1 విధము.

గీ. వెల్ల గొడుగులు వట్టించు వితము మించు, నంచ
గమి నిల్చియాడెఁ జా లగుచు దివిని. ఘటికా
చల. 2 124.

ద్వి. ప్రతిమీఱు సంకల్ప శవకల్పలతిక, వితమున
నతులిత విభ్రమోన్నతియు ... విష్ణు. ఉ.
4. (శ ర.)

క. పిచ్చుకపై బ్రహ్మాస్త్రము, నచ్చుగఁ దొడఁగిన
వితాన నబలపయి న్మీ,కెచ్చుగఁ గోపంబిటులా,
వచ్చునెతపై ౖవసై పవలయు నటించున్. శశా.
4. 21.

సీ. తెలుఁగు చందము పగిది విత మనంగను
మీఱుచు నుండుఁ బ్రకారసంజ్ఞ . . అం. భా.
2. 308.

2. ఉపాయము.

చ ... ఉరువ్యభాశరా, నతమొక వృద్ధవిప్ర
మిథునంబు మృతుండగు పిన్నపాపనిన్, విత
మఱి కొంచు వచ్చి రమువీరుని వాకిట వైచి
దీనతన్ ఉ రా. 7. 181

జ వితమరి.

వితరణము సం వి అ న. దానము, ఈవి

వితరణి సం వి ఇ పుం దాత, ఈవికాఁడు. విక్ర. 2 (శ ర.)

వితర్కము సం వి. అ పుం 1 యుక్తులతో నాలోచించుట. 2. ఊహ, ఆశయము, అనుమానము చేయుట 3. తలంపు, అభిప్రాయము 4. సంశయము, విచికిత్స 5. సమీక్షణము, పర్యాలోచనము.

వితర్కించు సం స క్రి 1 సంశయించు

క పలుమాఱుఁ గాంచు తనూజుల, కొలఁది విత
ర్కించెదవు నిగూఢం బదియుం, దెలియంబలి
కెద వారికి, బలమును సత్త్వంబు హెరియ
పార్థివముఖ్యా భార. ఉద్యో 2 318.

వితర్కుఁడు సం. వి. అ. పుం. జ్ఞానోపదేశకుఁడైన గురువు.

వితర్ది సం. వి. ఇ. ఈ స్త్రీ. 1. వేదిక, అరుఁగు, తిన్నె 2 మేడ ముందరి వసారా.

వితర్దిక=**వితర్ది** సం. వి. అ స్త్రీ.

వితలము సం. వి అ. న. సప్త పాతాళలోకములలో రెండవది.

వితస్తి సం. వి ఇ. పుం. జేన, పండ్రెండంగుళముల పరిమాణము

విథా=**విత్థ** (సం. వృథా) విశే వ్యర్థము.

http://teluguthesis.com/index.php

చ. తపముల పాలి మృత్యువులు దైత్యులు వీరిల
నున్న వాళ్లకుం, దపమని చేయఁగూడునో
వ్రతంబని పట్టఁగ శక్యమో వితా, యిపుడిది
యేటి యత్నము వహించె వివేక విహీనుఁడైన
యీ, నృపముని యంచుఁ గౌశికుపయిం గడు
నేరము లెంచు వారలున్. చంపూరా. 2. 84.

వితాకు వి 1. సంతాపము

చ. ... కృతి సంతతి కన్యక కెన్న యోగ్యుఁడౌ,
ధవుఁ డొకరుండు లేమికి వితా మదిలోన
వితాకుఁ జెందుచున్ ... ఘటికాచల 1. 14

2. పరాకు.

చ. కదనము సేయవచ్చి భయకంపిత గాత్రుఁడవై
వితాకుఁ జే,సెద విదియేమి రాత్రిచరశేఖర...
ఉ. రా 4. 12

సీ. ఈ వితాకున మేఁత యుడనై తిఁగా క్రోధి గొర
వంక కనుచుఁ దావరిగె నొకతె ... (శ ర.)
యయా. 5 22.

3 పారవశ్యము.

చ గడె తడ వాతఁ డొక్కపనిగాఁ జనియింటికి
రాకయుండినన్, దడఁబడు మీఁదెఱుంగదు
వితాకున నుండును జిన్నవోవు .. శశాం.
2 78.

4 నిశ్చేష్టత. (శ ర)

విశ 1 పరవశుఁడు.

క. అనియిటు లువ్విళ్ళూరెడు, మనమునఁ గొని
యాడి యంతమాపటివేళం, గనుఁ బ్రామి
చొక్కుఁ జల్లిన, యమువున నందలు వితాకులై
యుండగన్ ... విజ. 1. 188.

2. నిశ్చేష్టితుఁడు, నిశ్చేష్టితురాలు.

చ. పొరుగున పొమ్మసిల్లు మదిఁ జొక్కు వితా
కగు .. ఇలా. 3 (శ. ర.)

జ: వితాకుఁడు, వితాకుపడు, వితాకురాలు, వితా
కులవిత్తు.

వితాకుఁడు విశ. (√ వితాకు) నిశ్చేష్టితుఁడు.

శా మాహాత్మ్యంబులు తేజముల్ విభవసంపత్తుల్
విమర్శింపఁగా, నోహో భేదములేదు నిందు
నభలో నొక్కింత మాత్రంబు హే,మాహేమీలు
ఘటాఘటీ లతిరథుల్ మాంధాత లీసాములే,
లా హీనాధిక భావముల్ తడవరాదంచున్ వితా
కుండనై వరాహ 10. 8.

క. అనిబాష్ప వారిధారల్, గనుదోయిం జెమ్మ
గింపఁగా నలుదిక్కుల్, గనుఁగొనుచు వితా
కుఁడనై, చననేరక యుంటివన్నిశాసమయ
మువన్. వేం పంచ. 4. 103

వ. ఇట్లు మూర్ఛావివశుఁడై వేలవ్రాలియున్న
యన్నరనాథ కుమారుఁగొని పోవువాఁడై వాస
వారి తేరుడిగి యొత్తంబోయి తద్రథకంబై
విఘ్నితేజంబున్న కతంబునఁ గదలింపలేక వితా
కుండై తనలోన .... రామా. 8. 121.

వితాకుపడు అ. క్రి (వితాకు+పడు) నిశ్చేష్టితుఁ
డగు (శ ర)

ఉ. అక్కట వేటలాడుచు హయంబు రయంబునఁ
దోలుకొంచుఁ దాఁ, గ్రక్కున నొక్కపంది
వెనుకం జని మార్గముతప్పి క్రంపలం, జిక్కి
మదిన్ వితాకుపడి చింత మునుంగుచుఁ బండ్లు
గోయఁగా, నొక్కెడ దేవదత్తుఁ గని యూరికి
నేఁగెదు త్రోవవేడినన్. ద్వా. 3 21.

వితాకురాలు వి (వితాకు+ఆలు) నిశ్చేష్టితురాలు

చ. . అలసత దీజ నిద్రఁగవనంచుఁ దలంచి వితా
కురాలగున్ ... కువల 3 79.

చ భయపడి లేచివే యదురు పాటునఁ గట్టియుఁ
గట్టకున్న నీ,వియు నెలవంక చన్మొనలవేసియు
వేయని పైట కొంగుదోఁ,పియు వటదోఁపకున్న
యల పెన్నలి కొప్పునునై వితాకురా,లయి
యవిచూచి యల్లలన యల్లలనాడు మనంబు
తోడుతన్. సారంగ 3 153.

వితాకులవిత్తు వి సంతాపబీజము, పరితాపకారణము.

ఉ ఇప్పుడు నా మనోరథములెల్ల వితాకులవిత్తు
చేసి యీ,తప్పులు వెట్టెదేమిటికిఁ దక్కఁ దలం
చెద వెన్ని చెప్పినన్ .... వి. పు. 2 229.

వితానకము సం వి అ పుం. న 1. వైశాల్యము, విరివి 2. సమూహము, గుంపు. 3. మేలుకట్టు, చాందిని. 4. మాడవృక్షము.

వితానము సం. విశ. (అ. ఆ. అ) 1. వట్టిది, శూన్యము 2. నిస్సారము, సారములేనిది 3 భంగము గలుగఁ జేయఁ బడినది, దిగులు చెందినది 4 తెలివిలేనిది. 5. దుష్టము, మూఢము, దుర్మార్గమైనది.

http://teluguthesis.com/index.php

వి. అ. పుం. న. 1. వ్యాప్తి, వ్యాపించుట. 2.మేలుకట్టు, చాందిని. 3 తలగడ, మెత్త, దిండు. 4. సమూహము, గుంపు. 5. యజ్ఞము. 6.అగ్నిహోత్రకుండము, అగ్నిహోత్రవేదిక. 7. అవసరము, అదను తఱి.

న. 1. తెఱపి, అవకాశము.

వితావిత విణ. మిక్కిలి వ్యర్థము ("వితా' యొక్క ఆమ్రేడిత రూపము.)

ఉ పరోకటబ్బె రాముపకు నెడ్లు పొసంగవు, చంద్రమః కళా,ధారికి నొక్కటొద్దది వితావిత పేరములేమి . శశాం 2. 20.

చ. ... సంతస మందిన వారుచూడనీ, ధమవుమ వీరి ముచ్చట వితావిత సేయకుమన్న . . దశా. 7. 199.

ఉ. ... భూ.పాలక యింటివారిడిన బాముల రచ్చలకెక్కినంతయే, చాలదె యింకమీఁదను నిజంబుగ రట్టువ కోర్చు నంతకుం, దాళునె యీ శరీరము వితావిత యెక్కుడి జోలి యక్కటా. శుక. 4 63.

క్రి. విణ. మిక్కిలి వ్యర్థముగా.

చ. తడఁబడు మాటగద్గదిక దార్కొమ నిల్చనచోట నిల్వరా,దడుగులఁ దొట్రుపాటు గదియంబడుఁ గంపముచెందు నిద్రరా,దెడపని కోర్కెహెచ్చు మదినేమొ వితావిత జాలి జాలియా, నడిగినఁ జెప్పఁగూడ దకటామరు లెత్తిన యాఁట దానికిన్ కువల. 3, 100.

గీ వలకమ్నులఁ గెంపుంచనేల మఱియు, మొరయనేల వితావిత ముదితలార ... చంద్రా. 4 196

చ. ముసుఁగిడి పండియుండుమని మోహముతోడ వితర్దిఁ జూపితా, ముసురసు రంచుఖిన్నయయి యొయ్యనవేగి కవాటమవ్వలన్, జెనబెనఁ ద్రోచి మూఁటఁ దలఁబెట్టుక వచ్చిన ధూర్తకింత సాధ్వస మొదవంగఁ జెప్పవిని వాఁడు వితావిత యేమియం చవన్. హంస. 4. 113

వితీర్ణము నం విణ (అ ఆ అ) 1. దాటఁబడినది, అతిక్రమింపఁబడినది. 2. ఇయ్యఁబడినది, దానము చేయఁబడినది. 3. దిగినది, అవరోహించినది. 4 కొనిపోఁబడినది, తీసికొనిపోఁబడినది. 5 లోఁబఱుచుకొనఁబడినది.

వితీర్ణి నం వి ఇ స్త్రీ ఈవి, వితరణము. (శ. ర)

వితున్నకము నం వి అ. న 1. కొత్తిమిరి 2. మైలుతుతము, తుత్థము

పుం నేలయుసిరిక

వితున్నము నం వి. అ న 1. కూరాకు (వృ వి.) చెంచలి కూరవంటి యొక మొక్క 2 శైవాలలత, నాఁచుతీఁగ

వితుష్టము నం. విణ (అ ఆ అ) అసంతుష్టి పొందినది, సంతోషింపనిది.

వితృష్ణము నం విణ (అ. ఆ అ) తృష్ణలేనిది, ఆసలేనిది, తృప్తిపొందినది

విత్త[1] వి చిహ్నము

ద్వి అజమత రామానుజార్యసిద్ధాంత, విజయ ధ్వజంబుల విత్తయై మిగులఁ, దళుకొత్తుచుండు త్రిదండముల్ దాల్చి ... ద్వి పరమ 3. 642 పా

విత్త[2] వి మిక్కిలి చిన్న గోనె

సీ ... అత్యల్పగోణయై యలరు విత్తయనంగ. ఆం. భా. 2. 266

క చిత్తజుచేఁ దలిరాకుల, విత్తైతన ధైర్యమెల్ల వెడలనడిచియా మత్తేభగమన మిగులం, దత్తరపడి సమ్మదమునఁ దమకించుటయున్ ... వి పు 6. 24.

విత్తదుఁడు నం వి అ. పుం 1 ధనదాత 2. ఆస్తినిచ్చినవాఁడు, ఉపకారి.

విత్తనము వి. విత్తు, బీజము

గీ. విప్రవరునకుఁ దూమెడు విత్తనముల, నేలయొసఁగిన ఫలము వర్ణింతు వినుము ... దశా. 5. 100.

గీ. . . బీజాఖ్య పరఁగువిత్తు, విత్తనము గింజ గిజ రన వెలయు నీశ ... ఆం. భా 2 39.

విత్తము నం విణ (అ ఆ అ) 1. కనిపట్టఁబడినది, కనుగొనఁబడినది. 2 లబ్ధము, పొందఁబడినది. 3. పరిక్షితము, పరిశీలింపఁబడినది 4 ప్రఖ్యాతము, ప్రసిద్ధికెక్కినది

వి. అ.న. 1. సొత్తు, ఆస్తి, ధనము. 2. శక్తి, బలము.

http://teluguthesis.com/index.php

విత్తవంతుఁడు సం విశే. (త్. వతి త్) ధనవంతుఁడు, ఆస్తిగలవాఁడు

విత్తవర్ధనము సం విశే (అ అ. అ) ధనమును వృద్ధిచేయునది, లాభకరమైనది, ఆదాయము కలిగించునది.

విత్తాగమము సం వి అ. పుం ధనలాభము, ధనప్రాప్తి.

విత్తి సం వి ఇ స్త్రీ 1 జ్ఞానము, తెలివి 2 విచారము, ఆలోచనము. 3. సంపాదన, గడించుట, పొందుట.

విత్తించు స క్రి (√ విత్తు) విత్తనము నాటించు
గీ విరివిగాఁ బైరు విత్తించు వేళ్లఁగొలుచు, గాఁగ మామకసస్యముల్ గడుఫలించు ... వేం. పంచ 5. 13.

విత్తిడు అ క్రి (విత్తు+ఇడు) విత్తులు చల్లు.
క క్షేత్రమెఱిఁగి విత్తిడుటయుఁ, బాత్రమెఱిఁగి దాన మిచ్చి పనుచుటయు వివే, కప్రాణ పరాయణులకు, ధాత్రీశ్వర యిందువందుఁ దగ మేలొసఁగున్. వి పు. 5. 130

విత్తు స. క్రి. (విత్తనములు) చల్లు.
సీ. పెంచంగఁ బెరిఁగె నావృథ్విపైఁ గొండలు విత్తిరాయడవుల వివిధగతుల.. నీతిసీ శ. 60.
ద్వి. త్రొక్కినచోటెల్ల దున్నకపండ, దిక్కులఁబసిఁడి విత్తిన పైరుగాఁగ ద్వి పరమ. 3. 182 పా
ఆ పూర్వజన్మమందుఁ బుణ్యంబు సేయని, పాపి ధనముకాశ పడుటయెల్ల, విత్తమఱచి కోయ వెదకిన చందంబు, విశ్వ .. వేమ 1 44.
ద్వి. మామిడివిత్తుదా మహిమీఁద విత్త, వేమగునే పెక్కువిధు లెలచెప్ప. బస పు (ప్రాత ప్రతి.) 1 261 పం
వి. విత్తనము
గీ. విత్తు సహకారి గాకున్న రిత్తనేల, వంధ్యమగుఁ గాక తా ఫలవంతమగునె ... భార. అను. 1 136
గీ. తవరిహేమంత మగుడుఁ బద్మంబు లడఁగి, పోయెఁబోయినఁ గొలపొక్క పువ్వుతనకు, విత్తుగా దాఁచికొనియున్న విధముపోలె, శైల సుత ముఖముదళ హాసమున వొప్పె కు. సం. 6. 783.
విత్తఁదగు=సమూల నాశనమగు
ఉ. .. ... నీ, వేఁడిమి చూపియూథపుల విత్తఁదఁ గందును మాడివైవు .. భా రా యు 783
జ విత్తించు, విత్తిడు, విత్తుపట్టు, విత్తుమాల్చు.

విత్తు సం వి త్ స్త్రీ దీనికిఁ బ్రత్యేక ప్రయోగము లేదు
1 జ్ఞానము 2. గ్రహణశక్తి, తెలివి.

విత్తుపట్టు వి (విత్తు+పట్టు) సస్యములు ఫలించు పొలము
వ. ... చెఱువు దక్షిణాన మువ్వదిపుట్లు విత్తుపట్టు సర్వాకర పరిహారముగా శ్రీచోడ గంగ్గ దేవరిచ్చి . దా. శా. 1015.

విత్తుమాల్చు స క్రి (√ విత్తు) చంపు, కడతేర్చు.
గీ. చటులగతిఁ గొన్ని కణుజుల సంహరించె, వెంటఁబడి కొన్ని శశముల విత్తుమాల్చెఁ, గొన్ని జింకల ప్రేవులు గ్రుచ్చివైచెఁ, గుక్క లాఖేటకంబున నుక్కుమిగిలి పి శకుం. 2. 15.

విత్తేశుఁడు సం వి. అ పుం. కుబేరుఁడు.

విత్రాసము సం వి అ. పుం భయము, వెఱపు

విత్సనము సం. వి అ పుం. వృషభము, ఎద్దు.

విథుర సం. వి. ఆ స్త్రీ విధవ, ముండమోపి. (కాచ)

విథురుఁడు సం. వి అ పుం. 1. రాక్షసుఁడు. 2. చోరుఁడు

విద సం వి ఆ స్త్రీ 1. జ్ఞానము. 2. గ్రహణశక్తి

విదంశము సం వి. అ పుం దప్పి గలిగించెడి కారము గల యాహారము

విదగ్ధ సం వి. ఆ. స్త్రీ చాతుర్యమును, చుఱుకుఁదనమును గల స్త్రీ, చమత్కారిణి.

విదగ్ధము సం విశే. (అ అ. అ) 1 ఎక్కువగా దహింపఁబడినది, తగులఁబెట్టఁబడినది. 2 పండఁబడినది 3. అఱిఁగినది, జీర్ణమైనది. 4. నశింపఁ జేయఁబడినది, ధ్వంసము చేయఁబడినది 5 వాఁడియైనది, చురుకుఁదనము గలది, నేర్పుగలది, 6 జిత్తులు గలది, కపటముగలది. 7. తగులఁబడినది. 8 జీర్ణము కానిది, అఱుఁగనిది. 9 మనోహరము, ఇంపైనది 10. గౌరవార్హమైనది. (వేషము.)

http://teluguthesis.com/index.php

విదగ్ధుఁడు సం. విణ. (అ. అ. అ) నేర్పరి, చతురుఁడు, నిపుణుఁడు. 2 కపటియైనవాఁడు, జిత్తులుగలవాఁడు.

వి. అ. పుం. 1. పండితుఁడు, విద్వాంసుఁడు, 2. దుర్ణయము గలవాఁడు, పొగరుఁబోతు.

విదథుఁడు సం. వి. అ. పుం. 1. కృతి, ధన్యజీవి. (మే ని) 2 యోగి, విద్వాంసుఁడు (ఆ ని.)

విదరము సం. వి. అ. పుం. 1. చీల్చుట, భేదనము. 2. వృక్షము, చెట్టు

విణ. (అ. అ. అ) భయరహితము, భయములేనిది. (వాచ.)

విదర్భ సం. వి. ఆ. స్త్రీ ఒక పట్టణము.

విదళితము సం. విణ. (అ. అ. అ) 1. మిక్కిలి ఖండింపఁబడినది. 2. మిక్కిలి భేదింపఁబడినది.

విదర్భజ సం. వి. ఆ. స్త్రీ. విదర్భ దేశపురాజు కూతురు. 1. దమయంతి. 2. లోపాముద్ర, అగస్త్యుని భార్య 3 రుక్మిణి, కృష్ణుని భార్య. (ఇట్లే విదర్భతనయ మొ)

విదర్భము సం. వి. అ. పుం. ఇప్పుడు బేరారని వ్యవహరింపఁబడు దేశ విశేషము 2 నిర్జన ప్రదేశము, జనులు విడిచిపోయిన దేశము.

విదర్భసుభ్రువు=విదర్భజ సం. వి. ఊ. స్త్రీ

విదర్భుఁడు సం. వి. అ. పుం. విదర్భ దేశపు రాజు. బ. విదర్భదేశ నివాసులు.

విదలనము సం. వి. అ. న. చీల్చుట, బ్రద్దలుచేయుట.

విదలము సం. విణ. (అ. అ. అ) 1. చీల్పఁబడినది, బ్రద్దలు చేయఁబడినది. 2. (పువ్వు) వికసినది, వికసించినది.

వి. అ. పుం. 1. విడఁదీయుట, ఎడఁబాపుట. 2 చీల్చుట. 3. భక్ష్యము, పిండి వంటకము. 4 అడవిగోవిదారము.

న. 1 బద్దలతో నల్లిన పాత్ర, వెదురుబుట్ట. 2. కానిమ్మచెట్టు పట్ట, 3. రెమ్మ, ఉపశాఖ. 4 ముక్క, చెక్క. 5. కందిగింజ మొదలగువాని బద్ద.

విదళించు సం. స. క్రి 1. చీల్చు, భేదించు, పగులఁగొట్టు.

క. విదళింప మఱుకు సింగపుఁ, గొదమయు మదఘలిత గండ కుంజరములపై, నిది బలశాలికి సైజము, గద తేజోనిధికి వయసు కారణమగునే. భర్తృ 1 31

సీ. విటుల గుండెలలోన విదళించు చిగురాకు సంపెట ప్రవేలెందు సమసె వేఁడు .. వీర. 2. 116.

2. నఱకు, ఖండించు.

సీ కలుషంబు విదళింపఁగల ధర్మశాస్త్ర ప్రపంచంబు లెవ్వాని పలుకుఁ బళ్లు వరాహ 1. 9.

చ కడఁగిన వీరుఁ డారసిలి ఖడ్గముచే విదళించి పెంచుటో కృష్ణాభ్యుదయము. (ప్రా.)

విదారకము సం. విణ (అ తికా అ)

వి అ పుం 1 చీల్చునది, విభాజకము, విభజించునది. ప్రవాహ మధ్యమునమున్న వృక్షము లేక పెద్దఱాయి 2 చెలమ, ఎండిపోయిన యేటిలోఁ ద్రవ్విన గుంట.

న. 1. జలబంధనము, ఆనకట్ట 2. చవుటివేల.

విదారణము సం వి అ. పుం 1. ప్రవాహ మధ్యమునమున్న చెట్టు, పెద్దఱాయి, బండ 2. కర్ణికార, కొండగోఁగుచెట్టు 3 యుద్ధము

న 1 చీల్చుట, పగులఁగొట్టుట 2 బాధించుట, హింసపెట్టుట 3 చంపుట.

విదారము సం వి అ పుం 1. చీల్చుట, పగులఁగొట్టుట, ముక్కలు చేయుట 2. యుద్ధము 3 నది, చెఱువు మొదలగువానియం దెక్కువగా నుండు జలము పొర్లిపాఱుట, జలోచ్ఛ్వాసము.

విదారి సం వి ఈ, స్త్రీ 1. గజ్జలోనివాపు (ఆ ని) 2. శాలపర్ణి, ముయ్యాకుపొన్న. 3 భూమికూష్మాండి, నేలగుమ్మడి. (వృ వి) 4. కంఠరోగవిశేషము, గొంతులోఁ బుట్టెడి యొకానొకరోగము. (వాచ.)

విదారించు సం స. క్రి చీల్చు, బ్రద్దలుచేయు.

మ. ... ... అశ్వ వికాయోదర పార్శ్వముల్ కరటిహస్తంబుల్ విదారించి యు, య్యనరథ్యాధిపు పేనగాడుపుల రథ్యానిన్ బలెన్ గూల్చినన్ .. ఉ రా 3. 161.

విదారిగంధ సం వి. ఆ. స్త్రీ. ముయ్యాకు పొన్న. (వృ. వి.)

విదారువు సం. వి ఉ. పుం. ఊసరవెల్లి, తొండ.

http://teluguthesis.com/index.php

విదాహము సం. వి. అ. పుం. 1. కాలుట, తగులఁబడుట. 2. జ్వాల, పెద్దమంట. 3. తైక్ష్ణ్యము, వాఁడిమి.

విదాహి సం. వి. న్. పుం. దాహమును (అత్యుష్ణమును) బుట్టించెడి పదార్థము.

విదాహించు సం. అ. క్రి. తాపమునొందు

వ. ఇట్లు మోహానలంబున దేహంబు విదాహింప నయ్యుర్వీ గీర్వాణుఁడు చలిత వియోగి ప్రాణుండగు పంచ బాణుం దలంచి . వేం. పంచ 4 250.

విదిక్కు సం వి క్. స్త్రీ మూల, రెండు దిక్కుల నడిమిభాగము.

విదిక్కుపడు మి అ క్రి దిగ్భ్రమ చెందు

సీ. నామాట కులికి మిన్నక కాలభైరవుం డేలోన నిద్దఱ నిట్లు ద్రుంచె, నింక నెందఱఁ జంప నెంచినాఁడో యని విడిచి కన్కని గుడివెడలి పాఱి.

గీ రేను నామాట పద్యంబుగా నొనర్చి వ్రాసి నిలిపితి నంత నెవ్వారలైన, మ్రొక్కఁ జనుదెంచి కాంచి విదిక్కు పడుచు, వెడలి మఱి చూడరిట వెరవేఁకి పట్టి. ద్వా 4 70

విదితము సం విశే (అ ఆ అ.) 1 తెలిసినది, బోధపడినది. 2 తెలుపఁ బడినది. 3. ప్రసిద్ధి కెక్కినది, ప్రఖ్యాతము 4 కోరఁబడినది, ప్రార్థితము 5 అంగీకరింపఁబడినది. 6 వాగ్దానము చేయఁబడినది 7 యుక్తము. (ఈ యర్థము సంస్కృత గ్రంథములందుఁ గానరాదు)

క అది గావునఁ గార్యార్థము, మదవ గురుని కడకు నిపుడు మన మూరకపో, విదితముగాదె తెరవన, ముదితయుఁ దవవిభుని వాక్యములకు వలరుచున్ కుచేల 1. 112

వి అ న 1 ఎఱుక, జ్ఞానము 2 ప్రసిద్ధి, ప్రఖ్యాతి 3 లాభము, ప్రాప్తి. 4 అంగీకారము ఒప్పుదల

విదితుఁడు సం వి. అ పుం పండితుఁడు, చదువరి.

విదియ వి. (సం. ద్వితీయా) పక్షమందు రెండవ తిథి.

గీ. విదియ నాఁడేరు వడకున్నఁ దదియనాఁడు, కావఁ బడియెడు పనికింత కనల నేల... యయా. 5, 9.

సీ. వర్ష గర్భము నడవకపోయె విదియలఁ గుము దాప్త దారణ గొమ్ము దఱిగె .. కాశ. 3. 149.

విదిలించు స. క్రి (√ విదులు) 1 జాడించు, చలింపఁ జేయు.

సీ. అలవోక సోల వాలాగ్ర మొకించుక విదిలించు నంత నవ్విహగ విభుఁడు ... సమీర. 6. 169

క ఆ నీరు సోఁకి మాయా ధేనువు తా నిద్రపోయి తెలిసిన పగిదిన్, మేను విదిలించికొంచున్, మౌనులు వెఱగంది చూడ మగువయగు తఱిన్. వరాహ. 10 60.

2 జాడించు, కడుగు, శుభ్రము చేయు.

ద్వి. పీఁకతో నలికిన పిత్తులు నీళ్ల, విదిలించుకొని వచ్చి వేఁపి దంపించి . . బస. పు 4. 970. పం

3 విదుర్చు, వదలుచుకొను.

చ. విడువిడు పట్టరాకు మలివేణి యటంచును జాతి కెంపురా, కడియపుఁ గేలు ఘల్లు రవఁగా విదిలింప ... దశా. 5 24.

4 విదులుచు, దులుపు.

చ కంథ గ్రక్కున విదిలించి యందుఁ బది కోటుల మాడలు రాలఁ ద్రోపుగా . విక్ర. 2. 18.

సీ. వంజెళ విదిలించి తాంబూల దళపూగ నివహంబుఁ జాలగ నించు కుబ్జ .. ఆము 7. 7.

5. విదుర్చు, పోఁగొట్టు

వ . ఆఁకటఁ గటకటంబడి గ్రాసంబు వేఁడినఁ జెడు పురుపునుం బోలె విదిలించు వారలే కాని యాయాసం బెఱింగి రమ్మను వారు లేరు. (కసరికొట్టు అని భావము) శుక. 3. 187

విదిలించుకొను స క్రి (విదిలించు+కొను) దులుపుకొను, కదలించుకొను

క. అని శ్రీపతి యానతి యిచ్చిన మందల విడిచె నతని సిద్ధ విభుఁడు వాఁడును గులగులరై లావగ, శివమై విదిలించుకొనుచు లేచెఁ గిదుకుచున్. పాండు. 4. 297.

విదిల్చు స. క్రి. (√ విదులు) విదులఁ జేయు, దులుపు.

http://teluguthesis.com/index.php

క తెక్కలు విదిల్చి లావులు, ముక్కుకొనందువ్వి. శుక. 1. 23౪.

విదిశ సం. వి. ఆ స్త్రీ. 1. దశార్ణ దేశమునకు రాజధాని. 2. మాల్వదేశము నందలి నదీ విశేషము. 3 విదిక్కు, మూల, రెండు దిక్కులనడిమి భాగము.

విదీర్ణము సం. విణ. (అ. ఆ. అ) 1. చీల్పఁబడినది, బ్రద్దలు చేయఁబడినది, ముక్కలు చేయఁబడినది, 2. తెఱవఁబడినది. విస్తరించినది

విదుఁడు సం. విణ (ద్) (సమాసాంతమున) తెలిసినవాఁడు (వేద విదుఁడు మొ.)

వి ద్ పుం 1 బుధ గ్రహము. 2. పండితుఁడు, చదువరి

విదురు=విదులు అ. క్రి. (క. ర.)
(చూ. విదురుచు)
ఈ · విదురుచు, విదుర్చు, విదుర్పు.

విదురుఁడు సం. విణ (అ. ఆ. అ) బుద్ధిమంతుఁడు, తెలివి గలవాఁడు.

వి. అ పుం. 1 పండితుఁడు, చదువరి. 2. యుక్తులు గలవాఁడు, కుట్రలు పన్ను మనుష్యుఁడు. 3. పాండురాజు తమ్ముఁడు, కౌరవులకు మంత్రి.

విదురుచే=విదుర్చు స. క్రి. (√ విదురు) విదురఁజేయు, విదిలించు

క. కప్పుంగొప్పులఁ జిమ్మం, గప్పుల మొగముల నొడళ్లఁగప్పిన మెఱుఁగుం, బుప్పొడి విదిరిచి కొని మఱి, యప్పడఁతుక లరిగి కప్రపసఁటుల చెంతన్. యయా. 4. 28.

విదుర్చు=విదురుచే, విదులుచే, విద్రుచు, (√విదురు) స. క్రి 1. దులుపు.

గీ. రాలియున్న పుష్ప ప్రకరము విదిర్చి, చెన్నుగా నున్నచేసిన సెజ్జయనఁగ, వేఁగుటయుఁ జుక్కలన్నియు విరిసి విశద, కాంతిఁ దెలుపొందెఁ జూడ నంబరతలంబు. శార. విశా. 2. 289.

ఉ. ... పెన్నెఱుల్, వేమరుచేతులం బిడిచి విప్పి విదిర్చి నఖాంకురంబులన్, గోముల లీలదువ్వి... పారి. 2. 10.

2. చలింపఁజేయు.

క. తలిరాకు మెఱుఁగు వాతెఱ, కలకంఠవిటుండు గమియఁగాఁ జూతలతా, లలన విదుర్చెను గంటివె, యలికంకణ ముఖర విటపహస్తముల సఖీ పారి 3 49

చ. రసా, తలమునమండి వెల్వడు నుదారతమేను విదుర్చ ... భాగ 3 485

ఉ. ... గ్రక్కున వారుపాటి మునుగంబడ నెక్కిన బిట్టుదూలి న,ల్దిక్కులఁ గూల గాత్రము విదుర్చె నతండు మదద్విపాకృతిన్ ... భా రా. యు 940

3 ప్రసరింపఁజేయు

రగడ .. గొడిపై తింత్రిణీకులము విదుర్చెన్, పడ పిండె జనావళి పడఁ దిర్చెన్ ... బహు. 2. 18.

చ ... విస్ఫుట పటుదీర్ఘనిశ్వసనముల్ బలితంపు శిఖల్ విదుర్పఁగా .. దశా. 2. 26

4. ఒసఁగు, ఇచ్చు

వ. అప్పుణ్యవంశంబు (శూద్రవంశంబు) ...విశ్వవిశ్వంభరా క్రీడనంబు దనకు విదుర్చిన పరమ శాంతి యంతరంగంబున సంతరించి నిఖిల ప్రపంచంబునకు నాధారంబై ప్రవర్తిల్లె ... భీమ 1. 31.

5 తొలగించు, త్రోసివేయు,

సీ తన మ్రొక్కు కిముకఁ గైకొనక లచ్చి విదుర్పఁ బదనఖంబంటిన ఫాలతలము... దశా. 8. 145

6 జాడించు

సీ. స్నాతుఁడై మెయినీరుచేతఁ దొడయఁ జీరనార్ప వెంద్రుకలు విదుర్పఁ గూడదు ... మార్క. 3 283

7. విదళించు,

సీ. ఆమాధవి పరాగ మతిరాగము మించఁ బఱతెంచు కలకంఠిపై విదుర్చె ... వసు 1. 128.

విదుర్పు(రుపు) వి. (√ విదుర్చు) కదల్చుట.

వ. ఇట్లేయు నా సూతనందను విల్లు విదుర్పుదోఁపక గుడుసు పడుటఁ జక్రాకృతింబొలుచు నవలశిఖల చెలువుదాల్చె ... భారం. ద్రోణ. 4. 232.

చ. .... తొక్క విదుర్పు మున్నుగా, పడఁకుచుకాళ శేష్టుడిగెఁ బతులు వశము జానువుల్ చౌరక్... అశ్వ. 4. 118.

http://teluguthesis.com/index.php

విదులము సం. వి అ. పుం. 1 ప్రబ్బలిచెట్టు. 2. నీటి ప్రబ్బలి. (వృ. వి.) (మే. వి.) 3 గోపరసము, బాలెంతబోలు. (ఒకదినుసు పరిమళముగల బంక)

విదులు స క్రి 1. విడుచు, త్యజించు.

క. పదియాఱువేల నూర్వురు, సుదతులు వెనమంద్రునీకు సొంపుగ భార్యల్, విదితంబుగ బహురూపుల, విదులక భోగింపు దొరవేడుకఁ గృష్ణా. కృష్ణ శ. 23.

1. రాలు. (చూ విదురుచు.)

జ విదిలించు, విదిలించుకొను, విదుల్చు, విదులుచు, విదుల్చుకొను, విదుల్పు

విదులుచు(ల్చు) స క్రి 1 దులుచు

చ .. పదములు జంఘలూరువులు బాహువులోలి నమర్చి త్రొక్కియున్, విదులిచియున్ నొగిల్చియుమ వ్రేసియు నొంచెవతండు వ్రేల్మిడిన్ .. హరి. ఉ 10 255.

2 ప్రసరింపఁజేయు.

సీ. విషము విదుల్చుచు వెస ఘన విముఖతఁ జమజాల పదము లీ సారసములు ... రసి. 4. 52.

3. రాల్చు

ద్వి. ... ఆ తటినొక్క యుదుత ... అచ్చపు భక్తితోవట వార్ధి మునిఁగి, వచ్చితా నిసుకలో వడి బొరలాడి, తడయక చనుదెంచి తన మేని యిసుక, వడఁ గట్టపై .... విదుల్చె . రం. రా. యు. 315 పొ 23. పం

4. దులుపు

ద్వి జడలు వీడఁగఁగళాసములు విదిల్చి, మడిచి చంకలనిడి మరలి చూచుచును . ద్వి హరిశ్చ. పూ. 420. పం.

వ .. పరాగంబులు రాల్చుచుం బయ్యెదలు విదుల్చుచు ... కళా 6 225.

విదుల్చుకొను స. క్రి (విదుల్చు+కొను స్వార్థమున) దులుపు

క. కొఱనెల సుధారసంబునఁ గఱవోవఁగ నొరసి కడిగి కౌముదితోఁ గ్రొమ్మెఱుఁగుల విదుల్చుకొనిపై, మెఱుఁగిడు వట్లొప్పునగజ మృదునిటలరుచుల్ కు. సం. 8. 312.

విదుల్పు(లుపు) వి (√విదుల్చు) విదిలించుట విక్షేపణము.

వ .. జవంబులు రవంబులు వదుల్పులు విదుల్పులు వీకులు తాఁకులు .. భీమ 4. 60.

ఉ. పైటకు లాగులాడ కటిపై ఘటియించిన చేవిదుల్పులన్, వాటిలి నీవికై పెనఁగిపైఁబడి చేతులు తట్టి వేఁతల, నీమ్మటుగ నాటఁ బట్టులలిమిం గనమిం దగ దొట్టు కెట్టిపో, రాటములాడెనాయన కొయారి యెడాటములన్ హుటాహుటన్ పాంచాలీ. 5. 20.

విదువు సం. వి. ఉ పుం 1. ఏనుఁగు కుంభస్థలము నడిమి భాగము. 2 నీటి గుజ్జము

విదుషి సం వి ఈ. స్త్రీ విద్వాంసురాలు.

విధూనము సం విశే (అ. ఆ అ) మిగుల బాధింపఁబడినది, హింసపెట్టఁబడినది

విదూరగము సం. విశే (అ. ఆ ఆ) మిక్కిలి దూరముగా వ్యాపించునది, మిక్కిలి దూరముగాఁ బోవునది

విదూరజము సం వి అ. న వైడూర్యము, నవరత్నములలో నొకటి.

విదూరము సం. విశే (అ ఆ. అ.) మిక్కిలి దూరమున నున్నది, దవ్వున నున్నది.

వి. అ పుం వైదూర్యములు పుట్టెడి పర్వతము.

న. మిగుల దూరము, కడుదవ్వు.

విదూషకుఁడు సం. విశే. (అ ఈ అ.) 1 మలినముగాఁ జేయువాఁడు, పాడుచేయువాఁడు, చెఱచువాఁడు 2 దూషించువాఁడు, నిందించు వాఁడు 3. చమత్కారి, హాస్యముగా మాటాడువాఁడు.

వి అ. పుం 1. హాస్యగాఁడు 2. శృంగార నాయకుని సహాయులలో నొకఁడు.

(ఇతఁడు తన రూపము పని వేషము భాష మొదలగు వానిచేత నెల్లరకు నవ్వుఁ బుట్టించుచుఁ దన పని నెఱవేర్చుకొనెడి స్వభావము గలవాఁడు.)

3. భోగలాలసుఁడు

విదూషణము సం. వి అ. న 1. చెఱుచుట, పాడుచేయుట, 2. నిందించుట, దూఱుట.

విదేశజము సం. విశే. (అ. అ. అ.) దేశాంతరమునఁ బుట్టినది. పరదేశమున నుద్భవించినది.

విదేశము సం. వి. అ. పుం. పరదేశము, దేశాంతరము.

http://teluguthesis.com/index.php

విదేశి సం. విశే (న్. వి న్.) దేశాంతర సంబంధి, పరదేశస్థుఁడు.

వి న్. పుం. దేశాంతరము నుండి వచ్చిన మనుష్యుఁడు, అన్యదేశస్థుఁడు.

విదేశీయుఁడు = విదేశి సం. విశే. (అ. ఆ అ)

విదేహ సం. వి. ఆ స్త్రీ. మిథిలా పట్టణము, విదేహనగరి.

విదేహము సం. వి అ. పుం 1. విదేహదేశము, దేశవిశేషము. 2. విదేహమను నొకానొక మండలము, భూభాగము

విదేహుఁడు సం విశే (అ ఆ అ) 1. దేహము లేనివాఁడు, దేహసంబంధము లేనివాఁడు. 2 కంఠము క్రింది భాగము లేనివాఁడు

వి అ పుం 1. విదేహ దేశనివాసి 2. జనకమహారాజు.

విద్దె(ద్దియ) వి (సం విద్యా.) 1. చదువు.

సీ. తెలిపి చూపక మ్రోలఁగిలికొని విద్దెలఁ గొలల వారల కీర్తి మొలఁగుటయును .. అ రా. బాల. 45.

ద్వి. విద్దెలు నెఱపుచు విభుని ముందఱను, ముద్దులుగులుకుచు మోహనాకృతుల .. రం. రా బాల. 21 పే. 4. పం.

2. మాయ.

ఉ. .. ఇంద్రియంబులన్, బెద్దవునీవెఱుంగని ప్రవీణపు బుద్ధులు లేవు గావనీ, విద్దెలు మానుమాను మవివేకము జెందను నిన్ను వేఁడెదన్. చంద్ర. వి. 2. 128

3. దంభవాక్యము, బడాయి

ద్వి. విద్దెలాడెదుఁగాక విందుమే తొల్లి ... బస. పు. 5. 105. పం

విద్దె(ద్దియ)ము వి (సం. విద్యా) తొలుసారి బాలకులు లేచి నిలువబడుట.

క. విద్దెములు సేయరాదా, ముద్దులపట్టియటంచు ముచ్చట దీరన్, దద్దయుఁ దలిదండ్రులు తము, ముద్దిడుకొన వటుఁడు వెలసె మోహనలీలన్. ఇందు. 2 17.

మ. జనకుండయ్యలు విద్దె మేదియన ... దశా. 4. 142.

ఉ ముద్దులమాటలున్, జిలుగుమోముక నున్నని లేత చెక్కులున్, గొద్దిగ నున్న వెన్నడు ముకూఁకటి కందక ఫాలపట్టికన్, విద్దెము సేయు ముంగురులు విప్పగు తెప్పల గొప్పకన్నులున్, బ్రొద్దొకవింతయై యమరెఁ బుష్ప సుగంధికి బాల్యవేళలన్ అని. 2 61

(ఇట "విద్దెముసేయు = చిందులాఁడు" అని భావము)

విద్య సం. వి. ఆ. స్త్రీ 1 జ్ఞానము, తెలివి 2 తత్త్వజ్ఞానము, ఆత్మసాక్షాత్కారము 3 చదువు, జ్ఞానహేతువగుశాస్త్రాదికము. (చతుర్విద్యలు ఆన్వీక్షికి, త్రయి, వార్త, దండనీతి మనువు ఆత్మవిద్యయైదవదిగాఁ జేర్చి యున్నాఁడు) (చతుర్దశ విద్యలు నాలుగు వేదములు, ఆఱువేదాంగములు, ధర్మశాస్త్రము, మీమాంస, న్యాయశాస్త్రము, పురాణము. ఆయుర్వేదము, ధనుర్వేదము, గాంధర్వము, అర్థశాస్త్రము అను వానితోఁ బదునెనిమిది.) 4 దుర్గాదేవి 5. దేవీమంత్రము 6. ఇంద్రజాల నైపుణ్యము, గారడీ యందలి నేర్పు.

విద్యమానము సం విశే (అ ఆ. అ) 1 ఉన్నది, స్థితము 2. సమక్షమున నున్నది, ఎదుటనున్నది. 3. సత్యమైనది, యథార్థము.

విద్యలవాఁడు మి. వి (విద్యలు + వాఁడు) ఐంద్రజాలికుఁడు, గారడివాఁడు.

గీ వదలి శౌర్యంబు విద్యలవాని కరణి, నింద్రజాలంబు పన్నెదవే బలీంద్ర దశా 2. 408.

విద్యాకరుఁడు సం. వి. అ పుం. విద్వాంసుఁడు, చదువరి

విద్యాచంచువు = విద్యాచణుఁడు సం. విశే (ఉ.)

విద్యాచణుఁడు సం విశే (అ ఆ. అ) విద్యచేఁ బ్రసిద్ధికెక్కినవాఁడు.

విద్యాదలము సం వి. అ. పుం భూర్జపత్ర వృక్షము.

విద్యాదాత సం. వి. ఋ. పుం. చదువు చెప్పువాఁడు, విద్యనిచ్చువాఁడు, గురువు.

విద్యాదానము సం. వి. అ. న. 1. విద్యనేర్పుట, చదువుచెప్పుట. 2. పుస్తకాదికము నొసఁగుట. (వాచ.)

విద్యాదేవి సం. వి. ఈ. స్త్రీ. సరస్వతీదేవి.

http://teluguthesis.com/index.php

విద్యాధరి సం వి ఈ స్త్రీ విద్యాధర స్త్రీ.

విద్యాధరుఁడు సం. వి అ పుం దేవతలలో నొక తెగ పురుషుఁడు

విద్యానులాపి సం విశ (న్ నీ న్) విద్యను వల్లించువాఁడు, వల్లె వేయువాఁడు

విద్యాభ్యాసము సం వి అ పుం విద్యనేర్చుకొనుట, చదువుకొనుట, జ్ఞానమును పొందుచుట

విద్యారంభము సం వి అ పుం విద్యయొక్క యారంభము) చదువు ప్రారంభించుట, పిల్లవానినిఁ జదువులోఁ బ్రవేశపెట్టుట

విద్యార్జనము సం వి అ న. విద్యను సంపాదించుట, చదువుకొనుట, జ్ఞానసంపాదనము

విద్యార్థి సం వి న్ పుం 1 చదువు కోరువాఁడు 2. చదువుకొనుచున్నవాఁడు

విద్యార్థుఁడు సం వి అ పుం విద్యయే ప్రయోజన ముగాఁ గలవాఁడు

విద్యాలయము సం వి అ పుం. బడి, పాఠశాల, విద్యాస్థానము

విద్యాలాభము సం వి. అ పుం 1. విద్యాప్రాప్తి, చదువువచ్చుట 2. విద్యవలన సంపాదించిన ధనము.

విద్యావంతుఁడు సం. విశ (త్. తీ త్) విద్యగల వాఁడు, చదువరి

విద్యావృద్ధుఁడు సం విశ. (అ అ అ) విద్యచే నధికుఁడు, విద్యచేఁ బెద్దవాఁడు

విద్యావ్యసనము సం వి అ. న విద్యయందలి యాసక్తి.

విద్యా(వ్రత)స్నాతకుఁడు సం వి. అ పుం బ్రహ్మచారివ్రతము పూర్తిచేసిన బ్రాహ్మణుఁడు, విద్య పూర్తిచేసి గురుకులమునుండి మఱలిన బ్రాహ్మణుఁడు

విద్యుజ్జిహ్వుఁడు సం. వి అ పుం. మెఱుపువంటి నాలుక గలవాఁడు, ఒకానొక రాక్షసుఁడు.

విద్యుజ్జ్వాల సం. వి ఆ. స్త్రీ మెఱుపుయొక్క ప్రకాశము, మెఱుపుమంట.

విద్యుత్తు సం వి త్. స్త్రీ 1. మెఱుపు. 2 సంధ్యాకాలము (వాచ)

విశ. త్. ప్రకాశములేనిది, కాంతిలేనిది. (మే.ని.)

విద్యుత్ప్రియము సం వి అ న కాంస్యము, కంచు

విద్యుత్వంతము సం విశ (త్ వతీ త్) మెఱుపు గలది

వి త్. పుం మేఘము

విద్యుదున్మేషము సం వి అ పుం మెఱుపు ప్రకాశము, మెఱుపు వెలుగు

ఇశ్లే విద్యుద్ద్యోతము.

విద్యుద్దామము సం వి న్ న త్రాడువలె నుండెడి మెఱుపు, తీఁగ మెఱుపు

విద్యుల్లత సం వి ఆ స్త్రీ మెఱుపుతీఁగ, తీఁగ మెఱుపు.

విద్యుల్లేఖ = విద్యుల్లత సం. వి ఆ స్త్రీ

విద్యోతనము సం విశ (అ ఈ అ) 1. ప్రకాశింపఁ జేయునది. 2 స్పష్టపఱుచునది

విద్యోతించు సం అ. క్రి ప్రకాశించు

వ .. ఇంతటికి నధిష్ఠానంబై తదీయరాజధానియగు ప్రాగ్జ్యోతిషంబు విద్యోతించె. హరి ఉ 4 45

వ .. కంఠకోణంబునఁ గంఠికోపరి నీలంబునుం బోని కాలకూటంబున సంఘటిల్లు ధ్వాంతసంతమసంబునకు ఖద్యోతంబులునుం బోలె విద్యోతించు కంకణాశీవిషానల విస్ఫులింగంబులవలన దుర్నిరీక్ష్యం బగుచు ... భీమ 5 8.

విద్యోపార్జనము సం వి. అ న చదువును గడించుట, విద్య నేర్చుకొనుట.

విద్రధి సం వి ఇ పుం. కడుపులోఁ బుట్టుపుండు.

విద్రధినాశనము సం వి అ పుం. మునగ చెట్టు, శోభాంజనము (వృ వి) (త్రి ని)

విద్రము సం వి అ పుం. రంధ్రము, కన్నము (వా చ)

విద్ర(ద్రా)వము సం వి అ పుం 1 పాఱిపోవుట, 2 దిగులు, భయము 3. పారలిపోవుట, గట్టులు మునుఁగఁ బ్రవహించుట 4. కరఁగుట, ద్రవమగుట 5. నింద, దూఱు 6 జ్ఞానము, తెలివి

విద్రాణుఁడు సం విశ (అ అ అ) మేలుకువ చెందినవాఁడు, నిద్రనుండి లేచినవాఁడు

విద్రావణము సం. వి అ న. 1. తఱిమివేయుట, పరుగెత్తించుట, ఓడించుట 2. కరఁగించుట, ద్రవముగా జేయుట.

http://teluguthesis.com/index.php

విద్రావితము సం. విణ. ([illegible] ఆ. అ.) 1 తరుమఁబడినది, పరుగెత్తింపఁబడినది. 2. చెదరినది, చీల్పఁబడినది. 3. కరగింపఁబడినది, ద్రవముగాఁ జేయఁబడినది.

విద్రుచు = విదురుచు స. క్రి. 1. దులిపివైచు, వలచు.

వ .. తానుమగుడిచి దర్భపూరులు విద్రిచి యందఱకు వేలువేలశయనమ్ము లిమ్ముగా రచియించి .... భార. ఆది 7. 223.

2 విదిలించు, దులుపు.

వ. ... హిడింబుండను నొక్క రక్కసుండు వారి దవ్వులంజూచి మైపెంచి రూక్షకేశంబులు విద్రిచి ... భార. ఆది. 6 185

ద్వి అటు పట్టువడి యతఁడాకాశవీథి, బటుశక్తి నెగసి యుద్భటవృత్తి మెఱసి, విద్రిచినఁ బది వేల వీరులు ధాత్రియద్రువంగ మగ్గుమూచై త్రెళ్లిరంత ... రం. రా. యు. 348. పం 7. పం.

శా .. ఈ కంథచే, వేలతుల్ కనకంబురాలు విద్రువన్ విశ్వంభరాధీశ్వరా . విప్ర 2 7

3. చిమ్ము, విసరు.

మ. అది చూత్కారముఁ జేసి కేల్ విద్రుచు గొంచంభోజషండంబును, న్మదశంగిన్ బలు ద్రోఁతతో వెడలి పల్మాఱున్ మహా ఘీంకృతుల్, సెదరన్ వెండియుఁ దొండమున్ విద్రుచుచున్ శీఘ్రంబుపెన్ ద్రొక్కులుం, బొదలుం గూల్పుచుఁ బాటిజైన విలయంబుల్ సొచ్చె మద్రాకృతిన్ కేయూర. 2. 102.

4. రాల్చు.

ఉ. ఎద్రిచిన కాలపాశమున నిగ్రతివిమదిఁ గ్రోధవల్లికం, బద్రిచినవారు మన్నికత కాణపరంపరపై మిణుంగురుల్, విద్రుపఁగఁ దళ్ళలంబుల చవింబరికారులుగా శరీరపుం,జిద్రుపలు చేరుఁ దప్పుతుల చేతులఁగాక కులంబు వాతులన్. ఉ. హరి. 4. 109

5. విఱుచు.

సీ. గోవలవ్యాధిఁ గస్తూరిఁ గొఱతపఱచు, వెన్నపడిదెంబు జొబ్బిల విద్రిచివిద్రిచి ... నైష. 6 120.

విద్రుతము సం. విణ. ([illegible] ఆ. అ.) 1 (భయము వలన) పాఱిపోయినది. 2 క్షుబ్ధమైనది, కలఁత నొందినది. 3. కరఁగినది, ద్రవమైనది.

విద్రుమము సం. వి. అ. పుం. 1. పగడపుఁ జెట్టు. 2 పగడము, ప్రవాళము 3 నవాంకురము, క్రొత్త మొలక, చివురు.

విద్రుమల(తిక)త సం. వి. ఆ. స్త్రీ. 1. పగడపుఁ దీఁగ 2. (నలిక యనెడి) గంధ ద్రవ్య విశేషము

విద్వత్కల్పుఁడు సం. విణ. ([illegible]) కొంచెము తక్కువగాఁ బండితుఁడు, ఇంచుమించుగ విద్వాంసుఁడు.

(ఇట్లే విద్వద్దేశీయుఁడు, విద్వద్దేశ్యుఁడు.)

విద్వాంసుఁడు సం. విణ. (స్. దవ్. స్.) 1. తెలిసిన వాఁడు, బుద్ధిమంతుఁడు 2 చదువరి.

వి. స్. పుం. పండితుఁడు, చదువరి.

విద్వి(ట్టు)షుఁడు సం. వి. ష్. పుం. శత్రువు, పగవాఁడు.

విద్విష్టము సం. విణ. ([illegible]) ద్వేషింపఁబడినది, పగగొనఁబడినది

విద్వేషణము సం. వి. అ. న. 1 విరోధ కారణము 2. విరోధము, పగ

విద్వేషణి సం. వి. ఈ. స్త్రీ. కోప స్వభావము గల స్త్రీ రోషముగల స్త్రీ.

విద్వేషణుఁడు సం. వి. అ. పుం. శత్రువు, పగవాఁడు

విద్వేషము సం. వి. అ. పుం 1 విరోధము, పగ, శత్రుత్వము 2 (ఇతరులను) తక్కువగాఁ జూచు గర్వము, తిరస్కారము, తృణీకారము

విద్వేషి సం. విణ. (న్. ఈ. న్.) పగ గలవాఁడు, విరోధము గలవాఁడు.

వి. న్. పుం శత్రువు, పగవాఁడు

విద్వేషించు సం. అ. క్రి. విరోధించు, పగఁ గొను

శా. నా, సీరస్ఫార బలంబు లొండొరుల ధిక్షేపంబులే పారఁగా, వీరావేశ భరంబునం జెనఁగె విద్వేషించి .. జై. భా. 5. 176.

విధ సం. వి. ఆ. స్త్రీ. 1 పద్ధతి, ప్రకారము 2 మచ్చు, రకము, రీతి 3 సమృద్ధి, ఐశ్వర్యము 4 గుఱ్ఱము, ఏనుఁగు మొదలగు వానికిఁ బెట్టెడి యాహారము, దాణా. 5. చొచ్చు, ప్రవేశము 6 జీతము, కూలి. 7. పని, కృత్యము.

http://teluguthesis.com/index.php

విధము సం. వి. అ. పుం. 1 రకము, జాతి, మచ్చు. (బహువిధము) 2 రీతి, ప్రకారము, పద్ధతి 3 త్రివిధము, అష్టవిధము మొ. 4 గజకబళము, ఏనుఁగులకు బెట్టెడి దాణా 5. కలిమి, సంపద. (విల్యమ్సు) 6 చొచ్చుట, ప్రవేశము (విల్యమ్సు.)

విధవ సం. వి. ఆ. స్త్రీ. పెనిమిటిలేని స్త్రీ విగతభర్తృక, ముండమోపి.

విధవకుఁదలసుళ్లు వెదుకుట = నిష్ఫలమనుట.

సీ. జవ్వాది యలఁదినఁ జంకలెత్తఁగనేల విధవకుఁ
దలసుళ్లు వెదకనేల. రామ శ. 56

విధవనము సం. వి. అ. న. 1 శోకము, కలఁత, కదలిక 2 వణఁకు, కంపము

విధవాగామి సం. వి. న్. పుం. విధవను (రతియందు) పొందినవాఁడు

విధవావేదనము సం. వి. అ. న. విధవను (వితంతువును) పెండ్లాడుట

విధాత సం. విశే. (ఋ. తీ. ఋ.) చేయువాఁడు, కల్పించువాఁడు

ఋ. పుం. 1 సృష్టికర్త, బ్రహ్మ 2 దాత, ఇచ్చువాఁడు 3. విధి, దైవము 4 విశ్వకర్మ. 5. మన్మథుఁడు. 6 మద్యము 7 అధర్మము. (వాచ)

విధాతృఁడు సం. వి. ఋ. పుం. బ్రహ్మదేవుఁడు

సీ. .. ఇంద్రనందనునకు, దేవిఁగాఁ బ్రీతితో
దీనినీఁ గాంచితివని యున్నచో విధాతృనకు
నిట్లు, పాడియె ... భార. ఆది. 7 23.

ఉ. .. మారుతికిన్ జయంబొసఁగె మాల విధా
తృఁడు వాని గెల్పు కో,లేరికి సమ్మతంబగునె
యిట్టిది దీనను తెంపుగల్గునే ... భార సౌప్తి.
1. 218.

విధాత్రాయుస్సు సం. వి. స్. పుం. 1. బ్రహ్మదేవుని యాయువు. 2. సూర్యుని వెలుఁగు, ఎండ. 3. ప్రొద్దుతిరుగుడుపువ్వు చెట్టు.

విధాత్రి సం. వి. ఈ. స్త్రీ పిప్పలి. (వృ. వి.)

విధానకము సం. వి. అ. న. 1 శాసనము, నిబంధనము. 2 బాధ, నొప్పి.

విధానజ్ఞుఁడు సం. విశే. (అ. ఆ. అ.) విధినెఱింగినవాఁడు, చేయవలసిన పద్ధతి తెలిసినవాఁడు.

పుం. విద్వాంసుఁడు పండితుండు. ఇట్లే విధానగుఁడు.

విధానము సం. వి. అ. న. 1 ఏర్పాటు, ఏర్పఱుచుట 2 చేయుట, ఆచరించుట 3 సృష్టి, సృజనము 4 ఉపయోగము, ప్రయోజనము. 5 ఆజ్ఞ, శాసనము 6 శాస్త్రవిధి, ధర్మవిధి. 7 శాస్త్రవిహిత కర్మానుష్ఠానము, శాస్త్రమున చెప్పఁబడినట్లు కర్మముల నాచరించుట 8 పద్ధతి, ప్రకారము. 9 సాధనము, ఉపాయము. 0. సంస్కారము (ఉపనయనాది.) 11 లాభము, ప్రాప్తి 12. గజకబళము, ఏనుఁగులకుఁ బెట్టు దాణా. 13 ధనము. 14 బాధ, నొప్పి. 15 (వ్యాక) ప్రత్యయాదులను ప్రకృతికిఁ బూర్వపరములుగాఁ జేర్చుట 16 (నాట్య) భావసంధి. 17. విరోధకార్యము.

విధాయకము సం. విశే. (అ. యి. కా. అ.) 1 ఏర్పాటు చేయునది. 2. చేయునది, ఆచరించునది 3 సృజించునది. 4. విధించునది, ఆజ్ఞాపించునది 5 ఒప్పించునది, అధీనము చేయునది.

వి. అ. న. ఆజ్ఞ.

విధాయి సం. విశే. (న్. నీ. న్.) విధించువాఁడు.

విధి సం. వి. ఇ. పుం. 1 చేయుట, ఆచరించుట 2 పని. 3 పద్ధతి, రీతి, ప్రకారము 4 అప్రాప్తప్రాపకమైన వేదవాక్యము, ఒక పనిచేయవలయునని నిర్దేశించు వాక్యము, క్రియాప్రవృత్తి నిమిత్తమయిన వేదవాక్యము (ఇది అపూర్వవిధి, నియమవిధి, పరిసంఖ్యావిధి అని త్రివిధము.) 5 సంస్కారము వేదోక్తకర్మము. 6 ప్రవర్తన, నడవడి. 7. స్థితి, అవస్థ 8. సృష్టి, సృజనము 9 బ్రహ్మదేవుఁడు 10. అదృష్టము, దైవము 11 గజకబళము, ఏనుఁగులకుఁ బెట్టు దాణా 12. సమయము. 13 వైద్యుఁడు. 14 విష్ణుదేవుఁడు. 15 నియోగము, ఆజ్ఞ. 16 ఆజ్ఞావాక్యము (వాచ)

విధి(యి)ంచు సం. స. క్రి. 1 చేయు.

ఉ. ఇమ్ముగ నాత్మరక్ష విధియించు విధమ్మున
మంత్రరక్ష యత్నమ్మునఁ జేయఁగా
వలయు ... భార. ఆది. 6. 110.

http://teluguthesis.com/index.php

క శివతీర్థములోఁ నొందెను, శివాజ్ఞలోఁ నొందెఁ దాను జీవత్యాగం,బు విధించిన మానవుఁడును, భవత్ప్రసాదమున ముక్తిఁ బడయు మహేశా. శివ. శా. 281.

2. ఏర్పఱుచు, నియమించు, ఏర్పాటుచేయు

సీ. దివిజ మర్త్యాది జంతువు లమ్మహాత్ము విధించిన తెరువులఁ దిరిగి బ్రదుకు, చుండ ... భార. శాం. 3. 442.

గీ. స్మృతుల యందు బలాత్కార కృతములెల్ల,న కృతములుగా విధించి వాఁడట్టె మనువు ... నైష. 7. 72

విధిఘ్నుఁడు సం విణ. (అ ఆ. అ) శాస్త్రవిహితము లయిన కర్మములను ఆచరింపనివాఁడు, ఉల్లంఘించువాఁడు.

విధిజ్ఞుఁడు సం. విణ (అ. అ అ.) శాస్త్రవిహితము లయిన కర్మముల నెఱింగినవాఁడు

వి అ. పుం. శాస్త్ర విహితము లయిన కర్మముల నెఱింగిన బ్రాహ్మణుఁడు.

విధిత్స సం. వి. ఆ. స్త్రీ. 1. చేయవలయుననెడి కోరిక, ఆచరింప నిచ్ఛ. 2. ఉద్దేశము, కోరిక, ఇచ్ఛ

విధిత్సితము సం విణ (అ. ఆ అ) 1. చేయనిచ్ఛగింపఁ బడినది, చేయ నుద్దేశింపఁ బడినది.

వి అ. న. ఉద్దేశము.

విధిదర్శకుఁడు సం. వి. అ పుం. ఉపద్రష్టయనెడి ఋత్విక్కు, యజ్ఞమున నంతయు సరిగా జరిగినదియు లేనిదియుఁ జూచుచుఁ దప్పిన దానిని దిద్దుచుండెడి ఋత్విజుఁడు.

శ్లే విధి దేశకుఁడు.

విధిదృష్టము సం విణ. (అ అ అ) శాస్త్రమునఁ జూడఁబడినది శాస్త్రముచే విధింపఁబడినది

విధిద్వైధము సం. వి. అ న. విధి వాక్యములు, శాస్త్రములు వేర్వేఱర్థములను దెల్పుట, శాస్త్రము యొక్క భిన్నత్వము

విధియోగము సం. వి అ. పుం దైవ సంఘటనము, దైవయోగము, దైవవశము.

విధివంతము సం. విణ. అవ్య శాస్త్రార్హము, శాస్త్రవత్తు ("విధివత్తు" అనుట యుక్తము)

వ. ... వసిష్ఠుండు విధి వంతమ్ముగా సంవరణునకుం దపతి వివాహమ్ము సేయించె ... భార. ఆది 7 87.

విధివిహితము సం విణ (అ అ అ) శాస్త్రమున విధింపఁ బడినది

విధిహీనము సం విణ (అ అ అ) శాస్త్రీయము కానిది, అశాస్త్రీయము

విధుంతుదుఁడు సం. వి ఆ. పుం. చంద్రుని వ్యథ పెట్టువాఁడు, రాహువు.

విధుఁడు సం వి ఉ పుం 1. చంద్రుఁడు 2. విష్ణుదేవుఁడు. 3 బ్రహ్మదేవుఁడు 4 శివుఁడు

విధుక్షయము సం వి అ పుం. చంద్రుని క్షీణత, కృష్ణపక్షము

విధుతము = విధూతము సం విణ (అ అ అ)

విధుతి సం. వి ఇ స్త్రీ 1, కదలుట, కంపము. 2. ఇటు నటువిసరుట

విధుననము సం వి అ. న 1 కదలుట, కంపించుట, కలతనొందుట. క్షుబ్ధమగుట 2 వణఁకుట.

విధుప(పి)ంజరము సం వి అ పుం వెనుకకువంగిన కొనగల పట్టాకత్తి

విధుప్రియ సం వి. ఆ స్త్రీ తార,నక్షత్రము.

విధుర సం. వి. ఆ. స్త్రీ రసాల. పంచదారయుఁ బరిమల ద్రవ్యములు గలసిన పెరుగు

విధురదర్శనము సం వి. అ న. 1. అపాయమగపడుట, భయము తటస్థమగుట. 2 క్షోభమనుభవించుట, మనోవిచారము నొందుట

విధురము సం. వి. ఆ. న. 1. భయము, విచారము, అపాయము, హాని. 2. విరహము, ఎడఁబాటు

విధురుఁడు సం. విణ. (అ అ. అ.) 1 దుఃఖపెట్టఁబడినవాఁడు, బాధింపఁబడినవాఁడు, దుఃఖముగలవాఁడు, విచారమునకు లోనైనవాఁడు. 2. విరహతాపముగలవాఁడు. 3. శూన్యుఁడు, లేనివాఁడు. 4. ద్వేషముగలవాఁడు. పగగలవాఁడు.

వి అ పుం 1. భార్యపోయినవాఁడు, మృతపత్నీకుఁడు.

విధువనము సం వి. అ. న కదలుట, వణఁకుట. కంపము

http://teluguthesis.com/index.php

విధువు సం వి ఉ. పుం 1. చంద్రుఁడు. 2. కర్పూరము. 3 పిశాచము, రాక్షసుఁడు. 4 ప్రాయశ్చిత్తార్థమైన యాహుతి. 5 విష్ణుదేవుఁడు 6. బ్రహ్మదేవుఁడు. 7. శివుఁడు. 8. వాయువు 9 యుద్ధము

విధూతకల్మషుఁడు సం విణ (అ ఆ అ) పోఁగొట్టఁబడిన పాపముగలవాఁడు, పాపము లేనివాఁడు.

విధూతకేశుఁడు సం విణ. (అ ఆ ఈ అ) విరియంబోసికొనిన జుట్టుగలవాఁడు

విధూతనిద్రుఁడు సం. విణ (అ ఆ అ) పోయిన నిద్రగలవాఁడు, మెలకువ చెందినవాఁడు

విధూతము సం విణ (అ ఆ అ.) 1 కదలుపఁబడినది 2 విరియఁజేయఁబడినది, అలలవలెఁ గదలినది 3 వణంకినది, కంపమునొందినది. 4 తీసివేయఁబడినది, పోఁగొట్టఁబడినది 5. చంచలమైనది. 6. త్యజింపఁబడినది, విడువఁబడినది.

వి. అ. న. ప్రతికూలత, విరోధము

విధూతి = విధుతి సం

విధూననము సం వి విధుననము.

విధూనితము సం విణ (అ ఆ అ.) 1. బెదరింపఁబడినది, భయపెట్టఁబడినది, కలత నొందింపఁబడినది 2. దుఃఖపెట్టఁబడినది

విధృతము సం విణ (అ ఆ అ) 1 బలాత్కారముగాఁ పట్టుకొనఁబడినది; పట్టుకొనఁబడినది 2 విడదీయఁబడినది, దూరముగా నుంచఁబడినది. 3 పొందఁబడినది 4 అడ్డగింపఁబడినది, ఆటంకపరుపఁబడినది 5 రక్షింపఁబడినది, పోషింపఁబడినది

వి అ. న 1 ఆజ్ఞమల్లంఘించుట, ఆజ్ఞోల్లంఘనము 2 అసంతృప్తి, సంతుష్టిలేమి.

విధృతి సం వి ఇ స్త్రీ 1. ఏర్పాటు. 2. శాసనము

విధేయజ్ఞుఁడు సం. విణ (అ ఆ అ) విహితకృత్యము (తాను చేయవలసినపని) నెఱిఁగినవాఁడు

విధేయపదము సం వి అ న 1. చేయందగిన కార్యము. 2. (వ్యాక) క్రియాపదము, కర్తృకర్మముల గుణక్రియాదులం దెలుపుపదము.

వ్యతి ఉద్దేశ్యము.

విధేయము సం. విణ. (అ. ఆ అ) 1 చేయఁదగినది, జరుపఁదగినది. 2, విధింపఁదగినది, శాసింపఁదగినది, 3. (వ్యాక) కర్తృకర్మముల గుణక్రియాదులం దెలుపుట కుపయోగింపఁబడునది

వి అ. న 1. కృత్యము, విహితకార్యము. 2 కర్తృకర్మముల గుణ క్రియాదులం దెల్పు పదము.

విధేయావిమర్శము సం వి. అ పుం అవిమృష్ట విధేయాంశ మనెడి కావ్యదోషము. (విధేయాంశము ప్రధానముగా నిర్దేశింపఁబడకుండుట)

విధేయుఁడు సం. విణ. (అ ఆ అ) 1. ఒకరి యధీనముననున్నవాఁడు, అన్యాధీనుఁడు. 2. పరులకు లోఁబడినవాఁడు, లోఁగినవాఁడు. 3. వినయముగలవాఁడు, చెప్పినట్లువినువాఁడు.

వి. అ పుం. భృత్యుఁడు, సేవకుఁడు.

విద్ధకర్ణుఁడు సం. విణ (అ. ఆ అ) కుట్టఁబడిన చెవులుగలవాఁడు.

విద్ధము సం విణ. (అ ఆ. అ) 1. గ్రుచ్చఁబడినది, ప్రవేశపెట్టఁబడినది 2. గాయము చేయఁబడినది, ఆయుధాదికముతోఁ బొడువఁబడినది. (చెవి) కుట్టఁబడినది. 3. కొట్టఁబడినది; కొరడా మున్నగువానితోఁ గొట్టఁబడినది. 4. త్రోయంబడినది. 5 నిర్దేశింపఁబడినది 6 ఎదిరింపఁబడినది 7 సమానమైనది, సాటియైనది.

వి అ న గాయము

విధ్వంసము సం వి అ. పుం. 1. నాశము 2 పగ, విరోధము; అప్రీతి 3 అవమానము, ఇష్టములేకుండుట, అసహ్యము.

విధ్వంసి సం విణ (న్ నీ న్.) 1. మిక్కిలి ధ్వస్తమైనది, తునియలైనది 2 పగగలవాఁడు; విరోధి, పగగలది

విధ్వస్తము సం విణ (అ ఆ. అ) 1. బొత్తిగా నశించినది 2. ఎగురఁగొట్టఁబడినది. చెదరఁగొట్టఁబడినది 3 మఱుగుపఱుపఁగినది, కప్పివేయఁబడినది 4 కాంతిహీనముగాఁ జేయఁబడినది, (రాహుకేతువులచే) గ్రసింపఁబడిన, (సూర్యబింబము మొ)

వినఁబాటు = విన్నఁబాటు (√విన్న) వి విన్నఁబడుట, వైవర్ణ్ణము

చ. అమృతముఁగోలుపోయి విబుధారులు గంధగ
జాసురాంధక, ప్రముఖులు మోములందు వినఁ
బాటు దలిర్పఁగఁగూడియున్నచో, నమరఁగ్ర
వప్పుడేన్ను . భీమ 4 99,

http://teluguthesis.com/index.php

వినత సం. వి. ఆ. స్త్రీ 1 కశ్యపునిభార్య. అరుణ గరుడులకుఁదల్లి 2 ఒక విధమైన గంప బుట్ట.

వినతము సం. విణ. (అ. ఆ. అ.) 1 వంగినది, వ్రాలినది, ముందుకు వ్రాలినది. 2 నమస్కరించునది; అడఁకువగలది 3. మునిఁగినది, క్రుంగినది 4. వంకరయైనది. 5 (వ్యాక) సకారస్థానమున వచ్చినషకారము, నకారస్థానమున వచ్చిన ణకారము.

వినతాననుఁడు సం. వి (అ. ఆ. అ.) వంపఁబడిన ముఖము గలవాఁడు చిన్నవోయిన ముఖము గలవాఁడు.

వినతానందనుఁడు సం. వి అ పుం. (వినతకొడుకు) 1. అరుణుఁడు 2. గరుత్మంతుఁడు ఇట్లే వినతాసుతుఁడు. మొ

వినతాసూను(వు)ఁడు సం. వి ఉ పుం = వినతానందనుఁడు.

వినతి సం. వి ఇ స్త్రీ 1 వంగుట, వ్రాలుట. 2. నమ్రత, విధేయత, అణఁకువ. 3. ప్రార్థన, వేడికోలు.

వినదము సం. వి అ పుం. 1 ధ్వని, చప్పుడు, 2 ఒకానొక చెట్టు వృక్షవిశేషము (వాచ)

వినని వాఁడు విణ (√ విను) చెవిటివాఁడు, బధిరుఁడు. (చి. ని క. ర)

వినపము = విన్నపము వి. మనవి

క. వేయేలయియ్య వినవ,య్యాయుఁక మా వినప
మొకటి యటు కనుఁగొనఁగా, నేయెడఁ
జాచిన నడవిలు, లాయంబులు వెలయు
నముని లాయములనఁగన్. ప్రబంధ.166

దీనికి ప్రయోగాంతరము కనఁబడలేదు

వినమి వి. (√ విను) వినకుండుట.

ఆ. పొడుతువెట్లు పాండు పుత్రులతోఁగయ్య,
మేము నీవు దీనికియ్యకొనుము, పలుకువినమి
గాఁగఁదలఁపకు ముచితంబు, తెలుఁగు ధీర
జనుల కెఱుఁగ రాదె భార. శల్య 1 69

వినమితము సం. విణ (అ ఆ అ.) మిక్కిలి వంగినది.

వినమ్రము సం. విణ (అ ఆ. అ) 1. మిక్కిలి వంగినది, మిగుల వ్రాలినది, 2. క్రుంగినది, మునిఁగినది, అణఁగినది 3 విధేయమైనది, అణఁకువగలది.

వినయగ్రాహి సం. విణ (న్ జి న్.) వినయముగలవాఁడు, విధేయుఁడు, చెప్పినట్లు వినువాఁడు.

వినయనము సం. వి అ న. 1. నివారించుట, తొలగించుట. 2 చదువునేర్పుట, మంచి పద్ధతులు నేర్పుట.

వినయభా(కు)జుఁడు సం. విణ (జ్) 1 నమ్రత గలవాఁడు. 2 మంచి నడవడిగలవాఁడు.

వినయము సం. విణ (అ. అ అ.) 1. క్షిప్తము, చిమ్మఁబడినది. 2 రహస్యమైనది. 3 చెడు నడవడి గలది

వి. అ. పుం. 1 క్రమశిక్ష, మంచి పద్ధతులు నేర్పుట, 2 యుక్తత, ఔచిత్యము 3. మంచి నడవడి, మంచిపద్ధతి 4. నమ్రత, అణఁకువ. 5. మర్యాద, గౌరవము, వందనము (ఆ. ని.) 6. నడవడి, ప్రవర్తన 7. నివారించుట, తొలఁగించుట.

వినయస్థుఁడు సం. విణ. (అ అ. అ) వినయము గలవాఁడు, నమ్రుఁడు

వినయుఁడు సం. వి అ పుం 1 జితేంద్రియుఁడు. ఇంద్రియములు వశపరచుకొనిన జనుఁడు. 2 వ్యాపారి, వణిజుఁడు, బేహారి.

వినవచ్చు అ క్రి (వినన్+వచ్చు) వినఁబడు, శ్రవణగోచరమగు.

వ .. మిక్కుటంబగు కోలాహలంబున నేపా
టియుఁ జాట వినరాక ... ఆము. 4. 85.

వినశనము సం. వి అ న. మిక్కిలి నాశము, అగోచరమగుట పుం. సరస్వతీనది పైకిఁగనఁబడక యిసుకలో నంతరించిన చోటు, కురుక్షేత్రము నందలి యొక తీర్థము (వాచ.)

వినష్టము సం. విణ (అ ఆ అ) 1. బొత్తిగా నశించినది 2. కనఁబడనిది, అదృశ్యమైనది. 3. పాడైనది, చెడిపోయినది. 4 పతితము, జాతిభ్రష్టమైనది. (వాచ)

వినష్టి సం. వి ఇ. స్త్రీ. 1 మిక్కిలి నాశము. 2 అగోచరమగుట, కనఁబడకపోవుట

వినసుఁడు సం. విణ. (అ ఆ ఉ అ) ముక్కిడి, ముక్కు పోయినవాఁడు.

http://teluguthesis.com/index.php

వినాడి సం. వి. ఇ. స్త్రీ. విగడియ, గడియలో నఱువదవ భాగము.

వినాడిక=వినాడి సం. వి. అ. స్త్రీ.

వినాయకము సం. వి. అ. పుం. 1 విఘ్నము 2. పక్షిశ్రేష్టము, గరుడపక్షి.

వినాయకుఁడు సం. వి. అ. పుం. 1. (విఘ్నములు) పోఁగొట్టువాఁడు, గణపతి 2 బుద్ధదేవుఁడు 3. గరుత్మంతుఁడు 4 గురువు, మతబోధకుఁడు.

వినాశధర్ముఁడు సం. విశే. (న్) నశించుటయే ధర్మముగాఁగలవాఁడు, నశించు స్వభావము గలవాఁడు.

వినాశనుఁడు సం. వి. అ. పుం. లయకారుఁడు, నశింపఁజేయువాఁడు.

వినాశము సం. వి. అ. పుం. 1. బొత్తిగా నశించుట, క్షయము. 2. తొలఁగించుట, పోఁగొట్టుట, తీసివేయుట.

వినాశోన్ముఖుఁడు సం. విశే. (అ. ఈ. అ.) నాశనమునకు సిద్ధముగా నున్నవాఁడు, నశింపనున్నవాఁడు

వినాస(సి)కుఁడు సం. విశే. (అ. సికా. అ.) ముక్కిడి, ముక్కుపోయినవాఁడు

వినాహము సం. వి. అ. పుం. కూపముఖపిధానము నూతిమీఁది కప్పు

వినిందించు సం. స. క్రి. మిక్కిలి దూఱు, విశేషముగ నిందించు

మ. ... మందార సుధాంశు బింబముల యందంబుల్ వినిందించుచున్. వైజ 1 21

వినికి వి. (√విను) వినుట, శాస్త్రాది శ్రవణము

మ. మును గోవింద సుతుండు దామను ప్రియంబుల్ మీఱ నన్యోన్యలోకనరూపోరు గుణావళుల్ వినికిఁ దాబద్ధానురాగాత్ముఁడై, యునికిం గన్నియ యత్తఱిం దగిలి సర్వోర్వీశులుం జూడ నా,తనిఁ బ్రీతిన్వరియించె ... హరి ఉ 3 217.

సీ. వసుమతీకార్య నిర్వహణంబు పెద్దకొల్వున నుండి నీవనుదినము నడప, కునికి కర్తవ్యమే వినుకులు శిష్టాది మహితులచేత సమగ్రభావ, మొందినయవి ... భార. ఆశ్ర. 2. 133,

క. మునికులములోన మిక్కిలి వినుకులు గలవాఁడ నీవు విభు గీర్తులనీ, వనుకూలతఁ బొగడుము . భాగ 1. 112.

వినికిడి వి. (√విను) వినికి (శ ర ప్రా.)

వినికిసేయు స. క్రి. (√ వినికి) వినిపించు.

సీ. ... సురవార వారిజాతులు చెం గుపాంగంబుఁ ముఖవీణ మురజంబు మొదలుగాఁగ, గోముచు గంధర్వ మేళంబు వినికిసేయ . దశా 2. 260.

వినికీర్ణము సం. విశే. (అ. ఆ. అ.) చిమ్మఁబడినది, చెదరఁగొట్టఁబడినది

వినిక్షేపము సం. వి. అ. పుం. 1. క్రిందికిఁ ద్రోయుట. 2. ముందునకుఁ బంపుట.

వినిగడము సం. విశే. (అ. ఆ. అ.) విశృంఖలము, అడ్డులేనిది

వినిగ్రహము సం. వి. అ. పుం. 1. అడ్డుపెట్టుట, లోఁబఱుచుకొనుట 2. ఒకరి నొకరెదిరించుట

వినిద్రము సం. విశే. (అ. ఆ. అ.) 1. నిద్రలేనిది, జాగరూకము 2 వికసించినది, విరిసినది

వినిపాతము సం. వి. అ. పుం. 1. పడిపోవుట, పాటు 2 కష్టము, దుఃఖము, నాశము, 3 క్షయము, చావు 4 నరకము, అధోగతి 5. సంభవము, తటస్థపడుట 6 బాధ, నొప్పి. 7. అమర్యాద, అగౌరవము

వినిపాతశంసి సం. విశే. (న్. నీ. న్.) రాఁబోవు కీఁడును సూచించునది

వినిపించు (√ విను) అ. క్రి. వినవచ్చు, శ్రుతిగోచరమగు, వినఁబడు, వినుచు.

మ. వినిపించెన్ హరి పాంచజన్యరవముద్వేల ప్రభా చక్రమున్, గనిపించెన్ సురదానవావళికి ... దశా 2 400

క. వినిపించెననెడు మాటకు, వినిచెననం డెల్లుచుండు ... ఆం. భా. 3. 110

స. క్రి. వినఁజేయు, చెప్పు, తెలియఁజేయు

క. వినుమాచార్యులు నూర్వురు, జనక నృపాలునకు వారు సతతంబునున, జ్జనపతి వినిపింతురు త,త్త్వనిరూపక శాస్త్రములు పృథగ్విధములుగన్. భార. శాం 4. 340,

http://teluguthesis.com/index.php

క అని చెప్పిన మాధవుఁడి,ట్లనియె న్నీవంటి వారి
కారక్కసు మా,ర్కొని నిల్వవశమె దురమున,
వినిపించెద వానిగెలుచు వీరుని మీకున్.
జాహ్నవి. 1. 80

చ. ... సత్యవతీసుతుఁడు సె,ప్పిన యదియేను నీకు
వినిపించెదఁ బూజ్యతమంబు వంశవ,ర్ధనము సమ
స్తపుణ్యఫలదంబిది శ్రోతకు వక్తకున్నృపా.
హరి. పూ. 1. 50.

వినిమయము నం. వి అ పుం. 1 తుల్యమైన ఒక వస్తువునిచ్చి మఱియొక వస్తువును బుచ్చుకొనుట. 2 తాకట్టు, జాగ్రత్తకై యిచ్చినసొత్తు 3. అక్షరముల పరివర్తనము, మార్పు.

వినిమయించు నం. స. క్రి వినిమయముచేయు, మార్చు

గీ కలధౌత కుట్టిమం బలఁదు : స్తుఁయును ఘన
వాసనాద్యుతుల్ వినిమయింప చంద్రా.
6. 118.

వినియతము నం. విశే. (అ. ఆ. అ) స్వాధీనపఱుచుకొనఁబడినది, అణఁపఁబడినది, నిగ్రహింపఁబడినది.

వినియుక్తము నం విశే. (అ ఆ. అ.) 1 ఉపయోగింపఁబడినది 2 పంచఁబడినది, విభజింపఁబడినది 3. విడఁదీయఁబడినది, వేఱుచేయఁబడినది 4 చేర్పఁబడినది 5 ఆజ్ఞాపింపఁబడినది, శాసింపఁబడినది.

వినియోగము నం. వి అ పుం 1 విడఁదీయుట, వేఱుచేయుట. 2. విడుచుట, త్యజించుట 3 ఉపయోగము, ప్రయోజనము. 4. ఉద్యోగము, నమ్మి చేయుమని ఒప్పగించినపని. 5. విఘ్నము 6 ఆశ్రితుఁడు, పరివారము (ఈయర్థము తెనుఁగున మాత్రము కనవచ్చుచున్నది)

వ. ... వేంచేయు నవసరంబున గురుమహా ప్రధాన మాండలిక సామంత సేనాపతి.. జాలిక మృగయార్థిపతి పోషకులును. ఫణిహారులు రాయబారులు నుగ్రాణపు తెగలు కెలనిబంటులు వేశ్యాజనంబులనియెడు డెబ్బదిరెండు వినియోగంబులు ప్రబంధ. 78

వినియోగించు నం స క్రి ఉపయోగపఱుచు

క. తనయంశమైన కనకము, వినుకుంతీదేవికిచ్చె
వేదవ్యాసుం, డనఘాయది యంతయు న,వ్వి
నుత చరిత ధర్మకృతుల వినియోగించెన్. భార
అశ్వ. 4. 203

వినిర్గతము నం విశే (అ ఆ అ) బయలువెడలినది.

వినిర్గమము నం వి అ పుం. 1 కనఁబడకపోవుట, అదృశ్యమగుట. 2 విడిచిపోవుట.

వినిర్గమించు నం స. క్రి అతిక్రమించు.

వ. ... తద్వారిపూరంబు వినిర్గమించి ... పాండు. 1 142.

వినిర్జయము నం వి అ పుం సంపూర్ణజయము

వినిర్ణయము నం వి. అ పుం 1 సంపూర్ణమైన నిశ్చయము 2 నిశ్చయింపఁబడిన శాసనము, స్థిరమైన శాసనము.

వినిర్భేదించు నం స క్రి బద్దలుచేయు

సీ ఏడురసాతల క్రోడంబులును వినిర్భేదించి వెడ
లిన పెద్దవేల్పు భీమ 3 36.

వినిర్మించు నం. క్రి నిర్మించు

వ ... చంద్రుండు వంశకర్తగా సకలకలికలుషాపహర్త వంకిదేవ మహీభర్త కీర్తి కార్తికా చంద్రికా ప్రవాహంబులు వినిర్మించి దశదిశాంచలంబులు ముంచె ... వరాహ 1 20.

సీ. ఇనవంశశేఖర యీ కావ్యమణి వినిర్మించిన
సుకవివాల్మీకి మౌని. ఉ. రా వ 66

వినిర్మింపించు నం. స క్రి నిర్మింపఁజేయు.

సీ. గవనులు పరిపాటిగా వినిర్మింపించి ... వి. శకుం. 4. 177.

వినిర్మితము నం విశే (అ ఆ. అ.) 1 చేయఁబడినది, నిర్మింపఁబడినది. 2. సృజింపఁబడినది 3. (విందుమొ.) జరుపఁబడినది 4. స్థిరపఱుపఁబడినది, నిశ్చయింపఁబడినది.

వినివర్తన నం వి ఆ. స్త్రీ. వెనుకకుఁదిరుగుట, వెనుకకు మరలుట. రాఘవ 8. 113.
(రామాయణార్థమున)

వినివినమి వి. (√విను) అలక్ష్యము.

సీ. నీ బంట నన్ను మన్నించవేయన వినివినమి
చేయుచు, దుంట విల్లువంచి. కువల 4 51.

క. అనుచు విటీ విట సంఘము, కనఁబడ గోపాలుఁ
జూపి కడు వేర్పగ నా,డిన సరసవాక్యములు
విని, వినములు చేసికొనఁ దెలియవిమమని పలి
కెన్. సారంగ 2 78.

http://teluguthesis.com/index.php

వినివృత్తము సం విణ. (అ ఆ అ) 1 మరలినది 2 ఆఁగినది, ముగిసినది, 3 ఉద్యోగము, వ్యాపారము మొదలగు వానినుండి విరమించినది

వినివృత్తి సం వి ఇ స్త్రీ 1. ఆఁపుట, నివారించుట 2 సమాప్తి, ముగింపు అంతము

వినివేశము సం వి అ పుం 1 ఒకచోట స్థిరపడుట, 2. ముద్ర, చిహ్నము.

వినిష్పేషము సం వి అ పుం పూర్తిగా నలఁగఁగొట్టుట, పిండి చేయుట

వినిహతము సం విణ (అ ఆ అ) 1 మిక్కిలి కొట్టఁబడినది 2 చంపఁబడినది. 3. పూర్తిగా జయింపఁబడినది.

వి అ పుం 1 దైవవశమునఁ దటస్థమైన గొప్ప కష్టము ఆపత్తు 2 ఉత్పాతము, శుభాశుభ సూచకమగు మహాభూతముల వికారము

చూ ఉత్పాతము

వినీతకము సం వి అ న. 1 వాహనము, యానము (పాలకి మొ.) 2. మోసికొని పోవు జంతువు

వినీతము సం విణ. (అ ఆ. అ) 1 తీసికొనిపోఁబడినది 2 నివారింపఁబడినది, తొలగింపఁబడినది 3. సుశిక్షితమైనది, చక్కఁగాఁ జదివింపబడినది 4 నాగరికతను బొందినది, మంచినడవడి గలదిగాఁ జేయఁబడినది. 5 నమ్రమైనది, అడఁకువ కలది 6 మర్యాదగలది, ఋజువైనది 7 పంపి వేయఁబడినది, (ఉద్యోగాదులనుండి) తొలగింపఁబడినది 8. మచ్చిక చేయఁబడినది, పెంచఁబడినది 9 అలంకారములు లేనిది, సాదాయైనది (వేషము). 10 జితేంద్రియము, కామాది వికారములను వశపఱుచుకొనినది 11 శిక్షింపఁబడినది 12 అధికారములో నున్నది 13 అందమైనది, ఇంపైనది.
వి. అ పుం. సుశిక్షితాశ్వము, మంచి నడకలు నేర్పఁబడిన గుఱ్ఱము

వినీతి సం వి ఇ స్త్రీ 1 అడఁకువ 2 మంచినడవడి నలవరుచుట, మంచినడవడి 3 గౌరవము, మర్యాద

వినీతుఁడు సం వి అ పుం వణిజుఁడు, బేహారి విణ క్రమశిక్ష నందనివాఁడు, ఉద్ధతుఁడు

మ .... వినీతుఁడైన పతిచేష్టల్ చేటుదే
కుండునే. కేయూర 3 301

వినీయము సం వి అ పుం 1 మురికి, మాలిన్యము. 2 పాపము, తప్పు, అపరాధము

విను¹ స క్రి (త విన్) ఆకర్ణించు

మ. అనఘా ముమ్న శమంత పంచకము నయ్య
క్షౌహిణీ సంఖ్యయున్, వినఁగా మాకెఱిఁగించి
భారత కథా విఖ్యాతికిం గారణంబును ...
చెప్పుముద్యన్మతిన్, భార ఆది 1. 84

ద్వి. రావణాంతకవిను రణశూరుఁడైన, రావణ
సుతువింటి రావణువినుము, రం రా ఉ.
86 పా. 1. 80

శా పాండిత్యం బమరం బురాణములమున్ పౌరా
ణికు ల్చెప్పఁగా, విందున్ వింతలుగావు నూతన
కథా విస్తారమై యోగ్యమై ... .. మార్క.
పూ 14

జ విందు, వింట, వినని వాఁడు, వినమి, వినవచ్చు, వినికి, వినికిడి, వినికిసేయు, వినిపించు, వినివినమి, వినుకలికంటి, వినుకొను, వినుచు, వినిపించు. విన్పు. విన్పించు

విను=విన్ను వి దేశ. ఆకాశము
(దీనికి హల్లుపరమగునపు డుత్వలోపము)

చ .. కంథయును సన్మణి పాత్రము యోగ
దండముం,గొని వెనఁబాదుకల్ దొడిగికొంచు
వియచ్చర వాహినీకన, త్కనక సరోజ గంధ
వహా కౌతుకుఁడై వినువీథి కేగుచున్ విక్ర.
2. 12

క వనవహ్ని తవులుకొన్నన్, వినువీథికి నెగురు
పక్షి వితతులవలె ... దశా. 4 75.

జ వినుకెంపు, వినుచూలి. వినుజాలు, వినుచెంకి, వినుత్రోవ, వినుద్రిమ్మరి, వినుప్రోలు, వినుమనుజుఁడు, వినుమానికము, వినుమ్రాకు, వినురతనము, వినువలను, వినువాఁక, వినువిడు, వినుసికదేవర, విన్నది

వినుక(క్క)లి వి. (√ విను) 1. వినికి

చ వినుకలి మున్నుగిల్కొనిన వేడుక చూపుల
కర్థిచేయఁగా, గనుఁగొని యన్నరేంద్ర వర
కన్యక నిద్రితుఁడైన భూపతిన్. కేయూర 4 4.

చ ... చేష్టితం, బులఁదడఁ బెట్ట భావముల పూఁ
పు బయల్పడ వారి నిద్దఱన్, బలసి మరుండు
తుల్యరసపాకము తీపులు గ్రోల్చె విన్కలిన్.
హరి, ఉ. 3, 8,

http://teluguthesis.com/index.php

చ. వినుకలిఁ గూర్మిఁ జిక్కి పృథివీ భవనంబునకున్
డిగంగనే, యనువునలేక రంభయును నచ్చర
లేమ నలున్ వరింపఁబూనిన తన కోర్కె ...
నైష. 2 58.

చ. వినుకలిచేతనే విరహవేదన నా మదినింత
వర్ధిల్లెన్, వినుకలి నిట్లు చిత్రఫలకంబునఁ
గాంచిన యంతి నెమ్మనం, బునఁగడు నింత
కెంత పరిపూర్తి వహించునో యెంత
నొచ్చునో, . ప్రభా 2. 35.

2. శ్రోత్రేంద్రియము, చెవి.

3. కీర్తి

సీ. తేజు విన్కలి గల్గి తెంపొందు మీవంటి వారిట్లు
వగరఁచేఁ బడియునూర, కున్న ... అచ్చ. భా.
1. 6

వినుకలికంటు వి (వినుకలి+కన్ను) చక్షుశ్శ్రవము, పాము (శ ర)

వినుకెంపు వి (విను+కెంపు) సూర్యుఁడు, నభోమణి.

వ. విను కెంపు నుడి కింపు విడి కెంపు రవ చెక్కడం
పుకడ వన్నె పసిఁడి గద్దియ నధివసించి ...
దశా. 1 14

సీ. పొడుపుఁ గెంపు వహించు బెడిదంపు వినుకెంపు
రహినింపు, కంఠహారంబు వాఁడు ఉ. రా.
1. 16.

వినుకొను స క్రి. (విను+కొను స్వార్థమున) విను.

వ. ... మృకండుడు ముని సన్నిధానంబునఁ
గుమారుండు వినుకొనగిరికుమారిం గటాక్షించి
ద్రాక్షారవ పక్షంబులగు సకుర విశేషంబు
లొలయ నిట్లనియె పాండు. 2. 4

వినుచే అ క్రి (√ విను) వినవచ్చు, వినఁబడు.

వ. ... దివ్యవాణి దా, వినిచె ధరాధినాథునకు
విస్మయ మందఁగఁ దత్సభాసదుల్. భార. ఆది
4. 104.

చ. ... మొత్తములై పెనుగ్రద్ద లాడెబె,ట్టుగ విని
చెన్ శివారుతము దుల్లెఁ గడు న్వడిముల్క తెల్లె
డన్. భార ద్రో. 1. 182

మ. వివిధామోద ... దేవాంగనాగాన ము,త్సవ
లీలన్ వినిచెన్ ... ఉర్విన్ గౌరి జన్మించినన్.
కు. సం. 3 273.

చ. కరుణకుఁ బాత్రమై వినిచెఁ గాండవిన్ సతి
కూఁత ... దశకు. 3. 60

క. ... తోఁచినచోఁ, బదపడి చముదెంచియు విని,
చెద మన వారలకు నృపతి సెలవిచ్చుటయున్.
శుక 3 233

స. క్రి. వినఁజేయు, వినిపించు

ఆ. అట్లు వాండ్రు మువ్వు రడఁగిన నడలుచు,
సుప్పనాతి మిగుల స్రుక్కి లంక, కరిగి తోడఁ
బుట్టువగు రావణునిఁ గాంచి, తన తెఱంగు
దెలియ వినుచుటయును అ. రా. అర. 15.

క. సంతసముఁ జెంది భూసురు, డంత న్విజయాస్ప
దమున కరిగి ధరిత్రీ,కాంతునిఁ బొడగాంచి
శుభో,దంతము వినుచుటయు నతఁడు హర్షముఁ
జెందెన్. కవిజ. 3. 3

వినుచూలి వి (విను+^{2}చూలి) గాలి, వాయువు.

గీ గాడ్పు కరువలి వినుచూలి గాలివలపు, మోవరి
చిలువమేఁ తనఁ బొలుచుఁ బవనుఁడు ... ఆం.
భా 1 56.

వినుజాలు వి (విను^{2}+జాలు) ఆకాశగంగ, మందాకిని.

గీ. ఏది వినుజాలు కనువాలు నిత్తికేలు, నేది
తొల్చిర మెడచార యెముక తోర, యేది నెల
కూన పామేన నిడిన చాన, యితఁడు శేషం
దొరయని యెటులనందు. చెన్న. 3. 62.

వినుతెంకి (విను^{2}+తెంకి) వి. స్వర్గము

సీ అచ్చరవిరిబోఁడు లాలవట్టము లూన వినుతెంకి
చెలులు వీవనలు వైవ. అచ్చ రా. సుం.
3. 52

వినుతించు సం స క్రి స్తుతించు, పొగడు.

ఆ. విష్ణు బహు విధముల వినుతింప నజుల, కాయి
హాయ శిరంబు సకలవర్ణ, భాసురంబునైన పర
మాద్భుతంపు రూ,పంబుదాల్చి ... భార. శాం.
6. 484.

మ. ... ఆ తన్వంగి వేమాఱునుం, బ్రజ తెల్లన్
వినుతింప విందు మొదలం బఠింద్ర ... నైష.
2. 26

వినుత్రోవ వి. (విను^{2}+త్రోవ) ఆకాశమార్గము.

http://teluguthesis.com/index.php

మ .. ఎన్నం డిచ్చునో వీనికిన్, వరమజ్ఞానముఁ డంచుఁ జెంచు వినుత్రోవం బోవు దేవౌఘముల్ ఉ. రా 2. 170.

వినుద్రిమ్మరి (విను²+త్రిమ్మరి) వి దేవత, ఖేచరుఁడు.

సీ. వినుద్రిమ్మరులు కరివేల్పు హజ్జను బూజ పఠిపిన క్రొత్త చెంగలువ లనఁగ. అచ్చ. రా. అయో. 18.

వినుపించు = వినిపించు, విన్పించు స. క్రి (√ విను) వినంజేయు.

సీ. వినుపించినాఁడవు వేమభూపాలున కఖిల పురాణ విద్యాగమములు. భీమ 1. 23.

క. ... నీ కన్నియకున్, మగనిఁ దగునతని గుణ గరిమగని న్వినిపింతు వినుము మత్ప్రాణ సఖున్. వసు. 5. 28.

అ. క్రి వినవచ్చు, వినఁబడు

క. వినిపించె ననెడి మాటకు. వినిచె నవంజెల్లు చుండు ... ఆం. భా. 3. 110.

వినుప్రోలు వి దే. (విను²+ప్రోలు) స్వర్గము.

ఉ కాయజవైరి కోడి మును గౌతమికై తమ కోడిజాతి వాఁ, డాయె సురేంద్రుఁ డట్టి దొర నాఁగి జయింప దశాస్యుఁ డీ యెడం, బోయెదు నిత్తెఱంగు వినుప్రోలికిఁ దెల్పెద మంచు బెట్టుగాఁ గూయిడుచున్నవో యనఁగఁ గుక్కుటముల్ రొదసేసె దిక్కులన్ ఉ రా. 4 245

వినుమనుమఁడు వి (విను+మనుమఁడు) ఆకాశపౌత్రుఁడు, హనుమంతుడు

క. వినుమనుమఁడ మానుడువులు, విను మునుపు దలిర్ప నీవు వేడ్కొండు తలంపువ మండిన నీర తనవు, గని యుందిఁక నొరుఁడు దాఁటఁ గలఁడే చెపుమా. అచ్చ రా కిష్కిం. 62

వినుమానికము వి. (విను²+మానికము) సూర్యుఁడు, నభోమణి.

ఉ. ... వినుమానికంబు లో,డై యిల గాధి నూనుఁడు తపోధికతం దన వేఁడి సూపెడున్. గాధేయో. 3. 88.

వినుమ్రాను వి దే (విను²+మ్రాను) కల్పవృక్షము.

సీ వినుమ్రాని వరుపంపు విరిదండలిదనించి కలయ నెమ్మెయిఁగమ్మ కలప మలఁది. అచ్చ. రా సుం 34.

వినురతనము వి. (విను²+రతనము) నభోమణి, సూర్యుఁడు.

చ. ... వినురతనంపు వంగడవు వెన్నెలరాయని మర్వు చేరినన్ అచ్చ రా. యు 223.

వినువ(న్వ)లను వి (విను²+వలను) స్వర్గము.

ఉ ... విన్వలనిలో నమృతంబు సుఁఱిత స్థితిన్ క. ఉండుపన .. భార అను. 1. 216.(శ.ర.) "ఇన్నవలలో" ముద్రి. పా తాళపత్రపు ప్రతి పా

శ్లో తతోజాలేన మహతా అవనద్ధం సమంతతః అయస్మయేన వైతాత వృత్ర హంతు స్సశాసనాత్ (సం భార అను 25. 10.)

వినువాఁక వి (విను²+వాఁక) ఆకాశగంగ.

సీ. వినువాఁక యిదిగదా యనుచు న్నాకాశ గంగా వారి నంగముల్ గడిగి కడిగి రా వి 1 87.

వినువీడు వి దే. (విను²+వీడు) స్వర్గము.

గీ. హరి యనఁడు తేరు వెడకఁడు కరినిగోరఁడే నిమిత్తంబు వినువీటిపైన మితని. కనఁగ నరిగె నభంగురాహవవిహార, విశకలిత దైత్య రథుఁ డగు దశరథుండు రం, రా 4. 83

వ ఏడైలన్ జూపు వినువీటి పోటుబంట్లును. ఉ. రా 4. 261.

వినుసికదేవర (విను²+సిక+దేవర) వి వ్యోమకేశుఁడు. శివుఁడు.

చ వినుసిక దేవరన్ నలువ వేల్పుల ముప్పది మూఁడు కోటులన్, బనిఁగొని ముజ్జగంబు మనుపంగల వీరుఁడు .. రామా. 1 7

వినేత సం వి బు పుం 1 సాహాయ్యకర్త, ముందునకుఁ గొనిపోవు మనుష్యుఁడు. 2. ఉపాధ్యాయుఁడు 3 పాలకుఁడు, రాజు. 4 శిక్ష విధించు నధికారి, దండనాధిపతి,

వినోదనము సం వి అ న 1. నివారించుట, తొలగించుట. 2. వేడుక, క్రీడ.

వినోదము సం. వి. అ పుం. 1 పోఁగొట్టుట, నివారించుట (ఉదా శ్రమ వినోదము) 2. వేడుక, కాలక్షేపమునకైన పని, కాలక్షేపోపాయము. 3 క్రీడ, ఆట. 4. ఆతురత, తీవ్రేచ్ఛ 5. ఆనందము, సంతోషము. 6 సురతవిశేషము, సురతములలో నొక విధము. 7 ఒక విధమైన యిల్లు,

http://teluguthesis.com/index.php

వినోదించు సం. స. క్రి విరియించు, పోఁగొట్టు

ఆ. తీవ్ర బాలజాల దీప్తులు పరగించి, పాండుతనయ సైన్య బహుళతమము, లీలఁ బది దివసంబులోలి వినోదించి యధిప భీష్మభానుఁడస్తమించె భార భీష్మ 1. 47.

అ. క్రి 1. క్రీడించు.

సీ. హరినీలమణిమనోహరమందిర స్తంభముల వినోదించు కీల్బొమ్మవోలె. ఉ హరి. 2 73

వ. ఇవ్విధంబున వినోదించుచున్న నొక్కనాఁడు మార్క 2 294.

2. క్రీడాదులచేఁ బ్రొద్దుపుచ్చు.

వ. పగలు వినోదించి రాత్రి రసాతలంబున కరుగుచు ... మార్క 2. 264.

విన్కి = వినికి వి. వినుట.

ఉ. వీనులఁ దియ్య మెక్కమును విన్కిఁ బరస్పర రాగ వృత్తిలో, నూనినఁజూచు వేడుకల నువ్విళులూరెడు నెమ్మనంబులు ... భార విరా 5 363

విన్చు = వినుచు అ క్రి. (√ విను^{1}) వినవచ్చు, వినఁబడు.

లయగ్రాహి. .వాచా, లమ్ములగు కోకిలకులమ్ముల రవమ్ము మధుర మ్మగుచు విన్చె ... భార. ఆది 5. 138.

విన్న విశే (సం వి వర్ణః) వివర్ణమైనది, కాంతిహీనము

(వృత్తియందు వికల్పముగా నిగాగమము)

చ. ... నీరజ షండము వోల్పె విన్నగా,క యువతులాటమైఁజెలఁగు క్రందున నొందిన క్రొత్త సంపదన్ నిర్వ 8 40.

క. కన్నీ రొలుకఁగ వగచిన, నన్నరపతులెల్ల నేడ్చ నార్తరవంబుల్, మిన్నందు నశ్రు జలములు, విన్నని వదనంబులందు వెల్లి గొనంగన్ భార ద్రో. 1. 26

ఉ....మ్రొగ్గెడు పాఁదముల్ మదులముంచిన ఖేదములెండ శాత్రుడున్, వెగ్గలమైన యూర్పులును విన్నని మోములు గానిపింపఁగన్ విప్ర. 2 53.

ఇ విన్నదనము, విన్నఁబడు, విన్నఁబాటు, విన్నఁబాఱు, విన్నఁబుచ్చు, విన్నఁబోవు, విన్నన.

విన్నందు అ. క్రి. (విన్ను + అందు) విజృంభించు.

శా. వీరుం డవ్విలుకానిఁగాంచి యొడయా వేఱొక్కఁడున్నాఁడెని, న్నేరూపంబుననైనఁ బోలు దొర నీవే రాజవున్ రౌతవున్, వీరిం గాచితి విమ్ములన్నగుచు రా విన్నంది పోరాడఁగా, వారిం బాచితి వింక నొక్కపరమే వాత్రుత్తమా కిత్తువా. కకు. 4 111

విన్నఁదనము వి (విన్న + తనము) 1 వైవర్ణ్యము

ఉ కన్నుల నీరునించుఁ బులకంబులు దాల్చు వహించుఁ గంపమున్, విన్నదనంబునొందుఁ గడు విస్వరతం బలవించు ఘర్మబిం, దూన్నతిఁ జెందు అచ్చపడి యుండును మూర్ఛలు నంత నింతపై, కొన్నలువైన వేచు వగగుండుచు భూపతి సాత్వికాప్తిచేన్. కవిరా 5. 266

ఆ తివిచి చూడలేదె గవిసెన యొన్నండు, నొళవు దుమ్ముగప్పి యొప్పుడాఁగి, తంత్రులూడి విన్నఁదనఁ మొందెనిదియేమి, మహతియున్న యునికి మౌనిచంద్ర కకు 2 45

మ. మునిలోకస్వాము లేమయ్య మీ, రిట విన్నందన మొందినా రనుడు వాగీశాత్మజుండిట్లనున్ కకు. 5 5

2 దైన్యము.

ఉ. . ఏమొ నేఁడు నా, చిత్తములోన మావ దాక సిగ్గును విన్నఁదనంబుఁ దాపమున్. కళా. 7, 236

చ. . వెలవెలవాఱు మోముపయి విన్నదనంబు దొలంకుచుండగన్ యయా. 4 139.

విన్నఁబడు అ. క్రి (విన్న + పడు) దైన్యపడు, ఖేదపడు.

మ. అని పౌలోమి మొగంబుసూచి విను మోయబ్జాస్య నీకింతమాత్రన విన్నంబడ నేలపోదునిదె నత్యాగర్వభారంబు ది, వ్యనగంబువ్విడిపించి వత్తునని సాహంకారుఁడై లేచి ... పారి 4 81.

విన్నఁబాటు వి (విన్నఁబడు) 1. విన్నఁబడుట, వైవర్ణ్యము.

ఉ. నావుడు విన్నఁబాటు వదనంబున నించుక దోఁపఁబల్కె ... మనుచ 2. 54

క. మురరిపుఁడుఁగినుక వారుణ,శరము ప్రయోగింపఁదడవ శాంతంబయ్యెన్, హరుబాణము బాణాసురు, పరివారంబునకు విన్నఁబాటు దలిర్పన్ హరి ఉ 8. 144.

http://teluguthesis.com/index.php

2. విషాదము, దుఃఖము

చ. బిసరుహపత్త్రలోచనకుఁ జెల్లగు మోహము సంఘటిల్లె వెక్కసమగు నెవ్వగల్ పొడమెఁ గంపము పుట్టెఁ జెమర్చె మేను మానసమున విన్నఁబాటొదవె.. పారి. 1 100.

ఉ. పౌరులు మేలుకాంచి నృపాలకుఁ గానక విన్నఁబాటుతో, నా రథమార్గమారసి ... భా రా. అయో. 135

శా. నిన్ను న్నమ్మించితి సైన్యముల్ సొరుగుపోనీ దీన నాకేమియున్, విన్నంబాటు ఘటింపనేరదు . పి శకుం 3 132

విన్నఁబాఱు అ క్రి (విన్న+పాఱు) వెల వెలపోవు, వికాసము చెడు.

గీ. పుడిశివైచిన మవ్వంపుఁ బొఱయపోలె, వాడి సొమరుచు మేఁ దీఁగవందికంది, వెలఁది నీవింత వగఁగూరి విన్నఁబాఱి, యునికి దుఃఖాబ్ధి మమ్మిడి యునికిగాదె. కు సం 6 660

విన్నఁబుచ్చు స క్రి (√ విన్నఁబోవు) వివర్ణముగఁజేయు, అవమానపఱచు, చిన్నఁబుచ్చు.

వ. ... యామశంబులం గలంచియు, జన్నంబుల విన్నఁబుచ్చియు ... నైష 7 88.

విన్నఁబోవు అ క్రి (విన్న+పోవు) 1 వివర్ణమగు.

ఉ. వాడిన మోముఁ దమ్మిఁదెలివాలిక కన్నులు విన్నఁబోవఁ దో, నాడక నెన్నొసల్ కరమునం దిడి తీరనిషణ్ణయై జలం, బాడఁగఁ బిల్చువారి నొక హస్తపు మ్రొక్కున నాడుఁ డంచుఁదాఁ, జూడక చూచుచూడ్కినల బోటిదెసల్ పరికింప నొక్కచోన్ మనుచ. 3. 86

శా. విన్నంబోయిన మోముతో హృదయనిర్వేదంబుతో ... ఎల్లన 1 233 (ప్రా.)

2. క్షీణించు.

గీ. వర్ణములు నాశ్రమంబులు వరుసఁదప్పె, వేదములు నాగమంబులు విన్నఁబోయె, పౌరథంబులు కృష్ణపచ్యములుఁ జెడియె, వృద్ధిఁ బొందె నధర్మంబు విశ్వమునను కాశీ. 6 86

3. న్యూనమగు, తక్కువగు

గీ. విన్నఁబోకుండఁ గ్రియలెల్ల విస్తరిల్లఁ, దగ నొనర్చిరి పురిటాలి తగవులెల్ల. పి. శకుం. 4 62.

4. దైన్యమునొందు.

గీ. తనయ సంతానలబ్ధి దౌదవ్వగాఁగ, విభవసంపత్తిగల్గియు విన్నఁబోయి, వనిత నిష్ఫల పుష్పదర్శనముఁదాల్చె, శరలతా కాననము వోలెజవ్వనంబు శివరా 2 17

విన్నది వి. (విను^{2}+నది) చేదలేఱు, ఆకాశనది

చ. ... పారిజాత మంజులావలీనికుంజముల సోలుచు విన్నదిఁ దేలుచున్ సురల్. సారంగ. 2. 181. 2. 177.

విన్నన వి (√ విన్న) 1 వైవర్ణ్యము, కాంతిహీనత.

సీ. ఉన్నత గతిసెడి యుర్విపైఁగడు విన్ననై పడియున్న సుధాంశుభంగి ... భార. ద్రో. 2. 126.

గీ. రాజునకు విన్నవించిరి రమణితెఱఁగు, విన్నవించిన నారాజు విన్ననగుచు, నిన్నుఁదోడ్కొని రమ్మని నన్నుఁబనిచె విక్ర. 7. 64

గీ. జలరుహంబులు పాండవసైనికుల మొగంబులట్టుల విన్ననై కాంతి దఱిఁగె. భార. భీష్మ. 1. 500.

శా. పట్టంగైదువులేక విన్ననగు నాకాపోర్గళుల్ చూడుఁడా ... భీమ. 6. 61.

(విన్ననగు=చిన్నఁబోవు)

గీ. తొంబమూఱును తొంబది తొమ్మిదియును, జలజములఁ బూజసేసెను శార్ఙ్గపాణి, వేయిటికి నొక్కపద్మంబు విన్ననైన, నహహా నియమంబులకు భంగమయ్యెననుచు. భీమ. 6. 64. (శ. ర. పా.)

(వెలితియైన ముద్రి. పా.) భీమ. 6. 61.

విన్ననువు వి (సం విజ్ఞానం) 1. నేర్పు.

చ. అనలముదోఁచునే తరువునందుఁ గురారముఖంబులైన సాధనములఁ బ్రపన్నసజ్జనహితా తగఁ దర్చినఁగాక యట్లయి, తనువు నలంగఁజేసి పరతత్త్వముఁగాంతు మనంగరాదు విన్ననువున నాగమోక్తమతవం బొనరించినఁగాని యారయన్. భార. శాం 4 179.

http://teluguthesis.com/index.php

సీ. హరుఁడు .. విన్ననువులు చూపు వేడుకవట కొంద అణిమాదిగుణముల నలవరించి. కు. సం. 11 664.

వ. .. అద్దంబుల మీఁదవతె మండనున్నచేసి విన్ననువున మెఱుంగు వెట్టనంద్రొక్కినఁ జిక్కంటిరు వాఱుచు. పి. శకు. 1 86.

క. ఎన్నఁదగు హితులు బుద్ధులు, విన్ననువునఁ జెప్ప నతఁడు వినకున్నఁజెడున్ ... నా పంచ 1. 428.

2. విధము, రీతి.

వ. ... మహాజ్వరంబులు జ్వలన జ్వాలాకలాపంబులు రూపంబులు గైకొన్న విన్ననువునఁ గన్నమవు చూపనగ్గింప . . ఉ. హరి 6. 108.

విన్నపత్రిక వి. వి. (విన్నపము+పత్రిక) విజ్ఞాపన పత్రిక.

వ. ... సింధుకటకాధీశ్వరుండగు సింధురాజునకుఁ దత్క్రమంబంతయుఁదేట తెల్లంబుగా విన్నపత్రిక వ్రాసిపుత్తెంచిన ... కల్లాణ 4. (శ ర.)

విన్నపము వి (సం. విజ్ఞాపనం) మనవి

చ. వెలవక మీకొనవస్తు నొకవిన్నపము... మనుచ. 1. 73.

క అయమ్మ యాగ్రహం చెడఁ, గాయక కామీఁద విన్నపముచేసిన భూ,నాయకుఁడిది యోఁగాదన, కీయెడనామీఁద నాగ్రహింపం దగునే. సారంగ. 2. 272.

జ. విన్నవించు.

విన్నము సం విణ. (" " ") 1 తెలియఁబడినది. 2. పొందఁబడినది, సంపాదింపఁబడినది 3. విమర్శింపఁబడినది, పరిశోధింపఁబడినది 4 ఉంచఁబడినది. 5 స్థిరపఱుపఁబడినది 6. పెండ్లియాడఁబడినది.

విన్నవించు అ క్రి (√విన్నపము) మనవిచేయు, విజ్ఞాపించు

క. ... పవనపుత్త్రుఁడు మనుజేంద్రునకు జయశబ్దయుతముగ, వినయంబున మ్రొక్కివిన్నవించె నిశ్చితుఁడై. భార విరా 1. 217.

గీ అంత నొకనాఁడు తరుణి యేకాంతవేళ, విభుని పాదంబులకు మ్రొక్కి విన్నవించు. కాశీ. 8. 214.

విన్నాణము వి (సం విజ్ఞానం) 1 మల్లబంధము

ఉ ప్రాణములం గదల్పఁగ బలంబున ధైర్యము నిక్కుపెక్కువి,న్నాణము లొప్పఁగా నరిఁబెనంగ ... భా. రా యు 717

క బలభద్రుఁడు ముష్టికుఁడును, బలములు మెఱయంగఁజేసి బాహాబాహిం, బ్రళయాగ్నుల క్రియఁ బోరిరి, వెలయఁగ బహువిధములైన విన్నాణములన్. భాగ. 10. పూ 1346

వ ... గళకత్తెరయు నృసింహంబును కానె నిలుకడయు నను ముప్పదిరెండు విన్నాణంబులును ..., ప్రబంధ. 178.

2. సామర్థ్యము, శక్తి

శా. నానా లోకములన్ జయింపఁగల విన్నాణంబు చెందన్ జప,స్థానాధీశుఁడు దేవతాద్రిఁ దపమున్ సల్పె న్నిరాహారుఁడై. ఉ హరిశ్చ. 4. 76.

3. నేర్పు

వ . . మధుర కిన్నర నిక్వాణంబుల రాణన్ ద్రోణఁ జెలుకు విన్నాణంపుఁ గొల్పు చెలుంగులును ... మనుచ. 5. 71.

శా. ... రాసంబు మాతోడ నం,గీకారం బొనరించి బంధనియతిం గ్రీడించు విన్నాణముల్. భాగ. 10. పూ 1478

సీ. తెగువ రాసభ రూపు ధేనుకాసురుఁబట్టి విన్నాణమున మేను విఱిచివైచె. ఉ హరి. 1. 8.

4 ఒప్పిదము, రమ్యత

ఉ వేణి చలింపఁ గంపిత నవీనమృణాల భుజాగ్ర కంకణ, శ్రేణినటింప లోలశఫరీనిభరీపకటాక్ష కాంతి వి,న్నాణముచూప హంసకగణక్వణనంబును మీఱ .... వసు. 2. 138.

ద్వి. వెన్ను విన్నాణంబు వెడఁద యురంబు, మున్నత భుజములు నొరపైన మెడయు. ప్రభులిం. 1. 4 గతి. 28 పా.

విణ 1 సమర్థమైనది; శక్తము

http://teluguthesis.com/index.php

క. శ్రీనాయక నీ నామము, నానా భవరోగ కర్మ నాశమునకు విన్నాణంబగు నౌషధమిది, కావరు దుష్టాత్ములకట కంజదళాక్షా. భాగ. 11. 17.

2 అందమైనది, సుందరము

శా. శ్రీ విన్నాణవు గుబ్బచన్నుల పయో రేఖంబు రా గుప్పి ముక్తావల్లుల్ ఘటియించె దేమి శశికిం దారా ప్రయుక్తంబనే, భావం బోయని .. శశాం 1 1.

జ. విన్నాణి, విన్నాణించు

విన్నాణి (సం. విజ్ఞానీ) (విన్నాణము + ఇ)

వి సన్యాసి, పన్నాసి

ఆ. వేదవిదునిచేత విన్నాణిచేతను, దపసిచేతఁ బిన్న దానిచేత, రాయబారిచేత రాజపురుషుచేతఁ, గూఢి పుచ్చుకొనుట చాలఁ దప్పు. విజ్ఞా ప్రా కాం. 87.

విశే. 1 సమర్థుఁడు.

మ. బహువర్షంబులు బ్రహ్మ దొర్లి జగము ల్పాదింప విన్నాణి గాక హరిప్రార్థన ధ్యానావళ మువం గాదే యమోఘోల్లస, న్మహనీయోజ్జ్వలబుద్ధియై భువన నిర్మాణ ప్రభావంబుతో, విహరించె న్నరనాథ జంతునివహావిర్భావ నిర్ణేతయై. భాగ 2 16

2. నేర్పరి

దండకము ... తద్వక్త్రి పద్మస్థ వేదంబులం గొన్న విన్నాణి యున్నట్టి యంభోధిలోఁ జొచ్చి దాఁగున్న యా సోమకుం జోర మీ నాకృతిం బట్టి కట్టల్కతోఁ జంపి ... చిత్రభా 8 124.
దండకము ... గోలోకముం గాచి గోవర్ధన క్షోణి భృత్కందర క్షోణిఁ గ్రీడించు విన్నాణి. పాండు. 4. 77.

విన్నాణించు అ. క్రి (√ విన్నాణము) సుందరమగు, ఒప్పిదమగు

ద్వి వగవు వెన్నెలల విన్నాణించు మించు, మొగమెత్తిచూడవే మోహనవాణి. ఆ మ. క 4. 187. పా 3. పం.

విన్నావ (విన్ను + ఆవ) వి గంగానది.

గీ. పసుఁగులు గుజ్జములు ముగ్గవేచి నీళ్ళు. దారి నడమేడ గోడలందాఁక నాడు, మున్న విన్నావ మొద్దునమోసి దొలుకు, దొట్టినట్టి తెలుంగుల తోడవయ్యె అచ్చ. భార పి 3 37. పా

విన్ను = విను² వి దే ఆకాశము.

గీ విన్నుమన్నును నొక్కటిగా వృష్టిబలసె. ఆము. 4. 91.

గీ. తెచ్చి కంసువ కొసఁగ నుదవృత్తి గుర, వేసి యసిపూన నద్దేవి వింటనిలిచి, వేతెయున్నాఁడు నీవైరి వెట్టియనుచుఁ, జనియె దశా 9. 177.

సీ విన్నులపైఁ బాలువెల్లి ముత్యపు జల్లి చలువల బచ్చు చెంగలువ కచ్చు. వరాహ. 9. 88.

జ వింటితెర్వరి, విన్నందు, విన్నావ, విన్నుకేళాకూళి, విన్నుచూలి, విన్నుద్రిమ్మరి, విన్నుమనుమఁడు, విన్నుమూలదేవర, విన్నువాఁక, విన్నువెలుఁగు, విన్నేటికాలువ, విన్నేటికాల్వ, విన్నేఱు

విన్నుకేళాకూళి వి. ఆకాశగంగ. సురదీర్ఘిక

సీ. విన్నుకేళాకూళి వెలఁది నీర్నిచిన పసిఁడి జారీ చెంబు పనపొసంగ అ. రా. యు. 154

సీ. విన్నుకేళాకూళి వేల్పుల బోనము తడవుల నిడుపడుపుడుకు దొడుకు. అ. రా యు. 592

విన్నుచూలి = వినుచూలి (విన్ను + చూలి) వి. వాయువు.

గీ అనుచుఁ జేదోయిమోడ్చి యో యంటరాని, వెల్పనీ వంగడీఁడగు విన్నుచూలి, కనుఁగుఁ గొడుకగు కోఁతి కన్నాకునందు, నుడుకుచూపక చల్లనై యుండుమయ్య అచ్చ. రా. సుం 169

విన్నుద్రిమ్మరి = వినుద్రిమ్మరి (విను + ద్రిమ్మరి)

వి దేవత, ఆకాశమునందు సంచరించువాఁడు.

సీ. విన్నుద్రిమ్మరి రాచకన్నియల్ వరవుల్లు పులుఁగుల మేల్బంతి వలఁతిమావు అచ్చ. రా. బాల. 6.

విన్నుమనుమఁడు = వినుమనుమఁడు వి. (విన్ను + మనుమఁడు) హనుమంతుఁడు

క. అన్నను మున్నుగ బలితపు, మున్నుటకన్ అన్న బుండు మొగిఁదొలి జేజే, మిన్నపయినడరుచో గని, విన్నుమనుమఁడతనిఁ ద్రోచి వెసఁదానెదిరెన్. అచ్చ. రా. యు. 211

http://teluguthesis.com/index.php

విన్నుమూలదేవర వి. (విన్ను + మూల + దేవర) మినుసికదయ్యము, శివుఁడు

గీ నలువు మెఱయంగఁ బెద్దలనాఁటనుండి, మున్నుదమయింట డాకొనియున్న విన్ను, మూలదేవర విల్లెత్తఁ జాలుమేటి, కిత్తుఁగొన కన్నెనంచు నొట్టిడుక యతఁడు అచ్చ. రా బాల 129.

విన్నువాఁక వి (విన్ను+వాఁక) మిన్నేఱు, ఆకాశనది.

ఆ. పిన్నకారి యశము వెన్నుకేళాకూళి, విన్నువాఁకఁ బలుకువెలఁదిఁ బుడుకు, దొడుకు రిక్కతేని నొడలి చూ పొడయని, మేటి తేఁటిఁబోలు దీటులేమి. రామ. 197.

విన్నువెలుంగు వి. (విన్ను+వెలుఁగు) సూర్యుఁడు.

తరల. కడఁగి విన్నువెలుంగు దా గురిగాఁగ నబ్బలు గానలో, నడలుచున్న ననుంగమంగొని యప్పుడర్మిలి నూతిలో, వెడలఁదీయుచుఁ గేలు పట్టితివేకదా యిఁకఁ బెండ్లికిం, గడమవెల్లను సొంపులింతియకాక మీఁరలెఱుంగరే. యయా 4. 61.

విన్నేటికాలువ వి (విన్ను+ఏఱు+కాలువ) ఆకాశగంగ.

ద్వి విన్నేటికాలువ వింతగాఁ జుట్టి, కొన్న హేమాచల కూటమో యనఁగ ద్వి. పరమ 3 161 శౌ

విన్నేటి తాల్పు వి (విన్నేఱు+తాల్పు) శివుఁడు, గంగాధరుఁడు.

శా ... విన్నేటి తాల్పువన్న యా, గట్టుంబిట్టు పెకల్చి రావణుఁడనంగా మీఱితాకాసి పెన్, బిట్టం జేలెనతండు తమ్ము గనయొప్పట్లందనుం గొల్వఁగన్ యయా. 2. 63.

విన్నేఱు వి ఔ (విన్ను+ఏఱు) ఆకాశగంగ.

సీ విన్నేఱు తలఁగల్గువేల్పు నౌదలపువ్వు తలఁప నెవ్వని తాత తాతతండ్రి. యయా. 1. 91.

విన్పించు = వినిపించు, వినుపించు స. క్రి (√ విను) వినఁజేయు

మ. ... విను వానియొద్దఁ బాటు సెల్లె జమలన్ విన్పించితిం దెల్లగా, వినతం దోడ్కొని పోయెదన్ .. భార. అను. 1. 263.

సీ. పాము నాడించు దేర్పాటునఁ దఱియూఁచి కొంచును జెంగు విన్పించుకొనుచు. కువల 2. 114

విన్యసించు సం స క్రి ఉంచు.

వ.. దక్షిణజానూరు మధ్యంబున వామపాదంబును వామజానూరు మధ్యంబున దక్షిణ పాదతలంబును విన్యసించి. కాశీ. 3. 239.

విన్యస్తము సం. విణ (అ ఆ అ) 1 ఉంచఁబడినది. 2. దాఁపఁబడినది 3. స్థిరపఱుపఁబడినది 4 ఏర్పఱుపఁబడినది. 5 ఒప్పగింపఁబడినది. 6. కానుకగా నీయఁబడినది. 7. ఒకని యధీనముగా నుంచఁబడినది.

విన్యాసము సం. వి అ పుం 1 ఒప్పగించుట, ఉంచుట 2 (భయము లేదను నమ్మకముతో సొమ్ము మొ) ఒక చోట నిక్షేపించుట 3 ఏర్పాటు, కూర్పు, రచన. 4. సమూహము 5 నివాసస్థలము, నివేశస్థలము

విపంచి సం వి ఈ స్త్రీ 1 వీణ. 2. క్రీడ, వినోదము, ఆట.

విపంచిక = విపంచి సం వి ఆ స్త్రీ

విపక్త్రిమము సం విణ (అ ఆ. అ) 1. పూర్తిగాఁ బండినది, బాగుగాఁ బక్వమైనది 2. అనుభవింప సిద్ధమైనది.

విపక్వము సం విణ (అ ఆ అ) 1. పూర్తిగాఁ బండినది, బాగుగాఁ బక్వమైనది. 2 అనుభవింప సిద్ధమైనది 3 వండఁబడినది, పక్వము చేయఁబడినది

విపక్షభావము సం వి అ పుం 1 విరోధము, శత్రుత్వము, పగ 2 ఱెక్కలు లేక పోవుట

విపక్షము సం. వి. అ పుం. 1. ప్రతికూలమైన కళత్రము. 2 వ్యతిరేక దృష్టాంతము (నిశ్చితమైన సాధ్యాభావముగలది) 3 (వ్యాక) అపవాదమాత్రము

విపక్షుఁడు సం. విణ (అ. ఆ అ) ప్రతికూలుఁడు, శత్రుత్వముగలవాఁడు

వి అ పుం 1. శత్రువు, పగవాఁడు) 2 వివాది, ప్రతివాదము చేయువాఁడు.

విపణనము = విపనము సం. వి. అ. న.

http://teluguthesis.com/index.php

విపణము సం. వి. అ. పుం. 1. అమ్మకము 2. చిన్న వ్యాపారము (చిన్న వర్తకము).

విపణి సం. వి. ఇ. ఈ. స్త్రీ 1 అంగడి. 2 అమ్మకము నిమిత్తమైన వస్తువు 3 వర్తకము, వ్యాపారము

వి. న్. పుం. వర్తకుఁడు, వణిజుఁడు

విపత్తి సం. వి. ఇ. స్త్రీ. 1 ఆపత్తు, కష్టము 2 చావు, నాశము. 3 యాతన, తీవ్రమైనబాధ.

వి. ఇ. పుం. శ్రేష్ఠుఁడైన కాలిబంటు.

విపత్తు సం. వి. ద్. స్త్రీ 1 ఆపద, ఇడుము, కష్టము 2 చావు

విపథము సం. వి. అ. పుం. తప్పుత్రోవ, చెడ్డత్రోవ.

విపద=విపత్తు సం. వి. ఆ. స్త్రీ

విపద్గ్రస్తుఁడు సం. విణ. (అ. ఆ. అ.) ఆపదచే మ్రింగఁబడినవాఁడు, ఆపదకు లోనైనవాఁడు, కష్టదశలో నున్నవాఁడు

విపన్నము సం. విణ. (అ. ఆ. అ.) 1 ఆపదనొందినది, కష్టములోఁబడినది 2. క్షీణించినది, తగ్గినది 3 నశించినది, పోయినది 4 మృతమైనది, చచ్చినది. 5. అసమర్థమైనది, శక్తిలేనిది

అ. పుం. సర్పము, పాము

విపరిణమనము సం. వి. అ. న. 1. మాఱుపాటు, మాఱుట 2 రూపాంతరము పొందుట, మాఱురూపు నొందుట.

విపరిణామము=విపరిణమనము సం. వి. అ. పుం.

విపరివర్తనము సం. వి. అ. న. చుట్టఁబెట్టుట

విపరీత సం. వి. ఆ. స్త్రీ 1 పతివ్రత కాని స్త్రీ, కులట 2 కుటిల స్వభావముగల స్త్రీ, విపరీత బుద్ధిగల స్త్రీ.

విపరీతకరుఁడు సం. విణ. (అ. ఆ. అ.) విరుద్ధముగాఁ బనిచేయువాఁడు ఇట్లే విపరీతకారకుఁడు

విపరీతకారి=విపరీతకరుఁడు సం. విణ. (న్. ఈ. న్.)

విపరీతకృత్తు=విపరీతకరుఁడు సం. విణ. (త్.)

విపరీతచేతసు(స్కు)ఁడు సం. విణ. (అ. ఆ. అ.) విరుద్ధబుద్ధికలవాఁడు

విపరీతమతి సం. విణ. (ఇ.) వ్యతిరేకబుద్ధికలవాఁడు, విరుద్ధబుద్ధికలవాఁడు.

విపరీతము సం. విణ. (అ. ఆ. అ.) 1 వ్యత్యస్తము, తలక్రిందైనది 2 విలోమమైనది, వ్యతిరేకమైనది 3 తప్పైనది, నిబంధనమునకు విరుద్ధమైనది 4 అసత్యమైనది, నిజము కానిది 5. అనుకూలము కానిది, ప్రతికూలమైనది 6 అడ్డదగులునది, విరుద్ధముగాఁ బని చేయునది 7. అనిష్టమైనది అశుభమైనది

వి. అ. పుం. న. పురుషాయితము, రతిబంధ విశేషము (వాచ)

విపరీతరతము సం. వి. అ. న. పురుషాయితము

విపరీతలక్షణ సం. వి. ఆ. స్త్రీ ఒక వస్తువు యొక్క వ్యతిరేక గుణములను వివరించుచుఁ బరిహాసముగా వర్ణించుట, వ్యతిరేక గుణావిష్కరణముతోఁ బరిహాసకర వర్ణన

విపర్య(ర్యా)యము సం. వి. అ. పుం. 1. వ్యత్యయము, తాఱుమాఱు, వ్యతిరేకము. 2 ఉద్దేశము, వేషము మున్నగువాని మార్పు 3. వినిమయము, వస్తువులను మార్చుట. 4 సముఖమున లేకపోవుట, అభావము 5. పోవుట, నష్టి 6 సమూల వినాశము, పూర్తిగ నశించుట. 7 తప్పు, అపరాధము, దోషము 8. ఆపద, ఇడుము, దుఃఖము. 9. పగ, శత్రుత్వము, విరోధము. 10. వక్రబుద్ధి, దుశ్శీలము, చెడ్డస్వభావము.

విపర్యస్తపుత్ర సం. వి. ఆ. స్త్రీ. పుత్రసంతతిలేని స్త్రీ. (విల్యమ్సు)

విపర్యస్తము సం. విణ. (అ. ఆ. అ.) 1. మాఱినది, తాఱుమాఱైనది 2 వ్యతిరేకమైనది, విరుద్ధము 3 యథార్థమని తప్పుగా గ్రహింపఁబడినది 4 వెనుకకు మరలినది. 5. వ్యతిక్రాంతము, అతిక్రమింపఁబడినది.

విపర్యాసము సం. వి. అ. పుం. 1 మార్పు, వ్యతిరేకము 2 ప్రాతికూల్యము 3. వినిమయము, వస్తువుల మార్పు. 4. దోషము, తప్పు.

విపలము సం. వి. అ. పుం. పలములో నఱువదియవవంతు కాలము, అత్యల్పకాలము.

విపశ్చి(త్తు)తుఁడు సం. విణ. (త్.) చదువరి, పండితుఁడైనవాఁడు

వి. త్. పుం. విద్వాంసుఁడు.

విపాండురము=విపాండువు సం. విణ. (అ. ఆ. అం.)

http://teluguthesis.com/index.php

విపాండువు సం. విణ. (అ) మిక్కిలి తెల్లనిది, మిగులఁ దెల్లపడినది.

విపాకము సం. వి. అ. పుం 1. వండుట, వంట 2. జీర్ణమగుట. 3 పరిణామము, పండుట 4 కర్మఫలము, ఫలితము, పర్యవసానము. 5. స్థితియొక్క తాఱుమాఱు. 6. దైవవశమున సంభవించిన ఆపద. 7. కష్టము, ఇబ్బంది 8 రుచి

విపాటనము సం వి. అ. న 1. చీల్చుట 2. పెల్లగించుట, నిర్మూలించుట, సమూలనాశముచేయుట. 3. చెఱచుట, చెడఁగొట్టుట.

విపాఠము సం వి అ పుం ఒకవిధమైన పెద్ద బాణము.

విపాదనము సం. వి అ న నశింపఁజేయుట, చంపుట

విపాదిక సం వి ఆ స్త్రీ 1 కాళ్ళు పగులు రోగము 2. విడికథ, గూఢప్రశ్న.

విపాశ సం. వి ఆ స్త్రీ నదివిశేషము, పంజాబు దేశము నందలి బీసు అను నది

విపినము సం. వి అ న అరణ్యము, అడవి.

విపుల సం వి ఆ. స్త్రీ భూమి

విపులము సం. విణ. (అ ఆ అ) 1. విశాలము, విరివియైనది 2 అధికము, మిక్కుటము, సమృద్ధమైనది. 3. గభీరము, లోతైనది 4 పులకితము, గగుర్పొడిచినది

వి ఆ. పుం 1. మేరుపర్వతము 2 హిమాలయ పర్వతము. 3. మేరుపర్వతమునకుఁ బడమర నున్న యొకానొక పర్వతము.

విపులరసము సం. వి అ పుం. చెఱకు.

విపులుఁడు సం వి అ. పుం గౌరవముగల మనుష్యుఁడు

విపుష్టము సం విణ (అ ఆ అ.) చెడ్డగాఁ బోషింపఁబడినది, మంచి పెంపకములేనిది

విపూయము సం. వి. అ పుం ముంజగడ్డి

విప్పారు అ క్రి (విప్పు+ఆరు) 1 విరివిచెందు, విస్తరిల్లు

మ. ఒక నేత్రంబునఁ గజ్జలంబు నిడి వేఱొక్కంట నర్పింప నొల్లక యుక్కర్తు జయాంగనా పరిణయాలంకార విశ్వతమూపకునిన్ జూచె విలోచన ప్రభలు విభ్రాజిల్ల నిద్దంబులై, వికచేందీవర పద్మతోరణ గతిన్ విప్పారి యొప్పారుచున్. కావ్యా. 2 47

ద్వి ... తమ్ముఁ గప్పిన పుత్రశోకంబు నమునిఁగి, విప్పారుకన్నుల వెసనశ్రులొలుక. ద్వి. హరిశ్చ ఉ. 2242

ఉ జంజాత్రై తిరులుగట్టి నెఱుల్ తుదచీట వాటి విప్పారెడు కీలుగంటు తెఱయన్ విటకంటకి దాసి యమ్యోడన్. విప్ర 5. 25.

2 వికసించు.

శా. ... తపశ్శ్రీలకున్, వ్రేకంబై వెలయున్ ఘనోదయమునన్ విప్పారు నిప్పద్మముల్. పీకం జిత్ర చరిత్రపాత్రములుగా వేధాత్రి నూహింపఁగాన్. వసు. 5 100

విప్పు అ క్రి (√ విడు) 1 విరియు, విరివిఁ జెందు.

క ఎప్పుడు విప్పిన గొడుగులును మింటవేగమె మొగిడెన్ ఆము 4 12.

మ. మను గప్రంపు టనంటి విప్పు పొరయన్ జోకెక్కి మాధ్వీ మహోవనధిం బుప్పొడి దీవికిన్ మధుకర వ్యాపారు లేతేరఁగా .. వసు. 3 142.

2. వికసించు, విరియు

ఉ. దక్షిణనేత్రకాంతి ముచితంబుగ నర్ధవికాసకమొంది వామాక్షిరుచి ప్రసారమున నర్ధము విప్పకయున్న పుండరీకాక్షుని నాభిపద్మనిలయంబునఁ దుమ్మెద భంగిలోలుఁడైన .. విరించిఁ దలంచి మ్రొక్కెదన్. కావ్యా. 1. 3.

3 విడు

చ రయమున . మఱ్ఱాకయించుక విపవ ... ఆము 4 181

వ క్రి. 1 విడఁదీయు, విరివిఁ జెందించు.

క. అప్పుడు తూరుపుదిక్కున, విప్పిన వలువ విధమున రాగం, బొప్పఁగఁ బ్రభాతసమయము, చొప్పడియె రథాంగములకు సొంపుగ నంతన్ భోజరా. 2 116

ఉ. ...శ్రౌతుల తప్పు పట్టుదున్, ఖండల ముష్టి విప్పఁగని నవ్వుదు వెండి ప్రయోక్తలన్. ఆము. 7. 3

2, వికసింపఁజేయు, విరియించు.

http://telugu thesis.com/index.php

మ. మొగుడుం దమ్ముల విప్పు వప్పుడు రజంబున్ జక్రవాకంపుఁ గొం,దగడిన్ దేలు గడైనపట్లఁ దమమున్ మందేహులం దోలి వా,సిగడల్ కొ త్తతియందు సత్వముఁ బ్రకాశింపం ద్రిమూర్త్యాత్మకుం, డగు తేజోనిధి వేడ్క జేయు రఘునాథాధీశుఁ దేజోనిధిన్ విజ 1 5.

3 విడఁజేయు

ఉ. వేవిన మేడపై పలకి వేణికఁ జంట వహించి విప్పఁగా ... ఆము. 1. 62

4 విడఁగొట్టు

సీ. కలికి జక్కవ పిట్టకవఁగూర్చి విప్పంగఁ దరమైన కనుదోయి దయఁ దలిఁచి దశా 5 46

ఉ. తమ్మినయమ్ము దప్పఁ గుముదమ్ము ముదమ్మున నొప్పఁ జక్రవా,కమ్ములు శోకు విప్ప... భాస్కరుం డమ్మెయి వస్తమించె కవిరా 5 173

5 ప్రకటించు.

చ. .. పెంచినట్టి రా,చిలుకకుసైనఁ బద్దెములు చెప్పదు విప్పదు మర్మమేరికిం, బొలఁతి ముదంశా 2 156

ఉ. త్రిప్పకు ... వేఁడు మన దైత్యవరేణ్యుని ప్రమోల నేము మున్. జెప్పిన నీతిగాని మఱి చెప్పకుమన్న విరోధి నీతులన్, విప్పకుమన్న దుష్టమగు విష్ణుచరిత్ర కథార్థ జాలముల్ భాగ. 7 218.

6 వ్యాఖ్యానముచేయు, వివరించు

మ. కలలో వార్తలు విప్పి చెప్పెడు ప్రియన్గాథా పురాణార్థముల్, దెలుపన్నేర్తురు. పాండు 5 214

క. వాలధరుఁడు ధర్మజుండును, బలమున కడ్డంబు వచ్చి ప్రబలకవ చందం,బుల విప్పి చెప్పఁదిరి గెన్, వలినాథుని మహిమఁ దమ మనములఁ బొగడుచున్ చిత్రభా 8. 118.

వంచచారము అభీష్టసిద్ధి నీకగున్ మహాత్మ వోయి వత్తు మా, ప్రభుండు వజ్రపాణి మమ్ముఁ బంచె నిర్విశేషముల్, అభించెనంచుఁ బల్కియబ్బలంబు వెంటరాఁ గుభ్ర, ద్వివేది పాలికేగి చెప్పి విప్పి విప్పి యంతయున్. కళ 1 197.

విశే. 1 విశాలము

ఉ. చెన్నగు ... వెన్నెలరేలఁ గప్పురపు విప్పుట నంటుల నీడ నీఁగు రా,కన్నెల రోయు నన్నులకు గన్నులుమూయుఁ దదీయ వాసనల్, మన్ననఁగాంచి కప్రపు దుమారము రేఁచు సమీర డింభముల్ వసు. 1 111.

మ. ... చూడఁ జూడఁ బుడమిన్ బాటిల్లి పై విప్పులై, యవసం బచుల నాడఁగా నెగసె వాత్యాలిన్ రజశ్చక్రముల్ ఆము 2. 48.

2 అధికము.

క. అప్పెను వేసవి విభవము, విప్పుగఁ దన్నగర నికట వృషగిరి వారికిం, దెప్ప తిరునాళ్ళురా .. ఆము 2 71.

క. అప్పుడు వివేకవంపతి, ముప్పిరిగొను వేడ్క రత్నముల చెక్కములన్, విప్పగురుచు లోగిఁ గుప్పలు, గప్పెడు రథరాజమెక్కి కదలెడు వేళన్ ప్రబోధ 4 38.

క. కప్పురఁపు తుమకలలవడ, విప్పుగ విడితేనె వాన విడివడి గురియం, జొప్పడర హంస సురపతి, నెప్పెను హేమావతి కుశేశయ ముఖకిన్ హంస. 2 72

3 గొప్పది, పెద్దది

సీ. తళుకులకోరి కోలలపొదల్ విప్పైనకళుకుఁ గ్రొంజికిలి సింగాణివిండ్లు ఇందు 2 64

క. అపకారి నీలభూపతి, యపయశముల విష్టముల నలమువనంగా విపులమగు కటిక చీఁకటి విపులాస్థలి నంబరమున విప్పుగఁ గప్పెన్ చంద్ర. వి 3 96.

దం. తోరంబులై మధ్యభారంబులై నిర్జితానంగ శాధోపరి స్వర్ణకుంభంబులై యొప్పు నీవిప్పు వక్షోజకుంభంబులం బాపి భోగినీదండకము.

4 శ్రేష్ఠము, ఉత్తమము.

క. ఇప్పగిది సులక్షణముల, విప్పగు కమనీయ కావ్యవితతులు గైకో, నెప్పుడు నీచిత్తమునన చొప్పడు శీతాంశువంశ చూడారత్నా కావ్యా 4 100

వి. 1 వైశాల్యము

http://teluguthesis.com/index.php

చ. ఇనుమునఁ జేసినం దొలుచు నెన్మిది గండ్లగు
తేరువేయి పెం,పెసఁగ గర్దభంబులు వహింపఁగఁ
క్రోశము విప్పుగల్గి సా,ధన చయకోటి
యొప్పఁగ నుదగ్రతరధ్వజ మగ్రభాగమందుని
యయి క్రాలఁగాఁ జనియె భీతి విదూరుఁడు తారుఁ
కాశికిన్. హరి. పూ. 4 83

చ. పొలఁతుక గుబ్బచన్నుఁగవ పొంగున కయ్యెద
చాలదయ్యెఁ దొ,య్యలి కనుఁ దోయి విప్పునకు
నాననబింబము చాలదయ్యె. కవిరా 5 124.

క. అప్పుడు పదియోజనముల, విప్పువగాఁడుప్పవకు
దుష్ప్రవేశంబనఁగా, నప్పురము దిరిగి రాముని,
చెప్పిన కందువల వట్లుసేకొని విడియన్ భా
రా. యు. 496

2. అధిక్యము.

చ. వినుమిటులున్న యీ జనుల విప్పుగనుంగొన
వచ్చినం బురం,బున కిచటిమ్మ చాలదనుబుద్ధి
జనించె గణించిచూడుమా హరి. ఉ. 2 158

వ. అప్పటప్పటికిం గనుఁజిప్పలఁ దెప్పలుగాఁ గుప్ప
లించు విప్పుగల నిప్పుకల కుప్పలకుం దోడు
నప్పళించినం జిప్పలు దంష్ట్రాలి గదనర్గళ
లాలాజలంబు రాహువు ముక్కాలు గ్రాసం
బుగా మెక్కినం జిక్కిన రిక్కదొర ప్రక్కం
దొరఁగు .. రా. వి. 3 65

3. విరియుట (చుట్ట మొ.) విడిపోవుట

సీ. ఛిద్రోత్థహత వలత్కద్రూజమనఁ జుట్టు తో
విప్పుతోదరిఁ దొండమాడ ఆము 4 153.

4. విరిసిపాఱు, చెదరిపాఱు.

సీ. తనయభిజాత నూతన సువర్ణస్ఫూర్తి విషధరం
బులమూఁక విప్పనరప వసు 6 45

విప్పచఱచు=విరివిచెందు

గీ వెన్ను పఱవయి కంఠంబు విప్పచఱచి,పిలుఁదు
తెఱఁగొంతి నడపు నొప్పిదము వింత, తెలుఁగు
గైకొన గోపాలదేవమూర్తి. హరి. పూ
6. 177

విప్పుగంటి వి (విప్పు+కన్ను) తెఱగంటి, అనిమిషుఁడు.

సీ. గగనపీమను విప్పుగంటి తా వాల్గంటిగము
లాడు తెలిగచ్చ కాయలనఁగ సుదంతా
2 150.

గీ. వెలయుఁ బగ్గంపుఁగగ్గంపు విప్పుగంటిసామి
నగరంబు ధరణీరసాగరంబు. ఘటికా 1 83.
(వగ్గంపుఁగగ్గఁపువిప్పుగంటిసామి=వరుణుఁడు.)

విప్పవాఱు (విప్పు+పాఱు) అ. క్రి వికసించు

సీ వెనువెంట ముకుళముల్ విప్పవాఱఁ దనర్చి
విరులతండములతో విఱ్ఱవీఁగె కృ. శకుం
1 71

విప్పుసేయు స క్రి (విప్పు+చేయు) బహుళముగాఁ జేయు, అధికముగాఁ జేయు

వ మేఖలాకలాప కింకిణీ కలకలంబునఁ గులుకు
టెలుంగులం గలసి సకినల కిలుఁబలుకుల చప్పుళ్లు
విప్పుసేయ .. నైష. 7. 187

విప్రకర్షము సం. వి అ పుం. దూరము, దవ్వు

విప్రకారము సం. వి. అ. పుం 1. అవమానము, తిరస్కారము, అగౌరవపరచుట 2. అపాయము, హాని 3. దుష్టత, చెడ్డతనము 4. వ్యతిరేకముగాఁ జేయుట, వ్యతిరేకము 5 ప్రతిక్రియ, మాఱుసేఁత

విప్రకాష్ఠము సం. వి. అ న ప్రత్తిచెట్టు (వాచ)

విప్రకీర్ణము సం. విశే. (అ ఆ. అ) చిమ్మఁబడినది, చల్లఁబడినది, చెదరఁగొట్టఁబడినది 2 వ్యాపించినది 3 విడినది, ముడి విడిపోయినది (జుట్టు). 4 విస్తరింపఁజేయఁబడినది. 5. విశాలమైనది, విరివియైనది

విప్రకృతము సం విశే (అ. ఆ అ.) 1. హానికలిగింపఁబడినది. అపకారము చేయఁబడినది 2 అవమానపరుపఁబడినది, నిందింపఁబడినది, అగౌరవపరుపఁబడినది 3. ఎదిరింపఁబడినది 4. ప్రతిక్రియ చేయఁబడినది, ప్రతీకారము చేయఁబడినది. 5. శ్రమపెట్టఁబడినది, ఒత్తుడు కలిగింపఁబడినది 6 రేఁపఁబడినది, కోపము రప్పింపఁబడినది

విప్రకృతి సం వి ఇ. స్త్రీ 1. అపాయము, హాని. 2. అవమానము, తిరస్కారము 3. ప్రతీకారము, ప్రతిక్రియ, మాఱుసేఁత.

విప్రకృష్ట(క)ము సం విశే. (అ. ఆ అ) 1 నివారింపఁబడినది, తొలగింపఁబడినది. 2 దూరమైనది. 3, పొడవుగాఁ జేయఁబడినది, దవ్వున మున్నది,

http://teluguthesis.com/index.php

విప్రతికారము సం. వి. అ. పుం. 1 ఎదురుగాఁ బని చేయుట, వ్యతిరేకముగాఁ బనిచేయుట. 2. ప్రతీకారము, మాఱుసేఁత, (ఉపకారాపకారములకు) మాఱుచేయుట

విప్రతిపత్తి సం. వి. ఇ. స్త్రీ 1 పరస్పర విరోధము, వివాదము: అభిప్రాయము మొదలగు వానియందలి విరుద్ధభావము. 2 అనంగీకారము, అడ్డు 3 కలవరము, కలఁత 4. పరస్పర సంబంధము 5 పరిచయము, చనవు 6. సంశయ జనకమైన వాక్యము 7 (తర్క) విరుద్ధ కోటిద్వయముం దెలుపు శబ్దము. (వాచ.)

విప్రతిపన్నము సం. విణ (అ. ఆ. అ) 1. పరస్పర విరుద్ధమైనది, ఒకదాని కొకటి వ్యతిరేకమైనది 2. కలఁతపడినది, కలవర పడినది 3. వివరింపఁబడినది, వివాదముచేయఁబడినది. 4 పరస్పర సంబంధముగలది. 5 సందిగ్ధము, సందేహముతోఁ గూడినది (వాచ)

విప్రతిషేధము సం. వి. అ. పుం. 1 స్వాధీనముగా నుంచుట, తన యధికారములో నుంచుట. 2. తుల్యబల విరోధము, సమానమైన ప్రాధాన్యముగల రెండు పనులకుఁ బరస్పర విరోధస్థితి. 3. (వ్యాకరణము) సమబలముగల రెండు భిన్న సూత్రములకు నేక స్థలమునఁ బ్రవృత్తి గలుగుట, తుల్యబల విరోధము 4. నిషేధము

విప్రతి(తీ)సారము సం. వి. అ. పుం. 1 పశ్చాత్తాపము 2 కోపము, కినుక. 3. చెడ్డతనము, దుష్టత్వము.

విప్రనష్టము సం. విణ (అ. ఆ. అ) 1. నష్టమైనది, అదృశ్యమైనది. 2. వ్యర్థమైనది, పనికిమాలినది

విప్రప్రియము సం. వి. అ. పుం. పాలాశ వృక్షము, మోదుగుచెట్టు (వృ. వి.)

విప్రము సం. వి. అ. పుం. అశ్వత్థ వృక్షము, రావిచెట్టు. (వృ. వి.)

విప్రముక్తము సం. విణ (అ. ఆ. అ) 1 స్వేచ్ఛగా విడువఁబడినది, వదిలివేయఁబడినది. 2. ప్రయోగింపఁబడినది, వదిలివేయఁబడినది (బాణము మొ.) (సమాసాంతమున) శూన్యము, రహితమైనది.

విప్రయాణము సం. వి. అ. న. (యుద్ధమ్మునఁ బాఱి పోవుట, పలాయనమ్ము,

విప్రయుక్తము సం. విణ (అ. ఆ. అ.) 1. వియోగమును బొందినది, ఎడబాసినది. 2. విడదీయఁబడినది, వేఱుచేయఁబడినది 3. ఎడఁబాపఁబడినది, వియోగము నొందింపఁబడినది 4. విడుదల చేయఁబడినది, విడువఁబడినది 5. (సమాసాంతమున) సహితమైనది, శూన్యము, లేనిది

విప్రయోగము సం. వి. అ. పుం. 1. ఎడఁబాటు, విరహము. 2 ఐకమత్యములేమి, కూడికలేమి, విడిపోవుట 3 కలహము, విరోధము 4 తగియుండుట.

విప్రలంభనము సం. వి. అ. న. వంచన, మోసము.

విప్రలంభము సం. వి. అ. పుం. 1. వంచించుట, మోసపుచ్చుట 2. భ్రాంతిచెందుట, మాయలోఁబడుట. 3. ముందొప్పుకొని వెనుకలేదని వాదించుట. 4. కలహము 5 ఐకమత్యములేమి, విభిన్నభావము, కూడికలేమి. 6. స్త్రీపురుషుల యెడఁబాటు, వియోగము, విరహము 7. (అలం) శృంగారరసభేదము, స్త్రీపురుషుల విరహకాలము నందలి శృంగార రసము. (వ్యతి) సంభోగశృంగారము

విప్రలప్తము సం. వి. అ. న 1. వివాదము. 2. కలహము 3. విలాపము

విప్రలబ్ధ సం. వి. ఆ. స్త్రీ ఒకానొక శృంగారనాయిక, సంకేతము నేర్పఱచి వచ్చెదనని మాటయిచ్చి యట్లురాని ప్రియునిచే వంచింపఁబడిన నాయిక

విప్రలబ్ధము సం. విణ (అ. ఆ. అ) 1 మోసపుచ్చఁబడినది, వంచింపఁబడినది. 2. ఆశాభంగము నొందింపఁబడినది 3 హానిగలుగఁ జేయఁబడినది, అపాయము నొందింపఁబడినది

విప్రలాపము సం. వి. అ. పుం 1 బొత్తిగాఁ బనికిమాలిన సంభాషణము, వదరు, ప్రేలుడు 2. విరుద్ధోక్తి, పరస్పర విరుద్ధముగాఁ జెప్పుట 3. వివాదము. 4. ఆడినమాట తప్పుట

విప్రవాసనము సం. వి. అ. న 1. దేశభ్రష్టత, దేశమునుండి వెడలఁగొట్టబడుట 2 దేశాంతరమున నుండుట, దేశాంతరవాసము

విప్రవాసము సం. వి. అ. పుం. పరదేశమ్మున నుండుట, దేశాంతరవాసము,

http://teluguthesis.com/index.php

విప్రశ్నిక సం. వి. అ. స్త్రీ. దైవజ్ఞురాలు, సోదె చెప్పెడి స్త్రీ. వేలుపుసాని

విప్రియము సం. విణ. (అ. అ. అ) ఇష్టముకానిది, రుచి లేనిది

వి. అ. న. అనిష్టమైన పని అపకారము, చెడ్డపని.

విప్రీతి సం. వి. ఇ. స్త్రీ. వైమనస్యము, విరోధము

సీ. ... మీరేవురకును ద్రుపద, సుత యొక్కతియ
ధర్మమతి ధర్మపత్నియైనది యీ క్రమంబు
లోకాగమంబు, లందు విరుద్ధ మీ నుందరి కార
ణంబున మీకు విప్రీతి పుట్టకుండ. భార. ఆది
8. 23

విప్రుఁడు సం. వి. అ. పుం. 1 బ్రాహ్మణుఁడు. 2. ఋషి. విద్వాంసుఁడు. 3. సూక్త (మంత్ర) పాఠకుఁడు

విప్రు(ప్లు)షము సం. వి. ష్. స్త్రీ. 1 బిందువు, చుక్క, బొట్టు. 2 చిహ్నము, మచ్చ

విప్రోషితభర్తృక = ప్రోషితభర్తృక ప్రవాసమునకుఁ బోయిన భర్తగల స్త్రీ, దేశాంతర గతుఁడైన భర్తగల స్త్రీ.

విప్రోషితుఁడు సం. విణ. (అ. అ. అ) దేశాంతరమున నున్నవాఁడు. 2 దేశభ్రష్టుఁడు, దేశము నుండి వెడలఁగొట్టఁబడిన వాఁడు

విప్లవము సం. వి. అ. పుం. 1 కొట్టుకొనిపోవుట, నీటిలోఁ గొట్టుకొని పోవుట, నలుమొగములఁ గొట్టుకొనిపోవుట 2. వ్యతిరేకము, పరస్పర విరోధము. 3. కలఁత, క్షోభము 4. దొమ్మి యుద్ధము. 5. శత్రురాజుల వలని యుపద్రవము, రాష్ట్రోపద్రవము, దోపిడితోఁ గూడిన యుద్ధము. 6 బలాత్కారముగాఁ బుచ్చుకొనుట 7 నాశనము 8. ప్రాతికూల్యము 9 అద్దముపై మాలిన్యము. 10. ఉల్లంఘించుట, శాసనాదికమును నిర్లక్ష్యము చేయుట 11. ఇడుమ, కష్టము, ఉపద్రవము 12. పాపము, దుష్టత్వము. 13 అఱపులతోను (కేకలతోను), చేష్టలచేతను (అభినయములచేతను) శత్రువును భయపెట్టుట. 14 (గవాస్యము) బైటఁ బెట్టుట

విప్లావము సం. వి. ఆ. పుం. 1. జలప్రళయము, వఱదలో మునుఁగుట 2. దొమ్మి యుద్ధము జరిపించుట. 3 అశ్వగతి విశేషము, గుఱ్ఱపు నడకలలో నొకవిధము (దౌడు)

విప్లుతము సం. విణ. (అ. ఆ. అ) 1. నీటిలోఁ గొట్టుకొని పోవునది 2 నీటిలో మునిఁగినది. 3. కలఁత నొందినది, కలవరపెట్టఁ బడినది. 4. ఉపద్రవము నొందినది 5. పోయినది, కనఁబడనిది, అగోచరమైనది 6 అగౌరవపఱుపఁ బడినది, అవమానింపఁ బడినది 7 నశింపఁజేయఁబడినది 8 మఱుఁగుపఱుపఁబడినది, కప్పఁబడినది 9 అతిదుర్మార్గము, కామాతురము 10 వ్యతిరేకమైనది, పరస్పరవిరుద్ధము. 11 అసత్యము.

విఫల సం. వి. ఆ. స్త్రీ. కేతకి, మొగలి

విఫలము సం. విణ. (అ. ఆ. అ) 1. ఫలములేనిది, పండ్లులేనిది, నిరుపయోగము, వ్యర్థము, ప్రయోజనములేనిది, లాభములేనిది. 2 అర్థములేనిది. (ఆ ని.)

విఫలీకృతము సం. విణ. (అ. ఆ. అ) 1 ఫలములు లేనిదిగాఁ జేయఁబడినది. 2 వ్యర్థపఱుపఁబడినది, నిరుపయోగముగాఁ జేయఁబడినది

విఫలీభూతము సం. విణ. (అ. అ. అ) 1. నిష్ఫలమైనది 2 వ్యర్థమైనది, నిష్ప్రయోజనమైనది, పనికిమాలినదైనది

విఫా(భా)లు(ళు)ఁడు సం. విణ. (అ. ఆ. అ.) నశింపఁ జేయు వాఁడు

గీ. మదరిపువిఫాల మునిజనహృదయలోల. వేణు.
శ 1

ఉ. చమూ, పాల సమేతుఁడై రిపు విఫాలుఁడు
నందురికామమంత్రి వా, హ్యాళి విహారముల్
సలుపు నర్థిజనుల్ జయవెట్టుచుండఁగన్.
జాహ్నవి. 1. 84

2 జయించు వాఁడు

సీ. ముందట బలభేది ముఖ్యదిక్పతి విభాళాయని
బహుకాహళములు మొరయ వరాహ 5 27

విబంధము సం. వి. అ. పుం. 1 మలబంధము, విరేచనబంధము. 2. ఆటంకము, నిరోధము

విబద్ధము సం. విణ. (అ. ఆ. అ) 1 విశేషముగాఁ గట్టఁబడినది, గట్టిగా బంధింపఁబడినది 2. నిరోధింపఁబడినది, అడ్డగింపఁబడినది.

http://teluguthesis.com/index.php

విబుద్ధము సం. విణ. (అ. ఆ. అ.) 1 మేల్కాంచినది, మెలఁకువగొనినది 2 వికసించినది, విరిసినది. 3. నేర్పు గలది, నైపుణ్యము గలది. 4. బోధము లేనిది, మనస్సునకు స్ఫురణ లేనిది.

విబుధాధిపతి సం. వి. ఇ. పుం. ఇంద్రుఁడు, వేల్పుల ఱేఁడు.

విబుధానుఁడు సం. వి. అ. పుం. 1 విద్వాంసుఁడు, పండితుఁడు 2 ఉపాధ్యాయుఁడు, ఒజ్జ

విబుధుఁడు సం. వి. అ. పుం. 1 విద్వాంసుఁడు, పండితుఁడు 2 వేల్పు, దేవత 3 చంద్రుఁడు

విబుధేంద్రుఁడు సం. వి. అ. పుం. ఇంద్రుఁడు, వేల్పుఱేఁడు.

ఇట్లే, విబుధేశ్వరుఁడు

విబూది వి. (సం. విభూతిః) భూతి, బూది

గీ. .. బూది విబూది యనఁగ, భూతి దనరారు
శ్రీమాతృభూతలింగ. ఆం. భా. 1. 48.

విబోధము సం. వి. అ. పుం. 1 మెలఁకువ, జాగరూకత, 2 కనిపట్టుట, కనుఁగొనుట. 3 తెలివి, వివేకము, 4 (అలం) ముప్పదిమూఁడు వ్యభిచారభావములలో నొకటి 5. పరధ్యానము.

విభ సం. వి. ఆ. స్త్రీ 1 ప్రకాశము, వెలుఁగు. 2 కిరణము. 3 సౌందర్యము, చక్కఁదనము, శోభ.

విభంగము సం. వి. అ. పుం. 1. పగులు, బీఁట, విఱుగుట 2. ఆటంకపఱుచుట, నిరోధము, అడ్డగింత. 3 (కనుబొమలు) ముడుచుట. 4 ముడుత 5 మెట్టు, సోపానము 6 వెలిబుచ్చుట, స్పష్టపఱుచుట, 7 పంపకము, విభజనము, వేఱుపఱుచుట.

విభక్తజుఁడు సం. వి. అ. పుం. తన తండ్రియుఁదన సోదరులును కుటుంబపు సొత్తు పంచుకొనిన తర్వాతఁ బుట్టిన కుమారుఁడు.

విభక్తము సం. విణ. (అ. ఆ. అ.) (ఆస్తి) పంచఁబడినది, భాగములుగా నేర్పఱుపఁబడినది. 2. కృతవిభాగము, పంచుకొనినది 3 వేఱుగా నుంచఁబడినది, విడదీయఁబడినది 4 భిన్నభిన్నమైనది, వివిధము, నానా ప్రకారమైనది. 5 (ఉద్యోగాదుల నుండి) నివృత్తమైనది, మరలినది, ఏకాంతముగా నున్నది. 6 సక్రమము, అనురూపముగానున్నది. 7 అలంకరింపఁబడినది 8 కొలువఁబడినది

వి. అ. న. 1. ఏకాంతస్థితి, ఒంటరిగా నుండుట, (వ్యాపారాదులనుండి) నిరమించుట 2. భాగము, వాటా, 3. పంచుకొనిన సొత్తు 4 ఎడఁబాటు.

విభక్తి సం. వి. ఇ. స్త్రీ 1 విడఁదీయుట, పంచుకొనుట, వేఱుచెయుట. 2 భిన్నభిన్నమగుట, వేఱువేఱగుట 3 దాయభాగము, భాగము 4. ప్రాతిపదికాదులకుఁ జేర్చెడి ప్రత్యయము

విభక్తుఁడు సం. వి. అ. పుం. కుమారస్వామి... విణ. వేఱుగానున్నవాఁడు, పంచుకొనినవాఁడు (విభక్తులు = సోదరులు.)

విభజనము సం. వి. అ. న. విభజించుట, విభాగము.

విభజించు సం. స. క్రి. విభాగించు, వేఱుపఱుచు

క. నిలిచినఁ గనుఁగొని యిమ్మెయిఁ, గలసిన
యయ్యొడలు రెండుగా విభజింప, న్వలయునని
యతఁడు పలికిన (మార్క. 4. 54.)

విభవము సం. వి. అ. పుం. 1 ధనము, సొత్తు, ఆస్తి 2 బలము, శక్తి, మహత్త్వము 3 ఉన్నతస్థితి, హోదా, గొప్పతనము. 4 ఔదార్యము, 5 మోక్షము ; 6 సర్వమూర్తద్రవ్య సంయోగిత్వము, మహాభూతాదుల లక్షణము. 7 ప్రభవాదులయిన యఱువది సంవత్సరములలో నొకటి, రెండవది

విభాకరము సం. వి. అ. పుం. 1 అర్క వృక్షము, జిల్లేడుచెట్టు 2 అగ్ని, నిప్పు

విభాకరుఁడు సం. వి. అ. పుం. 1 సూర్యుఁడు. 2. చంద్రుఁడు 3 అగ్ని

విభాగధర్మము సం. వి. అ. పుం. దాయమును గురించిన ధర్మశాస్త్రము

విభాగము సం. వి. అ. పుం. 1. పంపకము, పంచుకొనుట, దాయము పంచుకొనుట, 2. దాయభాగము 3 భాగము, వాటా, పాలు. 4 విడిపోవుట, వేఱగుట, (తర్క) ఇరువదినాలుగు గుణములలో నిదియొకటి. 5 అంశము, లవము 6 ఖండము, కొంతభాగము 7. రచన, ఏర్పాటు

విభాగించు. సం. స. క్రి. 1 విభజించు, పంచు,

http://teluguthesis.com/index.php

గీ. వసుమతీచక్ర మేకోష్ణవారణముగ, నేలి భరతాదిసుతులకు నేడుదీవులును విభాగించి యిచ్చి తాఁ జనియె . వరాహ. 1. 87

వ. .. మనుష్యులకు జనన మరణాదులయెడ వేదనావేశంబునుంగా విభాగించె ... భార. శాం. 5. 443

2. వేఱుపఱుచు.

క. ... అ, య్యుడువతితాల్గింటిని దరతరమ విభాగించి చెప్పెదం దెలియంగన్ భార. శాం. 6 6.

విభాజకము నం. విణ (అ. ఈ. అ) విభజించునది (భాగహారమునందు విభజించుసంఖ్య)

విభాజనము నం. వి. అ. న. పంచుట, విభజించుట.

విభాజితము నం. విణ. (అ ఆ. అ) విభజింపఁబడినది.

విభాజ్యము నం. విణ (అ ఆ. అ) 1 పంపకము చేయఁదగినది, పంచుకొనఁదగినది (ఆస్తి మొ) 2 విభజనీయము, వేఱుచేయఁదగినది

విభాతము నం. వి. అ. న. ప్రభాతము, వేకువ.

విభాళించు నం. స. క్రి. 1 కొట్టు

శా. పాళిం బాఱఁగఁదోలి యంతకు దిశాపట్టంబు గారించి పూర్వాశాధీశ్వరు వెన్నడిం జని ధనాధ్యక్షున్ విభాళించి కే, లీశస్త్రీ త్రివిహార సార మెచటన్ లేకుండ నిర్మించితిన్, మీ శాత్రంబుల నింక నెవ్వరికగున్ మేలైన యజ్ఞాంశముల్ ఉ హరి. 1 91.

సీ .. ఇంద్ర వహ్నిః పరేతపాస్ర,వ ప్రచేతసుల విభాళించిన సమీరు డాసిరి ... వరాహ 6. 130

2 ఖండించు, నఱకు

సీ. కులధరాధరపక్షములు విభాళించిన దంభోళి తనకటి తాపగాఁగ, గీ. వాలి ముల్లోకముల నేలు వాసవుండు . వరాహ. 3 65.

ద్వి. పొట్టలు చించి పేఁవులు విభాళించి, యట్టలు వేలతో వడిచి కొందఱును. విశా 4. 70. టీ.

3 వశపఱుచుకొను.

సీ. ఆకలి గొన్నాఁడ వశనంబు పెట్టుము మఱి నన్ను బ్రాహ్మణమాత్రుఁగా వి,చారింపకుము విమల శ్రౌతకర్మమును దక్షత వహించిన ప్రతిస్పర్థి విఱుగ, దట్టించి నాల్గువేదములు విభాళించి బ్రహ్మార్థం బెక్కు బహువిధార్థ్య, రాగ్రపూజనము పరిగ్రహించిన జగజెట్టి యోగ్యుఁడ ... వరాహ. 6. 20.

విభావకము నం. విణ (అ. ఆ అ) ప్రకటించునది, స్పష్టపఱుచునది, చూపునది 2 చక్కఁగాఁ బరిశీలించునది, బాగుగాఁ జర్చించునది

విభావన నం. వి. ఆ. స్త్రీ. 1. స్పష్టముగాఁ దెలిసికొనుట, నిజము గ్రహించుట 2 పరిశీలనము. పరిశోధనము, విమర్శనము 3. భావన, తలఁపు. 4 అర్థాలంకార భేదము (కారణము లేకయే కార్యము పుట్టినట్టు వర్ణించుట)

విభావనము నం. వి. అ. న. 1 స్పష్టముగాఁ దెలిసికొనుట; నిజము గ్రహించుట 2 పరిశీలనము, పరిశోధనము, విమర్శనము 3 భావన, తలంపు.

విభావము నం. వి. అ. పుం. 1 (అలం) రసోద్దీపకములగు భావములలో నొకటి (ఇది ఆలంబనవిభావము, ఉద్దీపనవిభావము అని ద్వివిధము.) 2. పరిచయము 3. ఉద్రేకమును బుట్టించు సంగతి (వేషము, భాష. మొ)

విభావరి నం. వి. ఈ. స్త్రీ 1. రాత్రి. 2 పసుపు. 3 తుంటెనకత్తె 4 లంజె 5 కుటిల స్వభావముగల స్త్రీ 6 వదరుబోతైన యాఁడుది, వాచాటురాలు

విభావసు(ఁడు)వు నం. వి. ఉ. పుం. 1. సూర్యుఁడు 2. అగ్ని. 3 చంద్రుఁడు

విభావసువు 1 జిల్లేడుచెట్టు. 2. చిత్రమూలము. (వ్య వి) 3 ఒకవిధమైన హారము

విభావితము నం. విణ (అ ఆ అ.) 1 ప్రత్యక్షము చేయఁబడినది, చూపఁబడినది 2 గ్రహింపఁబడినది, తెలిసికొనఁబడినది 3 ఆలోచింపఁబడినది. 4 నిశ్చయింపఁబడినది 5 అనుమతి చేయఁబడినది, ఊహింపఁబడినది, సూచింపఁబడినది 6. సకారణముగా ఋజువుచేయఁబడినది, స్థాపింపఁబడినది.

విభాష నం. వి. ఆ. స్త్రీ. 1 పక్షాంతరము, వికల్పము. 2 (వ్యాక) ఒక సూత్రము వికల్పముగాఁ బ్రవర్తించుట.

విభాసిల్లు (ఉ) నం. అ. క్రి ప్రకాశించు.

http://teluguthesis.com/index.php

మ హేమపటచ్ఛాయా సుందరాందోళనం, బు
విభాసిల్లు పిటిందిదిక్కునకు నొప్పుల్మెంప ...
హరి పూ 8 12,

చ. పలుకఁదలంప దవ్వులగు భారతరామ కథార్థ
ముల్ విభాసిలఁగ వరంటిపండొలిచి చేతికి
నిచ్చినరీతి... కళా. 1 6

విభిన్నము సం విణ (అ ఆ అ) 1 చీల్పఁబడినది 2 గ్రుచ్చఁబడినది గాయపఱుపఁబడినది 3. త్రోసివుచ్చఁబడినది, చెదరఁ గొట్టఁబడినది 4. కలఁతనొందినది, కలవరపడినది. 5 ఇటునటు కదలఁబడినది 6. ఆకారభంగము కలుగఁజేయఁబడినది, వేఱువేఱయినది 7 నానారూపమైనది 8 మిశ్రము చేయఁబడినది, కలుపఁబడినది. 9. స్పష్టపఱుపఁబడినది 10 కృతఘ్నము, విశ్వాసఘాతము.

విభిన్నుఁడు సం వి అ పుం. శివుఁడు,

విభీత సం. వి అ స్త్రీ తాండ్రచెట్టు, తాఁడి (వృ వి)

విభీతకి సం. వి ఈ స్త్రీ. తాండ్రచెట్టు, తాఁడి (వృ వి.)

విభీషకము సం విణ (అ ఆ అ) భయపెట్టునది, బెదరించునది

విభీషణము సం విణ. (అ ఈ అ.) 1 మిగుల భయపెట్టునది, దిగులుగొలుపునది 2. గద్దించునది, అదరించునది. (మాట)

వి. అ న 1 మిక్కిలి భయపెట్టుట, వెఱపించుట, 2 వెఱపు, భయము.

పుం నలము, కిక్కస (వృ. వి)

విభీషణుఁడు సం వి అ. పుం రావణుని రెండవ తమ్ముఁడు, శ్రీరామభక్తుఁడు.

విభీషిత సం వి. ఆ. స్త్రీ 1. భయము, వెఱపు 2 వెఱబొమ్మ, భయపెట్టుట కుపయోగించు సాధన విశేషము

విభువు(ఁడు) సం విణ. (ఉ, భ్వీ ఉ.) 1 బలవంతుఁడు, 2. ఘనుఁడు, శ్రేష్ఠుఁడు, ఉత్తముఁడు 3 సమర్థుఁడు. 4. స్థిరుఁడు, జితేంద్రియుఁడు 5. సర్వవ్యాపకుఁడు, ఆద్యంతరహితుఁడు, శాశ్వతుఁడు. 6. (తర్క) సర్వమూర్తద్రవ్యసంయోగి 7. దృఢమైనవాఁడు, గట్టివాఁడు,

వి ఉ పుం 1. ఆకాశము 2. స్థలము, అవకాశము 3. సమయము, కాలము 4. జీవుఁడు. 5 ప్రభువు, పాలకుఁడు, యజమానుఁడు 6 చక్రవర్తి, రాజాధిరాజు 7 భృత్యుఁడు, సేవకుఁడు.

విభూతము సం విణ. (అ ఆ అ) 1. బయలుదేలినది ఉద్భవించినది. 2 కనఁబడినది, గోచరమైనది 3 గొప్పది, బలవత్తరమైనది

విభూతి సం వి. ఇ స్త్రీ 1. బలము, శక్తి 2. అభ్యుదయము, క్షేమము 3 మహత్త్వము, గొప్పతనము. 4. ఐశ్వర్యము, సంపద, వైభవము. 5. ధనము, ఆస్తి 6 అణిమాద్యష్ట సిద్ధులుగల అమానుషశక్తి, (అణిమ, మహిమ, గరిమ, లఘిమ, ప్రాప్తి, ప్రాకామ్యము, ఈశత్వము, వశిత్వము ఇవి యష్టసిద్ధులు) 7. గోమయభస్మము.

విభూష సం వి ఆ స్త్రీ 1. అలంకారము, నగ. 2. ప్రకాశము, కాంతి. 3. చక్కఁదనము, శోభ.

విభూషణము సం వి అ న అలంకారము, నగ

విభూషించు సం. స క్రి. అలంకరించు.

సీ రోహణాచలపతి నూహించి వరరత్నసంచ
యంబున విభూషించినట్లు, .. కు. సం. 1 49.

విభూషితము సం విణ (అ ఆ అ) అలంకరింపఁబడినది.

విభృతము సం విణ (అ. అ. అ.) పోషింపఁబడినది.

విభేదము సం వి అ పుం 1 భేదము, [illegible] పగులఁగొట్టుట 2. విడఁదీయుట, విభాగము. 3. గాయపఱుచుట 4. కలత, క్షోభము. 5 వ్యతిరేకము, ప్రాతికూల్యము. 6. శత్రుత్వము, విరోధము

విభేదించు సం స క్రి భేదిల్లఁజేయు, పగులుచు.

మ .. అశ్వసంతతుల గాత్రంబుల్ విభేదించి
యున్. జై భా 2. 66.

విభేదిల్లు సం. అ. క్రి. బ్రద్దలగు, పగులు.

మ. .. భూరితరారాతిబలంబులం బొదివి మూర్ఛి
ల్లన్ విభేదిల్లఁగం, పితచేష్టన్ దురపిల్ల విహ్వల
దశన్ భీతిల్లఁజేసెన్. హరి. పూ 4. 126.

విభ్రంశము సం వి. అ పుం 1 పడిపోవుట, జారిపోవుట 2 క్షయము, నాశము 3. ఏటవాలుగానుండు స్థలము

http://teluguthesis.com/index.php

విభ్రంశితము నం విణ (అ ఆ అ) 1 పడవేయఁబడినది, రాల్పఁబడినది 2 పాడుచేయఁబడినది, చెఱుపఁబడినది. 3. లేకుండఁజేయఁబడినది. 4. నశింపఁజేయఁబడినది, ధ్వంసముచేయఁబడినది.

విభ్రమ నం వి అ. స్త్రీ వార్ధకము, ముదిమి

విభ్రమము నం వి అ పుం 1 తిరుగుట, ఇటునటు సంచరించుట, చుట్టగాఁచుట్టుట 3 భ్రమ, పొరపాటు, ప్రమాదము, తప్పు. 4 అతిత్వర, తొందర, కామవికారముచే మనస్సునఁబుట్టిన తొట్రుపాటు

శ్లో. చిత్తవృత్త్యనవస్థానం శృంగారాద్విభ్రమో భవేత్.

5 అతిత్వరచే (తొందరచే) నలంకారములను దబ్బిబ్బుగా ధరించుట. 6 స్త్రీల శృంగార చేష్టా విశేషము 7 సౌందర్యము, చక్కఁదనము 8 సందేహము, ముందు హానిగలుగునని తెలియుటచేఁ గలిగిన భయము. 9. చాపల్యము, మనసునకుఁ గుదురులేమి 10 విలాసము, రీతి, విధము.

వ. ... సింధునాథావరోధంబునఁ గొల్చుక్రీడా
శైలంబుల విభ్రమంబుల నభ్రంకషంబులై
వెలయు పులినతలంబులు విప్ర. 2 14.

విభ్రమించు నం. అ క్రి తిరుగుడుపడు

సీ. ... అపగతవ్యాసంగమగుటఁ జీత్కారంబు వెలి
గాఁగ జక్రంబు విభ్రమింప . కాశీ. 1 126.

విభ్రష్టము నం విణ (అ ఆ అ.) 1 పడిపోయినది, జాఱినది, రాలినది 2. క్షీణించినది, నశించినది, చెడిపోయినది 3. అదృశ్యమైనది, అంతర్ధానమైనది 4. శూన్యము, విహీనమైనది, లేనిది.

విభ్రాంతము నం. విణ (అ ఆ అ) 1 భ్రాంతి నొందినది, పొరపడినది, తప్పినది 2 మడతపడినది, చుట్టచుట్టుకొన్నది 3 త్వరపడినది, తొట్రుపడినది. 4 కలవరపడినది, క్షోభపడినది 5 వ్యాపించినది.

విభ్రాంతశీలము నం వి. అ. పుం 1 వానరము, క్రోఁతి 2. సూర్యచంద్రుల బింబము.

విభ్రాంతశీలుఁడు నం విణ (అ. ఆ అ) 1 తొట్రుపడిన బుద్ధిగల వాఁడు 2 మత్తెక్కినవాఁడు.

విభ్రాంతి నం వి. ఇ. స్త్రీ. 1. పొరపాటు, ప్రమాదము. 2 మడతపడుట, చుట్టచుట్టుకొనుట, 3 తొట్రుపాటు, కలవరపాటు 4 తొందర, అతి త్వర

విభ్రాజిల్లు నం అ క్రి ప్రకాశించు.

మ .. విశ్వతుమూ,పకునిం జూచె విరోచనప్రభలు
విభ్రాజిల్ల నిద్దంబులై కావ్యా. 2. 47.

విభ్రాట్టు నం విణ (ట్) భూషణాదులచే ప్రకాశించువాఁడు

విమతము నం విణ (అ ఆ అ) అభిప్రాయభేదము గలది. 2 పరస్పర విరుద్ధము, భిన్నమైనది 3 తేలికగాఁ జూడఁబడినది, నిర్లక్ష్యము చేయఁబడినది. 4 సందేహాస్పదమైనది, సందిగ్ధము

విమతి నం విణ ఇ బుద్ధిహీనుఁడు, మూర్ఖుఁడు.

వి ఇ స్త్రీ 1 అసమ్మతి, ఒప్పుదల లేకుండుట. 2 అనిష్టము, ఇష్టము లేకపోవుట 3. బుద్ధిహీనత, మౌర్ఖ్యము

విమతుఁడు నం వి అ పుం శత్రువు, ప్రతిపక్షి

విమత్తుఁడు నం విణ. (అ ఆ అ) 1 త్రాగుడు మొదలగు వానిచే మిక్కిలి మత్తెక్కినవాఁడు. 2 క్రొవ్వినవాఁడు, మదించినవాఁడు.

విమత్సరుఁడు నం విణ (అ ఆ అ) అసహనము లేనివాఁడు, మాత్సర్యము లేనివాఁడు.

విమదుఁడు నం విణ. (అ ఆ. అ) 1. మత్తత (మత్తు) లేనివాఁడు 2. సంతోషములేనివాఁడు, దుఃఖి

విమనస్కుఁడు నం విణ (అ. ఆ అ.) 1 దుఃఖము గలవాఁడు, దుఃఖి, ధైర్యములేనివాఁడు 2 పరధ్యానమున నున్నవాఁడు. 3 వ్యాకులపడినవాఁడు, కలఁతనొందిన వాఁడు 4 అసంతుష్టుఁడు, మనస్సు విఱిగిన వాఁడు, మనస్సు మారినవాఁడు

విమన(స్సు)నుండు నం. విణ (స్) = విమనస్కుఁడు.

విమనీకృతుఁడు నం విణ (అ ఆ అ.) 1. అసంతుష్టుఁడు, మనస్సు విఱిగినవాఁడు 2. మనస్సు మారినవాఁడు 3 దుఃఖితుఁడు, దుఃఖము గలవాఁడు

విమను(నసు)ఁడు నం విణ స్ దుఃఖితమనస్కుఁడు

తరలము (ధృతరాష్ట్రుఁడు) ...ప్రజా క్షయ
కారణం బని తద్దయున్ భయమందుచున్, విమ
నుఁడై పడియుండె హాయని వెచ్చమార్చుచు
విన్ననై భార సభా. 2 310.

http://teluguthesis.com/index.php

విమన్యువు(ఁడు) సం విణ ఉ 1. కోపములేని వాఁడు. 2 దుఃఖములేనివాఁడు

విమర్దకము సం వి అ పుం 1. విసరుట, గుండ చేయుట 2. సువాసన వస్తువులను నలుపుట, చూర్ణముచేయుట. 3 గ్రహణము 4 సూర్యచంద్రుల కలయిక 5 నాశము, ధ్వంసము

విమర్దన సం. వి. అ స్త్రీ 1 గుండచేయుట, పొడిచేయుట 2 నలుపుట, రాపిడి, సంఘర్షణము, ఒరయిక 3. నశింపఁజేయుట, సంహరించుట. 4. గ్రహణము

విమర్దనము సం. వి అ న విమర్దన

విమర్దము సం. వి. అ పుం 1. నలఁగఁగొట్టుట, చూర్ణముచేయుట 2 నలుపుట, రాపిడి, సంఘర్షణము, ఒరయిక 3 (ఆలింగనమున) దగ్గఱగ నదుముట 4 పాడుచేయుట, చెఱచుట 5 స్పర్శము, సంపర్కము, అనుబంధము. 6. తైలములు మొదలగునవి దేహమున మర్దించుట, మర్దనచేయుట 7 యుద్ధము, పోరు 8 నాశము, ధ్వంసము 9 సూర్యచంద్రుల కలయిక. 10 గ్రహణము. 11 వినుగు

విమర్దితము సం. విణ (అ ఆ. అ) 1. నూఱఁబడినది, గుండ చేయఁబడినది 2 రాపిడిపెట్టఁబడినది, సంఘర్షింపఁబడినది 3 పూయఁబడినది, మర్దింపఁబడినది, రాఁచఁబడినది

విమర్శనము సం వి అ. న విమర్శము.

విమర్శము సం. వి అ పుం. 1 పర్యాలోచనము, సమీక్షణము, పరిశీలనము 2 హేతువాదము, యుక్తియుక్తముగ వాదించుట 3 పరస్పర విరుద్ధమయిన తీర్పు 4. సందేహము, ఎటుమదోఁచని స్థితి 5. పూర్వసుకృత దుష్కృతములచేఁ గలిగిన సంస్కారము, వాసన 6 నాటకాంగములగు పంచసంధులలో నొకటి (నాల్గవది).

విమర్శించు సం న క్రి పరిశీలించు.

శా మాహాత్మ్యంబులు తేజముల్ విభవసంపత్తుల్
విమర్శింపఁగా, నోహో భేదము లేదు వ
రా. 10 8

విమర్షము సం వి అ పుం 1 పర్యాలోచనము, సమీక్ష 2. ఓర్పు లేమి 3 అసంతుష్టి 4. నాటకాంగములగు పంచసంధులలో నొకటి.

విమలదానము సం. వి అ న. దేవత కిచ్చెడి యుపహారము, దేవతా బలి

విమలమణి సం వి ఇ పుం స్ఫటికము

విమలము సం విణ. (అ. ఆ అ) 1. మచ్చలేనిది, కళంకము లేనిది 2 స్వచ్ఛమైనది, పరిశుద్ధమైనది, మురికి లేనిది 3. తెల్లనిది,

న 1. వెండి పూఁత 2. అభ్రకము.

విమాంసము సం వి. అ పుం న. అపరిశుద్ధమాంసము, కుక్కమాంసము మొ

విమాత సం. వి ఋ స్త్రీ సవతితల్లి

విమాతృజుఁడు సం వి అ పుం సవతితల్లి కొడుకు.

విమాథము సం వి. అ పుం ధ్వంసము, సంపూర్ణనాశనము

విమానన సం వి అ స్త్రీ. అగౌరవము, అవమానము.

విమానము సం. వి అ పుం., న అగౌరవము, అవమానము 2 పరిమాణము, కొలఁత 3 దేవతలాకాశమునఁ దిరిగెడి రథము 4. వాహనము, యానము 5 ఏడంతస్తుల మేడ, 6 గుఱ్ఱము

విమానరాజు సం వి అ. పుం విమానము నడుపువాఁడు

విమానితుఁడు సం విణ (అ. ఆ అ) అవమానింపఁబడినవాఁడు

విమార్గగ సం వి ఆ స్త్రీ చెడు నడవడి గల స్త్రీ, కులట

విమార్గగామి సం విణ (న్ నీ న్) దుర్మార్గమున సంచరించువాఁడు, చెడ్డపనులు చేయువాఁడు.

విమార్గణము సం. వి. అ న వెదకుట

విమార్గము సం వి. అ పుం. 1 చెడ్డదారి, పాడుత్రోవ 2. దుర్నీతి, దుర్మార్గము 3. చీఁపురు.

విమిశ్ర(శ్రిత)ము సం విణ. (అ ఆ అ.) మిక్కిలి కలసినది.

విముక్తకంఠుఁడు న విణ (అ ఈ ఆ. అ) ఎలుగెత్తి యేడ్చువాఁడు, బిగ్గఱగా నేడ్చువాఁడు.

విముక్తము సం విణ (అ ఆ. అ) 1 విడువఁబడినది, స్వేచ్ఛగా వదలివేయఁబడినది 2 పరిత్యజింపఁబడినది 3 (చెఱ మొదలగువానినుండి) విడుదల చేయఁబడినది. 4. ప్రయోగింపఁబడినది, విసరఁబడినది. (బాణము.) 5 అవకాశమొసగఁబడినది.

http://teluguthesis.com/index.php

తే. కొడుకుఁ గోడలి రావించి కోటవెలికి, వియ్య
మని శిష్యుఁడని కాచి విడిచె నతని, సింపాణితో
రాజులు చెనయువారె ... ఉ హరి. 1. 9

2. వియ్యఁపురాలు.

గీ నాకు నీవు వియ్యమవు మంజువాదిని . . దశకు 12 25.

3. చుట్టము.

తే. అనుజ తనుజులు చెలులు వియ్యములు నడుగు,
మాఱిపోదురు నీకుఁగా మనుజనాథ ... భార. ఉద్యో. 3. 341.

తే. ... నను నీవు గూడియున్న, నతఁడు నిన్నుఁ
గాను వేడ్క వియ్యంబ నను, . భా. రా. అర 189.

తే అనుచు నెయ్యఁపు వియ్యంబు లల్లనల్ల, నర
వనరోక్తి చాతుర్యసౌష్ఠవముగ, గోష్ఠి నలిపిరి
తమలోనఁ గొంతప్రొద్దు, భోజనా గారపర్యంత
భూములందు. నైష 6. 110.

చ. చెలువముఁదాల్చి తన్గవయఁజేరిన రాగిణి
రావణస్వసన్, నలువురు నవ్వ నత్తెఱఁ గొవ
ర్పక యేలిన వియ్యమై యతం, డలుగఁడు సీత
కిట్టి తలఁ పొత్మఁదలంపక యాయమన్నృభా,
కలహమునం దమందొఱఁగు కాఁకకు నాఁకకు
లోనువేయఁడే. అము. 5. 49.

4 చుట్టరికము.

క. దయ్యమెఱుంగున్ వారల, నెయ్యంబులు
మక్కువలును నిజమరితనముల్, వియ్యము
లును నెడనందిని, బయ్యెద కొంగడ్డమైనఁ
బ్రాణము వెడలున్. భార. 9. 401.

తే. కోడికోడలు పగచాటి పీడనాడు, నాఁగర
మొనర్తురెపుడు వియ్యములవారు.
(వియ్యముల వారు = బంధుగులు.) శుక. 3. 294.

5. వైవాహిక సంబంధము.

క. దేవతలఁగొలిచి ధాత్రీ,దేవతలకు నిష్టధనము
ధీరతభక్తిన్, నీ వియ్యం బూర్వంబున, నీవి
య్యం బమరెఁగాక యిది యల్పంబే. సీమం. 3. 49.

6. వినయము.

వ. వెండియు నమ్మహీమండలాఖండలుండు
రాజ్యంబు పాలించుచు గురుజనంబుల యెడ
వియ్యంబును సామంతులయెడ నెయ్యంబును...
కృ శకుం. 1 14

జ వియ్యంకుఁడు, వియ్యంకురాలు, వియ్యఁపురాలు, వియ్యఁపుసాని, వియ్యమందు

విరఁబడు అ క్రి (విరియన్+పడు) విరయఁబడు. (స్వార్థమందు) 1. విరియు, వికసించు 2 విజృంభించు.

సీ ..., ఊరక విరఁబడు మారనారీచంబు దుండ
గంబునఁ దమ్ము ధూళిఁగలయ, .. వరాహ. 4 21

(పై రెండర్థముల కిదియే యుదాహరణము)

విరక్త సం వి. ఆ స్త్రీ దురదృష్టవంతురాలగు స్త్రీ.

విరక్తము సం విశే (అ ఆ అ) 1. మిక్కిలి యెఱ్ఱనిది. 2 రంగుపోయినది, వివర్ణమైనది. 3 మనస్సు విఱిగినది, అసంతుష్టమైనది. 4. విషయసుఖములపేక్షింపనిది, ప్రపంచ సంబంధమును విడిచినది 5 ఉద్రేకముతోఁ గూడినది

విరక్తి సం వి. ఇ స్త్రీ 1 మనస్సువిఱుగుట, అసంతుష్టి 2. విరోధము, అయిష్టము. 3 విషయసుఖములయం దపేక్షలేమి, ప్రపంచసంబంధమును విడుచుట

విరచన సం వి అ స్త్రీ. 1 ఏర్పాటు 2. కూర్పుట, కల్పన 3. నిర్మించుట, సృజించుట. 4. గ్రంథ రచన.

విరచనము సం వి అ. న = విరచన.

విరచించు సం స క్రి కూర్చు, రచించు.

క ఈ మార్కండేయపురాణ మ్మఖిలహితమ్ముఁ
గాఁగ నా నేర్పుగలిన్, నెమ్మి విరచించెదను ...
మార్కం. 1. 23

విరచితము సం. విశే (అ ఆ అ) 1. ఏర్పఱుపఁబడినది, చేయఁబడినది. 2 కూర్పఁబడినది, కల్పింపఁబడినది 3. గ్రంథముగాఁ జేయఁబడినది. 4. అలంకరింపఁబడినది 5 ధరింపఁబడినది 6 తాఁపఁబడినది, ఖచితము చేయఁబడినది.

విరజ సం వి. అ స్త్రీ. 1. దూర్వాతృణము, గఱిక (వ్యా. వి.) 2 నహుషుని భార్య.

http://teluguthesis.com/index.php

విరజము సం. విణ. (అ ఆ అ) దుమ్ములేనిది, రజోగుణరహితము, కామక్రోధాది వికారము లేనిది.

విరజస్క సం వి ఆ స్త్రీ ఋతుస్రావము లేని స్త్రీ, ముట్లుడిగిన స్త్రీ

విరజస్కము సం విణ. (అ ఆ అ) 1 ధూళిలేనిది 2. కామక్రోధాది గుణములు లేనిది 3 ఆర్తవము లేనిది

విరజాజి=విరజాది వి. నవమాలిక, ఒకజాతి జాజి. (వృ. వి.)

సీ. విరజాజివిరులపై విహరించు విహరించి సొబగు నెత్తావులు చూఱలాడు ... విక్ర 1 95

సీ ఒరపుగా విరజాజిసరులతో సిగవైచి లాగి యా బురుసాకుకాయిఁ బెట్టి .. దశా. 7 250

సీ విరజాజివిరుల యోవరులముంగిటచాయ వల్లిబిల్లిగ ద్రాక్ష అల్లుకొనియె. భాను 2 67.

విరజాది=విరజాజి వి నవమాలిక (వృ వి) (శ ర.)

విరజుఁడు సం విణ (అ ఆ అ) కామక్రోధాదిగుణవికారములు లేనివాఁడు.

వి అ. పుం విష్ణువు.

విరటుఁడు వి (సం విరాటః) విరాటరాజు.

చ. విరటుఁడు నిన్ను నెప్డు. బదివేవురముందట బెప్పు బాహువిస్ఫురితుఁడు శౌర్యశాలి కులఖ్యాతివిశేషవిధాయకుండు ఖ్యా,తరణ వికారదుండు అనఘవ్రతపఃఫలసంభవుండుగా,తర పరిరక్షకుం డనుచు దానికి నీడుగఁజేయ మిత్తరిన్. భార విరా. 4 7

ఆ. వె ఇమ్ముదప్పువేళ నెమ్మెలన్నియుఁదప్పి,కాల మొక్కరీతిఁ గడుపవలయు, విజయుఁ డనువు దప్పి విరటునిఁ గొలువఁడా, విశ్వదాభిరామ వినుతవేమ వేమ. 3 భా 156.

విరణము సం వి అ. న. వీరణము, అవురుగడ్డి.

విరతము సం విణ (అ ఆ అ) 1 విరమించినది, మానినది. 2 ఆఁగినది, నిలిచినది 3. సమాప్తమైనది, ముగిసినది

విరతి సం వి. ఇ స్త్రీ 1 విరామము, చాలించుట. 2 (మధ్యమమున) నిలుపుట, తెఱపి, అవకాశము 3. విషయ సుఖములం దపేక్షలేమి. 4. (ఛంద) పద్యపాదమున గ్రుక్కత్రిప్పుకొనుటకై నిలుపు తావు

విరమము సం. వి. అ పుం 1 విరామము, ఆఁపుదల 2 సూర్యాస్తమయము

విరమించు సం అ క్రి విశ్రాంతినిఁబొందు, ఉడుగు, చాలించు (శ ర.)

విరమోపకము వి ఉత్సాహము

వ పీ భటోత్తము లాశ్చర్యాంతరంగాపూరితాపారవీరరసంబు వెల్లిగొలుపునట్లు విరమోపకంబునఁ దమతమ నిశ్చయించిన వీరవృత్తి ప్రకటించుచు ... కు. సం. 11 611.

విరల(ళ)జానుకుఁడు సం. విణ (అ ఆ. అ.) దొడ్డికాళ్ళవాఁడు

విరలద్రవ సం వి ఆ స్త్రీ పలుచనిజావ

విరలము సం విణ (అ ఆ అ) 1 సందులు గలది, దట్టముకానిది, పలుచనిది 2 సుకుమారమైనది, నాజూకైనది 3. వదులైనది, దృఢముకానిది. 4. తఱచుగాలేనిది, క్వాచిత్కము, అరుదైనది. 5 అల్పము, కొంచమైనది 6. దేశకాలములచే దూరమైనది, దూరస్థము

వి. అ న దధి, పెరుఁగు. (వాచ)

విరలి=విరాళి వి వలపు (చూ విరళిగొను)

జ విరలిగొను

విరలిగొను=విరాలిగొను అ. క్రి (విరళి+కొను) మోహపడు, వలచు.

సీ. కరియిచ్చె నరమేని కరిణికి...

ఆ వె మధువిడంబనమున మగలును మగువలు, విరళిగొనిరి మదనపరవశమున కు. సం. 4. 469

సీ ... గీ తన మహత్త్వంబు దలఁపక తరుణి పొందు,నడయఁ గిఱ్ఱడి తేఁకున వాపఁదలఁచు, భావజాస్త్రాభిహతి మహాదేవుఁడొక్క, ప్రేలి మిడిఁ బెంపునెడి కడు విరళిగొనియె కు సం. 5 524

విరళి విణ విశాలము (శ. ర)

విరవాజి=విరవాది వి నవమాలిక (వృ. వి.) (శ.ర.)

విరవాది=విరవాజి వి. నవమాలిక. (వృ వి.)

http://teluguthesis.com/index.php

రగడ ... మితిలేని తేనె గామెతఁదేనె విరవాది, యితరలతికల మఱిగి యేగునది పరవాది. మనుచ 3. 84

వృ. రగడ. వాదులేటికి రారె యా సెలవాదు లాదరు చాలు మిచల,పాదితనములు మాని యీ విరవాదియలరులు గోయఁ డిచ్చుట ... కళా. 3. 52.

సీ...గీ. విరవాదియును నవమల్లికాఖ్య వఱలు ... అం. భా. 2. 52.

విరవాయు అ. క్రి. (క. విర = రెండు.) రెండుగా చీలు.

ఉ. వనితకుచాద్రులం గొనమి వాటపుఁ గొక్కిలి నిండి యుబ్బి యా,గ్నాని కటచక్రమాని మెఱుఁగుందొడలై విరవాసివచ్చు నూ,తన కిరణామృతౌఘములం దండవాలాంక పదోత్థితంబులై, మను మడివోవిగర్భకలమంబులుగా వెలకాంగిలంఘికల్. వసు 2 73.

(విరివాసి—క. ర. పా)

విరవిర¹ వి 1 ప్రేలుటయందగుధ్వని కనుకరణము.

చ .., విరవిరఁ బ్రేల్చి వావ్వఁ డరివిహ్వలుఁడై దశకంఠరుండు ఘో,రరవము లోకసంభ్రమకరం బగుపట్లుగఁ జెల్చెఁ గూసె ... నిర్వ. 4. 93.

2. కరఁగుటయందగు ననుకరణము

సీ ...విమలబంధుస్వాంత విధుకాంతములఁ గటాక్ష కోల్కట్ను విరవిరఁ గరఁగుచుండ. వేం పంచ. 4. 345.

3. (ఎండ) కాయుటయందగు ననుకరణము.

ద్వి. వెలిసె వానలు గాడ్పు విడిదప్పె నెండ, విర విరనై కాసె వెలువయ్యె దెసలు. ద్వి. భాగ. 2. 32. పొ

విరవిర²=విలవిల వి. (సం. విహ్వల:) విహ్వలత. (చూ. విరవిరవాలు, విరవిరవోవు.)

విరవిర³=విరవిర క్రి విశే. మిక్కిలి త్వరితముగా.

ద్వి. ధరణీశు సాక్షికే డ-వరు లిట్లు, విరవిరగొని రాణిని తేకెర, నింతింత చేయుచ యుండ్లండ్ల వారు, అంతంత వెఱఁగంది యరుదెంచి రంత ద్వి. క. సా. 2. 57 పొ. 9. పం.

విరవిరవాలు అ. క్రి (విరవిర²+వాలు.) విరవిరవోవు, భయాదులచే అవయవములు స్వాధీనత తప్పు

చ. వరుణుని పాశముం ద్రిదశవల్లభు వజ్రముఁ గాలు దండమున్, సురల సమస్తశస్త్రములుఁ జూచినవాఁడనకాదె యీరఘూ,త్తరు విశిఖంబు లంత బెడిదంబులు గావని నాకు నంచుమై, విరవిరవాలెఁ జే నడలి విల్లువతం గని రాముఁ డిట్లనున్. భా. రా. యుద్ధ. 350.

విరవిరవోవు=విలవిలవోవు అ. క్రి (విరవిర²+పోవు.) 1. విహ్వలతనొందు.

ఉ చరణములుం గరంబులును సంచలభావము నొందఁ జొచ్చె మేన్, విరవిరవోవుచున్న యది విహ్వలమయ్యె మనంబు ... భార. కర్ణ. 1. 158.

చ...లు, సరసిజనాభనందను విశాలభుజాంతరముం జగిల్చినన్, విరవిరవోయి మేమనిడు వెంద్రుక వెట్టఁగ ... భాగ 10. స్కం ఉత్త. 872

చ.. సూతునిఁ ద ద్రథఘోటకంబులన్, విర విర వోవ సేయుటయు నీరజనేత్రుఁడు చిన్న నవ్వుతో... భోవనుతా. 4 134.

2. విరిసిపాలు

చ. ఖురముల నేలఁ ద్రవ్వుచు వకుంఠితవాల సమీరణమ్ములన్, విరవిరవోయి మేఘములు విచ్చ విషాణము లొడ్డికొంచు దు,స్తరతరమూర్తియై వృషభదైత్యుఁడు గన్నుల నిప్పులొల్కఁగా, దురదురవచ్చి భాగ 10. స్కం. పూ 1142.

చ. ఉరుకుచదెంద మెంతమృదువో మఱి తియ్యని తుంటవింటనే, విరవిరవోవునాఁడిఁ గొని పెన్నెఱి గొజ్జఁగనూవుచేత వ,చ్చెరువుగఁ బొంచి కంటికి దిసింపనిచోఁ దపుదేసి ... సారంగ. 2. 38.

విరసము సం. విశే (అ. ఆ. అ) 1. రుచిలేనిది. 2. అనిష్టమైనది, ఇష్టము కానిది. 3. క్రూరము, నిర్దయమైనది.

వి. అ. పుం 1 బాధ, నొప్పి. 2. ద్వేషము

సీ. రోహణాచలమను రూఢిగాక ... వింధ్యాద్రితో
సురత్ విరసమై తిరిగాక గ్రహచక్రమది యింత
గడచియున్నె .. కు సం 3. 246

క. సరసము విరసముకొఱకే,...సు శ. 103.

విరసించు సం. అ క్రి 1 ద్వేషించు, విరోధపడు

సీ. కలనైన నెదిరి పఁ దలఁకు ముల్లోకంబు విర
సించి యేతూరుఁ దొరయునతని,... జై. భా
6. 191

క విరసించినచో రాజులు, దురమున నెవ్వారి
నైనఁ దునుముదు రలుకన్, గుణి నగ్రజునను
జన్మోత్సాహమున వధియింపఁ దోటు హరిసుతుఁ
డలుకన్. (వేం పంచ 1 795)

2 వైరస్యముచూపు, విరోధించు.

సీ. సతి నీవు నేకవిచారంబువారలై విరసింపనేల
యోవీరమరాళ. భాను 2 56.

విరహము సం. వి అ పుం 1. విడిపోవుట, ఎడఁబాటు 2 నాయికానాయకుల యెడఁబాటు, వియోగము 3 తనపటాలము విడిచిపోవుట 4 సమతమునలేమి, అభావము. 5. విప్రలంభ శృంగారము 6. ఏకాంతత, ఒంటరితనము.

విరహి సం సజ. (న్ జి న్) 1 విరహము గలవాఁడు, ప్రియురాలి నెడఁబాసినవాఁడు. 2. ఒంటరిగా నున్నవాఁడు, ఏకాంతముగా నున్నవాఁడు, ఏకాకి

విరహిణి సం. వి ఈ. స్త్రీ. 1. ప్రియునెడఁబాసిన స్త్రీ. 2 భృతి, జీతము, కూలి

విరహితము సం. విజ (అ ఆ. అ) 1. విడువఁబడినది, విడిచిపెట్టబడినది 2. ఎడఁబాపఁబడినది 3. (సమాసమున) ఒంటరిగానున్నది, 4 శూన్యము, లేనిది.

విరహోత్కంఠిత సం. వి. ఆ స్త్రీ. శృంగారనాయికలలో నొకతె, వేళకు నాయకుఁడు రాకుండుటచే విరహముచేతఁ దహతహపడు నాయిక.

విరాకులవిత్తు విజ. (విరియు + ఆకులు + విత్తు) చెడినది.

చ. అలవడ వేదమార్గము విరాకులవిత్తుగ సజ్జ
నాళి విచ్చలవిడిఁ జెంతలందిరుగులాడకుఁ
దెచ్చితి మెల్లచోట్ల న్యక్కృతియును నేను ..
ప్రబోధచం 2 45.

విరాగము సం వి అ. పుం. 1 రంగుమాఱుట, వివర్ణత 2 మనస్సువిఱుగుట. 3. అసంతుష్టి, అనిష్టము, అనురాగములేమి. 4 విషయ సుఖములందపేక్షలేమి, విరక్తి

విరాగుఁడు సం. విజ. (అ ఆ అ.) విషయేచ్ఛా రహితుఁడు.

విరాజమానము సం విజ (అ ఆ అ) మిక్కిలి ప్రకాశించునది

విరాజము సం వి అ పుం = విరాట్టు.

విరాజితము సం. విజ (అ. ఆ అ.) 1 ప్రకాశించినది, ప్రకాశింపఁజేయఁబడ్డది. 2. స్పష్టపఱుపఁబడినది.

విరాజిల్లు సం అ క్రి ప్రకాశించు.

క. పుడమికి వితస్తిమాత్రపుఁ, బొడువున నాతపత్ర
రాజము విరాజిల్లున్ ... పాండు 2 22.

విరాటక(జ)ము సం వి అ పుం. ఒక విధమైన తక్కువజాతి వజ్రము.

విరాటపర్వము సం. వి. న్. న. మహాభారతమున నాల్గవ పర్వము.

విరాటము సం. వి అ. పుం 1. భరతఖండమునందలి యొక దేశము, మత్స్యదేశము

విరాటుఁడు సం. వి. అ. పుం. విరాటదేశాధిపతి, మత్స్యదేశపురాజు. (పాండవులు వీని కొలువులోనుండి యజ్ఞాతవాసము గడపిరి ఇతని కూఁతురగు నుత్తరను అభిమన్యుఁడు పెండ్లాడెను. ఉత్తర కుమారుఁడగు పరీక్షిత్తు ధర్మరాజు ననంతరమున కురుదేశమును బాలించెను)

విరాట్టు సం వి. ట్ పుం 1 సౌందర్యము, చక్కఁదనము. 2 క్షత్రియుఁడు. 3 ఆదిపురుషుని ప్రథమ సంతతి. 4 శరీరము 5 (వేదాంతశాస్త్రమున) బ్రహ్మాండాత్మక స్థూలదేహాభిమానియైన యాది పురుషుఁడు.

స్త్రీ. వేదమునందలి యొకానొక ఛందస్సు.

విరాదము వి. ఒకవిధమైనపన్ను, నజరానా.

ద్వి ... మన్నీలు చెల్లింప,వలసిన నిల్లాపల్లలు
విరాదములు, సరవిగొనుక దేవసంబు ధాన్యంబు.
ద్వి. పరమ. 3. 197 పా. 14 పం.

http://teluguthesis.com/index.php

విరాళి సం. వి. న్. పుం. పనుఁగు. (విల్వమ్ము.)

విరాధనము సం. వి. అ. న. 1. ఎదిరించుట, ప్రతిఘటించుట. 2 హానిచేయుట, ఉపద్రవము గలిగించుట 3. బాధ, దుఃఖము.

విరాధము సం. వి. అ. పుం. 1 ఎదిరించుట, ప్రతిఘటనము. 2 ఉపద్రవము, హాని.

విరాధుఁడు సం. వి. అ. పుం. కుబేరుని శాపముచే రాక్షసత్వమునొంది రామునిచేఁ జంపఁబడిన యొకానొక రాక్షసుఁడు

విరాద్ధము సం. విశే. (అ. ఆ. అ.) 1 ఎదిరించినది, ప్రతిఘటింపఁబడినది 2 హానికలిగింపఁబడినది.

విరామము సం. వి. అ. పుం. 1. విచ్ఛిత్తిమానుట, విరమించుట 2. తెఱపి, అవకాశము 3. సమాప్తి, ముగింపు. 4. ఆఁపుట, నిలుపుట. 5. పద్యాదులను జదువునపుడు గ్రుక్క త్రిప్పుకొనుటకై కొంచెము నిలుపుట. (వ్యాక.) తర్వాత వర్ణములు లేకుండుట, అవసానము

విరాలము సం. విశే. (అ. ఆ. అ.) వలపు పుట్టించునది
ఉ. అంత వసంతకాలము ... పాంథకామినీ,
కాంతామనోవిరాలము జగత్త్రియమోహన
లీలఁ దోఁచినన్ భామ. 2. 35

విరాళము[1] వి. 1. వలపు, మోహము.
ఉ. ... దాని మొగంబుఁ గన్న జెడకారులకైన
విరాళ మెత్తదే నీలా. 2 25.
2. విరహము.
సీ. గుఱుముఁగైదువుజోదు సుడిసాన గురియక
కడువిరాళ్ళవు డగ్గ యడఁగఁగలదె నీలా
1. 108.

విరాళము[2] = విరాళము వి. ఒకవిధమైన పక్షి. (శ. ర.)

విరాళి = విరాలి వి. (సం. విరహః) 1. మోహము, వలపు.
తే. ఇచ్చ పేయఁడు మనములో నిర్మములకుఁ, గావ
కుండు వేసల్లి సిపై విరాళి. నైష. 4. 32
తే. ... జాలి, గాలి సోఁకుచుఁ జాలవిరాళి
... నీలా 2. 33.
2. భ్రాంతి
చ. అవపుడు ... వాగుయందు దివిజాంతక ... నా ...
దప్పులేదు నీ, తనయునిచేత నీ తనుజదారక
కోటి యొఱుంగు వీఁడు నా, పనుపున గద్య
పద్యములు పారము సేయఁడు చేసెనేనియున్,
మనసున విష్ణుచింతనము మానఁడు వీని విరాళి
యెట్టిదో. (వి. పు. 2 285.)
విశే 1 మోహముకలది
ఉ. పెంపుడుగాక హీనకులఁ బిల్చు మనస్సుదిగాక
మిక్కిలిన్, దెంపరిగాక వట్టితరితీపరిగాక విరాళి
గాక యొం,రంపెలగొట్టుగాకబలు రాయడికత్తియ
గాక తొప్పుడున్, సొంపొకయింతలేని యొడఁ
బాదరికత్తియగాక యెంతయున్. ధనా.
2. 60
2 వియోగముకలది.
చ. చలువలరచ్చపట్టు జలజంబులతుట్ట విరాళికత్త్రి
యో,గుంతనుకుట్టు జక్కవల గొట్టుచకోరుల మేలి
యట్టి సరోజసౌధముల్, గలచెలితోఁ
గుట్టు ... రా. వి. 3 3.
జ విరాళిగొను, విరాళిగొల్పు.

విరాళిగొను అ. క్రి. (విరాళి + కొను) వలపుచెందు, మోహపడు.
చ అనుచుఁ దదీయ నైపుణగుణాళి విరాళి
గొనంగఁ జెప్ప . విక్ర. 3. 48.
సీ , మున్ను ముచ్చిచ్చున విరాళిగొన్న
చోటు ... మనుచ. 2 9
వ. అని యెట్టకేలకుం గదలి విరాళింగొన్న చంచుఁ
జున ... కాశీ. 2. 188

విరాళిగొల్పు స. క్రి. (√విరాళిగొను.) మోహింపచేయు, వలపుగొలుపు.
గీ ... నతుల ముత్తెరువుల నిర్విశంకవృత్తి, రసి
కరఖండమౌళి విరాళిఁ గొలిపె హర. 5. 58
గీ మేచకభుజంగనిభవేణిమీఁదగడచి, త్రేంకి
పాలపిల్లుఁడు విరాళి గొలిపె, నన్ను యమునా
నదీవేణివరుమఁ జూడ గావఁబడి యొడిపు
నయుగ్మంబు కరణి. పరా. 3.

విరాళిమొగ్గ విశే. చెదరిపోయినది.
వ. చట్టంబుల నెగయు ... బాణంబుల ...
మున విచ్చవిచ్చులవిచ్చు మొగ్గ విరాళి మొగ్గగా
గంధుమించె చిందరవందరై ... ప్రబంధ. 788

విరావము సం. వి. అ. పుం. పెద్దధ్వని, అలుపు

http://teluguthesis.com/index.php

విరావి సం. విశ (న్ ఈ న్) 1. అఱచునది, బిగ్గరగా ధ్వనిచేయునది. 2. ఏడ్చునది, విలపించునది

విరావిణి సం వి ఈ స్త్రీ 1. విలపించుట, ఏడ్చుట, బిగ్గఱగా ధ్వనిచేయుట 2 చీఁపురుకట్ట.

విరి వి (√ వి-యు.) పుష్పము, పువ్వు.

గీ తమ్మిపూచూలి దర్పకు డ, విరులు నీ
కాయుధములు గావించినాఁడు నైష 2 39

చ కనుఁగవఁ బిన్ననవ్వు దొలఁకన్మని నాథునిఁ
గమ్మ నన్న ని,చ్చినఁ దగ భోజనందనయుఁ
జేకొని మౌనికి మ్రొక్కి యవ్విరిం,దన నెఱి
గొప్పునం జెరివినన్ . పారి. 1 55

విశ 1. వికసించినది

క శరదాగమమున ... కైవ్రాలఁ బండి కలమ
వనంబుల్, గరుసున నెలమిగఁ దామర, విరి
పువ్వులతావి కెరఁగు విధమునఁ బొలిచెన్. కు.
సం 6. 776

చ దనుజవిరోధిమీఁద నొకతన్వి కరంబున లాజలెత్తి
చల్లిన నెఱివేణి యూనుఁబలె న్వికపూవులఁ
జల్లలో,చనములు సమ్మదాశ్రువులఁ జల్లె లలా
టము ఘర్మబిందులన్, జనుఁగవ సల్లె సంభ్రమ
వశత్రుటితామలమౌక్తికాలులన్. (పారి. 3.
19)

సీ. . గీ. . , విప్పుఁగన్నులు విరిగల్వవిరులుగాఁగ,
దశా. 3 28

2. వీడినది (శ ర.)

క... శిర,స్థానము కాలుకడగాఁగఁ దా విరి తల
లోన్.

క. నిద్దురవోవఁగఁ గనుఁగొని, యద్దిర కడునలుచి
యైన యది దిరి ... భా రా శాం 482.

క .. విరివేనలితోఁ,బురఁబురఁబడి యేడ్చుచుండె
భూభాగమునన్ దశకు 4 69.

క. మదిఁ గొలఁకొలనిగుడఁగ న, ప్పదిమొగముల
లోదు తేనిపైనూఱ్పులుకుల్, చదల ద్రువ
నేసి విరి వా,రిదము తెఱం గొందఁజేసి
ద్రెళ్ళిడి నొంచెన్. (అ. రా. యు. 504.)

3. విడిచినది, వదలినది

ఉ ... కాసెమొగుల్ విరియొండ లత్తఱిన్ అము.
4. 160.

గీ లీల నిప్రావృడాగమవేళయందు, నిండుజాబిల్లి
పండువెన్నెలలు మింట, నెడనెడలఁ గాయ వసి
కంటివేళరంబు, మొగులు విరి యొండవలెఁ
దాపమునఁ దెరల్చు రామా 6 21

4 విడి-నున్నది, క్రొత్తయైనది, చిల్లయైనది

చ. పయి బయిబడుకొల్చు విరిపైఁడియు గట్టి
దిమస్సు తాయి అప్పయు మఱి బటు కాని
సలుఁ బైఁ ముఁ బెయ్యలు చేలు చెట్లు తో,న
యిన సమస్తసంపదలు నన్ను విభిన్నకి వెచ్చ
పెట్టఁగా, ... కళా 6 ౨5.

విరిం(రం)చను డు సం. వి అ పుం = విరించుఁడు

విరించము సం వి. అ పుం దినముయొక్క పదియవ భాగము

విరిం(రం)చి సం వి. అ పుం 1. బ్రహ్మ 2 శివుఁడు. 3 విష్ణువు

విరిం(రం)చుఁడు సం వి. అ పుం. 1 బ్రహ్మ. 2 శివుఁడు. 3. విష్ణువు

విరిఁబోఁడి వి (విరి+పోఁడి) పుష్పమువలె నొప్పిదమైన స్త్రీ

సీ విరిఁబోఁడి చీనిచక్కెరమోవి రుచులాన వలవదే
నాలుకగలుగుఫలము దశా 2. 307.

క ఈ,విరిఁబోఁడి జగంబులెల్ల విరివిగఁ బొగ
డన్ నీలా 1 87

విరికటారపుజోదు వి. (విరి+కటారము+జోదు) మన్మథుఁడు.

సీ విరికటారపుజోదు వెఱపించె వెలఁది నీకుచ దుర్గ
ముల హత్తుకొనఁగనిమ్ము ... కృ శకుం.
2 133.

విరికిలించు వ క్రి (√ విరి) విరియఁజేయు,చాఁచు.

ద్వి. చంకఁ బడచికొంచు శంకరుఁ బొగడుచును
మురుచుచును గెర్లి చూచుచు జన్ని,గొనుచు
గంతులు వేయుచును మనికట్లు, వెతమరించుచు
వ్రేళ్లు విరికిలించుచును పండితా పర్వ. 371.పా

విరికొంతవేల్పు వి. (విరి+కొంతము+వేలుపు) పుష్పాయుధుఁడు, మన్మథుఁడు

క అంతట నొకనాఁ డింతులు, సంతసమునఁ గొల్వఁ
బైఁడి జంగిడిపైఁ జే,మంతుల మూడువుగా విరి,
కొంతపువేల్పునఁగ రాజు కొలువున్న యెడన్.
యయా. 5 45.

http://teluguthesis.com/index.php

విరిగి వి శ్లేష్మాతకము, శేలువు, ఒకజాతిచెట్టు
రగడ విరిగి వయింగడు విరిగిరి చావలు...యయా 4. 25
సీ మట్టి విరిగి తొండ్లి మఱ్ఱి తుంకిచ్చేడ పెద్ద విరిగి వక్కి గద్దనెల్లి, .హంస 4 11.
వ రేలల జాలల నొద్దుల మద్దుల విరుగుల విరుగుల గెమ్ముల జమ్ములనేరేళ్ళ మారేళ్ళ ... పి శకుం. 2. 14.

విరిగొమ్మ వి. (విరి+కొమ్మ) పూఁగొమ్మ
సీ...కొమ్మ యీ విరిగొమ్మఁ గమ్మతేనియ గ్రమ్మ గెమ్మెమీఱఁగఁ దమ్మ తుమ్మెదలకు ... తా. 3. 8

విరిచెండు వి. (విరి+చెండు) పూలబంతి
సీ. తళుకుబంగరుగిండ్లు తులకించు విరిచెండ్లు నడఁగించు పాలిండ్ల సమరుదాని ఉ. రా 2 266.

విరితీవఁబోఁడి వి. (విరి+తీవ+బోఁడి) లతాంగి, పూవుఁదీగవలె మనోజ్ఞురాలగు స్త్రీ
ఉ. ఆ విరితీవఁబోఁడి కృప కద్భుతమంది తవన్ని యోగమే, లా వృథయౌ ఫలింపక బలాయ బలాయని ... వేం. పంచ 4 300

విరితేనియ(నె) వి (విరి+తేనియ) పూఁదే.
చ హాళహాళినప్పు లిచ్చిన క్రియన్ విరితేనియ లాను తేఁటులున్, మలయుచు దాఁచఁబెట్టిన క్రమంబువఁ బండ్లుగ్రహించు చిల్కలున్...ఉ రా 6. 18
సీ. సరసమాధవి పేం విరితేనెసవముతోఁ జెమరించె సురపొన్న చెలియచూడు ఉ రా 1 171.

విరితేనెమేపరి వి. (విరితేనె+మేపరి) మధుపము, తుమ్మెద.
క. విరితేనెమేపరులకున్, హరిపిలఁపుసరుల కిరుల కజ్జాతులకున్, గురుతై... చం. శా. 3. 74.

విరిదట్టు విశే. (√ విరియు) ఎడఁబాటునొందినది, విముక్తము
క. విరసంబువఁ దము నిరువుర, విరిదట్టుగఁ జేసి వట్ల విశ్వావసుఁడు... (వి. పు. 6 106)

విరిదలవాఁడు విశే. (విరి+తల+వాఁడు.) విడిపోయిన జుట్టు కలవాఁడు,
సీ. విరిదలవానిని విరథుని నాయుధంబిడిన వానిని కూరు లేయ రెందు భారం కర్ణ 3. 351

విరినీరు[1] వి ఔ (విరివి+నీరు) సమృద్ధమైన జలము
సీ పశేట విరినీట నిరుగారునుం బండుఁ బ్రాసంగు వరిచేలఁ బసిఁడిచాయ. భీమ. 2 54.

విరినీరు[2] (విరి+నీరు) పన్నీరు

విరిపిడియము వి (విరివి+పిడి+అమ్ము) పెద్దబాకు.
క కట్టినదట్టి కటితటిఁ, బెట్టిన విరిపిడియ మెక్కువెట్టిన విల్లున్, మెట్టిన యొగవాళ్లుంగను, వట్టిన పన మాఋఁడపుడు పాంథుల వెదకెన్ శా వి 3 16.

విరిపోటు వి (విరి+పోటు) భేదము
క పేఁకెుత్తిరిపులతో విరిపోటగు సఖసాంత మొకటి పుట్టింపఁ దగున్ . (కవిక. 2 44)
సీ వరోఁడ గావించెనే యింత విరిపోటు తల్లి నీకు వనిష త్తరుణితోడ... ప్రబోధ 3 3

విరిపోటుసేయు అ క్రి. (విరిపోటు+చేయు)
1. భేదముకల్గించు.
ద్వి. విడిపోవఁగఁ బల్కి విరిపోటుసేసి, జోడుఁ బావుము దాన సురసమై జరుగు ... ద్వి. హరిశ్చ పూ 2447 పం
2. పాడుచేయు, చెఱుచు.
సీ. వీటితమ్ముల విరిపోటు సేయకయున్న రోషాగ్నిభూతుఁడై తొలఁగకున్న .. వరస. 5. 160.

విరిఞ్ఛము సం. వి అ. పుం 1 స్వరము, (షడ్జాది) 2 ధ్వని (విల్యమ్సు)

విరియఁబడు అ క్రి (విరియన్+పడు, స్వార్థమున) విరియు, వీడిపోవు
చ కనుఁగవ భ్రమానృడంగ నెఱక ల్విరియం బడ దోరమోవ, నెండిన వదనంబులం దెలుచి నిక్కవ యబ్బులు దల్లడించుటల్, గనఁబడ మారుపుల్లకముగా నిగుడవ్వడఁ గుంది యూరెలుం,గునఁ దమహానిఁ బిల్చుచు శకుంతముల తొయ్యడ నిర్భ్రమాకులన్. (పారి. 4. 21.)
2. వ్యాపించు, క్రమ్ము.
సీ. కట్టిన చీనాంశుకంబుల పింజెలు మొరయు మట్టెలఁమీఁద విరియఁబడఁగ .. వరాహ 4. 133

http://teluguthesis.com/index.php

విరియఁబాఱు అ. క్రి (విరియన్+పాఱు, స్వార్థమున) 1 వికసించు.

మ . విరియంబాఱిన గొజ్జెఁగల్పురియ మున్నీరైన యక్కమ్మనీరు. ఆము 5 121

2 విచ్చు, విడిపోవు

సీ రాజసీ కబరీభరంబుల చాడ్పున విపులాంధకారంబు విరియఁబాఱె భా శా శోయు. 1431

సీ తిరముగా ముడువమి విరియఁబాఱెడు కొప్పుఁ దోడ్తోడ నొకకేలఁ దుఱుముకొనుచు కళా 8 156

3 వ్యాపించు, క్రమ్ము

గీ కాంత కబరీభరంబను కారుమొగులు, విततముగ నంతకంతకు విరియఁబాఱె కళా 7 166

4. పగులు, భేదిల్లు

చ అలరు సురంటిగూండ్ల మును పంతటఁబెట్టిన బొండుమల్లెమొగ్గలగమి గాలిగ్రుడ్లు తటిగావున వే విరియంగఁబాఱఁగా చంద్రా 2 82

విరియఁబోయు స క్రి (విరియన్+పోయు.) (తలవెండ్రుకలు ముడివిప్పి) వ్రేలఁజేయు.

సీ. విరియఁబోసిన జటావిసరంబు కెంజాయ సాంధ్యరాగంబుపైఁ జౌకళింప దశా. 3 52

విరియాట వి (విరి+ఆట) స్వేచ్ఛావిహారము

ఉ. ... వ్యగ్గోమ్మలఁ జెందు వారలు తగు విరియాటలు నేరకుందురే (వసు. 3. 138)

(పువ్వులందలి యాట్లయని యర్థాంతరము)

విరియించు స క్రి (√ విరియు,) 1 వికసింపఁజేయు

క విరియించి తామరలలో, వరుణాంశులు పొచ్చి సుభగమగు సౌందర్యస్ఫురణము నొందఁగఁ దోఁచెం, దరణి యుదయశిఖరిమీఁద ధరణీనాథా. (భార ద్రో. 5 18..)

సీ సముదగ్రాగస్థితి పంపెంగ విరియించి చంద్రాస్య యోర్తు పుష్పములుగోసె పి శకుం. 2 138

2. విప్పు, తెఱచు

గీ ఇందుబింబాస్య నారాక కెదురుచూచు, నయనములు వేయు విరియించి నాకభర్త నైష. 4. 64,

3 చెదిరిఁగొట్టు, తొలఁగఁజేయు

సీ మూఁకల విరియించి వీఁక నాచార్యాది యోధులనెల్లను నొక్కెడనకు, వెలచి .. భార ద్రో 2 156

లయవిభాతి. హారుల హారియించుచును గరుల విరియించుచును గిరుల ముట్టించుచును దరులఁ బొరిగొంచున్. ఉ రా. 7 87

4 నశింపఁజేయు

ద్వి చీఁకటి విరియించు చిఱునవ్వు బసిఁడి, రేకులతో నెదురించు చెక్కిళ్లు. ద్వి. పారిజా. ఉ. 348.

ద్వి పోరి భూతకోట్లను బుట్టింపఁ బెంప, విరియింప నొక్కఁడె వెరవైనవాఁడు రం రా ఉ 103. పో 10 పం.

క. చరియింతువు త్రిభువనముల, మొరయింతువు మహతియందు మురరిపుచరితల్, విరియింతువు భవతిమిరము, వరియింతువు ముక్తికాంత వనజభవసుతా. రుక్మాం 1 158

విరియు అ. (క్రి. క. బిరియు. త. విరి) 1. వికసించు

సీ నిండా విరిసిన పుండరీక శ్రేణి యామినీరమణిరేఖాళి గాఁగ (నైష. 1, 88.)

క చలికరువలిను, నొప్పలపమున విరియు పరువపుఁ, దొలుమొగడల వలపు దెలుపు తోటలతోన్ పారి 5 103

క రావణు నుద్యోగమునకు, దైవము ప్రతికూలమైనఁ దత్త్వవిధిధ్యానావేశ విరామంబై, యావనచరవిభుఁడు గన్నులరవిరియంగన్. నిర్వ. 7. 78

2 పుష్పించు, పూచు

మ . అతఁడున్ దోఁచిన నవ్వుతుడున్ విరిసెఁ బ్రాంతాంచన్న మేరుద్రువున్ ఆము. 5.128.

3. విడిపోవు

క . పొరిఁబోతిగ నయంబున ముడి,విరియ వలువ చెఱఁగు వట్టి వ్రేతల నీడ్చెన్ హరి పూ 5 187

చ. ఉరవడి నేగుచోట నొకయుగ్మలియొత్తె చెఱంగు మేదినీశ్వరుని భుజావిభూషణము వజ్రముఁ న్ దవులంగఁబాఱినన్, విరిసెను నీవిబంధము ... నై 3, 84.

http://teluguthesis.com/index.php

ద్వి. కేఁసిన యలకలనెఱులుఁ జిక్కొదవి విరిసిన జడలును విన్ననై మురువు వాడిన మోములు ... (ద్వి. హరిశ్చ. పూ. 1126)

4 విచ్చిపోవు, విశ్లథమగు.

వ. అంతట ధరణీచక్రంబమ్మహాసలిల మధ్యంబున మహోదకంబుల స్వల్పలోష్టపిండంబు విధంబున విరిసి చెడు. (సీతారా. 2 168)

సీ. పీవి చెల్వమువార్త విన్న భయంబున బ్రీహిగర్భంబులు విరియకున్నె కవిక. 8 154

గీ. విరహకాలంబు మరుబాణవితతిఁ గొన్నఁ, గంటులన్నియుఁ బ్రియుఁగూడి కైపుమిగిలి, పెనఁగు నెడనెట్టవిరిసె నావనిత మేనఁ, గలయ నవనఖదంతవిక్షతములడరె కు. సం. 8 178.

ద్వి. వెస వార్ధిలోనోడ విరియు చందమున ద్వి. భార. విరా. 4 70.

5. చెదరు.

చ. మురదనుజుండు పౌరపసమూహమునుంగని రాజరాజుపై, శరనికరంబు పుచ్చి తనచక్కిన యొక్కిన యక్షగుహ్యకుల్, విరియఁగ ఖడ్గపాశముల వ్రేసిన వచ్చిన త్రోవ వట్టిరి హరి. 1. 40.

క. పురికొనుచుం దేఁలుచునో, హరి సాహరి నొక్కచోట నలవడునొండెచో, విరియు నొకచోటఁ దిరుగు~, దిరుగక యొకచోట రెండు దెఱఁగులు పొచ్చున్. భార. భీష్మ 2 178.

6. తొలఁగు.

వ. అవిద్యావరణంబు విరిసినం దోఁచు పరమాత్ముని ప్రకారంబున .. నైష. 4 2

సీ. వీడెంపు బలుకెంపు విరిసి వెన్నెలగాయ వరిగింజ నొకటఁ బల్వరుసఁ దోఁచు. ఆము. 1 60

సీ. పైమొగుల్ విరిసిన బాలేందుకళరీతిఁ బలుకడిగిన రత్నకళికలీల పరమ. 2 18

చ. వరవరవాసవుం డడిగినన్ గురుఁ డిట్లనిచెప్పె బుద్ధితోఁ, బోఁయని పాతకంబులు వబుద్ధికపుణ్యముల న్నశించు నంబరమునఁ బట్టినట్టిమలపంకము గారములోన నద్దఁగా, విరిసిన యట్లు నమ్మమిది వేదము సెప్పిన నేమఁ జెప్పితిన్. భార. శాం. 3 364.

క. అజితాత్ముఁడైన యాతని, విజయంబును సిరియు విరియు వేగంబ శరత్ప్రజనితజలధరములు గడు, విఁకములగునె యంబరమున నిముసంబైనన్. నృసిం. 2. 140.

మ. కురిసె న్వానలు సస్యవృద్ధి గలిగెం గొల్చెక్కుడై యమ్మెనె, వ్వరు రోగంబులచేత జావరు మృగవ్యాళాది దుర్దోషముల్, విరిసెన్ సాధుమతంబులెల్ల నడచెన్విఖ్యాత సౌఖ్యంబుతో, ధర లోభిల్లె శమంతకాఖ్యమణిరత్న స్థైర్యసంపత్తిచేన్ వి. పు. 6 325

7 రాలిపోవు.

గీ. మధువుఁ గాంతల పుక్కిటిమధువుఁ జేర్ల, యూర్ష్యఁ బనుపఁ బొగడపై నెలయదాన, విరిసెఁ దొల్లిటిదళములు. ఆము. 5 180

8 వివశమగు

క. .. బంగారముఁబోలెడు కొడుకున, కేరూపున నైనఁ బాపు మీ సంకటమున్.

మ. అనినం దల్లడమంది మేను విరియన్ హాయంచు గోపాలభామిని హరి. పూ. 5 246

9 అదృశ్యమగు, అడఁగు

క. కుముదములుఁ దారు నొక్కటఁ, బ్రమదంబున నుండి వానివదవి దొలఁగినన్, దమకున్నిలుపఁగఁ దగదను, క్రమమునఁ జనునట్లు తారకంబులు విరిసెన్ భార. ఉద్యో. 2 108

గీ. ప్రకటదౌహృదకుంభసంభవవిభూతి, యౌవనారంభఘనవిలాసార్ణవంబు, నింకఁ జేసినచోఁ దిరోహితములైన, తత్తరంగంబులన నింతి వళులువిరిసె విప్ర. 1 72.

చ. . చిట్టుముల్, గరమొదవెన్ వళుల్ విరిసెఁ గన్నుల నోలముదోఁచె . పరమ. 2 170

10 భగ్నమగు, విరుగు

గీ. నేమి విరిసిన కతన నన్నేల నెలవు, నేమిశంబయ్యె నదియ తా నైమిశంబు ... కాశీ. 1 77

11 వ్యాపించు

ఆ. అంత నుదయశైలమను నశోకద్రుమ, సమితి యందుఁ గాంతి చారుభంగి, నెఱయవిరిసి తొలుత నెగసిన యుజ్జ్వల, స్తబకమనఁగఁ బద్మసఖుఁడు పొడిచె. భార. ఉద్యో. 2 113

http://teluguthesis.com/index.php

ద్వి కండ క్రొవ్వునఁగాల కౌశికుమీఁద, మందు
కోపము చంద్రమతిమీఁద విరిసి, పాడిఁజెప్పఁగ
నిన్నుఁ బనివడి యిచటి, కేడముక్కఁడి తెచ్చె
ద్వి హరిశ్చ ఉ 1188.
వెల్లివిరియు—వెల్లి = ప్రవాహముగా, విరి
యు = చెదరు—ప్రవహించు.

క. రెంటను ... మదీయ మూర్ధము, వెంటంగా
వక్త్రగంగ వెల్లివిరియుటన్ హర 4 57

12. పొంగు

క మినుమినుకు మినుకుమనియెన్, బెనుమినుకుల
బరణి ధరణి బిట్టూటాడెన్, వననిధులు విరిసెఁ
గురిసెన్, గనగనగనమనుచు నిప్పుకలు గుప్పలు
గన్. (పాండు 5 188)

స క్రి విడుచు

గీ కార్య మొక్కఁడు గనిన మాత్సర్యమున
నొ,కండుగాదని ఖండించుఁ గన్నెఱింగి, యిరు
వురను గాదనక కొల్చువిరిసె మీఁద, వల్లవాఁ
డెన్నివది సేయవగు శుభంబు. ఆము 4 227

వ సర్వసన్నాహంబులు సమకట్టుమని పనిచి
కొలువు విరిసి చనియె భార ఉద్యో 4 210

క జనపతి మునిపతిఁ బూజా,విమితి వతిక్రియలఁ
బల్లవిలఁజేసి ప్రియం,బున వీడుకొలిపితానుం,
జనియెఁ గొలువు విరిసి రత్నసదనంబునకున్
వేం పంచ 4. 108

జ. విక్కవిరియు, విరఁబడు, విరవాయు, విరాకుల
విత్తు, విరి, విరిఁబోఁడి, విరికటారపు జోడు,
విరికిలించు, విరికొంతవేల్పు, విరిగొమ్మ, విరి
చెండు, విరితీవఁబోఁడి, విరితేనియ, విరితేనెమే
పరి, విరిదట్టు, విరిదలవాఁడు, విరిపీరు, విరిపిడి
యము, విరిపోటు, విరిపోటుసేయు, విరియఁ
బడు, విరియఁబాఱు,విరియఁబోము, విరియాట,
విరియించు, విరివి, విరివింటదంట, విరివింటదొర,
విరివింటివాఁడు, విరివిడి, విరివిలుకాఁడు,
విరివిల్తుఁడు, విరివోడి, విరిసరి, విరుతెత్తు.

విరివి = విఱివి వి. (√ విరియు) 1 ఆధిక్యము.
రగడ వెలయు కురువింద పూవిరులను మురు
వుచు రాఘ 2 6.

ఉ కావిరి యంతటం గ్రలయఁగా విరివిన్ గనుపెట్టె
సర్వశై,లావళి ఘూర్ణిలెన్ ... ఘరఘు 77,

క ఒక్కని విరివికిని దొరల్, పెక్కండ్రే నొక్క
నొకని వెంబడి...(ఆము 4 214)

సీ విలసిల్లు త్రివళుల విరివితోఁగూడంగ విరివి
నెమ్మఙముల విస్తరిల్ల (విక్ర 1 166)

3 వెడలుపు

గీ. నాగ...యిన్నూరు యోజనముల నిడుపున
శతయోజనముల విరివి, ఫలితఖర్జూర గోస్తని
లలితమగుచు. వరాహ. 10 136

విశ 1 విస్తృతము, విశాలము

గీ ... ఇంక నొండొక విరివియానెడ వసింపఁ,
జేయుమెందైన... దశా 1. 141.

2 అధికము

మ తరుణా .. శరధింగప్పలి జోగులన్ విరివిగా
సామాన్లఁ దెప్పించు నే,ర్పరి...హర 1 27.

క అరచేతి ఈ,విరిఁబోఁడి జగంబులెల్ల విరివిగఁ
బొగడన్ నీలా 1 87

విరివింటిదంట వి (విరి+విల్లు+దంట) మన్మ
థుఁడు, పుష్పధన్వి

చ. అల విరివింటిదంట తదిలాధిపమోహము నెమ్మ
నంబునన్, గలవలమానభేదిమణికైశికఁ గెందలి
రాకుముల్కలన్, గలవల మాన మానెు నలు
కన్నవసంగరముద్రనిల్పి మం,గలవలమానమీన
తిలకధ్వజశోభి మరుద్రథంబునన్. చంద్రిశా.
4 15

విరివింటిదొర వి (విరి+విల్లు+దొర) మన్మథుఁడు,
పుష్పధన్వి

క పోల్పఁ దొలి మినుకు దెఱఁగున, వేల్పించిన
పిదప రాచవిరివింటిదొరన్, వేల్పులకున్
మ్రొక్కించిరి... యయా 4 113.

విరివింటివాఁడు విశ (విరి+విల్లు+వాఁడు) పుష్ప
ధన్వి, మన్మథుఁడు

క విరివింటివాఁడపుగదా, శరణాగతులైన పాంథ
జనులను రక్షింతురు గా కిటులను పేక్షింతురె
పైకముగూడఁబెటఁ దొడఁగుచు మదనా విజ
వి 8 43

(గొపయింటివాఁడు అని అర్థాంతరము)

విరివిడి వి. (విరిసి+ఇడి, స్వార్థమున) విస్తృతి
విశ విస్తృతము. (శ ర, ప్రా.)

http://teluguthesis.com/index.php

విరివిలుకాఁడు వి. (విరి + విలు + కాఁడు) మన్మథుఁడు.

చ తిరుగుచుఁ జాల్పులైన మగతేఁటులు మీఱెడు ఱేఁడ చూచితే, విరివిలుకాఁడొనర్చు నల వేలిమి మంటలపైఁబొగ ల్వెలెన్. యయా 5 54.

విరివిల్తుఁడు వి (విరి + విల్లు) పుష్పధన్వి, మన్మథుఁడు

సీ. విరివిల్తు వతనిదేవేరిఁ గస్తురిఁ దమ్మి రేకుపై వ్రాసి గుఱించి నిలిపి. (యయా 4. 28)

ఉ .. నన్ విరివిల్తుఁ డమ్ములన్, గ్రుచ్చి జయించె ... సమీర. 3. 243

విరిపొడి వి (విరి + పొడి.) పుప్పొడి, పరాగము

ద్వి అరుదెంచి పూఁదేనియలకాల్వఁ దాటి, విరి పొడి నెత్తంబు వెడచాయ వెసలి ద్వి పరమ 4. 277.

విరిసరి (విరి + సరి.) పుష్పమాలిక

చ. విరిసరి వేసలిన్ గళభువిన్ మణివల్లరి యంఘ్రి వ్రజపున్, పరిపణి కాఁద్రిలోకి యమునావకుఁ దానొక నీటువెట్టు నం,బరతటినీ వతంస మిది పావకమూర్తి గతిం ద్రిధావరి,స్ఫురణముఁ బూనకొన్న విధమున్ వివరించెద నీకు రాఘవా (చం. శా. 3. 3.)

విరుగ్ణము సం. విణ (అ ఆ అ) 1. మిగుల విఱుగఁ గొట్టఁబడినది, పగులఁగొట్టఁబడినది 2 వశింపఁ జేయఁబడినది. 3. వంగినది 4 మొద్దువాఱినది, కుంఠితము.

విరుతము సం. విణ (అ. ఆ అ) 1. అఱచునది, బిగ్గఱగా ధ్వనిచేయునది 2 మాఱుమ్రోయునది, ప్రతిధ్వని చేయుచున్నది

వి. అ. న. 1. అఱపు, కేక, బొబ్బరింత 2 ధ్వని, పెద్దధ్వని 3. పక్షికూజితము, తుమ్మెదల ఝుంకారము.

విరుదితము సం వి అ న 1 పెద్దయఱపు.2 ఏడ్పు.

విరుద్ధధీ సం విణ (ఈ.) దుష్టబుద్ధిగలవాఁడు, దుష్టుఁడు

వి. ఈ. స్త్రీ చెడుబుద్ధి, విపరీతబుద్ధి.

విరుద్ధపడు మి. అ క్రి. (విరుద్ధము + పడు) విరోధపడు, కలహించు.

వ బద్ధాంజలినై శుద్ధబుద్ధస్వరూపిణివగు నీతో విరుద్ధపడు దురాత్ములకుఁ దగినయట్లయ్యె ప్రబోధ 4. 58.

విరుద్ధపఱచు మి న క్రి. (√ విరుద్ధపడు) విరోధింపఁజేయు.

వ వేదమార్గోపనిషత్తులతోడ శ్రద్ధను విరుద్ధపఱచి . ప్రబోధ. 3 2.

విరుద్ధమతికృత్తు సం. వి త్ పుం విపరీతార్థము స్ఫురింపఁజేయుట యనెడి ఒకానొక కవితా దోషము

విరుద్ధము సం విణ (అ ఆ అ) 1 ఆటంకపఱుపఁబడినది, అడ్డుపెట్టఁబడినది 2. మూయఁబడినది. 3. ముట్టడింపఁబడినది 4 భిన్నమైనది, పరస్పరము విరోధముగలది. 5 వ్యతిరేకమైనది, వ్యతిరేక గుణముగలది 6 (తర్క) విరుద్ధభావమును రుజువుచేయు హేతువు, (తర్క) ఒకానొక హేత్వాభాసము 7. పగగలది. 8. ప్రతికూలమైనది 9. (ఆహారము) నిషేధింపఁబడినది. 10. అనర్హము, కూడనిది 11. పైకిఁద్రోయఁబడినది 12 సందేహాస్పదమైనది, సందిగ్ధమైనది.

వి అ న 1 వ్యతిరేకము, విరోధము. 2 అనిష్టము, అసమ్మతి, పొసఁగమి.

విరులెత్తు అ క్రి (విరులు + ఎత్తు) పుష్పించు

చ తరుణుల కౌఁగిటన్ననుచు తమ్మి వృథా విరులెత్తఁజేసె మోపరులుగఁ జైత్రుఁడంచు.... అను 5. 126

విరూక్షణము సం. వి. అ, న 1 మోటగాఁజేయుట, మొద్దుగాఁజేయుట 2. విరేచనములు కట్టించుట. 3 నింద, దూఱు 4. శాపము, తిట్టు

విరూఢము సం విణ. (అ ఆ అ) 1 అంకురించినది, మొలకలెత్తినది 2. బయలుదేఱినది, పుట్టినది 3. మొగ్గతొడిగినది, వికసించినది 4 ఎక్కినది, ఆరోహించినది

విరూపకము సం విణ (అ. ఆ అ) 1 విరుద్ధమగు రూపము గలది 2. భయంకరమైనది

వి ఆ పుం మాఱువేతు

విరూపకరణము సం వి అ న 1 కురూపినిఁ జేయుట 2 హానికలిగించుట, అపాయముచేయుట.

విరూపము సం. విశే. (అ. ఆ., ఈ. అ.) 1 అంగవికారముగలది, వికృతమైన రూపముగలది 2 స్వభావవిరుద్ధమైనది 3 బహురూపము, పలు రూపములు గలది
వి. అ. న. 1 కురూపము, అంగవికారము 2 బహువిధరూపము, విభిన్నస్వభావము

విరూపాక్షుఁడు సం. విశే. (అ. ఈ. అ.) వికారముగల కన్నులుగలవాఁడు, సరిగాలేని కన్నులుగలవాఁడు
వి. అ. పుం. శివుఁడు, విషమనేత్రుఁడు

విరూపి సం. విశే. (న్. నీ. న్.) కురూపము గలవాఁడు, అంగవికారముగలవాఁడు
వి. న్. పుం. అడవిపిల్లి

విరేకము సం. వి. అ. పుం. 1 భేది, మలముపోవుట, పాసనము 2 భేదిమందు, విరేచనములుకలిగించు మందు.

విరేచనము సం. వి. అ. న. = విరేకము

విరేచితము సం. విశే. (అ. ఆ. అ.) విరేచనమైనది, మలముపోయినది.

విరేఫము సం. వి. అ. పుం. 1 ప్రవాహము, నది 2 మదము (వాచ)
విశే. (అ. ఆ. అ.) రేఫమను వర్ణములేనిది

విరోకము సం. వి. అ. పుం., న. రంధ్రము, కన్నము.
పుం. కిరణము.

విరోచనసుతుఁడు సం. వి. అ. పుం. బలిచక్రవర్తి

విరోచనుఁడు సం. వి. అ. పుం. 1. సూర్యుఁడు 2. చంద్రుఁడు 3 అగ్ని. 4 ఒకానొక రాక్షసుఁడు, బలిచక్రవర్తితండ్రి, ప్రహ్లాదుని కొడుకు.

విరోధకారి సం. విశే. (న్. నీ. న్.) కలహములు కల్పించువాఁడు, పగకల్గించువాఁడు, కల్గించునది

విరోధకృత్తు సం. విశే. (త్) = విరోధకారి
వి. త్. పుం. 1, శత్రువు 2. ప్రభవాది సంవత్సరములలో నొకటి

విరోధనము సం. వి. అ. న. 1 వైరము, విరోధము 2 ఆటంకము, అడ్డగింత, నిరోధము 3 ముట్టడి. 4. ప్రతిరోధము, ఎదిరించుట 5 పొసఁగమి, పరస్పర విరోధము

విరోధము సం. వి. అ. పుం. 1 శత్రుత్వము, వైరము, పగ. 2 ఆటంకము, అడ్డు, నిరోధము. 3. ముట్టడి. 4 ఆఁపుట, నిలుపుట 5 పొసఁగమి, పూర్వోత్తరములు సరిపడకుండుట 6. వ్యత్యాసము, భేదము 7 కలహము 8 దుఃఖము, కష్టము 9 (అలం) ఒకయలంకారము, విరోధాభాసాలంకారము (పూర్వోత్తరములకు వైరమున్నట్లు భాసించుట).

విరోధి సం. విశే. (న్. నీ. న్.) 1. ఎదిరించువాఁడు ప్రతిఘటించువాఁడు 2 ముట్టడించువాఁడు 3 వ్యతిరేకభావము గలవాఁడు, విరుద్ధుఁడు. 4 పగగలవాఁడు, శత్రుత్వము గలవాఁడు 5 కలహశీలుఁడు, పోట్లాడువాఁడు.
వి. న్. పుం. 1 శత్రువు, పగవాఁడు 2 ప్రభవాది సంవత్సరములలో నొకటి

విరోధించు సం. స. క్రి. ద్వేషించు, పగఁగొను
మ. హరి.. మును మీయయ్యన్ విరోధించి యొక్క రుఁడు గ్రాసి వధింప ... ఉ. రా. 8. 117

విరోధోక్తి సం. వి. ఇ. స్త్రీ విరుద్ధముగాఁ జెప్పెడి మాట, విరుద్ధ వాక్యము, విప్రలాపము

విరోప(హ)ణము సం. వి. అ. న. 1. (వ్రణము) పుండుమాన్పుట 2 మొక్కలు నాఁటుట, (పాతిపెట్టుట)

విరోహము సం. వి. అ. పుం. పెరుఁగుట, మొలకయెత్తుట

విర్గు = విఱుగు అ. క్రి. తునియు, భగ్నమగు
ద్వి. ఏమ వినోదమై యొక్కొక తివియఁబూనినఁ జాపమప్పుడు విర్గెఁగాక. రం. రా. బా. 78. శా. (శ. ర. సా).

విర్చు = విఱుచు స. క్రి. విఱుగఁజేయు, ముక్కలు చేయు.
శా. అస్త్రే...మంచి పల్లచెఱకుల్ భారంబుగా విర్చి వే, కట్టె నోమ్మపు ... హర 2. 8.
చ. పెఁళ్ళువఁ దరుశాఖ విర్చి కపి యచ్చటిచేరువఁ బల్వలోదకంబునఁ బడవైచెనంత వెలువట్టు ఖగాంగన గూయుచుండగన్. కేయూర 3. 180.

విలవిలకపోవు అ. క్రి. తాపమునొందు
క. అపాతాళగభీరజ, లాపూర్ణమహాప్రవాహమైనను గూపా, రావతిమిత సరమైనం, బావుము విలవిలకపోవఁ జొచ్చెం దనువుల్ వేం. పంచ 3. 65.

http://teluguthesis.com/index.php

విఱవీఁగు = విఱ్ఱవీఁగు అ. క్రి. గర్వపడు
క. వింటికి సరిబోము కౌవల, వింటికి సరిదొరక వెంత విఱవీఁగిన నెప్పంటికి నలపంటికి నల, వంటికి నల సాటి గుబ్బపాలిండ్లపిరుల్. అచలా. 2 40

విఱిగి వి. స్ఫోటభూమి
ఆ. విఱిగి నాఁగ స్ఫోటపృథివికి సంజ్ఞ యౌ ... ఆం. భా. 2. 4

విఱిచికట్టు స. క్రి. (విఱిచి + కట్టు) (ఱెక్కలు) వెనుకకుఁ ద్రిప్పికట్టు.
ఉ. పట్టుఁడు పాఱుఁడంచు నరపాలుని భృత్యులు సందడించుచున్. గట్టిగ నాతనిన్ విఱిచికట్టిరి తన్నిలయంబు ముట్టుకో, లెట్టిరి ... సారంగ 3 168.
సీ. తలనొప్పియనరాదు ధరలోన నెవ్వారు విఱిచి కట్టించు నశ్వముల నొకట ... దశా 4 117.
సీ. పెనిమిటిగలదాన వని కాటుక ధరింప వేడు కలాయని విఱిచికట్టు శుక. 2 115.
గీ. బహుభూషణధురీణ బాహువల్లరులకా కఱకు ముప్పిరిత్రాళ్ళ విఱిచికట్లు ... సారంగ. 3. 87.
ద్వి. కటకటా గోలవుగదర నాయన్న, మటుమాయచిత్రాంగిమాటలే నీకు, విఱిచి కట్టాడెఁ బృథ్వీపతి విన్న, నఱుకంగ నెలవీయ నాలు కెట్లాడె ... ద్వి. శ. సా 2 58 పా. 17 పం.

విఱివి = విరివి వి. విస్తృతి
చ. తరుచయి నీలనీరదవితానముపై పయిగప్పి యొంతయున్, విఱివిగ నేలయున్ దిశలు నింగియు నిండఁగ బర్వి మార్క. 2 165
విశే. విస్తృతము.
ద్వి. తెఱనోరు కరిమేను దీర్ఘజిహ్వయును, విఱివైనరూపును విషమదృష్టియును .. రం. రా. అర. 157. పా 28. పం.
సీ. బలుతల్పువగు నూత్నస్థలముపై విఱివియౌతమి విల్పె యేమేమొ తలఁచి తలఁచి ... ఉ. రా. 6 154.

విఱుగఁబడు అ. క్రి. (√ విరుగు.) 1. పాఱిపోవు, పలాయనమగు.
వ. ఇట్లు వెడలి చెట్టువిండ్లు వంచుకొని మూంచుకొన న న్నల్ల ప్రపంచం జూచి వాల్లకల్లోలంబై విఱుగఁబడు నెడ .. ఆము 6 76.
2 గర్వించు (శ. ర.)

విఱుగఁబాటు వి. (√ విరుగఁబడు) 1. గర్వించుట (శ. ర.) 2 ఓడుట
గీ. విఱుగఁబాటుల వీఁపున వెడలుగోలక, లు ... కవిక 2 (శ. ర.)

విఱుగడ వి. (√ విఱుగు) 1. విరామము.
వ. సాంసారికబంధంబులం దగులువడి మానవులు విఱుగడలేకున్నవారు భా. రా. యు. 2385
2. విమోచనము.
వ. హనుమంతు ప్రసాదంబున భవత్కర్ణ పాశంబులు విఱుగడయ్యె రమ్మని .. మై. 3 131

విఱుగు అ. క్రి. రూ. విర్గు 1 తునియు, ముక్కలగు.
క. నెఱిగలుగు వాఁడునాఁటికి, . చిఱుఁదొడలు నడుము నట్టును, విఱుగక తక్కదని గిరిజ వెఱచుచు నడచున్ కు. సం. 8 7
క. అఱువుడు గావిమునుంగును, విఱిగిన దండంబుఁ దునిసి ప్రేలెడుగోఁచిన్, బఱియయిన కమండలమును, చుఱచుఱలై వేఁడితెఱఁగు చూపుల తోడన్ ఉ. హరి. 4. 78
సీ. సవ్యాపసవ్యముల్ శరములేయుటమాని వెఱఁకులు విఱుగంగ నిలుగువాఁడు. వరాహ 11. 126
2 విరక్తమగు, ఆసక్తి లేకుండు
రగడ మందగమన చౌరకు చౌరకు మావిమావి మోకరిల్ల, నిందువదన మనసువిఱిగె నీడ నీడ నిలువవొల్ల వరాహ 3. 82.
క. అని యిటు లతఁడాకామిని, యను వాక్యము లెల్ల వేఱెయర్థముగా నేర్పున విఱిచి మాటలాడిన, మన సేమియు విఱుగకపుడు మదవతి కణఁకన్. సారంగ 2. 81
3 భయపడు
గీ. పాండుసుతులు [illegible] శిఖండియుఁ [illegible] దండశక్తి, మొఱయ నొక్కటఁ బైఁబడ్డ వెఱచి తాత, విడచినా పుత్రులందఱు విఱిగి [illegible] గలిసి రొక్కొ [illegible] భుజశాలనై నక్కట్ట [illegible] భీష్మ 1. 68.

http://teluguthesis.com/index.php

ఆ ఇట్లు . క్రీడిసెలఁగి దేవదత్తమొత్తుటయును దత్సైన్యములు సెడఁ, విఱిగి పాఱి భీష్మమఱువు సొచ్చె. (భార విరా 5 66.)

4. ఓడు, పరాజితుఁడగు

క. విఱిగి భవత్సుతనివహం, బఱిముఱిఁ గనుకనిఁ జనంగ భార. భీష్మ 2. 380

క. విఱిగి నిశాటులు రావణు, మఱువున కేతేరఁ జూచి మనమున కోపం, బెఱుకపడ భారా. యుద్ధ 1 508.

క. అనిఁ జతుర్వదనుం డిట్లను రమ్మా పంచవదన యనృతంబులు పల్కెనె బ్రహ్మనన్నెఱుంగవె, విమమిది కొంకైన నీకు విఱిగిన వాఁడన్. భోజరా. 5. 332

5. పలాయితుఁడగు, పాఱు

క. మొగమోడఁడితఁడు కౌరవ, జగతీశుఁడు విఱిగినపుడు జవమున వెనుకం, దగిలి యిది జూద మాడఁగ, నగు నెడగా దఱుమవలయుననియె నతనితోన్ భార. విరా 5 338

సీ. లోకభీకరులమై నాకంబునకు దాడివెడలి యింద్రాదుల విఱుగఁదోలి వరాహ 4 52.

6. అడఁగు, నశించు

సీ. ముంచి చీకటులు కల్పించు నీడలుపోవ, పద్మాకరంబుల పాఁచివిఱుఁగ . శుక. 3. 10

నిర్మలమగు = ఇండుపకాయచేత నీళ్ళు విఱుగును.

మనసువిఱుగు = వికృతినొందు, నిర్వేదమునొందు.

క. కూరిమి విఱిగిన సతిపై, నేరమి దోఁచుగతి విషయనిస్పృహమతియై, కోరికలుడిగినవానికి నూరక విశ్వంబుమీఁద నొల్లమిపుట్టున్. కవి 5. 151

క అని యాశ విఱుగనాడిన, విని యందఱు జనిరి ... వాల్మీకి. 2 138

7. పడు.

ఆ. ఒడలు పెంచు లంజె యుబ్బుంబునన్నైన వేగ విటునిమీఁద విఱిగెనేని, పందికొక్కుమీఁద బండికల్ పడునట్లు, విశ్వ ... వేమ 2 101.

8. (ఋణము) తీఱు

ఉ. అత్తఱిఁ బోతుసొద్దుఁ గనకాంచితదివ్య విమాన మెక్కి పూఁగుత్తులు దేవతల్ గురిసికొంచు నుతింప వియత్తలంబునన్, హత్తి విచారమేమి టికి నత్తువు మాకది శూద్రనీవు నే, మత్తము వానికిన్ విఱిగె నప్పుడివంబున కేగుదెమ్మనన్. శేష 3 231

వాడుకలోని ప్రయోగవిశేషములు

ఉదా పాలువిఱిగెను, నెత్తురువిఱిగెను, మందు వలన విషము విఱిగెను

వి 1 ఓటమి, పరాజయము

గీ నను జయించితివేలయ్య మనుకుమారఁ, విఱుగెఱుంగ జగంబెల్ల నెఱుఁగు నన్ను, నెవ్వరేమేమిగారు నా యేటుదాఁకి, యమ్మ నీ బుద్ధి కెదురెక్కదయ్యెఁగాక కకు 1. 182

2 ముక్కలగుట, భగ్నమగుట

సీ కలనైన విఱుగెఱుంగని పోటు పరిక రాచూరు కత్తులమాటు జొచ్చెఁ గొన్ని . వే. పంచ. 4 238

జ విఱిచికట్టు, విఱుగఁబడు, విఱుగఁబాటు, విఱుగడ, విఱుగుడు, విఱుచు, విఱుపు

విఱుగుడు వి (విఱుగు) పాకముచెడినవస్తువు.

ఉదా పాలవిఱుగుడు మొ (శ. ర, వా.)

విణ విఱుపైనది, విఱుచునది.

ఉదా పాషాణములకెల్లఁ బైఁడిప్రత్తి విఱుగుడు.

విరుచు స. క్రి. (√ విఱుగు) 1 విఱుగఁజేయు, త్రుంచు, భగ్నముచేయు

ఆ లావు ..కోలెమ్మ బ్రిల్లన, విఱిచి నడుము ద్రుంచి పీచివైచె (భార. ఆది 6 215.)

క విఱుతునొ మ్రింగుదువో తల, దఱుగుదునో యేను జ్వరుఁడ . . (ఉ హరి. 8. 108)

సీ విఱువుకంఠాస్థుల నులికి చివ్వంగుల మొత్తి మోదరలాడు మత్తకరుల ... పి. శకుం 2 12

2 (గాత్ర) వినామముచేయు

సీ. కడువికారంబుగా నొడలెల్ల విఱుచుచు మలఁగి రత్తకురిత్త సెలఁగి నవ్వ .... భార విరా. 2 250

3 (నిరసించునపుడు పెదవి) మఱుచు

సీ వెల యొప్ప కవలఁలోవిఱుచుమోవియుఁ గోప మొదవెడు చూపు మోమోటఁద్రిప్ప. .. అము. 2 22,

http://teluguthesis.com/index.php

తే అధరబింబంబు విఱిచి సంధ్యాగమ మని
నైష. 6. 137,

4 చంపు

క అని గంగడోలు బిగియఁగ, దనమెడ యెత్తుకొని కపిలదగ్గఱఁ జనుదెంచినఁ జూచి పుండరీకము, వెనువెనుకకె పోవుఁగాని విఱువదు దానిన్ భోజరా 6 70

సీ. పడపి రాశ్వయుజంబునను వ్రతంబులు బ్రహ్మచారుల విఱిచి భక్షణముచేసి ... వై భా 5. 180

5 ఓడించు.

గీ. జెట్టితండంబుతోడఁ జేపట్టి హొంత,కారి విఱిచినయట్టు లగ్గలిక విఱుతు, లాఁగువేగంబు మెఱసి బలంబు నెఱపి, మల్లతనమున మెప్పింతు మనుజవిభుని. భార విరా. 1. 81.

6. (చేతులు వెనుకకు) త్రిప్పు

గీ అనిన...ఆ బహుశ్రుతుండు, వెఱచి వేగమ గురుఁబట్టి విఱిచికట్టి ... (విక్ర. 3 64)

7. పదచ్ఛేదముచేయు

క అని యిటు లతఁడా కామిని,యను వాక్యము లెల్ల వేఱెయర్థముగా నేర్పున విఱిచి మాటలాడిన, మననేమియు విఱుగకవుడు మదవతి కలఁకన్ శారంగ 2 81.

7. వివరించు, స్పష్టపఱుచు.

ద్వి అదివిని చెలికత్తె లామాయ కనిరి, యెదిరించి పైకొన్న యీ కల మంచి,విధమంచు వక్కాల విఱిచిరి చెలులు, విధుముఖ యామాట వినమి నచ్చెలులు, వినవమ్మ కల నీకు విఱిచి చెప్పెదము. ప్రభులింగ 2 34. పా 15 పం

9. ఒక వస్తువునుండి వేరొక వస్తువును విభాగించు

క. . పాల్, హంస విఱువ నీ ర్విఱిచెను అము 4 178.

విఱుపు వి. (√ విఱుచు) విఱుచుట, భంగము.

సీ. కలికి మాటలు కిలకిలనవ్వు లోరచూపులు మోవి విఱుపులు గులుకునడలు శుక. 2 483.

విజ. విఱుగుడు

ఉదా దానికిది విఱుపు

విఱ్ఱనవీఁగు = విఱ్ఱవీఁగు అ క్రి మిక్కిలి అతిశయించు.

చ ఘనుఁడొకయోగితుల్యుఁ డనఁగా ధరణీస్థలి యందు నేరికిన్, వినఁగనరాని రూపమున విఱ్ఱనవీఁగి తపంబు సేయఁగా, వనరుహమిత్ర చంద్రనగ వర్గసముద్రనదీనదతమా, జనతతి యున్ జలించెనని చారులు చెప్పిన మాట వింటిరే చిత్రభా 2 52

విఱ్ఱవీఁగు = విఱ్ఱనవీఁగు (వీఁగు + వీఁగు) అ క్రి.

1 మిక్కిలినిక్కు, మిక్కిలిగర్వించు.

చ గురుని యుపేక్షఁజేసి తనకున్ సమరోద్ధతి సెల్లదాని నీ,వెరవిఁడి గానలేఁడు తన వీరము గాఁగొని విఱ్ఱవీఁగెడున్ భార. ద్రోణ 2. 46.

సీ వేల్పుటింతులలోన విఱ్ఱవీఁగుచు మేన నవరత్నరచనలరవణ మెఱఁగె ... మనుచ. 2 11

సీ శ్రుతిదూరభోగసక్తి విఱ్ఱవీఁగి తాఁ జరణమ్ము గ్రుచ్చెనఁ జూపఁడేని (వసు. 1. 34.)

2. మిక్కిలిమెప్పు, మిక్కిలి అతిశయించు.

క విను నీ పవిత్రిసుతుఁ డవు, వినుతకౌతుక నేను విఱ్ఱవీఁగెదు మనకున్, జనఁడుడు కళ్యపుఁ డొక్కఁడ దనుజుల సామించి (శోధించి) చంపుదమ యిరువురమున్. భార. ఉద్యో 2. 285

సీ వానలు సంవితో వర్షించె సస్యముల్ వేళ్ళఁ గొల్చుగ విఱ్ఱవీఁగి పండె మను. 6 121.

గీ. ఇరుగు పొరుగుల వారల యిండ్లనెల్ల, వివిధ మార్గంబులను సిరుల్ విఱ్ఱవీఁగఁ, గుడిచి కట్టెడు శిశువుల గోము లరసి, తల్లి యెట్లోర్చుఁ దన పేదతనమునకును. కుచేల 1. 36.

8. సమృద్ధమగు

ద్వి పూచె మోదుఁగువృక్షములు విఱ్ఱవీఁగ, గాచెఁ జూతంబులు . హరిశ్చ పూ 433

చ విపులధరాధరాగ్రమున వేలుపుమూఁకల రచ్చ రావి ది,వ్యపతిమశంబుతోఁ గడవలంతలు పండుల విఱ్ఱవీఁగు ... వరాహ. 10. 120.

విలంఘనము సం. వి అ న 1 అతిక్రమించుట, దాఁటుట, మీఱుట 2 అపరాధము, శాసనోల్లంఘనము

విలంఘించు సం న క్రి. 1. అతిక్రమించు, దాఁటు.

మ. ఒక పాదంబున భూమిగప్పి దివి వేఱొంటన్ నిరోధించి యొం, డొకటన్ మీఁది జగంబులెల్ల దొడి యొండొంటన్ విలంఘించి ... హరి విభుం డొప్పారె విశ్వాత్మకత్వంబునన్. భాగ. 8. 625,

http://teluguthesis.com/index.php

2. లంఘించు, దుముకు

మ. తలయూచె గలకంఠి యచ్చెరువునన్ దాటంక
రత్న ప్రభల్, పలుకంబాఱిన చెక్కుటద్ద
ములపైఁ బైపై విలంఘింపఁగాన్ . కాశీ
5. 168

(ఇట ప్రసరించు అని భావము)

విలంఘితము సం విణ (అ ఆ అ) 1 దాఁటఁబడినది, అతిక్రమింపఁబడినది 2 మీఱఁబడినది, ఉల్లంఘింపఁబడినది 3 అతిశయింపఁబడినది, మించఁబడినది 4 ఓడింపఁబడినది, జయింపఁబడినది

విలంబనము సం వి ఆ న 1 వ్రేలాడుట, జాగు, ఆలస్యము

విలంబము సం. వి అ పుం 1 వ్రేలాడుట 2 ఆలస్యము, జాగు 3 ప్రభవాది సంవత్సరములలో నొకటి "విలంబి" అని వాడుక

విలంబి సం విణ (న్. నీ. న్) 1 వ్రేలాడునది 2 జాగుచేయునది, ఆలస్యముచేయునది, మందమైనది.

విలంబించు సం అ క్రి ఆలస్యముచేయు, జాగుచేయు.

శా. ఎండన్ గ్రమ్మగ్గితి రాకటన్ బడలి ఇంకేలా విలం
బింపఁగా, రండో బాలకులార చల్దిఁగుడువన్ ...
భాగ. 10 పూ 493

విలంబిక సం వి ఆ స్త్రీ మలబంధము, రోగభేదము.

విలంబితము సం విణ (అ ఆ అ) 1 ఆనుకొనియుండునది, ఆనుకొనియుండునట్లు చేయఁబడినది 2 వ్రేలాడునది, వ్రేలాడఁదీయఁబడినది 3 చేరియుండునది, అంటియుండునది. 4 జాగైనది, ఆలస్యమైనది 5 మందమైనది (సంగీ) ద్రుతము మధ్యము గానిది.

వి అ న 1. జాగు, విలంబము, ఆలస్యము 2 నృత్యవిశేషము

విలంభము సం. వి అ. పుం 1. ఔదార్యము 2 అధికదానము, మిక్కిలియీవి.

విలక్షణము సం విణ (అ ఆ అ.) 1 విశేష గుణములులేనిది. 2 భిన్నమైనది, వేఱైనది. 3 విశేష లక్షణములుకలది, అసాధారణమైనది 4. అశుభ చిహ్నములు గలది శుభచిహ్నములు లేనిది.

వి అ న 1 వైయర్థ్యము, నిష్ప్రయోజన స్థితి, 2 పాఱఁజూచుట, కనుపెట్టుట

విలక్షము సం విణ (అ ఆ అ) 1 విశేష గుణములు లేనిది 2 విశిష్టమయిన (అసాధారణమయిన) చిహ్నములు గలది 3 కలవరపడినది, క్షోభపడినది 4 ఆశ్చర్యపడినది, విస్మయమునొందినది 5 సిగ్గుపడినది, భంగపడినది 6 తెచ్చిపెట్టుకొన్నది, స్వాభావికము కానిది (చిఱునవ్వు మొ)

విలక్షించు సం అ క్రి ఆశ్చర్యపడు

మ. రామరావణు లసామాన్యులైన యుద్ధంబుఁ
జేసిరి నక్తందివ మేడునాళ్లు త్రివిశ్రేణుల్
విలక్షింపగన్ దశా 7 2 155

విలక్షితము సం విణ (అ ఆ అ) 1 ప్రత్యక్షపఱుపఁబడినది 2 పరిశీలింపఁబడినది, కనిపట్టఁబడినది 3 క్షోభపెట్టఁబడినది, కలఁతనొందింపఁబడ్డది 4 విసిగింపఁబడినది 5 భేదపఱుపఁబడినది.

విలగ్నము సం విణ (అ ఆ అ) 1. మిక్కిలి యంటియుండునది, అనుబంధించియుండునది 2 గుఱిపెట్టఁబడినది 3 గతించినది, కడచినది. (కాలము) 4. సన్ననిది, సుకుమారమైనది

వి అ న 1 నడుము, మధ్యము 2 కటిప్రదేశము 3 మేషాదిరాసుల యుదయము.

విలపనము సం వి అ న 1 సంభాషించుట, పలుకుట 2 వదరుట, వ్యర్థసంభాషణము 3. ఏడ్చుట, విలపించుట 4 జిడ్డుగల వస్తువుల మడ్డి

విలపించు సం అ క్రి పరిదేవనముచేయు, ఏడ్చు

గీ. హా హరిశ్చంద్ర కనకపర్యంకతలము, నందుఁ
బొందు నీయంగమే యకట చెనఁటి, నేలఁ
గూలినయది నేఁడు నీచదైవ, మిట్టి దశ
దెచ్చెనే దివిజేంద్రభోగ.

వ. అని విలపించుచు నమ్మహాదేవి భర్తృదుఃఖ
భారపీడితయై ... మార్క 1 82.

విలపితము సం వి అ. న ఏడుపు, విలాపము.

విలయనము సం వి అ. న. 1 ద్రవముచేయుట, నీరుగాఁజేయుట 2. హరింపఁజేయుట 3. తీసివేయుట, తొలఁగించుట. 4 సన్నముగాఁగొట్టుట, చూర్ణముచేయుట, పొడిగొట్టుట 5. పొడి, చూర్ణము

http://teluguthesis.com/index.php

విలయము సం. వి. అ. పుం. 1 ద్రవమగుట, ద్రవీభావము. 2 నాశము, అణఁగిపోవుట 3 ప్రపంచనాశము, ప్రలయము

విలవిల వి 1 ప్రాణము విడుచుటయందగు వనుకరణము.

ద్వి సిరివరు డయ్యిన్ని సేఁ బ్రాలన గ, వరకు శమౌక్తికవ్రాతంబు రాల, విలవిలఁ బ్రాణముల్విడువంగ ధరము, వల వజ్రగతి ముష్టిహతి మగ్గుఁజేసి, దాని దంతంబు పంతంబున మాడ్చి, పూని శా నాహస్తివుని ముక్తికనిచె (అమ క. 3 148. పా 8 పం)

2 తన్నుకొనుటయందగు ధ్వని కనుకరణము.

ద్వి విలవిలఁదన్నుక విడిచెఁ బ్రాణములు. ద్వి నల 4 (శ ర.)

3 విహ్వలత. (చూ విలవిలపోవు)

ఇ : విలవిలఁబడు, విలవిలపోవు.

విలవిలఁబడు అ. క్రి (విలవిలన్ + పడు) మ్లానమగు, వాడిపోవు.

క తెలతెలవాఱఁగవచ్చెను, వెలవెలఁ బాఱె నెల దొవలు విలవిలఁబడియె, బలపలవయ్యెం జుక్కలు... (సారంగ. 3 197.)

విలవిలపోవు అ క్రి (విలవిల + పోవు) విహ్వలతఁ జెందు, అవశమగు.

ఉదా చేతులు కాళ్లు విలవిలపోవుచున్నవి.

విలసత్ సం క్రి (సమాస పూర్వావయవముగానే ప్రయోగము) 1 ప్రకాశించుచున్న 2 తళుకుమనుచున్న 3 తరంగములవలె చలించుచున్న, 4 విలాసముగల, క్రీడాశీలమైన, ఆటలం దిష్టము గల.

విలసనము సం వి అ న 1 తళుక్కన మెఱయుట 2 ఆటలాడుట.

విలసించు సం అ క్రి ప్రకాశించు

సీ నందనవనవాసనల సొంపు విలసింప నలసంపుఁ జలిగాడ్పు లనుసరింప కళా 3 38

విలసితము సం విశే. (అ అ అ) 1, ప్రకాశించునది, తళుక్కుమని మెఱయునది. 2 కనఁబడునది, స్పష్టమైనది 3 ఆటలాడునది, క్రీడాశీలమైనది.

వి. అ. న 1 తళుక్కుమని ప్రకాశించుట, తళుక్కుమనుట. 2. తళుక్కుమనెడి మెఱపు, ప్రకాశము. 3 స్పష్టముగాఁ గనఁబడుట, స్పష్టపడుట 4 ఆట, క్రీడ, శృంగారచేష్ట 5 చేష్ట, అభినయము 6 ఫలితము, పర్యవసానము,

విలసిల్లు(లు) అ క్రి 1 ప్రకాశించు.

ఉ శ్రీతరుణీ ముఖోజ్జ్వలశశిద్యుతియున్ బృథుకౌస్తుభార్కభా,ల తపదీప్తియు స్నిగ్ధభుజాంతర మ్యనభస్థలిన్ బంస్ఫీతవిచిత్ర భాతి విలసిల్లఁగ నొప్పుఁ మాధవుఁడు మార్కం 1 1

మ వసుధాచక్ర మవక్రమై విలసితెన్ వార్ధుల్ చెలంగెన్ కృ శకుం 3 86.

2. సంతోషము

ద్వి వేఁటాడఁ బయ్యన విచ్చేయుమనిన, మాటకు విలసిల్లి మనుజవల్లభుఁడు, వానికిఁ దవకట్టు వర్గంబు నిచ్చి . నవనాథ. 1, 47 పా. 28 పం.

విలాతి వి దేశము.

చ.. వెలలేని సొమ్ములన్, వెసఁ గడుఁగూర్మి తోడఁ జదివించిన పిమ్మట గారవంబుతోఁ, బసుపున కిచ్చెనంత వృషపర్వుఁడు కొన్ని విలాతు లింతికిన్ యయా 4 122

చ . వసుమంతుఁడు నాఁ బ్రసిద్ధిగాంచిన యొక సెట్టియుండు నలసెట్టైన మాలువిలాతి కేఁగుచున్, తన ధనరాసిపై నిడిన దాళ్ళి ... వేం పంచ 1. 479

సీ. సౌవర్ణకలశముల్ సవరించిన విలాతి సకలాతి వౌదాల సామజములు రంగా 1 156.

విలాపము సం వి అ పుం పరిదేవనము, ఏడ్పు

విలాపించు సం. అ. క్రి దుఃఖించు

సీ అని విలాపింప మారార్చి యేఁటికిఁ గ్రేపుఁ బాసి గోడ్డొఱలెడు పగిది నడలె,డు...జై.భా 6. 265

విలాసకాననము సం వి. అ పుం శృంగారవనము, లీలోద్యానము

విలాసనము సం వి అ న. 1 ఆట, క్రీడ,వినోదము. 2 శృంగారచేష్ట, సయ్యాట, సరసము

విలాసమందిరము సం వి అ న. లీలాగృహము, ఆనందమందిరము, విలాసముల కేర్పడిన యిల్లు.

http://teluguthesis.com/index.php

విలాసము సం వి అ. పుం 1. క్రీడ, ఆట, వినోదము 2 స్త్రీల శృంగార చేష్టావిశేషము, స్త్రీల యంగవిక్షేపాదులందలి తాత్కాలిక విశేషము 3 వగలాడితనము, వలపించుట 4 స్త్రీలసాత్త్విక భావవిశేషము 5 చక్కఁదనము, సౌందర్యము 6 తళుక్కుమని మెఱయుట

విలాసి సం. విశే (న్ నీ న్) 1 క్రీడాశీలుఁడు, ఆటలాడెడివాఁడు, శృంగార చేష్టలు గలవాఁడు, వలపించువాఁడు

వి న్ పుం 1 విషయసుఖమును గోరుమనుష్యుఁడు. 2 అగ్ని 3 చంద్రుఁడు 4 పాము. 5 కృష్ణుఁడు 6 శివుఁడు 7 కామదేవుఁడు, మన్మథుఁడు.

విలాసించు సం అ క్రి క్రీడించు

సీ. మనసు రింగులువార మణితక్వణంబునఁ జెంత నల్లన విలాసించె శౌరి పి శకుం. 3 218

విలాసిక సం. వి. ఆ. స్త్రీ శృంగార రసబహుళమై యేకాంకమయిన నాటికాభేదము

విలాసిని సం వి ఈ స్త్రీ శృంగారచేష్ట లెక్కువగల స్త్రీ; స్త్రీ. 2 వేశ్య

విలిఖనము సం. వి అ న 1 గోఁకుట, గీఱుట 2. వ్రాయుట

విలిఖించు సం. స క్రి వ్రాయు

మ. కళలం దేఱు మెఱుంగుఁ జెక్కులపయిన్ గస్తూరికాపత్రముల్, విలిఖింపన్ . చంద్రా. 6 124.

విలిప్తము. సం విశే (అ ఆ అ) 1 పూయఁబడినది, రుద్దఁబడినది 2 మలినముగాఁ జేయఁబడినది, కలంకితము, అపవిత్రితము.

విలియవేయు స క్రి 1. సరిచూచు (శ ర) 2. పూఁటకాపుగా వేఱుపఱచు (వాచ.)

విలీనము సం విశే. (అ ఆ అ) 1 అణఁగియున్నది, అంతర్భావమైనది. 2. అంటియున్నది, ఆశ్రయించియున్నది. 3. కరఁగినది, ద్రవరూపము నొందినది. 4. నశించినది, చచ్చినది

విలు=విల్లు వి. తె. ధనుస్సు.

క. విలు విఱుగనేసి యతనిం, దొలఁగంగాఁ జేసె నరుఁడు దోర్బలలీలన్ భార. విరా 5. 74.

విలునమ్ము సంకుఁజక్రము, బలకయుఁ గాసెయకంబుఁ దాళముగదయున్, గల యొనిమిది చేతుల దాఁపల వలపలఁ దాల్చె శౌరి బాణుని యనికై ఉ హరి. 6 25

శా ఏ వేళన్ సీతయు లక్ష్మణుఁడుఁ దను సేవింపంగ విల్లూని చెల్వౌలీలన్ దగు రామమూర్తి రఘునాథాధీశ్వరుం బ్రోపుతన్ విజ. వి 1 1

జ విలుకాఁడు, విలుదాలుపు, విలుమంది, విలువిద్దె, విలువిద్య.

విలుంచనము సం వి అ న చీల్చుట, ఛేదించుట, పెరుకుట 2 (తోలు) ఒలుచుట.

విలుంఠనము సం వి అ న 2. దోఁచుట, కొల్లపెట్టుట. 2 భూమిపై దొర్లుట, పొరలుట.

విలుంపకుఁడు సం వి అ పుం. దొంగ, తస్కరుఁడు, దోఁచుకొనెడివాఁడు.

విలుకా(ల్కా)ఁడు విశే. (విలు+కాఁడు) ధానుష్కుఁడు, విల్లుపూనినవాఁడు

సీ అతిరథోత్తముఁడు ద్రోణాచార్యుఁ డందలి యుందలి విలుకాండ్ర కెల్ల గురుఁడు భార. ఉద్యో 4 229

క అసమశరుఁ డంచు విల్లును, కుసుమశరమ్ములను విడిచి కొమ్మల భ్రూనేత్రసమృద్ధిచేతఁ దత్పురిఁ, బసగలవిలుకాఁ డనంగ బరగుచు నుండున్ విక్ర 1 81

గీ అలరు విల్కానితల్లికిఁ బ్రార్థితార్థకల్పవల్లికి మ్రొక్కఁగఁ గంటిమంటి. కాశీ. 8 41

ద్వి విలుకాండ్రురిద్దరు వివిధశస్త్రాస్త్ర కలితులై యట పంపకడ నున్నవారు. రం రా. కిష్కిం 168 పొ. 27. పం

(చి ని. పా. విలుపూని యిద్దరు, ముద్రి పా)

విలుచు(ల్చు) స క్రి 1. కొను

గీ జీవహింస యొన్నండును జేయ నవఘ, యెరులు చంపితెచ్చిన మాంస మొసర విలిచి, తగినవెల కమ్మి బ్రదుకుదుఁ దద్ధనమున .. భార అర 5 33

సీ. ... ఎక్కుడు సొమ్ముకలవాఁడ నెంత యర్థంబైన నిచ్చి నిన్ను, విలిచెదఁ జెప్పుమా వెలయన్న...మార్కం 1 226

http://teluguthesis.com/index.php

చ.. ధూర్జటిన్, నిలిచినవాఁడు భక్తిమయ విత్తమునన్ ధరనేకవీరుఁడై నిలిచినవాఁడు శౌర్యమున నిజనకుఁడు. ఉ హరి 5 89

చ.. క్రొవ్విరి మల్లెపూవుచెత్తులు దశనాధరద్యుతులఁదోఁచినఁ బైకొనరిమిగా విటుల్, విలువగవారి చిత్తములు విల్తురు తతుపరిఁ బుష్పలావికల్. పి శకుం 1 83.

2. అమ్ము, విక్రయించు.

క కొలిచితిమో పెఱవేల్పుల, నిలిచితిమో శూలభరుని నిందించుచోడన్, దలఁచితిమో దుర్వృత్తుల, విలిచితిమో శివమంత్ర విద్యావిపణుల్. చెన్న 5. 406

గీ. విరులు విలుచుచుఁ బుష్పలావికలు వీఁట వసు. 1. 109.

గీ. పొందుగావిలొందు పొసఁగ పెక్కువయేల, యేకతమున నెవ్వఁడేని యొరుల, ధనము కాని దాని దాను విల్చుటయది, మెచ్చుగాదు వాఁడు ముచ్చుగాని విజ్ఞా ప్రా 24.

గీ. అలరు బొంకులఁ దెలఁగించి యఖిలకమన, పాతమదండకై యానపడఁగఁజేసి, విరులు విల్తురు కుసుమలావికలు వీఁట .. చంద్రి. 1 105

3. పిలుచు, ఆహ్వానించు

గీ. వెలయు విలిచె ననంగఁ బిలిచెననుట ఆం భా 3 184

జ విలువ, విలువకత్తె, విలువకాఁడు, విలువ జవరాలు, విల్పికోలు

విలుదాలుపు(ల్పు) విశే. (విలు+తాలుపు) ధనుర్ధరుఁడు.

క. విలుదాలుపుఁ బ్రోడలు తావ, చెలిఁబంట కొలంపు రాచసింగపుఁగోదమల్, నిలిచిరటఁ బుడమి పుట్టగు, నెలఁతుకయుం దాముఁదపసి నెలవున నంతన్ రామా. 5. 23.

(శ. ర. పా. విలుదాల్పు, ముద్రి. పా.)

గీ. తరలివచ్చిన నవ్విలుదాల్పుగడిమి, నెదురుకొని పెక్కునెఱదూపు లేసి యొల్లి, నల్లద్రావుడు మూఁకలఁ ద్రెళ్ళఁజేసి, యగ్గరానులపైని బిట్టార్చుకొనుచు. అచ్చ. రా. అర 12

విలుప్తము సం. విశే. (అ. ఆ. అ.) 1 లోపించినది, తక్కువపడినది 2. విఱువఁబడినది, చీల్పఁబడినది 3. బలాత్కారముగాఁ బట్టుకొనఁబడినది. 4 కొల్లగొట్టఁబడినది, దోచుకొనఁబడినది. 5 నశింపఁజేయఁబడినది, ధ్వంసము చేయఁబడినది 6 అంగవిహీనము గావింపఁబడినది, వికలాంగము గావింపఁబడినది

విలుమంది వి (విలు+మంది) విల్లులు ధరించిన జనసమూహము, విలుకాండ్రు

ఆ. వలపవెదర నృపతి కలఁగక ప్రజ వగ, లార్పఁ బనిచి కనుమలందునిలువ, వేలువేలయేర్చి విలుమందిఁ బనిచితా, దుడుకుపెంచె మలుకవాడను వెదలి. అము 3 27.

విలులితము సం. విశే. (అ. ఆ. అ.) 1. వలిపిచేయఁబడినది 2 చలింపచేయబడినది. 3 తబ్బిబ్బుచేయఁబడినది, తాఱుమాఱుచేయఁబడినది. 4. చంచలమైనది, స్థిరతలేనిది, నిలుకడలేనిది

విలువ(ల్వ) వి. (√ విలుచు) 1. వెల, క్రయము, ఖరీదు, మూల్యము.

ఆ కర్షకునకు నేలకాల మెఱుంగుట, బట్టివానికేది సంభవించె, నందు విలువ మొదలవగు లాభము నెర, వ్యయముగల్గుటయు శివప్రదములు భార అను 5 35.

కం దేవార్చనానిమిత్తము, దా వేలొకతోఁట వేయఁదలఁచి యతం డా, తావు గృహస్థుల చేతన్, వెవిలి సుక్షేత్రభూమి విలువకుఁ గొనియెన్. వైజ 1 83.

వ. .. మలయంబునంగల చలువకు విలువయెయ్యది... మను. 1. 72.

సీ ఈ చంద్రబింబాస్య నీ భూసురేంద్రున కీవు మొదల విక్రయించువేళ, నీవిల్వలోని వాఁ డీనందనుఁడు గాఁడు వేఱె పుత్రునికిని విలువవలయు. (హరిశ్చ. 4. 136.)

విల్వసేయు = కొను

మత్తకోకిల, ఆజగత్పతిచిత్త గేహమునందుఁగాఁ పురముండఁగా, బూజనేయకయొండు వేల్పులఁ బూనికొల్వఁగఁబోవుటల్, రాజసంబునఁ జేతి కౌస్తుభరత్న మొల్లక వేలకై, గాజుఁ బూసలు విల్వసేయఁగఁ గాంతునే పెదరే మనన్. వాసిష్ఠ. 4 18,

http://teluguthesis.com/index.php

2 ప్రాముఖ్యము

గీ. . గౌరి తనచారు సౌభాగ్య గౌరవంబు,
విలువ పోయిన చెలువున విన్నవయ్యె హం
3. 83

విలువకత్తె వి (విలువ+కత్తె) 1 వెలయాలు, వెలవెలఁది, ణ్యస్త్రీ

చ.. మాటల్మగల గ్గెలు తగ్గలుజేసి ప్రోలునన్,
గలసి చరింతు వ్విలువకత్తెలు మారుని కత్తులో
యనన్ ప్రబంధ 17

2. వెలయిచ్చి వస్తువుఁగొను స్త్రీ
(చూ విలువకాఁడు)

విలువ(ల్వ)కాఁడు విశ (విలువ+కాఁడు) వెలయిచ్చి వస్తువును కొనువాఁడు, క్రేత.

ఉ ఎత్తుల యొప్పుకంటె సరమెత్తుట యొప్పుగఁ
జొక్కివిల్వకా, ఓ తడిఁబుప్పముల్ కొనర
కూరకయున్కికి నల్ల నవ్వుచున్ విక్ర. 1 83.

విలువజవరాలు వి స్త్రీ (విలువ+జవరాలు) వెలవెలఁది, వేశ్య.

గీ. తొలుత రతిదేల్చె వాగదత్తుండు తనదు, విలువ
జవరాలికూటమి గలఁచి తలఁచి ... ప్రబంధ
720

విలువిద్దె వి. (విలు+విద్దె.) ధనుర్విద్య

చ కరితురగాధిరోహముల గద్దఱులై విలువిద్దె
లందు నేర్పరులయి చాతురంగరణరంగ సమ
ర్థులనైరి ధారుణిన్ చంపూ రా. 2 53

విలువిద్య ము వి (విలు+విద్య.) ధనుర్విద్య.

క విలువిద్యఁ గఱచుచుండిరి, బలయుతులు కుమా
రకులు ... (భార. ఆది 5 181.)

సీ. జమదగ్నిసుతకృపాశ్రయమునఁ బడసిన విలు
విద్య కలరూపు వెలయఁజేయ భార విరా
4. 205

విలూనము సం విశ (అ అ అ) ఖండింపఁబడినది, నఱకఁబడినది

విలేఖనము సం వి అ. న 1. గోఁకుట, గీఱుట, వ్రాయుట 2 త్రవ్వుట. 3 నిర్మూలముచేయుట, వేళ్ళతోఁగూడఁ బీకివైచుట. 4 విడఁదీయుట.

విలేపనము సం వి అ. న. 1. పూయుట, అలఁదుట. 2. సువాసనపరిమళద్రవ్యము (చందనాది.)

విలేపని సం వి ఈ స్త్రీ పరిమళ ద్రవ్యములసువాసనగల స్త్రీ 2 సువేష, మంచిదుస్తులు ధరించిన స్త్రీ 3. యవాగువు, గంజి, జావ

విలేపము సం వి అ పుం 1. పైనిబూసికొనెడి పదార్థము (చందనాదికము) 2 సున్నపుగచ్చు 3 సున్నము 4 పూయుట, సున్నముచేయుట, గచ్చుచేయుట

విలేపి సం వి ఈ స్త్రీ యవాగువు గంజి, జావ.

విలేపిక సం. వి అ స్త్రీ = విలేపి.

విలేప్యము సం వి అ. పుం = విలేపి
విశ (అ అ అ) పైనిబూసికొనఁదగినది. (చందనాదికము)

విలోకనము సం. వి అ న 1 చూచుట, కనుఁగొనుట. 2 చూపు

విలోకించు సం స. క్రి వీక్షించు

వ ... సూత్రంబున మణిగణంబులంబోలె మన్న
శూన్యలోకంబులు విలోకించి ... వరాహ
2 153

ద్వి భానుకోటిప్రభఁ బ్రత్యక్షమయ్యె, నైనవిలో
కించి ద్వి. పరమ 3. 163 పా

విలోకితము సం విశ (అ అ అ) 1 చూడఁబడినది. 2 పరీక్షింపఁబడినది, పరిశీలింపఁబడినది
వి అ న. చూపు, దృష్టి

విలోచనము సం. వి అ న నేత్రము, కన్ను

విలోడనము సం వి అ. న 1. మథించుట, త్రచ్చుట, ఇటునటుఁ గదుపుట

విలోడితము సం విశ (అ అ అ) 1. మథింపఁబడినది 2 ఇటునటు కదల్పఁబడినది. 3. నేలపై దొర్లింపఁబడినది
వి అ న. చల్ల, తక్రము.

విలోపనము సం వి. అ న. 1 లోపింపఁజేయుట తక్కువపఱుచుట 2. ఛేదించుట, నఱకుట. 3. తీసికొనిపోవుట 4. నశింపఁజేయుట, నాశము.

విలోపము సం వి అ పుం 1. తీసికొనిపోవుట. 2 బలాత్కారముగాఁ బట్టుకొనుట. 3. దోఁచుకొనుట, కొల్లగొట్టుట 4 అదర్శనము, కనఁబడకుండుట, అంతర్ధానముగుట, నాశము.

http://teluguthesis.com/index.php

విలోభనము సం. వి. అ. న. ఆశచూపి యాకర్షించుట, ఆశగొలుపుట 2. దుర్మార్గమునఁ బ్రవేశపెట్టుట, మంచిత్రోవనుండి తప్పించుట 3. ముఖస్తుతి, ఇచ్చకము.

విలోభము సం. వి. అ. పుం. 1. ఆశగొలిపి యాకర్షించుట, మోసగించుట 2 మరులుగొలుపుట, దుర్మార్గమునఁ బ్రవేశపెట్టుట

విలోమజాతుఁడు సం. విణ. (అ. ఆ. అ.) = విలోమజుఁడు

విలోమజిహ్వము సం. వి. అ. పుం. ఏనుఁగు

విలోమజుఁడు సం. విణ. (అ. ఆ. అ.) (విపరీత క్రమమునఁ బుట్టినవాఁడు.) తండ్రికంటె నుత్తమజాతిగల తల్లికిఁ బుట్టినవాఁడు (వ్యతి. అనులోమజుఁడు)

ఇట్లే విలోమవర్ణుఁడు, విలోమోత్పన్నుఁడు.

విలోమము సం. విణ. (అ. ఈ. అ.) 1. విరుద్ధము, విపరీతము, తలక్రిందైనది 2 విరుద్ధ క్రమమునఁ బుట్టినది 3 వెనుకఁబడినది, హీనస్థితిలోనున్నది.

వి. అ. పుం. 1. విరుద్ధక్రమము 2 కుక్క. 3 పాము.

న. నీరుతోడెడి యంత్రము

విలోమి సం. వి. ఈ. స్త్రీ. ఉసిరిచెట్టు,

విలోముఁడు సం. వి. అ. పుం. వరుణుఁడు.

విలోలనము సం. వి. అ. న. 1 కదుపుట, ఆడించుట 2. క్షుబ్ధముగాఁజేయుట, కలియఁబెట్టుట

విలోలము సం. విణ. (అ. ఆ. అ.) చంచలము, కదలునది. 2 విడిపోయినది, విరియఁబోసికొనఁబడినది (జుట్టు.) 3 మిక్కిలి తృష్ణగలది

విలోహిత సం. వి. ఆ. స్త్రీ. అగ్నిహోత్రుని సప్తజిహ్వలలో నొకటి

విలోహితము సం. విణ. (అ. ఆ. అ.) ధూమ్రవర్ణముగలది, ఎఱుపును నలుపును గలసినది. 2. ఎఱ్ఱనిది, రక్తవర్ణముగలది.

విలోహితుఁడు సం. వి. అ. పుం. రుద్రుఁడు

విల్చికోలు వి. (√ విలుచు) వెలయిచ్చికొనుట.

ఉ. ... ఇది పథ్యము మమ్మొక నక్కనిచ్చి, సింహమ్ముల విల్చికోలుఁబడె? యమ్మకచె వారలు కౌరవేశ్వరా. భార. సభా. 2. 181

విల్లు = విలు వి. దే. ధనువు, ధనుస్సు.

బ. విండులు, విల్లులు, విండ్లు.

ఉ. వేరొకవిల్లు పుచ్చుకొని విండులు రెండును ద్రుంచి మేనులం దూఱఁగనేసె. భార. ద్రోణ. 3 83.

గీ. అర్జునుఁ దొంటిభార్గవుఁడు వింట,నిట్టిఁడే యని పొగడంగ నెల్లజనులు భార. ఆది. 5 230

సీ. జగములొక్కుమ్మడి సాధింపనెత్తిన రతిమన్మథుల విండ్లు రమణి బొమలు. నైష. 2 15

దీని భేదములు తడవిల్లు, వెదురువిల్లు, సెలసువిల్లు మొ

గీ. విల్లుపట్టిన నెలపదినాళ్ళలోన, వీఁకగలిగిన తడవిల్లు వెదురువిల్లు, సెలసువిల్లును మొదలైన చేగవిండ్లు, చులుకఁగాఁదీసి శబరేంద్రసూనుఁ డేయు కాశ 3 35

బ. వింటికోల, వింటిజోడు, వింటిపట్టు, వింటిపెట్టు, వింటిబద్ద, వింటిరాసి, వింటివాఁడు, విండ్లమ్ములాట, విండ్లవాడు

విళగు వి. ఒక స్వరస్థాయి.

ద్వి. తిక్కాయి పోయలును రక్తిలవిళగు, చౌక్కాయి యాదిగా సొగయుతాయములు బస. పు. 3 71. పా. 15 పం.

వివంచిషు(ఁడు)వు సం. విణ. (ఉ.) వంచనచేయ నిచ్ఛగలవాఁడు, మోసపుచ్చఁ దలఁచినవాఁడు, మోసగాఁడు

వివక్ష సం. వి. ఆ. స్త్రీ 1 చెప్పనిచ్ఛ, చెప్పఁదలయు వనెడి తలంపు. 2 ఇచ్ఛ, కోరిక, 3 అర్థము, అభిధేయము 4 ఉద్దేశము, తలంపు.

వివక్షించు సం. స. క్రి. చెప్ప నిచ్ఛించు

మ. చలితాఘంబగు వేదభూజమునకున్ శాఖోపశాఖాచయంబులు పెక్కుల్ గల వన్నియుం బ్రకటితంబుల్ గా వివక్షింపనా, జలజాతాసనుఁడైన నోపఁడు వి. పు. 4 67.

వివక్షితము సం. విణ. (అ. ఆ. అ.) 1 చెప్పనుద్దేశింపఁబడినది, తలఁపఁబడినది. 3. ఇచ్ఛగింపఁబడినది, కోరఁబడినది. 4. ఇష్టమైనది, ప్రియమైనది

వి. అ. న. 1. ఉద్దేశము. అర్థము. అభిధేయము.

వివక్షు(ఁడు)వు సం. విణ. (ఉ.) పలుకనిచ్ఛగలవాఁడు, పలుకసిద్ధముగా నున్నవాఁడు.

http://teluguthesis.com/index.php

వివత్స సం. వి. ఆ. స్త్రీ. దూడలేని యావు

వివదించు సం. అ. క్రి. వాదముచేయు.

సీ. వేదాంతమది వార్ధి విన(దగుఁ దెల్పెద పూర్వ
పక్షగ్రాహ పుంజయుతము, సిద్ధాంత ఝషము
లచే సకలంబగు నజ్ఞానశిరువుల గా మునిఁగి,
చిత్తశుద్ధియలేక చెడి రియి పుచు వివదితు
రెవ్వడు వివేకమెడలి,... నేతు. 7 పా.

వివధము సం. వి. అ. పుం. 1. కావడి 2 మార్గము, దారి 3 బరువు, భారము 4 ప్రాంతధాన్యము, విలువధాన్యము 5 పాత్రము (కుండ మొ.)

వివధికుఁడు సం. వి. అ. పుం. 1 బరువు మోయు వాఁడు, కావడివాఁడు. 2 కావడితో సరుకులు తీసికొనిపోయి యమ్ముకొనువాఁడు

వివరకట్టు అ. క్రి. (√ వివరము) స్పష్టపడు

గీ. గజ్జియలఁ మ్రోత గలగలగల యటంచు, వివర
కట్టుక రయమున వినికిఁజేయ, విరులతేరు విశా
నముం దరికి నరిగి, స్థాయిగావించి యంతట
హాయిమించి మల్లువు. 4 65.

వివరణము సం. వి. అ. న. ప్రకటించుట, బైలుపఱుచుట 2. కప్పు లేకుండఁజేయుట 3. వివరించుట, స్పష్టముగాఁ దెలుపుట, వ్యాఖ్యానము 4 వ్యాఖ్యానమునకు వ్యాఖ్యయగు గ్రంథము 5 వర్ణించుట, వర్ణన 6 వాక్యము.

వివరనాళిక సం. వి. ఆ. స్త్రీ మురళి, పిల్లనగ్రోవి

వివరపుట్టు అ. క్రి. (వివరము+పుట్టు.) విశదమగు, స్పష్టమగు.

క. నావిని రక్షాతుఁడు చిరజీవిం బరికించి చ చ
చేసెడు పని యే, మీ వివరపుట్టఁజెపుమా, నీ
వమటయు నాతఁ డాతనికి నిట్లనియెన్ వేం.
పంచ 3. 295.

గీ. వివరపుట్టంగ నాను పూర్వియునుగాఁగఁ, దన్నె
ఱింగింపు మన .. (విప్ర 5. 46)

వివరము విశే. (సం. వివరణమ్) విస్పష్టత

ద్వి. రవళిసేయక పదరక యొక్కరొకరె, వివ
రమ్ముగా మాకు వివరింపుఁ డనిన ద్వి. పరమ.
4 335 పా.

జ. వివరకట్టు, వివరపుట్టు, వివరి వివరించు.

వివరము సం. వి. అ. న. 1 రంధ్రము. 2. సందు, మధ్యనుండెడి యవకాశము, కీట 3 నిర్జనప్రదేశము 4 దోషము, లోపము. 5 గాయము 6 గణిత) తొమ్మిది సంఖ్య
పుం. విస్తృతి, విరివి.

వివరి విశే. (√ వివరము) విచారణశక్తిగల వాఁడు, వివేకి.

క. వివరికి వివరించిన కృతి, చవిపాలన్ బచ...ర
చవిగూర్చును నా, యవివేకికి వినుపించిన కవిత
వంద చింతపండు గలుపుట మహి... ద్వా.
1 18

వివరించు (√ వివరము) 1. వ్యాఖ్యానించు, స్పష్టపఱుచు.

వ. వాసుదేవ సంకర్షణ ప్రద్యుమ్న నారాయణాభి
ధానంబులు గలిగి విలసిల్లు నా మూర్తుల
విధంబు వివరించెద మా...ం. 1. 111.

2 విచారణచేయు, ఆలోచించు.

అ. తల్లివంక నైదుతరములు వివరించి, తండ్రి
వంశ పేడుతరము లరసి, వారివారి గోత్ర
వంశసంకరము గానియక యతివఁ బెండ్లి
యయిన మేలు వి. పు 4 184.

శా. ఆబాధల్ పడలేక ఘోరమణి శోకాక్రాంతయై
మూర్ధవీ, ధీబద్ధారుణపాణి పద్మములతో దేవా
జగంబెల్లఁ, దాబుద్ధిన్ వివరింపు నీసుతులచేఁ
గాలేజుమీ యంచు భా,షా బద్ధుండగు బ్రహ్మ
దేవుఁ గని విజ్ఞాపించె ఘోషించుచున్. కాశీ.
2 31.

క. వివరింప నాడము లేదిఁక, మవిదను పోబనుపు
జలకమొనరింపంగా, జవరాండ్రఁ బనుపు మను
పుతుఁ, బుపుబోఁడియు నలరి తగిన పొలఁతులఁ
బనిచెన్. యయా 4. 85.
(ఇట సాలస్యముచేయు, అని శ. ర.)

3. చెప్పు, వక్కాణించు.

ద్వి. వివరమ్ముగా మాకు వివరింపుఁ డనిన ...ద్వి.
పరమ. 4. 335. పా.

వివర్జనము సం. వి. అ. న. విడిచిపెట్టుట, త్యజించుట, బహిష్కరించుట.

వివర్జించు సం. స. క్రి. విడుచు.

క. మమకారంబు నహంకారము సంసారామ
బంధరజ్జువులని చిత్తముల వివర్జింతురు సం,
యము లివ్వ నడుపుమా తదాచారంబున్
భోజరా. 6. 30

వివర్జితము సం విశే. (అ ఆ అ) 1. విడువఁబడినది, త్యజింపఁబడినది. 2. తప్పింపఁబడినది. 3. (తఱచు సమాసాంతమున) శూన్యమైనది, విరహితమైనది 4. ఈయఁబడినది.

వివర్ణము సం. విశే 1. కాంతిలేనిది, పాలిపోయినది, తెల్లఁబడినది. 2. రంగుమాసినది. 3 నీచము; అధమము. 4 బుద్ధిహీనము, మూఢము, తెలివిలేనిది 5. అక్షరముల నెఱుంగనిది, చదువురానిది.

వివర్ణుఁడు సం వి అ పుం 1 వర్ణబాహ్యుఁడు, వెలివేయఁ బడినవాఁడు 2. నీచజాతివాఁడు, 3 నిందితవృత్తి నవలంబించిన మనుష్యుఁడు

వివర్తనము సం. వి అ న 1 గుండ్రముగాఁ దిరుగుట. 2. ఇటునటుదొర్లుట. 3. వెనుకకుఁ దిరుగుట, 4. క్రిందికి దొర్లుట, దిగుట. 5. ఉండుట, నివసించుట. 6. భక్తిపూర్వకమైన నమస్కారము. 7. వివిధ స్థితులను గడుపుట, నానావస్థలు చెందుట. 8. మాఱినస్థితి, అవస్థాంతరము.

వివర్తము సం. వి అ పుం. 1 గుండ్రముగాఁ దిరుగుట, చుట్టివచ్చుట 2 ఇటునటుదొర్లుట, పొరలుట 3. వెనుకకుఁదిరుగుట, మరలుట. 4 నృత్యము. 5. మార్పు, రూపాంతరప్రాప్తి, మాఱినస్థితి. 6. (వేదాంత) కనఁబడురూపము, అయథార్థరూపము, అవిద్యవలనఁ గలిగిన యసత్యరూపము. 7. రాశి, సమూహము, సంఘము, గుంపు

వివర్తవాదము సం వి అ. పుం జగత్తు (దృశ్యప్రపంచము)మిథ్యయనియు బ్రహ్మము మాత్రమే సత్యమనియు దెలుపు వేదాంత సిద్ధాంతము.

వివర్తితము సం విశే (అ. ఆ. అ.) 1. గుండ్రముగాఁ ద్రిప్పఁబడినది 2. ఇటునటు త్రిప్పఁబడినది. 3. ఖండింపఁబడినది, తునియలుగాఁ జేయఁబడినది. 4. విప్పఁబడినది. 5 వంకరగాఁ జేయఁబడినది, వంపఁబడినది

వివర్ధనము సం వి అ. న 1 పెరుఁగుదల, వృద్ధి నొందుట. 2. పెంపు, ఆధిక్యము, అభివృద్ధి, గొప్పతనము 3. అధికమగుట 4 ఖండించుట, నఱకుట, విభజించుట.

వివర్ధించు సం స. క్రి విశేషముగా వర్ధిల్లఁజేయు
క ఈ కులము వివర్ధింపఁగ, నా కభిమతము ...
భార ఆది 5, 8

వివర్ధితము సం విశే. (అ ఆ అ) 1 పెంపఁబడినది 2 అభివృద్ధి నొందింపఁబడినది 3 సంతోషపడినది, సంతోషపఱుపఁబడినది 4 ఖండింపఁబడినది, నఱకఁబడినది, విభజింపఁబడినది

వివశుఁడు సం విశే (అ ఆ అ) 1. (ఇతరుల) వశమునలేనివాఁడు, స్వతంత్రుఁడు 2 వశము తప్పినవాఁడు, పరాధీనుఁడు, అస్వతంత్రుఁడు 3 ఒడలెఱుంగనివాఁడు, స్మృతితప్పినవాఁడుఁ 4 చనిపోయినవాఁడు, మృతుఁడు

వివసనుఁడు సం విశే (అ. ఆ అ) దిగంబరుఁడు, దిసమొలవాఁడు
వి అ పుం జైనసన్యాసి

వివస్వంతము సం. వి. త్. పుం అర్కవృక్షము, జిల్లేడుచెట్టు

వివస్వంతుఁడు సం. వి. త్. పుం 1. సూర్యుఁడు. 2. అనూరుఁడు, సూర్యసారథి 3 దేవత, వేల్పు

వివహము సం వి. అ. పుం 1 అగ్నిదేవుని సప్తజిహ్వలలో నొకటి 2 వివాహము
క అనాగసచివధీమణి ... పోతమాంబ వివహం
బయ్యెన్ పి శకుం. 1. 40

వివాకుఁడు సం వి అ. పుం విచారణచేయువాఁడు, ప్రాడ్వివాకుఁడు, న్యాయాధికారి

వివాదము సం. వి. అ. పుం. 1. కలహము, జగడము 2. వాదము, సయుక్తికముగ నొక యంశమును గూర్చి చర్చించుట 3 ఋణము, దాయము మున్నగువానిఁగూర్చి సంభవించిన తగవు, అభియోగము వాజ్యెము 4 వైరుధ్యము, విరుద్ధమగుట. 5 ఆజ్ఞ, శాసనము 6 అఱచుట, బిగ్గఱగా ధ్వనిచేయుట.

వివాదార్థి సం. వి న్ పుం. వాజ్యమునకు సంబంధించినవాఁడు, వివాదము కోరువాఁడు. 2 వాది, వాజ్యెము తెచ్చినవాఁడు.

వివాది సం. విశే. (న్. నీ. న్) 1 వాదించువాఁడు, కలహించుచున్నవాఁడు. 2. వాజ్యెము తెచ్చినవాఁడు.

http://teluguthesis.com/index.php

వి. న్. పుం. వ్యాజ్యమునకు సంబంధించిన పురుషుఁడు, వివాదమున నొక పక్షమువాఁడు

వివారము సం. వి. అ. పుం. 1 తెఱచుట, విప్పుట. 2. అచ్చులను, ఊష్మములను స్పష్టముగా నుచ్చరించునపుడు నోరు తెఱచుట. (అభ్యంతర ప్రయత్నములలో నొకటి.)

వివాసనము సం. వి. అ. న. 1 దేశాంతరవాసము. 2 దేశాంతరమునకుఁ బంపుట, దేశభ్రష్టత నొందించుట

వివాసము సం. వి. అ. పుం. దేశభ్రష్టత, దేశాంతరవాసము.

వివాసితుఁడు సం. విణ. (అ. ఆ. అ.) దేశాంతరము పంపఁబడినవాఁడు, దేశభ్రష్టుఁడుగా జేయఁబడినవాఁడు.

వివాహమగు మి. స. క్రి. (వివాహము + అగు) పెండ్లాడు.

స గ్రథకైశికాధీశ్వరతమాభవ వివాహంబై మిమ్ము దర్శింపగలవాఁడను నైష 7. 88

వివాహము సం. వి. అ. పుం. పెండ్లి, పరిణయము. (వివాహము ఎనిమిది విధములు బ్రాహ్మము, దైవము, ఆర్షము, ప్రాజాపత్యము, ఆసురము, గాంధర్వము, రాక్షసము, పైశాచము.)

వివాహితుఁడు సం. విణ. (అ. ఆ. అ.) పెండ్లాడినవాఁడు.

వివాహ్యుఁడు సం. వి. అ. పుం. 1 అల్లుఁడు, జామాత. 2. వరుఁడు, పెండ్లికొడుకు.

విణ. (అ. ఆ. అ.) పెండ్లిచేయఁదగినవాఁడు, పెండ్లి చేయవలసినవాఁడు.

వివి(వృ)క్త సం. వి. ఆ. స్త్రీ దుర్భగురాలు, దురదృష్టవంతురాలు, భర్తకిష్టములేని స్త్రీ

వివిక్తము సం. విణ. (అ. ఆ. అ.) విడఁదీయబడినది, వేఱుచేయఁబడినది 2. నిర్జనము, జనశూన్యము 3. ఒంటి, ఏకాకి. 4 వివేచింపఁబడినది, ప్రత్యక్షముగాఁ దెలిసికొనఁబడినది 5 వివేకము (తెలివి) గలది. 6 పవిత్రమైనది, దోషరహితము 7. గంభీరమైనది, లోఁనైనది (ఆలోచన మొ) 8 ఒక్క విషయముపై మనస్సు నిలుపునది, ఏకాగ్రచిత్తము.

వి. అ. న. 1. నిర్జనప్రదేశము. 2 ఏకాంతవాసము, ఒంటరిగానుండుట,

వివిగ్నము సం. విణ. (అ. ఆ. అ.) 1 మిక్కిలి వ్యాకులపడినది, భయపడినది 2 మిక్కిలి కోపము గలది.

వివిధము సం. విణ. (అ. ఆ. అ.) నానాప్రకారము, అనేక విధములుగలది.

వి. అ. న. అభినయ విశేషము, ఒకవిధమైన యభినయము.

వివీతము సం. వి. అ. పుం. ఆవరణమువేసిన ప్రదేశము, పచ్చికపట్టు.

వివృక్తము సం. విణ. (అ. ఆ. అ.) విడువఁబడినది, త్యజింపఁబడినది

వివృతము సం. విణ. (అ. ఆ. అ.) 1. ప్రకటింపఁబడినది, బైటఁబెట్టఁబడినది. 2 స్పష్టమైనది, దాఁపరికములేనిది. 3. కప్పులేనిది. 4. తెఱవఁబడినది, మూఁతలేనిది 5 చాటింపఁబడినది. 6 వ్యాఖ్యానము చేయఁబడినది, వివరింపఁబడినది. 7. వ్యాపించినది 8. విరివియైనది, విశాలమైనది 9. ఫలింపనిది, పండనిది (వేల)

వి. అ. న. 1. స్పష్టముగా నుచ్చరించుట, స్ఫుటోచ్చారణము 2. వివార ప్రయత్నము, అభ్యంతర ప్రయత్నములలో నొకటి

వివృతాక్షము సం. విణ. (అ. ఆ. అ.) పెద్ద కన్నులు గలది

వి. అ. పుం. కోడిపుంజు.

వివృతి సం. వి. ఇ. స్త్రీ 1. తెఱచిచూపుట, స్పష్టపఱచుట 2. వ్యాప్తి, విస్తరించుట. 3 బైటపెట్టుట, వెలువఱచుట. 4 వివరణము, వ్యాఖ్యానము, టిప్పణము.

వివృత్తము సం. విణ. (అ. ఆ. అ.) 1 గుండ్రముగాఁ ద్రిప్పఁబడినది. 2. అడ్డముగాఁ దిరుగుచున్నది. 3. ప్రకటింపఁబడినది

వివృత్తి సం. వి. ఇ. స్త్రీ. 1. గుండ్రముగాఁ దిరుగుట, చుట్టుతిరుగుట

వివృద్ధము సం. విణ. (అ. ఆ. అ.) 1. పెరిగినది 2. హెచ్చైయినది, అధికమైనది. 3. విశాలమైనది, విరివియైనది

వివృద్ధి సం. వి. ఇ. స్త్రీ 1. పెంపు, ఆధిక్యము, హెచ్చు 2 అభివృద్ధి, పెరుఁగుదల

వివేకజ్ఞానము సం. వి. అ. న. విచారణచేసెడిశక్తి.

వివేకజ్ఞుఁడు సం. విణ. (అ ఆ అ) విచారణ చేయు నేర్పుగలవాఁడు, సూక్ష్మబుద్ధిగలవాఁడు

వివేకపదవి సం. వి. అ. పుం. 1 తెలివి, జ్ఞానము. 2 విచారణము, పరిశీలనము 3 రెండువస్తువులను సూక్ష్మభేదము నెఱింగి వేఱుపరచుట 4 (వేదాంత) ఆత్మానాత్మ భేదమును దెలిసికొనుట, మిథ్యాప్రపంచము నుండి బ్రహ్మమును భిన్నముగాఁ దెలిసికొనుట 5 యథార్థజ్ఞానము, నిజమైన తెలివి 6 నీటితొట్టి

వివేకి సం. విణ. (న్. నీ. న్) విచారణచేయువాఁడు.

వి. న్. పుం. 1 వివేకముగలవాఁడు, న్యాయాధికారి. 2. జ్ఞాని, ఆత్మజ్ఞాని.

వివేకించు సం. స. క్రి. విచారణచేయు

క. యతిలోకజ్ఞానసమన్విత యతిజనకృత్యమటు వివేకింపు మెదన్. భార. శాం. 1 61.

ద్వి. అనఘ నీతత్త్వమే నాత్మలోఁజూచి, నిను వివేకించితి నీవు విష్ణుఁడవు రం. రా. బాల. 80 పా. 25. పం.

శా... ఈ విశ్వంబునగల్గు మే లిదియపో హృదన్ వివేకించినన్ (కళా. 2 12)

వివేక్త సం. వి. ఋ. పుం. 1 విచారణకర్త, న్యాయాధికారి 2 జ్ఞాని, వేదాంతి

వివేచన సం. వి. ఆ. స్త్రీ. 1 విచారణ, వివేకము 2. ఆలోచనము, పరిశీలనము 3 నిశ్చయము

వివేచించు సం. స. క్రి. వివేచనసేయు, వివేకించు (శ. ర.)

వివోఢ సం. వి. ఋ. పుం. వరుఁడు, పెండ్లికొడుకు. 2. అల్లుఁడు.

వివ్వచ్ఛము వి. (సం. బీభత్సః) బీభత్సరసము, నవరసములలో నొకటి (చి. ని., శ. ర.)

వివ్వచ్ఛుఁడు వి. (బీభత్సః) అర్జునుఁడు

సీ. వివ్వచ్ఛుఁ డిప్పుడు వినియెడునది తనవినియట్ల యతిఁజూచి వీఁడు విజయుఁడో కాఁడనుచు... భార. ఆది. 8. 185

గీ. శంకరుఁడు కిరాతవేషంబు దాల్చి యగజ చెంచెతయై తోడవరుగుదేఁగ, బాణి నోంకార దివ్యచాపము ధరించి, వచ్చె వివ్వచ్ఛు వర తపోవనముకడకు, భాగ. 7. 41.

ఉ. ...నీవచ్చుటఁజేసి ప్రాణములు వచ్చెఁ జుమీయిట నేఁడు మాకు వివ్వచ్ఛుఁడు పోరులన్ నవతు వచ్చునె నీకసమానమానుషా రాజశే 3.222

విశంక సం. వి. ఆ. స్త్రీ. 1 భయము. 2 సందేహము

విశంకటము సం. విణ. (అ. ఆ. ఈ. అ.) 1 విశాలము, విరివియైనది, పెద్దది 2 బలవంతము, బలముగలది, ఘోరము, భయంకరమైనది

విశంకుఁడు సం. విణ. (అ ఆ అ) 1. భయములేనివాఁడు, నిర్భయుఁడు 2 సందేహము లేనివాఁడు

విశదము సం. విణ. (అ ఆ అ) 1 శుద్ధమైనది కలంకములేనిది 2 స్వచ్ఛమైనది, తెల్లనిది, తెల్లరంగుగలది 3 ప్రకాశించునది, మనోహరమైనది 4 స్పష్టమైనది, స్ఫుటముగాఁ గనఁబడునది. 5 శాంతము, నిర్విచారమైనది, సంతోషించునది

వి. అ. పుం. తెలుపు, తెల్లరంగు,

విశదీకరించు సం. అ. క్రి. విశదముగాఁజేయు

వ. చిత్తశుద్ధివలన వేదాంతజ్ఞానంబు విశదీకరించి... కాశీ 3 2"8

విశయము సం. వి. అ. పుం. 1 సందేహము, సంశయము, (మీమాంస) అధికరణమునందలి యైదంశములలో రెండవది 2 ఆశ్రయము, ఆశ్రయస్థానము.

విశరఘాతము సం. వి. అ. పుం. చంపుట, వధము. (శ. ర.)

విశరము సం. వి. అ. పుం. 1. పగులుట, బద్దలగుట, 2. చంపుట, సంహరించుట

విణ. (అ. ఆ. అ) బాణములు లేనిది

విశల్య సం. వి. ఆ. స్త్రీ. దంతి, నేపాళము (వృ. వి.), గుడూచి, తిప్పతీఁగ (వృ. వి.), అజమోద, ఓమము. (వృ. వి.)

విశల్యము సం. విణ. (అ ఆ అ) 1 కష్టము లేనిది, విచారములేనిది; భద్రముగానున్నది 2 ముండ్లులేనిది, ములుకులులేనిది

విశల్యకరణి సం. వి. ఈ. స్త్రీ. శరీరమున నాఁటిన ములుకుల నూడఁజేయు ఒక విధమైన ఔషధి

విశసనము సం. వి. అ. న. 1 చంపుట, సంహారము, నశింపఁజేయుట 2 నాశము, చేటు. 3 యుద్ధము.

http://teluguthesis.com/index.php

వి. అ. పుం 1 వంకరకత్తి 2 ఖడ్గము, పెద్ద కత్తి.

పుం. న. నరకభేదము, ఒకవిధమగు నరకము

విశసించు నం న క్రి చంపు, విశసనము చేయు

గీ. పాపపశువుల విశసించి శక్తిచరువు, పాండు
రంగ గ్నిలో వేల్చు పాండవునకు, పాండు
5 56

విశస్త నం వి ఋ పుం 1. బలియిచ్చువాఁడు, 2. చండాలుఁడు

విశస్తము నం విణ (అ ఆ అ) 1 నఱకఁబడినది, తునియలు చేయఁబడినది 2. మర్యాదనెఱుఁగనిది, మోటైనది. 3 స్తుతింపఁబడినది, కొనియాడఁబడినది

విశాఖ నం వి. ఆ స్త్రీ ఒకానొక నక్షత్రము, అశ్విని మొదలగు నక్షత్రములలోఁ బదియాఱవది. 2 గలిజేరు (వృ వి.) 3 కాఁకర (వృ వి).

విశాఖజము నం వి అ పుం. నారింజచెట్టు

విశాఖము నం వి అ పుం వేఁటలో నొక విధమైన స్థితి (ఒడుపు) (ఈ యొడుపులో విలుకాఁడు జానెఁడెడములో నడుగులిడి నిలఁబడవలయును) 2. నూలువడికెడి కదురు

విశాఖుఁడు నం వి అ పుం కార్తికేయుఁడు, కుమారస్వామి 2 యాచకుఁడు, అడుగుకొనువాఁడు. 3 శివుఁడు 4 ఒకానొక వేలుపు, దేవతాభేదము.

విశాతనము నం వి అ న 1 చీల్చుట, భేదించుట 2. విమోచనము, విడుదల 3 సానఁబట్టుట, మిక్కిలి వాఁడిచేయుట

విశాయము నం వి అ పుం కావలివాండ్రు వంతుల ప్రకారము నిద్రించుట

విశారణము నం వి అ న. 1 చీల్చుట, భేదించుట 2 చంపుట, సంహరించుట

విశారదము నం వి అ పుం వకుళవృక్షము, పొగడచెట్టు

విశారదుఁడు నం విణ (అ. అ అ.) (తఱచుగా సమాసాంతమున) నిపుణుఁడు, నేర్పరి 2. బుద్ధిమంతుఁడు, తెలివికలవాఁడు. 3 ప్రఖ్యాతుఁడు, ప్రసిద్ధిఁ జెందినవాఁడు 4. ధీరుఁడు, ధైర్యశాలి,

విశాల నం వి ఆ స్త్రీ 1 ఉజ్జయినీనగరము. 2 ఒకానొక నది.

విశాలత నం వి అ స్త్రీ 1. విరివి, విస్తృతి, పెద్దదియగుట. 2 ఘనత, గొప్పతనము, శ్రేష్ఠత్వము

విశాలత్వక్కు నం వి చ్ పుం ఏడాకులరఁటి. (వృ వి) (శ గ)

విశాలము నం విణ (అ. ఆ అ) పెద్దది, విరివియైనది, వెడల్పుగలది. 2 సమృద్ధము, నిండియున్నది 3 శ్రేష్ఠమైనది, ఘనమైనది, ప్రసిద్ధమైనది

వి అ పుం 1 ఒకవిధమైన లేడి. 2 పక్షివిశేషము

విశాలాక్షి నం వి ఈ. స్త్రీ కాశీక్షేత్రమున వెలకొనియున్న పార్వతీదేవి యర్చావతారము 2. వేశ్య. 3 తేలుకొండి. (వృ. వి.)

విశాలాక్షుఁడు నం విణ. (అ ఈ అ) విరివియైన కన్నులుగలవాఁడు.

వి అ పుం 1. విష్ణువు 2 గరుత్మంతుఁడు 3 శివుఁడు

విశాలాస్యప్రదరము నం వి అ. పుం వెడఁద వాతియమ్ము.

క. కదిసి శరాసనగురుఁ డిరువదియేను శరంబు
లేయ పార్థుఁడు వానిం, గుదియించి విశాలాస్య
ప్రదరము లడరింపఁ గుంభభవుఁ డెడఁద్రుంచెన్.
భార ద్రోణ 3 75.

విశిఖ నం వి ఆ స్త్రీ 1 పాఱ 2. నూలు వడికెడి కదురు 3 సూది. 4 చిన్నబాణము 5. బాట, త్రోవ, రథ్య. 6 మంగలది.

విశిఖము నం విణ (అ ఆ. అ) 1. శిఖలేనిది, జుట్టులేనిది, అగ్రములేనిది. 2 ఈఁకలులేనిది. (బాణము.)

వి అ. పుం 1 బాణము. 2 ఒకవిధమైన రెల్లు.

విశిష్టత నం వి ఆ స్త్రీ 1. ప్రత్యేకగుణము, విశేషగుణము 2 శ్రేష్ఠత్వము, ప్రశస్తత

విశిష్టము నం. విణ (అ ఆ అ) 1. విశేషగుణములుగలది 2 విలక్షణమైనది, ప్రత్యేకమైనది, అసాధారణమైనది. 3. కూడినది, ఉపలక్షితమైనది, సంపన్నమైనది. 4 ఉత్తమమైనది. శ్రేష్ఠము,

http://teluguthesis.com/index.php

విశిష్టాద్వైతము సం. వి. అ. పుం. బ్రహ్మమునకుఁ బ్రకృతికి నభేదమును, సత్యమును బోధించెడి మతము; ప్రకృతి విశిష్టబ్రహ్మమునకు నద్వైతమును దెలుపు మతము

విశీర్ణపర్ణము సం. వి. అ. పుం. నింబవృక్షము, వేఁప చెట్టు

విశీర్ణము సం. విణ. (అ. ఆ. అ.) 1. పగులఁగొట్టఁబడినది, ముక్కలయినది. 2 వడలినది, వాడినది, ఎండినది, శుష్కము. 3 జాఱినది, రాలినది 4. ముడుతలుపడినది. 5. చెడినది, పాడైనది 6. ముదిమిచెందినది. (వాచ)

విశీలుఁడు సం. విణ. (అ. ఆ. అ.) విరుద్ధప్రవర్తనము గలవాఁడు, మంచి నడవడిలేనివాఁడు, నీతిలేని వాఁడు, దుష్టుఁడు

విశుఁడు సం. వి. శ. పుం. (తెనుఁగున వ్యస్తప్రయోగము కానరాదు) 1. వైశ్యుఁడు, కోమటి. 2. మనుష్యుఁడు. 3 ప్రజ, జనము.
స్త్రీ. దేశప్రజ

విశుద్ధము సం. విణ. (అ. ఆ. అ.) 1. శుభ్రముచేయఁబడినది 2. పరిశుభ్రమైనది, పవిత్రమైనది పాపములేనిది. 3 కళంకములేనిది 4 సరియైనది, హెచ్చుతక్కువలులేనిది 5. గుణవంతము, సుగుణములుగలది, కౌటిల్యమెఱుఁగనిది, ఋజువర్తనముగలది 6. అడఁకువగలది
వి. అ. న. శరీరమునందలి విశుద్ధచక్రము

విశుద్ధి సం. వి. ఇ. స్త్రీ. 1. పరిశుద్ధత, నిర్మలత్వము 2. నిర్దోషత్వము, దోషములేమి. 3. సరిగానుండుట, హెచ్చుతక్కువలులేమి. 4. తప్పు దిద్దుకొనుట. 5. సామ్యము, పోలిక. 6 (బీజగణిత) తీసివేయుమొత్తము, తీసివేసెడి రాశి.

విశృంఖలుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. శృంఖలములు (గొలుసు) లేనివాఁడు 2 బంధనములేనివాఁడు, అడ్డులేనివాఁడు 3. నీతిలేనివాఁడు, కట్టుపాటులేనివాఁడు.

విశేషకము సం. విణ. (అ. ఆ. అ.) భేదపరచునది, వేఱుపఱచునది
వి. అ. పుం. న. 1. భేదపఱచు లక్షణము, గుణము 2 భేదముదెలుపు గుణము. 3 నొసటిబొట్టు, తిలకము, 4 రంగులతోఁగాని పరిమళద్రవ్యములతోఁగాని ముఖముమీఁదను శరీరముమీఁదను చిత్తరువు వ్రాయుట, పత్త్రరచన. 5 ఏకవాక్యముగానుండిన శ్లోకత్రయము. 6 నువ్వుమొక్క.

విశేషగుణము సం. వి. అ. పుం. 1. ప్రత్యేకగుణము, ఇతరమునుండి వేఱుపఱచు గుణము 2 (తర్క) సంయోగపృథక్త్వముల వంటిదికాక స్వాభావికమైన గుణము
శ్లో॥ బుద్ధ్యాదిషట్కం రూపాదిచతుష్కం స్నేహభావనే, స్వాభావిక ద్రవత్వంచ అదృష్టం శబ్ద ఏవచ ... విశేషగుణఇత్యేతే కారికావళి

విశేషజ్ఞుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1 గుణాగుణములెఱిఁగినవాఁడు, విమర్శకుఁడు 2 విద్వాంసుఁడు, పండితుఁడు.

విశేషణము సం. విణ. (అ. ఆ. అ.) 1. గుణమును దెలుపునది 2. భేదపఱచునది, ఇతర వ్యావర్తకము
వి. అ. న. 1 వ్యావర్తనము, భేదపఱచుట. 2 భేదము, వ్యత్యాసము 3 మఱొకదానినుండి ప్రత్యేకపఱచునట్టి పదము, గుణమును దెలుపునట్టి పదము
(ప్రతి విశేష్యము ఇది మూఁడువిధములుగలది 1. వ్యావర్తకము. 2 విధేయము 3 హేతుగర్భము 4 భేదపఱచులక్షణము, గుర్తు 5 విధము, రకము 6 మించుట అతిశయించుట

విశేషము సం. విణ. (అ. ఆ. అ.) 1 విలక్షణమైనది, అసాధారణమైనది 2. సమృద్ధమైనది, విరివియైనది
వి. అ. పుం. 1 వేఱుపఱచుట. 2 భేదము, వ్యత్యాసము 3 గుణసంబంధభేదము 4 మంచికిగాని చెడ్డకుఁగాని గలుగు మార్పు. 5 అవయవము 6. రకము, విధము. 7 నానావిధమైన వస్తువులు 8 (సమాసాంతమున) శ్రేష్ఠత, ఘనత, ఆధిక్యము 9 (తర్క) అనన్యనిష్ఠగుణము, ప్రత్యేకగుణము. అనన్యసాధారణమై ఒకదానియందేయుండి ఇతర పదార్థములనుండి భేదము తెలుపు గుణము, పృథివ్యాధి నవద్రవ్యముల పరమాణువులందుండు గుణము 10 వ్యక్తి, ప్రత్యేకత. 11. వర్గము, శబ్దసముదాయము 12. తిలకము, నొసటిబొట్టు 13 విశేషగుణము. 14 ఒకానొక యర్థాలంకారము.

http://teluguthesis.com/index.php

శ్లో విశేషః ఖ్యాతమాధారం, వినాప్యాధేయ వర్ణనమ్ ఆధారములేకయే ఆధేయమున్నట్లు వర్ణించుట.

విశేషవచనము సం వి అ న ప్రత్యేకవిధివాక్యము.

విశేషవిదుఁడు సం విశ (ద్)=విశేషజ్ఞుఁడు

విశేషవిధి సం వి ఇ. పుం ప్రత్యేకవిధి.

విశేషశాస్త్రము సం వి అ న = విశేషవిధి.

విశేషించు సం స క్రి. 1 స్తుతించు, అగ్గించు

వ అని యనేక ప్రకారంబులం బరమేశ్వరు నిరాకరించుచు నితర సురవరుల విశేషించుచున్న కృతకవిప్రు నగజ కటాక్షించుచు .. కు. సం. 7. 853

2. విశదీకరించు.

మ ... వచ్చినకార్యం బఖిలంబు నాతఁడు విశేషింపంగ మాల్యానులేపనతాంబూలవిభూషణావళుల సంభావించి యత్యున్నతిన్ జై. భా 3 54.

అ క్రి అతిశయించు

వ .. విశేషించి యీ ధర్మోత్పత్తి శ్రాద్ధకాలంబున పరించినఁ బితరులకు పునరావృత్తిరహిత శాశ్వతబ్రహ్మలోకంబుగలుగు వరాహ 7 35.

వ విశేషించియుం గౌరవనికేతనంబులఁ గేతనంబులఁ బొగలెగయుటయు నాయుధంబులు మంటుటయు నివి మొదలుగా దుర్నిమిత్తంబులు పుట్టుచున్నయవి. భార. భీష్మ 1 12

విశేషితము సం విశ (అ ఆ. అ.) 1. భేదపఱుపఁబడినది. 2 నిర్వచింపఁబడినది, ప్రత్యేక లక్షణము చెప్పఁబడినది. 3 విశేషణముచే వేఱుపఱుపఁబడినది 4 శ్రేష్ఠమైనది, ప్రశస్తము

విశేషుఁడు సం విశ (అ ఆ అ.) విశిష్టుఁడు, గొప్పవాఁడు.

క దనుజారికంటె వీరుఁడు,... త్రినయనుకంటె విశేషుఁ డురుతరైశ్వర్యమునన్ కు సం 10 423

విశేషోక్తి సం. వి ఇ. స్త్రీ ఒకానొక యర్థాలంకారము

శ్లో. కార్యాజనిర్విశేషోక్తిస్సతి పుష్కలకారణే. (ప్రసిద్ధకారణసామగ్రియున్నను గార్యము గలుగనట్లు వర్ణించుట)

విశేష్యము సం విశ (అ ఆ అ.) 1 భేదపఱుపఁబడినది 2 శ్రేష్ఠము, ముఖ్యమైనది

వి. అ. న విశేషణముచే గుణము తెలుపఁబడిన పదము, మఱొకపదముచేతఁ బ్రత్యేకపఱుపఁబడిన పదము నామవాచకము.

విశోక సం వి ఆ స్త్రీ. శోకములేకుండు స్థితి, యోగశాస్త్రమందుఁ జెప్పఁబడిన చిత్తవృత్తివిశేషము

విశోకము సం విశ (అ ఆ అ.) దుఃఖములేనిది, సుఖితము.

వి. అ పుం అశోకవృక్షము

విశోకించు సం అ క్రి మిక్కిలి దుఃఖించు.

శా ... అక్షిద్వయీ,శ్రాంతాస్రుప్రకర ప్రవాహములు హారాళంబుగాఁ బర్వఁగా, నెంతే గుంపులుగూడి యేడ్చిరి జగంబెల్లన్ విశోకింపగా సేతు. 1 38 పా

విశోధనము సం వి అ న 1. శుభ్రముచేయుట, శుద్ధిచేయుట, తీసివేయుట (రాజ్యకంటకవిశోధనోద్యతుఁడు) 2. పవిత్రముచేయుట, పాపము మొదలగువాని తప్పించుట 3. ప్రాయశ్చిత్తము, పాపపరిహారార్థమైన సంస్కారము.

విశోధ్యము సం విశ (అ ఆ అ.) 1 పవిత్రము జేయఁదగినది 2 శుభ్రముచేయఁదగినది, సరిచేయఁదగినది.

వి. అ. న ఋణము

విశోషణము సం వి అ న మిక్కిలియెండుట, శుష్కించుట.

విశ్నము సం వి అ పుం దీప్తి, కాంతి.

విశ్రం(వ్రం)భణము సం. వి. అ న. విశ్వాసముకలిగించు, నమ్మకము పుట్టించుట

విశ్రం(స్రం)భపాత్రము సం. వి అ. న నమ్మఁదగినవాఁడు, విశ్వాసస్థానము.

విశ్రం(స్రం)భభాషణము సం. వి అ న =విశ్రంభాలాపము

విశ్రం(స్రం)భభూమి సం వి. ఇ. స్త్రీ విశ్రంభపాత్రము.

విశ్రం(స్రం)భము సం వి. అ పుం 1 నమ్మకము, విశ్వాసము, చనవు 2. రహస్యము, రహస్యవిషయము 3. విరామము, విశ్రాంతి. 4. క్షేమముఁ బ్రశ్నించుట 5. ప్రణయకలహము, పొలయలుక.

http://teluguthesis.com/index.php

6. చంపుట, హింసించుట.

విశ్రం(స్రం)భస్థానము సం. వి. అ. న. = విశ్రంభపాత్రము.

విశ్రం(స్రం)భాలాపము సం. వి. అ. పుం. 1 నమ్మకముతో మాటలాడుట. 2. రహస్య సంభాషణము

విశ్రంభి సం. విణ. (న్. ఈ. న్.) 1 విశ్వాసముగలవాఁడు, నమ్మినవాఁడు 2. నమ్మఁదగినవాఁడు, విశ్వసనీయుఁడు

విశ్ర(స్ర)బ్ధము సం. విణ. (అ. ఆ. అ.) 1 నమ్మి యొప్పగింపఁబడినది, వశముచేయఁబడినది 2 విశ్వసింపఁబడినది, నమ్మఁబడినది, భయములేనిది, నిర్భయము. 3. విశ్వసనీయము, నమ్మఁదగినది 4. శాంతము, క్షోభము, నిర్వికారము. 5. స్థిరమైనది, నిశ్చలము 6 మెల్లనైనది, మందమైనది 7. అధికమైనది, అతిశయించినది

విశ్రమము సం. వి. అ. పుం. 1. పద్య విరామము 2. ఊఱట. (శ. ర.)

విశ్రమించు సం. అ. క్రి. 1. శ్రమతీర్చుకొను

క. బహుయోజనముల పొడవగు, మహిమలతుదఁ
జేరి విశ్రమించిన యంతన్. ఉ. రా. 4. 49.

క. మునిభామల వ్యధూమణి, ననవరత ప్రసవ
ఫలసమాకీర్ణ నివాతనివేశ వివృతకృష్ణాజిన
ముపయిన్ విశ్రమింపఁజేసి యడలుతోన్
హై. భా. 6 84.

2. ఊరడిల్లు (శ. ర.)

విశ్రయము సం. వి. అ. పుం. 1 నివాసము, ఆశ్రయము, రక్షకస్థానము, నీడపట్టు

విశ్రవసుఁడు సం. వి. స్. పుం. పులస్త్యుని కొడుకు, రావణుని తండ్రి.

విశ్రాంతము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఆగినది, నిలిచినది. 2. విశ్రాంతి నొందినది. అలయిక తీర్చుకొన్నది, అవకాశము నొందినది తెఱపిగామన్నది శాంతమైనది, కలఁతనొందనిది

విశ్రాంతి సం. వి. అ., ఇ. స్త్రీ 1 విరామము, ఊఱట, తెఱపి, 2 నిలుపుదల సమాప్తి

విశ్రా(శ్ర)ణనము సం. వి. అ. న. ఈవి, దానము, దాతృత్వము,

విశ్రామము సం. వి. అ. పుం. 1 చేయుపనిని నిలుపుట, విరామము. 2 విశ్రాంతి, ఊఱట, అలయిక తీర్చుకొనుట 3 శాంతి, నెమ్మది

విశ్రావము సం. వి. అ. పుం. ప్రఖ్యాతి, ప్రసిద్ధి.

విశ్రుతము సం. విణ. (అ. ఆ. అ.) 1 ప్రసిద్ధమైనది, ప్రఖ్యాతినొందినది 2 సంతోషించునది, సుఖించునది

విశ్రుతి సం. వి. ఇ. స్త్రీ ప్రఖ్యాతి, ప్రసిద్ధి

విశ్లథము సం. విణ. (అ. ఆ. అ.) వదులైనది, బిగువులేనిది, శిథిలము 2. దుర్బలము, బలము లేనిది.

విశ్లిష్టము సం. విణ. (అ. ఆ. అ.) విడఁదీయఁబడినది, వేఱుచేయబడినది

విశ్లేషము సం. వి. అ. పుం. 1 విడిపోవుట. 2 నాయికానాయకుల యెడఁబాటు. 3 వియోగము, ఎడఁబాటు. 4. లేకపోవుట, అభావము. 5 బీఁటవడు 6. (గణిత) వ్యత్యస్తసంకలనము, తలక్రిందుగ కూడుట.

విశ్లేషితము సం. విణ. (అ. ఆ. అ.) విడఁదీయఁబడినది, ఎడఁబాపఁబడినది.

విశ్వంతరము సం. వి. అ. పుం. నేత్రము, కన్ను (ఆ. ని.)

విశ్వంభర సం. వి. ఆ. స్త్రీ. భూమి.

విశ్వంభరుఁడు సం. విణ. (అ. ఆ. అ.) సర్వము భరించువాఁడు (వహించువాఁడు)

వి. అ. పుం. 1 సర్వవ్యాపకుఁడు, పరబ్రహ్మము 2. విష్ణువు 3 ఇంద్రుఁడు

విశ్వకద్రువు సం. విణ. (ఉ.) అధముఁడు, నీచుఁడు, దుర్మార్గప్రవర్తనముగలవాఁడు

వి. ఉ. పుం. 1 వేఁటకుక్క 2 ధ్వని.

విశ్వకర్మ(ర్ముఁడు) సం. వి. న్. పుం. 1. దేవశిల్పి, త్వష్ట 2. సూర్యుఁడు. 3 సూర్యుని ప్రధానకిరణముల యేడింటిలో నొకటి 4 జ్ఞాని 5. ఒకానొక ముని 6 పరమేశ్వరుఁడు.

విశ్వకార్యము సం. వి. అ. పుం. సూర్యుని ప్రధానకిరణము లేడింటిలో నొకటి

విశ్వకృత్తు సం. వి. త్. పుం. 1 ప్రపంచ సృష్టికర్త. 2 విశ్వకర్మ, దేవశిల్పి.

విశ్వకేతువు సం. వి. ఉ. పుం. అనిరుద్ధుఁడు

http://teluguthesis.com/index.php

విశ్వగంధ సం వి ఆ స్త్రీ భూమి

విశ్వగంధము సం వి. అ పుం 1 నీరుల్లి.

న. గంధద్రవ్యవిశేషము, బాలెంతబోలము

విశ్వగోప్త సం వి ఋ పుం 1. ప్రపంచ రక్షకుఁడు, విష్ణువు. 2 ఇంద్రుఁడు

విశ్వగ్రంథి సం. వి ఇ. స్త్రీ హంసపదీలత, ఎఱ్ఱఅత్త ప్రత్తి తీఁగ

విశ్వచక్రము సం. వి అ న సువర్ణమహాదానము, స్వచ్ఛమైన బంగారము దానము చేయుట.

విశ్వజనము సం వి అ న మనుష్యజాతి

విశ్వజనీనము సం విశే (అ ఆ అ.) సకల జనులకు హితమైనది, సర్వజనహితమైనది

విశ్వజనీయము సం. విశే (అ. ఆ అ) 1 సర్వజనులకు హితమైనది, ప్రపంచ జనులకు మేలు చేయునది, సర్వజనార్హము (విల్సన్స్)

విశ్వజిత్తు సం వి త్ పుం. 1 యాగవిశేషము (ఇది ప్రపంచమునంతను జయించిన రాజు చేయవలసినది ఇందు సర్వస్వమును దక్షిణగా నియ్యవలయును) 2 వరుణపాశము 3 విష్ణువు.

విశ్వతోముఖుఁడు సం విశే (అ ఈ ఆ. అ) అన్నివైపుల ముఖములు గలవాఁడు.

విశ్వదేవుఁడు సం వి అ. పుం. దేవతలలో నొక గణము

విశ్వధారిణి సం వి ఈ స్త్రీ. భూమి

విశ్వనాథుఁడు సం వి అ పుం విశ్వేశ్వరుఁడు, కాశీక్షేత్రమునందలి శివుని యర్చావతారము

విశ్వపావని సం వి. ఈ స్త్రీ తులసి.

విశ్వపుఁడు సం వి. అ పుం. 1 సర్వరక్షకుఁడు. 2 సూర్యుఁడు 3 చంద్రుఁడు 4 అగ్ని

విశ్వపూజిత సం. వి ఆ స్త్రీ. = విశ్వపావని

విశ్వప్సుఁడు సం. వి స్ పుం 1 దేవుఁడు. 2 సూర్యుఁడు. 3. చంద్రుఁడు. 4 అగ్ని 5 విశ్వకర్మ. 6 గాలి 7. యముఁడు.

విశ్వభుజుఁడు సం. విశే (అ ఆ అ.) సర్వమును భుజించువాఁడు, సర్వభక్షకుఁడు

వి అ పుం 1 ఇంద్రుఁడు. 2 అగ్ని.

విశ్వభేషజము సం వి అ న సొంటి

పుం సర్వరోగహరమైన యౌషధము.

విశ్వము సం (సర్వ) విశే (అ ఆ అ) 1 సర్వము, సకలము, అంతయు.

వి అ. న 1. ప్రపంచము 2 సొంటి.

విశ్వమూర్తి సం విశే (ఇ.) సర్వవ్యాపకమైనది అంతను నిండియున్నది

వి అ. పుం 1. పరబ్రహ్మము, పరమాత్మ 2 శివుఁడు 3 విష్ణువు

విశ్వయువు సం వి. ఉ పుం వాయువు.

విశ్వయోని సం వి ఇ పుం 1 బ్రహ్మ 2 విష్ణువు

విశ్వరా(ట్టు)జుఁడు సం వి అ పుం సమ్రాట్టు, చక్రవర్తి

విశ్వరుచి సం వి ఈ స్త్రీ అగ్నిహోత్రుని సప్త జిహ్వలలో నొకటి

విశ్వరూపకము సం వి అ న కృష్ణాగరువు

విశ్వరేతసు(తుఁ)డు సం వి స్ పుం 1 బ్రహ్మ 2. విష్ణువు

విశ్వవా(ట్టు)హుఁడు సం విశే (హ్ శ్వా హి. హ్) సమస్తమును వహించువాఁడు, సర్వమును ధరించువాఁడు

విశ్వవేదు(దసు)ఁడు సం విశే స్ 1 సమస్తమును దెలిసినవాఁడు, సర్వజ్ఞుఁడైనవాఁడు. 2. జ్ఞానము కలవాఁడు.

వి పుం. 1 జ్ఞాని 2 ఇంద్రుఁడు మున్నగువేల్పు (వాచ)

విశ్వసనీయుఁడు సం విశే. (అ ఆ అ.) 1 నమ్మఁదగినవాఁడు, విశ్వసింపఁదగినవాఁడు. 2 నమ్మకముపుట్టించువాఁడు.

విశ్వసహ సం వి. ఆ స్త్రీ భూమి. 2 అగ్నిహోత్రుని సప్తజిహ్వలలో నొకటి.

విశ్వసించు=విశ్వాసించు సం. స క్రి నమ్ము

సీ .. రుద్రుండును శాత్రవదుహిత గాఁగ,
భావించి విశ్వసింపకమానునో నాకుఁ గడవంగ
రాని దుఁదుడుకు పుట్టె ... వరాహ 6. 8.

గీ వీర లందరు నామీఁద విశ్వసింప,కున్నవారప
కీర్తి నాకొదవకుండఁ, జూపుమా సర్వబంధులుఁ
జూడవలయు, నిందు నీ కపరాధమొక్కింతలేదు
(వి. పు 6. 330.)

విశ్వస్ర(ట్టు)జుఁడు సం వి జ్ పుం బ్రహ్మ, సృష్టికర్త

http://teluguthesis.com/index.php

విశ్వస్త సం వి ఆ. స్త్రీ. విధవ, వితంతువు.

విశ్వస్తుఁడు సం విణ (అ ఆ అ.) 1 విశ్వసింపఁబడినవాఁడు, నమ్మఁబడినవాఁడు 2. నమ్మినవాఁడు, విశ్వసించినవాఁడు. 3 నమ్మదగినవాఁడు, విశ్వసనీయుఁడు

విశ్వాచి సం వి ఈ స్త్రీ 1 ఒకానొక యప్సరస్త్రీ 2. వాతరోగవిశేషము (వాచ.), చేయి కదలకుండఁజేయు పక్షవాతవిశేషము.

విశ్వాత్ముఁడు సం వి న్ పుం 1 పరమాత్మ. కూటస్థుఁడు. 2. బ్రహ్మ. 3 శివుఁడు. 4 విష్ణువు.

విశ్వామిత్రుఁడు సం వి అ పుం గాధిపుత్త్రుఁడు, ఒకానొక ఋషి. (తొలుత రాజయియుండి తపోమహిమచే బ్రహ్మర్షిత్వమును బడసిన మహాముని, శ్రీరామునికి శస్త్రము నుపదేశించిన ఋషి.)

విశ్వావసువు సం. వి. ఉ పుం. ఒకానొక గంధర్వుఁడు. స్త్రీ రాత్రి (వై. ని.)

విశ్వాసఘాతకుఁడు సం విణ (అ ఇకా అ.) ద్రోహి, నమ్మించిమోసపుచ్చువాఁడు.
(ఇట్లే. విశ్వాసభంగము.)

విశ్వాసఘాతి సం విణ. (న్. నీ న్) = విశ్వాసఘాతకుఁడు

విశ్వాసనము సం. వి అ న నమ్మకము పుట్టించుట, నమ్మించుట

విశ్వాసపాత్రము సం. వి అ న నమ్మకమునకు స్థానము, నమ్మఁదగినవాఁడు.
(ఇట్లే: విశ్వాసస్థానము.)

విశ్వాసభూమి సం. వి ఇ. స్త్రీ = విశ్వాసపాత్రము

విశ్వాసము సం. వి అ పుం 1. నమ్మకము 2 రహస్యము

విశ్వాసి సం విణ (న్ నీ న్) విశ్వాసము గలవాఁడు

విశ్వా(శ్వ)సించు సం స. క్రి విశ్వసించు, నమ్ము.
క జనక శ్వశుర పతిగురు, జననీ బుధ భాషణములు సమ్మద మొప్పన్, విని విశ్వాసింపుము మది, వనయము నిష్కపటు వచనమది నమ్మదగున్. (బ్రహ్మో. 4. 88)
ద్వి అతఁడు వారలకెల్ల నభయహస్తంబు, చతురత నిచ్చి విశ్వాసించి పలికె విరాట ప. 4. 62 పా.

విశ్వుఁడు 1 విష్ణువు 2 స్థూలశరీరాభిమానియగు జీవుఁడు 3 నాగరకుఁడు, నగరవాసి

విశ్వేదేవులు సం వి. అ పుం. బ గణదేవతా విశేషము, విశ్వదేవగణము (వీరు క్రతువు, దక్షుఁడు, వసువు, సత్యుఁడు, కాముఁడు, కాలుఁడు, ధురి, రోచనుఁడు, పురూరవసుఁడు, మార్ద్రవసుఁడు అని పదుగురు)

విశ్వేశుఁడు సం వి అ పుం 1 పరమాత్ముఁడు, జగదీశ్వరుఁడు 2 శివుఁడు, కాశీక్షేత్రమున వెలసిన శివుని యర్చావతార విశేషము
(ఇట్లే విశ్వేశ్వరుఁడు)

విష సం వి ఆ స్త్రీ 1. పురీషము, మలము 2 తెలివి, జ్ఞానము 3 అతివిష, అతివస (వృ వి)

విషండము సం వి అ న తామరతూఁడు, మృణాళము

విషకంఠుఁడు సం వి. అ పుం శివుఁడు

విషక్తము సం విణ. (అ ఆ అ) 1 దృఢముగాఁ గూర్పఁబడినది, దగ్గఱఁగాఁ జేర్పఁబడినది 2 అంటియున్నది, వ్రేలాఁడఁగట్టఁబడినది 3 సంప్రాప్తమైనది, ప్రసక్తమయినది

విషఘ్నము సం విణ. (అ ఈ. అ) విషమును పోఁగొట్టునది.
వి అ. పుం 1 విషమునకు విరుగుడుమందు. 2 శిరీషము, దిరిసెనము. (వృ వి) 3 చంపకము, సంపంగి (వృ వి) 4 చిన్నరేవడి, దూలగొండి (వృ వి) యవాసము 5 విభీతకము, తాఁడిచెట్టు.

విషఘ్ని సం వి. ఈ స్త్రీ 1 పసుపు (వృ వి) 2. వెఱ్ఱిపుచ్చ (వృ. వి) 3 పెద్దపావర (వృ వి) 4 కారుతులసి (వృ వి.) 5. నేలయుసిరిక (వృ వి) 6. ఎఱ్ఱగలిజేరు. (వృ. వి.)

విషజుష్టము సం విణ (అ ఆ అ) 1. విషముగలది. 2 విషముకలసినది

విషజ్వరము సం వి అ పుం మహిషము, దున్నపోతు (మహిషమునకు జ్వరము విషమువలెఁ బ్రాణాంతకమైనది)

విషణ్ణుఁడు సం విణ. (అ ఆ. అ) విషాదమునొందినవాఁడు, దుఃఖితుఁడు, క్రుంగినవాఁడు.

http://teluguthesis.com/index.php

విషదంత(క)ము సం. వి. అ. పుం. సర్పము, పాము

విషదము సం. వి. అ. పుం. 1 నీరదము, మేఘము, మబ్బు 2. శుక్లవర్ణము, తెలుపు
వ. అన్నభేది.

విషదర్శనమృత్యుకము సం. వి. అ. పుం. చకోరము, పక్షివిశేషము

విషదిగ్ధము సం. విణ. (అ. ఆ. అ.) విషముతోఁ బూయఁబడినది.

విషద్రుమము సం. వి. అ. పుం. 1. విషవృక్షము, విషపుఁజెట్టు. 2 ముసిఁడిచెట్టు

విషధరనిలయము సం. వి. అ. పుం. నాగలోకము, పాతాళము

విషధరము సం. వి. అ. పుం. 1 సర్పము, పాము 2 మేఘము, మబ్బు.

విషపుచ్ఛము సం. వి. అ. పుం. తేలు, వృశ్చికము

విషపుష్పకము సం. వి. అ. పుం. రోగవిశేషము, విషపువ్వులు తినుటవలనఁ గలిగిన రోగము

విషపుష్పము సం. వి. అ. న. నీలోత్పలము, నల్లకలువ

విషప్రయోగము సం. వి. అ. పుం. విషముపెట్టుట

విషమకర్ణము సం. వి. అ. పుం. 1. (గణిత) సమానముగాలేని కర్ణములు (ఎదురుగానుండు రెండు మూలలు కలుపు గీఁతలు) గల చతుర్కోణము. 2 సమకోణముగాఁ జేయఁబడిన త్రిభుజము యొక్క కర్ణము, ఎదురుగానుండెడి రెండుమూలలు కలుపు గీఁత.

విషమకర్మము సం. వి. న్. న. (గణిత) రెండు సంఖ్యల వర్గముల భేదమును, ఆ సంఖ్యల మొత్తమైనను భేదమైనను దెలిసినచో, ఆ సంఖ్యలను కనిపట్టు పద్ధతి.

విషమచతురస్రము సం. వి. అ. పు. సమముకాని నలుప్రక్కలుగల న్యాసము
(ఇట్లే విషమచతుర్భుజము)

విషమచ్ఛదము సం. వి. అ. పుం. సప్తపర్ణము, ఏడాకులయరఁటి (వృ. వి.)

విషమజ్వరము సం. వి. అ. పు. నడుమనడుమ తగ్గుచు హెచ్చుచుండెడి జ్వరము.

విషమత్రిభుజము సం. వి. అ. పుం. (గణిత) సమానముకాని మూఁడుభుజములుగల న్యాసము.

విషమదారి మి. వి. వృక్షవిశేషము
సీ వెలఁగ విషమదారి వెట్టికుందెన మంచికుందెన కలబంద గువ్వగుత్తి హంస 4 10

విషమనయనుఁడు సం. వి. అ. పుం. విషమాక్షుఁడు. (ఇట్లే విషమనేత్రుఁడు, విషమలోచనుఁడు, విషమాక్షుఁడు మొ.)

విషమము సం. విణ. (అ. ఆ. అ.) 1 సమముకానిది, మిట్టపల్లములు గలది 2 సమానముకానిది, హెచ్చుతగ్గులు కలది 3 బేసియైనది, అయుగ్మము. 4 కఠినమైనది, దుర్బోధము, సులభముగా బోధపడనిది 5 దుర్గమము, పోవుటకుఁ గష్టమైనది 6 ముదుకనైనది 7. వంకరయైనది 8. బాధాకరమైనది, శ్రమము గలిగించునది 9 తీవ్రమైనది 10 అపాయకరమైనది, భయంకరమైనది 11 ప్రతికూలమైనది 12 అసాధారణమైనది, సాటిలేనిది. 13 కుటిలమైనది, కుత్సితమైనది 14 దుష్టము, చెడ్డది 15. భిన్నము, వేఱైనది
వి. అ. న. 1. మిట్టపల్లము లుండుట 2. బేసియగుట 3 దుర్గమప్రదేశము, కొండకోనము 4 కష్టస్థితి 5 విషమప్రదేశము, నిమ్నోన్నతమైన నేల 6 విషమాలంకారము, అర్థాలంకారము 7 వృత్తభేదము

విషమవిభాగము సం. వి. అ. పుం. హెచ్చుతక్కువలుగఁ బంచిపెట్టుట

విషమశరుఁడు సం. వి. అ. పుం. బేసి బాణములు గలవాఁడు, మన్మథుడు
(ఇట్లే విషమబాణుఁడు, విషమాయుధుఁడు మొ.)

విషమశిష్టము సం. వి. అ. న. అనుచితమైన శాసనము, పనికిమాలినయాజ్ఞ.

విషమశీలుఁడు సం. విణ. (అ. ఆ. అ.) ప్రతికూలస్వభావముగలవాఁడు, వికటమయిన స్వభావము కలవాఁడు, చిఱచిఱలాడెడువాఁడు.

విషమస్థుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. మిట్టపల్లములుగలచోట నున్నవాఁడు 2. కష్టములో నున్నవాఁడు, అపాయస్థితిలో నున్నవాఁడు

విషమించే సం. అ. క్రి. అపాయము తెచ్చు
సీ ఏలికతో మేల మెప్పుడు విషమించు-బడుచుతో నవ్విన భంగపఱుచు నీతిసీ. శ. 62.

http://teluguthesis.com/index.php

సీ రాకేందుముఖ నీవు నేకరూపముదాల్చి విష
మింప నేల యోవిషమశరుఁడ భాను 3 56

విషమితము సం విశే (అ ఆ. అ) 1 విషమముగాఁ జేయఁబడినది, మిట్టపల్లములు గలదిగాఁ జేయఁబడినది, వంకరగాఁ జేయఁబడినది 2 ముడిచికొను నట్లు చేయఁబడినది, సంకుచితముగా చేయఁబడినది 3. కష్టమగునట్లు చేయఁబడినది

విషము సం. వి. అ. పుం న గరళము, వత్సనాభి

న. 1. నీరు, జలము. 2. తామరతూఁడు. 3 గోపరసము, కాలెంతబోళము.

విషమృత్యువు సం. వి. ఉ. పుం. ఒకానొక పక్షి, చకోరము.

విషమేషువు సం వి ఉ. పుం. =విషమశరుఁడు

విషయకము సం. విశే (అ. అ. అ.) 1. ఒక వస్తువునకు సంబంధించినది 2 (సమాసాంతమున) ఒకదానిని గూర్చి చెప్పునది, ఒకయంశము విషయముగాఁ గలది.

(ఉదా దానవిషయక గ్రంథము.)

విషయగ్రామము సం. వి అ పుం. ఇంద్రియార్థముల సమూహము, శబ్దాది విషయముల సమూహము

విషయాభిరతి సం వి ఇ. స్త్రీ ఇంద్రియార్థముల యందాసక్తి, ఐహికానందములయందలి కోరిక (ఇశ్లో విషయనిరతి, విషయాసక్తి మొ)

విషయప్రసంగము సం వి అ. పుం విషయాభిరతి

విషయము సం వి అ పుం. 1. ఇంద్రియార్థము, ఇంద్రియగోచరమగు శబ్దాదికము, భోగసాధనము 2 లౌకికార్థము, వ్యాపారము 3. ఇంద్రియానందము. 4 పదార్థము, వస్తువు 5 లక్ష్యవస్తువు, లక్ష్యము. 6. తిరిగెడిచోటు, సంచరింపవీలగు ప్రదేశము. 7 పని, కృత్యము, ప్రధానకార్యము. 8 ప్రస్తావము, ప్రకరణము, సంగతి. 9 వివరింపఁదగిన యంశము, (మీమాంస) అధికరణమందలి యైదంశములలో మొదటిది. (శ్లో విషయో విశయశ్చైవ పూర్వపక్షస్తథోత్తరం, నిర్ణయశ్చేతి సిద్ధాంతశ్శాస్త్రేఽధికరణం స్మృతమ్) 10 స్థానము, ప్రదేశము. 11 దేశము, గ్రామ సమూహము, మండలము 12. శరణము, రక్షకస్థానము, నీడపట్టు 13. వీర్యము, శుక్రము 14. మత సంస్కారము, కర్మము. 15 అయిదుసంఖ్య 16. (అలం) ఆరోపాశ్రయము

ఉ అజ్ఞానతిమిరము, ఇట తిమిరత్వారోపమున కాశ్రయ మజ్ఞానము.

విషయసుఖము సం వి అ పుం భోగ్యవస్తువుల వలన గలిగెడి యానందము, ఇంద్రియానందము.

విషయాత్మకుడు సం విశే (అ. ఆ అ భోగవస్తువుయందే మనస్సు గలవాఁడు, భోగపరుఁడు, ఇంద్రియసుఖము గోరువాఁడు,

విషయాభిలాషము సం వి అ పుం విషయాభిరతి

విషయాసక్తుఁడు సం. విశే (అ ఆ అ) ఇంద్రియ సుఖములం దాసక్తి గలవాఁడు, ఐహికసుఖములను గోరువాఁడు (ఇశ్లే విషయనిరతుఁడు)

విషయి సం. విశే. (న్ ఈ న్.) విషయాసక్తుఁడు, భోగలాలసుఁడు

వి న్ పుం 1 లోకజ్ఞుఁడు, లోకజ్ఞానముగలవాఁడు. 2 రాజు 3 మన్మథుఁడు 4 ఇంద్రియ సుఖాసక్తుఁడైన మనుష్యుఁడు, భోగి

న 1 జ్ఞానేంద్రియము, త్వగాది. 2. జ్ఞానము, ఎఱుక

విషయించు సం స క్రి. 1 ఉద్దేశించు

సీ విద్వజ్జనులు నిన్ను విషయించి వత్తురు .. నైష. 6 110.

2 రమించు, మైథునముచేయు.

క. ... వినుము చంద్రరేఖా, శశకమువలె నిన్నుఁ జేతఁబట్టె యెవరినిన్, విషయింపనీయ గట్టిగ మ్మ్యనగాదని పలికె ... చంద్ర వి 3. 153.

ఉ. బందరువారి పాపికిని బైటి పసారమొకాని యందులో, పుండట యెల్లవంకఁ జెడి పోదుఁ గదా విషయింపఁబోయినన్ క్రీడా. పీఠ 53. పా.

విషయీకరించు సం స క్రి విషయముగాఁ జేయు, తెలిసికొను

వ స్వస్వరూప పరమాత్మస్వరూపంబుల విషయీకరింప నెఱుఁగమి సహజానంద ముఖుఁడయి... (కవిక 5. 100)

http://teluguthesis.com/index.php

విషయైషి సం. విణ (న్. జీ. న్) భోగములు గోరువాఁడు, ఇంద్రియసుఖము గోరువాఁడు

విషయోపసేవ సం. వి ఆ స్త్రీ విషయాభిరతి.

విషవిద్య సం వి ఆ స్త్రీ విషము పోఁగొట్టు విద్య, విషప్రతిక్రియ

విషవృక్షన్యాయము సం వి అ పుం చూ న్యాయము

విషవృక్షము సం వి అ పుం. విషముగల చెట్టు, ముసిఁడిచెట్టు

విషవేగము సం వి అ పుం విషముయొక్క తీవ్రప్రసారము

విషశూకము సం వి అ పుం కందురీఁగ

విషశృంగి సం. వి న్ పుం. = విషశూకము

విషసూచకము సం వి అ పుం చకోరము.

విషసృ(క్క)క్వము సం. వి న్. పుం కందురీఁగ

విషహంత్రి సం వి ఈ స్త్రీ తెల్లదింటెన (వృ వి)

విషహృదయుఁడు సం విణ (అ ఆ అ) విషముగల మనస్సు వాఁడు, ద్వేషబుద్ధిగలవాఁడు

విషహ్యము సం విణ (అ ఆ అ) 1. సహింపఁదగినది, ఓర్వఁదగినది 2 నిశ్చయింపసాధ్యమైనది 3 సాధ్యమైనది

విషాంకురము సం వి అ పుం 1 ఈఁటె 2 కొనను విషము పూసిన బాణము

విషాంతకము సం. విణ (అ ఆ అ) విషమును బోఁగొట్టునది, విషమునకు విరుగుడైనది

విషాంతకుఁడు సం వి. అ పుం శివుఁడు

విషాక్తము సం విణ. (అ ఆ అ) విషముఁ బూయఁబడినది

విషాణము సం. వి అ. పుం. న 1 ఎద్దు మొదలగువాని కొమ్ము 2 ఏనుఁగుదంతము. 3 పంది (అడవిపంది) కోఱ, వరాహదంష్ట్ర 4. చెంగల్వకోష్టు (వృ వి)

విషాణి సం. విణ (న్ నీ న్) విషాణములుకలది వి. న్ పుం. 1 కొమ్ములుగల జంతువు, దంశములుగల జంతువు. 2. ఏనుఁగు 3 ఎద్దు. 4. వరాహము

విషాదము సం. వి అ పుం. 1 దుఃఖము, చింత. 2. ఆశాభంగము, ఆశలుడుగుట, నిరాశ 3 దౌర్బల్యము, కృశత్వము 4. తెలివితేమి, స్మృతిలేమి

విషాది సం విణ (న్. నీ. న్) దుఃఖముగలవాఁడు, దుఃఖితుఁడు

విషాదించు సం అ క్రి. ఖేదపడు

క. శిరమున రక్తము వెడలఁగ, బోరలిడు తన
విభునిఁ జూచి పాఁడమిన వగతోఁ, బరుషధ్వని
వాపోవుచు, గరము విషాదించు క్రౌంచిఁ గను
గొని కరుణన్. భా. రా. బాల. 7.

విషాపహము సం విణ. (అ. ఆ అ.) విషమును బోఁగొట్టునది, విషమునకు విరుగుడైనది

విషారము సం వి అ పుం పాము, సర్పము.

విషాలువు సం విణ. (ఉ) విషముగలది.

విషాస్య సం. వి ఆ. స్త్రీ నల్లజీడి (వృ వి.)

విషాస్యము సం వి అ. పుం. పాము, సర్పము (ఇశ్లే విషాననము)

విషువత్తు సం వి త్., న్. 1 విషువము, సమరాత్రిదినకాలము, యజ్ఞమున నడిమి దినము (విల్యమ్సు)

విషువచ్ఛాయ సం వి ఆ స్త్రీ నీడగడియారపు ముల్లుయొక్క మధ్యాహ్నపునీడ, వేళ తెలిసికొనుటకై యుపయోగపడు మధ్యాహ్నపు నీడ.

విషువ(ద్ది)దినము సం. వి అ న. రేయింబవలును సమప్రమాణముగా నుండెడి దినము, సమమయిన రాత్రి దిన ప్రమాణముగల దినము.

విషువద్రే రేఖ సం. ఆ. స్త్రీ భూగోళముమీఁద సరిగా మధ్యను తూర్పు పడమరల నుండెడు రేఖ.

విషువము సం వి. అ. పుం మేషతులారాసుల ప్రథమాంశము, రాత్రిం దివాభాగములు సమప్రమాణములుగా నుండెడి యంశము, సమరాత్రిందినకాలము.

విషువ(త్సం)సంక్రాంతి సం వి ఇ స్త్రీ తులామేషరాసులలో నొకదానియందు సూర్యుఁడు ప్రవేశించుట

విషూచిక సం. వి ఆ స్త్రీ విరేచనముల జబ్బు, బేదిరోగము, కలరా

విష్కందము సం. వి అ. పుం. 1 చెదరుట. 2. వెడలిపోవుట.

http://teluguthesis.com/index.php

విష్కంభ(క)ము సం. వి. అ. పుం. 1 విఘ్నము, అడ్డంకి. 2 తలుపుగడియ, అడ్డుఁగఱ్ఱ 3 ఇంటికి మూలాధారమైన దూలము 4 స్తంభము, రాడు. 5 వృక్షము. 6 రూపకాంగభేదము, (నాటకముల యందు రెండంకములకు నడుమ నొకటిలేక రెండు పాత్రములు ప్రవేశించి నాటక కథావస్తువును-జరిగిన దానిని కాఁబోవుదానిని – సంగ్రహముగా సభ్యులకుఁ దెలియఁజేయు భాగము) 7 ఒక వలయముయొక్క మధ్యరేఖ, వ్యాసరేఖ 8 యోగు లభ్యసించెడి బంధ విశేషము 9. విస్తారము, వెడల్పు 10 జ్యోతిశ్శాస్త్ర సంబంధమైన యిరువదియేడు యోగములలో మొదటిది.

విష్కంభి సం. వి. న్. పుం. తలుపుగడియ.

విష్కంభితము సం. విశే. (అ. ఆ. అ) అడ్డుపెట్టఁబడినది, విఘ్నము గలిగింపఁబడినది.

విష్కిరము సం. వి. అ. పుం 1 చిమ్మట, వెదజల్లుట 2. చీల్చుట. 3. పక్షి 4 కోడిపుంజు, కోడిజాతిలోఁ జేరినపక్షి.

విష్టంభము సం. వి. అ పుం 1. దృఢముగా ఆనుకొనుట 2. విఘ్నము, అడ్డంకి, నిరోధము 3. మూత్రనిరోధము, మలనిరోధము 4 పక్షవాతము. 5. నిలుచుట, ఆగుట. 6 పాదన్యాసము, అడుగుపెట్టుట

విష్టంభి సం. విశే (న్. నీ న్) 1 అడ్డగించునది, నిరోధించునది. 2. స్తంభింపఁజేయునది, మొద్దుబాఱఁజేయునది

విష్టపము సం. వి అ పుం, న. జగత్తు, భువనము

విష్టపహారి సం. విశే. (న్ నీ న్.) లోకరంజకుఁడు, ప్రపంచమును రంజింపఁజేయువాఁడు.

విష్టబ్ధము సం. విశే (అ. ఆ అ.) 1. గట్టిగా అదుమఁబడినది 2. ఆశ్రయమీయఁబడినది, బలపఱుపఁబడినది 3 విఘ్నితము, అడ్డగింపఁబడినది. 4 స్తంభింపఁజేయఁబడినది

విష్టరము సం. వి. అ పుం 1. (పీఁట, బల్ల మొదలైన) ఆసనము 2. యజ్ఞమునందు 'బ్రహ్మ'కిచ్చెడి పీఠము. 3 దర్భలతో నల్లిన చాఁప, కుశాసనము 4. కుశముష్టి, పిడికెడు కుశము. 5. చెట్టు.

విష్టరశ్రవుఁడు సం వి న్ పుం విష్ణుదేవుఁడు.

విష్టి సం వి ఇ స్త్రీ. 1 వ్యాప్తి, వ్యాపించుట 2 ఉద్యోగము, పని. 3 జీతము, కూలి. 4 వెట్టి, జీతములేనిపని. 5. పంపుట. 6. నరకనివాసము. 7. (జ్యోతి) పంచాంగములోని కరణములలో నొకటి (భద్రకరణము.)

విష్ఠ సం వి ఆ స్త్రీ 1 మలము, పురీషము 2. ఉదరము, కడుపు

విష్ఠలము సం వి అ. న దూరప్రదేశము.

విష్ఠించు సం. అ క్రి విష్ఠచేయు, పరుగు, మలవిసర్జనముచేయు (శ ర., గ్రా)

విష్ణుక్రాంత సం. వి. ఆ. స్త్రీ నల్లదింటెన. (వృ వి.)

విష్ణుగుప్తుఁడు సం వి. అ. పుం. చాణక్యుని మఱియొక పేరు

విష్ణుచక్రము మల్ల బంధవిశేషము

వ. నరనామధేయంబులగు గతులును, విష్ణుచక్రంబును, రామబాణంబును, నాగబంధంబును ... మల్లువు. 3. 68.

విష్ణుదైవత్యము సం విశే (అ ఆ అ) విష్ణువు అధిష్ఠానదేవతఁగలది

వి అ న శ్రవణనక్షత్రము.

విష్ణుపదము సం వి అ న 1 ఆకాశము, మిన్ను. 2 క్షీరసాగరము 3 గయాక్షేత్రమునఁ బూజింపఁబడెడి విష్ణుదేవునిపాదము 4 పద్మము, తామరపువ్వు

విష్ణుపది సం వి ఈ స్త్రీ 1. గంగానది. 2 వృషభ, సింహ, వృశ్చిక, కుంభ రాసులలో సూర్యుని ప్రవేశము

విష్ణుపురాణము సం వి అ న పదునెనిమిది మహాపురాణములలో నొకటి

విష్ణుమాయ సం. వి ఆ. స్త్రీ 1. అనాదియైన యవిద్య. 2 దుర్గాదేవి.

విష్ణురథము సం. వి అ. పుం గరుత్మంతుఁడు (ఇట్లే విష్ణువాహ్యము.)

విష్ణురాతుఁడు సం వి. అ పుం. పరీక్షిత్తు. (ఒకానొక రాజు)

విష్ణువల్లభ సం. వి. ఆ. స్త్రీ. 1. లక్ష్మి. 2. తులసి.

http://teluguthesis.com/index.php

విష్ణువు సం వి ఉ పుం 1 అంతటను వ్యాపించువాఁడు, వెన్నుఁడు, త్రిమూర్తులలో రెండవవాఁడు (ఇతఁడు సత్వగుణప్రధానుఁడై లోకస్థితికర్తయై తనపని నిర్వహింప ననేకావతారము లెత్తినవాఁడు) 2 అగ్ని 3 పుణ్యపురుషుఁడు 4 విష్ణుస్మృతి రచించిన యొకానొక ముని 5 అష్టవసువులలో నొకఁడు 6. శ్రవణనక్షత్రము.

విష్పందము సం వి. అ పుం అదరుట, ధాతువులు కొట్టుకొనుట, గుండెలు కొట్టుకొనుట

విష్ఫారము సం వి అ. పుం. 1 టంకారము, వింటినారిధ్వని 2. కంపము, వణఁకు,

విష్యందము సం వి. అ పుం కారుట బొట్లు బొట్లుగాఁబడుట.

విష్యము సం విశ (అ ఆ అ) విషముచేఁ జంపఁదగినది.

విష్వక్సేనప్రియ సం వి ఆ స్త్రీ విష్ణుప్రియ, లక్ష్మి

విష్వక్సేనుఁడు సం. వి అ పుం 1. విష్ణువు 2.విష్ణుదేవుని ప్రధానపరిచారకులలో నొకఁడు

విష్వణము సం వి అ. న భోజనము తినుట

విష్వద్ర్యం(ద్ర్య)చము సం విశ (చ్ ద్రీచీ చ్) అంతటను వ్యాపించినది, సర్వవ్యాపకమైనది

విష్వాణము సం వి అ పుం =విష్వణము.

విసంకటము సం విశ. (అ ఆ అ) భయంకరము, ఘోరమైనది

వి అ. పుం. 1 సింహము. 2 ఇంగుదీవృక్షము, గారచెట్టు.

విసంగతము సం విశ (అ ఆ అ) సంగతముకానిది, పొసఁగనిది, ఇంపుగాలేనిది.

విసంచుచేయు స క్రి చెఱుచు, ధ్వస్తముచేయు (క. విసంచిసు = 1. ముక్కలగు 2 బలహీనమగు.)

గీ అలసవలితంబులైన కటాక్షవీక్ష,ణాంచలంబులు యువధైర్యకంచుకములు, చించి చీకాకుపఱచి విసంచుజేసె, రామవర్తనకేళి విరామవేళ. వైజ 1. 131

విసంధి సం వి ఇ పుం. పద్యమునందలి పదముల కొండొంటితో సంధి (కూడిక) లేకుండుట. (కావ్యదోషములలోనొకటి.)

విసంయుక్తము సం విశ (అ ఆ అ) విడిపోయినది.

విసంయోగము సం వి అ పుం విడిపోవుట.

విసంవాదము సం వి. అ పుం 1 వియోగము 2. మోసము 3 మాటతప్పుట 4 పరస్పర విరుద్ధముగా నుండుట 5 వ్యతిరేకము.

విసంవాది సం విశ. (న్ నీ న్) 1 అసంగతము, పరస్పర విరుద్ధమైనది. 2. భిన్నము, వ్యతిరేకమైనది 3 వివాదపడునది, కలహించునది 4 అసత్యము నిజముకానిది 5 వంచకము, మోసపుచ్చునది 6. ఆశాభంగము చేయునది

విసంష్ఠులము సం విశ (అ ఆ అ) 1 చంచలము, కలఁతనొందినది 2 సమయము కానిది, విషమమైనది

విసదారి వి (సం విషధారి.) సర్పము, పాము

గీ అలి నిరాచారులేయుండు నలువప్రోలు, బలసి విసదారులుండు పెంజిలువప్రోలు, కూడు నిదురయు నెపుఁడు లేకూఱకుండు, వేలుపులప్రోలు నమ్మేటి వీటి కెనయ యచ్చు. రా బాల 81

విసనకఱ్ఱ వి. (విసన+కఱ్ఱ) వీవన, తాళవృంతము

ఆ కప్ర .. వలపు, గ్రమ్మ పూల విసనకఱ్ఱచే వీచుచు . నీలా. 3. 32

సీ విప్పైపగొడుగులువిసనకఱ్ఱలు ప్రబం 1. 57.

విసపరి విశ దుష్టుఁడు, దుష్టురాలు

ద్వి పాపజాతులు విసపరులు వెడ్డరులు, మాటల మచ్చులు మందులమార్లు . పండితా పురా 116. పా.

విసపాల వి (విసము+పాల) ఓషధివిశేషము, ఒకానొక మందుచెట్టు (శ ర)

విసపాలవిత్తు విశ (విసపాల+విత్తు) ఘాతకుఁడు (ఇది యొకతిట్టు).

ద్వి. పదవిహీనుఁడు జగత్ప్రాణభక్షకుఁడు, వెదకి యీ విసపాలవిత్తునేమందు.పారిశ్చ ఉ. 2088

సీ దరిచేసి చెడుగొట్టు బెత్తిక దగాకోరు విసపాల విత్తు చల్విసము దగులు ... హంస 5. 113

విసపుమేఁతరి వి (విసము+మేఁత+అరి) శివుఁడు

వ విసపుమేఁతరైయె తిరిగి యిచ్చుట యుఁ గన్నట్లు యుండును మృ. వి 1. 22.

http://teluguthesis.com/index.php

విసపుమ్రాను(ఁకు) వి. (విసము+మ్రాను) విష వృక్షము.
ఆ... అందు విసపుమ్రాఁకులై యున్న చెదుగురే, ద్రిమ్మరుల వడంచి తమ్మికంటి...నీలా 1 80.

విసబొద్ది వి. (విసము+బొద్ది) పార, ఒకానొకచెట్టు.
సీ... విసబొద్ది యవఁగను వెలయుఁ బార అం భా. 2. 54
సీ. సహదేవి జుట్టుపు చలిపిండి చిటిముటి పెన్నెరు విసబొద్ది పిండిదొండ. హంస. 4 10

విసమాలుచే(లు) స క్రి. రూపుమాపు
ద్వి వసదులన్నియు ప్రచ్చి వఁదఁ లాడి, వెనటిన ప్రతిమల విసమాల్తు నిదియ. బస పు 6 574.

విసము వి (సం విషం.) 1. గరళము
చం ... పయోజగర్భుఁడు సుధాసధారలు రెంటిలో విసంబులు చిలికించి చేసెనో కా పొల్పసలారఁగ దీని నేత్రముల్ నైష 8 116
సీ...ముఖరాగమును గళంబున విసంబు. వసు. 8 128.
(వ బ ల కభేదమున విసమని యర్థాంతరము.)
సీ. ఎడవెడ విసముగ్రక్కెడు పాములను మెడఁ గూర్పఁజెల్లునె మీకుఁగొమ్మలార నీలా 3. 34.
2 నీరు
సీ మించు చూపుచుసె నమ్మించి నిల్కడయేది విస మొసంగెడు మబ్బుఁ గొనరవేల. యయా. 1. 28.
(ఇది రెండర్థములకు నుదాహరణము)
జ - విసపాల, విసపాలవిత్తు, విసపుమేఁతరి, విసపుమ్రాను, విసబొద్ది.

విసరణము సం వి అ న. ప్రసరణము.

విసరము సం. వి అ పుం. 1 వెడలుట. 2 ప్రసరించుట, వ్యాపించుట 3. సమూహము, మంద, గుంపు. 4 రాశి, ప్రోవు.

విసరియాడు = విసరు స. క్రి. (విసరి+ఆడు) ఆడించు
ద్వి విసువీథిఁ దోఁకలు విసరియాడుచును, గురువులు వాలుచు గునిసియాడుచును. రం. రా. యు. (శ ం.)

విసరు స క్రి. (సం విసృ) 1 ఆడించు
క తల విసరి వెల దగఁగ బో,యలకించదయ్య. భార అను 2 270
2 త్రిప్పు
గీ...పట్టి కోదండదండంబు పరిఘగాఁగ, విసరుచును వచ్చె వేలొండు వేల్పుతోడు పారి 4 70
క గద విసరివైచె నరకుఁడు ఉ హరి 1 166.
వ. పుడమిపతి పెడవిసరు విసరి ... మనుచ. 4 115
3 రువ్వు,
గీ. తప్పులేకుండ నేల నెత్తమ్మి మొగతు, విసరి వక్షఃప్రదేశంబు వ్రేటుగొట్టి. హర 1. 27.
గీ విరహితతిమీఁది కోపావమరుఁడు దివియ, వేగమై పైఁడియొఱతోన విసరఁ గుట్లు, దునిసిబైటికి వసిభార దోఁచెననఁగ ... ఆము 5.24.
వ అప్పువ్వుదండఁ గ్రమ్మనఁ గ్రమ్మటించివిసరి... హం. 6. 16
4 ఖండించు.
సీ తల్లియిచ్చిన చల్ది తగ బ్రహ్మ వచ్చిన వెనుకఁ జూడక వేగ విసరగలవు సిం నార 88.
5 వీజనముచేయు, విసనకఱ్ఱ వాడించి గాలి ప్రసరించునట్లు చేయు.
సీ ఇల్లిల్లుదిరుగ నొక్కింతబ్బు శిఖ యత్నైనే నింటిలోఁ బూరి యిడి విసరక, రాఁజదు...ఆము. 4 127.
గీ. అనుచు వెతనొందు జనకుని యానవంబుఁ, జూచి యడలూన భాషించె మందరాంగి, జాఁతిమై రాఁజఁ బెట్టిన పావకంబు, వీవనంబునఁ బైపయి విసరినట్లు కృ. శకుం. 3. 103
గీ...బహుళ నిజదేహ లేపన పరిమళములు, పోడు ముట్టంగ నొక్కతె సురటి విసరె వరాహ. 9 189
6. చూర్ణముచేయు.
ఉదా - కందులువిసరు, పిండివిసరు, మొ
అ. క్రి 1. వీచు.

http://teluguthesis.com/index.php

క ... వఱడు లఱచె నుల్కులువడె, వెఱచెడి సుర
గాలి విసరె నిలువక వెలుచన్ ఉ హరి
2. 24

క. స, మ్యగ్గంధవహము తనువుల, మొగ్గ
చెమటలాఱ విసర ముదితాత్మకులై వరాహ
7. 56.

2. కురియు.

సీ విసరునో కృ గార సవృష్టి కొప్పువఁ దొలఁ
కునో యమృతంబు పలుకులందు విం 4 81

వి 1. వీచుట.

వ. పెల్లడరు సిట్టూర్పుగాడుపు విసరున్గస
రెత్తి ... మనుచ 3 8.

2 ఆడించుట

సీ. తోరంపుటూర్పులఁ దొడరి పాతాళముదాఁకంగ
సాగరౌఘములు గలఁగ,వికటంపు టెఱకల విస
రున సుపాంగు తుప్పఁగ బెండంబు దూ పడంగ
హరి. ఉ 5 131.

3. దెబ్బ, పోటు.

క అసురుసురని సొలయున్ రా,జసురేంద్రుఁడు
మలయపవను చలికసరునకున్, ఖవరుహాశరు
శరవిసరపు, ముసురునకుం దడిసి కిసలముల విస
రునకున్ కవిరా 5 265

4. రువ్వుట.

వ పుడమిపతి పెడవిసరు విసరి ... మనుచ.
4. 115

5 మల్లవిద్యావిశేషము

వ. ... ఝూటు మొదలగు పదునాలుగువిసరులు
ప్రబంధ 78

జ. విసరియాడు, విసరుఱాయి.

విసరుఱాయి వి (విసరు+ఱాయి) తిరుగలి. (బ్రౌ, వా)

విసర్గము సం వి అ పుం 1. త్రోసిపుచ్చుట. నిరాసము 2 ఉద్యోగాదులనుండి తొలఁగించుట 3 పరిత్యాగము, విడిచిపెట్టుట. 4 ఈవి, దానము. 5 కాఱుట, స్రవించుట 6. సృష్టి, సృజనము 7. (మల) విసర్జనము 8. ఎడఁబాసిపోవుట, 9 మోక్షము 10. దీప్తి, కాంతి 11 విసర్జనీయము, రెండుసున్నలు గుర్తుగాఁగల వర్ణము. 12 సూర్యుని దక్షిణదిగ్గమనము, దక్షిణాయనము. 13. మేఢ్రము, మగగుఱి 14. ప్రళయము

విసర్జనము సం వి అ న 1 స్రవింపఁజేయుట, కార్చుట 2 దానము, ఈవి 3 వట్టిదిగాఁజేయుట 4 పరిత్యజించుట, వదలివేయుట. 5 ఉద్యోగమునుండి తొలఁగించుట 6 దేవతనుద్వాసనముచేయుట, పూజాంతమున యథాస్థానమునకుఁ బంపుట. వృషోత్సర్జనము, కొన్నిసమయములయందు వృషభమును యథేచ్ఛముగా విడుచుట

విసర్జనీయము సం విశే (అ ఆ అ) 1 విడువదగినది. 2 ఈయఁదగినది 3 పరిత్యజింపఁదగినది. స్రవింపఁజేయఁదగినది.

వి అ పుం విసర్గము, రెండు సున్నలు గుర్తుగాఁగల వర్ణము

విసర్జించు సం స క్రి విడుచు.

వ . పద్యపూరణంబులకు నాధికారణంబులైన
సంస్కృతాంధ్రభాషలంగల జల్లులు విసర్జించి. .
(వరాహ 1 9.)

విసర్జితము సం విశే (అ ఆ అ) 1 ఇయ్యఁబడినది, దత్తమైనది 2 విడిచిపెట్టబడినది, పరిత్యక్తము 3 పంపఁబడినది, ప్రేషితము. 4 ఉద్యోగాదులనుండి తొలఁగింపఁబడినది. 5 స్రవింపఁజేయఁబడినది

విసర్పఘ్నము సం వి అ. న. మైనము.

విసర్పణము సం వి అ న ప్రాఁకుట, జరుగుట. 2. వ్యాపించుట, ప్రసరించుట.

విసర్పము సం వి. అ పుం 1. ప్రాఁకుట, జరుగుట 2 వ్యాపించుట, ప్రసరించుట 3. ఆకస్మికమైన కర్మఫలము. 4 చర్మరోగ విశేషము.

విసర్పి సం వి ఇ స్త్రీ చర్మరోగవిశేషము.

విసర్పిక సం వి. ఆ స్త్రీ =విసర్పి

విసవిస వి గాలివీచుట, కత్తి మొ త్రిప్పుట, నవ్వుట, నడచుట, ఊఁదుట, కోయుట మొన్నగువానియందలి ధ్వని కనుకరణము.

(శ) గాలివీచుటయందు.

http://teluguthesis.com/index.php

1. ఉసురు లూడాడ విసవిస విసరి ముసరి, దోసఁగు లెసగించు సురుగాడ్పు కుటుముదాకి, కదలి తద్దయు గడగడ వడకుదాని, వేలుపురాకన్నఁ గాంచి రావెలఁదు లపుడు. రసిక. 4 47

సీ ప్రళయ వాతూల మంబర మావరించుచు విస విస నమితమై విసరసాగె వేం. మా 1. 46.

(చ) కత్తి మొ త్రిప్పుటయందు.

వ. అసదృశంబులగు ముసలంబులు కర విసరుహంబుల విసవిసం ద్రిప్పి .. (అని 4. 76.)

(ఛ) నవ్వుటయందు

వ. విసవిస నగు మొగము మెఱుంగులు దశదిశలం బసలు కొలుప ... (భాగ 8. 286)

వ. వింతవింత వలపుగోలుపు పొలుపుగల కళావతీ విమలవదనకమలంబులఁ జేరంజని తదీయ నాసా చంపక ప్రసూనవాసనానిలంబు లొయ్యనం గొరయ వెఱచి యనమకుసుమరస విసరంబులు వెసమెసవి విసవిస నగుచు కామా 1 1 53.

(జ) నడచుటయందు.

క. అని పలికి కలికి యొయ్యారి, తనుసంతాపంబు వాపఁదలఁచి విసవిసన్, జనిజని విసరముఁ జిగురులు, నవలుం బుపొన్నల్ఁ దెచ్చి నైపుణి మెఱయన్. రాజ. 3. 107.

(ఝ) ఊఁదుటయందు.

ద్వి. వెసఁబుటంబులఁ బెట్టి విసవిస నూఁద వన నాథ. 5. 211. పా. 21 పం.

(ఞ) కోయుటయందు

గీ. .. చంపకానోకహం బెక్కి సొంపుమీఱు, కుసుమ విసరంబు విసవిసఁ గోయుచుండ . ధర్మ. 3 164.

విశే. (సం. విసరః) ప్రసరించునది, సాఁగునది

చ. వసుమతి వేయిపాదములవానికిఁ బుట్టిన ఛాయ పట్టికిన్, విసవిస గాదు కాలోకటి ... నైష 3. 72.

విసారము సం. వి. అ. పుం. 1. వ్యాపించుట, ప్రసరించుట. 2. ప్రాఁకుట, జరుగుట. 3. చేఁప.

వ. 1. కొయ్య 2 కలప

విసారి సం విశే (న్. తి న్.) 1 వ్యాపించునది. 2 ప్రాఁకునది, జరుగునది.

వి. న్. పుం. చేఁప

ఈ స్త్రీ వాతావరణము, వాయుమండలము

విసికించు స క్రి (√ విసుకు,) విసిగించు.

క పసగా శీతము పెట్టక, పసచేత నుపాయము నను బని గొను బంటున్, విసికింపక తగులబ్ధము, పొసఁగగ దశమాంశ మిచ్చి పుచ్చుఁగవల యున్ విజ్ఞా 2 37

విసిపలక వి. పరుండెడు పెద్దబల్ల

సీ పలక యనంగను ఫలకమౌ శయ్యార్థఫలక మొప్పును విసిపలక యనఁగ ... ఆం శా. 2 166

విసిమాలు అ క్రి (√ విసుకు) మిక్కిలి విసుగు

వ. విప్రవాటంబులఁ బ్రతిగేహంబును పరిభ్రమించి విసివి విసిమాలి వేసరి యారటఁ బొందిసొలసి జాఁకించి తూలి డూఁపటిలి ... భీమ 2. 101.

ఉ. మానక వేఁడివేఁడి విసిమాలుచు . ఘో. 4 (శ ర.)

విసుకు వి విసుగు, విసువు

ఆ అట్టు లేసియేసి యలపును విసుకును, వెఱఁగుఁ బొడమి రాచవేలుపు తేఁడు, సేయఁ దెలియ లేక చిన్నఁబోవుచు నిగి, యుడిగి మోమువంచి యూరకుండె. అచ్చ. రా. యు. 5 62.

జ విసికించు విసిమాలు.

విసుగు వి విసువు, నిర్వేదము, వేసరుట

గీ వింటఁ గొని వ్రేయవ్రేయఁగ విసుగుఁపుట్టె ... హర. 7. 81.

విసుఁగు అ క్రి వేసరు, విసువునొందు, నిర్వేదము నొందు.

పంచచామరము ఇసీ యిసీ మొగంబుచూడ కిల్లు వెల్వరించినన్, వెస న్విపింగి పోవు పిగ్గు పీనమంతలేదు నీ, దెసం బసత్ ఘటించె దేర త్రిమ్మరి మఱిట్లు వచ్చి సారె సారె నన్నుఁ గెర్లఁజేయరాక పొమ్మిఁకన్ విప్ర. 4. 58

(ఇచ్చట మాత్రము సబిందుకముగనున్నది)

విసుమానము వి (సం విస్మయః) ఆశ్చర్యము

క. అసమానదీప్తితోఁ న, వ్వసుధాధర మవుడు జాళువాకుందనపుం, బసిఁడి పెనురాశి యగుచున్, విసుమానమొనర్చె సిద్ధవిభువకు మిగులన్ పరమ. 1 182

http://teluguthesis.com/index.php

ద్వి విసుమాన మంది యవ్వేళ దేవేంద్రుఁ, డను
మాన భీతిచే నందంద నడఁకి ద్వి. పరమ
2. 51. పా

విశే ఆశ్చర్యకరము, వింతయైనది

ఉ. మానవకోటి నిట్టి విసుమానపుఁ బీనుఁగులైన
వారి నెందైనను గంటిమే . . భార విరా.
3 7.

క విసుమానమతని తేజో,రసపూరము ¯గనె
బ్రహ్మరంధ్రము మోవన్ కాశీ 4 178.

ఎగుడుదిగుడైనది.

సీ విసుమానములుగాఁగ, పసతోడఁ జెనవెట్టి
గెట్టెంబుగాఁ బ్రేవుఁ జుట్టినాఁడు మనుచ
4 73.

విసురూపము సం వి అ న వికృతరూపము, వికృతాకారము

ద్వి వసుధ నానాసస్యవతియై ఫలించు, విసు రూప
మగువాఁడు వెదకిన లేఁడు రం రా ఉ
133 పా. 23 వం

విసువాసము వి (సం విశ్వాసః) నమ్మకము (చూ విసువాసి)

విసువాసి విశే (విశ్వాసీ) నమ్మకముకలవాఁడు.

పీ విసువాసి యనఁగను వెలయు విశ్వాసి ... అం
భా 3. 10

విసువు=విసుగు అ క్రి నిర్వేదమొందు, వేసరి

సీ వనలిరో కౌరవుల్ విసువక వైరంబు, గావించు
పాపస్వభావు లెఱిఁగి, క్రందునఁ జంపిరో ...
(భార ఆది. 7 207.)

మ. . .కుసుమంబుల్ కబరీభరంబు చెవియాకుల్
మంగళాలంకృతుల్, విసు వొక్కింతయు లేక
దాల్పవలయున్నీవినిన్ ... కాశీ 272.

వి. నిర్వేదము

మ విసు వౌచున్నది కాలయాపనకు మువ్విళ్లా
రెడున్ భావముల్ ... (నైష 8. 52)

జ విసువుకొను.

విసువుకొను అ క్రి (విసువు+కొను) నిర్వేదము నొందు

గీ. సఖులు గావించు నుచితోపచారములకుఁ,
జెలులు ధైర్యంబు దెలిపెడు పల్కులకును,
మనసు గొలుపక హో దైవమా యటంచు,
విసువుకొనుచున్న న వ్వేలవెలఁదిఁ జూచి.
కవిరా 3 160

విసూచిక సం వి. ఆ స్త్రీ. విషూచి

విసూరణ సం. వి ఆ. స్త్రీ దుఃఖము

విసూరణము సం. వి. అ. న = విసూరణ

విసూరిత సం వి. ఆ స్త్రీ జ్వరము

విసూరితము సం. వి అ న పశ్చాత్తాపము, దుఃఖము

విసృజనము సం వి అ. న. విడుచుట (ఇది క్లేశ సాధ్యము)

క భూవర సస్యములను వి,స్ఫావిసృజన మొప్ప
దంద్రుడు చారిత్రవిదుల్ ... భార అను 4 88.

విసృతము సం విశే (అ అ అ) 1 వ్యాపించినది, విస్తీర్ణము 2 చాఁపఁబడినది, చాఁగినది. 3 పలుకఁబడినది, ఉచ్చరింపఁబడినది. (విల్యమ్సు.)

విసృత్వరము సం విశే (అ ఈ అ.) 1. వ్యాపించునది. 2. ప్రాఁకునది, ఇటునటుజరుగునది.

విసృమరము సం విశే (అ ఆ అ) ప్రాఁకునది, నెమ్మదిగా జరుగునది

విసృష్టము సం. విశే. (అ అ అ) 1. ప్రేరితము, ప్రసరింపఁ జేయఁబడినది 2. విడువఁబడినది, ప్రయోగింపఁబడినది (బాణాది) 3. సృజింపఁబడినది, నిర్మితము 4 స్రవింపఁజేయఁబడినది, కార్పఁబడినది 5, ప్రేషితము, పంపఁబడినది. 6 తొలఁగింపఁబడినది, ఉద్యోగాదులనుండి త్రోసిపుచ్చఁబడినది 7. దత్తము, ఈయఁబడినది 8 పరిత్యక్తము, విడిచిపెట్టఁబడినది.

విసృష్టి సం. వి ఇ స్త్రీ 1. చాఁచుట, ప్రసరింపఁ జేయుట 2. పరిత్యజించుట, విడిచి వైచుట. 3 ఈవి, దానము

విస్తర వి. భోజనముచేసెడియాకు

సీ నికట కాననభూములకు నేఁగి మఱ్ఱియాకులు
దెచ్చి విస్తరల్ గూర్చి కూర్చి శుక 4. 108.

విస్తరము సం వి అ పుం 1 విస్తరించుట, వ్యాపించుట, వ్యాప్తి. 2 వివరము, అతి సూక్ష్మ విషయములను దెలుపుట 3 బాహుళ్యము, ఆధిక్యము, శబ్దవైపుల్యము 4 సమూహము, మొత్తము. 5. పాన్పు, పడుక 6. ఆసనము, పీఁట, 7. ప్రేమతో బ్రతిమాలుట

http://teluguthesis.com/index.php

విస్తరి=విస్తర వి భోజనము చేసెడియాకు

క. అనుమాటలు చెవి నిడ కా, యన యిట్లని పలుకుఁ దన్మృగాక్షీమణితోఁ, జనువు మచుఁ ద్రోయ విస్తరి, చినిఁగెడు నన్నట్లు వలపు చెడ్డది సుమ్మీ. శుక. 2 475.

సీ. విస్తళ్లుగుట్టి కోవెలవంటి వాకిటఁ గసవూడ్చి ఉంటెల కాళ్లు పిసికి. (వేణు 4 41)

విస్తరించు నం స క్రి 1. సవిశేషముగ చెప్పు.

గీ. .. విస్తరింతు నైమిత్తిక విధులు మఱియు, నాదు వాక్యములెల్ల మనస్కరింపు. మా॰ ఖం 3, 170.

ఆ ... నిష్ఠ దాని యెడు నిరతిశయస, మాదరంబు గలదు నాదు చిత్తంబున, విను మతద్విధంబు విస్తరింతు. భార. శాం. 5. 21.

2 విస్తరిల్లఁ జేయు.

ఆ ... ఎంతకడిఁదియైన నిది యేను దీర్చి యీ, విప్రునకుఁ బ్రియంబు విస్తరింతు. భా॰ ఆది 6. 243.

విస్తరిల్లు(లు) నం. అ. క్రి 1 అతిశయించు, మిక్కుటమగు.

సీ. అప్సరోవనితల యాటలు విలసిల్లె వెనఁ బుష్పవర్షంబు విస్తరిల్లె మార్కం. 8. 163

ఆ ... వివిధతూర్య వేణు వీణారవంబును, విస్తరిల్లె విపుల విభవయుక్తి. భార ఆది 7 282.

2. వ్యాపించు.

గీ. ... ఆత్మబుద్ధి యనంగ నల్పాంతరము, వస్తువులు బుద్ధి యున్నింట విస్తరిలుటు. భార శాం. 5. 168.

3. ప్రసిద్ధినొందు.

ఆ. ఘనత నశ్వదానగజదానదీక్షాగు, రుండు నాఁగ నవని రూఢికెక్కె, నట్టి మేటి దాత యల్లారి యనమూర, విభుఁడు పాకనాఁట విస్తరిల్లె వి. 1 52

విస్తారము నం. వి అ. పుం 1. వ్యాపించుట, విస్తరించుట, విరివియగుట. 2 వైశాల్యము, వెడల్పు, 3 ఆధిక్యము, వైపుల్యము 4 వివరము, సూక్ష్మ విషయము. 5. వలయాకారవస్తువు మధ్య వ్యాసము 6. చిన్నచెట్టు, పొద. 7 లేఁతచిగురుతోనున్న కొమ్మ 8. శబ్దవిస్తృతి.

సీ తగువారిఁ గాంచి యత్యద్భుతంబగు భవజ్జనకు తెఱంగు విస్తారమొప్ప, జెప్పిన వారలు భార॰ అశ్వ 3 206

(విస్తరమనుట న్యాయ్యము)

విస్తారించు నం అ క్రి విరివిచెందించు, విస్తరిల్లఁ జేయు

శా నీరేజాంచితలోచనాయ హరయే నీలాంబుదాంగాయ మా, యారాత్రించర ఖండనాయ విభవే హర్యక్షవక్త్రాయ తా, ర్క్ష్యారూఢాయ యటంచు గూర్తురు నిరీహావిశ్వవిశ్రాంతి వి, స్తారింపన్ మనజస్తవంబులు గమున్ శార్దూలవిక్రీడితన్ (అప్పక. 4 243. పా)

విస్తీర్ణపర్ణము నం వి అ న మానకము, ఒకవిధమగు దుంపజాతి (వృ. వి)

విస్తీర్ణము నం విశే (అ ఆ అ) 1 వ్యాపించినది 2. వెడలుపైనది 3 విశాలము, విరివియైనది, పెద్దది

విస్తు వి 1. ఆశ్చర్యము 2 దుర్గంధము. (గ్రా., వా)

ద్వి. సాము సేయుచు మల్ల చఱచుచుఁ గోల, వేమారు చూచుచు విస్తు కంపెసఁగ, బనసలు చెప్పుచు బ్రమసి పొఱలుచును (శ. ర పా) పవనాథ 3 208 పా. 18. పం

విస్తృతము నం విశే (అ ఆ. అ) 1 వ్యాపించినది, విస్తరిల్లినది 2. వెడలుపయినది 3 పెద్దది, విశాలము, విరివియైనది 4 బహుళమైనది, సమృద్ధిగానున్నది, మెంపైనది.

విస్తృతి నం వి ఇ స్త్రీ 1 విస్తారము, విస్తరము, వ్యాపి. 2 వైశాల్యము, విరివి, ఆధిక్యము 3 గుండ్రని వస్తువుయొక్క చుట్టుకొలత

విస్పష్టము నం విశే (అ ఆ అ) 1. మిక్కిలి స్పష్టమైనది, విశదమైనది, బాగుగాఁ దెలిసినది 2 ప్రత్యక్షమైనది, అందరకుఁ దెలియవచ్చునది

విస్ఫారము నం వి అ పుం 1. కంపము, వణఁకు, అదరుట. 2. టంకారము, వింటినారి చప్పుడు, ధనుష్టంకారము

విస్ఫారితము నం. విశే (అ ఆ అ) 1 చలింపఁ జేయఁబడినది, కదలింపఁబడినది. 2 వణఁకినది, కంపమొందినది 3 టంకారము గలదిగాఁ జేయఁబడినది. 4 వ్యాపింపఁ జేయఁబడినది, పెద్దదిగాఁ జేయఁబడినది 5. స్పష్టపఱుపఁబడినది, ప్రత్యక్షపఱుపఁబడినది 6. స్పష్టమైనది, ప్రత్యక్షమైనది, విశదీకృతము.

విస్ఫురించు సం. అ. క్రి. ప్రకాశించు.
మాలిని. ... తేజో, విసరపిహితమూర్తుల్ విస్ఫురింప న్మునీంద్రా. (మార్కం. 1. 125)

విస్ఫురితము సం. విశే. (అ. ఆ. అ.) 1 అదరినది, వణకినది, కంపించినది. 2. ఉబ్బినది, పెద్దదైనది.

విస్ఫులింగము సం వి అ. పుం. 1. అగ్నికణము, మిడుగుఱు 2 ఒకవిధమైన విషము

విస్ఫూర్జథువు సం. వి. అ పుం. 1 అఱపు, గర్జనము, బొబ్బరింత. 2. పిడుగుచప్పుడు, వజ్రనిర్ఘోషము 3 పిడుగువలె హఠాత్తుగాఁ దటస్థమైన విషయము 4 తరంగముల ప్రోఁత, తరంగములపొంగు

విస్ఫూర్జితము సం వి. అ న 1. అఱపు, బొబ్బరింత. 2. దొర్లుట 3 ఫలితము, పర్యవసానము

విస్ఫోట సం వి. ఆ స్త్రీ 1 పొక్కు, మొటిమ, కురుపు. 2. మసూరిక, అమ్మవారి జబ్బు (మసూచికము)

విస్ఫోటము సం. వి అ. పుం. = విస్ఫోట.

విస్మయంగదము సం. విశే. (అ ఆ అ.) ఆశ్చర్యము గలిగించునది, అద్భుతపఱచునది

విస్మయపడు మి. అ. క్రి ఆశ్చర్యపడు
గీ మిన్న మిడుగుఱులై రెండు మెఱచుచున్న,
మెఱుఁగు లొక పుట్టలోనున్న నెఱిఁగ రేను,
బుట్ట త్రొప్పించి యా రెంటిపొడవుఁ గాన,
కుడిగి వచ్చితి విస్మయపడి మనమున థార.
ఆర 3 178.

విస్మయము సం. వి అ పుం 1. ఆశ్చర్యము, వింత. 2 అద్భుతరసము (నవరసములలో నొకటి.) 3. గర్వము 4. సంశయము

విస్మయముపడు = విస్మయపడు అ. క్రి. ఆశ్చర్యపడు.
చ. ... ప, మనయము విస్మయంబుపడు నంతటి
లోఁ దిగిచెన్నరేంద్ర శల్లవ విఱుగంగ ...
హరి పూ 8. 46

విస్మయాకులుఁడు సం విశే (అ అ అ) ఆశ్చర్యము నొందినవాఁడు
ఇట్లే విస్మయావిష్టుఁడు, విస్మయాన్వితుఁడు.

విస్మరణము సం వి అ. న. మఱచుట, మఱపు, విస్మృతి.

విస్మాపనము సం విశే (అ.న.అ) అద్భుతపఱచునది.
వి. అ పుం 1. మాయ, మోసము, వంచన.
న 1. ఆశ్చర్యము గలిగించుట. 2. అద్భుతవస్తువు.

విస్మాపనుఁడు సం. వి అ పుం మన్మథుఁడు.

విస్మితము సం. విశే (అ ఆ అ) 1. ఆశ్చర్యపడినది, అద్భుతపడినది. 2. తత్తరపడినది. 3. గర్వించినది గర్వపడినది

విస్మితి సం వి ఇ. స్త్రీ. ఆశ్చర్యము, అద్భుతము

విస్మృతము సం విశే (అ ఆ అ) మఱవఁబడినది,

విస్మృతి సం వి ఇ స్త్రీ. మఱపు, విస్మరణము.

విస్మేరము సం. విశే. (అ. ఆ అ.) ఆశ్చర్యపడినది, అద్భుతపడినది.

విస్రంభము సం వి అ పుం 1 విశ్వాసము, నమ్మిక. 2 పరిచయము, చనవు.

విస్రంస సం వి ఆ స్త్రీ 1 పడిపోవుట, పతనము. 2. స్రవించుట, కాఱుట 3 దుర్బలత, అశక్తి, బలములేమి.

విస్రంసనము సం విశే (అ. ఆ అ) 1 పడఁగొట్టునది, రాల్చునది 2. వదులుచేయునది, సడలించునది
వి అ న. 1 పతనము, పడుట. 2. స్రవించుట, కాఱుట 3. వదులు చేయుట, సడలించుట. 4. విరేచనకారియగు మందు, భేదిమందు.

విస్రంసము సం. వి అ పుం = విస్రంస.

విస్రగ్రంథి సం వి. ఇ పుం. హరిదళము.

విస్రబ్ధము సం. విశే. (అ ఆ. అ) 1. నమ్మినది, విశ్వసించినది 2. పరిచయముగలది, చనవుగలది.

విస్రము సం వి. అ. న 1 పచ్చిమాంసపు వాసన. 2. పచ్చివాసన 3 కమురుకంపు. (వాచ.)

విస్రవము సం. వి అ పుం స్రవించుట, కాఱుట.

విస్రస సం వి అ స్త్రీ. 1 దౌర్బల్యము, అశక్తి, ఓపికలేమి. 2 ముదిమి, ముసలితనము

విస్రస్తము సం విశే (అ అ అ.) 1 సడలినది, వదులయినది 2 దుర్బలము, దార్ఢ్యము లేనిది.

విస్రావణము సం. వి. అ న 1 రక్తముకాఱుట. 2 కాఱుట, బొట్టులుబొట్టులుగాఁ బడుట. 3 బట్టీనుండి దింపఁబడిన యొకవిధమగుమద్యము.

విస్రావము సం. వి. అ. పుం. = విస్రవము.

http://teluguthesis.com/index.php

విస్రుతి సం. వి. ఇ. స్త్రీ. కారుట, స్రవించుట. బొట్లుబొట్లుగాఁబడుట.

విస్వరము సం. విణ. (అ. ఆ. అ.) పొసఁగనిది, సరిపడనిది.

విస్పందు వి. మల్లబంధవిశేషము.

వ. విష్ణుచక్రంబును రామబాణంబును నాగబంధంబును దొలఁకరి మెఱుఁగును వల్లిమత్తును విస్పందను మాత్స్యాకర్షణంబును బకఖండనంబును నురిత్రాఁడును లోవిత్తరియు వెలివిత్తరియు పర్యాంకికంబులును మొదలుగాఁగల పదిరెండు గాయమానంబులు. ప్రబంధ. 1. 78.

వ. నాగబంధంబును దొలఁకరి మెఱుఁగును విస్పందు నురిత్రాఁడును ... మల్లుపు. 68.

విహంగమ సం. వి. అ. స్త్రీ. కావడిబద్ద

విహంగమము సం. వి. అ. పుం. పక్షి, పిట్ట

విహంగము సం. వి. అ. పుం. 1. పక్షి, పిట్ట. 2. మేఘము, మబ్బు. 3. బాణము, అమ్ము 4. (సూర్యాది) గ్రహము.

విహంగముఁడు సం. వి. అ. పుం. సూర్యుఁడు

విహంగిక సం. వి. ఆ. స్త్రీ. కావడిబద్ద

విహగము సం. వి. అ. పుం. 1. పక్షి 2 మేఘము, మబ్బు. 3. బాణము 4 (సూర్యాది) గ్రహము

విహగరాజు సం. వి. అ. పుం. గరుత్మంతుఁడు, గరుడి.

విహగుఁడు సం. వి. అ. పుం. 1. సూర్యుఁడు 2 చంద్రుఁడు.

విహగేంద్రుఁడు సం. వి. అ. పుం. గరుత్మంతుఁడు, పక్షిరాజు.

పర్యా. విహగేశ్వరుఁడు.

విహతము సం. విణ. (అ. ఆ. అ.) 1 చంపఁబడినది, కొట్టఁబడినది. 2 గాయపఱుపఁబడినది. 3 ఎదిరింపఁబడినది, అడ్డుపెట్టఁబడినది.

వి. అ. పుం. జైనదేవాలయము

విహతి సం. వి. ఇ. పుం. మిత్రము, సహాయుఁడు. (విల్యమ్సు).

స్త్రీ. 1. చంపుట, కొట్టుట 2. దెబ్బ. హతి. 3. భంగము, తప్పుట. 4 ఓడుట, అపజయము.

విహననము సం. వి. అ. న. 1. చంపుట, కొట్టుట. 2 హానిచేయుట, అపాయము చేయుట 3. అడ్డంకి, విఘాతము 4 వింటి పంటి దూదేకునట్టి పనిముట్టు.

విహరణము సం. వి. అ. న. 1 నివారించుట, తొలఁగించుట. 2 చల్లగాలిలోఁ దిరుగుట, షికారు చేయుట, వినోద సంచారము. 3. వినోదము, వేడుక.

విహరము సం. వి. అ. పుం. 1 తీసివేయుట, తొలఁగించుట 2 విడిపోవుట, కూడికలేమి. 3 మార్పు.

విహరించు సం. అ. క్రి. స్వేచ్ఛగా సంచరించు.

క... విప్రవరుఁడు మునిజనములు పూజనము లొనరింప ఖేచరు లనుమోదింప విహరించె నప్రతిహతుఁడై. భా. శాం. 5. 381

వ. ... అపూర్వ కావ్యరచనా కుతూహలమధువిహారంబు విహరించుచున్న సమయంబున ... మార్కం. 1. 11.

స. క్రి. ప్రణయించు, ప్రజ్వలింపఁజేయు

క. విను గార్హపత్యమును న, య్యనలము విహరింపఁబడి. (భార. ఆది 4. 86)

సీ. అగ్నిహోత్రమునకు నగ్నులు విహరింపు మని పంచి యతిమేచనార్థ మరుగ. భార. ఆది. 1 123

విహర్త సం. విణ. (ఋ. స్త్రీ. ఋ) 1. విహరించువాఁడు, వినోద సంచారము చేయువాఁడు 2. అపహరించువాఁడు, దొంగిలించువాఁడు.

వి. ఋ. పుం. దొంగ, తస్కరుఁడు.

విహసనము సం. వి. అ. న. చిఱునవ్వు, మందహాసము.

విహసించు సం. స. క్రి. నవ్వు, ఎగతాళిచేయు

సీ. హరినైన గంగాలహరినైన విహసించు ... కృ. శకుం. 1 5.

విహసితము సం. వి. అ. న. = విహసనము

విహస్తుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. చేతులు లేనివాఁడు. 2 చేయూఁత (సహాయము) లేనివాఁడు. 3. వ్యాకులుఁడు, కలఁతనొందినవాఁడు 4 అశక్తుఁడు, అసమర్థుఁడు 5 చదువరి, విద్యావంతుఁడు

విహాపితము సం. విణ. (అ. ఆ. అ.) 1 విడిపింపఁబడినది 2 బలాత్కారమున విడిచిపెట్టింపఁబడినది.

వి. అ. న. ఈవి, దానము.

http://teluguthesis.com/index.php

విహాయసము సం. వి స్. పుం, న, అ. పుం ఆకాశము.

పుం పక్షి.

విహాయితము సం వి అ న. ఈవి, దానము (శ ర)

విహారగృహము సం వి అ న. క్రీడామందిరము, లీలాగృహము

విహారదాసి సం. వి. ఈ స్త్రీ బ్రహ్మచారిణి, సన్న్యాసిని.

విహారము సం వి అ పుం 1 తీసివేయుట, తొలఁగించుట, నివారించుట. 2 వేడుకగాఁ దిరుగుట, వినోదసంచారము 3 ఆట, క్రీడ, వినోదము. 4 చేయికాలు మొదలగువాని కదలిక 5. ఉద్యానవనము. 6 స్కంధము, మూపు 7. బౌద్ధదేవాలయము, మఠము 8. దేవళము, గుడి 9 వర్ణముల యుచ్చారణ స్థానములను బాగుగా విప్పుట, పలుకుటకై చక్కఁగాఁ దెఱచుట 10. విస్తరింపఁ జేయుట, విప్పుట 11. ఇంద్రుని ప్రాసాదము, వైజయంతము. 12 ప్రాసాదము, రాజగృహము. 13. ఒకజాతి పక్షి.

విహారి సం విశ (న్ ణీ న్) 1 విహరించునది, వినోదించునది. 2 వ్యాపించునది 3. మిక్కిలి చక్కనిది.

విహారిక సం. వి. ఆ స్త్రీ. సన్న్యాసుల మఠము

విహాసము సం వి. అ పుం. = విహసనము.

విహితము సం విశ (అ ఆ అ) 1. చేయఁబడినది, ఆచరింపఁబడినది 2. ఏర్పఱుపఁబడినది, స్థిరపఱుపఁబడినది. 3. విధింపఁబడినది, శాసింపఁబడినది, ఆజ్ఞాపింపఁబడినది 4. కూర్పఁబడినది, నిర్మింపఁబడినది. 5. ఉంచఁబడినది. 6 సంపన్నము, సహితము, కూడినది. 7 చేయ నర్హమైనది. 8. పంచిపెట్టఁబడినది.

వి అ. న. ఆజ్ఞ, శాసనము.

విహితి సం వి. ఇ స్త్రీ 1. చేయుట, ఆచరించుట. 2 ఏర్పాటు.

విహితుఁడు వి స్నేహితుఁడు.

గీ. ఎట్టకేలకు విహితుల యిండ్ల కేఁగి, వెలిమెఁదా
నూరకుండుట పెద్దతనము, గలదె యడుగుట
కంటె బలులుకదనము, యాచనాంతం హి గౌర
వమ్మన వధూటి (కుచేల 1 107)

విహీనము సం విశ (అ ఆ అ) 1 విడువఁబడినది, త్యజింపఁబడినది, త్యక్తము 2. శూన్యమైనది. 3. అధమము, తక్కువది.

విహృతము సం విశ (అ ఆ అ) 1 క్రీడించినది విహరించినది, ఆడినది. 2 వ్యాపించినది

" వి అ న 1. స్త్రీల శృంగారచేష్టావిశేషము. 2 ఆట, క్రీడ

విహృతి సం వి ఇ స్త్రీ.1 నివారణము, తీసివైచుట. 2. ఆట, వినోదము. 3 వ్యాప్తి, వ్యాపనము

విహేతకుఁడు సం వి అ పుం 1 హానిచేయు మనుష్యుఁడు అపాయము కలిగించువాఁడు, తిట్టెడు పురుషుఁడు.

విహేతనము సం. వి అ న 1 హానిచేయుట, అపాయముకలిగించుట 2 నూఱుట, పొడిచేయుట. 3 బాధపెట్టుట. 4 నొప్పి, బాధ, దుఃఖము.

విహేరము సం వి అ పుం 1 గాయము, హాని. 2 బాధపెట్టుట, హింసించుట

విహ్వలపడు మి అ క్రి భయాదులచేత అవయవముల స్వాధీనత తప్పు.

చ . . భూపతి వేల్ర్వాల వి,హ్వలపడఁబోక
కైక గురు నానతిఁ జేకొనుమయ్య రాఘవా.

క అన దండమిడి తదాజ్ఞన్, ననదండగలిన్ శిరం
బునన్ దాల్చి ధరా,వనమునకై రఘువీరుఁడు...
చంపూరా 4 35.

విహ్వలము సం విశ (అ. అ. అ.) ద్రవరూపమైనది, కరఁగినది.

విహ్వలించు సం. అ క్రి 1. క్షోభించు, వ్యాకులపడు.

వ దాన న వ్వేధ విహ్వలించి . .

గీ అధికవిస్వరంబైన యయ్యార్త నాద,మునకు
మందలోపలఁగల జనములెల్ల, మేలుకని రట
మున్న యబ్బాలు నేడుప, విని యశోదయు
మేల్కని విహ్వలించి. హరి పూ 5 152

2 అలయు, అవయవములు స్వాధీనముతప్పు.

గీ . మఱియు నాభామ భాను, వేడిమికి నోర్వ
కెంతయు విహ్వలించి మార్కం 5. 390,

http://teluguthesis.com/index.php

విహ్వలుఁడు సం. విణ (● ● ●.) 1 క్షోభపడిన వాఁడు, వ్యాకులపడినవాఁడు 2 భయపడిన వాఁడు, 3. స్మృతితప్పినవాఁడు 4 బాధనొందిన వాఁడు, దుఃఖపడినవాఁడు 5 అధైర్యపడిన వాఁడు

వీ

వీంఖ సం. వి ఆ. స్త్రీ 1 గతి. 2 ఒక అశ్వగతి విశేషము. 3. నృత్యము 4 కూడిక, కూడలి.

వీంగు=వీఁగు అ క్రి 1 విజృంభించు

ఉ వీంగు నపార సత్త్వగుణ విస్ఫురణం బరమేశ్వరోరుణా, మాంగమువందు మున్నదయమై ... కు సం. 1. 4.

2 ఉత్సహించు.

ద్వి చాంగుభళా యను శబ్దముల్ మ్రోయ, వీంగుచుఁ బుగజనుల్ విక్రాంతులుగను పండితా మహిమ 2 95. పా

వీఁక వి (√ వీఁగు) 1 ఉత్సాహము, పూనిక.

ఉ. ఆఁకలి నీరువట్టు శ్రమ మంగవిపాటన మాత్రి జాత్రి విన్, సోఁకకయుండ విద్యలొగి సొంపుగ నీ కుపదేశమిచ్చెదన్, దేఁకువ వారిపూరమున దిగ్గన శుద్ధియొనర్చి రమ్మనన్, వీఁక రఘూద్వహుండును బవిత్రజలంబుల వార్చి వచ్చినన్ (భా రా. బాల 212.)

శా... భోజనోత్తరమునం దాస్థానమై యుండి యజ్ఞాఁకంబెట్టక చెప్పెద సకలవృత్తాంతంబు ముం దేటగా, వీఁకన్... కాశీ. 7 178

2. పరాక్రమము

సీ. వీఁకతోఁ గదుఁబూచు మ్రాఁకుల విఱుపును వల్మీకమాత్ర పర్వతము నెత్తి .భార. సభా 2 41.

క. తాఁకినఁ బొగడం దగియెదు, వీఁకం బవిద్రోణు బాణవృతుఁ జేయ ...భార ద్రోణ 1 201.

సీ వీఁకతోడ విరాటవీరఖేటనమున ధీరుఁ బ్రబలుఁ బ దైతేయుఁ జంపె... ఉ హ 1. 8.

3. బలము.

సీ కోరిఫలార్థులై వారల యెక్కిన మ్రాఁకుల మొదళుల వీఁకఁ బట్టి, వడిఁ గదల్చు ... భార ఆది 5 166

4 గర్వము

ఉ బువ్వమ మ్రోఁతతో నెదురెఱుంగని వీఁకఁ బరాక్రమించుచో, న వ్విహగంబు తద్ఘనతరారుణ దారుణ నేత్రరోచులన్, నివ్వెఱగంది కాల్కొనఁగ నేరక మేదినిఁగూలె... భోజరా. 8 200

ఉ పూపమిటారి చన్నుఁగవ పోఁకల వీఁకలఁ జౌకసేయు ... దశా 7 213

5 సాహసము

క. .. జ్యాకలితశరాసనుఁడై, వీఁకను సైనికులఁ దిట్ట విభుతో వనిచెన్ మనుచ 4. 62.

6. విజృంభణము, వ్యాప్తి.

మ పద్మాకరం బంచుఁ ద,త్కమలామోద సుగంధిమారుతము వీఁకన్ మున్నెఱింగించినన్ భార ఆది 6 172

తే మతకరిమెకంబు చేకొని మరులువట్టి, ధరణిఁ బోవోమిన త్రిశంకు తనయుతులము, వాఁడగుట వీఁక నాచేత నేఁడు రాముఁ, డంతిఁ గోల్పోవ మారీచు మృగ మొనర్తు చంపూరా 5 57

చ మొకరిపిసాళి తుమ్మెదల మూఁకకు గందపు గాలి రాకకున్, మకరపతాకు డాకకును మామిడి మోఁకకు చంద్రు రాకకున్, పికముల వీఁకకున్ సిరులఁ జేర్చిన యామిని యూఁచు నూఁకకున్ .. రుక్మాం 3 154

7. ఔదార్యము

ఆ రాకురాకు మనెడి రట్టడితనములు, పోకుపోకు మనెడి పొగరుపగలు, పొడువుపొడువు మనెడి కెడిదంపుబీరముల్ విడువువిడువు మనెడి వీఁక లనఁగ (విజ వి 3 150)

8 ఔన్నత్యము.

శా గర్వోద్రిక్తతరంగ సంఘముల వీఁకన్ బుష్కరిణ్యాపగా, వార్వేణుల్ దవయుత్తరంపుఁ దెసఁ బర్వంగా .. పాండు. 5. 31

సీ తిలకించు భామల బలుచింతయును బోలె విస్తీర్ణమై యొప్పు వీఁకఁదనర ... శశాం. 2 61.

9. వంగుట.

http://teluguthesis.com/index.php

వ భాగంబులవలన వీఁకలుగల కోరకావళ్లు మోచు
కొని మొండొరులతోడం బంతంబు లాడుచు
వి పు 7 147

10 విహారము.

రగడ లేమ లేమరువములు నీకవలీల లీలల
వీఁకలో జన ... వసు 3 149

11 దైన్యము

శా అనయంబున్ శమవంతుఁడై వినుత శిష్టాచార
మార్గంబులన్, గను పుణ్యాత్ముఁడు దుర్గతు
ల్గడచి ప్రజ్ఞాహారశ్య సంరూఢుఁడై, కనుచుం
డుం బటుమోహపంక జలమగ్నంబైన లోకంబు
వీఁక నధోభాగమునందు డింది కడుదుఃఖం
బొందఁగా నవ్వుచున్ భార. అర 5 60

12 యుద్ధమునుండి పాఱుట

క. కలనైన వీఁకెఱుంగక, కలనైన న్నెఱయు
పెంపుగల ముక్కంటీ యయా 1 128
(శ ర. పా వీఁగెఱుంగక, ముద్రి పా.)

13 సామ్యము

చ ... పరుల వీఁకను మండియు మిత్రభావమున్,
బొరయుటయున్ సుహృజ్జనుల పోలికగల్గియు
శత్రుభాగుణస్ఫురణ మొకప్డు చంపుటయుఁ
జాతుముగాదె ధరిత్రి నెల్లెడన్ (భార శాం
3 227)
(శ ర పా. అరులు వీరవ, ముద్రి పా)

14 ప్రభావము

శా సోఁకన్ వచ్చు శిలీముఖంబుల నడంచున్ రాజ
హంసాళి న, ట్టాఁకం బెట్టు ననంత రత్నరుచి
సోనాడుం దపశ్శ్రీలకున్, బ్రేఁకంబై వెల
యున్ ఘనోదయముచే విపారు ని పద్మ
ముల్, వీఁకం జిత్రచరిత్ర పాత్రములుగా వే
భాత్రి నూహింపఁగాన్ వసు. 5 100

15 విధము

గీ ఉల్లు బూఁచిన యేపున మల్లివిరుల, వీఁకవెలి
దమ్మి ఈకులజోఁక నిండఁ, బండువెన్నెలలెల్ల
యఖండ రుచులఁ,గంజజాతాండ ఖండంబుఁ
గలయఁ బర్వె ఘటికా 2 145

గీ తోఁక ద్రొక్కిన భుజగేంద్రు వీఁక సటలు,
గుదిచి పెటికిన సింగంబుకోధముమాడ్కిఁ, దండ
తాడవకుపితోగ్రపుండరీక, భంగిఁ గృష్ణుండు
రోషించి పలికెనిట్లు చిత్రభా 6 165

విశ పొడుగయినది

ద్వి .. వీఁకకాళ్లను నడ్డి వీఁపును దనర ...బస
పు 3 1117

వీఁకఁదనంబు వి (వీఁక+తనము), ఉత్సాహము.

శా ... వీఁకఁదనంబుతోన పదశబ్దం బల్లబుట్టించి
నన్ దశకు. 7 106

వీఁకవిల్లు వి ఒకవిధమైన విల్లు.

గీ గసగసలు వీఁకవిండ్లు పోగ చిలుకలును, సింగ
ములు పులిపిల్లలు జింక లేడు,గములు మానిసి
కోఁతులు కాఱుపోఁతు, లేడికదుపులు పులి
జుమ్ము పాడిపసులు. ప్రబంధ 35.

వీఁగఁబాఱు అ. క్రి. (వీఁగన్+పాఱు, స్వార్థమున)
యుద్ధమునుండి పాఱు.

క నిజబలము వీఁగఁబాఱిన, భుజబల మలరఁగ
విదర్భభూవరుఁడు మహాగజమబ్జినిఁ జొచ్చిన
గతి, విజిగీష విదేహసైన్యవితతిఁ గలంచెన్.
విక్ర. 4 100

చ విను పలుమాటలేల యల వేలుపుమూఁకల
లోన నేనియున్, వెనుకకు వీఁగఁబాఱ కొక
వీరుఁడు పైఁ బఁగలాఁడె యల్కచూ, పినకులఁ
డించుకంత నమపేక్షిత సంగరకేళినైయె నిగ్గు
డ్చిన బటుఘోరసాయక విజృంభణ మమ్యాం
గోర్వ నెట్లగున్. రాఘవ 4 89.

వీఁగారు అ క్రి (వీఁగు+అరు, స్వార్థమున) నిక్కు.

సీ వీఁగారు చనుఁగవ క్రేఁగునఁ గౌఁ దీఁగవడు
వసివాళులు వాడుచుండు ... కు సం. 8 9.

వీఁగు అ. క్రి (క్రి వీగు త. వింగు.) 1 ఉత్స
హించు

సీ. ఎల్లవిభాగించి యిచ్చినం దమతమసృత్తుల
నుండక వీఁగి పాండు, ధృతరాష్ట్రు నంద
నుల్ .. భార. ఆది 8 5.

శా. ఏ కాంతామణియందు వీఁగి కనెనో
యేకాంతుఁ డీకాంతునిన్ ... భాగ 10.
ఉ. 30

2 నిక్కు

http://teluguthesis.com/index.php

గీ. ఒక్కసతి వెలికిఁ గయాఁద నొప్పెఁ గురులు,
వీఁగు చన్నులు వలరాచ వేఁటకాఁడు, కోక
ముఁ బట్ట నొద్దు వాగులు వాని, డాకొనంగ
బెట్టు దీము పిట్టలు వనంగ వరాహ. 3 105

గీ హస్తముల వీఁగు చనుదోయి యడఁచి
కొనుచు . హం. 3 92

ఉ ... దిని లతా తము న్పరుల్గా రచియించి
నించుఁ గుతుకంబున వీఁగు మెఱుఁగు క్రొవ్వె
దన్ పారి 4 8

3 యుద్ధమునుండి పాఱు.

ఉ . . సమరభీతి జనించి యతండు దాళఁగాఁ,
జాలక వీఁగిపోయిన నిశాచరులార్చిరి సంభ్ర
మంబునన్ ఉ రా 8 51

మ తమి మందేహులతోడఁ బోరి యినుఁడంతన్
వీఁగి తన్ జేర న,స్తమహీభృన్మణి వెన్కవేసి
కొని మిత్త్రప్రేమ నిక్తప్రవాహంబుగా, బోర
ననంగ ... (పారంగ 2 158)

సీ ముట్టెడి దుర్గమున విఱుగుటయును వీఁగి పిఱు
దఁ జేరినవారిఁ జెఱుచుటయును అచ్చ రా
కాల. 45

4. భయపడిపాఱు.

(వేఁగుఁజుక్క) సీ సకుటుంబముగ వీఁగి చరమ
శైలముఁ జేరు తుహినాంశు దిమురారుదోఁ
యవంగ . మనుచ. 3 54

గీ. వచ్చి శిబ్బెలఁ గూల్చునో వానివలన, వీఁగి
యేఁగున్ ... నీలా. 74

సీ. వెన్నాడి తత్సేన వీఁగఁదోలుటకును బృథుశక్తి
మున మఱ్ఱు పెన్నపాడి ... రామ 269.

5. చలించు

మ. ... హాగ్గజంబు లదిరెన్ సర్వాన్వయేశుఁడు
ని,ట్టలమై కూర్మవాక వీఁగెఁ గూర్మపతి వ్రీడం
బొందె .. (శా. రా య 152)

మ. . ఖరగోత్ర బ్రహ్మాస్త్రమున్, ఘటి
యించెన్ దనవింట మింటగల మూఁకల్వీఁగె
నూఁగెన్ సముత్కటశైలంబులు . దశా
8. 110

ఆ ఘోరశిలావృష్టి గురియించె నొడలు వీఁగించి
యతఁడు ... (కళా. 6 68)

6 తొలఁగు, అపసరిల్లు

* లేచి నీల్గుచు జారసాఁచెనేనియుఁ జక్రవాకాచ
లేంద్ర మవ్వలకి వీఁగు ఉ రా 2. 196

7 వెనుదీయు

మ పని గానేర దటంచుఁ బూనక వెఱం బ్రాపింతు
రెంతే జడుల్, పనికిన్ మేకొని విఘ్నలేశము
జనింపన్ మధ్యముల్ వీఁగి యంతనె చాలింతు
రనేక విఘ్నతతు లుత్పన్నంబులైనన్ ఘనుల్,
పని సాధింతురు . మల్ల నీతిశ 72

8 ఒదిగియుండు.

ఉ ఓహరిసాహరిం బ్రథమ మొల్కడుధారలగాడ్పు
లేటవాల్గా హతి నీడ్చి వీఁగు బ్రజలం గలఁ
పన్ ... ఆము 4 93.

9. శిథిలమగు

సీ దంట గుడారు క్రిందటి వెల్లువల నీరు ప్రాయి
వీఁగఁగొట్టిన పూట నిక్కు రా వి. 2 69.

10. ప్రసిద్ధికెక్కు.

ద్వి. బవపగీతలకాప్రభాసవేల్లిత న,రసమనఃకలప
కరాజితుం డన గ, వీఁగుచుఁ జేటలవేమయ్య
భువిని, దాఁ గాక మఱియు మేదరులు గొంద
ఱకు . పండితా పురా 162.

11 విసరు, వీచు

సీ లలితంపు మెట్లఁగేళాకూళి కవ్వల, జలయంత్ర
ముల వీఁగు చలువగాడ్పు. కువల. 4 144.

స క్రి. విడుచు.

గొడ్డువీఁగు = గొడ్రాలితనము విడుచు

ఆ వె గొడ్డువీఁగి కనియెఁ గొడుకు నెంతయు
మూర్తిమంతు నెలఁతలందు మహితభాగ్య,
యొక్కతియ యశోద యుర్విపై ననుచు .
హరి పూ 5 165

గీ. . ఎన్నఁడైన రేండ్లనైన నాఱేండ్లనైన, బిడ్డలను
గంద్రు కన్నియల్ గొడ్డువీఁగి దశా 10.107.

సీ కని ప్రాచి గొడ్డువీఁగంగ రత్నమువంటి పుత్త్రి
సంతానంబు పుట్టె ననఁగ రామా 2 106.

వీఁడు సం (క. ఇవమ త ఇదన్.) ఈ అనుశబ్దమునకు
మహదర్థక ప్రథమైకవచనము) ఈ పురుషుఁడు,
బ. వీరు, వీరలు, వీండ్రు

http://teluguthesis.com/index.php

గీ వీఁడె కృతహస్తుఁ డఖిలాస్త్రవిద్యలందు ... భార ఆది 6 18

శా. తండ్రీ సారెకు నువ్వు నాగ్రహముమీఁదం గన్నదే గాలిగా గుండ్రాలంగొని డాయగాక యిది నాకుం దల్లియే యెన్నఁడున్, వీండ్రం జూచిన జాడ నన్ను యమునన్ వీక్షింపదు ... వరాహ 5 93.

చ అమ్మహాపురుషునిపాలికిం బతులువోఁ బంగ వీరలతోన యేను జెచ్చెరఁ జని ... భార ఉద్యో 3 112.

వీరువారనక = వీరును వారును అనకుండగా

ద్వి ధారుణీప్రజలకు దయ దప్పఁజేసి, వీరు వారన కతి విశ్రుతకీర్తి, సముచితుఁడై ధర్మ చరితంబుఁ బూని రం రా బాల 83 పా. 7 పం

వీఁడుగో అవ్య (వీఁడు+గో.) 1 ఎదుటనున్న పురుషుని నిర్దేశించుటయం దుపయోగింపఁబడును

ఉ. ... ఉపేంద్రుని ముందటఁబెట్టి వీఁడుగో గుట్టుపుదొంగ చిక్కె నిమకొన్న ప్రతిజ్ఞ ఫలించె నావుడున్ ... జై. భా 3 114

("వీఁడిగో" శ ర పా)

చూ. ఇగో = ఇదిగో (శ ర)

2 నిశ్చయముగ నితఁడే యను నర్థమిచ్చును

చ విరులశరంబులుం జెఱకువిల్లును బూనఁడుగాని వీఁడుగో, మరుఁడు మరాళయానలకు మానవతీ వచనంబులకు పల్లవాధరలకు బెల్లు దింక... పి శకుం. 2 92.

వీకము సం వి అ పుం 1 గాలి 2 పక్షి 3 మనస్సు.

వీకాశము సం వి అ పుం 1 ఏకాంతస్థలము, విజన ప్రదేశము 2. ప్రకాశము, దీప్తి.

వీకు 1. పరాక్రమము

ఉ. .... ఆతత మత్స్యయంత్రమున్, వీకున వట్టు లేసిన సువిక్రము నాతఁడు గోరుఁ జూడఁగన్. భార ఆది. 7. 228

ఉ. ... వీకునఁ దాఁకియుఁ బోరి రాజిదే,వాసుర వీరు లార్వ సమమై విషమాక్షుఁడు గుంజరాక్షుఁడున్. కు. సం. 12, 796.

2. ఉత్సాహము, పూనిక.

ఉ వీకున నశ్వమేధములు వేయు నరించిన ధర్మశీలుఁ డిక్ష్వాకుకులోత్తముఁడు ఘనవంతుఁ డనంత యశుం డవార్యవీర్యుఁ డుత్తముండు యవనాశ్వుఁడు భా ఆ [illegible]. 200

క ఆ కపిరాల్ప ఫలంబులు, వీకున గొనివచ్చి యిచ్చి విమలాబ్జముఖి, యీకానలలో మృగములనేకంబులు గలవు మనకు వేలాతడయిన్. భోజరా 6. 242

3. ఔద్ధత్యము, గర్వము

సీ. అంతఃపు ఇతతి కాటపట్టనఁజాలు విసయ సమూహంబు వీకు పఱచి కు సం. 12 833

సీ ... ఉగ్ర. ఆ యోధవరులు గుని రురువడి శస్త్రాస్త్రవృష్టి నమర్పయులు వీకుదఱఁక ... కు స 12. 808.

వ. నాఁడునాఁటికిన్ బాటించి వేఁటకాండ్రదరి తొంగి మేపు మేపుల చమత్కారంబుల వికార్కరించి వీకునన్ దిరిగితిరిగి యీఁక దీర్చుకొను నవియును. (మనచ. 4 27.)

వీక్ష సం వి ఆ స్త్రీ. చూచుట, నిదానించి చూచుట.

వీక్షణ సం వి ఆ స్త్రీ చూచుట, చూపు, దృష్టి

వీక్షణము సం వి అ న 1 చూచుట, చూపు, దృష్టి. 2. కన్ను, నేత్రము.

వీక్షము సం వి అ. న. 1. దృశ్యపదార్థము, చూడఁబడువస్తువు 2 ఆశ్చర్యము, అద్భుతము.

పుం. చూచుట, నిదానించి చూచుట

వీక్షించు సం స. క్రి చూచు, కనుఁగొను.

గీ పక్షపక్షంబు వీక్షించి రాక్షసుండు గిట్టుఖడ్గంబు వైచిన బిట్టు నెగసి . మార్కం 1 88.

ద్వి. అఖలశాస్త్రంబుల నయోగ్యగిచంద్రు, ముఖమున ప్రవిడామోదవాక్యముల, రాశిల్ల వీక్షింప రమణయై ... తముదామె చెలఁగి నర్తన మాడఁదొడఁగె ద్వి పరమ 3 184,పా

వీక్షితము సం వి అ న. చూపు, దృష్టి.

వీక్ష్యము సం. విశే. (అ ఆ. అ.) 1. చూడఁదగినది. 2. ప్రత్యక్షము, కనఁబడునది.

వి అ. పుం గుఱ్ఱము.

న 1. శ్లాఘ్యపదార్థము. 2. ఆశ్చర్యము, వింత.

వీక్ష్యుఁడు సం. వి అ. పుం. నటుఁడు, నర్తకుఁడు.

http://teluguthesis.com/index.php

వీచి సం. వి. ఈ. పుం., ఈ., ఈ. స్త్రీ. 1 తరంగము 2. అనాలోచనము (ఆ. ని.) 3 సుఖము 4. అవకాశము, విశ్రాంతి, తెఱపి 5 కిరణము 6. కొంచము, కొద్ది.

వీచీమాలి సం. వి. న్. పుం. సముద్రము

వీచు అ. క్రి. 1 (గాలి) విసరు, ప్రసరించు

మ. వివిధామోదవిమిశ్రితానిల మొగిన్ వీచెన్ .. ఉర్వీంగౌరి జన్మించినన్ కు. స. 3 273

ఉ. ... వీచెంగలశాబ్ధిమీఁగడల జిడ్డెఱిఁగించెడు తమ్మిగాడ్పు. ఆము. 4 10.

సీ. ప్రథమ పాంథానలప్రథమానకీలలై వీచెఁ గ్రూరకటాక్షవీక్షణములు ... కవిక. 3. 18

2. విసరు, గాలిని ప్రసరింపఁజేయు, గాలి వచ్చునట్టుచేయు.

గీ. .. చారువాటకమయగరుచ్చామరముల, వీచు వనితకై శాఖవేళలందు నైష. 2 51.

ఆ. వె. .. వలపుఁ గ్రమ్మి పూల విసనకఱ్ఱచే వీచుచు .. నీలా 3 32.

3. క్రి. 1 (పురికొల్పుటకై చేయి) విసరు, ఆడించు.

గీ. పచి దుర్యోధనుండు చే వీచి యొలుఁగు, చూపి పురికొల్ప ..తయు నేపు మిగిలి. భార భీష్మ. 2 28.

శా. .. సౌంద్రకవిభుం డాత్మీయులం జూచిచే, వీచెం ద్రోయుఁడు కోటమీఁదటు వడన్వే యుండు .. ఉ. హరి 3. 32.

చ. ... గోత్ర భీకరముగ బాహులెత్తి తమ కంబున సేవకుఁ జేయివీచినన్ పారి. 5 14

2 గిరగిరత్రిప్పు, త్రిప్పు

ఉ. వాతసుతుండు వీచె శతవారము లుద్ధతచండవాత సంఘాతవివర్తమానతృణఖండసముండగుచుండ మాగధున్ భార. సభా 1. 208

క. దొనపై గొనయముపై వాలిన వడినెడ తెగకయంగుళీయకఖచితోర్వమపమవర రత్నోజ్జ్వలల, విమతద్యుతు లెసఁగెఁ గొరవి వీచినభంగిన్. (కు. సం. 12. 969)

సీ. కడకాళ్లఁ బట్టి ఘీంకారంబు సేయంగ వీచి తల్లడఁ బాఱవైచి వైచి ... చిత్రభా. 3. 37.

క. ఆదండ ఁదఆదండను, వేదండఁ జెలంగఁ జెరివి వేదండగతిన్, వేదండముచే వీచుచు, నాదండధరాంకపాలె నాడుచు వచ్చెన్ వి. పు. 1. 136.

చ. జగడపుఁగూటిసత్తరువు సారెకుఁ గోరుచు వీరి వాలినిన్, దగిలెడు తఁదనాలశఙదారి పారిం బోరిఁ గుంచె వీచుచున్. కళా 3 197.

3 చలింపఁజేయు, ఆడించు.

వ. . దుర్గాధిపతులేమేమయని త్రోపుత్రోపాడుచు వీచు వీచోపులచ్ఛమ్ములగు కౌముదీగుచ్ఛమ్ముల సంతరింప ... మనుచ. 5. 71

సీ. వీచోపు గుమివీచువిధమున మనువెల్ల జల్లుల మొకములు నెఱుఁ దిసుగ. ఉ. రా 4 32

సీ. మరటవీచుపుట్టుదొర మెక్కురానేస్తి జంగిలిరౌతుకు మా సంగడీఁడు ప్రబంధ 160

ద్వి తావుల కొండనెత్తావి వీవలయు, వీవ వీవన లొయ్య వీవ వాచెంత ద్వి. పరమ 3 193. పా.

వీచోపు వి. (వీచు+చోపు) వింజామరము (ఇది ప్రయోగములందుఁ దఱుచు బహువచనాంతముగఁ గానవచ్చుచున్నది.)

సీ. కలఁది గాడుపు తేఁడు కాను కంపిన తెల్లవీచోపు లిద్దఱు వెలఁదు లిడఁగ ... యయా. 1 26.

క. పూఁచిన రసాలభూజము, సూచితిఁబం ద్రాతపంబు సొచ్చితి నిన్నన్, నీచెతి కదళిదళముల, వీచోపులగాలి మంటి వీఱుఁడఁగానే ద్వా. 5. 145

సీ. వెలయు నిట్టూర్పులు వీచోపుగములుగా వినుతులు కాహళధ్వనులు గాఁగ. ప్రబంధ 3

వీచోపులిడు అ. క్రి. (వీచోపులు+ఇడు) వింజామరలతో విసరు

సీ. వెనుకదిక్కుననుండి కనకభూషలు మ్రోయ సూర్యుండు కలియు వీచోపు లిడరి ... కాశీ. 4. 296

సీ. క్రముకకంకణఝణత్కార నంకులముగా సుందరీజనము వీచోపు లిడఁగ ... కవిక. 5 3

వీజము సం. వి. అ. న. = బీజము

వీజనము సం. వి. అ. పుం. 1 ఎఱ్ఱని పెద్దబాతు. 2 నెమిలివంటి యొకవిధమైన పక్షి.

న. 1. విసనకఱ్ఱతో విసరుట 1 విసనకఱ్ఱ 3. వస్తువు, పదార్థము.

http://teluguthesis.com/index.php

వీట సం. వి. అ. స్త్రీ. 1 బంతియాటకు సాధన 2 బంతి, కందుకము, మౌదండము.

చ ... దుష్కరముగ నూతిలోఁ బడిన కాంచన
వీటఁ గొవంగ నేరక .. భార. ఆది 5. 210

2 బాలుర క్రీడాసాధన విశేషము, గూటిబిళ్ల, (విల్యమ్ము)

వీటతటము విశే. = వీటతాటము (శ. ర., చి. ని.)

వీటతాటము విశే = విటతటము, భిన్నము, భగ్నము (తాఱుమాఱు. అని శ ర)

క కొమ్ములఁ గ్రుమ్మియుఁ బాదతలమ్ములఁ
ఖమరియును గజములం బలిపలితైయె, యిమ్మె
డలఁగఁ దిగిచియు శరం దమ్ముల నేనుఁగులు
వీటతాటము సేసెన్ భార ద్రోణ 1. 175

సీ కోటలు వెస వీటతాటముల్ గావించి పరిఖలు
పూడ్చి వప్రములు ద్రొబ్బి ... భాగ. 10
ఉ. 838

ఉ. కొమ్ములనూఁది ఖడ్యములఁ గూలఁగఁ ద్రో
చియుఁ గేల వీటతాటమ్ముగ నీవలావలఁ
బడన్ సదనంబులు వైచియున్ మహోగ్రమ్ము
గదానియున్న కరిఁ గన్గొని గుండెలు జల్లనంగ
వస్త్రమ్ములఁ గుంచియల్ విడిచి తల్లడ
మెక్కుటుగా వడంకుచున్ కేయూర 2 103.

వీటతాటనము విశే = విటతాటనము (శ. ర.)

వీటి సం. వి. ఇ., ఈ. స్త్రీ. 1. తములపాకులతీఁగ, తాంబూలవల్లి 2. సజ్జిత తాంబూలము, వక్కలు సున్నము మున్నగు పరికరములతో గూడిన తాంబూలము 3 ముడి, గ్రంథి, పోకముడి, వది 4. అవికెముడి

వీటి వి. (త. వీడల్) కొల్ల, దోఁపుడు. (శ. ర., ప్రౌ.) (చూ. వీటఁబోవు)

వీటఁగలుపు (వీటి+కలుపు) (సంధిని వర్ణాగమము.) నష్టము కావించు, విడిచివైచు.

సీ అక్రాంతజంగ మార్చాశ్రద్ధ వర్తిలు వేద
విద్విజపూజ వీటఁగలుపు ... ఆము. 4 48.

వీటిక సం. వి. అ. స్త్రీ. = వీటి

వీటిది వి. (వీడు+అది) వెదురుగడమీఁద ఆఁడునది, దొమ్మరిది

ఆ. వె వీటిదాని పొందు విడువఁజాలక ...వేమన.
354.

వీటిపట్టు వి. (వీడు+పట్టు) నగరము, పట్టణస్థానము

గీ .. కూరగాయ కట్టియ విల్చుకొనఁగవలసి,
యునికి వ్రేపల్లెవీటిపట్టునకు దొరసె హరి పూ.
6 5

2 వాసస్థానము

గీ అన్నపూర్ణావిశాలాక్షి కనుఁగుతెలియు, విశ్వ
నాథుని కందంపు వీటిపట్టు లిగములకెల్ల గని
ముక్తిలేమ నెలవు, కాశికాక్షేత్ర మాశ్రితకల్ప
తరువు (సురాభాం 22)

వీటిప్రోగు విశే. (వీటి+ప్రోగు) మిక్కిలి దుర్వ్యయము చేయువాఁడు

గీ నిగవ శర్మాభిధానంబు నేతిబీఱ, కాయయును
బోలె నయథార్థ గాథఁ దాలచె, వైదికాచార
దూరప్రవర్తనముల, వీట విహరించుచుండు న
వ్వీటిప్రోగు (పాండు 3 18)

వీటఁబాఱు అ. క్రి. (వీటి+పాఱు) వ్యర్థముగాఁ బరువెత్తు

చ గజపతి వచ్చెనంచు నొక గంధగజంబు గుఱించి
యొక్కఁ డక్కజపడి పల్కిన న్వెఱచి తావన
భూమికి వీటఁబాఱె దా, రిజడత నిద్రలోఁ గలవ
రింప నిజోక్తియ నేర్చె కీ ము, గ్గజపతి వచ్చె
నా విని కలగుదు రీతని శత్రులందునున్.
(నైష (5 183)

వీటఁబుచ్చు స. క్రి. (వీటఁబోవు) 1 చెఱుచు, నశింపజేయు

ఉ కయ్యము సేయ నేనని యకల్మషబుద్ధిఁ బ్రతిజ్ఞ
సేసి నీ, వియ్యెడఁ దప్పితేని జగమే మను
నించుకసేపు పోరులన్, దయ్యెటదప్పె నావయుఁ
గడంగిన భీష్మునిపాటు నూతు రా, వయ్య
రథంబుమీఁది కిటులాశ్రిత మానము వీటఁ
బుత్తురే. భార భీష్మ. 3 269.

ఉ ... సంగ్రామము లోన దానవనికాయము
నెల్లను వీటఁబుచ్చినన్, దీమసమెల్లఁ దక్కి తన
డెందములోపల నుమ్మలించుచున్. మైరా.
1 1 189

గీ విబుధనాథుండు మానంబు వీటఁ బుచ్చి,
కొలువవచ్చెద వన్నను నిలువరాదె. దశా.
2 114.

http://teluguthesis.com/index.php

2 నష్టపఱుచు, త్యజించు

ఉ. చారుకులాభిమానమును సన్నుతధర్మము
వీటిఁబుత్తురే. భా రా. అర. 2 247

సీ ఇహపరసామగ్రి నీయఁజాలెడునట్టి విధి దేవ
తార్చన వీటిఁబుచ్చె శివరా 2 102.

చ శ్రుతులు పరిత్యజించి విధిచోదితకర్మము లుజ్జ
గించి సువ్రతములు గట్టిపెట్టి గరుపంపుఁ
దపంబులు వీటి బుచ్చి సత్క్రతువుల యాన
మాని సతతంబును దమ్మునె కొల్వుఁ డంచు నా,
శివపతి చాటఁగాఁబనిచె సింధు పరీతమహీతలం
బునన్. (వి పు 2 103)

3 వ్యర్థముచేయు

వ. కులవృద్ధు లుపదేశించు బుద్ధులు వినక
వీటంబుచ్చి విచ్చలవిడి నిచ్చట వెచ్చంబులు
సేయం.. విక్ర. 2. 188.

సీ విట్టవీఁగి ధనంబు వీటఁబుచ్చితి నముజమ్మలు
నామీఁదఁ జలమువూని, ధరణీశుతోఁ జెప్పి
దండుగ తొంబదివేలరూపాయలు వేగఁగొనిరి
చంద్ర. వి. 1. 17

ఉ. యోగి విలాసరేఖ వలువాండు నీయనయందు
నంగనా,భోగవశాత్ముఁడై నిజ తపోమహి
మంబులు వీటఁబుచ్చి లజ్జాగరిమల్ దొఱంగు
టలు చాలక యాతఁడు దొంగకూటి కే,లా
గునఁ జొచ్చెఁ దాఁ దల పాలంబుల నిల్చె
సాదురేఁగినన్ విప్ర. 5 41

వీటిఁబోవు అ క్రి (వీటి+పోవు) 1. చెడు, నశించు

క ... ధైర్యము మానంబును వీటిఁబోవఁ
బాఱెను, జననాయక నీమఱంది పరివారు
నగన్ భార ద్రోణ 1 363.

గీ. వీరె ఖచరాది ధైర్యముల్ వీటిఁబోవఁ, జమ
చుమన్నారు నముచిసూదనుని సభకు, నిపుడు నీ
పాలి కందరు నేఁగుదేరఁ, బొడఁగనఁగ రాక
నిలిచెఁ గర్పూరతిలక కళు 2. 74.

2 దూషితమగు.

చ. కల యనరాదు రామలకుఁ గాములకూటము
లెన్నిచందముల్, గల వవి యన్నియున్
వెలసెఁ గన్నెతీకం బిటు వీటిఁబోయెఁ బెద్దల
కును పెద్దతాౖ తనరు తండ్రికిఁ దక్కువపాటు
దెచ్చితిన్ ... హరి ఉ. 7. 91

ఉ. .. సాహసముం బరాక్రమము సత్కుల
జత్వము వీటిఁబోవదే. (దశా 2 191)

3 వ్యర్థమగు

గీ పటికిపని తనచెల్మి వీటివోవ, నిన్నుగదనమ్మ
వింతసన్నిధులపంచు, సుకటులంతలఁ బల్లటీ
జోడు లనిపె, నితలోనన యీగర్వమేలవచ్చె
కువల 5 48

చ ...తఁడును నేఁగి దాదిమొద లాదట జొచ్చి
యథోచితంబుగా, నతివకు నప్పటప్పటికి నా
నృపపుత్రిని గూపవైభవోన్నతి విరిపించు
చుండ మదినాటుము నుండఁగ దానిచిత్త
ము,య్యతమునిచేత నోటువడి యాటలు పాటలు
వీటివోవఁగన్ భోజరా 5. 229.

వీడఁబడు అ క్రి విడువఁబడు (వీడన్+పడు)
వేఱుగాను డు.

క వీడఁబడిన గుల్ఫంబులఁ, గూడఁగ సంధించిపట్టి
గదమలవడఁగాఁ, బీడించినఁ గూర్మాసన, మీడి
తమతి నెఱుఁగుదురు యమీంద్రులు దీనిన్
సీతారా 1 102

వీడనాడు స క్రి (వీడన్+ఆడు) విడనాడు,విడుచు

గీ పుట్టినిలు డించి యత్తయిల్ మెట్టినట్టి, కోడలి
తెఱంగు చెఱకుచేన్ వీడనాడి, బందెదొడ్డికిఁ జను
కోడె చందమొంద, నుపవనము బాసి తనయింటి
కువిద చనియె రా వి 3 142.

సీ తపనుఁడు మార్గభేదము వీడనాడఁడే శిలనిందు
వసింపలేఁడుగాక (విప్ర 2 65.)

సీ ముచ్చటై నాథుండు మోవిబల్మైన నొక్కవెల
యాలినా యంచు వీడనాడు కళాం 4 31.

వీడలి వి. తృణవిశేషము

చ .వెనుతరు ప్రోల్ల బూదియును వీడలి పిచ్చుక
బియ్య మెంద్రయున్ (ప్రబంధ. 200)

వీడాకు వి (వీడు+ఆకు.) విడియాకు, వేర్పాటు,
సూచించు పత్రము.

సీ వీడాకు వనచక్రవిహగదంపతులకు, పాయ
సాన్నము దేవపటలమునకు హ. వరాహ
2 28 పు

వీడియము వి (సం. వీటికా.) = విడెము, తాంబూ
లము, తములము.

http://teluguthesis.com/index.php

సీ విచ్చేయుఁడు విభూతి వీడియం బందుకో జంగమ
స్వామి నా సదనమునకు కాశీ 1 35

సీ వీడియం బెడలించి విధుఖండకళ కాంచి
కాంబువు పుక్కిలించి యుమిసి పాండు
1 193

మ పలుకుం దొయ్యలి మోవికాంతి గనయా
బాగాలు నయ్యె తెచ్చెఁ గుల్కులఁ బోలుం దెలనాకు
లయ్యె విద పల్కులివ్వంటి కర్పూరపుఁ బలుకు
లతోఁ గూడిన వీడియం బొసఁగె నాకుం బద్మ
నాభాహ్వనా, కలనాపావనహస్తకంకణ రుణ
త్కారంబు తోరంబుగన్ పాండు 1 9

ఆ కంఠము తాళిబొట్టు కమ్మలు కడియంబు
లొక్క వన్నె చీర యొకటి రెండు, వీడియములె
కాని విభవముల్ గలిగియు, వల్లకుండు దైత్య
వరుపుమంత్రి. (దశా 4. 58)

వీడు అ క్రి. (త వీడు) 1 వీడిపోవు

సీ. వీడిన పెన్నెఱివేణి విచిత్రనవీనాభ్రశైలి కమ్మ
విరులు గురియ (హరి పూ. 3 128)

గీ. చెలువ యొక్కర్తు గట్టినచీర వీడిపడఁగఁ జను
దెంచె ... (కు సం 8 65.)

చ అన విని మానినీతిలక మప్పుడు మే యలఁ
దోఁప నిక్కళ్ళడినకచపంక్తిఁ బల్మరు ముడి
వ్వెడఁదోఁపుచు ... (పారి 1 124)

2 విచ్చిపోవు, ఊడు

మ. బలమెల్లన్ వెనుచిక్క నొక్కరుఁడు కుంభ
ద్వావహుదర్పంబునన్, దలుపుల్ వ్రీడఁగఁ దన్ని ...
దశా 4 100.

వ ... మగటాల బోరుతలుపులు వీడన్ దన్ని ...
ఉ రా. 3 22

3 జారిపోవు

గీ కళవసంబుండ జలకమండలువు వీడ, జడలు
మహి జీరఁ జేజపసరము జాఱ, దర్భముడి వ్రేల
ధ్యానతత్త్వంబు పోలఁ, గడిగి నిలుచుండి యాగ్ర
హాగ్రహముఁ జెందె శుక. 2 35.

4 పొదలు, వర్ధిల్లు

క. వాడక వ్రాలక తెవులులఁ, గూడక తగనెల్ల
గెలుకొని నవకములై, చూడఁగ భద్రము
లగుచును, వీడెన్ సస్యంబు లిడుమ వీడెం బ్రజ
కున్ భాగ. 10. పూ. 757

(ఇ నాలుగై యర్థముల కుదాహరణము)

ఉ బసియనామధేయము శుచిస్మితి యా చిగు
రాకుఁబోడికిన్, వ్రీడయుఁ గేశభారమును
ప్రేత్తపయోధము శ్లథంబమున్, బాడబు
నెమ్మనంబు రతిభావము వోడన వాఁడు వాటి
కిన్, వీడఁగఁ జొచ్చె బాల్యమును వీడఁగఁ
జొచ్చెఁ బదియుచింతతో కాశీ 3 211

నాలుగై యర్థములకిది యుదాహరణము)

5 శిథిలమగు, తగ్గు వహించు

క వీడు చదివించె నయ్యోధ, వీడని వేడుఁ బలారి...
వసు 6 35.

దండకము ఈశాను జో స్నహోపేత నా గానన
వ్యూహసన్నాహము ల్వీడ వెన్నాడి బాణాసుర
స్ఫార బాహాసహస్రచ్ఛిదాకేళిమై వాలిలోకం
బుఁ బాలింపవే (పారి 8 38)

6. విశదమగు, స్పష్టమగు.

క. అని వీడఁగఁ బల్కిన న, మ్మనుజాధముఁ డంతఁ
బోక మదనోన్మాదంబునఁ దన్నునెవరి తెలుఁ
గక, వనితకు నిట్లనియెఁ గారవంపుఁ బలుకు
లన్ భాగ విరా 2 51.

స. క్రి 1. విడిచిపెట్టు

చ కపటపు మాయజోగియగు ఖండశశాంక
ధరుండు వృద్ధవేషముఁ దనరూపు వీడి వెలి
చక్కన యుండఁగ ... హం 2 70

మ జనరాడ్దివ్యవివాహవైభవము మించన్ రేయి
రేరాజు నించిన జ్యోత్స్నంబు వితానకాంక
సుమశ్రేణుల్ వెలుల్ వీడఁగా ... వసు
6 41

సీ ... కోడన వీడి యచ్చో నిబ్బరపుఁ బర్వునవె
దాఁటఁదొడఁగె గంధర్వకులము, దశా 2. 60

2. విడిచిపోవు

గీ అవయవంబులు గైసేఁత లభిలషించెఁ, జెవులు
సంభోగవార్తల చవులుమరిఁగె, జనవరాత్మజ
కంతను వైభవంబు వీడి క్రొత్తగఁ బ్రాయంబు
గూడునపుడు కవిక. 3. 14.

గీ. ... అటుతఁ, బ్రాదుఁగట్టక సొగసెల్లఁ దఱిమి
యొడల, వ్రేలు వలరాచబలుబూచి వీఁగలదె.
నీలా. 1. 108.

వి శ. (క వీడు. త వీడు. బ వీడులు, వీళులు, వీళ్లు)

1. పట్టణము.

శా. వేమారు వ్యాలయానిలుం డదరి యావీటం బ్రసూనాన్వితా, రామంబుల్ వెనముట్టియందలి యలివ్రాతంబు లోఁజొచ్చి. విక్ర 1 96.

ఉ. ... బలసూదను వీటికిఁ గొండవీటికిన్ ఆము. 1 87

చ ఇలఁ గల వీళ్లు సూడ మన మేటికిఁ బోవలెఁ బోయినన్ వని, న్నిలువఁ బనేమి ... విజ 2 59

2. ఇల్లు, గృహము

సీ. వీడుఁ దని వీడు వెల్వడివచ్చి ఖాండిక్యుఁ డా రాజుఁ గనుగొని యాదరమున .. ఆము 3. 60

గీ ఎదురుగా వచ్చి జనక నరేంద్రుఁ డంత, వేమఁ గులమీఁద నంధించి మానవేంద్రుఁ, బురికిఁ దోడ్తెచ్చి తన సహోదరునివీడు, విడిది గావించి యుచిత లెక్కుడుగ నొసఁగి దశా 7 228

3. పాళెము, స్కంధావారము, దండు విడియు చోటు

ఉ వీడు పాడుగాన విశ్రాంతి కయ్యెడ, మనము మనలవలదు మంగళార్థముగ శుచిప్రదేశమున కేఁగి యచ్చోట, మచితవర్తనముల నుండ వలయు భార శల్య 2 350.

సీ. వాహనంబులు డిగ్గువారుమఁ బన్నలు విడుచు వారును దమవీడు లెఱుఁగఁ, దమతమ చిహ్నముల్ దవరఁగఁ గట్టించువారు ... కు. సం. 11. 600

ఉ. విడియువారు మఱియు వీడెత్తువారునై, వేల యూనినట్లు నిండఁబడిరి. భా రా యు 284

4 సేన, దండు

ఉ. ... పాండవకోటి కెప్పుడుం, జేటు దలంచియే బలువు సేసితి వైరము నాకు నింక వీ, వీటికి వారి వీటికిని వెక్కసమయ్యెడు శయ్యమొప్పగున్ భార భీష్మ 3 59.

సీ ఈ రెండు వీడుల తారతమ్యంబులు సెఱుఁగుదు, పోరైన నెవ్వరోర్తు,రు...భార ఉద్యో 2. 304

గీ రెండు వీళ్ళ జనంబులు రేలు వివిధ, హృద్య సంగీతములను సాహిత్యమధుర, లలిత గోష్ఠి వినోదంబులను బ్రమోద, భరితులై ప్రొద్దు పుత్తురు భరతముఖ్య భార. భీష్మ 2 343.

సీ వీటికి సమరస మాటోప మొదవ నాఖిల శంఖము దనప్రోల ప్రోయ భార కర్ణ. 1 60.

5 పథిక జనసమూహము, సమూహము, గుంపు.

క నడపించి పంచవటమున, విడియించెను వీడు చోరవీరులు గని యెక్కడు ధనములు గల వీ యెక్కడి ప్రజలో లేరు తీనిఁ గావఁగ యోధుల్ భార. హరి 180

క బృందారక పథమునఁ దిగి, యిందీవరపత్ర నేత్ర యిరువంకల వాహుం దమకతమున నుటురా, యుండనఁగా రెంటువీళ్ల యొద్దను విడిసెన్ హార. 6 101

చ గురుసతిఁగూడు రట్టువకుఁ గొంకనిమోడు .. చిత్రగతి మిన్నులఁ దాకెడు మాయలాడ పెన్నిరులను పోడు కాలుకొని యేర్పు వెలుఁగుల వీడు వీడువో. వరాహ 4. 24

6 దొమ్మరులగుంపు.

గీ నేఁటి ప్రొద్దున దొమ్మరివీటితోడ, కాకితాపు కరుగంగఁ గాంచినాఁడ ... చెన్న 2. 317

గీ ... తండ్రిఁ బిలిపించి వార్తయంతయును దెలిపి వీడు దరలింపు మిప్పుడ వీడననిన. శివ 2 304.

7. కట్నము

గీ ... మంత్రు లాప్తులు దొరలు సంబంధి జనుల వీడు చదివించి రెంతయు వేడ్కమెఱయ చంద్రా. 6 50

క వీడు చదివించె నయ్యెడ, వీడని వేడు బలారి ... వసు 6 35

8 సామ్యము.

సీ. అతివ వక్షస్స్థలి నంద మొందుటచేసి, వీ కాయలు కొంత వీడువచ్చు ముకుంద 2. 99

విశ. విశదమైనది

http://teluguthesis.com/index.php

ట్వ మాడలు బహువిధ మణిభూషణములు, వీడంచు వన్నెల వెలయు పట్టములు వన నాథ 2 108 పా 2 పం

వీడుకొను = వీడ్కొను స. క్రి. (వీడు+కొను)

1 పోయివచ్చెదనని విన్నవించివిడుచు.

గీ వ్రజనివాసుల నెల్లను వరుసతోడ, వీడుకొని తమ్మునందలు వేడ్కననుప, మధురకే తెంచె వ్రజములో మరిగి తాల్చి,యున్న వేషంబ యెంతయు నొప్పు నొసఁగ హరి ఉ 2 91.

క గురువకు శిష్యుఁడు నిచ్చలు పరిచర్య యొనర్చి భక్తిపరుఁడై విగ్యత్, గణవఁదగుఁ గలచి దడమును, గురుదక్షిణయిచ్చి వీడుకొనఁగావల యున్ (విజ్ఞా 2 35)

గీ. వెక్కు తంగులఁ బొగడి సంప్రీతి నెలపి, వీడుకొని పార్వతియుఁ దాను వృషవరాధి, రూఢుఁడై వెండిమలకు హరుండు చనియె ... పరమ 1 173

2 విడుచు, త్యజించు

గీ. .. విష్ణుఁ బొడఁగంటి భవములు వీడుకొంటి ఉ. హరి 2, 146

క గజభుజగాదుల దెసఁ గల, గుణిలితికింగాక వీడుకొన్నది వోలెన్, భజియించి నిలిచె వలపటి, భుజమున విశ్వేశ్వరునకు భూసతి ప్రీతిన్. కావ్యా 5 46.

గీ అఖిల మోహినియైన య య్యలరుఁబోణి, శైశవము వీడుకొన్నది సందుగాఁగ, నముదివంబును రాజనందనులమీఁద, వేఁటలాడుచు నున్నాఁడు విషమశరుఁడు నైష 3 26

వీడుకొలుపు(ల్పు) = వీడ్కొలుపు స క్రి (√ వీడుకొను) 1 పోయిరమ్మని సెలవిచ్చి పంపు

ఆ అనిన నట్లకాకయని సంజయుని వీడు, కొలిపి కొంతప్రొద్దు కురువిభుండు, కార్య చింత మునిఁగి కంచుకి నొక్కరుఁ, బిలిచి వేగవిదురు బిలువు మనియె భార ఉద్యో 2. 16

క నారదుని మాధవుఁడు సత్కారంబున వీడుకొలుపగా నతఁడు హృదంభోరుహమునఁ గృష్ణునకును, వారక మ్రొక్కుచును వెస దివంబున కరిగెన్ (భాగ. 10. 679.)

గీ శారదానందగురుఁడు సుజ్ఞానపరుఁడు, వీడుకొలుపంగఁ జని నందవిభుని గాంచి విక్ర 3 57

క చనుదెంచె కలహభోజన,ముని రుక్మిణి వీడుకొల్ప. పారి 2 15

2 మీఁదికి నెట్టు, పైకిఁద్రోయు.

గీ సహజసౌజన్య సౌజన్య శంకరునకుఁ, బొనఁగ వర్షించెఁ దశాకాలపుణ్యభితతి, సాంద్రోర్మ్యాలకూల కషంబులైన, పింగుశాలింద్రు ఱయ్యెద వీడుకొలుప (హర 5 48)

3 విడిచిపెట్టించు

సీ నారికేళావీట నవపుష్పకుహళికావితతి కన్నెఱికంబు వీడుకొలిపి గీ... పొలసె సధ్వ పరిశ్రాంతి పొడవడంగ మౌనివరుపైఁ గుమార వనానిలములు (భీమ 2. 62.)

4. వదలు, విడుచు, త్యజించు.

గీ ఎల్లకాలంబు మ ఱెద నిచట నేను మొదలిమామామ యారామపదమునందు వెండిగుబ్బలిపై వేడ్క వీడుకొలిపి, మేరునగ రాజుపైఁ జాల మెచ్చు వదలి భీమ 6 11

వ పురందరాది బృందారకుల వీడుకొలిపి శతానందుండు ... (హర 3 19)

వీడుకోలు వి (√ వీడుకొను) (బ. వీడుకోళులు, వీడుకోళ్లు.) 1 వీడుకొనుట, పోవననుమతించుట.

గీ కట్టనిప్పించుకొని తాను గట్టనిచ్చి, చుట్టములకును లాతిరాజులకుఁ గరము, నెయ్యమును గారవంబును నెఱయఁ బ్రీతి, సొలగలిగించి తగ వీడుకో లొనర్చె హరి ఉ 3. 172.

సీ వెలయ వియ్యాలంది వీడుకోళ్లు గుడిచి వరఁ బువుల్ ముడిచిన నాపసాని కళా. 7. 85.

గీ. అంత వసుదేవుఁ డాదియౌ యాదవులకు, విందులును వీడుకోలును వింతవింత, ప్రియములును జేసి వసిచెఁ గేకయవిభుండు, ముదిత శ్రుతకీర్తియును దాను వితతకీర్తి. ముకుంద 8 303.

2. విడుపు, విసర్జనము

సీ ద్రైతేయమదవతీధమ్మిల్లములతోడ విరులనెత్తావికి వీడుకోలు (ఉ. హరి 3. 147.)

సీ. అనుపమంబైన నీఘనతరక్రోధంబు విరులధైర్యంబు వీడుకోలు. భా. శా. యు. 1890.

http://teluguthesis.com/index.php

మ. తలపోఁతల్ దలకెత్తఁ దాల్మి సడలెం దాపంబు దీపించెఁ జేఁతలు డిందెన్, ధృతి వీడుకోలు గొనియెన్ . . విక్ర. 4. 154.

3. చావు, మరణము.

క. వాఁ డల్ల వాఁడె పోయెడు, నేఁడతనికి వీడుకోలు నిజముగ నీ వా, పోఁడిమి చూచెద వే నొక, వాఁడౌ నిట నిల్చి చూడు వరవర తిలకా. భోజ. రా. 4 54.

వీడుకోలుచేయు స. క్రి. (వీడుకోలు+చేయు.) విడిచిపెట్టు, విసర్జించు

క ... వృథా, బద్ధంబు లఱచు జైనుని, సిద్ధాంతము వీడుకోలుసేయు మటన్నన్. ప్రబోధ 3. 50.

వీడు(బ)చదువు అ. క్రి. (పెండ్లి పంక్తిలోఁ బురోహితుఁడు) కట్నములు చదువు.

మ పరమేశానపయోజసంభవులు దిక్పాలుర్ ప్రియంబొప్పఁగాఁ, బరమాహ్లాదము మీఱ వాండ్రొరులు పైపై నిచ్చు పట్టాంశుకా, భరణ శ్రేణులు కేలఁ గైకొని సభాభాగంబునన్ నిల్చి సు, స్వరుఁడై దేవగురుండు వీడుచదివెన్ సర్వాగమమ్యూర్తులన్ దశా. 5. 77.

వీడుచే = వీడ్చు స. క్రి. (√ వీడు.) వీడఁజేయు, విప్పు

ఉ. విక్క ప్రసూనముల్ గురియు వేనలి వీడిచి కొప్పువెట్టుచోఁ, జొక్కులఁ బెట్టె భూవరుని చూపులఁ గోమలి బాహుమూలముల్. నైష. 7. 194.

వీడుకోడాడు అ. క్రి. (వీడు+కోడు+ఆడు)

1. మాఱు మలయు, ప్రతిఘటించు.

గీ. మానికంబునఁ బుట్టిన మదచకోర, నేత్రపుం భావమునఁ దన పేర్పుచూప, సౌఖ్యజలరాశిఁ దేలుచుఁ జతురశీతి, బంధముల వీడుకోడాడెఁ బార్థివుండు. వరాహ. 4. 162

ఉ. కూడిరి యొండొరుల్ దొరసి కుంతల కాంతులొపంగి వీడుకో, డాడిరి క్రేళ్లుదాఁటెడు మదాళులతో ... రామా 1 206.

గీ. గగనగంగాతరంగసంగతములైన, శిఖరము లి నగేంద్రశిఖరసీమ, దిక్కులతో వీడుకోడాడు దిక్కులందు, ముదిత తొగఁజల్లు తెలిమొల్ల మొగ్గ లనఁగ (ఘటికా 2. 61)

2. పెనగొను.

ద్వి. వెఱవెఱపాటును విహ్వలత్వంబు, వెఱపును మఱపును వీడుకోడాడ రం. రా. అయో. 96 పా 17. పం.

ద్వి మడుపులు పసులకాల్మడికుప్ప చఱచెఁ, దోడుపుఁదొట్రును గడుదూరంబు లయ్యె, వీడుకోడాడెడు విటమిథునములు, మోడులైపోయె నోడులుసేయ. అమక. 1. 44. పా. 24. పం.

3 సరిపోలు, సామ్యమునొందు.

వ. .. జడనిధితో వడయాడుచుండిన యోడలతో వీడుకోడాడు రథంబులును ... ఉ. హరి. 4 218

సీ విదియచందురుతోడ వీడుకోడాడెడు రమణీయ దంష్ట్రాంకురములవాఁడు .. పి శకుం 1. 5.

వీడుకోరు విశ. = విజ్ఞోరు (శ ర.)

వీడుదోడు వి (వీడు+తోడు) అంపునట్టి తోడు, సాగనంపు సహాయుఁడు

సీ పాథోధి రాధేయ పారిజాతములకు వీడుతోఁడెవ్వని వితరణంబు (వి. పు. 1. 43.)

(ఇట సాదృశ్యద్యోతకము)

వీడు(ఁబ)పట్టు వి (√వీడు) 1 వాసస్థానము, ఉనికిపట్టు.

సీ ... వెలుఁగొందు రేయెండ వీడుపట్టది యని రాజితంబగు పద్మరాగరుచులు ... కు సం. 3 261.

గీ వీఁడఁచే శౌర్యములకెల్ల వీడుపట్టు, వీఁడఁచే ధర్మములకెల్లఁ దోడఁబుట్టు, వీఁడె సాక్షాత్కరించిన విష్ణుమూర్తి, వీనిఁ గనుకంటె శుభములు వేఱు కలవె సీతావి. 1 42

వ. ... అ మ్మహీవరు నాదరంబు వడసి వీడుఁ బట్టున కరగిన ... శార. శాం. 2. 364

2. బస, విడిది

చ అలయిక వంపుసేయుచు మహోగ్రమ ధామములు వీడుపట్టుగా, అలనఁ దగన్ సుమంత్రుఁడును అమ్మనుఁజున్ గొనిపోయి తిమ్ముమ్మలన్. నిర్వ. 9. 4.

http://teluguthesis.com/index.php

గీ వీడుపట్టుగ మందారవిపినవీథి, దివ్య సౌధంబు నందుఁ బ్రతిష్ఠఁజేసి, గారవించె యంత కుమారు కంటెఁ, బాండురాజతనూజు నాఖండలుండు భార 7 117

క ఎదురుకొని వీడుఁబట్టుకు, ముదమారఁగఁదాన యనిచి ... (భార అశ్వ 4 136)

3 శిబిరము, స్కంధావారము, దండు విడియు చోటు

ద్వి పనివారి నందఱఁ బరఁగ నుచితపుఁ, బలుకుల నాడఁబడఁ బఱిచి వీడ్కొలిపి, వీడుఁబట్టుకుఁ బోయి విశ్రాంతుఁడగుచు పల్నాటి 45 (బ్రౌ.)

వీడుప(వ)డు అ. క్రి (√ వీడు) (వీడు+పడు)

1. తాఱుమాఱగు, మాఱుపడు.

వ. అని చేలువెట్టి కూఁతురుం దానును జరద్వయంబు వీడువడ నుపయోగించి నిజగృహంబులకుం జనిరంత. (వి పు 6 131.)

గీ ఒక్క వనిత గర్భంబు వేఱొక్కవనిత, గర్భమునయందుఁ బెట్టు నొక్కరుఁడు పూచి,పట్టియాడఁగ వచ్చినయట్టి పలుకు,వీడువడఁజేయుఁ బరివర్తి యను మునీంద్ర మార్కం, 4 92.

2 భేదపడు, వేర్పడు.

క ఎలనాఁగలు మఱి తమతో,పఱ నృత్తాగములు వీడువడ నాడుచుఁ గ్రొ,న్నెలదాలుచు వేలుపు క్రియఁ, గొలిచి మగుడి యేఁగునపుడు గుడిలో మూఱన్ ద్వా 8 168

3 తలఁబడు.

ఉ భద్రేభములు వీడువడఁ దాఁకఁ గోల్కొని గుండెలు వగులంగఁ గ్రుమ్మి క్రుమ్మి విక్ర 4 111

సీ బోఁటికిఁ దోఁచినఁ బోలియుఁ దేకువ యను వెగడువఁ జెయ్వులు వీడువడఁగ భార విరా 2 70

వీడుపాటు = **వీడ్పాటు** వి (√ వీడుపడు) 1. మాఱుపాటు, వ్యత్యయము.

సీ నృపతి లేమను గేళినిపుణత్వ మొఱయుచో వెడగుతా చెయ్వుల వీడుపాటు నిర్వ 8 50.

మ తన మున్నాడిన మాటయున్ నిజముగాఁ దన్మానికిం బ్రీతిగా, మనుజుండున్ నెలనెలం బురుషుండై మాసాంతరంబైనఁ గామినియై యీగతి వీడుపాటమర భూమిం దాన రక్షించుఁ బో,మ్మనివన్ వచ్చె వసిష్ఠుఁడామనుసుతుం డారీతి రాజ్యస్థుఁడై భాగ 9 30

మనుజుఁడు = మనువుకొడుకు

(మనుజేంద్రుఁడు నెలన్ నెలం బురుషుఁడై, శ ర పా)

సీ కాంత కంతట సంతతకంతుకేళి, వివిధ సంకల్ప వాసన పవలురేలు, తనరు పులకలు కలవరింతలును మాట, వీడుపాటులు చెలులకు వెఱఁగొనర్ప (కళా 6 215.)

2. విడుపు, విడుదల, విమోచనము

సీ సుతులు పుట్టిరయేని సతులకు మృత్యువువాలాయమై వెంటవచ్చునేని, బ్రహ్మచేతను వీడుపాటేమియును లేకయుండునే సదుపాయ మొకటి లేదె ... భాగ 10. పూ 38.

వీడువిడియు అ క్రి దండుదిగు. శిబిరమేర్పఱచుకొను

వ. ఇట్లు సన్నద్ధులై వెలి వీడువిడిసి తమకు ననురక్తులైన రాజులపాలికిం దగు దూతలం బుచ్చిరి. (భార ఉద్యో. 1. 50)

గీ అతులితోత్సాహమున వేఁటలాడి యాడి, కడఁగి యచ్చోటనే వీడువిడిసెఁ గానఁ, గర్ణయుగమునఁ దత్కన్యకాప్రలాప, కలకలధ్వని లాలించి జలదరించి ... శుక 1 386

వీడె = **వీడెము** వి (సం. వీటీ) తాంబూలము

క. నమపగు నలి గానము విని, వనదేవత గరము మెచ్చి వానికి నొసఁగం, జనఁ బైఁడుల వీడెలు పుచ్చిన విధమునఁ బొన్న లెలమిఁ జెలువుగఁ బూచెన్ (కు సం 4. 452.)

పైఁడుల వీడెలు = సువర్ణముతోఁ గూడిన తాంబూలములు.

వీడెత్తు అ క్రి. (వీడు+ఎత్తు) దండువెడలించు

గీ. రాజు వీడెత్తి చేసినఁ దారకభటాలి, యంబరాభోగనిజశిబిరాంగణమునఁ, గాలుకొలిపిన పావకజ్వాలలనఁగఁ, బ్రాచిఁ గనుపట్టె నవసాంధ్యరాగరుచులు. (పారి 2. 65)

పీడెము = పీడియము, పీఠ్యము వి. (సం. పీటి) తాంబూలము.

సీ. దైత్యావరోధవదయితాధరములతో సాటగు పీడెములకుఁ జిక్కవొదురు ఉ. హరి. 8 147

సీ. పీడెంపు బలుకెంపు విరిసి వెన్నెలగాయ వరి గింజ నొకటఁ బల్వరుసఁ దోమ. ఆము. 1 60

క. పీడెము సేయని నోరును ... జూడిద కిరవైన పాడుబొందర సుమతీ. (సు. శ. 99)

వీడ్కొను = వీడుకొను స. క్రి. 1. పోయివచ్చెదనని విన్నవించి విడుచు.

క. ...మనము ప్రశాంతిం, బనుపడఁగఁ బ్రీతి వీడ్కొని, చనివర్తిల్లెను విశ్రుష్ణరథాంగుమారా (భార. శాం. 5. 379.)

ఉ. వేడ్కఁ బ్రణామపూర్వముగ విశ్వజగజ్జనకుల్ జనార్దనున్ వీడ్కొని యా జనార్దనుఁడు వేగమ కూడఁగరా వరాతు లీ, మాడ్కి మహోద్ధతిం జెనయ మా వశమాయెన జోడు గైదువుం, జాడ్కకిఁ దోఁప శౌరియనుజుం డరిగెం దుర గాధిరూఢుఁడై ఉ. హరి. 4. 171

మ. వినతుల్ సేసె దశాననుండు మమతన్ వేమారు దీవించు న, జ్జననిన్ వీడ్కొని కుంభకర్ణుఁడు కనిష్ఠభ్రాతయున్ వెంటరాఁ, జని (ఉ. రా. 2 157)

2. విడుచు, త్యజించు, విడిచిపెట్టు

క. ఆ నిశద మల్లనల్లన, పీనులు పోఁకిన సమాధి వీడ్కొని జలద,ధ్యానమున నలరు శిఖగతి, నానందము నొంది చూచె హరి నరగఁటన్ వా. రా. 4. 84

చ. అపుడు విలంబమానమయి యంబరకోణ తటాంతరంబునం, దపముని మండలంబు బెడిదంబగు వేఁడిమి నొయ్య వీడ్కొనెన్.. శివరా. 8 28,

చ. వినదవహా ర్తధైన రఘువీరునకుం డురవస్థ రాదు నీ, విపుడు దలంకి యొండొకటి యెన్నక మిన్నకయుండు మన్న యి, వ్విపినమునందు నొంటి నిను వీడ్కొనరాదని లక్ష్మ నల్క దో, నవువచనంబులాడ నవి సైఁపక వచ్చితి దేవ నావుడున్ రామా. 5. 220

క. అలతిర్యగన్వయాగ్రణి,వలన నశేషంబుఁ దెలిసి వారక యతిమంజులగతి వీడ్కొని రాజిలు, బలవద్రాగానువృత్తి భజియించె వెసన్ హ. వ. 2 59 (ఇది పై రెండర్థములకు నుదాహరణము.)

3. తప్పించుకొను

మ. నిదాఘాంశునా,వళి వీడ్కొన్న తమంబు గాంచి వనిలో వర్తించు మంచోయనన్ వసు. 1 189

వీడ్కొలుపు(లుపు) = వీడుకొలుపు స. క్రి. పోయి రమ్మని సెలవిచ్చి పంపు, పంపు

క. పూఁబోణులకును విటులకు, వేఁబోకంబఁ దలరు సొంపు వీడ్కొలుపుఁ బలిన్, లేఁబోకఁ బోఁక తోఁటల, పూఁఖాళల కమ్మతావిఁ బొదవిన గాడ్పుల్ భీమ. 1 95

ద్వి. రేపు మాన్పెద నింత ద్రేఁగును మీకు, వని మహీప్రజలెల్ల నాదరం బెసఁగఁ, జముఁడని వీడ్కొల్పె జననాథుఁడంత. హరిశ్చ. పూర్వ. 530

మ. ... మ మ్మాప్తసన్నులం బ్రోవ నా, యమతుల్ నీకెదురే జయింపఁగదవయ్యా యన్న లేన వ్వడా, యమరుల్వీడ్కొలుపుచు వారి వీడ్కొలిపి దైత్యచ్ఛేదనోద్యోగియై. ఉ. రా. 1 78.

క. కుందుచుఁ జారుల మఱియుం, గొందఱ వీడ్కొల్పి భానుకులవీరుల పెంపుం దెంపును గపి వీరుల, చందంబును దెలిసి తాల్మిఁ జని యల సుండై (రా. మా. 7 208)

2. విడుచు, త్యజించు

చ. ధరణిధరేంద్రనందన యుదగ్రతపోమహనీయ వేదనా,ఖర మఖలంబు వీడ్కొలిపి భావమునం బరితోషమందుచున్ హర. 4 36

3. త్రోయు

వ. ... విబుధనిర్ఝరిణీపాథఃపూరంబువఁ బొరొ ధరవీచీచక్రంబు వీడ్కొలుపుచు ... కాశీ. 6, 175,

http://teluguthesis.com/index.php

వీడ్కోలు=వీడుకోలు వి 1. వీడుకొనుట, పోవ ననుమతి

మ ... మునివంశోత్తము నంఘ్రిపద్మము శిరం
బుం జేర్చి వీడ్కోలొసం, గొనరింపన్ జనియెన్
బురంబునకు నిత్యోద్భాసితైశ్వర్యుఁడై నృసిం.
2. 48.

క తల్లియుఁ దండ్రియు వెఱఁగునఁ, బల్లవడన్
వారికడకుఁబోయి తడయఁగా, నొల్లక పయనపు
వీడ్కో, లెల్లం దనయిచ్చ నడపియె త్తెర వెడ
లెన్ భార. ఉద్యో. 4 162.

2. విసర్జనము, విడుపు

మ. ... చెక్కులు ఫాలంబు చెమర్పఁగా టతొంద
వీడ్కోల్ చెంద బంగారుగా, ఖలు టోకియ్యఁగ
మార్పులెచ్చఁదలు అచ్చో నిక్కఁ దాళస్థిన్,
దలయంచెన్ గనుదోయి సొక్క సొకకాంతా
మౌళి మంగాంబకున్ ప్రబంధ 570

3. విడిపించువాఁడు.

సీ. బలభగర్భుని చదువులచెఱ వీడ్కోలు వరాహ.
5 59.

వీడ్చు=వీడుచు స. క్రి. (√ వీడు) 1. విప్పు, విడఁ
జేయు.

క. తెలవ యొకతె నిద్రింపఁగ, నెఱిఁగట్టిన వలువ
వీడ్చి వేగుట తెలుం, గలిపించి నీ కుమారుఁడు,
వెలిచుచు నది వలువ వగిలె విహితమె సాధ్వీ.
(భాగ. 10. పూ. 324.)

మ. కని సత్కారమణీయుతంబుగ వమస్కారంబు
గావించి శౌ, మనికాటాహృతకుంతలద్వయము
నాత్మస్వర్ణచేలాగ్రమం, దనమున్వీడ్చి యొసంగ
నందుకొని మోదంబంది యా నందనం, దను దీవిం
చుచుఁ జెంగటన్నిలిపెఁ జింతారత్నపీఠంబునన్
పారి. 3 25

చ. వెరవున జంటరైకముడి వీడ్చుటకుం గరకంక
ణంబులుం, హారువుగ మోవి యానుటకు ...
(శృంగారరసమంజరి 2. 6.)

2. దొంగిలించు, ఒరులమూటలనువిప్పి వానిలోని
వస్తువులు హరించు

చ. వెలయఁగ సొమ్ముతోడ ముడివీడ్చుటఁ బట్టిన
బట్రవేతితోఁ, గలయఁగ వెద్దప్రేన్నలి
క్రమ్మఱ వీడ్చునఁ గాలుఁ జేయుమం, బలమఱఁ
దున్ని మూఁడవగుసారి సహింపక యాతెఱుం
గఁగాఁ, దలఁదెగ వ్రేసి చంపుటుచితంబగు
నాయకులైనవారికిన్ విజ్ఞా ప్రా కాం. 95.

వీడ్పాటు=వీడుపాటు వి (√ వీడు) వ్యత్యయము,
అకటవికటము

క లింగంబుల వచనంబుల, భంగులు హీనాధిక
త్వపాటియు వీడ్పాటుం గదిరిన మనమున విం,
పుంగలుగం జేయు చంద్రుఁడు బుధులుచితోక్తిన్.
కావ్యా 5. 10

సీ కానఁడు నానాసేవకుల సేవ లెవ్వియుఁ గానివ
వీడ్పాటుగాఁ బనులు వనచు. ప్రభా 2. 108.

వ ... అప్పుడు తమ సుముఖాసక్తి మతి స్వంత
నామధేయంబులు స్త్రీత్వంబుల వెంబడిన వీడ్పా
టుగా సంకేతంబులు చేసికొనిరి ... కళా.
5 107

వీడ్యము=వీడియము, వీడెము వి (సం. వీటేయము·
త. వీడైయం.) తాంబూలము

సీ వీనుల నరసోఁకు వీడ్యంపుఁదావుల పలుకరింపుల
మేను పులకరింప. (అని. 3. 95)

ఉ, దూరముపోయి యెండఁబడి దూపిలివచ్చిన
ప్రాణనాథునిన్, ద్వారకవాటగేహాళుల దాఁక
నెదుర్కొని తీర్థమార్చి యాహారము పెట్టి
వీడ్యము సమర్పణచేసి విహారశయ్యపై, మారువు
తొత్తి చిత్తమున కుబ్బొవరించుట ధర్మమింతి
కిన్. కాశీ. 2 81

ద్వి. భూతి వీడ్యంబు తొప్పుగా నివేదించి ...
పండితా. పురా. 168.

వీడ్వడు=వీడుపడు అ క్రి. మాఱుపడు

క. చదువులు నమ్మనిచెప్పిన, తరువులు వీడ్వడితె
సుతకుఁ దల్లికి ... భార అను. 1. 111

గీ. పతియు భరియించుఁగావున భర్త యయ్యె,
భామ భరియింపఁబడుఁగాన భార్య యయ్యెఁ,
బరఁగనవి మనయందు వీడ్వడియె నిన్ను, నేన
యొల్లకాలము భరియింతుఁగాన భార. అశ్వ.
227.

http://teluguthesis.com/index.php

క. ధరణీవరాహలక్ష్మణుఁ, డరి లక్ష్మి వహింప వచ్చునప్పుడు నగరీతరుణుల తొడవులు వీడ్వడఁ, బోరిఁ దొడిగెడు కౌతుకంబు పొల్పగుఁ జూడన్ (కావ్యా 1. 80)

2. తరఁబడు

చ. తరఁబడె దివ్యబాణముల తంత్రము మంత్రముఁ దప్పెదుం గడున్, వడఁకెడుఁ జాపదండము మనంబును వాకు వశంబుగాదు వీడ్వడియెడుఁ జెయ్యి లంగము గడంకదొఱంకెడు .. భార. భీష్మ. 3. 351.

ద్వి. పలుకులు వీడ్వడ భావంబు వెడల, తలఁపులు గరగంగఁ దన్మయత్వమున . . ద్వి భాగ. 2 29. పా.

3. తెరపడు

గీ. పాదయు వీడయుఁబోలె వీడ్వడక మెలఁగి, యొకల కంటికిఁ జెప్పనై యుంరయవమ్మ. విక్ర. 4. 198.

సీ. వికచాబ్జములతోడ వీడ్వడు కమ్మల కడలు దైవాఱెడు కరుణఁదెలుపు భాగ. 6 263.

(ఇట ప్రతిఘటించు అని భావము)

4. బంధమునుండి తొలఁగు, తప్పుకొను.

ఉ. నా సుతుఁ డింద్రజిత్తు కదనంబునఁ బన్నగ పాశబద్ధులం, జేసిన నిర్జరాదులకుఁ జెల్లదు వీడ్వడవట్టి కట్టులుం, జాసి పరాక్రమించెదరు పంక్తిరథాత్మజులు ... భా రా యు 1058.

5. విడిపోవు, శిథిలమగు

సీ. ఆమయాగ్రణి రాజయక్ష్మధాతువులు వీడ్వడి తాఱఁ బెదవులు దడుపుకొనియె జై భా. 8. 17

వీణ సం వి ఆ. స్త్రీ. 1 వీణియ, తంత్రీవాద్యవిశేషము. 2. విద్యుత్తు, మెఱుపు. (మే ని)

వీణము=వీణాము . సన్నవస్త్రము, పలిసము, అంశుకము (శ ర)

వీణాదండము సం వి అ పుం. వీణెకు వెనుకవైపున నుండెడి కఱ్ఱ, ప్రవాళము.

వీణాము=వీణము వి వస్త్రము, అంశుకము

క. పన్నిటి జలకమాడెను, మున్నని వీణాము గట్టెను విఱులు దుఱిమెన్ . . జై భా 3. 11

వీణాస్యుఁడు సం వి అ పుం నారదుఁడు.

వీణి సం వి న్ పుం వైణికుఁడు, వీణవాయించువాఁడు

వీణి(ణె)య వి కస్తూరిమృగము యొక్క కస్తూరియుండెడు బొడ్డుకాయ

వ కస్తూరి వీణెయలును బల్లి గడ్డలును ... శల్లా 3 (శ ర)

చ ... మంచిచొక్కపుఁ గపురంపు గిన్నియలు కస్తూరి వీణెలు రాశిగాఁగఁ గొండపొడవు దెచ్చి వైచి రచటన్ విజ వి 2 90.

వీణి(ణె)య వి. (సం. వీణా) విపంచి, వాద్యవిశేషము.

క పణాయత లోచన న్ప్రాణాయత చిత్రగాత్ర పాంచాలికయై, వాణియ యీ రూపోయన, వీణియ వాయించె నొగిఁ బ్రవీణత మెఱయన్ వై జ 1 118

ఉ వీణియ ముట్టుటల్ మిగుల వింతలు పెంపులు చిల్కబోధతో, రాణ దలిర్పఁ బల్కుట కరంబపురూపము ... కళా 6 217

ఉ. . చేవడి వీణ మీటుటలు చిక్కొడలించుటలున్ సరింబడన్ ఆము 1 62.

వీణెకాయ వి (వీణె+కాయ) వీణకుఁ గట్టెడు తుంబీఫలము

సీ అతివ వతస్థితి నందమొందుటఁ జేసి వీణెకాయలు కొంత వీడు వచ్చు ... ముకుంద 2 102.

వీణెపిల్లి వి (వీణె+పిల్లి) కస్తూరి మృగము. (చి.ని)

వీతంసము సం వి అ పుం 1 మృగములను, పక్షులను బట్టుకొనుటకు ఉపయోగించు త్రాడు, వల మొదలగునది 2 పెంపుడు జంతువులనుంచెడు పంజరము, బోను మొదలగునవి 3. ఆట కేర్పఱిచినచోటు (ఆ ని.)

వీతనము సం. వి. అ. పుం కంఠముయొక్క పార్శ్వభాగము, కంధరాపార్శ్వము.

http://teluguthesis.com/index.php

వీతము సం. విశే. (అ ఆ అ) 1. పోయినది, గతమైనది. 2 విడిచిపోయినది, వెడలిపోయినది, 3 నిర్బంధములేనిది, స్వేచ్ఛగా నున్నది 4 తొలఁగింపఁబడినది, వినాయింపఁ బడినది 5 అంగీకరింపఁ బడినది, ఒప్పుకొనఁ బడినది 6 మచ్చిక చేయఁబడినది, శాంతమైనది 7 శూన్యమైనది, లేనిది 8 కోరఁ బడినది, అభిలషింపఁ బడినది 9 ధరింపఁ బడినది

వి అ. పుం. యుద్ధానర్హమైన, లేక, యుద్ధమునకు సిద్ధముచేయని గుఱ్ఱము, లేక ఏనుఁగు.

వి. అ న ఏనుఁగు నంకుశముతో పొడుచుట, మదముతోఁ దన్నుట

వీతశోకము సం. వి అ. పుం అశోకవృక్షము

వీతసూత్రము సం వి అ న పవిత్రసూత్రము, జన్నిదము,

వీతి సం. వి. ఇ పుం. గుఱ్ఱము

స్త్రీ. 1. గమనము, గతి, పరుగెత్తుట 2 పుట్టించుట, ఉద్భవింపఁజేయుట 3 (సుఖాది) అనుభవము. 4. తినుట 5 దీప్తి, ప్రకాశము. 6 శుభ్రముచేయుట, శుద్ధి

వీతిహోత్రుఁడు సం. వి అ పుం 1 అగ్నిదేవుఁడు 2. సూర్యుఁడు.

వీతెంచు అ. క్రి. (వీచు+తెంచు) 1. వీచుచు వచ్చు.

క. అని యాదమఱచి పలుకఁగ, వెనుక దెసం జల్ల గాలి వీతెంచిన గ్రక్కున నులికిపడి పదంపడి, హనుమంతుని దిక్కు చూచి యవ్విభుఁ డనియెన్. రామా 7 46

దండకము ... ఉద్వేల శైత్యంబుతో గంధవద్గంధవాహోర్మికశ్రేణి వీతెంచె దశా 4 282

2 శ్రవణగోచరమగు, వినవచ్చు

ఆ. కర్ణకర్ణ వచ్చి కావు మనాథుల, మైత్రి మను నెలుంగు లగ్గలముగ, బలములోన నెల్లఁ గలయంగ వీతెంచె, నార్తి నెల్లముగ జనాధినాథ భార ద్రోణ 1 18

శా వీతెంచెన్ మధుమాస లక్ష్మి తరుణీహిందోళ రాగధ్వనుల్, వీతెంచెన్ బటుమీనకేతనముతో విల్లుండి పూఁదేరిపైఁ, బోతెంచెం దలిరాకుఁ గైదువుల ... పి. శకుం. 2 121.

గీ విపిన వీథుల వీతెంచెఁ గుపితమదన, సమద భుజ వతనుమ ధనుష్టాంకృతములు ... మను 6.29.

వీథి సం వి. ఈ ఇ స్త్రీ. 1 రథ్య, బాట, త్రోవ. 2 శ్రేణి, పంక్తి 3 అంగడి, దుకాణము 4 ఇంటి ముందటి వైపు దద్దళము, డాబా 5. రూపకవిశేషము, దశవిధ రూపకములలో నొకటి

వీథిక సం వి ఆ స్త్రీ. 1 వీథి, బాట 2 చిత్రకుడ్యము, చిత్తరువు వ్రాసిన దీర్ఘపటము

వీధ్రము సం విశే (అ ఆ అ.) శుభ్రమైనది.

వి. అ న 1 ఆకాశము 2 గాలి 3. అగ్ని

వీది వి. (సం. వీథి) వాడ, వీథి

క తదనంతరంబ రాముఁడు, మొదలగు యాదవుల కెల్ల మోదము వెలఁగున్, మది మొలవఁ జక్రధరుపై, వదలక విమవీదిఁ బుష్పవర్షము గురిసెన్ ఉ హరి 1 122

లయగ్రాహి వీదులను గన్మఱువు వేదుల మరుత్తరుల పాదుల సరోవర తటాదుల మణిప్రాసాదములఁ గేలిగిరిపాదములఁ దగ్గతవయోదముల బంధుగృహ భేదములఁ గాంచెన్. రామా. 6 111.

ద్వి వేడుక మది దొదవించు వీదులును, వీథులు దోఁచు మాణిక్యవేదులును ... ద్వి. హరిశ్చ. పూ 111.

వీవాహము సం. వి అ. పుం కప్పు.

వీని(నె)య=వీణియ వి విశే.

వ కన్నియలన్ను చూపం బూఁదేనియలాని వీనియలయందుం బాడు నేర్పులకు మెచ్చి ... యయా 4. 18

(శ ర పా "తీనియల యందుం బాడు" ముద్రి. పా.)

వీను వి √విను కర్ణము, చెవి

చ మునిపతి వచ్చి పూనొనఁగ మోదముతోడ భవత్ప్రియాంగనన్, విమతి యొనర్పఁగా వినిన వీనుల మా చవిగాని మాటలన్, వినవలసెం గదా . . పారి 1 128

క. ఆ నెలఁతయు నవపులుకులు, వీనుల కెడఁజేసి వాని విశ్రవు సుతుఁగాఁ, దా నెఱిఁగి హీనుఁ డనక య, హీనత నాతిథ్య మొనఁగి యిట్లని పలికెన్ ఉ. రా. 3. 108.

http://teluguthesis.com/index.php

సీ. నిక్కి వీనులతోడ నెక్కసక్కెములాడు కరణి నున్నవి వీని ఘనభుజములు . మను 2 36.

వీనుల తేనె చెవులకింపు, శ్రోత్రానందము.

ఉ. వీనుల తేనెయై కురియ వింతగఁ గావ్యరసంబు గ్రోలి య,మ్మానవకోటికిం నృసిం పీఠి. 1. 7.

వీనులపండువు శ్రోత్రానందము.

గీ. మత్తకోకిల నివ్వన మధుకర, భాషణంబులు వీనుల పండువగుచుఁ, దనకుఁ దత్పురి నుపవనాంతరములందు ... విక్ర 1. 93

వీనులు చిల్లులు వోవుట శ్రుతి కటువుగాఁ బలుకుట వలన చెవులు తూఁటువడుట, శ్రుతి కటువుగా నుండుట.

వీనులు చిల్లులువోవ నా పొల్లుమాటలు వల్లించిన ఫలమేమి ?

వీనులవిందు శ్రోత్రానందము, కర్ణోత్సవము, చెవులకింపు.

క. కందువ మాటలు సామెత, లందముగాఁ గూర్చిచెప్ప నది తెలుఁగునకుం, బొందైరుచియై వీనుల, విందై మఱి కానిపించు విబుధుల మదికిన్. మొ రా. పీఠి 18

ఉ ... చక్కురా, కోడు మొగంబు వారల యశోధనులన్ బగదాయ చూడ్కికిన్, వేడుకఁ గొల్పరే వినిన వీనులవిందులు గావె తత్కథల్. రామా 7. 189

వీనులకు విందు వి కర్ణోత్సవము, శ్రోత్రానందము

సీ కడిఁది విల్దునియు చప్పుడు వీనులకు విందు సేయు నెప్పుడటంచు సీత దలఁప .. ఉ. రా. 1. 88

వీనుమిగులు అ త్రి (వీను+మిగులు) ప్రసిద్ధికెక్కు

సీ. అర్థంబు కాశీపురాణాంగణంబునయందు నానా ప్రకారమై వీను మిగులు ... కాశీ. 3 49

వీనులకంటి వి (వీను+కన్ను) సర్పము, చక్షుశ్శ్రవము.

ఉ వీనులకంటి తొయ్యలియు వేల్పువెలంతియు జక్కి మోరలే, జానయు ... అచ్చ. రా. బాల. 144.

ఉ ... వీనులకంటి జన్నిదము వ్రేలెడు బొజ్జయుఁ గల్గుగుజ్జు వాఁ, డేనొనరించు కావ్యమున కెప్పుడవిఘ్నము సేయుఁగావుతన్. కుకచ. 1 14.

వీనులచూపు వి (వీనులు+చూపు) చక్షుశ్శ్రవము, సర్పము

ఉ వీనుల చూపు పెండెముఁ దవిల్చిన మంచము కోడి కైదువుం, బూనిన ప్రాఁత వేల్పుఁ గని పోకులఁ బోయిన వెన్నుఁ డిట్లనున్ ఉ. హరి. 2. 172

వీనెగాజులు వి. బాలక్రీడా విశేషము

సీ. వీనెగాజులు పోతుటీనె గుజ్జంబులు నాగ కంబాలాట పట్టకోతి ... హంస. 3 146.

వీపు వి (ఇది సానుస్వారమని శ. ర., ఈ క్రింది ప్రయోగములు నిరనుస్వార మనుటకు నిదర్శకములు.) పృష్ఠభాగము, వెన్ను

క. ఆపన్నగ ముఖ్యులఁదన, వీపునఁ బెట్టికొని పఱచి విపినములు మహా, ద్వీపములు గిరులు నిఖిల ది, క్పాల పురములుఁ జూపెఁ బవహారలకున్. భార ఆది 2 44.

క వీ పెక్కురమ్ము లంకా, ద్వీపముతోఁ గూడ నైన దేవి నిను నే, నేపునఁగొనిపోవుదు,నీపతి కడ కడిగడచి నిమిషములోనన్. భా. రా. సుం 305.

సీ. వృద్ధ కచ్ఛపరాజు వీపంఘ్రి పీఠంబు మతతతం గిణి వెల్లి శిరముపాగ . హర 5 19

వీపుగానరాడాఁగుట వెన్ను కనఁబడునట్లు డాఁగుకొనుట (రహస్యముగా డాఁచికొన యత్నించియు దాని బయలుపఱచుట.)

ఉ. డాఁ గడు వేగిరించెఁ గద తద్గతి నీవు నెఱుంగ సిగ్గునన్, లోఁగుచు నింతమండి యుఁక లోనుగ నొల్లక పట్టఁబట్టఁగా, నేఁగుచుఁ గోరు నీబలిమి నీప్సిత సిద్ధిగ వీపుగానరా, డాఁగుట దీనిపేరు నిబిడం బిడి కాలికకెల్ల సాత్మలోన్. ప్రభా. 5 17.

వీపుగోల వి. (వీపు+కోల) వెన్నున మోఁదెడు బెత్తము

http://teluguthesis.com/index.php

ద్వి మొగి బౌద్ధసమయుల ముక్కుపైఁ గత్తి,
యొగిని నార్హత సమయుల వీపుగోల పండితా.
వాద 173. పా.

వీపువ్రేయు = వెన్నునఁ బఱచు.

క అనిబెట్టిదంబు లాడుచు, జనపతి చూడంగ
సురుచి సవతికొడుకుఁ జయ్యన రెట్ట బట్టి
పొమ్మని, వెనుకకుఁ బడఁద్రోసి వీపు వ్రేసెన్
బెలుచన్ వి పు 2. 15

వీప్స సం వి. అ స్త్రీ 1 వ్యాప్తి, అంతటను వ్యాపించుట 2. ద్విరుక్తి, చెప్పినది మఱలఁ జెప్పుట

సీ... వీప్సయో కాని పూవిలుకాని సఖునకు
నామ్రేడితమొ కాని యబ్ధిజునకు ... కాశీ.
4. 191

(బుధుని వర్ణనము ఇట వీప్స అనఁగా ప్రతిబింబము అని అర్థము.)

వీయను అ క్రి (వీ+అను) అంగీకరించు, ఒప్పుకొను.

గీ. అరిగి తండ్రికిఁ బ్రణమిల్లి యతఁడు కమ్మ,
వచ్చుటలు దెల్పి తేజీదువాళిసోలి, నలసి
యున్నాఁడ నీవేఁగు మనుచు ననుప, నగు
మొగంబున వీయని నగరు వెడలి. కువల.
4. 212

వీయపురాలు వి (వీయము+ఆలు) వియ్యపురాలు, కోడలి తల్లి, అల్లుని తల్లి, కొడుకు అత్త, కూఁతురి అత్త.

ఉ వీయపురాల వైతి గదవేయిపు, దత్తవు తొంటి
వావినో, తోయజనేత్రుఁ గాంచిన వధూమణి నీ
సుతఁ బెండ్లియాడఁగా, నాయము నా కుమా
రునకు వర్మిలి హత్తఁగ వత్త వావిచే, నాయువు
గల్గువాఁడవు నటంద్రు శుభంబగు దీన నెంత
యున్ విజ వి 3 126

వీయమందు అ క్రి (వీయము+అందు) సంబంధము చేయు

ఉ. ఈ వనజాత బంధుకులుఁడీ నిమివంశ్యుని తోడి
బాంధవ శ్రీక చలింపఁ బాటుట శచీధవుఁ
డీశుఁడు వీయమంది నస్సై వెలయించు చం.
శా. 3 108

వీయము = వియ్యము వి వైవాహిక సంబంధము

సీ ఒండొరువుల తోడ నొప్పిదంబుగ వీయమందు
వారుగ నిశ్చయంబు చేసి ... దశకు 7 69.

వీర సం. వి. అ స్త్రీ. 1 వీరుని భార్య. 2 మగఁడును, బిడ్డలును గల స్త్రీ 3. ముర యనెడి సుగంధ ద్రవ్యము 4 మద్యము 5 కలబంద. (వృ. వి.) 6 అరఁటిచెట్టు (వృ వి) 7 ఉసిరికచెట్టు (వృ. వి) 8. కారుకొల్లి. (వృ వి)

వీరంధరము సం వి అ. పుం 1. నెమిలి. 2 మృగముతోఁ బోరాటము 3 చర్మ కవచము, తోలు చొక్కాయి

వీరకత్తి(త్తె)య వి (వీరము+కత్తియ) వియ్యపురాలు, జాయాపతుల తల్లులయం దొకతె కొకతె వీరకత్తియ యగును అల్లుని తల్లియేని, కోడలి తల్లి.

గీ కూరిమిని వీరకానికి వీరకత్తియకును దోలు
వేల్పు గొంగ యన్నకును మేటియు ... నీలా
3 87

వీరకము సం వి అ. పుం కరవీరము, గన్నేరు (వృ. వి)

వీరకాఁడు వి (వీరము+కాఁడు) వియ్యంకుఁడు, భార్యాభర్తల తండ్రులు ఒకనికొకఁడు వీరకాఁడగును. అల్లుని తండ్రియేని, కోడలి తండ్రి యేని వీరకాఁడగును

గీ అంతఁ గొడుకులఁ గోడండ్ర వందలముల.
నునిచికొని వీరకానిఁ దోడ్కొని చెలఁగుచుఁ,
బంతితేరుల దొంద్రతోవపట్టి యరుగు, చున్నచో
నబ్బగం బొప్పు నొక్క యెడను అచ్చ. రా
శాం 1. 198 (చూ. నీలా 3. 87)

వీరణము వి డంగురము, చర్మవాద్య విశేషము.

సీ క్రొక్కారు మెఱుఁగు లుక్కున ప్రుక్కఁగాఁ
జేయువెలఁదుకల్ బంగారు వీరణములు ...
యయా 4 158

గీ సన్న వీరణముల మ్రోఁత శంఖ కాహళార్భటి
ఢక్కకా హుడుక్కారవములు ... రా. వి.
2 49.

వీరణము సం. వి అ న వట్టివేరు (వృ వి.)

వీరణయురుము వి. (వీరణము+ఉరుము; వృత్తి నివర్ణ లోపము) చర్మవాద్య విశేషము.

http://teluguthesis.com/index.php

వ డోలు గౌరు గుమ్మెత తమ్మెట వీరణ యురుము యొంటికంటి యురుము ... హంస. 8 29

వీరతరము సం. వి. అ. పుం. బాణము
వ. వట్టివేరు. (వృ. వి.)

వీరతరువు సం. వి. ఉ. పుం. 1 ఒకవిధమగు మారేడుచెట్టు, బిల్వభేదము. (వృ. వి.) 2 అర్జున వృక్షము (వృ. వి.)

వీరతాంబూలము సం. వి. అ. న. వీరత్వము చూపుటకుఁ బ్రతిజ్ఞ చేసి పుచ్చుకొన్న తాంబూలము.
ద్వి. బొంగుచు వీరతాంబూలంబు గొనుచు . జన. వృ 7. 896.

వీరతాయెతు మి. వి. వీరులు బిరుదుగా కట్టుకొను తాయెత్తు. క. మగలాతి వీర తాయెతు... చంద్ర. (శ. ర.)

వీరపట్టము సం. వి. అ. పుం. వీరులు ధరించెడి యొక విధమైన వేషము.

వీరపానము సం. వి. అ. న. యుద్ధమునకుఁ బూర్వము ఉద్రేకము కలిగించుటకుఁ గాని, యుద్ధానంతరము ఖేదమును బాపుకొనుటకుఁ గాని యుద్ధభటులు త్రాగెడి మద్యము

వీరప్రసవ సం. వి. ఆ. స్త్రీ. వీరప్రసువు

వీరప్రసవిని సం. వి. ఈ. స్త్రీ. వీరప్రసువు.

వీరప్రసువు సం. వి. ఉ. స్త్రీ. 1 వీరునిగన్న తల్లి, వీరమాత. 2. మగశిశువును గన్నతల్లి

వీరభద్రపళ్లెరము మి. వి. (వీరభద్రుఁడు+పళ్లెరము) వీరభద్రునకు నైవేద్య మొసఁగెడు పెద్ద పళ్లెము
సీ... భీమవారపు వీరభద్ర పళ్లెరమిదు గృహదైవతంబు లిట్టింకు లింక ... ఆము 4. 48.
వీరభద్రపళ్లెర మిడుట, ఒకానొక శైవార్చనము.

వీరభద్రము సం. వి. అ. పుం. 1 అశ్వమేధ యాగమునకు పనికివచ్చు గుఱ్ఱము. 2 వట్టివేరు (వృ. వి.)

వీరభద్రుఁడు సం. వి. అ. పుం. 1. శివునిచేఁ దక్షభటుల నుండి సృజింపఁబడిన యొక మహావీరుఁడు. 2. ప్రసిద్ధ వీరుఁడు

వీరమద్దియలు=వీరమద్దెలు వి. బ. (సం. వీరమధ్యమ్) స్త్రీలు కాలి పెద్దవ్రేలిని ధరించెడు భూషణ విశేషము.

చ. తరుణుల వీరమద్దియల తాఁకునఁ జిందఱవందమైన క్రొ, న్నురుగులతోడ శైవలము నూలుకొనంగ నితంబ పంక్తిపైఁ, బొరలుఁ దరంగ రాజి విరి పూవులు వీడిన కుంతలంబులం, బరఁగు పదంబులం దెలిఁగి పైఁబడ వేర్చు విటాళి కైవడిన్ ఉ. హరి. 5 64

గీ. వెలఁది మట్టెలు పిల్లాండ్లు వీరమద్దియలును నందెలు మొలనూళ్లు నంగుళీయ, కంకణాంగద హార తాటంక ముఖ సమస్త భూషణములు దాల్చి మార్చిమార్చి ప్రభా. 4. 138

సీ. మద్దెలు పిల్లాండ్లు మఱి వీరమద్దియ లలమిఁ దొడంగెఁ దొయ్యలి యొకర్తు ... యయా. 4 89

వీరమద్దెల మి. వి. వాద్యవిశేషము
గీ. సమరసంగీత వివిధ వాద్యములతోన, కలయ విడిదిలో వీరమద్దెలలు సులిసె ... కు. సం 11 51

వీరమద్దెలు వీరమద్దియలు

వీరమలహరి వి. వాద్యవిశేషము
సీ. వేలువుఁ బూఁబోండ్ల గేలిసేయు నొయారి చెలువలు దగ వీర మలహరులను ... యయా. 4 158.

వీరము వి. (సం. వీరః) బీరము, శౌర్యము
చ. గురుని యుపేక్షఁ జేసి తనకున్ సమరోద్ధతి నెల్ల చాని నీ, వెరవిఁడి గానతేఁడు తన వీరముఁ గొని విఱ్ఱవీఁగెడున్ ... భాత. ద్రో 2. 49
క. సైరంధ్రి సెప్పె నీ దగు, వీరమ్మును తెంపు లావు వెరవును మాకున్ ... భార. విరా 4. 34

వీరము సం. వి. అ. పుం. 1 శృంగారాది నవరసములలో నొకటి (ఇది దానవీరము, ధర్మవీరము దయావీరము, యుద్ధవీరము అని చతుర్విధము)
శా. వీరం బాఁడుఁదనంబు నొందెనవఁగా ...హరి ఉ. 4 15.
2 అగ్ని. యాగ సంబంధియైన యగ్ని. 3 అర్జున వృక్షము (వృ. వి.) 4 కరవీరము, గన్నేరు. (వృ. వి.)

న 1 కర్కాటశృంగి (వృ వి) 2. కిక్కెస. (వృ వి) 3 తామఁదుంప 4. మిరియము

వీరముద్దియ = వీరముద్దె వి. (సం. వీరముద్రికా) స్త్రీలు కాలి పెద్దవ్రేలిని ధరించెడు భూషణ విశేషము.

వ మట్టియలు వీరముద్దియలు పాయ వట్టంబు లాదిగాఁగ యలంకారముల నలరించిరి నైష. 6 44

సీ. తళుకుఁ బిల్లాండ్లు బిబ్బిలి కాయలును మట్టియలు వీరముద్దెలు నందియలును ... కళా 7 66.

వీరముద్రిక సం వి ఆ. స్త్రీ వీరముద్దియ.

వీరముష్టి సం. వి ఇ పుం కోమట్లను యాచించుకొని జీవించెడు ఒకతెగ భిక్షుకుడు. (శ ర., వా)

వీరరజము వీరరజస్సు సిందూరము.

వీరరజస్సు సం. వి స్. న సిందూరము

వీరరాహుత్తుఁడు వి. (సం వి. అ. పుం) శూరుఁడైన రౌతు

సీ. వీరరాహుత్తుల శూరతఁ బొలియించి తురగ సంఘంబుల ద్రుంచి వైచి ... పరమ. 4 159.

వీరరేణువు సం. వి. ఉ. పుం భీమసేనుఁడు. (త్రి ని.)

వీరపట్టము మి వి వీరులు ధరించు బిరుదు చిహ్నము.

ద్వి. కసితంపుఁ దిలకముల్ కానికంబులును, వెస తోడి నడపులు వీరపట్టములు .. పండితా. పర్వ. 362 పా

వీరపతి సం. వి. ఇ. స్త్రీ. జీవత్ పతిపుత్రి స్త్రీ. పతియుఁ బుత్త్రులు బ్రతికియుండిన స్త్రీ.

వీరవిప్లావకుఁడు సం. వి అ పుం తక్కువ జాతి వారినుండి సంపాదించిన ద్రవ్యముతో యజ్ఞము చేయు బ్రాహ్మణుఁడు

వీరవృక్షము సం వి. అ.పుం అర్జునవృక్షము.(వృ వి.) 2. నల్లజీడిచెట్టు. (వృ. వి.)

వీరసువు సం. వి. ఉ. స్త్రీ. 1. వీరమాత. 2 పుత్త్రుని గన్న తల్లి.

వీరసేనుఁడు సం వి. అ. పుం. నలచక్రవర్తి తండ్రి

వీరసైన్యము సం వి అ న. వెల్లుల్లి. (వృ. వి)

వీరస్కంధము సం. వి అ పుం. ఎనుఁబోతు.

వీరహుఁడు సం. వి. న్ పుం. నిత్యాగ్నిహోత్రము మానివేసిన బ్రాహ్మణుఁడు.

వీరాణము వి వీరణము. (శ ర)

వీరామ్లము సం వి. అ పుం ఆమ్లవేతసము, ఎఱ్ఱగోఁగు, పుల్లగోఁగు. (వృ వి.)

వీరాశంసనము సం వి అ న. 1. భయంకరమైన యుద్ధభూమి 2 కావలి యుండుట. 3 నిరాధారమైన యాశ (వి॰ శ్యాముస)

వీరాసనము సం వి అ న 1 యోగులు మున్నగువారు కూర్చుండెడి తీరులలో నొకటి 2 ఒక తొడమీఁద రెండవపాదమును ఁ, మఱి క తొడక్రింద మఱియొకపాదమునుంచి కూర్చుండుట.

వీరిఁడి వి అవివేకి, మూర్ఖుఁడు, ప్రాచీనరూపము వీఱిఁడి.

క కూరలు పెరుగును మెసవెడు, వీరిఁడికంట మోతుపడని వివరావేమా వేమ 3 222

వి॰ వివేకరహితము, మూర్ఖము

ఉ వీరిఁడి మాటలేల వినవే యలవాఁడెకళింత కన్యకా, తీఁమువన్ వసించి ... రాజ చ 3 52.

వీరుఁడు సం విశ (అ అ అ) 1 వీరరస ప్రధానుఁడగు నాయకుఁడు (దాన, దయా, ధర్మ యుద్ధ వీరులు అని నాల్గు తెఱఁగుల వీరులు) 2 ధైర్యము గలవాఁడు 3. శౌర్యము గలవాఁడు. 4 శ్రేష్ఠుఁడు. 5. కులాచార సంపన్నుఁడు.

వి అ. పుం. 1 యోధుఁడు. 2. నటుఁడు 3. సూర్యుఁడు. 4 భర్త. 5. పుత్రుఁడు. 6 జిన దేవుఁడు 7. విష్ణుమూర్తి

వీరుధ సం వి. ఆ. స్త్రీ వీరుధము.

వీరుధము సం. వి ధ్ స్త్రీ 1. విశేషముగా నల్లుకొనెడి తీఁగ. 2. పొద, గుల్మము. 3. కొమ్మ, చిగురుఁగొమ్మ 4. నఱికిన తర్వాత చిగిర్చినచెట్టు

వీరువారు న బ. (వీరును + వారును) సామాన్యులు

వ ... గానలోకంబున వచ్చుటంతియ కాని మఱి వీరువారునుం బలెఁ బట్టణంబుల నెట్టుకొని యిట్టునట్టు మహిమలు పచరించువారము కాము. కళా 3. 41.

వీరేశుఁడు (వీరేశ్వరుఁడు) సం. వి. అ పుం. 1. కాశీపురమునఁగల శివుని యర్చావతార భేదము. 2. వీరులలో శ్రేష్ఠుఁడు.

http://teluguthesis.com/index.php

వీర్యము సం వి అ న 1. వీరధర్మము, శౌర్యము, పరాక్రమము 2 బలము 3. పుంస్త్వము 4 ధైర్యము. 5 శక్తి, సామర్థ్యము (తపోవీర్యము). 6. మందుయొక్క మంచిగుణము 7. శుక్లము, రేతస్సు.

వీఱిండితనము వి. అవివేకత, బుద్ధిహీనత
ఉ. ... ఏ, వాండొకరుండనే పలుక కూరకనేరక యుండఁజేయు వీఱిండితనంబుచేత నిసిఱింతలు వాటెడిఁ జిత్తమిప్పుడున్ ఉ హరి. 4. 149·

వీఱిఁడి విశే. 1. అవివేకి, బుద్ధిలేనివాఁడు, తెలివిది
ఉ ... వీఱిఁడియైన మానినికి వెండి వివేకము గల్గ నేర్చునే ... భార. ఉద్యో 8 107
(వెఱిఁడి శ ర హ)
ఉ వింతె ఖలుండు వసుఁదను వీఱిఁడిపాఱుఁడు... కు. సం. 2. 84.
2. వెఱ్ఱి.
చ. వినవె తొలంగియున్ మఱియు వీఱిఁడి మాటలు వేయు నేటికిన్ భా కర్ణ 2 84.
ఉ. వీఱిఁడి చూపులున్ గులుచవిప్పును ... దశకు 10. 67.
ఉ ... క్రూరుఁడు మారుఁడేనియు, శీగము మీఱ వేయఁ డొకపెట్టున నెట్టనఁ బోవనట్టియా, వీఱిఁడితీవ మేటి కని వేమరు వేమరు వేచుచుండఁగన్ కృ. శకుం. 2. 211

వీలు=ప్రీలు అ. క్రి. 1 చీలు, పగులు.
ఉ. కూలఁబడెం దిశల్ కుధరకూటము లుర్వికి రాలె నేల పాతాళముదాఁక వీలెజలద ప్రకరోదరముల్ చిరింగె . . రామా. 8 61
2. తగ్గు, ఓడించు.
రగడ....వీలకొల పమరె వరవిందములఁ గుందములఁ, లీలఁ దళుకొత్తఁగ మిళిందములడెందములఁ.... రాఘ 2. 6.
ఉ. నెట్టన రేయినిం బగలు నేరమి నెట్టునటంచు వేలుపుల్, నెట్టియుఁ గొట్టముల్ చలుప వీల నిచే బలువొప్ప నొక్కఁడున్, బట్టము గట్టుకొన్న వృషపర్వుని కూఁతుర ... యయా, 3. 75.
3. కూలియాడు.

చ కనుఁగవ వ్రక్కవూరములు గ్రమ్మఁగ విడిన కాకపక్షమున్, వెనుకకు వీల దైవ్యరస వేదన నిల్వఁగలేక యేడ్చుచున్ . వి పు. 2 16.
4. ఉపయోగపడు, పనికివచ్చు.
ఉ వేలక కాలజిత్ప్రముఖవీరులు మున్న కుశాకు గావహిం, గూలిరి రక్తధారలు బుగుల్కొన లక్ష్మణుబ్రోల. (జై. భా 6 197.)
వి అనుకూల్యము
ద్వి కాఁపు గేపులబోజు గడితల తేజు, ధూపవాసన మేలుతోడవుల వీలు. ద్వి తి పా 1 3 ఫా 8 ప.
విశే అనుకూలము వ్యావ. ఆ పని వీలుగా లేదు.

వీలుకొను అ. క్రి (వీలు+కొను) అనుకూల్యము నొందు, అతిశయించు.
గీ తమ్ముఁ బెడఁబాసి వసుధానుభోగరాజ్య, క్రాంతవరపంటి వనవింటి కొమరువంటి, నీటు కాఁడైన యల తిప్పన్నపతిఁ జేర, విరహాగ్ని మంట తమయందు వీలుకొనఁగ శుచం 1 81

వీలుపడు అ క్రి (వీలు+పడు) అనుకూలమగు, సరిపడు
వ్యావ. ఆ కార్యము చక్కఁజేయుటకుఁ బ్రయత్నించితిని గాని యది వీలుపడదయ్యెను

వీవధము సం వి అ పుం 1. కావిడి 2. భారము, బరువు 3. పెద్దవరి (వ్య వి) 4 బాట, మార్గము

వీవధికుఁడు సం వి. అ పుం 1 కావటివాఁడు, కావడిమోయువాఁడు 2 చిల్లర సరకుల నమ్మువాఁడు, సామాన్యవర్తకుఁడు.

వీవన వి (√ వీఁచు) విసనకఱ్ఱ
గీ అనుచు వెతనొందు జనకుని యౌవనంబుఁ, జూచి యతలూన భాషించె సుందరాంగి, శాంతిమై జాఁబెట్టిన పావకంబు, వీవనం బడఁ బైపయి విసరినట్లు కృ శకుం. 3. 108.
సీ. నిద్దంపు నెత్తంపు గద్దియల్ నవరించి వలివాలి గాడ్పు వీవనలు వైచి అచ్చ రా అయో. 104.
సీ. ఘనరతి శ్రమజాత ఘర్మాంబు లార్పంగ పతి పతు వీవన వగుదుగాదె. భా. రా. కిష్కిం. 59.

http://teluguthesis.com/index.php

పీవని = క్షీఁగని క్షీణింపని, పూర్ణమయిన.

పీవలి వి (√ పీఁచు.) గాలి, వాయువు

చ విటపసమృద్ధభూజముల పీవలులన్ విరులన్ మరందలి, ట్పటలి వియత్ప్రదేశమునఁ బతులు వారిమరాల మండలం బెటువలె . వేం పంచ. 2 174

చ అల నగరాదిమౌళిసరసాగ్రణులెంచఁ జరించు చల్లపీవలి తను భృంగకోటి గొలువన్ విట నేతయనంగ సొంపుమై, నల రెడి దిష్టితతుల యందవుఁదావులు నెంది యుబ్బుచుం, గులుకుచు గుబ్బగుర్చుఁ గన్నెలతతూనల మేల్వలపూని సోకుచున్ (చంద్రి 1 106)

ద్వి ... కువలయేక్షణలు, తావుల కొండ నెత్తావి పీవలులు, పీవపీవనలొయ్య పీవ నాటెంత ద్వి పదము 3 193 పా

పీవలిచెలి వి (పీవలి + చెలి.) అగ్ని, వాయుసఖుఁడు.

క పీవలిచెలి వనిచిన ముక్తావళితో విభుని వక్ష మలరారెన్ దా, రావిసత ప్రతిఫలన, శ్రీవిలసిత కనకధరణి భృత్తటపోల్కిన్ చంద్రి 6 41

పీసబడి వి (పీసము + బడి) గ్రామమునందు భాగ ప్రకారము గలిగిన భూస్వాతంత్ర్యము (శ ర., వా)

పీసమంత విణ (పీసము + అంత) మిక్కిలి కొంచెము.

పంచచామరము. ఇవీయిసీ మొగంబునూడ కిల్లు వెల్వరించినవ్, వెస న్విసింగిపోవు సిగ్గు పీసమంత లేదు.. విప్ర. 4 59.

ద్వి. వెరకుచు నొక్కచో పీసమంతయును, నాసక్తి లేక సాయంగేహులగుచు, భాసిల్లుచుండిరి ... (పరమ ద్వి 1 42 పా.)

ఆ. కుకవికీటములకు సుకవి కావ్యములోన, నెమక పీసమంత వెరసులేదు ప్రబోధ 1. 30

పీసము వి 1. రూకలోఁ బదునారవభాగము

గీ గ్రహణసంక్రమణాదుల రాచేనగరఁ, గాసు పీసంబు వెడలమి గ్రాసమునకు, నాఁగవెట్టిరి క్షేత్రంబులందుఁ గొన్ని .... మనుచ. 3 129

చ. వెలుపలవడ్డి కిచ్చినను పీసము వచ్చును వట్టు లాడెనో ... కుక. 2. 579.

వ ..మదాంధుఁడనై యల్పవిద్యాలబ్ధి విడువ ముడువ వేసరని పీసంబుగల రెడ్డియుంబోలె. . అము 7 4.

2 ఒకదానిలోఁ బదునాఱవభాగము, మిక్కిలి తక్కువ భాగము

వ . పోంక మూపున పీసాలు 2 ... కొలుచు ఖండిపీసాలు (ద. శా 935)

సీ మనరాజుతోడ ధీమంతు లూహించి నచ్చి చెప్పిన పీసంబు తప్పఁగునె. రా వి 2 11

గీ జాలతను కాంతితో సాటి పోల గోరు, వృత్తి నతల ప్రవేశంబు పెక్కుమార్లు, చేసి యలుఁ బెటెఁగాని, పీసమైనఁ, బోలఁగాఁ జాలదయ్యె జాంబూనదంబు రసి 2. 105.

గీ ... పీసమంతటి మాత్రంబు వెలితి ప్రభ. కాశీ 6. 277.

పీసరపడు అ. క్రి (పీసర + పడు) వెలితిపడు, కొఱఁత పడు, పీసరవోవు. (శ ర.)

పీసరపుచ్చు స క్రి. (√ పీసరపోవు) వెలితి పడఁ జేయు.

ఉ సత్యవతీతనూభవనృశంసత భీష్ముని గుంత జన్మ సాదిత్యకుమారు నాఁక వధి చిరి రాజ్య మావిభూతి కాద్ధత్యము తోడుతన్ సమరధర్మము పీసరపుచ్చి వంచనాకృత్యజమైన యీనిబిడకిల్బిష మేమిటఁ బక్కనయ్యెడున్. (జై. భా 1. 56)

వ వదనమదిరామోదంబునం దదీయ దుర్వాసన పీసరపుచ్చం గర్ణంబునఁ బిసిఁసనసమశర మంత్రంబు చెప్పి. (ప్రబోధ 3. 51)

పీసరపో(వో)వు అ క్రి వెడలిపడు, తగ్గు

ఉ ఈఁగకాలియంతయేనియు పీసరపోవకుండ ధర్మమునను నడచి, రయ్య రొంటికాలం గ్రోధకామ ప్రయుక్తదండధరణ మొవ్వగా క (భార. శాం 2. 335.)

మ. ... పాంచాలిమానంబు పీసరపోకుండఁగఁ గాచినట్టి హరికిన్ సర్వంసహాభర్తకున్, గరుణావార్ధికిఁ గృష్ణమూర్తికి నమస్కారంబు గావించెదన్. శేష. 4. 70.

http://teluguthesis.com/index.php

సీ. కోరి శిలాగేహకుడ్యభాగంబుల వ్రాయుదు రమ్మహీశ్వరునిమూర్తి, వ్రాసికన్యాత్వగౌరవము వీసరవోవ దర్శింతు రనురాగతరళ దృష్టి. నైష. 1. 70

వ. ... అప్పువ్వుదండ గ్రక్కునఁ గ్రమ్మఱించివివరి కేసరంబులు వీసరవోవ, మకరందంబు చిందఁ దొరలు వెలుగం బుప్పొడి సడలం .. హర 6. 16.

ఉ. నీ సుగుణత్వమున్ దెలుపు చేర్పున నెచ్చెలు లిల్లఁ జెప్పఁగా, వీసరవోని మోహమున వీనుల విందుగ విందు .. (సాంగ. 2 58.)

సీ. విధిమార్గ మొక్కింత వీసరవోకుండ, వర్ణత్రి పాద్యాదిక్రియాకలాప, మాచరించి .. హర 4. 55.

వీసర(ము) వి. (వీసము + అర.) కొలది, కొఱఁత.
చూ: వీసరపోవు.

వీసె(వీయ) వి. తూనికవిశేషము, నలువది పలములు. (శ. ర., వా.)

వీసెలు వి. బ. భక్ష్యవిశేషము.
వ. కుడుములు దోసెలు వీసెలు రొట్టెలు ...., ఆది గాఁగల భక్ష్యంబులు. హంస. 1. 105

వు

వు అవ. 1. ఉదంతములైన నామపదముల మీఁదను గోశబ్దముమీఁదను ప్రథమైకవచనమున వచ్చు ప్రత్యయము.
ఉదా: విష్ణువు, ధేనువు, మధువు, గోవు మొ.
2. ఉదంతనామపదములమీఁది ప్రథమా బహువచనాది ప్రత్యయములకు వికల్పముగను, గోశబ్దమునకు నిత్యముగాను వచ్చు నాగమము.
ఉదా. తరు(వు)లు, మొ. గోవులు, గురు(వు)లు, బాహు(వు)లు.
3. ధాతువులపై వచ్చు మధ్యమ పురుషైక వచన ప్రత్యయము. ఇ, ఈ, ఐలమీఁద నున్నప్పుడు దీని యుత్వ మికారమగును కొన్నియెడల ఈ ప్రత్యయము లోపింపను వచ్చును.
క. ఎదురున్నరూపు వలుకఁగఁ, జదిఁగటకటఁబడవు వీవు ... భార. ఉద్యో. 1. 363.

సీ. భావధ్వనివ్యంగ్యసేవధిగాఁగఁ జెప్పితివి సత్యావధూ ప్రీణనంబు. (ఆము. 1 13)

క. మమ్మెఱుఁగుదె దిరి నెఱుఁగుదు .. భార. ఉద్యో 3 34

క. అవిభు ననంతరంబ ధ,రావలయము బూని తీవు .. ఆము 1 33

4. ప్రథమాంతమయిన యుష్మద్విశేషణమునకు వికల్పముగవచ్చు నంత్యాగమము.

క బాలసఖుండవు నాకును ... భార. ఉద్యో 1. 378.

చ సుగుణవు పుట్టినింటికిని జొచ్చినయింటికిఁ దేజ మెక్కఁగాఁ, దగుచరితంబునన్ నడచుధన్యవు. (భార ఉద్యో. 3 203)

వువూర్షువు సం విశే. (ఉ) వరింప నిచ్ఛగించిన వాఁడు, ఎన్నుకొనఁగోరినవాఁడు.

వూ

వూర్ణము సం. విశే (అ. ఆ. అ.) వరింపఁబడినది, ఎన్నుకొనఁబడినది.

వృ

వృంతము సం వి అ న 1. ఆకు, పువ్వు మొదలగు వాని తొడిమ. 2 జాకొమ్ము 3 చూచుకము, చేను మొన.

వృంతాకము సం వి. అ. పుం. వంగచెట్టు.
న. వంగకాయ.

వృంతాకి సం. వి ఈ. స్త్రీ. వంగచెట్టు.

వృంతిక సం. వి ఆ. స్త్రీ చిన్నకాఁడ.

వృకదంశము సం. వి. అ. పుం. కుక్క

వృకధూపము సం. వి. అ. పుం. 1. కర్పూరతైలము 2 అనేక వస్తువులు కలసిన పరిమళ ద్రవ్యము.

వృకధూర్తము సం. వి. అ. పుం సృగాలము, నక్క.

వృకము 1. తోఁడేలు. 2 సివంగి. 3 నక్క, సృగాలము 4. కాకి. 5. గుడ్లగూబ. 6. కర్పూరతైలము. 7 అనేకసుగంధద్రవ్యములు గలసిన వస్తువు. 8 అగిసెచెట్టు. 9. జఠరాగ్ని. 10. జాఁగరి.

http://teluguthesis.com/index.php

వృకారాతి సం. వి. ఇ. పుం కుక్క
ఇశ్లే వృకారి.

వృకుఁడు సం. వి అ పుం 1. దోఁచుకొనువాఁడు, దొంగ 2 క్షత్రియుఁడు 3 వృకాసురుఁడు.

వృకోదరుఁడు సం వి. అ పుం 1. బ్రహ్మ 2. భీముఁడు, కుంతీసుతమధ్యముఁడు.

వృక్క సం వి. ఆ స్త్రీ 1. హృదయము, గుండె. 2. మూత్రపిండము, మూత్రముచేరెడు కడుపులో నుండు మాంసగ్రంథి.

వృక్కము సం. వి అ. పుం = వృక్క.

వృక్ణము సం విశే (అ. ఆ. అ) 1 ఖండింపఁబడినది, నఱకఁబడినది. 2. చీల్పఁబడినది. 3 పగులఁగొట్టఁబడినది.

వృక్తము సం విశే (అ ఆ. అ) 1 శుభ్రముచేయఁబడినది. 2 పఱవఁబడినది, వ్యాపింపఁజేయఁబడినది.

వృక్షకము సం వి. అ పుం 1 చిన్నచెట్టు, మొక్క. 2 చెట్టు, వృక్షము. 3 కుటజము, కొడిసెచెట్టు.

వృక్షకుక్కుటము సం వి అ పుం అడవికోడి.

వృక్షచరము సం వి అ. పుం. శాఖామృగము, క్రోఁతి

వృక్షచ్ఛాయ సం. వి ఆ స్త్రీ. చెట్టునీడ

వృక్షచ్ఛాయము సం వి. అ న. పెక్కుచెట్ల నీడ, దట్టమైన నీడ

వృక్షధూపము సం వి అ పుం 1 కర్పూరతైలము 2 దేవదారువృక్షము.

వృక్షనాథము సం వి అ. పుం రావిచెట్టు

వృక్షభిదము సం వి ద్ స్త్రీ గొడ్డలి

వృక్షభేది సం. వి. న్. పుం 1. గండ్రగొడ్డలి. 2. ఉలి.

వృక్షమర్కటిక సం. వి ఆ. స్త్రీ ఉడుత

వృక్షము సం వి అ పుం. చెట్టు.

వృక్షరుహ సం వి ఆ స్త్రీ 1. బదనిక. 2. లతావిశేషము.

వృక్షవాటి సం వి ఈ స్త్రీ ఉపవనము, చెట్లతోఁపు.

వృక్షవాటిక సం. వి ఆ స్త్రీ = వృక్షవాటి

వృక్షశాయిక సం వి ఆ. స్త్రీ. ఉడుత।

వృక్షాంఘ్రి సం. వి. ఇ పుం వృక్షమూలము, చెట్టువేరు.

వృక్షాదనము సం వి అ. పుం 1 వడ్రంగి, యులి, విదారణము 2 గండ్రగొడ్డలి. 3. రావిచెట్టు. 4 ప్రియాలవృక్షము.

వృక్షాదని సం వి ఈ స్త్రీ. బదనిక

వృక్షామ్లము సం వి అ పుం. 1. మారేడుచెట్టు
న చింతపండు.

వృక్షాశ్రయి సం వి. న్. పుం 1. ఒకజాతి చిన్నగుడ్లగూబ 2. పక్షి

వృక్షోత్పలము సం. వి అ. పుం కర్ణికారము, కొండగోఁగుచెట్టు

వృజనము సం విశే (అ. ఆ అ) 1. కుటిలము, వంకరయైనది. 2 నశ్వరము, నశించు స్వభావము గలది

వి అ పుం 1 వెండ్రుక 2. ఉంగరములవలెఁ జుట్టుకొనిన జుట్టు, అరాళకేశము

న 1 పాపము 2 దుఃఖము 3 ఆకాశము, 4 కంచెవేయఁబడిన పొలము. 5 బలము. 6. యుద్ధము, పోరు.

వృజినము సం విశే (అ. ఆ అ.) 1. వంకరయైనది, వక్రము 2 దుష్టము, చెడ్డది, పాపముగలది.

వి అ పుం. 1. వెండ్రుక, ఉంగరమువలెజుట్టుకొనిన జుట్టు.

పుం, న. బాధ

న 1 పాపము 2 ఎఱ్ఱనితోలు

వృజినుఁడు సం. వి అ. పుం దుర్మార్గుఁడు, దుష్టుఁడు

వృతము సం విశే. (అ ఆ. అ) 1 వరింపఁబడినది, ఎన్నుకొనఁబడినది 2. ఆచ్ఛాదింపఁబడినది, కప్పఁబడినది 3 దాఁచఁబడినది 4 ఆవరింపఁబడినది, ఆవరణచేయఁబడినది. 5 అంగీకరింపఁబడినది, ఒప్పుకొనఁబడినది. 6 అద్దెకుఁ దీసికొనఁబడినది. 7. చెఱుపఁబడినది 8. సేవింపఁబడినది. 9 మార్పుగలుగఁజేయఁబడినది. 10. వలయాకారము గలది, వర్తులము.

http://teluguthesis.com/index.php

వృతి సం. వి. ఇ. స్త్రీ 1. వరించుట, ఎన్నుకొనుట. 2 దాఁచుట, కప్పుట. 3 అడుగుట, వేఁడికొనుట. 4. ప్రార్థన. 5. ఆవరించుట, చుట్టువాఱుట 6. ఆవరణము, కంచె, ప్రాకారము.

వృతింకరము సం విశే (అ ఈ. అ) ఆవరించునది, చుట్టువాఱునది

వి. అ. పుం. వికంకతము, కానరేను (వృ వి)

వృత్తకర్కటి సం. వి. ఈ స్త్రీ కర్బూజ (వృ వి.)

వృత్తగంధి సం వి. ఇ. న. (వృత్తముయొక్క లేశముగలది.) ఒక విధమగు గద్యము

శ్లో. భవత్యుత్కలికా ప్రాయం సమాసాఢ్యం దృఢాక్షరం, వృత్తైకదేశసంబంధాత్ వృత్తగంధి పునః స్మృతమ్ (వాచ.)

వృత్తచూడుఁడు సం విశే (అ అ అ) కేశఖండన సంస్కారము జరిగినవాఁడు (ఇశ్లే. వృత్తచౌలుఁడు.)

వృత్తతండులము సం. వి అ పుం. యావనాళము, జొన్న. (వృ. వి.)

వృత్తపుష్పము సం. వి అ. పుం. 1 వావిరము, బ్రబ్బలిచెట్టు 2. శిరీషవృక్షము, దిరిసెన చెట్టు 3. కదంబచెట్టు, కడిమిచెట్టు. 4 కుబ్జకము, గులాబి చెట్టు 5. ముద్గరము, పుష్పవృక్ష విశేషము.

వృత్తఫలము సం వి అ పుం 1. రేఁగుచెట్టు 2. దాడిమ వృక్షము.

న. మిరియము

వృత్తబీజము సం. వి అ పుం 1. కంది (వృ వి) 2 బెండ. (వృ వి)

వృత్తము సం. విశే. (అ అ అ) 1 ఉన్నది, స్థితము 2. సంభవించినది, తటస్థమైనది. 3. ముగిసినది, సమాప్తమైనది. 4. చేయఁబడినది, ఆచరింపఁబడినది. 5. కడచినది, అతీతము (కాలము) 6 గుండ్రమైనది, వలయాకారమైనది 7 చెనిపోయినది. 8 దృఢమైనది. 9. పఠింపఁబడినది, చదువఁబడినది 10 పుట్టినది, ఉద్భవించినది. 11 ప్రఖ్యాతమైనది, ప్రసిద్ధికెక్కినది. 12. ఆవరింపఁబడినది, కప్పఁబడినది. 13. వెనుకకు దిరిగినది, మరలినది

వి. అ. పుం. తాఁబేలు

న. 1. సంగతి, వృత్తాంతము 2. చరిత్రము. 3. వర్తమానము. 4. జీవనపద్ధతి 5. ప్రవర్తనము, నడవడి (సద్వృత్తము, దుర్వృత్తము.) 6. పూర్వాచారము 7. వలయము 8 పద్యభేదము

వృత్తాంతము సం. వి అ పుం 1. సంగతి, జరిగిన పని, 2. వర్తమానము 3. చరిత్రము, కథ 4 విషయము, ప్రసంగము. 5 విధము, రకము 6 పద్ధతి, ప్రకారము. 7 అవసరము, తఱి 8 స్థితి, అవస్థ 9. మొత్తము, వెరసి, సముదాయము 10 విశ్రాంతి, తెరపి. 11. ఏకాంతస్థితి 12 గుణము, స్వభావము

వృత్తానుపూర్వము సం విశే. (అ అ. అ.) ఆఁదోళగాను గుండ్రముగా నున్నది.

వృత్తానువర్తి సం విశే (న్ నీ న్) విధేయుఁడు, చెప్పినట్లు చేయువాఁడు

వృత్తి సం వి ఇ స్త్రీ. 1. ఉనికి, ఉండుట. 2. నివసించుట. 3. బ్రదుకు, జీవనము 4 అవస్థ, స్థితి. 5 వ్యాపారము, పని 6. పద్ధతి 7 స్వభావము, నైజము. 8. వ్యాపారము, ఉద్యోగము, జీవనపద్ధతి. 9. జీవిక. 10 వేతనము, కూలి 11 (వేదాంత) అంతఃకరణ పరిణామము 12. సత్ప్రవర్తనము, మంచి నడవడి, ప్రవర్తనము, నడవడి 13. వ్యాఖ్య, టిప్పణి 14. చుట్టుతిరుగుట. 15 పరిధి, వర్తులము యొక్క ఆకారము 16 (వ్యాక) సమాసాది (కృత్తు, తద్ధితము, సమాసము, ఏకశేషము, సనాద్యంతధాతువు అని పంచవిధములు.) 17 శబ్దశక్తి (అభిధ, లక్షణ, వ్యంజన అని త్రివిధము.) 18. కావ్యరచనా విశేషము, కైశిక్యాది (కైశికి, ఆరభటి, భారతి, సాత్వతి అని చతుర్విధము) 19. వంశపారంపర్యమున వచ్చు మాన్యము. 20 ఆలోచన, అభిప్రాయము.

వృత్తికర్షితుఁడు సం. విశే. (అ అ. అ) జీవిక (జీవనాధారము) లేక బాధపడెడివాఁడు

వృత్తిచ్ఛేదము సం వి అ పుం జీవిక చెడఁగొట్టుట, జీవనాధారము పోఁగొట్టుట

వృత్తిస్థము సం. వి. అ. పుం. తొండ, ఊసరవిల్లి

వృత్తిస్థుఁడు సం. విశే. (అ అ అ.) 1. వృత్తిలోనున్నవాఁడు, మంచిస్థితి యందున్న వాఁడు 2 మంచి నడవడిగలవాఁడు.

http://teluguthesis.com/index.php

వృత్తౌజ(స, స్క)ము సం విశే స్ 1 బలము గలది. 2 బీజశక్తి నశింపనిది.

వృత్త్యనుప్రాసము సం వి. అ పుం ఒక విధమైన శబ్దాలంకారము (ఒకటి గాని, రెండు గాని మూఁడుగాని వర్ణములు పద్యమున మరల మరల వచ్చినచో వృత్త్యనుప్రాసము.)

ఉ చొక్కపుటుక్కు క్రిక్కిటిసి ప్రుక్కక పెక్కువ వక్కజంపుట, నెక్కక ... కావ్యా. 6 16.

వృత్త్యుపాయము సం వి అ పుం జీవనోపాయము, జీవనాధారము

వృత్రము సం వి. అ పుం. 1 మేఘము 2 చీకటి, 3. ధ్వని. 4 చక్రము 5 పర్వత విశేషము. (మే ని.)

వృత్రశత్రువు సం వి ఉ. పుం. ఇంద్రుఁడు

వృత్రద్వి(ట్టు)షుఁడు సం వి ష్ పుం ఇంద్రుఁడు, వృత్రశత్రువు

వృత్రహుఁడు సం వి న్ పుం. 1 వృత్రాసురునిఁ జంపినవాఁడు, ఇంద్రుఁడు

వృత్రుఁడు సం. వి అ పుం 1. ఇంద్రునిచేఁ జంపఁబడిన యొక రాక్షసుఁడు 2 శత్రువు

వృథపుచ్చు స క్రి (√వృథపోవు.) వ్యర్థపఱుచు, నిరాశచెందించు

క. ఇచ్చునది ధనము పాత్రున, కచ్చుగ నొరు వేఁడకుండునది యభిముఖులై, వచ్చిన యాశార్థుల వృథ, పుచ్చకచేయునది సర్వభూతప్రీతిన్. (భార ఆది 3 304)

సీ అంగదవర్థించినట్టి యత్యాగతు వృథపుచ్చ కొక జాడఁ బ్రీతిఁదనిపి విజ్ఞా ప్రా కాం. 140.

వృథపోవు అ. క్రి. (వృథ+పోవు) వ్యర్థమగు.

ఆ. విమఁడు పడుచులార వృథపోదు నామాట .. వరాహ 11 80

వృథా సం అవ్య. (దీనికి తెనుఁగున హ్రస్వాంత రూపము గానవచ్చుచున్నది. చూ వృథపుచ్చు, వృథపోవు.) 1 వ్యర్థముగా, నిష్ప్రయోజనముగా నిరుపయోగముగా. 2 అనావశ్యకముగా 3. తప్పుగా, అనర్హముగా.

(ఇది విశేషణార్థమందును బ్రయుక్తమగును)

ద్వి. బలియులై తమదృష్టిఁబడువారినెల్ల, జలజ సంభవ వృథా చంపుచున్నారు రం రా. బాల 40. పా. 1 పం

చ తరుణుల కౌఁగిట న్ననుచు తమ్ము వృథావిరుతిచేసె మో, పరులుగఁ జైత్రుఁడంచు. ఆము 5 126

శా ఏలా చేసితి దుష్ప్రతిజ్ఞ యిఁకఁ జండీశాన కోదండ మీ, బాలుం డెక్కిడఁ జాలకుండిన వృథా పంపింపఁగా నేర్తునే,.. దశా 7 195.

వృథాకథ సం. వి ఆ. స్త్రీ వ్యర్థసంభాషణము.

వృథాట్య సం వి ఆ. స్త్రీ వ్యర్థముగాఁ దిరుగుట.

వృథామతి సం విశే (ఇ) మూఢబుద్ధి గలవాఁడు.

వృథామాంసము సం. వి అ న. దేవతోద్దేశముగాని పితృదేవతోద్దేశముగాని లేకయే చంపఁబడినజంతువు యొక్క మాంసము

వృద్ధ సం వి ఆ. స్త్రీ 1 ముసలిది, వృద్ధురాలు. 2 వంశస్థురాలు, వంశములోనిది.

వృద్ధకాకము సం వి. అ పుం మాలకాకి, కాకోలము.

వృద్ధదారువు సం వి ఉ న సముద్రపాల (వృ వి)

వృద్ధనాభి సం విశే. (ఇ) తుందిలుఁడు, పెద్ద బొజ్జవాఁడు

వృద్ధము సం. విశే (అ ఆ. అ) 1. పెరిఁగినది, వృద్ధి బొందినది, పూర్తిగాఁ బెరిఁగినది. 2 గొప్పది, విరివియైనది 3 రాశియైనది, ప్రోగయినది.

వి అ న 1 సాంబ్రాణి 2. (వ్యాక) మొదటి యచ్చు వృద్ధిసంజ్ఞ గల పదము.

(ఆ, ఐ, ఔ ఇవి వృద్ధిసంజ్ఞ గలవి)

వృద్ధరాజము సం వి అ పుం. ఒకజాతి గోఁగు. (వృ వి)

వృద్ధవాహనము సం వి అ పుం మామిడిచెట్టు.

వృద్ధశ్రవు(వసు)ఁడు సం. వి స్. పుం. ఇంద్రుఁడు

వృద్ధసూత్రకము సం వి అ న ఇంద్రతూలకము, గాలిలో నెగిరెడి దూదితోఁగూడిన ఒకజాతి విత్తు.

వృద్ధాంగులి సం వి ఇ స్త్రీ. 1. బొటనవ్రేలు. 2 పెద్దవ్రేలు.

వృద్ధాచారము సం. వి అ పుం పూర్వాచారము, చిరకాలమునుండి నిలిచియున్న యాచారము

వృద్ధి సం వి ఇ. స్త్రీ 1. పెరుఁగుట, అధికమగుట (తపోవృద్ధి, జ్ఞానవృద్ధి మొ) 2 హెచ్చుగుట (చంద్రకళలయొక్క వృద్ధి) 3 ఐశ్వర్యము (అభివృద్ధి, సమృద్ధి) 4. జయము, మంచిస్థితి. 5 ధనము, సొత్తు

http://teluguthesis.com/index.php

వృద్ధిజీవిక సం. వి. ఆ. స్త్రీ. వడ్డివలన జీవించుట

వృద్ధిపత్త్రము సం. వి. అ. న. శస్త్రచికిత్సకుపయోగించు రెండువైపులను వాఁడిగల యొకవిధమగు కత్తి.

వృద్ధిమంతము సం. విశే. (త్. మత్ త్.) 1 వృద్ధి గలది, పెరుఁగినది. 2 ధనవంతము, ఐశ్వర్యము గలది. 3. అభివృద్ధిలోనున్నది

వృద్ధిశ్రాద్ధము సం. వి. అ. న. పుత్రజననము మొదలగు శుభసమయములయందుఁ పితృదేవతల నుద్దేశించి చేయఁబడు శ్రాద్ధము, నాందీశ్రాద్ధము.

వృద్ధ=వృద్ధుఁడు సం. విశే. (అ. ఆ. అ.) వృద్ధుఁడు, ముసలివాఁడు, జ్ఞానవృద్ధుఁడు, వయోవృద్ధుఁడు.

క. వృద్ధుని జాత్యంధుండని, బుద్ధివిహీనుఁడని నిన్నుఁ బుత్రుఁడు పలుక, రోషోద్ధతుఁడై మెచ్చఁ దగం, బర్థంబులె కాని వినఁడు పలికిన పలుకుల్. (భార. అర 1. 333)

సీ. ఈతని వృద్ధుని దొలఁగి పూజించితే వసుదేవుఁ డుండంగ వసుమతీశ. భార సభా. 2. 11.

ఉ. వృద్ధు వచ్చునపుడు యువకుల ప్రాణంబులెగయఁజూచు ... (భార. అను 4. 101,)

వృద్ధు(ఁడు) సం. విశే. (అ. ఆ. అ) 1 పూర్తిగాఁ బెరిఁగినవాఁడు. 2. వయసుచేఁ బెద్దవాఁడు, జ్యేష్ఠుఁడు. 3 (సమాసాంతమున) పెద్దయైనవాఁడు, (వయోవృద్ధుఁడు, జ్ఞానవృద్ధుఁడు, ఆగమవృద్ధుఁడు, ధర్మవృద్ధుఁడు మొ.) 4 బుద్ధిమంతుఁడు, చదువరి, విద్యావంతుఁడు.

వి. అ. పుం. ముసలివాఁడు 2. గౌరవముగలవాఁడు 3 జ్ఞాని, సంజ్ఞాని 4. వంశస్థుఁడు, వంశములోనివాఁడు.

వృద్ధోక్షము సం వి. అ. పుం. ముసలియెద్దు.

వృద్ధ్యాజీవి సం వి. న్ పుం. వృద్ధ్యాజీవుఁడు.

వృద్ధ్యాజీవుఁడు సం. వి అ పుం వడ్డీవలన బ్రదుకు మనుష్యుఁడు, వార్ధుషికుఁడు.

వృధసానుఁడు సం. వి. అ. పుం. మనుష్యుఁడు. (సి. కౌ.)

వృధసానువు సం. వి. ఉ. పుం. 1. మనుష్యుఁడు. 2. ఆకు, పత్త్రము. 3. పని, కార్యము.

వృశము సం. వి. అ. పుం. 1. ఎలుక. 2. వాసకము, అడ్డసరము. (వ్య. వి.) న. అల్లము

వృశ్చికము సం. వి అ పుం. 1 తేలు. 2 (జ్యోతి) రాశిచక్రమున వృశ్చికరాశి, వృశ్చికలగ్నము. 3 ఎంద్రకాయ, పీఁత. 4. శతపది, జెఱ్ఱి. 5 ఒక జాతి పేఁడపురుగు 6. గొంగళి పురుగు 7. వృశ్చిక మాసము. (సూర్యుఁడు వృశ్చిక రాశియందుండెడి మాసము) 8. గలిజేరు.(వ్య వి.) 9 బ్రమంగచెట్టు

వృషణకచ్ఛువు సం. వి ఊ. స్త్రీ అండకోశము మీఁదఁ బుట్టిన వ్రణము

వృషణము సం విశే (అ ఆ అ) 1 నీరు చిలుకరించునది, నీరు చల్లునది, జలము గలిగించునది 2. బలాఢ్యమైనది, దృఢమైనది. 3. వీర్యాన్వితము, పరాక్రమవంతము.

వి. అ పుం. అండకోశము

వృషణశ్వము సం. విశే (అ. ఆ. అ) సామర్థ్యము కలది, శక్తిమంతము.

వి. అ. పుం. ఇంద్రుని యశ్వము

వృషదంశ(క)ము సం వి అ. పుం. పిల్లి, మార్జాలము

వృషధ్వజుఁడు సం వి అ పుం 1 శివుఁడు. 2 గణపతి. 3. ధార్మికుఁడు, పుణ్యపురుషుఁడు

వృషనాశనుఁడు సం. వి. అ పుం. శ్రీకృష్ణుఁడు (వృషభరూపమును ధరించిన 'అరిష్టుఁ'డను రాక్షసుని నశింపఁజేసిన వాఁడు) (ఇట్లే వృషాంతకుఁడు మొ.)

వృషపతి సం వి ఇ. పుం 1. శివుఁడు. 2. ఆఁబోతు, స్వేచ్ఛగాఁ దిరుగవిడువఁబడిన యెద్దు.

వృషపర్వుఁడు సం వి న్ పుం 1 శివుఁడు. 2. ఒకానొక రాక్షసుఁడు (ఈతని కూఁతురగు శర్మిష్ఠను యయాతి పెండ్లాడెను)

వృషభధ్వజుఁడు సం వి అ పుం = శివుఁడు.

వృషభము సం. వి అ పుం 1 ఎద్దు. 2. మగజంతువు (ఆ ని.) 3 జ్యోతి) వృషభరాశి (రాశిచక్రములో రెండవది) 4. ఋషభ మహౌషధమూలిక 5. కర్ణరంధ్రము. 6 ఏనుఁగు చెవి (ఆ ని)

విశే. అ పుం శ్రేష్ఠము. (ఈ యర్థమున సమాసోత్తరపదముగానే యుండును.)

వృషశాన సం. వి. ఆ. స్త్రీ. అమరావతి, స్వర్గరాజధాని

http://teluguthesis.com/index.php

వృషళి సం వి ఈ స్త్రీ 1 విధవ, వితంతువు, 2 దూలగొండి (వృ. వి) కండూర (వృ వి.)

వృషము సం వి అ పుం 1 వృషభము 2. (జ్యోతి) వృషభరాశి. 3 ఎలుక 4 ధర్మము 5. నీతి, న్యాయము 6 ఋషభమను మూలిక 7 అడ్డసరము. (వృ వి.) 8 ముఖ్యమైన పాచిక 9 సారె

వ. నెమిలి పింఛము

విశే అ. పుం. (సమాసాంతమున) శ్రేష్ఠము

సం. వి. న్. పుం 1 వృషభము 2 (జ్యోతి) వృషభరాశి. 3 బుడ్డకొట్టని గుఱ్ఱము, గుఱ్ఱము 4 బాధ, దుఃఖము

విశే న్ పుం (సమాసాంతమున) శ్రేష్ఠము,

వృషయము సం వి అ పుం 1 నివాసము, గృహము 2 రక్షకస్థానము, శరణ్యము.

వృషలము సం వి అ పుం 1 గుఱ్ఱము. 2. వెల్లుల్లి (వృ. వి)

వృషలి సం. వి ఈ స్త్రీ 1. పెండ్లి కాకుండఁగనే రజస్వలయైన కన్నె 2 ఋతుమతి, ముట్టుది 3. గొడ్రాలు, వంధ్య, 4 ప్రాణము లేకుండఁ బుట్టిన శిశువును గన్నతల్లి, మృత ప్రసువు 5. శూద్ర స్త్రీ, శూద్రుని భార్య.

వృషలీపతి సం. వి ఇ. పుం శూద్ర స్త్రీ యొక్క మగఁడు

వృషలీసేవనము సం వి అ. న శూద్రస్త్రీని రతి యందుఁ బొందుట

వృషలుఁడు సం వి అ పుం 1 శూద్రుఁడు. 2 పాపాత్ముఁడు, అధార్మికుఁడు. 3. నటుఁడు 4. జాతి బహిష్కృతుఁడు, వెలివేయఁబడినవాఁడు. 5. చంద్రగుప్తుఁడు అను నొక రాజు. (ఇది చాణక్యునిచే వాఁడబడెడి పేరు) 6. తనకు విధింపఁబడిన కర్మము విడుచుటచేత వర్ణభ్రష్టుఁడైన బ్రాహ్మ క్షత్రియ వైశ్యులలో నొకఁడు (ఆ ని)

వృషలోచనము సం. వి అ. పుం. ఎలుక, మూషికము

వృషవాహనుఁడు సం. వి. అ పుం. శివుఁడు.

వృషస్కంధుఁడు సం విశే (అ ఆ అ) ఎద్దుమూపురమువంటి మూఁపులు గలవాఁడు, బలసిన మూఁపులు గలవాఁడు.

వృషస్యంతి సం వి ఈ స్త్రీ 1. కాముకి, మైథునేచ్ఛగలస్త్రీ 2. ఎదావు, ఆఁబోతును జేర సమయమైన యావు. 3 కపికచ్ఛువు, దూలగొండి (వృ.వి)

వృషాంకము సం వి అ పుం నల్లజీడి చెట్టు.

వృషాంకుఁడు సం వి అ పుం 1. శివుఁడు. 2. ధర్మనిష్ఠగల పురుషుఁడు, పుణ్యాత్ముఁడు 3 నపుంసకుఁడు.

వృషాకపాయి సం. వి. ఈ. స్త్రీ 1. లక్ష్మి. 2 గౌరి 3 శచి. 4 అగ్నిభార్యయగు స్వాహాదేవి. సూర్యుని భార్యయగు ఉష. 6 ఇంద్రునితల్లి. 7 శతావరి (వృ. వి.), పిల్లితేగలు (వృ వి.) జీవంతి (వృ వి), తివ్వతీఁగ (వృ వి.)

వృషాకపి సం వి ఇ పుం. 1 శివుఁడు 2. విష్ణువు 3 ఇంద్రుఁడు. 4 అగ్ని. 5. సూర్యుఁడు.

వృషాహారము సం. వి అ పుం. వృషదంశకము, పిల్లి.

వృషి సం వి న్. పుం నెమిలి, మయూరము.

ఈ స్త్రీ బృసి, యతులు కూర్చుండెడి కుశాసనము

వృషుఁడు సం వి అ పుం 1. మన్మథుఁడు 2. కామశాస్త్రమందుఁ జెప్పఁబడిన నాలుగు జాతుల పురుషులలో నొకఁడు. 3 శత్రువు 4 కర్ణుఁడు. 5. విష్ణువు

విశే (అ. ఆ అ.) 1 బలాఢ్యుఁడు, బలముగలవాఁడు. 2. క్రీడాశీలుఁడు, ఆటలాడు స్వభావము గలవాఁడు.

వి న్. పుం. 1 ఇంద్రుఁడు. 2 కర్ణుఁడు 3. అగ్నిదేవుఁడు.

వృషోత్సర్గము సం వి. అ పుం ఆఁబోతు నచ్చుపోసి స్వేచ్ఛగాఁదిరుగ విడుచుట

వృషోత్సర్జనము సం వి అ న = వృషోత్సర్గము

వృష్టము సం. విశే (అ అ అ) 1 వర్షించినది 2 వర్షించుచున్నది.

వృష్టి సం వి ఈ స్త్రీ. వర్షము, వాన.

వృష్టిజీవనము సం విశే. (అ ఆ అ.) వర్షాధారమైన పంటలు గలది, దేవ మాతృకము (దేశము)

వి. అ పుం చాతకపక్షి.

వృష్టిభువు సం. వి. ఊ పుం. కప్ప, వర్షాభువు, భేకము

http://teluguthesis.com/index.php

వృష్ణిమంతము సం. విశే. (శ్. మతి శ్.) వర్షములు గలది.

వి. శ్. పుం మేఘము

వృష్ణి సం. విశే (ఇ) 1 మతాంతరము నవలంబించిన వాఁడు. 2. కోపము గలవాఁడు, తీక్ష్ణ స్వభావము గలవాఁడు

వి. శ్. పుం 1. మేఘము 2. పొట్టేలు, 3. కిరణము. 4. 4. వృషభము 5. కృష్ణునివంశమునఁ బ్రాచీన పురుషుఁడు, ఒక యాదవుఁడు. 6 కృష్ణుఁడు. 7. ఇంద్రుఁడు. 8 అగ్ని 9 వాయువు, గాలి. 10 పాషండుఁడు.

వృష్ణిగర్భుఁడు సం. వి. అ. పుం కృష్ణుఁడు

వృష్య సం వి ఆ. స్త్రీ 1. ఉసిరిక. (వృ. వి) 2. శతావరి, పిల్లితేగలు. (వృ వి.) 3. ఋషభమనెడి ఔషధి.

వృష్యము సం. విశే. (అ ఆ. అ) 1 కురియఁదగినది 2. వీర్యవృద్ధిని గలిగించునది (ఔషధము.)

వి. అ. పుం మాషము, మినుము,

వ. వాజీకరణము, కామోద్దీపనము చేయుట

వె

వెంగడము విశే. వ్యత్యస్తము, తాఱుమాఱయినది.

క అంగజహరుని ప్రసాదమునం గలుగుచు వచ్చె మతుఁడు నాఁడాదిగ మా, వంగడమున నది యిప్పుడు, వెంగడమై కూఁతు రుద్భవించె నాకున్ (విజ. వి 2. 8)

వెంగలి = వెక్కలి విశే (క. బెంగళి) 1. మూర్ఖుఁడు, అవివేకి.

క గంగాతనయుఁడు దెగినను, సంగరమున కుత్సహింపఁజనునే తమకున్, వెంగలు లని యప్పుడు దెలి,యంగా 'వెఱిఁగితి సుయోధనాదుల గృష్ణా. (భార. శల్య 1 351.)

చ ... కుంభజుఁడు బాలుని నొక్కరుఁ బంచలాక్ష్ము వెంగలిఁ గడుఁబెద్ద జేయుచుఁ గొంగ ద్రకుఁ గొల్చె నితండు నొంపగాఁ,దలఁపఁడు వీనిఁ బార్థునకుఁ దాఁగుడుఁగూర్చుట నెంత త్రుళ్ళి వన్. (భార. ద్రో. 2. 45.)

రగడ. వెంగలిదతునిఁ గూడినకతమున విజ్ఞానము చెడి పశులమైతిమి. (వరాహ 5 122)

2. వెఱ్ఱివాఁడు, అమాయకుఁడు.

ద్వి కటకటా యిట్టి వెంగలిరాజు గలఁడె, మటు మాయతపసియే మరులుకొల్పినను.. అమ్మెదఁ గడమకై యాలిఁ గొం డనెడు. ద్వి హరిశ్చ. ఉ 409.

గీ మగువఁ గోల్పోయి కడు నిడుమలఁ గలంగు, నలఁతిదొరఁ గొల్వఁ గడఁగు వెంగలులుగలరె. అచ్చ. రా యు. 154.

3. మూఢుఁడు, జడుఁడు.

క ... లింగాకృతిశివుఁ గొలువని, వెంగలిమానవులకంచు వెడఁగులు గలరే శివపా 254.

క. నింగియు నేలయుఁ దానై, పొంగిన హేలా హాలంబుఁ గోరిమార్చి రహిన్, వెంగలుల మమ్ముఁ గావుము, గంగారంగత్తరంగకలిత జటాంగా. వీర 3 231.

ద్వి. పొంగి చిచ్చులుకంగఁబోవుచుఁ జీర,కొంగొన రించు పెన్వెంగలి యట్లు. బస. పు 3. 97 పా 1140 పం.

4 వ్యర్థము, యుక్తిలేనిది.

సీ. ఎవ్వరితోనైన నెఱుఁగత్తి యొక్కింత పనిలేని వెంగలి పలుకు పలుకు. భాం. విరా 2. 250.

వెంగలితనము వి (వెంగలి+తనము.) 1 అవివేకము, మూర్ఖత

క కొంగేలి విడువుము మును, ముంగలి వెడలంగ వెలితు ముగ్ధుఁడ నీ కీ,వెంగలితనమెట్లొదవెన, నంగ వికృతినూప నర్హమా నాయెదురన్. (భోజరా. 4 228.)

2. వెఱ్ఱితనము.

సీ వెర విట్టి తెలిఁ గిది వెంగలితన మని యెల్ల వాఁడును దనయొలిఁగినట్టి, తెలుఁగున నిజకార్య దృష్టియు కయికొను ... భార. సౌప్తి 1 45

వెంగలివిత్తు విశే. మూర్ఖాగ్రేసరుఁడు, వెఱ్ఱి

క. వెంగలివిత్తయి తిరుగుచుఁ, గంగారై చెడకముక్తిఁ గాంచుచు నతం, డంగజలోడ విడువని, సంగతములు వదలవలయు జలజాతముఖీ. భాగ. 9. 583,

http://teluguthesis.com/index.php

వ అవ్వెంగలివిత్తు లఱచు వీఱేఁడి యఱవులకు వంకలొత్తి మాఱుసెప్పుటయు నోపక భారం. ఉద్యో. 3. 235.

వెంగలివిత్తులు = వెట్టికాయలు.

వెంగలీఁడు వి (వెంగలి + ఈఁడు, స్వార్థమున) వెంగలి, అమాయకుఁడు

గీ అబ్ధిసంభవ యితఁడువో హాలహలవు, విషము పుక్కిటఁ దాల్చిన వెంగలీఁడు, కాశీ 5. 116.

వెంగెమాడు స. క్రి. (√ వెంగెము.) = వెంగెములాడు, వ్యంగ్యార్థము వచ్చునట్టు మాటలాడు, పరిహాసముచేయు.

చ. తరుణికి వెంగెమాడవలెఁ దప్పక కాంతునిఁ గన్నచోటులన్, విరసముగాదు చిత్తభవవిభ్రమమంత్రము దీనికై వినుం, బరుసములాడితిం బదరిపట్టకు మెగ్గులు వేంకటేశ్వరా తాళ్ళపాక వారి శృంగారవృత్తశతకము 101.

వెంగెము వి (సం. వ్యంగ్యమ్) వ్యంజనచేతఁ దెలియఁదగిన యర్థము, ధ్వన్యర్థము.

సీ. మచ్చరించినవాఁడు మంచిమాటాడిన వెంగమై తోఁచును వెగటుపోవ, ... (నీతి 76.)

వెంగెములాడు స. క్రి (√ వెంగెము) = వెంగెమాడు, వ్యంగ్యార్థము వచ్చునట్లు మాటలాడు, ఎగతాళిచేయు.

ద్వి వెలఁది వెన్నెలసోగ వెంగెంబులాడఁ, దులకించు బొమ్మంచుదుప్పటి గప్పి. ద్వి. పరమ. 4 315 పా.

వెంచ వి. (త. వెంచ = సరస్సు) మడుగు, హ్రదము.

చ. ఎలమిన పూరిమేసి సెలయేఱులనీరులు ద్రాగి మేలివెంచల సెలమావితోంపముల చల్లనినీడల నిల్చి ... (కు సం 6 707)

చ. ... ముందటిగిరిప్రాంత గొంత యెడదవ్వుల రేగడవెంచలోపలన్.

ఆ. నాల్గుకాళ్ళు రొంపి నాఁటిన ... ధేనువుఁ. బొడఁగని ... (ద్వా 10 38., 39)

వెంజామరము వి (త. వెణ్సామర — వెల్ల + చామర) తెల్లనిచామరము, వింజామరము వీరశ్రీభీమేశ్వర మహాదేవరకు ఉత్తరాయన సంక్రాంతి నిమిత్తమున నిచ్చినక(ం)నకదణ్డముణ్న వెంజామర 1టి ... ద శా 4 1252.

... పసిణ్డినీరు వఱిడినకా(ము)ల వెంజామరలు 2 . ద శా 4. 1190

. పసిండికాయలతోడి వెంజామరలు 2 .. ద.శా 4 975

వెంట వి 1 కార్యము, పని.

చ వరుఁడొకవెంట నెన్నఁడు ప్రవాసగతుండగు నాఁటగోలె సత్పురుషుఁడు వచ్చునంతకును ... (భార అను 4 359)

ఉ ఈతని చందముం దెలియ నిట్టిది యక్కటవైరులుగ్రులై, నాతలపై సభస్మచరణం బిడిపోయిరి గాక యల్పమే, యీతెఱఁ గేమి సేయుదును దీర్ఘబలంబున వీనికారమున్, వే తొలఁగింతుఁ ద్రోవఁ గను వెంటకుఁ జూడుఁడు మీ రుపాయమున్ హరి. ఉ 8. 16.

గీ నయము కెడ యీక యెల్ల వెంటలను దెలుచు, మాట పరుసదనంబు కుమారచంద్ర పి శతకం 4. 167

2 విషయము

చ ఒకరునిచేతి ప్రోవుమ దదున్నతిప్రాపునుగాంచి యెల్ల వెంటలను గొఱంతలేక పొగడందగు సంపద నొంది .. భార. ఉద్యో. 2 77.

ద్వి నీవు రాజ్యముసేయ నిఖలభూజనులు, నే వెంటనే భయ మెఱుఁగరు గాన, నిన్నిచెప్పితి మీకు నిక్లేను వెఱవ, నన్నింక మన్నించి నా మాట వినుము రం రా. ఉ. 134. పా. 28 పం.

ఉ. ... విదిశాపురి మించు నందు వే,వెంటఁ గొఱంతలేని పృథివీసురుఁ డొక్కఁడు సోమశర్మ పేరింట నెసంగు ... శుక 2 144

3 కారణము, హేతువు

చ. వినతకు దాస్యమొందె నొకవెంటఁ దదీయ నిరాసహేతువై, యనఘవిచార నాకు నమృతాహరణంబు విధేయ మయ్యె ... భార. ఆమ 1 251.

క వలసినయప్పుడు మరణము, గలిగింపఁడు పాప జాతికాలుఁడు గరశా,దుల వెంట జావుదొరకదు, బలుగావలియై నిశాటభామినులునికిన్ (భా. రా. సుంద 248)

ద్వి. ఏవెంటనో మాకు నింత నిగ్రహము, గావించె నివ్వు డాగంధవాహుఁడు రం రా ఉ. 94 పా. 28. పం.

4. దారి, మార్గము.

క. కనుగ్రమసిన తెరువరి తన, కనపాయంబైన మార్గమరసి తగవెతిం,గిన వారు సెప్పఁగాఁ గై,కొనని కరణిఁ దగినవెంటకుం జొరవకటా. (భార. ఉద్యో 2. 280.)

క. రెంటను వేఁ డావనుఁడను, వింటిరె మునులార మీ పవిత్రాంఘ్రులు న,న్నంటుట మదీయ మూర్ధము,వెంటంగా నభ్రగంగ వెల్లివిరియుటన్ హర 4 57.

మ. తమలోఁ బుట్టినవిద్య గవిఁగొనుటుం దమ్మూఁల సంసారవి,భ్రమమై కొందఱు దేలుచున్ గలఁగుచుం బత్వెంటన్ దైవయో,గమువందే పరమేశుఁ గెల్చి ఘనులై కైవల్య సంప్రాప్తులై . (భాగ. 8 721.)

5. ద్వారము.

చ పురిఁ బరిఘోరగిరికరములో జలమాత్రము వెంట సౌధమం,దిరములఁ జొచ్చి యందుఁ దరుణీతను గంధము వాలివంకలై, నెరయఁగ నిల్చి కేకిరమణీవిహృతుల్నెడవట్టి బ్రోబ్బఁగా, వరిగి తదీయభూతిఁగొనియాడు నిశాపతులు మూఁగి యూఁకొనన్ (కువల. 1 76)

6. విధము, రీతి

ఉ. వీరలు పెద్దద్రవ్వకొక వెంటనొడఁబడి తేటి వాంతులై ... (భార ఉద్యో. 1. 341.)

ఉ. ఏవెంటవోయిన విఘ్నము, గావింపుము భానుఁ డుదయగతుఁ డగు వేనిన్, జీవింపఁడు వినతుం డది, గావున వాకోర్కి దీర్పఁగాఁదలకొనుమా. (భా. రా. యు. 1617)

శా. ... వేఁ, డిదశ్వానుకృతులన్ భుజంగపతి హింసింపంగ నీ బాలకుం, డేవెంటన్ బ్రదికించె మే లనుచు ... (భాగ. 10. 486.)

ద్వి శంభుశ్రేతుండు ప్రసన్నుగాఁ బడసె, గావున హితులగు కాంతలబుద్ధి, లేవెంట హితమె కా కేల యొం డగునె పండితా. పురా. 120.

7. వెనుక భాగము

గీ. బ్రహ్మచారులు వెంటరా బ్రాహ్మణుండు, వచ్చునింటికిఁ బ్రజ దన్ను మెచ్చిచూడ. మనుచ. 1. 54.

సీ. వనిత యెవ్వతె హత్తుకొనువా వీని వటంచు వెంటనే బుడుతల వేగఁబనుతు .. కువల 4 180.

8. వేఁట.

శా. ఘంటాకర్ణుఁడ నేను శాయనుబఁ డీశాలాంతకుం డేను ము,క్కంటిం గొల్తుము విన్నరే కువనికై కైలాసశైలంబునన్, జంటన్వచ్చిన సారమేయములు నీ సైన్యంబులున్నావె యే, వెం,టం బోయితిమేమి కాఁ అడవిలో వేఁటాడరే యొవ్వరున్. ఉ. హరి. 2 140.

9. ఉపాయము

గీ. ... వృత్రాసురుండు, పుట్టె వతనికిఁ దైత్యజన స్ఫూర్తి గలుగ, సప్తమునుల మబంపి తత్సంధిఁ జేసి, వేలుపుఱేఁ డొక్కవెంట న వ్విప్రుఁ జంపె. (మార్క 1. 11 9.)

10. స్థలము, చోటు

క ఇవ్విధమున ఘోరంబగు, న వ్విపినాంతరము సొచ్చి యరుగఁగఁ గాముల్, గ్రొవ్వున గ్రమోఁగుచు నాతని, వెవ్వెంటన్ దామెయగుచు నెగురుచుఁ బట్టెన్. ద్వా 8. 101

క. కావున వివేకహీనుల, క్రోవం బోవలదు వారి తోడిచెలిమి దా, నేవెంటనైన నాపద, గావింపక పోదు సుమతిఃలితుల కైనన్ కేయూర 3.283

అవ్య క్రి 1 అవిలంబముగా

ఉ. వంచనవేల్పు వెంకిటు వచ్చి యుపాంతమునందు ముందటం, గంచము వెట్టుకొన్నయది కర్పూరయుగ్మము మాఱువెట్ట నేతెంచుచు మున్న వాఁడు మనదేవర విష్ణుఁడు వెంట వీరి నూ,చించుటమే లుపాధానము చెప్పెదు వోయకమున్న శౌరికిన్. హర 6. 125 .

క. ఆవేళ రైభ్యవసు వసు,ధావరు లాంగిరసుచే యథాసముచితపూ,జావిధులు వడసి వందితు,లై వెంటం జనిరి దివికి నఘుగిరి పలికిన్. వరాహ 2 9.

2. వెంబడి.

http://teluguthesis.com/index.php

ఆ. మౌనులచట వారి మార్గంబుఁ గానక, వెదకి
వెదకి యల్లవిపినభూమి, పాపటయును బోలెఁ
బాపట్టు నొక తప్పుత్రోవ వెంట నంటిపోవు
చనం (వాల్మీ 2 82)

చ. అరసెదఁగాక యివ్వడుగు నాగడ మంచు
వసించె నంగణాంతరమున గోడమాటువడి
దతుఁ దెలుంగకయుండె వాని సుందరి వని
వెంట న ద్దెనకుఁ దాఁ జనుదేర నిజేచ్ఛనాత్మ
మందిరమునుండి యావెలఁదిదిక్కునకుం జని
యంత దతుఁడున్ కేయూర 2 23

వెంటఁబట్టు అ క్రి (వెంటన్ + పట్టు) వెనుకకుఁ బోవు

క త దవసరంబున బోదులు, పదివేవురు వెంటఁ
బెట్టి బాగై రాఁగాఁ, బోదివెలువడి రథ్యం
బులఁ, గదలించిరి ఘూసరోమకదళిరోముల్
కను 5 156.

వెంటఁబడు వ క్రి. 1 వెంబడించు.

క. మింటనిక వేల్పు మిక్కిలి, కంటిసెకన్ నొచ్చి
పుట్టుగావక సోఁకున్, వెంటఁబడి మరుఁడు
వాలుంగంటి రాఁ దగునె యెంతగండము గత
చెన్ యయా. 5, 138

చ. ... ఆమరధరణీరుహప్రసవమాల్యసుగంధకరా
మయాతతం, భ్రనికరంబు వెంటఁబడి బంట్ల
తెఱంగున వంటి కొల్వఁగన్. జాహ్నవీ 1 128

2. తఱుము, తొందరపెట్టు.

గీ. ఇట్లు వర్తింప నొక్కనాఁ డిరులు గవియు, వేళఁ
గార్యాంతరావేశ వెంటఁబడఁగ, నింటివారికిఁ
జెప్పక యేగెఁ జపలమగఁడు పొరుగూరికై
బుద్ధిమంతుఁ డగుట శుక 3 487.

వెంటఁబెట్టుకొను స క్రి కూడనుంచుకొను

మ సుగుణాంభోధుల మంత్రిపుంగవుల నచ్చోనుంచి
యం చన్మతిన్, దగువారిం దన వెంటఁబెట్టు
కొని రత్న స్యందనారూఢుఁడై, .. చేరె
నాథునుఁడు వాల్మీకాశ్రమ స్థానమున్. ఉ.
రా 7 159

వెంటనంటు స. క్రి (వెంటన్ + అంటు) వెనుదగులు, వెంబడించు.

సీ. హరిహయవాహనాహంకారము హరించి వేఁడి
వేలుపుజాడ వెంటనంటి ... వసు. 4 12,

మ చిరునవ్వుల్ దళుకొత్తు నెమ్మొగములన్ శ్రీ
చూర్ణపున్ రేఖ డా, లొలపా తిత్తణి పట్టె
లుల్లసిల శిష్యుల్ వెంటనంట గ శ్రీహమనారి
స్మరణ బు లుప్పతిల దాసోహమ్మటం చొండొ
రుల్, సఁగన్ వైష్ణవులేగుదెంచి రచటన్
సౌశీల్య సంపన్నులై ఇందు 5 6.

క ... గురుతరమగు మురుచిత్తశ్వరి మశముల
వెంటవంటి పాయక చనుచున్ శుక 6 88

వెంటము వి వేడుక, కుతూహలము (చి ని, శ ర)

వెంటాడించు వ క్రి. 1 వెన్నాడు, వెంబడించు.

శా. కంటంగంటి నటుంచు నార్చి శతశృంగ
క్ష్మాధరాగ్రంబునన్, వెంటాడించి కరాళకీల
పటలత్వశ్రాయార్చిశ్ఛటా, లుంటాక ప్రతి
ఘాతరారుణదృగాలోకంబు సంధిల్లఁగా,
లంటంద్రొక్కి లులాయదానవుని వక్షోగ్రంబు
శూలంబునన్. వరాహ 11. 111

2. త్వరపెట్టు, తఱుము.

క ఒగ్గములు ద్రవ్వెపడుమని, యెగ్గడు వెనుఁ
దెరల వలల నురలు మృగములన్, డగ్గఱి
చంపెదు వేడుక, వెగ్గలమై చిత్తమందు వెంటా
డింపన్ భాగ 1. 454.

వెంటాడు న క్రి (వెంట+ఆడు.) వెంబడించు.

సీ. గొరవంక పై డేగఁ గొనివేయవది దానిఁ
దఱుము వెంటాడి తత్తడిని నూకి, . చంద్రా
4. 99

మ హతిమూర్ఛాంతమునన్ రథాధిపతులాత్మ
మానసూతాళిసంగతి నిందించిన వర్తితాశ్వ
లయి సంగ్రామంబునందే రథస్థితపాళిన్ తుతు
లై రొప్రాక్సమయసందృష్టధ్వజుఁ లైన గర్విత
తాదృగ్రథనాయకవ్రజము నే వెంటాడి రిష్టా
ధ్యతన్. (రఘు 4 107)

వెంటి వి మెలిపెట్టిన గడ్డి, కసవుపురి చి ని, శ ర., బ్రౌ, వా.)

చ .. బుణముంగొని పెట్టక పాయఁద్రోచు
దుర్జనుఁ బురివెంట్లు చుట్టి పరుషంబుగఁ
గొల్వఁగలేదు పితులన్. (రుక్మా. 2. 9)
(ముద్రి పా వరివెంట్లు. చి ని పా)

http://teluguthesis.com/index.php

వెంటిగొను అ. క్రి (వెంట+కొను) పిరిగొను

లయగ్రాహి. గంటి వడఁ దాఁచుమ మగంటిమి దలిర్పన్, వెంటిగొనఁగానులిచి మింటి కెగయన్వ యిచి ... శా రా యు. 1460

వెంట్రువ వి. ఒకజాతి ముంగిస, బభ్రువు

గీ వెంట్రు ననఁగను బభ్రువు వెలయు నకుల అం శా 2 86.

వెండి¹ వి (క. బెళ్ళి, త. వెళ్ళి) రజతము, పంచలోహములలో నొకటి (నిత్యైకవచనము)

సీ ... వెండియొడ్డెనలపై వెలచి తెచ్చినపైఁడి పళ్లెంబు లాయత్తపఱుచువారు ... నైష 6. 108

సీ. వెన్నెల జరియుద్ద వెండితీఁగెలఁ జోలు యజ్ఞోపవీతంబు లఱుత నమర.. విక్ర 7. 148.

గీ. ... వెండిమీ కెక్కు వెంట్రుకవిల్లు వోలె ఆము. 4. 177

(ఇయ్యది విశేషణముగాఁ గూడఁ జెప్పనగును ఉదా . వెండిగిన్నె.)

వెండి² అవ్య 1. పునరర్థకము, మఱి (ఇది "ఉను" వర్ణకాంతము నగును)

క. మాయయ్యకుఁ బాయక పని, సేయుచు దీవించి ప్రియము సేయుచుమందున్, మీయయ్య వెండి మహిమలు, నాయొద్దన పలుక నీకు నానయు లేదే. భార. ఆది 8. 137.

క. మండెడు బలు నారసమున, గుండియ వగులంగ నేసి కూలిచ్చి దీనిన్, వెండి ప్రయోజన మేదీ, రండానుత! దీనిపై శరము నిగిడింపన్. హార 7. 54.

ఆ. వెండియొక్క పండు విప్రుఁ డెప్పుడో తెచ్చి, తనకు, నీక యమ్మకొనిరొ నమచు. విక్ర 8 20.

క. పాండవహితుఁడగు విదురుఁడు, వెండియు జను దెంచి, కార్య విధులందు నహా, యుండయ్యె వాతవిరోధ హితుండయి మంతనము సేయఁ దొడఁగె న్విభుఁడున్ భార. అర 1. 72.

2. అనంతరార్థకము, పిమ్మట.

గీ. అట్లు కావున నవ్విబుధారిఁ దునిమి, వెండి చనుము తపంబుగావించు పనికి. హరి. పూ. 3, 25.

ఉ ... విముక్తకవ్యకన్, డాసెద నంచు నెమ్మన మునం బ్రమదంబు వహించి వెండియున్ విక్ర. 2. 189

చ ఒకమరి బుడ్గగింప విలయోదకముల్ పయి కుబ్బి చిప్పఁ బ్రచ్చుకొని మహాభ్రవీథిఁ జన సూకరతన్ మెయి వెంచి వెండి క్రిందికిఁ గయి వ్రాలు తత్పలిలనిర్మలధార ... ఆము. 4 21.

క. పడఁతికిఁ గన్యాధర్మం, బెడలినఁ గొఱయగునె వెండి యెవ్వరికైనం, గడివోయిన పువ్వులు మఱి, ముడుచునె రసికుఁడగువాఁ డమోఘ వివేకా. భోజరా. 4. 224.

3. కింత్వర్థకము, ఇఁక నేమన్న

సీ... గీ .. సోమయాజుల మెన్ని మాల్లాము శ్వపచభగతులుల మెన్ని మారులుగాముపాము గాములము నెన్నిమాఱులుగాము వెండి, కంస రిపుభక్తుల మొకండె కాముగాని ఆము. 6 61

వెండిక అవ్య. పునరర్థకము, మఱి

ఉ వెక్కొడి రూపులున్ విఱిగి వెండిక వెండిక వ్రాలు రూపులున్ ... కు సం 11. 699.

వెండికొండ వి (వెండి+కొండ) కైలాస పర్వతము, రజతశైలము

సీ... ధవళకేతన రుచులఁ, ఛత్రముల రుచులఁ, జామరంబులరుచు లొక్కసారినిగిడ, మెండుకొని వెండికొండపై నిండ నా ప్రచండభుజదండుఁ డాతఁడు దండు విడిసె. ఉ రా. 2 381

ఉ...తురంగ వాహుఁడై, సంగతిఁ జేగ విత్తపతి శంకరు కొండకు వెండికొండకున్. వీర. 3. 88.

వెండిగుండు వి (వెండి+గుండు) 1. కైలాస పర్వతము. రజతశైలము. (శ ర) 2. వెండి గుండు వలె మండుటచేఁ కుక్క కియ్యఁబడిన పేరు.

శ. పులియఁడు బూచిగాఁ దమురపోతులరా జమ మంతిగాఁడు చెంగలువసివంగి భైరవుఁడు గత్తెరసంపఁగి వెండిగుండు మల్లెలగుది . . మకుచ. 4 82.

సీ ... విష్ణుప్రసాదంబు వెండిగుండుల పరిపచ్చి మిరెము వెట్టిపుచ్చకాయ ... పై. శకుం. 1. 108,

http://teluguthesis.com/index.php

3 బ. ధాన్యవిశేషము.

వ. రాయమెచ్చులు యేరుమల్లెలు మునిమనోహరాలు వెండి గుండ్లు బొంత మడములు కూటికుప్పలు కాటు సంపెంగలు .. ప్రబంధ 112.

వెండిగుబ్బలి వి (వెండి+గుబ్బలి) రజతాచలము, కైలాసము.

సీ వెండిగుబ్బలిపై వేడ్క విడుకొల్పి, మేరు నగరాజుపైఁ జాల మెచ్చువదలి . భీమ 6 11

సీ. ... విన్నుద్రొక్కుమ్మడివాఁడు వెండిగుబ్బలిగూడె మేలువాఁ డుడివోని మేలువాఁడు .. అచ్చ రా. బాల. 13.

వెండిఁడు వి. సూత్రధారుఁడు, బొమ్మలాడించువాఁడు

ద్వి. ప్రకటిత కపటనాటకసూత్రములను, వికృతి ప్రకృతు లార్చు వెండిఁడు నతఁడ. బస పు. 4 70.

వెంద్రుక వి 1 కేశము, శిరోరుహము.

సీ. కలికివెంద్రుకలలోఁ బఱచు మందాకిని సుకుమారదేహంబు గ్రుక్కఁబాఱ .. హర 7.79.

సీ ... జులిజువెంద్రుక లెత్తి చుట్టవలేదిఁగవన్న గాధీశ్వరు పగిది మెఱయ. విక్ర. 2 123.

ఉ ... ఎలదేఁటి దాఁటులన్, బమ్మెరవోవఁ దోలుఁ దెగబారెడువెంద్రుకలు,...మనుచ.3 6.

సీ ... వెంద్రుక నెఱినెఱిక నాఁగఁ దనరుఁ గేశము ... (ఆం భా 2. 145)

2 రోమము

ఉ తంద్రులు మీరు మీకు నయతత్త్వము చెప్పెద మన్న మమ్మ వే,మంద్రు జనంబులూఱడు బృహస్పతి మీయెడనేమ లేవిచో, వెంద్రుక యంతమోసమును వేచి దురంబున కెత్తివచ్చునా, పౌంద్రుఁడు . ఉ. హరి. 2 101

నిడువెంద్రుకవెట్టు=అ క్రి జలదరించుట.

క గడగడవడఁకెడు మేన,న్నిడువెంద్రుకవెట్ట నెదుర నిదుర జలింపన్, మెడమడచు నావులించుం, దడఁబడుఁ బడఁబోవు నిలుచు ధరఁ గూర్చుండున్. (ఉ హరి 6. 96.)

వెంద్రుకవిల్లు వి. రూ. గుఱ్ఱపుతోఁక వెంద్రుకలతోఁ గట్టిన ధనురాకారమగు వాద్యవిశేషము. (దీనిని ఉ సరివాంద్రు వాయి తుర, దీనిని 'కామాచి' అందురు)

గీ. వృష్టితటి నిద్ద జెనఁద్రావఁ గ్రిందినుండి, తేట నదినీటఁ దనవెఁటఁ దేలు మీల, తళుకుతో నాఁచులత దోఁచె వెలికి జమిరి, వెండిమీ లెక్కు వెంద్రుకవిల్లువోలె ఆము 4 177

వెందగు(వు)లు స క్రి (వెన్ను+తగులు.) అనుగమించు, వెంటనంటు

ద్వి. అచ్చుగ నిటురాఁగ నతఁడు వెదంగిలి, వచ్చుచు నింగలకు వసుధేశ వినుము రం రా బాల 12 పా. 2 పం

ద్వి. తలలు వీడఁగ నాయుధంబులు విడిచి, వలనేది పాఱెడువారి వెందవిలి, సటుశిలీ ముఖములం పాలు సేయుచును రం, రా ఉ 16 పా. 7. పం

వెందు వి తమకు వశపడుటకై తుమ్మెదలు మధ్య నుంచి పాడెడు పురుగు

చ. చెవుడు పడంగ నల్లడలఁ జేరుచు నన్నొకవెందు చేసి మీ, రివియ,వియంచు బుజ్జనములిన్నియు నెన్నఁగ వేల .. కు సం 3 676.

వెంపర వి 1 పీడనము 2 హింస 3. ఛేదనము (శ ర) (చూ. వెంపరలాడు)

వెంపరచేయు దే స క్రి హింసించు

సీ పాదంబు లిసుకలోఁ బాతి వెంపరసేసి పటు సాయకముల పాల్పఱుత మనుచు దశకు 2.71.

వెంపరలాడు స. క్రి (వెంపరలు+ఆడు) 1.ఛేదించు

వ తామరల పరంపరల వెంపరలాడి తుండంబుల తండంబులు పొడవులెత్తి ఘూత్కారంబులుచేసి. ప్రబంధ. 1. 168.

సీ ... చెవి దార్చి విని చీమ చిటు కన్న కొకసారి నెలవి వెంపరలాడుఁ జిట్టలెల్ల ...మనుచ.4.17.

2 బాధించు, పీడించు

చ. మఱి పనిలేదె వేసరవు మాటికి నిక్కడ నుండ నోయి చే, టెఱుఁగని కూన దుర్జయనరేంద్ర శిఖామణి వీఁడె వచ్చె నే, వెఱవును లేక వేలుపుల వెంపరలాడుచు నాలకింప మా, మొఱలు తదీయఘాటి నిను ముట్టఁజుమీ నిమిషంబు నిల్చునన్. వరాహ. 3. 34.

http://teluguthesis.com/index.php

చ అని కొనియాడి చేడియ నొయ్యారపురాశినిజేసి నట్టి యవ్వనజజుచేతికిన్ బిరుదు వైవఁగవచ్చుఁ గదయ్య దీని ప్రాపున ముద మొందు కెందలిరు గాందకపుందొర చూచువారలన్, వెనుకొని కావుటంపరల వెంపరలాడకు మన్న మాను నే కుశల. 4. 154.

(వెంపరలాడు-ముద్రి. పా)

3. హింసించు.

చ. తలమునఁ దాన యోగిజనసంఘము వెంపరలాడఁ జూని పూములుకులు వింటఁ గూర్చి తటి ముక్కులఁ దీర్చి తదీయసార మగ్గలముగఁ గ్రోలఁగా మమరుగాలిముల న్మఱుఁ జేయ ప్రేటుచాయల నలరెన్ బలాకముకులాంతము లంటుక మూఁగు తుమ్మెదల్. చంద్రా. 4. 86.

చ. ... చేవలఁ జెక్కుటంగులన్, కొడవడఁగించి మండి బలుమూఁకల వెంపరలాడుచుండె . . శై. భా. 6. 177

ఉ ... పూవింటియతండు నన్గినిసి వెంపరలాడక మున్నెయల్ల వాల్గంటిమనోజ్ఞ సంగమ సుఖస్థితి యొగతిఁ గల్గఁ జెప్పవే. రాజ. చ. 8. 77

వెంపరులువెట్టు స. క్రి (వెంపరులు+పెట్టు) భేదించు.

వ. .... ఆ శక్రారి సేనానక్రాకరంబుఁ జొచ్చి శోధించి కలంచి కలగుండు సేసి మట్టుమల్లాడి వెరఁజి వెంపరులువెట్టి వచ్చిపోయిన తెరువెఱుంగ రాక ... (పి. శకుం. 8. 126.)

వెంపలి వి బాణపుంఖ, ఒకజాతి. (వృ. వి.)

(ఇ. వెంపళ్ళు, వెంపలులు. దీనిభేదములు తెల్ల వెంపలి, ములువెంపలి మొ॥)

తే. వీరరససారసాకారవిహారణంబు, విష్ణునకు నొప్పు శతనితో విగ్రహింప, దొరకొనిన వచ్చు మనకు మద్దులు మునింగి, పాలు వెంపళ్లు తమ కెంత బంటి యనుట. ఉ. హరి. 4. 124.

వెంబట్టు వి. (వెల్ల+పట్టు.) తెల్లనిపట్టు.

క [illegible]గని మీఁదఁ గెలఁకులఁ, జుట్టి సితచ్ఛదనమూహమటియుట గడుఁ గప్పట్టు సరోవరలక్ష్మికిఁ, గట్టినవెంబట్టు మేలుకట్టుం బోలెన్. (కు. సం. 10. 886.)

వెంబడి వి (వెన్+పడి) 1 వరుస, క్రమము.

వ ... అప్పుడు తమ సుముఖాన త్రిమణి స్తంభనామధేయంబులు స్త్రీత్వ పురుషత్వంబుల వెంబడిన విడ్పాటుగా సంకేతంబులు చేసికొనిరి ... కళా. 5 108

చ దినముల వెంబడిన్ జడనిధిన్ మునుగ్రోలిన నీరు ... ఆము. 4 86

2. ప్రకారము, రీతి

వ ... పిదపఁ దాళ్ళ వెంబడిం బంచుకొని ... మనుచ 4. 60.

ఆ. తగదు మిగుల నిచటఁ దడయఁగ సంకేతితం బగుసమయంబు దప్పకుండ, నేఁ దిరిగి యరిగెద నీవు నా వెంబడి, నడువవలయుఁ దాల్మి నడల నీక రాఘవ 4. 19. (రామాయణార్థమున)

అవ్య° క్రి 1. అనుసారముగా, వెంట.

ఉ... దంతపు మెట్ల వెంబడిం, జేవడి వీణ మీటుటలు ... ఆము. 1 62

తే. అంతట వినివి యతఁ డాలకించి బిల్చి, నా తలంపు వెంబడి నీవు నడచె దనుచుఁ బలికె నిది యేమి చెపుమ నీ తెఱంగు లిపుడు. కళా 6. 65

చ తన హృదయంబు వెంబడిన తప్పక ఘోటక మంత వంతనే, పనుపడ నిల్చి ముందఱికిఁ బాఱి కెలంకులకుం దొలంగి తా, వెనుకకు నేఁగు దెంచి కదువేడ్క యొనర్పఁగ బంతియాడ నెమ్మని గనకంపుఁగోల నడిమింట నెత్తిమ్మరఁ దారి కొట్టుచున్. ప్రభా. 2 29

తే. విప్రు వెంబడిఁ బడి నీవు వేడ్కఁ జనిన ...దశకు. 8 86.

ఆ తగదు మిగుల నిచటఁ దడయఁగ సంకేతితం బగుసమయంబు దప్పకుండ, నేఁ దిరిగి యరిగెద నీవు నా వెంబడి, నడువవలయుఁ దాల్మి నడల నీక. రాఘవ. 4 19. (భారతార్థమున)

సీ. ... నిర్దిశద్రుచ్ఛాయ నిలువక జరుగ వెంబడి నధ్వగపంక్తి పోఁగలు వెట్టె ఆము. 2 46.

సీ... ఒకటికి వెలవియ్య మటికి చీకటి డాక బసులగాపరుల వెంబడిన పోదు. హంస. 8. 142.

వెంబడించు స. క్రి (√ వెంబడి.) అనుగమించు, వెనుకొను.

http://teluguthesis.com/index.php

మహాస్రగ్ధర ... విదళించుచున్ వెంబడించుచున్ వినువకనురులన్ విష్ణుఁ డీలీలఁద్రుంచున్. ఉ. రా. 2 338

వ .. వివిధ రాష్ట్రనివాసులు ... శ్రీరాముని వెంబడించిరి .. ఉ రా. 3 268

వెంబడు అ క్రి (వెన్+పడు) 1. వెంబడించు.

చ జవవరమౌళి కొంతవడి సాహిణి నివ్వెఱగంది చూడఁగో, డవరవగాలు చూపుచు హుటాహుటినేగి పరాకు వీరు వీ, డని తమఁ దెల్ప నందఱు రయంబున వెంబడవాగె సడ్లియొ, య్యనఁ గనుమూసి కన్దెఱచునంతటిలో ముని సీమఁ జేరఁగన్ (కువల 2 58)

2. కామించు, వలచు.

సీ ... పరకళత్రముల వెంబడఁ దలంచినవాఁడ ప్రజ్ఞా విలాసంబు పదటఁగలసె శివరా. 3 62

వెంబర విశ 1. దుష్టుఁడు, దుష్టము

చ కలిగినవానిఁ బ్రాఁబలుకుఁగమ్మని యార్పుల వాని యొందు నే, వెలుఁగును గాని పెన్వెలుఁగు వెంబడినిం జనువాని నంతటన్, వెలసిన వానిని న్గనని వెంబరపుట్టువు జాతిపుట్టువుం, బలె గతి గానలేదు యతిమానస హంసక కంసహింసకా పాండు 2 71

2 అవివేకి, మూఢుఁడు

ద్వి. అమృతంబు గుక్కల కందిచ్చి పులిసి, నంబలిఁ ద్రావఁగా వాశించునట్టి, వెంబర గాని వివేకిగాఁ డెందు. ప్రభులింగ 3 ఆ 92 పా 10 పం

వెంబరవిత్తు విశ (వెంబర+విత్తు) మూఢాగ్రేసరుఁడు.

మ మరుత్క్రూరాస్త్రభయార్తిఁ గుంజము సొరన్ మత్తాళిమల్లాళిదు, స్తరహల్లోహలశబ్ద మందదర సంతాపించి చూతంబు డా,య రటత్కోకిల పక్షుల్లాడ వెతనేయన్ నిల్వ శంకించి వెం,బర విత్తై వలువంకల మ్మని పరాపస్మారలోలాత్ముఁడై సమీర. 3 233

వెకలి విశ. (సం. వికలః) 1. మూఢుఁడు

ద్వి. సకలోన్నతుండనై సడిగన్న నన్ను, వెకలినై తమతండ్రి వెరలంగఁ ద్రోవ, యతి హీన సత్త్వుఁడై యడవులలోన, బతిమాలి ఫలములం బర్ణాశనముల, వికృతాంగుఁడై తపోవృత్తిమై నున్న, [illegible] పేదమానవుఁడోపునే చెనక. రం రా. సుం. 251 పా. 14. పం

సీ. వీథిలోఁ బొడగన్న వృద్ధుల నరికట్టి వెకలివై వలుమాఱు వెక్కిరించు .. ఉ రా 7 328

సీ పట్టు పాఱు మటంచుఁ బారావతంబును వెకలినై నే నేల విడువఁబోతి ... సారంగ 2 145.

2 ఉన్మత్తుఁడు

సీ ... వెకలివై తిరుగ నేవేళను రతికేళి కళలు దేరెడు మోము కళలుదేరె ... ప్రబం 1.755.

3 ఆసక్తురాలు, ఆసక్తము

గీ. ... వనిత చిన్నారి పొన్నారి తయసువాని, విప్రనందనుఁ గన్నంత వెకలియగుచు. పాండు. 3 62.

సీ ... లీలఁ గర్పూరతాంబూల మర్పణఁ జేసె వెకలి మాటలతోడి యొక పిసాళి ప్రబోధ. 5. 59

వ .. పుష్పాళ్ళ మప్పతిల్లు నెత్తావులకు వెకలులై యాడు మొకరితుమ్మెదలు . మనుచ. 3.28.

4 అర్థము లేనిది.

సీ... వేడుకకై వను వెకలి నవ్వులు మీఁఱు నటనఁ జూపట్టఁ బల్కుటయు లేక . వాల్మీకి. 1.33.

ఏ. వెఱ్ఱిది, అర్థము కానిది.

ఉ. వచ్చి పురంబువాకిట రువారపుఁగోడెతనంబుతోడఁ, గన్నిచ్చకు వచ్చుచేడియల నెచ్చరికించుచు ధూర్తకోటితో, మచ్చరికించుచున్ వెకలి మాటలు మాయపుఁ గూచిమారపుం, బచ్చలు చూచుచున్ సెలవి పాఱఁగ నవ్వుచుఁ గేకరించుచున్ విక్ర 8 8

వెకలితనము వి (వెకలి+తనము) అవివేకము, మూఢత్వము.

చ. అకట తదీయసత్కళల నాదటఁ గన్గొని మెచ్చి పాతితో, పికముగ నిచ్చు సెమ్మనము చేడియతో మరలంగవచ్చునే, వెకలితనంబుచే నిటుల వేదనఁబొందఁగ నంచు నెచ్చెలుల్, పకపక నవ్వి కేరడపుఁ బల్కులు పల్కఁగ నెట్టకేలకున్. చంద్రా 2 145

http://teluguthesis.com/index.php

వెకలిపడు అ. క్రి. (వెకలి+పడు) అవివేకము నొందు.

క. ఒక చెలిపై భ్రమపడి యా, సకి పిలువకయున్న మోహసంగతమతియై, వెకలిపడుచుంటి వదియు న్నమకురున్ వగవంగవలదు మనుజాధీశా. (పాండు. 5. 148)

వెకిరింత వి. వెక్కిరించుట.

క. ... దీపము లేనింతుల్ సుఖ,లోపము లవి చీఁకటింటిలో వెకిరింతల్. (వైజ. 3. 26)

వెక్క వి. వేఁడిమి.

క. అక్కెండ యీరెలుంగై, చెక్కులు చెమరించి నెఱులు చిక్కులువడి కాల్ప్రొక్క వసివాడి యూర్పుల, వెక్కం గెమ్మోవి కమలి వికలాంగముతోన్. పారంగ 3 242

సీ. తరుణారంభాగర్భదళకాళవృంతంబుపై గాలి వెక్కన పలుకఁబాఱె .. నైష. 2. 119.

ఆ వేఁడి వెచ్చ వెక్క వెట్ట వెచ్చన యన నుష్ణ సంజ్ఞ దగు .. (ఆం భా. 1 83.)

వెక్కఁబెట్టు స. క్రి. (వెక్కన్+పెట్టు.) పైకి నిగుడించు.

తే. వెట్టినీ రానుకతమున వెడలునట్టిఁ, జొక్కుఁ బోఁ దట్టి యుకకమ్ము వెక్కఁబెట్టి, దడిగఱవఁ బోవు వేఁపిచందమునఁబట్టి, పరుసమెచ్చఁగ మారుజప్రముఖుఁ బలికె శుక. 3. 82.

వెక్కలి = వెకలి

ద్వి ... ఆ విప్రు,కడఁ గూడి చదువు వెక్కలి బ్రహ్మచారు,లు . నవ. 2. భా (శ ర)

వెక్కనపడు అ. క్రి. (వెక్కనము+పడు)

1. సహింపలేనిస్థితి నొందు

క. ఎక్కడివెలుఁగిది యిప్పుడుఁ, డొక్కఁడ యిటు చొచ్చెనెట్లొకో తెలి గనుచున్, వెక్కనపడియెదు మా కతఁ, డొక్క ముహూర్తమున మగుడ నొయ్యనఁదోచెన్ హరి ఉ 5 87.

వ. ఇవ్విధంబున విరోధివర్గంబు బుక్కుదక్కి వెక్కనపడి చూచుచుండ .. భార. విరా 5. 2.

తే. ... ఓకాంత, యుచటికస్త్రోకభుజబ, లాఢ్యుఁ, డొకరాజు వచ్చి నీయాత్మభవునిఁ, దునిమె నెఱుఁగ మతండు పోయినపథంబు.

క ఇక్కరణిఁ జెప్పినన్ విని,వెక్కనపడి వనము నందు విహరింపఁగ . . భా రా. అర 1.131.

2. వింతపడు, ఆశ్చర్యపడు

ఉ. కయ్యము గల్గినట్లయిన గంధగజప్రకరంబు కుంభముల్, వ్రయ్యఁగదురంగ పంక్తులుధరం బడఁ దేరిగముల్ బడల్పడన్, దయ్యమికీవు వెక్కనపడన్ గదపందువు సేయునాకు ... (భార. ఉద్యో 3. 67)

ద్వి మ్రొక్కుచులోకంబు వెక్కనపడఁగ . . బస పురా. 184 పౌ. 11. పం.

వెక్కనపాటు వి (√ వెక్కనపడు) సహింపలేని స్థితి నొందుట

ఉ వెక్కనపాటు భీతియును విహ్వలభావము నొంది యిట్లనున్ ... భార విరా. 5 112.

మ. ... ఈ,రసతో నొంచుఁ బరాభవించుఁ గలఁచున్ రౌద్రంబుతోఁ దాఁకు వె,క్కన పాటొందఁగ వ్రచ్చుఁ జించుఁ బొడుచున్ గారించుఁ దూలించు ... భా రా యు.1974.

ద్వి. అక్కటా యిది యెంతయన్యాయ మనుచు, వెక్కసపాటున విధిని దిట్టుచును, నరపతి దూషించి సాతి నిందించి, పురమార్గమున వారు పోయి రా ప్రొద్దు ద్వి. శ సా. 2. 335. పం.

వెక్కనమందు అ. క్రి. (వెక్కనము+అందు.)

1 సహింపలేని స్థితినొందు

చ .. జముల్ వెఱఁగుపడంగ ఖేచరులు వెక్కనమందఁగ శత్రుకోటికిన్, వెఱపావరించు వార్త ... భార అశ్వ. 3. 157.

ద్వి. ఎగిఁరి యాకసమున కెగసి వేగమునఁ, గలకు రక్కసులు వెక్కనమంది చూడఁ, గపులెల్ల మ్రొక్కమత్కటసంభ్రమమునఁ, గపిరాజు వచ్చి రాఘవునకు మ్రొక్కె. రం. రా. యు. 339. పౌ. 29 పం.

ఉ. చెక్కిటఁ జేయిచేర్చుకొని చింతిలు నుస్సుర టంచుఁ బాపులన్, వెక్కసముఁదు లేమ తొలవిం బొడఁగట్టినయట్లు నుండఁగా, నక్కునఁ జేర్పఁ బోవు భ్రమమంది వెసం దల యూచునంతలోఁ, బక్కునవవ్వు నింతిపయి జాలి నృపాలకమౌళి కన్నతన్. హంస. 1. 72.

http://teluguthesis.com/index.php

2 ఆశ్చర్యపడు

ఉ. ఎక్కడనుండి యెక్కడకు నేఁగెడినో యిది యొక్క కాంతరూ, పెక్కుడు పెంపు సొంపు మన కేర్పడుచున్నది దా వినీతయై, ప్రుక్కుచు వీచభామినుల చొప్పునఁ బల్కెడుఁ గౌరులుం గడున్, వెక్కసమంది చూచెదరు వేగమ తోడ్కొని రండు నెమ్మితోన్. (భార విరా 1. 308)

ద్వి వెక్కసంబందంగ వేయిమాడలును, జక్కఁగ నెన్నితిఁ జౌకముల్ ద్రోచి బస. పురా 120 పొ 10 పం

వెక్కసము వి. సహింపరానిస్థితి, దుస్సహత్వము

క ఇక్కైకవడి రక్కసునకు వెక్కసమునఁ దొడరు జముని వీరభటులతో, నుక్కవ మార్కొని పోరఁగ, నొక్కరుఁడుం గలుగఁ డసురయోధులలోనన్. ఉ. రా. 3. 336.

2. లోకువ, చులకన.

క. మనసిచ్చినఁ దన కోడరు, చనువిచ్చినఁ బ్రజలు వెక్కసము సేయుదురౌ,టను పతి మనసీయక కడుఁ, జనువీయక మెలపవలయు సమ్ముఖచరులన్. కవిక 2. 18.

3. వింత, ఆశ్చర్యము. (చూ. వెక్కసపడు.)

4 అధికము

ద్వి అక్కఱ గండఁడై యప్పటప్పటికి, వెక్కసంబున మూర్ల వేలు నపిచ్చి... ద్వి హరిశ్చ ఉ 478 పం.

5. బ. దుస్సహవచనములు.

ద్వి. నేడు నీకల్ల నానిజము, గానక యేల వెక్కసము లాడెదవు ద్వి, సారం. 1 32 పొ 17 పం.

విశే. 1. దుస్సహము.

సీ. ... రాధేయబాహులే యాతిశేయజులకు వెక్కసం బెవ్వని విక్రమంబు ... వి. పు 1.46.

సీ. మెచ్చి యాచెలువంబు మిక్కిలి చూడ్కికి వెక్కసం బయి తోఁప వెఱఁగుపాటు ... కళా. 7. 68.

2. దుర్లభము.

ఆ. దేమకాదుతైన దానవు లీలాశ,ననములో నున్న వారు దీనిఁ, జొచ్చి వాసవాది సురగణంబుల కైన, వెక్కసంబు బ్రదికి వెడలి చనుట. (వి. పు 7. 194)

3. మిక్కుటము, అధికము.

చ. కొసరి వసంతకాలమునఁ గోయిల గోల్చిన భంగి నేడ్చిన, బ్బిసరుహనేత్ర కొండచఱిఁ బెద్ద యెలుంగున వెక్కివెక్కి వెక్కసమగు మన్యు వేగమునఁ గాటుకకన్నుల నీరుసోనలై, యుసిరికకాయలంతలు పయోధరముల్ దిగువాఱు నట్లుగన్. కాశీ. 5 167.

మ రసికుండౌ రఘునాథ కీర్తిసతి యౌరా! తొల్లి వాగ్బంధముల్, రసవాదంబును రాజవశ్యవిధి నేరంబోలుఁ గాకున్న వెక్కసపుం బ్రౌఢి వహించి శేషఫణిమూఁగం జేయఁ దారాద్రి ముల్లసముల్వ్రాల్కఁగ ఛత్రచామర మహోలక్ష్మల్గనన్ శక్యమే విజ పీఠి. 18.

వెక్కసి విశే. (వెక్కసము + ఇ) 1 దుస్సహుఁడు, దుస్సహము, దుస్సహురాలు

ఉ మక్కువ నేమఁ గేగెఁ బదమా యను మా యను వెల్ల రోయు నీ, వెక్కసి వెంచు సింగములవేఁటల వేఁటలలిఁ ద్రుంచుచున్ చంద్రా. 2 50.

ఉ అంతట పొక్కనాఁ డల ధనాధిపుఁ డశ్వము వాగె వెక్కసిన్, రంతులుమీఱ నెక్కి పెను రౌతన జోడన చెల్వుఁ జూపుచున్ ... కువల. 4. 199.

గీ. ఘనుల మునులను మన్నించి ఖరులకు ఖర, దూషణుల భీషణాంబకాదులను గూల్చి, యొక్క రక్కసి వెక్కసై సొక్కుదాని, ముక్కుచెవులకుఁ గల నిక్కు చక్కుచేసి. సీతా వి 1 10.

2. హింసకురాలు, హింసకుఁడు.

మ ... తద్భావంబు ఘోరంబుగా, విని గో గోపక గోపికానికరముల్ విభ్రాంతిమై బిట్టుమేల్కని చూడం జనుదెంచి రర్భకుల కెల్లన్ వెక్కసిన్. రక్కసిన్ వి. పు. 7 120

వెక్కసించు అ క్రి. (√ వెక్కసము) 1. అధికము గఁగనుపడు (దుస్సహమగు, అని శ. ర.)

http://teluguthesis.com/index.php

సీ. ... ఆ నాకు వెక్కసించు నా యీమహైశ్వర్యశ్రీ
మింతఁ ఉరులకైన నేమిచెప్ప, .. కవిక. 5.9

2. అతిశయించు

మయూరసారి వృత్తము వెక్కసించె శైలవిభ్ర
మంబు లొక్కి రేఫజంబులుగ్రగంబుల్
చక్కఁగా మయూరసారికొప్పున్, నిక్క మంబు
జాతనేత్ర శౌరి అవ్వక. 4. 171 211 పా.

వెక్కించు స. క్రి. (√ వెక్కు.) ఉబ్బించు, స్థూలము కావించు.

ద్వి. తొలుకోడి కనువిచ్చి నిలిచి మై వెంచి, ...
ముక్కున నీకెలు జక్కొలిపి కడుపు, వెక్కించి
మెడ సాచి నిక్కి మిన్చూచి. పండితా పురా.
88. పా.

వెక్కిరించు స క్రి (సం. విక్రి) అపహాస్యముచేయు.

ఉ. ... నిన్నఁబుట్టి తా, నెన్నఁడు బ్రాఁతియయ్యె
మతితోనున్నఁడు నేర్పును వెక్కిరింపఁగాన్.
(కు. సం. 10. 510.)

శేషికొండ యొకనిచే నిచ్చి తలమన్న, కొండ
దొంతి కుదురుకొన నమర్చి, మగుడ నడుగ
వాఁడు నగచరుల్ నగ వానిఁ, గిక్కురించి
పోయి వెక్కిరించు. భా. రా. యు 267.

గీ. వీథిలోఁ బొడగన్న వృద్ధుల నరికట్టి వెకలియై
పలుమాఱు వెక్కిరిఁచు. ఉ రా 7. 32'.

అ. క్రి. 1 వికారచేష్టలుచేయు

సీ. కనుఁగొని తప్పురోగమ ధూమిరుహశాఖ లెక్కి
యూఁచుచుఁ జాల వెక్కిరించు ... భాగ 10.
స్కం. ఉత్త. 544.

వి. ... తే. వెట్టి యనరాదు పైఁబడి వెక్కిరించు,
గామి దనరాదు మొగమున గంటు వెట్టు శుక
3. 21.

2. ఇతరుల వేషభాషా చేష్టల ననుకరించుచు హాస్యము కావించు.

చ. ... తెలిలో కథచొప్పున బొమ్మలాడఁగా,
నొకకడ హాస్యపుం బ్రతిమ లుండనె పెక్కులు
వెక్కిరించుచున్ అని. 1 12.

వెక్కిరింత వి (√ వెక్కిరించు). (శ. ర) (చూ. వెక్కిరింతలాడు)

వెక్కిరింతలాడు స క్రి (వెక్కిరింతలు+ఆడు) ఎగతాళిచేయు, పరిహసించు.

సీ అలదుర్గ యెక్కిరింతల వెక్కిరింతలాడెడు రీతి
వాలుకల్ వెడలఁ జూచు ... కవిరా 2 88.

వెక్కిలి = ఎక్కిలి (సం హిక్కా. త విక్కమ్)

బ. వెక్కిళ్లు

సీ గీ .. తనరారు హిక్కకు నామ మగుచు,
వెక్కసంగ వెక్కిలి యన వేదవేద్య. ఆం. భా.
1 140.

వెక్కు అ క్రి (సం హిక్కా. త వెక్కమ్.)

1. వెక్కిలి విడుచు, ఎక్కిళ్లు విడుచు. ?

వ ... మోపెట్ట నశక్యంబయిన ముక్కుపెడి
వెక్కిన వారలం జూచి... భార. ఆది. 7 178

సీ చివు రెల్లఁగని నొత్తి తొనరాకు గుత్తుక
డెక్కొని కోయిల వెక్కుచుండు ... కు. సం
5. 641

ద్వి. అక్కిలి వరపక యరగన్ను గొనక, వెక్కక
వీఁగక వెడగురు వడక ... పండితా. దీక్షా.
61 పా

2 ఏడ్చునపుడు వెక్కిలి ధ్వనివలె ధ్వనించు.

క. ద్రోవదియు సుభద్రయు శోకావేశం బడర
మోము లశ్రులఁ దోఁగంగా వెక్కి వెక్కి
యేడ్చిరి . భార. ఆశ్ర. 1. 163.

ఆ. మిక్కుటంపు జాలిఁ బెక్కు దెఱంగుల, వెక్కి
వెక్కి యేడ్చి స్రుక్కి సొక్కి, సొలసుదిండి
తీర్పరులు బుజ్జగింప న,తండు గొంతదిట
మెదం గుదిర్చి. అ. రా యు 361.

3. వెగచు, దుఃఖించు, రోదనధ్వనిచేయు

క ఒక్కింతకాలమువారిని, నెక్కువయగు కాలము
వారి నెనయుదు రోలిం, దక్కువ కుంజునిఁ
గవియన్, వెక్కుదు రిత్పులను గొలది వేశ్యలు
జగతిన్ విజ్ఞా ప్రా. కాం. 115.

క ఒక్కతె భయశోకంబుల, వెక్కుచు ఘెయిఁగల
విలాపవిభ్రమలక్ష్మల్. ధక్కుటయుము నాక
యొంటిపైఁ, నెక్కొన ధరణీశునెదుర నిలిచి
వినీతిన్. (మనుచ 4. 69)

ఉ. ... ఎక్కడఁ బొచ్చువాఁడ విఁక నెవ్వరిఁ
జంపిననేమి యంచుఁ దా, వెక్కుచు లక్ష్మ
ణుండు పలవింపఁగ ... దశా 8 140

వి. వెక్కిలి, వెక్కిలి. బ వెక్కిళ్లు.

http://teluguthesis.com/index.php

తే. ... ఊర్పు లెడలెగుఁ గన్నుల నొందు వికృతి
వెక్కు పుట్టును నాలుక వెగడు గదురు.
మార్కం. 84.

సీ .కోరకతతులపై జేరి యాసక్తిచే నవి పీల్చి
యాపోవ కవలికేఁగి, కుసుమ మొక్కటి యబ్బె
వెన మూఁగి మధుపాన మక్కొండు టమజేసి
వెక్కు పుట్ట, నించుకించుక ద్రాగ చంచువు పద
నొంద నా తృప్తిఁ గ్రోలఁబోవందు లేమి,
(భోజసుతా. 3 22)

సీ. వెక్కులు పెక్కులై వెతలఁ బెట్టుచునుండు
శ్వాసంబుఁ బుట్టుచు గాసిఁ బెట్టు ... శివధర్మో.
6. 47.

విశ. సన్నద్ధము, సిద్ధపఱుపఁబడినది

ఉ క్రేవల వేఁటకాండ్రు దమకింపగ డాపల
వెక్కు బాకులం, బోవుచుమాంస ఖేదముని
బోనము లాయితమైనదాఁక నా,యావిధు
లాచరించి యవి యన్నియు దేవరకెక్కు నట్టి
సం,భావన నేసి తారు మఱి బంతులు పాగి
భుజించుచుండఁగన్. కళు. 1. 117.

అ. క్రి ఎక్కు. రూ. (సం. హిక్కా) 1. వెక్కిళ్లు విడుచుట. 2 ఏడ్చునపుడు ఎక్కిళ్లవలె ధ్వని చేయు.

తే. వేఁడియశ్రులు నిగుడంగ వెక్కివెక్కి యేడ్వఁ
దొడఁగె లతాంగి. .... శృం. నై. 4 87,

వెక్కుమీఱు క్రి. (వెక్కు+మీఱు) వెక్కిలి విడుచు, వెక్కు.

చ. వివశత నొంది మేను విడువెండ్రుక వెట్టఁగ
వెక్కు మీఱి క,న్గవఁ దెఱవంగ రాక పొరిఁ
గంపము నొందుచు నిశ్వసించుచున్ ... హరి.
ఉ. 8. 110,

వెక్కురు విశ (√ వెక్కు సం. వికారి.) వికారము గలవాఁడు, వికృతము.

క. ఎక్కడి సుతు లెక్కడి సతు, లెక్కడి సంపదలు
మాయ లిన్నియు ధర్మం, బొక్కటి నిజమని
యెఱుఁగని, వెక్కురులకు సుకృతి భోగ విభ
వముగలదే. కుచేల. 1 62.

ద్వి. కథఁగి పేరడవులఁ గాయపంచేరి, కుడిచి
వర్తించు వెక్కురు తాపసులకుఁ, బొడల కళా
సంబో బూదిబొక్కణమొ, జడలో రుద్రా
కలో నంపదలేల? హరిశ్చ పూర్వ. 1484.

క చొక్కపుఁ్రక్కసికులమున, వెక్కురు జన్మించి
నాఁడు విష్ణునియందున్, నిక్కపు మక్కువ
విడువం, డెక్కడి మతుఁ గంటి రాజపేశ్వర
వెట్టిన్ భాగ 7. 254

క నిక్కము మొనలిపి రెండవ, యక్కరమున
కరిగృహంబు నందుండిన యా, వెక్కురు కబ్బం
బొడయనిఁ, జిక్కువడఁగఁ జేయుఁ బగరచే
ఁ ణభూమిన్. అప్పక. 1 348.

సీ వెక్కురు నాఁగను వికృతంబు విలసిల్లు . .ఆం.
భా 1 182

వెగచు అ. క్రి. ఏడ్చునపుడు వెక్కిలివలె ధ్వనించు.

ఆ విడువవయ్య తండ్రి తడయక వచ్చెద, వీఁడె
నన్నుఁ జూచి వెగచివెగచి, కొడుకువద్ద వెగడు
వడి యేడ్చుచున్నాఁడు . మార్కం.
1 215.

ద్వి వెడలు నిట్టూర్పులు వెగచుకుత్తికయు, బడలిన
మేనును బన్నిలినమోము. ద్వి హరిశ్చ.
2083. పం

క. వగచిన చిత్తము నలఁదురి ... వెగచిన కంఠ
మునుడుగక, నెగసిన నిశ్వాసతతియు నీరజ
ముఖికిన్ కు సం. 5. 587.

2. వెక్కు, ఏడ్చు.

సీ. కాటుక నెఱయంగఁ గన్నులు నులుముచు
వెడలు కన్నీటితో వెగచువాని . భాగ 10
372

వెగటు వి రోఁత, వైరస్యము

సీ విబుధ ధామముమీఁద వెగటుగల్గినఁగాని నవ
జారి మిముఁజేరి చెనక వెఱచు కువల 2 15

సీ. భవ్యకల్పక పాదప పరిష్కృతాత్మీయ విపిన
ఖేలనముల వెగటుఁబూని... హరిశ్చ నల
2. 18

ఆ పరుల పంచఁ జేరి ప్రతికి పలా వృత్తిమెత్త
లంగు కోకిలమ్ము నకుఁ బో,సంగుఁగాక యింటఁ
జక్కెరద్దినిమని, వెగటు చిలుక నీకుఁ దగునె
చిలుక. రసిక. 4 172.

విశ. అనిష్టము,

శా. నీ రమ్యాకృతి నెమ్మదిం దలఁపుచున్నిద్రా విహారంబు లాహారంబు న్వెగటై మనోభవ శర వ్యాకీర్ణ భావాకులన్ ... కన్యారత్నంబు ప్రసూన తల్పమునఁ దాపార్తిన్ వెసన్ దూలెడిన్. ఇందు 2 177

క. ఆమె యఁట నన్ను బిలిమెన్, గామించునఁట యొడఁబడక క్రమ్మఱి నేరా, స్వామికి వెగటుగ ననునఁట, యా మాటకె యాజ్ఞవెట్టు నఁట విభుఁ డహహా. సారంగ 2 21.

2. విరసము.

క. అని యది యాడిన మాటలు, విని జంగమమూర్తి మదికి వెగటుగఁ దోఁపన్ ... చెన్న. 2. 32.

తే. అయ్యలార మీ కెల్ల నే మనిన మాట, వెగటు గాదుగదా . . పరమ. 3. 37.

3. వెక్కసము

సీ. మును ద్రుంగి వెగటైన వనతమస్తతి గ్రక్కు-ఘన విరోచన మయూఖములవంగ ... చంద్రి. 4. 34.

వెగడందు = వెగడొందు అ. క్రి (వెగడు + అందు.) వైవశ్యమును పొందు.

వ. వారును దత్కృత్యాదర్శనంబున వెగడందిన వారు గావున ఉ హరి. 3. 185.

వెగడు వి 1 చలనము, తల్లడము.

చ. ఒకరుఁడ నాను భీతి వెగడొందెదు రెండవ వన్ను నెట్ట కేలకుఁ దగఁ దేర్చునప్పుడు బలంబులతోఁ గురు రాజు నూఁడ ... భార. విరా. 5. 336.

తే రోదనధ్వని వినఁగంగ రుక్మిణియును, సత్యభామయు నప్పుడా సవ్యసాచి, కడకు నేతెంచి పుడమిపైఁ బడిరి వనట, వెల్లి మునిఁగి యుల్లంబులు వెగడనొందఁ భార. మౌస. 102.

2 తడఁబాటు.

చ ... పుష్కరపత్ర నిభంబులైన లోచనములు మూర్తి దెల్పఁగ ససంభ్రమతం బనుదెంచె వల్లనల్లన వెద భీతిదోఁప జనులన్ వెగడయ్యెడు దృష్టిఁ జూచుచున్. భార. విరా. 1. 276.

క భగదత్తు నేనుఁ గదరిన, వెగడునఁ బాండవుల మొనలు విఱుగుటయు .. భార భీష్మ 3. 35.

3 భయము

సీ బోటికిఁ దోఁచినఁ బోలియుఁ దేకువయను వెగడునఁ జెయ్యులు విడువడఁగ .. భార విరా. 2. 70.

చ. అనుటయు నాతఁ డాత్మ వెగడంతయుఁ బాయఁ బ్రబోధ లక్ష్మి గ్రమ్మనఁ దలయెత్తి నాద్యవసమాను సనాతను వాసుదేవుఁ డాఁగని . హరి. ఉ. 9. 108

4 దుఃఖము

ఉ. నావుడు మూర్ఛవచ్చిన మనంబునకున్ ధృతి యూఁత యిచ్చి నం, భావన వారిఁ బోఁ బనిచి పార్థివ ముఖ్యుఁడు దల్లడంబునన్, దావు కొనంగ లేక తనతమ్ముల నప్పడ పిల్వఁ బంచి నానావిధ చింత ముట్టికొనినన్ వెగడందుచు నార్తమూర్తియై. నిర్వ. 8. 109.

వెగడుపడు అ. క్రి (వెగడు + పడు) 1 తల్లడపడు

ఆ. ... కొడుకు దద్ద వెగడుపడి యేడ్చుచున్నాఁడు, బుజ్జగింతు ననుచు ... మార్కం. 1 215.

సీ. సకలాంగ భసిత కంచుకమున విషపుచ్ఛ విషధరాదుల భీతి వెగడుపడక ... కాశీ. 1. 71.

ఆ. .. సదనులోని విప్రజనుల మీఁద, వెగడు పడఁగఁ బాటి వెలపింతము ... భార 2 130.

2. తొట్రుపడు, తడఁబడు

వ అట్టి యవక్ర విక్రమ పరాక్రమంబునకు వెగడుపడి బాణుండు వేట మొగంబువడి సేయునది లేక ఖిన్నుడై యున్నయెడ ... భాగ. 10 ఉ. 423

3. భయపడు.

వ హిరణ్యక మందరకులు బహిర్నిర్గమునకు [illegible] వెగటు పడ యున్న మృగంబు నూఱడించి యాతిథ్యం బొనరించి. వేం. పంచ. 2. 179.

వెగడుపఱచు స. క్రి. (√ వెగడుపడు.) వెగడుపడఁజేయు, తల్లడపఱచు.

క అతఁడందఱ విశిఖంబులు, వితథమ్ములు సేసి వారి వెగడుపఱచి యుద్ధతి సైంధవుపొంత నెడ, కతిరయమునఁ దేరు నడుపు [illegible] యమునన్. భార. ద్రో. 2. 98.

http://teluguthesis.com/index.php

తే .. మగుడఁ బరువుఁ జెప్పఁదలఁచె.

క. తలఁచి యదియవు డొంకింతయుఁ, దొలుతటి
తరువాయి మఱియుఁ దోఁచక మఱియ,వ్వల
వరసిన శ్రుతిశబ్దము, పలుకునకున్ రాక వెగడు
పఱచినఁ గలఁకన్. పర. 1 118

2 తడఁబడఁ జేయు, విభ్రాంతి నొందించు

తే ఇట్లు గృహరాజి కేలి శా నేకరత్న, వివిధ రుచి
వైభవంబులు వెగడు పఱుప . వసు 4 78

వెగడొందు=వెగడందు అ క్రి (వెగడు+ఒందు)

1. తల్లడపడు, చలించు

సీ విబుధాలి కినుకకు వెగడొందు తెఱఁగున వన
రాశికరము ఘూర్ణనము నొందె .. నృసిం.
2. 107

సీ వెగడొంది రవితేరి నొగలఁ గట్టినయట్ట
వాహంబు లొక్కలు వైచుకొనియె ... విక్ర
4. 60

2. తడఁబడు

క. వగముట్టకొనినఁ జిత్తము, వెగడొందఁగ మేను
గలయ ... భార విరా 2. 308

3. భయము.

క. వెగడొంది యిట్లు పలుకఁగ, నగునే ... భార
విరా. 4. 66.

గీ. విఱిగి పాఱినఁ గోనీక వెన్నడించు, హలధరునిఁ
జూచి వెగడొంది యబ్ధిలోన, నుఱికి . ఉ.
హరి. 3. 107

వెగవెగ వి శీఘ్రముగా నడచుటయందగు ధ్వని కను
కరణము; గబగబ.

సీ. వేగుఁ జూచెదమంచు వెగవెగఁ జనుదెంచి దూర
మేఁగుచు దొదల్ దూఱువారు....కృష్ణ.3.46.

వెగ్గము వి. పంతము.

ద్వి ఒకతోఁటలో నితఁడున్న మాయక్క, వెక
లియై తనుఁజూచి వెగ్గంబులాడి, లలితంబులైన
విలాసముల్ చూపి, వలపింపఁగలనె యీ వటు
వేషధారి, నని ... ద్వి పరమ. 4 336 పొ.

వెగ్గలమాడు అ. క్రి (వెగ్గలము+ఆడు) అధికముగా
సంచరించు.

ఉ. ... తరుమరంద సరస్సరవింద గోష్ఠికిన్, వెగ్గల
మాడు తేంట్లు ... ఆము. 5. 122.

వెగ్గలము విశ (క వెగ్గళు) అధికము

ఉ వెగ్గలమైన మోపుగడు పెఁకన యెత్తఁగఁబోయి
ముందటన్, బ్రొగ్గతిలం బడెన్... హర.1 21

క. ... పెనఁకెంల వలలనురలు మృగములన్,
దగ్గఱి చంపెడువేడుక, వెగ్గలమై చిత్తమందు
వెటాడింపన్. భాగ. 1 454.

క సలసలమను కలశజు వెగ్గలపుం గినుక యను
సెపటఁ గల వడివడి నొందలయంటి చూచు
కొనియే, నిలువెడలిరి నా క్షణంబ యెత్తిన
భీతిన్. పాండు. 5. 207.

సీ . గీ జలజనాభుండు కోదండ చతురుఁడగుచు,
గుఱ్ఱములతోడ సారథిఁ గూలనేసి, వారెనయుఁ
జక్రరక్షకద్వయముఁ ద్రుంచి, కల్లు విల్లులుచేసి
వెగ్గలము నవ్వె ఉ హరి. 3 99.

గీ బాల్యమున నుండి యౌవన ప్రాయమైన, యవు
డుఁదన భార్యయందు నయం బొకింత గానఁ
డయ్యెను వేము వెగ్గలము పెరుగఁ, గలదె
మాధుర్యగుణము తిక్తంబుగాక వై. భా 4.36.

వెగ్గలించు స క్రి (√ వెగ్గలము), త్రోసిపుచ్చు.

ఉ మన్ననచేసి మీరు బహుమానముతో ననుబేలి
నారు నేఁ, గన్నది చెప్పకుండిన నఘంబగుఁ
గాదని వెగ్గలింప కీ, విన్నప మాలింపుము ...
సారంగ. 2. 6.

వెగ్గలీఁడు విశ. (వెగ్గలము+ఈఁడు.) అధికుఁడు,
గొప్పవాఁడు.

సీ. అబ్ధిసంభవ యితఁడు వో కోలహాలపు విషము
బుక్కిటఁ దాల్చిన వెగ్గలీఁడు ... శాం. 5.110.
(శ ర సా. వెంగలీఁడు [illegible])

వెచ్చ వి వేఁడిమి, తాపము

సీ. వలరాచరాచ వాఁడలిగాయు కమ్మవెచ్చఁ గరఁ
గిన యట్ల కనికరపుఁ గోలు ... శుకస. 2 9.

చ. ... వెచ్చలం, గరికరి తాపతాంగములఁ గప్పిన
రొంపులు వందయాఱఁగొన్. ఆము 3, 47.

2 జ్వరము.

సీ ... వెక్క నా వేఁకి నా [illegible]
మొప్పు . ఆం. భా. 2. 128.

3. కాఁక, తాపము.

http://teluguthesis.com/index.php

చ... అ.ధిరా,డ్విరహా ఖరంబున నొప్పదము వెచ్చకు కాంతి ధోయివరప్రవాహినీ, తరుణులు మేన దట్టముగఁ దాల్చిన ము త్తెపుఁ బేరులోయవన్ ఆము 2. 51.

విశ 1. ఉష్ణము, వేఁడియైనది (వృత్తియందు వికల్పముగ నిగాగమము)

ఉ. వెచ్చని కమ్మనీఁదర పిడిన వేవలితోడఁ జెల్వనావుచ్చి తనూజులం బనవ ... భార. ఆను 1. 299

సీ. ... గీ. కేట మలివెచ్చ నీరువఁ దీర్ఘమాడి .. హర 2. 107.

చ. తెలి మలి వెచ్చయోగిరముఁ దియ్యని చేరులఁ దిమ్మనంబులున్ ... ఆము. 2. 81

2. తీక్ష్ణము, అసహ్యము.

చ. వలచుట జాటిలోవఁ దలవంపగునే కదయింక దాఁచఁగాఁ, గలిగెడిదేమి నా వనుపుకాంద్రను దాల్లిఁటవారి వీథిలో,వలఁ గనివఁత వెచ్చ నగు కాటుక కోరిచి యన్నదమ్ములం, బిలిచిన రీతిఁ బిల్వ వలపించెఁ బామీ యతఁ డంబుజావనా. కువల. 4 181.

క్రి. విశ వేఁడిగా.

తరలము. సమరశూరులు పాండవుల్ జితశత్రులున్నత చిత్తు,లు త్తములు వారలతోడి వైరము ధర్మయుక్తిఁ గరంబ యు,క్తము ప్రజాక్షయ కారణం బని శద్దయున్ భయమందుచున్, విమ మంత్రై పడియుండె హోయని వెచ్చమార్పుచు విన్నపై భార. సభా. 2. 310.

వెచ్చఁబడు అ. క్రి. (వెచ్చన్+పడు) వేఁడి కలదగు. (వ్యవ.) స్నానమునకునీళ్లింకను వెచ్చఁబడలేదు

వెచ్చఁబెట్టు స. క్రి (వెచ్చన్+పెట్టు) వేఁడిమి కలిగించు.

(వ్యవ.) నేయి వెచ్చఁబెట్టుము.

వెచ్చకాఁడు (వెచ్చము+కాఁడు) విటుఁడు. (బ. వ.) వెచ్చకాండ్రు.

వ. . . ఈ ధనంబుల నేమి యయ్యెడు నయ్యయ్యో,ఈ వెచ్చకాఁ డెచ్చటికేఁగిన నేమి? ...నా చేసిన దురితఁబె తకాలఁబునరకంబుల మండినను దరుగునే, పడచి కుడుచు పడఁతికంటెఁ బాపిని యున్నదే యని విచారించు .. జాహ్నవి. 4. 41

సీ . .గీ. సురల యాఁకటికూఁడు ముచ్చులకు గీఁడు, దిక్కులకుఁ జేఁడు వెలుఁగుల యిక్క కోఁడు, లచ్చి సైదోడు రేఁబోటి వెచ్చకాఁడు, చంద్రుఁ డలరారె నక్కళా సాంద్రుఁడగుచు. కవిజ. 3. 79

విశ మిక్కిలి వ్యయము చేయువాఁడు. (శ ర)

వెచ్చన వి వేడిమి, ఉష్ణము.

ఆ. వేఁడి వెచ్చ వెక్క వెట్ట వెచ్చనయన, నుష్ణ సంజ్ఞ తగు .. ఆం. భా 1 47.

విశ ఉష్ణముగలది, వేడియైనది.

సీ. తొలుదొ త్తె నుదయాద్రి శిలఁదాఁకి తీంద్రిఁచు నసిలోహమున వెచ్చనై జనించె ... ఆము. 1. 36

క్రి విశ. ద్రు. వేఁడిగా, వెచ్చగా.

ఉ ... చెలింగని వెచ్చనూర్పుచున్. ఆము 5. 39.

వెచ్చపడు అ క్రి. (వెచ్చము+పడు) వ్యయమగు.

క కడు మేటయైన దొఁచేఁ, ఒడినది మీపొమ్ము వెచ్చ పడనోపిన నీ, కడగొఁత దివ్యవచ్చున్... పరమ 5 57

ద్వి. చేతివి త్తము మున్న చెవటయై పోయె, పలు తెఱంగుల వెచ్చపడి ... నవనాథ. 5. 211. పా. 19. పం.

వెచ్చపఱుచు (√ వెచ్చపడు) స క్రి. వ్యయము చేయు

గీ. ... పచ్చపైకఁబు నిందలో వెచ్చపఱుప, నెన్ని చెపినమాట లింకేటి కనిన ... హరిశ్చ. 4. 199.

వెచ్చపెట్టు స క్రి. (వెచ్చ+పెట్టు) 1. వెచ్చించు, వ్యయముచేయు

క. కట్టక కుడువక యొరులకుఁ, బెట్టక తమతండ్రి కూడఁ బెట్టిన సిరిఁ ... దనయిచ్ఛ వెచ్చ పెట్టి దలంచెన్. విక్ర 2 163.

ద్వి పలోకో కౌసల్య యొదమల్చి యుల్చి, వే॥ సంఖ్యధనంబు వెచ్చపెట్టెడిని ... ర. రా. అయో. 88. పా. 28. పం.

http://teluguthesis.com/index.php

తే మాద్రి మీరు విరూపవేద్యాద్రిరాజు, దాన ధారార్థ మఖిలప్రధాన మగు, వెచ్చపెట్టుటఁ దలఁచి యోవిబుధ తటిని, తనుఁ జకిమౌళి జడలలో దాగఁయు డు పం॰ డు 1 72

2 విడుచు

చ హారిప్ర పూజసుం బొలఁగి యత్యాశుఁ గొల్చు కులాభిమానముల్, వరుస వెచ్చపెట్టి హరిచందన కీర్తులు పీఠిఁబుచ్చె .. హరిశ్చ 5 92

3. చెఱుచు, పాడుచేయు

చ ... మాయ నింద్రియార్థిక మతియైనవాఁడు దన తెంపునఁ జిత్తము వెచ్చపెట్టి పాతకములఁ గూలకున్నె ... భాగ 6 517.

4. ఉపయోగించు, అనుభవించు

శా. ఏలా వేయును విన్నవింపఁగఁ ద్రిలోకేశా మహేంద్రాదిది, కాలైశ్వర్యము వెచ్చపెట్టుకొను మింకన్ సృష్టి నష్టంబగున్ .. వరాహ. 10 18

ఆ వలసినట్లు దివ్యవస్తువులెల్ల నా, యిచ్చవచ్చినట్లు వెచ్చపెట్టి . ప్రభా 1 85
("నా యిచ్చ ననుభవించి వెచ్చపెట్టి" అను పాఠాంతరమున "వెచ్చపెట్టు=వ్యయపఱచు, వెచ్చించు" అని యర్థము.)

వెచ్చపోవు అ క్రి (వెచ్చము+పోవు) 1 వ్యయమగు, తఱుగు

చ తన ధన మించుకంతయు వృథా వ్యయమైనది లేదు వైష్ణవార్చనలకు వెచ్చపోయినది సర్వము ... పరమ. 4 148

సీ కళ వెచ్చపోని నిర్మల చంద్రబింబంబు పరభృతంబంటని సరసకిసలయము రామా 4. 64

2. నశించు, చచ్చు

ఉ. ... ఆలిని బిడ్డల న్విడచి యాకటి చిచ్చున వెచ్చపోవు వారలేక బంటు వారి యొకయించుక లేక కృశించువారునై, తూలె జనంబు మీద కని దోషము దాఁకి నిరస్తసత్యమై ... కాశీ 3. 153.

వెచ్చము వి (వి సం. విసర్జనమ్) 1. వ్యయము.

గీ వెచ్చమున్న దనంబంట వేఁడువాఁడ, ధీశ్వరుఁడంట తాము పతివ్రతలంట . కళా. 6 90

క ఈమెటు వెచ్చము చేసిన, నామేరు మహాద్రి యంత యర్థంబైనన్, వే మొదలికి మోసంబగు ... విక్ర. 2 167.

క ఎచ్చోగజ ఘోటక్రియ, తచ్చ్వాణ సుభట జీవిత ద్విజసుపూ, జోచ్చ నిజభోగములకగు, వెచ్చము వెచ్చంబుగాదు విత్తంబునకున్ ఆము 4 262

2. ఇంటి వాడకమునకుఁ గావలసిన చిల్లర సరకుల యప్పు.

ఉ వెచ్చము వెట్టుమన్నఁ బదివేలకు నుద్దరు వోల్లరు .... పి శకుం 1 78.

సీ బచ్చయి వెచ్చంబు లిచ్చురొక్కపు దొరదళవాయియై కొల్పు చిలువ తాల్పు ... అచ్చ రా సుం. 41.

3. ఇంటి వాడకమునకుఁ గావలసిన చిల్లర సరకు

క ఎల్లుండి సమారాధన, చిల్లర వెచ్చములు గొనఁగ శీఘ్రమెయిది యీ, పల్లియ సంతకుఁ జని ... శుక. 2 183

వెచ్చించు స క్రి (√వెచ్చము) వ్యయపఱుచు.

సీ అశ్వగో మహిష రూప్య సువర్ణ వస్త్రంబు లెన్ని వెచ్చించిన నేమిఫలము ... భీమ 4 82.

క జనను బతికార్యము తన ప్రాణము వెచ్చించియైన భటువకుఁ జేయంగా నగు .. ప్రబోధ. 3. 69.

వెచ్చు అ క్రి 1 క్రాఁగు, తప్తమగు.

ఉ వెచ్చెస మిన్నభంబు పరిపీత శరార్చుల దైత్యసైన్యముల్, విచ్చె . కళా. 2 123.

గీ . అట్లు సిద్ధుఁడరుగ నమ్ముగ్ధ మృతిఁబొందె, విరహవహ్నిచేత వెచ్చివెచ్చి భోజరా. 3 70.

ద్వి. పాముచే నీవు లోఁబడియుండుటెఱింగి, వేమాఱు శోకాగ్ని వెచ్చుచుండితిమి. ద్వి. భాగ. 2 23 పా.

సీ . గీ. వెచ్చెననఁగం దె ననఁగను వేఁగె ననఁగఁ, గమలె ననఁగను నేకార్థములుగ. ఆం భా. 3. 99.

http://teluguthesis.com/index.php

2. సంతాపము నొందు, పరితపించు

క అప్పుడు వెన్నెలచేఁ గడు, వెచ్చుటలును మాన మెతలి వెడవిల్తునిచే, నొచ్చుటలును బ్రియుఁ దప్పిని, ముచ్చటలును విప్రలంభమునఁ జెపఁ దగున్. కావ్యా. 3. 128. వ

ఉ మచ్చిక రెట్టిగాఁగ దన మందిరమొంది యభీష్ట వస్తువుల్, నెచ్చెలు లెల్లఁ గొంది ముఖలీలఁ బరింపఁగఁ జేయ లేమికిన్, వెచ్చని యూర్పు నించుకొని విన్నఁదనంబును బొంది నెవ్వగన్, వెచ్చినయట్లు సజ్జనుఁడు వేలోక దుర్దశచేత నొచ్చునే. కేయూర. 8 274.

సీ. కుడువ వేడుక పుట్టి కడియు నోటికిఁ బోని వేదన వెడవెడ వెచ్చివెచ్చి ... వాసిష్ఠ. 1 124

3. కాలు, దగ్ధమగు.

వ ... అలాట లోచను లోచనంబు చిమ్మిన నశం కుమ వెచ్చి విమ్ముఁ గూడెనే ... భార. 3 9'.

ఉ. చిత్రజవైరి ఫాలశిఖరే జగ మెల్లను వెచ్చఁ జూచెనో, యుత్తలగంటి పట్టమునకే నిటులుండక యుండ నెవ్వఁడే, నెత్తులు వెట్టెనో... వాల్మీకి 3. 7.

4. మండు, జ్వలించు.

ద్విప. కేఁడి వేలుపుదిగి వెచ్చి దీపంబు, లీడేర్చు కెత ... ద్వి. హరిశ్చ పూ. 1157.

5. వేఁడిమి.

కం ... ముచ్చిచ్చునను వెచ్చనుర ... ఆము 3. 28.

వెజ్జతికము వి (వెజ్జ+తికము) వైద్యము.

క. నేరని వెజ్జతికము దా, నేరుతు నని రాజ పురుషునికినితరునికిన్, జారాదు లిడిన దురము, కారసిగానవలయు నుత్తమాధమ విధులన్ విజ్ఞా. 2. 67.

వెజ్జ వి. (సం వైద్యః.) వైద్యుఁడు, భిషక్కు.

ఆ. ఇన్ని సంకటముల నిబ్బంగి నెంతయు, నొగులు చిత్తవృత్తి నొవ్వదీరఁ, వెజ్జ వీవకావె ... భార ఉద్యో. 3 26.

శా ... వేరం జెత్తిన ధాత చెయ్యి యిడుపన్ వెజ్జెవ్వఁ డూహింపఁగన్. దశకు. 2. 89

ద్వి వెజ్జులు వచ్చిన వేగ మూర్ఛదయ, లజ్జింపనేఁటికి లతాంగి నీకు .. రం రా అయో. 92. పొ. 10 పం (104 5 నవ్య సం)

ద్వి. మందు వెట్టఁగ లేము మనఁ జేయలేము, వెదక నంపఁగ లేము వెజ్జుఁ దేలేము ... ద్వి హరిశ్చ. ఉ. 1933

వెజ్జుఁదనము వి (వెజ్జ+తనము) వైద్యత్వము. వైద్యుఁడయి యుండుట.

గీ .. కడపనాకు చాలు నీ గొడవయేల, వెజ్జుఁదనమేల యని మది లజ్జవొడమి మను వ. 5. 13.

వెజ్జురాలు వి (వెజ్జ+ఆలు.) వైద్యముచేయు స్త్రీ.

గీ. అనుచు వారలు పలుకంగ నాక్షణమున, జయను విజయను దోడ్కొని జవన గతిని, వెజ్జు రాండ్రును మీరు నా బిడ్డచెంతఁ, బదిలముగ నుండుఁడీ యంచు వనముఁ జేరి పార్వ 4. 187

మ .. ఉగ్రదశ వక్త్రిభృచ్ఛిరోభారమున్, శమ మొందింపఁగ వెజ్జురాలయిన కాంతన్ భక్తి భావించెదన్. చంద్రా 1. 2.

వెట్కా(టకా)రము వి ఎత్తిపొడుపు.

శా కానిమ్మెంత ప్రయోజనం బనుచు వెట్కారంబుగాఁ బల్కు, నాభావోత్తంసముఁ జూచి ... రంగా. 2 45

వెట్ట వి 1 వేడిమి

గీ అట్టి వేసవి బెడిదంబు వెట్టకతన, నేల నందందు విరిసిన నెఱియలందు ... వాల్మీకి 2 70.

(మార్తాండుఁడు) గీ. త్వష్ట కవ్వేళ సంజ్ఞనుద్వాహమయ్యె న వ్విలాసిని యమ యమునాహ్వయములు, గలుగు కొడుకును గూఁతును గనియెఁ గని నిజేశ్వరుని మేనివెట్ట సహింప లేక. వరాహ 5 89

సీ ... జిగి దొండ పండంచుఁ జేరవచ్చిన చిల్క బలువెట్ట దిగులొంది పరువు లిడఁగ ... ఇందు. 8. 28

2. వేసవికాలము, ఎట్టకారు.

చ వరియగు నిట్టి వెట్టలను సరఃము సంచు... ఆము 2 47

3. తాపము,

http://teluguthesis.com/index.php

ఆ. ... కాంత నామధేయ మొకయు గైకొని, చిలుక నీకు వెట్టసేయ దగునే కవి. 2 50.

గీ .. వేసగేస్తుల కొంపలు బిస్సగాజె, బలు వెట్టలు వడిని గఁ బాఱెనపుడు అచ్చ రా కిష్కిం. 67.

విశే. వేఁడి, ఉష్ణము.

గీ వెట్టదినములఁ మడుఁగుల మట్టి గఱఁచ, బుడ బుడధ్వని వెకలు బుద్బుదములందుఁ, జిలుప చిలుపని సేకుల జిడ్డుదేఱు .. మనుచ. 4 17.

సీ. రే రాచ గేసంగి రేకు క్రొవ్వెసతోడ వెట్ట కన్ జేగురు బొట్టుతోడ పాంచాలి 3 77.

ఉ. వెట్టగ మందమారుతము వీవఁగఁ దోడనె ప్రోలెఁబై విరుల్, మిట్టిపడంగ ... సారంగ 2. 168.

చ. పరిసర చంపక ప్రసవ పంక్తులఁ బుట్టినవెట్ట. వావవల్, గంళములై పయిం బోఁయగాసిలి వచ్చు మరాళి నీ వరం వరలు భవత్పదాబ్జములపై నొలసెన్ ... ఉ రా. 6. 43

వెట్టకాలము వి వేసవికాలము గ్రీష్మర్తువు

వ. ఇట్టి జెట్టిదంపు వెట్టకాలంబున గట్టుపట్టి యిట్టట్టవరాని తీరంబునఁ బంచాగ్ని మధ్యంబున నుండి .. మృత్యుం 2 45

వెట్టచెవులతపసి (వెట్ట + చెవులు + తపసి.) ఉగ్రశ్రవసుఁడు.

గీ. విను నిరాహారి ఈండ్ల కన్వెట్ట చెవుల, తపసి రాయఁడు నీలా 2 2

వెట్టము వి. శత్రువు

సీ. కలువల చుట్టంబుఁ గలువల వెట్టంబుఁ దన రెండు కన్నులై తనరు వాని ద్వా. 2. 168.

వెట్టి వి (సం విష్టిః) ప్రతిఫలము లేక చేయుపని

సీ ఏరాజు రాజులనెల్ల జయించి మున్ వెట్టికిఁ బట్టె దోర్విక్రమముల . మార్కం ౫ 35

క ఆట్టి ఘనపుణ్యవాహిని, నట్టింటనె యున్న యది ... వెట్టిగదే భూమిఁ దిరుగు విడువు దురాశల్ భోజరా 6 302

సీ. పలుక గల్గిన జాలుఁ బనులు సేయించును వెట్టిమైఁ బదలేటి పట్టివైన ... యయా 1, 13.

వెట్టిగొను స క్రి (సం. విష్టి) (వెట్టి+కొను) ప్రతిఫలమీయకయే పని చేయించు

శా . . వాలాయంబున మమ్ము వెట్టిగొనుచున్ వర్తింపుచున్నారు మీ, రాలన్యంబు లొనరించినన్ బ్రదుక శక్యంబెట్లు మాకోట్లకున్. భీమ. 4 119.

చ. మదమున నిద్రఁ దాదిగ సమస్త నిలింపుల వెట్టిగొన్న నా,యెమర మృగాక్షి నీవకట హీన పరాక్రము రాముగిముఁ జె,ప్పెదవు . భా. రా.అర. 2. 105

వెట్టిజవరాలు వి ప్రతిఫలమును గోరకయే వచ్చి పని చేయు స్త్రీ

సీ. . గి పేరుగల యట్టి జవ్వనంపుఁ బైరుఁబాఁప, వెట్టి జవరాండ్ర కిరుగోరు వెట్టు కావు,లట్టి యచ్చరజాతిలో మొట్ట మొదలి, పేరు గలదాన మేనక పేరుదాన చంద్రా. 3 101

వెట్టివాఁడు వి గ్రామమునందు దినభత్తెము లేక వెట్టి పని చేయువాఁడు

సీ వెట్టివానికి నేల వినుల విచారంబు పరదూషకున కేల పరముచింత నీతి ౪ 3.

వెట్టీఁడు విశే. (వెట్టి+ఈఁడు) ప్రతిఫలము లేక చేయువాఁడు, వెట్టిచేయువాఁడు. (శ ర)

వెడ విశే 1. అల్పము, కొంచము.

ఆ వేగజాము గలుగ వెడనిద్రఁ బొందుదు ... భార అర 5 308

చ ..ససంభ్రమతం జనుదెంచె నల్లన,ల్లన వెడభీతి దోపఁజనులన్ వెగడయ్యెడు దృష్టిఁ జూచుచున్. భార విరా. 1 276

ఉ . నెన్నడు మొకించుక గౌరవమందెఁ గోరి కల్, నెక్కొన నిక్కనారు వెడనిద్ర కనుంగవఁ జేర నింతికిన్ చంద్రా 1 100

చ వెడనగ వంకురింపఁ బృథివీ వంమూనుఁడు పల్కె సారంగ 2 61

2 తుచ్ఛము

క జడమతులైన జనంబుల, వెడమాటలు మాన్పి నిదియ వెరవు నిర్వ 8 112.

క ఈ వెడమాయల నిప్పుడుఁ, బో విడువవు ... భార శాం 6. 184.

http://teluguthesis.com/index.php

ఉ. . . ఇరియొసఁగని లాగయి పీకుఁ దీవినఁ, గొండెటక్తైనఁ దక్కు వెడబుద్ధులఁ బోయిన నే నవశ్యముఁన్, దండన సేయుదున్ .. పరమ 2. 64.

క వెడ తెరువు లిచటఁ జెల్లవు, పుడమినహహా దొంగలానఁ బొడిచినఁ గోకల్, విడుతురె ... కళా 3. 204.

3. వికృతము.

క. వెడగోఁతల నెత్తురోలుకఁ, బడఁద్రోచినఁ వచ్చి కుక్క పదువు వెమకకున్, జడిసెఁ గబళింప నొల్లక ... భార. శాం. 3 508.

క. బుడబుడ నెత్తురు గ్రక్కుచు, వెడరూపము గాల్చి గ్రుడ్లు వెలికుబుక ... భాగ. 3 701.

సీ. తాఁగుబు పదలి కుత్తుక వెండి మిక్కిలి వెడ రూపులై పడ్డ వీరభటులు .. జై భా 2 78.

4. వ్యర్థము, వట్టిది.

ఉ. అవల వచ్చు నాపదల కన్నిటి కోర్చి లతాంగిఁ గూర్చి శా,కి వెడమాటల వ్యర్థలఁ దెన్ని విధంబులఁ బాపి చెప్పినన్ ... భార. విరా. 2. 78.

క. మీకును మీపతి యానతి, మాకును మా భర్త యాజ్ఞమన్నింప దగున్, వాకోవాక్యముల వెడ, వాకాట్లం బచ్చులబు వలవదు సేయన్ శివరా 4. 70.

చ. ఫ్కృదయము తెప్పుదు గదియకే తలచౌ వెడ కౌగిలింతలన్, గదిరెడు మేలు కార్యములఁ గల్గక మాటల యందె కల్గు పెన్నదురులు వట్టి కైతవ్యములు చాల ఘనంబయి ముందు వేప విష్, బోదలఁగ నిశ్చెరంపతుల పొందుల వార్యుల పొందు కై వడిన్. అము 2. 62.

5. అసత్యము, కల్ల.

సీ. వన్నె లుపచరించి కన్ను సన్నలుచేసి వెడ మాటలను ప్రేమ గడలు కొలిపి. ప్రబోధ 1. 75.

సీ వెడప్రోవ ముమ జెప్పి వడివవ్వఁ దిరుగు వధ్వ గుల కొలంది యపత్రపయు మరల ... అము 4 162.

ఉ అతని పాలికేఁగి వినయంబునఁ జాగిలి మ్రొక్కి దీనతా, న్వితయుఁ బోలె. గొంత వెడదుఃఖపుఁ బాష్పకణంబు లొ.. క., జాతముల్ వెడలుచుటయు . పరమ 3 215

ఉ. ముంగిట నాడు పుత్రుఁ డతిమోదముతో ... చిఱుగంతులతో వెడయేడ్పుతోడ, దాయంగ.. ముద్దుమో, ముంగమియార ముద్దిడుట ముజ్జగ మేలుటగాక యుండునే. కవిక 1. 40

6. కృత్రిమము, తెచ్చిపెట్టుకొన్నది

క. అడలఁజఁచి నెమ్మనంబున, వెడ తెలివొడఁ గూర్చు .. నిర్వ. 8 181.

సీ. వెలవెలనై చాల వెడనవ్వు వహియించి మురిపెంబు దఱిగిన మోమువాని ... ఉ రా. 6. 205.

7. పిచ్చి.

క. కడతలఁపు లుడిగి సంధికి నొడఁబడు మిది తెన్న. . భార కర్ణ 3. 273

8 నిర్హేతుకము నిష్కారణము

క. ...కరుణారహిత, త్వమునఁ దొలు మేన వెత పగ, వమేయ వరవధము సేసినట్టి దురాత్ముల్. భార అను 5 109

9 వింత, ఆశ్చర్యము

ఉ దేవ! సురాధినాథ భవదీయ మనోజ్ఞమునందు వింతగా నీవిధిఁ జింతింపగఁ గత మెయ్యది నేఁడు తపోనిమిత్త మొం,దే వెడవార్త గల్గెనో కవిక 6 49

క్రి. విశే. 1 అల్పముగా, కొంచముగా

క. చని వెడ వికసిల్లెడు నా,నన పద్మముతోడ .. భార విరా. 2. 330

సీ. వెడవాడు లీలారవిందయుగ్మము మాడ్కి సుదతి నీ కనుఁగవ సోలమందె . నిర్వ.8.86

సీ .. విరళమై పక్ష్మ ద్వితయంబు వెడజాఱ జంచులోకించు కాఱుంచితముగ . . నైష. 1 98

ఉ. . . చ, గ్రీవల జాఱు కొంగు సవరించుచు వీడిన కొప్పుఁ బల్మరుం, జేవెడ దోపుచుఁ బలికెఁ జెందొవ చూపులు క్రేళ్లు దాఁటఁగన్ పారి 4. 57

2 వదలుగా.

సీ చిటిగ్రేలి పూసపై ఘటియిల్లు వెడపట్టుచిమ్ముల సురియ డా ల్మమ్మరముగ ... అము 7.14

http://teluguthesis.com/index.php

వి 1. ఇంచుక కాలము

చ అసరు నవాంబు ధారలు జటాటవిలోఁబడి విభ్రమించి వెల్వడి చను దెంచి రాలుగొని పక్ష్మములన్ వెసనిల్చి మోవిపైఁబడి .... కు. సం. 6. 767

2 చెఱకు (ఈ యర్థము మన్మథ ధనుస్సంబంధముందే కనబడుచున్నది 'పుష్పము'' అని (బ్రౌ. ని)

క. ఏణాక్షి నపుడు వెడసింగాణిం గొని యలరుఁ దూపు గమిఁ జక్కెర యే, బాణముగాఁ గలిగిన కం, బాణపు దొరపింజ పింజ గాడఁగ నేసెన్. విజ వి. 1 62 (128)

Phrase—(1) వెడ విలుకాఁడు = ఇక్షుధన్వుఁడు, మన్మథుడు.

చ. వెడవిలుకానికిం జెఱకు విల్లు నగల్వలకోరి కోరికల్, గడలు కొనంగ నామనియుఁ గల్వల రాయఁడు నిచ్చి మన్నవం, బడయుడు వాని కెక్కుడుగ మౌర్వులు తాము నగాన్కతెచ్చెనా, బడిబడి గంధలుబ్ధ మధుపమ్ములు రాఁజను దెంచెఁ దెమ్మెరల్ విజ వి 1. 211.

చ వెడ విలుకాఁడు నెమ్మనము వేమఱుగేదఁగి రేకు వంకిణిం, బొడువఁగ మేను పాముపునఁ బొందదె నిన్నభయ ప్రదానమే, నడిగెదనంచు రాఁ గలిగనమ్మె యిటు వెన్నెలవేఁడి వెన్కొనన్, గొడుగుల నీడ వచ్చితిఁ జకోరవిలోచన యేమి చెప్పుదున్ రామా. 6. 146

(2) వెడవిలుతు(త్తు)డు = ఇక్షు ధన్వుఁడు, మన్మథుఁడు.

క వెడవిలుతు కీర్తిజాలము, వడువునఁ జంద్రాతపంబు వాలుటయును . . భా రా యు 38

క. వెడవిల్తుఁడలరు వింటను, గడువడి విరితూపు తేర్చి కదియింపుచు న,పృడఁతిన్ రాచందురునిన్, గుడియెడమల నేసియేసి కో యని యార్చెన్. యయా 5. 111.

(3) వెడవింటివాఁడు = ఇక్షుధన్వుఁడు, మన్మథుఁడు.

ఉ. ఆ కమలాక్షి యింపున దృగంచల మించుక మూసి హర్ష బాష్పకుల శోణశోణరుచు లగ్ర మునం జనఁజూచు చూపు తీవ్రై కమపట్టెఁ దమ్మ్మైనమటు కానన్ వెడవింటివాఁడు క్రౌర్యైక ధురీణతం గలిచి యేసిన సింగిణి కోలయో యనన్ మనుచ 3. 90.

(3) వెడవింటిజోదు = మన్మథుఁడు

క. వడి వేలవేల సిరములు, గడఁగి జెడంగయిరి కుంతికాంచిన కొడుకుల్, వెడవింటి జోదు మొనవడిఁ, గడిగిన నారాచ పంచకంబో యనఁగన్. పాంచాలి 4. 14

(5) వెడవింటిదొర = మన్మథుఁడు

సీ వెడవింటి దొర దాడివెడలు నుత్సాహించుఁ జిలుకపైకములు విందులకుఁ దిరుగు. చంద్రా. 4. 141.

(6) వెడవింటిజేఁడు = మన్మథుఁడు.

క వెడవింటి జేని నైనియుఁ, గడకంటనె యేలు కొనఁగఁ గలవెల నవలా, పడకింటిలోన వింతగు, కడకంటఁ జూరింతె వన్నెఁగాదని యవలన్. ప్రభు. 1. 737

(7) వెడవింటిబోయ = ఇక్షుధన్వుఁడు, మన్మథుఁడు

తరళము పగలుమీఱఁగఁ బాంధకోటుల బాధ పెట్టుచు మందు నీ, తొగతగుల్ వెడవింటి బోయకుఁ దోడువచ్చిన వాఁడవో . . విజ వి 3 64.

(8) వెడవింటి బలుదంట = మన్మథుఁడు.

సీ వెడవింటి బలుదంటఁ బోడమూవఁ గానీక . . నీలా 1 42

వెఱఁగు విశ. 1 వివేకము లేనివాఁడు, వివేకము లేనిది.

ఆ. భ్రమ విమోహ శోక భయ పరిభూతవై, కొడుకు విడువనంత వెఱఁగ వయ్యె. భార ఆది 6 280.

క మది ధృతిలేని వెడంగుల, మతిఁ గలఁచిన సమతికిం బ్రమాదము వచ్చున్, మతిఁ గలఁచిన మతి మంతుఁడు, సితచ్ఛిద్రోక్కరము చేతఁ జెడ్డవిధమునన్. కేయూర. 3. 75.

క ఓ వెఱ్ఱులార! యేటికి, నీ వెడఁగు విచారములు సహింపఁగ రాదా, యేవారికైన మేలా, చాపలతర్కితములుగ్ర సంగ్రామములన్. భీమ 4. 62.

http://teluguthesis.com/index.php

ద్వి. గుడిసేఁగి మీయింకఁ గొలువ నేలనిన, వెడఁగు ప్రశ్నలు మీరు విడుదుత్తరంబు. బస పు. 6. 182. పా 332. పం.

2. వికృతము.

ద్వి నీరాడి ముడుక వన్నియ మూరకులుచ, చీరలు వెడఁగు కుచ్చెలు వెట్టి కట్టి ... అ. మ క. 1. 23. పా. 28. పం.

వి 1. అవివేకము.

క. కార్యము తెలియఁగిట్టిది నీ. వార్యవ్రతమునకు జొచ్చి యాడెదు నీ కా, దుర్యోధను నవినయ మని, వార్యం బని యెఱుఁగరాని వలనో వెడఁగో భార ఉద్యో 1 318

క. కడు వనుఁ గన్నతల్లి కెవ గానల రామునిఁ గన్నతండ్రిగా, మడుఁగని భక్తితోఁ గొలుచుచుండెడు తమ్ము వెడంగుఁ బూని కా, అడవుల కోపలం గలుకులాడిన దోపవుఁబంటుయంతయుం, గుడిచితి వంచు నా మఱఁది కుఱ్ఱకు నిక్క మెఱుఁగఁ బల్కుమా. అచ్చ. రా. సుం 90.

2 వికారము.

క. అని పలుకు పార్థు పలుకులు, విని పలుకక యున్న మనుజ విభు డెనఁ గోపించిన తన మది వెడఁగుడువుచు, ననిలసుతుం డిట్టులనియె నాతని తోడన్. భార. శాం 1. 114

వెడఁగుఁదనము వి (వెడఁగు+తనము) అవివేకముఁ

చ ... విచార విదూరుఁడు భీష్ముఁ డెంతయున్, వెడఁగుఁదనంబునం బనిచె వృద్ధుల బుద్ధులు నెంచఁబోవవే భార. సభా. 2. 9.

వ ... ఒడికంపుఁ జేఁతల యొఱపెఱింగిన వింత వీడాపటు పనిగల వెడఁగుఁదనము ... కావ్యా. 3. 41.

వెడఁగుపడు (వెడఁగు+పడు.) అ క్రి. 1 అవివేకము నొందు.

గీ. ... మేదుర మోహాంధకారమున వెడఁగై పడఁడు సంసార విష్వంగ విధిఁ, బొందుఁ గాల క్రమమున సత్పురుషవరుఁడు. భార అశ్వ. 1. 195.

2. కలఁత నొందు.

సీ గీ. ... అడరి కోర్కులు చిట్టుముట్టాడ వెడఁగు పడిన యుల్లంబు పట్టునఁ బట్టఁవ దనకు, వశముగాకున్న నెంతయు వంతఁ బొందు ... భార విరా 2 292

3. జడత్వము నొందు, మ్రాన్పడు

క వెడఁగుపడి యచటఁ బెద్దయు, వడి నిలిచి తలంచుకొని యవశ్యంబును నిప్పుడితనిఁ దెగఁ జూడక చొప్పడునే యావిప్రశిశువు ప్రాణంబనుచున్ నిర్వ. 10. 78.

4 వికారము నొందు.

వ. కొమరారు దోశెప్పఁ బ్రాళ్ళతోడన్ దిరుగుడుల వెడంగువడి వడి దప్పువట్లు ప్రాళ్ళంగట్టువడి పొట్టలదురగ నిక్కి పరిసెనంబులు వేయు నవియును ... మనుచ. 4 28

వెడఁగుపఱుచు స క్రి వెడఁగు పడఁ జేయు, వికారము నొందించు

వ ... ఎండకాఁకును రేయింటి యలజడియు నప్పటి యాఁకలియు నొడళ్ళు డిల్లపడం జేసి వను మొగంబులు వెడంగు పఱిచినను బొలివోని పౌరుషంబుల నయ్యిరువురుఁ గడంగి కల యన్ జెరపి పెనంగి . . భార ద్రో 5. 286.

వెడఁగుపాటు వి (√వెడఁగుపడు) వెడఁగుపడుట, నిశ్చేష్టత నొందుట

చ. బలిమిఁ దదీయు లప్పుడు సభాముఖి ముఖ్యుల రెట్టఁబట్టి యాతలఁ బడవైచుచుం దమకుఁ దామె యవారణఁ దత్తదాసనంబులు గొని కూరుచుండిరి తపోధనులున్ సురలు న్వెడంగు పాటొలయఁగ గ్రుక్కు మిక్కు మనకుండి రొదుంగుచు నక్కడక్కడన్. ప్రభా 1 82

వెడఁగురుపడు అ క్రి (వెడఁగురు+పడు) మ్రాన్పడు, జడత్వము నొందు.

సీ ... మాకు నీపూన్కి నమ్మతమేము దీనికి నీతోడివారము నీవు దప్పి,యున్న వాఁడవు నిద్రయును లేక యున్నేని వెడఁగురుపడియెదీ యడవిలోన భార సౌ. 1 60

(వ్రాఁత ప్రతిపా 'ఎడగర' అపముద్రి)

చ. ఉడుగక కన్నునీరుఁ గడు నొప్పఁబఱి చాయలు చెడ్డ కన్నులున్, వెడఁగురు వడ్డమోముఁ బటు వేదనఁ గందిన యంతరంగమున్ ... హరి. పూ. 8 155.

http://teluguthesis.com/index.php

ద్వి అక్కట పఱపక యుఱగన్నుఁ గానక వెక్కక వీఁగక వెడఁగురు వడక . పండితా దీక్షా 61 పొ.

వెడఁద వి॰ 1 విశాలము

క. వెడఁద యురంబును నమ్మన, కడుపును దృఢ కఠిన తనువు గల యాతనికిం, దడర ... భార ఆది 7 222.

సీ వేయి గుఱ్ఱములూనిన వెడఁద యరద, మర్థితో నెక్కి . హరి పూ. 4 85

గీ సిడము నడిమికి వెడఁ ద్రుంచె వెడఁదం, వాతి దొడ్డతూపునఁ గురుసేన దొంగలింప . భార. భీష్మ. 2 49

ఉ విచ్చిన కమ్మదమ్ములకు విందులు పెట్టు వెడంద కన్నులున్ పాండు 4 49

2. స్థూలము.

గీ. పిఱుఁదుఁ బిక్కలుఁ జెక్కులు చెడఁగుఁ దొడలు, వెడఁద యొడలును జన్నులు వెంద్రు కిదను, సంకుచేకుడ బలియుట .. హంస. 8 183.

వెడఁదమోము మెకము వి పంచాస్యము, సింహము

సీ వెడఁదమోము మెకంబు నడవులఁడాఁగించి ... నీలా 1 42.

వెడఁదవాతియమ్ము వి (వెడఁద + వాయి + అమ్ము) బాణవిశేషము, విశాలమైన వాయిగల బాణము.

వ సురనదీసూనుండు వెరవుగల వనపాలకుఁడు శాకఫలంబులు దిగఁద్రోచు చందంబున మెఱుంగు లడరు వెడందవాతియమ్ముల నమ్మహీశుల తలలు త్రోల్ల నేయుచు . . భార భీష్మ. 8 68

ఆ. అన్ని వెడఁదవాతియమ్ము లద్భుతముగ, నొక్కముష్టిఁ దొడిగి .... భార విరా. 5.146

వెడఁబడు = వెడలఁబడు అ. క్రి (వెడలన్. పడు వృత్తి నివర్ణవికారము.) బయటఁబడు

ద్వి. కడుపులోపనె చచ్చి క్రచ్చఱఁగ్రేవు, వెడల కున్నను చూలు వెడఁబడకున్న, మసలక వెడ లంగ మందులువెట్టి, పసరంబు ప్రాణంబు వస నుగాఁ గాతు నవనాథ 1. 40. పొ 10, పం.

వెడగఱపడు అ. క్రి. (వెడగఱ + పడు) జడత్వము నొందు, (లేక) కాంతిహీనమగు.

చ ఉడుగకకన్ను నీరఁ గడునొప్పఱి చాయలు చెడ్డ కన్నులున్, వెడగఱ వడ్డమోముఁ బటువేదనఁ గందిన యంతరంగమున్ . . హరి పూ 8.155.

వెడచఱచు = వెఱచఱచు అ. క్రి. భయపడు.

క. ఎఱకల గాడ్పున నొగి వెడ, చఱవఁగ వడివిడి యతని శాతనఖములం, బఱబఱఁ జీరియు ముక్కునఁ, గఱచియు నొప్పించె బాఁడు గరు వలిసుతుఁడున్ భా. రా. యుద్ధ 1704

క వశి నెగసి వాలములఁగొని, వెడచఱవంజఱచి దొంగ వీఁడు మనకు లోఁబడియె నను మఁ బిడి కిళ్లఁ, బడఁబొడిచిరి ... భా రా. యు. 203

లయవిభాతి వెడచఱవ మొత్తియును దడఁ బడఁగ నొత్తియును .. భాగ 10 ఉత్త 787

వెడతపసి వి. (వెడఁగు+ తపసి.) అవివేకతపస్వి.

గీ వెడతపసినాలె నెద గొడ్డు వీఁగి కన్న, రాము నెడఁబాపు వతినిష్ఠురంపుఁ బలుకు, జీలుకు తన వంటి పెనువంట చేతఁగాని, మఘమునాఁచిన్ని పాఁపడే మనుమవాఁడు చంపూరా 2. 63

వెడతుఱు వి. ఒకానొక చెట్టు (వృ వి) (చూ. వెడ తుఱుపల్లి = వేణుతురుమిల్లి) పి శా. శ. 1024. Ep Ind 5

వెడదప్పు దే వి స్వల్పదోషము

సీ బ్రాహ్మణ జనముల రాజులు పూజింతురటు గాన నేను విప్రార్చనంబు, సేయుదు విప్రుని చేతన యుల్లైతి వెడదప్పునన యొండు వెరవు వాకు, దురితఁబు వాపంగ దొరకొనదు ... భార. అశ్వ 3 99.

వెడదారి వి. (వెడ + దారి) అపమార్గము

సీ జడదారి యొయ్యారి వెడదారిలీరువో నడుగు నెత్తమ్మి దుమ్మిడియె నితఁడు ... బహు 4. 82

వెడనగవు వి మందహాసము.

క. . . మృదులకల భాషలఁ దనొక్కత్తెడు వెడ నగవులతోఁ, జిత్తభవుం డార్వ నవలు చిమము నెపము నన్. మనుచ. 6. 80.

http://teluguthesis.com/index.php

వెడపాడు అ. క్రి. వొత్తిగా పాడు.

సీ. వెడలించె నెవ్వాఁడు వెడపాడు బావిలోనూసర
వెల్లియై యున్న నృగుని... అప్పక 4 841

వెడపేరు వి. తుచ్ఛపు పేరు.

చ. అని మునినాథచంద్రుఁడు దయారస ముప్ప
తిలంగఁ బల్కిన, న్విని యలివేణి తానిదియె
వేళయిఁక న్మఱి పేనిఁ దక్కఁగాఁ, బెనఁగక
యున్న నన్ను వెడపేరునఁ బిల్తురు లోకు
లంచు... విప్ర. 8 74.

వెడపోక వి. తుచ్ఛమగు నడువడి

ఉ. పొట్టలఁద్రవ్వి కొన్ని వెడపోకల నట్టెలుచేసి
యిట్టటున్ గట్టిదులై నృపుల్ తెరువు గట్టిరె
వారలఁ గొట్టుపొట్టుగాఁ, గొట్టక తూపులం
గదుపు గొట్టక ... చంద్రాంగ. 6. 65.

వెడమబ్బు వి. అల్పమేఘము.

సీ. అలరు వెల్తురులేని వెడమబ్బులు హిమాద్రి లేని
మంచులు వార్ధి లేని సుధలు ... నరసభూ.
5. 185.

వెడము వి. ఎడము.

సీ. వెడము నెట్టరాని ప్రియుఁ గూర్పుమని రంభ
కిచ్చకమ్ములు పల్కి తెమ్మనిటులం... శ్రీరంగ
10 58.

వెడయేడ్పు దే వి కృత్రిమ రోదనము.

గీ. ఎదురుగాఁ బోయి వెడయేడ్పు లేడ్చువారి,
తోడనిట్లని పలుకు మీ తోయజాక్షి ... దశకు.
5. 92.

వెడలఁగొట్టు (వెడలన్ + కొట్టు.) స. క్రి. వెడలించు,
పోనడఁచు.

ఉ. గొట్టుతనానఁ దన్ వెడలఁగొట్టిన దిట్టమ రట్ట
దంచుఁ దోఁ,బుట్టువనౌట నొందనక పోయితి.
ఉ. రా 2. 309

వెడలఁబడు అ క్రి. (వెడలన్ + పడు) స్వార్థమున
పడు) 1 వెడలు, బయలుదేరు

క. మించిన పనులకు వేరము, లెంచం బనిలేదు సీత
నెక్కటి పటులన్, గొంచు న్వెడలంబడి యే,
కించితిగా చాల మస్తితిన్నిలు మింకన్. రామా.
'. 68.

2. వెలువఁబడు, ఉద్ధరింపఁబడు.

గీ వా సరోజాక్ష గోత్ర దుఃఖార్ణవమున, మునిఁగి
యున్నాఁడఁ జేయూర్పు కొనఁగ లేక, నీ
కృపాదృష్టి పేరోడగాక యున్న, వెడలఁ బడు
టెట్లు సుఖము గాంచుటెట్లు. జై. భా.
1 106.

వెడలఁబాటు వి (√ వెడలఁ బడు) వెడలఁబడుట.

చ భువన భయంకరంబులగు ఘోరులఁ దమ్ముల
తోడఁ గూడ నీవు వెడలఁబాటు లెస్సయల
వుంజలము న్వెలయించు చోట ధర్మువున
కొంకితయుం దొలఁగఁ ద్రొక్కమి యెంతయు
మేలు... భార. శాం. 1. 4

వెడలఁబాఱు అ క్రి. (వెడలన్ + పాఱు) వెడలు

సీ. అడ్డకట్టఁగ నీక యల కేకరాతులు వెడల లజ
పొరఁజించి వెడలఁబాఱె .. చంద్రా 5 27

వెడలఁబెట్టు స క్రి. (వెడలన్ + పెట్టు) వెడలఁజేయు,
వెలివుచ్చు.

సీ. తోఁక నూరక మేను సోఁకఁగ నులివెట్టు
పెడవెడ నాలుక వెడలఁబెట్టు ... భాగ 10.
ఉ 544.

వెడలఁబోసికొను స క్రి చెప్పుకొను, ప్రకటించు
కొను.

చ వెత వెడలంగఁబోసికొన వేఱొక యచ్చెలిఁగావ
మిన్ దిశాపతులకు నంతయుం దెలియఁ జాటు
టక్కైగమకించునో సుమీ, యతివయనన్.
రామా 6 182

వెడలనాడు స. క్రి (వెడలన్+ఆడు) 1. వెల్లడి
చేయు, బిఁబుచ్చు

క. నీ యంగన కపటాచారాయత్తము మాకు
వేడలనాడుట తగదే, మీ యున్న రాత్రులంద
త్రదియ వ్యాపార మేము తెలిసితి మెల్లన్.
కేయూర. 3 231

2. తూలఁ బలుకు, ప్రేలు

ద్వి. విను మీఁదెఱుంగక వెడల నాడెదవు .. బస
వు. 4. 50 పం

వెడలించు స క్రి. (√ వెడలు) 1 పాయఁజేయు,
తొలఁగించు

http://teluguthesis.com/index.php

క. వడవడ వడఁకుచుఁ గ్రమ్మఱ, నడుగులపై
బ్రాలి యో మహామతి యే నెక్కడఁ గన్న
శేషమెక్కడ, వెడలింపఁగదయ్య దురిత విష
విధి వలనన్ భోజరా 3. 87

గీ .. గంధవహుఁడు, సతుల వయ్యెర వెడ
లించి చన్నుగవకుఁ, దప్పుసేసియు దైత్యు
చిత్తంబు వడసి హం 3 4.

చ. పొలుపుగ గొల్లక్రొందలిరు బోఁడుల కుల్కు
మిటారి గబ్బి గుబ్బలు బలుపెన్న ముద్దలని
భావమునందల పోసినాసి కంచెల వెడలించి
మాటికిని జేతుల నొక్కుచు హొంతకారియై,
యలంతిగ నవ్వు పెన్నుఁడు దయామతి మాకు
బ్రసన్నుఁ డయ్యెడున్. రసి. 1 8.

2 వెడలఁ జేయు, పైకి రావించు.

క. డయ్యుఁ దిరిగించి దేవుఁ, డొయ్యన వెడలించె
నోరి యూర్పున నమ్మై, నయ్యమి వర్యుఁడు
వెలువడి, యుయ్యనఁ గనుఁ గొనియెఁ దొంటి
యేకార్ణవమున్. హరి ఉ 9. 109

గీ కుంభసంభవుఁ డబ్ధితోఁ గూడఁ గ్రోలి, తజ్జ
లముతోడ వెడలింపఁ దలఁపఁడేని ... శృ
నై. 2. 123.

ద్వి ఎడనెడ బొక్కలనిడిన బాలకుల, వెడలించి
భక్షించు బేతాళతతులు ... హరిశ్చ. ఉత్త.
1630.

3. వీడఁజేయు, విడుచునట్లు చేయు

గీ. ... ఎల్ల తెఱఁగు పనులు నారాత్రిలోఁ దీర్చి
ప్రొద్దు, పొడుపునకు మున్న వెడలించెఁ బురము
సకల, జనములను జీవధనముల సరకు పతఁడు.
భార. మౌస. 174

4. వెడలఁగొట్టు.

మ ... ధనగుప్తుం డోపరింపఁ బూనిన మహా
ధౌర్త్యంబు సర్వరంబుఁ గాంచి నిశేచ్ఛం బను
మంచుఁ గంచి వెడలించెం గిన్కతో వల్లునిన్
విక్ర. 7. 180.

5. ప్రవహింపఁ జేయు

గీ. వెన్నెలరముబ్బి వెడలించె దీర్ఘికా మంద
సౌగంధిక మధువదంబు.... మనుచ. 6. 29

వెడలిచను అ. క్రి. (వెడలు+చను) వెడలి పోవు.

క. పెద్దపులి వెడలిచనె ననీ... దశా 4 40.

వెడలు అ క్రి 1 బయలుదేఱు. (రూ వెలలు.)

క. వేగుటయు సత్వరంబుగ, నా గాంగేయుండు
మించి యనికి నడచినన్ సాగర తరంగముల
గతి, వేగమ తరతరమ మొనలు వెడలఁ దొడం
గెన్ భార. భీష్మ. 2. 167.

సీ ... దైవ సైన్యంబు లీరీతిఁ దరతరంబ, వెడలి
మొనలేర్పరించి యుద్వేలవృత్తి పారి 5. 2.

తే. వలయు సవరణతోడ భూవల్లభుండు,
వెడలె వేఁటకు మృగయా ప్రవీణులైన, శబర
నాయకులుభయపార్శ్వములఁ గొలువ ..
విక్ర 2 131.

2 బైటవచ్చు.

ఆ ... మూఁకలెల్ల జుట్టుముట్టినపుడు, వెడలువట్టి
వెరవు వివరానికేమి నాచొచ్చు నేర్పు బలువుఁ
జాడు మధిప భార. ద్రోణ. 2 5

గీ దేవదేవ రక్షింపవె దివ్యమూర్తి, యనుచుఁ
బలుకు నవ్విప్రుని యార్తభంగి, చూచునప్పుడు
మురవైరి చూడ్కికేల, వెడలె నాకునుఁ గన్నీరు
వేయునేల. ఉ హరి. 2 9

తే. అబ్ధితో గూడ మునుగ్రోలు నౌర్వవహ్ని, యుద
రబిలమున నొకచోట నుండియుండి, జఠల వరు
నకుఁ గద్రూజ కటకకటక. విరహతాప విషం
బున వెడలినపుడు పాంతు. 1. 121

3 వెళ్లు, కడచు

తే. తపము గావింప వెడలె వత్సర సహస్రములు
మహాదేవుఁ డంత నా భూమి ధరకు, మారి
గౌరి ననుగ్రహింపంగఁ దలచి. వరాహ. 6. 16.

క. చావుఁ దలపోసి మానవుఁ, డేవగ దుష్కీర్తి
వారయకే దినములు పొందై వెడలునట్లు నడ
వఁగ, దైవంబామీఁద మేలుతాన ఘటించున్.
మనుచ. 4. 107

తే ... పాండు బహుళతపా పరంపరలు వెడల,
కిండిలో నేఁదు ముల్లయ్యె నిందుముఖి.
ఆము. 5. 84.

4 సంచరించు, ప్రయాణముచేయు.

చ ఎడపక మున్ను మింటిపయి నే తగులంబును
లేక మూకతన్, వెడలెడుచో ... ఆము. 4.85

http://teluguthesis.com/index.php

5. వ్యాపించు.
తే. మొదలు దువిమిన మీఁదికి వెడలు రుధిర,
ధారలు మదాంధ పరిపంథి వీరభటకబంధములు
నిల్చిఁ జెక్కులు వగలు విరుదు, బంట్లు పట్టించు
కాను దివ్వె పోఁజు లవఁగ. వరాహ. 5. 29.
సీ. ... తే వెడలు పేరెండకును శరద్వ్యాతముడిగి,
పార్షికమె యొక్క ... ఆము. 4. 181
చ. అడఁకువ మీకు నేమి యుడవతయమోవనుట
విన్నజంబుగాఁ, గొడిదెఁడు దానతోయ మడుగుం
డిగ దమ్ములు ముజ్జగంబులన్, వెడలు కోలం
తిప్పై మగుణ విక్రమ హంస పరాగయుక్తిచేఁ,
గడలు కావంగఁజేయు వలకైతవ వామను
విన్ను నెన్నెదన్ చంద్రాంగ. 1. 76.
6. తొలఁగు.
క. ... మవమువ పాటిన మాటలు, వినుమెన్ని
యుపాయములను వెడలునె యధిపా. భార
ఉద్యో. 2. 62.
సీ. ఏమార్గమునఁ జేసి యీ దుష్టసంసార దుఃఖంబు
వెడలు .... వాసిష్ఠ. 1. 171.
7. పోవు, వశించు
గీ. విష్ణుమూర్తులు కడ చన్న వేళలందు, నజుని
మూర్తులు విబుధులు వెడలు నపుడు, కలదె నీకు
నపాయంబు కాలకంఠ ... శివరా 1 1053
8. క్రి. దాఁటు, లంఘించు అతిక్రమించు
ఉ. మదవిఁకట జలధి వెడలి పన్నపుఁగ్రయ్య,
మునిఁగి రూపడంగు జనులమాడ్కి ... భార.
సౌప్తి. 2. 17.
సీ. గ్రహరాజు వాకెడు ఘంటాపథముదాఁటి
చుక్కలు వొడకెంచు చక్కి వెడలి ... శృం.
నై. 7 87.
9. బయలు.
ద్వి. పదతి కాళ్ళును జల్లిపగ్గంబు గట్టి, వెడలిక
నీడ్చెంచెఁ దొడఁగి కాచిరువ, కులపతి యని
యొడు కూరిమితేక ... పండితా.పురా.96 పా.

వెడలుచే(ల్చు) స. క్రి. (√వెడలు.) వెడలఁజేయు.
చ. అడలున నెంతయు స్గలఁగి యగ్గలికం గుడిచేయి
సాఁచి మై, వడఁకెడు కొమ్మకేలు చెలువంబుగఁ
బట్టి యయాతి నూతిలో, వెడలిచి యప్పుడమ్మగువ వేనలికన్నులు మోము చెక్కులున్, మెడ
చనుదోయి నెన్నడుము మేను పిఱుందునుగాంచి
వేడుకన్. యయా. 8. 451.
క. వికసించు తమ్మిమందు మధుకరావళి వెడలి
వెలుఁగు దొరగవఁ గాసారకలావఁతుఁడు
మునుగొంచక మ్రింగి వెడల్చి నినుప కురిపెన
మనఁగన్ రా వి 8. 11
సీ కుబుసంబు విడిచిన కొదమ నాగము రేవదొన
వెడల్చిన పువ్వుఁదూపు సరఁసి ... పరమ.
2 31.

వెడలుపు(ల్పు) వి. వైశాల్యము
చ వెడలుపు గల్గు నోకులోక వేయి ధరించి వియ
న్నది జలంబు, బెదరఁగఁ బుక్కిలించి రయమా
రఁగఁ దెచ్చి మహానలంబుపై, నెడపడకుండఁ
జల్లనది ... హరి. ఉ. 8 72.
క ఆమడ వర వెడలుపు మూఁడామడ నిడివి
యును గలిగి యతి రమ్యంబై, రామ ఘటకర్ణు
పటు నిద్రామందిర మలరు మృదులతలను
తతులతోన్ ఉ. రా 2. 293.
వ. అదియును నూఱుయోజనంబుల వెడల్పు
మూటయేఁబది యోజనంబుల నిడుపును ...
భార సభా 1. 62
సీ. రేఖ తేరఁపడఁగ వర్థిలి వెడల్పయి రెమ్మ పసరు
వాఱుచు నిక్కఁ బసరుకప్పు ... మనుచ.6.27.
సీ కంఠహారము డాఁగి గంగడో లుదయించె వెడ
లుపు నిడుపునై మెడ పొసంగె... కళా.4.159.

వెడవాదము మి, వి, వ్యర్థవాదము.
మ గడు సౌఖ్యకర్కుఁడు నిత్య దూష్యలనుచున్
గంజాతులన్ రోయ నీ. వెడవాదంబుల కేమి
సామటికి భావింపన్ సతిం బోల నిష్పృడమిం
గామిత వస్తువుల్ బరహితంబుంబోలు పుణ్యం
బులే, దడరన్ ... మల్ల భూ. 2 35.

వెడవెడ విశే. అతి సూక్ష్మము:, అత్యల్పము, మిక్కిలి
చిన్నది (ఇది "వెడ" యొక్క ఆమ్రేడిత
రూపము.)
సీ. వెడవెడ నూఁగారి వింతయై యేర్పడు దేరని
వళులతో నారు నిగుడ ... భార విరా 1 245.
చ. వెడవెడ కొండ లిడగునె వెంకట శర
వసించు కొండకున్ మద. 5. 64

http://teluguthesis.com/index.php

సీ. కుంభి కుంభములఁబోలు కుచకుంభ భరమున
వెడవెడ నడుములు వీఁగియాడ .. వీర.
3 155

క్రి విశే 1 మిక్కిలి యల్పముగా, కొంచము
కొంచముగా. (ఇది ప్రయోగములందు ద్రుత
ప్రకృతికముగాను, కళగాను గూడఁ గనఁబట్టు
చున్నది. నిర్ధారక ప్రయోగము కనపడలేదు.
కాని కళయని శ ర)

సీ అదట నుపకరణావలి వెడ వెడ యాదరించుట
రాగ మడరఁ దొడరి .. భార విరా.
2. 238

ద్వి. వెడవెడఁ దన కచ్చ పిడంగఁ జాఱి, వడి
మోము వగులఁగ వాటంబు దాఁక ... ద్వి.
హరిశ్చ ఉత్త. 1108.

వ ... మునివర్యులకు నృపవర్యుండు నమస్క-
రించి వీడ్కొని విడిదలకు నరిగి మజ్జనాది
కృత్యంబులు వెడవెడం దీర్చి శకుంతలావ
లోకంబునకు లోకలోచనం గనుంగొను
నప్పుడు పి శకుం. 3. 146

చ వెడ వెడయేనుఁ దొల్లి యిది వింటి ననుంగని
కుంతి యెంతయుం, జెడనది వైచిపోయె ...
భార. ఉద్యో 4 88

2. బిగ్గఱగా.

వ. ... ధనుర్వేదయ నిష్ఠ్యూతంబులగు శరవ్రాతం
బులు వెడవెడ వార్చుచు పగఱ మొగంబులఁ
బ్రవేశించి పెడతల వెడలుచు . కళా.
8. 110.

గీ. అనుచు వాలోయ కరశరాసన కఠోర, గుణ
నిరావప్రతిధ్వని కుధర గుహల, వెడల వెడ
వెడ వార్చుచుఁ బిడుగు తునక, వంటి నారాచ
మున నదరంట నేయ వరాహ. 7 80.

చ. వెడవెడ వార్చుచున్ దిశలు బీటలువాఱనదల్చి
రుద్రుడపై, వడచిన నమ్మహారథుఁడు నవ్వుచు
భూతపిశాచ కోటిఁ జూచుచుఁ జని వేయఁ
బొచ్చె ... వరాహ. 5. 112

3. మిక్కిలి వికారముగా.

సీ. తోఁక మాంకమేను సోఁకఁగ నులివెట్టు వెడ
వెడవెడ నాలుక వెడలఁ బెట్టు భాగ. 10.
ఉ 544.

4. తఱచుగా.

క వెడవెడఁ బొడమెడి యూర్పు, లుత్తుములు
తుడుములుగ వెడలదొడవులు పడలన్, ముడి
బొమ జంకెన చూపులఁ, బడఁతుల వదరించి
కోప పరవశయగుచున్ చంద్రా 2 146.

5 అశ్రద్ధగా

క. వెడవెడ యపవలుకులు చెవి,నిడి కొండొక నేపు
చింత యొసకరంబున పొ,లపడి యూరకుండి...
భార. శాం. 1 56.

ఆ మగడు చన్న దెసకు మనసును బనియున్నఁ,
జెయ్వు వెలఁగు పడినఁ జెవులు సొరని, వృద్ధ
వనిత కథలు వెడవెడ నూఁకొంచు, నుండె వగల
నొగిలి యుత్పలాక్షి విక్ర 6. 113.

6. మృదువుగా

గీ. .. వేగ వెడవెడ తడియొత్తి....ఆము 5. 89.

7 అధికముగా.

గీ. మస్తకము వాంచి యునురని మౌనముద్ర,
నేల బొటవ్రేల వ్రాయుచు నిలిచి కొంత,నేపు
వెడవెడ చింతించి శిరసొకింత, యెత్తి
సన్నంపు బలుఁగుతో నిట్టులనియె. మనుచ
3 97.

8 మెల్ల మెల్లగా.

సీ బడిబడిఁ గమ్మ పుపొడి నిప్పుకలు చల్లి వెడ
వెడగా గాలి నుడిసెనేవి... రాజ చ 3 80

చ వెడవెడఁ గన్నుమూయుఁ బలవించుఁ గనుంగవ
విచ్చు ... యయా 5 113.

సీ ... పచ్చరా కట్నంబు వచ్చిక పట్టని వెడవెడ
మునివ్రేళ్ల నడచిపోవు . దశా. 1. 272

9. దృఢముగా, గట్టిగా

క. .. ప్లవంగుని మెడఁగడు, వెడ వెడ బిగియించె
గ్రుడ్లు వెలికుఱుకంగన్. భాగ. 10 ఉ 556.

వెడ్డరి విశే (వెడ్డు+అరి³) వంచకురాలు.

ద్వి పాపజాతులు విసపతులు వెడ్డరులు, మాటల
మ్రుచ్చులు మందులమార్లు ... పండితా.పురా.
116. పా.

వెడ్డు విశే కపటముతోఁ గూడినది.

ఆ. పాటిపోయి వచ్చి బడిపొచ్చి యీ వెడ్డు, నిద్ర
వోవఁ గృష్ణ నీకుఁ దగునె . వసు 9. 272.

http://teluguthesis.com/index.php

('ఆ. పాఱిపోయివచ్చి పడనొచ్చి యీగుహ' అని ఉ. వి. పా.)

ద్వి. వెద్దుమాటలె కాని వేలు ఎలకన్న, దొడ్డవాఁడవుర కాదూఁ కలిఁదీరు ... ద్వి. శ. పా. 1. ఆ. 30 పా. 1. పం.

వి. వంచన.

సీ. ముమ్మోవనుపాలితుధనము వెద్దునఁ గొన్న తరుణిమే దెప్పెటెదు వెరవు గొలిలి ..దశకు. 5 88.

వెద్దుకొలుపు స. క్రి. పీడించు.

సీ. అతిమాత్ర మాయాన మనుభవించున గాక విటజనంబుల నేల వెద్దుకొలిపె ... క్రీడా 287.

వెద్దు(పె)వెట్టు స. క్రి. (వెద్దు+పెట్టు) వంచించు.

చ. అనవుఁడు మున్న యిట్టులవరై తిరి వోవఁగ నీవు మిమ్ముఁ జెం,దుమ గదువెద్దువెట్టితి ..భార శా. 6. 301.

క. ధనముగ్గలదు పుత్త్రిలు లే,రని యాసంజూపి దొరుని యాత్మజుఁ దానే,రుఎన వెద్దువెట్టితగఁ దే,కొనె నేనియుఁ గృత్రిమంపుఁ గొడుకాతని కెన్. విజ్ఞా. ఆచా. కాం. 152.

తే. ఇట్టిగతిఁ జెల్వ మమ్ము వెద్దువెట్టువోకొ, చెట్ట దది దా సృజించిన విద్దగావ, కొంకగుచు నంత కదియ త్రోపు పడు వోకొ, పదదఱుఁడు చెప్పెనని విచఁబడియెఁ గాన ప్రభా. 3 10

వెఱఁద=వెడఁద విశ. విశాలము.

వ... అనంగ ధ్వజ పట కలోర పాఠీనచ్ఛాయా దాయాదంబులైన వెఱఁద కన్నులు తలచుట్టుముం బలిసి రాలయ ... భీమ. 3. 110.

ఉ. నంద మతుం గమంగొని వెఱంద కమంగ వనించె కావ్యమున్ ... శృంగార రసాలవాలము. 2. (శ. ర.)

వెఱుతురు=వెఱుతురు వి. శరీరము, క్రకరము. (వ్యు. వి.)

సీ. కోరింద వంతుమ్మ గొటికి కోడారెయు వెఱుతు రూడంగ దంతి వెఱ్ఱివిమ్మ ... హంస. 4. 9.

సీ. వెఱుతు రవంగను పెలయుఁగరీరంబు ... ఆం. భా. 2. 53.

వెన్నాఁడు అ. క్రి. (వెన్ను²+ఆడు.) వెంబడించు, వెంటనంటు.

సీ పదములు దొట్రిలఁ బరువులె త్తెడువారి వనుక ర్త వృత్తి వెన్నాడి చనదు ... వసు. 1. 56.

సీ. వెన్నాడి తత్సేవ వీఁగఁదోలుటకును బృథురక్తమున నుబ్బు పెన్నసాకి ... రామ. 259

మ .. మాయావి యన్వాడు . . పాతాళము నొచ్చినన్ విడువకాశాఖా మృగ ధీశుఁడా,తని వెన్నాడి ననున్ రసాతల బిలద్వారస్థితుం జేయుచున్ ... చం. రా. 6 23.

వెన్నిచ్చు అ. క్రి (వెన్ను²+ఇచ్చు) 1. వెనుదీయు, వెనుకకు మఱలు.

మ. నరుఁ డాభీల పరాక్రముం డగుడు దైన్యంబంది వెన్నిచ్చి విచ్చి,రి వార దఱు దివ్యసంఘము నుతించం ... భార. కర్ణ. 3. 313.

2. (యుద్ధరంగమునుండి) పాఱిపోవు.

సీ. వెన్నిక రణములో విగతాసుఁ గువారు వివిధాధ్వరములు గావించువారు ... వరాహ. 10. 113.

సీ ఇలఁగు భృత్తులకు వెన్నిని కూర్మిపతులు గోత్రవర్గము బల్మిఁ గూల్చి వింద్రులు ... విల్హ. 1. 30.

క దగగొట్టి కలనఁబెట్టిన, మగఁటిమి వెన్నిచ్చి పాఱు మాళవ నృపతిన్, మగధపతి యట్టె తఱి నా,కుగతిన్ వెన్నాడి కోటఁజొరఁదోలి పడిన్ శా. వి 5. 16.

3. వెనుక దిరిగి పాఱు.

సీ. ... పగఱకు వెన్నిచ్చి పఱవక సంగర క్షోణిఁ గూలిన మహాశూరులకును ... దశా. 4. 35.

వెన్ను¹=వెను దే. అవా. 1. వీపు, పృష్ఠభాగము. (రతిదేవి)

గీ. మొఱిని క్రొవ్వేణి వెంటపై నెఱసిపాలయ, నడలు దరికొని వావిరి నఱచుచుండె ... కు. సం. 5. 565.

వ. మనుజపతి యమళులుం దామును వెన్నయ్యె. విందానువిందులుం గాంభోజుండును, శూరసేనుండును బుచ్ఛంబైరి ... భార. భీష్మ 2.96.

వి. పృష్ఠభాగము.

గీ ఉట్టిపడి మ్రొక్క గతిఁదెల్ప మురగపైరి, వెన్ను వెన్నునఁగొని విన్నువీథి కెగసె ... అహ. 3 4.

సీ జరత కచ్ఛప కులేశ్వరు వెన్నుగానరా జగతికి మిన్నెఱు దిగినచోటు . . మనుచ 2. 7.

వి. 2 ఇంటినడి కొప్పు

వ. . . పాడిల్లునుం బోలె వెన్నొఱగి ... కవిక 4 113

వెన్ను² = ఎన్ను వి వరి మొదలగువాని యెన్ను. కణిశము

ఆ ఉత్తముని కడుపున నోగు జన్మించిన వాఁడు చెఱుచు వాని వంశమెల్ల, చెఱకు వెన్నుపుట్టి చెఱుపదా తీపెల్ల ... వేమ 2 భా 2.

గీ. కలమ గర్భంబులా మహోత్పల దళాళి, పిక్కలకు నోడి తద్దయుఁ బీఁకెపాటి, వెన్నుచూపి తృణంబూని యెన్నరాని ... రసిక. 2 101.

వెన్నుఁడు వి (సం విష్ణువు) విష్ణుదేవుఁడు, కృష్ణుఁడు.

క. వరనాథ సమర్పిత మగు, విరవాదుల తండ యొప్పె వెన్నుని పాదాం, బురుహంబున నంగుటమున, సురలిన యాకాశగంగ కుప మానంబై . . నైష 3 115.

గీ వెన్నునకు నస్మదాదుల మెన్నడైన, నపకృతి యొనర్పము ఉ. రా 2 23.

ఉ వెన్నుఁడు ప్రీతిఁ జెప్పిన సవిస్తర వాక్ప్రచయంబు తోడఁ బోవన్న కుమార యిట్ల యిన నాయువు శ్రీయును నీకుఁ గల్గు . భార. ఉద్యో 3 348.

క వెన్నుఁడు నవ్విభు దవ్వుల, గన్నంతన నిజ సమాధి కవితాసనమున్, గ్రన్నన విడిచి యెదురు సని, సన్నుత మౌళియయి భక్తిసంభ్రిత గతిన్. హరి. ఉ 6. 32

విన్నువాఁకఁ బలుకు వెలఁదిఁ బుడుకు, కొడుకు రిక్కఱేని నొడలి చూపొడయని ... రామ 197

వెన్నుఁగాడి వి (వెన్ను + గాడి) వెన్నెల, ఇంటి నడుకొప్పు మ్రాను (శ ర పా)

వెన్నుగుదియ వి (వెన్ను + గుదియ) వీపుపై కొట్టుట కుపయోగించు కఱ్ఱ

తే గీ మందులాడి చెడుగు మానిసి ఘాతంబు, పిసిఁడి బిచ్చగాండ్ల వెన్ను గుదియ ... చెన్న. 2 24

వెన్నుచూచు స క్రి (వెన్ను + చూచు) పాఱఁ దోలు.

వ నిర్జరులం దర్జించి, కిన్నరుల వెన్నుచూచి. హరి, 3 9

వెన్నుచూ(సూ)పు అ క్రి. (వెన్ను + చూపు) వెన్నిచ్చి వెనుక మఱలు.

సీ మురియ వైపగవచ్చు మొన దారసించిన శూరత్వమున వెన్ను చూపఁ డనుచు ... పాండు. 1 63

గీ కలమ గర్భంబు లా మహోత్పల దళాళి, పిక్కలకు నోడి తద్దయుఁ బీఁకెపాటి, వెన్ను చూపి తృణంబూని యెన్నరాని, నావఁదల వంచుచుండె ననారతంబు రసిక 1 101.

(వెనుఁగవఁ బఱచు అనియర్థాంతరము)

సీ చను నె శత్రువుల వెంట మునుదాన తగిలి యవ్వీరులు నెగువంగ వెన్ను చూపి, పఱచుట ... హరి ఉ 2 3.

పంచచామరము అలంతులయ్యు కూర్మి మత్తకాదులైన జోదుల, బ్బలారి వెన్నుసూపి వార పాచినాఁడ కాని నేఁ, డలంఘ్య బాహుశక్తిఁ దావకాజిలోన నుంచుఁ బి,చ్చలించి కొల్పఁ దత్కథల్ వచః ప్రయోగ చాతురిన్. కకు. 3. 126.

వెన్నుదన్ను = వెనుదన్ను స క్రి (వెన్ను + తన్ను)

1. వెంబడించు, అనుసరించు

సీ. చిన్ని వెన్నెల కందు వెన్నుదన్ని సుధాబ్ధిఁ బొడమిన చెలువ తోఁ బుట్టు మాకు ..., మనుచ. 2. 43.

http://teluguthesis.com/index.php

చ మొదలు గలంగినం గని సముద్ధత వృత్తి నదల్చి వెన్నుద,న్ని నిలిచె దానవేశ్వరుఁడు ... నిర్వ 3 13

మ గడఘాఁజు వ్వెనుదన్ని నిల్వ విలుమ్రోఁక న్వెంబడిన్ గాఁవుగా నడవన్...చంద్రా 6 78

ఉ. ఆ హరి వెన్నుదన్ని కుసుమాయుధ సాత్యకి సాంబ సారణుల్, బాహుబలంబు మీఱఁగఁ గృపాణ శరాసన సాయకాది సన్నాహము తోడ నిల్చె . . చిత్రభా 8. 12

సీ ధారాధరము వెన్నుదన్ని పుట్టిన చాయనున్నదీ బింబాధరోష్ఠి వేణి ... విజ వి 2 106

(ఇట ఔపమ్య ద్యోతకము)

2. తిరస్కరించు

వ. నెన్నడుముల విన్ను వెన్నుదన్ని ... మనుచ. 5 101.

అ. క్రి వెనుక నిలుచు.

ఉ. ద్రోణుఁడు భీష్ముఁడుం గృపుఁడు ద్రోణ సుతుండును కర్ణుఁడున్ బకు,త్రాణ పరాయణత్వమున దర్పసముజ్జ్వల భంగి మల్లి న,ద్బాణ పరంపరల్ గురియఁ బార్థుఁడున్ వెనుదన్ని చూడ న,క్షీణ బలంబునంగవియు సేనకు మార్కొన నగ్గలించితే. భా విరా. 5. 278

వ. ... వెన్నుదన్ని చూచు నవసరంబున ... ఉ హరి 3. 26. (శ ర ప్రా)

వెన్నునడుగు విష్ణుపదము, ఆకాశము

గీ .. జక్కవలు వెన్ను, నడుగు పట్టక మొఱ వేయఁ దొడఁగె నపుడు. అచ్చ రా అయో 15

వెన్నువిఱుగు అ క్రి ధైర్యము కోల్పోవు

వ ఇట్లు జంభాసురుండు ... పడినం దారకుండు వెన్ను విఱిగి పడి నిశ్చేష్టితుండై యున్న ... కుమా సం 12 857.

వెన్నుపమ్మెట వెన్నుపైని కొట్టుట కుపయోగించు పమ్మెట.

చ మద మొదవంగ మూపక కుమార సమూహము వెన్నుపమ్మెటై, యొదవిన వాల మార్చుచు ... భోజరా 4 20.

వెన్నుప(చే)ఱచు న క్రి (వెన్ను+చఱచు) వెంబడించి తఱుము. (అమరు వర్ణనము.)

సీ జంకించి పర పృథగ్జన కోటి చందానఁ గఱకు చీకటి వెన్ను నఱచు వాఁడు ... కాశీ 3 234.

వెన్నుసొచ్చు న క్రి. (వెన్ను+చొచ్చు) వెనుక చేరు, శరణొందు

సీ. విప్రులఁ జుట్టల వెన్నుసొచ్చి యట్టివారిని గొలిచిన వారిఁ బ్రజల, హర్షంబుతోఁ గాచి యన్యాయ ముడుపుచు . ద్వా 7

వెన్నెక్కు అ క్రి (వెన్ను+ఎక్కు) గర్వించు

ద్వి నిమ్న నీ వెఱుఁగక వెన్నెక్కి క్రొవ్వి కన్నులఁ గానక కలకంఠ మూర్తి, నోడలు గల్గగఁ జూచి యొరునిగాఁ జూచి ... పండితా. పురా 95.

వెన్నెముక వి (వెన్ను+ఎముక) వీపు నడిమి యెముక (శ. ర పా)

వెన్నెల¹ వి (వెల్ల+నెల) 1 చంద్రిక. (చందురుని) తెల్లని కాంతి

చ. . చందురు మనుపోగ వెన్నెలలతోఁ దులఁ దూఁగెడు తద్గుణంబులన్ నైష 1 50

చ. వలిమల యల్లువాఁడు తలవాఁక ధరించిన పూవుగుత్తి వేల్పు,ల గమిజీవగఱ్ఱ యుడివోవని చల్వల తెంకి వెన్నెలల్, మొలచిన పాదు .. పారి. పీఠి. 6

2 వెన్నెల వంటి కాంతి

ఉ .. నా సఖ, నీ కనుదోయి వెన్నెలలు నిండక కోర్కులు నాకు నిండునే. ఉ హరి. 1 62

సీ. పీడెంపు బలుకెంపు విరిసి వెన్నెలగాయ పరిగింజ నొకటఁ బల్వరుస . ఆము 1 60

3 ఒక విధమైన యాట.

ఉ. అల చిమ్మన చీఁకటి చూట మొట్టియా వెన్నెలలాట మెట్టినటు విన్నలమెన్ మును మున్ని లాస్థలిన్ .. ముకుంద 3 53.

వెన్నెలకందు = లేఁతచందురుఁడు.

సీ. చిన్ని వెన్నెలకందు వెన్నుదన్ని సుధాబ్ధిఁ బొడమిన చెలువ తోఁబుట్టుమాకు . . మను 2.43

వ్యావ అడవిగాయు వెన్నెల నిష్ఫలము

క అతివల హృదయము లాఁసి, రతికలనన్దేల్పలేని రట్టడిరూపున్, జతురతయు జవ్వనంబును, వితయమీ యడవిఁ గాయు వెన్నెల రీతిన్. శకుం 3 78.

http://teluguthesis.com/index.php

ఇక్లే కానఁగాచిన వెన్నెల

వెన్నెల² వి పక్షివిశేషము, పందనభేదము

సీ జోహారు నీకు మంజులకీర రుకాళ చిన్నివెన్నెల నీకు జిత్తజన్మ .. ఇందు 3 87

వ. శ్వేతగిరి యందలి సింహాలోచనునకు వెన్నెల ధర్మపురియందలి యోగానందునకుఁ గొల్వ మ్రొక్కి . ప్రబంధ 1. 660.

వెన్నెలకుప్పలు వి ఐ బాల్యక్రీడావిశేషము

సీ దఁగిలి మ్రుచ్చులాటలు గ్రచ్చకాయలు వెన్నెల కుప్పలు తన్న బిల్ల . కాళ 3 33.

తే గీ అసవుఁ గప్పుగప్పుం గుప్పలవనినుంతుఁ, గూర్మి నను పేర్మి వెన్నెల కుప్పలాడు . . శా వి 2 23

సీ రమణీయగతిఁ జకోర కుమారికలు గుంపు గొని యాడు వెన్నెల కుప్పలనఁగ ... పి. శకుం. 2 183

వెన్నెలకూన వి బాలికా క్రీడావిశేషాలు

సీ చేతుల కణఁగవీ చెలువ చెక్కు లటంచు వెన్నెల కూనకు నన్న బిలరు . పార్వ 2. 21

వెన్నెలకోలు వి నమస్కారము, వందనము.

రగడ విష్ణుపుర బున విలసిల్లు మహావిష్ణు స్వామికి వెన్నెలకోలని . . హంస 4 213.

వెన్నెలగీము వి (వెన్నెల+గీము) చంద్రుఁడు

సీ. కటికి చీకటికి నగ్గంబైన రే వన్నెలాఁడి వెన్నెల గీముఁ గూడుకెల్ల . ఉ రా 5 100

వెన్నెలగుత్తి వి (వెన్నెల+గుత్తి) చంద్రుఁడు

వ. తెల్లని దివిరాజ, మడివాలు కేలువఁ దవశివ యొడయ, కాకరా వెన్నెలగుత్తి కన్దోయి మన్నిడడ ప్రబంధ 216.

వెన్నెలపాపఁడు వి (వెన్నెల+పాపఁడు)చంద్రుఁడు.

సీ వెలఁదిరో యీతడే వెన్నెలపాపని పువ్వుగాఁ దురిమిన పుట్టుభోగి .. వీర 3. 157

వెన్నెలపులుఁగము వి (వెన్నెల¹+ పులుఁగము.) క్రీడావిశేషము.

వ. సరస సల్లాప బుల వల్లభులంగూడి వెన్నెల పులుఁగంబులాడు క్రీడావతులును . . వరాహ 4. 155

వెన్నెలపులు(ల్గు)గు వి వెన్నెలకు సంతోషించెడి పక్షి విశేషము, చకోరము.

గీ పొసఁగరే యింతి వెన్నెల పులుఁగుగములఁ, బెనుచుటకు మేత నించియుంచిన వెడంద ... అచ్చ రా అయో. 18.

సీ వెడఁద గూడులమండి వెన్నెల పులుఁగులు తెమలె నా నేత్రాంచలములు తెరుక ... ప్రబంధ 290.

చ స్ఫురిత నవోత్పల ద్యుతులు చొప్పడ యామిని కామినీ భవ, స్మరహార మూర్తియై తదుము మూర్ఛిల వెన్నెలపుల్గు వేలుపుం, దొరల కొసంగఁబూని .. కృ శకుం 2 194.

వెన్నెలప్రోవు వి (వెన్నెల¹+ప్రోవు) వెన్నెలలో బాలురు కుప్పలుగా నిసుః పోసియాడువాట.

సీ మురిపెంపు నగవులు ముద్దు లేఁజెక్కులఁ బొద లుచు వెన్నెల ప్రోవు లాడ ... 1. 85

వెన్నెలబచ్చె వి (వెన్నెల+బచ్చె) చంద్రుఁడు.

వ మీ మొగంబుల మిల మిలలు గెలుబాడ వచ్చెఁ జుమీ వెన్నెల బచ్చెమ్రుచ్చు ... వసు. 4 28.

వెన్నెలబొమ్మ వి (వెన్నెల¹+బొమ్మ) వెన్నెలతో చేసిన బొమ్మ.

సీ వడపాడ నేర్చిన వవకంపు లత లవఁ బొలు పొందు వెన్నెల బొమ్మలవఁగ ... ధనాభి. 2. 23 వం

వెన్నెలరా వి. (వెన్నెల¹+రా) చంద్రకాంతమణి

ఉ ... బలు వెన్నెలరాల వరాల జాలురాఁ జిన్నెలఁ జూడముట్టి . ముకుంద 3 58.

వెన్నెలరాచఱా వి. (వెన్నెల¹+రాచ+ఱా) చంద్రకాంతమణి.

ఉ, వెన్నెల రాచఱా చలువ విప్పుటరంగులఁ జేరి జాళువా, కిన్నరలూని . . అచ్చ రా. బాల 120

వెన్నెలరాయఁడు వి (వెన్నెల¹ + రాయఁడు) చంద్రుఁడు.

చ విను రతవంపు వంగడపు వెన్నెలరాయ మర్యపేరివన్ .. అచ్చ. రా. యు. 216 (సూర్యవంశ శ్రేష్ఠుఁడని భావము.)

వెన్నెలతేఁడు వి. (వెన్నెల¹+ తేఁడు) చంద్రుఁడు.

చ వికట జటా కుడుంగమున వెన్నెలతేని ధరించి ... పొడమూపె భీమనాయకుఁడు ... భీమ. 5. 58.

http://teluguthesis.com/index.php

తగడ గురువెంద వరె గిలుబు కొనియొంబయ్యెర దొంగ, విరులఁ గరికుంభ కుచవెరఁజు మైయర గ్రుంగ మనుచ 3 84.

వ ఏమఱించి వచ్చి కాఁగుచున్న కాఁగుల మీఁది మీఁగడలు మెల్ల మెల్లనె పుడుక వెరఁజి యారగించియును ... వి. పు 7. 128

4. కనుపెట్టు, కాచియుండు.

సీ. వేన మన్నిఁడ నీవికావ వెరఁజుము గైత నీవాజాడ గవఁగఁ జూపు .. ప్రబంధ 188

5. గట్టిగా పట్టుకొను

చ. బరవసమొప్ప గాలి తడఁబాటు మెయిన్ గవిఁ దూఱి యొక్క కుర్కురము తమంబులో వెరఁజి కోఱలచేఁ గబళించి పొట్ట పెం, తెరముడుముంచుఁ దెచ్చి కని చేవదొఱంగఁ ద్రుంచివైచె. మనుచ. 4. 52.

వెరవరి విశే (వెరవు+అరి) 1 ఉపాయశాలి.

చ. వెరవరిగాక వీఁడు కురువీరుఁ బకుం బోడ సూపువాఁడె యచ్చెరు వౌక మ్రానిపేర నిటసేరఁగ వచ్చుచు నున్నవాఁడు .. భార. విరా 4 81.

ద్వి వెరవరులై మేష వృషణముల్ దెచ్చి, సురలు వంధించిరి సురలోక పతికి .. రం రా బాల 50. పొ 28 పం.

సీ సకల విద్యా విచక్షణత మించినయట్టి వెరవరి సైరంధ్ర వెంటరాఁగ .. రాజశే 3. 201

2 జీవనోపాయజ్ఞుఁడు

సీ ధనమెంత దఱుగునో యనఁ డింత వెచ్చ మానవద్దికాముల వెరవరికిఁ గలికి ... రా వి 1 35.

వెరవిఁడి విశే (తెరవు+ఇఁడి) 1. ఉపాయహీనుఁడు

క. మఱవక యోధులు పూఁడులు, గొరికిన వాయొడలు మృదువగునె నీకేలా, వెఱివిఁడి చందము పుట్టెన్, దఱి దీనికి వెరవుఁ జెప్పెదన్ విను మర్థిన్ వేం పంచ 4. 544

క. తరుణీ విరహాతురుఁ డగు, నరనాథ తనూజు మంత్రి నందనుఁ గని యీ, నరపతి సుతుఁడిట్లా యని, వెరవిఁడియై పలుకఁదొడఁగె వీడని కాఁకన్. సుద. 5 4.

క. గురుజను తెలుఁగక యుండను, వెరవిఁడియై మిముకు గట్టి వెళ్ళి చనువునన్, వరియింపఁ దగిన పురుషుఁడు, పరిణయమగునేని నదియు పైశాచ మగున్. విజ్ఞా ఆచా 101

2. తెలివిలేనివాఁడు, మూఢుఁడు

క. అరులకు సిరియిచ్చెదనను, వెరవిఁడియుంగలఁడె దీని విడువుము .. భాగ కల్య 2 78

క ఉరు బాహు బలము గల్గియు, వెరవిఁడినై తేరకాని విధమున నకటా, కరుణ యొదలోనఁ దలఁపక, దురమున జమువాత నిన్నుఁ ద్రోచితి పుత్రా భా రా. యు 1385

వెరవు వి. 1. ఉపాయము

క వెరవును లావును గలిగిన, పురుషులు లే రెట్లు లోకమున .. భాగ శాం 3 31

ద్వి ధరణీశ మీకు సంతాన సంప్రాప్తి, వెరవైన కథ మున్ను విన్నాఁడ నేను ... రం రా. శా. 11. పొ 7 పం.

ఉ .. రా,మావని సాధు తమ్ములకు నట్టి యుపోరుషవృత్తి మేలె మీ, రీ వెరవాదరింపఁ దగునే యనినన్ మునులెల్ల నవ్వుచున్ నిర్వ 10.10

క ఎట్టి వెరవునన్నైనన్, ఉతి పులకరి జయము ధనోన్నతియుఁ బ్రజానీతి రక్షణము ధర్మంబుల్. ఆము 3. 35

2. నేర్పు, చాతుర్యము

సీ . . కీర్తి ధనార్జన క్రీడనంబు.

ఆ. గలిగి జనుల నేలఁగాని యెన్నండును, నొరులఁ గొల్చి తిరుగ నెవ్వులేని, యట్టి నీవు విరటునెట్టి చందంబున, ననుచరించువాఁడ నధిప చెపుమ. భార విరా. 1. 67.

గీ అఖిల మోహనమూర్తిగా వరుఁడొడఁ, బంచబాణుండు తాన నిర్మించెఁగాక, వేదజడుఁడైన యజునకు వెరవుగలదె విక్ర 7 44

క. పైవచ్చె క్రూరజంతుఁ, జే వెరవున నేయుచుందు సిగ్గే చెపుమా హార 7. 57

3 రీతి, విధము.

గీ నగరు వెరవునఁబురుకుత్సు నరణి వలుని రమణ వర్జన క్రియఁ బురూరవుని చందమున. విక్ర. 269.

క సిరితామో కాలొడ్డిన, కరణినిఁ జైకొనుచు నేనె కదియఁగ నను నీ, వెరవున విడనాడుచు నోక, తిరిపవుఁ జెలిపట్టిఁ జేరఁ దివి రెదవేమీ. యయా. 2 78 (క ర. పా)

http://teluguthesis.com/index.php

4 ధర్మము

గీ మేలుగల నాఁడు మురియుచు మెచ్చనేర్చి,
గొడవ లొదవెడు తఱిఁ బోవ విడువఁదగునె,
తలఁపనుసురుల యొడయఁడై తనరు మగని,
వెరవెఱింగిన నాడెవ్వ డెందుకలకు అచ్చ
రా అయో 71

5 అనుకూల్యము

సీ మాతలేశ్వరు నొక్క మణికందరంబున విశ్రామ
ముండంగ వెరవుసేసి హర 5. 40.

6 ద్వారము

వ. పక్వాన్న గంధంబు గాలివెరవున నాఘ్రా
ణించి .. కాశీ 4 120

గాలి వెరవునన్ = గాలిద్వారా

విశే 1 శక్తము, సమర్థము

క పావన గుణానుభావము, భావన భావింపనెట్టి
పరమ పదులు నీ, కావేరికి సదృశంబులు,
గావేరికినైనఁ బొగడఁగా వెరవగునే కళా
2 18

ద్వి పొరి భూతకోట్లను బుట్టింపఁ బెంప, వి
యుంప నొక్కఁడె వెరవైనవాఁడు . రం రా
ఉ 103 పా 10 పం

2 యుక్తము

ఆ వాములానితోడ వాట్లినితోఁడను, బూతుతోడఁ
దిండిపోతుతోడ,నటమటీఁడితోడనడయరితోడను,
వెలకునెత్తమాడ వెరవుగాదు ఉ హరి 3 112

మ. వర వైతాళిక వంది బృంద జయ జీవస్ఫార
శబ్దంబులున్, వెరవై పేర్చి చెలంగ వెల్వడియె
సంప్రీతిన్ నిజావాసమున్ హరి ఉ 4 117

క పరపగు మోహాస మేర్పను, వెరవగుచో నెల్లి
నేఁడు విడిసెన మధురా, పురమున .. ఉ
హరి 4. 168

3 అధీనము

క గరుడునిపై శార్ఙ్గ ధను, ర్ధరఁ డగు విష్ణుండు
మేరు తటిఁబోలుచు తటి,త్పరివృత జలదము
బోలుట,వెరవ దనుజ రాజ హంస వితతి యితని
కిన్ నిర్వ 3 5 (శ.ర)(విరియ ముద్రి పా)

వెరవుపడు¹ అ క్రి (వెరవు+పడు) వశమగు,
అధీనమగు

వ. అప్పాటం బ్రతివచనంబునఁ జాటిల్లు చీకటి
తప్పు కప్పి వుచ్చ వెరవు పడకుండునట్లుగా
బ్రకాశించిన హర. 5 57

వెరవుపడు² అ క్రి (వెరవు+పడు) అనుకూలమగు

గీ అపుడు గాని మా తండ్రి యున్నట్టి చోటు,
నరసి సంధించు కొనుటకు వెరవు పడదు కళా.
6 154.

వెరసి వి అంకెలను గలుపఁగాఁ దేలిన మొత్తపు
లెక్క

ద్వి చదువు లెక్కల [illegible]
బస. పు 6 783. పం.

వెరసి(ను)మాట పర్యవసానము, చివరకుఁ దేలిన
సంగతి

వ అన్నియుం జెప్పనేల వెరసి మాట యొకటి
గలదని యిట్లనియె కళా. 78.

క తగ వెరసు మాట చెప్పెద, మగువల సంచల
కటాక్ష మార్గణ జాలంబు గెలువఁ దాఁకినఁ
దాఁకవె, జగతిం గోవిదుల మతులుఁ జదువులుఁ
దెలువుల్ ప్రబోధ 1 47

వెరసు వి. అంకెలు లోనగు వాని పంక్తి

చ. హరిదధిపమా రమణులాతురగాలిమదుల్ల
పట్టముల్, తరువుల రాయసంబుల విధంబునఁ
గన్గొని శ్వేతదిమాన వేశ్వరునకుఁ దెచ్చియిచ్చిన
సువస్తు పరంపర లెక్కఁ గూడు పెన్వెరసుల
రీతిఁ దత్పవన వీతిఖురాంకము లుండు నుర్వ
రన్ వరాహ 12. 60

ద్వి స్వర్గంబు గరసు మోక్షంబుల వెరసు, శివ
యోగుల కిరవు సిద్ధుల వెరవు ... పండితా.
పర్వ 818

వెరసుబడి వి (√వెరసు) అంకెలపంక్తి, అంకమాలిక

క విను మీతని సేనం గల, వనచర భట సంఖ్య వర్గ
వర్గములెల్లం, బెనురాశి సేసి కవిలెం, బన
వ్రాసిన వెరసుబడి నిశాచర నాథా భా రా.
యు 364.

వెరశించే న క్రి. చెలఁగించు, విజృంభింపఁజేయు.
(ప్రయోగాంతరము కన్పడ లేదు. ఇంకను విచా
ర్యము.)

http://teluguthesis.com/index.php

గీ. చిటిలి లోపలనే చీమ చిటుకుమన్నఁ, గనకనవ
కూయు ఒకదారి కవలకదన, వరుని వెర
వించు మల్లెంటు విరులకదన, బిడుకయిలు
మాని విరహాలాపంబుఁ బూని కువల. 5. 88

వెఱ వి. (త. వెరు.) 1. భయము

క. చెఱువు పడుమ వినినను బెను, వెఱమోసములు
పెదరినను వివేకవిధి యు, క్కుఱి బహుళ సైన్య
మఱి ముఱిఁ, బఱచిన వా గంగరాదు బలి
యుర క్రైవన్ భార. శాం. 3. 16

చ. వెఱమెరలేని యట్టి బలు వీరుఁడు కృష్ణ
కుమారుఁ డొక్కచే, జఱవి . భాగ. 10
పూ. 662.

శా. పుట్టంబుట్టఁగఁ దల్లిదండ్రు లడవిన్ బోఁ
ద్రోచిరి వైఖరిన్, బొట్టుంగట్టిన ప్రాణనాయ
కుఁడు పో పొమ్మంచు నోవాడెడిన్, గట్టా
కోయిల పిల్లచందమున బల్గాసిన్ వెఱంగొంటి
న, న్నిట్టట్టుఁ గికురింపఁ జూచెదవా కుయ్యా
లింపవే శ్రీహరి కృ శకుం. 3. 164

2. ఆశ్చర్యము.

గీ. వేను మొదలుగ నొండొండ వెనఁగునంప, వెల్లి
వఱపియు వస్త్రముల్ వెలయఁజేసి, కాన
మొక్కవి వంచుఁ దాకదు దగులదు, అచ్చవడి
నిలిచితిమి వెఱ ముచ్చముడిఁగి. హరి. ఉ. 5. 67.

గీ. అవఘ మణికంథరుం డట్లు తనదు తపము,
విఘ్న మొందించుకొనుటకు వెఱ పొడమెడుఁ,
దిరుగఁ దపమొనరింపంగ దొరకొనియెనొ,
యిపుడు రంభతో నున్నాఁడొ యెఱుగ
వలయు. కళా. 3. 47.

గీ. దిగధి పాలుర నెల్లఁ దో ద్రేరఁబనిచి, వారు
దాను రహస్య విచారతత్పరత, నుండి వెఱతోడి
భయమునను దిలగొనుచుఁ, బలికె గీష్పతిఁజూచి
యాబల విభేది. కవిక. 7. 97.

3. నిశ్చేష్టత

మ. పనిగా వేర దటంచుఁ బూనక వెఱంద్రావింతు
రెంతేజదుల్, పనికిన్ మేకొని విఘ్నలేశము
జనింపన్ మధ్యముల్ వీఁగి యంతనె చాలిం
తురు ... మల్లి. నీతి. 72.

వెఱఁగందు అ. క్రి. (వెఱఁగు+అందు.) ఆశ్చర్య
పడు.

క. ఈ జనపదమున కధిపతి, యే జనపతి యో
మునీంద్ర యిది కృతయుగ వర్ధ్యాశ్రితమని
వెఱఁగందెడు, నాజితమూధవునితోడ యతి
వరుఁ డనియెన్. చం. రా. 2. 96

గీ. చిత్రజాతుండు కనుమాయ చేసినాఁడొ, మన
మనంబుల విభ్రాంతి మట్టుకొనెనొ, కమలలో
చన పతితాప గౌరవంబు, యనుచు వెఱగంది
మదిఁగుంది యబ్జముఖులు విక్ర. 1. 188.

వెఱఁగు = వెరఁగు వి. (త. బెఱగు త. వెరళ్) ఆశ్చర్యము, వింత

క. తదనంతరంబ రాముఁడు, మొదలగు యాదవుల
కెల్ల మోదము వెఱఁగున్, మదిమొలవఁ జక్ర
ధరుపై, వదలక వినువీథిఁ బుష్పవర్షము గురి
సెన్. ఉ. హరి. 1. 122.

ఉ. . వానియు వన్నెయుం దగవు వైభవముం
జవ్వముల్వివేకమున్, బో నవతుల్ భజించుటకుఁ
బో వెఱఁగయ్యెడు నేమి చెప్పుదున్ పారి. 1. 92

క. . . నతఁడా, రూపం బెడఁబాసి ఖేచరులు
వెఱఁగందన్. మనుచ. 4. 116

3 అద్భుతకృత్యము, వింతపని.

క. శ్రీ విశ్వ విభుఁడు చేసిన, యా వెఱఁగుల కలుగ
వలయు వలిగిన కీదవన్, భావింప నతఁడు
ధీరుఁడు, వాని నముఁ దేరఁపఁడతను వడిఁ బడ
వలయున్. కావ్యా. 1. 104.

ద్వి. వెఱఁగైన యా రంగ విభు మహామహిమ,
మఱి వేల్పులకు నవాఙ్మనస గోచరము ...
ద్వి. పరమ. 5. 417. పా.

వెఱఁగొందు అ. క్రి. (వెఱఁగు+ఒందు) ఆశ్చర్య
పడు.

సీ. విక్రమార్కుని నైన వెఱఁగొందఁగాఁజేయు
జంద తతాఖిల పాహారములు ... విక్ర. 1. 87.

వెఱఁగుపడు అ. క్రి. (వెఱఁగు+పడు) 1. ఆశ్చర్య
పడు

క. వెఱఁగుపడి హర్ష రాగము, దఱిఁగిన వెల
వెల్లనై వదనములు ప్రాలం, దెఱఁగేది యచ్చ
పడి రత్తఱిఁ దత్పరిజనము లెల్లఁ దద్దయు
నంతన్. భార. అర. 7. 158.

http://teluguthesis.com/index.php

గీ. నేఁటితోఁ బాసె రాక్షసానీకమునకు, వీర
హోమంబుచే నీవు వేల్పఁబెద్ద, వెఱఁగు పడఁ
జేసి లోకైక విజయహేతు, వంముతోందుటఁ
బౌలస్త్య వరకుమార. ఉ. రా 2 214

వ కౌతుకాంకురంబు కరఁగు వడ వెఱఁగుపడి ..
మనుచ. 6. 79.

2 నిశ్చేష్టత నొందు

చూ: వెఱఁగుపాటు.

వెఱఁగుపఱౘు అ క్రి (√వెఱఁగు పడు) ఆశ్చర్యము నొందఁజేయు.

వ తంచు మించుగన్ బఱచుట గగన చరుల
వెఱఁగు పఱిచి ... మనుచ 4 115.

వెఱఁగుపాటు వి. (√వెఱ గు పడు) 1 నిశ్చేష్టత

గీ దాని కమ్మనుమెల్లఁ జిత్తమున భయము, విస్మ
యంబును బెనఁగొన వెఱఁగు పాటు, గదిర
చిత్రరూపంబులఁ గరణి నుండ . భార.అను.
4 400

ఆ. . . వెఱఁగు పాటు దనికె నెఱనాడె నొవ్వ
నెవ్వగలు వగల నీఱె దేగులు వొదివె ..భార.
విరా 2 106.

క అబ్బెఁ దగుశోభ మఱి మది, మబ్బెడుబో నంత
రాయ మొదఁ గూడుటయున్. బ్రబ్బికొను
వెఱఁగు పాటది, నిబ్బరపు విషాదమువఁగ
నెగడుం జూడన్. కావ్యా 1 73.

2 అబ్బురపాటు, ఆశ్చర్యము

ఉ వెఱఁగు పాటు తోడి వెఱపు నాకసిద్ధిక, సమ్మ
దంబు మానసంబు నొలయ . హరి. ఉ
3 188

చ. ... గురు శిష్యులు కౌరవ సేనలోని భూపతి
సుతకోటికిన్ వెఱఁగుపా టొనరించిరి ...భార
విరా 5 126

వెఱౘఱౘు అ క్రి. (వెఱ+చఱచు) భయపడు

క వెఱచఱవ నింతకంటెం, దఱుమగ బాణంబు
లేసి తడయక పగఱం, జెఱుతునవియుమము
చల్లుచు, గ్రమ్ముక ధనంజయుఁడు రణజయో
న్నతుఁ డరిగెన్. భార. సభా 2 305.

వ. ఇట్లు క్రేడించి గాంగేయుడించి గాండివి దన
యరదంబు రయంబున

క పఱపి రథికులను సూతుల, నఱకిన బ్రమోదుపడి
యుండె నానారథముల్, వెఱచఱచిరి కురు
వీరులు పఱిపఱియై మనబలంబు భయముం
గొందెన్ భార భీష్మ 2 38.

లయవిభాతి తఱిమి వెసరక్కసుల వెఱచఱువఁ
బట్టుకొని, పఱిపఱిగ వేతలలు మఱిపి ... భా.
రా యు 1457

వెఱౘు అ క్రి 1 భయపడు

క. రవిసుత పార్థుల ఘోరా, హవమునకును
వెఱచుచున్న యది కుంతి. .. భార. ఆది.
6 41

చ. పరమున కేను దాసుఁడని పల్కఁగఁ బ్రాపుఁడఁ
గాను మత్సుతన్, హరునకు నిత్తునా వెఱవ
నయ్యె . కు సం 3 370.

చ వెఱచితి రాఁగదే యనిన వెండిక దాపగఁ
దిర్తు నీవు నా, వెఱపెటులున్న నీ రథిక వీరులు
వాపెదరు ... భార ఉద్యో 4 139

ఆ. పాపఁడనక వెఱక పాపని మొదలింటి, పోక
లెల్లఁ దలచి పొగడఁ దొడఁగె ... భాగ.
10 116

వెఱక = వెఱవక.

క . విహంగంబులు రుతములు, పవని సుతను
వెఱకు వెఱకు మన్నంట్లుండెన్ భా రా,
అర 2 150.

వెఱకు = వెఱవకు

గీ ... అని జయంబిచ్చి తన గదా హతికి వెఱని,
మనికి ధనపతి దయచేసె ... సమీర 2 133

వెఱని = వెఱవని

ఇది 'వెఱచు' ధా యొక్క వ్యతిరేకార్థక విశేషణము

2. జంకు, సంకోచించు

గీ అడియుఁగాక మరుత్తుండు యజ్ఞవేళ, నుచిత
దక్షిణ లర్పించి యున్నధనము, గొల్లవిడిచిన
బ్రాహ్మణు లెల్లఁదనిసి, విడిచి రర్థంబు దీనికై
వెఱవవలదు జై భా 1. 73

సీ హీర కుట్టిమ భూము లిసుకనేల లటంచు
గట్టిగా నడుగులు పెట్ట వెఱచు . దశా
1 272.

http://teluguthesis.com/index.php

క. ... పన్నిన భయమున బెదిన, దన్నుఁడు జల
దుర్గభూమి లేమిఁ వెఱచున్. హరివ. 2 90

8. నమ్రతగా నుండు

క. ... విను కావునఁ బతికిఁ బ్రజలు వెఱచుట
యొప్పున్. భార. శాం. 2. 261

వెఱచుకొను అ. క్రి (వెఱచు + కొను, స్వార్థమున) భయపడు

ఆ ... వెఱపించఁబోయి వెఱచుకొన్న చాయ
యయ్యె. కృష్ణ. 8. 48

వెఱవరి విశే. (వెఱపు + అరి³) భయము కలవాడు, భయము కలది.

సీ ... భయశీలుఁడా వెఱవరి .... ఆం. భా. 8. 9

వెఱపాటు వి (వెఱపు + పాటు) భయము.

ద్వి. నిరవైన పతి మీఁది నెయ్యంబు దలఁచు, వెఱ
గందిచింతించు వెఱపాటునొందు .. రం. రా ఉ. 122. పా 8. పం.

క. ఏ వరము కొల్లదేవా, దేవర కరుణాకటాక్ష
దృష్టి యుంచి నా, కావరముచేత వచ్చిన, యీ
వెఱ పాటుడిపి బ్రోవవే యని పలుకన్.
శ్రీరం. మా 4 83.

వెఱపించు స క్రి (√ వెఱచు) భయపెట్టు.

ఆ. ... వెగడు పడఁగఁ బాత వెఱపింత మొజ్జలు
తత్ప్రయోగ విధులు దప్పవలవ. భార ఆది. 2 180

క. సమరంబు గలుగు ననుచును, మము వెఱ
పింపంగవలదు మాధవ ... భార ఉద్యో 8 43.

ఉ. తెలవుగావె నీవు వెఱపించెదు వీరిని వారిఁబోల
వన్న .. రాఘవ 4. 10.

వెఱపిఁడి వి (వెఱపు + ఇఁడి) నిర్భయుఁడు, భయము లేనివాఁడు, భయములేనిది.

వ. .. వెఱపిఁడి తఱపికొన్న విధంబున శిబి
రంబు చొచ్చి .... విక్ర. 4 98

వెఱపు వి (√ వెఱచు) భయము

క కఱవు పయిఁ గఱవు వొరయుచు, వెఱపు
పయిన్ వెఱపు దోఁప విడువని యిడుముల్,
దొలఁగమి పైన్ ... భార. శాం 4, 72.

మ. కరకంఠుం దరుణేందు శేఖరుని షట్కా
లంబు బూజించు నెంతయు భక్తిన్ దనువేఁడి
నం బ్రమదమున్ దాత్పర్యమున్ భక్తియున్,
వెఱపుం గల్గి తదీప్సితార్థములు గావించు న్ని
రాంతర్యతన్ హం 1 11., దశా 2 888

వెఱపెక్కు అ. క్రి (వెఱపు + ఎక్కు) భయపడు.

చ ... చొప్పడునే నినుబోఁటి కాప్తిఁ జెప్పఁగ
క్రియఁ జెప్పినీవు వెఱపించిన నే వెఱపెక్క
వాఁడనే భార కర్ణ 2. 38.

వెఱబొమ్మ వి (వెఱపు + బొమ్మ) పక్షులకు భీతి కలుగుటకు భీకరాకారముగఁ గట్టెడు బొమ్మ

క నెఱవగు సంపద గలిగిన, నెఱదానం గుడువఁ
గట్ట నేరని మనుజుం, డఱిముఱిఁ జేనికిఁగట్టిన,
వెఱబొమ్మయె కాఁడె యెన్ని విధములఁ
జూడన్. విక్ర 2. 179.

ద్వి. వీఁ డొక్క వెఱబొమ్మ విప్రవృశ్చికము.
పిడించి వీరి నొప్పించుచున్నాఁడు ద్వి. హరివ ఉ 932 పం.

వెఱవెఱపాటు వి. (వెఱ + వెఱ + పాటు) నిశ్చేష్టత

ద్వి. వెఱవెఱ పాటును విహ్వలత్వంబు, వెఱపును
మఱపును వీడి జోడాడ రం. రా అయో 96 పా 17 పం.

వెఱవేఁకి వి (వెఱ + వేఁకి) 1. భయజ్వరము.

గీ ఏను నామాట పద్యంబుగా నొనర్చి, వ్రాసి
నిలిపితి నంత నెవ్వారలైన, త్రొక్కి జను
రెంచి కాంచివిదిక్కు పడుచు, వెడలి మఱిజూడ
రిట వెఱవేఁకిపట్టి ద్వా. 4 70.

ద్వి వన్నెఱంగెదు గాక నాపేరు తెలియ, విన్న
మిత్రికి నైన వెఱవేఁకి వచ్చు ... ద్వి హరివ.
ఉ 1194 పం.

సీ మొన్నఁ బారాశర్య మువి యోటరాఁ గూఁత
లిగయించి వెఱవేఁకి యెత్తఁజేసె . . కువల.
2 80

2. సంతాపము, జ్వరము

ఉ ఏవి దినంబులో రజను లెయ్యవియో విను నిద్ర
యెట్టిదో, వేవుట యెప్పుడో యలఁతవెమ్ములనం
బున కెద్ది మందొ యే, త్రోవలఁ గేలో యెవో
తలఁపు తోఁచవ చెయ్వు లెఱుంగ నేను నా. కీ
వెఱవేఁకి మాన్పఁ గమలేక్షణ యబ్బితి వీవు
వెజ్జవై. హరి ఉ 7. 170.

http://teluguthesis.com/index.php

(ఇందలి 'వెఱ' శబ్దము సాధురేఫ ఘటితము విరహార్థకము ప్రత్యేక ప్రయోగము లేనిది అని శ. ర)

వెఱసొచ్చు అ క్రి. (వెఱ + చొచ్చు) భయపడు
సీ. ... పశువుఁ జేయ, విప్రులు పట్టరా వెఱసొచ్చి
యొదిఁగెడు గవయంబు చాడ్పునఁ గర్ణ భీతి,
మల్లడి నుడుకుచు నుండును .. భార కర్ణ 2 33
క. ఇట్లుఁ దమిపొచ్చి మారుఁడు, పటుబంబెట్టంగ
నొచ్చి నడి వటు నిట్లుఁ జెం,దుటకు వెఱసొచ్చి
రతిసం, ఘటనార్థము మిగుల వేగు కాలము
నందున్ హంస 3 156

వెఱగాయలాటలు వి. బ బాలక్రీడావిశేషము
గీ దాయముల వాడు వామనగాయ లాడు, బాట
లను బాడు వెఱగాయ లాటలాడు, మున్ను
మున్నగ దాఁగుడు మూత లాడు, నా సుశీల
జగన్మోహనాంగి యగుచు బ్రహ్మో. 3 27

వెఱ్ఱి వి (క. త మ వెరి.) 1. పిచ్చి, ఉన్మాదము.
ఉ వైదిక శాస్త్రచారి జనవత్సల నీ మది బట్టు
కొన్న యు,న్మాదము హీన మానవు మనంబునఁ
బుట్టిన వెఱ్ఱివో లెన,వ్వాదులఁ దీర్చుటొప్పదు...
భార. శాం 1 101
గీ. .. అయెంయా వెఱ్ఱి వట్టె నేమొ, యనుచు
నాలాగె కావింప . . శుక. 2 456
2 అవివేకము
క జడలు ధరియించి యడవుల, నిడుములఁబడి
కాయ గసరుతె మొఱఁగెడు పెన్, బడుగు నిముఁ
గవయఁదగునా, విడువిడు నీకేలపట్టె వెఱ్ఱిఁ
లతాంగి రామా 6 152.
చ తనకిది దక్కెనంచుఁ బ్రమదంబునఁ బంక్తి
ముఖుండు మీన కేతుని చిగురాకులూఁకుమదిఁ
దూరినఁ దాలిమి మాలి చేరఁగాఁ, జని యిది
యేమి వెఱ్ఱి యొక జవ్వనమున్ బొలిపోవ
విష్ణుఁడం, చునె కలకాలమున్ దపసి చొప్పున
దాఁటెదు వృద్ధకాంతవై ఉ రా. 3 115
విశే 1 వివేకము లేనివాఁడు, వివేకము లేనిది.
ఉ ఇమ్ముది వెఱ్ఱి వీనిఁ బరమేశ్వరుఁగాఁ గొని
యాడె ... భార. సభా. 2. 39
క. నీ వడవి కరుగ నొడఁబడి, నీ వెనుకవ వచ్చు
నప్పుడు నిందింతురు మ,మ్మిమ్మ వెఱ్ఱు లితని
మాన్పం,గా వలఁతులు గాకయని జగజ్జనులధిపా.
భార శాం 1. 66
ఆ వినుము పతివ్రత లగు వెలఁదుల దిక్కు రా, వెఱ్ఱి
యేయనుర్వ్య విభుఁడు నీకు, వలవదతని మీఁది
వైరస్య మనుకూల, వృత్తి బోలునయ్యవి
ప్రియంబు హరి ఉ 9 78
మ వలదమ్మా యిటువంటి కానిపని యో
వామాక్షి యీ వెఱ్ఱిబు,ద్ధులు నీకేల ఘటిల్లె
నమ్మ తెగువన్ దుర్భాషలిట్లాడి యీ,కాల
నాకేటికిఁ గట్టెదమ్మ ... సారంగ. 2 102
2 పిచ్చివాఁడు, ఉన్మత్తుఁడు, పిచ్చిది
సీ వెఱ్ఱులు దొలుమేన వెద్దున సాధు జనము మోస
పుచ్చి ధనంబు గొన్న జనులు . భార అను
5. 105
ఉ .. నీ, చందము నందముం గనిన జవ్వని
యెవ్వని వెఱ్ఱిఁ జేయదే ... మనుచ 8 68
3 వికృతము
గీ . క్రోటి నిర్వంకఁ బతు, తులను నివురుచు
వెఱ్ఱి చూపుల నురంబుఁ, గెలఁకుల గనుబాఁ
గొమచుఁ గానఁ గేకులుండె అము. 4. 181.

వెఱ్ఱికుందెన వి (√వెఱ్ఱి) వృక్షవిశేషము (వృ వి.)
సీ వెలగ విషము దారి వెఱ్ఱి కుందెన మంచి కుందెన
కలబంద గువ్వ గుత్తి .... హంస 4 10.

వెఱ్ఱిగొను అ క్రి. (వెఱ్ఱి + కొను) అవివేకము
నొందు
గీ ఏల క్రేపల్లె పెద్దవారిట్లు వెఱ్ఱి, గొనిరి కృష్ణుఁ
బోనిచ్చినఁ గ్రూరులైన, రక్కసులు లోనుగాఁ
జేయ క్రందులెల్ల", నుడువఁ దమకు దిక్కైన
వాఁడొరుఁడు గలఁడె. హరి. పూ. 8 181.

వెఱ్ఱిగొలుపు స క్రి (√వెఱ్ఱిగొను) అవివేకము
నొందించు, మోహపెట్టు
క ప్రకృతి గుణంబులఁ గొని బహు, వికృత రూప
ముల నట్లు వెఱ్ఱి గొలిపెనే, వకలంకుడ ...
భార శాం 6 51.

వెఱ్ఱిచిక్కి వి (వెఱ్ఱి+చిక్కి) వృక్షవిశేషము (వృ వి)
ఒకజాతి యడవిచెట్టు
సీ గోగు పొగడములు గోరంటలును బెద్దవెలమ
సుంకేసరి వెఱ్ఱిచిక్కి ... హంస 4 11.

http://teluguthesis.com/index.php

వెఱ్ఱిచెఱకు వి. (వెఱ్ఱి+చెఱకు) ఇక్షు విశేషము, అడవిచెఱకు (వృ. వి.)

ఆ. వెఱ్ఱిచెఱకుఁ గోలవింటి బిర్దకు మల్లె, తీవె నారిఁ జేసి భావభవుఁడు, పలుచుపువ్వు కోండ్ల చెలిచోటులకొ మెత్త, విరుల తూఁపులేసి మరులు కొలిపె. వైజ 2. 35.

ఆ. వెఱ్ఱిచెఱకు వందు విలసిల్లు ముత్యాలు, పొరలు ప్రేంఖణంబు పువ్వుచాయ, వది సమస్త భూతలాధీశ కామినీ, వశ్య కరము ధరణి వలయము వమ రత్న 40

సీ. రసదాళి చెఱకుతోఁ బ్రతివెఱ్ఱి చెఱకైనఁ జాన వాతెఱ ప్రతి చక్కెరగును ..చంద్రా 4 105.

వెఱ్ఱిజిల్లేడు వి (వెఱ్ఱి+జిల్లేడు) రాజార్కము, ఒక జాతి జిల్లేడు (వృ. వి.) (శ. ర)

వెఱ్ఱితనము వి. (వెఱ్ఱి+తనము.) అవివేకము, తెలివి తక్కువ తనము.

సీ. కావలు బలాఢ్యుల బలవిహీనుల క్రియ వెతలంగ వడిచిన వెఱ్ఱితనము .... కార ఉద్యో 1 376.

మ. మత్తెతవోరి మా వదుచు మూర్ఖసన్ జతి తింపఁ బూని నీ, వెఱ్ఱితనాలు మానవని పెద్ద నిటూడఁగ నింటనుండి కాఁ, జిఱ్ఱునఁ గోపగించుకొని చెప్పఁడు చేయఁడు లేచిపోయె మీ, వెఱ్ఱయగారు మంచిగురు వే దొరికెన్ జదువెట్లు చెప్పునో వైజ 4. 12.

గీ. ... రైవకృతంబులకును, విఱ్ఱవీఁగుట ప్రేఁగుట వెఱ్ఱితనము దశా. 2 418

వెఱ్ఱినారువ వి. (వెఱ్ఱి+నారువ) అరణ్య వృక్ష విశేషము, ఒకజాతి యడవి చెట్టు. (వృ. వి)

సీ. వేరు పనసగుత్తి వెఱ్ఱి నారువ రేల పనస కరక కొమ్మి పలుకరేణి ... హంస 4 11.

వెఱ్ఱినిమ్మ వి (వెఱ్ఱి+నిమ్మ) అరణ్య జంబీరము, అడవినిమ్మ.

సీ కోరింద నలతుమ్మ గొంటికె కోదారయ వెణుతు రూడుంగ దంతి వెఱ్ఱినిమ్మ ... హంస. 4. 9.

ఱ్ఱినీరు వి (వెఱ్ఱి+నీరు) వెఱ్ఱి యెత్తించు నీరు, మద్యము, కల్లు.

గీ. వెఱ్ఱినీరాను కతమున వెడలునట్టి, కొక్కుఁ గోదట్ట యొకకమ్ము వెక్కఁ బెట్టి, దటి గలవఁ బోవు వేఁపి చందమునఁ బట్టి; ఎరున మెచ్చఁగ నూరుజ ప్రముఖుఁ బలికె. శుక 3 32.

గీ మేంమీఱిన గొఱియల మేఁక గముల,గొఱియపోతుల నటికి ప్రోగులుగ నిడ్డ, వెగ్గలపుఁ బచ్చి వంజుళ్లు వెఱ్ఱినీళ్లు దొరవాత్తుగ నిడఁగడు పార మెసఁగె అచ్చ రా యు 281

వెఱ్ఱిపాల వి. (వెఱ్ఱి+పాల) అరణ్య వృక్ష విశేషము, అడవి పాలచెట్టు

వెఱ్ఱిపాలాకు ఆరిక బియ్యము పిట్టున ఎలుక కాటు మానును. (చి కి చి ని)

వెఱ్ఱిపుచ్చ వి (వెఱ్ఱి+పుచ్చ) చేఁదిపుచ్చ (వృ. వి)

గీ. పాపంయు వెఱ్ఱి పుచ్చయు బత్రపుష, వల్లరి ఫల మూలంబులుల్ల పిల్లి, గ్రహాణమునఁ దెచ్చి చూర్ణంబుగా నొనర్చి, నీళ్లతో నీయవిషము లన్నియును దీఱు (చి కి చి. ని)

వెఱ్ఱిబాగులు వి (వెఱ్ఱి+బాగులు) తెలివిలేని స్త్రీ (గ్రా.) తెలివిలేనివాఁడు, వివేకము లేనివాఁడు (శ. ర పా)

వెఱ్ఱిబిల్ల వి (వెఱ్ఱి+బిల్ల) అరణ్య వృక్ష విశేషము, ఒక జాతి యడవి చెట్టు

సీ పుటిచింత మోదుగు ములుమోదుగును వెల్లి పుల్ల వెలగ వెఱ్ఱి బిల్లకిల్ల ... హంస 4. 11

వెఱ్ఱిబీఱ వి (వెఱ్ఱి+బీఱ) చేఁది బీర (వృ వి)

గీ ముసివి వెఱ్ఱిబీఱ ముష్టి యుమ్మెత్తల, విత్తనములఁ దెముడు వేళ్ల కాను, మూలములును దైలమున దించి చమరిన, సర్వ వాతములును శాంతి నొందు (చి కి. చి ని)

వెఱ్ఱిమొల్ల వి. (వెఱ్ఱి+మొల్ల) అడవిమల్లె (చి. ని)

వెఱ్ఱివాఁడు విశ (వెఱ్ఱి+వాఁడు) 1 వివేకము లేని వాఁడు

చ. విడువక నీవు పట్టణము వీథుల వీథుల వెఱ్ఱివాఁడవై, చెడుగులఁ గూడి ధౌర్త్యములు సేయ మహీరమణుం డెఱింగెనే, విడుచుము నీము యాజి మమ వృత్తులు చేకొమనెల్ల వెంటలన్, తెడుదుము గాదె నీకతవఁ జీరయుఁ గూడుమ లేక పుత్రకా కాశీ. 4 93

2. ఉన్మత్తుఁడు, పిచ్చివాఁడు (శ. ర పా.)

వెఱ్ఱిసెనగ వి. (వెఱ్ఱి+సెనగ) ఒక జాతి చిన్నచెట్టు, చిన్న మొక్క.

http://teluguthesis.com/index.php

సీసమాలిక. ... తామ జిలుగు మెట్ట దామరవెట్టి సెనగ ఱుచిరము కాచి నల్లకాచి .. హం. 4 10

వెట్టిసొజ్జ వి (వెట్టి+సొజ్జ) తుంబీ భేదము, చేఁదు సొఱ.

చ నిలువక వచ్చి వచ్చి ధరణిం జిఱువెంచి లున్ వసుంధరం, గలసిన గోడలుం జివికి గంపలఁ గాచిన వెట్టిసొజ్జలీ, వలు చిగిరెంత గఱటగమి వాతులుగప్పిన పూడు పాఁతరల్ ... వేం పంచ 1 467

వెల వి (క బెలె త విలై) 1 కొనువస్తువున కిచ్చెడు విలువ మూల్యము, క్రయధనము

క. ఇలకు వెలగా హిరణ్యం, బలఘుమతీ మాకు నొసఁగు మనుటయు .. భార. అశ్వ 4 189

గీ జీవహింస యెన్నండును జేయ ననఘ, యొరులు సంపి తెచ్చిన మాంస మొనర విలిచి, తగిన వెల కమ్మి బ్రతుకుదు ... భార. అర 5. 38

ద్వి ఏ మేడ దేశంబు లేలుట లేద, భూమికి వెల యిమ్ము భూమీశమాకు .. రం. రా బాల. 16. పా 14. పం

వ .. తపస్వులకు నూఱుపురకుం ద్రోలునాంటి బబ్బర వాఁడు పన్నగ్రసలు దగువెలకు విలిచి కొని ... ద. భా 1281 9

సీ విలువనా జిట్టినా వెలయన రోయన వెలయుచు మందును విక్రయంబు.. ఆం. భా. 2 287.

2. పందెము

ఆ. వాదులానితోడ వాట్లనితోడను, బూతుతోడఁ దిండిపోతుతోడ, నటమేటీనితోడ నడియరి తోడను, వెలకు నెత్తమాడ వెరవుగాదు ఉ. హరి. 3. 112.

వెలఁగ వి (క బెళల, త. విళవు.) కపిత్థము, వృక్ష విశేషము.

చ. .. తత్పదములఁ దోళయున్ బిగయఁబట్టి వెలంగి వెలగ మ్రానితోఁ, బదియఁగ నొక్క పెట్టుగొని చంపెఁ గుమారుఁడు వేఁగ రక్కసున్ భాగ. 10. పూ. 435.

సీ. వెలఁగపండులు పుల్లవెలఁగ పండులు మోవి పండ్లు వంకెనపండ్లు బలుసుపండ్లు . కాశీ. 3 99

ఆ పిలికి పూలు బూతపిల్లు లేనికకొమ్ము, లలరుఁ దేనె పెద్ద వెలఁగపండ్లు, వెదురుఁ బ్రాలు జాతి పదనికల్ గసగసాల్, జల్లి మెకవుఁ జాలుఁ జాఱపప్పు. యయా 1. 31.

వెలఁగొను స క్రి (వెలన్+కొను) వెలయిచ్చికొను, విలిచికొను

ఉ. ఆసలఁ బెట్టి యేచు వసువంచు వచింపఁగ నేల సంతతో, ద్భాసి నిజాభిజాత్యమునఁ దద్వసువున్ వెలగొన్న మోహసం, వాస పదంబు దారమణి వారక కుక్షిమతిం జనించె . వసు. 4 111.

(ఇట వశము చేసికొన్న అని భావము.)

మధురగతి రగడ. వేలుపుఁ జేడెల వెలఁగొను వేశ్యలు, శ్రీలఁ గుబేరుని జెనకెడు వైశ్యులు . కుచేల 1 23

(ఇట పోలు అని భావము)

వెలఁది విశే (త వెళిదు) 1 నిర్మలము

గీ ... కుప్పతిలు చుట్టుఁగొండపైఁ గొనలుసాఁగి, వెలఁది వెన్నెల తెల్లడ వెల్లివిరిసె, శ్రీరం. 2 256.

ద్వి సలలిత శశి కాంత చంద్రశాలలును, వెలఁది ముత్యంబులు వెలయు వాకిళులు ... ద్వి హరిశ్చ. పూ 178

సీ ఓలి వన్నింటి సద్యోఘృతంబులు నించి వెలఁది పట్టున వర్తులలవరించి ...

గీ .. యందముగ నివాళించి రయ్యవని పతికిఁ, జారు కంకణ ఝణఝణత్కార మెసఁగ . భోజరా. 2 96.

2. తెల్లనిది, ధవళము.

గీ చలువ లందిచ్చె నొక చెల్వ వెలఁది నవ్వు,లుత్తరీయము లందుచే నొడియ తూల్య, భూషణంబులఁ గైసేసె నొలఁతి యొకతె ... దశా. 6 27.

ఆ చెలువ యొకతె చలువ వలువచేఁ దడియొత్తు, మగువ యొకతె సొగసు సిగయొనర్చు, వెలఁది చందనంబు వెలఁది యొక్కర్తుమై, నలఁద నొకతె ధూపములరఁజేయ. ఇందు. 5 26.

http://teluguthesis.com/index.php

ద్వి. దళుకొత్తు వెడఁదడెందము మీఁద జినుగు,
వెలఁది జన్నిదములు విలసిల్లుచుండ ... ద్వి
పరమ. 3 244. పొ 12 పం

3. మేలైనది

సీ. వవసమాగమమునఁ జవులు వక్కాణించి మించఁ
జాలు వెలంది మిన్నగములు ... వసు 6 72.

(నారీ రత్నముల సముదాయములు అని యర్థాంతరము)

క. సికఁజుట్టె విరులొక్క, సికతామయనితంబ
వెలఁది కస్తురి నొక్క వెలఁది యలదె...సారంగ
2 192.

4 ప్రసన్నము, సంతోషభరితము

చ. ... పైపయి నద్భుత ప్రగుంభనము మనం
బునం జెనుపఁ బల్కె నమ్ంగు వెలఁది పల్కు
లన్ శు. న. 2. 102.

(నలపకుమున ప్రియపళి వచనములతో అని
యర్థము.)

5. విశదము, స్పష్టము.

ద్వి. వలనొప్పఁగాఁ బోయి వచ్చిన తెఱఁగు, వెలఁ
దిగా నంతయు వినిపింపఁగోరి ... నవ 2.65.
పా. 6. పు.

వి. 1. చక్కని యాఁడుది, ఆఁడుది, భార్య

గీ. వెలఁది సంకల్ప సోపాన వితతియందు నతఁడు
మాడఁగ సంచరింతహారహాంబు...నైష 2.87

క. ..శైవ శరానన మెక్కిడి, యా వెలఁదిం
బెండ్లియాడు మా రఘురామా రామా.4.61.

పీ. ... ఎలనాగ కోమలి యింతి చెలువ చెలి వెలఁ
దుక మెలఁతుక వెలఁది మెలఁత. ఆం. భా.
2. 104.

గీ వెలఁది జూదంబు పానంబు వేఁటపలుకు, ప్రల్ల
దంబుమ దండంబుఁ బరుసఁదనము, సొమ్ము
విప్పియోజనముగ వమ్మునేఁత, యనెడు
వ్యసనవములఁ జనదుతగుల. భార. ఉద్యో.
2. 44,

సీ వెలఁదులు పదియాఱువేవురలో నెన్న నరిలేదు
సౌభాగ్య గరిమ నీకు ... పారి 1 58.

గీ. చిత్రకారుఁడా తెఱఁగెల్లఁ జెప్ప విభుఁడు,
వెలఁది తొడమచ్చ యేకాంతవేళఁ జూచి ....
విక్ర. 3. 57.

ఆ. . వేయు వత్సరములు వెలఁదితో రమి
యించి దశా 3. 62.

2. ధాళధళ్యము, తళతళ కాంతి.

గీ. ఈ వెలఁది యొడల్ పైఁడిలో వెలంది, యీ
వెలంత లలాటంబు లే వెలంత, యీసుపాణి
రదశ్రేణి యేసుపాణి, యీబిడారు మృగమద
శ్రీబిడారు విజ వి. 1 130

వెలఁదిమిన్న వి స్త్రీరత్నము, శ్రేష్ఠురాలైన
యాఁడుది

వ. వేఁడివేల్పు వెలంది మిన్న వేనలి నలవ
రించుకొన్న సన్నజాజి విరుల సరుల పిరులం
గడలుకొని ... ఉ రా 4. 163.

వెలఁదుక వి (వెలఁది+ఉక స్వార్థమున.) స్త్రీ.
ఆఁడుది.

క. ... సౌరభమాలా, కలిత మధుమత్త మధుకర,
విలసనమున నొప్పు వనము వెలఁదుక సొచ్చెన్
మార్కం 1. 24

సీ అనయమ్ముఁ జెలియిమ్ములను ద్రిమ్మరు
చునుండు చలి వెలుంగు నమ్ంగుఁ జెలియ
లెనయె .

గీ ఇవ్వెలందుక కనితవ యీడుచేడె లందఱును
డెందముల నుబ్బి యాడుకొనఁగ నీలా 1 52.

వెలఁబెట్టు స క్రి. వెలయిచ్చికొను.

క కలిగిరిపో యిది మన సొమ్ము, వెలఁబెట్టని భృత్యు
లనుచు వెలఁదియుఁ దాను , గలకల నవ్వుచు
నాట్యము, సలిపిరి కరడమరుతాళసహితము
గాఁగన్ ప్రబోధ. 3 58

(వెలఁబెట్టని భృత్యులు=వెట్టి నౌకరులు.)

వెలకుఁజూపు స క్రి (వెలకున్+చూపు.)
అమ్మఁజూపు, విక్రయింపనెంచు

సీ. వెలకుఁ జూపవు పొన్న విరియంతగొప్పమా
యది యరంటులలోయ నయ్యోఁజుమ్ము ...
కవిరా 1. 81

వెలకెక్కించు స క్రి. (వెలకెక్కు) ప్రసిద్ధినొందించు.

క ఆ రాజుసుఁ దునుమాడక, పోరాడు పురంబున
కును బోరాటమవో, భారాట రథ మదద్విప,
వీరాటన పాటవంబు వెలకెక్కించున్. మద.
5. 76.

వెలకెక్కు అ. క్రి (వెలకు+ఎక్కు) ప్రసిద్ధిచెందు చూ. వెలకెక్కించు

వెలగలవుసేయు అమూల్యమగు

గీ. వెలఁ గలవుసేయు కౌశేయములు గలుగఁగ, మానమైనట్టి మైనమై నూనవేల సారంగ 2 188.

వెలచాన వి (వెల+చాన) రో॰ వెలఁది, వేశ్య

గీ. అప్పుడంబునఁ గామ సేవాభిధాన, యైన వెలచాన మీఱు జయైక తాన శుక 210

వెలచు స. క్రి శుభ్రపఱుచు, తోము.

సీ. వెండి యొడ్డెవలపై వెలచి తెచ్చిన పైఁడి పళ్లెంబు లాయత్త పఱచవారు నైష 6 108

(ఇది సానుస్వారమని చి ని, బ్రౌ, నిరనుస్వారమని శ. ర. నిర్ధారక ప్రయోగము లభింపలేదు కనుక నిరనుస్వారముగా గ్రహింపఁబడినది)

సీ. పుష్పాడికంబె బుష్పాడలోనఁ బోఁదిలించి వెలచిన చెంగల్వ విరులకంబె పి శకుం 4 146

సీ. విరహుల మర్మముల్ విదళింపఁ గరసాన వెలచిన మరునస్త్ర గుళికయవఁగ శివలీలా విలాసము 1

వెలచెలువ వి (వెల+చెలువ) వెలచాన, రో॰ వెలంది, వేశ్య

వ. నిలింప పతి కొలువు వెలచెలువల చెలువంబులు మెచ్చుని మెచ్చు లాఁడులు. ఉ రా 5. 248

వెలఁడు=వెడలు అ. క్రి నిర్గమించు, పైకివచ్చు, బయలుదేఱు

క. వెలఁడు నెడఁ దెలివితోన, గున్నలువలపల సుడియు శిఖలఁ గొమరుగు భార శాం 8 14.

తరువోజ. వెలఁడు నిట్టూర్పుల వెస నుచ్చలించు వెలువుఁ గలుగు నెవ్వఁగుచందోయి. కు. సం. 5. 588

వెలతలిరుఁబోఁడి వి. (వెల+తలిరుఁబోఁడి) వేశ్య, రో॰ వెలఁది

గీ. సంభవించెఁ గాంచి సంగరంబు, చక్కఁగా వేగ దిక్కుల జాట నేఁడు, దండహాతు లాద వెను వెలతలిరుఁబోండ్ల, తల్లుఁకుఁ దూర్పు తెల తెలన్ దాయునపుడు. రా వి 1. 77.

వెలన=వెల్లన వి తెల్లఁదనము చూ. వెలనగు

వెలనగు అ. క్రి (వెలన+అగు) వివర్ణమగు కాంతిరహితమగు

సీ. పాత్రావలోకనోపాయంబునకు నైన వెలనైన దీపంబు వెలుఁగఁజేసె. కాశీ 4. 188

వెలనాఁ(ల్నాఁ)డు వి దేశవిశేషము.

క. వెలనాఁడు పేఁగినాఁడును, బలుగుల నాడ్పాకనాఁడు పొత్తపినాఁడున్, గల మురికినాఁడు రేనాఁ, డలయక గనుఁగొంటి నచటి యబలలఁ గంటిన్ హంస 1 53.

వెలనేస్తకాఁడు వి (వెల+నేస్తకాఁడు) విటుఁడు, బోజుఁగు

గీ. చాపపై మండి యుచిత సల్లాపగరిమ, నుబుసుఁ బోకల వోకకొంత యూరడించి, వెలలఁబన్నెడు తనకూళ తలఁపు నేఁడు, గానతేఁడని వెలనేస్తకానిఁ జూచి ప్రబంధ 726.

వెలపడంతి వి భోగముచాన.

గీ. ముకుర పీఠావిధానంబు మొదలులేక, వెలపడంతికిఁ గాతాదు విటునిఁ గవయ క్రీడా 1 186.

వెలపెట్టు అ. క్రి. (వెల+పెట్టు)

వ. భీమపథనం దన వనమునకుం జంగ కాయలకు వెలపెట్టిన గన్(హా)స్తిమాడలు ఇరువది 20 ... దశా. 1211 15.

వెలపొలఁతి వి (వెల+పొలఁతి,) రో॰ వెలఁది, వేశ్య

ఆ. మమత మూఢవిటులు భ్రమతురింతియ కాక వెలపొలంతి కెందు వలపు గలదె. వైజ. 2.76.

వెలపోయు స. క్రి వెలగానిచ్చు

గీ. పడుచు పని చేసితివి రేఁగుబండ్లకొఱకు, ముత్తియంబులు వెలపోయు ములుచగలఁడె జై భా 5 58

చ. మసగొని రేఁగుఁబండ్లకును మౌక్తికముల్ వెలవోసినట్లు దుఃర్వ్యసనముఁ జెంది కావ్యము దురాత్ముల కిచ్చితి మోసపోతి .. దా. శ. 7.

వెలమ¹ వి బ శూద్ర జాతిలో నొక యవాంతర శాఖ, ఆ శాఖకుఁ జెందినవారు

వ. అందు (శూద్ర వంశమునందు)ఁ బద్మనాయకులన వెలమలనఁ గమ్మలన సరిసర్లన నొంటర్లన బహుప్రకార శాఖోపశాఖా భిన్నంబులైన మార్గంబులన్ ... భీమ 1. 81.

http://teluguthesis.com/index.php

(వీరు మహాశూరులు, మిగుల క్షాత్రవంతులు.)

గీ. వరలుకరు లోక రెండువేలరసిచూడ, రాజులును వెలమలుం గ్రమ్మ ప్రజలు ఘనులు, గలుగు రాయలతోఁ జోరి గెలువ మనకు, వశమె యైన ఖుదా యున్న వాఁడటంచు కృష్ణ. 8 26.

క. హరమౌళి హీర మచ్యుత, చరణాబ్జ మరంద ధార జాహ్నవి లోకేశ్వరి తమ సోదరి యౌనట, పురి వెలమల భాగ్యమహిమ పొగడఁగ వశమే. పాండు. 1 112.

(ఇట శూద్ర సామాన్యపరము)

వెలమ² వి. ధనము, వృత్తివిశేషము.

వ. ఇవ్వకవ్వర మద్దిగద్దగోరు గోరంట వెలమ యులిమిరి మూఁగ వేఁగిన మొదలుగఁ బెక్కు తెలుంగుల ప్రాఁకులు ... పి. శకుం 2 14.

వెలమఁడు వి. (వెలమ¹+వాఁడు.) వెలమ తెగకు సంబంధించినవాఁడు.

ద్వి. పరమేశ్వరుఁడు తనశాపలోఁదయ, వరుదెంచి వెలమఁడై యరి యవ్వనంబు ... బస. పు. 4. 877. వం.

క ధనవంతుఁడైన శతహలి, యను వెలమని మీఁద తేని యన్యాయపథం, బొనరించి .. దశకు. 8 148.

వెలమనూళ్లు వి. బ. తెలిక జాతిలో నొక భేదము ఈ జాతిలోని భేదాంతరములు.

పత్తిపాలు, పరియూళ్లు, కుముదాళ్లు, మల్లూళ్లు, పోవండ్లు, ప్రావకులు, ఉంద్రూళ్లు, అనుమగొండ్లు, అడ్డమూళ్లు.

వేగిశా. శ. A. D. 1086. Ep. Ind 6.

వెలమనంది వి శాకజంఘు, నేలవేములోని భేదము (వృ. వి.)

సీ వెలమనంది చివిశి వెలమనఁగాఁ గాక జంగాభిధానంబు చనును ... ఆం. భా. 2. 66.

వెలమిటారి వి (వెల+మిటారి) వేశ్య, పణ్యస్త్రీ.

గీ. విటుల తల్పిబ్బులకుఁ గేరు వెలమిటారి, నగవు నేలినడాలు ... కలిగి చౌదంతి పొడమె నా జలనిధి యందు. దశా. 2. 228.

వెలయబ్బురము విశే (వెల+అబ్బురము) మిక్కిలి వెల గలది, అమూల్యము

సీ. వెలయబ్బురవుఁ గ్రొత్త విడి కెంపు రవగుబ్బగలశాలి జిగివాటి గలని వెలయ ... ఇందు. 5 37.

వెలయాట వి (వెల+ఆట) 1 సురతక్రీడ, రతి.

గీ అంగరాగంబు దమ వెలయాటవంత, రంగరాగంబు నొసఁగెడు నప్పురంబు, గట్టివాలు పదంతులు వంతుచేతి, గట్టివాలున కొప్పింతు రెట్టివాని కవిక. 1 1 22.

2 ద్యూతక్రీడ, జూదము.

గీ. ... పెద్ద వెలయాటఁ దెగ గెలిపించువారు. దశకు. 5 36.

వెలయాలు వి. స్త్రీ (వెల+ఆలు; బ. వెలయాండ్రు, వెలయాండ్రురు.) రొవెలఁది, వేశ్య.

క వెలఁదియు ధరణీ విభుఁడును, వెలయాలును దాసిఁగూడి విమలాకృతులై, వెలువడిరి యగ్గిగుండము, జలరుహషండమున నుండి చనుదెంచు గతిన్ విక్ర. 6 133.

చ. .. బలారి కొల్వులోఁ, గల వెలయాండ్రకెల్లను శిఖామణి వివేకదా...ఉ. రా 4. 213

క. ఇల . వెలయాండ్రుర కలుపు మగల విడుపును నతులన్ కు. సం. 8. 165.

ఉ ఆ మహితాత్ముఁ డొక్క వెలయాలికి మిక్కిలి తాను గూర్చువాఁడై, మమత నెమ్మెలంగుచు ... విప్ర. 4. 42.

కొడఁబడక క్రమ్మఱి నేరా,స్వామికి వెగటుగ ననవఁట, యా మాటకె యాజ్ఞ వెట్టునఁట

సీ. భవ్యకల్పక పాదప పరిష్కృతాత్మీయ విపిన శీలనముల వెగటుఁబూని ... హారిశ్చ వఱ 2. 18

6. కృత్రిమము, తెచ్చిపెట్టుకొన్నది.

వెలయించు స. క్రి (√వెలయు.) 1 బయలు పఱచు, ప్రకటించు.

క. నా పురుషత్వము గైకొని, వేపోయి దశార్ణపతికి వెలయించిన మీ, యాపదలు దొలఁగి చనఁగొడ, మూపుము పదినాళ్లయంత మావృత మొపపన్. భార. ఉద్యో. 4. 887.

http://teluguthesis.com/index.php

ఉ. అక్కట యుగ్రసేనుని మహాత్మునిఁ బల్కుట సంగరంబునం, దెక్కుడు పౌరుషంబు వెలయించుటయే పలుకందలంచితన్, స్రుక్కక నన్నుఁ బల్కుము విరోధి నొకండన కాన నీకు నీ యుక్కివ మెన్ని చందముల నోర్వక పోవునె వేయు నేటికిన్ హరి ఉ. 30

క. జనని సతీత్వము వంశం,బున విమలత్వమును దనదు భుజవీర్యము నా,తనయుం డిటు వెలయించునె, యని ప్రార్థనంబు కాఁగఁ బ్రాణచ్యుతుఁడై మార్కం. 3 27

2. ప్రసిద్ధి కెక్కఁజేయు.

గీ. తన మహత్త్వంబు భూషింపఁ దాను వారి,పేరు వెలయింపఁ జాలు గంభీరమహిమ... హరి పూ. 1 22.

3 ప్రకాశింపఁజేయు.

మ. మహి మున్వాగనుశాసనుఁడు సృజియింపం గుండలీంద్రుండు ద,న్మహనీయ స్థితి మూలమై నిలువ శ్రీనాథుఁడు ప్రోవన్ మహా,మహులై సోముఁడు భాస్కరుండు వెలయింపన్ సొంపు వాటించు నీ, బహుళాంధ్రోక్తిమయ ప్రపంచమునఁ దత్ప్రాగల్భ్య మూహించెదన్ వసు. 1. 10.

క వెలయించు నట్టి యొకమణి, వెలుఁగారం గొనుము ... ఆము. 4. 283

4. కావించు

ఉ. ఈ యిల ధర్మరక్ష వెలయింప జనించిన యట్టి యాది నా,రాయణ మూర్తి వీవు ... విక్ర. 2. 64.

5. వ్యాపింపఁ జేయు.

క. ఆజ్ఞ వెలయించె దిక్కుల ... విక్ర 4. 10.

6. కప్పు, ఆచ్ఛాదించు

సీ బ్రాహ్మి సంపాదించె భసితాంగరాగంబు మాహేశి రుద్రాక్షమాలఁ గూర్చె, కౌమారి వెలయించె గజచర్మ చేలంబు వైష్ణవి తోలు దువ్వలువ మడిచె ... హ 4. 87.

7. పావనము చేయు, పవిత్రీకరించు.

క. కావున నిను పాత్రము మే,లై విహితాచరణ సౌమ్యమగుదానముధా,త్రీ వరదాత్రాదాతలఁ,దా వెలయించు భువన ద్వితయ రంజకతన్ భార శాం 1. 334

8 ఉల్లాసము నొందించు, సంతోషపఱుచు

శా దంతా ఘట్టిత రాజతాచలచల ద్వారి వ్యయం గ్రాహమున్, కంతుద్వేషికిఁ గూర్చి శైలజకుఁ దద్గంగా ఝురాచాంతి సత్యంతామోదము మున్నుగా నిడి కుమారాగ్రేసరుండై పితృ, స్వాంతంబుల్ వెలయింపఁ జాలు నిభరాడ్వక్త్రుం బ్రశంసించెదన్ వసు. 1 7.

సీ.. గీ తన సహజ లక్షణములలో నెనసియుండ, నా సరోలక్ష్మి గర్భచిహ్నములు దాల్చెఁ, బరిణయము లేక కన్య గర్భమున కిట్లు, గాక వెలయింపవచ్చునె లోకములను నర. 1 88.

వెలయింతి వి. (వెల+ఇంతి) వారకాంత, పణ్యస్త్రీ.

చ సతతము బ్రహ్మ శర్వ సుర సంయమిముఖ్యుల నాత్మ సామి వెలయింతిని మోహితఁ జేయలేక ప్రాకృత జనునట్ల తాను దనగిన్నె నొసంగెను బంటుకోసమై వై జ 4 5.

మ... మాళలవ లాభ స్పృహన్, సువిలాసంబగు మేనొసంగు వెలయింతుల్ భోగ్యలే జ్ఞానక,ల్ప వనీవల్లి కుఠారముల్ సురభిమల్లా . భూ.2 58.

(ఇట్లే వెలయువిద, వెలయొప్పులాఁడి మొ)

వెలయు అ. క్రి. (సం. విలస్) 1. ప్రసిద్ధికెక్కు.

క కడిఁది పగతు నేఁ దెప్పుఁగఁ, గడవంగా నీఁదఁ దలఁచు కౌరవనాథుం, డెడుఁ గాక యంచు నిత్తఱి, విడువ దగునె యతని వలన వెలసిన వాఁడన్. భార. ఉద్యో. 4 65.

తే. ఒవరఁ దండ్రిచే లక్ష్మిఁ గైకొను నతండు, తండ్రిచేఁ గ్లేశములఁ బాసి తనరు నతఁడు, తండ్రిచేతన వెలయు నతఁడు మదీయ, కులము నందున లేకుండ వలయుఁ దండ్రి... మార్కం. 8 220

2 ప్రకాశించు.

(లక్ష్మివాక్యము) క.. మత్తుష్టి కర చరితులగుటఁ ద్రివిష్టప సదులకడ నిలిచి వెలసెద ననియెన్... భార శాం. 5 13.

సీ.. గీ. వెలయు నెవ్వాని యభిఖ్యా విమల కీర్తి .. నైష. 1. 87.

http://teluguthesis.com/index.php

3 కలుగు, పుట్టు.

క. నలు గుణములు దమయంతికి, నలునకు దమ
యంతి గుణగణ ములు జను లిమ్ముగఁ బొగ
డుట నిరువురకును, వెలసె మనోభవ వికార
విభ్రమ మెదలన్ భార. అర. 2. 10.

సీ. క్రొక్కారు మెఱుఁగులఁ జుక్కల మెఱపును
గలసి యిమ్మృగవయి వెలసె నొక్క భా
రా. అర. 2. 25.

ఆ. ఇట్టి తలపు లుడుగి యింటికిఁ జనిసుఖం, బుండు
మని పురోహితుండు పలుక, విని మనంబులోన
వెలసిన వైరాగ్య, మగ్గలింపఁ బల్కితతని తోడ.
జాహ్నవి. 4. 58

4 వ్యాపించు

తే. అతివ విను రంభకును గల యట్టి భయము,
నాకుఁ గల్గుటఁ దత్కథ నీకుఁ జెప్పఁ, గూడ
దట్లయ్యు మిక్కిలి కువలయమున. వెలయఁగల
దది వెలయు శ్రోవలను గలుగు కళా. 1. 99.

5. బయలుపడు

తే. వెలసి భాషింప సిప్పుడు వెరవు గాదు, తప
నుఁడుదయించి క్రుంకునందాఁక సైచి, రాత్రి
వచ్చిన కార్యంబు రాము నతికి, విన్నవించెదఁ
గాక నే వెరవు తోడ భా రా సుం 164.

6. ఆవిర్భవించు, అవతరించు.

క. . వెట్టుకొనవలసి నిలిచిన, ఘట్టాంబిఁ గొల్వఁ
గలుగఁ గామితఫలముల్. భీమ 1 101

7. ఒప్పు.

తే. .పుడమి లోపల మిథిల నాఁ బ్రోలు వెలయు.
నీలా 1 26

మ. తతయుక్తిన్ ఘన శబ్దముల్ వెలయ...దశా
1. 4.

8 ఉండు.

చ కలదు గదా మధారసము కంజదళాతులముద్దు
పల్కులన్, వెలయుఁగదా హాలాహలము వీరల
చిత్తమునందు .. భర్తృ. 2. 60.

సీ. ....గీ... నలువరాణి మదాత్మలో వెలయు
గాక. మను. 1. 5.

క వినువది నీ కొరు లెఱిఁగించిన మద్వృత్తాంత
మేన చెప్పుటకు మనం, బమమాన మెనయు
నైనను, విను చెప్పెద నేన తక్క వెలయ రిట
నొరుల్ పి శకుం 1 186.

9 సఫలమగు

గీ అత్తలోదరి రఘుసూను నంతికమున, కమపమ
విలాసగరిమతో నరుగునపుడు, నల సువంద
మహోవంద మణిరబల్కె, నిలువు మెలనాగ నీ
కోర్కె వలసె ననుచు ఇందు 5 164

10 పవిత్రమగు, పావనమగు

గీ ధర్మమార్గ ముల్లంఘింపఁ దగదుగాన, వలసె
నిష్కృతి కులమెల్ల వెలసె నీకృతమున సుర
ముని పితృ తర్పణములు సేయు, మరిగి
జాహ్నుదా పుణ్యతోయముల ననఘ. భార
శాం. 1. 163

క. ఎల్ల జగంబులు నేలిన, హల్లక హితజూటుఁడల్లఁ
డయ్యెడు నట నాయిల్లు వెలసె లోకంబులఁ,
దల్లి రుద్రాణి యెట్టి ధన్యుఁడ నొక్కొ.
వరాహ. 6 82

11 అతిశయించు

క తొలు ప్రాయపు మగ కొదమల, తలఁపుల
తమకములు మిగులఁ దను నెదురుకొనఁగన్, జఱ
జాతి జవ్వనము గదు, వెలసెఁ బ్రతిక్షణము
వింత వింతగ నంతన్. కళా. 1. 28 (135.)

వి 1 అతిశయించు.

సీ. గీ. . వెలయు వేడుక వాహ్యాళి వెడలి
వచ్చు. నమర నాయకుఁ గాంచి సంయమి
వరుండు. దశా 2 19

2 ప్రసన్నమగు, నిర్మలమగు

క కురిసె సుర పుష్పవర్షము, హరిపై నప్సరస
లాడి రాతోద్యంబుల్, మొరసెసుఖస్పర్శంబై,
వీరసెన్ బవనంబు దెసలు వెలసెన్ గలయన్.
హరి. పూ 6 98.

వెలయెక్కు అ క్రి (వెల+ఎక్కు) విలువకెక్కు
అధిక మూల్యమగు.

క నేరుపరి పోహణించిన, హారము వెలయెక్కు
శీల నతిశయముగ .. ప్రబోధ చం. 1. 27

వెలయెసఁగు అ క్రి (వెల+ఎసఁగు) విలువకెక్కు,
అధిక మూల్యమగు.

http://teluguthesis.com/index.php

గీ. చూపఱకు వేడ్కలొనరించు సొంగువెలయు,
వెలయొసఁగు జాళువా ప్రాఁతఁ గలిమి నెన్న,
గన్న సైకపు దువ్వటి కెలువాలు, వలరు వల
రేని చెల్వాన హావుసుఁ బూని. ఇందు. 5 57.

వెలరారు అ. క్రి. (వెలరు+ఆరు.) తెల్లనగు.

సీ. జలధర ప్రకరంబు వలవలనై తోఁచె వెలరారి
దిక్కులు విశదమయ్యె. పద్మ. 9. 208.

వెలరు¹ వి. తెల్లన, పాండిమము.

తే. వెలయు కీర్తిప్రతాపాఢ్యు నిన్నుఁ దలఁప,
యశము శౌర్యంబు గలిగిన ట్లలరు వెలరు,
గాకయును నను మత్ప్రేక్షఁ గాంత నేలు, విర
హమున కోర్వదను వ్యంగ్య విభవమలరు.
వరస. 2 142.

వెలరు² = వెలలు అ. క్రి. వెడలు, బయలుదేఱు. (ఈ రూపము కుమారసంభవముననే కానవచ్చుచున్నది)

గీ. తమ ముఖంబులు.. వెల్లనై పద్మ షండంబు
వెలరి చనియె కు. సం 9 286.

మ. తలుకొత్తెన్ దరహాస మాననము నందట్టూర్చి
పోమేను ము,త్పులకల్ గ్రక్కునఁ బర్వె లోల
నయనాంభోజాత పత్రంబులన్, వెలరెన్
భోరవనమ్మదాశ్రు జలముద్వేగంబు రాగం
బుగా, నెలమిం జిత్తము తత్క్షణంబ రతిశాత్మ
శాపశారంబునన్. కు. సం 9 247.

సీ. అలికలభములు . . మలయానిలాహతి వెలరిన
పుష్పాడిఁ బొదివి మేనుల వింత పూఁతగాఁగ.
కు. సం 8 25.

వెలరువాఱు అ. క్రి (వెలరు+పాఱు) 1. తెల్లనగు.

సీ. ఉదరస్థుఁ డగు బాలు నుజ్జ్వల కాంతి దావెలిఁ
బేర్చినన మేను వెలరువాఱె ... నృసింహపు.
3. 131

2. వెలవెలఁబోవు, వివరమగు.

తెల్లనైరను పలుక జగతి, నిలాభ్రగతి దీ[illegible]
కలు వెలరువాఱె కు. సం. 8 166.

వెలరువోవు అ. క్రి. (వెలరు¹+పోవు) వెలవెలఁబోవు, వివర్ణమగు

సీ. ఉద్యానములు వాపికోదకంబులు లేక వృక్ష
వాటంబులు వెలరవోయె .. కాశీ 5 287.

వెలలు = వెలరు² అ. క్రి. 1. వెడలు, బయలుదేఱు

చ. ... ఇంద్రుఁ డీటవా,కిలి తలుపుల్ ప్రగాఢ పరి
కీలిత ముష్టిహతిం బిగిల్చి వే వెలలుము కయ్య
మిమ్మని సవేగ సముద్ధత సింహనాద సం,క
లితము గాఁగఁ బిల్చుటయుఁ గ్రక్కున వెల్వడి
యెన్ మహేంద్రుఁడున్. హరి ఉ 4 16

క. తెలిమొగము నందు లోలా,తుల పాలపం
బమరు నా చకోరముల తులా,మల శశిబింబ
ములోఁబడి, వెలలక చెలరారుచుండు విధమున
సతికిన్ కు. సం. 8 809.

చ. చిలుకలు వల్కునో చెవులు చిల్లులు వోవఁగ
నంచు నెప్పుడున్, వెలలఁడు నందనోపవన వీథు
లకై. నైష. 4 24.

2. చొచ్చు, ప్రవేశించు.

సీ. నలుగు వెట్ట నురంబుకుఁ బూవ చన్నులు బలిసి
క్రిక్కిరియఁ జే వెలల దపుడు...కకుత్. 8 70.

3. అతిక్రమించు, కడచు

క. ఇలువాడి ముగ్గులిడి కూ,రలు గూర్మరించి
యేల రాఁడాయెనొకో, వెలలెం బ్రొద్దని యట
నీ, చెలియలు నేఁ డెదురుఁ జూచు సేవించుట
కున్. వే. పంచ. 4. 56.

వెలలుచు = వెడలుచు స. క్రి (√ వెలలు.) వెడలఁ జేయు. (శ. ర.)

వెలప వి (సం విలేపి) కాఁపుడుగంజి

సీ. యవలు నగ్గుగ దేమ నివహోవఁ ద్రొక్కించి వెల
నయ తెఱఁగు మూఁకలన కాఁచి ... భార.
అను. 8. 48.

వెల(లు)వడము వి. సస్యవిశేషము.

ద్వి. వెలువడం బుడివోయె వెరఁగయ్యె వరగ ...
విష్ణు పూ. 3 2. (శ. ర)

2. ధాన్య విశేషము.

http://teluguthesis.com/index.php

వ. గంధసరులు మద్దిగండ్రలు రేఖాములు కాంభోదులు మదనసరులు జలమబుడతలు వెలవడాలు మల్లెశిగంధులు కుసుమ పూరాజనాలు ప్రబంధ. 112

సీ. మంది గండ్రలు నాగమల్లెలు తీగమల్లెల కృష్ణనీలాలు వెలువడాలు హంస 4. 128.

వెలవెల (సం వలకా [illegible] వివర్ణము. (వృత్తి యందు సిగ గవము [illegible] గా నగు.)

క. వెలవెలని మోముతో వడి, తెలఁగొందఁగ గురునిఁ జూచి . వేం. పంచ. 1 251.

2 నవ్వుటయం దగు ననుకరణము.

క. నమడిఁపు మన్న మాటలు, విని యదియును గంప దీపి వెలవెల నగచన్ . వాసిష్ఠ 2. 228.

వెలపెట్టు స. క్రి. (వెల+పెట్టు) 1. మూల్యమిచ్చు, విలువ నొసఁగు.

చ. అవవుడు బోయ యిట్లను కుశాగ్రతో వద లంగ నేల నీ, తనయులఁ జంప నేను విసితఖులు గ్రాతియె నాకు వీనిఁ గైకొని వెలపెట్టువారి కడకుం జని యమ్ముదువిల్చి వారుముం, శెమతురు గాని పినికాక పిడయె నర్వరు నమ్ము నెమ్మదిన్. కేయూర 4 67.

క. వెలపెట్టి వేలు కైకొన, వలదే కద యుంటఁ జొర వసితఁ చింబ్, గలుఁగఁగనఁడుఁ లోపల, వలసిన యటువంటి వింత వన్నెలు చూపున్ కుక. 3. 107.

అ. క్రి. మూల్యవంతమగు, విలువగలదగు

చ. నలుపగ నెన్నదైన రఘునాథ నృపాలుఁడు గల్గఁగా మహీస్థలి నిఖిలైక ధర్మములుఁ జామర తంపరలై చెలంగెఁ గొల్లలుగ నశేష సజ్జనకులంబు సుఖించఁగనెన్ సమస్త విద్యలుఁ గనచెల్లఁ గాని మొలపై వెలపెట్టె నఖాంతరంబులన్. విజ. వి. పీఠి. 18

వ. .. భీమనద నందనవనమునకుం జంగ కాయలకు వెలపెట్టిన గన్న(హ)స్తి మాడలు ఇరువది . దా. శా. 1211. 15.

వెలవెలఁది వి. (వెల+వెలఁది.) పణ్యస్త్రీ, వేశ్య.

గీ. విటులతో మాటలాడెదు వెలవెలఁదు, లన్య వేశ్యలకుఁ గొలందులా జయింప నిరం. 1 50

గీ మనసు గొలుపక హో దైవమా యటంచు, విసువు గొనుచున్న యవ్వెలవెలఁదిఁ జూచి. కవిరాజ. 2. 160

(ఇట దేవతల వారకాంత యగు ఊర్వశి.)

వెలవెలఁబాఱు అ. క్రి. (వెలవెల+పాఱు.) తెల్లఁబోవు, వివర్ణమగు.

క. ఒలుచేవయుఁ బోయిన వెల, వెలఁబాఱుచు నీదు యోధవీరులు పాలిసెం, బాలిసె నదె భీష్ముఁ డనుచును, కలఁగంబడి యట్టులెత్తి కను గొనుచుండన్ భార. భీష్మ. 3. 266

సీ. వినతుల మోములు వెలవెలఁ బాఱంగ వినులాస్య మోము వెల్వెలుకఁ బాఱె .. భాగ. 10. పూ. 71.

చ. వెలవెలఁబాఱు మోముపయి విన్నఁదనంబు దొలఁకు చుండఁగన్ . యయా 4. 188.

వెలవెలఁబోవు అ. క్రి. (వెలవెల+పోవు.) వైవర్ణ్యము నొందు, తెల్లఁబోవు.

చ. వెలవెలఁబోవు మోమునను విప్రకుమారకుఁ డొరు లెవ్వరుం, దలఁపరు తొల్లి యీ తలఁపు ధారుణిలోపల నిట్టి గుట్టముల్, గలుగునె .. దశా. 6 13

సీ. పగనైనఁ జెల్విఁ గోల్పడని రాజులు శరంబులు చన్న వెలవెలఁబోని ఘనులు . వసు 1. 97.

వెలవెలన = వెలవెల్లన వి. (√ వెలవెల.) వెలవెలపాటు, వైవర్ణ్యము.

చూ. వెలవెల నగు.

వెలవెలనగు అ. క్రి. (వెలవెలన+అగు.) వెలవెలఁబోవు, వివర్ణమగు.

క. కల గంటినొ భ్రమసితినో, జలశేషుని మాయయో నిజంబో యని తజ్జల మధ్యంబున మిక్కిలి, వెలవెలనగు మోనిఁ జూచి వికవిక నగియెన్. వరాహ. 9. 107.

తే. దితి కపోలతలంబులు తెల్లవాఱె, నదితి కెమ్మోము వెలవెల నయ్యెఁ దోడ, పంచికొన నేమొ రుచియు సాపత్న్యమునను, గాక సైరింపఁ గలదె యేకడ సవతి. దశా. 3. 104.

http://teluguthesis.com/index.php

సీ. వెలవెలనై చాల వెకనవ్వు వహియించి మురి
పెంబు విడిచిన మోము వాడి ఉ రా 6 205.

వెలవెల్లనగు అ. క్రి. (వెలవెలన + అగు) వెలవెలఁబోవు

క. ఆననములు వెలవెల్లం, గా నక లోఁదవినది
మీకు భార ద్రోణ 2 233

సీ. నిత్య స్వతంత్రతా నిరతిఁ జెన్నగు మోము
వే దుకష్టత వెలవెల్ల నగుట .. హరి ఉ 10
243.

వెలవెలపాటు వి. (√ వెలవెల.) వైవర్ణ్యము వెలవెల
పోవుట.

వ. . మంజనంబిడం బోయి కెంగేలి వదనంబు
వాలుచుచు కాముకుల వెలవెలపాటు కూటువం
గోటికిఁ బడగలెత్తె . మను 3. 23.

వ. నీ మనం బెఱింగియే కదా మునుమున్న
యతని మాటలు మానలేవంటి మఱి మానలించి
వం కి, చినవతాననమై నెమ్మొగంబు వెలవెల
పాటు శేసకవున నదంచి . . అము. 5 71

వెలహెచ్చు విశే. (వెల + హెచ్చు) అధికమూల్యము,
మిక్కిలి విలువగలది

ఉ. . కంబురా సన్నపు గందపువ్వులపు చక్కని
మై వెలహెచ్చు జాళువా, వన్నె మెఱుంగు
రంగునునువల్వ చెఱంగు దురంగలింపఁగన్.
ఇందు 5 103.

వెలారించు = **వెలారుచు** స. క్రి 1 బయలుపఱుచు

వ. ఇంతవట్టును వెలారింతు నీ మాటలు మఱవ
కుండుము భార ద్రోణ 4 290

2 వెడలించు, పోఁజేయు

సీ. ఏను, గదిసియుఁ గ్రమ్మఱఁ గరిపురంబు
నకుఁ బోనిత్తునే ధృతరాష్ట్రుఁడిక వగలఁ,
ఆ బోగులువాఁడు గాక పోఁడమితోనుండు,
వాఁడె వీఁడు మనల నాలి పఱుపఁ, దొల్లి వడిన
పాటులెల్ల వెలారింతు నధిపనీమనమున హర్ష
మెసఁగ భార శల్య 2 242

అ. క్రి సంచరించు, తిరుగు

సీ. పుడమి నంతక వామమునఁ జేర్చు వైళంబు
రేలు వెలారించు బేలతనము ... కృ శకుం.
1. 56.

వెలార్చు(రుచు) = **వెలారించు** స. క్రి 1 వెడలించు.

సీ జము దూతలట్ల ప్రాణములు వెలార్పంగనీ
ద్రుపదాత్మజుఁ డెన్నఁడేని .. భార. భీష్మ
3. 405

మ వనితా నీపతి శోకఁ గూకవలెన్ వారెల్ల
వీరేల నీ, కని నన్నా యనిరుద్ధుఁ డున్నయెడ
కెట్టి వన్యేళా త్రైరిఁ బో, యిన నాకంచు
కులాభిమానఘనుఁడై యేయూ శేత్రోవయుం,
చమమారించివఁ ద్రోవనన్ గొఱవి జేయుం
జాలెదే క్రమ్మఱన్ ఉ హరి. 5 161

సీ . . తే .గావను వెలార్చు ..ము 5 37

ఉ. దోసము పెద్దలే ననక ధూర్జటి నిష్ఠుర కంఠ
వాఙ్క్రియా.శ్వాసము మైనవల్చి యనయ
నిత్తిఁ గాక వెలార్చెఁ జిక నే, నారసి నయ
మింద్రుల వనాశత నేమెయిఁ జాతు దను
వాటి పదమండు ప్రేమ ఘనయి నక తాష
నుపేక్ష వేసెనన్. భీమ 3 11.

2 బయలు పఱుచు

మ . వివిధాస్త్ర ధారలు పరిస్ఫూర్తిన్ వెలా
ర్చున్ ప్రభావతి తీవ్రదృష్టి . ఉ. హరి
1 15

క వకవకని నవ్వు నక్కలు, చకచకల వెలార్చు
తోడలుఁ జక్కని తోగలన్, వికవిక నగు తెలి
గన్నులు, వికచకమల వదన కానరె వేమఱ
మీఱన్. ప్రబం. 1 490.

ఉ. . నా మనసు పాతగలించి వెలార్చినట్టి యా,
మాటలు మూఁడు నుంకువగ మానవ నాయక
నీకు దక్కితివ్. విక్ర 8. 104

వెలి¹ వి (త వెళి) 1 బయలు, వెలుపల

క వగకుల తోఁచి మాటలు, దగునే వెలి మ్రుగ్గ
డింపఁ దన కేర్పడ నో, డు గడం బుట్టినఁ బలి
విన, నరు పని చెప్పెడిదిగాక యాతని తోడన్.
భార విరా. 1 190.

సీ పొదఁదూఱు నొక మేటి పూరేటి వెలికిఁబోఁ
దోలి కైకొనె నొక్క తోఁ, వగాఁడు... మను వ.
4. 58.

సీ ఎల తుమ్మెదల దిమ్ము వెలిఁజిమ్ము చెలువమ్ము
గలవేణి కొలవింత నలువు మీఱ...పారి. 1.56

http://teluguthesis.com/index.php

2 శరీర బహిర్భాగము, బహిర్భాగము, ఉపరి ప్రదేశము

క. వెలి శుచియై మఱి తీర్థంబులు సొచ్చుట మేలు నియమములు దీర్చి తగన్ ... భార అను 5 185.

గీ. అ రమాకాంత రూపరేఖాతిశయముఁ, గాంచు హరి కప్పు డంతరంగంబు నిండి, వెలికిఁ గ్రమ్మిన యనురాగ జలమనంగ. స్వేద మానంద బాష్పముల్ చెలువమయ్యె. దశా 2. 268.

గీ. వేయు గడవల జలమున వెలి గడిగిన గలుగునే శుద్ధి వారుణీ కలశమునకు . కాశీ 3 84

3. బాహ్యప్రదేశము (బయలుపాటు శ ర)

క. తలలోపల నాలుక పూసలలో దారంబు పాలఁ జల్లిన నీరుం, బలె వెలి యొలుఁగక మనసులు గలసి యభేదమునఁ గాఁపురకడ నతఁడుండెన్. పాండు 3. 58.

వ. వెలిముఱచిన వలరాచ తపముల పోలికన్. పారి. 2 52

4. బహిష్కారము.

క. చదువులు పెక్కులు చదివియు, మదిమది మయి మండి నేఁడు మలహరు వెలిగా, నిది యెల పిడఁ దొణఁగెను, మదిలోపల నణఁచు బెదరు మదిలోఁ గదురన్. వీర 1 108.

విశ 1. బాహ్యము, వెలుపలిది

క వారు మన స్సమ్మానన, పూరము వెలివేర్చు నట్లు పొలఁతికి .. భాగ ఆది 620.

గీ. . నృపతి వెలి యంతిపురముగా నెన్న మెలఁగ ... వలఁతు లప్పద్మముఖులు ఆము. 1. 60.

చ. ... చనిచని ముందటన్ వెలి హజారము వెల్వడి వచ్చుచున్న ... దశా. 1. 163.

2. వర్జితము, లేనిది.

క లలితాంగి శయన మొక్కఁడు, వెలిగా ... భార. ఆది. 3 176.

క రవి శశి తారలు వెలిగా, దివియున్నను ముందుఁ గాని తెల్లంబునఁ గౌరవ వంశము లేకుండుట, భువి నెందును లేదు కాలములు దగ మూటన్. హరి ఉ 8. 13.

సీ సౌరభము లేని యట్టి పుష్పంబు పోలె, గండుఁ గోయిల వెలియైన కానపోలె ... నైష. 2. 24.

ఉ. జీవులు మృత్యువన్న వెఱఁజెందుదు రుగ్ర విరోధి మృత్యువే, కావునఁ దద్భయంబు వెలిగాఁ బ్రదుకన్ వరమీయవే కృపన్ .. ఉ రా. 2. 183.

3 పరకీయము, ఇతరుఁది.

క. సురగరుడోరగ విద్యాధర పురవర సతులతోడ దనుజేశ్వరు కింకరులు రమింతురు దోషాచరులకు వెలి లోపు గలదె చతురాననుఁడా కు.సం. 4 374.

వెలి² విశ. (సం వలక్షః.) తెల్లనిది, ధవళము

సీ. వక్షస్థలంబున వనమాల గ్రాలంగ వెలిమావు గెడల వాగెలు ధరించి, నొగలపై హరి యొప్ప ... భార. ఉద్యో. 4. 125

లయవిభాతి. నగవు నిగుడన్ గురుల పొగరు మగుడన్ నయన యుగళి వెలి దామరల మగలై డా లెగయ .. మనుచ 4 117

గీ వెలితపాంబు మించ దువ్వలువ గప్పి .. ఆము 4. 58.

వి. వెలుపు (శ. ర)

వెలికడలి వి (వెలి²+కడలి) క్షీరసముద్రము

క ఆ వెలికడలి నగు పరిఖా వారిధిఁ దత్పురంబుఁ గని చతురుండై, రావణపురి యా మీఁదటఁ, గావించెనొ కాక విశ్వకర్మకు నగునే రా వి. 1 6[illegible].

వెలికత్తెర నేల వి కంకరమన్ను కలిసిన భూమి. (శ. ర వెలిగత్తెర నేల బ్రౌ.)

వెలికి వి ఒకానొక చిన్నమొక్క. గాడిద గడపర. (వృ వి.)

సీ పొదలుఁ బి డితకమ్ము గాడిదగడప చాగరాడి వెలికి యటంచన .. ఆం. భా. 265.

వెలికిలఁబడు అ. క్రి (వెలికిలన్+పడు) ఉత్తానమగు, వీపు క్రిందగునట్లు పడు

చ. అలప జలంబులో వెలికిలం బడి యొక్కటె యీదఁగాఁ దదీయలలదురోజపాగము లాయారము మీఱ నమీరి తార స్వచ్ఛలిత సమస్త చక్రముఖ సక్త బిసాంకురముల్ బలెన్ ... శ-దు. 2. 58

http://teluguthesis.com/index.php

క కొలువారె యొఁగి సురగవి, వెలికిలఁబడుఁ గల్పతరువు పేఁడిన మణి యాకులపడి వండ్లిగిలించును, వలువుగ నిసుబోలఁ గలవె నరసింహనృపా నరస. 2. 84

వ ఇట్లు కుక్కుటాసనస్థుండై యుండి రెండు చేతులును మెడను బట్టుకొని కూర్మము వలె వెతుకిలఁ బడియున్న నది కూర్మాసనం బగు వేం. మా 3 84.

వెలికిలు అ క్రి 1 వెలికిలఁ బడు

చ. వలపలి కాల ముక్కునను వాత సుధారస ముప్పతిల్లఁగాఁ, వెలికిల వైచి మట్టె రణవీర శిఖామణి వీరభద్రుఁడు కాశీ 7 83

గీ ఒక్కసతి వెలికిలి యీఁద నొప్పెఁ గురులు, వీఁగుఁజన్నులు నల రాచ వేఁటకాఁడు, కోకముఁ బట్ట నొడ్డు వాగురులు వానిఁ, దాకొనఁగఁ బెట్టు దీము పిట్టలు ననంగ వరాహ. 3 103

2 వీఁపు క్రిందుగాఁ బరుండు

చ వెలికిలి సెజ్జమీఁదఁ గడు విప్పగు కన్నులచాయ లోపఁ జెక్కిలి గిలికించి వ్రేతలు నగింపఁగ నుండుట యాదిగాఁగ హరి పూ 8 134

వెలికి(లు)ల్లు అ. క్రి 1 ఉత్తానముగు, మీఁది ముఖముగు

క. వెలికిలఁ జరణతలంబులు, దల మీఁదను జేర్చి ధరణితలమున నిలువం, గలిగెడునట్లుగఁ గరములు, నల పశ్చిమ మెత్తఁ డిట్టిభాసనమయ్యెన్ సీతారా 1 115.

2. వీపు క్రిందగు నట్లు పడు

సీ వెలికిల్లఁ బెట్టె నుత్పలగంధి యొక్కర్తు కప్పగర్భ గృహోప కంఠమునను శివరా 2 71.

వెలిగట్టు వి (వెలి^{2}+గట్టు) రజతాద్రి, వెండికొండ.

సీ చలిగొండ వెలిగట్టు చాయలగిలుబాడి కొండెంపుఁ దపసిఁ గైకొనక చెలఁగి

గీ పాపరాయఁడు నెగడె నీప్రాంతమందు . . చిత్రభా 5. 10

వెలిగడ వి (వెలి^{1}+కడ) మెట్టనేల (శ.ర, బ్రౌ)

వెలిగారము వి. (వెలి^{2}+కారము) టంకణము, బంగారమునకు కాంతిని గలుగఁ జేసెడి యొక దినుసు తెల్లని యుప్పు (శ. ర.)

వెలిగించు స. క్రి (√వెలుఁగు) 1 ప్రకాశింపఁ జేయు, వెలుగఁ జేయు

క. అపరిచ్ఛిన్నాన్వయని, త్యపరంజ్యోతిస్స్వయము, డనై శశిగాలత భు, క్తపనాదుల వెలిఁగించుచుం డెపుడంతట నొక్కరీతి నేను వెలుఁగుదున్. సీతారా 2 80

చ . . రామ భాస్కరుం, . . . తపస్వి మానసాబ్జములలరించి వేల్పుఁగవ జక్కవకున్ వెలిఁగించి లోకతు, క్రమము లడంచి . ఉ. రా 1. 128

మ. . . మించు వెలిఁగింప వబ్బులన్ వెల్లిపై . ఆము. 4. 88

2 చెల్లించు, చెల్లఁ జేయు.

సీ ఉక్కడఁగించుచు దిక్కులఁ దన యాజ్ఞ వెలిగించుచును విప్ర కులము నెల్లఁ బ్రోచుచు . . . భార. ఆది 1 7.

3 వ్యాపింపఁ జేయు

ఉ . . . లోకాంచితుఁడైనవాఁడు నిఖిలాగమపుంజము నేర్పడన్ విభాగించి జగంబులందు వెలిఁగించి . . భార ఆది 3. 47.

4 ప్రసిద్ధి కెక్కఁ జేయు.

మధ్యా వీని మీరెఱుఁగరె భార్గవకులము వెలిఁగించువాని . . . భార ఆది 7 137

వెలిగిడ్డి వి (వెలి^{2}+గిడ్డి) కామధేనువు.

క వెలిగిడ్డి వింటి వెలికిలఁ బడు తొడుకనఁగఁ బరగు ఖేచరగవి . . . ఆం భా. 1 57

వెలిగుల్ల వి. (వెలి^{2}+గుల్ల) శంఖము

క నలువకు నెలవగు తమ్మియు, వలిపెంబగు పచ్చపట్టు వలయపు టలుగున్, వెలిగుల్లయు వనమాలయు, గలిమియు మానికము మేనఁ గలిగిన వేల్పున్ ద్వా 4 148.

వెలిగొండ^1 వి (వెలి^{1}+కొండ.) దూరమందున్న పర్వతము (శ ర)

వెలిగొండ^2 వి (వెలి^{2}+కొండ) వెండికొండ, రజతాద్రి

వెలిగొడుగు వి (వెలి^{2}+గొడుగు) శ్వేతచ్ఛత్రము.

వ. అతని వెలిగొడుగులు పడగల చెడంగుల నుడుగని కలిమిం దొడరి ఉ రా 4 163.

వెలిగొరు వి (వెలి^{2}+గొరు) ఐరావతము, ఇంద్రుని యేనుఁగు.

http://teluguthesis.com/index.php

ఉ పోటున వ్రేటునం దిరిగి బోరగిలం బడియున్న దానవుం, గాటుక కొండ నెత్తు వెలిగారు తెలుంగున నెత్తి ... ఉ.హరి 4. 268

వెలిగ్రుక్క వి. (వెలి¹+గ్రుక్క.) మణితము, రతికూజితము

వెలిచవి వి. (వెలి¹+చవి) జారత్వము. అంకుతనము

చ. వలపుల యిక్కలం బియల నమ్మిన రో వెలపట్ట జక్కవల్, తలఁపని కీడు కాని యవదాయము క్రొవ్విరి తమ్మిలచ్చికిన్, వెలిచవిగోరు దుండగపు వేడుక కత్తెల నోమునోఁత గూఁబల మణి హారంబు జారులకుఁ బొందువ చీకటి పర్వె నుర్వరన్ కవిక. 4. 85.

గీ ... తవులు కోర్కెంచే వెలి చవుల కరుగ, పందు గావక కుందు వయ్యిందువదన. శుక 2. 504.

సీ. వెలిచవుల్ మరగిన వెలఁదికిఁ బతిభంగి గళిత దంతునకు కమ్మలిక భంగి ... రామలిం 27

వెలిచాములు వి బ (వెలి²+చాములు) ధాన్యవిశేషము.

సీ. జడకొట్టి కొట్టులు చాములు వెలిచామ కుట్టారి కారికె కొండబరిగె ... హంస 4 127.

వెలిచూడ్కి వి (వెలి¹+చూడ్కి) బాహ్యదృష్టి వెలుపలి చూపు (వ్యతి లోచూడ్కి)

సీ. వెలిచూడ్కిలో లక్ష్య మలఁతి బాహిరముగా మునుకొన్న శాంభవీ ముద్రవాని కృ. శకుం 3 73.

వెలిచెల్పు) వి ఒఁజాలిపిట్ట, వర్తకపతి.

సీ. వెలిచె కాటుకపిట్ట బెళవ వామనపాతు పారిక లకుముకి పావురాయి పార్వ. 3 77

చ చిలుకలుఁ బావురంబులను జెన్నగ హంసలఁ జక్ర యుగ్మమున్. వెలిచెల నాదిగాఁ గలుగు వింత పులుంగుల బెంచి మిక్కిలిన్, గలికిగఁ జేసి ధనా. 8. 77

ద్వి. వెలిచె లావుక యాది వేర్వేఱు జాతి పులుఁగుల నన్నింటిఁ బోరిపుచ్చి తనిసి ... హరిశ్చం. పూ 631.

చ .. ప్రల్లదంబునను వెల్చెలకున్ దగముద్దవెట్టి యొక్కెడ మటి కాటు లాడనిడు ... భల్లా 3. (శ ర)

వెలిచెట్టు వి. (వెలి²+చెట్టు) కల్పవృక్షము

శా. అర్ణోరాశిఁ దృణీకరించి వెలిచెట్టట్టిట్టు గావించి దృక్కర్ణ స్వర్ణపదాంగద ప్రియసఖున్ గద్దించి యుద్దామ సంపూర్ణోన్నాఁత నీడుకోడు గనఁడీ భూలోక చింతామణి, గర్ణుం గంటివె వర్ణనీయుఁ డబలా కర్ణాంత నేత్రోత్పలా పాంచా 2 23.

వెలిచేను వి (వెలి¹+చేను) మెట్టచేను

7 ... ఆ రామేశ్వరునికి దధ్యన్న అవసరానకు కాడారంభ వెలిపొలం కోలపాటి చేను ఖ 4 అకరాలాను కోలపాటి నాలుగుపుట్లు వెలిచేనున్ యీ తథా ద శా 4 801

వెలిచంద్ర వి (వెలి² + చంద్ర) తెల్లచంద్ర, కదరము (వృ వి) (శ ర)

వెలితి వి న్యూనత, కొఱఁత

గీ సప్త సంతానములు నాకు సంభవించె, నొక ప్రబంధంబు వెలితిగా సుకృత గరిమ, నా వెలితి మాన నాపేర నంకితముగ, శివపురాణంబు తెనుఁగుగాఁ జేయు మొకటి భీమ. 1 24.

ద్వి విధవతనమునకు వెలితి వొమ్మనక, విధి లేదు నతి సెడ్డ విధి యిది యనక . పండితా. దీక్షా 43. పా.

క తలఁపులు సమకూరెం గద, వెలితేమియు లేక యుంక వేంచేయుఁడఁ బన్ ... యయా 5. 148.

2 విరళత, తఱుచుఁదనము లేమి

ద్వి వెలితి గాన గరాని విమల పూరములఁ, బొలుచు పీచులరాలు పుష్పాళ్ళ జడియు . రం రా ఉ 1 6 పా 21 పం

విశ. 1 తక్కువైనది, న్యూనము

గీ ఒడలు నొలియించి యదుపిరుఁ డొడిపిపట్టి యమ్మహాశక్తిఁ గ్రమ్మఱ నతని వైచె, మరము గాడఁగ భూపతుల్ తిరిగి చూడ, వేగ నదిచేసె నించుక వెలితిచావు ఉ. హరి 3 76.

గీ తొంబనూటను తొంబది తొమ్మిదియును, జలజములు పూజచేసెను శార్ఙ్గపాణి, వేయిటికి నొక్క పద్మంబు వెలితియైన, సహస్ర నియమంబునకు భంగమయ్యెననుచు భీమ 6. 64,

http://teluguthesis.com/index.php

గీ ఏమి చెప్పెడుదాన మీరిఁకఁ లేవు, సకల విద్యలు భూసుర సమితి కెల్ల,నజున కెనవత్తు రన్నింటి నకట మీర, లల ముకుందుని కన్న నే వెలితి చెపుడు. రాజ చ 3 20

2 పూర్ణము కానిది, నిండనిది

గీ బహుసహస్ర సంఖ్యలు గల పసులకెల్ల, నిడుపు దగిన యిమ్మెయ్యది యిచట ననకుఁ,డెనసి త్రైలోక్యమును వచ్చెనేని నిమ్ము, గందు వెండియు వెలితియ కాఁగ నుండు హరి పూ. 7. 182.

క. నిండార జలముఁ ద్రావియు, వెండియు వెండియును గడుపు వెలితిగఁ బైపై, నొండొండ క్రోలి జలరుహ, షండంబులతోడఁ గ్రీడ సల్పుచుమండన్. వాల్మీ 1 86

3 తఱచుఁదనము లేనిది (శ ర)

వెలితిపడు అ క్రి. (వెలితి + పడు.) తక్కువగు, తగ్గు

గీ. ప్రతిదినము దక్షవాటీ పురంబునందు, మలయ వేలావనీ మందమారుతంబు, గంధసారలతా కుడుంగముల మెలఁగు, చిలువ లేమలు సేవింప వెలితిపడుచు. భీమ 1. 87

వెలితి(ది)ప్ప వి (వెలి^{2}+తిప్ప) రజతగిరి, కైలాసము

సీ వెలిదిప్ప ముక్కంటిమల వెండికొండనాఁ గైలాస పర్వతాఖ్యలు చెలంగు. ఆం నం. స్థా. 1.

వెలితుమ్మ వి (వెలి^{2}+తుమ్మ) తెల్లతుమ్మ, విట్ఖదిరము (వృ వి) (శ ర)

వెలిదమ్మి వి (వెలి^{1}+తమ్మి) వెల్ల దామర, పుండరీకము

సీ. ఉత్కంఠ రమసంతు నొఱపు గీటడఁగించి వెలిదమ్మి తుటుములఁ జుఱకఁ జూచి పె శకుం 1. 43

ఉ వెలిదమ్మి భావికిం, జెంగట నుల్లసిల్లు తులసీ వన సీమ శుభాంగి ఆము 5 4.

గీ తెలిదమ్మి వెలిదమ్మి వెల్లదమ్మి, తెల్లదమ్మి యనఁగను దేజరిల్లుఁ బుండరీకంబు .. ఆం.భా. 1. 164.

వెలిదుక్కి వి (వెలి^{1}+దుక్కి.) నీళ్లుకట్టక వాన తడిచే దున్నుట. (శ ర)

వెలిద్రొబ్బు స క్రి (వెలి^{1}+ద్రొబ్బు) వెలికిఁ ద్రోయు, బయటికిత్రోయు.

సీ. వలుఁద శూలముతోడ వలిమబ్బు నలమబ్బు వెలిద్రొబ్బు గరళ శృగ్గళముతోడ ఉ రా, 1 260

వెలిపట్టు వి (వెలి^{1}+పట్టు) తెల్లని పట్టు వస్త్రము.

గీ ఎఱ్ఱఁగి యమ్మేటి కాముసుంగిడిన జిలుఁగుఁ, జలువ వెలిపట్టు దొలగించి సరగలేచి, సరభసంబున పట్టపానంబు సేయ, వింశతి భుజుండు భీతిల్లి వివశుఁడయ్యె ఉ రా 5. 56

వ సన్న వలిపెంబులును వెలిపట్టులును పాంబట్టులును పులిగోరుపట్టులును .. ద్వా 3 206.

వెలిపట్టు జీబులు వి. బ (వెలిపట్టు+జీబులు) వస్త్రవిశేషము

సీ సంపంగి కావులు చందురు కావులు వెలిపట్టు జీబులు వేటచాళ్లు . ప్రబంధ. 2. 72.

వెలిపము = వలిపము వి. సన్నని తెల్లని వస్త్రము.

సీ వెన్నెల పోరవంటి వెలిపంబు చెంగావి జిలుఁగు పావడ మీఁద వలవరించి . యయా 2. 88.

(శ. ర. పా. వెలిపట్టు వలిపంబు జిలుఁగుఁ బావడ మీఁద .. ముద్రి. పా.)

ప్రయోగాంతరము లభింపలేదు

వెలిపారము వి అయోధ్యాపుర ప్రాకారాదికము.

మ. తలపై నన్ను ధరించి భూవరుఁడయోధ్యా ప్రాగ్దిశా ప్రాంగణ, స్థలి యందున్ సరయూతటంబునఁ బ్రతిష్ఠానంబు శ్రీరంగమున్ వెలిపారం బనఁగా నయోధ్య భవనావిర్భావమున్ గోపురం,బులు ప్రాకారము లాయతించె సుకశిలుపల్ వచ్చి నిర్మింపఁగన్. శ్రీరం. మా 2 117.

వెలిపాఱు అ క్రి (వెలి+పాఱు) పైకిపోవు.

ద్వి. అటుల పైఁబడు గయాళి ప్రోయాలి, వటుద్రోచిగుండె ఝల్లని వెలిపాఱ, హా పరమేశ మహాదేవ యనుచు, భూపసూనుఁడు సొమ్మఁ బొంది వే తెలిసి. ద్వి తి పా 1 15 పా. 26. వం.

http://teluguthesis.com/index.php

ఉ పోటున ఱేటునం దిరిగి బోరగిలం బడియున్న దానవుం, గాటుక కొండనెత్తు వెలిగారు తెఱంగున నెత్తి .. ఉ.హరి 4 268

వెలిగ్రుక్క వి. (వెలి^{1}+గ్రుక్క.) మణితము, రతి కూజితము

వెలిచవి వి. (వెలి^{1}+చవి) జారత్వము, అంకుతనము

చ వలపుల యిక్కలంజియల వమ్మిన రో వెలపఁటు లక్కవల్, తలఁపని కీడు కాని యవదాయము క్రొవ్విరి తమ్మిలచ్చికిన్, వెలిచవిగోరు దుండగపు వేడుక కత్తెల నోమునోఁత గూ,బల మణిహంబు జారులకుఁ బండువ చీకటి పర్వె నుర్వరన్ కవిక. 4. 83.

గీ ... తపులు కోర్కెలచే వెలి చవుల కరుగ, నందు గానక కుందు నయ్యిందువదన, శుక 2 504.

సీ వెలిచవుల్ మరగిన వెలఁదికిఁ బతిభంగి గళిత దంతునకు శష్కులిక భంగి . రామలిం 27

వెలిచామలు వి బ. (వెలి^{2}+చామలు) ధాన్యవిశేషము.

సీ. జడకొఱ్ఱి కొఱ్ఱలు చామలు వెలిచామ కుట్టారి కారికె కొండబరిగె .. హంస 4 137.

వెలిచూడ్కి వి (వెలి^{1}+చూడ్కి) బాహ్యదృష్టి వెలుపలి చూపు (వ్యతి లోచూడ్కి)

సీ. వెలిచూడ్కిలో లక్ష్య మలఁతి బాహిరముగా మునుకొన్న శాంభవీ ముద్రవాని కృ. శకుం 3. 73.

వెలిచెల్వు) వి ఒకజాతిపిట్ట, వర్తకపక్షి.

సీ. వెలిచె కాటుకపిట్ట బెళవ వామనపాకు పసిరిక లకుముకి పావురాయి పార్వ. 3 77

చ చిలుకలఁ బావురంబులను జెన్నుగ హంసలఁ జక్ర యుగ్మముమున్. వెలిచెల నాదిగాఁ గలుగు వింత పులుంగుల బెంచి మిక్కిలిన్, గలికిగఁ జేసి. ధనా 3. 77

ద్వి· వెలిచె లావుఁ యాది వేర్వేఱు జాతి పులుఁగుల నన్నిఁటిఁ బోరిపుచ్చి తనిసి .. హరిశ్చ. పూ 631

చ ... ప్రల్లదంబునను వెల్పెలకున్ దగముద్దవెట్టి యొక్కెడ మఱి కాటు లాడనిడు ... భల్లా 3 (శ ర)

వెలిచెట్టు వి (వెలి^{2}+చెట్టు) కల్పవృక్షము

శా. అర్ణోరాశిఁ దృణీకరించి వెలిచెట్టట్టిట్టు గావించి దృ,క్కర్ణ స్వర్ణపదాంగద ప్రియసఖున్ గద్దించి యుద్దామ సం,పూర్ణోదారత నీదుకోడు గనఁడీ భూలోక చింతామణి , గర్ణుం గంటివె వర్ణనీయుఁ డబలా కర్ణాంత నేత్రోత్పలా పాంచా 2 23.

వెలిచేను వి· (వెలి^{1}+చేను) మెట్టచేను

7 . . ఆ రామేశ్వరునికి దధ్యాంన్న అవసరానకు కాడారఁభ వెలిపొలం కోలపాటి చేను ఖ 4 అకరాలాను కోలపాటి నాలుగుపుట్లు వెలిచేనున్ యీ తథా ద శా 4 '801

వెలిచంద్ర వి (వెలి^{2} + చంద్ర) తెల్లచంద్ర, కదరము (వృ వి) (శ ర)

వెలితి వి న్యూనత, కొఱఁత

గీ సప్త సంతానములు నాకు సంభవించె, నొక ప్రబంధంబు వెలితిగా సుకృత గరిమ, నా వెలితి మాన నాపేర నంకితముగ, శివపురాణంబు తెనుఁగుగాఁ జేయు మొకటి భీమ. 1 24.

ద్వి విధవతనమునకు వెలితి వొమ్మనక, విధి లేదు నతి నెడ్డ విధి యి తె యనక .. పండితా. దీక్షా 43. పా.

క తలఁపులు సమకూరెం గద, వెలితేమియు లేక యింక వేంచేయుఁదగున్ ... యయా 5. 148.

2 విరళత, తఱచుఁదనము లేమి

ద్వి వెలితి గాన గరాని విమల పూరములఁ, బొలుచు పీచుల రాలు పుష్పాళ్ల జడియు
రం రా ఉ. 1 6 పా 21 పం

విశ. 1 తక్కువైనది, న్యూనము

గీ ఒడలు నొలియించి యదుపీరుఁ డొడిసిపట్టి యమ్మహాశక్తిఁ గ్రమ్మఱ నతని వైచె, నురము గాడఁగ భూపతుల్ తిరిగి చూడ, వేగ నదిచేసె నించుక వెలితిచావు ఉ. హరి 3 76.

గీ తొంబనూఱును తొంబది తొమ్మిదియును, జలజములు పూజచేసెను శార్ఙ్గపాణి, వేయిటికి నొక్క పద్మంబు వెలితియైన, నహహా నియమంబునకు భంగమయ్యెనటంచు భీమ 6 64,

http://teluguthesis.com/index.php

గీ ఏమి చెప్పెదుదాన మీరిడకలెవు, సకల విద్యలు భూసుర సమితి కెల్ల,నజున కెనవత్తు రన్నింటి నకట మీర, లల ముకుందుని కన్న నే వెలితి చెపుడు. రాజ చ 3. 20

2 పూర్ణము కానిది, నిండనిది.

గీ బహుసహస్ర సంఖ్యలు గల పసులకెల్ల, నిడుపు దగిన యిమ్మెయ్యది యిచట ననకుఁ,డెనసి త్రైలోక్యమును వచ్చెనేని నిమ్మ, గలదు వెండియు వెలితియ కాఁగ నుండు హరి పూ. 7. 182.

క నిండార జలముఁ ద్రావియు, వెండియు వెండియును గడుపు వెలితిగఁ బైపై, నొండొండ క్రోలి జలరుహ, షండంబులతోడఁ గ్రీడ సల్పుచుమండన్ వాల్మి 1 86

3 తఱచుఁదనము లేనిది (శ. ర)

వెలితిపడు అ క్రి. (వెలితి + పడు.) తక్కువగు, తగ్గు

గీ. ప్రతిదినము దక్షవాటీ పురంబునందు, మలయవేలావనీ మందమారుతంబు, గంధసారలతా కుడుంగముల మెలఁగు, చిలువ లేములు సేవింప వెలితిపడుచు భీమ 1. 87

వెలితి(ది)ప్ప వి (వెలి¹ + తిప్ప) రజతగిరి, కైలాసము

సీ వెలిదిప్ప ముక్కంటిమల వెండికొండనాఁ గైలాస పర్వతాఖ్యలు చెలంగు . ఆం నం. స్థా. 1,

వెలితుమ్మ వి (వెలి² + తుమ్మ) తెల్లతుమ్మ, విట్ఖదిరము (వృ వి) (శ ర)

వెలిదమ్మి వి (వెలి¹ + తుమ్మి) వెల్ల దామర, పుండరీకము

సీ ఉత్కంఠ రమసంతు నోఱవు గీటడఁగించి వెలిదమ్మి తుటుములఁ జూలకఁ జూచి పె శకుం 1 43

ఉ.. వెలిదమ్మి భావికిం, జెంగట నుల్లసిల్లు తులసీవన సీమ శుభాంగి ఆము 5 4.

గీ తెలివమ్మి వెలిదమ్మి వెల్లదమ్మి, తెల్లదమ్మి యనఁగను దేజరిల్లుఁ బుండరీకంబు . . ఆం భా. 1. 164.

వెలిదుక్కి వి (వెలి¹ + దుక్కి.) నీళ్లుకట్టక వాన తడిచే దున్నుట (శ ర)

వెలిద్రొబ్బు స క్రి (వెలి¹ + ద్రొబ్బు) వెలికిఁ ద్రోయు, బయటికిత్రోయు.

సీ. వలుఁద శూలముతోడ నలిమబ్బు నలమబ్బు వెలిద్రొబ్బు గరళ శృగ్గళముతోడ ఉ రా, 1 260

వెలిపట్టు వి (వెలి² + పట్టు) తెల్లని పట్టు వస్త్రము.

గీ ఎఱిఁగి యమ్మేటి తాముసుంగిడిన జిలుఁగుఁ, జలువ వెలిపట్టు దొలగించి సరగ లేచి, సరభసంబున పట్టహాసంబు సేయ, వింశతి భుజుండు భీతిల్లి వివశుఁడయ్యె ఉ రా 5. 56

వ సన్న వలిపెంబులును వెలిపట్టులును హొంబట్టులును పులిగోరుపట్టులును . ద్వా 3 206

వెలిపట్టు జీబులు వి. బ (వెలిపట్టు + జీబులు.) వస్త్రవిశేషము

సీ సంపంగి కావులు చందురు కావులు వెలిపట్టు జీబులు వేటచాళ్లు . ప్రబంధ. 2. 72.

వెలిపము = వలిపము వి. సన్నని తెల్లని వస్త్రము.

సీ వెన్నెల పోరవంటి వెలిపంబు చెంగావి జిలుఁగు పావడ మీఁద నలవరించి యయా 2. 88.

(శ ర. పా వెలిపట్టు వలిపంబు జిలుఁగుఁ బావడ మీఁద ముద్రి. పా.)

ప్రయోగాంతరము లభింపలేదు

వెలిపారము వి అయోధ్యాపుర ప్రాకారాదికము

మ. తలపై నన్ను ధరించి భూవరుఁడయోధ్యా ప్రాగ్దిశా ప్రాంగణ, స్థలి యందున్ సరయూ తటంబునఁ బ్రతిష్ఠావంబు శ్రీరంగమున్ వెలిపారం బనఁగా నయోధ్య భవనావిర్భావమున్ గోపురంబులు ప్రాకారము లాయతించె సుర శిలుపల్ వచ్చి నిర్మింపఁగన్. శ్రీరం. మా 2 117.

వెలిపాఱు అ క్రి (వెలి + పాఱు) పైకిపోవు.

ద్వి అటుల పైఁబడు గయాళి ప్రోయాలి, వటు ద్రోచిగుండె ఝల్లని వెలిపాఱి, హా పరమేశ మహాదేవ యనుచు, భూపనూనుఁడు సొమ్మఁ బొంది వే తెలిసి ... ద్వి తి పా. 1. 15. పా. 26. పం.

http://teluguthesis.com/index.php

వెలిపించు స. క్రి (√వెలి^{1}) వెలివఱచు, బయటకు రప్పించు

సీ భగదత్త తనయుండు బాహు గర్వంబున బాల్యసిద్ధంబగు శౌర్యమునను, బరి నిర్గమించి యత్తురగంబు వెలిపించి కొనిపోవఁ గాంచి ... భార అశ్వ 4 21.

వెలిపుచ్చ వి. (వెలి^{2}+పుచ్చ) తెల్ల పుచ్చ.

క. భూకాంత నీరువట్టుకుఁ, గాక వదన మిలుక రింపఁ గాన్పించిన పండ్లో కాకన వెలిపుచ్చలు, లోకములోఁ గాచె నిట్లు లోఁబడె జనముల్. వరాహ 10. 30

వెలిపుచ్చు స. క్రి (వెలి1+పుచ్చు) బయటఁబెట్టు

క జనపతి యెవ్వరి నైనను, మనుపఁ జెఱుపఁ బూని యునికి మదిఁ దెలియ నెఱింగెన యేనిఁ దాను వెలిపుచ్చునె మునుమున్నెట్టి పాలసుండును దానిన్ భార. విరా 1 134

వ తన యంతర్గతంబును సకలంబు నాకు వెలిపుచ్చ సిగ్గుపడి పద్యత్రయంబుగా రచించి యొక్క కేతకీపత్త్రంబున లిఖించి ... కేయూర 4 142

వెలిపె(వె)ట్టు స క్రి (వెలి^{1}+పెట్టు,) బహిష్కరించు, సంఘమునుండి దూరముచేయు

సీ. వెలిపెట్టిరే బాడబులు పరాశరుఁ బట్టి దాశకన్యాకేళిఁ దప్పువేసి ... మనుచ 2 73.

గీ ఏమి గుడువంగ వచ్చినారిండ్లు విడిచి, హరుని వెలివెట్టినట్టి యీ యాగమునకు ..కాశీ.7 68.

సీ .... తెలి మెట్టదమ్ముల వెలివెట్టఁగాఁ జాలు శ్రవణాంత కాంత నేత్రముల వాని . దశా 8 27

వెలిపొలము వి (వెలి^{1}+పొలము) మెట్టచేను

శా. .. ఆ రామేశ్వరదేవునికి దత్యంన్న అవనరానకు కాడారంభం వెలిపొలం కోలపాటి చేను ఖ 4 అతురాలాను కోలపాటి నాలుగుపుట్లు వెలిచేనున్ యీ తథా. ద. శా. 4.801.

వెలిఁబడు అ. క్రి. (వెలిన్^{1}+పడు) సంఘమునుండి బహిష్కృతుఁ డగు,

సీ. . గీ. తనరు వెలిఁబడ్డవాఁ డనఁగను బహిష్కృతుండు ... ఆం భా 3 12

వెలిఁబర్వు అ క్రి (వెలిన్+పర్వు.) బయటకు ప్రసరించు,

ఉ ... మది నాఁటిన పంచసాయకా, నూన లతాంత కోరక సముత్కరముల్ వెలిఁబర్వ నోయనన్. వసు 5 88.

వెలిబిత్తరి వి (వెలి^{1}+బిత్తరి,) గాయమాన భేదము, మల్లబంధ విశేషము

వ విష్ణుచక్రంబును రామబాణంబును నాగబంధబును తోలకరి మెఱుపును, అల్లిమత్తును విస్సందు హస్తాభరణంబును పదఖండనంబును నురిత్రాడను లోబిత్తరియు వెలిబిత్తరియు సర్వాంకుశంబును మొదలుగాఁ గల పదిరెండు గాయమానంబులును ప్రబంధ. 78

వ పదఖండనంబును లోబిత్తరి వెలిబిత్తరి సర్వాంకుశంబు అల్లిమత్తును మల్లు పు 388.

వెలిబూది వి (వెలి^{2}+బూది) తెల్లనివిభూతి

సీ. శ్రీకాళహస్తి గౌరీపతి స్తోత్రముల్ పెట్టిన వెలిబూది పెండెకట్లు ... కాళ 4. 103

సీ అలసాత్త్వికము మేన నంతట నిండెనాఁ బోలు పైన వెలిబూది పూఁత దనర ... ఇందు 1 161.

వెలిమల వి (వెలి^{2}+మల) కైలాసపర్వతము వెండికొండ

లయవిభాతి. మొలసు బులితోలు వెలిమలను బలు ప్రోలు వలిఁ జిలుకు తలజాలు మెయిఁగులుకు జవరాలున్, గలిగి కడు మేలు పజకెలమి నిడి మేలుగని చెలఁగి జగమేలుచును వెలుఁగు నెఱ వేల్పా ... అచ్చ రా బాల 2 16

వెలిమాడు వి (వెలి^{1}+మాడు) విదేశముల కంపఁబడు ధాన్యాదికము (శ ర)

వెలిమావు వి (వెలి^{2}+మావు) ఇంద్రుని తెల్లగుఱ్ఱము, ఉచ్చైశ్శ్రవము, తెల్లగుఱ్ఱము

సీ వరుసలు పెట్టి దువాళింప సుడివడి వెలిమావు మోపదు వెనుక కాలు . వరాహ. 10 15.

సీ మిగులుఁ గుప్పసము పన్నగలోక భర్తకు వేఱొక్క వెలిమావు వేల్పు దొరకు...రామా 1 47

వ వర్మంబులుసించుచు నొకళ్ళొకళ్ళ వెలిమావులం డగలం దాఁక నేయుచుం జేరి పోరుసమయంబున ... భార. భీష్మ 2 42.

http://teluguthesis.com/index.php

వెలిమావుజోదు వి (వెలిమావు+జోదు) ఇంద్రుఁడు
వ. మేచాయలు వెలిమావు జోదున కెఱిఁగించు పై మెఱుంగులును . అచ్చ మా 2.31 పొ

వెలిమిడి=వెల్మిడి వి (వెలి^{2}+మిడుఁగు)
1. విభూతి, భస్మము
సీ వెలిమిడి నలికంబు చెలువంగఁ బోవుచు తెలుపార మైనిండ నలఁదికొనుచు ..కు సం 8 66.
2 బూడిద
క. ఆ మాటలు విని రోఁగ, గ్రామణి గోపించి కుడికరంబుల రెంటన్, దామోదరు నురముపయిన్, వేమఱు మిడుఁగుఱులతోడి వెలిమిడి చల్లెన్ ఉ హరి 6 86
ఆ. నీరు నెత్రు గనిన నిడివగు నాయువు, మంటగంట పసిఁడి పంటగంట, తెలుపులెల్ల మేలుగల లోన వెలిమిడి, యెముక ప్రత్తి లవణముముక దక్క. ద్వా 8 73.

వెలిమొట్ట వి. (వెలి^{2}+మొట్ట) మత్స్యవిశేషము
సీ బేడసంబుల నిచ్చె వేదుకకాండ్రకు గెండెలబలు దుండగీల,కిచ్చె, వెలిమొట్టలను దండువల తలార్లకు నిచ్చె కోడిశల పరిహాసకులకునిచ్చె ద్వా. 1 240

వెలిమ్రాను వి. (వెలి^{2}+మ్రాను) కల్పవృక్షము, దేవతరువు (శ ర)

వెలిమొన వి. (వెలి^{1}+మొన) మల్లవిద్యావిశేషము, పండ్రెండు మొనలలో నొకటి
వ లోమొన వెలిమొన యుసిమొన ముమ్మొన చతురమొన సరితాళంపుమొన యాదిగాఁగల పదిరెండు మొనల నారితేరి హంస 1 206
వ లోమొన వెలిమొన యుసిమొన చదురుమొన పుణ్యంపుమొన పాపంపుమొన చాటడుగుమొన చాటుడుగుమొన కదలుమొన యరమీటుమొన నెరమీటుమొన సరితాళంపుమొన అను పదిరెండు మొనలు ప్రబంధ 78

వెలియగు అ. క్రి (వెలి^{1}+అగు) 1 బహిష్కృతమగు
క. చలముకొని యిట్లు వడయఁగ, వలయునె రాజ్యంబు దీవ వచ్చిన కలిమిం, గలుగునె పెంపును బేరును, వెలియైతిమి లోకమునకు వేయును వేలా భార ద్రోణ 5. 352
2 లోఁబడకయుండు
క. ఇల నెవ్వఁడు తనయాజ్ఞకు, వెలియై వర్తించు వేద విప్రుని నైనన్, దలఁద్రెవ్వ నేసిచంపుఁడు, తొలఁగక మీఁనుచుఁ బల్కె దుష్టభటాళిన్. వి పు 2 105

వెలియాకు వి (వెలి^{2}+ఆకు) తెలనాకు, తమలపాకు, నాగవల్లిదళము.
సీ విమలా లతాతన్వి వెలియాకు మడుపుతో నడుగుఁ బాయక వెంటనంటి నడువ ... దశా 3 144
సీ. కడఁకతో వెలియాకు కుడుపు లెమ్మెను జేతి నొసఁగెడు తొయ్యలిఁ గసరెదేమి .. నీలా 3. 86

వెలియార్చు=వెలార్చు స క్రి బయలుపఱచు.
సీ మగరాల మొగముట్టు నిగనిగల్ వెలియార్చు హురుమంజి ముత్తెంపు సరిపెణీలు . చంద్రా. 2 68.

వెలియావు వి (వెలి^{2}+ఆవు,) కామధేనువు.
సీ. జోగుల వెలియావే సోయగంబుల ప్రోవ కని కరంబుల తావ కావుకావు ... అచ్చ రా.యు 48

వెలియు=వెలుచు^{2} అ క్రి 1. వాన కురిసి నిలుచు
ఆ. అచట నిలుచునంత నవ్వాన వెలియఁగ నొకఁడు వచ్చె వాని యొద్దకేను ద్వా 3.84.
గీ తెలియ నింతయు వర్షంబు వెలియదాయె ... విప్ర 3 67
క పెనువాన యింతట వెలిసిన నేగతిఁబోదురిత్త చేతుల తోడన్ శుక 3 254.
2. రంగుచెడు, చాయతగ్గు,
(వ్యావ) ఆ చీర వెలిసి పోయినది
(ఈ యర్థమునఁ దఱుచుగా దీనికి 'పోవు' అను ప్రయుక్తము)

వెలియునికి వి. (వెలి^{1}+ఉనికి) ప్రవాసము, పరదేశములో నుండుట (శ ర)

వెలియొనర్చు స క్రి (వెలి^{1}+ఒనర్చు) బహిష్కరించు, వెలివేయు.

http://teluguthesis.com/index.php

సీ కలువల చెలికాని వెలియొనర్చి .. నీలా 1. 42.

వెలివాడ వి (వెలి¹ + వాడ.) చండాలవాటిక, మాలపల్లె

సీ వెలివాడఁ బనిక్రొత్త మలకడాల్గొని నూనె యిడి తంగెడాకు గట్టెడు తహతహ ... ఆము. 7. 7

వ. అని విస్తృత నిమేషంబు గీలించి ముకుళిత పక్ష్మాంచలంబును జిహ్మ తరతరళతాత్కోదరంబును నగు వీక్షణంబున నవ్వెలివాడ క్రీడావతి నీక్షించుచు. శివరా 3 86

ద్వి. తవిలి యీ వెలివాడ తలిరాకుఁ బోండ్ల, మన్నించి సకల సామ్రాజ్య భోగములఁ, జెన్నొందు .. ద్వి. హరిశ్చ పూ. 1342 పం

వెలివాడచేడియ వి (వెలివాడ + చేడియ) చండాలస్త్రీ.

వ. ఇవ్విధంబునఁ బాడిన నవ్వెలివాడ చేడియల నిరుపమాన గాన విశేషంబులకుఁ బరితోషంబు నొంది హరిశ్చంద్ర ధరిత్రీ వల్లభుండుల్లంబున నంతసిల్లి . హరిశ్చ. 2. 108

వెలివాఁడు వి (వెలి¹ + వాఁడు) చండాలుఁడు.

చ. .. మదిం, బనయొక యింతలేక పెఱ ప్రాణులనుం బొరిగొంచు నెప్డు దుర్వ్యసనతఁ గూరి యున్న వెలివాండ్రుర పల్లియఁ జేరి యయ్యెడన్ భార. శాం 3 284

చ. నిలచినఁ గొంత సేపటికి నీలగళాపరమూర్తియైన య, య్యనఘుఁడు మౌనవృత్తి విడి యతులు విప్పి శవంగ నంత లోఁ, బలఁ దిరుగంగ మ్రొక్కి వెలివాఁడ మనుష్యుఁడ పెద్దయాఖ్యుఁడన్, ఖలుఁడను నన్ను శిష్యునిగఁ గైకొని వేగఁ గృతార్థుఁ జేయవే. చెన్న 5 217

వెలివాడవాఁడు వి (వెలివాడ + వాఁడు) చండాలుఁడు, మాలవాఁడు

సీ. ప్రార్థింప నున్నాఁడు పాదాగ్రముల వ్రాలి వెలివాడవాఁడు తద్విప్రకులుని కాశీ 7 240

వెలివాఱు వి. (వెలి + పాఱు) వేఁటాడెడి తావున బయట చుట్టు పాఱించెడు పోఁగు.

క వెలివాఱును గాలపులును, వలలుఁ దెరలు దీమములును వడిఁదీరిన కుక్కలు నారె గోలలును మందులక్రోవులు వేటకారడంబుఁ బెనుపఁగన్. ఉ హరి 4 22.

వెలివిడుచు స క్రి (వెలి¹ + విడుచు) వ్యయపెట్టు, వెచ్చించు

క కలిమికిని దగిన కొలఁదిని, నెలవుగ వెలివిడువకున్న నిలువెక్కుడిదౌఁ, గలయఁగ నిండిన చెఱువున, కలుఁ గించుక లేకయున్న యాఁగని భంగిన్ ద్వా 2 156.

వెలివిరియు = వెల్లివిరియు అ. క్రి. (వెలి¹ + విరియు)

1 బయలుపడు

క. వెలు వెలుకఁబాఱె దేహము, అలసత నడుపులను జెయ్యులందును దోఁచెన్, వెలివిరిసెనాభి జఠరము, కలకంఠికిఁ బొడవుదోఁచి కానఁగ వచ్చెన్.

వ .. కూర్మి లజ్జావశంవదయై వెలివిరియంగా నీక . ఆము. 5 55.

వ మానసంబులోనన పూనియుండి యిపటి నీ దుండగంబు వలనఁ గలిగి వెలివెరియనిచ్చితి . కళా 1. 81

2 ఉబుకు.

చ .. భీష్ము నందఱున్, బలిసి భవత్తనూజులు మనంబులు నిండి ముదంబు మోమునన్, వెలివిరియంగ నేఁగిరి నవీన విభూతి నివాస భూమికిన్ భార భీష్మ 3. 275

3. పొంగు.

క వెలివిరిసి వచ్చు జలనిధి, పొలుపునదోఁతెంచు ధర్మపుత్రుని బలుగో, త్రల నిలువరింపనీ వొక, చెలియలికట్టవయి మమ్ముఁ జేకొను మిచటన్ భార భీష్మ 3. 244.

4. వ్యాపించు

క... భూమిలో వెలి, విరిసె నధర్మంబు యోగ విధ్వంసకమై దశకు 11. 111

వెలివిసరు అ క్రి. (వెలి¹ + విసరు) 1. పైకి ప్రవరించు.

క ..విరిసెత్తా, వి సరంబులు దిగిచి వలపు వెలివిసరంగన్. సారంగ 2 82.

http://teluguthesis.com/index.php

(మోహము బయలుపడు అని యర్థాంతరము)

గీ ...వెలి విసరదయ్యె దైత్యేంద్ర విభునియూర్పు
దశా 4. 27

2. బయలుపడు

క విరసము నెఱసాహసమున్, బోరిగొన నెట్టు
భయసైన్యములు పోరన్ ర, క్తరసతరసములు
గదురఁగ, శరనిధి సత్త్వములు వెలివిసరిరాఁ
దొడఁగెన్ వేం పంచ. 4 14

క. ఆ చిత్ర ఫలక మెవ్వరు చూచిన వెలివిసరి
యపుడు మబ్బెడునది నీ, వే చూచుతేను
జూచుట, యో చంచలనయన యింతయు
నెఱుఁగుదువే ప్రభా 1 135.

వెలి వెలి విశే పైపై, బాహ్యము.
('వెలి' యొక్క ఆమ్రేడిత రూపము)

సీ వెలివెలి వస్తువుల్ విడిచెఁబో నరుఁడు గర్విష్ఠ
తంగాదె శరీర యాత్ర, నడపువాఁడది మోక్ష
ణంబు గానేరదు శారీర సౌఖ్య సంపత్తి వదలి...
భార శాం. 1 85

వెలివేయు స క్రి (వెలి¹+ వేయు) బహిష్కరించు,
సంఘమునుండి దూరముగాఁజేయు

ద్వి వెంగలిగా మిమ్ము వెలివేసె నొకఁడు ...
శల్లాణ 2 భా (శ ర.)

వెలివోవు అ క్రి. (వెలి¹+ పోవు.) పైకిఁబోవు

సీ విభుమూర్తి యేమియు వెలివోవఁగానీక తన
కన్నుఁగవఁ ద్రావికొనఁగనిచ్చు .. దశకు,
4. 64.

క, అనుటయు రెండవ పక్షం, బనిమిషవర తప్ప
డెట్టి యర్థమున దగు,లొక్కనఁ దివియక వెలివో
వి,చ్చునె బుధుఁడూహించి చేయు సుకవిత్వం
బుల్. ప్రభా. 2. 5,

వెలిసల్పు(లుపు) స. క్రి. (వెలి¹+ సలుపు) బయలు
పఱచు.

సీ. వెలిసల్పనీక యిచ్చెలువ మీ మాతామహుండు
దావంబున నునిచె.. దశకు 3. 85.

వెలిసె వి ఇంటి చూరు యొక్క లోపలి భాగము.
(వా)

వెలు వి. వృత్తియందు 'వెలి' శబ్దమునకు వచ్చెడి
యాదేశము.

ఉదా వెలుపల, వెలువడు మొ,

వెలుఁగారు అ. క్రి (వెలుఁగు+ ఆరు) ప్రజ్వలించు

క ...వాసవపౌత్రుం, డారూఢ తేజుఁడై వెలుఁగా
రెను హుతవహ్ని క్రియ రణాంగణవేదిన్...
భార భీష్మ 2 176.

వెలుఁగు అ క్రి. 1. ప్రకాశించు.

చ ..శిఖాచయంబులన్, వెలిఁగెడి దానిఁగాంచి
రరవింద నిశానన లమ్మహోదధిన్ భార
ఆది 2 23

గీ గగనమున నుండి డిగ్గి సత్కార యుక్తి, వెలిఁగె
హిమపర్వతాంతర స్థలమునందు, నిర్మలంబైన
నిధిలోని నీడఁదోఁచు. విఁదుబింబంబులను బోలి
ఋషిగణంబు. హర 4. 52.

గీ వివిధ మాణిక్య దీపముల్ వెలుఁగుచుండ....
దశా 1 262

2 జ్వలించు, మండు

ఆ ...హవ్యవాహు తొంటియట్ల వెలుంగఁగ,
వలయు గురుఁడు మాచి యెలమిఁబొంద.
మార్క 7 57

3 ఒప్పు, శోభిల్లు.

చ అసదృశ శారమౌక్తిక సముంచిత నాయక
రత్నమై సముంజస రుచి పుంజమై తనకుచం
బుల మీఁద వెలుఁగు హారమున్, బిసరుహ
హస్త పుచ్చికొని పెట్టెఁ బ్రియంబునఁ జేరిపాతే
నమః, ప్రసవ శరాసనాయ యని పల్కుచు
భూపతి కంధరంబునన్. కేయూర. 4. 138.

గీ పుడమి తిలతఁడుల న్యాయమున వెలుంగ...
మనుచ 2. 7.

క. అని మఱియుఁ బెక్కుకోర్కులు, దనమది బై
కొనఁగ వెలఁది దరకోర్కుల నాఁ,గినయట్ల
యోర్చి చెలులం, గననీక వెలుంగుచుండెఁ
గన్నియ యంతన్ కవిక. 3. 84.

4 ప్రసిద్ధి కెక్కు.

ఆ . వీని వలనఁగులము వెలుఁగునఁటను నెద్ద,
జాహ్నవీసుతుండు సంతసిల్లి భార ఆది.
5. 15

సీ రాజరఁజన రీతి రసికతామహిమల సుమతియై
వెలుఁగంగ సుమతిగోరు...విక్ర 1. 167.

http://teluguthesis.com/index.php

5. ప్రతిఫలించు.

వ. చందమామ గుటికలు గ్రోలు మందయానల చెక్కుల వెలుంగు వలివెలుంగుం జూపి వసు. 4. 23

6 ఉద్రేకించు, విజృంభించు

వ. హింసా కర్మంబులు వర్జించి కామక్రోధ లోభ మోహ మద మాత్సర్యంబులు వెలుఁగనీయక యత్యంత విరక్తుండవై శాంతాకారంబునఁ బ్రవర్తింపుము. కుచేల 2 107

వి. 1 ప్రకాశము.

సీ. తన వెలుం గొగి నిరంజన దృష్టికినె లక్ష్యమై యుండునయ్యు నింతంత కాదు ... ఆము. 4. 200.

2 కిరణము.

క. అని యొడఁబడ బల్కుచుఁ దో,డ్కొని వచ్చినఁ గామ్యుఁ జేరి గురుకుచ దనపైఁ,గనకనఁ గన విడు వెలుఁగులఁ, గనికరమటి మందు చంద్రు గనికర మలుకన్. మనుచ. 3 35.

గీ. .వే వెలుంగుల దొరతోడు రేవెలుంగు. ఆము. 1 13.

మ. తలుకుం బ్రొద్దు వెలుంగు క్రొంబసిఁడి నిద్రాచో పుడుం గట్టియున్...చంద్రా. 1 40.

3. ఎండ.

తే నిడుద బ్రాశ్లాని బయల నెప్పుడుఁ దిరుగుచుఁ, బోసఁగ ముప్పొద్దు ముప్వేసములఁ జెలఁగుచు, వెలుఁగు లెల్లెడఁ గాచుచు వలరు నిర్ల, వేఁట కాఁడవ్వుడెంతయుఁ దేటమీఱ అచ్చ. రా అయో. 42

వెలుఁగుచే స. క్రి. (√వెలుఁగు ఇది తగులుచు వంటిది) వెలుఁగఁజేయు, ప్రకాశింపఁజేయు

సీ. విలసితాంతర్జ్యోతి వెలిఁగించి తనువెల్లఁగయ లోఁగాల్చి చిత్కళ వెలిఁగించి ... చెన్న. 3. 383.

వెలుఁగు(ల)దొర వి (వెలుఁగు+దొర.) సూర్యుఁడు.

క. వికసించు తమ్మినుండు మ,ధుకరావళి వెడలె వెలుఁగు దొరఁగనఁగాసా,ర కలావంతుఁడు ముసుగొం, చక్రమింగ వెడల్చి నిసుప సరిపెణ మవఁగన్ రా. వి 3 30.

వ వేలుపు సామియో వెలుగుల దొరయో జంట మోముల దంటయో యిట్లుంటగాక మానిసులీ తేజ బూనుదురే యనందగియె అచ్చ శా. 4 61.

వెలుఁగురా వి (వెలుఁగు+రా) సూర్యుఁడు

గీ. కాని మఱి యెందు నేనియుఁ గల్గనీక, నేల యులెను దద్దయు నేర్పుమీఱ, వెలుఁగురా వంగడపు పాల వెల్లినిండు, చలి వెలుంగైన యారాచజడల మెకము అచ్చ రా బాల. 47.

వెలుఁగుల యిక్క వి (వెలుఁగులు + ఇక్క) సూర్యుఁడు.

గీ. సుంల యాఁకటికూడు ప్రముచ్చులకుఁ గీడు, రిక్కలకు ఱేడు వెలుఁగుల యిక్కతోడు... కవిజ 3. 78

(వెలుఁగుల యిక్కతోడు=చంద్రుఁడు.)

వెలుఁగులఱేఁడు వి. (వెలుఁగులు + ఱేఁడు) సూర్యుఁడు

మత్తకోకిల మేరువాయన మానసోత్తర మే వెలుంగుల ఱేనికిం, దేరుగాను లాటలాడఁగ దిద్దెఁ బెద్ద తనానకున్ ... కవు 1. 114

వెలుఁగొందు అ. క్రి (వెలుఁగు + ఒందు)

1. ప్రకాశించు

చ. గరుడ పతాకతోడి రథకలవవ మొప్పఁగఁ జక్రమాదిగాఁ, బంగిన కైదువుల్ వితత బాహువులన్ వెలుఁగొంద దివ్యతా, స్ఫురితశరీరుఁడై సకల భూత భయంకర విక్రముండు పంకరుహదళేక్షణుం డడరెఁ గంపముఁ బొందఁగ సర్వసైన్యముల్. హరి. ఉ 2 21

క జలవసుధాంబర పవన, జ్వలనంబుల కంటెఁ దనజస్రంబు వెలిన్, వెలుఁగొందు నాత్మయుండఁగ... ఆము 3. 68.

గీ. తన యసంబెల్ల కడల, వెలుఁగ వెలుఁగొందు నారాచ వేల్పు ఱేఁడు నీలా. 1. 45.

2. జ్వరిల్లు, మండు.

చ. ..నలము గూఢ యత్నమున న ట్యోడకుం గొనివచ్చి దానిఁ జయ్యన వెలుఁగొందఁ జేయుటయు... శార విరా. 2. 355.

http://teluguthesis.com/index.php

తరళము కలుముల న్వెలుఁగొంది యచ్చటి
కాఁపుఁ బెద్దలు తద్దయున్. నీలా. 1. 88

వెలుక వి (వెలి²+ఉక స్వార్థమున) తెల్లన, ధవళ వర్ణము

చూ వెలుకఁబాఱు

వెలుకన విణ. (√వెలుక) తెల్లనిది, ధవళము

క అతని వదాన్యత్వము విన, మతిఁ బ్రియమగు
నేని వినుము మందారము సంతతమును సంతా
నముదా, నతనికి రాక వెలుకనై తల వాంచెన్
ద్వా 11 112

గీ అష్టమదముల ఝరీ పూరితాద్రు లనఁగ,
మీఱు దంతులఁ దనదు సజ్జామునకు, రావుగా
యను ఖ్యాతి నైరావతంబు, వెలుకనై యుండె
నప్పురిఁ దరమె పొగడ శ్రీరం మా 10 58

వి తెలుపు, ధవళవర్ణము

వెలుకఁబాఱు అ క్రి (వెలుక+పాఱు.)

1. తెల్లబడు

క. మును మాయ మ్రింగి దనుజేంద్రుని యురము
వగిల్చికొనుచు దుర్భరగతి వీఁపున వెడలి శక్తి
యొగసెను, విను వీథికి నుడుగణంబు వెలుకం
బాఱన్ భార ద్రో. 5 232.

క అలపొడుపు గట్టువగరున్, వెలువడు రాజునకు
బ్రోల వేళాసతి మెచ్చుల కుచ్చుఁబట్టి వైచిన,
వెలిపావడ యనఁగఁ దూర్పు వెలుకం బాఱెన్
కువల. 4. 15.

సీ. తమఁబాసి శశిదవ్వు చనిన నెవ్వగఁ బోలెఁ
దొలిదిక్కు జవరాలు వెలుకఁబాఱె .. మనుచ.
5. 40.

2. వెలవెలఁబోవు

సీ. ఉరుకీర్తి యగు మూర్తి యుదరంబులోఁ జాలు
నిలిచియుండుట మేను వెలుకఁబాఱె ... పి.
శకుం. 4 56.

చ. ఎరువుల సొమ్ము సత్యమగునే యని వెల్వెల
వయ్యె వహ్నినాఁ, బరిగళితద్యుతిన్ వెలుకఁ
బాఱె నిశాంత నిశాంత దీపముల్ ... వేం.
పంచ. 4. 278.

వెలుగు వి కంచె, పశువులు మున్నగునవి చొరకుండ చేనిచుట్టును కంపచే నేర్పఱిచిన యావరణము.

గీ వేయిచేతులిచ్చి వెట్టిఁజేసిన శూలి, బాణుఁ
జెఱుపఁ దలఁచి ఖండనంబు, గలుగఁ జేసెనింక
వెలుగుచే న్మేసినఁ, గాచువార లెందుఁగలరె
జగతి ఉ. హరి. 5.42

సీ చీమలు ప్రాలిద్వఁ జివికిన వెలుగుపట్టునఁబండి
యొండి క్రుంగిన గునుకుల . ఆము 6. 18.

(దీనిని శ. ర. నిర్బంధుకముగను, చి ని వలిందుక ముగను గ్రహించినవి. ఈ క్రింది ప్రయోగములు వలిందుకములు.)

వ వలుదెసలం బొడవుగా నమర్చిన బలితంపుములు
వెలుంగులం గరంబు జతనంబులై యొప్పు పెను
దొడ్లన్ హరి పూ 5, 142.

చ ఘటకుఁడు పంపఁగా నరిగి కంప వెలుంగు
తలంగఁ ద్రోచి యుద్భటగతి బుద్ధిసారుఁడటు
తారునఁగర్కరికా ఫలాళిఁ జూఁపుటయు...
శుక 2. 423

వెలుచే(ల్చె) వి సర్పము, పాము.

చ వెల్చల క్రియఁగానరాని గతు లన్మయిమైఁ
జెనఁచున్. మనుచ 3 62. (శ. ర పా.)
(..'చిల్వల క్రియ'—ముద్రి పా)

వెలుచు¹ = **వెల్చు**, **వెలలుచు** స. క్రి (√వెలి¹) త్రోలు

క నలి భగదత్తుఁడు గదువుల, వెలుచు పసుల
వానియట్ల పిలసద్గతి నబ్బలము నెగవ...భార
ద్రో. 1. 382.

చ గెలిచిన నేఁడువాఁడు రణకేళిఁ బురందరుఁ దద్గ
జేంద్రుమున్, వెలిచినవాఁడు దేవతల వెట్టికిఁ
బట్టినవాఁడు ధూర్జటిన్, విలిచిన వాఁడు భక్తి
మయ విత్తమునన్ ధరనేకవీరుఁడై, నిలిచిన
వాఁడు శౌర్యమున నీ జనకుండు భయం
బిదేటికిన్. ఉ. హరి 5. 88.

గీ మడుఁగులకు నల్లదార్చుచు నడుసుగలుగు,
కొలఁదిఁ బట్టంగ నగునని వెలిచి వెలిచి... శా
రా. ఆర 2. 51.

2. వెడలఁజేయు, స్రవింపఁజేయు.

చ. వెలిచిన కన్నునీరు జడి వెచ్చని చన్నుల మీఁది
వేఁడియుఁ దొలకరి ఘర్మతోయములతోఁగల
సెన్ ...ఉ. హరి. 5. 112.

http://teluguthesis.com/index.php

3. ఋజువుచేయు, స్థిరీకరించు

క. ఇంత గొనియె నీతండని, పంతముగాఁ దెలిపి
వాని పై వెలువక తా, గ్రంతలు దూఱడి
పెనపరి, యంతకు నిమ్మడి ధనంబు నరువఁగ
వలయున్. విజ్ఞా. 3 44

4. (నూలు) తోఁడు (శ. ర.)

వెలుచు²=వెలియు అ. క్రి వానకురిసి నిలుచు.
(చి. ని , బ్రౌ.)

మ. ఎడ వెల్లైవను లేక పెక్కు దినముల్ హేరా
ళమై వర్షముల్, జడిగాఁ బట్టి తటాలనంగ
వెలిచెన్ ... హర 2. 25.

క. జడిగొన్నవాన వేమం, దడిసితి నాలో నొకింత
దడవున కా నె,వ్వడి పడలె వడఁగె నుఱుముల్,
నిడిమించులు మానె వెలుఁగు నిలిచెన్ వెలిచెన్.
వేం. పంచ 3. 106.

సీ. ఆ దినములను వర్షాత్యయోచితముగా దళమైన
వానలు వెలుచుటంతఁ, దెల్ల వాఱిన యట్టి
తెలుఁగున వావేళ దనమేళనం బెల్ల జనులు
పొగడ ... ద్వా 7 83

వెలుడు అ. క్రి. వెలువడు, బయలువెడలు.

క. వెలి శుచియై మఱి తీర్థం,బులు సొచ్చుట మేలు
నియమములు దీర్చ తగన్, వెలుడినయెడ దేవా
ర్చన,ములు విప్రార్చనలవశ్యమును గృత్యం
బుల్ భార. అను. 5. 185.

వెలుతురు=వెల్తురు వి. (√వెలుఁగు) 1. ప్రకా
శము, వెలుఁగు.

పి వెలుతురీయక జాలు విరిదేవియల పోవ వదలక
కురియు పెన్నావగాఁగ ... యయా. 4. 4.

గీ. ... వెలయఁ బగలయ్యెఁ జీఁకటి వెలుతు
రయ్యె, నడవి యిల్లయ్యె మఖమెంత తొడరు
నొక్కొ. గంధ. 1. 144.

2. ఎండ.

క. వెలుతు రసలంటి యెండియు ... ఆము 4 182.

వెలుప(ల్వ)ల వి ఔ (వెలి¹+పల) బహిః ప్రదే
శము, బయలు.

క. ఈ పగిది మొసలి సలిలము, లోపలికిన్ దిగువఁ
దా వెలుపలికిఁ దిగువన్, బాపనిఁ గొంతదడవు
మే,నా పుత్రిక తిగిచి తిగిచి నాఁటిన పగలన్.
వరాహ 6 28

గీ ... ఇమ్మహాతీర్థములు వేద విశ్రుతములు,
వెలుపలను లోపలను నుండుఁ దలిరుబోఁడి
కాశీ. 2 117

సీ ఆ యింటి గృహిణి నాయకుఁడు భుజించిన
పసిఁడి పళ్లెరము వెల్పలికిఁ దెచ్చి, వెలచుచో...
పరమ. 4 188

విశ వెలియైనది, బాహ్యము

క ఈ తడు దా వెలుపలయై, యే తెఱఁగున నైన
వారి యేపడఁచిపరా,భూతులఁ జేయుదువని
ప్ర,ఖ్యాత జవహయాధిరూఢుఁడై పురివెడలెన్
కళా 8. 154

వెలుపలనుండు=బహిష్ఠయగు, ఋతుమతి యగు
(వ్యవ) ఆమె నిన్ననే వెలుపల నున్నది

వెలుప(ల్వ)లించు స క్రి (√వెలుపల) వెలిపఱుచు.
(శ ర.)

వెలుపించు స క్రి (√వెలుపు) వెలుపుచేయు, వెడలు
పించు

ఉ పెట్టను బట్టి ఱెక్క వెలుపించి కనంబడునట్టు
గాఁగ న,ట్టిట్టొక రెండు మాఱులు పయిన్
సురటింబలెఁ జేతఁ ద్రిప్పుచున్ ... పారంగ
1. 126.

వెలుపు¹ వి వెడలుపు, విస్తారము.

తరువోజ వెలడు నిట్టూర్పుల వెస నుచ్చలించు,
వెలుపునఁ గలుగు నెవ్వేఁగు చందోయి .... కు.
వం 5 588

సీ. చెలిరేఁగి వలరాచ వెలుపుల పెనుకతల్ విని
పించివప్పు డూకొనెడి దారి .. కువల. 5 35.
నవ్వురిఁ దరమె పొగడ. శ్రీరం మా. 10 58.

చ. పరిణత గంధశాలి వన పంక్తులు గంధవహోను
ధూత బం,ధురకణి శంఖలై వెలుపు దూకొనఁ
జాలు నిజాలవాల మం,దరవికచారుణోత్పల
పిశాన వవ ప్రమదాలి మాలికా, సురుచిర గీత
మాధురికిఁ జొక్కితలల్ గదలించెనో యనన్.
శ్రీరం. 4. 1014.

విశ. వెడలుపైనది, విస్తృతము.

http://teluguthesis.com/index.php

సీ. వెలిసె వానలు గడువు విడిచె నెండ, విరి విరినై కాసె వెలుపయ్యె దెసలు... ద్వి. భాగ. 2 82.

వెలుపు² వి. (√వెలుచు²) వానకురిసి నిలుచుట,(వాన) వెలియుట

వ. ఎడవెలుపు లేని పూదేనియ జడిం దోఁగియ సమకాల పర్జన్య కాలశంక మత్తిల్లి నృత్తంబు నేయు మత్తకేకి కేకల కోడు భుజంగ కుటుంబంబులును. కేయూర 4 50

వ. ఇవ్విధంబున నిరువదియొక్క వాసరంబులు వెలుపులేక పాము ద్రేలఁ గట్టినభంగి... గురిసి యిరువది రెండవ దివసంబున. హర 2. 63.

వెలుపుడు వి. నూలు తోడుట

గీ. తంతు నిస్సరణంబుగఁ దనరుచుండు వెలుపుడన.. ఆం. భా. 2. 286

వెలుమనూళ్లు వి. బ. తెలిక జాతిలో నొకభేదము
(ఈ జాతిలోని భేదాంతరములు వత్తిపాలు, నరియూళ్లు, కుముడాళ్లు, మట్టూళ్లు, పోవండ్లు, స్రావకులు, ఉంద్రూళ్లు, అనుమగొండ్లు, అడ్డనూళ్లు)

వెలుములు వి. బ. భూషణములు.

ఉ. ధీ నిరవద్య హృద్య నిరతిన్ హరితో భరితోత్సవంబులన్, బూను కడాని బొమ్మ కలుముల్ వెలుముల్ గల ముద్దుగుమ్మ సన్మౌని మనోవిహారిణి రమారమణీ మణి భూరిసూరి సన్మానముఁ గూర్చుఁగాత గరిమన్ నెఱి మంజుల మైన మత్కృతిన్ కృశకుం. పీఠి 1. 2.

గీ. చెవుల వెలుములు కులుబ్రాఁత చెవులబాగు, పడిగె ప్రోగులు మెలిగొన్న పచ్చడములు, తమర గుమిగూడి జాలరు లరుగుదెంచి, దలరు మొగములతోఁ ద్రాటి వలలు గొనుచు. వేం. పంచ. 1. 603.

వెలువడము వి. సస్యవిశేషము.

ద్వి. వెలువడం బులవోయి వెలఁగయ్యె వరగ.. విష్ణు పూ 8 .. (శ ర.)

బ. ధాన్యవిశేషము

సీ. మందిగంత్రలు వాగ మల్లెలు తీఁగెమల్లెలు కృష్ణనీలాలు వెలువడాలు... హంస 4 128.

వెలువడు అ. క్రి. (వెలి¹ + పడు) (వృత్తిని వర్ణవికారము.) 1. బయలుపడు, బయటికి వచ్చు

క. నలుఁదొల్లి యాక్రమించిన, కలి కర్కోటక విషంబు గ్రక్కుచు నొడలన్, వెలువడి నలువకు విహితాంజలియై తన్నెలుఁగఁ జెప్పఁజంచలుఁ డగుచున్ భార అర 2 178

క. విలసిల్లుచు నుండఁగ ముచ్చిలిపట్టి కుమారు నోరఁ జీర దుటిమి వెంగలులగు క్రూరులు గొందఱు, వెలువడఁ గొని పోయి యొక్క విపినములోనన్ భార ద్రో. 2 182.

ఆ. వేల్పుగట్టు గవుల వెలువడి వడదేఱఁ, జదలు వాఁక నీట జలకమాడి. పారి 4. 44.

2. వెడలు, బయలుదేరు.

క. నలుఁడును ధరణీ రాజ్యము, దలఁగఁగ సర్వంబు నపహృతంబైనఁ గడుం, దలరి దమయంతిఁ దోడ్కొని, వెలువడియె నశేష రాజ్య విభవచ్యుతుఁడై భార అర 2 64.

చ. అలఘు వినూత్నరత్న కనకాంచిత భూషణ దీప్తులొప్పఁగా, వెలువడె నున్మదద్విరద బృందము. విక్ర 4 81

గీ. తప్పదిది యని వారలు తమనివాస, మొరులెఱుఁగకుండ వెలువడి యరిగిరంత ... కళా. 6. 154

3. తొలఁగు, అపసరిల్లు

చ. ..మిత్రు నత్యుజ్జ్వల వసుఁ జేయ మిత్రవసు సంపదకైన ఘనావరోధమున్, వెలువడఁ జేయ నేర్తురు మణీ విపణీ తపనీయ రాశి పేశల రుచి కోటకోటి విలసద్ధ్వజ కోటఁ బురికిరాటకుల్. వసు. 1 88.

వెలువరించు = వెల్వరించు స. క్రి. (√వెలువడు)

1. వెడలఁగొట్టు, వెలువడఁజేయు.

ఆ. వృద్ధు కొడుకు పలుకు విని క్రూరుఁడై పాప, బుద్ధిఁ జేసి మిమ్ము భూతలంబు, వెలువరించి రాజ్య విభవంబుగొని యిప్డు, దలుక నెడిసి చిత్తుఁ డయ్యెనొక్కొ భార అర 1 208

వ. వానిం బట్టి కట్టింపు మొండెనెద్దు పట్టింపుము కున్న వరణ్యంబులు సొం... వెల...ించు హరి. పూ. 6. 1[illegible]7.

http://teluguthesis.com/index.php

2 బయలుదేఱఁదీయు

గీ. ...ప్రొద్దు వొడవక ముందర పురజనప్రియు
తముగాఁ బురి వెలువరించితిఁ గడంగి భార.
మౌ. 200

3. బయలు పఱుచు, వెలువడఁ జేయు

వ. ఒక్కింత సేపు పలుకు వెలువరింపఁ జాలకయూర
కుండి యెట్టకేల కెలుఁగు దెచ్చుకొని భార.
శల్య. 2 1.

సీ. కటవార్త పడలి యుఁతట దైత్యకాంతల కల
వరింతలు వి త వెలువరించె...సమీర. 3 76

4. పోఁగొట్టు, తొలఁగించు.

సీ. ...పరమ దైన్యమున కోర్చి కొలిచి మాత్స్యుని
పాలనున్న దుఃఖంబును ద్రోహులఁ గనుఁగొఁ
గొట్టి. వెలువరించెదనని తలఁచి కృష్ణుని నిశ్చ
యంబుఁగఁది ధర్మంబయగుటఁ దెలిసి...భార
శాం. 1 120.

వెలువఱుచు స. క్రి. (√ వెలువడు) వెలువరించు
(శ. ర)

వెలువెలుక వి. (వెలుక + వెలుక.) మిక్కిలి తెల్లన,
అధిక ధావళ్యము.
చూ. వెలు వెలుకఁ బాఱు

వెలువెలుకఁబాఱు = వెల్వెలుకఁబాఱు అ క్రి.
(వెలువెలుక + పాఱు) మిక్కిలి తెల్లనగు

క. వెలువెలుకఁ బాఱె దేహము, అలసత నడుపు
లను జెయ్యుఁబిందును దోఁచెన్, వెలివిరిసె నాభి
జఠరము, కలకంఠికిఁ బొడవు దోఁచికానఁగ
వచ్చెన్ రుక్మాం 1, 141.

వెల్కఁబాఱు = వెలుకఁబాఱు అ. క్రి తెల్లబడు.

గీ. అనిమిషుల దృష్టి మిఱుమిట్లుగొనఁగ భుజగ,
పతియుఁగూర్మంబు సంకట పడఁగఁ ధరణి,
కిరణములు వెల్కఁబాఱ దిక్కరులు బెదర,
నొప్పె నత్తొలికాఁకు మహోగ్రముగుచు భార.
శల్య 2 155

ద్వి. అమృతాన్న రుచిఁబోన వడఁగక వెలికి, గమ
నించెనవ దేహకళ వెల్కఁబాఱె రం. రా బా
18. పా. 24. పం (శ ర. పా.)

వెల్కిలు = వెలికిలు అ. క్రి. వీఁపు క్రిందగు.

ద్వి. హా తాత హా మామ యనుచు మోఁచేతు,లూఁ
తగా వెనుకకు నొఱఁగి వెల్కిలను, బడి పాఱు
కొని గుండె బలువిడినడిచి, పడె ... నవ 3.
217 పా 2 పం

వెల్గ = వెలఁగ వి. కపిత్థము (వృ వి)

చ. ఒక శుకియుందు నత్తరువు నొద్దన చిక్కని వెల్గ
మాని యం,దు . కేయూర. 4. 62.

సీ పులిచింత మోదుగు ములుమోదుగును వెల్గపుల్ల
వెలఁగ వెట్టి బిల్లచిల్ల...హంస. 4 11.

వెల్గు = వెలుఁగు అ. క్రి ప్రకాశించు

గీ అతి మహత్త్వంబుచే వెల్గు నట్టి శక్తి,నలరు...
ఆము. 5 82

దండకము ...మేత్తెల్వితో లోని వెల్గుం గనుం
గొంచు.... నీలా 2. 41.

వెల్గొందు = వెలుఁగొందు అ. క్రి. (వెల్గు + ఒందు.)
ప్రకాశించు.

మ సమ,న్వితమై యోగి మనోనురాగ పదమై
వెల్గొందు నీ దేహము.. భాగ 4. 181

వెల్గొడుగు వి (వెలి^{2} + గొడుగు.) శ్వేతచ్ఛత్రము

మ ధనువుం గేతువుఁ ద్రుంచి సారథిని రథ్య
వ్రాతముం గూల్చి యేఁ,పునఁ బాంచాల
తనూజు వెల్గొడుగు సొంపుం జిఁపిగావించి...
భార ద్రో 5. 180

వెల్చు = వెలుచు స క్రి. 1 తోలు.

చ వింటుని గోవులన్ మరల వెల్చి ముదంబున
నీదు తమ్ముని, న్బొరిగొనఁ బార్థుఁ డాఁకకెట
పోయితి నాఁడు...భార కర్ణ. 2 82

గీ దక్షునల్లుండ్రు మెడల సూత్రములు గట్టి,
యూపములు సూత్రములతోడ నుద్దిచేసి, దామె
నలు గూర్చి నడిపించెఁ దరతరంబ, వీరభద్రుండు
పశువుల వెల్చునట్లు. కాశీ 7. 88

ఉ అడ్డము వచ్చి వేల్పుపుత్త్రయాఁగెడు వన్నిన్నటు
లావరించి మా, యెడ్డెమ్ముల్ దెరల్చి వారి
యద్ధతి బాఁకిన గొల్ల వెల్చినన్, బొడ్డికిఁబాలు
నా పసులతో సరిగ్గా పురిఁబాని యాంధ్రునన్,
బిడ్డల వెంటఁబెట్టకొని భీకలి చేరితి ముర్వి
క్రిందటన్. ఉ. రా 2 221.

2. వెడలించు.

http://teluguthesis.com/index.php

ఉ. తోఁకఁ దోలి యడ్డపడి తీవ్రశరంబుల నబ్బలంబు దుర్వార రయంబు మాన్చి పశువర్గము నిద్దెస వెల్వరార్చుచున్. భార. విరా. 5. 88.

3. (నూలు) తోడు

సీ. నేఁతయు నింగియుఁ దాలములు వాయింప నేలఁ దెన్నుండిచే వెలవ. కు. సం. 8 135

వెత్తి = వెలితి వి. న్యూనత కొఱఁత

ఉ. దేవం సుప్రసాద శుభదృష్టి సుధా విరసంబు నాపయిన్, ఏ విరి వెల్లిగొల్పితి మనంబున కింకొక వెత్తిగల్గునే, దేవకులేశ యైనను మదీయ మనీష నితాంత భక్తి నే, ప్రోవల నెమ్మెయిం దొలఁగఁ ద్రొక్కక నిన్ను భజింపఁ జేయవే హరి. ఉ. 5 251.

గీ. అసుర విభుఁ జూచి మునినాథుఁ డాట విడిచి వెడలెనని వెత్తిరాకుండఁ బుడమి ఱేఁడు, తెలిసి గద గొన్న రిపుశక్తి దిగిచి వైచి, మఱియుఁ ఱఁగి క్రమ్మఱం దేటి యురక నిలిచె. కకు. 2 147.

వి. న్యూనము తక్కువైనది

గీ. కేవలము మంచి నడకైన గీసవెత్తి, రెండు జాములు నిటనూరకుండ నేల...భీమ. 3 46.

ఉ. తామసవృత్తి లేదు సతతంబును నుగ్రుఁడు గాఁడు పౌరుషం, బెమియు వెత్తిగాదు పారి పీఠి 8

వెత్తిసేయు స. క్రి. (వెత్తి+చేయు) తక్కువ పఱుచు

సీ. విక్రమాధిక తను వెత్తిసేయుటకు కాదు వాకొప్పిధిఁ గేరుఁ బార్వతీకుమారు ... చెన్న. పీఠి. 85

వెల్తురు = వెలుతురు వి. ప్రకాశము

సీ. చినుకు వెల్తురు మబ్బుచే వడ్డపాటింత వోకార్చు రేరాచ రేక యనఁగ ..రా. వి. 4. 118

వెల్పట్టు వి. (వెలి¹+పట్టు) పై భాగము, బయలు

ఉ. చుట్టి బిగించి పట్టి పురసూదన యీ గరళాగ్నిఁ గంధరా, ఘట్టమునందు నిల్పుమదిగాక దిగంబడ విచ్చితేని లో, బట్టున నున్న లోకముల భస్మము సేయు వెలార్చితేని వెల్పట్టున నున్న లోకముల భస్మము సేయు నిజంబు చెప్పితిన్. భీమ. 4. 68.

వెల్పు వి. తెల్లఁదనము.

చ. తమమను నీలవర్ణ పరిధానము వీడఁగఁ బూర్వశైల శృంగములను మున్నత స్తనయుగంబు దనరఁ జకోర బంధు వర్గము ముద మొందఁగా నిజముఖ ద్యుతి వెల్పుగ నిందు గర్భచిహ్నము లభిరామమయ్యె. కు. సం. 8 105

వెల్పెట్టు స. క్రి. (వెలి¹+పెట్టు) అవమానించు.

క. మనరాజు విదూషకుఁ గొని, మన మేఖల మోసపుచ్చె మనమిపుడా బ్యాపని మాటునేత యిది యొక, పనియే వెల్పెట్టవలదె పార్థివ తిలకున్ కేయూర. 4 165

వెల్మిడి = వెలిమిడి వి. 1. విభూతి.

సీ. కాళరాత్రి స్తనాగ్ర కృతావకాశమై యురము వెల్మిడి పూఁతయొప్పు వెనుప ... పాండు. 5 136.

2. బూడిద, భస్మము.

చ. విలయ కృశానుకీలముల వేఁడిమి తోఁడిమి మాలి వెల్మిడిన్, గలసిన భూతధాత్రి మనుచ. 2. 10.

చ....ఓకిలింతలు పొడసూపె వెల్మిడిఁదిరన్ మన సయ్యెఁ బయోజగంధికిన్ పి. శకుం. 3. 57.

వెల్ల విశే. (సం. వలక్షః) తెల్లనిది, ధవళము.

మ...అందఱు విహారాపేతులై డిగ్గి రయ్యము నా భూమికి వెండి వెల్లినుకపెల్లై యున్న మార్గంబునన్. హరి. పూ. 6 85.

(కర్మధారయంబున నిగాగమంబు వైకల్పికము).

(సముద్ర వర్ణనము)

సీ. రాజశేఖరుని గారాబంపుఁ బూఁబోఁట విపులా మహాదేవి వెల్లచేల...చిత్ర. భా. 5. 5.

వి. సున్నము.

ద్వి. మల్లెమొగ్గల వైవ మదనుని వేఁడి, వెల్లఁగాఁ జేసితి దెల్లంబుగాదె...బస. పు. 6. 276.

వెల్లఁకి వి. గడ్డ, దుంప.

(ఇది వేరు శబ్ద పూర్వకముగానే ప్రయోగములఁ గానవచ్చు చున్నది.)

ఉ. పాయక వేరు వెల్లఁకియుఁ బండులు నొండులు గూరగాయలుం. గోయుచు ... కు. సం. 6. 682.

http://teluguthesis.com/index.php

సీ. వేరు వెల్లఁకి కాయగూర బండని కోరకుద
రాగ్ని గాడ్పుచే నుజ్జగించు పాంథు 2. 28
ద్వి. వినుమాకు నతమును వేరు వెల్లంకి, దినియెడి
వానినే దేవర యంద్రు. .రం రా.యు 286.
పా 8. పం
చ. ఒసఁగిన నిక్కుమూరు లవియొల్లక పల్కరి
మాకుఁ గాయలుఁ, గసురులు వేళ్లు వెల్లఁకులుఁ
గాక సముజ్జ్వల భూషణంబులుం, బసిఁడియు
నేల...నిర్వ 10 123.

వెల్లఁదనము 1. తెల్లదనము, వెలవెలపాటు
ఉ. యామవతీకళత్రు మదయావసరంబున కంటెఁ
బాండిమ, (శ్రీ) మునుఁ దోఁచెఁ దూర్పుదెస
సిద్ధము కృష్ణుఁడు పారిజాతమున్, భామినికై
హరించునని పాయని సెవ్వగ నింద్రరాజ్య
ల,క్ష్మి ముఖమండలంబున వసించిన వెల్లదనంబు
కైవడిన్. పారి. 2. 88.
సీ. దైన్యంబు తలపోఁతఁ దలకొన్నఁ జెలువ కాన
నమున వెల్లఁదనంబు గదిరె ... భా విరా.
2 106
క. ఉల్లము గలఁగఁగ మొగమున, వెల్లదనం
బొలయఁ దాల్మి పిఁడిగఁ గడున్, దల్లడ
మందుచు. భా. రా అయో. 68.
సీ. తళుకుఁ జెక్కులు వెల్లఁదనము మెల్లనఁదాల్చెఁ
గవరాని కటమరల్ పెనుపు నొందె...చంద్రా.
1. 88
2. స్వచ్ఛత, నిర్మలత్వము.
ఉ. చల్లని సౌమ్యదృష్టియుఁ బ్రసాదము మాధు
రియున్ వివేకమున్, వెల్లఁదనంబు మౌగ్ధ్య
మును నిర్మలిసత్వముఁ జూడవచ్చెనన్ ...భీమ.
2 184.
చ. తిరముగ జైత్రయాత్ర ఛనుదెంచిన నిన్గని
యూకుభృత్తు వి,ర్ఘరములఁ బాద్యమిచ్చి రవి
సంజ్వలితార్కమణీ విభా పరం, పరల నివాళి
సేసి వనభవ్య శుకాది విహంగమోక్తివై, భరి
నుతిపలెవెడిన్ రజత కాంతుల వెల్లఁదనంబుఁ
జూపుచున్. ఉ రా. 3. 64.
3. దైన్యము.

క. తలగొఱిగి విడిచిపెట్టిన, దులుపుకొనుచు వెల్లఁ
దనము దుఃఖము సిగ్గున్, గలపఁగ బీరము
లావును, బోలిపోయి విదర్భరాజ పుత్రుఁడు
మరలెన్ పద్మ 10 34

వెల్లఁబాటు వి (వెల్ల+పాటు,) తెల్లనగుట.
ఆ. దళలు తుదకు వచ్చి తలలల్ల నల్లన, వణఁక
వణఁక నపుడు వార్ధకంబు, తేటపడు విభాతి
దీపంబులకు మేనఁ,బలితమనఁగ వెల్లఁబాటు
తోఁచె కవిక 4 196

వెల్లఁబాఱు అ క్రి. (వెల్ల+పాఱు) తెల్లపడు,
వెలవెలఁబోవు
మ. వడుమొయ్యెయ్యనఁ దోఁమయ్యెఁ దనరెన్
నాభీతలం బంగముల్, జడనొందెన్ బలిసెం
గుచద్వయము వెల్లంబాఱె మైదీఁగయు గ్గడువై
కోర్కులు మూఁగె వస్తువులపైఁ గన్గొనలం
దంద్ర యొ,క్కుడు దోఁచెం గమనీయ దౌహృద
పరిశోభం బునం బొత్తికిన్ హరి ఉ. 3 180.
శా. లేవే భోజనమేటికొల్ల విటు లేవే మేన బల్పొ
మ్ముల్లి, వేవిం బూనవు వెల్లఁబాఱె మొగ మేమీ
రాజుతో నల్గినా,వో వామాక్షిరో యంచు నర్మ
రస గర్భోక్తుల్ చెలుల్ పల్కఁగా, వేవిళ్లం
బొరలెన్ లతాంగి పతికిన్ వేడ్కల్ కొనల్
సాగఁగన్. సారంగ 1. 84.
ఆ. అంత విజయపాలుఁ డతిభీత చిత్తుఁడై, వెల్లఁ
బాఱు చెఱఁగి భల్లుకంబు...విక్ర 3 100

వెల్లగజము మి వి (వెల్ల+గజము.) ఐరావతము
సీ. శివికేంద్ర వజ్రముద్రిక దాలొరసె వెల్లగజము
సిందూరంపుఁ గటములందు...సమీర. 1. 67.

వెల్లగిసె వి (వెల్ల+అగిసె) ఒక విధమగు పైరు.
సీ. గోధుమ పెదనువ్వు కులునువ్వు తెలినువ్వు
కుసుమ వెల్లగిసేయు గోగు జనుము.. హంస
4 127.

వెల్లగుముడు వి. (వెల్ల+గుముడు) ఒక విధమైన
చెఱకు.
చూ. గుముడు

వెల్లగౌరు వి. (వెల్ల+గౌరు) ఐరావతము, తెల్లని
యేనుఁగు.
సీ. వింటి తెర్వరి మేటి వెల్లగౌరును నిక్కు చెవుల
సిలని నెక్కు చెలఁగు చెల్ల.. ఉ. రా 5. 108.

http://teluguthesis.com/index.php

గీ. విజయలక్ష్మీ సమేతుండై వెల్లగొండ, నెక్కి అమర విభుఁడు... దశా 2 443

వెల్లచేఱపు వి (వెల్ల + చఱపు) సన్నపుఁ బూఁత. (శ ర.)

వెల్లజిగిపుల్గు వి (వెల్ల + జిగి + పుల్గు) హంస, శ్వేతగరుత్తు.

మ అని ప్రార్థించు దివాటకోటిఁ గని యాహా యెంత కార్యంబు వచ్చె నిలింపాగ్రణి కంచు ధాత కరుణాన్వితాత్ముఁడై లేచి కొల్వున నున్నందఱుఁ గొల్వ వెల్లజిగిపుల్గుం దేజిపై నెక్కి గ్రక్కున లంకాపురి కేఁగెఁ జారణ ముఖుల్ గైవారముల్ సేయఁగన్ ఉ. రా. 5. 12.

వెల్లటేనుఁగు వి (వెల్ల + ఏనుగు వృత్తినివర్ణాగమము) ఐరావతము, తెల్లనియేనుఁగు.

గీ వెల్లటేనుగు నెక్కి రివెల్ల మెఱయు...వచ్చె నమరనాయకుఁగాంచి. దశా 2 18

వెల్లదీవి వి (వెల్ల + దీవి) శ్వేతద్వీపము.

గీ వెల్లదీవియుఁ బోని యవ్వీడు సొచ్చి ఆము 6 64.

వెల్లన వి తెలుపు, ధావళ్యము, వెలవెలఁబాటు, వివర్ణత.

చూ వెల్లనగు

వెల్లనగు అ. క్రి (వెల్లన + అగు) తెల్లనగు, తెల్లపడు, వెలవెలఁబోవు

సీ ..వేల్పురాయని తేజి వెల్లనయ్యె. ఉ రా 1. 68

క తల్లడపడి యరదముడిగి, విల్లును నమ్ములును విడిచి వెల్లనగుచు మేనెల్లఁ జెమరపఁగ నూర్పులు, పెల్లుగ నమ్మనుజపశువు పెలుచం బఱచెన్. భార అర 6 244.

గీ. వెల్లనై యున్న నత్తఱంగెల్ల నెఱిఁగి, రాచచిన్నెలు సడలించి రఘువు కొలపు, సామి వెలినార చీరలు జడలుదాల్చి, తపసి రూపూని యచటికిఁ దరలివచ్చె అచ్చ. రా అయో 58

(దీని ఆమ్రేడిత రూపము వెల్లవెల్లన)

వ .. వాహినులు చిక్కువడి చిందఱవందఱై మత చెడి సులామడియె యేపుదెగి యవురు సవురై యనువు దప్పియదవదయై యంతంత విచ్చి యరవరలై పాఱలేక పలపలనై వెఱఁగుపడి వెల్లవెల్లనై చిదుముడిపడి చెల్లాచెదరై బోడవడంగి ప్రోవున నొక్కండై పోవిడిచి ..ఉ హరి. 1. 148.

వెల్లమొదవు వి (వెల్ల + మొదవు) తెల్లనియావు, కామధేనువు

ఉ ..క్షీరోదధిఁ బోలు వెల్లమొదవొక్కటి గన్పడఁజూచి మొక్కుచున్ ఉ రా 3 388.

వెల్లయెలుక వి. (వెల్ల + ఎలుక) తెల్లయెలుక

గీ ఉడుము గఱిమిడి కొక్కుదందడియు వెల్లయెలుక కల్లెలుక తఱచును నేమి చెపప... మనుచ 4 25

వెల్లవారువము వి (వెల్ల + వారువము) ఉచ్చైశ్శ్రవము, వెలిమావు.

గీ ..బోడమె, వెల్లవారువమా పాలవెల్లియందు. దశా 2. 226

వెల్లవాఱు అ. క్రి (వెల్ల + పాఱు) వెల్లనగు, వెలవెలఁబోవు

క ఱిచ్చవడి వెల్లవాఱుచు, ముచ్చ ముడిఁగి మూర్ఛ తన్ను ముంచికొనంగా, వచ్చిన ధైర్యం బూఁతగ, నచ్చేడియ నిల్చుటప్పు డద్భుతమయ్యెన్ కేయూర. 4. 188.

వెల్లవేయు అ క్రి (వెల్ల + వేయు) (గోడలకు) సున్నము పూయు.

(వ్యవ) వారి క్రొత్తయింటికి వెల్ల వేసినారు.

వెల్లవోవు అ క్రి. (వెల్ల + పోవు) తెల్లపడు

ద్వి వెల్లవోవని పండు వెదురులు చూచి ద్వి. పరమ 2. 66 పా

వెల్లాటకత్తి(త్తె)య వి (వెల్లాటకము + కత్తియ.)

1 వేశ్య.

గీ మునుపు నే దని కొసఁగిన కనకపాత్ర, తెచ్చి తివి దేవదేవికిఁ దిరుగనిమ్ము, ఎందు వెల్లాటకత్తియ కిచ్చినట్టి, సొమ్ము మగుడంగఁ గొనుటయే సుగుడితనము. విప్ర. 5 78,

2 జార స్త్రీ

http://teluguthesis.com/index.php

గీ. నీ జనని పుణ్యజన వర్ణనీయ సాధ్వి, నీ జనకుఁ
డెన్న నభిమాన నియత ధనుఁడు, నీ నగరు
కోటులేఁగకు నిలువరాని, దయ్యు వెల్లాటకత్తెవి
కాఁటయరిది శుక 1. 316

వెల్లాటకము వి. (వెం+ఆటకము) ప్రసిద్ధి
గీ. సంభవించిరి గంధర్వజాతి ననినఁ, గలితనం జేల
వెల్లాటకంబు వేయ...భీమ 1. 88.
(శ. ర. పా 'పెన్నాటకము' ముద్రి పా.)

వెల్లాపుఁగత్తె వి. స్వైరిణి
శా...ఘనాళుల్ మింట వర్తిల్లఁగా, దూషించున్
తెలఁగున్ దళుక్కనఁ దటిత్తుల్ దోఁచినట్లెల్లె
వెల్లావున్ గత్తె చరింపుచున్ సురభి మల్లా.
మల్లభూ 2 84.

వెల్లి¹=**వెల్లిక** వి (త వెళ్లం.) 1. ప్రవాహము
క. అది యూరడిల్లఁ బలికిన, విని యాతఁడు సంత
సంబు వెల్లిం దేలెన్...భార. శాం. 1 282.
సీ కల్పాంతవేళ నేకటకంబు మునుఁగదు నింగితో
రాయు మున్నీటి వెల్లి .. కాశీ 3. 103.
క. అల్లారు బెల్లమై గలు, గల్లన నదియలు
మొరయఁగా వేడుక పెన్, వెల్లి మునిఁగించె
ధరణీ, వల్లభనందనుఁడు చూచువారల
చూడ్కుల్ రాజన. 2 5.
2 పరంపర.
క. కవిసినఁ గడంగి యేనుము, గవియించితి నంప
వెల్లిఁ గడుఁ గ్రూరత ... భార. ఉద్యో.
4. 342.
ఆ కడలి యాకసంబు పుడమియుఁ దఱుచుగ,
నంప వెల్లి పొడువఁ బొంపు మిఱి, యంధకుండు
గొండ యల్లుఁడుఁ దార్కొని, యడరువట్లు
వ్రేటులాడు నెడల. అచ్చ. రా. యు. 348

వెల్లిఁ గలిపిన చింతపండు=ప్రవాహములోఁ గలి
పిన చింతపండు; నిష్ఫలము.
గీ. మాటిమాటికిఁ జేసిన మందులెల్లఁ, జెల్లెఁబో
వెల్లిఁ గలిపిన చింతపండు, నీట వ్రాసిన వ్రాలు
నై నెరయ వఱదఁ, బోవు గాకేమి నెత్తురు
పుట్టనేల. కాశీ ?. 111.

వెల్లి² వి (క బెళ్ప త వెళ్లె.) తెలుపు, శుక్ల
వర్ణము.
వి॥ తెల్లనిది, ధవళము, శుక్లము.
చూ వెల్లిమెకము

వెల్లిఁజల్లు స క్రి. (వెల్లిన్¹ + చల్లు) చెఱుచు,
పాడుచేయు.
వ. తల్లిమాట యించుకంతయు విననొల్లక ప్రల్ల
దులై యెల్లధనంబు వెల్లిఁజల్లి బంధు జనంబులు
నిందింప నాతతాయులై చిత్త విభ్రాంతిం దిరు
గుచు. జాహ్నవి. 3. 12.

వెల్లిఁబోవు అ క్రి (వెల్లిన్ + పోవు) వ్యర్థమగు,
నిష్ఫలమగు.
సీ. పార్వతీపతిచేతఁ బడసిన దివ్యాస్త్ర భూరి
సంపద వెల్లిఁ బోయెనన్న...ఉ హరి. 4 300.
సీ. మూసక గుపిఎంచు మదన కోదండంబు నిష్ఠు
రతను దన్ను నేలఁ గలయ, నెప్పుడు జంకించు
హృజ్జాత శింజిని గారవంబునఁదన్ను గాలిఁబోవ,
నూరక విరఁబడు మారనారాచంబు దుండగం
బునఁ దన్ను ధూళిఁగలయ, పనిలేని పని మిట్టి
పడు మనోజపతాక, ప్రల్లదంబునఁ దన్ను వెల్లిఁ
బోవ. వరాహ. 4 . 21.
(ప్రవాహమునఁ బడిపోవునని యర్థాంతరము)

వెల్లిక=**వెల్లి**¹ వి ప్రవాహము.
శా ఆ జాబిల్లి వెలుంగు వెల్లికల దాయన్ లేక రా
కానిశా, రాజశ్రీ సఖమైన మోమునఁ జటా
గ్రం బొత్తి యెత్తి యా, రాజీవానన యేచ్చె
...వసు 4 52.

వెల్లికిలు అ క్రి. వీఁపుక్రిందగు.
మ. తరుణీరత్న మొకర్తు వెల్లికిల నీఁదన్ గుచ్చి
చన్ బిందియల్, గరమొప్పెన్ .. ఘటికా.
2 121.

వెల్లిగొను అ. క్రి (వెల్లి¹+కొను) 1 ప్రవహించు
ఉ. ఆ లలితస్మితాస్య అలికామల కోమల చంచ
లాల సాలోల విశాల సంస్ఫురిత లోచన దృష్టి
రస ప్రవాహము, దోలిన పర్వి వెల్లిగొని
యొక్కటఁ గ్రక్కున ముంచి ... కు సం.
5. 518.
మ ...వైరివీరుర ముగ్రోద్ధతిఁ జీరి నెత్తురులు
సర్వోర్వి నభోవిత్తతిన్, పరిణాహంబుల నెల్ల
వెల్లిగొనఁ బైపైఁ జల్లివ్రేవుం బొదుల్ గర
మాటోపముతో నతండు హరి నాకర్షించె హర్షిం
చుచున్. హరి. పూ 4. 37.

http://teluguthesis.com/index.php

శా. ఆమోదాంశ్రు ధరంబు వెల్లిగొన ... నైష. 5 137

2. వ్యాపించు, పచరించు.

గీ. శిరసు మకుటంబు సోఁకి చిత్తరువు గొలుప, గల్లముఁ గుండలద్యుతి వెల్లిగొనఁగఁ, గలికి తెలిసోఁగ కన్నులఁ గరుణ చిలుక, జనవరుని బ్రేమ గౌరి సాక్షాత్కరించె. కవిక 6 180

3. పరంపరగా వెడలు.

ఉ. తీఁగను ద్రోత ద్రోఁగుమను తెక్కలి పాములువోలె గౌరిచే, సింగిణి వింట వెల్లిగొను చిత్రశరంబులు నూతనోంచి ..పారి 5. 16

ఉ. వెల్లగు నమ్మహోరవము పేర్చి సరోజభవాండ భాండముల్, చిల్లులువోఁ బ్రచండ గతి సేన ధరాస్థలి యీనెనో యన, న్వెల్లి గొనంగ నేర్పఱచి నిర్భయతన్ నటించె .. తాళ చ. 2. 71

4. మునుఁగు, మగ్నమగు.

సీ. పుష్కలావర్త కాంభోధరంబుల వృష్టి విశ్వ ప్రపంచంబు వెల్లిగొనగ .శివరాత్రి 1 51.

5. అతిశయించు

క. తల్లియుఁ దండ్రియు బ్రమదము, వెల్లిగొనఁగఁ గౌఁగిలించి వేదీవనలి, నుల్లమలర .. హరి పూ 7. 68

వెల్లిగొలు(ల్పు)పు. స. క్రి (వెల్లిగొను)

1. ప్రవహింపఁజేయు.

గీ ఇట్లు శత్రుంతపునిఁ ద్రుంచి యివ్విధమున, నొక్కఁ డొక్కఁడ తలపడు టుడుపఁదలఁచి, వివిధ బాణపరంపర వెల్లిగొలిపె...భార విరా 5 78

ఉ. పూచిన యొక్కపోఁక నను బోదియఁజేరి విలోకనప్రభా, వీచికలం దదీయ వదనీ కలశాంబుధి వెల్లిగొల్పుచున్.. వసుచ 2 28.

2. పరంపరగా వెడలించు.

సీ. సాత్యకి యత్యుగ్ర శరముల విందానువిందుల వెసఁ బరి వితతతనులఁ, జేయంగ వతనిపై సాయకంతతులు వివిధాస్త్రజాలంబు వెల్లిగొలిపి, విలుద్రెవ్వ రథహయంబులు నొవ్వ సారథి దలఁగఁ బ్రస్ఫుటశక్తి కలవఁజూప ... హరి ఉ. 2 51.

శా.. .పౌలస్త్యుఁడున్, భల్లంబులఁ వడి వెల్లిగొల్పి సమర ప్రారంభవేల్లద్ధను, ర్వల్లీ జ్యాఘన నాదమేదుర నభోరంధ్రంబుగా .. భా. రా. యు 1480.

3. వ్యాపింపఁ జేయు

సీ. కొమరు వెన్నెల వెల్లిగొలుపు కట్టాణి మౌక్తికముల గంధమాలికలు వైచి ... వరాహ. 8 111.

వ మరాళంబులు .. రోదోంతరం బంతయు నెంతయుం గలయ మలయు తను యశంబుఁ దెలిదళుకుఁ జిలికి యది మంయకాంపుఁ గలయంపి చెలువ నలవరింప నందుఁ గుందనంపు రంగవల్లి కామతల్లికల యుల్లాసంబు వెల్లిగొలుపు గుఱుదఱ్ఱ కాంతి వల్లరులచేత నతిశయిల్లుచు. . ప్రభా 2. 105

అ క్రి ఆనందము సేయు.

గీ. ఉల్లమునకును జాడ్యకి వెల్లిగొలుపు, నా వరదు మోమునందు మనంబుఁ జేర్తు, ననుచు గీత రూపములుగా నాకు కవిత, మతుల రచియించి పాడుచు నతఁడు కొలిచె కళా 2 144.

వెల్లితల వి (వెల్లి¹+తల) ప్రవాహ పురోభాగము, ప్రవాహమునకు ముందఱి భాగము

గీ గ్రామ నికటంబు గాక దూరంబు గాక, చౌటి పొర గాక చిట్టూట చోటు గాక, వెల్లితలగాక క్రిఁ జెదల్ వేరుపురువు, రాఁచిపోటును లేని చారాటి నేల. విప్ర 2. 18

వెల్లిదొట్టు అ క్రి (వెల్లి¹+తొట్టు) అతిశయించు.

ఉ ఎవ్వరమాట నమ్మెఱుఁగ నీదు యథాకథిత స్వరూపమై, యెవ్వఁడ నౌట విన్నెఱుఁగ నీదను భావ్యతఁ దోఁచినయైనఁ దా, నెవ్వరి దాటఁ దన్నెఱుఁగ నీదు ధ్రువ బ వెల్లిదొట్టు నీ, ద్రెవ్వని మాయలో మునిఁగి తేలెడు మీలము గామె యీశ్వరా కవిక 6. 182

వెల్లిపొడుచు అ క్రి (వెల్లి+పొడుచు) 1. ప్రవహించు

సీ గంగ యాతని మఖాగారంబుపై] వెల్లివొడిచిననల్లి యద్భుత తపస్వి,యగు నమ్మహాత్ముఁ డయ్యమర తరంగిణిఁ గముఁగొని . హరి. పూ 8. 90.

http://teluguthesis.com/index.php

(సువర్ణముఖరి) వ ఖిల్ల వల్లభుల వల్లియులపై వెల్లివొడిచినం దల్లడపడ కాళ 1 142

2. ఉప్పొంగు.

వ. పొంగి చింతాసాగరంబు వేగిరంబ వెల్లివొడిచె ననన్ మనుచ 3 9.

వెల్లిమెకము వి (వెల్లి + మెకము) సింహము.

ఉ వచ్చి యిదేమి చెప్ప కిటు వచ్చితి వప్పుడు కాలు వోతుతోఁ, బొచ్చెపు బొల్లివెల్లి మెకముల్ దమ బెబ్బులిఁ గూడి గూడెముల్, సొచ్చితినంగ జెంచులోక చొప్పన నూర్గురు వోయిరన్న వాఁ, డచ్చెరువాటు సిగ్గు నొలయన్ వినుచుం దల త్రేల వైచినన్. కళా 4. 59.

వెల్లివడు అ క్రి (వెల్లి¹ + వడు) ప్రవాహమగు

శా .. కన్నీరు మున్నీరై వెల్లివడంగఁ గాలి కుసలో నింబాపుచున్ గూరిమిన్. వేం. పంచ. 1 256.

వెల్లివాఱు అ క్రి. (వెల్లి + పాఱు) ఎడతెగక ప్రవహించు, అతిశయించు.

గీ పాడి దప్పిరి నృపతులు బలసెఁ గొండె, మడఁగె దాలిమి మాత్సర్య మతిశయిల్లెఁ, జెల్లె దయ పాతకంబులు వెల్లివాఱె, గ్రమ్మె దుర్వ్యసంబులు దిమ్మరేఁగె వరాహ 7 31

క. సముదాత్త మీనసంచారముననఁ దొలంకుచును ముఖ సరస్సున లావణ్యము వెల్లివాఱఁ గ్రేవల, సమరించిన పిల్లకాలఁకుటంగన పీసుల్ కళా. 7. 128.

వెల్లివిరి విశే (√వెల్లి¹) వెల్లడియైనది, ప్రకటితము.

క అలతైల బిందువయి నా, మెలఁకువ వెల్లివిరియైన మేలగునే ని,ర్మల చరితుఁ డయిన వాఁడుం, దలుగఁడె ప్రాణముల కింత యపరాధమునన్ ఉ హరి 5 198. (వీరేశ.పా)

గీ. వెల్లి విరిగాఁగ భూజను తెల్ల నెఱుఁగ ... దశకు 6 82.

క ముల్లోకంబుల జనములు, రోళ్లన్ రోకండ్లఁ బాడ రోయక మఱియున్, వెల్లివిరి గాఁగఁ దిరిగిన, గొల్లకు నయగారి మెలఁతుకం గొని పోయెన్. వరాహ. 7 22.

వెల్లివిరియు అ క్రి (వెల్లి¹+విరియు) 1. ప్రవహించు

క. ... మదీయ మూర్ధము, వెంటంగా నభ్రగంగ వెల్లివిరియుటన్ హర 4. 57.

గీ పిడుగువడ్డ తెఱంగునఁ బుడమిఁ ద్రెళ్ళి, సొమ్మ గొని కొంతవడికి లోనుమ్మలికల, వెచ్చ నూర్చుచుఁ దెప్పిరి వెల్లివిరియ, వేఁడి కన్నీరు గొనగొళ్లఁ దోఁడుకొనుచు అచ్చ. రా. యు. 360.

2. ఉప్పొంగు.

గీ. పెరిఁగి పాండవాంబుధి వెల్లి విరిసినపుడు, విలువ విమ్మగు దీవిగా నిన్నుఁ దలఁచి...భార. భీష్మ 1 53. (ప్రవహించు అని శ. ర)

వ ... ఆనంద ప్రవాహంబుల్లంబున వెల్లివిరిసిన కతంబున .. కాశీ 1 100.

3. వ్యాపించు

సీ చనుకట్టు విపఁ జట్టును ఘన స్తనకాంతి జల్లించి యురముపై వెల్లివిరియ ... వైజ. 1 131.

చ ... అచ్చెరువుగఁ బోయి వెల్లివిరిసెం గపి వాహిని లంకచుట్టునున్. భా రా యు 495

వ జగదండ కర్పరంబునఁ గుంటువడి మగుడు వేగం బడరఁ బుడమికి డిగి నలుగడల వెల్లివిరిసి పెల్లగుచుం జాలుకొని యిద్దరులు నేరుపడునుద్ద విడి నేలబడి వెడలి ... చం. రా 3 25.

4. వెల్లడియగు, ప్రకటితమగు

ఆ. నీ కడింది లావు నే నెఱుంగనె వాలి, తోఁకఁ జుట్టి కడలిఁ ద్రోయుటయును, జెఱను బెట్టి వేయి చేతుల యొకిమీఁదు, విడుచుటయును జగము వెల్లివిరిసె అచ్చ రా. యు 500.

5. వృద్ధిపొందు, అతిశయించు

వ. ఇట్టి మాయావులున్న చోట సత్యంబు మూలఁ బడి కల్ల వెల్లివిరియుఁ బింగళకుండును మదోత్కటంబు వదువునఁగు మంత్రి మంత్రయంత్రంబుకం దగులు వాఁడుగాఁడె. వేం.పంచ.1 530

6. చెదరిపోవు

http://teluguthesis.com/index.php

వ . . జీవనంబులు విడిచి విమల జ్ఞానవశంబున ముక్తులగు పురుష రత్నంబుల చెన్నున నన్ను వదలి మిన్ను విడిచి వాయువశంబులై వెల్లి విరిసి చను మేఘంబులును . భాగ. 10. పూ 764

వెల్లివిరిసేయు స క్రి (వెల్లివిరి+చేయు.) ప్రకటించు.

క వనితల పురుషుల యెడఁ బుట్టిన యది వెల్లి విరిసేఁత డిమ్మరి తన మెట్టి నికృష్టుండైనను .. భార. శాం 6 208.

వ. కంఠగతప్రాణంబు లగుజంతువులకుం గాశికం రుండు గరుణా వశంవదుండై కర్ణోపకంఠంబుఁ జేరి యుపదేశించు తారక బ్రహ్మ మంత్రరాజంబు మాత్రవంబున విని యెఱుంగుటం జేసి మధు మదోల్లాసంబున నది వెల్లి విరిసేయుచున్న విరోయన విందిందిరంబులు మంద్ర స్వరంబున ఝుంకారంబు సేయు. కాశీ 2 44

గీ ప్రౌఢ గోపాంగనలు తమ ప్రాంతవలపు, వెల్లి విరిఁజేసి రిందిరావల్లభునకు ..జై.భా 3 76.

వెల్లివీఁగు అ క్రి (వెల్లి¹+వీఁగు.) అతిశయించు, మిక్కుటమగు.

ఉ. ఆ సమయంబునన్ మదనుఁ డగ్గలికం గళికా ముఖంబులై, భాసిలు తూపులన్ హృదయ పద్మము లక్ష్యము సేసి యేసినన్, గాపిలి కాకుండు తమకంబునఁ దన్ గనుసన్నచేసి యు, ల్లాసము వెల్లివీఁగ సఖులన్ నిలువన్నియమించి గ్రక్కునన్. కృ శకుం. 2 124.

వెల్లిసూపు అ క్రి (వెల్లి¹+చూపు.) ప్రవహించు.

క. హరిగిరి జల మనమున నత్యురురాగ రసంబు నిండి యుత్కటమై తత్పరి మీఁద వెల్లిసూపిన, పరుసునఁ గాశ్మీర వారి పొరలఁ గప్పెన్. కు సం. 9. 256

వెల్లుల్లి వి (వెల్ల+ఉల్లి.) తెల్ల ఉల్లిగడ్డ, లశునము.

సీ పగిలి బీటలువాఱి తగడెత్తెఁ గుబుసంబుతో రంపు వెల్లుల్లి తునుకలట్ల...భీమ 4. 130.

సీ ఉటజాంగణమునఁ గావునిచిరి తవుటతో వెల్లుల్లి పొగయిచ్చు వీతిహోత్రు పి. శకుం 4. 68.

వెల్లువ వి. 1. ప్రవాహము.

క...ఆతఁ డతని యరదము, మునుఁగంగాఁ జేసె బాణముల వెల్లువలన్.

క ఆ వెల్లువ శరజివ్వాలఁ, ద్రావి ధనంజయ మహాగ్ని దరికొని కవియం,గా వెగడొందెడు కురుబల, దావము శాంతనవుఁ డంబుదము క్రియఁగాచెన్ భార భీష్మ 2 44 45.

సీ అమృతంబు వెల్లువయని నిలింపాదులు మును కొని దోసిళ్ళ ముంచిక్రోల ... ఇట్టలంబుగ వెన్నెల నిట్ల నాడిచె విక్ర 6. 69.

చ. ఉడుగక తేరు చన్న డెస నూనిన చూడ్కులుఁ గన్గొలంకులన్, విడువక పాఱు నశ్రువుల వెల్లువ లూటఱట లేని యూర్పులున్...గలిగి కుందెడు జానకిఁగాంచి కూరిమిన్. ఉ. రా. 6 309

2. వాహిని, సేన.

చ అలఘుమతిన్ మహా వనచరావళి డెబ్బది రెండు వెల్లువల్, గొలువఁగ నేగి వారినిధిఁ గొండల చేతను గట్టి లంకపై, బలువిడిసేనతో విడిసి బాహుపరాక్రములైన దైత్యులంగల హాములోఁ గులక్షయముగా నొనరించె మహాను భావుఁడై. వి. పు 5. 325

ఉ. కొమ్మ మొకంపు వెల్లువలు గొల్వఁగ వేగిర మేఁగుదెంచి సంద్రమ్ము కడన్ దగన్విడిసి రావణు తమ్ముఁడు జేగవచ్చినన్, రమ్మని ... యయా. 3. 28

3 పరంపర

క. బడలు వడి యసురబలములు, పొడవడఁగెన్విభుని బాణముల వెల్లువలన్...కవిక 2. 207

సీ చెక్కుటద్దములందు జిగి వెల్లువలు చిందు రమణీయమణి కుండలములతోడ...మనుచ. 3 71.

4. బృందము, మంద

క. ఉల్లములు గలఁగి మొదవుల, వెల్లువలన్నియును లేచి విచ్చలవిడితో, జెల్లా చెదరై పాఱెను, బెల్లుగనంబే యటంచు బెబ్బులి గాలిన్. భాగ. 9. 36.

5. ఇటిక గోడల యింటిచూరు. (శ ర , వా.)

వెల్లువగట్టు=వెల్లువపెట్టు అ. క్రి. (వెల్లువ+కట్టు) 1. ధారారూపముగా స్రవించు.

http://teluguthesis.com/index.php

సీ. కలయ వెల్లువగట్టి జలజల ప్రవహించు శశి
కాంతకాంత నిర్ఝరము జలము ... మనుచ
5. 88.

ఉ ... చెక్కులన్, వెల్లువ గట్ట నశ్రువులు వెల్వెలం
బోవ మొగంబు .... దశా. 5. 128.

2. మడుంగు కట్టు

సీ. నీళ్ళు వెల్లువగట్ట నికటాగ్రహార ధరాసురుల్
నారికేళములు గొట్ట ... శుక. 3 438.

చ వికచ సరోజ మధ్యమున వెల్లువగట్టు మరంద
బృందముల్, ప్రకట వినోదకేళి నొక పంకజ
గంధి విదిల్చి ... భాను. 2 60

వెల్లువపెట్టు = వెల్లువకట్టు అ. క్రి. ధారారూపముగా స్రవించు

చ కనంగలిగె న్విలాసములు కమ్మని చక్కెర
లొలుకు పలుకులున్, వినంగలిగెన్ సుధారసము
వెల్లువపెట్టెడు మోవియాన నిం,పున నును జెక్కు
టద్దములు ముద్దుగొనన్ .. దశా. 2 308

వెల్లెకి వి వృక్షవిశేషము, ఒకానొక చెట్టు

వెల్లెడ్లు వి బ. (వెల్ల+ఎడ్లు) తెల్లని యాడుపశువులు. (మేకలు, గొఱ్ఱెలు, మొ ఈ యర్థము ప్రాచీన శాసనములందే కానవచ్చుచున్నది చూ. ఎద్దు)

చేబ్రోలు. శా...5 ... వెలనాంటి గొంకయ శ్రీ
మూలస్థాన మహాదేవరకు మాఘమాసమున
పున్నమయు సుక్రవారమున సోమగ్రహణ నిమి
త్తమున నఖణ్డవర్తిన్ దివియ యొక్కొంటికిం
బెట్టిన వెల్లెడ్ల యెంభదియు ఇనిమిత్తమునన
పీం శ్రీ కుమారస్వామి దేవరకు నఖణ్డవర్తిన్
దివియలు రెంటికిం బెట్టిన వెల్లెడ్లు నూఱును వీరం
జేకొని ... ద శా 9 109.

1 స్వస్తిశ్రీ శకవర్షంబులు 1073 ణ్డగు నేంటి
ఉత్తరాయణ సంక్రాన్తి నాండు తొంప్పి
చెఱువుల ప్రోలినాయకు కొడుకు మల్లినాయకు
ముదిపెలిచేతన్న 2 బోయుణ్డు తమతల్లి దండ్రు
లకు ధర్మువుగా కొట్యదొన త్రిభువన మల్ల
శ్రీ కేశవదేవరకు అఖణ్డ దీపమునకు బెట్టిన
వెల్లెడ్లు పంశ్ప్రయేను పెద్దనన్న బోయిని
కొడుకు పిన్ననన్న పీనింజేకొని ... ద. శా.
6, కొణిదెన. 636-(2.)

వెల్వ వి. సంఖ్యావిశేషము? ఒకానొక లెక్క?

చ. మలయ నగంబు నుండి పలుమాఱును రామునిం
జేరుకొంచు వెల్వలు దశసంఖ్య దన్నుం గొలు
వంగ రణోచిత ఘోరవాక్యముల్, పలువుమ
హార్భటంబుల దిశావలయంబులు దల్లడిల్లంగాం,
జెలంగుచు వచ్చినప్పుడు సుషేణుండు శాను
సుతుండు మెచ్చంగన్. సీతావి. 2 32.

వెల్వడము = వెలువడము వి సస్యవిశేషము

సీ బడంతి నివ్వంటి వెల్వడము కోర్కి ఫలించెనన
రాజభోగమే యతికయిల్లు . రసిక 1 48

వెల్వడు = వెలువడు అ క్రి. 1 (క) నిర్గమించు, బయలువడు, బయటపడు

సీ...అతిక్రమింప, కుండగం బోక యెల్లొడం గూడు
నిన్నాగభవన మెప్పాట వెల్వడంగం బోలు.
భార ఆది 1 114

సీ వారిపూరంబు వెల్వడి వచ్చి రుద్రుండు యజ్ఞ
కోలాహలం బాలకించి .. వరాహ 7 38

చ ఉవిద తదుక్తికంత చెవి యొగ్గక పోం బెనంగ
న్విభుండు కేల్దివిలిచి చుట్టు ని చుకయెడన్
భుజముల్ వలగొల్పి పొమ్మనన్, సువదన
వెల్వడం దిరుగ శ్రోణి భుజస్తన వేణికాధర,
శ్రవణ కపోలముల్ పతిని సారెకు సోంకుచుం
దేల్చె నింపులన్ ప్రభా 5 41

(చ.) బయటకు వచ్చు.

ఉ విప్రకులుండ వెల్వడుము వేగమ నీవును నీ
నిషాదియున్... భార. ఆది 2 63.

చ అనుపమ దివ్య శస్త్రధరులైన యమర్త్యుల
కాహవంబులో. మొనయక కాలకేయులు సము
ద్రముం జొచ్చి దివంబులెల్ల న వ్వనధి నడంగి
యుండి బలవంతులు వెల్వడి రాత్రు లెల్ల
భూజనులకు బాధపేయుచు భృశం
బుగ నుండిరి క్రూరచిత్తులై భార. అర 3 8.

చ. ఇలుకలనైన వెల్వడని యీలువుటాండ్రకుం
బాంపిక తైవై .. ఆము 5 70

2 బయలుదేఱు, వెడలు

మ .. వరవైతాళిక వందిబృంద జయ జీవస్థార
శబ్దంబులున్, వెరవై పేర్చి చెలంగ వెల్వడియె
సంప్రీతి న్నిజావాసమున్. హరి. ఉ. 4. 117.

http://teluguthesis.com/index.php

మ. కలుచ గోళిలంబు వెల్వడి యదః ఖడ్గాహిపై వచ్చుచో. నైష 5 157

సీ. విడుఁడని వీడు వెల్వడి వచ్చి ఖాండిక్యుఁ డావాహుఁ గనుఁగొని గౌరవమున... ఆము 3 60

3. గాంభీర్యము విడుచు

క బలవంతుఁడుఁ బగవాఁడును, ఖలుఁడనఁగాఁ జాలువాఁడుఁ గపటోక్తులఁ డాఁ, గలయఁగ వచ్చిన వెల్వడి, కలవికొనిర యేనిఁ గీడుగాకుండదిలన్. కేయూర. 3 7

వెల్వరించు=వెలువరించు, వెలువఱుచు స క్రి

1 వెలువడఁజేయు, బయలుపడఁజేయు

(ఒక శాసనమునందు శకటరేఫ యుక్తముగా గాన వచ్చుచున్నది)

ఉ. నిగ్రహమేది నన్ను ధరణీవరరూపము వెల్వరించు వాఁడు... భార. ఆది 3 160

గీ ఒక్కఁడడుగెత్తి గొరక వేయుమను డాఁచి, నట్టశిగి చెంకిగని వీఁకఁ బట్టుటయును, మృగయుల దఱుఁ బని వెల్వరించి నిశిత, కాండమునఁ జెండి రొక పెద్ద కాఱుపోతు మనుచ 4 49

2 బయలుదేఱఁజేయు

మ. ..వేశ్య నన్ను జెలువొందన్ బ్రీతిఁ గైసేసి యంత నిజావాసము వెల్వరించిన నరేంద్రా వచ్చి వేచిచ్చటన్ మార్క 8 181.

3. బయటికి బోఁజేయు వెడల నడచు

పంచచామరము ఇసీ యిసీ మొగంబు సూడ కిల్లు వెల్వరించినన్, వెపన్విసింగి పోవు సిగ్గు వీసమంత లేదు నీ, దెసం బవల్ ఘటించె దేర త్రిమ్మరి మటిట్లు వచ్చి పారె పారె నన్నుఁ గెర్లఁజేయ రాక పొమ్మికన్ విప్ర. 4 58

మధ్యాక్కర... గలతాన పతులను రాజు పట్టంబు గట్టిన పతియు నలియం బయ్యావిఱల వెల్వరించిన నశ్వమేధంబు ఫలంబు.. యుద్ధ బెజ శాస

వెల్వఱ(ఱు)చు=వెలువఱుచు స. క్రి. వెలువడఁజేయు, బయలుపఱుచు.

పి ...ఎన్ని నేర్పులనైనఁ బట్టదీగంటి వెల్వఱచుటకును, గీ. దతవు మల్లాడ మీకింకఁ దగదు... పరమ. 5. 23,

వెల్వెచ్చు=వెలిపుచ్చు స క్రి (వెలి+పుచ్చు) బయలుసేయు

ఉ వచ్చి తదీయ మందిరము వర్తనలెల్ల నెఱింగి యక్కటా, సచ్చరితంబు గల్గు పతి చాడ్పున ముద్దరికంబు చూపుచు, న్మ్రుచ్చిలి రాత్రులిం బఱభి మూఁడుజగంబులు మ్రింగుచుండె, వెల్వెచ్చక యున్న నా కొడుకు బోదఁ డెఱుంగునె దీని చెయ్దిముల్. కేయూర 3 223

వెల్వెల=వెలవెల

చూ వెల్వెలఁబాఱు.

వెల్వెలఁజేయు స క్రి (వెల్వెల+చేయు) వెల వెలఁ బోవఁజేయు, తెల్లఁబోవఁజేయు.

చ విఱిగినఁజూచి నివ్వెఱఁగు వెల్వెలఁజేయఁగ కుత్సుఁ డేటు నేమఱక యిదేమొకో కులిశ మంత్రము తప్పు గొడంగినాఁడనో ... కకు 5 130

వెల్వెలఁబాఱు అ. క్రి (వెల్వెల+పాఱు.) 1 వెలవెలఁ బోవు, వివర్ణమగు

సీ అని యుల్లసము దోఁప నాడు మాటలకు వెల్వెలఁ బాఱుచును దైత్యవిభు తనూజ, కలఁగి రహస్య భంగ భయంబుచేతఁ బ్రత్యుత్తరం బేమియుఁ దోఁపకునికి, నిట్టటు గ్రుక్కుచున్నట్టి లా గరసి . ప్రభా 5 83

సీ ప్రాలేయ కిరణ బింబంబు వెల్వెలఁబాఱ యస్తాచలంబుపై నత్తమిల్ల ... కాశీ. 1 122

మ . .మోము వెల్వెలఁ బాఱన్ దనుఁగన్న తండ్రి గనిపల్కెం బలుక్క దొట్రిల్లఁగన్. ఉ రా.1 101.

2 తెల్లపడు, వెల్లనగు.

ఉ ... ముచ్చట నూనెనల్ల చను ముక్కులు వెల్వెలఁబాఱు చెక్కులున్. ఉ. హరి 4 9.

మ ఇనుఁ డస్తాద్రికిఁ బోవఁ గొల్లగొని వేఁడే తేర నద్దీప్తిసం,జన సంబంధజ బాంధవంబున రతిశ్రాంతాంగనా నేత్రకో,ణ నికాయంబుల డాఁచి తద్ధవళిమన్ డాఁబూనెనో చొప్పు మా,ర్పననన్ వెల్వెలఁబాఱె దీపకళికా వ్రాతంబు శాతోదరి మనుచ 3. 56

సీ. అమృతంబు దొలఁకున ట్లమరంగ వెల్వెలఁ బాఱు ముఖేందు బింబంబు తోడ ... శశా, 3. 146.

http://teluguthesis.com/index.php

వెల్వెలఁబోవు అ. క్రి (వెల్వెల+పోవు) 1 వివర్ణమగు
చ కుల మపకీర్తిఁ జెంద జనకుండును వెల్వెలఁ
బోవ బాంధవావలి దలవంప.. ఉ రా 1.180
ఉ ... చెక్కులన్, వెల్లువ కట్ట నశ్రువులు వెల్వెలఁ
బోవ మొగంబు... దశా 5 128

2. తగ్గు, క్షీణించు.
సీ ... ఖండ విజ్ఞాన నక్షత్ర తతులు.
గీ. తెలివి వెల్వెలఁబోవ నిద్రమ్మ మవశ్య, కోర
తృష్ణావలంబు చల్లార నంత, వనితరముగ
హృదాకాశమున వెలుంగు, మండితా ఖండ
చిచ్చంద్ర మండలంబు సీతారా 1. 147.

వెల్వెలన వి (వెలన + వెలన) మిక్కిలి తెలుపు, అధిక ధావళ్యము
చూ: వెల్వెలనగు

వెల్వెలనగు అ. క్రి. (√వెల్వెలన) వెలవెలఁబోవు, తెల్లఁబోవు.
క కావున నీవును వగవక, భావమ్మున సంతసిల్లి
పనుపు కుమారిన్, నావుడు వెల్వెల నగుచున్,
చే వేరియు ముద్దుకూఁతు దినత తోడన్. చంద్రా
6. 55.
క త్రిదశుల కేమి చేటో యని దీనత వెల్వెల నౌ
పురిందిరా, సుదతి వివర్ణ భావ మనుచుం గన
వయ్యెడు నాదు చూడ్కికిన్...ఉ.రా 4. 262

వెల్వెలుకఁబాఱు అ క్రి (వెల్వెలుక + పాఱు,) మిక్కిలి వెల్లఁబాఱు, మిక్కిలి తెల్లపడు
సీ. విమతుల మోములు వెలవెలఁ బాఱంగ విమ
లాస్య మోము వెల్వెలుకబాఱె ... భాగ.10
పూ. 71.
సీ అలమి నెమ్మది మన్న యతివ లేనవ్వుచేఁ బలె
నాడతెల్ల వెల్వెలుకఁబాఱె...యయా 5 92

వెల్వెల్ల విశే (వెల్ల+వెల్ల.) మిగుల వివర్ణము
మ .. కురు భూనాయకుసేన ... సత్వరతన్
నల్లడఁ బాఱె నవ్విభుఁడు గర్వంబేది వెల్వెల్ల
గన్. భార కల్య. 1 302.
.. ఈ రాత్రి నీ, వింధ్యారణ్యమునందు
వర్తిలి తగన్ వెల్వెల్లగా వేగవన్. భా. రా.
రాల 261

వెల్వెల్లఁబాటు వి. (√వెల్వెల్ల.) మిక్కిలి వైవర్ణ్యము.
శా తాపంబుం బెడఁబాపి దుర్దమ విషాదంబుం
దిగం ద్రావి నిర్వ్యాపారత్వముఁ బోవఁద్రోచి
పగలుద్వాసించి వెల్వెల్లఁ బాఱే పెంతన్
మెలఁగంగ నీక మదిశం దెల్లందెగం బుచ్చఁగా,
నీ పెంపార్య జనంబు మెచ్చధృతి కున్మేషంబు
గావింపవే. నిర్వ 9 78

వెల్వొడుచు అ. క్రి (వెల్లి+పొడుచు) పొంగు.
సీ పదపల్లవంబునఁ బ్రకటిల్లు చదలేఱు కడలెత్తి
ధాత్రి వెల్వొడిచి పాఱ . కాశీ 5 112.

వెళలు=వెళ్లు అ క్రి వెడలు
సీ. దడదడ మన గుండె తాళి బొట్టదర గుబ్బలిపట్టి
పడుక యిల్వెళల దయ్యె ... కువల 2. 115

వెళుకు వి (సం విలాసః.) విలాసము
సీ చిత్తిరము కులుకు బెడఁగు వెళుకు గునుపు .
హొయ లనఁగ విలాస మొప్పచుండు. ఆం భా.
1. 139.

వెళువు=వెలుపు వి వెడలుపు.
సీ వెడఁద వెన్నుదుటిపై వెళురాకు వెళుపులోదిద్ది
తీర్చిన పట్టె తిరుమణియును . వై జ 2 186
సీ అల శేష్ఠ కిరవగు వెళుపు మొగంబును బోడ
కంత తలకాయ కుడితిగూనఁ, బోలెడు
బొజ్జయు .. చంద్ర వి 1. 90

వెళ్లఁగొట్టు స. క్రి (వెళ్ళన్+కొట్టు.) పోవునట్లు చేయు, విడిపించు
గీ పరధరాధిపు భార్యకుఁ బట్టినట్టి, ఘాతముల
వెళ్ళఁగొట్ట భూభుజుఁడు మెచ్చి దన పరి
ష్కార వస్త్రము ల్దనకొసంగి, యంపకము
సేయఁ దనయింటి కరుగుదెంచి హంస 3 104.

వెళ్ళఁగ్రక్కు స క్రి (వెళ్ళన్+క్రక్కు) వెడలఁ
గ్రక్కు, బయటికిఁ బ్రసరింపఁజేయు
సీ నుడిగాడ్పు తేరి నల్పుట్టుఁ జుట్టలు వెట్టఁ
గడిఁది మటలు వెళ్ళఁగ్రక్క నక్క ... ఉ.
రా 6 285

వెళ్లఁజల్లు స క్రి (వెళ్లన్+చల్లు) పాఱఁజల్లు
మ ... మణిప్రాప్తిక, న్నిన ముద్రంబులు వెళ్ళఁ
జల్లఁ దలచున్ మేఘానురూపంబుగన్ దశా
3. 172

వెళ్లఁదన్ను స. క్రి. (వెళ్ళన్+తన్ను) వెళ్లఁగొట్టు, తఱిమివేయు

http://teluguthesis.com/index.php

గీ ... వెడలించె రొప్పె, వీచెఁ దటి మెఱుఁ దోలెను
వెళ్ళఁదన్నె, ననఁగ నుచ్చాటనముఁ జేసె ననఁ
దగుభవ. ఆం భా 3 119

వెళ్ళఁబడు అ క్రి. (వెళ్లన్+పడు.) 1 (కష్టము నుండి) బయటపడు.

క బడలిక యెంతయు నేను, బడుగులు నేఁడెల్ల
వెళ్ళఁ బడుదుము దానిం, బొడగంటి వేని
నీకుం, గడుపుణ్యము చూపుమనినఁ గరుణా
పరతన్. వరాహ 12 35.

2. (పశ్వాదులు,) ప్రసవించు

(వ్యవ) నిన్నరాత్రి మా బఱ్ఱె వెళ్ళఁబడినది.

వెళ్ళఁబెట్టు స క్రి (వెళ్ళన్+పెట్టు) పైకి ప్రసరింపఁ జేయు.

సీ. వెళ్ళఁబెట్టునో పూర్ణ విధుకాంతి మొగమున
దిగఁజాఱునో పైఁడి తెలివి మేన నిరం. 4 91.

వెళ్లఁబొడుచు స క్రి (వెళ్లన్+పొడుచు.) ఈవల నుండి యావలకు దూసిపోవునట్లు పొడుచు

గీ ఒకఁడు కుంతానఁ బగవాని యురము గ్రుమ్మ,
వెంటనే యాతఁ డీఁటెచే వెళ్ళఁబొడువ, వెలసె
నిద్దఱు నిల్చిన నిలువు కదన, శాళికై కావ
డించిన కాను కనఁగ కువల 2 176.

వెళ్ళనాడు అ. క్రి (వెళ్ళన్+ఆడు) స్పష్టముగాఁ జెప్పు.

చూ వెళ్ళనాడించు.

వెళ్ళనాడించు స క్రి (√ వెళ్ళనాడు) స్పష్టముగాఁ బలికించు.

వ. తాను మాట పట్టు పుచ్చుకొని తన కార్య రహస్యంబుఁ దెలుపుటయుం దెలిపి యేను మీదాన నగుట మీచేత వెళ్ళనాడించుకొని మీ కుపకారం బెక్కించి విడుచుటకు వచ్చినదని చెప్పి ... ప్రభా. 4. 31.

వెళ్ళించు స. క్రి. (√వెళ్ళు) 1 వెడలఁజేయు, వెడలఁ గ్రక్కు.

మ. జనుఁ డజ్ఞానమునన్ భుజించిన జుగుప్సంబైన
యన్నంబు స,య్యున వెళ్ళించి పవిత్రుఁడైన
గతి ... భాగ. 4 92

2. పోఁజేయు, తీర్చుకొను

ద్వి ఇల్లు సేరిన మీఁద నీ పగ యెల్ల, వెళ్ళింప
కున్న నే విప్రుండ నటవె ... ద్వి హరిశ్చ ఉ.
990. సం.

వెళ్ళు=వెడలు, వెలలు అ క్రి. 1. బయలువెడలు

శా లావణ్యాంబులు నాభికూపమున వెళ్లందోడి
ముద్భుజవ, ద్భావ క్షేత్రమునందు వంచు ఘట
యంత్రంబో యనంగా జప,వ్యావృత్త స్ఫటి
కాక్షదామకము హస్తాబ్జంబునం దాల్చు వాణీ
వామేక్షణ నారసింహునికి సంధించున్ వచో
వైఖరుల్ వరాహ. 1 6.

ద్వి తివిరి పుట్టలువెల్లి తిరిగె సర్పములు ... ద్వి
హరిశ్చ. 1846.

ఉ .. ఒల్లిదపున్ వరాహాములు భద్రగజంబుల మీఁద
నాదికోఁ, జెల్లఁగ నెక్కువాని కొన వెంద్రుక
యొక్కటి రెమ్మ తీసినన్, జల్లున వెళ్ళఁబో
చమురు చిమ్మెన గ్రోవిని జిమ్మ కైవడిన్
సారంగ 1 71

2. బయలుదేరు.

చ సమధిక బాహు శౌర్యజిత చండవిరోధులు వెళ్లి
రున్నత,తమ . భాగ 10 ఉ 844

శా. కల్లెంబుల్ సవరింప కళ్వముల నెక్కంబూను
రాహుత్తులున్. బల్లెంబుల్ గొని యర్థభోజ
నము లజ్జన్ లేచు యోధాగ్రణుల్, కల్లన్
బల్కుచు నొంటిఁ బంచలనగళ్ళన్ వెళ్లు భూవల్ల
భుల్, బల్లింపం దలపోయు కూటమి దొరల్
జవ్వాడి చ్వాడకిన్ రా వి. 50 4.

మ కుయివెంటన్ వెళ్లు కూన్యోరు కూ,వ వితా
నంబన . ఆము. 2 48

3. పోవు

మ ఘనతాపంబు హరింప నోప మనుచుం గానీ
క్రియా ద్వేష మేఁచినఁ గానీ హృదయేశుఁ
జన్నులపయిం జిత్రింపఁగా నీతమున్, వనజా
క్షుల్ నిరసింపఁగాఁ జనుట హైన్యంబుం చు
మున్నున్న వెళ్లిన రీతిం బడుఁ బ్రేలి మౌక్తిక
మణుల్ మెట్టించి దూరఁబునన్ వరాహ.
4 35

చ. ఉరమున నేగుఁ గుండలి పయోధర ధారలు
నాను నెప్పుడున్, గిరులు కరుల్ రజో విహ్వృ
తికిం జను వెళ్లఁడు వేల కూర్మ శే,ఖరుఁ డిది
మేలు చాల జనకల్పిత సౌఖ్య మటంచు ధారుణీ,
తరుణి సిరంగరాయ వసుధావరుఁ జేరెఁ గుమార
మన్మథున్ వసు. 1 72

ఉ. విన్నన నేఁగు తామరల విందుకి లాతవు నీడ
లెప్పుడున్, వెన్నెల రాచతాలఁ గని వెళ్లక నీళ్ల
మునింగి యున్న వీ, మన్న లటంచుఁ జెంచెతలు
మాటికి నమ్ముల నేసి నాటమిన్, మిన్నక సిగ్గు
వన్ గదలి మెల్లనఁ బోవుదు రిండ్లపట్లకున్
యయా. 2 89

4 కడచు, అతిక్రమించు

ఉ. ఇంక శరీరవాయువు ఘనేశ్వరుఁ డైన విధంబు
చెప్పెదం, బంకరుహ ప్రసూతికిఁ బ్రపంచ విని
ర్మితి వేళ వెళ్లనా,తంకవిధాయి తీవ్ర సికతల్
వెదచల్లుచు నూర్పుగాడ్పు కూ,ల కష సప్త
సాగర జలంబులు తువ్వరఁగాఁగ రువ్వఁగన్,
వరాహ. 7 7.

సీ. పురుడు వెళ్లక మున్న పూతన విషదిగ్ధ కుచ
దుగ్ధముల నెల్లఁ గ్రోలి చంపె ... చిత్ర భా.
5. 172.

5 పుట్టు, మొలచు.

క మానిని యొఱుఁగవు గా కి,హృన్నాయకు వ్రతము
మాన్పఁగా నీతరమా, పసుఁగకు కొమ్ము వెళ్లిన,
నే కాఁటకు మగుడఁ ద్రోయ నెవ్వండోపున్.
రుక్మాం 5. 128

6. పైకి వచ్చు.

చ మొలక లొకింత గానఁబడి మోసులు మెల్లన
వెళ్లి పోగలై, నెలకొని వ్రేళ్లు గోళ్లను జనించి
చోకారములై మిటారి కెం,దలి రుకు కొమ్మ
కట్టి ... సారంగ. 3. 257.

చ.... ఆ యన్నతోదరి రాజుచేత నుం,డిన బెడి
దంపుఁ గాయల పిశెం బొరవెళ్ల జరిన దూసి
గొ,బ్బున మెడమీఁదఁ బెట్టుకొన... సారంగ.
2. 233

వెవ్వెఱలాడు అ. క్రి. వెవె యని యధిక్షేపించు

ద్వి. కన్ను లార్చుచుఁ జెవుల్ గత్తరించుచును.
వెవ్వెఱలాడుచు వెక్కిరించుచును .. పండితా.
పర్వ 571. పా

వెస వి (సం వాజః) వేగము.

వ. మనము వెసగలు కాలరులు వేగంబు వుచ్చి. భార.
ఉద్యో 1 37

ఉ వాయుజుఁడై వెసన్ బెకలి, వాయుగతింజని
కూలెసాలముల్. సమీర. 2. 58

చ. . ఎ,క్కుడు వెస రాహు మస్తకము గొన్న
సుదర్శన దేవుఁ గొల్చెదన్. అము. 1. 9.

క్రి. విశ క్రియ. శీఘ్రముగా, వేగముగా.

శా. వేమారు న్మలయానిలుం డడరి యా వీటం
బ్రసూనాన్వితా, రామంబుల్ వెసముట్టి
యుందలి యలివ్రాతంబుఁ బోఁబోపి ... విక్ర
1 86

ఉ ఆ దనుజాపహర్తయు భుజాగ్రశమముల్ వెసఁ
జాచి యంచితా, మోద వికాసవన్నయవ
ముగ్ధ సరోరుహ పంక్తిఁ బూజలు, త్యాదర లీలఁ
జేయునమరాధిపుఁ గౌగిటఁ జేర్చె . . పారి
3. 6.

మ పవనాశ్వంబు హరింపఁగా మును జటా పాళిం
జగత్ప్రాణ మూర్తి వరోధించి తదశ్వముం
గొనిపో నీరే ప్రొద్దు దాని న్మెడన్, దవులం
గట్టి ఖవీధి ద్రిప్పి వడి నాతం డబ్ధిఁ ద్రోయింప
వి,ని వెసన్ వచ్చెనో కాక రాకేటుల దీంద్రించు
న్మృగాంకంబునన్ చంద్రా. 5 87

వెసనము వి (సం. వ్యసనం). వ్యసనము, కామక్రోధాదుల వలన కలుగు దోషము

క. తన కంటికిఁ బ్రియమయ్యెడు, ఘను నొక్కని
వెంటవంటి కౌతుక మొప్పన్, మవనంటి కౌఁగి
లింపక, చన దింటికి దాని బల్వెసన మేమందున్.
హంస. 1. 218

గీ. కంతు మాయల నుమ్మెత్త కాయఁ దినిన, వెట్టి
తెఱఁగున వెసనంపు వెఱపువొడమి, చికిలి నెఱ
వన్నె కాండ్రకు సివము లెత్తి, వెసనిచరియించు
వీఁట నా హేమరేఖ. హంస. 1 220.

వెసలు వి. వఁటపాత్రము, పాత్రము.

క. వడ్డింపఁగ నెంగిలి దొడిఁ, బెద్ద వెసల వంటకంబు
పాయ విడఁ దగున్, వడ్డించు నతని సోఁకిన,
వడ్డింపక డించి వార్చి వడ్డింపఁ దగున్, విజ్ఞా.
1. 78.

http://teluguthesis.com/index.php

క వెస లలనామణి బంగరు, వెస లలి దోఁతలు డించి వినయము మదికిం, బొసఁగఁగఁ గంకణరవములు, బొసఁగఁగ నారసి రసాన్నములు వడ్డింపన్ 2 152

సీ. ... పాటించి యా గడపకు వెలపట, పాదిక్కఁ దవుడు నిప్పును బ్రత్తిగింజలు నిడి యడ్డముగఁ జిట్టు బడిసి వైచి, వేపరెమ్మల పీళ్లు వెసల లోపల నుంచి గాషలు పురిటింటఁ గట్టి చేసి ద్వా 3 45

సీ వెసలలో మూనాళ్ల వెన్నలుండఁగ నాఁడు కాఁచి డించిన నెయ్యిఁ గరఁగఁ బెట్టు...శుక 561.

సీ ఏమిరా శాఁజెడ్డకోమటి వెనకయ్య చేతికి వెసల యిచ్చిన విధమున, మమ్ము మీ మతముఁ గైకొమ్మని చెప్పెదు ప్రాణికి మీ మతం బర్హ మగునె, స్వర్గవైభవము విసర్జించి యెవ్వఁడు జన దూష్యమైన పైశాచ వృత్తి, నీవలెఁ దాల్చురా నిర్భాగ్య. ప్రబోధ 3.29.

సా. శాఁజెడ్డ కోమటి వెనకయ్య చేతికి వెసల యిచ్చు = తాను చెడి యితరునిఁ గూడఁ జెఱుచుట

వే

వే1 న వేయి, సహస్రము, అనేకము, పెక్కు.

సీ విష్ణు నామంబులు వేయును నిత్యంబు వినినఁ బఠించిన మనుజుఁ డిహము, బందు . భార అను. 5 326.

క. వేసేతుల నిడుపగు బాణాసనము గుణస్వనోగ్ర మగునట్లుగ నుల్లాసమునఁ ద్రిప్పుచు మ ... హరి పూ 4 88.

(బాణాసురుఁ డీశ్వరునితో.) శా. దేవా కయ్యము తోడి వేడుక మదిం దట్టాడు మర్త్యుండు వే, త్రోవం జేతుల తీఁట వుత్తునని కోరున్ దానవుం డైన నా,కీవే చేతులు చేసితీ కనిమి తిం కెట్లోర్తు(న్) ... హరి. 5. 21.

క .. పతిస్నేహము కామినులకు బలవం,తము పెఱనెయ్యములు వేయుఁ దత్సదృశములే. భార. ఆది. 8. 190.

క కలిగె నొక జాంబవతి వెన్నెలవడఁ బడె దేల వలపు నీతల వేగెన్, బలియకు వే సవతులుగల, వాలంతుల చే పాటువడక పోరాదనినన్ ఉ.హరి 3 115.

శా ... ఈ కంథచే, వేలకుల్ కనకంబు రాలు విద్రుపన్ విశ్వంభరా ధీశ్వరా విక్ర. 2. 7.

(దీని యామ్రేడితరూపము ('వేవేలు'.)

క ఏవేళఁ జూచి నందన, శ్రీవాకిటఁ బగటివేళ శివయోగివరుల్, వేవేల సంఖ్యలుండెదరు ... హర 2 38

వేవెలుంగులదొర. వి (వేయి + వెలుంగులు + దొర) సహస్రకిరణుఁడు, సూర్యుఁడు

సీ ...తే... వేవెలుంగులదొర తోడు రేవెలుంగు. ఆము. 1 19.

వే2 క్రి. విశ. (సం వేగః.) 1 వేగముగ, త్వరగా

ఉ వెండియు నేఁడు బాణములు వే తొడిధర్మజు నొవ్వనేయ .. భార భీష్మ 3 40.

ఉ. ఓర్పొక యింత లేని వికచోత్పల లోచన చిత్తవీథిఁ బల్లారవఁగ నీల నీరద శుభాంగుఁడు వే సమదెంచె ... పారి 1 112.

చ చతురతఁ జెప్పి యప్పుర మొసంగఁగ వేచని యాడి రమ్మనన్. ఉ. రా 2 284.

2. శీఘ్రముగా, వెంటనే

క ప్రముచ్చుల మూర్ఖత్వమునం, బచ్చి నరకవాసమునకుఁ జనిన తనయు నేఁ, దెచ్చెద మగుడఁగ వే నీ, కిచ్చెద నగపుడుగు మింక వేనియు నధిపా. భార. ద్రోణ 2 219.

క. ... ఈ యర్భకుపై, వే పడిన ఖలులు దహనుని, వైపున శలభములు పగిదిఁ బడిరి ధరిత్రిన్ భాగ 10 పూ. 462

మ .. పెలుచన్ గంటు పుటుక్కునం దునిసి వే పృథ్విం బడెం జాలె . ఆము 4. 8.

మ. ధర కెంధూళులు కృష్ణరాయల చమూధాటీ గతిన్ వింధ్య గహ్వరముల్ దూఱఁగఁ జూచి శారదచటఁ గాఁపై యుండుటం జాల నచ్చెరువై యెల్లని వింత చీకటులు వచ్చెంబో డరే యంచు వే,సారిదిం బాతురు వీర రుద్రగజరాట్పుద్ధాంత ముగ్ధాంగనల్ మను. 1. 39.

http://teluguthesis.com/index.php

వేంకటము సం. వి. అ. పుం. పర్వత విశేషము, శేషా
చల పర్వతము, తిరుమల

వేంకటాచలము సం. వి. అ. పుం. తిరుపతి కొండ
క. శ్రీ నయన కువల యుగళా, నూనతేజోద్యోతాస్మి
యుతస్మితోజ్జ్వల ముఖదై, త్యానీత సురశ్రీపు
వ, రా నయనక్రమణ వేంకటాచల రమణా.
ఆము 2 1

వేంకటేశుఁడు సం. వి. అ. పుం. 1 తిరుమలకుఁ బ్రభు
వగు విష్ణుని యర్చావతారము, వేంకటరమణ
మూర్తి.
సీ. ... గీ ఇల్లు విడనాడి శ్రీ వేంకటేశుఁడుండు,
పర్వతశ్రేష్ఠమున కధో భాగమునను, దనరు
చుండెడు కపిల తీర్థంబుచెంతఁ, జేరి స్నానంబు
చేసి తత్తరమునను వేం. మా 1. 169.
2. వేదాంత దేశికుఁడను విశిష్టాద్వైత మతప్రవర్త
కుని మఱియొక పేరు.
వ. ... మఱియు హయవదన పదారాధకుండై
వేంకటేశుం డను నింకొక్క మనిషి . ఆము.
6 66.

వేంకి=వేఁకి వి. జ్వరము
ద్వి. చిచ్చుకు వేంకియు సీతుకుఁ జలియు, వచ్చిన
తూర్పుంగ వచ్చునే యనఘ ... నవ 4 133
పొ 20 పం.

వేంచేపు వి. (దేవతలు, ప్రభువులు మొ. వారి) ప్రవే
శము.
సీ హరికి భూమికి నీళ కధికవ్యయము నూతనాంబరా
భరణంబు లర్పణములు, చేసి శృంగారముల్
చేసి హాటకరత్న దీధితు లొప్పెడి తిరుచయందు,
వేంచేపు చేయించి వివిధ మంగళవాద్యములు
భూనభోంతరఁబు నెసంగ . వేం మా 2 112
మ. ... దరాం చన్మురజానకాధి రవముల్
చెన్నొందఁ దిర్వీథులన్ క. వేంచేపుచేసి వేళ్యా,
పంచానన మధ్య లాడ బ్రాహ్మణవర్గం, బంచిత
వేదధ్వనితోఁ, జంచద్గతి నడువనిల్పి జనపతి
యంతన్ భార్గవ పురాణ. 5. 282

వేంచేయు=విజయంచేయు అ. క్రి. 1 (దేవతలు,
ప్రభువులు మొ వారు) వచ్చు
సీ. వింధ్య శాసినిగల వేంచేసి సీపుత్త్రి నేను సింహా
కృతి నెక్కఁజేని, గానిపోయి దాఁచితి...ననియె.
దశకు. 12. 25.
గీ ఆకసంబున వేంచేయు హరికి సిద్ధ,సాధ్య చారణ
గంధర్వ సంయమీంద్ర, వివిధ సంస్తుతుల్ చెవుల
పండువులు చేసె, జయజయా రావములతోడ
సకల దిశల. ఉ హరి 6 17.
క. వేంచేయుము నాయింటికిఁ, బంచ శరాకార
యనుచు . భాగ. 10 పూ 1278
2. (దేవతలు, ప్రభువులు మొ వారు) వెళ్ళు,
పోవు
మ నలునిం బంచి నగంబులం బరపుగా నా మీఁదఁ
గట్టించ వే, వెలయన్ సేతువు లంక కా తెరువు
నన్ వేంచేయవే ... రామా 7. 020.
గీ శివుఁడు మంథానగిరి తుంగ శృంగవీథిఁ, జెలువు
మీఱంగ స్వారి వేంచేయు నపుడు ... ఉ రా
1. 260
క జననాయకుఁ డంతట నతి, వినయతఁ దిరు
మాళిగలకు వేంచేసెద రో, యని కేల్మోగుచుచు
వైష్ణవ, జనులన్ వీడ్కొలిపి చనియె జలకంబు
లకున్. పరమ 3 51.
3 (దేవతలు, ప్రభువులు మొ॥ వారు) కూర్చుండు
గీ ఉరగ రిపు వాహనమున నెక్కొక్క వేళ,
వేడ్క వేంచేసి మెఱయుఁ దిర్వీథులందు, ...
విట్ఠలయ్య పాండు. 4 134.
4. (దేవతలు, ప్రభువులు మొ॥వారు) వసించు
సీ పీఠంబుపైఁ దీర్థ పెరుమాళ్లు వేంచేసి యున్న
వా రపచార మోసఁగిల్లు . విప్ర 3 77,
వ ఔద్దాలక ఋష్యాశ్రమంబున వేంచేసి యున్న
వాఁడు శేష. 4 ఆ. (శ. ర.)

వేంద్రపడు అ. క్రి. (వేంద్రము+పడు) కోపించు.
సీ తల్లికిఁ గలదైన దయలేదు నా మీఁదఁ దండ్రి
యెప్పుడు చూచి వేంద్రపడును ... హంస
3 150

వేంద్రము వి వేఁడిమి.
క జడనుం దాపము నిద్రయు, నిడువేంద్రము
తోడ నగయు నిట్టూర్పులు సం,దడిగొని వడి
గొని మదిలోఁ, జిడి ముడిపడి కన్నుఁ గవయుఁ
జిడిముడి వడగాన్. ఉ హరి 6 78
క. ... ఎటువలె, వే వచ్చితి రిటకు నెండ వేంద్రము
చూపన్. మత 2 28.

http://teluguthesis.com/index.php

విశ 1. అత్యుష్ణము, మిక్కిలి వేఁడిమియైనది

ద్వి. తండ్రి వాక్యములకై దారుణ శిఖల, వేండ్రమౌ నగ్నిలో విషధి లోనైనఁ, బడియెద విషమైన భక్షించువాఁడ ... రం రా. అయో. 96 పా 23 పం

సీ. తిలకింప ద్వాదశార్కుల కన్న వేండ్రమై జలజారి పండు వెన్నెలలు గాయ . దశా 3 44.

2 తీక్ష్ణము, వాఁడియైనది.

క ఉండ్రా యధాధమనీ, తండ్రింగని తాఁకుకొంటిఁ దగఁగాకున్నన్. వేండ్రం బగు కత్తి నిఁకన్, జీండ్రంబునఁ బట్టి నిన్ను ఛేదింతు సుమీ. అహల్యా 1 97.

3. పరుషము

క. వేండ్రముగఁ దిట్టుటయు జవ, రాండ్రెవ్వరు మున్నెఱుఁగని యంగద యొదవన్, గుండ్రాతి రూపుఁ గైకొని, తండ్రీ పెక్కేఁడు లిందుఁ దరలకయుంటిన్ అచ్చ రా బాల 148.

4. శౌర్యవంతము

శా. వాండ్రున్ వీండ్రును రాజులే యనుచు గర్వ ప్రౌఢితో యాదవుల్, వేండ్రంబైన బలంబుతో మథురకున్ వేవచ్చి . భాగ. 10 పూ 1522.

వేంపమ్రాను వి (వేము+మ్రాను.) ఒకానొక చెట్టు, నింబము.

వేఁకటి=వ్రేఁకటి వి గర్భము, చూలు.

మ. . కాంత యొక్కట సంతానమునొందుఁ అన్నఁగవ యాకంపింపఁగా నిండు వేఁకటి భారంబునఁ జేసి . కాశీ. 4 213

సీ. గొంతి మూఁడవపట్టి కోడలి నిండు వేఁకటిఁ గాచినట్టి చేకత్తివాఁడు ... రా వి 2 71

క. .. వేఁకటి యగు లంజపడుపు విడువని బ్రతుకుం, బ్రాఁకొన్న నూతి యుదకము, మేఁకల పాడియును రోఁత మేదిని సుమతీ. సు. శ. 10.

వేఁకఢము వి. ఉపద్రవము (శ ర)

వేఁకరి=ఏఁకరి వి (వ్రేఁ ము+అరి) కిరాతులలో నొక తెగకుఁ జెందినవాఁడు,

గీ. . కోయచెంచు [illegible] యేనాది యేఁకరి పట్ర యెఱుకు, వేఁక[illegible] యెసకరి యనఁదగ్భేదములుగఁ, బొల్పుమ . . ఆం భా 2. 289.

వేఁకి (క. బేగె త వెక్కై) వి. 1. జ్వరము

క. బలదేవు మేను సోఁకిన, వెలిమిడిచే వేఁకి పఱచి విటతాటముగా, నిలుగుటలో ములుగుటలో, నలమటలో నావులింత లంతంతకుఁగాన్ . హరి, 6. 77,

గీ . వేఁకి దలచూపె దాహ మావిర్భవించె. కాశీ. 3. 121.

సీ. విస్మృతియును నంధతయు వేఁకియు వణఁగ, నట్లు ప్రమాదజమైన యూరుజలకు రయముకఁ దగుఁ బ్రతిక్రియ లొనర్ప. మార్క. 8. 327

2. వేఁడిమి

తే రుచిర శశికాంత రచిత సరోవరంబు, నెలఁత సొచ్చిన మెయివేఁకి నీరులెల్ల, నింక వదనేందు రుచి శిలలెల్లఁ గరఁగి, నిండెఁ దోడ్తోనఁ గొల నతనుండు విసువ కు సం 5. 596.

క మలయానిలునకుఁ గదళీ, దళముల వీచిరొక వేఁకి దనుకఁగ నామై, నలమెదు మలయజ కర్దమ, మలఁదిరొకో యుడుకులేవ నమృతాంశుపయిన్ కు సం. 5. 640.

3 అగ్ని.

క. చక్కని ప్రకోష్ఠ పీడన, మిక్కిలి కనువేఁకి నుఱికె మినుమినుకు మనన్ . హర 8 74.

వేఁగఁబడు అ క్రి (వేఁగన్+పడు – స్వార్థమున.) వేఁగు, పరితాపము నొందు.

గీ నమ్మఁ దగదు మొదల నమ్మి తారాత్మ కార్యమున కొరులఁ బనిచి యందు వార, లరయ నేసిరేని యడియాల మెఱుఁగక, వేఁగఁబడుట యెల్ల వెఱ్ఱితనము కేయూర 3. 184.

వేఁగారు అ క్రి. (వేఁగు+ఆరు) భారమగు బరువగు.

ద్వి వేఁగారు గుబ్బల వ్రేఁకంబుతోడ, తేఁగాము దీవియ లివలివ లాడ . . ద్వి. పరమ. 2. 56. పా 11 పం.

వేఁగి[1] వి (సం వ్యాఘ్రః.) 1 పులి

సీ. వేఁగి సావ్యాళ మెసఁగు ఆం భా 2.82

2.=వేఁగీ దేశవిశేషము, ఆంధ్రదేశములో నంతర్భాగము.

సీ. అటసాగి జమ్మిలోయఁ బడి వేఁగి దహించె ... ఆము. 1. 36.

http://teluguthesis.com/index.php

వేఁగి² = వేఁగిస వి. పీతసాలము, ఒకజాతి మద్దిచెట్టు (వృ. వి.)

సీ. .. వేఁగి వేఁగిస యన వెలయుఁ బీతసాలాఖ్యగా అం. భా. 2. 47.

ఆ. ... వేఁగి వేము మొదలుగాఁ గల వ్రాఁకులఁ, గావనగుచు నొక్క కానవెలయు వేం. పంచ 4 542

సీ. . దేవదారు గుమ్మడుమోవి తపసియుఁ గుమ్మర పోల్కి గుగ్గిలమెట్టు పోల్కి వేఁగి హంస. 4. 11

వేఁగినాఁడు వి. (వేఁగి¹ + నాఁడు) వేఁగిదేశము.

క వెలనాఁడు వేఁగినాఁడును, బులుఁగుల నాఁడ్పాకనాఁడు పొత్తపినాఁడున్, గల మురికి నాఁడు రేనాఁడలయక గనుఁగొంటి నచటి యబలలఁ గంటిన్ హంస 1 63

వేఁగిస = వేఁగి² వి. పీతసాలము, ఒకానొక చెట్టు. (వృ. వి.)

వ ఇప్పుకప్పుర మద్ది గద్దగోరు గోరంట వెలమ యులిమిరి మూఁగ వేఁగిస మొదలుగఁ బెక్కు తెఱంగుల వ్రాఁకులు...పి శకుం 2 14

వేఁగు = వ్రేఁగు అ. క్రి. 1 (కాయధాన్యము మొ॥) తప్తమగు, భర్జితమగు.

(వ్యవ) కందులు సరిగా వేఁగక పప్పు బాగుగా లేదు.

2. తపించు, తాపము నొందు.

సీ తొల్లి దాక్షాయణితోఁ బాసి శంభుండు విరహ సంతాపాగ్ని వేఁగుచుండె.. కాశీ. 4 243.

3 పరితపించు, దుఃఖపడు.

ఉ.... విశాల నరేశ్వరుండు పుత్రోద్భవ కౌతుకానుభవ మొక్కటి లేమికి వేఁగి వాక్యసంపద్భుజగేంద్ర సన్నిభుల బ్రాహ్మణులం బిలిపించి వారి తోన్. వరాహ. 2. 90.

సీ ...అవయముఁ బ్రబి,

ఆ వె కోటిలేనినాదు కొమరుని కిప్పాటు, వలసె నకట యిది యవార్య మనుచు, వేఁగె వాని చావు విని యంత జిష్ణుండు, ఖండితారి పంక్తికంధరుండు. రాఘవ. 4. 143.

ద్వి రాముని సతి దశరథరాజు కోడ,లిమ్ముగ జనక మహీపాలుపుత్రి, వివిధ సంకటముల వేఁగుచున్నదియు. .రం. రా. అయో. 139. పా. 11. పం.

4 కాలము గడపు

చ. .బానలను గ్రమ్మనఁ గూలఁగఁ ద్రోచెమట్టులు, న్వాస నుఱుమాడె నేమిగతి వేఁగుదు నెక్కడఁ జొత్తుఁ జెప్పుమా. హరి పూ 5 214.

5 కాలు, దగ్ధమగు

ఉ ఏల మృగాక్షి నాకులుకు లేఁటికి నమ్మవు కూళి కొందరా, చూలి వివాహమైన యెడశోభన మంగళ వృత్తి నున్నచో, వేలుపు లెల్ల నంగజుఁడు వేఁగుటఁ జెప్పినఁ గామునిచ్చినా నీలగళాంకుఁ డీవిధము నిక్కమటంచు నభంబు మ్రోయఁగన్ వీర. 2 155

6 చచ్చు, నశించు.

ఆ బ రుణాత్మకుండు తారక దైత్యుండు వేఁగు ననుచుఁ జెప్పి వీడుకొలిపె వీర 2 70.

7. క్షీణించు.

సీ మానుషంబులు గ్రాఁగి మత్సరంబులు వేఁగి వెచ్చువారును మూఁక విచ్చువారు.. వరాహ 3 47

వి. భారము, బరువు

చ గొరగొర లాడుచుం బుడమి గ్రుచ్చుచు బల్వెర తోడ నోరగాఁ, బిరబిరఁ జూచుచుం గడుపు వేఁగున వంకర గాఁగఁ బోవుచున్ ... చెన్న. 2. 20

వేఁచిపోఁత వి (√వేఁచిపోయు) వేఁగించుట, తపింపఁజేయుట

క. వారలకు వ్యగ్రగణ్యుం, డై రవి సంవర్త సమయ హవ్యవహ శిఖా,దారుణ కరముల భువనము, లీరేడును వేఁచిపోఁత నెఱిఁగి సభయులై వరాహ. 6 103

వేఁచిపోయు స. క్రి (వేఁచు + పోయు) వేఁగఁజేయు, తపింపఁజేయు.

చూ వేఁచిపోఁత

వేఁచు స క్రి (√వేఁగు) 1. వేఁగఁజేయు, భర్జించు.

గీ. బిట్టుగాలిన పెనములఁ బెట్టవేఁప, మిట్టిపడి యుక్కిమూర్ఛిల్లునట్టివాఁ...ఉ. రా. 3. 323.

http://teluguthesis.com/index.php

సీ. ఒనరవేఁపఁగ నెండు నెనఁగ లెత్తఁగఁబోవు నూంకిఁ బొమ్మన్న మలుకుఁ జెందు .. శుక. 2. 208

2 తపింపఁ జేయు

ఉ. పూఁత పసిండి వంటి వలపుం బచరించు కులంబు నీతికిన్, లేఁతగదమ్మ యిత్తెఱఁగు లేమ సురాంగన లెల్లనిట్టినీ, చేఁతకు మెత్తురమ్మ దయ సేయక తిన్నని మేను వెన్నెలన్, వేఁతురటమ్మ యింత కనువేఁదురు నెల్లు నటమ్మ యింతికిన్ మనుచ 3 33

ఉ ...మున్ను వారి ను,ద్వేజక తీవ్రతేజమున వేఁచిన సాహసిగావ వేగ నం,భోజ విరోధి సేరెఁ బరభూధర కందర కోటరాంతమున్ వసు 6. 40

ఉ...దురంత నిరంతర తాప మెంతయున్, మెండయి సర్వ జంతువుల మేనులు వేఁచఁ దొడంగె నత్తరిన్ ఇందు. 3. 95

3. పరితపింపఁ జేయు.

మ. .ప్రాణసఖవై సాంపీ తుదన్ యుక్తమే, విరసంబైన వచః ప్రపంచనముచే వేఁపంగ నిందాక నిన్, సరసత్వంబునఁ బ్రౌఢవంచు మదిలోఁ జాలంగ నే నమ్మితిన్ ప్రభా. 3. 97

వేఁట వి (క. బేఁటె త, మ. వేట్టై.) 1 మృగయ, అడవిలో మృగ పక్షులను సంహరించుట (ఇది మృగముల వేఁట, పదువేఁగ, గంటవేఁట తెరవేఁట సివంగి వేఁట మొదలగు పలు విధములు గలది)

చూ గంటవేఁట, పక్షులఁవేఁట రెండు విధములు- పాదివేఁట, విడివేఁట

ఉ. వేఁటకి నొప్పుఁగాక రజనీచరు వీ డెటులైన నెల్లిపో, దాఁటు కవాటముల్ విఱుఁగఁ దాఁచుచుఁ జేతుల తీఁటవోవ మై,తీఁటలు వుచ్చి రక్కసులఁ దీర్చుట రాముఁడొనర్చు నున్న పె, వ్వేఁటకు రావణాది మృగ బృందముఁ దార్చు టటంచు నార్చిరన్ భా రా యు. 455

గీ. . లగుడు సాళ్వంబు డేగలోమగను గద్దు, వేఁట పులుఁగుల విడిచిన వింటికెగసి. యయా. 2 23.

తే వెలఁది జూదంబు పానంబు వేఁటపలుకు, ప్రల్లదంబును దండంబుఁ బరుసఁదనము, సొమ్ము నిష్ప్రయోజనముగ వమ్ము సేత,యనెడు సప్త వ్యసనములఁ జనదు తగుల భార. ఉద్యో 2 44

2 మేఁకపోతు, దేవతకు బలి యిచ్చుటకై యేర్పఱుపఁబడిన మేఁకపోతు.

గీ శశము పిశితంబు పక్షి మాంసంబు పంది, యామిషము వేఁట పలలంబు నధికమైన, తృప్తి యొనరించు నొగిఁ బితృదేవతలకు, నెలమి నాలుగు నేను నాఱేడు నెలల. మార్కం. 3. 200

ఉ ...ఈ, వెక్కసి చెంచుసింగముల వేఁటుల వేఁటల బిలఁ ద్రుంచుచున్ చంద్రా. 2 50

మ. కొలిచెం గాటమ రాజులన్ పతులు చేకూర్చెన్ మహావీర్లకున్, బోలమున్ రాజుల నెంత శక్తి పరతం బూజించె నాగంగకున్, వెలయన్ వేఁటలు బోనమున్ సిడులు గావించెన్ సుతోత్పత్తికై, చెలి యాలాగున నల్ప దైవము కృపన్ సిద్ధించెఁ దద్వాంఛయున్. హంస.291.

3 తగరు పొట్టేలు.

గీ. వేఁట యన మేష మృగయలు వెలయుచుండు ..., ఆం. భా. 3. 58

వేఁటకరి వి (√వేఁట) వేఁటకాఁడు

క . అధిపులై పట్టిరి తె,ఝ్ఖులి మహిమ మెఱుఁగుఁ గిటిఁ,డెలు మొదలగు వానిఁగొన్నిఁటిని వేఁటకరుల్ మనుచ 4. 50

వేఁటకాఁడు వి. (వేఁట+కాఁడు) మృగయుఁడు, వేఁటాడువాఁడు.

బ వేఁటకాఁలు, వేఁటకాండ్రు, వేఁటకాండ్రురు.

ఆ వె నల్లగ్రోల నిచ్చి మెల్లనె చివ్వంగి, నోరి జింకఁ దివియు నేరుపొదవు, వేఁటకాఁడు నోలె ... ఆము. 4 198

ఆ వేఁటకాఁలు ముట్టి వెనుకొనఁగా శ్వేత, వగము చటికిఁ దారు నమిలి వోలె ...

వ. అప్పు డనిలసుతుని వేఁటకాఁలులు మాంస భారంబులతోడఁ బరిశ్రాంతులై .. భార శల్య 2. 36.

http://teluguthesis.com/index.php

ఆ. దాని వాడ వారు తవిలి చంపించిరి. కుక్క నంతఁ గని కుక్క వేఁట, కాండ్రు రందఱేఁగి కత సవిస్తారంబు నృపతితోడఁ జెప్ప నృపతి యలిగె. కేయూ. 114

విశ. సంహారకుఁడు, వధింపఁ జేయువాఁడు

తే. నిదుర త్రాళ్ళని బయల నెప్పుడుఁ దిరుగుచుఁ, బొసఁగ ముప్పొద్దు ముద్వేషములఁ జెలఁగుచు, వెలుఁగు లెల్లెడఁ గాంచుచు నలరు నిర్ల వేఁటకాఁ డప్పుడెంతయుఁ దేటమీఱె. అచ్చ రా అయో. 42

లోకోక్తి - వేఁటకాఁడు మెత్త నగునపుడు లేఁడి మూఁడు కాళ్ళను నడుచుట.

అధికారి యసమర్థుఁడైన సేవకులు స్వేచ్ఛగాఁ బ్రవర్తింతురనుట.

తే. పౌరుషంబున దురకలఁ బాఱఁదఱుము, వేఁటకాఁడిల మెత్తనౌ వేళ లేడి, మూఁడు కాళ్ళను నడుచు నిర్మూలితాంహ .. సిం వార శ 9

వేఁటకుక్క వి. (వేఁట + కుక్క) వేఁటాడుటయందు నేర్పుగల కుక్క, విశ్వకద్రువు (శ ర., బ్రౌ.)

వేఁటగిరి వి. (√ వేఁట) వేఁటాడి జీవించెడి బోయ, వ్యాధుఁడు.

క. ... వేఁటగిరుల్ వేఁటకరుల్, వేఁటమరుల్ దొరకు విడివడి యంతన్. రా. వి 3 57 (శ. ర. పా)

(వేటసిరు త్రీటకిరుల్, వేఁటమరుల్ దొరకుఁ గొలువ నిడివడి యంతన్ ముద్రి పా.

వేఁటచాళ్లు వి ఒక దినుసు వస్త్రములు

సీ. సంపంగి కావులు చందురు కావులు వెలిపట్టు జీబులు వేఁటచాళ్ళు .. ప్రబంధ 272

వ. వరకంచులును బొమ్మంచులును ముయ్యంచులును వేఁటచాళ్ళును తిందు వన్నెలును సుర వన్నెలును ... ద్వి. 3. 206

వేఁటపట్టు వి. (వేఁట + పట్టు.) మృగయాస్థానము, వేఁటాడుచోటు.

చ. తలఁపులఁ దిట్ట భావముల తావక మావల పుట్టినిల్లు గోర్కుల నెలవీడు వల్వగల కూట మవస్థల జన్మదేశ ము,మ్మలికల వెంటవేదవలమందు మనోభవు వేఁటపట్టుమూర్ఛల సహావాసమన్విరహ సంతతతాపము వొందెఁ బార్వతిన్ కు. సం. 5 584

వేఁటపల్లె వి. (వేఁట + పల్లె) బోయగూడెము, పక్కణము

సీ వింధ్యాద్రి నడుమ నిర్వింధ్యాతటంబునఁ గానలో నొక్క పక్కణము గలదు, పింగాక్షుఁ డనియెడు పేరివాఁడా వేఁట పల్లె యేలెడు భిల్ల పరివృఢుండు . కాశీ, 4 60

వేఁటపిట్ట వి (వేఁట + పిట్ట) దీమపు పిట్ట,పక్షులను పట్టుకొనుటకై వేఁటగానిచేఁ బెంపబడు పక్షి. (శ ర.)

వేఁటమ్ము వి (వేఁట + అమ్ము) వేఁటకుఁ బనికివచ్చు బాణము

సీ కంగు కఁగునవేలఁ గైదప్పుగాఁ బడువేఁటమ్ము లేఱక దాఁటిదాఁటి . మనుచ 4 103

వేఁటయిఱ్ఱి వి. (వేఁట + ఇఱ్ఱి.) ఇఱ్ఱులను వేఁటాడుటకై పెంచఁబడిన యిఱ్ఱి. (లేడి)

గీ కొమ్ముటురులుఁ గాలి గుండులు చిలువోర, లఱుత గవ్వదండ లలఁతిగంట, లమరసారెఁ బెదవు లల్లార్చి గురగుర, మనుచు వేఁట యిఱ్ఱి లరుగుదెంచె. చంద్ర, 2 22.

వేఁటరి వి (వేఁట + అరి^{3}) వేఁటకాఁడు.

చ నృపాల నందనుం, డలరుచు వేఁటకై చనరయంబున వేఁటరు లెల్ల వత్తరిన్. ఇందు. 2 57

ఉ. ఆతమగంబుపై నరవరాగ్రణి సమ్ముఖవర్తి మానవ, వ్రాతముతోడ నెక్కి విడు వాలిక తూఁపులు చాపతండమున్, జేతులఁ బూని వేఁటరులఁ జీరి మృగంబులఁ జోపఁబంపి ని,ర్భీతకిరాతులన్ వలల ద్రేవల గొందఱనిల్పెఁ జాలుఁగన్. చిత్రభా 3. 137.

వేఁటలాడు = వేఁటాడు స. క్రి (వేఁటలు + ఆడు)

1 వధించు, చంపు

ఉ ఓ వరవర్య రాముఁ డసురోత్కరమున్ మును వేఁటలాడుచుం, దా నచటన్ వసించుటశ్రుతం బగు రామ వియత్పురంబనన్ ... పరమ 6 74.

2. వేయు, (బాణములను) ప్రయోగించు.

http://teluguthesis.com/index.php

తే. అనుదినంబును రాజన నుమలమీఁద, వేఁటలాడుచు నున్నాఁడు విషమశరుఁడు నైష. 3 26

వేఁటలుపట్టు స క్రి (√ వేఁట) మేఁకపోతులు పొట్టేళ్లు మొదలగు వానిని బలియిచ్చు

తే గీ తల్లిదండ్రులు దాము నద్వైతమునకుఁ, బ్రణతు లొనరించి వేఁటలుపట్టి పిదపఁ, బక్కణము లోని శబర దంపతులతోడ, నన్నపానాదు లొనరించు నవసరమున కాళ 3 40

వేఁటాడు స. క్రి (వేఁట+ఆడు.) 1 అడవియందు వలలు దీములు మొదలగువాని నొగ్గి మృగములను పక్షులను వధించు

వ పొలంబునన్ బులుఁగున్ జోపుచు డేగ వేఁటకాండ్రు వేఱుపడి వేఁటాడన్ దొడంగి రందు మనుచ 4 55.

2. వధించు, సంహరించు.

క మీఁటుగల రాజ రథికుల, నాఁటికి వేవుర వధింతు వరుశరములు నో, నాఁటి పదవైచు వంతకు, వేఁటాడెదఁ బ్రతిబలంబు వీఁపులకెల్లన్ భార ఉద్యో 4 407

3 పోఁగొట్టు, నశింపఁ జేయు

ఆ వేఁడివేలు పిడము వేఁటాడుపోటరి, ప్రొద్దు తూర్పుమలను బొడమె నపుడు...నీలా 3.45

వేఁడి¹ వి 1 ఉష్ణత, వేఁడిమి

గీ. వేఁడియెల్ల నుడిపి విబుధారి కినుకమై, భీతిపాత్రుఁ జేసి వీతిహోత్రు నృసిం. 3 118

క వేసవి వేఁడి సహింపక, వేసరు జీవులకు నెల్ల విశ్రాంతికర, శ్రీ సంపాదనకరమై, యాసన్నంబయ్యె నంబుదాగమ మంతన్ విక్ర 4 26

తే...కందువాఁల నిట్టూర్పు గాడ్పు వేఁడి, ముకురములు చారు మోహనమూర్తి యనఁగ, బరఁగు దమయంతిచేతి దర్పణము దక్క. నైష 1.70

2 సంతాపము, విరహ సంతాపము

సీ.. తన పరిపాలనంబున బరమసుఖులఁ,

ఆ గానొనర్చువాఁడు గా నప్పగించిన, వాఁడనేను మీకు వేఁడి దాఁకు,పట్టుగాఁ జరింప(ను) .. భార. అశ్వ. 1. 93,

గీ కుచ్చితం బింత యెఱుఁగద మ్మెచ్చెకంటి, కంటి విఖ్యాతి నాతిఁ గైకొంటి వనుచు, నచటి జూటలువసగొంటు లతని వేఁడి, వేఁడిమీఁదనె త్రోచిరి వెట్టిరేఁచి బహు 5. 108

3 తేజము, ప్రతాపము

క అపరిమితమైన నీ యుగ్రపు వేఁడిం బ్రాణులెల్లఁ గ్రాఁగెడుఁ దేజం, బుపసంహరింపు సృష్టికి, విపరీతము పుట్టకుండ విశ్వమయాత్మా. మార్క 6 84.

చ దనుజ బలంబుపై నడరి తచ్ఛిఖ వేఁడిన కాన నేర్చు చెన్నున నరిరేఁగి కాల్పఁగఁ గముంగొని యంతకు మున్నె వచ్చియయ్యని తెలఁగెల్లఁ జూచు చతురాస్య గిరీశ సురేశ ముఖ్యులయ్యి నసుతు రోష శక్తి నుతియించిరి యెంచిరి రాఘవేంద్రునిన్ ఉ రా 3 355.

క వీఁడే దిలీప భూపతి, వాఁడితనంబునను కాన వచ్చునె మరుచేఁ, బోఁడిమి యజి యున్నప్పుడె, వేఁడి మెయిం బట్టి తెత్తు వేల్పులు బెగడన్. సుద. 5 6.

4 తీక్ష్ణత

ఆ సప్తహయుఁడు మూర్తి సప్తకంబు ధరించి, కరము వేఁడి మిగులు కరములొప్ప, నదనదీ జలములు నుదధిజలంబులుఁ, బీల్చి జగములెల్లఁ బ్రేల్చుఁ గడఁగి. భార. అర 4. 243

మ తమ భోగార్థ పదార్థ సంతతుల నిత్తన్వంగి కేళీవనిన్, రమణుల్ దానును జూటలాడె నిదిగో రాజీవ బాణాయటంచు మదాళివ్రజ కీ కోకిలము లచ్చో హెచ్చు నుచ్చైస్స్వనం, బమరన్ మ్రోఁగెడి నాఁదదీయ రవమొప్పారెన్ గడున్ వేఁడిమై ఇందు. 3 73.

విశే 1 వెచ్చనిది, ఉష్ణము

సీ ఉడివోని వేఁడి నిట్టూర్పు గాడ్పుల నొల్వడలఁగె జిగిమోవి వాడువాఱ .నీలా. 5. 83.

ఆ భామలార గండు నా ముద్దు తనయుండు. వేఁడివేఁడి యనుచు వేఁడివేఁడి, వేఁడి వేఁడి నీకు వెడఁద కాటుక కంటి, కొలుకులండమాటి కొలుకుచుండ పారంగ. 3 79.

2. తీక్ష్ణము, ఉగ్రము.

సీ ఆయుధ ప్రభఁ గాంచి యలఁగు భీరువుఁబూను వాఁడి ముమ్మొనముల వేఁడియలుఁగు పాండు 1. 101

గీ చూచి యా దివ్యపురుషుండు నూచు వేఁడి, చూపులకు జంకెలకుఁ జెంత సుడియ వెఱచి ఉ. రా 4 11

3 పరుషము, కర్ణకఠోరము.

ఆ ..అట్టిజెట్టి నిన్ని,దినము లట్లు దొడరి పెనఁగియు నీచేత, నేఁడు వినఁగ వలసె వేఁడి పలుకు. భార. భీష్మ 3 177

క....భరతునిఁ బట్టము, నిలుకుఁ గట్టుటయు రాము నీరేడబ్దంబులు కానకుఁ బొమ్మనుటయు, నిలువేల్పులు సాక్షిగాఁగ నిచ్చె రెండున్

ఉ వేఁడిన వేఁడిమాట నృపవీరుడు సైఁపక కర్ణరంధ్రముల్, సూఁడిన భంగిఁ దాఁకుటయు. . భా. రా. అయో 19.

4. దుఃఖకరము, సంతాపకరము.

చ. అలఘుఁడు వాలి రామ వసుధాధిపు ఘోరశిలీముఖంబుచే, నిలిగిన వేఁడిమాట వినియెంతయు నుల్ల ముఝల్ల నంగఁ గొందలపడి తార భా. రా కిష్కిం 266

ద్వి. ఎడపక నను విక్రయించి చెల్లింపు, కడఁబడుఁ గొంతైనఁ గాశికు ఋణము...మదిరాక్షి యీ వేఁడి మాట నా చెవులఁ, గదియించి పాపంబు గట్టుకోఁ దగునె ద్వి. హరిశ్చ. ఉత్త. 217

వేఁడి³(డి) వి. (వేఁడు² + ఇ) ఎక్కువ నున్నవాఁడు (రూ. వేఁడి, వేఁడీ.)

ఉ. పోఁడిగ నెందునుం గలఁడు పొమ్మను దానిని జిహ్వనుండియో, వేఁడి రమావిభుం డనెడి వీఱిఁడి దైత్యుని దృష్టి నుండియో, వాఁడిది వ్రేయనింక నని నావిరిఁ గంబమునందు నుండియో, వాఁడటు లుద్భవించుట యనందగు సర్వగతాత్ముఁడల్పుఁడే. భోజరా 174.

ఎ గీ. పాదఘట్టన మేదినీ భాగమగల, గండ్రగొడ్డలి భుజమున గ్రాలవేఁడి, వేఁడి రాముఁ డటంచును విలయరుద్ర రౌద్రమున వచ్చె భార్గవ రాముఁడపుడు దశా. 7 298.

క. పార్థుఁడు వేఁడీ పొదువుఁడుఁ, బార్థుఁడ యొట వోయెదింకఁ బార్థుఁడ రావే...భార ద్రోణ. 3. 46.

ఆ అచటి జనులనడిగె నయ్యె వేఁడియలి,గద్గదిక నెలుంగు గడలు కొనఁగ ... భార. ఆశ్ర. 2 31.

వేఁడించు స క్రి (√వేఁడు) వేఁడఁజేయు, ప్రార్థించునట్లు చేయు

సీ ..గీ ఏ ఘనునినైన వేఁడించు నీకు భాంగి, తనువు బంగార మేమొ యే ధన్యునైన, మరులుఁ జెందించు నిది మరు మాయయేమొ, యనుచుఁ జూచిన జనములు వినుతిసేయు బిల్హ 1 53.

వేఁడికంటి వి (వేఁడి + కన్ను) శివుఁడు, ఉగ్రాక్షుఁడు

ఉ తొంగలి పువ్వుఁ దేనియలఁ దూకొని మత్తిలి తుమ్మెదల్ వయిన్, బొంగుచు వ్రాల నొప్పెసఁగు పూచిన పొన్నఁ గడంగి కాంచి మున్, మ్రింగిన యా విసంబు వెనమీఁదికిఁ బిచ్చిలు వేఁడి కంటి యా, జంగమటంచు మ్రొక్కెనొక చాన నెలంతలు చూచి నవ్వఁగన్. యయా. 415

వేఁడి(డు)కొను స క్రి (వేఁడు + కొను - స్వార్థమున.) 1 యాచించు

క వేఁడికొని కృపణులై కమ,పోఁడిమి యతియేల రాజపుత్రులు దమమై, వాఁడిమి దప్పిన నిప్పులు, వేఁడిమి సెడినట్లు జనులు వినియులుకుదురే భార ఉద్యో 3 197

2 ప్రార్థించు

తే వేఁడికొనియెదఁ జికురాకు లోఁడినిన్ను ... వైష. 3. 129

సీ కపురంపు విడెమిచ్చు కలికి ముచ్చటవిన వేడ్కయై మాటాడ వేఁడుకొనుచు . ఉ రా. 4 48

వేఁడికోలు వి. (√ వేఁడుకొను) యాచించుట

మత్త వేఁడు కొంతయుఁ గష్టమైనను వేఱులేని సుహృజ్జనున్, వేఁడికోలుచితంబు కావున వేడ్కతోఁ జని సోమకున్, వేఁడినన్ ... భార ఆది 5. 218

వేఁడిమి వి (√ వేఁడి) 1 ఉష్ణత, తాపము.

క ... రాజపుత్త్రులు దమమై, వాఁడిమి దప్పిన నిప్పులు, వేఁడిమి సెడినట్లు జనులు వినియులుకుదురే భార. ఉద్యో 3 197.

http://teluguthesis.com/index.php

చ విలయకృశానుకీలముల వేఁడిమిఁ బోఁడిమి మారి మనుచ. 2 10.

2 సంతాపము

క . ఏ, నేఁడు వధింతును నెవ్వగ, వేఁడిమి బడఁజాల కొక్క వెఱవు దలఁచితిన్. భార. సౌప్తి 1 50

3 ప్రతాపము,

క. వీఁ డొక్కఁడు కురుబలంబున, వాఁడి మగండ నంగఁ జాలు వాఁడిబ్భంగిం, బోఁడిమి సెడియెను ద్రోణుల, వేఁడిమి యిట మనకు మునుము విక్రమమునకున్ భార విరా 5 110

ఉ ... నీ, వేఁడిమిసూపి యూథపుల విత్తఱఁగం దునుమాడి .. భా రా యుద్ధ 733

4 తీక్ష్ణత, కఱకుఁదనము

క వేఁడి బ్రాహ్మణుచేతం, బోఁడిమి సెడియేను జిక్కి పోవకయుండన్, వేఁడిమి మెఱయు శరంబుల, వాఁడిమి సొంపెల్లఁ జూపవలయుం జుమ్మీ భార ద్రోణ 1 232

5. చుఱుకుఁదనము

ఉ ... నీ, వేఁడిమి సూపి రూపడంపు పిరిఁ బురందరపుత్రి యంతతో, బోఁడిమి మాలు నాతఁడు ప్రభూత జయోన్నతి నిల్పు నీకడన్ భార కర్ణ 1 68

క మూఁడవ విల్లెత్త నదియుఁ, బోఁడిమి చెడిపోవ నసుర పాలుపరి యలుకన్, వాఁడిమి యెసఁగఁగ నొక గద, వేఁడిమితోఁ వైచె వృష్ణి విభుసతి మీఁదన్. హరి. ఉ 4. 157

విణ కఠినము

ద్వి వేఁడిమి హృదయ మీవిప్రున కెపుడు, వీఁడు కొండికవాఁడు విపిన భూములకుఁ, గనికరింపక పంపఁగా నెట్లువచ్చు, ననక కృపాహీనుఁడై నిన్నుఁ బంపె ద్వి హరిశ్చ ఉత్త 1861. పం

వేఁడిమికన్దొర వి (వేఁడిమి+కన్ను+దొర,) శివుఁడు, ఉగ్రాక్షుఁడు

క. ఱేఁడుల రాయఁడ వినుమి, వ్వాఁడిమగల్గి యుద్ధమునకు వచ్చినచో న,వ్వేఁడిమి కన్దొర నైనన్, బోఁడిమితో గెలుచుటకును బోలుదురు సుమీ. అచ్చ రా కిష్కిం 75,

వేఁడివెలుఁగు వి (వేఁడి+వెలుఁగు) ఉష్ణకిరణుఁడు, సూర్యుఁడు

ఉ వేఁడినవట్లకాక పృథివిం జిరకాల మభీష్ట సౌఖ్యముల్, పోఁడిగ మీరు గాంచి మఱి పొందుఁడు మద్గతియంచుఁ జెప్పియున్, వేఁడి వెలుఁగు లోలిఁ బదివేల సహస్రములున్న భంగి నెవ్వాఁడు వెలుంగునట్టి బుధవత్సలుఁ డేఁగె నదృశ్యమూర్తియై భోజ రా 351.

క కడకడలి వేఁడి వెలుంగను, జడదారి వడిన్మనుంగఁ జని జేగురు ప,చ్చడ మాఱఁగట్టె దరి నసఁ, బడమట నెఱసంజనిండె బలువుగ మఱియున్ యయా 3. 69

వేఁడివేలుపు(ల్పు) వి (వేఁడి+వేలుపు) 1. ఉష్ణకరుఁడు, సూర్యుఁడు

ద్వి వేఁడివేలుపుడిగి వెచ్చిద్వీపంబు, నీఁడేర్చు రీతి నింతింతనరాని, పటురౌద్ర రేఖ చొప్పడ... ద్వి హరిశ్చ పూ. 1157

ఆ వె తొగల యెకురుచుక్క మొగురు వేల్పుల యిక్క, జగము విందు తమ్మి మొగుదపొందు, కాఁడు వేఁడి వేల్పుగాముల్తె యొకిమీఁడు, తూర్పు కొండమీఁదఁ దోఁచెనంత అచ్చ రా. అయో 41.

చ ఉదిరి పసిండి చాయగల యొప్పుల కుప్పలు వేఁడి వేలుపుం, గొదమలు దావపావకుని కుఱ్ఱలు చిచ్చఱకంటి నెచ్చెలుల్ ... వానర వీరు లొక్కటన్, బోదివిరి లంకచుట్టునను భూగగనంబులు నిండ నార్చుచున్. రామా. 7 180.

2. అగ్నిదేవుఁడు, జ్వలనుఁడు

ఉ వేఁడి వేలుపునా, నొప్పెడు కప్పుఁద్రోవ దొఁ యున్ వలి ప్రక్కహాసఁతికాచలం, బుపవిలింగరాశముల నొందెడు పాములల క్రింద వర్తిల్లున్ సమీర. 2 105.

సీ జేజేయనుచు ప్రొక్కు జేజేల రాయఁడు వేఁడికోలని చూచు వేఁడివేలుప. దశా 1 238.

గీ. వేఁడివేలుపన కెనయగు వాఁడి ముల్కి, యొకటి సింగాణిఁ గూర్చి యేయుడుఁ గడింది, మీఱ నదివాని పెన్పోర దూఱిచనిన, వల్లతోఁ దోఁగి కడు సొమ్మసిల్లి తెలిసి అచ్చ. రా యు. 348.

http://teluguthesis.com/index.php

వేఁడు^{1} స. క్రి (వేణ్డు.) 1 యాచించు.

మత్త, వేఁడు టెంతయుఁ గష్టమైనను వేఱులేని
మవ్యాజ్ఞనుల్, వేఁడికో లుచితంబ ... భార.
ఆది 6. 218.

శా పదునాలుగు లోకంబులు, నుదరస్థములుగ
భరించు చుండెడు లక్ష్మి, హృదయేశుఁడు నిను
వేఁడఁగ, బ్రదికితి నీ బ్రదుకు బ్రదుకు బలి
భూపాలా విక్ర 2 150.

చ ... నిన్ను దేవతా, విసరమ యాచకత్వమున
వేఁడఁగ వచ్చుట .. నైష 3 69

2 ప్రార్థించు.

ఉ. వీరకుమార యేను నిను వేఁడెదఁ బ్రార్థన
సల్పుమయ్య పెంపార మఘం బొనర్పఁగఁ
బ్రియంపడి దక్షిణలేమి వచ్చితిన్ ... మార్క.
8. 8.

చ .కొల్వున కేఁగుదెంచి మన్ననఁ బ్రజవిన్న
పంబులు వినంగదవయ్య నృపాల వేఁడెదన్.
విక్ర. 8 44.

గీ. పోయి సేవింప లేకున్న పుణ్యతీర్థ, మహిమ
వినుటయు నఖిల కల్మషహరంబ, కాన వేఁడెద
ననిన నమ్మౌనివర్యుఁ, డాదరాయత్త చిత్తుఁ
డై యతని కనియె మనుచ 1. 69.

3 కోరు, అడుగు

గీ ఇట్లు ప్రత్యక్షమై నీ యభీష్ట మెద్ది, వేఁడు
మిచ్చెద ననిన నవ్విప్రవరుఁడు . విక్ర 3 5

క. వారించి నీకు నెయ్యది, కోరిక యేతెంచినాఁడ
గురుదక్షిణ యా, భూరమణ వేఁడు మనుటయు
...ఆము. 8 54

శా...దేవాపి సంజ్ఞావంతుఁడు సబాంధవుండగుచుని,
శ్శంకన్ వనువ్వేఁడు వాఁడై ... మనుచ
6. 43.

రగడ. వనలు వేఁడిన మొఱఁగి తప్పదు నాలి నాలి
కుచంబు ముట్టకు...పారి 4. 16.

4 తలఁచు

ఆ. ఎక్కుడైన రవము నెసకంపు టుబ్బున, బొదలు
చున్నవారు ముదముకతన, నెదిరి తమ్ము నించు
కేనియు నెఱుఁగరు, వీరు క్రొవ్విచావ వేఁడి
రకట. భార. ద్రో. 1 265

మ లయకాలంబునఁ బ్రాణి జాతమున నాలస్యం
బుమై మ్రింగ వేఁడి యుదగ్రోద్ధతిఁ దోఁచు
దండధరు మాడ్కిన్ వచ్చు దుర్వార నిశ్చయు
నా శాత్రవుఁ జూచి...హరి. ఉ 1 151

గీ వెదకి కానక వాఁడు నా హృదయ మెఱుఁగ,
వేఁడి దాగెనో యని బహిర్వేదిఁ జూచి ...
శుక. 3 305.

వేఁడు^{2} వ ఎవఁడు. (బ వేరు)

గీ నిలిచి చారుల రావించి యులయు దివియు,
ముంచు కపివీరసేనల మించు గాంచి, వీరిలో
ముఖ్యులెవ్వారు వేఁడు రాముఁ,డతని యను
జన్ముఁ డెట్టివాఁడనుచుఁ బలుక రామా.
3 192. (శ. ర)

ద్వి సారంగధర నీకు చక్కఁదనంబు, వేరికిఁ దగు
వని ప్రియము లాడుచును ... ద్వి శ సా
1. 420 పం.

వేఁత=వ్రేఁత వి (√వేయు) 1 వేయుట

2 దెబ్బ, హతి

మ వసుధాధ్రీభృన్నఖాగ్రంబు వేఁతకు బిట్టో
ర్చిన గట్టు దా వెఱచునే దంభోళి కృత్కేళి
కిన్ వసు 5 7

3 ఇది కొన్ని ధాతువుల కనుప్రయుక్త మగు
చుండును

సీ గడ్డంబు వపనంబుఁ గావించు మంగలి కొఱఁత
వెట్టునె తల గొఱిగివేఁత.. రామ శ. 99

వేఁదుఱిది విఙ. (వేఁదుఱు+ఇది.) వెఱ్ఱిది, పిచ్చి
యెత్తినది.

ఉ వా విని వల్కెఁ బంట చెలి నన్నిటు వేఁదుఱి
దానిఁజేసి నీ. వివగ లీ వినోదగతు లేటికిఁ
జూపెదు లేటయయ్యో మృ వి 3 29

వేఁదుఱు వి 1. ఉన్మాదము, పిచ్చి

ఉ వేఁదుఱు గొన్న మానవుని వేమఱుగంటియు
బిట్టు గాల్చియున్, మోఁదియు నీటఁద్రొక్కి
యును మున్కొని తీఁవఁగడంగు వెజ్జన,ల్లేఁ
దఁగ నిన్ని చందముల నీతనిఁదీర్చుటకై పెనం
గితిన్ నృసిం 5 12

గీ. విజయపాలునితోడ నుచితభంగి మాటలాడిన
వేఁదురు మానవోపు. విక్ర 8 108

http://teluguthesis.com/index.php

ద్వి తొలుత వేఁదుఱుగన్న దుష్టమర్కటము, సొలయక భూతంబు సోకిన రీతి ద్వి. హరిశ్చ పూ 1484. పం.

2 అవివేకము.

క. విను కొడుకు గొన్న వేఁదుఱు, కొని కొట్టిన తిండికాఁడు కుటిలుం డతఁడా, జనపతి చందము ధర్మజు, ననుపమ శీలంబు నెఱుఁగు దది యెట్లుండెన్. భార ఉద్యో 1 58

క విను నాతండ్రికిఁ బుట్టిన, పెను వేఁదుఱు నీకుఁ బుట్టె పీతాంబరునిన్, వినుతించి కొలువఁగా వల, దని పలికెద వకట యెంత యజ్ఞానివొకో వి. పు 2 290

3 పిశాచము.

క. నావుడు మురారి నవ్వుచు, నా వేఁదుఱు నూఱడించి యనుచితము మహీ, దేవునిఁ జంపుట యనుచుం, గై వెక్కిన వానిమేను కరమున నిమెరెన్. ఉ. హరి 2 150.

విశే 1, ఉన్మత్తుఁడు, పిచ్చివాఁడు.

ఉ బ్రేఁకని బండివానికిని విప్రునికిం బతికి న్వివాదికిన్, బ్రేఁకని మోపువానికిని వృద్ధునకుం గడుఁ జిన్న బిడ్డకున్, బ్రేఁకటి యాఁడు మానిసికి వేఁదుఱు వానికిఁ దెవ్వగొంటుకుం, దేఁకువతోఁ దొలఁగునది తెల్లముగా నెదురేఁగు డెంచినన్. విజ్ఞా. 2 16

వ అతఁడు మరలిచూచి పైభూమి సల్లియు మమిసియు వేఁదుఱు చందంబు భావింప నాభూవల్లభుండు భార. అశ్వ. 1. 43,

2. వివేకహీనుఁడు

సీ విజయుండు నమ్మునే వేఁదుఱులార యింద్రుని చేతనై, వ నీతనికి నొక్క ప్రియము సేయంగఁ గోరి...భార. అశ్వ 4. 82.

ఆ. పరుల మర్మమెత్తి పలుకనివా రవ్య, భామిమలకు వాస పడని వారుఁ, దలఁచి చూడ దేవతా సమానులనంగ, వినవె నీతి యేల వేఁదుఱైతి సారంగ 3. 89

క కులసతి నమ్మెదు వేఁదుఱు, గలదే యని పరిహాసింపఁ గావలదు నా. పలుకులువిని ననుఁ గృపతో, వెలయఁగ రక్షింపరయ్య వేఁడెద మిమ్మున్. హరిశ్చ. 4 79.

వేఁదుఱుకొను అ. క్రి (వేఁదుఱు + కొను) పిచ్చియెత్తు.

చ అఱుపుడు కుప్పసంబమర నొఁదలఁ దాలిక లైన వెండ్రుకల్, తఱుచుగఁ దూలి యాడ దవు దవ్వులఁ గన్గొని సారమేయముల్, మొఱగఁగఁ బౌర బాలకులు మూఁకలు గట్టి పిఱుంద రాఁగ వేఁదుఱుకొని వచ్చు వాని క్రియఁ దూఁగుచు వచ్చె నొకండు భిక్షుకున్. భోజ రా 3 42

వేఁదుఱులు వి బ అకారణ హాసములు, పిచ్చినవ్వులు.

గీ అద్యతన రాజ విభవంబు లపహసించు, తెఱఁగు దోఁప నలంతి వేఁదుఱులు నవ్వఁ, గాళ్యవృష్టి మనంబునఁ గౌతుకంబు, సంతతంబు జనింప శాకుంతలుండు శకుం 4 64.

వేఁదుఱెత్తు అ క్రి ఉన్మాదము పట్టు, పిచ్చిపట్టు

వ...అన్నాగవాసంబు నాగరక విలోకనంబువం జెలరేఁగి మొగంబులు విరిచుకొని వేఁదుఱెత్తిన గతిని...ఆము 4 35

వేఁపి వి (√వేఁగు.) కుక్క, వేఁటకుక్క.

ఉ ... ఆమిషబుద్ధి వేఁపి యమరాలయ మూల్యముఁ గాడు దాల్చిన, ట్లామఘవాశి యాత్మపురి కాగ్రమధారణి ముండి తెచ్చి దు, ష్కామత నిల్పినట్టి మహికన్యను జూచె నభూషితాకృతిన్. చం రా. 7. 38.

క. బోఱియవడ వేఁపు లోకకట్టిఁ, గఱచి వఱచి కూల్చినపుడు ... శుక. 1 178.

వేఁపికాఁడు విశే (వేఁపి + కాఁడు) కుక్కలచే వేఁటాడువాఁడు

ఉ. అత్తఱి వేఁపికాండ్రు యమునాంబు తరంగ పరంపరాకృతిన్, ముత్తరమైన సూకర సముత్కరముం గని . మనుచ. 4 40.

వేఁపు = వ్రేఁపు వి. (√వేఁగు.) వేఁచుట, వేఁపుడు. (శ. ర.)

వేఁపుడు = వ్రేఁపుడు వి (√వేఁగు.) 1. వేఁచుట, భర్జనము, వేఁచినకూర

మ . . తాలిదపు సొంపున్ నింపు వంకాయ వేఁపుడు గమ్మఁదనమందు కందయును పుంభోజ్ఞత్ రుటంబైన చిక్కుడు జట్టత్ మొదలైన శాకములు నొల్కుం బప్పు వడ్డింపఁగన్. శా వి 2 100

http://teluguthesis.com/index.php

2 వేఁచెడు చట్టి, బాణలి. (శ ర)

వి॰ వేఁచినది

క అందందఁ దిరుగఁబోఁత బు,గం దింపఁగ
గుడము నిగుడఁ గమ్మని నేతం, బొందుగ
వేఁచిన వేఁపుడుఁ, గందముకుంచాదులకు
నొకతె వడ్డించెన్. బహు 4 18.

గీ ఎడమదెస దొడ్డుగావైచి యేకులెల్లఁ, గెలనఁ
బలువగ వేఁపుడు గింజ లునిచి, చేవ పీఁటల
మీఁద వాసినతైన, వారలై . శుక. 3.420

వేఁబోక = వేగుఁబోక వి. బొ (వేఁగు+పోఁక) వేకువ, ప్రభాతము.

క. పూఁబోణులకును విటులకు, వేఁబోకలఁ దలరు
సొంపు వీడ్కోలుపుఁ బురిన్, వేఁబోకఁ బోక
తోఁటల, బూబాళల కమ్మతావిఁ బొదలిన
గాడ్పుల్. భీమ. 1 95.

సీ తరుణులఁ బతులు వాతాయనంబుల నల్లఁ
బొలయు వేఁబోకటి మలయ పవను . . భార
విరా. 2. 238.

వేకటుఁడు సం వి అ పుం. 1 హాస్యగాఁడు, విదూషకుఁడు 2 స్వర్ణకారుఁడు, అగసాలి 3 పడుచు వాఁడు, తరుణుఁడు

వేకువ వి. (√ వేగు) ప్రభాతము, తెల్లవాఱుజాము

క. ... త్,జ్ఞవనీ జనకులు బహువిధ, వినతులఁ
గొనియాడి రంత వేకువ యయ్యెన్. భార
ఉద్యో 4. 390.

చ .. గుబ్బనఁ బతి దివ్యతన్య మణిపాదుక
లంఘ్రుల సంఘటించి య,క్కనకపురంబు
చొచ్చి తమకంబున నన్నిసి పుచ్చి వేకువన్.
విక్ర 2. 105.

గీ. కమ్మ కస్తురి గుళికలు తమ్మిలేమ, నిదుర
మంపునఁ బుక్కిట నించి మేలు, కాంచి వేకువ
మమిసె వాఁగమల ముకుళ, కోటరంబుల నెల
దేటి కొదమ తెగసె పారి. 2 68

వేగ వి (సం వేగః.) 1 త్వర, వేగిరపాటు.

మ. .... జ. ధృతరాష్ట్రుం డవినీతి సేసినను పంథం
పంగ రాదంచు వే,గ తెగం బాఱకు . భార
ఉద్యో. 3. 25.

సీ నెలతి దప్పి సలిల మన్వేషించుచును వేగవచ్చుచో
నొకచోట ... భాగ. 10 ఉ. 454

2 వేగము, వడి

సీ కుండలమ్ములు వేగ కొనిరమ్ము నాలవ నాఁటికి
వని పూని వన్నుఁ బనిచె . భార ఆది 1 114

ద్వి బాణాధి రాజపై పరగు వాదివ్య, బాణంబు
సంధించి బలు వేగ దివియ ... రం రా. ఉ
కాం 147 పా 5 పం

మ ... వా,విరి బ్రహ్మాస్త్రము నిన్న రేశ్వరునిపై
వేగం బ్రయోగింపు సు,స్థిరలీలన్నమకూరునీకు,
జయలక్ష్మి నిత్య సాంగత్యముల్. విక్ర 4 123.

క్రి విశే (క బేగ) దీని యామ్రేడితరూపము
వేవేగ = త్వరితముగ

చ. ... అ, యత ధనువెత్తిమూతు తల యక్కు-
రుఘస్మసుఁ డేసె డొల్ల వే,గ తొలఁగ నీడ్చెఁ
దేరు దురగంబులు మూఁక గలంగి సొంపఱన్.
భార శల్య 1 241.

చ మసలక యామిషంబు గొని మార్గము పట్టిన
తుచ్ఛసైన్యముల్, వెసఁజని ముట్టి గోధనము
వేగ మరల్తము గాక .. భార విరా. 4. 57.

క. మామా యన్నియుఁ దెచ్చితి, తేమానమి దేల
వేగ దీపము వలదా, యాముదము దెమ్ము
పొమ్మన, నా మంద విచారుఁడప్పు డంగడి
కరిగెన్ శుక 3 190

క. ... వేవేగ నయోధ్యనేల వెంచేయుఁడగన్.
భా రా కిష్కిం 493

మ. నవరత్నోజ్జ్వల దివ్య పుష్పక విమానం బెక్కి-
వేవేగ వి,శ్రవసుం జేరి నమస్కరించి . ఉ
రా 2. 245

వేగంటి వి (వే+కన్ను) సహస్రాక్షుఁడు, దేవేంద్రుఁడు.

సీ వేగంటి తేరి కావిమెఱుంగు పరుగ పీవలిఁ
బాయఁజేయు నుజ్జ్వల రథముల ... చంద్రి
6. 85

గీ దీనిఁ గనుఁగొన్న వేగంటి దేవరకును, వెచ్చ
నిట్టూర్పు పుక్కిట వెడలకున్నె ... రామా
6. 104

వ కంసారి మునుపు సారి వెడలిన దారిని దుము
దారిగా వేగంటి దునేదారి రాజసమ్మునగు మీస
రమ్మునఁ దచ్ఛుభ వాసరమ్మున వచ్చునప్పు
డప్పుడవాల్గెతెంచి ప్రబంధ 605.

http://teluguthesis.com/index.php

వేగంటి నగరి మి వి (వేగంటి+నగరి) ఇంద్రుని రాజధాని, స్వర్గము

గీ కంటిమో వింటిమో యిటువంటి వాలు, గంటి ధర యందె కాదు వేగంటి నగరిఁ, గలుగు తెలి గంటి తెలిగంటిగములనైన ... దశా. 7 212.

వేగంటివే(లుపు)ల్పు వి (వేఁగంటి+వేల్పు) సహస్రాక్షుఁడు, ఇంద్రుఁడు

సీ రమ్య గాంధర్వ విద్యాధర గురుబుధ కవి ప్రతతితోడ వేగంటి వేల్పుజాడ, సకల సామంత బాంధవ సమితి తోడ, నవ్యమౌక్తిక సింహాసనమునఁ జెలఁగి ఇందు 5 5.

వేగన్నులతఁడు వి (వే+కన్నులు+అతఁడు) సహస్రాక్షుఁడు, ఇంద్రుఁడు

గీ చేరి జేజేలు మఱి జడదారిగములు, నచ్చరలు గొల్వ వేగన్నులతని మొదలి, రాచనెల వేలిఁ బేర్మి నే రాజు తండ్రి యతఁడు గొనియాడ నెగడె యయాతి పుడమి. యయా 1. 19

వేగన్నులదొర వి (వే+కన్నులు + దొర) సహస్రాక్షుఁడు, ఇంద్రుఁడు

క వేగరులు వేగ వేగమె, వేగన్నుల దొరను గాంచి విన్నప మనుచున్...మల్లుపు 2 5

వేగపడు అ క్రి (వేగ+పడు) తొందరపడు, త్వరపడు

ఆ. వేగపడకు మనుజవిభుచేతి బలుపును, జూతు గాక యవిన శూరరేఖ, నగుచు మంత్రి వరుల మొగములు గనుఁగొని, యిట్టులనియె దానవేశ్వరుండు నిర్వ 7 29

క...తను సంభావించు నెడనాతఁ డప్పకుఁ, బాంచాలిం జూపి వేగ పడి యిట్లనియెన్ భార. విరా 2 39

క...తముఁ దారెఱుఁగుట వేగపడమి దాలిమి నిడుపు గలుగుటయు లేని ప్రభుత్వముగలదె. భార ఉద్యో 2. 27

గీ. చలము శోభిల్లు నొండొరు సమయఁ జేయ, వేగపడి పెల్లు నొంచుచో వ్రేటుఁ దోటు, నాటు వగపాటు నొండొరు లోటుపడక, దారుణంబుగఁ బోరి రవ్విరవరులు భా. రా ఆర 2 137.

వేగపాటు వి (√వేగపడు.) తొందర పడుట, వేగిర పడుట

చ. వలదని యెంత సెప్పినను వావిరిపైకడు వేగపాటు మైఁ బలుమఱు నెల్లెడం దొడరఁజాఱకు భార. విరా 2. 260.

క. వాలిం గనుంగొని రఘుభూపాలాగ్రణియపుడు వేగపాటునఁ జాలన్, బోలంగ ధర్మార్థ సమే, తాలాపముల నిటు లనియె నాతని తోడన్ భా. రా. కిష్కిం. 251

గీ ...వేగ పాటెల యతఁడు నీ విభుఁడగుటకు, నర్భవాదుల నిప్పిటి హరి భజింపు ... ఆము 5. 83

వేగము సం వి. అ పుం 1 దాఁకు, దెబ్బ 2 వడి, త్వర, 3 క్షోభము, అలజడి 4 ఉద్రేకము, ఉగ్రత 5 ప్రవాహము 6 ఉత్సాహము 7. బలము, శక్తి 8 (విషాది) ప్రసరణము (విషాదులు) దేహమున వ్యాపించుట 9. అతిత్వర, తొందర. 10 బాణప్రసారము, అమ్ముల వడి. 11 కామము. 12 లోపల మన్న యుద్రేకమును వెలువఱుచుట 13 సంతోషము, ఉల్లాసము 14. మలవిసర్జనము 15. పురుషుని వీర్యము, శుక్రము

ఉ విప్రకులుండ! వెల్వడుము వేగమ వీవును నీ నిషాదియున్...భార. ఆది 2 63.

వేగరి వి (వేగు+అరి³) చారుఁడు, వృత్తాంతము దెలుపువాఁడు, తెల్పునది.

క అట వేగరులగు వారలు, పటురయమున నేఁగుదెంచి పంక్తిముఖున కచ్చటి రాము కార్యగతులు,త్కటమున నెఱిఁగించి రతఁడు తల్లడమందన్ భా రా యు 1610

చ. వెలువడి శ్రోవకున్ భగిని వేగరిగాఁ బదునాల్గువేల జో,దులు పదునాల్గు చేరువలతో మును కోనని కేఁగుదేఱఁ...చం. రా. 5 43.

క. కనుఁగొని నివ్వెఱ పడి చే,య్యన మగుడి దశాస్యుఁ జేరి యంజలి బంధం, బొనరించి నిలిచి దేవర, వినుఁడొక వింతయని యనిరి వేగరులంతన్. ఉ రా. 3 223

వేగలము వి సంక్షోభము, కలఁత.

http://teluguthesis.com/index.php

క. ఈ గతినందఱు యజనచ్ఛాగముఁ గుర్కారముఁ జేసి చనుచుండంగా, నాగరిక మేది విప్రుఁడు, వేగలమున నిలిచి భ్రాంతి వికలుండగుచున్ వేం పంచ 3 147.

వేగవాహి సం. విశ. (స్. సీ. న్.) వేగము గలది. వడిగలది.

వేగసరము సం వి అ. పుం. వేసడము, కంచర గాడిద.

విశ (అ ఈ అ) వేగముగాఁ బోవునది

వేగాలము వి. (క. వేగాల్య) వేగము

చంద్రాంగద ముద్రితా ముద్రిత ప్రతులలో నీ పాఠమే కానవచ్చుచున్నది. వేం. పంచ ప్రతుల యందును వేగల మను పాఠము కనఁబడుచున్నది గ్రంథాంతర సంవాదము లేదు. సందర్భానుసారముగ నీ యర్థము చెప్పఁబడినది.

సీ. ఈ తళుక్కు వేగాల మెన్న శక్యమె పుల్గువోడి సెల వేసిన ట్లోడిసి పట్టి...చంద్రా 2. 77.

వేగా(గ)లము వి. వేగము.

క ఈగతి నందఱు యజనచ్ఛాగముఁ గుర్కారముఁ జేసి చనుచుండంగా, నాగరిక మేది విప్రుఁడు వేగలమున నిలిచి భ్రాంతి వికలుండగుచున్. వేం పంచ 3 147.

(ఇంకను విచార్యము.)

వేగి సం విశ (స్ సీ న్.) వేగము గలది, వడిగలది. వి. స్. పుం 1. వార్తావహుఁడు, సమాచారము తెచ్చువాఁడు 2 డేఁగ, శ్యేనము

వేగించు అ. క్రి (√వేగు.) జాగరణముచేయు, మేలుకొని యుండు

ఉ కొంచక నీవు మద్యములఁ గ్రోలితి నాత్మ గలంగె నాకు వే,గించిన వాఁడ నీవు కమకెంపులు నాకుఁ బెల్లంగె నన్ను వం,చించిన నీవె పూఁబోదల శ్రీ ఫలముం గనుఁగొంటి నయ్యయో, పంచశరుండు నా పయిని బాణము వైచె నిదేమి చెప్పుమా గంధ 62.

గీ. అనుచు నటవచ్చి చేలిపను లోవరఁ జేసి,యలసి వేగింపఁ జాలక యతివలెల్లఁ, గన్నుదమ్ములు మోడ్చు నక్కలికి యంతఁ, దనదు దండకు బాలు బాఁదలఁచి లేచి. యయా. 5 116.

గీ. చేరి యవ్వారి యగు బాష్పవారి ధార,అరుణరుచి కన్నుదామర లాని నిదుర, మాన్పరే యెల్ల వెతఁ జెంద మనుజనాథుఁ, డలఁతనట్టులె వేగించి రనుజులెల్ల ఉ రా. 6 225

స క్రి. 1 (కాలము) కడవఁ జేయు, కడుపు, పుచ్చు.

ద్వి ఆ రాత్రి వేగించి యమ్మఱునాఁడు, యారమణులఁ గన్న యచటి కేతేర . రం. రా. బాల. 13. పే. 19 పం

వ ఓ యవ్వ కుశలంబున నున్న దానవే నిర్మనుష్యంబైన యీ శక్తి స్థానంబునఁ జిరకాలంబునంబట్టి యెట్లు వేగించుచున్నదానవు...కళా. 3. 115

2 సహించు, ఓర్చు

ద్వి శశిముఖ యైన కౌసల్య సంపదల, విఱ్ఱవీఁగఁగ సరి వెఱఁదివై యుండి, వెఱ్ఱిదానవె యెట్లు వేగించెదీవు ... రం రా అయో. 90 పే 3. పం.

క వేగింపరాని వేదన, వేగింపఁగ నంత ప్రొద్దు వేగియు సతికిన్, వేగక,యుండెను దైవని,యోగంబున నంతఁ బతి వియోగము కతనన్ విక్ర. 6 114.

ద్వి కొంచె పట్టుటకునై కొంచని యంచ, యంచఁబో నీకు వే యళివేణి, పట్టినఁ గడునెగ్గు పుట్టిన నిచట, నెట్టు వేగించెద మిఁకనైన నీవు, కవకవ నగకు జక్కవ కవబెదరు ... అ మ.క. 2 115 పే 17. పం.

3 చేయు, నిర్వహించు.

గీ ఎట్లు వేగింతు సంసార మిచటనుండి, యేల నినుఁ బాసి యొంటి నాకిచటనుండఁ, గలుగనిమ్ము పెక్కండ్రు బంధులును నాకు, బంధువు గలండె నాకు నీపాఁటి వాఁడు శివరా 3 125

వేగితము సం విశ. (అ అ అ) త్వరపెట్టఁబడినది

వేగిని సం వి ఈ స్త్రీ నది, ఏఱు

వేగిరకత్తె విశ. (వేగిరము+కత్తె) వేగిరపాటుకలది, త్వరపడునది.

http://teluguthesis.com/index.php

గీ ఎంత వేగిరకత్తెవే యింతి కాన, మా మగువఁ
గొల్వ వచ్చితిమో యిటారి, యేరిఁ గోలుదు
కొలిచిన వారిలోన, సుదతి యాకార గతి
మంబు చూచి పలుకు కువల. 4 167

ఉ . వీరిఁ గటాక్షములందె యేలఁజాల్, వేగిర
కత్తె వీవుచిత లీలఁ దలంతువా వేళ
యెంతువో?... విజ వి. 3 204.

వేగిరకాఁడు విశే (వీగిరము+కాఁడు) వేగిరపాటు కలవాఁడు, త్వరపడువాఁడు.

ఉ వేగిరకాఁడు మన్మథుఁడు వెన్కను ముందును
జూడఁడంతకున్, వేగిరకాఁడు నీ విభుఁడు వీరిఁ
గటాక్షము లందె యేలఁ జా,ల్వేగిరకత్తె వీవు .
విజ వి 7. 204.

వేగిరపడు అ క్రి (వేగిరము+పడు) తొందరపడు, త్వరపడు

గీ వన్నె గిల్కిప వరుఁడవు చిన్ని జనకు, కడకుఁ
బుచ్చెద వేగిర పడక నిలుము ... భార. కర్ణ.
2. 331.

చ అరుగుట సెప్పిరా కతల నాఁకలి దీర్చెద
వన్నఁ జాల వే,గిరపడు చున్కి నీయుదర
గేహము సొచ్చితిఁ బక్క వచ్చితిన్ ... భా రా
ముం. 60.

వ అంత నరుణ కిరణుం డన్వర్థాభిధానుండగుచు
వచ్చిన వేగిరపడి వాయునందనుండు సుయో
ధను నేఁడ సమయింతు నను సంరంభంబున
భార. భీష్మ. 2 396.

వేగిరపఱుచు స క్రి (√వేగిరపడు) త్వగపఱుచు, తొందరపెట్టు.

క కాఁ బనుపుఁడు పార్వతికులఁ, దేఁబనుపుఁడు
తెఱఁగు పఱచి తేకిట సఱువం,గాఁ బనుపుఁడు
జయభేరిన్, వేఁ బనుపుఁడు కర్మకరుల వేగిర
పఱుపన్ కృ శతుం. 1 49.

వేగిరపాటు వి (√వేగిరపడు.) తొందర.

ఉ. ఉల్లము శంకితం బగుచు నుండఁగ వేగిరపాటు
మేలె ... భార. ఉద్యో 1 165.

ఉ. ... అయోధ్య మా భరతుఁ డేలఁగ నే నియ
మించి దేహముం, దక్కెడు వాఁడనైతి ననుచిత
స్థితి వేగిరపాటు లొప్పునే. భా. రా.యు. 490.

ద్వి యాగ దీక్షితునకు నలుగంగఁ దగునె, వేగిర
పాటేల విజ్ఞాని కనిన, ననుజుఁడ తవలోన వని
కంబు మండి, కనలెడు శత్రుండుగాదె
కోపంబు ... రం రా ఉ. 131. పా 5. పం

వేగిరపెట్టు స క్రి. (వేగిరము+పెట్టు.) త్వరపెట్టు, తొఁదరపడఁ జేయు.

వ ప్రతీహారి ససంభ్రమ గతిం జని భూవల్లభునకుం
బ్రణమిల్లి భూమింజయ ప్రవేశంబు తెఱంగు
విన్నవించిన నా రథిక సారథులం జూచు వేడ్క
మనంబు వేగిరపెట్టెడు న య్యిరువుర నియ్యో
డకుం జయ్యనఁ దోడితెమ్మను విభుని పలుకులు
విని ... భార విరా. 5 267

వేగిరము వి (సం వేగః) 1 వేగము

క వెరవు మెయిఁదాన కతిపయ, పరిజన సహి
తముగ వరిఁగె బటుతురగగతి, స్ఫురణాను
మోదలీలా, భరితుఁడగుచు వేగిరంపుఁ బయ
నములఁ దగన్ భార ఉద్యో. 1. 63

చ మునుకొని కోవిద స్థపతి ముఖ్యులు శిల్పము
లుద్యమింప, న,ప్పని తన వేగిరంపుఁ బ్రియభావ
నకుం దగియుండ కుంఠివన్ .. హరి.ఉ.2.150.

క హరితేజము హరి కాంతియు, హరి విభవము
హరి భయంకరాకృతి హరివే,గిరము హరి విక్ర
మంబును, హరియను పేరిటికి లక్ష్మసాపా
దింపన్. ఉ హరి. 6. 22.

2 తొందర.

చ విను మొక మాట రాత్రి చరు వేగిర మేటికి . .
ఆము 6. 28.

చ . ఎం,దుమ గౌరలేక నీకు నిదె దుస్సహ కర్ణ
నిపాత సూచియై, వినఁబడు గుండె దిగ్గురవ వేగి
రమేల దురంబ కోరికన్ రాఘు 4. 112.

క. మదిరాక్షుల నమ్మకు నయు,విదుఁడవు గద వేగి
రంబు వెరవరిఁ జెఱుచున్, బదరకు మీ లెస్స
పదిం,బదిగ విచారించి సేయ మంచిది సుమ్మీ.
సారంగ 2 260.

క్రి. విశే త్వరితముగ.

గీ కెలని వాకిళ్లు రెండు వేగిరము మూసి, నడిమి
వాకిలిఁ దెఱవ నెవ్వండు వేర్చు...కాశీ.2.121.

http://teluguthesis.com/index.php

ఆ. మురిసి మురిసి రాలె మునిప్రేళ్ళు వడుముక్కు, చదుకఁ బడియెఁ జీము జాలుకొనియెఁ, దనువు మీఁద మునరె దొన దొన నీఁగలు, వేగిరంబె పెద్ద రోగమునకు వరాహ. 9 79.

వ. చింతా సాగరంబు వేగిరంబ వెల్లివొడిచెనన్ మనుచ. 3 9

వేగిరించు అ. క్రి. (√వేగిరము.) వేగిరపడు, తొందరపడు.

శా నీకున్నాకు నలంక్రియా కలనముల్ నెమ్మిం బ్రయోగించి యుత్సేకం బిమ్మెయి నావహించుట రయన్ సిద్ధంబు కార్యార్థులై, నాకావాసులు వేగిరించెదరు నానావైరి భూనాయకా, నీక ధ్వంసమొనర్చి మాన్పవలయున్ వేగంబు భూభారమున్ హరి ఉ. 1 75.

ఆ. .. అల కన్న తండ్రియు, వెరవుమాలి యిటుల వేగిరించె. పారంగ. 3. 186.

క పూఁట నగు కార్యగతు లొక, నాఁటన్ మఱి నాఁటఁగనెడు నయ కార్యములొ,క్కొటం జేయుట మేలగుఁ, గోటలపై వేగిరింపకుము వేనైనన్. రా. వి 2 36.

ఆ. తామసించి చేయఁదగదెట్టి కార్యంబు వేగిరింప నదియు విషమ మగును, పచ్చికాయఁ దెచ్చి పడవేయ ఫలమౌనె . వేమ 1. 26

వేగు¹(వు) అ క్రి 1 తెల్లవాఱు, ప్రభాతమగు.

క. వేగుటయు సత్వరంబుగ, నా గాంగేయుండు మించి యనికిఁ నడచినన్, సాగర తరంగముల గతి, వేగమ తరతరమ మొనలు వెడలఁ దొడంగెన్ భార భీష్మ 2. 167

సీ....వేగునంతకుఁ జేసె జాగరంబు. కాశీ. 4 183.

ద్వి. ఆరాత్రి వేగంగ వంచిత స్తోత్ర, పారీణులగు పుణ్య పాఠకుల్ వచ్చి, వీరపుంగవ రామ విజయాభిరామ భూరి విక్రమ నిత్యమేల్కొనుము . రం. రా ఉ 108. పు 11. పం.

మ వరుసన్ శుక్రుఁడు నాఁడు వేగఁదన చెల్వం జూచి యా కన్నెకున్, దొరయౌ రూపున బ్రాయమున్ గలిగి చెన్నుం గల్గు వీ నేలతేఁ, దరుదై కల్గెఁ దలంచినట్ల యొకసేయంబోలు వే యింక నేఁ,ర్పరుతో కొమ్మలఁ బంపుమా తగు పనుల్ గావింపఁ గాణింపఁగన్ ... యయా. 4 84

సీ గీ ...వేగెబాఁగను దెలవాఱె నాఁగతేలే,ననఁగ నేకార్థములు గాఁగఁ దనరు నభవ. ఆం భా 3 99.

2 ఉదయించు, పుట్టు, కలుగు.

ద్వి ఇల జీవులకునెల్ల నిదె వేగఁ బ్రొద్దు...ద్వి హరిశ్చ ఉ 1155. పం

క కలిగె నొక జాంబవతి వె, న్నెల వడఁబడె దేల వలపు సీతల వేగెన్, బొలియకు వేస తులుగల, పొలఁతులచే పాటువడక పోదాదని యెన్. ఉ హరి. 3 115.

ఉ.. ఇట్టివి సీతల వేగవే చెలీ. ఆము. 5 56.

సీ తలవే వేగెనా = నీయందే గలదా ? అని యర్థము.

క వల పెక్కుడ లేదా యీ, యలికుంతల తలనె వేగెనా యేఁచకిఁకన్, జలికాలఁ ద్రోఁచి విడువుము, చెలిమిక్కిలి మనము పేద శీతల పాదా విజ వి 3. 50

3 (కాలము) కడచు.

వ. అనిన విని యశోదాదేవి వేర్వేఱ నమూనయించి

క. మీ పేగులెల్ల వచ్చెద, వేసరకుఁడు మీరు లేక వేగునె మాకుం, జేసెం జేయఁడు బాలకుఁ, డా సురపుం బనులు నిజము లనియెదరు బలే హరి. పూ. 5. 230

వ. నీవు కైటభారిం బాడిన వేఁటపాట ఫలంబు సజలంబుగా నాకిచ్చితేని బీభత్సకుత్సార్హంబగు నీ జన్మంబు వేగు. ఆము. 6. 59

చ అలఘు విపన్మహార్ణవము నట్లు తరించి పునర్మహోద్ధతిన్, వెలిగెడు వారిఁదద్రజని వేగ భయంకర లీలఁ దాఁకి పెంపలరఁగ. రాఘవ. 4 213.

4. శుభోదయ మగు.

ఉ, ంమని బాధలంబడు జగంబుల కింతటి వేగుఁ గాతఁ ద,ద్వ్యంశము వేగ వేగుటయు ... హరి. పూ. 9 83.

http://teluguthesis.com/index.php

క ఈగతి నత్తఱిఁ దెలతెల, వేగిన గంధర్వ పతికి
వేగుట విని తా, రాగమున కేఁగి కాంచిరి,
రాగమ్మునఁ గొలిచి మను పురాతన ఖచరుల్
మనుచ. 5 41.

5 బాధపడు, క్లేశము నొందు,

చూ వేచు.

ద్వి నా నిమిత్తంబున నారీలలామ, కీ నీచ దుర్దశ
నిటు వేగ వలసె . ద్వి. హరిశ్చ 1707.

ఉ. అల్పపు బుద్ధి నీక్రియ మహాక్రతు తంత్రముఁ
బన్నగాధిపా, కల్పనిఁ బాయఁబెట్టి కనుగావక
దక్షుఁడు చేయఁజొచ్చి యా, వేల్పులు దాను
దుర్దశల వేగె మహోగ్రశయాగ్ని రుద్రునిం,
బోలఁగ వచ్చునట్టి పటు భూరి విభుండగు
వీరభద్రుచేన్ భీమ 2.9

వేఁగు² వి. 1 రాజకీయ సమాచారము.

క మాకంబె వాఁడు మునుపుగ, నే కార్యము
నేయఁగలఁడొ యెఱుఁగము మీరల్, జోకగఁ
దళవరి మెలఁగుచు, నాకేదొక పనికి వేగు నడ
పగవలయున్ ప్రభా 1 114

చ. అపుడు తమంబు చొప్పు దెలియన్ సమయోచిత
వేషధారియై, తపనుని యాజ్ఞఁగైకొని ముదం
బున వేగున కేగుదెంచు దూ,త పగిదిఁ జూడ
నొప్పె నుదితంబయి తూర్పున వేగుఁజుక్క
యా, నెపముననో తదాఖ్య ధరణిం బ్రతిపాదిత
మౌట దానికిన్ కవిరా. 5 217

క కింకరుల చేత వంతన్, లంకకు వేగంబె నఁదిన
న్వని యంకా, పొంకాబు దరిగొనంగ ని,రంకుశ
సాహస సమర్థుఁ డగు దశముఖుఁడున్ రామా
7. 49.

2. చారుఁడు

సీ. పరిమిత పరిచార పరిగతుఁడని తన వేగులు
చెప్పిన వివిధయాన, పాత్రముల్సమకట్టి ...
దశకు 11. 22.

గీ. అరులకడ నిజభూమియం దనుజ తనుజ, బాంధ
వామాత్య మిత్త్రిలఁ బారవేష,ధరుల వేగులఁ
గాఁబెట్ట ధరణిపునకు, వలయు నొండొరు
నెఱుఁగని వారిఁగాఁగ. భా. శాంతి 2 279.

వేగుఁజుక్క వి (వేగు¹+చుక్క) శుక్ర నక్షత్రము,
వేకువజామున పొడుచు నక్షత్రము.

గీ ఉదయగిరి మీఁదఁ గోపురఁబుండి నిగుడ,
నహిత రవి రశ్మిచే బద్ధుఁడగుమఁ దోడి, బలఁగ
మైనట్టి చుక్కల వలనత్రోవఁ, జూపనేతెంచె నన
వేగుఁజుక్క వొడిచె మనుచ. 3. 54.

చ ...ఒంటిమైబయటనుండక పొమ్మని వేగుఁ దెల్ప
వ,చ్చిన గతి వేగుఁజుక్క పొడిచెం జనె రాజును
బశ్చిమాద్రికిన్ సారంగ 2. 185.

క కనుఁగొంటివె యతి చక్కన్, మనసిజనృప
కీర్తి రుచి సమాజపు మొక్కన్, మినుకుల
కులముల యిక్కన్, విను చక్కం జొక్క మైన
వేగుం జుక్కన్ శుక 2. 268.

వేగుఁబోక = వేఁబోక వి జా (వేగు¹ + పోక.)
ప్రభాతము, ప్రత్యూషము, తెల్లవాఱుజాము.

ఆ వెలరు వాఱు దివియల నల్ల నల్లారుచు, సోర్ణ
గండ్లయందుఁ జొచ్చి సుడిసి, తిరిగి వేగుఁబోక
తెమ్మెర వెలదీఁగ, కొవఱ వంకలొత్తునవలఁ
బ్రోచు భార ఉద్యో. 2 112

క. వేగుం బోకల మేల్కని, భాగవతోద్గీయమాన
భగవద్గీతా, రాగంబులు విని మదిమ,ద్వేగంబు
వహించుఁ జేదుడిన్న విధమునన్ ... నైష.
7 129

చ.. ఇం,ద్రియముల పండువయ్యెను సతీపతి
కోటికి వేగుఁ బోకటన్ కవిక. 4 188.

క. ఈ రేయి వేగుఁబోకటఁ, నారాయణ యేమి
చెపప జనులెన్నడు నె,వ్వారును నెచ్చటఁగా
నఁగ, నేరని చోద్యంబు గంటి నిక్కమువినుమా,
కేయూర. 4. 29.

వేగుజాము వి (వేగు¹+జాము.) తెల్లవాఱుజాము
సూర్యోదయమునకు ముందు పదున్నర గడియల
కాలము.

ఆ వేగుజాము గలుగ వెదనిద్రఁ బొందదు.. భార.
అర. 5 308

ఉ కుప్పసముల్ వదల్చి వలి గుబ్బల నొత్తిరిహత్తి
వేగుజా,మిప్ప ఉలర్చు గాడ్పుల కధీశు...ఆము
5 104.

మ అకటా యేమని దూఱుదాన మిము వాఢా
వేగు జామయ్యె...కళా. 4. 112

వేగుపాటు వి (వేగు¹+పాటు.) వేఁబోక, ప్రభా
తము.

http://teluguthesis.com/index.php

ఉ. ఇమ్ములఁ బశ్చిమాంబునిధి కేఁగు నెడందగ వారకన్ మయూఖమ్ములనెన్ని కుంచితముగా నొనరించిన వ్రేళ్ళరక్తిలోఁ, గ్రమ్మఁగఁ బ్రాక్ప్రవృద్ధ రవి రశ్ములఁ బద్మిని వేగుపాటునం,గ్రమ్మఱ లెక్కబెట్ట నవఁగా వికసించె సహస్ర పత్రముల్. వేం. పంచ. 4 316

వేగురు=వేవురు స బ వేయిమంది, సహస్ర సంఖ్య గలవారు అనేకులు, పెక్కండ్రు

వ.. పదుండ్రు నూర్గురు వేగురు లక్షకోటి సంఖ్యాకులం గూడికొని...దశా. 2 162

గీ. ఆతని కూఁతురు శర్మిష్ఠ యనఁగ నొప్పు,గూర్మి సకియలు వేగురు గొల్వనెపుడు, నా చెలియఁ గూడి యీ కొమ్మ యాడుకొనుచు, నరమరలు లేని చెలుముల నవఁగి పెనఁగి యయా. 3 50

వ...అఖిల దేశాల వెలికి వేగురున్ను చేయించ్చిన ధమ్మశాము. దశా. 4. 774.

వేగురుఁజుక్క వి. (వేగు¹+చుక్క) వేగుఁజుక్క 'సంధిని వర్ణాగమము.'

మ. పొడమె న్వేగురుఁ జుక్క కాల ఫణ భృద్భోగోల్లస ద్రత్నమై...పారి. 2 53.

క. రక్కసుల గురువు గురునకు, వెక్కసమగు మతికి నిరవు వెరవుల కెల్ల,న్దిక్కు మతికెక్కు వేగురుఁ, జుక్కదివి న్వెటులు గడుసు జుక్కనఁ బొడిచెన్, వి. ప్ర. 3. 47.

ఉ. చుక్కల ఱేఁడు తూర్పుదెస తోఁదుతనుంగురు సంగరార్థమై, యుక్కున దారసిల్లునని యుక్కశమంపిన రీతి వేగురుం,జుక్క సురేంద్ర దిక్కువను శోభిలె...శశాం. 4. 126.

వేగు(ల)వాఁడు వి. (√వేగు) రాజ్య సమాచారము తెల్పువాఁడు, చారుఁడు

క. మొదల నొక వేగువానిం, గదలరయఁగ బనిచి పిదపఁ గార్యము సేయం, బదిలమని పలికె శరభుఁడు, పదపడి మైందుండు నట్లు పలికెఁ బలుకుఁడున్ భా. రా. యు. 172

ద్వి. పదపడియుడు రాజుపై దిననాథుఁ, డదెవచ్చె నని చెప్ప నరుదెంచు రీతి, వేగువాఁడును బోలె వేగురుఁజుక్క, బాగుగా బొడిచినఁ బలపల వేగె...ద్వి. హరిశ్చ. పూ. 547.

గీ...మహానీయ వైభవ మెసక మెసఁగ, వఱలు వరపతి మందిర ద్వారభూమి, సేర వరిగి యా వేగుల వారు ప్రీతి భార విరా 3. 74

ద్వి. వేగులవారిచే విన్న వార్తలకు, వేగ నిస్సాణంబు వ్రేయంగఁ బనిచి ... రం రా యు 335 పొ. 29. పం.

వేచ సం వి. అ స్త్రీ. జీతము, కూలి

వేచేందము(లు) వి. (వేయి+చందములు)

ద్వి. వేచందములఁ గృపా వివశుఁడై యీవఁ,గాచిన పిదపఁ గుక్కల కిచ్చినట్లు...ద్వి పరమ. 2. 61. పొ.

వేచు¹ స క్రి ఎదురుచూచు, ప్రతీక్షించు

చ. విభుమరిఁ జంపనుం దెలుప వేచుట లెస్సప్రశాప భాషణం,బున వెడ మల్లి కుట్టులను బొంకుల వానిఁ గలంగఁ జేసి రేఁ,చినఁ దనపూఁవుదప్పు ...భార శాం. 3. 20.

సీ ధార్త్రరాష్ట్రులు మాతతనయ సౌబలులును దెలుపన వేతురు చిన్న సన్న...భార విరా. 1 47.

క. ఈ చందమునఁ దెఱపులు, వేచియుఁ బయిఁ బూఁచిలాంచి వేసియుఁ బైపైఁ, ద్రోచుకుధిరమునఁ దడిసిరి పూచిన మోదుగుల తోడఁ బుట్టువు లగుచున్. ఉ హరి. 3. 68

వేఁచు² స. క్రి. (√వేగు) బాధపెట్టు, క్లేశము నొందించు (ఈ యర్థమునం దిది నిరనుస్వార మనుటకు ఈ క్రింది భారత ప్రయోగము నిర్ధారకము)

ఉ. కీచక కోటిచేత నొక కీడును బొందక వచ్చి తమ్ముని,న్వేచిన దుర్మదుఁడు సుమునిఁ గొలువం జనెనమ్మ యంత బో,కేచిన నూతులీ యొదలి కింత యపాయ మొనర్తురమ్మ వే,కాచి విరోధులం దునుమఁగా నిటు మట్టుదురమ్మ నీ పతుల్. భార. విరా 3 44

శ్లో॥ దృష్ట్వా సైరంధ్రి ముక్తాసి దిష్ట్యాసి పునరాగతా, దిష్ట్యా వినిహతా స్సూతా యేత్వాం క్లిశ్యన్త్యనాగసం. సం భార విరా. 28. 28.

http://teluguthesis.com/index.php

ఉ కాఁక చెదిర్చి సంగరముఖంబున హెచ్చిన రాజ వంశముం, గూఁకటి వేళ్లతోఁ బెఱికి గోత్ర వధంబును జేసినట్టి యా, ప్రేఁకపుఁ గీడుగాక ప్రజ వేచఁ దలంచిన గోరుచుట్టు పై, రోఁకటి పోటు చందముగ రోసి జనుల్ నముఁ జూచి తిట్టరే జై. భా, 1 64.

వేచేంగులపాగ వి (వేయి + చుంగులు + పాగ) సహస్రఫణుఁడు, వేయి పడగలు గల వాఁడు, శేషుఁడు (ఆప్ర శ ర.)

వేటు = వ్రేటు వి (√ వేయు.) 1. దెబ్బ, హాతి.

మ. మద దంతావళ దంతముల్ నఱకు నమ్మాత్ర వంతు లుద్భ్రాంతతన్, బెదరం బల్లెము గుజ్జమున్ రవుతునున్ వేటూరు తుండెంబులై, చెద రంగా...విక్ర 6 79

క. ఒకయే టొక పో టొక వే,టొక యాటొక ముట్టిపాలు నొందక తం,డక్కడ పుటలుమాన్పె నొక్కం,డకలుష దివ్యాస్త్ర తతుల నదియట్లుం డెన్ శకు 2. 104.

ద్వి అరుదుగా రౌతును హాయముఁ బల్లెమును, దురమున వేటాఱు తునియలు గాఁగ. .హరిశ్చ. పూ. 132.

2. వైచుట, వేయుట.

పి...అచ్చుతోన నే యచ్చైచనఁ గైకొని మాట లాడిన యట్లు వేటు గలుగఁ, దలపు గతి వచ్చు గోరిన దాయమనఁగ, శకుని జూదము దీని యచ్చొత్త యనఁగ, గెలుపు వాయది కాయొడ్డు గెలువనేర్చి, యేళ్లఁ బిడికిళ్ళ విడిపించి యేన కొందు. ద్వా. 10 88

వేటుగజ్జెలు వి బ. (వేటు + గజ్జెలు.) నాట్యమందు కాళ్ళకు కట్టుకొను గజ్జెలు.

గీ వేటు గజ్జెలు మద్దెలల్ వీణచెంగు, మురళి సారంగ తిత్తి కిన్నెర రబాబు, శంఖకాహళాది వాద్యముల్ సరసరీతి, పాటశ్రుతిఁ గూడి నాద మేర్పాటుచేయ. మల్హపు. 4. 64.

వేట్లాడు అ. క్రి. (వేట్లు + ఆడు.) దెబ్బలాడు, కొట్లాడు.

వ. తల్లంకక బింకంబున నంకంబునకుఁ జంకించక వేట్లాడ నగ్గలిక డగ్గరు నవియును. (ఇది చకోర విహార వర్ణనము.) ఘటికా. 2 146.

వేడ సం వి అ. స్త్రీ ఓడ, పడవ.

వేడబము వి. (సం. విడంబః) 1 వంచన, మోసము

మ. కని యద్దేవుని తోడ వేడబమునం గప్పంబు గార్యంబుగా, నముఁ బుత్తెంచుటఁ జెప్పవోడితి .. ఉ హరి. 4 182

మ తలఁపుల్ చిచ్చులు మాట లుజ్జ్వల సుధాధారల్ విభుండైన పువ్విలుతున్ మెచ్చర యన్యులన్ వలతురే విశ్వాసమున్ లేదు క్రూ, రలు తోడుం బతినైనఁ జంపుదు రధర్మల్ నిర్దయల్ చంచలల్, వెలయాం డ్రెక్కడ వారి వేడబములా వేదాంత సూక్తంబులే. భాగ. 9 417.

ఆ. వేశ్య మీఱఁగాను విప్రులు చూడంగ, వచ్చి చక్రియజ్ఞ వాటిలోన, జేరి ద్విజుల నడుమ సిరి తోడఁ గూర్చుండి, విడెము సేయుచుండె వేడ బమున వేం మా. 1. 139., కాశీ 6. 89.

2 మాయ, కపట ప్రవర్తనము

ఆ. విలయ కాలమందు విశ్వంబు నీ పెద్ద,కడుపు లోన దాఁచు కడిమి మేటి, నటుఁడ వీవు నేఁడు నాగర్భజుఁడ వౌట, పరమపురుష వేడబంబు గాదె భాగ. 10 పూ 129.

చ సబలు నశక్తుఁ జేయుదు వశక్తు బలాఢ్యునిఁ జేయు దజ్ఞునిన్, విబుధు నొనర్తు నవ్విబుధునిన్ జడుఁగా నొనరింతు వెల్లెలుం,గబడు భవత్ప్రభావ మజకంతుహరాదు లెఱుంగలేరు వే,డబములు గాక యైహిక జడత్వము లున్నవె నీకు రాఘవా ఉ రా 5. 223

3. నడవడి, ప్రవర్తనము.

గీ తపమునకు విఘ్నకరియంచుఁ దలఁపఁడర్కుఁ, డోలయు వర్షావధూటి పయోధరముల, వేయి కరముల నింపె నవ్వేడబమున, నపుడ శాంతించె నతని మహాతపంబు. కృ శకుం 1. 89

4. వేషము.

సీ అస్త్రంబు ధరియించు నఁట తపస్వియు నక్కె, యిట్టి వేడబము లెయ్యెడలఁ గలవె .. కాశీ. 7. 46.

http://teluguthesis.com/index.php

చ. ప్రబలతర ప్రభుత్వమున భాసిలు ఘోటకహో
యొసంగఁగా, నిబిడ తమ ప్రభావమున నేర్పు
మెయిం గొనినాము గాని సా,హెబు నవుబత్తు
దీని నెవరేని యెఱుంగక యుండ దొంగ వే,
డబమునఁ దెచ్చికొంటిమె తడం బడకిట్టు
అనంగ న్యాయమే రంగా. 2 216

విశే. మహోక్షము, చక్కనిది.

సీ ఈ వేడబపు మొల్ల పూవు క్రొం బొదరింటఁ
జాన యుంచుక సేపు సంచరించె, నీ నిగారంపు
ద్రాక్షాలత నికాయ శాయమానాతరంబుల
కడ నొకింత సేపు నాళీక పత్త్రాక్షి సేదఁ దీర్చు
కొనియెఁ గన్గొన రమ్మ యో కొమ్మలార.
రసిక. 4 43.

వేడము = వేలము వి మండలాగ్రము, ఖడ్గము.

చ ... వేఁడి వేలుపుం, గొదమలు దార పావ
కుని కుఱ్ఱలు చిచ్చఱకంటి నెచ్చెలుల్, తుది
జము వేడముల్ పిడుగు తునకలు వానర వీరు
లొక్కటన్. రామా. 7 180 (శ ర. సా.)
(తుదఱము వేఁడముల్, అని ముద్రిపా.)

సం. వి. అ. న రంధ్రములు లేని గట్టి మంచి
గంధపు చెక్క.

వేడించు సం. క్రి. పరివేష్టించు, ముట్టడించు

ద్వి. అదె కపిసేనతో నా రాఘవుండు, విడిసినాఁ
డీలంక వేడించి యింకఁ, గడిమి నెవ్వఁడు
చూపఁ గలవాఁడ వీవు . రం. రా. యు.
348. పొ. 29. పం

ద్వి. అతిఖలకరి హరి శాబరాజి, దశాహిణులు
పదునైదు నెన్మిదియు, ఖూడికొల్వఁగ వచ్చి
కుటిలుఁడై మధుర, వేడింప విని క్రొవ్వి
వేడింపకున్న, గాదని బలుఁడు సంగత రమా
బలుఁడు ... అ. మ క. 3.170 పొ 18 పం

ద్వి. తవిలి యా వనదేవతలు వనశ్రీకి, సవరించు
దీపికా స్తంభంబు లనఁగ, మొగశిరో మాణిక్య
ముల పాఁపఱేలు, తగిలి వేడించు చందనములు
గడచి .... ద్వి. పరమ. 5. 371. పొ.

అ. క్రి. వ్యాపించు, ప్రసరించు

ద్వి. తనివి పిమ్మట నల సౌమదామములు, తన
కొప్పునం బూని తన కొప్పుతోడ, మించులు
జలదంబు మీఁద వేడించు, సంచున నొసపరి
నవతుగాఁ జుట్టి ... ద్వి పరమ 5. 381.పొ

ద్వి. చినుకు సోయగమున జీవరత్నములు, మెలఁ
గెడు జాడఁ బ్రామినుకు వజ్రములు, తులకింప
జలజల తూర్పెత్తినట్టి, మెలపున వలపుఁ
దెమ్మెరలు వేడించు, నలువున ద్వి పరమ
3. 170. పొ.

స క్రి చుట్టివచ్చు

ద్వి. చటుల మృగాళిపై శార్దూల ములుకు, ఘటన
నాఁబోతులఁ గడిమి వేడించి, మల్లడి గొన
నొక్క మటి మల్లరముల, దల్లువల్ గొమ్ము
లుద్ధతి నొల్లగిల్ల ... అ.మ క 5 26 పొ 4 పం

వేడుక = వేడ్క వి. (√వేడు.) 1 కుతూహలము,
ఉబలాటము.

సీ. మునిదత్తగు మంత్రమున గొంతి కన్నియ
నాఁడు వేడుక దినవాథుఁ దనకుఁ, బ్రత్యక్ష
ముగఁ జేసి పడయుట. భార. శాం 1 16.

క. వేడుకపుట్టిన జూదం, బాడునె ధర్మజుఁడు ...
భార. ఉద్యో 1 24.

క. నా మోహము నా వేడుక, నా మానము నా
ప్రియంబు నా తగులము నా, ప్రేమమ్మును నా
తెగువయు, బామము కొందంగ నూరక యె
పోవుదునే హర 7 131

గీ తెలియ నానతి యిమ్ము పందియము దీఱ,
వినఁగ వేడుకయయ్యె సవిస్తరముగ . పారి
1 36.

2 అభిలాష, కాంక్ష.

ఉ .. లక్ష్మి గనుగందని వేడుకఁ గృష్ణరాయనిం,
జేరువ కాక వావి సెడఁ జెందునె సోదరుఁడైన
రుద్రునిన్ ఆము. 1. 38.

క. అనఘా యిది యెంతటి పని, విను నా దెస
నీకు నింత వేడుక గలదేఁ, గనుదెఱచి చక్కఁ
జూడుము, మనలో మనకింత గలదె ... భోజ.
4. 235.

సీ . కుముద బాంధవుని తోడఁ.

గీ. రోడు నీడయి క్రీడించు వేడుకలర ... దశా
1. 45.

3. సంతోషము.

http://teluguthesis.com/index.php

గీ. సహజ కరుణా కటాక్ష వీక్షణ విశేష, దీపితాశేష ధనకృతార్థీ కృతార్థి, కలితచాటు సుధాపూర్ణ కర్ణుఁడగుచు, నిందువేడుకతోఁ గొలువుండు నపుడు విక్ర. 1. 106.

చ. విశదముగా నెఱింగి కడువేడుకఁ బొంగి సుమాలి యయ్యెడన్...ఉ. రా. 2 211.

శా. శ్రీ నారీమణిఁ బోలు వేంకమ వరించె న్వేడుకల్ మీఱఁగన్ దశా 1 55.

4 వినోదము

ఉ. లేమ యొకర్తు వేడుక నశీక వశీకరణంబు జాతిగా, బూమియ దాను బన్నుకొని ... నైష 3 98.

ద్వి వేడుక జట్టి గావించి నాపూన్కి వీడనాడకు... ద్వి హరిశ్చ ఉత్త. 1485.

వ... వేడుకకుం జూడవచ్చిన . అము 4. 35

5. ఉత్సవము, సంతోషకరమగు కార్యము.

ఉ వేడుక నిట్లగణ్యరుచి విభ్రమ ధన్యయ గేంద్ర కన్యరాఁ, జూడఁ దలంచి నిల్చిరి వసుక్షితిపాల పురీ పురంధ్రికల్ ..వసు. 6 64.

క. అని మధుర వచన రచనల, దనుజేంద్రుని వలరఁజేసి తగ మజ్జన భోజన విధులతండు వేడుక, లొనరింపఁగఁ దృప్తిఁ బొందియుండెడు వేళన్. విక్ర 2 152.

6. విలాసము.

సీ. పెనిమిటి గలదాన నని కాటుక ధరింప వేడుకలా యంచు విడిచి కట్టు.. శుక. 2. 115.

మ. బలి దైత్యేశ్వర కంచె యీ గిరిదరీ భాగంబుల న్వేడుకల్, పొలయం గ్రీడలు సల్పు కిన్నరసతుల్...దశా. 2. 153.

7. అవలీల, హేల.

మ. కొనియెం గంచుకముల్ సముద్భట నటద్ఘోటీ ఘట ప్రౌఢిఁ గై,కొనియె న్వేడుకఁ జీడికోట యహిత క్షోణీశులల్లాత...కాశీ. 1. 38

వేడుక(ల)కత్తి(త్తె)య వి (√వేడుక.) 1 వేశ్య

చ. విను మది నాకలోకమున వేడుక కత్తియ దాని దానవి,జనన విధాన మొక్క మునిశాపము తెంది మహోదయంబునన్. అమవది ... కవు. 4. 141.

గీ... కలికి వేడుకకత్తె శ్రీ కామకోటి, గనయు నేకామ్రనాథునిఁ గరిగిరీశు. కాశీ 3 107.

ఉ వేడుక కత్తెనంచు రతివింతల నిన్ భ్రమయింపఁ జూతునో, మోడి వహింతునో భువన మోహన నేనని కాకయేల పెం,డ్లాడితి వంచు రాధా మాధవ సంవాదము. 2. 29.

2. వ్యభిచారిణి, జారిణి

ఆ వారి వాదు సూచి వారింపఁగా వచ్చి, యోర్వ తింపలేక యెల్ల మునులు, నమర నరుల నడుగ నా వేడుకల కత్తె, యెఱుఁగుఁ గాని యితరు లెఱుఁగ రనిరి. భాగ 9. 380.

వేడుకకాఁడు విశే. (వేడుక + కాడు) 1. కౌతుకవంతుఁడు, ఉబలాటము కలవాఁడు.

క. పాఱెడు నీరెడ త్రెవ్వగ, దాఁటి బెడదమైన యెండ దనుకఁ గని పురం,బాఱె మడువంత వేడుక, కాఱులు జాలరులు సొచ్చిక్రిందు కొవంగన్. భార శాం. 3. 192.

2. కాంక్ష కలవాఁడు, అపేక్ష కలవాఁడు.

క. కయ్యంబుల వేడుక కాఁ,డయ్యున్నత కలహకేళికా కాంక్షుఁడై, నెయ్యమున వచ్చె నారదుఁ, డయ్యెడ దివినుండి వారి నభిదర్శింపన్. రాఘవ. 2. 78.

3. విలాసవంతుఁడు.

గీ. దంద శూకంబు కలలోనఁ దరుణిఁ గూర్చుఁ గాంత కలలోన దందశూకంబునుచు, శెట్టి వేడుక కాఁడో రత్నేశ్వరుండు, జంపతులఁ జేయుదాఁకను జెలము కొనియె. కాశీ. 6. 172.

4. క్రీడాసక్తుఁడు.

ఉ. నెత్తము మీఁద గౌతుకము నిర్భరమై జని యించె నిప్డు మా,చిత్తములందు నీవు గడుఁ జిత్రవు జూదరి వాత్మలోన ను,ద్వృత్తుఁడు సీరపాణి కడు వేడుక కాఁడతనిన్ జయింతు వే, మిత్తఱి మమ్మొకింత గదియింపు మొనర్పుము తత్ప్రసంగమున్. హరి. ఉ. 3. 227.

ఉ తోడి కుమారులున్ సఖులు ద్వారము వంద కరారవిందముల్, మోడిచి ఫాలభాగమున మోపి నమస్కృతు లాచరింపఁగా, నాడు నుండెగాని ముని కంజలి సేయఁగ నేరఁడయ్యెన, న్వేడుకకాఁడు పుట్టదొక వేళ వివేకము దొడ్డవారికిన్. కాశీ. 6. 5.

http://teluguthesis.com/index.php

5. వినోదకరుఁడు.

క. ఆడెడు వారల కిచ్చును, పాడెడు వారలకు
నిచ్చు భట్లకు నిచ్చున్, జాడఁబ వరులకు నిచ్చును,
వేడుకకాండ్రకు నిచ్చు వివిధార్థంబుల్
విక్ర. 2 164.

క. సంగడి లోకము లన్నియు, మ్రింగుచుఁ
గ్రక్కుచును బయల మెలఁగించుచును,ప్పొంగెడు
వేడుక కాఁడటు, మ్రింగుడు వడె బకుని చేత
మీఁదటఁగి నృపా భాగ. 10 పూ 446

1 ఉపపతి, జారుఁడు.

,... మంత్రి నందమందు జార చోరవిటధూర్త
వర్గంబులం గూడి వేడుక కాఁడై పుణ్యస్త్రీల
నెలవరునఁ జెఱుచు చున్న వాఁడు ..శివరా.
3. 48.

క...వినుమే వగనైన నీదు వేడుక కానిం, గొని
తెచ్చెద మచ్చాతురిఁ, గనవే నేఁడనుచుఁ బల్కి
గ్రక్కున వెడలెన్ శశాం 4 45

2. విటుఁడు

మ. ఒక యేకాదశి నాఁటిరేయి నముత్రైయున్నట్టి
రోవెట్టు వే,డుక కాం డ్రెవ్వరు రామిఁ బల్లవుఁ
డొక్కండున్ లేక లోఁగ్రాఁగి క,య్యకడన్ నిల్వ
నహింప కిల్వెడలి యాతాయాతరీతిన్మనో,
వికలత్వంబున వాడవాడల విటాన్వేషంబు
గావించెదున్. వైజ 2 69.

ఉ. వేడుకకాండ్రకై తిరుగు వేశ్యల నాడిన జాడ
నమ్మ ని, ట్లాడఁగఁ జాడియాఁనె ... ఉ. రా
4. 204.

వేడుకచేయు అ. క్రి. (వేడుక+చేయు.) కుతూహల

సీ. గంగాపది విలోకన మాత్ర వాఙ్మనః కాయ
సంభవమైన కల్మషమణఁగు, వినిన వేడుక చేసి
యు గనుంగొనెఁ జే నంటిన మునిఁగిన నవఘ
చరిత . జాహ్నవి. 1. 26.

వేడుకజోదము వి (వేడుక+జూదము.) వినోదము
కై యాడు జూదము.

వ్యావ బలరాముఁడు రుక్మితో వేడుక జూదమాడె
నందురు.

వేడుకపడు అ. క్రి. (√వేడుక) కుతూహలపడు, ఉబలాట పడు.

క. నను సీతఁడు వేడుకపడి, కొనివచ్చెను వీని తోడి
గోష్ఠికి దగుతై, యునికి తగ దితనికొక మే,
లొనరించి యథేచ్ఛఁ జనుట యుక్తము
నాకున్. భోజరా. 2 112.

క. వచ్చితి రథంబు దెచ్చితి, విచ్చేయు మటన్న
సీత వేడుక పడుచున్, బొచ్చెంబు లేని కృప
నెల, విచ్చెద పతి యనఘ పోదమే వనముల
కున్. ఉ. రా. 6. 230.

స క్రి. కోరు, అపేక్షించు

ఆ విష్ణుఁ జూడ నీవు వేడుక పడితి నా,కైన పజున
కైన నరిది విష్ణు, దర్శనంబు . భార. శాం.
2. 245.

వేడుకసలుపు అ. క్రి (వేడుక+చలుపు) క్రీడిఁచు,
భోగించు

క. కావున బర కాంతా రతి, ధర్మ మార్గ గతి
దప్పక యి,చ్ఛావృత్తి నాత్మ భామినితో వేడుక
సలుపవలయు దురిత విదూరా వి పు 4 224.

వేడెము వి (క వేడె.) 1 అశ్వగతి విశేషము, గుఱ్ఱముల మండలాకార గతి.

శా. ...గోత్ర ధరా ధరేంద్రములు వ్రీలన్ లీలమై
వేడెముల్, దోలున్ ధేయని యశ్వ కిన్నర
పురుస్తోమంబు లూటాడగన్. రాజ చ. 2 29.

చ పతి యల తేజినెక్కి నరపాలురు గొల్వ
హయాధిరోహ పాండితి సరిదాఁట్లు జోడవలు
విల్బరమున్ రవగాలు వేడెముల్, జతనము
మీఱఁజూపి ... చంద్రా. 2 70.

సీ గడగడ వడఁకి పల్గడ గడల్ విడచి కకావికలై
పోయె గడల పొఁజు, చేతి క్రోవులు వైచి భీతిఁ
జై వులుజారె బగ్గము పాడె తుపాకి మూక, కేడె
ముల్ విడి మాని వేడెముల్ పంచ బంగాళమై
పాఱె గుఱాల వారు . . రా వి. 5 15

2. మండలగతి, చుట్టు తిరుగుట.

సీ. పద్మాలయోదర ప్రౌఢ సారసవీథి నంచల
వేడెంబు లరసి కొనుచు . . వసు. 6. 97.

క దాడింబ పండ్లకై వెన వేడెంబులు బెట్టిఁ
జిలుక విరిబోణి నీ,కోడె చనుగుబ్బ కవకై,
వేడుకఁబడి తిరుగు నమరవిభు మదిఁబోలెన్.
అహ. 2. 96.

http://teluguthesis.com/index.php

సీ. ధమ్మిల్ల సురతరు స్తబక వాసన కళుల్ ఝుమ్మని చుట్టు వేడెమ్ము గొనఁగ ఘటికా 2 97.

వేడెవెట్టు స. క్రి. (వేడెము+పెట్టు) పరివేష్టించు, ముట్టడించు, చుట్టుముట్టు

ఆ. చౌకళింప కుండఁ జతురంగ బలముల, సొరిది వేడెవెట్టి చుంచు విరియఁబట్టి, చదివి నొసలి పట్టిక మీఁదఁ గ్రనవట్టి మెఱయు బిరుదపద్యమపుడు. జై. భా. 7. 147.

పరివేష్టింపఁ జేయు (శ. ర.)

వేడెవెట్టించు స. క్రి. (√వేడెపెట్టు) పరివేష్టించు, చుట్టుకొను.

వ. లంకకుఁ జని విడిసి వేడెవెట్టించి యగ్గలు పట్టించిన. భాగ. 9 289.

వేడెంపుగట్టు వి. (వేడెము+గట్టు.) చక్రవాళపర్వతము

శా. కేళీలోలుఁడనై భుజాంగదముగాఁ గీలింతునో కాక డా కాలం బెట్టుదునో నిజాంక కటకాకారంబునన్ గ్రాలఁగా, బ్రేలం ద్రిప్పుదునో యెఱుంగఁ బడ నవ్వేడెంపు గట్టెత్తెదన్ ... రామా. 7. 65.

వేడ్క=వేడుక వి. 1 సంతోషము. (దీని యామ్రేడిత రూపము వేవేడ్క)

గీ. ... బహు భక్ష్య భోజ్య లేహ్య, చోష్య పానీయముల మధుసూదనుండు, సారెఁగొని యాడుచును వేడ్క నారగించె పారి 2. 19

గీ. .. అన్నయ సిద్ధమంత్రి, కొలువు గూర్చుండి వను వేడ్కఁ బిలువఁ బంచి విక్ర. 1 19.

గీ. జానకీ నాథ సురలిట్లు శార్ఙ్గిచేత, నభయ దానంబుఁ గొని వేడ్క నరిగి, రంత. ఉ రా 2. 2.

మ. ఎలమిం దుమ్మెద గ్రమోఁత వాసోరజత్తై యింపొంద మత్తిల్లు కో, వెలసిం కోరుల కూజిత సాట లమరన్ వేవేడ్కతో నాలిగా, డ్యువ్వల పేరంగల నట్టువుల్ గఱవఁ గోప్పుల్ పూపులే దివ పాత్రల కయ్యోమని నాద్యము తెపుసరుల్ దాల్పంగ నిచ్చెఁగడుః ఖుతూవాలమ్ము.

మత్త వేఁడికోలుచితంబె కావున వేడ్కతోఁ జని సోమకున్. భార. ఆది 5. 218

ఆ. అతఁడు చిఱుతనాఁడె యాచార్యకులమున, వేడ్క వేదశాస్త్ర విద్య లభ్యసించుచుండ ... ఆము 4 41

సీ గీ ... మేనకాదేవి కుదయించె మేలు వేడ్క. హర 8. 20.

3. అపేక్ష, కోరిక.

ఆ. బాలకేళి మీఁది భరము క్రమంబున, విడువఁ గళల యందు వేడ్క సొనిపి, నయముతోడ వర్తనంబుల శిక్షింపు, నెలఁత కేడుగడయు నీవ కాదె. భార విరా. 1. 251

క. ఒదవెడు తృష పెల్లిదమున, వదనము వడు వట్లు వట్టె వాసిత రాజన్మదిరా రసమానఁగ నా హృదయంబున వేడ్క యొసక మెసఁగెడుఁ దరుణీ. భార. విరా 2. 88

4. వినోదము,

క కలిమికి భోగములు కదా, ఫలమని తమ మెఱసి బయలు పడ బెల్లుగ వివ్వలబిడి భోగింపక వేడ్కలు సలుపఁగ నలయు భటుఁ దఢంభువతోడన్. భార విరా. 1 140

సీ. వేడ్కకై మానుషి విగ్రహంబు ధరించి విహరించు తొలుకారు వేళవోలె ... శివరా 3.31.

5. ఉత్సవము.

గీ. ... గొల్లవారింటి వేడ్కఁ గన్గొనఁగవలయు నీలా 3 46.

వేడ్కకత్తె వి. (వేడ్క+కత్తె) విలాసవతియగు స్త్రీ

సీ. ఘనుఁడైన జమదగ్ని మునినాథు కూరిమి నలరు యుంచు పెనుఁబాళ వేడ్కకత్తె. క్రీడా. 1. 129.

వేడ్కకాఁడు వి. [illegible]

ద్వి. చను వేడ్కకాఁడు దోసం బెగ్గఁ డెందున్ ... యాడుమాట నీయఁ దేను గంటి .. పండితా. పురా. 116 పా.

సీ తొలుమామ యగు దక్షు తలఁ ద్రోఁట నధుచక్కి విహారణం బొనరించు వేడ్కకాఁడు... భీమ. 8. 86,

http://teluguthesis.com/index.php

వేడ్కపడు అ. క్రి. (వేడ్క + పడు) వేడుకపడు, కుతూహల పడు

గీ. వేడ్కపడె నెమ్మనంబులో విబుధ రాజు, భోజ కన్యా స్వయంవరంబునకుఁ బోవ ... నైష. 3. 33.

క. అతని సదాశివమూర్తి, ప్రతిమాన విలాసు వేడ్క పడి పరమ పతివ్రతలకు నగ్రేసర పార్వతి సైతము కంటి రెప్ప వాల్పకచూచెన్. వరాహ. 6. 57

స. క్రి. అపేక్షించు.

ఉ. అక్కట యేను వేడ్కపడి యానెడు నాసవ మర్థిఁ దేరగా... భార. విరా. 2 93.

వేడ్కసేయు స. క్రి. (వేడ్క+చేయు.) అపేక్షించు

చ...పూని యొకటింగడతేర్పఁ గడంగ లేక యెల్లిదులగు వారికేఁటికి సలిల విహారము వేడ్కసేయఁగన్ ఉ. రా 3 7.

వేణ(ణ్ణ) సం. వి. అ. స్త్రీ. నదీ విశేషము, కృష్ణా నది యొక్క యుపనది.

వేణి సం. వి. ఈ. స్త్రీ సొగసుగా నల్లిన జడ

సీ...జడలు గట్టియు నింత చక్కనైనది వేణి దీర్చిన నెరులెంత శ్రేణి యగునొ ... కు. స. 7 434

1 జట 2 అలంకార శూన్యమైన జడకట్టు, వ్రేలాడెడి జొట్టు 3 ప్రవాహము. 4. గంగా యమునా సరస్వతుల సంగమస్థానము, ప్రయాగ క్షేత్రము.

వేణిక సం. వి. అ. స్త్రీ 1. అల్లిన జడ 2. ఎడతెగని ప్రవాహము, ప్రవాహము

వేణీబంధము సం. వి. అ. పుం. జడగా నల్లిన జొట్టు.

వేణీవేధని సం. వి. ఈ. స్త్రీ. జలగ, జలూక.

వేణీవేధిని సం. వి. ఈ. స్త్రీ దువ్వెన, కంకతిక

వేణీసంహారము సం. వి. అ. పుం. 1 జొట్టు జడగా నల్లుట, జొట్టు ముడివైచుట 2 భట్ట నారాయణ రచితమగు నొక నాటకము.

వేణుఁడు సం. వి. అ. పుం. 1 సంకీర్ణజాతి వాఁడు వీనికి మురజాది వాదనము వృత్తి 2 వేనుఁడు. స్వాయంభువ మను వంశమునఁ బుట్టిన 'అంగరాజు' పుత్రుఁడును, పృథు చక్రవర్తి తండ్రియు నగు నొక రాజు ఇతఁడు వర్ణసంకర కారకుఁడు

వేణుకము సం. వి. అ. న. వెదురు పిడిగల యంకుశము

వేణుకర్కరము సం. వి. అ. పుం. కరంపీరము, గన్నేరు. (వృ. వి.)

వేణుజము సం. వి. అ. పుం. వెదురు బియ్యము. ఇట్లే వేణుయవము మొ॥

విశే. (అ. ఆ. అ.) వెదురునందు బుట్టినది, దండము. మొ॥

వేణుధ్మఁడు సం. వి. అ. పుం. పిల్లనగ్రోవి యూఁదు వాఁడు

వేణునము సం. వి. అ. న. మరేచము, మిరియము

వేణునిస్రుతి సం. వి. ఇ. స్త్రీ ఇక్షువు, చెఱుకు (వృ. వి.)

వేణువాదుఁ(దకు)డు సం. వి. అ. పుం. పిల్లనగ్రోవి యూఁదువాఁడు

వేణువు సం. వి. ఉ. పుం. 1 వెదురు 2. రెల్లు 3. పిల్లనగ్రోవి.

వేతనము సం. వి. అ. న. 1. జీతము, భృతి, కూలి. 2 జీవిక, జీవనాధారము 3 వెండి-రజతము

వేతనానపాకర్మము సం. వి. న్. న. 1 ఇచ్చెదమనిన జీతము, కూలి మొదలగునవి యియ్యకుండుట 2 జీతము, కూలి మొదలగునవి యియ్యనందులకై తెచ్చెడి అభియోగము

వేతనానపక్రియ సం. వి. ఆ. స్త్రీ వేతనాదానము

వేతని సం. విశే. (న్ నీ న్) జీతము గలవాఁడు, జీతము పుచ్చుకొనుచున్నవాఁడు.

వేతము సం. వి. అ. పుం. బెత్తము, వేత్రము

వేతలలపాము వి. (వేయి + తలలు + పాము.) శేషుఁడు, అనంతుఁడు

చ. జగములు గ్రుంకవే నెలయుఁ జాయ మగండును రేటదప్పరే, వగులదె నేల వేతలల పాము దలంకదె తిప్పలుఱ్ఱ వ్రేపగ లిరు లెల్లెడన్ గవియఁ బర్వవె సంద్రము లింకఁ జాలవే, రగులదె నల్వగ్రుడ్డు గమి రాముని కించుక కీడు గల్గినన్. అచ్చ. రా. అర. 48.

http://teluguthesis.com/index.php

వేతసము సం. వి. అ. పుం. 1. పేము, రెల్లు. 2. ప్రబ్బలి 3. దబ్బచెట్టు (వృ. వి.)

వేతసి సం. వి. ఈ. స్త్రీ. పేము.

వేతసుఁడు సం. వి. అ. పుం. అగ్ని. (అ. ని.)

వేతస్వంతము సం. విశే. (త్. స్వతీ. త్.) రెల్లుతో నిండినది రెల్లు కలది (దేశము)

వేతాళుఁడు సం. వి. అ. పుం. 1. ఒక జాతి పిశాచము, శవము నాశ్రయించియుండు భూతము 2. ద్వారపాలకుఁడు

వేత్త సం. వి. ఋ. పుం. 1 తెలిసినవాఁడు జ్ఞాని. 2. ఋషి 3 భర్త, పెనిమిటి 4 పొందినవాఁడు, సంపాదించినవాఁడు

వేత్రకీయము సం. విశే. (అ. ఆ. అ.) పేముతో నిండినది (దేశము)

వి. అ. పుం. వేత్ర సమూహము

వేత్రధరుఁడు సం. వి. అ. పుం. 1. ద్వారపాలకుఁడు. 2 అధికారికి ముందు వెండి బెత్తము పట్టుకొని పోవువాఁడు, వేత్రహస్తుఁడు, కట్టిక.

వేత్రము సం. వి. అ. పుం. 1 పేము (వృ. వి.) 2 చేతికఱ్ఱ, ద్వారపాలకుని చేతి కఱ్ఱ.

వేత్రయష్టి సం. వి. ఇ. స్త్రీ. వేఁప బెత్తము

వేత్రవతి సం. వి. ఈ. స్త్రీ. 1 ద్వారపాలకురాలు 2 మాళవ దేశమందలి యొక నది.

వేత్రాసనము సం. వి. అ. న. పేము కుర్చీ

వేత్రి సం. వి. న్. పుం. 1 ద్వారపాలకుఁడు, కావలి వాఁడు 2 వేత్రహస్తుఁడు, కట్టిక.

వేద(త)ండము సం. వి. అ. పుం. ఏనుఁగు

వేదగర్భుఁడు సం. వి. అ. పుం. 1 బ్రహ్మదేవుఁడు 2. వేదము చదివిన బ్రాహ్మణుఁడు 3 విష్ణువు

వేదజ్ఞుఁడు సం. వి. అ. పుం. వేదవేత్తయైన ద్విజుఁడు.

వేదదృష్టము సం. విశే. (అ. ఆ. అ.) వేదములయందుఁ జూపఁబడినది, వేదవిహితమైనది

వేదన సం. వి. ఆ. స్త్రీ. 1 జ్ఞానము, తెలివి. 2. సుఖదుఃఖానుభవము 3 బాధ, యాతన 4 సంపద, ఆస్తి, ధనము 5 వివాహము, పెండ్లి. 6 ఇచ్చుట. వితరణము

వేదనము సం. వి. అ. న. వేదన.

వేదని సం. వి. ఈ. స్త్రీ. స్పర్శజ్ఞానము గలది. స్పర్శేంద్రియము.

వేదనిందకుఁడు సం. వి. అ. పుం. వేదములు నిందించువాఁడు 1 నాస్తికుఁడు. 2 బౌద్ధాది మతస్థుఁడు.

వేదపారగుఁడు సం. వి. అ. పుం. వేదము తుదముట్టఁ జదివిన ద్విజుఁడు

ఇట్లే వేదాంతగుఁడు

వేదపుగనివేల్పు మి. వి. (వేదము+గని+వేల్పు) వేదములకు గనియైన దేవుఁడు, బ్రహ్మ

చ. కృప దిలకింపఁ బెంపఁ బరికింపఁ గలాఁడుద
యించునంచు వేదపుగనివేల్పు సెపిఎవఁ బదం
పడి నిన్నుఁ దలంపఁ జొప్ప డెన్ ... ఉ. హరి
2. 197.

వేదమాత సం. వి. ఋ. స్త్రీ. గాయత్రి.

వేదము సం. వి. అ. పుం. 1 జ్ఞానము, తెలివి 2 ప్రాఁజెసువు శ్రుతి (ఇది ఋగ్వేదము యజుర్వేదము, సామవేదము, అథర్వవేదము అని చతుద్విధము) 3 దర్భ గడ్డిమోపు 4. మేడిచెట్టు యజ్ఞాంగము 5 వివరణము, వ్యాఖ్యానము. 6 ఛందస్సు

వేదవాక్యము సం. వి. అ. న. వేదమునందలి వాక్యము

వేద(దా)వాసుఁడు సం. వి. అ. పుం. వేదాధ్యయనము, తదర్థావబోధము, తదుక్తాచరణ ప్రచారణములును గల ద్విజుఁడు.

వేదవిదుఁడు సం. వి. అ. పుం. 1. వేదములు బాగుగాఁ దెలిసిన ద్విజుఁడు, వేదవేత్త. 2 విష్ణువు

వేదవిహితము సం. విశే. (అ. ఆ. అ.) వేదములచే విధింపఁబడినది, వేదములందుఁ జెప్పఁబడినది.

వేదవ్యాసము సం. వి. అ. పుం. ఋగ్యజురాది భేదములచే వేదమును విభజించుట.

క. అనుటయు లెస్సగఁ దలఁచితి, వినుమొక కీటం
బునకును వేదవ్యాసం,బున లోకహిత మొన
ర్చిన, మునికి నయిన సత్కథనము మునినుత
చరితా. భార. అను. 4, 314.

http://teluguthesis.com/index.php

వేదవ్యాసుఁడు సం. వి. అ. పుం. పరాశరమునికి సత్యవతి యందుఁ బుట్టిన మహర్షి, ద్వైపాయనుఁడు (ఇతఁడే వేదమును నాలుగు భాగములుగా విభజించినవాఁడు, అష్టాదశ మహాపురాణములను, భారత సంహితను రచించినవాఁడు.)

వేదసన్న్యాసము సం. వి. అ. పుం. వేదోక్త కర్మముల విడుచుట

వేదాంగము సం. వి. అ. న. వేదమున కవయవము (వేదము యొక్క సరియగు నుచ్చారణము, నర్థము, మంత్రోపయోగము మొదలగు వానినిఁ దెల్పునది శిక్ష, వ్యాకరణము, ఛందస్సు, నిరుక్తము, జ్యోతిషము, కల్పము—అని వేదాంగము లాఱు)

వేదాంతజ్ఞుఁడు సం. వి. అ. పుం. ఉపనిషత్తుల (యర్థము) నెఱింగిన జనుఁడు, జ్ఞాని

వేదాంతము సం. వి. అ. పుం. (పరబ్రహ్మ ప్రతిపాదక మగు వేదము యొక్క తుదిభాగము) 1 ఉపనిషత్తు 2 షడ్దర్శనములలో నొకటి ఉత్తర మీమాంసా శాస్త్రము.

వేదాంతి సం. వి. న్. పుం. వేదాంతశాస్త్రము నెఱింగిన జనుఁడు.

వేదాగ్రణి సం. వి. ఈ. స్త్రీ. సరస్వతి.

వేదాది సం. వి. ఇ. పుం. న. ఓంకారము, ప్రణవము

వేదాధిపుఁడు సం. వి. అ. పుం. 1 వేదాధిష్ఠానదేవత ఋగ్వేదమునకు-బృహస్పతి, యజుర్వేదమునకు—శుక్రుఁడు, సామవేదమునకు-అంగారకుఁడు, అథర్వవేదమునకు-బుధుఁడును అధిపతులు. 2 విష్ణువు

వేదాభ్యాసము సం. వి. అ. పుం. 1 వేదము చదువుట, వేదాధ్యయనము 2. వేదమును జదువుట, తదర్థము నెఱుంగుట, తద్విహిత కర్మముల నాచరించుట, తన్మంత్రముల జపించుట, శిష్యులకు బోధించుట. 3. ప్రణవమును జపించుట

వేదారము సం. వి. అ. పుం. తొండ, ఊసరవెల్లి.

వేది సం. విణ. (న్. నీ. న్.) 1 తెలిసినవాఁడు. 2 పెద్దాడినవాఁడు.

వి. న్. పుం. 1 జ్ఞాని 2 ఉపాధ్యాయుఁడు 3 పండితుఁడు 4 బ్రహ్మదేవుఁడు

ఇ. పుం. విద్వాంసుఁడు, పండితుఁడు. జ్ఞాని

ఇ. ఈ. స్త్రీ. 1 యజ్ఞవేదిక-యజ్ఞమునకై యేర్పఱుపఁబడిన వేదిక-(తిన్నె) 2 మధ్యభాగము సన్నముగా నుండునట్లు వేయఁబడిన యొక విధమగు తిన్నె. 3 రాజగృహము యొక్కగాని, దేవాలయము యొక్క గాని యావరణలోఁ జదరముగా నేర్పఱచిన యరుగు 4 ముద్రిక, ముద్దుటుంగరము 5. సరస్వతి.

వేదించు సం. అ. క్రి. వేదనపడు, నొచ్చు.

క. ఆ దురవస్థకు నోర్వక, యో దైవమ మరణ
ఖేల మొసఁగవె యనుచున్, వేదించు నృపతి
వద్దకు, నాదర మతి నారదుఁడు రయమ్మున
వచ్చెన్. భోజరా. 6 171.

వేదిక సం. వి. ఆ. స్త్రీ 1. యజ్ఞవేదిక, యజ్ఞము నిమిత్త మేర్పఱుపఁబడిన తిన్నె 2 మంగళకార్యములకై యింటి ముంగిటఁ జదరముగా, నెత్తుగా వేసిన తిన్నె. 3 ఆసనము, పీఠము

వేదిజ సం. వి. ఆ. స్త్రీ. ద్రౌపది

వేదిత సం. విణ. (ఋ. త్రీ. ఋ.) 1 తెలిసినవాఁడు. 2 బుద్ధిమంతుఁడు, చదువుకొన్న వాఁడు.)

వేదితము సం. విణ. (అ. ఆ. అ.) తెలుపఁబడినది.

వేదు వి. 1 దుర్గంధము

ఆ. వెగటు వేదునాఁగ వికట గంధం బొప్పు ...
ఆం. భా. 1 109

2. గంధము

క. ఆ దండ జడేఁ దండను, వేదండఁ దెలంగఁ దెరివి
వేదండ గతిన్, వేదండముచే పీచుచు, నా
దండధరారి పోతనాడు నవచ్చెన్ వి. పు. 1 136

3 వైరస్యము, వెగటు. (శ. ర.)

4 బ. వెగటుమాటలు

ఉ. వేదులు పల్కినన్నదర ప్రేయఁగఁ జూచెద
విందు నంతయం, బేదలు తేరు ... సారం. 3 56.

విణ. దుస్సహము, వెక్కసము

ఉ. వేదన మించు నీ విరహ వేదన తాళఁగఁజాలఁ
గంతునిన్, సాదన కాదుగా తనదు సాదన
చూపఁ దొడంగె గాడ్పు దా, నీఁదన వచ్చునే
మెడల నీదనలార్పఁగ వేఁడి సూపుచున్, బోదనఁ
జెల్లు నా డకుఁ బ్రోధనయంబు శుకంబు ప్రేలు
చున్ సారం. 2 125.

http://teluguthesis.com/index.php

వేదోక్తము సం. విణ (అ ఆ అ) వేదములయందుఁ జెప్పఁబడినది.

ఇట్లే వేదోదితము. మొ

వేద్యము సం విణ (అ ఆ అ) 1. తెలియఁదగినది 2. బోధింపఁదగినది 3 పెండ్లాడఁదగినది.

వేధ సం వి న్ పుం 1. సృష్టికర్త, బ్రహ్మదేవుఁడు 2 బ్రహ్మ వెనుక సృష్టి కావించు ప్రజాపతి (దక్షుఁడు, కశ్యపుఁడు. మొ) 3 శివుఁడు. 4 విష్ణువు 5. సూర్యుఁడు 6. తెల్ల జిల్లేడు. (వృ వి) 7 పండితుఁడు 8 పురోహితుఁడు. 9. కవి

వేధకము సం వి అ పుం 1 నరకభేదము

2 కర్పూరము

న ఎన్నులోనున్న వరిగింజ, కంకెలోనున్న ధాన్యము

వేధనము సం వి అ న 1 గ్రుచ్చుట, కుట్టుట. 2. తూఁర్చుట, చొరఁజేయుట 3 ఉత్తదిగాఁ జేయుట, శూన్యముగాఁ జేయుట 4. కన్నము చేయుట 5 కన్నముయొక్క లోఁతు.

వేధని సం వి ఈ స్త్రీ 1. ఏనుఁగు చెవిమీఁదఁ బొడిచెడి సాధనము 2 రత్నములు మొదలగువానికి తొలివేసెడి సూదివంటి పనిముట్టు 3 లోఁతు.

వేధనిక సం వి ఆ స్త్రీ. రత్నములు మొదలగు వానికి రంధ్రము చేసెడి సూదివంటి సాధనము.

వేధము సం వి అ పుం 1 గ్రుచ్చుట, కుట్టుట, తొలివేయుట, రంధ్రము చేయుట 2 గాయము చేయుట, గాయము 3 రంధ్రము, బిలము. 4 (బిలము యొక్క) లోఁతు 5 కాల పరిమాణ విశేషము

వేధసము సం వి అ న కరతలము, అఱచేయి.

వేధి సం విణ (న్ జీ న్.) 1 గ్రుచ్చునది, కుట్టునది 2 తొలివేయునది, రంధ్రము చేయునది. 3. లక్ష్యమును భేదించునది.

వేధించు సం న క్రి 1. బాధించు 2 ఆకర్షించు

సం విధ్ బాధించు

శా భావివేళ మహిమన్ వేధించి సర్వామర, స్తోమత్రాసము మాన్పఁ బంపువడి .. వరాహ. 12 50.

వేధితము సం విణ (అ ఆ అ) 1 గ్రుచ్చఁబడినది, కుట్టఁబడినది 2. తొలివేయఁబడినది, రంధ్రము చేయఁబడినది

వేధిని సం. వి ఈ స్త్రీ జలగ, జలూక.

వేధ్యము సం వి అ న లక్ష్యము, గుఱి

వేనలి వి (సం వేణీ) 1. జడ, వేణి.

మానిని. ఆనన లీల సుధాకర బింబ నవాంబురుహంబుల చెల్వగుటన్, వేనలిఁ గృష్ణ భుజంగ కలాపి సవిస్తర భాసురమై చనుటన్ ... కు. సం 7. 840.

ఉ. విక్క ప్రసూనముల్ గురియు వేనలి వీడిచి కొప్పువెట్టుచోఁ, జొక్కులఁ బెట్టె భూవరుని చూపులఁ గోమలి బాహుమూలముల్ ... నైష. 7. 194.

క ధరణి భరణదీక్షకు వా,విరిఁ బూనిన గెలుపు లచ్చి వేనలి లీ-న్, బరగు కరాళ భవచ్ఛుభ,కర నందక మద్ది కన్యకా చిత్రేశా ప్రబంధ 142.

2 సిగ, జుట్టు

సీ. వేనలి కప్పుపర్విన మీఁదు నీల దుకూలంబు మేల్కట్టు కొమరు వడయ . భార. విరా. 1 308

సీ. నిడుద వేనలి నూనె ముడివీడఁ జిగురాకుఁ బొదఁదూఱుఁ గార్చిచ్చుఁ గదియు కరణి ... మనుచ 3. 31

సీ. డంబాగు నెమ్మిపించెంబు లిచ్చటఁ గన్న నవబోఁడి నీదు వేనలియె తలఁచి ... నీలా. 3 106

3 కొప్పు, ధమ్మిల్లము

మ చెలువ గ్గొందఱు హేమకుంభములతోఁ జేసేనొసంగన్వి ని,ర్మల దోర్మూలరుచుల్వెలింబొరయఁ దోరంబైన చన్దోయి సం, దొలయన్వేనలి జాఱ ... పారి 2. 11

చ. విరి సరి వేనలిన్ గళభువిన్ మణివల్లరియంఘ్రి వప్రపున్, సరివణినాఁ ద్రిలోకియను చానకు. చం రా. 3 9

సీ చాన వేనలితోడ సరిగాక యొడలి చూపుల బొరతనము ల్పారి గఱచె ... నీలా 2. 20.

http://teluguthesis.com/index.php

వేనవేలు స. బ. (వేలు+వేలు) పెక్కువేలు, అనేకములు (హల్లు పరమగునపుడు దీని తుది యుకారమునకు వికల్పముగ లోపము)

గీ. విబుధ యువతులు సొక్కింప వేనవేలు, వర్షములు నరుఁడుండు దివ బునందు . హరి. ఉ. 10. 284

గీ. వేనవేల్యోజనంబుల విరివి నొప్పు, లక్షకోటి శలాకి కాలంకృతంబు . కాశీ. 4. 294.

గీ. ... వేనవేల్సత్యములు పల్కి వినకయున్న .. ఆము. 6. 42

గీ. అబ్జనాభుని తూగుటుయ్యాలు గంటె, వేనవేలు పయోరాశి పీచి ఘటలు .. భీమ. 3. 52

ద్వి. వేనవే ల్విధముల వేదాంతములకుఁ, గానంగ జాలని ఘన లింగమూర్తి ... పండితా. దీక్షా 52.

వేనోళ్లు వి. బ. (వేయి+నోళ్లు) సహస్ర ముఖములు.

గీ. అత్త మామలు మక్కువ నాదరింప, మగఁడు నీమీఁదఁ జాల ప్రేమంబు నెఱపఁ, బల్లిదనముగ మిగుల వర్థిల్లు మెపుడు, సకల జనములు వేనోళ్ల సన్నుతింప. ఇందు. 2. 82

వేనోళ్లచిలువ వి. వేయి నోరులు గల సర్పము, శేషాహి

గీ. పొసఁగి యున్నట్టి పొన్నారిఁ బొగడఁ దరమె, పలువకైనను వేనోళ్ల చిలువకైన ... ప్రబంధ. 296.

వేన్నీరు వి. (వేఁడి+నీరు) బ. వేన్నీళ్లు, వేన్నీరులు, వెన్నీరులు-ఉష్ణోదకము.

గీ. అగయ నుపహతి వాటిల్లి పట్టిచోట. నాజ్య తైలాభ్యుపేత భాండానళులకు, నేళ్ళనీళుల నొండె వేన్నీళ్ళ నొండె, గడువ జాతఁదోమిన నొండెఁ గలుగు శుద్ధి మార్క. 8. 264.

గీ. పట్టి కూడును వేన్నీళ్లు పెట్టి యొల్ల, గలుగు వీడ్యంబు లిప్పించి వలఁతియైన, వెజ్జు నెనరించి యరయించె విప్ర సుతుని, కంట వత్తిడుకొని సైరింధ్రకుండు. పాండు. 8. 66.

సీ. దివముఁ జన్నీళ్ళ మజ్జనమాడఁ జలిదాఁకు నీకంచు వేన్నీళ్ళు నెమ్మిఁగాఁచు ... వైజ. 3. 61.

క. ఒడలంటఁ గాళ్లు పిసుకం, గడివెఁడు వేన్నీళ్ళ నీయఁ గంచము పెట్టన్... శుక. 3. 344.

సీ. అలఁదు నలుంగు దేహమున వేన్నీళ్లార్చుఁ దడియొత్తు మెత్తని ధవళ వస్త్రమున... కాళ. 4. 11

వేపథువు సం. వి. ఉ. పుం. కంపము, వణఁకు, ఒకానొక సాత్త్వికభావము.

వేపనము సం. వి. అ. న. కంపము, వణఁకుట

వేపారి వి. (సం. వ్యాపారి) మధ్వ మతస్థుఁడైన ఉద్యోగస్థుఁడు

క. నిలువంగి యొ్రా మెలికల, తలపాగ ఖలితి శాలుశాలిమెయిం బూఁతలు పోఁగులంత్రఫి రతులు, వెలయఁగ వేపారి మీఱి వెలఁదుక కడకున్ హంస. 3. 99

వేపారికుడుకలు వి. స్త్రీభూష.

వేబరము వి. శూన్యము.

గీ. ..సంపద లుబ్బనేని, వేబరమ కాదె బిడ్డలు లేని బ్రతుకు, ఉ. హరి. 2. 16

వేమము సం. వి. అ. న. సాలీలు నేఁత నరి దట్టెడు పలక, వాయ దండము

వేమఱు = వేమాఱు క్రి. విశే. పలుమాఱు

ఉ. వేమఱు శత్రునిం బరిభవించుట రిత్తకు రిత్త వైరముం, బాముదిఁ బెట్టికోలు సుఖతంత్రము గాదు ఖార శాం. 3. 22

ఉ. విష్ణుని మూల తత్త్వమును వేమఱు నయ్యయి జన్మకర్మ న, రిష్ణుత లాదరించుటలు దేవకికిన్ వసుదేవుకున్ ధరన్, గృష్ణుఁ డనంగఁ బుట్టె . హరి. ఉ. 8. 304

చ. సింహా భూధర, ప్రభు తిరునాళ్ళకుండిగు సుప్రకరంబు కళింగ మేదినీ, విభునపకీర్తి కజ్జలము వేమఱుఁ బెట్టి పరించు నిచ్చలున్ మనుచ. 1. 88

వేమాఱు = వేమఱు వి. విశే. క్రి. (వేయి+మఱులు) మాటిమాటికి

క. మీఱిన మౌనుల కినుకకు, మాఱులుగకయున్న మీ సమగ్రతను వేమాఱుఁ గొనియాడఁగాఁ దగు, గీఱునె సాత్త్వికుల బుద్ధిఁగిల్బిష చయముల్. నృసిం. 1. 96.

http://teluguthesis.com/index.php

శా ...పటీరగిరి వన్యాముంద వాతూలముల్, వేమాఱుం గల శీతసూభవు వధూవేణీ ధరాతః ప్రసూనామోదగ్రహాయాళువుల్ పాలసె దక్షారామ మధ్య బువన్. భీమ 5. 94

సీ కామ శాస్త్రంబులు వేమాఱు నియతిమైఁ జదువకుఁ డిన పుష్పశరుని యాన .. విక్ర 1 98

వేము వి (త వేఁబు) వేపచెట్టు, నింబము (వృ.వి) దీని భేదములు కరివేము, తురకవేము

క గురివెంద వేము వడరిన, పరుషన ... దశకు 7. 44.

వ వెలఁగల మొలగల బీరల గారల వేములఁ బ్రేముల.. పి శకుం 2 14.

ఆ అనఁగ వనఁగ రాగ మతిశయిల్లుచు నుండుఁ, దినఁగఁ దినఁగ వేము తీయనుండు, సాధక మునఁ బనులు సమకూరు ధరలోన .. వేమన 1. 93

వేములఁ గలుపు = విడిచి పెట్టు.

ద్వి. సోములు గీములు వేములఁ గలిపి, నీ మర్వు సొచ్చితి నిఖిలంబు నెఱుఁగ ... బస. పు. 1 356 పం.

వేయంచేలకైదువు వి (వేయి+అంచుల+కైదువు) సహస్రారము, విష్ణుచక్రము.

ఉ. అంచులు నూట నుగ్ర నిబిడానల కీలలు గ్రక్కుకొంచు నేతెంచు రయంబు చూచి పరతెమ్మిక నెన్నఁడు విష్ణుచక్రమా యంచు నతండు భక్తి వశుఁడై నగుచుండఁగఁ దక్షిణంబు వేయంచుల కైదు వడ్డుపడి యాప్చ పవింబడఁ గొట్టెఁగొట్టి వన్ శకు 5. 203.

వే(యి)యంచులవాలు వి విష్ణుచక్రము, సహస్రారము

సీ వేయి యంచులవాలు మ్రోయుచుద్ధతిఁడాయు నపుడు పైకొనిన భయజ్వరంబు ... ఉ రా 2 214.

వేయి = వే బ వేలు న బౌ పదినూఱులు, సహస్రము, అనేకము, పెక్కు (బ వేలు. హల్లు పరమగునపు 'డుత్వ' లోపము)

క న్యాయార్జిత మగు నన్నము, వేయింటికిఁ బెట్ట వలయు...భార. అను 4. 271

ద్వి మున్నీటి మొలనూలి ముదితతో వేయి, కన్నుల మేటి సంగడివారు దాను . అ మ క 1 11 టా 12 పం

గీ. వెలఁది మిన్నులు పరియాఱులు వేలుగొలువ... ఉ రా 1 14

క. ముదిమియుఁ దెవులును ఎఱుఁగక, పదివేల్ సంవత్సరములు బ్రతుకుదురు ప్రజల్ .. వరాహ. 10 152

క . పలుకులు వేయేల యధిక బలసౌభాగ్యనిధి నైష 2 16.

ఉ . వేయి విధంబులందుఁ బదివేవురు పెద్దలు సత్ప్రబంధముల్, పాయక చెప్పిరిట్లు...విక్ర. 1 12

వేయగుపాలు = సహస్రాంశము, వేయవవంతు

చ పుడమి ధనంబు నాకము విభూతియుఁ జేరెవ యేని నల్లనవ్వేడు నభిమన్యు నెమ్మొగము వేయగు పాలును బోల నేర్చునే భార. ద్రోణ 2 145

వేయించు స. క్రి (√వేయు.) 1. వేయునట్లు చేయు, పడవైచునట్లు చేయు

క. కొలఁదిగన కెట్టివారుం, బెలుచన దపుదప్పు లందు బెదరించియు మూలల వేయించి కొనం గాఁ, దలఁచెదరిది కాల గుణమొ దైవ ఘట నయో రాఘవ 4 93

2 ప్రతిష్ఠించు, నెలకొలుపు

సీ వేయించె శీతల చ్ఛాయానపాయాభి రామ ద్రుమా వృతారామ సమితి ఘటికా 1.48.

3 మ్రోగింపఁ జేయు

గీ మించి ప్రస్థాన భేరి వేయించి దండు, వెడలి కసురలు జేజేల పిటి మీఁద . ఉ రా 2 29.

వ బ్రహ్మాండ భాండంబు అదరఁ బ్రస్థానభేరి వేయించి వందిజనకైవారంబును మాగధ మంజుల గానంబును .. మై 3 58

వేయిక(గ)న్నులవాఁడు వి (√వేయి.) సహస్రాక్షుఁడు, దేవేంద్రుఁడు.

సీ వేయి కన్నులవాఁడు విమల వర్తనుఁడైనఁ దరమగు వైభవ స్ఫురణ నీకు . విక్ర 8. 11

ఇట్లే వేయి కన్నులవేలుపు

http://teluguthesis.com/index.php

గీ వేయికన్నుల వేల్పుతో విగ్రహించి, వనిత యింకేమి గానున్న వాఁడొ మరుఁడు .. నైష 4. 28.

గీ వెలయు నల వేయి గన్నుల వేల్పువోలెఁ, తెంపుతో నిచ్చ కడలేని సొంపు మెఱయఁ, పుడమి నాతోడి సవతిగా నడపవయ్య యయా. 4. 56.

వేయిచేతులఱేఁడు వి (వేయి+చేతులు+ఱేఁడు)

1 సహస్ర కిరణుఁడు, సూర్యుఁడు.

గీ వేయి చేతుల ఱేఁడు వెలుఁగుల యెకిమీఁడు ... ఆ సం దేవ 16.

2 కార్తవీర్యార్జునుఁడు

సీ నినుగెల్చుకొని వాఁడి నొవరెడి వేయిచేతుల ఱేనిఁ గెడపిన బలియు గెలిచె ... అచ్చ రా. సుం. 157.

వేయిచేతుల యెకిమీఁడు వి (వేయి+చేతులు+యెకిమీఁడు.) సహస్రబాహుఁడు, కార్తవీర్యార్జునుఁడు.

ఉ. ... చెఱకుబెట్టి వేయిచేతుల యెకిమీఁడు, విడుచుటయును జయము వెల్లి విరిసె అచ్చ. రా. యు 500

వేయిచేతులవాఁడు వి. (వేయి+చేతులు+వాఁడు) సహస్రబాహుఁడు, కార్తవీర్యార్జునుఁడు,

సీ అడుగిడి త్రైలోక్య మాక్రమించుట యొక్కొ వేయిచేతులవాని వేయు టొక్కొ...సం నార. 17.

వేయిచేతులసామి వి. (వేయి+చేతులు + సామి) సూర్యుఁడు, సహస్రకరుఁడు

గీ. ఇపుడు నీ దొడ్డతన మీవె యొఱఁగికొనుచు, వదరి మీవఁగడంబున కొడయఁడైన, వేయి చేతుల సామిని వేఁడుకొనుము . అచ్చ రా యు. 528.

వేయిమోములవాఁడు వి. (వేయి + మోములు+ వాఁడు) శేషుఁడు, సహస్ర ముఖుఁడు

సీ వేయి మోములవాఁడు విషముక్తుఁడైనను బ్రతియగు నీకు భూ భరణ శక్తి . విక్ర 8. 11

వేయువేలు వ. (వేయి+వేలు) పదిలక్షలు

మత్తకోకిల. నేయుఁ బాలును దేనెయుం గుడునిండి పాఱెడు వేఱులున్, వేయివేలు దలిరప కొప్పెడు విప్రభోజనమున్ ... హరి పూ. 7. 152

వేయు స. క్రి 1. క్రింద పడవైచు, పడవైచు

సీ. ఆయుధంబులు వేసి హుంకారములు రోసి మ్రొక్కువారును బట్టి లెక్కవారు, సాహసంబులు మాని స త్రాసములు పూని పఱచు వారును వ్రేళ్లు గఱచువారు వరాహ 3 47 .

చ .. పెనంగి లా, వెకలఁగఁ బట్టి వేయుటకు నెత్తెననం జను మల్లుపోరునన్ ఆము 2 9.

సీ. అమర తిర్యగ్జాతు లందైన వేయక వరజన్మ మేల యందఁగ నొవరెచ్చె .. హంస. 5 281

(ఇట 'పుట్టించు' అని భావము.)

2 ఉంచు, నిక్షేపించు

ఉ. చేసె ననేక యాగములు జీవన సౌఖ్యము నెమ్మనంబునన్, రోసె విపన్నదావ్యాయ తమాజునిపై నిజరాజ్య భారమున్, వేసె వివేక నిష్ఠుర లవిత్రముచే నఘపాశ బంధముల్గోసె... వరాహ 2. 37

3 ఉంచు, పెట్టు, చొనుపు.

సీ కడపటఁ బుట్టాల గరితల పైఁటలోఁ జెయివేసి యేమేమొ చేసె ననుచు ...

గీ కృష్ణకథ లందు నిటువంటి వెల్ల విసఁడు.. శుక. 2 547

గీ. చంద్ర భీత ఘనధ్వాంత సంచయమున, కథయ మొనఁగి వేణీభరంబను నెపమునఁ, దన వెనుక వేడికొన్నది తరుణిమొగము . ప్రభా 2 67.

(వెనుక వేసికొను = ఒకని కభయమిచ్చి వానిని దనవెనుక నుంచుకొని వాని పక్షమునఁ దాను పోరాడుటకు సిద్ధపడు)

4 తోఁట–మొ. ప్రతిష్ఠించు, మొక్క - మొ నాఁటు

సీ ... సకల మార్గంబులఁ జల్లగా వనములు వేయించెవేఁ మంత్రి వేడ్కమీఱ దశా 1 51

మ. అలమాకందము కుండ్ల దింపఁదగు నియ్యంబ్లొక్కచో వేయఁగా, వలె సంపంగికిఁ ద్రవ్వటం బిడవలెన్ .. వానిఁ జూచి రెలకొగ్గల్ విప్ర నారాయణున్. విప్రనా. 62.. గారడ

http://teluguthesis.com/index.php

5 మూయు.

గీ. చూచెఁ గనుఱెప్ప వేయక సోమయాజి ..
కాశీ. 4. 99

ఉ. .. సవుల కస్తనిభై కనుఱెప్ప వేయక,
శాక్రాంత మహాశిలామందటకాపడి చూచెఁ
గుమార శేఖరున్. సారంగ 2. 37

చ. ఇపుడు గదా తపంబు ఫలియించె నటంచు
మహామరక్తి భాస్వరత రేఁబవల్లు తలవాకిలి
వేసిన యట్టు లుండ శుక. 2 218.

6. తెగఁగొట్టు, నఱుకు, ఖండించు

గీ సుప్తుఁ డగుచుండి వానరుఁ జూచి నన్ను, డాయ
వచ్చిన జీవుల వేయు ఖడ్గధారఁ దునియంగ వని
చెప్పి కూరె నిద్రఁ, గపియుఁ బనిపూని
భూపతిఁ గాచి యుండె కేయూర. 3 199

క. ధరయెల్లను గశ్యపునకు, వరవరమును
ధారవోసి నాఁడఁ జరింతున్, బోరిఁ బోకి
మహేంద్ర శిఖరిన్, జరణము వేయకుము
సుకృత శాలివి తలఁపన్ రామా 4 145.

7. (బాణమును) ప్రయోగించు.

మ కడుగోపించి దశాననుం డతని వక్షః పీఠమున్
జొచ్చి పోయెడు నట్టుగ్ర శరంబు వేయు
టయు ఉ. రా. 3 51.

8. కొట్టు, ప్రహరించు.

మ గాండీవంబునఁ బూన్చి వేయఁ దొడఁగె
న్గాండీవి గంగాధరున్ .. హర 7. 77.

9. పందెము వైచు, పాచికను దొరలించు.

సీ. నవలయ ధ్వనిగాఁగ సారె వేయు నదల్పు
యతినైన గుండె ఝల్లనఁ గలంప ... పాత్ర
ముల్ నెత్తమాడు ఆము 1 59.

10. ఎగురవైచు.

సీ. చూపి వేసిన డేగ చోపి తేపినపుల్గు మీఁదుగా
మీఁదనే మిడిసి పడఁగ...కళు 4 98.

11 పఱచు, ఒగ్గు.

గీ. వృక్షశాఖాంచలంబుపై వ్రేలుచున్న, కోటి
సంఖ్యల నీర్కావి గోవణములు, విఘ్న మృగ
ములఁ బట్టంగ వేసినట్టి, చీరతెరలను సంస్మృతిఁ
జిగురు గొల్ప కాశీ 2. 55.

మ...భూరమణు లత్యంత ప్రమోదమ్మునన్,
గనఁగాఁ బల్లకిలోన నిందుమతి శృంగారాంగ
సంపత్కళల్, దనరం బంగరుతళుకు పావడలు
చెంత న్నెచ్చెలుల్ వేయఁగన్ ఇదు, 5. 107.

12. విసరు, ప్రక్షేపించు.

చ వసుల వధించియున్ ముసల వర్గములంబడ
మోఁది వాలుకల్, మసఁక వేసి వంచియును
మందల తిత్తులు గాల్చి వైచియున్...రా. వి.
5. 30

13 (విఁజామరము—మొ.) విసరు, వీచు.

క దురముం గమఁగొనియెడు నిర్జర వరులకు
వేయు చామరంబులవలె నం,బరమున నాడె
శిలీముఖ, పరిఖండిత విమతకేతు పటపల్లవ
ముల్. వరాహ 5. 57.

14 కప్పు, ఆచ్ఛాదించు

చ భయపడి లేచి వేయదురు పాటునఁగట్టియుఁ
గట్టుకున్న నీవియు నెలవంక చన్మొనల వేసియు
వేయని పైఁటకొంగు...సారంగ. 3. 154

15. ధరించు.

ద్వి మహిమ తోడను భూతి మైనిండ నలఁదియరు
దైన రుద్రాక్ష హారముల్వేసి .. ద్వి నల.
1, 13.

16 తొడుగు, ధరింపఁజేయు,

చ భళిభళి మెచ్చవచ్చు, నిఁక బ్రహ్మను దీని
సృజించినప్పుడే, వెలయఁగఁ జేతికిన్ బిరుదు
వేయఁగ వచ్చును...దశా. 2. 305

17 (సిగ) ముడుచు

సీ మందుల ముడిత్రాట మలఁచి వేసిన సిగ
పొల్పు గానఁగనీని బోడిమికంబు ... దశా.
1. 260.

18 తాంబూలము నములు.

క సోగలగు వెండితేకుల, లాగునఁ దెలనాకు
మడిఁచి లలన యొసంగన్. బాగాలు వేసికొని
తన, బాగాలున్నట్టి మేడ పజ్జకు వేఁగెన్.
సారంగ. 2 194.

19. మ్రోగించు, కొట్టు. తముకువేయు. తముకు
వాయించు.

http://teluguthesis.com/index.php

సీ. తమకు వేసిన వెక్కసంబాఁ జరిచినఁ బట్టియును పకుండఁ దలార్ల కొసఁగి యొసఁగి శుక 4 111.

20 గణించు

సీ. జనుల కర్మశరీర సంఖ్యలెల్ల దినాంతకము వేసి లిఖయించు కరణికులను...దశా 1. 264

వేరకము సం. వి అ పుం కర్పూరము

వేరము¹ = వేరిమి వి (సం వైరం.) 1. విరోధము. పగ

ఉ. వీరును బాండుపుత్రులును వేరము దక్కి పొసంగి మన్కికై, పోఁతమాడి యేపటులు బుద్ధులు సెప్పిన భంగియున్ ... భార. ఉద్యో. 4 8

శా వేరంబెత్తిన రాత చెయ్యి యుడుపన్ వెజ్జెవ్వఁ డూహింపఁగన్.. దశకు. 2. 89

క వారిరువురు. దమలోపల, వెరము గొని రాజ్య కాంక్ష విజిగీషువులై ...ఆము. 3. 15

2. వేగము.

సీ. వైరవేగములగు వెరమునఁగ ... ఆం భా. 3 48.

వేరము² సం. వి అ పుం న 1 శరీరము 2. కుంకుమ పువ్వు. 3 వంగచెట్టు (వృ వి.)

వేరిమి = వేరము వి విరోధము, పగ (ఇది నేరిమి వంటిది.)

ఉ. వేరిమి ధర్మజుం బరిభవించిన ద్రోహులు వధ్యులన్న నెవ్వారికిఁ బోలదే ... భార ఉద్యో 3. 74

('వేరమి' అని శ ర. = గ్రహించిఁది)

వేరు¹ వి బ వేరులు, వేళులు, వేళ్ళు (క బేరు త. వేర్) వృక్షలతాదుల మూలములు.

ఉ. పాయక వేరు వెల్లఁకియుఁ బండులు నొందులుఁ గూరగాయలుం, గోయుచు...కు సం. 6 692

సీ వానలు సరవితో వర్షించె సస్యముల్ వేళ్ళు గొల్పుగ విఱ్ఱవీఁగి పండె ... మనుచ 6. 121.

చ....కలమములుండ ...తృష్ణలోఁ, దలకొన వంగి మున్ జలముఁ ద్రావెడు క్రిందటి వేళ్ళు మీఁదట, న్నిలిపి...ఆము 1. 67.

వేరు² స. బ. వేఁడువకు బహువచన రూపము, ఎవకు.

మ. పరకాంతన్ మదిలోన నైనఁ దలఁపంబోయిన దుఃఖంబువన్, బరివాదంబును నొంది ఘోర నరక ప్రాప్తవ్యథల్ పెక్కు వత్సరముల్ చెందుదు రట్టి యన్య వనితా సంభోగ దోషంబు దా, వంనాథోత్తమయింత యంతయని యెన్న న్వచ్చునే వేరికిన్. వి. పు. 4 223

వేరుపనస వి (వేరు¹ + పనస) వేళ్లయందుఁ బండ్లు పండెడు పనస (వృ వి)

సీ పరిపాకమున వేరు పనసపండుల తావి యిందిందిరములకు విందు సేయ...భీమ. 2. 54

సీ పాదరుఁ బొన్నలరాలు పుప్పొడి యిసుముపైఁ బగిలి యొప్పెడు వేరుపనస పంటి నీటి కాల్వలఁ ద్రోచి చంద్రికా 2 20

సీ వేరుపనస గుత్తి వెఱ్ఱినారువ రేల పనస కరక కొమ్మ పలుక రేణి. .హంస 4 11.

వేరుపురుగు(వు) వి (వేరు¹ + పురుగు.) 1 క్రిమి విశేషము, వృక్షలతాదుల మూలమునఁబుట్టి వానిని నశింపఁజేయు పురుగు

ఆ. వేరుపురుగు చేరి వృక్షంబు జెఱుచును, చీడ పురుగు చేరి చెట్టుఁ జెఱుచు, కుత్సితుఁడు చేరి గుణవంతుఁ జెఱుచురా ...వేమన 1 17

గీ గ్రామ నికటంబు గాక దూరంబు గాక, చౌటి పొరగాక చిట్టూట చోటుగాక వెల్లి తలగాక క్రీఁ జెదళ్వేరు పురువు, రాతిపోటును లేని బారాటినేల విప్ర 2 18.

2. నాశకము, నాశకుఁడు.

ద్వి బలుగాలియును జండభాను రశ్మియును, బొలయ లోఁగెడు మత్తపోవనంబునకు...భూప కీటము వేరు పురుగవై తీవు ... ద్వి హరిశ్చ. పూ 1232

వేరువాఱు అ. క్రి (వేరు¹ + పాఱు) వేరూఁగు, నాటుకొను.

ఉ నీటను దేమయొక్క నసినిల్చి యొకించుక వాడు దేఱి యప్పాటున వేరువాఱి ధృతి పాటవ మొప్ప నతఁడొనర్చు నప్పాటునఁ జెన్నుమీఱి పరిపాటిగఁ గెంజిగురెక్కుడక్కుడన్, మోటిక లెత్తి క్రొవ్విరులు మొగ్గలు వెగ్గలమయ్యె నెయ్యెడన్ విప్ర 2. 23

http://teluguthesis.com/index.php

చ. క్షితి నుదయంబుఁ జెంది బలిమిమునకున్ వడి
వేరువాఱి యున్నతమగు రూపుఁ బూనిగగన
స్థలిలోఁ గొని యచ్చటం దరుఁ బ్రతతి చెలంగు
... చం రా. 2 82

వేరువి(ర్వి)త్తు విణ (√వేరు¹.) సమూలముగ నశింపఁ జేయువాఁడు, నశింపఁ జేయునది

క. అనిన విని నవ్వి నాతో, వని సేఁతకుఁ దెంపు
సేసి యడరెడు రథికుం, గనుట యది నాకుఁ
బిందువు, వినవే మీకెల్ల వేరువిత్తని నమ్మన్.
భార ద్రో. 4 259

గీ విరహి జనముల పాలింటి వేరువిత్తు, దురితముల
కేల వాయోడుఁ దహివకరుఁడు ... పి
శకుం 3 182.

సీ ...నోరి, వాకట్టు మందు గర్వలతాలవాలంబు
వినయ కృత్యంబుల వేరువిత్తు ... రాజ చ.
2 21

ద్వి చివురుఁబోఁడులు తపశ్శీల వృత్తులకు, వివరిం
పఁగా వేరువిత్తులు గారె .. ద్వి పరమ.
2 61 పా.

(వైరాగ్యము.)

సీ. బలవదంతర్విరోధులకును వేర్విత్తు శ్రేయో
వధూటికి జీవగఱ్ఱ...విప్ర 1. 84.

వేరీ స (వేరు2+ఈ.) ఏరీ, ఎక్కడ నున్నారు.

క ఆ వచ్చిన వారలు వే, రీ వేరీ యనుచు సారెఁ
బ్రియ సుత నడుగుం, రావేతఁ బడు వారిని
మీ, రే వారుం గనరె యనుచు నితరులఁ బలుకున్.
పర 5. 146

వేర్పడు = వేఱుపడు అ. క్రి. భేదపడు, ఏకీభవింపకుండు.

క ...ఈ, పురుషులు గూడిన సృష్టికి, వెరువరులది
సంఘటిలదు వేర్పడిరేనిన్. భా. శాం 5. 61.

మ ...నాభియు న్నిర్విషం,బును దోఁబుట్టువు
లయ్యు వేర్పడ గుణంబు ల్సూపఁగాఁ జూడమే.
అము. 2. 67.

వేర్పఱచు = వేఱుపఱుచు స. క్రి (√వేర్పడు.) (వేఱు+పఱచు.) వేఱుపడఁ జేయు, వేఱుచేయు, ఎడఁ బెట్టు

సీ. జను నవిశ్వాసంబు గముఁగొని మెలఁగుట విశ్వ
సనీయుని వేర్పఱచుట...వలదు పతికి ఆము
4. 252

ఉ ఇందునిఁ గందువేర్పఱిచి యిందునిచే సతిమోము
చేసి యా, కందును గుంతలంబులుగఁ గంజభవుం
డొనరించె ..విప్ర 3. 84.

చ తిరుపతి కొప్పు అందముగఁ దీర్చిన బూడిద
బొట్లు మంచి వే,ర్పఱచిన మించునట్టి రుదు
రక్కల పేరులు. గావికోకలున్, హర శివ
శబ్దము ల్దగ మృగాంక కళాధరు గేహ సీమ
కే, గిరి గుడిమేళము ల్పొదలఁ గిన్నర కంఠియు
బాని తల్లియున్ శుక. 3 91

వేర్పాటు వి (√వేర్పడు) 1. భేదము

క ప్రకృతికి నాకును నుదకము, నకు మత్స్యంబు
నకుఁ బోలె నైసర్గికమై, ప్రకటంబైనది వేర్పా,
టకట యహంకారవశత నదియే నంటిన్.
భార శాం 6 50.

సీ. ద్వైపక్షంబు ప్రియమను వేర్పాటు లేదు భూత
ముల యందెల్లను సముఁడ . భార. శాం.
4. 242

2 విరోధము

సీ..... అడవికేఁగి, తాపస వాక్యామృతములు
వీనులఁ గ్రోలి చెలిమి వేర్పాటను చిరమర
లకుఁ, బోరక.. భార. శాం. 1. 58

వేర్వాయు అ క్రి (వేరు¹+పాయు) మొదలూడు.

గీ పండ్లు వేర్వాసి కదలు చూపకయమున్న..
కాశీ 3 84.

వేఱగు అ. క్రి (వేఱు+అగు) 1. తొలఁగు, దూరమగు.

ఉ...వేఱగుం, దాను బ్రకాశసంపదకు ... భార.
శా, 5 580

2 మఱియొక విధమగు, మాఱు

క. ఉల్లము వేఱైన మరు, ద్వల్లభుఁ గని రంభ
యపుడు దప్పక రామా, పల్లవ కర ముఖవీణా,
వెల్లితతాన ప్రతాప వినిమయ ఫణితిన్. కవిక.
6 48.

వేఱడము వి (√వేఱు¹) భేదము.

క.. మాయి, కిన్నయిల్లని వేఱడమిటు, సేయుదు
రే యిది సఖత్వ శీలము తెలఁగే. మార్క.
3. 60.

క. ఒక నాఁడైనను మాతో నొక యాలోచనముఁ
జేయ కూరక మో,మెత్తి కొనక పోదురు మీ
రాం,డ్రకు మగలకు నిట్టి వేఱుడంబులు గలవే
భోజరా 8 128.

వేఱిఁడి=వీఱిఁడి విశ. (వేఱు+ఇఁడి) అవివేకి.

గీ. అడవిఁ గూరలు దుంపలు గుడుచుచుండు, కూళ
మానిసిక ముద్దరాలి వోలెఁ. దగులఁ గట్టిన
వేఱిఁడి తమ్మిచూలి, చెయ్వులకు నెద్ది యుఁక
గుటి నేయవచ్చు. అచ్చ. రా అర. 30

వేఱిఁడించు స క్రి (√వేఱిఁడి.) అవివేకముఁ జెఱుచు.

మ....పేరు వక్కజవుం బెంపును వేఱిఁడింపఁడు
గదా కర్ణుండు దీనాకృతిన్ భార. కర్ణ 1 36,

వేఱిఁడితనము వి అవివేకము

క. నీకైన వలుని తోడన, యాఱె మదీయోగ్ర
రోష మవనీశ్వర నీ, వేఱిఁడి తనమున వచ్చిన,
శాఱియ వడ కేల పోవఁగా వగు నీకున్.
మార్క. 7. 238.

వేఱిమి వి. (√వేఱు^{1},) భేదము

చ. వానిది గాక జన్మమను వాఁము నీ రమణీ
లలామ య,య్యో వగుణాటుగా నతని యొద్దకు
నెచ్చెలిఁ బంచి పంచినం, దానిటురాక వేఱిమి
యొనర్చునో నావల పంచు నించు విల్, కానికి
లొంగి నెమ్మదిఁ దలంచుకొమున్ వలపించె
నెవ్వఁడో కువల. 3 38,

వేఱు^{1} వి (క బేఱ్; త వేఱు, మ. వేఱు)

1. భేదము, అన్యత

మత్తకోకిల వేఁడు కెంతయుఁ గష్టమైనను వేఱు
లేని సువ్యాజ్ఞనున్ .. భార ఆది. 5. 218.

గీ. విను సత్త్వాది గుణముల నవఘ యాత్మ,
తత్త్వమున లీనములఁజేయఁ దన్మయత్వ, దర్శ
నము దాన నవి మహోదధి నడంగు, నేఱు
లట్టుల రూపఱు వేఱులేక. భార. శాం.4 358.

సీ ... మాలోన నిట్లు.

గీ. వేఱు లేకుంట తెలియక కాఱులాడు, పశు
పాతులు నరక కూపానఁ గూలు,దురు ...
వరాహ. 10 78.

గీ అర్ధ శశిభూషణుండు స్వయంప్రభుడుఁ, దున్నతుండు నిత్యోజ్జ్వల జ్యోతి యతని, సంతతా
నంద శక్తియా నంసిజారి, విశ్వ జనయిత్రి
వారికి వేఱులేదు కాశీ. 5. 99

2 భేదోపాయము

సీ. .. కొలలు నవలఁ,జతురుపాయంబుల సంజ్ఞ
లై మంచిగి వేఱుకొట్టన నాల్గు వేఱువేఱు
ఆం. భా. 2. 190.

వేఱు^{2} క్రి విశ ప్రత్యేకముగా (దీని యామ్రేడిత రూపము వేఱువేఱు, వేర్వేఱు)

వ నీ చిత్తంబున వర్తించు మా కృతార్థత్వంబు
వేఱె వర్ణింపనేల ... హర 4 45.

సీ. ఇమ్ములై మరుహజారమ్ములై పొదలుండఁ
బూఁజవికెలు వేఱె పూవ వలదు...వసు 1 141.

వేఱువేఱు.

గీ విఘ్న రాజేశ్వరులఁ జూడు వేఱువేఱ ...
కాశీ. 5. 179.

ఆ ... కనుమలందు నిలువ వేఱువేఱ యేర్చి
విలుమందిఁ బనిచి ... ఆము 8. 27.

వేర్వేఱు.

మ. . . తదాస్థానంబులోఁ జారకుల్, వినుత
ప్రౌఢి వసుంధరాధి పతులన్ వేర్వేఱ కీర్తిం
చుచో ... నైష. 1 72

ద్వి. ... వారిఁ, గొమరార భూషించుకొలకు
భూషాంబరములు జలములుఁ జూర్ణములు
మాలికలు, వేర్వేఱఁ బూని సవిస్మయాకృతుల,
పర్విన యచ్చర పడఁతు లేనూఱు .. ద్వి.
పరమ. 12. పా.

వేఱు^{3} స. వి అన్యము, ఇతరము, (క బేఱ్, త.వేఱు, మ. వేఱు.)

ఆ. ... అలిగి బకుఁడు, వీనిబాగు సూడవేఱంచు
డాసిన, తరువుఁ బెఱికికొనుచు ... భార ఆది.
6. 292.

ఉ. ఆఱు రసంబులం జవులయందుల క్రొత్తలు
పుట్ట నిచ్చలున్, వేఱొక భంగిఁ బాకములు
విన్నను వొప్పఁగఁ జేసిచేసి ... భార విరా
1. 77.

గీ అతివ యతఁడొండు కోదండ మందికొన్న
నలకె వేఱె విల్లెత్తిన విఱుగనేసె .. ఉ. హరి.
1. 165.

http://teluguthesis.com/index.php

మ. సుడి వాల్గాలుపుకన్న వేఱు కలరే చుట్టంబు లేవంకలన్ ... నీలా. 1 95.

వేఱుప(వ)డు = వేఱ్పడు అ. క్రి (వేఱు+పడు)
1. వేఱగు, విడిపోవు.

ఆ. ఆలిమాటలు విని యన్న దమ్ములఁ బాసి, వేఱుపడెడు వాఁడు వెట్టివాఁడు వేమ. 2. 133.

వ. పొలంబులన్ బులుగులన్ జోపుచు డేగ వేఁటకాండ్రు వేఱు పడి వేఁటాడన్ దొడంగిరి. మనుచ. 4. 55.

2. దూరమగు.

క. వాకం బెట నలినాసన, లోకం బెట నిఖలమౌని లోకేశ్వర యీ, లోకములలోన భవదవ, లోకమునకు వేఱు వడిన లోకముగలదే కకు 2 52

వేఱుపాటు = వేర్పాటు వి (√ వెఱుపడు) వేఱగు.

వేఱుపెట్టు స. క్రి (వేఱు²+పెట్టు) వేఱుచేయు, అన్యులఁగాఁ జేయు.

ఆ. ఏక నిశ్చయమున నిట యేగుదెంచితి, మనఘ నీవు నేము నధిపు పనికి, నిట్టి మమ్ము వేఱుపెట్టి యొకర్కొటి కార్య, మాచరించువాఁడ వగుట దగునె భార. సౌప్తి. 1 83.

వేఱుపోవు అ. క్రి (వేఱు¹+పోవు.) వేఱుపడు (శ. ర. వా.)

వేఱుబంధము వి. (√వేఱు) భేదము, వేఱుపాటు, పక్షపాతము (చి. ని; శ. ర, బ్రౌ. వా.)

వేఱువాయు అ. క్రి. (వేఱు¹+పాయు.) వేఱుపడు.

క. పలువురు యువతులఁ బుత్రులు, పలువురుఁగల యతఁడు వేఱువాయఁ దలఁచినన్, లలనలుఁ బుత్రులుఁ దానును, తలకొని మెయిపాలు గొనుట ధర్మం బెందున్. విజ్ఞా. వ్య 124.

వేఱుసేయు అ. క్రి (వేఱు¹+చేయు.) భేదము నొందు.

క. పాంచాల రాజపుత్రియు, నంచితముగ నిన్నుఁ బొందు నార్వుర తరువన్, సంచిత పుణ్యుఁడ వీ వొక, యుంచు నీతను వేఱుసేయకే తెమ్మెలమిన్. భార ఉత్త 4. 31.

గీ. క్రమము దప్పక యుండ నా రాజవరుఁడు, సకల లౌకిక వైదికాచార సరణిఁ, బ్రియముతో విప్రవరునకుఁ బెండ్లిసేసె, వేఱుసేయక ... విక్ర. 1. 160.

ఉ. వానిదవంధ్య జీవనము వానిది జన్మము వేఱు సేయకె, వ్వాని గృహాంతరంబున భవాదృశ యోగి జనంబు పావన, స్నాన విధాన్న పానములఁ సంతస మందుచుఁ బోవు నిచ్చలున్ .. మనుచ. 1 63.

ఆ. శంభు వేఱుసేసి సాగింప వచ్చునే, క్రియలు వెట్టి వేలయయితి సెఱుమ. కాశీ. 7 72

వేల వి (త. వేలై) దాస్యము.

చ. అనుపమ రూప యౌవన మహాగుణ వైభవలీల నెవ్వరిం, గనుఁగొని మెచ్చకున్న వర కన్యక గల్గిన దానిఁ జెప్పు నీ, వనిచిన వాని వేల గొని పైఁబడఁ జేసెద. కు, సం 4 399.

సీ. హరిఁ దెత్తుమే నీకు నమ్మడు పడియుండ ... దేవేంద్రుఁ దెత్తుమే నీవేల గొనియుండ .. కు సం. 6. 674

ఉ. దండుగు లిచ్చి వేలగొని దానిపయిం జెలిచ్చి .. కు సం. 10 528

సం. వి ఆ. స్త్రీ 1 చెలియలికట్ట. 2 కాలము, సమయము. 3 అదను, తఱి, యుక్తసమయము. 4. తెఱపి, విశ్రాంతి. 5 సముద్ర జల ప్రవాహము. 6. సముద్రతీరము. 7. మేర, హద్దు 8 వాక్కు. 9 రోగము 10. అనాయాస మరణము 11. బంక, జిగురు. 12. అనురాగము. 13 ఈశ్వర భోజనము. (మే. ని) 14. కాలవిశేషము, హోర. (ఒక గంట కాలము)

శ్లో. చతుర్వింశతి వేలాభి రహోరాత్రం ప్రచక్షతే (వాచ.)

వేలము¹ వి (సం వేలా) 1. శిబిరము, స్కంధావారము, దండు విడియు చోటు

ద్వి. అప్పుడు సుగ్రీవుఁ డాదిగాఁ గపులు, చెప్పరప్పను లెల్ల శ్రీరాముతోడఁ, జెప్పి వేలమునకుఁ జెచ్చెర వేఁగ, యొప్పెడు సుఖనిద్ర ను యారాత్రి, గడపుటయును ... రం రా యు 314. పే 22. పం.

చ. వెనుక నృపాలురంగవుల వేలము చొచ్చినవధి ... మున్న య, జ్జనకజఁ ద్రుంతుఁగాక ... కామ.. 8. 183.

http://teluguthesis.com/index.php

చ. ... ఘోరనఁ గటకంబు వెల్వడి నృపాత్మజు
వేలముఁ జొచ్చి ... దశకు 4 22.

2. విడిది, బస

గీ. అమృత కుంభంబుఁ గైకొని యసుర వరులు,
వేఱ యొకచోట వేలంబు విడిసియుండి, రి .
హర. 6 96.

ద్వి. గూడారములు దెంగ్లొల్లవల్ బన్ని, వేరము
ల్దప్పక విడిసె నుత్సుకత ... పండితా. పర్వ
350 పొ, పండితా పర్వ. 326 పొ

3 సేన, సైన్యము

ఉ. ... నికేఁద,న్మూలము లంద నాతప సమూ
హము పేరిటి యుర్లవేలముల్ వసు. 4. 5

చ. ... చ,క్కని వని వేడ్క వేలముడిగన్ ఘటి
యించె జనేంద్రుఁ డయ్యెడన్ చంద్రి.1 168.

(జలచరములు)

ద్వి. గాలంబునకు నైనఁ గలఁగక క్రొవ్వి, దూలం
బుల నవతి స్థూలంబులగుచు, వేలంబు విడిసిన
విధమున నెరసి, వాలంబు లల్లార్చి వారి విహార,
శీలంబులై విరసించి యొండొంటి నాలంబులై
డాయు నవ్వరంబులును .. వన 5 238.
పొ. 28. పం.

4. గుంపు, సమూహము

చ ... ఓ వయస్య యీ, విడువని వేలమై కురియు
వెన్నెల చిచ్చువ కేమి సేయుదున్.కవిక.4.146.

క. వెడఁగుఁదనంబున నీళ్ల,న్నదు మడఁచిన
రెండుగాని వలువున జలి భి,న్నుడు రెండు వేలు
గారని, విడువని వేలంబు చాటు వేదాంతంబుల్.
వరాహ. 9 57

5 (త. వేలై.) దాస్యము

సీ. విడువని వేలంబు మడిగంబులు గొనంగ నిచ్చలు
నిద్రలే దచ్చరలకు .. వరాహ. 10. 15.

6. వేగము.

సీ. వేగంబు పాశంబు వెలయు వేల మవంగ ...
ఆం. భా 3 48.

క. ఈ లీల వెండి మలకడఁ, శాశెముడిగి వేల
ముడిగి పరిసరవర కం,కేళీ వనపాళిఘన, కేళీవన
దర్శనేచ్ఛ గిలికొన మెలఁగెన్. ఉ.రా 4.147.

7. మండలాగ్రము, ఖడ్గము, కత్తి.

చ. చలిమిరి గాడ్పుచే నెగసి సన్నపు సు,ళ్ళగు చాక
సంపు మం,దల వికసిల్లెఁ బుప్పొడులు దట్ట
ముగా మతిఁ గ్రమ్మ కూర్మిచేఁ, గలిగి విరాలిఁ
గుందు తెలిగంటి నెలంతల మీఁదఁజొన్పు పూ,
విలుతుని పైఁడి చుట్టలుఁగు వేలములుం బలె
సొంపు పెంపువన్. యయా 4. 10

వేలము² = ఏలము¹ హిం వి. అమ్మటలో నొక విధము, విక్రయ భేదము.

సం వి ఆ న. ఉద్యానము, చిన్నతోట

వేలముపట్టు వి (వేలము¹+పట్టు) శిబిర ప్రదేశము.

చ. చిలుకలు కమ్మ దెమ్మెరలు శీతమయూఖుఁడు
దేఁటు లాదిగాఁ,గల నవవిల్తుసాధన నికాయము
వేలము పట్టవంగ నా,కులమటుగాన దాని విడ
గొట్టక తృట్టిక దొట్ట పీతరా,గల మని విట్ట
వీఁగెదరు కొందఱు బోడలు నానగండలై.
పాండు. 5. 182

వేలాటము వి చెర్లాటము,

ద్వి. తరులతో నతి శోభితంబగు నందు, హాశిణముల్
పులులు వేలాటంబు లాడు, ముంగుల కెలుకలు
ముద్దులు పెట్టు ... ప్రభు 4 130 పొ.6 పం.

వేలార్చు స క్రి. కుమ్మరించు

గీ. ఘన పయోధర పదవి నక్షత్ర మాలి,కా
రుచులు పర్వశ్యామ యొకర్తు చంద్ర, కలశిఁ
బూని నవామృతమ్ములఁ జకోర, చపలనయ
నకు వేలార్చు సమ్మదమున చంద్రి 6 19

వేలిమి = వేల్మి వి (√వేలుచు) 1. హోమము.

ఉ. వేలిమి యన్ మరార్చనయు విప్రసపర్యయుఁ
జిక్కె . మనుచ. 2 53

క. శాలిమి మీఱఁగ నెప్పటి, మాలిమితో దేవ
గురుఁడు మంత్రము దెలుపన్ వేలిమిచేసె ...
దశా. 5. 75. ఆం. భా. 2. 171.

2 హోమకుండము.

వ .. అతని వధంబునకై పాంచాల విభుని వేలిమిం
బుట్టిన వాఁడగుట నప్పార్షతుండు . భార.
ద్రోణ. 5 321.

సీ. అగ్నిదేవ స్వాహా యటంచు వేలిమియందు
నొకఁడైన నాహుతి నొసఁగఁబోఁడు .. దశా.
1. 257.

http://teluguthesis.com/index.php

3 అగ్ని
సీ వెత్తంబు క్రిందటి నెత్తమ్మి కెంపుజాఁగని పెంపు
వేలిమి కన్నుగాఁగ యయా 2 36.

వేలిమికట్టి(ట్టె)య వి (వేలిమి+కట్టియ) సమిధ
సీ విటకచాకృషికి విసువు నొక్క లతాంగి వేలిమి
కట్టియ ల్వ్రేటిచి తెచ్చు కవిక 6. 95

వేలిమిబొట్టు వి (వేలిమి+బొట్టు) హోమకుండ
మందలి భస్మముతోఁ బెట్టుకొనిన బొట్టు, రక్ష
సీ తూలాడు సిగయును వ్రేలు మాటటగోఁచి
వేలిమి బొట్టును వ్రేళ్లదర్భ, దవర .. భాగ
10 ఉ 1253.
సీ. నొసటి వేలిమిబొట్టు మసి మీఁద మృగనాభి
తిలకంబు బటువుగాఁ దీర్చవచ్చు రామా
2 110

వేలిమియొజ్జ వి (వేలిమి+ఒజ్జ) పురోహితుఁడు
సీ మానితంబైన హోమద్రవ్యములు గొని వేలిమి
యొజ్జయై వేధ రాఁగ...శు సం. 9. 227

వేలు=వ్రేలు అ. క్రి వ్రేలాడు.
గీ చుఱకఁ గాల్పట్టి యీడ్చువఁ జూరువట్టి, వేలు
దురు గాక తనవారి విడుతురెట్లు కాశీ
5 293
ద్వి ఉడుపంక్తి చెదరె సూర్యుని వేగ మడరె,
వడఁకె శేషుఁడు ధరావలయంబు వేలె .. ద్వి.
పరమ 2 115 పొ.
వి బొ అంగుళి.
సీ.... వేల్ వ్రేలన నంగుళియగు...సాం. ని
మాన. 17
సీ. వేళ్ వేలునా నంగుళీ సంజ్ఞ లెనంగు వెంక.
మావ. 39.
సీ. వాలు డాలును ముగ్గ చేలు ప్రాలును వేల్పు
చాలు మేలును గల వేలివాఁడ .. ప్రబంధ.
224

వేలుచే=వేల్చు స క్రి (అగ్నిహోత్రము నందు
ఆజ్యాది హవిస్సులను) హోమము చేయు
ఆ ధర్మసంగరమున ధర్మజుచేఁ జచ్చి, పొలిచెఁ
జూడ మద్ర భూవిభుండు, విధియుతంబుగాఁగ
వేలిచి విడిచిన, నాటియున్న యగ్నిననుకరించి
భార. శల్య. 1. 287.

ఉ ధర్మరాజులో, దాలి మనోభవాగ్నిఁ దన
తాలిమి నాహుతిగాఁ గ్రమంబునన్, వెలుచు
చున్నవాఁడభినివిష్టసుఖైక ఫలాభి కాంక్షయై
నైష 4 35.
ద్వి ఓలి శివాగ్ని కాహుతులుగా నిట్లు, వేలుతు
నిదియ తా విధి దీనికనుచు పండితా పురా.
109 పొ

వేలుపించే స క్రి (√ వెలుచే) హోమము
చెయించు
ద్వి. సవరని గంధపు సమిధ అమర్చి, జాతిముత్తి
యపు లాజలు వేలుపించి ... ద్వి పరమ.
5. 380 పొ

వేలుపు=వేల్పు వి (√వేలుచే) 1 దేవత.
సీ తాలి వేలుపుల వెలుపుల పనుల్ గొనుతేఁడు
. మనుచ 5 47.
వ . అక్కక్క మ్రొక్కవే మవపాలి వేలుపని బుజ్జ
గించియు అము 4. 35
2. దేవతా స్త్రీ
చూ వేల్పు.
3 జోస్యము.
ద్వి ఆహికంబులఁ బెట్టి యప్పులు వార,వృద్ధి
కొసంగుదు వేలువు చెప్పు, పద్ధతి నేర్తు నవ.
3 153 పొ 18. పం.

వేలుపుఁగత్తళాని వి (వేలుపు + కత్తళాని) దేవ
తాశ్వము, ఉచ్చైశ్శ్రవము
ఉ. ఉప సుధర్మాస్థాని నున్న వేలుపుఁ గత్తళానికి
బట్టు తలాట మనఁగ... వరాహ 4 155.

వేలుపుఁగమ్మరి=వేల్పుఁగమ్మరి వి (వేలుపు +
కమ్మరి,) దేవశిల్పి, విశ్వకర్మ.
క వేలుపుఁ గమ్మరి ప్రొద్దుం, బోలె నలుఁ
గమిని మేను బోరిఁబోరిఁ దునియల్, ప్రిలఁగ
సానవట్టిన, పోలిక.. అచ్చ భా. 5 90.

వేలుపుఁజాన వి (వేలుపు+చాన) అప్సర స్త్రీ
క ఆడిరి వేలుపుఁ జానలు, పాడిరి గంధర్వ సతులు
ప్రమదం బెసఁగన్, బ్రోడలగు మింటి తెరుఁ
చేడియ లటు రలరు నేసలు పేడ్కన్ జాహ్న
1 188

వేలుపుఁజెట్టు వి (వేలుపు+చెట్టు) కల్పవృక్షము,
దేవతరువు. (శ ం)

http://teluguthesis.com/index.php

వేలుపుఁజేడె వి. (వేలుపు + చేడె.) దేవతా స్త్రీ, అచ్చెర.

మధురగతి రగడ. వేలుపుఁ జేడెల వెలఁగోము వేశ్యలు, శ్రీలంగుబేరునిఁ జెనకెడు వేశ్యలు... కుచేల 1. 28

వేలుపుఁదిప్ప వి (వేలుపు+తిప్ప) మేరుపర్వతము.

ఉ. చెప్పెడి దేమి నవ్వుచు రచించిన మాటలు కాము బాణముల్, దపిఎవఁ దవఎఁ దాశ్రిత కలాపము ముంగిట నున్న వేలుపుం దిప్ప వివేక శాలి యువతీ జన చిత్త వినూత్న దర్పకుం, డప్పన మంత్రి వానిఁ దరమా నుతియింప నిలింప కోటికిన్. రాజ. చ 1 35.

వేలుపుఁదెరువు వి. (వేలుపు+తెరువు.) సురపథము, ఆకాశము. (శ ర)

వేలుపుఁదేజి వి. (వేలుపు+తేజి) ఉచ్చైశ్శ్రవము

సీ. అనికి వేలుపుఁదేజి నలరుకై జామోరి లల్లార్చ చేఁ జీరు వాయకులముల. చంద్రి. 6. 85.

వేలుపుఁద్రోవ వి (వేలుపు+త్రోవ) ఆకాశము.

క...మల్లియు, విరులవఁగారిక్క తెసఁగె వేలుపుఁ ద్రోవన్...నీలా. 3 6.

వేలుపుఁబెద్ద వి (వేలుపు + పెద్ద) సురజ్యేష్ఠుఁడు, బ్రహ్మదేవుఁడు.

ఉ. బుద్ధుల ప్రోడ నాల్గు మొగముల్గల విశ్రుత మూర్తి తమ్మిపూ, గద్దియ మీఁద నుండి త్రిజగంబులు నేలుచు నుండు వేలుపుం, బెద్ద వచోవధూటి వలపించిన సర్వగుణైక శాలియు, దద్దయుఁ బ్రోముఁ గాత మగుణాంబుధిఁ దిమ్మయ మంత్రియప్పనిన్. రాజ. చ. 1. 3.

క. తద్దయుఁ బొగడెద వేలుపుఁ, బెద్దయవన్ జగములెల్లఁ బెంచుచుఁ బలుకుంజెమ్మద్దియతో నెఱతామర, గద్దియఁ గొలువుండు నలొమ్మగంబుల ప్రోడన్. నీలా. 1. 5.

వేలుపుఁబొన్న వి. (వేలుపు+పొన్న.) సురపొన్న. (వృ వి)

వ. బలు వేలుపుఁ బొన్నలం దొలఁగఁ ద్రోయు మిన్నేఁటి నీట వరదపోటువ ... అచ్చ. భా. 2. 31 పొ.

వేలుపు గమికాఁడు = వేల్పుగమికాఁడు వి. (వేలుపు + గమికాఁడు) 1. కుమారస్వామి (శ ర) 2. బ్రహ్మదేవుఁడు, సురజ్యేష్ఠుఁడు

వ అంతలోన నజీవు-డు నజీవుఁడైన తెలుఁగున నిమిది కన్నులుగల వేలుపుగమికాఁడు తేటి తెప్పిటి కాలుఁగేలుఁ గదలించి కన్నులు విచ్చి చూడ సమర్థుండై. భాగ 10. పూ. 542.

వేలుపుగాణ = వేల్పుగాణ వి (వేలుపు + గాణ) గంధర్వుఁడు (శ. ర)

వేలుపుగిడ్డి = వేల్పుగిడ్డి వి (వేలుపు+గిడ్డి) కామధేనువు, దేవతల గోవు.

ఉ వేలుపు గిడ్డియుం బరుసవేదియుఁ గల్పకుజంబుఁ దోడరా .. భీమ 2. 1[illegible]8

వేలుపు జక్కర వి (వేలుపు+జక్కర.) ఆకాశగంగ, సురదీర్ఘిక, స్వర్ణది.

క జెక్కుల దొర చెలికానికిఁ, గొక్కుహులుమాజోదు నయ్యకుం జొక్కపు లేఁ, జక్కల తేనిని వేలుపు, జెక్కర నొదలకు బాల్చ జగవేలుపనకున్. అచ్చ రా బాల, 21

వేలుపుజడదారి వి. (వేలుపు+జడదారి) సురమౌని, నారదుఁడు.

సీ వేలుపు జడదారి విందారగించుచో నానంద బాష్పంబు లడ్డపడును ఉ హరి 6 139.

వేలుపుటిల్లు వి (వేలుపు+ఇల్లు) మేరుపర్వతము

ఉ వేలుపుటిల్లు విల్లు వెడవికల పోకల నారి కె డుచే, దోల వెలుంగు తూపెచటఁ దోలినఁ బాఱని తేరుమాటలై, గ్రాలెడు తేజులెవ్వనికిఁ గల్గునతఁడు చతుర్వ విశ్వభూ, పాలు మనంబునం బర విభంజనుఁడై విహరించుచుండెడిన్. కావ్యా. 5. 98.

వేలుపుటేఱు = వేల్పుటేఱు వి పొ. సురదీర్ఘిక, ఆకాశగంగ.

ఉ. వేలుపుటేఱుఁ గప్పురము వెన్నెల లంచలు ముత్తియంబులుం, బోలును మంచు నద్దములుఁ బయ్యరమేపుడు బేఁడు గల్వ రా, జాలును రేవెలుంగు మగజాలును టెక్కలుఁ దమ్మి చూలి యిల్లాలును బోడుగాఁగఁ దనరారు నసంబునఁ గేరు దయ్యమా. అచ్చ. రా. బాల 214.

http://teluguthesis.com/index.php

ఉ ... కీలు జాఱువా, మేలిపసిండి బొమ్మచను
మిట్టలకున్ దలిచల్వ సైరిణీ, చేలచెఱంగులై
యచటఁ జెల్వగు వేలుపుటేటిపెందెరల్
ఉ రా 1 58

వేలుపు(ల్పు)టొజ్జ వి (వేలుపు+ఒజ్జ) సురాచార్యుఁడు, బృహస్పతి, (శ ర)

వేలుపుటొడయఁడు = వేల్పుటొడయఁడు వి. (వేలుపు+ఒడయడు,) దేవేంద్రుఁడు

సీ మును గౌతముఁడు నాఁగ నొకరు పంట
వలంతి జేజే నిరాహారి సింగమునకు, గారాబు
టిల్లాలఁ జే రహల్య యటంచు రొకనాఁడు
వేలుపుటొడయఁ డెమ్మె, నమఁగోరె పుంజు
రూపునఁ జేరి నడురేయి తఱి నింటివరెఁ
బొంచి యఱచుటయును .. అచ్చ రా. బాల
146

వేలుపుదాయ = వేల్పుదాయ వి. (వేలుపు+దాయ) సురద్విషుఁడు, అసురుఁడు.
చూ వేల్పుదాయ.

వేలుపుబానిస = వేల్పుబానిస వి (వేలుపు + బానిస) వేశ్య (శ. ర.)

వేలుపుమానికము = వేల్పుమానికము వి. (వేలుపు+మానికము) చింతామణి

క దాన సముగ్రత వేలుపు, మానికమును బోలు
నముచ మహనీయమణిన్, గానుక యిచ్చి
నగేంద్రుని, వేనోళ్ళం బ్రస్తుతించి వీడ్కొని చని
యెన్. విక్ర. 2 257

వేలుపుమావు = వేల్పుమావు వి (వేలుపు+మావు.) ఉచ్చైశ్శ్రవము, దేవాశ్వము

సీ వింట జివ్వన నేఁగు వివిధాశ్వ కంధరల్ దగిరి
వేలుపు మావు నెలుఁగు బూన చంద్రా.
6 92

వేలుపుమిన్న వి (వేలుపు+మిన్న) దేవతాశ్రేష్ఠుఁడు

సీ. . . వేలుపు మిన్నల వివిధ భూషణ కాంతి
శక్ర చాప స్ఫూర్తి సవదరింప ... దశా 1.
266

వేలుపు ముద్దరాలు = వేల్పు ముద్దరాలు వి (వేలుపు+ముద్దరాలు.) దేవతాస్త్రీ.

క ఈ విధమున నయ్యిరువురు భావజ తంత్రైక
నిరత బహుకాలము సౌఖ్యావహ లీలల
నుండంగా వేలుపు ముద్దరాలు గర్భము
దాల్చెన్. మనుచ. 3 118

వేలుపు(న్మొ)మొదవు వి (వేలుపు+మొదవు) కామధేనువు, దేవతల యావు

క ... కోర్కులు, పొలుపొదవఁగఁ బిదుకు
వేలుపు న్మొదవునకున్ నీలా. 1 21

వేలుపురాచిల్కు = వేలురాచిల్కు(లుకు) వి. (వేలుపు + రా + చిల్కు.) ఐంద్రాస్త్రము, ఇంద్రుఁ డధిదేవతగాఁ గల అస్త్రము

సీ తాచూలి వేలుపు రాచిల్కు నిగిడించి యా
చెయ్యి దెగవైచి యపుడె సాము, నెల ముల్కి
దోయి నిచ్చలముగాఁ బఱగించి కాళ్లు రెండును
ద్రుంచి ... అచ్చ రా యు 248.

వేలుపురాపురువు వి (వేలుపు + రా + పురువు) ఇంద్రగోపము, ఆరుద్ర పురుగు

ఉ. ... జడిగొన్న మంకెనన్, విప్పుగఁ జేయునట్లు
దగె వేలుపురాపురువుంగముల్ దటిన్. అచ్చ.
భా 3 51.

వేలుపుఱేఁడు వి (వేలుపు+ఱేఁడు) ఇంద్రుఁడు.

ఉ. . వేలుపు ఱేని గెల్చు టొక విక్రమమే బలి
దైత్య వల్లభా. దశా 2. 428.

ఉ. ... జాబిలి రాల మేడలో, వేలుపుఱేఁడు నల్వ
యును వెన్నుఁడు గొల్వఁగ .. నీలా 1 1.

ఇట్లే వేలుపుచెలిక, వేలుపురాయఁడు. మొ.

వేలుపుచెట్టు వి. (√వేలుపు) కల్పవృక్షము.

శా ఏఁడీ పేదలపాలి వేలుపులచెట్టు ... అచ్చ
రా అయో 88

వేలుపులదారి వి. (√వేలుపు) ఆకాశము

చ తడయక వచ్చె వేలుపుల దారిని బాముఱవేఁట
కాఁ డొగిన్ ... అచ్చ. రా యు 162.

వేలుపులపెద్ద వి (√వేలుపు) బ్రహ్మ, సురశ్రేష్ఠుఁడు.

సీ. కెందమ్మి గద్దె యెక్కిన వేలుపుల పెద్ద పలుకుఁ
బూఁబోఁడికిఁ బ్రాణపదము . . దశా. 2 62.

వేలుపులపెద్ద కొమరుఁడు (√వేలుపు.) నారద మహాముని.

http://teluguthesis.com/index.php

క అని పుట్టఁ బుట్టువునకుం, గొనకొని వేలుపుల
పెద్ద కొమరుఁ డెఱింగిం, చిన నాలకించి యతఁ
డా, యన నవ్వాలి కతయుఁ దెలుపడని వేడుట
యున్ అచ్చ. రా బాల 213

వేలుపుల ప్రోలు వి (√వేలుపు) అమరావతి, స్వర్గ పట్టణము.

గీ. కూడు నిదురయు నెపుడుం జేకూఱకుండు,
వేలుపుల ప్రోలు నమ్మేటి పిటికెనయొ...అచ్చ
రా. బాల. 31.

వేలుపువడ్రఁగి వి. (వేలుపు+వడ్రంగి) విశ్వకర్మ, దేవశిల్పి.

క వేలుపు వడ్రఁగి పెట్టిన, కీలనఁ బలుకాట మాట
క్రియ గనుపట్టుం, గాలోచితముగఁ దద్ది, వ్యాలి
యరత్న స్త్రీప్రతిమల కనురూపముగన్. కళ.
2. 10.

వేలుపువెలఁది వి (వేలుపు+వెలఁది) దేవతా స్త్రీ అప్సరస స్త్రీ

అని యాన గలుగఁ బలికిన, విని వేలుపు వెలఁది
మోము వికసిల్లంగాఁ, దనచేతి చెఱఁగు బిగియన్,
బెనచుచుఁ దలవాంచి నగవు బెరయఁగఁ బలికెన్
మనుచ. 3. 108.

వేలుపుసాని = వేల్పు(ల)సాని వి (వేలుపు+సాని.)
1 జోస్యము చెప్పు స్త్రీ, సోదెచెప్పు నాఁడుది, దైవజ్ఞ.

సీ...తగు దైవజ్ఞ సోదకత్తె, యనఁగ వేలుపు
సాని యన అం భా 2 110

వేల్చు స క్రి అగ్నిహోత్రమందు ఆజ్యాదికము సమర్పించు, హోమము చేయు

ఆ...ప్రయోగ దక్షుఁడగ్ని, ముఖము సేసి వేల్వ
మొనసి వివాహోప, కరణ వస్తుచయము గాచి
యుండె. భార. ఆది 7 167

గీ హృదయ వేదికయందు సమిద్ధ మూర్తి, వెలుఁ
గుచుండు తేజమునందు వేల్చుఁ బ్రాణ, ములను
యాజి యట్లంతరమున నొనర్చు, యాగమున
వీతకల్మషుఁడై వెలుంగు భార శాం. 5 149

సీ రేపు సూర్యుండును మాపు చుక్కలుఁ దోఁచు
నంతదాఁకను జపమాచరించి, యటుమీఁద
నాత్మ గృహ్యోక్త రూపంబుగా విధివతముగ
నగ్ని వేల్వవలయు...విజ్ఞా. 1 63

ఉ పంకజనేత్ర గౌతముని పంపున లాజలు దోయి
లించి ధూమాంకుని యందు వేల్చె దరహాసము
ఱెప్పలలోన దాఁచుచున్...నైష 6 102

ఆ అనిన సాహసాంకుఁ డంబిక నెల్లని, ప్రము
దితాత్మఁ జేయఁ బ్రతిన వట్టి, మధు నిషిక్త
మైన మాలూర సత్ఫల, వితతిఁ దాను నట్ల
వేల్వఁ దొణఁగె విక్ర 5. 78

2 కాల్చు, తగులఁ బెట్టు.

గీ అతని ముఖ గహ్వరంబుల నద్భుతముగ, నుగ్ర
దహన శిఖావళు లుద్భవించి, వేల్పు మూఁకల
నరికట్టి వేల్వఁ దొడఁగె, నంత నెంతయు సం
భ్రాంతు లగుచు సురలు భార అర. 5 218.

గీ మాడుగులు వేల్చె నొడ్డాది మని యొనర్చె...
ఆము. 1. 56

3 భర్జించు

వ పర సంతాపకారి కటుక వచనుండగు కుటిల
బుద్ధిని నిఁగలంబున వేల్వఁడు ... కాశీ.
3. 154.

వేల్పించు స క్రి (వేల్చు) హోమము చేయించు

క వేలుపుల కే.డు గురుచే, వేతిమి వేల్పించి
ఒలిమి వెలయఁగ ..భాగ 9 505

క పోలఁ దొలి మినుకు దెఱఁగున, వేల్పించిన
పిదప రాచ విరివింటి దొరన్, వేల్పులకున్
మ్రొక్కించిరి...యయా 4. 113.

వేల్పు^{1} = వేలుపు వి (√వెలుచు) 1 దేవత

క...పొలుపుగ ధర్మం, దలఁపుము మఱి యాతఁడె
వేల్పులలోపలఁ బెద్ద ధర్మువున సత్యమువన్
భార ఆది 5 92.

క...వేంకటపతి యిష్టమయిన వేల్పగుటఁ...ఆము.
1. 16

క వీఁడే దిలీప భూపతి, వాఁడి తపంబునను కాన
వచ్చునె మరుచేఁ, బోఁడిమి యటియున్నప్పుడె,
వేఁడె మెయింబట్టి తెత్తు వేల్పులు బెగడన్.
సుధ 5 6

ఉ .ఈశుమంత్ర బున వేల్పు వ్రేల్చ ... దశకు.
7 121.

వేల్పు^{2} = వ్రేల్పు వి. (√వేలు) వ్రేల వేయుట,

http://teluguthesis.com/index.php

గీ. ముదిసి ముప్పునఁ బెండ్లికై మొగము వేల్పు, దగవు గాదని రాఁడయ్యెఁ దాతవేల్పు...నైష 4 129

వేల్పుఁగన్నియ వి (వేల్పు^{1}+కన్నియ) దేవతా స్త్రీ

సీ. ముకిమి యొన్నఁడు లేని కొదమ ప్రాయపుఁ జెల్వ నేర్పులు వేల్పుఁ గన్నియల కమరు... ఉ. రా. 4 90.

వేల్పుఁగమ్మరి=వేలుపుఁ గమ్మరి వి (వేల్పు^{1}+కమ్మరి) దేవశిల్పి, విశ్వకర్మ

ద్వి. కొమ్మర వోయి వేల్పుల మూఁక వేల్పుఁ, గమ్మరిఁ బిలిచి యక్కజము చూచితివే ..ద్వి పరమ. 1. 27. పా

వేల్పుఁగలువకంటి వి (వేల్పు^{1} + కలువకంటి) దేవతా స్త్రీ.

వ. వేల్పుఁ గలువ కంటులు క్రొమ్ముడులు వీడ... ఉ. రా. 3. 78

వేల్పుఁగొండ వి. (వేల్పు^{1}+కొండ) వేలుపు కొండ, మేరుపర్వతము

గీ. కొండ మరధనమని వేల్పుఁ గొండ మహికిఁ, దెచ్చి దానంబు లొనరించు తెఱఁగుదనర, నాశ్రితుల కర్థమొసఁగెఁ బెదప్పవిభుని, భార్య కొండమ్మ తనదు సంపద వెలయ ఇందు. 1. 70

వేల్పుఁజెట్టు వి (వేల్పు^{1}+చెట్టు,) కల్ప వృక్షము, సురతరువు

వ. వేల్పుఁ జెట్టు పూదండల దండితనంబున . ఉ. రా 4 163

వేల్పుఁ(లుపుఁ)దపసి వి (వేల్పు^{1} + తపసి) దేవ ఋషి, నారదముని.

గీ. వినుము వాల్మీకిఁ జూచి యవ్వేల్పుఁ దపసి, పల్కె రా చందమామ అప్పగిదిఁ బంప, కడ మెలంగఁగ నద్దరి గట్టుమీఁద, నుండి కన్గొని ప్రొద్దు కుఱ్ఱండు దలఁకి అచ్చ రా కిష్కిం. 2,

వేల్పుఁ(లుపుఁ)దెరవు వి. (వేలుపు^{1} + తెరవు) సురవర్త్మము, ఆకాశము

క. పొంగుచు వరదముపైఁ బొలఁతిం గూరిమి మునిచి వేల్పు తెరవునఁ బఱచెన్, బంగరు పిచ్చికఁ గొంచున్, నింగికి సాళువపుఁ బులుఁగు నెగయు తెఱఁగునన్ అచ్చ. రా. అర. 62.

వేల్పుఁ(లుపుఁ)దెఱవ వి (వేల్పు+తెఱవ) దేవతా స్త్రీ

గీ. కలికి చూపులఁ జనువంబుగా నొనర్చి, తిలకమునఁ బూవులొక వేల్పుఁ దెఱవగోనె.. పి. శకు 2 138

వేల్పుఁదొయ్యలి వి (వేల్పు^{1} + తొయ్యలి,) అప్సర స్త్రీ, అచ్చెర

చ. .. పెన్నిధిగతిన్ ప్రతికిన్ బొడకట్టె వేల్పుఁ దొయ్యలి చిఱుపాన బట్టిన యనంగుని మోహన బాణమో యనన్ మనుచ 6 31.

వేల్పుఁబెద్ద వి (వేల్పు+పెద్ద) సురజ్యేష్ఠుఁడు, బ్రహ్మదేవుఁడు.

మ. పురుషుం డంచుఁ బరేశ్వరుం డనుచు వేల్పుం బెద్ద యంచున్ ... ఉ. రా. 1. 280

రగడ చిలువరాయఁడు ప్రొద్దు చూలియు జింక తాల్పును వేల్పుఁబెద్దయు...అచ్చ. రా. యు. 84.

వేల్పుఁబెద్దన=వేల్పుఁబెద్ద వి సురజ్యేష్ఠుఁడు, బ్రహ్మ.

క. మనసున సిగ్గును వెఱపుం, బెనఁగొని నిండార వేల్పుఁ బెద్దన యపు డల్లన నేలమీఁద నొలికిన, తన శుక్లము వామపాద తలమునఁ బమరెన్. జాహ్నవి. 1 165.

వేల్పుకూఁటికుండ వి (వేల్పు+కూఁడు+కుండ.) అమృత కలశము.

సీ. కొని పోవు నావేల్పు కూఁటికుండ సువర్ణుఁడీ తేనె మావియుం జెఱఁగెనేని...రా వి 3 88.

వేల్పుగట్టు వి (వేల్పు^{1}+గట్టు,) మేరుపర్వతము.

ఆ. అంత వేల్పుగట్టు వలవి మీఱఁగ నొక్కొ, దెసలఁ జూచు నిచ్చ దివుటనొక్కొ, విన్ను దాఁట నొక్కొ గన్నదీపాడవున, నిక్కుమంచు గొండఁ కెక్కె నతఁడు అచ్చ భా 2 26 పా.

వేల్పు(లుపు)గాణ వి (వేల్పు+గాణ) 1 దేవ గాయని, అప్సర స్త్రీ

వ. వేల్పుగాణలు పాడు లక్ష్మీ నారాయణుల కల్యాణంపుఁ బాటలన్ ... మనుచ 5. 71.

2. గంధర్వుఁడు.

http://teluguthesis.com/index.php

చూ. వేల్పుగాణ తూపు

వేల్పుఁగాణతూపు వి (వేల్పుగాణ+తూపు) గంధర్వాస్త్రము.

గీ. మయుఁడు దబ్బఱ మిఱునేమమునఁ జేసి, యుడివ ముల్కిఁగడంక నీరేమతలల, తోడి వేలుపు సిమ్మినఁ దోవ వేల్పు, గాణతూపేసిదొం దానిఁ గ్రమ్మరించె అచ్చ. రా. యు. 381.

వేల్పు(లుపు)గిడ్డి వి (వేల్పు^{1}+గిడ్డి) కామధేనువు

సీ. దొడ్డిఁ బెట్టిన వేల్పుగిడ్డి కాఁపు మనుచ 1. 66.

వేల్పు(లుపు)గుబ్బలి వి (వేల్పు^{1}+గుబ్బలి) మేరుపర్వతము.

ఉ. ముంగు పసిండి తమ్మి జలు మొగ్గలమొగ్గర మావరించు మేల్, చిందెడు వేల్పుగుబ్బలి పటీరుని జీరు వధఃకరింపఁగాఁ, గ్రొందలిరాకు బాకు దొరకున్ దొరఁకించు భవంబు చెల్లరే, చందన గంధి చన్నుఁగవ చంద్రుఁడొ యింద్రుఁడొ యా యుపేంద్రుఁడో కృ శకుం 2. 12.

వేల్పు(లుపు)గొంగ వి (వేలుప+గొంగ) దేవద్వేషి, రాక్షసుఁడు.

గీ. వేలుపగొంగయుఁ గడలేని వేడ్కతోడ, నపుడె తపదివి [illegible] యమున నింటి, చెంత పూఁదోఁటలోన నచ్చెలువ నునిచి, కఱకు రాకాసి కొమ్మలఁ గావువెట్టె. అచ్చ రా అర 77.

వేల్పుజడదారి = వేలుపుజడదారి వి నారదుఁడు, సురమౌని.

గీ. వినుము కథ వేలుపజడదారి విన్నచూలి, మేప రుల నట్టు పుట్టవు మేటితపసిఁ, గాంచి యిట్లను నంత నగ్గట్టు మీఁద దఁలి రాఁగవుల పలికి దాటి చనుచు అచ్చ రా అర 2.

వేల్పు(లుపు)టావు వి (వేలుప^1+ఆవు. కామధేనువు

సీ. వేదాది విద్యలు విశ్రమించిన తావు విబుధ కోటి [illegible] వేలపటావు ... రాజ చ. 3 7.

శా. [illegible] మెచ్చి కొమాళ్లు [illegible] దదీయ [illegible] మన [illegible] కనిపింప [illegible] తాన బాహుళ్య [illegible] గల్యం కొందియు వేలుపటావనఁగ నింకం బుత్ర శోకంబు కౌసల్యా దేవికి నేకపుత్రకుఁ దరించన్ శక్యమా యక్కటా చం. రా 4. 94

వేల్పు(లుపు)టూరు వి (వేలుప^1+ఊరు.) దేవపురి, అమరావతి.

ద్వి. ధారుణీ స్థలి సంపదలచేత వేలుప,టూరు గేలించు కోడూరు నా వెలయు ... ద్వి పరమ 3. 168. పా.

వేల్పు(లుపు)టేనిక వి (వేలుప^1+ఏనిక,) ఐరావతము.

సీ. వేలుప టేనికలయ్యెఁ బోలప నేనుఁగులెల్లఁ గొండలన్నియు వెండి కొండలయ్యె .. అచ్చ. రా అయో. 20

వేల్పుటేఱు = వేలుపుటేఱు వి జొ (వేలుప^1+ఏఱు) దేవనది, ఆకాశగంగ.

మ. కినుకం బుట్టిన యట్టి మౌని హృదయక్లేశంబు శాంతంబుగాఁ, ముని శిష్య ప్రకరంబుతోడ గమనౌన్ముఖ్యంబునన్ ముచ్చటల్, తనియం జెప్పుచు వేలుపటేటి నికటస్థానంబు నందుండఁగాఁ, వనజాతాప్తుని మండలంబుదిగియె న్వారాశి దిక్సీమకున్ భీమ. 2 23

ద్వి. శ్రమము దీరఁగ నిల్చి జననాథ తిలకుఁ,డటఁ జని ముందట నా వేలుపటేటి, తటమున .. ద్వి మాఱిశ్చ ఉ 47 పం

వేల్పు(లుపు)టొడయఁడు వి (వేలుప^1+ఒడయఁడు) దేవేంద్రుఁడు

ఉ. అత్తఱి జోగి వేలుపటొడయండెద నాతని మెచ్చి కూర్మితో, నెత్తి కవుంగిలించుకొని హెచ్చుగ వేలుపుతెల్ల సొంపు ద,ళ్కొత్తఁగఁ జేరి ప్రేలుములఁ నోరెపుఁ బాళ్లుగొనంగ గిత్తరా, శత్తడి జేఁడెదం దనియఁ దప్పక జన్న మొనర్చి యంతటన్ అచ్చ. రా బాల. 128

వేల్పు(లుపు)డిగ్గియ వి (వేలుప^1+డిగ్గియ) సురదీర్ఘిక, గంగానది.

క. వేఁమి యగ్గి పొగల్దగు, వేలుపుడిగ్గియ మునింగి వెలుపడు నమరీ,జాలము తిన్నని పెన్నెఱి, వాలుఁగురుల కగరు ధూపవైఖరి యగుచున్. కువల 2. 67.

వేల్పుడు వి (√వేల్చు) పూజ

గీ .. క్రూర మృగంబులఁ గారుణ్యక ప్రముక్త నారాచములఁ గూల్చి భక్తితోడ, జనకునకు వేల్పు దొనరించి సకలలోక సమ్మతము లగు కార్యముల్ సల్పుచుండ. అధ్యా బాల 12 పొ.

వేల్పుఁ(లుపు)దపసి వి (వేలుపు¹+తపసి.) దేవ ఋషి, నారదముని

గీ వినుము వాల్మీకిఁ జూచి యవ్వేల్పుఁ దపసి, పల్కె రామ చందమామ లవ్వగిదిఁ బంప, కడ మెఱుంగఁగ నద్దరి గట్టుమీఁద నుండి కన్గొని ప్రొద్దు కుఱ్ఱండు దలఁకి అచ్చ రా కిష్కిం 2.

వేల్పు(లుపు)దొర వి. (వేల్పు¹ + దొర) దేవేంద్రుండు.

సీ. మిగులఁ గుసవసము పన్నగ లోకభర్తకు వేఱొక్క వెరిమావు వేల్పుదొరకు .. రామా 1 47.

గీ సూర నిభుఁడైన పింగలి సూరవిభుని, దొరయ. బోఁ డొరుఁడల వేలుపు దొరయకాని . వైభా. 1 26

వేల్పు(లుపు)దొరగొరు వి (వేలుపుదొర + గొరు) ఐరావతము

చ కనఁదగు తెల్లమావికపుఁ గప్పుల నొప్పెడు చప్పరాలలో., దన పాడవైన నీడఁగని కాకక యేనుఁగటంచుఁ గొమ్ములన్, జెనకఁగ వచ్చి కోటపయిఁ జేసిన ముత్తెపు సింగపుంగమిన్, గనుఁగొని పాలువేలుపు దొర గొరతఁ డౌదల మస్తరింపగన్ యయా 1 5

వేల్పు(లుపు)దొరమానికము వి. (వేలుపుదొర+మానికము.)

గీ.. కోట, కొమ్మలం దాడు తెలిగంటి కొమ్మలి డెడు, వేలుపుదొరమానికములు నవ్వీటఁ దనరు నీలా. 1 31.

వేల్పు(లుపు)దొరవిల్లు వి బా. (వేలుపుదొర+విల్లు) ఇంద్ర ధనుస్సు.

వ. కొంత వడికి మెల్లన వల్లుట తునకలగు వేలుపు దొరవిల్లు నీ వెండికొండ తుదల బలువన్నె రతనంబుల...అచ్చ భా 2. 60 పొ

వేల్పు(లుపు)ప్రోయాలు వి. (వేలుపు¹+ప్రోయాలు) దేవతా స్త్రీ, అచ్చర.

ఉ హాళి సువర్ణ వేత్రకరు లంతకమున్న పరాకు దేవ నీ, పాలి కనంగ రాజ్యరమ కంగి వెలుంగుచు వచ్చె వేలుప ప్రోయాలు...పె శకుం. 1. 224

వేల్పు(లుపు)ప్రోలు వి. (వేలుపు+ప్రోలు) స్వర్గము

ఆ అపుడు ముసలి వేల్పు! టతివయై తనతోంటి కతయు నచటనున్న కల్లతపసి, తెలుఁగు నతని తోడ నెఱిఁగించి పసిఁడి తే,రెక్కి వేలుప ప్రోలి కేఁగె నంత అచ్చ రా యు. 418

వేల్పుఁ(లుపు)బడవాలు వి (వేలుపు¹ + పడవాలు. కుమారస్వామి, దేవతల సేనానాయకుఁడు

గీ తపసి యిల్లాండ్ర చెలువంబు దలచి తలఁచి, మున్ను ముచ్చిచ్చును విరాలి గొన్న చోటు, కనువపులు వేల్పుఁ బడవాలుఁ గన్నచోటు, హర్ష మునఁ జూచి ప్రవరాఖ్యుఁ డాత్మలోన మనుచ. 2 9.

సీ అలవేలుపుఁ బడవాలు నఱరు పొందొగడాలు కాసిల్లు కెందమ్మి కేసరాలు...ఇందు 1 130

వేల్పు(లుపు)బాస వి (వేలుపు¹+బాస.) దేవభాష సంస్కృతము

ఆ. పుట్టఁ బుట్టినట్టి దిట్టయు దీనిని, బోడమినట్టి పున్నెములగనియును, మొదలుగాఁగఁ గబ్బములు వేలుపుబాసను, గూర్చినట్టి వారిఁగోరి తలఁతు. నీలా 1 8.

వేల్పు(లుపు)బువ్వ వి (వేలుపు¹ + బువ్వ) చంద్రుఁడు, అమృతము

గీ భోగముల కండ యలవేలుపు బువ్వదండ, పతి తులకు బొండ పేదలపైఁడికుండ, తమము రేయొండ విబుధామృతంపుటుండ, కొండ మాత్రంబె తిమ్మనప్పఁ డుండుకొండ రా. వి. 1 31.

వేల్పు(లుపు)బోనము = వేల్పుల బోనము వి (వేలుపు¹+బోనము) 1 అమృతము

సీ నెలదాలుపు నోవళఁబులకునై వేలుపుబోనమ్ము దెచ్చిన వారు వమ్ముచాఁడు...రా. వి. 1. 71.

2 చంద్రుఁడు.

http://teluguthesis.com/index.php

చ. వెల ..జాబిలి చలివెల్గు చందురుఁడు వెన్నెల
రాయఁడు చందమామ రే,పొలఁతి మగండు
వేలుపుల బోనము...చంద్రుఁడగు మహేశ్వరా.
ఆం. భా 1 77

వేల్పు(లుపు) మన్నీఁడు వి (వేలుపు^{1}+మన్నీఁడు.) దేవేంద్రుఁడు.

గీ. పగలు రేలును పౌలస్త్య భటులొనర్చు, దుడు
కుచే వేలుపు మన్నీని కొడుకుఁ గుట్టి, కక్కట
క్కట పూవ శక్యంబె వజ్రధరున కిటువంటి
యంబేద దొరతనంబు చం రా, 2 25.

సీ. వేలుపు మన్నీనికై వెఱచి పెక్కొదలలో నొదుగు
కాటుక కొండ కొదమలనఁగ . యయా 2 13

ఇట్లే వేలుపు మన్నెవాఁడు

వ తలంపు ఱామిన్న గద్దియపై నెలకొన్న వేలుపు
మన్నెవాని చెన్నున నున్నతిఁ గని... ఉ రా
6. 159.

వేల్పు(లుపు)మల వి (వేలుపు^{1}+మల) మేరు పర్వతము.

చ. కదలి దశాననుఁడు లయకాల ఘనాఘన
గర్జిత భ్రమ, ప్రద భట సింహ గర్జనలపార
గుహాకుహరంబులానిసన్, బదులుగ మ్రోయు
వేలుపుమల పజ్జకుఁబోయెఁ దదీయ పాదముల్,
చిదురుపలై ధరం గలయఁ జేయుచు సేనలు
గొల్వ నుద్ధతిన్. ఉ రా 4 256

వేల్పుమల వింటిదేవర వి శివుఁడు, మేరు ధన్వుఁడు.

గీ ఎపుడుఁ బాయకయున్న మిన్నేలు దనరఁ,
బేర్మి గొండల జేఁడను పేరుమెఱయ, వేలుపు
మల వింటి దేవర పొలుపు దాల్చు, జన్నపుం
దీని విడిమట్టు చలువగట్టు యయా 2 36.

వేల్పు(లుపు)మిన్న వి (వేలుపు^{1} + మిన్న) సురశ్రేష్ఠుఁడు, బ్రహ్మదేవుఁడు

సీ సృష్టికర్త నటంచుఁ జెలఁగి నిన్ సృజియించి
విడిచెనో మీ యన్న వేలుపు మిన్న .. ఇందు.
4 49.

వేల్పు(లుపు)రాతోఁట వి (వేలుపు^{1} + రాచ + తోఁట) నందనవనము

సీ విహరించు నొకపూఁట వేలుపురాతోఁటలఁ
బొదలు గొజ్జెఁగ పూవుఁ బొదలయందు.. ఉ
రా 8. 100.

వేల్పు(లుపు)రాయఁడు వి (వేల్పు^{1}+రాయఁడు) దేవేంద్రుఁడు

సీ పౌరుషంబున మించి పౌలోమి నెదనుంచి
యలరెడు వేలుపురాయని విలాసము . ఉ. రా
6 159

వేల్పు(లుపు)రారాణి వి (వేలుపు+రాచ+రాణి) శచీదేవి, ఇంద్రాణి

గీ వేలుపురారాణి సుతునకు వేడ్కసేయ, సంత
రించిన వజ్ర పంజరమునందుఁ, దేజరిల్లెడు
శారికా రాజమనఁగ, జంద్రబింబాంతరాళ
లాంఛనము దనరె. భాను 3 17

వేల్పు(లుపు)రాఱాయి వి (వేలుపు+రాచ+ఱాయి.) ఇంద్రనీలము

ఉ . వేల్పు,రాఱాల జయించు వేవలితెలంగు
హారంగపురయ్య ... రసిక 3 55.

వేల్పుల గమికాఁడు వి (వేలుపులు+గమికాఁడు) ఇంద్రుఁడు

ద్వి నీరధి సురనర నికరశైలాధి, ధారిణిరై
నయాధారిణి వగచి, శచలి వేల్పులగమికాని
చెంగటికిఁ, జని యింద్రునిఁ జూచి వెచ్చని
యూరుపు తోఁడ అ. మ క 1. 11 పా 3 పం.

వేల్పులదొర వి (వేలుపులు+దొర) ఇంద్రుఁడు
చూ వేల్పుల దొరవాలు

వేల్పుల దొరవాలు వి. (వేల్పులదొర+వాలు.) వజ్రాయుధము

సీ వెన్నుని యన్నన్న వేలుపుల దొరవాలు వటపది
మోముల నలరుసామి

గీ..... గెబ్బు.. యశము రామ. 213

వేల్పుల బువ్వ వి (వేలుపుల+బువ్వ.) 1 అమృతము

సీ బొడ్డున వెన్నుని బొడ్డు బిడ్డని మెప్పు వలన
వేలుపుల బువ్వ గలిగియుండు . అచ్చ. రా
యు 553

2. చంద్రుఁడు

http://teluguthesis.com/index.php

మ అలరుం బున్నమరేలు మేల్ హాయలుచే
నవ్వీటిగాటంపు క్రొన్నెలఱా మేకల నాడు
చేడియలు పూన్కిన్ జెంతఁ గనవచ్చు వేల్పుల
బువ్వం దెలి నిల్వుటద్దమని కేలుందమ్ములం
బట్టి నిమ్ములఁ గంధందెను గాకయందుఁ
గలదే మున్నిట్టియున్ మట్టియున్ అచ్చ రా
బాల 35

వేల్పుల బోనము వి (వేల్పులు + బోనము.) అమృతము.

సీ విన్న కేళాకూళి వేల్పులబోనము తడవుల
నిడుపడు పుడుకు దొడుకు . . అచ్చ రా యు
592

వేల్పుల వెజ్జు వి (వేల్పు¹లు + వెజ్జు) దేవవైద్యుఁడు అశ్వినీదేవతలలో నొకఁడు.

సీ సుఖ భోక్తృల యజీర్తి మానపగా వేల్పుల
వెజ్జు మందులసారె వెదకసాగె . దశా 6 69

వేల్పులేగిద్రా వి. (వేల్పు + లేఁత + గిడ్డ + రా) కామధేను శ్రేష్ఠము

శా. దొడ్డా యూ కులమంచు నెంచఁ దగు సాధు
స్తుత్య వంశంబునం, బొడ్డత్నంబువఁ దేజరిల్లు
జననంబుం బొందినన్ వేల్పులే, గిద్రా పోష్య
జనాలి కిమ్మెయును సత్కీర్తిం బ్రదీపించినన్,
గొడ్డాలైన వధూటి జన్మమది పేరొక్క
నిషిద్ధం బిమ్మహిన్ వైజ 1 63

వేల్పువెలచాన వి (వేల్పు + వెలచాన) అప్సర స్త్రీ. దేవవేశ్య.

ఉ చక్కని దంచు వేల్పు వెలచావల కన్నను
నాటఁబాట బెంపెక్క నటంచు . ఉ.
హరిశ్చ 4. 117.

వేల్పువెలఁది వి (వేల్పు+వెలఁది) దేవతా స్త్రీ. అప్సర స్త్రీ

ఉ పీనుల కంటి తొయ్యలియొ వేల్పువెలందియొ
జక్కిమోర లేఁ, జానయొ పక్కిరా చెలియొ
జక్కుల వంగడపుం బడంతియో ... అచ్చ రా.
బాల 144

వేల్పువేల్పు వి (వేల్పు+వేల్పు) దేవదేవుఁడు.

ద్వి. భువన మోహనమూర్తిఁ బుండరీకాక్షు, నా
వేల్పువేల్పు జెఫావరుక మఱియు, సేవించి...
ద్వి పరమ 2 125.

వేల్పు(ల)సాని=వేలుపుసాని వి (వేల్పులు+సాని)
1 అప్సర స్త్రీ, రంభ

క .. . సంభసోమున వచ్చు వేల్పుసానింగాంచెన్,
భా రా 4 187.

2 బోస్యము చెప్పు స్త్రీ, సోదె చెప్పు నాఁడుది.

చ మన చరితంబుఁ జెప్పెను సమస్తము వేల్పుల
సాని చెప్పిన,ట్లు నిజముగాఁగ... కళా 3 185

వేల్మి=వేలిమి వి (√ వేల్చు.) హోమము.

గీ . . సతియు వాలరక్కశాక మంచితము వండ,
నిల్మ కుందున కర్పించి వేల్మిదీర్చి . . ఆము
4 190

ద్వి చదువును సంధ్యయు జపమును వేల్మి, మొదలు
ముట్టఁగఁ బోయి మోటనై బడలి . ద్వి.
హరిశ్చ 1252

క శ్రీ కాళేశ్వరు సన్నిధి, నేకాంతము వేల్మి
యాగియు శ్రాద్ధం, బేకైకము ..భీమ 3 118

వేల్మిబొట్టు=వేలిమిబొట్టు వి (వేల్మి+బొట్టు) హోమకుండము నందలి భస్మముతోఁ బెట్టికొనిన బొట్టు, రక్ష

మ గోనబై దండములందుఁ గ్రొం బసుపు నిగ్గుల్
దేఱు కౌపీన బంధనము లుమ్రాజులు వేల్మి
బొట్లుఁ గడు నందంబొందఁ గృష్ణాజినంబునఁ
గీలించిన జన్నిదంబులు మనోమోదంబు సంధిం
పఁగా, ఘనతం బొల్చు సమిత్కుశా హరణ
రింఖత్ బ్రహ్మచారోఘముల్ విప్ర 1. 70.

వేల్లజము సం వి అ న 1 కంపము, వడఁకుట, కదలుట 2 (గుఱ్ఱములు మొదలగునవి భూమిపై) దొర్లుట, లుంఠనము.

వేల్లము సం వి అ పుం. 1. చలనము, కదలిక. 2 కంపము, వణకు 3 వాయువిళంగము.

వేల్లహలుఁడు సం వి అ పుం చెడునడత గలవాఁడు, పోకిరి

వేల్లి సం వి ఇ. స్త్రీ వల్లి, తీఁగ, లత

వేల్లితనము సం విశే. (అ ఆ. అ.) 1. వడఁకునది, కంపించునది 2 వక్రము, వంకరయైనది
వి అ న 1 గమనము, చలనము, కదలిక 2 కంపము, వణఁకు.

http://teluguthesis.com/index.php

వేళ వి. సమయము, కాలము, నాఁడు

వేళము క్రి. విశే. శీఘ్రముగ, త్వరితముగ

గీ. ఒసఁగి తొడ పేర్పులోఁ గాఁగుచున్న యాల
పాలు వడ్డించుటయు మౌనిపాలవేళ, మవలి
వారల చేతికి నందియిచ్చు పదువున భుజించె
వదు విపుప్వాటకంబు. పాండు 4 174

క. వేళంబె సలిల విహరణ, కేళిరతిం దేలి యా
మృగీలోకనతా, చాల ముదముంది యొండొరు,
కేలూరుచు రథసమునఁ గేరుచు నగుచున్
ప్రబంధ 268

సీ. వేళంబుగా నభోవీధి దువాళించు గిబ్బతేజికి నా
కృత్తివాస విరం 3 12.

వేళవాళి మి వి. (వెళ + వాళి.) జీవిత కాలమున
కయిన నిర్ణయము.

ద్వి. చోళ వాళిక కాళ వేళవాళికిని, వత్తురే యన్య
దైవంబుల యిండ్లఁ, జొత్తురే బస పు.
6 693. పం

ద్వి. చోళవాళిక కాక క్షోణీతలేళ, వేళవాళికి
గర్తవే యట్టులవివ, స్వార్థ జంగమ పూజ
నార్థమై యర్థ,మర్థ సంఘటనార్థ మది నీదు
సేవ. పండితా. మహిమ. 297 పొ 11 సం.

వేళాకోళము వి 1 పరిహాసము

వ. తద్వృత్తాంతంబంతయు నడిగిన భృంగి యిట్లనియె నమ్మా నాకేల, నేనేమి జెప్పిన వేళాకోళంబయి తోఁచుఁ బరిహాసకుని దేలుబొడిచె నటన్న సామెత . మృ వి 3 95

2. చిక్కు (శ [illegible])
విశే. చిక్కులు పడినది

క. వేళాకోళపుఁ దిగెలుఁ, జెలి లుఁ గళాసము
లను జీబుజడలుఁ దాఁ,దాలుచు బెట్లొకో
మి టన్, లీలాహారిఁ డోలి నింత నేరపరి
యయ్యెన్ కళా : 72

వేళావుళి వి (సం. గీ) రాగ విశేషము

వ. వసంతంబు మాళవి బంగాళి నాట దేవప్రియ మేఘరంజి వేళావుళి మేచహరి జాళి మత్స్య పురాణము 5 54

ద్వి. సారంగ నాట గుజ్జరి మేఘరంజి వేళావుళియు
బస పు 3 946. పం,

వేవిలి[1] విశే. దున్నినది

క. దేవార్చనా నిమిత్తము, దావేఱొక తోఁట
వేయఁ దలఁచి యతం డా తావు గృహస్థుల
చేతన్, వేవిలి సుక్షేత్ర భూమి విలువకుఁ గొని
యెన్ వై జ. 1. 83.

వేవిలి[2] వి (బ. వేవిలులు, వేవిళులు, వేవిళ్లు)
పొలము.

సీ. సస్యకైదార్యమాళ్వచ్ఛటాఖుర పుటీత్రుటితమై
వేవిలి దుక్కిగాఁగ... రావి 2 67

క. భావంబునఁ బుత్రాలి, ర్భ్యాపము గాంచించు
పరమ పావనకాళీ,లావతికిఁ గోర్కె పంటల,
వేవిళ్లన నొప్పు మీఱి వేవిళ్లగు రెన్ పరమ.
2. 169

వేవిళ్లులు (ళులు) వి బ. వట్టైనఁ దినవలయు నని గర్భవతికిఁ గలుగు కోరికలు, భక్షణ వస్తు వాంఛాతిశయ రూప గర్భిణీ లక్షణ విశేషము.

గీ. అమరెఁ బువ్వాడి దిప్పలై యంత నంత, మెట్ట
దామరపాకుల మీఁద,జాజీ, పైఁడి చూలాలి
వేవిళ్లు వాయుఁదోఁట, కలిమి చెలివెట్టుకల వంట
కంబు లనఁగ యయా 4 9

శా. ఆవామేక్షణ దైవయోగమున గర్భాధానముం
బొందినన్, వేవిళ్లయ్యె నరోచికంబు వొడమెన్
వెల్లఁదనం బాస్య రాజీవ వ్యాపకమయ్యె. .
కాళ 4 7.

ఉ. మెచ్చితి వేఁడి కొమ్మనుడు మిత్రసహుండు
కుమారుఁ గోరె నీ, కిచ్చితి నంచు నచ్యుతుఁడు
నేఁగె వరాపురుఁ డాత్మకాంతకుం, జెచ్చెరఁ
దోఁచు వేవిళులు చెప్పఁగఁ బల్లటు వచ్చు
పోటితో, ముచ్చట నూనె వల్ల చనుముక్కులు
పెల్వెలఁ బాఱు చెక్కులున్ ఉ హరి 4. 9

ఉ. చిట్టుము లంకరించె జిగి చెక్కులఁ దెలుపు
పట్టఁజేఁ గోరిల్, మట్టు దొంగె న్నడల
మాంద్యవిధంబు చెలంగెఁ గూర్కులోఁ, జెట్టుగ
మించె [illegible] న్నడుము పెద్దతనంబు వహించె వేవి
ళుల్, దట్టములై జనించె నిటు తామరసాక్షికి
నాఁడు నాఁటికిన్ ఇదు 2 185 పర
2 169.

http://teluguthesis.com/index.php

వేపు^{1} = వేగు^{1} అ. క్రి. తెల్లవాఱు, ప్రభాతమగు.

క. వేపిన యంతకు నలువురు, బావంకంబులునుఁ
గోఁతె సైన్యము వాహా, రావములతోడఁ
జూడఁగ, దీవన వడయంగఁ దూర్పు తెల తెల
వాఱెన్ ఉ హరి. 3 84

క. కావున నీ పీ రాతిరి, వేవెడు నీలోనఁబోయి
వెస నౌషధముల్, దేవఁటయు. భా రా యు.
1094.

ఉ వేవినమేడపై సలభి వేఁటకుఁ జంట వహించి
విప్పఁగాఁ, బూవులు.. ఆము 1. 69

వేపు^{2} = వేగు^{2} వి రాజ్య సమాచారము.

సీ జడనిధి బంధించి కడచి వత్తురు మూర్తురీ వార్త
యరయంగ వేవులేద, రాజు లేమటియున్న
రాజనీతిస్థితి సచివు లేమటియుండు టుచిత
మగునే ..భా రా యు 291.

వేపుజాము వి (వేపు^{1}+జాము.) వేకువజాము, వేగు జాము, తెల్లవాఱు జాము

ద్వి వేపుజామున నేగి వేఱొక్క రేవు, గావించి
యుదుకుచు ఘట్టనల్ సేసి...బస పు 4. 14
పం.

వేవుర = వేగురు న బ. (వేయి శబ్దమునకు మహన్మహత్యర్థక బహువచన రూపము) వేయిమంది, సహస్ర సంఖ్యగల వారు, అనేకులు, పెక్కండ్రు

ఉ పీరుఁడు ధర్మజుండు పదివేవురు విప్రుల కొప్పఁ
బాయసా, హారము భక్తి బెట్టి ... భార సభా
1 14.

ఉ వేవురు చంద్రులొక్కఁ బదివేవురు సూర్యులు లక్ష
పావకుల్, ప్రోవయి యున్న యట్టిదగు భూరి
తరం బగు తేజము...హరి ఉ. 9. 197

క ఆవేళం బదునాలుగు, వేవురు గొలుపంగ వేఁట
వెంబడి నొక భిల్లావని పతి వచ్చుచు.. వరాహ
8 67

చ. విరటుఁడు చూచుచుండ నిను వేవుర ముందట
నట్లు ద్రోవ. భార విరా. 2 257.

క వేవురఁదోలెడు హాని మహావీర్య గుణాఢ్యు
నొక్క యాత్మజుఁ బడయం,గా వలతున పేత
గుణుల్, వేవురు మతులయ్యునొందు విఫలమ
కాదే. భార ఆర 2. 350.

చ....త,న్వరుసగఁ గోరువారి లలనామణులు బది
యారు వేవుం,బరిణయమయ్యె . పారి
1. 57

వేవెలుఁగు వి (వే+వెలుఁగు) వేయి కిరణములు గలవాఁడు, సహస్రాంశువు, సూర్యుఁడు

చ తిరముగ వింట వేవెలుఁగు దేవునిఁ గన్గొని పట్టి
యాసన్నిబ్బరముగ నేఁగి చేఁగడమిఁ బట్టిన
లావరి నేల చెల్వ కూతురి చలువంపు తేనియొద
తుందుడు కెల్లను దీర్చినట్టి యా,కరువలిపట్టి
నాదుమదిఁ గల్గిన కోరికలెల్ల నీవుతన్ బహు.
1. 8

వేవెలుంగుల దొర వి (వే+వెలుఁగులు+దొర) సహస్రాంశువు, సూర్యుఁడు

గీ వే వెలుంగుల దొర జోడు రేవెలుంగు ..
మనుచ 1 18.

ఇప్లే వేవెలుఁగుల వేల్పు.

క. ఆవేళ దివిజ కానన, దావాగ్ని నభ స్సరోభి
ధాముఁడు రథో, దేవుఁడొక మహారథమున,
వేవెలుఁగుల వేల్పు కంటె వెలుఁగుచు నుండెన్.
కకు 2. 94.

వేవే క్రి విశ వే యను దాని యామ్రేడిత రూపము. మిక్కిలి శీఘ్రముగా, అతి శీఘ్రముగా.

క ఆ యస్త్రము వలన మహా, సాయకములు శత
సహస్ర సంఖ్యంబులు వే,వే యుప్పతిల్లి పాది
వెన్, త్రైయంబక మగు రథం బుదగ్రమ్మూ
ర్తిన్. హరి ఉ 8 157

క ఆ వసుధాధిప నందను, వేవే తోఁడ్తెమ్ము
మాధవీ గృహమునకున్. దశకు 7. 74

క కావేరి దరులు గట్టఁగ, వేవే పల్లవుండు దనదు
వెట్టికి రామిన్,దావాని ముదుటి కనువోం,గా
వడిఁ గరికాల విభుఁడు గాలందుడిచెన్. ద. శా.
658, 1146. శ.

వేవేగ వి (వేగ+వేగ) అతిత్వర, అతివేగము

క వడముడి యరిగిన తెరు వే,ర్పడఁ గనివేవేగ
రథము వఱపెం గదియన్ ... భార. భీష్మ.
2. 369.

గీ. పిలువఁ బంపుము వేవేగఁ బెండ్లికొడుకు ...
నైష. 6. 36.

http://teluguthesis.com/index.php

శా...తమానాయకుల్, వేవేగ న్వినయంబుతోడ
నిజతన్వి మౌళిరత్నాది నానా వస్తువ్రజ మంపి
నన్ . కళా. 6 116

వేవేలు న బ (వే+వేయి) పెక్కువేలు, వేనవేలు, అనేకములు

గీ వేదములు నాల్గు వేవేల నిధులఁ బొగడ...
నైష. 3 129.

గీ వలపు టంగడివీథు లేర్పఱచి కొంచె, పాటిన
దగని నెక్కి యా పాతిమెల్ల, విడియ నియ
మించి తిరిగి వేవేలు దివ్వటీల వెలుఁగున
సంగీత మేళ మమర, శ.వల 2. 85

శా. కావేరినది మున్నుగా నదుల సంఖ్యల్ విశ్వ
విశ్వంభరన్, వేవే లెవ్వరు గ్రుంకినం దలఁచి
నన్, విన్నన్ మహాపాతక, గ్రావవ్రాతము
వజ్రపాత హతి భగ్నంబౌ గతిన్ బొప్పటల్,
శ్రీవిష్ణుస్థల వాసనేవనగదా ... శ్రీరం మా
2 6.

వేశంతము సం. వి అ పుం 1 చిన్న సరస్సు, పల్వలము, నీటిగుంట 2 అగ్ని

వేశదానము సం వి. అ పుం ప్రొద్దు తిరుగుడు పువ్వు

వేశనము సం వి అ. న 1 ప్రవేశించుట, ప్రవేశము. 2 ఇల్లు.

వేశనారి సం వి ఈ స్త్రీ. వేశ్య

వేశము సం వి. అ పుం 1 ప్రవేశము. చొచ్చుట. 2 మార్గము. 3 గృహము, ఇల్లు. 4 వేశ్యా గృహము. 5 వేషము. 6. వస్త్రభూషణాదులచే రూపాంతరము నొందుట, మాఱువేషము 7 కూలి, జీతము

వేశ(శ్వ)రము సం వి అ పుం. వేసడము, కంచర గాడిద

వేశ(స)వాసము సం వి అ పుం వేశ్యా నివాసము, వేశ్యలుండు తావు.

వేశ్మకర్మము సం వి న్. న ఇల్లుకట్టుట, గృహ నిర్మాణము

వేశ్మభువి సం వి ఊ స్త్రీ నివేశన స్థలము, ఇల్లు కట్టఁదగిన ప్రదేశము.

వేశ్మము సం. వి న్. న ఇల్లు, గృహము, నివాస స్థానము.

వేశ్య సం వి ఆ స్త్రీ భోగముది, పణ్యాంగన

వేశ్యము సం వి అ న వేశ్యాగృహము, వేశ్యా నివాసము

వేశ్యాచార్యుఁడు సం వి అ పుం. 1 వేశ్యలగురువు 2. కుంటెన కాఁడు

వేశ్యాపణము సం వి అ పుం. వేశ్యకిచ్చెడి సొమ్ము.

వేశ్యాశ్రయము సం వి. అ పుం వేశ్యలవాడ, భోగమువారి వీధి

వేషణము సం వి అ. న స్వాధీన పఱచుకొనుట, భుక్త పఱచుకొనుట

పుం 1. కసివెంద (వృ. వి.) 2 చేఁతిపొట్ల. (వృ వి) 3. ధాన్యము. (వృ వి.)

వేష(శ)ధారి సం విఇ (న్ జి. న్.) మాఱు వేషమువాఁడు,

వి న్ పుం 1. వంచకుఁడు, కపట సన్న్యాసి. 2 నటుఁడు, నాటకమున వేషము వేయువాఁడు

వేషము సం. వి. అ పుం 1. వస్త్రభూషణాద్యలంకారము.

గీ. తగిన వేషంబు దనుఁదాన పొగడు కొనమి,
నొచ్చియును గీడు పలుకమి యిచ్చి పగన,
కునికి దనకెంత నడపక యున్నఁ బథము, దప్పు
కుండుట నడవడి కొప్పు సేయు భార ఉద్యో.
2. 45

2 వస్త్ర భూషణాదుల చేత నయిన యొప్పిదము, చక్కఁదనము 3. వస్త్రాలంకారాదులచే మాఱు రూపము నొందుట 4. వేశ్యాశ్రయము, భోగమువారి వీథి.

వేష్టకము సం వి అ పుం 1 ఆవరణము, కంచె, వెలుగు. 2. గుమ్మడికాయ, కూష్మాండము.

న. 1 తలపాగ, శిరోవేష్టనము 2 ఉత్తరీయము. పైబట్ట 3 చెట్టుబంక 4 కర్పూర తైలము

వేష్టనకము సం వి. అ పుం రతిబంధ విశేషము.

వేష్టనము సం వి. అ న 1 ఆవరించుట, నలు వైపులఁ జుట్టుకొనుట 2. చుట్టుకొనుట, చుట్టఁ బెట్టుకొనుట. 3 కప్పు, మూఁత 4. తలపాగ శిరోవేష్టనము 5. ఆవరణము, కంచె, వెలుగు 6 ఒడ్డాణము, నడికట్టు 7. బంధము, కట్టు 8 కర్ణశష్కులి, చెవి. 9 గుగ్గులు వృక్షము, గుగ్గిలము. 10 గ్రహించుట, పట్టుకొనుట.

వేష్టము^{1} వి. డేగలలో నొకజాతి

సీ. వలచేత మణిముద్రికల కాంతి దిశలందు మొనయ వేష్టపు డేగ ముష్టిఁబట్టి. ప్రబంధ 233

వేష్టము^{2} సం. వి. అ. పుం. 1 ఆవరణము వేయుట 2. ఆవరణము, కంచె. 3 తలపాగ, శిరోవేష్టనము 4. చెట్టుబంక 5 కర్పూరతైలము

వేష్టసారము సం. వి. అ. పుం. కర్పూరతైలము

వేష్టవంశము సం. వి. అ. పుం. ఒకజాతి వెదురు

వేష్టించు సం. స. క్రి. 1 చుట్టుకొను, చుట్టవాఱు, వేడించు

క. మునులును వేష్టింప భూతములు వినుతింపన్. భార. శాం. 4 452

గీ ఆ విధాత మునీంద్రులు దేవతలును. దన్ను వేష్టింప వచ్చె సత్వరముగాఁగ. భార శాం. 6 444.

2. పరివేష్టించు, చుట్టవచ్చు

మ ... విషధరుల్ వేష్టింపఁ గాలూఁదవో ... వసుచ. 3 30

వేష్టితము సం. విణ. (అ. ఆ. అ.) 1 చుట్టు వాఱుకొనఁ బడినది ఆవరింపఁ బడినది. 2. మూయఁబడినది 3 ఆఁపఁబడినది, అడ్డుపెట్టఁబడినది. 4. ముట్టడింపఁ బడినది

వి. అ. న. చుట్టుముట్టుట, ఆవరించుట

వేష్టువ వి. (సం. వేష్టనం) ధోవతి

సీ. నీ పుట్టగోచియు నీ కావివేష్టువ ల్వారకాంతకుఁ గట్టు చీరె లౌనె వైజ 103.

సీ. పెన్నులి త్రాటఁ గీల్కొన్న కౌపీనంబు వితతంబు నీర్కావి వేష్టువలును. వైజ. 2 5.

వేష్ప(ష్క)ము సం. వి. అ. పుం. జలము, నీరు.

వేసఁగి = వేసవి వి. (సం. వైశాఖః) 1 ఉష్ణకాలము, గ్రీష్మర్తువు

ఉ వేసఁగి వెట్టఁగ్రాఁగి పృథివీతల మంతయు వేఁడి మంగలం,బై సెకలీనఁ బ్రాణి వివహంబులు లాజలు వోలెఁ బ్రేలఁగా ... వైజ. 1. 99

వేసగాఁడు విణ. (వేసము + కాఁడు. అన్యుల వేషములను ధరించువాఁడు (గ్రా.) స్త్రీలు మున్నగువారి వేషములు వేయువాఁడు (శ. ర.)

వేసట వి. (√వేసరు) శ్రమము, అలయిక, అలసట.

ఉ వేసటలేక భీమ పృథివీపతి వందన యానవాంబుజో,ల్లాస విరక్తి ముద్ర పదిలంబుగఁ గన్గొని ... నైష. 5 163

క ఈ సరణి ధరణి పతియు వి,లాసవతీమణులు బహుకళా నిపుణతలన్, వేసటలేక అశ్రాంత శ,ఛాసన సుఖవార్థి నోలలాడుచు నుండన్. వరాహ. 4 66.

క. ఇటు లెండకు వానకు మ,త్కట తరమగు చలికి వెఱక కంపింపక వే,సటఁ బడక కుంభకర్ణుఁడు, పటునిష్ఠ ఘటించెఁ దపము పదివేలేడుల్ ఉ. రా 2. 162.

క. అలపున్ సొలుపున్ వేసట, తలఁపున్ జన్మోనలి నలుపు తను మధ్యమువన్, బలుపున్ మై తెలుపున్ జెలి, పొలుపున్ గాంచి గుసగుసలఁ బోవుచు గాంతల్. ఉ. హరిశ్చ. 2 32 పం

వేసటపడు అ. క్రి. (వేసట+పడు) శ్రమమునొందు, అలయికఁ జెందు.

చ ... వమ్ము మ,న్నుటకు గురుండ వీవెయని చొచ్చితి నీ యిలుగాన నింక వే,సట పడనీక నాకనులు చల్లన నిన్ గనఁజేయు మ్రొక్కెదన్. చెన్నబ. 371.

వేసడము^{1} వి. శ్యేనవిశేషము, ఒకజాతి డేగ

గీ మృగయు లంతటఁ దెచ్చిరి లడుగు గిద్ద, జాలె జలకట్టె కణుజు వేసడము బైరి, కురుజు వారిణ యను డేగ కొలము సాళు, వముల. పి. శకుం. 1. 110.

గీ కఱకు టంఘ్రుల నిఱికించి గజ్జె గదలఁ, గఱికి నెఱినెఱి కోలెమ్మకయును విఱుగ, విఱిచె వఁడిగ్గైజు నొకపెద్ద వేసడంబు.. మనుచ.4 53.

క బలువైన వేసడంబులు. జలకట్టెలు నోరణములు సాళ్వంబులు గి,ద్దులు మొదలుగఁగల విడి వేఁ,టల పులుగులు పదనుతో మిటారింపంగన్. యయా. 1 40

వేసడము^{2} వి. (సం. వేసరః.) కంచరగాడిద, అశ్వతరము.

http://teluguthesis.com/index.php

ఆ. హరుల వేసడములఁ గరులను సెక్కి ... భాగ 10. ఉ. 677.

సీ. బలు వేసడములపైఁ బండ్లపైఁ బ్రబలోష్ట్రపంక్తిపై ముందుగాఁ బరువులేఁగ .. ఉ. రా. 8 186

విణ సంకరజాతిది.

గీ. ఉవిద యధరామృతము గ్రోలుచున్న వాఁడు, కాన విఘ్నంబుగాఁ బ్రమోసెఁ బాపజాతి, జాతి చండాలమైన వేసడపుఁ గోడి...క్రీడా 1 59.

ఉ. కత్తులకత్తెఁ దెమ్మనినఁ గానక నాకిది యొంటి కత్తె నీ, విత్తతి నేలయిచ్చితిది యేమి పరాకున మన్నదానవో, కొత్తుల కొత్త వేసడమ దూల పిసాచి యటంచు ... నా. పంచ 1. '00.

వేస్డము వి. ఒకజాతి డేగ.

గీ. వేస్డమును దలుకాదిగ వేలవేల, యొప్పు డేగల బత గూర్చుకుండుటయును ... ప్రబంధ 191.

చూ. తలుకు^{2} (సూ ని.)

వేసదారి వి (సం వేషధారి) మాయలమారి.

గీ ఓసి పాపాత్మురాల నీ వేసదారి, గాయకపు ముద్దులెల్ల నాకాశవాణి, తెలుప వినవచ్చి ... సారం. 3. 204.

వేసమన్నీఁడు వి. కొండజాతులలో ఒక తెగవాఁడు.

సీ. వేసమన్నీఁడ నీవెకాన వెరఁజుమగై తసీవా జాడ గనఁగఁ జూపు ... ప్రబంధ 193.

వేసము వి. (సం. వేషః త వేసవు) 1. వేషము

సీ. కొంకిణి వేసంపు గూని మూఁపుల మీఁద మూఁడు వంగల యూఁచె మోపినాఁడు ... మనుచ 4. 78.

సీ సతతాప వాల్దంట కతలానిపాలు వేసముగొన్న కోయ మాజాతిపెద్ద .. ప్రబంధ. 160

క చేసిన నాతఁడు తొల్లిఁటి, దోసంబులఁ బాపి మొగిలు ద్రోవను తేకే, వేసంబున నరుగుచు రా, కాసుల దొర సన్నదారి క్రన్నన దెలిపెన్ అచ్చ రా. అర. 119.

2. నటనము, లేనిసిగు మొ అభినయించుట.

క వేసాలఁ బోకు రవీన్ద్ర, పూనజ్జకుఁ బ్రొద్దు పోయెఁ బలియుట చాలున్, వాసవనందన కుసుమశ, రాసన కేళీ కలా విహారంబులకున్ హర 7 158

సీ . . ఓసి లేవే మల్లి వేసాలు వేయకు మగవార లెలుఁగని మర్మమెద్ది ... శుక 2. 422

వేసరము సం వి అ పుం కంచరగాడిద, అశ్వతరము. (శ ర)

వేసరి విణ (√వేసరు) శ్రమపెట్టువాఁడు, అలయించువాఁడు.

ఉ పున్నమ వన్నె శంఖు తలపువ్వు ముకుందుని చూపు దట్టపు, న్వెన్నెల దుంప జక్కవల వేసరి చీకటి మూఁకవిప్పు వా, రాన్నిధి యుబ్బు తామరల రాయిడి వేలుపుల పంట మింటపైఁ, దిన్నని పూర్వ చంద్రికలు దిక్కులకు స్వేదజల్లు చుండఁగన్ వి పు 7. 274

వేసరించు స క్రి (√వేసరు.) వేసరఁజేయు, విసిగించు, శ్రమ కలిగించు.

ఉ. హోమ హిరణ్య దానములఁ బుచ్చుకొనంగ ధనంబు లేమియుం, దేము స వంచనంబులుగ దీవన లిచ్చుచు వేసరింపఁగా ... భాగ. 1.463.

ద్వి. తనయుఁడ వలదంచుఁ దగు బుద్ధిచెప్ప, వెనుకఁ బిల్లలు నిట్లు వేసరించుటయు . రం. రా. ఉ 67. పా 7. పం.

వేసరిల్లు(లు) అ క్రి (√వేసరు) 1 విసుగుకొను.

గీ తపమదేల విచారం మతండె యితఁడు, విడువ కేవేళఁ బవళించి వేసరిల్లి, యుబుసు పోకల వనవీథి నలరఁ గూడి, మెలఁగు చున్నాఁడు శ్రీరంగ నిలయవాసి. శ్రీరం మా 5 88.

2. శ్రమపడు

గీ. అంధకారంబు గాఢ మోహాంధకార మొక్కమొగి వెలిలోఁ గ్రమ్మి పిక్కటిలఁగ, రేవుదప్పి చరించెడి నావ కరణి, వీడు కలయంగఁ దిరుగుచు వేసరిలఁగ. చెన్న 2 292.

http://teluguthesis.com/index.php

3 చింతించు.

గీ అనుచుఁ దేటపడిన యా భ్రాంతిఁ గనుఁగొని,
భ్రాంత యిట్టులయ్యె వసుధలోన, నమ్మఁగూడ
దెంత నమ్మినవారల, మోసమయ్యె ననుచు
వేసరిలుచు కృష్ణ 3. 109

వేసరు = వేసారు అ. క్రి (క బేసఱు) 1. విసుగుఁ జెందు.

గీ ఉత్తమ క్షత్రియులనెల్ల నుగ్రవృత్తి, నేఁడు పది
నాళు లేని నా నిశిత శర చయములఁ గూల్చితి
వేసరి నట్టులయ్యె, మేనితోడి పొత్తింకిట మాను
టొప్పు. భార. భీష్మ. 3 364.

(కొందఱు దీనిని శకటరేఫముతో ప్రయోగించిరి
వా. రా 1. 13.)

చ హరి నరయన్ గురుం డనుప నత్తఱి సాగరు
లుర్విఁ దోసి వేసరి ధరఁ ద్రవ్వి త్రవ్వి బలి సద్మ
గులై హరిబుద్ధి దక్కి చిక్కెర ముని ముచ్చ
టంచు గమకింపులచేఁ గపిలుం గెరల్చి తద్గురుతర
కోపదీపమునకున్ శలభాకృతిఁ జెంది రంద
ఱున్. చం. రా 3 14.

క కఱకిది నీరసమని వేసఱ కల్లన వినుఁడు తుద
రసాయనమగుఁ దాఁ, జెఱకుఁ దుదనుండి నమ
లిన, తెఱఁగున మదికింపుఁ దనుపుఁ దీపున్
జూపున్ వా రా 1 13

2. శ్రమపడు.

క సరస కవి విట విదూషక, పరిహాసక గాయకాది
పరి జనములు వేసరుట నయి మేలుదూఁకెడు,
తురగము నడదూఁగఁ గాంతి దొలుఁకాడంగన్
నిర్వ 7. 25

గీ. సోయగపుఁ జిత్రరూపంబుఁ జూచుచోట, వేసరు
విలోచనంబులు వికృత దైత్య, లక్ష్మ్యమీక్షించు
టలు మొక్కలంపు గెలుపు, గైకొనియె సత్య
భామ సంగ్రామ సీమ ఉ హరి 1. 161.

ఉ. ... పరమేశ్వర నన్నలయింపఁ బూని యే
దిక్కున డాగితో యడవిఁ ద్రిమ్మర వేసరి
నాఁడ నాఁకటన్, జిక్కితి దప్పి స్రుక్కితిని
నేనొక పల్కెఁ కనైనఁ బల్కవే చెన్న. 3 69

3. నొచ్చు, బాధపడు.

క వేసవి వేఁడి సహింపక, వేసరు జీవులకు నెల్ల
విశ్రాంతి కర, శ్రీ సంపాదన కరమై,
యాసన్నం బయ్యె నంబుదాగమ మంతన్.
విక్ర 4 26

సీ. విరితీఁగ సోఁకి వేసరు బాలయెట్టులీ కాలు
పూఁబొదరిండ్లు దూఱనోపె ... రసిక 4 44

వ ... కుటుంభరిత్వమున క్షుత్క్షాములై తిరిగి
తిరిగి వేసరి యోసరిలిన దాసరిగుంపు ...ఆము.
4. 35.

4 చింతిల్లు, విచారము నొందు

క మీ సేగులెల్ల నచ్చెద, వేసరకుఁడు మీరు లేక
వేగునె మాకున్, జేసెన్ జేయఁడు బాలకుఁ
డా సురపుం బసులు నిజము లనియెదరు ఐతే
హరి పూ 5. 230.

క. ఈ సామర్థ్యము నీ కర, వీసంబును లేదు మగుడి
వెసఁజను మనినన్, వేసరిన భంగి భోజుం, డా
సింహాసన ముడిగి గృహంబున కరిగెన్. ద్వా.
10 29

సీ. వేసరు నెడఁ బాఱు లాహామిఁ గన్గొని యొడ
యఁడ వినుమొక యడవిలోన ... అచ్చ. రా.
బాల. 54

వేసవి = వేసఁగి వి గ్రీష్మర్తువు, ఎండకాలము

చ అవియని గండశైలమన నంఘ్రుల తోడన
యెండకున్న భూభవమన నింకి బీఁట గిలఁ
బాఱని యేఱన మస్తకం బొగిన్, బవులని
మార్గి సంఘమనఁ బట్టకు లోకములోన నిట్టి
వేసవి గలదయ్యె నా నఖిల సాధ్వసమయ్యె
నిదాఘ ముగ్రమై కు. సం. 6 794

క. వేసవియందును సులభము, ఘాసము గోవు
లకు .. హరి పూ 6. 28

క వేసవివేఁడి సహింపక, వేసరు జీవులకునెల్ల
విశ్రాంత కర, శ్రీ సంపాదన కరమై, యా
సన్నంబయ్యె నంబుదాగమ మంతన్ విక్ర.
4 26.

వేస(శ)వారము సం వి అ పుం ఆవ, మిరియము, ధనియము, అల్లము మున్నగు సంబారపు దినుసులు గలిసిన యొకానొక రుచ్యపదార్థము.

(ఇది ఆఁకలి పుట్టించును)

వేసారికొను అ క్రి. (వేసారు+కొను స్వార్థమున.)

http://teluguthesis.com/index.php

గీ. విటుల మఱియును వంచించు విధముఁజూచి,
యమ్మునీంద్రుండు కడుఁ బేద యగుటఁ జూచి,
తల్లి వేసారి కొడుకు చందంబుఁ జూచి, సఖులు
ముడుగుళ్ళఁబోయెడు సరణిఁజూచి విప్ర 4. 16.

వేసారు = వేసరు అ. క్రి. 1 అలయు, శ్రమచెందు.

క. ఆ సుఖమతి తరుణ వయశ్శ్రీ సంగతి నరుల
విటులఁ జేరి రతులకున్, వేసారక యుసికొలుపఁ
గఁ, దా సుఖపడి వచ్చునట్టి ధన్యులలోనన్
హంస 4. 38

సీ. మోపరి యెంతైన మోవ వేసారఁడు సొరిది
జా దాయమే చూచుఁ గాని. . వీథి. శ 47

2. విసుగు.

ఉ. ఈరలు ప్రేమమీఱ సుతనిచ్చు తెఱంగది విక్క
మైన సంసారము రోసి బంధుజన సంఘముఁ
బాయుచు వచ్చియుండి వేసారక యెందుఁ
బోయెద నిజంబుగఁ దల్లియు దండ్రి వీవెకా,
గారవమొప్ప పెంచి కలశాలము నిచ్చుటనే
వసించెదన్ ఉ. హరిశ్చ. 2 76

ఉ. శీరని కౌఁగిలింత లెడ త్రెవ్వని కోరిక లంగ
కంబులన్, జేరిన చెమ్మటల్ మఱుఁగు జెట్టని
కూరుము లొండొకళ్ల వేసాని జిట్టకంబులును
శయ్య సమోవరి సంగమంబులన్, నూరట
యైన సమ్మనము లొక్కటియైనది యెంచి
వెండియున్. ప్రబంధ. 671

3. బాధపడు, నొచ్చు

మ. జతుఁ డజ్ఞానమునన్ సుఖంబనుచు సంసారాంధ
కారంబులోఁ, బడి దుఃఖంబుల వెంబడిం బడి
సుఖంపన్లేక వేసారి నీయడుగుల్ చిత్తములోఁ
దలంచి నతిసేయన్...దశా. 1 216

వేసికొను స. క్రి. (√వేయు) అన్యాయముగాఁ దీసికొను, అపహరించు.

క. అరుదెంచి పలికె నిట్లని, గురువుల సతినెట్లు
వేసికొంటివి నీకున్, వరుసా కటకట దోషాకర
యీ పాతకము వేయఁగాఁ గాదుసుమీ.
వరాహ. 7 25.

వేస్ట్రిము^{1} = వేసడము^{1} వి. ఒకజాతి డేగ

గీ. వారణంబును జలకట్టె బైరిగిద్దు, చంచడము
సాళువము శని శరము మించు, వేస్ట్రిమును
తళు కాదిగ వేర వేర, నొప్పు డేగల జతకూర్చు
కుండుటయును ప్రబంధ: 191

వేస్ట్రిము^{2} = వేసడము^{2} = వేస్టము వి ఒకజాతి డేగ (శ ర)
చూ తళుకు^{2}. (సూ ని)

వేహత్తు సం వి త్ స్త్రీ గర్భధారణ మైన వెనుక ఆఁబోతెక్కఁగా ఈచుకొని పోయిన యావు. గర్భోప ఘాతిని.

వేహారము సం వి అ. పుం దేశవిశేషము నేఁడు 'బీహార్' అనఁబడు దేశము.

వై

వైకక్షము సం వి అ న 1 యజ్ఞోపవీతము వలె ధరింపఁబడిన పుష్పమాల, ఎడమ బుజము మీఁద నుండి కుడిచేతిక్రిందికి వ్రేలునట్లు వేసికొనఁబడిన పూలదండ 2 ఉత్తరీయము, పైబట్ట

వైకక్ష(క్షి)కము సం వి అ. న. యజ్ఞోపవీతమువలె నెడమ బుజముమీఁద నుండి కుడిచేతి క్రిందికి వ్రేలునట్లు వేసికొనఁబడిన పూలదండ.

వైకటికుఁడు సం వి అ పుం. స్వర్ణకారుఁడు, కంసాలి

వైకర్తనుఁడు సం వి. అ పుం సూర్యపుత్త్రుఁడు. 1 సుగ్రీవుఁడు 2 కర్ణుఁడు

వైకల్పము సం వి అ న. 1. వికల్ప భావము, పక్షాంతర ప్రాప్తమగుట 2 ద్వ్యర్థి రెండర్థము లిచ్చుట 3 అనిశ్చయము, నిశ్చయము లేమి

వైకల్పికము సం విశే. (అ. ఈ అ) 1. వికల్పముగాఁ బ్రాప్తించునది, పక్షాంతర ప్రాప్తమైనది 2 రెండర్థములు గలది 3. సందేహాస్పదమైనది, నిశ్చితము కానిది

వైకల్యము సం. వి అ న. 1 లోపము, తక్కువయగుట 2 అవయవ లోపము. 3 అసమర్థత, శక్తిలేమి. 4 క్షోభము. కలఁత. 5 లేకపోవుట, అభావము 6. దౌర్బల్యము. శరీరదార్ఢ్యములేమి.

వైకుంఠ చతుర్దశి సం వి ఈ. స్త్రీ కార్తిక శుక్ల చతుర్దశి.

http://teluguthesis.com/index.php

వైకుంఠము సం వి అ పుం 1 తులసి (వృ వి) న. 1 విష్ణులోకము, 2 అభ్రకము

వైకుంఠుఁడు సం వి అ పుం. 1 విష్ణువు 2 ఇంద్రుఁడు

వైకృతము సం విణ (అ. ఈ. అ) 1 మాఱినది 2. సవరింపఁబడినది, దిద్దఁబడినది

వి అ న 1 మార్పు, సవరణ, 2 అసహ్యపడుట, రోఁత, బీభత్సము, 3 స్థితి, రూపు మొదలగునవి మాఱుట, అంగవికారము 4 దుశ్శకునము, రాబోవు కీడును సూచించునది

వైకృతికము సం విణ (అ ఈ అ) 1. మాఱినది, లేక మార్పఁబడినది, దిద్దఁబడినది 2 (సాంఖ్యమతమున.) వికృతి సంబంధమైనది

వైకృత వివర్తనము సం వి అ పుం. దుఃఖస్థితి, కష్టస్థితి

వైకృత్యము సం వి అ న 1. మారుపు వికారము. 2 కష్టస్థితి. 3 రోఁత 4. దుశ్శకునము.

వైక్రాంతము సం వి అ న. పుష్యరాగమును బోలు నొకానొక తక్కువజాతి రత్నము

వైక్లవ(బ)ము సం వి అ న. 1 క్షోభము. కలఁత, తడఁబాటు 2 అల్లరి, గడబిడ. 3 దుఃఖము, బాధ, వ్యసనము

వైక్లవ్య(బ్య)ము సం వి. అ న వైక్లవము.

వైఖరి^{1} సం వి ఈ. స్త్రీ. 1. అర్థబోధక మగు కంఠాది స్థానములం దుచ్చరింపఁబడు ధ్వని విశేషము "వైఖరీ శబ్దనిష్పత్తిః" 2 వాక్శక్తి, మాట దిట్టతనము. 3. వాక్కు.

వైఖరి^{2} సం వి ఈ స్త్రీ విధము, రీతి. (ఈ యర్థము తెనుఁగునందే కలదు.)

సీ కమఠ రూపము నేన కైకొంటి ననెడు వైఖరి
బోరగిలు పీఁపుగానరాగ .. దాశరథి వంశ
శరధి సుధాకరుండు కేశవ విలాస భాగాత్మ
శైశవము...రామా. 3 137

సీ. చంద్రమతీ నాథు చండాల నఖుని వైఖరిఁ
బురుకుత్సుని గతిఁ బుఱూరవుని మాడ్కి...
శుక 1 10

పీ. మున్ను బంగారు పెంపు వహించు దేహమే
వైఖరి నుండు మేల్వలుమ వందు...నిర. 2 10.

వైఖానసము సం విణ (అ ఈ అ) 1. వానప్రస్థుల సంబంధమైనది, వానప్రస్థు లాచరింప వలసినది

వైఖానసుఁడు సం వి అ పుం 1. వానప్రస్థుఁడు, తృతీయాశ్రమమున నున్న ద్విజుఁడు 2 వైఖానస సూత్రానుసారమున విష్ణ్వాలయముల యందు బూజచేసెడి యర్చకుఁడు, నంబి.

వైగుణ్యము సం వి అ న. 1. గుణములు లేక పోవుట 2. సుగుణములు లేమి, దోషము 3. గుణభేదము, వివిధ గుణములు గలిగి యుండుట, వ్యతిరేకము. 4 హైన్యము, తక్కువతనము. 5 నేరుపు లేమి, చాతుర్యము లేకుండుట.

వైఘ సం వి ఆ. స్త్రీ దక్షిణ మధుర దరినున్న నదీ విశేషము.

క.. మధురా విభవము చూడవచ్చి శ్రాంతిమెయి
స్నానపా వైఘ నీటఁగృతసంధ్యా విధియై ...
ఆము 2 72

వైచక్షణ్యము సం వి ఆ న నేరుపు, నైపుణ్యము, విచక్షణత.

వైచిత్త్యము సం. వి అ న 1. విగత చిత్తత, మనస్సు లేమి 2 దుఃఖము, విచారము, మానసిక క్షోభ

వైచిత్ర్యము సం వి. అ న విచిత్రత 1 భేదము, విశేషము 2 నానారూపత్వము, పలువిధము లగుట. 3 క్రొత్తఁదనము, వింతయగుట 4. మనసుకు నాటుట, (వాచ్య వైచిత్ర్యము.) 5. అద్భుతము, ఆశ్చర్యము.

వైచు=వయిచు స. క్రి. 1. విసరివేయు, విక్షేపించు.

సీ వృత్రుపై గీర్వాణ విభుండమున్ వ్రజంబు
వైచిన నది వాని వజ్రకరివ, పటుమస్తకంబునఁ
బడి. .భార. ఆది 7 51.

క ఎడఁ జొచ్చి చిత్రసేనుఁడు, వడముడిపై నేయ
నతఁడు వైచెం గోపం, బడరఁగ గదనది య
గ్రపుఁ, బిడుగు క్రియన్ మెఱసి పఱచె బిట్టుగఁ
జదలన్. భార. భీష్మ 3 57

సీ. గవలుంకించి వైవ ప్రాంతముల్ నెత్త
మాడు...ఆము 1. 59

2 పడవేయు.

http://teluguthesis.com/index.php

సీ. అప్పొలఁతి వారి, నల్లన పుట్టిన యప్పుడ
గొనిపోయి నిర్దయయై గంగ నీటిలోన, వైచిన
నెఱిఁగియ వ్వసుమతీ నాథుండు...భార. ఆది
4 150.

సీ. వంతఁ జానువుమీఁద వైచె మేను ఘృతాచి. .
నైష. 8. 86.

మ. హరిజుం డోరి నిశాట వైచితివి నాఁడంభోనిధి
న్నన్ను ఘోర రణాంభోనిధి వైతు నిన్ను నిదె
వే రమ్మంచుఁ జీరెన్.. భాగ. 10, 17

సీ. శ్రమ బుర్బు తురంగమ నాసికా గళత్పంకంబు
వైచు కర్దమముగాఁగ. మనుచ 1 42

3 ఉంచు, పెట్టు, ధరింపఁజేయు

సీ...మా గురులపై నురగ శవము, వైచుట విని
యల్గి వారి తనూజుండు...భార ఆది 2 180.

ఉ...పేరురంబులం, గ్రాలఁగ లీలమై దివిజ కాంతలు
వైచిన పుష్పమాలికల్ నైష. 3. 10.

సీ. వక్షస్స్థలంబున వైచిన నవకంపుఁ దులసి
దండకు వాడు దోఁపకుండ ..హర 6. 65.

చ. వలిపము గట్టి హారములు వైచి పటీరము మై
నలంది జవాదులు నెఱి కొప్పునం దుఱిమి త్రోవనె
పోయితి మేని,...పారి 2 51.

4 కొట్టు.

క. అదియు వృథయైనఁ బార్థుఁడు, వదలక వృక్ష
ములు శాలవైచెను రణ దుర్మదు వనచరు
నవియెల్లం, దరంగముల వడఁగె నద్భుతంబుగ
నంతన్. భార అర. 1. 317.

గీ. ఆ యమూర్ద్వహా వైవంగ నది వెరవున, నొడిసి
పట్టి యా బలియుఁ డత్యుగ్రలీల, మగుడ నత
నిన వైచె నమ్మహాగద పటియు, సొలసి వేగయా
లోవన తెలిసి నిలిచి. హర ఉ 1 190.

సీ. గదాదండంబు విరవిరఁ ద్రిప్పి యా సురవ
రేణ్యు, కరిని వైచిన నది సుర సుర స్రుక్కుచు
...దశా 2. 427.

5. ప్రయోగించు, వేయు.

శా...అతఁడు సముద్యత్క్రోధుఁడై శక్తి వై,చెం
గంపింపక త్రుంచెఁ ధాత విభుఁడున్ శీఘ్రంబ
మాద్రీసుతో,త్తుంగ స్యందన మెక్క నొంచెను
....భార. భీష్మ 3. 61.

సీ. ..నృపాలుం డిషి, కాస్త్రంబు మంత్రించి
యలుక వైవ, నదియు వెన్నడి నస్త్రమై తోల
నక్కాకి త్రిజగంబు గ్రుమ్మఱి. భా రా
అయో 164

గీ. పెల్లు శరములు వైచె దర్పించి మరుఁడు...
కళా. 4. 97

6. ఎగుర వేయు

ద్వి. నవరత్న మెగసి పోవైచిన పొడవు, ధనము
రాశిగఁ బోసి దాన మిచ్చినను ... హరిశ్చ.
పూ. 460

7 పాఱవేయు.

గీ. రవిక బిగియింతు నదియును నవల వైచి,
కుంకుమపుఁబూత చిమచిమ గొనెడు చిన్ని,
పచ్చికొనగోటి శాఁకులు రచ్చసేయ, గుబ్బ
యరగానరాఁ బైటకొంగు వైతు కువల.
4 188

క. కులుకు నెఱవంక కన్బొమ, సొలుపుల నీయింతి
వాలు చూపులఁ జూడన్, వలరాజు వంటి
వాఁడును, విలునమ్ములు వైచి దాస వృత్తికిఁ
జొరఁడే శశాం. 3. 46.

గీ. వానిలోపల నొక్క పర్వతము వచ్చి, తాను
గొలువున్న కేళి సౌధమునఁ బడినఁ, బగిలి పైఁ
బడఁ జేతులఁ బట్టి యవల, వైచి వెల్వడివచ్చి
నిశాచరుండు దశా 1. 287

8. వదులు, విడుచు

ఆ. పసులు మరలె శత్రు బలములు పీనుంగు,
పెంటలయ్యె రాజుఁ బెద్ద దొరలుఁ, జీర
లొలువఁ బడిరి సిగ్గఱి బిరుదులు, వైచి రింక
మగుడ వలదె మనకు భార. విరా 5. 222.

చ.. .సాహిణీలు మావులఁ బఱవంగ వైచి నెలపు
ల్వైన సాకుచుఁ బోయె...ఆము 8. 22.

సీ. పూరేళ్ల పైఁ జెల్లు పొదలు చంచడపు డేగలు
వైచి నెవ్వడి బిలుకు మార్చి .రసిక 1. 115

9 తొలగించు

సీ. వలిప చేలము నుంగు వైచి వేమఱు సూచి హో
కంటిఁ గంటి నే ననెడు వారు ... సారంగ.
1. 123

10. వీజనముచేయు

చ మగువలు భూమి పాలురకు మాటికి మాటికి
వైచు కుంచెల, న్నెగడిన మారుతౌఘములు...
వైష. 4 132.

చ అతులిత భక్తిఁ బూర్వదిశయందున నుగ్ర
హాయవ్వఘాటి దాఁ, గుతుకము మీఱఁగాఁ
బసిఁడి కుంచియ వైచుచు గొల్చుసేయు పం,త
తమును హస్తకంకణ ఝణత్కరణ క్వణనంబు
లవ్విభున్, జతన పరాకుస్వామియను శబ్దము
లాగున నెచ్చరించుచున్ కళా 8. 236.

క వినయమునఁ బూర్వదిశయం, దనుగ్రహాయను
సతి యొకతె యనవరతంబున్, గవకంపుఁ
గుంచెఁ గైకొని, వనరుహ దళలోచనునకు
వైచుచు నుండున్ పరమ. 1 35.

11 (ఉల్లబము) వేయు, ఎత్తిపట్టు.

మ ... సుభటోద్యత్ఖడ్గ కాంతిచ్ఛటల్, వలిపెంపుం
దెలిచల్వపావడలు వైవందుందుభుల్ మ్రోయం
గన్ దశా 2 67.

12. ఆచ్ఛాదించు, కప్పు

గీ పచ్చి కొనగోటి తాఁకులు రచ్చసేయ గుబ్బ
యరగానరాఁ బైట కొంగువైతు ... కువల.
4 188

సీ దృష్టి తాఁకు నటంచుఁ దెరవైచె నని యెంచు
బహురత్న భూషణ ప్రభలుగాంచి దశా.
2 275.

13 (కనుఱెప్ప) మూయు

గీ ఎంచి ఱెప్ప, వైవకీక్షించె దైతేయ వల్ల
భుండు ఆము. 1 59.

14. కట్టు, నిర్మించు

చ కడఁక యొలర్ప దొడ్లకును గ్రంపలు వైచియు
నొక్కనాఁటిలోఁ, వడరఁగఁ బ్రాఁత కాఁపు
అయి రక్కడ గోపకుటుంబుఁలందఱున్ ...
హరి పూ 6 25.

సీ గొనబైన తట్టు పున్గనను గోడలు వైచి మంచి
గందంపుఁ గంబములు నిల్పి . దశా 8 39

15. (అంకె) వేయు.

సీ అలవోకవలె ఖడిల్లని అంకెవైచిన రోదసీ
కుహరంబు భేదిలంగ ... భాగ 10 ఉ. 403.

16. అడుము, నొక్కు

చ. అని సుత నొప్పగించిన హలాయుధుఁ డెంతయుఁ
బ్రేమమీఱఁ దద్వనిత గళంబుపై హలము
వైచి యొకించుక వైచునంతలో, మునుపాడ
వైన యమ్ముద్రిత ముద్దుగ పల్లభు నంత
మాత్రయై, తనరె ... దశా 9 99

17 అడ్డము పెట్టు

క బాలురు గాన వివేకము, చాలదొ బిసబిసన
నెందుఁ జనియెదరంచున్, గోలలు వైచిరి శత
ధృతి, బాలుర ముందరను ద్వారపాలకులలు
కన్ దశా 3 126

18 నిలుపు, ఉంచు, కాఁపురముపెట్టు

చ నిను నటుచేత మంచుకొని నేఁబది మాళ్ళకుఁ
గొన్న తొత్తుమ,ద్వనిత కలంచెనేని పెడవాడ దె
వైవరె యింత యేటికిన్ ... శుక. 8 137.

19 ముడుచు

ఉ జ్ఞాన్మరమణుం గనుంగొనఁగ గాటపువేడుకఁ
బాలు దెంచె నొయ్యారి యొకర్తు మున్ జలక
మాడుచు వైచిన కీలుగంటుబా, సారెకు
జంఘులం బెనఁగ సవ్యకరంబునఁ బాయఁబట్టి
శృంగారసంపు గిండిగల కాముని యూడెపుఁ
గత్తెయో యనన్ కళా 8 142

చ కలయఁగ దువ్వుచున్ హొయలుగా సిగవైచి
మెఱుంగు ముత్యముం, గులికెడు బాసికంబుఁ
దగఁ గుట్టిరు మాలువు గట్టి రంతటన్...కువల
5 91.

20 పన్ను. ఒడ్డు

క వలత్రాళ్లు వైచి యయ్యెడఁ, బలుమాఱును
దటిమి . నీలా 2 65.

21 ఇది కొన్ని సకర్మకముల మీఁద స్వార్థమునను,
అకర్మకముల మీఁదణ్యర్థమునను బ్రయుక్త
మగును

ఉదా పడవైచు, పాఱవైచు మొ

ఉ దాని నెఱింగి యెంతయు నుదగ్రత నా బక
వైరి గ్రక్కునన్, వాని నడంగఁ బట్టి పడవైచి
మహోగ్రత నాక్రమించె భార విరా 2 350.

చ ... సాంధ్య నవదీప్తి రసంబు హరించి పాఱ
వై,చిన వెలిదూదియో యనఁగ శీతకరుం డుద
యించె నత్తఱిన్ పారి 2. 43

http://teluguthesis.com/index.php

చ ... దండవుఁ గోలఁ యన్న మాఱుగోఁ, చలువెసఁ బుచ్చివైచి కడుసొంపులుగాఁ బొగడించుకోఁ జూచి, తలఁపఁగ నిప్పుడింత తెగువారల మైతిమి భద్రనావుడున్. ప్రభా 1.102.

సీ చిత్రంబుగఁ దదీయ సూత్రంబు లైదును ఘోరాసిచేఁ ద్రెవ్వఁ గోసివైచి .. విక్ర.2. 44

వైచుకొను స. క్రి. (వైచు+కొను. స్వార్థమున.)

1 ఉంచుకొను.

చ నిమ్మఁ దన చంకవైచుకొని నీర నిధాన చతుష్టయంబువన్, జని చని సాంధ్యకృత్యములు సల్పెడు నంతకుఁ ద్రిప్పితెచ్చి పొంపున నట వైచి కొంకుదులు పోయిన నీ మెయి చక్కనొక్క పోవనిచిన వాలివందమఁడ నంగదుఁడన్ దశకంఠ వింటివే. రామా. 1 25

2. కప్పుకొను.

వ మదన కదనంబున నవమదంబు లగు నంగంబు లనంగ దట్టంబులు మార్పడవైచుకొని. వసు. 4. 23.

3 కావించుకొను చేసికొను

సీ వెగడొందె రవిశేరి నొగలఁ గట్టినయట్టి వాహంబులణఁకలు వైచుకొనియె...విక్ర 4 60

వైజననము సం. వి అ పుం. బిడ్డను గను నెల, సూతి మాసము, గర్భధారణము యొక్క తుది నెల.

వైజయంతము సం వి అ పుం 1 ఇంద్రుని ప్రాసాదము 2. ఇంద్ర ధ్వజము, ఇంద్రుని టెక్కెము. 3 ధ్వజము, టెక్కెము 4 ఇల్లు 5 నెల్లిచెట్టు

వైజయంతి సం వి. ఈ స్త్రీ 1 ధ్వజము, టెక్కెము, జెండా, పతాక 2 పూలదండ, సరము 3 వనమాల, విష్ణువు ధరించు పూలదండ.

వైజయంతిక సం వి ఆ. స్త్రీ. 1 టెక్కెము, ధ్వజము, జెండా 2 ఒక విధమైన ముత్యాల హారము.

వైజయంతికుఁడు సం వి అ పుం. ధ్వజధరుఁడు, టెక్కెము పట్టుకొనెడి వాఁడు

వైజయంతుఁడు సం వి అ పుం ఇంద్రుఁడు

వైజాతి = వయిజాతి వి ఒకానొక తెగ కోమటిజాతి.

రాజిత విప్రాంగనకును, రాజునకుం బుట్టినతఁడు రథసూతుఁడు వి, భ్రాజిత విప్రాంగనకును, వైజాతికిఁ బుట్టినతఁడు వ్యవహారియగున్ విజ్ఞా 1 133

వ. అవ్విటి మేటి సాలె యగసాలె పటు సాలె వానె వైజాతి సాఁతు వేతుల కోమిరేలు ... ఆము 4. 35.

వైజాతి తొండ వి. ఊసరవెల్లి.

సీ చెల్లు సెల్లముల కీడింప నిచ్చిన సొమ్ము మగుడ నీలేని కోమటి గులాము, చేసేఁత విశ్వసించిన వారి వెచ్చనచ్చములఁ గీడ్పఱచు వైజాతి తొండ, తెగి గంటిలేని పోటుగ నొడ్లవుద్దల గిద్దలఁ బొడుచు వేగినబిగాది .. వేం పంచ. 1 783

వైజాత్యము సం వి అ న 1 విజాతిత్వము, వేఱు జాతి దగుట 2 వర్ణభేదము, జాతి భేదము 3. అపూర్వత, వింతయగుట. 4 జాతి నుండి బహిష్కరింపఁబడుట, వెలియగుట 5. దుర్నీతి, చెడు నడత

వైజికము సం విఅ (అ ఆ అ) బైజికము.

వైజ్ఞానికుఁడు సం విఅ (అ ఈ. అ) నేర్పరి, నిపుణుఁడు.

వైడము క్రి. విఅ వైళము శీఘ్రముగ

ద్వి ఊడిగంబులు సేయు నుత్పలాక్షులను, వైడంబ పంపి యవ్వనితను మండ, బంగారు మేడ చప్పరముతోఁ గూడ, శృంగార మొనరించి చిగురాకుఁ బోఁడిఁ, బిలువ నంపిన మాత్ర. ప్రభు 2 63 పా 6, పం (శ ర పా)

వైడూర్యము సం వి అ న. విదూర దేశమునందుఁ బుట్టిన రత్నము, పిల్లికన్నతనము

వైణవము సం విణ (అ ఈ ఆ) వెదురుతోఁ జేయఁబడినది, వెదురునుండి పుట్టినది.

వి అ పుం. వెదురుకఱ్ఱ, వేణుదండము

న వెదురుబియ్యము, వేణుఫలము

వైణవికుఁడు సం వి అ పుం వేణువు వాయించువాఁడు, పిల్లనగ్రోవి యూఁదువాఁడు.

వైణవుఁడు సం వి అ పుం తట్టలల్లుట మొదలగు వెదురుపని చేయువాఁడు, మేదరి

వైణికుఁడు సం. వి అ పుం వీణ వాయించువాఁడు

http://teluguthesis.com/index.php

వైణుఁడు సం. వి అ పుం వెదురుపని చేయువాఁడు, మేదరి

వైణుకము = **వేణుకము** సం వి అ న ఏనుగులను నడుపుట కుపయోగపడు వెదురు పిడిగల యంకుశము

వైణుకుఁడు సం. వి అ పుం వేణువు వాయించువాఁడు పిల్లనగ్రోవి యూఁదువాఁడు

వైతండికుఁడు సం వి అ పుం 1. కలహశీలుఁడు, వితండవాదము చేయు మనుష్యుఁడు 2 తప్పుడు స్వభావము గలవాఁడు

వైతంసికుఁడు సం వి అ పుం మాంసమమ్ముకొని బ్రదుకువాఁడు

వైతథ్యము సం వి అ న అసత్యము, నిజముకామి

వైతనికుఁడు సం విణ (అ ఈ అ) వేతనముచే జీవించువాఁడు 1 జీతము తీసికొని పనిచేసి పొట్ట పోసుకొనువాఁడు 2 కూలిపనిచేసి బ్రదుకువాఁడు

వి అ పుం 1 జీతగాఁడు 2. కూలివాఁడు

వైతరణి సం వి ఇ ఈ స్త్రీ 1 నరకమందుండెడి యేఱు 2 కలింగదేశమునందలి యొక నది.

వైతసము సం విణ (అ ఈ అ) 1 వేతససంబంధి, పేమునకు సంబంధించినది 2. వేతసమువలె నుండునది (ప్రబల శత్రువునకు లొంగియుండుట)

వైతానము సం విణ (అ ఈ అ) యజ్ఞసంబంధి

వి అ న 1. యాగ సంబంధమైన క్రియ 2 యాగహోమము.

వైతానికము సం విణ (అ ఈ అ) యజ్ఞసంబంధి

న వి అ పుం శ్రౌతవిధిచే అగ్నిని స్థాపించుట

వైతాలికుఁడు సం వి అ పుం 1 స్తోత్రపాఠకుఁడు, బట్టువాఁడు 2 గారడివాఁడు, వేతాళోపాసన చేయు మాంత్రికుఁడు 3. వేతాలుని భటుఁడు

వైత్రకము సం విణ (అ ఈ అ) వేత్రసంబంధమైనది, పేముతో సంబంధించినది, వేత్రముతోఁ జేయఁబడినది

వైత్రకీయము సం విణ (అ ఆ అ) వేత్రసంబంధి, పేముతో సంబంధించినది, వేత్రముతోఁ జేయఁబడినది

వి. అ. న. ఏకచక్రపురము

ఉ. .... చెచ్చెరం, బోఁడిగ వైత్రకీయమున భూసు తులాదిగ వచ్చి చూచిరి...భార ఆది. 6 303.

వైదగ్ధి సం వి ఈ స్త్రీ వైదగ్ధ్యము

వైద(గ్ధ)గ్ధ్యము సం వి అ న 1 నేర్పు, నైపుణ్యము, పనివానితనము 2 చక్కఁదనము 3. ఉపాయము, యుక్తి. 4. చమత్కారము.

వైదర్భము సం వి అ పుం. ఇగురునందలి పుండు వ వాక్కుల కౌటిల్యము, మాటలందలి వక్రభావము

వైదర్భి సం వి ఈ స్త్రీ 1 దమయంతి 2. రుక్మిణి. 3 లోపాముద్ర 4 కావ్యరచనా భేదము.

వైదర్భుఁడు సం. వి. అ పుం. విదర్భదేశపు రాజు.

వైదలము సం విణ (అ ఈ అ) వెదురుతోఁ జేయఁబడినది, పేముతోఁ జేయఁబడినది

వి అ పుం 1 ఒకవిధమైన రొట్టె, పిష్టకభేదము. 2 కాయధాన్యముతో సంబంధించిన శాకము

న 1 సన్న్యాసి భిక్షపాత్ర 2. తట్ట, బుట్ట మొదలగు వెదురుపాత్రము, వెదురుతోఁ జేసిన తొట్టె మొదలయిన యాసనము

వైదికపాశుఁడు సం వి అ. పుం. వేదమునందల్ప జ్ఞానము గలవాఁడు, వేదములయందుఁ గొంచెమే తెలిసిన ద్విజుఁడు

వైదికము సం విణ (అ ఈ అ) వేదవిహితము.

వి అ న వేదవిహిత శ్రాద్ధాది కర్మ.

గీ నాకతంబునఁ బోలిసిరి నందనులును, జెలులుఁ జుట్టంబులును సహోయులును ధైర్య, మెట్లు కలుగు వైదికముల కెట్లు మనసుగొలుపు ... భార స్త్రీ 1 12

వైదికుఁడు సం. వి అ పుం వేదాధ్యయనాధ్యాపనములయందు నియుక్తుఁడైన బ్రాహ్మణుఁడు

క భీరుఁడు శూరుఁడు జడుఁడు వి,శారదుఁ డబలాత్మకుండు సబలుం డనవే, దేరినయిన మృత్యువు దు,ర్వారంబై యపహరించు వైదిక వర్యా భార. శాం 4 24

వైదుషి సం వి ఈ స్త్రీ పాండిత్యము

వైదుష్యము సం వి అ న వైదుషి

వైదూర్యము సం విణ (అ రీ ర్యా అ) విదూర దేశము నుండి తీసికొని రాఁబడినది, విదూరదేశమునఁ బుట్టినది.

http://teluguthesis.com/index.php

వి అ న పిల్లికంటి చాయఁగల రత్నవిశేషము, విదూర గిరియందుఁ బుట్టినది

వైదేశికము సం విణ (అ ఈ అ.) పరదేశ సంబంధమైనది

వైదేశికుఁడు సం. వి. అ పుం. పరదేశస్థుఁడు, ఇతర దేశ వాస్తవ్యుఁడు

వైదేహ(హి)కుఁడు సం వి అ పుం. 1 వణిజుఁడు, వర్తకుఁడు 2 బ్రాహ్మణస్త్రీ యందు వైశ్యునికిఁ బుట్టిన సంకర జాతివాఁడు.

వైదేహి సం వి ఈ స్త్రీ 1 సీత 2 వర్తకుని భార్య. 3. ఒకవిధమైన గోరోచనము 4 పసుపు. 5. ఆవు 6 పిప్పలి.

వైదేహుఁడు సం. వి అ. పుం 1.విదేహదేశపు రాజు. విదేహ దేశ నివాసి 3 వైశ్యుఁడు, వర్తకుఁడు. 4. బ్రాహ్మణ స్త్రీ యందు వైశ్యునికిఁ బుట్టిన సంకీర్ణ జాతివాఁడు 5. అంతఃపురపుఁ గావలి వాఁడు, కంచుకి

వైద్యకము సం వి అ న. వైద్యశాస్త్రము, ఆయుర్వేదము.

వైద్యక్రియ సం. వి ఆ స్త్రీ వైద్య వృత్తి, చికిత్స చేయుట

వైద్యనాథుఁడు పుం. వి 1. ధన్వంతరి 2. శివుఁడు.

వైద్యము^{1} సం. విణ (అ ఈ అ) 1. వేదసంబంధమైనది 2. వైద్యసంబంధమైనది.

వైద్యము^{2} సం వి అ న 1. రోగచికిత్స, మందు

మ పవిసంగంబునఁ దాప మొందిన శచీప్రాణేశు
కెంగేలికిం, జివురుం గైదువు జోదు వైద్య
ముపదేశించెన్ రహస్యంబుగా .. నైష 1 34.

2 రోగ చికిత్సా శాస్త్రము

గీ. కాయ బాలగ్రహోర్ధ్వాంగకములు నాల్గుఁ
శల్యదంష్ట్రా జరావృష సంజ్ఞ నాల్గు నైన
యష్టాంగకము రావులారఁ గల్గు, వైద్య మెని
మిది నెలల సర్వమును నేర్చి మనుచ 5 15

వై(ద్యకుఁ)ద్యుఁడు సం వి అ పుం. 1. విద్వాంసుఁడు, పండితుఁడు 2. వెజ్జు, మందులిచ్చువాఁడు, భిషజుఁడు 3 బ్రాహ్మణునకు వైశ్య స్త్రీయందుఁ బుట్టిన సంకీర్ణ జాతివాఁడు 4 (వైశ్యస్త్రీయందు శూద్రునకు బుట్టిన యధమ సంకీర్ణ జాతిలోని వాఁడు.

వైద్యుతము సం. విణ (అ ఈ అ) వైద్యుత్సంబంధి, విద్యుత్తునుండి పుట్టినది, మెఱపునుండి పుట్టినది.

వైధము సం విణ (అ. ఈ అ.) 1. విధిననుసరించినది. 2, ధర్మశాస్త్రానుసారి, న్యాయ్యమైనది

వైధర్మ్యము సం వి అ. న 1. విరుద్ధ ధర్మములు గలిగియుండుట, సమాన ధర్మములు లేమి, భేదము 2 గుణభేదము, శీలభేదము. 3. కృత్యభేదము 4. వ్యతిరేకము. 5 అధర్మము, అన్యాయము. 6 భిన్న మతావలంబనము

వైధవేయుఁడు సం వి. అ పుం విధవాపుత్రుఁడు, ముండ కొడుకు.

వైధవ్యము సం వి అ న విధవాత్వము, ముండమోపితనము

వైధాత్రుఁడు సం వి అ పుం బ్రహ్మపుత్రుఁడు, సనత్కుమారకుఁడు

వైధుర్యము సం వి. అ న 1 నష్టపోవుట 2 క్షోభము, కలఁత, కదలిక, కంపము

వైధృతి సం వి ఇ స్త్రీ వైధృతము

వైధృతము సం వి అ న. (జ్యోతి) ఇరువదియేడు యోగములలో నొకటి (ఇది మిక్కిలి యశుభ కరముగా నెంచఁబడినది)

వైధేయము సం విణ (అ ఈ. అ.) 1 విధివిహితమైనది, విధి ననుసరించినది 2 తెలివిలేనిది, మూర్ఖము.

వైధేయుఁడు సం. వి అ. పుం. మూర్ఖుఁడు, తెలివిలేనివాఁడు

వైనతేయుఁడు సం వి అ పుం 1 గరుత్మంతుఁడు 2. అనూరుఁడు.

వైనము = వయినము వి (సం. వ్యాఖ్యానము క. వైణవు) 1. వివరణము

వ్యవ. నీవు వచ్చిన పని వైనముగాఁ దెలుపుము

2 ఉపాయము.

క పురహరుఁ డంతట నగ్గిరి, వరతటమునఁ దపము
సేయ వచ్చె నిజేచ్ఛన్, గిరి యతనికి సుత
నచ్చుటఁ, బరిచర్యకు నిలిపె మంచి వైనము
దొరికెన్ పార్వ 2 111 112,

3. కారణము. (శ శ , బ్రా.)

http://teluguthesis.com/index.php

4. క్రమము (శ. ర)

5 విధము. (శ ర)

వైనయికము సం విణ (అ ఈ అ) 1. వినయమునకు సంబంధించినది, మంచి నడవడికి సంబంధించినది. 2. యుక్తతను (మితిమించని నడవడిని) బలపఱుచునది

వి అ పుం యుద్ధరథము, యుద్ధమున నుపయోగించు యానము.

వైనాయకము సం. విణ. (అ ఈ అ) వినాయక సంబంధి, వినాయకునికి సంబంధించినది

వైనాయికము సం వి అ. పుం బౌద్ధమత సిద్ధాంతము.

వైనాయికుఁడు సం వి అ పుం బౌద్ధమత సిద్ధాంతమనుసరించినవాఁడు, బౌద్ధమతస్థుఁడు

వైనాశికము సం వి అ పుం 1 సాలెపురుగు. 2. బౌద్ధుల సిద్ధాంతము.

న (జ్యోతి) ఒకని జన్మనక్షత్రము నుండి యిరువది మూఁడవ నక్షత్రము.

విణ (అ ఈ అ.) 1. క్షణికము, క్షణకాలముండునది 2 పరతంత్రము, పరాధీనమైనది

వైనాశికుఁడు సం వి అ పుం 1 బానిసవాఁడు, దాసుఁడు. 2 జ్యోతిశ్శాస్త్రవేత్త 3 బౌద్ధమతస్థుఁడు

వైనీతకము సం వి. అ పుం న పలువురు మోయఁదగిన యందలము మున్నగు యానము.

వైపరీత్యము సం వి అ న 1 వ్యతిరేకము, విపర్యయము 2 పరస్పర విరుద్ధస్థితి

వైపించు స క్రి. (√వైచు.) వైవఁజేయు.

వ సముద్రంబున వైపించియు మీఁదఁ బర్వతంబులు ద్రోపించియు ... పద్మ. 7. 90

వైపు=వయిపు వి 1 ఉపాయము.

క ఆ రాక్షసు పట్టణ మెవ్వారికిఁ దదనుజ్ఞ లేక వైరమునఁ జొరం, గారాదఁట ప్రద్యుమ్నుఁడ, వారణఁ దత్పురముఁ జొచ్చువైపు వినుమికన్. ప్రభా 2. 26

సీ కావున తత్కర్మ కలనకు వరియింపవలయు నాతనిఁ దెచ్చు వైపుఁ జూడు రాఘవ 1 58.

చ విరిగిన వైరులం దఱిమి వేగమె వారల సీమలెల్ల సుస్థిరమతి నాక్రమింప వలదే యనుచా నెఱమంత్రి పల్కె భూవర యిది వేళగాదు పౌరవం జననిచ్చి కెలంకులందు సత్వరులగు శాత్రవుల్ గదియ వైపు దొరంగదె యెంత వారికిన్. కృష్ణ 3 60

2 ఒడుపు, లక్ష్యము

సీ వైపు దప్పిన మహాకోపంబుతోడన పోయె నవైతం బాత్మఁ బూని రాయ ... కాశీ 6. 294

గీ వైపు దప్పిన చేతుల వాఁడు మొద్దు, వ్రేళ్ళ వంకర కొంకర కాళ్ళవాఁడు, కుఱుచవాఁడు వికారపు గూని వీఁపు,వాఁడు కాలిన కొఱడు భావమున వెడలె వరాహ 2 45

3 విధము.

వ భుజాబల ధురంధరుం డగు నయ్యుగంధరుండు వీతిహోత్రుని వైపున సమిన్మధ్యంబున విజృంభించి ప్రబలతర వారిధర నికాయంబుగతిఁ ప్రబలతర వారిధర నికాయంబుచెదర ... చంద్రా 6 33.

గీ ... మింటఁ, జిక్కఁబాఱిన వైపున జింకదాటు, పగిది బంతి యెగయుదారి పావములకు, సరవి యంతర పల్టీ వరుస బిరుదు, పాత్రవలె నాడగల చిత్రపత్రమునకు. ప్రబంధ 181

4 వాసి, అతిశయము

గీ చంద్రు సైదోడు పూఁబోడి జళుకు తళుకు, వాలు గన్నుల బెళుకుల వైపు మూపు, వాలు గన్నుల వలపింప వలయు ననియె ... దశా 1 212.

5. పార్శ్వము, ప్రక్క, పక్షము

ఉదా కుడివైపు, ఎడమవైపు

వ్యవ ఆ పెళ్ళికి రెండువైపుల వారు కలసి నూఱుగురుకంటె ఎక్కువ లేరు

వైపుకాఁడు విణ (వైపు+కాఁడు) ఉపాయము కలవాఁడు, ఉపాయశాలి

గీ. ... బుంగల యాసవంబు, వడిచికొని తెచ్చుచున్నట్టి వైపు కాఁడు సురా. 57. (శ ర.పా)

వైపుల్యము సం వి అ న 1. వైశాల్యము, విస్తృతి, విరివి 2 సమృద్ధి, బాహుల్యము

http://teluguthesis.com/index.php

వైఫల్యము సం వి అ న వ్యర్థమగుట, నిష్ఫలత, విఫలమగుట

వైబోధికుఁడు సం వి అ న 1 కావలివాఁడు 2 రాత్రిఁ గంటవాయించి (కొట్టి వేళ దెలుపుచు జనుల మేలుకొలుపువాఁడు, గస్తు తిరుగువాఁడు

వైభవము సం వి అ న 1 ఐశ్వర్యము, సంపద. 2. ప్రభుత్వము, మహిమ, గొప్పతనము

వైభాషికము సం విణ (అ ఈ అ) విభాషగావచ్చునది, పక్షాంతరమునఁ బ్రాప్తమగునది

వైభ్రాజము సం. వి అ న దేవలోకమునందలి యొక యుద్యానము

వైమత్యము సం వి అ న 1 అభిప్రాయభేదము, అనంగీకారము. 2 అనిష్టము, ఒప్పమి, ఇష్టములేమి.

వైమనస్యము సం. వి అ న 1 మనస్సు చెదరుట, విమనస్కత. 2 చింత, విచారము 3. మనస్వ్యథ 4 రోగము, జబ్బు

వైమాత్ర సం. వి అ స్త్రీ. సవతితల్లి కూఁతురు

వైమాత్రి సం వి ఈ స్త్రీ వైమాత్ర
ఇట్లే వైమాత్రేయి

వైమాత్రుఁడు సం. వి. అ పుం సవతి తల్లి కొడుకు
ఇట్లే వైమాత్రేయుఁడు

వైమానికుఁడు సం విణ (అ ఈ అ) విమానము మీఁద దిరుగువాఁడు, విమానమునం దున్నవాఁడు.

వైమాలము=**వయిమాలము** విణ అధికము

ఉ శ్రీలఁ జళుక్యనాథుఁ డొనరించెను నేఁడని గార
వించుచో, బాలకు లేఁత నవ్వధర పల్లవకాంతి
నలంకరించె వైమాలవు సిగ్గు చూపులకు
మాటుగఁ దోఁచెఁ గుచోత్తరీయమున్, గేలొడి
కంబు సేసెఁ దిలకించిరి నెచ్చెలులట్టి చేష్టలన్
కావ్యా 5 62

వైముఖ్యము సం వి అ న 1 విముఖత, విముఖుఁడగుట, పెడముఖము పెట్టుట, వెనుకకుఁ దిరుగుట. 2 అనిష్టము, ఇచ్చలేమి, విసుగు

వైమేయము సం వి. అ పుం వినిమయము, వస్తువుల మార్పు

వైయగ్ర(గ్ర్య)ము సం వి అ న 1 వ్యగ్రత, క్షోభము, కలఁత. 2 తదేకాయత్తత, తన్మయమగుట.

వైయధికరణ్యము సం. వి అ న సమానాధికరణము కామి, భిన్నమయిన యాశ్రయములు కలిగియుండుట

వైయర్థ్యము సం వి అ న. వ్యర్థత, నిరుపయోగమగుట

వైయాకరణుఁడు సం విణ (అ ఈ అ) వ్యాకరణము చదివినవాఁడు
వి అ పుం. వ్యాకరణశాస్త్రవేత్త, వ్యాకరణ పండితుఁడు

వైయాఘ్రము సం విణ (అ ఈ అ) 1 వ్యాఘ్రమును బోలియున్నది 2 వ్యాఘ్రచర్మముతో గప్పఁబడినది
వి అ పుం వ్యాఘ్రచర్మముతోఁ గప్పఁబడిన రథము

వైయాత్యము సం వి అ న 1 దిట్టతనము, నిర్లజ్జత, సిగ్గులేమి 2 మోటతనము.

వైయాసికము సం విణ (అ. ఈ అ) వ్యాసప్రోక్తము, వ్యాసునిచేఁ జెప్పఁబడినది, వ్యాసవిరచితము

వైయాసికుఁడు సం వి అ పుం వ్యాసుని పుత్రుఁడు, శుకయోగి

వైరంగికుఁడు సం వి అ పుం కామాది వికారములను జయించిన సన్న్యాసి, బైరాగి

వైరక(కా)రుఁడు సం విణ (అ ఈ అ) విరోధము కల్గించువాఁడు, కలహకారుఁడు
వి అ పుం శత్రువు, పగవాఁడు.

వైరక్త(క్త్య)ము సం వి అ న 1. విరక్తి, వైరాగ్యము, ప్రాపంచిక విషయములతో సంబంధము వదలుట 2 అసంతుష్టి

వైరనిర్యాతనము సం వి అ న పగ తీర్చుకొనుట.
ఇట్లే వైరప్రతీకారము, వైరానృణ్యము మొ

వైరపడు మి అ క్రి (వైరము+పడు) విరోధపడు, పగగొను

గీ ఈ సముద్రుఁడు నాతోడ నెట్లు వైర, పడ సమ
ర్థుఁడు తెలియక లికితబల నా పంచ
424

వైరప్రతిక్రియ సం వి అ స్త్రీ. వైరనిర్యాతనము
ఇట్లే వైరయాతన. మొ

http://teluguthesis.com/index.php

వైరము సం. వి. అ. న. 1 శత్రుత్వము, పగ, విరోధము 2 ద్వేషము, కసి 3 వీరత్వము, పరాక్రమము.

వైరల్యము సం. వి. అ. న. 1 వికలమగుట, అరుదుగా నుండుట, దుర్లభత 2. వదులు, బిగువులేమి 3 సౌకుమార్యము, సున్నితమగుట

వైరవులు = వయిరవులు వి. కట్టెనిప్పు, అంగారము
సీ. నిప్పులంగలము మల్లె నిప్పుక వైరాలు వైరవు లనఁగ నంగార మొప్పు. ఆం. భా. 2.242.

వైరశుద్ధి సం. వి. ఇ. స్త్రీ. వైర నిర్యాతము, పగ తీర్చుకొనుట

వైరసాధనము సం. వి. అ. న. వైరనిర్యాతనము

వైరాగ(గ్య)ము సం. వి. అ. న. 1 విరక్తి, ప్రాపంచిక విషయములతో సంబంధము వదలుకొనుట, విషయవాంఛలు లేకునికి 2 అసంతుష్టి 3 వైమనస్యము 4 చింత, దుఃఖము

వైరాగికుఁడు సం. వి. అ. పుం. వైరాగ్యము గల సన్న్యాసి

వైరాజము సం. విణ. (అ. ఈ. అ.) విరాట్పురుష సంబంధి, బ్రహ్మ సంబంధమైనది

వైరాటము సం. విణ. (అ. ఈ. అ.) విరాటసంబంధి, విరటుని సంబంధమైనది.
వి. అ. పుం. ఇంద్రగోపము, ఆరుద్రపురుగు

వైరానుబంధి సం. విణ. (న్. నీ. న్.) విరోధము తెచ్చువాఁడు, కలహకారుఁడు
వి. న్. పుం. 1 వాఁడి మయూఖము, వేఁడియైన సూర్యకిరణము 2 విష్ణువు

వైరాలు = వయిరాలు వి. వైరవులు, కట్టెనిప్పు.
సీ. నిప్పు గలము మల్లె నిప్పుక వైరాలు వైరవు లనఁగ నంగార మొప్పు ఆం. భా. 2 242

వైరి సం. విణ. (న్. ణీ. న్.) పగ గలవాఁడు, శత్రుత్వము గలవాఁడు.
వి. న్. పుం. 1 పగవాఁడు, శత్రువు. 2 వీరుఁడు, పరాక్రమశాలి

వైరించు సం. అ. క్రి. పగగొను
సీ. వైరింప జమునంత వానినేనియుఁ బోర నదగంటగా ద్రేయుటతని బిరుదు.. భల్లా 4 (శ. ర.)

వైరూప్యము సం. వి. అ. న. 1. విరూపమగుట, అనురూపము కామి, తగియుండమి, అంగవికారము, కురూపి యగుట 2 రూపభేదము, వేఱు రూపము నొందుట

వైరోచని సం. వి. ఇ. పుం. వైరోచనుఁడు

వైరోచనుఁడు సం. వి. అ. పుం. 1. విరోచనుని పుత్రుఁడు, బలిచక్రవర్తి 2. అగ్నిపుత్రుఁడు. 3 సూర్యుని పుత్రుఁడు

వైరోద్ధారము సం. వి. అ. పుం. వైరనిర్యాతనము.

వైలక్షణ్యము సం. వి. అ. న. విలక్షణత
1. వైశిష్ట్యము, ప్రత్యేకత, అపూర్వత 2 వ్యతిరేకము, ప్రాతికూల్యము 3. భేదము, వ్యత్యాసము

వైలక్ష్యము సం. వి. అ. న. 1 కలఁత, క్షోభము. 2 స్వభావ సిద్ధము కాకుంట, నైసర్గికము కామి 3 లజ్జ, సిగ్గు 4 చిహ్నము లేమి, గుఱుతు లేకుండుట.

వైళ వి. శ్యేనవిశేషము, ఒకవిధమగు డేగ (శ. ర.)

వైళము = వయిళము వి. 1 విధము
క. బాలుఁడు తన బాలుండవి, బాలామణి తనదు ధర్మపత్నియని మహి, పాలుం డెఱిఁగియు నెఱుఁగని, వైళంబునఁ బలికె లోకవాద చలితుఁడై కృ. శకు. 3. 131.
2 సమయము.
సీ. తోఁకచుక్కలఁ బోలు తోరంపుఁ దెలికన్నులా వైళమున సిగ్గు నతకరింప క్రీడా 137.
విణ. శీఘ్రము, సత్వరము
క. అపుడు జడదారి ఱేఁడు, ల్లపుదామర నలరి వారలఁ దోడ్కొని వై, ళము నడకలతోఁ దన జన్న పుటిల్లల యందు దోఁపునకుఁ బరతెంచెన్ అచ్చరా. బాల 116
ఉ. నాదెసఁగామునమ్ములకు నాఁటుట వైళము సిగ్గుఁ జిత్తమున్, వాదులు వెట్టుకొన్న యవి... ఉ. హరి 5 129
సీ. పుడమి నంతక నాకుమునఁ జేర్చు వైళంబు రేలు వెలారించు బేలతనము. కృ. శకుం. పీఠిక 1. 56

http://teluguthesis.com/index.php

వైవధికుఁడు సం వి అ. పుం 1 చిల్లర సరకులను కావడిలోఁ బెట్టుకొని వీథులలోఁ దిరుగుచు నమ్ముకొనెడి వర్తకుఁడు 2. కావడి మోయువాఁడు, కావడివాఁడు.

వైవర్ణ్యము సం వి అ. న. 1 వివర్ణత, వర్ణము మాఱుట, రంగు మాయుట 2 జాతిభ్రష్టత, జాతి నుండి తొలఁగుట.

వైవర్తము సం వి అ పుం సంపూర్ణముగా (సమూలముగా) మాఱుట.

వైవస్వతి సం వి ఈ స్త్రీ 1 దక్షిణ దిక్కు, యమునానది

వైవస్వతుఁడు సం వి.అ పుం 1 పదునలుగురు మనువులలో నొకఁడు, ఏడవ మనువు, ఇప్పటి మనువు 2. యముఁడు 3. అగ్ని 4 ఏకాదశ రుద్రులలో నొకఁడు 5 శని (గ్రహము)

వైవాహికము సం విశే (అ ఈ అ) వివాహ సంబంధమైనది, వివాహమునకుఁ దగినది.

వి పుం అ న. వివాహము, పెండ్లి

వైవాహికుఁడు సం. వి. అ పుం వియ్యంకుఁడు, సంబంధి 1. కోడలి తండ్రి 2 అల్లుని తండ్రి

వైశంపాయనుఁడు సం వి అ పుం సుప్రసిద్ధుఁడయిన వేదవ్యాసుని శిష్యుఁడు. (జనమేజయ మహారాజునకు మహాభారత సంహితను వినిపించిన ఋషి)

వైశద్యము సం వి అ. న 1 పరిశుభ్రత 2 స్పష్టత, తేటఁదనము 3. తెలుపు, ధావళ్యము 4 శాంతత (మనస్సు యొక్క) ప్రసన్నత.

వైశసము సం. వి అ న 1 నాశము, ధ్వంసము 2 బాధ, దుఃఖము, కష్టము

వైశస్త్రము సం వి అ. న. శస్త్రములేమి, విశస్త్రత, ఆత్మరక్షణ సాధనములేమి

వైశాఖము సం వి. అ పుం 1 చాంద్రమాన మాసములలో రెండవది. 2 మంథ దండము, కవ్వము 3 బార్హస్పత్యమానమున నొకానొక సంవత్సరము న వేఁటాడుటలో నొకవిధమైన యొడుపు.

వైశాఖి సం వి ఈ. స్త్రీ వైశాఖ శుక్ల పౌర్ణమాసి, వైశాఖ మాసమందలి పున్నమ

వైశారద్యము సం వి అ న నేర్పు, దక్షత, నైపుణ్యము

వైశికము సం విశే. (అ. ఈ అ) వేశ్యలచే వశ్యసింపఁ బడినది

వి అ న వేశ్యాధర్మము.

వైశికుఁడు సం వి అ. పుం వేశ్యలతో సహవాసము చేయు పురుషుఁడు, కామశాస్త్రమునఁ జెప్పఁబడిన యొక జాతి నాయకుఁడు

వైశిష్ట్యము సం వి అ న 1 భేదము, తారతమ్యము 2 వైలక్షణ్యము, ప్రత్యేక గుణము, విశేషగుణము 3 శ్రేష్ఠత, ఉత్తమత్వము 4. విశేషగుణములతోఁ గూడియుండుట, ప్రత్యేక గుణములు కలిగియుండుట.

వైశేషికము సం విశే (అ. ఈ అ) 1 విశేష గుణములకు సంబంధించినవి 2 కాణాద సిద్ధాంతము. నకు సంబంధించినది

వి అ న షడ్దర్శనములలో నొకటియగు కాణాద సిద్ధాంతము.

వైశేషికుఁడు సం వి అ పుం వైశేషిక సిద్ధాంతము నెఱింగినవాఁడు, కాణాద శాస్త్రపండితుఁడు.

వైశేష్యము సం. వి అ న. 1 వైశిష్ట్యము 2. భేదము. 3 శ్రేష్ఠత, ఉత్తమత్వము.

వైశ్యుఁడు సం వి. అ పుం. కోమటి, ద్విజులలో నొకఁడు (ఇతనికి వాణిజ్యము, వ్యవసాయమును వృత్తులుగా నుండెడివి)

వైశ్రవణాలయము సం వి అ పుం 1 కుబేరుని నివాసస్థలము 2 వటవృక్షము, మఱ్ఱిచెట్టు (వాచ)

వైశ్రవణుఁడు సం వి అ పుం 1. కుబేరుఁడు 2. రావణుఁడు.

వైశ్వదేవము సం విశే (అ ఈ అ.) విశ్వదేవతల సంబంధమైనది

వి అ న. 1 విశ్వేదేవత కిచ్చెడి బలి 2 భోజనమునకుఁ బూర్వమున సమస్త దేవతల నుద్దేశించి యగ్నియందు హోమము చేయుట

వైశ్వదేవి సం వి ఈ స్త్రీ. మాఘ మాసమునఁ గృష్ణపక్షమందలి యష్టమి

వైశ్వానరము సం విశే (అ ఈ అ) సర్వజనములకు సంబంధించినది, సర్వజన సాధారణమైనది.

వి అ. పుం 1 జఠరాగ్ని 2. (వేదాంత) సమష్టి జ్ఞానము 3 చిత్రకము, చిత్రమూలము, (వృ వి)

http://teluguthesis.com/index.php

వైశ్వానరుఁడు సం వి అ పుం 1 అగ్నిహోత్రుఁడు. 2 పరమాత్మ

వైశ్వాసికము సం విణ (అ. ఈ అ) విశ్వసనీయము విశ్వసింపఁదగినది నమ్మఁదగినది

వైషమ్యము సం వి అ న 1 విషమత్వము, హెచ్చు తగ్గులుగా నుండుట 2 మిట్టపల్లములుగా నుండుట, సమముగా లేకుండుట, కఱకుఁదనము, పరుషత 3 అన్యాయము 4 కష్టము, దుఃఖము 5 ఏకాంతముగా నుండుట, ఒంటరితనము

వైషయికము సం విణ (ఆ ఈ అ) 1 భోగ్యవస్తువులకు సంబంధించినది 2 విషయములవలన, భోగ్య వస్తువులవలనఁ గలిగినది (సుఖాది)

వైషయికుఁడు సం వి, అ పుం. విషయలోలుఁడు, ఇంద్రియసుఖములం దాసక్తిగల పురుషుఁడు

వైషువతము సం. విణ (అ.ఈ అ) విషువత్సంబంధి, సమరాత్రి దినకాల సంబంధమైనది.

వైష్టుతము సం. వి అ న నర్యభస్మము, హోమ సంబంధమైన భస్మము

వైష్ణవపురాణము సం వి అ. న. పదునెనిమిది మహాపురాణములలో నొకటి, విష్ణుపురాణము

వైష్ణవము సం. విణ. (అ ఈ అ) 1 విష్ణుసంబంధి. 2 విష్ణుదేవు నుపాసన చేయునది, విష్ణునిఁ బూజించునది

వి. అ పుం 1 శైవ శాక్త వైష్ణవములను మూఁడు మతములలో నొకటి 2 శ్రవణ నక్షత్రము

న. విష్ణులోకము, వైకుంఠము

వైష్ణవి సం వి ఈ స్త్రీ విష్ణుశక్తి.

వైసర వి మల్లయుద్ధ విశేషము

వ వయన పు పారువలి వరాకడ యే కసర వైసర ఝుంపు పిక్కు కరలాఘవంబు మొదలగు వితమ్ము లెఱింగి. ప్రబంధ. 78.

వైసరము వి హెచ్చరిక పదము

వ బెత్తలు పిస్తుగా మోచి నిబ్బడుగు ముద్యంది యంగాల జడుపు వైసరం బోరడి యడుగులో జతనము ప్రబంధ 605

వైసారిణము సం వి అ. పుం చేఁప, మత్స్యము.

వైసిక=**వయిసిక** వి. కపటము.

గి ఉల్లము గరంగ వైసిక పల్లటిలఁగ, ధైర్య మెడలంగ మంత్ర తంత్రములు మఱచి ... షోడ 2

వైహాళి వి (సం వాహ్యాళి) విహారము

ఉ . బంధు మిత్రాదులు గొల్వ వైహాళికి నంచిత వైభవలీలఁ బోవుచో ...దశకు 7.157.

వైహాయసము సం విణ (అ. ఈ. అ.) ఆకాశమునం దున్నది

వైహార్యము సం విణ (అ. ఆ. అ) విహరింపఁ దగినది, క్రీడింపఁ దగినది బావమఱఁదితోఁ గాని, భార్య బంధువులతోఁ గాని వేళాకోళముగాఁ బలుకఁ దగినది

వైహాసికుఁడు సం వి అ. పుం 1. హాస్యగాఁడు. 2. నటుఁడు

వో

వోంటము సం వి అ పుం కాఁడ, తొడిమ

వోడ్రము సం. వి అ పుం 1. ఒకజాతి పాము. 2. ఒకజాతి చేఁప

వోడ్ర సం. వి ఈ స్త్రీ పరిమాణ విశేషము, పణములో నాల్గవ వంతు.

వోఢ సం వి ఋ పుం 1. బరువు మోయువాఁడు, మోతగాఁడు 2 నేత, నాయకుఁడు 3. భర్త, పెనిమిటి 4 వృషభము, ఎద్దు. 5 సారథి. 6 బండిలాగు గుఱ్ఱము, రథాశ్వము

వోదము సం. విణ. (అ. ఆ అ.) చెమ్మగానున్నది, తడిగా నున్నది

వోదాలము సం వి అ పుం. మత్స్యవిశేషము, ఒక జాతి చేఁప.

వోరకుఁడు సం. వి అ పుం వ్రాయసకాఁడు, లేఖకుఁడు

వోరటము సం వి. అ. పుం. కుందము, మొల్ల. (వ్య వి)

వోలకుఁడు సం వి. అ. పుం వ్రాయసకాఁడు, లేఖకుఁడు.

వోలము సం వి అ. పుం గోపరసము, బాలెంత బోళము.

http://teluguthesis.com/index.php

వోల్లాహము సం. వి. అ. పుం. తెల్లనిజూలు, తెల్లని తోఁక వెండ్రుకలు గల గుఱ్ఱము.

వ్య

వ్యంగము సం. వి. అ పుం 1 కప్ప 2 చెక్కిలిపై బయలుదేఱెడి మచ్చలు, మాఁగు 3 ముఖరోగ విశేషము.

విణ కొఱటి

వ్యంగ్యము సం విణ (అ ఆ అ) 1 వ్యంజనావృత్తిచేఁ దెలుపఁ బడినది, ధ్వనిచే సూచింపఁ బడినది (యర్థము) 2. సూచింపఁబడినది, తోఁపింపఁ బడినది (అర్థము)

వి అ న. సూచితార్థము, వ్యంగ్యార్థము.

(వాచ్యలక్ష్యవ్యంగ్యములలో మూఁడవది.)

వ్యంగుఁడు సం విణ. (అ. ఆ ఈ అ) 1. దేహము లేనివాఁడు, అశరీరి. 2 అవయవము లేనివాఁడు, వికలాంగుఁడు.

వి అ. పుం. కుంటివాఁడు.

వ్యంగులము సం వి అ న. అంగుళములో నఱువదియవ వంతు, అతిసూక్ష్మ పరిమాణము.

వ్యంగ్యోక్తి సం. వి. ఇ స్త్రీ. గూఢముగాఁ జెప్పుట, సూచన

వ్యంజకము సం. విణ. (అ. జీ కా. అ) 1 స్పష్టపఱుచునది, స్పష్టముగాఁ దెలుపునది అర్థమును తోఁపించునది, ధ్వనింపఁ జేయునది.

(వాచక లాక్షణికములు కానిది—పదము)

వి. అ పుం అభినయము. మానసిక భావమును హస్తాది చాలనముచేఁ దెలుపుట.

వ్యంజన సం వి ఆ. స్త్రీ 1. శబ్దశక్తి విశేషము, అర్థాంతరమును స్ఫురింప జేయు శబ్ద శక్తి 2. వేళాకోళము, ఎగతాళి. 3. సూచన

వ్యంజనము సం వి అ న 1. విశదపఱుచుట, స్పష్టము చేయుట 2 గుఱుతు, చిహ్నము 3 జ్ఞప్తికితెచ్చుట. 4 మాఱువేషము 5 హల్వర్ణము, హల్లు. 6. స్త్రీ పురుషుల గుఱి. (లింగము, యోని.) 7 లాంఛనము, చిహ్నము 8 రజస్వలా చిహ్నము 9. శ్మశ్రువు,గడ్డము 10.అవయవము, అంగము 11 కూఁర, పులుసు మొ॥గు భోజనోపకరణములు (ఆ) సంబారము, పోషవస్తువులు, 12 అభిధాలక్షణా వ్యంజనములను శబ్ద శక్తులలో మూఁడవది 13 దినము. 14. మఱుగుచోటు, రహస్యస్థలము

వ్యంజనావృత్తి సం. వి ఇ స్త్రీ శబ్దశక్తి విశేషము, వ్యంజన, ధ్వని,

వ్యంజితము సం. విణ. (అ ఆ అ) 1. విశదపరుపఁబడినది 2. ప్రత్యేకపఱుపఁ బడినది. 3 స్ఫురింపఁ జేయబడినది, సూచింపఁ బడినది.

వ్యంసకము సం. వి. అ పుం. (ఇది సమాసోత్తర పదముగానే ప్రయోగింపఁ బడును) ధూర్తము, టక్కరి, మోసము చేయునది (జంతువు) మయూర వ్యంసకము.

వ్యంసకుఁడు సం వి అ పుం ధూర్తుఁడు, మోసగాఁడు, వంచకుఁడు.

వ్యంసనము సం వి అ న. 1. మోసపుచ్చుట, వంచించుట, 2. వంచిపెట్టుట

వ్యక్తగణితము సం వి. అ. న. అంకగణితము.

వ్యక్తదృష్టార్థుఁడు సం. వి. అ పుం సాక్షి, కన్నులారఁ జూచినతఁడు.

వ్యక్తము సం. విణ. (అ. ఆ. అ.) 1 విశదమైనది, స్పష్టమైనది. 2. స్పష్టపఱుపఁబడినది, వెల్లడింపఁ బడినది 3. వృద్ధినొందినది, ప్రకాశితము. 4. ప్రత్యేక పఱుపఁ బడినది, భేదపఱుపఁబడినది 5. ప్రత్యేక వ్యక్తికి సంబంధించినది

వి అ న. 1 వ్యక్తపఱుపఁ బడిన పదార్థము. 2 సృజింపఁబడిన వస్తువు

వ్యక్తి సం వి ఇ స్త్రీ. 1, స్పష్టమగుట, ప్రకాశము, గోచరమగుట. 2 దృశ్యరూపము, స్ఫుటత్వము 3. సూక్ష్మ భేదము తెలిసి కొనుట, భేదజ్ఞానము. 4. స్వాభావిక స్థితి, సత్యస్వరూపము 5 ప్రత్యేకత (వ్య జాతి) 6. (వ్యాక.) లింగము 7. పదరూప వికారము, లింగ విభక్త్యాదుల వలన పదమునకుఁ గలుగు మార్పు (విల్యమ్సు.)

వ్యక్తుఁడు సం. వి అ పుం. విష్ణువు.

విణ. విద్యావంతుఁడు, చదువుకొనిన వాఁడు.

http://teluguthesis.com/index.php

వ్యగ్రుఁడు నం విణ (అ ఆ అ.) 1 వేగిరపడు వాఁడు, తొందరపడువాఁడు 2. కలఁత నొందిన వాఁడు, వ్యాకులత నొందినవాఁడు, 3 (ఒకదాని యందు) మనస్సు తగిలినవాఁడు, మిక్కిలి యాసక్తి గలవాఁడు.

వి అ పుం విష్ణుదేవుఁడు.

వ్యజనము నం వి అ న తాళవృంతము, విసనకఱ్ఱ

వ్యడంబక(న)ము నం వి అ పుం ఆముదపుఁ జెట్టు (వృ వి)

వ్యతికరము నం విణ (అ ఆ అ) 1 పరస్పరమైనది, అన్యోన్యమైనది 2 వ్యాపించునది. 3. అంటియున్నది, చేరియున్నది

వి అ పుం 1, సాంకర్యము, కలయిక 2 సంధి, కలియుట. 3. ఒకదానిపైగొట్టుట. 4. నిరోధము, అడ్డంకి 5 సందర్భపడిన విషయము, తటస్థించిన కార్యము. 6 తఱి, అదను 7 కష్టదశ, దుర్దశ 8 పరస్పర సంబంధము 9 వస్తువుల వినిమయము—ఒక వస్తువు నిచ్చి వేఱొకదానిం బుచ్చుకొనుట 10. ఒకటి విడిచి యొకటిగా నుండుట.

వ్యతికీర్ణము నం విణ (అ ఆ అ) 1 మిశ్రము చేయఁబడినది, కలుపఁబడినది 2 కూడినది, ఏకీభవించినది.

వ్యతిక్రమము నం వి అ పుం 1. మంచి మార్గము నుండి తొలఁగుట 2. అతిక్రమించుట, ఉల్లంఘనము, ఆచరింపక పోవుట 3. అశ్రద్ధచేయుట, అలక్ష్యభావము, ఉపేక్ష 4 వ్యతిరేకము, ప్రాతికూల్యము. 5. పాపము, వ్యసనము, దోషము. 6 దురదృష్టము.

వ్యతిక్రాంతము నం విణ (అ ఆ. అ.) 1 అతిక్రమింపఁబడినది, ఉల్లంఘింపఁబడినది. 2 ఉపేక్షితము, అశ్రద్ధ చేయఁబడినది. 3. ప్రతికూలము, విరుద్ధము. 4 కడచినది, గతించినది (కాలము)

వ్యతిరిక్తము నం విణ (అ ఆ అ) 1 భిన్నమైనది, వేఱయినది 2 మించినది, అతిశయించినది. 3 ఉపసంహరింపఁ బడినది, మరలించుకొనఁబడినది. 4 వినాయింపఁ బడినది, తప్పింపఁబడినది.

వ్యతిరేకము నం వి. అ పుం 1 బేదము 2 ఎడఁబాటు, విడిపోవుట 3. బహిష్కరించుట, వినాయించుట. 4 మించుట, అతిశయించుట 5 వ్యత్యాసము, సామ్యములేమి 6 (తర్క) యుక్తి సరిపడకుండుట (అన్వయ వ్యతిరేకములలో రెండవది)

చూ వ్యతిరేక వ్యాప్తి

7. (అలం) అర్థాలంకారములలో నొకటి.

(ఉపమానము కంటె ఉపమేయ మెక్కువదిగా వర్ణించుట.)

వ్యతిరేకవ్యాప్తి నం. వి ఇ స్త్రీ (తర్క) యుక్తి నిలువఁబడకుండుట ఇది యన్వయమునకు వ్యతిరిక్తము సాధ్యము లేనిచోట హేతువును లేక పోవుట (యత్ర సాధ్యాభావస్తత్ర హేత్వభావ ఇతి వ్యతిరేకవ్యాప్తి)

వ్యతిరేకి నం విణ (న్ జీ న్.) 1 భిన్నము. వేఱైనది 2 మించినది, అతిశయించినది. 3. చేరకుండునది, అభావమును దెలుపునది

చూ వ్యతిరేక వ్యాప్తి.

వ్యతిషంగము నం వి అ పుం 1 పరస్పర సంబంధము 2. అన్యోన్యమేలనము, ఒండొంటితోఁ గలియుట 3, కలయిక, కూడిక 4. రెంటిని కలిపి కట్టుట

వ్యతిషక్తము నం విణ (అ ఆ అ) 1. పరస్పర మిళితము, ఒకదానితో నొకటి కలిసి యున్నది 2 సంకీర్ణము, మిశ్రమైనది.

వ్యతి(తీ)హారము నం వి అ పుం 1 ద్రవ్య వినిమయము, వస్తువులు మార్చుకొనుట. 2. పరస్పరత, ఒండొరులొక విధమగు పనిని చేయుట. దెబ్బకు మాఱు దెబ్బ కొట్టుట తిట్టునకు మాఱు తిట్టు తిట్టుట

వ్యతీతము నం విణ. (అ ఆ అ) 1. గతించినది, కడచినది 2 చచ్చినది, మృతిచెందినది 3 విడువఁబడినది, త్యజింపఁబడినది. 4 నిర్లక్ష్యము చేయఁబడినది, ఉపేక్షింపఁబడినది

వ్యతీపాత(ము) సం వి అ. పుం 1 మహోత్పాతము, సర్వనాశనము, మహాప్రళయము 2. సూచింపఁబడు మహోపద్రవము. 3 అగౌరవము, నిర్లక్ష్యభావము 4 విష్కంభాది యోగములలోఁ బదునేడవది 5. పూర్ణిమా సోమవారముల కలయిక, సోమవారమునఁ బున్నమ యగుట. (అమావాస్యా రవివారముల కూడిక యని వాచ)

తే. పరఁగ సంక్రమణ వ్యతీపాతలందు, సభల
భక్తిని వినునట్టి సజ్జనులకు ..భాగ 4 333.

6. కార్యాచరణమున కశుభముగా నెంచఁబడిన సూర్య చంద్రుల కలయిక.

వ్యత్యయము సం వి అ పుం 1 దాఁటుట, ఉల్లంఘించుట 2 వ్యతిరేకము, ప్రతికూలత 3 వ్యస్తముగా నుండుట, తడఁబాటు. 4 మార్చుకొనుట, ఒకదాని నిచ్చి వేఱొకటి పుచ్చుకొనుట 5 విఘాతము, అవరోధము, అడ్డంకి

వ్యత్యస్తము సం. విశే. (అ ఆ అ) 1. ప్రతికూలము విరుద్ధము. 2 వ్యతిరేకమైనది, ఎదిరిదైనది. 3 పరస్పర సంబంధము లేనిది, అసంగతము. 4. అడ్డముగాఁ దిరిగినది, అడ్డముగా నున్నది

వ్యత్యాసము సం. వి అ పుం. 1. విపర్యయము 2. వ్యతిరేకము.

వ్యథ సం వి ఆ స్త్రీ 1 బాధ, దుఃఖము, కష్టము. 2. భయము, వెఱపు, 3 కలత, క్షోభము 4 రోగము, జబ్బు.

వ్యథనము సం. వి అ న బాధించుట, బాధపెట్టుట, నొప్పించుట.

వ్యధము సం వి అ పుం 1 గ్రుచ్చుట, కుట్టుట. 2 గాయపఱచుట 3 రంధ్రము చేయుట, బెజ్జము చేయుట, తొలివేయుట. 4. గాయము, క్షతి.

వ్యథితము సం విశే. (అ. ఆ. అ) 1 బాధింపఁబడినది, నొప్పింపఁ బడినది 2. భయపడినది, బెదరినది. 3. క్షుబ్ధము, కలఁత నొందినది

వ్యధికరణము సం విశే (అ ఆ అ) 1. భిన్నమయిన (వేఱయిన) యాశ్రయము కలది. 2 పూర్వోత్తర పదములు భిన్న విభక్తులతో నుండు సమాసము, (క) తత్పురుషము--రాజపుత్రుఁడు, చోరభయము మొ॥ (చ) బహువ్రీహిః - చంద్రమౌళి, చక్రపాణి, శరజన్మ మొ॥
(వ్యతి సమానాధికరణము.)

వ్యధ్వము సం వి అ పుం చెడుదారి, తప్పుత్రోవ

వ్యపగతము సం విశే (అ ఆ. అ) 1. పోయినది 2 తొలఁగిపోయినది, నివృత్తమైనది 3 శూన్యమైనది, రహితమైనది

వ్యపత్రపుఁడు సం విశే (అ ఆ అ) సిగ్గులేనివాఁడు, నిర్లజ్జుఁడు

వ్యపదిష్టము సం విశే (అ ఆ అ) 1 పేర్కొనఁబడినది, పేరుతోఁ బిలువఁబడినది 2. చూపఁబడినది, తెలుపఁబడినది 3 మిషపెట్టఁబడినది

వ్యపదేశము సం వి. అ పుం 1 తెలియఁ బఱచుట, ఎఱిఁగించుట 2 పేర్కొనుట 3. పేరు, సంజ్ఞ 4. కుటుంబము, వంగడము, తెగ, జాతి 5 ప్రఖ్యాతి, ప్రసిద్ధి. 6 తంత్రము, కపటోపాయము 7. మోసము, వంచన. 8. భావము దాఁచుట

వ్యపదేష్ట సం వి ఋ. పుం. వంచకుఁడు, మోసగాఁడు.

వ్యపరోపణము సం వి అ న 1 నిర్మూలించుట, పెల్లగించుట 2. నివారించుట, తొలఁగించుట 3. త్రుంచుట, ఖండించుట

వ్యపాకృతి సం వి ఇ స్త్రీ 1. నిరాకరణము, త్రోసివేయుట 2 స్వీకరింపకుండుట, గ్రహింపకుండుట 3 కప్పిపుచ్చుట.

వ్యపాయము సం వి అ పుం సమాప్తి, ముగింపు

వ్యపాశ్రయము సం వి. అ పుం. 1. ఆశ్రయము, ఆధారము. 2 నిరీక్షణము, ఎదురుచూచుట 3. ఆశ్రయము (శరణము)గాఁ గొనుట, నమ్మియుండుట. 4. మతాంతరము నవలంబించుట. (విల్యమ్సు.)

వ్యపేతము సం విశే (అ ఆ అ) 1 విడిపోయినది, వియుక్తము 2. పోయినది, విడిచిపోయినది, లేనిది, శూన్యమైనది. ఈ యర్థమున తఱచు సమాస పూర్వ పదముగా నుండును
ఉదా · వ్యపేత హర్షుఁడు మొ॥
3. విరుద్ధము, ప్రతికూలము, భిన్నము, వేఱు

http://teluguthesis.com/index.php

వ్యపేక్ష సం వి అ స్త్రీ 1 ఎక్కువ యాస, నిరీక్షణము, ఎదురు చూచుట 2. ఆలోచన, తలంపు. 3 పరస్పర సంబంధము 4. అన్యోన్యాశ్రయము, ఒకదాని నాశ్రయించి యొకటి యుండుట 5 ఉపయోగము 6 (వ్యాక.) స్వార్థపర్యవసితములగు పదములకు ఆకాంక్షాదులచే నగు పరస్పరాన్వయము. 7 రెండు సూత్రముల పరస్పరోపయోగము. (ఆ ని)

వ్యపేక్షణము సం. వి. అ. న. ఎదురుచూచుట, నిరీక్షించుట

వ్యపేక్షుఁడు సం విశ (అ ఆ అ) 1 ఎదురుచూచువాఁడు, నిరీక్షించువాఁడు 2. అవ్యాసక్తి గలవాఁడు, శ్రద్ధాళుఁడు 3 ఆలోచించువాఁడు, తలఁచువాఁడు

వ్యపోఢము సం. విశ. (అ ఆ అ) 1 తొలఁగింపఁబడినది, త్రోసివేయఁబడినది 2 వ్యతిరేకమైనది 3. కనఁబఱుపఁ బడినది, నష్టపఱుపఁ బడినది.

వ్యపోహము సం వి అ పుం త్రోసివేయుట, తొలఁగించుట.

వ్యభిచరించు సం అ క్రి తప్పి చరించు.
సీ. పతిభక్తి యుడిగి సంతతమును తమ యిచ్ఛ
వచ్చిన తెరవుల వ్యభిచరించి వి పు. 8 302.
2 ఱంకుపోవు (శ. ర.)

వ్యభిచారము సం వి అ పుం 1. మంచి మార్గము నుండి తొలఁగుట. 2 ఉల్లంఘించుట, అతిక్రమించుట. 3. అపరాధము, దోషము, తప్పు. 4. విడిపోవుట 5 ఱంకుతనము, పరస్త్రీ సంగమము. (స్త్రీలకుఁ బరపురుష సంగమము.) 6.(వ్యాక.) ఒకసూత్ర మొకచోట వర్తింపకుండుట, 7 (తర్క.) సాధ్యము లేని తావున హేతువుండుట. (హేతోః స్సాధ్యాభావవద్వృత్తిత్వం వ్యభిచారః)

వ్యభిచారి సం. విశ (న్ ఈ న్) 1. మంచి త్రోవ నుండి తొలఁగినది . క్రమము తప్పినది 3 అసత్యమైనది, నిజముకానిది 4. వ్యభిచరించువాఁడు, పరస్త్రీని పొందువాఁడు. 5 కాముకుఁడు, విషయాసక్తుఁడు, 6 ఱంకుటాలు. 7 ప్రసిద్ధార్థమును విడిచినది-గౌణార్థముఁ గలది (పదము)
వి. న్. పుం. వ్యభిచారి భావము.

వ్యభిచారిభావము సం వి అ. పుం రసోత్పాదనమునకు సహకారి యగు భావము
(ఇవి రసోత్పాదనమునకు ముఖ్య సాధనములు కాకపోయినను రస పోషకములు. ఇవి ముప్పది మూఁడు, ముప్పది నాలుగని కొందఱు)

వ్యయ సం. వి అ నం ఒక సంవత్సరము.

వ్యయము సం విశ (అ ఆ అ.) నశ్వరము, నశించు స్వభావము గలది.
వి అ పుం. 1 నాశము, నష్టి 2 వెచ్చించుట, పరిత్యాగము. 3 విఘాతము, అడ్డంకి, విఘ్నము 4 క్షయము, తఱుగు, భ్రంశము 5 వెచ్చముఁ కర్చు

వ్యయనము సం వి అ న 1. వ్యయపఱచుట, వెచ్చించుట 2 వ్యర్థపుచ్చుట, పాడుచేయుట

వ్యయపరాఙ్ముఖుఁడు సం విశ.(అ ఆ ఈ అ) లోభి, పిసినారి, కర్చుపెట్టనివాఁడు.

వ్యయవాదికాఁడు మి వి (వ్యయము+వాది+కాఁడు) వెచ్చము సేయువాఁడు, వ్యయశీలుఁడు
సీ. ఎల్లభక్తులను గొల్లగా వేఁడిన వరములీఁగల
వ్యయవాదికాఁడు, సచరాచర ప్రపంచమ్మును
బాలించు రాచటీకము కాణాచికాఁడు,
మిక్కిలి కనుమంట మింటఁబాఱు పురాలు
భస్మంబు చేసిన పంతగాఁడు . వరాహ.
11 14.

వ్యయశీలుఁడు సం విశ (అ ఆ అ.) కర్చుపెట్టు స్వభావము గలవాఁడు, అతి వ్యయము చేయువాఁడు

వ్యయించు సం స క్రి వ్యయముచేయు, వెచ్చము చేయు, వెచ్చించు. (శ ర)
చ. ... పరార్థమై తనూ, ధనము వ్యయిం
గల్గుట కదా జననైక ఫలంబెటింగిటి. హ
2 78.

http://teluguthesis.com/index.php

వ్యయితము సం విణ (అ ఆ. అ) వెచ్చింపఁబడినది, కర్చుపెట్టఁబడినది 2 వ్యర్థముచేయఁబడినది

వ్యర్థము సం విణ (అ ఆ అ) నిష్ప్రయోజనము, పనికి మాలినది 2 నిష్ఫలము, లాభములేనిది 3. అర్థము లేనిది

వ్యళీకము సం వి అ న. 1 ప్రియము 2 అకార్యము 3. అచ్చెరువాటు 4 అసత్యము 5 బాధ 6. సిగ్గు 7 మోసపుచ్చుట 8 మన్మథావేశముచేఁ జేయఁబడిన కామినీ జనాపరాధము

వ్యవకలనము సం వి. అ న 1 విడదీయుట విభజించుట 2 (గణిత) తీసివేత (వ్యతి సంకలనము)

వ్యవకలితము సం విణ (అ ఆ అ) విడదీయఁబడినది, విభజింపఁబడినది. (గణిత) తీసివేయఁబడినది

వ్యవక్రోశము సం. వి అ. న 1. ఒకనినొకఁడు తిట్టుకొనుట 2 నింద, దూఱు

వ్యవచ్ఛేదము సం వి అ పుం 1 ఛేదించుట, నఱుకుట. 2 వేఱుపఱుచుట, విభాగించుట. 3 వేర్వేరు భాగములుగాఁ గోసివేయుట. 4 ప్రత్యేకపఱుచుట, విశేషపఱుచుట. 5. భేదపఱుచుట 6 భేదము, వ్యత్యాసము 7. నిర్ణయము 8. (బాణాదులను) ప్రయోగించుట 9 గ్రంథముయొక్క భాగము, పరిచ్ఛేదము.

వ్యవధ సం వి. అ స్త్రీ 1 ఒక వస్తువును మఱుగుపఱుచు వస్తువు, (కప్పు, తెర, గోడ మొ) 2. మఱుగు, చోటు.

వ్యవధానము సం. వి. అ. న 1. నడుమ వచ్చుట, అడ్డుగా నుండుట 2 అడ్డు, నిరోధము 3 కనఁబడమి, మఱుగగుట 4 తెంగోడ మొ అడ్డు. 5, ఆచ్ఛాదనము, కప్పు 6 అవకాశము, తెఱపి. 7. (వ్యాక.) (అక్షరము) నడుమ నుండుట

వ్యవధాయకము సం విణ (అ యికా అ) 1 నడుమ వచ్చునది, అవరోధకము, విఘ్నము చేయునది. 2 అడ్డుగానుండునది, మఱుఁగు పఱుచునది. 3. నడుమనున్నది, మధ్యమున్నది.

వ్యవధి సం వి ఇ పుం వ్యవధానము

వ్యవసాయము సం వి అ పుం. 1 యత్నము, పూనిక, ఉద్యమము 2. దృఢ నిశ్చయము 3 పని, కృత్యము 4 చేఁత, ఆభరణము. 5 వ్యాపారము, ఉద్యోగము, వర్తకము. 6. వృత్తి, జీవనాధారము, బ్రదుకుఁదెరవు 7 ప్రవర్తనము. నడవడి 8. యుక్తి, ఉపాయము, పన్నుగడ 9 డంబము, బడాయికొట్టుట 10 కృషి, సేద్యము. (ఈయర్థము తెలుఁగు గ్రంథములందె కానవచ్చుచున్నది.)

వ్యవసాయి సం విణ (న్. నీ. న్) 1 పూనిక గలవాఁడు, పాటుపడువాఁడు 2 అభినివేశము గలవాఁడు, దృఢనిశ్చయుఁడు 3. చేయువాఁడు, ఆచరించువాఁడు 4 వృత్తిలోఁ బ్రవేశించినవాఁడు

వి న్ పుం 1 వర్తకుఁడు, బేహారి, వణిజుఁడు

వ్యవసితము సం విణ. (అ ఆ అ) 1 యత్నింపఁబడినది 2 అవలంబింపఁబడినది, పూనుకొనినది. 3 నిశ్చయింపఁబడినది, స్థిరపఱుపఁబడినది. 4 పన్నఁబడినది, ఆలోచింపఁబడినది 5 పూనిక గలది, దృఢనిశ్చయము గలది 6 బలముగలది, శక్తిగలది 7. వంచింపఁబడినది, మోసపుచ్చఁబడినది.

వి అ. న నిశ్చయము

వ్యవస్థ సం. వి. అ. స్త్రీ 1 ఏర్పాటు, కట్టుబాటు. (వర్ణాశ్రమ వ్యవస్థ.) 2. నిర్ణయము, 3 స్థైర్యము, నిలుకడ. 4. సాపేక్షమైన స్థితి, ఒక దానితో సంబంధించి యుండుట 5. శాసనము, చట్టము, శాస్త్ర మర్యాద, సందిగ్ధాంశములయందు పరస్పర విరుద్ధ శాస్త్రవాక్యములు గల చోట్ల వానిని సరిపుచ్చి వ్రాయఁబడిన నిర్ణయము 6 అంగీకారము, ఒడంబడిక. 7 స్థితి, వస్తువుల స్థితి 8 విభజనము.

వ్యవస్థానము సం వి అ న వ్యవస్థ.

వ్యవస్థాపకుఁడు సం విణ (అ వికా అ) 1 ఏర్పాటు చేయువాఁడు, క్రయమును బెట్టువాఁడు, సరిపుచ్చువాఁడు. 2. న్యాయ్యమైన అభిప్రాయ మిచ్చువాఁడు 3. పని నడిపించు వాఁడు, కార్యనిర్వాహకుఁడు.

http://teluguthesis.com/index.php

వ్యవస్థాపనము సం వి అ. న 1 ఏర్పాటుచేయుట, కట్టుబాటు గావించుట 2 నిశ్చయించుట 3 నిలుపుట, ఉంచుట

వ్యవస్థాపితము సం విశే (అ ఆ అ) 1. ఏర్పాటు చేయ బడినది, ఏర్పఱుపఁ బడినది 2. స్థిరపఱుపఁ బడినది 3 నిలుపఁ బడినది, ఉంచఁబడినది

వ్యవస్థితము సం. విశే (అ ఆ. అ.) 1 క్రమ పద్ధతిలో నుంచఁ బడినది, ఏర్పఱుపఁ బడినది 2 స్థిరపఱుపఁ బడినది. 3 నిశ్చయింపఁ బడినది, చేట్టముచే నిర్ణయింపఁ బడినది 4. ప్రక్కగా నున్నది. వేఱు చేయఁబడినది 5 ఎత్తివ్రాయఁ బడినది 6 (ఒక దానిని)ఆనుకొని యున్నది,(ఒక దానిపైని) ఆధారపడి యున్నది

వ్యవస్థిత విభాష సం వి ఆ స్త్రీ (వ్యాక) కొన్నిచోట్లనే ప్రవర్తించునట్లు నిర్ణయింపఁబడిన వికల్పము.

వ్యవస్థితి సం. వి ఇ స్త్రీ వ్యవస్థానము

వ్యవహర్త సం వి ఋ పుం 1 కార్యనిర్వాహకుఁడు, పని నెఱవేర్చువాఁడు, 2. వ్యాజ్యము వేయువాఁడు, వాది 3. న్యాయాధికారి, తీర్పు చెప్పువాఁడు 4 భాగస్వామి.

వ్యవహారకుఁడు సం వి. అ పుం వ్యాపారము చేయువాఁడు, వణిజుఁడు, వర్తకుఁడు

వ్యవహారజ్ఞుఁడు సం విశే (అ. ఆ అ) 1 వ్యవహారము తెలిసినవాఁడు 2. వ్యవహారార్హమైన వయసు గలవాఁడు 3 న్యాయ సంబంధమైన వ్యాపార మెఱిగినవాఁడు

వ్యవహార దర్శనము సం వి. అ న వ్యాజ్యము విచారించుట, న్యాయ సంబంధమైన వ్యవహారమును పరిశీలించుట

వ్యవహారపదము సం వి అ. న, వ్యవహార విషయము

వ్యవహార పాదము సం. వి అ పుం 1 పూర్వపక్షము=(వ్యాజ్యము) అభియోగము తెచ్చుట, ఉత్తరపక్షము= ప్రతివాదము, (ప్రతివాది చెప్పు సమాధానము) క్రియాపాతము = వాఙ్మూలముగా గాని, వ్రాతమూలముగా గాని సాక్ష్యము పుచ్చుకొనుట, నిర్ణయపాదము =నిర్ణయించుట—(తీర్పు) అను న్యాయసంబంధమైన వ్యవహార స్థితులలో నొకటి 2 నిర్ణయపాదము, తీర్పు చెప్పుట.

వ్యవహార మాతృక సం వి ఆ స్త్రీ 1 వ్యవహారము నిర్ణయించుటకు న్యాయాధికారులు చేయు క్రియాకలాపము 2. న్యాయ పరిపాలనమునకు సంబంధించిన పని (ముప్పది మంది సభ్యులు గల) న్యాయసభకు సంబంధించిన విషయము

వ్యవహార మార్గము సం వి అ పుం వ్యవహార విషయము.

వ్యవహారము సం వి అ పుం 1 నడవడి, ప్రవర్తనము 2 పని, కార్యము 3 వృత్తి, జీవిక 4. వ్యాపారము 5 వాణిజ్యము, వర్తకము, బేహారము 6 వడ్డీ వ్యాపారము, ఎక్కువ వడ్డీకి సొమ్మప్పిచ్చుట. 7. ఆచారము, వాడుక. 8 సంబంధము 9. వ్యాజ్యము విచారించుట 10. తగవు, అభియోగము, వ్యాజ్యము వేయుట, దావా చేయుట, 11 వ్యాజ్యము తెచ్చుట కధికారము. 12. సహాసనము, సహభోజనము మొ॥ (వాచ)

వ్యవహార విధి సం. వి ఇ పుం న్యాయశాసనము, ధర్మశాస్త్రము

వ్యవహార విషయము సం వి అ పుం. తగవునకు దగిన విషయము, వ్యాజ్యము తీసికొని రాఁదగిన యంశము.

వ్యవహార స్థానము సం వి అ పుం వ్యవహార విషయము.

వ్యవహారాంగము సం వి అ. న న్యాయస్మృతి యొక్కయు, శిక్షాస్మృతి యొక్కయు శరీరము

వ్యవహారాభిశస్తుఁడు సం. విశే (అ ఆ అ) నేరము మోపఁబడిన వాఁడు, దోషిగా నెంచఁ బడిన వాఁడు

http://teluguthesis.com/index.php

వ్యవహారి సం. విణ. (న్. ఈ న్) స్త్రీ రూ వ్యవహారిణి 1 వ్యవహారము జరుపువాఁడు 2 వ్యాపారము చేయువాఁడు 3 పని చేయువాఁడు 4. వాడుకగా నున్నది, ఆచార ప్రాప్తమైనది.

వి న్ పుం వణిజుఁడు, బేహారి.

వ్యవహారిక సం వి ఆ. స్త్రీ 1. వాడుక, ఆచారము 2 చీఁపురుకట్ట 3 ఇంగుదీ వృక్షము (వృ. వి)

వ్యవహారికము సం విణ (అ ఆ అ) 1 వ్యాపార సంబంధమైనది 2 పనిలోఁ బెట్టఁబడినది, ఆవరణములో నుంచఁబడినది 3 న్యాయసంబంధమైనది 4 వ్యాజ్యెముతో సంబంధించినది 5. వాడుకలో నున్నది, ఆచారమై యున్నది

వ్యవహార్యము సం విణ. (అ ఆ అ) 1. ఆచారమై యున్నది 2 అభియోగము తీసికొని రాఁదగినది

వ్యవహితము సం విణ (అ ఆ అ) 1 వేఱుగా నుంచఁబడినది 2 తెఱ మొదలగు వానిచే మఱుఁగు పఱుపఁబడినది 3 ఆటంక పఱుపఁబడినది, విఘ్నము చేయఁబడినది 4 దాఁచఁబడినది 5. దూరముగా నున్నది 6. దూరస్థము చేయఁబడినది, ఆచరింపఁబడినది 7. త్యజింపఁబడినది, విడువఁబడినది 8 మించినది, అతిశయించినది. 9 విరుద్ధము, ప్రతికూలమైనది

వ్యవహృతి సం వి ఇ స్త్రీ. 1 అలవాటు, అభ్యాసము, వాడుక. 2 ఆచరణ, చేఁత.

వ్యవాయము సం వి అ పుం 1 విడిపోవుట, భాగములుగా వేర్పడుట. 2. కరఁగుట 3 ఆచ్ఛాదనము, కప్పు, మఱుగు. 4. మధ్యవర్తనము, వ్యవధానము, ఎడము 5. విఘ్నము, అడ్డు 6 మైథునము, రతి. 7 పవిత్రత, పరిశుద్ధి

వ తేజస్సు, ప్రకాశము.

వ్యవాయి సం. విణ. (న్. ఈ న్) 1. భాగములుగా విడినది, విడిపోయినది. 2 విషయములందత్యాసక్తి కలది, మైథునేచ్ఛ గలది.

వి న్ పుం 1. ఇంద్రియసుఖము కోరువాఁడు, విషయాసక్తుఁడు 2 వీర్యవృద్ధికరమైన

వ్యలీకము సం విణ (అ ఆ అ) 1 అసత్యమైనది, నిజము కానిది 2 అనిష్టము, అప్రియమైనది, కష్టము తోఁపించునది 3 చేయఁదగనిది, అకార్యము 4 అసత్యము కానిది, సత్యమైనది

వి అ న 1 అనిష్ట పదార్థము 2 బాధ, దుఃఖము, వ్యథ 3 అపరాధము, తప్పు, అనుచిత కార్యము 4 మోసము, వంచన. 5 అసత్యము 6 వ్యతిరేకము, ప్రాతికూల్యము 7 గతి విపర్యయము (వాచ)

వ్యష్టి సం వి ఇ స్త్రీ 1 ప్రత్యేకముగ నుండుట, ఒంటరితనము, భిన్న వ్యక్తిత్వము (వ్యష్టి సమష్టి) 2 (వేదాంత) భిన్నాభిన్న దేహములతోఁ గూర్పఁబడిన మొత్తము

వ్యసనము సం వి అ న. 1 త్రోసివేయుట. 2 విభజించుట 3. ఉల్లంఘనము, మాఱుట 4 నాశము, భ్రంశము, పతనము 5 కష్టము, దుఃఖము, ఉపద్రవము 6. ఆపద. 7 సూర్యచంద్రాదుల యస్తమయము, క్రుంకుట 8 దురభ్యాసము, చెడ్డ యలవాటు (జూదము, పానము మొ) 9 అత్యాసక్తి 10 మితిమీఱిన యభ్యాసము, అమితాభ్యాసము 11. దోషము 12 అసమర్థత, శక్తిలేమి 13. నిష్ఫల యత్నము 14 ప్రత్యేకత, ఒంటరితనము

వ్యసన ప్రహారి సం. విణ. (న్. ఈ న్) 1. కష్టదశలో శత్రువును గొట్టెడు వాఁడు 2. హాని కలిగించువాఁడు, శ్రమపెట్టువాఁడు

వ్యసనాతిభారము సం. వి అ పుం దుర్భరమైన యాపత్తు, దుఃఖాతిశయము

వ్యసని సం విణ (న్ ఈ న్) 1 వ్యసనము గలవాఁడు, దురభ్యాసము గలవాఁడు. 2. దురదృష్టవంతుఁడు (సమాసాంతమున) మిక్కిలి యాసక్తి గలవాఁడు, తత్పరత గలవాఁడు.

వ్యసువు సం. విణ. (ఉ) ప్రాణము పోయినవాఁడు

వ్యస్తపదము సం వి అ న 1 అభియోగమున (వ్యాజ్యెమున) నిర్ణయింప వీలులేని వాదము. 2. విడిమాట, సమస్తము కాని పదము.

http://teluguthesis.com/index.php

వ్యస్తము సం విణ (అ ఆ అ) 1 త్రోసివేయఁబడినది 2 చెదిరినది, రేగినది 3 చెదరగొట్టఁబడినది 4 విడదీయఁబడినది, విభజింపఁబడినది 5 మొత్తము వస్తువులలో నొక్కొక్కటి, భిన్నము 6 విడిగా నున్నది, సమస్తము కానిది (పదము) 7 నానా ప్రకారమైనది, భిన్న భిన్న విధమైనది 8 తీసి వేయఁబడినది. 9 కలఁత నొందినది, తొట్రుపడినది 10 క్రమము తప్పినది, వ్యతిక్రమము 11 విపరీతము, తలక్రిందైనది 12 రెండు సంఖ్యలకు గల సంబంధము, తలక్రిందైనది, లేక విలోమమైనది 13 వ్యాపించినది

వ్యస్తారము సం వి అ పుం ఏనుఁగు కుంభస్థలము నుండి మదము కాఱుట, మదస్రావము

వ్యా

వ్యాకరణము సం వి అ న 1. (వాక్యము మొదలగు వానిని) విడఁదీయుట. 2. శబ్దనిష్పత్తినిఁ దెలుపు శాస్త్రము, శబ్దశాస్త్రము, వేదాంగములలో నొకటి 3 వివరణము, వ్యాఖ్యానము చేయుట 4 (వేదాంత) నామరూపములచే జగద్వికాసనము.

వ్యాకారము సం వి అ పుం 1 రూపము మాఱుట 2 అంగ వికారము

వ్యాకీర్ణము సం. విణ (అ. ఆ అ) చిమ్మఁబడినది, పలువైపుల విసరివేయఁ బడినది

వి అ న (వ్యాక.) విభక్తుల విపర్యయము

వ్యాకూతి సం వి ఇ స్త్రీ వంచన, మోసము.

వ్యాకులితము సం. విణ (అ ఆ అ) క్షుబ్ధము, కలఁత నొందినది

వ్యాకులము సం విణ. (అ ఆ అ) 1 క్షోభపడినది, కలఁత నొందినది 2 భయపడినది, బెదరినది 3. పూర్ణముగా నిండినది, లోఁగినది, లోనైనది 4 తత్పరము, మిక్కిలి యాసక్తిగలది 5 కదులునది, చలించునది. 6. రోగాదులచేఁ గర్తవ్యము నెఱుఁగనిది.

వ్యాకృతము సం విణ (అ ఆ అ) 1 విడఁదీయఁబడినది (వాక్యము మొ) 2 వివరింపఁబడినది, వ్యాఖ్యాతము 3 కురూపము, అంగవికారము గలది

వ్యాకృతి సం వి ఇ. స్త్రీ 1 (వాక్యాదులను) విడఁదీయుట 2 వివరణము, వ్యాఖ్యానము 3 రూపముమాపు 4 వ్యాకరణ శాస్త్రము.

వ్యాకోశ(ష)ము సం విణ (అ ఆ అ 1 వికసించినది, [illegible] 2 వృద్ధిపొందినది, పెంపొందినది

వ్యాక్షిప్తము సం విణ (అ ఆ అ) 1 చిమ్మఁబడినది, విసరివేయఁబడినది 2 ముక్కలయినది, ఖండములైనది, విఱిగినది, చెదరినది. (మనసు.)

వ్యాక్షేపము సం వి అ పుం 1. విసరి వేయుట, ఇటునటు చిమ్ముట 2 విఘాతము, అడ్డంకి. 3 విలంబము, ఆలస్యము 4. (మనస్సు) చెదరుట, కలవరపాటు.

వ్యాక్షోభము సం. వి అ పుం. క్షోభము, కలత,

వ్యాఖ్య సం వి ఆ స్త్రీ 1. వివరణము, టిప్పణము. 2 కథనము, చెప్పుట.

వ్యాఖ్యాత సం విణ. (ఋ త్రీ ఋ) వ్యాఖ్యానము చేయువాఁడు, వివరించువాఁడు, విప్పిచెప్పువాఁడు.

వ్యాఖ్యాతము సం. విణ. (అ ఆ. అ) వ్యాఖ్యానము చేయఁబడినది, వివరింపఁ బడినది, విప్పిచెప్పఁ బడినది 2 చెప్పఁబడినది, కథితము

వ్యాఖ్యానము సం వి ఆ న 1 కథనము, చెప్పుట 2 ఉపన్యాసము 3 వివరణము, సందర్భాదులతోఁ గూడ అర్థమును విశదపఱచుట. (ఇది యైదు లక్షణములు గలది)

శ్లో॥ పదచ్ఛేదః పదార్థోక్తి ర్విగ్రహో వాక్యయో
జనా, ఆక్షేపశ్చ సమాధానం వ్యాఖ్యానం
పంచలక్షణమ్)

వ్యాఘట్టనము సం వి అ న 1. మథించుట, త్రచ్చుట 2 రాపిడి, ఘర్షణము.

వ్యాఘాతకము సం విణ (అ ఆ అ) 1 తాఁకునది, 2. ఎదిరించునది, ప్రతిఘటించునది, అడ్డగించునది.

http://teluguthesis.com/index.php

వ్యాఘాతము సం. వి. అ. పుం. 1 తాఁకుట, కొట్టుట. 2 దెబ్బ 3 విఘ్నము, అంతరాయము 4 ప్రతిబంధము, అడ్డు 5. వ్యతిరేకము 6. ఉల్లంఘనము, చెప్పినట్లు చేయమి 7. (జ్యోతి) విష్కంభాది యోగములలో నొకటి 8. అర్థాలంకార విశేషము

క. ఒకఁడొకటి చేత నొకపని, యకలంకతఁ జేయ
దాని నాహేతువుచే, నొకఁడు మఱి వేఱె
చేయఁగఁ, బ్రకట వ్యాఘాతము . నరస
5 210

వ్యాఘ్రదలము సం. వి. అ. పుం. 1 ఆముదపుఁజెట్టు.

వ్యాఘ్రనఖము సం. వి. అ. పుం. న. పెద్దపులి గోరు, పులిగోరు 2 నఖమను సుగంధద్రవ్య విశేషము 3. నఖక్షతము, గోటిగీఱు.

వ్యాఘ్రనాయకము సం. వి. అ. పుం. సృగాలము, నక్క.

వ్యాఘ్రపా(త్తు)దము సం. వి. అ. పుం. ద్ పుం. పుల్ల వెలఁగ (వృ. వి.)

వ్యాఘ్రపాదుఁడు సం. విణ. (అ. ఆ. అ.) ద్ పెద్దపులి పాదము వంటి పాదములు గలవాఁడు
వి. అ. పుం. ఒకానొక ముని, (వాచ.)

వ్యాఘ్రపుచ్ఛము సం. వి. అ. పుం. ఆముదపుఁజెట్టు.

వ్యాఘ్రము సం. వి. అ. పుం. 1. పెద్దపులి. 2. (సమాసోత్తర పదమైనపుడు) స్వజాతి శ్రేష్ఠము.
ఉదా. పురుష వ్యాఘ్రము,
3 రక్తైరండము. ఎఱ్ఱయాముదపుఁజెట్టు 4. కానుగ, కరంజము. (వృ. వి.)

వ్యాఘ్రశునము సం. వి. న్. పుం. పెద్దపులిని బోలిన కుక్క.

వ్యాఘ్రాటము సం. వి. అ. పుం. భరద్వాజ పక్షి

వ్యాఘ్రాస్యము సం. వి. అ. పుం. మార్జాలము, పిల్లి.

వ్యాఘ్రి సం. వి. ఈ. స్త్రీ ఆఁడుపులి, వాఁకుడు. (వృ. వి.)

వ్యాజనింద సం. వి. ఆ. స్త్రీ 1. అన్యాపదేశముగా నిందించుట. 2 అర్థాలంకార విశేషము. (ఒకనిందచే వేఱొక నింద వ్యక్తమగుట.
శ్లో. నిందాయా నిందయా వ్యక్తిర్వ్యాజనిందేతి గీయతే.)

వ్యాజము సం. వి. అ. పుం. 1 కపటము, వంచన, మోసము 2 తన పనికై యొకటి చెప్పి ఒకటి చేయుట, అపదేశము. 3. నటనము, లేనిది తెచ్చి పెట్టుకొనుట 4 తంత్రము, పన్నుగడ. 5. దుర్మార్గత, చెడ్డతనము.

వ్యాజస్తుతి సం. వి. ఇ. స్త్రీ 1 కపటస్తుతి, పైకి స్తుతించునట్లు నటించుట 2 అర్థాలంకార విశేషము "స్తుతిచే నిందయు, నిందచే స్తుతియు గలుగునట్లు చెప్పుట"

వ్యాజోక్తి సం. వి. ఇ. స్త్రీ 1 కపటముగాఁ జెప్పుట 2. సూచన 3 ఒకానొక యర్థాలంకారము, వేఱు హేతువును జెప్పి నిజస్థితిని గప్పిపుచ్చుట

వ్యాడ(ళ)ము సం. వి. అ. పుం. 1 క్రూరమృగము-పెద్దపులి మున్నగు మాంస భక్షక జంతువు. 2 పాము.

వ్యాడి సం. వి. ఇ. పుం. 1 వ్యాకరణ శాస్త్రమున సంగ్రహమను గ్రంథమును రచించిన వైయాకరణ శ్రేష్ఠుఁడు 2 ఒకానొక ముని

వ్యాడు(ళు)ఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. దుర్మార్గుఁడు, 2 మోసగాఁడు, వంచకుఁడు
వి. అ. పుం. ఇంద్రుఁడు

వ్యాత్తము సం. విణ. (అ. ఆ. అ.) తెఱవఁబడినది, విస్తృతమైనది.
వి. అ. న. తెఱచిన నోరు

వ్యాత్యుక్షి సం. వి. ఈ. స్త్రీ జలక్రీడా విశేషము, ఒకరిపై నొకరు నీరు చల్లుకొనుచు నీటిలో నాడుట

వ్యాదానము సం. వి. అ. న. తెఱచుట, విస్తరింపఁజేయుట

వ్యాధభీతము సం. వి. అ. పుం. మృగము, లేడి.

వ్యాధామ(వ)ము సం. వి. అ. పుం. వజ్రాయుధము, ఇంద్రుని యాయుధము.

వ్యాధి సం. విణ. (న్. నీ. న్.) గ్రుచ్చుకొనునది, గాయపఱచునది.

http://teluguthesis.com/index.php

సం వి ఇ పుం 1 రోగము, జబ్బు, తెగులు 2 కుష్ఠరోగము

వ్యాధితుఁడు సం. విణ (అ ఆ అ) రోగము గలవాఁడు, రోగి, జబ్బుచేసినవాఁడు

వ్యాధుఁడు సం. వి అ పుం 1 వేఁటగాఁడు, బోయవాఁడు, కిరాతుఁడు 2 సంకరజాతి పురుషుఁడు విణ (అ ఆ అ) దుష్టుఁడు, చెడ్డవాఁడు

వ్యాధూతము సం విణ (అ ఆ అ) కంపింపఁజేయఁబడినది, కంపితము, చలింపఁజేయఁబడినది

వ్యానతము సం వి అ న రతిబంధ విశేషము

వ్యానము సం వి అ పుం ప్రాణాదివాయువులయిదింటిలో నొంటి (ఇది సర్వశరీరమును వ్యాపించి యుండును)

వ్యాపకము సం విణ (అ ఇకా అ) 1 వ్యాపించునది, అంతటను బ్రసరించునది 2 (న్యాయ) వాదాంశము అన్నియుఁ గలది 3 నిత్యసంబంధము గలది, ఎప్పుడును విడువకుండునది 4 వ్యాప్యము కంటె అధిక దేశమందుండునది 5. ఆచ్ఛాదనము, సహజగుణము

వి అ పుం స్వాభావిక గుణము, సహజ గుణము

వ్యాపత్తి సం వి ఇ. స్త్రీ 1 నాశనము 2 ఆపద, కష్టము. 3 మరణము.

వ్యాపత్తు సం వి త్ స్త్రీ 1 కష్టము, ఆపద, దుర్దశ 2. నాశము. 3 మరణము, చావు

వ్యాపనము సం వి అ న 1 వ్యాపించుట, అంతటను బ్రసరించుట 2 కప్పుట, ఆచ్ఛాదించుట

వ్యాపన్నము సం విణ (అ ఆ అ) 1 చెడినది, పాడైనది 2. తప్పిపోయినది 3 ఆపద నొందినది, దుర్దశలో నున్నది 4 చచ్చినది, మృతినొందినది.

వ్యాపరించు సం అ క్రి ప్రవర్తించు, వర్తించు

సీ తన పదాబ్జములపైఁ దరుణి నిశ్చలమైన చూపులు
తేటులై వ్యాపరింప ... తపతీ 5 15

వ్యాపాదకము సం విణ (అ ఆ అ) హింసించునది, చంపునది

వ్యాపాదనము సం వి అ పుం 1 చంపుట, హింసించుట 2 నాశము, ధ్వంసము 3 దుష్టభావము, ద్రోహ చింతనము, పరుల కనిష్టమును గోరుట

వ్యాపాదితము సం విణ (అ ఆ. అ) 1 చంపఁబడినది, నశింపఁ జేయఁబడినది 2 చెఱుపఁ బడినది, పాడు చేయఁబడినది, కీడు కలిగింపఁ బడినది

వ్యాపారము సం వి అ పుం 1. పని, వ్యవహారము, కార్యము

క. ఆ పురవర మణిలో గుణ,దీపక నామమున
భూమి దేవుండలరుం, జూపట్టి వేదశాస్త్ర,
వ్యాపారము చేత రెండవ విధాతయనన్
హంస 1 150

2. వృత్తి, జీవిక 3 వాణిజ్యము, వర్తకము 4. (బాణాదుల) ప్రయోగము 5 ఆచరించుట, పనిచేయుట 6 ప్రయత్నము 7 అభ్యాసము, నేర్చుట

వ్యాపారి సం విణ (న్ ఈ న్) 1 వ్యాపారము చేయువాఁడు, వర్తకుఁడు, వణిజుఁడు 2 అభ్యసించువాఁడు, అలవఱుచు కొనువాఁడు

వ్యాపారితము సం విణ (అ ఆ అ.) 1. పని గలిగియున్నది, నియమింపఁబడినది. 2 ఉంచఁబడినది, స్థిరము చేయఁబడినది

వ్యాపి సం విణ. (న్ నీ న్) 1 (సమాసాంతమున) వ్యాపించునది, నిండునది 2 అంతటను నిండునది, సర్వ వ్యాపకము 3 కప్పునది, ఆచ్ఛాదించునది వి న్ పుం 1 విష్ణువు 2 వ్యాపించు గుణము.

వ్యాపించు సం స క్రి పర్వు, అలముకొను

వ.. నేత్రాది పంచద్వార ప్రవిష్టుండై సర్వంబును
వ్యాపించు...మార్కం 1 89

వ్యాపృతము సం విణ (అ ఆ అ) 1 పనిలో నున్నది, వ్యాపారము గలది, పని గలిగినది. 2 ఉంచఁబడినది, దృఢముగా నిలుపఁ బడినది

వ్యాపృతి సం వి ఇ. స్త్రీ 1 వ్యాపారము, పని, కార్యము 2 ఆచరించుట 3 ప్రయత్నము, పూనిక 4 వృత్తి, జీవిక. 5 అభ్యాసము,

http://teluguthesis.com/index.php

వ్యాపృతుఁడు సం. వి. అ. పుం. ఉద్యోగస్థుఁడు, మంత్రి.

వ్యాప్తము సం. విశే. (అ. ఆ. అ.) 1. వ్యాపించునది, ప్రసరించునది, క్రమ్మినది 2. అంతటను వ్యాపించునది. 3. నిండినది 4. చుట్టి వాఱినది, ఆవరించినది. 5. ఉంచఁబడినది, కూర్పఁబడినది 6. సంపాదింపఁబడినది, పొందఁబడినది 7. అంతర్గతము, ఇమిడి యున్నది 8. విడువకుండునది 9. ప్రసిద్ధమైనది 10. చాఁపఁబడినది, విస్తృతము

వ్యాప్తి సం. వి. ఇ. స్త్రీ. 1. వ్యాపించుట, ప్రసరించుట 2. (తర్క.) ఎప్పుడును విడువకుండుట, నియత సాహచర్యము ('ఎక్కడెక్కడ పొగ యుండునో అక్కడక్కడ యగ్ని యుండును.' అనెడి సాహచర్య నియమము వ్యాప్తి) 3. సర్వసామాన్య సూత్రము, సామాన్య నియమము 4. నిండుట, సమృద్ధి 5. సంపాదనము, లబ్ధి లాభము 6. సర్వవ్యాపకత్వము అంతటను నిండి యుండుట, అష్టవిభూతులలో నొకటి 7. పని, కృత్యము

మ...మా యిండ్లలో, సకల వ్యాప్తులు డించి
భాగ. 10 986

వ్యాప్యత్వము సం. వి. అ. న. ఎప్పుడును విడువకుండుట, నిత్యసంబంధము

వ్యాప్యము సం. విశే. (అ. ఆ. అ.) 1. వ్యాపింపఁదగినది 2. వ్యాపించినది 3. అల్పదేశవృత్తి కొంత ప్రదేశమందు మాత్రము ఉండునది

వి. అ. న. 1. (తర్క.) అనుమితి సాధనము 2. సాధనము 3. ఓషధీ విశేషము

వ్యాభ్యుక్షీ సం. వి. ఈ. స్త్రీ. వ్యాత్యుక్షీ

వ్యామనము సం. వి. అ. న. వ్యామము.

వ్యామము సం. వి. అ. పుం. అడ్డముగాఁ జాఁపఁబడిన చేతుల నడిమి కొలత, బార.

వ్యామిశ్రము సం. విశే. (అ. ఆ. అ.) కలసి పోయినది. మిశ్రమైనది

వ్యామోహము సం. వి. అ. పుం. 1 అత్యంత మోహము, మిక్కుటంపు ప్రేమ 2 కలఁత, క్షోభము

వ్యాయతము సం. విశే. (అ. ఆ. అ.) 1 పొడవైనది, దీర్ఘమైనది 2 విశాలమైనది, విరివియైనది. 3 వ్యాపారము గలది, పని గలది 4. వినీతమైనది, అలవఱుపఁబడినది, 5 దృఢమైనది, బలము గలది. 6. లోఁతైనది

వి. అ. న. దైర్ఘ్యము, పొడువు

వ్యాయామము సం. వి. అ. పుం. 1. చాఁచుట 2. శరీర పరిశ్రమము, ఒడలి కష్టము 3. మార్గాయాసము 4 ప్రయత్నము 5 పోరు, యుద్ధము. 6. పని, వ్యాపారము, వృత్తి, జీవిక. 7. కష్టము 8 వ్యామము, బార

వ్యాయామి సం. విశే. (న్. నీ. న్.) దేహపరిశ్రమము చేయువాఁడు

వ్యాయామికుఁడు సం. విశే. (అ. ఈ. అ.) దేహపరిశ్రమము చేయువాఁడు

వ్యాయోగము సం. వి. అ. పుం. ఏకాంకమగు రూపక విశేషము.

ఉదా. నరకాసుర వ్యాయోగము

వ్యాలంబము సం. వి. అ. పుం. ఒక జాతి, ఆముదపుఁ జెట్టు

వ్యాలకము సం. వి. అ. పుం. దుష్టగజము, చెడ్డ యేనుఁగు

వ్యాలగ్రాహి సం. వి. న్. పుం. పాములను బట్టుకొనెడి యొక జాతివాఁడు, పాములవాఁడు

వ్యాలగ్రాహుఁడు సం. వి. అ. పుం. వ్యాలగ్రాహి

వ్యాలము సం. విశే. (అ. ఆ. అ.) 1 దుష్టము, లొంగనిది 2 చెడ్డది 3 క్రూరమైనది

వి. అ. పుం. 1 దుష్టగజము 2 క్రూరజంతువు, ఇతర జంతువులను జంపి తిను జంతువు 3. పులి. 4 పాము

వ్యాలమృగము సం. వి. అ. పుం. 1 క్రూరజంతువు. 2 వేఁట కుపయోగపడు చిఱుతపులి.

http://teluguthesis.com/index.php

వ్యాలీనము నం. విణ (అ ఆ అ) సాంద్రము, దట్టమైనది

వ్యాలుఁడు నం వి అ పుం 1 రాజు 2 వరుఁడు, దురాత్మకుఁడు 3 విష్ణువు

వ్యాలోలము నం విణ (అ ఆ అ) 1 చలించునది, కదలునది 2 రేఁగినది, వీడినది, (కేశపాశము)

వ్యావక్రోశి నం వి ఈ స్త్రీ పరస్పర నింద, ఒకడొరులు నిందించుకొనుట.

ఇశ్లే వ్యావభాషి

వ్యావర్తకము నం విణ (అ త్రికా. అ) 1 పరివేష్టించునది, చుట్టు వాఱునది 2 ఇతరమునకుఁ జెందకుండ నియమించునది వేఱుపఱుచునది. (ప్రత్యేక లక్షణము) 3. ఒకదాని నుండి మరలునది. 4 గుండ్రముగాఁ దిరుగునది.

వ్యావర్తనము నం వి అ న 1. చుట్టువాఱుట, పరివేష్టనము 2. గుండ్రముగాఁ దిరుగుట. 3. మడత

వ్యావర్తము నం వి అ. పుం 1 చుట్టు వాఱుట, పరివేష్టించుట 2 గుండ్రముగాఁ దిరుగుట 3. నాభి కంటకము, ఉఱుకు బొడ్డు

వ్యావర్ణించే నం న క్రి. వర్ణించు

వ. తదంశావతారంబుగా వ్యావర్ణించి నా చెప్పం బూనిన దివ్య కథాసూత్రం బెట్టిదనిన .. కు నం 1 67

వ్యావల్గితము నం విణ (అ ఆ అ.) కదలినది, తొట్రుపడినది

వ్యావహారి నం వి ఈ స్త్రీ పరస్పర హాసము, ఒండొరు లిచ్చి పుచ్చుకొనుట

వ్యావహారికము నం విణ (అ ఈ. ఆ) 1 వ్యవహార సంబంధమైనది 2 న్యాయసంబంధమైనది 3 వాడుకయైనది, ఆచారములో నున్నది 4 మాయా ప్రపంచ సంబంధమైనది.

వ్యతి పారమార్థికము

వి అ న. 1 ఆచారము, వాడుక 2 వ్యాపారము. (విలక్షము)

వ్యావహారికుఁడు నం వి అ పుం వ్యవహార విషయములను దెలుపువాఁడు, మంత్రి.

వ్యావహాసి నం వి ఈ స్త్రీ పరస్పర పరిహాసము, ఒకరి నొకరు వేళాకోళము చేసికొనుట

వ్యావృతి నం వి ఇ స్త్రీ కప్పుట, ఆచ్ఛాదించుట

వ్యావృతము నం విణ (అ ఆ అ) 1 కప్పఁబడినది, ఆవరింపఁ బడినది 2. ఆటంకపఱుపఁ బడినది 3 తెలుపఁబడినది 4 తొలగింపఁబడినది, బహిష్కరింపఁ బడినది

వ్యావృత్తము నం విణ (అ ఆ అ) 1 మరలినది, నివృత్తము 2 విడఁదీయఁ బడినది 3 వేఱైనది, భిన్నము 4 లేనిది, కనఁబడనిది 5 గుండ్రముగాఁ దిరుగునది 6 చుట్టువాఱుకొనినది పరివేష్టించినది, 7 మానుకొనినది, చాలించినది 8 ఆవృతము, కప్పఁబడినది

వ్యావృత్తి నం వి. ఇ స్త్రీ 1 ఆచ్ఛాదించుట, కప్పుట 2 విడఁదీయుట, వేఱుచేయుట 3 కనఁబడమి, నష్టి, లేమి. 4 చుట్టువాఱుకొనుట. 5 తిరుగుట, భ్రమణము. 6 మరలుట, స్తుతి, పొగడ్త

వ్యాసంగము నం వి. అ పుం 1 మిక్కిలియు నంటియుండుట 2 ఏకాయత్తత, తత్పరత 3. దీక్షగాఁ జదువుట 4 శ్రద్ధ, ఆసక్తి 5 ఎడఁబాటు 6. కలఁత, క్షోభము. 7 సంకలనము, కూడిక.

వ్యాసము నం వి అ పుం 1 భాగములుగాఁ జించి పెట్టుట 2. సమాసము విడఁదీయుట, విగ్రహవాక్యము 3 భేదము, వేఱగుట 4 వ్యాపించుట 5 వైశాల్యము, విరివి 6 వలయాకారమగు వస్తువు, నడిమి కొలత 7 పరిమాణ విశేషము 8 ఉచ్చారణము నందలి దోషము 9 గ్రంథాంతరముల నుండి యెత్తివ్రాయుట, కూర్చుట

వ్యాసక్తము నం విణ (అ ఆ ఆ) 1. దృఢముగానంటియున్నది, సంలగ్నము 2. తత్పరము, తదేకాయత్తము, ఒకదానియందే దృష్టిగలది. 3. విడఁదీయఁ బడినది, వేఱుచేయఁ బడినది 4. కలఁతనొందినది

http://teluguthesis.com/index.php

వ్యాసిద్ధుఁడు సం విణ (అ. ఆ అ) 1 నిషేధింపఁబడినవాఁడు, బహిష్కరింపఁబడినవాఁడు 2 రాజాజ్ఞచే నిరోధింపఁబడినవాఁడు.

వ్యాసుఁడు గ్రంథాంతరమున నుండి సంగ్రహించి వ్రాయునతఁడు, కూర్పరి 2. పురాణ, బ్రహ్మసూత్రాది గ్రంథములు రచించిన మహర్షి. పరాశర పుత్రుఁడైన మహర్షి, పౌరాణికుఁడగు బ్రాహ్మణుఁడు

వ్యాసేధము సం వి అ పుం. నిషేధము, బహిష్కారము, తొలఁగించుట

వ్యాహతము సం విణ (అ ఆ. అ) 1. నిరోధింపఁబడినది, అడ్డగింపఁబడినది 2 కొట్టఁబడినది. 3 భంగపఱుపఁబడినది 4 కలఁత నొందినది, తడఁబడినది.

వ్యాహతార్థము సం వి అ స్త్రీ వాక్యరచనయందలి దోషవిశేషము.

వ్యాహృతము సం విణ (అ ఆ అ.) 1. పలుకఁబడినది, ఉచ్చరింపఁబడినది 2 తినఁబడినది, భక్షింపఁబడినది

వి అ న పలుకుట, మాటాడుట.

వ్యాహృతి సం. వి. ఇ స్త్రీ 1 ఉచ్చారణము 2. సంధ్యావందనాది సమయమున ద్విజులచే నుచ్చరింపఁబడెడి ఊర్ధ్వలోక నామసంకీర్తన రూపమగు మంత్రవిశేషము

వ్యాహరణము సం వి అ న 1 ఉచ్చారణము 2 కథనము, చెప్పుట

వ్యాహారము సం వి ఆ. పుం 1 ఉక్తి, వాక్కు, పదము. 2 వాక్యము 3 కంఠస్వరము 4. హాస్యము, చమత్కార సంభాషణము.

వ్యు

వ్యుత్క్రమము సం వి అ పుం. 1. మంచి మార్గము నతిక్రమించుట, సన్మార్గము నుండి తొలఁగుట 2 అక్రమము, క్రమవైపరీత్యము 3. సంభ్రమము, తత్తరపాటు.

వ్యుత్క్రాంతము సం. విణ (అ. ఆ అ) 1 సన్మార్గము నుండి తొలఁగినది, హద్దు మీఱి వర్తించునది 2 విడిచిపోయినది. 3 అశ్రద్ధ చేయఁబడినది, ఉపేక్షితము

వ్యుత్థానము సం వి అ న 1. అధికోత్సాహము, మిక్కుటమగు చుఱుకుఁదనము. 2 ఎదిరించుట, ప్రతిఘటించుట 3 తన యిష్టము వచ్చినట్లు చేయుట 4. ప్రతికూలముగాఁ జేయుట. 5 (యోగ) ధ్యాన సంపూర్ణత 6 నృత్యవిశేషము, నాట్యము 7 గజోత్థాపనము, ఏనుఁగును లేచునట్లు చేయుట

వ్యుత్థితి సం వి ఇ. స్త్రీ. వ్యుత్థానము.

వ్యుత్పత్తి సం వి ఇ స్త్రీ. 1. ఉత్పత్తి, పుట్టుక. 2 శాస్త్రజన్యమయిన శబ్దార్థజ్ఞానము వలనఁ గలిగెడు సంస్కార విశేషము 3 శబ్దములకుఁ గల యర్థావబోధక శక్తి, అర్థమును దెలుపు శక్తి. 3 నైపుణ్యము, నేర్పు 4 వైదుష్యము, పాండిత్యము.

వ్యుత్పన్నము సం విణ (అ ఆ అ) 1 పుట్టినది 2 వ్యుత్పత్తిచే నేర్పడినది (శబ్దరూపము) 3 వ్యుత్పత్తి గలది (పదము) 4 సంపూర్ణమైనది.

(వ్యతి అవ్యుత్పన్నము.) 5 నైపుణ్యముగలది

వ్యుదస్తము సం విణ (అ ఆ అ) త్రోసివేయఁబడినది, నిషేధింపఁబడినది

వ్యుదాసము సం. వి అ పుం 1 త్రోసివేయుట, నివారించుట 2. (వ్యాక.) నిషేధించుట 3 నిషేధము, బహిష్కారము 4. ఉపేక్ష 5 చంపుట.

వ్యుష్టము సం విణ (అ. ఆ అ) 1 తగులఁబెట్టఁబడినది, దగ్ధము 2 పర్యుషితము, పదను తప్పినది, ప్రాఁచిదైనది, ప్రభాతమైనది, వేకువదైనది 3 స్వచ్ఛము, పరిశుభ్రమైనది 4. నివసించినది 5 దాఁటినది, అతిక్రమించినది

వి అ. న వేకువ, ప్రభాతము, కాలము 2 దివాభాగము, పగలు 3. ఫలితము, పర్యవసానము.

http://teluguthesis.com/index.php

వ్యుష్టి సం వి ఇ స్త్రీ 1 వేకువ, ప్రభాతము 2. సమృద్ధి. 3 స్తుతి, పొగడ్త 4 ఫలితము, పర్యవసానము

వ్యూ

వ్యూఢము సం విణ (అ ఆ అ) 1 విశాలమైనది, పృథులము. 2 సంహతము, దృఢమైనది 3 వ్యూహములు పన్ని నిలుపఁబడినది (సేన) 4. క్రమరహితము 5 పెండ్లాడఁబడినది

వ్యూతము సం విణ (అ ఆ అ) దారములతోఁ గూర్పఁబడినది కుట్టఁబడినది

వ్యూతి సం వి ఇ స్త్రీ 1. నేఁత, కుట్టు 2 నేఁతకూలి

వ్యూహ=వ్యూహము సం. వి ఆ స్త్రీ ఒకవిధముగా నిలుపఁబడిన సేన, వ్యూహము

లయగ్రాహి ఆ హారతనూజుఁడు...పెకుల్చ్,
వ్యూహాలు బయల్పడి హతాహతిఁజనన్... కు.
సం. 12. 951

వ్యూహనము సం వి అ న 1 సేనలను బలువిధములుగా నేరపఱిచి నిలుపుట 2 శరీరావయవముల నిర్మాణము

వ్యూహపార్ష్ణి సం వి ఇ స్త్రీ వ్యూహములుగా నేర్పడి యున్న సేనయొక్క వెనుక భాగము.

వ్యూహము సం వి అ పుం 1 యోధుల సన్నివేశ విశేషము, యుద్ధము కొఱకు సైన్యములను శకటాద్యాకారములు గలుగునట్లు నిలుపుట, శకట వ్యూహము, శ్యేన వ్యూహము, పద్మవ్యూహము. మొ॥ 2 సేన 3 సంఘము, గుంపు 4. భాగము, అంశము 5. శరీరము. 6 నిర్మాణము 7 హేతువాదము, తర్కము 8. విభజించుట, పంచిపెట్టుట

వ్యృద్ధి సం వి ఇ. స్త్రీ అభివృద్ధి లేమి.

వ్యో

వ్యోకారుఁడు సం వి అ. పుం లోహకారుఁడు, కమ్మరి

వ్యోమకేశి సం వి. న్. పుం శివుఁడు.

వ్యోమకేశుఁడు సం వి అ. పుం శివుఁడు

వ్యోమచారి సం వి న్ పుం 1. వేలుపు, దేవర 2 పక్షి. 3 ముని 4. గ్రహనక్షత్రాదికము.

వ్యోమధూమము సం. వి అ పుం మేఘము, మబ్బు

వ్యోమమంజరము సం వి అ న టెక్కెము, ధ్వజము

ఇక్షే వ్యోమమండలము

వ్యోమము సం వి న్ న 1 ఆకాశము 2. జలము. 3, సూర్య దేవాలయము. 4 అభ్రకము

వ్యోమముద్గరము సం వి అ పుం గాలి దెబ్బ, గాలి పెట్టు

వ్యోమయానము సం వి. అ న విమానము, దేవయానము.

వ్యోమసదుఁడు సం. వి ద్ పుం. 1 వేలుపు, దేవత 2 గంధర్వుఁడు. 3. ఆత్మ.

వ్యోమస్పృశము సం విణ. (శ్) ఆకాశము నంటునది, మిక్కిలి యెత్తైనది

వ్యోమోదకము సం వి అ న వర్షోదకము, వాననీరు

వ్యోషము సం వి. అ న సొంటి, పిప్పలి, మిరియాలు, త్రికటుకములు

వ్ర

వ్రంత¹=వంత¹ వి 1 ఏటు.

మ అలుకం బేర్చి హాలం బధోముఖముగా నచ్చో
టికిం జాఁచి తత్సలిలౌఘం బొక వ్రంతయై
తనకునై సర్వంబు నొండొండ యున్మూల
రావింపఁ దొడంగె భూరిభయ సమ్మోహంబు
నన్ ధాత్రి యగ్గలపుఁ గంపము నొంద . .
హరి ఉ 2, 85.

http://teluguthesis.com/index.php

ఉ అంతట గోపమాలిక రయంబునఁ గాన్పను బట్టి వాని నత్యంత బలంబున న్విసరి యంబర వీథికి వైచె వైచినం, గ్రొంతుక క్రిందుగా నిచటి కొండపయిం బడె నాటనుండియున్, వ్రంతలు గట్టి పాఱు రుధిరంబు వినిస్రుతి గైరికాకృతిన్ కౌజరా. 5. 262.

2 పల్లము, గోయి,

సీ. మడువులు పసుల కాల్మడిఁ బుచ్చెదొరు గండి వ్రంతలు వెను రొంపి వ్రంతలయ్యె .. హరి వ 6, 5.

చ. కదిపిన భీతి వానరులు కన్కనిఁ జాఱియు గహ్వరంబులం, దొదిఁగియు వాఁగు వ్రంతఁ బడియుండియు...భా రా యు 912

వ్రంత¹ = వంత² వి (√వ్రందు) మనోవ్యథ

గీ ఎట్టి ఘట్టములను నెట్టి యాపదలను, నెట్టి తీఱముల ముట్టఁబడిన, వ్రంతలెల్లఁ బాయు నింతులఁ బ్రజలను, నొనరఁ జూడఁగనిన జనుల కెందు భార ఆది. 4 84 (చి ని. పా.)

గీ వ్రంత దురపిల్లి వెన్నెల వగచి వగచి, గంధవతి పట్టి యొక భంగిఁ గన్ను మోడ్చె. భీమ 2 46 (చి ని పా.)

ఆ నీదు వ్రంత చూచి నీవారలందఱు, దీనులయి వీరిఁ దేర్పవలదె భార ద్రో 2. 258 (చి ని పా.)

గీ. అనుచు నవ్వాలంతి నాగడంబున నాడ, నాలకించి యొడయఁ డలుక పూని, యిట్టులట్టు లనుచు వేమియు మాటాడ, నోడి వ్రంత నూరకుండె నంత అచ్చ రా అయో 86.

వ్రందు అ క్రి. 1 సంతాపించు

సీ దేవి యుపేక్షయ చూపె యీ యమకునిప్పాటు వచ్చుట యని వ్రందువారు . భార. విరా 2. 146

2 తప్తమగు.

మ. అమరాధీశుఁడు రోహణాచల సముద్యద్రత్నముల్ చెక్కి రత్నమ్ముసువర్ణాద్రిని మౌళిఁజేయఁ బరభూషావాప్తికై ఘోల దృగ్వసుధాభృన్ముఖలోహముల్ పుటములై ద్రవందన్ మణి ప్రాప్తికన్ని సముద్రంబులు వెళ్ళఁజల్లఁ దలచున్ మోహానురూపంబుగన్. దశా 2 172

వ్రక్క వి (√వ్రచ్చు) ఖండము, ముక్క, తునుక.

క ఎదిరిందము యట్లుల కా, మదిఁ దలఁచినఁ బోనఁగుఁ గాక మాకుం గుడిమిం, డిదె మీరు వ్రక్కగొనుఁ డని, చదురడిచిన మనసు బొందు చక్కంబడునే భార ఉద్యో 1 312

ఉ ఈ దనుజుండు కోరిక వహింపని రంభను బల్మిఁ బట్టి నట్టాదట నింక నొప్పని మృగాతుల బల్మిని బట్టెనేని నమ్మోదము దీఱనంత శిరముల్ పదియున్ బదినూఱు వ్రక్కలై, మేదిని గూలుఁగావుత నిమేషములో భువనంబు మెచ్చఁగన్ ఉ. రా. 4 235.

వ్రక్కలగు అ క్రి (వ్రక్కలు + అగు) బద్దలగు, పగులు, భేదిల్లు

సీ దిక్కుంభి కుంభముల్ వ్రక్కలై ముక్తాఫలములు పైకెగయ వాలమునఁ గొట్టు ..దశా 1 225

వ్రక్కలు చే(సే)యు స క్రి (వ్రక్కలు + చేయు) ఛేదించు, నఱకు, ఖండించు.

చ అతిశిత చక్రధార నరకాసురు వ్రక్కలుచేసి... ఉ హరి 1 177

ఉ చుక్కల రాణి వాసముల సోయగపుం జను దోయి త్రెక్కునం, జిక్కన యైన యక్కయదుసింహుడు బాణ పరంపరాహతిన్, వ్రక్కలు సేయఁగాఱు రుధిరంబునఁ దోఁగుచు పారి. 5 10

వ్రక్కలించు స క్రి (√వ్రక్క) 1 భేదించు, పగుల్చు

ఆ .. పదయుగములు నఱికి ప్రక్కలోలి, వ్రక్కలించి మేను చెక్కి వక్షస్థ్సలి, పక్షతరాస్త్రతతులఁ బగులవేసి. భా. రా. యు. 1954.

http://teluguthesis.com/index.php

క విను కడుపు వ్రక్కలించుచుఁ, జనుదేరఁగ వోలి
బడ్డ సరగనె కడకన్, వను బ్రతికింపఁగ సంజీ,
వనిఁ జెప్పితిఁ గచున కపుడు వదలని కూర్మిన్
యయా 3 140

సీ గంభీర తరగాభిగర్త విభ్రమముల వ్రక్క
లింతురు జలావర్తశోభ . . భీమ 1 91.

(ఇట 'జయించు' అని భావము)

ఉ చిక్కితి వెందుఁ బోయెదవు శ్రీహరి యంచు
మృగేంద్ర వాహముం, జక్కఁగఁ బైకి నూకి
రభసంబున శూలము పూని జక్కి యా, పక్కని
వ్రక్కలింపఁ గని పక్కున శూలము నాఁచి
త్రుంచె నా,చక్కని కాలనేమి తల చక్ర
ధరుండు సురాళి మెచ్చఁగన్. దశా. 2. 401

వ్రక్కలింత వి (√వ్రక్క) భేదనము, చీల్పుట

సీ తత్తడి డెక్క గద్దలి వ్రక్కలింతల నెగసిన
దుమ్ము మిన్నెల్లఁ గప్ప .. అచ్చ. రా యు.
184

వ్రక్కలువా(ల్చ)పు స. క్రి (√వ్రక్కలువాయు) భేదించు, పగుల్చు.

సీ బ్రహ్మాండ కుఠారకర్పరము వ్రక్కలువాపి
యావరణంబు లందంద చించి శివరా.
1 97.

క. ఊపిరి వెడలక కడుపున, నాపొదవినఁ బాము
ప్రాణ వాతంబులు సం,తాపించి శిరము
వ్రక్కలు, వాపికొనుచు నెడలి చనియెఁ బలు
ఘోషముతోన్. భాగ. 10. పూ. 480.

మ. చ, య్యన రా నిమ్ము నగఁద్వ దుర్విషహ
బాహాశక్తి మున్ రాక్షసాం,గవచే నందదుకైన
యయ్యొడలు వ్రక్కల్ వాపెదం గ్రమ్మఱన్.
హరి ఉ. 1. 15.

వ్రక్క(లు)వాయు అ. క్రి (వ్రక్క+పాయు.) తెగు, ఖండిత మగు.

ఆ త్రొక్కియున్న తీఁగె వ్రక్క వాసిన జాలి,
పడియె గౌరి వాని యొడలి మీఁదఁ, దత్పదాబ్జ
యుగము దాఁకి శాపము వీడి, వచ్చెఁ బాసి
పాత వనరుహములు భోజరా 5 195.

వ్రక్కవాఱు = వ్రక్కలువాఱు (శ ర)

వ్రక్కలువాఱు = వ్రక్కవాఱు అ క్రి. (వ్రక్కలు + పాఱు) ముక్కలగు, తునకలగు

క ఋతుమతియై యుండిన కుల,సతిఁ గవయక
వేఱ యుండు జలజాననతో, రతి సల్పిన
భ్రూణఘ్నుఁ, ప్రతుఁ కెఱుఁబడఁ ద్రోయ లేదు
వ్రక్కలు వాఱన్. రుక్మా 2 35.

చ. గునగున వచ్చి లావరులఁ గొమ్ముల వ్రక్కలు
వాఱఁ జీఱుచున్ ... విక్ర 2. 139

వ్రచ్చు స క్రి (సం వ్రశ్చ) (√వ్రయ్య.)
1. భేదించు చీల్చు

ఉ వచ్చిన నీవ చూడఁగ నవార్య బలోన్నతిఁ జేసి
వారలన్, వ్రచ్చి వధింతుఁగాక ... భార. ఆది.
6. 199.

ఉ. . . ఘోటక, వ్రాతము నొంచి మైమఱవు
వ్రచ్చి శరంబులు మేనఁ గ్రుచ్చి ... భార భీష్మ.
1. 316.

ఉ. ద్వారక సొచ్చెనేనియును వారక యుగ్రతఁ
గట్టి పట్టి య,వ్వారిధి దుర్గ మంతయును వ్రచ్చి
విరోధి సబాంధవమ్ముగాఁ, బోరవధించి
రుక్మిణిఁ బ్రభూత విభూతిఁ దలిర్పఁ దెత్తు ...
హరి ఉ. 3. 100.

గీ వ్రత్త మొకని కడుపు వ్రయ్యంగ నందులోఁ,
బసిఁడి లేకయున్నఁ బరుని బ్రతికి, యరుగ
నిత్తముండి నట్లైన నితరుని, వ్రత్త మిదియె
కార్య వృత్త మనుచు కేయూర. 3. 326

2 నఱకు, ఛేదించు, ఖండించు.

ఉ. ... పెం,న్వాలుగవై మహార్ణవమునం దొలుఁ
బల్కులు దొంగరక్కసున్, వాలిక వంకవాఁడి
గతి వ్రచ్చి వెనన్నిగమాలిఁ దమ్మిపూ,చూలికిఁ
దెచ్చి యీవె త్రిదశుల్ గొనియాడ మురా
సురాంతకా. పారి. 3 28.

http://teluguthesis.com/index.php

ఉ అచ్చటి ద్వారపాలకుల నందఱ ద్రుంచఁగఁ
జేసి వీటిలోఁ, జొచ్చి రణేచ్ఛ రావణ సూను
లెఱింగి యభంగురక్రుధన్, వచ్చి విరోధి సైని
కుల వాలిక తూపుల ఖడ్గధారలన్, వ్రచ్చి రథా
శ్వదంతి భటవర్గముతో వెసఁజేర్చి యార్చినన్.
ఉ రా. 3 391.

ఆ తన తలఁచిన యట్లు మనుజ శార్దూలున, వార్య
మన్యు వికృత వదనుఁ గాఁగ, నవయవములు
వ్రచ్చి యభ్రమ్మునకుఁ జాఱ, నడఁచె వాఁడు
పిడుగు నట్ల ద్రోయ. రాఘవ. 4 199.

3. ఊడఁబెఱుకు, పెకలించు

ఉ. ... నెమ్మదిన్, వచ్చిరె కర్ణనందనుఁడు నా
మనమందును నంచుమేనిముల్, వ్రచ్చి వెడంద
గాయములు పాణితలంబున నంటి చూచుచున్,
జై భా. 3. 7

4. హింసించు, నశింపఁజేయు.

క. విత్తము సంసృతి పటలము, వ్రత్తము కామాది
వైరి వర్గంబుల నేఁ, డిత్తము చిత్తము హరికిని,
జొత్తము నిర్వాణ పదము శుభమగు మనకున్.
భాగ. 7. 249

5 పిసుకు

సీ. వలుదలై మెఱయు పార్వణపు ముద్దల వంటి
వలి గుబ్బ లెన్నఁడు వ్రచ్చికొందు ... శుక.
2 481.

వ్రచ్చుకొను స. క్రి. (వ్రచ్చు+కొను. స్వార్థమున.) చీల్చు, ఛేదించు

చ ఒక మరి బుడ్డగింప విలయోదకముల్ పయి
కుబ్బి చిప్ప వ్ర,చ్చుకొని మహాభ్రవీథిఁజన...
ఆము 4. 21.

వ్రజకిశోరుఁడు సం వి. అ. పుం. గొల్లపిల్లవాఁడు, శ్రీకృష్ణుఁడు.

వ్రజకుండు సం వి. అ పుం భిక్షువు, సన్న్యాసి.

వ్రజనము సం వి. అ. న. 1. సంచరించుట, తిరుగుట, దేశసంచారము. 2. దేశభ్రష్టత, దేశము విడిచి పోవుట.

వ్రజనాథుఁడు సం వి అ పుం కృష్ణుఁడు
ఇట్లే వ్రజవరుఁడు, వ్రజమోహనుఁడు, వ్రజవల్లభుఁడు మొ॥

వ్రజము సం. వి. అ. పుం 1 సమూహము, గుంపు, మొత్తము 2 గొల్లపల్లె 3. గోష్ఠము, గోశాల 4 నివాసము, ఉనికిపట్టు. 5 మార్గము 6. మేఘము 7 మథురాపుర సమీపమందున్న దేశవిశేషము, గోకులము.

అ న సంచారము, తిరుగుట.

వ్రజాంగన సం వి. ఆ. స్త్రీ గొల్లత, గొల్లపడుచు. గోపిక

వ్రజాజిరము సం. వి అ న. గోష్ఠము, గోశాల.

వ్రజ్య సం వి ఆ స్త్రీ. 1. భిక్షువుగాఁ దిరుగుట, పర్యటనము 2. దాడి వెడలుట, 3. గుంపు, సమూహము, తెగ. 4 రంగస్థలము.

వ్రణము¹ సం వి అ పుం. న. 1. గాయము, దెబ్బ. 2. కురుపు, పుండు 3, పగులు, బీట.

వ్రణము² సం. వి. అ. న. 1 దోషము, తప్పు.

మ. ...వారికిన్ మర్యాద లేదంచు దూ,షణమున్
జేయఁగ వాని దూషణముఁ గంసధ్వంసి యా
లించి యే, వ్రణమున్ న్నాయెడ లేదు నింద
గలిగెన్ వారించు టేరీతియో. భాగ 10.
ఉ 58.

వ్రణకృత్తు సం విశే (త్) 1. గాయపఱుచునది 2. క్షీణింపఁ జేయునది

వి. త్. పుం నల్లజీడి చెట్టు.

వ్రణహము సం. వి అ. పుం. ఆముదపుఁ జెట్టు.

వ్రణారి సం వి ఇ పుం గోపరసము, బాలెంత బోళము,

వ్రణితము సం. విశే (అ. ఆ. అ.) గాయపఱుపఁబడినది.

వ్రతచర్య సం. వి. ఆ స్త్రీ వ్రతము చేయుట, వ్రతాచరణము.

వ్రతచర్యుఁడు సం. వి. అ. పుం. బ్రహ్మచారి.

http://teluguthesis.com/index.php

వ్రతతి సం. వి ఇ ఈ. స్త్రీ 1 లత, తీగ 2 వ్యాప్తి, వ్యాపించుట

వ్రతపారణ సం వి ఆ స్త్రీ ఉపవాసానంతర భోజనము.

వ్రతపారణము సం వి అ న వ్రతపారణ

వ్రతప్రతిష్ఠ సం వి ఆ స్త్రీ వ్రతాచరణము, తా నవలంబించిన వ్రతము కొనసాగించుట.

వ్రతభంగము సం వి అ పుం 1 వ్రతము చెడుట. 2 ప్రతిజ్ఞా భంగము, అన్నమాట తప్పుట

వ్రతభిక్ష సం వి అ స్త్రీ ఉపనయనమున కంగముగాఁ జేయు భిక్ష.

వ్రతము సం వి అ. పుం 1 నోము, పుణ్య సాధనముగాఁ బురాణములందుఁ జెప్పఁబడిన వ్రతము. 2. శపథము, ప్రతిజ్ఞ

ఉదా సత్యవ్రతుఁడు దృఢవ్రతుఁడు. మొ॥

3 భక్తికి స్థానమగు పదార్థము.

ఉదా పతివ్రత, దేవవ్రతుఁడు, పితృవ్రతుఁడు. మొ॥

4 జీవన పద్ధతి, ప్రవర్తనము, నడవడి 5 శాసనము 6 యజ్ఞము 7 పని, కార్యము. 8 వేద విహితక్రియ, సంస్కారము 9 యుక్తి, పన్నుగడ

వ్రతముచెడ్డ సుఖము దక్కకుండు కాని పనిచేసినను ఫలము గలుగకపోవు.

సీ. తురకల యాదునందు ముదంబు గల్గెనో భక్త
నిత్యోత్సవ పరత మాని...

గీ. వాండ్రు దుర్మార్గు లయ్యెయో వ్రతము చెడ్డ,
సుఖము దక్కదు వడి ఢిల్లి చొరఁగఁదోలు...
సిం నార 8

వ్రతస్నాతకుఁడు సం వి అ పుం బ్రహ్మచర్యము పూర్ణము గావించిన ద్విజుఁడు.

వ్రతాదేశము సం. వి అ పుం. (ద్విజుల) బాలుర కుపనయన సంస్కారము చేయుట

వ్రతి సం.. విశే. (న్ సీ న్) వ్రతము గలవాఁడు, తపోనియమము గలవాఁడు. భక్తుఁడు వి న్. పుం. 1 బ్రహ్మచారి 2 సన్న్యాసి. 3. యజమానుఁడు, యజ్ఞము చేయువాఁడు

వ్రతోపవాసము సం వి అ పుం వ్రతనిమిత్తమైన భోజనాభావము.

వ్రప్పు వి (√వ్రయ్యు,) పరియ, బ్రద్ద, చీలిక.

సీ తలఁ బడ్డ గుదియ వ్రప్పులఁ బాఁత మసియిడి
యంటిలి గంజి డ్ల నడుగువారు...ఆము 6 85

వ్రయించు సం స క్రి. వ్యయము చేయు, వెచ్చించు

సీ బంగారు తలుపులు పాయంగ ఘట్టించి లావణ్య
విత్త మేలా వ్రయించె, లావణ్య విత్త మేలా
వ్రయించును గాక.. క్రీడా 2 87.

సీ ముదల వెట్టక వీసమును వ్రయింపఁగరాదు
కోపించెనని మదిఁ గుంగరాదు...

క ఇఁచుకయు నే వ్రయింపక, సంచితముగ ధనము
విభుఁడు సొమల కొసఁగెన్ ... రుక్మాంగ.
4 83 105

వ్రయ్య వి. (√వ్రయ్యు) వ్రక్క, బ్రద్ద, ఖండము.

సీ. ... పమ్మిన కృష్ణు బీరమ్ములు పొగడుచు
నున్న నీ నాలుక యెక్కఁడయున్, ...

ఆ. వ్రయ్యవలయు నూఱు వ్రయ్యలుగాఁగ నట్ల
యువఁగాని చాల నతనిఁ బొగడ ... భార.
సభా 2. 41

గీ. దివిజపతి నీకు నిచ్చిన తీవ్రశక్తి, చేతఁ గవ్వడి
వడునని చూతువేని, వాసుదేవునిచే నది వ్రయ్య
లయ్యెఁ, దునియలయ్యును బొడియయ్యె
నొరఁగు ధరణి. భార. ఉద్యో 2 272

సీ విమల హేమాకృతి నమరు మహాండమై కర
మొప్పఁ దద్భూరి గర్భమూర్తి, యై యుండి
బహువత్సరాత్మకం బగు కాలమేగిన నది యవి
యించు కొనుచు, బుట్టె నజుఁడు క్రిందటి
వ్రయ్య భువియు మీఁది, వ్రయ్య దివియును
నడుమంబరంబుఁ జేసి, దిశలు కాలంబు మనసు
బుద్ధియును వాక్కు, గామరోష రత్యాది
సర్గము నొనర్చె. హరి పూ. 1. 53.

http://teluguthesis.com/index.php

శా. అయ్యంబంచుఁ దదార్య దంపతుల నెయ్యం
బొప్ప సేవించుచున్, వ్రయ్యల్గా సకలాఘ
ముల్ హరి వినిర్మాల్యంబు ధమ్మిల్ల
స్వాహేయ్యం బొంద . ఘటికా 2 23

వ్రయ్యఁబుచ్చు స క్రి. (√వ్రయ్యఁబోవు) వ్రయ్యఁబోవఁజేయు, భేదించు, బయలుపఱుచు.

సీ. కడలేని ప్రేమంబు గప్పెద మంటిమా పుల
కాంకురంబులు పులుగు చెప్పు, బెడిదంపు వెగడు
పాటడఁచెదమంటిమా వైవర్ణ్యభావంబు వ్రయ్యఁ
బుచ్చు ... వరాహ. 4. 18.

వ్రయ్యఁబడు అ క్రి (వ్రయ్యన్+పడు స్వార్థమున) వ్రయ్య, భేదిల్లు.

శా. ... తదుద్భూత ధ్వనుల్ దాఁకిలోఁ, గాలో
కాద్రి గుహల్ ప్రతిధ్వను లొసంగంబోయి
వ్రయ్యంబడన్ రామా. 8. 72

వ్రయ్య(లు)వాఱు అ. క్రి. (వ్రయ్య+పాఱు.) భేదిల్లు, తునియలగు.

ద్వి విప్రుండవై యిట్టు విపుల కోపమున, నీ ప్రాణి
నొప్పింప నేలనా కనక, తక్కక నీకుక్క తల
వ్రయ్యవాఱ, మొక్కలంబుగ నీకు మోదంగఁ
దగునె ... రం. రా. ఉ. 185. పొ. 2 పం

వ్రయ్యలు వాపు స క్రి. (√వ్రయ్యలు వాయు.) చీల్చు, భేదించు, పగుల్చు.

సీ. గోరఁ బోఁజివమాడ్కిఁ గొన్నింటిఁ జక్కపాఁ
కాలుగా వ్రయ్యలు వాపి వాపి ... భార.
విరా 5. 85.

వ పాద జాను జంఘోరు కటి మధ్యోదరాంస కర్ణ
నయనంబులు వేఱువేఱు భాగంబులుగా
వ్రయ్యలు వాపి యార్చిన .. భాగ. 10. ఉ.
7 42.

వ్రయ్యలు వాయు అ. క్రి. (వ్రయ్యలు+పాయు.) భేదిల్లు, పగులు.

చూ వ్రయ్యలు వాపు.

వ్రయ్యు అ క్రి (సం. వ్రశ్చ్.) బ్రద్దలగు, భేదిల్లు, పగులు.

క సునిశిత తుండహతిని వ్రస్సిన పర్ణపుటంబు
వాసి చెదరుచు నృప నందను వీర్యము యము
వానది, వన మధ్యము నందు వాయు వశమున
బడియెన్ భార. ఆది 3 30

సీ. శ్రవణ పుటంబులు వ్రయ్యంగఁ దాఁకి సంక్షో
భంబు గావించె గుణము మ్రోత ... భార
విరా 4 180.

గీ రాలు నాకుల తాకున వ్రస్సి యొడలు, లవనిఁ
గూలంగఁ గుక్కలు గవిసి కఱవ. మార్కం.
2 69

క ఇయ్యకొని నగరు గట్టుచు, నయ్యెడ నొక చేవ
దూల మది పలకలుగా, వ్రయ్యుటకు నాడ
నాడను, జయ్యనఁ గీలములు గాడఁ జఱచిన
పిదపన్ పంచ నా 1. 88.

వ్రశ్చనము సం వి. అ పుం 1 చిన్న ఱంపము. 2 లోహకారుఁ డుపయోగించెడి యాకురాయి. 3. చెట్టు గంటు (నఱకు) నుండి స్రవించు రసము, జిగురు.

వ 1. ఛేదనము, నఱకుట. 2. నఱకు, గంటు.

వ్రా

వ్రాఁకుడు=వాఁకుడు వి కంటకారి. (వృ వి.) (శ. ర.)

వ్రాఁత వి. (√వ్రాయు.) 1. లిపి, లేఖనము, బ్రహ్మ లిపి.

సీ. ... వ్రాలునా వ్రాఁతనా లిపియొప్పు .., ఆం.
భా. 2. 187.

ఉ ఆ సరసీ తటాంతిక శిలాతర పంక్తిఁ బఠించి
చూచి యా, వ్రాసిన వ్రాఁత యుజ్జయిని
రాజ్యము చేరుటఁ జాటి చెప్ప ... విక్ర. 2 55

క హా ధాత వ్రాఁతయని కర,బాధం గలఁగఁ
గనువారి పజ్జకుఁ జనియెన్ ... రాఘవ.1.28.

క. మనసు విఱుపఁ జాలక కడుపునఁ బుట్టిన దోస
మునకుఁ బొగులుచు వేఁడ౯, జనుదేర నానఁ
బెట్టితి, ఘనిలే దిక వాని వ్రాఁత ఫలమిటు
లుండెన్ సారంగ ౪ 77

2. రేఖ

ద్వి. పసిబిడ్డ నాఁడు నీ పాద పద్మముల, నెసఁగు
వ్రాఁతలు జూచి యెఱిఁగిన వారు, యెన్నిక
మీఱ ననేక కాలంబు, చెన్నొంద మనునని
చెప్పిరి కాని . నవ 2 99 పా ౯ పం

క. అజ్ఞానంబున పొరున క, వజ్ఞ దలఁచి యతని
నొసలి వ్రాఁత ఫలమునన్, యజ్ఞము సేసెను
సురల యు,మ్మజ్ఞంబర వృద్ధి కప్పనులు సమ
కొనునే. భీమ 2 8

3 వస్త్రాదుల యంచుల యందు వేసిన చిత్రము, నకిషి,

సీ. పసిఁడి వ్రాఁత చెఱంగు మిసిమి దోఁపఁ జెలంగు
నరుణాంశుకోత్తరీయంబుతోడ మను 3 71

సీ. అవర దిక్సతి కట్టినట్టి సాగరమను పుట్టంబుతుది
వ్రాఁత మొగడ యనఁగ ప్రభా 1 54.

మ చెఱుఁగు ల్వ్రాఁత పసిండి వ్రాఁత మిసిమిం
జిత్రాతి చిత్రంబులై ..వసు 5 94.

4 చిత్ర లేఖనము, చిత్తరువు వ్రాయుట.

ఉ. సీ, నెచ్చెలితోడు సుమ్ము సఖ నిక్కము
చెప్పను వ్రాఁత నేర్పుగా, కిచ్చెలువంబు గల్గు
ఘనుఁ డెక్కడనే నొకఁడుండెనేని ... ప్రభా.
1. 144

వ్రాఁతకాఁడు వి (వ్రాఁత + కాఁడు) వ్రాయువాఁడు

సీ. తళుకు బంగారు టెక్కుల వారువము జోడు
బ్రతుకుఁ బ్రొద్దుల లెక్క వ్రాఁతకాఁడు ..
దశా. 2. 62

పి...లిపి కారకుండొప్పు లేకరియన వ్రాఁతకాఁడ
నఁగను...అం భా 2 187.

వ్రాఁతచావడి వి. (వ్రాఁత+చావడి) వ్రాసెడిచోటు, గ్రంథకుటి. (శ ర.)

వ్రాఁతపని వి. (వ్రాఁత + పని) వస్త్రాదులయందు వ్రాసెడి చిత్రపుఁ బన్ని, నకిషిపని.

గీ. పికిలి పూఁబంతి దంతపుఁ బిడికడాలి, పోఁత
యొరవంక మొలవంక పొంకపఱచి, తమ్మిదో
దుమ్మి జోడు పాదనల హావు, వ్రాఁతపని
దుప్పటీ వలివాటు వైచి శుచల. 2 4

చ మినుకు కడాని వ్రాఁతపని మేలిరిగల్ పయిపై
నటింపఁగన్...దశా 7 28

వ చౌసీతి బంధపు వ్రాఁతపని ప్రతిమల చుట్టంచు
చందురుకావి దుప్పటి బంగరు చెఱఁగుల వలె
వాటులును. ప్రబంధ 78

వ్రాఁతబల్ల వి (వ్రాఁత+బల్ల.) వ్రాయసకాండ్రు కాగితము లుంచుకొని వ్రాసికొనెడి నాలుగు కాళ్ల బల్ల (వా శ. ర)

వ్రాఁతసాకిరి వి (వ్రాఁత + సాకిరి) పత్రములు వ్రాసికొను వానిచే తప్పింపఁ బడి పత్రము నందు సంతకము చేసిన సాక్షి (శ ర)

వ్రాజము సం వి. అ పుం గమనము, నడక

వ్రాతము సం వి అ పుం గుంపు, సమూహము, మొత్తము

వ. 1. శరీరశ్రమము, పాటుపడుట 2. దినకృత్యము, రోజు కూలి 3. తాత్కాలికోద్యోగము,

వ్రాతీనుఁడు సం విణ (అ ఆ అ) 1 రోజు కూలి వలన బ్రదుకువాఁడు, 2 సంఘజీవి, సంఘము వలన బ్రదుకువాఁడు 3 త్రిమ్మరుల గుంపునకు సంబంధించినవాఁడు (విల్యమ్సు)

వ్రాత్య సం వి ఆ స్త్రీ జాతి భ్రష్టుని కూఁతురు

వ్రాత్యస్తోమము సం వి అ పుం. విధి విహితములయిన సంస్కారముల నాచరింపక పోవుట చేతఁ బోయిన యధికారము మరల గలిగించు కొనుటకై చేయు యజ్ఞ విశేషము

వ్రాత్యుఁడు సం వి అ పుం 1 ఉపనయనాది సంస్కారములు లేని ద్విజుఁడు, జాతి భ్రష్టుఁడైన ద్విజుఁడు 2 నీచపురుషుఁడు. 3. శూద్రునకు క్షత్రియ స్త్రీయందు బుట్టిన పురుషుఁడు

http://teluguthesis.com/index.php

వ్రాయసము వి. (√వ్రాయు.) 1 వ్రాఁత (క ర) 2 ఉత్తరము, జాబు

ఆ కూర్మి నతని నెదురుకొని కౌఁగిలించి యే, కాంత మండపమున నధివసించి. యటఁగుశలంబు సేమ మరయుచుఁ దండ్రి, వ్రాయసముఁ జూచి తక్కినంది యందు. జై. భా. 8 82.

3. ఆజ్ఞాపత్రము.

మ. ఇభవేంద్రుండు విరూరి శాసన మహా విఖ్యాతి రామానుజ, ప్రభు వేదాద్రి లిఖంచు వ్రాయసము లౌరా పెద్ద సంగావనీ, విభుచిత్తంబు నెఱింగి గంటమురవల్ విద్యావధూ నూపుర, ప్రభవప్రౌఢ ఝుళం ఝుళాంకటి సౌభాగ్య బు దీపింపగన్. పాండు 1 81

వ్రాయసకాఁడు వి. (వ్రాయసము+కాఁడు,) లేకరి, వ్రాఁతకాఁడు.

సీ. లిపికారకుఁ డొప్పు లేకరి యన వ్రాఁతకాఁడ నఁగను వ్రాయసకాఁడనంగ...ఆం. భా 2. 187.

వ్రాయి వి (వ్రాయు. బ వ్రాలు) 1. అక్షరము, వర్ణము.

క. సుకుమారము శ్రుతి సుఖదము, నకలంకము నైన వర్ణమాద్యక్షర సృష్టికి రెండవ వ్రాయి సుమీ, సుకర ప్రాసంబనంగ సులభము కృతులన్. కావ్యా. 7. 74.

గీ సకల జగదింద్ర జాలంబు నెఱపు మాయి, యచ్చులకు నెల్ల మొదలియచ్చైన వ్రాయి, కొలుచు వారల పాలిఁటి తలఁపురాయి, రావణానుజ దాయి శ్రీరంగ శాయి వాల్మి 2 81

సీ ఆణిముత్తెముల సోయగము మించిన వ్రాలు వరుసతో నిరుగేల వ్రాయనేర్చె ... విక్ర 1. 50.

సీ. అల చుక్కలనియెడి వలరాజు గెలుపు వ్రాల్దెలియఁ బూసిన మషీ లేప మనఁగ...పారి 2 34

2. రేఖ, గీత.

ఉత్సాహ. చేతి వ్రాలు చూచి యిది యశేష రాజ్య విభవ భోగాతిశయము గలిగి యలరు ననియు ...కళా. 6. 198

వ్రాయించు స. క్రి (√వ్రాయు.) 1. లిఖింపఁజేయు. వ్రాయునట్లు చేయు

క. మించుతమిఁ గణజముల్ దెలిపించుచుఁ గైజీతములకు వేర్వేరన్ వ్రాయించుచు నెల కొలువునకుం బంచి యిడుచు మండుగుడు జాణము లెల్లన్. కువల 2. 5

2. చిత్రింపఁజేయు

గీ మగని మగువను వ్రాయించి మదిఁ దలంచు, నిషధ రాజును దన్నుఁగా నీరజాక్షి ... నైష 1. 74

క వనిత చతుర్జాతి వయో, వనజాతుల బంధ వైభవము భద్రుని దత్తుని గూచి మారుఁ బాంచాలుని వ్రాయించెన్ గృహంబు లోపలి గోడన్ కాళ. 4 16

వ్రాయు స క్రి 1 లిఖించు.

చ శతధృతి వ్రాసినట్టి లిపిజాల మనర్థము గాని యట్లుగా. నైష. 1 55

గీ వ్రాయ నేర్చిననాఁడె సద్వర్ణసమితి, వర్థ నర్థులు ప్రబల వ్రాయంగ నేర్చె .. విక్ర 1. 49

గీ సకల సీమంతినీ లోక సమితికాయి, భాగ్య వర్ణావళులు వ్రాసెఁ బద్మగర్భుఁ, డనఁగ ... ఆము 5 10

2. గీయు

శా. ఈ లాతంబున వ్రాయఁ బట్టణముతో నీ స్వాదు కల్ మెట్టఁగా, నేలోకంబున నేగ సులభంబు... విక్ర. 2 7.

3. చిత్రించు, (రంగుతో) బొమ్మవేయు.

గీ ఒరగి రతిదేవి పాలిండ్ల నొత్తగిలిన, యించు విలుకాని వ్రాసినారిడుపు నందు ... నైష 7. 150.

చ వనిత కుచద్వయంబు పయి వ్రాసిన కుంకుమ పత్రభంగముల్ ... పారి. 1 113.

http://teluguthesis.com/index.php

చ. అదిమొదలీ వధూటి విరులంటదు కస్తురి గీరు
బొట్టు పెట్టదు పువుఁదోట డాయదు పటంబులు
వ్రాయదు వీణచెంతఁ జేరదు సెనరైన
చిల్కను గరంబున దాలిచి ముద్దటంచుఁ దాఁ,
గదియదు కంజకాండ కరకార్ముక కర్మహతా
హతాంగియై కువల. 3 78.

4 రాయు, సంఘర్షణము చేయు

క నేల బదాంగుళి వ్రాయుచు, బాలామణి నిల్చెఁ
దలిమ పర్యంతమునన్ ... నైష 7 164

ఎ గీ ... నాగకన్యలతోడి కలహ,మునకుఁ గాల్
ద్రవ్వెదవా లేక బొటనవ్రేలఁ, బుడమి వ్రాసెద
విదియేల పువ్వుఁబోఁడి దశా 2 324

వ్రాయఁగా రానిది = బూతు.

గీ జపము పన్నంపు తెలుఁగును జరుపు వతనిఁ,
జేరి వేలొక వికచ రాజీవనేత్ర, మొగము
మొగమునఁ జేరిచి నగవులొలుక, వ్రాయఁ
గా రాని పలుకులు పలికెనపుడు చిత్రభా.
3 30.

వ్రాలు¹ వి 1. సంతకము

గీ వ్రాసి నాతండు తుదిఁ దన వ్రాలుపెట్ట, నమ్మఁ
గల పత్ర మిదియంద్రు నాగరికులు . విజ్ఞా.
3 109.

సీ. కలుగు విద్వజ్జనంబుల నెల్లఁబట్టి తెప్పించి
యత్యాగ్రహ భీమకర్ముఁడై, 'శివాత్పరతరం
నాస్తి' యటంచును వ్రాలు పెట్టించు ...పరమ
5 350

(1072) దా. శా 1102.

(1072) దా శా 1104.

2. అక్షరములు (వ్రాయి శబ్దమునకు బహువచన
రూపము)

ఆ. నీటి వ్రాలకరణి నేఁటికి దోడ్తోన, సృష్టి నష్ట
మయ్యెఁ గష్టమనుచు . . వరాహ. 11. 22.

గీ. వెలసె నుభయాన్వయ-ములు వృద్ధిఁబొంద
వ్రాలుఁ బ్రాలును గల మంత్రి ప్రోలమంత్రి .
భీమ 1 45.

3 రేఖలు.

క. అఱచేత వ్రాలు గను నత్తఱిఁ బడె నొక
యంపకట్టె .. ఆము. 6. 74

క. అఱచేతి వ్రాలుచూచిన, దొరయొందును లేని
దొడ్డ దొరఁ జేకొని .. నీలా. 1 87

వ్రాలు² అ క్రి 1. పక్షి మొదలగునవి క్రిందికిదిగు.

ఉ. . . పురవరోపవనంబులు సొచ్చి యిచ్చఁ బూ,
గుత్తుల వ్రాలి తేనియలు కుత్తుక బంటిగఁ
గ్రోలి లీలమై, నొత్తిలి మ్రోయుచింపు దళు
కొత్తుచు నుండు మదాళి దంపతుల్. విక్ర.
1. 94.

సీ ఘనసౌమ శృంగ శృంగాటకంబులఁ గాంచి
యమరులు హేమాద్రి యనుచు వ్రాల ...
మనుచ. 3. 11.

ద్వి పిండాన్న శేషముల్ పిదుకల మెసఁగి,
యొండొంట వ్రాలుచు నున్న ఘూకములు ..
ద్వి. హరిశ్చ ఉ 1642.

2 దుముకు, ఉఱుకు.

ఉ వాఁడును గంటిఁ బోకుమని వ్రాలె మహిన్
విటపాళి నుగ్గుగా .. ఆము 6. 21

3 పడు

ఉ. క్రంగన ఘంటపైఁ గోడపు వ్రాలుట యెన్నఁడో
నాఁటమండియున్, సంగరముం గరంబుగ మనం
బున భావనసేయనైరి . మహీపతుల్ నైష.
3. 25

సీ. ముడి విప్ప నడుగుఁ దమ్ములపైనె వ్రాలు
పెన్నెఱులు దేంట్లగుట సందియము గలదె ...
ఆము 2. 50

సీ పైమిన్ను వ్రాలినఁ బదరని ధైర్యంబుఁ గట
కటా కలఁచి చీకాకుచేసె .. చంద్రా 4 96.

http://teluguthesis.com/index.php

గీ ముసుగ కళావంతుఁ డొనరిచ్చిన సుభాషి, తము
లిఖించిన చీటి దోర్దండచండ, మండలాగ్రంపు
టొఱలోన మాటి యుండెఁ, గాన నద నేల
ప్రాలుటఁ గని యతండు. శుక 1 121.

4. కూలు.

ఉ. వాలిక దొడ్డ నారసము వజ్రము శైలముఁ
దాఁకు నాకృతిన్, ఫాలము మీఁదఁ దాఁకిన
నిభంబు వెసంబడి కొమ్ము లూఁతగా, ప్రాలుడు
వర్ధచంద్ర రుచిర ప్రదరంబునఁ ద్రుంచె బాణ
వి, ద్యాలసితుండు క్రీడి భగదత్తుని కంఠ మకుం
ఠితోద్ధతిన్ భార ద్రోణ. 1 358

చ ఘనశర వేదనల్ బలియఁగా వనకుంభిని ప్రాలి
యున్న య మ్ముని యుగళంబు దొట్రుపడ...
రాఘవ 1 27

ద్వి చావుతో సరిపోల్పఁజను మూర్ఛ నొంది,
భూవర పుత్రుఁడు భూమిపై ప్రాలె ... ద్వి.
హరిశ్చ. ఉ. 1820. పం.

5 ఒఱగు

ఉ. వెట్టవ యాపగాసుతుఁడు నేలకు ప్రాలెననఁగ
విన్నవా, కట్టఁడి వీనులేమి విను కాఱియ
కోర్వవు .. భార భీష్మ. 1 65

గీ...తల్లడిల్లి, వారలందఱుఁ దలఁటు ప్రాలవైన,
నింద్రజితుఁ డంత తండ్రితో నిట్టులనియె భా.
రా యు. 291.

గీ. పూల పాముపై ప్రాలి వాలుగంటి నీలా.
2 88

6 వంగు.

గీ వంగి ప్రాలిన కొమ్మలొత్తి పరమవృద్ధు... హర.
2 48.

ఉ ...సాంధ్యవారి భృ, త్కాందశముత్ దమోదశ
యుతంబులునై గొల పండి ప్రాలెఁ బూ, ర్ణేం
దుని పేరఁ బ్రాచి...పారి 2 41.

క ప్రాలిన యొప్పులు వెతఁగై, ప్రాలిన హృద
యాంబుజంబు వసుమతి మీఁదన్, ప్రాలిన
చూపులు. .సారంగ. 2 255.

7 పక్షపాతము వహించు

క కావునఁ గౌరవ పాండవు, లీ వసుధకునై
పినంగు నెగ్గె దైవ, మ్మేవంక ప్రాలె వారిక,
పోవుంగా కిది నరేంద్ర భోగులకు మింకన్
భా. భీష్మ 1 49.

సీ దేవల సప్తగోదావరి తీరైక వాసుండు మన
వంక ప్రాలెఁ జువ్వె. భీమ 3 215.

8. నమస్కరించు

సీ. అనఘ నేఁ దుర్గంబు గొనివచ్చు నంతఁ దాఁక
నగర రక్షకుఁడవై యధిపుఁ గాచి...

గీ యుండుమని మాద్రి పుత్రుల నుపచరించి,
ద్రౌపదికిఁ జెప్పి మఱియును దానవారి, యదు
గులకు ప్రాలి యద్దేవు ననుమతమున, నరిగె
ననుమోదమున యౌవనాశ్వ పురికి. జై భా

ఉ...నొవల్ తదంఘ్రులం, దుండరొదన్ మహా
గిరులు హోరనఁ బ్రస్తుతి ప్రాలి .. ఆము
6 47

9. క్రుంకు.

సీ, అతి దరిద్రాణ దేహద్యుతి ప్రాణమై ప్రాలేయ
కిరణ బింబంబు ప్రాలె ..నైష 8 5

గీ పూదెయనఁ గ్రుంకు కడలిలోఁ బ్రొద్దు ప్రాలె
. నీలా 2 3

ఉ కూళతనంబునం బ్రభులకుం దను మర్దన
మాచరించుచున్, ప్రాలుడు ప్రొద్దుతోడ గృహ
వాటికిఁ జేరునతండు నిత్యమున్ ... శుక.
2 563

10 అతిశయించు

క. ఆలోఁ గర్ణుని చేతం, దూలని చతురంగములను
దోఁగను ధరణీ, పాలమన మొనలఁ గావను
ప్రాలిన దర్పమున మెఱయు వడముడిఁ
దక్కన్ భార. కర్ణ 2 45.

ఉ తారకు డన్మహాసురుఁడు తామరసాసన దత్త
మైన దు, ర్వార వరానుభావమున ప్రాలి త్రిలో
కము నేలుచుండు...హర. 3. 3.

http://teluguthesis.com/index.php

క వాలి నిరాతంక మహాః, కేలిని వారింపఁగరుణ క్రేఁగంట నిడన్. వ్రాలిన వానిని మీఁడ, కేలిన వాఁ డనిచె నను మహీవరుఁడారా చంపూరా 6 17

11 విజృంభించు

ఉ. చిచ్చఱ కన్ను మూసికొని చేతిత్రిశూలము డాఁచి శీలమై, వచ్చిన రుద్రుచందమున వ్రాలుదు పీఁకలోన నోర్వఁగా, వచ్చె నిన్ను నెట్టి మగవారికి ..భార. భీష్మ 3 300.

సీ. పెనుగొండ కడ వ్రాలి పిక్కళ్ళు మొదలైన ప్రతిపక్షులను హతాహతముచేసి .. జై భా 1 45.

12 వ్యాపించు

సీ కడలి కరళ్ళు రాయిడిఁ గీడ్పడి తటాంత వనరాజిమై నంటి వ్రాలె నవఁగ . వసు 5. 33

క మేలిమి సంధ్యారాగము, వ్రాలిన చీఁకటియుఁ గలసి వరుణుని వంకన్, నీలముఁ గెంపును నతికిన, పోలికఁ జూపట్టె నభోమణి తలఁగన్. మొ. రా అయో 7

13 ప్రకాశించు

సీ వలుద చీఁకట్లలో వ్రాలు చుక్కలు పోలె వేణీభరమ్ములో విరులు వ్రేల. ఉ హరి 5 276

14. ప్రసరించు

సీ. పైపై మహాశ్చర్య పర్యుత్సుకంబులై తన మీఁద నృపుల నేత్రములు వ్రాల ... నైష 4. 134.

క... వసుమతి మీఁదన్, వ్రాలిన చూపులు సారంగ 2. 256

15, సంభవించు.

గీ రాజు లేని కతంబున రాష్ట్రములకు, నన్నిటికి బాధగా ధరిత్ర్యంతరమున, వ్రాలె నఱువది యేఁడులవగ్రహంబు...,కాశీ 6, 288

16 ప్రసిద్ధి కెక్కు

ఉ...బోరిలో వాడిమిఁ గొంతకాల మిల వ్రాలుట లావరి యాట...ఆము. 6 21

గీ. వ్యసన సప్తక మెప్పుడొప్పఁ దని యెఱిఁగి వాని వర్జించి ధరనెల్ల వ్రాలియేలి, సార్వభౌమత్వమందె సజ్జనవిభుండు ... కేయూర. 4. 273

17 తగ్గు, క్షీణించు

క పొంగుచు మూఁడు జగంబులు రంగెసఁగఁగ నేలుచుండి వ్రాలని బలరీ, విఁగెరెదు నీకిపుడా, బంగరు చిటిపాప చెలిమి పాటిలవలదే అ రా. అర. 62

18 మూర్ఛిల్లు

సీ. అరదంబుపై వ్రాలి యాలోన దెలిసి తన్నేసినాతనిఁ బడనేయువారు .. భార. విరా. 3 169

19. చచ్చు, మృతినొందు

సీ ఘనభేరికా ధ్వనుల్ విని గుండియలు వ్రేల వ్రాలు మల్కలకు గోరీలు సేసె వసు 1.48

సీ శత్రు జామాతృ సౌభ్రాత్రాదు లాజిలో వ్రాలుట కొఱలు విబ్భిల కతన .. రంగా 5 268

వ్రాలుచు (ల్చు) స. క్రి. (√వ్రాలు) వ్రాలఁజేయు, క్రిందికి దించు.

ఉ వాసవుఁ డొయ్య నొయ్య నల వ్రాలిచె ఱెప్పలు వేయుఁ గన్నులున్ ... నైష 7 48

గీ అనిన వినియును వ్రాల్చె పక్ష్మాంచలములు, బాల . నైష 5. 101

ఉ నృపాలు రొండొరుల్, ఱెప్పలు వ్రాల్చి కెంతయు మఱచి దనివారక చూడ నంతన, ఱెప్పల కుప్ప మెప్పగు శుభోదయ వైభవ లీల రంజిలన్ ఇందు 5 98

2 పడఁజేయు

ఉ పుత్ర, నిన్నువంప వ్రాల్చి నేనేర ననియొ నీ, విట్టు క్రిందు మీఁదు నెఱుఁగకునికి భాగ. పూ 10 377.

http://teluguthesis.com/index.php

సీ వాలాగ్రమున గిరుల్ వ్రాల్చె నీతనిధైర్య సంపద కీఁక నెవ్విపాటి యనుచు .. ఉ. రా. 1. 8.

3. కూలుచు.

సీ ... వడిఁగల తేజీలఁ బుడమి వ్రాల్చి ... ఉ. రా. 4 350.

4 వంగఁజేయు, వంచు. (మేరువును ధనువుఁగాఁ జేసి వంచినాఁడు)

సీ. బర్హిర్ముఖార్థమై పర్వతేశు నితండు దాల్చినాఁ డితండు వ్రాల్చినాఁడు . ఉ హ. 180

గీ వ్రాల్చె నెమ్మోము లజ్జాభరంబు పేర్చి . హర. 3 81.

5 తొలఁగఁ జేయు, తొలఁగించు.

మాలిని. .. నీ, యన్నకు మృత్యువు నన్ను నెఱుంగవె ప్రాణము లిప్పుడు వ్రాల్చెద నం,చున్నత శాత కృపాణముఁ ద్రిప్పుచు ... మార్క. 1 37.

క. నవలా కుచరేఖలకున్, నవలాకుచ రేఖ లీడు నకు శాకున్నే, యవనీ జనములు మఱి గౌ, రవ మెడలఁగ వీపుతోలు వ్రాల్పకయున్నన్. చంద్రా 2 124.

వ్రాలించు స. క్రి (√వ్రాలు) వ్రాలఁజేయు, వాలించు.

సీ పాలిండ్ల దమవెడ వ్రాలింపఁ జెన్నొందు నవదుఁ గౌఁ దీఁగె యల్లాడు చుండ . . భార. విరా. 4. 26

వ్రాసి వ్రాయక అనమా క్రి. సగము వ్రాయుచునే, వ్రాయుట పూర్తి కాకుండఁగనే

సీ. ... కులశైల తనయ చెక్కులయందు మకరికల్ వ్రాసి వ్రాయక వచ్చె వామదేవుఁ,డు . .దశా. 7. 10.

వ్రి

వ్రిక్కు వి కలుగు, విరియుట యందలి ధ్వని కనుకరణము,

ద్వి వ్రక్కలై మేనెల్ల వ్రిక్కన విరియ ... బస వు. 7 415 పం.

వ్రీ

వ్రీడ సం వి అ స్త్రీ 1 లజ్జ, సిగ్గు. 2 అడఁకువ, వినయము.

వ్రీడనము సం వి అ న 1 లజ్జ 2 అడఁకువ

వ్రీడము సం వి అ పుం వ్రీడ.

వ్రీడితము సం విశే (అ ఆ అ) సిగ్గుపడినది

వ్రీలు అ క్రి. బద్దలగు, భేదిల్లు

క ఒదవిన కినుకం గొదగొని, గదగొని వాల ధరుఁడు రథము కఁడ్లను వొగలుఁ, జదిపి పతాకయు సారథి, విదారణము చేసి మిన్ను వ్రీలఁగ నార్చెన్ ఉ హరి 4 246

చ చటుల కృపీట సంస్థిత రసాస్థలి వ్రీలకయుండ గార యి,చ్చుటకును బోలె ... మనుచ 6.108

మ కని యత్యుద్ధతి శంఖ మొత్తుటయు .. , విని యోగంబులు దప్పె భూత చయముల్ వ్రీలెన్ దిశా భాగముల్ హర. 7 157

ఉ మాళవ మాగధుల్ వలపు మార్గణ మొక్కటి పెక్కురూపులై, వ్రాలిన వాజి రాజి మహి వ్రాలె రథధ్వజ పాళి నుగ్గులై, వ్రేలె భట చ్ఛటాంగములు వ్రీలె మదావళ దంత కుంభముల్, గూలె . రా వి 7 10

2. నశించు చెడు.

శా ఆలో మాయ ఘటించి యా దితినుతుం డాభీల కాలానల, జ్వాలో దగ్ర విషంబు గ్రక్కుచు ఫణ వ్యాకీర్ణ రత్నప్రభల్, క్రాలన్ గ్రూర భుజంగమై యరుగు దేరంజూచి యమ్మాయ వే,వ్రీలం జేసె మునీంద్ర మూచిత మహా విద్యా ప్రభావంబునన్ రాజ. చ. 2, 80.

http://teluguthesis.com/index.php

క. వాలంపకాఁకునకు ధృతి, వ్రీలఁగ హాతాత యనుచు వెలువడు తన్మర్త్యాలాపమునకు వాజన, పాల కులోత్తంసు గుండె భగ్గునఁ గలఁగెన్ రాఘ 1 23

వ్రీలి(లు)పడు అ క్రి (√వ్రీలు) సత్వహీనమగు, దౌర్బల్యము నొందు

క అనల సుతుఁ డనల కణములు, పెనఁగొన నమరారి దూత వ్రీలి పడంగాఁ, గమఁగొని...కు. సం 10. 540

వ్రీల్చు(లుచు) స క్రి (√వ్రీలు) చీలుచు, బ్రద్దలు చేయు.

వ. .. మిమ్ము వాలుకలు గోయక సెలవులు వ్రీల్పక ప్రాణంబులు గొనక యెట్లు సైరింప వచ్చు ... నైష 7 88

వ్రీళ=వ్రీడ సం వి. అ స్త్రీ లజ్జ, సిగ్గు.

శా. .. బాలా రత్నము కేళికాకుతుక సామర్థ్య క్రియా దూరిత, వ్రీళా సూచక సానురాగ వికస ద్వీక్షారుచుల్ మీఱఁగా ... దశా. 3. 66

వ్రీహి సం వి. ఇ పుం 1 వరిధాన్యము (వడ్లు) 2 ధాన్యపు గింజ, వడ్లగింజ

వ్రీహికాంచనము సం వి అ. న ధాన్య విశేషము, ఒక విధమగు కాయధాన్యము, మసూరము

వ్రీహిరాజికము సం వి అ న. కంగువు, కొఱ ధాన్యము.

వ్రీహ్యాగారము సం. వి అ. న ధాన్యపుకొట్టు

వ్రే

వ్రే వి. గొల్లకులము, ఆ కులమునకుఁ జెందినవాఁడు

ద్వి వెరపునఁ బాలించు వ్రేఱేఁడు నతఁడ .. బస. పు 4 69. పం

గీ వీఁడెపో వ్రేల గీములఁ వెన్న లున్న, గములు గొల్లఁగ మెక్కిన గండిదొంగ ... నీలా. 3 52.

వ్రేఁకటము వి. వ్రేకటము, భారము.

ఉ. వెన్నలి వ్రేలఁగాఁ బిఱఁది వ్రేఁకట మొయ్యనఁ గ్రిందికిడ్వఁగాఁ, జన్నుల మీఁదఁ గ్రిక్కిఱిసి వంచెటి దండలు పొంత నిక్కఁగా, సన్నపుఁ గౌనుదీఁగ గడు సన్నముగా ముని వ్రేళ్ళ నిల్పి తాఁ, బొన్నలు గోసెఁ జేతులిమ బుప్పొడి యొప్పెడు కొమ్మ కొమ్మలన్ ద్వా. 3 184.

వ్రేఁకటి=వేఁకటి వి. (వ్రేఁగు+కట్టు) గర్భము, చూలు (సంధిని వర్ణలోప వర్ణాదేశములు)

ఉ. వ్రేఁకని బండివానికిని విప్రునికిం బతికిన్ విహారికిన్, వ్రేఁకని మోపువానికిని వృద్ధునకుం గడుఁ జిన్నబిడ్డకున్, వ్రేఁకటియాఁడు మానినికి వేఁదుఱు వానికి దప్పిగొంటుకుం, దేఁకువతోఁ దొలంగు నది తెల్లముగా నెదురేగుటెంచినన్ విజ్ఞా 2 16

ఉ. శాశ్వత కీర్తులన్ దిశలు పారణసేయఁ దలంచు సర్వభూ, మీశ్వర భామినీ జనము నెల్ల బనుల్ గొన నిచ్చగించు నీ, విశ్వము నేలుకోఁ దివురు వ్రేఁకటి కోరుకులందు నాది గ,ర్భేశ్వరుఁ గుక్షిలోన ధరియించిన యట్టి మహానుభావతన్ పి. శకుం. 4 57.

వ్రేఁకఁదనము వి. (వ్రేఁక+తనము వృత్తిని వర్ణవికారము) 1 గౌరవము, గొప్పతనము

క. కవి కొలువు సేసికొని మా,లిని వాఁ జనిసాధ్వి యిది మలీమసవృత్తం, బన పొంతఁ బోవ దెన్నఁడు, నను వ్రేఁకఁ దనంబు దోఁచునట్లు చరింతున్ భార విరా 1 106.

2. బరువు, భారము

ఉ. ఒక్క శరాసనంబు దగ నున్నది యెక్కుడు లావు చూడ్కికిన్, వెక్కసమైన రూపమును వ్రేఁకఁ దనంబును గల్గి చేవమై, నెక్కిడదివ్వ నెవ్వరికి నేగతి మానముగాక . భా రా బాల. 300.

సీ తారాచలము వేఁకఁదనమెంత వింశతి బాహుని చే నెత్తువడియె నట్టె . కు. సం. 8 248.

(ఇది 1 2 అర్థముల కుదాహరణము.)

http://teluguthesis.com/index.php

వ్రేఁక విశే 1 భారవంతము, బరువైనది. (కర్మధారయమునందు దీనికి నిగాగమము నిత్యముగా నగును)

వ. ... వ్రేఁగు లాఁగలేక మూఁగి వీఁగి వ్రేఁకలగు బ్రాఁకుల బ్రోకలకుఁ జేఁటలగు పెన్దోఁటలును భాగ 8 447

క. ...అతఁ, డాఁకగొనక యతని ధనువు, వ్రేఁకని భల్లమునఁ ద్రుంచి వెస దగ్గఱియన్ భా. ద్రోణ. 1 201.

ఉ. వేసవి పాటపాట నర వైంద్రుకతోఁ దిలతండు లాన్వయ, (శ్రీ) నటియింపఁ గై నడలి వ్రేఁకని చన్నులు పాలపంకలై, కౌనసి యార్చు వాలుఁ దెలి కన్నులఁ గల్కితనంబు వీడ్కొనన్, మానిని హస్త మూఁది యొకమంజుల భాషిణి వచ్చె వీథికిన్ కాశీ 7. 159, విజ్ఞా. 2. 16.

2. పెద్దది, అధికము

ఉ ఆఁక యొకింత లేక వివృతాస్యరటత్స్ఫుట వహ్నికీలముల్, దాఁక దిగంతముల్ గమియ దౌడలు దీటుచు వాఁడికిన్కఁ జే, రాఁకలి నీ జగత్త్రియము నాహుతిచేయఁ దలంచెనో యనన్, వీఁకఁ గడంగి కృత్య యొక వ్రేఁకని శూలముఁ గేలఁ దాల్చుచున్ నృసిం 4.133.

సీ వ్రేఁకని యలుక కలిపించి మంచము కోఁడు గౌఁగిలించుచోకమ్ము గాని వింత ... కువల 5. 85

చ. ... సర్వ భూజనములు సన్నుతింప విలసన్మతి బంధులు సంతసింప వ్రేఁకని వైభవంబు పెంపెసఁగఁ గట్టె సుతున్ యువరాజ పట్టమున్ పి శకుం 4. 156

సీ. కలదె యీ చందంబు చెలు లెవ్వరికి నృపోద్భవుల కానోపుదు రవయవములు, తీరునై వ్రేఁకని తేజంబుగడిఁదియై పొలుపారు దర్పంబుఁ బొల్చెఁ జూడ హరి పూ 9 5.

వ్రేఁకన వి (√వ్రేఁక) భారము

చ...దృష్టికిఁ గడు వ్రేఁకనై తనదు చెల్వలుఁ జుట్టలుఁ దాను సంతసంబు కలిమి నేచి మిన్నడిచి పుణ్య పరాన్ముఖుఁడై వెలింగెడున్ భార స్వ 1. 25.

సీ అత్యద్భుతంబు, నగు కృష్ణ దుష్కర వ్యాపార మాత్మకు వ్రేఁకనై వెలసిన విబుధనాథుఁ, డా త్రిదివమున హరి. పూ 7 190

గీ. నిడివి గాఁగ బ్రదుకు విడువంగ ముడువంగ, వ్రేఁకనైన కలిమి వృద్ధిఁ బొందు . కాశీ. 6. 199

వ్రేఁకము వి. భారము, బరువు

ఉ. కాకర పండు వంటి జిగి గల్గిన మేలి పసిండి ధాత్రికిన్, వ్రేఁకము ద్రవ్వి పోసినను వేయి యుగంబులు చెల్లు ధాన్యముల్, సోఁకకుఁ బుట్టెడమ్మినను పోనొక కల్పము పట్టుఁ జూడ్కి పే, రేఁకటి వీర వైశ్యపతు లిండ్లు గనుంగొన నొప్పు నప్పురిన్. రాజ చ 1. 50.

చ. చనుఁగవ వ్రేఁకమున్ జఘన చక్ర భరంబును మోవలేక...పారి 4 24

ఆ కోర్కి వ్రేఁకమునను గులశైలమును బోలె, నిశ్చలత నతండు నిలిచెఁ గాక, కృశతపంబు వలనఁ గృశుఁ డతం డొకమంద, పవను చేత నెగసి పాఱఁడెట్లు. కవిక 6 40

విశే 1. పెద్దది, గొప్పది

ఉ తాఁకినఁ జూచి వా డతనిఁ దాకసిలంగ రథంబు దోలి పీ, యాఁకకు నిల్వ దీ యరద మన్నఁ బిఱిదికిఁ బోవఁగా నొగల్, దాఁకెడు దేవదంతిఁ బడఁ దాఁకె దురంబునఁ దొల్లి నావుడున్, వ్రేఁకపు నారసంబుల హరించె నతండు శతాంగ వేగమున్ రామా 8 168.

గీ కౌను గడగడ వడఁక వ్రేఁకపుఁ బిఱుందు, భారమున నెన్నడలు తొట్రుపడఁ దటాక, మనని కన్యక వెలువడి యధిపుఁ గూడి, దరిని నిల్చిన సఖియ నందఱును జేరి. ఉ. రా. 6 114.

http://teluguthesis.com/index.php

చ...యే, వెరవున నిల్చి దీని వగు వ్రేఁకపు
గుబ్బల వ్రేఁగునన్ జదల్, దొరసిన యట్టి
నెన్నడుము తోరపు నల్వ కడంక మెచ్చితిన్
యయా. 4 46

2. అధికము (వ్రేఁగు యొక్క రూపాంతరము)

వ. రక్కసి యొడయని బెడిదంబున కోర్చియతని
వ్రేఁకంబులైన మూఁకల నేలం గూల్చి యంత
యయా 3 36

3. దుర్భరము, దుస్సహము

ఉ. కాఁక నెదిర్చి సంగర ముఖంబున హెచ్చిన
రాజ వంశమున్. గూఁకటి వేళ్ళతోఁ జెఱిచి
గోత్ర వధంబును జేసినట్టి యా, వ్రేఁకపుఁ
గీడుగాక బ్రజవేఁచఁ దలంచిన గోరు చుట్టుపై,
రోఁకటిపోటు చందముగ రోసి జనుల్ ననుఁ
ఱాచి తిట్టరే. జై భా. 1. 64.

ఉ. కానఁగ రాని దుఃఖములు గాంచఁగ నయ్యెడు
మత్త బంభరీ, గానము పూను నీ సురభికాల
మదేటికి వ్రేఁక మయ్యెనే.. గంధ 1. 97

వ్రేఁగడరు అ. క్రి. (వ్రేఁగు+అడరు.) భారపడు.

క. ఎఱకలు విచ్చుచుఁ దుండము, తెఱచుచు వ్రేఁగ
డరి సొగసి త్రెళ్ళి వివశుఁడై, యఱచిన
నోడకుమని హరి, నెఱి నక్కఁగఁ ద్రోచియెత్తె
నెనయంగఁ గృపన్ భార ఉద్యో. 3. 301

వ్రేఁగడుపు వి (వ్రేఁక+కడుపు.) స్థూలోదరము,
పెద్ద కడుపు

చ.. గౌరి ముందఱన్, గురువులు వాఱు వ్రేఁగ
డుపుఁ గుజ్జుఁడు మాకుఁ బ్రసన్నుఁ డయ్యెడిన్.
వీర. 1 5

వ్రేఁగు అ క్రి. 1. తపించు

చ చెదరక నామనంబు వృషశేఖర నీయెడ నిల్చి
మన్మథ, ప్రదర పరంపరా నిహతి పాల్పడి
వ్రేఁగెడు...మనుచ. 6. 94

సీ. తడవుల నుండియుఁ దపము సేయఁగఁ బూని
మణికంధరుఁడు పాట మాని యునికి, నుపవాస
ఖేదంబు నపనయింపఁగ లేక వ్రేఁగుచున్నవి
నాడు వీను లిపుడు కళా. 2, 53

గీ...దైవకృత్యంబులకును, విట్టువీఁగుట వ్రేఁగుట
వెఱ్ఱితనము దశా. 2 418

2. బాధపడు.

గీ విశ్వ మందిర యిందిర వివిధ గతుల, వారిచే
నిట్లు మదిఁ గ్రాఁగి వగల వ్రేఁగి, విరహ శిఖ
నావఁ దరమె యే కరణినైన, నీ కరుణ లేక
యంచుఁ గన్నీరు నించు. లక్ష్మివి 4. 105.

వి. భారము, బరువు.

ఉ. ఎందును నెవ్వరుం బడని యెంతయుఁ గష్టము
పాటు వచ్చినం, గొందలమంది పాండువిభు
కోడలు దవ్వుల నున్న నన్ను గోవిందుఁడ
కావుమంచుఁ బలవించుట యూఁగఁగ రాని
యప్పుఁ బోలెందలపోయ వ్రేఁగయి చలింపక
యున్నది యెప్పుడున్ మదిన్ భార.
ఉద్యో 3 129

క. రేలుం బగలును మొగమున, వ్రేఁలుచుఁ బతి
వాయకున్న వ్రేఁగుననో. అ,శ్వాలిక మొగ
మెత్తదు . కు. సం 6 650

విశే 1. భారము కలది, బరువైనది.

ఉ వేడుక వేల్పు దొయ్యలుల వ్రేఁగు చనుంగవ
మీఁద మన్మథ, క్రీడల వ్రాలి నిద్రల సుఖించి
ప్రభాతములందు.. హరి ఉ. 10 291.

2 దుస్సహము

సీ. చూపఱెల్లను దన రూపంబు చూడ్కికి వ్రేఁ
గైన నత్యంత విస్మయంబుఁ బొందుచుండ .
భార. విరా 1 211

వ్రేఁగుఁదనము వి (వ్రేఁగు + తనము.) బరువు,
భారము

http://teluguthesis.com/index.php

వ. ఒక్క యింటి మచ్చెకంటి పంచాశద్వర్ష దేశీయ పలిత పాఠంబైన వేణికాభరంబు గైవడ ముదుసలి చక్రవాకంబులతో నెక సక్కెంబాడు వీఁగు చన్నుల ప్రేఁగుదవంబునఁ దన తనూవల్లి జలదరింప. భీమ. 2. 110

ప్రేఁగుప(వ)డు అ. క్రి. (ప్రేఁగు+పడు) బరు వెక్కు. బరువు కలవగు.

గీ. ఒంతొరువుల లేఁజెమటలు నూసి ప్రేఁగు, వడిన చాడ్పున నవయవ భంగులందుఁ, దగిలి మఱపునఁ దడయు.. భార విరా. 5 195.

క. నీవ నిను నెఱుఁగకుండిన, నే వాఁకిఁ దెలుప వచ్చు నిట సకల శో,భావహ మగు నీ యుగ్రపు, భావమునకుఁ జాల ప్రేఁగు పడినవి జగముల్. హరి ఉ 8 153.

మ జగతీజంబుల శాఖలెక్కి మురళీ శబ్దామృత స్యందమున్, మిగులన్ వీనులఁ ద్రావి ప్రేఁగువడి నెమ్మిం గృష్ణు రూపంబు చి,త్తగమై యుండఁగ... భాగ. 10 పూ 790

ప్రేఁచు=వేఁచు స. క్రి (√ప్రేఁగు.) వేఁగఁజేయు. (శ ర)

ప్రేఁడు వి గొల్లవాఁడు (బ. ప్రేలు)

ఉ రేపటి పూఁట నెన్నికొని ప్రేఁడు పసింగొని పోయి మేపి తా, మాపటి పూఁట నెన్నిన క్రమంబున నీఁదగుఁ జచ్చెనేనియుం, గోపరిపాలకుండు చెవిఁ గొమ్ము నిజంబుగఁ జూపి శుద్ధుఁడౌఁ, జేవడి మ్రుచ్చుకొన్న యెడఁ జెచ్చెరఁ జెప్పకయున్నఁ దప్పగున్. విజ్ఞా. 2. 10

ఉ ప్రేని తమాఁజుఁ డొక్కరుఁడు వీర్య సమగ్రుఁడ పోలె వచ్చి నా, పూనిన పూన్కి యంతయును బొంకగు నట్లుగఁ జేసె నేను నా. సేనయు దాడివెట్టెద విశృంఖలతం బ్రతిపక్షువెంట మీ, రీ నెఱికిన్ సహాయపడు టిప్పిత మేవిఁ గడంగుఁడుక్కునన్. హరి. ఉ 3 99

గీ ఆకట యెచ్చోట నున్నవాఁ డతని తండ్రి, వేగ యెఱిఁగింపరే లావు వెంపు గలుగు, ప్రేలు విడిపింపఁ గలయట్టి విధము లెల్లఁ, జేయఁ దగవు రారే యని కూయుటయును, హరి. పూ 7.28

శా ఆలాపించుచు ప్రేలు ప్రేఁతలుఁ బ్రభూతాశ్చర్యులై రందఱున్... భాగ 10. 257.

ప్రేఁత వి. (√ప్రేయు) 1 దెబ్బ

క ఆ సూర్యభాముఁ డీక్రియ, ప్రేసిన యప్పరిఘ దనుజవిభుఁ డధిక బలో,ల్లాసనమునఁ బుచ్చుకొని పొడి, సేసె నసురు లార్వ నతని శిరమొక ప్రేఁతన్ నిర్వ 4 56.

2 ప్రేయుట

క కొండొక సేపునకుఁ దెలిసి, చండ గదా దండమున నసహ్య క్రోధో,ద్దండత బలు ప్రేయఁగ నా,తండా గద విఱుగఁ జేసెఁ దనగద ప్రేఁతన్ హరి. ఉ. 1. 129.

భోగినీ దండకము. తల్లి రాజుల్ బహు వ్యాజులే భోజులే చంచలచ్చిత్తులే మత్తులే ప్రేఁతకాయత్తులే నూతనాసక్తులే లోక సంయుక్తులే దోష సంసిక్తులే. .

ప్రేఁపు=వేఁపు వి. (√ప్రేఁగు) ప్రేఁపుడు, వేగఁజేయుట (శ ర)

ప్రేఁపుడు=వేఁపుడు (శ. ర)

ప్రేటు వి. (√ప్రేయు) 1 (కత్తి మొదలగు వానితో) కొట్టుట, ప్రేయుట.

గీ పోరి రేటును ప్రేటును బోటు నొక్క,యలవిఁ జెలఁగంగ నుభయ సైన్యముల వారు... భార భీష్మ. 3 225

గీ చలము శోభిల్ల నొండొరు నమయఁజేయ, వేగపడి పెల్లుహెంచుచో ప్రేటుఁ బోటు, సాటు నగపాటు నొండొరు బోటుపడక, దారుణంబుగఁ బోరి రవ్వీర వరులు. భా. రా ఆది, 2. 137,

http://teluguthesis.com/index.php

సీ. వ్రేటున కనువైన రీతిమైఁ దమవాగె సన్న
వెంబడిగ నశ్వములు మెలఁగ...కళా 8 68

2. దెబ్బ.

గీ. అలుక యంతంత కెక్కఁగ హలధరుండు,
విమతఁ బోరిగొందు విఁకొక్క వ్రేటువ్రేసి,
యని తలంచుచుఁ బెను గద హస్తతలము, నంద
మర్చి యుగ్రపు దృష్టి నతనిఁ జూడ హరి.
ఉ 2 62.

క డగ్గఱి యేసిన శౌండ్రుఁడు, వ్రగ్గక గదఁ
గొనుచు వ్రేటు పరగునఁ గొన్నన్, మొగ్గరము
లోన నిరువురు, యగ్గలికలు మెఱసె గదలు
నాకస మంటన్ ఉ. హరి 3 61

చ. అవ విని వ్రేటువడ్డ యురగాంగనయుం బలె
నేయి వోయ భగ్గన దరికొన్న భీషణహుతా
శన కీల యనంగ లేచి...పారి 1 82

క. నావుడు వరి భాళించెద, వీవుండుట యెఱిఁగి
కాదె యిది వ్రేటుగ నేఁ, గావించితిఁ బేరికిఁ
దగ, లావించుక గలిగెనేని లటపటలేలా ద్వా
7 29.

ఉ పోటుల వాతఁబోవు భట పుంగవులన్ మది
మెచ్చుచున్ వడిన్, వ్రేటులఁ గ్రిడసల్పి పృథివిం
బడు వీరులఁ ద్రొక్కికొంచు నెచ్చోటుల నైన
నగ్గలికఁ జొత్తురు నెత్తురు వఱ్ఱు సేయుచున్ .
భార విరా 3. 168.

వ్రేటుగొను స. క్రి (వ్రేటు+కొను.) కొట్టు.

క అమ్మెయిన వైనతేయుని, గ్రమ్మన నొక వ్రేటు
గొని తగం దిరుగు నెడన్, నెమ్మది నవ్వుచుఁ
బ్రభుఁ డొక, యమ్మునఁ దునుమాడె నతని
యాయుధ వరమున్. హరి. ఉ 4 164

గీ తప్పులేకుండ నేల నెత్తమ్మి మొగడ, విసరి
వక్షః ప్రదేశంబు వ్రేటుగొంటి... హరి 1 27.

వ్రేటులాడు అ. క్రి. (వ్రేటులు+ఆడు.) దెబ్బలాడు, పోరాడు.

సీ దళము దళంబుతోఁ దాఁకి యగ్గలిమై నీడఁ
బోవక వ్రేటులాడు నెడలు .. భార. విరా
3 164.

సీ. ఇరుదెఱంగుల దండు పెరసి యుక్కున వ్రేటు
లాడుచోఁ జెలరేఁగి యడవి ద్రిమ్మరులు ...
అచ్చ. రా యు. 250

వ్రేత వి గొల్లది, గోపిక

ఉ వెన్నలు దిన్న తప్పునకు వ్రేతల మెచ్చుగ
నాఁడు రోటితో, నిన్నటుగట్టి త్రోచిన యనీతి
దలంచియొ నేఁడు నన్ను నో, వెన్నుఁడ యిట్లు
పేసెదవు ... హరి పూ 7 37

క. రా తల్లి రమ్మ తండ్రీ, వ్రేతలు గోపకులు
రండు వినుఁడీ గర్త, తాత్మతలమున నుండుఁడు
గో, వ్రాతతుతో మీరు మీకు వలసిన యెడలన్.
భాగ 10 పూ 918.

మ. కినుకన్ వ్రేతలు వచ్చి కొల్లలిడియెన్
గృష్ణుండు పాల్వెన్నలం, చనినన్ ... దశా.
9 198

వ్రేఁత వి గోపిక, గొల్లది

ద్వి మెఱుపుల యెడనెడ మేఘముల్ బోలుచు,
తెఱఁగున శౌరి వ్రేతల యెడనెడను. దన
మూర్తి యలర నా తరళ లోచనలు ... అ.
మ. క. 2 107. పొ 12 పం.

భుజంగ ప్రయాతము వ్రేవ్రేతలన్ బిల్లనం
గ్రోవిఁ దేఁ జాలు ప్రోడా అచ్చ భా 3 55 పా.

వ్రేపల్లె(ల్లియ) వి. (వ్రే+పల్లె.) గొల్లపల్లె, ఘోషము.

మ యదువంశంబున లోక రక్షణపరుండై పుట్టి
వ్రేపల్లె నున్నద బాల్యంబు నటించి . భార.
ద్రో 1 97

శా. గోపాలాంగన లెంత జాలిపడిరో కోపించిరో
దూఱిరో, వ్రేపల్లెన్నిట ధర్మగేహములలో
విభ్రాంత చైతన్యలై ... భాగ. 10. పూ.
1482.

http://teluguthesis.com/index.php

మ. . కోపముతో యశోద యది యేరా కృష్ణ ప్రేపల్లెలో, నను పాల్వెన్నలు కొల్లపెట్టితని యన్నన్ ... దశ 9. 196.

ప్రేపాప వి. (ప్రే+పాప.) గొల్ల పిల్లఁడు.

దండకము. ఏఁపు దీపించు నీ ప్రోపు ప్రేపాపలం గ్రేఁపుల న్నైవ రీత్య బుగాఁ జూపి యా పద్మజుం డొక్కచో డాఁచినన్. పారి 3 58

ప్రేయించు స. క్రి (√ప్రేయు) 1 మూయించు, మూయునట్లు చేయు.

గీ. ... అమ్మొయి గురునకుఁ బరిభవంబు, సేసి యిమ్మొయి బలుకంగఁ జేయునదియుఁ, గలదె యీ రాజు సన్నిధిఁ గాన ప్రబలి, తింకఁ బలికిన నోరు ప్రేయింతుఁ జుమ్ము భా ద్రో. 5. 365.

2. మ్రోగించు

వ. ... నారాయణుండు వఱువాఁడు

మ. కడఁకం బన్నఁగ నావతిచ్చెఁ జతురంగబల్ రణ క్రీడకు, న్వెడలన్ డిండిమ దుందుభుల్గుళుల నన్ ప్రేయించి ... ఉ హరి 4 212

మ. అనినన్ భోజ మహీవిభుండు జయ కలాపం బొగ్ర ధారధర స్తనితాభీల పటుప్రయాణ ముఖ నిస్సాణంబు ప్రేయించినన్ . . జై భా 8. 56

ప్రేయు = వేయు స. క్రి 1 కొట్టు, ప్రహరించు

క. ఈ యిరువురుఁ బంచినపని, సేయుదు రచె ధర్మజునకు జేకుఱని తలఁ, వే యది యతనిం దొడరుట, వేయేటికి జముని శిరము ప్రేయుట గాదే. భార ఉద్యో 2 122.

చ. విఱిఁచియు నొగ్గిల్చియును ప్రేసియుఁ ద్రుంచె నతండు ప్రేల్మిడిన్ .. హరి ఉ. 10. 255.

సీ ... భూరి శిరము, పుటియలుగా రక్తపూరముల్ గ్రక్కఁగ వేమాఱు సేలతో ప్రేసి ప్రేసి ... శా. రా ము. 402.

సీ శిరములు మేనులఁ జేర్చి భావించి నిజాస్యముల్ ప్రేసికొంచఱచువారు ... భార స్త్రీ 2. 23

2 నఱకు, ఖండించు

క . వసియు డాసిన మృగముల నెగిచి భుజాసిన్, ప్రేసియుఁ జంపెను . భార. ఆది 4. 13.

ఉ వాఁలు నా సుధర్మ విభు వధ్యశిలా స్థితుఁజేసి ఘోర దుర్వార కుఠార ధార ననివారణ వేయఁగ నుత్సహించినన్ . విక్ర. 7 163

సీ కడి కండలుగ పీని కఱరబు ప్రేయుఁడు గర సావఁ బట్టిన ఖడ్గధారఁ ... కాశీ 3 152

3. చంపు.

శా శిలా నిర్ఘాత సమ్రాజంతు వన బల్మిం జేరు కొన్నట్టి శార్దూలం బొక్క జనస్థలగంబు నొకచో దుర్దాంతమై ప్రేసి తత్కీలాలంబది ముమ్మ్ర గ్రోలి యుదరో ద్దీవ్య ద్బుభుక్షానల, జ్వాలల్ తన్నలపంగఁ దల్చి శితమాంసం బొంది భక్షింపఁగన్. కేయూర. 3 114

4 మ్రోఁగించు.

ఉ దిగ్గన లేచి ప్రయాణ సంభ్రమ, శ్రీ వెలయంగ దుందుభులఁ ప్రేయుఁ డటన్న ను భృత్యు లబ్ధి సంరావ విడంబి భాంకృతులు రంజిలఁ జేసిరి దిక్తటంబులన్. ఇందు 1 188.

5 తట్టు, చఱచు

గీ అనుచు నా డొరు చెయి ప్రేసి యపహసింప, వారియుఁ గలకల నవ్వి . ఉ హరి 4 161

6 ఉంచు, పెట్టు.

మ. .. నిలోప్రవమింపై చెలంగ, గొడియం జేవిరి దమ్మి ప్రేయుటకునై యుంకించి జంకించినన్, పారి. 1 129

7 కట్టు.

చ చొరఁబడి కాంచ ప్రాఁతలును చుట్టియుఁ గత్తులు ప్రేసి నందిటం, జెరయఁగఁ బట్టి చెక్కు గఱపించి గిరేరపడ గీచి నిల్పి, కొంక్కెరయగఁ

http://teluguthesis.com/index.php

జూచి పందియపు టిక్కువ దిద్దుచుఁ జిక్కఁబేసి స్వ్రేఁ మరివో యటంచును ఖళిపెఁ బుంజాలు దన్నులాడఁగన్ హంస 3 216

8 పాఱవైచు

సీ మత్సరగ్రస్త పామరుల కీఁదలఁచిన విడువక నొక మూల వ్రేతు రనుచు ... ఘటికా 1 15

9 నాఁటు, పాఁతు

గీ కపుల పీఠంబు లానంద కాననమునఁ, జెట్టు వ్రేసిన చోట నక్షీణ పుణ్య ... కాశీ 7 9.

వ్రేఱేఁడు వి (వ్రే + ఱేఁడు) గొల్లల రాజు, శ్రీకృష్ణుఁడు

గీ. జడల గ్రొన్నెల మెడఁ బాప సరముఁ దొడలఁ, బొడలఁ దోల్మైన వెలిమిడి పూఁతమించఁ, బొడమె వ్రేఱేని ముందటఁ బొడవు చూపఁ, బొడవులందెల్లఁ బొడువైన బోటువేల్పు ఉ. హరి 2 171

వ్రేలఁజూపు స. క్రి. (వ్రేలన్ + చూపు, చూచిన వారందఱును నిందా గర్భముగా వీఁడిట్టివాఁడని వ్రేలితో నితరులకుఁ జూపు.

క అతఁడు కళింగోద్భవుఁడగు, కతమున నో వ్రేలఁ జూపఁ గనుగందక యోగ్యతమ స్వీకారమునకు, నితరుండై యుండె ముని కులేశ్వర వింటే. పాండు. 3. 17.

వ్రేలఁ జూపించుకొను = చూచిన వారందరు నితఁడిట్టివాఁడని చేతితో చూపునట్లు ప్రవర్తించు

సీ ఎన్నండు నెచ్చోట నెవ్వారిచే వ్రేలఁ జూపించుకొనక ప్రస్తుతికి నెక్కి ... కళా. 3 228.

వ్రేలఁబడు అ. క్రి (వ్రేలన్ + పడు. స్వార్థమున) వ్రేలాడు

ఉ. నాలుక బంతి వ్రేలఁబడి నంజువఁడోఁగి ... మనుచ. 5 50

సీ. కొర్ల వ్రేసిన గుచ్చుకొని వ్రేలఁబడు వారు నుప్పు రొంపులఁ గ్రుక్క నురియువారు ... కవిక. 5 113.

వ్రేలాడు అ. క్రి. (వ్రేలి + ఆడు.) వ్రేలఁబడు.

సీ. చిక్క వ్రేలాడు నడుములు చేతిగోల, కుంటునడకయు నడచూపు కూఁత వినికి, వచ్చుపడఁ బెద్ద బ్రాహ్మణుఁడై సురేంద్రు, డడిగె దగ్గఱ రవము నన్నమత. శేష 1. 126.

వ్రేలారుచు అ క్రి వ్రేళ్ళ నాడించు.

క పలిన వాని ధనంబులు, బాలురు బంధువులుఁ దారు బ్రదికిన దినముల్, వేలారిచి తిండ్రా తని, యోలముగని పిదప క్షితి నొదుగుదు రాజన్. భాగ. విరా. 4 217

వ్రేలిమి = వేలిమి వి హోమము

క నాలుగు దినాలు విప్రజనాలు విధానాలు భోజనాలును మేలిన్, వ్రేలిమి గలుగఁగ ముదముల, వ్రేలి మిగుల నవల నాగ వ్రేలి మొనరవన్. ముకుంద. 3. 236

వ్రేలిమిడి వి (√వ్రేలు) చిటిక, త్రుటి.

గీ... భావజాస్త్రాభి హతి మహాదేవుఁడొక్క, వ్రేలిమిడిఁ జెంపుసెడి కడు విరళి గొనియె కు సం. 5 5 4

సీ. హరిఁ దత్తుమే...

గీ ఎట్టివారికైన, నొరుల నొక వ్రేలిమిడిఁ దిరుల్ మరులుగొలిపి, దివియమే దేవి సీయట్టి దీము గలుగ. కు సం 6 674.

వ్రేలిమి గావించు స క్రి (వ్రేలిమి + కావించు) (అగ్నికి) ఆహుతి సేయు, కాల్చు

సీ విడిముడి పట్టులు వ్రేలిమి గావించి మల్లె సాలలు విట్టు మండఁజేసి... అచ్చ రా. సుం 177.

వ్రేలియాడు అ క్రి. (వ్రేలి + ఆడు.) వ్రేలు, వ్రేలాడు

ఉ... శాఖాతతి వ్రేలియాడెడు మహాఫలముల్ ... నైష 5. 79

వ్రేలు = వేలు అ. క్రి 1 వ్రేలాడు, లంబమానమగు.

ఆ విస్తృత కేశ భరము వ్రేలంగ ద్రౌపది సనియె భార సభా 2 301

గీ విపుల శాఖ నాయుధములు వ్రేలఁగట్టి ... భార. విరా. 1. 174

http://teluguthesis.com/index.php

క. రేలుం బగలును మొగమున, వ్రేలుచుఁ బతి
వాయకున్న వ్రేఁగుననో...కు సం. 5. 650

(మొగమున వ్రేలు = కనులకు కట్టినట్లుండు)

2 విడువక ఉండు.

ఉ. మాలని చేఁతనైన వినుమానివి దానములోలిఁ
గొందు దు,శ్శీలతచే దురన్నము భుజింతు నబ
ద్ధము లాడుచుందు నే, వేళల నేటి గట్టుకడ
వ్రేలుచుఁ జేతులు చాతుఁగానుకై, తాలిమి
రెండు మూడు విడుతల్ గుడుతుంబురిఁ జైత్య
కాన్నముల్. జాహ్నవి 4. 116

గీ. సోఁకు మూఁకల గొంగ మెచ్చు గనుదాకి,
బొట్టు మూసికతోఁ గూర్చి పొసఁగవలుత,
ద్రాడు గట్టక సొగసెల్లఁ దఱిమి యొడల,
వ్రేలు వలరాచ బలు బూచి పిడఁగలదె. నీలా
1. 103

3. మునుఁగు

వ...భీమ మండలంబు దర్శింపుదము, సప్త గోదా
వరంబున నాడుదము, వృద్ధ గంగాజలంబుల
వ్రేలుదము, తుల్యభాగాతోయంబుల మునుఁగు
దము.. భీమ 6. 106

(శ ర. పా 'జలంబులఁ దేలుదము' ముద్రి పా)

వి. బొ 1. అంగుళి

(బ. వ్రేళులు, వ్రేళ్ళు, వ్రేలులు, వ్రేళ్లులు)

గీ కుడుమ నెడ వాని పెనువ్రేలు కూటిలోన,
దునిసి పడియున్న వ్రేల్ పుచ్చి తోయజాక్షి...
భార. ఆది 7. 256

ఉ. డపిఎ జనించె వ్రేళుల పుటంబులు పొక్కఁ
దొడంగె. .భార. విరా 1 148.

గీ...వేణువుపై వ్రేళ్లు మార్చి మార్చి, మరులు
గొలిపితె.. అము. 5. 67

సీ. వ్రేళ్లులు గఱవంగ వెర వల్వరించిరో నోరఁ
జేతులు గ్రుక్కి నొల్లునాఁడ...నిర్వ 1 40.

సీ. మేనమే నాత్మజా మానినీ రత్నంబుఁ గేలి
కురంగంబు గేలి వ్రేల . భీమ. 1. 79.

గీ. వ్రేళ్ళ మహనీయ రత్న ముద్రికలు దాల్చి,
పచ్చల కడెంబులును సరపణులు బూని ...
కవిజ. 3 11.

2. అంగుళము, అంగుళ ప్రమాణము.

గీ. ఏసి గాండీవి కురుసేన నెగువ నతని, వారు
వెఱవక భీష్మునిఁ జేరి యొడల, వ్రేలెఁ డెడ
లేని యట్లుగ వివిధ భంగి, నిష్ఠురాస్త్ర శస్త్రము
లని నించి రధిప భార. భీష్మ. 3 411.

క. ఇనుమున నేఁబది పలములు, నెనిమిది వ్రేళ్ళా
యితముగ నేర్పడ గుండై, నునుపై యుండఁ
గఁ జేసిన, మనమున నిది ముద్దునకుఁ బ్రమాణం
బయ్యె విజ్ఞా 3 118

వ్రేళ్ళుకఱచు = తమ తప్పు నొప్పుకొనుటను
సూచించు

సీ సాహసంబులు మాని సంత్రాసములు బూని
పఱచు వారును వ్రేళ్ళు గఱచువారు ...
వరాహ 3. 47

వ్రేలు మడచి చెప్పు = లెక్కించి చెప్పు.

క...రాజ్యం బెవిధిఁ గ్రమ్మఱు నావెర, వీవెరవని
వ్రేలు మడిగి యేరపడఁ జెపుమా. అము 3 44.

వ్రేళ్ళ సందులను జాఱెడువారలు = సులభముగా
మోసపోవువారు, తెలివి తక్కువ వారు.

ఉ. ఏల బజాఱి అంతులివి యెవ్వరు మెత్తురు నోరి
లోపలన్, వ్రేలిడి నప్పుడున్ గఱవ నేరఁడు నీ
సుతుఁ డడ్డపాపగాఁ, డేఁలికాఁగి నీ వనక
యేరిక నదురె యాయెఁబొమ్ము చాల్చాలును
వ్రేళ్ళ సందులను జాఱెడు వారలు లే రిటెవ్వ
రున్ సారంగ 3 58

వ్రేలుకాడు అ క్రి. (వ్రేలుక + ఆడు) వ్రేలాడు.
(శ. ర)

వ్రేల్చు(లుచు) = వేలుచు స క్రి. 1. హోమము
చేయు

క. మనుజులలో నెవ్వఁడు దగ, దనవాఁడను
వాఁడు దుష్ట ధరణీశునకున్, దనకై వ్రేలిమి
వ్రేల్చెడు, జనుని తనువుగాల్చు వాయు సఖుఁడ
దయుండై ... భర్తృ 1. 47.

http://teluguthesis.com/index.php

మ. ... సముద్రగ జ్వాల మౌవహ్ని దు,ర్భరమై
వ్రేల్చెడి హోతనైన సృశియింపం గాల్చుఁ
గాదే ... మల్ల భూ 1 47

2. దహించు, కాలుచు

వ. కుసుమ శరు శరీర భసిత చూర్ణంబు శరీరం
బునం దాల్చి నా మేను విభావసు నందు
వ్రేల్చెద హర 3. 93.

3. వ్రేలఁజేయు

ఉ వెన్నెల రాకకై మొగము వ్రేల్చు చకోరము
భంగి జారుఁ డో, కన్నులఁ గల్గు నిద్ర కడ
కన్నులఁ గూర్పక యెప్పుడెప్పు డ,చ్చున్నను
డాయునం చెదురు చూచు .. వేం పంచ.
1 257.

వ్రేలుచెవి వి (వ్రేలు+చెవి.) చెవియొక్క వ్రేలాడు భాగము, తమ్మె.

శా. భామా యోజిత కుండలాభరణముల్ భామా
వలంబంబులై, భూమీ వల్లభ మాను వ్రేలు
చెవులం బోల్పారె ... నైష. 6. 54.

వ్రేలుడు విణ. (√వ్రేలు.) వ్రేలాడునది, లంబమానము.

సీ కరము వ్రేలుడులైన కర్ణపాశంబులఁ దోరంపు
బోఁగులు దొడిగినారు ... నైష. 7 63.

గీ. .. వ్రేలు డగు బొజ్జగల బూరగాలి వాని .
ఆము 6 19

వ్రేలుఁగొ(గ్గొ)మ్మ వి (వ్రేలు+కొమ్మ.) వ్రేలాడు కొమ్మ, లంబమాన శాఖ.

సీ. తన వ్రేలుఁ గొమ్మలు మునులకుఁ గల్పిత పర్ణ
శాలా కలాపములు గాఁగ కాశ. 3.198.

గీ. చింతవ్రేల్గొమ్మ వంచుక సిగనుగట్టి, విడిచి
యుటికితి నయగారు మిడిశ కూయ ... హంస.
3. 144.

వ్రేల్మి=వ్రేలిమి వి. 1 హోమము

సీ నాల్గు కన్నుల వేల్పునకు వ్రేల్మి లెస్సని చేసి
మేలేమియు జెందకున్న ... అచ్చ రా. బాల.
54.

2. యజ్ఞము, జన్నము

గీ అనుచు సనిచిన ప్రేముడి వాడ వచటు, గదలి
వదలని వేడ్కలఁ బొదలివార, లరిగిరిమ్ముల
కిమ్ముల నంతబంతి, తేర్ల దొర వ్రేల్మి
నెటిఁగడ తేర్చియున్న. అచ్చ. రా బాల. 73.

చ అన విని మేఘనాదుఁడను వట్టిదయేని మహాత్మ
వైరితో, నని యొనరింపఁగా వలసినప్పుడు
వ్రేల్మి యొనర్చి హోమవహ్నిని జనియించు
దివ్యరథ మెక్కినచో నమరత్వ మొందనిమ్మ..
ఉ రా 5. 17.

వ్రేలుమి(ల్మి)డి (వ్రేలు+మిడుకు) (వృత్తినివర్ణ లోపాదులు) చిటిక, త్రుటికాలము

గీ. కెరలి నెత్తురు గ్రాలుచుఁ గేళి సలిపి, వ్రేలు
మిడి నబ్బలము నెల్ల నేలఁ గలిపె ... మార్క
6. 106

ద్వి కడఁగి శ్వేతునకు కాలుని వ్రేలు, మిడిలోనఁ
జంపు చెన్నిందియవలలీల .. పండితా. వాద.
225.

చ. విజయుఁడు వారినెల్ల నొక వ్రేల్మిడిఁ
ద్రుంచియు భీష్మసాయక, వ్రజము నతించి
యున్ ... భార. విరా. 5. 174.

చ, ... ప, కొలఁదులఁ బోకకట్లు దలకొన్న
హుతాశనుఁ డంతలోనఁ బూ,విలుతునిఁ బుట్టు
ముట్టుకొని వ్రేల్మిడిలో నొనరించె నీఱుగన్.
హరి ఉ 6. 65

క వడి మృగరూపముఁ గైకొని, చెడిపాఱెడు
యజ్ఞపురుషు శిరముఁ దెగన్ వ్రే,ల్మిడిలోన నేసి
చంపెను, గడు వీరుఁడు వీరభద్ర గణనాథుఁ
డజా. శివ సా 313 , ఆం. భా. 3 30.

వ్రేల్మిబొట్టు వి (వ్రేల్మి+బొట్టు) అగ్నిహోత్ర భస్మముచే నొసట ధరియించు బొట్టు.

సీ. గీ. వ్రేలుసిక దూలు దర్భ పవిత్ర మొప్పఁ,
బట్టె వర్ధనము వ్రేల్మిబొట్టు దనర, నల్లనల్లన
బలియున్న యాగశాలఁ, జేర జనుదెంచెఁ గప
టపుఁ జిన్నివడుగు. పద్మ 7. 167

వ్రేవంకనామము వి (వ్రే+వంక+నామము.) గొల్లలు పెట్టుకొను వంకర నామము.

http://teluguthesis.com/index.php

ద్వి. తలిరుఁ బోణుల మానధనములఁ దివియు, నలినాస్త్రచోరు కన్నపుఁ గత్తి యనఁగ, యామినీపతిదాల్చునట్టి వ్రేవంక, నామమో యనఁ దోఁచె నలివారి యపుడు. అ. మ క. 3. 144 పొ. 8 పం

వ్రేవాడ వి (వ్రే+వాడ) గొల్లపల్లి.

ద్వి. వేయేల వ్రేవాడ వెన్న మ్రుచ్చిలఁగ ... బస పు. 6. 880 పం.

వ్రై

వ్రైహేయము సం విశే (అ. ఈ. అ) 1 వరిపంటకుఁ దగినది 2 వరిపైరు పెట్టినది, వరి చల్లిన క్షేత్రము

వి అ న వరిపొలము, వరి పండుటకుఁ దగిన పొలము.

http://teluguthesis.com/index.php

శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు

ఎనిమిదవ సంపుటము

SCANNED

పునర్ముద్రణ
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పక్షాన
ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి ప్రచురణ

SCANNED

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి
కళాభవన్, సైఫాబాద్, హైదరాబాదు - 500 004.

శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు

ఎనిమిదవ సంపుటము

పునర్ముద్రణ
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సహాయ
ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి ప్రచురణ

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి
కళాభవన్, సైఫాబాద్, హైదరాబాదు - 500 004,

Reprint of 1974
Copies - 5000
August 1982

Government of Andhra Pradesh

Price Rs. 15-00

Paper used for the Printing of this book was made available by the Govt. of India at concessional rate.

Published by
Andhra Pradesh Sahitya Akademi
on behalf of the Government of
Andhra Pradesh.

Printed at
Dakshina Bharata Press
Khairatabad, Hyderabad 500 004
Phone No 34417

తొలిపలుకు

శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు పునర్ముద్రణ చేయవలెనని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నిశ్చయించి యీ బాధ్యతను ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీకి అప్పగించినది. మొత్తము ఎనిమిది సంపుటాలలో నాల్గు సంపుటాల పునర్ముద్రణ కార్యము 23-1-1979 నాటికి పూర్తియైనది. మిగిలిన నాల్గు సంపుటాలను ఈనాడు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, ఆంధ్రమహాజనులకు అర్పిస్తున్నది.

శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు మొదటి నాలుగు సంపుటాలు స్వర్గీయులైన శ్రీ రావు కుమార వేంకటమహీపతి సూర్యారావు బహద్దరుగారి అండదండలతో, సంపూర్ణ ఆర్థిక సహకారముతో, స్వర్గీయ జయంతి రామయ్య పంతులుగారి పర్యవేక్షణలో సిద్ధమై 1949వ సంవత్సరములో కాకినాడ ఆంధ్ర సాహిత్య పరిషత్తు పక్షాన ప్రకటితమైనవి. తర్వాత 5, 6, 7 సంపుటాలు 1957 సంవత్సరములో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహాయముతో ముద్రితమైనవి. ఏడవ సంపుటము అనుబంధము (ఎనిమిదవ సంపుటము) మాత్రము ముద్రణ కాకుండగా, 1965వ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ 5000/- ఆర్థిక సహాయము గావించి దీని ముద్రణకు తోడ్పడినది. ఈ ఎనిమిదవ సంపుటము 1974 సంవత్సరము హైదరాబాదు నగరములో, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వేదికపైన ఆవిష్కృతమైనది. ఆ సందర్భములో అకాడమీ అధ్యక్షులు డా. బెజవాడ గోపాలరెడ్డిగారు, శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు అన్నిసంపుటాలు మరొక పర్యాయము నిర్దుష్టంగా ప్రకటించవలసి యున్నదని భావించి ఆ పని నిర్వహించవలసినదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమును కోరినారు. అప్పటి ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావుగారు ఈ కోరికను అంగీకరించి అందుకు కావలసిన ఏర్పాట్లు చేయగలనని వాగ్దానము చేసినారు.

ముఖ్యమంత్రిగారి వాగ్దానాన్ని అనుసరించి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఈ విషయాన్ని పరిశీలించవలెనని, ప్రభుత్వ పురావస్తుశాఖ డైరెక్టర్ డా. రమేశన్ గారి అధ్యక్షతన, డా. బి. రామరాజు, ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగు శాఖాధ్యక్షులు, శ్రీ దేవులపల్లి రామానుజరావు అప్పుడు కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, శ్రీ ఎన్. వెంకట స్వామి,అప్పుడు డైరెక్టర్, తెలుగు అకాడమీ, డా.పి.యస్.ఆర్.అప్పారావు, అప్పుడు ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ, గార్లతో కూడిన ఒక సంఘాన్ని నియమించింది. ఈ సంఘము సమావేశమై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పక్షాన శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు అచ్చుకావలెనని, అచ్చు పర్యవేక్షణ ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీకి అప్పగించవలెనని తొలిముద్రణలోని అచ్చుతప్పులను సవరించవలెననీ, ఇందుకు కావలసిన పూర్తి డబ్బును ప్రభుత్వము యీయవలెనని సిఫారసు చేయగా, ఈ సిఫారసును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అంగీకరించింది. తత్ఫలితంగా ఈ సంపుటాల పునర్ముద్రణ కార్యక్రమము ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ చేపట్టినది. ఈ నిఘంటువులలోని అనుబంధాలను గ్రంథభాగములో చేర్చవలెనని కూడ పై సంఘము నిర్ణయించినది. ఈ నిర్ణయానుసారము ఆయాసంపుటాలలోని అచ్చుతప్పులను సవరించి అనుబంధభాగాన్ని గ్రంథములో చేర్చే బాధ్యత మొదటి నాలుగుసంపుటాల మట్టుకు శ్రీయుతులు ఎన్. సి.

యస్. పార్థసారథి ఏ. వి. శ్రీనివాసా చార్యులు, చీమకుర్తి శేషగిరిరావు, ఎన్. ఎస్. సుందరేశ్వర రావు గార్లకు అప్పగించనైనది. మిగిలిన నాలుగు సంపుటాలు అనగా, 5, 6, 7, 8 సంపుటాలను సవరించే బాధ్యత డా. నిడదవోలు వెంకటరావుగారు, అకాదమీ కోరికపైన నిర్వహించినారు. వీరందరికీ అకాడమీ పక్షాన కృతజ్ఞతలు.

ఈ సంపుటము అచ్చుపని దక్షిణ భారత ప్రెస్, హైదరాబాదు వారికి అప్పగించి ముద్రణ పర్యవేక్షకులుగా శ్రీ చీమకుర్తి శేషగిరిరావు, శ్రీ సి. వి. శేషాచార్యులగార్లను నియమించడమైనది. వీరందరికీ అకాదమి పక్షాన కృతజ్ఞతలు.

ఈ బాధ్యతను ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీకి అప్పగించి కావలసిన డబ్బును పూర్తిగా మంజూరు చేసి, అకాడమీకి అందజేసి సాహిత్య అకాడమీ పట్ల విశ్వాసము ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమునకు అకాడమీపక్షాన ధన్యవాదాలు.

ఇరివెంటి కృష్ణమూర్తి

హైదరాబాదు, కార్యదర్శి

7-8-1982 ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ.

మనవి

నేటికి తెలుగుభాషకు సర్వతోముఖ సంపూర్ణ పదజాలకోశము అనదగిన శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు చరమసంపుటానుబంధ ప్రకటన భాగ్యమునకు త్రిలింగదేశము నోచినది.

దీనికి కూర్పులు చేర్పు లుండబోవని కాదు - ఉన్నంతలో దీనికి సాదృశ్య మదృశ్యమని.

దీని నిర్మాణము తలపెట్టిన మహామనీషి పీఠికాపుర ప్రభువు శ్రీ రావుకుమార వేంకట మహీపతి సూర్యారావు బహద్దరువారు. వారి మహోన్నత ఆశయమునకు భాషాభివృద్ధికి ఈ నిఘంటువు ప్రతీక.

పిఠాపురము మహారాజా శ్రీ రావు కుమార వేంకట మహీపతి సూర్యారావు బహద్దూరు K. C. I. D. Litt. వారి ఔదార్యముతో 1930లో ప్రారంభించిన ఈ నిఘంటువు 1949 లో సంస్థానములు ప్రజాధనము లగునాటికి, తెలుగునాట సాహితీధురీణులైన పండిత ప్రకాండులచే వ్రాతప్రతిగా వెలయించిన భాగ్యము ఆంధ్రులకు దక్కినది.

ఎందరో పండితవరేణ్యుల ధీశక్తిచే ఈ నిఘంటువు సర్వసమగ్రతతో వెలసినది. శ్రీ జయంతి రామయ్య పంతులుగారి అధ్వర్యములో, 1949లో, నాల్గు సంపుటములను ప్రకటించి నిఘంటువు కార్యాలయము కారణాంతరములచే ఎత్తివేయబడినది. ఆ పరిస్థితులలో డా॥ గిడుగు వేంకట సీతాపతిగారు 1957లో రాజావారి యనుజ్ఞాపత్రము పొంది, రాష్ట్ర ప్రభుత్వమునుండి 5000 రు॥లను, కేంద్ర ప్రభుత్వమునుండి 8000 రు॥లను, సాహాయ్యముగా పొంది మద్రాసులో 5, 6, 7 సంపుటములలో ఎక్కువభాగము పూర్తిచేసిరి. ఈ సంపుటములను మిగిలినవ్రాతప్రతులను ఆం॥ సా॥ పరిషత్తు కార్యదర్శియైన శ్రీ దంటు భాస్కరరావుగారు కవిసార్వభౌమ శ్రీ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారి ఆదేశముపై శ్రీ సీతాపతిగారికి తమ స్వంత ధనము ఖర్చులుగా 5000/ రు॥లు యిచ్చి కాకినాడ పరిషత్తు కార్యాలయమునకు తరలించిరి. 1958 జూన్ 12వ తేదీని ఆం॥ సా॥ పరిషద్వార్షిక మహాసభలలో డా॥ సర్వేపల్లి రాధాకృష్ణ పండితవరేణ్యులు యావిష్కరణ గావించిరి.

నాటినుండి 7వ సం॥పు అనుబంధ వ్రాతభాగము ముద్రణ నొందవలసి సంస్కరింపవలసి వచ్చినది. శ్రీ దంటు భాస్కరరావుగారి కోరికపై డా॥ దివాకర్ల వేంకటావధానిగారు, శ్రీ శశాంక (శ్రీ వోలేటి సుబ్బారావు), డా॥ పాటిబండ మాధవశర్మగారు, శ్రీ శిరోమణి కప్పగంతుల లక్ష్మణశాస్త్రి, శ్రీ డా॥ జి. వి. సుబ్రహ్మణ్యం, డా॥ కేతవరపు రామకోటి శాస్త్రిగార్ల సహాయముతో వ్రాతపతిని తయారుచేసి కాకినాడ పంపిరి.

ఏడవ సం॥పు అనుబంధము మనకు ఆంధ్ర సాహిత్య అకాడమీ, హైదరాబాదు వారు 5000రు॥లు సహాయము చేసిరి. అట్టి సహాయమునకు దోహదమొనరించిన డా॥ బెజవాడ గోపాలరెడ్డిగారికి మా కృతజ్ఞతాభివందనములు. ఆ ధనముతోడను శ్రీ దంటు భాస్కరరావుగారు రమారమి 5000 రు॥ల తోను 62 ఫారముల వఱకు ముద్రణ సాగినది. విశాఖపట్టణము సేల్సుటాక్సు డిప్యూటీ కమీషనరు శ్రీ పి. సీతాపతిరావు I. A. S.

గారి ప్రోత్సాహముతో కాకినాడ సేవ్వూహకు ఆశ్రమస్థులైన శ్రీ మునవాళ్ళ స్వామిగారు రమారమి 2 వేల రూపాయల వ్యయముతో సప్తమ సంపుటము సంపూర్ణముగా ముద్రింపించిరి. దానితో 1930లో మొదలుపెట్టిన శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటు ముద్రణము 1972లో పూర్తియై సంపూర్ణప్రతి 7 సంపుటములు ఆంధ్రుల కందిచ్చు భాగ్యము చేకూర్చిన ఆం॥ సా॥ పరిషత్తు ధన్యతమము.

ఏడవ సం॥పు అనుబంధ శుద్ధప్రతిని తయారుచేయుటకు సహకరించిన కాకినాడ పండిత ప్రకాండులగు శ్రీ ఆకెళ్ళ శేషాద్రి, శ్రీ దువ్వూరి సూర్యనారాయణ శాస్త్రి, శ్రీ సామవేదము శ్రీరామమూర్తి శాస్త్రి గార్లకు మే మెంతయో ఋణపడి యున్నాము. ముఖ్యముగా నాటి పత్రికా సంపాదకులగు శ్రీ కాకరపర్తి కృష్ణ శాస్త్రిగారికి కూడ మేము ఋణపడి యున్నాము.

శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు నిర్మాణము కావించిన పండితపర్యులు శ్రీ కాశీభట్ట సుబ్బయ్య శాస్త్రి, శ్రీ ఏర్కా సర్వేశ్వర శాస్త్రి, శ్రీ ప్రయాగ వెంకటరమణ శాస్త్రి, శ్రీ ఆకుండి వెంకట శాస్త్రి, శ్రీ బులుసు వెంకటేశ్వర్లు, శ్రీ చిలుకూరి పాపయ్య శాస్త్రి, శ్రీ దువ్వూరి సూర్యనారాయణ శాస్త్రి, శ్రీ చిలుకూరి వీరభద్ర శాస్త్రి, శ్రీ చెయుకుపల్లి అప్పారాయ శాస్త్రి, శ్రీ సామవేదం శ్రీరామమూర్తి శాస్త్రి, శ్రీ పన్నాల వెంకటాద్రి భట్టశర్మ, శ్రీ ఇంద్రకంటి సూర్యనారాయణ శాస్త్రిగార్లకు, ఇంకనూ సహకరించిన పండిత ప్రకాండులకు మా కృతజ్ఞతాభివందనములు.

నేటికి పిఠాపురము మహరాజా శ్రీ రావు వెంకటమహీపతి సూర్యారావు బహద్దరువారి కోరిక నెరవేర్చి ఆంధ్రులకు ఆంధ్రభాషకు ఒక అమూల్య అలంకారము అందజేసిన ఈ నిఘంటువునకు సహకరించిన ప్రతి యొక్కరికి మా నమోవాకములు.

ఇట్లు

ఆంధ్ర సాహిత్య పరిషత్తు (రిజిష్టర్డ్)

కాకినాడ.

మహారాజా రావు వేంకట కుమార మహీపతి
సూర్యారావు బహద్దరు C. B. E. గారు

సంకేతములు	వివరణము
అ.	ఆకారాంతము-ఇట్లే,- అ, ఇ, ఈ, చ్,జ్. మొదలగునవి తత్తదంతములుగా గ్రహించునది,
అ. ఆ: ఈ. అ.	పుంలింగవిశేషణమయినపుడు అకారాంతము. స్త్రీలింగవిశేషణ మయినపుడు ఆకారాంతము లేక ఈకారాంతము. నపుంసకలింగ విశేషణమయినపుడు అకారాంతము. స్త్రీలింగములలో విశేషము ఉన్నప్పుడు అవి సూచింపఁబడినవి. చివర యచ్చులను బట్టి యవి తత్తదంతములుగా గ్రహించునది. ఉదా;— 1) **అంకకుఁడు విణ.** (అ. కికా. అ.) ఇట స్త్రీలింగరూపము ఆకారాంతమగు "అంకికా. (2) అంతర్ధాత, విణ (ఋ త్రీ ఋ.) ఇట స్త్రీలింగరూపము ఈకారాంతమగు 'అంతర్ధాత్రీ. (3) అంకి.విణ. (న్.నీ న్.) ఇట స్త్రీలింగరూపము ఈకారాంతమగు 'అంకినీ'. (4) అపటువు విణ. (ఉ ఉ. ట్వీ ఉ.) ఇట ఉకారాంతమగు 'అపటువు'ను ఈకారాంతమగు 'అపట్వీ'యును స్త్రీలింగ రూపములు. (5) అనామము. విణ (న్. న్ మ్నీ. ఆ. న్.). ఇట నకారాంతమగు 'అనామ'యును ఈకారాంతమగు 'అనామ్నీ' యును ఆకారాంతమగు 'అనామా'యును స్త్రీలింగరూపములుగా నెఱుంగునది.
అ. క్రి.	అకర్మకక్రియ.
అనౌ.	అనౌపవిభక్తికము.
అప.	అపదము, (ఆగమము మొదలగునవి.)
అలం.	అలంకారశాస్త్రము.
అవ్య.	అవ్యయము.
ఆమ్రే.	ఆమ్రేడితము.
ఉదా.	ఉదాహరణము.
ఉప.	ఉపపదము, (చూ. అసి-తెలుఁగు)
ఉభ.	ఉభయము (సంస్కృతమును తెనుఁగును.)
ఏ	ఏకవచనాంతము.
ఔ.	ఔపవిభక్తికము.
క.	కన్నడము.
కరాలపా.	కరాలపాటి రంగయ్యగారి భారతపాఠము.
కు.	కుయిభాష.
క్రి.	క్రియ.
క్రి. విణ.	క్రియావిశేషణము.
క్షేత్రగ.	క్షేత్రగణితము.
గణిత.	గణితశాస్త్రము.
చూ.	చూడుఁడు.
ఛంద.	ఛందశ్శాస్త్రము.
జ.	జన్యము

సంకేతములు.	వివరములు
జ్యోతి.	జ్యోతిశ్శాస్త్రము.
త	తమిళము.
తంత్ర.	తంత్రశాస్త్రము
తర్క.	తర్కశాస్త్రము.
తు	తులుభాష,
ద్రు.	ద్రుతాంతము.
ద్వి.	ద్వివచనాంతము. (తెనుఁగున బహువచనాంతములో అంతర్భూతము.)
ధర్మ.	ధర్మశాస్త్రము.
న	నపుంసకలింగము.
నాటక	నాటక పరిభాష.
నాట్య.	నాట్యశాస్త్రము.
పా.	పాళీభాష.
పీఠి.	పీఠిక.
పుం	పుంలింగము.
పుం న.	పుంనపుంసకలింగము.
పుం . స్త్రీ	పుంస్త్రీలింగము.
ప్ర.	ప్రత్యయము.
ప్రా.	ప్రాకృతము.
బ.	బహువచనాంతకము.
బీజగ.	బీజగణితము.
భా. ల. వ్యా.	భారతము లక్ష్మీపతిశాస్త్రిగారి ఆంధ్రభారత వ్యాఖ్య,
మంత్ర.	మంత్రశాస్త్రము.
మ.	మలయాళము.
మహా.	మహారాష్ట్రము.
మి	మిశ్రము-సంస్కృతపదము సంస్కృతేతరపదముతోఁ గాని తెలుఁగుకృత్ప్రత్యయముతోఁ గాని తెలుగుతద్ధిత ప్రత్యయముతోఁ గాని కలిసిన పదము.
మొ	మొదలైనవి.
యోగ,	యోగశాస్త్రము.
రూ.	రూపాంతరము.
వా.	వాడుక.
వి.	విశేష్యము.
వి.ణ	విశేషణము.
వీరేశ పా.	కందుకూరి వీరేశలింగముగారి పాఠము.
వేదము. పా.	వేదము వేంకటరాయశాస్త్రిగారి పాఠము.
వేదాంత.	వేదాంతశాస్త్రము.

సంకేతములు	వివరములు
వైద్య	వైద్యశాస్త్రము.
వ్యతి.	వ్యతిరేకార్థకపదము.
వ్యవ	వ్యవహారము
వ్యాక.	వ్యాకరణశాస్త్రము.
శత్ర.	శత్రంతము (దీనికి తెనుఁగున వ్యస్త ప్రయోగము లేదు)
శ. సం.	శకసంవత్సరములు
శ్లో.	శ్లోకము.
స	సర్వనామము,
సం	సంస్కృతము
సంగీ	సంగీతశాస్త్రము.
స. క్రి.	సకర్మకక్రియ.
సా.	సామెత
స్త్రీ.	స్త్రీలింగము.
హిం.	హిందూస్థానీభాష.
√	(మూలచిహ్నము.) ఇది జనకపదములకు ముందుపయోగింపఁబడును.
=	(సామ్యచిహ్నము.) ఇదిరూపమందుఁ గాని యర్థమునందుగాని సామ్యము గలపదముల నడుమ నుపయోగింపబడును.
వృ. వి	చెట్టు లత మొదలగువానిగుర్తు.
	ఇది విభిన్నార్థమును దెలుపును.
	సమానార్థమును దెలుపును.

(తక్కినవి స్పష్టము.)

సంఖ్య	గ్రంథసంకేతములు	గ్రంథనామములు	గ్రంథములయందలి ఆశ్వాసముల సంఖ్య	గ్రంథకర్తల నామములు
1	అచలా	అచలాత్మజాపరిణయము.	ఆ 3.	వేంకటాచార్య కవి
2	అచ్చ భా	అచ్చ తెలుఁగుభారవి.	ఆ. 5.	శ్రీరామకవి
3	అచ్చ. రా.	అచ్చతెనుఁగురామాయణము.		కూచిమంచి తిమ్మకవి
		బాల బాలకాండము.		
		అయో అయోధ్యాకాండము.		
		అర. అరణ్యకాండము	కాం. 6.	
		కిష్కిం కిష్కింధాకాండము,		
		సుం. సుందరకాండము.		
		యు. యుద్ధకాండము.		
	అధ్యా.	అధ్యాత్మరామాయణము.		కోటమరాజు నాగయామాత్యుఁడు
		(బాలకాండాదులు ఆఱును ఉత్తరకాండమును, కలసి ఏడు కాండములు.)	కాం. 7.	
		ఉ. ఉత్తరకాండము.		
5	అని.	అనిరుద్ధచరిత్రము.	ఆ. 5.	కనుపర్తి అబ్బయామాత్యుడు
6	అప్ప	అప్పకవీయము. (లక్షణగ్రంథము	ఆ. 5.	కాకునూరి అప్పకవి
7	అ మ క.	అష్టమహిషీకల్యాణము. (ద్విపద)		తిరువేంగళనాథుఁడు
8	అహ,	అహల్యాసంక్రందనము	ఆ. 3.	సముఖము వేంకకృష్ణప్ప నాయకుఁడు
9	ఆం. చం	ఆంధ్రచంద్రాలోకము.	కాం, 3.	అడిదము సూరకవి
10	ఆం, భా.	ఆంధ్రభాషార్ణవము (నిఘంటువు)		నుదురుపాటి వేంకటనార్యుఁడు
11	ఆం. శే.	ఆంధ్రనామశేషము (నిఘంటువు.		అడిదము సూరకవి
12	ఆం. సం	ఆంధ్రనామసంగ్రహము (నిఘంటువు.)		పైఁడిపాటి లక్ష్మణకవి
		దేవ, దేవవర్గ		
		మాన. మానవవర్గ.		
		స్థా స్థావరవర్గ	వర్గులు 5.	
		తి. తిర్యగ్వర్గ		
		నా. నానార్థవర్గ		
13	ఆం. పద	ఆంధ్రపదాకరము.		
14	ఆము.	ఆముక్తమాల్యద.	ఆ. 5.	శ్రీకృష్ణ దేవరాయలు
15	ఇందు.	ఇందుమతీపరిణయము.	ఆ. 6.	కుమార ధూర్జటి
16	ఇందు.రా	ఇందుమతీపరిణయము.	ఆ. 4.	తెనాలి రామభద్రకవి

సంఖ్య	గ్రంథసంకేతములు	గ్రంథనామములు	గ్రంథములయందలి ఆశ్వాసాదుల సంఖ్య	గ్రంథకర్తలనామములు
17	ఉ. రా.	ఉత్తరరామాయణము	ఆ. 8.	కంకంటి పాపరాజు
18	ఉ. హరి	ఉత్తరహరివంశము.	ఆ. 6.	నాచన సోమనాథుఁడు
19	ఉ. హరిశ్చ	ఉత్తరహరిశ్చంద్రోపాఖ్యానము.	ఆ. 4.	కన్నెళ్ళపాటి లింగన
20	కకు	కకుత్స్థవిజయము.	ఆ. 6.	మల్లె అనంతభూపాలుఁడు
21	కలు. శ	కలువాయిశతకము.		డబ్బీరు నరసు
22	కవిక.	కవికర్ణరసాయనము.	ఆ. 6.	సంకుసాల నృసింహకవి
23	కవిచౌ. శ	కవిచౌడప్పశతకము.		కవి చౌడప్ప
24	కవిజ	కవిజనరంజనము.	ఆ 3.	అడిదము సూరకవి
25	కవిజనా	కవిజనాశ్రయము. (లక్షణగ్రంథము.) సంజ్ఞా. సంజ్ఞాధికారము. వృత్తాధికారము. జాతి. జాత్యధికారము దోషా. దోషాధికారము.	అధికారములు. 4.	వేములవాడ భీమకవి
26	కవిరా	కవిరాజమనోరంజనము	ఆ. 5.	కనుపర్తి అబ్బయామాత్యుఁడు
27	కవిస.	కవిసర్పగారుడము (లక్షణగ్రంథము.)	ఆ. 2.	కాచన బసవన్న
28	కళా.	కళాపూర్ణోదయము	ఆ. 8.	పింగళి సూరన
29	కార్తిక	కార్తికమాహాత్మ్యము		కుందుర్తి వేంకటాచలపతి
30	కావ్యా.	కావ్యాలంకారచూడామణి. (లక్షణగ్రంథము)	ఉల్లాసములు 9.	విన్నకోట పెద్దన్న
31	కాశీ.	కాశీఖండము.	ఆ. .	శ్రీనాథుఁడు
32	కాళ.	కాళహస్తిమాహాత్మ్యము	ఆ. 8.	ధూర్జటి
33	కాళ. శ.	కాళహస్తీశ్వరశతకము.		ధూర్జటి
34	కిరా.	కిరాతార్జునీయము	ఆ 5.	గోపాలుని సింగయ
35	కుచేల.	కుచేలోపాఖ్యానము	ఆ. 3.	గట్టుప్రభువు
36	కువల.	కువలయాశ్వచరిత్రము.	ఆ 5.	సవరము చిననారాయణ కవి
37	కు. సం	కుమారసంభవము.	ఆ. 12	నన్నెచోడుడు
38	కృ. క	కృష్ణకర్ణామృతము	ఆ 3.	వెలగపూడి వెంగన
39	కృ. శకుం	శకుంతలాపరిణయము	ఆ. 3.	కృష్ణకవి
40	కృష్ణ.	కృష్ణరాయవిజయము	ఆ. 4.	కుమార ధూర్జటి
41	కృష్ణ. శ.	కృష్ణశతకము		నృసింహకవి
42	కృష్ణా	కృష్ణాభ్యుదయము.	ఆ 5.	గొంతేటి సూరన్న
43	కేయూర.	కేయూరబాహుచరిత్రము	ఆ. 4	మంచన
44	క్రీడా	క్రీడాభిరామము.	ఆ. 1.	వల్లభరాయ కవి

సంఖ్య	గ్రంథసంకేతములు	గ్రంథనామములు	గ్రంథములయందలి ఆశ్వాసాదుల సంఖ్య	గ్రంథకర్తలనామములు
45	గంధ.	గంధవహము.	ఆ. 1.	మంచర్ల వాసుదేవకవి
46	గాధే	గాధేయోపాఖ్యానము.		చిత్రకవి అనంతామాత్యుఁడు
47	గోపి. రా.	గోపినాథ రామాయణము.		గోపీనాథ వెంకటకవి
48	ఘటికా	ఘటికాచలమాహాత్మ్యము.	ఆ. 3.	తెనాలి రామకృష్ణుఁడు
49	చంద్ర.	చంద్రభానుచరిత్రము.	ఆ 5.	తరిగొప్పుల మల్లన్న
50	చంద్ర. వి	చంద్రరేఖావిలాసము.	ఆ. 3.	కూచిమంచి జగ్గకవి
51	చంద్రా.	చంద్రాంగదచరిత్రము.	ఆ 6.	పైడిమఱ్ఱి వేంకటపతి
52	చంద్రి.	చంద్రికాపరిణయము.	ఆ 6	(శ్రీ) సురభి మాధవరాయ ప్రభువు
53	చ. పూ. రా.	చంపూ రామాయణము	ఆ. 3.	ఋగ్వేదికవి వేంకటాచలపతి
54	చమ	చమత్కారమంజరి	ఆ 3.	సింహాద్రి వేంకటాచార్యుఁడు
55	చిత్రభా	చిత్రభారతము.	ఆ. 8.	చరికొండ ధర్మన్న
56	చి ని	చిన్నయ్యసూరినిఘంటువు.వ్రాతది		పరవస్తు చిన్నయసూరి
57	చెన్న.	చెన్నబసవపురాణము.	ఆ. 5.	అత్తనూరి పావకవి
58	జాహ్నవి	జాహ్నవీమాహాత్మ్యము.	ఆ. 4.	ఏనుఁగు లక్ష్మణకవి
59	జై. భా.	జైమినిభారతము. (అశ్వమేధపర్వము.)	ఆ. 8	పిల్లలమఱ్ఱి పినవీరభద్రకవి
60	తపతీ	తపతీసంవరణోపాఖ్యానము.	ఆ. 5.	అద్దంకి గంగాధరకవి
61	దశకు.	దశకుమారచరిత్రము	ఆ. 12.	కేతన
62	ద. శా.	దక్షిణహిందూస్థానశాసనము.	సంపుటములు. 6	
63	దశా.	దశావతారచరిత్రము	ఆ. 10.	ధరణిదేవుల రామయామాత్యుఁడు
64	దాశ.	దాశరథిశతకము.		కంచెర్ల గోపన్న
65	దిలీప.	దిలీపచరిత్రము.	ఆ. 4.	కొటికెలపూడి వేంకటకృష్ణకవి
66	ద్వా.	(సింహాసన) ద్వాత్రింశిక	ఆ. 12.	కొఱవి గోపరాజు
67	ద్వికో. భాగ.	ద్విపదభాగవతము,	స్కం 12.	కోనేరు నాథుఁడు
68	ద్వి. తి. సా.	ద్విపదసారంగధర చరిత్రము.	ఆ. 2.	కూచిమంచి తిమ్మకవి
69	ద్వి. నల	ద్విపదనలచరిత్రము,	భా 5.	చక్రపురి రాఘవాచార్యులు
70	ద్వి. పరమ.	ద్విపదపరమయోగివిలాసము.	ఆ. 8.	తాళ్ళపాక తిరువేంగళనాథుఁడు
71	ద్వి. భార.	ద్విపదభారతము. (విరాటపర్వము-వ్రాతప్రతి)	ఆ 5.	తిమ్మన
72	ద్వి. శ. సా	ద్విపదసారంగధరచరిత్రము.	ఆ. 3.	జాణాల శంభుదాసుఁడు
73	ద్వి. భాగ,	ద్విపద భాగవతము. (దశమస్కంధము.	స్కం. 1.	మడికి సింగన్న

సంఖ్య	గ్రంథసంకేతములు	గ్రంథనామములు	గ్రంథముల యందలి ఆశ్వాసాదుల సంఖ్య	గ్రంథకర్తలనామములు
74	ద్వి. హరిశ్చ.	ద్విపదహరిశ్చంద్రచరిత్రము.	భా. 2.	గౌరన
75	ధనా	ధనాభిరామము.(వ్రాఁతప్రతి)	ఆ. 3.	సూరన
76	ధర్మ.	ధర్మఖండము.	ఆ. 9.	ఈఁదులపల్లి భవానీశంకరుఁడు
77	ఆం. ధా.	ఆంధ్రధాతుమాల.		పరవస్తు చిన్నయసూరి
78	నరస.	నరసభూపాలీయము. (లక్షణగ్రంథము.)	ఆ 5.	మూర్తికవి
79	నవ.(నాథ)	నవనాథచరిత్రము. (ద్విపద- వ్రాఁతప్రతి)	భా. 5	గౌరన
80	నా. పంచ.	పంచతంత్రము.	ఆ. 5.	నారాయణ కవి
81	నార.	నారసింహపురాణము.(ఉత్తరభాగము.)	ఆ 5.	హరిభట్టు
82	నిరం.	నిరంకుశోపాఖ్యానము.	ఆ. 4	కందుకూరి రుద్రయ
83	నిర్వ.	నిర్వచనోత్తర రామాయణము.	ఆ. 10	తిక్కన సోమయాజి
84	నీతి.	నీతిసీసపద్యశతకము,		తాళ్ళపాక తిమ్మయ
85	నీలా.	నీలాసుందరీపరిణయము	ఆ. 3.	కూచిమంచి తిమ్మకవి
86	నృసిం.	నృసింహపురాణము	ఆ 5.	ఎఱ్ఱాప్రెగ్గడ
87	నైష.	శృంగారనైషధము	ఆ 8.	శ్రీనాథుఁడు
88	పండితా.	పండితారాధ్యచరిత్రము. (ద్విపద) దీక్షా దీక్షాప్రకరణము. పురా. పురాతనప్రకరణము. వాద. వాదప్రకరణము మహిమ. మహిమప్రకరణము. పర్వ పర్వతప్రకరణము.	ప్రకరణములు 5.	పాలుకురికి సోమనాథుఁడు
89	పద్మ.	పద్మపురాణము.(ఉత్తరఖండము)	ఆ 10.	మడికి సింగన్న
90	పరమ.	పరమయోగివిలాసము.	ఆ. 5.	తిమ్మనృపాలుఁడు
91	పాంచా.	పాంచాలీపరిణయము.	ఆ. 5	కాకమాని మూర్తికవి
92	పాండు.	పాండురంగమాహాత్మ్యము.	ఆ 5.	తెనాలి రామకృష్ణుఁడు
93	పారి.	పారిజాతాపహరణము.	ఆ. 5.	నంది తిమ్మన
94	పార్వ.	పార్వతీపరిణయము.	ఆ. 6.	కోట శ్రీరాయరఘునాథ తొండమాన్మహీపాలుఁడు
95	పి. శకుం.	శకుంతలాపరిణయము.	ఆ. 4.	పిల్లలమఱ్ఱి పినవీరభద్రుఁడు
96	పె. శకుం.	శకుంతలాపరిణయము.	ఆ. 3	పెద్దాడ నాగరాజు
97	ప్రబంధ.	ప్రబంధరాజవేంకటేశ్వరవిజయవిలాసము.	ఆ. 1.	గణపవరపు వేంకటకవి

సంఖ్య	గ్రంథసంకేతములు	గ్రంథనామములు	గ్రంథములయందలి ఆశ్వాసముల సంఖ్య	గ్రంథకర్తలనామములు
98	ప్రబోధ.	ప్రబోధచంద్రోదయము.	ఆ. 5.	నంది మల్లయ, ఘంట సింగయ
99	ప్రభా.	ప్రభావతీప్రద్యుమ్నము.	ఆ. 5.	పింగళి సూరన
100	ప్రభు. (లిం,	ప్రభులింగలీల.(ద్విపద)	ఆ. 5. (ఒక్కొక్క ఆశ్వాసమునకుఅయిదైదు గతులు గలవు.)	పిడుపర్తి సోమయ
101	ప్ర. మణి.	ప్రబంధమణిభూషణము.		
102	బస. పు.	బసవ పురాణము. (ద్విపద)	ఆ. 7.	పాలుకురికి సోమన
103	బహు.	బహుళాశ్వ చరిత్రము.	ఆ 5.	దామరల వేంగళనాయకుఁడు
104	బిల్హ.	బిల్హణీయము.	ఆ. 3.	వండిపెద్ది కృష్ణస్వామి
105	బ్రహ్మో	బ్రహ్మోత్తర ఖండము.	ఆ 5.	శ్రీధరమల్లె వేంకటరామకవి
106	బ్రౌ.	బ్రౌణ్య నిఘంటువు.		బ్రౌనుదొర
107	భర్తృ.	భర్తృహరి సుభాషితము నీతి. నీతిశతకము శృం. శృంగారశతకము. వై. వైరాగ్య శతకము.	శతకములు3.	ఏనుఁగు లక్ష్మణకవి
108	భల్లా	భల్లాణ చరిత్రము	ఆ. 5.	వాలేశ్వరుఁడు
109	భాగ.	భాగవతము	స్కం. 12.	బమ్మెర పోతరాజు
110	భాను.	భానుమతీ పరిణయము.	ఆ. 4.	రెంటూరి రంగరాజు
	భార.	భారతము, ఆది ఆదిపర్వము ఆ. 8 సభా. సభాపర్వము. ఆ, 2. అర. అరణ్యపర్వము, ఆ. 7. విరా. విరాట పర్వము ఆ. 3. ఉద్యో. ఉద్యోగపర్వము. ఆ. 4. భీష్మ భీష్మపర్వము. ఆ 5. ద్రో. ద్రోణపర్వము ఆ. 5 కర్ణ. కర్ణపర్వము. ఆ. 3. శల్య శల్యపర్వము. ఆ. 2, సౌ. సౌప్తిక పర్వము. ఆ. 2. స్త్రీ. స్త్రీ ర్వము. ఆ 2. శాం శాంతిపర్వము. ఆ. 6.	పర్వములు18	కవిత్రయము (నన్నయ, తిక్కన, ఎఱ్ఱాప్రెగ్గడ

సంఖ్య	గ్రంథసంకేతములు	గ్రంథనామములు	గ్రంథములయందలి ఆశ్వాసాదుల సంఖ్య	గ్రంథకర్త నామములు
		ఆను. అనుశాసనిక పర్వము ఆ. 5.		
		అశ్వ. అశ్వమేధిక పర్వము. ఆ. 4.		
		ఆశ్ర. ఆశ్రమవాసపర్వము ఆ. 2		
		మౌ. మౌసలపర్వము. ఆ. 1.		
		మహా. మహాప్రస్థానికపర్వము ఆ. 1.		
		స్వ. స్వర్గారోహణ పర్వము ఆ. 1.		
111	భా. రా.	భాస్కర రామాయణము. (అచ్చు తెనుఁగు రామాయణము కడమన్నట్లు దీనికి కాండము లెఖుంగునది.)	కాం. 6.	భాస్కరుఁడు లోనగువారు
112	భా. శ.	భాస్కర శతకము.		మారద వెంకయ్య
113	భీమ.	భీమేశ్వర పురాణము	ఆ. 6.	శ్రీనాథుఁడు
114	భేష.	భేషజ కల్పము	ఆ. 4.	బహుపాద వేంకటాచార్యుఁడు
115	భోజ. రా.	భోజరాజీయము.	ఆ. 7.	అనంతామాత్యుఁడు
116	భోజసుతా.	భోజసుతా పరిణయము	ఆ. 5.	కోటీశ్వర కవి
117	మనుచ.	మనుచరిత్రము.	ఆ. 6,	అల్లసాని పెద్దన
118	మల్లి.	మల్లభూపాలీయము. (భర్తృహరి కడనున్నట్లే దీనికి శతకము లెఖుంగునది.)	శతకములు 3	ఎలకూచి బాలసరస్వతి
119	మల్లుపు.	మల్లుపురాణము. (దేవమల్ల చరిత్రము వ్రాఁతప్రతి)	ఆ. 4	మదురుపాటి వేంకనార్యుఁడు
120	మల్హణ.	మల్హణ చరిత్ర.	ఆ. 3.	ఎడపాటి ఎఱ్ఱన
121	మార్కం.	మార్కండేయ పురాణము.	ఆ. 8.	మారన
122	ముకుంద.	ముకుందవిలాసము.	ఆ. [illegible]	కాణాచి పెద్దన
123	మృ. వి.	మృత్యుంజయ విలాసము.	ఆ. 3.	గోఁగులపాటి కూర్మదాసుఁడు
124	మై	మైరావణ చరిత్రము,	ఆ. 2.	మాడయకవి
125	మొ. రా.	మొల్ల రామాయణము (అచ్చు తెనుఁగు రామాయగము కడనున్నట్లు దీనికి కాఁపము లెఖుంగునది.)	కాం. 6.	మొల్ల
126	యయా.	యయాతి చరిత్రము	ఆ. 5.	పొన్నిగంటి తెలగనార్యుఁడు
127	రంగా.	రంగరాయ చరిత్రము.	ఆ. 3.	దిట్టకవి నారాయణకవి
128	రం. రా.	రంగనాథ రామాయణము (ద్విపద) (అచ్చు తెనుఁగు రామాయణము కడనున్నట్లు దీనికి కాండము లెఖుంగునది.)	కాం. 6.	రంగనాథుఁడు

సంఖ్య	గ్రంథసంకేతములు	గ్రంథనామములు	గ్రంథముల యందలి ఆశ్వాసాదుల సంఖ్య	గ్రంథకర్తలనామములు
129	రం, రా ఉ	రంగనాథ రామాయణము ఉత్తర. కాండము-(ద్విపద)	కాం. 1.	కాచభూపతి, విట్ఠలరాజు
130	రఘు.	రఘువంశము.	అ 10.	అవుదూరి కిచ్చయ్య
131	రఘునా.	రఘునాథాభ్యుదయము (వ్రాతప్రతి		విజయరాఘవకవి
132	రత్న.	రత్నపరీక్ష.		భైరవకవి
133	రస.	రసమంజరి (లక్షణ గ్రంథము)	గుచ్ఛములు 5	సురశాని కోదండపతి
134	రసా.	రసాభరణము (లక్షణ గ్రంథము)	అ. 4.	అనంతామాత్యుఁడు
135	రసిక.	రసికజనమనోభిరామము	ఆ, 7.	కూచిమంచి తిమ్మకవి
136	రాఘవ.	రాఘవపాండవీయము	ఆ, 4.	పింగళి సూరన్న
137	రాజగో.	రాజగోపాల విలాసము	ఆ. 5.	కాళయ
138	రాజ చ.	రాజశేఖర చరిత్రము	ఆ. 3.	మాదయగారి మల్లన్న
139	రాజ. వి	రాజశేఖర విలాసము	ఆ. 3.	కూచిమంచి తిమ్మకవి
140	రాధా.	రాధామాధవము	ఆ. 5.	చింతలపూడి ఎల్లనార్యుఁడు
141	రాధికా.	రాధికాసాంత్వనము	ఆ. 4.	ముద్దుపళని
142	రామ.	రామరాజీయము	ఆ. 1.	వెంకయ్య
143	రామలిం.	రామలింగేశ్వర శతకము		అడిదము సూరన్న
144	రామా.	రామాభ్యుదయము	అ. 8.	అయ్యలరాజు రామభద్రుఁడు
145	రామే.	రామేశ్వర మాహాత్మ్యము	ఆ. 5,	పసుఁగు లక్ష్మణకవి
146	రా. వి.	రాజవాహన విజయము	ఆ 5.	కాకమాని మూర్తి కవి
147	రుక్మాం	రుక్మాంగద చరిత్రము	ఆ. 5.	ప్రౌఢకవి మల్లన్న
148	రుక్మి.	రుక్మిణీ పరిణయము	ఆ. 5.	కూచిమంచి తిమ్మకవి
149	లక్షణ.	లక్షణసారసంగ్రహము		చిత్రకవి పెద్దన్న
150	ల. వి.	లక్ష్మీవిలాసము	ఆ. 5.	రాయసము వేంకటపతి
151	వన. వి.	వనమాలి విలాసము		నారన సూరన
152	వరాహ.	వరాహ పురాణము	అ. 12.	నందిమల్లయ్య ఘంట సింగన్న
153	వసు.	వసుచరిత్రము	ఆ. 6.	రామరాజభూషణుఁడు
154	వా. రా.	వాసిష్ఠ రామాయణము	ఆ. 5.	మడికి సింగన
155	వాల్మీ.	వాల్మీకి చరిత్రము	ఆ. 3.	రఘునాథ భూపాలుఁడు
156	విక్ర.	విక్రమార్క చరిత్రము	ఆ. 8.	జక్కన
157	విజ. వి.	విజయవిలాసము	ఆ. 3.	చేమకూర వేంకటకవి
158	విజ్ఞా.	విజ్ఞానేశ్వరీయము	కాం. 3.	కేతన
159	వి. న.	విజయనందనవిలాసము	ఆ. 3.	మంగళగిరి ఆనందకవి
160	వి. పు.	విష్ణు పురాణము	ఆ, 8.	వెన్నెలకంటి సూరన
161	విష్ణుమా.	విష్ణుమాయా నాటకము		చింతలపూడి ఎల్లనార్యుఁడు
162	విప్ర.	విప్రనారాయణ చరిత్రము	ఆ. 5.	చెదలవాడ మల్లయ్య

సంఖ్య	గ్రంథసంకేతములు	గ్రంథనామములు	గ్రంథముల యందలి ఆశ్వాసాదుల సంఖ్య	గ్రంథకర్తలనామములు
163	వీథి	వీథినాటకము		శ్రీనాథుఁడు
164	వీర.	వీరభద్ర విజయము	ఆ. 4	బమ్మెర పోతన్న
165	వేంక.	వేంకటేశాంధ్రము (నిఘంటువు)	వర్గులు, 5.	గణపవరపు వేంకటకవి
166	వేం. పంచ.	పంచతంత్రము	ఆ. 5.	వేంకటనాథుఁడు
167	వేం. మా.	వేంకటాచల మాహాత్మ్యము	ఆ. 6.	తరిగొండ వెంకమ్మ
168	వేణు.	వేణుగోపాల శతకము		
169	వేమన.	వేమన శతకము	భాగ. 3.	వేమన యోగి
170	వై. జ.	వైజయంతీ విలాసము	ఆ, 4.	సారంగు తమ్మయ్య
171	శ. ర.	శబ్దరత్నాకరము (నిఘంటువు)		బహుజనపల్లి సీతారామాచార్యులు
172	శశాం.	శశాంక విజయము	ఆ. 5.	శేషము వేంకటపతి
173	శా. ప. మ.	శాసనపద్యమంజరి		
174	శివధ,	శివధర్మోత్తరము	ఆ. 8.	మల్లారెడ్డి కవి
175	శివర.	శివరహస్యఖండము	ఆ. 10.	కోడూరి వేంకటాచలపతి
176	శివరా.	శివరాత్రి మాహాత్మ్యము	ఆ. 4.	శ్రీనాథుఁడు
177	శివ. సా.	శివతత్త్వసారము		మల్లికార్జున పండితారాధ్యుఁడు
178	శుక.	శుక సప్తతి	ఆ. 4.	కదిరీపతి నాయకుఁడు
179	శుక. చ.	శుక చరిత్రము	ఆ. 5.	పరశురామపంతుల రామమూర్తి కవి
180	శృంగా	శృంగార రసమంజరి		సురతాని కోదండపతి
181	శేష.	శేషధర్మము	ఆ. 5.	తామరపల్లి తిమ్మయ
182	శ్రీరం.	శ్రీరంగ మహత్త్వము	ఆ. 5.	భైరవకవి
183	శ్రీరం మా.	శ్రీరంగ మాహాత్మ్యము	ఆ. 10.	కట్టా వరదరాజేంద్రుఁడు
184	ష. చ.	షట్చక్రవర్తి చరిత్రము	ఆ. 8.	మల్లారెడ్డి కవి
185	షోడ.	షోడశకుమార చరిత్రము	ఆ. 8	వెన్నెలకంటి అన్నయ్య
186	సకల. స.	సకలనీతి సమ్మతము		మడికి సింగన్న
187	సత్య. సాం.	సత్యభామాసాంత్వనము		లింగనమఖి, కామేశ్వరకవి
188	సమీర.	సమీరకుమారవిజయము	ఆ 7.	పుష్పగిరి తిమ్మన
198	సర్వ. సా.	సర్వలక్షణసారసంగ్రహము		కూచిమంచి తిమ్మకవి
190	సస్యా.	సస్యానందము		
161	సాం ని	సాంబ నిఘంటువు	వర్గులు. 5.	కస్తూరి రంగకవి
162	సాంబో.	సాంబోపాఖ్యానము	ఆ. 5.	రంగప్పరాజు
163	సానందో.	సానందోపాఖ్యానము	ఆ. 5.	శివరామకవి
194	సారంగ.	సారంగధర చరిత్రము	ఆ. 3.	చేమకూర వెంకటకవి
195	సిం. నార.	సింహాద్రినారసింహశతకము		గోఁగులపాటి కూర్మదాసుఁడు

సంఖ్య	గ్రంథసంకేతములు	గ్రంథనామములు	గ్రంథముల యందలి ఆశ్వాసాదుల సంఖ్య	గ్రంథకర్తలనామములు
196	సీతారా.	సీతారామాంజనేయ సంవాదము	ఆ. 3.	పరశురామపంతుల గురులింగమూర్తి
197	సీతావి.	సీతా విజయము (శతకంఠ రామాయణము)	ఆ. 4.	మర్దవకవి
198	సీమం	సీమంతినీ కల్యాణము	ఆ 5.	పెనుమళ్ల సోమకవి
199	సుద.	సుదక్షిణా పరిణయము	ఆ. 5.	తెనాలి అన్నయ్య
200	సుదంతా.	సుదంతా పరిణయము (వ్రాతప్రతి)	ఆ 4.	అళుఘురికవి
201	సురా.	సురాభాండేశ్వరము	ఆ. 1.	గట్టుప్రభువు
202	సు శ.	సుమతి శతకము		బద్దెనకవి
203	సేతు.	సేతు ఖండము	ఆ 6.	వక్కలంక వీరభద్రకవి
204	హంస.	హంసవింశతి	ఆ. 5.	అయ్యలరాజు నారాయణామాత్యుడు
205	హ. న.	హరిశ్చంద్ర నలోపాఖ్యానము	ఆ. 5.	రామరాజభూషణుఁడు
206	హర.	హరవిలాసము	ఆ. 7.	శ్రీనాథుఁడు
207	హర. వి.	హరభక్త విలాసము		
208	హరి.	హరివంశము		ఎఱ్ఱాప్రెగ్గడ
		పూ. పూర్వభాగము	ఆ. 9.	
		ఉ. ఉత్తరభాగము	ఆ. 10.	
209	హరిశ్చ.	హరిశ్చంద్రోపాఖ్యానము	ఆ. 5	శంకరకవి
210	హ. వరాహ.	వరాహపురాణము	ఆ. 5.	హరిభట్టు

(కడమవి స్పష్టము)

సంఖ్య	గ్రంథసంకేతములు	గ్రంథనామములు	గ్రంథము లందలి సర్గాదుల సంఖ్య	గ్రంథకర్తలనామములు
1	అమర.	అమరసుధ		భానుజి దీక్షితులు
2	ఆ. ని.	ఆప్టివి సంస్కృతాంగ్ల నిఘంటువు		వామనశివరామాప్టుఁడు
3	ఉ. చ.	ఉత్తరరామచరితము	అంకములు 7	భవభూతి
4	కల్ప.	శబ్దకల్పద్రుమము (నిఘంటువు)		సర్. రాజా రాధాకాంతదేవబహాదరు
5	కాదం.	కాదంబరీ కావ్యము	భాగములు 2	బాణకవియుఁ, దత్పుత్రుఁడును
6	కావ్యాద.	కావ్యాదర్శము	పరిచ్ఛేదములు 3	దండికవి
7	కే. ని.	నానార్థార్ణవ సంక్షేప నిఘంటువు	కాండములు 6	కేశవమిశ్రుఁడు
8	గీత.	భగవద్గీత	అధ్యాయములు 18	వ్యాసమహర్షి
9	గీతగో.	గీతగోవిందము	సర్గములు 12	జయదేవుఁడు
10	త్రి. ని.	త్రికాండశేషము (నిఘంటువు)	కాండములు 3	పురుషోత్తముఁడు
11	పరా.	పరాశరస్మృతి	కాండములు 2	పరాశర మహర్షి
12	భట్టి.	భట్టికావ్యము	సర్గములు 22	భట్టి
13	భామినీ.	భామినీ విలాసము	ఉల్లాసములు 4.	జగన్నాథపండితరాయలు
14	మను.	మనుస్మృతి	అధ్యాయములు 12.	మనువు
15	మహా.	మహావీర చరిత్రము	అంకములు 7.	భవభూతి
16	మాలతీ	మాలతీమాధవము	అంకములు 10.	భవభూతి
17	మాళవి.	మాళవికాగ్నిమిత్రము	అంకములు 5	కాళిదాసుఁడు
18	ముద్రా.	ముద్రారాక్షసము	అంకములు 7	విశాఖదత్తుఁడు
19	మురా.	అనర్ఘరాఘవము	అంకములు 7	మురారి
20	మృచ్ఛ.	మృచ్ఛకటికము	అంకములు 10	శూద్రకుఁడు
21	మే. ని.	మేదిని నిఘంటువు	భాగములు 2	మేదినికరుఁడు
22	మేఘ.	మేఘదూతము		కాళిదాసుఁడు
23	యాజ్ఞ.	యాజ్ఞవల్క్య స్మృతి ఆచా. ఆచారకాండము ప్రా. ప్రాయశ్చిత్త కాండము వ్యవ. వ్యవహార కాండము	కాండములు 3	యాజ్ఞవల్క్యమహర్షి
24	రత్నా.	రత్నావళి	అంకములు 4	శ్రీహర్షదేవుఁడు
25	రస.	రసగంగాధరము		జగన్నాథ పండితరాయలు

సంఖ్య	గ్రంథసంకేతములు	గ్రంథనామములు	గ్రంథముల యందలి సర్గాదుల సంఖ్య	గ్రంథకర్తలనామములు
26	రా. ని.	రాజ నిఘంటువు	వర్గములు21	నరహరి పండితుఁడు
27	వాచ	వాచస్పత్య నిఘంటువు		తారానాథ తర్కవాచస్పతి
28	విక్ర మో.	విక్రమోర్వశీయము	అంకములు5	కాళిదాసుఁడు
29	వి. ని.	విశ్వ నిఘంటువు		మహేశ్వర సూరి
30	విల్యమ్సు	విల్యమ్సు సంస్కృతాంగ్ల నిఘంటువు		సర్ మోనియర్ విల్యమ్సు
31	వేణీ.	వేణీసంహారము	అంకములు6	భట్ట నారాయణుఁడు
32	వై. ని.	వైజయంతీ నిఘంటువు	కాండములు8	యాదవ ప్రకాశుఁడు
33	శాకుం.	అభిజ్ఞాన శాకుంతలము	అంకములు7	కాళిదాసుఁడు
34	శా. ని.	శాశ్వత నిఘంటువు		శాశ్వతుఁడు
35	శిశు.	శిశుపాలవధము	సర్గములు 20	మాఘకవి
36	సం. కిరా.	కిరాతార్జునీయము	సర్గములు 18	భారవి
37	సం. కు. సం.	కుమారసంభవము	సర్గములు17	కాళిదాసుఁడు
38	సం. చం. రా.	చంపూరామాయణము	కాండములు6	భోజరాజు, లక్ష్మణసూరి
39	సం. దశకు.	దశకుమార చరిత్రము		దండికవి
40	సం నైష	నైషధీయ చరితము	సర్గములు22	శ్రీహర్షకవి
41	సం పంచ.	పంచతంత్రము	తంత్రములు5	విష్ణుశర్మ
42	సం. ప్రబోధ.	ప్రబోధ చంద్రోదయము	అంకములు6	కృష్ణమిశ్రకవి
43	సం. భర్తృ	భర్తృహరి సుభాషితము	శతకములు 3	భర్తృహరి
44	సం భాగ	భాగవతము	స్కంధములు 12.	వ్యాసమహర్షి
45	సం భార	భారతము	పర్వములు18	వ్యాసమహర్షి
46	సం రఘు.	రఘువంశము	సర్గములు19	కాళిదాసుఁడు
47	స రామా.	రామాయణము	కాండములు6	వాల్మీకి మహర్షి
48	సా. ద.	సాహిత్య దర్పణము	పరిచ్ఛేదములు 10	విశ్వనాథకవిరాజు
49	హలా. ని.	అభిధాన రత్నమాలా నిఘంటువు	కాండములు5	హలాయుధుఁడు
50	హితో.	హితోపదేశము	భాగములు4	నారాయణపండితుఁడు
5	హేమ, ని.	అనేకార్థ సంగ్రహము (నిఘంటువు)	కాండములు7	హేమచంద్రుఁడు

(కడమవి నష్టము)

శ్రీ

సూర్యరాయాంధ్ర నిఘంటువు

శ

శ ఒక యక్షరము.

శంక సం. వి. అ. స్త్రీ. 1. సందేహము, సంశయము. 2. అనుమానము (అపాయశంక, అరిష్టశంక). 3. అవిశ్వాసము. 4. భయము, వెఱపు. 5. ఆశ, ప్రతీక్షణము. 6. ఆపోహము, భ్రాంతి, తప్పుటభిప్రాయము. మ. భుజదండంబున నొక్క భామ దొడిగెన్ భూభర్తకున్ భూరి దిగ్విజయారంభ విజృంభణార్జిత మహాకీర్తి ప్రతాప ప్రభాప్రజ శంకావహనూత్నవజ్రమణి రుగ్వ్యాపార దుర్వారమున్...నైష. 6. 58.
7. వాదమధ్యమున బయలుదేఱిన యాటంకము.
8. (అగునను) నమ్మకము.

శంకనీయము సం. విశే. (అ. ఆ. అ.) 1. సందిగ్ధము. సంశయాస్పదము. 2. అనుమానింపఁదగినది. 3. ఊహింపఁదగినది.

శంకము సం. వి. అ. పుం. బండి మొదలగువానిని లాగెడి యెద్దు.

శంకరాభరణము సం. వి. అ. న. (శంకర+ఆభరణము) 1. ఈశ్వరునికి నలంకారము, సర్పము 2 (సంగీ.) ఒకానొక రాగము (ముప్పది రెండు నపుంసక రాగములలో నొకటి).
సీ. కాంభోజి కేదారగౌళ శోకవరాళి పున్నాగ గుమ్మకాంభోజి శంక, రాభరణము మేఘరాజి తోడి వరాళినాదనామక్రియనాట...హంస 124.
గీ. శంకరాభరణమును శోక విరాళి రంజిగుజ్జరి పంతువరాళినాట గౌళదేశాక్షితోడివరాళి శ్రీవరాళి హెజ్జజ్జకేదారగౌళ పాడి. ప్రబంధ. 96.
వ. ఘూర్జరి ధన్యాసి శంకరాభరణంబులు మొదలైన రాగోపరాగంబులు. మత్స్యపు. 5. 54.

శంకరావాసము సం. వి. అ. పుం. 1. కైలాసము. 2. ఆరతి కర్పూరము.

శంకరి సం. వి. ఈ. స్త్రీ. 1. శివునిభార్య, పార్వతి. 2. చిఱువేఱువంటి యొకవిధమైన వంగదేశపు రంగు పదార్థము. 3. జమ్మిచెట్టు.

శంకరుఁడు సం. విశే. (అ. ఆ. ఈ. అ.) సుఖము కలిగించువాఁడు, శుభప్రదుఁడు. వి. అ. పుం. 1. శివుఁడు. 2. శంకరాచార్యుఁడు (అద్వైత వేదాంత మతోద్ధారకుఁడు.)

శంకలుసేయు మి. స. క్రి. (శంకలు+చేయు) 1. పూర్వపక్షముచేయు; ప్రశ్నించు.
శా. పంకేజాతములన్ దిసంతు లడఁచున్ బాలామణీపాదముల్, వంకల్ దీర్చు మనోజసాయకములన్ వాల్చూపు లేణాంకునిన్, శంకల్ సేయు మొగంబు జక్కవ కవన్ జక్కట్లు దిద్దుం గుచా, హంకారంబు మదాళిమాలికల మాటాడించు వేణీరుచుల్. విజ. వి. 2 16. (ఇట ఔపమ్యద్యోతకము).

శంకాభియోగము సం. వి. అ. పుం. అనుమానము మీఁదఁ దెచ్చిన వ్యాజ్యెము.

శంకి సం. విశే. (న్. నీ. న్.) (సమాసాంతమున) 1. సందేహపడుచున్నవాఁడు. 2. భయపడుచున్నవాఁడు. 3. (అగునని) నమ్ముచున్నవాఁడు. 4. అపాయముతో కూడినది.

శంకించు సం. అ. క్రి. 1. అనుమానించు, సందేహించు.
శా. ... పోరఁదగ మర్దింపం దలంపేని శంకింపం బట్టోకా వారు బ్రాహ్మణులె యేకిడైన సైరింపఁ

గన్. భార. ఉద్యో. 3. 103.

2. జంకు, భయపడు.

వ. ... తన్మాత్రినతండును నకుల సహదేవ ద్రుపద విరాటులును దేఱిచూడ శంకించి మాఱు మొగంబులతో నగ్గించి రా నమయంబున. భార. ద్రోణ. 5. 63

వ. ... ఇంచుకయుఁ దడయ శంకించి. మార్క. 1. 167.

న. క్రి. తలఁచు, ఊహించు.

మ. ... దేవా నిన్ను మహాస్వామి దా,శరథిం బ్రాప్తపునస్పముద్భవునిఁగా శంకించెదవ్ జెప్పవే. హరి. పూ. 3. 190.

శంకితము సం. విశే. (అ. ఆ. అ.) 1. సందేహము నొందినది, భయపడినది. 2. సందిగ్ధము, వితర్కితము, అనుమానము గలది; అనుమానింపఁబడినది. 3. నిశ్చయము లేనిది. 4. భయంకరమైనది. 5. స్థైర్యములేనిది, దుర్బలము.

శంకితవర్ణుఁడు సం. వి. అ. పుం. చోరుఁడు, దొంగ.

శంకితుఁడు సం. విశే. (అ. ఆ అ.) 1. సందేహముఁ బొందినవాఁడు. 2. భయపడినవాఁడు. 3. అనుమానింపఁబడినవాఁడు.

శంకిలు(ల్లు) సం. అ. క్రి. శంకించు. కం. కడలెత్తి మ్రోయవెఱచును, జడనిధు లినుఁ డెండగాయ శంకిలు. భా. రా. బాల. 126.

శంకుకర్ణము సం. విశే. (అ. ఆ. అ.) శంకువు వంటి చెవులుగలది. వి. అ. పుం. గర్దభము, గాడిద.

శంకుకర్ణుఁడు సం. వి. అ. పుం. స్కందుని యనుచరులలో నొకఁడు.

శంకుజీవ సం. వి. ఆ. స్త్రీ. నీడగడియారపుముల్లు.

శంకుతరువు సం. వి. ఉ. పుం. సాలవృక్షము, మద్దిచెట్టు.

శంకుల సం. వి. ఆ. స్త్రీ. 1. ఒకవిధమగు కత్తి, శస్త్రచికిత్స చేయుట కుపయోగించు వాఁడియైన రెండంచులుగల సాధన విశేషము.

2. అడకత్తెర.

శంకులాఖండము సం. వి. అ. పుం కత్తెరతోఁ గత్తిరించిన వక్కముక్క.

శంకువు సం. వి. ఉ. పుం. ఈఁటె, చిన్నయీఁటె, బాకు. 2. స్తంభము, రాడు.

మ. ... తప్తాయస శంకు కాండములఁ దోడ్తోఁ గొట్టుచున్ గింకరుల్. శివధర్మ. 4. 90

3. మేకు, గసిక. 4. వాడియైన బాణాగ్రము, బాణాగ్రమున వెనుకకుఁ దిరిగియుండెడి కొన. మధ్యాక్కర. మృదురోమములు శంకునిభకర్ణముల్ మెత్తని వలుదపొమగును, నిడుదచన్నులు ...భార. ఆది. 7. 98.

5. మొరడు, కొమ్మలు కొట్టివేసిన చెట్టుమొదలు. 6. నీడ గడియారపు ముల్లు. ప్రొద్దు కట్టుటకై నీడమ గొలుచుట కుపయోగించు కొయ్యచీల. 7. పండ్రెండంగుళములు పరిమాణము. 8. కొలత కఱ్ఱ, కొలతబద్ద. 9. పదిఖర్వములు, పదిలక్షల కోటులు. (దశకోటిసంఖ్య యని వాచ.) 10. ఆకు యొక్క యీనె. 11. పుట్టచీమల పుట్ట. 12. మగగుఱి, మేఢ్రము. 13. ఒక జాతి చేప. 14. రాక్షసుఁడు. 15. విషము. 16. పాపము. 17. హంస. 18. విక్రమార్కుని కొలువులో నుండిన నవరత్నములనఁబడువారిలో ఒక కవి. 19. శివుఁడు. 20. సాలవృక్షము. 21. మన్మథుఁడు. 22. గంధద్రవ్య విశేషము.

శంకుస్థాపనము సం. వి. అ. న. గృహనిర్మాణారంభ సమయమున భూమిలో శంకువును స్థాపించుట.

శంఖకము సం. వి. అ. పుం. న. శంఖము. పుం. 1. శిరోరోగము. 2. కర్ణాస్థి, చెవియెముక. న. శంఖముతోఁ జేసిన హస్తాభరణము, సంకులు.

శంఖకారకుఁడు సం. వి. అ. పుం. శంఖములు చెక్కుట వృత్తిగాఁగల యొక సంకీర్ణజాతి వాఁడు. ఇట్లే. శంఖకారుఁడు.

శంఖక్షీరము సం. వి. అ. న. అసంభవ వస్తువు (ఇది గగన కుసుమము, శశవిషాణము వంటిది).

శంఖచరి సం. వి. ఈ. స్త్రీ. లలాటిక; నొసటఁ బెట్టుకొనెడి బొట్టు.

శంఖచర్చి సం వి. ఈ. స్త్రీ =శంఖచరి.

శంఖజము సం. వి. అ. పుం. (పావురపు గ్రుడ్డువలె నుండెడి) పెదముత్తెము.

శంఖద్రావ(క)ము సం. వి. అ. పుం. శంఖములఁ గరఁగించెడి యొకానొక ద్రావకము; ఔషధ ద్రవ్య విశేషము.

శంఖనఖము సం. వి. అ. పుం. క్షుద్రశంఖము, నత్త గుల్ల; క్షుద్ర జలజంతువిశేషము, నత్త.

సీ. గులకరింతయు నీరుగుట్టు శంఖనఖంబు పులుకాసి నసిమిరి బుంగపురుపు. హంస. 4-156.

శంఖప్రస్థము సం. వి. అ. పుం. చంద్రునిలోని కలంకము.

శంఖభృత్తు సం. వి. త్. పుం. విష్ణువు.

శంఖము సం. వి. అ. పుం. న. 1. సంకువు. 2. లలాటాస్థి, నుదుటి యెముక. 3. చెవికి దగ్గఱగా నుండెడి యెముక; కణఁత యెముక, 4. ఏనుఁగు దంతముల మధ్యప్రదేశము, 5. సంఖ్యా విశేషము, నూఱు ఖర్వములు. 6. యుద్ధసంబంధమైన వాద్యము. 7. నఖియనెడి సుగంధ ద్రవ్యము. 8. కుబేరుని నవనిధులలో నొకటి.

మ. ఒక శంఖంబునఁ బొంగువర్థపతి యుద్యోగంబు దామున్ భజిం,పక......బిల్హ. 1.31

శంఖముక్త సం. వి. ఆ. స్త్రీ. ముత్తెపుఁజిప్ప.

శంఖముఖము సం. వి. అ. పుం. మొసలి, మకరము.

శంఖలిఖితుఁడు సం. వి. అ. పుం. న్యాయముగా బ్రవర్తించు రాజు. ద్వి. వ. శంఖలిఖితులు, స్మృతి కర్తలగు శంఖుఁడు, లిఖితుఁడు నను నిరువురు ఋషులు.

శంఖి సం. వి. న్. పుం. 1. సముద్రము. 2 విష్ణువు 3. శంఖ మూఁదువాఁడు, 4. శంఖముల పనిచేయువాఁడు.

శంఖిని సం. వి. ఈ. స్త్రీ. (శంఖిని చిత్రిణి, హస్తిని. పద్మిని అనెడి నాలుగు జాతులలో నొకజాతి యాఁడుది).

చం. నడుము కృశంబు పిన్న జఘనంబు కుచంబులు గట్టి వెడ్రుక,ల్నిడుపులు గన్నులా మెఱుఁగు నిగ్గులు కాంతకు వింతభోజనం, బడరుఁ బ్రియంబుఁ గోపము నయంబుసమంబులు దానఁ గొండెమే,ర్పడ విను రక్తపుష్పపట రాగిణి శంఖినిఁగా నెఱుంగుమీ. సింహా. 1.2.215

శంఖుఁడు సం. వి. అ. పుం. 1. విష్ణునిచేఁ జంపబడిన యొకానొక రాక్షసుఁడు. 2. శంఖలిఖితులను స్మృతి కర్తలగు ఋషులలో మొదటి వాఁడు.

శంఠుఁడు సం. వి. అ. పుం. నపుంసకుఁడు.

శంతనువు సం. వి ఉ. పుం. ఒకానొక చంద్ర వంశపు రాజు. ఇతఁడు గంగా సత్యవతులను బెండ్లాడి గంగ యందు భీష్ముని, సత్యవతియందు చిత్రాంగద విచిత్రవీర్యులను గనెను.

శంతాతి సం. విశే. ఇ. సుఖము గలిగించువాఁడు, సుఖప్రదుఁడు.

శంప సం. వి. ఆ. స్త్రీ. మెఱపు.

శా. ఆదైత్యేంద్రకుమారుఁ గొల్చిరి మహోద్యద్రత్న హారావృతల్, పాదాబ్జక్వణదచ్ఛనూపురలు శంపాసంపదుద్యత్తనుల్. నార. 2.9.7.

శంపాకము సం. వి. అ. పుం. 1. లక్క. 2. పాకము, పరిణామము, పక్వమగుట. 3. ఱేల.

శంబపాణి సం వి. ఇ. పుం. ఇంద్రుఁడు.

శంబ(ఖ)ము సం. విశే. (అ. ఆ. అ.) 1. సుఖము గలది, అదృష్టవంతము. 2. సుఖహీనము, దురదృష్టవంతము.

వి. అ. పుం. 1. వజ్రాయుధము.

మ. సమిదుద్ద్యోదిత హేతి భృద్దళన విస్ఫార ప్రభావాప్తిమై, క్షమఁ బెంపొంది యుదగ్ర జిష్ణుయుతి నిచ్చల్ బల్ మొనల్పూను శం,బముపై ధాటికిఁ జయ్యనన్వడల నీక్ష్మాభర్త ధామాగ్ని క,ర్యమ బింబోపధినారతిచ్చు నహరజ్జావాస యాత్రోపలన్. చంద్రికా. 5.74.

2 రోఁకటి యినుపపొన్ను. 3. నడుమునకు జుట్టుకొనెడి యినుప గొలుసు. 4. చాలుగా దున్నుట; రెండవమాఱు దున్నుట.

శంబరము సం. విశే. (అ. ఆ. అ.) శ్రేష్ఠమైనది. ఉత్తమము.

వి. అ. పుం. 1. పర్వతము. 2. ఒకజాతిలేడి. 3. జలము.

ఉ. శంబర శోషణక్రియకుఁ జాలి దురంత తరప్రతాపరే, ఖం బధికాంగకంబులకు గాఁక ఘటించి హరిత్తురంగసే, వ్యంబుమహోబలోద్ధతము నైన

శతాంగము నెక్కి యన్నిదా. ఘంబునఁ బద్మినీ యువతికాముఁడు కామునిఁ దెల్పె పొలుపుగన్. పంచతంత్రము. 1. 295.

4. ఒకజాతిచేఁప. 5. యుద్ధము. 6. చిత్రమూలము (వృ. వి.). 7. లొద్దుగ (వృ. వి.) 8. పఱుమద్ది. (వృ. వి.) 9. ఒక రాక్షసుఁడు.

న. 1. నీరు. 2. మేఘము. 3. ధనము. 4. వ్రతము. 5. చిత్తరువు.

శంబరసూదనుఁడు సం. వి. అ. పుం. శంబరుని సంహరించినవాఁడు. ప్రద్యుమ్నుఁడు, మన్మథుఁడు.

శంబరారి సం. వి. ఇ. పుం. శంబరాసురునకు శత్రువు. ప్రద్యుమ్నుఁడు. మన్మథుఁడు. తే. గీ....జగతి నెంతటి యుపకారి శంబరారి. విజ. వి. 2. 203

శంబరి సం. వి ఈ. స్త్రీ. 1. మాయ, గారడి. 2. మాయావిని, గారడి చేయు స్త్రీ. 3. ఎలుకజీడికూర (వృ. వి.).

శంబరుఁడు సం. వి. అ. పుం. 1. ప్రద్యుమ్నునిచేఁ జంపఁబడిన యొక రాక్షసుఁడు.

సీ. నెలయేళ్ళ లోన వర్తిలెడువక్రతలెల్ల, మయ శంబరులలోని మాయలెల్ల. నిరంకుశో. 2. 43.

2 జినదేవుఁడు.

శ(స)ంబలము సం. వి. అ. పుం. న. 1. తీరము, ఒడ్డు. 2. పాథేయము, త్రోవబత్తెము. 3. అసూయ, ఓర్వలేమి.

శంబువు సం. వి. ఉ. పుం. కప్పచిప్ప, ఆలిచిప్ప.

శంబూక సం. వి. ఆ. స్త్రీ. — శంబువు.

శంబూ(బు)కము సం. వి. అ. పుం. 1. కప్పచిప్ప, ఆలిచిప్ప. 2. చిన్న శంఖము. 3. నత్త. 4. ఏనుగు కుంభస్థలము నడిమిచోటు.

శంబూకుఁడు సం. వి. అ. పుం. ఒకానొక శూద్ర తపస్వి.

శంభలీ(ళి) సం. వి. ఈ. స్త్రీ. కుట్టెని, దూతిక, కుంటెనకత్తె, అంకులాడి.

వ. ఆసార ప్రసారంబులు చేయు శంభళీజనంబుల చేతను మారాకయెఱింగించిన....భీమ 2. 127.

శంభుప్రియ సం. వి. ఆ. స్త్రీ. 1. దుర్గాదేవి. 2. ఆమలకి, ఉసిరికచెట్టు.

శంభువల్లభము సం. వి. అ. న. తెల్లతామర పువ్వు.

శంభువు(ఁడు) సం. విశే. ఉ. శుభము నిచ్చువాఁడు. సుఖకరుఁడు. సుఖము నిచ్చువాఁడు. వి. ఉ. పుం. 1. శివుఁడు 2. బ్రహ్మ. 3. ముని. 4. ఒక జాతి సిద్ధుఁడు. 5. విష్ణువు. 6. తెల్లజిల్లేడు (వృ. వి.).

శంయువు సం. విశే. ఉ. సుఖము కలది, శుభాన్వితము

శంవము. సం. వి. అ. పుం. 1. క్రమపద్ధతిని దున్నుట. 2. వజ్రాయుధము. 3. రోఁకటి యినుపపొన్ను.

శంస సం. వి. ఆ. స్త్రీ. 1. స్తుతి, పొగడ్త. 2. కోరిక, ఇచ్ఛ. 3. కథనము, చెప్పుట. 4. మాట, పలుకు (మే.ని.).

శంసనము సం. వి. అ. న. 1. స్తుతించుట, పొగడుట. 2. చెప్పుట, కథనము, 3. కంఠపాఠము చేయుట.

శంసి సం. విశే. (న్.సీ. న్.) (తఱచుగ సమాసాంతమున) 1. స్తుతించువాఁడు, పొగడువాఁడు. 2. చెప్పువాఁడు, తెలుపువాఁడు. 3. భవిష్యత్తు చెప్పువాఁడు, జరుగఁబోవు పనిని సూచించువాఁడు.

శంసితము సం. విశే. (అ. ఆ. అ.) 1. పొగడఁబడినది, స్తుతింపఁబడినది. 2. చెప్పఁబడినది, వచింపఁబడినది. 3. కోరఁబడినది. 4. నిశ్చయింపఁబడినది. 5. స్థిరపఱుపఁబడినది. 6, నింద యారోపింపఁబడినది. 7. నవ్వఁబడినది.

శంస్తృ. సం. వి. ఋ. పుం. 1. స్తోత్రపాఠకుఁడు. 2. మంత్రములు పఠించుద్విజుఁడు.

శకకర్త సం. వి. ఋ. పుం. శకమునకు మూలపురుషుఁడు (విక్రమార్కుఁడు, శాలివాహనుఁడు, క్రీస్తు మొ.).

శకటబిలము సం. వి. అ పుం నీరుకోడి.

శకటము సం వి. అ. పుం. న. 1. ఒక విధమగు యానము, బండి. 2. రోహిణీ నక్షత్రము. పుం. 1. శకటము వలె నేర్పఱుపబడిన సేన, శకటవ్యూహము. 3. రెండువేల పలముల బరువుగల బండి బరువు. 4. తినిశవృక్షము, నెమ్మిచెట్టు, ధాన్యము బాగుచేయు సాధనము.

శకటాక్షము సం. వి. అ. పుం. బండియిరుసు.

శకటారి సం. వి. ఇ. పుం. శకటాసురుని శత్రువు.

కృష్ణుఁడు.

సీ. శకటారి నెమ్మోముసరి యొందులేదని ద్విజ
రాజుపై నానఁబెట్టవచ్చు. రాధికా. 2. 68.

శకటాహ్వ నం. వి. ఆ. స్త్రీ. రోహిణీ నక్షత్రము.

శకటిక నం. వి. ఆ. స్త్రీ. చిన్నబండి

శకటుఁడు నం. వి. అ. పుం. శ్రీకృష్ణునిచేఁ జంపఁబడిన యొక్క రాక్షసుఁడు, శకటాసురుఁడు

శకము నం. వి. అ. పుం. 1. సుప్రసిద్ధుఁడగు రాజు రాజ్యారంభముతోఁ బరిగణింపఁబడు కాలవిశేషము (యుధిష్ఠిరశకము, విక్రమార్క శకము, శాలివాహనశకము, మొ.) క్రీస్తుశకము తర్వాత డెబ్బది యెనిమిది సంవత్సరములకుఁ బ్రారంభమైన శాలివాహనుని కాలము 2. శాలివాహన శకము. (శకవర్షములు). 3. దేశభేదము. 4. జాతిభేదము, పౌండ్రకజాతితోపాటు చెప్పఁబడిన యొక తెగ.

శకలము నం. వి. అ. పుం. న. 1. భాగము, అంశము, ఖండము, ముక్క, తునుక. న. 1. చెట్టుపట్ట. 2. చేఁపపై పొలుసు.

శకలి నం. వి. న్. పుం. చేఁప. మత్స్యము.

శకలితము నం. విశే. (అ. ఆ. అ.) ముక్కలుగాఁ జేయఁబడినది.

శకాంతకుఁడు నం. వి. అ. పుం. శకుల నశింపజేసిన వాఁడు. విక్రమార్కుఁడు.

శకాబ్దము నం. వి. అ. పుం. శకములో నొక సంవత్సరము, శాలివాహన శకమునకు సంబంధించిన సంవత్సరము.

శకారి నం. వి. ఇ. పుం. శకాంతకుఁడు.

శకారుఁడు నం. వి. అ. పుం. రాజు యొక్క యుంపుడు కత్తెకుఁ దోడఁబుట్టినవాఁడు. (చూ. మృచ్ఛకటిక).

శకుంతము నం. వి. అ. పుం. 1. పక్షి. 2. నీలిరంగుగల పాలపిట్ట. 3. పక్షివిశేషము, ఒకజాతిపిట్ట. 4. కీటవిశేషము, ఒకజాతిపురుగు.

శకుంతల నం. వి. ఆ. స్త్రీ. విశ్వామిత్రునకు మేనక యందుఁ బుట్టిన కూఁతురు.

శకుంతి నం. వి. ఇ పుం. పక్షి.

శకుంతిక నం. వి. ఆ. స్త్రీ. 1. పక్షి. 2. ఒకజాతిపిట్ట. 3. మిడుత, శలభము.

శకుఁడు నం. వి. అ. పుం. 1. ఒకానొకరాజు. 2. ఒకజాతి మనుష్యుఁడు.

శకునజ్ఞ నం. వి. ఆ. స్త్రీ బల్లి.

శకునజ్ఞుఁడు నం. విశే. (అ. ఆ అ)శకునము, రాఁబోవు శుభాశుభముల సూచించు నిమిత్తములు) తెలిసిన వాఁడు.

శకునము నం. వి. అ. పుం. 1. పక్షి, పిట్ట. 2. పక్షి విశేషము, రాబందు, ఒకజాతి గ్రద్ద. 3. గాన విశేషము.

న. 1. శుభాశుభముల సూచించునట్టి నిమిత్తము.

తే గీ. ... మంచి శకునంబు లివిగో నా మాట
జూఁడు కన్నె యీలోనఁ బెండ్లి గాఁగలదు నీకు.
విజ. వి. 2. 159.

గీ. ఎల్లవారికి శకునంబులెల్లఁ బలికి బల్లి తాఁబోయి
తొట్టిలో బడినరీతి. రాధికా. 3. 46.

శకుని నం. వి. ఇ. పుం. 1. పక్షి, విహగము. 2. రాబందు, ఒకజాతిగ్రద్ద. 3. దుర్యోధనుని మేనమామ. 4. కృష్ణునిచేఁ జంపబడిన యొక రాక్షసుఁడు. 5. (జ్యోతి.) పంచాంగములలో నొకటగు కరణములందలి 11 భేదములలో నొకటి. ఈ. స్త్రీ. 1. ఆఁడుఁబిచ్చుక, పక్షివిశేషము. 2. నల్లగోరువంక.

శకుని ప్రప నం. వి. ఆ. స్త్రీ. పక్షులు నీరు త్రాగెడి తొట్టె.

శకునీశ్వరుఁడు నం. వి, అ. పుం. గరుత్మంతుఁడు.

శకులము నం. వి. అ. పుం. 1. ఒకజాతిచేఁప.

శకులా(ల్యా)దని నం. వి. ఈ. స్త్రీ. 1. ఒక విధమగు మందుచెట్టు, కటుకరోహిణి. 2. నీటిపిప్పలి(వృ.వి.). 3. జటామాంసి (వృ. వి.). 4. ఎఱ్ఱవానపాము.

శకులార్భకము నం. వి. అ పుం. ఒకజాతి చేఁప.

శకులి నం. వి. న్. పుం. మత్స్యము. చేఁప (రూ. శకిలి.).

శకృత్కరి నం. వి. ఇ. పుం, దూడ, వత్సము. (శకృత్కరి. ఈ. స్త్రీ. కూడనున్నది).

శకృత్తు సం. వి. త్. న. పశుమలము, పేడ, మలము. వ. తాడనావమానమేహన నిష్ఠీవనపాషాణశకృద్రజః ప్రక్షేపణ పూతివాత దురుక్తులంబరిభూతుండైనను గడనంబెట్టక భాగ. పంచమస్కంధము. 73.

శకృత్పిండ(క)ము సం వి. అ. పుం పేఁడముద్ద.

శక్కరి సం. వి. ఈ. స్త్రీ. 1. నది. 2. ఒడ్డాణము; మొలనూలు. 3. సంకీర్ణజాతి స్త్రీ. 4. వ్రేలు, అంగుళి.

శక్క(క్వ)రము సం. వి. అ. పుం. ఎద్దు, వృషభము.

శక్తము సం విశే. (అ. ఆ. అ.) 1. సమర్థము, శక్తి గలది 2. బలవంతము, బలాఢ్యమైనది. 3. సమృద్ధము, సంపదగలది. 4. అభిధాశక్తి గలది, అభిధామూలమున నర్థమును దెలుపునది (పదము). 5. తెలివిగలది.

శక్తి సం. వి. ఇ. స్త్రీ. 1. శరీరబలము. 2. సామర్థ్యము. 3. రాజకీయము లగు ప్రభు మంత్రోత్సాహ శక్తులలో నొకటి. 4. (తంత్ర.) పీఠాధిష్ఠాన దేవత.

కం. తగనాశక్తికినభిముఖి, యగుచుం బద్మాసనస్థయై కూర్చుండెన్. కళా. 4. 189.

5. ఆయుధవిశేషము, ఒక విధమయిన యాయుధము.

మ. ...ల,క్ష్మణశక్తింబడవైచి రామవిభుపై శస్త్రాళి వర్షింపఁగన్. దశావ. 7. 134.

6. ఈఁటె. 7. కార్యమును బుట్టించుటకు యోగ్యమైన కారణనిష్ఠమగు ధర్మము 8 అభిధా లక్షణ వ్యంజనలనెడి శబ్దశక్తులలో నొకటి. 9. అభిధాశక్తి. 10. గౌరి. 11. లక్ష్మి. 12. ఆఁడుగుఱి. 13. ఖడ్గము. 14 పాచిక. 15. ప్రతిభ.

శక్తిగ్రహము సం. విశే. (అ. ఆ. అ.) (శబ్ద) శక్తిని గ్రహించునది. వి. అ. పుం. అర్థబోధకతా రూపమగు (శబ్దనిష్ఠ) వృత్తిని దెలిసికొనుట.

శక్తిగ్రాహకము సం. విశే. (అ. ఆ. అ). అర్థమును నిశ్చయించునది, స్థిరపఱచునది (హేతువు).

శక్తిత్రయము సం. వి. అ. న. ప్రభు మంత్రోత్సాహ శక్తులు.

శక్తిధరుఁడు సం. విశే. (అ. ఆ. అ.). బలము గలవాఁడు. వి. అ. పుం. 1. ఈఁటెపట్టి పోరాడు యోధుఁడు. 2. కుమారస్వామి (శక్తి ధ్వజుఁడు).

శక్తిపాణి సం. వి. ఇ. పుం. — శక్తిధరుఁడు.

శక్తిమంతుఁడు సం. విశే. (త్. మతీ. త్.). శక్తిగలవాఁడు, బలముగలవాఁడు,

2. సామర్థ్యము గలవాఁడు.

శ(స)క్తువు సం. వి. ఉ. పుం యవచూర్ణము, సత్తువు, పేలపిండి.

శక్నుఁడు(వు) సం. విశే. (ఉ) ప్రియముగా మాటలాడు వాఁడు, ఇష్టముగా మాటలాడువాఁడు (శక్లుఁడు).

శక్యప్రతీకారము సం, విశే. (అ. ఆ. అ). శక్యమైన ప్రతిక్రియగలది. ప్రతిక్రియచేయ శక్యమయినది.

శక్యము సం. విశే (అ. ఆ. అ) 1. సాధ్యమైనది, సాధింపఁదగినది, చేయఁదగినది.

కం ఎవ్వరికిని మో పెట్టను దివ్వను శక్యంబు గాని దృఢకార్ముకమున్.

ఉ. వింతయె కామశక్తి నుడివింపఁగ శక్యమె యెట్టివారికిన్. భార. ఆది. 7. 58. భార. ఆది. 7.25.

ఆ. వె. తరుణి విభ్రమంబు తలపోయ శక్యమే, ధాతకైన వాని తాతకైన. నిరంకుశ. 2.53.

2. నెఱవేర్పఁదగినది. జరుపఁదగినది. 3. అభిధావృత్తిచే దెలుపఁబడినది (అర్థము).

శక్యార్థము సం. వి. అ. పుం. అభిధచేఁ దెలుపఁబడిన యర్థము (వ్యతి. లక్ష్యార్థము. వ్యంగార్థము.)

శక్రగోపము. సం. వి. అ. పుం. ఇంద్రగోపము, ఆరుద్రపురుగు.

శక్రజము సం. వి. అ. పుం. కాకి. (ఇట్లే శక్రజాతకము మొ)

శక్రజిత్తు సం వి. త్. పుం. ఇంద్రజిత్తు, రావణుని. పుత్రుఁడైన మేఘనాదుఁడు,

శక్రద్వారము. సం. వి. అ. న. = హరిద్వారమను తీర్థక్షేత్రము.

సీ. ... మ,త్పూర్వులు శతశృంగమునను ద్రోణ, మునను, శక్రద్వారమున మహాధ్వరములు సేసిరి భార. శాంతి 6.213.

శక్రధనుస్సు(వు). సం. వి. స్. న. ఇంద్రధనుస్సు.

శక్రధ్వజము సం. వి. అ. పుం.— ఇంద్రధ్వజము.

శక్రపాదపము సం. వి అ. పుం. 1. కుటజవృక్షము. 2. దేవదారువృక్షము.

శక్రభవనము సం. వి. అ. న. స్వర్గము. ఇంద్రుని నివాసము.

శక్రభువనము సం. వి. అ. పుం. స్వర్గము, ఇంద్రలోకము.

శక్రభూభవ సం. వి. ఆ. స్త్రీ. వెట్టిపుచ్చ, ఇంద్రవారుణి.

శక్రమాతృక సం వి.ఆ. స్త్రీ. ఇంద్రుని టెక్కెము నిలువబెట్టెడు కఱ్ఱస్తంభము.

శక్రము సం. వి. అ. పుం. 1. అర్జున వృక్షము 2. కుటజవృక్షము. 3. గుడ్లగూబ. 4. జ్యేష్ఠా నక్షత్రము. 5. పదునాలుగుసంఖ్య.

శక్రమూర్ధము సం. వి. న్.పుం. వల్మీకము. పుట్ట.

శక్రశాల సం. వి. ఆ. స్త్రీ. యజ్ఞశాల.

శక్రసుతుఁడు సం. వి. అ. పుం. 1. జయంతుఁడు. 2. అర్జునుఁడు. 3.వాలి(ఇట్లే శక్రాత్మజుఁడు.మొ.)

శక్రసృష్ట సం, వి. ఆ. స్త్రీ. హరీతకి. కరక(వృ వి.).

శక్రాఖ్యము సం. వి . అ పుం. గుడ్లగూబ.

శక్రాశనము సం. వి. అ. పుం. 1.కుటజవృక్షము. న. భంగుతోఁ జేసిన మద్యము.

శక్రి సం. వి. ఇ.పుం.1. మేఘము. 2. వజ్రాయుధము 3. పర్వతము. 4. ఏనుఁగు.

శక్రుఁడు సం. వి. అ. పుం. 1.ఇంద్రుఁడు. 2, శివుఁడు.

శక్రోత్థానము. సం. వి. అ, పుం భాద్రపదశుక్లద్వాదశినాఁ డింద్రు నుద్దేశించి చేయఁబడెడి యుత్సవము (ఇట్లే శక్రోత్సవము).

శక్వము సం. వి. అ. పుం. ఏనుఁగు.

శక్వరి సం. వి. ఈ. స్త్రీ. పదునాల్గవ ఛందము.

శచి సం. వి. ఇ. ఈ. స్త్రీ. ఇంద్రునిభార్య.

శచీపతి సం. వి. ఇ పుం ఇంద్రుఁడు.

శట సం. వి. ఆ స్త్రీ 1.యోగుఁ జడ. 2. సింగపు జూలు.

శఠము సం. విశే. (అ. ఆ. అ) 1. పుల్లనైనది. 2. ఒగరైనది.

శటి సం. వి. ఇ. స్త్రీ, కచోరము (వృ. వి.).

శట్టకము సం. వి. అ. న. నేయి, నీరు గలిపిన బియ్యపుపిండి, ఘృతజల మిశ్రితమయిన శాలిచూర్ణము.

శఠకోపము వి. విష్ణ్వాలయమున భక్తుల తలపైనుంచెడి విష్ణుపాదములు గల పాత్రవిశేషము. శఠకోపము పెట్టు—వంచించు.

సీ. వడిపాఘుణముల సర్వస్వమ్ముఁగొని శఠకోపంబుఁ బెట్టిరి గురుతరముగ. (శఠగోపము అని. పా.) సిం నార. 26.

శఠకోపుఁడు శఠగోపుఁడు సం వి అ. పుం. రామానుజస్వామికి మఱి యొక యవతారమున పేరు.

వ...అతండయిటమీఁద .... శరకోపసమాఖ్య సంభవించి...భూతలంబుఁ బావనంబు సేయంగలవాఁడు. ఆము. 6.66.

శఠము[1] సం. వి. అ.పుం. కోపము. (ఈ యర్థమిచ్చుటనే కానవచ్చుచున్నది.)

ద్వి. తొడవులు డాఁచియా ధూర్తులమీద సడిపైచి విభునకు శఠముబుట్టింప....ద్వి. పరమ. 3.206పా.

శఠము[2] సం వి.అ.పుం. ఉమ్మెత్తచెట్టు.న. 1. ఇనుము. 2. కుంకుమపువ్వు.

శఠుఁడు సం. విశే. (అ.ఆ అ 1. మోసపుచ్చువాఁడు, వంచకుఁడు.

మహాస్రగ్ధర. ఘనుఁడై తిమ్మక్షితీశాగ్రణి శఠకమఠగ్రావ సంఘాతవాతాశనరాడాశాంతదంతి స్థవిరశిరుల జంజాటముల్ మాన్పి... మనుచ. 1. 209

ఆ. శఠులుకాని భృత్యజనుల నియోగింప, భవుని పూజకొఱకు, శివధర్మ.1–209.

2. దుష్టుడు దుర్మార్గుఁడు.

వి. అ. పు.1. మోసగాడు. శృంగార నాయకులలో నొకడు. 3. మూర్ఖుఁడు. బుద్ధి లేనివాఁడు. 4. మధ్యవర్తి. 5. సోమరి, అలసుఁడు.

శణము సం. వి. అ. న. 1. జనుము (వృ. వి.). 2. గంజాయి చెట్టు.

శణసూత్రము సం. వి. అ. న. 1. జనుపనార 2. జనుపనారతో నల్లిన వల. 3. మోకు,త్రాడు.

శతకము సం. విశ.(అ. ఆ. అ.) 1. నూఱు సంఖ్య గలది. నూఱువస్తువులు గలది.

వి. అ. న. 1. శతము, నూఱు నూఱుపద్యముల సమూహము. ఉదా॥ సూర్యశతకము.

శతకుంభము సం. వి.. అ. పుం. బంగారుగని గల యొకానొక పర్వతము. న. బంగారము.

శతకోటి సం. వి. అ. ఇ. నూఱంచులుగలది. వి. ఇ. పుం వజ్రాయుధము. స్త్రీ. నూఱుకోట్లు.

గీ. ప్రబలఖల గోత్రహృతికి నీపదనఖంబె, చాలు శతకోటి సాధనంబేలమాకు. వసు.3.

శతక్రతువు సం. వి. ఉ. పుం. ఇంద్రుడు.

శతఖండము సం. వి. అ. న. బంగారము.

శతగుణము సం విశ. (అ. ఆ. అ.) నూఱురెట్లు (ఇట్లే శతగుణితము).

శతగ్రంథి. సం. వి. ఇ. స్త్రీ. దూర్వ. గఱిక.

శతఘ్ని సం. వి. ఈ. స్త్రీ. 1. ఆయుధ విశేషము 2. ఆడుతేలు. 3. గళరోగ విశేషము. కుత్తుకలోఁ బుట్టు రోగవిశేషము. 4. కరంజము. కానుగుచెట్టు.

శతఘ్నుఁడు సం. వి. అ. పుం శివుఁడు.

శతతమము సం. విశ. (అ.ఈ.అ.) నూఱవది.

శతతారక సం. వి. అ. స్త్రీ. శతభిషానక్షత్రము.

శతదల సం. వి. ఆ. స్త్రీ. పుష్పవృక్ష విశేషము, తెల్లగులాబీ (వృ. వి.) ఇట్లే శతపత్రిక.

శతద్రువు సం. వి. . ఉ. స్త్రీ. 1. పంజాబు దేశమునందలి ప్రకృతము. సట్లెజ్జి యనబడునది. 2. గంగానది.

శతధా సం. అవ్య. (తెలుగున దీనికి వ్యస్తప్రయోగము లేదు.)

1. నూఱుమార్గముల, 2.నూరుభాగముల 3.నూరు మడుఁగుల. అ. స్త్రీ. దూర్వ.గఱిక.

శతధారము సం. విశ. (అ. ఆ అ.)1.నూఱుధారలుగా ప్రవహించునది. 2. నూఱంచులు గలది. వి. అ. న. వజ్రాయుధము,

శతధృతి సం. వి. ఇ. పుం. 1. ఇంద్రుఁడు 2. బ్రహ్మదేవుఁడు 3. స్వర్గము.

కం. అతులరజస్స్ఫురితుండై, శతధృతిసదృశుఁడయి పుట్టెఁజంద్రుఁడు–మార్క.2. 199

శతపత్ర సం. వి. ఆ. స్త్రీ. ఆడుది (విలియమ్స్).

శతపత్రకము సం. వి. అ. పుం. 1. పక్షివిశేషము, (వడ్రంగి పిట్ట), మానుగోయిల.(ఇట్లే శతచ్ఛదము)

శతపత్రము సం. వి. అ. పుం. 1. నెమలి 2. సారసపక్షి. 3. దార్వాఘాటము 4. ఒక జాతి చిలుక. న. తామరపువ్వు.

శతపథబ్రాహ్మణము సం. వి. అ. న. శుక్లయజుర్వేదమునకు సంబంధించిన వేదభాగము.

శతప(పా)దము సం. విశ. (ద్) నూఱడుగులు గలది. వి. స్త్రీ. జెఱ్ఱి.

శతప(పా)ది సం. వి. ఈ. స్త్రీ. జెఱ్ఱి.

శతపద్మము సం. వి. అ. న. 1. నూఱుఱేకులు గల పద్మము. 2. తెల్లతామర.

శతపర్వ సం. వి. న్. స్త్రీ. శుక్రునిభార్య.

శతపర్వము సం.వి. న్.పుం. 1. వెదురు. 2. ఒకజాతి చెఱకు.

స్త్రీ. 1. ఆశ్వయుజశుక్ల పౌర్ణమాస్య. 2. దూర్వ, గఱిక. 3. కటుక రోహిణి, 4. వసదుంప.

శతపర్విక సం. వి. ఆ. స్త్రీ.1.దూర్వ గఱిక (వృ.వి.) 2.వసదుంప. 3. యవసస్యము.

శతపాదిక సం.వి.అ స్త్రీ.1. జెఱ్ఱి.2.కారువెల్లి(వృ.వి).

శతపుష్ప సం. వి. ఆ. స్త్రీ. సదాప(వృ. వి. (శ. ర).

శతపోనకము సం. వి. అ. పుం. రోగవిశేషము, భగందరము.

శతపోనము సం. వి. అ. పుం. జల్లెడ.

శతప్రాసము సం. వి. అ. పుం. కరవీరవృక్షము.

శతఫలి సం. వి. న్. పుం. వెదురు.

శతభిష సం. వి. ఆ. స్త్రీ. అశ్వినినుండి యిరువది నాల్గవ నక్షత్రము.

శతభిషజము సం. వి. జ్. స్త్రీ. శతభిష.

శతభీరువు సం. వి. ఉ. స్త్రీ. ఒకజాతిమల్లె.

శతమఖుఁడు. సం. వి., అ. పుం. నూరుయజ్ఞములు చేసినవాఁడు; ఇంద్రుఁడు.

శతమన్యువు సం. వి. ఉ. పుం. 1. ఇంద్రుఁడు

సీ. శతమన్యు శుద్ధాంత సౌధకూటము మీఁదఁ గను
పట్టు కాంచనకలశ మనగ భీమ. 2.49.
గుడ్లగూబ.

శతమయూఖుఁడు. సం. వి అ. పుం. చంద్రుఁడు.

శతమానము సం వి. అ .పుం. న. 1. వెండియొక్క పలప్రమాణము. పలమెత్తు వెండి. 2. ఉరకము, తూము, పరిమాణవిశేషము. 3 మంగళసూత్రము. ఈయర్థము ఆంధ్రలోకవ్యవహారమునఁ గలదు.

శతము సం. వి. అ. న. 1. నూఱు

గీ.... కౌరవకుమార శతము భార్యలు నూఱ్వురు. భార. ఆశ్రమ. 2. 90.

2. అధికసంఖ్య

శతముఖము సం విశే. (అ. ఈ. అ)1. నూఱు ముఖములుగలది. 2. నూఱు మార్గములుగలది. వి.అ.న. నూఱుద్వారములు, నూఱుమార్గములు.

శతముఖి సం. వి. ఈ. స్త్రీ చీపురుకట్ట.

శతమూల సం. వి. ఆ. స్త్రీ.దూర్వ, గఱిక (వృ. వి).

శతరుద్రియము యజుర్వేదాంతర్గతమైన "నమక" మను వేదభాగము.

సీ. వరసింహము జపింప నరసింహము జపించు, నాది భైరవమున కదియె నుడువు, శతరుద్రియముఁ బూన శతరుద్రియముఁ బూను హనుమజ్జపంబున కదియె చేయు. నిరంకుశో. 4 72.

శతరూప సం వి. ఆ. స్త్రీ. బ్రహ్మదేవుని పుత్రిక (బ్రహ్మ యనర్హసంబంధమున నామెను భార్యగాఁ జేసికొని యామెయందు స్వాయంభువమనువును గనినట్లు చెప్పుదురు.) (వాచ.).

శతవర్షము సం.విశే.(అ. ఆ. అ.)1. నూఱేండ్లు గలది 2. నూఱేండ్లు వచ్చునది, నూఱేండ్ల వఱకు నుండునది వి అ. న. శతాబ్దము, నూఱేండ్లు.

శతవీర్య సం. వి అ. స్త్రీ. తెల్లదూర్వ. తెల్లగఱిక (వృ. వి.). 2. శతావరి, పిల్లితేగలు.

శతవేధి సం. వి. న్. పుం. పుల్లప్రబ్బలి (వృ. వి.).

శతశః సం. అవ్య (తెలుఁగున వ్యస్తప్రయోగము గావరాదు,) 1. నూఱువిధముల. 2. నూఱుల లెక్కను. 3. నానాప్రకారముగా.

శతశాఖము సం. విశే. (అ.ఆ.అ.) 1 పెక్కుశాఖలు గలది. 2 నానాప్రకారము.

శతహ్ర(హ్రి)ద సం. వి. అ. స్త్రీ. 1. మెఱుపు. 2 వజ్రాయుధము.

శతాంగము సం. వి. అ. పుం. 1. రథము, తేరు

వ. ... అన్యోన్యభారాఘట్టనల శతాంగతురంగ సూతకేతు బాణాసనతనుత్రాణ శిరస్త్రాణంబులు ధరణి పయిం దొరఁగిన...చిత్రభా. 8. 53.

2. తినిశవృక్షము, నెమ్మిచెట్టు (వృ వి.).

శతాక్షి సం. వి. ఈ. స్త్రీ. 1. రాత్రి. రేయి 2. దుర్గాదేవి.

శతానందము సం. వి. అ. పుం. విష్ణునిరథము. విశే (అ.ఆ అ.) పెక్కండ్ర కానందము గూర్చునది.

శతానందము సం వి. అ. పుం. విష్ణురథము.

శతానందుఁడు సం. వి అ పుం 1. బ్రహ్మదేవుఁడు

కం. అనఘశీలిచేత శతానందుం డధికసంభృతానందుండై...కళా. 5. 29

2. కృష్ణుఁడు 3. అహల్యాగౌతముల పుత్రుడుఁను జనకమహారాజపురోహితుఁడునగు నొక ఋషి.

శతాబ్దము సం. వి. అ. న. నూఱేండ్లు.

శతాబ్ది సం. వి. ఈ. స్త్రీ. నూఱేండ్లు.

శతాయు(స్సు)షుఁడు సం.విశే.న్. నూఱు సంవత్సరముల ఆయుర్దాయము కలవాఁడు (శతాయువు).

శతారము సం. వి. అ. న. వజ్రాయుధము.

శతారుషి సం. వి. ఈ. స్త్రీ. కుష్ఠవ్యాధి.

శతారుస్సు సం. వి. స్. న.=శతారుషి.

శతావరము సం. వి. అ. పుం. నూఱునాణెముల దండనము.

శతావరి సం. వి. ఈ. స్త్రీ. 1. ఓషధివిశేషము. పిల్లితేగలు. 2. శచీదేవి.

శతి సం. విశే. (ని. నీ. న్.) 1. నూఱుమడుఁగులు గలది. 2. నానాప్రకారమైనది. వి. న్. పుం నూఱింటి కధికారి.

శతికము సం. విశే. (అ. ఈ. అ.) 1. నూఱుగలది. 2. నూఱింటికి సంబంధించినది 3. నూఱింటితో జరిగినది. 4. నూటితోఁ గొనినది. 5. నూఱుగా

మాఱువది. 6. నూఱునాణెములు లాభముగలది. (ఇశ్లే శత్యము)

శతేశుఁడు సం. వి. అ. పుం. 1 నూటి కధికారి, 2. నూఱుగ్రామములు పాలించువాఁడు

శత్రుంజయము సం. వి. అ. పుం. ఏనుగు. 2 గుజరాతునందలి ఒక పర్వతము.

శత్రుంతపుఁడు సం. విశ (అ. ఆ. అ.) శత్రువులను దపింపఁజేయువాఁడు శత్రువులఁ జెంపువాఁడు

శత్రుఁడు (వు) సం వి. ఉ పుం పగవాఁడు.

క౦. బలహీనులైనచో శత్రులఁ జెఱుచుట నీతి. భార. ఆది. 6. 103.

శత్రుకర్షణుఁడు సం. విశ. (అ ఆ. అ.) శత్రువులను లోఁబఱచుకొనువాఁడు. శత్రువుల నోడించువాఁడు. (ఇశ్లే శత్రుదమనుఁడు శత్రునిబర్హణుఁడు మొ).

శత్రుఘ్నుఁడు సం. వి. అ. పుం. 1. శత్రువులఁ జంపువాఁడు. 7. సుమిత్రాపుత్రుఁడు; లక్ష్మణుని సోదరుఁడు

శా. శత్రుఘ్నుండు వడన్ హతాశఁ బఱచెన్ సైన్యంబు దైన్యంబునన్. జైమిని. 6 146

శత్రువు సం. వి. ఉ. పుం. 1. జయించినవాఁడు విరోధి. 2. పగవాడు, విరోధి 3. తనరాజ్యమునకుఁ బ్రక్కనుండెడు రాజు, అరి. 4. (జ్యోతి) లగ్నమున కాఱవస్థానము.

శత్వరి సం. వి. ఈ. స్త్రీ. రాత్రి.

శదము సం. వి. అ. పుం.

1. ఫలమూలాది శాకాహార విశేషములు. 2. ఫలసాయము, ఆదాయము.

శద్రి సం. వి. ఇ పుం 1. ఏనుఁగు. 2. మేఘము. 3. అర్జునుఁడు.

(స్త్రీ.) 1. మెఱుపు. 2. కలకండ.

శద్రువు సం. విశ. (ఉ) 1. నడచువది. 2. పడిపోవుచున్నది, క్షీణించుచున్నది.

శనము సం. విశ. (అ. ఆ. అ.) 1. శాంతమైనది. 2. మృదువైనది.

శని సం. వి. ఇ. పుం. 1. నవగ్రహములలో నొకగ్రహము. సూర్యపుత్రుఁడైన శనైశ్చరుఁడు.

సీ. నలునకా శనిచేతి యలఁత హరిశ్చంద్ర మహిపాల మౌళికా మాలకొల్వు. నిరంకుశో. 4. 97.

2. శనివారము. 3. శివుఁడు. 4. దురదృష్టము.

గీ కాలశని యుండెనో జవరాలిఁబాసి, యేల వచ్చితి నా బుద్ధి కూలిపోను రాధికా. 3. 100

శనిజము సం వి. అ న మిరియము.

శనిప్రదోషము సం వి అ. పుం. త్రయోదశీ శనివారమునాటి సాయంకాలము

శనిప్రియము సం వి. అ. న. ఇంద్రనీలము. రత్నవిశేషము.

శనివా(స)రము సం వి అ. పుం ఏడువారములలో నొకటి, శనిదేవతగాఁ గల దినము, స్థిరవారము

శనివారపుజడి మి వి — ఎడతెగక యుండునది; ఎడతెగక కురియు వాన.

సీ. చెవులు చిందఱవోవఁ జెలఁగు కవీంద్రుల పోరంటిమే శనివారపు జడి. కళా. 6. 20.

శనివారోత్సవము సం. వి. అ పుం. — శివకేశవులకుఁ బ్రీతికరముగా శనివారమునఁ జేయు నుత్సవము.

మ. శనివారోత్సవ మాచరించె మునిశిష్య వ్రాతమున్ దాను భీమ. 2. 66.

మ శనివారోత్సవ వేళ గన్గొనియె. కాశీ. 3. 18.

శనిశరము వి ఒక జాతిడేగ.

గీ వారణంబును జలకట్టె బైరిగిడ్డ, చంచడము సాళువము శనిశరము మించు వేస్త్రమును తళుకాదిగ వేర వేర, నొప్పుడేగల జతగూర్చుకుండుటయును. ప్రబంధ. 190.

వ. మఱియు సాళువంబులు శనిశరంబులు వారణంబులు బేసడంబులు జలకట్టెలు తళుకు మించు మొదలగు డేగలం గరంబుల గల బెత్తంబుల హత్తించి. ఇందు. 2. 60.

శనైశ్చరుఁడు సం. విశ. (అ. ఆ. అ.) మెల్లఁగా నడచువాఁడు వి. అ. పుం. శని.

శపథపత్రము సం. వి. అ. న. ప్రమాణపత్రము.

శపథము సం. వి. అ. పుం. 1. తిట్టుట. 2. శాపము. 3. ప్రమాణము, ప్రతిజ్ఞ.

కం. తానొక నిజమరిపోలెం,బూని పలికెఁ బెక్కుశపథములు..... భోజరా. 6, 56,

అగ్నిప్రమాణము మొ. 4. ఒట్టు పెట్టుకొనుట.

శపనము సం. వి. అ. న. 1. శపథము. 2. నిందించుట, దూఱుట, నింద.

శపి(యి)ంచు సం. స. క్రి. తిట్టు, నిందించు.

వ. మా తండ్రి మమ్ముఁ దిర్యగ్యోని జాతుల రగుఁడని శపించి తన సత్యవ్రతంబు పరిపాలింపదలచి... మార్క. 1. 79.

ఉ. నీకు నిది చేసినదేమి వృథాశపింతురే....మను. 4. 87.

వ. మనుష్య పక్షపాతంబున నన్ను ధిక్కరించితిరి, మనుష్యులు గండని శపియించితోవ ప్రసన్నత్వంబు గైకొని. మార్క. 1. 156.

కం. ముసలి శపియించె నపుడ, య్యసితాబ్జేక్షణల రాజయక్ష్మ క్షోభం, బెసఁగ నశియింప...మను, 4. 9 ; ద్వి పరమ. 1. 28.

శప్తము సం. విశే (అ ఆ. అ) 1. శపింపఁబడినది. 2. ప్రమాణము చేయఁబడినది. 3 నిందింపఁబడినది.

శఫము సం. వి అ. పుం. న. 1. గొరిజ. డెక్క. 2. చెట్టువేరు.

శఫరము సం. వి. అ. పుం. మత్స్యవిశేషము; ఒక జాతి చేప.

శఫరుకము సం వి. అ. పుం. పెట్టె; పాత్ర.

శబరము సం వి అ పుం 1. చేయి 2. నీరు.

శబరలోధ్రము సం వి అ పుం అడవిలొద్దుగచెట్టు

శబరాలయము సం. వి అ పుం కోయగూడెము, పక్కణము.

శబరి సం వి ఈ స్త్రీ 1. చెంచెత, శబరస్త్రీ. 2. రామభక్తురాలయిన యొక కోయది.

శబ(వ)రుఁడు సం వి అ పుం 1 కొండవాఁడు. కిరాతుఁడు 2. శివుఁడు 3. మీమాంసాశాస్త్రమున గ్రంథకర్తయు వ్యాఖ్యాతయునైన శబరాచార్యుఁడు.

శబల సం వి. ఆ స్త్రీ 1 పలురంగులు గల యావు 2. కామధేనువు

శబలత సం. వి ఆ స్త్రీ చిత్రవర్ణత్వము.

శ్రీత్వశివాత్వాలంబన తత్వాశ్లేషాత్త శబలతా సంగత్......భార. విరా. 3. 1.

శబలము సం. విశే. (అ. ఆ అ) 1. చిత్రవర్ణము గలది. పలురంగులు గలది. 2. వేఱు వేఱు భాగములుగా విభజింపఁబడినది. 3. స్పష్టముగా నుచ్చరింపబడినది. వి. అ. పుం. చిత్రవర్ణము న. నీరు.

శబలి సం. వి. ఈ. స్త్రీ. – శబల.

శబలిమ సం. వి. న్. పుం. చిత్రవర్ణత్వము.

శబ్దకోశము సం. వి. అ. పుం. నిఘంటువు

శబ్దగతము సం. విశే. (అ ఆ. అ) శబ్దమును పొందినది, శబ్దమం దున్నది.

శబ్దగుణము సం. విశే. (అ ఆ. అ) శబ్దము గుణముగాఁ గలది. వి అ పుం. ఆకాశము, మిన్ను.

శబ్దగ్రహము సం వి. అ. పుం 1. శబ్దమును గ్రహించుట. 2. కర్ణము, చెవి.

శబ్దగ్రామము సం. వి. అ. పుం ధ్వని వినిపించునంత దూరము.

శబ్దచిత్రము సం. వి. అ. న. పదముల కూర్పునందు మాత్రము చాతుర్యము గల కావ్యము.
ఇది యధమ కావ్యముగా నెంచఁబడినది;
శబ్దముల కూర్పునందుఁ జేయు వైచిత్రి.

శబ్దచోరుఁడు సం. వి అ. పుం పదముల నపహరించెడి కవి ఇతరుల కావ్యములనుండి పద్యములు పదములు నపహరించు వాఁడు.

శబ్దతన్మాత్రము సం. వి. అ న. ధ్వని యొక్క సూక్ష్మ పరమాణువు. ఆకాశ కారణమయిన సూక్ష్మభూతము

శబ్దనము సం విశే. (అ ఆ అ.) 1. ధ్వనిచేయునది వి. అ న. 1. ధ్వనిచేయుట. 2 ధ్వని 3 బిగ్గరగాఁ పిలుచుట, ఆహ్వానము. 4. పేర్కొనుట, పేరు పెట్టి పిలుచుట.

శబ్దనేత సం. వి. ఋ. పుం. పాణిని.

శబ్దపతి సం వి ఇ. పుం. నామ మాత్రమున రాజు, పేరునకే రాజు.

శబ్దపాతి సం. విశే. (న్. నీ. న్.) శబ్దవేధి. ధ్వనిచేత లక్ష్యమును గొట్టునది.

శబ్దప్రమాణము సం. వి. అ. న. వాగ్రూపమయిన ప్రమాణము.

శబ్దబోధము సం. వి. అ. పుం. శబ్దముల వలనఁ గలిగిన జ్ఞానము.

శబ్దబ్రహ్మము సం. వి. న్. న. 1. వేదము, శ్రుతి 2. శబ్దములందుఁ దెలియనగు బ్రహ్మస్వరూపము. 3. స్ఫోటము, శబ్దశక్తి.
చం. వెలయఁగ శబ్దభేది యను విద్య జగంబున భోజరాజుచేఁ, గలదఁట. భోజరా. 2. 143.

శబ్దభేది సం. విశే. (న్. నీ. న్.) శబ్దవేధి, ధ్వనిచేత లక్ష్యమును గొట్టునది. వి. న్. పుం. 1. అర్జునుఁడు 2. బాణవిశేషము. 3. గుదము.

శబ్దము సం వి అ పుం. 1. శ్రవణేంద్రియ గోచరమగు విషయము. ధ్వని, ఆకాశగుణము.
(క) ప్రాణుల కంఠధ్వని. (చ) వాద్య ధ్వని.
2. పదము, అర్థబోధకము. 3. సుబంతపదము. 4. బిరుదము. 5. పేరు, నామమాత్రము, కీర్తి; 6. (న్యాయ.) చతుర్విధ ప్రమాణములలో నొకటి. 7. వ్యాకరణము.

శబ్దవిద్య సం. వి. ఆ. స్త్రీ. శబ్దశాస్త్రము. వ్యాకరణము.

శబ్దవృత్తి సం. వి. ఈ. స్త్రీ. అభిధ, లక్షణ, వ్యంజన అను త్రివిధమయిన శబ్దమందున్న శక్తి.

శబ్దవేధి సం. విశే. (న్ నీ. న్.) కంటికిఁ గనఁబడని లక్ష్యమును ధ్వనిని బట్టి కొట్టువాఁడు. వి న్. పుం. 1. బాణవిశేషము. 2. దశరథుఁడు. 3. అర్జునుఁడు

శబ్దశక్తి – శబ్దవృత్తి. సం. వి. ఇ. స్త్రీ అభిధ, లక్షణ, వ్యంజన అను మూఁడు విధములయిన శబ్దవృత్తి.

శబ్దశాసనము సం. వి. అ న. – శబ్దశాస్త్రము

శబ్దశాస్త్రము సం. వి. అ న వ్యాకరణము.

శబ్దసంగ్రహము సం వి. అ. పుం. నిఘంటువు

శబ్దస్మృతి సం. వి. ఇ. స్త్రీ. భాషాశాస్త్రము. (ఫైలాఁజీ).

శబ్దాఖ్యేయము సం. విశే. (అ ఆ అ) మాటలలోఁ దెలుపఁదగినది. వి అ న. మాటలతో దెలుపుట.

శబ్దాధిష్ఠానము సం. వి. అ. న. శ్రవణము, చెవి.

శబ్దానుకృతి సం. వి ఇ. స్త్రీ. శబ్దానుకరణము. శబ్దధ్వనిచే అర్థమును స్ఫురింపఁజేయుట.

శబ్దానుశాసనము సం. వి. అ. న. శబ్దశాస్త్రము. వ్యాకరణము

శబ్దాలంకారము సం వి. అ. పుం (అలం) శబ్దముల వలనఁ జమత్కృతిని బుట్టించు నలంకారము. యమకము మొ (వ్యతి. అర్థాలంకారము)

శబ్దించు సం అ క్రి. మ్రోయు. ధ్వనించు. (శ.ర.) స. క్రి ధ్వనింపఁజేయు. మ్రోగించు.
శా. బంధుల్ మేలన వామహస్తమునఁ జాపం బెత్తి మౌర్వీలతా, సంధానం బొనరించి కొంచెపుఁ దెగన్ శబ్దించుచున్ ధీరతా, సింధుండా హరి దాని ఖండితముగా జేసెన్. భాగ. 10 పూ. 1282.

శబ్దితము. సం. విశే. (అ ఆ అ) 1. ధ్వని గలదిగాఁ జేయఁబడినది, వాయింపఁబడినది. 2. ఉచ్చరింపఁబడినది. 3. పిలువఁ బడినది. 4. పేరు పెట్టఁబడినది. 5. వివరింపఁ బడినది 6. ఉద్ఘోషింపఁబడినది. వి అ. న. ధ్వని, కేక.

శమథము. సం. వి. అ పుం. మనశ్శాంతి, కామాది వికారములు లేమి.

శమథుఁడు. సం. వి. అ. పుం ఆలోచన చెప్పువాఁడు. మంత్రి.

శమనము. సం. విశే. (అ. ఆ అ) 1 అణఁచునది. నశింపఁ జేయునది. వి. అ న 1. వశపరచుకొనుట, జయించుట. 2. మనశ్శాంతి. నెమ్మది. 3 సమాప్తి, అంతము 4 హింసించుట. 5. యజ్ఞమునఁ బశువులఁ జంపుట. 6 మ్రింగుట, నములుట. పుం ఒకజాతిజింక.

శమనస్వస సం వి ఋ స్త్రీ. యమునానది.

శమని సం వి. ఈ స్త్రీ. రాత్రి

శమనీయము. సం. వి. అ న. ఉపశాంతి కలిగించు చికిత్స.

శమనీ(ష)సదుఁడు. సం. వి. అ. పుం. రాక్షసుఁడు. రాత్రించరుఁడు, పిశాచము.

శమనుఁడు. సం వి. అ. పుం. యముఁడు. మృత్యుదేవత.

శమపరుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) మనశ్శాంతి గలవాఁడు, శాంతుఁడు.

శమము. సం.వి.అ.పుం.1. అంతరింద్రియ నిగ్రహము. సీ. శమదమాధికుఁడైన సన్యాసిఁగనుఁగొన్న, మును పెన్నఁడును లేని కనరుదోఁచు. నిరంకుశో. 2 25 2. మనో నిగ్రహము, నెమ్మది, శాంతి. విశ్రాంతి. తెఱపి. 3. ఉపశాంతి, తగ్గుట. 4. సంధి, సఖ్యము. 5.ముక్తి, మోక్షము. 6. కరము, చేయి, ఉపచారము.

శమలము సం. వి. అ. న. 1. మలము. పురీషము 2. అపరిశుద్ధత. ముఱికి. 3. పాపము. 4 దుఃఖము, ఆపద.

శమి సం. విశే. (న్. నీ. న్.). 1. అంతరింద్రియ నిగ్రహము గలవాఁడు. మనశ్శాంతి గలవాఁడు. శాంతుఁడు.

గీ. శముల కేటికి నృపనివేశములు... దశావతార చరిత్ర. 6. 50

2. ఇంద్రియ నిగ్రహము గలవాఁడు. వి. ఈ. స్త్రీ. 1. జమ్మిచెట్టు.

గీ. అప్పు డావర్జితాధ్వ ధారాభిఘార, పరిమళల్లాజనవశమీ పల్లవాగ్ర, హుతవహు శాశన జిహ్వాసముత్థ మగుచు, హోమధూమంబు జాలమై నొయ్యఁ బొలసి. శృం.నై. 6. 103.

- కాయశలాటువు.

శమి(యి)ంచు సం. అ. క్రి. శాంతించు.

తే. గీ. ఉరగకులము బోయఁ బొరిగొని శమియించె సింహా. 11. 297.

మ. .... మహో,ఛవ దాహంబు శమించు మీ పదజల ప్రాశంబునన్. ఉ. రా. 1. 144

సీ. హిమవారిచే శమియించునే తాపంబు వరు శరీర స్వేద వారిఁగాక.

స. క్రి. పోఁగొట్టు. శాంతినొందించు.

వ. తెలియక చేసిన పాపపుంజంబు గురువరేణ్యుఁడు సమయింప నేర్చునాచార్యానుగ్రహంబు గల్గిన వెనుక తెలిసి చేసిన పాపంబు గురుండు శమింపలేఁడు. వెంకటా. 3. 17.

శమిత సం. వి. పుం. యజ్ఞమున పశువును జంపువాఁడు, కసాయివాఁడు.

శమితము సం. విశే. (అ. ఆ. ఇ.) 1. శమింప జేయఁబడినది. తగ్గింపఁబడినది.

మ. శమితారాతి బలుండు వాఁడకు బాంచాల ప్రభుం డిప్డు చుట్టము దానయ్యె .... భార. ఆది. 8. 44.

2. మాన్పఁబడినది, కుదుర్పఁబడినది (రోగము). 3. సడలింపఁబడినది, శాంతము. 4. నెమ్మదించునది. 5. మితముగాఁ జేయఁబడినది. 6 చంపఁబడినది.

శమీగర్భుఁడు సం వి. అ. పుం. 1 అగ్నిహోత్రుఁడు, అగ్ని. 2. బ్రాహ్మణుఁడు.

శమీధాన్యము సం. వి. అ. న. కాయధాన్యము, కాయలలో నుండి పుట్టు ధాన్యము. పెసలు, మినుములు. మొ.

శమీ(మి)రము సం. వి. అ. పుం. చిన్నజాతి జమ్మి చెట్టు.

శమ్మి వి. జమ్మి చెట్టు.

వ. దీనికిఁ బడమట నైరృతిమూల చఱుకు కట్టివ రావి మ్రాను. పడమట శమ్మి మ్రానును.పి. శా. శ. 1. 024.

శమ్య సం. వి అ. స్త్రీ 1. చేతికఱ్ఱ. 2. దుడ్డుకఱ్ఱ. 3. కాఁడిచీల. 4. (సంగీ.) హస్తతాళము. చేతిలో చేయి వేసి చఱచుట. 6. యజ్ఞపాత్రము.

శయతుఁడు సం. వి. అ. పుం. 1. నిద్రాళువు. 2. చంద్రుఁడు.

శయథము సం విశే. (అ ఆ అ) నిద్ర గలది. నిద్రాళువు కునికి పాట్లు పడునది. వి. అ. పుం 1. మృత్యుదేవత. 2. కొండచిలువ. 3. అడవిపంది. 4. చేఁప.

శయనము సం. వి. అ. న. 1. నిద్రించుట, నిద్ర. 2. పఱుపు, పడక. 3. రతి, మైథునము.

శయనించు సం. అ. క్రి. పరుండు.

సీ. శయనింప నొల్లదు శయ్యపై నైనను వనజాక్షి నాయుంబునసె కాని. రాధికా 3.108.

వ, సహదేవుఁడు శుచియై [illegible] గృహశయనంబున శయనించి యగ్నిసూక్తంబుగం బఠించుచు. భార. సభా. 1. 157.

గీ. ప్రీతి మంచఁబుపై నుండి పీఁట నుండి, చెప్పు పావలుదొడి, తఱచిం చుట్టి, నవ్వుచును మాట

లాడుచు నడిచి నడిచి, వంగి శయనించి నిలుచుండి వార్వఁజనదు. విజ్ఞా. 1.53.

గీ. దిగంబరత శయనింప నీరాడఁగాదు. మార్క. 3. 230.

శయనీయ(క)ము సం. వి అ. న. పఱుపు, సెజ్జ, శయ్య.

శయనైకాదశి సం. వి. ఈ. స్త్రీ. విష్ణువు విశ్రాంతి పొందుటకై పరుండెడి యేకాదశి, ఆషాఢ శుక్లైకాదశి.

శయము సం. విణ. (అ అ ఈ అ.) (సమాసాంతమున.) (ఇది కాలవాచక భిన్నమగు హలంతాదంత సప్తమి కంటెఁ బరముగానున్నప్పుడు సమాసమున సప్తమికి అలుక్కు వికల్పముగా వచ్చును. ఉదా: దృషదిశయము, గ్రామేశయము మొ.) పరుండునది.

శయము వి. అ. పుం. 1. పఱుపు, శయ్య 2. సెజ్జ.

కం. కాంతారవిహారమ్మున శ్రాంతుండై గోపికాంకశయుఁ డగువన్నన్. భాగ. 10 604

చం.... శయమ్ముల కంకణావళుల్, వదిలెఁ దొలంకెఁ బో నయనవారి శయమ్ములఁ గంకణావళుల్. చంద్రికా. 4.18.

2. నిద్ర. 3. చేయి.

శయపూజాంబుజముల్ కటిం దడఁబడన్. ఆము. 1.56

4. పాము, కొండచిలువ 5 తిట్టు, శాపము. 6 నేల నాఁకెడు వాఁడికొయ్య. 7. పందెము.

శయానకము సం. వి. అ. పుం. 1. ఊసరవెల్లి. 2. కొండచిలువ. అజగరము,

శయానము సం విణ (అ. ఆ. అ) నిద్రించునది, పవ్వళించునది.

శా ఆనిష్ఠానిధి గేహసీమ నడురే యాలించినన్ మ్రోయునెం,తే నాగేంద్రశయానుపుణ్యకథలున్. ఆము. 1.84

మాలిని. గరుడవిహితయానా క్ష్మాధరోర్వీశయానా. సింహా. భా. 1.ఆ. 2.183

శయాలు(ళు)వు సం. విణ. (ఉ) నిద్రగలది, కునికిపాట్లుపడునది. వి. ఉ పుం. 1. కొండచిలువ. 2 కుక్క. 3. నక్క.

శయించు-శయనించు సం. అ. క్రి. పరుండు.

శా. ఎచ్చోనైనను నిల్చు నాఁకటికి నేమేనిం గొనున్ రాత్రియై,నచ్చో నెమ్మిశయించు నగ్నిపరిచర్యం బాసి వర్తించు. భార. శాం. 2. 233.

మ. .... మహాశోభాఢ్య శయ్యోపరిం జతురప్రీతి శయించి కార్యకథనా సంసక్తిమై నున్నెడన్. హరి. పూ. 8. 146.

మ... విష్ణుండు నీటన్ శయిం,చిన నద్దేవునియాత్మఁ బుట్టి దివిషజ్జ్యేష్ఠుండు.... ఉ. రా. 8. 241.

శయితము సం. విణ. (అ. ఆ. అ.) 1. నిద్రించునది. 2. విశ్రాంతి గొనునది. 3. పరుండునది. వి. అ. న. నిద్దుర.

శయువు సం. వి. ఉ. పుం. కొండచిలువ, అజగరము.

శయ్య సం వి. ఆ. స్త్రీ. 1. పఱుపు, పాన్పు.

సీ. బోధించునొకవేళఁ బూవిల్తుశాస్త్రంబు, జదివించునొకవేళ శయ్యలోలి. రాధికా. 1. 59.

సీ. శయ్యాతలంబున శయనించి చంద్రునిఁ బరికించి వీక్షించి భావమలర. బిల్హ. 2. 50.

మ. నవ శబ్దార్థ రసానుబంధపద విన్యాసక్రియా భావ గౌ,రవపాకధ్వని రీతిశయ్యలఁ గవీంద్రశ్రేణి కావ్యాళిఁజె,ప్ప... విక్ర. 1. 15., భార. ఆది. 2. 46.

2. మంచము, శయనాధారము. 3. నిద్రించుట, నిద్ర. 4. (అలం.) పదములకూర్పు, గుంఫనము.

శయ్యోత్సంగము సం. వి అ. పుం. పాన్పుయొక్క పార్శ్వభాగము.

శరండము సం. వి అ. పుం. 1. పక్షి. 2. ఊసరవెల్లి. 3. భూషణవిశేషము

శరండుఁడు సం. వి. అ పుం 1. మోసగాఁడు. ధూర్తుఁడు. విషయాసక్తుఁడు.

శరకాండము సం. వి. అ పుం 1. రెల్లుకట్ట. రెల్లుకాఁడ. 2. బాణదండము, అంపకొయ్య.

శరజన్ముఁడు సం వి. న్. పుం. కుమారస్వామి.

శరజము సం వి. అ. న. అప్పుడు తీసినవెన్న, సద్యోఘృతము (వాచ.).

శరజుఁడు సం. వి. అ. పుం. - శరజన్ముఁడు, కుమార

స్వామి.

శరటము సం. వి. అ. పుం. 1. ఊసరవెల్లి. 2. కుంకుమపువ్వు.

శరణము సం. వి. అ. న. 1 రక్షణము, బ్రోచుట.

చం. శరణంబునాకగుము దానవసూదన పాకశాసనా. భార. అర. 2 46.

2. ఆశ్రయము. రక్షకస్థానము. ప్రాపు. 3. గృహము, ఇల్లు 4. గుహ, జంతు నివాసము. 5. హింసించుట, వధ. చంపుట.

శరణముచొచ్చు మి. స. క్రి. (శరణము + చొచ్చు) శరణొందు, రక్షకుని గాఁగోరు.

కం. శరణాగత రక్షకుఁడవు, కరుణాకరుఁడవు త్రిలోక కళ్యాణుఁడ వీ,శ్వరుఁడవు గావున నిన్నే, శరణము చొచ్చితి ముకుంద సర్వార్తిహరా. హరి. ఉ. 8. 238.

శరణాగతుఁడు సం. విణ. (అ. ఆ. అ.). శరణు పొందినవాఁడు. రక్షణముమ గోరి వచ్చినవాఁడు. (ఇట్లే శరణాపన్నుఁడు.)

శరణార్థి సం. విణ. (న్. నీ. న్.). శరణు కోరువాఁడు, ప్రాపు గోరువాఁడు.

చం. ఈ, యవనిపులెల్ల నాతని దయం బరిముక్తులు వాని చేత నాహవజితులుం. దదీయ శరణార్థులు.... భార. సభా. 2. 24.

వి. నమస్కారము. (ఈ యర్థము ఆంధ్ర గ్రంథముల యందే కానవచ్చుచున్నది).

సీ. ఇదె నమస్కారమో హిమభాను నల్లుఁడ శరణార్థి నీకు, మత్స్యధ్వజాంక. ఇందు. 8.87.

మ. ... మా, వెమవెంటన్ జనుదెండు నమ్ముఁడు నశానివేళన్ బ్రయాణంబురం,డన భక్తిన్ శరణార్థిఁ జేసి........ శాశ. 4.68.

ద్వి. చక్కవజనఁ జొచ్చి శరణార్థిఁ జేయ మఱలి చూచుడు జంగమము నందఁదోఁచె. పండితా. దీక్షా. 68.

(ఇట్లే శరణైషి)

శరణు సం. విణ. రక్షకము. (ఇది వర్గము, వర్గు వంటిది.).

గీ. చాపఖట్వాంగధర నీవె శరణు మాకు, నన్యథా శరణంబు లేదభవ భీమ. భీమ. 4.118

వి. 1 నమస్కారము. వందనము.

సీ. జోహారు పార్వతీ సుందరిధవనీకు శరణు విశ్వాధార సార నీకు. సూత సంహిత అ. 2. పు. 112

గీ. విధిగృహోక్షయ విత్తశేవధికి శరణు చిరకృతేక్ష్వాకు పుణ్యరాశికిని బ్రణుతి ... ఆము. 6. 99.

2. శరణాగతి

చం....ఏ, నసమత్రిమ్మొగ్గినీకు శరణంచు భయంబున గూయిడం గృపా,రసికుఁడ వీవు చేయు దభిరక్షయుగంబుల నెల్లనిట్లయై, యొసఁగు భవత్సమాశ్రయ సమిద్ధజనాత్మత నాకు వచ్యుతా. హరి ఉ. 9. 154.

గీ. అతివ యీ రాజు మగధదేశాధినాథుఁ, డధికబలశాలి శరణన నఖిలరిపులఁ, గరుణ రక్షించు బరుల దుర్గర్వమడఁచి నిక్కము పరంతపాఖ్య జెందిన యతండు. ఇందు. 1. 5. 119.

మ. శరణన్న న్విడనిన్ను నేను శఫరీ సామాన్య బుద్ధిన్ ... దశా. 1. 165

శరణుఁడు సం. వి. అ. పుం. శివభక్తుఁడు (ఈ పదము శైవ గ్రంథములందే కానవచ్చు చున్నది.)

ద్వి. లింగసర్వేంద్రియ లీనుండు ముగ్ధసంగయ్య వచ్చునే శరణుని ననుచు. బస. పు. 9. 74. పం.

ద్వి. పరదైవ నామ దుర్భాషణుతోడ సరిచేయ వచ్చునే శరణుని ననుచు. బస పు 6. 724 పం:

ద్వి. సవిశేషమతి లేమ శరణుఁ డొప్పించి, వనితయుఁ దానును వడిఁ జాఁగి మ్రొక్కి. పండితా. పురా. 176 పా.

శరణువేఁడు స. క్రి. శరణు + వేఁడు) = శరణు చొచ్చు.

చం. విని ముదమందుచున్ శరణు వేఁడెదఁగావుము నన్ను నీశ్వరా. భార. అను. 3. 262.

గీ శరణు వేఁడెద రక్షింపు సౌఖ్య మొసఁగి. దశా. 3. 41.

శరణుసొ(చొ)చ్చు అ. క్రి., స. క్రి. (శరణు + చొచ్చు.). శరణాగతి నొందు, రక్షకుఁడు గాఁగోరు

సీ. ఇదె నీకు శరణు సొచ్చెద శాంతుఁడవుగమ్ము. రాఘవ. 4, 71.

సీ. శ్రీ రామచంద్రుండు చేపట్టఁడాయెనా శరణు చొచ్చిన విభీషణుని దొల్లి. దశా. 1. 183.

వ. శక యవన కాంభోజ పారదప్లవాదిదేశంబుల రాజులు ప్రాణభయార్తులై తక్కుంగుఱుం

దైన వసిష్ఠు శరణు చొచ్చిన. వి. పు 5. 289.

శరణొందు, శరణుచొచ్చు స. క్రి (శరణు + ఒందు.)

ఉ కాంచన శైలమైనఁ గణకం దవకల్పిన నర్థికోటి కిన్, ఒంచియుడున్ రణోర్వి బురిమర్దనుడైన నెదిర్చె నేని భంగించును శాస్త్రవుండయినఁ గేవలమున్ శరణొందెనేని రక్షించును కామమంత్రిమణికిన్ సరివత్తురె మంత్రు లెవ్వరున్ జాహ్నవి. 1. 83.

మ ... ఇచ్చోనేభయం బయ్యె వన్నరణొందం బని యేమి......దశా 1. 155.

శరణోన్ముఖుఁడు సం విశ. (అ ఈ. అ). శరణమునకై యెదురు చూచువాఁడు

శరణ్యము. సం విశ. (అ ఆ అ.). రక్షించుటకు సమర్థమైనది. ఆశ్రయమైనది. 2. రక్షకము, రక్షించునది. 3. రక్షణమును గోరునది దీనదశలో నున్నది వి. అ. న ఆశ్రయము, రక్షకస్థానము, తలదాచుకొనెడి చోటు. 2 రక్షణము, ప్రాపు 2. అపాయము, హాని ఆ ని).

శరణ్యుఁడు సం. వి. అ. పుం రక్షణసమర్థుఁడు, శివుఁడు.

కం.. భువనాధీశ్వర!, శంకర దివిజాసురవంద్య
పాద దీనశరణ్యా!
శివరహస్య ఖండము-3. 166

కం. ... జనశరణ్యు లుత్తములు నిత్యసాంగత్య మునన్. భార. సభా. 1 112.

శరణ్యువు సం వి ఉ పుం. 1. రక్షకుఁడు 2 మేఘము. 3 గాలి, వాయువు

శరత్కామి సం వి. న. పుం కుక్క.

శరత్తు సం. వి. త్. స్త్రీ 1. ఒకానొక ఋతువు, ఆశ్వయుజ కార్తికమాసములతో నేర్పడుఋతువు

కం. కాలము శరత్సమాగమ, హేలా సౌభాగ్య మహిమ నేపు వహించెన్. పాండు. 4. 87.

2. సంవత్సరము

ఉ. పంచశరద్వయస్కుఁడవు. బాలుఁడ వించుకగాని లేవు. ఆం. భాగ. 7 152.

శరత్పద్మము సం. వి అ. పుం. న. తెల్లతామర, పుండరీకము

శరత్పర్వము సం వి. న్. న. వ్రతము నిమిత్తముగాఁ గల కోజాగరమను నుత్సవము.

శరదిజము సం. విశ (అ. ఆ. అ). శరదృతువున బుట్టినది, శరదృతువు నందుండునది.

శరదుదాశయము సం వి అ పుం. శరత్కాలము నందలి జలాశయము.

శరధి సం. వి ఇ. పుం. 1. తూణీరము. అమ్ము పొది. 2. సముద్రము.

శరఫలము సం. వి. అ. న. బాణాగ్రమున వెనుకకు దిరిగి యుండు ములికి.

శరభంగుడు సం వి. అ. పుం. దండకారణ్యము శ్రీరామున కాతిథ్య మొసఁగిన యొకానొ ముని.

శరభము సం వి. అ పుం. 1. ఏనుగుగున్న 2. మృ విశేషము. సింహముకంటె బలవత్తరమై యెనిమి పాదములుగల జంతువు.

సీ. శరభ సింహవ్యాఘ్ర సత్త్వ చయంబుల నేడి
తెల్లెట్ల యెక్కియాడి. భార. ద్రోణ 2. 210.

3. ఉష్ట్రము, ఒంటె. 4. మంత్ర విశేషము.

ఆ. వె. వీరభద్ర మెన్న వీరభద్రమె తెచ్చు.
శరభమన్నదియె సంగ్రహించు., మనుజనాథకడవ
మంత్రంబులా బ్రహ్మ,రాక్షసునకు నీళ్లు ద్రాగినట్లు
నిరంకుశో. 4. 72.

శరభువు సం. వి. ఉ పుం. శరజన్ముఁడు. కా కేయుఁడు.

శరము. సం. వి. అ. పుం. 1. బాణము. అమ్ము

మ. కిరముం,గని తానిట్లనె సూనసాయక శరాఘా తార్త చిత్తాబ్జమై. రాధికా. 2. 60.

2. తెల్లరెల్లు, రెల్లు. 3. మీఁగడ. 4. గాయము పుండు. 5. అయిదుసంఖ్య. న. 1. నీరు.

శరయంత్ర(క)ము సం. వి. అ. న. తాళపత్ర గ్రంథ మందలి పత్రములను గూర్చు ద్రాడు.

మ.....శివవిద్యా మంటపాగ్రంబుపై, శరయంత్ర బిడి యందుఁ బుస్తకముఁ బూజల్ సేయ న్యాయ బగున్. శివధర్మ. 2. 17.

శవలకము సం. వి. అ. న. జలము. నీరు.

శరవణ(న)ము సం. వి అ. న రెల్లువనము, రెల్లి

రెల్లు బలిసిన యడవి.

సీ. శరవణోద్భవుం డన గుహుం డుద్భవిల్లఁడె
భార. ఆది. 6. 49.

శా. స్వామీ! మీరు పరాశరర్షి తనయుల్ వ్యాసా
గ్రజుల్ మున్ను మే.ధా మౌఢ్యంబున మూర్ఖులై
శరవణాంతంబందు మత్స్యంబులన్, వేమారు వ్వధి
యించి రజ్జువులనెంతేఁ గూర్చి క్రీడింపఁగా, నామౌ
నీంద్రుఁడు చూచి నందనుల 'ప్రోద్యత్క్రూర
కృత్య బోగిన్. శివరహస్య. ౯. 309.

శరవన(ణ)భవుఁడు నం. వి. అ పుం. కుమారస్వామి ఇత్లే. శరవణోద్భవుఁడు.

శరవాణి నం. వి. ఇ. పుం 1. బాణ శిరస్సు, బాణాగ్రము. 2. విలుకాఁడు. ధానుష్కుఁడు. 3. బాణములు చేయువాఁడు 4. పదాతి, కాలి బంటు,

శరవ్యము నం. వి. అ. న. 1. లక్ష్యము. గుఱి.

చం. కలదు సుమీ మనోజశర కంపిత ధైర్య శర
వ్యులై తలం, పుల వచనంబులం గ్రియల... నిరం
కుశో. 1. 40,

శరసంధానము నం. వి. అ. న. వింటికి బాణము కూర్చుట.

మ శరసంధాన బలక్షమాది వివిధైశ్వర్యాంబులుం
గల్గిదు, ర్భాగ షండత్వ బిల ప్రవేశ చలన ప్రవ్యాఘ్ను
తల్ మానినన్. చాటువు.

శరాఘాతము నం. వి. అ. పుం. 1. బాణపు దెబ్బ. 2. విలువిద్య.

శరాటి(డి)(తి) నం వి ఇ. పుం. ఒకజాతి పక్షి, ఆడేలు.

శరాభ్యాసము నం వి. అ పుం. బాణసంధానము నల వఱచు విద్య. విలువిద్య.

శరారువు నం. విశ. (ఉ). ఘాతుకము, హింసించునది.

కం. చోరులు శరారులును మఱి, జారులు, గ్రూరు
లును సూరిజన నిందకులున్, దారాత్మజ వశ
గతులు, న్నారకమున కరుగువారునను బోలిధరన్.
ధర్మఖం. 1. 189.

వి. ఉ. పుం దుష్టమృగము. క్రూరజంతువు,

శరారోపము నం. వి అ పుం. విల్లు, ధనుస్సు.

శరావతి నం. వి. ఈ. స్త్రీ. 1. ఒకానొక పట్టణము (ఈ పట్టణమునకు రాముఁడు లవుని రాజుగాఁ జేసెను.). 2. నదివిశేషము, ఒకానొక నది

శరావము నం. వి అ. పుం. న. 1. మూఁకుడు 2. పళ్ళెము, తాంబాళము, మట్టి పాత్ర. 3. రెండు కుడవముల పరిమాణము.

శరాశ్రయము నం. వి. అ. పుం. తూణీరము, అమ్ముల పొది.

శరాసనము నం. వి. అ. న. విల్లు.

కం. తరుణారుణా రుణాంబుజ, శరమిడు శరా
సనమున సంధించిమరుం, దరవిందనయనడెందము,
కరమరుదుగ నుచ్చిపోవఁగా నేసెనెపన్. విక్ర.
1. 125.

(ఇత్లే శరాస్యము మొ.).

శరిమము నం. వి. న్. పుం. ప్రసవము, బిడ్డను గనుట, కాన్పు.

శరీరకర్త నం వి. ఋ. పుం. జనకుఁడు, తండ్రి.

శరీరకుఁడు నం. వి. అ. పుం. జీవుఁడు (ఇత్లే శారీరకుఁడు.).

శరీరజము నం వి. అ. పుం. రోగము, జబ్బు. విశ. (అ ఆ అ.) దేహమున బుట్టినది.

శరీరజుఁడు నం. వి. అ. పుం. 1. మన్మథుఁడు, అంగజాతుఁడు. 2. పుత్రుఁడు.

శరీరదండము నం. వి. అ. పుం. 1. దెబ్బలు మొ॥గు. శిక్ష, ఒడలునొవ్వఁ జేయు శిక్ష. 2. (తపస్సునందు) శరీ శోషణము. శరీరము శుష్కింపఁ జేయుట.

శరీరపతనము నం. వి. అ. న. దేహము పడిపోవుట, చావు.

శరీరపాకము నం. వి. అ. పుం. దేహకార్శ్యము.

శరీరపాతము — శరీరపతనము. నం. వి. అ. పుం.

శరీరబంధము నం. వి. అ. పుం. 1. దేహస్వరూపము. 2. అవతరించుట, దేహముతాల్చుట.

శరీరబద్ధుఁడు నం. విశ. (అ. ఆ. అ.) శరీరము దాల్చినవాఁడు, రూపొందినవాఁడు.

శరీరభాక్కు నం విశ. జ్. దేహము దాల్చినవాఁడు. రూపొందినవాఁడు, వి. జ్. పుం, జంతువు,

ప్రాణి.

శరీరము సం. వి. అ. న. మేను, దేహము, ఒడలు.
క. సారెకుఁ దెలియ శరీరము, సారంబావంత లేదు.........శివధర్మ. 5. 62.
2. దేహబలము. 3. మృతదేహము.

శరీరయాత్ర సం. వి. ఆ. స్త్రీ. జీవిక జీవనాధారము.

శరీరసంస్కారము సం. వి. అ. పుం. 1. దేహమలంకరించుట. 2. ప్రాయశ్చిత్తాదులచే శరీరము పవిత్రముచేయుట.

శరీరసంబంధము సం. వి. అ. పుం. వివాహమూలకమైన సంబంధము.

శరీరసాదము సం. వి. అ పుం. దేహము సన్నగిల్లుట.

శరీరస్థితి సం. వి. ఇ. స్త్రీ. 1. శరీరపోషణము. 2. తినుట, భోజనము చేయుట.

శరీరావరణము సం. వి అ.. న. చర్మము. విణ. (అ. ఆ. అ.) శరీరమును గప్పునది. దేహము నావరించునది.

శరీరి సం. విణ. (న్. ఈ. న్.) శరీరముగలవాఁడు. శరీరధారి. 2. జీవించుచున్నవాఁడు. వి. న్ పుం 1. ప్రాణి, జంతువు. 2. మనుష్యుఁడు 3. జీవుఁడు.

శరువు సం. వి. ఉ. పుం. 1. బాణము. 2. ఆయుధము. 3. వజ్రాయుధము. 4. క్రోధము. 5. ధనుర్విద్యాభ్యాసము, విలువిద్య నేర్చుట.

శరేష్టము సం. వి. అ. పుం. మామిడిచెట్టు.

శర్కర సం. వి. ఆ. స్త్రీ. 1. చక్కెర, కలకండ
సీ. క్షీరశర్కరలును ఘృతబహుభంగిక, వ్యంజనంబులు వివిధాన్నపాన, ములును. భార. మౌసల. 29.
2. సన్నఱాయి, గులకఱాయి.
ఉ. ఒక్కెడ శాతకంటము లొక్కెడఁగర్కశ శర్కరావ్రజం, బొక్కెడ వంధకారమయ మొక్కెడ. శివధర్మ. 4. 39.
3. కంకరమన్ను. 4. ఇసుక 5. ముక్క, ఖండము 6. కుండపెంకు. 7. ఘనీభవించిన యణు సముదాయము. ఉదా. జలశర్కర. 8. రోగభేదము, మూత్రకృచ్ఛ్రరోగము.

శర్కరకము సం. వి. అ. పుం. ఒక జాతి దబ్బ (వృ. వి.), తియ్యనిమ్మ.

శర్కరజ సం. వి. ఆ. స్త్రీ. కలకండము, పటిక బెల్లము.

శర్కరావంతము సం. విణ. (త్. ఈ. త్.) శర్కరిలము.

శర్కరాసప్తమి సం. వి అ. స్త్రీ. వైశాఖ శుక్ల సప్తమి.

శర్కరి సం. వి. ఈ. స్త్రీ. 1. నది. 2. వడికట్టు, కాసెకోక. 3. కలము, లేఖని.

శర్కరిలము సం. విణ. (అ. ఆ. అ) 1. గులకఱాలు గలది.
తే. గీ. దేవపూజావసరసముద్దీప్యమాన చారుమణిరంగవల్లికా శర్కరిలము. నిరంకుశో. 1. 62.
2. ఇసుకతో గూడినది (ప్రదేశము). ఇట్లే శర్కరికము.

శర్ధంజహము సం. విణ. (అ ఆ. అ.) అపానవాయువును గలిగించునది. వి. అ. పుం. అనుములు.

శర్ధనము సం వి అ. న. అపానవాయువు విడుచుట

శర్ధము సం వి అ. పుం అపానవాయువు విడుచుట. 2. గుంపు జనసముదాయము 3. బలము, శక్తి.

శరణ్యము సం. విణ. (అ. ఆ. అ.) రక్షణము నొసంగునది, ఆశ్రయ మొసంగునది.

శర్మదము సం. విణ. (అ. ఆ. అ.) సుఖము నిచ్చునది.

శర్మదుఁడు సం. వి. అ. పుం. విష్ణువు.

శర్మము సం. విణ. (న్) సుఖవంతము, సుఖముగలది. వి. న్. పుం బ్రాహ్మణుల నామమునకుఁ జివరఁ జేర్పఁబడు పదము. ఉదా. దేవశర్మ, విష్ణుశర్మ. న. 1. సంతోషము, సుఖము.
మ. భుజదండంబుననొక్క భామదొడిగెన్ భూభర్తకున్...... త్రిజగల్లోచన శర్మదానకలనాధీరంబు గేయూరమున్. శృం. నై. 6. 58.

శర్మరము సం. వి. అ. పుం. ఒక విధమైన వస్త్రము (బట్ట); మ్రాని పసుపు (వృ. వి).

శర్మిష్ఠ సం. వి. ఆ. స్త్రీ. వృషపర్వుఁడను రాక్షసరాజు కూఁతురు. యయాతి భార్య.

శర్య సం. వి. ఆ. స్త్రీ. 1. రాత్రి. 2. అంగుళి, వ్రేలు.

శర్వరము సం. వి. అ. న. చీకటి.

చం. అరిగి మగండు సచ్చిన కులాంగనయున్ శశి గ్రుంకినట్టి శర్వరియును బోల్పఁ బట్టగుచు... భార. మౌసల. 98.

శర్వరి సం. వి. ఈ. స్త్రీ. 1. రాత్రి. 2. సంధ్యాకాలము. 3. పసుపు. 4. ఆడుది.

శర్వరుఁడు సం వి. అ. పుం మన్మథుఁడు.

శర్వాణి సం. వి ఈ. స్త్రీ. పార్వతీదేవి.

శర్వుఁడు సం. వి. అ. పుం. 1 శివుఁడు. 2. విష్ణువు.

శలంగము సం. వి. అ పుం. లవణ విశేషము.

శలంగుఁడు సం. వి. అ. పుం. రాజు, చక్రవర్తి.

శలకము సం. వి. అ. పుం. సాలెపురుఁగు, లూత.

శలభము సం. వి. అ. పుం. 1. మిడుత.

చం. ......చిచ్చులోపలం బడి వడిఁ దూలివచ్చు శలభంబు తెఱంగున ... సింహా. భా. 1 ఆ. 2. 140.

2. చిమ్మట, ఈలపురుగు.

శలము సం. వి. అ. పుం. 1. ఈఁటె 2. చీల. 3. ఉష్ట్రము, ఒంటె. న. ఏదుపందిముల్లు.

శలలము సం. వి. అ. న. ఏదుపందిముల్లు.

శలలి సం. వి. ఈ. స్త్రీ. 1. ఏదుపందిముల్లు. 2. చిన్న యడవిపంది.

శలాక సం. వి. ఆ స్త్రీ. 1. చిన్నకత్తి. కొయ్యచీల. 2. కన్నులకుఁ గాటుక పెట్టుటకుపయోగించు చిన్న కడ్డి (అంజనశలాక).

సీ. కమ్మని పసిఁడి టంకంబులఁ గరఁగిన లాలిత నూత్నశలాకవోలె విక్ర. 6. 44.

తే. గీ. ఆమణిశలాకయరుణమై యద్భుతంపు, రంగు గలిగినయది. కళా. 5. 24.

3. బాణము. 4. ఈఁటె. 5. (వైద్యుఁడు) గాయమును లోపల శోధించుట కుపయోగించు సాధనము శస్త్రవైద్యసాధనము. 6 గొడుగు కమ్మి. 7. (చేతి వ్రేళ్ళయొక్కయు కాలివ్రేళ్ళ యొక్కయు మూలమునకాధారమైన) ఎముక. 8. అంకురము, మొలక. 9. కుంచె, చిత్తరువు వ్రాయు సాధనము. 10. పలుతోముకుంచె. పలుదోముపుడక. 11. ఏదుపందిముల్లు, ఏదుపంది. 12. పారె. 13. తిన్నని గీతలు గీయునప్పుడుపయోగించుకత్తి 14. శారిక, గోరువంక.

శలాటము సం. వి. అ. పుం. బండెఁడుబరువు

శలాటు సం. – శలాటువు. బహు 4. 15.

సీ. ఫలశలాటువితానబద్ధతాడనములఁ ఘనవిహంగ పాదఘట్టనముల,

గీ కోర్వఁజాలక కంపంబు నొందుచుండు పాదపంబు.......శివధర్మ. 5. 125.

శలాటువు సం వి. ఉ. పుం. 1. పచ్చికాయ. 2. ఒక విధమగు దు వ. 3. బిల్వము. మారేడుచెట్టు. అపక్వఫలము.

శలాలువు సం. వి. ఉ. పుం. ఒకవిధమగు పరిమళ ద్రవ్యము.

శలి సం. వి. ఈ. స్త్రీ. చిన్నయేదుపంది,

శలుఁడు సం. వి. అ. పుం. 1. భృంగియను శివ పరిచారకుఁడు. 2. బ్రహ్మ. 3. ఒకరాజు.

శల్క-(ల)ము సం. వి. అ. న. 1. చేఁప పొలుసు. 2 చెట్టుపట్ట. 3. ముక్క, ఖండము.

శల్కలి సం. వి. న్. పుం. – శల్కి.

శల్కి సం. వి. న్. పుం. చేఁప.

శల్మలి సం. వి ఈ. స్త్రీ బూరుగుచెట్టు.

శల్యకంఠము సం. వి. అ. పుం. ఏదుపంది.

శల్యకము సం. వి. అ. పుం. 1. ఈఁటె. 2. ముల్లు, పేడు. 3. ఏదుపంది.

శల్యక్రియ సం. వి. ఆ. స్త్రీ శల్యాహరణము.

శల్యము సం. వి. అ. పుం. న. 1. చిన్నయీఁటె 2. బాణము. 3. ముల్లు. 4. గసిక, చిన్న కొయ్యచీల. న. 1. పైనుండివచ్చి శరీరమున నిలువయుండి మిగుల బాధ కలిగించు పదార్థము.

గీ. పాత్రమున నుండు శల్యంబులెత్తివైచి, శాస్త్రయుక్తిని గొని భేషజంబు సేయఁగఁ దగు నాతేవ జీవకళవుఁ దీర్చు, జనదుష్కృతులన మంగళజనులు వారు. రాధికా. 1. 6.

శా. చింతాశల్యము వాసెనే? భుజబలోత్సాహంబు

నీకేల్కావే? భార. విరా. 11. 358. దుఃఖ కారణము. 3. ఎముక. 4. కష్టము, ఆపద. 5. పాపము. 6. విషము. 7. నింద. పుం. 1. ఏదు పంది. 2. ముండ్లచెట్టు. 3. బిల్వవృక్షము. 4. మదనవృక్షము. 5. ముండ్లుతీయుట, కంట కోద్ధరణము. 6. వెలుగు, కంచె, ఆవరణము. 7. ఒకజాతి చేప.

శల్యలోమము సం. వి. న్. న. ఏదుపందిముల్లు.

శల్యశాస్త్రము సం. వి. అ. న. — శల్యాహరణము.

శల్యాహరణము సం. వి. అ. న. ముండ్లు, ములుకులు మొదలగువానిని పైకిఁ దీయుట, శరీరమునుండి యన్యపదార్థమును దీసివేయుటకుఁ జేయు శస్త్రచికిత్స

శల్యితము సం. విశే. (అ. ఆ. అ.) ఈఁటెతోఁ బొడువఁబడినది.

శల్యుఁడు సం. వి. అ. పుం. మద్రదేశాధిపతి, నకుల సహదేవుల మేనమామ.

శల్యోద్ధరణము సం. వి. అ. న. — శల్యాహరణము.

శల్యోద్ధారము సం. వి. అ. పుం. — శల్యాహరణము.

శల్లకము సం. వి. అ. పుం. ఒకజాతిచెట్టు (వృ. వి.), న. చెట్టుపట్ట.

శ(స)ల్లకి సం. వి. ఈ. స్త్రీ. 1. ఏదుపంది. 2. ఒక జాతి చెట్టు. దీనియాకులు కొమ్మలు నేనుఁగులకు మిక్కిలిప్రియము

శల్లకీద్రవము సం. వి. అ. పుం. ధూపద్రవ్యవిశేషము, సిహ్లకము.

శల్లము సం. వి. అ. పుం. కప్ప. న. చెట్టుపట్ట.

శవకామ్యము సం. వి. అ. పుం. కుక్క.

శవము సం. వి. అ. పుం. న. పీనుఁగు. మృతకళేబరము న. నీరు.

శవయానము సం. వి. అ. న. పాడె, శవమును దీసికొనుపోవు నొక విధమయిన వాహనము

శవరము సం. — శబరము.

శవరుఁడు సం. శబరుఁడు.

శవలము సం. — శబలము

శవసానము సం. వి. అ. పుం. మార్గము, బాట, దారి. న. శ్మశానము.

శవసానుఁడు సం. వి. అ. పుం. బాటసారి, పథికుఁడు.

శవాశము సం. విశే. (అ. ఆ. అ.) శవములను దినునది.

శశధరము సం. వి. అ. పుం. ఆరతికర్పూరము ఇట్లే శశలాంఛనము. శశాంకము మొ.

శశధరుఁడు సం. వి. అ. పుం. చంద్రుఁడు.

శశపుతకము సం. వి. అ. న. వ్రేలిగోటితోఁ గీఱుట.

శశబి(వి)ందువు సం. వి. ఉ. పుం. 1. చంద్రుఁడు. 2. విష్ణువు.

శశభృతుఁడు(త్తు) సం. వి. త్. పుం. చంద్రుఁడు.

శశ(క)ము సం. వి. అ. పుం. కుందేలు.

శశము సం. వి. అ. పుం. 1 కుందేలు.

ఆ. వె. శరభసింహనాగ శార్దూల భల్లూక, హరణ కిటి శశాదులైనవెల్ల. చిత్రభా. 3. 121.

2 చంద్రుని కలంకము 3 లోధ్రవృక్షము, లొద్దుగ చెట్టు. 4 బాలెంతబోళము.

శశలక్షణుఁడు సం. వి. అ. పుం. చంద్రుండు. ఇట్లే శశలాంఛనుఁడు. మొ

శశవిషాణము సం. వి. అ. న. కుందేటికొమ్ము ఇట్లే శశశృంగము,

గీ. గగన కుసుమంబు గొడ్రాలుకన్న బిడ్డ, శశ విషాణంబు దుర్బీజజాతుఘనత పంచమ శుచిత్వ మల్లుని మంచితనము, గలదె నిన్నవఁబనియేమి కలికి కృష్ణ. రాధికా. 4. 79.

అత్యంతాసంభవ వస్తువు (చూ. గగన కుసుమము)

శశస్థలి సం. వి. ఈ. స్త్రీ. గంగాయమునా నదుల మధ్య దేశము.

శశాంకమూర్తి సం. వి. ఇ. పుం. చంద్రుఁడు

శశాంకమౌళి సం. వి. ఇ. పుం. చంద్రశేఖరుఁడు, శివుఁడు

శశాంకలేఖ సం. వి. ఆ. స్త్రీ. చంద్రరేఖ, నెలవంక

శశాంకుఁడు సం. వి. అ. పుం. చంద్రుఁడు.

ఉ. అప్పురిఁ బాయకుండు మకరాంకశశాంక మనోజ్ఞ

మూర్తి. మను. 1. 51.

శశాద(న)ము సం. వి. అ. పుం. శ్యేనము, డేగ.

శశి సం. వి. న్. పుం. 1. చంద్రుఁడు. 2. కర్పూరము.

శశికాంతము సం. వి. అ. పుం. చంద్రకాంతమణి.

సీ. తతనితంబాభోగ ధవళాంశుకమ్ములో యంగ
దట్టపుఁ గావిరంగువలన, శశికాంతమణిపీఠి జాజు
వాఱఁగ......మను 2. 27.

న. కలువ.

శశికోటి సం. వి. ఇ. స్త్రీ నెలవంకకొన, చంద్రరేఖ యగ్రము.

శశిజుఁడు సం వి. అ. పుం. బుధుఁడు, బుధగ్రహము.

శశిని సం. వి. ఈ. స్త్రీ చంద్రుని పదునాఱు కళలలో నొకటి.

శశిపూలచందురులు మి వి. బ. భూషణ విశేషము.

సీ. రతనాల కుప్పె సారపు జడకుచ్చులు శశిపూల
చందురుల్ సరిగెలు. చెన్న. 2 207.

శశిప్రభము సం. విశే. (అ. ఆ. అ.) చంద్రుని కాంతి వంటి కాంతిగలది.

వి. అ. న. 1. కుముదము, తెల్లకలువ. 2. ముత్తెము.

శశిభూషణుఁడు సం. వి అ. పుం. శివుఁడు.

శశిభృత్తు సం వి. త్. పుం. శివుఁడు

శశిమౌళి సం వి. ఇ పుం శివుఁడు.

శశిరేఖ సం. వి ఆ స్త్రీ. చంద్రకళ.

సీ. కరుణారసముపొంగి తొరఁగెడు చాడ్పున శశి
రేఖ నమృతంబు జాలువాఱ. భార. విరా. 1. 512.

శశిశేఖరుఁడు సం. వి. అ పుం శివుఁడు.

శశు(కు)డు సం. వి. అ. పుం. కామశాస్త్రమందుఁ జెప్పఁబడిన పురుషజాతులు నాల్గింటిలో నొక జాతి పురుషుఁడు.

శశోర్ణము సం వి. అ. న. కుందేటి బొచ్చు.

శశ్వత్ సం. అవ్య. (తెనుఁగున సమాసపూర్వపదము గానే యుండును. ఉదా. శశ్వచ్ఛాంతి).

చం. శశ్వదుదవాస మహావ్రతశీతపిడితాచల ముని
సౌఖ్య హేతువింస దృఢకాగ్ని శిఖాచయంబులన్.
భా. ఆది. 2. 26.

ఉ. .... శశ్వదుల్లాసముఖానుభూతినచలస్థితి
నొప్పునతండు దాత్తుఁడై. భార. స్వర్గ. 92.

1. శాశ్వతముగా, ఎప్పటికిని. 2. మాటిమాటికిని.

శష్ప(స్ప)ము సం. వి. అ. పుం. ప్రతిభాక్షయము, తెలివి నశించుట. న. లేతపచ్చిక, బాలతృణము.

శష్కు(స్కు)లి సం. వి. ఈ. స్త్రీ. 1. చక్కిలము, ఒక విధమైన ఖాద్యము.

ఉ. శుష్కవచశ్శిలాతతుల సూటిగఁజూచి మహాకవి
శ్రవ, శ్శష్కులికావిదారణము సల్పగ నేర్పిన
జాణలార......నిరంకుశో. 1. 9.

గీ. ఇష్టమానసమయిన యా హేమఖగము, నలుని
మానస మానంద జలధియందు, గర్ణశష్కులి కల
కంబుఁ గౌఁగిలించి, యీఁదజేయుచు మృదుభాష
నిట్టులనియె. శృం. నై. 2. 7.

2. బియ్యపుజావ. 3. కర్ణరంధ్రము. 4. కర్ణరోగము. 5. ఒకజాతి చేఁప.

శసనము సం. వి. అ. న. 1. యజ్ఞమున జంతువును జంపుట. 2. హననము, చంపుట.

శస్తకము సం. వి. అ.న. అంగుళిత్రాణము, అత్తెము, వ్రేళ్ళకుఁ దొడిగికొనెడి యుడుము తోలు. మొ.

శస్తము సం. విశే. (అ. ఆ. అ.) 1. స్తోత్రము చేయఁబడినది, పొగడఁబడినది.

గీ. ఛందములఁబాసి శబ్దార్థ సరణివదరి, యచ్చ
టచ్చట నష్టశబ్దాదిదోష, శస్తమైన శివజ్ఞాన పుస్త
కంబు, నిందుమతి వేడ్కఁదెలుపునతండు గురుఁడు.
శివధర్మోత్తరము. 2. 8.

2. శుభముకలది, శుభమైనది. 3. మంచిది ఉత్తమమైనది. 4. పలుమాఱు చదువఁబడినది. 5. చంపఁబడినది. 6. అపాయము గల్గింపబడినది. వి. అ. న. 1. క్షేమము, సుఖము. 2. శ్రేష్ఠత. 3. శరీరము. 4. అంగుళిత్రాణము, అత్తెము(శస్త్రకము అని కూడఁగలదు).

శస్తి సం. వి. ఇ. స్త్రీ. 1. స్తుతి, పొగడ్త. 2. మంత్రరూపమైన స్తోత్రము.

శస్త్రకారుఁడు సం. వి. అ. పుం. ఆయుధములు

చేయువాఁడు.

శస్త్రకోశము సం. వి. అ. పుం. కత్తి యొఱ,

శస్త్రజీవి సం. వి. న్. పుం. శస్త్రములచే జీవించు యోధుఁడు.

శస్త్రధరుఁడు సం. వి. అ. పుం. 1. యోధుఁడు. జోదు. 2. ఆయుధధారియైన మనుష్యుడు.

శస్త్రన్యాసము సం. వి. అ. పుం. ఆయుధములు క్రిందఁ బడవేయుట. ఇట్లే శస్త్రపరిత్యాగము.

శస్త్రపాణి సం. విశే. (ఇ) 1. ఆయుధములుచేతగల వాఁడు. ఆయుధము ధరించువాఁడు. 2. ఒక విధమగు ఆతతాయి, ధనాపహారి. వి. ఇ. పుం. ఆయుధధారియైన యోధుఁడు.

శస్త్రప్రహారము సం. వి. అ. పుం. ఆయుధముచేఁ తగిలినదెబ్బ.

శస్త్రమార్జుఁడు సం. వి. అ. పుం. ఆయుధములు బాగుచేయు శిల్పి.

శస్త్ర(క)ము సం. వి. అ. న. 1. ఆయుధము. 2. సాధనము, పనిముట్టు. 3. ఉక్కు. 4. స్తోత్రము, స్తోత్రరూప మంత్రము. 5. ఆవృత్తి చేయుట, కంఠపాఠము చేయుట.

శస్త్రవిద్య సం. వి. ఆ. స్త్రీ. ఆయుధవిద్య.

శస్త్రవృత్తి సం. వి. ఇ. పుం. – శస్త్రజీవి.

శస్త్రశాస్త్రము సం. వి. అ. న. ఆయుధవిద్య.

శస్త్రసంపాతము సం. వి. అ. పుం. పెక్కు ఆయుధము లాకస్మికముగాఁబడుట.

శస్త్రసంహతి సం. వి. ఇ. స్త్రీ. 1. ఆయుధ సమూహము. 2. ఆయుధశాల.

శస్త్రహతుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. ఆయుధముతోఁ జంపఁబడిన వాఁడు. 2. పక్షిమృగాలచేఁ జంపఁబడినవాఁడు.

శస్త్రహస్తుఁడు సం. విశే. (అ. ఆ. అ.). ఆయుధము చేతనున్న వాఁడు. వి. అ. పుం. ఆయుధము చేతఁ బూనిన మనుష్యుఁడు

శస్త్రహతచతుర్దశి సం. వి. ఈ. స్త్రీ. ఆశ్వయుజ కృష్ణ చతుర్దశి.

శస్త్రాజీవుఁడు సం. వి. అ పుం. శస్త్రముచే జీవించు వాఁడు, ఆయుధ జీవియైన యోధుఁడు.

శస్త్రాభ్యానము సం. వి. అ. పుం. శస్త్ర ప్రయోగము నేర్చుకొనుట. ఆయుధముల ప్రయోగము నేర్చుకొనుట.

శస్త్రాయసము సం. వి. అ. న. 1. ఉక్కు 2. ఇనుము.

శస్త్రి సం. విశే. (న్. నీ. న్.). ఆయుధములు ధరించిన వాఁడు. వి. ఈ. స్త్రీ. ఛురిక. చిన్న కత్తి.

శస్త్రిక సం. వి. ఆ. స్త్రీ. చిన్నకత్తి. ఛురిక.

సీ. తామిస్ర శస్త్రిఁ గుందని సామి విరహిహృత్తీక్ష్ణ
దారయుతమార శస్త్రి నొదుగు. చంద్రికా. 4. 7.

శస్త్రోద్యమము సం. వి. అ. పుం. (కొట్టుటకు) ఆయుధ మెత్తుట.

శస్త్రోపకరణము సం. వి. అ. న. యుద్ధసాధనము ఆయుధ సామాగ్రి.

శస్త్రోపజీవి సం. వి. న్. పుం. – శస్త్రాజీవుఁడు.

శస్యము సం. విశే. (అ. ఆ. అ.). 1. శ్రేష్ఠమైనది. ఉత్తమమయినది. 2. శ్లాఘ్యమైనది, కొనియాడఁదగినది.

కం. యమనియమాద్యష్టాంగ, క్రమాభ్యసన నిర్మ
థిత వికారసుచేతః కమలా మోదమయాత్మా.
సమతారాహిత్య శస్య సర్వసమస్యాఽఽధార. శాంతి.
2 448.

వి. అ. న. సుగుణము.

శా

శా ఒక యక్షరము.

శాంకరము సం. విశే. (అ. ఈ. అ.). శంకరుని సంబంధమైనది. శివసంబంధి. వి. అ. పుం. వృషభము, ఎద్దు.

శాంకరి సం. విశే. పుం. 1. గణపతి. 2. కుమారస్వామి. 3. అగ్ని. సం. వి. ఈ. స్త్రీ. పార్వతి.

శాంఖము సం. విశే. (అ. ఈ. అ.) 1. శంఖ సంబంధమైనది. 2. శంఖ వికారమైనది, శంఖముతోఁ జేసినది. వి. అ. పుం. శంఖధ్వని.

శాంఖికుఁడు సం. వి. అ. పుం. 1. శంఖపు బనిచేయు జాతివాఁడు,

2. శంఖ మూఁదు వాఁడు.

శాండిల్యము సం వి. అ. పుం. 1. మారేడు చెట్టు. 2. అగ్నిభేదము, ఒకానొక యగ్ని.

శాండిల్యుఁడు సం. వి. అ. పుం. గోత్రప్రవర్తకుఁడును, ధర్మశాస్త్రకర్తయు నైన యొక ముని.

శాంత సం. వి. ఆ. స్త్రీ. 1. దశరథుని కూఁతురు. 2 ఒక జాతి జమ్మి (వృ. వి.).

శాంతనవుఁడు సం. వి. అ. పుం. శంతను పుత్త్రుఁడు. భీష్ముఁడు

శాంతము సం. విశే. (అ. ఆ. అ.). 1. ఉపశమించినది తగ్గినది, ఆఁకలి మొ॥ తీఱినది. 2. కుదిరినది. అణఁగినది, అంత మొందినది ఆగిపోయినది, దీపము మొ॥ 4. ఆటంక పఱుపఁ బడినది, ఆఁపఁబడినది. 5. మరణించినది, మృతి నొందినది. 6. అణఁపఁ బడినది, నిశ్చలముగాఁ జేయఁబడినది. 7. నెమ్మది గలది, కామాది వికారముల క్షోభలేనిది. 8. మచ్చిక చేయఁబడినది. 9. తృప్తి గలది. 11. మెల్లనిది, మందమైనది. 12. పవిత్రమైనది. 13. వినయము గలది. 13. (నాటక పరిభాషయందు (శాంతమ్ పాపమ్ మొ॥ స్థలమున అమంగళ పరిహారార్థ ముపయుక్తమగుతుంది). వి. అ. పుం. 1. శాంతి. నెమ్మది 2. నిర్వేదము (శమము స్థాయి భావముగా గల రసవిశేషము).

న. ఉపశమించుట, తగ్గుట,

శాంతాత్ముఁడు సం. విశే. న్. శాంతమైన మనస్సు కలవాఁడు. మొ.

శాంతి సం. వి. ఈ. స్త్రీ. 1. కామక్రోధాదుల నణఁగించుట. 2. విషయ సుఖములందు సంపూర్ణమైన విరక్తి. 3. ఉపద్రవములను దొలఁగించుట. 5. మనస్తృప్తి. 6. గోచారాదులచే సూచితమైన యైహికానిష్టములగు పాపములను బోఁగొట్టుకొనుటకుఁ జేయు జపహోమాదికర్మము. 7. ఆఁకలి శమింపఁ జేయుట. 8. దుర్గ. 9. ఉపశమనము, తగ్గుట. (ఉదా. రోగశాంతి). 10. సౌభాగ్యము. 11. సుఖము. 12. జ్ఞానేంద్రియ నిగ్రహము.

సీ. శాంతి బుద్ధీంద్రియ సన్నివారణదాంతి, కర్మేంద్రియముల యోగ్యప్రవృత్తి. భార. అను. 5. 181. (బుద్ధీంద్రియములు-జ్ఞానేంద్రియములు; త్వక్చక్షుశ్శ్రోత్రజిహ్వాఘ్రాణములు). 13. శాంతిపాఠము.

ఉ. ఇందఱుఁగూడి శాంతి పఠియింపుఁడు...భీమ. 2. 151.

శాంతించు సం. అ. క్రి శమించు, తగ్గిపోవు.

గీ. తపమునకు విఘ్నకరియంచుఁ దలఁగఁ దర్కు, దొలయు వర్షావధూటి పయోధరముల, వేయి రకముల నింపెనశ్వేదజమున, నపుడ శాంతించె నతని మహాతపంబు (శాంతించెన్ – నశించెననియు ధ్వని.) క. శకుం. 1. 39.

శాంతికము సం. విశే. (అ. ఈ. అ.) 1. పాపము పోఁగొట్టునది; గోచారాదులచే సూచిత మైన యాపదను బోఁగొట్టుకొనుటకుఁ జేయఁబడెడి కర్మము.

వ. దేవకునీవచనప్రతీకారార్థంబు శాంతిక పౌష్టిక క్రియలు నిర్వర్తింప......భార. ఆది. 1. 87.

శాంతిగృహము సం. వి. అ. న. విశ్రాంతి కొఱకైన యిల్లు, తెఱపిగాఁ గూర్చుండుట కేర్పడిన గృహము.

శాంతిజలము సం. వి. అ. న గోచారాదులచే సూచితమైన యనర్థమును బోఁగొట్టుటకై చేయఁబడిన శాంతికర్మమునందు మంత్రములచేఁ బవిత్రితమై పాపములను (అనర్థములను) దొలగించు నీరు. ఇట్లే శాంత్యుదకము మొ.

శాంతిహోమము సం వి అ. పుం, అనర్థములు (ఆపదలు) తొలఁగుటకై చేయు హోమము.

శాంబరి సం వి. ఈ. స్త్రీ. 1. మాయ, గారడి.

సీ తత్ప్రవర దేహసమిద్ధ శిఖిదీప్తి శాంబరీమహిమచే సంగ్రహించి. మను. 4. 8.

సీ. ... శాంబరి చంగ భుజంగకృత్యవివేకపుంజ భూరుహవల్లి లంజతల్లి. నిరంకుశో. 2. 41.

ఉ....కిరీటిఁ బాశుపతదివ్యశరాఢ్యునిఁ జేయు శాంబరీ భిల్లుఁడు కృష్ణరాయల కభీష్టశుభప్రతిపాది గావుతన్.

2. గారడిచేయు స్త్రీ, మాయచేయు నాఁడుది.

శాంఖాపకుఁడు సం. వి. అ. పుం. శంఖముల వ్యాపా

ఁము చేయు పురుషుఁడు.

శాంబ(బా)కము సం. వి. అ. పుం. ఆలి చిప్ప; కప్పచిప్ప.

శాంభవము సం. విశే. (అ. ఈ. అ.) శంభుని (శివుని) సంబంధమైనది. వి. అ. పుం. 1. కర్పూరము. 2. గుగ్గిలము. (వాచ.) 3. ఒక జాతి విషము. న. దేవదారు వృక్షము.

శాంభవి సం వి. ఈ స్త్రీ 1. పార్వతి. 2. నీలదూర్వ. నల్లగఱిక వృ. వి.). 3. ముద్రాభేదము, శాంబరీ ముద్ర. ప్రాణముపోవుటకు ద్వారమైన బ్రహ్మరంధ్రము.

శాంభవుఁడు సం వి. అ. పుం 1. శివోపాసకుఁడు, శివభక్తుఁడు. 2. శివపుత్రుఁడు.

శాకంభరి సం. వి. ఈ. స్త్రీ. 1. దుర్గాదేవి. (రోము దేశమందలి ఒక పట్టణము.

శాకచుక్రిక సం. వి. ఆ. స్త్రీ. చింతపండు.

శాకటము సం విశే (అ ఈ. అ) 1. శకటసంబంధి, బండి సంబంధమైనది. 2. బండిలోఁ బోవునది. వి. అ. పుం. 1. బండిలాగెడి యెద్దు. 2. శ్లేష్మాతక వృక్షము. న. 1. పొలము, క్షేత్రము

శాకటాయనుఁడు సం. వి అ పుం. యాస్క, పాణినులు ప్రామాణికునిగా గ్రహించిన యొకానొక శబ్దశాస్త్ర శబ్దవ్యుత్పత్తి శాస్త్రవేత్త (శబ్దవ్యుత్పత్తి శాస్త్రమును వ్యాకరణమును దెలిన యొక ఋషి).

శాకటికుఁడు సం విశే అ. ఈ. అ) 1. శకట సంబంధి, బండికి సంబంధించినవాఁడు. 2. బండిలోఁ బోవువాఁడు.

శాకటీనము సం. వి. అ. పుం. బండిబరువు (బండెడు బరువు).

శాకతరువు సం. వి. ఉ. పుం. టేకుచెట్టు.

శాకపణము సం. వి అ. పుం. 1. పిడికెఁడు పరిమాణము. 2. పిడికెఁడు కూరాకు.

శాకపత్రము సం. వి. అ. పుం. శిగ్రువు, మునగ (వృ. వి

శాకము సం. వి. అ. పుం న. 1. కూర, ఆకుకూర, తోటకూర మొ.

ద్వి. ఒసవరి చిగురాకు టొగరు శాకముల, కసరాటరిలి సరాగవువాద మెసఁగఁ, గోయిల జనరాలు క్రోల్పివరితి, వాయెత్తి యాకిరవాణి యేడ్చుటయు. పరమ. 3. పుట 1. 33.

2. కూరగా నుపయోగించు కాయ, దుంప, పండు మొ. పుం. 1. బలము, శక్తి. 2. టేకుచెట్టు. 3. శిరీషవృక్షము, 4. దిరిసెనచెట్టు.

ప. శాకవృక్షమునీడఁ జలుపుక్రీడ. శృం. నై. 5. 45.

5. శకము, కాలభేదము (శాలివాహనుని కాలము.). 6. ఆఱవద్వీపము.

శాకయోగ్యము సం. వి. అ. పుం కొత్తిమిరి, కుస్తుంబరి.

శాకలము సం. విశే. (అ. ఈ అ.) శకలమునకు (ముక్కకు) సంబంధించినది. వి. అ. పుం ఋగ్వేదములో నొకభాగము.

శాకలశాఖ సం. వి. ఆ. స్త్రీ. శాకలులు పరంపరగాఁ బఠించు ఋగ్వేదభాగము.

శాకలికము సం. విశే. (అ. ఈ. అ.) శకల (ముక్క) సంబంధమైనది.

శాకలులు సం వి అ. పుం. బ. శకలముని ప్రోక్తమయిన కల్పాది గ్రంథములను వంశపారంపర్యముగఁ బఠించువారు.

శాకశాకటము సం. వి. అ. న. కూరలదొడ్డి. కూరదినుసులు పైరుపెట్టుపొలము. ఇట్లే శాకశాకినము.

శాకాంగము సం. వి. అ. న. మిరియము.

శాకామ్లభేదనము సం. వి. అ. న. ఎఱ్ఱగోఁగు కూర (వృ. వి.) (చుక్రము. (వృ వి.) నాచు.).

శాకామ్లము సం. వి అ. న మారేడుపండు.

శాకాహారుఁడు సం. విశే. (అ. ఆ. అ.) కూరలు మాత్రము తినువాఁడు. వ్యతి. మాంసాహారుఁడు. శా. శాకాహారులు కందమూలురు శిలోంఛవ్రతక్రముల్ తాపసీ. కాశీ. 3. 6.

శా. శాకాహారుఁడు నిర్జితేంద్రియుఁడు పాషాణాగ్రతల్పుండునై. పార. 7. 73,

శాకినము సం. వి అ. న. పొలము, క్షేత్రము. చూ. శాకశాకినము.

శాకిని సం. వి. ఈ. స్త్రీ. 1. కూరలు పైరుపెట్టు పొలము.

సీ. శాకినీమూలకచ్ఛత్రశాకసారణీ ధాన్యాకమేఘ
నాదములతోడ. భీమ. 2. 53.

2. (యక్షిణి యని యెంచఁబడు) దుర్గాపరిచారిక. 3. దుర్గాదేవి.

శాకుంతలము సం. వి. అ. న. కాళిదాస విరచితమైన యభిజ్ఞాన శాకుంతల మనెడి నాటకము.

శాకుంతలేయుఁడు సం. వి. అ. పుం. శకుంతలా పుత్త్రుఁడు, భరతుఁడు. ఇట్లే శాకుంతలుఁడు.

శాకుణుఁడు సం. విణ. (అ ఈ. అ) 1. ఇతరులను బాధపెట్టెడివాఁడు, పరతాపకుఁడు.

శాకునము సం. విణ. (అ. ఈ. అ.) 1. పక్షుల సంబంధమైనది. 2. శకున సంబంధమైనది. 3. రాఁబోవు శుభాశుభములను సూచించునది.

శాకునికము సం. వి. అ. న. శకునముల ఫలములను దెలుపుట.

శాకునికుఁడు సం. వి. అ. పుం. 1. పక్షులను వేఁటాడువాఁడు, పిట్టలను బట్టుకొనెడివాఁడు 2. శకున శాస్త్రపండితుఁడు.

కం. అని నియమంబున హితశాకునిక స్సర్వశాస్త్ర
వేద కోవిదయుతుఁడై. సింహాసన. భా. 1. ఆ. 2. 105.

శాకునేయము సం. వి. అ పుం. చిన్న గుడ్లగూబ.

శాకులికుఁడు సం. వి. అ. పుం. చేఁపలఁ బట్టువాఁడు.

శాక్కరము సం. వి. అ. పుం. వృషభము, ఎద్దు.

శాక్తము సం. విణ (అ. ఈ. అ.) 1. శక్తి (బలము) సంబంధమైనది.

2. శక్తి (దుర్గాదేవి) సంబంధమైనది.

శాక్తికుఁడు సం. వి. అ. పుం. 1. శక్తి (దుర్గ) పూజకుఁడు, శక్త్యుపాసకుఁడు. 2. ఈఁటెపట్టి పోరాడు యోధుఁడు.

శాక్తీకుఁడు సం. వి. అ. పుం. ఈఁటె పట్టి పోరాడు యోధుఁడు.

శాక్తుఁడు సం. వి. అ. పుం. శక్తి (దేవత)ని బూజించువాఁడు, దుర్గాదేవతోపాసకుఁడు.

శాక్తేయుఁడు సం. వి. అ. పుం. 1. శక్త్యుపాసకుఁడు, శాక్తుఁడు 2. పరాశరుఁడు, శక్తిపుత్రుఁడు. రూపాం. శాక్త్యుఁడు.

శాక్యము సం. వి. అ. పుం. బుద్ధునివంశము.

శాక్యముని సం. వి. ఇ. పుం. బుద్ధుఁడు.

శాక్యసింహుఁడు సం. వి. అ. పుం. బుద్ధుఁడు.

శాక్యుఁడు సం. వి. అ. పుం. బుద్ధుఁడు.

శాక్రి సం. వి. ఈ. స్త్రీ. 1. శక్రునిభార్య, శచి. 2. దుర్గ.

శాక్వరము సం. వి. అ. పుం. వృషభము, ఎద్దు.

శాఖ సం. వి. ఆ. స్త్రీ. 1. (చెట్టు) కొమ్మ. 2. బాహువు. 3. భాగము. 4. గ్రంథములో నొక భాగము. 5. తెగ, జాతి, సమానధర్మము ననుసరించు జనబృందము. 6. పరంపరగాఁ గొందఱచే ననుసరింపఁబడిన వేదభాగము (శాకలశాఖ ఆశ్వలాయనశాఖ.).

కం. శాఖ దిగవిడచి తాఁబర, శాఖన్వర్తించెనేని
సద్ద్విజుఁడైనన్, శాఖారణ్యుఁడు వాఁడే, శాఖను
బాహ్యుఁడనియండ్రు సన్మునులెల్లన్. విజ్ఞా కాం.
1. 7.

శాఖలువాఱు మి. అ. క్రి. (శాఖలు + పాఱు) కొమ్మలుసాగు, వ్యాపించు; విస్తరిల్లు.

చం...... సం,జనిత కుతూహలాంకురము శాఖలు
వాఱఁగ వచ్చుచున్న య,మ్మునికులసార్వభౌముని
ముముక్షువరేణ్యు మహానుభావునిన్. విప్ర. 3. 5.

శాఖాచంక్రమణము సం. వి. అ. న. ఒక కొమ్మనుండి మఱియొక కొమ్మపైకి దుముకుట; కావలసిన విషయమును వదలి యితర విషయములను గూర్చి సంభాషించుట.

శాఖానగరము సం. వి. అ. న. ఉపనగరము, పట్టణములోఁ జేరియున్న పేఁట.

సీ. ....వజ్రపురము.
గీ. ప్రాంతమునను శాఖా నగరములయందు విరివి
చూపట్టమేళంబు విడిసి విడిసి ప్రభా. 4, 93,

ఇట్లే శాఖాపురమ్ము మొ॥

శాఖాపిత్తము సం. వి. అ. పుం. రోగవిశేషము, కాళ్ళుచేతులు, మున్నగు శరీరభాగములు మండుట.

శాఖామృగము సం. వి. అ. పుం. 1. క్రోఁతి. 2. ఉడుత.

శాఖారండుఁడు సం. వి. అ. పుం. స్వశాఖాద్రోహి. వంశపరంపరాగతమైన తన వేదశాఖను విడిచి యితర శాఖయందుఁ జెప్పబడిన కర్మముల నాచరించువాఁడు.

శాఖారథ్య సం. వి. ఆ. స్త్రీ. పెద్దబాటకు సంబంధించిన యొక చిన్నబాట, ఉపరథ్య

శాఖాలము సం. వి. అ. పుం. వానీరము, నీరుప్రబ్బలి (వృ వి).

శాఖాశిఫ సం వి ఆ. స్త్రీ 1. మఱ్ఱి మొదలగు చెట్ల యూడ. 2. ఊడలవంటి యవయవములు గల తిప్పతీఁగ మొ. తీఁగ.

శాఖి సం విశే.(న్. నీ. న్.) 1, శాఖలు గలది.

వి. న్. పుం. 1. వృక్షము, చెట్టు.

గీ. కావఁగదవయ్య యర్థార్థికల్పశాఖి. శృం నై. 1. 109.

2. వేదము. 3. వేదసంబంధమైన యొక శాఖ ననుసరించు ద్విజుఁడు. 4. మ్లేచ్ఛభేదము, ఒక జాతి మ్లేచ్ఛుఁడు.

శాఖుఁడు సం. వి. అ. పుం. 1. కుమారస్వామి యనుచరులలో నొకఁడు, 2. రాహువు,

శాఖోపశాఖలు సం వి, ఆ స్త్రీ. బ. కొమ్మలురెమ్మలు, అసంఖ్యాకములు, పెక్కులు.

వ. లక్షోపలక్షలు కోటానకోట్లు తండోపతండంబులు పుంఖానుపుంఖంబులు శాఖోపశాఖలు నేలయీని నటుల. ప్రబంధ. 6. 88.

శాట(క)ము. సం. వి. అ. పుం. న. 1. బట్ట, వస్త్రము. 2. పావడము, పరికిణి.

శాటి సం, వి. ఈ. స్త్రీ =శాటము

చం. తళుకు దుకూలశాటిఁ గటిఁ దాల్చి పటీరమలంది......మను 5. 73.

గీ. చండ మార్తాండ కిరణంపుశాటి మీట.వాల్మీకి.2.

శాట్యాయనము సం. వి. అ. న, ఒక హోమకర్మమునఁ గలిగిన వైగుణ్యమును జక్కఁజేయుటకు విహితమైన హోమము, ప్రాయశ్చిత్తార్థ హోమము.

శాఠ్యము సం. వి. అ. న. 1. కపటము, మోసము. చెడ్డతనము. 2. ఛలోక్తి.

శాణము సం. విశే. (అ ఈ. అ.) జనపనార సంబంధమైనది, జనపనారతో నేసినది.

వి అ. పుం ఒరగల్లు, గీటురాయి. 2. అస్త్రాదులు పదును పెట్టు రాయి. 3. అంపము. 4. నాలుగు మాషముల పరిమాణము. న. 1. ముతుకబట్ట. 2. గోనెపట్ట.

శాణాజీవుఁడు సం, వి అ. పుం. ఆయుధములు పదును పెట్టు పనివలన జీవించువాఁడు.

శాణి సం. వి. ఇ పుం. ఒకానొక మొక్క (దీని నారతో ముదుక బట్టలు నేయుదురు).

ఈ. స్త్రీ. 1. ఒరగల్లు, గీటురాయి 2. అస్త్రములు పదును పెట్టెడి రాయి కత్తులు నూరెడి రాయి. 3. అంపము. 4. నారబట్ట. 5. చిరిగిన బట్ట. 6. చిన్నతెర; చిన్న గుడారము. 7. అభినయ విశేషము.

శాణితము సం. విశే. (అ. ఆ. అ) 1. పదును పెట్టఁబడినది. 2. నూరఁబడినది.

శాణీరము సం. వి. అ. న. శోణానదీ తీరము.

శాతకుం(కౌం)భము. సం వి. అ. న. 1. బంగారము.

ఉ. భ్రాజిత శాతకుంభ గృహపంక్తులఁ బుష్పితవల్లి వేల్లితోర్వీజవనావృతిన్. భార. ఆది. 8. 17

2. ఉమ్మెత్తచెట్టు 3. గన్నేరుచెట్టు.

శాతనము సం. వి. అ న. 1. పదను పెట్టుట. వాఁడి చేయుట. 2. భేదించుట, నశింపజేయుట 3. పడగొట్టుట, 4. క్షీణింపజేయుట. 5, గిల్లుట 6 వాడుట, మ్లానమగుట.

శాతపత్రకము సం. వి. అ. పుం. వెన్నెల, చంద్రాతపము.

శాతపత్రకి సం వి. ఈ. స్త్రీ, చంద్రిక, వెన్నెల,

శాతభీరువు సం. వి ఉ పుం మల్లికాభేదము, ఒక జాతిమల్లె (వృ వి)

శాతమన్యవము సం, విశే. (అ. ఆ. అ.) ఇంద్ర సంబంధమైనది.

వ. మఱియు నప్పట్టణంబు నెట్టనంబునం గనుపట్టు వజ్రవైడూర్య కురువింద మరకత పద్మరాగ శాతమన్యవ శిలాజాల ప్రవాళ పుష్యరాగ ముక్తా వితాన ప్రముఖచిరత్నరత్న ఖచిత. శివధర్మ. 3.75.

శాతమానము. సం, విశ. (అ. ఈ. అ.) నూటిచేఁ గొనఁబడినది. శతక్రీతము.

శాతము సం. విశ. (అ. ఆ. అ) 1. పదను పెట్టఁబడినది. వాడియైనది,

కం. శాతాసి చాపధరుఁడవు, డాతని కొక యాప్త
బంధుఁ డరుదెంచి బల, వ్రాతములపై కుఱికి.
జైమిని 6. 149.

2. సన్నగిల్లినది 3. దుర్బలమైనది. 4. అందమైనది, సుందరమైనది. 5. ఖండింపఁబడినది. చఱకఁబడినది, 6. సుఖము గలది వి. అ. పుం. 1. ఉమ్మెత్తచెట్టు. 2. సంతోషము, సుఖము.

శాతోదరి సం వి. ఈ. స్త్రీ. సన్నని నడుము గల స్త్రీ.

మ. సమపీనస్తని నస్తినాస్తివిచికిత్సా హేతు
శాతోదరిన్. శృం.నై. 2. 21.

శాత్రవము సం. విశ. (అ. ఈ. అ.) 1. శత్రువునకు సంబంధించినది. 2. శత్రుత్వము గలది.

వి అ న, 1. శత్రుసంఘము. 2. శత్రుత్వము, పగ, విరోధము.

చం. బాంధవ శాత్రవాకలితభావభవా ! ... .
భార. విరా. 1. 333.

కం మైత్రీసౌఖ్యముఁ బోలునె, శాత్రవమెమ్మెయిఁ
దలంప శక్రశ్రీకిం, బాత్రిమవై యింపుగఁ ద,న్మి
త్రుఁడవగు మిదియ మేలు మీ యిద్దఱకున్. భార.
ఉద్యో. 1. 133,

శాత్రవీయము సం. విశ. (అ. ఈ. అ.) 1. శత్రువు సంబంధమైనది. 2. శత్రుత్వము గలది,

శాత్రవుఁడు. సం వి అ. పుం, శత్రువు, పగవాఁడు

చం. తనయుఁడు గాఁడు శాత్రవుఁడు దానవ
భర్తకు వీఁడు......... భాగ. 2. 153.

శాదము సం వి. అ. పుం 1.లేఁతగడ్డి. 2. కర్దమము, బురద.

ఆ.వె. ఉద్ధరింపనైతి సద్ధర్మగతిఁజూపు, శాదమగ్న
మైన సౌరభేయి. ధర్మఖం. 1–148.

గీ. అలరుఁదేనియ నానిచిమొలక గట్టి, శర్కరా
బీజములు సుధాశాదభూమి, భావజుఁడు విత్తమొలి
చిన పైరువెఱపె, రదవిలాసంబు పూఁబోఁడి పెదవి
పదవి. పాండు. 3. 191.

శాద్వలము సం. విశ. (అ. ఆ. అ.). 1. పచ్చిక గలది. 2. లేఁతగడ్డితో నిండినది. 3. ఆకుపచ్చనిది.

వి. ఆ. పుం. న. 1. పచ్చికబయలు.

సీ. వనకుంజ మధ్యశాద్వలచరన్మృగపఙ్క్తి దావపా
వకభీతిఁ దల్లడిల్ల. మను. 3. 11.

శానము సం. వి. అ. పుం. 1. ఒరగల్లు, గీటురాయి. 2. సానఱాయి, అస్త్రములుపదునుపెట్టెడిఱాయి.

శాపటి(ఠి)కము సం. వి. అ. పుం నెమిలి.

శాపనివృత్తి సం. వి. ఇ. స్త్రీ. శాపము తొలఁగుట.

శాపము సం. వి. అ పుం. 1. శపించుట, ఆక్రోశము, తిట్టు. 2. ఒట్టు. శపథము. 3. నింద. దూఱు 4. బహిష్కారము, వెలివెట్టుట.

శాపాస్త్రుఁడు సం. వి. అ పుం. శాపము ఆయుధముగా గలవాఁడు,ముని,ఋషి. ఇట్లే శాపాయుధుఁడు మొ॥

శాపించే సం. స. క్రి. శపించు, తిట్టు, చెడు గగుగాక యని పలుకు.

కం. కోపంబున జలములు గొని, శాపం బీఁదలఁచి
యున్న సమయంబున నా, భూపాలుని వారించెను,
శాపింపకయుండ నతని వశిశాంతిమతిన్. బ్రహ్మో
1.14

ద్వి. ఇట నెయ్యివోయంగనీక యుండినను, గటకటా
శాపించెఁ గాక యత్తపసి, కాదె బిట్టక బిఱ్ఱుగాఁ
బసు ల్పచ్చునా. బస. పు. 9. 249 పం.

శాపితము సం. విశ. (అ. ఆ. అ.) 1. శపింపఁబడినది, తిట్టఁబడినది, 2. ఒట్టుపెట్టఁబడినది. 3. శపథము చేయఁబడినది

శాపోత్సర్గము సం. వి. అ పుం. శాపమిచ్చుట.

శాఫరికుడు సం. వి అ పుం. చేఁపలఁ బట్టువాడు,

శాబ(క)ము సం వి. అ. పుం. పశుపక్ష్యాదులపిల్ల. ఉదా॥మృగశాబకము, పక్షిశాబకము, మొ॥

సీ చన్నుమానినయట్టి శాబకశ్రేణిపై. భాగ.10.527

శాబరభేదా(ష)ఖ్యము సం వి. అ న. తామ్రము

రాగి.

శాబ(వ)రము. సం. విశే. (అ. ఈ. అ.) 1. అడవిజాతులవారి సంబంధమైనది, శబర సంబంధమైనది, మోటైనది. 2. నీచమైనది. అల్పమైనది.

వి. అ. పుం. అపరాధము, తప్పు 2. పాపము, దుష్టత్వము. 3. లొద్దుగుచెట్టు. 4. శబరస్వామి రచించిన మీమాంసాభాష్యము.

శాబరి సం. వి. ఈ. స్త్రీ. అడవిజాతులవారు మాటాడెడి ప్రాకృతభాష, అపభ్రంశము.

శాబాసు వి. శెబాసున కపభ్రంశ రూపము, ప్రశంసార్థకము.

శా. ...మ, జ్ఝారే శివము బాఁగురే స్ఫురితమున్
శాబాసు ధాలించు—... చంద్ర. 1. 127.

శాబ్దబోధము సం. వి. అ. పుం. పదార్థస్మృతి ద్వారమున శబ్దజన్యమగు అన్వయజ్ఞానము.

శాబ్దము సం. విశే (అ ఈ అ.) 1. శబ్ద సంబంధమైనది. శబ్దము నుండి పుట్టినది. 2. ధ్వని సంబంధమైనది, ధ్వని ననుసరించి యుండునది, వాఙ్మూలమైనది, నోటితోఁ జెప్పినది. 4. ధ్వని గలది, మ్రోగునది.

శాబ్ది సం. వి. ఈ. స్త్రీ. సరస్వతి, వాగ్దేవత.

శాబ్దికము సం. విశే. (అ. ఈ. అ)శబ్దసంబంధమైనది. వాగ్రూపమైనది. 2. ధ్వని సంబంధమైనది. 3. ధ్వని చేయునది.

శాబ్దికుఁడు సం. వి. అ. పుం. వైయాకరణుఁడు, శబ్దశాస్త్రవేత్త. ఇట్లే శాబ్దుఁడు.

శామనము సం. వి అ. న. 1. చంపుట. 2. మనశ్శాంతి, నెమ్మది. 3. సమాప్తి, ముగింపు.

శామని సం. వి. ఈ. స్త్రీ. దక్షిణదిక్కు.

శామిత్రము సం. వి. అ. న. 1. శమితయొక్క కర్మము. యజ్ఞమునఁ బశువును వధించుట. 2. యజ్ఞార్థము పశువును యూపస్తంభమునకుఁ గట్టుట. 3. యజ్ఞము. 4. యజ్ఞపాత్రము (అ.ని.)

శామిలి సం. వి. ఈ. స్త్రీ. స్రుక్కు, హోమము చేయుటకుపయోగించు గరిఁటెవంటి పాత్రము

శామీనము సం. వి. అ న. భస్మము, బూది, శామిలి.

శామిని సం. వి. ఈ. స్త్రీ. స్రుక్కు, యజ్ఞపాత్రవిశేషము.

శామీలము సం. వి. అ. న. భస్మము, బూది.

శామీలి సం. వి. ఈ. స్త్రీ. జపమాల, అక్షసూత్రము.

శాయము సం. వి. అ. పుం. పరుండుట, శయనించుట.

శాయి వి. (హిం. స్వా. హి.) సిరా, మషిరసము.

తే. రసికుఁడైనట్టి కాలంపు రత్తవాను, తనరు
బ్రహ్మాండమను పెద్దదవతిలోన, శాయి నిండారఁ
బోసిన చందమునను, గారుతిమిరంపు గుంపు
సొంపారఁబర్వె. హంస. 1. 141,

సం. విశే. (న్. నీ. న్.) పరుండువాఁడు, శయనించువాఁడు,

మాలిని. ఉరగశయన శాయీ యోగ్యవిద్యాన
పాయీ, సిం.హ°. భా. 1. ఆ. 2.183.

చం...దు, స్వహతరమూర్తికిన్ జలధిశాయికిఁ బాయక
శయ్యయైనయ, య్యహిపతి. భార. ఆది 1.105

శాయిక సం. వి. ఆ. స్త్రీ. విశ్రాంతి; నిద్ర.

శారద సం. వి. ఆ. స్త్రీ. 1, ఒక జాతివీణ. 2. సరస్వతి.

కం...లో, కేశకుటుంబిని శారద, యాశశిబింబాస్య
మౌళి నక్షత లిడియెన్. శృం. నై. 5. 18.

3. దుర్గ. 4. సుగంధి(వృ.వి.). 5. బ్రాహ్మి(వృ.వి.)

శారదము సం. విశే. అ. ఈ. అ. శరదృతుసంబంధి, శరత్కాలమందైనది.

ఉ. శారదరాత్రులు జ్జ్వలలసత్తరతారకహార పంక్తు
లం, జారుతరంబులయ్యె. భార. అర. 4. 142,

2. ప్రతి సంవత్సరమున నుండునది. 3. క్రొత్తది, నవీనము. 4. చిన్నది, 5. లేఁతది. 6. వినయము గలది, లజ్జగలది. 7. పిఱికిది. ధైర్యములేనిది.

వి. అ. పుం. 1. సంవత్సరము. 2. శరత్కాలమునఁదుఁబుట్టుజబ్బు. 3. శరత్కాలపుటెండ. 4. ఒకదినుసు సీమచిక్కుడు. 5. వకుళవృక్షము, పొగడచెట్టు. 6. ఱెల్లు. 7. పచ్చిపెసరు (వృ. వి.). న. ధాన్యము, వరి. 2. తెల్ల తామర.

శారది సం. వి. ఈ. స్త్రీ. కార్తిక శుక్ల పూర్ణిమ, ఏడాకుల యరఁటి (వృ. వి.); సప్తపర్ణము. 3. నీరు పిప్పలి (వృ. వి.).

శారదికము సం. వి. అ. పుం. 1. శరత్కాలమునఁ

బుట్టురోగము. 2. శరత్కాలపు యెండ. న. ప్రతి సంవత్సరమునఁ బెట్టవలసిన శ్రాద్ధము, ఆబ్దికము.

శారదీయము సం. విణ. (అ. ఆ. అ.) శరత్కాలమం దుండునది, శరత్కాలభవము.

శారము సం. విణ. (అ. ఆ అ.) 1. పొడలు గలది. చిత్రవర్ణము గలది. 2. ఆకు పచ్చని రంగు గలది.

వి అ. పుం 1. విచిత్రవర్ణము. 2. పసుపుపచ్చని రంగు. 3. గాలి, వాయువు. 4. సొగటాల పాళిలోని గడులలో నడపెడిసారె, జూదపుసారె. 5. ఉపద్రవము, హాని, కీడు.

శారి సం. వి.ఈ. స్త్రీ. 1. ఒకజాతి పక్షి, గోరువంక.

రగడ......శారికేఁటుల ఝుంకారంబులు. బిల్హ. 2. 23.

2. దర్భగడ్డి (వ్య. వి.).

శారిక సం. వి. ఆ. స్త్రీ. 1. ఒకజాతి పక్షి, గోరువంక.

తే. గీ. సారికా కీర పరభృత చంచరీక, కలిత కల కల నినదసంకలిత....బిల్హ. 2. 43.

2. ఫిడేలు, సారంగి మొదలగు సంగీతసాధనములు వాయించెడి వింటివంటి యొక పనిముట్టు, కమాను. 5. జూదపుసారె, సొగటాల పాళిలో గడులలో నడపెడుకాయ.

శారి సం. వి. ఇ. పుం. 1. సారె. చదరంగపు బొమ్మ (లేక) కాయ. 2. గుండ్రని చిన్నబంతి. 3. ఒక జాతి పాచిక. స్త్రీ. 1. సారిక యనెడి పక్షి. 2. మోసము, వంచన. 3 ఏనుఁగుం మీఁద జార వేసెడి జాలు గుడ్డ.

శారిపట్టము సం. వి. అ. పుం. నెత్తపలక, సొగటాల పాళికై గడులుగీచి రంగువేసిన గుడ్డ.

శారిఫల(క)ము సం వి. అ. పుం. న. నెత్తపలక, జూదము, సొగటాలు, చదరంగము ఆడుట కుపయోగించు గడులు గీచినబల్ల.

శారీరకము సం. విణ. (అ. ఈ. అ.) 1. శరీర సంబంధమైనది. 2 శరీరము ధరించినది.

వి. అ. న. 1. శరీరము ధరించిన బ్రహ్మము (జీవాత్మ) 2. బ్రహ్మవిచారము, బ్రహ్మసూత్రమునకు శంకరాచార్యులు రచించిన భాష్యము.

శారీరకసూత్రము సం. వి. అ. న. వ్యాస విరచితమయిన వేదాంతసూత్రము, బ్రహ్మసూత్రము.

శారీరకీయము సం. విణ. (అ. ఆ. అ.) శరీరసంబంధి

శారీరము సం. విణ. (అ. ఈ. అ.) శరీరసంబంధి. 2. శరీరము ధరించినది. మూర్తిభవించినది.

వి. అ. పుం. కంఠస్వరము. 2. వృషభము. 3. ఓషధి విశేషము, ఒకానొక వనమూలిక. 4. మలము, పురీషము.

శారీరికము సం. విణ. (అ. ఈ. అ.) శరీరసంబంధి.

శారీరుఁడు సం. వి. అ. పుం. జీవాత్మ, ప్రతి దేహమునందు నుండెడి జీవుఁడు.

శారుకము సం. విణ. (అ. ఈ. అ.) క్రూరము; కీడు గలిగించునది.

శార్కర(రి)కము సం. విణ. (అ. ఆ. అ.) గులక రాళ్లు గలది (నేల).

శార్కరము సం. విణ. (అ ఈ.. అ.) 1. పంచదారతోఁ జేసినది. 2 గులకఱాలుగలది.

వి. అ. పుం. 1. గులకఱాతినేల. 2. పాలనురుగు; మీఁగడ. 4. బెల్లపునీరు.

శార్కరీయము సం· విణ. (అ. ఆ. అ.) – శార్కరకము.

శార్ఙ్గధ్వనుఁడు సం. వి. న్. పుం. విష్ణువు.

శార్ఙ్గధరుఁడు సం. వి. అ. పుం. విష్ణువు.

శార్ఙ్గపాణి సం. వి. ఇ. పుం. విష్ణువు, శార్ఙ్గము చేతఁ గలవాఁడు.

శార్ఙ్గము సం. విణ. (అ. ఈ. అ.) 1. కొమ్ముతోఁ జేయఁబడినది. 2. విల్లు ధరించినది.

వి. అ. పుం. న· 1. విల్లు. 2 విష్ణుని విల్లు. న. అల్లము.

కం. అతఁడు సద్యోయావనుఁడైన తోడన యొక స్వభావుఁ డను సిద్ధునిచే, నూతనమొక మణియు సము,ద్యోతిత శార్ఙ్గము మెఱుఁగుఁదూపులుఁ బడసెన్. కళా. 5. 23.

శా...అందఅన్, జేష్టల్ దక్కఁగ శార్ఙ్గముక్తవిశిఖ శ్రేణి న్వెసం జేసినన్. చిత్రభా. 7. 123.

శార్ఙ్గి సం. వి. న్. పుం. 1. ధన్వి, విలుకాఁడు, 2. విష్ణువు. 3. శివుఁడు.

శార్దూలము సం. వి. అ. పుం. 1 పెద్దపులి. 2. చిఱుతపులి, ఒకజాతి చిఱుతపులి. 3. శరభమృగము.

విశే. అ పుం శ్రేష్ఠుఁడు, శ్రేష్ఠము. ఉదా. రాజశార్దూలము

శార్దూలవిక్రీడితము సం. వి. అ. న. పులియాట. 2. (ఛంద) ఒకానొక వృత్తము, వృత్తభేదము.

శార్వరము సం. విశే (అ. ఈ. ఆ) 1. రాత్రి సంబంధమైనది. 2. మోసము చేయునది. 3. ఘాతుకము, చంపునది.

వి. అ. న. కటికచీకటి, గాఢాంధకారము.

శార్వరి సం. వి. ఈ. స్త్రీ. 1 రాత్రి. వి. న్. పుం. ప్రభవాది సంవత్సరములలో నొకటి.

శాల సం వి ఆ స్త్రీ. 1. సాల, చావడి.

గీ. అచటి హోమశాలకరిగి మౌనంబున......ద్వా. 1. ఆ. 283.

2. ఇల్లు, గృహము 3. వృక్షస్కంధశాఖ, పెద్దకొమ్మ. 4. వృక్షస్కంధశాఖ, చెట్టుబోదె. 5. గుఱ్ఱము, ఆవు మున్నగువానికై యేర్పఱిచిన చావడి. ఇది యీ యర్థమున షష్ఠీ సమాసాంతమున వికల్పముగా నపుంసకమగును. ఉదా॥ గోశాల, గోశాలము, అశ్వశాల, అశ్వశాలము. మొ॥

శాలము సం. వి అ. పుం 1. సర్జతరువు; 2. చెట్టు.

ఉ ప్రతీప వసుధాధిపు శాలవిశాల దక్షిణోత్సంగము నందు మన్మథవశంబున నుండెఁ గరంబులీలతోన్. భార. ఆది. 4. 165.

3. ఆవరణము 4. ఒకవిధమైన చేప

శాలవము సం. వి. అ. పుం లోధ్రవృక్షము, లొద్దుగ చెట్టు.

శాలాకి సం వి. న్. పుం 1. ఈఁటె యాయుధముగాఁ గల యోధుఁడు. 2. శస్త్రవైద్యుఁడు 3 మంగలి.

శాలాతుఁడు సం. వి అ పుం. పాణిని మహర్షి; వ్యాకరణ శాస్త్రకర్త.

శాలాజిరము సం వి. అ పుం. న బోలుగా నుండు మట్టిపాత్రము.

శాలాతురీయుఁడు సం. వి. అ. పుం. పాణిని మహర్షి; శలాతురగ్రామమునఁ బుట్టినవాఁడు. ఇట్లే శాలోత్తరీయుఁడు.

శాలామృగము సం. వి అ. పుం. నక్క, సృగాలము.

శాలారము సం. వి. అ. న. 1. నిచ్చెన. 2. పక్షిపంజరము. 3. ఏనుఁగుపాదము.

శాలావృకము సం వి. అ. పుం. 1. కుక్క. 2. తోడేలు. 3. జింక. 4. పిల్లి. 5. నక్క. 6. క్రోఁతి.

శాలి సం విశే. (న్. నీ న్.) (తఱచు సమాసాంతమున) 1. సంపన్నమైనది; ప్రకాశించునది.

మాలిని సకలభువన రక్షాశాలి శుంభద్విహారా! భార స్వర్గ. 96

ఉ. ఆ వసుధాధినాథుని మహాధృతిశాలి జయించు తెంపునన్, బావజుఁ డప్పు డున్మదనబాణముతియ్యని వింటఁగూర్చుచో...శృం నై. 1. 81.

2. గృహసంబంధమైనది; ఇంటియందలిది.

శాలి సం వి. ఇ పుం. 1. వరి పైరు; సస్యవిశేషము.

గీ. ....విమల శాల్యోదనంబుపై వెల్లిసూపు నాజ్యధారా ప్రవాహ సాహస్రములకు. శృం. నై. 6. 124.

2. పునుగు పిల్లి.

శాలికము సం. వి. అ. పుం. 1. పన్ను, సుంకము, 2. శిల్పులుండు గ్రామము

శాలికుఁడుసం వి అ పుం సాలె, తంతువాయుఁడు.

శాలిగోపి సం వి ఈ స్త్రీ వరిపొలము కాచు స్త్రీ.

శాలిచూర్ణము సం వి. అ. పుం న. వరిపిండి

శాలిని సం వి ఈ. స్త్రీ 1 గృహిణి, గృహయజమానురాలు. 2. (ఛంద.) ఒకానొక వృత్తము.

శాలిపిష్టము సం. వి. అ న. స్ఫటికశిల. 2. వరిపిండి.

శాలిభవనము సం. వి. అ. న. వరిపొలము.

శాలివాహనుఁడు సం వి అ. పుం విక్రమార్కుని సంహరించి శకప్రవర్తకుఁడై రాజ్యమేలిన యొకానొక చక్రవర్తి. (క్రీస్తుశకము తర్వాత డెబ్బది యెనిమిది వత్సరములకు శాలివాహనశక మారంభమైనది.).

శాలిహోత్రము సం. వి. అ. పుం. గుఱ్ఱము.

న శాలిహోత్రుఁడను మునిచే రచింపఁబడిన అశ్వశాస్త్ర విశేషము

సీ. శాలిహోత్రం బెంత చదివిన నశ్వశిక్షా కుశలత్వ బు గలుగు నెట్లు. శివయోగ. ఉ. 1. 18 పా.

శాలిహోత్రి సం. వి. న్. పుం గుఱ్ఱము

శాలిహోత్రుఁడు సం. వి. అ. పుం. అశ్వశాస్త్ర ప్రవర్తకుఁడైన యొక రాజు; పశు శాస్త్ర గ్రంథకర్త.

శాలీనత సం. వి ఆ. స్త్రీ. సిగ్గరితనము, సిగ్గు.

గీ. వీనిఁ గులశీలశాలి శాలీనతాన, తంబునావన చంద్రబింబంబు నెత్తి, బాలపీఠిఁపు మేఁకోత్పల పలాశ, మాలికలఁబోలులలిత దృగ్జాలకముల. శృం. నై. 5. 44.

శాలీనత్వము సం. వి. అ. న. — శాలీనత.

శాలీనుఁడు సం. విశ. (అ. ఆ. అ.) 1. సిగ్గుగలవాఁడు. సిగ్గరి; దిట్టతనము లేనివాఁడు. 2. పోలినవాఁడు, సమానుఁడు. వి. అ. పుం. గృహస్థు.

శాలుఁడు సం. వి. అ. పుం. శాలివాహనుఁడు.

శాలు(లూ)కము సం. వి. అ. న. 1. తామరకలువ మొదలగు వాని దుంప. 2. జాజికాయ. పుం. కప్ప

శాలు(లూ)రము సం. వి. అ. పుం. కప్ప.

శాలువు సం. వి. ఉ. పుం. 1. కప్ప. 2. పరిమళద్రవ్య విశేషము.

3. ఒకవిధమైన యొగరు పదార్థము. న. కలువ, తామర మొదలగువాని దుంప.

శాలేయము సం. వి. అ. న. 1. వరిమడి. 2. సదాప చెట్టు.

శాల్మలము సం. వి. అ. పుం 1. బూరుగుచెట్టు. 2. ఒకానొక ద్వీపము, సప్తద్వీపములలో నొకటి. 3. బూరుగుచెట్టు జిగురు.

శాల్మలి సం. వి న్. పుం. గరుత్మంతుఁడు. ఈ. స్త్రీ. 1. బూరుగుచెట్టు.

వ ......తాను రాజనందన నుని చివచ్చిన శాల్మలీ పాదపంబుఁ గనుంగొని షోడ. 7. 102.

2. నరకభేదము. 3. పాతాళమందలి యొక నది.

శాల్మలికము సం. వి. అ. న. ములుమోదుగు (వృ వి).

శాల్మలిని సం. వి. ఈ. స్త్రీ. బూరుగుచెట్టు.

శాల్మలివేష్ట(క)ము సం. వి. అ. పుం. బూరుగుజిగురు.

శాలౌదనము సం. వి. అ. పుం. న వరియన్నము.

శావము సం. విశ (అ. ఈ. అ.) 1. శవసంబంధమైనది; జ్ఞాతియొక్క మరణము వలనఁ గలిగినది. 2. కపిలవర్ణము గలది.

వి. అ. పుం. 1. పిల్లజంతువు. వత్సము. 2. కపిల వర్ణము, శాబము.

శాశ్వతము సం విశ. (అ ఈ అ.) ఎప్పటికి నుండునది, నశ్వరము కానిది.

కం. విశ్వామిత్రుఁడు తపమతి, శాశ్వతముగఁ జేయు నెఱిఁగి యమరేశ్వరుఁడు ... ద్వా. 11. 117.

ఉ. ...... శాశ్వతమైన కాలమిది, సర్వము వేడబ మందురట్టి. భాగ. 10. 127

2. వి. అ. పుం. స్వర్గము.

శాశ్వతి సం. వి ఈ స్త్రీ. భూమి.

శాశ్వతికము సం. విశ. (అ. ఈ. అ.) ఎప్పటికి నుండునది, నశ్వరము కానిది, శాశ్వతము

గీ. జ్ఞాన విజ్ఞానదృష్టి శాశ్వతిక తత్త్వుఁ, డయ్యెనేనియు విడువరా దాశ్రమముల...భార. శాం. 6. 277.

శాశ్వతుఁడు సం. వి.అ. పుం. 1. శివుఁడు 2. వ్యాసుఁడు 3. సూర్యుఁడు.

శాష్కులుఁడు సం.వి.అపుం. మత్స్యములనుదినువాఁడు,

శాసకుఁడు సం. వి. అ పుం. 1. పాలించువాఁడు, ఏలిక. 2. దండించువాఁడు.

శాసనము సం. వి. అ. న. 1 శిక్షించుట, బోధించుట. 2. పరిపాలనము, ఏలుబడి.

సీ... నిజ శాసనోల్లంఘన జీమ్మృతు కామిలోల కురంగచయభిల్లి ఉంచితల్లి. నిరం. 2. 41

3. ఆజ్ఞ. 4. వ్రాతమూలమైన యాజ్ఞ. 5. విధివిహిత వాక్యము. 6 (భూమి మొ) దానము చేయునపుడు రాజు వ్రాసి యిచ్చిన పత్రము. 7. వ్రాతమూలమైన యొప్పుదల; ఒప్పుదల కాగి

తము. 8. ఇంద్రియ నిగ్రహము. 9. ప్రామాణిక గ్రంథము. (సమాసాంతమున స్మరశాసనుఁడు మున్నగుచోట్ల సంహరించువాఁడను నర్థమునిచ్చును).

శాసనహరుఁడు సం. వి. అ. పుం రాయబారి.

శాసనహారి. సం. విన్. పుం. శాసనహరుఁడు.

శాసనీయము సం. విశే. (అ. ఆ.) 1. పరిపాలింపఁదగినది.

2. శిక్షింపఁదగినది.

శాసమాడ వి ఒక విధమగు నాణెము. ద.శా. 4. 797

శాసించు సం. స. క్రి. దండించు, శిక్షించు.

గీ. ఒహుః మ" గ్వమునఁ గార్యభంగియును, న కార్యసరణియు నెఱుఁగక నార్యవృత్తి, గాని తెరువున నడచుచున్నని గురునినైన శాసింపఁగా దగు నంద్రుబుధులు.

మ.. ఎవ్వఁడేమునుఁగు గంగాంభః ప్రవాహంబునన్, జనుఁడాతండును బుండరీకనయనా శాసించుఁ బాపౌఘముల్, కాశీ 5. 45.

(తొలఁగించుకొని అని భావము) 2. ఆజ్ఞాపించు.

వ. అని బహు విధముల దుస్సహుని శాసించి ద్రుహిణుం డంతర్హితుఁ డయ్యె నంత. మార్క. 4. 67.

శాసిత సం వి. ఋ. పుం 1. ఏలిక, పరిపాలించువాఁడు. 2. దండించువాఁడు, శిక్షించువాఁడు.

శాసితము సం. విశే. (అ. ఆ. అ.) 1. పరిపాలింపఁబడినది. 2. శిక్షింపఁబడినది.

శాస్త సం వి. ఋ పుం. 1. బోధకుఁడు. ఉపాధ్యాయుఁడు 2. పాలకుఁడు ఏలిక, రాజు 3. తండ్రి. 4. బుద్ధుఁడు; జినుఁడు. సం. విశే. (ఋ త్రి. ఋ.) శాసించువాఁడు. (శాసితకు వైదికరూపము).

సీ. శాస్త యొక్కండు తచ్ఛాసనంబు ననయేఁ జరియితు నొక్కండ గురుఁ డతండు. భార. ఆశ్వ. 2. 58.

శ్లో మునీంద్రః శ్రీఘనః శాస్తా మునిః శాక్యముని స్తు యః. అమర. స్వర్గ. 14. శ్లో. లఘవో లఘవశ్చేతి ద్వేధాంతస్థాన్ వదంతి శాస్తారః. ఆంధ్రశబ్దచింతామణి. సంజ్ఞా. 22.

శాస్తి సం. వి. ఇ. స్త్రీ ఆజ్ఞ.

ఛం. వినుము......వహి యతుంతిత శాస్తిగ నేలుమంతయున్. భార. శల్య 2. 131.

2. శిక్ష: ప్రతీకారము,

మ. ... గొనయం బెక్కిడి యమ్ముఁ గూర్చియుఁక నీకున్ శాస్తి గావింపకేఁ, జన నాబాణ మమోఘమంచు ... దశా 7. 302. 3. రాజదండము, 4. తప్పుసవరించుట: శిక్షించుట. 5. పాలనము, ఏలుబడి.

శాస్త్రకృత్తు సం. వి. త్. పుం. – శాస్త్రకారుఁడు.

శాస్త్రగండుఁడు సం. వి. అ. పుం. శాస్త్రములయందల్పజ్ఞానముగలవాఁడు.

శాస్త్రచక్షుస్సు సం. వి. స్. న. వ్యాకరణము(ఇతర శాస్త్రము బోధపఱచుకొనుట కిదినేత్రమువంటిది).

శాస్త్రజ్ఞుఁడు సం. విశే. (అ. ఆ.అ.). 1. శాస్త్రములు తెలిసినవాఁడు. 2. కేవల శాస్త్రజ్ఞానము గలవాఁడు (అనుభవములేని శాస్త్రజ్ఞానము గలవాఁడు.)

శాస్త్రతత్త్వము సం. వి. అ. న. శాస్త్రముల యందు బోధింపఁబడిన సత్యము.

శాస్త్రదృష్టి సం. వి. ఇ. స్త్రీ.శాస్త్ర విహితములయిన యంశములఁ బరిశీలించుట, (వ్యతి.) లోకదృష్టి.

శాస్త్రప్రసంగము సం. వి.అ. పుం 1. శాస్త్రవిషయములపై వాదము. 2. వేదవిషయములపై వాదము.

శాస్త్రము సం. వి. అ. న, 1.ఆజ్ఞ. 2. వేదవిహిత వాక్యము. 3. వేదము, నియమవ గ్రంథము (వేదాంత శాస్త్రము. తర్కశాస్త్రము, అలంకార శాస్త్రము మొ.).

ద్వి. శివరహస్యాది ప్రసిద్ధశాస్త్రములు, శివునిచేఁ బడసిన చెలువ శిష్యులము. బసవపు. 3. 187.

చం. విమల మతిం బురాణములు వింటి ననేకము లర్థ ధర్మశాస్త్రముల తెఱం గెఱింగితి. భార. ఆది. 1. 10.

5. జ్ఞానము, తెలివి. 6. గ్రంథము.

శాస్త్రవిదుఁడు సం. వి. ద్.పుం. శాస్త్రము నెఱింగినవాఁడు.

శాస్త్రవిధానము సం. వి. అ. న.వేదమునఁ జెప్పఁబడిన పద్ధతి, వేదము విధించిన పద్ధతి.

శాస్త్రవిధి సం. వి. ఇ. పుం. – శాస్త్రవిధానము,

శాస్త్రవిప్రతిషేధము సం. వి. అ. పుం. 1. శాస్త్రవాక్యములకుఁ బరస్పర విరోధము 2. వేదవిధులకు విరుద్ధముగాఁ బ్రవర్తించుట.

శాస్త్రవిరుద్ధము సం. విశే. (అ. ఆ. అ.) శాస్త్రములకు వ్యతిరేకమైనది; అశాస్త్రీయమైనది.

శాస్త్రవేది సం. విశే. (న్. నీ. న్.) శాస్త్రము నెఱిఁగిన(ది) వాఁడు.

గీ. శాస్త్రవేదిచే నున్న విషంబుకంటె. సింహ. శా. 1. ఆ. 3. 10.

శాస్త్రశిల్పి. సం. వి. న్. పుం. కాశ్మీరదేశము.

శాస్త్రసిద్ధము సం. విశే. (అ. ఆ అ.) శాస్త్రముచే స్థాపింపఁబడినది. శాస్త్రముచే స్థిరపఱుపఁబడినది.

శాస్త్రాతిక్రమము సం వి. అ పుం. శాస్త్రము నతిక్రమించుట; శ్రుతిస్మృతులయందుఁ జెప్పినదాని నతిక్రమించుట.

శాస్త్రి సం. విశే. (న్. నీ. న్.)1. శాస్త్రము బాగుగా జదివినవాఁడు. వి. న్. పుం. గొప్ప పండితుఁడు. 2. శాస్త్రము బోధించు గురువు.

శాస్త్రీయము సం. విశే.(అ. ఆ. అ.) 1. వేద విహితమైనది. 2. శాస్త్రమందుఁ జెప్పబడినది.

శాస్త్రోక్తము సం. విశే. (అ. ఆ. అ.) —శాస్త్రీయము

శాస్యము సం. విశే. (అ. ఆ. అ.) 1. బోధింపఁదగినది, ఉపదేశింపఁదగినది 2. పాలింపఁదగినది 3 శిక్షింపఁదగినది.

శాహి హిం. వి. రాజు, ప్రభువు.

శి

శి సం. వి. ఇ. పుం. 1. శుభము. సౌభాగ్యము. 2. శాంతి, నెమ్మది. 3. శివుఁడు,

శింఘాణము సం. వి అ. పుం. 1. నురుగు. ఫేనము. 2. కఫము, శ్లేష్మము. న. 1. నాసామలము, చీమిడి. 2. ఇనుప చిట్టెము. 3. కాచపాత్రము, గాజుగిన్నె.

శింఘితము సం. విశే. (అ. ఆ. అ.) మూర్కొనఁబడినది, ఆఘ్రాణింపఁబడ్డది.

శింజ సం. వి. ఆ. స్త్రీ. 1. నగలచప్పుడు: భూషణధ్వని, శింజితము. 2. వింటినారి, శింజిని.

శింజము సం వి. అ పుం. నగలచప్పుడు. భూషణధ్వని, శింజితము.

శింజానము సం. విశే. (అ. ఆ. అ.) మ్రోగుచున్నది. ధ్వనించుచున్నది, శింజయను ధ్వనిగలది (శ. ర).

శింజాయితము సం. విశే. (అ. ఆ. అ.) ధ్వనించుచున్నది.

శింజాయిత మంజీర వ్యంజిత నీలాంశు శృంగమగు పదకంజం బంజక యిడగా. సింహా.

శింజితము సం విశే. (అ. ఆ. అ.) ధ్వని చేయునది. మ్రోగునది. వి. అ. న. భూషణధ్వని. నగలచప్పుడు.

శింజిని 1. వింటినారి.

సీ కటుదంత సంఘర్ష కిటకిటస్వనముతో శింజినీ నినదంబు సెవుడు పఱుప. దశావ. 6.117

2. అందె, నూపురము.

శిం(సిం)బ. సం. వి. ఆ. స్త్రీ. మినుము. పెసరు మున్నగు కాయధాన్యముల కాయ.

శింబము సం. వి. అ. పుం. తగిరసచెట్టు (వృ. వి.).

శింబి సం. వి. ఈ. స్త్రీ. 1. పెసరు, మినుము. మొదలగు కాయధాన్యముల కాయ. 2. ఒకానొక వనమూలిక (వృ. వి.).

శింబిక. సం వి. ఆ. స్త్రీ. 1. పెసరు, మినుము మొ. కాయధాన్యముల కాయ 2, ఒకజాతి సీమచిక్కుడు (వృ. వి.).

శింశుప సం. వి. ఆ. స్త్రీ. వృక్షవిశేషము, ఒకానొక చెట్టు.

శింశుమారము. సం. వి. అ. పుం. 1. మొసలి. 2 నీరుకోఁతి; ఒకజ్యోతిర్మండలము (శింశుమారచక్రము)

శికస్తు విశే (హిం. శికస్త్.) శిథిలమైనది.

మ. కృశమై మేనులు డస్సిపాఱెడు ఫిరంగి
గుండ్లచే డస్సి ఫౌఁజు శికస్తయ్యె...రంగా.
3. 127

శికృవు సం. విశే. సోమరి. అలఁసుడు.

శిక్య సం. వి.ఆ. స్త్రీ. 1. త్రాళ్ళతో నల్లిన చిక్కము. 2. కావడిమట్టు, ఉట్టి.

శిక్యము సం. వి. అ. న. —శిక్య.

శా. స్వల్పాకారుల శిక్యభారులఁగు మారాభీరులన్ ధీరులన్. భాగ. 10 476.

శిక్యితము సం. విశే. (అ. అ. అ.) కావడి యుట్టిలో నుంచఁబడినది.

శిక్ష సం. వి. ఆ. స్త్రీ. 1. దండనము.

గీ. వాకల దటంచు వెన్నెని వదరుచుండ, శిక్షఁ జేయకయుంట యుపేక్ష గాదె. వాల్మీ ... 323

2. అభ్యాసము. జ్ఞాన సంపాదనము. 3. ఒక పని చేయ సమర్థుఁడు గావలయు ననెడి కోరిక. 4. నేర్పుట, బోధనము.

వ. నీవు నధర్మ ప్రవృత్తుండవై ధర్మశిక్ష సేయుచు గోవుల కాపద యాపాదించుచున్న వాఁడవు. భార. సభా. 2. 44.

కం... చింతితకామప్రదాన శిక్షాక్షమమున్ శృ నై. 6. 93.

5. వేదాంగములలో నొకటి. వర్ణోచ్చారణ పద్ధతి తెలుపు గ్రంథము. 6. వినయము. 7. శాస్త్రము.

శిక్షకుఁడు సం. వి. అ. పుం. 1. ఉపాధ్యాయుఁడు, గురువు. 2. విద్వాంసుఁడు, పండితుఁడు.

ఉ. అశ్వశిక్షకుండనై మత్స్యవిభుఁ గొలుచువాఁడ... భార. విరాట. 1. 94.

3. అదుపులో నుంచువాఁడు, పాలించువాఁడు, శాసించువాఁడు.

శిక్షణము సం. వి. అ. న. 1. చేదువుకొనుట, జ్ఞాన సంపాదనము. 2. చదువు చెప్పుట, బోధించుట.

శిక్షాకరుఁడు సం. వి. అ. పుం. 1. ఉపాధ్యాయుఁడు, బోధకుఁడు. 2. వ్యాసుఁడు

శిక్షించు సం. స. క్రి. దండించు.

కం. ... బెగడించి నినున్ శిక్షించెద రని చెప్పిన... భాగ. 10. 421.

2. బోధించు; బోధచేయు.

కం. శిక్షించితి మన్యములగు, పక్షంబులు మాని నీతి పారగుఁ డయ్యెన్ 7. 161.

వ. తొల్లి సముద్రతీరంబుననుండి యొక్క వృద్ధ హంస ధర్మాధర్మంబులు సెప్పుచు ధర్మమార్గంబున వర్తిల్లుచుండుఁ డని పక్షులనెల్ల శిక్షించుచుఁ బ్రాణిహింస సేయక తపోవృత్తి నున్న.... భార. సభా. 2. 44.

వ. ఇట్టి నిజధర్మంబు నీవు తప్పితేని నిన్ను నెవ్వరు శిక్షింతురు. మార్క. 5 158.

శిక్షితము సం. విశే. (అ. ఆ. అ.) నియమింపఁబడినది; నేర్పఁబడినది; అదుపులో నుంచబడినది.

ఉ. శిక్షిత చిత్తులార! శుభసిద్ధులు వొందు... భార. స్వర్గ. 91.

శిక్షితాక్షరుఁడు సం. వి. అ. పుం. (నేర్పఁబడిన యక్షరములు గలవాఁడు) 1. గురువు, ఉపాధ్యాయుఁడు. 2. విద్యార్థి, శిష్యుఁడు.

శిక్షితుఁడు సం. విశే. (అ ఆ. అ.) 1. చదువుకొనినవాఁడు, అభ్యసించినవాఁడు. 2. బోధింపఁబడినవాఁడు, నేర్పఁబడినవాఁడు. 3. మంచిపద్ధతులలోఁ బెట్టఁబడినవాఁడు. 4. నేర్పరి, ప్రవీణుఁడు. 5. అణకువ గలవాఁడు.

శిఖ సం. వి. ఆ. స్త్రీ. 1. శిరోమధ్యమున నున్న కేశగుచ్ఛము, జుట్టు. 2. సిగ, కొప్పు. 3. తురాయి. 4. కొండకొన, పర్వతశిఖరము. 5. ధార, వాడియైన యంచు. 6. బట్టకొంగు, వస్త్రాంచలము. 7. జ్వాల. మంట.

తే. గీ. పెక్కువదు లీఁదివెడలుట పేర్చుదాప, శిఖలు గడచుట దారుణాశివిషముల, శారి దప్పుట... భార. ద్రోణ. 3. 176.

8. కిరణము. 9. నెమిలిజుట్టు. 10. కొమ్మ, ఊడ. 11. మన్మథతాపము. 12. చివరిభాగము, మొన.

సీ. కదియనాసాశిఖాగ్రమునఁ దర్జని మోపి. శృం. నై. 5. 9.

శిఖండకము సం. వి. అ. పుం. 1. పిల్లజుట్టు, కూఁకటి.

వ. ... తరుణతరతరలసమీరకుమారతాండవిత
శిఖండకలతాతరుషండమండితోద్యాన
పరిసరంబులయందు... నార. 2. 89.

2. బాలురకుఁ గర్ణపార్శ్వముల నుండు కాకి రెక్కలవలెనుండు కేశగుచ్ఛము, కాకపక్షము. 3. సిగ 4. నెమిలిపింఛము.

శిఖండము సం. వి. అ. పుం 1. చూడ, జుట్టు.

గీ. శ్రీకరాంగదకౌస్తుభశిఖిశిఖండ, మంజుమంజీర

కర్ణికామణికిరీట కనకపటహాః చాకచక్యముల వాని, గృష్ణదేవునిఁ గని నవ్వికీర మనియె. రాధికా. 4. 30.

2. నెమిలిపింఛము, కొప్పు, సిగ.

శిఖండి నం. వి. న్. పుం. 1. ధృష్టద్యుమ్నుని యన్న, స్త్రీయై పుట్టి కొంతకాలమునకు పుంస్త్వము నొందినవాఁడు, ద్రుపదరాజు కొడుకు.

సీ. ఒక శిఖండికి చాల నొద్దికయై బ్రహ్మచర్య వ్రతునిఁ జంపఁ జనకయున్న. గీ. మెచ్చవచ్చును వివ్వచ్చు హెచ్చుగాఁగ కృష్ణ. 1. 48.

2. నెమలి. 3. కోడి. 4. బాణము. 5. నెమిలి పింఛము. 6. ఒకజాతిమల్లె. 7. విష్ణువు. 8. రెండు తలల పాము.

విశ. (న్. నీ న్.) సిగ గలది, జుట్టుగలది 2 నియమము లేనిది, ఏర్పాటుగా లేనిది (ఈ విశ. అర్థములు సంస్కృతమున లేవు)

కం. గీసిన వెదురుసలాకల నేసిన యిరుదల శిఖండి నిడుమంచమునందు. క్రీడా. 70. ఇరుదల శిఖండి— శిఖండి వలె రెండు వైపులందును ఒక విధముగా నుండి తలయంపికడ, కాళ్ళకడయను నియతి లేనిది (మంచము) అని భావము. 3. మాట నిలుకడ లేని వాఁడు. నీచుఁడు.

శా. రెండా నాల్కలు సంప్రదాయకునకున్ లెక్కింపఁగా నొక్కటే, గండామొండి శిఖండి బండలకు లెక్కల్ లేని నాల్కల్ గదా. చాటు పద్య మణిమంజరి. 1. భా, కృష్ణ. 1 48

శిఖండికము. నం. వి అ పుం. కోడి, కుక్కుటము

శిఖండిని నం. వి. ఈ స్త్రీ 1. ఆఁడునెమిలి. 2. ఒక జాతి మల్లె.

శిఖర నం. వి. ఆ. స్త్రీ మూర్వ (వృ. వి.), చాఁగ.

శిఖరము నం వి. అ న. 1 పర్వత శిఖరము, కొండ కొన. 2. చెట్టుకొన, వృక్షాగ్రము. 3. కొన, అగ్రము 4. కత్తిమొన. 5 సిగ. 6. కక్ష, బాహుమూలము. 7. గగుర్పాటు, రోమాంచము. 8. అరేబియా దేశపు మల్లెమొగ్గ. 9. కెంపు, పద్మరాగము.

శిఖరవాసిని నం. వి. ఈ. స్త్రీ దుర్గాదేవి.

శిఖరి నం. విశ. (న్. ణీ. న్) శిఖరము గలది, వి. న్. పుం. 1. పర్వతము.

తే. గీ. వసుమతికి నాభిభూతమై వఱలునట్టి, ధర్మ శిఖరికి నుత్తరభాగమందు. విప్ర. 1 20

2. పర్వతదుర్గము. కొండమీదికోట. చెట్టు. 4. తీతువపిట్ట. 5. ఉత్తరేను (వృ. వి).

శిఖరిణి నం. వి. ఈ. స్త్రీ. 1. ఉత్తమస్త్రీ 2. పొగిచిన పెరుగు మెంతిపెరుగు. 3. రోమావళి. 4. ఒక జాతి ద్రాక్ష. 5. మూర్వ. చాఁగ (వృ వి) 6 అరేబియా దేశపుమల్లి (వృ.వి). 7. (ఛంద.) ఒకానొకవృత్తము.

శిఖాకందము నం. వి. అ న. వెల్లుల్లి.

శిఖాతరువు నం. వి. ఉ. పుం. దీపస్తంభము.

శిఖాధరము నం. విశ. (అ.అ. అ.) శిఖను ధరించునది, సిగ గలది. వి. అ. పుం. 1. నెమిలి.

శిఖామణి నం వి. ఇ. పుం. చూడామణి, సిగపై ధరించెడి మణి, శిరోరత్నము.

చం...ధూర్తకశిఖామణి వైతని గౌరి యల్గ గావలఘు మృదూక్తి వేడు శివుఁ డాయత సౌఖ్యముమాకు నిచ్చుతన్. (శ్రేష్ఠుఁడు) చంద్రికా 1. 5.

శిఖాలువు నం. వి. ఉ. పుం. నెమిలిచెట్టు (వృ. వి.).

శిఖావంతము. నం. విశ. (త్. వతీ. త్.) 1. సిగగలది, జుట్టుగలది. 2. జ్వాలగలది. సెగగలది వి. త్. పుం. 1. దీపము 2. అగ్ని. 3. కేతువు. చిక్కము.

శిఖాలము. నం విశ. (అ. ఆ అ,) సిగ గలది. జుట్టు గలది. వి అ. పుం. నెమిలి.

శిఖావళము నం. వి. అ. పుం. నెమిలి. మయూరము.

ఉ......చంద్రజూటుకుల పాలిక రాజఘరోజపాళి కం, గాళికఁబాదసేవక శిఖావళకాళికఁ బ్రస్తుతించెదన్. నిరంకుశో. 1.5.

శిఖావృద్ధి నం. వి. ఈ. స్త్రీ. దినదినము పెరిగెడి యన్యాయపు వడ్డీ.

శిఖి నం. విశ. (న్. నీ. న్.) 1. అగ్రము కలది. 2 శిఖ కలవాఁడు, తురాయి గలవాఁడు. 3. గర్వము గలవాఁడు.

వి. న్. పుం. 1. నెమిలి. 2 అగ్ని.

ఆ. వె. అనుభవింపఁదనికి యట మఱివిషయముల్, విడుతుననితలంచు వెసఁగుఁదలఁపు, లఖిలశిఖిశిఖాళి

య- దింధనాద్యముల్ గమియవైచి యార్పఁగడగు పట్లు. కు. సం. 6.

3. కోడిపుంజు. 4. బాణము. 5. చెట్టు. 6. దీపము. 7. ఎద్దు. 8. గుఱ్ఱము. 9. పర్వతము. 10. బ్రాహ్మణుఁడు. 11. యోగి, జటిలుఁడు. 12. కేతువు. 13. మూడుసంఖ్య. 14. చిత్రమూలము(వృ. వి.). 15. మెంతి (వృ. వి).

శిఖికంఠము సం. వి. అ. న. మైలుతుత్తము. ఇట్లే శిఖిగ్రీవము.

శిఖిముఖి సం వి. న్. పుం. చెకుముకిరాయి.

శిఖివాహనుఁడు సం. వి. అ. పుం నెమిలి వాహనముగాఁ గలవాఁడు, కుమారస్వామి.

శిగ్రుజము సం. వి. అ. న. మునగవిత్తు.

శిగ్రువు సం వి. ఉ పుం. మునగ (వృ. వి) కూర.

శితద్రువు సం. వి. ఉ. స్త్రీ – శతద్రువు.

శితము సం. విశే (అ. ఆ. అ.) 1. వాఁడియైనది. 2. బక్కయైనది

శితశూకము సం. వి. అ. పుం. యవధాన్యము.

శితసారకము సం. వి. అ. పుం. తుమ్మిక (వృ. వి).

శితి సం. విశే ఇ. 1. తెల్లనిది. 2. నల్లనిది.

శితికంఠము సం. వి. అ పుం. కూకురుగడ్డంగి.

శితికంఠుఁడు సం. వి. అ పుం. శివుఁడు, కఱకంఠుఁడు.

శిథిలము సం. విశే (అ. ఆ. అ.) సంధులు వదలినది, శ్లథము.

సీ. ... ఆకటదలరి నీయందకములు శిథిలంబులైనవి భార. అశ్వ 4. 237.

శిథిలి సం వి ఈ స్త్రీ. చేకాణుజే.

శిపివిష్టుఁడు సం. వి. అ పుం. 1. విష్ణువు. 2. శివుఁడు. 3. బట్టతలవాఁడు. 4. కుష్ఠరోగము గలవాఁడు.

శిప్ర సం వి. ఆ స్త్రీ. ఒక నది పేరు.

శిఫ సం. వి ఆ. స్త్రీ. 1. ఊడ, పడుగొమ్మ. 3. తామరదుంప. 4. మాంసి (వృ వి.). 5. ఏఱు.

శిఫారసు వి (హిం. శిఫార్స్) వాక్సాహాయ్యము.

సీ. పొగనుగా దొరయొద్దఁ దగినట్టు కూర్పుఁడి అంకుటాఁడ్రకు శిఫారసులు చేసి. తెంజ. శ. 59.

శిబి సం. వి. ఇ. పుం. 1. హింసించెడి పశువు. 2. ఒక చక్రవర్తి.

శిబిక సం. వి. అ. స్త్రీ. పల్లకి, యాప్యయానము.

శిబిరము సం. వి. అ. న. దండు విడిసిన చోటు; వేలము

మ. అరదం బిమ్మెయి నెక్కి యుబ్బి శిబిరంబు ప్రొద్ద నిశ్శేషితం, బొరయంజేయు కుతూహలంబు... భార. సౌప్తి 1. 162.

శిర సం. వి. అ. స్త్రీ. 1. నరము. 2. ఈనె.

శిరము సం. వి. స్. న. 1. తల.

గీ. అట్టి దెగనేసి జన్నపు టట్టి శిరము, గరిమ చెడకుండ దివి వ్రేలఁగట్టెఁ గాన. భీమ. 2. 120.

శిరసంటు మి. అ. క్రి. (శిరసు+అంటు) తలయంటు, తలకుఁ జమురు మర్దనచేయు.

సీ. చిట్టాముదమ్మున శిర సంటి నునుమేన నావనూనియనించి నలుఁగు పెట్టి. ఇందు. 2. 15.

శిరసావహించు సం. స క్రి. (దీనికి సంస్కృతమునఁ బ్రయోగము లేదు. 1. తలతో ధరించు, నెత్తిమీఁదఁ బెట్టుకొను

సీ. అఖిల వేదాతీతుఁడైన శ్రీమన్మహాదేవుఁడు నిను శిరసావహింప వరాహ. 7. 26.

చం. అని మణి ముద్రికామణి ప్రియత్వ మెసంగ నొసంగ భక్తిఁ గైకొని శిరసావహించి కనుఁగోవలనుంచి. సమీర. 3. 42.

గీ. .... చంద్రుఁడుదయించె వప్పాల సంద్రమునను, వాని శిరసావహించె భవానివిభుఁడు. దశా. 2. 243.

2. (వినయముతో) అంగీకరించు, ఒప్పుకొను.

ఉదా. పెద్దల మాట శిరసా వహింపవలెను.

శిరసు(స్సు) సం. వి. స్. న. శిరము, తల.

కం. ... శిరసుండగ మోకాలను సేసలు పెట్టుట ...ఉ హరి.

కం. ... మరుత్సరిదా కల్పిత మనోజ్ఞ చరణ శిరస్సుందర మూర్తికి... భార. విరా. 1. 37.

శిరస్కము సం వి. అ న. 1 శిరస్త్రాణము, యుద్ధమునందు యోధులు శిరమునందు ధరించు ఇనుపకవచము. 2. కిరీటము.

శిరస్తా వి. (హిం. శిరస్తా) న్యాయస్థానాదులయందు లెక్కలు మొదలగువానికి జవాబుదారుఁడుగా నుండు ముఖ్యోద్యోగి.

సీ. తలద్రిప్పుచును శిరస్తా చెప్పు వెంటనే కేలు మొగిడ్చి వకీలు చెప్పు...వేణు. శ. 16.

శిరస్త్రము సం. వి. అ. న. శిరస్సును గాపాడునది, బొమిడికము. చూ. శిరస్కము.

శా. .... తూణీరంబులున్ సజ్యకో,దండంబున్ ధరియించి కంకట శిరస్త్రచ్ఛన్నుఁడై చారుదే,ష్ణుం డేతెంచె....చిత్రభారతము 7. 60

వ. ... అన్యోన్య బాణఘట్టనల శతాంగ తురంగ సూత కేతు బాణాసన తనుత్రాణ శిరస్త్రంబులు గగ సీ పయిం దొరఁగిన. చిత్రభా. 8. 58.

శిరస్త్రాణము సం వి అ. న. శిరస్త్రము.

వ. ... తుత్తుమురైన తనుత్రాణశిరస్త్రాణంబులు... చిత్రభా. 8. 86.

శిరోధర సం. వి. ఆ. స్త్రీ. గ్రీవ, మెడ.

శిరోధి సం. వి ఇ. స్త్రీ. శిరోధర.

శిరోమణి సం. వి. ఇ. స్త్రీ 1. శిరస్సునందలి మణి, తలమానికము. 2. శ్రేష్ఠమైనది.

చం. ... శిరోమణు లందమందగా, మురువగు పంచభోగయుత భోగుల నీఁగను శ్రీ లొసంగుచున్. రాధికా. 2. 86.

శిరోమర్మము సం. వి. న్. పుం. పంది, సూకరము.

శిరోమాలి సం. వి. న్. పుం. కపాలమాల ధరించినవాఁడు, శివుఁడు.

శిరోరుహము సం. వి. అ న శిరోజము, తలవెండ్రుక.

శిరోవల్లి సం వి. ఈ స్త్రీ. నెమిలిజుట్టు.

శిరోవృత్తము సం వి. అ న. తలపాగ, ఉష్ణీషము.

శిరోవేష్టము సం వి. అ. పుం. ఉష్ణీషము, తలపాగ.

శిరోవ్యథ సం. వి. ఆ. స్త్రీ. తలనొప్పి.

తే. గీ. సంధ్య యన్న శిరోవ్యథ సంభవించు. నిరంకుశో. 2. 25.

శిరోస్థి సం. వి. ఇ. న. కపాలము, పుఱ్ఱె.

శిల సం. వి. ఆ. స్త్రీ. 1. ఱాయి

సీ. ... కొమ్ములఁ గోరాడి చిమ్ముచో నెగసిన ఘనగండశిలలు మేఘములు దాఁక. భోజరా. 6. 315.

2. తిరుగలి. 3. ద్వారముక్రింది త్రొక్కుడుఁగమ్మి, కడవ, బురద కమ్మి, 4. స్తంభాగ్రము. స్తంభము కొన. 5. నాడి, రక్తనాళము, 6 మణిశిల, 7. కర్పూరము.

శిలము సం. వి. అ పుం. న పొలములో సస్యము తీసికొనిపోయిన తర్వాత జీవనార్థము వెన్నులేరుకొను వృత్తి చూ. ఉంఛము.

శిలాకుట్టకము సం. వి అ పుం. ఱాతిపనివాని యులి.

శిలాకుసుమము సం. వి. అ. న. ఱాతి పువ్వు; ఒక విధమగు సంభారద్రవ్యము.

శిలాక్షరము సం వి అ న. 1. ఱాతిపై చెక్కిన యక్షరము 2. ఱాతిపై చెక్కిన యక్షరములవలె స్థిరమైన మాట. మొ॥

కం. చెలిమి శిలాక్షర మెప్పుడు, నలుక జలాక్షరము సుజనులగు వారలకున్, జెలిమి జలాక్షర మెప్పుడు, నలుక శిలాక్షరము కుజనులగువారలకున్. కేయూర. 3. 29.

ఉ. ఆడినమాటలెల్లను శిలాక్షరముల్ శివభక్తి నెమ్మదిన్ వీడఁడు...శివధ. 1. 69.

శిలాజతువు సం. వి. ఉ. న. 1. మట్టితైలము (ఆ.ని.). 2. జేగురుఱాయి, 3. పర్వతమునందుఁ బుట్టెడు నొక విధమగు నుపధాతువు (వాచ).

శిలాజము సం. విణ. (అ. ఆ. అ.) ఱాతిలోఁ బుట్టినది, గనిలోఁ బుట్టినది. న. 1. శిలాజిత్తు (గంధద్రవ్య భేద మని వాచస్పత్యము). 2. మట్టితైలము, 3. ఇనుము, 4. గనిలోఁబుట్టిన వస్తువు, ఖనిజ పదార్థము.

శిలాజిత్తు సం. వి. త్. స్త్రీ. శిలాజతువు.

శిలాటకము సం. వి. అ. పుం. 1. రంధ్రము, 2. వెలుగు, కంచె, ఆవరణ. 3. మేడమీఁది గది.

శిలాత్మజము సం. వి. అ. న. ఇనుము.

శిలాత్మిక సం వి. ఆ. స్త్రీ మూస, మూష.

శిలాదద్రువు సం వి. ఉ పుం. శైలేయమను గంధద్రవ్యము.

శిలాధాతువు సం. వి. ఉ. పుం. 1. సుద్దఱాయి, తెల్లఱాయి. 2. జేగురుఱాయి.

శిలాపట్ట(క)ము సం. వి. అ. న. సన్నెకల్లు, నూఱెడుఱాయి.

శిలాపాకి సం. వి. ఈ. స్త్రీ. గురిగింజ.

శిలాపుత్రకము సం. వి. అ. పుం. నూఱుట కుపయోగించు ఱాతిగుండు, పొత్రము, గుండ్రాయి.

శిలాపుష్పము సం. వి. అ. న. ఱాతిపువ్వు, గంధద్రవ్యవిశేషము; ఓషధివిశేషము.

శిలాభవము సం. వి. అ. న. ఱాతిపువ్వు.

శిలాభేదము సం వి. అ. పుం. ఱాయి పగులఁగొట్టెడి యులి.

శిలారంభ సం వి. ఆ. స్త్రీ. కాకదళి, అడవి యరటి (వృ. వి.).

శిలారసము సం. వి. అ. పుం. ఒక విధమగు ధూపద్రవ్యము.

శిలావల్క సం. వి. ఆ. స్త్రీ ఱాయివలె గట్టిదగు పట్ట గల యొకజాతి వృక్షము.

శిలావల్కలము సం వి. అ. పుం న. – శిలావల్క.

శిలావ్యాధి సం. విణ. పుం. శిలాజంతువు, శైలేయము.

శిలాసారము సం. వి. అ. న. ఇనుము.

వ. ... అపహసిత శిలాసారోదారంబును గడకపట్టి కామండితంబును నైన గదాదండంబు... భార. శల్య. 2. 85.

శిలాహ్వము సం. వి. అ. న. 1. మణిశిల. 2. శిలాజిత్తు.

శిలి సం. విణ పుం. భూర్జపత్రవృక్షము, స్త్రీ. 1. కడపత్రొక్కుఁడు గమ్మి. 2. ఒకజాతి వానపాము (ఎఱ్ఱ). 3. స్తంభాగ్రము. 4. అస్త్రము, ఆయుధము. 5. బాణము. 6. ఆఁడుకప్ప

శిలీంధ్రకము సం. వి అ న. కుక్కగొడుగు.

శిలీంధ్రము సం. వి ఆ. పుం 1. ఒకజాతి చేఁప. 2. వృక్షవిశేషము, నేలతాడి న 1. కుక్కపుట్టగొడుగు, పుట్టగొడుగు 2. అరటిపువ్వు. 3. తెల్లతెగడ (వృ. వి.).

శిలీంధ్రి సం వి. ఈ స్త్రీ. 1. మన్ను, బంకమన్ను. 2. చిన్నవానపాము; చిన్నయెఱ్ఱ. 3. ఆఁడుకప్ప.

శిలీముఖము సం. వి. అ. పుం. 1. తుమ్మెద. 2. బాణము.

ఉ. వసరవిన్ విరించినొకయేటున... రాజు హృదయాబ్జము గాడఁగనేసె నెంతయుం, గాసిల తేఁటి ఱెక్కగుఱి గట్టిన పుష్పశిలీముఖంబులన్. శృం. నై. 1. 84

గీ. అగ్నిశిఖలయ్యె వివరింప నగ్నిశిఖలు భువిశిలీముఖములు శిలీముఖములయ్యె. రాధికా. 2. 117.

3. యుద్ధము.

శిలీముఖుఁడు సం. వి. అ. పుం అవివేకి, తెలివి తక్కువవాఁడు

శిలేయము సం. విణ. (అ. ఆ అ.) శిలామయము, ఱాలతో నిండినది.

వి. అ. న - శైలేయము.

శిలోచ్చయము సం. వి. అ. పుం. పర్వతము, కొండ.

మ. మృదురీతిం బ్రతివాసరంబు గమికర్మీభూత నానానదీనద కాంతారపురీ శిలోచ్చయుఁడనై. శృం. నై. 2. 20.

శిలోత్థము సం. వి. అ. న. శైలేయము, గంధద్రవ్యవిశేషము. ఇట్లే శిలోద్భవము మొ॥

శిల్పకారి సం వి న్. పుం. – శిల్పకారుఁడు.

శిల్పకారుఁడు సం. వి. అ. పుం. చిత్తరువులు మొదలగు చేతిపనులు చేయువాఁడు, శిల్పి.

శిల్పము సం. వి. అ. న. 1. కళ. (చిత్రలేఖనము మొ. కళలఱువది నాలుగు) 2. మూర్తిమందిరాది నిర్మాణము. 3. మృద్దారు శిలాదులచే నిర్మింపఁబడిన మూర్తిమందిరాదికము.

చం ... ధాత్రికపూర్వముగా నొనర్చి చెచ్చెరఁ గొని రమ్ము నీదయిన శిల్పకళా కుశలత్వ మేర్పడన్. భార. సభా. 1. 5.

కం ఓ విశ్వకర్మ! కుశలమె! నీవెగదా జగతి సకల నిర్మాణంబుల్, గావించునట్టి శిల్పకళావేదివి మనవి వినుము లలిమీఱఁగన్. శివరహస్య సంభవ. 3. 148.

2. పనిపాటు

ఆ. వివిధశిల్పములఁ బ్రవీణనై మఱియునువలయు పనులవెంట మెలగనేర్తు. భార. విరా. 1. 107.

3. సంస్కారము. విధివిహితమయిన క్రియ, నైపుణ్యము.

మ. అమలోదాత్తమనీష నేనుభయకావ్యప్రౌఢిఁ బాటించు శిల్పమునం బారగుఁడన్...ని.రా. 1.
చేయుము నీవాంధ్రభాష శిల్పము మెఱయన్. కేయూర. 1. 11.

మ. కలహంసోణిఁబినాకపాణి కుహనాకేళీల్య శిల్పంబునన్. హరవి.

4.నేర్పు. 5. హోమమునకై నేయి గ్రహించు పరికరము, స్రుక్కు. 6. ఆకారము, రూపము. 7. సృష్టి. 8 చుఱుకుఁదనము.

శిల్పవిద్య నం వి. అ స్త్రీ 1. యంత్రములు నడిపించెడి శాస్త్రము. 2 చేతిపని, శిల్పము.

శిల్పశాస్త్రము నం. వి. అ. న. చేతిపనులను గూర్చి గాని, యంత్రములు నడుపుటను గూర్చి గాని రచించిన గ్రంథము. 2. వాస్తువిషయకజ్ఞానమును గల్గించు శాస్త్రము (వాచ.).

శిల్పి నం. విశే. (న్. నీ న్.) శిల్పవిద్యా సంబంధమైనది యంత్రసంబంధమైనది. వి. న్. పుం. 1. శిల్పము నేర్చినవాఁడు. యంత్రవిద్య నేర్చినవాఁడు.

ఉ. ఆ నగమౌళిఁ జూచి మది నద్భుతమంది సువర్ణశిల్పికిన్, మానితభాసమాన బహుమాన శతంబులొసంగి వీడ్కొనెన్. శివరహస్య. 3. 1-6.

వడ్రంగి, సాలె, మంగలి, చాకలి, ముచ్చిజాతుల లోనివాఁడు.

శిల్పికము నం. విశే. (అ. ఆ. అ.) యంత్రసంబంధమైనది, చేతిపనికి సంబంధించినది.

వి. అ. న. చేతిపని,యంత్రములు నడిపెడి పని.

శివ నం. వి. అ. స్త్రీ 1. పార్వతి. 2. సౌభాగ్యవతియగు స్త్రీ. 3. ముక్తి, మోక్షము. 4. నక్క.

శా. ఆ దుర్యోధనుఁ డుద్భవిల్లుడును గ్రవ్యాదారవంబున్ శివానాదంబున్ ... భార. ఆది. 5. 106.

5. కరక (వృ. వి.). 6. జమ్మి (వృ. వి.). 7. ఉసిరిక (వృ. వి.). 8. నేల యుసిరిక(వృ.వి.). 9. దూర్వ, గఱిక (వృ. వి.). 10. పసుపు (వృ. వి.). 11. గోరోచనము.

శివకము నం. వి. అ. పుం. 1. పశువులను గట్టెడు రాడు. 2. పశువులు దేహమును రాచికొనెడి గుంజె, రాపిడిగుంజె.

శివ(ం)కరము నం. విశే. (అ. ఈ అ.) శుభప్రదమైనది, శుభమునిచ్చునది.

కం. శివకరము దపము మేధాంధవ సకల జనంబులకును......భార. శాంతి. 5. 69.

శివతాతి నం. విశే. (అ) శుభాంతమైనది. 1. శుభంకరమైనది. వి. అ. పుం. శుభము, మంగళము.

శివదూతి నం. వి. ఈ. స్త్రీ. 1. దుర్గాదేవి. 2. ఒకానొక యోగిని.

శివద్రుమము నం. వి. అ. పుం. మారేడుచెట్టు.

శివద్విష్ట నం. వి. ఆ. స్త్రీ. కేతకి (వృ. వి.). మొగలి (వృ. వి.).

శివధాతువు నం. వి. అ. పుం. 1. పాదరసము. 2. పాలరాయి.

శివనాభము నం. వి. అ. పుం. ఒకవిధమగు పాలగ్రామము.

శివపదము నం. వి. అ. న. కైలాసము.

కం.శివశాస్త్రం బెవ్వఁడు విను, శివశాస్త్రం బెవఁడు నొడువు శివపదమున వాఁడు వసించు...శివధర్మ. 1. 200.

శివపాడు మి. వి. శ్మశానము.

ద్వి. ...నల్గడల చీకట్లు గ్రమ్ముచున్న, ఆ మహీపతి యేలునట్టి పట్టణము, సీమయు నవ్వేళ శివపాడు వైవ ద్వి. పరమ. 2. 1 5.

(శివపాడువైచు = చెఱచు అని భావము.).

శివపురము నం. వి. అ. న. కాశీపురము.

శివపురాణము నం. వి. అ. న. పదునెనిమిది మహాపురాణములలో నొకటి.

శివపురి నం. వి ఈ. స్త్రీ. కాశీపురము.

శివప్రియ నం. వి. ఆ. స్త్రీ. దుర్గాదేవి.

శివప్రియము నం. వి. అ. పుం. 1. స్ఫటికము. 2. అగిసెచెట్టు. 3. ఉమ్మెత్త.

న. రుద్రాక్షము.

శివబీజము నం. వి. అ. న. పాదరసము.

శివమల్లకము సం. వి. అ పుం. అర్జునము, తెల్లమద్ది.

శివము సం. విణ. (అ. ఆ. అ.) 1. శుభకరము, శుభము నిచ్చునది. 2 సుఖకరము, సౌఖ్యము నిచ్చునది.

కం.....శివనామంబే, శివమొసఁగు మంత్రరాజము. శివధర్మ. 1. 163.

వి. అ. పుం. 1. మోక్షము, 2. వేదము, 3. దేవత, వేల్పు 4. పశువులను కట్టు కొయ్య. 5. పాదరసము 6. గుగ్గిలము, ఒక విధమగు ధూపద్రవ్యము. 7. నల్ల యుమ్మెత్త 8. తియ్య మామిడి 9. (జ్యోతి), విష్కంభాది యోగములలో నొకటి, 11. నూఁగు దోస.

స. 1. శుభము. 2. సుఖము, 3. జలము. 4. సముద్రపుటుప్పు. 5. జాతియుప్పు, సైంధవ లవణము. 6. అద్వైత పరబ్రహ్మము.

సీ. ..... అవ్యక్త మనఁగ బ్రహ్మంబునా నుత్తర మనఁగ శివం బన విమతి కెక్కు. భార. శాం. 5. 345.

7. పరిశుద్ధమైన వెలిగారము.

శివయోగి వి. శివభక్తుఁడగు తపస్వి.

13. పప్పునకు 1. శివయోగులుపదుద్రకువ(డ్లు) దంచెడు అణ్ణది యొక్కౖతె పిట్టము దునకు వడ్లు డఁచెడు అడ్డు వంద్రు యిదఱుంగా ముప్పురికు శిలాశాసనము వెట్టి-ద. శా. 4. 12. 88.

వ. అమ్మా! శివుఁడన శివయోగి యన భేదంబు గలదె హర. 2. 102.

శివరాత్రి సం వి ఇ. స్త్రీ మాఘ కృష్ణపక్ష చతుర్దశి, నిద్రాహారములు మాని జాగరముండు రాత్రి.

గీ మానినికి నీవు ప్రక్కను లేని యట్టి, రాతిరెల్లను మఱి శివరాత్రి యరయ. రాధికా. 1. 133.

శివరాయల వరాలు వి బ. శివరాయ ముద్ర గల వరహాలు.

సీ. అఖిలసీమామూలమైన దుర్గమ్ములు చేతిక్కై దేసి వేల్ శివరాయల వరాల నెలకట్టడల పటాణీల్ గరిబు. రా. వి. 5. 13.

శివలింగము సం. వి. అ. వి. 1. ఱాయి మున్నగు వానితో నిర్మింపఁబడిన లింగరూప మగు శివుని యర్చా విగ్రహము. 2. శివలింగమును బూజించుట కేర్పఱుపఁబడిన యాలయము.

శివవల్లభ సం. వి. ఆ. స్త్రీ. 1. శతపత్రి, తెల్ల గులాబి. 2. పార్వతి.

శివవల్లభము సం. వి. అ న. మామిడిచెట్టు.

శివశేఖరము సం. వి. అ. పుం. 1. చెందమామ, చంద్రుఁడు. 2. ఉమ్మెత్తచెట్టు. 3. అగిసెపువ్వు (వాచ.).

శివశక్తి మి. వి. 1. ఈశ్వరశక్తి, పార్వతి. 2. మ దేవత, అమ్మవారు. 3. అమ్మవారు వ[illegible]న (పూనిన) మానిసి.

గీ. మగనికంటె నెరుసు వగలాఁడి శివశక్తి, బలుగయాళి పోరుగు పాలి జాలి, మందులాఁడి చెడుగు మానిసి బూతంబు, పిసిఁడి బిచ్చగాండ్ల వెన్ను గుదియ. చెన్న. 2. 24.

శివాత్మకము సం. వి. అ. న. జాతి యుప్పు, సైంధవ లవణము.

శివాదేశకుఁడు (అ. శిష. అ) 1. శుభ వర్తమానముఁ దెచ్చినవాఁడు. 2. భావి శుభమును జెప్పువాఁడు.

శివాని సం. వి. ఈ. స్త్రీ. శివునిభార్య, పార్వతి.

శివాప్రియము సం. వి. అ. పుం. మేఁక.

శివాఫల సం. వి ఆ స్త్రీ. శమీవృక్షము, జమ్మి.

శివారాతి సం వి. ఇ. స్త్రీ. 1. పార్వతీ పరమేశ్వరులను ద్వేషించువాఁడు, పాషండుఁడు. 2. కుక్క.

శివాలయము సం. వి. అ. పుం. 1. శివుని నివాసము. 2. ఎఱ్ఱతులసి.

న. 1. శివునిగుడి. 2. శ్మశానము.

శివాలువు సం. వి ఉ. పుం. నక్క.

శివి సం. వి. ఇ. పుం. 1. ఘాతుక జంతువు, క్రూర మృగము. 2. భూర్జపత్త్రము.

శివుఁడు సం. వి. అ. పుం. ఈశ్వరుఁడు. ముక్కంటి.

శివేతరము సం. విణ. (అ. ఆ. అ.) అమంగళము, శుభములేనిది.

శివేష్ట సం. వి ఆ. స్త్రీ. దూర్వ, గఱిక.

శిశిరకరుఁడు సం. వి. అ. పుం చల్లని కిరణములుగల వాఁడు. చంద్రుఁడు. ఇట్లే శిశిర కిరణుఁడు మొ॥

శిశిరము సం. విశే. (అ. ఆ. అ.) చల్లనిది,
వ. ఆ....అనిలాలోలకల్లోల మాలాస్ఫాలన సముచ్చల జ్జల కణాసార శిశిర శిశిరం బగుచున్న గంగాపులినంబున. భార. ఆది. 4. 142.
ఉ...మే, యాడక నిద్ర వోయె శిశిరానిలముల్ పయివీచుచుండఁగన్. భార. ఆది. 5. 170.
వి. అ. పుం. న. 1. మంచు, హిమము. 2. శిశిర ఋతువు (మాఘ ఫాల్గుణ మాసములు). 3. చల్లఁదనము,

శిశిరవిధి సం. వి. ఇ. పుం. శైత్యోపచారము.
క....రసిక కిసలయ పాణుల్, బిస కిసల కుసుమ విసరము వెస మసలక తెచ్చి శిశిర విధి లాలసులై. విజయ. 3. 67,

శిశిరాత్యయము సం. వి. ఇ. పుం. శిశిర ఋతువు యొక్క తుద, వసంత ఋతు ప్రారంభము. ఇట్లే శిశిరాపగమము.

శిశిరోపచారము సం. వి. అ. పుం. శీతలక్రియలు.
తే. గీ చెలికి శిశిరోపచారముల్ సేయఁ జేయ, నంతకంతకు మదనాగ్ని యధికమైనఁ. జెలులు మదిలోన నెంతయుఁ జిన్నవోయి, రాజునకు విన్నవించిరి రమణి తెఱఁగు, విక్రమా. 7. 64

శిశుకము సం. వి. అ. పుం. 1. బిడ్డ, పిల్ల. 2. పశు పక్ష్యాదుల పిల్ల. 3. వృక్షము, చెట్టు. 4 మొసలి. 5. మొసలి వలె నుండెడి చేఁప.

శిశుక్రందీయము సం వి. అ. పుం శిశువుల వ్యాధి నిదానములను వాని చికిత్సలను దెలుపు గ్రంథము.

శిశుగంధ సం. వి. ఆ. స్త్రీ. ముద్దమల్లె. ఒక జాతి మల్లె.

శిశుచాంద్రాయణము సం. వి. అ. న. చిన్న చాంద్రాయణ వ్రతము.
(ప్రొద్దుట నాలుగు ముద్దలు, రాత్రి నాలుగు ముద్దలు మాత్రము అన్నము తినుచు చేయు వ్రత విశేషము)

శిశునాగము సం. వి. అ. పుం. పిల్ల యేనుఁగు. ఏనుఁగుగున్న.

శిశుపాలుఁడు సం. వి. అ. పుం. దమఘోషుని పుత్రుఁడైన చేదిదేశపు రాజు.
ఉ. పాలిత దుర్ణయుండు శిశుపాలుఁడు బాలుఁడు ... భార. సభా. 2. 32,

శిశుమారము సం వి. అ పుం 1. మకరము, మొసలి 2. ఆకాశము నందలి తారాచక్రభేదము (వాచ). శింశుమార చక్రము.

శిశుమారశిరస్సు సం. వి. స్. న. ఈశాన్యదిక్కు.

శిశువాహ(క)ము సం. వి. అ. పుం. అడవిమేఁక.

శిశువాహ్య(క)ము సం వి అ. పుం శిశువాహకము.

శిశువు సం. వి. ఉ పుం. 1. బిడ్డ. 2. పశు పక్ష్యాదుల పిల్ల. 3 ఎనిమిదేండ్లకుఁ దక్కువ యీడుగల పిల్లవాఁడు. 4. విద్యార్థి.

శిశ్నము సం. వి. అ న. మగ గుఱి. మేఢ్రము.

శిశ్విదానుఁడు సం విశే (అ ఆ అ.) 1. ధర్మనిష్ఠ గలవాఁడు. 2. పాపాత్ముఁడు, దుష్టుఁడు.

శిష్టత్వము సం. వి. అ. న. సదాచార సంపత్తి, మంచి నడవడి, సుజనత్వము.
శా. శిష్టత్వంబున వేదశాస్త్రపఠన శ్రీచేత నాధాతకుం, దృష్టింపంగ నశక్యుఁడైన ధరణీదేవోత్తమున్....నిరం. 1. 59.

శిష్టము సం. విశే (అ. ఆ. అ.) 1. మిగిలినది. 2. ఆజ్ఞాపింపఁబడినది. 3. శిక్షితము, మంచి మార్గమలవఱుపఁబడినది. 4. మంచిగుణము గలది. 5. గౌరవార్హము.
గీ. యాగశాలను గట్టినయట్టియెల, నవలవిప్రానిలంబుల శిఖిముఖముగ, ముసుగు వెట్టకచేముక్కు మూఁకొనక, మలము విడుచుట శిష్టధర్మంబుగాదు. విజ్ఞా. కాం. 1. 85.
6. నాగరకత గలది, సభ్యమైనది. 7. ముఖ్యమైనది.

శిష్టాచారము సం వి. అ. పుం.1. శిష్టులయాచారము, శిష్టులు వర్తించు మార్గము. 2. మంచి పద్ధతి.

శిష్టి సం. వి. ఇ. స్త్రీ. 1. పరిపాలన, 2 ఆజ్ఞ ఉత్తరువు. 3. శిక్ష, శాస్తి.

శిష్టుఁడు సం. వి. అ. పుం. 1. ప్రసిద్ధ పురుషుఁడు, ప్రఖ్యాత పురుషుఁడు. 2, పండితుఁడు, విద్వాం

ముఁడు 3. మంత్రాలోచన చెప్పువాఁడు. 4 సదాచార సంపన్నుఁడు, మంచినడవడిగల మనుష్యుఁడు.

ఆ.. నిఖిల భూప్రజా పాలనఁ జేయుచుండె శిష్టవేవ్యవగచు. భార. ఆది. 3. 15.

విణ. 1, శాంతుఁడు, 2. వేదమందు విశ్వాసము గలవాఁడు, 3. ధీరుఁడు, 4. యోగ్యుఁడు.

వసంతతిలకము. వీరావతార సుకవిస్తుత నిత్యధర్మ ప్రారంభశిష్టజన పాలన సక్త ... ...
భార ఆది. 2. 240.

శిష్టపుత్రుఁడు సం. వి. అ పుం 1. కుమారుఁడుగా నెంచఁబడిన శిష్యుఁడు, 2. శిష్యుని కుమారుఁడు.

శిష్టశిష్టి సం. వి ఇ స్త్రీ. 1. శిష్యుని తప్పుదిద్దుట, శిష్యశిక్ష. 2. శిష్యుని మంచిమార్గమునఁ బెట్టుట.

శిష్యుఁడు సం. వి. అ. పుం. అంతేవాసి, చదువు నేర్చుకొనువాఁడు, విద్యార్థి.

ఆ. వె అనఘ నిన్ను శిష్యుఁడును ధార్మికుండు సత్యవ్రతుం డువని మహాదరమున, వడిగె నీవు ధర్మహానికి నోర్చిన, గురుఁడు నిశ్చయించెఁ గొడుకు చావు. భార. ద్రోణ. 5. 35.

శిహ్ల(క)ము సం. వి. అ. పుం. చిల్లమడ్డి, గంధద్రవ్యవిశేషము.

శీ

శీ సం. వి. ఈ. స్త్రీ. (దీనికి వ్యస్తప్రయోగము లేదు. సమాసమున శ్లేషాదులయం దుపయోగింపఁబడ వచ్చును.) 1. నిద్ర. 2. శాంతి, నెమ్మది.

శీకరము సం. వి. అ. పుం. 1. తుంపర.

సీ. ....కరికరశీతలచ్ఛాయఁ దచ్చీకరాంబుకణముల .... భార. ఆది. 4. 23.

2. నీటిబిందువు.

ఉ. శీకర బృంద మెంతయు నశీత మరీచి మరీచి జాలమై, త్రీకృత ధారధళ్యమయి తేజరిలన్. కళా. 4. 200.

3. వాయువు.

న. 1. సరళ వృక్షము. 2. సరళ వృక్షము యొక్క బంక,

శీకరి సం విణ. (న్. జీ. న్.) 1. తుంపరలు గలది, 2. జలబిందువులను గురియునది.

శీఘ్రకారి సం. విణ. (న్. జీ. న్.) త్వరగాఁ జేయువాఁడు త్వరగాఁబనిచేయుఁవాడు, చురుకైనవాఁడు.

శీఘ్రకోపి సం. విణ. (న్. ఈ. న్.) త్వరగాఁ గోపము వచ్చువాఁడు, ముంగోపి.

శీఘ్రచేతనము సం. వి. అ. పుం. 1. కుక్క. 2. తెల్ల జిల్లేడు.

శీఘ్రబుద్ధి సం. విణ. (ఇ) సూక్ష్మబుద్ధిగలవాఁడు, చురుకుఁదనము గలవాఁడు.

ఆ. .... పూర్ణ ఘటికాంత నాదంబు చెవులు సోఁకినంత శీఘ్ర గతిని· సింహా. భా. 1. ఆ. 2. 60

శీఘ్రము సం. విణ. (అ. ఆ. అ.) వేగముగలది, వడిగలది.

వి. అ పుం. 1. ఆలస్యము లేమి, అవిలంబము.

ఉ. ఆ వనవీథిలోఁ గల మృగావళిఁ బట్టు సంహరించి... శీఘ్రము పాశియ మెత్తి... శ్రీకాళహస్తి. 3. 52.

శీఘ్రలంఘనము సం విణ. (అ. ఆ. అ.) వడిగాఁ బోవునది.

వి. అ. న. వడిగా దుముకుట.

శీఘ్రవేధి సం. విణ· (న్. నీ. న్.) వడిగాఁ గొట్టువాఁడు, మంచి విలుకాఁడు.

శీఘ్రి సం. విణ. (న్. జీ. న్) 1. వడి గల వాఁడు, చురుకైన వాఁడు, వేగముగా మాటలాడు వాఁడు. 2. ఉచ్చారణమునఁ దొందఱ గలవాఁడు,

శీఘ్రియము సం. వి. అ. పుం. పిల్లుల పోరాటము.

శీఘ్రియుఁడు సం. విణ (అ ఆ. అ.) వడిగలవాఁడు, వేగవంతుఁడు.

వి అ పుం. 1. విష్ణువు. 2. శివుఁడు.

శీఘ్రీయము సం. విణ. (అ ఆ అ.) వడిగలది, వేగవంతము.

శీఘ్ర్యము సం. వి. అ. న. వడి, వేగము.

శీత సం. వి. ఆ. స్త్రీ. 1. నాగటిచాలు.

2 అ న. చల్లదనము.

అ పుం. 1. ప్రబ్బ. 2. తిరిగి. (వ్యా. వి.). ఆ. పుం. చలికాలము.

శీతకము సం. విణ. (అ ఆ. అ.) శీతము,

వి, అ. పుం. 1. చల్లని వస్తువు. 2. చలికాలము,

3. తేలు.

శీతకరము సం. వి. అ. పుం. కర్పూరము, హారతి కర్పూరము.

శీతకరుఁడు సం. వి అ పుం. చంద్రుఁడు.

శీతకుంభము సం. వి. అ. పుం. కరవీర భేదము, పరిమళము గల గన్నేరు.

శీతకుఁడు సం వి అ. పుం 1. సోమరిపోతు, విలంబము చేయు మనుష్యుఁడు. 2. శాంతుండు, విచారము లేని మనుష్యుఁడు.

శీతక్షారము సం వి. అ పుం వెలిగారము.

శీతగంధము సం వి. అ పుం. తెల్లమంచిగంధము.

శీతచంపకము సం. వి. అ పుం 1. దీపము. 2 అద్దము

శీతపుష్పము సం. వి. అ పుం. శిరీషము, దిరిసెనచెట్టు (వృ. వి.).

శీతప్రభము సం. వి అ పుం. కర్పూరము.

శీతభానువు సం. వి. ఉ. పుం. 1. చంద్రుఁడు, ఉ...భానుఁడు శీతభానుఁడున్, గాఁడిన మేఘ కాళిమ వికారము దూరముసేయ నెంతయున్, నాడెముచూపె శారద దినంబులు నిర్మల మౌక్తికాకృతిన్. పాండు. 4. 43 2. కర్పూరము

శీతభీరువు సం. వి. ఉ. పుం. ఒక రకము మల్లె.

శీతమరీచి సం. వి. ఇ. పుం. 1. చంద్రుడు, 2. కర్పూరము,

శీతము సం. విశ (అ ఆ ఆ) 1. చల్లనిది, శీతలము 2. ఉత్సాహములేనిది, సోమరితనము గలది.
వి. అ పుం. 1 వేపచెట్టు, 2. ఒకజాతి ఱెల్లు, 3. చలికాలము, 4. కర్పూరము.
న. 1. చల్లదనము, చలి.
సీ... శీతాతపంబులు వాతగతము భార. ఆది. 5. 60
2. నీరు, 3. దాల్చిన చెక్క, లవంగ పట్ట

శీతమూల(క)ము సం వి. అ న వట్టివేరు, ఉశీరము.

శీతరమ్యము సం వి అ. పుం దీపము.

శీతరు(క్కు)చుఁడు సం వి చ్. పుం చంద్రుఁడు

శీతల సం వి ఆ స్త్రీ 1. రోగవిశేషము, స్ఫోటకము 2. స్ఫోటకమున కధిష్ఠాన దేవతయైన యమ్మవారు.

శీతలకము సం. వి. అ. న. తెల్లకలువ.

శీతలచ్ఛదము సం. వి. అ. పుం. చంపకము, సంపంగి చెట్టు (వృ. వి.).

శీతలజలము సం. వి. అ. న. 1. ఉత్పలము, కలువ, 2. చల్లని నీరు.

శీతలము సం. వి. అ. న. శైత్యోపచారము.
ప్రతిక్షేత్రాలు...నిత్య నైవేద్య దీపారాధనలు, పానకం మొదలైన శీతలాలు, తిరునాళ్ళ మహోత్సవాలు చేయిస్తిమి. ద. శా. 4. 709.
విశ. (అ. ఆ. అ.) 1. చల్లనిది.
సీ...కరికర శీతలచ్ఛాయఁ దచ్ఛీకరాంబుకణములఁ చల్లని గాడ్పున వడి....భార. ఆది. 4. 28.
2. సహింపఁదగినది.
వి అ పుం 1. కర్పూరభేదము. 2. కర్పూరతైలము. 3. చంపకము, సంపంగి చెట్టు. 4. (సూర్యుఁడు మేష రాశియందుండు నపు డాచరింపఁబడెడి) వ్రత విశేషము.
న. 1. చల్లదనము 2 చలికాలము, 3 ఒక విధమగు సుగంధ ద్రవ్యము 4. మంచి గంధము. 5. ముత్తెము, 6. పుష్పకాసీసము. 7. పద్మము, తామర. 8. వీరణము, అవురుగడ్డి (వృ. వి.).

శీతలషష్ఠి సం. వి. ఇ. స్త్రీ మాఘ శుక్ల షష్టితిథి.

శీతలి సం వి. ఇ. స్త్రీ శీతల.

శీతలిక సం వి. ఆ స్త్రీ సోమిదము, శణపర్ణి, శైత్యమున కుపచరించు నొక లత.
చ...శీ, తలికలు చిక్క మూలములఁ దామర తూఁడులఁ దెండు మీరు.... చెలువకు శీతలక్రియలు సేయుఁడ మింకెడ సేయ నేఁటికిన్. కు సం 5. 316.

శీతలుఁడు సం వి. అ. పుం చంద్రుఁడు.

శీతవల్కము సం. వి అ. పుం. ఉదుంబరము, మేడి చెట్టు ఇట్లే శీతవీర్యకము.

శీతశివము సం. వి. అ. పుం. 1. జమ్మి చెట్టు.
న. 1. సైంధవ లవణము. 2. వెలిగారము.

శీతశూకము సం వి. అ. పుం యవ, సస్యవిశేషము.

శీతసహము సం వి అ. పుం పీలు వృక్షము, గోలుగు చెట్టు.

శీతాంశువు సం. వి. ఉ. పుం. 1. చంద్రుఁడు,

శా ... శీ,తాంశు సూర్యగ్రస్తులు సంశ్రితావళి నీయాకాఁ రేఖల్. నిరం. 4. 118. 2. కర్పూరము

శీతాదము సం. వి. అ పుం. పంటి కుదుళ్ళ జబ్బు.

శీతాద్రి సం వి. ఇ. పుం. హిమాలయపర్వతము, చలిమల.

శీతాలువు సం విశే. (ఉ) శీతబాధ పడుచున్న వాఁడు.

శీతాశ్మము సం వి న్. పుం. చంద్రకాంతపుఱాయి.

శీ(సీ)త్కారము సం. వి. అ. పుం. 1. ఆకస్మికమగు సంతోషమును (లేక) దుఃఖమును తెలుపు ధ్వని 2 రతికాలమున స్త్రీలుచేయు స్త్రీధ్వని విశేషము.

శీధుగంధము సం వి అ పుం. వకుళము, పొగడచెట్టు.

శీధుపుఁడు సం. వి. అ పుం. మద్యము (కల్లు) త్రాగు మనుష్యుఁడు.

శీధువు సం. వి. ఉ. పుం. న. 1. మద్యము.

క... యా, దవులు మనోజ్ఞము లగు శీ, ధువులును మాంసములు వేడ్కతో నింటింటన్ (సమకట్టికొమచు) భార. మౌ. 28. (చెఱకు రసముతోఁ జేసిన) కల్లు. 2. ద్రాక్షసారాయి.

శీనము సం. విశే. (అ. ఆ. అ.) ఘనీభవించినది, పేరుకొన్నది వి. అ పుం. కొండచిలువ.

శీనుఁడు సం. వి. అ. పుం మూర్ఖుఁడు

శీభ్యము సం. వి. అ పుం వృషభము, ఎద్దు.

శీరము సం వి. అ. పుం, అజగరము, కొండ చిలువ.

శీర్ణపర్ణము సం. వి. అ. న. వడిలిన యాకు ఇట్లే శీర్ణపత్రము పుం. వేఁపచెట్టు.

శీర్ణపాదుఁడు సం. వి. అ పుం. 1. యముఁడు 2. శనైశ్చరుఁడు (ఒక గ్రహము).

శీర్ణము సం విశే. (అ. ఆ. అ) 1. వాడినది. 2. ఎండినది, శుష్కించినది 3. బ్రద్దలుచేయఁ బడినది, చీల్పఁబడినది. 4 సన్నగిల్లినది. 5. చిన్నది, అల్పమైనది. వి అ. న. పరిమళ ద్రవ్య విశేషము.

శీర్ణవృంతము సం. వి. అ. న. ఖర్బూజాపండు. (ఒక జాతి ఫలవృక్షమని వాచ.)

శీర్షకము సం. వి. అ పుం, రాహు గ్రహము, రాహువు

న 1. తల. 2. కపాలము, పుఱ్ఱె. 3. ఇనుపకుళ్ళాయి, శిరస్త్రాణము. 4. తలపాగ. 5. న్యాయసభవారి తీర్పు. న్యాయసభవా రేర్పఱచిన శిక్ష.

శీర్షచ్ఛేద్యుఁడు సం విశే. (అ ఆ. అ) తల నఱుకఁదగిన వాఁడు, శిరచ్ఛేదమున కర్హుఁడు.

శీర్షణ్యము సం వి అ, పుం నిర్మలమును, వంకరగానిదియు నగు కేశము,

న 1. శిరస్త్రాణము, ఇనుపకుళ్ళాయి. 2 తలపాగ, ఉష్ణీషము.

శీర్షము సం వి అ న 1. తల శిరస్సు 2. కృష్ణాగరువు

శీర్షకోశము సం. వి అ పుం. తలనొప్పి.

శీర్షోదయము సం వి అ. పుం 1 (జ్యోతి) మిథున, సింహ, కన్యా. తులా, వృశ్చిక, కుంభ, మీనములకుఁ బేరు 2. తల్లిగర్భమునుండి శిశువుతల బైటికివచ్చుట.

శీలఖండనము సం వి అ. న సత్ప్రవర్తనము నతిక్రమించుట.

శీలనము సం వి అ న 1. అభ్యాసము, అలవఱచుకొనుట, మరలమరలఁ జేయుట, 2. ప్రవర్తనము, నడవడి 3. గౌరవించుట 4. ధరించుట. 5. అతిశయించుట, మీఱుట.

శీలము సం వి అ పుం 1. కొండచిలువ, అజగరము న. 1. స్వభావము.

కం ఒలసిమనోవాక్కాయం,బుల ద్రోహాభావమఖిల
భూతముల యెడం, గలిమివిను శీల మదిమే, లొల
యించును దావ నుల్ల మూన్పుము పుత్రా భార.
శాం. 3. 147.

మ. అభిజాతుండవు ధర్మశీలుఁడవు... భార. ఆది. 8. 52.

సీ. శ్రుతము నాచారంబు నతిశయవంతంబు లెడ
నహంకార మొక్కంతయేని, లేదు శీలము కడు లెస్స
వేషము నిర్వికారంబు. భార. శాం. 5. 32

2. ప్రవర్తనము, నడవడి 3 సత్ప్రవర్తనము, మంచి నడవడి 4. మంచిగుణము. 5. రాగద్వేషములను విడుచుట. 6. సౌందర్యము, చక్కఁదనము. 7. అభ్యాసము, అలవాటు.

శీలవంచన సం. వి. ఆ. స్త్రీ. సత్ప్రవర్తనము తప్పుట.

శీలవృత్తము సం విశే. (అ. ఆ. అ.) మంచినడవడి.

గలది. సత్ప్రవర్తనము గలది.

వి. అ. న మంచి నడవడి.

శీలవృత్తి సం. వి ఇ. స్త్రీ సుగుణము, సత్ప్రవర్తనము.

శీలించు సం స. క్రి. 1. అభ్యసించు, పరిశీలించు.

మ ... అర్థౌఘౌచిత్యముల్ గలయందైన
నెఱుంగ రెంతయును మౌష్కర్యంబు శీలించుటన్.
హరి పూ. 9 54.

కం. శీలి ప వలయు మది శబ్దాలంకారంబులైన
యమకాది విచిత్రా లిఖిత బంధ భేదములోలిన
యొక కొన్ని వాని నొనరింతుఁ దగన్.
కావ్యా. 6-2.

2. సంస్మరించు, తలంచు.

కం. ఆ లోనఁ జండితో నుద్దాలకుఁ డిట్లనియె సమ్మ
దంబున విపరీత్యాలాప సరణి మనమున శీలింపక
తుష్టిగా భుజించిన కతనన్. జై. భా 4. 99.

శీలితము సం. విశే. (అ. ఆ. అ.) అభ్యసింపఁ బడినది, అలవఱచుకొనఁ బడినది. 2. ధరింపఁ బడినది, 3 దర్శింపఁ బడినది, చూడఁ బడినది. 4. నేర్పుగలది. 5. సంపన్నమైనది, కలిగియున్నది. 6. ఆచరింపఁ బడినది.

వి అ న 1. అభ్యాసము, అలవాటు. 2. నడవడి, ప్రవర్తనము

శీవము సం. వి న్ పుం కొండచిలువ

శు

శుంగ సం వి ఆ స్త్రీ 1 లేఁతమొలకపైపొర; వరి మొదలగువాని ముల్లు.

శుంగము సం. వి అ పుం 1 మఱ్ఱి చెట్టు.
2. మారేడు చెట్టు 3. వరి మొదలగువాని ముల్లు

శుంగి సం. వి. న్ పుం 1. మఱ్ఱిచెట్టు 2 జువ్విచెట్టు.

శుంఠ (శుంఠుఁడు) సం. విశే. అ. ఆ. అ) మూఢుఁడు

శుంఠకాయ మి వి. (శుంఠ + కాయ) శుంఠ, మూఢుఁడు. ద్వి పరమ. 5. 261 పా.

శుంఠి సం వి. ఇ. ఈ. స్త్రీ. సొంటి, మహౌషధము

శుండ సం. వి. ఆ. స్త్రీ. 1. ఏనుఁగు తొండము.

సీ. వేదండభయద శుండాదండ నిర్యాంతవమథు
వుల్ పైజల్లు వారి గాఁగ. మను. 1.142.

2. మద్యము, కల్లు. 3. కల్లంగడి. 4. తామరతీఁగ. 5. వేశ్య. 6. కుట్టని, తార్పుకత్తె. 7. నీటియేనుఁగు.

శుండకము సం వి. అ పుం. యుద్ధమున సైనికుల కుద్రేకమునుగల్గించుటకు వాయించువాద్యవిశేషము.

శుండకుఁడు సం. వి. అ పుం సారాయికాచువాఁడు; సారాయి అమ్మువాఁడు.

శుండము సం. వి. అ. పుం. 1. మదపుటేనుఁగు గండస్థలమునుండి కాఱెడి మదజలము. 2. ఏనుఁగు తొండము

శుండాపానము సం. వి. అ. న. 1. మద్యపానము. 2. మద్యపానశాల. కల్లంగడి.

శుండారము సం వి. అ. పుం. ఏనుఁగుతొండము

శుండాయుఁడు సం. వి. అ. పుం—శుండకుఁడు.

శుండాలము సం. వి. అ. పుం. ఏనుఁగు.

వ ......శుండాల సుభట ఘోటకంబుల యంగం
బులఁ గ్రమ్ము దెంచు రుధిరం బది యడంచిన...
భార. ద్రోణ. 5.57.

శుండి సం. వి. న్. పుం. 1. శుండారుఁడు 2. ఏనుఁగు.

శుండిక సం. వి. ఆ. స్త్రీ. 1. అంగుడి, కొండ నాలుక 2. గవుదలవాపు, దవుడ క్రిందిభాగ ముబ్బుట.

శుండిమూషిక సం వి. ఆ. స్త్రీ. చుంచెలుక, గంధమూషి.

శుంభుఁడు సం. వి. అ పుం. దుర్గచేఁ జంపఁబడిన యొక రాక్షసుఁడు.

శుకతరువు సం. వి. ఉ. పుం. శిరీషము, దిరిసెనచెట్టు. ఇట్లే శుకద్రుమము మొ.

శుకనాస సం. వి అ. పుం శుకనాసము, చిలుక ముక్కు. అగిసె (వృ. వి.). ఆం. భా. 266.

శుకపుచ్ఛము సం వి అ పుం. 1. గంధకము. 2. చిలుకతోక.

శుకపుష్పము సం వి. అ. పుం. శిరీషము. దిరిసెన చెట్టు (వృ. వి.).

శుకప్రియ సం. వి. ఆ. స్త్రీ నేరేడు, జంబూవృక్షము, ఒకజాతి చెట్టు (వృ. వి).

శుకప్రియము సం. వి. అ. పుం. 1. దిరిసెన చెట్టు.

2.నేరేడు చెట్టు (వృ. వి.).

శుకము సం. వి. అ. పుం. 1. చిలుక.

చం. ...నళినకోశలనికాయ శుకవ్రజశారికాసము, తర్కకథనలీ లసద్ధ్వనివిధానములుత్తర జిత్రవర్తనన్. చంద్రి. 4.6.

2. శిరీషము, దిరిసెనచెట్టు (వృ. వి.). 3. గ్రంధిపర్ణము, గ్రంధివనము (వృ. వి.). న 1 వస్త్రము, 2. వస్త్రాంచలము, కొంగు. 3. శిరస్త్రాణము, ఇనుపకుళ్ళాయి 4. ఉష్ణీషము, తలపాగ.

శుకవల్లభము సం వి. అ. పుం దానిమ్మ చెట్టు (వృ వి.).

శుకవాహుఁడు సం. వి. అ. పుం మన్మథుఁడు.

శుకాదనము సం. వి. అ. పుం. దానిమ్మ (వృ. వి).

శుకి సం. వి. ఈ స్త్రీ ఆడుచిలుక.

శుకుఁడు సం. వి. అ. పుం. వ్యాసపుత్రుఁడు, శుక మహర్షి.

శుక్ సం. వి. చ్. స్త్రీ. శోకము, వగపు.

శుక్తము సం. విశే. (అ. ఆ. అ.) 1. పవిత్రమైనది. 2. పుల్లనిది. 3. కఠినమైనది. 4. కలసి కొన్నది. 5. నిర్జనము, జనశూన్యమైనది

వి. అ. న. 1. మాంసము. 2. పుల్లనిగంజి, కాంజికము, 3. పుల్లనిద్రవ్యము.

శుక్తకము సం వి. అ. న పులిత్రేపు.

శుక్తి సం వి. ఇ స్త్రీ 1. ముత్తెపుఁజిప్ప 2. శంఖము, 3. నత్తగుల్ల. 4. పుఱ్ఱె పెంకు. 5. గుఱ్ఱపుసుడి. 6 గంధద్రవ్య విశేషము. 7 రెండక్షరములయెత్తు. 8. మూలవ్యాధి 9 ఒక విధమగు నేత్రరోగము

శుక్తిక సం. వి అ. స్త్రీ. 1. ముత్తెపుఁజిప్ప. 2. పులిచింత (వృ. వి.).

శుక్తికాస్పర్శము సం. వి. అ. పుం మౌక్తిక మణి దోషము, ముత్యమునందలి దోషము.

ఆ. మౌక్తికంబునడుమ మత్స్యాక్షయనునది, గాన వచ్చు మీనుకన్నుబోలెఁ, జిప్పరజము కడలఁ జిక్కిన శుక్తికాస్పర్శమండ్రు రత్నశాస్త్రవిదులు. రత్నపరీక్ష. 50.

శుక్తిజము సం. వి. అ. న. ముత్తెము ఇట్లే శుక్తిబీజము మొ.

శుక్తిపేశి సం. వి. ఈ. స్త్రీ. ముత్తెపుఁజిప్ప.

శుక్తిమంతము సం. వి. త్. పుం. కులపర్వతము. ఏడింటిలోనొకటి.

శుక్తిమతి సం. వి. ఈ. స్త్రీ ఒకానొకనది.

శుక్తిస్పర్శము సం. వి. అ. పుం. ముత్తెము మీఁది నల్లనిమచ్చ.

శుక్రకరము సం. విశే. (అ. ఈ. అ.) వీర్యవృద్ధి గలిగించునది.

వి. అ. పుం. మజ్జ. ఎముకలనడుమ నుండెడిక్రొవ్వు.

శుక్రభు(కృ)జము సం. వి. జ్, స్త్రీ. ఆఁడునెమిలి, మయూరి

శుక్రభువు సం. వి. ఊ. పుం. మజ్జ, ఎముకల నడుమ నుండెడి క్రొవ్వు.

శుక్రము సం. వి. అ. పుం. 1. జ్యేష్ఠమాసము. 2.అగ్ని. 3. చిత్రమూలము (వృ. వి.) 4. విష్కంభాదియోగములో నొకటి. 5. నేత్రరోగవిశేషము న. 1. పురుషుని వీర్యము. 2. సారము, నిగ్గు.

శుక్రలము సం. విశే (అ. ఆ. అ.) 1. శుక్రసంబంధి. 2. శుక్రుఁ డధిదేవతగాఁగలది 3. వీర్యవృద్ధికరమైనది.

శుక్రలుఁడు సం విశే (అ. ఆ. అ.) వీర్యవృద్ధి గలవాఁడు

శుక్రవా(స)రము సం వి. అ. పుం. భృగు వారము, ఏడువారములలో నొకటి.

శుక్రశిష్యుఁడు సం. వి అ. పుం. రాక్షసుఁడు.

శుక్రిము సం. విశే. (అ. ఆ. అ.)= శుక్రలము.

శుక్రుఁడు సం వి అ పుం 1 ఒక గ్రహము. 2. రాక్షసులగురువు.

శుక్ల సం వి ఆ స్త్రీ 1. సరస్వతి. 2. కలకండ. 3. తెల్లని శరీరకాంతి గల స్త్రీ 4. కాకోలి కారుకొల్లి (వృ. వి.).

శుక్లకంఠకము సం వి. అ. పుం నీరుకోడి.

శుక్లకర్ముఁడు సం. విశే. (న్.) పరిశుద్ధమైన నడవడి గలవాఁడు, సత్ప్రవర్తన గలవాఁడు.

శుక్లకుష్ఠము సం. వి. అ. న తెల్లకుష్ఠము.

శ్విత్రము.

శుక్లధాతువు సం. వి. ఉ. పుం. సుద్ద.

శుక్లపక్షము సం. వి అ. పుం. 1. నెలలో వెన్నెల క్రమముగా హెచ్చుగుపక్షము. 2. కొంగ.

శుక్లమండలము సం. వి. అ. న. కంటితెల్లగ్రుడ్డు.

శుక్ల(క)ము సం. విశే. (అ. ఆ. అ.) తెల్లనిది.
వి. అ. పుం. 1. తెలుపు, ధవళవర్ణము. 2, శుక్లపక్షము.

శుక్లము సం. విశే. (అ. ఆ. అ.) 1. తెల్లనిది. ధవళము.
క. జీవుఁడు శుక్లచ్ఛాయా, భావితుఁడైనపుడువిష్ణు భావించుటకుండా వెరవరియగు... భార. శాంతి 5. 421.
వి, అ. పుం. 1. తెలుపు. 2. శుక్లపక్షము. 3. విష్కంభాదియోగములలో నొకటి. 4. ప్రభవాది సంవత్సరములలో నొకటి.

శుక్ల న. 1, వెండి. 2. కంటి తెల్లగ్రుడ్డునందలి జబ్బు. 3. వెన్న, నవనీతము. 4 పులిగంజి. 5. పురుషుని వీర్యము.
గీ. తనకు శుక్లపాతంబైన దానిదెచ్చి. భార. ఆది. 5. 195.

శుక్లవాయసము సం. వి. అ. పుం. 1. కొంగ. 2. తెల్లకాకి.

శుక్లవృత్తి సం. వి ఇ. స్త్రీ. 1. పవిత్రమైనజీవనపద్ధతి. 2. బ్రాహ్మణుల వలన బ్రాహ్మణుఁడు సంపాదించు జీవనాధార ద్రవ్యము.

శుక్లాపాంగము సం. వి. అ. పుం. నెమిలి, మయూరము.

శుక్లామ్లము సం. వి. అ న. అమ్లశాకము, చింతపండు.

శుక్లార్మము సం వి న్. న. నేత్రరోగ విశేషము.

శుక్లిమము సం. వి. న్ తెలుపు, ధవళవర్ణము.

శుక్లోపల సం వి. ఆ స్త్రీ. కలకండ, పటికబెల్లము

శుష్మి సం. వి. ఇ. పుం. 1. వాయువు, గాలి 2. ప్రకాశము, కాంతి. (ఆ ని)
3. అగ్ని (ఆ. ని)

శుచ సం. వి. అ. స్త్రీ. చింత, వగపు, శోకము.

శుచి సం విశే (ఇ) 1. పరిశుద్ధమైనది,
వ....ఎదుర నొక్క జలాశయంబుగని శుచిప్రదేశంబునఁ దన చేతి కుండలంబులు పెట్టి ...
భార, ఆది. 1.101.
గీ, కలశమాపూర్ణముగ లోన మలమునింద, బయలు గడిగిన శుచిగానిభంగి...శివ ధర్మ. 5. 29.
2. తెల్లనిది,
వ...కంసుని వలని వెఱపున శుచిస్మితరై యిట్లనియె, భాగ. 10. 125.
ఉ...దాని మనోహరాకృతియు దాని శుచిస్మితవక్త్రకాంతియున్ భార. ఆది. 5 170
3. ప్రకాశమానము, ప్రకాశించునది 4 పుణ్యమైనది, పవిత్రమైనది, కళంకములేనిది, మలినముకానిది. 5. పవిత్రముగాఁ జేయఁబడినది, శుద్ధిచేయఁబడినది. 6. నీతిగలవాఁడు, సత్యవంతుఁడు. 7 నమ్మదగినవాఁడు, విశ్వసనీయుఁడు,
వి. ఇ. పుం 1, తెలుపు. 2. పవిత్రత, శుద్ధి. 3. నిష్కపటత, కాపట్యములేమి, మంచితనము. 4. బ్రహ్మచర్యము. 5. బ్రాహ్మణుఁడు. 6. జ్యేష్ఠమాసము. 7. ఆషాఢమాసము. 8. గ్రీష్మఋతువు. 9. నమ్మఁదగిన మిత్రుఁడు 10. సూర్యుఁడు. 11. చంద్రుఁడు. 12. అగ్ని. 13 శృంగారరసము. 14 శుక్రగ్రహము 15. చిత్రమూలము (వృ. వి.). 16. నిర్దోషియని విడిచిపెట్టుట 17 శిశువుయొక్క యన్నప్రాశనకాలమునఁ జేసెడి హోమము. 18 శివుఁడు 19 జిల్లేడుచెట్టు వృ. వి). 20. ఉపధాశుద్ధుఁడైన మంత్రి (శ,ం)21. సత్యము, సౌశీల్యము.

శుచిద్రుమము సం. వి. అ. పుం రావి చెట్టు.

శుచిప్రణి సం. విశే. ఈ. పెదవులతో నీరుపీల్చువాఁడు.

శుచిమణి సం. వి. ఇ. పుం. స్ఫటికము.

శుచిరోచి(స్సు)షుఁడు సం వి న్. పుం చంద్రుఁడు.

శుచిశ్రవుఁడు సం. వి స్. పుం. విష్ణువు,
గీ... శుచులు నా చెవుల కింపు లగుట మునులు శుచిశ్రవుఁ డంద్రు నన్ను. భార. శాంతి 6. 436,

శుటీరుఁడు సం. వి ఆ. పుం శూరుఁడు,

శుటీర్యము సం. వి. న. పరాక్రమము, శౌర్యము.

శుత్యము సం. వి. అ. న. సొంటి. మహౌషధము,

శుద్ధకోటి సం వి ఇ స్త్రీ. (గణిత.) సమ భుజములు గల త్రిభుజము నందలి యొక భుజము.

శుద్ధచైతన్యము సం వి అ. న. మాయాసంబంధము లేని చైతన్యము

శుద్ధజంఘము సం వి. అ పుం గార్దభము, గాడిద

శుద్ధము సం విణ (అ ఆ అ.) 1. శుభ్రమైనది, స్వచ్ఛమైనది. 2 పవిత్రమైనది 3, తెల్లనిది, ప్రకాశమానమైనది 4. మచ్చలేనిది, కళంకములేనిది 5. నిష్కపటమైనది, అమాయకమైనది. 6. సత్యమైనది, నిజమైనది. 7. యోగ్యమైనది 8. సరియైనది, తప్పులేనిది 9. విడుదల చేయఁబడినది. 10. కేవలమైనది, తన్మాత్రము

గీ. శుద్ధసాత్త్విక గుణసాంద్ర శుక మునీంద్ర,
శ్రీరాధామా. 1. 54.

11. మిశ్రము కానిది, సాంకర్యము లేనిది, కలగలపు లేనిది

చం... ... భూసురులకు నిచ్చె దక్షిణలు శుద్ధసువర్ణ గవాశ్వ హస్తులన్. భార. ఆది. 4 109.

12. సాటిలేనిది. 13. నియోగింపఁబడినది, ఆజ్ఞాపింపఁబడినది. 14. వాఁడిగాఁ జేయఁబడినది, పదును పెట్టఁబడినది 15. అమనాసికము కానిది,

వి అ న. 1. పవిత్రవస్తువు, పరిశుద్ధ పదార్థము 2. పరిశుద్ధాత్మము. 3. సైంధవలవణము (వాచ.), జాతి యుప్పు 4 మిరియము.

శుద్ధవంశ్యుఁడు సం విణ. (అ ఆ, అ.) పవిత్ర వంశమునఁ బుట్టిన వాఁడు.

శుద్ధవసంత(ము) సం వి. అ పుం ముప్పది రెండు నపుంసక రాగములలో నొకటి,

గీ. చెంచుమలహరి దేశాక్షి శ్రీవరాళి (వ)సంత సామంత శుద్ధవసంత గుజ్జరియును పొసఁగు ముప్పదిరెండు నపుంసకములు హంస. 1.124.

సీ. రామక్రియయు మేళరామక్రియ వసంత సామంత శుద్ధవసంత మధ్యమాదులు. ప్రబంధ. 98.

శుద్ధాంత సం వి ఆ స్త్రీ, రాజ్ఞి, రాణి

శుద్ధాంతచారి సం వి న్ పుం. అంతఃపుర పరిచారకుఁడు, కంచుకి.

శుద్ధాంతపాలకుఁడు సం. వి. అ. పుం. అంతఃపురపుఁ గావలివాఁడు, ఇట్లే శుద్ధాంతరక్షకుఁడు మొ

శుద్ధాంతము సం. వి అ పుం. 1. అంతఃపురము, అంతిపురము.

మ... వేసారిదిం జూతురు వీర రుద్ర గజరాట్ఛుద్ధాంతముగ్ధాంగనల్. మను. 1 30,

2 రాజుభార్య, రాణి

గీ. ఆరుగుఁ గేళీకులాయ శుద్ధాంతములకు.
శృం. నై. 2. 5

ఉ. సంతస మంది యే నపుడు శాప జలంబులు పాఱఁ జల్లి వే, దాంత వచో మహోపనిషదర్థమయిన్ శుభ రూప వృద్ధసీ, మంతిని గాశికానగర మధ్యనివాసిని విశ్వనాథ శుద్ధాంతము డాయఁ బోయితిఁ బ్రియంబున భక్తియునుం దలిర్పఁగన్. భీమ. 2 111.

శుద్ధాత్ముఁడు సం. విణ. (న్) పరిశుద్ధమైన మనస్సు గలవాఁడు, మంచిమనస్సు గలవాఁడు

వి. న్. పుం. 1. పరమాత్మ, పరబ్రహ్మము. 2. శివుఁడు.

శుద్ధాపహ్నుతి సం. వి ఇ స్త్రీ అర్థాలంకార విశేషము, ఒకవిధమైన యర్థాలంకారము.

శుద్ధి సం. వి ఇ. స్త్రీ. 1. పరిశుభ్రత, స్వచ్ఛత.

మ...సొమిల్లిని దండిఁ బ్రస్తుతులఁ జేర్కొందున్ వచశ్శుద్ధికిన్. మను. 1. 7.

2. ప్రకాశము, కాంతి 3. పవిత్రత. పూతమగుట.

కం. తన మనములోన నంతట, ననుమానము తీఱి శుద్ధి యగు నందాకన్ మనుశౌచము చేయుట తగు ...... విజ్ఞా కాం. 1. 40,

4 దోషము పోఁగొట్టుకొనుట.

గీ. అజ్ఞులకుఁ బాపశుద్ధ్యర్థమైనయట్టి, తీర్థము....
శివధర్మ. 2. 122.

5. ప్రాయశ్చిత్త సంస్కారము, సంప్రోక్షణము మొ॥గు సంస్కారము. 6. చెల్లించుట, సొమ్మిచ్చివేయుట 7. ప్రతిక్రియ. 8. నిర్దోషియనివిడుదల చేయుట. 9. సరియగుట, హెచ్చుతగ్గులులేమి. 10. దిద్దుట, సవరించుట 11. తీసివేయుట, 12 దుర్గ.

శుద్ధికరము సం. విణ. (అ ఈ. అ.) శుద్ధిని జేయునది.

శుద్ధోదనసుతుఁడు సం. వి అ. పుం. బుద్ధదేవుఁడు.

శుద్ధోదనుఁడు సం. వి. అ. పుం. బుద్ధదేవుని తండ్రి

(రూ) శుద్ధోదనుఁడు.

శునకము సం. వి. అ. పుం. 1. కుక్క. 2. చిన్న కుక్క, కుక్కపిల్ల.

శునకుఁడు సం. వి. అ. పుం. భృగువంశస్థుఁడగు నొకఋషి.

శునశ్శేపు(ఫు)డు సం. వి. అ. పుం. అజీగర్తుని కుమారుఁడగు నొకముని.

శు(సు)నాశీ(సీ)రము సం. వి. అ. పుం. గుడ్లగూబ.

శు (సు) నాశీ (సీ) రుఁడు సం. వి. అ. పుం. 1. ఇంద్రుఁడు.

ఉ... సునా, శీరమణి ప్రభాపటల చిత్రితకూటము చిత్రకూటమున్. సింహా. భా. 1. ఆ. 2.72.

సీ. ఆసునాశీరు. నహంకారగరిమకు నిషధాచలము మీఁదినెలవుసాక్షి. హర. 7.

శుని సం. వి. ఈ. స్త్రీ. ఆఁడుకుక్క.

శునీరము సం. వి. అ. పుం. ఆఁడుకుక్కల గుంపు.

శున్యము సం. విశే. (అ. ఆ. అ.) శూన్యము, ఏమియు లేనిది.

వి. అ. న. 1. ఆఁడుకుక్కలగుంపు, శునీసమూహము. 2. సున్న, బిందువు.

శుభ సం. వి. ఆ. స్త్రీ. 1. ప్రకాశము, కాంతి 2. సౌందర్యము, అందము. 3. ఇచ్ఛ, కోరిక. 4. గోరోచనము. 5. జమ్మిచెట్టు. 6. దేవసభ, సుధర్మ 7. తెల్లగరిక (వృ. వి). 8. వెదురుబియ్యము. 9. ప్రియంగులత.

శుభంభావుకము సం విశే. (అ. ఆ. అ.) అలంకరింపఁబడినది, ప్రకాశమానము.

శుభంయువు (ఁడు) సం. విశే. ఉ అదృష్టవంతుఁడు శుభాన్వితుఁడు.

శుభకృత్తు సం. వి. త్. పుం. సంవత్సరములలో నొకటి.

శుభగంధకము సం. వి. అ. న. గోపరసము, బాలెంత బోళము.

విశే. (అ. ఆ. అ.) మంచివాసనగలది.

శుభ (భ్ర) దంతి సం వి. ఈ. స్త్రీ. 1. మంచిదంతములు గల స్త్రీ. 2. వాయవ్య మూలనుండు దిగ్గజము భార్య.

శుభదము సం. వి. అ. పుం. అశ్వత్థవృక్షము, రావిచెట్టు.

విశే. (అ. ఆ అ) శుభమునిచ్చునది. మేలుకలిగించునది.

చ...... అయ్యదియే శుభదంబు కుంభజా!
శివధర్మ. 2.128.

శుభము సం. విశే. (అ. ఆ. అ.) 1. ప్రకాశించునది. 2. చక్కనిది. సుందరమైనది. 3. శుభప్రదమైనది, శుభము గలిగించునది.

శా...రా, జీవాతుండు కృతార్థుఁజేయు శుభదృష్టిం
గృష్ణరాయాధిపున్. మను. 1. 1.

మంచిది, యోగ్యమైనది.

కం...... శుభదక్షిణ నామంత్ర తంత్ర దాక్షిణ్య
మునన్. భార. ఆది. 2.188.

వి. అ. న. 1. క్షేమము, మంగళము.

శా...... వినిపింప నీకు శుభమౌ గాకంచుఁ దన్వేఁడినన్. దశా. 7. 100.

ఉ... తెల్పఁగదవే తెలు వెద్ది శుభంబు నీకగున్.
మను. 2.39.

2. అలంకారము, నగ. 3. నీరు. 4. పరిమళముగల యొకజాతికఱ్ఱ. పుం. విష్కంభాది యోగములలో నొకటి.

శుభవార్త సం. వి. ఆ. స్త్రీ. మంచి వర్తమానము.

శుభశంసి సం. విశే. (న్. నీ. న్.) రాఁబోవు శుభము జెప్పెడివాఁడు.

శుభస్థలి సం. వి. ఈ. స్త్రీ. 1. యజ్ఞశాల. 2. మంగళప్రదమైన తావు.

శుభాంగి సం. వి. ఈ. స్త్రీ. 1. అందగత్తె, చక్కనిస్త్రీ. 2. మన్మథుని భార్య, రతి. 3. కుబేరుని భార్య.

శుభాంగుఁడు సం. విశే. (అ. ఈ. అ.) అందగాఁడు. సుందరుఁడు.

ఉ. ఓర్పొక యింత లేని వికచోత్పల లోచన చిత్తవీథిఁ జల్లార్పఁగ నీలనీరదశుభాంగుఁడు వేచనుదెంచె నంచు. పారి. 1. 112.

శుభాచారుఁడు సం. విశే. (అ. ఆ. అ.) మంచినడవడి గలవాఁడు, సత్ప్రవర్తన గలవాఁడు.

శుభావహము సం. విణ. (అ. ఆ. అ) శుభము గలిగించునది, మంచి గలిగించునది.

కం. ... భావ వికార విదూర శుభావహ నామప్రభా హాహా నాథా. భార. ఉద్యో 2.1.

శుభోదర్కము సం. విణ. (అ ఆ. అ.) సుఖప్రదమైన యంతము గలది, శుభమైన యుత్తర కాలము గలది

శుభ్రకరము సం. వి. అ. పుం. కర్పూరము.

శుభ్రకరుఁడు సం వి. అ. పుం చంద్రుఁడు

శుభ్రము సం. విణ. (అ. ఆ. అ.) 1. ప్రకాశించునది. 2. తెల్లనిది.

వి. అ. పుం. 1. శ్వేతవర్ణము, తెలుపు. 2. మంచి గంధము.

న. 1. వెండి. 2. అభ్రకము. 3. సైంధవ లవణము 4. కాసీసము, అన్నభేది.

శుభ్రాంశువు సం. వి. ఉ. పుం. 1. చంద్రుఁడు, కర్పూరము.

శుభ్రి. సం. వి. ఇ. పుం. బ్రహ్మదేవుఁడు.

శురాంగన సం. వి. అ. పుం. దేవవేశ్యలలో నొకతె. (వా)

శుల్కఖండనము సం. వి. అ. న. ప్రభువున కియవలసిన పన్ను నపహరించుట.

శుల్కగ్రాహకుఁడు సం. విణ. (అ. ఆ. అ.) పన్ను వసూలు చేయువాఁడు.

శుల్కగ్రాహి సం వి. న్. పుం. శుల్కగ్రాహకుఁడు.

శుల్కదుఁడు సం. వి. అ. పుం. 1. శుల్కమిచ్చెడి వాఁడు, పన్ను చెల్లించు నతఁడు, అరిగాఁపు. 2. ప్రధానము చేయఁబడిన పెండ్లికొడుకు.

శుల్కము సం. వి. అ. పుం. న. 1. సుంకము, పన్ను (సంత పన్ను, దారిపన్ను మొ.) 2. లబ్ధి, ఆదాయము. 3. పెట్టుబడి సొమ్ము. 4. కన్యాశుల్కము.

వ...ఏనును గురుకార్యంబున మీ శుల్కార్థంబుగా...భార. ఆది. 4. 224

తే. గీ. వచ్చి కృతి కన్యకా సముద్వాహమునకు,
శుల్కముగ నాయురారోగ్య సుప్రసిద్ధు లిత్తునని
యల్లుఁ డగుటకు నిచ్చగించె...
నిరంకుశో. 1. 18.

కన్యకకై కన్య తల్లిదండ్రుల కిచ్చిన సొమ్ము. 5. పెండ్లికూఁతున కిచ్చిన యరణము, స్త్రీధనము. 6. లంజె కిచ్చెడి సొమ్ము. 7. పందెపు సొమ్ము. (వాచ.).

శుల్కశాల సం. వి. ఆ. స్త్రీ. పన్ను వసూలు చేసెడి చోటు, గాటిపాక, ఘట్టకుటి.

శుల్కస్థానము సం. వి. అ. న. శుల్కశాల.

శుల్బ(ల్వ)ము సం. వి. అ న. 1. తామ్రము, రాగి 2. రజ్జువు, త్రాడు. 3. జల సమీప ప్రదేశము. 4. యజ్ఞము. 5. ఆచారము, పెద్దలేర్పఱిచిన పద్ధతి, చట్టము.

శుల్లము సం. వి. అ. న. 1. రజ్జువు త్రాడు. 2. తామ్రము, రాగి.

శుల్వజము సం వి. అ న ఇత్తడి. ఇట్లే శుల్వాజము, శుల్విజము.

శుల్వారి సం. వి. ఇ. పుం. గంధకము.

శుశ్రువు సం వి. ఊ. స్త్రీ. తల్లి, మాత.

శుశ్రూష(ణ) సం. వి. ఆ స్త్రీ. 1. విననిచ్ఛ, వినవలయు ననెడి కోరిక, 2. సేవ, కొలువు. 3. విధేయత. 4. గౌరవము. 5. చెప్పుట.

శుశ్రూషకుఁడు సం. విణ. (అ ఆ. అ.) సేవించువాఁడు, కొలుచువాఁడు.

వ...నీవు ధర్మసూక్ష్మత్వదర్శి వేను శుశ్రూషకుండ నన్ననుశాసింపు మనవుడుఁ గపిలుండు ప్రీతుండై యతని కిట్లనియె. భార. శాంతి. 5. 525.

వి అ. పుం సేవకుఁడు, పరిచారకుఁడు.

శుశ్రూషణము సం. వి. అ. న. శుశ్రూష.

శుశ్రూషువు సం. విణ. (ఉ) 1. వినఁగోరువాఁడు, విననిచ్ఛగించువాఁడు. 2. సేవింపఁగోరువాఁడు, కొలువనిచ్ఛగించువాఁడు 3. విధేయుఁడు.

శుషము సం. వి. అ పుం. 1. ఎండుట, శోషించుట. 2. బిలము. 3. రంధ్రము. 4. గర్తము. గోయి.

శుషి సం. వి. ఇ. స్త్రీ. శుషము.

ఈ. స్త్రీ. 1. శోషించుట, ఎండుట. 2. బిలము., రంధ్రము.

శుషిర సం. వి. ఆ. స్త్రీ. 1. నది. 2. నళిని యను గంధద్రవ్యము.

శుషిరము సం. విణ (అ ఆ. అ) రంధ్రములు గలది, బెజ్జములు గలది.

వి అ. పుం. 1. అగ్ని. 2. ఎలుక.

న. 1. రంధ్రము, బిలము. 2. ఆకాశము. 3. పిల్లంగ్రోవి మొ. గువాద్యము.

శుషిలము సం. వి. అ. పుం గాలి, వాయువు.

శుష్కము సం. విణ (అ ఆ. అ.) 1. ఎండినది.

గీ అగ్నిశుష్కంబు లార్ద్రంబులైనయట్టి యింధనంబుల వడి దహియించు కరణి. శివధర్మ 2. 109.

2. కాల్చినది 3. శుష్కించినది, సన్నగిల్లినది. 4. వాడిపోయినది 5. తెచ్చిపెట్టుకొనినది, నిజము లేనిది 6. శూన్యమైనది, ఏమియు లేనిది. 7. నిరుపయోగమైనది, వ్యర్థమైనది

శుష్క ప్రియములు శూన్య హస్తములు. (సామెత)

8. ఆధారము లేనిది, కారణము లేనిది.

సీ. ఐతిహాసికమౌళి యనిపించు నొకవేళ నొకవేళ శుష్కతార్కికత నెరపు. నిరం. 4. 74.

9. నొప్పించునది, కఠోరమైనది.

శుష్కలము సం. వి. అ. పుం. న. 1. ఎండిన మాంసము. 2. మాంసము.

శుష్కవ్రణము సం. వి. అ. న. 1. మానిన పుండు. 2. కాయ గాచిన పుండు. కిణ రూపమగు వ్రణము.

శుష్కాంగి సం వి ఈ స్త్రీ ఉడుము, గోధిక.

శుష్కాంగుఁడు సం విణ (అ. ఈ. అ) సన్నగిల్లిన యవయవములు గలవాఁడు.

శుష్కార్ద్రము సం. వి. అ. న సొంటి.

శుష్కించు సం అ క్రి ఇంకు, ఎండు.

శుష్కీభవించు సం అ క్రి. శుష్కించు, ఎండు.

సీ. సొరిది నంభోనిధుల్ శుష్కీభవించిన......
హరిశ్చ. 1. 166

శుష్ణుఁడు సం. వి అ పుం. 1 సూర్యుఁడు. 2. అగ్ని.

శుష్మము సం వి. అ పుం. 1. అగ్ని. 2. అగ్నిజ్వాల. 3. వాయువు 4 పక్షి.

న 1. బలము. 2. తేజస్సు, వెలుఁగు.

న్. పుం. 1. అగ్ని. 2. చిత్రమూలము (వృ వి)

న. 1 బలము. 2. వెలుఁగు, ప్రకాశము

శుష్ముఁడు సం. వి అ. పుం. సూర్యుఁడు

శూ

శూక సం. వి. ఆ. స్త్రీ కపికచ్ఛువు, దూలగొండి (వృ వి)

శూకకము సం వి అ పుం. 1 ఒక విధమగు ధాన్యము 2 సౌకుమార్యము, మృదుత్వము.

శూకకీట(క)ము సం వి. అ పుం 1. తేలు, వృశ్చికము, వల్లతేలు. 2. (జ్యోతి.) వృశ్చిక రాశి (మేషాదిరాశులలో నెనిమిదవది) 3 కందురీఁగ, 4. గొంగళిపురుగు (వై. ని)

శూకధాన్యము సం. వి. అ. న. యవలు మున్నగు ముల్లు గల ధాన్యము

శూకపిండి సం. వి. ఇ పుం. ఈ స్త్రీ కపికచ్ఛువు, దూలగొండి చెట్టు (వృ. వి). ఇట్లే శూకశింబి.

శూకము సం. వి అ. పుం. న. 1. వరి మున్నగువాని ముల్లు. 2 ఏదుపంది ముల్లు 3. అగ్రము, వాఁడిగల కొన. 4. సుకుమారత, మృదుత్వము.

5. మురికి నీటఁ బుట్టునట్టి యొక జాతి విషజంతువు. 6. విషజంతువుల ముల్లు. 7. కనికరము, జాలి, దయ (శ ర).

శూకలము సం. వి అ. పుం. మొండి గుఱ్ఱము, మచ్చికకు సాధ్యముకాని చెడ్డగుఱ్ఱము, శిక్షింపఁబడ దుష్టాశ్వము.

వ. అట్లు నిశ్వాసంబు నిగుడ నొడలుపొంగఁ బటుకశా ఘాతంబునం గెరలు శూకలాశ్వంబు చందంబునం గెరలి... భార. శల్య. 2. 85.

సీ. పెనఁగు శూకలముల బిగుసుతనంబులఁ జలమడింపక తీర్పఁజాలుటయును. భా. విరా 1. 85

శూకవంతము సం విణ. (త్ వ. తీ. త్) ముల్ గలది.

శూకశింబ(బిక) సం. వి. ఆ. స్త్రీ. శూకపిండి.

శూతి సం. వి. ఇ. స్త్రీ. పెరుఁగుట, వృద్ధి యగుట.

శూద్ర సం వి. ఆ స్త్రీ. శూద్రజాతి స్త్రీ.

శూద్రకుఁడు సం. వి. అ. పుం. మృచ్ఛకటిక నా

కము రచించిన యొకానొక రాజు.

శూద్రప్రియము సం. వి. అ. పుం. పలాండువు, ఉల్లి.

శూద్రప్రేష్యుఁడు సం. వి.అ. పుం శూద్రసేవకుఁడు, శూద్రుని కంటె నగ్రవర్ణము వాఁడై శూద్రుని గొలుచువాఁడు.

శూద్రార్త సం. వి. అ స్త్రీ. ప్రేంకణము (వృ. వి.)

శూద్రావేదనము సం. వి. అ. న. శూద్రజాతి స్త్రీని పెండ్లాడుట.

శూద్రాహ్నికము సం. వి అ. న శూద్రుఁడు చేయఁదగిన నిత్య కృత్యములు.

శూద్రి సం. వి. ఈ. స్త్రీ. 1 శూద్రునిభార్య. 2. శూద్రజాతి స్త్రీ.

ఉ. శూద్రియ శూద్ర భార్య యగు శూద్రియు వైశ్యయు వైశ్యభార్యలు...విజ్ఞా. కాం. 1. 93.

శూద్రుఁడు సం వి అ పుం. నాల్గవ జాతివాఁడు, విరాట్పురుషుని పదముల వలనఁ బుట్టుటచే పాదజుఁ డనఁబడు వాఁడు.

ఆ. ధర్ముఁ డొంద శూద్రయోనియందు మాండవ్యుచే శప్తుఁడై యదేల సంభవించె. భార. ఆది. 4.250

కం. ...వింటే, శూద్రుని వచనంబు సద్విజుని దీవన ... భోజరా. 4. 65.

శూన సం. వి. ఆ. స్త్రీ. 1. అంగుడి, కొండ నాలుక. 2. జంతువులను వధించు చావడి. 3. సూన, వధస్థానము. (పంచమూనము, 1. చుల్లిప్రొయ్యి. 2. పేషణి, సన్నెకల్లు. 3. ఉపస్కరము, చీపురు. 4. కండని, రోలు. 5. ఉదకుంభము, నీళ్ళ కడవ అనునవి.

శూనము సం. విశే. (అ. ఆ. అ) 1. వాఁచినది, ఉబ్బినది. 2. పెరిఁగినది, వృద్ధిపొందినది.

శూనారము సం. వి. అ. పుం. 1. కుక్కపాలు పాముగ్రుడ్డు.

శూన్య సం. వి. ఆ. స్త్రీ. 1. బోలువెదురు. 2.వంధ్య, గొడ్రాలు. 3. నాగజాలి, బొమ్మజెముఁడు. 4. మల్లెతీఁగ.

శూన్యపదవి సం. వి. ఈ. స్త్రీ. జీవాత్మమార్గము.

శూల్యమధ్యము సం. వి. అ. పుం. కిక్కస (వృ. వి.).

శూన్యమనస్కుఁడు సం. విశే. (అ. ఆ. అ.) మనస్సు లేనివాఁడు, పరధ్యానముగా నుండు మనస్సు గలవాఁడు ఇట్లే శూన్యహృదయుఁడు మొ.

శూన్యము సం. విశే. (అ. ఆ అ.) 1.వట్టిది, రిక్తము, ఏమియు లేనిది 2 పరధ్యానముగా నున్నది. 3. ఉనికిలేనిది. లేనిది సత్తారహితము 4. పాడుపడినది, నిర్జనము.

ఆ. శూన్యవిపినమున విడై న్యస్వతంత్రసంచారియై వసించుఁ గౌరవేంద్ర. భార. ఆశ్రమ. 2 57.

5. వివాదగ్రస్తమైనది. 6. రహితము.

గీ. హిమ ధరాధర కన్యకాధీశ చరణసురుచిర ధ్యానసుజ్ఞానశూన్యుడైన బ్రాహ్మణునిజన్మ మరయ నిష్ఫలము సూవె. శివధర్మ. 3. 44.

7. ఉపేక్ష చేయునది. 8 నిష్కపటమైనది, అమాయకము 9. నిరర్థకము, అర్థము లేనిది. 10 అసంపూర్ణము, ఊనము 11 దిగంబరము, దిసమొలదైనది.

వి. అ న. 1. శూన్యప్రదేశము, ఏమియు లేని చోటు. 2. ఆకాశము, అవకాశము. 3. సున్న, బిందువు. 4. అభావము, లేకపోవుట, సత్తారాహిత్యము.

శూన్యముఖుఁడు సం. విశే. (అ. ఈ. అ.) 1. వెలవెలఁబోయిన ముఖముగలవాఁడు 2. తిలకము లేని (వట్టి) మొగము వాఁడు. ఇట్లే శూన్య వదనుఁడు.

శూన్యవాదము సం. వి అ పుం. శూన్యమే సర్వకారణమనెడి సిద్ధాంతము, బౌద్ధమతసిద్ధాంత విశేషము (దేనికిని అస్తిత్వము లేదని యిందలి సారము).

శూన్యవాది సం. వి. న్. పుం. 1. నాస్తికుఁడు 2. శూన్యమే సర్వకారణ మను బౌద్ధుఁడు.

శూరంమన్యుఁడు సం. వి. అ పుం. తన్ను శూరునిగా నెంచుకొనెడివాఁడు.

శూరమాని సం. వి. న్. పుం. తన్ను శూరునిగా తలంచువాఁడు.

శూరము సం. వి. అ. పుం. 1. సింహము. 2. అడవిపంది. 3. సాలవృక్షము. 4. జిల్లేడుచెట్టు 5. చిత్రమూలము. (వృ. వి.) 6. గజనిమ్మ (వృ. వి.).

శూరసేనము సం వి. అ. పుం. మధురా పురప్రాంత దేశము.

శూరసేనుఁడు సం. వి. అ. పుం. 1. శూరసేనదేశ నివాసి. 2. శూరసేన దేశాధిపతి.

శూరుఁడు సం. విశే. (అ. ఆ. అ.) ధైర్యముగల వాఁడు, బలము గలవాఁడు, పరాక్రమము గల వాఁడు.

చం. ఇటు దగునయ్య శూరులకు నెల్లను బోకడ యిట్ల కాదె......భార. ద్రోణ. 2. 267.

వి. అ. పుం. 1. వీరుఁడు, యోద్ధ, పరాక్రమి. 2. సూర్యుఁడు. 3. కృష్ణుని తాతయగు నొకయాదవుఁడు.

శూర్పకర్ణము సం. వి. పుం. ఏనుఁగు (చేటలవంటి చెవులు గలది)

శూర్పకర్ణుఁడు సం. వి. అ పుం. గణపతి, విఘ్నేశ్వరుఁడు.

శూర్పణఖ సం. వి ఆ. స్త్రీ. చేటలవంటి గోళ్లుగలది, రావణాసురుని చెల్లెలగు నొకరాక్షసి.

శూర్పము సం వి. అ పుం. న. చేట.

పుం. రెండు ద్రోణముల పరిమాణము

శూర్పవాతము సం. వి. అ. పుం. చేటతోఁ జెరుగుట వలనఁగలిగిన గాలి, చేటగాలి.

తే. గీ. సామరదిదృతు....శూర్పవాతఘటనలఁ బాఱు పెనుపొల్లకట్టువోలె. ఆము. 4. 13.

శూర్పశ్రుతి సం. వి. ఇ. పుం.—శూర్పకర్ణము.

శూర్పి సం వి ఈ. స్త్రీ. 1. చిన్నచేట. 2. శూర్పణఖ. 3. పిల్లలయాటవస్తువు.

శూ(సూ)ర్మము సం వి. అ. పుం. 1. ఇనుపవిగ్రహము ఇనుముతోఁ జేసినప్రతిమ. 2. పట్టెడ, కమసాలి దాగలి.

శూ(సూ)ర్మి సం. వి. ఇ. పుం. ఇ. ఈ. స్త్రీ. — శూర్మము రూపాం.

శూర్మిక సం. వి. ఆ. స్త్రీ.

శూల సం. వి. ఆ. స్త్రీ. 1. కొఱత వేసెడి కొయ్య, కొఱ్ఱు. 2. వేశ్య.

శూలకము వం. వి. అ. పుం. మొండిగుఱ్ఱము, మచ్చిక చేయరాని గుఱ్ఱము, దుష్టాశ్వము.

శూలగ్రంథి సం. వి. ఇ. స్త్రీ. దూర్వావిశేషము, ఒకజాతి గఱిక (వ్య. వి.).

శూలఘ్నము సం. విశే. (అ. ఈ అ) శూలరోగము పోఁగొట్టునది వి. అ పుం ఒక జాతి వృక్షము.

శూలద్వి(ట్టు)షము సం. వి. ష్. పుం హింగువు, ఇంగువ.

శూలధన్వుఁడు సం. వి న్. పుం శివుఁడు.

శూలధరుఁడు సం వి. అ. పుం. శివుఁడు.

శూలధారి సం వి న్. పుం. శివుఁడు.

శూలనాశనము సం వి. అ. న. సౌవర్చలవణము (వాచ).

శూలపాణి సం. వి. ఇ. పుం. శివుఁడు.

శూలము అ. పుం. న. 1. ఈఁటె.

కం. శూలమున నురము వ్రచ్చినఁ, గూలె గతాసుఁడయి దైత్యకుంజరుఁ డంతన్. మార్కం. 6. 317. 2. శివుని త్రిశూలము. 3. మాంసము కాల్చెడి యినుపకాడ. 4. అపరాధులఁగొఱత వేసెడికొయ్య. 5. ఓర్వరాని బాధ, కడుపునొప్పి. కీళ్ళనొప్పి. వాత రోగము. 8. చావు, మృత్యువు 9. టెక్కెము, జెండా. 10. అమ్ముట. 11. అమ్మఁదగిన వస్తువు.

సీ. .... గుట్టుసూలయనఁ గన్పట్టు శూల అం. భా. 2. 128

పుం. (జ్యోతి, విష్కంభాది యోగములలో నొకటి

శూలశత్రువు సం వి అ. పుం. ఆముదపుఁ జెట్టు.

శూలాకృతము సం. వి. అ. న. శూలమున గాల్చిన మాఁసము.

శూలి సం విశే (న్. నీ న్.) 1. శూల మాయుధముగా గలవాఁడు 2. శూలరోగి.

వి. న్. పుం. 1. ఈటెవాఁడు. 2. కుందేలు. 3. శివుఁడు.

శూలికము సం. విశే. (అ. ఆ. అ) 1. బల్లెము గలది. 2. శూలమునఁ గాల్చబడినది.

వి అ పుం. కుందేలు. న శూలమునఁ గాల్చిన మాంసము.

శూల్యము సం విశే. (అ. ఆ అ.) 1. ఇనుప కాడతో

గాల్పఁబడినది 2. కొలత వేయఁదగినది.

వి. అ. న. శూలముతోఁ గాల్చిన మాంసము.

శృ

శృంఖల సం. వి. ఆ. స్త్రీ. 1. సంకెల, ఇనుపగొలుసు.
ఉ. కాలిన లోహశృంఖలలఁ గల్మషకర్ములఁ బట్టి గట్టిగాఁ గీలు బిగించి కట్టి. శివధర్మ. 4. 68
2. గొలుసు 3. ఏనుఁగు కాలిగొలుసు. 4. మొలనూలు. స్త్రీల వడికట్టు 5. కొలత గొలుసు. 6 వరుస, పరంపర.

శృంఖలకము సం. వి. అ. పుం 1, గొలుసు. 2. ఒంటె. ఉష్ట్రము పారిపోకుండఁగా గాలికిఁగొయ్యగొలుసు కట్టిన యొంటె

శృంఖలయమకము. సం వి. అ. న. యమకాలంకార భేదము, ఒకానొక శబ్దాలంకారము.

శృంఖలి సం. వి ఈ స్త్రీ 1. పురుషుల వడికట్టు· వృక్షవిశేషము.

శృంఖలితము సం. విశ. (అ. ఆ. అ.) (శృంఖలము గలదిగాఁ జేయబడినది) గొలుసు కట్టబడినది, సంకెల వేయఁబడినది.

శృంగకము సం. వి. అ. న. 1. కొమ్ము. 2. బాల చంద్రుని కొన. 3. కొనగల వస్తువు
శా. పూవుందూపుల జోదు పుచ్చుకొనియెన్ భూపాల లీలావతీ భ్రూవల్లీ నిభ శృంగకం బగు లసత్పుండ్రేక్షుకోదండమున్ భీమ 2 37,
4. చిమ్మనగొట్టము.

శృంగజము సం. విశ. (అ. ఆ. అ) కొమ్ముతోఁ జేయఁబడినది
వి. అ పుం బాణము న. గంధద్రవ్య విశేషము. అగరుచందనము (వాచ).

శృంగనాదము సం వి. అ. పుం పొడదుప్పి కొమ్ముతోఁ జేయబడిన యోగుల సుషిర వాద్యవిశేషము. (శ. ర.), సింగినాదము
తే. గీ భూరిమధుపానమునఁ జొక్కి పుష్పరేణు, పటలి భూతిగఁ దాల్చి నేర్పరితనమున, ఝుంకృతులు శృంగనాదంబు జాడగాఁగఁ, దుమ్మెదల పిండుమించె సిద్ధుల విధమున. చిత్రభా. 2. 107,

శృంగజాహము సం. వి. అ. పుం. శృంగమూలము, కొమ్ముకుదురు.

శృంగప్రహారి సం. విశ. న్. జీ. న్. కొమ్ములతోఁ బొడుచునది.

శృంగబేరము సం. వి అ న. (చూ) శృంగవేరము.
గీ. రాజనంబుతోడ శృంగబేరములతోడఁ, జిఱుగడఁపుఁ బెండలముతోడ జేమతోడ, నొప్పు నాలుగు పొలములం దుపవనములు, భువన సారము పిఠికాపురవరమున భీమ, 2. 56.

శృంగము సం వి అ. న 1. కొమ్ము విషాణము
సీ......శృంగ చతుష్టయాంచిత మస్తకద్వయంబున రత్నకోటీరములు వెలుంగ....
చిత్రభా. 4. 68.
2. పర్వతాగ్రము. కొండకొన.
ఉ. శృంగము లేని నీలగిరి చెల్వున గ్రిడి కిరీటహీనుఁడ, యుగ్యం గనుపట్టె...భార. కర్ణ. 3. 27.
3 ఇంటిపై కప్పు
గీ. తుంగసౌధ శృంగ సంగతాంబర మొచు....
సింహా. భా, 1. ఆ. 2. 113.
4. ఎత్తు, ఔన్నత్యము. 5. ప్రభుత్వము. 6 ప్రాధాన్యము, గొప్పఁదనము 7, చంద్రుని మొన, నెలవంక కొమ్ము. 8. కొన. అగ్రము. 9 (ఊదుట కుపయోగపడెడి) కొమ్ము, కొమ్ముబూరా, 10. చిమ్మనగొట్టము. 11. కామోద్రేకము. 12. గుఱుతు 13. పద్మము. 14. నీటియూట. 15 కోఱ, దంష్ట్ర).
ఆ. ఒక్క శృంగమునన యుర్వియెత్తితి వరహావతారలీల యతిశయిల్లి భాం. శాంతి 6 437·
పుం. జీవక మనుగంధద్రవ్యవిశేషము (శ. ర.).

శృంగమోహి సం. వి. న్. పుం. చంపకము, సంపెంగ చెట్టు

శృంగవంతము సం. విశ. త్. వతీ త్. కొనగలది. అగ్రముగలది
పుం. 1. కొండ. 2. కురువర్షమునకు హద్దుగానుండెడి యొక పర్వతము.

శృంగవేరము సం. వి. అ. న. 1. మిర్జాపురమునకు

సమీపమున గంగాతీరమున నుండెడి యొక పట్టణము. 2. ఆర్ద్రకము, అల్లము.

శృంగాటకము సం. వి. అ. పుం. 1. మూఁడు కొనలు గల కొండ, మూఁడు శిఖరములు గల పర్వతము, న. 1. నాలుగు బాటలు కలసిన చోటు నాలుగు వీథుల మొగ.

వ. లోకలోచనోత్సవంబుగా శృంగాటక ప్రదేశంబుల యౌవన విలాస సుందరులగు రాజనందులు ....రాధామా. 4. 73

2 భక్ష్యవిశేషము. 3. ద్వారము.

శృంగాటము సం. వి. అ. పుం 1 ఒకానొకపర్వతము. 2. వృక్షవిశేషము న. చతుష్పథము, నాలుగు వీథుల మొగ.

శృంగారకము సం. వి. అ. పుం. కామము, వలపు న. సిందూరము. విణ. కొమ్ములుగలది.

శృంగారచేష్ట సం. వి. ఆ. స్త్రీ. కాముకచర్య. శృంగారాభినయము.

శృంగారభూషణము సం. వి. అ. న. సిందూరము.

శృంగారము సం. వి. అ. పుం. 1. కావ్యము లందలి నవరసములలో మొదటిది. శృంగార రసము (ఇది సంభోగశృంగారము, విప్రలంభ శృంగారమని రెండువిధములు గలది).

2. కామము, వలపు. 3. శృంగారవేషము సొగసైన వేషము. 4. రతి, సురతము.

వ. ఇవ్విధంబున మృగయోచిత శృంగారంబు నంగీకరించి...చిత్రభా. 3. 127.

5. ఏనుఁగుశరీరముపై సిందూరముతోఁ జేయునలంకారము. 6. అలంకరము. 7. చిహ్నము. గురుతు. న. 1. లవంగము. 2. సిందూరము. 3. అల్లము. 4. గందవొడి. 5. కాలాగరువు.

శృంగారయోని సం. వి. ఇ. పుం. మన్మథుఁడు.

శృంగారవేశ(ష)ము సం వి. అ పుం. సింగారించుకొనుట, అలంకరించుకొనుట. 2. శృంగారవిలాసమునకుఁ దగినవేషము.

శృంగారి సం. విణ. (న్. జీ. న్.) 1. కాముకుఁడు, వలపుగలవాఁడు. విటుఁడు. 2 మంచివేషముగలవాఁడు. 3 శృంగార సంబంధమైనది. 4. సిందూరముతో రంగువేయబడినది.

వి. న్. పుం. కామోద్రేకము గల నాయకుఁడు. 2. మాణిక్యము, కెంపు. 3. ఏనుఁగు. 4. అలంకారము. సింగారము. 5. పోఁకచెట్టు. 6. తాంబూలము.

శృంగారించు సం. స. క్రి. అలంకరించు.

శా ....మణివిభూషారాశి నందంబుగా శృంగారించిరి సంభ్రమంబున సుకేశిన్ మిశ్రకేశిన్ సఖుల్. వరాహ. 4. 46.

ద్వి. పురము శృంగారింపఁ బురవీథులందు కస్తూరి నలికించి కమ్మపూవిరులు. ద్వి. భా. విరా. 1. 24 పు.

శృంగి సం. వి. ఇ. పుం. నగలకుపయోగించు బంగారము, స్త్రీ. ఒక జాతి యాఁడుచేప

ఈ. స్త్రీ. 1. నగలకుపయోగించు బంగారము. 2. మందునకుపయోగించు వేరు. 3. ఒకదినుసు విషము. 4. ఒకజాతి యాఁడు చేఁప.

శృంగి సం. విణ. (న్. జీ. న్.) 1. కొమ్ముగలది. 2. శిఖరము గలది.

వి. న్. పుం. 1. పర్వతము. 2. ఏనుఁగు. 3. చెట్టు 4. మేషము, గొఱ్ఱె. 5. శివుఁడు. 6. శివునిపరిచారకులలో నొకఁడు. 7. ఒకజాతి వృక్షము. 8. ఒకానొక ముని.

శృంగికము సం. వి. అ. న. ఒక దినుసు విషము.

శృంగిణము సం. వి. అ. పుం. మేషము, గొఱ్ఱె.

శృంగిణి సం. వి. ఈ. స్త్రీ. 1. ఆవు. 2. ఒక జాతి మల్లె (వృ. వి.). 3. మానేరు తీఁగ.

శృంగికనకము సం. వి. అ. న. నగలకై యుపయోగపడెడి బంగారము.

శృంగోచ్ఛ్రయము సం. వి. అ. పుం. ఎత్తైనకొండ పై భాగము, పర్వతాగ్రము.

శృణి సం. వి. ఇ. స్త్రీ. సృణి, అంకుశము.

శృతము. సం. విణ. (అ. ఆ. అ.) 1. వండఁబడినది. 2. కాఁచఁబడినది. (నీరు మొ.)

శృదరము సం. వి. అ. పుం. పాము.

శృద్ధము సం. విణ. (అ. ఆ. అ.) 1. శరీరమునుండి విడువఁబడినది (గాలి మొ.) (అపానవాయువు).

2. తడుపఁబడినది.

శృథువు సం వి. ఉ. పుం. 1. బుద్ధి. 2. అపాన వాయువు. 3. గుదము, గుదస్థానము.

శే

శేకువు సం. వి. ఉ. పుం. ఒక రకమైన గడ్డి.

శేఖరము సం. వి. అ. పుం. 1. తలపై ధరించు పూల దండ.

చం. ధరణి సురాత్మజుండు గుణధన్యుఁడు వీఁడని పెద్ద లెన్న నా, దరణముతో నుతింప సముదంచిత కీర్తిసమృద్ధి నంత శే, ఖర మగు వెల్ల నంతఘనకల్మ షవృత్తికిఁ దెచ్చెఁజూడు మా, పురుషుల భాగ్యమున్ జిగురుఁబోణుల చిత్తము నెట్లుమాయునో. నిరం కుశో. 2. 15.

2. కిరీటము. 3. కొండకొన, పర్వతాగ్రము. 4. (సమాసాంతమున) స్వజాతిశ్రేష్ఠవస్తువు.

కం. నీ వడిగిన ప్రశ్నంబులు...శైవాగమ శేఖరములు శంభుప్రియముల్. శివధర్మోత్తరము. 1. 138.

5. ఒక జాతి ధ్రువగీతి, సంగీతమునఁ బల్లవి.

న. లవంగము.

శేఖరించే సం అ. క్రి. అగ్రిగణ్యత వహించు.

వ. కమలరేఖల సంగంబులలోన సకలజనసంసేవ్యతన్ బ్రాభవంబుఁ జెందిన కరణి భద్రచామర రేఖల కామితార్థప్రదానంబు సేయ శేఖరించుకొన్న తీరున— పార్వ. 4. 130. నా. పంచ. 1. 222.

శేఖరితము సం. విశే. (అ. అ. అ.) శేఖరముగాఁ జేసికొనఁబడినది.

సీ....మృగ పాదఘట్టిన మృదులమౌ జేగురుధూళి శేఖరితసిందూర మనఁగ. సింహా. భా 1. ఆ. 2.76.

శేఖరము గలదిగాఁ జేయఁబడినది.

శేపము సం వి. అ. పుం. 1. మేఢ్రము, మగగుఱి. 2. వృషణము, అండకోశము. 3. తోఁక

శేపస్సు(ము) సం. వి. స్. న. శేఫము, మగగుఱి.

శేఫము సం. వి. అ. న. శేపము.

శేఫస్సు(ము) సం. వి. స్. న. శేపము.

శేఫాలి సం. వి. ఇ. ఈ. స్త్రీ. నల్లవావిలి. (వృ. వి,)

శేఫాలిక సం. వి. ఆ. స్త్రీ. శేఫాలి.

శేముషి సం. వి. ఈ. స్త్రీ. బుద్ధి, ప్రజ్ఞ.

శేలువు సం. వి. ఉ. పుం. శ్లేష్మాతకము, విరిగి. (వృ. వి.) (శ. ర).

శే(సే)వధి సం. వి. ఇ. పుం. 1. మహాకోశ గృహము, గొప్ప బొక్కసము, నిధి.

సీ. దేవకీవసుదేవ శేవధివందమం, దిరరసాలావాసపరభృతంబు.... పాండు. 3. 177.

2. మహాపద్మము మొదలగు కుబేరుని నిధులలో నొకటి.

శేవము సం. వి. అ. పుం. 1. మేఢ్రము, మగగుఱి, 2. పాము. 3. ఎత్తు, ఔన్నత్యము. 4, సుఖము, 5. సంపద, ఐశ్వర్యము

న. 1. మేఢ్రము. 2. సుఖము,

శేవలము సం. వి, అ. న. 1. నీటిపై బయలుదేఱు నాఁచువంటిపాఁచి. 2, ఒకజాతియోషధి.

శేవలిని సం. వి. ఈ. స్త్రీ. నది, ఏఱు.

శేవాలము సం. వి. అ. న. శేవలము.

శేష సం. వి. ఆ. స్త్రీ. 1. దేవాలయమునఁ బవిత్ర పదార్థముగా భక్తులకీయఁబడెడి దేవతాప్రసాదము, అనుగ్రహించి యిచ్చిన పువ్వులు, అక్షతలు మొ.

సీ, పసిఁడి గిన్నియలు చేపట్టి పుణ్యస్త్రీలు శిరమున మౌక్తికశేష లిడఁగ. సింహా. భా. 1. ఆ. 2. 80.

"తథేతి శేషా మివ భర్తు రాజ్ఞామ్" సం. కు. స. 3. 22.

"ప్రసాదాన్నజనిర్మాల్యదానే శేషేతి కీర్తితా" విశ్వః.

"మాల్యాక్షతాది దానే స్త్రీ శేషా——" (వైజయంతీ కేశవా)

2. ఉత్కర్షము. విశేషము, ఆధిక్యము.

ఆ, తన్నుఁ గన్న యా విధాతకంటెను దాన శేష గాంచె నఖిల సృష్టిలోన, కు. సం. 1, 74,

"విశేషము" అను నర్థమున "ము" వర్ణకము

లోపించిన శేషశబ్దము అని కు. సం. వ్యాఖ్య. ఇది యపూర్వ ప్రయోగము.

శేషకాలము సం. వి. అ పుం. 1. మిగిలిన కాలము. 2, మరణకాలము.

శేషజాతి సం. వి. ఇ. స్త్రీ. బీ, గ వ్యవహారము కాఁగా మిగిలిన భిన్నమును పూర్ణాంశమున యోగము చేయుట.

శేషభోజనము సం. వి. అ. న. ఉచ్ఛిష్టము భుజించుట. మిగిలిన యన్నము తినుట.

శేషము సం విణ. (అ. ఆ అ.) 1. శేషించినది, మిగిలినది వి. అ. పుం. న. 1, మిగులు,

కం. అతిథు లభ్యాగతులకుఁ బితరులకును వేల్పు
లకును బెట్టిన శేషం బతిశుద్ధమట్టియన్నము
సతతముఁ గుడుచుట గృహస్థసద్ధర్మ మిలన్.
విజ్ఞా. కా, 1. 70

(క) మిగిలిన పదార్థము, (ఋణ శేషము మొ.
(గ) మిగిలిన యంశము. (వాక్య విశేషము మొ.)
(చ) వ్యయము కాఁగా మిగిలిన పదార్థము.
2. అధ్యాహారము, తెచ్చి పెట్టుకొనవలసిన పదము,
3. విడుదల, రప్పించుకొనుట.

పుం. 1. పర్యవసానము, ఫలితము 2. సమాప్తి, ముగింపు. 3. చావు, అంతము. 4, ఏనుఁగు.

న. 1. అన్నశేషము, తినఁగా మిగిలిన యన్నము. ఉచ్ఛిష్టము. 2. నిర్మాల్యము, ధరించి తీసివేసిన పూలమాల.

శేషరాత్రి సం. వి. ఇ. స్త్రీ. అపరరాత్రి, కడపటి జాము.

శేషశయనుఁడు సం వి. అ. పుం. విష్ణువు,

శేషశాయి సం. వి. న్. పుం. విష్ణువు.

శేషాక్షతలు (శేష+అక్షతలు) సం వి అ పుం బ. ప్రసన్నతతో నొసఁగు నక్షతలు, సేసప్రాలు.

సీ. సిద్ధాంగనలు చల్లు శేషాక్షతల తోన మెలు
పారు కమ్మఁదెమ్మెరలు వీచె—— కు సం.
2. 871.

మ—— —సురపుష్పవృష్టి గురియన్ శేషాక్ష
తౌఘంబుతో. కు, సం. 11. 178.

శేషావస్థ సం. వి. ఆ. స్త్రీ. ముదిమి, వార్ధకము.

శేషాహి సం. వి. ఇ. పుం ఆదిశేషుఁడు

సీ. శ్రీహస్తమునయందు శేషాహిపర్యంకు కం
ఠంబు క్రొత్త చెంగల్వ దండ. భీమ. 2-71

శేషి సం. వి. న్. పుం. సర్వజగద్రక్షకుఁడయిన నారాయణమూర్తి.

శేషించు సం. అ. క్రి. మిగులు.

గీ. సాయకంబులు మూఁటి ముజ్జగము గెలువఁ
జాలుపెట్టి శేషించిన బాణయుగళి మదనుఁడే
తద్గ్రగంభోజ పదమునందు, గొంకవం బొప్పఁ
బట్టంబు గట్టఁబోలు. శృం. నై. 3. 16-2.

వ. ఇంతయు నుపసంహృతంబై నందు విశేషించి యుండునది యెయ్యది—— మార్క. 4. 6.

శేషుఁడు సం. వి. అ. పుం. 1. వేయి పడగలు గల సర్పరాజు. 2. బలరాముఁడు. 3. లక్ష్మణుఁడు.

శై

శైక్యము సం. విణ. (అ. ఈ. అ.) శిక్యమున దీసికొని పోబడినది. కావడి మట్టునగొనిపోఁబడినది.

శైక్షికుఁడు సం. వి. అ. పుం. శిక్షయందుఁ (వేదాంగమునందు) ప్రవీణుఁడు

శైక్షుఁడు సం. వి. అ. పుం శిక్షాధ్యయనము చేయు విద్యార్థి. శిక్ష చదువు విద్యార్థి 2. శిక్ష యందుఁ ప్రవీణుఁడైన వాఁడు 3. ఆరంభకుఁడు.

శైఖరికము సం. వి. అ. పుం. అపామార్గము, ఉత్తరేను చెట్టు ఇట్లే శైఖరేయము

శైఖ్యము సం. విణ. (అ. ఆ. అ) శిఖగలది, శిఖరము గలది.

శైఘ్ర్యము సం. వి. అ. న. వడి, వేగము. త్వర.

శైత్యము సం. వి. అ. న. వడి, చేలి, చల్లదనము.

గీ. తమ తమకు నొద్దికైన సాధనము లొసఁగి
సారెఁజేసిరి శైత్యోపచార విధులు. రాధికా.
3. 78

శైథిల్యము సం. వి. అ. న. 1. బిగువులేమి. శాసన నిర్బంధములేమి. 2. మాంద్యము. మెల్లన 4. దౌర్బల్యము, పిఱికితనము.

శైనేయుఁడు సం. వి. అ. పుం. సాత్యకి, శ్రీకృష్ణుని

పినతండ్రి కొడుకు.

శైన్యుఁడు సం. వి. అ. పుం. శైన్యులు. బ. శినివంశస్థులు.

శై(వ్య)బ్యము సం. వి. అ. పుం. 1. కృష్ణుని నాలుగు గుఱ్ఱములలో నొకదాని పేరు. గుఱ్ఱము.

శై(వ్య)బ్యుఁడు సం. వి. అ. పుం. కురుపాండవ యుద్ధమునఁ బాండవ పక్షమున యుద్ధము చేసిన యొకానొక రాజు.

శైలకము సం. వి. అ. న. శైలేయమను గంధద్రవ్యము.

శైలగంధము సం. వి. అ. పుం. ఒక విధమగు చందనము.

శైలజ సం. వి. ఆ. స్త్రీ. 1. హైమవతి, పార్వతి. 2. గజపిప్పలి. (వృ. వి.)

శైలజము సం. వి. అ. న. శైలేయ మను గంధద్రవ్యము

శైలతనయ సం. వి. ఆ. స్త్రీ. పార్వతి.

శైలధన్వుఁడు సం. వి. న్. పుం. ఈశ్వరుఁడు.

శైలధరుఁడు సం. వి. అ. పుం. శ్రీకృష్ణుఁడు.

శైరపతి సం. వి. ఇ. పుం. హిమాలయము.

శైలపత్రము సం. వి. అ. పుం. బిల్వము, మారేడు చెట్టు.

శైలబీ(వీ)జము సం. వి. అ. న. నల్ల జీడిచెట్టు.

శైలభిత్తి సం. వి. ఇ. స్త్రీ. రాలు చెక్కెడి యులి, టంకము.

శైలము సం. విశే. (అ. ఆ. అ.) శిలామయము. వి. అ. పుం. 1. పర్వతము, నీటికడ్డముగా వేయు కట్ట. 3. పాషాణము. పెద్దఱాయి. న. 1. వెలిగారము. 2. శిలాజతువు. శైలేయ మను గంధద్రవ్యము, ఒక దినుసు కాటుక.

శైలరాజము సం. వి. అ. పుం. హిమాలయము.

శైలశిఖరము సం. వి. అ. న. సముద్రము,

శైలసారము సం. విశే. (అ. ఆ. అ.) పర్వతము వలెఁ గదలనిది, పాషాణము వలె గట్టిది.

శైలసుత సం. వి. ఆ. స్త్రీ. పార్వతి.

శైలాటము సం. వి. అ. పుం. 1. సింహము 2. స్ఫటికము. 3. తెల్లనిగాజు. శ్వేతవర్ణకాచము.

శైలాటుఁడు సం. వి. అ. పుం. కొండవాఁడు, కిరాతుఁడు, బోయ 2. దేవలుఁడు. పూజారి.

శైలాది సం. వి. ఇ. పుం. నందికేశ్వరుఁడు, శివుని ముఖ్యపరిచారకుఁడు.

శైలాలి సం. వి. న్. పుం. నటుఁడు, వర్తకుఁడు

శైలి సం. వి. ఈ. స్త్రీ. 1. వ్యాకరణసూత్రముల సంక్షిప్తవివరణము. 2. అర్థముచెప్పెడి పద్ధతి, మొదటసామాన్యముగా నర్థముచెప్పి పిమ్మట దానిని విస్తరించి వివరించుట 3. నడవడి, ప్రవర్తనము. 4. రచనారీతి.

శైలికుఁడు సం. వి. అ. పుం. కొండవాఁడు, బోయ, కిరాతుఁడు.

శైలిక్యుఁడు సం. వి. అ. పుం. ధూర్తుఁడు, మోసగాఁడు.

శైలూషము సం. వి. అ. పుం. బిల్వము, మారేడు (వృ. వి.)

శైలూషి(కి) సం. వి. ఈ. స్త్రీ. 1. నర్తకి, నటి.

ఆ...పతుల విధము కాక యేశైలూషిఁగా ననంగ రాదు కంకభట్టు. భార. విరా. 2. 153.

శైలూషుఁడు సం. వి. అ. పుం. 1. నర్తకుఁడు, నటుఁడు, ఆటగాఁడు.

వ. ... మత్పతి శైలూషుండ కాడు కితవుండునుం గావున. భార. విరా. 2. 153.

2. గాయకుఁడు. సంగీతపు మేళమునకు నాయకుఁడు, 3. తాలధారకుఁడు. సంగీతపుమేళమునఁ దాళము వేయువాఁడు. 4. ధూర్తుఁడు, మోసగాఁడు. ఇట్లే శైలూషికుఁడు.

శైలేంద్రస్థము సం. వి. అ. పుం. భుజిపత్త్రివృక్షము

శైలేయము సం. విశే. (అ. ఈ. అ.) 1. పర్వతమందున్నది, శైలభవము. 2. ఱాతినుండి పుట్టినది. 3. పర్వతమువలె నున్నది, శిలామయము.

......పలే శైలేయస్తని యేలే బాలేందునిటల యేలాఁతినఁ జే. విజయ. 2. 193.

వి. అ. పుం. 1. సింహము. 2. తేఁటి, భ్రమరము, న. 1, శిలాజిత్తు, 2, పరిమళముగల ధూపద్రవ్యము, 3. ఱాతియుప్పు, సైంధవలవణము,

శైలేయి సం. వి. ఈ. స్త్రీ. పార్వతి.

శైల్యము సం విశే (అ ఆ అ.) శైలి. స్త్రీ. రూ. శిలామయము, ఱాతిది. వి. అ. న. కాఠిన్యము, గట్టితనము.

శైవము సం విశే. (అ. ఈ. అ) శివసంబంధమైనది. వి అ. పుం 1. శైవమతము (శివుఁడే పరమాత్మ యనెడి మతము.) 2. ఉమ్మెత్తచెట్టు (వృ. వి.). న. శివప్రభావము తెలుపు పురాణము. పదునెనిమిది పురాణములలో నొకటి.

శైవ(వా)లము సం. వి. అ. పుం. 1. నీటిపాఁచి, నాఁచు.

చం. కమరె నశేషశోకనదకైరవపంక్తులు శైవలంబులున్. భార. ఆది. 8. 266.

వ శైవాలవల్లికిం దల్లియై చెలువారునూగారును. పాండు. 3. 179

న, పద్మకాష్ఠము, సువాసనగల యొకజాతి చెట్టు.

శైవ(వా)లిని సం. వి. ఈ. స్త్రీ, నది, ఏఱు.

శైవుఁడు సం. వి. అ. పుం. 1. శివభక్తుఁడు, శైవమతస్థుఁడు.

శైశవము సం. వి. అ. న. 1.శిశుత్వము, పసితనము.

తే. గీ....ఎవ్వఁడొకో వియద్గంగ మీఁది, వాంఛ పుట్టించె శైశవావస్థయందు. భోజరా 6. 324.

2. బాల్యము, పదునాఱు సంవత్సరములలోపు వయసు.

శైశిరము సం విశే. (అ. ఈ. అ.) శిశిరఋతు సంబంధి, శీతకాలము సంబంధమైనది.

వి అ పుం నల్లని చాతకపక్షి.

శైష్యోపాధ్యాయిక సం వి. ఆ. స్త్రీ. శిష్యోపాధ్యాయుల తనము, విద్యచెప్పుట, చదివించుట.

శో

శోకచర్చ సం. వి. ఆ. స్త్రీ. శోకమున మునుఁగుట, శోకాధీరుఁ డగుట.

శోకనాశము సం. వి. అ. పుం. 1. అశోకవృక్షము. 2. దుఃఖనాశము.

శోకము సం. వి. అ. పుం. చింత, దుఃఖము, వగపు, బాధ, గొప్పదుఃఖము.

ద్వి. తమతమవారలు తమబంధుజనులు, కమలుట జూచి శోకము నొందువారు. రం. రా. సుం.

తే. గీ. పుత్రశోకాపహంబును బుణ్యతమము, నైవయాఖ్యానము...భార. ద్రోణ. 2. 217.

శోకలా(సుఁ)కుఁడు సం. విశే. (అ. ఆ. అ.) దుఃఖమునకు లోఁబడినవాఁడు.

శోకవరాళి మి. వి. ముప్పదిరెండు నపుంసకరాగములలో నొకటి.,

సీ. కాంభోజికేదారగౌళశోకవరాళిపున్నాగగుమ్మకాంభోజి...హంస. 5. 124.

గీ ...శంకరాభరణమును శోకవరాళి మేఘరంజి. ప్రబంధ. 86.

శోకవికలుఁడు సం. విశే. (అ. ఆ. అ.) శోకముచేఁ గలతనొందినవాఁడు. ఇట్లే శోకవిహ్వలుఁడు, శోకాభిభూతుఁడు, శోకావిష్టుఁడు.

శోకస్థానము సం. వి. అ. న. శోకకారణము, దుఃఖహేతువు.

శోకాపనోదము సం. వి. అ. పుం. శోకము పోఁగొట్టుట.

శోకారి సం. వి.ఇ. పుం. కదంబము. కడిమి (వృ. వి.).

శోకి సం. విశే. (న్. ఈ. న్.) శోకముగలవాఁడు.

శోకించు సం. అ. క్రి. దుఃఖించు.

కం. మతి నొక్కించుకయును నే, సుతునకుఁ గోడలికి నేని శోకించెదనే, కృతకృత్యత్వంబున వి, ప్రసుతులగు నయ్యిరువురును నశోచ్యులు మనకున్. మార్క. 3. 24

శా...మహోశూరుం డాతఁడు తద్వియోగమునకున్ శోకింప నీ కేటికిన్...భాగ...7. 38.

శోచకము సం. విశే. (అ. ఆ. అ.) శోకించునది, వగచునది, బాధపడునది.

శోచనము సం. వి. అ. న. శోకము, వగపు.

శోచనీయము సం. విశే. (అ ఆ. అ.) శోకింపదగినది, వగవఁదగినది, దుఃఖపడదగినది.

శోచిష్కేశుఁడు సం. వి. అ. పుం. అగ్నిదేవుఁడు.

శోచిస్సు సం. వి. స్. న. 1. వెలుఁగు, ప్రకాశము, కాంతి. 2. జ్వాల.

శోచ్యము సం. విశే. (అ. ఆ. అ.) 1. శోకింపదగినది,

వగవఁదగినది. 2. దుష్టము. 3. నీచమైనది. అధమము.

శో(శా)టీర్యము సం. వి. అ. న. పరాక్రమము, శౌర్యము.

శోతము సం. వి. అ. పుం. పావురము. (వాచ.)

శోతుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) 1. మూర్ఖుఁడు, తెలివి మాలినవాఁడు. 2. నీచుఁడు. అల్పుఁడు. దుష్టుఁడు, చెడ్డవాఁడు. 4. సోమరి. వి. అ. పుం. 1. మూర్ఖుఁడు. 2. సోమరి, తిండిపోతు. 3. నీచ మనుష్యుఁడు. 4. ధూర్తుఁడు.

శోణపుష్పకము సం. వి. అ. పుం. కోవిదారము, ఎఱ్ఱకాంచనము (వృ. వి.).

శోణము సం. విశే. (అ. ఆ. ఈ. అ.) ఎఱ్ఱనిది, రక్తవర్ణము గలది.

కం. తరుణప్రవాళ శోణో, దరతలమై శంఖచక్ర ధరమై వర పు,ష్కర పుష్కలమై హరికర, సరసీరుహ మనఁగ గలశజలనిధి చెలగున్. పాండు. 8. 147.

2. కొంచెమెఱ్ఱనిది. 3. పసుపు పచ్చనిది.

వి. అ. పుం. 1. ఎఱుపు. రక్తవర్ణము. 2. అగ్ని. 3. ఒక జాతి ఎఱ్ఱచెఱకు. 4. కొంచెమెఱ్ఱనిగుఱ్ఱము 5. శోణనదము. 6 అంగారక గ్రహము. 7. ఒకానొక సముద్రము. ఎఱ్ఱ సముద్రము. న. 1. రక్తము, నెత్తురు, సిందూరము.

శోణరత్నము సం. వి. అ. న. కెంపు, పద్మరాగము.

శోణాంబువు సం. వి. ఉ. పుం. ప్రళయకాలము నందు ద్రవించు మేఘవిశేషము.

శోణాశ్మము సం. వి. న్. పుం. 1. పద్మరాగము. కెంపు. 2. ఎఱ్ఱనిఱాయి.

శోణితపారణ సం. వి. ఆ. స్త్రీ. రక్తపుగూడు, రక్తాహారము.

శోణితపుఁడు సం. విశే. (అ. ఆ. అ.) రక్తము త్రావువాఁడు.

శోణితపురము సం. వి. అ. న. బాణాసురుని పట్టణము.

శోణితము సం. విశే. (అ. ఆ. అ.) ఎఱ్ఱనిది.

వి. అ. న. 1. నెత్తురు, రక్తము. 2. కుంకుమపువ్వు.

శోణితాహ్వయము సం. వి. అ. న. కుంకుమపువ్వు.

శోణిమము సం. వి. న్. పుం. ఎఱుపు, రక్తవర్ణము.

శోణితోపలము సం. వి. అ. పుం. కెంపు, పద్మరాగము ఇట్లే, శోణోపలము

శోథఘ్నము సం. విశే. (అ. ఈ. అ.) వాఁపును బోఁగొట్టునది

వి. అ. పుం. భల్లాతకి, నల్లజీడి చెట్టు.

శోథజిత్తు సం. విశే. త్ = శోథఘ్నము.

వి. త్. పుం. భల్లాతకి, నల్ల జీడిచెట్టు.

శోథజిహ్మము సం. వి. అ. పుం. పునర్ణవ, గజ్జేరు వృ. వి.).

శోథము సం. వి. అ. పుం. వాఁపు, ఉబ్బు.

శోథరోగము సం. వి. అ. పుం. రోగవిశేషము, జలోదరము.

శోథహృత్తు సం. విశే. (త్) వాఁపును బోఁగొట్టునది. వి. త్. పుం, నల్లజీడిచెట్టు.

శోధకము సం. విశే. (అ. ధి. కా. అ) 1. పవిత్రము చేయునది. 2. విరేచనకారి. 3. దిద్దునది, సరిచేయునది.

వి. అ. పుం. వ్యవకలనము. తీసివేత. న. 1. ఒక రకపు మన్ను.

శోధకుఁడు సం. వి. అ. పుం. 1. పవిత్రము చేయు మనుష్యుఁడు. 2. శుభ్రము చేయు మానవుఁడు.

శోధనకుఁడు సం. వి. అ. పుం. నేరము చేసిన వానిని శిక్షించు రాజకీయాధికారి, (చూ. మృచ్ఛకటికము)

శోధనము సం. విశే. (అ. ఈ. అ.) 1. పవిత్రము చేయునది. 2. శుభ్రము చేయునది. మొ. వి, వి. అ. న. 1. శుభ్రము చేయుట. 2. పుండు మొదలగు వానిఁ గడుగుట 3 తప్పుదిద్దుట. 4. పరిశీలనము.

ఆ ఆత్మశోధనంబు లవి ముఖ్యములు కాని, బాహ్యశోధనములు పనికిరావు శివధర్మ. 5. 49.

5. (ఋణము. మొ.) తీర్చుట 6. ప్రాయశ్చిత్తము, దోషపరిహారము చేసికొనుట. 7. (లోహములు శుద్ధిచేయుట 8 శాస్తి, శిక్ష. 9. (గణిత.) తీసివేత 10. అన్నభేది. 11. మలము, పురీషము. 12. విరేచనము. పుం. నిమ్మ (వృ. వి.).

శోధని సం. వి ఈ స్త్రీ 1. చీఁపురుకట్ట, సమ్మార్జని. 2, తమలపాకుల తీఁగ. 3. నీలి (వృ వి).

శోధము సం వి అ. పుం 1. పవిత్రముచేయుట. శుభ్రపరచుట. 3. దిద్దుట, సరిచేయుట. 4 (ఋణము మొ.) తీర్చుట. 5. ప్రతిక్రియ, మాఱుసేఁత.

శోధించు సం. స క్రి. 1. వెదకు. పరీక్షించు.

శా. శోధింపంబడె సర్వశాస్త్రములు రక్షోనాథ వేయేటికిన్. భాగ. 7. 183.

కం నానావిహారశైలో,ద్యానసభాతీర్థ దేవతాగృహ మృగయా,స్థానమున కరుగు నెడమును, మానుగ శోధింపవలయు మానవపతికిన్. భార. ఆది. 6. 103;

కం. బహువర్ష సహస్రంబులు, ద్రుహిణుండును హరియు నధ్యధోభువనంబుల్, బహులక్రియ శోధించిరి, దహనస్తంభంబు తుదయుఁ దన్మూలంబున్. శివరా. 1. 101.

గీ.………గూఢచారులు దేవ యీకుక్క వేసి కడుపు శోధింపు సకలంబు గానవచ్చు. వరాహ. 5 67.

2. శుద్ధిచేయు.

వ. యజనస్థానంబును సమ్మార్జనలేపనాదుల శోధించి ....శివరా. 1. 111.

శోధితము సం విశే. (అ. ఆ అ.) 1. శుభ్రము చేయఁబడినది. 2. పవిత్రము చేయఁబడినది, శుద్ధి చేయఁబడినది. 3. వస్త్రగాలితముఁ జేయబడినది. 4. దిద్దఁబడినది 5. తీర్పఁబడినది (ఋణము). 6. ప్రతిక్రియచేయఁబడినది, శాస్తి చేయఁబడినది. 7. నిరపరాధియని విడువఁబడినది.

శోధ్యము సం. విశే. (అ ఆ. అ.) 1 పవిత్రముచేయఁ దగినది శుద్ధిచేయబడినది. 2. శుభ్రపఱుపఁదగినది. శుద్ధిచేయదగినది. 3. తీర్పఁదగినది. (ఋణము మొ.). 4. ప్రతిక్రియ చేయఁదగినది.

శోధ్యుఁడు సం వి. అ. పుం. తనపై నారోపింపఁబడిన దోషము పరిహరించుకొనఁ దగిన పురుషుఁడు, ముద్దాయి, అభియుక్తుఁడు.

గీ. క్రొత్తకుండలోనఁ గ్రూరసర్పమునిడి, యర్చితముగఁ జేసి యందులోన, నిమ్మపండు వేసినెమ్మితోఁ దివియంగ, శోధ్యుఁడైనవాఁడు శుద్ధుఁడయ్యె. విజ్ఞా. కాం. 3. 121,

శోఫజిత్తు సం. వి. త్. పుం. నల్లజీడిచెట్టు. భల్లాతకి (వృ. వి.).

శోఫము సం. వి. అ. పుం. వాఁపు. ఉబ్బు.

శోఫహృత్తు సం, త్. వి, పుం. = శోఫజిత్తు.

శోభ సం. వి. ఆ. స్త్రీ. 1. ప్రకాశము వెలుఁగు. దీప్తి.

శా...దిశాస్తోమంబు శోభాదరి, ద్రాణం బయ్యె సరోజషండములు నిద్రాణంబు లయ్యెంగడున్. మను 3. 12.

2. చక్కఁదనము, సౌందర్యము. స్వాభావికసౌందర్యము, సొగసైన వర్ణము 3 అలంకారము. 4. పసుపు. 5. గోరోచనము.

శోభకృత్తు సం. వి త్. పుం. ప్రభవాదిసంవత్సరములలో నొకటి.

శోభన సం. వి. ఆ. స్త్రీ. 1. పసుపు 2. సౌందర్యవతి యగు స్త్రీ సుగుణములు గల స్త్రీ 3. గోరోచనము.

శోభనకము సం వి. అ. పుం. శోభాంజనము, మునగచెట్టు.

శోభనము సం. విశే· (అ. ఈ అ.)1. ప్రకాశించునది· 2. సుందరమైనది. 3 శుభప్రదమైనది. 4. బాగుగా నలంకరింపఁబడినది 5 సుగుణములు గలది.

వి. అ. పుం 1 (గ్రహము సూర్యాది). 2. శుభఫలములుకలుగుటకై చేసెడిహోమము. 3. విష్కంభాది యోగములలో నొకటి.

వి. అ. న. 1. స్త్రీలు వివాహాదులందు పాడునొక విధమగు పాట.

కం. ఆ లలనామణి కాగ, య్యాళి యొకానొక్క వేళ వక్కలితో సు, వ్వాలున్ శోభనములు ధవ,ళా లున్ మొదలైనపాటలం దగ నేర్పెన్. శుక. 1. 434.

(శ. ర. ఈప్రయోగమునే "సోబానలు" అని పఠించి "సోబాన" అను వేఱుపదము గానిచ్చెను)

2. పునస్సంధానము గర్భాధానము.

గీ. అపుడు సుముహూర్తమునుమ గర్గాదిమునులు

శోభనముఁ జేసి రాసిక్యశోభనములకు. రాధికా. 1. 110.

(ఈ రెండర్థములును తెలుఁగునందే కలవు)

3. సౌందర్యము. 4. పద్మము. 5. శుభము, శుభకర్మము.

సీ. కట్టెదుటను బూర్ణకలశద్వయం బతి, శోభనస్ఫూర్తిమై సొంపుమీఱఁ గని...కళా. 5. 35

కం. లాభంబు ధర్మముఖ్యము, గాభఁ బడి మార్గశుద్ధి గనుఁగొని కైకొల్లా భూవరునకు నిహపర, శోభనములు సేఁత చెప్పు శ్రుతివాక్యంబుల్. భార. శాంతి. 2. 410.

శోభాంజనము సం. వి. అ పుం. మునగ, శిగ్రువు (వృ. వి)

శోభి సం. విణ. (న్. నీ. న్.) 1. శోభించునది.

మాలిని. సుఃపరివృఢచూడా శోభిరత్నాంతువీచిస్ఫురణ శుభగపాదాంభోజ సంచార కేళి...... భార. విరా. 3. 65.

(ప్రకాశించునది).

2. సుందరము, మనోజ్ఞమైనది.

శోభించు సం. అ. క్రి. శోభిల్లు, ప్రకాశించు. (శ.ర.).

శోభితము సం. విణ. (అ. ఆ. అ.) 1 అలంకరింపఁబడినది, సొగసుగాఁ జేయఁబడినది. 2. సుందరమైనది, మనోహరమైనది.

శోభిల్లు(లు) సం. అ క్రి ప్రకాశించు.

మ. సుమహోవర్గచతుష్క పుష్పవితతిన్ శోభిల్లి... భార. ఆది. 1. 65.

ఉ....అది దీప్తతరంబగు నొడ్డనంబు శోభిల్లుచు వైరిదృష్టులకు భీకరమైచనుఁ గ్రౌంచనామకంబెల్లి ఘటింపు. భార. భీష్మ. 2. 20.

ఉ......ప శుభశ్లోకుని మానసాబ్జమున శోభిలెఁ దారకహంస మట్టి వాల్మీకిమహర్షిశేఖరు నమేయగుణాకరు నాశ్రయించెదన్. ఉ. రా. 1. 9.

ప్రకాశితమగు, బయల్పడు, ప్రకటమగు.

శా...మాగధు నెడన్ సామంబు దానంబు సం, భేదంబున్ బని లేదు దండవిధిశోభిల్లన్ బ్రయోగించి... భాగ. 10 పూ. 1580.

వ ఒకవంక కుడ్యనిభంబైవనభంబుశోభిల్లుచు... శివరహస్య. సభవ. 3. 145.

గీ...కాంతిపూరంబు శోభిల్లు శాంతమూర్తి. భార. విరా. 11.2.

శోషణము సం విణ. (అ. ఈ. అ.) 1 ఎండించునది, శోషిల్లఁ జేయునది. 2. వడలించునది, వాడించునది.

వి. అ. పుం. మన్మథుని బాణములలో నొకటి.

సీ...శుష్కోపవాస సంశోషణములు ... శివధర్మ. 5. 126.

న. 1. ఎండించుట, శోషిల్లఁజేయుట. 2. పీల్చుట, లయముచేయుట. 3. తఱిగిపోవుట, వ్యయమగుట. 4. వడలుట. 5. సొంఠి.

శోషము సం. వి. అ. పుం. 1. ఎండుట, ఇగిరిపోవుట, కంఠశోషము. 2. వడలుట, వాడుట. (ఉదా. శరీరశోషము) 3. శ్వాసకోశసంబంధమైన క్షయరోగము, క్షయరోగము.

శోషసంభవము సం. వి. అ. న. పిప్పలి వేరు.

శోషి సం. విణ. (న్. ణీ. న్.) వడలించునది, వాడఁజేయునది.

శోషించు సం. అ. క్రి. శుష్కించు, క్షీణించు.

సీ. రమియించుచును గామరాగాధికాసక్తిఁ జేసి శోషించి విచిత్రవీర్యుఁ డమరపురికిఁ జనిన...భార. ఆది. 4. 216.

మ. సురభిత్సైన్యము దైన్యముం బొరయుచున్ శోషించి హైన్యంబుతో, హరమోౖలన్ నిలువంగలేక వఱచెన్ హాహా నినాదంబులన్. భాగ. 10. 193.

వ...తద్విశిఖంబు లసంఖ్యాకంబులయి నిశాటుల శరీరంబులు శోషింపం జేయుచు...ఉ రా. 2.61

2 (√ శోషిల్లు) శుష్కింపఁజేయు, క్షీణింపఁజేయు.

మ. ...మానమాత్సర్య దూరులు నాఁజాలిన వారి పల్కులకు వైరుద్ధ్యంబు గావించు నజ్ఞులు భూనాథున కాప్తులున్ సఖులునై శోషింతు రత్యంతమున్. భార. ఆది. 8. 35.

శోషితము సం విణ (అ ఆ. అ) 1. ఎండినది, శోషిల్లినది. 2. వదలినది, వాడినది. 3. తఱిగినది, క్షీణించినది.

శోషిలు(ల్లు) సం. అ. క్రి. అణఁగు, శోషించు. (శోషిలు=వెనుదీయు అని భా.)

సీ. హాటకకోటముల గోహటికి శోషిలని దుర్వాఁగర్వాటోప పటుభటులు. వై. భా 6. 154.

శౌ

శౌండి సం. వి స్. పుం శౌండికుఁడు.

ఈ. స్త్రీ పిప్పలి (వృ. వి.).

శౌండికి సం. వి. ఈ. స్త్రీ 1. సారాయి మొదలగునవి కాఁచి యమ్మెడి స్త్రీ. 2. ఒక సంకీర్ణజాతి స్త్రీ.

శౌండికుఁడు సం. వి. అ. పుం. 1. సారాయి మొదలగువానిఁ గాఁచియమ్మెడివాఁడు. 2. ఒక సంకీర్ణజాతి పురుషుఁడు.

శౌండికేయుఁడు సం. వి అ. పుం. రాక్షసుఁడు.

శౌండిని సం, వి. ఈ స్త్రీ. శౌండికి.

శౌండీరుఁడు సం విశే. (అ. ఆ. అ) 1. గర్వించినవాఁడు. 2 ఉన్నతస్థితికి వచ్చినవాఁడు.

శౌండుఁడు సం. విశే. (అ ఈ అ.) 1 మద్యమందాసక్తి గలవాఁడు. 2. మద్యపానాదికముచే మత్తిక్కినవాఁడు. 3. గర్వముచే నొడలెఱుంగనివాఁడు. 4. (సప్తమీతత్పురుషమున) దక్షుఁడు, నిపుణుఁడు,

శా...గిరిరాట్కన్యాంఘ్రిపూజాక్రియా, శౌండ శ్రీధరకామిరడ్డిపురరక్షాదక్షిణ ప్రేక్షణా. శివధర్మ, 4. 118.

(ఉదా, దానశౌండుఁడు, అక్షశౌండుఁడు)

శౌకము సం. వి. అ. న. శుకసమూహము, చిలుకల గుంపు.

శౌక్తము సం. విశే. (అ. ఈ. అ.) పుల్లనిది.

శౌక్తికము సం. విశే. (అ. ఈ. అ.) 1, శక్తిసంబంధి, ముత్తెము సంబంధమైనది,

ఉ, సాగరసారవారిరుహ శౌక్తికమౌక్తికవిద్రుమద్రుమమైలాగురుచందనంబులు...భార. సభా. 2. 110.

2, పుల్లనిది,

శౌక్తికేయము సం. వి. అ. న. ముత్తెము.

శౌక్తేయము సం. వి ఆ న. ముత్తెము,

శౌక్రము సం. విశే (అ. ఈ అ.) శుక్రసంబంధమైనది, రేతస్సంబంధి.

శౌక్లికేయము సం. వి అ పుం. విషభేదము, ఒకవిధమైన విషము.

శౌక్ల్యము సం. వి. అ. న. శుక్లత్వము, తెలుపు ధావళ్యము.

శౌచకర్మము సం. వి. స్. న. శుద్ధిని గలిగించు హోమాది క్రియ, శుద్ధి సంస్కారము

శౌచకల్పము సం. వి అ. పుం శౌచ కర్మము.

శౌచకూపము సం. వి. అ. పుం మఱుఁగు దొడ్డి.

శౌచము సం వి అ న. 1. పారిశుద్ధ్యము, పవిత్రత, నైర్మల్యము.

వ. సకల కర్మంబుల యందు భావశౌచంబె శౌచంబు; బాహ్యశౌచంబు శౌచంబుగా దని ప్రమాణంబు లున్నవి. శివధర్మ. 5. 46.

2. పవిత్రము చేయుట, మురికి పోఁగొట్టుట. 4. యోగ్యత, మంచితనము.

శౌచాచారము సం. వి. అ. పుం శౌచ కర్మము.

శౌచికుఁడు సం. వి. అ. పుం. శుద్ధిచేయువాఁడు.

శౌచేయుఁడు సం. వి. అ. పుం. చాకలి, రజకుఁడు.

శౌటీరుఁడు సం. వి. అ. పుం. 1, గర్వి, గర్వము కలవాఁడు.

వి అ. పుం. 1. శూరుఁడు, 2. గర్వము గల మనుష్యుఁడు. 3. సన్న్యాసి, యతి. 4. నడుమంత్రపు సిరి గలవాఁడు.

శౌటీర్యము సం. వి. అ. న. 1. గర్వము, దురభిమానము. 2. పరాక్రమము, శౌర్యము.

శౌద్ధోదని సం. వి. ఇ. పుం. శుద్ధోదనుని పుత్త్రుఁడు, బుద్ధుఁడు.

శౌద్రము సం. విశే. (అ. ఈ. అ.) శూద్ర సంబంధి. శూద్రజాతి సంబంధమైనది.

శౌద్రుఁడు సం. వి. అ. పుం. ద్వాదశ విధ పుత్త్రులలో నొకఁడు. ద్విజాతులలో (బ్రాహ్మణ క్షత్త్రియ వైశ్యులలో) నొకనికి శూద్రాంగన యందుఁ పుత్త్రుఁడు.

శౌనకుఁడు సం. వి. అ. పుం. ఋగ్వేద ప్రాతిశాఖ

మొదలగునవి రచించిన యొక ఋషి.

శౌనము సం. వి. అ. న. పశుహింసా శాలలో నుంచిన మాంసము.

శౌనికము సం వి అ. పుం. వేఁట, మృగయ.

శౌనికుఁడు సం. వి. అ. పుం. 1 మాంస విక్రేత, కటిక వాఁడు. 2. పశులఁ బట్టువాఁడు, వేటకాఁడు.

శౌభము సం. వి. అ. పుం. పోఁకచెట్టు, క్రముకము (వృ. వి.).

న. హరిశ్చంద్రుని పట్టణము.

శౌభాంజనము సం. వి అ. పుం. శోభాంజనము.

శౌభికుఁడు సం వి. అ. పుం. గారడివాఁడు, ఐంద్రజాలికుఁడు. 2. వేటకాఁడు.

శౌభుఁడు సం. వి. అ. పుం వేలుపు, దేవుఁడు

శౌరసేని సం వి. ఈ. స్త్రీ. శూరసేన దేశమున వాడఁబడు భాష, ప్రాకృతభాషలలో నొకటి.

శౌరి సం. వి. ఇ. పుం. 1. కృష్ణుఁడు, విష్ణువు.

గీ. ... రాధ తనలోని వంతఁ దెలియఁ, జేసె శౌరికి నవ్యాపదేశముగను, రాధికా. 1. 141.

2. బలరాముఁడు. 3. శనైశ్చరుఁడు.

శౌర్పము సం. విశే. (అ ఈ. అ) శూర్ప సంబంధి శూర్పముతోఁ గొలువబడినది.

శౌర్యము సం. వి. అ. న. 1. పరాక్రమము.

ఉ. ... చూచెద నుద్ధతద్విష. త్సంతతికంఠ ఖండన విచక్షణ దక్షిణ బాహుశౌర్యమున్. కళా. 4.190.

2. బలము, శరీరదార్ఢ్యము 3. నాట్యకళయందలి వీరవిక్రమము.

శౌల్కికుఁడు పుం వి. అ. పుం. సుంకము వసూలు చేసెడియుద్యోగి.

శౌల్కుఁడు సం. వి. అ. పుం. శౌల్కికుఁడు.

శౌల్బ(ల్వ)కుఁడు సం. వి. అ. పుం. రాగి పని వాఁడు, కంచరి.

శౌవనము సం. విశే. (అ. ఈ. అ.) 1. శునకసంబంధి, కుక్కసంబంధమైనది. 2. కుక్కయొక్క స్వభావము గలది.

వి. అ. న. 1. కుక్క స్వభావము. 2. కుక్కసంతతి ఇట్లే శౌవము.

శౌవస్తికము సం విశే. (అ ఈ. అ.) 1. రేపటికి సంబంధించినది, మఱునాఁటిది, రేపటివరకు నుండునది 2 ఒకదినము మాత్రముండునది, నశ్వరమైనది.

శౌవాపదము సం. విశే. (అ. ఈ. అ) 1. శ్వాపద సంబంధి, అడవిజంతువులవలనఁ గలిగినది. 2. ఘాతుకము, క్రూరమైనది.

శౌష్కలము సం. వి. అ. న. ఎండిన మాంసము యొక్క మూల్యము.

శౌష్కలుఁడు సం. వి. అ. పుం. 1. శుష్కమాంస విక్రేత, ఎండినమాంస మమ్మువాఁడు. 2. ఎండు మాంసమును దినువాఁడు. శుష్కమాంస భక్షకుఁడు

శ్చోతనము సం వి. అ న. శ్చోతము.

శ్చోతము సం వి అ. పుం. స్రవించుట, కారుట.

శ్చ్యోతనము సం వి. అ న. శ్చోతము.

శ్చ్యోతము సం. వి. అ పుం. శ్చోతము.

శ్మశాననివాసి సం. వి. న్. పుం. 1. పిశాచము, దయ్యము 2. శివుఁడు ఇట్లే శ్మశానవర్తి, శ్మశానవాసి

శ్మశానము సం. వి. అ. న. శవములను గాల్చెడి, పూడ్చెడి తావు, వల్లకాఁడు, మసనము.

ఆ. ఆ శ్మశానగమను లంతిమచుట్టంబు, లగ్నిఁగలిపి మరలు నఖిలమైన జ్ఞాతిజనము.... భార. శాంతి. 6. 235.

శ్మశానవేశ్మము సం. వి. న్. పుం. పిశాచము, దయ్యము.

శ్మశానవేశ్ముఁడు సం. వి. న్. పుం. శివుఁడు.

శ్మశానవైరాగ్యము సం. వి. అ న. శ్మశానము చూచుటవలనఁ దాత్కాలికముగఁ గలిగిన విరక్తి, స్థిరముగాని వైరాగ్యము.

శ్మశానశూలము సం. వి. అ. పుం. న. శ్మశానమునందలి కొఱత వేసెడికొయ్య.

శ్మశానాలయము సం. వి. అ. పుం. శ్మశానస్థలము.

శ్మశ్రుముఖి సం. వి. ఈ. స్త్రీ గడ్డము, మీసములు గల స్త్రీ.

శ్మశ్రులుఁడు సం. విశే. (అ ఆ. అ.) గడ్డము, మీసముగలవాఁడు.

శ్మశ్రువర్ధకుఁడు సం. వి. అ. పుం. మంగలి.

శ్మశ్రువు సం. వి. ఉ. న. పురుషుల ముఖమున నుండు రోమముల సమూహము. మీసము గడ్డము.

వ. ... శుక్లాంబరాభరణ మాల్యానులేపనుండు జ్యోత్స్నావీత పలితకేశశ్మశ్రుశోభిత దేహుండును ... భార. ఆది. 6. 9.

శ్మలితము సం. వి. అ. న. తటాలునఁ గనురెప్ప వేయుట, ఱెప్పపాటు.

శ్యానము సం. విశే. (అ. ఆ. అ.) 1. పోయినది, 2. పేరుకొనినది, గట్టిపడినది. 3. జిగురైనది, బంకగా నున్నది. ఎండినది, ఇంకినది. వి. అ. న. పొగ.

శ్యామ సం. వి. ఆ. స్త్రీ 1. రాత్రి.

ఆ రాజశేఖరుఁడు సమ్యక్శ్యామాప్తిఁ, బెంగు దేచమాలఁ బరిణయించెఁ, గుముదబాంధవుఁడు కువలయానందుఁడై, శ్యామఁ బరిణయించు చందమునను శివధర్మ 1. 43.

2. యౌవన మధ్యస్థురాలగు స్త్రీ పడుచది. 3 నీడ, ఛాయ 4. బిడ్డలను గనని స్త్రీ. 5. నల్లని స్త్రీ 6. పార్వతి 7. యమునానది. 8. ఆవు. 9, పసుపు 10 నల్ల పిప్పిక. 11. నీలి (వృ.వి.). 12. ప్రేకణము (వృ.వి.). 13 నల్లతులసి (వృ. వి.). 14 మామెన (వృ.వి.). 5. బావంజి (వృ. వి.)

శ్యామకంఠము సం. వి. అ. పుం. నీలకంఠము. నెమిలి.

శ్యామకంఠుఁడు సం. వి. అ. పుం. శివుఁడు, నీలకంఠుడు.

శ్యామకర్ణము సం. వి. అ. పుం. అశ్వమేధయాగమునకుఁదగిన గుఱ్ఱము.

శ్యామపత్త్రము సం. వి. అ. పుం తాపింఛము, తమాల వృక్షము.

శ్యామము సం. విశే. (అ. ఆ. అ.) 1. నల్లనిది, నీల వర్ణము గలది. 2 గోధూమ వర్ణము గలది. 3 నీడ గలది. 4 ఆకుపచ్చన నల్లన కలసినది. వి. అ. పుం. 1. నలుపు, నీలవర్ణము. 2. ఆకుపచ్చ. 3. మేఘము. 4 కోకిలము, 5. యమునా నదీ తీరమునఁ బ్రయాగ క్షేత్రమునందున్న వటవృక్షము. 6. ఉమ్మెత్త (వృ. వి.).

న. 1. సైంధవ లవణము 2. [illegible]ము.

శ్యామ(మా)ల సం. వి. ఆ. స్త్రీ. [illegible]

శ్యామలము సం. విశే. (అ. ఆ. అ.) 1. నల్లనిది, నీల వర్ణము గలది.

మత్త. శ్యామలావయవం చరాచర సద్గురుం. ధర్మఖం. 1. 71

కం. శ్యామలకాలాగురుజనవ, ధూమ మెదలు సుఖ మొనర్చె. పాండు. 4. 12

వి. అ. పుం. 1. నలుపు, నీలవర్ణము 2. మిరియము. 3. పెద్దతుమ్మెద. 4. వటవృక్షము, (రావి (వృ. వి.) అని శ. ర.)

శ్యామలిక సం. వి. ఆ. స్త్రీ. నీలి (వృ. వి)

శ్యామలిమము సం. వి. న్. పుం. నలుపు, నీలవర్ణము.

శ్యామశబలములు సం. వి. అ. పుం. బ. యముని వెంటనుండెడి నాలుగు కన్నులు గల జంట కావలి కుక్కలు.

శ్యామసుందరుఁడు సం. వి. అ. పుం. కృష్ణుఁడు.

శ్యామాంగము సం. విశే. (అ. ఈ. ఆ. అ.) నల్లని యవయవములు గలది.

వి. అ. పుం. బుధగ్రహము

శ్యామా(మ)కము సం. వి. అ. పుం. సస్యవిశేషము, చామ (వృ. వి.) బ. ఒక దినుసు ధాన్యవిశేషము, చామలు.

శ్యామిక సం. వి. ఆ. స్త్రీ 1. నలుపు, కృష్ణవర్ణము. 2 లోహముల మాలిన్యము లోహాంతర సంసర్గాది దోషము.

శ్యామితము సం. విశే. (అ. ఆ. అ.) నల్లగాఁ జేయఁబడినది.

శ్యాలకి సం. వి. ఈ. స్త్రీ. భార్యాసోదరి, మఱఁదలు భార్య తోఁబుట్టినది. ఇట్లే శ్యాలి.

శ్యాలకుఁడు సం. వి. అ. పుం. 1. భార్యతోఁబుట్టిన వాఁడు 2. దుష్టుడైన శ్యాలుఁడు.

శ్యాలిక సం. వి. ఆ. స్త్రీ. శ్యాలకి,

శ్యాలుఁడు సం. వి. అ. పుం. భార్య తోఁబుట్టిన వాఁడు.

శ్యావతైలము సం. వి. అ. పుం. మామిడిచెట్టు.

శ్యావము సం. విశే. (అ. ఆ. ఈ. అ.) 1. నలుపు పసుపు కలిసిన వన్నె గలది, కోఁతివన్నె గలది, కపిశము. 2. నలుపు, పసుపు కలిసిన వన్నె, కోఁతివన్నె. కపిశవర్ణము.

శ్యేతము సం. విశే. (అ. తీ. నీ. అ.) తెల్లనిది. శ్వేత వర్ణము గలది.

వి. అ. పుం. తెలుపు, శ్వేతవర్ణము.

శ్యేనంపాత సం. వి. ఆ. స్త్రీ. వేఁట, మృగయ.

శ్యేనచితుఁడు సం. వి. ద్. పుం. డేగతో వేటాడువాఁడు, డేగను పెంచి వేఁటమప్పువాఁడు.

శ్యేనజీవి సం. వి. న్. పుం. శ్యేనచితుఁడు.

శ్యేనము సం. విశే. (అ. ఈ. అ.) తెల్లనిది.

వి. అ. పుం. 1. తెలుపు, శ్వేతవర్ణము. 2. డేగ. 3. తీవ్రత, ఉగ్రత్వము.

శ్యైనావపాతము సం. వి. అ. పుం. డేగ తటాలునఁ దన్నికొనిపోవుట.

శ్యైని సం. వి. ఈ. స్త్రీ. ఆడుడేగ.

శ్యో(శా)నాకము సం. వి. అ. పుం. దుండిగము, ఒకానొక చెట్టు (వృ. వి.).

శ్రంథనము సం. వి. అ. న. 1. కూర్చుట, గ్రథనము 2. వదులుచేయుట, 3. చంపుట, వశింపజేయుట.

శ్రంథము సం. వి. అ. పుం. 1. సడలించుట, వదులు చేయుట, నిర్బంధము నుండితొలగించుట. 2. వదులు, బిగువులేమి. 3. కూర్చుట, కూర్పు, గ్రథనము.

శ్రంథితము సం. విశే. (అ. ఆ. అ.) 1. సడలింపఁబడినది, నిర్బంధమునుండి తొలగింపఁబడినది. 2. గ్రథితము, కూర్పఁబడినది. 3. గాయపఱుపఁబడినది. 4. జయింపఁబడినది. 5. సంతోషపఱుపఁబడినది.

శ్రంధుడు సం. వి. అ. పుం. విష్ణువు.

శ్రథనము సం. వి. అ. న. 1. వధము, చంపుట. 2. సడలించుట, వదులుచేయుట, విడుచుట, యత్నము, పూనిక. 4. కూర్చుట, కట్టుట. 5. అధిక సంతోషము.

శ్రద్దధానుఁడు సం. విశే. (అ. ఆ. అ.) విశ్వాసము గలవాఁడు, నమ్మకమున్నవాఁడు.

ఆ. వె. కాన మేలు శ్రద్ధధాను డగుట. భార. శాంతి. 5. 251.

శ్రద్ధ సం. వి. ఆ. స్త్రీ. 1. నమ్మకము, విశ్వాసము. 2. ఆస్తిక్యబుద్ధి, స్మృత్యుక్తములైన ధర్మకార్యములందలి ప్రత్యయము.

సీ. ...శ్రద్ధా ప్రథమములు సకలధర్మంబులు
శ్రద్ధయ మధ్యాంతసంస్థితంబు. శివధర్మోత్తరము 1. 142

3. మనఃప్రసాదము, మనస్సు కలత నొందకుండుట, శాంతి.

కం. ... శ్రద్ధయనం, జనునది జీవాత్మ సుప్రసన్నత
సుమ్మీ. భార. శాంతి. 5. 245.

4. చనవు, పరిచయము. 5. ఆదరము. 6. తీవ్రేచ్ఛ, ఆసక్తి 7. గర్భిణి యొక్క కోరిక.

శ్రద్ధము సం. విశే. (అ. ఆ. అ.) నమ్మినది. విశ్వసించినది.

శ్రద్ధాలు(ళు)వు సం. విశే. (ఉ) 1. నమ్మువాఁడు, విశ్వసించువాఁడు. 2. కోరువాఁడు.

వి. ఉ. స్త్రీ. ఏవేని వస్తువులను గోరు గర్భవతి, వేవిళ్ళు గలది.

శ్రపణ సం. వి. ఆ. స్త్రీ ఉడికించుట, వండుట.

శ్రపణము సం. వి. అ. న. = శ్రపణ.

శ్రపిత సం. వి. ఆ. స్త్రీ. అన్నము వార్చిన గంజి.

శ్రపితము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఉడికింపఁబడినది. 2. వండబఁడినది. వి.అ.న. వండిన మాంసము, పక్వమాంసము.

శ్రమజలము సం. వి. అ. న. చెమ్మట, స్వేదము.

శ్రమణ సం. వి. ఆ. స్త్రీ. 1. సన్యాసిని, యోగిని. 2. భక్తురాలు. 3. మనోజ్ఞురాలు, ఇంపైన స్త్రీ. నీచజాతి స్త్రీ. 5. చిఱువేరు (వృ. వి.). 6. జటామాంసి.

శ్రమణి సం. వి. ఈ. స్త్రీ = శ్రమణ.

శ్రమణుఁడు సం. విశే. (అ. ఆ. ఈ. అ.) 1. కష్టపడువాఁడు. 2. నీచకృత్యములవలన జీవించువాఁడు.

వి. అ. పుం. 1. సన్యాసి, భిక్షువు. 2. బౌద్ధసన్యాసి 3. బుద్ధదేవుఁడు. 4. బిచ్చగాఁడు, యాచకుఁడు.

శ్రమము సం. వి. అ. పుం. 1. పాటు, కష్టము, కష్ట

పడుట. 2 ఆయాసము, అలసట.

గీ... గూర్చుండెఁ దత్సవిధ ప్రదేశమండపంబున
నధ్వశ్రమంబు కతన. కళా. 8. 174.

చం.... శ్రమమున సొలుచుండియు బరాక్రమ
సంపద సొంపుమీఱ. భార. కర్ణ. 315.

3. దుఃఖము, బాధ. 4. పాపపరిహారార్థము పడు కాయక్లేశము, తపస్సు. 5. (దేహదార్ఢ్యమునకై చేసెడు) వ్యాయామము. 6. యోధులుచేయు శస్త్రాభ్యాసము.

శ్రమస్థానము సం. వి. అ. న. శరీరవ్యాయామ స్థలము, సాముచేయు చోటు

శ్రమాంబుపు సం. వి. ఉ. న. చెమట, స్వేదము.

శ్రమి సం. విశే. (న్. జీ. న్.) 1. కష్టపడువాఁడు, శ్రమ నొందువాఁడు. 2. కార్యసాధనమునకై యత్నించువాఁడు. 3. ఆయాసపడువాఁడు.

శ్రయణము సం. వి. అ న. — శ్రయము.

శ్రయము సం. వి. అ. పుం, ఆశ్రయము, రక్షకస్థానము.

శ్రవణ గోచరము సం. విశే. (అ. ఆ. అ.) శ్రవణేంద్రియమునఁ దెలియవచ్చునది. వి. అ. పుం. వినఁబడునంత దూరము, కూఁతవేటు దూరము.

శ్రవణపథము సం. వి. అ. పుం. 1. శ్రోత్రేంద్రియ మార్గము, చెవికి వినఁబడునంత దూరము, కూఁత వేటు దూరము.

శ్రవణపాలి (ళి) సం. వి. ఇ. ఈ. స్త్రీ. చెవిమొన.

శ్రవణపాశము సం వి అ. పుం. చక్కని చెవి.

శ్రవణము సం. వి. అ. పుం. న. 1. చెవి, శబ్దమును గ్రహించెడి యింద్రియము.

చం......... శ్రవణవిదారణం బయిన శబ్దము
దానిది యేమియొక్కొ. భార. సభా. 1. 12

సీ...శ్రవణకుండలములు చంద్రుఁ గెల్చిన నెమ్మొ
గమునకు నీరాజనము లొసంగ.
రఘు. రామా. 1. 20

2. శ్రవణనక్షత్రము. 3. (గణిత.) విషమ కర్ణము, త్రిభుజమునందలి సమకోణమున కెదురుగానుండు భుజము. న. 1. వినుట. 2. చదువు, విద్య. 3. కీర్తి. 4. వేదము. శ్రుతి. 5. సంపద, ఐశ్వర్యము.

శ్రవణసుభగము సం. విశే. (అ. ఆ. అ) చెవికిం పైనది.

శ్రవణానందము సం. వి. అ పుం. వీనులవిందు.

శా...మాన జాలనటించు నేఁడు శ్రవణానందం
బుగాఁ బల్కుచున్. మను 6. 107.

శ్రవణోదరము సం వి అ న. కర్ణరంధ్రము, చెవిగూఁడు.

శ్రవము సం వి అ పుం 1. వినుట. 2. చెవి, శ్రోత్రేంద్రియము. 3. విషమకర్ణము. 4 కీర్తి, ప్రసిద్ధి.

శ్రవస్యము సం. వి. అ. న. కీర్తి, ప్రసిద్ధి.

శ్రవస్సు సం. వి. స్. న. — శ్రవము. 1. చెవి, శ్రోత్రేంద్రియము.

శా............... విప్రవేషాఢ్యాకృతిక్కృత్యవంచిత
బలిన్ జతుశ్రవస్తల్పు .... సింహా. భా. 1. ఆ.
2. 181.

2. కీర్తి. 3. సంపద, ధనము. 4. మంత్రము, ప్రశంసింపఁదగిన కృత్యము, మంచిపని.

శ్రవాయ్యము సం. వి. అ. పుం. యజ్ఞపశువు.

శ్రవిష్ఠ సం. వి. ఆ. స్త్రీ 1. ధనిష్ఠా నక్షత్రము. 2. శ్రవణనక్షత్రము.

శ్రవిష్ఠాజుఁడు సం. వి. అ. పుం. బుధుఁడు, బుధ గ్రహము

శ్రాంతత సం. వి. ఆ. స్త్రీ. అలసట, ఆలవు.

ఉ ఇంతకు మున్న సెల్లె పదియేడుదినంబుల సం
గరం, బతిశ్రాంతతఁ గుంది రిందుఁ గల సైనికులు
... భార. శల్య. 1. 50.

శ్రాంత సంవాహనము సం వి. అ. న. అలసినవాని శ్రమము దీర్చుట.

శ్రాంతి సం. వి. ఇ. స్త్రీ 1. ఆయాసము, అలసట, శ్రమము.

సీ. అధ్వనీనశ్రాంతిహరణార్థమై తరు, వాటికావళి
పథావళి ఘటించి. ధర్మఖం. 1. 143.

శ్రాంతుఁడు సం విశే. (అ. ఆ. అ.) 1. అలసినవాఁడు, ఆయాసపడినవాఁడు.

శ్రాంత స్త్రీ.

కం.... అచ్చర గర్వశ్రాంతయగుటను గనుఁగొని...
మను. 3 124.

శ్రాంతము [illegible].

క. శ్రాంతి ఒయ్యొను వాహన, [illegible]తానం బెల్ల ... భా. కృష్ణ. [illegible].

3. మనశ్శాంతిగలవాఁడు, వి అ పుం. సన్న్యాసి, యతి.

శ్రాణ సం. వి ఆ స్త్రీ వరియన్నపు గంజి.

శ్రాణము సం. విణ (అ. ఆ అ.) 1. పక్వమైనది, ఉడికినది 2. చెమ్మగలది, తడిది. వి. అ. న ఉడికిన మాంసము మొ॥

శ్రాద్ధదినము సం. వి. అ. పుం న. చచ్చిపోయిన బంధువు నుద్దేశించి ప్రతిసంవత్సరమునను శ్రాద్ధము పెట్టెడి దినము, ఆబ్దికము, తద్దినము

శ్రాదదుఁడు సం వి. అ. పుం శ్రాద్ధము పెట్టువాఁడు

శ్రాద్ధదేవుఁడు సం. వి. అ పుం 1. శ్రాద్ధాధిష్ఠాన దేవత. 2. యముఁడు.

శ్రాద్ధము సం విణ. (అ ఆ అ) విశ్వాసము గలది. నమ్మికగలది. వి. అ. న 1. ఉత్తరక్రియ. చచ్చిపోయిన బంధువుల నుద్దేశించిచేయఁబడు కర్మ విశేషము.

గీ అగ్నిహోత్రంబు బలికర మతిథిపూజ. శ్రాద్ధమును దానవిధియు నశక్తరక్ష, సర్వభూతానుకంపయు సంయమీంద్ర, తద్గుణంబును గృహికి నుత్తమమతంబు సూత ఆ 2. 161.

(అది నిత్యము, నైమిత్తికము, కామ్యము అని త్రివిధము.) 2. శ్రాద్ధకాలమున నిచ్చినదానము

శ్రాద్ధికము సం. విణ (అ. ఈ అ.) శ్రాద్ధసంబంధి. వి అ న. శ్రాద్ధమం దిచ్చినదానము.

శ్రాద్ధికుఁడు సం. వి. అ పుం. శ్రాద్ధమందలి దానము పుచ్చుకొనువాఁడు.

శ్రాద్ధీయము సం. విణ. (అ ఆ. అ) శ్రాద్ధసంబంధి.

శ్రామము సం. వి. అ. పుం 1. మాసము, నెల 2. మంటపము, వేదిక 3. తాత్కాలికోపయోగమునకై నిర్మించిన కుటీరము.

శ్రాయము సం వి. అ పుం. శరణము, రక్షణ స్థానము, ఆశ్రయము.

శ్రావకము సం. వి అ పుం [illegible] వ్యాప్తమగు శబ్దము 2. కాకి.

శ్రావకుఁడు సం వి అ పుం 1 వినెడివాఁడు, శ్రోత. 2. శిష్యుఁడు 3. బౌద్ధసన్యాసి, బౌద్ధభక్తుఁడు.

మత్తకోకిల శ్రావకాళి [illegible] విన్ [illegible]సజాభరే ఫల దిగ్విరామావహంబుగ మత్తకోకిల యంద్రు దనిఁ గవీశ్వరుల్. కవిజన. ష [illegible] 6

4 తన మతమును విడిచి యన్యమతము నవలంబించినవాఁడు

శ్రావణము సం. విణ (అ. ఈ. అ) శ్రవణసంబంధి, చెవికి సంబంధించినది 2 శ్రవణ నక్షత్రమునఁబుట్టినది

వి అ పుం. 1 శ్రావణ మాసము. న. 1. వినిపించుట 2 వినుట వలనఁ గలిగిన జ్ఞానము, శ్రుత పాండిత్యము.

శ్రావణి సం. వి ఈ స్త్రీ 1. శ్రావణ శుక్ల పూర్ణిమ. 2 శ్రావణ శుక్లపౌర్ణమాసి నాటి నూతన యజ్ఞోపవీతధారణ రూపమైన సంస్కారవిశేషము.

శ్రావణికము సం. విణ. (అ. ఈ అ) శ్రావణమాసమునకు సంబంధించినది. వి అ. పుం. శ్రావణ మాసము

శ్రావణుఁడు సం. వి అ పుం 1. భిన్నమతావలంబి 2 వంచకుడు, మోసగాఁడు. 3 దశరథునిచేఁ బొరపాటున బాణముతోఁ గొట్టఁబడి చనిపోయిన వైశ్యఋషి

శ్రావము సం వి అ పుం 1. వినుట 2. ప్రావము, కాఱుట.

శ్రావస్తి సం వి. ఇ ఈ స్త్రీ గంగాతీరము నందలి యొకానొక పట్టణము.

శ్రావితము సం. విణ (అ ఆ. అ.) వినిపింపఁ బడినది, తెలుపఁబడినది

శ్రావ్యము సం. విణ. (అ ఆ అ) 1. వినఁదగినది (దృశ్యము కానిది) 2. వినఁబడునట్టిది 3. విన నింపైనది.

శా. శ్రావ్యంబై చెలఁగన్ గభీరమధుర జ్యానాద ముద్దామదీర్ఘవ్యాపార నిరూఢతం బ్రతిశరారంభంబు మర్దించుచున్. భార. విరా. 5. 132.

శ్రాహి వి (ఈ పదము శాసన వాఙ్మయము నందే కానవచ్చుచున్నది) వర్తమాన సంవత్సరము.

1. ... ...

2. వనచక్రవర్తి శ్రీ రాజాధిరాజ దేవర విజయ రాజ్య

3. సంవత్స(ర)ంబులు 31 గుశ్రాహి శ్రీమద్ద్రాక్షా రామమున

4. శ్రీ భీమేశ్వర మహాదేవరకు .... ద. శా. 1100

10. శ్రీ రాజరాజ చోడదేవర విజయరాజ్య సంవత్సరగు శ్రాహి దిన 1(౯)ఉణ్ణందు(లో) సంక్రాంతి శుద్ధ 5 బుధవారము.

... .ద. శా. 1132., దా శా. 1107., ద. శా. 1152.

శ్ర్యాహ్వము సం. వి. అ. న. పద్మము, తామరపువ్వు.

శ్రితము సం. విణ. (అ. ఆ. అ) 1. ఆశ్రయించినది, దరిచేరినది, పొందినది.

కం. ..... శ్రితవదనాలంకరిష్ణు జిష్ణున్ విష్ణున్. భాగ. 10. 109.

2. అనుకొనినది. 3. కూడినది. 4. రక్షితము, రక్షింపఁబడినది 5. సేవితము, సేవింపఁబడినది. గౌరవింపఁబడినది. 6. సహాయము, తోడయినది. 7. వ్యాపించినది, క్రమ్మినది. 8. కలిగియున్నది, ఇమిడ్చికొని యుండునది 9. గుంపుగానున్నది, సంఘముగా నున్నది. 10. సంపన్నమైనది, సహితమైనది.

శ్రితి సం వి. ఇ స్త్రీ ఆశ్రయించుట, దరిఁజేరుట, సాహాయ్యము కోరుట.

శ్రియంమన్యుఁడు సం విణ. (అ ఆ. అ.) 1. తన్ను లక్ష్మీసంపన్నునిగాఁదలఁచుకొనువాఁడు, తాను గొప్పవాఁ డనుకొనెడివాఁడు. 2. గర్వి. గర్వము గలవాఁడు.

శ్రీ సం. వి ఈ. స్త్రీ. 1. శ్రీకారము. 2. లక్ష్మి.
సీ. శ్రీలు దారాట నాశ్రితపద్మకర్ణికాకృతిఁ
జెవు లక్కమల కర్ణికల మెఱయ .... ఆము.
4. 163.

శ్రీ సం. వి ఈ. స్త్రీ. 1 ధనము, సంపద, సమృద్ధి.
కం. ... సునిశితబాణో, ద్దామప్రసాద విభవ, మార్తుర కద్భుతంబు సేసెం గడిమిన్ భార విరా. 5. 36.

కం. .... సమస్తభూములు విజయశ్రీమహిమను సాధించె... భార. సభా. 2. 105.

2. రాజ్యలక్ష్మి, రాజ్యసంపత్తు.

ఉ. ....ఉన్నత శ్రీగుణయుక్తిమైఁ బరగు...సభా. 2. 100.

కం. ... పాండవేయుల శ్రీ యిమ్మెయిఁ గొనివ నిన్నుఁ జీయవరె యొరుల్. భార. సభా. 2. 185.

3. ఉన్నతస్థితి, గొప్ప హోదా.

తే గీ ..కానఁ బాండవశ్రీ యుపేక్ష్యంబుగాదు, సభా. 2. 145.

4. చక్కఁదనము, శోభ, కాంతి.

ఆ. వె... సిద్ధకన్య యొక్క శ్రీ సమృద్ధి సర్వ లక్షణప్రశస్తాంగి యిది. భార. ఆది 7 72

5. ఛాయ, రంగు. 6. లక్ష్మీదేవి.

ఉ. శ్రీ నతికిం బ్రియం బెసగ జేర్చిన యుయ్యెల లీల...పారి. 1. 1.

7. గొప్పఁదనము, ఉత్తమత్వము 8. అలంకారము. 9. బుద్ధి 10. దివ్యశక్తి, అమానుషశక్తి. 11. ధర్మార్థకామము లను త్రివర్గము. 12. సరళ వృక్షము. 13. మారేడుచెట్టు 14. లవంగము 15. చంద్రుని పంద్రెండవ కళ. 16. సరస్వతి 17 వాక్కు, మాట. 18. కీర్తి, ప్రసిద్ధి. 19. పుం శ్రీరాగము. సంగీతమునఁ బ్రధానమగునా రాగములలో నొకటి. 20. సాలెపురుగు.

మ. ... శ్రీ కాళహస్తీశ్వరా.

21. కీర్తి. 22 విషము.

కం. శ్రీకంఠ చాప ఖండన పాకారి ప్రముఖ వినుత...భాగ. 1. 1.

23. ఉపకరణము.

(శ్రీకృష్ణుఁడు, శ్రీరాముఁడు మొదలగు దేవతా నామములకును; శ్రీ వాల్మీకి, శ్రీ జయదేవుఁడు మొదలగు మహాత్ముల నామములకును; శ్రీ రామా

యణము, శ్రీ భాగవతము మొదలగు గొప్ప గ్రంథముల నామములకును, వాని గౌరవము తెలుపుటకు నామములకు ముందుగా నుపయోగింపఁబడెడి పదము. మఱియు పత్రిక (ఉత్తరము)ల మొదటను, గ్రంథారంభమునను శుభసూచకముగా నుపయోగింపఁబడెడి పదము).

శ్రీకంఠసఖుఁడు సం. వి. అ. పుం. కుబేరుఁడు.

శ్రీకంఠుఁడు సం. వి. అ. పుం. 1. శివుఁడు
మ. శివలోకంబున కేఁగియుండు నపుడు శ్రీకంఠుఁడై పొందుగన్. శివధర్మ. 3. 28.
2. భవభూతి అనునొక కవి.

శ్రీకరణము సం. వి. అ. న. లేఖిని; కలము.

శ్రీకరము సం. విశే. (అ. ఈ. అ) ఐశ్వర్యమును గలిగించునది.
వి. అ. పుం. పద్మము

శ్రీకరుఁడు సం. వి. అ. పుం. విష్ణువు.

శ్రీకాంతుఁడు సం. వి. అ. పుం విష్ణువు.

శ్రీకారము సం. వి. అ. పుం. జాబు మున్నగునవి వ్రాయునపుడు మొట్టమొదట శుభారంభముగా వ్రాసెడి శ్రీయను పదము.

శ్రీకారి సం. వి. న్. పుం. ఒకజాతి లేడి.

శ్రీఖండము సం. వి. అ. పుం. న. 1. మంచిగంధము.
శా. ...శ్రీఖండ, కర్పూర క్షోదవిపాండు నిర్మల యశఃపూర్ణ క్షమామండలా. శృం. నై. 1. 111.
2. చందనము. (వృ. వి.).
కం. శ్రీఖండ శీతనగ మధ్యాఖండ క్షోణీ మండలాఖండల... మను. 2. 1.

శ్రీగదితము సం. వి. అ. న. చిన్న నాటకము, ఒక విధమైన యుపరూపకము.

శ్రీగర్భము సం. వి. అ. పుం. ఖడ్గము, కరవాలము.

శ్రీగర్భుఁడు సం. వి. అ. పుం. విష్ణువు.

శ్రీగ్రహము సం. వి. అ. పుం. పక్షులు నీరుత్రాగెడి తొట్టె.

శ్రీఘనము సం. వి. అ. న. 1. పుల్ల పెరుగు, మీఁగడ పెరుఁగు.

శ్రీఘనుఁడు సం. వి. అ. పుం. 1. బుద్ధదేవుఁడు. 2. ఒకానొక బౌద్ధసన్యాసి.

శ్రీచక్రము సం. వి. అ. న. 1. భూగోళము. 2. ఇంద్రరథము యొక్క చక్రము. 3. యంత్రభేదము, త్రిపురసుందరి పూజకంగమైన యొకానొక యంత్రము.

శ్రీచూర్ణము సం. వి. అ. న. తిరుచూర్ణము.

శ్రీతాలము సం. వి. అ. పుం. ఒక జాతి తాటి చెట్టు.

శ్రీదుఁడు సం. వి. అ. పుం. కుబేరుఁడు.

శ్రీధరుఁడు సం. వి. అ. పుం. విష్ణువు. ఇట్లే శ్రీదయితుఁడు మొ.
గీ. బలిమి కలుముల జులుములు బలియుఁ జోరవ చేసి చూచెద ననుచు వా శ్రీధరుండు. రాధికా. 4. 18.

శ్రీనగరము సం. వి. అ. న. ఒకానొక పట్టణము.

శ్రీనివాసుఁడు సం. వి. అ. పుం. విష్ణువు.
గీ. సారెకు నొనర్చు శైత్యోపచారవిధుల శ్రీనివాసుండు మెల్లన సేదదేఱె. రాధికా 3. 168.
ఇట్లే శ్రీనికేతనుఁడు.

శ్రీపంచమి సం. వి. ఈ. స్త్రీ. మాఘశుక్ల పంచమీ తిథి.

శ్రీపతి సం. వి. ఇ. పుం. 1. విష్ణువు. 2. రాజు, చక్రవర్తి.

శ్రీపథము సం. వి. అ. పుం. రాజమార్గము, పెద్దబాట.

శ్రీపర్ణము సం. వి. అ. న. పద్మము, తామర.

శ్రీపర్ణి (క) సం. వి. ఈ. ఆ స్త్రీ. 1. శాల్మలి, బూరుగు (వృ. వి.). 2. గుమ్మడు. 3. చేకు.

శ్రీపర్వతము సం. వి. అ. పుం. శ్రీశైలమను ప్రసిద్ధిఁజెందిన దక్షిణాపథమునందలి యొక పవిత్రమైన పర్వతము.

శ్రీపిష్టము సం. వి. అ. పుం. కర్పూర తైలము.

శ్రీపుత్రము సం. వి. అ. పుం. ఉచ్చైశ్శ్రవము, ఇంద్రుని గుఱ్ఱము

శ్రీపుత్రుఁడు సం. వి. అ. పుం. 1. మన్మథుఁడు. 2 చంద్రుఁడు.

శ్రీపుష్పము సం. వి. అ. న. లవంగము, ఒకానొక

సుగంధ ద్రవ్యము (పద్మకాష్ఠము).

శ్రీఫల సం. వి. ఆ. స్త్రీ. 1. నీలి వృ.వి.) 2. ఉసిరిక వృ. వి.).

శ్రీఫలము సం. వి. అ. పుం. బిల్వము, మారేడు (వృ. వి.)

శా. నారంగార్జున పాటలీవకుళపున్నాగామ్లభల్లాతమం,దారాశోకకదంబ పూగ కదళీ ద్రాక్షా వటాశ్వత్థఖ,ర్జూర శ్రీఫలనారికేళ బదరీరుద్రాక్షముఖ్యావనీ, జారామంబులు ... శివధర్మోత్తరము. 2. 48

స. మారేడుపండు.

శ్రీఫలి సం. వి. ఈ. స్త్రీ. శ్రీఫల.

శ్రీమంతము సం. విశే. (త్. తీ. త్.) 1. మంగళాకరము. 2. సంపద గలది. 3. శుభప్రదము.

శా. శ్రీమంతంబు శిరోగ్రధామసుషమా సింధూరిత ద్యోపమా, సీమంతంబు...

గోమంతంబున కేఁగి యబ్బలుఁ డనుంగుందోడుతో నిట్లనున్. దశావ. 8. 30.

సం. వి. త్. పుం. 1. తిలకవృక్షము. 2. అశ్వత్థవృక్షము, రావిచెట్టు.

శ్రీమంతుఁడు సం. విశే. (త్. మతీ త్.) 1. ధనవంతుఁడు, కలవాఁడు 2. సుఖవంతుఁడు, అభివృద్ధి నొందువాఁడు. 3. సుందరుఁడు, చక్కనివాఁడు. 4. కీర్తిగలవాఁడు, ప్రసిద్ధి కెక్కినవాఁడు, పేరు పొందినవాఁడు (గౌరవముగలజనుల యొక్కయు, వస్తువుల యొక్కయు ముందు గౌరవ సూచకముగా నుపయుక్తమగు పదము).

వి. త్. పుం. 1. విష్ణువు. 2. కుబేరుఁడు. 3. శివుఁడు.

శ్రీమస్తకము సం. వి. అ. పుం. వెల్లుల్లి, పలాండువు.

శ్రీముఖము సం. వి. అ. పుం. ఒక సంవత్సరము.

అ. స. గురువు మొదలగు పెద్దలు వ్రాసి పంపెడు పత్రిక.

శ్రీముద్ర సం. వి. ఆ. స్త్రీ. వైష్ణవులు నొసట ధరించెడి చిహ్నము, తిరుమణి తిరుచూర్ణములు.

శ్రీమూర్తి సం. వి. ఇ. స్త్రీ. 1. విష్ణుని ప్రతిమ, లక్ష్మి ప్రతిమ 2. విగ్రహము, ప్రతిమ.

శ్రీరంగము సం. వి. అ. పుం. దక్షిణ దేశమందలి యొక్క విష్ణుక్షేత్రము.

వ. ...శ్రీరంగంబునకు రంగేశు సేవింప...ఆము. 6. 0.

శ్రీరం(గములు)గాలు వి. బ. ధాన్యవిశేషము.

సీ. గొబ్బికాయలు బలుగుత్తులు పాలుమీఁగడలు శ్రీరంగాలు కామదార్లు....హంస. 4. 128.

వ. కృష్ణనీలాలు ముద్దుఁగ్రాలు కస్తూరిపట్టెలు చెమ్మంగులు శ్రీరంగాలు చింతపూలు గోరాజనాలు. ప్రబంధ. 112.

శ్రీరసము సం. వి. అ. పుం. 1. కర్పూర తైలము. 2. ధూపద్రవ్యవిశేషము.

శ్రీరాగము సం. వి. అ. పుం. ఎనిమిది పురుష రాగములలో నొకటి.

సీ. భైరవి మాళవి బంగాళ హిందోళ రాజమంజరియు శ్రీరాగ గౌళభూపాల లెన్మిది పురుషరాగంబులు...హంస. 5. 123.

సీ. భైరవ శ్రీరాగబంగాళహిందోళమాళవులును రాగమంజరియును. ప్రబంధ. 9. 5.

శ్రీరామతోఁపులు మి. వి. బ. వస్త్రభేదము.

వ. తోఁపులును శ్రీరామతోఁపులును జీబులును సుగిపట్టంబులును. ద్వా. 3. 206.

శ్రీలుఁడు సం. విశే. (అ. ఆ. అ) 1. ధనవంతుఁడు. 2. అదృష్టవంతుఁడు. 3. సౌందర్యవంతుఁడు, చక్కనివాఁడు. 4. కీర్తిగలవాఁడు, ప్రసిద్ధుఁడు.

శ్రీవత్సకి సం. వి. న్. పుం. రొమ్మున సుడి గల గుఱ్ఱము.

శ్రీవత్సము సం. వి. అ. పుం. 1. విష్ణుని వక్షఃస్థలమునందున్న రోమముల సుడి.

సీ. ... శ్రీవత్సలాంఛనాంచితవిహారు. భాగ. 10. 112.

2. కన్నగానిచేఁ ద్రవ్వఁబడిన కన్నము.

శ్రీవత్సలాంఛనుఁడు సం. వి. అ. పుం. విష్ణువు. ఇట్లే శ్రీవత్సాంకుఁడు.

శ్రీవత్సుఁడు సం. వి. అ. పుం. విష్ణువు.

శ్రీవరాళి బ. వి. (సంగీత.) ముప్పది రెండు నపుంసక

రాగములలో నొకటి.

గీ. చెంచుమలహరి దేశాక్షి శ్రీవరాళి మాళవియు....హం.స. 5. 124

గీ. ....నాట గౌళి దేశాక్షి తోడివరాళి శ్రీవరాళి హిజ్జిజ్జి కేదారగౌళ. ప్రబంధ. 96

శ్రీవరుఁడు నం. వి. అ. పుం. విష్ణువు, ఇట్లే, శ్రీవల్లభుఁడు.

శ్రీవర్ధనుఁడు నం. వి. అ. పుం. శివుఁడు.

శ్రీవాసము నం. వి. అ. పుం. 1. కర్పూర తైలము, సరళవృక్షద్రవము (అని వాచ.) 2. పద్మము

శ్రీవృక్ష(క)ము నం. వి. అ. పుం. 1. బిల్వము. మారేడు వృ. వి.

వ. గోమయంబువలన సదాశివ ప్రీతికంబుగ బిల్వమహీరుహంబుదయించె అయ్యనోకహము పద్మవాసినికి నివాస యోగ్యంబగావున శ్రీవృక్షం బనం బరఁగె. శివధర్మ 1. 204.

2. అశ్వత్థము, 3. గుఱ్ఱము ఱొమ్మున నుండు నొకవిధమైన సుడి.

శ్రీవృక్షకి నం. వి. న్. పుం. శ్రీవృక్షమను సుడిగల గుఱ్ఱము.

శ్రీవేష్టము నం. వి. అ. పుం 1. కర్పూర తైలము (సరళవృక్షద్రవమని వాచ.) 2. ధూపద్రవ్య విశేషము.

శ్రీశైలము నం. వి. అ. పుం. శ్రీపర్వతము.

క...జనియెను శ్రీశైలమ్మునకును భృగునిపాత లంపటమతియై కాశీ. 4. 194.

శ్రీసంజ్ఞము నం వి.అ.న. లవంగము, దేవకుసుమము.

శ్రీసూక్తము నం. వి. అ. న. (లక్ష్మీస్తోత్రరూపమైన) వేదమందలి మంత్రములు (సూక్తము).

శ్రీహస్తిని నం. వి. ఈ. స్త్రీ. ప్రొద్దుతిరుగుడు పువ్వుచెట్టు, గురుగు భూరుడి (వృ. వి.).

శ్రు

శ్రుతకీర్తి నం.విశే. ఇ. 1 కీర్తిగలవాఁడు, ప్రసిద్ధుఁడు. ఇ. పుం. 1. ప్రసిద్ధపురుషుఁడు. 2. ఒకానొక దేవఋషి. స్త్రీ. 1. శత్రుఘ్నుని భార్య పేరు.

శ్రుతదేవి నం. వి. ఈ. స్త్రీ. సరస్వతి, వాగ్దేవత.

శ్రుతధరుఁడు నం. విశే. (అ. ఆ. అ.) వినినది జ్ఞప్తియం దుంచువాఁడు, ధారణాశక్తిగలవాఁడు

శ్రుతపఱచు మి. స. క్రి. శ్రుతపడు ప్రేరణ రూపము, వినిపించు, చెప్పు.

సీ. చుట్టపక్కాలకు శుభపత్రికలు వ్రాసి, పంపమామకు శ్రుతపఱచ రమ్మె. రాధికా. 1. 70

శ్రుతము నం. విశే. (అ. ఆ. అ.) 1. వినఁబడినది. 2. తెలుపఁబడినది వినిపింపఁబడినది. 3. నేర్పఁబడినది. తెలిసికొనఁబడినది.

కం. శతశారదఘ్నమగున, య్యతులగ్రావంబుఁ జూచి యఖిల గ్రామా, గతులైన మానవులు తమ, శ్రుతసాధన విధులచేతఁ జూర్ణము సేయన్ నిరంకు.శో. 4. 88.

4. ప్రసిద్ధమైనది. 5. పిలువఁబడినది.

వి. అ. న. 1. శ్రుతిగోచరవస్తువు, వినఁబడువస్తువు. 2. వేదము. 3. శాస్త్రము. 4. వేదశాస్త్రజ్ఞానము

శ్రుతవంతుఁడు నం. విశే. (త్. తీ. త్.) 1. వేదము లందు సంపూర్ణజ్ఞానముగలవాఁడు. 2. జ్ఞానముగలవాఁడు, విద్యావంతుఁడు.

శ్రుతశ్రవుఁడు నం. వి. స్. పుం. శిశుపాలుని తండ్రి.

శ్రుతార్థము నం. వి. అ. పుం. వినఁబడిన విషయము, తెలిసిన యంశము.

శ్రుతి నం. వి. ఇ. ఈ. స్త్రీ. 1. చెవి, శ్రవణము.

సీ. శ్రుతులేల శ్రవదుదంచితగాననవసుధాద్వీపికో గ్నిరుతముల్ వినక యున్న చంద్రికా 4. 10

2 కింవదంతి, అనుకొనెడి మాట. 3 ధ్వని. 4. వేదము.

సీ. శబ్దశాస్త్రము లందు సకల తత్త్వము లందు, శ్రుత్యంతములయందు శ్రుతులయందు. బిల్హ. 1. 67.

కం. శ్రుతు లభ్యసించి తతుల, క్రతువులు సేసితి కులంబు రక్షించితినీ, వితరులక్రియ మృత్యుభయాన్వితుఁడవు గాఁదగునె మేదినీవర యింకన్. భార. ద్రోణ. 2. 297.

5. వేదమంత్రము 6. వేదజ్ఞానము. 7. (సంగీత.) సుతి.

సీ. అవతంస కుసుమంబు నందున్న రొలదేఁటి రతి కించిదంచిత శ్రుతుల నీన. మను. 1. 5.

8. శ్రవణనక్షత్రము. 9. (గణిత.) విషమ కర్ణము,

రేఖావిశేషము. 10. సూక్తి, సుద్ది (శ. ర.).

శ్రుతికటము సం. వి. అ. పుం. 1. పాము. 2. వ్రతము, తపస్సు. 3 ప్రాయశ్చిత్తము.

శ్రుతికటువు సం. విణ. ఉ. వినుటకుఁ బరుషమైనది. వి. ఉ. పుం. పరుషధ్వని (కావ్యదోషములలో నొకటి, పరుషము).

శ్రుతిచోదన సం.వి.అ.స్త్రీ. వేదమందలి విధివాక్యము.

శ్రుతిచోదనము సం వి. అ. న. – శ్రుతిచోదన.

శ్రుతిజీవిక సం. వి. ఆ. స్త్రీ. స్మృతి. ధర్మశాస్త్రము.

శ్రుతిద్వైధము. సం వి. అ. న. వేదవాక్యముల పరస్పరభేదము.

శ్రుతినిదర్శనము సం. వి. అ. న. వేదప్రమాణము.

శ్రుతిపథము సం. వి. అ. పుం. శ్రోత్రమార్గము. కర్ణపథము.

శ్రుతిప్రసాదనము సం. విణ. (అ ఆ. అ.) శ్రావ్యమైనది, చెవి కింపైనది.

శ్రుతిమండలము సం వి. అ. న. కర్ణపుటము, చెవి, పైకిఁగనఁబడెడి చెవి.

శ్రుతిమూలకము సం. విణ. (అ. ఆ. అ.) వేదప్రమాణము గలది.

శ్రుతిమూలము సం. వి. అ. న. 1. కర్ణమూలము, చెవిగూబ. 2. వేదప్రమాణము,

శ్రుతివర్జితుఁడు సం విణ (అ ఆ అ.) 1. చెవిటివాఁడు, బధిరుఁడు, 2 వేదజ్ఞానశూన్యుఁడు, వేద మెఱుఁగనివాఁడు

శ్రుతివిప్రతిపన్నము సం. విణ. (అ. ఆ. అ.) 1. వేదప్రామాణ్యమంగీకరింవనిది 2. వేద విరుద్ధమైనది.

శ్రుతివిషయము సం. వి. అ. పుం 1. శ్రోత్రేంద్రియమునకు గోచరమైన యర్థము; ధ్వని, శబ్దము 2. శ్రోత్రపథము. 3. వేదసంబంధమైన యంశము. 4. వేదవిధి, వేదచోదన.

శ్రుతివేధము సం. వి. అ. పుం. శాస్త్రోక్త విధానమున చెవులు కుట్టుట, కర్ణవేధమను సంస్కారవిశేషము.

శ్రుతిసుఖము సం విణ. (అ. ఆ. అ.) శ్రావ్యమైనది, చెవి కింపైనది. ఇట్లే శ్రుతిమనోహరము. మొ॥

శ్రుత్యంతము సం. వి. అ. పుం. న. ఉపనిషత్తు.

శ్రుత్యనుప్రాసము సం వి. అ. పుం. శబ్దాలంకార విశేషము.

శ్రు (స్రు) వ సం. వి. ఆ. స్త్రీ. – శ్రువము.

శ్రువము సం వి. అ. పుం. 1. యజ్ఞము. 2. యజ్ఞసాధనము. స్రువము, నేయి తీసుకొనుట కుపయోగించు గరిటవలె నుండెడి సాధనము

శ్రువావృక్షము సం. వి. అ. పుం. వికంకతము, పుల్లివెలఁగచెట్టు (వృ. వి.).

శ్రే

శ్రేఢి సం. వి. ఈ. స్త్రీ (గణిత.) ఒక సంఖ్య మొదలు మరియొక సంఖ్యవఱకునైన సంఖ్యలు. వానిసంకలితములు, వర్గములు, ఘనములు; ఆసంఖ్యలలోని విషమాంకములు, సమాంకములు, క్రమమున వృద్ధి నొందిన సంఖ్యలు, ఇట్లు ఏదో యొకక్రమము ననుసరించిన సంఖ్యాశ్రేణి.

శ్రేఢీఫలము సం. వి. అ. న. శ్రేణులను సంకలనము చేయగా వచ్చినమొత్తము.

శ్రేణి సం. వి. ఇ, ఈ. స్త్రీ. 1. పంక్తి, వరుస, పరంపర.

శా. శ్రేణుల్ గట్టి నభోంతరాళమున బాఱెన్ పతులు......మను 3. 12.

2. సమూహము, గుంపు, మంద.

శా. అంగవ్రాతములో చికిత్సకుఁడు దుష్టాంగంబు ఖండించి శేషాంగ శ్రేణికి రక్షసేయుక్రియ...భాగ. 2. 188.

సీ... విద్యాధరశ్రేణి విహరించు పథమెక్కి కరువలి యేఁగెడు కత్యపొచ్చి. శృం. నై. 7. 37.

3. వణిజులు, శిల్పులు మొదలగు వారి సంఘము, వర్తకుల సమాజము, శిల్పి సమాజము. మొ., నీరు తోడెడి తొట్టి.

శ్రేణిక సం. వి. అ. స్త్రీ. శిబిరము, గుడారము.

శ్రేణి(ణీ)బంధము సం. విణ. (అ. ఆ. అ.) పంక్తిగా నేర్పడినది, వరుసగా నున్నది వి.అ.పుం. పంక్తిగా నేర్పడుట.

శ్రేఢి సం. వి. ఈ. స్త్రీ. 1. విభిన్నవస్తుపరంపర, వేఱువేఱగు వస్తువుల వరుస. 2. (గణిత.) –శ్రేఢి. 3. ఫలితము, పర్యవసానము.

శ్రేయఃపరిశ్రమము సం. వి. అ. పుం. మోక్షమునకై యత్నము.

శ్రేయ(స్స)ము సం. విణ. స. 1 వరము, మంచిది. 2. శ్రేష్ఠము, ఉత్తమము, 3. మిక్కిలి సుఖముగలది. 4. ప్రియతరము, మిక్కిలి నిష్టమైనది, వి. స. న. 1. ధర్మము. 2. క్షేమము. 3. శుభము.

మ... శ్రేయంబెటు లబ్బు దుర్గతియు గల్గుంగాక
యొతేరియున్. శివమాహాత్మ్య సం 3. 167

4. శుభసమయము. 5. మోక్షము. 6. ఆనందము. 7. భాగ్యము.

శ్రేయసి సం. వి. ఈ. స్త్రీ. 1. హరీతకి, ఉసిరిక (వృ. వి.). 2. పిప్పలి (వృ. వి).

శ్రేయస్కరము సం. విణ. (అ. ఈ. అ.) 1. సుఖము గలిగించునది. శ్రేయస్సు గలిగించునది. 2. శుభప్రదము, శుభము గలిగించునది.

శా. ఏవాక్యం బిల రోగదోషరహితం బేవాక్య
మత్యంతధర్మావాలంబను నై వినంగ ఘనపుణ్యం
బొప్పం జేకూరుచుం, డావాక్యంబు విరూపమై
నను సముద్యత్ప్రీతి శ్రేయస్కరం బై వేద్యం
బగుచుండు నెప్పుడు మునీంద్రా యెల్లలోకంబు
లన్. శివధర్మోత్తరము. 1. 191.

శ్రేయస్సు సం. వి స. న శ్రేయము.

శా. ఆయుష్యం బితిహాసవస్తుసముదాయం బైహి
కాముష్మిక, శ్రేయః ప్రాప్తి నిమిత్త ముత్తమ
కథాసేవ్యంబు... భార. ఆది. 3. 11.

శ్రేయోర్థి సం. విణ (స. ర్థినీ. స.) క్షేమాభిలాషి. మంచికోరువాఁడు. 2. సుఖముకోరువాఁడు

శ్రేష్ఠము సం విణ. (అ. ఆ. అ) 1. అత్యంత ప్రశస్తము, ఉత్తమము.

వ. ... శివయోగికి మహాయోగంబ శ్రేష్ఠంబు... శివధర్మ. 2. 114.

2. మిక్కిలి సుఖవంతము. 3. ప్రియతమము, మిక్కిలి నిష్టమైనది. 4. జ్యేష్ఠము, కాలముచేఁ బెద్దది.

వి. అ. న. ఆవుపాలు, గోక్షీరము.

శ్రేష్ఠామ్లము సం. వి. అ. న. చింతపండు, తింత్రిణీ ఫలము.

శ్రేష్ఠాశ్రమము సం. వి. అ. పుం. మేలైన ఆశ్రమము, గార్హస్థ్యము.

శ్రేష్ఠాశ్రముఁడు సం వి. అ పుం గృహస్థు.

శ్రేష్ఠి సం. వి న. పుం. 1. వర్తకులలో శ్రేష్ఠుఁడు, గొప్పవర్తకుఁడు. 2. శిల్పులలోఁ బెద్ద వాఁడు, శిల్పిశ్రేష్ఠుఁడు.

శ్రేష్ఠుఁడు సం. వి. అ. పుం. 1. కుబేరుఁడు. 2. రాజు 3. విప్రుఁడు 4. విష్ణువు

శ్రై

శ్రైష్ఠ్యము సం. వి. అ. న. శ్రేష్ఠత్వము. ఉత్తమత.

శ్రో

శ్రోణ సం. వి. ఆ. స్త్రీ. 1. గంజి. 2 శ్రవణ నక్షత్రము.

శ్రోణము సం. విణ. (అ. ఆ. అ.) కుంటిది, పంగువు. వి. అ పుం. రోగవిశేషము.

శ్రోణి సం. వి. ఇ, ఈ. స్త్రీ. 1. కటిప్రదేశము మొ.. పిఱుఁదు.

శా. ఏణీలోచనఁ బూర్ణచంద్రవదన హైమప్రభాం
గిన్ ఘన, శ్రోణీమండలఁ బీనబంధురకుచన్.......
మార్క. పు. 2, 205.

ఉ. శ్రోణితలంబునన్ నుదురు సోఁకఁగ మ్రొక్కి
నుతించు సైకత, శ్రోణికిఁ జంచరీకచయ సుందర
వేణికి......భాగ. పీఠిక. 6.

2. బాట, మార్గము.

శ్రోణిఫలకము సం. వి. అ. న. 1. విశాలమగు కటి ప్రదేశము. 2. కటిపార్శ్వప్రదేశము.

శ్రోణిబింబము సం. వి అ. న. 1. గుండ్రని పిఱుఁదు, నడికట్టు.

శ్రోణిసూత్రము సం. వి. అ. న. 1. మొలనూలు, మొలత్రాడు, పట్టాకత్తితోఁ గూర్చిన నడికట్టు.

శ్రోత సం. వి. ఋ. పుం. 1. వినెడివాఁడు.

కం. శ్రోతకుఁ దనకుం బ్రియమగు, నేతెరువున
నట్టి మెయి సమీరిత మైనం, జూ తగువాక్యంబది
నృపసూతి పెడపలుకు బాలికుల చొప్పరయన్!
భార. శా 3 6. 190.

2. శిష్యుఁడు.

శ్రోతవ్యము సం. విణ. (అ. ఆ. అ.) వినఁదగినది. విననింపైనది.

శ్రోతస్సు సం. వి. స్. న. 1. చెవి. 2. జ్ఞానేంద్రియము.

శ్రోత్రపేయము సం. విణ. (అ. ఆ. అ.) చెవితోఁ ద్రాగఁదగినది., ఆసక్తితో వినఁదగినది.

శ్రోత్రము సం. వి. అ. న. 1. చెవి. 2. శబ్దమును గ్రహించు నింద్రియము. 3. వేదమందలి ప్రావీణ్యము (విల్యమ్సు).

శ్రోత్రసుఖము సం. విణ. (అ. ఆ. అ.) శ్రావ్యమైనది, చెవికింపైనది.

శ్రోత్రియము సం. వి. అ. న. స్వల్పముగా నిచ్చు పన్ను. (ఈ యర్థమున నిది శాసనవాఙ్మయమునను, వ్యవహారమునను గావఁబడుచున్నది). రథసప్తమి పుణ్యకాలమందు కృష్ణాగర్భమందును సహిరణ్యోదకదానధారాపూర్వకంగాను శ్రోత్రియం సుంకం తలారికం అంది...యిస్తిమి. 1476 గు. జి. నెకరికల్లు శాసనము.

శ్రోత్రియుఁడు సం. విణ. (అ. ఆ. అ.) వేదములు బాగుగాఁ జదివిన వాఁడు. వి. అ. పుం. 1. వేదము చదువుకొనిన బ్రాహ్మణుఁడు

సీ. ... శ్రోత్రియాగ్రియవృత్తిఁ జూపించు నొకవేళ నొకవేళఁ గడుజ్యౌతిషికతఁ దనరు. నిరంకుశో. 4. 74.

శ్రౌ

శ్రౌతము సం. విణ. (అ. ఈ. అ.) 1. శ్రోత్రేంద్రియమునకు సంబంధించినది, చెవిసంబంధమైనది. 2. వేదసంబంధమైనది, వేదవిహితమైనది

గీ. జ్ఞానమాధ్యాత్మికంబైన శ్రౌతమైన, లౌకికంబైన నేరిచే నాకళించె, మున్నుగా వారికిని భక్తి మ్రొక్కవలయు...... సూత. ఆ. 2. పు. 114

3. యజ్ఞసంబంధమైనది.

వి. అ. న. 1. వేదవిహితమైన సంస్కారము (కర్మము). 2. వేదోక్తాచారము.

శా... శ్రౌతని, ర్దిష్టాచారధురంధరత్వమున... నిరంకుశో. 1. 59. మానిని ... శ్రౌతకార్యాగ్రవర్తి! కాం. విరా. [illegible]

3. నిత్యాగ్నిహోత్రపాలనము,

పుం. త్రేత, గార్హపత్యము, ఆహవనీయము, దక్షిణాగ్ని అను మూఁడగ్నులు,

శ్రౌతసూత్రము సం. వి. అ. న. శ్రుతుల నాధారముగాఁ జేసికొని ఆశ్వలాయన సాంఖ్యాయన కాత్యాయనాదులచే రచింపఁబడిన సైన్నబడు కల్పసూత్రములు,

శ్రౌతి సం. వి. ఈ. స్త్రీ. ఇత్యాదిశబ్దప్రయోగము గల పూర్ణోపమాలంకారభేదము.

తే. గీ. అందు నుభయాఖ్య మగుఁ బూర్ణ యార్థి శ్రౌతి, యనఁగ రఘురామసన్నిభుఁ డనెడి చోట, వార్థి కందర్పుఁడును బోలె నలరు చుండ, నథపుఁ డనుచోట శ్రౌతియై యతిశయిల్లు [illegible]

శ్రౌతి సం. వి. స్. పుం. శ్రౌతసూత్రము నెఱిఁగిన వాఁడు.

శ్రౌత్రము సం. వి. అ. న. 1. శ్రోత్రేంద్రియము, చెవి. 2. వేదమందలి ప్రావీణ్యము.

శ్ల

శ్లక్ష్ణకము సం. విణ. (అ. ఆ. అ.) 1. నున్ననిది, మెత్తనిది. 2. సుందరము, ఇంపైనది.

వి. అ. న. పోఁకచెక్క, క్రముకము.

శ్లక్ష్ణము సం. విణ. (అ. ఆ. అ.) 1. మెత్తనిది, మృదువైనది. పరుషము కానిది (మాట మొ.). 2. నున్ననిది. 3. సన్ననిది, సూక్ష్మమైనది. 4. సుందరమైనది, మనోహరమైనది. 5. నిష్కపటమైనది, మాయ లేనిది.

వి. అ. పుం. పోఁకచెట్టు.

శ్లథము సం. విణ. (అ. ఆ. అ.) 1. కట్ట బడినది. 2. వదులైనది, పట్టు విడినది, శిథిలము, పట్టులేనిది. 3. వీడినది, ముడి విడినది (జుట్టు).

శ్లా

శ్లాఘ సం. వి. ఆ. స్త్రీ. 1. పొగడ్త, ప్రశంస.

శా. శ్లాఘాలంఘనజాంఘికోజ్జ్వలగుణాలంకార ... మనుచ. 4. 120.

2. ఆత్మస్తుతి, తన్నుఁ దా మెచ్చుకొనుట. 3. ముఖస్తుతి. ఇచ్చకము. 4. సేవ, కొలువు. 5. అభిలాష, కోరిక.

శ్లాఘనము సం. వి. అ. న. 1. స్తుతి, పొగడ్త, 2. ముఖస్తుతి, ఇచ్చకము.

శ్లాఘనీయము సం. విశే. (అ. ఆ. అ.) శ్లాఘ్యము.

శ్లాఘావిపర్యయము సం. వి. అ. పుం. ఆత్మస్తుతి లేకపోవుట, తన్నుఁ దాఁ బొగడుకొనకుండుట.

శ్లాఘించు సం. స. క్రి. కొనియాడు.

కం. ఆఖేటమునకు ధాత్రీ, శేఖర్షభుఁ డనుమతింప
తేలెం డనుచున్, శ్లాంఘించుచుఁ బడవాళుల,
లాఘవమునఁ బనిచి రగ్గలంబుగఁ జాయల్. కృ. శకుం. 1. 51.

ఇందు వర్గప్రాస ముపయోగింపఁబడినది.

శ్లాఘితము సం. విశే. (అ ఆ. అ.) కొనియాడఁబడినది, పొగడఁబడినది.

శ్లాఘ్యము సం. విశే. (అ. ఆ అ.) 1. కొనియాడఁదగినది, స్తుతింపఁదగినది. 2. గౌరవింపఁదగినది, ఆదరింపఁదగినది.

శ్లి

శ్లికువు సం. వి. ఉ. పుం. 1. వ్యభిచారి, జారుఁడు. 2 జానిసవాఁడు.
న జ్యోతిశ్శాస్త్రము.

శ్లిక్రువు సం. వి. ఉ పుం. వ్యభిచారి, జారుఁడు 2. సేవకుఁడు.

శ్లిష సం వి. ఆ స్త్రీ. 1. ఆలింగనము, కౌఁగిలింత. 2. అంటుకొనుట.

శ్లిష్టము సం విశే (అ. ఆ అ.) 1. కౌఁగిలింపఁబడినది. 2. అంటుకొనినది, సంసృష్టము, 3. అనుకొనినది 4 శ్లేష (రెండర్థములు) గలది.

కం నిరతము శ్లిష్టవిశేష్యత నరుదఁదును బ్రకృత
ములను నప్రకృతములున్. నరస. 5. 162.

శ్లిష్టి సం వి ఇ స్త్రీ. 1. కౌఁగిలింత, ఆలింగనము. అంటుకొనుట.

శ్లీ

శ్లీపదప్రభవము సం వి. అ. పుం. మామిడి (వృ. వి.).

శ్లీపదము సం. వి. అ. న. ఏనుగుకాలు, బోదకాలు.

శ్లీపది సం విశే. (న్. నీ. న్.) బోదకాలు గలవాఁడు

శ్లీలము సం. విశే. (అ. ఆ. అ.) శ్రీలము 1. అభివృద్ధి గలది, సంపద గలది. 2. శోభ గలది. 3. మర్యాద గలది, సభ్యమైనది (వ్య. అశ్లీలము.

శ్లే

శ్లేషము సం. వి. అ. పుం. 1. కౌఁగిలింత, ఆలింగనము. 2. అంటియుండుట. 3. కలయిక, సంధి. 4. ఒకానొక కావ్యాలంకారము (ఒక పదమునకు రెండర్థములు వచ్చునట్లు రచించుట). 5. దాహము, కాల్చుట, కావ్య గుణములలో నొకటి (బహుపదములు కూడి ఏకపదముగా భాసించునట్లు రచించుట)

శ్లేషభిత్తికము సం విశే. (అ ఆ. అ.) శ్లేషమాధారముగాఁ గలది.

శ్లేష్మకము సం. వి అ. పుం శ్లేష్మము.

శ్లేష్మఘ్న సం వి ఆ స్త్రీ ఒకజాతి మల్లె (వృ. వి). 2 గజ్జెరు (వృ వి.). 3. మానేరుతీగె (వృ. వి). 4. మొగిలి (వృ వి.).

శ్లేష్మఘ్ని సం. వి. ఈ. స్త్రీ శ్లేష్మఘ్న.

శ్లేష్మణము సం విశే (అ. ఆ. అ.) శ్లేష్మరోగము గలది.

శ్లేష్మము సం. వి. న్. పుం. కఫము.

గీ. ... గుబిలి చెమట పుసులుగోరు శ్లేష్మం బస్రు,
జలములివి శరీరమలము లయ్యె. విజ్ఞా. కాం. 1. 42.

శ్లేష్మలము సం. విశే. (అ. ఆ. అ) శ్లేష్మముగలది.

శ్లేష్మాత(క)ము సం. వి అ. పుం. శేలువు, విరిగిచెట్టు (వృ. వి.)

శ్లైష్మికము సం. విశే. (అ. ఈ. అ.) 1. శ్లేష్మము గలది 2. శ్లేష్మవృద్ధి కలిగించునది.

శ్లో

శ్లోకము సం. వి. అ. పుం. 1. నాలుగుపాదములు గలిగి ఛందోబద్ధమయిన వాక్య విశేషము, 2. అనుష్టుభ్ ఛందమున గూర్పఁబడిన పద్యము. 3. యశస్సు, కీర్తి.

కం. ఆకర్ణింపుము చెప్పెద, నా కథ నేపాళ దేశ
మందు నుదాత్త శ్లోకుఁడు, భద్రకుఁడను నొక,
భూకాంతాధిపుఁడు వేఁట వోయినచోటన్.
భోజరా. 4. 52.

4. లోకోక్తి. 5. సామెత. 6. సూక్తము.

శ్లోణుఁడు సం. వి. అ. పుం. కుంటివాఁడు.

శ్వ

శ్వగణము సం. వి. అ. పుం. (వేఁట) కుక్కల గుంపు.

శ్వగణికుఁడు సం. వి. అ. పుం. 1. వేఁటకాఁడు. 2. కుక్కలను బెంచువాఁడు,

శ్వదంష్ట్రి సం. వి. అ. స్త్రీ. పల్లేరు; గోక్షురకము. (వృ. వి.).

శ్వధూర్తము సం. వి. అ. పుం. నక్క.

శ్వనిశ సం. వి. ఆ. స్త్రీ. కుక్కలు మత్తిల్లి మొఱఁగెడి రాత్రి.

శ్వనిశము సం. వి. అ. న. శ్వనిశ.

శ్వపచుఁడు సం. వి అ. పుం. 1. చండాలుఁడు.

తే గీ. శ్వపచతతి నంటి యశుచియై జలము గ్రోలి
... ధర్మఖం. 1. 207.

2. కుక్కలను బెంచువాఁడు. 3. ఉరితీయు తలవరి.

శ్వపదము సం. వి. అ. న. 1. కుక్క కాలు, కుక్క పాదము. 2. (దొంగకు గుర్తుగా మొగమున వాఁత వేయఁబడిన) కుక్క పాదము వంటి గుర్తు.

శ్వపాకుఁడు సం. వి. అ. పుం శ్వపచుఁడు, చండాలుఁడు.

శుని చైవ శ్వపాకే చ బ్రాహ్మణా స్సమదర్శినః.

శ్వఫలము సం. వి. అ. న. మాదీఫలము (వృ. వి).

శ్వఫల్కుఁడు సం, వి. అ. పుం. అక్రూరుని తండ్రి.

శ్వభీరువు సం. వి. ఉ. పుం. సృగాలము, నక్క.

శ్వభ్రము సం.వి.అ.న. 1. రంధ్రము, బిలము,గుహ.

శ్వయనము సం. వి. అ. న శ్వయము.

శ్వయము సం. వి. అ పుం వాఁపు, శోఫ.

శ్వయథువు సం. వి. ఉ. పుం. వాఁపు, శోఫ,

శ్వయీచి సం వి. ఈ. స్త్రీ. 1. రోగము. 2. పీడ, బాధ.

శ్వవృత్తి సం. వి. ఇ. స్త్రీ 1. కుక్క బ్రదుకు. 2. దాస్యము, సేవ.

శ్వవ్యాఘ్రము సం. వి. అ. పుం 1. ఘాతుక జంతువు. 2. పెద్దపులి. 3 చిఱుతపులి.

శ్వశురుఁడు సం. వి. అ పుం. 1. మామ, భర్తతండ్రి, భార్యతండ్రి. 2. గౌరవార్హుఁడు, గౌరవింపఁదగిన మనుష్యుఁడు ఐ. అత్తమామలు

శ్వశుర్యుఁడు సం. వి. అ పుం 1. బావమరిది. (క) శ్యాలుఁడు, భార్యతోఁబుట్టిన వాఁడు. (చ) దేవలుఁడు, భర్తతోఁ బుట్టినవాఁడు. 2. మఱఁది, భర్తతమ్ముఁడు.

శ్వశ్రువు సం. వి. ఊ. స్త్రీ అత్త. 1. భార్య తల్లి. 2. భర్తతల్లి.

శ్వశ్రూశ్వశురులు సం. వి. అ. పుం. ద్వి. వ. అత్తమామలు.

శ్వశ్శ్రేయసము సం. విజ. (అ. ఆ. అ.) శుభప్రదమైనది మంగళకరము వి. అ. న. 1. శుభము. 2. సుఖము. 3. పరబ్రహ్మము.

శ్వసనము సం వి. అ. పుం 1. గాలి, వాయువు. 2.మదనవృక్షము, మ్రంగ చెట్టు. న. 1 శ్వాసము, ఊపిరి 2. నిట్టూర్పు

శ్వసనాశనము సం వి.అ.పుం. గాలిమేపరి, పాము.

శ్వసనుఁడు సం. వి. అ. పుం వాయుదేవుఁడు.

శా. త్రేతాద్వాపర సంధి మద్ధతమదాంధీభూత
విద్వేషిజీమూతో గ్రశ్వసనుండు ... భార. ఆది.
1. 78.

2. ఇంద్రునిచే జయింపబడిన యొక రాక్షసుఁడు.

శ్వశనేశ్వరము సం. వి. అ పుం. అర్జునము. మద్దిచెట్టు.

శ్వసనోత్సుకము సం వి అ పుం పాము.

శ్వసితము సం. విజ. (అ. ఆ. అ.) ఊపిరి విడిచినది, ఊపిరి విడుచుచున్నది. వి. అ. న. 1. శ్వాసము,

ఊపిరి. నిట్టూర్పు.

శ్వస్తనము సం. విశ. (అ. ఆ. అ.) రేపటిది. భవిష్య త్కాల[illegible]మైనది. వి. అ. న. భవిష్యత్కాలము. ఇక్లే శ్వస్త్యము.

శ్వా

శ్వాగణికుఁడు సం. వి. అ. పుం. కుక్కల సాహాయ్యముచే వేటాడువాఁడు.

శ్వాదంతము సం. వి. అ. పుం. కుక్కదంతము. కుక్కపల్లు.

శ్వాదంతుఁడు సం. విశ. (అ. ఆ. అ.) కుక్క దంతముల వంటి దంతములు గలవాఁడు, కుక్క పంటి వాఁడు.

శ్వాననిద్ర సం. వి. ఆ. స్త్రీ. శునకము యొక్క నిద్ర, గాఢము కాని నిద్ర.

శ్వానము సం. వి. న్. పుం. అ. పుం. కుక్క; నకారాంతములకు సమాసముల భేదముండును. ఉదా: శ్వగృహీతము. శ్వానగృహీతము.

శ్వాపదము సం. విశ. (అ. ఈ. అ.) ఘాతుకమైనది. క్రూరము.

వి. అ. పుం. 1. ఘాతుక జంతువు. 2. పెద్దపులి.

శ్వాపుచ్ఛము సం. వి. అ. పుం. న. కుక్క తోఁక.

శ్వావిధము సం. వి. ధ్. పుం. ఏదు ముళ్లపంది శల్యము.

శ్వాశ్వుఁడు సం. వి. అ. పుం. కాలభైరవుఁడు.

శ్వాసకాసము సం. వి. అ. పుం. ఉబ్బసము, రోగ విశేషము

శ్వాసకుఠారము సం. వి. అ. పుం. ఉబ్బసమును మాన్పెడి యొక యౌషధము.

శ్వాసధారణము సం. వి. అ. న. ప్రాణాయామము, ఊపిరి బిగఁబట్టుట.

శ్వాసము సం. వి. అ. పుం. ఊపిరి.

వ. వికలేంద్రియ వర్గుఁడయి శ్వాసమాత్రంబుదక్క ... భాగ. ఆది. 8. [illegible].

2. నిట్టూర్పు 3 వాయువు, గాలి. 4. ఉబ్బసము, రోగవిశేషము. 5. (వ్యాక.) వర్ణోచ్చారణమునకైన బాహ్య ప్రయత్నములలో నొకటి.

శ్వాసరోధము సం. వి. అ. పుం. ఊపిరి నాకట్టుట.

శ్వాసహేతి సం. వి. ఇ. స్త్రీ. నిద్ర.

శ్వాసి సం. విశ. (న్. నీ. న్.) 1, శ్వాసము కలవాఁడు ఊపిరి గలవాఁడు. వి. న్. పుం. వాయువు, గాలి 2. ప్రాణముగల జంతువు. ప్రాణి. 3. ముక్కుమాట లాడువాఁడు

శ్వి

శ్వితము సం. విశ. (అ. ఆ. అ.) తెల్లనిది. వి. అ. న. తెలుపు.

శ్వితి సం. వి. ఇ. స్త్రీ. తెలుపు.

శ్విత్యము సం. విశ. (అ. ఆ. అ.) తెల్లనిది. ఇక్లే శ్విత్న్యము.

శ్విత్రఘ్ని సం. వి. ఈ. స్త్రీ. పీతపర్ణి. తేలుమణి (వృ. వి). తేలుకొండి.

శ్విత్రము సం. వి. అ. న. 1. తెల్లకుష్టము.

2. చర్మముపైఁ బుట్టుకుష్టసంబంధమైన తెల్లమచ్చ

శ్విత్రి సం. విశ (న్. నీ. న్.) శ్విత్రముగలవాఁడు. వి. న్. పుం. శ్వేతకుష్ఠరోగి

శ్వేత సం. వి. ఆ. స్త్రీ 1. గవ్వ 2. గజ్జెఱు (వృ వి.). 3. తెల్లగఱిక (వృ.వి.) 4 స్ఫటికము. 5 పాకము పట్టిన పంచదార, కలకండ. 6. వెదురు బియ్యము. 7. అగ్ని సప్తజిహ్వలలో నొకటి.

శ్వేతకము సం. వి. అ పుం. గవ్వ. న. రజతము వెండి.

శ్వేతకుటజము సం.వి.అ పుం. పాలకొడిశ (వృ.వి.).

శ్వేతకుష్ఠము సం. వి. అ. న. తెల్లకుష్ఠము, శ్విత్రము

శ్వేతకేతువు సం. వి. ఉ. పుం 1. బౌద్ధసన్యాసి. 2. దుర్భిక్షసూచకమైన ఉత్పాత విశేషము, ఒకానొక ఋషి.

శ్వేతకోలము సం. వి. అ. పుం. శఫరము, ఒక జాతి చేఁప.

శ్వేతగరుత్తు సం. విశ. (త్). తెల్లని ఱెక్కలు గలది వి. త్. పుం హంస.

శ్వేతగరుతము. సం. వి. అ. పుం. —శ్వేతగరుత్తు.

శ్వేతచ్ఛదము సం. వి. అ. పుం. 1. హంస 2. ఒకజాతి తులసి (వృ. వి.)

శ్వేతద్వీపము సం వి అ. పుం 1. పదునెనిమిది ద్వీపములలో నొకటి. 2. విష్ణుదేవుని నివాసమయిన వైకుంఠము.

శ్వేతధాతువు సం. వి. ఉ. పుం. 1. గనిలో బుట్టిన తెల్లనిధాతు విశేషము. 2. సుద్ద. 3. పాలరాయి

శ్వేతధామము సం. వి. అ. పుం. 1. కర్పూరము. 2. సముద్రపునురుగు. 3. ఒక జాతిచేఁప వెన్నెముక.

శ్వేతధాముఁడు సం. వి. అ. పుం. 1. చంద్రుఁడు.

శ్వేతనీలము సం. వి. అ. పుం. 1. మేఘము, మబ్బు. 2. తెలుపు నలుపు కలిసిన వర్ణము. విశే. (అ. ఆ. అ) తెలుపు నలుపు కలిసిన వర్ణము కలది.

శ్వేతపత్రము సం. వి. అ. పుం హంస.

శ్వేతపత్రరథుఁడు హంసవాహనుఁడు, బ్రహ్మదేవుఁడు.

శ్వేతపాకి సం. వి. ఈ స్త్రీ. తెల్లగురిగింజ.

శ్వేతపింగ(ల)ము సం. వి. అ. పుం. 1. సింహము. 2. తెలుపు పసుపు కలసిన వర్ణము. విశే. (అ ఆ. అ.) తెలుపు పసుపు కలసిన వర్ణము గలది.

శ్వేతపింగలుఁడు సం. వి అ. పుం. శివుఁడు.

శ్వేతబృహతి సం వి. ఈ స్త్రీ. తెల్లములక (వృ. వి).

శ్వేతమరిచము సం. వి అ. న. తెల్ల మిరియము.

శ్వేతమాలము సం. వి. అ. పుం. 1. మేఘము, మబ్బు 2. పొగ. 3. మునగవిత్తు.

శ్వేతము సం. విశే. (అ. తా. నీ. అ) తెల్లనిది.

సీ. శ్వేతాతపత్రాళి వెలఁది వెన్నెలగాసెఁ బార్శ్వక శశిపరంపరలఁ బోలి. నార. 2. 98.

కం శ్వేతాశ్వపాటవం బుద్యోతితమై మెఱయఁగా. భార. కల్యా. 1. 48.

వి అ పుం. 1. తెలుపు. 2. శంఖము. 3. గవ్వ. 4. శుక్రగ్రహము 5. తెల్లమబ్బు. 6. జీరకము, జీలకఱ్ఱ. 7. ఒకానొక పర్వతము, కైలాసము. 8. శ్వేతద్వీపము. 9. దినముయొక్క రెండవ భాగము.

న. 1. వెండి, రజతము,

శ్వేతరంజనము స. వి. అ న. సీసము, లోహవిశేషము.

శ్వేతరక్తము సం. విశే. (అ. ఆ. అ.) పాటలవర్ణము గలది, కొంచె మెఱ్ఱనిది. గులాబిరంగు కలది.

వి. అ. పుం. పాటలవర్ణము, కొంచె మెఱ్ఱనిరంగు, గులాబిరంగు.

శ్వేతరథుఁడు సం. వి అ పుం. శుక్రుఁడు, శుక్రగ్రహము.

శ్వేతవల్కలము సం. వి. అ. పుం. వృక్షవిశేషము, మేడిచెట్టు.

శ్వేతవాజి సం. వి. న్ పుం 1. చంద్రుఁడు. 2. అర్జునుఁడు. 3. కర్పూరము

శ్వేతవా(స)సుఁడు సం. వి. న్. పుం. తెల్లబట్టలు కట్టుకొన్న సన్న్యాసి, జైనసన్న్యాసి,

శ్వేతవాహనము సం. వి. అ. పుం. మకరము, మొసలి.

శ్వేతవాహనుఁడు సం. వి. అ. పుం. 1. అర్జునుఁడు. 2. చంద్రుఁడు. 3. ఇంద్రుఁడు.

శ్వేతవాహుఁడు సం. వి అ. పుం. 1. అర్జునుఁడు. 2. ఇంద్రుఁడు.

శ్వేతశుం(శృం)గము సం. వి. అ. పుం. యవసస్యము (వృ. వి.).

శ్వేతసురస సం. వి. ఆ. స్త్రీ. తెల్ల వావిలి (వృ. వి.)

శ్వేతాంబరుఁడు సం. వి. అ పుం జైనసన్న్యాసి.

శ్వేతాశ్వతరము సం. వి. అ. పుం. వేదశాఖా విశేషము, ఒకానొక వేదశాఖ.

శ్వేతుఁడు సం వి అ పుం శుక్రుఁడు, దైత్యులగురువు.

శ్వేతోదరుఁడు సం వి. అ. పుం కుబేరుఁడు.

శ్వేతౌహి సం. వి. ఈ. స్త్రీ. ఇంద్రుని భార్య, శచి.

శ్వేత్రము సం వి. అ న. శ్విత్రము, శ్వైత్రము, ఇట్లే శ్వైత్ర.

శ్వై

శ్వైత్యము సం వి. అ న. తెలుపు శ్విత్రము,

శ్వో

శ్వోభూతము సం. విశే. (అ ఆ. అ. మఱునాఁడగునది, పరదినమునం దగునది.

శ్వోవసీయము సం. విశే. (అ. ఆ. అ.) శుభప్రదము, సుఖకరము.

వి. అ. న. శుభము, మంగళము.

శ్వోవసీయస్సు సం. విశే. స్. శ్వోవసీయము.

ష

షము సం. విశే. అ. ఆ. అ. 1. శ్రేష్ఠమైనది. 2. తెలివిగలది.

వి. అ. పుం 1. ఒక అక్షరము. 2. నాశము. 3. ముగింపు. 4. శేషము 5. ముక్తి. 6. జ్ఞాననాశము 7. స్వర్గము. 8. నిద్ర. 9. చూచుకము. 10. వెండ్రుక. 11. గర్భవిమోచనము.

షండకుఁడు సం. వి. అ. పుం. పేడివాఁడు.

షండము సం. వి. అ పుం. న. 1. రాశి, సమూహము. 2. గొడ్డులు మున్నగు వానిమంద.

మ. కమలేందీవరషండమండితలసత్కాసార సేవారతిన్. శృం. నై. 2. 25.

శా... సరోజషండములు నిద్రాణంబు లయ్యెంగడున్. మ. 8. 12.

వి. అ. పుం. 1. ఆఁబోతు. 2. పేడి. 3. పెగ్గడి.

షండాలి సం. వి. ఈ. స్త్రీ. 1. నీటిగుంట. 2. అసతి, జారిణి. 3. సేరులో 16వ భాగము.

షంఢతిలలు సం. వి. అ. పుం. 1. మొలవని నువ్వులు: విత్తనమునకుఁ బనికిరాని నువ్వులు. (షంఢతిలుఁడను పదమును కొఱమాలినవాఁడను నర్థమున నాలంకారికముగా వాడుదురు.)

షంఢ(క)ము సం. వి అ. న. నపుంసకలింగము.

షంఢు(ఢక)ఁడు సం. వి. అ. పుం. పేడివాఁడు.

షట్ సం. విశే. ష్. ఆఱు.

కం. క్రమమునఁ బ్రస్తారము నష్టము నుద్దిష్టమును వృత్తసంఖ్య యనంగా నమరు లగక్రియ యసనధ్వము నన షట్ప్రత్యయములు దనరున్ గృతులన్. కవిజనా. షట్ప్ర. 2. (ఇది తెలుఁగున సిద్ధసమాసములందే కన్పించును.)

షటి సం వి. ఈ. స్త్రీ. గంట్ల కచోరము (వృ. వి.).

షట్కము సం. విశే. అ ఆ అ. ఆఱు విధములైనది.

వి. అ. న. 1. ఆఱింటి సమాహారము. 2. కామ మదమానలోభహర్ష రోషముల సమూహము.

వి అ. పుం. ఆఱు

షట్కర్ణము సం విశే. అ. ఆ అ. ఆఱుచెవులచే (అనఁగా చెప్పువాఁడు - చెప్పఁబడువాఁడు కాక మూఁడవ వానిచే వినఁబడునది) 2. అనేక శ్రోతలకుఁ జెప్పఁబడినది. వి. అ. పుం ఒక విధమైన వీణ.

షట్కర్మములు సం. వి న్. న. 1. బ్రాహ్మణునికి విధింపఁబడిన ఆఱు కర్మములు (అధ్యాపనము, అధ్యయనము, యజనము, యాజనము, దానము, ప్రతిగ్రహము). 2. బ్రాహ్మణునకు ఉచితములైన ఆఱు జీవనోపాయములు (ఉంఛము, ప్రతిగ్రహము, భిక్ష, వాణిజ్యము, పశుపాలనము, కృషికర్మ). 3. మాంత్రికుఁ డొనర్చు ఆఱు విధములైన పనులు (శాంతి, వశీకరణము, స్తంభనము, విద్వేషము, ఉచ్చాటనము, మారణము). 4. యోగాభ్యాసమునకు సంబంధించిన ఆఱు కర్మలు (ధౌతి, వస్తి, నేతి, నౌలికి (నౌలికము), త్రాటకము, కపాలభాతి).

షట్కర్ముఁడు సం. వి. న్. పుం 1. అధ్యయనాధ్యాపనాది షట్కర్మనిష్ణాతుఁడైన బ్రాహ్మణుఁడు.

షట్కాలములు సం. వి. అ. పుం. శివపూజకు విధింపఁబడిన యాఱు వేళలు. అరుణోదయము, తపనోదయము, సంగవము, మధ్యాహ్నము, సాయాహ్నము, అర్ధరాత్రము).

షట్కోణము సం. వి. అ. న. 1. ఆఱుకోణములు గలది (క్షేత్రగణితము). 2. ఇంద్రుని వజ్రాయుధము. 3. వజ్రము.

షట్చక్రములు సం వి. అ. న. శరీరమందలి యోగశాస్త్ర ప్రసిద్ధములైన ఆఱు చక్రములు (మూలాధారము, స్వాధిష్ఠానము, మణిపూరము. అనాహతము, విశుద్ధము, ఆజ్ఞాఖ్యము).

షట్చరణము సం. వి అ. పుం. 1. తేఁటి. 2. ఒక విధమైన మిడుత. 3. పేను.

షట్ఛాస్త్రములు సం. వి. అ న. 1. ఆఱు శాస్త్రములు (శిక్ష, వ్యాకరణము, అలంకారము, జ్యోతిషము, ఛందస్సు, తర్కము). (తర్కవ్యాకరణధర్మమీమాంసావైద్యజ్యోతిషము లని కొందఱు).

షట్ఛాస్త్రి సం వి. న్. పుం ఆఱు శాస్త్రములు జదివినవాఁడు.

షట్తంత్రి సం. వి. ఈ. స్త్రీ. 1. షడ్దర్శనములు. 2. ఆఱు తీఁగలు గలది.

షట్తిలి సం వి న్. పుం. నువ్వులతో నాఱుకర్మము లొనరించు వాఁడు, (తిలోద్వర్తి, తిలస్నాయి, తిలహోమి, తిలప్రదుఁడు. తిలభుక్కు, తిలవాపి.)

షట్పదజ్యము సం విశే. (అ ఆ. అ.) తుమ్మెదలు నారిగాఁగలది. (మన్మథ ధనుస్సు)

షట్పదప్రియము సం వి అ. పుం. నాగకేసర వృక్షము.

షట్పదము సం. వి అ పుం. 1. తేఁటి. 2. పేను. 3. ఆఱు పాదములు గల పద్యవిశేషము.

షట్పదాతిథి సం వి ఇ. పుం 1. మామిడి చెట్టు. 2. చంపకవృక్షము.

షట్పదానందవర్ధనము సం. వి. అ. పుం అశోక (కింకిరాత) వృక్షము.

షట్పది సం. వి. ఈ. స్త్రీ. 1. ఆఁడుతుమ్మెద. 2 ఆఱుపాదములుగల పద్యవిశేషము. 3. ఆఁడు పేను, 4. ఆఱు స్థితులు. (క్షుత్తృష్ణాశోకమతి భ్రంశజరామృత్యువులు.) (కామ క్రోధ లోభ మోహమదమానము లని కొందఱు)

షట్పాదము సం. వి. అ. పుం. తుమ్మెద.

షట్ప్రజ్ఞుఁడు సం. వి. అ పుం. 1. ధర్మార్థ కామ మోక్షములు, జగత్తత్వము, ఈశ్వరతత్త్వము అను ఆఱువిషయముల నెఱిఁగినవాఁడు. 2 కాముకుఁడు. 3. సౌజన్యముగల ప్రాతివేశికుఁడు. (పొరుగింటి వాఁడు).

షట్ప్రమాణములు సం. వి. అ. న. ప్రత్యక్షము, శబ్దము, ఉపమానము, అనుమానము, అర్థాపత్తి, అనుపలబ్ధి యను ఆఱు జ్ఞానకరణములు.

వ. అపరిమిత ప్రకారవినిరస్త సమస్త వికార
షట్ప్రమాణ పరమదూర ...
భార. విరా. 3. 238.

షడంగజిత్తు సం. వి త్. పుం. విష్ణువు.

షడంగములు సం. వి. అ. న. 1. శరీరమునందలి ఆఱు అవయవములు. (జంఘలు, బాహువులు, శిరస్సు, మధ్యము.) మంత్రోచ్చారణ పూర్వకముగా స్పృశించు నాఱు అంగములు. హృదయ శిరశ్శిఖా నేత్రకవచాస్త్రములు.

శా. పంచబ్రహ్మ షడంగమంత్రసహిత ప్రాసాద
పంచాక్షరీ చంచన్మంత్రపరంపరాపరమనిష్ఠా తత్ప
రత్వంబునన్. హర. 7. 33

3. ఆఱు వేదాంగములు (శిక్ష, కల్పము, వ్యాకరణము, నిరుక్తము, ఛందస్సు, జ్యోతిషము) 4. గోవువలన లభించు ఆఱు మంగళ ద్రవ్యములు (గోమూత్రము, గోమయము, క్షీరము, ఘృతము, దధి, గోరోచన.) 5. ఆఱు వస్తువుల సమూహము.

షడంఘ్రి సం. వి. ఇ. పుం. తేఁటి.

షడంశము సం. వి. అ. పుం. ఆఱవ భాగము.

షడక్షీణము సం. వి. అ. పుం. చేఁప.

షడభిజ్ఞుఁడు సం. వి. అ. పుం. దేవతగా నారాధింపఁబడు బౌద్ధ సన్యాసి.

షడరత్ని సం. విశే. (ఇ. ఇ. ఇ.) ఆఱు చిటికెన చాచిన మూరల ప్రమాణము గలది.

కం. షడరత్ని ధనుర్ధరుఁడె య్యెడ నజితుఁడు...
భార. ఆది. 7. 18.

షడష్టకము సం. వి. అ. న. (జ్యోతిషము) ఒకానొక యోగము.

షడహము సం వి. అ. పుం. ఆఱు దినముల కాలము

షడాననుఁడు సం. వి. అ పుం. కుమారస్వామి (ఇట్లే షడ్వక్త్రుఁడు; షడ్వదనుఁడు షడాస్యుఁడు ము) తఁలము. హరిహరాజగజాననార్క షడాస్య మాతృ సరస్వతీ గిరిసుతాదిక దేవతాతికి న్నమస్కృతిఁ జేసి..... భార. ఆది.

షడామ్నాయము సం. వి. అ. పుం. తంత్ర షట్కము.

షడూర్ములు సం. వి. ఇ. పుం క్షుత్తృష్ణాశోక మోహ జరామరణములు.

షడూషణము సం. వి. అ. న. మిరియములతోఁ గూడిన పంచకోలముల సమాహారము.

షడృతువులు సం. వి. ఉ. పుం. ఆఱు ఋతువులు (వసంత, గ్రీష్మ, వర్ష, శరత్. హేమంత, శిశిరములు).

షడ్గయలు సం. వి. ఆ. స్త్రీ. గయాగజము, గయాదిత్యము. గాయత్రి, గదాధరము, గయ, గయాసురము అను ముక్తిదాయకములైన యాఱు గయలు.

షడ్గవము సం. వి. అ. న. 1. ఆఱెద్దుల సమూహము. 2. ఆఱెద్దుల కాఁడి.

షడ్గవీయము సం విశే. (అ. ఆ. అ.) ఆఱెద్దులచే లాగఁబడునది.

షడ్గుణము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఆఱువిధములైన. 2. ఆఱు గుణములుగల.

వి. అ. న. 1. ఆఱుగుణముల సమూహము. 2. రాజవలంబించు నాఱువిధములైన వైదేశికవిధానము షాడ్గుణ్యము (సంధి, విగ్రహము, యానము, ఆసనము, ద్వైధము, ఆశ్రయము.)

గీ. అరులు మిత్రు లుదాసీను లనుచు సంధివిగ్రహాది షడ్గుణముల వెరవు లోకరుఁ దలవరించుచు......
భార. శాంతి. 6. 107.

షడ్గ్రంథ సం. వి. ఆ. స్త్రీ. 1, గండ్లకచోరము (వృ. వి.) 2. వస (వృ. వి.)

షడ్గ్రంథము సం. వి. అ. పుం. 1. గండ్లకానుగు (వృ. వి.) 2. కరంజవృక్షము.

షడ్గ్రంథి సం. వి. ఇ. న. పిప్పళ్ళ వేరు.

షడ్జము సం. వి. అ. పుం. సప్తస్వరములలో మొదటిది. (నాల్గవ దని కొందఱు.) ఇది నెమలి కేకను బోలి యుండును.

షడ్జకుఁడు సం. వి. అ. పుం. తోడియల్లుఁడు శ.ర. (ఇది కొన్ని సంస్కృత చాటుశ్లోకములం దున్నది గాని సంస్కృత కావ్యములందు కనఁబడలేదు.)

షడ్దర్శనములు సం. వి. అ. న. ఆఱు విధములైన భారతీయతత్త్వాన్వేషణమార్గములు, (సాంఖ్యము యోగము, న్యాయము, వైశేషికము. మీమాంస, వేదాంతము.) 'షడ్దర్శని'.

షడ్దర్శనుఁడు సం వి. అ. పుం. పై యాఱు విధానములలో నిష్ణాతుఁడైనవాఁడు.

షడ్దీర్ఘములు సం. వి అ. పుం. ఆఱు దీర్ఘాచ్చులు. (ఆ ఈ ఊ ౠ ఐ ఔ.)

షడ్దుర్గములు సం. వి అ. న. ఆఱు విధములైన కోటలు. (స్థలదుర్గము, జలదుర్గము, గిరిదుర్గము, వనదుర్గము, మృద్దుర్గము, మనుష్యదుర్గము,)

షడ్బిందుఁడు సం వి. ఉ. పుం విష్ణువు.

షడ్భాగము సం.వి.అ పుం. 1. ఆఱవభాగము (1/6) 2. కప్పము. 3, మిడుఁగురు. శ. ర.

షడ్భావవాది సం. వి. న్. పుం. ద్రవ్యగుణ కర్మసామాన్య విశేషసమవాయము లను నాఱుభాగముల సిద్ధాంతమును బలపఱుచు వాఁడు.

షడ్భుజ సం. వి ఆ స్త్రీ. 1, దుర్గ, 2. పుచ్చకాయ.

షడ్భుజము సం. విశే. (అ. ఆ. అ) ఆఱు భుజములు కలది.

వి. అ. పుం. (క్షేత్ర) ఆఱుభుజములుగల ఆకృతి.

షడ్రసములు సం. వి అ. న. బహు ఆఱురుచులు. (కషాయము, మధురము. లవణము, కటువు, తిక్తము, ఆమ్లము.)

షడ్రాత్రము సం. వి అ. న. ఆఱురాత్రులకాలము.

షడ్రేఖ సం. వి. ఆ. స్త్రీ. పుచ్చకాయ.

షడ్వర్గము సం వి. అ పుం. 1. అనువస్తువుల సమాహారము. 2. అంతశ్శత్రు షట్కము కాలము క్రోధము, మోహము, మదము. మాత్సర్యము.

షడ్వింశము సం విశే. (అ. ఆ. అ.) ఇరువది యాఱవది.

గీ వినుము కేవలత్వమున షడ్వింశదర్శనంబు పురుషునకొదవి తన్మయత గలుగు. (ఈశ్వర తత్వము)
భార. శాంతి. 6. 145

సం. వి. అ. న. సామవేదమునకు సంబధించిన బ్రాహ్మణము.

షడ్వింశకము సం. వి. అ. న. ఇఱువది యాఱింటి సముదాయము.

షష్టికము సం విశే. (అ. ఆ. అ) అఱువదితో గొనబడినది.

వి. అ. పుం. షష్టిక.

షష్టిక్యము సం.విశే. (అ. ఆ. అ) షష్టికలు పండునది. (పొలము)

షష్టితంత్రము సం. వి. అ. న సాంఖ్యమునకు సంబంధించిన 60 భావములతోఁ గూడిన సిద్ధాంతము.

షష్టిపూర్తి సం. వి. ఇ. స్త్రీ. అఱువది సంవత్సరములు నిండుట.

షష్టిభాగుఁడు సం. వి. అ. పుం. శివుఁడు.

షష్టిమత్తము సం వి. అ. న. అఱువదియేండ్లు కలిగి యా సమయమున మదావస్థ నందిన యేనుఁగు

షష్టియోజని సం. వి. ఈ. స్త్రీ అఱువది యోజనముల పైనము.

షష్టిహాయనము సం. వి. అ. పుం. 1. అఱువదేండ్ల వయసుగల యేనుఁగు. 2. ఒక విధమైన వరి.

షష్ఠము సం. విశే. (అ ఈ అ.) ఆఱవది.

షష్ఠాంశము సం వి. అ. పుం. 1. ఆఱవపాలు 2. రాజునకుఁ బన్నుగాఁ జెల్లింపఁబడు పంట మొదలగు వాని యందలి ఆఱవపాలు.

షష్ఠాన్నకాలము సం. వి. అ. పుం. ప్రాయశ్చిత్తముగా మూఁడుదినముల కొకసారి భోజనమొనర్చుట.

షష్ఠి సం వి ఈ. స్త్రీ 1. తిథులలో నాఱవది, 2. (వ్యాకరణ) ఆఱవవిభక్తి. 3. 16 దివ్యమాతృకలలో నొకతెయైన కాత్యాయనీరూప దుర్గ. 4. ప్రసవించిన ఆఱవనాఁడు పూజింపఁబడు దేవత.

షహరు హిం వి పట్టణము శ. ర.

షహసానువు సం. విశే. (ఉ. ఉ. ఉ.) క్షమాపూర్ణము వి. ఉ. పుం 1. నెమలి 2. యజ్ఞము.

షా

షా హిం వి. 1. రాజు. 2 చదరంగము నందలి యొక యెత్తు.

షాట్కౌశికము సం. విశే (అ. ఈ. అ.) ఆఱు ఆవరణములచే నాచ్ఛాదింపఁబడినది.

షాట్పౌరుషికము సం. విశే. (అ. ఈ. అ.) ఆఱు తరములకు సంబంధించినది.

షాడబము సం. వి. అ. పుం. 1 మధురాది రసము. శ. ర. 2, ఆఱు రుచులలోఁ గూడిన చోష్యము. గీ. శాకపాకరసావళీషాడబము. కాశీ. 4. 119. కం. నానావిధషాడబముల నాను నృపాహార మెపుడు. ఆము. 4. 281

షాడవము సం. వి. అ పుం. 1. సప్తస్వరములలో నేవేని యాఱు స్వరములుగల రాగము. 2. గానము 3. భావము. 4. మిఠాయి మున్నగు తినుబండారములు.

షాడవికుఁడు సం. వి. అ. పుం. మిఠాయి మున్నగు తినుబండారముల నమ్మువాఁడు.

షాడ్గుణ్యము సం. వి. అ. న. 1. ఆఱు గుణముల సమాహారము (ఐశ్వర్యము, వీర్యము, యశము, శ్రీ, జ్ఞానము, వైరాగ్యము అను భగవంతుని షడ్గుణములు) 2. రాజు ప్రయోగింపవలసిన ఆఱు మార్గములు. (సంధి, విగ్రహము, యానము, ఆసనము, ద్వైధము, ఆశ్రయము) 3 ఆఱు రెట్లు.

షాణ్మాతురుఁడు సం వి అ. పుం కుమారస్వామి.

షాణ్మాసికము సం. వి. (అ ఈ అ.) 1. ఆఱు నెలల కొకతూరి వచ్చునది. 2 ఆఱునెలల వయస్సు కలది

షాపు ఆం. వి అంగడి దుకాణము.

షాష్ఠము సం. విశే (అ. ఈ. అ.) ఆఱవది.

షి

షికారీ హిం. వి. వేఁటకాఁడు.

షికారు హిం. వి వేఁట, సంచారము.

షిద్గుఁడు సం. వి. అ. పుం. 1, విటుఁడు, 2. కాముకుఁడు, ఇచ్ఛ వచ్చినట్లు తిరుగువాఁడు.

షు

షుఁడు సం. వి. అ పుం. విద్వాంసుఁడు.

షురువు హిం వి. ఆరంభము.

షువు సం. వి. ఉ. పుం. ప్రసవము.

షే

షేధము సం. వి. అ. పుం నిషేధము.

షై

షైరు ఆం. వి. విహారము.

షో

షోకు హిం. వి. అందము, విలాపము.

షోడత్తు సం. విశే. (త్ తీ. త్.) ఆఱుపండ్లు గలది.

షోడశము సం. విశే. అ. ఈ. అ. పదునాఱవది.

గీ. సంభవి తు రిట్టు షోడశంబుదాఁక .. భాగ. అను. 4. 128.

వి. అ. న్. త్రి. పదునాఱు.

షోడశ(శి)కము సం. విశే. అ. ఈ. అ. 1. పదునాఱు విధములైనది.

షోడశకళలు సం. వి. ఆ. స్త్రీ. చంద్రుని యొక్క పదునాఱు వన్నెలు. అమృత, మానద, పూష, తుష్టి పుష్టి. రతి, ధృతి, శశిని. చంద్రిక, కాంతి, జ్యోత్స్న, (శ్రీ), ప్రీతి, అంగద, పూర్ణ, అమృత).

షోడశభుజ సం. వి. ఆ. స్త్రీ. దుర్గాదేవి.

షోడశమాతృకలు సం వి. అ. స్త్రీ. పదునాఱుగురు మాతృదేతలు (గౌరి, పద్మ, శచి, మేధ, సావిత్రి, విజయ, జయ, దేవసేన, స్వధ, స్వాహా, శాంతి, పుష్టి, ధృతి, తుష్టి, కులదేవత, ఆత్మదేవత).

షోడశాంగము సం. విశే. (అ. ఈ. అ) 16 భాగములు గలది.

షోడశాంగులకము సం. విశే (అ. ఆ. అ.) పదునా అంగుళముల వెడల్పు గలది.

షోడశాంఘ్రి సం. వి ఇ. పుం. పీత.

షోడశాంశువు సం. వి. ఉ. పుం. శుక్రగ్రహము.

షోడశార్చి సం. వి. ష్. పుం. శుక్రగ్రహము.

షోడశావర్తము సం. వి. అ. పుం. శంఖము.

షోడశి సం. వి. న్. పుం అగ్నిష్టోమయాగభేదము.

షోడశోపచారములు సం వి అ పుం. పదునాఱు విధములైన సేవలు. ఆవాహనము, ఆసనము, పాద్యము అర్ఘ్యము, ఆచమనీయకము, అభిషేకము, వస్త్రము యజ్ఞోపవీతము, గంధము, పుష్పము, ధూపము, దీపము, నైవేద్యము, తాంబూలము, ప్రదక్షిణము నమస్కారము.)

షోఢాన్యాసము సం వి. అ. పుం. తాంత్రిక గ్రంథములతో శరీరమును స్పృశించు నాఱు విధములు.

షోఢాముఖుఁడు సం. వి. అ. పుం. కుమారస్వామి.

షోడత్తు సం. వి. అ. పుం. ఆఱు దంతములుచేసిన కోడె.

ష్ఠ

ష్ఠుమము సం. వి. అ. పుం. 1. కాంతి. 2. నీరు. 3. దారము. 4. శుభము.

ష్ఠుముఁడు సం. వి అ. పుం. చంద్రుఁడు (ష్ఠ్యముఁడు).

ష్ఠీ

ష్ఠీవనము సం. వి. అ. న. 1. ఉమ్మివేయుట. ఉమియుట, 2. ఉమ్మి. (రూ) ష్ఠేవనము.

స

స ఉభ. ఒక యక్షరము.

అవ. 1. సమాస పూర్వపదమయిన 'సహ' శబ్దమునకు బహువ్రీహిలో వికల్పము గాను, అవ్యయీభావమున నిత్యము గాను ఆదేశముగా వచ్చు రూపము. (ఉదా. సపుత్రుఁడు, సకర్మము, సతృణము. సచక్రము) 2. సమాన శబ్దమునకు బహువ్రీహి సమాసమున పూర్వ పదమగునపుడు ఆదేశముగా వచ్చు రూపము. (ఉదా. సజాతి, సగోత్రుఁడు మొ.)

సం. ఇది సంస్కృతమున 'సమ్' అను నుపసర్గమునకు హల్లు పరమగుచో మకారమున కనుస్వారమువచ్చిన రూపము. సంస్కృత విశేష్యములకు ముందున్నప్పుడు 'మిక్కిలి' యనియు సంస్కృత క్రియం ముందున్నప్పుడు 'చక్కగా' అనియు అర్థము వచ్చును. (ఉదా. సంరాధము: సంక్షోభము; సందర్శించు, (శ. ర.)

సంక వి. (సం. శంకా) శంక; సందేహము.

కం, ఆ సభ నమ్మెయి నీ దు, శ్శాసనుఁ డప్పాండు
పుత్రసతిఁ గ్రూరాత్ముఁడై సంకలేక పెద్దయుఁ,
గాసిం బెట్టంగ........(భార. స్త్రీ 2. 58).

సంకటుపడు మి. అ. క్రి (సంకటము+పడు)

1. ఇఱుకటపడు.

వ. అజుండు జగంబులు సృజియింప జంతు సంతానంబు వెరిఁగి సమ్మర్దం బధికంబై యూర్పు వోవని యట్లైన నద్దేవుండు సంకటపడి సంహార ప్రకారంబు విచారింప (భార. శాం. 5. 203).

2. బాధపడు.

కం. తనయుని నడిగిన నీఁడని, జనులాడఁగఁ జెవులు

నేఁడు సంకటపడవే. (ఉ. హరి. 2. 77.)

సంకటపఱచు (పఱచు) మి. స. క్రి. (√సంకటపడు) బాధించు, పీడించు

కం. దపతపలాడుచుఁ బాడెడు, క్షపణకునిం జూచి బుద్ధసంయమి సిద్ధాధిపమధురసవానంబీ, చపలునికిం గ్రొత్తచేసి సంకటపఱచెన్. (ప్రబోధ. చం. 3. 60)

సంకటపాటు సంకటపడుట, బాధ.

కం. అటుగావుననే నిపుడా, జటిశేఖర వరతపంబు సఫలముగ మరుత్పాట భేదపరిపృథుసం, కటనాటుడిగింతు మిమ్ముఁ గడు వలరింతున్. (చంద్రా. 3. 182)

సంకటపెట్టు మి. స. క్రి. 1 బాధపఱచు, పీడించు,

సీ. వినుఁడెల్ల సత్వంబులను బెంటి, జంపుట పాపంబు, గోవుల బ్రాహ్మణులను సంకటపెట్టంగఁ జనదు. (భార. శాం. 3 182)

2. సంమర్దము గలిగించు.

సీ. హిడవన్నగంబున దేను లోకహితార్థమైన మహాతప మాచరింప, గోవులుసుట్టుఁ దేఁకువనెడి తిరిగినన్ సంకటపెట్టవఁ బంకజాక్షి (భార. మను. 4. 433.)

సంకటము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఇఱుకైనది, అల్పావకాశము గలది.

మ. జవరా లోర్తు ప్రియోపనాయకభుజాసంశ్లేష లీలాసుఖ వ్యవసాయంబు సమాజ సంకటమునం బ్రార్థించి కైకొంచు... శృం. నై. 6. 64.

2. చొరరానిది: ప్రవేశింప శక్యముకానిది. 3.నిండినది; పూర్ణమైనది.

వి. అ. న, 1. ఇరుకు కనుమ, రెండుకొండలు సందు త్రోవ, ఇఱుకుసందు త్రోవ. 2. కష్టము. ఆపద.

సీ. గదములు ముందుగఁ గదలు శీఘ్రంబున మారి సంకటములు మందటిల్లు. శివధర్మ. 2. 26.

3. సమ్మర్దము,

గీ....దుఃఖసంకటము ఘనము. శివధర్మ. 5. 28.

వ. అర్భకులు తలక్రిందై యతి సంకటంబులైన నితంబిని యోనిముఖంబుల వచ్చునప్పుడు ... శివధర్మ. 5. 65.

సంకటి వి. (త. చంకటి) పండిన రాగిపిండి లోనగునది చిక్కగాఁ గాచిన అంబలి తోఁప.

చం. దిటమున రెడ్డివాటుపడి తెచ్చి యిడింగను గూటి ప్రొద్దుసం, కటి తటి వెన్నమజ్జిగలు కంకటిపైఁ బవలింటనిద్రలున్. (శుక. 2. 663.)

తే. తె. తెచ్చి సుఖమతియను నామధేయమువను, పరఁగు ప్రియురాలి చేతికేర్పడఁగనీయ నాబి దన్నంబు సంకటి యంబలియను, చేయ సమరేయి వేళబోసేసి పోవు (హంస. 4. 82.)

చం. కాఁగుల నీరు మజ్జనం, బున కమరించి దేవతల పుట్టమొసంగుచు బొడ్డుగిన్నెలో, నునుతురు రాగి సంకటి తలోదరు లద్భుతశక్తిఁ జూపుచున్. (శుక. 2. 385.)

సీ. కలదండి పసిఁబిండి కాఁచి చేమికిఁ బెట్టి యొఱఁగ కుండగబట్టి యుట్టి నొట్టి, కోళ్ళసంకటి తోడఁ గూడు నీళ్ళడి జాగునెరవక బంటు బానిసలఁ బనిచి. (వే. పంచతం. 4. 418.)

2. పిష్టవిశేషము. పిష్టనామము పిట్టము తద్విశేష మగుఁదోఁప సంకటి. (ఆం. వ. పారి. 78.)

తే. గీ. అమరికల గల్గి సంకటి తమదరొట్టె, వేఁట పొట్టజవ మినుపసిండి మెరిక, లొడికముగ బొక్కదగదీరఁబడినకోళ్ళఁ, గఱచి కాటుల, గెల్చురకాకముకోళ్ళ (ప్రబం. 1. 182.)

తే.గీ. ప్రొద్దుకూఁగంగ నిలుఁజేర పెద్దతెలను బెట్టు సంకటి మెక్కుచుఁ బొట్టనిండఁ జెప్పు కాళ్ళను గుక్కపైఁజేరి గుఱుక లిడుచు నిద్రించు నారెడ్డి కొడుకు రేలు. (ఉత్తర. హరిశ్చం. 4. 13)

సంకథ సం. వి. ఆ. స్త్రీ. సంభాషణము.

సంకథనము సం. వి. అ న. పరస్పర కథనము—తెస్సగాఁ (కథాదులను) జెప్పుట.

సంకపుఁబూస వి శంఖపు చిప్పతో చేసిన పూస.

సంకము వి. (క. సంక) శంఖము.

ద్వి. కలయంగఁజెవుల సంకంపుఁ బూసలును. (పండితా. పర్వ. 343.)

(ఇట శంఖపుఁబూసలు అనియుఁ బఠింపవచ్చును)

సంకరము సం. వి. అ. పుం. 1. మిశ్రమ వర్ణములకు మూలమును ధర్మవిరుద్ధమునైన అంతర్వివాహము. 2. భేదమెఱుంగరాని కలయిక.

వ. కర్పూర కస్తూరికాకుంకుమ సంకుమద పంక

స. కరసుగ ఫల పుష్పాక్షతంబుల నలంకరించి.
శివధర్మ 2 15

నీరక్షీరన్యాయమున భిన్నములైన అర్థాలంకారంలొక్కచోఁ గలయుట. 2 అలంకార విశేషము. 5. అస్పృశ్య స్పర్శమువలనఁ గలిగిన అపరిశుద్ధ్యము. 6. మంటలచిటచిట 7 చీఁపురుతోఁ దుడిచిన పెంట.

సంకర్షణము సం. వి. అ న 1. కలపుట. దగ్గరగాఁ జేర్చుట 2 ఆకర్షించుట లాగుట. 3. దున్నుట. 4. హ్రాస్వము చేయుట.

సంకర్షణుఁడు సం. వి. అ. పుం బలరాముఁడు

సంకలన సం. వి. ఆ. స్త్రీ 1. ప్రోగుచేయుట, ఏకరాశి చేయుట 2. సంబంధము, సంధి. 3. సంఘట్టనము. 4, కలియుట 5 (గణిత) కూడిక.

సంకలనము సం వి. అ న సంకలన.

కం. ఓంకార మగ్నిశశి పిత్రు, పంకజభవవాయు
పద్మబాంధవ దివిజుల్, సంకలన మెసఁగు నువవీ,
తాంకమునను నూత్రమునకు నధిదైవంబుల్.
విజ్ఞా. కాం. 1. 29.

సంకలము సం వి అ. పుం. 2. కూడఁబెట్టుట. 2. కలుపుట. 3. సమకూర్చుట.

సంకలిత సం వి. అ. పుం. (గణిత) మొదటిలెక్క

సంకలితము సం. విశే. (అ ఆ అ.) 1. ప్రోఁగు చేయబడినది, 2. కలుపఁబడినది 3. బలాత్కారముగాఁ బట్టుకొనబడినది 4. చేర్పఁబడినది.

కం. సంకలితోదయరక్తిశ, శాంకుఁడు శోభిల్లె ...
భీమ. 2. 41.

5. మరలఁ బొందఁబడినది. వి. అ. న 1. కూడిక: సంకలనము. 2. కూడఁగా వచ్చిన లబ్ధము

సంకలితైక్యము సం. వి అ, న. (గణిత) నిసర్గ సంఖ్యా పరంపరల మొత్తములను గూడఁగా వచ్చిన లబ్ధము.

సంకలియ వి. (సం. శృంఖలికా) సంకెల, కాళ్ళకుఁ గట్టెడు గొలుసు; గొలుసు; చెఱ.

చం..... చోంతతి కన్నుల నొప్పి తమ బు గొఁగ
జారుల పెనుఁగాలి సంకలియ రుద్రుని పువ్వు.
భా రా. యుద్ధ. 2847.

చం. అలవి యెఱుంగ నేరక దశాస్యుఁడు లోకము
తోడి వారిఁగాఁ దలఁచి జితాఖిలాధ్యుఁ డఁగదా
యని నచ్చికడఁగి వచ్చి సంకలియకుఁ జొచ్చె. నిర్వ
7. ఆ. 65.

గీ. సంకలియఁబెట్ట వచ్చిన శంకలేక. దశ. కు. 6.
ఆ. 143.

ద్వి. ఆ పర్వతముఁ గృష్ణు నగ్గోధనంబు నా పల్లె
యును దమ్ము వణఁగింతు నేను, అని పేర్చి విలయ
కారాంభోధరములఁ గనుఁగొని కాళ్ళసంకలియలు
నూడ్చి సిం, భాగవతము 2. అ 32 పు.

సంకల్పజన్ముఁడు సం వి. న్. పుం మన్మథుఁడు.

సంకల్పజుఁడు సం. వి. అ పుం మన్మథుఁడు.

సంకల్పము సం. వి అ. పుం. 1. మనోనిశ్చయము. 5. ఉద్దేశము: లక్ష్యము: అభిప్రాయము 3. కోరిక; ఇచ్ఛ.

కం. వడిఁ జక్రంబున వైచిన నడుమున గురువంద
ముందు నలికెం బుణ్యం బెడలిన నరుసంకల్పము,
వడువవది నమ్ముగాఁగ వసుధాధీశా.
భార. ద్రోణ. 5. 71.

4. తలంపు; భావన. 5. మనస్సు. 7, ఒక కర్మమాచరించుటకు ముందు చేయు ప్రతిజ్ఞ. 7. పవిత్రకార్యమువలనఁ గలుగు ఫలమున కెదురు చూచుట; ఫలనిరీక్షణము, 8. ఆలోచన. 9. భర్తతోఁ గూడ నేకచితిపై దగ్ధమగు సమయమున వితంతువు చేయు ప్రకటన.

సంకల్పయోని సం. వి ఇ పుం. సంకల్పజన్ముఁడు: మన్మథుఁడు.

సంకల్పరూపము సం విశే (అ ఆ అ.) 1. మనోనిశ్చయ రూపమైనది. 2. ఇచ్ఛానుకూలమైనది.

సంకల్పించు సం. స క్రి. తలఁచు, ఎంచు, సంకల్పము చేయు.

వ. అవ్విప్రవర్యుండు నియంతుడై యా భూతపతి భార్య యనుకూలయు, సుశీలయుఁ గావలె యునని సంకల్పించి...పుత్రకామేష్టి యొనర్చె మార్క. 5, 201.

సంకల్పితము సం. విశే. (అ. ఆ. అ.) 1 ఉద్దేశింపఁబడినది. 2. నిశ్చయింపఁబడినది. 3. తలపఁబడినది. భావింపఁబడినది.

సంకసుకము సం. విశే. (అ. ఆ. అ.) 1. చంచలము, స్థైర్యము లేనిది. 2. నిశ్చితము కానిది, సందేహాస్పదమైనది 3. దుష్టము చెడ్డది 4 దుర్బలము; బలము లేనిది. 5. సంకీర్ణము, సాంకర్యము నొందినది. 6. అపవాదశీలము.

సంకారము సం. వి. అ. పుం. 1. చీఁపురుతోఁ దుడిచిన పెంట; అవకరము. 2. అగ్నిజ్వాలల చటచటాత్కాసము,

సంకారి సం. విశే. (స్. జీ. స్.) 1. సంకరమైనది. కలిసిపోయినది. 2. భిన్నజాతి స్త్రీ పురుషుల వలన జన్మించినవాఁడు.

సంకీర్ణజాతివాఁడు. వి ఈ. స్త్రీ. క్రొత్తగాఁ జెఱుపబడిన కన్నె,

సంకాశము సం. విశే. (అ ఆ. అ.) (సమాసాంతమున) 1, సమానమైనది; పోలినది.

కం. రాజన్యకకరతలవి, భ్రాజితజంబీర గౌరఫల సంకాశా...సార. 5. 209.

సీ.... ధవళాంశు సంకాశ దశననిర్యత్ప్రభా సముదయం బతుల దంతములు గాఁగ, చిత్రభా. 2. 158.

సమీపమందున్నది. వి. అ. పుం. 1. రూపము, ఆకారము, 2. సామీప్యము, సన్నిధి.

సంకిలము సం. వి. అ. పుం. కొఱవి కట్టె: కొఱకచ్చు

సంకిలి వి. శృంఖల. గీ. జనుల సంకిళ్ళు విడిపించి పనిచినారు. కాశీ. 4. 66.

సంకిలియ వి. సంకెల.

గీ. పుష్కలావర్తకాది కాంభోధరముల సంకిలియలూడ్చి తెప్పించి సత్వరంబున. హర. 2. 14.

వ. బడలిక యుడుగఁ గూర్కి లేచి పేరెనుంగు విడిచిన నాము బురదకై నేలమూఁగి జిమ్మిన కెలనఁబడిన సంకిలియల పొలుపుగల తుమ్మెద కదుపులును అచ్చ. తె భారవి. 3 ఆ. 38. పు.

సంకీర్ణ సం. వి. అ. స్త్రీ. ఒక విధమైన కఠినప్రశ్న.

సంకీర్ణజాతి సం. విశే (ఇ) భిన్నవర్ణముల వారైన తల్లిదండ్రులకుఁబుట్టినవాఁడు (సంకరజాతివాఁడు) 2. భిన్న జాతి జంతువులకుఁ బుట్టినది, (కంచరగాడిద)

సంకీర్ణము. సం. విశే. (అ. ఆ. అ) 1. బహుజనసమ్మర్దమున నిఱుకైనది 'స్థలము' 2. వివిధము; నానావిధమైనది. 3. వ్యాపించినది, వ్యాప్తము. 4. భేదము కానరాకుండఁ కలిసినది

మ. జలకం బార్చి, విభూతిఁ బెట్టి కటి గుంజాబీజ సంకీర్ణ మేఖల బంధించి .... శ్రీకాళహస్తి. 3-32.

4. మదించినది. 6. సంకర జాతియందుఁ బుట్టినది 7. స్వచ్ఛముకానిది. 8. అన్యపదార్థము కలియుటచేఁ జెడినది. అపరిశుద్ధము. వి.అ.న. కష్టము; అపద వి. అ. పుం. 1 మిశ్రరాగము. 2. భిన్నజాతి స్త్రీ పురుషులకుఁ బుట్టిన జాతి. 3. మదపుటేనుఁగు.

సంకీర్తనము సం.వి.అ.స్త్రీ. 1. పొగడుట, స్తోత్రము చేయుట 2. దేవతాగుణములను గానము చేయుట. 3. భగవన్నామము పలుమా రుచ్చరించుట. వి అ. న. సంకీర్తనము.

సంకీర్తించు సం. స. క్రి. ప్రశంసించు; పొగడు.

వ, సేతుబంధనాది ప్రసంగంబులు సంకీర్తించు వందిమాగధాదులస్తుతి వచనంబు లెఁయ ... భా. రా. యు. 2608.

సంకు వి. 1. శంఖము. (త. చంకు క. సంకు) (సం. శంఖః).

గీ. జాలుపుట్టువు చిందము సంకు బూరగొమ్ము వందగు శంఖమ్ము అం. ప. అచం. 48,

ఆం. పాండుసుతులు వారిబలము నొప్పి యార్చి సంకు లొత్తి. భార. భీష్మ. 3-431.

ద్వి. కంతు సంకున బొమ్మ గట్టిన గళము. హరిశ్చ. ఉత్త. 369.

తే.గీ. నురువు లద్దంబు పాలు కప్పురపు బూది సంకు టిక్కలు మంచ నీ రింకు మొగులు, దనయ సంబున కెనగాక పెనుపు డింప, వెలసెనమ్ము చాలువు వేల్పుతేడు. అ. రా. యుద్ధ. 582.

తే. గీ. సంకు జీగివాఁడు వల కేల జింకవాఁడు,
ప్రాత మగవాఁడు వెలిబూది పూఁతవాఁడు,
మిక్కుటంబగు మక్కువ నొక్కనాఁడు,
దనరఁ గలలోన మ్రోలఁ గన్గొనఁగ నయ్యె.
.అ ర. భాల. 1.

సీ. పాపవాచెవిటికిఁ బట్టినసంకను నానుడి బధిరు వినఁగఁ జేసి ... రాజవాహన. 1. 86.
(చెవిటికిఁ బట్టిన సంకు = నిష్ఫలము) (ఇట్లే చెవిటికి సంకూదినట్లు. సుమతి. 65.)

2. శంఖవలయము

సీ. కాళ్ల నొప్పిద మూఁడు కట్ల మజ్జ్వలనము వేయఁగ సంకుల బాహు లంద మెడల. భార. విరా. 1. 225.

3. 'సంకు' అను పూస. వీనిని చెవుల ఆభరణము లుగాఁ దాల్తురు

వ ... చెవుల సంకులలో వంకభుజ బులు కొంకి సిగలు గాలి దుప్పటులు నొప్ప....
ఆము 4–[illegible],

3. అంచు.

తే. చేతివజ్రంపుఁ బిడితోడి. చిక్కటూరి, చాయవలె వాటు దుప్పటి సంకు దోఁప, రాచిలుక తేజినెక్కెడు రౌతనఁగఁ, జక్కఁదన ముప్ప తిల్లఁగ జనవిభుండు సారంగ. 1–79

సంకుచత్ సం. శత్రృ. సంకోచము నొందుచున్న ముడుచుకొన్న.

గీ. ప్రకట మందాక్ష సంకుచత్ప్రణములైన యురగ ముల యొద్దఁ బాపి యయ్యుత్పలాక్షి యావ ధూర్త్యలు గదియించి రవనిభుజులఁ గాలఁమలిఁ దవిష్మఁ బాపి చెంగలువ బోలె.
శృం నై. [illegible]1.

సంకుచించు సం అ క్రి సంకోచము నొందు.

తే గీ సు దరత్వమువకుఁ బోటిచ్చి తా సంకు, చించె నవఁగఁ గడుఁ గృశించె నడుము.
కవిక. 1. అ.

సంకుచితము సం. విణ. (అ. ఆ. అ.) 1. సంక్షేపము చేయబడినది. తగ్గింపఁబడినది 2. ముడిఁగినది ముడుచుకొనినది. 3. మూసికొనినది, వికసింపనిది. 4. నిద్రించినది. (వాచ.) 5. కప్పునది,

సంకుటాకు (√ సంకు) వి. శంఖపుఁ జిప్పతో చేసిన చెవిపగ, ఒక విధమగు కర్ణాభరణము.

సీ. కర్ణార్పితంబులై గనుపట్టు సంకుటాకులు కృష్ణ పక్షతారల హసింప. చిత్రభార. 3–125.

సంకుమదము సం వి అ. పుం. జవ్వాజి.

కం. కరికుంభజాతమౌక్తిక, పరికరమును సంకు మదము ఫలములు వింజామరలు మృగమదముఁ గప్పురర, సిరమున్ గొని వచ్చి నొక్కచెం చయ్యో డకున్, చిత్రభా. 3. 116.

సంకులజంగాలు వి. దేవాలయము లందు శంఖము లూఁదు జంగములు,

సంకులము సం. విణ. (అ. ఆ. అ.) 1. కలవరపడినది తొట్రుపడినది. 2. నిండినది; పూర్ణము.

సీ...శృంగారాంగనాభంగ సంగీత పరిపాక రుచికార మాధురీసంకులంబు. శివధర్మోత్తరము. 2. 50.

3. క్రమము లేనిది. 4. పూర్వోత్తర విరుద్ధమైనది. 5. సంకీర్ణము. వి. అ. న. 1. గుంపు, సమూహము 2. దొమ్మియుద్ధము. 3. అసంగతమైన సంభాషణము; 4 పూర్వోత్తర విరుద్ధమైన ప్రసంగము.

సంకులాఁడు వి. శాంఖికుఁడు.

సంకుపట్టు అ. క్రి. శంఖ మూఁదినట్టు లూఁదు.

సీ. చేసంకు పట్టుచు జీడుపలు పెడకుచు. దశకు. 6. 157

సంకువు సం. వి. ఉ. స్త్రీ. జవ్వాజి పిల్లి.

సంకూజితము సం. వి. అ. న. చక్రవాక పక్షిధ్వని.

సంకెల – సంకలియ, సంకిలి, సంకిలియ, (సం. శృంఖలా, శృంఖలికా. క. సంకలె. త. సంకిలి. మల. సంకల) వి. అపరాధుల కాళ్లకుఁగట్టు నినుపగొలుసు

సీ. శృంఖల నామంబు చెలఁగు సంకెల యన ఆం. భా. 2. 1[illegible]5.

.... సంకెలనఁగ శృంఖల మలరు ...ఆం. ప. చం. 105.

వ. నందగోపునిం బట్టి బెక్కు సంకెలలం బెట్టుడు దక్కిన గోపకులను దలలు గోసి వైవుండు. హరి. పూ. 7. 181.

చం. ... ఘనౌఘము పావకాళ్లకుం బలరిపుఁడాల యాశ్రమముల భంగిని సంకెల లూన్పెనో యనన్. ఆము. 4–84,

కం. తెరవరులకాలి సంకెల, యరుదెంచెన్ పావకాల మాభీలంబై. రామ. 6–3

సంకేతకము సం వి. అ. పుం. 1. సమ్మతి, అంగీకారము, ఒడంబాటు. 2, నిర్ణయము, ఏర్పాటు 3, కలయుటకు నిర్ణయించుకొన్న చోటు.

సంకేతము (నిర్ణయము) చేసిన కాముకుఁడు.

సంకేతగృహము సం. వి. అ. న. కాముకులు కలుసుకొనుట కేర్పఱచికొనిన స్థలము (ఇట్లే సంకేతనికేతనము మొ.).

సంకేతనము సం. వి. అ. న. 1. ఒడబాటు, నిర్ణయము. 2. కాముకులు కలిసికొనుట కేర్పఱచుకొనిన స్థలము.

సంకేతము సం. వి. అ. పుం. 1. మనోగత భావమును దెలుపుటకుఁ జేయు హస్తాదిచాలనము; 2 సన్న. అర్థమును బోధించు శబ్దగతశక్తి విశేషము (అభిధాశక్తి).

కం. ఆదిమసంకేతగ్రహ, ణాదులు విస్మృతము లగుట....కళా. 8. 185.

3. సమ్మతి, అంగీకారము. 4. గుఱుతు; సూచించు చిహ్నము. 5. నాయకునిచేఁగాని నాయికచేఁగాని చేయఁబడిన యేర్పాటు. 6. నాయికానాయకులు కలయిక కేర్పఱచుకొన్నస్థలము.

వ....సంజకడం దారునొడివిన సంకేతంబుల నుండక....మనుచ. 5. 28.

7. నిబంధనము, ఏర్పాటు.

వ. హుంకారిణీ మహాదేవికి విహారసంకేత భవనంబును.... భీమ. 2 55.

8. (వ్యాక.) లఘువివరణమునకై యేర్పఱచిన సంజ్ఞ. 9. పేరు, సంజ్ఞ. 10. తెలుపుట.

సంకేతించు సం. అ. క్రి. ఏర్పాటుచేయు (గుర్తుచెప్పు).

కం. వెఱవక సంకేతించిన, తెఱఁగున నయ్యేడకు వరుగు దెంచు నొకో కొం, దఱఁదెచ్చు నొకో వెడఁగై, యఱిముఱి వెలిపుచ్చునొకో రహస్యం బెల్లన్. భార. విరా. 2. 277.

కం. దైతేయకామినీసం, ఘాతము మగ మొలకలైన కడుపులు శిగ సం, కేతించి నట్లు చక్రము, పాతాళంబునకు వరుగఁ బ్రతిపన్నాసిన్. ఉ. హరి. 3. 157.

వ. అని యిట్లా దేవు దివ్యమహిమ లన్నియు మున్ననేకవిధంబుల వినికిఁజేసి యద్దేవి నిశ్చంచలంబగు నిశ్చయంబున నిరపోతహాతృష్ణయై నిలిచెఁ గృష్ణుఁడు నట మున్న సంకేతించినవాఁడు గావున వప్పుడు నన్నుఁగూడ వచ్చిన బలదేవున కొకింత యెఱిఁగించి హరి ఉ. 3. 91

సంకేతితము సం. విశే. (అ. ఆ. అ.) 1. సంకేతమునఁ (అభిధాశక్తిచే) గలిగినది; వాచ్యము (అర్థము). 2. పిలువఁబడినది. 3. అంగీకరింపఁబడినది 4. నిర్ణయింపఁబడినది.

సంకోచనము సం. వి. అ. న. ముడుఁగుట, ముడుచుకొనుట.

సంకోచని సం. వి. ఈ. స్త్రీ. సోఁకుడు ముడుఁగుచెట్టు (వృ.వి.). అత్తిపత్తిచెట్టు (వృ.వి.).

సంకోచపిశునము సం. వి. అ. న. కుంకుమపువ్వు.

సంకోచము సం. వి. అ. పుం. 1. ముడుఁగుట, ముడుఁచుకొనుట. 2. సంగ్రహపఱుచుట; సంక్షేపము. 3. భయము, వెఱపు, జంకు.

గీ....కొంతసంకోచ మంద నాకొమ్మ తెఱఁగు, గని తొలఁగి పోయె నొక వెపంబునను మంత్రి. కళా. 8. 175.

4. మూయుట. 5. బంధము కట్టుట. 6. ఒక జాతి చేప. వి. అ. న. కుంకుమపువ్వు.

సంకోచించు అ. క్రి. 1. జంకు, వెనుదీయు.

శా. ... శైలారణ్యభాగంబులన్, గోపత్వంబున నడుచున్ మనకు సంకోచింపఁగా నేటికిన్. భాగ. 10 పూ. 787.

మ. కుముదంబుల్ వికసింపఁ గోకములు సంకోచింపఁ గామిప్రజా, శి మనంబుల్ దిలకింప నల్దెశలు తెల్వొందెంది రాజి ప. బిల్హ. 2-25

2. ముడుఁగఁజేయు, సంకుచితముచేయు.

వ. మహీధరసన్నిభంబగు తన గాత్రంబు సంకోచించి యణుమాత్రదేహుం డగుచు భా. రా. సుం. 76.

3. అనుమానించు.

కం. ఇంకని జలములు గలిగిన, నింకొక్కయగాధ సరసి నిడినం జాలున్, సంకోచింపక మము నీ, యంకిలి వాపుటకు నీవ యర్హుఁడ వెందున్. పంచ. నా. 1. 222.

సంక్రందనుఁడు సం. వి. అ. పుం. ఇంద్రుఁడు.

సంక్రమణము సం. వి. అ. న 1. చక్కఁగా నడచుట, 2, కలయిక; కూడుట, ఏకమగుట

3. మార్గము. 4. వంతెన మొదలగు తరణసాధనము. (విల్సన్సు) 5. సూర్యుడొక రాశినుండి మఱియొక రాశిలోఁ బ్రవేశించుట. 6. లోకాంతరగమనము, చావు (విల్సన్సు) 7. మకరసంక్రమణము.

సంక్ర(క్రా)మము సం. వి. అ. పుం. 1. సహగతి, ఏకముగాబోవుట. 2. మాఱుట; మార్పు. 3 సూర్యాదిగ్రహము లొకరాశినుండి మఱొక రాశికిఁబోవుట. 4. ప్రయాణము చేయుట. పుం. న. 1. దుర్గమ మార్గము, సందుత్రోవ, ఇఱుకుదారి 2. సేతువు, ఆవకట్ట. 3. కార్యసాధనోపాయము, ఉద్దేశించిన కార్యమును సంపాదించు సాధనము

సంక్రమించు సం. అ. క్రి. 1. చొరఁబడు, ప్రవేశించు

ఆ. అగుణ మయ్యు సంగుణాతా వ్యాప్తి బొందు నక్షరము ప్రకృతిగుణము సంక్రమించి. భార. శాం. 6. 17.

2. ప్రాపించు, చేరు.

గీ. అఖిలకాలంబు నొక ప్రవాహంబుతోడ, భీమలింగంబు సేవించి శెరసి ప్రేమ యొరసి మది ఉబ్బు పాతాళమొరసి వారి, సప్తసింధువు మున్నీరు సంక్రమించె. భీమ. 6. 24.

3. కలయు 4. దాటు 5. కలసివచ్చు 6. చెందు

సంక్రాంతము సం. విశే. (అ. ఆ. అ.) 1. సంక్రమించునది, సంప్రాప్తమైనది.

సీ .... గరళసంక్రాంతకంధరదయాసాగర హరి రాజకటక యనంగదళన. నారం 1. 116.

2. చక్కఁగా నడచినది 3. మార్పఁబడినది 4. ప్రతిబింబితము, ప్రతిఫలించునది. 5. చిత్రింపఁబడినది; విస్పష్టమగునట్లు మాటలచేఁ దెలుపఁబడినది. 6. సంక్రాంతికలది. వి. అ. న. భర్త వలన స్త్రీకి సంప్రాప్తమైన యాస్తి.

సంక్రాంతి సం. వి. ఇ. స్త్రీ 1. కలిసివెళ్లుట; కలయిక.

ఉ .... మహితంబగు తత్కుచమధ్యరత్నసంక్రాంతిని హృత్ప్రదేశ మెసఁగన్మది నించుక పాఱఁజూచుచున్. కళా. 8. 200.

2. ఒకయంశమునుండి మఱియొక యంశమునకుఁ బోవుట. సూర్యాదిగ్రహముల రాశ్యంతరగమనము 4. ఇతరున కిచ్చివేయుట, అన్యునకుఁజెందఁజేయుట, 5. ప్రతిబింబము, నీడ. 6. చిత్రము. 7. అర్థము విస్పష్టపడునట్లుచేయుట. 8. బోధనాశక్తి 9. మకరసంక్రమణము.

గీ. శ్రాద్ధయాగగ్రహణ సంక్రాంతి మృతజాత, సూతకముల నంత్యజాతి ముట్టి,నపుడు పుణ్యనదుల యందును దక్కఁగా స్నాన ముష్ణవారిఁ జన దొనర్ప. విజ్ఞా. కాం. 1. 55.

సంక్రీడనము సం. వి. అ. న. కలసియాడుట, కూడియాడుట.

సంక్రీడించు సం అ. క్రి. 1. ఆడు; కలసియాడు.

మ .... కే, కివిలాసంబునఁదాండవారభటి సంక్రీడించుటన్ క్ష్వేళ మ,భ్యవహరించెఁ గపాలి. నైష. 6. 99.

2. రథచక్రములవలె చప్పుడు చేయుట.

సంక్రీడితము సం. వి. అ. న. రథచక్రములధ్వని, బండి చక్రములధ్వని.

సంక్రోశము సం. వి. అ. పుం. దుఃఖించుట.

సంక్లిష్టము సం. విశే. (అ. ఆ అ.) 1. గాయపడినది. 2. నలఁగఁగొట్టఁబడినది. 3 మాసినది, కాంతిచెడినది.

సంక్లిష్టకర్ముఁడు సం. విశే. (న...) దేనినైనను కష్టముతోఁ జేయువాఁడు.

సంక్షయము సం వి. అ పుం. 1. ధ్వంసము, సంపూర్ణనాశనము

ఉ. కావున లోక సంక్షయము గన్గొని యొల్లెడ నిర్మముండవై నీవును. భార. శాంతి. 5. 388.

2. పూర్తిగా వినియోగపఱుచుట. 3. నష్టము నాశము. 4. సమాప్తి, ముగింపు. 5. ప్రపంచనాశము; ప్రళయము.

సంక్షయించు సం అ. క్రి నశించు; క్షయించు.

గీ. కర్మములు సంక్షయించినకతన ... శివధర్మ. 5. 85.

సీ. సకలసస్యంబులు సంక్షయించిన నిమిత్తంబున జీవసంఘంబు నలిగె. వరా. 7. 52.

సంక్షిప్తము సం. విశే. (అ ఆ. అ.) 1. రాశి చేయఁబడినది; ప్రోఁగు చేయఁబడినది 2. సంకోచింపఁ జేయఁబడినది. ముడుచుకొనినది. 3. సంగ్రహపఱుపఁబడినది. 4. తగ్గింపఁబడినది. 5. ఆపఁబడినది; అడ్డగింప

బడినది. 6. రుప్పబడినది, విసరివేయఁబడినది (బాణాది). 7. పట్టుకొనఁబడినది.

సంక్షిప్తి సం. వి. ఇ. స్త్రీ 1. కలిపి త్రోసి వేయుట. 2. సంకోచింపఁజేయుట; సంగ్రహపఱుచుట; 3. విసరివైచుట. 4.ఆకస్మికముగాఁ బైఁబడుటకుఁ బొంచియుండుట. 5. ఒక భావము నుండి మఱొక భావమునకు మాఱుట.

సంక్షీణము సం.విశ. (అ.ఆ.అ.) మిక్కిలి క్షీణించినది.
మ. ... నిరా, కృతశీలుండగు నాసుయోధనుఁడు సంక్షీణంబు నేనెం గులం,బతనిం బంపఁగఁ గోప మాఱె... భార. శాంతి 1. 46.

సంక్షేపణము సం. వి. అ. న. 1. కలిసిప్రోగుచేయుట. 2. సంగ్రహపఱుచుట: 3. విసరివైచుట.

సంక్షేపము సం వి. అ. పుం 1. కలిపిత్రోయుట. 2.సంగ్రహపఱచుట, సంకోచనము. 3 సంగ్రహము
కం. సర్వము సంక్షేపంబుగ, నిర్వచియించితిన నీకు నిర్మలబుద్ధిన్. సూత సంహిత. ఆ. 2. పు 141
4. సంగ్రహముగాఁ జెప్పుట. 5. విసరివైచుట. 6. తీసికొనుట. 7. ఇతరునిపనిలో సహాయపడుట.

సంక్షేపించు సం.స.క్రి. సంగ్రహపఱుచు, సంక్షేపము. చేయు.

సంక్షోభము సం.వి.అ పుం. 1. సంచలనము, కంపము. 2. చిత్తక్షోభము, కలత, కలవరపాటు. 3 వ్యత్యస్తమగుట, తలక్రిందగుట. 4.గర్వము, అహంకారము.

సంక్షోభించు అ. క్రి తొట్రుపడు, కలఁతపడు.
మ. ... ఆ, కులమయ్యెన్ గ్రహతారకాకులము సంక్షోభించె నవ్వేధయున్. భార. విరా. 4. 102.
మ. బలియుండా సొబగుండు భావభవదర్పభ్రాంతుడై వచ్చి ని,శ్చల సర్వాంగత నున్న నన్నఁసి నీ చందంబుగాకున్ననా, కులతంబొందెడు నప్డు మండపము సంక్షోభింపఁగా నేతు గట్టలుకన్ బెబ్బులిఁ గోల నేచినటు లుగ్రాకారం మేపారఁగన్ భారా. విరా. 2. 281.
వ. నారాయణుండు వరేణ్యమూర్తి నొక్కటి నుత్పాదింప నూహించి తనమనంబు సంక్షోభింపఁజేసిన. వరాహ. 2. 159.

సంఖ్య సం. వి. ఆ. స్త్రీ. 1. లెక్కించుట; ఎన్నుట, గణన 2 ఒంటి రెండు మొదలగు లెక్క.
క. ధన మప్పుగొనుట యెఱుగుము, ధనసంఖ్యయు నిమ్మ వడ్డిఁ దలఁపఁగాలే,దని సాక్షిచెప్పునేనియు, ధనసంక్షేపంబుఁ దెలుపునపుడు ద్వైవము వలయున్... విజ్ఞా కా. 1. 56.
3. సంఖ్యావాచకము, అంకె 4 లెక్క; గణిత ప్రశ్న 5 సమ్యగ్బుద్ధి, ఆత్మవిషయకజ్ఞానము, 6. విచారణము. 7. ప్రకారము, పద్ధతి,

సంఖ్యము సం. వి. అ. న. యుద్ధము, పోరాట.

సంఖ్యాత సం. వి. ఆ. స్త్రీ. ఒకవిధమైన కఠిన ప్రశ్న.

సంఖ్యాతము సం. విశ. (అ ఆ. అ) 1. ఎంచబడినది, లెక్కింపఁబడినది. 2. మిగులఁ బ్రసిద్ధి కెక్కినది. 3. గుణింపఁబడినది. వి అ న. సంఖ్య, అంకె.

సంఖ్యాతిగము సం విశ (అ. ఆ. అ) లెక్కకు మించినది (ఇట్లే సంఖ్యాతీతము మొ).

సంఖ్యానము సం. వి. అ. న. లెక్కించుట, గుణించుట.

సంఖ్యావంతుఁడు సం. విశ. (త్. వతీ. త్.) 1, సంఖ్యగలవాఁడు. 2. ఆత్మవిషయక జ్ఞానము గలవాఁడు. సం· వి. త్. పుం. పండితుఁడు, విద్వాంసుఁడు.

సంఖ్యావాచకము సం. విశ (అ. ఆ. అ.) సంఖ్యను దెలుపునది. వి. అ. పుం. సంఖ్యను దెలుపుపదము.

సంఖ్యాసమాపనుఁడు సం, వి అ పుం శివుఁడు.

సంఖ్యేయము సం. విశ. (అ. ఆ అ) లెక్కింపఁదగినది, గణనీయము.

సంగ సర్వ. సర్వము.
కం. మనునేడుగడం తెల్ల, న్ననుసంగన సర్వమునకు నలరారును. ఆం. ప. గుణ. 60
వి. (సం. సంఘటనమ్)

సంగడము విశ. సాటి, సమానము.
మ పొడుపుం దిప్ప తటాలునం దిగిన యంభోజాప్తబింబంబు సం,గడమై రత్నమరీచివీచికలు దిగ్వాటిన్ మిటారింపఁగా. సుద 5 27.
మిత్రము, చెలికాఁడు.
కం. కొడుకులుఁ దమ్ములు గుజ్జువు, దడములు బెక్కైన బలవితానము దగు మై,నడపించు మెలపు నసం,గడములతో నరుగు శకుని గడు

నొప్పారెన్. భార. భీష్మ. 1. 91.

(ఇచ్చట నర్థము సేన. అని. శ. ర. వి.) 2. జత, స్నేహితుఁడు.

ఉ. మావుల నేలు మన్నెదొర మందసమీరుని సంగడంబు నె,త్తావుల తావు తామరలతంపర జాజితొలంగుఁ దావతే, దీవమిటారి జవ్వనపుడీము పికాళుల మెట్టపంట గ్రొం, బూవిలుకాని సాహిణపుఁ బ్రోవరి యామని వచ్చె నత్తఱిన్. కృ. శకుం. 1.70.

3. చెలిమి, స్నేహము.

చం.....జన్మమున నయ్యెడు చుట్టఱికంబు కంటెను,స్థిరతరమైన సంగడముచే నగు బాంధవ మెక్కుడందురు. భార, ద్రోణ. 1. 50.

4. చేరిక, కలయిక (సం. సంగతమ్) (సంగతమని శ. ర. మున వెంగలి విత్తుశబ్దము క్రిందఁ బఠింపఁ బడెను.)

కం. వెంగలి విత్తయి తిరుగుచు, గంగారై చెడక ముక్తిఁ గాంచు నతం, డంగనలతోడ విడువని, సంగడములు వదలవలయు జలజాతముఖీ! భాగ. 9. స్కం. 5. 83.

5. ఉజ్జి, పక్షము.

వ. అందఱు హారిణక్రీడనం బను నాటకుం దొడంగి రెండు సంగడంబులై కృష్ణుండును శ్రీధాముండును బెన్నుద్దులుగాఁ దక్కినవారునుం దమలోనం దొరయు భంగి దోయిగట్టిరి హరి. పూర్వ. 7.92.

6. పరివారము

సీ. బిగువు జన్నుల మీఁదఁ బెనువదంబైన చెంగలువ క్రొవ్విరుల సంగడము లగుచు ఉ. హరి. 1. 161.

ఉ. అంచెలు గట్టి కాలితొడుసై చననీవు గదమ్మ ప్రోదిరా,యంచలి వేటి సంగడము లయ్యెను మను 5. 61.

7 సిద్దెమూఁత, కుతూముఖాచ్ఛాదనము, 8. మల్ల సాధన విశేషము, జెట్టిసాధన కుపయోగమైన యినుప గుండు (రాతిచక్ర మని కొందఱు).

మ. ఉరుసంధ్యాతపశోణమృత్కలితమై యొప్పారు బ్రహ్మాండము, న్గరిడిన్ గాలపు హొంతకాఁడు చరమాగస్కంధమున్ జేర్చు ని,బ్బరపున్ సంగడ మోయనన్ శశిగెన్ బ్రాగ్భూమిభృత్కైతవేతర బాహాప్రసవు సంగడం బనఁగ మార్తాండుండు దోఁచెన్ దివిన్. మను. 2. 53.

సీ. పగతురచక్రంబు లెగుపంగవైతు ని,ట్లను రీతి సంగడాలమరఁ దార్చి. ఇందు. 2. 21.

సీ. సంగడాల్ బూన బుజాలంపు రాయంబు బరిలోడు ద్రిప్పువేల్ బరుల యుబ్బు. ప్రబం. 1. 84.

కం. కెంగేల శైల మెత్తిర,నంగ నగుదు రంత రావణ క్ష్మాధిపులన్, సంగడము శరణి ధరణిభు, జాంగమ్మున నిలువుదురు ధరాధిపతపనుల్. రాజ వాహన. 1. 50.

మ. అంరే యయ్యశె రామరాజు పెదదిమ్మాధీశు బాహాభయంకర కౌక్షేయకధార భోరువఁగడంకం ద్రెవ్వవీరారిమ,ల్లురకు న్మట్టి యగుంతదీయ బల ధూళుల్ సంగడాలై వియ,చ్చర కాంతాస్తన పాళి విన్గరడి కాశ్చర్యంబు చర్చింపఁగన్. రామా.1.57.

సంగడి *విశే*. 1. సంబంధిజనము.

కం. దొంగిలి తెచ్చిన దైత్యుని, సంగడులగువాని వాసిసాహస మొప్పన్. సంగరముఖమునఁ జంపక, దొంగిలి కొనిపోవఁదగునె దొరలకు నెందున్. మొ. రామా. సుం. 121.

2. (క. సంగడి.) తోడయినది; జతయైనది.

కం. సంగీత విద్యకెలమిన్, సంగడి సాహిత్యవిద్య సరిగా రెండున్, మంగళవతి కలిగినయా, రంగు వచింపఁగఁదర మె లావణ్యనిధీ. బిల్హ. 1. 120.

వి. — సంగడము 1 స్నేహము; మైత్రి, జత.

గీ ... పొత్తు సంగడి గారాము పొందిక ... స్నేహమలరు. ఆం వ. గుణ 14.

సీ నెయ్యము నేస్తము నెయ్యమి సంగడి...మిత్రభావంబు ఆం. భా. 2. 186.

కం సంగడిఁ దిరిగెడి శంభుఁడు, సంగాశ్రయమైన సిరియు నాత్మజుఁడై యు,ప్పొంగెడి పద్మజుఁడును గో,పాంగనక్రియఁ గరుణవడయ రక్షితేశ్వరుచేన్. భాగ స్కం. 10. 389.

ద్వి. మునికుమారులార! ముదమున మీరు, చని లోహితాస్యుని సంగడిఁ గూడి. హరిశ్చ. ఉత్త. 1780.

చం. సతులు పదాఱువేవురును సంగడిరావదనాంబుజంబునన్, గృతకనివాస మచ్చుపడ. వారి. 5. 74.

ద్వి. బాడిగ నీకిచ్చి పతిభక్తి సేయు, జాడలన్నియు నీదుసంగడి నేర్చి, నీవు వంకలు దీర్చ నీ పంపుపనులు, గావించుచుండెదగాక వేగిరమె. హరిశ్చ. ఉత్త, 1190.

కం. ఇంగిలికము మణిశిలయున్, రంగుగ వైడూర్య రత్న రాజియుఁ దనలోఁ, నంగలశ్రీశృంగనగమున, సంగడి శోభిల్లు యక్షసాధ్యపురంబుల్. వరాహ. 10. 148.

2. కూడిక. సాహచర్యము.

ఉ. గంగకు నేగి నీసుతునిఁ గంటిమి నెమ్మది నున్న వాఁడు మా, సంగడి వచ్చివచ్చి యొక చక్కటికిం బయనంబు చేసెనో, యంగననేట నెల్లి టను నాతఁడు వచ్చుఁదలంకకుండుమం,చేం గర మర్థి జెప్పునిజ సూక్తులు వీనుల కెన్నఁ డబ్బునో. భోజరా. 6. 306.

3. వలపు: అనురాగము.

ఉ. ... దుష్యంతుఁడు మాశకుంతలయు సంగడి నుండుట గాఁదలంపఁగన్. పి. శకుం 4. 91.

4. పార్శ్వము; ప్రక్క; నరస.

ద్వి. శృంగారములు నేసి చెలువలు నడువ సంగడిఁ గొలచి రాజన్యులు నడువ. రం. రా. బాలకాం. 75 పు. 20 పం.

చం. పడుచును లేచుచు న్నరుఁడు భావము నందలి ముక్తసీమసం, గడిఁ బ్రవహించు శ్రీగగనగంగఁ దలంచి త్యజించుఁ బాపముల్. కాశీ. 5. 40.

కం. సంగడిఁ బిలుంద ముందట, నింగియు నేలయును నిండి నిష్ఠురభంగిన్, బుంగవకేతను సుభటుల, భంగురవీరప్రతాపభయదస్ఫురణన్. కాశీ. 7. 81.

ద్వి ఏ సిగ్గురోఁతయు నెనఁగక వానిఁ, గొలిచి పంగడిఁజను గోసంగిబంట్లఁ, గలిసి. హరిశ్చ. ఉత్త. 1571.

గీ. తనకు సురరాజు నిజరాజధాని వైభవములు చూపుచు సంగడి వచ్చునపుడు, దను వతఁడు మించి చవనోడఁ దాను వతని, మించి చవనోడఁ శౌరులీ ఉంచి రలరి. కకు. 3. 48.

4 చేరువ, సామీప్యము; సాంగత్యము.

ద్వి. అంత సాజనవరేణ్యుండు, తనుజాతయున్న చందము విలోకించి, కడుఁగూర్మి వొదల సంగడి సెజ్జ మీఁద, నిడుకొని. ద్వి. పదమ. 1. 148 పం.

ద్వి. పొంగెడుపొంగళ్ళు పొ [illegible] కుడుచుండ, సంగడిఁ బసులు నిచ్చలు మేయుచుండ అ. మ. క. 2. 2111 పం.

సీ. చెలులసంగడినున్నఁ జిత్తంబు చలియించుఁ గన కంబుఁ బొడఁగన్నఁ గడఁగు నా. నీతి. సీ. శ. 52.

పి. సంగడికాన్త్రము లపుదివెడుకిమ్మ్యాల చెలువునఁ గెలయు కోవెలలు సెలఁగ. చంద్రి. [illegible]. 107.

గీ. రాహుకేతువు లనియెడి రాత్రిచరులు

వ. తమ యొదిరిపంక్తి నున్న చంద్రార్కులసంగడి నొమ్మలంగి కూర్చుండిన. హ. 9. 124.

6. వెనుక; పశ్చాద్భాగము, అనంతరకాలము.

ఉ. ..రామునితోఁ దగ మైత్రిసేసె నా, రంగదినేంద్రపుత్రునకు రామవిభుడు మహాసహాయుఁడై, సంగడి వచ్చినాఁ డతఁడు సంగర కర్కశుఁడున్ బలాఢ్యుఁడున్. భా రా. కిష్కిం. 204.

వ. ఇది సిద్ధంబు దానిసంగడిన యస్మద్రహస్యకథ వెలయుటకు నియంబే. కళా. 5. 64.

7. సంఘాతము; మొత్తము.

కం. సంగడిలోకము లన్నియు, మ్రింగుచుఁ గ్రక్కుచును బయల మెలగించుము ను,ప్పొంగెడు వేడుక కాఁడటు, మ్రింగుడువడె ఒకునిచేత మీఁదెఱిఁగి నృపా'భాగ. 10 స్కం. 446.

8. సమూహము; గుంపు

సీ. కరులతొండముల సంగడి నిక్కి తాలాంకువలుద నాఁగటితోడ వక్కణింప. ఉ. హరి. 6. 60.

ఉ. ఆరతిరాజతాపమున నల్లలనాడు నెలంతమేనిపై, జారినకప్పు పెన్నెరుల సంగడి యొప్పు. మహానిలాహతిం, గారు మెఱుంగుకీ లెడలి... భానుమ. 3.20.

9. చుట్టు, పరివేష్టనము.

ద్వి. కసిగలసిగల సంగశ్ళఁ బూదండ, లొంపరి బాగులై యొనరంగఁ జుట్టి. అ. మ. క. 2. 2085 పం

10. సంగడము, మల్లసాధన విశేషము.

సీ. సాముచేయుచు దివస్పతి కుమారుఁడు భుజార్గళి నెత్తుకెంపుల సంగడి యన ....

తే. కాంతివిజిత పక్ష్వబింబంబు చంద్రబింబంబు

వాడిచె. వరాహ. 4 148.

11. రికాబు, అంకవన్నె

తే గీ. ఇరుగెలంకులఁ గట్టిన యొరలనున్న ఖడ్గములతోడ మెఱుఁగుసంగడులతోడ, బిరుదు నూపురములతోడ మెఱయు హయము, పార్థివోత్తమునకు నేత్రపర్వమయ్యె చిత్ర. భా 4 19.

12. తొలచిన రెండు తాడిబొందలు చేర్చి కట్టిన తెప్ప.

సంగడించు (√సంగడి) స. క్రి. జతపఱుచు; చేర్చు, సంఘటించు.

ద్వి. వలువొంద సంఛన్నవలివమైనట్టి పులినంబుపైఁ, బదంబుల సంగడించి, కరములఁ గరమొప్పఁ గరవీర జాతి, ప్రసూనములచేత వడిజల్లులాడ. అ మ క. 2. 110 పు. 9 పం.

ద్వి. సంగడికాళ్ళును సంకుఁబూసలును, సంగడించిన యట్టి సభలును సభలె. పండితా. వాద. 176.

సంగడికత్తె (√సంగడి) వి. చెలికత్తె.

సంగడికాఁడు విపు. చెలికాఁడు, మిత్రుఁడు ఆం. భా 2. 183.

చం. పలుకక వేగ బొమ్మకట పాఱుఁడు సంగడికాఁడె యొందునన్. భార. ఆది 5. 203

సీ ముందర వెలుఁగొందుముక్తాలలామంబు తొగల సంగడికాని తునుక గాఁగ. భాగ 10 స్కం. 297.

దే. వి. స్నేహితుఁడు.

కం అరిగి తన నగరిలోనికి, సరగునఁ జొత్తెంచి యపుడు సంగడికాండ్రం, బెరిమెగల పెద్దలను గని, యిరువుగ మన్నించి...నీలా. 3. 111.

కం. తలఁపగ జగమునఁ గలవే, ల్పులు సంగడికాండ్రుఁ జుట్టములు మఱి సెప్పం, గలవార లెందఱేనియుఁ, దలిదండ్రుల కెన యొవర్పదగుదురె యొందున్. అ. రా. అయోధ్యా 62.

ఉ. సంగడి కాని పెండ్లి యని సంతసమందుచు రాజరాజు వ, చ్చెం గడుఁ దేజరిల్లుచు. వీర. 3. 83

కం. అని సంగడికాఁ డెఱిఁగిం, చిన విని యత్యంత ముదితచిత్తుం డగుచున్, జనవరుఁ డటఁ దరలి రయంబునఁ జనియె వధూటిఁ జూచు బులుపెదఁ బొదలన్. రసి. 2. 108.

సీ. సంగడికాఁ డిందుఁ జనుదెంచె నా యని వాకిలి ద్రొక్కనివన్నెకాఁడు హంస 5. 217.

సంగడికాళ్ళు వి. బ తమలోఁ దాము కూడఁబలికికొని ప్రోఁగైన కాపటికులు; మోసగాండ్రు (సంగడికాఁడు అనుదానికి బ వ సంగడికాండ్రు, సంగడికాఱు అని యగును. ఈ క్రింది ప్రయోగమున వ్యావహారిక రూపము ప్రయోగింపఁబడెను)

ద్వి సంగడికాళ్లును సంకుఁబూసలును, సంగడించిన యట్టి సభలును సభలె. పండితా. వాద. 176.

ద్వి సంగడి కాండ్రను జప్పరించుచును. బస పురా. 114 పు. 10 పం.

సంగడిగొను (√ సంగడి+కొను) అ క్రి కలియు, పెనఁగొను.

ద్వి దరహాసదీప్తులు దట్టుముట్టదరఁ, జెరలాడు చెయ్యులు సంగడిగొనఁగ పండితా. మహిమ. 260.

సంగడి చేడియలు వి. బ. (√ సంగడి) చెలికత్తెలు.

తే గీ. పుడమి బొట్టియ యత్తల కడర మ్రొక్కి, తోడికోడండ్ర సంగడిచేడియలను, నెనరు దైవారఁ గౌఁగిటఁ బెనచి జన్ని, కట్టుముత్తైదువులఁ దద్ద గారవించె. ఆ. రా. యుద్ధ. 587.

సంగడివలయము (√ సంగడి) వి ఒకవిధమైన మల్ల సాధనము.

చం అడిదములాను గఱ్ఱలసి యంత్రములున్ దురుగాళ్లుడోళ్లు సం,గడివలయంబులున్ మెఱుఁగు కంచము లభ్రతలోన్నతంబు కాంగడలు గుడార్లు పగ్గములు కత్తుల బోనులు గడ్డపారలున్, వడిఁగొని మేటి దొమ్మరులు వచ్చిరి బిళ్ళమహీశుపాలికిన్, చెన్నబ. 2. 209.

సంగడీఁడు వి (సంగడము+ఈఁడు) స్నేహితుఁడు, మిత్రుఁడు, చెలికాఁడు.

సీ. చుట్టము పక్కము చుట్ట నెచ్చెలి చెలికాఁడు నెయ్యుఁడు సంగడీఁడు పొందు కాఁడంటు చెలి నేస్తకాఁడు, ఆం. భా. 2. 168.

సీ. కొఱ్ఱమీనులఁ దండ్రి కొలువులెంకల కిచ్చె వాలువులను సంగడీల కిచ్చె. ద్వా. 1. 221.

ఆ. సంగడీలనడుమఁ జక్కఁగఁ గూర్చుండి, నర్మభాషణముల నగవు నెఱపి భాగ. 10 స్కం. 498.

సీ. క్షీరాబ్ధినందన కూరిమిసైదోడు జలజబాంధవు తోడి సంగడీఁడు. సురా. భాం. 102 వ.

వ. అతఁడు చిఱుత వయసున సంగడీ డయిన బాలకులతోడం గూడి యచ్ఛోదం బనుకొలన సలిల క్రీడలు సలుపుచు. కాశీ. 4. 68

వ. సంగడీలఁ జీరువారును. పారి. 4. 66.

తే. సరవి జక్కులయెకిమీఁడు సంగడీఁడు, పసిడి మలనిల్లు వెన్నుఁడు పొసఁగ నమ్ము, కడలి దొన పాఁపనారియుఁ బుడమి తేరు, గలిగి చెలువొందు ముక్కంటిఁ గొలుతు మదిని. రాజ. 2 ఆ.

సంగడీనితనము వి. మైత్రి; చెలిమి,

ఆ. వయవిశాలబుద్ధి నలచక్రవర్తితో, సంగడీనితనము సాలఁజేసి, యక్షహృదయ మతని కవ్యస్తముగ నిచ్చి, యశ్వవిద్య నేర్చె నతని వలన. భాగ. స్కం. 9. 285.

సంగణిక సం. వి. అ. స్త్రీ. సాటిలేని సంభాషణము.

సంగతము సం. విణ. (అ. ఆ. అ.) 1. కలసినది, కూడినది.

మ. .... సౌఖ్యసం. గతమున్ ముక్తికరంబు నైన శివయోగం బర్థిఁ బూనందగున్ శివధర్మ. 2.128.

వ. గాంగేయుఁడు గౌరవేశ్వరు నుద్దేశించి ధర్మార్థ సంగతంబును సువిహితంబునుంగా నిట్లను భార, విరా. 4. 220.

2, సమావేశమైనది, ప్రోఁగైనది. 3. పెండ్లాడినది. 4. పొసఁగినది, సరిపడినది.

ఉ మంగళ పాఠక ధ్వనులు మాగధగీతులు వంది బృంద ము,ప్పొంగి యొనర్చు సంస్తుతులుఁ బూర్ణ పయోధిరవంబు చాడ్పునన్, సంగతమై శ్రుతిద్వితయసౌఖ్య మొనర్పఁగ ... భోజరా. 2. 119.

6 సంకుచితము, ముడిఁగినది.

వి. అ. న. 1. కూడిక, ఒకచో నుండుట, 2. సహవాసము 3. చెలువు, స్నేహము. 4. ఇంపైనమాట; పరస్పర విరోధము లేనిమాట, యుక్తియుక్తమయినమాట.

సంగతసంధి సం. వి. ఇ. పుం. స్నేహమైన పిమ్మట జేయబడినపొందు.

సంగతి సం. వి. ఇ. స్త్రీ 1. సహవాసము, కూడిక.

కం అంగనసంగతి గురువుల, యెంగిలి మధు మాంససేవ ... వడువునకు నిషిద్ధములు మహిన్. విజ్ఞా. కాం. 1. 65.

ఉ....సంగ్రామము సేయుచు దుదుకు రాజులు దొల్లియు నెంతదిపాలో, భూమి మునీంద్ర సంగతి సుబుద్ధము నీకు జగంబు నాకు నీ,భూమి తెఱంగు చెప్పుము. భార. భీష్మ. 1. 15.

రసభంగము సంగతిలోన మెత్తురే ఉ. హ. 1. 72.

2. లాగు, విధము. రీతి.

తే. ... శిబి సంగతి మాంధాతనయమునను య,యాతి కరణి దిలీపుని యట్లు రంతి,రీతి వా చక్రవాళ పరీతభూత, ధాత్రిఁ బాలిచు సవిభుండు దద్విభుండు హంస. 1. 42.

చం. సరములరీతి క్రొవ్వెన్నెలల జాతి బిసంబుల భాతిఁ బద్మకే,సరముల భంగిఁ దారకల సంగతిఁ దారువు మాడ్కిఁ బుష్పమం,జరుల విధంబునన్ మణుల చాడ్పునఁ జెక్కులు గంధ తైల,పాక రచిత ముల్ విచిత్రములు కమ్మని పైఁడపుఁ బిండివంటలున్. శై. భా. 8. 199.

సీ. కలుకుట్లు గ్రుచ్చుసంగతి నయ్యారేపుర గుదురుగా గొరకల గ్రుచ్చి గ్రుచ్చి. కవిక. 2. 169.

ద్వి. అంగగుణాతీతుఁడై లింగమూర్తి, భృంగీశ్వరుఁడు చూచుసంగతిఁ జూచు. పండితా. దీక్షా. 60 పుట.

సీ. పయ్యెదఁ దివనీక పట్టు నింతకుమున్న సిగ్గనే సంగతి దిగ్గనాడె. కవి. 4. 178.

3. సంపర్కము, సంసర్గము.

ద్వి. దొంగల చీరల కొంగులనున్న. వంగకాయలు ప్రాణలింగంబు లయ్యె. సంగతి దొంగలు సద్భక్తులైరి. పండితా. పురాతన. 104.

4. ఔచిత్యము, తగియుండుట.

తే. సంగతియె యోయి యినుమంత తింగణావు... ఆము. 4. 60.

చం. మనమున నొండు రెండు మరుమంత్రములన్ సరిపోవఁ జెప్పినన్, జనపతు లాతనింబిలువ సాగుదు రాగతి సారెఁ బిల్చు న,చ్చనపున కీధనాది గొని సంగతిగానిని క్రొవ్విచేయఁ జెప్పు ..ఆము.4. 265.

5. మైథునము, చూచుట, దర్శనము. 6. ఆకస్మికమైన సంభవము, దైవికముగాఁ దటస్థించుట.

7. జ్ఞానము. 8 లక్ష్యము) విశేషజ్ఞానమునకై ప్రశ్నించుట. (అనంతరాభిధాన ప్రయోజకమైన జిజ్ఞాసను గలిగించు జ్ఞానముయొక్క విషయము).

సంగమనము సం. వి అ. న. సంగమము.

కం. భోజాంధక సంగమన విరాజిత మగువబలంబు భార. మౌసల. 53.

సంగమనుఁడు సం వి. అ. పుం. యముఁడు.

సంగమము సం వి అ. పుం. 1. కూడిక, కలియుట, ఏకీభావము 2. సాంగత్యము, సహవాసము. 3. స్పర్శము, తాకుఁడు. 4. మైథునము, రతి, పొందు 5. నదులు కలియుచోటు.

వ ఇవ్విధ బునఁ బరిభ్రమించుచు నొక్కనాఁడు గంగాసరయూ సంగమ ప్రాంతవనంబు చేరి వర్తిలుచుండ ... కళా. 8. 118.

6. సంధానము, పొందు పఱుచుట. 7. యుద్ధము. 8. (సూర్యాదిగ్రహముల) సంయోగము, ఏకరాశియందుండుట.

సంగము సం వి. అ. పుం. 1. కలయిక, చేరిక. 2. నదులకూడిక, నదీసంగమము. 3. సంస్పర్శము, సంబంధము. 4. సాంగత్యము, మైత్రి. 5. కోరిక, ఆసక్తి.

గీ. అభవునకు నెవ్వరేనియు నచటనచట, బ్రమదముననైన నఱియు లాభముననైన, సంగముననైన మ్రొక్కు లొసంగువారు, పెక్కువగ నవ్విమానంబు లెక్కువారు. శివధర్మ. 3. 90.

6. ప్రాపంచిక బంధముల సంబంధము. 7. యుద్ధము. 8. అడ్డంకి, ఆటంకము.

సంగరము సం. వి. అ. పుం. 1. వాగ్దానము, అంగీకారము, ప్రతిజ్ఞ. 2. అవలంబించుట; పూనుకొనుట. 3. బేరము. 4. యుద్ధము

వ.... ... రాజునకు సంగరపాటవంబు మాటలు దగుంగాక మాన్యుల నధఃకరింపనగునే యని వెండియు. భార. విరా. 4. 220.

5. జ్ఞానము. 6. మ్రింగుట 7. కష్టము, ఆపద. 8. విషము.

వి. అ. న. శమీఫలము, జమ్మిచెట్టు పండు

సంగవము సం. వి అ పుం. పగటి యైదు భాగములలో రెండవది ప్రాతస్సంగవమధ్యాహ్నాపరాహ్ణసాయాహ్నము లనెడి యైదు భాగములుగా విభజింపబడిన దివాభాగముల రెండవ భాగము; ప్రాతఃకాలము తరువాతిదయిన యాఱు గడియలకాలము.

సంగాతకత్తె వి. (సంగాతము+కత్తె) స్నేహితురాలు (మొదటిరూపము సంగాతికత్తియ).

సంగాతకాఁడు వి. (సంగాతము + కాఁడు) చెలికాఁడు, మిత్రుఁడు.

సీ. కరిముత్తియపురేక గనిపట్టు సంగాతకాండ్రు మూఁకల్లసింగములు సుమ్ము. పారంగ. 1. 73.

సంగాతము వి (సం. సాంగత్యము) చెలిమి; మైత్రి

కం. ఆతీరునఁ బలుకఁగరా, దో తెలియదు గాని శౌర్యధూర్వహా నీసం, గాతముచే నీ మన్నన, చేతం దొడితేరఁ బ్రతినెఁ జేసితి మనుఁడున్. కువల. 4. 125.

సంగాతి వి. (సంగాతము+ఇ) 1. చెలికాఁడు, మిత్రుఁడు.

ఉ. ఆతని నేత్రగాండ్రు భుజగాత్మజు లవ్వగలెల్లఁ గాంచి య, య్యోతమ వంటివార లిటులుండియు నీ దొరసీ దురంతచిం, తాతనుతానితాంత హృదయవ్యథఁ గూరఁగ నూరకున్న సం, గాతుల మోదుమే యిపుడు గాక మఱెప్పటి కీవయస్యతల్. కువల. 4. 108.

2. స్నేహితుఁడు, బంధువు,

దండకము. ఈరైదుబండ్లెక్కు రాకల్వసంగాతికిం గూనవై పుట్టియున్నాఁడవు. అ. రా. యుద్ధ. 161.

3. సహచరము.

సీ. బత్తె సంగాతి కన్నడకున్నఁ జీరెదు కంఠిని వినఁబడు గౌరిగొంతు. పార్వ. 4. 108.

4. ఆప్తుఁడు.

ఉ. జాతితొగల్ వలెంగ జలజాతము లెల్లఁ జెలంగఁ బాంథులన్, భీతి తొలంగఁ బైటవి బృందములుప్పతిలంగ నెమ్మి సం, గాతి గలంగ బుప్పొదులు కంతునిపావడలై వెలుంగఁ బ్రా, భాతదిశన్ మెలంగె నవపాయబలాతతవాతపోతముల్. ప్రబం. 1. 117.

సంగాపము సం. వి. అ. పుం. సంభాషణము; సంలాపము.

సంగి సం. విశే. (న్. న్. సి.) 1. కూడినవాఁడు,

కలసినవాఁడు. 2 ఆసక్తి గలవాఁడు. 3. కోరిక గలవాఁడు 4. భోగములయం దాసక్తి గలవాఁడు, విషయలంపటుఁడు 5. విచ్ఛిత్తి లేనిది. అవిచ్ఛిన్నమైనది.

సంగీతకము సం. వి. అ. న. 1. స్వర సమ్మేళనము; స్వరముల పొందిక. 2. పదుగురు జూచుటకేర్పరచిన నృత్య గీత వాద్యముల భోగము; తౌర్యత్రికము.

సంగీతము సం. విణ. (అ. ఆ. అ.) 1 కలసి గానము చేయఁబడినది. కొందఱు గాయకులు కలిసి పాడినది. 3. చక్కఁగా గానము చేయబడినది.

వి. అ. న. 1. పెక్కండ్రు కలసి పాడినపాట.

2. శ్రావ్యమైన గానము.

సీ. సంగీత విద్యా ప్రసంగ పారంగత గాయకేంద్రులు సమ్ముఖమున మెఱయ విక్ర. 1. 106.

3. తౌర్యత్రికము, నృత్తగీతవాద్యము. 4. స్వర సమ్మేళనము. 5. నృత్యవాద్యములతోఁ గలిపి పాడెడుకళ, ఒకవిధమయిన కళ.

సంగీతశాల సం. వి. ఆ. స్త్రీ. నృత్యగీత వాద్యములు నెరపుతావు.

సంగీతశాస్త్రము సం. వి. అ. న. సంగీతమునకు సంబంధించిన విషయమును వివరించు శాస్త్రము.

సంగీతార్థము సం. వి అ. పుం సంగీత వస్తువు.

సంగీతి సం వి. ఇ. స్త్రీ. 1. స్వరసమ్మేళనము, స్వరముల పొందిక 2 నృత్యవాద్యములతోఁ గలసియుండు గానకళ. 3 సంభాషణము ఆలాపము 4. (ఛంద.) ఆర్యావృత్త భేదము.

సంగీర్ణము సం. విణ (అ ఆ అ) 1. సమ్మతింపఁబడినది, అంగీకరింపఁబడినది. 2. శపథము చేయఁబడినది, ప్రతిజ్ఞ చేయఁబడినది.

సంగుప్తము సం. విణ. (అ. ఆ అ) 1. చక్కఁగా రక్షింపఁబడినది 2 చక్కఁగా దాచఁబడినది.

సంగూఢము సం. విణ. (అ. ఆ అ.) 1. పూర్తిగా దాచఁబడినది. 2. సంగ్రహింపఁబడినది, సంక్షేపము చేయఁబడినది. 3. కూడినది; ఏకమైనది. 4 ప్రోఁగు చేయఁబడినది

సంగృహీతము సం. విణ. (అ. ఆ. అ.) సంగ్రహింపఁబడినది, 1. ప్రోగుచేయఁబడినది. 2 పట్టుకొనఁబడినది, 3. అడఁపఁబడినది, వశపఱుచు కొనబడినది. 4. తీసికొనఁబడినది. 5. సంక్షేపము చేయఁబడినది.

సంగెడ వి. పాత్రవిశేషము.

వ. ఒక్క శృంగాలక బంగారు సంగెడయు ధరించి డగ్గర కొలచియుండ. పి. శకుం. 1. 96.

సంగోరు వి. (సగము+కోరు) పంట యందలి సగము పాలు.

సంగ్రహణము సం. వి. అ. న. 1. పట్టుకొనుట. 2. పోషించుట 3. ఇతర గ్రంథముల నుండి యెత్తి యొకచోఁ గూర్చుట. 4. మిశ్రము చేయుట 5. రతి, మైథునము, పొందు. 6. దాచుట, ఖచితము చేయుట. 7. జారత్వము వ్యభిచారము. 8. ఆశించుట, ఆశ. 9. తీసికొనుట, స్వీకరించుట.

సంగ్రహణి సం. వి. ఈ. స్త్రీ చీమును నెత్తురును మలముతోఁ బడుట యనెడిరోగము.

సంగ్రహము సం. వి. అ. పుం. 1. పట్టుకొనుట. 2. పిడికిలి. 3. గారవించుట, అంగీకరించుట.

సీ. దారసంగ్రహము సంతానసంపాదనంబును నధ్వరక్రియయును నొనర్చి... భార. శాంతి. 6. 272.

4. పాలనము, రక్షించుట. 5. ఆశ్రయమిచ్చుట, పోషించుట. 6. నిలువచేయుట, సేకరించుట.

చం. అతి నిశితానుధారకు మహామహనీయ విచిత్ర వర్ణసంగతికి నిరూఢ గాఢసుముఖత్వద సత్యపదార్థ సంగ్రహస్థితికిఁ బహు ప్రయత్ననియతిం జనతా శ్రుతిరత్న కుండలాయితహితసూక్తి యుక్తి నుతియించెద బాణమయూరచోరులన్. పంచతంత్ర. 1. 10.

7. అణచుట, వశపఱుచుకొనుట. 8. ఉండయగుట. 9. కూడిక 10. ఒక విధమైన సంయోగము. 11. కలుపుట, చేర్చుట. 12. ఇతర గ్రంథముల నుండి యెత్తి యొకచోఁ గూర్చుట. 13. సంక్షేపము; పెద్ద గ్రంథమును కొద్ది భాగముగా నిముడ్చుట. 14. మొత్తము, 15. పట్టిక (జాబితా) 16. నిల్వకొట్టు. 17. యత్నము. 18. చెప్పుట, ఉదాహరించుట. 19. ఘనత, గొప్పతనము,

20. వేగము, త్వర. విశే. (అ. ఆ. అ.) 1. పెద్దది. ఎత్తైనది (వే. ని.).

సంగ్రహశ్లోకము సం. వి. అ. పుం. వెనుకటి విషయమును సంక్షేపముగా బోధించు శ్లోకము.

సంగ్రహించు సం. స. క్రి. 1. సంపాదించు.

సీ. దధిఘృత తైలముల్ మధుగుడశర్కరల్ కదళీ ఫలాదులు కందమూలములు తెగన్ దెప్పింపు పలు గాయగూరలు చాల నిప్పటినుండి సంగ్రహింపు, మనఘ! ఉ. రా. 8. 19

సీ. అంబరాభరణ మాల్యానులేపనముల సమయోచితస్ఫూర్తి సంగ్రహించి. ఉ. రా. 6. 175.

2. గ్రహించు, పట్టుకొను.

కం. మించిధనమాసఁ బ్రజ నెఱి,యించు దురాత్ములకుఁ గ్రేణి యిచ్చుట పతి కూ,హించిన నిండిన చెఱువవి,యించి శకులకులము సంగ్రహించుటగాదే. కవిక. 2. 19.

3. సంక్షేపించు; క్లప్తపఱచు.

ఆ. వె. తొలుతఁ జేసినట్టి దుష్టకర్మంబున, సంగ్రహింపరానిశాప మొం(దె)ద. నిరంకుశో. 4. 110.

వ. పరబ్రహ్మమయుండైన తన్ను సేవింప సకల పుణ్యతీర్థంబులు సంగ్రహించి సూక్ష్మరూపంబు వహించి వచ్చిన కమలభవాండంబు చందంబునం గమండలువు దండనుండ. వరాహ. 4. 100.

4. దోచుకొను.

సీ. తద్గిరీంద్రమునఁ బుత్రస్త్రీసమేతుఁడై శూరాస్యుఁడను నొక్కచోరకుండు, నిలయంబుఁ గల్పించి నిల్చి త్రోవలు గొట్టి వరులఁ జంపుచు దద్ధనంబు లెల్ల,సంగ్రహింపుచు. హ. వరాహ. 3 40.

సంగ్రహీత సం. వి ఋ పుం 1. సారథి. విశే. (ఋ. ఈ. ఋ.) సంగ్రహించువాఁడు.

సంగ్రహుఁడు సం. వి. అ. పుం. శివుఁడు.

సంగ్రామము సం. వి. అ. పుం. యుద్ధము.

మ...కడఁగుండు నాకు నెదురై సంగ్రామరంగంబునన్. భార. సభా 2. 63.

సీ. శక్రాదిసురులతో సంగ్రామ మొనరించి భాండవంబేర్చె నొక్కరుఁడ కాఁడె. భార. విరా. 4,210

సంగ్రామజిత్తు సం వి. త్. పుం. యుద్ధమున జయించువాఁడు.

సంగ్రామపటహము సం వి. అ. పుం. యుద్ధములందుపయోగించు పెద్దఢక్క.

సంగ్రాహకుఁడు సం. విశే. (అ. కా. కీ. అ.) 1. సంగ్రహించువాఁడు: ప్రోఁగు చేయువాఁడు. 2. ఇతర గ్రంథములనుండి యెత్తి యొకచోఁ గూర్చువాఁడు.

సంగ్రాహము సం. వి. అ. పుం. 1. పట్టుకొనుట. 2. బలాత్కారముగాఁ బట్టికొనుట. 3. పిడికిలి. బిగించుట. 4. పిడికిలి. 5. డాలుయొక్క పిడి.

సంఘచారి సం. వి. న్.పుం. చేఁప. విశే.(న్.జీ.న్.) కలసి చరించునది, సంఘీభావమున చరించునది.

సంఘజీవి సం. వి. న్. పుం. కూలివాఁడు విశే. (న్. నీ. న్.) కలిసి జీవించువాఁడు.

సంఘటన సం. వి. ఆ. స్త్రీ. కూర్పు; సంయోగము, యోగము.

ఉ. అంతట దైవసంఘటన నచ్చటువాసి యతండు దివ్యదే,శాంతరముల్ చరించుచు...కళా. 8. 184.

వి. అ. న. కూర్పు.

సంఘటి(యి)ంచు¹ సం. స. క్రి. (√ సంఘటిల్లు) కూర్చు, పొందుపఱచు.

కం.....ఈ, యితిహాసము శ్రుతమైనఁ బ,రితమైనను నెఱయ సంఘటించును లక్ష్మిన్. భార. శాం.5.16.

వ. ఎదుట వచ్చి నిలుచున్న పుడమికన్నె చిన్నారి నగుముద్దు మొగంపుటద్దంబుం గనుఁగొనుచుఁ జాన్పడిగ్గి సమయోచితాచారంబులు సంఘటించి. ఉ. రా. 1. 133.

గీ. మొదల సంఘటియించినఁ బొంది కార్య, మవల విఘటించెనేని గౌరవము దప్పు. ప్రాణమైనన్ను రమ్ము పొమ్మను నృపాలు, నెదురఁ దలవంచికొని యుండ నెట్లునేర్తు. శృం. నై. 2. 66.

సంఘటి(యి)ంచు² సం. అ. క్రి. 1. సమకూడు.

ఉ నన్నయభట్టు తిక్క కవినాథులు చూపిన త్రోవ పావనం,బెన్నఁ బరాశరాత్మజమునీంద్రుని వాఙ్మయమాదిదేవుఁడా, వెన్నునివృత్త మీవు కడువేడుకతో విను నాయకుండ వి,క్లైన్నియొ సంఘటించె మదభీప్సితసిద్ధికి రాజపుంగవా!—హరి. పూర్వ. 1. 40.

2. వీణాదివాద్యములను వాయించు

సంఘటిల్లు(లు) సం, అ. క్రి. సమకూడు, కలుగు
ఆ. అమరతృప్తి వలన నవ్యయానందంబు, సంఘటిల్లఁజూచె సంయమీంద్ర ! భార. శాం. 5 231.
కం. ....ఈ, పురుషులు గూడిన సృష్టికి, వెఁవరుఁ ది సంఘటిలదు వేర్పడికేనిన్. భార. శాం. 5. 61.

సంఘట్టి సం. వి. ఆ. స్త్రీ. పెద్దతీఁగ.

సంఘట్టన సం వి. ఆ స్త్రీ. 1. రాపిడి, ఒరయిక. 2. కూర్పు, రచన. 3. అంటుకొనుట, తగిలి యుండుట. 4. కూడిక, కలయిక. 5. మల్లురొండొరులను దాఁకుట 6. తాఁకుట 7. కాముకుల యాలింగనము, కౌఁగిలింత.

సంఘట్టనము సం వి. అ. న. – సంఘట్టన.

సంఘట్టము సం. వి. అ. పుం. 1. రాపిడి, ఒరయిక. 2. ఒకదాని కొకటితగులుకొనుట. 3. సంకుల సమరము, దొమ్మి. 4. కలయిక. 5. కయ్యము. 6. (సవతుల) స్పర్ధ. 7. కౌఁగిలింత.

సంఘతలము సం. వి. అ. పుం. చాఁచిన వ్రేళ్ళు. కలిసి యొండొంటితోఁ గూడిన యఱచేతుల జంట.

సంఘము సం. వి. అ. పుం. సజాతీయ జంతు సమూహము. 2. సమూహము; గుంపు.
మ....విజృంభించెద, నుసురసంఘంబులు వచ్చి యడ్డపడి నన్దుర్వారదర్పోద్ధతిన్. భార. ద్రోణ 5. 339.
3. సన్నిహిత సంబంధము, కలయిక (అ. ని.). 4. సమాజము.

సంఘర్షము సం. వి. అ. పుం. 1. రాపిడి, ఒరయిక.
సీ. కటుదంత సంఘర్ష కిటకిట స్వనముతో శింజినీ నినదంబు సెవుడు పఱుప. దశా. 6. 117.
2. విసరుట: పిండి చేయుట 3. ఒకదానినొకటి తాఁకుట. 4. పోటీ, స్పర్ధ 5, అసూయ, ఓర్వలేమి. 6. జారుట, మెల్లఁగాఁ బ్రవహించుట.

సంఘవృత్తి సం. వి. ఇ. స్త్రీ. కూడిక, సంయోగము.

సంఘాటిక సం. వి. ఆ. స్త్రీ. 1. జత, ద్వయి. జోడు. 2. కుంటెనకత్తె, దూతిక. 3. ముక్కు. 4. వాసన.

సంఘాణకము సం వి అ. పుం న. నాసామలము, చీమిడి.

సంఘాతకఠినము సం. విశే. (అ. ఆ. అ.) ఘనపదార్థము వలె గట్టిది.

సంఘాతము సం. వి. అ. పుం. 1. దృఢ సంయోగము 2. సహస్థితి, సహవాసము. 3. గుంపు, సమూహము
తే గీ ప్రకటకటకంబు పావవిభ్రాజితంబు, నైన యగసంఘ మని చూచి యచలభావ, హైన్యమున నాగసంఘాతమద్రుడు సుకవు, లచటిమదకుంజరముల నేమని నుతింతు. నిరంకుశో. 1. 53.
4. చంపుట 5. కఫము, శ్లేష్మము. 5. సమాసము తెల్పుడుట. 6. వంకభేదము. 7 (నాటకములందలి) ఒక విధమైన నడక, గమనభేదము. 8. శ్లోకసముదాయము,

సంఘాతశిల సం. వి. ఆ. స్త్రీ నల్లఱాయి, పాషాణము

సంఘీభవించె సం.అ క్రి. గుంపుగూడు, ప్రోఁగుపడు.
వ నారాయణ స్థానంబు సొచ్చి యచ్చోట సంఘీభవించిన విరించిసము లగుసంయములం గమలాక్షీసమేతుండై సేవించి. కకు. 1. 19.

సంఘుష్టము సం. విశే. (అ. ఆ. అ.) 1. మాఱుమ్రోయునది. ప్రతిధ్వనించునది. 2. ఘోషింపఁబడినది, చాటఁబడినది. 3. క్రయ్యము, అమ్మకమునకు సిద్ధముగా నుంచినది. వి అ పుం. ధ్వని, ఘోషము.

సంతచేకరము వి. సంతకరువు, సంచకారము, క్రయవిక్రయములు మొదలయిన వాని గట్టికై ముందిచ్చెడు ధనము, బజానా. (సం. సత్యంకార, సంచకర).
తే కమ్మసారాయికై సంచకర మొసంగుఁ జిత్తజాయత్తయై కాపుచిన్నెలాఁడి, శుక. 2. 434.
మ, వెదకంబోయిన తీవ కాలఁ దవిలెన్ వేయేం దుర్వాసుచే, మొదలం సంచేకరంబు హాసడిభకోన్మాలక్రియా కేళికిం, గుదురై యున్నది ఉ.హరి. 4. 163.

సంచేకర్వు = సంచకరువు. వి. క్రయవిక్రయములు మొదలగువాని స్థిరతకై మొదటనిచ్చెడి ధనము.
గీ. వనిత నీచిత్తమున కేను వత్తునేని, కామతంత్రంబునకు సంచకర్వుగాఁగఁ, జుంబనము సేయని మ్మోష్ఠ

బింబమిపుడు, గండుఁగోయిల చిగురాకుఁ గమిచి
పట్టు. శివరాత్రి. 3. 68.

సంచేకారము వి. సంచేకరము.

తే. గీ. కులుకుఁ బ్రాయంపు నెఱనీటు కోడెకాండ్ర,
గమికి దన జగ్గుజిగి సంచకార మొసఁగి. హం. వి
1 ఆ.

సంచము సం వి అ పుం. వ్రాయుటకుఁ బుస్తకము గాఁజేర్చిన తాటియాకులు మొదలగు వానికట్ట, సంచిక.

సంచము వి. కాంచనము, బంగారము.

మ. శుకమా పల్కు కళఁకు గన్పడనిమంచున్ జోదు
యందంబె నె,మ్మొక మామేనుకడానివన్నియ
వుటంబుల్ డించ మేల్ సంచపున్, రకమా యక్క
మలాక్షి మోవివెల దీర్పన్ రాని నాణెంపునూ, నిక
మాదానికి నీడవంగలదె వర్ణింపన్ ద్రిలోకంబులన్.
ఉత్తర హరిశ్చం. 2. 44.

ఉ.....దారుకుచదుర్గములన్ వలరాయ లాక్రమిం
చఁగదియించు కాంతిజిగి సంచపునిచ్చిన మెట్ల లీలఁ
జూ,డం గనుపట్టె నమ్మరెమిటారి వశీతతి మోహనా
కృతిన్. ఉత్తర హరిశ్చం. 3. 66.

ఉ. మించులఁ గుంచుమోము రజనీదిటు గుప్పునఁ
దప్పుబెంపునున్, సంచేపు రేకు రేకుమడచంగను
నంగన నక్కు జెక్కులున్. రాజవాహన 4 90

వ. సంచేపురేకు బాగాల దంతపు బరణులును మఱియు వినోదోచితంబు లైనవస్తువులు సిస్తుగా నొసంగిన ప్రబం. 605.

(క సంచ) జూడ.

సీ. త్రాళ్ళఁ బట్టింపంగఁ దఱితైన కొదమల.
స చంబు లెఱిఁగి శిక్షించునేర్పు (సంచులెఱింగి. శ.
ర పా) భార. విరా. 1. ౬5.

సంచయనము సం. వి. అ. న. 1. ప్రోఁగుచేయుట; నిలువచేయుట. 2, సమూహము 3 శవమును దహనము చేసిన పిమ్మట నెముకలను, బూడిదను ప్రోఁగుచేయుట.

సంచయము సం. వి. అ. పుం. 1. ప్రోఁగుచేయుట; నిలువచేయుట. 2. రాశి; ప్రోఁగు, 3. మొత్తము సముదాయము.

గీ. భూమి మానవసంచయంబులకు నెవడు, మార
ణోచ్చాటన క్రియా మంత్రతంత్ర, గూఢకర్మ
ప్రయోగముల్ గూర్చుచుండు, వాని నుపపాతకి
యనంగవచ్చు ననఘ. శివధర్మ. 3. 121.

4. కీలుసంధి.

సంచయి సం. విశే. (న్. జీ. న్) సంచయముచేయువాఁడు.

సంచరణము సం. వి. అ. న. సంచరించుట; తిరుగుట.

మ....నిగమాంతస్ఫీతహార్మ్యాగ్రసం, చరణ ప్రౌఢ
మయూర. భార. శాంతి, ౨, 417.

సంచరము సం. వి. అ. పుం. గ్రహములు రాశి చక్రమున నొక రాశి నుండి మఱొక రాశికిఁ బోవుట. 2. మార్గము; దారి. 3. సందు, సన్ననిత్రోవ, కొండల నడిమి సందు; కనుమ. 4. ద్వారము. 5. శరీరము. 6 చంపుట. 7. వృద్ధినొందుట. 8. ఆనకట్ట.

సంచరించు సం. అ. క్రి. తిరుగు; సంచారము చేయు.

ఉ ...సీ,పిపయి వాహనోత్తమము నెక్కి కుమార
వరేణ్య నిచ్చలున్, దీపిని సంచరింపు ధరణిన్ ధరణీ
సురరక్షణార్థమై. మార్క. 3. 6.

సంచలనము సం. వి. అ న. కదలిక; క్షోభము, వడఁకు, కలవరపాటు.

సంచలపఱుచు స. క్రి. (సంచలపడు ధా. ప్రే.) చలింపజేయు.

కం. తరుణుల చూపులు మాటలు, గరగరికలువగవు
బిగువు కౌఁగిటి పొందుల్, పరికింపనేల తత్సంస్మర,
ణమె చాలదె మదంబు సంచలపఱుపన్. ప్రబోధ.
చం 1. 54

సంచలము సం. విశే (అ. ఆ. అ.) చలించునది; కదలునది, కంపించునది, సంచలత, సంచలభావము, చలనము.

మ. కలఁగెం దోయధి సప్తకంబు గిరివర్గం బెల్ల
నూటాడె సం,చలతం బొందె వసుంధరావలయ
మాశాచక్ర మల్లాడె ... భార. విరా. 4. 172.

సంచలించు అ. క్రి. కంపించు, కలవరపడు.

ఆ అతఁడు రాజసమున నప్పుడు దిగ్గన, లేచిపోయె
సంచలించెఁ గొలువు. భార. ఉద్యో. 3. 373.

చం. తనమది కామబాణములతాఁకువ నెంతయు
సంచలింపఁగా. మార్క. 2. ౭౪౧.

చం. .... ఉండ నా,స్పదమయి సంచలించె నళిపాత
వికంపిత పంకజాకృతిన్. భార. ఆది. 4.

సంచాయ్యము సం. వి. అ. పుం. ఒకానొక యజ్ఞము పేరు.

సంచారకుఁడు సం. విణ. (అ. ఆ. అ.) సంచరింపఁజేయువాఁడు; నడపించువాఁడు. వి. అ. పుం. 1. దారిచూపువాఁడు. 2. పురికొల్పువాఁడు. 3. ఉపన్యాసకుఁడు.

సంచారణము సం. వి. అ. న. సంచరింపఁజేయుట; నడపుట. 2. పురికొల్పుట. 3. దారిచూపుట.

సంచారము సం. వి. అ. పుం. 1. గమనము,

ఉ. చేరెను లగ్నవేళ యతిశీఘ్రము రమ్మని విన్న
వింపఁ బు,త్తేరఁగ నంతనంతఁ జనుదెంతురు కుంతల
గౌడచోళగాం,ధార ముఖావనీశులు విదర్భ నరేం
ద్రుని యాజ్ఞఁ బాదసం,చారమునన్ శశాంకకుల
సంభవపాలికి భక్తినమ్రులై. శృం. నై. 6. 81.

తిరుగుట; పయనము చేయుట. 2. ఒకచోటనుండి మఱియొక చోటికి మాఱుట. 3. దారి, మార్గము. 4 కష్టప్రయాణము. 5. కష్టము, ఆపత్తు. 6. పురికొల్పుట, ప్రోత్సాహపఱుచుట. 7. సాహాయ్యముచేయుట. 8. త్రోవచూపుట. 9. రోగ మొకని నుండి మఱియొకని కంటుట. 10. పాముపడగ మీఁది మణి. 11. సూర్యుఁ డొక రాశి నుండి మఱియొక రాశియందుఁ బ్రవేశించుట.

సంచారి¹ సం. విణ. (న్. జీ. న్.) 1. చలించునది, కదలునది. 2. తిరుగునది. సంచరించునది,

మ. హృదయ బ్రహ్మరథం బతిప్రియతమం
బెక్కింతుఁ జేతోమరు,త్సదనాస్థానికిఁ దెత్తు మానస
వశస్సంచారిఁ గావింతు హృ,ద్విదిత క్షీరసముద్ర
ఖేలనమునన్దేలింతు నుత్కృష్ట వస్తుదులం బ్రాజ్ఞుల
దిక్కయజ్వ నమరేశునోస్సిము శ్రీనాథునిన్ పంచ
తంత్రము. 1. 11.

3. మాఱునది, స్థైర్యములేనిది. 4. ప్రయాణము చేయఁ గష్టమైనది, దుర్గమమైనది. 5 స్థిరముకానిది, క్షణభంగురమైనది (భావము). 6. లోఁబఱుచుకొనునది. 7. వంశపరంపరాగతమైనది (రోగము). 8. అంటుకొనునది (రోగము), 9. పురికొల్పునది.

సంచారి² సం. వి. న్. పుం. 1. గాలి, ధూపము, 2. ప్రధానరసమును బలపఱుచు భావవిశేషము (చూ. వ్యభిచారి).

సంచారించు సం. అ. క్రి. నడచివచ్చు, బయలుదేరు; పచారుచేయు. ఇటునటు తిరుగు,

వ విరించి ప్రముఖ నిఖిల దేవతా వితాన జయ
జయాలాపంబు లాదరించి సంచారించి పంచారిం
చిన పంచాననంబు నెక్కి ముక్కంటిం దలంప.
వరాహ. 11. 105.

సంచారిక సం. వి. ఆ. స్త్రీ. 1. దూతి.

వ ఇట్లు వగలనొగులు నమ్మగువలఁ దగవులఁ
మాటల సంచారికా ముఖంబున నూరార్చ ....
రాధామా. 4, 19.

2. కుంటెనకత్తె, 3. జత, జోడు. 4. వాసన, గంధము.

సంచారితము సం. విణ. (అ. ఆ. అ.) సంచరింపఁజేయబడినది. నడపఁబడినది. 2. పురికొల్పఁబడినది. 3. తీసికొని పోఁబడినది.

సంచాలి సం. వి. ఈ. స్త్రీ. గుంజ, గురివెంద (వృ.వి.).

సంచి వి 1. గోణీభేదము (రూ. సంచీ శ. ర.).

కం. మనుగోనె యనఁగగోణిక, జనుసంకెము సంచి
లిత్తసలకన...తద్భేదంబులగు ఆం. ప. చర. 16.

2. అసిమి, అల్పగోణి.

గీ జోగపట్టియ కకపాల జోలెసంచి కలికికాటుక
గిర్పొట్టు పలుగు పేరు, జాతిగాఁదాల్చి నెఱమిండ
జంగ మగుచే హార. 5. 41.

సంచిక వి. 1. చేర్చి కట్టిన కొన్ని తాటాకులు, కాగితములు 2 వివిధ రచనలతోఁ గూడిన సంకలన గ్రంథము.

సంచికట్టు¹ వి 1. ఒకేవిషయమునకు సంబంధించిన వివిధ వస్తువులతోఁ గూడిన సంచి, 2. వైద్యుఁడు, సంచికట్టుకొని యదేపనిగాఁ బ్రవర్తించువాఁడు (శ. ర.).

సంచికట్టు² అ. క్రి. ప్రయాణమునకు సిద్ధమగు. (వ్యవ.)

సంచితనము సం. వి. అ. క. ఆలోచన, యోజించుట.

సంచితము సం. విశే. (అ. ఆ. అ.) 1, ప్రోఁగు చేయఁబడినది;

సీ. సిద్ధరామేశ్వర శ్రీ మహాదేవశాశ్వత కృపాసంచితైశ్వర్య పదము. శివధర్మ 1. 15.

2. నిలువ చేయఁబడినది, కూడఁబెట్టఁబడినది.

కం. జతనంబున నర్థము సం,చితముగఁ గావించి... భార- శాంతి. 1. 73.

3. లెక్కింపఁబడినది. 4. కూడుకొన్నది; సంపన్నమైనది. 5. ఆటంకపఱుపఁబడినది. 6. సాంద్రమైనది, దట్టమైనది (అడవి).

సంచితి సం. వి. ఇ. స్త్రీ. ప్రోఁగు, రాశి.

సంచింతితము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఆలోచింపఁబడినది. 2. ఉద్దేశింపఁబడినది. 3. స్థిరపఱుపఁబడినది.

సంచిమొదలు వి. మూలధనము. పెట్టుబడిసొమ్ము.

సీ. చలిగాడ్పుకోమటిచాలు సజాతీయ,ములకుఁ దావుల సంచిమొదలొసంగు. కువల. 3. 95.

సీ. అచటి మేటికిరాటు లలకాధిపతికైన మునుసంచిమొదలిచ్చి మనుప దక్షులు. మనుచ. 1 50.

తే. బలయు రత్నాకరములు సంచులుగఁ జేసి, పొదివి నిధులెల్లఁగొని సంచిమొదలు చేసి, శేరమాడెడుపాటి యుదాఁలక్ష్మి, బచ్చులప్పురినున్నారు పెచ్చు పెరిగి. పాండురంగ. 1. 111.

శా. పయూరం దనయుఃగడుల్ నెఱయ నేయేబేరు లెంద్రైన నా,త్మాయత్తైకధన బు సంచిమొదలై యత్నార్జనం బొందఁగా. శుక. 1. 85.

సంచు వి. 1. ప్రకారము. 2 అల్పరవము.

గీ. చను ప్రకారాల్పరవములు సంచన. ఆం. వ. నానా. 7.

3. కాంతి.

ఆ. నక్కుచెక్కుఁ జెక్కు నాతుక చెక్కులు, మించు సంచు మించు మెలఁతమేను. చంద్రాంగ. 4. 145.

ఉ. ... కరారవిందముల నొప్పుగు చిమ్మనగ్రోవి మించు తా,మించుల సంచు నొంచ నెలమిం బలిమిం జెలంగుచున్. ఇందు. 3. 54.

తే. మించే మించేసంచే నెంచు మై దులకించే, మిన్ను చెన్నుఁదన్ను సన్ననడుము. హంస. 3. 69.

4. అందము.

కం, మున్నేను మేన నలఁదిన, ప్రన్ననిభసితంబు నణఁచి శ్రమవారి కడున్, జెన్నెసఁగె మంచు మల సం,చున్నాచికొని ప్రవహించు సురనది పగిదిన్. పాండురంగ. 5. 131.

ఆ. నలినశీలసంచు నలి నలి గావించు, నించు మించు లాడు నించు మించు, తేమనగవుఁ జూపు తేమననగు జూపు, జిగ మెఱుంగుదాని జగ మెఱుంగు విజ. 1. 86.

5. తీరు; పద్ధతి

తే. కాంచి సాగిలఁబడి మ్రొక్కి కడను జంకఁ, జేతులిడి నిల్చి రందఱు చె చుఁజోదు, లందుఁ జావడి సంచు గన్నట్టిదిట్ట. మాటనేర్పరి యిట్లను మనుజపతికి రామా. ౭. 6.

కం. మునుకొని తత్ప్రకృతంబును, దనశక్తియు దేశకాల ధర్మము నృపవ,ర్తనమును రాణువ సంచును, గని మాటాడంగ వలయుఁగద సభలోనన్. శుక. 1. 686

తే మౌనిజల్పితమైన రామాయణంబు, స్వరలయగ్రామమూర్ఛలసంచు దెలిపి, పాడిరాలాపములఁ ద్రిసప్తకము మెఱసి కుశుఁడు వీణయుఁ దాళంబు గొని లవుఁడు. జై. భా. 6. 96.

6 జాడ, లక్షణము, గుర్తు.

సీ. త్రాడులఁ బట్టంగ దరియైనకొదమలసంచు లెఱింగి శిక్షించు నేర్పు. భా. విరాట. 1.

7 గుట్టు, మర్మము.

సీ. మా యెల్లవిద్యల సంచే తెలుఁగనేర్తు. విక్ర. 1. 20.

సీ. ... చెల్లబో నడివీథి నెల్ల వారును జూడ, ముద్దాడ వత్తురా ముద్దుకృష్ణ ...

గీ యంచుఁ బ్రక్కను బవళించు మించుబోండ్లు, నిదుర మబ్బున వగలిట్లు చదుర లెల్ల, కలవరించిన యాసంచు తెలియలేరు, పనులఁగాతురు గానఁ దత్ప్రాణవిభులు. దశా. 6. 730.

8. నేర్పు.

గీ. దంష్ట్రికలు పాదమునఁగొని తన్నిసంధి, నున్న యెముకను సంచున నూఁదిపట్టి, పాపి కదలిచి వెఱికి

యాపతి యధిక, వేగమునఁ బులివాగడ వెడలి పోయి. కేయూ. 3. 120.

సీ. వఱజక్కవల కీచువిలుకాని యనిసఁచుఁ దెలుపు వేల్పుతురంగముల జవంబు అచలా 1. 20.

9. అల్పరవము. 10 రతి.

సీ. అల్పరవమును రతిసంచు నాఁదనర్చు. ఆం. భా. 3. 59.

11. విధము, రీతి.

తే. గీ. కమలమధన వదనకళ సంచు నెచవు, కమల మదన వదన ఘుస్ర మదవ, కమల వదన వద్యఖర దృష్టినాఁడేల, కమల వదవ మదన కతివరదవ. రాజవాహన. 4. 59.

సీ... మెలఁత నెమ్మేనుగ్రొమ్మెఱుఁగు సంచువమించ దమకేంద్రచిత్రముల్ తత్తరించె. దశా. 2. 301.

వ. నిశావిశాలలోచన చెదరఁబాఱిన నెఱికురులదవిలి కోలు క్రొవ్విరుల సంచువ మించుతరుచ్ఛాయల మించుగల పొడవెన్నెలలు. చంద్రాంగ. 5. 68.

సంచులమించుబోఁడి వి. ఎఱుకత: సోదె చెప్పునది.

చం. దిన మొకనోము నోఁచుఁ గులదేవతలంగొలుచున్ గుటుంబినీ, జనుల బహూకరించు వరుసన్ శకునంబులు జూచుఁ బెద్దలం, గనుఁగొని మ్రొక్కు దీవనలు గాంచును సంచులమించుబోండ్లు వచ్చినఁ జెయి జూపి లచ్చనముఁ జెప్పుమనున్ సతిపుత్రకాంక్షచేన్ సుదంతా. 1. 64.

సంచులు దే. వి. 1. గుడ్డ, గోనె మొ॥ వానిచే గుట్టబడినతిత్తి. 2. జాడలు, విధములు. ద్వి. పరమ. 6 488.

సంచోదన సం వి.ఆ స్త్రీ. ప్రేరణము; ప్రోత్సాహము.

ఉ. కాదన కిట్టిపాటి యపకారముఁ దక్షకుఁడేక విప్రసం,చోదనఁ జేసి చేసె రిపుసూదన నీవ నేక భూసురా, పాదిత సర్పయాగమున భస్మము సేయుము తక్షకాదికాకోదరసంహతిన్. (భా ల. శా పా.) భార ఆది 1. 124.

సంఛన్నము సం విశే. (అ. ఆ. అ.) 1. కప్పఁబడినది.

మ. జయకారం బొనరించె నంబరమణీ సాధర్మ్యశ్రీ సంపన్నకున్ .... జయజాగ్రజ్జల పక్షపక్ష పటలీ సంఛన్నకుం బెన్నకున్. విక్రమా. 7. 141.

2. ఆవరింపఁబడినది

సంఛాదించు సం. స. క్రి. కప్పు.

శా ఐదు న్నాలుగు నాఱు రెండు నిరుమూఁడ వాహిణుల్ [illegible] ఛాదించెన్ బు మెల్లమాగధు వెడన్ సామంబు దానంబునన్, భేదంబుం బనిలేదు దండవిధి కోరిక్ల ప్రయోగించి భాగ. 10.1580.

సంఛాదిక సం. వి. ఆ. స్త్రీ. ఆవరణము. మఱుగు.

మ....లశా,చ్ఛదసంఛాదికఁ బాసి నిల్చె నెదుటన్. వసు. 3. 45.

సంఛేదము సం. వి. అ. పుం. 1. ఖండించుట. 2. ఛేదించుట; చిక్కు విడఁజేయుట; తొలఁగించుట.

సంజె వి. (సం సంధ్యా) సంధ్యాకాలము.

సీ. సంజెపుట్ట పూఁటన సంధ్య దగును. ఆం. వ. ను. 50.

సీ. సంధ్య యొప్పుచుండు సంజెన ... ఆం. భా, 1. 94.

సీ. కంజెరాగము మీఱు సంజకెంజిగిఱు వహియించి కెమ్మోవివన్నె మిగుల. ఉ. రా. 1. 254.

గీ. పొడుచుచేముక్కున మఱియును బోవు వెదక. సంజెఁ బ్రియుఁబాసి వగ నొక్క చక్రవాకి. మను. 3. 16.

2. సంధ్యారాగము.

గీ. దాసనపుఁబువ్వు చాయతోఁ బ్రస్తరించె, నుదయ మయ్యెడు వదె చూడు మొదలిసంజె. క్రీడా. 1. 68.

కం.....చే,య్యన వచ్చి యొక్క నెచ్చెలి, కనుఁగవ నెఱసంజె వాడమగా నిట్లనియెన్. పారి. 1. 70.

కం. చెందు నెఱసంజ కుంకుమ, గ్రందువఁ గెంపెక్కు దివికిఁ గాశ్మీరతరా. ఆము. 4. 119.

కం. ఎఱసంజదాసనంబుల తెఱఁగయ్యెను. ఉ హ. 2. 24.

సంజ సం. వి. ఆ. స్త్రీ. ఆఁడుమేఁక; మఱక.

సంజకెంజాయ – సంజ సంధ్యాకాలమందగు నెఱ్ఱని చాయ.

తే. గీ. స్వప్రకాశుండ వగునిన్ను సన్మనోవి, కారములు పొందునే పటికంపుఁగొండ, నెన్నఁడేనియుఁ గలలోనఁ గన్నయట్టి,- సంజెకెంజాయ లంటునే యాంజనేయ. సీతారా. 3. 81.

సంజనము సం. వి. అ. న, నాలుగిండ్ల బవంతి (శ.ర).

సంజనించే సం. అ. క్రి. జనించు, కలుగు, పుట్టు.

చ. అనిన. గృహాంగణంబు హృదయాంబురుహంబున సంజనింప న, య్యువకుల రత్న మిట్లను. హరిశ్చం. 1. 215.

సంజయుఁడు సం. వి. అ. పుం. ధృతరాష్ట్రుని యాంతరంగిక భృత్యుఁడు. (ఇతఁడు వ్యాసమహర్షి వరముచే యుద్ధ సమాచారములన్నింటిని గ్రహించి జాత్యంధుఁడయిన ధృతరాష్ట్రునకుఁ దెల్పుచుండువాఁడు. కురుపాండవులకు సంధి చేయుటకై యితఁడు నడిపిన రాయబార మద్భుతమైనది).

సంజల్పము సం. వి. అ. పుం 1. సంభాషణము, సంలాపము. 2. అసంబద్ధ సంభాషణము. 3. గోల, కలకలము.

సంజెపడు అ. క్రి. సంధ్యాకాల మగు.

కం నడురేయి సంజెపడున,ప్పుడు వేగెడు వేళఁ జొచ్చి పోటునకు రిపుల్, గడఁగుదురు. భా. రా. యు. 1095.

సంజవనము సం. వి. అ. న. 1. పరస్పరాభిముఖముగా నుండు, 2. నాలుగిండ్ల నడిమి ప్రదేశము.

సంజవఱుచు (సంజ+పఱుచు) అ. క్రి. ఎఱ్ఱఁ బఱుచు.

సీ కొఁదలఁ జదలేటి తేఁదరఁగలు బాలుఁడగు చందమామ నుయ్యాలలూఁపఁ, దొడవుల తలలఁ జెన్నడరుమానికముల చాయ దిక్కుల నెఱసంజవఱుప. (ఇది శివస్వరూప వర్ణనము) హరి. ఉ. 6. 34.

సంజాతము సం. విణ. (అ ఆ అ.) 1. పుట్టినది.

సీ నిర్ణిద్రదారిద్ర్య నిరుపాధియుతసిద్ధ, సంజాత హృద్భల్లి. లంజతల్లి. నిరంకు 2. 41.

తే. గీ. ... శైత్యమాంద్యక సౌరభ్య సహితమైన, మలయ పర్వత సంజాత మారుతంబు. విక్ర. 1.97.

పెరిఁగినది. 2. కడచిపోయినది (కాలము).

సంజీవనము సం. వి. అ. న. 1. కలసి బ్రదుకుట. 2 మఱల జీవింపఁజేయుట, బ్రదికించుట. 3. నరక భేదము, ఇరువదియొక్క నరకములలో నొకటి. 4 చతుశ్శాల గృహము.

సంజీవని సం. వి. ఈ. స్త్రీ. 1. చచ్చిన వారిని మఱల, బ్రతికించెడి యొకానొక యోషధి.

సీ. ... సకలజీవోన్మేష సంజీవని యనంగ, బ్రకట నిద్రాముద్రఁ బాయఁజేసి. విక్ర. 1. 97.

2. బ్రదికించుట. 3. ఆహారము. 4. రఘువంశ కుమారసంభవ మేఘదూత కావ్యములకు మల్లినాథ కృత మగువ్యాఖ్య పేరు.

సంజీవనౌషధి సం వి. ఇ స్త్రీ. పునర్జీవము నొసంగునట్టి యోషధి (వృ. వి.).

సంజీవప్రభుఁడు సం. వి హనుమంతుఁడు.

కం. శుభకరుఁడగు సంజీవ, ప్రభుని చరిత్ర మఁట తత్ప్రబంధము సీతా,విభుపేరిటిదఁట గలవే, యుభయగతుల్ దీనఁగాక యొండొక కృతులన్. సమీర. 1. 29.

సంజీవరాయుఁడు వి. హనుమంతుఁడు.

మ. బ్రహ్మకైన మతిసేయన్ రాని సంజీవరాయని చారిత్రము. సమీర. 3. 135.

సంజూడు సం. వి. అ. పుం. 1. బ్రహ్మ. 2. శివుఁడు.

సంజోక వి. (సం. సంయోగః) 1. సవరణ, పరికరము.

గీ. అవధరింపుము పయిభూషణాంబరాదు, లీవిధంబున దాఁచి తా దేవదేవి,తాను వైష్ణవురాలి చందంబుఁ బూని, చాలఁదగినట్టి సంజోక సవదరించి. విప్ర. 3. 2.

తే ... ... అంతలోఁ బాదరసము, జోకగల తేజి నిండు సంజోకఁజేసి, యెదుట నటుదెచ్చి నిల్పె సాహిణి యొకండు. శుక. 1. 161.

2. బంధనము, కట్టు, (జీను) కట్టుట.

మ. .... ప,చ్చనివిల్కాని జయాస్పదం బగుజిరాసంజోకతేజీ విధం,బున నివ్వేళఁ బ్రభావతీ సుదతి చూపుల్ వెన్నెలల్ పర్వఁగాన్. శుక. 2. 265.

3. సన్నాహము;

తే. అనిన నంగీకరించి యయ్యంబుజాక్షి, యపుడె పైనంబుసంజోక లమరఁజేసి, చారణుని వెంట నింటివిచార ముడిఁగి, చనియెఁ దొలికోడి కూఁత ప్రొద్దువనె లేఁచి. శుక. 3.138. (సగము+జోక)

4 ఉభయముఖములయందుఁ దాఁకెడి కొనముడిగలదుబుడక్క యొక్క నడిమిత్రాడు (శ. ర.).

సంజ్ఞ సం. వి. ఆ. స్త్రీ. 1. చైతన్యము, చేతన.

2. బుద్ధి 3. జ్ఞానము, తెలివి. 4. సన్న, హస్తచాలనాదులచేత అర్థమును సూచించుట.

కం. కాసారసంజ్ఞతోడను, భాసిలుచున్నట్టి యొక్కపట్టణమున ... కళా. 5. 21.

ఉ. ఇంతలెకాని నాకుచము లింతకు నెక్కుడులేవు కామినీ,సంతతిలోన లేఁత వని సంజ్ఞసురాశికిఁ జేయుకై వడిం, గంతుని జెట్టుకోల యొకకన్నియ మారెడుపండ్లు పాణి,పద్మాంతరసీమ నుంచె సరసాకృతిఁ గందుకకేళి సల్పుచున్. నారి. 2. 108.
5. పేరు, నామధేయము.

6. (వ్యాక.) సంజ్ఞావాచకము, ప్రత్యేకవస్తునామము. 7. గాయత్రీమంత్రము. 8. సూర్యుని భార్యపేరు (విశ్వకర్మకూఁతురు. యమీయమాశ్వినులతల్లి).

సంజ్ఞపనము సం. వి. అ. న 1. చంపుట. 2. విన్నవించుట.

సంజ్ఞప్తి సం. వి. ఇ. స్త్రీ 1. తెలియఁజఱుచుట. 2. విన్నవించుట. 3. చంపుట 4. బలియిచ్చుట.

సంజ్ఞము సం. విశే. (అ. ఆ. అ) సంహతజానుకము. లోపలికి వంగినమోఁకాళ్లుగలది, గాడిద మోఁకాళ్లవంటి మోఁకాళ్లుగలది. 2. చైతన్యము గలది. 3. పేర్కొనఁబడినది; పేరుగలది వి. అ. న. మ్రానిపసువు (వ్యు. వి.).

సంజ్ఞానము సం. వి అ. న. జ్ఞానము, తెలివి, అవబోధము.

సంజ్ఞాపనము సం. వి. అ. న. 1. తెలియజేయుట, తెలుపుట. 2. బోధించుట, నేర్పుట. 3. చంపుట.

సంజ్ఞావంతుఁడు సం. విశే. (త్. తీ. త్.) 1. చైతన్యము గలవాఁడు. స్ఫూర్తిగలవాఁడు. 2. పేరుగలవాఁడు.

సంజ్ఞావిపర్యయము సం. వి. అ. పుం. 1. చైతన్యము పోవుట. 2. తెలివితప్పుట.

సంజ్ఞాసుతుడు సం. వి. అ. పుం. శనైశ్చరుఁడు; శనిగ్రహము.

సంజ్ఞి సం. విశే. (న్. నీ. న్.) 1. పేరుగలది, పేరుపొందినది

సంజ్ఞితుఁడు సం. విశే. (అ. ఆ. అ.) పేరుకలవాఁడు; పేరు పెట్టఁబడినవాఁడు

సంజ్ఞువు సం. విశే. (ఉ.) లోపలికి వంగిన మోఁకాళ్లు గలవాఁడు, ముట్టికాళ్లవాఁడు.

సంజ్వరము సం వి. అ. పుం. 1. అధికతాపము.
వ. ...పురాకృత కర్మవశంబుల గర్భస్థుఁడైన యర్భకుండు సలాకను గమ్మచ్చున దిగిచిన చందంబున యోనిముఖంబున వెల్వడి మూర్ఛిల్లి యున్నయంత బహిష్ప్రపవనంబునఁ దెప్పిఱి యప్పుడు సంజ్వరము జనియించు, అమ్మహాజ్వర మహత్త్వంబున తుల్యపాపాయాసఖేదంబులును మోహంబును బాటిల్లు. శివధర్మోత్తరము [illegible].
శ్లో. ... సంజ్వరాత్తు తథా గ సమ్మద ప్రతిపాది దారుణతిమిః కా తాపవహ్నిః. పంచతంత్ర. 1. 265.
2 వేఁడిమి అధికకోపము.

సండిశము సం. వి. అ. పుం. చిన్నపట్టుకాఱు.

సండీనము సం. వి. అ న. పక్షుల గతివిశేషము.

సండుఁడు సం. వి. అ. పుం. – షండుఁడు

సంత వి. 1. అపవాదము. (సం. సంస్థాక. తు. సంతె. త. చంతై)
చం. ఎసగును .... నెగ్గసవడిసంత ... అపవాదమౌ ఆం. ప. గుణ. 82.
2. (సం, సంస్థా, సంధా) (త. చంతై. తు. సంతె) నిర్ణయింపఁబడిన దినమునం దుండెడి యంగళ్ల వరుస; 2. కొనువారి యొక్కయు నమ్మెడువారి యొక్కయుఁ గూటమి.
వ. కొండొక సన్నికృష్ట విప్రకృష్టభూముల నుండు గ్రామంబుల నుండి బేహారులు నానారూప వస్తు కలాపంబు లొక్కయూరికిం దెచ్చి సంకేతస్థలమ్మున నమ్ముటయు సంతయనంబడు. నీ. యా. పు. 18.
సీ. చెప్పనిపని నీళ్లుచేఁదెద వని పోవు, పంతకుఁ బొమ్మన్నఁ జింతసేయు. శుక. 2. 208.

ఉ. సంత నెన్నఁడో, జవ్వన మమ్ముకొన్న గడసాని ననుం గవయం దలంచితే. ఉ. హరి. 1. 72.

వ. ఊరూరి సంతసంతకుం దిరుగఁ బెద్ద లింటింట సంతరించిన పిలుకపాటు గోడిగల. ఆము. 4. 35.

3. వేదపాఠము.

వ్య. వేదము సంత చెప్పుకొనుచున్నాఁడు.

4. చెంత, పార్శ్వము.

ఆ. సంతవగ వియోగి సంతతిపై నలు, సంతదయయు లేక సంతసమున, సంతసింపఁజేయు సంతతక్రూరమా సంతరాకు మీఁక వసంత నీవు. రసిక. 6. 66.

5. సామీప్యము.

ద్వి. అంతకాంతకు భక్తులన్యదైవముల, సంతయు నొల్లరు సహజంబు వినుము. బస. పురా. 197. పు. 741 పం.

6. సమీప ప్రదేశము.

ద్వి. సంతల నిలిచి దూషకులు చెలంగ. బస. పురా. 192 పు., 5. 44 పం.

సంతతిక సం. వి. అ. స్త్రీ. పట్టుకారు; లోహకారుల పనిముట్టు.

సంతక్షణము సం. వి. అ. న. ఎత్తిపొడుపుమాట.

సంతతము సం. విశే. (అ. ఆ. అ.) 1. వ్యాపింపఁజేయఁబడినది, విస్తరింపఁజేయఁబడినది. 2. ఎడతెగనిది, అవిచ్ఛిన్నమైనది.

చం. ... తచ్చతురవిలాసినీగణము సంతతసేవ యొనర్చు నీ మనోహితముగ నింక నేనవఁగ నెంతటి దానను. ఉ. హరి. 1. 77.

3. శాశ్వతమైనది, ఎల్లకాల ముండునది. 4. అధికమైనది; సమృద్ధమైనది. క్రి. విశే. ఎల్లప్పుడు.

ఉ. భంగము తోడ నున్న ననుఁ బంపు విరాటుని మీఁద భూమికిం, జెంగట .... నాదయిన జీతపు టూళ్ళులు సంతతంబు వానిం గడు గాసి నేయు పతనిం జెలుపం దఱియయ్యె .... భార. విరా. 3. 119.

సంతతి సం. వి. ఇ. స్త్రీ. 1. వంశము, గోత్రము. 2. సంతానము, అపత్యము.

ఉ. .... కామినీ, సంతతిలోన లేఁత నని .... నార. 2. 106.

ఉ.....చూపంబని లేదు వాని సుతసంతతికిన్. విజ్ఞా. కాం. 3. 86.

3. విస్తరించుట, విస్తృతి, విరివి. 4. శ్రేణి, వరుస, సమూహము.

5. వ్యాప్తి, వ్యాపించుట, 6. రాశి, ప్రోఁగు. 7. ఎడతెగకుండుట, అవిచ్ఛిన్నత.

సంతన(ము) వి. (సం. సంధానమ్) 1. అమర్చుట. 2. కూర్పు, తాపుట.

మ. నెలజా సంతననిగ్గు లుప్పతిలు తిన్నెల్ మూలఁజా పెద్దటా, కుల నిద్దంపు జగా హజారమున చంద్రా. 2. 37.

వ. కెంపు రాయోడు బిల్లల సంతన దొంతర చుట్టి బలవంతుల వింతలు సంతరింప. ఇందు. 2. 44.

3. కూడిక, మేళనము.

సీ. తమ్మిమానికపుసంతన పట్టియల చేతఁ జొక్కపు ముత్తెపు సోబనముల. ప్రబం. 1. 566

సీ. శృంగారభవనమాణిగ సంతనపు నునుప్రమాని పల్కల గొప్పమందసంబు. ఉత్తర హరిశ్చం. 2. 130.

సీ. కనువిచ్చి చూచె నాకటికల్వతేకు దొంతర వసంతముల సంతనము మీఱు. అహల్యా సం. 1. 84.

సంతనకట్టు¹ అ. క్రి. (సంతన+కట్టు) 1. సంఘటించు, ఏకమగు.

సీ. సంతనకట్టి యుత్సాహసమేతులై యంతంబు లేనిరథాశ్వములను. భార. ఆది. 2. 21.

ఉ. అంతులు మీఱి మిక్కిలిగ నాఁగతనంబున దొమ్మిచేసి దుర్దాంత పరాక్రమోన్నతులు దానవదైత్యులు వేల్పు వెజ్జుధన్వంతరిచేతి దుగ్ధమయ వార్ధి సుధారస పూర్ణకుంభమున్, సంతనకట్టి పుచ్చుకొని చయ్యన నేగిరి నిర్విశంకతన్. భీమ. 4. 96.

2. ఆయత్తపడు.

ఉ. ఇంతకుమున్ను వాఁడు సనియెం గడుదవ్వుగఁ బోవకుండ నత్యంతరయంబునం బటు రథావలి

యొప్పఁగ నేఁగుఁ దుగ్రులై, సంతనకట్టుఁ దస్త్రములు శస్త్రములుం దొరుగుండు. భాగ. ఆం. 8. 200.

కం. అంతఃకరణంబున వటు, చింతిలి యుండుచుఁ బ్రపంచసృష్టికిని గ్రియో,దంతమ్ము లేక దుర్వ్యథ సంతవకట్టఁగ విధాత చాలం డయ్యెన్. శివరాత్రి. 1. 57.

సంతనకట్టు^{2} స. క్రి. 1. ధరించు, పూను. (సంతన+కట్టు) 2. ఆయత్తపఱుచు, సిద్ధముచేయు.

ఉ. అంతకుమున్న సిద్ధనగరావనినాథుని దండనాథుఁ డత్యంతబలాభిరాముఁడు మహారథ నాముఁడు సర్వసైన్యముల్, సంతనకట్టి. విక్ర. 4. 76.

సంతనచే(సే)యు స. క్రి. (సం. సంధానముచేయు) అమర్చు, తాపించు.

సీ. తలఁపు బాగ సెలసంతన చేసినట్టి పెన్ జగతిపై ముత్యాలచవికె యెదుట. యయా. 4. 71.

సంతపడు (√ సంతన) అ. క్రి. వశమగు, అనుకూలపడు.

సంతపనము సం. వి. అ. న. 1. వేఁడిచేయుట; కాల్చుట. 2. మిక్కిలి బాధపెట్టుట.

సంతపఱుచు స. క్రి. (√ సంతపడు) వశముచేయు, అనుకూలపఱుచు.

సీ. మ్రుచ్చుటెక్కుటిఁ బట్టి ముకుఁద్రాడు కుట్టించి గంతగోనెకు దాని సంతపఱిచి (శ, ర. పా) నా. పంచ. 5. 13.

సంతపాక వి. అంగడి పెట్టుటకు వేయఁబడిన పాక.

సంతపాకతొత్తు √ సంత. వి. గుడిసె వేటులంజె.

ఆ. వె. కుక్కయే మెఱుఁగును గురులింగజంగంబుఁ బిక్కయొడిసిపట్టి పీఁకుఁగాక, సంతపాక తొత్తు సన్యాసి వెఱుఁగునా, విశ్వదాభిరామ వినుర వేమ. వేమ. 2. 33.

సంతపించు సం. అ. క్రి. పరితపించు; దుఃఖపడు.

వ. తమయొడయఁడు తమ్ము మిగులఁగూడియుండమికి దుర్గమస్థల సంస్థిత లగుట జారక్రీడకుఁ బొసఁగమికిఁ గంతుశర సంతత సంతాపంబునకు సంతపించుచు. హంస. 5. 289.

సంతపెట్టు స. క్రి. (√ సంత) పొందుపఱుచు, ఒద్దగపఱచు.

చం. అనిపలుకంగ నాసభికులప్పు డెఱింగి యితండు సెట్టి సీ,యను మొసఁగుక్ గుమారకుని నిమ్మని వారల సంత పెట్టినన్. పంచ. 1.

సంతపేట √ సంత. వి. సంతజరుగు నగర భాగము.

తే. గీ. ఆఢ్యులై గోత్రశాలల నధివసించి, విటుల వేశ్యాజనముల చక్కటులఁ దీర్చు, వారలును గల్గి శంబరవైరి సంతపేట యన నొప్పు నవ్వేశవాట మునను. వైజ. 8 69.

సంతప్తము సం. విశ. (అ. ఆ. అ.) 1. తపింపఁజేయఁబడినది, కాల్పఁబడినది. 2. మిక్కిలి బాధపెట్టఁబడినది, బాధపడినది. 3. కాలినది, దగ్ధమైనది. 4. అగ్నిదగ్ధమైనది (బంగారు. మొ.) 5. అలసినది.

సంతప్తవక్షుఁడు సం. విశ. (స్.) శ్వాసము తగ్గినవాఁడు,

సంతఁబెట్టు స. క్రి. (√ సంత) విడుచు, త్యజించు.

వ. తదవసరంబున సుర అసురవిసర శరనికాయ జర్జరితకాయులై విఱిగి పంతంబుల సంతఁబెట్టి బిరుదులువదలి కడిమి విడిచి వాసిపెడఁ బాసి మానంబు మాని గుట్టు గట్టిపెట్టి ప్రాణపరాయణత్వంబునం. వరాహ. 11. 65.

తే. గీ. సర్వసంగంబు మిక్కిలి సంతఁబెట్టి, తపసినై యన్నతను జంప దగ్గఱిల్లు, నీదురాచార వర్తనుఁ డెల్ల వారి, హతుఁ గావించెడివిధి యెంతయధికుఁ డొక్క. శేష. 4. 42.

సంతమకము సం. వి. అ. పుం. ఊపిరిపీల్చుట మున్నగు వానియందు గలుగునొప్పి, ఊపిరికుట్టు.

సంతమము సం. వి. స్. న. 1. దట్టమగు చీఁకటి, గాఢాంధకారము. 2 మహామోహము.

సంతమసము సం. వి. అ. న — సంతమము

సంతము సం. వి. అ. పుం. తెఱచి దగ్గఱగాఁజేర్చిన యఱచేతుల దోయి.

సంతరణము సం. వి. అ. న. 1. నది మొదలగువానిని దాఁటుట. 2. గెలుచుట, జయించుట.

సంతరించు స. క్రి. 1. గడించు; సంపాదించు.

మ. సరవిన్ దానము భోగమున్ మఱి వినాశం బన్నయిమ్మూఁడునై, ఖరులన్ మర్త్యులు సంతరించు

ధనసంఘాతం బపేతం బగున్, ధరలో నాద్యములైన రెండు విధముల్ దప్పున్ ... మల్లభూ. నీతిశ. 34

తే.గీ. ఔర నీవు గడించిన వసుచు నాకొసంగ కూడిన మఱి నేను సంతరించు,సొమ్ము మీఁదట నీ క్రియ. శుక 3. 77.

వ....ఊరూరి సంత సంతకుం దిరుగఁ బెద్దలింటింట సంతరించిన .... కొదమతట్టువగుంపు ... ఆము. 4. 35.

వ. ... అమృతంబు సంతరించినం గాని గాత్రంబు యథేష్ట భోగంబులకు పాత్రంబు గాదు. దశా. 2. 141.

సీ. ... సంతరించిన యట్టి సకల పదార్థముల్, తగు కీల నీటిలో దాఁచుటకును. దశా 3. 34.

చం. కిరవలివారి మేనులును గౌనులుఁ గీల్ జడలుఁ దొడల్ నడల్, తళులుఁ గుడుల్ మరుల్ కొలుపఁ దా నిపు డెక్కడ సంతరించెనో, శరశత మైదు కైదువుల జంత .... చంపూ. రా. 2. 99

చం. ధనమణి వస్తువాహవనితా జనతాదులు బల్మి సంతరించిన యవి యందు ధర్మములు సేయక యుండిననేమి యంచు నయ్యనివిషు లందఱున్ బగతు రంచు మహాపద లొందనున్నని, న్ననుజుఁడ వన్నఁ గల్గు నిరయంబు రయంబున రమ్మి పోరికిన్ ఉ. రా. 3. 48.

2 సంగ్రహించు, దొంగిలు, అపహరించు.

తే. గీ. ఇంతబంగారుగిన్నియ సంతరించు, వాఁడు దీనికిఁ జోడైనపైడి పళ్లెరంబు చిటుపొటి గిన్నెలు చెంబు సంతరించకుండునోకో యమ్మయెంచు కొమ్మ. వై జ. 4. 25.

3. కలిగించు, పుట్టించు.

సీ సన్నుత సత్కవీశ్వరగాయక చకోరసమితి కానందంబు సంతరించి. వి. పు. 1. 39.

వ లేటిపిండునకు జలభ్రాంతి సంతరించు నెండమావుల చుఱుకునఁ బెండిపడి క్రాఁగు. చంద్రాంగ. 2. 84

వ. దుర్గాధిపతు లేమేమ యని పీచు పీచోవు లచ్చుమ్మలగు కౌముదీ గుచ్ఛమ్ముల సంతరింప. మను. 5. 71.

4. తాల్చు, ధరించు.

గీ. గగనలక్ష్మి లతాతన్వికబరిమీఁద, సంతరించిన ముత్యాల జల్లివోలె. కాశీ. 4. 186.

సీ. కేలుఁదామరయందుఁ గేదారవలయంబు, జడకుచ్చుమీఁదఁ బచ్చడపు దండ సంతరించి. హార.

తే. మగువ దేవర దివ్యనామము జపించు, నెమ్మనమ్మున నిత్యవ్రతమ్ము గాఁగ, నచ్ఛముక్తాఫలైకావళిచ్ఛలమునఁ, జన్నుఁగవ నక్షమాత్రంబు సంతరించి. శృం. నై. 8. 63.

సీ. పయ్యెదమాటుగాఁ బాఱుటాకు లమర్చి, చాదునఁ దిలకంబు సంతరించి. హార. 5. 37.

సీ. లీల రుద్రాక్షమాలిక దక్షిణశ్రవశ్శష్కులీ శిఖయందు సంతరించి. కాశీ. 2. 64.

చం. అనవుడు మందహాసరుచి యౌవన పద్మము నందలిర్పఁ జయ్యన నిశితాసి పుత్రిక కరాంబురుహంబున సంతరించి. విక్ర. 2. 232.

5. చక్కఁబెట్టు, సవరించు, సరిపఱుచు,

చం. నెఱవుగ వన్నెవెట్టి రమణీమణి పయ్యెద సంతరింపఁగా మఱచి. విక్ర. 4. 204.

వ. తదనంతరంబ యంతరంగంబు కొంత సంతరించికొని యతఁడు నారాయణున కిట్లనియె. ఉ. హరి. 4. 70.

6. రచించు, నిర్మించు.

సీ. సంతరించితి నిండుజవ్వనంబున యందు, హర్ష నైషధ కావ్య మాంధ్రభాష. కాశీ. ఖం. 1. 8.

7. నెఱపు, చేయు, నడపు.

సీ. స్వర్భ్యాల లాచెట్ల శాఖల చాటున, సంతరింతురు కికురింతలాట, చెన్నబ. 5. 378.

వ. ప్రకృతి కాంత క్రంత సురకాంతలం గూడుకొని సంతరింప ... ఆము. 6. 130.

8. సిద్ధముచేయు, సంగ్రహించు,

తే. నిత్యనైమిత్తికములైన నియమ విధులు, దీర్చి పిండప్రదాన విధిని సదర్భ, మాషగోధూమయవచూర్ణ మధుతిలాది, సముచిత ద్రవ్యములు చాల సంతరించి. వరాహ. 2. 78.

9. అలఁదు, పూయు.

సీ. కస్తూరి పునుఁగును గంధసారంబును సంపంగి నూనెయు సంతరించి, హార. 4. 78.

10. పూను, వహించు.

వ. విశ్వవిశ్వంభరా క్రీడనంబు దనకు విరిచ్చిన పరమశాంతి యంతరంగంబున సంతరించి నిఖిల ప్రపంచంబునకు నాధారంబై ప్రవర్తిల్లె. భీమ. 1. 31.

11. చేరఁదీయు, దరిచేర్చు.

కం. పలుఁగూఁత లఱచువానిం, గలుద్రావెడు వానిఁ జెవులు గఱచెడువానిం, బొలఁతులఁ దెచ్చెడు వానిం, దొలఁగింపక సంతరింపుదురు రాజన్యుల్. వేం. పంచతం. 1. 448.

12. పోషించు.

సీ. ... సంబళంబు లొసంగి సంతరింపఁగ లేమి విడిచిపోవఁ దొడంగె విబుధబలము దశా. 2. 51.

13. ఆదరించు (కం. సంతయిసు = శాంతపఱచు, తు. సంతెరిసు=ఓదార్చు, ఆదరించు).

వ. అంత వసంతుండు ... మూర్ఛిల్లి ... తన్నుం దాన సవరించుకొని ... కలిననేకోపాయంబుల సంతరించి యూఱడం బలికిన .... కుమా. సం. 5. 570.

14. చక్కఁగా దాఁటు.

సంతరించుకొను స. క్రి. √ సంతరించు. సరిపఱుచుకొను, చక్కఁబఱుచుకొను.

వ. అని కోపించి నెఱయం దలంచి తపోభంగభీతిం దన్నుదాన సంతరించుకొనుచున్న యగఱంగని... కుమా. సం. 7. 877.

సంతర్జనము సం. వి. అ. న. బెదరించుట, భయపెట్టుట.

సంతర్పణ సం.వి.అ.న. తృప్తి. (రూ. సంతర్పణము).

శా. సారాస్వాదనఁ బ్రాణపంచకము తృష్ణం బాసి సంతర్పణ, న్మూర్ఛిం బోనసిఁ ద్రుంచి. ఆము. 6. 25.

2. ఆమెత.

వ్య. బ్రాహ్మణ సంతర్పణ జరిగినది.

సంతర్పణము సం. వి. అ న. 1. తృప్తిపఱచుట, తనివి కలిగించుట.

వ... మహాదేవికి సంతర్పణము సేయుట దుష్కర్మం బనరాదు. కళా. 4. 183.

వ. ... తొల్లి లోకోపకారార్థంబు దేవతాసంతర్పణంబు కొఱకు ... శివధర్మ. 1. 204.

2. ఉల్లాసపఱచుట, సంతోషపెట్టుట. 3. సంతోషము గలిగించు వస్తువు, ఉల్లాసకరమైన పదార్థము 4. ద్రాక్షాఖర్జూరాదులు చేర్చి నేయి పంచదార తోఁగూడిన పేలపిండితోఁ జేసినభక్ష్య విశేషము

సంతసపడు అ. క్రి. 1. సంతోషించు. (సంతసము + పడు).

కం. మతిఁ బాండుకుమారుల వంచన విని దుర్యోధనుండు సంతసపడియెన్. భా. ఆది 6 180

కం. జనకజకుశలముఁ దెలియం, జనుఁడని సంపాతి తెలుప సంతసపడి యాతని గారవించి యంగద, హనుమన్ముఖు లచటఁ గదలి యటు చని రెదుటన్. చంపూరా. 6. 87,

మ. ... నుతించును సౌఖ్యన్ రమియించు సంతసపడున్ సుజ్ఞాని సైతంబు. మల్లభూ. శృంగార శత. 41.

కం. వసుదాయినియైన వసుధ, నొసఁగి సతనిఁ దన్న తన్న యొసఁగె ననుచు సంతసపడు భూతము లన్నియు. భా. అను 2. 396.

సంతసము వి. సంతోషము, ఆనందము. (సంతోషః క. సంతస).

గీ, చనును సంతోష మనఁగ సంతస మనంగ నలరు సంతోషము. ఆం. వ. గుణ. 2.

చం....చేసిన నెవ్వరైన మెచ్చనిపని యేను జేయుదునె సంతస మందుము కోర్కిఁ దీర్చెదన్. ఉ. హరి 2. 79.

తే. అంతిపురమున నుచితకృత్యములు దీర్చి, చంద్రశాలాస్థితుండైన శౌరికడకు, సంతసంబున వచ్చి యాసంయమీంద్రు, నడుగులకు నెఱగుడును నతఁ డాదరమున పారి. 2. 22.

కం. రాణింపఁ బల్కి తనపని, జాణైకొను. గొలుచు సంతసపుఁదలి. ఆము. 4. 269.

ఉ. ... వేఱు సేయ కెవ్వానిగృహాంతరంబున భవాదృశ యోగిజనంబు పావన, స్నానవిధాన్న పావముల సంతస మందుచుఁ బోవు నిచ్చలున్. మను, 1. 68.

7. తృప్తి.

చం. తను సగఁబాలు గోలువడి దానిన యిప్పుడు గోరువీరికిన్, సముచితవృత్తి నిచ్చి తమసామున సంతస మందియున్కి యుత్తమము. భార. ఉద్యో. 1. 19.

సంతసించు అ. క్రి. √ సంతసము, సంతోషించు.

ఆనందించు. (రూ. సంతసిల్లు).

సీ. కృష్ణపక్ష విభావరీవేళలఁ జకోరసమితి చంద్రిక లంచు సంతసింప. ఉ. రా. 1. 54.

సంతసిల్లు(లు) అ. క్రి. √ సంతసము 1. సంతోషించు.

ఉ. ఏను జహ్నుకన్య నింద్రసమాన నీ,సద్గుణావళులకు సంతసిల్లి, భానుతేజ నీకు భార్యగా వచ్చితి. భార. ఆది. 4. 186.

గీ. సర్వభూతానుకంపకు సంతసిల్లి. హర. 1. 7.

చం. ... కంజదళాక్షుఁడు సంతసిల్లె నే,ర్పడియెను వజ్ర నాభవధభారవహుం డిపు డంచు నాత్మలోన్. ప్రభా. 2. 23.

పంచచామరము. పులస్త్యమౌని సంతసిల్లి భూతలేంద్రుతో ననున్ ఉ. రా. 3. 263.

ఆ హీనజన్మ మఱుట యెవ్వఁడే నొకప్రాణి, సంతసిలుట ముక్తిపొంత గనుట, మేలె కాదె. ఆము. 6. 29.

సీ. నీతల్లి లచ్చేమ్మనే సంతసిల నోరెములు వెట్టుఁ బుడమి వేల్పులకు నెల్ల. అ. రా. బాల. 15.

సంతానకము సం. వి. అ. పుం. అయిదు విధములగు కల్ప వృక్షములలో నొకటి.

తే. గీ. తరుణ సంతానకచ్ఛాయఁ దలిరుఁబాన్పు, నందు నాసరోవరమున కభిముఖముగఁ,బవ్వళించె మదన పాద పల్లవంబు, లూరువులఁ జేర్చుకొని వాణి యొత్తుచుండ. కళా. 5. 15.

సంతానము సం. వి. అ. పుం. న. 1. వ్యాప్తి, విరివి. 2. అవిచ్ఛిన్నత, ఎడతెగమి. 3. విచ్ఛిన్న ధార, పరంపర. 4. వంశము, కుటుంబము. 5. సంతతి, పుత్త్రాదికము, అపత్యము.

సీ. కానక కన్న సంతానంబు కావునఁ గానక కన్న సంతాన మయ్యె. రామా.

సీ. కానక కన్నసంతానంబు శిశువులు. శృం. నై. 1. 109.

6. నందనవనమునందలి యైదు కల్పవృక్షములలో నొకటి.

కం. సంతానవాటికలును, జింతామణి వేదికలును శృం. నై. 5. 22.

సంతానసంధి సం. వి. ఇ. స్త్రీ. బిడ్డనిచ్చి పెండ్లిచేయుట మున్నగు వానిచేఁ గలిగిన పొందు (సంధి).

సంతానిక సం. వి. అ. స్త్రీ. 1. నురుగు, ఫేనము. 2. మీఁగడ. 3. సాలెగూఁడు. 4. ఖడ్గధార, కత్తివాదర.

సంతాపనము^{1} సం. విశే. (అ. ఈ. అ.) 1. కాలుచునది, దహించునది వి. అ. పుం. మన్మథునియైదు బాణములలో నొకటి. వి. అ. న. 1. కాలుట, బాధ, నొప్పి 3. భావోద్వేగము గలిగించుట.

సంతాపము సం. వి. అ. పుం. వేడి, అధిక తాపము.

సీ. తీవ్రాంశు సంతాపమునఁ జేసి కమరె నాచెక్కులు గమరవయ్యె. భార. అర. 7. 21.

2. బాధ. 3. అధికకోపము. 4. పశ్చాత్తాపము. 5. తపస్సు. తపఃక్లేశము. 6. శరీరమును శుష్కింపఁజేయుట.

సంతాపించు సం. అ. క్రి. పరితపించు, దుఃఖించు, వగచు.

కం. ... అనతిక్రమణీయమైన యాపద్విషయం,బున సంతాపింపంగాఁ, జనదని యెఱిఁగియును దగునె సంతాపింపన్. భార. ఆది. 6. 251.

కం. ఆపౌలస్త్యకుమారుని, శాపము విని పంక్తిముఖుఁడు సంతాపించెన్. ఉ. రా. 4. 237.

సంతాపితము సం. విశే. (అ. ఆ. అ.) 1. మిక్కిలి తపింపఁజేయఁబడినది, మిక్కిలి వేడిమి కలిగింపఁబడినది. 2. బాధింపబడినది,

సంతి సం. వి. ఇ. పుం. 1. అంతము, నాశము. 2. కానుక. (చూ. సతి)

సంతు వి. (సం. సంతతిః) సంతతి, కొలము, వంశము.

తే, సంతు కొలము. ఆం. ప. నర. 2.

సీ. సంతు కొలము వంగసము వంగడము పదుగవ వంశసంజ్ఞలై యలరుచుండు. ఆం. భా. 2. 170.

సీ. ఇవిగదా తెలిమావురవుతు సంతు పిసాళి, దొడ్డ పెజ్జ బవళించు నొడయ లయ్యె ... అనఁగ శౌరి చిన్నారియడుగు లమరు. (తెలిమావురవుతుసంతు అర్జునుఁడు). ముకుందవి. 1. 43 పు. 1 ప.

2. సమూహము.

సీ. మగువల మొగము లా గగవారనిందంబు
లొదవెఁ గాకని తేఁటికొదమసంతు. కళా. 2. 78.

సంతుష్టి సం. వి. ఇ. స్త్రీ. సంపూర్ణతృప్తి, పూర్తిగా దనివి నొందుట.

తే. గీ. ... ... నయనసంతుష్టి గాఁగ, నరుగు
దెంచుచున్న వాఁడభ్రవీధి, సీతఁ డెవ్వాఁడు.
నిరంకు. 4. 10.

సంతొసము, సంతసము, సంతోసము, ఆనందము.

చం. అసురుల నిమ్మెయిం బ్రమదితాత్ములఁ జేసి
పయోజనాభి సంతొసమున నాకలోకపతిఁ
దోకొని పోవు నెడం దదీయవక్త్రసరసిజంబు లజ్జ
యనురాత్రి గడుం జెడియున్కికిన్ గృపాఁస
పరుఁడై హితార్థ మధురస్ఫుట సత్యమృదూక్తి
నిట్లనున్. నిర్వ. 7. 14.

సంతుష్టుఁడు సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి తృప్తి నొందినవాఁడు.

సంతోషణము సం. వి. అ. న. సంతోషపెట్టుట.

సంతోషము సం. వి. అ. పుం. 1. తృప్తి. తనివి, ఆనందము, ప్రమోదము.

ఆ. వె. ... పసులదయ్యె మెఱుఁగుఁ బడఁతుల
సంతోష, మేల వాకు వనికిఁ జాల నేమ. భార.
విరా 4. 60.

2. ధైర్యము.

సంతోషించు సం. అ. క్రి. హర్షించు, ముద మందు.

వ. ఇట్లు చరాచర ప్రపంచమునకుఁ బ్రాణంబైన
సోముండు సంభవించిన సంతోషించి మధుకైటభా
రాతియు నీరాకర మథనక్రీడచాలించి వైకుంఠంబు
నకుం జనియె. వరాహ. 7. 63.

సంతోసము వి. సంతోషము, ఆనందము. (సం. సంతోషః).

గీ. చనును సంతోసమన సంతస మనంగ నలరు
సంతోషము. ఆం. ప. గుణ. 2.

కం. ఆ సమయంబునఁ బువ్వులు, గోసి నృపాత్మ
జుఁడు దండ గొలుసొత్తులుగా, వేసరక కట్టి కడు
సంతోసము నివ్వటిలఁ బొదివి తొలఁగఁగఁ బెట్టెన్.
భోజరా. 5. 207.

మ. ... మత్పహ్రోతఁ బ్రోద్దువనేఁ బిల్వఁగఁ
బంచికన్న కల సంతోసంబునన్ దెల్పినన్. ఉ. రా.
1. 24.

సంతోసిల్లు అ. క్రి. (√సంతోసము) సంతసిల్లు, సంతోషించు, ఆనందించు.

కం. నీసైనికులెంతయు సంతోసిల్లుచు నార్చి రవుడు
దుఃఖితులై కుంతీసుతుల వారు దీన దశాసంగతు
లైరి బాష్పజలములు దొరఁగన్. భార. ద్రోణ.
2. 181.

సంత్యక్తము సం. విణ. (అ. ఆ. అ.) 1. పూర్ణముగా విడువఁబడినది. 2. దొంగిలింపఁబడినది, అపహరింపఁబడినది (విల్యమ్సు).

సంత్యజనము సం. వి. అ. న. పూర్ణముగా విడుచుట; సన్న్యసించుట.

సంత్రాణము సం వి. అ. న. సంరక్షణము.

సీ. విబుధ సంత్రాణ ప్రవీణుఁడై నిఖిలైక, మతిఁ
గాంచు నే మానవతిధవుండు. చంద్రికా. 1. 2.

సంత్రాసము సం. వి. అ. పుం. భయము, వెఱపు.

సందంశ(క)ము సం. వి. అ. పుం. పట్టుకారు, అక్షరము లుచ్చరించినప్పుడు దంతములను నొక్కుట, నరకభేదము. సందడి.

సందంశిక సం. వి. ఆ. స్త్రీ. చిన్న పట్టుకారు; శ్రావణము.

సందడి వి. ఒత్తిడి, రాయిడి, సమ్మర్దము. (త. సందడి)

సీ. రాజుల సందడి రాలినతొడవులు మురిసి రాలిన
పొడిముగ్గు గాఁగ. భార. విరా. 3. 74.

ఉ. చీటికిమాటి కేకపథసీమ మెలంగఁగఁ బాటి
గామి శృంగాటక వీథి కేగెఁ బతి కాంతల సందడి
కుల్కి. శృం. నై. 3. 93.

సీ. కరుల సందడి నొప్పుఘనసేన దుర్దమలీలతో
నడవఁ బాంచాల విభుఁడు. భార. భీష్మ. 1. 112.

వ. నివారింపరాని మానవపరంపరల సందడుల
మంద మందగమనుండై చని చని. చంపూరా.
4. 68.

ఉ....తెల్వడియె సందడిగాఁ గదియం గణావళుల్
హరి.ఉ. 7. 52.

2. సమూహము.

తే. గీ. సందియంబుల సందడి డిందఁ జేసి, కందు లేనిమనీష సనందనాది, వందనీయుండ నైన నా యందుఁ గలదు, సీతారా. 2, 151.

ఉ. సాంతముగాఁగ శబ్దహృదయజ్ఞులుదా రుచిత ప్రయోక్తలై, వింతలుగాఁ బ్రబంధముల వీధులు ద్రొక్కఁగఁజాల శక్తులై, దొంతర జల్లి బొంతవెడ దూర్చి గతార్థము కూర్చు దుష్క విభ్రాంతుల సందడిం దడవఁ బాసెఁ సజ్జులకుం గవిత్వముల్. కవి. పీఠి. 1. 16.

3 జనసమూహము.

వ. బలసికొను కోలాహలమ్ము లిమ్ముగ సందడులు నెడ గలుగన్. మను. 5. 71.

కం. సందడిలోఁబడి యిరువుర, ముం దక్షణ మాత్ర నరిగి మోదం బలరన్. దశకు. 3 48.

కం, మోహాలుం డతివైభవమున, సాహోయని కటిక వారి సందడి జడియంగా హేమరత్న ఖచిత మహా హర్మ్యము చొచ్చి యందు నాసీనుండై. ప్రబోధ చం. 2. 49.

వ. హారవిధాతలు వేత్రహస్తులయి తలంగుండు పాయం దొలంగుం డనుచు సందడి నెడఁగలుగఁ జేయ. హార. 4. 89.

సీ. సందడి గ్రవ్వడి పొంది పెక్కోలంబు లరసి. దశకు. 5. 130.

సీ. శరణీయు లెదురుగా శరణార్థి సేయుచే, నొయ్యొయ్య సందడి కోసరిలుచే. హార. 2. 87.

3. సాంద్రత.

ఉ .... యూప సంఘంబుల సందడిన్ నడువ గాల్దెరువైనను లేక సాధురమ్యంబును శత్రు భీషణమునై పుర మొప్పుచునుండు నెప్పుడున్. జై. భా. 2. 6.

4. అల్లరి, జనసమూహధ్వని.

మ. అవలోకించి వయస్యలార కడురమ్యంబైన యాతోఁటలోన వినోదింతము గొన్నినాళ్ళుచటఁ బెంటల్వెట్టు నీపాపి గాంద్ర వృథా సందడి గాని బొంద మనకేలా పాఱిపోవంగఁ జేయవలెం బేటవ పెట్టి యంచు పెను పెంపై భీకర ప్రక్రియన్. వరాహ. 11. 75.

5. కలఁత, సంక్షోభము.

చం. వి, చ్చలవిడిఁచేర్చు నెవ్వగల సందడి డెందము గంది చేడ్పడున్. భార. విరా. 2. 293.

సీ. ... ఎవ్వనియందుఁ బ్రాకృతములైన, సత్త్వాది గుణముల సందడి లే దట్టివిమలుని... ....ఆము. 6. 103.

6. ఆటంకము, విఘ్నము.

కం. ... యుష్మత్సమధిక తపమునకు నేను సందడి సేయన్. భార. అశ్వ. 2. 140.

7. ఇఱుకు, సంబాధము.

చం. కనుఁగొని దర్పమందరముగా నతఁ డిట్లనుఁ బాండవాగ్రజన్మునకు వడిం బెనంగఁగ ననుం బవనాత్మజుఁ జూచువేడ్క నిజ్జనతతి యంతకంత కిటు సందడిగాఁ దనయిచ్చఁ గ్రమ్మదెంచునో. భార. శల్య. 2. 231.

8. స్పర్శ, తాకుడు.

ఉ. ... కోమరు మాలెత గన్నుల నవ్వుదేరగా, సంబళి సంబళీ యఱుకు సందడికిం దలమంచుఁ బల్కుచున్. శివరాత్రి. 3. 40.

విణ. సంకులము.

వ. ... తత్సైన్యంబు లొక్కమొగిన మొనయుటను మనమూఁకలును సోమదత్త బాహ్లిక పురస్సరంబుగా నురవడించిన సందడికయ్యం బయ్యె... భార. ద్రోణ. 5. 86.

సందడించు¹ అ.క్రి. అతిశయించు, అధికమగు, హెచ్చు (రూ. సందడిల్లు).

తే. ...అవ్వేళఁది సనియె, జనకుఁ జూచెడు వేడుక సందడింప. భాగ. 4 స్కం. 77.

చం. అని ముని పల్కిన న్విని జనాధిపుఁ డూర్పులు సందడింప నెమ్మనము చలింపఁగా నకట! మత్సుకృతం బిటులుండ నేమిసేయనగు! మార్క. 5. 186.

చం. పలపలఁ దొత్తదొత్త నొకపాటిగ మాటికి నేటవాలుగా, జలకణముల్ నిగుర్చుచు వెసన్ జడి పైజడి సందడింపఁగా, జలధరపంక్తి దార్కొనుచుఁ జండకరుం గనరాక దట్టమై, వెలసి మహాంబుధారల దివిన్ భువి నేకము చేసె నత్తటిన్. ఇందు 3. 107.

తే. గీ. సరగ నేతెంచి యాశ్వులు సందడింప, రాజు ముందఱ నిలిచె న భోజవదన. కాశ. 1. 47

తే. గీ. ... వకుళ విరిసె గౌను ఒలిసెఁ గోప్రులు మది సందడించె దశకు. 1. 86.

సీ. కనుచూపులను మన్మథుని మోహనాస్త్రంబు లందుఁ గాటుకమచ్చు సందడింప. విప్ర. 2. 198.

గీ. అమరలోకంబు నిర్జింప వనుపఁ బొంగి, సంగరోత్సాహ మెదలోన సందడింప, నడరు పెంపున నరుగు నయ్యర్జునునకు, నిర్జరులు హర్షమున నిట్లనిరి కడఁగి. హర. 7. 152.

ఉ. ...కపోల మండలీ, దానమిళద్ద్విరేఫనినదంబుల ఘీంకృతి సందడింపవె, ల్లేనుఁగు మీద డీకొలిపి యింద్రుఁ డుపేంద్రునిఁ దాఁకె నుద్ధతిన్. పారి. 5. 18.

చం. ... కట్టెదుఁ విరోధిఁ గాంచి యొదవించిన కోపము సందడింపఁగన్. శై. భా. 2. 84.

శా. ... చెక్కిళ్లపైఁ దెల్పు రెట్టించెన్ గూర్కలు సందడించె నడ చండించెన్ మృదామోదముల్, గాంచెన్ వాతెఱ యోసిరించెఁ ద్రివళుల్ నానాఁటికిం బోటికిన్. విజ. 2. 26.

శా. చిత్తేజోమయు నొక్కమౌనిఁ గని భాషింపంగ నూహించుచోఁ, జిత్తానందము సందడింప వనుఁ బిల్చెన్ శాంతవాక్యంబులన్. వరాహ. 6. 135.

2. గుమిగూడు, మూఁగు.

ద్వి. రాసిన నవహేమరజములు దొలుఁగ, సందడించుచు మహాసంరంభ మెసఁగ, బృందారకారితోఁ జేర్చి యిట్లనిరి.
రం. రా. యు. కాం 288 పు. 18 పం.

వ. కొండగొటియ ముఱుగుఁడు బొందులకు సందడించు కంకగృధ్రావళుల మొల్లంబుల ముసుంగు పడు పల్లంబులును మను. 4. 87.

చం. గరుడుఁడు రాజహంసమును గంధగజంబును మేకఁపోఁతు కాసరము నరుండు నక్రకుల చంద్రుఁడు నిఱ్ఱియు గుఱ్ఱ మెద్దు నిర్జరుల విమానముల్ మొదటి చావడిముందర సందడింప శ్రీహరి విధి వాసవాదులు నిజావసరాళ వసించి యుండగన్. కాశ. 4. 15.

3. కార్కొను, చుట్టుకొను, పెనఁగొను

వ. అగ్రభాగంబున వసించువారునై సందడించు వైకుంఠనివాసులతో ముప్పదిమూడు కోట్ల దేవతలతో. ఉ. రా. 8. 294.

వ. కని తదీయమహామహిమకు నంతరంగంబులఁ గౌతూహలాద్భుతానందంబులు సందడింప నందఱుఁ దమలో నిట్లనిరి. నృసింహ. 3. 4.

మ. .... మది నీర్ష్యాక్రోధముల్ సందడింప. ఆము. 5. 74.

సీ. కమనీయ భూషణగణమణి ద్యుతులును శాతాయుధద్యుతుల్ సందడింప. భా. రా. బాల. 637.

కం. అనుచుఁ బునఃపునరభివందనములు నెమ్మనమునం దుదంచితసమ్మోదనితాంతభక్తి నతత, వినయంబులు సందడింప వేమఱుఁ జేసెన్. రాఘ. 3. 62.

శా. వీక్షించెన్ దరహాసయు న్మనమున వ్రీడాప్రమోదక్షమా,దాక్షిణ్యంబులు సందడింప నిలిచెం దత్సన్నిధానంబునన్. హర. 4. 65.

4. గోలపెట్టు.

ద్వి. కంతుహారుఁడ యొగ్గుగా కేమియంచు, సందడింపుచు నున్న జనుల వీక్షించి. పండితా. మహిమా 252.

ద్వి. మాయలు పన్నక మాదిగకొయ్య, జూపుము చూపు మెచ్చోట తన్నితివా,యని సందడించు నయ్యథమపారులను గని సూరసానమ్మ గారు కోపించి. పండితా. దీక్ష. 45.

5. సాంద్రమగు.

సీ. దైత్యపిశాచ భూతప్రేత ఢాకినీ సంరావములఁ తోడ సందడించు. వి. పు. 2. 48.

6. రొదసేయు, ప్రేలు.

ద్వి. చాకి చాకని యేల సందడించెదవు. బస. 82. పుం. 23 పం.

సీ. ఒకతె కప్రవు కళాచికఁ దేంట్లు సందడింపఁగ మిట్టిపడి కేలు బయలు పట్టు. వసు. 4. 75.

గీ. పడఁతి యీలతకూన పుష్పిణి యటన్నఁ, గేల నిపుడంటఁదగునె నీవేల యిప్పు, డలరు కొమ్మ

రజముగలదే దెలిసె, సంస్పృశించితి ద్విజరాజి
సదసిప. ఇందు 8 55.

7. విజృంభించు

ద్వి. ఇలవేయు వననేల యీగురుద్రోహి ,తలదున్మి
వైవక తక్క మేమనుచు, సందడింపఁగ గురుస్వామి
తచ్ఛిష్య, బృందంబు భావించి ... పండి. పురా. 110.

8. సంభ్రమమునొందు, తత్తరపడు.

గీ. ఇందుమతి యేమిదెల్పుదు నదుఁ గొందఱిందు
వదనలలో క్షితి గ్రందుకొనఁగ, సందడింపుచు
వైతోపచారవిధులు, సరగ నొనరింపఁ దెలిపొందె
జనవరేణ్య. ఇందు. 2. 131.

తే. గీ. అధికతరరోషభీషణవ్యాఘ్రిఁ జూచి, బెగడి
నలుదిక్కులకుఁ బోవు మృగముపోలి, సందడింపుచు
వచ్చు నాజరతిఁ జూచి, ధారుణీదేవతనయుండు
తల్లడిల్లి. నిరంకు. 2. 121.

9. వ్యాపించు.

సీ. చారు సహస్రమస్తక విభూషణ మణిచ్ఛాయలు
దిక్కులు సందడింప. విప్ర. 3 100.

10. ప్రకాశించు.

సీ. ధాతుమించిన మంచి తమ్మంట రాగంబు శ్రవణ
భాగంబుల సందడింప, భ్రమదాస్పదంబైన పట్టు
రెంటెము కటిస్థలిఁ గదము విభ్రమము సూప.
వరాహ. 11. 8.

సందడించు² స. క్రి కలవఁబెట్టు.

ఉ. అంగన నిన్నుఁ గన్గొనినయంత ననంగుఁడు సంద
డించెడున్. భాగ. 5 స్కం. 1 ఆ. 28.

2. హెచ్చరించు.

గీ. ముదితమానస లగుచు నమ్ముదితలెల్ల, విదితమగు
వేడ్క దనర వేవేగ నపుడు, పెండ్లి పాటలు దన
రంగఁ బ్రియమెసంగ. నొండొరుల సందడింపుచు
నుచితలీల. ఇందు. 5. 72.

సందడికయ్యము — సంకులయుద్ధము. వి. దొమ్మి యుద్ధము.

వ. పెక్కులు పెక్కులునుం దలపడి యెడనెడంగల
యన్ బెరయం గ్రమంబున సందడికయ్యంబు
నూలుకొనినఁ గ్రందునం దమకించి యుభయ సైని
కులున్మత్తులగతిం గవియ భార. భీష్మ. 1. 267.

వ. ఇవ్విధంబున నుభయబలంబులుం దలపడి సందడి
కయ్యంబునం గదిసి. ఉ. హరి. 3. 27.

సందడిగొను — సందడించు. అ. క్రి, (√సందడి)

1. మించు; అతిశయించు.

కం. దెండమునఁ గొలువు వేడ్కలు, సందడిగొన
నేఁగుదెంచి సంయమివరులన్, బృందారకులు
న్నిల్చిరి, క్రందుగ జగదీశు మందిరద్వారమునన్.
నృసింహ 1. 78.

2. మూఁగు, క్రమ్ము.

చం. పడువడగండ్లు పెల్లుగనుపట్టు మిణుంగురుఁ
బుర్వులంచు సం,దడిగొను నింద్రగోపములు. విక్ర. 3. 62.

సందడి జగడము — సందడి కయ్యము. వి. సంకుల యుద్ధము.

కం. ఆసందడి జగడంబున, నాసురపతి మఱిఁది
యనుచు నరయక తనపై, డాసిన నీసునఁగత్తిన్,
వ్రేసెనడుము రెండుగాఁగ విద్యుజ్జిహ్వున్. ఉ. రా.
4. 384.

సందడిపడు — సందడించు. అ. క్రి. కలఁతపడు, క్షోభపడు.

ఉ. అంబుజసంభవుండును బలాంతకుఁడున్ మొద
లైన దేవసం,ఘంబులు వచ్చి నా కొలువుఁ గాంచఁ
గఁగోరి యొకళ్ళొకళ్ళు ని, త్యంబును వాకిటం
గవియ దండధరుల్ ప్రహరింపఁగాఁ గిరీ, టంబులు
డుల్ల సందడిపడన్ నరవానరులింక లక్ష్యమే.
రామా. 7. 167.

2. గుమికూడు.

కం..... క్రిందటి పాతాళమునను గ్రీడించుచు నా,
నందము నొందుచునుందుము, సందడిపడి నాగ
కులము చతురత తోడన్. భాగ. 5. 2. 120.

3. ధ్వనించు, రొదసేయు.

సందడిలు(ల్లు) అ. క్రి. అతిశయించు, మించు.

తే. గీ. సందడిలు వేడుక భలుమారందవాహ, ములు

తదాహారి ఘూర్ణిసముజ్జ్వల ప్రవాళ,ము లభీష్టఫల ములవోలి నొసఁగు, నావసంతంబు రతిరాజు దీవి నెసఁగ. చమత్కా. 1. 47.

సీ. నాట్యక్రియా సమున్నత మృదంగ ధ్వనుల్ సౌధాగ్రగృహముల సందడిల్ల. మత్స్యపు. 1.102.

2. ప్రకాశించు.

సీ. కోరకంబులు నిండుకొని, సందడిలునట్టి తార కంబులతోడఁ బ్రస్తరింప. చిత్రభార. 2. 89.

3. పెనఁగొను.

ఉ. మోదము సందియంబు దనమోమున సందడిలంగ. దశకు. 9. 41

4. మూఁగు, క్రమ్ము.

తే. ఐదువతనంబు ప్రోక మాయమ్మ యనుచు, సతికిఁ గేల్మోడ్చువారు నై సందడిలిరి. రాఘ. 2. 70.

కం. ముందటఁ బిఱుదం గ్రేవల, డెందమునం గరము సందడిల వల దా య, స్పంద శుభావహ ములు గో, బృందము లని మాకుఁ బుట్టుఁ బ్రియ మెల్లపుడున్ కాశీ. 2. 24.

సందడీఁడు విశే. (√సందడి) వ్యాపకుఁడు.

ద్వి అలయోగి హృదయంబు నరసెద ననుచు, దల పోసి తపసిడెందపు సందడీఁడు. పరమ. 44 పు. 12 పం.

సందడికాఁడు దే. విశే. సామాన్యుఁడు (శ. ర.), అప్రధానుఁడు.

సీ ఉపసర్జనాఖ్యుడై యొప్పును సందడికాండ్రు నా జిల్లర వాండ్రు నాఁగ. ఆం. భా. 3. 16.

సందరము వి – సంద్రము (సం. సముద్ర, ప్రా. సముద్ద. త. సముద్దిరమ్)

కం. అందంద యుద్భవించెను, సందరమున నిందిరానుసంజాతములై, మందారకల్పతరుహరి, చందన సంతానపారిజాతాదు లొగిన్. హార. 6. 81.

కం. సందరమున నురువలరె ము, కుందునిఁ బెండ్లి కొని బిలుచుకొఱ కేగెడుఘూ, బృందారకుఁ గన్గొని యా, నందంబున వప్పయోధి నవ్వె ననంగన్. (శ. ర.) రుక్మి. 4 ఆ.

సందర్భము సం. వి. అ. పుం. 1. కూర్చుట, గ్రుచ్చుట, రచన సేయుట. 2. ప్రోఁగుచేయుట, రాశీకరణము 3. (కథయొక్క) పీఠిక, పూర్వాపరసంబంధము. 4. అన్వయము. 5. ప్రబంధము, కృతి (శ. ని.). 6. ఉక్తివిశేషము.

కం. ఈ సందర్భము పీఁలు, సేసినయది మేము వీరి శిష్యులము. విద్వచని. 1. 124.

కం. సందర్భము నవరీతి, ష్యందియుచుఁ గవుల చెవుల జవులు దవుల నిఁ, పొందిన దగుఁగా కూరక, యందఱుకులు గూర్చు కవిత యందంబగునే. రఘురామా. 1. 17.

వ. అనంతరంబ యారాజు రాజకీరాభిలాష గర్భంబులైన సముచితాలాప సందర్భంబు లుపన్యసించిన నయ్యోగినీరత్నంబు. విక్రమా. 7. 18.

వ. స్థావరజంగమంబులకు సత్త్వంబులకు గర్భసందర్భ నిర్భరావిర్భావదుఃఖంబులు సమానంబులు. శివధర్మ. 5. 24.

7. సమయము (శ. ర).

సందర్భశుద్ధము సం. విశే. (అ. ఆ. అ.) 1. పొసఁగి యున్నది. 2. ఉచితమైనది. 3. సుసంబద్ధమైనది.

సందర్భశుద్ధి సం. వి. ఇ. స్త్రీ. 1. కావ్య రచనా వైశద్యము. 2. వస్తువిన్యాసము నందలి యౌచిత్యము.

సందర్భించు సం. స. క్రి. కూర్చు, రచించు.

వ. మహాప్రబంధంబు సందర్భింపం బూనియున్న సమయంబున. చం. రా. 1. 16.

సందర్శనము సం. వి. అ. న. 1. చూచుట.

తే. గీ. .... ద్వారవతి కేఁగి యతని సందర్శనంబు వడసి కానుకగాఁ బెట్టెఁ బార్థివేంద్ర.

2. నిదానించిచూచుట. 3. పరిష్కార విలోకనము. 4. దృష్టి, చూపు, కనఁబఱుచుట. 5. ఆలోచనము. 6. విశదపఱుచుట. 7. కలియుట.

సందర్శించు సం. స. క్రి. చూచు.

మ....ఆ, విపులానాగనివాసనాకముల సంవీక్షించి వైధాత్రరౌద్రపురంబుల్ గని దేవి నిన్నిచట సందర్శింప నేతెంచితిన్. వరాహ. 11. 86.

సందష్టము సం. విశే. (అ. ఆ. అ.) 1. కఱవఁబడినది, కొఱుకఁబడినది. 2. దగ్గఱగాఁ నొక్కఁబడినది. 3. కాటు మొ॥ వానితో నొక్కఁబడినది. వి. అ. న. ఉచ్చారణమునందలి యొక దోషము.

సందానము సం. వి. అ. న. 1. త్రాడు. 2. గొలుసు. శృంఖల. 3. ఖండనము, నఱకుట. సం. వి. అ. పుం. ఏనుఁగు గండస్థలము నందలి మదము కాఱెడిస్థలము (విల్యమ్సు) (ఏనుఁగు మోకాలి దిగువ భాగము అని వాచ.).

సందానితము సం. విశే. (అ. ఆ. అ.) 1. త్రాటితోఁ గట్టఁబడినది. బంధింపఁబడినది.

వ. చంద్రికాసంకాశ కౌశేయశత సహస్రసందానితవితానోపశోభితంబును ... భీమ. 2. 127.

2. గొలుసుతోఁ గట్టఁబడినది.

సందానిని సం. వి. ఈ. స్త్రీ. గోష్ఠము, పశులసాల.

సీ. కామధుక్సందానినీ మధ్యదేశంబు రసవతి దేవతావిసరమునకు. (అర్థి.) పాండు. 3. 142.

సందావము సం. వి. అ. పుం. 1. పాఱిపోవుట. 2. తిరోగమించుట.

సందాహము సం. వి. అ. పుం. పూర్ణముగాఁ గాలుట, దగ్ధమగుట.

సంది వి. (సం. సంధిః) 1. సందు, మందడి, రెండు వస్తువుల నడిమి భాగము.

మ. పురిచేట్టు న్నిశరుండు సారణుఁడు నీభోజాంధకు ల్గూడి క,త్తైర గాయంబులు గండ్లముంగడల సందిం గొమ్మకొమ్మ న్నిరంతరమున్ సాదన దీవెలెత్తి చనుఁడు. ఉ. హరి. 2. 94.

కం. పడఁతులు వెంటనె ప్రియసతి, వడఁజనఁ బడవైవఁగాఁ గవాటము సందింబడి యొక్కతె జడ జిక్కెం, గడు విభునెద నాటు మదనఖడ్గముఁ బోలెన్. రాజవాహన. 5. 88.

మ. ... దం,తెలఁ దాపించిన కెంపుటంటికల సందిం బొంది రావజ్రగా, రెలఁజెన్నొ ... దశా 4.49.

సీ. అచ్చెల్వ చెవిసంది వమరు సంపెఁగ పువ్వుచాయల జివ్వాదిసౌరభంబు. ఉ. రా. 4. 184.

2. దండచేయి, బుజమునకు మోచేతికి నడిమి భాగము, సందిలి, ప్రగండము.

చం. వెడవెడఁ జంకఁజిక్కమున వ్రేలెడు చల్దియు సందిలోహపుం, గడియము క్రూరదృష్టిగల కన్నులు. వేం. పంచతం. 2. 8., ఆం. భా. 2. 148.

సీ ఒకకేల భసిత భస్త్రికతోడి బెత్తంబు సందిఁ గట్టిన తరుణేందుధరుఁడు. కాళ. 1. 30.

తే. ... రుదురాకలిడ్డ సంది, సూతసంహిత లిఖికించి చొరఁదొడఁగిరి. ఆము 4. 46.

తే. గీ. చుట్టుపువ్వుల సిగలు కస్తూరిబొట్లు, సంది తాయెతులునుఁ జెంపగందములును, గలిగి సవయస్కులగు కోఁడెకాండ్రఁగూడి, విటులు విహరింతు రవ్విట వేశ్యవాటి. వైజ. 2. 45.

వ. సోలు బొందులును, వ్రాలు సందులును, విడియు గోళ్లును, మిడియు వ్రేళ్లును, వలియు కన్నులును, నులియు వెన్నులును. చంద్రాంగ. 6. 93.

మ. .... సం, దుల దండల్ సవరించి కన్నుఁగవ కాంతుల్ కాటుకందీర్చి మం, దులతాయెత్తులు గట్టినన్. శబరపుత్రుల్ గూడియాడం బురిన్ కాళ. 3. 32.

3. సంధి (వ్యాక.).

తే. గీ. ... సందులు దెలియక కవితాకవితల రాజహంస కవులఁ గదిసి, కావుకావనెడి కాకవులు కవులె. ప్రబం. 1. 16.

4. సంధి విగ్రహాది షడ్గుణములలో మొదటిది. ఆం. భా. 2. 188.

5. జూదమాడుట కుపయోగించుకొను ముద్రావిశేషము.

సీ. మేటిజూదరియన వాటమైతివుటమై నాడుచుండుదు నే నహర్నిశములు, దృష్టియేమరక సందియు జాగరంబును దిగయును గరయు నాఁదేట పడిన యచ్చుఁలోననే యచ్చైచ్చనఁ గైకొని మాటలాడినయట్లు వేటుగలుగ. ద్వా. 10. 88.

6. మంచెము, ఖట్వ.

సందికడియ(డె)ము వి. (సందిలి + కడియము) సందిట వేసికొనుకడియము

సీ. కావడియుట్లు చిక్కము సందికడియంబు నూకలతోఁప పొగాకుతిత్తి. హంస. 2. 75.

సందికడెము వి. (సంది+కడెము) దండ కడియము, సందిట వేసికొను కడియము.

చం. మినమిన లీనుమేను నెఱమించుల కొంచెపు టంచుఁగమ్మలుం, గొనబగు ముద్దమోము సమకొన్న మెఱుంగుల కట్లదండయుఁ, గనుఁగవఁ గల్గు. శుక. 3. 105.

సందిక్రంతుజగడములు వి. సందులలోను గొందులలోను జరిగెడి చిలిపి కయ్యములు

వ. ఈ మహోత్సవంబులలో నిట్టి గలబలు సేయుదురే మేటిబంట్లకు సందిక్రంత జగడంబులు గలవే యని తోడ్కొని చని. ద్వా. 7. 27.

సందిగ్ధబుద్ధి (మతి.) సం. విశ. (ఇ) సంశయాత్ముఁడు నమ్మకము లేనివాఁడు.

సందిగ్ధము సం. విణ. (అ. ఆ. అ.) 1. చక్కఁగాఁ బూయఁబడినది. 2. నిశ్చయము లేనిది, సందేహము గలది. 3. తప్పుగా గ్రహింపఁబడినది 4. సందేహింపఁబడినది. 5. స్పష్టముగా లేనిది (వాక్యము). 6. అపాయకరమైనది. 7. విషము పూసినది (విల్సమ్స్).

వి. అ. న. 1. సందేహము, నిశ్చయము లేమి. 2. పూయుట, రాచుట.

సందిగ్ధార్థము సం విణ. (అ. ఆ. అ.) సందేహాస్పదమైన యర్థము గలది. వి. అ. పుం. 1. సందేహాస్పదమైన అర్థము 2. వివాదాస్పద విషయము.

సందిటిదండ వి. ఆభరణవిశేషము.

సీ. ముత్యాలపేరులు మొలనూళ్ళు దొగిలి సందిటి దండలు సరవణులును ధనాభి. 3. 68.

(కొన్ని ప్రతులలో సందులదండలు అని యున్నది)

సందితము సం. విణ. (అ. ఆ. అ.) బంధింపఁబడినది. కట్టఁబడినది.

సందిదండ వి. బాహుపురి, కేయూరము. సందిటఁ గట్టుకొనెడు భూషణము (సందిలి+దండ).

సీ ... బాహుపురితాయెతు లనంగ, దండకడెము సందిదండనఁ గేయూర మమరును. ఆం. ప. పరి. 12.

సీ .... సందిదండ, అంగుళీయకములు పారికంకణములు. దశకు. 3. 77.

మ. ... స్తనవిస్ఫూర్తికి సందిదండల ధళల్ సాహోనినాదం బిడన్. మను. 5. 84.

సీ. అందంపుమైచాయ సందిదండలచాయ నదిరి సంపఁగి మొగ్గయొప్పుగుప్పె. రాజవాహన. 3. 129.

సీ. సందిదండగఁ బెట్టుసవతీవబలు చుట్ట సికజుట్టు తలముళ్ళ వెకలిబట్టు. చంద్రాంగ. 2. 58.

తే. గీ. మెఱుఁగుఁదీగెయుఁ బెద్దముక్కఱయు బెట్టి దండకాయెతులును సందిదండలునిచ్చి, కేల గాజులు గాడసరాలు దొడిగి, ప్రేమఁ గైసేసి యద్దానిఁ బంపుచేసి. వైజ 4. 30.

తే. గీ. సందిదండలు నొడ్డాణ మందమైన, ముద్రికలు హంసకంబులు మ్రోయుగజ్జె. హంస. 2. 190.

సీ. గరుడ పచ్చలకీలు కడియంబు లర్పింతు నందుకు నీయాస నెందదేని, తళుకుఁగెంపుల సందిదండలు చెల్లింతు. హంస. 2. 87.

వ. నిగనిగల తరఁగల యందంబు సందిదండల తళుకులకుఁ జెలికారంబు నెఱప కళా 6. 224.

ఉత్సాహాయుక్తగీతి,—

అందమైన కేలుగొప్పులందుఁ బూలు తేఁయల్, చిందనీక యుంచి సిగ్గు చెంగళించు జాళువా; సంది దండలుంగరాలు సన్నబన్న సరులు హొన్నం దెలున్. ప్రబం. 1. 273.

సందియపడు అ. క్రి. సంశయించు.

కం. దరహాసముతో మద్రేశ్వరుఁ డాలింగనము సేసి సందియపడ కీవరుగుమని పనుప నాతడు కరిపురికిం జనియె. భార. ఉద్యో. 1. 103.

సందియము వి. (సం. సందేహము) సంశయము.

సీ. ... సందియ మనుమాన మన సంశయంబు. ఆం. ప. గుణ. 88.

సీ. కర్ణార్జునుల యందు ఘనుఁడెవ్వఁ డగునొక్కొ యనుజనంబుల సందియంబు మాన్ప. భార. విరా. 4. 205.

ఎ. గీ. సామికకు నవాఫ హోమానమునఁ బాప, సంప్రయోగ మగుట సందియమె. భా. ఆం. 1. 5.

ఆ. ఈ యుపాయములఁ భజించువాఁడు మోక్ష లక్ష్మికిఁ బతి, యగు నొకింత సందియంబు వలదు. భా. అశ్వ. 1. 225.

కం. ఇందేమి యునుంగలదే, సందియ మస్మజ్జయంబు సత్యము నీపిఁ బొందొందని పలుకులు పలు, కందగునే యోడి యకట కక్కుఱితి మెయిన్. హర. ఉ. 3 249.

కం. అనినఁ బందేశిఁ గృహపతి, కనియెన్ సందియము దెలియ నడుగుట తప్పా. మను. 1. 74.

తే. తెలియ నానతియిమ్ము సందియము దీఱ. పారి. 1. 66.

తే. అతివముష్టి ప్రతిగ్రహార్హావలగ్న, సందియము లేదు వలరాజుచాపయష్టి. శృం. నై. 3. 163.

చం. కలుగుట సందియంబగుట సందియంబయిన కౌనులు. విక్ర. 1. 27.

సీ. పెన్నెఱులు దేంట్లగుట సందియము గలదె ... ఆము. 2. 30,

ఆ. వె. న్యస్తశస్త్రుఁడైన యాచార్యుఁ జంపిన, నెవ్వరొక్కొ వారికిద్విధంబు, బలిమిగలుగఁ జేసి రలుకమై ననుచు సందియము పడఁగనేల తెలియ వినుము. భార. ద్రోణ. 5. 347.

సీ. ...... కర్ణార్జునులయందు ఘనుఁ డెవ్వఁడగు నొక్కొ, యనుజనంబుల సందియంబు మాన్ప, .. భార. విరా 4. 205.

విశ. (త. సందియమ్) సందిగ్ధము, సందేహము కలది.

సీ. అనుపమంబగు భాగవతాఖ్యానమున సందియములైన యర్థంబు లర్థిమిమ్ము, నడుగ నేతెంచితి ననిన. మార్క. 1. 103.

సందిలి వి. సంది. ప్రగండము, దండ.

గీ. ...సంది సందిలనఁగఁ బ్రగండంబు చను. ఆం. వ. నర. 81.

తే. గీ. యోగివర్యుని సందిటి యొత్తులకును, రణిత కేయూరమణులు గాటణముగాఁగఁ, దలఁపుదురు గాని రమ కుపధానమైన, కొప్పువిరులొత్తు లెఱుఁగరు కొంతయైన. దశా. 3. 148.

సీ. గురు వెందపూసపే రొరయ సందిలిఁగట్టి. నీలా. 1. 81.

ఉ. సందిలి పట్టి యాడు మన నాట్యములాడుచు ముద్దులన్ మహా, నంద మొనర్చె బాలికదిన బును జుట్టపుఁ బూవుఁబోండ్లకున్ కళా. 6. 200

2. రెండుదండల నడిమిభాగము.

గి. సింహనాదంబు చేసిన నేదదేఱి, కనలి శరచాపములు గదాఖడ్గములును, గొన్ని సందిటఁ దవలావు కొలదిఁ బట్టి. ఉ. హరి. 3. 66.

కం. తెఱవా సందిట సందెడు, నెఱివెండ్రుక లాయతములు నీలము లవి యే, తెఱఁగున ముడిచిన నీకున్, గొఱఁతగలదె యవియ జట్టిగొను నీ విభునిన్ ప్రభా. 4. 153.

ఉ. కాళియభేదిఁ జూచుతమకంబున మజ్జనమాడి యాడి నీలాలక యొత్తు గంధసలిలార్ద్రకచంబులు చన్నుదోయిపై, వ్రాలిన సందిటం బొదివి రాజపథంబున కేగుదెంచె గోపాలకమూర్తి గాన శిఖిబర్హము కానుక దెచ్చెనో యనన్. పారి. 3 13.

సందివీరులు బవ. వి. పామరులు గొల్చు దేవతావిశేషములు.

సీ. పుట్టలమ్మయటన్నఁబో యెంతలేఁడను, సందివీరులటన్న జాము గొణఁగు శుక 3. 49.

సందిష్టము సం. విశ. (అ. ఆ. అ) 1. సూచింపఁబడినది 2 నిర్ణయింపఁబడినది. 4. తెలియఁజేయఁబడినది, దూత ముఖమునఁ దెలుపఁబడినది. చెప్పఁబడినది. 4. ఒప్పుకొనఁబడినది, సమ్మతింపబడినది. వి. అ న. వార్త, సమాచారము.

సందిష్టుఁడు సం. వి అ. పుం వార్తాహరుఁడు, సమాచారము తెచ్చుబంటు, దూత.

సందిహానుఁడు సం విశ. (అ. ఆ. అ.) సందేహము. గలవాఁడు, సందేహించువాఁడు.

సందీపనము సం విశ. (అ. ఆ. అ.) 1. జ్వలింపఁజేయునది, ఉద్రేకముగలిగించునది. 2. కోపము పుట్టించునది.

సందీపనము వి. అ. పుం. మన్మథుని యైదు బాణము లలో నొకటి. వి. అ. న. ఉద్దీపనము చేయుట.

సందీపించు సం. న. క్రి. 1. ప్రకటమగు.

మ. అవుఁగాకేమి నిజంబు తేటపడఁగా వర్ణించె గంధాక్షతాది విశేషంబుల శాంతిపారమును సందీపించె విశ్వేశ్వరున్ శివు నుద్దేశము జేసి ... భీమ ఖ. 135.

2. ఉద్దీపించు, అతిశయించు.

మ. అలగ్రీష్మర్తువునన్ .... వెన్నెలదారా గృహముల్ ప్రసూనములు సందీపింపఁజేయున్మరున్, లలితోత్సేక వికారమున్. మల్ల. శృం. 2. 87.

సందీపితము సం. విశ. జ్వలింపఁజేయఁబడినది, అతిశయింపఁజేయఁబడినది.

కం. ...అతం డాపొలఁతి దప్పియును సందీపితజఠరాగ్ని యైన తెఱఁగును గనుచున్. భార. అశ్వ. 225.

సందీప్తము సం. విశ. (అ. ఆ. అ.) 1. జ్వలింపఁజేయునది, మండింపఁబడినది.

శా. ...సూతుతల సందీప్తైక బాణాహతిన్, డొల్లం జేసి ... భార. ద్రోణ. 4. 33.

2. ప్రకాశింపఁజేయఁబడినది

మాలిని. అకృతకమధురోక్తి వ్యాప్తసందీప్తసారా. భార. స్వర్గా. 97.

ఉ. సందగుగబ్బిగుబ్బలను జూదెడు తన్నయనాంబుపూరముల్, మందరమేరు శైలముల మాటికిఁ బాఱుఝురంబులో యనన్. రాధికా. 4. 99.

3. ఉద్రేకింపఁజేయఁబడినది. 4. ప్రోత్సాహపఱపఁబడినది, పురికొల్పఁబడినది.

సందు న. క్రి. (త. చంది. క. సందిసు,) కూర్చు, సంధించు.

ఉ. ప్రక్కలు వంచు వంచి మునిపండ్లను రాచుమ రాచి రాచి బొమ్మక్కిలఁజేయుఁజేసి తలయల్లన గాళుల సందు సంది లో,చక్కికి నొక్కు నొక్కు యిరుచంబడ గుమ్మడిమూట గట్టి వీ, పెక్కు దువాశిచేసి చలి యిక్కడ నక్కడఁ బెట్టు వేఁకువన్. క్రీడా. 45.

సందు వి. (సం. సంధి; క. సందు; త. చంతు) 1. ఎడము.

తే. అమ్మృత [illegible] మున [illegible] లదికి యదికి, వేయు నక్షత్రములు నా [illegible] పిథము వాలిఁ, జేర్చి విధి చం[illegible] నొనర్చె నేని, [illegible] నీ మోము సరి [illegible] కుఁ డితఁడు శృం. నై. 5. 189.

మ [illegible] హేమక [illegible] ములతోఁ జేసె నా[illegible]గన్ [illegible] చుల్ వెలిం బొలయఁదో[illegible] చన్దోయి [illegible], దొలయన్. పారి 2. 11.

2. నెపము.

ద్వి .. తొడఁబడనిదియె సందగ వారిమీఁద పడివైవఁ జూతురు చపలమానసులు. ద్వి. పరమ. 3. 214 పు.

తే, గీ, అఖలమోహిని యైన యయ్యాలరుబోఁడి, శైశవము వీడుకొన్నది స[illegible]గ, వసుదినంబును రాజనందనులమీఁద, వేఁటలాడుచు మన్నాఁడు విషమశరుఁడు. శృం. నై. 3. 26.

3. ఇంటిప్రక్క నిరుకుగా నుండుచోటు.

చం. జలకము లాడఁగోరి బిగసావని చీర సడల్చి సందులో, పలికి జనంగ నీడనునుఁబల్కు వినంబడఁ దల్పుఁ దీయఁగా, వెలువడి వచ్చితిన్. హంస. 2. 64.

4. గొంది, ఇఱుకువీథి.

సీ... బతిమాలి వేఁడినఁ బదముల వ్రాలిన సందులఁ జొచ్చిన శరణ మనిన.... దశా 6. 135.

5. నడిమిభాగము, రెండు వస్తువుల నడిమిభాగము.

చం. జలజదళస్థతోయముల సందులఁ గ్రిందుగఁ దోఁచు మింటినీ, డలు గనుపట్టె నత్తఱిఁ దటాకములన్. ఆ. 4. 151.

సీ. అలికనేత్రము కిత్తి యారజ్యమానమై తెప్పల సందుల నిప్పులుమిసె. హర. 7. 79.

6. (అవయవముల) సంధి బంధము, కీలు.

ద్వి. ఇంకఁ జెప్పులతోన యిట్లుంటివేని, శంకింప కిప్పుడ పందుసందులకు నఱకుదు ననవుడు. బసవ. పు. 6. 22 పం.

తే. వాయు వంగంబులందు దుర్వ్యాప్తిఁ గదిరి, నొవ్వు దెవులును బుట్టించుఁ గ్రొవ్వు పెఱుచు, సందు లెడలించుఁ గ్రమమున నెందుఁబరఁగి, భార. అశ్వ. 1. 173,

7. తెలివి, మధ్యకాలము.

వ. దేవవ్రతుఁడు వాని నేయనొల్లని సందున నా సవ్యసాచి యతనివిల్లు దునిమి. భార. భీష్మ. 3, 195.

చ. కినుకమనంబునం గదిరి క్రీడి పితామహువిల్లు వ్రేల్మిడిన్, దునిమి నితాంతగాఢరయదోర్విభవంబున నొండువిల్లు గైకొనియెడుసందున న్నినిచెం గ్రూరశరంబు లురంబునందు. భార. విరా. 5.178.

మ. జనక్షిత్స్వామిఁడు విస్మయాత్ముఁ డగుచున్ ప్రాయంబు నీకెంత నిర్మల చారిత్ర యనం దపోధనుఁడు సత్రామాత్మజుం జూచి లెక్క లెఱుంగన్ మృతులైన రోమశుల మార్కండేయులం జేర్కొనన్, వలువల్ వింశతి సంఖ్య లేనెఱుంగ నంతం బొందిరి సందువన్. జై. భార. 8. 142.

8. అవకాశము, వీలు.

చం. అని కొనియాడి యిప్పు డితఁ డాదట నవ్వరికేగెనేనిఁ దజ్జనపతియుం బ్రధానులును సర్వజనంబులు వీని యూరుఁజేరు నెఱిఁగిపోదు రిప్పు డొకరుండును గైకొనకుండు నన్ను మన్ననమున నన్న యిప్పని యొనర్చుటకు న్మఱి సందు లే దగున్. భోజరా. 5. 35.

కం. చిక్కనలగుడంబునఁ దల, వ్రక్కలుగా మోది చంపి వైచిరి మఱియుం, బెక్కురుషంబులఁ బట్టిరి, యక్కొలసముమాని తనిసి రదిసందగుటన్.

సీ. కైవర్తకశ్రేణి కనుబ్రామి యొక దొడ్డమనికి ప్రత్యుత్పన్నమతి వసించె వే పంచతం. 1 608.

సీ. తన మనోహరు పేరు విన్నంతఁ గాంతకు మనసు రంజిల్లిన మదనుఁ డదియె. సందు చేసుక మానస సరోవరము నిండఁ గాలువల్ దీర్చిన.... దశా. 3. 15.

ద్వి. కోరికతో దీనికోస మిందులకు. సారంగధరుఁడురా సందాయె నేఁడు. సారంగ. 1 ఆ. 14 పు. 23 పం.

తే. నీవు మఱి యింటిలోన గుఱ్ఱించుచున్నఁ, గడుపు నిండునె? దొంగ జేరి గ్రాసమడుగు, పొమ్మనుచుఁ బల్కునాథు నప్పొలఁతి జారకాంతు బొందుటకై సందు గలుగవలసి. శుక. 2. 371.

తే. అగృహంబున నిచ్ఛావిహారమునకు, మనసు పరువులు వాఱ నేమాడ్కినైన, సందు గానక యినుపపంజరములోన, చిలుక పోలికఁ దలఁకు నక్కులుకులాఁడి. శుక. 2. 175

ద్వి. కలిగెఁబో సందు సాకదఁగినపనికి. హరిశ్చ. పూర్వ. 159.

ద్వి. నెపమున మముఁ బొందు నీకిదే సందు. హరిశ్చ. పూర్వ. 10 30.

9. వీలు, అనుకూల్యము.

సీ. ఆశ్రమమార్గంబున నరుగుచు మదిలోనఁ గలహంబునకు సందుగలిగె నింత, కాలంబునకు నంచు గంతులు వైచుచు. వరాహ. 1. 38.

10. లోపము.

ద్వి. మాటసందులు పట్టి మన సొత్తిచూడ. హరిశ్చ. పూర్వ. 1400.

11. మర్మము, రహస్యము

సీ. సందెఱింగిన, దొంగ సాకెనగొట్టు. పిసాసి దిమ్మరి బెరజము బటాని చెన్నబ. 2. 24.

కం. కొందఱు శూన్యం బనియును, గొందఱు తేజస్స్వరూపగుణనిధి యనియున్, గొందఱు కాలం బనియును, సందెఱుఁగక తలఁతు రుదిత సందేహమునన్. హ. వరాహ. 3. 34 పు.

కం. ఈ సృష్టి విధమే, భాసురముగ నెట్లు పెక్కుభంగుల నగునో యీ సందు తెలియఁజెప్పుము. భూసురవర తిలక చిత్తమున కింపెసఁగన్. వాసిష్ఠ. 3. 73.

12. మల్లవిద్యావిశేషము.

గీ. మల్లవిద్యావిశేషాల్ప మార్గములకు వలరుసందన... ఆం. వ. నానా. 9.

ఉ. కొక్కెసచే బిగింప మెడ గొబ్బున కేల్ వడిఁ బెట్టుదీసి మేల్, కక్కతఁబట్టి త్రిప్పి చెయిలావున డుస్సుక రెండుప్రక్కలన్, డొక్కర సందుఁ ద్రేయఁ దొడనొక్కుచు సందెడఁజేసి త్రోసి వెన్, జక్కిసు రాట మెక్కి వడిఁజాఱి కడంబడఁ డింకఁ బొర్లఁగన్. ప్రబం. 1. 87.

13. సందర్భము.

సీ. తనమాట యేమెఱుంగని యంగనకు జారుమను

కార మొనరిచు మందగాఁగఁ, దనప్రౌఢి నదుగా వనిసుందరికి గోడ, చివ్వున దాఁటిని శ్రేణిగాఁగ. శుక. 1. 42.

కం. మానినిచిత్తః, బున గోపము పుట్టఁజే పుప షుని దెస నొ, చ్చినసందున. దశకు. 7. 47.

తే అచట నప్పుడట్ల నినుఁగూడి యలసినదియు, నట్లనీ వేఁగుచో వచ్చినదియు దాన,యగుచుఁ దోప సందడికి యెట్లాడనేర్చె మగువ గాదుర యిది పెను దగరగాని. కళా. 3. 196.

సందుకట్టు వి. (√సందు) త. సందుకట్టు క.

మ. సందుకట్టు. నడిమికాలము. ఆం. భా. 5, 32.

ఉ. రాజితతేజుఁ డైన దినరాజు తిరోహితుఁ డైన పిమ్మటన్, రా జుదయాద్రి పీఠము తిరంబుగ నెక్కెడు సందుకట్టునన్, భ్రాజితసత్పథంబునకు బాధ యొనర్చుచు జారచోరసం, పూజితమై తమంబు గడుఁ బొంగె నధర్మముతోడి జోడునై. నృసింహ. పు. 3. 81.

సందుకా (హిం. సందూక్) చిన్నపెట్టె.

సందుకొను స. క్రి (√సందు) 1. దక్కించుకొను, వశపఱచుకొను.

కం. ఈగజగామినిఁ గామిని, నేగతి నే సందుగొందు నిఁక నని విధుఁడున్, వేఁగుచు గురుఁ డిలు వెళ్ళిన, చో గానముచేయు నవ్వుఁ జూచిన మ్రొక్కన్. వరాహ. 7. 20.

ద్వి. తోయజాలయసయిదోడు దానను చు, దోయజనాభు పొందుట సందుకొనియె. ద్వి. ప. మ. 5. 442 పు.

2 గ్రహించు, కూర్చుకొను.

వ. తపని చిగురాకువలుం బ్రదక్షిణంబులు సేయు భ్రమరాళికఁ దత్ప్రయోజబీజాక్షమాలిక యని పోలికల సందుకొనుచు నందంద లతా కుందబృందంబులకు దూరంబారు నిందిందిరావళి యిందిరానందనుం డిందీవరగంధులపై వైచువాటు బల్లెం బని చాఁటుచు. రాజవాహన. 3. 114.

సందుకొ(గొ)ను అ. క్రి. (√సందు) 1. అవకాశము చేసికొను,

వ. కపులకొమ్మునం జిక్కి ప్రేలుతురంగంబులును సందుకొని చొచ్చిన సుభటులు. భా. కర్ణ. 1. 193.

కం. భవళుఁడ వీవేనా యని, కవుఁగిటఁ గదియించి నెనరుగల బంధుఁడ వౌ, దువు నేఁటికైన వచ్చితి వవసర మిపుడైనఁ గలిగెనా యని పలుకన్.

తే. వారిమాటలు విని మదవతి మఱియు, వచనమేజాణయో వినివచ్చి యిట్లు, సందుకొన్నాఁడు కార్యంబు చక్కనయ్యెఁ, గాంత యొనఁగూర్చె ధవళుఁడే కలఁ డటంచు. శుక. 2. 517.

చం.... ముద్దియ యేగతి నట్లు రంభరూ, పును ధరియింప నేర్చితివి పొందుగ నెమ్మెయి సందుకొంటివా, యవఘుని నట్లు గూఁడఁగ జిరాభినుత-బిది· కళా. 4. 3.

2. వ్యాపించు.

తే. గీ. శంఖఘుంఘుంనినాదముల్ సందుకొనియె. ఉ. రా. 8. 165.

సందుగము నం. వి. అ. న. సంధ్యంగములు.

తే గీ. సకలసందుగములకుఁ దేజంబు గలుగ,మధుమదారంభ మణకువ మఱలఁ ద్రోవఁ, దేకువయు నారజంబునుఁ దేటపడఁగఁ, బురమునకు వచ్చె నొకకాపు పూవుఁబోడి.

(* సంధ్యంగములకు అని పాఠాంతరము) క్రీడా. 1 184.

సందుగొట్టు అ. క్రి. (సందు+కొట్టు) బిడ్డలకు సందు దోషము తగులు (శ. ర.).

సందుదవులు=సందుగొట్టు (శ. ర.).

సందుపడు అ. క్రి (సందు+పడు) (√ సందు) చిల్లి పడు.

సీ. మొనయుంచి కుఱుగాడెములలోన వేసిన, జముని దూతకు వెన్ను సందుపడదె. కకు. 1. 129.

సందువెట్టు అ. క్రి. సందు అను మల్లబంధవిశేషము ప్రయోగించు.

వ. అరఘోషైరి వారి కటిచేలంబు పట్టి యెత్తి యెత్తి వడుమ రాగెయిడి సందువెట్టి నవ్వివ నవ్విరోధికాలు కాలిలో నిడి వేధించి నిరోధించిన. భాగ.

10 స్కం. పూర్వ. 1345.

సందుష్టము సం. విశ. (అ. ఆ. అ.) 1. దోషము గలిగి పాడైనది, చెఱుపఁబడినది. 2. దుష్టము చెడినది.

సందుసీనము వి. మల్లబంధవిశేషము.

వ. కక్కికొక్కెస సందు సీసంబును నృసింహంబును నాదియగు ముప్పది రెండు విన్నాణంబుల నాణెంబు పరీక్షించి. హంస. 1. 206.

వ. కొక్కెస, కుమ్మరింపు, బోడింపు, సమసీసంబు సందుసీసంబు గొంతుమారును. మల్లపురా. 3. 69.

వ. సందుసీసంబును కొంతుమారును సమసీసమ్మును చేకందవంబును కర్లవంబును. ప్రబం. 1. 78.

సందుసుడి విశ. అవకాశమును బట్టి వంచించునట్టి.

చం. ... సందుసుడి మాయలుగా మగవారి కృత్యముల్. మను. 3. 82.

(ఇది మాయలు అనుదానికి ముందే కనఁబడుచున్నది.)

సందూషణము సం. వి. అ. న. చెఱచుట, దోషము గలిగించుట, మలినము చేయుట, దోషారోపణము చేయుట, తప్పుపట్టుట, నిందించుట.

సందూషితము సం. విశ. (అ. ఆ. అ.) 1. చెఱుపఁబడినది. దోషము గలదిగాఁ జేయఁబడినది. 2. హెచ్చినది, పెరిగినది (రోగము మొ.) 3. నిందింపఁబడినది. 4. అతిక్రమింపఁబడినది. 5. దుర్వినియోగము చేయఁబడినది.

సందె వి. (సం. సంధ్యా.) (క. సందె, సంజె.) 1. సంధ్యాకాలము. సంజ.

ఆ. వె. అనిన నట్టిదేవుఁ డంగజునకు లొంగి, సందెలందు దినములందు విడక, వేయివత్సరములు వెలఁదితో రమియించి, యర్థదేహ మొసఁగఁడాయటన్న. దశా. 3 62.

తే. గీ సందెఁ దలయంటుకొనుట వస్త్రంబు లేక, మజ్జనముచేఁత విరియాకు మట్టగించి, తాల్చుటయు నిరుగేలను దల పుణుకుట భర్తగల భామినుల కశుభప్రదములు. పి. శకుం. 4. 79.

చం. జగమున సందెవేళయను చైత్రుని రాకకుఁ గ్రుంకుగట్టుతా నగమగుఁ గాన నందు జరతాతపపల్లవరాజిఁ జేర్చి తా, గుగఁ బరిపక్వమైన ఫలగుచ్ఛము నిచ్చగ దాల్చు వైఖరిన్, తొగపగదాయయయ్యుఁ దోయధి మున్గెను గుంకుమచ్ఛవిన్. ఉత్తర హరిశ్చం. 3. 102.

2. సంధ్యావందనము.

ఆ. వె. సందెవార్చ నేమి జపము సేయగనేమి, వేదశాస్త్రములను వెలయనేమి, పడఁతి గనినవాఁడు బాడుగాఁ గాఁడయా విశ్వదాభిరామ వినుర వేమ. వేమ. 2భా. 431.

తే. గడియలోఁ దెల్లవారె భాస్కరుఁడు గ్రుంకె, జాగు లేలంచు సందెపై సందెవార్చు. శుక. 2. 458.

సందెచీఁకటి వి సంధ్యాకాలమందగు చీఁకటి.

కం. ఇటువంటయ్యాలె కారా, చిటుకు మనకయుండ సందెచీఁకటి వేళన్, ఘటచేటీవిటులై యి, క్కటకంబునఁ దిరుగువారు కంజదళాక్షీ. వైజ. 2. 18.

సందెజాము వి. (√సందె) రాత్రి మొదటి యామము.

గీ. అనిన నట్లకాక యని నల్లియును జీర, పేనునేకశయ్యఁ బ్రీతినుండఁ బేనుకన్ను మొఱఁగి ప్రియపడి భూమీశుఁ గదిసి సందెజామె కఱచె నల్లి. నా. పంచ 1. 321.

సీ, జాములఁబడి సందెజాము పోయినదాఁక వరవుడు పనులు సర్వంబుదీర్చి. హరిశ్చం, 5. 55.

సందెమల్లియ వి. ఒక తీఁగె, రుద్రాక్షి (వృ. వి).

సందేశకము సం. వి. అ. న. వార్త, సమాచారము.

సందేశము సం. వి. అ. పుం. 1. సమాచారము, వార్త. 2. వాచికము, చెప్పి పంపిన సమాచారము. 3. ఆజ్ఞ, నియోగము,

సందేశవాక్కు సం. వి. చ్. స్త్రీ. చెప్పి పంపిన వార్త·

సందేశహరుఁడు సం. వి అ పుం. 1. వార్తాహరుఁడు, సందేశము తీసికొని పోవువాఁడు, దూత. 2. రాయబారి (ఇట్లే సందేశహారకుఁడు).

సందేశహారకుఁడు సం. వి. అ .పుం. చూ. సందేశహరుఁడు.

సందేశార్థము సం. వి. అ పుం. దూత ముఖమునఁ జెప్పి పంపిన సమాచార విషయము.

సందేహము సం. వి. అ. పుం. 1. సంశయము, నిశ్చయములేనిది. 2. అపాయము, [illegible] పీడింపుము. 3. (అలం.) అర్థాలంకార విశేషము, సందేహాలంకారము (మమ్మటాదులు దీనిని సందేహమని పేర్కొనిరి) 4. దేహమందలి పాంచభౌతికాంశముల సమూహము.

సీ. అల్పాక్షరం బయ్యు నధికార్థము నొసంగు, సారతరంబు మోక్షప్రదంబు, సందేహరహితమాజ్ఞా నిశ్చితము దృఢం, బర్థసిద్ధిదము శివాత్మకంబు ... శివధర్మోత్తరము 1. 144.

సందేహడోల సం. వి. ఆ. స్త్రీ. సంశయమను నుయ్యాల. సంశయపరిస్థితి.

సందేహి సం. విశే. (న్. నీ. న్.) 1. సందేహముకల వాఁడు 2. నమ్మకము లేనివాఁడు.

సందేహించు సం. అ. క్రి. సంశయించు, సంకోచించు, వెనుదీయు.

శా. ధేనుగ్రాసము మాన్ప దోసమని సందేహించినన్ సస్యమెం, తే నష్టంబగు నైన నేమి మఱియు న్విత్తంగ యామంబులోఁ, నౌనన్నన్ మునులెల్లఁ మిక్కిలియు నేఁ డాఁకొందురు వరాహ. 10. 39.

సందోహము సం. వి. అ. పుం. 1. పాలు పితుకుట. 2. సమూహము, మొత్తము.

మహాస్రగ్ధర. ఎకరాలన్ మందు వాసాహిణములఁ గలభద్రేభ సందోహవాహ ప్రకరంబున్ గొంచు... మనుచ. 1. 40.

సంద్రము వి. (సం. సముద్రః)=సముద్రము. జలనిధి (రూ. సందరము)

సీ. సాగరమంబురాశి సంద్రము కడలి. ఆం. ప. అచర. 37.

ఉ. సంద్రము దుగ్ధబిందువులు సల్లెడు నుత్తరతీర భూస్థలిం జంద్రనగంబు. భా. రా. యుద్ధ. 1092.

ఉ. చందురుఁ గాంచి సంద్ర మతిసాంద్ర సమృద్ధి వహించెఁగాక. శ్రీమం. 2. 20.

శా. ఓ వాచంయమిచంద్ర సంద్రములు నేఁడొం డైనవేళన్ హాయ, గ్రీవుం డెక్కడ నుండె. దశా. 1. 227.

కం. గొనముల[illegible]ద్రము యుత్తెఱఁ, గునఁ జాలుపు తే[illegible] నుండునొక్కొ [illegible], ఘనసరసి [illegible] నొ[illegible], దెనసిఱిన వేడ్క నుల్లమిగు[illegible]త్తగన్. అ. రా. అయోధ్యా 1.

తే. చంద్రగుప్తుఁడు పూర్ణమాచంద్రుఁ గనిన, సంద్రమునుబోలె నానందసాంద్రుఁ డగును విప్ర. 1. 171.

సంద్రావము సం. వి. అ. పుం. పాఱిపోవుట, తిరోగమనము

సంద్రుఁడు వి. సముద్రుడు.

కం. మనవాలై సంద్రుఁడు చెప్పిన మాటలు వింటి[illegible] బిఱుతికమలన్, గొనివచ్చి కట్టకట్టుఁడు, చవ వఱయుఁ గడలిదాఁటి సరగున మనకున్. యయా. 3. 33.

సంధ సం. వి. ఆ. స్త్రీ. 1. కూడిక, సహస్థితి. 2 సన్నిహిత సంబంధము. 3. స్థితి, అవస్థ 4. వాగ్దానము, ప్రతిజ్ఞ, ఒడంబడిక,

కం. సంధారఘుపతికి వృషస్కంధున కైదంయుగీన కర్ణునకు సమిన్మాంధాతకు... పాండు.

5. హద్దు, మితి. 6. స్థైర్యము, చాంచల్యము లేమి. 7. మునిచీఁకటి, సంధ్యాకాలము. 8. (మద్యము) బట్టినుండి దింపుట, సంధానము. 9. ఒక స్థితిలో స్థిరముగా నుండుట.

సంధాత సం. విశే. (ఋ ఈ. ఋ) సంధానము చేయువాఁడు.

సంధానకరణి సం. వి. ఈ. స్త్రీ. విఱిగిన యవయవము లవతికించు ఓషధీ విశేషము.

సంధానము సం. వి. అ. న. 1. కూడుట, కూర్చుట.

సీ.....సూనవితాన సంధానవిధానతఁ చేటికవాసనల్ చేర్చురీతి. ధర్మ. 40. 1. 192.

2 అతుకుట 3. మందులు మున్నగు వానిని కలుపుట. 4. చెడినదానిని బాగుచేయుట. 5. బాణమును వింటి నారియందు కూర్చుట. 6. మైత్రి. 7. సంధిబంధము, కీలు, 8. శ్రద్ధ. 9. కార్య నిర్వహణము. 10. పోషించుట. 11. మద్యమును బట్టిపట్టుట. 12. ఒక విధమైన మద్యము. 13. దప్పిని హెచ్చు

చేయు ద్రవ్య పదార్థము. 14. ఊరుగాయలు పెట్టుట. 15 మందుల యుపయోగము వలన చర్మము నతుకునట్లు చేయుట. 16. పుల్లగంజి. 17. కంచు. 18 సంధి, పొత్తు

కం. అది యట్టిద సంధానము, దుది నెమ్మెయిఁ గల్గు నెట్లు దుర్యోధనుఁ డున్మదుఁడు ధృతరాష్ట్రీ భూవిభు, హృదయము తెలుంగు గొంత యొలుఁ గుడుపెడ దా భా. ఉద్యో 1 359.

సంధాని¹ సం విశే (స్. సీ. న్.) 1. కట్టువాఁడు, బంధించువాఁడు. 2. సంధానమున (నారిలో బాణము కూర్చుటయందు) నేర్పుగలవాఁడు. 3. మద్యమును బట్టీ నుండి దింపువాఁడు, మద్యము చేయువాఁడు.

సంధాని² సం. వి. ఈ. స్త్రీ. 1. మద్యములు బట్టీ నుండి దింపుట. 2. కుప్యశాల, కంచరిపని చేయు స్థలము. 3. మద్యములు చేయుట.

సంధానితము సం. విశే. (అ. అ. అ.) 1. అతుకఁబడినది, కూర్పఁబడినది. 2. కట్టఁబడినది, బంధింపఁబడినది.

సంధానిని సం. వి. ఈ. స్త్రీ. గోష్ఠము, పసులసాల.

సంధాయకుఁడు సం. విశే. సంధానము చేయువాఁడు, కూర్చువాఁడు, కలిగించువాఁడు.

సంధాయి సం. విశే. (స్. సీ. న్.) కూర్చువాఁడు (విల్లమ్ములనువలె).

సంధారణ సం. వి. ఆ. స్త్రీ. 1. అడ్డుపెట్టుట, ఆటంకపఱుచుట. 2. చక్కఁగ జ్ఞప్తి యందుంచుకొనుట. 3. ఓర్చుట, సహించుట. 4. చిత్తము నీశ్వరునందేకాగ్రము చేయుట (విల్యమ్సు). 5. విన్యాసము, భంగిమ.

సంధారణము సం. వి. అ. న. చూ. సంధారణ

సంధి సం. వి. ఇ. పుం. 1. కలయిక. కూడిక. 2. ఒడంబడిక, సమ్మతి. 3. పొందు, రాజులు కొండొరులతోడి పొత్తు, మైత్రి, రాజ్యతంత్రమున షడ్గుణములలో నొకటి.

ఉ. సంధికి నేగి కార్యము పొసంగక కృష్ణుఁడు రాకయున. భా. ఉద్యో 4. 155.

4. అవయవసంధి, కీలు. 5. (బట్ట) మడత. 6. రంధ్రము. 7. సొరంగము, దొంగలు త్రవ్విన కన్నము. 8. విభజనము, విభాగము. 9. (వ్యాక.) అక్షర సంయోగము. 10. వ్యవధానము, విరామము.

సీ. ఉన్మత్తులనఁ బునరుక్తులు కావించి సాలీలగతి పడి సంధు లతికి. శివధర్మ. 1. 12.

11. క్లిష్టసమయము. 12. ఉచిత సమయము. 13. యుగసంధి, కృతాది యుగములలో నొకదానికిని మఱియొక దానికిని నడిమికాలము.

కం వసారి తొల్లి త్రేతా, ద్వాపరముల సంధి నొకన్నవఱపు ధరిత్రీ లావంబుఁ జేసె జనముల, పాపంబున వత్సరములు పండ్రెం డధిపా. భార. శాంతి. 3. 276.

14 నాటక విభాగము, (ముఖాది) (ముఖము, ప్రతిముఖము, గర్భము, అవమర్శము, నిర్వహణము అని యిది పంచవిధము.) 15. భగము, ఆఁడుగుఱి. 16. మద్యము చేయుట. 17. జ్వరతీవ్రత.

సంధించు సం. స. క్రి. 1. కూర్చు, చేర్చు.

మ. అతులంబై యనవద్యమై కువలయోదారప్రమోదప్రదా, త్మత సంధించి కరంబు రాజిలుసుచంద్రప్రాజ్యతేజోవ్రజం, బతివేలంబగుచున్ వెలుంగఁగ. చంద్రికా. 4. 22.

వ. మనంబు సుస్థిరంబు గావించి గుణత్రయవికృతు లడంచి యాత్మని నాత్మయందు సంధించి తన్మయుండై యోగి నిర్వాణంబుం బొందు. మార్క. 3. 357.

మ. సిరికిం జెప్పఁడు శంఖచక్రయుగమున్ జేదోయి సంధింపఁడు... భాగ. 8. 96.

2. సంధిచేయు, పొందుపఱుచు.

మ. సుతువాఁడై వినయంబు సేకొనక యే చొప్పుం దగం జెప్ప కా, ధృతరాష్ట్రిం డవినీతిఁ జేసినను సంధింపంగరా దంచు వే,గ తెగం బాఱకు. భార. ఉద్యో. 3. 25.

3. కలిగించు, ఆపాదించు.

మ. పతత్రుత్కారతా ఘోరంచే, ష్టలు మానంగల వాఁడఁ బఱిగురుడై సంధించె సద్బోధమున్. భార.

శాం. ౩. ౬25.

4. కలసికొను

మ. ఇది సంధింపఁగ వేళ యంచు వసురాజేంద్రుండు... వసు. ౩. 4౬.

సంధిక సం. వి. ఆ స్త్రీ. మద్యము చేయుట, సంధానము.

సంధికము సం. వి. అ పుం ఒక విధమైన జ్వరము.

సంధిచోరుఁడు సం. వి. అ. పుం. కన్నగాఁడు, కన్నపు దొంగ.

సంధిచ్ఛేదము సం. వి. అ. పుం. కన్నము త్రవ్వుట.

సంధిజము సం. వి. అ న. మద్యము, సారాయము.

సంధిజీవకుఁడు సం. వి. అ. పుం 1. అధర్మజీవనము గడపువాఁడు. 2. కుంటెనకాఁడు.

సంధితము సం. విణ (అ ఆ అ) 1. కూర్పఁబడినది. ఏకము చేయఁబడినది, 2. నిలువచేయఁబడినది. (ఊరుఁగాయ మొ.) ౩. బిగింపఁబడినది. 4. సమరస పఱుపఁబడినది. వి. అ. న. 1. ఊరుఁగాయ. 2. మద్యము,

సంధిత్స సం. వి అ స్త్రీ. సంధింపనిచ్ఛ.

సంధిత్సువు సం. విణ. ఉ సంధింప నిచ్ఛ గలవాఁడు,

సంధి దూషణము సం. వి. అ. న. సంధి నిబంధనముల నతిక్రమించుట

సంధిని సం. వి ఈ. స్త్రీ. 1, వెదయావు, కట్టినయావు 2. అకాలమునఁ గూడఁ బిదుకనిచ్చెడి యావు.

సంధిబంధనము సం. వి. అ న. స్నాయుబంధనము, స్నాయువును నెముకలను గలిపెడి త్రాడు వంటి నరము.

సంధిబంధము సం. వి. అ. పుం. 1. రాజులు సంధికై నియమము లేర్పఱుచుకొనుట 2. స్నాయువును నెముకలను గలిపెడి త్రాడువంటి నరము. ౩ వృక్ష విశేషము. 4. సిమెంటు, సున్నము

సంధిభంగము సం. వి. అ. పుం. కీలుతప్పుట, బెణఁకు.

సంధిముక్తి సం. వి. ఇ. స్త్రీ. సంధిభంగము.

సంధిమోక్షము సం. వి. అ. పుం సంధిభంగము చేయుట.

సంధిరంధ్రక సం వి ఆ స్త్రీ. గోడయందలి కన్నము.

సంధిల సం. వి. ఆ. స్త్రీ 1. గోడ యందలి కన్నము. దొంగ త్రవ్విన కన్నము. 2. నది. ౩. మద్యము. 4. గాయక బృందము యొక్క జంత్ర వాద్యముల ధ్వని.

సంధిల్లు అ. క్రి. 1. సమకూడు, కలుగు.

ఉ... విగతదుఃఖులఁ జేసితి గానఁ బెంపు సంధిల్లఁగ మాకుఁ బ్రాణములు దేహములు న్గలిగె న్మహీశ్వరా. మార్క. 1. 6౨.

గీ. అఖిలభూమండల శ్లాఘ్య మైనసకల, భాగ్య మహిమ లవ్యాహతప్రౌఢి నసుభ, వి చి రాజసోద్రిక్తులై మించి పూర్వ, జన్మ వైరానుబంధంబు సంధిలంగ, వి పు. 6. ౬70.

చం. హరిహాయదేశికాఖుఁ డగు నమ్మహిదైవత మౌళియందు బంగరువునకున్ మృగిమదసుగంధము సంధిలుభాతి నంబుజో, దరచరణారవింద సతత స్మృతిలోలుపమైన బుద్ధియున్ బరఁగతి గాంచె... పాండు. 2. 7.

2. ముట్టుకొను, స్పృశించు.

ద్వి. చాటుఁజేరలమూట సంధిల్లి రేవి పోటుముందఱ ననుపోటులమూట. బస. పురా. 8౨ పు. ౩ పం.

ద్వి. పరిగొని వచ్చుచోఁ బురవీథి భవులు, శరణుల వస్త్రముల్ సంధిలి రేవి, పోషఁజాఁబోదుతు, జుండో యని. బస. పురా. 100 పు. 16, 17 పం.

ద్వి. వింతవాఁ డొకఁడు మున్ వినమిఁగాఁ జేసి, సంతకుఁ బోవుచో సంధిల్లినంతఁ, బొడిచి మీఁదికిఁ జిమ్మె. 101 పు. ౩౬ పం.

ద్వి. ముట్టినఁ జీరలు ముఱుగునే చెపుమ. 101 పు. 42 పం.

సంధివిగ్రహకుఁడు సం. వి. అ. పుం. విదేశ వ్యవహారముల మంత్రి.

సంధివిగ్రహములు సం వి. అ. పుం. శాంతి సమరములు.

సంధివిగ్రహాధికారము సం. వి. అ. పుం. ఇతర రాజులతో సంధి విగ్రహములు జరిపెడియుద్యోగము, సంధివిగ్రహముల జరుపు మంత్రి యధికారము,

విదేశ వ్యవహారముల మంత్రి.

సంధివిగ్రహాధికారి సం. వి. ఇ. పుం. ఇతర రాజులతో సంధివిగ్రహములు జరుపు మంత్రి విదేశ వ్యవహారముల కార్యాలయాధికారి.

సంధివిగ్రహి సం. వి. న్. పుం. యుద్ధమంత్రి. దక్షిణాయన సంక్రాంతి. త్రికలింగేశ్వరుని సన్ధివిగ్రహి రేచన అకలంకవర్తి దివియ. ద. శా. 4. 1083.

సంధివిచక్షణుఁడు సం. విణ. (అ. ఆ. అ.) సంధిబంధములు కూర్చుట యందు నేర్పరి.

సంధివిదుఁడు సం. వి. ద్. పుం. సంధి సంప్రదింపులు చేయువాఁడు.

సంధివిపర్యయములు సం. వి. అ. పుం. ద్వివచనము. సంధివిగ్రహములు.

సంధివేళ సం. వి. ఆ. స్త్రీ. 1. సంధ్యాకాలము. 2. సంధికాలము (రెండువేళల కలుపు సమయము).

సంధిశాలము సం. వి. అ. న. అజీర్ణశూల (ఆమవాతము).

సంధిసంభవము సం. వి. అ. పుం. సంయుక్తాచ్చు (ఏ. ఓ.).

సంధిహారకుఁడు సం. వి. అ. పుం. కన్నగాఁడు, కన్నపుదొంగ.

సంధుక్షణము సం. వి. అ. న. 1. జ్వలింపఁజేయుట, మండించుట. 2. ఉద్రేకింపఁజేయుట, ఉద్దీపింపఁజేయుట.

సంధుక్షితము సం. విణ. (అ. అ. ఆ.) 1. ప్రజ్వలింపఁజేయఁబడినది, మండింపఁబడినది. 2. ఉద్రేకింపఁజేయఁబడినది.

సంధేయము సం. విణ. (అ. ఆ. అ.) 1. కలుపఁదగినది. ఏకము చేయఁబడినది. 2. పొందుకూర్పఁదగినది, అతుకఁదగినది. 3. సఖ్యము చేయఁదగినది. 4. గురిపెట్టఁదగినది. 5. సమాధానపఱుపవలసినది.

సంధ్య సం. వి. ఆ. స్త్రీ. 1. కూడిక. 2. అవయవసంధి. 3. సంధ్యారాగము, సంజె 4. ప్రభాతము, వేఁకువ. 5. సాయంకాలము. సందెచీఁకటి వేళ. 6. రెండు యుగములకు మధ్యకాలము. 7. సంధ్యాకాలమున బ్రాహ్మణులచే నుపాసింపఁబడు దేవత. 8. బ్రాహ్మణాదుల త్రికాలసంధ్యావందనము తే. గీ. కారె సంధ్యాదిసత్క్రియల్ చక్కఁదీర్చి గయోపా. 1. 34.

9 వాగ్దానము, ఒప్పుదల 10 మేర, హద్దు. 11. తలఁపు, ధ్యానము 12. ఒకవిధమగు పువ్వు 13. ఒకానొకనది. 14. బ్రహ్మభార్య 15. పూర్వాహ్ణ మధ్యాహ్నాపరాహ్ణము లనెడి దివాభాగములలో నొకటి.

సంధ్యాంశము సం. వి. అ. పుం. కృతాదియుగముల చరమ కాలము

సంధ్యాంశువు సం. వి. ఉ. పుం. సంధ్యారాగము, సంజె కెంజాయ.

సంధ్యాకాలము సం. వి. అ. పుం. మునిచీఁకటి వేళ, సంజెవేళ.

సంధ్యాత్రయము సం. వి. అ. న. మూఁడు సందెవేళలు, పూర్వాహ్ణ మధ్యాహ్నాపరాహ్ణములు.

సంధ్యానాటి సం. వి. న్. పుం. శివుఁడు.

సంధ్యాపయోదము సం. వి. అ. పుం. సంధ్యాకాల వార్షుకమేఘము.

సంధ్యాపుష్పి సం. వి. ఈ. స్త్రీ. సంజమల్లెపూవు, జాజిచెట్టు.

సంధ్యాబలుఁడు సం. వి. అ. పుం. రాక్షసుఁడు.

సంధ్యాభ్రము సం. వి. అ. పుం. సంధ్యాకాలపు మేఘము

సంధ్యామంగళము సం. వి. అ. న. సంధ్యాకాలమున చేయఁదగిన మతవిధి.

సంధ్యామంగళదీపిక సం. వి. ఆ. స్త్రీ. శుభప్రదమైన సాయంకాలపు దీపము.

సంధ్యారాగము సం. వి. అ. పుం. 1. సిందూరము. 2. సంజె కెంజాయ.

సంధ్యారాముఁడు సం. వి. అ. పుం. బ్రహ్మదేవుఁడు.

సంధ్యావందనము సం. వి. అ. న. సంధ్యా కాలమున నాచరింపఁబగిన వైదికకర్మము

సంధ్యాసమయము సం. వి. అ. పుం. 1. సాయంకాలము. 2. ప్రతి యుగములలో నొకభాగము.

సంధ్యోపాసన సం. వి. అ. స్త్రీ. సంధ్యావార్చుట: సంధ్యావందనము.

సంప సం. వి. అ. ఈ. మెఱపు.

సంపంగి—సంపఁగి, సంపంగె, సంపంగియ, సంపఁగియ, సంపెఁగ.

సంపెంగ వి. (సం. చమ్పకః. క. సంపంగె, సంపిగె; (త. చంపంకి) చంపకము.

సీ. ... సంపఁగి సంపెఁగ యనఁ జంపకాహ్వయ మగుమ బొగడ. ఆం. భా. 2. 47.

కం. ... బం,గరు సంపగి సంపంగవ, ధరఁజాం పేయాహ్వయములు. అం. ప. అచర. 71.

ద్వి. పారిజాతములు సంపంగులు తులసి, గోరింట లును గేఁకులు నశోకములు. ద్వి. పఁమ. 425 పు.

సీ. సంపఁగి నౌషధసంప్రయోగము చూపి మొక రితుమ్మెద పిండు మూఁగ్చువుత్తు. కవి. ఓ. 110.

సీ. సంపంగిముఖకాంతిసంపద నలరించి కరము మూతమ్ముపైఁ గరము చాచి. ఇందు 3. 51.

మ. అలమాకందము కుండ్ల దాపఁదను నియ్యం ట్లొక్కచో వేయఁగా, వలె సంపంగికిఁ ద్రవ్వటం బిడవలెన్. విప్ర. 2. 69.

తే. ... గగన, మండలశ్రీకి సంపంగిదండవోలె... ఆము. 2. 5.

2. ధాన్యవిశేషము యొక్క పేరు.

సంపంగికావులు వి. బ. ఒక దినుసు వస్త్రములు.

సీ. సంపంగి కావులుఁ జందురుకావులు వెలిపట్టు జీబులు వేటుచాళ్ళు. ప్రబం. 1. 272., హంస. 5. 355.

సంపంగిదండ వి. సంపంగి పూవులతో గ్రుచ్చిన దండ.

తే. కనకకర్ణికా ధారాళకాంతు లదికి, బాహులతి కలు బిరుదు సంపంగిదండ, లిరుఁగడల వ్రేలవైచిన కరణిఁ బరఁగఁ, గంబువిజయము పచరించుఁ గంబుగళము. ప్రభా. 2. 78.

సంపంగిపూవడ్లు బ. (√ సంపంగి) ధాన్యవిశేషము, సంపంగిపూలవలె పచ్చగా నుండు వడ్లు.

సీ. సంపంగిపూవడ్లు జాజిరాజనములు గంబూర రాజనాల్కన్నె సరులు. హంస. 4. 128.

సంపంగె(గియ) — సంపంగి. వి. (సం. చంపకః). 1. చంపకము (వృ. వి.).

సీ. [illegible] ముకుళాగ్ర [illegible] వలరించ దడుగ కోఁముస్తై యదసీదు. విక్ర. 1. 183.

సీ. సంపంగె పాటిరి టి చేకి గోరంట గాంచి య[illegible] మే వ[illegible] నోరూరనవియు. పారి. 3.51.

సంపఁగి వి — సంపఁగి 1. చంపకము.

సీ. సిగఁ జుట్టుకొన్న సంపఁగి మొగ్గతాయెతు చేరు చేరువ కేఁటిబారు దగసు మ. దశా. 8. 14.

2. సంపంగిపువ్వువలె సుందర మగుటచే కుక్కకియ్యఁబడిన బిరుదు.

వ. పుణియఁడు బూచిగాఁ డసుర పోతులరా జను మంతిగాఁడు చెం,గలువ సివఁగిబైఁ డవుఁడు గత్తెర సంపఁగి వెండిగుండు మ,ల్లెలగుది. మను. 4. 32.

సంపఁగిదండ వి. (సం. చంపక) సంపెంగ పూదండ.

సీ. తరుణిక్రొవ్వేద తుమ్మెదల దాఁటుదాఁట సం, పఁగిదండ చెరివెఁగోమలి యొకర్తు. వసు. 5. 116. సంపఁగిబంతి.

సీ. .... సంపఁగిబంతి కొసల జోపాప లగుచు. ఉ. హరి. 1. 151.

సంపఁగె వి. సంపెంగచెట్టు.

సీ. సన్నజాజులు సురపొన్నలు గలిగొట్లు మల్లెలు సంపఁగుల్ మొల్లవిరులు ఉ. రా. 3. 201.

సంపగి వి. (సం. చంపకః) — సంపగి; సంపంగి;

కం. ... బం,గరు సంపగి సంపంగవ, ధరఁ జాంపే యాహ్వయము. అం. ప. అచర. 71.

సంపతిలు(ల్లు) అ. క్రి. (సం. సంపత్) సమృద్ధమగు.

కం. సొంపున నిమ్మెయిఁ బెండిలి, సంపతిలన్ సత్య ధర్మ జనపతి చంద్రుం, డంపఁగ నా వంచక పురి, కింపలరఁ గుమారుఁ డరిగె నింతియుఁ దానున్. విక్ర. 7. 81.

సంపత్తి సం. వి. ఇ. స్త్రీ. 1. సంపద. 2. సమృద్ధి. 3. జయము. 4. సిద్ధి. 5. సమగ్రత. 6. అనుకూల స్థితి.

సంపత్తు సం. వి. ద్. స్త్రీ. 1. ఐశ్వర్యము. 2. గుణోత్కర్షము. 3. సమృద్ధి. 4. అదృష్టము. 5. సౌఖ్యము. 6. జయము. 7. అభీష్టసిద్ధి. 8. సమగ్రత.

9 శోభము. 10. లాభము. 11. అలంకరణము. 12. మంచి పద్ధతి. 13. ముత్యాలహారము. 14. ఒరము.

సంపద సం. వి. ద్. స్త్రీ. సంపత్తు (రూపాం).

ఉ. ... కెంకెనలాడు బాహుసంపదన్. భార. విరా. 4. 93.

ఉ. .... శ్రీ,కిం గలుగంగ సంపదల కేలవిచారము పద్మగ ద. ఉ. హరి. 1. 64.

తే. గీ. సంపద లబ్బెనేని. తేబరముకాదె బిడ్డలు లేనిబ్రతుకు. ఉ. హరి. 1. 63.

సంపద్వరుఁడు సం. వి. అ. పుం. రాజు.

సంపద్వసువు సం. వి. ఉ. పుం. సూర్యుని ప్రధాన కిరణముల పేరు.

సంపద్వినిమయము సం. వి. అ. పుం. సంపదల నిచ్చి పుచ్చుకొనుట.

సంపన్నము సం. విశే. అ. సంపదతోఁ గూడినది. 2. సమృద్ధమైనది. 3. సాధింపఁబడినది. 4. పూర్తి చేయబడినది. 5. సమగ్రమైనది.

కం,... రథికుఁ డీతఁడు శక్తి, శ్రోత్రపోద్దీప్తుఁడు మాదెసఁ,జాప కళావేడి దర్పసంపన్నుండున్. భార ద్రోణ. 3. 180.

6. పరిపక్వమైనది. 7. సరియైనది, ఒప్పయినది. 8. కూడినది. 9. అదృష్టము గలది. 10. సుఖవంతమైనది. 11. నిష్ణాతమైనది. వి. అ. న. 1. సంపద. 2. రుచ్యమైన భక్ష్యము.

సంపరాయము సం. వి. అ. పుం. 1. యుద్ధము, సంఘర్షణము. 2. ఆపద, దురదృష్టము. 3. భావి భవిష్యత్ స్థితి 4. మరణము, వ్యాధి.

సంపరాయ(యి)కము సం. వి. అ. న. యుద్ధము.

సంపరాయుఁడు సం. వి, అ. పుం. కుమారుఁడు.

సంపరిగ్రహము సం.వి అ. పుం. 1. దయతో నాదరించుట 2. ఆస్తి.

సంపరేతుఁడు సం. విశే. అ. మృతుఁడు.

సంపర్కము సం. వి. అ. పుం. √సంపృచ్. 1. కలయిక, 2. స్పర్శ. 3. సంఘము. 4. సాహచర్యము. 5, రతి. 6. కూడిన మొత్తము.

సంపాకము సం. వి. అ. పుం. 1. పరిపక్వమగుట; 2. రేల (ఆరగ్వధము) (వృ. వి.).

సంపాకుఁడు సం.. విశే. అ 1. చక్కఁగాఁ దర్కించువాఁడు; 2. జిత్తులమారి. 3. విషయ లంపటుఁడు. 4. అల్పుఁడు

సంపాటము[1] సం. వి. అ. పుం. 1. నడుమ ఖండించుట. 2. కదురు

సంపాటము[2] ఉభ. వి. చెక్కడపు పనియందు ఒమ్మచ్చును, అందుచెక్కెడి రత్నములను లక్కయుఁ గూడఁ జేర్చి తూఁచెడి తూనిక (శ. ర.).

సంపాతము సం. వి. అ. పుం. 1. చక్కనిపాటు. 2. కలసిపడుట. 3. సమ్మర్దము 4. ఎదుర్కొనుట. 5. దిగుట. 6. ప్రాలుట. 7. చలనము. గమనము, 8. పక్షిగమన విశేషము.

ఉ. ...రంగత్పతసంపాత సం,వృతసంపాతి ఖగోక్త మార్గమున. దశావ. 7. 93.

9. నివేదన శేషము. 10, పంపుట. 11. రేయిం బవళ్ళు సమపరిమాణములై యుండు కాలము; సూర్యుఁడు భూమధ్యరేఖను దాఁటు కాలము (వసంత శరత్కాలములందు వచ్చును). 12. రెండు రేఖ లొండొంటిని ఖండించుకొను చోటు.

సంపాతపాటవము సం. వి. అ.న. ఎగురుట యందలి కౌశలము.

సంపాతి (తుఁడు) సం. వి. ఇ. పుం. గరుఁడుని కుమారుఁడు; జటాయువు అన్న.

సంపాతి సం. విశే. (న్) 1. కలిసి ఎగురువాఁడు 2. కలిసి పడువాఁడు.

సంపాతుఁడు సం. వి. అ. పుం. (రూ. సంపాతి) గరుడుని కుమారుఁడు: జటాయువు అన్న,

సంపాదకుఁడు సం. విశే. అ. పుం. 1. నెరవేర్చువాఁడు. 2. గడించువాడు.

సంపాదనము సం. వి. అ. న. 1. గడించుట, సంపాదించుట. 2. పొందుట. 3. నెఱవేర్చుట. 4. కుదుర్పఱచుట. 5. సిద్ధము చేయుట. 6. కలిగించుట.

మహాస్రగ్ధర. కని రంతంత నభోమార్గమున ఘనతమస్కాండసందేహ సంపాదన లీలా జాగరూకాతను వికటతమా భామధూమాయితంబున్ శృం. నై. 7. 38.

సంపాదము వి. పూర్తి చేయుట. 2. నెఱవేర్చుట. 3 పొందుట.

సంపాదించు సం. స. క్రి. 1. సంపాదిల్లఁజేయు, కలిగించు

కం. నాకు నాత్మజుఁడై సం,పాదించువాఁడ వధికాహ్లాదము భార. శాం. 6. 522.

2. ఆర్జించు, గడించు

మ. పతి యాయాససహిష్ణుఁడై కడఁగి సంపాదించు పుణ్యంబులో, సతిశుశ్రూషలఁ గైకొను న్మఱియుఁ దా సాఁబాలు ధర్మస్థితిన్. మార్క. 2. 178.

3. సిద్ధముచేయు.

మ. అతిభక్తిన్ గృహిణీలలామము వదాన్యాసంగ చంగాత్మయై, ప్రతి వారంబును భక్ష్యభోజ్యములు సంపాదించి వడ్డింపఁగా, నతిథుల్ భోజన మాచరించి సుఖులై యాశీర్వదింపంగ నా,చతురాస్యాన్వయ వార్ధి చంద్రమునకున్ సంతోష మెంతో యగున్. నిరంకుశో. 1. 60.

సంపాదించుకొను స. క్రి. కలిగించుకొను, పూను, వహించు.

కం. ఆదివరాహము వెరిఁగిన యాదంష్ట్రిలు వెఱికి తననిజాస్యంబున సంపాదించుకొని నటించుచు, హాదర్పముతోడ నొక గణాధిపుఁడు శివా. శివతత్త్వ 337. వ.

సంపాదితము సం. విణ. (అ. ఆ. అ.) సంపాదింపఁబడినది.

సంపాదిల్లు సం. అ. క్రి. సంభవించు, కలుగు.

కం. ఆదిని సంయోగవియోగాదిద్వంద్వములు దేహియగు వానికి సం. పాదిల్లక తక్కవు పూర్వోదయకర్మమున నెట్టియోగికి నైనన్. భార. ఆది. 6. 249.

సంపాసారి వి. కోమటి, వైశ్యుఁడు.

ద్వి. కోటికిఁ బడగెత్తి కోరు వస్తువులు, పాటించి యొసఁగు సంపాసారులార. హరిశ్చ. ఉత్త. 382.

సంపాళించుట వి. కంసాలి కావించు క్రియ. (నెల్లూరు మండలము. వా.)

సంపిండితము సం. విణ. (అ ఆ. అ.) 1. ముద్దగాఁ జేయఁబడినది. 2. సంగ్రహింపఁబడినది.

సంపిడ సం వి ఆ. స్త్రీ బాధ.

సంపీతి సం వి. ఇ. స్త్రీ. కలిపి త్రాగుట.

సంపీడనము సం. వి. అ. న. 1. గట్టిగా నొక్కుట, రెండువస్తువులను దగ్గఱగా నొత్తుట. 2. దండించుట 3. బాధించుట 4. ఉద్రేకింపఁజేయుట. 5. ముందుకు నడుపుట.

సంపీడము సం. వి. అ. పుం. — సంపీడనము.

సంపు స. క్రి. రూ. చంపు.

కం. సారంగా, హితమున్ సంపెఁగనహాస్త మేపున బొదలన్ (సంపెన్ సంపెఁగన్ అని భేదములు) హ. వ. 2 ఆ.

2. సమృద్ధి.

కం. సొంపున నిమ్మెయిఁ బెండిలి, సం పఱిన సత్యధర్మ జనపతిచంద్రుం డంపఁగ నావంచకపురి, కింప లరఁ గుమారుఁ డరిగె నింతియుఁ దానున్. విక్ర. 7 ఆ. (శ. ర.).

సంపుట (టి)క సం. వి. ఆ. స్త్రీ. పెట్టె 2. ఒక విధమైన దుప్పటి. 3. కాగితపు సంచి (కవరు).

సంపుటము సం. వి. అ. పుం. 1. ఖరణి 2 తొఱ్ఱ, రంధ్రము, 3. అర్ధచంద్రాకారముగా నున్న భిక్షాపాత్ర. 4. అర్ధగోళము, 5. నిలువ. 6. ముకుళనము, 7. కురవకపుష్పము. (ఎఱ్ఱగోరింట పూవు) 8. గ్రంథము. 9. పొక్కిటఁ జేయుచుంబనము.

సీ. చిత్తజుగృహమున నుత్తర స్ఫుటితంబు. పొక్కిట సంపుటంబును శిరోధనముపదం బూరుల నన్వితంబన నొప్పు దళచుంబనములు దత్తత్స్థలములఁ...హంస. 5. 148.

సంపుటించు సం. స. క్రి. 1. ముకుళించు.

సీ. జయజయధ్వని దేవసంయమీశ్వరకోటి సంపుటించెఁ గరాంబుజంబు నొసల. భీ.4. ఆ. (శ. ర.).

సంపుటీకరణము సం. వి. అ. న. కప్పుట, మూఁతఁ బెట్టుట.

సంపుష్టి సం. వి. ఇ. స్త్రీ. 1. సమృద్ధి.

సీ. ఆశివుండు ప్రసన్నుఁ డయిన నెల్లోరకును బుష్కలాభ్యుదయ సంపుష్టి బొడము. సూత సంహిత ఆ. 2. పు. 111.

2. ఎక్కువ ఒలుపు.

సంపూజనము సం. విశే. 1. స్తుతించునట్టిది, గౌరవించునట్టిది. వి. అ. న. 1. గౌరవించుట, బహూకరించుట.

సంపూర్ణకాముఁడు సం. వి. అ. పుం. 1. నిండినకోరికలు గలవాఁడు. 2. కోరికలతో నిండినవాఁడు.

సంపూర్ణకాలీనము సం. విశే. (అ. ఆ. అ). సకాలమున సంభవించునది.

సంపూర్ణము[1] సం. విశే. (అ. ఆ. అ.) నిండినది, సమగ్రము.

తే. గీ. బాల్య సంపూర్ణ భావంబు పాయఁ బాయఁ, దరుణయౌవనలక్ష్మి వర్తనము సూఁపె .... నిరంకుశో. 2. 9.

సంపూర్ణము[2] సం. వి. అ. పుం. స్వరగ్రామము లన్నియు నుపయోగింపఁబడు సంగీత విశేషము.

సంపూర్ణము[3] సం. వి. అ. న. ఆకాశము.

సంపూర్ణమూర్ఛ సం. వి. ఆ. స్త్రీ. యుద్ధక్రియా విశేషము.

సంపూర్తి సం. వి. ఇ. స్త్రీ. 1. సంసిద్ధి 2. ముగింపు.

సంపృక్తము సం. విశే. (అ. ఆ. అ.) 1. సంయుక్తము 2. మిశ్రితము. 3. సంబంధించినది. 4. స్పృశించినది. 5. సన్నిహితసంబంధము కలది.

సంపెంగ వి. చంపకము. రూ. సంపెఁగ.

వ. కరంబు సొంపారు సంపెంగలును. శృం. నై. 1. 95.

గీ. ఓరుగంటి పురంబులో వీరగ్రంత పెద్ద యెలుఁగున నమ్మె సంపెంగనూనె. క్రీడా. 101.

గీ. పెలుచఁ దమదాయదైన సంపెంగవిరిని ... యయా. 4. 38.

గీ. భోగబాహ్య మయ్యెఁ బూచిన సంపెంగ పొలుపు మధుకరాంగనలకుఁ బోలె. మను. 1.52.

సీ. కొండ గుమ్మడు రేఁగు గోరమి సంపఁగి కొండ సంపెంగ మాఁరేడు సరళదేవ. హంస. 4. 11.

మ. పొరిదిం జేర్చిన తీఁగమల్లియలు ఖర్జూరంబులుం బున్నమం,జరులు న్మామిడి గుత్తులుం గుసుమముల్ సంపెఁగలుం బచ్చగ,న్నేరుల్ .... చేఁలరుదార న్నగుఁ బువ్వుఁదోఁటల ... ఆము. 1. 66.

2. ధాన్యవిశేషము యొక్క పేరు.

సంపెంగనూనె వి. సంపెఁగ పూలరసముతోఁ దయారయిననూనె.

గీ. ఓరుగంటిపురంబులో నోరగ్రంత, పెద్ద యెలుఁగున నమ్మె సంపెంగనూనె. క్రీడా. 101.

గీ. చౌకటఁపు, టగరు సంపెంగ నూనెలు ... హంస. 5. 352.

సంపెఁగ వి చంపకము,

ఉ. ... హిం,సారతి సేయుదర్పకుని సంపెఁగ ములుకులఁబోలె మించఁగన్. మను. 5. 64.

సంపెఁగనూనె వి. - సంపెంగనూనె.

ఉ. సంపెఁగనూనె యంటె నొక చంద్రనిభానన కంసవైరికిన్. పారి. 2. 9.

సంపెఁగబంతి వి. √ (సంపెఁగ) సంపంగి పూలతోఁ గట్టినబంతి.

ఉ. చన్నులు కుంభి కుంభములు సంపెఁగ బంతులు జక్రవాకముల్. విక్ర. 8. 49.

సంపెట వి. సమ్మెట, 1. ఇనుము సాగఁగొట్టెడి సాధన విశేషము, అయోఘనము (క. చమ్మట్టిగె త. చమ్మట్టి).

సీ. చటులంబులైన సంపెట లెత్తాఁకులఁ గోలి వఱలు తలంబులఁ జఱచి చఱచి. భా. రా. యుద్ధ. 1177.

సీ. విటుల గుండెలలోన విదళించు చిగురాకు సంపెట్రవే కెందు సమసె నేఁడు. వీర. 2. 116.

ఉ. దాఁకటి మీఁదఁ బెట్టి బెడిందంబుగ సంపెట వేయ .... రత్న. శర.

2. చబుకు; కశ.

చం. గొనకొని మొత్తె సంపెటలఁ గొంకక నిర్దయవృత్తిఁజేసి ... హరిశ్చ. 2. 141.

శా. ఏమేమీ మిము భూవరాధముఁడు దానెంతే నహంకారియై, భీమస్ఫూర్తిఁ గశాభిఘాతములచే విట్కులక్క నొప్పించెనే. హరిశ్చ. 2. 142.

సంపేషణము సం. వి. అ. న. 1. విసరుట. 2. దంపుట. 3. రుబ్బుట.

సంప్రకాశించు సం. అ. క్రి. 1. ప్రజ్వరిల్లు 2. ప్రకటమగు; బయల్పడు.

గీ. సంప్రకాశించు విరహాగ్ని సాక్షిగాఁగ, బాణకన్యానిరుద్ధుల పరిణయంబు, వర్ధి గావించె మకర

మీనాధిపతుల, యడను దెలిసిన సవరించి యాజ్ఞికుండు, అనిరుద్ధ. 5. 76 ప్రచురితమగు. 4. వెల్లడియగు.

సంప్రక్షాళనము సం. వి అ. న. స్నానము చేయుట.

సంప్రజ్ఞాతము సం. వి. అ పుం. సవికల్పసమాధి (వ్యతి. అసంప్రజ్ఞాతము).

సంప్రణీతము సం. విశ. (అ. ఆ. అ) రచింపఁబడినది 2. ఒకచోఁ జేర్పఁబడినది.

సంప్రణేత సం. వి. ఋ పుం. 1. న్యాయాధికారి. 2. పాలకుఁడు. 3. నాయకుఁడు. 4. సేనాని. 5. పోషకుఁడు.

సంప్రతాపనము¹ సం. విశ. 1. దహించునది. వేఁడిచేయునది. 2. బాధించునది.

సంప్రతాపనము² సం. వి. అ. న. ఒక నరకము.

సంప్రతి¹ 1. లెక్కలుసరిచూచు పెద్దకరణము వాఁడు, లెక్కవ్రాయువాఁడు, గణకుఁడు.

తే. సంప్రతులఁ బిల్చి యెన్నిలక్షలకుఁ గలదు.
రాజ్య మెన్నెన్నిగలవు దుర్గస్థలములు బొక్కసం
బునఁ గల ధన భూషణాది, వస్తువులు నశ్వవేదండ
వర్గ మెంత. కృష్ణ. 2. 67.

సంప్రతి² విశ. ఈడు, సమానము.

చం. మెలఁత మొగంబు చందురుని మెచ్చువళం
బులు కుందనంపు బిం,బెలకగు సంప్రతుల్ తళుకుదే
ఱెడు కన్నులు బిత్తరంపుఁగ, ల్వల పొరుగింద్ర
నీలపు సళాకల వంగడ మారుతీవ ... చమత్కా.
2. 42.

సంప్రతి సం. అవ్య. 1. ఇప్పుడు 2. వెంటనే. 3. సరిగా.

సంప్రదించు స. క్రి. 1. సరిచూచు.

సీ. చరణద్వయీ భూరిసౌభాగ్య సంపదఁ బరిభ
వింతురు హేమ పద్మవనము, ఘననితంబస్థలీ గౌర
వాభ్యున్నతి సంప్రతింతురు నదీసైకతముల, గంభీ
రతర నాభిగర్త విభ్రమముల ప్రక్కలింతురు జలా
వర్తశోభ. భీమ. 1. 91.

2. లెక్కమొదలైనవి సరిచూచు. 3. సలహాఅడుగు.

సంప్రతిపత్తి సం వి.ఇ.స్త్రీ. 1. వచ్చుట, 2. సన్నిధి. 3. లాభము. 4. పొందుట. 5.ఒడంబడిక 6. అంగీకరించుట. 7. ఎదుర్కొనుట. 8. [illegible]. 9. సంభవించుట. 10. సహాకారము. 11. చేయుట. 12. సమయోచితబుద్ధి.

సంప్రతిపన్నము సం విశ. (అ. ఆ. అ. 1 సమీపించినది 2 అంగీకరింపఁబడినది. 3 చేయఁబడినది.

సంప్రతిపాదకము సం. విశ ఇచ్చుట.

సంప్రతిభాసము సం వి. అ. పుం. సమన్వయజ్ఞానము.

సంప్రతిరోధకము సం. వి. అ. న. పుం ప్రతిబంధకము, నిర్బంధము, చెఱ.

సంప్రతిష్ఠ సం. వి. ఆ. స్త్రీ. ఉన్నతస్థితి; పట్టుదల.

సంప్రతిష్ఠించు సం. స. క్రి. చక్కగా నిలుపు.

గీ. చెప్పనేటికి సకలసంసిద్ధిఁ గోరి, దక్షిణాంభోనిధా
నంబుతటమునందు, సంప్రతిష్ఠింపుఁ డీశానుఁ జంద్ర
మౌళి, విశ్వలోకాధినాథు నోవిబుధులార. భీమ.
3. 49.

సంప్రతీక్ష సం వి. ఆ. స్త్రీ. ఎదురుచూచుట. ఆకాంక్ష.

సంప్రతీతము సం. విశ. (అ. ఆ. అ.) 1. తిరిగియియ్యఁబడినది. 2. విశ్వసించినది. 3. అంగీకరింపఁబడినది నిరూపింపఁబడినది. 4. సుప్రసిద్ధమైనది.

సంప్రతీతి సం వి. ఇ. స్త్రీ. 1. పరిజ్ఞానము 2. సమ్మతి 3. ప్రసిద్ధి.

సంప్రత్యయము సం. వి. అ. పుం 1. ఉద్దేశము, స్థిరవిశ్వాసము.

సంప్రత్తి సం. వి. ఇ. స్త్రీ. పూర్తిగా నొప్పగించు.

సంప్రదానము సం వి. అ. న. 1. చక్కని యీవి, 2. ఒకానొక కారకము (చతుర్థి) 3. కన్యాదానము.

సంప్రదానీనము సం. వి. అ. న. 1. దానము. 2. కానుక.

సంప్రదాయనిగమము సం. వి. అ. పుం. ఆచారక్షయము,

సంప్రదాయప్రద్యోతకుఁడు సం. వి. అ. పుం. వేదసంప్రదాయ ప్రకాశకుఁడు.

సంప్రదాయము సం. వి. అ. పుం. 1. ఆచారము.

గీ. పరమ యోగివరేణ్య నిర్భరసమాధి, సౌఖ్య
సంపద నిరపాయ సంప్రదాయ, సిద్ధిఁ దిలకించు

చోట నశేషభవన వివిధ ధర్మంబు లావిర్భవించు చోట పాండు. 3. 159.

ద్వి. తరణి! మీ గురు సంప్రదాయంబు వారు ధరణి నేరావునఁ దపము సేయుదురు ? బసవ. పు. 6. 187.

2. పరంపరాగత జ్ఞానము. 3. ప్రత్యేక మతబోధన విధానము. 4. గూఢమైన వ్యవహారము. 5. సంప్రదానము. గురుపారంపర్యము.

సంప్రధానము సం. వి. అ. న. 1. నిజము తెలిసికొనుట. 2. పరిశీలనము.

సంప్రధారణ సం. వి. ఆ. స్త్రీ. 1. ఔచిత్యా నౌచిత్య నిర్ణయము, 2. సమాలోచనము.

సంప్రధారణము సం. వి. అ. న. వ్యవహార నిశ్చయమునకుఁ దోడ్పడు లిఖిత సాక్ష్యాదులు.

సంప్రపదము సం. వి. అ. పుం. న. 1. మునివ్రేళ్ళపై నిలుచుట, త్రిమ్మరుట.

సంప్రపన్నము సం. విశ. (అ. ఆ. అ.) 1. నిశ్చయమునకు వచ్చినది, 2. కూడినది.

సంప్రభవము సం. వి. అ. పుం. 1. ఉదయించుట. 2. ప్రత్యక్షమగుట.

సంప్రభిన్నము సం. విశ. 1. బ్రద్దలైనది, 2. మదావస్థలోనున్నది.

సంప్రమాపణము సం. వి. అ. న. చంపుట.

సంప్రమార్గము సం. వి. అ. పుం. పరిశుభ్రముచేయుట.

సంప్రముగ్ధము సం. వి. అ. న. అధిక సంతోషము.

ఆ. సంప్రమోద మందు సాత్యవతేయుని, గని ప్రదక్షిణంబెగాగ వచ్చి వరుగ నుత్సహించె నారణేయుఁడు... భార. శాంతి. 6. 323,

సంప్రమోషము సం. వి. అ. పుం. 1. సంక్షోభము. 2. కలవరపాటు.

సంప్రయాణము సం. వి. అ. న. విడిచివెళ్ళుట.

సంప్రయుక్తము సం. విశ. (అ. ఆ. అ.) 1. పూన్పఁబడినది; కట్టబడినది. 2. కలుపఁబడినది. 3. సాంగత్యము కలిగినది.

సంప్రయుక్తకము సం. విశ. (అ. ఈ. అ.) సహకరించునది,

సంప్రయోగము సం. వి. అ. పుం. 1. కలయిక 2. నాటక ప్రదర్శనము. 3. సాంగత్యము. 4. కట్టుట 5. పరస్పర బంధము 6. పరిపాటి. 7. మైథునము. 8. ఇంద్రజాలము. 9. సహాకారము 10. చిల్లంగి పెట్టుట.

సంప్రయోగి^{1} సం విశ. (న్. నీ. న్.) 1. కలువునట్టిది 2. కామవ్యసనము కలది.

సంప్రయోగి^{2} సం. వి. న్. పుం. 1. కలుపువాఁడు. 2. మాంత్రికుఁడు. 3. స్వేచ్ఛావర్తనుఁడు 3. పోకిరి.

సంప్రయోగించు సం. స. క్రి. 1. (బాణము) ప్రయోగించు. 2 ఏయు. 3. పఱపు.

వ. కాండప్రకాండములు సంప్రయోగించి రథరథ్యకేతు సూతవ్రాతంబుల మర్మఘాతంబుల నొప్పించుచు. అని. 4. 55.

4 చిల్లంగిపెట్టు.

సంప్రవదనము సం. వి. అ. న. 1. (పరస్పర) సంభాషణము. 2. సంవాదము.

సంప్రవర్తనము సం. వి. అ. న. చక్కని నడక, చక్కఁగా నుండుట, చక్కఁగాఁ జరుగుట.

సంప్రవర్తిల్లు సం. అ. క్రి. వర్తించు, చక్కఁగా నడచుకొను.

వ... అట్లజాతశత్రుండు సమ్యగంగీకృత సామ్రాజ్యుం డయి జనసంపూజ్యుం డగు చరితంబున సంప్రవర్తిల్లుచుండ. భార. అను 5. 449.

సంప్రవృష్టము సం. వి. అ. న. సంపూర్ణ వర్షపాతము.

సంప్రశ్నము సం. వి. అ. పుం. 1. కుశల మడుగుట. 2. అడుగుట. 3. ఆశ్రయము; శరణు (వేద).

సంప్రశ్రయము సం. వి. అ. పుం. వినయము. అడఁకువ.

సంప్రసాదము సం. వి. అ. పుం. 1. వేడికోలు. 2. అనుగ్రహింపఁ జేసికొనుట. 3. అనుగ్రహము. 4. ప్రశాంతి. 5. విశ్వాసము.

సంప్రసాధనము సం. వి. అ. న. 1. భూషణము, అలంకరణము. 2. సుష్ఠుగా నిర్వహించుట లేక ఆచరించుట.

సంప్రసారణము సం. వి. అ. న. 1. యవరలలు,

ఇ ఉ అర్ అల్ లుగాఁ బరిణమించు వ్యాకరణ సంప్రదాయము. 2. చక్కఁగా వ్యాపింపఁజేయుట.

సంప్రసారుఁడు సం. వి అ. పుం. సర్వమును జక్కఁగా నిర్వహించువాఁడు.

సంప్రసిద్ధి సం. వి. ఇ. స్త్రీ. 1. విజయము. 2 అదృష్టము.

సంప్రస్థానము సం. వి. అ. న. 1. వీడిపోవుట. 2. పురోగమనము.

సంప్రహారము సం. వి. అ పుం. 1. పరస్పరతాడనము. 2. మార్కొనుట, యుద్ధము, సంఘర్షణ. 3. గమనము, చలనము.

సంప్రహాసము సం. వి. అ. పుం. పరిహాసము. హేళన.

సంప్రాణించు సం. అ క్రి. ప్రాణముతోఁ గూడు, బ్రదికియుండు.

సీ... తరువులు దనిగాడ్పు తపనరుచులు, గాంచి సంప్రాణించి క్రమ్మఱఁ గొమ్మల గదలించి వర్తనక్రమ మొనర్చు. హరి. పూ. 7 186.

సంప్రాపించు సం. అ. క్రి. 1. చేరు. 2. పొందు. 3. సంపాదించు. 4. కలుగు.

కం. పాపాత్ముల దండింపని. క్ష్మాపతి తాపాపమునను షడ్భాగము సం, ప్రాపించుఁ గాన ధరలోఁ, బాపము లేకుండ నరసి ప్రజఁ బ్రోవఁదగున్. ఉ. రా. 7. 202.

5. కలసికొను. 6. తారసిల్లు, 7. కలహించు.

సంప్రాప్తము సం. విశే. (అ. ఆ. అ.) 1. చక్కఁగాఁ జేరఁబడినది. 2. చక్కఁగాఁ బొందఁబడినది,

కం. అనఘా తపోవనమునన, జననంబును మరణదశయు సంప్రాప్తము ల,య్యెనయేని వాఁడు ముక్తుఁడె, మనంబు బహుకామవికృతి మగ్నంబై వన్. భార. శాంతి. 6. 238.

గీ. బ్రహ్మ బ్రహ్మపదైకసంప్రాప్తుఁ డగుట. సూత సంహిత. అ. ?. పు. 110.

3. సకాలమునకుఁ జేరినది. 4. ఉత్పన్నమైనది.

సంప్రాప్తి సం. వి. ఇ. స్త్రీ. 1. లబ్ధి. 2. ఆర్జన. 3. సంపాదన.

సంప్రాప్తించు అ. క్రి. లభించు, కలుగు.

మ... ఎటు సంప్రాప్తించె సౌభాగ్య మీసతికంచున్... ఉ. రా. 2. 212.

సంప్రార్థన సం. వి. ఆ. స్త్రీ. = సంప్రార్థనము (అ. న.) వేడుకోలు

సంప్రార్థించు సం. స. క్రి వేఁడు, వేఁడుకొను.

కం. చని సంప్రార్థించి యతనిఁ, గొని పుత్రుని, గాంచి. భార. శాంతి. 3. 117.

శా. స్వారాజ్యప్రముఖామర ప్రవరులన్ వర్జించి లజ్జావరీ, హారంబుం బొనరించె రాజులకు సంప్రార్థించి తా దేవన, త్యాగ్రహై యితని న్వరించిన వివేక ప్రౌఢిఁ దద్దేవతా, హ్రీరోషాపయశః ప్రమార్జన మొనర్చెన్ భైమి మేలెంతయున్. నైష. 8. 79.

సంప్రార్థ్యము సం. విశే. (అ. ఆ. అ)

మ.... పదియేనింటఁ దెనుంగుబాస జనసంప్రార్థ్యంబులై చెంపువన్ దుదిముట్టన్ రచియించు టొప్పు బుధసంతోషంబు నిండారఁగన్. భార. విరా. 1.

సంప్రియము సం. వి. అ. న. తృప్తి.

సంప్రీతి సం. వి. ఇ. స్త్రీ. 1. ప్రేమానుబంధము. 2. అనురాగము. 3. స్నేహపూర్వకమైన అంగీకారము. 4. ఆహ్లాదము, ఆనందము.

శా.... సం. ప్రీతిం బొందితి వేఁడు మిప్పుడు మనోభీష్టంబుల న్నావుడున్. షోడశ. కు. 7. 55.

సంప్రేక్షణము సం. వి. అ. న 1. పరిశీలించుట. 2. చూచుట. 3. ఆలోచించుట. 4. పరిశోధించుట.

సంప్రేషణము సం. వి. అ. న. 1. ద్వాదశాహశ్రాద్ధము. 2. పంపుట. 3. వార్తను పంపుట.

సంప్రైషణము సం. వి. అ. పుం. 1. పంపివేయుట, 2. ఆజ్ఞ, శాసనము, నిర్దేశము. 3. నియోగము.

సంప్రోక్షణము సం. స. క్రి. 1. నీరు చల్లుట. 2. అభిషేకించుట. 3. శుద్ధిచేయుట,

సంప్రోక్షించు సం స. క్రి. 1. చల్లు నీళ్ళు చిలుకు. 2. శుద్ధిచేయు.

వ... శూలప్రోతం బైన శవంబు నొక్కటిఁ బుచ్చి ఖడ్గంబున రెండు వ్రయ్యలుగాఁ జీరి శౌరిముందట సమర్పించి సలిలంబున సంప్రోక్షించి ఖడ్గంబుఁ

దొలఁగఁబెట్టి చేతులు మొగిచి. హరి. ఉ 5, 2. 37.

సంప్లవము సం. వి. అ. పుం. 1. మునుగుట. 2, వరద 3. శిథిలమగుట. 4. ధ్వంసము.

సీ. శివయోగి కెలమి నిచ్చినదానమాభూత సంప్లవ స్థాయి శశ్వత్ఫలంబు. శివధర్మ. 3. 3.

5. క్రమరహితమైన కూర్పు. 6. గుంపు. 7, జడివాన. 8. సంక్షోభము. 9. ముగింపు.

సంప్లుతి సం వి. ఇ. స్త్రీ 1. వెనుకనుండి యేనుఁగుపై నెగురుట. 2. చక్కఁగా నెగురుట.

సంఫాలము సం. వి. అ. పుం. పొట్టేలు.

సంఫుల్లము సం. విశే. చక్కఁగా వికసించినది.

సంఫేటము సం వి. అ. పుం. 1. కోపముతో కూడిన పోరాటము. 2. క్రుద్ధుల పరస్పర సంఘర్షణము వర్ణింపఁబడు సన్నివేశము

సంబంధము¹ సం. విశే. (అ. ఆ. అ.) 1. సమర్థమైనది. 2. తగినది. 3. సరియైనది.

గీ. వీరు వారను సంబంధ విషయ బంధు, లగుట సరిగాదె హరికి. భార. ఉద్యో. 4. 170.

సంబంధము² సం. వి. అ. పుం. 1, కలయిక. 2. చుట్టరికము.

3. వివాహ సంబంధము.

శా. సంబంధం బిటు గూడునే రమణికిన్ శ్మాళభర్తకున్ నేత్రపర్వంబై యుండె స్వయంవరంబు. శృం. నై. 6. 77.

5. షష్ఠీవిభక్తి సూచించు సంబంధము. (1. పితాపుత్ర సంబంధము. 2. రక్ష్యరక్షక సంబంధము. 3. శేషిశేషసంబంధము. 4. భర్తృభార్యా సంబంధము. 5. జ్ఞాతృజ్ఞేయ సంబంధము. 6. స్వస్వామి సంబంధము. 7. శరీరిశరీర సంబంధము. 8 ఆధారాధేయ సంబంధము. 9. భోక్తృభోగ్య సంబంధము.) 6. స్నేహము. 7. ఔచిత్యము. 8. జయము. 9. వైభవము 10. సంకలనము. 11. సంపుటము.

సంబంధకము¹ సం. విశే. (అ. ఆ. అ.) 1. సంబంధించినది. 3. తగినది.

సంబంధకము² సం. వి. అ. న. 1. కలయిక. 2. ఒక విధమైన సంధి.

సంబంధకుఁడు సం. వి. అ. పుం. 1 మిత్రము 2 రక్తసంబంధి 3. వివాహము ద్వారా ఏర్పడిన చుట్టము

సంబంధి¹ సం. విశే. (న్. నీ. న్.) 1. సంబంధము కలది 2. అనుబంధించినది. 3. ఒకదానితో చేరియున్నది. 4. సహజమైనది. 5 సద్గుణములు కలది

సంబంధి² సం. వి. న్. పుం 1 వియ్యంకుడు

వ.... పాంచాలవిభుండు సంబంధితో వలయుమాటలాడం దగువారలఁ బనిచి రావించి భార ఉద్యో 4 391.

2 చుట్టము, బంధువు

మ శరతల్పంబున నున్నశాంతనవు నాజ్ఞాతత్పరుండై యుధిష్ఠిరుతో నర్జునుఁ డిట్లనున్ హరిఁ బ్రశంసింపంగ రారే మునీశ్వరులున్ ద్వారక కేనుబోయితిఁ గదా సంబంధులం జూడనాఁ, డరుదా దేవుని యందుఁ గంటి నొక కృత్యం బెవ్వరుం జేయరున్. ఉ. హరి. 2. 3.

సంబంధించు సం. అ. క్రి. 1. కూడు, కలియు

వ. విన్నాణంపు గొల్లు తెలుంగులును వేల్పుగాణలు పాడు లక్ష్మీనారాయణుల కల్యాణంపుఁ బాటలను దీటుకొను తిన్నని రవంబులు న్గలసి బలసికొను కోలాహలము లిమ్ముగ సందడుల నెడగలుఁగ న్జడియు వేత్రహస్తుల సాహోనినాదంబు సంబంధించి పెంపొలయ. మను. చ. 5. 71.

2. బంధించు; నిరోధించు.

ద్వి. ప్రాణునపాను సంబంధించి యాత్రికోణకుండలి మేలుకొల్పి యందుండి, పశ్చిమనాడికాపథమును గోరి, నిశ్చంచలతఁ ద్రివేణీసంగమందు. ప్రభులింగ. 2 ఆ. 40 పు 23 పం.

సంబంధుఁడు సం వి. అ. పుం. చుట్టము, దగ్గఱి చుట్టము.

సంబడ(ళ)ము వి. (సం. శంబలమ్, ప్రా. సంబలి. త. చంపళం. క. సంబళ. మ. చంబళమ్) 1. వేతనము, బత్తెము.

తే. భూవరుం డొక పయనంబు పొమ్మటన్న, మంచిదని వచ్చితిని సమ్మతించి నేను, సంబళము కంబ

ళము కత్తి చద్ది చల్లడంబు కేడంబు ధట్టి తెమ్మంబు జాళి. హంస. 1. 226.

తే. అడుగడుగు కెంజిగురుటాకు కడుపు కూటి, బంటుగములకు దవళసంబళము లొసఁగ, నిండు మురువున నొకతె కైదండఁ బూని, వలి కడకు వచ్చి నిలిచె నా రతివధూటి. చంద్రాంగ. 3. 53.

సీ. ... సంబళంబు లొసంగి సంతరింపఁగలేమి విడిచి పోవఁదొడంగె విబుధబలము. దశా. 2. 51.

ద్వి. కూర్మిఁ గూర్పుండక కొలుచు వారలకుఁ జేర్మి సంబళము లిప్పింపక జనుల మనవులు వినక. పల. 1. 1006.

తే. అడవిదుంపలె కాని సంబడము లొసఁగఁ, గాను పీసంబు చేత వెక్కడను లేక, మగువఁ గోల్పోయి కడునిడుమలఁ గలంగు, నలఁతి దొరఁ గొల్వఁగడఁగు వెంగలులు గలరె. అ. రా. సుందర. 154.

2. పాథేయము, దారిబత్తెము.

వ. అయస్థిపేటికయు లోహండియుఁ దండులంబులు గంబళంబులుం దగిన సంబడంబును వహించి యొక్కరుండును దెరువుతోడువం బెక్కు దేశంబులు గడచి. కాశీ. 5. 62.

కం. అనతిఁ శ్రీఖండా, రానన్ సంబడము తనదు ప్రాయందలమున్. అము. 7. 95.

సీ. తీర్థంబులకు నేఁగు దీనమానవులకు నేమైన సంబళం బిచ్చి నతఁడు వనజహితపుత్ర నీ పురంబునకు రాఁడు. రుక్మాం. 2. 88.

చం. తపమునకుం గుశాసనము దావపు విత్తు ఫలించు పాదు ని,క్కపు సుఖసిద్ధిఁ గోరి వెదకందగు నాకర మబ్జజాది విష్టపములకెల్ల సంబళ మొసంగెడు పాలెము మర్త్యము. కవి. 6. 77.

గీ. కాశికాక్షేత్రమున కేగుఘనుల కితఁడు, సంబళంబులుఁ బాదరక్షలు నొసంగు, ధర్మబుద్ధిని భద్రరుద్రాక్షమణులు, దానమిచ్చిన దీనమందారుఁడతఁడు. సానందో. 1. ఆ.

కం. పడఁతుక లచ్చటఁ గలరని, తడవుచే రాకున్న విడుతుఁ దనువు నిజేశా! గీ. అనుచేఁ గందర్ప సంక్రీడ నాత్మనాధు నుల్ల మలరంగ నేర్పుల నోలలార్చి, చలిదియును సంభడంబును జాలనొసఁగి, ప్రొద్దుగ్రుంకెడు వంతన పుచ్చెనతని. పంచ. నా 3. 222.

కం. పతిన యూకేరళ నర,పాలుఁడు నా కానతిచ్చెఁ బయనము దాన్, గాలవిలంబన మోమహిళాళిఁ దెమ్ము సంబళముఁ గంబళమున్. వేం. పంచతం 3. 252.

తే. పోయి వచ్చెద నీపదాంబురుహచింత, నాకుఁ దగు సంబళముగాఁగ నలిననాభ. వై. భా. 1. 199.

3. ఆయుధ విశేషము.

వ. నేత్రకోణంబుల నగ్నికణంబులు రాల వీక్షించి యొడలు వెడలంగ నడిదంబులు పెఱికి జళిపించియు సంబళంబులు ద్రిప్పియు. మైరా. 3. 2.

సంబరము[1] వి. (సం. సంభ్రమః) 1. వేగిరపాటు.

ద్వి. హరుఁడు దాబడి వెట్టునది తథ్యమేని, వంచి నీసుతుఁడును బ్రతికెడుగాక, సంబరపడనేల చర్పింప నేల పండితా. మహిమ. 291.

తే. గొప్పహురుమంజి సుప్పాణి కూర్పడంపు,డంబు పగడంబు జగడంబు సంబరంబు లెసఁగిన గుడార్లు గలుగు నవ్వసుమతీశు పాళెమీక్షించి గజరాజ భయము మించి. కృష్ణ. 3. 75.

3. సంతోషము.

వ. పాండుడిండీర ఖండమండలంబులు సంబరంబులు పొదలింప నమరియు నక్రాలంకు మహికాంక్షి కామినీ జాల పరిభ్రాజితంబు గావున నళిమిథున మీన కుళీరమకరాది సంయుతంబై.

4. వేడుక.

వ. వగుఁబెండ్లి శృంగారరసంబు సంబరాల దినుసున దిక్కులు పిక్కటిల్ల ... ప్రబం. 1. 788.

సంబరము[2] సం. వి. అ. పుం. 1. ఆనకట్ట. 2. వంతెన 3. ఒకజాతిలేఁడి.

సంబరము[2] సం. వి. అ. న. 1. నిగ్రహము. 2. నీరు. 3. బౌద్ధుల మతాచార విశేషము.

సంబరి[1] అవ్య. చూడు:- సంబళి.

సంబరి[2] సం. ఈ. స్త్రీ. ఎలుకజీడి (వృ. వి.).

సంభరేను వి. చర్మకము. చర్మకష (వృ. వి.).

చం. .... చక్కెరం, బలదను సంబరే ననఁగ. ఆం. ప. అచ:. 87.

సంబలము¹ సం. వి. అ. పుం. పాథేయము, దారి బత్తెము.

సంబలము² సం వి. అ. న. జలము.

సంబళకాఁడు వి. (√ సంబళము) జీతకాఁడు.

సంబళము వి. కూలి.

కం. సంబళమ్మనన వేతనమై. ఆం. ప. నర. 117.

గీ. అంటుపడి వచ్చినావు మమ్మంట కేఁగి, శారి మాసంబళములు తత్సఖుల కొసఁగు, మంటు పడకే దటంచు మిమ్మంటి యిపుడు, కాసలెల్లను జేసెద భాసురాంగి. రాధికా. 4. 10,

సంబళి అవ్య. తొలఁగుము. రూ. సంబళీ.

తే. మొగముపైఁ జిమ్మచీఁకటి ముడివడంగ, మాటి మాటికి మీసాలు దీటుకొనుచుఁ, జనియె సంబళి సంబళి యనుచుఁ బంక, జాప్తకులపుంగవుఁడు వచ్చునంగడికిని. హరిశ్చం 4. 215.

ఉ. ... కొమరు మాలెత. గన్నుల నవ్వు దేరఁగా, సంబళి సంబళీ యటుకు పందళిం దలమంచుఁ బల్కుచున్. శివరాత్రి. 3. 40.

కం. ఇలఁ గోలఁదట్టుచున్ సం,బళి సంబళి యనుచు గ్రందువడు జనములకు, న్దొలఁగుచు నొదుగుచు నా భూ,తల పతికడ కరుగుదెంచి తా నిట్లనియెన్. మార్క. 1. 225.

సంబళించు అ. క్రి. (రూ. సంబడించు) (తు. సంబళియు) చాలు, సమర్థమగు.

వ. విష్ణుని మాయవలన నెందును గాల్కొని నిలువ సంబళింపక శతసహస్రసంఖ్యల యేండ్లు చరియించి యుం గుక్షిలోఁ గడపలఁ గానఁడయ్యె నతని నివ్విధంబున. హరి. ఉ. 9. 98.

కం. అకటా యని చింతింపుచు, లికుచకుచల్ నిలువ సంబళింపక శుకముం, బికమున్ మలయానిలశా,బకమున్ మదిఁ దలఁచి వినయ పాటవ మమరన్. వేం పంచతం. 4. 177.

సంబళించుకొను అ క్రి. తేఱుకొను.

వ. పగతుండు గన్నుదిరిగి నెత్తురు గ్రక్కుచు గ్రక్కున నొఱిగి యంతలోనన సంబళించుకొని యెగసి బొంకు బొంకని యార్చుచుండ గడంగిన నద్దెస యోధులతని కడ్డంబు వచ్చిరి. హరి. ఉ. 2. 62.

సంబళిక (సం. సంపుటకః. క. సంబళికె) వి. అడపము, వక్కలాకులతిత్తి, తాంబూలము.

ఉ. వాదుల గెల్చువాలు చెలువంబుగ దాల్చిన పూలు నొప్పఁగా, నాదొర యొద్ద సంబళిక లందుచు నుండు నతండు ధీరతన్. హంస. 1. 207.

సంబళికె వి. సంబళిక.

సీ. సైన్య నాయక మాన్యసచివ పురోహిత బంధు వర్గముల సంబళికెలకును. ఉ. హరిశ్చ 1. 68.

సంబవులు వి బ. 1. పావకోళ్ళు.

వ. అనంతరంబ కుంభభవ పులిన సంభవులు సంబవులు దొడిగికొని కదలి. భార. భీష్మ. 3.

2. పాదరక్షలు.

సీ. శశిఁ దెత్తుమే నీకు సంబవు లిడియుండ, ధన నాథు దెత్తుమీ దాసుఁజేసి. కుమా. 6. 17.

ఉ. కాయజవైరి భక్తులకుఁ గాయము చర్మము నొల్చి సంబవుల్ సేయఁగఁజాలు. చెన్న. 4 ఆ.

సంబవులు వి. బ. ధాన్యవిశేషము.

సీ. సాలంక లలుగు రాజనములు సంబవు లవె నర దాళ్లు మోహనపుసరులు. హంస. 4. 127.

సంభావులు (ముద్రి.) సంభవులు (ప్రా.).

సంబాకృతము సం. విశే. (రూ. శంబాకృతము) రెండు చాళ్ళు దున్నినది.

సంబాగవు వి. ఏఱుదాఁటెడు సాధనము.

సంబాధకము సం. విశే. 1. ఒండొంటి నొరయునది. 2. గుమిగూడునది.

సంబాధన సం.వి.ఆ.స్త్రీ. 1. ఒఱయుట 2. కోపించుట.

సంబాధనము సం. వి. అ. న. 1. అడ్డుపెట్టుట 2. అదుముట. 3. అడ్డు. 4. శూలాగ్రము.

సంబాధము సం. వి. అ. పుం. 1. ఇఱుకు. 2. ఒరపిడి 3. ఆటంకము. 4. అపాయము. ౫. నరకమార్గము. 6. భయము, 7. ఆడుగుఱి. విశే. 1. ఇఱుకైనది. 2. జనులచే నిండినది.

వ. వీథులు సంబాధంబులు గావున హేయంబులై యున్నయవి. శి. యా. పు. 9.

సంబారము వి. (సం. సంభారః) ఉప్పు, కారము మొ. నవి, వేశవారము, ఉపస్కారద్రవ్యము.

సీ. సంబారములతోడి శాకపాకములతోఁ క్వమైన పెసంపప్పుతోడ... భీమ. 1. 60.

సీ. వలయు సంబారాలు వడియాలు ఒలయించి, దళమైన క్రొవ్వుతోఁ దాలఁబోసి. హర. 3. 121

సీ...వడిఁ బెట్టిలోఁ జెఱకడము సాఁబా లూవ్పఁ జెలఁగు సంబారంపుఁ జింతపండు. ఆము. 2. 97.

గీ. సకల సంబారములతోడఁ జంద్రఖండ, పాండురంబైన దధితోడ బ్రాహ్మణులకు, భోజనం బిడు ద్వాదశి పుణ్యవేళ, సద్గుణాలంబ వండుం శంకరాంబ. జాహ్నవి. 1. 98.

ఉ. కూరలు సన్నబియ్యమును గుడ్డుల కోళ్ళును జింతపండు సం, బారము లుప్పు నెయ్యిలుపుఁ బప్పు మొదల్గొనితెచ్చి. శుక. 2. 18,

సంబారు వి. ఉపస్కారము.

సంబారన వేశవారము... ఆం. వ. పరి. 82.

సంబాళించు స. క్రి. (త. సమాళి, క. సంబాళిసు, హిం. సంభాల్నా.) ఆదరించు.

శా. ఒయ్యారమ్ముల తోడి యిక్కలికి నేత్రోత్పల్లి విద్యుల్లతల్, వెయ్యారమ్ముల కమ్మవింటి దొరకున్ వెచ్చించు బొమ్మంచులం, బయ్యాదుందల మంచుబింబముల సంబాళించుఁ గెమ్మోవిడా, లియ్యాఁదుందలమిన్న చన్నుఁ గవతో నీడా గిరిడావళుల్. పాంచాలి. 2. 39.

సంబుఁడు వి. (సం. శమ్భుః) శివుఁడు.

ద్వి. వంబియు గింబియు వంబికి గూర్చు, సంబుండు గింబుండు సకల భక్తులకు, తెలియుఖండో యని వేయించ ఘంట. బస. పురా. 105 పు. 8 పం.

సంబుద్ధి సం. వి. ఇ స్త్రీ. 1. పరిపూర్ణజ్ఞానము. 2. పూర్ణచైతన్యము. 3. పిలుచుట. 4. సంబోధన ప్రథమావిభక్త్యేకవచనము. 5. గుణవాచకము.

సంబెట వి 1. సమ్మెట.

సీ.... సంబెట సమ్మెట యనఁగను శంబళంబు. ఆం. వ. పరి. [illegible].

వ. లోకమాత చేసిన [illegible] పసిఁడిచిప్పలతోఁ [illegible] తోడ సోలుకీలాలపులుసంబె [illegible] గుఱుఁతోడి యినుపకట్టుఁ [illegible]. వరాహ. 11. [illegible].

2. చబుకు.

ద్వి. అవనీశతనయుండు పట్టి కానుకను, జవనాశ్వములమీఁద సంబెట వైచి, అరదము నూలునఁ బట్టినట్టుండ వరుని, అరదంబుఁ బోలెవయ్యోడ భీష్ము మీఁద. విరాటపర్వము 4 ఆ. 76 పు.

సంబెరము వి. 1. సానుభూతి.

చం... పేర్చునరతితోడ సంబెరము జూపు విధంబునఁ బొల్చె భూజముల్. కు. స. 5. [illegible]

2. జలాంజలి.

గీ. సంబెరం బిచ్చెఁ రతిదేవి శంబరారికి. హర. 3. 92.

సంబెరమిచ్చు అ. క్రి. (వి సంబెరము) 1. సానుభూతి చూపు. 2. జలాంజలి యిచ్చు.

తే. గీ. సంబెరం బిచ్చెఁ రతిదేవి శంబరారి కమలిన.. హర. 3. 92.

సంబెల వి. వక్కలాకుల తిత్తి.

గీ. జాలుబొజ్జయు నునుదబ్బ సంబెలయును, జెత్తగొడుగును జక్కఁదాల్చి కుతుకమున. హర. 7. 12.

ద్వి. మెడమీఁదికంతియు నీఁచఁబోయిన పిలుఁదును బుస్తుదోవతియు దాయ. చ [illegible] నిడిన దప్ప సంబెలయు. నవనాథ. 3. 207 పుట. పం. 23.

సంబెళ వి. 1. సంపుటము.

సీ...సంబెళ యన సంపుటమగు ... ఆం. వ. పరి. 45.

ఉ. వీరలు గంగలోఁ బులినవేదులమీఁద బ్రుసీని విష్టులై, నోరు వృథా మెదల్పుచుఁ గనుంగవ మోడ్పడ వక్షమాలికల్, సారెకుఁ ద్రిప్పుచుం గుళలు సంబెళలోపలి దేవపూజలున్, దారును దాంభికుల్ జనధనంబు హరించెద రద్భుతంబుగన్. ప్రబోధ చం. 2. 8.

2. వక్కలాకుల తిత్తి. అడపము.

సీ. ఒడ్డె ఘాత్రీనాథుఁడు పదవుత్తెంచిన, బింబారుణోష్ఠి సంబెళ వహించు. భీమ. 1. 67.

సీ... సంబెళ విదళించి తాంబూలదళ పూగనివహంబు చాలంగ నించు నుబ్బు ... ఆము. 6. 70.

3. దర్భలు మొ· వానితో నల్లిన సజ్జ. (చూ. దబ్బసంబెల)

సంబోధనము సం. వి. అ. న. 1. పిలుపు, ఆహ్వానము. 2. వివరణము. 3. సంబుద్ధి.

సంబోధము సం. వి. అ. పుం· 1. తెలియఁజెప్పుట, బోధించుట. 2. సమ్యగ్జ్ఞానము. 3. పంపుట· 4. నాశము.

సంబోధించు సం. స· క్రి. 1. చక్కఁగా బోధించు, తెలియఁజెప్పు.

వ. అని సముచితముగా సంబోధించిన గురుని సంభాషితంబుల నిర్దోషితుండయి. భార. ఉద్యో. 1. 131.

2. హెచ్చరించు, మేలుకొలుపు.

వ. అనుచు మంద మంద సంభాషణంబుల సంబోధించు పాంచాలి పాణిస్పర్శంబున. భార. విరా. 1. 167.

3. పిలుచు, ఆహ్వానించు.

సంభ్రమము వి. (రూ. సంబరము) తొట్రుపాటు, వేగిరపాటు.

మ. అనయంబున్ మది సంభ్రమున్ వగవు నాకంతంతకున్ గ్రమ్మఁగన్. యయా. 3.

సంభక్తము సం. విశే. 1. విభజింపఁబడినది, పంచుకొనఁబడినది. 1. తత్పరమైనది. 3. నమ్మకమైనది.

సంభక్తి సం. వి. ఇ. స్త్రీ. 1. పంచుకొనుట, 2. పొంది యుండుట. 3. పంచుట. 4. గౌరవించుట.

సంభగ్నము సం. విశే. చెదరఁగొట్టఁబడినది.

సంభగ్నుఁడు సం. వి. అ. పుం. శివుఁడు.

సంభజి(యి)ంచు సం. స. క్రి. సేవించు, కొలుచు.

గీ. కూర్మి రంభోరువుం దాను గుంభభవుఁడు, కుంభినీధర దుహితృ వక్షోజశాత, కుంభికుంభద్వయీ పరిరంభణార్తు, శంభు శ్రీమల్లికార్జును సంభజించె. కాశీ. 3. 54,

గీ. ప్రతిదినంబును బ్రాతరారంభవేళ, భక్తి సంభజియింతు రీపద్మబంధు. కాశీ. 3. 174.

సంభరము సం. వి. అ. పుం. 1. అధికమైన బరువు. 2. ప్రేగు.

కం. హరుశరమును నరుశరమును, సరి నిరుపక్కయలు దాఁకి జవమఱి శరసంభరమునఁ దిరిగె వరాహము. భార. అరణ్య. 1. 306.

సంభరించు సం. స. క్రి. వహించు, పూను, మోచు.

గీ. బ్రహ్మచర్యభిక్షాశనపరత గలిగి, జటిత యొండె ముండిత యొండె సంభరించి. భార. అను. 5. 269.

గీ. ... వీరభద్ర నృపతి, సర్వసర్వంసహాచక్ర సర్వచక్రభరము, పృథుభుజాపీఠమున సంభరించుట. భీమ. 1. 36.

సంభరితము సం. విశే. నిండినది, నింపఁబడినది.

సంభరువు సం. వి. ఉ. స్త్రీ. పావకోళ్ళు.

సంభలి సం. వి. ఇ. స్త్రీ. (సం. శంబలి) కుంటెనకత్తె.

సంభవము సం. వి. అ. పుం. 1. పుట్టుక. 2. హేతువు 3. కూడిక. 4. ఆధేయ మాధారమును మించకుండుట. 5. మూలకారణము. 6. సాధ్యత. 7. సామరస్యము. 8. యోగ్యత. 9. ఆనుకూల్యము. 10. సామర్థ్యము. 11. సమానతను దెలుపు నొక ప్రమాణము. 12. కావ్యగుణవిశేషము. 13. సంభోగము. 14. సంపద. 15. జ్ఞానము.

సంభవించు సం. అ. క్రి. కలుగు, పుట్టు, సంభవిల్లు.

ఆ. శాశ్వతకీర్తియు, సంభవించుఁ గలుగు సద్గతియును. భార. శాం. 2. 408.

వ. జాతిస్మరణ జ్ఞానంబు శిష్యులకుం బరమజ్ఞానదానంబుఁ జేసిన ఫలంబున నా కీభవంబున సంభవించె. మార్క. 2. 31.

సంభవిల్లు(లు) సం. అ. క్రి. సంభవించు, కలుగు, పుట్టు.

సీ. తనదుశక్తిత్రయంబున సమస్త ప్రపంచంబుల కభివృద్ధి సంభవిల్లెన్. కాశ. 1. 28.

తే. గీ. చలువమందుల శైత్యంబు సంభవిలక, యినుఁడు గుడిచిన నీరయ్యె నింతిమేను. ఫి. శకుం. 3, 44.

సంభవ్యము సం. వి. అ. పుం వెలఁగకాయ.

సంభారము సం. వి. అ. పుం. 1. చక్కఁగా భరించుట. 2. సేకరించుట. 3. చక్కఁగా భరించుట. 4. సమూహము.

సీ. హరిదశ్వ సంభారవారికాకృతియును. శృం. నై. 7. 24.

5. సామగ్రి. 6. సంపూర్ణత్వము. 7. సంపద. 8. సమృద్ధి. 9. అంశము, భాగము.

సంభావన సం. వి. ఆ. స్త్రీ. 1. భావించుట, ఊహించుట. 2. సమ్మానము. 3. తలఁపు. 4. ప్రసిద్ధి. 5. సాధ్యత. 6. అర్హత. 7. సామర్థ్యము. 8. సందేహము. 9. అనురాగము, ప్రేమ 10. అలంకార విశేషము 11. పొందుట. 12. పేరు.

సంభావనము సం. వి. అ న. సంభావన.

వ. ... మత్పురంబునకుఁ దోడ్కొనిపోయి మదీయంబులగు సకల సంపద్విభవంబులుం జూపి వివిధ సంభావనంబు లొనరించి. షోడశ. కు 7. 53.

సంభావించు సం. స. క్రి. 1. సమ్మానించు, 2. గౌరవించు.

కం. విను ధర్మమునకు బ్రాహ్మణజనము జనన దేశమగుట జనపతి, భక్తిం గొనియాడి యసూయావర్జనుఁడై తగు విప్రకోటి సంభావింపన్. భా. శాం. 2. 402.

వ. .... నన్ను రావించి యుచిత ప్రియసత్కారంబు లొనర్చి సంభావించి యిట్లనియె. మార్కం. పీఠి. 18.

కం. దేవత లచ్చెరువడి య, ద్దేవుని నయ్యాదుపుఁ గనుఁ గొని... సం, భావించె ధర్మమును నవనీవర ! యప్పరమవిభుఁడు నిరుపమలీలన్. భార. శాం 4. 170.

2. తలఁచు, ఊహించు.

శా. అంభోజానన భూమిపాలకునిచే నాశ్లిష్టయయ్యెన్ మదిన్. సంభావింప నతం డదృశ్యుఁ డగుటన్. నైష. 3. 114.

3. కొనియాడు, స్తుతించు.

వ. మహానుభావా భవదీయ భాషణ శ్రవణంబునఁ జిత్తంబు కలంకఁదేఱె నని సంభావించు. భార. ఉద్యో. 1. 214.

4. [illegible]

వ. సూర్యుఁడు వసిష్ఠమహాముని నతిగౌరవంబున [illegible] భావించె. భా. ఆది. 7. 5[illegible].

క. [illegible] సంగవునై [illegible], భావింపవ కాక నాఁడ పాండవుల [illegible], గోవిందునకె భా. ఉద్యో. 2. 203.

క. నావుడు వల్లనగుచు న, ద్దేవుఁడు గరుణించి మునుల దేవతలను సం, భావించె. భా. శాం. 5. 442.

5. మన్నించు, క్షమించు.

కం. గోవింద సంభ్రమము సం, భావింపుము మాకు నిదియ పరమధనంబు. భా. ఉద్యో. 3. 231.

6. ఓదార్చు.

క. ఎల్లింటినేఁటిలోనన, తల్లి వెదకించి తెత్తు ధన గుప్తిని నీ,వుల్లమున వగవ వలదని, చల్లని మాటలఁ దనూజ సంభావించెన్ విక్రమా. 7. 12[illegible].

సంభావితము సం. విశే. (అ. ఆ అ.) 1. చక్కఁగాఁ దలఁపఁబడినది. 2. ఊహింపఁబడినది. 3. యోగ్యమైనది. 4. అర్హమైనది 5. ఉత్పాదింపఁబడినది. 6. తృప్తిపఱుపఁ బడినది. సం. వి. అ. న. ఊహ.

సంభావ్యము సం. విశే. (అ. ఆ అ.) సంభవింపఁ దగినది.

సంభాష సం. వి. ఆ. స్త్రీ. 1. సల్లాపము.

కం. భూతంబుల దర్శింపమి, భూతస్పర్శనము భూతములయెడ సంభా, షాతంతత నొందమి నూ, రేతెరువు విమోక్ష సుఖ గరిష్ఠత వడయన్. భార. శాంతి. 6. 314.

2. అభివందనము. 3. పలుకరింపు. 4. ఒడంబడిక 5. సంకేతపదము. 6. యుద్ధనాదము.

సంభాషణము సం. వి. అ. న. సంభాష.

సంభాషము సం. వి. అ. పుం సల్లాపము

సంభాషించు సం అ. క్రి. మాటలాడు.

వ. తాపసోత్తంస యింతకాలంబునకు సుముఖుండవై నాతోడ సంభాషించుట కంటె వరంబులు గలవె. వరాహ. 7. 90.

సంభాషితము సం. విశే. 1. చెప్పఁబడినది. 2. పలుక

[illegible] సం. వి. అ. న. సంభాషణము.

సంభిన్నప్రలాపము సం. వి. అ. పుం. వ్యర్థాలాపము.

సంభిన్నము సం. విణ. అ. ఆ. అ.) 1. పూర్తిగా భిన్నమైనది. 2. చెదరినది. 3. విరిగినది. 4. కలఁత బెట్టఁబడినది. 5. బాగుగా వికసించినది. 6. బిగువైనది. 7. [illegible]. 8. ఎదురుతిరిగినది.

సంభిన్నవృత్తుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. ప్రవర్తనము విడిచినవాఁడు.

సంభుక్తము సం. విణ. (అ. ఆ. అ.) 1. తినఁబడినది. 2 బాగుగా అనుభవింపఁబడినది. 3. ఉపయోగింపఁబడినది.

సంభూతము సం. విణ. 1. పుట్టినది. 2. కలసినది. 3. కూడినది. 4. చాలినది.

సంభూతి సం. వి. ఇ. స్త్రీ. 1. పుట్టుక. 2. కలయిక. 3. అర్హత. 4. శక్తి. 5. జ్ఞానము. 6. అతిలోక ప్రభావము. 7. అంశము లేక అవతారము.

సంభూషించు సం. స. క్రి. 1. అలంకరించు. 2. పొగడు.

శా. జంభారిక్రియఁ జేరి యాత్మపురి నిచ్చల్ తల్లి
దండ్రుల్ ప్రజల్, సంభూషింప సమస్త రాజ్య
పదవీ సౌఖ్యంబుఁ జెందెం దగన్. రా. వి. 5.
101.

సంభృతము సం. విణ. 1. చక్కఁగా భరింపఁబడినది. 2. చక్కఁగా ధరింపఁబడినది. 3. సిద్ధముచేయఁబడినది. 4. చేకూర్పఁబడినది. 5. ఉంచఁబడినది 6. సంపూర్ణమైనది. 7. పొందఁబడినది.

కం. ఆనన్మౌళీలచేత శ,తానందుం డధికసంభృతా
నందుండై ... కళా. 6. 29.

మాలిని. సకృపకృతవిలాసా సంభృతానందభావా.
భాఁ. స్వర్గా. 27.

8. పోషింపఁబడినది. 9. గౌరవింపఁబడినది 10. [illegible].

సంభృతశ్రుతుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. పండితుఁడు. 2. ప్రతిభావంతుఁడు.

సంభృతస్నేహితుఁడు సం. విణ. మైత్రీపరిపూర్ణుఁడు.

సంభృతి సం. వి. ఇ. స్త్రీ. 1. చక్కఁగా భరించుట. 2. చక్కఁగా ధరించుట. 3. సేవించుట. 4. పోషణము. 5. నిండుతనము.

సంభేదము సం. వి. అ. పుం. 1. చక్కఁగా భేదించుట. 2. కలయిక. 3. నదీసంగమము. 4. వికసించుట. 5 కూడిక. 6. సమానత్వము 7. ఎదురుతిరుగుట.

సంభోగము సం. వి. అ. పుం. 1. అనుభవము. 2. సురతము. 3. మంచిసుఖము. 4. శృంగారభేదము.

సంభోగవేశ్మము సం. వి. న్. పుం. ఉంపుడుకత్తె గృహము.

సంభోగి సం. వి. న్. న. విషయలోలుఁడు.

సంభోగించు సం. అ. క్రి. 1. కలయు, రమించు.

శా. ... కోడలిని గానా నీకు నీపట్టితో, సంభో
గించిన యప్పుడే తెలియు నీ చందంబు దైత్యే
శ్వరా! ఉ. రా. 4. 707.

2. అనుభవించు.

సంభోజకుఁడు సం. వి. అ. పుం. భుజించువాఁడు.

సంభోజనము సం. వి. అ. న. విందు, కలసి భుజించుట.

సంభోజని సం. వి. ఇ. స్త్రీ. కలసి భుజించుట, సంభోజనము, విందులో నిచ్చు దక్షిణ.

సంభోజము సం. వి. అ. పుం. ఆహారము.

సంభ్రమము సం. వి అ. పుం. 1. గుండ్రముగాఁ దిరుగుట. 2. వేగిరపాటు.

చం. ఉదకముఁ గ్రోల వ్రేలెడుపయోదము
పొరుపకేళి సంభ్రమాభ్యుదయ గళద్రమాకబరి
పోలిక నొప్పు ... కళా. 4. 205.

3. కలఁత. 4. భయము. 5. భ్రాంతి. 6. గౌరవము.

మ. హిమశైలేంద్రుఁడు పల్కె మామక మనో
భీష్టంబు జేకూర మీకు మదీయాత్మజ నిచ్చి సంభ్ర
మము దళ్కొత్తన్ వివాహం బొనర్తు ముదం
బొప్పఁ బ్రతిగ్రహింపదగు...శివరహస్య. సంభవ.
3. 171.

7. అజ్ఞానము. 8. సంక్షోభము.

సంభ్రమించు సం. అ. క్రి. తత్తఱించు, వేగిరపడు.

మ. [illegible] సంభ్రమింపంగ సప్తర్షులై, [illegible]

ఆ బాన [illegible] పాముఘాతువు జాజ, నది గ్రహించి ఘటమునందు డించి, వరుణు చెంత మెలఁగ వరుణుండు కామించి, కదియ [illegible] [illegible]

సంక్రాంతము సం. విశే. (అ. ఆ. అ.) [illegible] తిరిగినది. [illegible]

సంక్రాంతి సం. వి. ఇ. స్త్రీ. [illegible] భము.

సంమంత్రణము సం. వి. అ. న. ఆలోచించుట.

సంమృష్టము సం. విశే. 1. బాగుగా శుద్ధము చేయఁబడినది. 2. తుడుచఁబడినది. 3. వడగట్టఁబడినది.

సంయంత సం. విశే. (ఋ. త్రీ. ఋ.) నిరోధించువాఁడు. అడ్డగించువాఁడు.

సంయంత్రితము సం. విశే. ఆపఁబడినది.

సంయతము సం. విశే. (అ. ఆ. అ.) 1. అడ్డగింపఁబడినది. 2. అణచఁబడినది. 3. బద్ధము, కట్టఁబడినది. 4. చెఱఁబెట్టఁబడినది. 5. సిద్ధమైనది. 6. ఏర్పఱుపఁబడినది,

సంయతుఁడు సం. వి. అ. పుం. 1. ఇంద్రియముల నిగ్రహించినవాఁడు; సన్న్యాసి. 2. శివుఁడు

సంయతవాక్కు సం. విశే. చ్. 1. వాఙ్నిగ్రహము కలవాఁడు. 2. నిశ్శబ్దముగా నుండువాఁడు, మౌని.

సంయతాంజలి సం. విశే (ఇ) కూర్పఁబడిన దోసిలి కలవాఁడు, అంజలి పట్టినవాఁడు.

సంయతాక్షుఁడు సం. విశే. (అ. ఈ. అ.) మూసికొనఁబడిన కన్నులు గలవాఁడు.

సంయతాత్ముఁడు సం. విశే. (న్) ఆత్మ నిగ్రహము కలవాఁడు.

సంయతాహారుఁడు సం. విశే. (అ. ఆ. అ.) నియమితమైన యాహారము గలవాఁడు, మితముగాఁ దినువాఁడు.

సంయతి సం. వి. ఇ. స్త్రీ. 1. తపస్సు. 2. ఆత్మనిగ్రహము.

సంయతోపస్కరుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. సిద్ధము చేసికొనబడిన గృహోపకరణములు గలవాఁడు. 2. ఇంటి సామగ్రి భద్రపఱుచుకొనినవాఁడు.

సంయత్తము సం. విశే. (అ. ఆ. అ.) 1. సిద్ధమైనది. 2. కావలిలో నున్నది 3. రక్షితమైనది 4. జాగరూకమై యున్నది.

సంయత్తు సం. వి. త్. స్త్రీ. యుద్ధము, పోరు.

సంయత్వచుఁడు సం. విశే. అ. ఆ. అ. మౌని, మాటలాడనివాఁడు,

సంయద్వరుఁడు సం. వి. అ. పుం. రాజు, నియంతృశ్రేష్ఠుఁడు.

సంయమనము సం. వి. అ. న. 1. నిరోధము, అడ్డగింపు. 2. లోపలికి గ్రహించుట. 3. బంధనము, కట్టుట. 4. చెఱలో నుంచుట. 5. ఇంద్రియ నిగ్రహము. 6. నియమ విశేషము. 7. చతుశ్శాలము, మండువాలోఁగిలి,

సంయమని సం. వి. ఈ. స్త్రీ. యముని పట్టణము.

సంయమనుఁడు సం. వి. అ. పుం. 1. నిరోధించువాఁడు. 2. శాసకుఁడు. 3. రాజు.

సంయమము సం. వి. అ. పుం. 1. (చిత్త) నిరోధము; నిగ్రహము; వశపఱుచుకొనుట. 2. ధ్యానధారణ సమాధులనెడి యోగ సంబంధమైన తుది మూఁడవస్థలు 3. నియమ విశేషము; హింసాదుల నుండి విరమించుట. 4. తపోఽభ్యాసము. 5. సుఖదుఃఖాద్యనుభవము. 6. వ్రతాంగముగాఁ బూర్వదినమునఁ జేయఁదగిన నియమము. 7. ప్రయత్నము.

సంయమి సం. వి. (న్. నీ. న్.) 1. (చిత్తము) నిగ్రహించిన వాఁడు. 2. నిరోధించినవాఁడు 3. వశపఱుచుకొనినవాఁడు, 4. కామాది వికారముల నణఁచినవాఁడు.

సంయమి సం. వి. న్. పుం. 1. యతి 2. సన్న్యాసి.

ఉ. భ్రాజితవృత్తిమైఁ బరగు భారతసంహిత సంయమీంద్రులారా! జయనామకం బగుచు రాజితభంగి జగత్త్రయంబునన్ బూజిత కీర్తియై నెగడు.
భార. స్వర్గా. 89.

ద్వి. సంయమివరుఁడు వాచంయముం డగుచు.

ప. మ. 3. పుట. 185.

సంయమితము^{1} సం. విశే. (అ. ఆ. అ.) 1. నిరోధింపఁబడినది: నిగ్రహింపఁబడినది. 2. కట్టఁబడినది. 3. అణఁపఁబడినది, నిలుపఁబడినది 4. సంఘముగాఁ జేసినది

సంయమితము^{2} సం. వి. అ. న. నిగ్రహించుట.

సంయమము సం. వి. అ. పుం. అస్థిపంజరము

సంయాత్ర సం. వి. ఆ. స్త్రీ. 1 సముద్రయానము. 2. కలిసి పయనించుట.

సంయానము^{1} సం. వి. అ. పుం. పోఁతపోసెడి యచ్చు.

సంయానము^{2} సం. వి. అ. న. 1. అనుసరణము, వెంబడించుట. 2. ప్రయాణము, యాత్ర. 3. శవమును దీసికొనిపోవుట. 4. బండి; శకటము.

సంయామము సం. వి. అ. పుం. సంయమము.

సంయావము సం. వి. అ. పుం. 1. నేయి మొదలగు వానితోఁ బక్వము చేసిన గోధుమ భక్ష్య విశేషము: సారెసత్తులు (శ. ర.) (ఘృతక్షీరగుడ గోధూమ పాకజము అని వాచ.).

సంయుక్తము సం. విశే. (అ. ఆ. అ.) 1 చక్కఁగాఁ గూడినది, ఏకమైనది. 2. మిశ్రమైనది; కలసినది 3. అనుసరింపఁబడినది; వెంబడింపఁబడినది, 4. సంపన్నము, కలిగియున్నది.

సీ. శివభక్తి సంయుక్త చిత్తులకును ... శివధర్మ 2. 34.

సంయుగము సం. వి. అ. పుం. 1. కలయిక, ఐక్యము 2. యుద్ధము; పోరు 3. సన్నిహితత్వము.

సంయుగగోష్పదము సం. వి. అ. న. అల్పకలహము. (గోష్పదము నందలి యుద్ధము.)

సంయుగమూర్ధము సం. వి. న్. పుం. అనిమొన, రణాగ్రము.

సంయుజ సం. వి. అ. కలయిక, సంబంధము.

సంయుజుఁడు సం. విశే. జ్. 1. సంబంధము కలవాఁడు. 2. సద్గుణ సమేతుఁడు.

మత్తకోకిల :

స్నాతకుండును ఋత్విజుండును సద్గురుండును నిష్టుఁ
డున్ భూతలేశుఁడు సంయుజుండును బూజనీయులు
...సభా. 2. 4

సంయుతము సం. విశే. (అ. ఆ. అ.) 1. కూడినది; కలసినది.

ద్వి. సంయమివరుఁడు వాచంయముం డగుచు, సంయుత విద్యానుషక్తుఁడై యుండె. ప. మ. 3. పుట 185.

2. సంపన్నము, కూడియున్నది; కలిగియున్నది

వ. ప్రదీప్తాక్షత గంధ సంయుతంబును.... శివధర్మ. 2. 38.

సంయుతి సం. వి. ఇ. స్త్రీ. 1. గ్రహముల కూటము. 2. రెండు సంఖ్యల మొత్తము.

సంయోగము సం. వి. అ. పుం. 1. కూడిక, కలయిక. 2. సమాన ప్రయోజనము గల యిరువురు రాజుల మైత్రి. 3 (తర్క.) ఇరువదినాల్గు గుణములలో నొకటి. 4. (వ్యాక.) నడుమ నచ్చులేని హల్లులు, సంయుక్తాక్షరము. 5. రెండుగ్రహముల కూటమి. 6. మైథునము. 7. వైవాహిక సంబంధము. 8. మొత్తము.

సంయోగ విరుద్ధము సం. వి. అ. న. ఇతర వస్తు సంయోగమున విరుద్ధ గుణము గలిగెడు వస్తువు: వేఱు వస్తువు గలుపుటచే నపాయకరమగు నాహార పదార్థము.

సంయోగి సం. విశే. న్. 1. కలుపఁబడినది 2. ఏకము చేయఁబడినది, 3. కలియునది. వివాహితుఁడు.

సంయోజనము సం. వి. అ. న. 1. చక్కఁగాఁ గూర్చుట, కలుపుట.

శా. చేసెం గావలయున్ విరించి నిఖిల స్త్రీపుంస సంయోజనాభ్యాస ప్రౌఢి ప్రకాశమొందఁ గడు పియ్యంబైన సంసర్గము. శృం. నై. 6. 75.

2 రతిపొందు 3 కలయిక.

సంయోజించు సం. స. క్రి. చక్కఁగాఁ గూర్చు.

వ. ఎయ్యది యకారాది వర్ణంబు లేకత్వంబు నొందునట్లుగా సంయోజింప నాద్గుణ యను సంధిఁ గూడి మంత్రత్వంబు నొందు. కాశీ. 6. 250.

సంయోజితము సం. విశే. (అ. ఆ. అ.) మఱియొక దానితోఁ గూర్పఁబడినది.

సంయోధము సం. వి. అ. పుం. యుద్ధము

సంరంభము సం. వి. అ. పుం. 1. ఆరంభము. 2. సంక్షోభము 3. కోపము. 4. గర్వము 5. ఉద్రేకము.

క. ... [illegible] గరియు నెఱుఁగన [illegible] వెడఁద ఒమ్మంద కౌతుక సంరంభంబున సంక్రమించుచున్నయది. కళా. 2. 10.

6. ద్వేషము. 7. శత్రుత్వము వహించుట 8. అతిశయము. 9. తీవ్రస్థితి.

సంరంభరసము సం. విశే. (అ. ఆ. అ.) 1. మిగుల రేఁగినది. 2. మిక్కిలి కోపము గలది.

సంరంభవేగము సం. వి. అ. పుం. కోపాతిశయము; కోపతీవ్రత.

సంరంభి సం. విశే. (న్. జీ. న్.) 1. క్షుబ్ధము; కలత నొందినది. 2 రేఁగినది, ఉద్రేకించినది. 3. కోపము గలది, గర్వము గలది.

సంరంభించు సం. అ. క్రి. 1. వేగిరపడు. 2. తహతహ నొందు.

శా. రక్షస్సంఘము మీఁద నిర్జరులు సంరంభించి యుద్ధార్థులై ... ఏఁగుదెంచిన ... భాగ. 7. 223.

సంరక్తము సం. విశే. (అ. ఆ. అ.) 1. మిక్కిలి యెఱ్ఱనిది.

సీ. ప్రకట తాంబూల రాగ సంరక్తమైన ప్రాగ్దిశా కాంతబింబాధరంబువోలె. భీమ. 2 40.

2. కామాది వికారము గలది. 3. కోపముచే నెఱ్ఱవాఱినది. 4. మోహించినది; వలచినది 5. మనోహరమైనది; చక్కనిది.

సంరక్షణము సం. వి. అ. న. 1. రక్షించుట; కాపాడుట. 2. వశము, ఆధీనత.

సంరక్ష (ము) సం. వి. ఆ. స్త్రీ. (అ. పుం.) రక్షించుట; కాపాడుట.

సంరక్షించు సం. స. క్రి. కాపాడు.

కం. జనని యయి తానె కనియెన్, జనకుండై
తానె పిదప సంరక్షించెన్, దనయుల వనచరకుల
నిధి, ననఁగాఁ జను ఋక్షవిభుఁ డర్కకులేంద్రా!
ఉ. రా. 5. 167.

సంరబ్ధము సం. విశే. (అ. ఆ. అ.) 1. రేఁగినది; ఉద్రేకించినది 2. [illegible] 3. [illegible]నది; [illegible]నది. 4. వ్యాకులమైనది, కలత నొందినది 5. దగ్గఱఁగాఁ గలిసినది

సంరాధనము సం. వి. అ. న. 1. ఆరాధించుట, పూజ చేయుట, సంతోషపెట్టుట 2. సాధించుట, నెఱవేర్చుట. 3. చక్కఁగాఁ [illegible] ధ్యానము.

సంరాద్ధి సం. వి. ఇ. స్త్రీ. 1. సిద్ధి 2 జయము.

సంరావణము సం. వి. అ. న. [illegible]రావము.

సంరావము సం. వి. అ. పుం. 1. అఱపు, గోల; కలకలము. 2. ధ్వని, చప్పుడు.

సంరిహాణము సం. వి. అ. న. ప్రేమతో నాకుట (గోవు వత్సమును వలె).

సంరుగ్ణము సం. విశే. (అ. ఆ. అ.) ఖండ ఖండములైనది.

సంరుజనము సం. వి. అ. న. బాధ, నొప్పి.

సంరుద్ధము సం. విశే. (అ. ఆ. అ.) 1. అరికట్టఁబడినది. నిరోధింపఁబడినది. 2. ముట్టడింపఁ బడినది. 4. కప్పఁబడినది, ఆచ్ఛాదింపఁబడినది. 5. నిరాకరింపఁబడినది. 6. నిర్బంధింపఁబడినది.

సంరూఢము సం. విశే. (అ. ఆ. అ.) 1. చక్కఁగాఁ బెరిగినది. మొలచినది, అంకురించినది. 3 వేళ్ళు పాఱినది స్థిరపడినది. 4 మానినది (వ్రణము). 5. ధైర్యము కలది.

మ. హరిసంఘంబులు గొల్చిరా సహస వాతాపత్య సంరూఢుఁడై దశావ. 7. 123.

సంరోధనము సం. వి. అ. న. నిరోధము, అడ్డగింత.

సంరోధము సం. వి. అ. పుం. 1. పూర్తిగానడ్డగించుట, నిరోధము 2. ముట్టడి. 3. బంధము; కట్టు. 4. ముందుకునెట్టుట, త్రోయుట (మే. ని.).

సంరోధించు సం. స. క్రి. అరికట్టు, నిరోధించు.

శా. గోపాలత్వ విరూపుఁడైనకతనన్ గ్రావార్గలంబై మదిన్, రూపింపంజాల కేను నిన్ను నిట సంరోధించి బాధించితిన్. హరి. పూ. 7. 199.

శా. ... ఇట్టి ఘనులన్ జిత్రంబు నేఁడిట్లు సంరోధించె నృపుల [illegible] మగధేంద్రుం డంచు .... భాగ. 10 పూ. 1558.

వ. వేలాఁ దనుగొప్పసంవసరంబు మఱునాఁటి యహంబున ఘటికాదశకంబునకుఁ బ్రవేశించితి. నీ. యా. పు. 9.

సంవసించు సం. అ. క్రి. 1. నివసించు.

సీ. సంవసింతు మహాశ్మశానభూములఁ గాన నేనుం డుట మహాశ్మశాన మయ్యె. కాశీ. 5. 10.

2. కాలము గడుపు.

సంవహనము సం. వి. అ. న. 1. త్రోవచూపుట. 2. ప్రకటించుట. 3. వడిపించుట.

సంవహము సం. వి. అ. పుం. సప్తమారుతములలో మూఁడవది.

సంవాదము సం. వి. అ. పుం. 1. పరస్పర సంభాషణము. 2. చర్చ. 3. సమాచారము లొకరి కొకరు తెలుపుకొనుట. 4. వార్త, సమాచారము. 5. సమ్మతి, అంగీకారము, ఒప్పుదల. 6. పోలిక, సామ్యము. 7. కలిసికొనుట. 8. అభియోగము.

సంవాది సం. విశే. (వ్. నీ. న్.) సంభాషించువాఁడు. మాటలాడువాఁడు. 2. పోలినది, సమముగా మన్నది.

సంవాదించు సం. అ. క్రి. సంవాదము చేయు.

వ. ఇట్లు తమలో సంవాదించి య య్యన్నదమ్ములు ముప్వురు విభక్తులై పిన్నాతని నొంటిఁజేసి పెద్దవారిద్దఱు పొద్దికలై కలిసియుండిరి. భోజరా. 6. 148.

సంవాదము సం. వి. అ. పుం. 1. కప్పుట, దాఁచుట. 2. (వ్యాక.) వర్ణోచ్చారణమునందలి ప్రయత్న విశేషము (కంఠబిలమును సంకోచింపఁ జేయుట.). 3. తక్కువగుట, న్యూనమగుట. 4. రక్షించుట. 5. ఏర్పఱుచుట. 6. ఆటంకము.

సంవాసనము సం. వి. అ. న. వసతి నిచ్చుట.

ఉ. వ్యాసమునీంద్రు సారకరుణాతిశయంబున భారతార్థము, ద్భాసితమైన యట్టి మతభాగ్యవతున్ సకలాగమార్థ సంవాసన మావహిల్లు ... భార. స్వరా. 82.

సంవాసము సం. వి. అ. పుం. 1. కలిసి నివసించుట. 2. సహవాసము.

గీ. వైరమత్సర స్నేహసంవాస కాల్యగర్వశోకాదులైన హృద్గతవికార, ముల దొరంగి. భార. స్వర్గ. 52.

3. ఇల్లు. 4. పదుగురు సమావేశమగుట కేర్పడిన బయలు. 5. స్త్రీపురుష సంయోగము.

సంవాసితము సం. విశే. (అ. ఆ. అ.) 1. సువాసన గలదిగాఁ జేయఁబడినది. 2. దుర్గంధము గలదిగాఁ జేయఁబడినది.

సంవాహకుఁడు సం. వి. అ. పుం. 1. ఒడలు పట్టువాఁడు. 2. చక్కఁగా మోసికొని పోవువాఁడు.

సంవాహన సం. వి. ఆ. స్త్రీ. 1. తీసికొని పోవుట, మోసికొని పోవుట. 2. ఒడలు పట్టుట, అంగమర్దనము. 3. ముందరికి ద్రోయుట.

సంవాహనము సం. వి. అ. న. సంవాహన.

సంవాహము సం. వి. అ. పుం. 1. తీసికొని పోవుట, మోసికొని పోవుట. 2. దగ్గరగా నొక్కుట. 3. ఒడలు పట్టుట. 4. విపణిస్థలము. 5. వినోద ప్రదేశము.

సంవాహుఁడు సం. వి. అ. పుం. సంవాహకుఁడు.

సంవిలగ్నము సం. విశే. (అ. ఆ. అ.) 1. క్షోభపడినది. కలఁత నొందినది. వికలమైనది. 2. భయపడినది. బెదరినది. 3. అటునిటు కదలునది.

సంవిజ్ఞాతము సం. విశే. (అ. ఆ. అ.) 1. అందఱకును దెలిసినది. 2. సాధారణముగా సంగీకరింపఁబడినది.

సంవిజ్ఞానము సం. వి. అ. న. 1. అంగీకారము. 2. సంపూర్ణావబోధము. 3. జ్ఞానము.

సంవిత్తి సం, వి, ఇ స్త్రీ. 1. జ్ఞానము, ఎఱుక. సుఖదుఃఖాద్యనుభవము. 2. బుద్ధి, అవబోధము. 3. స్మరణము, జ్ఞప్తి. 4. అంగీకారము, ఒప్పుదల. 5. భావసామరస్యము, మతస్సమాధానము.

సంవిత్తు సం. వి. త్. స్త్రీ. 1, జ్ఞానము. 2. స్మృతి. 3. సమ్మతి, అంగీకారము, ఒప్పుదల. 4. ఆచారము. 5. యుద్ధము. 6. యుద్ధసంకేతము. 7. కావలివాని సంకేతము. 8. నామధేయము, పేరు. 9. గుర్తు, చిహ్నము. 10. సంతోషము. 11. (సుఖదుఃఖాదుల యందు) పాల్గొనుట, సానుభూతి.

12. సమాధి, ఏకాగ్రత. 13. సంభాషణము. 14. భంగు. 15. వార్త. 16. ప్రణాళిక, పథకము. 17. ప్రతిజ్ఞ.

సంవిద సం. వి. ఆ. స్త్రీ. ఒడంబడిక, సమ్మతి.

సంవిదానము సం. విశే. (అ. ఆ. అ.) సంభాషించునది

సంవిదితము^{1} సం. విశే. (అ. ఆ. అ.) 1. చక్కఁగాఁ దెలిసికొనఁబడినది, 2. గుర్తుపట్టఁబడినది. 3. ప్రసిద్ధమైనది, 4. పరిశోధన చేయఁబడినది, పరిశీలింపఁబడినది, 6, ఉపదేశింపబడినది, బోధింపఁబడినది.

సంవిదితము^{2} సం. వి. అ. న. ఒప్పుదల, సమ్మతి.

సంవిధ సం. వి ఆ. స్త్రీ. 1. ఏర్పాటు 2. జీవిక, జీవనపద్ధతి, జీవనాధారము.

సంవిధానకము సం. వి. అ. న. 1 నాటకమున గథా విషయములను గ్రమముగాఁ గూర్చుట. 2. వింత పని, అద్భుతకృత్యము.

సంవిధానము సం. వి. అ. న. 1. ఏర్పాటు. 2. జరుపుట, ఆచరణము. 3. పద్ధతి. 4. క్రియ, పని. 5. కథావిషయములను గ్రమముగా నేర్పఱుచుట, 6. నిర్వహణము.

సంవిధి సం. వి. ఇ. పుం. 1. ఏర్పాటు. 2, కూర్పు.

సంవిభక్తము సం. విశే. (అ. ఆ అ.) వేఱు చేయఁబడినది, విభజింపఁబడినది,

సంవిభాగము సం. వి. అ. పుం. 1. విభజనము. 2. పంచుట. 3. భాగము, పాలు, వాటా, 4. దానము.

సంవిభాగించు సం. స. క్రి. పంచు, విభజించు.

సీ. పోష్యుల నెయ్యెడఁ బ్రోవక యుండునువిప్రుల నతిథుల వ్యథయ పుచ్చు... ఆ. జనునె నిజధనంబు సంవిభాగించి యీ, వలయు సాధురక్ష వలయుఁ జేయ. భార. అరణ్య. 1. 30.

సంవిభాగి సం. విశే. (న్. నీ. న్.) 1. భాగస్వామి. 2. పాల్గొనువాఁడు.

సంవిష్టుడు సం. విశే. (అ. ఆ. అ.) 1. నిద్రించినవాఁడు. కూడఁబ్రవేశించినవాఁడు. 3. కలిసి కూర్చుండినవాఁడు. 4. దుస్తులు ధరించినవాఁడు.

సంవీక్షణము సం. వి. అ న. 1. అన్ని దెసలకుఁ జూచుట. 2. వెదకుట. 3. తత్పరతతోఁ జూచుట.

సంవీక్షించు సం. స. క్రి. చూచు.

మ.... ఆ, విపులానాగనివాసనాకముల సంవీక్షించి వైధాత్రశా. ద్రపురంబుల్ గని దేవి నిన్నిచట సందర్శింప నేతెంచితిన్. వరాహ. 11. 36.

మ. ... ఇది వారణాసి జహ్నుకన్య యిదె సంవీక్షింపుమా శోభన, ప్రదునిన్ డుంఠి వినాయకున్, రుక్మాం. 5. 63.

సంవీతము సం. విశే. (అ. ఆ. అ.) 1. దుస్తులు ధరించునది. 2. కప్పఁబడినది. 3. అలంకరింపఁబడినది. 4. పరివేష్టింపఁబడినది. చేట్టుకొనఁబడినది.

సంవృత్తము సం. విశే. (అ. ఆ. అ.) 1. మ్రింగఁబడినది. 2. నాశనము చేయఁబడినది.

సంవృతము^{1} సం. విశే. (అ. ఆ. అ.) 1. కప్పఁబడినది. 2. దాఁచబడినది. 3. రహస్యమైనది, గూఢమైనది. 4. విరమించినది. 5. ముణుఁచుకొనునది. 6. ప్రభువు స్వాధీనము చేసికొన్నది. జప్తి చేయఁబడినది. 7. చుట్టుకొనఁబడినది, ఆవరింపఁబడినది. 8. నిండినది. 9. అనుసరింపఁబడినది.

సంవృతము^{2} సం. వి. అ. న. 1. నిర్జన ప్రదేశము, ఏకాంతస్థలము. 2. (వ్యాక.) వర్ణోచ్చారణ మందలి ప్రయత్న విశేషము (సంవార ప్రయత్నము).

సంవృతమంత్రుఁడు సం. విశే. అ. తన ఆలోచనలను లేక ఉద్దేశ్యములను గూఢముగా నుంచువాఁడు.

సంవృతి సం. వి. ఇ. స్త్రీ. 2. కప్పుట, ఆచ్ఛాదించుట. 2. దాఁగుట. 3. రహస్యమైన యుద్దేశము.

సంవృత్తము సం. విశే. (అ. ఆ. అ.) 1. జరిగినది, సంభవించినది. 2. నెఱవేఱినది, సఫలమైనది. 3. ప్రోఁగు చేయఁబడినది. 4. కడచినది. గతించినది. 5. కప్పఁబడినది. 6. అమర్పఁబడినది.

సంవృత్తి సం. వి. ఇ. స్త్రీ. 1. సంభవించుట. జరుగుట. 2. నెఱవేరుట.

సంవృత్తుఁడు సం. వి. అ. పుం. వరుణుఁడు.

సంవృద్ధము సం. విశే. (అ. ఆ. అ.) 1. పెరిఁగినది,

వృద్ధి పొందినది. 2. ఎత్తైనది. 3. పెంపొందినది. 4. వికసించినది.

సంవృద్ధి సం. వి. ఇ. స్త్రీ. 1. సమగ్రమైన పెరుగుదల. 2. శక్తి, బలము.

సంవేగము సం. వి. అ. పుం. 1. భయహర్షాదులచేఁ గలిగిన త్వర, సంభ్రమము. 2. తీవ్రవేగము. మిక్కిలివడి, 4. మిక్కుటమగు బాధ.

సంవేదన సం. వి. ఆ. స్త్రీ. 1. సంవేదము, 2. అనుభవము.

సంవేదనము సం. వి. అ. న. సంవేదన.

సంవేదము సం వి. అ. పుం. 1. జ్ఞానము, ఎఱుక. 2. సుఖ దుఃఖాద్యనుభవము.

సంవేశనము సం. వి. అ. న. 1. రతి, సురతము. 2 నిద్రకేగుట. 3. ఆసనము.

సీ. వగర సంవేశనానందకళయు. శృం. నై. 7. 24.

సంవేశము సం. వి. అ. పుం. 1. నిద్ర, 2. ఆసనము, పీఠము. 3. రతి, సురతము, రతిబంధవిశేషము. 4. స్వప్నము. 5. నిద్రించుగది.

సంవేశించు సం. అ. క్రి. నిద్రించు.

శా. ....."చాల్, చాలుం బొ"మ్మని యల్కమూఱు మొగమై చంద్రాస్య నిద్రించె న, వ్వేళన్ కాంత మహార్ణవం బనఁగ సంవేశించె నమ్మౌనియున్. అహల్యాసం. 3. 68.

సంవేశిని సం. వి. ఈ. స్త్రీ. మొగసాల.

సంవేల్లితము సం. విశే. (అ. ఆ అ.) 1. సంవర్ధితము. 2. బాగుగాఁ గదలింపఁబడినది.

సంవ్యవహారము సం. వి. అ. పుం. 1. విహితకృత్యము పని. 2. వాణిజ్యము, బేహారము.

సంవ్యానము సం. వి. అ. న. 1. కప్పు, ఆచ్ఛాదనము, 2. వస్త్రము, బట్ట. ఉత్తరీయము, పైబట్ట.

సంవ్యూహము సం. వి. అ. పుం. 1. కూడిక. 2. ఏర్పాటు.

సంశప్తకుఁడు సం. వి. అ. పుం. 1. యుద్ధము నుండి వెనుకకు మరలనని ప్రతిజ్ఞ చేసినట్టియు, నితరులను యుద్ధము నుండి పాఱిపోకుండఁ జేసినట్టియు యోధుఁడు. ప్రతిజ్ఞ చేసి యుద్ధమునుండి మరలని యోధుఁడు అని వాచ. 2. ఎన్నుకొనఁబడిన శూరుఁడు. 3. సహయోధుఁడు, కూడి యుద్ధము చేయు యోధుఁడు, 4. ఒకని జంపెదనని ప్రతిజ్ఞ చేసి కుట్ర పన్నినతఁడు.

సంశబ్దనము^{1} సం. వి. అ. న. 1. ధ్వని చేయుట 2. స్తుతించుట, పొగడుట. 3 పిలుచుట. 4. ఉదాహరించుట.

సంశబ్దనము^{2} సం. వి. అ. పుం. సంశబ్దనము.

సంశమనము సం వి. అ న. 1. ఉపశమింపఁ జేయుట. 2. శమనకరమైన మందు.

సంశమము సం వి. అ. పుం. సౌఖ్యము.

సంశయము సం .వి. అ. పుం 1. సందేహము, నిశ్చయము లేమి.

ఉ. ఆ వసుధాధినాథుని ... ముంచెఁ దాఁ ద్రిలోకీ విజయార్జితంబు లగు కీర్తిభరంబులు సంశయాంబుధిన్. శృం. నై. 1. 81.

2. (న్యాయ) ఇరుతెఱఁగులయిన యథార్థజ్ఞానములలో నొకటి, ఒక్క ధర్మియందు విరుద్ధధర్మద్వయముండుటచేఁ గలిగిన నిశ్చయాభాసము. 3. అనుమానము, ఊహ. 4 అపాయము. 5. సంభావ్యత.

సంశయచ్ఛేది సం విశే. న. సందేహము తొలగించునది

సంశయాక్షేపము సం వి. అ. పుం. ఒక అలంకారము.

సంశయాత్ముఁడు సం. విశే. న్. (పుం. లిం.) అనుమానించు హృదయము కలవాఁడు. (స్త్రీ. లిం. సంశయాత్మ) న. లిం. సంశయాత్మము.

సంశయానుఁడు సం. విశే (అ. ఆ అ.) సంశయించువాఁడు.

సంశయాపన్నుఁడు సం. విశే (అ. ఆ. అ.) 1. సందేహమును బొందినవాఁడు. అనుమానపడినవాడు.

సంశయాళు(లు)వు సం. విశే. ఉ. సంశయించువాఁడు, సంశయానుఁడు.

సంశయించు సం. అ. క్రి. సందేహించు.

ఆ. శిశువు మంట నెద్దు చేయుచుఁ జెఱుచుచు, వాఁడు నట్లపోలెనఖిలభూతసృష్టిఁ దాన చేయుఁ జెఱుచు నప్పరమాత్మ యిదె నిజంబు సంశయింపవలదు. వరాహ. 2. 19.

ఉ. ఒక్కటి సంశయిం చడుగనొల్లక యొక్కటి గూడఁబోక యే,దొక్కటియైనఁ గోరి. ప్రబోధచం. 5. 12.

సంశయిత సం. విశే. (బు. త్రి. బు.) సందేహపడుఁ వాఁడు, సంశయించువాఁడు.

సంశయితము సం విశే. (అ. ఆ. అ.) 1. అనిశ్చితమైనది. 2. సందేహింపఁబడినది. 3. సందేహాస్పదమైనది. 4. అపాయము గలది, అపాయమొందినది.

సంశరణము సం. వి. అ. న. 1. యుద్ధారంభము 2. శరణము పొందుట.

సంశితము సం. విశే. (అ. ఆ. అ.) 1. వాఁడియైనది, వాఁడిపెట్టఁబడినది. 2. నిశ్చయింపఁబడినది. 3. పని యందు నేర్పుగలది.

సంశితవ్రతుఁడు సం. విశే. (అ. ఆ. అ.) ప్రతిన నెఱవేర్చినవాఁడు.

సంశితాత్ముఁడు సం. విశే. న్. (అ. పుం.) 1. నియమితమనస్కుఁడు. 2. సన్మార్గము నందేకాగ్రమైన మనస్సు గలవాఁడు. (స్త్రీ. లిం. సంశితాత్మ, న. లిం సంశితాత్మము.)

సంశితి సం. వి. ఇ. స్త్రీ. 1. సందేహము, సంశయము.

సంశీలనము సం, వి. అ. న. సక్రమమైన అభ్యాసము.

సంశుద్ధము సం. విశే. (అ. ఆ. అ.) 1. పరిశుభ్రమైనది, శుద్ధమైనది, నిష్కల్మషమైనది. 3. ప్రాయశ్చిత్తముచేఁ బరిహారము కలుగఁజేయఁబడినది. 4. ఋణమునుండి గాని, దోషము నుండి గాని విముక్తి నొందినది. 5. పరిశీలింపఁ బడినది. 6. పరీక్షింపఁబడినది.

సంశుద్ధి సం. వి. ఇ. స్త్రీ. 1. పాత్రములు మున్నగు వానిని శుద్ధిచేయుట.

గీ. పాత్రసంశుద్ధి కార్యంబు పస్తరించి యూరకుండిరి. భీమ. 2. 135.

2. దేహాదులను శుభ్రపఱుచుట.

గీ. ... స్నానమాచరింప సంశుద్ధియగు విజ్ఞా. కాం. 1. 56.

3. తప్పుదిద్దుట. 4. (అప్పు) పూర్తిగాఁ దీర్చివేయుట 5. పరిశుద్ధి, నైర్మల్యము.

సంశూనము సం. విశే. (అ. ఆ. అ.) ఉబ్బినది, వాచినది, క్రొవ్వినది.

సంశోధనము సం. వి. అ. న. 1. పాత్రాదులను శుద్ధిచేయుట. 2. దేహము మున్నగు వానిని శుభ్రపఱుచుట. 3. అప్పు తీర్చివేయుట.

సంశోధించు సం. స. క్రి. పరిశీలించు. విచారమొనర్చు.

సీ. కరవల్లిఁ జింతించుఁ గరము సంశోధించుఁ బ్రాణోపనిషదభిప్రాయ మరయు. కాశీ. 2. 161

సంశోభిల్లు సం. అ. క్రి. ప్రకాశించు; ఒప్పు.

శా. జంభధ్వంసి వరంబున న్గనిన యస్త్రంబు న్మహాసారమున్, శుంభద్విక్రమ బాహుదర్పములు సంశోభిల్ల వేసెన్. హర. 7. 174.

మ. .... మహా, సుర యోధాన్వితమైన యానమున సంశోభిల్లెఁ బూర్ణేందు సుస్థిర కాంతిన్ బలి చామర ధ్వజచమూదీప్త స్థితిన్ ముందటన్. భాగ. 8. 330

సంశ్చత్తు సం. వి. త్. న. 1. యుక్తి. 2. ఇంద్రజాలము. 3. భ్రాంతి. (పుం.) గారడివాఁడు.

సంశ్యానము సం. విశే. (అ. ఆ. అ.) 1. ముడుఁచుకొనినది, సంకుచితము, 2. పేరుకొనినది, గడ్డకట్టినది. 3. దొర్లినది. 4. ఎండినది, శుష్కించినది.

సంశ్రయణము సం. వి. అ. న. ఆసక్తి.

సంశ్రయము సం. వి. అ పుం. 1. ఆశ్రయము, అండ. ఉనికిపట్టు 2. ఆశ్రయించుట, రక్షణము నపేక్షించుట. 3. శరణము, రక్షణ స్థానము. 4. ఆసక్తి. 5. అంశము.

సంశ్రయించు సం. స. క్రి. ఆశ్రయించు, సేవించు.

తే. ...మహత్తత్త్వకలితు, సంశ్రయింతు మహాత్మ ప్రవృత్తిఁ గోరి. భార. శాం. 4. 22.

గీ. సర్గ సంసాఃరూపిని సంశ్రయింతు, నభవుభీమేశ్వరేశ్వరు నభిలషింతు. భీమ. 8. 204.

సంశ్రవణము సం. వి. అ. న. 1. చక్కఁగా వినుట. 2. చెవి.

సంశ్రవము^{1} సం. వి. అ. పుం. బాగుగా వినుట, శ్రద్ధతో వినుట. 2. ఒడంబడిక, అంగీకారము. వాగ్దానము.

సంశ్రవము^{2} సం. వి. అ. న. ప్రఖ్యాతి.

సంశ్రితుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. ఆశ్రయించినవాఁడు, అండ చేరినవాఁడు. 2. రక్షింపఁబడినవాఁడు. 3. కలసినవాఁడు. 4. ఆశ్రయించినవాఁడు. వి. అ. పుం. ఆశ్రితుఁడు, సేవకుఁడు.

సంశ్రుతము సం. విశే. (అ. ఆ. అ.) 1. అంగీకరింపఁబడినది, ఒప్పుకొనఁబడినది. 2. బాగుగా వినఁబడినది.

సంశ్లాఘించు సం. స. క్రి. ప్రశంసించు, మెచ్చు.

మ. ... ఏ, జను లేతత్కథ సర్వకాలముల సంశ్లాఘింతు రవ్వారికిన్.

కం. నెలవాళ్ళలోనఁ జేసిన, కలుషము దొలగంగ వరము గరుణింపుఁడు, వరాహ. 12. 39.

సంశ్లిష్టము^{1} సం. విశే. (అ. ఆ. అ.) 1. చక్కఁగాఁ గలిసికొన్నది. 2. కౌఁగిలింపఁబడినది. 3. చేర్పఁబడినది, తగిలింపఁ బడినది. 4. సంపన్నమైనది, కలిగియున్నది. 5. సంబద్ధమైనది, చక్కఁగాఁ గట్టఁబడినది. సంబంధించినది.

సంశ్లిష్టము^{2} సం. వి. అ. న. ఒక విధమైన మండపము

సంశ్లిష్టము^{3} సం. వి. అ. పుం. రాశి, గుంపు.

సంశ్లేషణ సం. వి. ఆ. స్త్రీ. 1. దగ్గఱఁగా వదుముట. 2. కలిసికట్టు సాధనము, 3. బంధము, కట్టు.

సంశ్లేషణము సం. వి. అ. న. సంశ్లేషణ.

సంశ్లేషము సం. వి. అ. పుం. 1. కౌగిలింత, ఆలింగనము,

మ. జవరా లోర్తు ప్రియోపనాయక భుజాసంశ్లేష లీలాసుఖ, వ్యవసాయంబు సమాజ సంకటముసం ప్రార్థించి కైకొంచు. శృం. నైష. 6. 84.

2. కలయిక, సంబంధము. 3. (వ్యాక.) మీఁది హల్లుతోఁ గూడికొనుట.

సంశ్లేషించు సం. స. క్రి. కౌఁగిలించు.

మ. కృతకృత్యుండవు నీప్రతాపజయకీర్తి స్ఫూర్తిఁ గీర్తింపఁగాఁ, జతురాస్యుండును నోపఁ డన్య జనతా సాధ్యక్రియల్ నీవుచే, సితి గావన్ బ్రతిగాన నైన నిదె సంశ్లేషింతుఁ జాటింపుమా, ప్రతికారంబుగ నంచుఁ గౌఁగిటను సంభావించె వాయ్వర్భకున్. సమీర. 3. 181.

సంశ్లోకించు సం. స. క్రి. కీర్తించు, పొగడు.

శా. నీకోడండ్రును నీకుమారవరులుల్ నీనాథుడున్ నీవు సం, శ్లోకింపన్ సతులుం బతుల్ మిగుల సమ్మోదింప రాత్రించరుల్ శోకింపం భవదీయ గర్భమునఁ దేజోమూర్తి జన్మించెదన్, నాకున్ వేడుక పుట్టె నీసుతుఁడనై వర్తించి వర్తింపఁగాన్. భాగవ. 8. 486.

సంసక్తము సం. విశే. (అ. ఆ. అ.) 1. మిళితమైనది, కలసియున్నది. 2. లగ్నమైనది, తగులుకొన్నది. 3. అవ్యవహితమైనది, దగ్గఱగా నున్నది. 4. అంతటను వ్యాపించినది. 5. ఏకాగ్రమైనది. 6. సంపన్నము, కలిగియున్నది, 7. కట్టఁబడినది. లౌకిక సుఖ తత్పరమైనది.

సంసక్తి సం. వి. ఇ. స్త్రీ. 1. కలసియుండుట. అంతరంగిక స్నేహము, మైత్రి. 2. సామీప్యము. 3. పరిచయము, చేనవు. 4. బంధించుట, కూర్చుట, 5. ఆసక్తి, తత్పరత.

సీ. .... శారీరసౌఖ్య సంసక్తి వదలి. భార శాంతి. 1. 85.

సంసత్తు సం. వి. త్. స్త్రీ. 1. సభ. 2 న్యాయసభ, 3. కొలువుకూటము, 4. సమూహము

సంసదనము సం. వి. అ. న. క్రుంగఁబడుట.

సంసరణము సం. వి. అ న. 1. ముందుకుఁ బోవుట. 2. బాట. 3. ప్రపంచము; ప్రాపంచిక జీవితము, జనన మరణ ప్రవాహ రూప సంసారము. 4. నిరాటంకముగా సేనలు వెడలుట. 5. యుద్ధారంభము. 6. రాజమార్గము, ఘంటాపథము. 7. పురద్వార

సమీపమున మార్గస్థులు విశ్రమించు స్థలము. 8. సంగతి, కూడుట (వాచ.) 9. గవము.

సంసరించే సం. అ. క్రి. సంసారమునఁ బ్రవర్తించు, జనన మరణ ప్రవాహము నొందు.

వ. విశేషంబుల నెల్ల జీవులం దత్తత్కర్మానుగుణంబుగా సంసరింపం జేయుచు లీలాప్రవృత్తుం డయ్యె నీశ్వరుండు. కవిక. 5. 141.

వ. సనందనాదులును బ్రాగ్బ్రహ్మ కల్పంబుల సంసరించుట భావనాబద్ధులై. ఆము. 3. 79.

సంసర్గము సం. వి. అ. పుం. 1. కలుపుట, మిశ్రము చేయుట. 2. సహవాసము.

శా. చేసెంగావలయున్ విరించి నిఖిల స్త్రీ పుంస సంయోజనా,భ్యాసప్రౌఢి ప్రకాశ మొందఁ గడులియ్యంబైన సంసర్గము. శృం. నై. 6. 75.

3. స్పర్శము. 4. చేనవు, పరిచయము. 5. మరతము, పొందు. 6. సహస్థితి. 7. సన్నిహిత సంబంధము కలిగియుండుట. 8. రోగకారణమైన త్రిదోషములలో రెండింట కలయిక. 9. గ్రహములకూడిక.

సంసర్గదోషము సం. వి. అ. పుం. దుష్టుల సహవాసము వలనఁ గలుగు కీడు.

సంసర్గవిద్య సం. వి. ఆ. స్త్రీ. సాంఘికశాస్త్రము.

సంసర్గి^{1} సం. విశే. (న్. జి. న్.) 1. సంసర్గము కల వాఁడు, సహవాసి, సహవాసము గలవాఁడు. 2. సంబంధము గలవాఁడు. 3. పరిచయము గల వాఁడు, చేనవు గలవాఁడు. వి. న్. పుం. సహవాసి, సహచరుఁడు, తోడివాఁడు.

సంసర్గి^{2} సం. వి. ఈ. స్త్రీ. (వైద్య.) సంశోధవాసి, సహచరుఁడు, శుద్ధిచేయుట.

సంసర్జనము సం. వి. అ. న. 1. మిశ్రము చేయుట; కలుపుట 2. విడిచిపెట్టుట, వదలుట. పైకిఁ ద్రోసి వేయుట. 4. ఆకర్షించుట.

సంసర్పణము సం. వి. అ. న. 1. ప్రాఁకుట. 2. ఆకస్మికముగాఁ బైకివచ్చుట.

సంసర్పము సం. వి. అ. పుం. 1. ప్రాఁకుట. 2. క్షయమాసముతోఁ గూడిన సంవత్సరమున వచ్చు వధిక మాసము.

సంసర్పి సం. విశే. (న్. జి. న్.) ప్రాఁకునది.

సంసాదము సం. వి. అ. పుం. సభ.

సంసారగురువు సం. వి. ఉ. పుం. 1. మన్మథుఁడు. 2. లోకాచార్యుడు, లోకగురువు.

సంసారచక్రము సం. వి. అ. న. జనన మరణముల పరంపర.

సంసారమార్గము సం. వి. అ. పుం. 1. లోక వ్యవహారపు పద్ధతి. 2. యోనిద్వారము.

సంసారము సం. వి. అ. పుం. 1. పద్ధతి, మార్గము. 2. ప్రపంచజీవయాత్ర. 3. జనన మరణ ప్రవాహము. 4. ప్రపంచ సంబంధమైన భ్రాంతి, ప్రాపంచిక వ్యామోహము. 5, గార్హస్థ్యము, 5. కాపురము (ఈ యర్థము తెలుఁగు గ్రంథము లందే కలదు.). శుక. 1. 277.

సంసారమోక్షణము సం. వి. అ. న. జన్మ పరంపర నుండి విడుదల, ముక్తి.

సంసారమోక్షము సం. వి. అ. పుం. సంసార మోక్షణము.

సంసారి^{1} సం. విశే. (న్. జి. న్.) 1. ప్రపంచ సంబంధమైనది.

సంసారి^{2} సం. వి. న్. పుం. 1. ప్రాణి, జంతువు. 2. జీవాత్మ. 3. గృహస్థు.

సంసిద్ధము సం. విశే. (అ. ఆ. అ.) 1. పూర్తిగా నెఱవేఱినది. 2. స్వభావసిద్ధము. 3. నేర్పుగలది. 4. ఆమోదింపఁ బడినది.

గీ. ఆదిమం బైన బ్రహ్మచర్యాశ్రమంబు, వేద సంసిద్ధ మెఱిఁగింతు వినుఁడు తెలియ. నూత. అ. 2. పు. 112.

సంసిద్ధి సం. వి. ఇ. స్త్రీ 1. సంపూర్తి; పూర్తిగా నెఱవేఱుట. 2. ముక్తి, మోక్షము. 3. స్వభావము. నైసర్గిక స్థితి, 4. సులభముగాఁ గోపము వచ్చెడి స్త్రీ, మత్తురాలు. 5. ఫలితము. 6. తుదినిర్ణయము.

సంసిద్ధుఁడు సం. వి. అ. పుం. 1. ముక్తిపొందిన

వాఁడు 2. సిద్ధపడినవాఁడు.

సంసూచనము. సం. వి. అ. న. 1. స్పష్టముగాఁ జూపించుట, ఋజువుచేయుట. 2. తెలియఁబఱుచుట. 3. సూచించుట, సూక్ష్మముగాఁ దెలుపుట. దూషించుట, దూఱుట.

సంసూచించు. సం. వ. క్రి. బాగుగాఁ దెలియఁజేయు.

మ. అట మున్నెక్కెడు కేలిశైలమున వధ్యారోహణం బాచరించుటకై వెచ్చెలికత్తియల్ నగుచు స సూచించినన్ గాంత యొక్కటసంతోషమునొందు. కాశీ. 4. 213.

సంసృతి సం. వి. ఇ. స్త్రీ. 1. ప్రవాహము. 2. లోకయాత్ర. ప్రపంచ జీవనము 3. జననమరణ ప్రవాహము, సంసారము.

సంసృష్టత (త్వము) అ న. సం. వి. ఆ. స్త్రీ. 1. సంబంధము, కలయిక. 2. జ్ఞాతులు విభక్తులైన తర్వాతమరల మైత్రితో గలసియుండుట.

సంసృష్టము సం. విణ. (అ. ఆ. అ.) 1. మిశ్రము, కలసినది. 2. కూర్పఁబడినది. 3. చుట్టుకొనినది. 4. సృజింపఁబడినది. 5. మంచివేషము వేసినది.

6. సంసర్గము నందినది 7. వస్త్రము లోనగు వాని శోధింపఁబడినది.

సంసృష్టి[1] సం. వి. ఇ. స్త్రీ. 1. కలయిక, కూడిక. 2. సాంగత్యము, భాగస్థుఁడగుట. 3 ఏకకుటుంబముగానుండుట. 4. సమూహము. గుంపు 5. సభగాఁ జేరుట; సమావేశమగుట. 6. (అలం.) ఒక పద్యమున లేక గద్యభాగమునఁ బరస్పరాపేక్ష లేక యనేక శబ్దార్థాలంకారములు తిలతండుల న్యాయమున నుండుట.

సంసృష్టి[2] సం. వి. న్. పుం. 1. మొదట విభక్తుఁడై మరలఁగలసిన జ్ఞాతి. 2. భాగస్థుఁడు, భాగస్వామి.

సంసృష్టుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. భాగస్వామిగాఁ గలసినవాఁడు.

సంసేవించు సం. వం. క్రి. కొలుచు, ఉపాసించు.

మ. శివుఁ గాశీపతి విశ్వనాయకుని సంసేవించి యప్పార్వతీ, ధవు నాజ్ఞ న్గ్రహచక్రవాళమున కూర్ధ్వంబైన లోకంబునన్, ధ్రువ వర్తింపు మనేక కాలమనుచున్ బోధించి యేఁగన్. కాశీ. 4. 285.

2. మద్యాదులను త్రాగుట.

సంసేవ సం, వి. ఆ. స్త్రీ, 1. తఱచుగా దర్శించుట. 2. మద్యాదుల యుపయోగము, 3. కొలువు. 4. ఉపాసన. 5. పూజ,

సంస్కరణము సం. వి. అ. న. 1. సిద్ధము చేయుట. 2. శవదహనము చేయుట.

సంస్కరించు సం. వి. స. క్రి. 1. చక్కఁజేయు.

సీ. పూజోపకరణపాత్రీజాత మఖిలంబు సంస్కరించిరి భస్మసలిల బుద్ధి. శివరా. 4. 36.

2. (శవమును) దహనము చేయు.

వ. గంధర్వరాజనందన నలంకరించి యుచిత ప్రకారంబునం బురంబు వెలువడంగొని చని సంస్కరించి కృతస్నానుండై కొడుకునకుఁ గోడలికి నుదక కర్మంబు లాచరించి. మార్కం. 8. 34.

వ. అంత ననంతశయనుండు శిశుపాలు సంస్కరింపం బంచి వాని కొడుకుం జేదిరాజ్యంబున కభిషిక్తుం జేసె. భార. సభా. 2. 72.

3. ఉడికించు, పక్వము చేయు.

సంస్కర్త సం. వి. ఋ. పుం. 1. వండువాఁడు. 2. సిద్ధము చేయువాఁడు, 3. సంస్కరించువాఁడు, గుణాధానము చేయువాఁడు.

సంస్కారకుఁడు సం. విణ. (అ. ఆ. అ) 1. శుభ్రము చేయువాఁడు, పవిత్రము చేయువాఁడు.

సంస్కారము సం. వి. అ. పుం. 1. చక్కఁబఱుచుట. వ. ... విహిత మంత్రంబుల నుచితతంత్రంబుల ఋత్విక్పురోహిత సహితుండై తత్సంస్కార ప్రకారం బాచరించి. 4. 157.

మెఱుఁగు పెట్టుట. 2. (పదవాక్యాదుల) వ్యాకరణ శుద్ధి. 3. శిక్ష, విద్యనేర్పుట, మంచిగుణము లలవఱుచుట. 5. సిద్ధ పఱుచుట. 5. వండుట. 6. శృంగారించుట. 7. సమర్పించుట; పవిత్ర కార్యమున కుపయోగించుట. 8. అచ్చు, చెక్కిన

రూపము, ముద్ర. 9. భావము, సంకల్పము. 10. శక్తి, సామర్థ్యము. 11. కర్మఫలము, కర్మవాసన. 12. [illegible] ఇరువదినాలుగు గుణములలో నొకగుణము (ఇది భావన, వేగ, స్థితిస్థాపనము అని త్రివిధము) 13. స్మరణశక్తి. 14. మతసంబంధమయిన కర్మము. గర్భాధానాదులు (ఇవి పండ్రెండని కొందఱు, ప[illegible] అని కొందఱు).

కం. క్షత్రియసంస్కారమునకుఁ, బాత్రముగా నీవు
వన్నెఁ బాటింప విహాముత్రఫలములకు నీకేఁ,
బుత్రుఁడనని వచ్చు టింకఁ బొసఁగునె చెపుమా.
భార. ఉద్యో. 4. 6[illegible].

వ. గర్భాధానం బాదిగాఁ బదాఱు కర్మంబులు...

కం. ఆదట గర్భాధానం, బాదిగ సంస్కారములు
పదాఱునువరుసన్, భూదేవవంశజులు స, మ్మో
దముతో మంత్రపూతముగఁ జేయఁ దగున్. విజ్ఞా.
ఆ. కాం. 1. 11. 12.

15. పవిత్రము చేయుట. 16. ఉపనయనము. 17. వేదోక్తకర్మము. 18. అపరకర్మము, ఉత్తరక్రియ. 19. సానపట్టుటాయి.

సంస్కృతము[1] సం. విశే. (అ. ఆ. అ.) 1. సంస్కరింపబడినది, చక్కఁజేయఁబడినది, మెఱుఁగుపెట్టఁబడినది, శ్రద్ధతో నేర్పఱుపఁబడినది. 3. వండఁబడినది, సిద్ధము చేయఁబడినది. 4. పవిత్రప్రయోజనమునకు సమర్పింపఁబడినది 5. శుద్ధి చేయఁబడినది. 6. అలంకరింపఁబడినది. 7. ఉత్తమమైనది.

సంస్కృతము[2] సం. వి. అ. పుం. 1. వ్యాకరణశుద్ధపదము, సాధుపదము.

సంస్కృతము[3] సం వి. అ. న. 1. శుద్ధమైన భాష. గీర్వాణభాష.

సీ. అలవిద్య యనవద్యమై యొప్పు నావిద్య
సంస్కృత ప్రాకృతసరణిసైన, దేశభాషలనైన
దేశికుం డుపదేశ మొసగంగఁదగు శిష్యవిసరము
లకు...శివధర్మోత్తరము. 2. 6.

2. శిష్టాచారము, సదాచారము. 3. హోమద్రవ్యము, హవిస్సు.

సంస్కృతి సం. వి. ఇ. స్త్రీ. సంస్కారము.

ఉ. కావున వేగ మగ్నియును గాష్ఠములున్ సమ
కూర్చి సద్విధి,శ్రీ విలసిల్లఁ గృష్ణుని శరీరము
సంస్కృతిఁ గూర్చి క్రమ్మఱం, బోవుట బుద్ధి
యంచు...భార. మౌసల. 171.

2. నాగరికత.

సంస్కృతుఁడు[1] సం. విశే. (అ. ఆ. అ.) గృహస్థధర్మమునఁ బ్రవేశించినవాఁడు, పెండ్లాడినవాఁడు.

సంస్కృతుఁడు[2] సం. వి. అ. పుం. ఉపనయనాది సంస్కారములచే సంస్కరింపఁబడిన ద్విజుఁడు. 2. విద్వాంసుఁడు, పండితుఁడు

సంస్క్రియ సం. వి. ఆ. స్త్రీ. 1. పవిత్రముచేయు కర్మ. 2. పవిత్రముచేయుట. 3. ఉత్తరక్రియ, శ్రాద్ధకర్మ.

సంస్తంభనము సం. వి. అ. న. 1. రోగనిరోధప్రక్రియ. 2. ఆఁపుట, నిలుపుట.

సంస్తంభము సం. వి. అ. పుం. 1. ప్రాపు, ఆశ్రయము, ఆధారము. 2. స్థిరపఱుచుట, బలపఱుచుట. 3. ఆఁపుట, నిలుపుట. 4. మ్రాన్పడుట, కొయ్యఁబాఱుట. 5. మొండితనము.

సంస్తంభించు సం. స. క్రి. మ్రానుపడఁజేయు, కదలకుండనిలుపు.

ఈ గరళాగ్నిఁ గంధరా, ఘట్టమునందు నిల్పుము
(68) వ. అనుటయు (69) శా. శంభుం డంబిక
పల్కు గైకొని జగత్సంరక్షణార్థంబు సం, స్తంభించె
న్నిజకంఠగోళమున...కాకోలమున్ (70). భీమ.
4. 68_70.

సంస్తబ్ధము సం. విశే. (అ. ఆ. అ.) 1. నిలుపఁబడినది. 2. స్థిరపఱుపఁబడినది. 3. ధీరమైనది. 4. నిశ్చలమైనది. 5. కొయ్యబాఱినది. 6. బలపఱుపఁబడినది.

సంస్తరము సం. వి. అ. పుం. 1. శయ్య, చిగురుటాకుల సెజ్జ. 2. యాగము. 3. వ్యాప్తి, ప్రచారము.

సంస్తవము సం. వి. అ. పుం. 1. స్తోత్రము, పొగడ్త. 2. పరిచయము. 3. అనుకూల్యము. 4. సామరస్యము.

సంస్తవప్రీతి సం. వి. ఇ. స్త్రీ. పరిచయమువల్లఁ గలిగిన ప్రేమ.

సంస్తారము సం. వి. అ. పుం. 1. పఱచుట, విస్తరింపఁజేయుట. 2. శయ్య, పఱపు.

సంస్తావనము సం. వి. అ. న. 1. సంతోషము, ఉల్లాసము. 2. స్తోత్రముచేయుట.

సంస్తావనుఁడు¹ సం. విశే. (అ. ఆ. అ.) 1. బాగుగా స్తోత్రము చేయువాఁడు, వాగ్ధాటిగలవాఁడు.

సంస్తావనుఁడు² సం. వి. అ. పుం. 1. ఉద్గాత. సామగానము చేయువాఁడు. 2. ఋత్విజుఁడు.

సంస్తావము సం. వి. అ. పుం. 1. పొగడ్త. 2. కలసి గానముచేయుట. 3. యజ్ఞమున సామగానము జేసెడి ఋత్విక్కులు కూర్చుండెడి స్థలము.

సంస్తీర్ణము సం. విశే. (అ. ఆ. అ.) 1. విరజిమ్మఁబడినది. 2. పఱచఁబడినది.

సంస్తుతము సం. విశే. (అ.ఆ.అ.) 1. పొగడఁబడినది. స్తుతింపఁబడినది.

సీ గీ. ... మునిసమాజ, సంస్తుతముగ రథంతర సామ శక్తిఁ జేసి యమ్మూర్ధ్నదేర్చి వసిష్ఠుఁ డతని... భార. శాంతి. 5. 423.

2. కలిసి స్తుతింపఁబడినది. 3. పరిచయముగలది, చేనవుగలది. 4. ఉద్దేశింపఁబడినది.

సంస్తుతి సం. వి. ఇ. స్త్రీ. పొగడ్త, స్తోత్రము.

సంస్తుతి(యి)ంచు సం. స. క్రి. వినుతించు, పొగడు.

సీ. సంస్తుతించిరి బహ్వృచ ప్రపంచంబుల నొక కొంద రసితకంఠోపకంఠు. కాశీ. 9. 151.

వ.... అథర్వణవేదం బధ్యయనం బొనరించు నవియును సంస్తుతియించునవియును నట్టహాసంబు సేయు నవియును నైన యా విధిశిరంబుల చేతం గ్రుచ్చిన దండ .... భీమ. 5. 8.

సంస్తుత్యము సం. విశే. (అ. ఆ. అ.) కీర్తింపఁదగినది.

సీ. సకల రాజాస్థాన సంస్తుత్యగుణ కామరెడ్డి నరేంద్ర సంరక్షితమ్ము. శివధర్మ. 1. 15.

సంస్త్యాయము సం. వి. అ పుం. 1. సమూహము, గుంపు, రాశి. 2. సామీప్యము, ప్రాంతము. 3. విస్తృతి. 4. ఇల్లు. 4. చేనవు, పరిచయము.

సంస్థ సం. వి. ఆ స్త్రీ. 1. సభ. 2. స్థితి, అవస్థ. 3. ఆకృతి. 4. పని, వ్యాపారము, జీవిక. 5. సత్ప్రవర్తనము. 6. సమాప్తి, ముగింపు 7. ఆఁపుట. 8. నాశనము, నష్టి. 9. ప్రపంచనాశము, ప్రళయము. 10. సామ్యము, పోలిక. 11. ప్రాఁతమూలమైన రాజశాసనము, రాజాజ్ఞ. 12. సోమయాగములో నొక భేదము, యజ్ఞభేదము. 13. చావు. 14. స్పష్టపరచుట, కనఁబడుట. 15. ఒప్పందము. 16. శవదహనము.

సంస్థము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఉండునది, నిలుచునది. 2. (సమాసాంతమున) ఉండునది, నివసించునది. 3. మచ్చికచేయఁబడినది. 4. నిశ్చలమైనది. 5. స్థిరమైనది. 6. నశించినది. 7. సమాప్తమైనది, ముగిసినది. 8. వ్యక్తమైనది, స్పష్టపడినది.

సంస్థాత సం. విశే. (ఋ. ఈ. ఋ.) చక్కఁగా నిలుచుండువాఁడు.

సంస్థానము¹ సం. వి. అ. న. 1. సమూహము, రాశి. 2. పరమాణు సంయోగము, పరమాణువుల కలయిక. 3. ఆకృతి, అవయవ సన్నివేశ విశేషము. 4. స్వరూపము. 5. ఏర్పాటు. 6. సామీప్యము. 7. నివాసస్థలము. 8. స్థితి, అవస్థ. 9. స్థలము, చోటు. 10. చతుష్పథము, నాలుగు వీథుల కూడలి. 11. చిహ్నము, గుర్తు. 12. చావు. 13. ఆస్థానము. 14. ప్రభుత్వ వ్యవహారనిర్వహణము. 15. అంశము, భాగము. 16. సౌందర్యము, శోభ.

సంస్థానము³ సం. విశే. (అ. ఆ. అ.) స్థావరము.

సంస్థాపకము సం. విశే. (అ. ఆ. అ.) స్థాపించునది, తీర్చునది, కూర్చునది.

సంస్థాపన సం. వి. ఆ.స్త్రీ. 1. నిరోధించుట, ఆఁపుట. 2. శాంతపఱచు సాధనము.

సంస్థాపనము సం. వి. అ న. 1. స్థాపించుట, నిలబెట్టుట. 2. నిరోధించుట, నిగ్రహించుట. 3. కలిసియుండుట, ప్రోఁగుచేయుట. 4. చక్కఁబఱచుట, హెచ్చుతగ్గులులేకుండ సరిచేయుట. 5. నిబంధనము, శాసనము.

సంస్థాపించు సం స. క్రి. ప్రతిష్ఠించు (దేవతాదులను), స్థాపించు, (మాట, మొ.) నిలఁబెట్టు, స్థిరపఱచు.

కం. అమృతమయుఁడైన సోముఁడు, సమయంబున నేమహేశు సంస్థాపించెన్, విమలసుధా జ్యోతిర్లిం, గము సోమేశ్వరుని గంటకంఠరు భజింతున్. భీమ. 3. 149.

మ. స్వమతిప్రౌఢి దృఢానుమానముల సంస్థాపించు నెవ్వెళ నెద్ది మతం బప్పుడు .... ప్రభా. 4. 62.

సంస్థాపితము సం. విణ. (అ. ఆ. అ.) 1. ప్రోఁగు చేయఁబడినది. 2. స్థాపింపఁబడినది 3. నిరోధింపఁబడినది, నిగ్రహింపఁబడినది నిలబెట్టఁబడినది.

సంస్థితము^{1} సం. విణ (అ. ఆ. అ.) చక్కఁగానున్నది.

సీ. శ్రద్ధాప్రథమములు సకలధర్మంబులు శ్రద్ధయ మధ్యాంతసంస్థితంబు. శివధర్మోత్తరము. 1. 142.

2. కలసియున్నది, కూడియున్నది. 3. దగ్గఱగా నున్నది, సామీప్యమున నున్నది. 4. పోలి యున్నది. ప్రోఁగుచేయఁబడి యున్నది. 6 స్థిరపడినది. 7. ఒక దానిలో నుంచఁబడినది, 8. స్థిరమైనది. 9. ముగిసినది, పూర్తియైనది. చచ్చినది.

సంస్థితము^{2} సం. వి. అ. న. స్థితి, రూపము, ఆకారము.

సంస్థితి సం వి. ఇ. స్త్రీ. 1. కూడనుండుట, కలసియుండుట, సహస్థితి. 2. సామీప్యము. 3 నివాసము, ఉనికిపట్టు. 4. రాశి, ప్రోఁగు. 5. ఎడఁదెగకుండ నుండుట, అవిచ్ఛిత్తి, విరామము లేకయుండుట. 6. స్థితి, ఉనికి, జీవనస్థితి. 7. ఆటంకము, అడ్డంకి. 8. చావు. 9. ప్రళయము, ప్రపంచ నాశము. 10. సమానస్థితి యందుండుట. 11. అధిష్ఠించుట.

సంస్థుఁడు సం. వి. అ. పుం. 1. నివాసి, కాపురముండువాఁడు, 2. పొరుగువాఁడు. 3. చారుఁడు. గూఢచారుఁడు.

సంస్పర్శ(ర్శి) సం వి. ఆ. (ఈ) స్త్రీ. కోరింద (శ. ర.).

సంస్పర్శ(న)ము సం. వి. అ. పుం. తాఁకుట, తగులుట.

ద్వి. భక్తుల పాద సందర్శనంబునను వ్యక్తిగా నిర్మలత్వంబుఁ బొందుదును బసవపు. 3. 140.

2. సంబంధము, సాంకర్యము. 3. స్పర్శజ్ఞానము.

సంస్పర్శించు = సంస్పృశించు. సం. స. క్రి. తాఁకు.

వ.... ఐరావణ కుంభి కుంభాస్ఫాలన క్రీడలకు కరంబున వాస్తోస్మృతి తన్ను సంస్పృశించి గౌరవించిన మన్మథుండు.... హం. [illegible]

సంస్పృశించు – స్పృశించు. సం. స. క్రి. 1. తాఁకు.

చం.... ఇదేమి ఖగేంద్ర యంచు శ్రీహరి దన హస్తపద్మమున నాతని హస్తము సంస్పృశించియా, తురత హరించి. ఉ. రా [illegible]

2. చల్లు. 3. తాఁకించు 4. పుక్కిలించు. 5. సందర్శించు.

సంస్పృష్టము సం. విణ. (అ. ఆ. అ.) 1. చక్కఁగా స్పృశింపఁబడినది. 2. మిశ్రము, కలిసినది. 3. కలుషితమైనది.

సంస్ఫాలము సం వి. అ. పుం. 1. గొఱ్ఱెపోతు. పొట్టేలు. 2. మేఘము.

సంస్ఫుటము సం. విణ. (అ. ఆ. అ.) వికసించినది.

సంస్ఫేటము సం. వి. అ. పుం యుద్ధము.

సంస్ఫోటము సం. వి. అ. పుం. యుద్ధము.

సంస్ఫోటి సం. వి. ఇ. పుం. యుద్ధము.

సంస్మరణము సం వి. అ. న. చక్కఁగా జ్ఞప్తికిఁదెచ్చుకొనుట.

వ. తన పూర్వజన్మ వర్తనంబును దజ్జన్మనిమిత్తంబైన తత్పూర్వ వర్తనంబును సంస్మరణ సంబంధ పరంపరా వశంబున సమస్తంబును గరతలామలకంబుగా నాకలించి ....కళా. 5. 10.

సంస్మరించు సం. స. క్రి. తలఁచు.

సీ. సంశ్రితమోద్ర్యముల విశ్వాసపాత్రంబుల, సావిదల్లుల నర్థిసంస్మరించు...కాశీ. 2. 14.

సంస్మారణము సం. వి. అ. న లెక్కించుట. (పశువులు, మొ.)

సంస్మృతి సం. వి. ఇ. స్త్రీ. సంస్మరణము.

సంస్ర(స్రా)వము సం. వి అ. పుం. 1. స్రవించుట, కాఱుట. 2. ప్రవాహము బలివిశేషము. 4. బలిశేషము.

సంహతజానువు సం విణ (ఉ) దగ్గఱగా నున్న మోకాళ్ళు గలవాఁడు, ముడిగాళ్ళవాఁడు.

సంహతభ్రువు సం. విణ. (ఈ) ఒండొంటిఁగలిసిన కనుబొమ్మలు గలవాఁడు, ముడిపడిన కనుబొమ్మలు గలవాఁడు.

సంహతము సం. విణ. (అ. ఆ అ.) 1. దృఢమైన కీళ్ళుగలది. 2. కొట్టఁబడినది. 3. మూయఁబడినది. 4. చేర్పఁబడినది. 5. దగ్గఱగాఁగూడి యున్నది, కలసియున్నది, కలసినది. 6. ఐకమత్యము గలది. 7. దట్టమైనది. 8. గుంపుగా నున్నది. ప్రోఁగు పడినది.

సంహతలము సం. వి. అ. పుం. మ్రొక్కుటకు వ్రేళ్ళు చాచి కూర్చిన చేదోయి. (శ. ర.) (సంఘతలము.)

సంహతి సం. వి. ఇ. స్త్రీ. 1. దృఢసంబంధము. 2. కూడిక, ఏకీభావము. 3. దట్టమగుట, సాంద్రత. 4. స్థౌల్యము, లావు. 5. ఆనుకూల్యము. 6. సమూహము, ప్రోగు.

సీ.... ప్రద్యుమ్ను వకుద్ర, భల్లసంహతి మూర్ఛ పాలు చేసె. చిత్రభా. 7. 122.

7. బలము. 8. శరీరము. 9. మిక్కిలి హింసించుట, చంపుట. 10. గట్టిపడుట, వాచుట. 11. కుట్టుట, అతుకుట.

సంహననము సం. వి. అ న. 1. దట్టముగానుండుట, సాంద్రత. 2. శరీరము. 3. బలము 4. అవయవముల రాపిడి. 5. చంపుట, హననము. 6. సముదాయము, మొత్తము. 7. సంబంధము.

సంహననీయము సం. విణ. (అ. ఆ. అ.) సాంద్రమైనది, ఘనమైనది.

సంహరణము సం. వి. అ. న. 1 ప్రోఁగుచేయుట. 2. పట్టుకొనుట. 3. ముడుఁచుకొనుట, సంకుచితమగుట. 4. ఆఁపుట, నిలుపుట. 5. నశింపఁజేయుట, సంహరించుట. 6 వెనుదీయుట, మానుకొనుట.

సంహరించు సం. స క్రి. 1. చంపు.

వ.... ధరణి ధరియించి హిరణ్యాక్షు సంహరించి .... మార్క. 1. 116.

2. దగ్గఱకుఁ దెచ్చు. 3. క్లుప్తముచేయు, సంకుచితముచేయు. 4. నిగ్రహించు, నిరోధించు.

ఉ. కోపము సంహరింపు మునికుంజర .... భీమ. 2. 106.

5. ముగించు. 6. పట్టుకొను, గ్రహించు. 7. పెడ త్రోవ పట్టించు, అవినీతి పఱచు.

సంహర్త సం. విణ. (ఋ తీ ఋ.) నశింపఁజేయువాఁడు.

సంహర్షణము సం. వి. అ న. 1. అనుకరణము. 2. స్పర్ధ. 3. ఆనందము.

సంహర్షము సం వి. అ. పుం. 1. రోమాంచము, గగుర్పాటు. 2 ఆనందము, సంతోషము. 3. స్పర్ధ, అనుకరణము. 4. వాయువు. 5. రాపిడి, సంఘర్షణము, ఒరయిక. 6. కామోద్రేకము.

సంహాతము సం వి. అ. పుం. సంఘాతము, నరక భేదము, ఇరువదియొక నరకములలో నొకటి.

సంహారకము సం. విణ (అ. ఆ అ.) 1. సంహరించునది, నశింపఁ జేయునది. 2. ముణుఁచునది. 3. ముగించునది.

సంహారకుఁడు సం. విణ (అ. ఆ అ.) సంహర్త.

సంహారము సం. వి. అ. పుం. 1. ప్రోగుచేయుట. 2. సంకోచము, ముడుఁచుకొనుట. 3 అస్త్రములను సంహరించుట 4 ఆఁపుట. 5. నాశము, ప్రళయము. 6. ముగింపు, సమాప్తి.

గీ. అనఘ! విష్ణువిహారంబులైన విషమ, వివిధ నిక్షేప సంహారవృత్తులందు, భ్రమణమొందెడి జీవుని బహుళకర్మముల వశంబున నాతనిఁ బొందుచుండు. భార. శాంతి. 5. 413.

శా. ఆవీరుండును పాదచారియయి బ్రహ్మాండంబు గంపింప గ్రోధావష్టంభమునన్ మరుత్తనయుసంహారంబు గావింపఁగా — చిత్రభారతము. 7. 104.

7 గుంపు, సమూహము. 8. ఉచ్చారణదోషము, పలుకుబడిలోనితప్పు. 9. అస్త్రముల నుపసంహరించు మంత్రము 10. నేర్పు, నైపుణ్యము. నరకమునందలి యొకభాగము.

సంహారించు సం స క్రి. వధించు.

కం. సంహృతశివ నిర్భక్తికి, సంహారమతి వక్రుడైన నప్పుడ 'తే శీఘ్రం హంతవ్యా' యనుటను, సంహారించుటయ పథము జనకుల కైనన్. శివతత్త్వ. 279.

సంహిత సం. వి. అ స్త్రీ. 1. కూడిక, ఏకీభావము.

2. సంకలము, కూర్పుట. 3. క్రమపద్ధతి నేర్పఱుపఁబడిన పద్యసమూహము. 4. ధర్మశాస్త్ర సంగ్రహము, స్మృతి, (ఉదా. మనుసంహిత) 5. మంత్రరూపమయిన (ఛందోబద్ధమైన) వేదభాగము.

చం. పరమపదాప్తి హేతువగు భారతసంహిత శౌనకాది భూసురవర్యు లింపునం గఁగు చొప్పునఁ జెప్పిన .... భా. స్వర్గా. 94.

వ. అకుంఠితకంఠ కుహరానర్గళ వినిర్గళత్సంహితా పదక్రమాది నానా విధావధావ పరంపరాభంగ గంగా ప్రవాహ వ్యూహ .... శివధర్మ. 1. 23.

6. (వ్యాక.) వర్ణముల యతిశయితసన్నిధి, అక్షరములను మిక్కిలి దగ్గఱగా నుచ్చరించుట. 7. పరమాత్మ. 8. వేదతుల్యమైన గ్రంథము.

సంహితము సం. విశే. (అ. ఆ. అ.) 1. సంధింపబడినది, కూర్పఁబడినది. 2. అనుకూలమైనది. సరిపడినది. 3. సంబంధించినది. 4. ప్రోగుచేయఁబడినది. 5. సంధానము చేయఁబడినది, అమర్పఁబడినది. 6. కలుగునట్లు చేయఁబడినది. 7. స్థిరపఱుపఁబడినది. 8. సంకలితము.

సంహూతి సం. వి. ఇ. స్త్రీ. పెక్కండ్రు పిలిచిన పిలుపు.

సంహృతము సం. విశే. (అ. ఆ. అ.) 1. దగ్గరగాఁ జేర్పఁబడినది. సంకోచింపఁ జేయఁబడినది. 3. వెనుకకుఁ దీయఁబడినది. 4. ఉపసంహరింపఁబడినది.

క. సంహృత నిర్మోక మహాహిలీల విగతక్లముఁడై, కుశుఁడనియె నగుచుఁ గాకుత్స్థునితో. జైమిని. 9. 160.

4. సంఘముగాఁ జేర్పఁబడినది. 5. బలాత్కారముగాఁ బట్టుకొనఁబడినది. 7. నశింపఁజేయఁబడినది, చంపఁబడినది.

సంహృతి సం. వి. ఇ. స్త్రీ. 1. సంకోచము, 2. ముడుఁచుకొనుట. 2. సంహారము, చంపుట. 3. పట్టుకొనుట. బలాత్కారముగాఁ బట్టుకొనుట 4. అడ్డగించుట 5. సమూహము, గుంపు.

సంహృష్టము సం. విశే. (అ ఆ. అ.) 1. అందించినది. 2. నిక్కబొడుచుకొనునది. 3, పోటీపడినది.

సంహ్రీణుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. సిగ్గుపడినవాఁడు, హీనపఱుపఁబడినవాఁడు.

సకంటకము^{1} సం. విశే. (అ. ఆ. అ. 1. ముండ్లుగలది, కంటకసహితము. 2. బాధకలిగించునది, అపాయకరమైనది.

సకంటకము^{2} సం. వి. అ. పుం. శైవలము, నాఁచు.

సకంప(న)ము సం. విశే. (అ. ఆ. అ. 1. కంపముతోఁగూడినది, వణఁకుగలది. 2. వణఁకునది.

మ. ఘనగర్జల్ సకలింత లాశ్రితబలాకల్ తెల్లజల్లుల్ సకంపనశంపాలతికన్ ... వరాహ. 10. 93.

సకటము సం. విశే. (అ. ఆ. అ.) 1. దుష్టమైనది. 2. నీచమైనది.

సకటుఁడు సం. విశే. (అ. ఆ. అ.) దుష్టుఁడు, చెడ్డవాఁడు.

సకరము సం. విశే. (అ. ఆ. అ) 1. చేతులుకలది. 2. పన్నులుభరించునది. 3. తుండముకలది. 4. కిరణములతో నిండినది.

సకరుణుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. దయతోఁ గూడినవాఁడు. 2. కోమలుఁడు.

సకర్ణుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. చెవులుగలవాఁడు. 2. వినువాఁడు.

సకర్తృకము సం. విశే. (అ. ఆ. అ.) కర్తకలది.

సకర్మకము సం విశే. (అ. ఆ. అ.) 1. ఏకార్యమునైనను చేయునది. 2. (వ్యాక.) కర్మకలది.

సకలము సం. విశే. (అ. ఆ. అ.) 1. భాగములతోఁ గూడినది. 2. సమస్తము, సంపూర్ణమైనది.

ఆ.వె. అర్థసిద్ధికంటె నరయనెక్కుడు ధర్మ,సిద్ధిదాన సకలసిద్ధులును బ్రశస్తిభంగిఁ జేరు. భార. శాంతి. 2. 403.

3. అన్ని కళలతోఁ గూడినది (చంద్రబింబమువలె).

వ. అని సకల బ్రహ్మప్రార్థనంబు సేసి... భార. విరా. 1. 2.

4. మృదువును మందమునైన ధ్వనితోఁ గూడినది.

సకలము సం. వి. అ. న. అంతయు, సర్వము.

సకలవర్ణము సం. విశే. (అ. ఆ. అ.) క. ల. యనెడి యక్షరములు గలది (పదము).

సకలహము సం. విశే. అ. ఆ. అ.) కలహము గలది, కలహశీలము.

సకళా(లా)తు వి. (తురు. సకలాతి, సకలాతు) సింధూరపు రంగుబట్ట.

2. ఉన్నిబట్ట, కంబళి

సీ. కటిసీమ నెఱ్ఱడాల్ కాసెలపైమందు సకలాతు ముసుఁగు దస్తాఁమర్చి. రంగా. 3, 34.

3. సాలువు. 4. జరీ వ్రాఁతపని,

గీ. పసిఁడి సకలాతు ప్రాఁబచ్చ పములగండ, పెండరంబులు మొదలైన బిరుదు లలర. సానందో. 3. 34.

సకల్పము సం. విశే. (అ. ఆ. అ.) వేదవిహిత కర్మలతోఁ గూడినది.

సకల్పుఁడు సం. వి. అ. పుం. శివుఁడు,

సకాకోలము సం. వి. అ. పుం. ఇరువది యొక్క నరకములలో నొకటి.

సకామము సం. విశే. (అ. ఆ. అ.) 1. ప్రేమతోఁ గూడినది. 2. భోగములం దాసక్తి గలది.

సకాముఁడు సం. వి. అ. పుం. నెఱవేఱిన కోరికలు గలవాఁడు, తృప్తుఁడు.

సకారము సం విశే. చుఱుకైనది, శక్తిమంతమైనది.

సకాలము సం. విశే. (అ. ఆ. అ.) యుక్తకాలమందైనది.

సకాశము సం. విశే. (అ. ఆ. అ.) 1. కనఁబడునది, దృశ్యమైనది. 2. దగ్గఱనున్నది. సం. వి. అ. పుం. 1. సామీప్యము.

కం. శ్రీరుచేర కామిరద్దిమ, హీరమణమణీసమిద్ధ కృత సిద్ధసరో, నీరాభిషేకజలధా, రారమ్యసకాశ సిద్ధరామ మహేశా! శివధర్మ. 4. 1.

వ. ఏను గాననంబునకుం జని మునిజనసకాశంబున సుఖనై యుండెద... భార. శాంతి. 1. 48.

2. ఒద్ద.

సకి (సం. సఖీ.) వి. చెలికత్తె, ఆడుది.

సకిన వి. 1. కృత్రిమపక్షి.

చం. ఒకిలిపసిండి వ్రాఁతనును చెంద్రికవన్నియ మేలుకట్టునన్, జకచక పచ్చఁ గ్రొవ్విరులు చంపకముల్ సవితేంట్లు మూతిము, ట్టకనవకంపుఁగెంపు మొగడల్ గని రాఁ దెలిముత్తియంపుబల్, సకినల కూఁకలన్ గిలగిల న్నగు మోహనశయ్య నున్నెడన్ (శ. ర.). వసు. 6. 34.

2. కిచుకిచుమను ధ్వని.

గీ. ఈఁగ వ్రాలిన నందంద యెలుఁగు లొసఁగు పట్టె సకినలమంచము లాదిగాఁగ. (శ. ర.) స్వా. మను. 6.

3. కీచుబిళ్ళ.

సీ. ... నెలవు లేర్పడుచున్న మొలకచన్నుల చెన్ను బంగారు సకినలభంగి మెఱయ. విక్రమా. 7. 89.

4. బొమ్మ.

తే. గీ. సంజ వెదచల్లుచెంగావి సాలువులను నుత్త గజగామినులతడి యొత్తిరపుడు, చాలఁజూపట్టె నా పూర్ణచంద్రవదన, జాజుచేసిన జాళువా సకినవోలె (శ. ర.). భాను. 4 ఆ.

సకినంపుఁబులుగు వి. సకినము చెప్పెడి పక్షి విశేషము (చూ. పైడికంటి).

సకినము (సం శకునము) 1. శుభసూచక నిమిత్తము 2. శుభాశుభసూచకవాక్కు.

సకినలమంచము వి. కీచుకీచుమని మ్రోగెడు మంచము, రవమంచము.

సకియ (సం. సఖీ.) చెలికత్తియ.

కం. సకియఁ గను మెఱఁగి మధుకర, చికురనిజారామవాఁటిఁ జేరి ప్రసూనాం, బకధాటీశుకఘోటీ నికరాటీకనము మనము నివ్వెరపఱుపన్. వసు. 3. 117.

సీ. సకియ నీక్కిల్లడ పరివచ్చె ననికదా మించికాళియు మర్దించుకెల్లా. రాధికా. 4. 54.

2. ఆడుది.

కం. సకియ మగపాడి కొలకె, న్నికగాఁ బగతుని నడంచి నినుఁ జెఱలోఁ జిక్కక యుండున ట్లొనర్చితి. అచ్చ. యు. కాం.

సకిలించు అ. క్రి. హేషించు, (గుఱ్ఱము) ధ్వనిచేయు.

సకిలింత వి. గుఱ్ఱము చేయు ధ్వని, హేష.

సకుఁడు వి. (సం. సఖి.) చెలికాఁడు, మిత్రుఁడు.

సకుక్షి సం. విణ. (ఇ) సగర్భుడు, తోఁబుట్టువు.

సకు (లము) లి సం. వి. అ. పుం. ఒక విధమగు చేప.

సకులుఁడు¹ సం. విణ. (అ. ఆ. అ.) 1. గొప్ప కుటుంబమునకు సంబంధించినవాఁడు, గొప్ప కుటుంబమున బుట్టినవాఁడు. 2. ఏక కుటుంబమునకు సంబంధించినవాఁడు. 3. కుటుంబముతో గూడ నున్నవాడు, కుటుంబ సహితుఁడు. సం. వి. అ. పుం. జ్ఞాతి, దాయాదుఁడు.

సకుల్యము సం. విణ (అ. ఆ. అ.) సజాతీయము సదృశము.

సకుల్యుఁడు సం. వి అ. పుం. 1. సమాన కుటుంబము వారిలో నొకఁడు, ఏక కుటుంబములోని వాఁడు. 2. దూరస్థ జ్ఞాతి, నాల్గవతరము మొదలు తొమ్మిదవతరమువఱకు నుండెడి జ్ఞాతి. 3. దూరబంధువు.

సకృత్తు అవ్య. (సకృత్ అనెడి యవ్యయమునకు సమాసపూర్వపదముగాఁ బ్రయోగ ముండవచ్చును, వ్యస్తముగాఁగూడ వ్యవహారమున వాడుకకలదు.) 1. ఒకమాఱు, ఏకవారము.

ఎ. గీ....సుందరికాప్రాదంబునను దగఁగ, సకృదువస్పర్శనము చేసి చారుమూర్తియై జనించు. భార. అను. 2. 66.

2. మొదటి పర్యాయము, ముందుగా. 3. తత్క్షణము, వెంటనే. 4. సర్వదా. 5. కూడ, కలసి.

సకృత్ప్రజము సం. వి. అ. పుం. కాకి.

సకృత్ప్రసూత(తిక) సం. వి. ఆ. స్త్రీ. 1. ఒక బిడ్డను గనిన స్త్రీ, ఒకమాఱు ప్రసవించినది. 2. తొలియీఁత యీనినయావు.

సకృత్ఫల సం. వి. ఆ. స్త్రీ. కదళి, అరఁటిచెట్టు.

సకృదాకృతము సం. వి. అ. న. ఒక్క పర్యాయము చెల్లించినది (వడ్డి).

సకృద్గతి సం. వి. ఇ. స్త్రీ. ఎప్పుడో ఒకప్పుడే జరుగునది, మిక్కిలి యఱుదుగా జరుగుట.

సకృద్గర్భ సం. వి. ఆ. స్త్రీ. 1. వేసడము, కంచరగాడిద. 2. ఒకమాఱు గర్భము దాల్చిన స్త్రీ.

సకృత్స్నాయి సం. వి. న్. పుం. అరుదుగా స్నానము చేయువాఁడు.

సకృద్విఖ్యాతము సం. విణ. (అ. ఆ అ.) ఒక్క పర్యాయము మాత్రమే గోచరించినది

సకృపణము సం. విణ అ. ఆ అ దీనము, ఖిన్నము.

సకైతవుఁడు సం. వి. అ. పుం. మోసగాఁడు.

సక్తత సం. వి. ఆ స్త్రీ. సహామునఁ దగులు వడి యున్నస్థితి.

కం. నీ, ముక్తత బోఁకని డించి, సక్తతగా నీవు గమట సాలదె తెలుపవ్. భార, శాం. 3. 6. 211.

ముక్తత.

సక్తము సం. విణ. 1. అంటుకొనునది

మ....మూఁగ్గలనొందన్ వేసెత్తె మేఘయుగళీ సక్తోల్లసద్గైరి కాచల నైవాయసకేలియో యన.... భార అను. 1. 235.

2. ఆసక్తి గలది, ప్రేమించినది. 3. తగులుకొన్నది, లగ్నమైనది, స్థిరమైనది. 4. సంబంధించినది. 5, శ్రద్ధగలది 6. అడ్డగింపఁబడినది

సక్తమూత్రుఁడు సం. వి. అ. పుం. కష్టముగా మూత్రము విడుచువాఁడు.

సక్తవైరుఁడు సం వి. అ. పుం. 1. కలహశీలుఁడు. 2. స్థిరమైన విరోధము కలవాఁడు.

సక్తి సం. వి. ఇ. స్త్రీ. 1. సంబంధము. 2. కూడిక. కలయిక. 3. ఆసక్తి. 4. అనుబంధము.

సక్తుకము సం. వి అ. పుం 1. సక్తువు 2. ఒక విధమైన విషము.

సక్తుఫల (లి) సం. వి. ఆ. స్త్రీ. శమ్మి, జమ్మి (వృ.వి).

సక్తులము సం. విణ. (అ. ఆ. అ.) పేలపిండితో నిండినది.

సక్తువు సం. వి. ఉ పుం. వేఁచి విసిరిన యవ ధాన్యపు పిండి, పేలపిండి. కం. నాపాలిసక్తువిచ్చెద, నీ పురుషునిఁ దృప్తుఁ జేయు మనిన. భార. అశ్వ. 4. 225.

సక్థి సం. వి. ఇ. న. 1. తొడ, ఊరువు. (ఇది యీ యర్థమున బహువ్రీహి సమాసోత్తర పదమగునపుడును, ఉత్తర పూర్వ మృగ శబ్దములకును ఉప

మాన వాచకమునకును బరమైనపుడును అకారాంత మగును ఉదా. మృగసక్థము ఫలకసక్థము మొ.) 2. శకటావయవ విశేషము 3 తొడ యెముక. 4. అస్థి, ఎముక.

సక్రియము సం. విశే. (అ. అ. అ.) చులుకైనది, చలించునది

సక్షణము సం. వి. (అ. ఆ. అ.) విశ్రాంతిగా నుండుట.

సఖి సం. వి. ఇ. పుం. (ఇది తత్పురుష సమాసమం దుత్తరపద మైనపు డకారాంత మగును ఉదా. కృష్ణసఖుడు మొ) మిత్రుఁడు, చెలికాఁడు.

చం. కొలఁది యెఱుంగకిట్టి పలుకుల్ పలుకంగనుఁ గారువాకవన్. బలుగుఁదనంబునంబలుకఁ బాడియె నీసఖునంచు. భార ఆది. 5 203.

సహాయుఁడు, ప్రియుఁడు.

సఖి సం. వి. ఈ. స్త్రీ. 1. చెలికత్తె.

కం. వనిత సఖుల్గొలువఁ గేళివనమున కరిగెన్. రాధికా. 2 78.

సీ. అంగజ జ్వరతాప మాఱదు సఖిముఖపూర్ణ చంద్రోదయంబుననెకాని. రాధికా. 3. 126.

2. ప్రియురాలు. 3. బందుగురాలు.

కం. ...తను నూరార్పఁగ సఖిదొరకొనమికి వెనుఁ బడుచుఁ గీచకుం డానతితోన్. భారం. విరా. 2. 60.

సఖుఁడు సం. వి. అ. పుం. చెలికాఁడు, మిత్రుఁడు, సహాయుఁడు, ప్రియుఁడు.

సీ. నా మోహనాంగునీ నా నీలవర్ణుని నా విటోత్తంసుని నాదు సఖుని. రాధికా. 2. 72.

సఖ్యము సం. వి. అ. న. 1. చెలిమి, స్నేహము.

వ. అని పలికి సఖ్యంబు చేసి చనియె. భార. శాంతి. 2. 348.

వ. నీతోడ బద్ధసఖ్యంబుఁ జేసెద. భార. ఆది. 7. 55.

కం. సూపాధ్యక్షుఁడు గలిగిన నా పురుషుని తోడ సఖ్యమగునట్లుగ. భార. విరా. 1. 79.

2. సమాన ధర్మము, సామ్యము, పోలిక.

సఖ్యుఁడు సం. వి. అ. పుం. మిత్త్రుఁడు, చెలికాఁడు,

సగంధుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. సువాసన కల వాఁడు. 2. గర్వము కలవాఁడు. 3. చుట్టఱికము కలవాఁడు. సం. వి. అ. పుం. బంధువు, జ్ఞాతి

సగటు వి. (సం. శకటమ్. చ. త. కడమ్. క. చగడా. మహా. ఛకడా) చదరంగము నందలి శకటము (బండి)

సీ. ద్యూతశకటంబు సగటనఁ దోఁచు నభవ. ఆం. భా. 4 108.

గీ. మంచిది సగటుపై నిదె మంత్రి కావలున్నదీ చదరంగ మిట్లుండ నిమ్ము. కువల. 4. 108.

2. సరాసరి. సామాన్యము.

సీ. సగటు నాఁగను సరాసరి యనంగ సామాన్య మెసఁగు. ఆ. భా. 3. 25.

సగణుఁడు సం. విశే. (అ. ఆ. అ) సేనలతోఁ గూడిన వాఁడు, ప్రమథగణములతోఁ గూడినవాఁడు.

కం. ద్రోణునక కాదు సగణ,స్థాణునకైనను వశంబె

సం. వి. అ. పుం. శివుఁడు (ప్రమథగణములతోఁ గూడినవాఁడు).

సగతు వి. 1. గుజ్జుపల్లముమీఁద కెంపులు చిగుళ్లును పచ్చలు ఆకులును రవలు పూవులునుగా సంతరించి యేర్పఱిచిన బంగారుతీగ మోడిపని.

సీ. ఉదిరి బంగరుప్రాఁత హాదనిపూపని చొక్క సగతుల పొంబట్టు మొగలిపల్లము. చంద్రాంగ. 2. 69.

వ. అవిరళ కిసలయ విలసిత లతావితానంబులు మరకత కురువింద నిచయంబులగు సగతులపగిదిఁ జూపట్టు. 6. 224.

2. రికాబుల కాధారమైన త్రాడు (ఈ శబ్దము బహువచనాంతముగనే ప్రయోగములందుఁ గాన వచ్చుచున్నది).

మ. ఘనగర్జల్ సకిలింత లాశ్రితబలాకల్ తెల్ల బిల్లుల్ సకం,పనశంపాలతికల్ పసిండిసగతుల్ మాహేంద్రచాపంబు మో,హనరత్నంబుల వాగె త్రాడు వడగం డ్లాస్య స్రవత్ఫేనమై, తనరం దజ్జలదంబు కైరఁ డెగయున్ ధారావిహారంబులన్, వరాహ. 10. 93,

చం. పగతులు వట్టి వెంటఁ బరిచారకు లేగి హయంబు మించిపో, జగతి ఖురాగ్రము ల్విడవి జాడ యెఱుంగక వాజివేగముం, దగిలెద నంచు వెన్నను సదాగతి కొట్టువఁ బోవు నబ్బటు ల్పగలిటి కందు కొండ్రు త్రుటిఁబాఱుచు నిచ్చిన తత్తురాశ్వమున్. బహు. 1. 81.

సగపాలు వి. (సగము+పాలు- వృత్తి యందు మువర్ణకలోపము).

1. అర్ధభాగము, అఱపాలు.

చం. ...అ, ద్దనుజుల ద్రుంచి మీకుఁ బ్రమదం బొనరించెదఁ దేఁడమున్ బలం, బున సగపాలు వెట్టి నను బొందఁగఁ జేయుఁడు మీర లందఱున్. భార. కర్ణ. 1. 277.

సీ. ఈ నీరజాక్షి మేనిలో సగపాలు గణుతింప మగపాలు గాఁగ నున్నది. హర. 3. 25.

వ. తపోవిశేషంబునం బర్వతాత్మజ నీ దేహంబున సగపాలు గొనియె. భీమ. 5. 52.

దీనికి సగఁబాలు అనురూపము గూడఁ గానంబడియెడి.

ఉ. చందనగంధి వెన్నెదుర చందురులో సగఁబాలు బాలము,ద్దుందెలిచూపు లంగజుని తూపుల లోపల మేల్తరంబులు విజ. వి 1. 149.

చం. తమ సగఁబాలు గోలుపడి దానివ యిప్పుడు గోరు వీరికిన్, సముచితవృత్తి నిచ్చి తమసామున సంతసమంది యునికి యుక్తము. భార. ఉద్యో. 1. 19.

సగమాటదేవర వి. అర్ధనారీశ్వరుఁడు. ద్వి. సగమాట దేవర చర్చించి జూడ, జగదండకోట్ల కీశ్వరుఁ డెట్టు లయ్యె. పండితవాద. 605.

సగము=సవము, సాము. వి. (సం. సామి: అర్ధభాగము, అఱ.

ఉ. ...అ, ఖండలుఁ డున్నగద్దియ సగంబున నుండె మహానుభావుఁ డీ, తం డొకమర్త్యుఁ డేరి యనుదాత్తత నెమ్మెయిఁ గొల్చువాఁ డొకో. భార. విరా. 1. 85.

ద్వి. చక్కఁదనంబున రెండుసగముల గూర్చి, ముక్కంటి తనతోంటి మూర్తి గైకొనెనొ. పండిత. వాద. 220.

ద్వి. సగము కౌసల్యకు సగములోఁ బుచ్చి, సగము సుమిత్ర కా సగములో సగము. రం. రా. బాలకాం 18. 22.

ఉ.....కా, దేనిఁ దపంబులోని సగ మిచ్చెద మాను తపోభిమానమున్. హర. 4. 25.

గీ. సగము గొఱికిన యాకును సఖులు పిలువ, సగ మొసఁగు నుత్తరము. మను. 8. 63.

వ. మృగాంకమండలంబు సగము కబళించిన రాహు గ్రహ భూమికల చందంబున నందంద తిరుగు బొల్లి ఘోరభల్లూకంబులును పారి. 2. 87.

గీ. మర్త్యలోకంబువారి ప్రమాణసంఖ్యఁ, బాండు భూమండు గడపెను వ్రజియుంట, సగము నిద్రయును సగము జాగరంబు, నా విభావరి వేఁగులో కాఱునెలలు. హర. 7. 139.

కం. తనమేని రెండుసగములు, వనితా పురుషులుఁగ జేసి స్వాయంభువుఁడన్, మనువును శతరూపాహ్వయ, మనుపత్నియుఁగా నొనర్చె మహిమోజ్జ్వలుఁడై. హరి పూర్వ. 1. 55.

గీ. ఖచరేంద్రుఁ డరిగి యరిగి మింట గ్రహరాజు తనసగ మింట వెలుఁగు, మంథగిరిఁ గాంచి పలికె నమ్మనుజపతికి. మను. 5. 46

శా.....నవస్వర్గ క్రియాకేళిచే, నాదిన్ గాధితనూజుచే సగము సేయంబడ్డ మిన్నెలు ప్రాసాద స్వచ్ఛరుకూలకైతవమునం జాలంగ నొప్పుంబురిన్. శృం. నై. 2. 41.

సగమగు అ. క్రి. కృశించు. (సగము+అగు)

కం. మృగవల్లభ యాఁకటిచే, సగమైతిని నీకుఁ గైవసముగా నన్నుం, దగదె కమంగొన నీపా,లగుఁ గాదనకుఁ డారగింపు మాచేనేతన్. వేం. పంచతం. 1. 528.

సీ. గీ. సగమగుసాత్త్వికోదయ నవానుభావములు సగము జాబిల్లి యమ్ము. వి. అర్ధచంద్ర బాణము.

నది. 2 తడిసినది. 3. తేమగలది.

సజాతము సం. విణ. (అ. ఆ. అ.) కలిసి పుట్టినది.

సజాతి¹ సం. విణ (ఇ) 1. ఒక జాతి సంబంధమైనది, ఒక తెగకు సంబంధించినది, ఒక విధమైనది. 2. సమానమైనది, పోలినది.

సజాతి² సం. వి. ఇ. పుం. సమానజాతిగల స్త్రీ పురుషులకు బుట్టిన పుత్త్రుఁడు.

సజాతుఁడు సం. వి. అ. పుం. సోదరుఁడు.

సజాత్యము సం. వి. అ. న. 1. సౌదర్యము. 2. బంధుత్వము.

సజావు హిం. విణ. స్పష్టమైనది, క్రమమైనది.

సజుషుఁడు సం. విణ. (ష్.) 1. ప్రేమగలవాఁడు, ఆసక్తిగలవాఁడు. 2. సేవతోఁ గూడినవాఁడు. సం. వి. ష్. పుం. మిత్త్రుఁడు, చెలికాఁడు.

సజ్జ సం. వి. ఆ. స్త్రీ. 1. వస్త్రాదిధారణము, అలంకరణము. 2. సన్నాహము. 3. కవచము.

సజ్జె వి. (సం. శయ్యా; క. సజె) - సెజ్జ 1. పానుపు.

ఉ. ... ఎవ్వరిం, బజ్జెకుఁ జేరనీక తన భావము లోపల దాఁపురంబుగాఁ, సజ్జకుఁ జేరియుండె నృపచంద్రుఁడు సాంద్రవియోగ వేదనన్. పి. శకుం. 2. 167.

కం. వేసాలఁ బోకు రమ్మీ, పూసజ్జెకుఁ బ్రొద్దు వోయెఁ బులియుట చాలున్. హర. 7. 138.

సీ. మిక్కుటంబుగ మేనియుక్కచేఁ గమలిన విరి పూవుసజ్జెల కరణి చూచి. రాజశే. 3. 146.

2. వాసగృహము.

ఉ. మజ్జన భోజనాదులకు మాపు శయించుటకున్ వధూమణుల్, సజ్జనగేహ మొక్కటి విచారము చేసి యొనర్చి వాలిపెన్, సజ్జె దొలంగి యిచ్చట బ్రసన్నత నిల్చిన లింగమున్ భవా, పజ్జలరాశికుంభజుని భక్తి భజింపఁగఁబోవు నంతటన్. కాశ. 4. 86.

3. ఉప్పరిగ, శిరోగృహము.

ఉ. వేడుక నిట్లగణ్యరుచి విభ్రమధన్య యగేంద్ర కన్య రాఁ జూడదలంచి నిల్చిరి వసుక్షితిపాలపురీ పురంధ్రికల్, మాడుపులన్ హజారముల మచ్చుల సజ్జెల గోపురంబులన్. వసు. 6. 64.

4. బుట్ట.

కం. అనుటయు రసలింగము నిడు, తనవ్రటు వ్రేఁప సజ్జె దంతపు బరణిన్. మను. 1. 78.

సీ. కృత్రిమగుణముల గేహంబు దేహంబు, చపల దోషంబుల సజ్జబొజ్జ. చంద్రరేఖా 2. 34.

ద్వి. బిల్వపత్రము లతిప్రీతి సద్భక్తి, నల్వు వాటిల్ల ఘనంబుగాఁ గోసి. సజ్జెనిండఁగఁ బెట్టి చాకిట నిలిచి. పండితా. పురాత. 727 పుట. 375.

5. శివలింగము నుంచెడి బుట్ట (లేక బరణి).

చం. అని తన సజ్జలింగము దయాతిశయంబున నావతిచ్చినన్. కాశ. 4. 80.

సజ్జె వి. సం. (సర్జః) ధాన్యవిశేషము, గంటె.

మ. పెసరుంగాయకు మెత్తకన్నులకునై వేటాడుమన్ గొఱ్ఱెలన్, నుసలం జూచుచు దోసచేల్ చెఱకుచాల్ నుగ్గాడుచున్ సజ్జగో,య నుమాశింపుచు సేవరా పెసగి కాళ్యావంక కీడొంకకై యనదంచం బదరంపుగుం పరిగె నాహా యాశరద్వేళలన్. రాజవాహన. 2. 65.

సీ. బరిగె సజ్జెయు గిడగిరసజ్జె మజ్జపాల్గిడ్డ చేన్పొద్ద రాగెయును యవయు. హంస. 4. 127.

వ....మాపుమాపున మేపు సజ్జకవణంపు మేపున... పుటపుటనై... కొదమతట్టువగుంపు. ఆము. 4. 35.

సజ్జక సం. వి. ఆ. స్త్రీ పడకిల్లు, వాసగృహము.

సజ్జెకట్టు విణ. ఆయితము.

సజ్జెకము విణ. (క; సజ్జెక=క్రొత్తది, లేఁతది) (సం. సజ్జస్కః. ప్రా. సజ్జోక్కం) మనోజ్ఞము, క్రొత్తది.

సీ. జడగొప్పులోను వచ్చుపుసజ్జెకములైన విరవాదులకు వింతవిందు లగుచు. ఉ. హరి. 1. 151.

దండ. గుజ్జు బ్రోయాలికిన్. సజ్జీకం బైన యందంబు నొందింపవే. పారి. 3. 33.

వ. సజ్జీకపుఁ బూ మొగ్గలును. శృం. నై. 1. 95.

సజ్జకాయ వి. శివలింగ ముంచెడి కాయవంటి బరణి.

సీ. శివలింగపు మెఱుంగు జవగల్లు గొలుసుల సజ్జకాయ మెఱుంగు చౌకళింప. ఇందు. 5. 60.

సజ్జనకోల వి. (సజ్జ+కోల) (క. సజ్జెనకోలె) బెత్తము

ఎ.గీ. అలుకచే నుండ బుగ్గలు నులిమి కిట్టి, తొడలు వడిపెట్టి కోదండ మదరఁ గట్టి, రెట్ట లెగఁబెట్టఁ బట్టించు రేపుమాపుఁ, గొట్టు బెట్టుగ సజ్జెనకోల దెగను. హంస. 3. 141.

సజ్జనము సం. వి. అ. న. కట్టుట, బంధించుట. 2. వస్త్రాది ధారణము, అలంకరించుట, 3. సిద్ధమగుట, సన్నాహము, కవచాది ధారణము, 4. కావలి. 5. ఘట్టము, పడవలరేవు.

సజ్జనుఁడు సం. వి. అ. పుం. మంచిమనుష్యుఁడు.

సజ్జము సం. విశే. (అ.ఆ.అ.) 1. సిద్ధమైనది. 2. వస్త్రాదికము ధరించునది. 3. ముస్తాబు చేయఁబడినది. 4 కవచము మున్నగువానిని ధరించునది, సన్నద్ధము. 5. సంభృతము, నిండినది. 6. నిభృతము, నిశ్చలమైనది. 7. కోట మున్నగు వానిచే రక్షింపఁబడినది.

సజ్జరసము వి. ధూపద్రవ్య విశేషము (శ. ర.).

సజ్జలింగము = ఇలవేల్పు.

సీ. ఉండు నేవీట మార్కండేయమునినాథు సజ్జలింగ మనంగశాసనుండు. కాశీ. 1. 58.

సజ్జలు వి. బ. ధాన్యవిశేషము, గంటెలు (క. సజ్జె. తు. సజ్జిగె).

ద్వి. చణకముల్ గోధుమల్ సజ్జలు లంక, లును యవలును పెస మినుములును. ప్రభులింగ. 4 ఆ. 181 పు. 24 పం.

చం. సనగలు గోధుమల్ పెసలు సజ్జలు లంకలు కొఱ్ఱసిల్ల వడ్లును. బ. ప్రభు. లింగ. 5. 87.

సజ్జాకారము వి. సర్జకవృక్షమున నెత్తెడియుప్పు. (శ. ర.).

సజ్జారము వి. (సం. సామజాగారమ్, త. చర్యారమ్) ఏనుఁగులశాల, గజశాల.

సీ. సజ్జార మనఁగను సామజాగార మౌ. ఆం. భా. 2. 15.

గీ. అష్టమదముల ఝరవూరికాద్రు లనఁగ, మీఱు దంతులఁ దనదు సజ్జాఁమునకు, రావుగా యమ క్షితి నై రావతంబు, వెలుకనై యుండె వప్పురిఁ దరమె పొగడ. శ్రీరంగ. 10. 59.

సజ్జికము విశే. సజ్జకము. 1. మనోజ్ఞము, క్రొత్త.

తే. గీ. చిఱుతప్రాయంపునాటి సజ్జికపుచాయ. తొలుసమర్త యకాలంపు విలసనమువఁ, దరుణులకు....అమరుసునరభేత్తను నీమందు నోఁకివపుడు. క్రీడా. 1. 80.

2. సిద్ధము.

మ. బలుక్రంపుటవంతటికప్పుఁ పుఁదిప్పల్ గప్పి యుప్పొంగు జాల్, గల గొజ్జెంగుల నీరు సజ్జికపుకేళాకూళిన్ డిగ్గి. వసు. 1. 159.

సజ్జితము సం. విశే. (అ. ఆ. అ.) 1 ముస్తీబు చేయఁబడినది 2. అలంకరింపఁబడినది. 3. సన్నాహము చేయఁబడినది. సిద్ధమైనది. 4. కవచము ధరించినది.

సజ్జీకరణము సం. వి. అ. న. 1. అలంకృతముచేయుట 2. సిద్ధము చేయుట. 3. కవచాదులు తొడుగుట.

సజ్జీకృతము సం. విశే. (అ. ఆ. అ.) సజ్జితము.

సజ్జీభూతము సం. విశే. (అ. ఆ. అ.) సజ్జితము.

సజ్జు వి. (క. సజ్జు.) 1. సన్నాహము. 2. కూర్పు.

సీ. హరినీలముల మేడయవల కెంపులసజ్జు కడమ కట్టఁగ నుడుగర యొసంగి. కువల. 4. 205.

సజ్యము సం. విశే. (అ. ఆ. అ.) 1. అల్లెత్రాటితోఁ గూడినది. 2. ఎక్కుపెట్టఁబడిన నారి కలది.

సీ. శంఖ చక్రాంకిత చారుభుజాదండముల సజ్య

కోదండములు వెలుఁగ. రాధామా. 4. 26.

సజ్యోత్స్న సం. వి ఆ స్త్రీ. వెన్నెలరేయి.

సట^1 సం శఠమ్ క. సట త. చటమ్) 1. క్రౌర్యము బాధ. (చూ. సటలంబెట్టు)

2. అసత్యము, అబద్ధపు మాటలు, పనులు మొ

సీ. సటవాకిక్కు నా నసత్య మభవ. ఆం. భా. 1. 119.

చం. సటలిఁక మానరోరి హరి సత్యమయుండను యంచు. పారి. 3. 32.

3. కపటము, మోసము,

చం. నెటికలు దీసి యిచ్చకము నేర్చి ప్రసంగము దీసి యిప్పటప్పటికి నుతించి మాటలను బందిరివెట్టి సటల్ ఘటించి ముచ్చట లెఱిఁగించి బాసనహాజంబుగ నందఱ కన్నిరూపులై, విటులఁ గలంచి తీయఁదగు విత్తము లుత్తమ వారకాంతకున్. విప్ర. 4. 23.

కం. సటలు దడపటలు నటనలు, మటుమాయలు జాటువగలమాటల వింతల్, గుటిలతయుఁ దెలిసి పొఱుఁడు, విటవిద్యకు బిరుదువేసి వికవిక నగుచున్. ప్రబం. 1. 614.

ఆ. వె. ద్రోహబుద్ధినైన దొంగతికమునైన, సటలనైన సాహసమునైన, సంపదధికుచేత సాధించి ధనమును, బడుగు కిచ్చి బాగుపడును వేమ. వేమ. 3. 186.

తే. గీ. వారిచొక్కులు వెక్కులు వారివగలు, వారి వన్నెలు చిన్నెలు వారిసటలు, వారి హరువులు మురువులు వారికళలు, వారి వలపులు సొలుపులు వశమె పొగడ. ఉ. రా. 6. 166.

4. మాయ, కపటపుఁబనులు.

తే. జడసముత్సాహి వగుటకు జలధి సాక్షి, వామనుఁడ వగుటకు బలీశ్వరుఁడు సాక్షి, మందమతి వౌట వది మఱపొందెఁ గాక, పరవిఁ జేర్కొనఁ దరమె నీసటలు కృష్ణ. జై. భా. 1. 126.

కం. వలపు సట, వావులా వహి, యల సత్యము సున్నతలఁపు లభ్రచ్ఛాయల్, తలఁ దడవి బాస చేసిన, ఖలజాతుల నమ్మరాదు సారంగధరా! సారంగ 2. 8.

5. కొండెము.

సీ చాడికాఁ డనువాఁడు, సటలెల్ల బోధించె నందువ కొరులపై నలుగఁదగదు. నీతి. సీ. శ. 46.

సట^2 సం. వి. ఆ. స్త్రీ. 1. యోగులజట, జడకట్టిన జుట్టు, 2. (సింహము మున్నగువాని) కేసరము, జూలు.

వ. అనిన విని జరాసంధుండు సటాసముత్పాటన కుపితకుంజరవైరియుం బోలె గడు నలిగి. భార సభా. 1. 194.

3. ఏదుపంది ముల్లు. 4. జడ. 5. శిఖ, జుట్టు.

సటము^{1} సం. వి. అ. న. సట.

సటము^{2} వి. (చూ. సట) అసత్యము, మాయ (త. చటమ్).

సీ. సటముగా నీక బాసటము వెట్టుకటారికి. సాంబో. 1. 205.

సటలంబెట్టు (సటల్ + పెట్టు) స. క్రి. బాధపెట్టు, పీడించు.

కం. ఇటులఁ దమి హెచ్చి మారుఁడు, సటలం బెట్టంగ నొచ్చి సడి నటు నిటుఁ జెందుటకు వెఱ నొచ్చి రతి సంఘటనార్థము మిగుల వేగుకాలము నందున్. హంస. 3. 156.

సటలమెకము మి. వి సింహము, కేసరి.

వ. దంష్ట్రావళావళులం దిలకించి వేసట గొనక సటలమెకంబులు గమకం బగు తమకంబుల పైకి దుమికి. ప్రబం. 1. 186.

సటలు వి బ. 1 కపటము 2 బాధలు.

చం. కనుఁగవఁ బాఱఁ జూచెదవు గాని మనంబునఁ జూడ వుత్తులం, దనిపెదు గాని భావమునఁ దన్పవొకప్పుడు నీ ప్రవీణతల్, పనుపడ వింక నీసటలు బచ్చెనచేఁతలు చాలుఁ జాలు. వరసభూ. 2. 14. హంస. 3. 156.

సటపట విశే. (క. సటిపటి) కపటము.

చం. కిటుకుఁదనంబులుల్ గపటకృత్య మసత్యపు మాట పల్కులున్, కుటిలము కూచిమాఁ ములు గుచ్ఛితముల్, దరితీపు చూపులున్ సటవట వందనంబులును జాగులబాగులు నెంచిచూడ నీ, యటవటముల్ ధరిత్రి జలజాతులకున్ సహజ ప్రవర్తనల్. బ. ప్రభులింగ. 2. 98.

సటాంకము సం. వి. అ. పుం సింహము.

సటి సం. వి. ఇ. ఈ. స్త్రీ. కచోరము (వృ. వి.).

సటిక సం. వి ఆ. స్త్రీ. కచోరము (వృ. వి.). (చూ. సటి).

సటీకము సం. వి. అ. న. వ్యాఖ్యానముతోఁ గూడినది.

సట్టకము సం వి. అ న. ప్రాకృతభాషలో నుండెడి యొక యుపరూపకభేదము (ఉదా. కర్పూర మంజరి).

సట్టన వి. అవ్య. త్వరగ, వెంటనే (అనుకరణము), (దిగ్గనవలె).

ద్వి. సిట్టితాళమువట్టు శివదేవి, నీవు సట్టన నృత్యంబు సరసం బెఱింగి. బసవపు. 3. పుట 141.

సట్ర వి. సదకు ఊఁతపదము (చూ. సద.).

ద్వి. సదసట్ర నలినట్ర సరిగస్వగట్ర, వెదకియుఁ గానక మది విచారించి. బస. పురా. 58 పు. 27 పం.

సట్వ సం. వి. ఆ. స్త్రీ. 1. ఒక జాతిపక్షి. 2. వాద్యవిశేషము

సతి సం. వి ఈ. స్త్రీ. చూ. సటి (వృ. వి.).

సడ వి. దట్టమగు నాఱు వరుస, తసి.

సీ. నారటం చనఁగను మీఱు వాపాల్యంకురా,వళి ...తసి యన సడయనఁగఁ దన్నిరంతర పంక్తి దవరుచుండు...అం. భా. 2. 35.

సడకుడకలు వి. బ. భక్ష్యవిశేషము.

వ. నిడికుడకలు సడకుడకలు - గూళ్ళాపిడలాది గాఁగల భక్ష్యంబులు హంస. 1. 105.

సడగరము వి. (క. సడగర) సంభ్రమము, ఉత్సాహము.

ఉ. ఏనుగు....ఇప్పు డెత్తికొనుఁ దండలమందవు ముట్టువారికిన్, దానవు లిచ్చినన్ సడగరం బవు లెమ్మొగి కేళు లెత్తఁగాన్. కమా. సం. 11. 576.

ద్వి. ప్రాలఁగఁ దిగిచితి రేల [illegible] ఁబు, సడగరంబులు పట్టి చాగుబళ్ళు గొడుగులు పడగలు తడఁబడుటయును బస. పురా. 180 పు. 2 పం.

సడపు స. క్రి. అపహరించు (శ. ర.).

సీ ... సామాజికులు తమ సొమ్ము లెల్ల.

గీ. నొసఁగులుగ నైన సడపుచు నొప్పుమీఱె రుక్మిణీ ముకుందు మాయానిరూఢి మెఱసి. ప్రభా. 4 ఆ. 101.

(అచ్చుప్రతిలో సడుపుచు నని యున్నది).

సడలించు స. క్రి. (√ సడలు) 1. విప్పు; సడలఁజేయు, వదల్చు.

తే. గీ....అవికె సడలింప దిలకించి రమణుఁడు... దశా. 8. 76.

తే. గీ. నీవి సడలించి బడలించి నెలఁత నపుడు, కళిన రతుల వలంచె రాజసవిభుండు. ఉ. రా. 4. 217.

సీ. పట్టెడ సడలించు పర్యంతమును దాళ కతుల రోషాప్తి నిట్టట్టు లెవఁగు...శు. 1. 170.

వ. వాగె సడలించి పగతుపై నిగిడి.

2. విడుచు, తీయు. మను. 4 117.

సీ. మనసుఁ గామక్రోధమదలోభముల కిచ్చి, సడలింతు రన్యయాచారసరణి. భీమ 5. 178.

సీ. తీరమ్ము లెడలించి బిరుదులు సడలించి డాఁగు వారును గొంది నీగువారు. లక్ష్మవి. 1. 78.

చం. పలుచనిదంతపుందళుకుపాదుకల న్సడలించి కుంచితాంఘ్రుల వలిపంపుఁజేలమునికొం గొక యించుక యెత్తి చిత్త మింపలరఁగ నొక్క యందమున నందుఁ దగ న్జనియె న్విభుండు. శుక. 1.281.

తే కౌస్తుభాది విభూషణోత్కరము నెల్ల నొయ్య నొయ్యన సడలించి యున్నయంత. పారి. 2. 7.

4. తెఱచు, తీయు.

వ. ... గృహంబునకుం జని పంజరంబు సడలించి యచ్చంచలాక్షిం గానక. ఆము. 6. 107.

కం. తలుపు సడలింపు మనుచుం, గులభామను

మాంత్రికుఁడు కూపెట్టినచోఁ, దలకెఁడి వ్యాపారి మన,శ్శ [illegible]ము పో[illegible] అచి సంభ్రమ మొద వన్. వ[illegible]. 1[illegible].

5. ఊడగొట్టు, పోఁగొట్టు.

కం. ఉడుపుం గ్రోధుఁడ హింసను, సడలింపుదు నేను బ్రహ్మచర్యాదులను, క్కడఁగించు లోభుఁ డుద్ధతి, నడవాడలేకుండ సూనృతాస్తేయములన్. ప్రబోధచం. 1. 56.

చం....చి,క్కులు సడలించి మేలుపనిఁ గూర్పఁగ నేర్తురె. నీలా. ఆ. 2. 81.

6. తప్పించు.

కం. అంతటవగ్గలియావే,దాంతసరస్వతి మనంబు సడలించేచుఁ బ్రా,ణాంతవ్యవసాయం బది, యింతు లకుంగాక నీకు నెన్నిక యగునే. ప్రబోధచం. 5. 18.

7. తొలగించు.

చం. అనిలఝుఁడా ప్రదోషసమయంబున శాత్రవకీర్తి మండలం, బనువిలసత్తిరస్కరణి యాశుగతిన్ సడలించి కన్పడెన్. చంపూరా. 6. 24

8. కలఁచు, చలింపఁజేయు.

రగడ. వడిఁద్రిప్పి మరుఁడు జయవంతములు కుంతములు, సడలించె మునిజనస్వాంతములు శాంతములు. రాఘ. 2. 6.

9. తీసివేయు.

కం. మలయానిలసంగతిఁజూ, తలతిక లంకూరజాల దౌహృదవతులై, యలయిక సడలించిన పొ,మ్ములకై వడిఁ బాండుపత్రములు వెసఁజోకెన్. పారి 3. 47.

సడలింపు వి. సడలించుట (√సడలించు).

సీ. కౌగిళ్ళ సడలింపుగాని మైపెనకువల్ కళ రేచుటకుఁ గాని బలు చెఱకులు. ప్రబం. 1. 672.

ఉ. మారునిమాయపంపు దినమానము మేల్ సడలింపు జారిణీ జారుల కుస్తరింపు.

(ఇది చీఁకటిగుంపు వర్ణనము) లక్ష్మీవి. 4.

సడలు = సడిలు, సళ్ళు. అ· క్రి. (సంశ్లథ, క. సడలు)

1. జాఱు, శ్లథమగు·

సీ. మఱుఁగువెట్టకడెంద మెఱిగించుకై వడి గొబ్బున బయ్యెఁ గొంగుసడల. విక్ర. 1. 112.

చం. అలికులవేణి యొక్కతె మురారిఁగమంగొని మ్రానుపాటుమై, నెలకొనమన్నచో సడలు నీవిక వేఁజెమరంటి నిల్చె. పారి. 3. 16.

2. బిగిచెడు, వదులగు·

గీ. తరణి మెఱుఁగారు గారుడధ్వజముఁ గాంచి, కలఁగి పరువిడు చిలువ పగ్గములు సడలి, పఱచు హాయములసారథి పట్టలేమిఁ, దత్తరించుచు మున్నది తరణిరథము. దశా. 1. 187.

సీ. ...కనుఁగవఁ బొరలు గప్పెనొ లేదొ చూతమన్ పోలిక సడలి కన్బొమలు వ్రాల. దశా. 2. 189.

3. తగ్గు, క్షీణించు.

గీ. మిగులవ్రేఁకని తొడవుల మెచ్చు సడల, గర్వసంపదనొప్పి రక్కమలముఖులు. విక్ర. 1. 166.

చం· వసువు చకోరయాచకుల వాంఛలు దీఱఁగ నిచ్చి చెల్లినన్, విసువును దాఁగె నస్తపృథివీ ధరసీమ ననంగఁ దాల్మి పెం,పు సడలి రాత్రి పుష్పిణి గుముద్వతిఁగూడి విశుద్ధి మజ్జనం, బు,సలుపఁ బశ్చిమాంబుధిఁ బోయె,ననంగ విధుండు గ్రుంకినన్. వరాహ. 4. 167.

కం, నెలవెడలియు నెఱి సడలియు, జేల ముడిగియు నిదుర చెడియు, జంటలెడసియున్, గలహాము లడగియు బఱిచెన్, బులి, కిరి, కరి మన్నుదున్న మొదలగు మెకముల్. మను. 4. 39.

4. చెడు, పోవు.

గీ. పెంపెడల నిట్టియెడ నీవుసొంపు సడలి, తుంట విలుదంట గొంటరి తంటలకును, దిన్నదనమఱి విన్ననై ఖిన్నవగుచు, వేడ్క దొడరంగ నేటికి వెలఁది మిన్న. ఇందు. 3. 7.

5. గళితమగు, రాలు.

వ కేసరంబులు వీసరవోవ మకరందంబు చిందఁ బొరలు విఱుగం బుష్పాగి సడలన్. హర. 6. 16.

6. పోవు, నశించు.

ద్వి. చంక బొక్కసమును సడలి యున్నయది,శంకిం పకొంంపెట్టు సయిరించెదయ్య. బస. పురా. 62 పు. 38 పం.

మ... సో,గసెలుల్ సంపఁగినూనెనిగ్గు సడలంగాఁ జైపయి స్రుక్కి నేర్పున గంధామలకంబు వెట్టి నాక యంభోజాక్షి భుజాసికిన్. వసు. 5. 79.

7. చలించు, కదలు.

మ. సడలెన్ భానుఁడు పశ్చిమంబున వయస్యా పూటకూటింటికిన్, గుడువం బోదము లెక్క యిచ్చి కడు నాఁకొన్నార మిప్పట్టువన్. క్రీడా. 1. 155.

సీ. నిమ్నోన్నతక్షితిని సమంబుగాఁ జేసి, జన్నెల మీఁదెత్త సడలదయ్యె. శుక. 2. 12.

8. స. క్రి విడుచు, త్యజించు.

ద్విరదగతిరగడ. సడలఁ డొక యింతయును శాంతి యును దాఁతియును, కడ కరుగనీడు ముఖ కాంతియును శాంతియును. సీతారా. 8. 111.

సీ. పాయసాన్నంబుల బ్రాహ్మణోత్తముల సం, తృప్తులఁ గావించి భృత్యవర్గ, సహితుఁడై మౌనంబు సడలక పారణచేసిన స్వవ్రతశీలు పుణ్య ఫలము వచింతు. వరాహ. 8. 11.

కం. చింతిలి సుమంత్రుఁ డా జగ, జంతం గైకేయిఁ జూచి సడలం దగదే, యింతట నభిషేకనిదా, ఘాంతావగ్రహము నీ దురాగ్రహ మింకీ. చంపూరా. 4. 54.

సడలుకొను అ. క్రి. తొలఁగు, పోవు (చూ. సడలు కొలుపు).

సడలుకొలుపు స. క్రి. సడలుకొనఁ జేయు, పోఁగొట్టు.

తే అఘ మొకింత యొనర్చిన నది యొకపుడు, గాలములు గొట్టు నాటి దుఃఖములు దెచ్చు, వెదుగఁ జేసిన తలయేరు మొదలుగాఁగఁ, గలుగు తెవుళుల వేదన సడలు కొలుపు. మార్క. 2. 87.

సడలుచు స. క్రి. చూ. సడల్చు.

సడలువడు అ. క్రి. (సడలు+పడు) — సడలు.

వ. సడలువడని కడింది. అచ్చ. రా. బాల.

సడలువ(ప)అచు స. క్రి. సడలఁజేయు.

ఎ.గీ. ...అనేకపదవ, పదనసంచార ఖేదంబు సడలు పఱిచి, భారతీదేవి నీ జిహ్వఁ బాదుకొనియె.

వరసభూ. 1. 15.

సడల్చు — సడలిచు. స. క్రి. సడలఁజేయు, వదులు చేయు.

ఉ. ... అమ్మహీకాంతు నమజ్జఁ బెట్టె బిగఁగట్టుల వెల్ల సడల్చి. శుక. 1. 391.

ఎ. గీ. అడర బెడుగైన నిడువాలుజడ సడల్చి, కుప్పె గవ్వడ సవరంపు గొప్పువెట్టు. హంస. 1. 216.

చం. జలకము లాడఁగోరి బుగుసావని చీర సడల్చి సందులోఁ,పలికిఁ జనంగ నీదు మనుఁజల్కు వినంబడఁ దల్పుఁదీయఁగా, వెలువడి వచ్చితిన్ వలపు వెల్లువదొట్టఁగ నంచే నాయకుం, గులుకు మిటారిగల్పి చనుగుబ్బల గాఁగిటఁ జేర్చి పల్కెవన్. హంస. 2. 64.

తే. అటుల నంతఃపురంబున కరిగి విభుఁడు, కొలువు సింగారము సడల్చి కొందఱ నుడి,గంపుఁ గుంభ స్తనుల జలకంబుఁ బట్టుఁడనుచు. సారంగ. 2. 191.

వ. అప్పుడంతు లప్పద్మాలయ జలవిహార దోహలం బునఁ జిలుగుపుత్తడి వలువలు సడల్చి పావడలు దాల్చి శృంగంబులు గైకొని యొయ్యనొయ్య నొయ్యారంబు మించ డిగ్గియపుడు. చంద్రికా. 4. 68.

2. తెఱచు.

ఎ. గీ. పాదములఁ గిఱ్ఱుకిఱ్ఱని పలుకు మెట్లుఁ, గుచ్చు ఒడ్డాలు జేపట్టుకోలయమర, రెడ్డిప్రియురాలి వాకిట ప్రేమ నిలచి, వాకిలి సడల్చు మనుచుఁ బిల్వంగ నపుడు. హంస. 8. 60.

సడవ వి. మార్గము.

సీ. మార్గంబు తెరువుత్రోవ దారి తెన్ను సరవిచనువ సడవ చొప్పుజాడ డొంక యనంగఁ బొలుచుచుండు ఆం. భా. 2. 8.

సడాక=సలాక (సం. శలాకా) వి. కడ్డి.

కం. మేలి కడానిసడాకల, పోలిక గల యిరుగు పొరుగు పొలఁతులతో నా, పాలిక జాలిక. శుక. 2. 460.

సడి వి. నింద, దూఱు, అపవాదు.

సీ. ఆఱడి యపసడి యగడొరు దూఱు దూరుది నంతు సడిరోయి రోఁతరొచ్చు...అపవాద సంజ్ఞలై యలరుచుండు. ఆం. భా. 1. 115.

సీ. కువలయంబు దినంబుఁ గూల్చునాఁడిక బంధు, జీవ మామోదిగాఁ జేయనిసడి. వసు. 1. 107.

మ. కడు శేఁబ్రాయపుఁబూపచన్నుఁగవ శృంగారంబు బోనాడి యీ, కడుపున్ నేనను బోయి బ్రోల నిలువం గన్నయ్య కాపట్యమెం, చడె విన్నయ్యలు విశ్వసింపుదురె యే సంబంధమున్ లేని యీ, సడి నావంటిలతాంగికిన్ విధి ఘటించన్ జెల్లునే యక్కటా. ఉ. రా. 1. 185.

2. జోడ.

కం. అప్పుడు గోత్రవిఘాతిక, కుప్పతియుతుఁడై ధరిత్రిఁ గూలివసించెన్, ముప్పిరికొనియెడి పగ సడి, చప్పుడు గాకుండఁ బ్రాగ్దిశాకోణమునన్. వరాహ. 3. 60.

సడింపులు వి. బ. ఎసటిపోఁతలు. ఆహత తండులములు.

సీ. ఆహత తండులాహ్వయము లెసటిపోఁత లన సడింపు లనఁగ నెఱుచుండు. ఆం. భా. 2. 254.

ఎ. గీ. బ్రహ్మచారి భుజంబు మాత్రకు సడింపుఁ బ్రాలు. ఆము. 6. 71.

సడికియ వి. కుక్కమెడకుఁ గట్టుత్రాడు.

గీ. తగును సడికియ యనఁగను శ్వగళరజ్జు. ఆం. భా. 2. 270.

ద్వి. సడికెలు దుయ్యూడు సారమేయములు. బస. పురా. 139 పు. 11 పం.

సడికుడక వి. భక్ష్యవిశేషము. హంస. 1 ఆ (శ. ర.) (సడకుడక అని అచ్చుప్రతి 1. 105.)

సడికె వి. సడికియ.

ద్వి భాగ. 5. స్కంధ (శ. ర.).

సడిగొట్టు అ. క్రి. నింద గలిగించే.

ద్వి. కూడుగూరకు సడిగొట్టక యడిగి. హరిశ్చ. ఉత్త. 1636.

సడిలు సడలు. అ. క్రి. (క. సడిలు) తగ్గు.

కం. దీపమణఁగఁ జీఁకటియును, గోపముడుగ శాంత గుణముఁ గోల్కొను క్రియ స్వాటోపోద్భటమగు వేసవి సడిలఁదోఁచెఁ గారుకాలము దళమై. పాండురంగ. 4. 16.

సడిల్చు స. క్రి. జాఱఁజేయు (√సడిలు) (క. సడిలిచు).

చం. కనకపుఁ జేరుపోయగము గల్గినముత్తెపుఁ గ్రొత్త తొట్లలో, నునిచి యనర్ఘ్య రత్నముల నొప్పగు గుత్తులు బ్రోలఁ ద్రేలఁగట్టిన వెలఁగంది జొప్పలు సడిల్పక తారకయోగమార్గ దర్శనరతులట్లఁ గన్గొనఁగ సాగిరి కన్యలవన్యచిత్తలై. కాళ. 4. 12.

సడిసన్న విశే. నింద తొలఁగిన, కీర్తికెక్కిన.

సడిసన్న అనఁగా సడిచనిన యని భారత ప్రయోగముల వలన నేర్పడుచున్నది. అయినను పరబంధముగా నిట నీయఁబడినది. సడిసన్నవాఁడు. భార. విరా. 3. సడిసన్న యేత్తెఱ. విరా.

ఆ. సడిసన్నయాప్తయోధులు కాం. 2. (శ. ర.).

చం. అనుడు నతండు హంసడిభకామమతంబున రాజసూయమున్ జనపతి చేయఁబూని భుజసారమునన్ సడిసన్నరాజులన్, ధనములు చాలఁ దెండని పదంపడి దేవర యున్న చోటికిన్, ననుఁ బనివంపె నిన్ను యజనంబున మున్నిడిచేయు వాఁడుగాన్. ఉ. హరి. 4. 151.

ద్వి. సడిసన్న శివభక్తి సౌభాగ్య మహిమ, లోడఁ గూడునే వెండి యొండు మార్గమున. బసవపు. 3. పుట 143.

వ. మొదలనుండియు సకల కళల సడిసన్నచదురుల ప్రోదిఁ బెరిగినది గాఁబోలుఁ గాలిపెండెరంబు నొక్కటి గలిగియున్నది. ప్రభా. 3. 86.

సీ. త్రైలోక్య జననియై తనరుశర్వాణికి జనకుండు నా సడిసన్నవాఁడు. కు. సం. 7. 65.

చం. అని సడిసన్న యేత్తెఱఁ బృహన్నలకుం గల దంబుజాననా. భార. విరా. 4. 15.

గీ. అతని యాశ్రితులం దెల్ల నధికుఁ డనఁగఁ, జతురుఁడన ధర్ముఁ డన నడిసన్నవాఁడ. వాసిష్ఠ. 1.40.

చం. గురుఁడును భీష్ముఁడుం జనినఁ గొంచెపు మూకఁలతోడ నేను సం, గర విజయంబు గోరి భుజగర్వమునన్ నడిసన్న పాండుభూ, వరమతవర్గముం దొడరువాఁ డన నా మది నిశ్చయించె నె,వ్వరిఁ గాని యింత నీవెఱుఁగవా నినుఁ గర్ణునిఁ గాదె నమ్మితిన్. భార. కర్ణ. 1. 246.

సడుగు వి. 1. వక్రోక్తి.

సీ. ... సడుగునా వక్రోక్తి యడరుచుండు. ఆం. భా. 1. 118.

2. కటి ప్రదేశమందలి కీలు.

కం. ... బాలుం, దడుఁగిడఁ దొడఁగెను శాత్రవు, లడుగులు సడుగులును వదలి యడుగవనిఁబడన్. భాగ. 10 స్కం. పూ. 298.

సడ్డ[1] వి. (సం. శ్రద్ధా. క. సడ్డ. ప్రా. సద్ధా) 1. శ్రద్ధ, ఆసక్తి.

గీ. వార లివ్వలికతయును వలను మీఱఁ దెలుపవే యని సడ్డతోఁ బలుకుటయును. నీలా. 1. 116.

సీ. నిను మ్లేచ్ఛునిరీతి విని సడ్డసేయరు మించి నీగుణ మాక్రమించఁగలరు· వేంకటాచలమా. 4. 130.

2. ఆదరము.

ద్వి. వడ్డింపఁ దపసియు వడి నారగింప, సడ్డలు చేయుచుఁ జప్పరింపంగ· బస. పురా. 157 పు. 18 పం.

3. లక్ష్యము, గణుతి.

ఏ. గీ. మఱియుఁ దల శోకమాటఁగా మానినాథ, తాళు మన సడ్డసేయక తపసి నిజమ్ము,గంబు లెట్లట్ల వారును గన దొఱంగి, కలగఁనిమ్మని శాపోదకంబు విడిచె. చంద్రభా. 3. 19.

ఉ. శంకరతుల్యుఁ డైన శరజన్మునిఁ జూడక యేగుచుండఁ ద,త్పంకజ గర్భుపైఁ గినుక పర్వఁగుమారకుఁ డార వీఁడు ని,శ్శంకతఁ బోవుచుండె నను సడ్డ యొనర్పక యంచు నుగ్రుడై, కింకరు చేత రాఁ బనిచి గీష్పతితో నిటుఁ బల్కె నత్తఱిన్. చెన్నబ. 1. 26.

ఉ. బిడ్డయొ పాపయో చిటిమిపెట్టిన కైవడి నున్న నిమ్నుఁ డా, సడ్డ యొనర్ప కవ్వలఁ బిశాచము వంటి గరాసుఁ గూడె నీ, యడ్డెఁడు. శుక. 1. 433.

సడ్డ[2] వి (సం. స్పర్ధా) ద్వేషము.

ద్వి. చాలు నింతేల సడ్డలు జనులఁ, జేకొన కడిచెదు జేరఁగనీక. బస. పురా. 32 పు. 19 పం.

సడ్డ[3] (సం. జడః) జడుఁడు, అల్పుఁడు.

ద్వి. పోడ్డల దేవుతో పోమేకుతోడ, సడ్డల దైవముల్ చర్చింప నరిదె. బస. పు. 6. 360 పం.

సడ్డకుఁడు వి. (సం. షడ్డకః. ప్రా. సడ్డఓ) తోడియల్లుఁడు.

సడ్డసేయు (సడ్డ+చేయు) స. క్రి. 1. సరకు సేయు, లెక్కసేయు.

తే. ఇందు ర మ్మని పిలువఁ గాళింది యతని, మత్తుఁ డని సడ్డసేయక మసలుటయును. భాగ. 10 స్కం. ఉత్త. 499.

కం ఈకరణిఁ జారుభాస్వతి, యాకాంతలుదీఱ నాఁ డహర్నిశ మతనిన్, డీకొల్పి రతులఁ జవురుం జే కత్తివజీరు సడ్డసేయక యుండెన్. హంస. 2. 170

కం. ఈతీరు సకలభోగము, లాతతగతి నడచుచుండ నాధూర్తాఖ్యుం, డాతలిరుఁగుత్తి గల దొర, చేతి కటారికిని సడ్డసేయక యుండెన్. హంస. 2. 208.

చం. సరకు గొనండు నన్నుఁ దనచాయల వాలి నడంచె మత్పురం, దరవిభు సడ్డసేయక యితండని రాఘవువాలి జాలి ము, న్నరకకుఁ దెచ్చు పోలిక ఘనాఘనమాలిక. చంపూరా. 6. 52.

తే. సామివాని చలంబు మచ్చరము బలిమి, యెక్క డేవంక నేమని యెంచవచ్చు, నొకటి నొక్కటి సడ్డసేయక మెలంగు, నా పొలంబున, దరతరంబై మెకములు. పారంగ. 1. 63.

కం. ఈ కైవడి నెచ్చెలి తన యాకాంక్షలు దీర్ప నిర్భరానందముతో, నా కోడె కాఁడు చివురుం, జేకత్తి వజీరు సడ్డసేయక యుండెన్· శుక. 2.86.

సడ్డసేయు అ. క్రి. ఆదరించు.

గీ. తానుగాఁ గోరివచ్చిన తరుణి యగుట, సడ్డ సేయక యాతఁడు చౌకసేయు. పార్వ. 4. 79.

సడ్డించు (క. చడ్డిసక్) అ. క్రి. అలక్ష్యము సేయు.

సత్తి (సం. శక్తిః, త. చత్తి, క. సకుతి. తు. సకతి.) వి. బలము, సత్తువ.

సీ. లావు సత్తి సత్తువ బల్మి పీఁచ మోపిగ యన వెలయు శక్తి. ఆం. భా. 2. 221.

ఎ. గీ. హత్తి మిచ్చి చందంబున హత్తి వెడఁద, శత్తి
గుత్తికను బిఱ్ఱావఁ గత్తిరించి, సత్తి మత్తిల్ల బలి
చేసె సత్తి నొక్కఁ డవనిపతి యిచ్చమేలు మే లను
చు మెచ్చ. చంద్రా. 2. ఆ. (శ. ర.)

2. శక్తి. ఆయుధ విశేషము.

తే. మున్ను నెత్తమ్మిచూలిచేఁ గొన్నయట్టి, సత్తి
యనుతూపు నిగిడింప. అచ్చ. రా. యు. కాం. 218.

ఆ. మత్తగిల్లు సత్తుగిత్త తత్తడినెక్కి మిత్తిమొత్తి
సత్తిసత్తి బత్తిఁ, బత్తిరిడిన ముత్తిబుత్తులు రెండును,
నొత్తి గుత్తగట్టుచుండు ఈఁడ. నీలా. 1. 120.

4. శక్తి యను ముని. (వసిష్ఠుని కొడుకు)

ఆ. అప్పుడదను చెయ్యులలరించి సత్తి యబ్బయు.
అచ్చ. రా. అ. కాం. 85.

సత్తిగలాఁడు సత్తి గలుగు మేటి. వి. కుమారస్వామి ఇక్లే సత్తిబూనువలంతి, (సాం. ని దే. 7) (సత్తి శాలుపు అని శ. ర.).

సత్తిశాలుపు వి. కుమారస్వామి, శక్తిధరుఁడు.

సత్తు^{1} వి. మెత్తని లోహ విశేషము, తగరము. (వ్యవ. సత్తుగిన్నె., సత్తుకంచము మొ.)

సత్తు^{2} (సం. సక్తుః) వి. పిండి.

సీ. ... పిష్టంబు పిండినా సత్తునా వెలయుచుండు.
ఆం. భా. 2. 254.

సత్తు^{3} వి. (సం. శక్తిః) బలము, చేవ.

సత్తు^{4} వి. సత్యము.

సత్తు సం. వి. త్. న. నక్షత్రము.

సత్తు సం. విశే. 1. ఉన్నది. 2. చదువరి. 3. పూజ్యము. 4. శ్రేష్ఠము. 5. సత్యము. 6. సాధువు.

సత్తువ (సం. సత్త్వమ్, త. సత్తువమ్, క. సత్తు. వ. సతువు, తు. సతువ.) వి. దేహబలము. లావు, సత్తి, సత్తువ, బల్మి, పీచ మోపిక యన వెలయు శక్తి. ఆం. భా. 2. 221.

సత్తెనంగ వి. సస్య విశేషము.

ద్వి. సత్తెనంగ బెడంగ సత్తయ్యె. విష్ణు. పూ. 3. (శ. ర.)

సత్త్రపరివేషణము సం. వి. అ. న. యాగమున నాహారము పెట్టుట, యజ్ఞమునం దాహార పదార్థములు పంచిపెట్టుట.

సత్త్రము సం. వి. అ. న. 1. యాగవిశేషము, పదమూఁడు మొదలు నూఱుదినముల వఱకును జేయఁబడు యాగము

కం. ... సద్గుణసముదాయ మ్మొనఁగఁజేసి సత్త్ర
యాగము నిష్ఠన్. భార. ఆది. 4. 3.

2. యజ్ఞము 3. ఆహుతి, వేలిమి. 4. సదాదనము, దక్షిణతోడి సతతాన్నదానము. 5. దాతృత్వము, ఔదార్యము. 2. ఇల్లు. 7. కప్పు, ఆచ్ఛాదనము. 8. ధనము. 9. అడవి. 10. చెఱువు. 11. మోసము, వంచన. 12. శరణము, రక్షణస్థానము, ఆశ్రయము.

సత్త్రశాల సం. వి. అ. స్త్రీ. ధర్మశాల, అన్నదానము చేయుట కేర్పడిన గృహము, సత్తరువు.

ద్వి. చలిపందిరులు సత్త్రశాలలు గుండ్లుఁ జెలమలు నంతంతఁ జేయఁ బంచుచును. పండితా. పర్వత. పుట. 352.

సత్త్రా సం. అవ్య. సహార్థకము, కూడ, తోడ (దీనికి సహ యనెడి యవ్యయమునకు వలెనే సమాసపూర్వపదముగాఁ బ్రయోగముండవచ్చును.

సత్త్రాపశ్రయము సం. వి. అ. పుం. రక్షకస్థానము, శరణము, ఆశ్రయము (విల్యమ్సు)

సత్త్రాయణ(న)ము సం వి. అ. న. దీర్ఘకాలము జరుగు యాగమునకు సంబంధించిన సభ.

సత్త్రి సం. వి. న్. పుం. 1. అవిచ్ఛిన్నముగా యాగము చేయువాఁడు. 2. దాతయైన గృహస్థు. 3. యాగమున నుపద్రష్టగా నుండు ఋత్విక్కు.

సత్త్రి సం. వి. ఇ. పుం. 1. మేఘము. 2. ఏనుఁగు.

సత్త్రి సం. విణ. జయశీలుఁడు.

సత్త్వము సం. వి. అ. పుం. న. 1. సత్త, ఉనికి. 2. స్వభావము, నిసర్గము. 3. నైసర్గిక గుణము, పుట్టుకతో వచ్చిన గుణము. 4. ప్రాణము. 5 తెలివి, ఎఱుక, చిత్తము. 6. భ్రూణము. కడుపులోని శిశువు

కం. ఆపన్నసత్త్వయావగ, యాపగిదిన్నీరు మోపి. వసుచ. 3. 21.

7. ద్రవ్యము, పదార్థము. 8. భూమి, జలము, వాయువు మొ. పంచభూత సంబంధమైన పదార్థము. 9. ప్రాణి, జంతువు

సీ. విమదెల్ల సత్త్వంబులమ వెంటజంపుట, పాపంబు ....భార. శాంతి. 3. 182.

కం. ... దుష్యంతమహాబల మందరనగము సత్త్వభయజనవంబై. భార. ఆది. 4. 11.

10. పిశాచము. దయ్యము. 11. మంచితనము, సుగుణము. 12. సత్యము, యాథార్థ్యము. 13. బలము, శక్తి.

మత్తకోకిలము. పాము లెగ్గొనరించె మత్ప్రియ భామకేను రురుండ నుద్దామ సత్త్వుడ. భార. ఆది. 1. 154.

తరలము. వినుతసత్త్వులఁ గోరెఁ గద్రువ వేవురం గడు వేడ్కతోన్. భార. ఆది. 2. 8.

కం. నారాయణుండు వారిక, వారితజవ సత్త్వములు ధ్రువంబుగ నిచ్చెన్. భార. ఆది.

14. జ్ఞానము, మంచితెలివి, వివేకము, 15. సత్త్వరజస్తమోగుణము లనెడి త్రిగుణములలో మొదటిది, సత్త్వగుణము.

కం. ...తమో, ధీనతను రజఃపరత, న్మానవలయుఁ గాక సత్త్వనైష్ఠికమతియై. భార. శాంతి. 6.281.

గీ. సత్త్వమార్గాభిరతి యాత్మతత్త్వదర్శనంబు గావింపఁ దమఁదావ వరుఁడు గాంచు. భార. 6. శాంతి. 281.

16. విశేషధర్మము. నైసర్గిక లక్షణము, 17. విశేష్యము, నామవాచకము.

సత్త్వమేజయము సం. విణ (అ. ఆ. అ) జంతువులను బెదరించునది, ప్రాణి భయంకరమైనది.

సత్త్వలక్షణము సం. వి. అ. న. గర్భచిహ్నము.

సత్త్వవంతుఁడు సం. విణ. (త్. వత్. త్.)(సత్త్వము గలవాఁడు) 1. జీవించి యున్నవాఁడు, ప్రాణమున్నవాఁడు. 2. నిజమైన సారము గలవాఁడు 3. మంచివాఁడు, సద్గుణములు గలవాఁడు. 4. ధైర్యము గలవాఁడు.

సత్త్వసంప్లవము సం. వి. అ. పుం 1. బలనాశము, బలక్షయము, ఉత్సాహభంగము, 2. ప్రపంచనాశము, ప్రళయము.

సత్త్వసంశుద్ధి సం. వి. ఇ. స్త్రీ. స్వభావశుద్ధి, స్వభావము యొక్క పారిశుద్ధ్యము.

సత్త్వసారము సం. వి. అ. పుం. 1. బలము యొక్క నిగ్గు, 2. మిగులబలము గల దేహము.

సత్పత్రము సం. వి. అ. న. క్రొత్త తామర రేకు. సం. విణ. (అ. ఆ. అ) మంచి పత్రములు గలది.

సత్పథము సం. వి. అ. పుం. 1. ప్రశస్తమైన మార్గము మంచిదారి, 2. సరియగు పద్ధతి, సన్మార్గము, మంచి నడవడి. 3. ప్రాచీన సిద్ధాంతము. 4. నక్షత్ర మార్గము. 5. ఆకాశము.

సత్పరిగ్రహము సం వి. అ. పుం. యోగ్యుని వలన దానము పుచ్చుకొనుట.

సత్పాత్రము సం. వి. అ. న. దానమునకుఁ దగినవాఁడు.

సీ. ...ఆనృపాలుం డపూర్వసంబంధి సూరి యాజి తపోనిత్యులందు సత్పాత్రము లెవ్వార లనుటయు. భార. అను. 2. 36.

అర్హుఁడు.

సత్పాత్రవర్షము సం. వి. అ. పుం. తగినవానికి దానము చేయుట.

సత్పాత్రవర్షి సం. విణ. (న్. ఈ. న్.) తగిన వానికి దానమిచ్చువాఁడు.

సత్ప్రతిపక్షము సం. వి. అ. పుం. (తర్క.) హేతుదోషము, హేత్వాభాసములలో నొకటిఁ వ్యతిరేకపక్షమును సాధించుటకుఁ గూడ హేతువగునట్లు చెప్పెడు హేతువు.)

సత్ఫలము సం. వి. అ. పుం. దానిమ్మచెట్టు. (వృ.వి.)

సత్య సం. వి. ఆ. స్త్రీ. 1 సత్యము, నిజము. 2. సీత, 3. ద్రాక్ష. 4. వ్యాసుని తల్లి యగు సత్యవతి. 5. దుర్గాదేవి. 6. కృష్ణుని భార్య యగు సత్యభామ.

సత్యంకారము సం. వి. అ. పుం. 1. నిజమైనదిగాఁ జేయుట. ధ్రువపఱుచుట, ఒడంబడిక, అంగీకరించుట. 2. ముందుగా నిచ్చెడి సొమ్ము, (ధరావత్తుగా నిచ్చిన సొమ్ము.).

సత్యకము సం. విశే. (అ. ఆ. అ) సత్యము.

సత్యకము సం, వి. అ. న. 1. ఒడంబడిక మొదలగు వానిని స్థిరపఱుచుట.

సత్యదర్శి సం విశే. (న్. ఈ. న్,) నిజమునుగనిపట్టువాఁడు.

సత్యదేవుఁడు సం. వి. అ. పుం. సత్యనారాయణస్వామి.

సత్యపురము సం. వి. అ, న. విష్ణులోకము, వైకుంఠము

సత్యప్రతిష్ఠానము సం. విశే. (అ. ఆ. అ.) సత్యము మూలముగాఁ గలది, సత్యము నాశ్రయించి యున్నది.

సత్యఫలము సం. వి. అ. పుం. బిల్వము, మారేడు. (వృ. వి.).

సత్యభామ సం వి. ఆ. స్త్రీ. శ్రీకృష్ణుని భార్యలలో నొకతె. ఈమె సత్రాజిత్తు కూఁతురు.

సత్యము సం. విశే, (అ. ఆ. అ.) 1. నిజమైనది, యథార్థమైనది. 2. కాపట్యము లేనిది.

సత్యము సం. వి. అ. పుం. 1, సత్యలోకము, 2. అశ్వత్థవృక్షము.

సత్యము సం. వి. అ. న. 1. నిజము, యాథార్థ్యము. 2. నిష్కాపట్యము. 3. మంచితనము. 4 ఒట్టు. శపథము. 5. ప్రత్యక్షమైన నిజము, ఋజువు చేయఁబడిన నిజము. 6. కృతయుగము. 7. నీరు, జలము. 8. పరబ్రహ్మము.

సత్యమూలము సం. విశే. (అ ఆ. అ). సత్యప్రతిష్ఠానము.

సత్యయుగము సం. వి. ఈ. స్త్రీ. కృతయుగము.

సత్యరతుఁడు సం. విశే. (అ. ఆ. అ.) సత్యమునందాసక్తి గలవాఁడు. సం. వి. అ. వ్యాసుఁడు.

సత్యవతి సం. వి, ఈ. స్త్రీ. 1. వ్యాసుని తల్లి, పరాశరుని వలన వ్యాసునిఁ గనిన యామె. 2. నారదుని భార్య 3. ఋచీకుని భార్య.

సద్యవద్యము సం. విశే. (అ. ఆ. అ.) నిజమైన ఖ్యాతి గలది. వి. అ. న. నిజము, సత్య వచనము.

సత్యవాక్కు సం. విశే. చ్. 1. నిజమైన వాక్కుఁగలవాఁడు.

2. నిజము చెప్పువాఁడు.

సత్యవాక్కు సం. వి. చ్. పుం. 1. ఋషి, జ్ఞానదృష్టి గలవాఁడు, 2. కాకి,

సత్యవాక్యుఁడు సం. వి. అ. పుం. నిజమైన వాక్కుఁగలవాఁడు,

ఉ. మానిత సత్యవాక్య యభిమన్యుకులోద్వహ.
భార. ఆది. 2. 231,

సత్యవాది సం. విశే. (న్. ఈ. న్.) 1. నిజమువలుకువాఁడు. 2. కాపట్యము లేనివాఁడు, మనసులో నున్నది పైకిఁ జెప్పువాఁడు.

సత్యవ్రతుఁడు సం. విశే. (అ. ఆ. అ.) సత్యమే వ్రతముగాఁ గలవాఁడు.

ఆ.....పితృ సమర్చకులును భీతిశాన్న పూత శాంత భావములు గలవారు సత్యవ్రతులును ఋజ్యులనఘ నాకు. భార. అను, 2. 133.

సత్యశ్రావణము సం.వి.అ.న. 1. ఒట్టు పెట్టుకొనుట. 2. శపథము చేయుట.

సత్యసంకాశము సం. విశే. (అ. ఆ అ.) బయటికి సత్యముగాఁ గనఁబడునది.

సత్యసంగరుఁడు సం. వి. అ. పుం. కుబేరుఁడు.

సత్యసంగరుఁడు సం. విశే. (అ. ఆ. అ.) నిజమయిన ప్రతిజ్ఞ కలవాఁడు, ఆడితప్పనివాఁడు.

సత్యసంధ సం. వి. ఆ. స్త్రీ. ద్రౌపది.

సత్యసంధుఁడు సం. విశే. (అ. ఆ. అ.) నిజమయిన ప్రతిజ్ఞ కలవాఁడు. వి. అ. పుం. 1. రాముఁడు. 2. భరతుఁడు, 3. జనమేజయుఁడు.

సత్యాకృతి సం. వి. ఇ. స్త్రీ. 1. ముందుగాఁ జెల్లించిన సొమ్ము, ధరావత్తుగా నిచ్చిన సొమ్ము.

సత్యాగ్ని సం. వి. ఇ. పుం. అగస్త్యుఁడు.

సత్యానృతము సం. విశే. (అ. ఆ. అ.) 1. నిజమైనదియు నిజము కానిదియు. 2. పైకి సత్యముగాఁ గనఁబడుచు నసత్యమైనది.

సత్యానృతము సం. వి. అ. న. 1. సత్యాసత్యములు. 2. సత్యాసత్యవృత్తి, వాణిజ్యము, వర్తకము.

సత్యాపనము సం. వి. అ. న. 1. సత్యము పలుకుట. 2. ఒడంబడిక, బేరము మొదలగునవి స్థిరపఱుచుకొనుట.

సత్యాభిసంధుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. నిజమయిన ప్రతిజ్ఞ కలవాఁడు. 2. ప్రతిజ్ఞ ప్రకారము వర్తించువాఁడు.

సత్యుఁడు సం. వి. అ. పుం. 1. రాముఁడు. 2. విష్ణువు 3. నాందీముఖ శ్రాద్ధమున కధిష్ఠాన దేవత

సత్యోద్యుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. నిజము పలుకువాఁడు.

సత్యోపయాచనుఁడు సం. విశే. (అ. ఆ. అ.) కోరిక నెఱవేర్చువాఁడు.

సత్రము సం. వి. అ. న. సత్త్రము.

సీ. సత్రఁబు సాలయుఁ జలిపందిరియు రచ్చకట్టము ప్రచ్చుట. భార. అను. 2. 61.

వ. వేంకటరంగ పిళ్ళ సత్రఁబున విడిసితి. నీ యా. పు. 5.

సత్వరము సం. విశే. (అ. ఆ. అ.) వేగముతోఁ గూడినది. త్వరగలది.

కం. విని సత్వరముగ నటఁగొని చని యద్దేశమున గల్గు జనములు. భార. అను. 2. 245.

అవ్య. వేగముగా.

సత్సహాయుఁడు సం. విశే. (అ. ఆ. అ.) మంచి స్నేహితులు గలవాఁడు.

సత్సహాయుఁడు సం. వి. అ. పుం. మంచి స్నేహితుఁడు.

సత్సారుఁడు సం. వి. అ. పుం. 1. కవి 2. చిత్రకారుఁడు.

సథూత్కారము సం. విశే. (అ. ఆ. అ.) తుంపరలతోఁ గూడినది. వి. అ. పుం. 1. తుంపరలతోఁ గూడిన మాట. 2. తుంపరలు పడునట్లు మాట్లాడుట.

సద (సం. ఛదః) (క. సదె=చెత్త) ఆకు, ఆకు మీఁది నూఁగు.

ద్వి. సదవట్ట పలివట్ట సరిగస్సుగట్ట. వెదకియు గానక మది విచారించి. బస పురా. 58 పు. 27 పం.

సదంజనము సం. వి. అ. న. ఇత్తడినుండి తీసిన యొక విధమయిన కాటుక, పుష్పాంజనము. (వాచ.).

సదంశ(క)ము సం. వి. అ. పుం. కర్కటకము, ఎండ్రి.

సదంశవదనము సం. వి. అ. పుం. నారాయణ పక్షి, రాఁబులుఁగు.

సదనము సం. వి. అ. న. 1. ఇల్లు, భవనము

కం. ముదమునఁ గృష్ణుఁడు కుంతీ, సదనమునకుఁ జనియె. భార. ఉద్యో. 3. 181.

వ. విచిత్రతర చిత్ర సదనాలంకృతంబును ..శివరహస్య. సంభవ. 3. 195.

ఉ. వచ్చిన కార్య మేమనుచుఁ బల్కిన వాతఁడు కూతువల్లునిన్, మచ్చికఁ బంపఁగా వలయు మా సదనంబున కన్న. రాధికా. 2. 18.

2. క్షయము, తఱుగుదల, నశించుట. 3. అలయిక. 4. జలము. 5. యజ్ఞశాల. 6. యమ నివాసము, యమస్థానము. 7. కూర్చుండుట. 8. పీఠము.

సదమదమగు (√సదమదము) అ. క్రి. నలఁగు, మర్దిత (మృదిత) మగు.

కం. చదురాడ పథ్యమని తోఁ, చ దురాడ నసత్యమనుచు సదమదమయ్యెన్, మది రానన వశమైనా, మది రానన వశమె మరులు మరులు మరలుపనింకన్. శృం. శాకుం. 2. 22.

సదమదము విశే. నలఁగినది.

కం. ఇది మొన యిది పలుకిది పో, టిది మీ టిది ధుము కిదె యిదె యని శా,రుదిరిపడి పండ్లు గీటుచు, సదమదముగఁ గాలు గేలు జంట పెనంగన్. ప్రబం. 1. 786.

(జ. సదమదమగు, సదమదము చేయు, సదమద మొనర్చు)

వ. కళల యిక్కువలు దెలిసిన యదన మదన కదనంబున సదమదంబు లగు నంగంబులు. వసు. 4. 28.

సదమదము చేయు √సదమదము. స. క్రి. 1. మర్దిత మొనర్చు, నలఁగఁగొట్టు. 2. చంపు.

ఆ. సదమదంబు చేసెఁ జక్కాడె నుగ్గాడె.... హతము చేసె ననుట కాఖ్య లయ్యె. ఆం. సం. మాన. 47. 50.

సదమద మొనర్చు స. క్రి. చంపు, వధించు.

కం. పదిమోముల రక్కసుని క, సదమద మొనరించి కోఁతులు సంతసమున న,మ్మదిలదొరలోఁదఁ జేకొని, మెద వెదలో దిటము విడకు మింతయుఁ దండ్రీ. అ. రా. కిష్కింధా. 51.

సదము సం. వి. అ. పుం. చెట్టుపండు.

సదము సదస్సు. సం. వి. స్. స్త్రీ. న. సభ.

ఆ. సదములోని విప్రజనుల మీఁద నెగడుపడఁగ. భార. ఆది. 2. 180.

ఉ. ధీయుత! యంచు ధర్మజనదీసుత కృష్ణుల వెగ్గలాడుచుం, బోయె సదంబు వెల్వడి సపుత్రబలుండయి చైద్యుఁ డల్కతోన్. భార. సభా. 2. 15.

సదయము సం. విశే. (అ. ఆ. అ.) దయతోఁ గూడినది.

మ. ఇదిగో వచ్చెదనంచుఁ బోయె బహు నాళ్ళేగెన్ మహాబ్దంబులై, సదయుం డేటికి రాఁడు నా యెడ కటాక్షంబెల్లలో నాడెనో. రాధికా. 2. 61.

సదరహి హి. విశే. (రూ. సదరు) పైని చెప్పినది.

సదరుబోయలు వి. బ. ఒకజాతి బోయలు.

సదసద విశే. సదమదము. (క. సదె, సదెబడి. తు. సది, సదసదప్పు)

చం.... కళ్కసంఖులన్, సధసధ గాగ వ్రేసియును. జై. భా. 4. 77. (శ. ర,)

సదసద్వివేకము సం. వి. అ. పుం. 1. మంచిచెడ్డలు వేఱుపఱుచు దెలివి.

కం. ఎట్టి విశిష్టకులంబునఁ, బుట్టిన సదసద్వివేకములు గలిగిన. ... భార. ఆది. 5. 58.

సదస్యుఁడు సం. వి. అ. పుం. 1. రాజసభలో నున్న పురుషుఁడు.

చం. అనిన సదస్యులందఱుఁ బ్రియంబున. భార. ఆది. 2. 232.

శా.... సుతశిష్యబ్రహ్మసంఘంబుతో సద్వంద్యుండు సదస్యుఁ డయ్యెననివన్.. భార. ఆది. 2. 228.

సభాసదుఁడు. 2. యజ్ఞమున సాహాయ్యము చేయు ఋత్విక్కు. యజ్ఞమున న్యూనాతిరిక్తతా విపర్యయ పరిహారమునకై విధానమును జూచుచుండెడి ఋత్విక్కు.

సదస్సు సం. వి. స్. న. 1. నివాసము, ఉనికిపట్టు. 2. సభ.

సదా సం. అవ్య. ఎల్లప్పుడు.

కం. ఈ రెండు కారణముల ము,రారాతియ యర్ఘ్యవిధి మునకు నర్హుఁడు జగదా,ధారుండు మాకశాదు స,దారాధ్యుఁడు విష్టపత్రయావాసులకున్. భార. సభా, 2. 26.

శాశ్వతముగా,

సదాగతి సం. వి. ఇ. పుం. 1. వాయువు. 2. సర్వేశ్వరుఁడు. 3. సూర్యుఁడు. 4. మోక్షము, శాశ్వతానందము.

సదాచారము సం. వి. అ. పుం. 1. మంచి నడవడి, సత్ప్రవర్తనము.

కం. సాఁగరదాధారసదా, చారసదాతమని నూత్న చారుతరోద్య, న్మారజితాకారయుతా. రాధికా. 4. 112.

2. శిష్టాచారము.

సదాటు విశే. వక్రోన్నతము.

ఒప్పును సదాటు నాగ వక్రోన్నతంబు. ఆం. భా. 8. 19.

2. దృఢము, బలము గలది.

సీ. గాటంపు వీఁక సదా రైన మేనుల నెఱమట్టి
నిగనిగల్ వారువుమీఱ. శశాం. 2. 16. (శ. ర.)

సదాతనుఁడు సం. విశ. (అ. ఆ. అ.) ఎల్లప్పుఁడు నుండువాఁడు. వి. అ. పుం. విష్ణువు.

సదాతోయ సం. వి. ఆ. స్త్రీ. 1. కరతోయానది. 2. ఎల్లప్పుడును నీరు గల నది, ఎప్పుడును ప్రవహించు నేఱు.

సదాత్ముఁడు సం. విశ. (న్.) మంచివాఁడు, మంచి మనస్సు గలవాఁడు.

సదాదానము సం. విశ. (అ. ఆ. అ.) 1. ఎల్లప్పుడును దానము కలది. 2. ఎల్లప్పుడును దానము చేయునది. 3. ఎల్లప్పుడును మదముకార్చునది (ఏనుఁగు). వి. అ. పుం. 1. ఐరావతము. 2. గంధద్విపము, మదపుటేనుఁగు.

సదాదానుఁడు సం. వి. అ. పుం. 1. ఇంద్రుఁడు. 2. విఘ్నేశ్వరుఁడు.

సదానందుఁడు సం. విశ. (అ. ఆ. అ.) ఎల్లప్పుడు నానందము గలవాఁడు, నిత్యసంతోషి. వి. అ. పుం. శివుఁడు.

సదానర్తము సం. వి. అ. పుం. కాటుకపిట్ట, ఖంజరీటము.

సదాప (హిం. సదాప్. త. సదాప్పు. క. సదాప, సజాబు. తు. సదాపు, సదాబు. సం. శతపుష్ప అని కిట్టెలు) వి. ఒకానొక చెట్టు, మధురిక.

సీ.....అలరుసదాప యంచన మధురిక. ఆం. భా. 1. 59.

సదాపుష్పము సం. విశ. (అ. ఆ. అ.) ఎల్లప్పుడును పువ్వులు గలది.

సదాపుష్పము సం. వి. అ. పుం. నారికేళము (వృ. వి.).

సదాప్రసూనము సం. వి. అ. పుం. 1. రోహితము, ములుమోదుగ (వృ. వి.). 2. అర్కము, జిల్లేడు (వృ. వి.). 3. కుందము, మల్లె (వృ. వి.).

సదాఫలము సం. విశ. (అ. ఆ. అ.) ఎల్లప్పుడు పండ్లు గలది.

సదాఫలము సం. వి. అ. పుం. 1. బిల్వము, మారేడుచెట్టు. 2. పనసచెట్టు. 3. ఉదుంబరము, మేడిచెట్టు. 4. నారికేళము, కొబ్బరిచెట్టు.

సదాభవ్యుఁడు సం. విశ. (అ. ఆ. అ.) ఎల్లప్పుడు సన్నిధి నుండువాఁడు.

సదాముస్తె వి. ఒకానొక చెట్టు (శ. ర.). తెముడు అని ప్రా.

గీ. నేలతీట కసిందయు గోలతెముఁడు, బొంతతెము
డల్లియును సదాముస్తె మొదలు, గాఁ గలుగునట్టి
చిఱుచెట్లఁ గాంచి యంత. హంస. 4. 10. (ప్రా. పా.)

సదాయోగి సం. వి. న్. పుం. 1. కృష్ణుఁడు. 2. విష్ణువు.

సదాశివుఁడు సం. వి. అ. పుం. శివుఁడు.

కం. జయ జయ శర్వ ! సదాశివ !, జయ జయ రతి
రాజ విజయ ! జయజయమృత్యుం, జయ... నిరం
కుశో. 3. 53.

సదృక్షము సం. విశ. (అ. ఆ. అ.) 1. పోలినది, సమానమైనది.

కం. దక్షారామంబునకు స, దృక్షంబగునట్టి పుణ్య
తీర్థము గలదే. భీమ. 2. 20.

2. యుక్తమైనది, ఉచితమైనది. 3. అర్హమైనది, తగినది.

సదృశము సం విశ. (అ. ఆ. అ) సదృక్షము.

సీ. సంకల్పభవభూత సదృశకర్ణాకల్ప కల్హార
సౌరభాగత మదాళి. శృం. నై. 5. 5.

సదృశస్పందనము సం. వి. అ. న. ఉచితవిధమున (నాడి) కదలుట, ఇట్లే సదృక్షస్పందనము.

సదేశము సం. వి. అ. పుం. సామీప్యము, చేరువ.

వ. రామధేను రామానుజ నాయక నామధేయుని
సదేశంబునకుం బోయి యారేయి తన్నివేశంబున
నిష్టగోష్ఠిం బరితుష్టుండనై. నీ. యా. పు. 3.

సదేశుఁడు సం. విశ. (అ. ఆ. అ.) 1 దేశముతోఁ గూడినవాఁడు. 2. సమాన దేశపువాఁడు. 3. పొరుగువాఁడు.

సదోషము సం విశ. (అ. ఆ అ.) 1. దోషముతోఁ

గూడినది. 2. లోపములు గలది. 3. తప్పుయినది, తగనిది.

సద్గతి సం. వి. ఇ. స్త్రీ. మంచిస్థితి, ఉత్తమలోకము.

గీ. రెండుకులములయందు గలుగు పితృగణంబుల
నెల్ల సద్గతికి బుచ్చు... భార. అను. 2-111.

సద్గుణము సం. విశే. (అ. ఆ. అ.) మంచిగుణములు గలది,

సద్గుణము సం. వి. అ. పుం. మంచిగుణము, మంచితనము.

సద్దు వి. (సం. శబ్దః. ప్రా. సద్ద. త. సద్దమ్. క. సద్ద, సద్దు) ధ్వని, చప్పుడు.

సీ. మ్రోఁత నాదు రవళి మ్రోఁగుడు సద్దులి వలి
కిడి చప్పు డలుకు డనఁగ శబ్దం బొప్పు. ఆం. భా. 1. 121.

సద్దుసేయు అ. క్రి. √సద్దు. శబ్దమొనర్చు, ధ్వనించు, చప్పుడు సేయు.

సద్ధర్మము సం. వి. అ. పుం. ఉత్తమధర్మము.

ఆం. నాకుఁ జూడ మత్స్య నరపతి సద్ధర్మవర్తి. ...
భార. విరా. 1. 64.

సద్ధేతువు సం. వి. ఉ. పుం. దోషము లేని హేతువు.

సద్భావము సం.వి.అ.పుం. 1. సత్త, ఉనికి, ఉండుట. 2. యాథార్థ్యము.

మత్తకోకిలము.

...ఎల్లయందును ధర్మసద్భావ మొక్కని కేర్పరిం
పఁగ బ్రహ్మకైనను బోలునే? భార. సభా. 2. 236.

3. మంచి స్వభావము, సుశీలము, మంచితనము. 4. సౌజన్యము.

కం. నావుడు హరి యిట్లను స,ద్భావమున ...
భార. ఉద్యో. 4. 28.

శా. ఈ వంశంబునకెల్ల .... సద్భావంబారసిలోని
పొత్తు. భార. ఉద్యో. 3. 260.

సద్మము సం. వి. న్. న. 1. ఇల్లు, వాసస్థానము.

కం. శ్రీకరణనిపుణ పద,పద్మా కేవలసత్వసద్మ...
భార. శల్య. 2. 1.

2. స్థానము, చోటు. 3. ఆలయము, గుడి. 4. దేవుని పీఠము 5. పీఠము, ఆసనము. 6. యుద్ధము, 7. జలము, నీరు.

శా. అందుండుం ద్వయ సద్మపద్మవదనుం డద్వం
ద్వుఁడు... ఆముక్త. 1. 77

సద్యఃకాలము సం. వి అ. పుం. అప్పుడు జరుగుచున్న కాలము

సద్యఃకాలీనము సం. విశే. (అ ఆ. అ.) జరుగుచున్న కాలమున నున్నది, ఆధునికము.

సద్యఃప్రాతి సం. విశే. (న్. నీ. న్.) అప్పుడు పడిపోవునది, నశించునది.

సద్యఃప్రాణకరము సం. విశే. (అ. ఆ. అ.) వెంటనే బలము గలుగఁ జేయునది. (శ్లో. సద్యోమాంసం నవాన్నం చ బాలా స్త్రీ క్షీరభోజనమ్, ఘృతముష్ణోదకం చైవ సద్యః ప్రాణకరాణి షట్ (వాచ.).

సద్యఃప్రాణహరము సం. విశే. (అ. ఆ. అ.) త్వరగా బలమును పోగొట్టునది. (శ్లో. శుష్కం మాంసం స్త్రియో వృద్ధా బాలార్కస్తరుణం దధి, ప్రభాతే మైథునం నిద్రా సద్యః ప్రాణహరాణి షట్ (వా. చ)

సద్యము సం అవ్య. స్. 1. వర్తమానదినము, జరుగుచున్న రోజు, 2. తత్క్షణము, వెంటనే.

కం. గంగా తరంగశీకర, సంగతమగు మారుతమున
సద్యస్స్పర్శం, బంగీకరించు నెవ్వఁడు, భంగపఱుచు
నతఁడు ఘోరపాపచయంబున్. భార. అను. 2. 106.

కం. ఆద్యంతంబును నీయన, సద్యఃకథ వినంగఁ
గనిన వారికిఁ బాయున్, సద్యంబ బ్రహ్మహత్యా,
పద్యము మొదలైన పాప వర్గంబెల్లన్. భార. స్వ. 89.

3. వేగముగా. 4. ఇంతకు మునుపు, కించిత్పూర్వకాలమున.

సీ. సద్యోవినిర్భిన్న సారంగనాభికా వ్యాప్తమై విసా
ళించు మృగమదంబు. మను. 2. 55.

సద్యశ్శౌచము సం. వి. అ. న వెంటనే కలుగు పారిశుద్ధ్యము.

సద్యస్కము సం. విణ. (అ. ఆ. అ.) సరిక్రొత్తది. 2. తత్క్షణమే యైనది.

సద్యస్స్ఫూర్తి సం. వి. ఇ. స్త్రీ. తత్క్షణమే స్ఫురించుట, వెంటనే తోఁచుట.

సద్యోజాతము సం. విణ. (అ. ఆ. అ.) అప్పుడే పుట్టినది, తత్క్షణమే యైనది.

సద్యోజాతము సం. వి. అ. పుం. లేదూడ, అ. న. పంచబ్రహ్మ మంత్రములలో నొకటి.

సద్యోజాతుఁడు సం. వి. అ. పుం. శివుఁడు.

సద్యోభావి సం. విణ. (న్. ఈ. న్.) అప్పుడు పుట్టినది, క్రొత్తగాఁ బుట్టినది.

సద్యోభావి సం. వి. న్. పుం. లేదూడ.

సద్రువు సం. విణ. (ఉ.) ఆఁగునది. 2. పోవునది.

సద్వంద్వము సం. విణ. (అ. ఆ. అ.) కలహ స్వభావము గలది, తగవులాడుట యందాసక్తి గలది.

సద్వసథము సం. వి. అ. పుం. పల్లె, చిన్న గ్రామము.

సద్వస్తువు సం. వి. ఉ. న. 1. మంచివస్తువు. 2. మంచి ప్రణాళిక. చక్కని కథాకల్పన, మంచికథ.

సద్వృత్తము సం. విణ. (అ. ఆ. అ.) మంచి నడవడి గలది, సుశీలమైనది.

సద్వృత్తము సం. వి. అ. న. 1. మంచి నడవడి.

కం.... రామధరణీపతి సద్వృత్తము ని. రా. 1, 11.

2. సౌజన్యము,

సద్వృత్తి సం. వి. ఇ. స్త్రీ. 1. మంచి నడవడి, సాధు వర్తనము. 2. చక్కని వ్యాఖ్యానము.

సద్వృత్తి సం విణ. (ఇ) మంచి నడవడి గలది.

సధర్మచారిణి సం. వి. ఈ. స్త్రీ. 1. కలసి ధర్మ కార్యముల నాచరించునది. 2. అగ్ని సాక్షికముగఁ బెండ్లాడిన భార్య, ఇల్లే సధర్మిణి.

సధర్మి సం. విణ. (న్. ఈ. న్.) సధర్ముఁడు.

సధర్ముఁడు సం. విణ. (న్.) 1. సమాన ధర్మములు గలవాడు, సమానమైన గుణములు గలవాఁడు. 3. సమాన జాతి కలవాఁడు, ఒక తెగవాఁడు. 4. పోలికగలవాఁడు, సమానుఁడు. 5. ధర్మముతోఁ గూడినవాఁడు.

చ. వినుము సుయోధనాదులగు వీరు సధర్ములు గాక. ... భార. ఉద్యో 3. 281.

సధి సం. వి. ఇ. పుం. అగ్ని (త్రి ని.).

సధిస్సు సం. వి. స్. పుం. వృషభము, ఎద్దు.

సధ్రీచి సం. వి. ఈ. స్త్రీ. సహచరురాలు.

సధ్రీచి సం. విణ. కూడఁబోవునది.

సధ్రీచీనుఁడు సం. విణ. (అ. ఆ. అ.) కూడఁబోవువాఁడు, సహచరుఁడు.

సధ్ర్యంచుఁడు సం. విణ. (చ్. ఈ. చ్. కూడఁబోవువాఁడు.

సధ్ర్యంచుఁడు సం. వి. చ్. పుం, సహచరుఁడు (భర్త).

సనకుఁడు సం. వి. అ. పుం. బ్రహ్మ మానస పుత్త్రులైన నలువురు ఋషులలో నొకఁడు.

సనగలు, సెనగలు. (సం. చణకః, త. చణగమ్. క. చణక, చణఁగి, దే. వి. బ. ధాన్యవిశేషము.

చం. సవగలు గోధుమల్ పెసలు సజ్జలు లంకలు కొఱ్ఱపిల్ల వ, డ్లును బ. ప్రభులి గ. 5 87.
సవగపొంపు ఱుడింగె సమసె బొబ్బరలు. విష్ణు. పు. 3 ఆ. (శ. ర.)

(సెనగకు మొదటి రూపము.)

సనత్కుమారుఁడు సం. వి. అ. పుం బ్రహ్మదేవుని మానసపుత్త్రి అయిన నలువురు ఋషులలో నొకఁడు.

సన(తుఁడు)త్తు సం. వి. త్. పుం. బ్రహ్మదేవుఁడు.

సనత్తు సం. అవ్య. ఎల్లప్పుడు.

సనము సం. వి. అ. పుం ఏనుఁగు చెవుల చేఱపు, గజకర్ణముల యాస్ఫాలనము.

సనయము సం. విణ. (అ. ఆ. అ.) సనాతనము, ప్రాచీనము (వైది.).

సనాతనము సం. విణ (అ. ఈ. అ.) శాశ్వతమైనది.

కం. మనుజుఁడు శరణం బని యాశ్రయింప జాహ్నవి సనాతన పదోపలబ్ధి సంపద నొసఁగున్. భార. అను 2. 119.

సనాతని సం. వి. ఈ. స్త్రీ 1. లక్ష్మి. 2. పార్వతి.

3. సరస్వతి.

సనాతనుఁడు సం. విశే. (అ. ఈ. అ.) 1. శాశ్వత మైన వాఁడు, ఎల్లప్పుడు నుండువాఁడు. 2. స్థిర మైన వాఁడు. 3. ప్రాచీనుఁడైన వాఁడు.

సనాతనుఁడు సం. వి. అ. పుం. 1. విష్ణువు, 2. శివుఁడు. 3. బ్రహ్మ. 4. పితృదేవతల యతిథి. 5. బ్రహ్మపుత్రులలో నొకఁడు.

సనాథ సం. వి. ఆ స్త్రీ. 1. భర్తతోఁ గూడియున్న స్త్రీ. 2. బ్రతికియున్న భర్త గలది, సువాసిని.

సనాథము సం. విశే. 1. పరిపూర్ణమైనది.

గీ. హరుని చేత సనాథమై యతిశయిల్లు, మోక్ష భోగ నివాసంబు దక్షవాటి. భీమ 2. 21

2. కూడియున్నది.

వ. సర్వక్రియా సమగ్రం బయి షడంగ సమృద్ధం బయి సంపూర్ణ దక్షిణా సనాథంబయి సకల జనా నందకరంబయి రాజసూయం బతి రమణీయం బయిన. భార. సభా. 1. 292.

సనాథుఁడు సం.విశే (అ. ఆ. అ.) 1. యజమానుఁడు గలవాఁడు, రక్షకునితోఁ గూడినవాఁడు. 3. ఆక్రమింపఁ బడినవాఁడు. 4. కూడినవాఁడు, పూర్ణుఁడైనవాఁడు.

కం. అనఘా యీ యజ్ఞము విధి, సనాథ ఋత్విక్ప్రయోగ సంపూర్ణం,బయ్యెను గడచన నేరదు.... భార. ఆది. 2. 210.

కం. జలనిధి...సౌందర్య స్ఫురదలఘు తను స్త్రీ సనాథ హరిహరనాథా! భార. విరాట. 1. 40.

సనాభి సం. విశే. (ఇ.) గర్భ సంబంధము గలవాఁడు. 2. సంబంధము గలవాఁడు. 3. పోలిక గలవాఁడు. సమానుఁడు.

చం. నవ విదళత్కుశేశయ సనాభిశయద్వయ! యివ్వసుంధరా,ధవుడు కుశాంకితంబగు ప్రధానవు దీవికధీశుడు. శృం. నై. 5. 59

4. ప్రేమగలవాఁడు.

సనాభి సం. వి. ఇ. పుం. 1. సోదరుఁడు. ఏక గర్భ జాతుఁడు. 2. జ్ఞాతి. 3. ఏడవ పురుషాంతరము వఱకు నుండెడి జ్ఞాతి. దూరపు జ్ఞాతి.

సనాభ్యుఁడు సం. వి. అ. పుం. ఏడుతరములు దాఁటని బంధువు.

సనామకుఁడు సం. విశే. (అ. ఆ. అ.) సనాముఁడు.

సనాముఁడు సం. విశే. (న్.) సమానమైన పేరు గల వాఁడు.

సని వి. (సం. శని. క. శని. త. చని) 1. నవగ్రహము లలో నేడవది, శని (శ. ర.). 2 దురదృష్టము. (గ్రా.).

కం. ఈ నటనల మేమును మీ, మానియు నిన్నాళ్లు గూడిమాడి మెలంగన్, నా నోటను బుట్టునె సని,యే నెఱుఁగనె శెలనే మహీసురముఖ్యా. విక్ర. 4. 68.

3. పాపము, అసత్యము.

సని సం. వి. ఇ. పుం. 1. పూజ, ఆరాధనము. 2. దానము, ఈవి. 3. లబ్ధి, పొందుట, సంపాదనము. 4. ప్రార్థనము, మనవి. 5. దిక్కులు చూపు యంత్రము యొక్క యొక భాగము. (ఈ స్త్రీ. 1. ఏనుఁగు చెవుల చఱపు, 2. జ్యోతిస్సు, ప్రకాశము. 3. గౌరి, పార్వతి.

సనికలు వి. నూఱుఱాయి.

కం. వనితామణి పాదాబ్జము, తనహస్తాబ్జములఁ బట్టి దరహాస రుచుల్, కనురెప్పలలోఁ దాఁచుచు, సనికల్ ద్రొక్కించె రాజు జవ్వనిచేతన్. కవిజనరం. 3. 45.

సనికల్లు నూఱుఱాయి.

సీ వనజగేహినిచేత సనికల్లు మెట్టించి ధ్రువు నరుంధతి వేడ్కతోడఁ జూచి. ప్రబం. 1. 603.

సనితము సం. విశే. (అ. ఆ. అ.) 1 ఈయఁబడినది. దత్తము. 2. పొందఁబడినది, సంపాదింపఁబడినది.

సనీడ(ల)ము సం. విశే. (అ. ఆ అ.) 1 కూడ నివసించునది, ఒక గూడులో నుండునది 2. సమీపమున నున్నది, దగ్గఱగా నున్నది.

సను అ. క్రి. రూ. చను.

సనె వి. (రూ. సన్నె)

సనెకలు వి. నూఱెడుఱాయి.

చం. సనెకల్ దాఁచినఁ బెండ్లి మానునొకో. కాశీ. 5 ఆ. (శ. ర.).

మ.... కోర్కి దైవాఱ నమ్మఁగువన్ బాదతలంబు వట్టిసనెకల్ మట్టించె మోదంబునన్. మను. 5. 93.

మ. జనకోత్సంగ నివాసవాసనతో రాజన్యప్రహాస్త్రాభిమ, ర్శనసౌఖ్యామృత పారవశ్యమునతో నైశన్ శిలాయోజనం,బని సాధ్వి ల్వోగడం బ్రియాంఘ్రి సనెకల్ హత్తించె భూజాని. వసు. 6. 32.

సన్న¹ (సంజ్ఞా) సంజ్ఞ.

తే. అపుడు రుక్మిణి కనుసన్న నబ్జముఖులు రత్న సింహాసనంబు నారదున కిడిరి. పారి. 1. 46.

చం. ... మేలములాడెదు సత్యబోట్ల స, న్నల నెసకొల్పుచుం గెలన నవ్విరి ధర్మజభీమఫల్గునుల్. పారి. 5. 81.

వ. పార్వతి యమ్మిథ్యావటునకు దన మనోరథం బెఱిగింపనొల్లక వయస్యం గనుసన్న చేసిన. హర. 4. 26.

ద్వి. గౌతముఁ డత్రికిఁ గను దీఁటె నతఁడు శాతాతపుని వైపు సన్నగావించె. ద్వి. హరిశ్చ. పూర్వ. 22.

తే. గీ. కనుసన్నల శుద్ధాంతకాంత లాచ, రించు సేవలు మెచ్చని కాంచనాంగి, యొగ్గె ముని ముగ్ధ కాంతాకృతోపచార, విధికి నెంచ నసాధ్యంబు విధికిఁ గలదె. ఉ. రా. 6. 320.

చం....చిటకంపుఁద్రా, గుడు గనుసన్నల న్నగిరి కొందఱు పాంథుఁ బ్రపాప్రపాలికల్. ఆము. 2. 56.

సన్న² వి. గుర్తు, జాడ.

సీ. ... ధార్తరాష్ట్రులు మాతనయ పాలలును తెలుపనవేతురు చిన్నసన్న యెఱిఁగి రేని చాల వెగ్గు వాటిల్లు. భార. విరా. 1. 47.

సన్న విశే. (సం. సన్నమ్. త. సన్నమ్. క. తు. సన్న.) చిన్నది, స్వల్పము, కొంచెమైనది.

తే తనరు నంబుద కాండవేదండయూథ. గర్జితోర్జిత భూరి ఘూత్కార గళిత వమథుశీకర వార దుర్వారమగుచు, జలువ తెమ్మెర లేతేర సన్న తూర. శుక. 2. 342.

2. పలుచనిది. సూక్ష్మము

చం. పలుచని సన్నగాలి వలిపంబులు గట్టఁగ విచ్చి వెచ్చెఁబల్. విక్ర. 1. 136.

సీ. తె. అచ్చతెలుపుగ నపుడు బ్రహ్మాండమండపంబు వెన్నెల సన్నసున్నంబు వేసె. మనుచ. 5. 38

కం తడియొత్తి సన్నవలిపం, బిడి. ఆము. 6. 127

3. మెల్ల, మందమైన

సీ. కట్టకవాని యాగ్రహావృత్తిఁగని పేరులంతంత సన్నగ నరుగుదేర. కువల. 4. 164.

ఉ. సోరణగండి మార్గమున జొచ్చిన సన్నని గాలి... శృం. నై. 3 69.

సన్నకంఠుఁడు సం. విశే. (అ. ఈ. అ.) నొక్కఁబడిన కంఠము గలవాఁడు. ఊపిరి తిరుగకుండఁగఁ జేయబడినవాఁడు.

సన్నకద్రువు సం. వి. ఉ. పుం. ప్రియాలవృక్షము.

సన్నకము సం. విశే. (అ. అ. అ.) పొట్టిది, తక్కువది.

సన్నకము సం. వి. అ. పుం. ప్రియాలవృక్షము.

సన్నకల్లు సన్నెకల్లు.

సన్నెకల్లనఁ గను సన్నకల్లనఁగను బేషణశీల పేరు వెలయుచుండు. ఆం. భా. 2. 299.

సన్నకసన్న అవ్య. మెల్లమెల్లగా.

కం. సన్నపువారల నధిపతి, మన్నించినఁ బ్రాపుఁ దైవమంత్రికి బలు కే,మున్నది మునుమున్న తఁడును సన్నకసన్ననటఁ గాని చనకున్న బెడున్. పంచ వా. 1. 405.

అన్నిగిములు సన్నక సన్నదూఁటె. నీలా. 1. 76.

తే. గీ. అనుచు నెమ్మొగముల విన్నఁదనము దోఁప, జఱిగి యూరక సన్నకసన్నఁ గొంద, ఱొక్క కొందరు దొరలు విల్లెక్కిడఁగఁ, బూని కదలింప నోడియు బ్రమానుపడిరి. అ. రా. బాల. 174.

2. నిగూఢముగా.

ద్వి. సన్నకసన్న నా శత్రుండుగానఁ, జిన్నిపాపనిఁ బరిచ్ఛిన్నుఁ జేసితిని. రం. రా. బాలకాం. 48 పు.

11 పం.

సన్నకారు వి. కమసాలి. కమ్మరి మొదలైన వారి పని ముట్లు.

సన్నకాళియలు వి. వాద్యవిశేషము, ఒక విధమైన బూఁగొమ్ము.

ద్వి. అటిముటి మురువేసనా వాద్యగతులఁ, గళు చలఁ నిడుఁదల గూడి వాయింప, సన్న మెఱింగి యాసన్న కాళియలు, సన్నతోనుగఁ గూడి జమళిఁ బూరింప. ఆ. మ. క. 5. 241 పు. 17 పం.

సన్నగళుకు వి. గళుకు, ముడత.

సీ. భూరిదిగ్భిత్తులతో రాచికొన సన్నగళుకెక్కి కప్పారుకంఠ మొప్ప, నలఘువాయుస్కంధములు దాఁకి తాఁలుదొఁగ నాడెడు నిండుతోఁక యలర. (ఇది వృషభవాహన వర్ణనము) హరి. ఉ. 7. 79.

సన్నగాఁడు వి. చీమ. విశే. అల్పుఁడు. అనద.

తే. గీ. సన్నగాండ్రను బోఁదోలి సరగవారి, సెలవు లెల్లను గైకొని చెలఁగుచుండు, తులువ విసదారి రాకూటువలకు నెందుఁ, దలఁప నొక్కించుకయు మంచితనము గలదె. (రెండర్థములకు నిదియే యుదా.) అ రా. బాల. 106.

సన్నగాణె వి. పొన్నాయి.

కం కొమ్ముల నివదమ్ములు కం, ఖమ్ముల శబ్దములు సన్నగాణెల సం, రావమ్ములు నాగస్వరనా, దమ్ములు నపిరీరవంబు దరులం బర్వెన్. రాజవాహన. 5. 60.

సన్నగాలి వి. మందమారుతము.

తే. గీ ఏల ప్రేలెదు తేఁటి యింతేటికలుగ, సంశ్రితల సన్నగాలియో సన్నగాలి. రామా. 6 అ. (శ. ర.)

సన్నగాళె వి. వాద్యవిశేషము తిరుచిన్నము (శ.

యివ్వసుంధరా,ధవుడు కు
దివికధీశుడు. శృం. నై. 5. . సన్నగిలు).
జాజిపూవులు.
4. ప్రేమగలవాఁడు.
చాయనె యున్న
సనాభి నం. వి. ఇ. పుం. 1. స
8, 8.
జాతుఁడు. 2. జ్ఞాతి. 3. ఏడ

సన్నతము నం. విశే. (అ. ఆ. అ.) 1. వంగినది, నమ్రమైనది. 2. క్రుంగినది. 3. మునుఁగుకొనినది. 4. ధ్వనికలది.

సన్నతాంగి నం. విశే. (ఈ.) అందముగా వంగిన యవయవములు గల స్త్రీ.

సన్నతి నం. వి. ఇ. స్త్రీ. 1. నమస్కారము. 2. నమ్రత, వంగుట. 3. ధ్వని, చప్పుడు. 4. ఒక విధమైన హోమము. 5. అడఁకువ, విధేయత.

సన్నదు హిం. వి. 1. యోగ్యతా పత్రిక. 2. ఆజ్ఞా పత్రిక.

సన్నద్ధము నం. విశే. (అ. ఆ. అ.) 1. కట్టఁబడినది. 2. కవచమును ధరించినది. 3 ఆతతాయి, ఇండ్లు కాల్చుట మొ. చెడ్డపనులు చేయునది. 4. మంత్రతంత్రములతోఁ గూడినది. 5. వ్యాపించినది. 6. సన్నిహిత సంబంధము గలది 7. వికసించుటకు సిద్ధముగా నున్నది. 8. వ్యూహములు పన్ని యుద్ధమునకు సిద్ధముగా నున్నది.

శా. ఈ రీతిం జనులెల్ల నుల్లముల నూహింపంగ కంపారుచి, స్ఫారజ్యాయుత చాపరోపధరుఁడై సన్నద్ధ సైన్యంబుతో సింహా. 1. 1. 228.

సన్నద్ధయోధుఁడు నం విశే. కవచాది సాధన సహితులైన యోధులు కలవాఁడు,

సన్నద్ధుఁడు నం. వి. ఇ. పుం. 1. సంసిద్ధుఁడు. 2. కవచాదులు ధరించి యున్నవాఁడు.

సీ. చైద్యునకై పూని సన్నద్ధులై యున్న యీ రాజులిందఱు. భార. సభా. 2. 38.

సన్నన వి. సన్నఁదనము.

సన్నపిల్లి వి. సాలెపురుగు (సన్నబిల్లి గ్రా. పా.).

సీ ....జానకాడు చెలఁది సన్నపిల్లి, పాదొట్టనఁగ లూఁతపరగు. అం. భా. 2. 87.

సన్నపువాఁడు విశే. అల్పుఁడు.

సన్నంపువారితో జగడమేల. రా. యు. కాం. (శ. ర.).

సన్నమండెగలు వి. ఇ. శాలిధాన్య విశేషము.

సన్నము విణ. 1. స్థూలము కానిది.

ఉ. సన్నఁపు సెలగోలఁ జీఁక జేసి. నీలా. 1. 81.

2. మృదువైనది.

ఉ. .... ఒక్క యంభోరుహపత్రనేత్ర నునుఁ దోఁకపుఁ జన్నుల మీఁది సన్నపుంజీర చెఱంగు వాయఁగిలఁ జేసిన. శృం. నై. 2. 89.

3. చిన్నది, అల్పము.

ఉ. సన్నపునిబ్బముల్ గలుగుచన్నులఁ బయ్యెద కొంగు జారఁగా. పాండు. 3. 118.

4. పరిమితము, కొలదియైనది.

వ. కృతజ్ఞతాగుణలేశంబు క్లేశపఱుచుచున్నయది సన్నంబు దొడ్డ యను విశేషంబు విచారింపక హస్తకల్పజనాంతరం బైన దైవంబు ప్రశస్తి విమర్శించి నా చేయు ప్రయోజనం బంగీకరింపుము. శృం. నై. 7. 8.

5. అలఁతి, మందమైన

గీ. శిర సొకింత యెత్తి సన్నంపుఁబలుకుతో నిట్టు లనియె. మను. '. 97.

వ. మారాజు దేవరకు విన్నవింపు మని సన్నం బుత్తెంచె నన్ను సన్నంపునవ్వు నివ్వటిల్ల. వరాహ. 5. 12.

సన్నము సం. విణ. (త. ఆ. అ.) 1. కూర్చుండినది, పరుండినది. 2. క్రుంగినది. 3. వ్రేలాడునది, వదులయినది. 4. దుర్బలమైనది, 5. క్షీణమయినది, క్షీణించినది, హీనమైనది. 6, నశింపఁ జేయఁబడినది. 7. నిశ్చలము, కదలిక లేనిది. 8. మునిఁగినది. 9. సమీపమున నున్నది, 10. పోయినది, విడిచిపోయినది. 11. హీనమైనది. (కంఠస్వరము మొ.)

సన్నము సం. వి. అ. పుం. ప్రియాలవృక్షము, అ. న. కొంచెము, అల్పభాగము.

సన్నయనము సం. వి. అ. న. 1. దగ్గఱగాఁ జేర్చుట కూర్చుట. 2. కలుపుట, సంబంధింపఁ జేయుట.

సన్నయము సం. వి. అ. పుం. 1. సైన్యము యొక్క వెనుకభాగము. 2. సమవాయము. 3. సమూహము, గుంపు.

సన్నయేలకి వి. చిట్టేలకి (వ్య. వి.).

సన్నరాస్నము వి. రాస్న (వ్య. వి.)

సన్నవలిపెములు వి. బ. సన్నని చీరలు, వస్త్రవిశేషములు.

వ. శ్రీరామకోకలను జీబులును ముగివట్టంబులును సన్నవలిపెంబులను వెలిపట్టులను హొంబట్టులను. ద్వా. 2. 206.

సన్నవాఱు తె. క్రి. (సన్న + పాఱు) 1. సూచితమగు బయల్పడు.

వ. కృష్ణుండును.... తాను శక్తుం డయ్యును గోవనొల్లక యయ్యై ప్రసంగంబులం గోర్కి సన్నవాఱం బలుకుచుండ. హరి. పూ. 3. 177.

2. సన్న యేర్పడు, భావము సూచితమగు.

తే. గీ. అనుచుఁ బెక్కుమారు లత్యాదరంబునఁ గన్నె నేమ మరయుచున్నఁ జూచి, సన్నవాఱ నగుచు సకియ ప్రియంవద పార్థివేంద్రుఁ జూచి పలికె నిట్లు. కృ. శకుం. 3. 13.

సన్నసన్న విణ. (సన్న + సన్న) సులభము.

సన్నసున్నము వి. పాలగార, మెఱుఁగు సున్నపుపూఁత.

వ. అప్పురంబు దాఁకువాలించు సన్న సున్నంబు చేత లేఁత వెన్నెలలు వెక్కిరించు క్రొమ్మించులుం గల మేడలును. పి. శకుం. 1. 86.

సన్నసూదులు వి. బ. ధాన్యవిశేషము.

సీ. సన్నమూదులు పచ్చగన్నేర్లు గోదండరామము గ్గేసర్లు రాయసర్లు. హంస. 4. 128.

వ. నివ్వరులు నీరుకావులు రెడ్డివంకెలు చౌటవరులు తీగెమల్లెలు సుఖభోగులు సన్నసూదులు గౌరవంక రాజనాలు కాటుకరేకులు. ప్రబం. 1. 112.

సన్నహనము సం. వి. అ. న. 1. సిద్ధము చేయుట, సజ్జీకరణము, కవచాదులు ధరించుట. 2. సన్నాహము. 3. బిగువుగాఁ గట్టుట. 4. గట్టి వానిక. 5. పరిశ్రమ. 6. త్రాడు.

సన్నాహపఱచు తె. క్రి. (సన్నాహము + పఱచు) సిద్ధపఱచు.

తే. గీ. ..... లంకఁ జేరంగ శీఘ్రముగను. సాహసోన్నతి మీఱి సన్నాహపఱిచె. వినత నీలనలాంగద ద్వివిద

కుముద, జాంబవద్రంభ శరభాది సైన్యములను. చంపూరా. 3. 6.

సన్నాహము సం. వి. అ. పుం. 1. యుద్ధమునకు సంసిద్ధమగుట, కవచము తొడుగుకొనుట, 2. యుద్ధప్రయత్నము. 3. కవచము.

సం. వి. పూనిక, ప్రయత్నము, సన్నహనము.

తే. ఇట్లు బలదేవరుక్ముల కిద్దఱకును, గయ్యమునకు సన్నాహంబు గలుగదయ్యె. భార. ఉద్యో. 4. 151.

కం. మోహరములు రెండును స, న్నాహంబునఁ బారసించినన్. చిత్రభా. 7. 66.

సన్నాహ్యము సం. వి. అ. పుం. యుద్ధపుటేనుఁగు.

సన్నికర్షణము సం. వి. అ. న. 1. దగ్గఱగాఁ దీసికొనుట. 2. సమీపించుట, దగ్గఱగా వచ్చుట. 3. సామీప్యము, ప్రాంతము, చేరువ. 4. సంబంధము. 5. (తర్క.) విషయేంద్రియ సంయోగము (ఇది యాఱువిధములు). 6. అర్వాచీనమైనది.

సన్నికర్షము సం. వి. అ. పుం. సన్నికర్షణము.

సన్నికల్లు వి. నూఱుఱాయి. (రూ. సనికల్లు, సనెకల్లు)

సీ. పొరుగూరి కేగినఁ బోవునే దుర్దశ కాదె పెండిలి సన్నికల్లు దాఁచ· రామ. 59.

సన్నికృష్టము సం. విశే. (అ. ఆ. అ.) 1. కొంచెమించుమించైనది, రమారమిగా నున్నది 2. దగ్గఱగా నున్నది;

వి. అ. న. సామీప్యము, చేరువ.

సన్నిచయము సం. వి. అ. పుం. సమూహము, సంగ్రహము.

సన్నిచితము సం. విశే. అ. 1. మలనిరోధకము కలది 2. నిలువయుండి చెడిపోయినది.

సన్నిధము సం. వి. అ. న. సామీప్యము, చేరువ.

సన్నిధాత సం. వి. ఋ. పుం. 1. దగ్గఱగాఁ దీసికొని వచ్చువాఁడు, 2. నిల్వయుంచువాఁడు. 3. దొంగసొమ్ము (దొంగిలింపఁ బడినసొత్తు) పుచ్చుకొను వాఁడు. 4. రాజసభయందు జనులను బ్రవేశపెట్టెడి యధికారి. 5. అన్యుని బాధ్యత వహించి ద్రవ్యాదులను బుచ్చుకొనెడి వాఁడు.

సన్నిధానము సం. వి. అ. న. సమక్షము, సామీప్యము.

వ. అవిముక్త శివసన్నిధానంబున నశేష జగజ్జనని యగు మహాదేవికి నమస్కరించి స్తుతియించిన... శివరహస్య సంభవ. 5. 314.

2. చేర్చియుండుట, కలిపియుండుట. 3. కనఁబడుట, గోచరమగుట. 4. ఆధారము, ఆశ్రయము, 5. పుచ్చుకొనుట, ఒప్పగించుకొనుట. 6. కలయిక. 7. మొత్తము. 8. ముందుగా నిల్వయుంచుట. 9. ఇంద్రియార్థము.

సన్నిధి సం. వి. ఇ. స్త్రీ. 1. సామీప్యము, చేరువ. 2. సాక్షాత్కారము, ప్రత్యక్షము.

ఉ... ఎలనినుబోఁటికిఁ గ్రూరత నాథు సన్నిధిన్. భార. అను. 1. 12.

వ. ఈదృశంబు లగుపుణ్యప్రబంధంబులు దేవ సన్నిధిం బ్రశంసించుటయు నొక్క యారాధనవిశేషం బగుటం జేసి. భార. విరా. 1.

సన్నిధియగు అ. క్రి. సమీపించు, ప్రత్యక్షమగు.

తే. మందిరోద్యానఖేలనానందవిభవ, మవధరించెదు తారావిటార్ధమౌళి, చివురుగుత్తులవిరులఁ బూజించుటకునొ, యాఱుఋతువులు సన్నిధి యయ్యె నచట. పాండురంగ. 1. 180.

సన్నిధిసేయు మి. అ. క్రి. సమీపించు, ప్రత్యక్షమగు.

గీ. ఎలమి సన్నిధిసేసె సర్వేశ్వరుండు. భార. విరా. 1.

కం. సన్నిధిసేసి తపము మెయి, నున్నఁ బ్రయోజనము గలదె? యడుగుము పుత్రీ. భార. శాం. 5. 203.

సన్నిపాతజ్వరము సం. వి అ. పుం. ధాతుదోషము వలనఁ గలుగు నపాయకరమైన జ్వరము.

సన్నిపాతనిద్ర సం. వి. ఆ. స్త్రీ. మూర్ఛ, అపస్మారము, మైకము.

సన్నిపాతనుదము సం. వి. ద. పుం. ఒక విధమైన వేపచెట్టు (వృ. వి.).

సన్నిపాత(క)ము సం. వి. అ. ఆ. స్త్రీ. 1. పడుట,

ప్రాలుట. క్రిందికి దిగుట. 2. రెండునదుల కలయిక, నదీ సంగమము. 3. సంఘట్టనము, ఒకదానిపై నొకటిపడి కొట్టుకొనుట 4. వివిధ వస్తువుల కలయిక. 5. కూడికకు హేతువైన ధాతుత్రయదోషము. 6. సంగీతము నందలి కాలభేదము, 7. మైథునము. 8. యుద్ధము. 9. ఒక విధమగు గ్రహముల కూటమి.

సన్నిపాతి సం. విశే. (న్. ఈ. న్.) ప్రధానకర్మతోడి ప్రత్యక్ష సంబంధము వల్లగాని సన్నిహిత సంయోగము వల్లఁగాని దాని యొక్క ప్రయోజనమును నెఱవేర్పఁగల అప్రధానకర్మ.

సన్నిపాతితము సం. విశే. అ. 1. విడువబడినది (బాణము మొ॥). 2. ఒకచోటికిఁ జేర్పఁబడినది. 3. కూర్పబడినది.

సన్నిపాత్యము సం. విశే అ. 1. విసరివేయఁదగినది, ప్రయోగింపఁదగినది (బాణము మొ॥).

సన్నిబద్ధము సం. విశే. అ. 1. కలుపఁబడినది, అతుకఁబడినది. 2. అమర్పఁబడినది, సిద్ధము చేయఁబడినది

సన్నిబర్హణము సం. వి. అ. న. 1. వశపఱుచుకొనుట. 2. నిరోధించుట.

సన్నిభము సం విశే. (అ. ఆ అ.) (సమాసాంతమున) తుల్యము, సదృశము.

కం. ఈశ్వరసన్నిభులగు యోగీశ్వరులకు .... శివధర్మ. 3. 23.

న్నిభృతము సం. విశే. అ. 1. గూఢము. 2. ఉచితము. 3. వినీతము.

సన్నియ దే. వి. సన్నెకల్లు (రూ. సన్నె)

సీ. పువ్వులతొడిమలు పుచ్చ నయంబున ... చందనంబు రాచి సన్నియఁ బెట్టు. (సన్నియఁ బెట్టు సన్నెకంటిపై నూఱు) కుమారసం. 5. 618.

సన్నియోగము సం వి. అ. పుం. 1. కలయిక, కూడిక. 2. నియమించుట (ఉద్యోగాదులందు) 3. విధి, ఉపదేశము.

సన్నిరుద్ధము సం. విశే. 1. అడ్డగింపఁబడినది. 2. అణచఁబడినది. 3. రగుల్కొల్పఁబడినది (నిప్పు మొ॥). 4. కప్పఁబడినది. 5. నింపఁబడినది.

సన్నిరోధము సం. వి. అ. పుం. 1. అడ్డంకి, అవరోధము. 2. నిర్బంధము. 3. ఇఱుకుఁదనము 4. ఇఱుకుత్రోవ.

సన్నివాయము సం. వి. అ. పుం. కూడిక, గుంపు, సమూహము.

సన్నివిష్టము సం విశే. (అ. ఆ. అ.) 1. ప్రవేశించినది. 2. ప్రోఁగైనది, కూడినది 3. తత్పరమైనది, ఒకదానియందే లగ్నమైనది 4. నివసించునది, ఆశ్రయమేర్పఱుచుకొన్నది; 5. సమీపమునమన్నది, దగ్గఱగా నున్నది. 6. విడిసినది, బస చేసినది (దండు మొ॥).

సన్నివృత్తము సం. విశే. (అ ఆ. అ.) 1. మరలినది. నివర్తించినది. 2. ఆఁగినది, 3. వెనుదీయునది

సన్నివృత్తి సం. వి, ఇ. స్త్రీ. 1. మరలిరాక 2. నిరోధము, సంయమము, సహనము, 3. విముఖత్వము వహించుట.

సన్నివేశము సం. వి. అ. పుం. 1. (మనస్సు) గాఢముగా మగ్నమగుట. 2. సమూహము, గుంపు. 3. కూడిక, కలయిక. 4. స్థానము, స్థితి, స్థలము, 5. సామీప్యము. 6. మూర్తి, ఆకృతి. 7. ఉచితాసనములఁ గూర్చుండబెట్టుట. 8. కుటీరము, గుడిసె. 9. తూర్చుట, చొనుపుట. 10. వినోదార్థము గాని వ్యాయామార్థము గాని పురజనులు చేరెడి పురబాహ్యప్రదేశము. 11. నక్షత్ర సముదాయ స్థితి. 12. విడిదల.

సన్నివేశనము సం. వి. అ. న. నివాసము, ప్రతిష్ఠానము.

సన్నిసర్గము సం. వి. అ. పుం. సౌజన్యము, సాధుత్వము.

సన్నిహితము సం విశే. (అ. ఆ. అ.) 1. దగ్గఱగా నున్నది, ప్రక్కనున్నది. 2. ప్రత్యక్షముగ నున్నది, ఉంచఁబడినది. 3. సిద్ధముగా నున్నది. 4. దగ్గఱగా నున్నది, సమీపమైనది.

వ. మఱియు నపరిమిత పరార్థ్యరత్నరజతసువర్ణపరిపూర్ణంబై మహామేరుశైలంబు సన్నిహితంబైన యట్టు... భార. సభా. 1. 273.

వి. అ. న. సామీప్యము.

సన్నిహితాపాయము సం. విణ. అపాయము చేరువగా గలది. నశ్వరము, క్షణికము. దుర్బలము.

సన్నుతము సం. విణ (అ ఆ. అ.) పొగడఁబడినది, కొనియాడఁబడినది.

ఆ. సన్నుతములునైన యన్నపానాదుల ననుభవించి. భార. అశ్ర. 2. 69.

సన్నుతి సం. వి. ఇ. స్త్రీ. స్తుతి, పొగడ్త.

సన్నుతించు సం. స. క్రి. స్తుతించు,

వ. మమ్ము నిర్మించిన నీవ విగతస్థామలం జేయక మన్నింపుమని సన్నుతించిన. వరాహ. 5. 80.

సన్నె వి (కన్న. సన్నె, సణ్ణె) సన్నెకల్లు.

కం. అంతటఁ గనుపట్టెను ఖా,స్వంతుఁడు చరమాద్రిమీఁద వారుణదిక్సీమంతిని జలకేళికిఁ జిరు, బంతి పసుపుముద్ద సన్నెపై నిడుభంగిన్. జై. భా. 2. 100.

సన్నెకల్లు వి. నూఱుఱాయి.

సీ. గడపమీఁదను సన్నెకల్లున ఱోటిమీఁదను నున్కిచేతను దఱుగుయశము. పి. శకుం. 4. 79.

2. హోమద్రవ్య విశేషములు, చిన్న సమిధలు.

ద్వి. సఁసాతతలును లాజలు సన్నెకల్లు సురభిగంధము నేయి స్రుక్స్రువంబులును, మొదలైన సాధనంబులు గూర్చి క్రియలు వదలక యవ్వధూవరుల వేల్పింప... ద్వి. భార. విరా. ప. 5. 104.

సన్న్యసనము సం. వి. అ. న. విడుచుట, త్యజించుట. 2. సర్వసంగములను బరిత్యజించుట, సన్న్యసించుట 3. ఒప్పగించుట. 4. పదిలముగా నుంచుట.

సన్న్యసించు సం. స. క్రి. 1. త్యజించు, విడుచు, కామ్యకర్మలను విడుచు.

తే. గీ. అతఁడు సన్న్యసించె నఖిలభోగంబులు. పాండు. 5. 93.

2. కలిపియుంచు.

సన్న్యస్తము సం. విణ. (అ. అ అ.) 1. విడిచిపెట్టఁబడినది, త్యజింపఁబడినది. 2. ఉంచఁబడినది, అధీనము చేయఁబడినది. 5. విడిసినది, మకాము చేసినది (దండు).

సన్న్యాసము సం. వి. అ. పుం 1. విడుచుట, త్యజించుట. 2. ప్రాపంచిక సంబంధమును పూర్తిగాఁ బరిత్యజించుట, సన్న్యసించుట 3 నమ్ముట, నమ్మి (సొమ్ము మొదలగునవి) దాఁచఁబెట్టుట 4. పందెమొడ్డుట. 5. ఒడంబడిక, పొత్తు. 6 దేహము విడుచుట, మరణము. 7. జటామాంసి (వృ వి.).

సన్న్యాసి సం. వి న్. సం. 1. ఉంచువతఁడు, (సొమ్ము) పదిలముగా నుంచువతఁడు. 2. ఐహిక విషయములను విడిచిన యతి, సన్న్యాసాశ్రమము గ్రహించిన యతఁడు 3. త్యక్తాహారుఁడు, తిండి మానినవాఁడు.

కం. సన్న్యాసి వేషమున రాజన్యునిఁ గని. భార. విరాట. 1. 69.

సన్న్యాసిని సం. వి. ఈ స్త్రీ సన్న్యసించిన స్త్రీ.

సన్మాత్రము సం. వి. అ. పుం. (కేవలము సత్త గలవాఁడు) జీవాత్మ.

సన్మానము సం. వి. అ. గౌరవించుట, సమ్మానించుట.

సన్మానించు సం స క్రి. సమ్మానించు, గౌరవించు.

వ... కురంగాంక శేఖరుండు... సనకసనందన సనత్కుమారాది మహామునుల సంభావించి దేవతల మన్నించి హిమవన్నగ చక్రవర్తి సన్మానించి. వరాహ. 6. 48.

మ. ... సన్మానించి యే నత్తఱిన్. గనుదో యల్లన విచ్చి మేదినియు నాకాశంబునున్ జూచితిన్ దశకు. 9. ఆ. 5.

సన్య వి. తాంతవప్రతికృతి.

సీ. తాంతవ ప్రతికృతి పేరు దవరి యుండు సన్యారాజ యనన్. ఆం. భా. 2. 295.

సపక్షము సం విణ. (అ. ఆ. ఆ.) 1. పక్షములు (ఱెక్కలు) గలది. 2. ఒక పక్షము గలది. 3. ఒక పక్షమునకుఁ జెందినది, సమాన పక్షమున నున్నది. 4. సమానము 5. (తర్క.) పక్షము (విషయము) గలది.

సపక్షము సం. వి. అ. పుం. 1. సమానమైన యుదాహరణము. 2. (తర్క.) నిశ్చితమైన సాధ్యము గలది.

సపక్షుఁడు సం. విం. అ. పుం. 1. అనుసారి. సమాన పక్షమున నుండువాఁడు. 2. బంధువు.

సపత్నము సం. విణ. (అ. ఆ. అ.) విరోధము కలది.

సపత్ని సం. వి. ఈ. స్త్రీ. సవతి.

సపత్నీకుఁడు సం. విణ. (అ) భార్యతోఁ గూడిన వాఁడు.

సపత్నుఁడు సం. వి. అ. పుం. శత్రువు.

ఉ. ... అశేషరా, జావళిలోన నత్యధికులైన సపత్నుల పేర్మిఁ జూచియేఁ, జూచె సహింప నోపక కృశుండ వివర్ణుఁడనైతి నెంతయున్. భార. సభా. 2. 114.

సపత్రాకరణము సం వి. అ. న. 1. బాణము యొక్క ఱెక్కలు గల భాగము శరీరమునఁ జొచ్చునట్లు గాయపఱుచుట. 2. మిక్కుటమగు బాధ గలిగించుట.

సపత్రాకృతము సం విణ. (అ. ఆ. అ.) తీవ్రముగా గాయపఱుపఁబడినది

సపత్రాకృతి సం. వి. ఇ. స్త్రీ. మిక్కుటమగు బాధ. అధిక బాధ.

సపది అవ్య. (ఇది సంస్కృత సమాసములందే కానఁబడును) తత్క్షణమే, వెంటనే, వేగముగా.

మ. ....సపదిస్ఫూర్తిఁ జరణద్వంద్వంబు రాకుండినన్. మను. 2. 14.

సపరిచ్ఛదము సం. విణ. (అ. ఆ. అ.) ఆవశ్యకములతోఁ గూర్పఁబడినది.

సపరివాహము సం. విణ. (అ. ఆ. అ.) అంచేవఱకు నిండినది

సపరివ్యయము సం విణ (అ ఆ .అ.) మిరియములు మొదలగు సంబారములతోఁ గూడినది.

సపర్య సం వి ఆ. స్త్రీ. 1. పూజ. 2. గౌరవము. 3. సేవ.

ఉ. అండజయాన నీ వొసఁగునట్టి సపర్యలు మాకు వచ్చె. మను. 2. 45.

సపాట (ము) విణ. (హి సపాట.) 1. నేలమట్టము.

చం. పటియలు వాటి ధాత్రిఁ బడు సర్వగమో యనఁ దేరితోడ నిర్భయముగ ఖడ్గరోము డు సపాటగఁ గూలె దురంబు లోపలన్. మొ. రా. యు. 3. 37.

కం. వడిఁ దేజిఁ దోలి రా జర్ద్వడి డొంకి సపాటగా మురస్థలి యపుడా, పిడికిటి గొంకన్ వేయన్, బిడికిటిబి ట్టెగసి బిల్లి బీటునఁ బడియెన్ పా. 1. 94. (శ. ర.).

2. సమమైనది, సమానమైన మితిగలది.

వ. తనమేని పొడవు నేల సపాటంబుగా వంచి వింధ్యాచలం బమ్మహామునిభావు నెదుర్కొనియె. కాశీ 2. 159.

3. మట్టమైనది, సమమైనది.

ఉ. దానవుఁ డద్ధరారమణుఁ దాఁకె మదగ్రపదాగ్రఘట్టన, గ్లావిసపాటమై యచటి కానఘట్టవిఘట్టితాకృతిన్, బూని చెడన్ గిరిశగళ మూలహాలాహలకాలకాంతితో, మేన ఆకంబులాడు తవమేటి త్రిశూలముఁ బూని యుద్ధతిన్. మను. 4. 93.

ఉ. ఏటిగుఱించి పల్కు విను మేటికి నీభయ మోభ భాంగి రొ, ప్పాట శవత్సమాన మగు పాటిసరిన్ని శరంబు లేదు వాఃపాటవ మొప్పు. మత్పదముపైఁ బ్రవహింపు మదాజ్ఞ వన్నన, చ్చోట సపాటమై కడలి జోటియుఁ గొల్చె నిజప్రవాహమున్. పాండురంగ. 2. 135.

సపాటము = సపాట. వి. 1. ఒక్కుమ్మడి, ఒక్క మాట. 2. చదరము.

కం. తన దృష్టియు ముష్టియుఁ దగు, వనువున ముస్నెత్తి యేయునతఁ డప్పుడు డిం,చనకాయముల సపాటం, బునఁ బదియుఁ బదేను నుచ్చిపోయెం గోలన్. భార. విరా. 5. 32.

3. నేలమట్టమగుట నాశము,

ఉ. .... యిప్పాటి ఉపాటకోటికి సపాటము గాటముగా ఘటిల్లదే. సమీర. 4. 18.

సపాద వి. (హిం. జై.) మహమ్మదీయ ప్రభువు.

గీ. అనుచు శిరముఁ దాల్తు రెవ్వని సమగ్ర, సైన్యధుతధూళిఁ జతులై చను సపాద, కుతుపశాహి

నిజామూపేర వలపతులు. వసు. 1. 48.

సపాదము సం. విశ. (అ. ఆ. అ) 1. పాదముతోఁ గూడినది 2. నాల్గవవంతు అధికముగాఁ గలది.

సపాలము సం. విశ. (అ. ఆ. అ.) (గోత్రం) కాపరి కలది 2. రాజుతోఁ గూడినది.

సపిండీకరణము సం. వి. అ. న. 1. చనిపోయిన వాని నుద్దేశించి ప్రేతత్వ విమోచనము కొఱకు సంవత్సరాంతమున జేయఁదగిన శ్రాద్ధ విశేషము. (ఇది తఱచుగా చనిపోయిన తర్వాతఁ బన్నెండవ దినమునఁ జేయబడుచున్నది) 2. సపిండుని (జ్ఞాతి) యొక్క యధికారమిచ్చుట.

సపిండుఁడు సం. వి. అ. పుం. 1. సమాన పిండము గలవాఁడు. 2. శ్రాద్ధ సంబంధమైన పిండము మూలమున సంబంధించిన జ్ఞాతి.

సపీతి సం. వి. ఇ. స్త్రీ కలిసి త్రాగుట.

సపౌష్ఠమైత్రము సం. విశ. (అ. ఆ. అ.) రేవతి, అనూరాధ అను నక్షత్రములతోఁ గూడినది.

సప్త సం. వి. ఆ. స్త్రీ ఏడు తంతులు గల వీణ. పరివాదిని. (శ. ర.)

సప్తకము సం. విశ. (అ, ఆ ఈ అ) 1. ఏఁడుగలది 2. ఏడు.

సప్తకము సం. వి. అ. న. ఏడింటి సమూహము.

సప్తకి సం. వి. ఈ. స్త్రీ. స్త్రీల మొలనూలు.

సప్తగంగము సం. అవ్య. ఏడుగంగలు (గంగా ప్రవాహములు) కలసిన చోటు.

సప్తగుణము సం. విశ. (అ. ఆ. అ) ఏడు రెట్లయినది.

సప్తచత్వారింశత్తు సం. వి. త్. స్త్రీ. నలువదియేడు.

సప్తచత్వారింశత్తు సం. వి. త్. స్త్రీ. నలువది యేడు సంఖ్య గలది.

సప్తచ్ఛదము సం. వి. అ. పుం. ఏడాకుల అరటిచెట్టు, ఇట్లే సప్తపత్రము, సప్తపర్ణము మొ.

సప్తజిహ్వుఁడు సం. వి. అ. పుం. అగ్ని (ఏడు నాల్కలు గలవాఁడు) (కాళి, కరాళి, మనోజవ, సులోహిత, సుధూమ్రవర్ణ, ఉగ్ర, ప్రదీప్త అనునవి అగ్ని యొక్క యేడు నాలుకల పేర్లు.) ఇట్లే సప్తజ్వాలుఁడు మొ.

సప్తతంతువు సం. వి. ఉ. పుం. యాగము, [illegible]. సీ. మహిత పంచాక్షరీ మహిమంబు నపుడాఱ మఱి సప్తతంతు కర్మంబులేల? శివధ. 1. 158.

సప్తతి సం. వి. ఇ. స్త్రీ. డెబ్బది.

సప్తతి సం. విశ. ఇ. స్త్రీ. డెబ్బది సంఖ్య గలది.

సప్తతిమము సం. విశ. (అ ఆ అ) డెబ్బదియవది

సప్తత్రింశత్తు సం. వి. త్. స్త్రీ ముప్పదియేడు.

సప్తత్రింశత్తు సం. విశ. త్. స్త్రీ. ముప్పది యేడు సంఖ్య గలది.

సప్తదశ సం. వి. న్. పదునేడు.

సప్తదశ సం. విశ. పదునేడు సంఖ్య గలది

సప్తదశారత్నదానము సం. వి. అ. ఏదైన నొక పదము దేని విషయమున వాడఁబడినదో దానికిఁ జెందుటకు వీలు లేనప్పుడు దానియందలి యంశమునకుఁ గాని తత్సంబంధికిఁ గాని చెందునట్లు గ్రహింపవలెనని జైమిని, శబరులచే స్థాపింపఁబడిన ఒక న్యాయము

సప్తదీధితి సం. వి. ఇ. పుం. అగ్ని.

సప్తద్వారములు సం. వి. అ. న, పంచేంద్రియములు. మనస్సు, బుద్ధి అనునవి.

సప్తద్వీప సం. వి. ఆ స్త్రీ భూమి.

సప్తధాతువులు సం. వి. ఉ. పుం. రస, అస్ర, మాంస, మేదోఽస్థిమజ్జా శుక్రములను శరీరమందలి యేడు మూల వస్తువులు.

సప్తనలి సం. వి. ఈ. స్త్రీ. పక్షులను పట్టుట కుపయోగించు చింక.

సప్తనవతి స. వి. ఇ. స్త్రీ. తొంబదియేడు.

సప్తనవతి సం. విశ. (ఇ) తొంబది యేడు సంఖ్య కలది.

సప్తనాడీచక్రము సం. వి. అ. న. (జ్యోతి.) భవిష్యత్కాలమున వర్షములఁ దెలిపెడి జ్యోతిశ్శాస్త్ర సిద్ధమైన యొకానొక యంత్రము.

సప్తపది సం. వి. ఈ. స్త్రీ 1. వివాహము నందు దంపతులు కలిసి యేడడుగులు వేయు క్రియా విశేషము.

1. ఏడడుగుల సహవాసము.

సప్తపదులని బహువచనరూపమును గొందరు వాడినారు.

[illegible] సప్తపదులు మెట్టింపు మనిన గంగాధరుం డమర నాయకుఁడు...భామినిచే సప్తపదులు మెట్టించి హేమాంబరుఁడు తొంటి యురవున నున్న ద్వి. పరమ. 5. 462. పు.

సప్తపర్ణి సం. వి. ఈ. స్త్రీ. అత్తపత్తిచెట్టు, సోఁకుడు ముడుఁగు చెట్టు.

సప్తపాతాళము సం. వి. అ. న. అతలము, వితలము, సుతలము, మహాతలము, రసాతలము, తలాతలము పాతాళము, అను ఏడు భూభాగములు.

సప్తప్రకృతులు సం. వి. ఇ. స్త్రీ. బ. వ. స్వామ్యమాత్య సుహృత్కోశ రాష్ట్ర దుర్గ బలము లనెడి యేడు రాజ్యాంగములు. (చూ. ప్రకృతి)

సప్తభద్రము సం. వి. అ. పుం. శిరీషవృక్షము. (వృ. వి.).

సప్తభూమ(మిక)ము (సప్తభౌమము) సం. విశే. (అ. ఆ. అ.) ఏడంతస్తులు గలది (ప్రాసాదము).

సప్తభౌమ సం. వి. ఆ. స్త్రీ. ఒక వరక భేదము.

సప్తమంత్రుఁడు సం. వి. ఉ. పుం. అగ్ని,

సప్తమము సం. విశే. (అ. ఆ. అ.) ఏడవది

సప్తమాతృకలు సం. వి. ఆ. స్త్రీ. బ్రాహ్మి, మహేశ్వరి, కౌమారి, వైష్ణవి, వారాహి, ఇంద్రాణి, చాముండ అను ఏడ్గురు తల్లులు.

సప్తమి సం. వి. ఈ. స్త్రీ. 1. (వ్యాక.) సప్తమీ విభక్తి. 2. (జ్యోతి.) పక్షము నందేడవ తిథి.

సప్తముష్టికము సం. వి. అ. న. జ్వరమును బోఁగొట్టు ఔషధ విశేషము.

సప్తరక్తుఁడు సం. వి. అ. పుం. 1. అఱచేతులు, అఱకాళ్ళు, నేత్రాంతరము, నఖములు, తాలుకము, అధరము, జిహ్వ అనెడి ఏడు భాగముల యందును ఎఱుపు గల మనుష్యుఁడు.

సప్తరాత్రము సం. వి. అ. న. ఏడు రాత్రుల కాలము.

సప్తరుచి సం. వి. ఇ. పుం. అగ్ని.

సప్తల సం. వి. ఆ. స్త్రీ. విరజాజిలత (వృ. వి.).

సప్తలోకములు సం. వి. అ. పుం. బ. వ. ఏడు లోకములు, భూర్భువస్స్వర్మహర్జన స్తపస్సత్య లోకములు.

సప్తవింశతి సం. వి. ఇ. స్త్రీ. ఇరువది ఏడు సంఖ్య.

సప్తవింశతి సం. విశే. (ఇ.) ఇరువది యేడు సంఖ్య గలది.

సప్తవిధి సం. విశే (ఇ) 1. ఏడు రెట్లైనది. 2. ఏడు విధములైనది.

సప్తవ్యసనములు సం. వి అ. న. ఏడు వ్యసనములు.

వ. కామజంబు లగు పక్ష, మృగయా, స్త్రీ, పానా, ర్థదూషణంబులును క్రోధజంబు లగు వాక్పారుష్య దండ పారుష్యంబులును నైన సప్త వ్యసనంబులం దగులక. భార. శాం. 2. 28.

సప్తశతము సం. వి. అ. న. ఏడునూఱులు, నూటయేడు.

సప్తశతము సం. విశే. (అ. ఆ. అ.) ఏడు నూఱులు సంఖ్య గలది.

సప్తశతి సం. వి. ఈ. స్త్రీ. 1. ఏడు నూరుల పద్యముల సమూహము 2. ఏడు నూఱులు సంఖ్య గల వస్తువుల సమూహము.

సప్తశలాకము సం. వి అ. పుం. జ్యోతి) వివాహ ముహూర్తములను స్థిరపఱుప నుపయోగించెడి జ్యోతిశ్శాస్త్రమందలి యొక చక్రము.

సప్తశిర సం. వి. ఆ స్త్రీ తములపాకుల తీఁగ.

సప్తసప్తి సం. వి. ఇ. పుం సూర్యుఁడు, సప్తాశ్వుఁడు.

సప్తస్వరములు సం. వి. అ. పుం. బ. వ. స. రి, గ. మ. ప. ధ. ని అనెడి సంగీతము నందలి యేడు స్వరములు.

సప్తాంగము సం. విశే. (అ. ఆ. అ.) ఏడంగములు గలది (రాజతంత్రము). బ. సప్తప్రకృతులు.

సీ. వర్గత్రయంబున వలనమ సప్తాంగ, ముల యందు జిత్తంబు మెలఁగుచుండ...భార. శాంతి. 6. 200.

సప్తాంశుపుంగవుఁడు సం. వి. అ. పుం. శనిగ్రహము,

సప్తాంశువు సం. వి. ఉ. పుం. అగ్ని.

సప్తాత్ముఁడు సం. వి. న్. పుం. బ్రహ్మదేవుఁడు.

సబ్రహ్మచర్యము సం.వి.అ న. ఒక గురుని యొద్దఁ గలసి చదువుకొనుట, సహపాఠిత్వము.

సబ్రహ్మచారి సం. వి న్. పుం. 1. ఒక గురువు నొద్దఁ గలిసి వేద విద్యాభ్యాసము చేయు సహపాఠి, 2. సుఖదుఃఖములందు సానుభూతి గలవాఁడు. 3. సమానుఁడు.

సభ సం. వి. అ. స్త్రీ. 1. పరిషత్తు, సమాజము, ఓలగము.

ఉ. ఆ సభ కేకవస్త్రనగవట్టి ననున్ గొనివచ్చి ... భార. ఉద్యో. 3. 111.

2. (జన) సమూహము. 3. సభాభవనము., కొలువు కూటము.

సీ. తన సద్గుణచ్ఛటా తనువటాళి నృపోత్తమసభల్ వృత్తరంగములుగాఁగ. శివధర్మ. 1. 20.

4. న్యాయస్థానము. 5. ఆస్థానము. 6. ధర్మశాల. 7. భోజనగృహము. 8. జూదపుటిల్లు.

సభక్తికము సం. విశే. (అ. ఆ. అ.) భక్తితోఁ గూడినది.

సీ. ఎద్దాని నెఱుఁగుట యెఱుకల కెల్లను నెక్కుడని సభక్తిక నమ్మతిఁ బ్రార్థించి యడిగిన... భార. అను. 1. 163.

సభరువాఁడు వి. (హిం. సఫర్) అశ్వరక్షకుఁడు, గుఱ్ఱములను కాయువాఁడు.

తే. నడుమ పీలున్నతోలుడా ల్పెడఁగు మూప, సభ యముగ వెంట నరుదెంచె సభరువాఁడు, నమరుము స్త్రైదు తేజితో నరుగుదెంచె, దారుణాకారుఁ డైన యుద్ధారుఁడొకఁడు. శుక. 2. 426.

సభర్తృక సం. వి. ఆ. స్త్రీ. బ్రదికి యున్న భర్త గల స్త్రీ. ఐదువ.

సభాకారుఁడు సం. వి. అ. పుం. సభా గృహ నిర్మాత.

సభాగృహము సం. వి, అ. న. జనులు సమావేశమగు భవనము.

సభాచారము సం. వి అ. పుం. 1. సమాజ వర్తనము. 2. కొలువున వర్తింప వలసిన రీతి.

సభాజనము సం. వి. అ. న. 1. ఆలింగన కుశల ప్రశ్నాదులచే సంతోషపెట్టుట. 2. అభినందనము. 3. సన్మానము, మర్యాద. 4. సేవ.

సభాజితుఁడు సం. విశే. (అ ఆ. అ.) 1. గౌరవింపఁబడినవాఁడు. 2. ప్రశంసింపఁబడినవాఁడు.

సభానాయకుఁడు సం. వి. అ. పుం. సభాపతి.

సభాపతి సం, వి. ఇ. పుం. 1. సభకుఁ బ్రభువైన యతఁడు. 2. రాజు. 3. అధ్యక్షుఁడు. 4. ద్యూతగృహ యజమానుఁడు.

సభాపరిషత్తు సం. వి. ద్. స్త్రీ. సభా సమావేశము.

సభాపూజ సం. వి. సభ యందు సభ్యుల కొనర్చు గౌరవము.

సభామండపము సం. వి. అ. న. సభాగృహము.

సభాయోగ్యము సం. విశే. సమాజమునకుఁ దగినది.

సభావనుఁడు సం. వి. అ. పుం. శివుఁడు.

సభాసదుఁడు సం. వి. ద్. పుం. సభ్యుఁడు, సభయందుండు ధర్మజ్ఞుఁడు.

చం....అట్టిచో, నుడిగి సభాసదుల్ పలుకకుండిరి తద్దయు భీతచిత్తులై. భార. సభా. 2. 30.

సభాసాహుఁడు సం. వి. అ. పుం. సభలో జరిగిన వివాదమున విజయమును బొందినవాఁడు.

సభాస్తారుఁడు సం. వి. అ. పుం. 1. సభ్యుఁడు, సామాజికుఁడు. 2. తన ధర్మ వాక్యోపన్యాసములచే వర్థి ప్రత్యర్థులను లేఖక ప్రేక్షకాదులను రంజింపఁజేయు సభ్యుఁడు.

సభి(భీ)కుడు సం. వి. అ. పుం. 1. జూదమాడించువాఁడు.

గీ. సత్యములు చేసి సభికులసాక్షి గోరి. దశకు. 5. 64.

2. న్యాయవాది. 3. సభాసదుఁడు. (ఈ యర్థము తెనుఁగువఁ గానబడుచున్నది.)

శా. విద్యారణ్యు లనంగ నెవ్వ రతఁడే విద్యం బ్రకాశించె నీ, వ్యాద్యంబై నపురం బొనర్చు విభవం బేలాగునం గాంచెనో, చోద్యం బయ్యెడి మీరు విన్న కథ యిచ్చో లెస్సగాఁ దెల్పుఁడీ, యాద్యంతంబు నటన్న దత్సభికు లాహ్లాదంబుతో నుండఁగన్. కృష్ణ. 2. 15.

సభయుఁడై వేగ మచ్చటియధికారి సభికులం [illegible] స్థానంబు వారి రావించి. ద్వి. పరమ. 4. [illegible].

సభోచితుఁడు సం. వి. అ. పుం. 1. పండితుఁడు, విద్వాంసుఁడు. విశే. (అ. ఆ. అ.) సభకుఁ దగిన వాఁడు.

సభోద్దేశము సం. వి. అ. పుం. సభకుఁ జేరువ నుండుస్థలము.

సభ్యము సం. వి. అ. పుం. 1. పంచాగ్నులలో నొకటి. 2. సభకు నుచితమైనది.

సభ్యుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. సభయందుండు వాఁడు.

గీ. సభ్యులెంచిన పంచయజ్ఞముల లోన జ్ఞాన యజ్ఞంబు ధ్యానయజ్ఞంబు మేలు. శివధర్మ. 2. 84.

ఆ. సభకువచ్చి ధర్మసందేహమడిగిన, నెఱిఁగి చెప్ప కుండిరేని సభ్యు, లనృత దోష ఫలమునం దర్థ మొందుదు, రనిరి ధర్మవేదులైన మునులు. భార. సభా. 2. 237.

2, సభయం దుండఁదగినవాఁడు. 3. నాగరకుఁడు, 4. సుశీలుఁడు, మంచి నడవడి కలవాఁడు.

ఆ. ... సభల నెవ్వఁడేని సభ్యుడై పలుకు. భార. సభా. 2. 238.

5. విశ్వసనీయుఁడు. నమ్మఁదగిన వాఁడు. వి. అ. పుం. 1. న్యాయాధికారికి సహాయుఁడు. 2. సద్వంశమునఁ బుట్టినవాఁడు. 3. ద్యూతకారుఁడు.

సమ సం. వి. ఆ. స్త్రీ. సంవత్సరము, ఏడాది.

సమంగ సం. వి. ఆ. స్త్రీ. 1. మంజిష్ఠ. 2. ముడుగుఁదామర (శ. ర.).

సమంచితము సం. విశే. (అ. ఆ. అ.) 1. వక్రమైనది. 2. సుందరమైనది.

కం. రతిపంచబాణజాయా, పతికేళీ సౌధ యుగళ పర్యంత సమంచిత కాంచన కలశముల్, శతపత్ర దళాయతాక్షి చారుస్తనముల్. శృం. నై. 5. 14.

సమంజసము సం. విశే. (అ. ఆ. అ) 1. ఉచితము. అర్హము, యుక్తము. 2. స్పష్టము, 3. ధర్మ సహితము. 4 అనుభవ సహితము.

కం.. కల్మష హీనములైన నీ సమంజస భణితుల్. భా. అంద్యా. 7. 286.

సమంజసము సం. వి. అ. న. 1. ఔచిత్యము, 2. సమాధానము. 3. సమానత్వము. 4. సరియైన సాక్ష్యము.

సమంతదుగ్ధ సం. వి, ఆ. స్త్రీ. జెముడుచెట్టు.

సమంతపంచకము సం. వి. అ. న. కురుక్షేత్రము. లేక దాని సమీప ప్రదేశము (చూ. శమంత పంచకము.)

సమంతపర్యాయి సం. వి. న్. పుం అన్నింటికిని సంబంధించినది.

సమంతప్రాసాదికము సం. విశే (అ ఆ అ) అన్ని విధముల సాయము చేయునది.

సమంతభద్రకము సం. వి. ఒక రకమైన దీర్ఘ కంబళము.

సమంతభద్రుఁడు సం. వి. అ. పుం బుద్ధదేవుఁడు.

సమంతభుక్కు సం. వి. క్. పుం, అగ్ని.

సమకక్ష సం. వి. ఆ. స్త్రీ. సరితూకము.

సమకక్షము సం. విశే. (అ. ఆ. అ.) సమానమైన బరువు గలది.

సమకట్టు అ. క్రి. 1. కడఁగు, యత్నించు.

కం. .... తా, మవనయవము సేయఁ గ,శ్యపముని సమకట్టె. సకల సంభ్రమ మలరన్, దశా. 5. 70.
తే. గీ. ఆలర నీ వని చెప్పి నే ననుప నతఁడు వరుగ సమకట్టియున్నచో నప్పు డెఱిఁగి. యయా. 3. 148.

వ. కావ్యకథనంబునకు గ్రథనంబు సమకట్టి యున్న సమయంబున. రాజవాహన. 1. 14.
కం. వనగతులని వారలపైఁ, జని భంగముఁబొంది రాఁగ సమకట్టెదు నీ, తనయుఁడు గావున నీ వా, తని వారింప వది యనుచితం బని నెమ్మిన్. భార. అర. 1. 78.

కం. ... అమృతము వడయన్, సమకట్టి సురేంద్ర పురో,గములై హరిహరహిరణ్య గర్భులతోడన్. భార. ఆది. 2, 8.

సబ్రహ్మచర్యము సం. వి. అ. న. ఒక గురుని యొద్దఁ గలసి చదువుకొనుట, సహపాఠిత్వము.

సబ్రహ్మచారి సం. వి. న్. పుం. 1. ఒక గురువునొద్దఁ గలిసి వేద విద్యాభ్యాసము చేయు సహపాఠి, 2. సుఖదుఃఖములందు సానుభూతి గలవాఁడు. 3. సమానుఁడు.

సభ సం. వి. అ. స్త్రీ. 1. పరిషత్తు, సమాజము, ఓలగము.

ఉ. ఆ సభకేక వస్త్రనగవట్టి ననున్ గొనివచ్చి ... భార. ఉద్యో. 3. 111.

2. (జన) సమూహము. 3. సభాభవనము., కొలువు కూటము.

సీ. తన సద్గుణచ్ఛటా తనువటాళికి నృపోత్తమసభల్ వృత్తరంగములుగాఁగ. శివధర్మ. 1. 20.

4. న్యాయస్థానము. 5. ఆస్థానము. 6. ధర్మశాల. 7. భోజనగృహము. 8. జూదపుటిల్లు.

సభక్తికము సం. విశే. (అ. ఆ. అ.) భక్తితోఁ గూడినది.

సీ. ఎద్దాని నెఱుఁగుట యెఱుకల కెల్లను నెక్కుడని సభక్తిక సమ్మతిఁ బ్రార్థించి యడిగిన... భార. అను. 1. 163.

సభరువాఁడు వి. (హిం. సఫర్) అశ్వరక్షకుఁడు, గుఱ్ఱములను కాయువాఁడు.

తే. నడుమ పీలున్నతోలుడాల్పెడఁగు మూప, నభయముగ వెంట నరుదెంచె సభరువాఁడు, సమరము నైదు తేజితో నరుగుదెంచె, దారుణాకారుఁడైన యుద్దారుఁడొకఁడు. శుక. 2. 426.

సభర్తృక సం. వి. ఆ. స్త్రీ. బ్రదికి యున్న భర్త గల స్త్రీ, ఐదువ.

సభాకారుఁడు సం. వి. అ. పుం. సభా గృహ నిర్మాత.

సభాగృహము సం. వి. అ. న. జనులు సమావేశమగు భవనము.

సభాచారము సం. వి. అ. పుం. 1. సమాజ వర్తనము. 2. కొలువున వర్తింప వలసిన రీతి.

సభాజనము సం. వి. అ. న. 1. ఆలింగన కుశల ప్రశ్నాదులచే సంతోషపెట్టుట. 2. అభినందనము. 3. సన్మానము, మర్యాద. 4. సేవ.

సభాజితుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. గౌరవింపఁబడినవాఁడు. 2. ప్రశంసింపఁబడినవాఁడు.

సభానాయకుఁడు సం. వి. అ. పుం. సభాపతి.

సభాపతి సం. వి. ఇ. పుం. 1. సభకుఁ బ్రభువైన యతఁడు. 2. రాజు. 3. అధ్యక్షుఁడు. 4. ద్యూతగృహ యజమానుఁడు.

సభాపరిషత్తు సం. వి. ద్. స్త్రీ. సభా సమావేశము.

సభాపూజ సం. వి. సభ యందు సభ్యుల కొనర్చు గౌరవము.

సభామండపము సం. వి. అ. న. సభాగృహము.

సభాయోగ్యము సం. విశే. సమాజమునకుఁ దగినది.

సభావనుఁడు సం. వి. అ. పుం. శివుఁడు.

సభాసదుఁడు సం. వి. ద్. పుం. సభ్యుఁడు, సభయందుండు ధర్మజ్ఞుఁడు.

చం.... అట్టిచో, నుడిగి సభాసదుల్ పలుకకుండిరి తద్దయు భీతచిత్తులై. భార. సభా. 2. 30.

సభాసాహుఁడు సం. వి. అ. పుం. సభలో జరిగిన వివాదమున విజయమును బొందినవాఁడు.

సభాస్తారుఁడు సం. వి. అ. పుం. 1. సభ్యుఁడు, సామాజికుఁడు. 2. తన ధర్మ వాక్యోపన్యాసములచే నర్థి ప్రత్యర్థులను లేఖక ప్రేక్షకాదులను రంజింపఁజేయు సభ్యుఁడు.

సభి(భీ)కుడు సం. వి. అ. పుం. 1. జూదమాడించువాఁడు.

గీ. సత్యములు చేసి సభికులసాక్షి గోరి. దశకు. 5. 64.

2. న్యాయవాది. 3. సభాసదుఁడు. (ఈ యర్థము తెనుఁగునఁ గానబడుచున్నది.)

శా. విద్యారణ్యు లనంగ నెవ్వ రతఁడే విద్యం బ్రకాశించె నీ, హృద్యంబై నపురం బొనర్చు విభవం బేలాగునం గాంచెనో, చోద్యం బయ్యెడి మీరు విన్న కథ యుచ్చో లెస్సగాఁ దెల్పుఁడీ, యాద్యంతంబు నటన్న దత్సభికు లాహ్లాదంబుతో నుండఁగన్. కృష్ణ. 2. 15.

సభయుఁడై వేగ మచ్చటియధికారి సభికుల [illegible] స్థానంబు వారి రావించి. ద్వి. పద. 4. 523.

సభోచితుఁడు సం. వి. అ. పుం. 1. పండితుఁడు, విద్వాంసుఁడు. విశే. (అ. ఆ. అ.) సభకుఁ దగిన వాఁడు.

సభోద్దేశము సం. వి. అ. పుం. సభకుఁ జేరువ నుండుస్థలము.

సభ్యము సం. వి. అ. పుం. 1. పంచాగ్నులలో నొకటి. 2. సభకు నుచితమైనది.

సభ్యుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. సభయందుండు వాఁడు.

గీ. సభ్యులెంచిన పంచయజ్ఞముల లోన జ్ఞాన యజ్ఞంబు ధ్యానయజ్ఞంబు మేలు. శివధర్మ. 2. 3[illegible].

ఆ. సభకువచ్చి ధర్మసందేహమడిగిన, నెఱిఁగి చెప్ప కుండిరేని సభ్యు, లన్నృత దోష ఫలమునం దర్థ మొందుదు, రనిరి ధర్మవేదులైన మునులు. భార. సభా. 2. 237.

2, సభయం దుండఁదగినవాఁడు, 3. నాగరకుఁడు, 4. సుశీలుఁడు, మంచి నడవడి కలవాఁడు.

ఆ. ... సభల నెవ్వఁడేని సభ్యుఁడై పలుకు. భార. సభా. 2. 238.

5. విశ్వసనీయుఁడు. నమ్మదగిన వాఁడు. వి. అ. పుం. 1. న్యాయాధికారికి సహాయుఁడు. 2. సద్వంశమునఁ బుట్టినవాఁడు. 3. ద్యూతకారుఁడు.

సమ సం. వి. ఆ. స్త్రీ. సంవత్సరము, ఏడాది.

సమంగ సం. వి. ఆ. స్త్రీ. 1. మంజిష్ఠ. 2. ముడుగుఁ దామర (శ. ర.).

సమంచితము సం. విశే. (అ. ఆ. అ.) 1. వక్రమైనది. 2, సుందరమైనది.

కం. రతిపంచబాణజాయా, పతికేళీ సౌధ యుగళ పర్యంత సమంచిత కాంచన కలశములీ, శతపత్ర దళాయతాక్షి చారుస్తనముల్. శృం. నై. 5. 14.

సమంజసము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఉచితము. అర్హము, యుక్తము. 2. స్పష్టము, 3. ధర్మ సహితము. 4. అనుభవ సహితము.

క.. కర్మఫ ప్రాణములైన నీ సమంజస ఫలితముల్. భా. అను. 7. 298.

సమంజసము సం. వి. అ. న. 1. ఔచిత్యము, 2. సమాధానము. 3. సమానత్వము. 4. సరియైన సాక్ష్యము.

సమంతదుగ్ధ సం. వి, ఆ. స్త్రీ. జెముడుచెట్టు.

సమంతపంచకము సం. వి. అ. న. కురుక్షేత్రము. లేక దాని సమీప ప్రదేశము (చూ. శమంత పంచకము.)

సమంతపర్యాయి సం. వి. న్. పుం అన్నింటికిని సంబంధించినది.

సమంతప్రాసాదికము సం. విశే (అ ఆ అ.) అన్ని విధముల సాయము చేయునది.

సమంతభద్రకము సం. వి. ఒక రకమైన దీర్ఘ కంబళము.

సమంతభద్రుఁడు సం. వి. అ. పుం బుద్ధదేవుఁడు.

సమంతభుక్కు సం. వి. క్. పుం, అగ్ని.

సమకక్ష సం. వి. ఆ. స్త్రీ. సరితూకము.

సమకక్షము సం. విశే. (అ. ఆ. అ.) సమానమైన బరువు గలది.

సమకట్టు అ. క్రి. 1. కడఁగు, యత్నించు.

కం. .... కా, మవనయవము నేయఁ గ,శ్యపముని సమకట్టె. సకల సంభ్రమ మలరన్, దశా. 5. 70.

తే. గీ. అలర నీ వని చెప్పి నే వనుప నతఁడు వరుగ సమకట్టియున్నచో నప్పు డెఱిఁగి. యయా. 3. 148.

వ. కావ్యకథనంబునకు గ్రథనంబు సమకట్టి యున్న సమయంబున. రాజవాహన. 1. 14.

కం. వనగతులని వారలపైఁ, జని భంగముఁబొంది రాఁగ సమకట్టెదు నీ, తనయుఁడు గావున నీ వా, తని వారింప వది యనుచితం బని నెమ్మిన్. భార. అర. 1. 78.

కం. ... అమృతము వడయన్, సమకట్టి సురేంద్ర పురోగములై హరిహరహిరణ్య గర్భులతోడన్. భార. ఆది. 2, 3.

కం. అమితభుజశక్తి నంతక, సము లప్పాండు సుతు లిందు సౌభ్రాతృస్నేహమునకు విచ్ఛేదముగా సమయాతిక్రమము సేయ సమకట్టరుగా. భార. అర. 1. 97.

వ. సూర్యమండలంబు భక్షింప సమకట్టి పొదువు నప్పుడు. వి. పు. 3. 179.

చం. కలి దమయంతిఁ బాప సమకట్టు సతిం బతి బాయనోపఁడు. భార. అర. 2. 78.

ఉ. ...నాకలో, కంబునకుం జనంగ సమకట్టెఁ బితామహు కూర్మిపట్టి. శృం. నై. 3. 3.

2. సన్నద్ధమగు, ఆయితమగు.

చం. ...భీ, కరసమరంబు సేయ సమకట్టిన యట్లు మహానురాగని, ర్భరమున నున్న వాఁడు. భార. ఆది 6. 273.

సీ. యాదవులును దొంటియట్టుల సమకట్టి వెడలి ఖేచరదృష్టి వెక్కసమున, మునుగంగఁ జొరికెల్లె నసిన పోరాట పదునెనిమిది మాఱు లెదిరి రిపుఁడు. హరి. ఉ. 3. 68.

3. కలుగు, సమకూరు.

సీ. విమలకీర్తి ప్రతాపములు నీచే సమకట్టునే యుభయరగండబిరుద, యరివిధూతాటంక గరిమంబు నీచేతఁ గలుగునే గండరగండ బిరుద. నరసభూ. 5. 167.

4. సరిపడు, తగు.

ఉగడ. నిలువు నిలిచెడు సోగ వగ పెన్నెఱుల కివి సమకట్టు జల్లులు. శుక. 1. 133.

సమకట్టు స. క్రి 1. ఏర్పఱుచు, నిర్ణయించు.

ఆ. భోగితలలపట్టు పూర్వదేవతలను, దోఁక పట్టు సురలు పేఁకఁ బట్టి, త్రచ్చునట్లుగాఁ గ దామోదరుఁడు సమ,కట్టె వారివారి కడల నిలచి వి పు. 1. 180.

కం. పాయక భూధేనువునకు స్వాయంభువు గ్రేపు గాఁగ సమకట్టి మహీ, నాయకుఁడు పిదికె దుగ్ధ, ప్రాయంబై జగము లెల్లఁ బరిపూర్ణము గన్. వి. పు. 2. 174.

వ. మానుషవ్యూహంబు సమకట్టిన వెన్నండును నిట్టి దృఢవ్యూహంబు గనియును వినియు నెఱుంగమని యెల్లవారు నచ్చెరువునం బొందుచు. భా. భీష్మ. 1. 103.

2. సమకూర్చు, ఘటించు.

ఆ. తండ్రి నీవు నాకు దయతోడ నిచ్చిన, వరము చిత్తగించి వలయు తెఱఁగు,సమయ సముచితముగ సమకట్టుమయ్య. భార. విరా 1. 181.

3. కల్పించు, సిద్ధము చేయు.

వ. అర్ఘ్యసాధనంబులు సమకట్ట సముచిత పరివారంబునకుం జెప్పెడు. భార. భీష్మ. 1. 82.

సీ. మరున కర్పింప నామని సమకట్టిన పచ్చతూబరి తెల బాగు గాంచి. ఉ. రా. 6. 14.

4. సంపాదించు.

కం. విదితముగ నిన్నుఁ జేయిం,చెదఁ గ్రతువు ధరాధినాథ చేయుము నీక,భ్యుదయంబగు సంభారస, ముదయము సమకట్టు మనిన మునివచనమునన్. భార. అర. 3. 189.

5. ధరించు, కట్టుకొను.

ద్వి. జంగమం బడిగిన సమకట్టనిచ్చు. బస. పురా. 83 పు. 24 పం.

కం. తోరపులత్తుక చాయల, వారువములు గట్టి మహిష వరకేతువు సె,ల్వార సమకట్టి తేరాసారథి గానితేర నెక్కె సంరంభమునన్. ఉ. రా. 3. 343.

సమకట్టు వి. కూర్పు, రచన. వేషరచన.

సీ. సర్వంసహాకుఁ గానె సమకట్టు పుట్టంబు, గగనంబునకు నెల్లఁ గలువసెజ్జ .... తే. ఘుమఘుమారంభ గంభీర ఘోష ఘటిత, లహరికా ప్రతి శబ్దోపలబ్ధి యబ్ధి భీమ. 3-51.

కం. అల్లువ కిచ్చెను బచ్చల, పల్లకియును దమ్మి కెంపుఁ బడకపు జోడున్, జల్లుల సమకట్లలరన్, బల్లించిన వారువమును బంగరు గొడుగున్, యయా. 4. 123.

ద్వి. కట్టితి సర్వాంగ కచ్చడం బమరఁ, గట్టిన సమకట్టు కాంత చూపుడును. బస. పు. 42. 27 పం.

వ....పార్శ్వంబులం గట్టు కెంబట్టులాలనరి సమకట్టు

ఱెక్కలుగా (గుఱ్ఱము వర్ణన). మను. 4. 115.

సమకన్య సం. వి. ఆ. స్త్రీ. పెండ్లి యాడుటకుఁ దగిన వడుచు.

సమకర్ణము సం. వి. అ. పుం. (క్షేత్ర.) సమ చతుర్భుజము, సమానమగు నాలుగు కోణములుగల యాకారము.

సమకాలము సం. వి. అ. పుం. ఏకకాలము, ఒక్క సమయము.

సమకాలము అవ్య. అప్పుడే; ఆసమయమందే.

సమకాలీనుఁడు సం. విశ. (అ. ఆ. అ.) ఏక కాలమున నున్నవాఁడు.

సమకుఱు అ. క్రి. లభించు.

కం. సరసగుణా చనుము మేలు సమకుఱు వచటన్. భాగ. 4 స్కం. 246.

సమకూడు—సమకూరు. అ. క్రి. కలుగు.

కం. ఇమ్ముగ నున్మేషనిమే, షమ్ములు మనుజులకు నెల్ల సమకూడెను. నే, త్రమ్ముల లోపలనే రూ,పమ్ములుఁ బొడచూపఁ దొడఁగె పరమ మునీంద్రా. వి. పు. 5. 301.

సమకూరు అ. క్రి. 1. శక్యమగు.

కం. నిమిషాంతరమున నిట్లు, శ్రమమున మర్త్యులకు సేయ సమకూరునె ? యుత్తముఁ డీతఁడు బ్రాహ్మణ రూపమున సురేశ్వరుఁడో ? భార. ఆది. 7. 184.

చం. వన నిధిలోని రత్నములు వాసుకి మూర్ధజరత్న సంఘముల్, గొనఁగ నశక్యమున్ జనులకున్ సమకూరదు గాన నెప్పుడున్. భార. ఆది. 3. 78.

2. సంఘటిల్లు, తటస్థించు.

ఈ బ్రాహ్మణునకు నేమి ప్రియము సేయ సమకూరునో యని చింతించుచు. భార. ఆది. 6. 240.

వ. మనకు సుఖనివాసంబు సేసి పరమోపకారియైన బ్రాహ్మణునకుఁ బ్రత్యుపకారంబు సేయ సమకూరె. భార. ఆది. 6. 282.

తే. నీకు నిష్టంబు సేయంగ నెమ్మితోడ గోరుచుండుదు నది సమకూరె నేఁడు. భార. సభా. 1. 150.

3. లభించు, చిక్కు.

ఉ....సవ్యసాచిపైఁ గోపము పెద్దవాఁడు సమకూరిన బిట్టుఱఁ జంపుము జుమీ. భార. ఉద్యో. 4. 33.

మ....వా, విరి బ్రహ్మాస్త్రము నిన్న రేశ్వరునిపై వేగం బ్రయోగింపు సుస్థిరశీలన్ సమకూరు నీకు జయలక్ష్మి నిత్యసాంగత్యముల్. విక్ర. 4. 123.

4. కలుగు, సిద్ధించు.

సీ. సరవితో వర్షంబు సమకూర కుండుటఁ బంట లేఁబరమయ్యెఁ బాడితోడ. కాశీ. 1. 187.

తే. పూర్వజన్మ మహాతపఃస్ఫురణఁ జేసి, నీదుసన్నిధి సమకూరె నిధియుఁ బోలె. కృ. నై. 2. 28.

వ. సందేహంబు వాసి మనంబునకుం జూపునకును సంవాదంబు సమకూడినం గందర్ప మందాతంబులకు వశంవదయై. కృ. నై. 5. 183.

కం. తలంపులు సమకూరెం గద, వెలితేమియు లేక యింక వేంచేయఁ దగున్. యయా 5. 1. 48.

ఉ. తామర కెంపు లంతటను దాచి ముక్కాలి పీఁట మీఁదటన్, గోములు లంతఁ బెండ్లి కొడుకుం దగ మంచివఁ బొల్పు మీఱఁగాఁ, బ్రామినుకుం దెఱంగు నను రక్కసి యొజ్జ యొసంగెఁ గూతునున్, గోమున బెంచు కోర్కె సమకూరుటకుం దనజాన మెచ్చగన్. యయా. 4. 104.

5. కూడుకొను, ప్రోగగు.

చం. ఎనయఁగ నొక్క పల్లె దొం యింటను బందుగు వాఁడు కాంత కెల్లను సమకూరి చేయు పనులం బడియుండెడు వేళ నొక్క కామినియును గాముకుం డొకఁడు మెల్లనె మూలకు నేగి కయ్యపై తెవఁగిరి కంఠసీమలను బెక్కు కవుంగిటఁ జేర్చు గుట్టుగాన్. గంధ. 1. 146.

సమకూరుట వి. సిద్ధించుట.

కం. అంత వియచ్చరుఁ డభిమతఁ, మంతయు సమకూరుటయును వచ్చెర గర్భ, శ్రాంత యగుటయును గనుగొని, యింతట నిచ్చోటు వాయ వానిఁక మన్నన్. మను 3. 124.

సమకూర్చు సమకూఁచు స. క్రి. 1. కలిగించు; ప్రాప్తింపఁజేయు.

సీ. శాత్రవ విజయంబు సతతంబు సమకూర్చుఁ దూలించు బహువిధ దుఃఖములను. సీతారా. 1. 63.

సీ. సమధికావష్టంభ సంరంభ జృంభణ సమకూర్చె నిజభుజాస్తంభమునకు. హర. 6 44.

ఎ. గీ. మేలు సమకూర్చి త్రైలోక్య మేలువాని. దశా. 2. 257.

2. నెఱవేర్చు, సిద్ధింపఁజేయు.

సీ. ఓ మహీధరరాజ యుర్వీశపతి వైన, దశరథ మహారాజనందనుని యాజ్ఞ, సమకూర్ప వచ్చితి సర్వలోకములకు హితమైన సత్కార్యమెల్ల భంగి భా. రా. యుద్ధ. 17. 22.

తే. గీ. నేర్పు మెఱయగ వడి సమకూర్పవయ్య. నీలా. 1. 97.

చం....అంగవలం గరఁగింప నేర్చి కోర్కులు సమకూర్పఁజూచి కడుఁ గొండొక ప్రాయము గల్గువాని. శుక. 1. 46.

3. సిద్ధముచేయు.

వ. వాహనంబులు మొదలుగాఁ గలుగు దానద్రవ్యంబులు సమకూర్చు నధికారుల సంభ్రమాలాపంబులవలన. పారి. 5. 75.

4. ఘటిల్లఁజేయు.

తే. ప్రబల దీర్ఘాయురారోగ్య భాగ్యకరము, లగు వరంబులు సమకూర్చి రఖిలమునులు, నూతన వివాహ కౌతుక ద్యోతమానమాననీయాకృతికిఁ జేదిమనుజపతికి. వసు. 6. 43.

చం. అడిగిన యంతలోన సరసాన్నములన్ సమకూర్చు. పారి. 1. 61.

శా... ఈ పాత్ర దివ్యాన్నముల్, చాలంగా సమకూర్చుఁ గోరినతఱిన్. విక్ర. 2. 7.

సమకొను అ. క్రి. సిద్ధించు, కలుగు.

ఆ. మమ్ముఁ గరుణఁ జూడు మా మ్రొక్కుకైకొను, సకలలోక హితము సమకొనంగ, విన్నపంబు సేయుచున్నారు సురలెల్ల, నవధరించి ప్రోవు మంబికేశ. భా. రా. బాల. 352.

సీ అన్యాయవర్తనులైన రాజులచేత, సమకొన్న దుర్వ్యసనములచేత. జై. భా. 8. 212.

కం. వననిధి దాఁటుట వచ్చుట, యనిసేయుట చాక మనుట యది సమకొనునే, మనుజుఁడు నినుఁ గొనిపోయెడి, ఘనుఁ డెవ్వం డేమునీకుఁ గావలి యుండన్. భా. రా. సుంద. 283.

2. లభించు, ప్రాప్తించు.

ఆ. వె. కానజున్న రేఁచి తేనియసమకొన్నఁ గ్రోలకున్నవాఁడు బేలఁగాడె, యువిదఁ దెచ్చి యూరకుండుదురె తామ్రమ, చూడ కేళి కింకఁ దొత్తుఁగాక ! భార. రా. యుద్ధ. 109.

ఎ. గీ. తనకు సమకొన్న యా రాజ్యమును నొసంగి, తండ్రి తాతల నాటిదై తనరు వేంకటగిరి రాజ్యమ్మునకును దిరుగఁ జనియెను. రంగా. 1. 116.

3. పూను, యత్నించు.

కం. అమరాజయ్యులు దితిజులు, సమరంబున నాఁడు నాఁడు సమయుచు నుండన్, సమకొనడు సీతఁ బుచ్చఁగ, భ్రమసి యొకో యకట యిట్టి పాపము గలదే. భా. రా. యుద్ధ 1475.

ద్వి. అమరేంద్రుచే జన్నమట వసిష్ఠుండు, సమకొనియె నూఱు సంవత్సరంబు లంచాఁక చేయించి యది దీర్చి మరలి. రం. రా. ఉ కాం. 128 పు. 12 పం.

ద్వి. అమరేంద్రుఁ డేతెంచి యశ్వమేధంబు, సమకొని కావించి సకల సామగ్రి, యాగంబు నిండంగ వట బ్రహ్మహత్య, వేగ నింద్రుని జూచి బెగడియు నిలిచి.

రం. రా. ఉ కాం. 165 పు. 4 పం.

4. ఒప్పు, తగు.

చం. మిసమిసలీను మేను నెఱమించుల కొంచెపు టంచుఁ గమ్మలుం, గొనబగు ముద్దుమోము సమకొన్న మెఱుంగుల కట్లదండయుం, గనుఁగవఁ గల్గుతేఁటి యొడికంబును. శుక. 3. 105.

క. అజ్ఞానంబున హరువక, యజ్ఞం దలంచి యతని నొసలి వ్రాఁత ఫలమునన్, యజ్ఞము సేసెను మఱలయ, నజ్ఞం బరవృద్ధి కప్పనులు సమకొనునే. భీమ. 2. 8.

5. అనుకూలమగు.

చం. తమకము వాఁగి ముచ్చటకుఁ దార్చి నెపంబున సోఁకి హస్తసంగమమున కియ్యకొల్పి పులకంబులు మై బొడవించి వంచన, క్రమముల నొయ్యఁ బయ్యెదయుఁ గంపమునం దొలఁగించి పూన్కిమిన్, సమకొని సిగ్గునంతయును జార్చియెదన్ పతిఁ గూర్చు చెన్నఁడో. కవి. 3. 54.

6. రూపొందు, ఏర్పడు.

కం. వాసుకి పిరికెడు వాఁడుగ భాసిత ఫణ పాత్ర గరళ బహుదుగ్ధము లు, ల్లానమునఁ గ్రేపుతఱకు, దై సమకొనఁ గొనిరి దారుణాద్భుతభుజగుల్. హరి. పూర్వ. 1. 140.

సమకొను స. క్రి. వహించు, పూను.

ఉ. అట్టిన వింటినారి బిగియం దగిలించి విరోధి మోముక ట్టెల్ల వహించు కన్నుల నిరీక్షణ మొప్పఁ గఁదెచ్చి వేఁటకాఁ డిట్టియుఁ బోలె నవ్వుచు నుపేంద్రుని ముందటఁ బెట్టి పీఁడుగో, గుట్టుపుదొంగ చిక్కె సమకొన్న ప్రతిజ్ఞ ఫలించె నావుడున్. జై. భా. 3. 114.

సమకొల్పు స. క్రి. (√సమకొను) 1. వహించు, పొందు.

కం. ... జగదే, కత్రాణపరాయణ విను, శత్రులు భీతిల్ల నలుక సమకొల్పుమదిన్. భా. రా. యుద్ధ. 10.

కం. దితి మానుఁదునిమి మఱియును. దితిజకులము పీఁచమడఁచు తే,జువ మదిఁ బూ,నితి నేని మమ్ము నేలుట, సతమగు నమ్మొయికిఁ గరుణ సమకొలువ గదే. హరి. పూర్వ. 4. 31.

కం. జననీ యిట్లనుటను మ,జ్జనకు పలుకు మీఱఁ గాదు సమకొల్పు ధృతిన్, మనమున నగవకుము. భా. రా. అయో. 86.

2. నెఱవేర్చు; పూర్తిచేయు.

ద్వి. సరశ్రీకార్య బులు సమకొల్పి వచ్చి యుర్వీశు లెల్లరు లోగిఁ గొల్చియుండ. రం. రా. ఉ. కాం. 152 పు. 18 పం.

3. సిద్ధము చేయు కూర్చు.

వ. మఱియు నడుమఁ జీవురగండెలు మోరమ్ములు మొదలగు మృగయాసాధన బులు సమకొల్ప ముఁలయిచ్చియు. చంద్రాంగ. 2. 84.

4. కలిగించు.

సీ. వరసంబు పొందించి పల్లంబు కల్పించి నిగుడంబు సమకొల్పి నెఱను నెఱసి. పి. శకుం. 1. 112.

5. పూన్చు; పురికొల్పు.

చం. ఇల నెలదోఁటలందుఁ జరియింపఁగ సాధము లెక్కఁ జిత్రపం,క్తుల మృగరాజుఁ జూడ సమకొల్పుడు రాఁదనుకూర్చు నెయ్యపుం, జెలులకు సాళ్వమాకన్యపశేఖరు దమ్మ నృపాల చంద్రుతోఁ గంవను మార్కొనం గడఁగు గల్పివిరోధు లదేమి చిత్రమో. విప్ర. 1 51.

కం. స్నేహార్ద్రి హృదయమై యతి, సాహసకృత్యములు మాన సమకొల్పుటకై, యూహాపోహ విచారస, మాహితగతిఁ దల్లి సుతుని మఱి బోధించున్. కాశీ. 4. 89.

సమకోటిక సం. విశే. (అ ఆ. అ.) సరియైన పరిమాణము కలది.

సమకోలము సం. వి. అ పుం. పాము

సమకోలు వి. (సమకొనుట) లభించుట, సిద్ధించుట. (శ. ర.).

సమక్షము సం. విశే. (అ. ఆ. అ.) కన్నుల యెదుట నున్నది, ప్రత్యక్షమైనది.

సమక్షము అవ్య. కన్నుల యెదుట, ఎట్ట యెదుట.

సమక్షము వి. సన్నిధి.

వ. ధర్మరాజును జగదర్చితుండయిన...నాప్తమంత్రులయు సమక్షంబున ... భార. సభా. 1. 275.

(ఇది సాధారణముగా సమక్షమునకు, సమక్షమునను, సమక్షము నందు అను రూపము తోడనే వాడఁబడు చున్నది)

సమగతి సం. వి. ఇ. పుం. వాయువు.

సమగంధకము సం. వి. అ. పుం. ధూపము.

సమగంధికము సం. వి. అ. న. వట్టివేరు.

సమగ్రణి సం. వి. ఈ. పుం. అందఱిలో మొదటి వాఁడు.

సమగ్రము సం. విణ. (అ. ఆ. అ.) 1. సకలము, సమస్తము. 2. పూర్ణము, నిండినది.

కం. రసకర్మజ్ఞుఁడు దారము, పసిఁడి సేఁతకుఁ బ్రయత్నపరుఁడై శుద్ధత్వ సమగ్రము సేయు క్రియ, స్వనువక పరిశుద్ధి జీవునికిఁ జేయుటురున్. భార. శాంతి. 5. 417.

మ. ... విస్ఫారోల్లసన్మార్గణాహతికిం దప్పక యుండు నట్లుగ సమగ్రాశ్చర్య సంపాదకోద్ధత బాహావిభవంబు చూపె... భార. శల్య. 1. 32'.

సమచక్రవాలము సం. వి. అ. న. వృత్తము.

సమచతురస్రము సం. విణ. నాల్గు వైపులు సమముగ నున్నది, చదరమైనది. వి. చతుష్కోణము.

సమచతుర్భుజము సం. వి. అ. న. అ. పుం. నాల్గు కోణములు సమములు కాకుండియు నాల్గు భుజములు సమములైనది (రోంబస్).

సమచిత్తుఁడు సం. విణ. (అ. ఆ. అ.) అన్నిటి యందును సమానమైన మనస్సు గలవాఁడు. 2. తత్త్వజ్ఞానము కలుగువాఁడు.

కం. సమచిత్త వృత్తులగు బుద్ధిమంతులకు నిపుడు ద్రౌపదీ ప్రశ్న విచారము సేయవలయు .... భార. సభా. 2. 226.

3. ఉదాసీనుఁడు.

సమచౌకము (మి) విణ. సమమగు చదరము (పొడవు, వెడల్పు) గలది, చతురస్రము.

చం. మునివరులార తత్కుధరమూర్ధమునం బదు నాల్గువేల యోజనములఁ జూడ నొప్పు సమ చౌకపు నెత్తము నిండి రత్న కాంచనమయ తోరణావరణ సౌధ విలాసము చేతఁ జాల వర్ణనమున కెక్కు నొక్క నగరంబు మనోవతి నాఁగఁ దత్పురిన్. వరాహ. 10. 112.

సమచ్ఛేద(న)ము సం. విణ. (అ. ఆ. అ.) (గణిత.) సమానమైన హారము గలది.

సమజము సం. వి. అ. పుం. 1. పశుపక్షి సమూహము. 2. మూర్ఖుల సమూహము, 3. సమూహము.

సమజము సం. వి. అ, న. వనము, అడవి.

సమజాతి సం. విణ. (ఇ) మిశ్రితము కాని, ఒకే జాతికిఁ జెందినది.

సమజ్ఞ సం. వి. ఆ. స్త్రీ. కీర్తి, యశస్సు.

సమజ్య సం. వి. ఆ స్త్రీ. 1. సభ. 2. కీర్తి.

సమత సం. వి. ఆ. స్త్రీ. 1. సమత్వము, సమానత్వము.

ఉ. కావున లోక సంశయము గన్గొని యెల్లెడ నిర్మముండవై, నీవును శాంతియున్ సమత నిష్ఠయు బూని ... భార. శాంతి. 5. 388.

2. కావ్య గుణములలో నొకటి. 3. పోలిక.

సమతిక్రమించు సం. స. క్రి. అతిక్రమించు, మీఱు.

చం. అట సని యాశ్రమంబున హిమాచలమున్ సమతిక్రమించి వారు ... భార. మహా. 33.

సమత్రిభుజము సం. వి. అ. (క్షేత్ర.) మూఁడు భుజములు సమానముగా నుండు త్రిభుజము.

సమదండ వి. మల్లవిద్యా సంబంధమగు పది రెండు దండలలో నొకటి.

వ. అవ్వీరుండు సమదండ గజదండ కుక్కుటపు దండ మొదలుగాఁ గల పది రెండు దండల పాండిత్యంబు దెలిసి. హంస. 1. 203

సమదర్శనుఁడు సం, విణ. (అ అ అ) 1. అందఱను సమముగాఁ జూచువాఁడు. 2. పక్షపాతము లేని వాఁడు.

సమదర్శి సం. విణ. (న్. నీ. న్.) అన్ని వస్తువులను బ్రహ్మభావముతోఁ జూచువాఁడు.

శ్లో. శునిచైవ శ్వపాకే చ పండితాః సమదర్శినః.

సమదర్శనుఁడు.

సమదుఃఖుడు సం. విణ. (అ. ఆ. అ.) 1. ఇతరుల యెడ సానుభూతిని జూపువాఁడు. 2. పరులతో బాటు దుఃఖించువాఁడు.

సమదృష్టి సం. విణ. (ఇ) సమదర్శి.

సమదృష్టి సం. వి. ఇ. స్త్రీ అన్ని విషయము లందును సమానమైన భావము,

సమధర్మము సం. విణ. (స్) 1. సమానమైన స్వభావము కలది. 2. పోలియున్నది.

సమధికము సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి యెక్కువైనది, అత్యధికమైనది.

మాలిని. సమధిక నిరవద్య స్సైన్యః నిత్య ప్రభుత్వా· భార. శాంతి. 2. 449.

సమధిగమము సం. వి. అ. పుం. సమగ్రముగా నెఱుఁగుట.

గీ. సర్వతీర్థాభిగమనంబు సర్వవేద సమధిగమము సత్యంబుతో సరియుఁగావ... భార. ఆది. 4. 98.

సమధిగమనము సం. వి. అ. న. 1 అతిశయించుట. 2. ఓడించుట.

సమధృతము సం. విణ. (అ. ఆ. అ.) సమానమైనది.

సమధ్వఁడు సం. వి అ. పుం. జతగాఁ బయనించు వాఁడు.

సమనంతరము సం. విణ. పిమ్మట.

కం.... ఫలాహారంబు లొసఁగి తుత్పరిహారం బొనరించి యలఁత యంతయుఁ దీర్చెన్.

కం. సమనంతరంబ మీ కీ, క్రమమున బెట్టలయ నేల ఘర్మాంత. పరిభ్రమణమున నిఁత పుట్టెను విమతుల వధియింపఁ గడఁగి వెనుతగిలిరొకో. ద్వా. 11. 12.

సమనీకము సం. వి. అ న. యుద్ధము.

సమనీకమూర్ధము సం. వి అ పుం. అనిమొన.

సమన్యుఁడు సం. విణ. 1. కోపముతోఁ గూడినవాఁడు. 2. దుఃఖముతోఁ గూడినవాఁడు.

సమన్యుఁడు సం. వి. అ. పుం. శివుఁడు.

సమన్వయము సం. వి. అ. పుం. 1. క్రమము. 2. పరస్పరసంబంధము. 3. సంయోగము.

సమన్వితము సం. విణ (అ. ఆ. అ.) 1. సంబంధము కలది. 2. కూడినది.

గీ. వ్రతసమన్విత భూసురవర్యుఁ డొండె... భార. శాంతి. 1. 19.

3. క్రమముతోఁ గూడినది. 4. నిండియున్నది.

సమపదము సం. వి. అ. న. 1. యుద్ధమున విలుకాండ్రు నిలుచు నిలుకడలలో నొకటి, రెండు కాళ్ళను సరిగా నిలిపి నిలుచుండుట. 2. సురత మందలి బంధ విశేషము.

సమబుద్ధి సం. వి. ఇ. స్త్రీ. 1. భేదభావము లేమి, పక్షపాతము లేమి.

కం. సమబుద్ధి తోడఁ దత్తత్సముచితకర్మఫల మఖిల జంతుతతులకున్. భా. అను. 7. 260.

సమభిద్రుతము సం. విణ. (అ. ఆ. అ.) 1. మీఁది కుఱుకునది. 2. ముట్టడింపఁబడినది.

సమభిధ సం. వి. ఆ. స్త్రీ. పేరు.

సమభిప్లుతము సం. విణ. (అ. ఆ. అ.) 1. ముంచఁబడినది. 2. తగ్గింపఁబడినది 3. పొంగి పోవునది. 4. క్రమ్మఁబడినది. 5, గ్రస్తము.

సమభివ్యాహారము సం. వి. అ. పుం. 1. కలిపి చెప్పుట. 2. సంఘము. 3. సుబోధమైన అర్థము గలపదముల తోడి సంబంధము.

సమభివ్యాహృతము సం. విణ. (అ. ఆ. అ.) 1. కలిపి పలుకఁబడినది. 2. కలిసి యున్నది, కూడి యున్నది.

సమభిసరణము సం. వి. అ. న. 1. సమీపించుట 2. వెదకుట, వెంబడించుట. 3. కోరుట.

సమభిహారము సం. వి. అ. పుం. 1. పునరుక్తి. 2. కలిపి గ్రహించుట. 3. ఆధిక్యము.

సమభ్యర్చనము సం. వి. అ. న. 1. పూజించుట. 2. గౌరవించుట.

సమభ్యాహారము సం. వి. అ. పుం. 1. అనుసరించుట. 2. కూడియుండుట.

సమము సం. వి. అ. తుల్యమైనది, సరియైనది.

కం. కృత మెఱుఁగుట పుణ్యము స, న్మతి దానికి సమము సేఁత మధ్యము మఱి. భార. ఆది. 6. 241.

గీ. హరజటాజూట చంద్రరేఖామృతంబు, నంబ నీదగు దంతచ్ఛదామృతంబు, సమముగా రెండు జిహ్వలఁ జవులుమాచి, నేర్పుఁ బో వీఁడు చవివాని నిశ్చయింప. శృం. నై. 6. 27.

సమరథుఁడు సం. వి. అ. పుం. ఒక విలుకానితో సరిగా నిలిచి యుద్ధము చేయు యోధుఁడు.

సమరము సం. వి. అ. పుం. న. యుద్ధము, పోరు.

సమరమూర్ధము సం. వి. న్. న. 1. అనిమొన. 2. సంగ్రామాంగణము.

సమరశిరము సం. వి. న్. న. సమరమూర్ధము.

సమరసము సం. విణ. (అ. ఆ. అ.) సమానమైన యనురాగము కలది.

సమరసము సం. వి. అ. పుం. సమానమైన యనురాగము. 2 అభేదము, వేఱుకామి.

సమరించు స. క్రి. (త. చమరు) సంహరించు.

సీ. గౌడనాయకుఁ దుఱంగముతో సమరించెఁ, గాళ కర్తర్దృణంబుగాఁ జెగల్చె, మత్స్యవల్లభుఁ బట్టి మర్దించె మిట్టిపాటంగేశుఁదను బలాఢ్యతుఁ జేసె. రాజవాహన. 2. 75.

సమరోద్దేశము సం. వి. అ. పుం. యుద్ధభూమి.

సమర్చనము సం. వి. అ. న. 1. పూజించుట, 2. గౌరవించుట.

సమర్చించు సం. స. క్రి. పూజించు.

మ. అనుమానింపకు రమ్మ నే ననఘునీ కాయుప్ప్రదుండై తనర్చిన దేవుండ నిరంతరంబును సమర్చింపంగ నర్హుండ ... హరివం. ఉ. 9. 106.

సమర్ణుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. మిక్కిలి పీడింపబడినవాడు: నొప్పింపఁబడినవాఁడు. 2. ప్రార్థింపఁబడినవాడు, వేఁడుకొనబడినవాఁడు.

సమర్త వి. (సం. సమర్థా. త. సమర్తి) 1. యౌవనము (చూ. సమరత) 2. స్త్రీ ప్రథమ ఋతువు.

ఎ. గీ. చిఱుతప్రాయంపు నాఁటి సజ్జికపు చాయ, తొలు సమర్తయ కాలంపు విలసనమునఁ, దరుణఁకు ... అమరు, సుసరభేత్తను నీమందు సోఁకినపుడు. క్రీడా. 1. 80.

సీ. మాచకమ్మ సమర్త మఖపుబ్బహస్త చిత్తైననేమి పునర్వసైననేమి. వేణు. 23.

తే. తొలి సమర్తైన ముద్దుగోమలి వికాస. మల్లు పురా. 1. 68.

సమర్తగు సమర్త+అగు. వి. క్రి ఋతుమతి యగు. ప్రథమ రజస్వల యగు.

సమర్తవెట్టు=సమర్తాఁడు.

ఎ. గీ. ఆఁగవ సమర్త వెట్టిన యపుడె నన్ను, గుస్తరింపని విటులేరి నేస్తమునకు. బహు. 577 పు.

మొన్న సమర్త వెట్టైనని ముద్దియ డబ్బిన నుబ్బెనయ్యోడన్ (చూ. డబ్బు)

సమర్తాడు అ. క్రి. ప్రథమ రజస్వల యగు.

సీ. నేఁడు నా సతి సమర్తాడిన వేళయు నంతకన్నను గ్రూరమదివచింప, నోరు నాడదు. ఉత్తర. హరిశ్చం. 2. 33.

సమర్థకము సం. వి. అ. న. ముసాంబరము, అగరు.

సమర్థకుఁడు సం. విణ. (అ. ఆ. అ.) ఇష్టమైన ఫలముల నొసఁగువాఁడు (దేవుఁడు మొ.).

సమర్థన(ము) సం. వి. అ. స్త్రీ. న. 1. ఇదియే యుక్తమని నిశ్చయించుట. యుక్తాయుక్తములం దిది యుక్తమని సమర్థించుట, వాదించుట, 2. స్థాపించుట, 3. చర్చించుట. 4. సామర్థ్యము, 5. వ్యతిరేకించుట. 6. పొందుకూర్చుట.

ఉ ....ఇ, ష్టార్థ సమర్థన క్షమమునై తమమున్ విరియించుఁ బాతశా, నర్థము పౌండరీకమును నర్థము. పాండు. 3. 123

సమర్థము సం. విణ. (అ. ఆ. అ.) 1. శక్తి కలది: బలము కలది.

కం. సమయ...నిశాంతో, త్తమ సరళ మార్గ దర్శన సమర్థ పుణ్యాభిధాన సకృదుచ్చరణా. భార. ఉద్యో. 4. 427.

2. హితమైనది. 3. తగినది: అర్హమైనది. 4. (వ్యాక.) సంగతమైన యర్థము గలది. (సమాసాది.) 5. నేర్పు కలది: నిపుణమైనది.

సమర్థించు సం. స. క్రి. 1. తలఁచు; విశ్వసించు.

కం. వినుము యుధిష్ఠిరు సైరణ, మనవారలు వెలువుగా సమర్థింతురు. భాం. ఉద్యో. 2. 12.

2. స్థిరపఱుచు; బలపఱుచు; ఋజువుపఱుచు. 3. ఆలోచించు; చర్చించు. 4. సిద్ధముచేయు. 5. సిద్ధాంతీకరించు; ధ్రువపఱుచు.

వ. వేదమున్న భేదంబునఁ గదా బోధితమ్ముండు సత్త్వహేతువుగా జగం బస్థిరం బని సమర్థించె.... నైష. 7. 64.

6. సూచించు; వ్యంజించు. 7. నిరూపించు.

సమర్థితము సం. విశే. స్థిరపఱుపబడినది 2. భావింపబడినది. 3. నిశ్చయింపఁబడినది.

సమర్థుఁడు సం. వి. అ. పుం. 1. గట్టివాఁడు. 2. నేర్పరి. 3. యోగ్యుఁడు.

సమర్పణము సం. వి. అ. న. 1. ఇచ్చుట.

వ అని సమర్పణము సేసిన నమ్మహీసురోత్తముం డాఁక్తు వుపయోగించె. భార. అశ్వ. 4. 224.

వ. ఫలంబులు సపరిమళంబుగా నుపహారంబు లిందురేఖా కిరీటునకు సమర్పణంబు గావించిన. శివధర్మ. 3. 21.

2. అప్పగించుట. 3. అందఁజేయుట. 4. నియోగించుట.

సమర్పించు స. క్రి. 1. (పూజ్యభావముతో) ఇచ్చు; ఒసంగు.

తే. ఒడలు సిరియును నాకు నీ యొసగినవియ,
కానఁ దగ సమర్పించెదఁ గరుణ నీవు, నమ్మతించి
యిమ్మత్స్యదేశంబుఁ గావు. భార. విరా. 3. 322.

కం. ...మఱి నా, నూను సమర్పించితి మ, త్తానను
వధింపంగ రక్కసునకు వశంబే. భార. ఆది.
6. 273.

2. ప్రతిష్ఠించు.

వ. ధర్మరాజుఁ బాండురాజు రాజ్యంబునందు సమర్పించిన. భార. సభా. 2. 267.

3. నియోగించే.

వ. పాండవుల నిందులకుఁ దోడ్కొని వచ్చువారుగా దుశ్శాసన వికర్ణ ప్రభృతుల సమర్పింపు మనిన ద్రోణు వచనంబులు .... భార. ఆది. 6. 37.

సమర్పితము సం. విశే. 1. ఉంచఁబడినది. 2. నిలుపఁబడినది. 3. అప్పగింపఁబడినది. 4. నియమింపఁబడినది. 5. పునః ప్రతిష్ఠింపఁ బడినది.

సీ. రాజ్యైశ్వర్యంబు గౌరవంబున సమర్పిత
మయ్యె నీ యందు పేర్మితోడ. భా. సభా.
2. 102.

సమర్యాదము సం. విశే. అ. ఆ. అ. 1. సమీపమైనది, చేరువైనది. 2. హద్దుతోఁ గూడినది, హద్దు గలది. 3. గౌరవము గలది.

సమర్యాదము సం. వి. అ. పుం సామీప్యము, దాపు.

సమలము సం. విశే. 1. ముఱికితోఁ గూడినది. 2. అపరిశుద్ధమైనది. 3. దోషముతోఁ గూడినది.

సమలము సం. వి. అ. న. విరేచనము. మలము.

సమవకారము సం. వి. అ. పుం. రూపకభేదము. (దేవాసురాశ్రయమైన ప్రఖ్యాతవృత్తము. విమర్శసంధి తప్ప తక్కిన నాలుగు సంధులు గలిగిన మూఁడంకముల రూపకము. సా. ద.

సమవతారము సం. వి. అ. పుం. 1. దిగుట, నది మున్నగు వానియందు స్నానార్థము దిగుట.

సమవధానము సం. వి. అ. న. 1. అతిశయమైన శ్రద్ధ. 2. సంసిద్ధత 3. సన్నాహము.

సమవర్తి సం. వి. న్. పుం. 1. యముఁడు.

గీ. గురుభయంకర కింకరకోట్లు గొలువ, మూర్తి
దీపింప నల సమవర్తి నిలుచు. శివధర్మ 4. 51.

కం. సమబుద్ధితోడఁ దత్తత్సముచితకర్మఫల మఖిల
జంతుతతులకున్, సమకూర్చుట నీకయ్యెను, సమ
వర్తియనంగఁ బేరు జగదభిమతమై. భార. అరణ్య.
7. 230.

సమవర్తి సం. విశే. (న్. సి. న్.) అంతటను సమముగా వర్తించువాఁడు.

సమవస్థ సం వి. ఆ. స్త్రీ. 1. నిశ్చలమైన స్థితి. 2. తుల్యస్థితి. 3. ఉనికి.

సమవస్థితము సం. విశే (అ. ఆ. అ) 1. స్థిరముగా నిలుపఁ బడినది. 2. నిశ్చలమైనది. 3. సంసిద్ధమైనది.

సమవాకారము సం. వి. అ. పుం. పది విధములగు రూపకములలో నొక భేదము. (చూ. సమవకారము)

సమవాప్తి సం. వి. ఇ. స్త్రీ. 1. ప్రాప్తి. లబ్ధి, సిద్ధి.

సమవాయము సం. వి. అ. పుం. 1. సమూహము, గుంపు. 2. (తర్క.) నిత్య ద్రవ్యములు మున్నగు వానియందు జాత్యాదుల సంబంధము, అవినాభావ సంబంధము.

సమవాయి సం. విశే. (న్. నీ. న్.) (తర్క.) సమవాయ సంబంధము గలది, అవినాభావ సంబంధము గలది.

సమవేతము సం. విశే. (అ. ఆ. అ.) 1. కూడినది. 2. సమూహముగా నున్నది.

సీ. సమవేత గౌరవక్ష్మాధర పవిధార పటుదైన్య సస్య సంపాతవృష్టి (యాచన) శివధర్మ. 5. 94.

3. (తర్క.) సమవాయ సంబంధము గలది.

సమశనీయము సం. వి. అ. పుం. వివాహానంతరము దంపతులు చక్కఁగ భుజించుట కేర్పరచిన స్థాలీపాకము.

సమష్టి సం. వి. ఇ. స్త్రీ. 1. సమస్తము, నిఖిలము, మొత్తము. చక్కఁగా వ్యాపించుట.

సమష్ఠి(ష్ఠీ)ల సం. వి. ఆ. స్త్రీ. 1. వెలువంగ (వృ.వి.) 2. తురుజ(వృ.వి.). 3. ఒక జాతికూరాకు మొక్క.

సమసకము వి. శుద్ధాంధ్ర పదముల సమాసము (శ. ర.).

సమసనము సం. వి అ. న. 1. కలయిక, కూడిక. 2. సంక్షేపము, సంగ్రహము. 3. సమాసము.

తే గీ. ఒక్క సమసనమున శబ్దయుగము గూడి పదము లేర్పాటుగాఁ గానఁబడని ... అప్పక. 3. 135.

సమసీసము వి. మల్లబంధ విశేషము.

వ. సీసంబు, సమసీసంబు, గొంతమారును. మల్లపురా. 3. 69.

వ. సందుసీసంబును గొంతమారును సమసీసమ్మును. ప్రబం. 1, 78.

2. సీసపద్య భేదము :— ఆటింద్ర గణములపై రెండు సూర్యగణములు గల పాదములు నాల్గు చెప్పి యామీఁద నొక యాటవెలఁది గాని చేర్చినచో సమసీస మేర్పడును.

సమస్తము సం. విశే. (అ. ఆ. అ.) 1. సర్వము, నిఖిలము, అంతయు.

శా....ఈ, యాదేశం బననేల చూచితి సమస్తాశావకాశంబులన్. మను. 1. 71.

2. సంక్షిప్తము, సంగ్రహింపఁబడినది. 3. అంతటను వ్యాపించునది. 4 (వ్యాక.) సమసించినది, సమాసముగాఁ జేయఁబడినది. (పదము. వ్యతి· వ్యస్తము) 5. కలుపఁబడినది.

సమాస్తాయము సం. వి. అ. పుం. పశువులు మున్నగు వాని యన్నిటినుండి గృహస్థునకు వచ్చు రాబడి. ద. శా. 4. 1268.

సమస్య సం. వి. ఆ. స్త్రీ. కవుల సామర్థ్యములను బరీక్షించుటకై పూరింప నిచ్చెడు పద్య పాదాదికము.

సమాంతరము సం. విశే. (అ. ఆ. అ.) సమానమైన (ఎడము) గలది.

సమాంశము సం. వి. అ. పుం. సమానభాగము.

సమాంశము సం. విశే. (అ. ఆ. అ) సమానమైన భాగములు గలది.

సమాంశహారి సం. వి. న్. పుం. సమాన భాగము పుచ్చుకొనెడి దాయాదుఁడు.

సమాంసమీన సం. వి. ఆ. స్త్రీ ప్రతి వత్సరమును దూడను బెట్టెడి యావు.

సమాకంపించు సం. అ. క్రి. మిక్కిలి వణఁకు, వణఁకు.

మ. కలహాక్షోణియు నాకసంబు దిశలున్ గాండప్రకారంబులం, గలయం గప్పి యదల్చి యార్చిరి సమాకంపింప భూతావళుల్. హర. 7. 161.

సమాకర్షి సం విశే. (న్. నీ. న్.) 1. చక్కఁగా నాకర్షించునది, బాగుగా లాగునది· 2. సువాసనను వ్యాపింపఁ జేయునది. పరిమళమును వెదజల్లునది. 3. దూరముగా వ్యాపించునది.

సమాకర్షి సం. వి. న్. పుం. దూరముగా వ్యాపించు సుగంధము.

సమాకర్షించు సం. స. క్రి. ఆకర్షణము చేయు: లాగు

శా. ... సాంకేతిక స్థానముల్, కందర్పుం డను మంత్రదేవత సమాకర్షింపఁగా నయ్యెడన్. అనిరుద్ధ. 3. 14.

సమాకులము సం. విశే. (అ. అ. అ.) 1. నిండినది 2. క్రందైనది. 3. కలవఁబడినది. 4. కలఁత పడినది.

సమాక్రమణము సం. వి. అ. న. 1. నడచుట. త్రొక్కుట. 2. దండెత్తుట. 3. స్వాధీన పఱుచుకొనుట. వశపఱుచుకొనుట.

సమాక్రమించు సం. స. క్రి. ఆక్రమించు, క్రమ్ము.

శా. రోదోంతంబు సమాక్రమించి గురుచిద్రూపంబు నీవై బహుప్రాదుర్భావము నొంది యుండుదువు కుంభద్రాఘవమూర్తివై భా. రా. యు. 2980.

సమాక్రాంతము సం. విశే. (అ. అ. అ.) 1. చక్కఁగా నాక్రమింపఁబడినది. 2. గడువఁబడినది. 3. స్వాధీనము చేసికొనఁబడినది. 4. చుట్టుముట్టఁబడినది.

సమాఖ్య సం. వి అ. స్త్రీ. 1. యశస్సు, కీర్తి.

ఉ. ఈ యవనీశ్వర ప్రవరు లిందఱు నిన్ను నగంగ నిట్లుగాఁ, జేయుదె ధర్మరాజను విశేష సమాఖ్య నిరర్థకంబుగా. భార. సభా. 2. 15.

2. పేరు, నామధేయము. 3. యోగము చేత నర్థమును దెల్పుట. 4. బందుకట్టు, జాతి కట్టుబాటు (శ. ర.).

సమాఖ్యాతము సం. విశే. (అ. అ. అ.) 1. గణింపఁబడినది, లెక్కింపఁబడినది. 2. ప్రకటింపఁబడినది. చాటింపఁబడినది. 3. ప్రసిద్ధి కెక్కినది, ప్రఖ్యాతి చెందినది.

సమాగతము సం.విశే. (అ. అ. అ.) 1. కలసికొన్నది. 2. వచ్చినది, 3. పొందియున్నది. 4. సమీపించినది, దగ్గఱకు వచ్చినది.

సమాగతి సం. వి. ఇ. స్త్రీ. 1. కలయిక. 2. రాక. వచ్చుట, చేరుట, దగ్గరకు వచ్చుట. 3. యథాస్థితి, సమానస్థితి.

సమాగమము సం. వి. అ. పుం. 1. కలయిక, కూడుట.

గీ. ఎట్టి కార్యము గలిగిన బుధమతి సమాగమము దప్పు నీకున్న నాయువెక్కు. భార. అను. 4. 126.

2. సహవాసము. 3. రాక, వచ్చుట, దగ్గఱకు వచ్చుట.

చం.... సముదీర్ణ వసంత సమాగమంబులం, దువిద యనుగ్రహాప్తము ఘృతోదధితీరవనీవిహారముల్. శృం. నై. 5. 59.

4. (జ్యోతి.) గ్రహముల సంయోగము.

సమాఘాతము సం. వి. అ. పుం. 1. యుద్ధము. 2. పెద్ద దెబ్బ. 3. వధము.

సమాచరణము సం. వి. అ. న. చక్కఁగా నాచరించుట.

సీ. ఆ. ఏకాగ్రత గలుగు నెట్లు, మాకు నియమవిధి సమాచరణములపై. భార. ఆశ్రమ. 2. 14.

సమాచరించు సం. స. క్రి. చక్కఁగాఁ గావించు. కావించు.

వ. అని స్నానంబు సమాచరించి, హోమంబు యథాపూర్వంబుగాఁ బ్రవర్తించి. భా. రా. యు. 1576,

సమాచారము సం. వి. అ. పుం. 1. నడచుట. ముందుకు సాగిపోవుట. 2. సమానమైన నడవడి. 3. తగిన యభ్యాసము. 4. వృత్తాంతము. వార్త.

సమాజము సం. వి. అ. పుం. 1. మనుష్యాదుల సమూహము, సమూహము, గుంపు.

కం. రాజమహేంద్ర కవీంద్ర సమాజమురక్షా... భార. ఆది. 2. 288.

2. సభ. 3. ఏనుఁగు.

సమాజికుఁడు సం. వి. అ. పుం. (చూ. సామాజికుఁడు) 1. సభ్యుఁడు. 2. ప్రేక్షకుఁడు.

సమాజ్ఞ సం. వి. ఆ. స్త్రీ. కీర్తి, ఖ్యాతి.

సమాదానము సం. వి. అ. న. 1. చక్కఁగా గ్రహించుట. 2. బౌద్ధుల నిత్యకృత్యము.

సమాదేశము సం. వి. అ పుం. 1. ఆజ్ఞ, శాసనము. 2.నిర్దేశము, శిక్షణము.

సమాధానము సం. వి. అ న. 1. అంగీకారము, ఒప్పుదల. 2. ఉత్తరము, ఆక్షేపమును దొలఁగించుట. 3. కలుపుట, కూర్చుట. 4. నిశ్చల ధ్యానము. సమాధి. 5. నిశ్చలత.

వ. ... ఇమ్మహానీయేతిహాసంబు సమాధాన మానసుండవై యాకర్ణించి నీవును బహుళ పుణ్యాత్ముండవుఁ గృతార్థుండవుఁ బరమార్థవిదుండవు నైతివి. భా. స్వర్గా. 7౬.

కం. భూనాథ! విప్రులు సమాధానంబున నున్నఁ గొదలు ధరణికి శుభముల్. భార. అను 2. 140.

6. శాంతి. సుఖము.

ఉ. .... వినయాభరణుల్ కవల్ సమాధాన సమేతులే... భా. ఉద్యో. ౬. 186.

సమాధి సం. వి. ఇ. పుం. 1. నిరంతర ధ్యానము ధ్యేయమునం దేకాగ్రముగ మనస్సు నిలుపుట. మనోలయము. 2. మౌనము. 3. ప్రతీకారము, ప్రతిక్రియ. 4. నియమము, 5. ఇంద్రియ నిగ్రహము. 6. తపస్సు. 7. సంయోగము, కూడిక. 8. ఒద్దిక, ఆనుకూల్యము. 9. అంగీకారము. 10. ముగింపు, సమాప్తి. 11. అభినివేశము, 12. పట్టుదల. 13. (కఱవు కాలమున) ధాన్యాదులను నిలువ చేయుట. 14. సంస్థాన విశేషము, స్థితి విశేషము. 15. ఒకానొక యర్థాలంకారము. 16. కావ్య గుణ విశేషము. 17. సమర్థనము. 18. అర్థోత్కర్షము హేతువుగాఁ గల జనుల యాదరము.

సమాధ్మాతము సం. విశే. (అ. ఆ. అ.) 1 ఊదఁబడినది (శంఖాది). 2. గర్వించినది. గర్వితము. 3. ఉబ్బినది. పొంగినది.

సమానము సం. విశే. (అ. ఆ. అ.) 1. తుల్యము.

శా. అభ్రధ్వాన సమానశార్ఙ్గ నినదం బాకాశ సంచారులన్, విభ్రాంతిం బొరలింప....చిత్రభారతము. 3. 107.

వ. ఒకచాయఁ గుడ్య సమానంబులగు నభినవ ద్వార పంక్తులఁ జెలువొందుచు ... శివరహస్య. సంభవ. 3. 145.

2. ఏకము, ఒకటి, 3. సాధువు.

సమానము సం. వి. అ. పుం. శరీరమున నాభి యందుండు వాయువు.

సమానయనము సం. వి. అ. న. 1. ఒక్కచోఁ జేర్చుట. 2. ప్రోగుచేయుట, 3. తీసికొనివచ్చుట.

సమానించు సం. స. క్రి. సమానము చేయు, పోలు.

దండకము ...వింతగాఁ గ్రొత్తగా జంట ముత్తెంబులన్ గూర్చు చెల్వైనఖంబుల్ విలోకించు వారల్ప దోర్క్మైసమాయస్యత త్పద్మమంచున్ సమానింప నింపొం పదాంభోరుహంబుల్, దశా. 4. ౬32.

సమానోదర్యుఁడు సం. విశే. (అ. ఆ. అ.) తోడఁబుట్టినవాఁడు.

సమాపకము సం. విశే. (అ. ఆ. అ.) 1. ముగించునది. సమాప్తి చేయునది. 2. సంహరించునది. చంపునది.

సమాపత్తి సం. వి. ఇ స్త్రీ. 1. తారసిల్లుట, తటస్థపడుట, దైవికముగ సంభవించుట.

సమాపనము సం. వి. అ. న. 2. ముగించుట, ముగింపు. 2. సంహరించుట, చంపుట.

సమాపన్నము సం. విశే. (అ. ఆ. అ.) 1. సంప్రాప్తమైనది. పొందఁబడినది. 2. తటస్థమైనది, సంభవించినది. 3. వచ్చినది, చేరినది. 4. ముగింపఁ బడినది. అవసితము, 5. ప్రవీణత కలది, నేర్పు కలది. 6. క్లేశపఱుపఁ బడినది. బాధ పెట్టఁబడినది. 7. సంపన్నమైనది, కూడియున్నది. 8. చంపఁ బడినది.

సమాపన్నము సం. వి. అ న. 1. సమాప్తి, ముగింపు.

సమాపాదనము సం వి. అ. న. 1. పూర్తి చేయుట. 2. తిరిగి పొందించుట.

సమాప్తము సం. విశే. (అ. ఆ. అ) 1. ముగిసినది, సమాప్తి నొందినది. 2. చచ్చినది. 3. నేర్పుకలది, నిపుణము. (అ. ని.) 4 చక్కఁగాఁ బొందఁ బడినది.

సమాప్తాలుఁడు సం. వి. అ. పుం. భర్త, పెనిమిటి, ప్రభువు.

సమాప్తి సం వి. ఇ. స్త్రీ. 1. ముగింపు. అవసానము. 2. సమర్థించుట, సమర్థనము (మే. ని.). 3. నెఱవేఱుట, సఫలమగుట, సిద్ధి. 4. పరిపూర్ణత.

ఉ. నీకరుణం గరంబు రమణీయతరంబయి సర్వవిఘ్న దూరీకృతమై సమాప్తి నొవరెన్. ... భార. పశా. 2, 81.

సమాప్తించు స. క్రి. సం. (సమాప్తి + ఇంచు. నామ ధాతువు) పూర్ణము చేయు, ముగించు.

కం. ధరణీదేవుఁడు తెలిపెం, బొరసె సకలభూమి సురులు గోరిన భూతేశ్వరు వినుతించి సమాప్తిం, చిరి తత్క్రియ గోపరులు చెన్నెసలారన్. హరి. పూర్వ. 9. 67.

వ. అనంతరంబ విధివిశేషంబు సమాప్తింపంగోరిచ కోరలోచనం గడకంట వీక్షించుచు నిషధాధ్యక్షుం డగ్నిహోత్రగృహంబునకుఁ జని.
నైష. 3. 36.

సమాప్తికము సం. విశే. 1. చివరిది, ఉపసంహరించునది. 2. పరిమితము, సాంతము. 3. పూర్తి చేయునది.

సమాప్తికుఁడు సం. వి. అ. పుం 1. పూర్తిచేయువాఁడు. 2. వేదాధ్యయనాదికమును పూర్తి చేసినవాఁడు.

సమాప్యము సం. విశే. (అ. ఆ. అ.) 1. ముగియదగినది. 2. మృతి నొందఁదగినది.

సమాప్లుతము సం. విశే. 1. పొంగి పొరలినది, వఱద హెత్తినది. 2. నిండినది. 3. స్నానమాడినది. ముంపఁబడినది.

సమాభాషణము సం. వి. అ. న. సంభాషణము, ఒకనితో భాషించుట.

సమామ్నానము సం. వి. అ. న. 1. పునః పునరుచ్చరణము, సంత చెప్పుట 2. చెప్పుట, పేర్కొనుట. 3. లెక్క పెట్టుట. 4. సంప్రదాయము ననుసరించి సంత చెప్పుట.

సమామ్నాయము సం. వి. అ. పుం. 1. సంప్రదాయసిద్ధమయిన తిరిగి చెప్పుట, గురుపరంపరగా చెప్పినది చెప్పుట, సంత చెప్పుట. 2. ఆమ్నాయము, వేదము, వేదభాగము, సంప్రదాయము. 4. పఠించుట, కంఠపాఠము, పాఠము. 5. సమూహము, మొత్తము. (ఉదా. అక్షర సమామ్నాయము)

సమాయము సం. వి. అ. పుం. 1. రాక, చేరిక. సందర్శనము, చూడఁబోవుట.

సమాయితము సం. విశే. (అ. ఆ. అ.) 1. విస్తరింపఁజేయఁబడినది, వ్యాపింపఁజేయఁబడినది. 2. పొడిగింపఁబడినది, దీర్ఘీకృతమైనది.

సమాయుక్తము సం. విశే. (అ. ఆ. అ.) 1. కలిసినది, కూడినది. 2. ఏకాగ్రమైనది. ఒక విషయమందు లగ్నమైనది. 3. సిద్ధపరుపఁబడినది, సంసిద్ధమైనది. 4. సంపన్నమైనది, కలిగియున్నది. 5 నియుక్తము, నియోగింపఁబడినది.

సమాయుతము సం. విశే. (అ. ఆ. అ.) 1. కలిపియుంచఁబడినది, కూర్పఁబడినది. 2. చేర్పఁబడినది, ప్రోగుచేయఁబడినది. 3. కూడఁబడినది, పెంపొందింపబడినది.

సమాయోగము సం. వి. అ. పుం. 1. కలయిక, సంబంధము. 2. ప్రయత్నము. 3. కూర్చుట, సంధించుట (బాణము) 4. గుంపు, ప్రోగు, సమూహము. 5. కారణము, ఆశయము. 6. సంఘము.

సమారంభము సం. వి. అ. పుం. 1. ఉపక్రమము. 2. యత్నము. 3. కార్యము, పని. 4. గాయములకుఁ బూసెడు తైలము.

సమారబ్ధము సం. విశే. మొదలు పెట్టఁబడినది, యత్నింపఁబడినది.

సమారాధనము సం. వి. అ. న. 1. సేవించుట, పూజించుట.

సీ. అధ్వపరిశ్రాంతుఁ డగు వింతవానికి వన్నంబిడిన ఫలం బట్టి దిట్టిదనఁ బెద్ద యగ్ని సమారాధనము నకు.... భార. అను. 1. 143.

2. తృప్తి కలిగించుట, సంతోషపెట్టుట.

సమారూఢము సం. విశే. 1. ఎక్కఁబడినది. 2. దృఢముగా నాటుకొన్నది. 3. స్థాపింపఁబడినది.

సమారూఢి సం. వి. ఇ. స్త్రీ. ఎక్కుట.

గీ. జ్ఞానవిజ్ఞాన దృష్టి శాశ్వతికతత్త్వుఁ, డయ్యె నేనియు విడువఁడా దాశ్రమములఁ, గ్రమసమారూఢి

యనుచె వేదములు దీనిఁ, దెలియఁ జెప్పె మోక్ష విత్తిలకజన్మ. భార. శాంతి. 6. 275.

సమారోపణము సం. వి. అ. న. ఒకదానిపై నుంచుట. 2. అధీనము చేయుట, ఒప్పగించుట. 3. (బీజాదులను) నాఁటుట.

సమారోపితము సం. విణ. (అ. ఆ. అ.) ఒకదానిపై నుంచబడినది. 2. ఎక్కుపెట్టఁబడినది (ధనుస్సు). 3. నాఁటఁబడినది, ఒప్పగింపఁబడినది.

సమారోహము సం. వి. అ. పుం. 1. ఎక్కుట, అధిరోహించుట, స్వారిచేయుట. 3. అంగీకరించుట, ఒప్పుకొనుట.

సమాలంబనము సం. వి. అ. న. 1. పట్టుకొనుట, వ్రేలాడుట. 2. ఆనుకొనుట. ఆధారపడుట.

సమాలంబి సం. విణ. (న్.) 1. పట్టుకొని వ్రేలాడునది.

సమాలంబిని సం. వి. ఈ. స్త్రీ. ఒక విధమగు గడ్డి.

సమాలంభనము సం. వి. అ. న. =సమాలంభము.

సమాలంభము సం. వి. అ. పుం. 1. పరిమళద్రవ్యములతో శరీరమును నలుగు పెట్టుట. సుగంధద్రవ్యములను శరీరమునఁ బూసికొనుట. 2. యజ్ఞమునఁ బశువును విశసనము చేయుట. 3. గ్రహించుట, పట్టుకొనుట.

సమాలాపము సం. వి. అ. పుం. సంభాషణము.

సమావర్తనము సం. వి. అ. న. వేదాధ్యయనమును ముగించి గృహస్థాశ్రమమును స్వీకరించుటకై గురుకులము నుండి వచ్చినపుడు చేసికొనెడి యొకానొక వైదిక సంస్కారము. 2. తిరిగివచ్చుట.

సమావిష్టము సం. విణ. (అ. ఆ. అ) 1. చక్కఁగాఁ బ్రవేశించినది. 2. ఆక్రమింపఁబడినది. 3. (విగ్రహాదులచే) ఆవేశింపఁబడినది. 4. సంపన్నము 5. అభినివేశము గలది, పట్టుదల గలది. 6. స్థిరపడినది. 7. దృఢముగాఁ గూర్చుండినది. బాగుగా బోధింపఁబడినది.

సమావృతము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఆవరింపఁబడినది. చుట్టువాఱు కొనఁబడినది. 2. తెరవేయఁబడినది. 3. మఱుఁగు పఱుపఁబడినది. 4. రక్షింపఁబడినది 5. బహిష్కరింపఁబడినది, వెడలఁగొట్టఁబడినది. 6. ఆఁపివేయఁబడినది, నిలిపివేయఁబడినది.

సమావృత్తుఁడు సం. వి. అ. పుం. సమావర్తన సంస్కారమును పొందినవాఁడు
(రూ. సమావృత్తకుఁడు.)

సమావృత్తి సం. వి. ఇ. స్త్రీ. 1 తిరిగిరాక. 2. పూర్తి చేయుట.

సమావేశము సం. వి. అ. పుం. 1. ఒకచో గలసి యుండుట, సహస్థితి. 2 కలసికొనుట, సంఘముగాఁ గూడుట 3. కలుపుట, అనేకార్థముల నొక్క వాక్యములోఁ గలుపుట. 4. మనోభావము (కామక్రోధాది) 5. గ్రహావేశము, దయ్యము పట్టుట. 6. అభినివేశము, పట్టుదల.

సమావేశితము సం. విణ. (అ ఆ అ.) ఒకచోట కూడియుండునది, 2. ప్రవేశించినది.

కం. నీవును మృత్యువుఁ బాపసమావేశిత మతుల దొలఁగ నాడిన యంతన్.... భార. అను. 1. 29.

సమాశ్రయము సం. వి. అ. పుం. 1. శరణొందుట, రాజ్యతంత్రము నందలి షడ్గుణములలో నొకటి. 2 రక్షణము. 3. రక్షణస్థానము. 4. నివాసస్థానము, ఇల్లు.

సమాశ్రయించు సం. స. క్రి. ఆశ్రయించు, అవలంబించు, అండగొను.

ఆ. కీడు గని యొకండు గృహధర్మ ముడిగి సమాశ్రయించు నాశ్రమాంతరంబు, దాన సంగముడుగఁ గానేర దదియొల్ల, మియును వలపుగాన మీవనయన. భార. శాం. 6. 177.

చం.... కంజభవాండము మోదలీలమై, జనిచిన దంభవాము నుపేంద్రుని నిమ్న సమాశ్రయించెదన్. మనుచ.6. 110.

ఉ.... శాశ్వతాఖండ సుఖాత్మ విష్ణు నధిక స్థిరభక్తి సమాశ్రయింపు.... భార. శాం. 6. 472.

చం. కవులు సమాశ్రయింపఁ దగి కర్పురగర్భిత శ్రీ గురుత్వమున్, దవులు సరస్వతీశ్వరుఁ డుదారత

మాకుఁ జిరాయు వీవుతన్. ఉ. రా. 1. 5.

సమాశ్లేషము సం. వి. అ. పుం. గట్టి కౌఁగిలింత, గాఢాలింగనము.

సమాశ్లేషించు సం. స. క్రి. చక్కఁగాఁ గవుఁగిలించు, కవియు.

శా.... మరు, ద్యోపారత్న కిరీట ఝూటసుసమా ఝోయుజ్య మానాంఘ్రిని, శ్శైవశ్రీ విశదిమ్మి గద్దియ సమాశ్లేషింపఁ గొల్వుఁడు నా, భాషాదేవిఁ దలంచెదన్. నిరం. 1. 7.

సమాశ్వాసనము సం. వి. అ. న. తెప్పఱిల్లఁ జేయు. 2. ఓదార్చుట.

సమాశ్వాసము సం. వి. అ. పుం. 1. ఊఱ్పు. 2 తెప్పఱిల్లుట. 3. విశ్వాసము, నమ్మకము. 4. ఓదార్పు.

సమాసంగము సం. వి. అ. పుం (మా) సమాసక్తి.

సమాసంజనము సం. వి. అ. న. 1. కలుపుట. 2. సంగ్రహపఱుచుట.

సమాసంజితము సం. విశ. తగుల్పఁబడినది.

వ. పురోవర్తి శాఖాసమాసంజిత సముంజనరత్న పంజరంబున నున్న నన్నుం జూచి. కళా. 3. ఆ. 20

సమాసకము సం. వి. అ. పుం. సమసకము.

సమాసక్తము సం. విశ. (అ. ఆ. అ.) 1. తగిలియుండునది, లగ్నమైనది. 2. కలసియున్నది, ఏకమైనది. 3. చేరఁబడినది, పొందఁబడినది. 4. మార్పఁబడినది.

సమాసక్తి సం. వి. ఇ. స్త్రీ. 1. కలయిక, తగులు, తగులము. 2. గ్రహణము, లోఁగొనుట.

సమాసమ సం. వి. అ. స్త్రీ. ప్రతిసంవత్సరము, ఏటేట. ఈ క్రింది ప్రయోగమున 'అమ్' ప్రత్యయరహితముగ 'సమాసమనియు దంపతిపద మేకవచనాంతముగను గనుపట్టుచున్నవి.

ఉ. ఆ విపినంబునన్ దొక మహామహిజంబున నగ్రశాఖపై, దా వసియించి యొక్కటఁ బికదంపతిపిల్లలఁ జేయుఁ జేయనా, శీవిషమా సమీప బిలసీమమునన్ వసియించి యుండి వాఁకో వఁగి నన్నిటిన్ మెసవి పోవుసమాసమ నివ్విధంబునన్. వేం. పంచతం. 1. 720.

సమాసము సం. వి. అ. పుం. 1. సంక్షేపము, సంగ్రహపఱుచుట.

క. వ్యాససమాసైకరూప హరిహరనాథా. భార. విరా. 5. 1.

2. సమర్థించుట. 3. సమూహము. 4 (వ్యాక.) అనేక పదముల నేకపదముగాఁ గలుపుట. 5. కలుపుట మొత్తము, వెరసి.

సమాసర్జనము సం. వి. అ. న. పూర్తిగా విడిచిపెట్టుట. 2. అర్పణము చేయుట.

సమాసాదము సం. వి. అ. న. 1. సమీపించుట. 2. కనుఁగొనుట, పొందుట. 3. పూర్తిచేయుట, సిద్ధింపఁజేయుట.

సమాసాదితము సం. విశ. (అ. ఆ. అ.) పొందఁబడినది.

కం. సతతాభ్యాస వికాసి సమాధి సమాసాదిత శాంతిలోల హరిహరనాథా: భార. అశ్వ. 2. 1.

సమాసార్థ సం వి. ఆ. స్త్రీ. సమస్య (శ. ర.)

సమాసోక్తి సం. వి. ఇ. స్త్రీ. ఒక విధమైన యర్థాలంకారము. (విశేషణాది సామ్యముచేతఁ బ్రస్తుత వర్ణనముచేత నప్రస్తుతము గమ్యమానమగుచో సమాసోక్తి).

సమాస్ఫోటించు సం. స. క్రి. పగుల్చు. భేదించు.

శా. ఆటోపారభటీసముద్భటతరాహంకారబాహో ధనుర్జ్యాటంకార రవంబు లంబుజభవాండాభ్యంతరంబున్ సమాస్ఫోటింపంగ ... శివరా. 4, 73.

సమాహరణము సం. వి. అ. న. 1. జతపఱుచుట. 2. కలుపుట. 3. ప్రోఁగు చేయుట 4. తెచ్చుట.

సమాహరించు సం స క్రి. తెచ్చు; కొనివచ్చు.

తే... మీకు, వలయునట్టి పదార్థ మవశ్యమును సమాహరింతు నేనమటయు నయ్యహల్య. భార. అశ్వ. 3. 83.

సమాహర్త సం. వి. ఋ. పుం. 1. ప్రోఁగుచేయువాఁడు. 2. వసూలు చేయువాఁడు.

సమాహారము సం. వి. అ. పుం. 1. సమూహము, స్పష్టపడని యవయవ భేదము గల పదార్థ సముదాయము (వాళ.)

సమాహితము సం. విశే. (అ. ఆ. అ.) 1. చక్కఁగా నుంచఁబడినది. 2. స్వస్థము, నిశ్చలమైనది (మనస్సు). 3. ప్రతిజ్ఞ చేయఁబడినది 4. నెఱవేఱినది. 5. పరిశుద్ధమైనది. 6. చేర్పఁబడినది, 7. ఏకాగ్రమైనది, ఒక్క విషయము నందు లగ్నమైనది.

సమాహృతము సం. విశే. (అ. ఆ. అ.) 1. సంక్షేపింపఁబడినది, కుదింపఁబడినది. 2. ప్రోగు చేయఁబడినది, కూర్పఁబడినది. 3. సమృద్ధమైనది. అధికమైనది. 4. స్వీకరింపఁబడినది, అంగీకరింపఁబడినది.

సమాహృతి సం. వి. ఇ. స్త్రీ. 1. కుదింపు, సంక్షేపణము. 2. కూర్పు, సంకలనము.

సమాహ్వ సం. వి. ఆ. స్త్రీ. 1. నామధేయము, పేరు.

సమాహ్వాము సం. వి. అ. పుం. 1. ధిక్కారము, 2. తిరస్కారము. 3. అధిక్షేపము.

సమాహ్వయము సం. వి. అ. పుం. 1. పిలుచుట. 2. పేరు, నామధేయము. 3. జంతువులను సాధనములుగాఁ జేసికొని యాడు జూదము (ఉదా. కోడి పందెములు మొ.) 4. ద్వంద్వ యుద్ధము. యుద్ధము. (ఆ. ని.)

సమాహ్వానము సం. వి. అ. న. 1. చేరఁబిలుచుట. 2. సమావేశ పఱచుట. 3. ఆక్షేపించుట, ధిక్కరించుట.

సమింధనము సం. వి. అ. న. 1. మండునట్లు చేయు, రగుల్చుట. 2. వంటచెఱకు.

సమికము సం. వి. అ. న. బల్లెము, శూలము.

సమిత సం. వి. ఆ. స్త్రీ. గోధుమపిండి.

సమితము √సం+ఇ+త. సం. విశే. (అ. ఆ. అ.) 1. కలుపఁబడినది. 2. ప్రోగు చేయఁబడినది. 3. కూర్పఁబడినది, అతుకఁబడినది. 4. చేరికైనది, అంటియున్నది. 5. సమాంతరమైనది. 6. వాగ్దత్తమైనది. 7. పూర్తి చేయఁబడినది.

సమితి సం. వి. ఇ. స్త్రీ. 1. సమూహము.

ఆ. వె. పాపభీతి దోఁచఁ బల్క నమ్ముని దనదైన
శిష్య సమితి లోన మునిచె. భార. అను. 1. 125.

2. యుద్ధము. 3. సంగమము (శ. ర.).

సమితింజయుఁడు సం. విశే. (అ. ఆ. అ.) యుద్ధమున జయించినవాఁడు.

సమిత్తు సం. వి. త్. స్త్రీ. యుద్ధము.

ఉ. అద్దారుణ శక్తి నవ్విభుఁ డుదాత్త సమిత్కృతి
కల్యు శల్యునిన్. భార. శల్య 1. 282.

సమిద వి. (సం. సమిధ) చిదుగు.

సీ. వేలిమి సమిద క్రోలియు వేణుదండంబు, వల
కేల డాకేల వ్యజన మొకటి. ఇందు. 2. 115.

సమిద్వత్తు సం. విశే. 1. సమిధలు గలది, 2. కట్టెలు వేసి మండింపఁబడినది.

సమిధ సం. వి. ధ్. స్త్రీ. 1. చిదుగు. 2. వంటచెఱకు (శ. ర.).

సమిధము సం. వి. అ. పుం. 1. అగ్ని. 2. ఇంధనము.

సమిద్ధము సం. విశే. (అ. ఆ. అ.) 1. రగుల్పఁబడినది, మండింపఁ బడినది. 2. నిప్పు తగిలింపఁబడినది. 3. మండింపఁబడునది, ఉద్రేకించునది.

సమిరము సం. వి. అ. పుం. వాయువు. (చూ. సమీరము.)

సమీకము సం. వి. అ. న. యుద్ధము.

సమీకరణము సం. వి. అ. న. 1. సమము చేయుట, మట్టము చేయుట, 2. లోఁగొనుట, తనలోఁ గలుపుకొనుట. 3. సమానము చేయుట. సమానస్థితి. (4. గణితము.) భిన్నాంకములను ఒకే హారము గలవిగా మార్చుట.

సమీకృతము సం. విశే. 1. సమము చేయఁబడినది 2. మట్టము చేయఁబడినది. 3. ఏకము చేయఁబడినది.

సమీక్రియ సం. వి. ఆ. స్త్రీ. సమీకరణము.

సమీక్ష సం. వి. ఆ. స్త్రీ. 1. పరిశీలన, పరిశోధన. 2. విమర్శ, ఆలోచన. 3. అవగాహన, బుద్ధి. 4. సత్యము యొక్క పాఁము. 5. సారభూతమైన సిద్ధాంతము 6. మీమాంసా దర్శనము, 7. ప్రయత్నము. 8. సాంఖ్యదర్శనము.

సమీక్షణము సం. వి. అ. న. 1. అన్వేషించుట. 2. సూక్ష్మముగాఁ బరిశోధించుట. చూపు, 3. వీక్షణము.

ఉ....దుః, ఖేంధనపావకాయిత సమీక్షణ, శైత్య మహోద్ధృతప్రదా. భార. విరా. 1. 333.

సమీక్షము సం. వి. అ. పుం. 1. సమాలోచనము, సమ్యగ్దర్శనము. 2. పూర్ణజ్ఞానము.

సమీక్షము సం. వి. అ. న. 1. సమగ్ర పరిశీలనము. 2. సాంఖ్య దర్శనము.

సమీక్ష్యకారి సం. విశే. (న్. సి. న్.) 1. వివేకము గలది. 2. ఆలోచన గలది, 3. మంచి చెడుగులు విచారించి యాచరణకుఁ బూనుకొనినది.

సమీచకము సం. వి. అ. పుం. సంభోగము, రతిక్రియ.

సమీచము సం. వి. అ. పుం. మహాసముద్రము.

సమీచీనము సం. విశే. 1. సత్యమైనది. 2. పరిశుద్ధమైనది, 3. తగినది.

సమీచీనము సం. వి. అ. న. 1. సత్యము. 2. ఔచిత్యము.

సమీదము సం. వి. అ. పుం. మెత్తని గోధుమపిండి.

సమీనము సం. విశే. 1. వార్షికము, ఏటేట తూరి యగునది, ఒక్క యేఁడాది యద్దెకుఁ దీసికొనఁబడినది. 3. ఏడాది పిమ్మటిది.

సమీనిక సం. వి. అ. స్త్రీ. ప్రతి సంవత్సరము ఈనెడి ఆవు.

సమీపము సం. విశే. దగ్గఱిది, ప్రక్కనున్నది, అందుబాటులో నున్నది.

ఉ. దీని ధరియించి పురంబు సమీపభూమికిం దెమ్మని చెప్పు ... భార. విరా. 1. 154.

సమీపము సం. వి. అ. న. దగ్గఱ, చేరిక.

సమీపవర్తి సం. విశే. (న్. సి. న్.) సమీపస్థము, చేరువనున్నది, పొరుగున నున్నది.

సమీపించు సం. అ. క్రి. చేరువ యగు, దాపగు.

సీ. పితృకార్యవిధి సమీపించినఁ గడవనీ కడవనీ ముట్టంటు గలిసె నేని. కాశీ. 7. 139.

సమీరణము సం. వి. అ. పుం. 1. వాయువు. 2. ఊర్పు, ప్రాణము. 3. యాత్రికుఁడు, పాంథుఁడు. 4. మరువక వృక్షము (వృ. వి.).

సమీరణము సం. వి. అ. న. 1. విసరుట. 2. ప్రవరింప జేయుట.

సమీరము సం. వి. అ. పుం. 1. వాయువు, జమ్మిచెట్టు (వృ. వి.).

సమీరితము సం. విశే. (అ. అ. అ.) 1. వీవఁబడినది, విసరఁబడినది, రేచఁబడినది.

చం....నిర్దయతర రోషమారుతనితాంత సమీరితమై కణంబునన్. భార. సభా. 2. ఆ.

2. పలుకఁబడినది.

సమీహ సం. వి. ఆ. స్త్రీ. కోరిక, లిప్స.

సమీహితము సం. విశే. (అ. ఆ. అ.) కోరఁబడినది. ఆశింపఁబడినది.

సమీహితము సం. వి. అ. న. కోరిక, ఇచ్ఛ.

సము సం. వి. అ. పుం. 1. పాము. 2. వాయువు, గాలి 3. పక్షి. 4. సంగీతమున షడ్జస్వరమునకు సంక్షిప్తనామము. 5. (ఛంద.) సగణము, రెండు లఘువులపై నొక గురువు గల గణము.

సము సం. వి. అ. న. 1. జ్ఞానము. 2. సమాధి, ధ్యానము, 3. బండ్లదారి. 4. కంచె, ఆవరణము.

సముంధనము సం. వి. అ. న. తడియుట, తేమము (శ. ర.).

సముఁడు సం. విశే. సాధువు. సమబుద్ధి గలవాఁడు.

కం. ... సముఁడై యుయుత్సుఁ డయ్యన్నము దుష్టంబగుటఁ జెప్పినను. భార. ఆది. 5. 179.

సముక్షణము సం. వి. అ. న. 1. ప్రసరింపఁజేయుట, వెలిఁజిమ్ముట. 2. చల్లుట, చిలుకరించుట.

సముఖము సం. విశే. మాటలమారి. మాటకారి.

సముఖము సం. వి. అ. న. ఎదురు.

చం. కని కొనిపోయి తండ్రి సముఖంబునఁ బెట్టెన. వై. 3 ఆ. (శ. ర.)

సముఖా అవ్య. ప్రభువులను గూర్చి వేత్రహస్తులు పలికెడి హెచ్చరిక మాట.

మ. సముఖా యంచును వేత్రహస్తులు వచింపన్ దిగ్గనన్ లేచి య,య్యమరారాతి యహార్య వక్ష ఘోరదావాంగారి తే లెమ్మటం, చమితోత్సాహము

మీఁజ నెత్తె.... దశా. 2. 124.

ఉ. కట్టికవారు సారె సముఖాయన వామపదంబు
కెంపురా, మట్టిక సిబ్బి గద్దెపయి మార్పడ వేఱొక
జాను పూది .. చంద్ర 2 79.

సముచ్చయము సం. వి. అ. పుం. 1. ఒక్కచోఁ జేర్చుట, ప్రోఁగు చేయుట. 2. సముదాయము. 3. పదములను గాని వాక్యములను గాని కలుపునది 4. ఒక అర్థాలంకారము. (పెక్కు గుణములకుఁ గాని క్రియలకుఁ గాని ఒక్కదాని యందు సమావేశము కలిగించుట)

సముచ్చరము సం. వి. అ. పుం 1. ఎక్కుట, 2. దాటుట. కడచుట.

సముచ్చరించు సం. స. క్రి. చక్కఁగా వాక్రుచ్చు. పలుకు, చెప్పు.

మ. శుకవాణీ! యొక యేకతం బనుచు తచ్ఛ్రో
త్రంబులోఁ బంచసా, యకమంత్రంబు సముచ్చ
రించున్. సిరం. 2 76.

సముచ్ఛిన్నము సం విశే. పూర్తిగా నాశము చేయఁబడినది.

సముచ్ఛేదము సం. వి అ పుం. 1 సంపూర్ణనాశము 2 సమూలముగ పడగొట్టుట.

సముచ్ఛ్రయము సం వి. అ పుం. 1. మిక్కిలి పొడుగు 2. ఎత్తుగాఁ బెరుగుట. 3. విరోధము, ప్రాతికూల్యము. (రూ. సముచ్ఛ్రాయము)

సముచ్ఛ్రితము సం. విశే. 1. మిక్కిలి పొడుగైనది, 2 మిగుల పెం పొందినది,

సముచ్ఛ్వసితము సం. వి. అ. న. 1. గాఢముగా నిట్టూర్చుట, 2. గాటపు నిట్టూర్పు. రూ. సముచ్ఛ్వాసము. అ. పుం.)

సముజ్జృంభణము సం. వి. అ. న. 1. ఆవులింత. 2. పొంగుట, చెలరేఁగుట. 3 తీవ్రముగా యత్నించుట.

సముజ్జ్వలము సం. విశే. మిక్కిలి ప్రకాశించునది.

సముజ్ఝితము సం. విశే. విడువఁబడినది.

సముతు వి. 1. కట్టుపాటు.

మ. ఒక యేకాదశినాఁటిరేయి సముతై యున్నట్లు
రోవెట్టవేఁ,డుక కాంద్రెవ్వరు రామిఁ బల్లవుఁ
డొకండున్ తేకలోఁ గ్రాగిళ,య్యకడన్ నిల్వ
సహింపకల్వెడలి ... వైజ. 2. 89.

(బ్రౌ. పా. సముతై. యున్నట్టి. అపముద్రి)

2. కాలూకాలో నొక భాగము (శ. ర.).

సముతుపడు స. క్రి. కట్టుపడు.

తే. మస్తకము దువ్వి పలుమాఱుఁ గుస్తరించి, సమర
సముఁ జూపి మెల్లన సముతుపఱచి, వాగె బిగి
యించి తమ్మినూల్ వాగె సడలి, పన్నె నోఁకిన
ముందఱఁ బఱవదయ్యె. చంద్రాంగ. 3. 66.

సముత్కర్షము సం. వి. అ. పుం. 1. ఔన్నత్యము. 2. గొప్పదనము సంపాదించుకొనుట.

సముత్క్రమము సం. వి. అ. పుం 1, పైకి లేచుట, ఎక్కుట. 2. హద్దు మీరుట, మర్యాద నతిక్రమించుట.

సముత్క్రోశము సం. వి. అ. పుం. 1. బిగ్గరగా నఱచుట. 2. పెద్దకేక. 3. చేపలను భక్షించు నొక విధమైన పక్షి.

సముత్థము సం. విశే. 1. పైకి లేచునది. 2. పుట్టినది, పొంగినది. 3. సంభవించినది, జరిగినది.

సముత్థానము సం. వి. అ. న. 1. లేచు, నిలుచుండుట. 2. తిరిగి ప్రాణము వచ్చుట 3. రోగము పూర్తిగాఁ గుదురుట. 4 మాన్పుట (గాయము). 5. రోగ లక్షణము, 6. ప్రయత్నము, కృషి, 7. వృద్ధి, పెరుగుదల,

సముత్థాపించు సం. స. క్రి. నిలుపు, నెలకొలుపు.

సీ. రంభాతరుస్తంభ సంభారములు సముత్థాపించి
రొగిఁ బ్రతిద్వారమునను శివరా. 4. 36

సముత్థితము సం. విశే. అ, ఆ. అ) 1. లేచినది పైకెత్తఁబడినది. 2. నెమ్మదించినది, కోలుకున్నది. 3. ఉదయించినది, ఉత్పన్నమైనది, జన్మించినది.

కం ... వదన సముత్థిత వేదాముదవదసురహారణ
కరణమంత్ర వినోదా! భార. ద్రోణ. 2. 432

సముత్పతనము సం. వి. అ. న. ఎగురుట, ఎక్కుట, దుముకుట. 2. పుట్టుట, ఉదయించుట. 3 నిర్గమిం

చుట. బయలుపడుట, వెలికుబుకుట. 4. పైకెగయుట, [illegible] మట. 5. వెడలిపోవుట, అదృశ్యమగుట.

సముత్పతితము సం. విశే. 1. ఎగిరినది, దుమికినది. 2. నిర్గమించినది.

సముత్పత్తి సం. వి. ఇ. స్త్రీ. 1. పుట్టుక. 2. సిద్ధి. 3. సృష్టి.

సముత్పన్నము సం. విశే. 1. పుట్టింపఁబడినది. 2 సిద్ధింపఁబడినది 4. ఏర్పడినది.

సముత్పాటనము సం. వి అ. న. 1. చీల్చుట. పెల్లగించుట.

వ. అనిన విని జరాసంధుండు సటాసముత్పాటన కుపితకుంజరవైరియుం బోలెఁ గడు నలిగి. భార. సభా. 1. 194.

నాశము చేయుట.

సముత్పాటకము సం. వి. అ. పుం. సముత్పాటనము.

సముత్పాటించు సం. స. క్రి. పెకలించు.

సముత్పాదనము సం. వి, అ న. 1. పుట్టించుట. 2. కలిగించుట 3. సిద్ధము చేయుట.

సముత్పాదించు సం. స. క్రి. పుట్టించు, కలిగించు.

మ. ధరపై నీవు నిజాంశ మొక్కటి సముత్పాదించి దేవాంశజో, త్కరముం బాలనసేయు పేర్మి వెసఁ గంగా ... హరి. పూ. 5. 58.

సముత్పింజ(ల)ము సం. విశే 1. మిక్కిలి కలఁత పడినది. 2. క్రమరహితమైనది.

సముత్పింజ(ల)ము సం. వి. అ. పుం. 1. మిక్కిలి కలఁగఁ బాఱిన సేన. 2. కల్లోలము, కలఁత.

సముత్సర్గము సం. వి. అ. పుం. 1. విడిచిపెట్టుట, త్యజించుట. 2. దానము చేయుట. వదలివేయుట, విసరివేయుట. 3. మలాదులను విసర్జించుట.

సముత్సవము సం. వి. పుం. గొప్ప పండుగ.

సముత్సాహరణము సం. వి. అ. న. 1. పాఱఁదోలుట. 2. వెంబడించుట, తఱుముట. 3. వేటాడుట.

సముత్సుకము సం. విశే. (అ. ఆ. అ.) 1. మిక్కిలి యాతురము, సహనము లేనిది. 2. అత్యాసక్తము.

శీ ... [illegible] వ్యవతి సుభగుఁ [illegible] ముత [illegible] రీలా. 1.

3. విపన్నము, తపించునది.

సముత్సేధము సం. వి. అ. పుం. 1. ఎత్తు, ఔన్నత్యము. 2. లావు, స్థౌల్యము.

సముదంచితము సం. విశే. అ. ఆ. అ 1 మిక్కిలి ప్రకాశించునది. 2. ఒప్పయినది

సముదక్తము సం. విశే. అ. ఆ. అ. 1. పైకెత్తఁబడినది 2. పైకి తోడఁబడినది (నీరు మొ.)

సముదయము సం. వి. అ. పుం 1. చక్కని యుదయము. 2. సమూహము, మొత్తము.

చం. అమర కిరీట కోటి కలితాంగణ రత్న మరీచి మాలికా, సముదయ ఖేలనోల్లసిత దానవదాంబుజ కాంతిపూర ... భార. ద్రోణ. 5. [illegible].

ఆ. .... సిద్ధరాజ సముదయోపసేవితమును ... భార. శాంతి. 6. 323.

కం. సముదయింతుఁ బోదిని సాత్త్విక సమయంబున, వెల్ల భంగిఁ జతురంగ సమేతముగాఁ గాంచు నృపసుత, సముదయమును ప్రగుణిత భూషసంతానంబున్. సాత్త్విక. 1. 75.

3. యుద్ధము. 4. ఆదాయము. 5. ప్రయత్నము. 6. దినము, పగలు. 7, సేనాపృష్ఠము.

సముదయము సం. వి అ న. 1. గ్రహముల యుదయము. 2. శుభ ముహూర్తము, లగ్నము.

సముదాగమము సం. వి. అ పుం. పరిపూర్ణజ్ఞానము.

సముదాచారము సం. వి. అ పుం. 1. యోగ్యమైన యనుష్ఠానము: సరియైన నడవడి 2. ఉచితమైన సంబోధన. 3. ఆశయము, ఉద్దేశము, పథకము.

సముదాయము సం వి. అ. సమూహము.

కం. అమరాసుర సైన్యద్వయ, సముదాయం బవ్వు దధిక చండం బయ్యెన్, సమసుప్తి సమయజృంభిత, సముద్రయుగ సన్నిపాత సమత దొలంగన్. హరి. ఉ. 10. 47.

కం ... సన్నుత సముదాయ ప్రసంగముగఁ జేసె సత్త్రియాగము విష్ణున్. భార. ఆది. 4 3.

సముదాయించు స. క్రి. ఓదార్చు. ఊరడించు.

సముదాహరణము సం. వి. అ. న. ప్రకటించుట. 2. కీర్తనించుట. 3. చక్కఁగా ఋజువు పఱుచుట.

సముదితము సం. విశే. (అ. ఆ. అ.) 1. పైకెక్కినది, లేచినది.

క. సముదిత సూర్య సహస్రోపమదుస్సహతేజ...
భార. ఆది., 1. 122.

2. ఎత్తయినది, ఉన్నతము. 3. పుట్టింపఁబడినది, కల్పింపఁబడినది. 4. కూర్పఁబడినది, ప్రోగు చేయఁబడినది. 5. పొందింపఁబడినది. సమకూర్పఁబడినది. 6. సంభాషింపబడినది. 7. పలుకరింపఁ బడినది, పిలువఁబడినది. 8. అంగీకరింపఁ బడినది. 9. అలవాటయినది, పరిపాటియైనది.

సముదీరణము సం. వి. అ. న. 1. ఉచ్చరించుట, పలుకుట. మాటాడుట. 2. వల్లించుట, తిరిగి తిరిగి యుచ్చరించుట.

సముదీరితము సం. విశే. (అ. ఆ. అ.) 1. పలుకఁబడినది, ఉచ్చరింపఁ బడినది. 2. వల్లె వేయబడినది, తిరిగి తిరిగి పలుకఁబడినది.

సముదీర్ణము సం. విశే. (అ. ఆ. అ.) అధికము.

మ. పతియిమ్మై సముదీర్ణవిక్రమకళాపారీణుఁడై.
భార. శల్య. 1. 327.

ఉదారము, గర్వితము, శ్రేష్ఠము, సిద్ధము, ఉచ్చరితము.

సముద్గకము సం. వి. అ. పుం. 1. బరణి, సంపుటము. 2. పూర్వోత్తరార్థములందు అర్థ భేదముండియు శబ్దభేదము లేని పద్యము.

సముద్గతి సం వి. ఇ. స్త్రీ. 1. పైకి లేచుట. 2. పుట్టుట. 3. ఉత్పన్నమగుట.

సముద్గమము సం. వి. అ. పుం. 1. ఉదయించుట, ఎక్కుట. 2. పుట్టుట, ఉత్పన్నమగుట. 3. జననము, ఉత్పత్తి.

సముద్గమించు సం. అ. క్రి. మీఁదికిఁ బోవు, ఎగయు·

క. అని పలికి తానుఁ బ్రేయసి,యును నవ్వల నరుగఁదగు ప్రయోజనము ముదంబునఁ దెలిపి పోయివచ్చెద, మని చెప్పి సముద్గమించె నంబర వీథిన్. కవిరా, 3. 173.

సముద్గము సం. వి. అ. పుం. చూ. సముద్గకము.

సముద్గయమకము సం. వి. అ. న. (అలం.) ఒక విధమైన యమకభేదము

శ్లోకమందలి యర్ధభాగమును అర్థభేదము గలుగునట్లు పునరుక్తము చేయుట. 'అర్థాభ్యాసః సముద్గః స్యాత్' అని దండి. 3. 53.

సముద్గిరణము సం. వి. అ. న. 1. క్రక్కుట, ఎగజిమ్ముట. 2. వాంతి, క్రక్కఁబడినది. 3. పైకెత్తుట, లేవుట.

సముద్గీతము సం. వి. అ. న. బిగ్గరగాఁ బాడబడినపాట.

సముద్ఘాటించు సం. స. క్రి. భేదించు, పగుల్చు, వ్రచ్చు.

శా. ...హా, కాళక్రోడ మహాకటాహము సముద్ఘాటింపఁ దత్కంధరా, గోళస్థాయినియైన భూమిపృథు వక్షోజ ప్రదేశంబునన్, కీలా వత్సలకాంకురంబు లెగయన్. శివరా. 1. 59.

సముద్ధకము సం. వి. అ. పుం. బరణి, సంపుటము. (శ. ర.).

సముద్దారు (సముతు — దారు.) హిం. వి. సముతుకు అధికారి.

సముద్దిష్టము సం. విశే. (అ. ఆ. అ.) చక్కఁగా నుద్దేశింపఁబడినది.

సముద్దీపించు సం. అ. క్రి. మండు, విజృంభించు, చెలరేఁగు.

(గర్దభాసురుఁడు) పదవిక్షేపములన్ సవృక్ష ధరణీభాగంబు గంపింపఁగా, రదముల్ దీటుచుఁ గత్తిరించిన చెవుల్ రాఁజిల్ల వాలంబు భీ,తిదమై తూలఁగఁ గావరంబున సముద్దీపించి గోపాలకుల్, బెదరన్ రాముని బొమ్ముఁదన్నె వెనుకై భీరంబు దోరంబుగన్. భాగ. 10 పూ. 517.

సముద్దీప్తము సం. విశే. (అ. ఆ. అ.) మిక్కిలి మెఱయునది, చెలరేగునది.

గీ. విడిచి చని సముద్దీప్తమైన తేజంబు వారిజాప్తబింబంబు సొచ్చె.... భార. కర్ణ. 3. 363.

సముద్దేశము సం. వి. అ. పుం. 1. చక్కఁగాఁ జూపుట. చక్కఁగా నిర్దేశించుట. 2. సమగ్ర వర్ణనము, సంపూర్ణ వివరణము. 3. వేఱుపఱచుట. 4. లెక్కించుట.

సముద్ధతము సం. విశే. (అ. ఆ. అ.) 1. పైకెత్తబడినది, ఎగురఁగొట్టఁబడినది, రేఁబడినది. 2. ఉద్రిక్తమైనది, ఉప్పొంగినది. 3. గర్వముచే పొంగినది, పొగరెక్కినది. 4. ఒద్దిక లేనిది, దుర్నయమైనది. 5. మొఱటైనది.

సముద్ధతి సం. వి. ఇ. స్త్రీ. గర్వము, విజృంభణము,

మ. అమరేంద్రుండు సముద్ధతిన్ వెడలి దేవానీకముల్ తోడ్పడన్. భార. అను. 1. 257.

ఉ. దంతి సనంగ భూరిమదధారల గాలి సొలింగి కూర్మ మత్యంతసముద్ధతిం గొలని కడ్డపడన్ వెన వచ్చె... భార. అను. 1. 231

సముద్ధరణము సం. వి. అ. న. 1. పైకెత్తుట, లేవనెత్తుట. 2, రక్షించుట, తప్పించుట. 3. పరుట, బయటకుఁదీయుట. 4. తొలగించుట, అంతమొందించుట. 5. ప్రక్కఁబడిన యాహారము.

సముద్ధరించు సం. స. క్రి. 1. పైకెత్తు, లేవదీయు. 2. రక్షించు, తప్పించు. 3. వెలికితీయు, వేఱుచేయు. 4. వేళ్ళతోఁ బెకలించు, సమూలముగా నాశముచేయు. .5. పొగడు, గౌరవించు. (2. రక్షించు).

గీ. నిత్యకృత్యము ల్సలుపంగ నిజగృహమున, కిపుడ యరుగంగవలయు నా కిందువదన, చను నుపాయ మేది సెప్పు నను స,ముద్ధరింపు నిత్య క్రియాహాని పెంపు నడచు మార్కం. 4. 238.

సముద్ధూళించు సం. స. క్రి. విభూతి మున్నగునవి పూసికొను.

సీ. భూతిసర్వాంగీణముగ సముద్ధూళించు, ధరియించు రుద్రాక్షదామకములు. కాశీ. 7 ఆ. (శ. ర.).

సముద్భటము సం. విశే. (అ. ఆ. అ.) అతిశయముతో గూడినది.

చం. నినదసముద్భట స్ఫురణ నింగి వగుల్పఁగ ... భార. కర్ణ. 3. 261.

సముద్భటించు సం. అ. క్రి. అతిశయించు.

వ. కలకల వగుచుఁ గిలకిలారభటి సముద్భటించి మోఁకారించి. వసు. 4. 129.

సముద్భవము సం. వి. అ. పుం. పుట్టుక, ఉత్పత్తి, మూలము, జన్మస్థానము.

సముద్భవించు సం. అ. క్రి. పుట్టు, ఆవిర్భవించు, కలుగు.

గీ. ఆగమంబులు నాలుగు నాననముల, బ్రణవ మాత్మ సనాతన బ్రహ్మతేజ, మున మొదలుగ విరించి సముద్భవించి, భువన నిర్మాణ కర్మకై పూని వహించె. మార్కం. పీఠ. 26.

కం ... సంకల్పం బే, వంకను సముద్భవించును సంకటమై యచట మానసంబును నుండున్. శివ యోగ. ఉ. 1 ఆ. 21 పు.

సముద్భాసిలు (ల్లు) సం. అ. క్రి. ప్రకాశించు. ఒప్పు.

మ ...మస్తం బామరద్వీపినీ సరసాంభః కణ మాలికా భరణ శస్తంబై సముద్భాసిలెన్. చ. రా. 7. 12.

సముద్భూతము సం. విశే. (అ. ఆ. అ.) పుట్టినది; ఆవిర్భవించినది.

కం. జనవినుతబాదరాయణ మునీంద్రవాగమృతశ్రీ సముద్భూతాహ్లాదన కీర్తి సుధాకిరణా ... భార. ద్రోణ. 5. 432,

సముద్భూషించు సం. స. క్రి. 1. స్తుతించు; సంభూషించు.

మ. కెలన న్మందర సిద్ధ కింపురుషులుం గీర్వాణులు న్నాగసా, ధ్యులు విద్యాధర కిన్నరేంద్రులు సముద్భూషింప దివ్యాప్సరో, లలనాబృందము లాడ ...... భీమ. 4. 191.

2. అలంకరించు.

సముద్యమము సం. వి. అ. పుం. 1. పైకెత్తుట. 2. గొప్ప ప్రయత్నము లేక శ్రమ.

కం. మానుషము దుర్లభము సో, పానంబగునది విముక్తి పదము గనుటకున్, దాని గని తొంటి చందము, రానీక సముద్యమమునఁ బ్రాఁకఁగ వలదే. భార. శాంతి. 6. 287.

3. ఆరంభము, పూనిక.

చం. ... దంతియు నీరువట్టున మదగ్రపుఁగోపము నందడింప న,త్యంత సముద్యమం బెనఁగ దాని

బడినది. నడిపింపఁ బడినది. 10. పెండ్లి యాడఁబడినది.

సమూరకము సం. వి. అ. పుం. చూ. సమూరువు.

సమూరము సం. వి. అ. పుం. చూ. సమూరువు.

సమూరువు సం. వి. ఉ. పుం. 1. తెల్లని జూలును, లావు మెడయును మెఱుఁగెక్కిన సన్నని వెండ్రుకలును గలిగి గోధుమ వర్ణముగా నైనను కృష్ణ వర్ణముగానైనను ఉండెడు మృగ విశేషము. (శ. ర.) 2. ఒక విధమైన లేడి.

సమూలము సం. విశే. 1. వేళ్ళతోఁ గూడినది. 2. మొత్తము.

సమూహ సం. వి. అ. పుం. విచారణ, బాగుగా నాలోచించుట.

కం. వినుమీ గోమాయువు వ, చ్చిన యంతట నుండి మనకుఁ జేసిన హితముల్, గనికొనవలవదె యీ తర,మున వాఁ డిటు సేయఁడను సమూహాయు వలదే? భార. శాం. 3. 72.

సమూహనము సం. వి. అ. న. 1. ప్రోగుచేయుట. 2. ప్రోగు; సమృద్ధి.

సమూహని సం. వి. ఈ. స్త్రీ. చీఁపురుకట్ట.

సమూహము సం. వి. అ. పుం. 1. గుంపు, సముదాయము, మొత్తము.

సీ. వదనపద్మనిధిపై వ్రాలిన యువమనోమోహాంధకార సమూహ మనఁగ. పాండు. 3. 201.

సంఖ్య, 2. శ్రేణి. సేన.

సమూహి సం. వి. ఇ. సమూహము. (ఇది శైవకవుల కృతులయందే ప్రయుక్తము).

ద్వి. పసగొని సకలభక్త సమూహి చూడ. బస. పురా. 205 పు. 26. పం.

కం. వారిక కలహంసావళి, ఘోరవ నక్రాలిని కెలఁగి పొలు పమరె మహాంభోరాశి నెలమి కెలఁగెడు శారదనీరద సమూహిచాడ్పునఁ బోలెన్. కు. స. 10. 20.

ద్వి. భక్త సమూహికి బసవయ్య మహిమ వ్యక్తిగాఁ చెప్పంగ నట్ల నే వింటి. బసవ. 52 పు. 643 పం.

సమూహ్యము సం. వి. అ. పుం. 1. యాగాగ్నియందుపయోగింపఁదగిన పేరు. 2. ఉపచాయ్యము.

సమృద్ధము సం. విశే. 1. పెంపారునది, వర్ధిల్లునది. పెరుగునది. 2. సుఖము గలది, పుష్కలమైనది. 3. ఐశ్వర్యము గలది, సంపన్నము. 4. అతిశయముగా గలది, నిండుగాఁ గలది. 5. ఫలవంతమైనది, సఫలము. 6. బాగుగాఁ బెరిగినది, పెంపొందినది. 7. పూర్ణము, సర్వము. 8. వలసినంత మెండైనది.

సమృద్ధి సం. వి. ఇ. స్త్రీ. 1. పెంపు, పెరుగుదల, వృద్ధి.

ఉ. జ్ఞాతుల నమ్మి తోడుకొని శత్రులనోర్చి యహీన రాజ్యముం, బ్రీతి యెలర్పఁ జేకొనిన పిమ్మట సౌఖ్య సమృద్ధి శోషిత జ్ఞాతినికాయుఁడై మది నజస్రము సమ్మక సంప్రసంయుతం,బై తనరారు రమ్యనిలయంబున నున్నటు లుండగాఁదగున్. భార. శాంతి. 4. 269.

2. సంపన్నత, ధనికత్వము. 3. సంపద, ఐశ్వర్యము. 4. పుష్కలత, పుష్టి, నిండుదనము. 5. అధికారము, ఆధిపత్యము.

కం. ఆతని రాజ్యంబున నుర్వీతలము ప్రజాసమృద్ధి వెలసి ... భార. ఆది. 4. 9.

సమృద్ధుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. మిక్కిలి సంపద గలవాఁడు. 2. నింపు గలవాఁడు. (శ. ర.).

సమేతము సం. విశే. (అ. ఆ. అ.) 1. కూడుకొన్నది.

వ. పాండవులు... ధృతరాష్ట్ర విదుర సర్వభరత భార్యా సమేతంబుగా వచ్చుట మాస మాత్రంబు నిలిచిరి. భార. శాంతి. 1. 2.

శా. అక్షీణోత్సాహసమేతులై రయమునన్. భార. ఆది. 2. 12.

2. ప్రోగుపడినది. 3. కలుపఁబడినది, కూర్పఁబడినది 4. చేరవచ్చినది, సమీపించినది 5. అనుసరింపఁబడి

నది. 6. ఎదురైనది, తారసిల్లినది. 7. అంగీకరింపఁబడినది.

సమేధితము సం. విశే. (అ. ఆ. అ.) బాగుగాఁ బెంపఁబడినది. 2. బలమైనది, పుష్టమైనది 3. సంఘీభూతము, ఏకీభూతము.

సమేల(ళ)ము (సం. సమ్మేళనమ్) వి. 1. కలసినది, జతగూడుట, చేరిక, గుమి.

ఉ. మేలము లాడువేళల సమేలములై చెలులెల్లఁ గూడి యో, బాలిక (శ్రీ) నృసింహ వరపాలు వరించెదవే యటన్న. నరసభూ. 3. 148.

ద్వి. పర్విన యచ్చరపడఁతు లేనూరు,లు ... ... మెలగుచుండుదురు సమేలంబుతోడ. ద్వి. పరమ. 12 పు.

వ. ఆ లీలావతి విలోచనంబులం బోలయు లజ్జా వినయ దరహాసంబులకుం దనమేలంబునం గరుణయు సమేళంబున నెదుర్కొన. ఉ. హరి. 2. 88.

2. ఒద్దిక.

సీ. అలవోకగా వచ్చి యప్పటప్పటికి సమేలంపు మాటల మేలమాడు. వి. పు. 5 ఆ. (శ. ర.)

సమేల(ళ)ము విశే. కూడినది, కలసినది.

ఉ. మేలిపసిండిగాజుల సమేళవుఁబచ్చల కీల్కడెంపు డా, కేలు మెఱుంగుగబ్బిచనుఁగ్రేవకుఁ దార్చుచు. విజ. 1. 79.

సమోదకము సం. వి అ. న. సగము చల్లయు సగము నీరును గలిపినది, సమముగా నీరు గలిసిన మజ్జిగ.

సమోదకము సం. విశే. (అ. అ. అ.) 1. మోదకములతోఁ గూడినది. 2. సంతోషముతోఁ గూడినది

సమోపమ సం. వి. అ. స్త్రీ. ఉపమాలంకార విశేషము.

సమ్మంత్రణము సం. వి. అ. న. ఆలోచించుట.

సమ్మతము సం. విశే. (అ. అ. అ.) 1. సమ్మతియైనది. 2. ప్రియమైనది. 3. మిక్కిలి గౌరవింపఁబడినది. 4. సహితమైనది.

సమ్మతము సం. వి. అ. న. 1. అంగీకారము, ఇష్టము.

తే. ఇద్ధరాట్[illegible] గ్రేవల [illegible] కొను దని పనిచె సమ్మతము మిగుల [illegible] పూ. 1. 181.

2. అభిప్రాయము.

సమ్మతి సం. వి. ఇ. స్త్రీ. 1. అంగీకారము.

ఉ. .... సమ్మోదపోటులం బడక సమ్మతి (శ్రీ)హరికిచ్చి చెప్పె ... భాగ. 1. 12.

2. అభిలాష.

సీ, కేలు మోగిడ్చి యొద్దాని నెఱుగుఁ డెఱుకలకెల్లను నెక్కుడని సభక్తికసమ్మతిఁ బ్రార్థించి యడిగిన .... భార. అను. 1. 1[illegible].

3. ఆత్మజ్ఞానము. 4. గౌరవము 5. ప్రేమ.

సమ్మతించు సం. అ. క్రి. ఇష్టపడు, అంగీకరించు, (√సమ్మతి.).

చం. అనవుడు నట్లకాక యని యా నరనాయకుఁ డాత్మ సమ్మతించిన .... మార్కం. 8. 26.

తే. పిరువడిరను పలుకులు విందుగాక, శకుని కర్ణ దుశ్శాసనుల్ సమ్మతింప. భార. ఉద్యో. 2. 156.

గీ పుణ్యచిహ్నంబు లవఘనంబున ఘటింప, సిగ్గుపడుఁగాని కరనఖశిఖరలిఖిత,జాత మాత్మనఖాంకముల్ సమ్మతించు ....పాండు. 3. 12.

సమ్మతిలు(ల్లు) అ. క్రి. ఇష్టపడు, సమ్మతించు, ఇష్టపడు.

తే. కమ్మవిలుకానియమ్ముల కుమ్మలించి, నెమ్మి నేవేఁడ నెమ్మది సమ్మతిలక, బో మ్మనియె ... అహల్యాసం. 2. 72.

కం. అని తాత బోధసేసిన, పనికిన్ సమ్మతిల కతఁడు ప్రత్యాఖ్యానం బొనరించెన్ ... ఉ. రా. 2. 226.

సమ్మతిపత్రకము సం. వి. అ. న. సభ్యాధికారి సమూహ మొసంగిన తీర్పు.

సమ్మత్తము సం. విశే. (అ. ఆ. అ.) 1. అధికముగా

మదించినది. 2. సంతోషపరవశమైనది, 3. మదావస్థలో నున్నది

సమ్మదము సం. వి. అ. పుం. 1. అధిక సంతోషము. 2. సౌఖ్యము. 3. ఆనందము.

ఉ. సమ్మదమంది చూచిరి భృశంబుగ భూజనులెల్ల బ్రహ్మతే, జమ్మును. భార. సభా. 1. 287.

కం. ప్రతీక్షణదక్షు ద్రుపదు దంభాతముతోఁ గట్టి తెచ్చి యర్జునుఁడు క్రియా, దక్షుండయి గురునకు గురు, దక్షిణగా నిచ్చి చేసెఁ దత్సమ్మదమున్. భార. ఆది. 6. 87.

ఆ. సభ్యులెల్ల ముదితసమ్మదు లయిరి దుశ్శాసనుండు వస్త్రచయము పర్వతోపమానమయిన నొలువంగ నోపక. భార. సభా. 2. 231.

సమ్మదించు సం. అ. క్రి. సంతోషించు.

కం. అనుచుం బల్కినవేలా, వనమునకుం బక్షి విభుఁడు వరుణునిపురికిం, గొనిపోయి సమ్మదించుచు వననిధి మధ్యంబు చొచ్చి వనజదళాక్షున్. ఉ. హరి 6. 247.

సమ్మర్దనము సం. వి. అ. న. సమ్మర్దము.

సమ్మర్దము సం. వి. అ. పుం. 1. ఒరయిక, ఒరపిడి. 2. గుంపు. 3. పోరాటము. 4. శత్రువుల నెదుర్కొనుట. 5. త్రొక్కుడు.

ద్వి. ఇమ్ముగా వటమీఁద నిది తపంబునకు సమ్మర్దమిక్కడ జాలంగఁ గలుగు. రం. రా. బాలకాం. 58 పు. 31 పం.

సమ్మర్షము సం. వి. అ. పుం. ఓర్పు; సహనము.

సమ్మహస్సు సం. వి. స్. పుం. పరస్పర సంతోషము.

సమ్మాదము సం. వి. అ. పుం. 1. మత్తు 2. ఉన్మత్తత.

సమ్మాననము సం. వి. అ. న. 1. పూజించుట. 2. గౌరవించుట. 3. బోధించుట, ఉపదేశించుట.

సమ్మానము సం. వి. అ. పుం. గౌరవము.

సమ్మానము సం. వి. అ. న. 1. కొలత. 2. పోల్చుట.

సమ్మానించు సం. స. క్రి. గౌరవించు. (శ. ర.).

సమ్మాను వి. నౌకావిశేషము.

ఉ. శరధిం గప్పలిజోగువల్లివరికా సమ్మాన్లఁ దెప్పించు. (ఆనంద ముద్రణాలయ ప్రతిపా.) హర. 1. 27.

జోగులన్విరివిగా సామాన్లు అని పూర్వముద్ర.పా.

సమ్మార్జకము సం. వి. అ. పుం. చీపురు.

సమ్మార్జకుఁడు సం. వి. అ. పుం. ఊడ్చువాఁడు.

సమ్మార్జనము సం. వి. అ. పుం. 1. తుడుచుట. 2. శుద్ధిచేయుట. 3. పులికాపు. 4. భోజనపాత్రము నుండి తుడిచివేయఁబడిన భుక్తావశేషము.

సమ్మార్జని సం. వి. ఈ. స్త్రీ చీపురు.

సమ్మాళి(గ) వి. పాదరక్ష, పాదుక.

సీ. పాదరక్షాభిధ పరఁగును జెప్ప నమలకడమ్మనఁగ సమ్మాళి యనఁగ. ఆం. భా. 2. 298.

ఎ. గీ. సూనృతమె కాని నాలుకఁ బొనుపనట్టి, నాయకాగ్రగణిదబ్బలి గ్గూయసాగెఁ. బసిఁడి సమ్మాళిగలు లేక పాద మిడఁగ, భరముపడు రాజు బరిగాళ్ళఁ బఱవసాగె నిరం. 4. 67.

సీ. అట్టటు దొడిగిన యంఘ్రములరత్నంపు సమ్మాళిగలు సారె జారుచుండ. కళా. 2. 17.

సమ్మాళిగతొండలు వి. బ. (భగవంతుని) పాదుకాసేవకులు

ద్వి. పేరుపెంపులు పెట్టి బిడ్డలై నిన్నుఁ, జేరి సమంచితశ్రీలఁ జెంపొంది, తుదిని సమ్మాళిగ తొండలై యుండి, బ్రదుకంగఁ గోరు నీ పరిచారజనులె, యీ విధ ఖల ద్రోహ మేల సేసెదరు? ద్వి. పరమ. 3. 212.

సమ్మితము సం. విశే. (అ. ఆ. అ.) 1. కొలవఁబడినది. 2. సమానమైన పరిమితి కలది. 3. సమానమైనది. 4. కూడినది.

చం ... అవ్వసుమతీశ్వరుఁ డద్దినశేష యామినుల్ చతురము భక్తియుక్తమును సంభ్రమదంబునుఁగా నయించె సమ్మితమృదుసాంత్వభాషణ సమీరణతం దదుపాంతవర్తియై. భార. శాంతి. 6. 270.

5. సమాన ప్రాధాన్యము కలది.

సమ్మితము సం. వి. అ. న. 1. దూరము.

సమ్మితి సం. వి. ఇ. స్త్రీ 1. సమానము చేయుట. 2. పోలిక.

సమ్మిశ్రము సం. విశే. (అ. ఆ. అ.) ఒండొంటితోఁ గలపఁబడినది.

సమ్మిశ్రణము సం. వి. అ. న. కలపుట.

సమ్మిశ్రితము సం. విశే. (అ. ఆ. అ.) ఒండొంటితోఁ గలపఁబడినది.

సమ్మిశ్రుఁడు సం. వి. అ. పుం. ఇంద్రుఁడు.

సమ్మీలనము సం. వి. అ. న. 1. ముడుచుకొనుట. 2. కప్పుట. 3. పరిపూర్ణ గ్రహణము. 5. నిష్క్రియత్వము.

సమ్ముఖము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఎదురుగా నుండునది. 2. ఎదుర్కొనునది. 3. అనుకూలమైనది. 4. తగినది.

సమ్ముఖము సం. వి. అ. దర్శనము, సన్నిధి.

ద్వి. ఇది యొంతపెద్ద నా కిందివరాశి, ముదమున నాకు సమ్ముఖమిచ్చి చూడు. పండితా. 114.

సమ్ముఖి సం. వి. ఈ. పుం. అద్దము.

సమ్ముఖీకృతము సం. విశే. (అ. ఆ. అ.) గురిపెట్టఁబడినది.

సమ్ముగ్ధము సం. వి. అ. పుం. 1. మూర్ఛనొందినది. 2. గలఁతనొందినది. 3. అందమయినది.

సమ్మూఢము సం. విశే. (అ. ఆ. అ.) 1. స్మృతి తప్పినది. 2. మూర్ఖమైనది. 3. కలత నొందినది. 4 అవ్యవస్థితమైనది. 5. బ్రద్దలయినది.

సమ్మూర్ఛణము సం. వి. అ. పుం. గద్ది.

సమ్మోర్ఛనము సం. వి. అ న. 1. మూర్ఛనొందుట. 2. అంతటను వ్యాపించుట, అభివ్యాప్తి. 3. దట్టమగుట. 4. కలయిక.

సమ్మూర్ఛనోద్భవము సం. వి. అ. పుం. 1. చేప. 2. చేపవంటి జలచరము.

సమ్మూర్ఛము సం. వి. అ. పుం. 1. ఆధిక్యము. 2. వ్యాప్తి.

సమ్మెట — సంపెట వి. (క. చమ్మట్టిగె. త. మ. చమ్మట్టి తు. చమటిగె) ఇనుమును సాఁగఁగొట్టు పెద్దసుత్తి, కమ్మరిపని ముట్టు.

ఎ. గీ. కంబళి చెలంగు సంబెల సమ్మెట యన నల్పమై యున్న పదె మత్తి యనఁదగు హార! ఆం. భా. 1. 298.

ఉ. ... దిమ్ములఁ గొప్ప పచ్చుకొని చొక్కపుఁ గరిఁము వాసి కాలఁచే, సమ్మెట ప్రేటులం బరక సన్నపుటో పాటికిఁ జెప్పెకి, బమ్మెర పోతరా జొకఁడ. భాగ. ప్ర. స్కం. 18.

చం. ... జనమును బట్టి యగ్ని నేయుంపదె సమ్మెట పోటు భాస్కరా! భా. శ.

సమ్మెట² సంపెట. వి. కశ: చబుకు: కొరడా.

వ. అంతఁ దనుఁ బను డిగ్గఁబడిచి యపసరణంబుగా నందఱ నడఁగిపోయినం గలఁగి రాజన్యులందఱు సమ్మెటలు వెట్టి గజ్జ బఁడఁ దోలియు సంకెళ్లంబు లూని హేను గలం దజివియు. హరి. ఉ. 1. 136.

సీ. వాని యక్షణంబుఁ జేతిసమ్మెటను శేరు కొలంబ్రేని యంకుశంబుల మాఁటి యతిరయమున నాహవంబులఁ దోలువారను. భార. భీష్మ. 3. 284.

వ. అమాత్యపుంగవుం డగు సత్యకీర్తి కదియం బను దెంచి కరసరోజంబు పట్టి సమ్మెటం దొలఁగఁదిగిచి పోనైచి మనంబునం గారణ్యంబు పూరించి నిలిచె. హరిశ్చం. 2. 129.

సమ్మేల(క)నము సం. వి. అ. న. కూడిక, కలయిక. గుమికూడుట.

సమ్మోదము సం. వి. అ. పుం. 1. అధికమైన సంతోషము.

కం ... తూర్యవ్రాతంబు సెలఁగ సమ్మోదాతిశయము నొందె ... భార. కర్ణ. 3. 267.

2. వాసన.

సమ్మోదించు సం. అ. క్రి. సంతోషించు. (రావణుఁడు)... సమ్మోదింప నర్హుఁడిలన్. భాస్క. రా. యు. 2260.

సమ్మోదితుఁడు సం. వి. అ. పుం. మిత్రుఁడు.

సమ్మోహకము సం. విశే. 1. కలఁత నొందించునది, 2. ఆకర్షకమైనది.

సమ్మోహనము సం. వి. అ. స్త్రీ. 1. ఆకర్షణము, 2. ఆయుధవిశేషము.

సమ్మోహనము సం. వి. అ. పుం. మన్మథుని పంచ బాణములలో నొకటి.

సమ్మోహిని సం. వి. ఈ. స్త్రీ. మాయ.

సమ్మోహము సం. వి. అ. పుం. 1. కలఁత. 2. మూర్ఛ. 3. అజ్ఞానము. 4. సంతోషము, ఆకర్షణము

సమ్యక్ప్రయోగము సం. వి. అ. పుం 1. సరియైన ప్రయోగము, 2. సరియైన ఉపయోగము.

సమ్యక్పాఠము సం. వి. అ. స్త్రీ. సరియైనపాఠము.

సమ్యక్స్థితి సం. వి. ఇ. స్త్రీ. కలిసియుండుట.

సమ్యగ్దర్శనము సం. వి. అ. న. అంతర్దృష్టి.

సమ్యగ్జ్ఞానము సం. వి. అ. పుం. (సమ్యక్ + జ్ఞానము) సరియైనజ్ఞానము.

సమ్యగ్వృత్తి సం. వి. ఇ. స్త్రీ. స్థిరమైన అభ్యాసము. 2. సక్రమవిధినిర్వహణము.

సమ్రాట్టు సం. వి. ట్. పుం. చక్రవర్తి.

శా. ... శ్రీగోవిందుఁ డంభోజినీ, మాధుర్యంబున కగ్గలించు వశిసమ్రాడాకృతిం గైకొనున్. పాండు. 3. 209.

రాజరాజై రాజసూయయాగము చేసినవాఁడు; పదికోట్లకర్షముల వార్షికాదాయము గలవాఁడు.

సయాటు – సయ్యాట. వి. పరిహాసము.

ఉ. పౌనలపై ననుగ్రహము మైత్రి మనోరథుఁడై రమాయుతం, బానలినాకరంబున సయాటల నాటలఁ బాటలన్ దయా, ధీనుఁడు ... శ్రీరంగ. 5. 77.

సయికము – సైకము వి. సూక్ష్మదృష్టి.

తే. కలహశీల రాక్షసి సయికంబు లేదు, కొంకు వల్కు నెప్పుడు నిద్రబోవు. భా. అను. 5. 277.

సయూథ్యుఁడు సం. వి. అ. పుం. ఒకేజాతి లేక తెగకుఁ జెందినవాఁడు.

సయోని సం. వి. ఇ. 1. సహోదరము, ఏకగర్భ జనితము. 2. దగ్గఱసంబంధముగలది, పోలినది.

సయోని సం. వి. ఇ. పుం. 1. సహోదరుఁడు. 2. ఇంద్రుఁడు. 3. ఆడకత్తెర.

సయ్యాటము – (సయాట) వి. సహక్రీడ, క్రీడ.

సీ. అమనితోడి సయ్యాటకై యచ్చోటి కరుదెంచి యయా. 3. 42.

కం. కయ్యముఁ బాల్పి యనంగుని, సయ్యాటపుఁ జిట్టకంపుఁ జదురుల కపు డా, యయ్యదొరకొని... రామా. 4. 151.

2. పరిహాసము.

శా. అంగోద్వర్తననేళ నీవు దరహాసాంకూరముల్ లోచనా పాంగప్రాంతములం దిగుర్ప నొక సయ్యాటంబు కల్పించి ... కాశీఖం. 4. 103.

కం. అయ్యా వగ పేటికి నే, నియ్యెడ నిదె యున్న దాన నివ్విభుడు వనున్, నెయ్యమునఁ దెచ్చె నిట్లొక, సయ్యాటపుమాయ నెదురు సమదెంచి వెసన్. పర. 4. 115.

ఉ. ... వ్యాళకవ్యళకెం, గేల నొసంగఁ గైకొనియె సయ్యాటంబు వాటిల్లగన్. విజ. వి. 1. 171.

సయ్యాటించు అ. క్రి. (√సయ్యాట) పరిహసించు.

శా. ఆ మండోద్భవ భీతపండరుచి సయ్యాటించుచున్ మఱికా, స్తోమం బాతతపక్షగుచ్ఛమగుచున్ దోతెరఁగా .... పాండు. 4. 254.

సయ్యొద్ద వి. (సయి + ఒద్ద) చేరిక.

(వారు మిక్కిలి సయ్యొద్దగా నున్నారు. ఇది సయ్యోద్దె అని వాడఁబడుచున్నది. శ. ర).

సరంగము సం. వి. అ. పుం. 1. నాల్గుకాళ్ళ జంతువు. 2. పక్షి.

సరంగు వి. ఓడమాలిమికాఁడు, నావికుఁడు (శ.ర.).

సరంజాం హిం. వి. సరకులు, సామాను.

సరండము సం. వి. అ. పుం 1. పక్షి. 2. స్వేచ్ఛాచారి, త్రిమ్మరి. 3. బల్లి. 4. మోసకారి. 5. ఒక విధమైన యాభరణము.

సరంతీలు వి. బ. వస్త్రవిశేషములు.

రగడ. కాంతితతి వెదచల్లగల్గిన సడతీలు, దుద్దు

కంబళ్ళు చందవలు తివాచీలు. హంస. 5. 376.

సరంబీ అవ్య. వి. ఒల్లకూరన్న (శ. ర.).

సరకట్టు వి. వీణాసోపానము, వీణమెట్టు. (ఆం. స్వరము, శ. స.).

వ. వెట్టిసొరకాయలబుఱ్ఱలం గట్టిన సరకట్లనంగు రలు మెఱయ మొరయించు మ్లేచ్ఛుల పాటల ... మానంబులును. కాశ. 3. 86.

సీ. తరుణాంగుళిచ్ఛాయ దంతపుసరకట్టు లింగిలీకపు వింతరంగు లీన. మను 1. 5.

సరకము సం. వి. అ. పుం. అ.న. 1. తిన్నని మార్గము లేక వీథి. 2. సారాయము. 3. సురాపానము. 4. సురాపానపాత్రిక. 5. సురను పంచిపెట్టుట.

సరకము సం. వి. అ. న. 1. గమనము, పోవుట. 2. చిన్న సరస్సు. 3. స్వర్గము.

సరకారు వి. (హిం. సరకార్ సర్కారు) ప్రభుత్వము.

సీ ... తెల్లజెండా నవుబత్తను ధక్కయాది, కలిగిన రాజచిహ్నలొసంగఁబడె నుత్తఁపు సరకారులం దవుడు. రంగా. 1. 116.

సరకు¹ వి. (క. తు. త. సరక్కు. కు. సరక్కు) సామగ్రి, వస్తుసముదాయము, వస్తువు.

సీ సరకు మూఁడవనాఁడు మరల నీఁదలఁచిన వెల పదేనవపాలు విడువవలయు. విజ్ఞా. ప్రా. కాం. 30.

కం. సరకులు భారవహులకును, భరియింపఁగఁ గొలఁదియైన భంగిని మోపుల్, వెరవుపడఁగఁ గట్టుఁడు భార. మౌస. 1. 132.

కం. శాకపుసరకులుఁ బోఁకలు, నాకులు గొంగళ్ళు దుడుపు టంబరములు శుం, ఠి కాలాగురువుల్ గొన, గైకొనఁ బ్రియ మయ్యె శీతకాలము నందున్. వేం. పంచతం. 1. 671.

'తమరు గొని సన్న సరకు లెంతయును బత్తినప్పనము చేసి. నీలా. 2. 51.

కం. నరకుఁడు యాగంబులకున్, జొరకుఁడు మీర నుమ ఋత్విజుల నడచేటయున్, సరకులు చూఱాడుటయును, వంకుల కన్యకలఁ బట్టి వాఁ డేగుటయున్. ఉ హరి. 110.

2 అన్నరించిన వస్తువు

తే. ...నివాడును విచ్చేకకు టు గజ్జఁ గొలుచు ఉమ్మచోఁ గ్రమ్ములు గలిపి సరకు దూఁచి పెట్టెడు చోటుల ... భాగ. అను. 5. 104.

సీ. ... కు సంకట మున జనును ఒణ్యద్రవ్య మమరు. ఆం. భా. 2. 275. (ప్రా).

మ ఘనహాధాళి వియద్ధునీ జలధి వీఁక ... నిజ దోఁప నెలంతల్ వణిగాకృతిన్ సరకు మా... ఆము. 2. 12.

3. ...ముష్క.

కం విను సప్తసకలధను లగు, జనములు నిషేవ మింక సరకులు దొలుకా, మున మగుడ నీక నెవ మిడి. భాగ. అను. 5. 103.

ద్వి. చంద్రుని ధరియించి సద్భక్తి గొలిచి, చంద్రత్వ మది దనసరకుగాఁ బడసె. పండితా. దీక్షా. 19 పు.

సరకు² వి. లెక్క; లక్ష్యము.

కం. ఏ వలిగిన వారిరి సుర, లైనను, రక్షింప నోప రమకు లలిగినం బూని చెడకుండఁ గాతును, మానవు లొక సరకె నాకు మనుజాధీశా. భార. ఉద్యో. 2. 263.

కం. చని యాజనార్దనునిచే, ఘనమగు లవణంబు మనకుఁ గప్పమగుదు మే, ధనములును సరకు గావు. ఉ. హరి. 4. 184.

ఉ. ఏకమనస్కులై తగుల మెందును లేక విరక్తధర్మిళీ, శాకరులైన వారి నొకసందున డెందముఁ జొచ్చి చించి బల్, కాఁకలు సేయు నీకు మహికా సహచార దృఢావివేకు ని,క్ష్వాకుఁ బరాభవించు టనగా సరకా వరకాంతకాత్మజా! వై. శ్రీరంగ. 2. 266.

కం చిరజీవము మావామము, సరకే మా కొకటి యిష్టసంచారము మై, నరుగక మీరిట నాపినఁ బరిభవములఁ బొంద నాపఁబడితిమి మీచేన్. కేయూర. 3. 102.

ద్వి. భరతునిదెస నాకుఁ బ్రాణంబులైన, సరకుగా నవియు రాజ్యము నాకు సరకె.

రం. రా. అయోధ్యాకాం. 97 పు. 9 పం.

తే. లావునను గూడి పాణిపల్లవయుగమున, నొత్తి పట్టిన సరకుగా కుల్లసమున, హారకాంతిచ్ఛలంబున నల్ల నవ్వి, తరుణి చన్నులు రాజు చిత్తము హరించె. శృం. నై. 7. 179.

ద్వి. అరు దగు లింగసమర్థుల యిండ్ల వరపుడ నానొక సరకె యర్థంబు. బస. పురా. 44 పు. 2 పం.

కం. మనుజులు పాండుతనూజులు, జననాయక నాకు నొక్కసరకే తలఁపన్. భార. కర్ణ. 1. 241.

కం. హరిహర కమలభవాదుల, సరకుగొనక గెలుచు నీకు సామాన్యమునీ,శ్వరులను జయించు టనఁగా, సరకా నరకాంతకాత్మసంభవ తలఁపన్. చిత్ర భార. 2. 78.

సరకుగఁ జూచు క్రి. సరకుసేయు.

సరకుగాఁగొను స. క్రి. లెక్కసేయు, లక్ష్యపెట్టు.

ఉ. మూన్నెల మూఁడి బన్నముల నూడక లోన నడంచి పట్టి కో,పానల మెండియున్న నిబిడాటవి పైఁ బచరించె తీవ్ర దా,వానలుఁ బోలి శాత్రవచయంబు పయిం గవియించి నిల్చినం, గాని యుధిష్ఠిరున్ సరకుగాఁ గొన రా ధృతరాష్ట్రనందనుల్. భార. ఉద్యో. 2. 137.

కం. శినివరుఁడు గవలును దో,డన యురవడి నడరి పొదువుటయు నగ్గలికం, బెనఁగె నతం డా వలువుర, కవలుఁ గడంకయును సరకుగాఁ గొన కధిపా! భార. శల్య. 1. 208.

చం. అనిఁ బలారి వచ్చిన బురారిగణంబులుఁ దామఁ బన్నినం, గినిసి కడంగి క్రీడియును గృష్ణుఁడుఁ దాఁకిన నే జయింతుమా,ర్కొని యను ముండుదున్ సరకుఁ గొందునె ద్రోణునిఁ దోడి యోధులన్. భార. ద్రోణ. 2. 15.

సీ. కుల మొక్కఁడై నఁ దేకువ లేక బుద్ధియుఁ గార్యంబుఁ బెంపును సరకుఁ గొనక. భార. శాం. 3. 408.

తే. గీ. తన వెనుక కవిభీషణుఁ దలఁగఁ దిగిచి, తూఁటి యాతనిపైఁ బెక్కుతూపు లేయ, సరకుగొన కది నిగిడి యబ్బిరుదుమగని, ఱొమ్ము గాఁడిన ద్రెళ్ళి వే సొమ్మసిల్లె. అ. రా. యుద్ధ. 387.

చం. సరకు గొనండు నన్నుఁ దన చాయలవారి నడంచె మత్పురం,దరవిభు సడ్డసేయక యితండని రాఘవునాలి జాలి ము,న్నరకకుఁ దెచ్చు బోలిక. చంపూరా. 6. 52.

కం. అనుపలుకులు విని దుశ్శా,సనుఁ డేమియు సరకు గొనక సమదవిలాసా,ననుఁడై నిజాగ్రజన్మునిఁ, గనుగొని యిట్లనియె గాఢగర్వస్ఫూర్తిన్. భార. విరా. 3. 94.

అ. కడిమి మెఱయంగఁ బోరు త్రిగర్తనాథు, రథముఁ గనుగొని కడఁగి విరాటవిభుఁడు, వరవునకు వల్గినట్టుల సరకుఁ గొనక, యతుల రథసాతిరేకత నతనిఁ దాఁకె. భార. విరా. 3. 185.

కం. గురుఁడను జలనిధి గడచితి, నోరులు దలంపంగ నాకు నులిగాలువ లీ,వరపతుల సరకుఁ గొన నీ, వరదము సననిమ్ము నేఁటి యని కలయకుమీ. భార. ద్రోణ. 4. 63.

ఉ. ... రాజను విద్యలు నచ్చునంచు నేఁ, గ్రొవ్విన విప్రులన్ సరకుఁ గోక తిరస్కరణంబు చేసినన్. వరాహ. 7. 84.

చం. తిరిసినకూడు దెచ్చి నలుదిక్కుల బోదలు తిండి పెట్టఁగా, బెరిఁగిన పొట్టతోడ నొకపీఁట పయిం దొరవోలె నెవ్వరిన్, సరకుగొనండు పట్టుకొని చాఁగఱిగొన్న బలే యెఱుంగుఁ ద,క్కరి బలుమోపు మోచు నయగారితనం బది యుట్టి గట్టనన్. ఉ. హరి. 4. 46.

కం. పురి వప్రఖచితమణిగుణ, సురుచిర దీధితుల వలన సొరిదిని దివియల్, సరకుఁగొన రెట్టి రాత్రులఁ, గర మరు దప్పురముకోట కావలివారల్. విక్ర. 1. 66.

వ. ప్రతికూల మారుతంబు లెదురుకొన సరకుగొనక పశ్చిమోన్ముఖుండై పంక్తిముఖుండు తత్తటినీతటంబునన్ జని చని. ఉ. రా. 3. 228.

తే. అరిగె సపరిచ్ఛదముగ రాజాన్వయముని, తనదు దుఃఖవిరహావర్తనలు సరకుఁగొనక సమవర్తి తనయుండు జనకుఁ డేలుపురమున కరాళగతి వాని సరళసరణి. రాఘ. 2. 85.

సరకుఁగొను అ. క్రి. లక్ష్యపెట్టు.

వగడ. కొండ లగ్గల సరకుగొనని పేరాయులుమ పి. శకుం. 3. 225.

సరకుసేయు ద్వి. స. క్రి. 1. లక్ష్యపెట్టు, సరకుగొను.

కం. ఇలఁ గ్రిడగఁ బుట్టిన వీ,రలఁ గేవలమర్త్యులని సరకుసేయని వా,రలు పెదుదు రెఱిఁగిఁ భక్తిం, గొలిచిన వారలకు శుభ మగును విను మెందున్. భార. భీష్మ. 2. 271.

వ. గర్వోన్మత్తుండును గావున జనసమూహంబు సరకుసేయక ... భార. విరా. 2. 127.

ఆ. సరకుసేయ నను చడ్డమాటలు గొన్ని యాడి నంత నేమి యయ్యె నింద్ర! భార. శాం. 4. 248.

సీ. .... అతఁడు త,న్మహిమ పెంపు నరాతి మత్సర విధి, నాత్మలో సరకుసేయక సంభ్రమించె. రాఘ. 2. 32.

2. గణించు, ప్రేమించు.

సీ. వాదురూపంబు మనంబునఁ జిక్కవతరుణి దక్కొరు నేల సరకు సేయు. భార. విరా. 2. 355

సరగు అ. క్రి. ద్రు. (సం. ప్రాక్.) త్వరగా, చెప్పున.

సీ. .... వెన్నుని చెంత కరిగి చాగిలి మ్రొక్కి సరగ లేచి. నీలా. 1. 70.

కం. జలధిన్ రఘుపతికరుణన్, జలధిం గానీక కాచి సరగఁ దదాజ్ఞన్, నలుచే రిపుసైన్యదవా, నలుచే సేతువు బ్రియంబునన్ గట్టించెన్. ఉ. రా. 1. 123.

తే. సకలపూజలు వేడ్కతో సరగఁజేసి. శృం. నై. 6. 46.

వ. మహోరగంబులు సరగ నరుగఁగూడక. ఉ. రా. 3. 78.

వ. సత్యధర్ముఁ మహీకాంతుఁడు సరగ నగరంబు నలంకరింపఁ బనిచి. విక్ర. 7. 76.

సరగు వి. వేగము.

కం. మనవాఁడె సంద్రుఁడు చె,ప్పిన మాటలు వింటి రింకఁ బిలుతీకమలన్, గొనివచ్చి కట్ట కట్టుఁడు చనవలయున్ గడలిదాఁటి సరగున మనకున్. యయా. 3. 33.

చం... ఒక్క వరాహ మేఁగెఁ జే,నకలిమి నప్పు డా యెలుకువాంద్ర దరింపులకేమి సద్దపే, యక తన యిచ్చగా సరగున న్వెడినద్ద మదేక మో యనన్ సారంగ. 1. 94.

కం. తరుణులు తలుములు పెట్టుచు. సరగునఁ దో తేరఁ దెలియఁ జాలినమతిఁ ద, త్పురమును జేసు నెఱిఁగినఁ, పరితాపము కొంత డిందుపడదే నాకున్. రాజశే. 3. 96.

కం.హరిగిరి ధరించి యిటువటె, సరగున జనగరుడు వెంటఁ జనలేకసురా, సురుల ... దశా. 2. 175.

సీ. శరణాగతుండయి సరగునఁ దద్రామఘన ఘృణార్ణవమున మునుఁగ బట్టి, కొనిపోయె. రాఘ. 3. 119.

సరఘా సం. వి. ఆ. స్త్రీ. తేనెటీఁగ.

సరజ సం. వి. స్. స్త్రీ. రజస్వల.

సరజము సం. వి. అ. న. సరిక్రొత్త వెన్న.

సరజస సం. వి. ఆ. స్త్రీ. రజస్వల.

సరజస్క సం. వి. ఆ. స్త్రీ. రజస్వల.

సరటము సం. వి. అ. పుం. 1. వాయువు. 2. బల్లి. 3. తొండ (శ. ర.).

సరటి సం. వి. ఇ. పుం. 1. వాయువు. 2. మేఘము.

సరటువు సం. వి. ఉ. పుం. 1. బల్లి. 2. తొండ.

సరడు వి. భూషావిశేషము; స్త్రీలు మెడలను దాల్చు బంగారు అల్లికతీగ (శ. ర.).

సరణము సం. విణ. నడచునది, కదలునది, ప్రవహించునది.

సరణము సం. వి. అ. న. 1. నడచుట, సాగిపోవుట, పారుట. 2. ఇనుము, త్రుప్పు.

సరణి సం. వి. ఇ. ఈ. స్త్రీ. 1. త్రోవ, మార్గము, వరుస.

కం. ... బదరీ తరుషండ ము దలాంతర సరణిన్, ధరణీసురుండు .... మను. 2.

2. తీరు, రీతి, విధము. 3. ఋజురేఖ, 4. తిన్నని గీత. 5. ఒక విధమైన కంఠరోగము.

7. విధము (దీని కీ యర్థ మాంధ్రగ్రంథము లందు మాత్ర మగపడుచున్నది.)

తే. శిబి తెఱంగున మాంధాతృ చెలువమున యయాతిరీతి దిలీపు మర్యాద నంతి, సరణిఁ బాలించి యలరు నా చక్రవాళ, వసుమతీచక్ర సమ్మహీ వల్లభుండు. శుక. 1. 10.

గీ. చక్రవర్తుల ఖ్యాతిని షడ్గుణముల, సరణిఁ బురు షార్థముల త్రోవఁ జతురుపాయ, ముల విధంబునఁ బ్రఖ్యాతి వెలసి రందు. విక్ర. 1. 30.

గీ. ప్రబలె నవ్వేంకటాద్రి నృపాలవరున, కవని రెండవభార్య వెంగమ్మ యనఁగ, జలజలోచను నకుఁ బంట వలఁతి కరణిఁ, గనకగిరిచాపునకు జహ్నుకన్య సరణి. ఇందు. 1. 2.

సీ. నే వధింపఁజాలక నిన్ను నీ సరణిఁ గటంబుద, వ్యసనపెంచుట నన్న సదుగాఁగఁ దలఁచెదు గాఁబోలు. కళా. 6. 67.

సీ. నెగకుల్కి మఱుఁగుఁ జొచ్చిన జహ్నురవిజల సరణి మల్లెలతోడి జడలు మెఱయ ... ఆము. 2. 58.

సరణ్యువు సం. వి. ఉ. పుం. 1. వాయువు. 2. మేఘము. 3. జలము. 4. వసంతర్తువు. 5. అగ్ని. 6. యముఁడు.

సరత్తు సం. వి. ద్. పుం. 1. గాలి, వాయువు. 2. మేఘము. 3. బల్లి. 4. తేనెటీఁగ.

సరత్ని సం. వి. ఇ. పుం. స్త్రీ. ఒక విధమైన కొలత. (చూ. రత్ని లేక అరత్ని.)

సరథుఁడు సం. వి. అ. పుం. 1. ఒకే రథమున నున్న వాఁడు. 2. రథమెక్కి యుద్ధము చేయు వీరుఁడు.

సరదా అవ్య. వి. వినోదము, విలాసము.

సరదారు (హిం. సరదార్) వి. నాయకుఁడు. ప్రధానోద్యోగి.

. పారులు ప్రముగ్గిన డిగ్గి యని వీఁగు సరదార్లు జినోపరిలు వారులు. చంద్రాంగ. 6. 112

మను మావుఖను మావు లెనసిన కోయిల సరదార్ల కెల్లను సారెఁ జెప్పి. శశాం. 4. 86.

మొగలాయి ప్రభులకై పూని షేర్షహామదు [illegible] పినెడు పేరు గర్గినట్టి, సరదారుఁడు మన దేశమును జయింపఁగ వచ్చె ... రంగా. 1. 115.

సరచు అ. క్రి. 1. పంచు, విభజించు.

గీ. చలిది యతఁ డందఱకు నిట్లు సరిది పెట్ట. పరమ. 4. 236. (శ. ర.).

2. నెఱపు, వ్యాపింపఁజేయు.

తే గీ. కప్పురము పాదులోపలఁ గరము సరది, నాటి వెన్నెల యను తేటనీటఁ దడప, మొనలు చూపిన ముత్యాలమొలక లనఁగ, నారవు తోడుతఁ జెలిపలువరుస దనరె. యయా. 4-38.

సరచుకొను వ. క్రి. పంచుకొను. ద్వి. బండారులకు మునమొద్దికై సరదు, కొందము రమ్మంచుఁ గూడి ముప్పురను.... ద్వి. పరమ. 1. 44.

సరపణి సరిపణి, సరిపెణ, సరిపెణము, సరిపెణి, పరిపెన, సర్పెన, (త. చరప్పణి, క. సరపణి) వి. 1. ఇనుపగొలుసు, భ్రమరపంక్తుల సరపణులతోఁ దూగు. ద్వి. పరమ 1. 38 పు.

2. గొలుసు.

తే. సుమపరాగముల్ కేళి పాంసువులు గాఁగ, భ్రమరపంక్తులు పైసరపణులు గాఁగఁ, బుడమి నెల్లెడ వాహ్యాళి వెడలుమదను, మదపుఁ జేనుగుఁ బోలె నామని దనర్చె. రాఘ. 2. 5.

3. అలంకారముగా నుపయోగించు బంగరు గొలుసు, లలంతిక.

ద్వి. బంగారు సరపణిని బాగుగా నునిచి, గణికా శిరోమణి .. ద్వి. పరమ 4.274.

సీ. అంఘ్రిపద్మముచుట్టు నతివలయంటగా నీలాల సరపణుల్ నీటు నూవ. వాల్మీకి. 3. 30.

ఎ. గీ. పచ్చల కడెంబులును సరపణులు పూని, భద్ర దంతావళం బెక్కి ప్రభువరుండు, నుదయగిరిఁ దోఁచుభాను వట్లుల్లసిల్లె. కవిజనరం. 3. 11.

సరపత్రిక సం. వి. అ స్త్రీ. 1. క్రొత్తతామరాకు. 2. తామరపువ్వు.

సరపువ్వులు వి. బ. (సరము+పువ్వులు) దండగా గ్రుచ్చు పువ్వులు. (సరము. స. అనియు మి. వి. అనియు ఆము. వ్యాఖ్య కాని సరము శబ్దము అచ్చ. రా. కిష్కి. 40 లో మొదుటనే ప్రయుక్తము గనవచ్చును.)

తే. గీ. ... బంతి కురువేరు పోఁచకుఁ గంటగింప. రైరి తుటిమెడు సరపువ్వులం దతివలు. ఆము. 5.106.

సీ. సరపువ్వులుగ మాలకరి పెక్కు తెలుఁగుల విరుల నెత్తులుగఁ గావించినట్లు. పి. శకుం. 1.27.

సరఫరా హిం. వి. కావలసినవానిని సంపాదించుట.

సరబడి (సరస+బడి) వి. ద్వారము, ఆశ్రయము. (త. సరసడి, సంపడి — కుటుంబము)

సీ. కోటకొమ్మలు క్రొత్తడంబులు పెద్దగవఁకులు సరబళ్ళుగట్టిపఱిచి (అల్లవర్లు అని ము. ప్ర) అచ్చ. యు. కాం. 73.

సీ. ఇనవంశమణి యొద్ద నెవ్వారి సరబడిఁ గొలువు పట్టితివి. రామా 6. 128.

ఎ. గీ. తలఁచిన తన సరబడి నెల్ల దశముఁ గూర్చు (తలఁచి దృఢతరముగ అని ము ప్ర.) పంచ. వా. 1 ఆ.

సరభసము సం. విశే. 1. వేగముతోఁ గూడినది. 2. ఉగ్రమైనది, ఉద్ధతమైనది.

కం. సరభసపరిచలిత మహో,శరభ ద్విపరిపువరాహ శార్దూల మద, ద్విరదాది ప్రకరభయం,కర వనమధ్యమున నృపతి కడుఁ గడిమి మెయిన్. భార. ఆది. 4. 12.

3. ఉద్రిక్తమైనది. 4. హర్షముగలది.

సరభసిల్లు సం. అ. క్రి. (సరభసము+ఇల్లు) త్వరపడు (గ్రా.).

సీ. పేరు విన్నప్పుడే దూరమై చను ఘాతచయములు దిగులువ సరభసిల్లి. హంస 3. 63.

సరమ సం. వి. అ. స్త్రీ. 1. విభీషణుని భార్య. 2. ఆడుకుక్క, దేవశుని. 3. దక్షుని పుత్రిక.

సరమ వై. వి. శ్రమము.

సరమగొను (సం. శ్రమః) (సరమ+కొను) అ. క్రి. శ్రమపడు.

వ. పరమపుణ్య సరమ సరమగొనక జనకజం గూడి భయనివారణంబు సేయుచు. రామా. 7.2.6.

సరము సం. వి. అ. పుం. 1. హారము, దండ. 2. మీఁగడ. 3. గమనము, చలనము. 4. లవణము. 5. బాణము. 6. జలపాతము.

సరము సం. వి. అ. న. 1. నీరు. 2. కొలను.

సరము¹ వి. మాలిక, దండ. (సం. సరః. త. చరమ్. క. సర.)

కం. ఒడయని యడుగులఁ బడి కడు, బడలిన నూరార్పి మఱల నరుగు మటంచున్, మెడనొక పూలసరం బిడి, వడి ననిచిన వేఁగ వెనకువకుఁ బిల్చుటయున్. అ.రా. కిష్కింధా. 40. "పున్నాగసరములు కుదురుపఱిచి" నీలా. 1.18.

సీ. సరము లెత్తులు దండలు సరు లనంగ నామధేయంబులగుఁ బుష్పదామములకు. ఆం. నం. స్థావ. 17.

సరము² వి. (సం. స్వరః) ముక్కుగాలి.

సీ. తేగిడి గొపరి దైనుక వెట్టి పలకపై సారెలు వోయించి సరము చూచి. ఉ. హరి. 3.120.

సరము (సం. స్వరః. ప్రా. సర. త. చరమ్. క. సర.) స్వరము. చూ. సరికట్టు.

సరయువు సం. వి. ఉ. పుం. గాలి. వాయువు.

సరయువు సం. వి. ఉ, ఊ స్త్రీ. అయోధ్యానగర సమీపమందలి నదిపేరు.

సరళ సం. వి. అ. స్త్రీ. తెల్లతెగడ (వృ.వి.) (శ.ర.).

సరళద్రవము సం. వి. అ. పుం. దేవదారుబంక.

సరళము సం. వి. అ. పుం. పూతికాష్ఠము (వృ. వి.).

సీ. కొండగుమ్ముడు రేఁగు గోరంమి పంపగి కొండసంపెంగ మారేడు సరళ దేవదారు. హంస. 4. 11.

(సరళ అని స్త్రీ సమముగాఁ గనఁబడుచున్నది. సరళమునకు 'సరళ' అనియు, దేవదారువు, దేవదారు అనియు ప్రయుక్తములు. చూ. దేవదారు.)

సరళము సం. విశ. 1. తిన్ననై, వక్రము కానిది. 2. ఋజువైన, త్రికరణశుద్ధమైన. 3. అకృత్రిమమైన, సహజమైన.

సరళము సం. వి. అ. పుం. 1. ఒక విధమైన దేవదారు వృక్షము (వృ.వి.). 2. అగ్ని. 3. గకారాది వర్గతృతీయాక్షరము.

సరళాంగము సం. వి. అ. పుం. దేవదారు వృక్షద్రవము.

సరళి (క. సరళిస్వరగ్రామము. త. సరళి) కలయికలుగల సరిగమపధని యను సప్తస్వరముల గ్రామము.

తే. గీ. ఛత్రకత్రట బొ ధారణి ఝుంకె సరళి, పాట సైసిక యువఝుంకె మీటుకంపి, ఘాహతంబులు హాళియుఁ బ్రత్యాహతమును, స్ఫురితములు వాద్యము లవయ సరళిమీటి". ప్రబం. 1. 100.

సరళిస్వరము. వి.√ సరళి· వివిధములగు కలయికలతోఁగూడిన సరిగమపధని యను సప్తస్వరముల వరుస.

ఉదా. ముందు సరళిస్వరములు నేర్చి పిదప జంట స్వరములు నేర్తురు (వ్య).

సరవ వి. చిన్నకడవ, బుంగ, బుడ్డి.

సరవడి వి. ఈడిక, గడ్డిలోనగు వానినిఁదెచ్చెడి బండి పరమువంటి సాధనవిశేషము.

సీ. అలరుఁ దృణాద్యానయన సాధన విశేష సంజ్ఞ యీడిక యన సరవడి యన. ఆం. భా. ద్వి. 8. (శ. ర.).

సరవత్తి వి. ఒకదినుసు, బాణసంచు.

వ. సరవత్తుల వేగమున రంజకంబు దినుసున సురటి దిప్పినట్లు, తోకచిచ్చు నాఁగ నెదిర్చిన పగర గుండెలు చిద్రుపలుగ విదిర్చపలె నిలవద్రువ వగుచు. ప్రబం. 1. 798.

సరవి వి. 1. క్రమము, వరుస.

"కావలు సరవితో వర్షించె" స్వా. 6. (శ. ర.).

తే. నాటిపిన్నాతఁడీ యదువంగనుండు, సరవి మిముఁ గూడి తిరిగి యీ చందమయ్యె. జై. భా. 8. 143
"క్రమమొప్పుచుండు సరవి యనంగ" ఆం. భా. 3. 30.

సీ. కావలు సరవితో వర్షించె. మను. 6. 121.
2. తీరు, విధము.

కం. వరుఁడు సమాగమకాంక్షన్, త్వరితపడుచు నుండ నిచటఁ దడయుట తగదో, వరవర్ణిని రార మ్మొక, సరవినిఁ దమియుండ దెల్లసమయము లందున్. ప్రభా. 5. 23.

తే. నీవు నాదాయతోఁగూడి నీచబుద్ధి సెప్పెదు నాకుఁ దమ్ముఁడవె నీవు, కడగి నీమంత్రులును నీవుఁ గంటిలోన నెరసుసరవిగ నున్నారు నిశ్చయముగ· మొ. రామా. యు. 1. 20.

3. ఒప్పు, అందము.

వ. భగీరథురథంబు వెంటనంటి వంటవలంతి కంటసరి, సరవిమీఱి నీహారగిరికుమారి భాగీరథీ ప్రధానమాకలితయై. చంపూరా. 3. 25.

మ. భరతుండా రఘురాము పాదుకలపై భక్తిం బ్రతిష్ఠించి నిర్భర భూచక్రము రామరాజ్యముగ మర్యాదానయౌదార్యసుస్థిర కార్యంబుల నేలుచుండెఁ జని నందిగ్రామసంస్థాయియై, సరవిం దత్పునరాగమక్రమదిదృక్షాదక్షదీక్షాధృతిన్. రామా. 5. 101.

చ. సరవిని దమ్మిక్రొవ్విరి హజారమునం గొలువుండు భారతీశ్వరుఁడు చిరాయు రున్నతు లొసంగును మాకయతిమ్మకారికిన్. విప్ర. 1. 3.

సరవెంద వి. సెరవెంద. తీక్ష్ణగంధ (వృ.వి.) (శ.ర.).

సరవ్యము సం. వి. అ. న. మా. శరవ్యము.

సరస వి. 1. ఆసనార్థము

సీ. తక్కటి యనంగఁ బీఠంబు దనరుచుండు, గద్దె గద్దియ పీఁట నాఁగను గటాసనమ్ము చదరిక యనఁ జర్మళమ్ము దనరు నాసనార్థంబు సరసనా నలరుచుండు. ఆం. భా. 2 165.
2. సమీపము.

ఉ. కూరిమి నేఁడు మీసరసకుం జనుదెమ్మని యానతిచ్చుటో, నూరివరేణ్య నన్నొరని చూచుటకో మఱి నిక్కమో యనన్. వైజ. 3. 6.

కం. రాజసుతుఁడు సవినయమతియై తనగద్దె సరస నుచితా, సనయుక్తులజేసి యను ప్రసన్నాననుఁడై. సారంగ. 2. 265.

ఆ. వె. అచట వారి మనిచి యపుడె కోఁతుల జేని, సరస కేఁగి తాను జన్న తెఱఁగు, విన్నవం బొనర్చి ప్రేల్మిడి నతని న, ద్దొంటలకడకు వేడ్కఁ దోడితెచ్చె. అ. రా. కిష్కింధా. 16.

3. చాపు, పార్శ్వము, ప్రక్క.

క. కరితురగ రథపదాతులు, పరివేష్టింపంగఁ గొలుచేప్రజ ముందఱగా, సరస జనార్దనుఁడుం జన, వరిగిరి వేఁటాడ ధరణి యల్లల నాడన్. ఉ. హరి. 4. 21.

4. సమక్షము.

తే. అప్పు డయ్యేలదోఁటలో నతని సరసఁ, బరిజనం బులు పరిపక్వ ఫలసుగంధ, కుసుమరస పల్లవంబుల గొల్లలాడి. శుక. 1. 285.

5. వరుస, శ్రేణి.

సీ. ఒకయొలనాఁగ చేయూఁదినాఁ డొక్కడ సరస నున్నవి నాల్గు చరణములును ... ఒక యింతి కెదురుగా నొలసినాఁ డొక్కడ నన్యోన్యముఖములై యంఘ్రు లొప్పె. భాగ. 10 పూర్వ. 1048.

కం....ముదితలు చారున్, సరసన్ గంధర్వపతుల్, వరుసన్ హరిఁజూడి రపుడు వసుధాధీశా! భాగ. 10. పూర్వ. 1086.

సరస సం. వి. అ. తెల్లతెగడ. (వృ. వి.).

సరసమాడు (సరసము + ఆడు) అ. క్రి. హాస్యమాడు, సరసముగాఁ బలుకు.

తే. తెలివ యొక్కటె ముందర తెలివుమాప. సతియ యొక్కటె యొయ్యన సరసమాడు. చంద్రాంగ. 2. 118.

గీ. చదువఁ బాడంగ నర్తింప సరసమాడఁ, గథలు సెప్పంగ వర్ణింపఁ గన్నులార్చు. కాశీ. 5. 316.

2. పోలు, సాటియగు, కలియు, మిళితమగు.

సీ. చరమసంధ్యాకాల సంపుల్లమల్లికా స్తబక పంక్తులతోడ సరసమాడి. శృం. నై. 1. 87.

సీ, ఆతపత్ర ధ్వజకేతనచ్ఛాయలు చామరప్రతతులను సరసమాడ. భా. రా. బాల. 687.

సీ. స్ఫురితవిద్రుమనిభాధరబింబరుచితోడ దరహాస చంద్రిక సరసమాడ. భాగ. 10. ఉత్త. 8. 88.

తే. జలకణంబులఁ జెమటలఁ జెలిమిచేయ, నళి రవంబులఁ బలుకుల ననఁగిపెనఁగ, వెన్నెలలఁ జిన్ని నగవులు వియ్యమందఁ, జల్లగాడ్పులు మూర్పులు సరసమాడ. వరాహ. 4. 65.

సీ. శంపాలతాంగుల చరణకాంతులు కుశేశయ కదంబముతోడ సరసమాడ. అని. 2. 57.

సరసము సం. విణ. (అ. ఆ. అ.) 1. రసముతోఁ గూడినది. 2. రుచి గలది. 3. తడి గలది. 4. చెమటచే తడిదైనది. 5, ప్రేమ గలది, భావపూర్ణమైనది. 6. అందమైనది, రమణీయమైనది. 7. అభినవము, వికాసము గలది. 8. శృంగారాది రసములతోఁ గూడినది. 9. సారము గలది. 10. ఊట గలది.

(రస యుక్తమైనది.)

సీ. కన్నుల కాశ్చర్య గరిమఁ జెందనివాఁడు సరస భావంబు మెచ్చని నరుండు .... గీ. నాస్తి యన్నతంబు దల్పర నహి హుళక్కి. హంస. 2. 14.

సరసము సం. వి. అ. న. 1. సయ్యాట, (స్త్రీ పురుషుల) పరిహాసము, నవ్వులాట.

సీ. .... ఏ సీమ సరసంబు లివి యమ్మ నేఁ జెల్లి యనిన నీ వెఱుగవే వనిత యింత, జాణ యయ్యెను మాసీమ సరసమంచు. దశా. 7. 41.

2. పరిహాసవాక్యము.

సీ. పొరిగింటి చెలిఁ గూడి సరసముల్ పలుకుచోఁ జెంత నిల్చితిఁ జుమా దంతిగమన. శుక. 8. 500.

మ. సరసాలుం జిఱునవ్వులున్ మురిపెముల్ సయ్యాటలున్ వింతలున్, గరగింతల్. హంస. 1. 241.

జ. సరసమా (ములా) డు.

సరసర (క. చరచర త, సరసరప్పు) చరచర. వి. గమనాదులందగు ధ్వని కనుకరణము, శీఘ్రము.

ద్వి. కూటకూటములందు గృహముల యందు, వరసి యాజంగమం బడుగుల కెరగి, సరసరఁ దోట్రెంచు ఛన్నుఁడు మీరనుచు. పండితా. దీక్షా. 81 పు.

ద్వి. సరసర గీత లందరు కవిలియలు, సరయుఁడు
శోధించు దవ్వనములు. పండితా. దీక్షా. 60 పు.

ద్వి. సరసర లింగవసాయిత శస్త్రు కరతలుఁడై
చూడ కమర్పష్టి మన్న. బస. పురా. 3. 482
పం.

సరసర క్రి విశే. మిక్కిలి వేగముగా.

ద్వి. అరుగంగ సరసర లింగావసము సేయించి
బస. పురా. 2. 335.

సరసి సం. వి. ఈ. స్త్రీ. సరస్సు, కొలను.

వ. శుకు దు మృగశకున్తల సరిత్సరసీ తరు గుల్మ
లతలం గలయం గముంగొని .... భార. శాంతి. 6.
430.

గుర ట.

సరసికము సం. వి. అ పుం. సారసము, బెగ్గురుపక్షి.

సరసిజనాభుఁడు సం. వి. అ. పుం. విష్ణువు.

సరసిజభవుఁడు సం. వి. అ. పుం. బ్రహ్మ.

సరసిజము సం. వి అ. న. పద్మము, తామర.

సరసీరుహము సం. వి. అ. న. సరసిజము.

సరసీరుహము సం. వి. అ. పుం. బెగ్గురుపక్షి.

సరసు విశే. (తు. సరసు.) రుచి గలది, స్వాదువు,
గాటు తక్కువ కలది, ఆకృతిలోఁ బెద్దది.

మ. వరసారస్వత పట్టభద్రులు కవుల్ వర్ణించి
వర్ణించియున్, సరసావంతయుఁ గానలేరు తుద
యోషావిభ్రమాంభోధికిన్. పాండు, 5. 215.

సరసు అ. క్రి. 1. సరదు, పంచు. (సమముగాఁ బంచు
అని శ. ర.)

సీ. స్తనభార మొక్కింత సరసుక వచ్చెద నని గబ్బి
చనుగుబ్బ లంటు నెవరు. దశా. 8. 31.

తే. జంత యిటు లగ్గి యుండ రాజంత వచట, సరసి
చెంత బిసాగ్రంబు సరసికోఁత, మగని కందిచ్చు
కోరి ప్రేమగని తనదు, దుండి యెడదగు లెంచి
యందుండి యపుడు. సారంగ. 2. 152.

2. క్రమ్ముకొను.

సరస్వంతము సం. విశే. త్. 1. నీరు కలది. 2. రసము
కలది. 3. అందమైనది. 4. రుచిగలది. 4. శృంగా
రాది రసములు గలది.

సరస్వంతము సం. వి. త్. పుం. 1. కొలను,
2. నదము. 3. మహిషము. 4. సముద్రము.
5. వాయువు.

సరస్వంతుఁడు సం. వి. త్. పుం. 1. కుబేరుఁడు.
2. రసికుఁడు. 3. తెలిసినవాఁడు.

సరస్వతి సం వి. ఈ. స్త్రీ. 1. పలుకుఁజెలి, వాగ్దేవత.
2. పలుకు 3. నది. 4. ఒక నది పేరు.

సీ. అతఁడు సరస్వతి నవగాహనము సేయుచుండి.
భార, శల్య, 2. 150.

5. ఆవు. 6. స్త్రీలలో శ్రేష్ఠురాలు. 7. మనువు
భార్య. 8. దుర్గ. 9. సోమలత (వృ. వి.).
10. జ్యోతిష్మతి (వృ. వి.).

సరస్సు సం. వి. స్. న. 1. కొలను. 2. జలము

సరహస్యము సం. విశే. 1. మార్మికమైన, మాంత్రిక
మైన, అనిర్వచనీయమైన. 2. తాత్త్వికమైన,
మంత్రోపదేశపూర్వకమైన.

సరాగము సం విశే. (అ. ఆ. అ.) 1. రాగముతోఁ
గూడినది, ప్రేమ గలది, 2. రంగు గలది. 3. రక్త
వర్ణము గలది.

సరాగము సం విశే. (అ. ఆ. అ.) 1. రాగముతోఁ
గూడినది, ప్రేమగలది. 2. రంగు గలది. 3. రక్త
వర్ణము గలది.

సరాగము వి. 1. ఒద్దిక, అనుకూల్యము. (క. సరాగ
=అడ్డులేనిది; సూటియైనది. — బాట మొ. త.
చరాచం =సూటియగు బాట).

"అన్నదమ్ముల సరాగము వారలదే సుమీ." విజ.
వి. 1. 71.

కం. రాగము చిగురాకున కను, రాగము బొఁజుఁగు
లకు ఘనపరాగము వనికిన్, రాగము మధుకర
ములకు స, రాగము గృహులకును గల్గె రహి నవ్వే
శన్. రసి. 2 ఆ.

2. ఒప్పిదము.

ఉ. ... ఆ చాయల కెంపు టోవరుల చందము నా
చలువల్దొలంకు రే, రాయల రాయ రంగుల సరా
గము నా మణికుడ్యభాగముల్. సారంగ. 2. 62.

సరాతి వి. గోడవలె గుడారము చుట్టు నేర్పఱచిన తెర. (శ. ర.).

మ. అమరం జుట్టు సరాతిపోల్కి వలయాకారాంబువేలోద్యదబ్ధి మహోర్ముల చాలుగాలి తెరపై పెంపొందు దంష్ట్రాంకురా, గ్రమునన్ ధారుణి యొంటి కంబము గుడారంబై తగన్ ద్యాకరా, రశ్మితేజోహతిఁ గందకుప్పెనఁగె మాయాదంష్ట్రి విన్నెన్నెదన్. చంద్రాంగ. 1· 76.

చం. తడవుగ నెంతయేని వడి దవ్వఁ జరించుటఁ జేసి మిత్రుఁ డబ్బడలిక దీర్పఁ జేరుటను బశ్చిమదిక్పతి నిల్పు వేడుకన్, విడిది ఘటించి చుట్టు నొదలించిన చొక్కపు టింద్రగోపపుం, బెడఁగు సరాతిరీతిఁ గనిపించెను దద్దిశ సాంధ్యరాగముల్. సమీర. 3. 67.

గీ. రంజిలంగ నాతిగోడ సరాతి యనఁగ, వసన నిర్మితకుడ్యభావంబు గాను. అం. భా. 2. 157.

సీ. పాథోధిసుతవీడు పట్టుచొక్కపు గుడారంపు వాలంబట్టు సరాతియనఁ ... ఉ. రా. 1, 316.

సరాళము సం. విశే. (చూ. సరళము).

సీ. కల్లోలడోలాసముల్లోల లీలాసరాళ మరాళ వాచాలఝురము. రామా. 5 అ.

సరావము సం. విశే. ధ్వని చేయునది, మ్రోగునది.

సరావము సం. వి. అ. పుం. 1. మూఁత. 2. మూఁకుడు; ముంత. (చూ. శరావము)

సరాసరి వి. వి. (సరసిన+సరి) సరిచూడఁగా నైన సమత్వము.

ఉ. ఈ కెంపులన్ని సరాసరికి ఏమి వెల ? (శ. ర.)

సరి సం. వి. ఇ. స్త్రీ. నీటిబుగ్గ.

సరి¹ వి. 1. తగిన సమాధానము.

కం. వరవర యీ ప్రశ్నమునకు, సరి చెప్పఁగ రాదు వేమ సామర్థ్యముచేఁ, బరికించి నీకుఁ జెప్పెద. భాగ. 11. స్కం. 3.

2. సామ్యము; పోలిక.

ఆ. వె. అమ్మృగాక్షిఘన కటీమండలంబుతో, సరికిఁ జెనఁగవచ్చు సైకతముల, గౌరవంబు గుట్టు గాంచంగవచ్చుఁ జో, తెలియ నేరుపాటు గలిగె నేని. వరాహ. 11. 46.

చం. .... ప్రోల్ .... అలవాకపున్ సరికై పెనంగి ఆము. 2. 9.

ఉ. కాచన మంత్రిశేఖరుని గాదిలిపుత్రి హరిప్రియే కనా, రీవతురాస్య కాంతలసరిన్ గణుతింపఁగ వచ్చు ... ప్రబోధ చం. 1· 11.

3. సాటి.

చం. ... ... నీకు నెవ్వరు సరి సర్వశిల్పవిభవంబున యందు సమర్థ మెందు వచ్చెరువు భవత్ప్రభావము ప్రసిద్ధముగాదె సురేంద్రపూజితా. హరి. ఉ. 2. 156.

మ. బలధారేయతలందు నీకు సరిచెప్పన్ నీవకా కెవ్వరుం, గల రే యమ్మలు గంధవాహభువన ఖ్యాతంబు నీవిక్రమం, బలఘుస్ఫూర్తియుతుండవు. హరి. ఉ. 2. 172.

మ. సరి లే రీజలరాశివేష్టిత మహీచక్రంబు నవ్విక్రమా, సరి గాండివికి. కాశీ. 1. 53.

సీ. వెలదులు పదియాఱు వేవురతో నెన్న సరిలేదు సౌభాగ్యగరిమ నీకు. పారి. 1. 58.

సరి² (సం. సరః) వి. దండ; (పూవుల) దండ; సరము.

సీ. కురులు మున్నుగ దువ్వి కొప్పు వెట్టినె గాని తోరంపువిరిసరుల్ తుఱుముఁబోదు. దశా. 4· 58.

కం. విరిసేనె మే సరులకున్, హరినీలపుసరుల సిరులకచకురుల్, గురులై వెడవిలుతుని బెడ, గురులై తగు నెమ్మిపురుల కొకదాఁపరులై. చంపూ రా. 3. 75.

కం. తా రెట్టట్లుగఁ దమ్ముం, జేరిన ముత్తెంపు సరులఁ జేదిన చమ్నల్, లో రెంట బుడిపె.... ఆము. 5. 23.

వ. సన్నజాజివిరులసరుల సిరులం గడలుకొని. ఉ. రా. 4. 163.

గీ. ఇరులసరులను బెన్నెలు విరుపుకొనఁగ. ఉ. రా 1, 254.

సీ. భుజగమధ్యమునఁ ద్రాలు భుజగహారంబులు, గళపూసగుచ్చ [illegible] హం. 7. 41.

"ముత్యాల సరులతో ముద్దుగుఱిసె". శృం. నై. 2. 118.

సీ. సీతాంబుజాతాక్షి చిఱునవ్వుఛాయతో సవరైన విరిమల్లెసరులు కొన్ని. ఉ. రా. 6. 29.

సీ. తెలిముత్తియపు సరుల్ దిద్దునెపంబున, గుబ్బచన్గవఁ గోరఁ జెనకి. నీలా. 3. 108.

ఉ. వియన్నదీ సవాంభోరుహనాళ మాత్రములఁ గొందుగ దీని లతాంతము ల్సరుల్గా రచియించి నించఁ గతుకంబున వీఁగు మెఱుంగు క్రొవ్వెదన్. పారి. 1. 8.

తే. విరులసరు లిచ్చె నొక యరవిందగంధి. పారి. 2. 12.

2. సమయము. వ్యావ. అతఁ డీసరికి రావలసినదే.

సరి సం. విశే. (సం. సదృశమ్; ప్రా. సరి. త. చరి. క. సరి) సమము; పాటియైనది.

కం. సురసిద్ధ మునీంద్రతపశ్చరణలు నా తపము తోడ సరి గావంటెన్. భార. 8, 216.

కం. మనవీటన కాదయ్యర్జునునకు సరివింటివానిఁ జూడఁగ లోకంబున నెందు లేమిఁ దెల్లంబు. భార. ఉద్యో. 2. 167.

2. సమానము.

చం. దురమున బంధుమిత్రులకుఁ దోడ్పడు పెంపును ధాత్రియెల్ల భూసురులకు నర్థి నిచ్చుటయు మూరి జనుల్ సుకృతంబు లెన్నుచో, సరియుగఁ జేసి చెప్పుదురు. భార. ద్రోణ. 3. 231.

ఉ...ధారాసలిలప్లవం బఖిలరంజకమై యొలయంగఁ జేయవే, నీసరి యెవ్వఁ డిప్పు విధి నిర్దయుఁడై నవశంబ యేటికిన్. హరి. పూ. 9. 156,

సీ. పరిసిద్ధ్యసిద్ధులు సమలోష్టకాంచనమై యుండు. భార. శాం. 5. 225.

చం...బ్రహ్మభావనా, జనత ఘటింప దీని సరిసమ్యగుపాయము లెందు లేవు. భార. శాం. 5. 632.

చం...చైద్యవసుధావరముఖ్యనృపుల్ ఫణీంద్రభో, గము లన నొప్పు బాహువులు గల్గిన నిమ్న భజించు గోపికల్. క్రమమున నేమునున్ సరియకామె భవత్కృపః [illegible] జోడరా' భాగ. 0 స్కం. ఉ. 1. 110.

సీ. పరశురామునకు మేల్సరియైన తనయందుఁ గలిగె భంగంబు శిఖండిచేత. భార. భీష్మ. 1. 47.

కం. దానంబునఁ గర్ణుని సరి, మానంబున పేర్మి ననుపమానుఁడు. హరి. పూర్వ. 1. 131.

సీ. చిరమరలకుఁ జొరక నిందాస్తుతుల్ సరిగఁ గొనుచు. భార. శాం. 1. 58.

కం. హరి యిట్లు సతులనందఱి సరిగాఁ జూచియును. పారి. 1. 41.

గీ. ప్రాణనాథునిసరియె యే బంధువులును. కాశీ. 2. 82.

గీ. భూసురోత్తమ గార్హస్థ్యమునకు సరియె. మను. 1. 66.

ఉ. హేమధరాధరేంద్రమున కెక్కటి పెద్దధృతిన్ భుజంగమ, స్వామికి మేలుచేయి పటువాగ్విభవంబున బుద్ధిసంపదం, దామరచూలికిన్ సరి ప్రధానులు దక్కనవారు పాటియే. శృం. నై. 1. 28.

3. అనుకూలము, తగినది.

సీ. హరి తమ్ము వంచించె సరివేళగా దని దైత్యులు చేరిరి పాతాళమునకు. హర. 6. 129.

మ....తదీయధ్వనిన్, సరిగాఁ గైకొనియె న్వసంతము మహాసంపూర్ణభావోన్నతిన్. వసు. 1. 180.

4. యుక్తము, సమంజసము.

శా. కారుణ్యంబున నమ్మహీసురుఁ డొగిన్ ధర్మార్థకామక్రియాచారంబుల్ సరిగాఁ జరించి తుద మోక్షశ్రీ నపేక్షించి. విక్ర. 1. 194.

5. సమర్థత గలవాఁడు.

కం. ఆ యజుని చక్కఁదన మిఁక, నా యజుఁడే యెఱుగుగాని యవనీస్థలిలో, నే యజనీయు లెఱుంగరు, కాయజుఁడైనను మతింపఁగా సరి యగునే. ఇందు. 4. 3.

6. సమాప్తము.

సీ. చదివిన చదువులు సరి శరీరముతోనె తలఁపులు మఱచినందముక ముందు. నీతిశ. 48,

చం. సరియగునిట్టి పెట్టసివి సర్వము ... ఆము. 2. 47.

7. ఋజువు.

కం. చనుదెంచె నయోధ్యనుండి సరి యిందులకున్. భార. ఆర. 2. 188. (శ. ర.).

8. సమాప్తము, చెడిపోయినది

(వ్య.) నీకు వాకు స్నేహము నేఁటితో సరి.

9. తగినట్లు.

(వ్య.) వానికి లెక్కలు సరిగా రావు = రాఁదగినట్లు రావు.

(వ్య.) అచ్చు సరిగానే పడినది = పడఁదగినట్లే.

సరి. క్రి. విశే. 1. సమానముగా.

కం. లలిఁ బుణ్యాంగన లొలికెదు, లలితాక్షతములు వియత్తలమున నమరకాం, తలు గురియు కుసుమ వర్షం,బులు నొక్కటఁ గృష్ణుమేను భూషించె సరిన్. హరి. ఉ. 3. 165.

కం. హరుశరమును నరుశరమును, సరి నిరుపక్కియలు దాఁకి జవమఱి. భార. ఆర. 1. 306.

ఉ. అగ్గణముఖ్యుతోడ నొకఁడై సరి నా చెలుకున్ ధరించి తాఁ దిగ్గన వచ్చె శంకరుఁడు దెప్పరమైన వడిం చెమర్చుచున్. హర. 1. 21.

2. పూర్ణముగా

ద్వి. ఆ జాహ్నవీదేవి దిగి పాతలమునఁ దిరిగి యందున్న, సగరుల భస్మముల్ సరినిండఁ బాఱె రం. రా. బాలకాం. 45 పు. 10. పం.

కం. వనమునఁ బంక్రెండేండ్లను, జనపదమున నెఱుఁగకుండ సరినొకవర్షం,బును జలుపఁ బూని సత్యము, దనరఁగఁ జేసితిఁ బ్రతిజ్ఞదగ వృద్ధసభన్. భార. ఆర. 1. 258.

ద్వి. అగణితశక్తి రెండడుగులయందు, జగతీతలంబెల్ల సరి నాక్రమించి. రం రా. బాలకాం 41 పు. 25 పం.

కం. పరువడి రుధిరము దొరఁగఁగ, నరుదుగఁ దనతారె నినకులాధిపుఁ డంతన్, సురరిపు నాశము సెప్పుచు, సరినెత్తురు గురియుచున్న జలదము లోలెన్. భా. రా. యుద్ధ. 2077.

3 యుక్తముగా.

ద్వి. కరుణఁ దపోవృత్తిఁ గైకొని మీరు, సరిబ్రహ్మచర్యంబు చరియింపవలయు. రం. రా. బాలకాం. 36 పు. 22 పం.

4. అనుకూలముగా.

ద్వి తరుణులతోఁ గూడఁ దగిలి మా రాజు, సరి జలక్రీడలు సలుపుచున్నాడు. రం. రా. ఉ. కాం. 41. పు. 25 పం.

సరి అవ్య. అంగీకారార్థము (శ. ర.).

సరించు సం. అ. క్రి. 1. పోవు.

చం.... మిక్కుటముగఁ బంక వత్తిరిపెకూడ ధరించి సరించి వెంబడిన్. వై జ. 3. 64.

2. సంచరించు.

చం. ... నివ్వరియోగిరంబుతో, మసలు వెలుంగు రాచలువమంటలఁగాల్ కఱకుట్ల సంజాడున్, మెసవి సరింతుమేసరెల మేమయి సామిరో వేఁటలాడుచున్. చంద్రాంగ. 2. 46.

సరి(యి)ంచే స. క్రి. సిద్ధము చేయు, అందించే. శ్రీభీమేశ్వరు మహాదేవంకుం బెట్టిన అఖండవర్తికిన్ లోహపుదివియ. 1. ది ... క్కకము నెయిసరింపంగలవారుం గా. దా. శా. 1006.

.... దీనికి నాచంద్రార్కముం నెయిసరియింప్పంగ్గలవారు గా దా. శా. 1012.

సరిత సం. వి. అ. స్త్రీ. 1. పోవుట, సాగిపోవుట. 2. హింగుపత్రి యను ఓషధి (వ్య. వి.). నడచే చేన్న స్త్రీ. 4, నూలు పేటల హారము.

సరికట్టు అ. క్రి. సరిదాఁకు, సరిపడు. (శ. ర.)

సరికట్టు వి సమానమైన మితి.

తే ఇవ్విధంబున నయ్యిద్ద ఱెవసినట్లు యుండియొకనాఁటి రేయిఁ బ్రచండ కుసుమ, కాండ భండనమున సరికట్ల ఱెవఁగి, మత్తి బొందిరి తెమ్మెరల్ చూఱలాడ. శుక. 2. 69.

సరిక (గ) డచే అ. క్రి. 1. ముగియు, సమాప్తమగు.

వ. త్రిభువనానంద మాకంద వాటికా వసంతంబైన యన్వృత్తాంతంబు సరికడచె శృం. నై. 7. 101.

కడచు, గతించు.

ఉగద. బహుకల్పాంతంబులు సరిగడచిన, సంక్రందనుఁడుం చిన్ని ప్రాయమున. కాశీ. 6. 125.

వ. కల్పంబు లతిక్రమించి మన్వంతరంబులు జరిగి యుగంబులు సరికడచి వత్సరంబులు చని కాల చక్రంబు లతిక్రమించుచుండ. భీమ. 1. 81.

3. అతిక్రమించు, దాఁటు.

సీ. అతినిశ్చల ప్రసారిత పతత్రంబులై, డిగుచుఁ గామిని ముందటికిని గొంత, సరిగడవఁగఁ జాఁచి మరలి పోరలుదెట్ట, గిలవొక్క కడ వంచి మలవు దిరిగి. ప్రభా. 2. 42.

4. మించు, అతిక్రమించు.

కం. మేలెట్ట దట్ట శోభన, కాలము సరిగడచెనేనిఁ గాదని కంతేశాలుఁడు కారుణ్యనము, న్మీలితమతిఁ దనకుఁదాన నిలువంబడియెన్. భీమ. 4. 202.

సరిగ సరిగె, వి. 1. హారము. "జడలఁ గ్రొన్నెల మెడ పాప సరిగ" ఉ. హరి. 2 అ. 171.

2. జలతారు. "సరిగంచుకోక" (శ. ర.)

చం. సరిగ మెఱుంగుజంట కుబుసంబునఁ జగ్గవ పిక్కటిల్ల మేల్, తరమగు కావిపింజియ పదంబుల జిందులు ద్రొక్క బచ్చుకప్పురమున హెచ్చుకుంకుమ పుఁబూఁత సుగంధము చోడుముట్ట, వాల్మీ. 8. 180.

వ. తొడగినట్టి సరిగకంగుల కూరుపువని కవురు పరకాశియొంటి పొరలిగువు నిడుద కాసెం. ప్రబం. 1. 78.

సీ. గిలుకు మెట్టెలదాలు చలువకుచ్చెలలపై జాళువాబంగారు సరిగఁగూర్చి. దశా. 2. 352.

లయగ్రాహి. బంగరపు చెక్కులఁ దెలంగు చవు కట్టుపు మెఱుంగు బలుచక్కలపయిం గినిసి జంగల్, చంగువఁ గొవన్ సరిగరంగు గల కుట్టుపనికంగుల గడల్కొనిన యాగి పయి. రాజవాహన. 2.89

చం. హరిహాయుఁ డిచ్చినన్ బిరుదు లందుట పాడియె నీకు రంభనా, సరిగవ దేశశుద్ధిబహు శారుల వాడఁగలావె యంచు వే, సరిగ మెఱుం గటంచు వగ చందురుకావి మెఱుంగు రంగుబంగరు ముసుగొంగు బట్టి సురకాంతల చెంతనె పంతమాడుచున్, వాల్మీకి. 3. 42.

సరిగంగలాడు అ. క్రి. అలుమగలు కొంగులు ముడివైచికొని స్నానముచేయు.

తే. అరిది వ్రతముల సరిగంగలాడ. వసు. 6. 61.

సరిగంచు వి. √ సరిగ. (సరిగ + అంచు) జరియంచు.

చం. హరువు కడానిమించు సరిగంచుల చీరచెఱంగు కుచ్చెలం, బెరయఁగ మంచి పొందికకు మెట్టెల మట్టెలు ఘల్లుఘల్లనన్. ఇందు. 5.175.

సీ. నెఱిమించు సిరిగాంచు సరిగంచు సన్నంపు, చేల వాఁడు సుమాస్త్రశీలవాఁడు. ఇందు. 4. 22.

సీ. చల్వచేసిన పైఁడి సరిగంచు దోవతి చుంగు లొప్పుచు మేనిసొగసు చూప. వేంకటాచలమా. 1. 184.

సీ. జిగివెండి సరిగంచు చెంగావి వలువని కాంచింతు రెంతయుఁ గట్టుకొనఁగ. రామ. 440,

వ. మేలి వలిపెసరిగంచువలువపై రాణి పేలువ మేలుముసుఁగిడి. ఉ. రా. 4. 174.

చం. తిలకపురంగుతో నలకదీప్తులు నెన్నుదురన్ నటింపఁగాఁ, గలపపుఁదావి నల్గడల గమ్మనఁగన్ సరిగంచు చెల్వకుచ్చెల లపరంజి మెట్టియలు జీరఁగ నందెలు మ్రోయ పోయగం బొలుకఁగ వచ్చె నత్తటి రఘూత్తము చిత్తము తత్తఱింపఁగన్. ఉ. రా. 6. 161.

సరిగద్దియ వి. సమానపీఠము,

కం. పరిజనుల ననిపి నాథుని, పరిసరమున కేఁగి యతని పంపున మణిపంజరిత ధగద్ధగితం బగు, సరిగద్దియ నుండువట్టి సమయమునందున్. కాళ. 2.9.

సరిగస్తు (సహార్‌గస్తు) హిం. వి ఊరేగింపు. (శ.ర.).

సరిగె వి. (క. సరిగె. త. చరిగై.) 1. హారము. గొలుసు, కొప్పుగొలుసు.

ద్వి. ఇనుపసేవళములు నిత్తడిసరిగె. పండితా. పర్వ. 343.

సీ. రతనాలకుప్పె సొరవుజడకుచ్చులు కళిపూల చందురుల్ సరిగెలు చెవులను బవిరెలు కమ్మలును. చెన్నబ. 2.207.

3. కాంతి, మెఱుఁగు.

కం. ఈసరి కానన కేసరి, కేసరి నెమ్మోము కలిమి కిం గల్వలసా, మేసరి, మే సరిగెకు మం,చే సరిచే సరసిజ మురుచేసరి సిరులన్. ముకుందవి. 2.188.

3. జలతారు, జరీ.

ద్వి. జిలుఁగులఁ దడియొత్తి చెంగావివన్నె, చలువ పావడలపై జాలువాసరిగె, కొంగుల నొప్పు దుకూలముల్ గట్టి. రం. రా. బాలకాం. 74 పు. 29 పం.

సీ పులితోలు సరిగ పూవులు హెచ్చుకముఖాబు గొప్పతమాసుగా నొప్పఁజేసి. పార్వ. 5.149.

సీ. సరిగెముత్యపు కుట్టు చంటిపై మెఱయ హారు వైన పైఠిణీయరచట్టదొడిగి. రఘు.

4. కలధౌత వస్త్రము, బంగారు బట్ట.

సీ. జోకువా సొమ్ములు సరిగెదువ్వలువలు హైమ మాణిక్య సింహాసనములు. ఉ. రా. 5. 267.

సరిగొను స. క్రి. సాటిగొను, లెక్కసేయు.

చం. పరుని నిజేశుమూలఁ బడవైచినయట్టి మరుత్తురంగముల్, సరిగొనకన్ జవంబు గొని సాఁగిన నాకుగమై సమీరు, డా,ర్చి రహి నిరాదరాకృతి హరించెఁ బదోద్ధత ధూళిఁ గప్పి తత్పురి తురగోత్తమంబులు విభూషిత సాదిబలోత్కరంబులై. విష్ణు. 1. 34.

2. చంపు, రూపుమాపు, ప్రతీకారము చేయు.

లయవిభాతి ... సరిగొనఁగఁ గంటిన్ వరసుతున కిప్పుడను ... స్త్రీ. 1, 131.

సరిగ్రుచ్చు స. క్రి. వరుసగా కూర్చు, మాలికగాఁ గ్రుచ్చు.

ఉ. భూరివివేక చిత్తులకుఁ బోలు పనం దలఁపన్ దళంబులన్, సౌరభమిచ్చు గంధవహుచందమునం బ్రకటంబుజేసి యిం,పారెడు పల్కులం బదయవప్పులుకుల్ సరిగ్రుచ్చునట్లుగాఁ, జేరుప నేరఁగా వలయుఁ జేసెద నేఁ గృతియన్న వారికిన్. నిర్వ. 1. 5.

సరిచూచు స. క్రి. సంప్రతించు. పరిశీలించు.

సరిచెప్పు అ. క్రి. సమానమని చెప్పు.

గీ. సరకు నప్పట సరిచెప్పి యరగజాచు, చెడుగ రవుడొక్కఁడయోరోరి సెట్టకుక్క. వే. పంచతం. 1. 789.

సరిచేయు స. క్రి. నాశము చేయు, సమాప్తము చేయు.

ఉ. చేరువచెట్టులెల్ల సరిసేసి నిశాటుఁడు భానుజా సరిత్తీరమహీరుహావళులు దెచ్చుఁ బయిన్ బడవైచు. ఉ. రా. 7. 185.

ద్వి. చెప్పు, కాచెద నేమి చేసె నాతఁడు, చెప్పు వేనియు సరిచేసెద మిట్లు, చెల్లనే. బస. పు. 164 పు. 12 పం.

2. చక్కఁబఱచు, బాగుచేయు.

3. సమానముగా నెంచు.

కం. .... దేవవిభుఁడు కృతఘ్నుం డని రోయక సరిచేసుక. చనునే మాటాడ రాత్రిచరమూర్ధన్యా. దశా. 2. 421,

సరిచేసికొను స. క్రి. సమానునిగా నెంచు.

ద్వి. హంసకు లోనౌట కేమి కారణము, సంసారి నేటికి సరిచేసికొంటి. బస. పురా. 120 పు. 1 పం.

తే. ఒప్పునే యింకఁ గడపట నిప్పికాచి, నాకు సరిచేసికొని దేవలోక పథకుఁ నీవు, నూ నీవు సుమ్మని యొఱిధమువ, గలహమాడెద నిది నీవె తలఁచిచూడు. కళా. 3. 229.

సరిజోడు వి. గజకవచము.

ద్వి. అరదముల్ పన్నుఁడు హరులఁ గట్టుండు, సరిజోళ్ళు వెట్టుఁడు సామజంబులకు .... రం. రా. ఉ. కాం 68. 1 పం,

సరిపెంకణము వి. నమస్కారవిశేషము.

రగడ. భానుమ్మస్థలిఁ దలకొను జగతీశ్వరునకు బెట్టెద సరిపెంకణ మని. హంస. 4. 213.

సరితరము వి. భూమిని సారమునుబట్టి తరగతులుగా నేర్పఱుచుట. (శ. ర.)

సరితాళంపుమొన వి. మల్లబంధ విశేషము.

వ. లోమొన వెలిమొన ... సరితాళంపు మొన యాదిగాఁగల పదిరెండు మొనల నారితేరి. హంస. 1. 206.

వ. లోమొన వెలిమొన యుసిమొన చదురుమొన పుణ్యంపుమొన పాపంపుమొన చాటడుగుమొన

దాటడుగు మైన కెంటుమైన య మీటుమైన నెంమీటుమైన [illegible]మైన లావిగాఁగల పది రెండుమైనలు. ప్రబం. 1. 78.

సరితూఁగు అ. క్రి. సమానముగా తూఁగు. సమానమగు.

ద్వి. ధరణీతలంబెల్ల దానితోఁ గూడ సరితూఁగ కునికి యాసరసిజాసనుఁడు. ద్వి. 2. 49 పు.

"నాతో సరితూఁగ రమ్మ ..." రా. వి. 8 ఆ. (శ. ర.).

శా. పువ్వుం దివెలఁ దూఁగు టుయ్యేలల సొంపుల్ నింపఁగాఁ దూఁగు న, వ్వువ్వుంబోడుల గబ్బి గుబ్బ వలిపెంబుల్ జాటి వర్తింపఁగా, నవ్వేళన్ సరిదూఁగ రమ్మనుచు భూషారావభాషాస్ఫుటం, బ్రొవ్వుల్ మీఱఁగ వేల్పుజవ్వనులకుం గొంగిచ్చిన ట్లొప్పెడిన్. రాజవాహన. 6. 90.

సరిత్తు సం. వి. త్. స్త్రీ. 1. నది, ఏఱు, 2. దారము, సూత్రము.

సరిత్పతి సం. వి. ఇ. పుం. సముద్రుఁడు,

సరిత్సుతుఁడు సం. వి. అ. పుం. భీష్ముఁడు.

సరిదాఁకు అ. క్రి. (సరి+తాఁకు) 1. సరికట్టు, దృష్టాంతమగు.

"మును చెప్పినట్టి కతలున్ దలపో[illegible]ర్థముల్ మనం, బున సరిదాఁకె వాకు ..." కళా. 2. ఆ. (శ. ర.).

కం. కలువలు కిలకిల నవ్వెన్, తొలిమల సెలయేటి యవలితుహినాంశుకరం,బులు గని యపుడేఁటావలి గిలిగింతలటంట వానికిన్ సరిదాఁకెన్. సారంగ. 2. 162.

కం. ఆ మాటలు సరిదాఁకెఁ గ,దా మా కివి[illegible]త్సవాతిశయంబునన్ ప్రేమమునఁ జూడఁ గల్గెను కళా. 8. 206.

తే. కిన్నరవిహంగయుగళిచే మున్ను విన్న, పన్నగాపన్న శుభదప్రసన్న ఫణితి, మదికి సరిదాఁక ముదమునఁ బొదలి మేది. నీవతి హితాగ్రణినిఁ బ్రోవఁ జూపు మనుడు. వసు. 2. 57.

వ. ఇందు నీ వొసఁగిన యర్థం బెల్ల సరిదాఁకును గదా కళా. 2. 59.

2. దెబ్బతిను.

ద్వి. పులిచేత బడి వ్రేటువడిన, కరివైరి విధమున గరభంబు చేత, సరిదాఁకు వడి కుంజరము చందమున. రం. రా. ఉ. కాం. 87 పు. 6 పం.

సరిదీర్చు స. క్రి. యుక్తముగాఁ బరిష్కరించు;

మ ... భుక్తిక్రియో,జ్జ్వలులై రే పారికాల్యువన్ వివిధ లాస్యస్పర్ధి సుభ్రూభ్రుకుం, సులవాదుల్ సరిదీర్చి. ఆము. 4. 86.

సరిద్వంతుఁడు సం. వి. త్. పుం. సముద్రుఁడు.

సరిద్వర సం. వి. ఆ. స్త్రీ నదులలో శ్రేష్ఠమైనది, గంగానది.

సరిపడు అ. క్రి. 1. అనుకూలమగు. 2. యుక్తమగు. 3. సమానమగు.

కం. పురకాంతల కౌనులకున్, సరిపడదని బ్రహ్మ యాకసము వారసి వే,సరి దానిఁ గుండలించిన, సరణిన్ దివి ముట్టి యచట సాలం బలరున్. చంద్రాంగ. 1. 30.

కం. కటుకునను మెండుతగరులు, చటులాటోపమున రెండు సరిపడఁ బోరెన్. క్రీడా. 1. 229.

ఉ. ... చేవడి వీణె మీటుటలు చిక్కెడలించుటలున్ సరింబడన్. శ. ర. ఆము. 1. 62. (ఇట సరిఁబడు అను రూపము కనవచ్చుచున్నది.)

సరిపణి ద్వ్యా. వి. (సరి+పెన) 1. గొలుసు, (రూ. (సరిపణి, సరిపెణ)

ఉ. సారెకుఁ గీరముల్ ఫలరసాలము శాఖలలోనఁ ద్రిమ్మరం,గా రహిఁ దన్మధూళికకుఁగా నళిపఙ్క్తులు వెంటఁ గ్రుమ్మరం, గా రొద మించె నందుఁ జిలుకల్పివ లక్ష్మియుఁ దద్వచస్సుధాం, ధోరుచు లానఁగా సరిపణుల్ జను లట్లిడి పెంపఁగాఁ బలెన్ ఆము. 5. 140.

2. బంగారులోనగువాని గొలుసు.

చం. విరిసరి వేనలిన్ గళభువిన్ మణివల్లరి యంఘ్రి వజ్రపున్, సరిపణి నాద్రిలోక యను చానకుఁ దానొక సీటువెట్టునం, బగతటినీవతంస మిది పావన మూర్తిగతిం ద్రిధాపరి, స్ఫురణముఁ బూనుకొన్న

విధమున్ వివరించెద నీకు రాఘవా! చంపూరా. 8. 9.

సరిపుచ్చు స. క్రి. (√సరిపోవు.) 1. నాశము చేయు.

సీ. చీడపుర్వ్వొకచెంతఁ జేనిపై సోఁకిన సరిపుచ్చి వైచును సస్యమంత. రామ. శ. 100.

2. సరిపోవునట్లు చేయు.

కం. అని మాటమాట సరిపు,చ్చిన వంచకుఁ దెలిఁగి యతని చేతికిఁ దులని,చ్చె నతండును దాఁచిన తత్తనయుఁ గృతఘ్నునకు సమ్మదంబున నిచ్చెన్. వేం. పంచతం. 1. 790.

సరిపుచ్చుకొను స. క్రి. (సరిపోవు) రుజువు పఱుచుకొను, ఖారారూఢించుకొను.

వ. తన్మాతలు పూర్వకాలంబునఁ దమ మామ పలికిన చతురాగమసంతాన శబ్దంబునకు నర్థంబు వీర యని తమలోఁ దారు సరిపుచ్చుకొని. కళా. 6. 151.

వ. అవ్వనితయు నతండు పూర్వజన్మంబున మణికంధరుం డను గంధర్వ కుమారుండగుటఁ దాను నెఱింగినది గావున నతనికి వట్టివీణె గలుగుట సంభవించునది యని మనంబునకు సరిపుచ్చుకొని సంతసిల్లె. కళా. 7. 280.

సరిపురుషుఁడు వి. వి. అధికుఁడును హీనుఁడును గాని పురుషుఁడు.

కం. కులమున నధికుం డొండెను, గుణమున సరి పురుషుఁ డొండె గుణయుత లగు క,న్యలఁ బెండ్లి యాడు టుచితము, కులహీనుఁడు కులజఁ జేసి కొనఁ జనఁ డెందున్. విజ్ఞా. ఆచా. కాం. 91.

సరిపెట్టు (√సరి^{2}) స. క్రి. నాశము చేయు, చంపు.

ఉ. రాముని పేరి బాణముల రాక్షస నాయకు మీద నార్చియా, రామచెలంగి వైచిన నరాతి భయంకరమై కణంకతోఁ, వేముఱుఁ బోయి దానవుని విండ్లొగిఁ ద్రుంచి కిరీట పంక్తులన్, భీమము మీఱ తుల్చి సరిపెట్టెఁ దదీయశరీరతేజమున్. సీతా. 4. 89.

సీ. కరటితోఁ సరిపెట్టెఁ గటికి కాఁగిట నుగ్గనదిమి మహోదరు వహ్నిసుతుఁడు. రామా. 8. 165.

సరిపెణ (ము) వి. (రూ. సరిపెన) 1. సరిపణి, గొలుసు.

వ. అంకుశపుటలుగుల క్రొక్కారి కుసుములు కులుగతకులు కొనిన యినుప సరిపెణల పెనకువ గలయిట్టి కొమ్మ సింగోటుల గుప్పుడులును, ప్రబం. 1. 78.

వ. పెనురొదలు పొదల మెదలుకొదమతుమ్మెదల పదువు లినుప సరిపెణల పెనుపునఁ బెనుపఱచుచుఁ గనుపట్టె. కళా. 6. 224.

2. కుక్కల మెడలకు కట్టు గొలుసు, ఇనుప గొలుసు.

గీ. సరిపెణఁ బట్టితెచ్చిరి జాగిలముల. మను. 4. 81.

సీ. వడిగాలి వడి నిల్వ వనపోక బలితంపు సరిపెణల్ దునియ వేసరక నిగుడు. శుక. 1. 170.

సీ. జాగిలాల పసిండి సరిపెణల్వదలించి పట్టెడల్దుయు ముడిగట్టువారు. చంద్ర. 2. 65.

3 బంగారు లోనగువాని గొలుసు, లలంతిక,

సీ. అనిలవ టోత్క వాట్య క్రీడఁ దగు లతాలింబోష్ఠులకు సరిపెణ లొసంగె. అని. 1. 41.

తే. చిలికి చొకట్టు సరిపెణల్ ఢక మెసంగు, మంగరంబులు. శుక. 2. 2.0.

సరిపెణ లాలక్తము పూఁత కాటుక తిలకంబు. దశకు. 8. 77.

చం...రఘుపుంగవు నేతువు చూడుమో మునీ,శ్వర కులచంద్ర యీ జలధి కై వలిసిపతి యచ్చగెంపు రా, సరిపెణ మేననీటు గన జందెపువాటుగ వైచెనో యనన్. వాల్మీకి, 2. 8.

కం. వికసించు తమ్మిమందు మ,ధుకరావళి పెడలె వెలుఁగుదొరఁ గనఁగా సా,రకలావంతుడు మును గొం,చక మ్రింగి వెడల్చు నినుపసరిపెణ మనఁగన్. రాజవాహన 3. 80.

సీ. ఇవికాటుకొల్పిన వృద్ధకూర్మము వీఁపు చిప్పైన నెఱచికై చింపఁ జాలు. తే. గీ. పవఁగ ఘర్ఘరగళ గర్తజనిత భూరి, భూభృదురుబిలభరిత భా భా భయంకరారభటీ దీర్ణ దిగ్భిత్తు లగుచుఁ, జెలఁగె సరిపెణలఁబట్టి తెచ్చిన జాగిలములు. మను. 4. 81.

4. ఆభరణ విశేషము.

ఉత్సాహాయుక్తోక్తి. పరిపెణలు ముత్తియంపు ముంగరలు తాళిసరములు రాల్చి పన్నీట పదను మించు, చందన మలంది రంతట సంతసమున. ప్రబం. 1. 278.

సీ. ...నును వెడందయురంబునను జీరి పరిపెణల్ మిన్న జన్నిదముతో మెంగొనంగ...దశా. 7. 27.

సీ. తొగడలు వామంగ్రోవులు తీఁగె మెడనూలు కుతికంటు పరిపెణ గుండ్ల పేరు. హంస. 2. 190.

పరిపెణి — పరిపణి వి. బంగారు తోవగువాని గొలుసు.

సీ. మగరాల మొగముట్టు నిగనిగల్ వెలయార్చు హురుమంజి ముత్తెంపు పరిపెణీలు, చంద్రాంగ. 2. 69,

పరిపెన — పరిపణి వి. బంగారు గొలుసు.

గీ. అనుచుఁ బచ్చల కడియముల్ హారతతులు, తాళి చౌకట్లు జాళువా తగటుపాగ, బంగరు మెఱుంగు నేలువు లుంగరములు, పరిపెనల్ చాలవొసఁగె నజ్జనవరుండు. ఇందు. 1. 85.

పరి(వో)పోలు (√ పరి¹). అ. క్రి. సాటియగు. పోలు.

ఉ. నాకులభీకర దానవ గణంబులతో పరిపోలు వారె కకు. 5. 45.

తే. కాక పరివోలఁజాలునే కమలవైరి యవధి గత దోషమైన యాయతివమొగము. కృ. నై. 3. 181.

పరిపోల్చు స. క్రి. (పరిపోలు) సాటిచేయు.

సీ. ఓర్పుమై నుప్పొండి నుపవాన తుండనీ, మగవాలి పరిపోల్పఁదగదు విధవ. కాశీ. 288.

తే. ఇతర తీర్థంబు పరిపోల్ప నెట్లువచ్చు, దక్షవాటం బునకు మహాస్థానమునకు. భీమ. 3, 129.

పరిపోవు అ. క్రి. (√ పరి¹) సమాపమగు.

వ. ... పెద్దలం జెనకి యోడియు పరిహైతి ననియు పరిపోయి జయించితి ననియు పలర్ధంబు లాడి అము. 6. 68.

2. సమ్మతమగు, అనుకూలమగు.

చం. ఘనమున కొందు రెండు మఱుమంత్రములన్ పరిపోవఁ జెప్పినన్. అము. 4. 265.

మ....ఇతఁడు దోర్లీలాసముల్లాసతం, బనుదేర న్మన మేగి విందులగతిన్ సంధించుచే కార్య మిచ్చిన వాకున్ పరిపోదు మీకు రుచియింపం జోలు నిప్పట్టు నన్. శుక. 3. 364.

3. సరిపడు, కుదురు.

కం. ధరలోఁ గ్రియాన్వయంబుల పరిపోనిద పూర్ణ మనఁగ సన్నుతి కెక్కున్. వసభూ. 4. 72.

ఉ. ఓ! పరిపోదు నిర్వేదలకుం దన యోవను రాణి వానిగాఁ, జేసితొ తొత్తులం బనులు సేయఁగ నిచ్చినఁ బోలదంటనే, వానికి బోర నన్నుఁ గడవం బనిపాటులు సేయు వార లేరి నురఁ ద్రావి మైమ బచి ప్రేలెదు కంటివా పట్టుకొంటివో ! (ఆక్షేపణ మున వ్యతిరేకార్థద్యోతకము) వేం. పంచతం. 1. 266.

4. పర్యాప్తమగు, చాలియుండు, సరిపడు.

ఉ....ఇ భాస్యమన కొంటి కాఁగా పరిపోవ దేకరణిఁ గాంతకు దంతపుఁబావ లిత్తునం, చాసను గ్రుమ్మరన్ ... దశా. 3. 199.

5. నశించు.

తే. ఇది యెఱుంగక యున్న నా కేమి కొదవ? నీకు దెలియక యుండుట నీతిగాదు, చేరి వరు వేఁడు మిమ్మాటఁ జెప్పకున్నఁ, జత్తు పరిపోదు ననుము నిస్సంశయముగ. శుక. 3. 270.

ఉ. ఈతఁడు పద్మతీర్థమున కేగి యొకనొక నాఁడు తత్ప్రయోగధౌత నిజాంగుఁడై చనుకతంబున విప్ర వధాదిపాతక, వ్రాతము దొంటి పుట్టువులఁ బ్రాప్తములైన యమంబులున్ మరు, ద్ధూతఘనాఘనావలులతో పరిహై పరిపోయె నన్నియున్. పాండురంగ. 5. 84.

ఆ. బిగియఁబట్టి యందు బెణఁక నీకడిగెనే, యర్థ మిందుఁ గలదొ యనుతలపున, జెడియ కదియుఁ జత్తు పరిపోదు మాట పట్టిక చెప్పనమచు వీఁక మండె. ప్రభా. 4. 9.

పరిప్రొద్దు — అర్ధరాత్రము.

కం. పరిప్రొద్దున నరుదెంచితి, వరుణోదయ సమయ మెట్టులయ్యె దురంత, స్మరమాయాంధుఁడు గావున

సరరే విప్రుండు తుర్యయామం బనిచెన్. వేం. పంచతం. 4. 288.

కం. అది కడుపు కొలఁదియును దిని సదనమునకు మగిడి వచ్చు సరిప్రొద్దున ని,ట్లద వఁసి యరుగఁ దిరుగం, కొదిచెడయెం జైరు కొన్ని పూఁటలు చనియెన్. వేం. పంచతం. 8. 46.

తే. గీ. దండు మలశంబె పురుషవేదండులకును, గూచిఁ గావింప గుండియల్ గుబ్బురవఁగ, దిగవదివ సంబు సరిప్రొద్దు దిరువేళ, కోదనాదరదూరులై యుండు టరుదె?" రాజవాహన. 2. 68.

వ. వృత్తగీతవాద్యంబులు ప్రవర్తిల్ల సరిప్రొద్దు పోవునందాక జాగరంబు చేసి. కాశీ. 4. 120.

ఉ. .... అ,రానుతు దిక్పరోదనవివారము వీనులఁ బడ్డఁ గావలో నీసరిప్రొద్దు వోవునెడ నెవ్వఁడొకో విలపించుచుండెడున్. సారంగ. 3. 179.

సరిఫేషు (హిం. సర్ పేచ్) వి. (చంద్రవంక వలె నుండు) శిరోభూషావిశేషము. (రూ. సర్పేసు. సరిపేసు.)

సీ చెలువైన కళ లీనఁగల చిన్ని నెలకూన వృథుల వజ్రపు సరిఫేషుగాఁగ. మృత్యుంజయ. 3. 20.

సరిబిత్తరము వి. మల్లవిద్యావిశేషము.

వ. ఊరూణింపును సరిబిత్తరంబును లాగును,వింటాణంబును, తిణిఁగియు. మల్లుపురా. 3. 69,

వ, వక్కి రుణింపు సరిబిత్తరంబును లాగు వృసింహంబును నాదియగు ముప్పది రెండు విన్నాణంబుల నాణెంబు పరీక్షించి హంస. 1. 206.

వ. డొక్కర ముత్తం డొక్కర కుమ్మరింపు జోడింపు సందు సీసంబును కొ. తుమారును సమసీసమ్మును చేబయు కందవంబును కర్ణనంబును తొట్టమకిల్లియు బలిబడుటయు రొండివేటును వణంబును కర్నాతును భారంబును బొంగణయు పెట్లాగును రూణింపును సరిబిత్తరంబును లాగును విటాణంబును ప్రబం. 1. 78.

సరిబేసులు వి. బాలక్రీడా విశేషము.

సీ. ఆమడ సరిబేసులాడి పోవిడిచిన ముదురు వెదుళ్ళలో ముత్తియములు. యయా. 1. 47.

తే. గుబ్బురాఁగిలి ప్రముచ్చులు గోడివట్టె, తెలపాటలు సరిబేసు లీఁకూత, లాదిగా శైశవక్రీడ లాడఁ జట, రామకృష్ణులు గోపదారకులఁ గూడి. వి. పు. 7. 202.

సీ. పెంచుల కేరి రోపిళ్ళు గాలిపటంబు సరిచేసి పుటచెండు బాకిమూట. హంస. 3. 146,

సీ. ఆడాక సరిబేసులాడి పో విడిచిన ముదురు వెదుళ్ళలో ముత్తియములు. యయా. 1. 47.

సరి(రీ)మ సం. వి. స్. పుం. 1. నదక, ప్రాకుట. 2 గాలి.

సరిమాయు అ. క్రి. విషమమగు, చెడు.

సీ. తనరు ప్రాయమునకు పొందలబాట సరిమాయ భాస్కరమధ్యంబు పాడువడఁగ. చంద్రాంగ. 1. 18.

సరిమిన్ను ఆకాశమధ్యము.

సీ. అలుతేని వెలిదీప్తి మెఱుఁగెక్కి సరిమింట జరియించు సంపూర్ణచంద్రుకంబు. భా. రా. అర. 185.

సరియ వి. 1. సందు. 2. రంధ్రము.

సీ. సరియ యనఁ గండి యనఁగను ... రంధ్రమదరు. ఆం. భా. 1. 145.

3. దంతముల సందు.

కం. హారిపద పీతస్థితిఁ గల, సరియమ జట్టెలుక దాఁగె సంవర్తహతిన్, దెరలి మృకండూశ్వపురా, తురతం దక్షతరపేటిఁ దూలినభాతిన్. పాండురంగ. 2. 245.

వ. పేఁదు పెనుముండ్లఁ బండ్ల సరియలు నెలియలు వాటి .. మను. 4. 60.

సరియగు (√సరి^{2}) 1. వశించు.

(వ్యు) "ఈవని సరి=ఈ పని సమాప్తము.

చం. సరియగు నిట్టవెట్టలను పర్వము పంచు. ఆము. 2. 47.

2. సమానమగు.

సీ. సరియయ్యుఁ గాదు నిశ్చలమైన తెగి వొప్పు కాంత యూరులతోడఁ గరభయుగము.

సరియించు స. క్రి. = సరించు. అభ్యంజనమునకు నూనె సిద్ధము చేయు.

సరియు సరుసు స. క్రి. సమముగాఁ బంచు.

కం. తలిదండ్రులు గడియించిన, ములుఁగుఁటలో విత్త
మెల్ల ముందఱకొఱకై, వలపునను సరిపెట్టుచు,
చెలిమిమెయి న్మఱఁగె నొక్క యాడిగరానిన్.
భల్లా. 1. (శ. ర.).
(చూ మఱఁగు)

సరిలము సం. వి. అ న. సలిలము.

సరివచ్చు ద్వా. అ. క్రి. సాటియగు.

తే. ఆద్యులై పేరుగలుగు పదార్థు లవనివరుల
యాగంబులకు సరివచ్చు మిగులఁ గాని. భార.
ఆశ్వ 4. 117.

సీ. నలినాక్షి యైరావణంబు కుథములతో సరి
వచ్చు నీ గుబ్బచన్నుదోయి. కాశీ. 5. 288.

ఉ. అక్కట మీ కుటీర నిలయంబులకున్ సరి రాక
పోయెనే, యిక్కడి రత్నకందరములు. మను.
2. 60.

సీ. సరివచ్చు ననవచ్చు శతమన్యు వీటికి వివిధ దేవా
గార విభ్రమమున. భీమ. 1. 106.

కం. సరివచ్చు నీతిభూతిని, తరణంబులఁ దిమ్మ
ధరణీధవ నందనుఁ డీశ్వరుఁడు యుగంధర శిఖి
కం, ధరకంధరములకు నని జనంబు నుతింపన్.
వరాహ. 1. 32.

సరివాటు వి. (సరి+పాటు) సమభాగము. చెఱి
సగము.

సీ. సరివాటుగాఁగఁ గేసరములు గ్రుచ్చిన కురువింద
విరిగుబ్బసరులతోడ. కళా. 3. 204.

సరివాఁడు వి. సమానుఁడు, తుల్యుఁడు.

మ. .... కంసారితో బోరిలో, సరివాఁడై యరి
మీఁకుఁ బెట్టుట జరాసంధుండు సైరించునే? ఉ.
హరి. 4. 122.

2. తనవారు.

మహాస్రగ్ధర. సరివాండ్రం గూడి యాడెజ్జనవర
మునుఁ డాకైశవక్రీడయందున్. ఇందు. 2.18.

సరిషపము (సర్షపము) సం. వి. అ. పుం. ఆవాలు,

సరిసరి అవ్య. బాగుబాగు,

సీ. సరిసరి బలు పెల్ల సడలెనో యిపుడను భామినీ
మణి నెట్టుఁబాటి చూచి. రసి, 5.160.

సరిసరి వి. సర్వవిధముల సమత్వము.

సీ. పెక్కండ్రవలుకుల నిక్కంబు గొనువది పాసఁ
గఁగ సరిసరిఁ బుట్టెనేని ధర్మమనిరి ధర్మజ్ఞులైన
మహాత్ము లెల్ల. విజ్ఞా. వ్య. కాం 108.

కం. సరిగా నొండొరువులతోఁ బరుసవుఁ బెనఁ
కువలు పెనఁగి పాడికి ధరణీ, శ్వరుసభకు వచ్చి
రేనియు, సరిసరి దండంబు గొనుట సద్ధర్మ మగున్.
విజ్ఞా. ప్రా. కాం. 120.

సరిసర్లు వి. బ. శూద్రులలో నొకజాతివారు.

వ. అందుఁ (శూద్రవంశంబునందు) బద్మ వాయకు
లన వెలమ లన గమ్మ లన సరిసర్లన వంటర్లన
బహుప్రకార శాఖోపశాఖాభిన్నంబులైన మార్గం
బులను. భీమ. 1. 81.

సరిసేయు (√ సరి¹). స. క్రి. 1. సమానము చేయు.

తే. .... మగుడ నేచి పోరఁ దేరు, నెడల సరిసేయ
నగు తడవీక హత్తు. భార. విరా. 2. 15.

2. పోల్చు, ఉపమించు.

సీ. జల్లిమాటలు గాక సరిచేయవచ్చునే నవరంబులీ
శిరోజాతములకు. హంస. 1. 210.

సరిహద్దు వి. పొలిమేర.

సరీసృపము సం. వి. అ. పుం. పాము.

సరుగు అ. క్రి. వర్ధిల్లు, పెరుఁగు,

రగడ. సరిగె నానా లతా జాలములు సాలములు
జరదళులనొప్పె వాచాలములు నీలములు. రాఘ.
2. 6.

సరుడు వి. గఱి లేని సరము. బాణము.

ద్వి. సరుడులు వంకిలు జముదాళ్లుఁ జాల, సరుదుగా
మెఱయ జంద్రాయుధంబులును. సారంగ. 1. 9
పు. 4 పం.

తే. పురుడు వ్రాకువ్వఁగా రానిసరుడు వాని, నలుగు
వారల బరిమార్చు నలుగు వానిఁ, బలుగు
వార్వపు చెక్కడు గలుగువాని, మేలు వాటిల
మిము నెంతు మేలువాని. చంద్రాంగ. 1. 84.

సరుదు వి. 1. ఎల్ల, మేర. పరిహద్దు. 2. వెల్లువ,
వఱద.

సరుదు స. క్రి. సమముగా విభజించు.

తే. చలిది యతఁ డందఱకును రా సరిదిపెట్టు నది తలా యొక ముద్దేఁడు నాఁగించి. పర. 4. 253.

సరుదుకొను స. క్రి. సవరించుకొను.

సీ. సొగసుగాఁ బూదండ జోఁపిన కీల్గొప్పు జాఱఁగా నొకచేత సరుదుకొనుచు. వీథి నాటకము. 25 వం.

సరువు హిం. వి. (రూ. సరుగు) ఒక విదేశవు చెట్టు (వృ. వి.) (శ. ర.).

సరువు సం. విశ. పలుచని, సున్నితమైన, చిన్నదైన.

సరువు సం. వి. ఉ. పుం కత్తిపిడి.

సరూపత సం. వి. ఆ. స్త్రీ. 1. పోలిక, సాదృశ్యము. 2. సారూప్యము అనెడు మోక్ష దశావిశేషము.

సరూపము సం. విశ. 1. సమాన రూపము గలది. 2. పోలినది, సదృశమైనది.

సరె సరియ వి. సందు.

చం...నివ్వరియోగిరంబుతో, మసలు వెలుంగురా చలువమంటలఁ గాల్ కఱకుట్లనంజుడుల్, మెసవి సరిఁతుమే సరెల మేమయి సామిరో వేఁటలాడుచున్. చంద్రాంగ. 2. 46.

సరేను వి. ఒక దినుసు బంక (దీనిని వజ్రమందురు) (శ. ర.)

సరోజము సం. వి. అ. న. తామర, కమలము.

సరోజిని సం. వి. ఈ. స్త్రీ. 1. పద్మము 2. తామర కొలను. 3. పద్మలత. 4. పద్మ సమూహము.

సరోత్సవము సం. వి. అ. పుం. కొంగ.

సరోరుహము సం. వి. అ. న తామర, పద్మము.

సరోవరము సం. వి. అ. న. సరస్సు, కొలను.

సరోషము సం. విశ. 1. రోషముతోఁ గూడినది. 2. క్రుద్ధము.

సర్కము సం. వి. అ. పుం. 1. వాయువు. 2, మనస్సు

సర్కారు హిం. వి. ప్రభుత్వము.

సర్టిఫికెటు ఇం. వి. దే[illegible]ము, [illegible] సర్టిఫికెట్.

సర్గక్రమము సం. వి. అ. పుం. సృష్టి యొక్క విధానము.

సర్గబంధము సం. వి. అ. పుం. పెక్కు సర్గములు గల కావ్యము, మహాకావ్యము. "సర్గబంధో మహాకావ్యమ్" సా. ద.

సర్గము సం. వి. అ. పుం. 1. త్యజించుట, విడుచుట. 2. సృష్టి. 3. ప్రపంచోత్పత్తి. 4. ప్రకృతి, విశ్వము. 5. సహజగుణము, స్వభావము. 6. నిశ్చయము, నిర్ణయము, 7. అంగీకారము, ఒప్పుదల. 8. అధ్యాయము, గ్రంథమందలి భాగము 9. ఉద్యమము, ఉత్సాహము, పురోగమనము, 10. విసర్జనము (మలాదుల యొక్క). 11. మోహము మూర్ఛ. 12. (వైదికము) అశ్వము.

సర్గుఁడు సం. వి. అ. పుం. శివుఁడు.

సర్జకము సం. వి. అ. పుం. 1. జీవకము అను గంధద్రవ్యము. 2. వేఁగిస, సాలము (వృ. వి.).

సర్జనము సం. వి. అ. పుం. 1. విసర్జించుట 2. విడుదల చేయుట, 3. సృష్టించుట. 4. మలాదులను విడుచుట. 5. సేనాపృష్ఠభాగము.

సర్జము సం. వి. అ. పుం. 1. సాలము, మద్ది (వృ. వి.). 2. సాలవృక్ష నిర్యాసము. 3. కలపకు పనికి వచ్చు ఒక విధమైన చెట్టు (వృ. వి.).

సర్జరసము సం. వి. అ. పుం. 1. యక్షధూపము. 2. వాద్యభాండ విశేషము (శ. ర.).

సర్జి(కా) సం. వి. ఇ. ఈ. ఆ. స్త్రీ. సరోవర తీరములందు లభించు నొకవిధమైన లవణము (Natron).

సర్జికాక్షారము సం. వి. అ. పుం. సజాకారము. (శ. ర.).

సర్జువు సం. వి. ఉ. పుం. వర్తకుడు, వ్యాపారి,

సర్జువు సం. వి. ఉ. స్త్రీ 1. మెఱుపు. విద్యుల్లత. 2. కంఠహారము. 3. పోవుట, వెడలించుట,

సర్జ్యము సం. వి. అ. పుం. సాల వృక్ష నిర్యాసము.

సర్దు వి. సరుదు.

సర్పచ్ఛత్రము సం. వి. అ. న. కుక్కగొడుగు.

సర్పణము సం. వి. అ. న. 1. ప్రాకుట, జారుట. 1. వక్రగమనము, మెలికలుగా నడచుట. 3. భూమికి సమాంతరమైన బాణప్రసరణము.

సర్పతృణము సం. వి. అ. పుం. ముంగిస.

సర్పధారకుఁడు సం. వి. అ. పుం. పాములవాడు.

సర్పభుక్కు సం. వి. క్. పుం. 1. నెమలి. 2 కొంగ 3. పెద్దపాము.

సర్పమణి సం. వి. ఇ. పుం. పాము పడగపై నుండు మణి.

సర్పము సం. వి. అ. పుం. పాము. 2. వక్రగమనము. 3. జారుట ప్రాకుట, 4. ప్రవహించుట. అశ్లేషా నక్షత్ర కూటము. 6. ఒక మ్లేచ్ఛజాతి.

సర్పవిత్తు సం. వి. ద్. పుం. పాములవాఁడు, పాముల మంత్రగాఁడు,

సర్పశిరము సం. వి. స్. పుం. అభినయ హస్త విశేషము.

సర్పసత్రము సం. వి. అ. న. సర్పయాగము.

సర్పహము సం. వి. న్. పుం. ముంగిస.

సర్పహుఁడు సం. వి. న్. పుం. గరుడుఁడు.

సర్పాంకుశము వి. మల్లబంధ విశేషము.
వ. లోలిత్తరి వెలిబిత్తరి సర్పాంకుశంబును అల్లి మత్తును మల్లు పురా. 3.69.

సర్పారాతి సం. వి. ఇ. పుం. 1. గరుడుఁడు. 2. నెమలి. 3. ముంగిస.

సర్పారి సం. వి. ఇ. పుం. — సర్పారాతి.

సర్పావాసము సం. వి. అ. న. గంధపుచెట్టు.

సర్పాశనము సం. వి. అ. పుం. నెమలి,

సర్పి సం. విశే. న్. 1. ప్రాకునది. 2. జారునది. 2. మెలికలుగాఁ బోవునది, వంకరగా నడచునది. 3. కదలునది, నడచునది.

సర్పి సం. వి. స్. న. నేయి.

సర్పి (దేశ్య.) ఒక విధమైన చర్మవ్యాధి.

సర్పిణి సం. వి. ఈ. స్త్రీ. 1. ఆడుపాము. 2. ఒక ఓషధి (వృ. వి.).

సర్పిష్మంతము సం. విశే. త్. నేతితోఁ దయారు చేయఁబడినది, నేయి కలది.

సర్పెన – సరిపణి వి. బంగారు లోనగువాని గొలుసు,
సీ. .... చిటిలు గంధముతోడి జీని సర్పెన చిక్కమినిమిడుప్పటి దోఁచు పసపుటెక్కు. భోజనుతా. 1. 39.

సర్పేశ్వరుఁడు సం. వి. అ పుం. వాసుకి, నాగరాజు.

సర్పేష్టము సం. వి. అ. న. గంధపు చెట్టు.

సర్మము సం. అ. పుం. 1. వెళ్ళుట. చలనము. 2. ఆకాశము. 3. స్వర్గము. న. న్. సౌఖ్యము.

సర్మఠి సం. వి. ఆ. స్త్రీ బాలెంత కిచ్చెడు మందు, కాయము (శ. ర).

సర్వంకషము సం. విశే. (అ. ఆ. అ.). 1. సర్వమును నాశనము చేయునది. 2. సర్వశక్తిమంతము.

సర్వంకషుఁడు సం. వి. అ. పుం. 1. దుష్టుఁడు. 2. కుటిలుఁడు. 3. దుర్జనుఁడు.

సర్వంసహ సం. వి. ఆ. స్త్రీ. అన్నింటిని మోయునది, భూమి.

సర్వకము సం. విశే. 1. అంతయు, అన్నియు. 2. మొత్తము, పూర్తి.

సర్వకరు(ర్మ)ఁడు సం. వి అ. (న్). పుం. శివుఁడు,

సర్వకర్మీణము సం. విశే. అన్ని పనులను చేయునది.

సర్వకాలీనము సం. విశే. 1. అన్ని కాలములందు ఉండునది. 2. శాశ్వతమైనది.

సర్వకేశి సం. వి. న్. పుం. 1. నటుఁడు. 2. అభినేత.

సర్వగ సం. వి ఆ. స్త్రీ. ప్రియంగు వృక్షము (వృ. వి.)

సర్వగము అంతట నిండి యున్నది, అంతట వ్యాపించినది. వి. అ. న. 1. బ్రహ్మము 2. పరమాత్మ, 3. ఆత్మ.

సర్వజనీనము సం. విశే. 1. ఎల్లరకుఁ దెలిసినది. 2. ప్రఖ్యాతము, ప్రసిద్ధము. 3, ఎల్లరకు హితమైనది.

సర్వజిత్తు సం. విశే. త్. 1. సర్వమును జయించునది. 2. అప్రతిమానము

సర్వజిత్తు సం. వి. త్. పుం. ఒక సంవత్సరము పేరు

సర్వజ్ఞుఁడు సం. వి. అ. పుం. 1. అన్నియుఁ దెలిసినవాఁడు. 2. శివుఁడు 3. బుద్ధుఁడు, 4. పరమాత్ముఁడు.

సర్వతః సం. అవ్య. 1, అన్ని దిక్కుల నుండి. 2. అంతట, అన్ని దిక్కులందు. 3. పూర్తిగా అంతయు,

సర్వతశ్శుభ సం. వి. అ. స్త్రీ. ప్రియంగు వృక్షము (వృ. వి.).

సర్వతోగామి సం. విశే. 1. అంతటను సంచరించునది. 2. ఎచ్చటికైనను పోఁగలది,

సర్వతోభద్ర సం. వి. అ. స్త్రీ. నర్తకి, నటి.

సర్వతోభద్రము సం. వి. అ. పుం. 1. విష్ణుదేవుని రథము. 2. వెదురు, కీచకము. 3. పద్య బంధ విశేషము. 4. నాల్గు దిక్కులందు ద్వారములు గల భవనము. 5. నింబవృక్షము. 6. సేనావ్యూహ విశేషము

సర్వతోముఖము సం. విశే. 1. అన్ని విధములయినది. 2. అపరిమితమైనది. 3. సంపూర్ణమైనది.

సర్వతోముఖము సం. వి అ. పుం. 1. ఆత్మ చైతన్యము. 2. స్వర్గము, వి. అ. న. 1. జలము 2. ఆకాశము.

సర్వతోముఖుఁడు సం. వి. అ. పుం. 1. బ్రహ్మ. 2. శివుఁడు. 3. పరమాత్ముఁడు. 4 బ్రాహ్మణుఁడు 5. అగ్ని.

సర్వత్ర సం. అవ్య. 1. అంతట. అన్ని చోటులందు: 2. అన్ని వేళలందు.

కం. ధాత్రీశుల కర్జున, సర్వత్ర జయముఁ బుత్రుచేఁ
బరాభవముఁ గనం, బాత్రము ... ... జైమి
7 ఆ.

సర్వత్రగామి సం. వి. న్. పుం. వాయువు.

సర్వత్రగుఁడు సం. వి అ. పుం =సర్వత్రగామి.

సర్వథా సం. అవ్య. 1. అన్ని విధముల 2. పూర్తిగా, బొత్తిగా. 3. కేవలముగా, నిశ్చయముగా. 4 ఎల్లవేళలయందు. 5. అతిశయముగా, అత్యంతముగా.

సర్వదమనుఁడు సం. వి అ. పుం. 1. అన్నిటిని వశపఱచుకొనువాఁడు. అజేయుఁడు. 2. శకుంతలా దుష్యంతుల పుత్త్రుఁడు. భరతుఁడు.

సర్వదర్శన సంగ్రహము సం. వి. అ. పుం. సాంఖ్యాది షడ్దర్శనముల సిద్ధాంతముల క్రోడీకరించి మాధవాచార్యులు వ్రాసిన గ్రంథము.

సర్వదా సం. అవ్య. అన్నివేళలందు, ఎల్లప్పుడు, శాశ్వతముగా.

కం. ఒక వర్షశతంబున నొం,డొక కల్పమునందుఁ
గల ప్రయోజనలాభం,బొక దివసంబున నానంద
కాననమునందు సర్వదా సిద్ధించున్. కాశీ 7 ఆ.

సర్వదుంబలా హిం వి పన్ను లేని మాన్యము,

సర్వధనము సం. వి అ న. (గణితమున) క్రమవర్ధమానములైన యంకెలు గల యొక సంఖ్యయందలి అంకెల మొత్తము.

సర్వవేదముఖుఁడు సం. వి అ. పుం. అగ్ని.

సర్వధారి సం. విశే. న్. సర్వమును ధరించినది.

సర్వధారి సం వి. న్. పుం. ఒక సంవత్సరము పేరు.

సర్వధురీణము సం. వి అ. పుం. అన్ని బరువులు మోసెడి యెద్దు.

సర్వనామము సం వి. న్. న (వ్యాక.) నామమునకు మాఱుగా నుపయోగింపఁదగిన పదము. (సర్వాది పదములు సర్వనామములు.)

సర్వభక్ష సం. వి. అ. స్త్రీ. ఆడుమేక, మేకపెంటి.

సర్వభక్షకుఁడు సం. వి. అ. పుం. అన్నింటిని భక్షించువాఁడు, అగ్ని.

సర్వమంగళ సం. వి. అ. స్త్రీ. పార్వతి.

సర్వమంగళము విశే. శూన్యము.

ఉ. వండిన చొప్పునుం బొగపువాసనయుం బొగ
పాఱు చందమున్. భాండ సమృద్ధిసంపదయుఁ
గాన విభూతియు సర్వమంగళం బండజయానరిత్త
ప్రియమాడెదు నేఁడును భోజనంబు లే, కుండుట
గానవచ్చె వసితోత్పలగంధియు నేమి మాయయో.
భీమ. 2. 183.

సర్వమాన్యము సం. వి. అ. న. ఏవిధమగు పన్నులేక గౌరవార్థము ఇచ్చిన గ్రామము లేక భూమి.
సీ. మాకందవని సర్వమాన్యంబు చేసెదఁ బ్రకటింపుడీ నన్నుఁ బికములార! కమలాకరంబుఁ గానుక పట్టు గొనఁగెద నెంచుఁడీ హంసవంచలార! చంద్రాంగ 4 92.

సర్వము సం. సర్వా. 1. ఎల్ల, అన్ని.

సర్వము సం. విశే. 1 పూర్ణమైనది 2. నిశ్శేషమైనది వి. న. జలము.

సర్వమూషకము సం. వి. అ. పుం. అన్నింటిని దొంగిలించునది, కాలము.

సర్వరసము సం. వి. అ. పుం. 1. సాలవృక్షపు నిర్యాసము. 2 బంక, ఉప్పు, ఉప్పుదనము. 3. ఒక విధమైన యంత్రము.

సర్వరసుఁడు సం. వి. అ. పుం. విద్వాంసుడు.

సర్వరి సం. వి. ఈ. స్త్రీ. — శర్వరి.

సర్వల(లి) సం. వి. అ. ఈ. స్త్రీ. చిల్లకోల, తోమరము.

సర్వలగ్గ మి వి. శత్రుసేనలు నలువంకల నుండి కోట నెగఁబ్రాకుట.
వ. రాజవాహనుండు కంటంబులు వాడుగలచి కోపాటోపం బంకురింప శంకారహితంబుం గారపూర్వకంబుగా రేపు సర్వలగ్గయని చాటి పంపించి. రాజవాహన 5. 34.

సర్వలింగి సం. వి. న్. పుం. 1. మోసగాఁడు, కపటవేషధారి. 2. వేదబాహ్యుఁడు, పాషండుఁడు.

సర్వలోహము సం. వి. అ. పుం ఇనుపబాణము

సర్వవల్లభ సం. వి. ఆ. స్త్రీ కులట, వేశ్య.

సర్వవేదుఁడు సం. వి. స్. పుం. సర్వసంపదలను దక్షిణగా నిచ్చి యజ్ఞము చేయువాఁడు.

సర్వవ్యాపి సం. విశే. న్. అంతటను అలము కొన్నది, అంతట నిండినది.

సర్వశః సం అవ్య. 1 పూర్తిగా, నిశ్శేషముగా. 2. అంతటను, సర్వత్ర. 3 అన్ని దిక్కులందును

సర్వసంగతము సం. వి అ పుం. త్వరగాఁ బంటకు వచ్చు నొక విధమైన వరి.

సర్వసహా సం వి. ఆ స్త్రీ. = సర్వంసహా.

సర్వసాక్షి సం. వి. న్. పుం. 1. పరమాత్మ 2. వాయుదేవుఁడు. 3. అగ్నిదేవుఁడు.

సర్వసిద్ధాంతము సం. వి అ. పుం అన్ని మతముల వారి చేతను అంగీకరింపఁబడిన సిద్ధాంతము.

సర్వసిద్ధి సం వి. ఇ స్త్రీ సర్వతోముఖమైన విజయము.

సర్వసిద్ధి సం. వి. ఇ. పుం. బిల్వవృక్షము (వృ. వి.).

సర్వస్వము సం. వి. అ న 1 అంతయు, మొత్తము 2. ఒకని సమస్తమైన సొత్తు 3. సారము. తత్త్వము.

సర్వహరము సం. వి. అ. పుం మృత్యువు, మరణము.

సర్వహితము సం వి. అ. న మిరియము (Black Pepper).

సర్వాంగము సం. వి. అ. న 1. శరీరమంతయు. 2 వేదాంగము లన్నియు.

సర్వాంగీణము సం. విశే 1. అన్ని యంగములకు సంబంధించినది 2. అన్ని యంగము లందును వ్యాపించినది.

సర్వాంగుఁడు సం. వి అ. పుం. శివుఁడు.

సర్వాకారము సం అవ్య పూర్తిగా, సమగ్రముగా. (సమాసమునందు వాడఁబడును.)

సర్వాణి సం వి. ఈ స్త్రీ (చూ. శర్వాణి)

సర్వాత్ముఁడు సం. వి న్. పుం. శివుఁడు.

సర్వాధ్యక్షుఁడు సం. వి. అ. పుం. సర్వ విషయము లను బర్యవేక్షించువాఁడు.

సర్వానుక్రమణి(క) సం వి. ఆ ఈ. స్త్రీ. సర్వ విషయముల పట్టిక (సూచిక)

సర్వానుభూతి సం వి. ఇ స్త్రీ. తెల్లతెగడ (వృ.వి.). (శ. ర.)

సర్వాన్నీనము సం. విశే అన్ని విధములైన యాహార పదార్థములను భక్షించునది.

సర్వాభిసంధి సం వి న్. పుం 1. అపనిందా ప్రచారకుఁడు. 2. కపట ధార్మికుఁడు.

సర్వాభిసారము సం. వి. అ పుం. చతురంగ సమేతమైన సైన్యము.

సర్వార్థసాధిక సం. వి. ఆ. స్త్రీ. దుర్గాదేవి.

సర్వార్థసిద్ధుఁడు సం. వి. అ. పుం. బుద్ధభగవానుఁడు.

సర్వావసరము సం. వి. అ. పుం. అర్ధరాత్రము.

సర్వే ఆం. వి. పొలములను కొలుచుట మొదలగు పనులు.

సర్వేశుఁడు సం. వి. అ. పుం. 1. పరమాత్ముఁడు. 2. సర్వమునకు ప్రభువు, రాజాధిరాజు.

సర్వేశ్వరుఁడు సం. వి. అ. పుం. చూ. సర్వేశుఁడు.

సర్వౌఘము సం. వి. అ. పుం. సర్వాతిసారము.

సర్షపము సం. వి. అ. పుం. ఆవాలు (రూ. సరిషపము) 2. ఒక అల్పమైన తూకపు కొల. 3. ఒక విధమైన విషము.

సట్టు వి. ప్రుక్కుట యందగు ధ్వన్యనుకరణము.

"వెలుఁగులతేని వేవెలుఁగు వేఁడిమి సట్టున ప్రుక్కు" చంద్రా. 2ఆ. (శ. ర.)

సల వి. (క. స. ల.) 1. ప్రవేశము.

సీ. వేశరిసామి నీ వీ పట్టు సూడుము బోయనీవాసల చాయ కావుము. ప్రబం. 1. 193.

2. వత్తి, వర్తిక.

చం. పొలికలనెల్ల గోసికొనిపోయెడు వారును బోయి పోటులన్ సలలిడువారు .... కుమా. సం. 11. 774.

సీ. గఱిగాన.. ఎసళంబుతోఁ దాఁకునీటులు గుమిసిన బలువోటులకుఁ జల్లు సలలు గాఁగ ...కుమా. సం. 11. 692.

3. ఏటి కాలువ లోనగువాని నీళ్ళు అవలికిఁ బోవుటకు నడుమ నడ్డముగా నిలపెడు జల్లి తడక. (శ. ర.)

సలక వి. 1. చిన్నగోనె (చూ. అడిగము) 2. రెండున్నర తూము. (శ. ర.)

సలక్షణము సం. విశే (అ. ఆ. అ.) సమాన లక్షణములు కలది.

సలగ వి సలగపాఱ.

సలగపాఱ వి. పాఱచిప్ప.

గీ. మఱియు దొరికిన గొడ్డలి మచ్చుకత్తి, సలకపాఱయు మొదలుగాఁ గలిగినట్టి, సాధనంబులు, విప్ర. 4, 3.

సలగము వి పక్ష, మలము.

సలగ్నకము సం. విశే. హామీ యిచ్చి సంపాదింపఁబడినది అప్పు.

సలజ్జము సం. విశే. (అ. ఆ. అ.) 1. సిగ్గు గలది. 2. వినయము గలది.

సలము సం. వి. అ. న జలము.

సలరేవు చెలరేఁగు. అ. క్రి విజృంభించు.

కం. తలలు తెగిపడిన నట్టలు ... సలరేవంబొడిరె నుగ్రసమరాగ్రమునన్. కుమా. సం. 11. 690.

సలలితము సం. విశే. మనోహరము.

కం. అలిఁ బదములతో నర్థము సలలితమగు నెచట నది ప్రసారము కృతులన్, శలిపపుఁ బయ్యెదలో నన్, దొలకాడెదు నలుదచన్నుదోయిని బోలెన్. కావ్యా. 4. ఉల్లా. 83 వ.

సలవ వి. సలగ.

సలసల వి. క్రాగుట యందును, తెర్లుట యందును నగు ధ్వన్యనుకరణము.

సీ. పన్నీరముచు నన్ను భ్రమయించి యక్కటా! సలసలఁ గ్రాఁగు క్రొంజముర చల్లి. చంద్రాంగ. 4. 17.

"సరసిపై నీరు సలసల దెరలె" పాండు. 1. ఆ.

కం. ఆతో నేకాదశనరు, లాలోల ప్రళయ దహన హాశహాశిహేలా, శిలాత్మ దేహాకరణ, జ్వాలంచేఁ దజ్జలంబు సలసల గ్రాఁగన్. వరాహ. 10. 80.

కం. సలసల గ్రాఁగెను తైలము, కొలఁదియెఱుఁగ దలఁచుభంగి గుణరత్ననము, జ్వలుఁడు గుభిల్లున మలికెను, జలనిధిలో నస్తమించు జలజాప్తక్రియన్. ద్వా 6. 126.

సలహా హిం. వి. 1. ఆలోచన. 2. సమ్మతి.

సలాక (సం. శలాకా) 1. బంగారు లోనగువాని కమ్మి.

ఆ. వె. కెంపుజాల నడుమ సొంపారుపసిఁడిస, లాకపోలె సీత లలిఁ దనర్చె. అ రా. యుద్ధ. 579.

సీ. ... కదఁగి వంచాగ్నుల వడు చక్కి నిలుచుచో లలితమౌ పసిఁడి సలాక తోఁక ... దశా. 5. 81.

2. వెదురు మొదలగువాని బ్రద్ద.

కం. చీసిన వెదురు సలాకలు, నేసిన యరుదల కిఱంది నిడుమంచములన్, దోసాలి కటకుటీర విలాసిని రమియించె మిండల సహస్రములన్. క్రీడా. 1. 70.

ఉ. సారథ మొందుకాంచనపు జంత్రపు పుత్రికవాగ్విలాసము, ల్వారక చేర్చు రత్నపుసలాక తిరంబగు రూపుఁ జెందు తో,ల్కారు మెఱుంగు జీవకళఁ గాంచిన చిత్తరు బొమ్మ యాన శృం,గారిణి యామధాసరసిఁగా మతిసేయఁగ వచ్చు నెచ్చెలిన్. హంస. 1. 64.

ఉ. ప్రస్నని మేను పుష్పలత పైఁడిసలాక ప్రసూన సాయకం,బు విక్ర. 8.47.

సలాపము వి. సముద్రములో ముత్యాలచిప్ప లేఱుట.

సలాము వి. (హి. సలామ్) నమస్కారము, వందనము

రగడ. భ్రమరస్థలమునఁ బరఁగు బలాఢ్యస్వామి సలా మని సత్కార మెత్తుచే. హంస. 4. 218.

సలాముచేయు క్రి. నమస్కరించు.

సీ వేటారుతునియలు వేయుమేలైన వ,జీర్లు వచ్చి సలాము చేసి నిలువ. సారంగ. 1. 62.

సీ. చలువదువ్వలువ కుచ్చెలయచే ముత్తెముల్ పదనఖప్రతతకు సలాము సేయు. శుక. 1. 200.

చం. అని తలపోసి యేనిటు రయంబునఁ దెచ్చితి నిత్తురంగముం, గనుఁగొను మిత్తురంగము వికల్పిత విఘ్నంహేషచేఁ బరా, కని మువారుమ్మరుమ్మ్రుదు ముఖంబున పారెకు పారెకున్ సలా, మొనరుచు దీనిఁ గైకొని జయోన్నతిఁ జెందుము రాజనందనా! కువల. 2. 48.

చం. సరిగ సలాము చేసి ముడిసన్నపు ప్రాళ్ళు ధరించి మల్లుకై, బిరబిర తావకంబు లిడి పేర్కొని మీసలు దువ్వి. ప్రబం. 1. 8.

సలి వి. సందడి, అలికిడి.

కం. సలి చప్పుడు లేకమ్మాయిఁ, దొలఁగిన సైన్యంబు లెల్లఁ దొడిమూరంగా, గలఁయఁబడి. ఉ. హరి. 8.31.

సలించె అ. క్రి. చలించె.

వ. చఱచి పోక చాలింపక సలింపక. ఉ. హరి. 4. 248. (శ. ర.).

మ. అసిరోముందు రథాంగమాత్రనయనుం డాభీల నీలాంగుఁ డుర్వి సలింపంగ బదాతియై నడిచె. హరి. ఉ. 0. 81.

సలికము విశే. అల్పము, శ. ర.

సలిగ వి (త. చలిగై. క. తు. సలిగె) 1. ఆశ్రయము ప్రాపు.

సీ. సలిగయం చవఁగ నాశ్రయబలంబు చెలంగు.... ఆం. భా. 2. 221.

కం. ఆఁకుకక మాయింటికిరా, వల దనుచుట్టంబు నాగ(క)వాసములోవన్, గలదో చూతమయాచెలి, సలిగభయం బేల రమ్ము సద్గుణశీలా! ఉత్తర హరి శ్వం. 4. 126.

2. కూడని స్వాతంత్ర్యము.

సీ. ఔర బాగాయె నీకేమి యంత సలిగ, యీమె శివభక్తురా లని యెఱుకలేక, యతని గర్హించె బొప్పునే యనుచుఁ గనలి, సుదతి యొక్కతె గట్టిగా జుట్టువట్టె. పార్వ. 4. 121.

సలితము వి కొలువుడుకానిని కొలువునుండి త్రోయుట (కొలువునందు చేర్చుకొనుట లావణము) శ. ర.

సలిలకుంతలము సం. వి. అ. పుం. నాచు, శైవలము.

సలిలక్రియ సం. వి. ఆ. స్త్రీ అంత్య క్రియలందు శవమునకు స్నానము చేయించుట.

సలిలము సం. వి. అ. న. 1. నీరు, జలము, ఉత్తరాషాఢానక్షత్ర కూటము.

సలిలరయము సం. వి. అ. పుం. జలప్రవాహము, ఏఱు.

సలిలాశయము సం. వి. అ. పుం. 1.కొలను. 2 నీటిని నిలువచేయు తొట్టె.

సలిలేంధనము సం. వి. అ. పుం. బడబాగ్ని.

సలిలోపప్లవము సం. వి. అ. పుం. వఱద 2. జలప్రళయము.

సలీలము సం. విశే. 1. విలాసముగలది. 2. ఒయ్యార

మైనది. 3. భావవ్యంజక మైనది. 4. శృంగార మైనది.

సలీసు హిం. విశే. సులభమైనది.

సలుగ వి. ధాన్యము కొలుచునప్పుడు నిర్ణీత సంఖ్య ముగిసినతోడనే గుఱుతుకై దోసిటతో నెత్తి పోసెడు ధాన్యపుకుప్ప. 2. కొలుచు వానికి పుట్టికింతయని యిచ్చెడు పెచ్చు ధాన్యము. 3. పెచ్చు. 4. రూపాయలు లోనగునవి యెంచునపుడు నిర్ణీత సంఖ్య ముగిసిన తోడనే గుఱుతుకై యెత్తి యుంచెడు రూపాయల లోనగునవి. (చూ. సలువ) (దీనినే సలగ యని వాడెదరు.)

సలుగు వి. వరాహము, పంది.

సీ. ఒకచేత సలుగొంట నొక దుప్పికొదమగా నొక్క డూఁచిన యూఁపు లుప్పతిల్లె. కళా. 4. 93.

కం. ఎలుగుల మలుగుల సలుగుల, గులగులలుగఁ జేసి పట్టుకొలి విట్టలుతం బలుగుల సలుగుల ములుగులఁ గలఁగంగాఁ జేసి రట్టిగట్టి కిరాతున్. రాజవాహన. 3. 60.

సలుప వి. కుమ్మరివాని యొకానొక పనిముట్టు.

అ. సలుపకడవ రాయి సారె కలాసంబు కట్టె యినుము, జల్లికడవముల్లు, మంటిముంత గుబ్బ ప్రమాను నావంబును, మన్ను మోయఁబోఁతు మల యుచుండు. హంస. 5 5.

సలుపు (ల్పు) (రూ. చేలుపు) స. క్రి. 1. కావించు, చేయు.

గీ. ఆశరచ్ఛేదనము తృణప్రాయముగను సలుపుచే వింత యదియ కావలెనటన్న. దశా. 1. 287.

సీ హరిని వినుతియించు నంచు నానావేద శాస్త్రముల్ ఖిలముగా సల్పువారు దశా. 3. 76.

2. కడపు.

ద్వి. ఎలమి శుక్రుఁడు పురోహితుఁడు గా కడిమి, వెలయు రాజ్యము పెక్కువేలేడు, లందు సలుపుచు ...రం. రా. ఉ. 160. పు. 20 పం.

సలుపు అ. క్రి. (కుఱుపు మొదలగునవి) బాధ కలిగించు (సళుపు అని శ. ర. చి. ని., ప్రౌ) వ్యావ.) పుండు సలుపుచున్నది. కుఱుపు సలుపుచున్నది. పండ్లు సలుపుచున్నవి.

సలుపు వి. 1. పుండు, కుఱుపు. మొ. వానివలనఁ గలిగెడి బాధా విశేషము. శి. పాంగ. 2. 33.

సీ. వంతగాని వెకారము కారెడువెత, ... కొంద లంబు, సలుపు కోలి యనంగఁ బరుస్కృత అం భా. 1. 150.

(వ్యావ.) మంట, పోటు, సలుపు అధికముగా నున్నవి.

2. బాధ.

ద్వి. ఇంటిలొమ్మదిలఁ బడి యేడ్చుచు నొడలి సలుపున వడలుచు జడిఁగొని దొరుగు, కన్నీరు పోవఁ" ద్వి. శి. సా. 2. 33. పు. 19 పం.

సలువ వి. అధికము, పెచ్చు. (సలుగు యొక్క రూపాంతరము).

సలోకత సం. వి. అ. స్త్రీ. 1. ఒకే లోకము నందుండుట. 2. ఆరాధింపబడిన దేవత యుండు లోకము నందుండుట (చతుర్విధ ముక్తులలో నొకటి. చూ. సాలోక్యము)

సల్లకి సం. వి. ఈ. స్త్రీ. (రూ. సల్లక్. అ. స్త్రీ.) అందుకుచెట్టు (వృ. వి.).

సల్లపనము సం. వి. అ. న. సల్లాపము.

చం... వాక్యవిస్తరచతురత్వ మేర్పడఁగ సల్లపనం బొనరించు. భార. విరా. 309.

సల్లాపము సం. వి అ. పుం పరస్పరము సంభాషించు.

సవ వి. జాడ. (దీని యామ్రేడిత రూపము సవసవ)

వ. అప్పరిమళంబు సవ పట్టుకొనిపోయి. కాశీ. 4. 123.

కం. ఆసవ యెయ్యది నెఱిఁగి మృగోమర వెను వెంటఁ బోవ వదలించి గత, క్రమఁ డయి చేతికిఁ గాని ద్రేపె న్నను నిట్లు రోషవివశుం డగుచున్. రాజశే. 2 32.

2. క్రమము.

కం. రవిశశికుజబుధసురగురు, కవి భానుజ రాహు కేతుగణములు వాకున్, దవిలి ఘటంబున నుండును, సవనిత్తురుగాత సకలసంపద లెవుడున్. అప్పక. 35

3. ఛాయ.

కం. సవరాలఁ దెగడి నీలపు, సవరాలుచు కురులు

దవరుజవరాలి కొలంబు విరాలి దెలుప వచ్చెను, శావరావియ్యంపు మోము దులకింపంగన్. ప్రబం. 1. 450.

సవతాణము దే. వి. పిడుకుఁ గట్టఁబడి స్వరభేదమును దెలుపుతీఁగెలలో నొకటి. 2. స్వరస్థానవిశేషము.

ద్వి. తవరుచు మొగబాళమును సవతాణమును ... సారణయుఁ దలిర్ప సంప్రీతి నిపుణంగ. పన. పు. 70 పు. 28 పం.

సవడి వి. 1. ఆయుధ విశేషము.

చం సవళులు భిండివాలములు శక్తులు శంఖులు తోమరంబులున్ .... కుమా. సం. 11. 679.

సీ కనుమూడ్కఁ దునియలుగా చేయ విలుకానిఁ గని దలఁచదవైచు సవడికాని. కుమా. సం. 1 .610.

2. (సవ్వడి యొక్క రూపాం.) జోడ.

సీ. ... రమణఁ జెంచిన మయూరమ్ములు వేలుపు కన్నెల కరతాళగతులఁ వాడు, వసివ వందుల వని చెప్ప నమరుశైవ, సవడి గ్రహరాజు మేడల సవరణలను, మేటితొడవులు నిట్టట్ట పాటి వమచు, జగము లోపల మఱివేఱె పొగడనేల? శై. శ్రీరంగ. 4. 998.

మ. కవిరాజార్పిత వాక్యకోశ గృహరంగ ద్వాక్య మాణిక్యముల్, సవడిన్ బ్రుచ్చిలి పోఁక వక్రకయివన్ జట్టియఁగాఁ జూచుమా, నవదేహంబుల నందిగంతలనె మందవ్యాప్తి వర్తించు దుష్కవి చోరావళి నిల్వనేర్చునె సుధీ చంద్రాతపస్ఫూర్తికిన్, హ. వరాహ. పు. 1,1.

సవతాలు వి. (సవతి+అలు) సవతి.

చం. ... ఇవ్వనితకు నేమగూర్తుఁ దెలువా సవతాలవ వోర్తుఁ గల్గునీమను విదియేల లక్ష్మణ కుమారు వినిర్జితమారుఁ బొందు ... భా. రా. అర. 148.

కం. సవతాలికిఁ బతివలచిన, వవుఁగా కని యతని యిచ్చ కమరూపముగాఁ దివిరి వడచువతి. భార. అను. 5. 272.

వ. యయుయుత్సుండు ... ధర్మనందను బలంబులం గలసె వది యట్టిదకాక సవతాలి ప్రజలు పొంద నేర్తురె. భార. భీష్మ. 1.168.

తే. దాసి యైన సవతాలికిఁ దల్లిపములు, నేసి వలఁగంగ, భార. అను. 1. 205.

సవతి (స. సపత్ని. త. సవత్తి. క. తు. సవతి). సపత్ని, సమానభర్తగల స్త్రీలలో నొకతె.

కం. కాంచికొని కొడుకు నడిగెన, శే చవవున నాలు మగడశే వంమిచ్చెం, జూచెద మనుసవతులచే, నీచులుకదనంబు చేరనీకుము కృష్ణా! ఉ.హరి. 2.78.

సీ. సవతులఁ గొనియాడు సఖులఁబోలె. ఆం. భా. 2. 115.

ద్వి. సరసంపు మాతల్లి సవతి మేల్పంతి. మఱి యొప్పఁజిత్రాంగి మాపినతల్లి. సారంగ. 1. 94. పు. 20 పం.

వ. వసుమతికి సవతియనందగు వసుమతీదేవి యగ్రమహిషిగా. దశకు. 2.4.

సవతితల్లి వి. మాఱుతల్లి, విమాత.

సవతిపోరు సవతుల కయ్యము.

చం. హృదయము వ్రేఁగొకింత శమియించెను. జెల్వపుఁ గ్రొవ్వు పెంపునం, బొదలెడు రంభకున్ సవతి పోరు ఘటించుట కంకురార్పణం బిది ... కళా. 2.8.

సవతీవ వి. (క. సవతి+తీవ) లతావిశేషము.

సీ. సంది దండఁగబెట్టు సవతీవబలుచుట్ట, నికజుట్టు తలముళ్ళ వెకలిచుట్టు, విప్పుగల పాఱుటాకుబల్ కప్పడంబు (ఇది కిరాత వర్ణనము) చంద్రాంగ. 2. 39.

సవతు (సం. సమతా) వి. 1. సామ్యము, ఔపమ్యము ఈడు. సమానము.

ఆ. ఎట్టి పుణ్యవతులో యీ చేడియలు చెప్ప, సవతు లేని యట్టి సవతుఁయ్యుఁ, గడుపు వడసిరి. భాగ. 6 స్కం. 553.

గీ. పెంపు వహియింప నెపుడు నిలింప సతుల, సవతున జెలంగుదురు వారయువతులచేట, ఉ. రా. 1. 71.

కం. ఔనా నెచ్చెలి నామదిఁ, బెవఁగొనెడు దురాశ కతనఁ బేరొకటైనా, వీనులఁ సోఁకె నమంగళ, దీనికి మాతల్లి సవతుదిటచెడి పడితిన్. ప్రబోధ. చం. 8. 18.

తే. గీ. ఉవిదనిద్ధంపు జఘన సవతుఁ గోరి, కలమ గర్భంబు లడఁచు లోఁగంటకములు...ఆము 5.83.

గీ. చక్కఁదనమున నీరేడు జగములందు, సవతుఁ గాంచనిసుతు గాంచె ధవుని కరుణ నిరం. 1.6.

సీ. ఉవిద నీకనుదోయి సవతెందు లేదని, ధాత్రిఁ దమ్ములవైచి దాఁటవచ్చు సారంగ. 2. 204.

తే పూని వర్ణింప దానికేసాని సవతు? చంద్రరేఖా విలా. 3. 60.

కం. భువనంబులు మెచ్చఁగనై, నవయావన సంచిత సంతానములున్, సవరించె వాని కెవ్వరు? సవతు సుధాంధసులు దక్క సర్వంసహామై. వరాహ. 1. 48.

సీ. ...అందంపు మెఱుఁగు వాలారుగన్గవ చూడ్కి శ్రవణకుండల కాంతి సవతుగాఁగ...ఆము. 5 67.

సీ దక్షిణాంబుధి వధూతామ్రపర్ణినది సవతు సైఘుకు నెన్నఁ జాలుమనిరి. కాశ. 3.181.

మ. గజఘోట స్యందనాళికలిత ధరణిం గాద్రవేయాదిరాణ్మా, ర్గజరత్న శ్రేణులంతర్మణుల సవతులై .... ఆము. 4. 135.

కం. గణనాతీత సముజ్జ్వల, గుణమణి మునిలోక సింహకుంభజకుభకాఁ ణపుణ్య దేహభువ నాం,గణ ములం నీసవతు సేయఁగలరే తపనుల్. రామా. 5. 118.

2. విధము, పద్ధతి.

వ. వెలిదైన తావులు ముడిగి సరసుక కలిచిన కాటులు విడక కాళ్లు పట్ట కపటయొగరోజు సవతునను, పిచ్చుకలు పట్టువట్టెడి జోదున. ప్రబం. 1.788.

ద్వి. అల సోమదామములు, తనకొప్పునం బూని తనకొప్పుతోడ, మించుట జలదంబు మీఁద వేడించు, నంచున నొసవరి సవతుగాఁ బట్టి, యొడసావిగాఁ జూచి యింటిలోనున్న, నడబావిలోన గ్రన్నన నీడఁజూచి. ద్వి. పరమ. 5. 381.

3. ఖ్యాతి.

తే. కొండలంతేని పనులు చేకూర్చు కొనఁగ, భువన మాలిన్యముడిపిన సవతు జగతిఁ, గను నగస్త్యునకుమ శరకాల్కల మొసఁగు, విబుధుకు చియ లనఁగఁ గన్పురము లెగసె. చంద్రా. 4 67.

సవతువచ్చు అ. క్రి. సమమగు, సాటియగు

ఉ ...నీ, వచ్చుటఁ జేసి ప్రాణములు వచ్చెఁ జూపి యిట నేఁడు మాకు వి.వ్వచ్చుఁడు పోరులన్ సవతువచ్చునె నీ కసమానమానుషా. రాజశే. 3. 222.

చం. వలపుల జేనికిన్ సవతువచ్చు విలాసము గల్గి. శుక. 1. 46

సవతుచేయు స. క్రి. పోల్చు, సాటిచేయు.

ఎ. గీ. మించుఁ జెమ్మెగిజాలుగఁ బంచె బసిఁడి, నౌర యారగమహికలసారు సౌర, పాదపాతుని చెలువంబు సవతుసేయ, నీలంప యంఘ్రి నఖములఁ బోలఁగలవె. రవి. 3. 63.

ద్వి. శివుని కెంజెడలలోఁ జెలఁగు జాహ్నవికి, సవతు సేయఁగఁ దగు సరయువు ప్రాంత .... బరుల కసాధ్యమై పరఁగు నయోధ్య. ద్వి. హరిశ్చం. 1. 2. వం.

సవదండవల వి. జాలభేదము, ఒకానొక వల.

వ. తెరచీర కట్టలు ప్రోఁగు చుట్టలు దొడ్డివల తెటివల, కుందేటివల, పందివల, సవదండవల, కరివల, యొలికవల మొదలుగా వలయు వలలును. కాశ. 3. 46.

తే. గీ. లేటి వలలును మఱియుఁ గుందేటి వలలు జెలుక వలలును సవదండ వలలు దొడ్డి, వలలు బందిటి వలలును బలుపుమకరి, వలలు మొదలుగఁ గలిగిన వలలు మఱియు. యయా. 1. 83.

సవదరించు స. క్రి. (త. చవతరిత్తల్) 1. సంఘటించు, ఒనగూర్చు.

సీ. వెడవిల్తు చిగురాకు గొడుగులు గొనివచ్చి చరణద్వయంబుగా సవదరించు. వి. శకుం.2. 17.

గీ. ఘోరమాయక తూణీరగుప్తకాత, శరమునకు నొక్క చెరలాట సవదరింపు. కువల. 2. 15.

2. ధరించు, తాల్చు.

గీ. ఆదికాలంబు పతిఁ బెండ్లియాడఁబోవు, నవసరంబున వెబ్బంగి సవదరించె, దివ్య శృంగార మబ్బఁగి

దేవదేవుఁ డాదరించెను సమ్మోద మానహృష్టి. పార. 4. 57.

సీ. తనతనుప్రభలతో నెనవచ్చు పటికంపు జపమాల యొక కేల సవదరించి. విక్ర. 2. 27.

గీ. మేనఁ గలపంబుఁ గదురింతగా వలంది, గొనబు మీఱంగఁ దావిక్రొన్ననలు దుఱిమి, సన్నవలిపంపు వలెవాటు సవదరించి, కప్పురము నించి వచ్చి బాగా లొసంగి విప్ర. 4. 94.

తే. గీ. జన్నిదంబుగఁ జెనుపాము సవదరించి, యంఘ్రికటకంబు ఘల్లు ఘల్లనుచు మెరయ, నాహితుండిక గరళ విద్యాధిరాజు, వచ్చెఁ బాముల మెంగఁడు వదరులాఁడు. క్రీడా. 1. 228.

సీ. కడవన్నె తళుకు బంగరుకోట కెంజాయ సంజకెంజిగిరంగు సవదరింప. దశా. 1. 262.

గీ. జంగమం బైనరూపంబు సవదరించి, యెదురుగా వచ్చె వింధ్య మహీధరంబు. కాశీ. 1. 97.

3. మోచు, వహించు.

సీ. సవదరించుట యెట్లు జఠరగోళంబున నవమాసావసానంబు దాఁక. కాశీ 4. 18.

4. సిద్ధము చేయు.

తే. అలక తిమిరంబు తనుఁగప్పు నను భయమున, ముఖసుధామూర్తి ననువెల్గు ముళికిఁ గూర్చి, సవదరించిన సింగాణి చాయ నొసలి, వంక చూపునఁ దగె గటివంక బొమలు. పాండురంగ. 3. 45.

సీ. పచ్చల సింగాణిఁ బన్నీరు గుళికిన, చందన పంకంబు సవదరించి, పదియారు వన్నియ బంగారు భృంగారుకంబున హంసోదకంబు నించి ..

తే. కారుక్రొమ్మెఱుఁగుల వంటి కాంత లాయితంబు చేసిరి. వరాహ. 4. 156.

5. తీర్చు, దిద్దు.

సీ. మహిమ నెవ్వని యనుగ్రహము కించిద్జ్ఞుల సర్వజ్ఞులుగఁ జేసి సవదరించె. ఉ. రా. 7. 346.

6. చక్కఁజేయు, సవరించు.

సీ. చెదరిన యలకల చిక్కు చిక్కఁగఁ దీర్చి జాఱిన గవయంబు సవదరించి. విశ్ర. 1. 158.

7. ఆశ్రయించు, వహించు.

సీ. దుగ్ధవారాశి కూఁతురు నాలుఁగూడి నీ శరణంబుఁ జరణంబు సవదరింప. ఉ. హరి. 1. 117.

8. అనుగ్రహించు

తే. గీ. నీదు సామర్థ్య మెవ్వఁడు నేర్చుఁ బొగడ, సవదరింపుము నామాట నవధరించి, మమ్ము నందఱఁ గృపఁజూడు నెమ్మితోడ, నెల్లకాలంబు రక్షింపు మిద్ధచరిత. పద్మపు. 4. 179.

ఆ. వేఁటకాడ నగుట వీనిఁ దెచ్చితి రాజ! సవదరింపు చూడ నవధరింపు. చంద్రాంగ. 2. 42.

సవనము సం. వి. అ. న. 1. యజ్ఞము. 2. స్నానము. 3. సోమపానము. 4. సోమరసము పిండుట. 5. బిడ్డలను కనుట. 6. యాగమం దిచ్చెడు బలి.

సవము సగము. వి. అర్ధభాగము. (చూ. సవరేయి) వృత్తి యందు దీని యంత్యవర్ణమునకు లోపము.

సవము సం. వి. అ. పుం. 1. యజ్ఞము. 2. సోమరసము పిండుట. 3. బలి. 4. సంతానము. 5. ఉత్పాదకము. 6. కల్లు తేట. (శ. ర.). 7. అర్కవృక్షము.

సవము సం. వి. అ. న. 1. జలము. 2. పూఁదేనె. 3 సోమరసము పిండుట, 4. యాగమునఁ జేయు బలిదానము. 5. ఆజ్ఞ, శాసనము. 6. ప్రేరణము.

సవయస్క సం. వి. ఆ. స్త్రీ. చెలికత్తె, సమాన వయస్సు గలది.

సవయస్కము సం. విశే. (అ. ఆ. అ.) సమానవయస్సు గలది.

సవయస్కుఁడు సం. వి. అ. పుం. స్నేహితుఁడు, చెలికాఁడు, సమానవయస్సు గలవాఁడు.

సవర విశే. చక్కనిది, అందమైనది. (దీనికి కర్మధారయమున నిగాగమము వికల్పముగ వచ్చును.)

వ. సవరని పాపలం దడవి తడవి తమ యేలికకుం గానికగా నీ వలయునని. ఉ. హరి. 1. 43.

కం. సవదంతకుంద కాంతులు, సవరని చెక్కిళ్ళ సాంద్ర చంద్రిక లీనన్. ఘటికాచల. 2. 2.

చం. సవరనిదంచు నిబ్బరపుఁ జన్నుల దంచు సుధాంశుమండలీ సువదన యంచు. ప్రబోధ చం. 4. 7.

2. ఒత్తిడి లేనిది.

సీ. నవరగాఁ గొంచు దండువులు దర్పణములు
కోలాన గొనకూళ్ళు గుత్తికి. పి. శకుం. 4. 175.

నవర (సం. శబర) ఒక యాటవిక జాతి పేరు.

నవరంగా చక్కఁగా. (రూ. నవరనగా)

మ. కవితల్ సెప్పినఁ జాడనేర్చిన వృథా కష్టంబె
యీ భోగవుం, జవరాంద్రేకద భాగ్యశాలిములు
పుంస్త్వం బేల పోపోఁచకా, నవరంగా సొగసిచ్చి
మేల్ యువతి వేషం బిచ్చి పుట్టింతువే? వీథి నాటకము. 56.

నవరచేయు స. క్రి. (నవర+చేయు) చక్కఁజేయు. సరిచేయు.

సీ. చేదోయి యొత్తునఁ జేసి నెత్తురులైన యవయ
వంబులనోర నవరచేయు. శృం. నై. 2. 5.

గీ. విషమ కఠిన నిమ్నవీథీ విటంకంబు, వంతరాంత
రముల నరసి యరసి, యతికర్దమమున యతీశ్వరా
దులు, నవరచేసి రథిక సంభ్రమమున. భీమ. 5. 27.

నవరణ (రూ. నవరణము) వి. (త. నవరణై. క. నవరణె) యుద్ధ పరికరము.

కం. అవి గనియు వినియు నులుకక, నవరణ
లొప్పార నపుడ సంభ్రమములై యాదవులు. భార. మౌస. 1. 28.

కం. నవరణల నొప్పి యనిఁ గాండవబలముల
మార్కొనం గడంగుచే వత్స్య, తనవమునఁ జేర్చిన
సేనల, కవకాశము లేదు విజయ హాస్తిపురమునన్. భార. ఉద్యో. 1 226.

కం. అరదములు నవరణలతోఁ బరపై యొక్కొక్క
యూరివరపున నరిగెన్. భార. భీష్మ. 1. 84.

2. సామగ్రి.

కం. అవు జేహారముఁ గృషియున్, నవరణలును
బనులసొంపు సనయ ట్లగుటన్, భువిఁ బనులు గలుగు
కాఁపుల, నవనీశుఁడు గన్న ప్రజలయ ట్లరయదగున్. భార. పాం. 2. 388.

....పులిజున్ను మొదలుగాఁ బురుషాయుషావధి కందుండ నవరణల్ పొందుపఱిచి ... ఆము. 4. 261.

3. సన్నాహము.

కం. మన ప్రజలోఁ గడుపుకొని, జనులేఁగ నలయు
వారి నవరణతోఁ గొండని యేర్పడ నియమింపు, భార. ఉద్యో. 3. 181.

తే. వఱయు నవరణతోడ భూవల్లభుఁడు, వెడలె
వేఁటకు మృగయాప్రవీణులైన శబర నాయకు
లుభయ పార్శ్వములఁ గొలువ. విక్ర. 2. 131.

4. వాహనాద్యలంకారము.

కం. తెల్లని నవరణ మెఱయ సముల్లసితములగు
తురంగముల మొత్తము చం, చల్లలిత పదముల
శోభిల్లు గతుల నొప్పు నంచవిదుంబోలెన్. భార. శల్య. 1. 126.

వ. ఈశ్వరాది దేవతలు సమకట్టిన నవరణ గల. యర్జును చేత నిర్మింపఁబడిన యుత్కృష్ట జాతులనే కులు కలుగుట యెఱుఁగుదురుగాదె. భార. ఉద్యో. 2. 244.

సీ. ఉత్తమ హయదంతి సత్తమరథరత్నములునూచి
నవరణ లలవరించు. నిర్వ. 7. 148.

ద్వి. వాండును చమదెంచి వరుసఁ గాండవులఁ
గొండిగాఁ బురమునకును దోడితెచ్చి నవరణ
లన్నియు జాల నిప్పించి వివిధాంబకంబులు వెల
యఁ గై చేసి. ఆరాధనియతితో వందంబు తెక్క
సారథ్యములు వారు చక్కఁబెట్టుచును. విరాటపర్వ 1 12.

5. సేవ.

కం. అవు జేహారము కృషియున్, నవరణయును
బనులసొంపు సరి .... భార. శాంతి. 2 ఆ.

6. సామ్యము. శ, ర.

నవరణచే(సే)యు స. క్రి. (నవరణము+చేయు) అలంకరించు. చలువదుస్తులు మేన నవరణ చేసి. రఘు.

కం...ఇభములాదిగ వాహనముల నవరణ సేయన్. భార. మౌ. 1.

నవరణము వి.పరికరము.

వ. సుశర్మయు వేలివవానిపనిఁ బూని జోడు వక్కెర కైదువు బిరుదురవణంబు మొదలయిన నవ

రదంబులం జూడ వక్రాంబులుగాఁ గూడి భార. విరా. 3. 181.

సవరణించు స. క్రి. (సవరణ+ఇంచు) సవరణ చేయు.

సీ. విఖ్యాతి కెక్కిన వెలిమావుపాటిగా సైంధవంబుల నెల్ల సవరణించి. నరసభూ. 4. 69.

సవరఁదనము వి. చక్కఁదనము.

ద్వి. అనఘాంగమన్మథుం డనవచ్చు వీని, సవరదనంబు లక్షవరాలు సేయు. పాంరంగ. 1. 22 పు. 18 పం.

సవరన విశే. 1. చదును, సమము.

వ. నిమ్నోన్నత భాగంబుల వలన వసమంబుగా నున్న నా యాకారంబు చక్కనగునట్లుగాఁ జూడు మనిన నట్ల కాక యని వైన్యుండు కార్ముకకోటిం గొని శిలలు ద్రోవఁచేసి శిలోచ్చయంబులు గావించి యెల్లచోట్ల సవరనై యుండ నొనర్చి నగర గ్రామాదులు రచియింపం బనిచె. హరి. పూర్వ. 1. 180.

సీ. సవరనై లక్ష యోజనములు వెడలుపై కడుఁ గఠోరము నైన కర్పరమును. భాగ. 8 స్కం. 202.

2. సౌందర్యము.

కం. ఆననములు చవిగ్రోలెడి, యాసవసవ లెఱిఁగి తేఁటు లలరులగమిపై, యాన నదలి పాదకదలి యాసవరన గాంచి చెంత నాదరయమునన్. ప్రబం. 1. 250.

సవరపుకుప్పె=సవరమునకు మొదట నుండు గ్రంథి.

తే. గీ. కత్తెరల నొడ్డియాణము గ్గత్తిరించి కుంపటములల సవరంపుకుప్పె లూడ్చి. ప్రబం. 1. 78.

సవరపుమెకము వి. బల్లిమెకము, చమరమృగము.

సవరపెట్టు స. క్రి. అడ్డగించు.

ఆ. వె. అటమటించి పోవ నిటు చెప్పితిరి మిమ్ము, బరగనీయ నిపుడె సవరపెట్టి, యెడసి కొందునొడమె నొగి నాలుబిడ్డలు, బందుగులను మనిచి బ్రతుకుఁ గొందు (ఇది చోరవాక్యము). ధర్మఖండము. 1. 90.

సవరము (సం. చమరమ్, త. చవరి. క. చవరి) 1. చమరమృగము యొక్క తోఁక.

సీ. బలువుచేసిన కొమ్ముటలవలపైఁ ద్రోవఁ దవిలించి కట్టిన సవరములును. యయా. 1. 119.

మ. పులికూనల్ సవరాలు కస్తురిమెకంబుల్ లేళ్ళు కుందేళ్లు పందులు కార్కోతు లెలుంగు లేదులును మన్నుంబిళ్లు సివ్వంగిపిల్లల మొత్తంబు జవాదిపిల్లలు మొదల్గాఁ గానలో నాని గుంపులుగా కానుక చేసి యాదలల మోడ్పుం జేతులం గూర్చుచున్. యయా. 1. 32.

2. స్త్రీలు కొప్పు ముడుచుటలో నుపయోగించు చమరవాలము.

సీ ... క్రొత్త, రంగు అవికలు బంగారుఁబూఁ గొప్పు సవరముల్ వగవగసన్నచీర అర్ధముల్ పరిమళములు నాదిగాఁగ. దశా 6. 84.

సవరించు (క. సవరు, సమరు) స. క్రి. 1. సిద్ధము చేయు.

కం. చివికిన యజినము దండముఁ, జివికిన జన్నిదముఁ దీసి శీఘ్రము క్రొత్తల్, సవరించి పెట్టుకొని యా, చివికినయవి జలము పాలు చేయఁగవలయున్. విజ్ఞా ఆచా. కాం. 26.

సీ. గుర్దండ్లను పెద్ద గుసపంబులను గోటయొండొండ త్రిప్పట యుక్కుటులుల, రాకట్టవపు చెడల్ గైకొని వజకుట యొనరు దంచనముల నొడిసెలలను, జాలంగ నెందును సవరించు టమ్ముల దోమరంబులను శక్తులను గదల. హరి. ఉ. 2 16.

2. కూర్చు, ఘటించు.

సీ. సవరించి రింద్రగరత్నవితానములు పెక్కువజ్రకూట ప్రభావలులతోడ. వసు. 5, 64.

చం. తన కరమైన చంపకము తావులఁ గూడిన గాడ్పు రేణుమే, దినిదళధాళధళ్యరుచి తేనియనీరు పుటాంతరాంబరం, బును సవరించి యీ చిగురుబోఁడినవంగ విధాత చేసెఁబో, తనులతగందుఁ దక్కిన విధాత కరంబున నంటి చేసినన్. వరాహ. 8. 114.

3. చేయు.

కం. అవినింద్యమతి వసుమతీ, ధవగుర్వాదేశము దను దా నెద్దానిన్, సవరించిన నది యిష్టము, నని యంతట నొసఁగు నదియును వలదెందున్. రాఘ. 1. 51.

సీ. నానాథునకుఁ బ్రణామంబు సవరించి విశ్వనాథునకును వినతి సలిపి. వాల్మీకి. 2. 40.

4. సంగ్రహించు.

సీ. పాపాత్ముఁ డొకఁడోయ పశుల వధియించి తినియును జెక్కుమ్మికొనియు నదియ, బ్రదుకుగా దానికి బహు సాధనంబులు సవరించుకొని మహాటవిఁ జరింప. భార. శాం. 3. 307.

5. అనుభవించు, పొందు.

కం. శ్రవణమున ముపవసించుచు, వనహితభక్తులను గృష్ణు నలినాక్షునిఁ గేశవుఁ బూజించిన మనుజులు, సవరింపుదు రిహపరైకసౌఖ్యము లెల్లన్. శేష. 5. 238.

కం. భవదంఘ్రిదూరునకుఁ బుణ్యావసతి మలభంబె వెలితునయ్యుత్సవంబుల్, సవరింప యుష్మదర్చా, ప్రవణమతిం జేయు నన్నుఁ బరధామపతీ. పాండురంగ. 4. 90.

6. చక్కఁబఱచు, సరిచేయు.

చం. ప్రిదిలిననీవిఁ గేల సవరించు తలోదరి నొత్తుఁ గాంచి లోఁగదరిన పావళితిఁ బడి. వైష. 8. 86.

ఉ. ...చ, న్గ్రైవల జోటుకొప్పు సవరించుచు వీడిన కొప్పుఁ బల్మఱుం, జేవెటఁ బోవుచుం బలికెఁ జెందొవ చూపులు ద్రెళ్లుదాఁటఁగన్. పారి. 4. 57.

7. కలిగించు.

సీ. ఏ ధన్యుబాహాధరాధరాభోగంబు భోగంబు సవరించు భూమినతికి. వసు. 1. 30.

సీ. నాలుగు వాకిళ్ళ వలువంద వేడుకల్ సవరించు ముత్యాల చవికెయైన. రామా. 3. 129.

8. ధరియించు, తాల్చు.

చం. కలవ మలంది క్రొమ్ముడిని గమ్మవిరు ల్సవరించి. పారి. 5. 56.

సీ. కమిలి పాముఁతోడి సొగసు బొల్లిక సవరించు బంగారుకిన్నెరములు. హం. 5. 5.

9. సహించు, చేకొను.

సీ. కచ్ఛపి యనుపేరఁ గరము శోభిలు వీణె సవరించి జగదంబ శారదయును. కళా. 2. 61.

10. పూను, (కోపము) వహించు.

2. సవతి పట్టను నీను సవరింప కేవట్ల గారాబమునఁ జెంచువారు తెరె. సారంగ. 3. 47.

సీ. తమ తండ్రి కంబపాదమునిఁ జంపిన యీర్ష్య సవరించి తత్పుత్రి కంఠకంబుకుఁ, దమవాఁడు మత్తతమై కాలుమీటి. సమీర. 2. 77.

11. సమకూర్చు.

కం. నవనవ వినయముఁ బల్కుచు, నవనవగతిఁ దోడితెచ్చి యాతిథ్యంబుల్, సవరించిన నమ్ముని పతి యది గైకొన కనియె. చంద్రభా. 3. 22.

12. రచించు, నిర్మించు.

కం. భువనంబులు మెచ్చఁగ నైకవ, యావనసంధి వస్త్ర సంతానములున్, సవరించె తానికెవ్వరు నవతు మఘాంధసులు దక్క సర్వంసహాపైన్. వరాహ. 1. 38.

13. చక్కఁజేయు, సరిపెట్టు.

సీ. ధనమున కెన్నినా ళ్ళడగొనియెదు చెప్పు మంతలో సవరింపకుండిన శాపమిత్తు. మార్క. 1. 170.

సవరించుకొను స. క్రి. 1. సిద్ధము చేసుకొను.

కం. మును సహదేవుం డెగసం, జనినప్పుర డెయుండు దేరు సవరించుకొనంగనుట వదివేర్చి యతనిం, గొనిపోయెను సంగరమునకుం దొలఁగంగన్. భార. కర్ణ. 2. 367.

2. చక్కఁబఱచుకొని.

వ. అంత వసంతుఁడు ... మూర్ఛిల్లిపడి క్రమ్మఱ సచేతనుండై తన్నుం దాను సవరించుకొని. కుమా. సం 5. 570.

3. చేసికొను.

ద్వి. ధనకాంతు,సీరంగధపుని వల్లునిగ సవరించుకొన్న యాజగదేకవీరుండు. ద్వి. పరమ. 5.441వు

సవరింత వి. సవరించుట.

సవరింతచేయు స. క్రి. (సవరింత+చేయు) సవరించు. సక్కఁబఱచు (శ. ర.).

చం. పూరువుగఁ గాంచి కాగుణ మొయారముగా సవరింతచేయు నా, వెరవునఁ గేలఁ గోకముడి వీడిచె. రవ. 3. గుచ్ఛము.

సవరిల్లు అ. క్రి. ఒప్పు.

సీ. సవరిల్లు నెచ్చోట జగదగ్గరగసిక, సంతత యౌవన సౌష్ఠవంబు. కాశీ. 228.

ద్వి. నవపుష్పగంధముల్ వలువొప్పఁ దెచ్చి, సవరిల్లఁ బుప్పొడిఁ జల్లుచుమండ. రం. రా. ఉ. కా. 67. 11 పం.

సవరు విశే. చక్కని, అందమైన.

సీ. సన్నపునడు మొప్పు సవరైన పిఱుఁ దొప్పు లలిత కనక కుండలములు నొప్పు. వీర. 1. 177.

సీ. లవలీదళములట్ల సవరైన చెక్కులు వాడు వాఱఁగ ముద్దులాడి యాడి. ఉ. రా. 4. 217.

చం. సవరగు నొక్కయద్దమునఁ జయ్యన జూచి కపోలబింబితుం,డవు వృపుఁ గాంచి సిగ్గు మెయి నంతట నివ్వెఱవోదు నెంతయున్. తపతీ. 5. 35.

సీ. సవరైన రతనాల బవిరెకమ్ముల నిత్తు నని నీకు మనసు రావంటివేని, యాణిముత్యమ్ముల హారమ్ము లొసఁగుదు. హంస. 2. 37.

ద్వి. సవరైన వల్లపూసలపేరు. ద్వి పరమ. 3, 14 పు.

సవరుచు(ర్చు) స. క్రి. 1. కూర్చు. 2. చిత్రించు.

కం. జనకుఁడు భువిఁగల ప్రాయపు, జనపతులం బటములందు సవరిచి యనుఁగుం, దనయ కద కనుప నితరము, గనవొల్లదు నీపటంబె కాని మురారీ. ముకుందవి. 2. 123.

సీ. సముదోయి వన వంటుకొని ఘుమ్మురన కాంబవతి సవర్చిన వల్లెవాటు మెఱయ. ముకుందవి. 1. 50 పు. 4. పం.

సవరేయి వి. (సవము+రేయి) అర్ధరాత్రము.

సీ. సంజెప్రొద్దున నుండి సవరేయి గడచ సమ్ము ఠమ్మునఁ గొల్చి సంతసించు. పాండు రంగ. 5.28.

ద్వి. సవరేయిమైఁ జొక్కి చల్లి సంధించి తిపుటమై రొంగిల తెచ్చుచు మఱిగి. ద్వి. పరమ. 6. 488.

ద్వి. దొంగను నాతోడి దొంగలు మీరు, దొంగిలుం డని గడిదొంగయై కారి, సదనముల్ సొరఁబాఱి సవరేయి యాలఁ బిదికి వెండియు నదరు బెదరింత లేక. అ. మ. క. 1. 32. పుం. 25. పం.

సవర్ణనము సం. వి. అ. న. భిన్నాంకములను తుల్య లవములు గల వానినిగా మార్చుట,

సవర్ణము సం. విశే. 1. తుల్యవర్ణము గలది. ఒకే రంగు గలది. 2. పోలినది, సరూపము, 3. ఒకే కులమునకుఁ జెందినది. 4. ఒకే జాతికిఁ జెందినది, సధర్మమైనది. 5. తుల్యాస్య ప్రయత్నమైన వర్ణము.

సవసవ చూచాయ, మెలమెల్ల.

వ. నా దౌష్ట్యంబు సవసవగాఁ దెలిసి. మను. 5. 27.

వ. జానకీశూన్యంబైన రథంబునున్. గనుంగొని పురజనులు గుంపులు గూడుకొని సవసవగా నిన్న మనము విన్నది నిజంబై తోఁచుచున్నది. ఉ. రా. 6. 343.

2. క్రమక్రమము.

చం. సవసవగా నెఱింగి తమజాతుఁడు నేనను మందఁ గొల్వులో, దివిజవిభుండు లేనగవుఁ దెచ్చి కొనన్ శిబి యల్కఁ జూడ కైతవమునఁ బిల్వనంపి నముఁ దప్పక చూచుచు సొమ్ములెల్ల, మ.తుకున నొసఁగున్ జరుకుకరని కోడలి జంకెనచే నసల్పుచున్. కువల. 4 173.

చం. సవసవ దీపపంక్తులు వెసన్ దెలుపెక్కఁ దలంప మిత్రులన్, దవిలిన యార్తి డెందములఁ దాల్పె స్నేహదశానువర్తనల్, ప్రబంధ. 1. 118

3. కొంచెము, అత్యల్పము.

కం. అని విన్నవించి యతఁ డో.జనార్దన ? యిప్పు డేను సవసవగా నేర్చిన పాట యొక్క గీతము, వినిపించెద. చంద్ర. 1. 124.

4. సంభ్రమము, తొట్రుపాటు.

క౦. సవసవ నిసంయము లొలుకుచు, నవనవగతిఁ దోడి రెచ్చి యాతిథ్యాలంబల్, [illegible] చిన చ ద్రిశా. [illegible]. 22.

క౦. ఆసవములఁ చవిగ్రోలెడి, యా సవసవ లెజింగి తేఁటు లలరుఁగమిఁ రై, యా వదలి పొదలి కదలిన యాసవఁ వ గాంచి చెంత నాడ ఁయమునన్. ప్రబం. 1. 250.

5. భేదము.

క౦. సవతులు దిత్యాదితివిలా, సవతులు మఱి వారి కాత్మసంభవు లగు మీ, సవతు లమర్త్యులు వారికి, సవతులు నన్ మీరు మీరు సవసవ లేలా' లక్ష్మి. వి. 2. 56.

సవాయి వి. (హిం. సవాయి) 1. పడవ పెద్ద మోకు, 2. మేహరోగవిశేషము. 3. మహావ్యక్తికియఁ ప్రభువుల బిరుదనామము.

చం. వదలక యుత్కళేంద్రుని సవాయి బిరుదు నడంచు దుర్జయున్. కాశీ. 18

సీ. పడమటను సవాయిబనువనిగాఁ జేసి యచటఁ గొయ్యలకొండ యతకరించె. తపతీ 1. 24.

సవారి హి. వి. పల్లకి, గుఱ్ఱము నెక్కి పోవుట. శ. ర.

సవాలు హిం. వి. ప్రశ్న. విచారణ.

సవి – సావి (అవ్య.) అని (ఇత్యర్థకము)

సీ. .... ఇములు శార్థంబుగా దనరను సవి సావి యని యన నిత్యమై తనర్చు ... ఆం. భా. 6. 67.

(ప్రాతిపదికార్థము)

తరువోజ. జలనిధి సంవర్తకాది జలదముల్ ప్రీతి వజ్జలజాకరంబు జలము లక్షయములు సవిసుధార సము చవి యని మెచ్చి ... కుమా. సం. 10.387.

(హేత్వర్థకము)

చం. కనఁబడు వార లెల్లఁ దనుఁ గన్నిడిరే సవి విన్నపల్కులెల్లనుఁ దనుఁగూర్చియే సవి తలంకువ గొంకుచు నైన సాహసం,బునఁ దగ వచ్చి యట్టె వెలివోవఁగఁ గొఁగిటఁ జేర్చు బిగ్గఱన్, వనిత ముహూర్త మాత్రమున వల్లభునిం దొలుత్రొక్కి త ఱంకువన్. కవి. 4. 105.

చ. ఛఱఛము సాణికోశములఁ బర్వఁడముల్ వఱ తెఱి తజయున్, సఖీజనకాంగ్యమ దళము వాసిక యున్, శశి[illegible] చంద్రకం,బులు సవి దాయ నొల్లక .. కుమా. సం. 8. 9.

(భ్రాంత్యర్థకము).

చ. నిమవు లోకర్తుచేతఁ గమనీయలతాంతము లున్న పొక్కుడన్, గమఁగొని మర్గ మొక్కటి [illegible] హై నవక [illegible] బూ. చిన యొలగొమ్మ గుత్తి సవి చేరి నయ [illegible] బట్టి కోయఁగా, చిన వది యల్లి నవ్వ వదిగు వసం గని యా[illegible]దఱున్. నిర్వ 8. 67.

క౦. చూపులఁ గని తల్లుల సవి, శావలమువఁ జేరి హారిణశాబము లల్లుల్, చాపఁగ దుర్వాంకుర ములు, మేపుమరు శరి ములు నిమిరిమునివనితల్. వరాహ. 4. 64.

మ. దిశ లాకాశము ముంచుమంచుల మృగీదృష్టిప్ర నాళిష్టులన్ దశమావస్థలఁ బెట్టువట్టితఱి సీతా సేవ్యుఁడా నేతకున్, దశకంఠాసురు చెల్లెలా సవదెఁ బిర్మారేవి కేల్దమ్మికిన్, బిసితప్పున్ సవి నేఁగుదేఁగ చెలి తబ్బిబ్బైన చందంబునన్. చంపూ రా 5. 31.

మ. తలఁబడచ్చుటఁ గ్రక్కు ధాతువులు కేదారం పుఁగుల్యాంతరస్థలి సిద్రింపఁగఁ జూచి యారెకు లుపస్నాత ప్రయాతద్విజా, వలి పిండీకృతశాలి కల్పవి తరావాసంబుఁ జేర్వంగ రే,వులు డిగ్గన్ వెసఁ బాఱు ... ఆము. 1. 65.

సవికల్ప(క)ము సం. విశే. 1. వైకల్పికము. 2. సందిగ్ధము, 3. జ్ఞాతృజ్ఞేయాది భేదము గలది.

సవికాశము సం. విశే. 1. పూర్తిగా వికసించినది. 2. విస్తరించినది, విపులమైనది.

సవిగ్రహము సం. విశే. (అ. అ. అ). 1. మూర్తిమంతము, శరీరము గలది. 2. అర్థము గలది. 3. కలహించునది.

సవిత సం. వి. బు. పుం. (రూ; సవితృఁడు) 1. సూర్యుఁడు. 2. తండ్రి. 3. సృష్టికర్త. 4. ఇంద్రుఁడు. 5. అర్కవృక్షము (వ్య. వి.).

సవితర్కము సం. విణ. (అ. ఆ. అ.). ఆలోచనము గలది.

సవితృఁడు సం. వి. ఋ. పుం. సవిత.

చ. ... జిష్ణుల మనుప్రకూర వృత్తికిఁ గడంగుదురే [illegible] శశాంకుఁడున్, ఇల మెసఁగఁగ భా. అను. [illegible] 281.

కం. భువనైక దీపకుఁడగు, సవితృనకుఁ దమోజ వళియు. భార. ఆది. 7. 80.

సవిత్రీయము సం. విణ. సూర్య సంబంధమైనది,

సవిత్రము సం. వి. అ. న. ఉత్పత్తి కారణము.

సవిత్రి సం. వి. ఈ. స్త్రీ. 1. తల్లి, 2. ఆవు.

సవిత్రియము సం. విణ. సూర్య సంబంధియైనది.

సవిధము సం. విణ. 1. సమీపమైనది. 2. ఒకే విధమైనది.

సవిధము సం. వి. అ. న. చేరువ, సమీపము.

సవినయము సం. విణ. వినయముగలది, విలాసము గలది.

సవిభ్రమము సం. విణ. ఒయ్యారము గలది, విలాసము గలది.

సవిమర్శము సం. విణ. సవితర్కము.

సవిలాసము సం. విణ. (అ. ఆ. అ.). సవిభ్రమము.

సవిశేషకము సం. విణ. 1. భేదకలక్షణములు గలది. 2. వేఱుచేయఁబడినది.

సవిశేషకము సం. వి. అ. న. 1. భేదకలక్షణము. 2. ప్రత్యేకధర్మము.

సవిశేషము సం. విణ. 1. ప్రత్యేక గుణములు గలది. 2. వింతయైనది. అసాధారణమైనది. 3. విలక్షణమైనది. విశిష్టమైనది. 4. ఉత్కృష్టమైనది. శ్రేష్ఠమైనది. 5. భిన్నమైనది. వేఱైనది.

సవిస్తరము సం. విణ. వివరములతోఁ గూడినది, సూక్ష్మాంశములతోఁ గూడినది, సమగ్రమైనది.

సవిస్మయము సం. విణ. 1. ఆశ్చర్యపడినది. 2. సందేహము గలది.

సవుఁడు సం. వి. అ. పుం. 1. సూర్యుఁడు, చంద్రుఁడు.

సవురు — సౌరు వి. 1. అందము, ఒప్పిదము, వైభవము.

ఆ. నవ్వుఁ బువ్వునవ్వు జవ్వని నాసిక, చివురు సవురు జవురు నవిరమోవి, మబ్బుమబ్బు గెబ్బు బిబ్బోక వతి వేణి, మెఱుపు నొఱపుఁ బఱుపుఁ దెఱవ మేను. విజ. 1. 84.

చం. చలువల తేఁట నీసవురు సన్నము గాని ... నిందురాకుమీ. నీలా. 3. 20.

సీ. అవికఁ బూన్చిన శీల సవురొందు గంధములందిన చందఁబు వందమయ్యె. ఉ. రా. 6. 118.

ఎ. గీ. ... అవయవంబుల సవురు రాజాధిరాజ, చక్కలము బోల ... దశా. 2. 273.

2. కాంతి,

కం. చవురావాతెఱ నల్లని. కవురా మనసోఁగ వెంద్రుకలు పుత్తడిమేల్, సవురా దేహము ముద్దుల, దవురా యని జనులు పొగడ వాబిడ యమరున్. హంస. 3. 193.

3. నిగ్గు, సారము.

తే. గీ. అవుర శృంగార రసములో సవురు దీసి, నేర్పున నొనర్పఁ బోలునీ నేత ధాత, లేక నేటాద్భుత విలాసలీల గనునె, దానవారాతి మానినీ మానహేతి. ముకుందవి. 3. 236.

4. విధము.

కం. నవపల్లవానురక్తిం, దవిలెడు కొమ్మల రమించఁ దమ కిఁక నుచితం, బవునె యని కడఁక నరిగెడు, సవురునఁ గాకులు రివెసకి కనుఁగొంచే. సమీర. 1. 124.

వ. కురువేరు సవురున గుబాళించు మరువంపు వలపులతో. ఉ. రా. 6. 24.

సవృద్ధికము సం. విణ. వడ్డీకలది

సవేశము సం. విణ. 1. సమీపమైనది. 2. అలంకృతము, పరిష్కృతము.

సవైలక్ష్యము సం. విణ. 1. అసహజము, కృత్రిమము, బలాత్కృతము. 2. భీతము, లజ్జితము.

సవ్యపేక్షము సం. విణ. (అ. ఆ. అ.). ఒకదానికి సంబంధించినది, ఒకదానిపై నాధారపడినది.

సవ్యభిచారము సం. వి. అ. పుం. (తర్కమున)

హేత్వాభాసము నందలి యైదు ప్రధాన విభాగము లలో నొకటి. అనైకాంతిక మను దోషము.

సవ్యము సం. విశే. (అ. ఆ. అ.). 1. ఎడమ. 2. కుడి, దక్షిణము, 3. ప్రతికూలము.

సవ్యసాచి సం. వి. న్. పుం. అర్జునుఁడు.

సవ్యాజము సం. విశే. (అ. ఆ. అ). 1. కృత్రిమము, కపటము. 2. మిషతోఁ గూడినది, ప్రయోజనాపేక్ష గలది.

సవ్యాపారము సం. విశే. (అ. ఆ. అ). 1. క్రియాత్మకము. 2. నియుక్తము, ఉద్యోగవంతము.

సవ్యుఁడు సం. వి. అ. పుం విష్ణువు

సవ్యేతరము సం. విశే. (అ. ఆ. అ.). కుడి. దక్షిణము.

సవ్యేష్ఠ సం వి. ఋ. పుం. సారథి.

సవ్యేష్ఠుఁడు సం. వి. అ. పుం. సారథి.

సవ్రీడము సం. విశే. అ. ఆ. అ. 1. లజ్జగలది. సిగ్గుపడినది.

సవ్వడి (సవ+వడి) వి. జాడ (స్వార్థమునవడి) శ. ర

సశబ్దము సం. విశే అ. ఆ. అ. 1, ధ్వనిచేయునది. 2. ప్రకటింపబడినది.

సశల్యము సం విశే. (అ ఆ. ఆ.) 1. ముండ్లుగలది. 2. శరములులేక ముండ్లుగ్రుచ్చుకొనునది. 3. కష్టమైనది, బాధలతోఁగూడినది.

సశస్య సం. విశే. ధాన్యము నుత్పత్తి చేయునది, ధాన్యముకలది.

సశస్య సం. వి. ఆ. స్త్రీ. ఒక విధమైన ప్రొద్దు తిరుగుడుపూవు.

సశ్మశ్రువు సం. విశే. ఉ. ఉ. ఉ. గడ్డము, మీసము గలది.

సశ్మశ్రువు సం. వి. ఉ. స్త్రీ గడ్డము, మీసములుగల స్త్రీ.

సశ్రీకము సం. విశే. (అ ఆ. అ.) 1. సంపదగలది, శుభముగలది, అదృష్టముగలది. 2. ముచ్చటైనది, అందమైనది.

ససందేహము సం.విశే. (అ.ఆ.అ.) సందేహము గలది.

ససందేహము సం. వి. అ. పుం. ఒక యర్థాలంకారము చూ. సందేహము.

ససంధ్యము సం. విశే. అ. ఆ. అ. సాయం కాలము, సంధ్యకు సంబంధించినది, సంధ్యలందు సంభవించునది.

ససంభ్రమము సం. విశే. అ. ఆ. అ. తొట్రుపాటు, తొందరగలది, కలవరపడినది.

ససత్త్వ సం. వి. ఆ. స్త్రీ. గర్భవతి.

ససత్త్వము సం. విశే. (అ. ఆ. అ) 1. బలముగలది, వీర్యముగలది, 2. గర్భము ధరించునది. 3. జంతువులతో నిండినది, ప్రాణులతో నిండినది.

ససనము సం. వి. అ. న. బలిదానము. అర్పణము, త్యాగము.

ససాధ్వసము సం. విశే. (అ ఆ. అ.) బెదరినది, భయపడినది, భీరువైనది పిరికిది.

సని[1] విశే. నిగ్గుగలది.

వ. సని మెఱుంగు ముత్తెంబులు. మను. 3. 28.

సని[2] క్రి. విశే. బాగుగ.

ఉ. నీటను దేమయొక్క సనినిల్చి యొకించుక వాలి
ధృతి,పాటవ మొప్ప నతం డొనర్చు నప్పాటునఁ
జెన్నుమీఱి పరిపాటిగఁ గెంజిగు రక్కడక్కడన్,
మోటకలెత్తి క్రొవ్విరులు మొగ్గలు వెగ్గలమయ్యె
నయ్యెడన్. విక్ర. 2. 23.

మ. విను వాక్యాంతయులేక తాప్వనలయున్ వీని
వ్యదాకాలమున్, సనిఁజక్కంగఁ బ్రియుండు
వర్ధిలుటకై నాళీకపత్రాక్షికిన్. కాశీ. 1. 73.

సని[3] వి. 1. బాగు.

చ. దొసగులు వచ్చువేళ గుణపుష్కలధైర్య
గుణంబు సర్వముం, బసచెడు నంచేఁ జూపెదవు
పాపపుదైవమ యీదురాగ్రహా, వ్యసనము మాను
మాను ప్రళయంబున వీతనిజక్రమంబులై సనిచెడ
వించుకంతయును సాగరముల్ కులపర్వతంబులున్.
భర్తృ. 1. 90.

2. విధము.

తే. అర్ధచంద్రత సమయంబునలర మించి, పూర్ణ
తను జెందు సనిని యప్పుడమిఱేఁడు, యౌవరా
జ్యోత్తరమునందు సాధి రాజ్య. మంది వాపియించి
మిక్కిలి యంద మందె. రఘువం. 7. 65.

3. నిగ్గు.

చ. ... అత్తింటి యొప్పుపిడి ససిడికిన మారుని వాలుదొలకన్. కృ. శకు. 2. 172.

4. ఆరోగ్యము.

ససి⁴ వి. (వైకృతము) (సం. సస్యం. క౦. ససి) పైరు. సస్యము.

కం. ఖండించి వేఱ యొకకత, కాండంబున వాని తలయు ఖండించె మణి,మండల కాంతుల వసుధా, ఖండంబున రత్నకోరకపు ససలెత్తన్. మద. 5.18.

సీ. పసఁగంప తొడుగు లిడ్చిన మొలక ససి యయ్యె, గగనంబుతో రాయు కావనములు ...

తే. కమల సంభవవరదాన గర్వితాను, రవర పట్టణ నిర్భరాక్రమణ విక్రృతి .... పాండురంగ. 5. 128.

కం. ఒనఁగి రగస్త్ర్యష్టి ముల౦, గొనరి జమల్ వార్ధి నీరు క్రోలితి వినివ్, ససికై మాకిమ్మని క,న్కి నరుఁడు గంగావ నప్పగించెదు మాడ్కిన్. అము. 5. 127.

సీ. అసమాయుధుని కీర్తి ససులకై వడి మల్లికా కుంజవితతి మొగ్గలు దనర్చె వైజ. 292. (క్రా. పా.).

ఎల్లకడల మెలఁగుచే ససినెల్ల మేయుచు. నీలా. 2. 43.

చం. చక్కనిమింట నేగునెఱచందురు జింక సవేందు కాంతపుం, జక్కటిఁ దోఁచు రత్నమయ సౌధము లందుఁ గిరీటి వచ్చుటా, మొక్కల డాలు పేరి ససి మొత్తము నిచ్చలుఁ జొచ్చి మేతకై, ద్రొక్కవటంచు బందిచూరఁ దోలెఁ బురందిర నాఁగరా కలన్. చంద్ర. చ. 63.

ససియాడు (క, ససి) దే. అ. క్రి. చెల్లచెదరుగా విసరివేయు.

సీ. గజయూథముల......భీషణాకారములు దాల్చి పెచ్చు పెఱిగి చంపి ససియాడి రొక నిమిషమున సమయ. కుమా. సం, 12. 88,6.

ససలెత్తు అ. క్రి. మొలకెత్తు, అంకురించు.

ద్వి. సిరులఁ జూపట్టు కాసికములు గట్టి, పరస రత్నముల మూసకము లమర్చి, ససలెత్తునగువుల నయ్యాటయాడు నోసవరి నెమ్మోము నోకకాంత సం. అ. మ క. 5. 253 పు. 5 పం.

ససువు విశే. సాధువు.

సీ. మంచివాఁడు ససువు మంచి సాదువన సజ్జనుం డొప్పు. ఆం. భా. 2. 170.

కం. అసురుల మాయోపాయలు, గసిమసఁగఁగనఁట ముఖంబు గావఁగ నఁట ! కా. పసుఁ డొకఁడఁట ససువులఁ గ్రొన్నిసువుల నడిగె నట మునులు నిర్మోహులకా. రామా, 4. 8.

ససువు స. క్రి. విజృంభించు, ఖండించు.

ససేమిరా అవ్య. మొండి పట్టుదలను సూచించు పలుకు.

వ్యవ. ఎంత చెప్పినా వాడు ససేమిరా నేను రానన్నాడు.

ససైన్యము సం. విశే. (అ. ఆ. అ) చతురంగ బలముతోఁ గూడినది.

ససాకాని వి. రెండు డబ్బుల నాణెము. (శ. ర.)

సస్పృహము సం. విశే. (అ. ఆ. అ.) 1. కోర్కె గలది. 2. ఆశ గలది. 3. అభిలాష కలది.

సస్మితము సం. విశే. (అ ఆ. అ.) చిఱునవ్వు గలది. మందహాసముతోఁ గూడినది.

సస్యకము సం. విశే. (అ ఆ. అ) మంచి లక్షణములు కలది. గుణవంతము, శుభము.

సస్యకము సం. వి. అ. పుం. 1, ఖడ్గము. 2. ఆయుధము. 3. ఒక విధమైన రత్నము.

సస్యప్రదము సం. విశే. (అ. ఆ. అ.) సారవంతమైనది. 2, చక్కని ఫలము నొసఁగునది.

సస్యమారి సం. విశే. (న్. ఈ. న్.) పైరును నాశము చేయునది.

సస్యమారి సం. వి. న్. పుం. ఒక విధమైన ఎలుక.

సస్యము సం. వి. అ. న, (రూ. శస్యము) 1. పైరు. 2. వృక్షాది ఫలము. 3. ఆయుధము. 4. సుగుణము, శుభలక్షణము. పుణ్యము.

సస్యసంవరము సం. వి. అ. పుం. సాలవృక్షము.

సస్యేష్టి సం. వి. ఇ. స్త్రీ. క్రొత్తపైరు పంటకు వచ్చు సమయమున చేయు యజ్ఞము.

సస్వేద నం. వి. ఆ. స్త్రీ. అప్పుడే చెఁచబడిన కన్య.

సస్వేదము నం. విశే. చెమటచేఁ దడిసినది, చెమర్చినది.

సస్సెము వి. (సం. సస్యం) పైరు, సస్యము

సహ నం. అవ్య. సాహిత్య బోధకము.

కం. మీరును గుంతియు సహ పరివార మహా
మాత్య భృత్యవర్గుల రై. భా. ఆది. 6. 188.

సహ నం. వి. ఆ. స్త్రీ. 1. భూమి. 2. చేమంతి (వృ. వి.) 3. చిన్న గోరంట. (వృ. వి.) 4. పిల్లిపెసర (వృ. వి.).

సహ నం. వి. స్. పుం. 1. మార్గశీర్ష మాసము. 2. హేమంత ఋతువు.

సహ నం. వి. స్. న. 1. వెలుఁగు, తేజస్సు. 2. బలము, శక్తి, 3. జయము. 4. ఔద్ధత్యము. 5. జలము.

సహకరించు నం. అ. క్రి. తోడుపడు, కలసి పని చేయు.

సహకారభంజిక నం. వి. ఆ. స్త్రీ. ఒక క్రీడా విశేషము.

సహకారము నం. విశే. "హ" కారముతోఁ గూడినది.

సహకారము నం. వి. అ. పుం. 1. తియ్య మామిడి చెట్టు 2 కలిసి పని చేయుట. 3. తోడ్పాటు, 4. ఐకమత్యము.

సహకారి నం. విశే (న్. జి. న్.) తోడు పడునది, కలిసి పనిచేయునది.

సహకృతము నం. విశే. (అ. ఆ. అ.) సహకరింపబడినది, కలిసి చేయఁబడినది.

సహకృత్తు నం. విశే. త్. సహకరించునది.

సహకృత్తు నం. వి. త్. పుం. సహాయుఁడు, తోడివాఁడు, కలసి మెలసి యుండువాఁడు.

సహగమనము నం. వి. అ. న. 1. కూడఁబోవుట 2 భర్తతోఁగూడ చితిఁజొచ్చుట. (దీని సాగుమానము అందురు).

సహచరము నం. విశే. (అ. ఈ. అ.) 1. వెంటఁబోవునది 2. కలసియుండునది.

సహచరము నం. వి. అ. పుం. 1. హామీ. కురువ. 2. పచ్చపువ్వుల ములుగోరింట.

సహచరి నం. విశే. వెంట వచ్చునది.

సహచరి నం. విశే. ఈ. స్త్రీ. 1. స్నేహితురాలు, చెలికత్తె 2 భార్య. 3 పచ్చపువ్వుల ములుగోరింట

సహచరితము నం. విశే. (అ. ఆ. అ). 1. వెంటనుండునది. 2. కూడియుండునది. 3. సంబంధించియుండునది.

సహచరుఁడు నం. వి. అ. పుం 1. వెంటనుండువాఁడు. 2. మిత్రుఁడు. సహాయుఁడు. 3 సేవకుడు, అనుచరుఁడు. 4. భర్త.

సహచారము నం. వి. అ. పుం. 1 అనుసరించుట. వెంటఁబోవుట 2. అంగీకారము. సమ్మతి, ఐకమత్యము. 3. (తర్కమున) హేతుసాధ్యముల యొక్క యవినాభావ సంబంధము. 4. [illegible]. 5. కలసియుండుట, విడిపోకుండుట.

సహచారి నం. విశే. న్. 1 స్వతస్సిద్ధమై పుట్టుకతో వచ్చినది. సహజమైనది. 2 వంశక్రమాగతమైనది, పైతృకమైనది.

సహజ నం. వి. ఆ. స్త్రీ. తోడఁబుట్టినది, సోదరి.

సహజమిత్రులు నం. విశే. ఆజన్మమిత్రుడు.

సహజము నం. విశే. (అ. ఆ. అ.) 1. కూడఁబుట్టినది. 2. స్వాభావికము. 3. జన్మసిద్ధమైనది.

సహజము నం. వి. అ. పుం. స్వభావము.

సహజాతము నం. విశే. (అ. ఆ. అ.) తోడబుట్టినది, కలిసి పుట్టినది.

సహజారి నం. వి. ఇ. పుం. అజన్మ శత్రువు.

సహజీవనము నం. వి. అ. న. 1. సంఘ జీవనము. 2. కలసి మెలసి జీవించుట. 3. మైత్రి, సాహచర్యము.

సహజుఁడు నం. వి. అ. పుం. సోదరుఁడు, తోడఁబుట్టినవాఁడు

సహత నం. వి. ఆ. స్త్రీ. కలయిక, కూడిక, ఐకమత్యము, కలసికట్టుతనము.

సహదారుఁడు నం. వి. అ. పుం. భార్యతోఁ గూడినవాఁడు, వివాహితుఁడు.

సహదేవుఁడు నం. వి. అ. పుం. పంచ పాండవులలో

చేసినవాఁడు.

సహధర్మచరి సం. వి. ఈ. స్త్రీ. భార్య.

సహధర్మచారి సం. వి. న్. పుం. 1. భర్త. 2. కలిసి పని చేయువాఁడు, సాటి కార్మికుఁడు.

సహధర్మచారిణి సం. వి. ఈ. స్త్రీ. అగ్నిసాక్షిగాఁ బెండ్లాడఁబడిన భార్య.

సహధర్మము సం. వి. అ. పుం. సమాన ధర్మము, తుల్యగుణ కర్మాదికము.

సహధర్మి సం. విశే. న్. పుం. సమాన ధర్మము గలవాఁడు, సాటివాఁడు.

సహధర్మిణి సం. వి. ఈ. స్త్రీ. సహధర్మ చారిణి.

సహనము సం. విశే. ఓర్చునది.

సహనము సం. వి. అ. న. ఓర్పు, క్షమ.

సహపథి సం. వి. న్. పుం. తోటిబాటసారి, సహయాత్రికుఁడు.

సహపాంశుకిలుఁడు సం. వి. అ. పుం. పసితనము నుండియు గలసి మెలసి యున్న మిత్రుఁడు.

సహపాఠి సం. వి. న్. పుం. తోటి విద్యార్థి.

సహభావి సం. వి. న్. పుం. 1. మిత్రుఁడు. 2. భాగస్వామి. 3. అనుచరుఁడు.

సహభువు సం. విశే. (ఉ. ఉ. ఉ.) సహజమైనది, స్వాభావికమైనది.

సహభోజనము సం. వి. అ. న. బంధు మిత్రులతోఁ గలసి భుజించుట.

సహమరణము సం. వి. అ. న. సహగమనము.

సహమృత సం. వి. ఆ. స్త్రీ. భర్తతో సహగమనము గావించినస్త్రీ.

సహయుధ్వ సం. వి. న్. పుం. సాటియోధుఁడు, కలసియుద్ధము చేయువాఁడు.

సహరక్ష (స)ము సం. వి. స్. పుం. మూఁడు విధములైన యాగాగ్నులలో నొకటి.

సహరి సం. వి. ఇ. పుం. సూర్యుడు.

సహర్షము సం. విశే. (అ. ఆ. అ.) సంతోషముతోఁ గూడినది.

సహవసతి సం. వి. ఇ. స్త్రీ. సహవాసము.

సహవాసము సం. వి. అ. పుం. కలిసి యుండుట, మైత్రి.

సహవాసి సం. వి. న్. పుం. కలిసియుండువాఁడు, ఒక యింట నివసించు వాఁడు, మిత్రుఁడు.

సహసా అవ్య. 1. బలాత్కారముగా 2. తొందరపాటుతో. అనాలోచితముగా. 3. ఆకస్మికముగా, ఏక కాలమున, 4. చిఱునవ్వుతో, స్మితముగా.

సహసానము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఓర్పుగలది. 2. జయించునది.

సహసానము సం. వి. అ. పుం. 1. నెమిలి. 2. బలి. త్యాగము. 3 యాగము.

సహస్యము సం. వి. అ. పుం. పుష్యమాసము.

సహస్రకరుఁడు సం. వి. అ. పుం. సూర్యుఁడు.

సహస్రకాండ సం. వి. ఆ. స్త్రీ. తెల్లగఱిక.

సహస్రకిరణుఁడు సం. వి. అ. పుం. సూర్యుఁడు

సహస్రతయము సం. విశే. (అ. ఆ. అ.) వేయి రెట్లు.

సహస్రతయము సం. వి. అ. న. వేయి.

సహస్రదంష్ట్రము సం. వి. అ. పుం. వేయి కోఱలు గల చేప, పాఠీనము.

సహస్రదీధితి సం. వి. ఇ. పుం. సహస్ర కిరణుఁడు

సహస్రదుఁడు సం. వి. అ. పుం. శివుఁడు.

సహస్రదృక్కు సం. వి. క్. పుం. 1. ఇంద్రుఁడు. 2. విష్ణువు.

సహస్రధా సం. అవ్య. 1. వేయిశకలములుగా. 2 వేయి రెట్లుగా.

సహస్రధార సం. వి. ఆ. స్త్రీ. దేవతా విగ్రహములను కడుగుటకై పెక్కు రంధ్రముల పాత్రనుండి విడువఁబడు జలధార.

సహస్రధారము సం. వి. అ. పుం. విష్ణు చక్రము.

సహస్రనయనుఁడు సం. వి. అ. పుం. సహస్రదృక్కు

సహస్రనేత్రుఁడు సం. వి. అ. పుం. సహస్రనయనుఁడు.

సహస్రపత్రము సం. వి. అ. న. కమలము 2. బెగ్గురుపక్షి.

సహస్రపాత్తు సం. వి. ద్. పుం. 1. విరాట్పురుషుఁడు. 2. విష్ణువు, 3, శివుఁడు. 4. బ్రహ్మ.

సహస్రబాహు సం. వి. ఉ. పుం. 1. కార్తవీర్యార్జునుఁడు, 2. బాణాసురుఁడు. 3. శివుఁడు. 4 విష్ణువు (అని కొందఱు).

సహస్రభుజ సం. వి ఆ స్త్రీ. దుర్గ

సహస్రభుజుఁడు సం వి అ. పుం. విష్ణువు.

సహస్రము సం. వి. అ. న. 1. వేయి, పది నూఱులు 2. పెక్కు, పెద్ద మొత్తము.

సహస్రమూర్ధుఁడు సం. వి. న్. పుం. విష్ణువు. సహస్రమౌళి.

సహస్రమౌళి సం వి. ఇ. పుం. విష్ణువు.

సహస్రరశ్మి సం. వి. ఇ. పుం. సూర్యుఁడు.

సహస్రరోమము సం. వి న్. న. కంబళము.

సహస్రలోచనుఁడు సం. వి. అ. పుం. సహస్రనేత్రుఁడు.

సహస్రవదనుఁడు సం. వి. అ. పుం. విష్ణువు.

సహస్రవీర్య సం. వి. అ. పుం. గఱిక. (వృ. వి.).

సహస్రవేధము సం. వి. అ. పుం. 1. పుల్లప్రబ్బ (వృ. వి.). 2. పుల్లగంజి.

సహస్రవేధి సం. వి. న్. పుం. కస్తూరి.

సహస్రవేధి సం. విశే. వేయింటిని వేధించునది.

సహస్రవేధి సం. వి. న్. న. ఇంగువ.

సహస్రశః సం. అవ్య. వేలకొలఁదిగా, వేయి విధములుగా.

సహస్రశిఖరము సం. వి. అ. పుం. వింధ్య పర్వతము.

సహస్రశీర్షుఁడు సం. వి. అ. పుం. విరాట్పురుషుఁడు.

సహస్రశ్రవణుఁడు సం వి అ. పుం విష్ణువు.

సహస్రహర్యశ్వము సం. వి. అ పుం. ఇంద్రుని రథము.

సహస్రహస్తుఁడు సం, వి. అ. పుం. శివుఁడు

సహస్రాంశువు సం వి. ఉ. పుం సూర్యుఁడు, వేవెలుఁగు.

సహస్రాక్షుఁడు సం విశే. 1. వేయికన్నులు కలవాఁడు 2. జాగ్రత్త గలవాఁడు.

సహస్రాక్షుఁడు సం, వి. అ. పుం. 1. ఇంద్రుఁడు 2. విరాట్ పురుషుఁడు. 3. శివుఁడు. 4. విష్ణువు.

సహస్రాధిపతి సం. వి ఇ పుం. వేయిగ్రామములకు అధిపాలకుఁడు.

సహస్రాననుఁడు సం. వి. అ. పుం. విష్ణువు.

సహస్రార్చి సం. వి. స్. పుం. సహస్రాంశువు.

సహస్రావరము సం. వి అ పుం ఐదు వందలకు పైఁబడి వేయింటికిలోఁబడిన పణముల జరిమానా.

సహస్రి సం. విశే. న్. 1. వేయికలది 2. వేలతోఁ గూడినది. 3. వేయి మొత్తమైనది. (జరిమానా మొ)

సహస్రి సం. వి. న్. పుం. 1. వేయిమంది యొక్క లేక వేయింటి సమూహము. 2. వేయిమందిగల సేనకు నాయకుఁడు.

సహస్వత్తు సం. విశే. బలిష్ఠము, శక్తిమంతము.

సహాధ్యయనము సం. వి. అ. న. 1. కలిసి చదువుకొనుట. 2. సహాధ్యాయిత్వము,

సహాధ్యాయి సం. వి. న్. పుం. సహపాఠి.

సహాయత సం. వి. ఆ. స్త్రీ. 1, సహాయుల సమూహము. 2. కలయిక, మైత్రి. 3. సాయము, తోడ్పాటు.

ఉ. అమ్మెయి బంధుమిత్త్రుల సహాయత కల్మి ప్రయోజనంబు లేదు. భార. అశ్వ. 1. 118.

సహాయము సం. వి. అ. పుం. తోడ్పాటు, పోషణ. 2. ఎఱ్ఱబాతు 3. ఒక విధమైన పరిమళము. 1. తోడ్పాటు.

కం. అనుటయు నాతఁడు హరి కిట్లను నేను రణంబునకు సహాయం బొల్లన్. భార. ఉద్యో. 1. 86.

కం. అలఘు బలవిక్రమోదాత్తులకైనను బలము లేక దౌర్గత్యముమై, గెలువఁగ వశమె సహాయము భాగ. 1. 15.

కం. తగిన సహాయము గలిగిన, పగతుని యెడ మొక్కలంపుఁ బనిగా దనివన్. ప్రబోధచం, 1. 52.

సహాయుఁడు సం వి. అ. పుం. 1. మిత్రుఁడు, సహచరుఁడు. 2. అనుచరుఁడు, అనుసారి. 3. తోడ్పడువాఁడు, పోషకుఁడు. 4. శివుఁడు. 5. తోడైనవాఁడు.

క [illegible] ద్యా విధ, ఘనుఁ గన్న సహా
యుఁ గ[illegible]ఁడు, భార. ఆది. 6. 6.

సహారము సం. వి. అ. పుం. 1. మామిడిచెట్టు 2. వి. [illegible]. సర్వనాశనము, మహాప్రళయము.

సహారివృ వి. [illegible]దము సంబంధి పరిభాష.

ఉ. ఇంతయు నేల మీకు వెదురెక్కుటలో మునికిం
దరాలు నెల్లిఁతుఁ గడక్ల [illegible]కున వెలింబడ
పారెరఁ జప్పటిత్తు రెఁజ్ఞఁతన సంగ్రహాంబున సహా
రవృతోఁ గనుమూడిపోయినం, బంతముతో దొహార
మునఁ గట్టదఁ [illegible] బొమ్మ గట్టదన్. ఉ. హరి.
3. 117.

సహార్థము సం. విశే. (అ. అ. అ.). 1. సమాన లక్ష్యముగలది. 2. సమానమైన యర్థము గలది.

సహార్థము సం. వి. అ. పుం. సమానలక్ష్యము లేక ప్రయోజనము.

సహాసనము సం. వి. అ. న. ఒకే ఆసనమునఁ గూర్చుండుట.

సహి(యి)ంచు సం. స. క్రి. 1. క్షమించు.

వ. వాఁడును గడు భీతుండయి యగ్నిదేవునకు నమస్కరించి మహాపురుషా! నా యజ్ఞానంబు సహింపవలయునని. భార. సభా. 1. 255.

ఉ. అక్క మలాక్షి పొందు దగనాడి తుదిన్ నిజమేది
నేఁటిరే యిక్కకు రాక తక్కిన సహించునె నన్
మరుఁడు. భార. విరా. 2 196.

2. ఓర్చు.

చం. ... విను మాతుల! మానధనాఢ్యుఁ డైన
భూపతి సహింపనోపునె! సపత్నుల వృద్ధియు
నాత్మహానియున్. భార. సభా. 2. 78.

దశగ్రీవదో, ర్బలమైనన్ సహియింపవచ్చు. ఉ. రా. 1. 157.

సహిత సం. విశే. ఋ. సహించునది, ఓర్చుకొనునది.

సహితము సం విశే. (అ అ అ). 1. కూడి యున్నది. కలిసియున్నది. 2. సహింపఁబడినది. ఓర్వఁబడినది.

సహిష్ణుఁవు సం. విశే (ఉ. ఉ. ఉ.). ఓర్చుకొనునది, సహించుశీలము గలది.

సహురి సం. వి. ఇ. పుం. సూర్యుఁడు.

సహురి సం. వి. ఈ. స్త్రీ. భూమి

సహృదయము సం. విశే. (అ. అ. అ.). 1. మంచి హృదయముగలది, దయగలది 2. చిత్తశుద్ధిగలది.

సహృదయుఁడు సం. వి అ. పుం. 1. విద్వాంసుఁడు. 2. రసజ్ఞుఁడు. 3. విమర్శవంతుఁడు, వివేకి.

సహేలము సం. విశే. విలాసముతోఁ గూడినది, వినోదముతోఁ గూడినది.

సహోక్తి సం. వి. ఇ. స్త్రీ. ఒక యర్థాలంకారము.

సహోఢుఁడు సం. వి. అ. పుం. 1. వివాహ కాలమున గర్భవతియై యున్న భార్యకుఁ బుట్టిన వాఁడు. (ద్వాదశ పుత్రులలో నొకఁడు). 2 దొంగిలింపఁబడిన సొత్తుతోఁ బట్టుపడిన దొంగ.

సహోదరి సం. వి. ఈ. స్త్రీ. తోడఁబుట్టువు, సోదరి.

సహోదరుఁడు సం. వి.అ. పుం. సోదరుఁడు.

సహోపమ సం. వి. ఆ. స్త్రీ. ఒక విధమైన ఉపమాలంకార భేదము.

సహోరము సం. విశే. మేలయినది. శ్రేష్ఠమైనది.

సహోరుఁడు సం. వి. అ. పుం ముని, ఋషి.

సహ్యజ సం. వి. ఆ. స్త్రీ. కావేరినది.

సహ్యము సం. విశే. 1. భరింపఁదగినది, ఓర్వఁదగినది, సమర్థింపఁదగినది. 2. ఓర్వవలసినది. 3 ఓర్పుగలది. 4. సరిపడినది. సరియైనది. 5. తీయనిది, పథ్యమైనది. 6. బలమైనది. శక్తిమంతమైనది

సహ్యము సం. వి. అ పుం సప్త కులపర్వతములలో నొకటియైన సహ్యము అను పశ్చిమ సముద్రతీర పర్వతము.

సహ్యము సం వి. అ. న. 1. ఆరోగ్యము, రోగోపశాంతి. 2. సహాయము, తోడ్పాటు. 3. యోగ్యత, పర్యాప్తి.

సహ్యాత్మజ సం వి. ఆ స్త్రీ. సహ్యజ.

సళాది పెద్దయధికారి నౌకరు, మణియగాని కింకరుఁడు

ఎ. గీ. ముద్రగరిటియ భుజముపై మొనయఁబెట్టి,
ఘంట ఖంగని మ్రోయనంగళ్ల బడిని, మరిగితిరుగు
సళాదికి మణియకాంద్ర, కవని బడికాఁపునా వింత
నలరు సంత. హంస. 2. 49.

సళించు అ. క్రి. దహించు.

కం. లేమా ! నీ వెత మానుప, లేమా ? మోమోట ముస సళింపఁగ నిపుడే తే ? మాఱుమాట యొసఁగుము. నీలా. 2 ఆ. [illegible]

సళిగె (సం. సలాక. క. సలిగె) బ్రద్ద.

ద్వి. ... ఆల, వట్టముల్ నిలువుల వల్లిక ల్వెదురు సళిగెలున్ సంబెనల్ సానలు ముగ్గు (వెదురుసళిగెల సంబెలల్ (కాని)పు). పండితా. పర్వత. 648.

సళియము వి. కలయంపి.

ద్వి. ఎల్లెడ సళియంబు లిప్పించి రంగ, వల్లులు బెట్టించి వాడవాడలను. పండితా. మహిమా 259.

ద్వి. ... సిద్ధేశ్వ, రము నాదియవనీశ్వర స్థానములును, సల్లలితములుగా సళియమిప్పించి, పెల్లుగా బ్రముగ్గులు పెట్టంగ బంచి. పండితా. పర్వత. 668.

సళుపరించు అ. క్రి. వ్రణములోనగునది పోటెత్తు.

సళుపరింత వి. సళుపరించుట, సళుపు.

సళుపు అ. క్రి. వ్రణము లోనగునది పోటెత్తు.

సళుపు వి. వ్రణముతోనగు దానిపోటు.

సళువు విశే. ఖారమైనది.

సళ్లబెట్టు (సళ్లన్ + పెట్టు) స. క్రి. సడలఁజేయు.

సీ. సనక సనందనాది నిఖిలాంతర్వాణి హృల్లీన భావంబు సళ్లఁబెట్టి. పాండురంగ. 2. 10.

ఉ. చంచలనేత్ర దాల్చు జలజాతమృణాల సరంబు వేగ సళ్లించిన జాఱు తెంచి కబళించి ... ఆము. 5. 160.

సళ్లు అ. క్రి (సడలు యొక్క రూపాంతరము) 1. వెనుకకు తగ్గు.

కం. ఆనివడము విని యాదవ, సేనలు పొంగారె నెదిరి సేనలు సళ్లెన్.

చం. చౌరఁబడి కాంచి ప్రాంతలును చుట్టియుఁ గుత్తులు వ్రేసి సందిటం, బెరయగఁ బట్టి చెక్కు గఱపించి గిరేప్పడగిచి నిల్చి కొ,క్కెరయ గఁ జూచి పందియవు సెంకువ దిద్దుచేఁ జిక్కు వేసి స,ళ్ళిరిమసి వోయట సమ ఖీశెళస జలు దమ్ములాడగన్. హం స. 1. 218.

2. సళిచు, జాఱు.

తే. గీ. పిటలో మిడిమేలపు విటుని వినము, సాఁగఁ గొన్నాళ్ళు నిజ పిత్ర సంచితంబు, లొల్లగాఁ జల్లి యదియొల్ల [illegible] యును, దల్లడిల్లుచు దుర్మార్గ తల్లజుండు. ప్రబం. 1. 876.

సళ్ళు వ. క్రి. విడుచు, వదలు.

చం. కలఁచిన కాటపిసి కొడిగంబుగఁ బట్టిన పట్టు సళ్ళక, త్తఱిగిలకొట్టి పల్కు బెడిదంపుఁ జెన కువ గోళ్ళ నొక్కుచున్. చంద్రాంగ. 3. 152.

చం. కఱచియుఁ గాళ్ళఁ దాచియును గట్టులు చెట్టులు చిట్లువైచియున్, ... బిగువు సళ్ళక తోఁకలఁ జుట్టి కొట్టియున్, వఱి వఱి యాము చేమఁ గుల మావుల లొట్టియలు గడిదిగా, నుఱుమొనరించి హెచ్చరిక మార్కొనఁదేరులు పిండి సేయుచున్. అ. రా. యుద్ధ. 181.

సా

సా అను ఒక అక్షరము

సా సం. వి. ఆ. స్త్రీ. 1. లక్ష్మి 2. పార్వతి. 3. దేహకాంతి.

సా వై. విశే. వృత్తియందు సాము శబ్దమునకు అంత్య వర్ణము లోపింపఁగా మిగిలిన రూపము. (సాఁజాలు, సామేను మొ)

సాంకర్యము సం. వి. అ. న. మిశ్రణము, కలయిక, భిన్న ద్రవ్యాముల కలయిక, కలగలుపు.

సాంకలము సం. వి. అ. న. సంకలనము వలన నేర్పడినది.

సాంకలి సం. వి. ఈ. స్త్రీ. సాంకలము.

సాంకవము సం. వి. అ. పుం. సంకుమదము, జవాది.

సాంకాలిక సం వి. ఆ. స్త్రీ. ప్రతి దినము నిచ్చెడి వడ్డి.

సాంకాశ్య (ము) సం. వి. అ. స్త్రీ. అ. న. జనకమహారాజు తమ్ముఁడగు కుశధ్వజుని రాజధాని.

సాంకేతికము సం. విణ. (అ. ఈ. అ.) 1. సంకేతములకు. లేక శాస్త్రములకు సంబంధించినది. 2. సాంప్రదాయికము. 3. ప్రయోగ నైపుణ్యమునకు సంబంధించినది. 4 సంకేతము వలన చేయబడినది.

సాంక్షేపికము సం విణ. (అ. ఈ. అ.) సంక్షిప్తము, క్లుప్తము, సంగ్రహము.

సాంఖ్యము సం. విణ. (అ. ఈ. అ.) 1, సంఖ్యకు సంబంధించినది. 2. లెక్కించునది, గణించునది. 3. వివేకించునది. 4. పరిశీలించునది, చర్చించునది. తర్కించునది

సాంఖ్యము సం. వి అ. పుం. న. షడ్దర్శనములలో నొకటి (చూ. దర్శనములు.).

సాంఖ్యుఁడు సం. వి. అ. పుం. 1, సాంఖ్య దర్శనానుయాయి. 2. శివుఁడు.

సాంఖ్యముఖ్యుఁడు సం. వి అ. పుం. శివుఁడు.

సాంగకము సం. వి. అ. న. ఒక చేయి మాత్రమే ప్రయుక్తమగు నసంయుత హస్తాభినయము నందలి యొక ముద్ర.

సాంగతికము సం. విణ. (అ. ఈ. అ.) 1. సంఘమునకు సంబంధించినది. 2. జత కూర్చునది. కలుపునది.

సాంగతికుఁడు సం. వి. అ. పుం. 1. అతిథి, ఆగంతుకుఁడు. 2. కార్యార్థమై వచ్చినవాఁడు.

సాంగత్యము సం. వి. అ. న. 1. కూడిక, కలయిక, చేరిక. 2. మైత్రి, స్నేహము. 3. ఒక సారస్వత ప్రక్రియ.

సాంగమము సం. వి. అ. పుం. కలయిక, సంఘము, సమావేశము.

సాంగము సం, విణ (అ. ఆ. అ.) 1. అవయవములు లేక భాగములు గలది. 5. శిక్ష, వ్యాకరణము, ఛందస్సు, నిరుక్తము, జ్యోతిషము, కల్పము, అను వేదాంగము లారింటితోఁ గూడినది.

సీ. ... ఆపస్తంబసూత్ర పవిత్రశీలుఁడు సాంగవేదవేది. భార. విరాట, 1. 10.

సీ. సాంగంబు లగుచుండ సకల వేదంబులుఁ జదివె వసిష్ఠుతో ... భార. ఆది. 4. 16[illegible].

4. సంపూర్ణమైనది.

తే. సాంగముగఁ దండ్రి కగ్నికార్యములు దీర్చి, వివిధభంగి యథావిధి విప్రవరుల, నిష్టనిఖిలార్థదానసంతుష్టిఁ దేల్చి, యడలు రఘువీర వనయాత్ర నాత్మ దలచి. రామా. 5. 9.

సాంగుబళా వి. 1. వేత్రధరులు హెచ్చరిక చేయునపు డుపయోగించు పదము. (రూ. సా(ం)గుబళా.)

కం. కంచుకియు వేత్రధరు లొత్తిలి సాంగుబళా యనంగఁ దేరు డిగి. వసు. 1. 150.

ద్వి. కోతికట్టికలు సాంగుబళా యనఁగ. రం. రా. కిష్కిం. చి. ని. పా.

2. నతి విశేషము, ఎరఁగుడు.

వ. ప్రయాగ యందలి మాధవునకు సాంగుబళా గయ యందలి గదాధరునకు మోడ్పు. ప్రబం. 1. 880.

రగడ. విక్రమస్థలి త్రివిక్రమ హరికిని సారెకు సారెకు సాంగుబళా యని. హంస. 4. 218.

సాంగోపాంగము సం విణ. (అ. ఆ. అ.) అంగముల తోడను, ఉపాంగముల తోడను గూడినది. సవిస్తరమైనది, సంపూర్ణమైనది.

సాంగ్రామికము సం విణ. (అ. ఈ. అ.) 1. యుద్ధసంబంధి. 2. కలహశీలి. 3. ఉగ్రము, ఉద్ధతము.

సాంగ్రామికుఁడు సం. వి అ. పుం. సేనాపతి.

సాంఘాతికము సం. విణ. (అ. ఈ అ) వినాశకరము, మృత్యుకరము.

సాంఘికము సం. విణ. (అ. ఈ. అ.) సంఘమునకు సంబంధించినది.

సాంజనము సం. వి అ పుం. బల్లి.

సాంతపనము సం. వి. అ న. మూఁడు దినములు పగళ్లును మూఁడు దినములు రాత్రులును భోజనము చేసి మూఁడు దినములు అయాచిత లబ్ధపదార్థంబులను భుజించి పిమ్మట మూఁడు దినములు నిట్టుపాసముండెడు వ్రతము. (పంచగవ్యమును కుశోదకమును పుచ్చుకొని ఒక రాత్రి యుపవాసముండుట అని కొందరు) శ. ర.

సాంతము సం. విశే. (అ. ఆ. అ.) అంతము గలది. 2. పూర్ణము, పూర్తియైనది, 3. మొత్తము. 4. సకారము అంతముగాఁ గలది.

సాంతరము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఎడము గలది, విరళమైనది, విరామములు గలది. 2. జల్లి నేఁత గలది. జల్లి కూర్పు గలది.

సాంతానికము సం. విశే. (అ. ఈ. అ.) 1. వ్యాపించినది, విస్తరించినది. కొనలు సాఁగునది. 2. సంతానమునకు (వంశమునకు) సంబంధించినది. 3. సంతాన వృక్షమునకు సంబంధించినది.

సాంతానికుఁడు సం. వి. అ. పుం. సంతానము కొఱకు పెండ్లాడఁగోరువాఁడు (బ్రాహ్మణుఁడు).

సాంత్వన (ము) సం. వి. అ. స్త్రీ ఆ. న. 1. శాంతపఱుచుట, ఓదార్చుట. 2. సంధి చేయుట, సామోపాయము, 3. సాదర వచనము. సామవచనము. 4. శాంతము, మార్దవము. 5. ఆదరముతోడి పలుకరింపు, పరామర్శ.

సాంత్వము సం. వి. అ. పుం. సాంత్వనము. విశే. ఆ. అ. మృదువైనది, మధురమైనది, స్నిగ్ధమైనది (వాక్కు).

సాందీపని సం. వి. అ. పుం. ఒక ఋషి (శ్రీకృష్ణ బలరాముల యుపాధ్యాయుఁడు).

సాందృష్టికము సం. విశే. (అ. ఆ. అ) తత్కాల ప్రత్యక్షమునకు సంబంధించినది. అప్పటికప్పుడు కనిపించునది.

సాందృష్టికము సం వి. అ. న. సద్యఃఫలము, తత్క్షణ ప్రయోజనము.

సాంద్రము సం. విశే. (అ. ఆ. అ.) 1. చిక్కనిది. దట్టమైనది, ఎడము లేనిది.

సీ. తే. సాంద్రతర చంద్రికా కేళిచంద్రమములు. పారిజా. 1. 65.

2. మోపైనది, ముదుకయైనది. 3. క్రిక్కిరిసినది, ప్రోగైనది. 4. బలిసినది, దృఢమైనది. 5. అతిశయమైనది, సమృద్ధమైనది. 6. గాఢమైనది, తీవ్రమైనది. 7. ద్రవమైనది, స్నిగ్ధమైనది, జిడ్డు గలది. 8. నున్ననిది, మెత్తనిది. మనోహరము, సుందరము.

సాంద్రము సం. వి. అ. పుం. 1. ప్రోగు, రాశి, గుంపు. 2. పొద, అడవి, గుబురు.

సాంధికుఁడు సం. వి. అ. పుం. సారాయము బట్టి పట్టువాఁడు.

సాంధివిగ్రహికుఁడు సం. వి. అ. పుం. విదేశ వ్యవహారములు నిర్వహించు మంత్రి.

సాంధ్యము సం. విశే. (అ. ఈ. అ.) 1. సాయం సంధ్యా సంబంధి. 2. ఉదయ సంధ్యా సంబంధి.

సాంధ్యరాగము సం. వి. అ. పుం. ఉదయ సాయం సంధ్యలకు సంబంధించిన యెఱుపు.

సీ. స్నాతకవల్కల శాకనోద్ధత కాంతి సాంధ్య రాగద్యుతి సంహరింప. ఉ. హ. 2. 111.

సాంపరాయము సం విశే. (అ. ఈ. అ.) 1. యుద్ధ సంబంధి, ఉద్ధతము 2. ఆముష్మికము, భవిష్యము. వి అ. పుం. న. 1. విరోధము. కలహము. 2. భవిష్యత్తు, ఉత్తరజన్మము. 3. పరలోక ప్రాప్తి సాధనము. 4. భావిని గూర్చిన చింత. 5. విచారము, పరిశోధన. 6 సందిగ్ధావస్థ, అనిశ్చయము.

సాంపరాయకము సం. విశే. (అ. ఈ అ.) చూ. సాంపరాయము.

సాంపరాయుకము సం. వి అ. న. యుద్ధము, కలహము.

సాంపరాయికము సం వి. అ పుం. యుద్ధ యోగ్యమైన రథము.

సాంప్రతము సం విశే. (అ. ఆ. అ.) 1. ఉచితము, తగినది 2. అనుకూలము, సంబద్ధము.

సాంప్రతికము సం. విశే. (అ. ఈ. అ) 1. తగినది, ఉచితమైనది, ఒప్పయినది. 2 వర్తమాన కాలమునకు సంబంధించినది.

సాంప్రదాయికము సం. విశే (అ. ఈ అ.) 1. ఆచారమునకు సంబంధించినది 2 వంశ పరంపరాగతమైనది

సాంబంధికము సం. విశే (అ. ఈ. అ) చుట్టఱికము వలనఁ గలిగినది.

సాంబంధికము సం వి అ. న. చుట్టఱికము, సంబంధము.

సాంబరము సం. వి. అ. న. సాంబరమున ఉత్పన్నమైన ఉప్పు.

సాంబరి సం. వి. ఈ. స్త్రీ. రూ. శాంబరి 1. ఇంద్రజాలము, మాయ, 2. మాంత్రికురాలు.

సాంబారు వి. (తమిళం) ఒక విధమైన పప్పుచారు.

సాంబుఁడు సం. వి. అ. పుం. 1. అంబ (పార్వతి)తోఁ గూడినవాడు. 2. శివుడు. విణ. అ. ఆ. అ. తల్లితోఁ గూడినవాఁడు.

సాంబ్రాణి1 వి. 1. సాంబరేను చెట్టు వలనఁ గలిగెడు ధూపద్రవ్య విశేషము 2. ఉత్తమాశ్వము.
తే. "పసిఁడి పక్కెరతేజి సాంబ్రాణి నెక్కి" రామా. 4 ఆ. (శ.)

సాంబ్రాణి2 సామ్రాణి (క సాంబ్రాణి) 1. ఒకానొక దేశము. 2. ఆదేశపు గుఱ్ఱము. విణ. సామ్రాణి దేశమందు బుట్టినది. ఆదేశపు గుఱ్ఱము.
సీ. తోరంపు సాంబ్రాణి ధూపధూమము గట్టు పగదారి జాజాలజాయఁ దీర్చు. దశావ. 1. 265.
వ. తుమ్మెదల దొమ్మెల కిమ్ము జూపు సాంబ్రాణి ధూపధూమములతో. ఉ. రా. 1. 188.
తే. గీ. లలిత కలకంఠ కోలాహలంబు లెసఁగు, దశముకొని రెండుగెడలఁ గాదంబకోటి, గొల్వ రాచిల్క సాంబ్రాణి గుఱ్ఱ మెక్కి, దర్పకుఁడు పాంథజనులపై దండు వెడలె. ఉ. రా. 4. 156.
తే. గీ చిలుక సాంబ్రాణి తేజి వజీరుఁ గేరు, కమ్మ నెమ్మన ... దశా. 9. 214.

సాంబ్రాణివత్తి వి. ఊఁదువత్తి.

సాంభవి సం. వి. ఈ. స్త్రీ. 1. ఎఱ్ఱలొద్దుగ (వృ. వి.). 2. సంభవత, కాఁగలది.

సాంయాత్రికుఁడు సం వి. అ. పుం. సముద్రము మీఁద వాణిజ్యము చేయువాఁడు, నౌకా వాణిజ్యము చేయువాఁడు, పోతవణిజుఁడు

సాంయుగీనము సం విణ. (అ. ఆ. అ.) యుద్ధసంబంధి, కలహశీలి, సమరకుశలి.

సాంయుగీనుఁడు సం. వి. అ. పుం. యుద్ధ వీరుఁడు, సమర కుశలుఁడు.

సాంరావిణము సం. వి. అ. న. పెద్ద కేక, ఉచ్చైర్నాదము, అఱపు, బొబ్బ.

సాంవత్సరము సం. విణ. (అ. ఈ. అ.) వార్షికము, ఏడాదికొక తూరి జరుగునది.

సాంవత్సరికము సం. విణ. (అ. ఈ. అ.) వార్షికము, ఏటికొకతూరి జరుగునది.
సం. వి. అ. న. ఆబ్దికము. ఏడాదికొక తూరి పితృదేవతలనుద్దేశించి చేయుశ్రాద్ధకర్మ. దీనికి సంవత్సరికము అని వ్యవహారము కలదు.

సాంవత్సరికుడు సం. వి. అ. పుం. (రూ. సాంవత్సరుఁడు) 1. జ్యోతిష్కుఁడు. 2. పంచాంగకర్త ముహూర్తములు పెట్టువాడు. 4. జ్ఞాని 5. గణకుఁడు

సాంవాదికము (సం. విణ. అ. ఈ. అ.) 1. వ్యావహారికము, వాడుకలో నున్నది, ప్రజలు మాటాడునది. 2 వివాదాస్పదమైనది.

సాంవాదికుఁడు సం. వి. అ. పుం. వాది, తగవు తెచ్చినవాఁడు.

సాంవృత్తికము సం విణ. (అ. ఈ. అ.) క్షణభంగురము, ప్రాతిభాసికము.

సాంశయికము సం విణ. (అ. ఈ. అ.) 1. సందిగ్ధము. 2. అనిశ్చితము, అనిర్ణీతము. సం. వి. అ. న. సంశయాస్పదము, ఉపద్రవకారియైన పని.

సాంశసంఖ్య సం. వి. అ. అంశము అనగా ఒకటి యందలి భాగము దానితో కూడిన సంఖ్య సాంశసంఖ్య. ఉదా: 1 1/4, 2 1/2, 3 3/4. (చూ. వాచ.)

సాంసారికము సం. విణ. (అ. ఈ. అ) 1. సంసారిక సంబంధి. 2. ఐహికము, ప్రాపంచికము.

సాంసిద్ధికము సం. విణ. (అ. ఆ. అ.) ప్రకృతి సిద్ధము, స్వాభావికము, సహజము 2 స్వతస్సిద్ధము, అయత్న సిద్ధము. 3. కేవలము, అకారణము. 4. దైవికము.

సాంస్థానికుడు సం. వి. అ పుం సజాతీయుఁడు, తన దేశపువాడు.

సాంస్రావిణము సం. వి. అ. న. ప్రవాహము, నది.

సాంహననికము సం. విణ. (అ. ఈ. అ.) శరీర సంబంధి, దైహికము.

సాఁకించు (సాఁకు + ఇంచు-స్వార్థమునం దించుగాగమము) స. క్రి. రక్షించు, కాపాడు.

ద్వి. ఆఁకొనకుండంగ నరసి పాలిచ్చి, సాఁకించి పెనుపరే జనని గల్గినను. బస. పురా. 52 పు. 46 పం.

సాఁకు స. క్రి. 1. రక్షించు. కాపాడు. 2. పెంచు (క. సాకు) శ. ర., చి. ని., ధాతుమాల.

క. అడవులఁ బదునాల్గేడులు, గొడివెలకొడిగట్టి సాఁకుకొంటివి సుమ్మా, బదులిక నిపు డిజ్జగడవు, పుడమిం బవళించి నిదుర్వోయితొ తండ్రీ! అ. రా. యుద్ధ. 498.

ఉ. అక్కట దోసతోఁట యిదియైనఁదదీయ ఫలంబు లమ్మి యీ, డొక్కము సాఁకఁ గోరితి. శుక. 3. 879.

గీ. జాగరూకుఁడవై నన్ను సాఁకుమయ్య, రామ లింగేశ! రామచంద్రపురవాస! రామ. శ. 105.

సాఁకుడుపులుగు వి. కోయిల.

సాఁగదీయు స. క్రి. (సాఁగన్ + తీయు) 1. ప్రార్థించు, బతిమాలు 2. పొడిగించు.

సాఁగఁబడు అ. క్రి. (√సాఁగు) శరీరమంతయు భూమిమీఁద తాకునట్లుపడు, సాష్టాంగముచేయు.

ఉ. ముందఱ వచ్చి సాఁగఁబడి మ్రొక్కిన శౌరి కృపార్ద్రచిత్తుఁడై. పారి. 5-35.

సాఁగిలి వి. (√ సాగు) నతివిశేషము. సాష్టాంగ నమస్కారము.

వ. మధుర నున్న బాలకృష్ణునకు సాఁగిలి మాయా స్థలమందున్న మధుసూదనునకుఁ గోశగి. ప్రబం. 1. 890.

సాఁగిలు(ల్లు) = చాఁగిలు. 1. నేలకువ్రాలు.

చం....సుమోదభక్తితత్పరత దలిర్ప లేచి వరపాలుఁడు సాఁగిలి మ్రొక్కె వారికిన్. కళా. 4. 163.

2. సాష్టాంగ నమస్కారముచేయు, మ్రొక్కు.

శా....జగద్గురునకున్ సాఁగిల్లి యాభూవరున్ దీనున్ బ్రోవు కృపాసముద్ర యని యెతేఁ ప్రార్థనల్ చేసినన్. శ్రీరంగ. 6. 66

సాఁగు¹ = చాఁగు¹ అ. క్రి. 1. సాష్టాంగ నమస్కారము చేయు.

గీ. ఇట్లు నేత్రోత్సవముగ లక్ష్మీశుఁ జూచి, భయము విడిచి సువర్వులు ప్రమదమొంది, సాఁగి ప్రణమిల్లి లేచి హస్తములు మొగిచి, వినతు లొనరించి తగ విన్నవించి రిట్లు. జాహ్నవి. 1. 75.

2. దీర్ఘమగు.

అ. దివముకాని యి.క భువనంబున, దీ., నట్టి రాత్రిశేనియట్లుగాఁగఁ, జేసె నొక్కొ విధి విశేషించి సాక కా, నేఁడ దివముసాఁగి నిలిచె నొక్కొ. భార. విరా. 2 318.

వ. ఇంతులతో బింతులుసాఁగి. ఉ. రా. 4 183

3. పోవు, నడచు.

ద్వి. పురజను లాప్తులై పూవుఁ బోక, పురము వెల్వడి సాఁగిపోవుచు నుండె హరిశ్చ. పూర్వ. 1. 180.

4. అడుగున బ్రాడుగట్టిన కటారియలుగువంటి ఆయుధము (వాచ.).

సాఁగుడుమానిసి వి. పొడగరి.

సాఁచు స. క్రి చూ. చాచు.

సాఁచు వి. రేతస్సు (స్త్రీసంబంధి).

సాఁతు వి. గోనెలు నేయువారిజాతి.

వ....అచ్చోటి యేటిసాలె యగసాలె పటుసాలె వాని నైజాతి సాఁతు చెత్తుల కామిరెలు...అము భార. 4. 85.

తే. కోటిసంఖ్యల మాదలఁగూడఁ బోయు, నవ సరంబున నొక్కసాఁ తరుగుదెంచి. దశకు. 3 52.

సాఁబంతి విశే. సహపంక్తి (భోజనాది): ఒకే వరుస యందలిది.

సాఁబాలు వి. సగముపాలు, అర్ధభాగము.

సీ. ఖర్జూరఫలములు గణకుండు కొనితెచ్చి సాఁబాలు మోహంపుసతికి నిచ్చె. పావులూరి మల్లన.

సాక వి. (సం. చషకమ్, త. చరక) 1. కల్లు త్రాగెడి పాత్రము.

సీ. గ్రుక్కెడు చవిజూడు మక్క యీ మధువని తీపులు దమలోనఁ జూపికొనుచు. గీ. నెట్టి వస్తువు గడియించె వీతఁ డనుచు, బ్రహ్మ గొనియాడి యిది సాకఁబట్టు మనుచుఁ, బొట్ట కొలఁదిగ బొట్లకు బోసి పోసి, పరిణమించిరి యొండొండ తరుణు లెల్ల. ద్వా 4. 259.

కం. చెలికులఁ బన్నిదమాడిన, తెలుఁగున మీ రూపు లొక్కతేపనె యనిచే, నలుకుచు దేశాళున కే, త్రైజ

నెత్తురు సొరసొర పిండిన సేతున్. ప్రబం. 1. 779.
2. శాప హా. సొరా

ద్వి. పలికి నిచ్చుము పెం ఒనరేదు మనకు, వలయు నెచ్చటికైన నడిగినవారు యుగాకున్న సొరసొరల నిత్తెఱంగు, లోకు లెఱిగిన లోకంబులోన నవసిరి వచ్చు. అవసి ముద్రి. నవనాథ 4. 148 పు. 9 పం.

ద్వి. నా నాథు డి కొరకునాఁడు నా కల్లసొరసొరల బట్టి చంపించుదావు, మొయిగొంటి యొక్కటి మీఁదటి తగవు నెయ్యంబుగలదిం నీకును నాకు. నవనాథ. 1. 33 పు. 8 పం.

సొకతము వి. 1. అనుగ్రహము.

ఆ. ఏను గట్టివాలుదాన నా కెవ్వరు, గడుపు కూడు వెట్టి కట్టఁజీర, యిచ్చి సాకతమున నేలుదురట్టి వా, రలకుఁ బనులు సేసి మెలఁగు బుద్ధి. భార. విరా. 1. 28.

చం. ... నేఁగిపటికిం దనదివ్యరథంబుతోడ సా, కతమునఁ బంపె నెంత పనిగల్గినఁ గాక శచీవిభుండు విక్ర. 2. 75.

2. దయ.

కం. ఈ కృత్రిమసతి యిప్పుడు, మీ కులమున వెల్లడాన మృత్యువనఁగా, దూఁకొని ముసలముఁ గనునని, సాకతమటి వారి కతఁడు శాపం బిచ్చెన్. పద్మ 10. 270.

3. పోషణము.

కం. పేరు వలలుఁడు గూడుం, జీరయు నిడి సాకతంబు సేసినఁ జాలుం భార. విరా. 1. 29.

4. ఊఁడింపు.

కం. కైకొను మన్నన మనవుడు, నా కోమలి దెలిసి యర్ఘ్యమందికొనియె ను, ల్లోకుఁ డగు నమ్మునీశ్వరు, సాకతమున శోకహీన శాంతత బొందన్. నిర్వ. 9. 46.

5. చేపట్టు (వాచ.).

సొకము వి. 1. వ్యాజము. నెపము, కపటము. 2. ఉత్సవము.

గీ. సాక మనఁగను వ్యాజ ముత్సవము దోఁచు ... ఆం. భా. 3. 59. వ్రా.

సాకము సం. వి. అ. న. (చూ. శాకము) పై దానితోఁ గూడ అనుటకు పేరు. (ధనం.)

సాకరము సం. విశే. (అ. ఆ. అ.) ఆధారము గలది, ప్రమాణము గలది, సప్రమాణము.

సాకల్యము సం. వి. అ. న. సకలత్వము, పూర్ణత్వము.

సాకాంక్షము సం. విశే. (అ. ఆ. అ.) 1. కోరిక గలది. 2. ప్రయోజనము గలది. 3. ప్రమాణమును కోరునది.

సాకారము సం. విశే. (అ. ఆ. అ.) రూపము గలది, శరీరము గలది.

సాకి (రి) వి. (సం. సాక్షి, త. చాక్కి. క. సాక్కి) సాక్షి.

సీ వేఁడి సెగల్ గల్గువేల్పు సాకిరైన యప్పుడు గాని కే లంటరాదు. (కువల. 4. 49.)

సీ. సాక్షి యొప్పగు సాకె పాకిరి కరి యన ... ఆం. భా. 2. 304 వ్రా.

తే. గీ. మీరు సాకిరు లని పల్కి భూరి ముదముఁ దాను వ్రాసిన యట్టి పత్రంబు నజునిఁ, జదువుమన నబ్జభవుఁ డంత సరవి దానిఁ, జదివె నీరీతి ధవదుఁడీశ్వరుఁడు వినఁగ. వేంకటాచలమా. 5. 159.

చం. ... దుర్దశా, సమితికి నీ నిమిత్తములె సాకిరి గావె నృపాలనందనా. ఉ. రా. 6 239.

సాకు వి. మిష, వ్యాజము, నెపము.

ఉ. ఎన్నకబంటవీవు నిను నేలికపిల్చి ప్రియంబు చెప్పినన్, సన్నకసన్నఁబోక పెఱసన్నల సాకులు పన్ను టొప్పునే. పంచ. వా. 3. 220.

సాకురుండము సం. వి. అ. పుం. కర్కంధఫలము (వాచ.).

సాకూతము సం. విశే. (అ. ఆ. అ.) 1. సాభిప్రాయము, అర్థవంతము. 2. ఉద్దేశపూర్వకము. 3. సకామము, ప్రీతితోఁ గూడినది, విలాసముతో గూడినది.

సాకె = సాకిరి. వి. సాక్షి.

సీ. సాటి యొప్పగు సాకె సాకిరి యియన .... ఆం. భా. 2. 308.

సాకేతకుఁడు సం. వి. అ. పుం. అయోధ్యా నగర వాసి.

సాకేతము సం. వి. అ. న. అయోధ్యా పట్టణము (వాచ.).

సాకేతులు సం. వి. అ. పుం. (నిత్య బహు.) అయోధ్యా నగర వాసులు.

సాక్తుకము సం. వి. అ. న. పుం. అ. న. (Barley) వేలాలరాశి, అ. పుం. యవధాన్యము,

సాక్షాత్కరణము సం. వి. అ. న. 1. కన్నుల కగపడునట్లు చేయుట. 2. మానస ప్రత్యక్షము.

సాక్షాత్కరించు సం. అ. క్రి. ప్రత్యక్షమగు, కనఁబడు.

గీ. తన పదాంభోరుహములు తత్పరతఁ గొలువఁ, గడఁగు వారికి నేవేల్పు కల్పవృక్ష, మట్టి వేల్పు గదాధరు నాశ్రయింతు, ననిన సాక్షాత్కరించి నారాయణుండు. వరాహ. 2. 15.

సాక్షాత్కరించు సం. స. క్రి. ప్రత్యక్షము చేయు, కనిపింపఁజేయు.

సీ. పవమాన సూనుండు పగలు దీవటిఁబూని స్వప్రతాపంబు సాక్షాత్కరింప. దశా. 7. 186.

సాక్షాత్కారము సం. వి. అ. పుం. 1. ప్రత్యక్షమగుట. 2. ఇంద్రియ గోచరమగుట. 3. జ్ఞానము.

సాక్షాత్కృతము సం విశే. (అ. ఆ. అ) 1. ప్రత్యక్షము చేయఁబడినది, ఇంద్రియ గోచరము చేసికొనఁబడినది. 2. భావనాదృష్టమైనది.

సాక్షాత్కృతి సం. వి. ఇ. స్త్రీ. = సాక్షాత్కారము.

సాక్షాత్తు సం. అవ్య. 1. ఎదుట, కండ్ల ముందు, బహిరంగముగా. 2. సాకారముగా, యథార్థముగా. 3. మాటిగా, తిన్నగా, స్వయముగా.

సాక్షి సం. విశే (న్. నీ. న్.) 1. చూచునది, గమనించునది. 2. ఋజువు చేయునది, నిరూపించునది, నిర్ధారించునది.

సాక్షి సం. వి. న్. పుం. 1. పరమాత్ముఁడు. 2. ప్రత్యక్ష జ్ఞానము గలవాఁడు. 3. ఒకరి యొక్క కార్యమును కని [illegible] తెలిసినవాఁడు.

సీ. సత్యంబు [illegible] చేసిన వారి విప్ర వంశము [illegible] వెలయు [illegible] యాజ్ఞ. వ్యవ. 106.

తే. గీ. సాక్ష్యము చేసి [illegible] సాక్షిఁ గోరి. దశకు. 5. 6.

సాక్షులు పదునొకండ్రు, అందు కృత సాక్షు లేవురు, అకృత సాక్షు లార్గురు, కృతసాక్షులు:- లేఖకుఁడు, స్మారకుఁడు, యదృచ్ఛాభిజ్ఞుఁడు, గూఢుఁడు, ఉత్తరుఁడు అకృతసాక్షులు :- గ్రామస్థులు, ప్రాడ్వివాక లేఖక సభ్యులు, రాజ కార్యాధికారి, వాదిచేఁ బంపఁబడినవాఁడు, కుల వివాదము లందు) కులము వారు. కృతసాక్షులు అనఁగా నిర్ణయించుకొనఁబడిన సాక్షులు అకృతసాక్షు లనఁగా నిర్ణయించుకొనఁబడని సాక్షులు. శ. ర.

సాక్షిపలుకు స. క్రి. సాక్ష్యమిచ్చు.

సీ. పై వెట్టమియె కాని పైకొనుటమికల్మి, నత్తని పులకలు సాక్షి పలుక. కవి. 3. 213.

సాక్షేపము సం. విశే. (అ. ఆ. అ.) తిరస్కారముతోఁ గూడినది. నిందాత్మకమైనది, ఎత్తి పొడుచునది.

సాక్ష్యము సం. వి. అ. న. 1 సాక్షి కని విని చెప్పిన మాట. 2. ఋజువు. 3. ఏకాదశాహ శ్రాద్ధము, షోడశము. చనిపోయిన వారికి పదునొకండవ దినమున జరుగు శ్రాద్ధకర్మ.

సాఖేయము సం. విశే. (అ. ఈ. అ.) 1. మిత్రసంబంధి 2. స్నేహపూర్ణమైనది.

సాఖ్యము సం. వి. అ. న. స్నేహము, మైత్రి. చెలిమి.

సాగగడ్డ వి. పొడవైనగట్టు. తే. గీ. గగనమిరవైన నిడు సాగగడ్డ తోడ, కట్టెదుట దోచె నఘడొక్క కమ్మకొలను. కకు. 2. 8 గు.

సాగతము వి- (సం. సాంగత్యమ్) 1. సంబంధము.

సీ. జమిలి పాములతోడి సాగతంబొల్లక సవరించె బంగారు జన్నిదమ్ము హర. 5. 6.

2. మైత్రి.

ఉ. పట్టికరంబు తిన్కపటుపావకకీలలఁద్రోఁచి

ఉ. కయ్యు, గట్టిఁడి తండ్రి నిమ్ము నిటుగాల్పఁగ వస్త్రము పొట్ల వాసితోఁ, బెట్టెడమూఁడ నివ్వెడలఁ బెట్టిన చుట్టలతోడి సాగతఁ, బిట్టరియయ్యె వౌర ఖలుఁ డేమి యెఱుఁగు మహోపకారముల్. వృషి.పాష. 4. 10'.

సాగనంపు స. క్రి. (సాగన్ + అంపు) ప్రయాణమై పోవు వానికి కొంత దూరము తీసికొనిపోయి విడుచు. శ. ర.

సాగనంపు అ. క్రి. అనుగమించు, వెంటవెళ్ళు.

ఆ. వె. కాలయాపనంబు గావించి భూపతి, సాగనంపి తండ్రి నడిరప్ప, నింక నిల్పుకావ నేనంచు మది నిశ్చ, యించి యతనితోడ నిట్టు లనియె. చెన్న.బ. 5 1'8

సాగరగ సం. వి. అ. స్త్రీ. సాగర గామిని. సం. వి. ఈ స్త్రీ. 1. నది. 2. గంగానది.

సాగరము వి. నెయ్యి, నూనె మొదలగునవి నింపిన పిడ్దెలకోడు.

సాగరము సం. వి. అ. పుం. 1. సముద్రము.

ప్రస్విణి. సాగరాంతక్షమా సంపదేశాన్పరా. పారిజా. 2. 106.

2. నాలుగు లేక ఏడు సంఖ్యకుగుర్తు 3. ఒక విధమైన వేడి. 4 ఏనుఁగు చెవియందలి మదము. 5. అనంతము పిమ్మటి సంఖ్యామానము (వాచ).

సాగరమేఖల సం. వి. ఆ స్త్రీ. భూమి, సాగరము (ల) చేత ఒడ్డాణము వలె చుట్టుకొనబడినది.

సాగరాంతము సం. విశే. (అ. ఆ అ) సముద్రములే అంతముగాఁగలది. సముద్రముల వఱకు వ్యాపించినది.

సాగరాంబర సం. వి ఆ. స్త్రీ భూమి

సాగరానుకూలము సం విశే. (అ. ఆ అ.) సముద్రతీరము వెంటనున్నది.

సాగరాలయుఁడు సం. వి. అ పుం. వరుణదేవుఁడు.

సాగరిక సం వి. ఆ. స్త్రీ. ఒకవీణ పేరు. పండితా. 2. 414.

సాగరోత్థము సం. వి. అ. న. సముద్రలవణము.

సాగవచ్చు అ. క్రి. కూడవచ్చు, వెంటవచ్చు.

తే. గీ. సాగరమ్మును పలుకు మించంగఁగరము, పిచిపై టీకఁ జెత్తలద్రోచిపైచి, వాహినీ నాథుఁ డొకఁడొకఁ డాహవమున, గలయఁ బడుటయుఁగను పట్టె ఖచరతతికి. రాజవాహన. 5. 8,

సాగవేయు స. క్రి. పంపు, పుచ్చు, తరలించు.
వ్యవ. అసామ్మంతయు నింటికి సాగవేసినాఁడు.

సాగా అవ్య. సైతము.

కం. హరిసాగా నీరూపము, శిరమున ధరియించి కాదె శిక్షించెనరు, త్పరిపంథిం గనకకశిపుం, గరివైరి నిన్నుఁ బొగడగా మా వశమే. వేం. పంచతం. 1. 849.

సీ. కలినతశాత్రవుని సాగా విత్తవంతుని వేల్పుగాఁ జూచి సేవింతు రెవుడు. వేం. పంచతం 3. 37.

సాగించు స. క్రి. √ సాగు. 1. జరుపు, కావించు.

గీ. అతివపగలైన మాపైన నతనితోడ, నిచ్చనొక పారి సాగించు నిధువనంబు. శివరాత్రి 3. 114.

గీ. శివుడు దాతభక్త (శ్రీ) మహాదేవుండు, సర్వమును హరుండు శాశ్వతుండు, శంభు వేలునేసి సాగింపవచ్చునే, క్రియలు వెట్టివేల యయితి చెప్పమ. కాశీ. 7. 72.

2. నిర్వర్తించు.

మ....ప్రియునిం గూర్పన్ మరుం డెంతయున్, గెలవిన్ దానికిఁ బెండ్లి పీడియము సాగింపన్ మదిం జూచెనో. చంద్రాంగ. 4. 154

3. నెరవేర్చు.

సీ. కృత్యపంచకము సాగింపలేఁడీయింతి ప్రాపు లేక కృతాంత భంజనుండు కాశీ. 4.150

కం. ఆధనము నీకు వచ్చిన, సాధనముగ నధ్వరంబు సాగించి బుధా, రాధనముచేయు నిరతా, యోధనచణులైన తమ్ములూఁటఁట గాఁగన్ జై.భా. '.68.

4. నడిపించు.

సీ. పాలదిండిజేని మావుల దేరుగైదువులరదంబు సాగించు నతఁడు సిడము అ. రా. యుద్ధ. 222.

5. నిర్వహించు.

గీ. పేరటాంఢ్ర వర్ణింపఁగ నేరనైతి, సలిల సత్రంబు సాగింపఁజాలనైతి. కాశీ. 3.81.

6. ప్రవర్తించు 7. యత్నించు.

సాగింత. వి. నమస్కారవిశేషము (వాచ.).

సాగిపోవు. అ. క్రి. చెల్లు, సమర్థుఁడు.

ఆ. వె. ఉచితవంతుఁడైన, నుద్యోగపరుఁడైన సాగి పారియున్న సమయమునను, పరుల నుపకరించి పరుల రక్షించును విశ్వ. వేమ. 8. 183.

సాగివచ్చు. అ. క్రి. జరిగివచ్చు.

ఉ.... రిపుగర్వహారుఁడు మురాంతకుఁడనీ, గర్వము వెల్లి నిచ్చటన కాకిఁ నల్లెదు సాగివచ్చునే. హరి. ఉ. 6 ఆ. 112.

చం. ఇలవరొ యొందు నీవిఁక గులాముపకుం బనవద్దు మాకునిచ్చలు బెరుమాళ్ళ కోవెలఁ బ్రసాదము కట్టడి సాగివచ్చునా తళియ ప్రసాదమీవు సతతంబుఁ బసాపడుము. వైజ. 2 ఆ. 28 పు.

సాగు. వి. కృషి, వ్యవసాయము.

సాగు.1 (క. సాగు) అ. క్రి. గమనించు, వెడలు, పోవు, బయలుదేఱు.

ఉ. పైనములైరి పాండువరపాలతనూజులు యజ్ఞసేనభూ, జానియమజ్ఞ వశ్వములు సాగె రథప్రకరంబు వెళ్లె పాంచాలీ. 5. 47.

చం. అమరపతి పతివ్రతల కాదిమదైవతమైన పార్వతిం, బ్రమథవిభుండు గైకొనెఁ గృపాపరతన్ బరిచర్యసేయ నీ, సమయమునందు మన్మథుఁడు సాగి శరాసనకౌశలంబునన్, హిమగిరిరాజకన్యనయి నీశుని చిత్తముఁ జేర్చ నోపినన్. ఉ. హరి. 2. 170.

తే. గీ. పుష్పకవిమాన మటుసాగిపోక నిలిచె. ఉ. రా. 3. 66.

2. ఎగిరిపోవు.

ఉ. .... శ్రవణకుంతముల్, చట్టువలెత్తి ముందటికి సాఁగదలంప. పాండు. 5. 249.

3. కదలు, చలించు (రథము).

సీ. తమతమ శక్తి యెంతయుఁ బురికొల్పఁగా జనులు ప్రార్థించిన సాగదయ్యె. శుక. 2. 1°.

కం. అంతట నేడు నగరంబులు, నంతర్ధానంబు చేసి యటచనఁగాన, త్యంతభయంకర కర్దమ, సంతమసంబున రథంబు సాగక నిలిచెన్. ఉ. హరి. 2. 49.

4. తిరుగు, సంచరించు. (చూ. కొగు)

5. ప్రవహించు, పారు.

6. జరుగు, ప్రవర్తిల్లు.

కం. ఈ గర్వము రక్షించిన, నా గొంవ మేమిఁ జెడక నారాయణనా. నా గుణసమ్మలతో, సాగుదు నటుగాక యున్న సమయుదు నగలన్. ఉ. హరి. 2. 17

గీ. సాగుఁ గర్మార్థముఁ దామువంగిక మయి, యాధికారికమందు బ్రవర్తకగరిమ. కాశీ. 1. 75.

తే... తొడఁగినట్టి, పిపినవానకాఁగ్గ మపవిఘ్నమై సాఁగఁ, బ్రథమ హేతమగు బలిదళువుఁబోలె. రాఘ. 3. 31.

శా. సర్గస్థిత్య సహాదికర్మ నవదీక్షావేళ బ్రహ్మాస్వభూ, భర్గుల్ విఘ్నము లేక సాగుటకునై ప్రార్థింపఁగా, దత్క్రియా, దౌర్గత్యంబు వదల్చి సంస్మరణ మాత్రం బ్రాప్తిగావించు దృ, క్స్వర్గచ్ఛత్కరుణాకదంబుఁ గొలుతు న్నిత్యంబు హేరంబునిన్. కాశ. 1. 5.

ఎ. గీ. దూరదేశసమాగత ధూర్తపాంథ, జనసమూహంబు పయనంబు సాగలేక, తెక్కలలరించి కుత్తుకల్ నిక్కమించి, కొక్కరోకో యటంచును గోళ్ళు గూసె. హంస. 1. 187.

సీ. తత్ప్రతిమ యంతయు మనకబ్బవఁ బను లన్నియుఁ గొదవపడక సాగు. పర. 5.14

వ. యాజకస్వాహా స్వధాకారకల కలాటోపంబులు బధిరిత దిక్కులాపంబులై శౌనపాగ యాగంబు సాగుచుండ. వరాహ. 5. 108.

చం. సతతము వగ్నిహోత్రములు సాగునె భూరుహముల్ ఫలించునే? హరి. వరాహపు. 1. 8 పు.

7. కూడవచ్చు, వెంటవచ్చు. 8. చెల్లు.

చం. నవరు వినోదకోప మిఁక సాగవు బింకము లాలకింపుఁడీ, మనసిజుఁ డానతిచ్చిన క్రమం బిదియంచు విటీవిటాళికిం, బనుప వసంతు దక్షర సమూహము వ్రాసిన కాగితంబులో, యనఁ దనరెన్ నభంబర

వనాంతర కాంత లతాంత బృందముల్. చంపూరా. 6. 5.

చ. సతివలిఁ గాంచి మీ చలము సాగినఁ గాలును మీఁదన్న సద్గతియ కడున్ విదగ్ధత ధాత్రిఁ బ్రవర్తిలని డు. కళా. 8. 65.

9. నెఱవేఱు, సఫలమగు.

తే. మనకు నది దక్కెనేని నమ్మకము సాగు. కై భా. 1. 54.

తే. వనటీకవాదలు నీమ మొక, వనిఁబూనిన వేళ మొదట ప్రార్థన గణనాథుని కని విని మన ... కుఁదనాన సిరిచాంపాపు! కనిచా. 4. 5.

10. ముందునకు బోవు, ఉద్గమించు, పైకివచ్చు.

వ. అంతంతసాగి ప్రజలు చౌకుకమదంగియుం దఁ దా నయ్యాపసాంబున. కాశీ. 4. 120.

చం. మఱియ సమీరణాశపాతి ప్రమాణకల నాకులు దుల్లి క్రొమ్మొలకలు సాగి. కుమా. సం. 4. 448.

11. ప్రసరించు, వ్యాపించు.

ఉ. పారసకాంధవుం డదరసాగెను నయ్యెడ సాంధ్య రాగముల్. ఇందు. 6 88.

12. ఒప్పు.

కం. పటు నీలకాంతులఁ బరి, స్ఫుటమై నూగారు సాగె నుదతికి రకనా, కటకాదిభూషణము లుత్కట భారములయ్యె హిమనగ ప్రేయసికిన్. జాహ్నవి. 89.

13. ప్రారంభించు, మొదలుపెట్టు. (ఈ యర్థమున నిది తుమున్నంతమున కనుప్రయుక్తమగును) ఎంచ సాగు = ఎంచుటకు మొదలుపెట్టు.

ఉ....వదంతులార కొలఁగాములు వేములు నెంచ సాగినా, రమ్మక చెల్ల. నీలా. 2. 110.

పిలువసాగు = పిలుచుట మొదలుపెట్టు.

చం. మనమున కొండు రెండు మరుమంత్రములన్ వరిపోవఁ జెప్పినం, జనపతు లాతనిం బిలువ సాగుదు రాగతి.... అము. 4. 265.

ఒనర్పసాగు = చేయుటకు మొదలుపెట్టు.

ఉ. చింత యొనర్ప సాగక ము చిన్నబిడాయని పొరఁ బ్రోసి యత్యంత దయం బన స్నిల తద్గని కొల్వఁగ ధీరచి త్తయై. పాండు. 4. 10.

పొంగసాగు = పొంగుటకు మొదలుపెట్టు.

తే. గీ. క్రాఁగుపై ప్రొగ్గు తెలినిగ్గు గ్రాగిపొంగ సాగు పాలని పైనీరు చల్లి చల్లి, యట్లకొనునట్టి వెన్నెల నల్లుకొన్న, యన్నుమిన్నలు విహరించి రన్నినగల. రాజవాహన. వి. 3. 18.

పిల్వసాగు = పిల్చుటకు మొదలుపెట్టు.

తే. కమిచి నామేని రక్తమాంసములఁ బీల్పసాఁగె నతి గాఢతర లతత్కరాగ్ని. శుక. 2. [illegible]2.

చెప్పసాగు = చెప్పుటకు మొదలుపెట్టు.

తే. గీ. జనపతిని చేరఁబోనీక దినము దినము, కతలు చెప్పఁగ సాగితో కతలకారి, చిన్నిరాయంచ యుఁక నైన సేవొసంగు, పోయివచ్చెద నన హంసపాలఁతి కనియె. హంస. 5. 337.

తినసాగు = తినుటకు మొదలుపెట్టు.

ఉ. ... ఈ, చక్కెరవంటి పండ్లు తినసాగిరి టంచుఁ గృశించు నెంతయున్. శుక. 3. 379.

సాగుపాటు వి. జరుగుఁబాటు.

సాగుబడి వి. 1. సాగు, చెల్లుబడి. 1. పైరుపెట్టుట, కృషి. 2. సాగుపాటు. చెలామణి.

తే. గీ. కమకనే మాటలు నెఱుఁగ నెవరునిలుపు సాగుబడి హత్తగుణవిత్తనాగదత్త. ప్రబం. 1 ఆ. 744.

సాగు^{2} వి. (క. సాగు^{2}) సేద్యము, కృషి.

వా. ఆ భూమినిసాగుచేయుచున్నారు.

సాగుబళా వి. చూ. సాంగుబళా. నతివిశేషము.

సాగుమానము వి. సహగమనము (వాచ.).

సాగ్ని సం. విశే. ఇ. ఈ. ఇ 1. అగ్నికలది. 2. పవిత్రాగ్నిని వెంటఁగొనిపోవునది.

సాగ్నికము సం. విశే. అ. ఆ. అ. 1. అగ్నికలది. 2. అగ్నిపూర్వకమైనది.

సాగ్నికుఁడు సం. వి. అ. పుం. అగ్నిహోత్రియైన గృహస్థుఁడు. అగ్నిహోత్రములను వెంట గొనిపోవు సోమయాజి.

సాగ్రము సం. విణ. అ. ఆ. అ. 1. మొత్తము, సర్వము. 2. అధికము, మిగులుకలది.

సాచి సం. అవ్య. వక్రముగా, కుటిలముగా, అడ్డముగా, ఓరగా.

సాచివాటిక సం. వి. ఆ. స్త్రీ. తెల్లపూలు. (Hog-weed)

సాచివిలోకితము సం. వి. అ. న. ఓరచూపు, కటాక్షము.

సాచివ్యము సం. వి. అ. న. 1. మంత్రిత్వము, మంత్రిపదవి. 2. మంత్రిమండలి, పాలకవర్గము, పాలనము. 3. మైత్రి, స్నేహము.

సాచీకృతము సం. విణ. అ. ఆ. అ. 1. వంకరగాఁ ద్రిప్పఁబడినది. 2. అడ్డముగాఁ ద్రిప్పఁబడినది.

సాజము (సం. సహజం. క. సాజ.) విణ. స్వభావముచేఁ గలిగినది.

చం. ...ఒక వన్నెలాఁడి మొగమంటి కమంగొనుచు న్విరాళిచే, సతమని నమ్మియందు రిది సాజమెకా మగవారి కారయన్. శుక. 3. 147.

శా. శ్రీ లీలావతి నవ్వునేఁటి కని ఘూర్ణింపంగ నే నవ్వనో, బాలా సాజము సింహవక్త్రమున కీ పారీంద్రచిత్రంబు. దశా. 4. 3.

మ. హరికిన్ సాగరకన్య శంకరున కయ్యార్యామహాదేవి తోయరుహాసీనునకున్ సరస్వతియునై నట్లందమై యున్నదీ, ధరణీనాథ కుమార రత్నమునకీ తన్వంగి సాజంబు లీ, వరలావణ్య వయోవిలాసగరిమల్ వర్ణింపఁగా నెంతయున్. ఇందు. 6. 10.

సాజము = సహజము, వి. స్వభావము.

ద్వి. వజ్జంబో వారంబో వారిసాజంబో, వెజ్జుఁ జూపింపరు వేల్పుల కిదరు. ద్వి. పరమ. 3. 154.

సాజాత్యము సం. వి. అ. న. 1. ఒకే జాతికి కులమునకుఁ జెందియుండుట. 2. జాతిసామ్యము, తుల్యజాతిత్వము. 3. సామ్యము, ఐక్యము.

సాటు వి. 1. పరివర్తకము. 2. వినియమము. 3. వర్తకులు ఒక వస్తువునిచ్చి మరియొక వస్తువును పుచ్చుకొనుట.

సాటా వి. సాటు.

సాటాకోటి వి. సాటాబేరము వస్తుపరివర్తనపు బేరము.

సాటి¹ విణ. సమానము.

తే. గీ. లేవు లింగము లిమ్ముక్తి లింగమునకు సాటి సేయంగ భూర్భువస్స్వస్త్రయమున. కాశీ. 3. 187.

గీ. సాటి పాటున తోఁబడి సవతు తమి ముడిటు నరి పాటి పోటియుక్తి యనఁబడి .... ఆం. భా. 2. 302.

ఉ ... బుద్ధిగాఁ బదరా, కామునిఁ బోలిరి సత్ప్రధానులు దక్కినవారు సాటియే, మామిడి వీరభద్రున కమాత్యశిఖామణి తిమ్మసూనునన్. శృం. నై. 1. 28.

చం.... తప్పుఁగము సాటిగ నప్పుడు తెన్నఁగా నమరు నటన్న హస్తిమశకాంతరము మించియ వాని చూసిరన్. కాశీ. 1. 22.

ఉ. తిమ్మనమంత్రి సాటి జగతిస్థలిలోపల మంత్రి గల్గునే? దశా. 1. 86.

సాటి² (క. సాటి) వి. ఉపమానము, పోలిక.

వ. నీకు నితర పర్వతంబులకును సాటియే? హర. 4. 62.

ఉ. ...సంగ్రామములోన నొక్కనకు గానికి వాని దొలంగఁ డీశ్వర, ఖ్యాతమహాత్మా మనోహరుని సాటియె యీశ్వరుఁ డెన్నిక గుణన్. పారి. పీఠి. 9.

సీ. సాటికిఁ బోటికి సరస సంగీత సాహిత్యాది విద్యలు నృత్యమాడ. సారంగ. 1. 64.

ఉ. విండ్లకు మేల్తరంబు ఘనవేణికమంబొమదోయి బంగరుం గిండ్లకు మేటిసాటి తులకించు చనుంగవ లేఁతతమ్మిపూఁ, దూండ్లకు మిన్న యన్నతిగి దొల్కెడుచేతులు లోకమందుఁ బూఁబోండ్లకుఁ గానమో విననొ పోలరు తత్సతి కాలిగోరునన్. హంస. 1. 61.

ఉ. ఆర్వురుచక్రవర్తులు పదార్వురు రాజులు విశ్వధారిణి, నిర్వహణప్రభావమున నేర్పరులైనను వీని సాటియే. విక్ర. 2. 34.

సాటి వి. (సం. శాటీ క. సాటి త. చాటి.) కాసెకోక

సీ. గడిదంబు మట్టిచల్లడముపై బంగారుసాటి చెంగు లొకింత జాఱఁగట్టి. ఉత్తర హరి. 2. 52.

సాటిక (సం. శాటికా.) వి. శాటి.

సాటికిబేటికి అవ్య. మాటిమాటికి.

కం. బేటికి బేటుక యవునని, దేవంయును నటము లాడఁగ దేవఁ గనుచున్, దేవియు సాటికి బేటికి దీవింపఁగ దైత్యశిశువు తేజము నొందెన్. ఉ. రా. 1. 265.

సీ. గీ. ప్రియునిచే వేగిరము పోకి తయును మించ, నీక సాటికిబేటికి నిందువదన (సాటికిమాటికి, సాటికి బేటికి యని ముద్రిత ప్రతులుపా.) కళా. 7. 76.

చం. నలిపిరి డోలికావిహ్వాతి పాటికి బేటికినింతు లిద్దఱున్. రామా. 1. 131,

సాటివచ్చు అ. క్రి. (√సాటు) ఈడగు, సమానమగు.

తే.గీ. తోయజామోదలాఖలు దోయిలించి, ప్రమద మున వేల్పు నొకకొన్ని చెమట నంట, ప్రేళ్ళు గను వట్టెఁ గెంజాయ వీకివోత్రు, నాలుకలు సాటి రాకున్న నవ్వెననఁగ. మను. 5. 31.

సాటిచే(సే)యు స. క్రి. (√సాటి) ఉపమించు.

సీ. అతనుండు మొదట హ్రాస్వాకారుఁ డాటచే తెలువంబునకు సాటిసేయరాదు. దశా. 1. 52.

తే. గీ. విదుషి యాయింతి తలదాల్చు వెంద్రుక లకు నహహా! యెబ్బంగి సాటిసేయంగవచ్చు, బసువు చేతఁ బురస్కృతిఁ బడయలేక చాపలంబున వర్తించు చామరములు. శృం. నై. 2. 13.

సాటియగు అ. క్రి. సమానమగు.

చం. ఇతని కితండె సాటియగు, నీతని కీతఁడె సాటి. పారి. 5. 29.

సాటువ విశే. ఉచితము.

ఉ సాటువ యైనత్రోవ మనసా విను మున్ను భవాంబురాశిలోఁ, గోటుల సంఖ్యలైన జనముల్ బహుధాతమాతవుల్. గాటపుఁబుట్టు పొందరో పాకాలరో వీరల సంగమంబు మి,థ్యాట పొరిం బొరిం దలఁపుమాకృతకృత్యుఁడ వయ్యె దిత్తఱిన్. ప్రబోధచంద్రో. 5. 23.

సాటువ వి. 1. సామ్యము.

గీ. సాటిసాటువ తరబడి సవతుతరము దీటునరి పాటిపోటి యుద్ది యనఁజాడి, యీడనఁగ సదృ శాఖ్యలై యెసఁగుచుండు .... ఆం. భా. 2.302.

2. ప్రసిద్ధి.

ఉ. ఘోటకముల్ రథావలులు కుంజరముల్ బహు వాహినీ పతుల్, సాటువకెక్కు వీరభట సంకుల ముందగు నప్పురంబునన్. రుక్మాం. 1. 73.

సాతెనగొట్టు విశే. దుష్టుఁడు, దుష్టురాలు.

సీ. సంచెలింగినదొంగ సాతెనగొట్టు పిసాని దిమ్మరి బేరజముబటాని. చెన్నబ. 2. 24.

సాటోపము సం. విశే. అ. ఆ. అ. 1. గర్వించినది, విజృంభించినది, ఉప్పొంగినది. 2. గంభీరమైనది, ధీరమైనది. 3. పొంగినది, ఉబ్బినది, నిండినది. 4. ఆటోపముతోఁ గూడినది.

సాడంబరము సం. విశే. అ. ఆ. అ. 1. దర్పముగలది, పటాటోపముగలది. 2. ఆడంబరముతోఁ గూడినది.

సాత్ సం. తద్ధితప్రత్యయము, కృత్స్న (అంతయు) మను నర్థమిచ్చును. (విభాషా సాతికార్త్స్న్యే. 5. 4. 52. పాణి. సూ.) తదధీనము. 2. తద్రూపము.

చం. అతిరుచిరక్రియాభిరతుఁడైన పురోచనుతోట భస్మసాత్కృతమయి చెడ్డతద్విపుల గేహము (భస్మసాత్కృతం గేహం కృత్స్నం గేహం భస్మకృతం భస్మసాత్కృతం, ఇల్లంతయు భస్మముచేయఁబడినది). భార. ఆది. 6. 164.

సాతత్యము సం వి. అ. న. నైరంతర్యము, అఖండ వ్యాప్తి. శాశ్వతత్వము, నిత్యత్వము.

సాతని వి. (త.చత్తాదవన్) జందెములేని వైష్ణవుఁడు.

వ..... పరస్థలంబులనుండి చూడవచ్చిన బ్రాహ్మ క్షత్రియ వైశ్య శూద్రులను — వడసాలె సాలెన సాతని కటికభట్టుజెట్టి జాంద్ర తొగటగాండ్ల వారును. హంస. 3. 29.

సాతము సం. విశే. అ. ఆ. అ. 1. ఈయఁబడినది. 2. నాశము చేయఁబడినది.

సాతము సం. వి. అ. న. ఆహ్లాదము, ఆనందము.

సాతల సం. వి. ఆ. స్త్రీ. సంబరేను (వ్యా. వి.).

సాతాని = సాతని. వి. శూద్రజాతివిశేషము.

గీ. వీథి నేతెంచె సాతాని వేడ్కలాఁడు. వీథి. 17.

వ. మగలఁ గికురించ కంకణంబులు గట్టవరికి వత్తమిల్లు పుత్తడి కంకణంబులుగల సాతాని జాతి నీటుకత్తెలు. ప్రబం. 1. 70.

సాతాను అవ్య. వి. సైతానుకు రూపాంతరము.

సాతాళించు స. క్రి. నానిన విత్తులు మొదలగు వానిని జమురు కొంచెముగా వేసి పక్వముచేయుట (చి. ని. ధాతుమాల)

వ్యవ. ఆసెనగలు సాతాళించినారు. నానిన పెసరపప్పు సాతాళించుము.

సాతి సం. వి. ఇ. స్త్రీ. 1. దానము, ఈవి. 2. లాభము, ప్రాప్తి. 3. సాయము. 4. నాశము. 5. అవసానము, ముగింపు. 6. తీవ్రమైనబాధ, పోటు. 7. సమాప్తి, నిలుపుదల. 8. ధనము, సంపద.

సాతిన వి. (త. చాత్తినవర్) జంధెము వేసికొనిన వైష్ణవుఁడు.

వ. కమ్మరి వడ్రంగి కాశె కంచెర యగసాలె వడసాలె సాతిన సాతని కటికభట్టు జెట్టిజాంద్రకోగట గాండ్ల వారును. హంస. 3. 29.

సాతిన(క)ము సం. వి. అ. పుం. బటానీచెట్టు (వృ. వి.).

సాతిలకము సం. వి. అ. పుం. సాతిల(క)ము, సాతిన(క)ము.

సాతు వి. (సం. సార్థ) వర్తకజనసమూహము.

ఆ. సాతులోన కుటిల జనముల నున్మద,లీల నేలఁ బెట్టి కాలఁజమర (వనగజంబు) భార. శాం. 3. 474.

గీ. తాను నిల్లాలుఁ గొమ్మయు దనయయుగము, మొలల దీనారముల జాళెములు ధరించి, సాతుఁ గూడి చనంగఁ దస్కరులు దాటి, వలుగురం బట్టి ధనమెల్ల నొలిచికొనిరి. కాశీ. 7. 250.

క... బిలుబిల్లున జాలువడెం, దెలిపియుఁగవలేమి సాతు విరుగుడు పడియెన్. ఆము. 6. 74.

ద్వి చలువపట్టున విద్వెసా తెల్లననుచు పండితా. పర్వత. 829.

సాత్కరణము సం. వి. అ. న. 1. స్వాధీనముచేయుట. 2. తాద్రూప్యము పొందించుట.

సాత్కరించు సం. స. క్రి. అధీనపఱచు.

(తదధీనవచనే 5. 4. 48. పాణిని సూత్రమున బ్రాహ్మణసాత్కరోతి ఇత్యాదికముగా నామవాచకముపైని తద్ధితమౌ సాతిప్రత్యయము వచ్చును. ఇటనామవాచకము లేకయే కేవలమును ప్రత్యయమునకుఁ గృఞ్ ధాతువుతోఁ బ్రయోగము వింత యని యెఱుఁగునది. మఱియు దూ. శృం. నై. సర్వంకషాఖ్యవ్యాఖ్య).

తే. పృథుఁడు సేసె నానాధ్వరము లవి, సెప్పనేల, సకలధాత్రి బ్రాహ్మణులకు సాత్కరించె. భార. శాం. 1. 248.

ఉ. దివ్యసౌరభవిభూతి యొలర్పఁగ సాత్కరించెఁ, దెం,పగ్గలమైనభక్తి మహిపాతు రజత్త్రసరేణు సమ్మిళద్దుగ్గులు ధూపధూమములు గోమలతారకరాజమౌళికిన్. నైష. 8. 108.

సాత్కాలు వి. జాతకమున కపభ్రంశరూపమా ?

మ. కలలో దేవరచెప్పె రేయియొకటం గన్పించి నెయ్యంబువా,టిల నీపాలికి దేవుఁడింక బవనీఁడే యంచుఁదా నాడఁగా, వలెనే బావనమొప్పనైన నరిపే వారెల్ల సాత్కాలు నీ,వలెగోరంచిరె నిన్నె కొల్తుననుచు న్వర్ణించుచో నంతటన్. శుక. 2. 415.

సాత్కృతము సం. వి. (అ. ఆ. అ.). స్వాధీనము చేయఁబడినది, తాద్రూప్యము పొందింపఁబడినది.

అసుర భస్మసాత్కృతుఁ డయ్యెన్. భార. ఆది. 1. 132.

సాత్కృతి సం. వి. ఇ. స్త్రీ. సాత్కరణము.

సాత్తని – సాతాని. వి. (క. చాతాణి, చాతాళి, సాతాని. త. చాత్తాని.) సాతాని జాతివాఁడు.

సీ. కెలన సాత్తని వైష్ణవులు ద్రోపుద్రోపాడ వలన సంకీర్తనపరులు చనఁగ. విప్ర. 5. 10.

సాత్మించు వై. స. క్రి. సహించు, సైఁచు (సం. సాత్మ్య.)

కం. ఆయాసము సాత్మ్యంబని, మీ యొడలు తపః క్రియలకు మెయికొనియెనె. భా. ఆశ్ర. 2. 53. తద్రూపార్థముననే నన్నయ ప్రయోగించినట్లు. సంస్కృత వివరణము.

సాత్యకి సం. వి. ఇ. పుం. శ్రీకృష్ణుని తమ్ముఁడు. సత్యకుని పుత్రుఁడు, సాత్యకి శ్రీకృష్ణునకు తమ్ముని వరుసైనవాఁడు.

సాత్వతి సం. వి. ఈ. స్త్రీ. 1. నాట్యవృత్తులలో నొకటి (భారతి, ఆరభటి. సాత్వతి, కైశికి అని వృత్తులు నాలుఁగు) 2. శిశుపాలుని తల్లి పేరు (శ్రీకృష్ణుని మేనత్త).

సాత్వతుఁడు సం. వి. అ. పుం. 1 విష్ణువు, కృష్ణుఁడు. 2. బలరాముఁడు. 3 కులభ్రష్టుడైన వైశ్యుని పుత్రుడు. 4. (బహు. వ.). యాదవ వంశము నందలి యొక తెగవారు, 5. పురుహోత్రుని పుత్రుఁడైన అంశువు కుమారుఁడు.

సాత్వత్తు సం. విశే. పుం. శ్రీకృష్ణుని యనుచరుఁడు. ఈశ భక్తుడు. 2. యాదవ వంశమునకు జెందిన వాఁడు.

సాత్త్వికము సం. విశే. అ. క్లీ. అ. 1. యథార్థము. సారభూతము. 2. నిజమైనది, శుద్ధమైనది, సహజమైనది. 3. నిష్కపటము, మంచిది. 4. గుణవంతము, సాధువు. 5. శక్తిమంతము, 6. తత్త్వగుణము కలది. 7. సత్త్వగుణమునకు సంబంధించినది, 8. మనస్సున బుట్టినది. ఆంతరము మానసికము.

సాత్త్వికము సం. వి. అ. పుం. సత్త్వగుణము వలనఁ బుట్టిన భావ విశేషము (స్తంభము, ప్రలయము, రోమాంచము, కంపము, స్వేదము, వైస్వర్యము, వైవర్ణ్యము, అశ్రుపాతము, ఈ ఎనిమిదియు సాత్త్విక భావములు)

సాత్త్వికి సం వి. ఈ. స్త్రీ. దుర్గ.

సాత్త్వికుఁడు సం. వి. అ పుం. 1. బ్రహ్మ. 2. బ్రాహ్మణుఁడు. 3. సత్వగుణముకలవాఁడు.

సాదన (సం సాధనమ్) 1. మల్లవిద్య.

సీ.... శస్త్రదక్షుఁ గీ. డలదుఁ దద్విద్యసాదన యనఁగ నెగడు ఆ. భా. 2. 205.

2. నైపుణ్యము.

ఉ. వేదన మించు నీవిరహవేదన తాళఁగఁజాల గంతునిన్, సాదనరాదుగా తనదుసాదన చూపఁ దొడంగె గాడ్పుదా, నీఁదనవచ్చునే మెదల నీదన లాకృతి వేఁడిసూపుచున్, బోదనఁ జెల్లునాకడకుఁ బోదనయంబుశుకంబు ప్రేలుచున్. సారంగ. 1-5.

3. అభ్యాసము. (సం. సాధనము)

ఉ. సాదనమేలు చెంపపయి జగ్గుగ వ్రేలు రుమాలు. హంస. 1. 207.

తే. గీ.... ఒక, గరిడిలో వింతసాదన క్రమము కాదు. దశా. 7. 144.

ఆ. వె. కదలిగట్టు పనికి గరిడిసాదన వీరి, కిది యటంచుఁ దజ్ఞులెంచు కొనఁగ, జనకరాజకన్య యును రామభద్రుండు, గట్టిరధికమైత్రిఁ గంకణములు. చంపూరా. 3. 129.

సీ. మినుకు బజెట్టి సాదనకును నెవ్వాని, లాలితరసవిలాసఖురళి. విప్ర. 1. 40.

4. సాము.

రగడ. మొసల ముందట సబళముల సాదనలు సేయ. పి. శకుం. 3. 225.

కం. కలవే యిహపరసుఖముల్, దలఁపఁగ మద్భక్తి విరహితములగు యజ్ఞాదుల యందు నెందునైనను, జలజానన నేలవిడిచి సాదనగలదే ? విప్ర. 4. 61.

తే మరుఁడు మఱచినసాము వేమఱును జేయఁ, దలఁచి సాదనగరిడిలో దట్టి గట్ట. శుక. 3. 482.

5. మల్లవిద్యాప్రదర్శనము.

తే. గీ గడలు బాగాల్పటాలు నగ్గలికఁ బూని, పరువడుల్ ద్రొక్కకొనుచే నిబ్బరపుఠీం, ములగవం బడ పామరుల్ మ్రోలఁ జెలఁగి, సాదనలొనర్పఁ జెల్లు హెచ్చరికఁ జెనఁగ. రసి. 1. 81.

సాదనకాఁడు విశే. (సాదన + కాఁడు) శస్త్రదక్షుఁడు, ఆయుధవిద్యయందారితేఱినవాఁడు.

సీ. సాదనకాఁడన శస్త్రదక్షుఁడు... ఆం. భా. 2. 205. బ్రౌ. పా.

కటా సాదనకాఁడు = కత్తిసాము చేయువాఁడు, మల్లుఁడు.

వ. ఒక్క యత్యంత చాతురీధురంధరుఁడైన కటారి సాదనకాని వలన నేకకాలం బభ్యసించి, కళా. 3. 106.

సాదనజోదు వి. మల్లుడు. ఆం. భా. ద్వి. 103.

సాదనదీవె వి. గస్తితిరుగు యోధులు, రాత్రిపట్టెడి దీపము.

మ. పురిచుట్టు న్నిశరుఁడు సారణుఁడు నిశో జాంధకు ల్వాడిక, త్తెరగాయంబులు గండముంగిళులు సందిఁగొమ్ము కొమ్మన్నిరం,తరమున్ సాదన దీవె లెత్తి చనుఁడు... . ఉ. హరి. 2. 74.

సాదనపెనఁకువ వి. గదాయుద్ధము.

వ.... బెట్టిదంపు సాదన పెనఁకువలన్ శేర్చుచు. ఉ. రా. 3. 246.

సాదనము సం. అ. న. 1. శ్రమించుట, అలయుట. 2. అలపు. 3. ఇల్లు, నివాసము. "మృత్యుసాదనమునకున్" భార. అర. 1. అ. (శ. ర)

సాదని సం. వి. ఈ. స్త్రీ. అలపు, క్లాంతి, సత్త్వసంక్షయము, బలహీనత.

సాదము వి. అన్నము.

సీ. వినుమేము ప్రాలుమాలిన దీవెనుడిగాక తినిసిన రెండు గుగ్గిళ్ళుగాక, తక్కువనింత గంధప్రసాదము గాక మనసైనవొక వడతునకగాక, యటమటించినఁ గుంచెడంత సాదముగాక కాదేని యొక గుల్లకాసు గాక. విప్ర. 5. 10.

సాదము సం. వి. అ. పుం. 1. క్రుంకుట, దిగబడుట, కూలబడుట. 2. అలపు, వినువు. 3. కృశించుట, బక్కచిక్కుట. 4. నశించుట, క్షీణించుట. 5. బాధ, యాతన. 6. స్వచ్ఛత, నిర్మలత. 7. గమనము, చలనము, నాశము.

అ. అల్పమైనయగ్ని యడఁగునింధనములు, మీఁద నైనబలము మిగులలేని, యోగమట్లతనకు మరునట్టి దానన, సాదమొందు సకలజనమనోజ్ఞ. భార. శాం. 5. 579.

సాదరము సం. విశే. అ. అ. అ. 1 ఆదరముతో గూడినది. 2. దయగలది.

ఉ. సాదర వృత్తి సాష్టాంగ ప్రణామముఁ జేయఁబూని సం,భ్రమముచేసె దేవముని సద్యుఁ దఖం డని. భార. శాం. 5. 570.

సాదరు వావి. వాడకపుసొమ్ము. 2. కలిమి.

సాధా¹ హిం. విశే. సాధారణము, నగిషీలేనిది.

సీ. సాదావని మెఱుఁగు గాఁచు సొనారి, కుందనంబున మణుల్ గూర్పఁగలఁడె? రామలిం. 86. 2. కలుపులేనిది.

సాదా² వి. మల్లవిద్యావిశేషము.

వ. సాదా, బొంబా మొదలగు కొడితావరుసలను మల్లుపురా. 3_69.

వ. అష్టాదశజాతి ప్రఖ్యాతములై శుద్ధభిన్నగౌళ వేసరసాధారణోపరాగసంకీర్ణప్రసిద్ధంబులైన శుద్ధరాగంబులును. శ్రీరంగ. 3. 780.

సాది సం. విశే. ఆ. ఈ. ఆ. 1. మొదలుగలది. 2. పుట్టుకగలది.

సాది సం. వి. ఇ. పుం. 1. సారథి, 2. రథికుడు, యోధుఁడు. 3. నిర్వీర్యుఁడు, అనుత్సాహి. 4. వాయువు.

సాది సం. విశే. న్. వి. న్. 1. కూర్చుండినది. 2. అలసినది. 3. నీరసమైనది, ఖిన్నమైనది,

సాది సం. వి. న్. పుం. 1. గుఱ్ఱపురౌతు. 2. మావటివాఁడు, గజారోహి 3. సారథి.

సాదితము సం. విశే. అ. అ. అ. 1. కూర్చుండఁబెట్టఁబడినది. 2. నీరసము, అలసము. 3. శ్రాంతము, అలసినది. 4. నాశముచేయఁబడినది, అంతమొందింపఁబడినది. 5. క్షీణించినది, శిథిలమైనది.

సాదించు అ. క్రి. మాటలతోబాధించు. బాధించు

ద్వి. మానమేరికిని సమానంబుగాన, మానంబుగాచి మామణులుబుట్టములు, సాదింపకింకఁ బ్రసాదింపుమయ్య, కాదన్న నిను మిఱఁగలమె యేమనిన. ఆ. మ. క. 2_75 పు. 5 పం.

ద్వి. మగఁడి నద్దనసిగ్గు మాయి: తనమును,జగజాఁగ ముదమలి సాధించుచుండె. ద్వి. పరమ. 4.302.

సాదు. విశే. (సం. సాధుః ప్రా. సాదు. చ. సాతు) యోగ్యుఁడు, మంచివాఁడు.

ఉ. ఎక్కడి కేగుదెంచితి వహీనవిహారచికిత్స నీకునేఁ, జక్కనొనర్చెదం దెలుపఁ జంపితి దొంగిలి మున్నదీయులన్, దక్కనులన్ వినుఁబోదివి ప్రాణముగొందుఁ గదఁగిసాదువై త్రుక్కడియున్నఁబోవిడువఁదొల్లిటి త్రుళ్ళు చెల్లదిచ్చటన్. పాండురంగ. 5. 107.
2. సాధువు.

ఉ. వేదనమించు నీ విరహవేదన తాళఁగఁజాలఁ గంతునిన్, సాదవరాదగా తనదుసాదన చూపఁ దొడంగె. సారంగ. 2. 125.

సాదు¹ వి. సాధువైన పశువు.

ఉ.... కారఁల పొలంబున నిల్చెనె సాదురేగినన్. విప్ర. 3. 41.

తే. మన్మథావేశ విలసన మహిమనెఱవు తవని, గని సాదురేఁగినఁదల పొలావ, నిలువదమ మాట నిజమయ్యో వేఁడటంచు, మగువ నవ్వుచు కేఁత కుమాఱుచేసె. కళా. 3. 37.

కం. అనుజులకు నడ్డపడియె, మిని తేయఁగ నీమిఁ జూచి మెచ్చితిగాక, పును సాదురేఁగెనేనిన్నిను తల పొలమువనగాని నిలువదనుమీ. భార. ఉద్యో. 2. 13.

ద్వి ఉరెసిన వుండ్లపై నుప్పుమజల్లి, కెరలఁ జేసెదవు వేఁగినిచితినేని, చక్కఁబెట్టఁగలేరు సాదురేగినను, లొక్కనిల్వదు తలపొలమువఁగాని. హరిశ్చ. ఉత్త. 1. 253.

2. సాధువు. (సన్యాసి)

ఉ. ఆఱని తేజుగల్గి యలరారెడు నయ్యోగిమీఁదు వేయుమా, జాఱుల రొక్కముల్ తొడవు లందములన్ వలిపంపుఁ జీరలుం, జాఱలుగాఁగ నింట గల సొమ్ములు నెమ్మివొసంగి యుత్తటిన్, జాఱుల బీదసాదులను బందుగులన్ దనియించె నెంతయున్. ఆ. రా. బాల. 196.

దుర్గమలంగూడి పేదసాదులను గొట్టు. భల్లాణ. 3. ఆ. [illegible]

సాదు² అవ్య. బాగు, మేలు.

కం. వేదాదివిద్య లెఱిఁగెన్ వేదండవిరోధి చండ విక్రముఁడు బుధుల్, సాదన శాస్త్రవులెల్లవా, సాదన తెవతెట్ల దొడరిసాదన సేయున్. రామా. 3. 149.

తే. నంతసంబయ్యె సురరాజు సాదుసాదు. శృం. నై. 3. 16.

సాదు³ స. క్రి. 1. సంరక్షించు, పెంచు. 2. సరిదిద్దు, అదుపులోనుంచు.

సాదుతనము వి. సాధుత్వము.

కం. సాదుతనంబునఁ దనరెడి, గాదిలిసుతుఁజూచి మున్నుగైకొనిన మనః ఖేదంబు వాసి. సమీర. 2. 201.

సాదృశ్యము సం. వి అ. న. 1. పోలిక, సామ్యము. 2. ప్రతిరూపము, ప్రతిమ, ప్రతిబింబము.

సాద్యంతము సం. విశే. అ. ఆ. అ. మొత్తము, సర్వము, సకలము.

సాద్యస్కము సం. విశే. అ. ఈ. అ. తత్క్షణము, శీఘ్రము.

సాధంతుఁడు సం. వి. అ. పుం. సన్న్యాసి, భిక్షువు.

సాధకము సం. విశే. అ. ఆ. అ. సాధించునది.

సాధన సం. వి. ఆ. స్త్రీ. 1. సిద్ధి - సమాప్తి, పూర్తి. 2. పూజనము, ధ్యానము, అర్చనము. 3. ప్రసాదనము, సమాధానము.

సాధనక్రియ సం, వి ఆ. స్త్రీ 1. సమాపకక్రియ. (A Finite Verb) 2. కారకయుక్తమైనపని.

సాధనత సం. వి. ఆ. స్త్రీ. 1. సాధనము కలిగియుండుట, సాధించు సామర్థ్యము. 2. సంపూర్ణత.

సాధనపత్రము సం. వి. అ. న. సాక్ష్యముగా నుపయోగపడు పత్రము.

సాధనము సం. వి. అ. న. 1. సాధించుట. 2. ఉపకరణము. 3. ఉపాయము. 4. ధనము. 5. వధము

6. మృతసంస్కారము. 7 గమనము. 8. అనుగమనము. 9. ఋణదానము. 10. నివర్తనము. 11. సైన్యము. 12. మగగుఱి. 13. తృతీయావిభక్తి. 14. ద్రవ్యము, పదార్థము. 15. సహాయము. 16. ఋజువు, సాక్ష్యము. 17. హేతువు (తర్కము). 18. జయము. 19. వశీకరణము. 20. తపస్సు. 21. ముక్తి. 22. ఔషధము. 23. అంగము, అవయవము. 24. మైత్రి. 25. లాభము.

సాధర్మ్యము సం. వి. అ. న. 1. సామ్యము, ఔపమ్యము. 2. సమానధర్మము కలిగియుండుట. 3. సమానగుణశీలలక్షణములు కలిగియుండుట, 4. ఒకే మతమునకుఁ జెందియుండుట,

సాధారణత సం. వి. ఈ. స్త్రీ. సమానత.

సాధారణత సం. వి. అ. న. సాధారణత్వము.

సాధారణధనము సం. వి. అ. న. సమిష్టిస్వత్వము.

సాధారణము సం. విశే. అ. అ. ఈ. అ. 1. సామాన్యము. 2. విశ్వజనీనము. 3. తుల్యము, సదృశము. 4. అనైకాంతికము (తర్క). 5. సమానము.

సాధారణ సం. వి. అ. పుం. ఒక సంవత్సరము పేరు.

సాధారణము సం. వి. అ. న. 1. ఎల్లరకు వర్తించు విధి. 2. సామాన్య నియమము. 3. జాతిలక్షణము.

సాధారణస్త్రీ సం. వి. ఈ. స్త్రీ. 1. సామాన్యస్త్రీ. 2. కులట.

సాధారణి సం. వి. ఈ. స్త్రీ. 1. వెదురురెమ్మ. 2. తాళపుచెవి.

సాధారణీకరణము సం. వి. అ. న. 1. సామాన్యము చేయుట. 2. విశ్వజనీనముచేయుట. 3. స్వగతత్వపరగతత్వాదిభేదము లేనిదిగాఁజేయుట (అలంకా). 4. నిర్విశేషము చేయుట. 5. పరిశుద్ధము చేయుట.

సాధారణీకృతి సం. వి. ఇ. స్త్రీ. సాధారణీకరణము.

సాధారణ్యము సం. వి. అ. న. సాధారణత.

సాధి సం. వి. ఈ. స్త్రీ. అత్త, శ్వశ్రువు.

సాధించు సం. స. క్రి. 1. పూర్తిచేయు, నిర్వర్తించు. 2. జయించు. 3. సంపాదించు, సమకూర్చు. 4. వశపఱచుకొను. 5. నేర్చు, గ్రహించు. 6. మానుచు, శమింపచేయు. 7. పోవు, తన త్రోవను తాముపోవు. 8. సమాలుచేయు (అన్య దే.). 9. పరిపూర్ణము చేయు. 10. సంహరించు, నాశనము చేయు 11. జయించు.

సీ. పెనుగొండ సాధించె. వరాహ. 1. 30.
తమకసాధ్యంబు సాధింపఁదలఁపఁదగునె. కుమా. సం. 4. 73.

12. సంపాదించు.

శా. సంసారస్థితిమండి యోగగరిమన్ సాధించెనేనిన్. బుధోత్తంసం బాతఁడెయంత ధైర్యమహిమన్ బాల్పంగఁ దానోపునే, సంసారంబును బాసినైన సమమున్యంబైనచో మండి విద్వాంసుం దర్శనంబు సేయఁగగు నిర్వాంఛా స్వభావంబునన్. శివయోగ. ప. 1 అ. 18 పుట.

13. వశపఱచుకొను.

వ. ఇట్లు మాహిష్మతీపురంబు సాధించి నీలుచేత పరిఁగొని సహదేవుండు. భార. సభా. 1. 260.

14. నేర్చు, గ్రహించు.

మ.... విశ్వామిత్రుఁడి ట్లయ్యెడన్, సతతాభ్యాస కుమారాగ్ర్యనియతిన్ సాధింపఁగా విద్యలా తతిబ్రాన్తి భయంబునన్ దలఁచి యత్యంతంబు వాపోయెడిన్. మార్క. 1. 149.

15. సంహరించు.

మ.... లతఁబున్ రోధించి సాధింపుమా. ఉ.రా.7.72.

సాధిక సం. వి. అ. స్త్రీ. 1. నిపుణురాలైన స్త్రీ. 2. గాఢనిద్ర.

సాధికారము సం. విశే. అ. అ. అ. 1. ప్రభుత్వము గలది, అధికారముగలది. 2. రాజనియోగ బలము గలది.

సాధిక్షేపము సం. విశే. అ. అ. అ. 1. తిరస్కారము. 2. అధిక్షేపముతో గూడినది.

సాధితము సం. విశే. అ. అ. అ. 1. నెఱవేర్పఁబడినది. 2. పూర్తి చేయఁబడినది. 3. నిరూపింపఁబడినది. 4. పొందఁబడినది. 5. నిర్వర్తింపఁబడినది. 6. శిక్షవిధింపఁబడినది.

ఉ. సాధితసర్వధర్మ! యనసాదిత దుర్జనకర్మ. హరి. ఉ. భా. 9. 284.

6. [illegible] బడినది. 7. [illegible] పొందఁబడినది. 8. [illegible] బడినది. 9. శిక్ష విధింపఁబడినది.

సాధిమ నం. వి. న్. పుం. 1. సౌజన్యము. 2. ఉత్కృష్టత. 3. శ్రేష్ఠత. 4. పరిపూర్ణత.

సాధిష్ఠము నం. విశే. (సాధు, సాధీయాన్, సాధిష్ఠ) అ. ఆ. అ. సాధుతమము, మిక్కిలి సాధువైనది, మిక్కిలి [illegible]మైనది

సాధిష్ఠానము నం. విశే. అ. ఆ. అ. ఆశ్రయముగలది. ఆధారముగలది.

సాధీయము నం. విశే. స్. ఈ. స్. సాధుతరము.

సాధీయసుఁడు నం. వి. స. పుం. 1. చాలగట్టివాఁడు. 2. చాల మంచివాఁడు.

సాధు నం. అవ్య. మేలు, బాగు, ఔరా, చాలు, సరి.

సాధుజము నం. విశే. అ. ఆ. అ. సత్కులమున బుట్టినది. ఉన్నతసంభవము.

సాధుఁజేయు వి. క్రి. చక్కఁజేయు.

సీ. నకులుని నైదుసాయకముల బ్రుక్కించి, సహదేవు నేడింట సాధుఁజేసి నవవిశిఖముల మాత్స్యవరేణ్యు నడఁగించి, యేడింట సాత్యకి నేపుమాపి. భార. ద్రోణ. 1. 205.

సాధుత నం. వి. ఆ. స్త్రీ. (రూ. సాధుత్వము. అ. న.) మంచితనము, సౌజన్యము, సౌశీల్యము, యోగ్యత, పరిపూర్ణత.

సాధుదర్శనము నం. విశే. అ. ఆ. అ. 1. అందమైనది. 2. ఆలోచనగలది, జాగ్రత్తగలది, దర్శనయోగ్యమైనది.

సాధువాదము నం. వి. అ. పుం. 1. మేలుమేలనుమాట. 2. పొగడ్త.

చం. ...దివంబునన్, వెలయఁగ సాధువాదములు వింటె. భార. సభా. 2. 31.

సాధువాహము నం. వి. అ. పుం. (రూ. సాధువాహి. న్. పుం.) సుశిక్షితమైన యశ్వము.

సాధువు నం. విశే. ఉ. ధ్వీ. ఉ. 1. మంచిది, శ్రేష్ఠమైనది. 2. తగినది, ఒప్పయినది. 3. గుణవంతమైనది, పవిత్రమైనది, శుద్ధమైనది. 4. దయగలది. శాంతమైనది. 5. ఆహ్లాదకరమైనది, సుందరమైనది. 6. ఉదారమైనది. 7. ఉదాత్తమైనది, ఉత్తమవంశమున బుట్టినది. 8. సమర్థమైనది.

సాధువు నం. వి. ఉ. పుం. 1. సత్పురుషుఁడు, సుజనుఁడు. 2. ముని, యతి.

కం. ఆధునిక సాధునికరన, మాధిదురారాధితా మహత్తర వార్తా,రోధార్థ విహితమచ్ఛిత్తాధిగమా! పెద్ద వేంకటాధిప సుగమా! రాఘవపాం. 3. 143.

3. వణిజుఁడు. 4. జైనముని. 5. వడ్డీ వ్యాపారస్థుఁడు. 6. చక్కని (వాఁడు).

సాధువృక్షము నం. వి. అ. పుం. కదంబము, కడిమిచెట్టు (వృ. వి.).

సాధువృత్తము నం. విశే. అ. ఆ. అ. 1. మంచి నడవడికగలది. 2. మంచి వృత్తాంతము గలది. 3. మంచి వర్తులాకారము గలది. 4. మంచి పద్యములు గలది.

సాధువృత్తము నం. వి. అ. న. సత్ప్రవర్తన, ఆర్జవము, సౌజన్యము.

సాధృతము నం. వి. అ. న. 1. అంగడి, దుకాణము. 2. ఛత్రము. 3. నెమిళ్ళగుంపు.

సాధ్యఋషి నం. వి. ఇ. పుం శివుఁడు.

సాధ్యత నం. వి. ఆ. స్త్రీ. 1. సాధింపఁదగియుండుట. 2. సాఫల్యావకాశము. 3. నివర్తనయోగ్యత.

సాధ్యపక్షము నం. వి. అ. పుం. అభియోగమున వాది విన్నపము.

సాధ్యము నం. విశే. అ. ఆ. అ. 1. సాధింపవలసినది. 2. సాధింపఁదగినది. (చూ. సాధించు.) 3. శాస్త్రము వలన రూపొందినది.

సాధ్యము నం. వి. అ. న. 1. సిద్ధత, పూర్ణత. 2. నిరూపింపవలసిన యంశము. 3. (తర్కము) అనుమేయము.

సాధ్యము నం. వి. అ. పుం. 1. దేవత. 2. ఒక మంత్రముపేరు.

సాధ్యసిద్ధి సం. వి. ఇ. స్త్రీ. 1. లక్ష్యప్రాప్తి ఉద్దిష్టార్థలాభము 2. సిద్ధాంతము, సమాప్తి.

సాధ్యుఁడు సం. వి. అ. పుం. 1. ఒకజాతి దివ్యపురుషుఁడు. 2. గణదేవతావిశేషము, పన్నిద్దరు గణదేవతలలో నొకఁడు (వాచ.).

కం. సాధ్యుఁడు మూర్ఛ మునిఁగెం దథ, మధ్యంబున ప్రాలి వేగమ ప్రబుద్ధుఁడై. హరి ఉ. భా. 10. 93.

శా. సాధ్యాది త్రిదశాపగీష్ణు గుణ కృష్ణాతుంగభద్రాపగమధ్యద్వీప.... రాఘవాభ్యుదయము. 6. 363.

సాధ్వసపడు అ. క్రి. భయపడు.

కం. ఉసురుకొనంగ నరిదవెస, దెసచెడి యిక్కొండ నెక్కఁతి నతండిటు దారుసమై వచ్చుటకున్ సాధ్వసపడఁగాఁ డణము తేటపడ వినుమింకన్. చం.పూ.రా. 6. 226.

సాధ్వసము సం. వి. అ. న. 1. భయము. 2. ఉద్వేగము, ఉత్తలపాటు.

సాధ్వి సం. వి. ఈ. స్త్రీ. 1. పతివ్రత, క్రొత్తది, శీలవతి 2. ఒక దినుసుదుంప. 3. భ. న. జ. న. స. న. న. భ. గురువుగల వృత్తము; 8. 12. 22. యతులు.

సాన వి. (సం. శాణః. ప్రా. సాణ) 1. ఒఱపు ఱాయి, అస్త్రము మొ॥ పదునుపెట్టు ఱాయి. 2. గంధముకొఱకు గంధపుచెక్కతో రాచెడి ఱాయి. 3. మణులమొక్కలు పోఁఱాచెడు ఱాయి 4. గంధము తీసుకొను ఱాయి.

ద్వి. ముదమున వలపలి మోఁచేయిసాన, గదియించి తిగిచి శ్రీగంధంబు వడసి బస. పు. 4. 87వ పం.

సానందము సం. విణ. అ. ఆ. అ. ఆనందముతోఁ గూడినది, సంతోషపడినది.

సానకత్తి వి. సాదనకత్తి.

వ. పులుతెక్కిన యంగములు దుఱంగలింపఁజూ పట్టుకరమ్ము కంఠంబుల నిలువు సానకత్తుల నెగు భుజంబుల నిక్కనొరిగి. ప్రబం. 1. 78.

సాన(ల)దీఁరు అ. క్రి. సాన యొఱపిడిచే మెఱుఁగెక్కు.

ఉ. సత్కవికల్పనా విశేషావహ పూర్వవృత్తములు సానలఁ దీరిన జాతిరత్నముల్ .... వసు. 1. 19.

సీ. అంగనాంగకాంతి సంగోపమానంబు నవవిల్లు సానదీరిన కోరి జతి క్రొవ్విరివన్నెనము రాజవాహన. 3. 75.

చం. అటుకొని యింత లేఁ కుసుమాస్త్రుఁడు క్రొన్నెల సానదీరు చెంగలువఁకోలలన్. దశా. 3. 43.

సీ.... ముద్దియకమ్మకెమ్మోవి మాణిక్యబు సానదీరినరీతి చాయలానె. దశా. 6. 107.

సానఁదేఱు అ. క్రి. మెఱుఁగారు, పదునెక్కు.

సీ.... తెలివాలుగను కెలంకుల సానదీఱిన చిలిచూపు లొకింత సిగ్గుగులుక .... దశా 6. 15.

సానఁబట్టు స. క్రి. పదునుపెట్టు, మెఱుఁగుపెట్టు.

చం.... అమ్మానిపాలికివచ్చె వేల్పుఁదొ, య్యాలి మను సానఁబట్టిన యనంగుని మోహనబాణమో యనన్. మను. 6. 24.

గీ. సానఁ బట్టిన రాపాడి చేల్లి మెఱిసి. మను. 2. 86.

తే. సానఁబట్టిన మకరాంక శస్త్రమనఁగ. పారి. 1. 78.

సానఁబెట్టు స. క్రి. (సానన్ + పెట్టు) సానపై నూఱి పదును పెట్టు.

తే పెడమురలి యేసె వాని నప్పుడమరుండు, సానఁ బెట్టిన మోహనాస్త్రంబు దొడిగి. శృం. నై. 5. 116.

సానలము సం. వి. అ. పుం. సాలవృక్షపుబంక.

సానలవాఁడు వి. మణికారుఁడు, మణులను బాగు చేయువాఁడు.

సీ. సానలవాఁడు పూసలవాఁ డనంగను, మణికారసంజ్ఞులై మనుచునుండు .... ఆం. భా. 2. 286.

సానసి సం. వి. ఇ. పుం. బంగారము.

సానాకత్తి వి. సానకత్తి.

సీ. వనవింటి వాని సానాకత్తి పరుజులెక్కుల చొక్కటపు సాముకొండెలలర. కువల. 1. 86.

సానాగడ వి. సాదనకఱ్ఱ.

కం. కాంచిన వనసానాగడ, కెంచపు మాష్టిఁడు బెట్టుగెంబులుచు. ఉ. హరిశ్చ. 4. 114.

సాని వై. వి. (సం. స్వామినీ, ప్రా. సాణి. ప్రా. సాని)
1. స్త్రీ.

సీ. అయ్యర్థములను గృష్ణ నట్లొప్పఁ దోడ్కొని చని యొక్క ముదుసలిసాని కవుడు. భార. ఆది. 7. 221.

2. అధిపురాలు, రాణి.

కం. మానిని విను నావట్టపు. సానిగ నొనరించి సకలసామ్రాజ్యంబున్, మానుగ నీకిడి కొలిచెద. రసిక. 6. 114.

సీ. ఏమన్నవనియెఁగాకేమి మీ యేలికసాని వచ్చితి వీవ చాలు మాకు. కాశీ. 6. 221.

3. భార్య. చూ. ఒజ్జసాని.

తె. పెట్టుపోతల నాగసాని సెట్టిసాని, యింటికడ మండి యజ్ఞాదుబంటువాఁడు. కుశ. 2. 203.

4. వేశ్య, వారస్త్రీ.

ఉ.... సామలకూటముల్ గలుగు జాణలు సీటులు పెట్టకుందురే? దశా. 2. 155.

ఉ.... దేవుని సానివారికి మద్దెలకానికి పుల్లాయ యముల వారికి క్షేత్రమగు. 2000. 1161. శె. శా. 3. 1058.

సీ. తే.... శ్రీమేశ్వరునిగొల్తు రప్పురమున, సామ లను పేరి యప్పరశ్చంద్రముఖులు. శ్రీమ. 1. 89.
5. స్త్రీల పేళ్ళచివర అమ్మయను వర్థమున వచ్చు ప్రత్యయము.

ఉ. ...మంత్రి శ్రీధరుఁడు వానికి సూరవసానికిని బృహస్పతి నిభుఁ డుద్భవించె బుధబంధు నిధానుండు గంటడమ్మహిప్. నా. శా. ద. శా. 4. 695.

పెంటిసెట్టికిం పేకసానికి సుపుత్రుండైన కానిసెట్టి. దా. శా. 1147.

పత్నీ గుణవతీ తన్య యొఱియాసానీతి విశ్రుతా. దా. శా. 1164.

తమతల్లి మల్లాసానికిం బెట్టిన అఖండవర్తి. దా. శా. 1068.

దండనాయక చోడపనాయకునితల్లి కొమ్మసాని పెట్టిన. దా. శా. 1079.

వృత్తిగల స్త్రీ (మంత్రసాని), దేవదాసి. శ్రీమేశుండు సాని వాడకరుగున్. శ్రీమ. 1. 112

(పెమ్మసాని, అల్లసాని ఇత్యాదిగా గృహనామ ముల యందును కనిపించుచున్నది) (దేశప్రాంతీయ నామముగాగూడ కలదు. ఖురాసానియోమము (వాచ.).

సానిక సం. వి. ఆ స్త్రీ. 1. గొట్టము, వెదురు గొట్టము. 2. మురళి, పిల్లనగ్రోవి.

సానిక వి. వెలుపాటి తట్ట. ఆం. భా. 2. 245.
2. మట్టకంచము. 3. మల్లె. (శ. ర.)

సానికరణము లెక్కలు సరిచూచు(ట)వాడు.

సానిప (రూ) సాన్పు, సానుపు, సానిపి. వి. వాకిలి తుడిచి కళ్ళాపు నీళ్ళుచల్లుట. (వాచ).

సానివాడ వి. 1. వేశ్యవాటి. 2. దేవదాసీలు నివసించు పేట.

"శ్రీమేశుఁడు సానివాడ కరుగున్. శ్రీమ. 1. 112.

సానివాఁడు వి. భోగము కులమువాఁడు.

సానుకంపము సం. విశే. అ. ఆ. అ. దయగలది, సానుభూతిగలది, జాలిగలది, అనుకంపగలది.

సానుక్రోశము సం. విశే. అ. ఆ. అ. సుకుమారము, దయగలది, జాలిగలది.

సానుతాపము సం. విశే. అ. ఆ. అ. పశ్చాత్తాపము గలది, సంతాపముగలది.

సానునయము సం. విశే. అ. ఆ. అ. 1. వినయము గలది. 2. మర్యాదగలది. 3. ఆదరముగలది. 4. నాగరికమైనది.

సానుబంధము సం. విశే. అ. ఆ. అ. ఎడతెగనిది. నిరంతరమైనది.

సానుమంతము సం. వి. త్. పుం. త్. తీ. త్. పర్వతము.

సానుమంతము సం. వి. ఈ. స్త్రీ. సానుమతి, ఒక యప్సరస.

సానురాగము సం. విశే. అ. ఆ. ఆ. ప్రేమగలది, చనవుగలది, ఆసక్తమైనది.

సానువు సం. వి. ఉ. పుం. 1. శిఖరము, శృంగము.

2. కొండనెత్తము, ఉపరితలము. 3. మొలక. 4. అడవి. 5. బాట, పథము. 6. పైభాగము, అగ్రము. 7. పర్వతప్రాంతము. 8. సుడిగాలి. 9. విద్వాంసుఁడు. 10. సూర్యుడు.

సానేయి సం. వి. ఈ. స్త్రీ. సానిక.

సానేయిక సం. వి. ఆ. స్త్రీ. సానిక.

సాన్నాహనికము సం. విశే. అ. ఈ. అ. 1. కవచము ధరించువది. 2. యుద్ధమునకుఁ బరికొల్పునది.

సాన్నహనికుఁడు సం. వి. అ. పుం. కవచధారి, కవచవాహి.

సాన్నాయ్యము సం. వి. అ. పుం. హవిస్సు, దధిపయోరూపమైన హవిస్సు (అని కొందఱు). శ. ర.

సీ. ప్రాగ్వంశబంధుర బహుగంధ సాన్నాయ్య మాగ్నీధ్ర ముఖ్యర్త్విగాశ్రయంబు. ఉ.హ. 2.108.

సాన్నిధ్యము సం. వి. అ. న. 1. సామీప్యము. 2. ప్రత్యక్షము, సాక్షాత్కారము. 3. హాజరు.

సాన్నిపాతికము సం. వి. అ. ఈ. అ. 1. మిశ్రము, సంకరము, కలగాపులగము. 2. క్లిష్టము, సంకీర్ణము. 3. వాతపిత్త శ్లేష్మదోషముల సాంకర్యము.

సాన్యాసికుఁడు సం. వి. అ. పుం. 1. తురీయాశ్రమస్థుఁడగు బ్రాహ్మణుఁడు. 2. సన్యాసి.

సాన్వయము సం. విశే. అ ఆ. అ. 1. సంబంధముగలది. 2. వంశపరంపరాగతమైనది. 3. పైతృకము.

సాపడు=సాదము+పడు (త. చాప్పిడు) స. క్రి. తిను, భుజించు.

చం. మరలి వసుంధరామరకుమారుఁడు వైష్ణవ రాజమందిరాంతరముల కేగి యందు నియతంబగు మాధుకరంబుఁదెచ్చి శ్రీహరికి సమర్పణం బని తదన్నము సాపడి రేవగళ్ళు దా,వంముగనుండె నయ్యుటజవాటికఁ దోఁటకుఁ బ్రోది సేయుచున్. విక్ర. 2. 33.

ఉ. శీతలవారిఁ ద్రావుపడఁ జెందినవాఁడు క్షుధార్తుడిష్టమృష్టా, తథత్యమాంసకలితాన్నము సాపడు. ధర్మ. 3. 19.

సాపత్నము సం. విశే. అ. ఆ. అ. సవతివల్ల కలిగినది, సవతికి సంబంధించినది.

సాపత్నులు (బహు.) సం. వి. అ. పుం. సవతి బిడ్డలు.

సాపత్న్యము సం. వి. అ. న. 1. సవతితనము. 2. వైరము, స్పర్థ, పోటి.

సాపత్న్యుఁడు సం. వి. అ. పుం. 1, సవతి కొడుకు. 2. శత్రువు.

సాపరాధము సం. విశే. అ. ఆ. అ. నేరముగలది, అపరాధముతోఁ గూడినది.

సాపవాదము సం. విశే. అ. ఆ. అ. 1. అపనిందను ప్రచారముచేయునది. 2. అపవాదముపాలైనది.

సాపాటు √సాదము. వి. ఆరగించుట.

తే. గీ. ధాన్యముష్టి గులామెత్తి దావనిత్య. మేక తంబువఁ దా స్వయంపాక మాచరించి సాపాటుఁ జేయుదువంచు వతని, మొఱఁగి తన యింటికేగి ముమ్మాఱు భుజించు. వైజ 2. 122.

సాపించు స. క్రి. (సం. శాపించు) శపించు, తిట్టు.

ద్వి. కటకటా! సాపించెఁగాక యత్తపని. బస. పు. 149 పే. 12 పం.

సాపిండ్యము సం. వి. అ. న. 1. ఒకేపితృదేవతా వర్గమునకు పిండము అర్పించు సంబంధము. 2. బంధుత్వము, రక్తబంధము. 3 జ్ఞాతిత్వము.

సాపెనలమారి వి. శాపనశీలుఁడు, తిట్టుబోతు.

తే. గీ. చేటపెయ్యకల్మచ్చు చెడుగుసాపెనమారి. హంస. 6. 113.

సాపేక్షము సం. విశే. అ. ఆ. అ. 1. సంబంధించినది, అన్యముపై నాధారపడినది. 2. కేవలముకానిది. (వ్యతి. నిరపేక్షము)

సాప్తపదము సం. విశే. అ. ఈ. అ. కలిసి ఏడు అడుగులు నడచుటవలనఁ గాని ఏడు మాటలు పలికికొనుట వలనఁగాని ఏర్పడినది.

సాప్తపదము సం. వి. అ. న. 1. వధూవరులు అగ్నికి ప్రదక్షిణముగా ఏడు అడుగులు వైచుట. 2. మైత్రి, స్నేహము.

సాప్తపది సం. వి. ఈ. స్త్రీ. చూ. సాప్తపదము.

సాప్తపదీనము సం. విణ. సం. వి. అ. న. చూ. సాప్తపదము.

సాప్తపౌరుషము సం. విణ. అ. ఈ. అ. ఏడు పురుషాంతరములకు సంబంధించినది.

సాఫల్యము సం. వి. అ. న. 1. ఫలప్రాప్తి, ప్రయోజనము. 2. లాభము. 3. జయము.

సాఫీ హిం. వి. శుభ్రత, తిన్నదనము.

సాఫు హిం. విణ. తేట, శుభ్రమైన, వంకరలేని, సూటియైన.

సాఫు వి. తుడుపులు, తప్పులులేనివ్రాత.

సాబాధము సం. విణ. అ. ఆ. అ. 1. క్రమరహితమైనది. 2. చెల్లాచెదరైనది.

సాఁబాలు వి. (సాము+పాలు) సగము, అర్ధభాగము, సగముభాగము, వంగోలు.

సీ. గోరఁబోఁజిమ్మినమాడ్కి గొన్నింటి జక్కసాఁ
బాలుగా వ్రయ్యలు వాపి పాపి. భార. విరా. 5. 35.
(వృత్తియందు సాముశబ్దమున కంత్యవర్ణలోపము)
(సగమునకు సాయాదేశము)

మ. నతి శుశ్రూషలఁ గైకొనమన్ మఱియుఁదా
సాబాలు ధర్మస్థితిన్. మార్కం. 2. 179.

సీ. ఏగంధగజయాన హృదయ మువ్విళ్ళూర్చి భవుని
మైఁ జక్కసాఁబాలుఁగొనియె. కాశీ. 4. 150.

సీ. .... వడిబెట్టులోఁ జెఱకుదవము సాఁబాలూన
తెంగుసంబారంపుఁజింతపండు. ఆము. 2. 97.

సీ. పచ్చకప్పురము సాఁబాలు కూర్చికురంగ మద
మున గీఱువాముంబు దిద్ది. కువల. 2. 4.

సాఁబాలు వి. సమాంశము, అర్ధాంశము.

ఉ. కేలనుబోటువాలు దులకింపఁదలందొగ మేలు
మేలిసాఁ,బాలున వాలుకెం జడల పట్టున దొన్కిన
లాడుచుండు పెన్,జాలు విరుందగల్గి పాదచారల
వన్నె మెకంబుతోలు డా,పాలునగండ పెండెపుఁ
జౌకారపుడాలును గల్గు సామికిన్. చెన్న. 3 ఆ.
33 ప.

సాబ్ది సం. వి. ఈ. స్త్రీ. ఒక విధమైన ద్రాక్ష.

సాబాసు[1] (సేబాసు) అవ్య. ప్రశంసార్థకము.

శా....మ,ఝ్ఝారే శివము బాఁగురే స్ఫురితముల్
సాబాసు ధాలంచు. చంద్ర. 1. 129.

సాబాసు[2] వి. హెచ్చరికపదము.

కం. బాబోమ్మకు గిలిగింతలు, నీబోటునిజేలు
వఱచి నెరిదెముట్టం,బై బమయించెను నన్నున్,
సాబాసేబాల వాని నరసకుఁ దియకే. ప్రపం. 1. అ.
680.

సాభిప్రాయము సం. విణ. అ. ఆ. అ. 1. ఉద్దేశపూర్వకము. 1. సార్థకము. 3. రత్యాదిభావసహితము. 4. వ్యంజకము.

సాభిమానము సం. విణ. అ. ఆ. అ 1. అహంకారముగలది. 2. గర్వముతోఁ గూడినది. 3. అభిమానముతో కూడినది.

సాభోగము సం. విణ. అ. ఆ. అ. విస్తృతిగలది, విశాలమైనది.

మ. అవితోర్వీ నవఖండ! ఖండపరశుజ్యాభోగి
సాభోగ భా,గవిభాస్వద్భుజదండ .... వసు. 1. 164.

సాభ్యసూయము సం. విణ. అ. ఆ. అ. 1. ఈర్ష్యగలది 2. అసూయతోఁగూడినది. 3. ఓర్వలేనిది.

సామంజస్యము సం. వి. అ. న. 1. ఔచిత్యము, యోగ్యత. 2. అన్యూనానాధిక్యము. సరిపడియుండుట, ఒప్పు.

సామంత సం. వి. అ. పుం. ముప్పదిరెండు నపుంసకరాగాలలో నొకటి.

సీ. మధ్యమావతియును ముఖారి మలహరి సామంత
పంతువ రాళియు బౌళిరాగ, హంస. 5. 124.

గీ, చెంచు మలహరి దేశాక్షి శ్రీవరాళి మాళవియుఁ
గాండిసింధురామక్రియయు వసంత సామంత శుద్ధ
వసంత గుజ్జరియును హెజ్జిజి నీలాంబరియు
వనంగ

తే. గీ. పొసఁగు ముప్పదిరెండు నపుంసకములు
హంస. 5. 125.

వి. ఒకానొకరాగము.

సీ. శుద్ధ వసంత మధ్యమావతులు సామంతమలహరులను చెంచు మలహరియు ముఖారి మాళవియును. ప్రబం. ఆ. 1, 28.

సామంతము సం. విశ. అ. ఆ. అ. 1. పొరుగున నున్నది, పొలిమేరనున్నది. 2. సార్వజనీనము, సామాన్యము.

సామంతము సం. వి. అ. న. ఇరుగుపొరుగు, చుట్టుపక్కములు, ప్రౌఢిమ, దిట్టతనము. (క. సామత్త)

కం. అంతట నాగసరంబుల, నింతులు గానములు మిగుల హెచ్చింపుచు, సామంతము వరపన్ బురియు వసంతములోనైన దనుచు జనుదే మతి యన్. యయా. 4. ఆ. 147.

సామంతరాగోల వి. ఆయుధవిశేషము.

ద్వి. సామంతరాగోల చంకనబెట్టి. పల్నా. వీర. పుట. 11. 119.

సామంతుఁడు సం. వి. అ. పుం. 1. ఒకదేశము నెల్లకు చేరికనున్న రాజు. 2. పొరుగున నున్నవాఁడు. 3. అరిగాపు 4. నాయకుఁడు.

సామంతవళు(దు)లు మి. వి. వస్త్రవిశేషము.

సీ. నిండువన్నెలు మంచినిగమ గోచరులు సామంతవళులు ప్రతిమలును బొగడవచ్చులును. ప్రబం. 1. ఆ. 272.

సామకము సం. విశ. అ. ఆ. అ. సామవేదసంబంధి.

సామకము సం. వి. అ. న 1. అసలుసొమ్ము. 2. ఋణమిచ్చిన ధనము.

సామకము సం న. అ. పుం. 1. సాన. 2. ఒఱపిడి రాయి

సామగర్భుఁడు సం. వి. అ. పుం. విష్ణువు.

సామగాయనుఁడు సం. వి. అ. పుం. సామగానము చేయు బ్రాహ్మణుఁడు.

సామగ్రి సం. వి. ఈ. స్త్రీ. 1. వస్తుసముదాయము, సాధనసంపద. 2. నిలువసరుకు, పదార్థసంచయము. 3. ద్రవ్యసంభారము.

సీ.... సాకేతమున్నావ సాధనసామగ్రి, నతఁడు తెమ్మనక యాయితముఁజేసి. రాఘవాభ్యుదయము. 3. 53.

సామగ్ర్యము సం. వి. అ. న. 1. సంపూర్ణత.

శా. ... [illegible] సాంగల్యాశ్రిత[illegible] [illegible] సమగ్ర [illegible], [illegible] [illegible]. పూ. [illegible]

మొత్తము, సర్వము [illegible] కోశాగారము, అనుచర వర్గము. 3. సాధనసంచయము. 4. సంభారము, నిలువ.

సామజ(జాత)ము సం. విశ. అ. అ. అ. 1. సామవేదము నుండి పుట్టినది 1. సామోపాయమువలనఁ గలిగినది.

సం వి. అ. పుం. ఏనుఁగు.

మ. కరటివంబులతోడ సామజ తురంగస్యందనౌఘంబుతో.... ఉ. హ. 3. 28.

సామనము సం. విశ. అ. అ. అ. (వైదికము) శాంతమైనది, సౌమ్యమైనది.

సామని(మ్ని) సం. వి. ఈ. స్త్రీ. పశువులను గట్టివేయుత్రాడు.

సామన్యుఁడు సం. వి. అ. పుం. న. 1. సామవేదనిష్ణాతుఁడు. 2. ఋగ్గాననిపుణుఁడు.

సామము సం. వి. న్. న. 1. శాంతపఱచుట, ఓదార్చుట, అనునయించుట. 2 సంప్రదింపు, నచ్చచెప్పుట, హితము (చతుర్విధోపాయములలో మొదటిది. చూ. శ. ర.) 3. మృదువచనము. 4. సౌజన్యము, సౌమ్యము. 5. స్తుతిరూపమైన పద్యము లేక పాట. 6. సామవేదమందలి మంత్రము, చతుర్వేదములలో నొకటి.

సీ. తే .... సామగానారవంబు, వంతకంతకుఁ జెలంగ .... ఉ. హ. 2. 111.

సామయాచారికము సం విశ. అ. ఈ. అ. 1. సమయములకు, ఆచారములకు సంబంధించినది. 2. సాంప్రదాయికము.

సామయికము సం. విశ. అ. ఈ, అ. 1. ఆచారమునకు సంబంధించినది, సాంప్రదాయికము. 2. సమ్మతము, అంగీకృతము. 3. నిర్ణయానుసారి. 4. వేళ తప్పనిది, సకాలము. 5. న్యాయము, సమయోచితము. 6. అప్పుడప్పుడు జరుగునది. తాత్కాలికము.

సామయికాభావము సం. వి. అ. పుం. 1. నిలకడలేమి, క్షణికత్వము. 2. మిథ్య, అసత్తు.

సామయోని సం. వి. ఇ. పుం. 1. బ్రాహ్మణుఁడు. 2. ఏనుఁగు.

సామరస్యము సం. వి. అ. న. సమరసభావము, మైత్రి, ఐకమత్యము, చెలిమి.

సామరి (సాము+అరి) విశే. సామునేర్చినవాఁడు, సాముచేయువాఁడు.

ఉ. సంపెంగ మొగ్గముక్కు గడసామరి .... విజ. 1. ఆ.

తే. గీ. గదలు కాదాల్పటాలు వగ్గలికఁబూని, పరు
వడిఁ ద్రొక్కుకొనుచు సిబ్బెఁపుటీఁటెములు గవం
బడ సామరుల్ మ్రోలఁ జెలఁగ, సాదన లొనర్చు
వెల్లు హెచ్చరిక లెసఁగ. రసిక. 1. 81.

సామర్థ్యము సం. వి అ. న. 1. శక్తి, బలము, వీర్యము, దక్షత. 2. ఏకలక్ష్యత, ఏకాశయత్వము, ఏకార్థకత్వము, ఏకప్రయోజకత్వము, 3. యోగ్యత, ఔచిత్యము. 4. అర్థసమర్పణశక్తి, సంకేతశక్తి, అభిధాశక్తి. 5. లాభము, వడ్డి. 6. ధనము, సంపద. 7. ఉత్పాదకత్వము. 8. కారణత్వము. 9. సాధకత్వము.

సామవాయికము సం. విశే. అ. ఈ. అ. 1. సాముదాయికము. 2. అవినాభావ సంబంధముగలది.

సామవాయికుఁడు సం. వి. అ. పుం. 1. సచివుఁడు, మంత్రి. 2. సంఘాధ్యక్షుఁడు, నాయకుఁడు.

సామవేదము సం. వి. అ. పుం. నాల్గువేదములలో నొకటి. (ఋక్, యజుర్, సామ, అథర్వణము అని వేదములు నాలుగు.)

ద్వి. అనుపమ సామవేదాన్విత మహిమఁ జనిన రుద్రప్రశంసాపరోక్తులను. పండితా. పుట. 1.504.

సామవేది సం. వి. ఇ. పుం. సామవేదాధ్యాయియైన బ్రాహ్మణుఁడు.

ద్వి. శ్వపచయ్య నాఁగ నాసామవేదులకు పండితా. 1. 151.

సామవేదీయుఁడు సం. వి. అ. పుం. ఛాందోగ్యుఁడైన యాజకుఁడు.

సామాజికుఁడు సం. విశే. అ. ఈ. అ. 1. సమాజమునకు సంబంధించినది. 2. సభాసంబంధి. 3. సంఘసంబంధి.

సామాజికుఁడు సం. వి. అ. పుం. 1. సమాజమందలివాఁడు. 2. ప్రేక్షకుఁడు, శ్రోత. 3. సహృదయుఁడు, రసికుఁడు.

సామానాధికరణ్యము సం. వి. అ. న. 1. సమానావస్థయందుండుట, తుల్యస్థితికత్వము. 2. ఏకాధికారమునకు లోఁబడియుండుట. 3. ఏకాశ్రయత్వము, ఏకాధారత్వము.

సామాను హిం. వి. సామగ్రి, వస్తువులు.

సామాన్య సం. వి. ఆ. స్త్రీ. 1. ఒక నాయికాభేదము. (స్వీయ, పరకీయ, సామాన్య అని నాయికలు మువ్విధము) 2. వేశ్య, కులట.

సామాన్యజ్ఞానము సం. వి. అ. న. 1. జాతిలక్షణములను మాత్రమే తెలియఁగుట. 2. ఎల్లరకుఁగల జ్ఞానము.

సామాన్యపక్షము సం. వి. అ. పుం. 1. ఉభయమునకు సంబంధించిన విషయము. 2. మధ్యస్థము.

సామాన్యము సం. విశే. అ. ఆ. అ. సాధారణము. 2. సదృశము, తుల్యము. 3. మధ్యమము. 4. గ్రామ్యము, అవిశేషము. 5. మొత్తము, సర్వము.

సామాన్యము సం. వి. అ. న. 1. సమాజము, జాతి, సమూహము. 2. సమానధర్మము, జాతిధర్మము. 3. మొత్తము, సర్వస్వము. 4. జాతి, తెగ. 5. ఐక్యము, అభిన్నత్వము. 6. సమానత్వము, తుల్యత్వము. 7. ప్రజావ్యవహారము. 8. సార్వవిషయికమైన యర్థమును ప్రతిపాదించు వాక్యము.

సామాన్యలక్షణము సం. వి. అ. న. 1. జాతి గుణ ధర్మములను మాత్రము వివరించు నిర్వచనము (తర్క.). 2. సముదాయమైన గుణక్రియాదికము.

సామాన్యశాస్త్రము సం. వి. అ. న. 1. నిత్యముగా సర్వమునకు వర్తించు నియమము, సాధారణవిధి. 2. సాధారణమైన ఆధునిక విజ్ఞానశాస్త్రము.

సామాసికము సం. విశే. అ. ఈ. అ. 1. సామూహికము, సాంగోపాంగము, సమగ్రము. 2. సంక్షిప్తము,

సంక్షిప్తము, క్లుప్తము, లఘువు. 3 సమస్త పదము లకు సంబంధించినది. 4. సమసించినది, సమస్తము.

సామాసికము సం. వి. అ. న. సమాసములకు సంబంధించినది, సమాస సమూహము.

సామి వి. 1. రాజు. 2. దేవుడు. "ఓసామి యిపుడేమి సేయుదు". ఉ. రా. 1. ఆ.

వి. (సం. స్వామి) ప్రభువు.

కం. మాయాతు మలానివయది

పాయక సంతోసమున్న పలమిటసామీ! కళా. 6. 161.

వై. వి.

సీ. వెలిదమ్మి రేకుపొత్తుల చిన్నిపాపఁడు.

వలుమోముదమ్ముల వెలయుస్వామి. దశా. 2. 62.

3. పెనిమిటి.

గీ. ఒక యలాబు కలాటుకంఠోదరమున, బూన్చి యటుడించి తామను బొత్తుగలని, సామి దష్టాన్న కబళముల్ సామికొనగు, వనుచు జను లెచ్చరిల్లుచు నిగుడబోడి. పాండు. 3. 87.

సీ ఏ సామి సామేన నేప్రొద్దు. సీలా. 1. ఆ. 128.

గీ. నోదెమాసామి వేఁటాడిచూడరాదె. ఉ. రా. 1. ఆ.

గీ. సామి నముఁగూర్చి నీతోడ నేమిపలికె". (అచ్చ. సుం. కాం.- క. ర)

[illegible]. కుమారస్వామి.

సామి సం. అవ్య. 1. సగము, అసంపూర్ణము. 2. నింద్యము, నీచము.

"దంతమరీచులసామి నిర్గమంబు" విరాట. 1. ఆ. "వారి యిచ్చుటనె సామి వారిరైరి హిరణ్యకశిపుజీరె ఖంసఖశిఖరములను". వాల్మీకి 2. ఆ. 56.

సామిగట్టు స్వామిమల, కుమారస్వామి యున్న కొండ పలివెట్టువారు: గాంకలిపట్టు దేవు సామిగట్టుకు నేను సామివాడను. చంద్రా. [illegible]. ఆ. 45.

సామిధేని సం. వి. ఈ. స్త్రీ. 1. సమిధ. 2. ధాయ్య (యాగమునందు అగ్నిని జ్వలింపఁ జేయునప్పుడు పఠించెడు ఋక్కు.)

సామిమల వి. కుమారస్వామి వసించియుండు నొకా నొక పర్వతము.

వ. "సామిమలకుఁజని మహాముని ఘటోద్భవుఁడు" కాశీ. 4. ఆ. [illegible].

సామిదోగి వి. స్వామిద్రోహి.

వ. సామి గుల్లై సాహొ మొడివారు తిరుగ రానే ర్తురా. ప్రబ. 1. ఆ. [illegible].

సామీచి సం. వి. ఈ. స్త్రీ. స్తుతి, శ్లాఘ, నమస్కారము.

సామీప్యము సం. వి. అ. న. చేరిక, సాన్నిధ్యము, సమీపత్వము.

సామీపృత్తుఁడు సం. వి. అ. పుం. 1. పొరుగువాఁడు.

సామీరి సం. వి. ఇ. పుం. 1. హనుమంతుడు. 2. భీముడు.

సాము వి. 1. సగము, సగభాగము, అర్ధము.

గీ. అజసాము సగము సవము నాఁగ వర్ధావ్యయంబులౌ నాగభూష. ఆం. సం. 73.

చం. కమ్మలు సాముమూయుచుం, బొరిబొరిదేఱి చూచుచును. భా. రా. కిష్కిం. 375.

చం. కవిసి భరంబులైన మునికార్యము వేయఁగ సామునీరిలో,ను వెడలకుండి కూర్మము. భార. అను. 1. 232.

తే. గీ అతని దేహంబునందు సామాలిఁజేసి. కుమా. సం. 4. 52.

2. వ్యాయామము.

ఆ. వె. చదువుసాముగలిగి క్షత్రియుల్ వ పూర్ణ. విద్యఁవఁగ పీటవిమలికెక్కి. కవి. 1. ఆ.

క. సాము దిగవిడిచి యొడలిటు, సాముగ నట్టి
దని నడచితిమా... . ఇది రెండర్థములకును
లక్ష్యము వాల్మీ. 2 ఆ.

సాము విశే. సగము.

కం వృషమే సాముకూఁతురు, జడనిధి చెలికాని
కొడుకు సఖ్య సహాయుఁడ్, గొఱకొలకడలికడలకు,
వడకుం గుబ్బలికి సరియొసమభార్యముల్. హర.
6. 24.

సాము వి. వ్యాయామము.

గీ. సాముగరిడీలు మూఁడు గోత్రామరేంద్ర. మను.
2. 48.

సాముకంటిముక్కి వి. (సాముకన్ను+ముక్కి) పూర్వ
ఫల్గుణీ నక్షత్రము. శ. ర.

సాముకొవ్వు వి. అరకొవ్వు.

నరిచుట్టి పూదండ నెరిచుట్టుగనకొవ్వు: కవ్వు
చిప్పిలు పాముకొప్పదనర వాల్మీ. 2. ఆ. 18.

సాముదాయికము సం. విశే. అ. ఆ. అ. 1. సామూ
హికము, 2. మొత్తమునకు లేక సర్వమునకు సంబం
ధించినది.

సాముద్రము సం. విశే. అ. ఆ. అ. సముద్రమునఁ
బుట్టినది.

సాముద్రము సం. వి. అ. న. 1. సముద్ర లవణము.
2. పొరచేవ యెముక, 3. భాగ్యసూచక దేహలక్ష
ణము.

సాముద్రికము సం. విశే. అ. ఈ. అ. 1 సముద్ర
మునఁ బుట్టినది, సముద్రసంబంధి, 2. అదృష్ట
సూచక దేహలక్షణములకు సంబంధించినది.

సాముద్రికము సం. వి. అ. న. సాముద్రికశాస్త్రము;
శరీరావయవములను బట్టియు హస్తరేఖలను బట్టియు
ఫలమును చెప్పునట్టి శాస్త్రము.

సాముద్రికుఁడు సం. వి. అ. పుం. 1. సాముద్రిక
శాస్త్రవేత్త. 2. హస్తరేఖలమబట్టి భవిష్యత్ఫల
ములు తెలుపువాఁడు.

సాముద్రుఁడు సం. వి. అ. పుం. 1. సముద్రయాత్ర
చేయువాఁడు. 2. నావికుఁడు.

సామునెలముల్కి – అర్ధచంద్రబాణము.

సీ. సామునెలముల్కిదోయి నిశ్చలముగా బఱగించి
కాళ్ళురెండును ద్రుంచి కలువదాయ. అ. రా.
యుద్ధ. 247.

సామూహికము సం. విశే. అ. ఈ. సాముదాయికము.

సామెత వి. లోకోక్తి.

గీ. రాజమగనైన వెనుకను గాజుకడియ మన్న
సామెత నిక్కంబె యయ్యె మాకు. యయా. 8
ఆ. 107.

ద్వి. కామసించినవాఁడు దామసియన్న సామెత
నిజమాయె నీమాటలకును. సారం. 8 ఆ. 112 పు
18 పం.

సామేను వి. సగముమేను, అర్ధశరీరము.

గీ. సామి సామేను చేకొన్నదాన. ఆంధ్రనామ
సంగ్రహము.

గీ. హరిభుజాంతరవాసినియైన లక్ష్మి వైతి శివునకు
సామేనవై తినీవు. మార్కం. 6. 120.

సీ. ఏసామి సామేన నేత్రోద్ధు వలిగట్టు దొరపట్టి
పర్మిలితోడఁబూనె. నీలా 1 ఆ-12

సీ. అర్ధనారీశ్వరుండగుట నీశానుండు సామేని
యంకిలి బాగకుండె. శృం. నై. 4. 129.

తే గీ. ఏమి వినుజాలు కనువాలు నిట్టికేలు, ఏది
తోల్చిర మెదచార యెముకకోర, యేది నెలకూన
సామేన నిడినచాన, యితఁడు శివలదొరయని
యెటులనందు. చెన్నబ. 8 ఆ. 52.

సీ. ప్రియుని సామేనమండియును దత్తేజంబు
సైరింపజాలని శాంభవినగి, ఉ. రా. 1. 84.

సామోద్భవము సం. వి. అ పుం. ఏనుగు.

సామోపచారము సం. వి. అ. పుం. సామోపాయము;
శాంతిమార్గము.

సామ్ముఖ్యము సం. వి. అ. న. 1. అనుకూల్యము,
ఆదరము. 2. దయ, ప్రసాదము. 8. ప్రత్యక్షము,
సమక్షము.

సామ్యము సం. వి. అ. న. 1. సమత్వము, సమానత్వము. 2. పోలిక, సాదృశ్యము. 3. సామరస్యము. 4. అవైషమ్యము, పక్షపాతరాహిత్యము. 5. అభేదము, ఐకమత్యము.

సామ్రాజ్యము సం. వి. అ. న 1. చక్రవర్తిత్వము, ఏకచ్ఛత్రాధిపత్యము. 2. సువిశాలమైన రాజ్యము. క. ఆతతసామ్రాజ్య మంతకంతకుఁ జేర్చెన్. నృసిం. పు. 2.

సామ్రాణి వి. (రూ. సాంబ్రాణి) ఉత్తమాశ్వము.

క. తామ్రధ్వజ భూవరుఁడా, తామ్రనయనుఁడగుచుఁ గనలి తంత్రాధిపునీ, సామ్రాణెవ్వరిదన విని, వ్రముఁడగుచు లింఁ గనలి నకులధ్వజుఁడున్. జై. 7 ఆ.

సాయమ్, సం అవ్య. అపరసంధ్యాకాలమున. సాయంప్రాతర్హుతప్రజ్వలిత....భార. సౌప్తిక.

సీ. సాయం సమారంభ చక్రవాకద్వంద్వ విరహానలోకన విభ్రమములు. పారిజాత. 1 ఆ. 95. (ఇది సమాసగతమై ప్రయుక్తమగుచున్నది)

సాయంకాలము సం. వి. అ. పుం. అపరసంధ్య వేళ.

సాయంగేహి వి. సాయంకాలమున ఇల్లు చేరువాఁడు.

ద్వి... వెదకుచు నొక్కచో వీసమంతయును, నాసక్తి లేక సాయంగేహులగుచు. ద్వి. పరమ. 1-42 పా.

సాయంతనము సం. విశే. అ. ఈ. అ. సాయంకాలసంబంధమైనది.

వ...హృదయంబు ప్రియంబునం బెవంగొన సాయంతన సమయంబున. ఉ. హ. 2-110.

సాయంధృతి సం. వి. ఈ. స్త్రీ. సాయంసంధ్యాబలి.

సాయంప్రాతలు వి. ఉభయసంధ్యలు.

సాయంమండనము సం. వి. అ. న. 1. సూర్యాస్తమయము. 2. సూర్యబింబము.

సాయంసంధ్య సం. వి. ఆ. స్త్రీ, 1. సంధ్యారుణకాంతి. 2. సాయంసంధ్యోపాసన 3. సంధ్యాదేవి (సాయంసంధ్యకు సరస్వతియని పేరు)

సాయంసంధ్యా దేవత సం. వి. ఆ. స్త్రీ. సరస్వతి.

సాయ వి. ఒక రాగ విశేషము. పండితా. 2-455.

సాయకపుంఖము సం. వి. అ. పుం. బాణముయొక్క ఈకలు కట్టఁబడిన భాగము.

సాయకము సం. వి. అ. పుం. 1. బాణము. 2. ఖడ్గము.

ఉ. ఒండొరు వేయు సాయకము లుక్కున విద్దలు ద్రుంపఁగా హరి, ఉ. భా. 10. 86.

సాయగౌళ వి. ఒక రాగవిశేషము. పండితా 2 454.

సాయనము సం. వి. అ. న. విషువద్బిందువు నుండి గుర్తింపబడిన గ్రహముయొక్క రేఖాంశములు.

సాయబు హిం. వి. (హిం. సాహెబ్) ప్రభువు.

ఉ....దిట్టతనంబునఁ జొచ్చి కచ్చిమేల్, రాయనదాని బారి నిగళంబునఁ బెట్టిన కంటగట్టి లేఁ, బ్రాయపుఁ దెంచెకందు తనుఁబల్మఱు సాయబు వాఁడ వేడుకన్. చంద్రాంగ. 2. 97.

సాయము వి. సాహాయ్యము, తోడు.

సాయము సం. వి. అ. పుం. 1. అంతము, అస్తమయము, సమాప్తి. 2. దినాంతము. 3. బాణము.

సాయరు హిం వి. సుంకము.

సాయాహ్నము సం. వి. అ. పుం. దినాంతము, ప్రొద్దుక్రుంకువేళ.

వ. వాయుతనయుండు వాయువేగంబున జనిఁ సాయాహ్నంబున నొక్కవటమహీజాత శీతల శిలాతలంబున నునిచి. భార. ఆది. 6. 171.

సాయి సం. వి. న్. పుం. అశ్వికుఁడు, గుఱ్ఱపు రౌతు.

సాయిల వి. డుబుడక్కవాఁడు. (బుడుబుక్కలవాడు)

సాయు అ. క్రి. తొలఁగు, నశించు.

తే. గీ అపుడు చంద్రమతీదేవి యాత్మలోన, లేశమాత్రంబు చలనంబులేక దైవ, మెల్ల నగవులు సాయంగ నిచ్చెవరము, తగదు చింతింపనింక డెందమున ననుచు. హరిశ్చం. 5. 125.

సాయుజ్యము సం. వి. అ. న. 1. ఐక్యము, లయము. 2. పోలిక, సాదృశ్యము. 3. చతుర్విధ ముక్తులలో నొకటి.

సాయెబు = సాహేబు వి. హిం. చూ. సాహెబు, సాహేబు.

సాయేబు = సాహేబు వి. హిం. చూ. సాహెబు, సాహేబు.

సార సం. వి. అ. స్త్రీ. 1. గణిక. 2 దాసి.

సారంగ వి. ఇరువది నాలుగు శ్రీరాగములలో నొకటి.

సీ. ... మలహరులు సారంగ రామక్రియలు నన గఁ, గన్నడ యవనగ మంగళ కౌశికయన, వెలయు నారాయణియు, చతుర్వింశతి విధముల దనరారు శ్రీరాగములను హంస. 5 128.

తే. గీ. పూర్వగౌళ సారంగమంగళ కౌశికులును, కన్నడయు ఛాయయును గౌళ కడునపూర్వమైన భల్లాతకియును నారాయణియును, గ్రమత నిరువదినాల్గు శ్రీరాగములును, ప్రబం. 1. 95.

సారంగము సం. వి. అ. పుం. 1. త్వరగా పోవునది. 2. చిత్రవర్ణము. 3. జింక. 4. లేడి

శా. సారంగాక్షుల చూపు చోఱగములన్జగ్గొండ లన్మోహ దుర్వారావర్తముల న్మునింగి....పారిజా. 2. 100.

5. సింహము. 6. ఏనుఁగు 7. తుమ్మెద. 8. కోయిల. 9. పెద్దకొంగ, కొక్కెర. 10. నెమలి. 11. ఛత్రము 12. పక్షివిశేషము (Flamingo) 13. మేఘము. 14 ఉడుపు. 15 జుట్టు, కేశము. 16. శంఖము 17. కమలము. 18. కర్పూరము. 19 విల్లు. 20. చందనము. 2 . జంత్రవాద్యము. 22. ఆభరణము. 23. బంగారము 24. భూమి. 25. చాతకపక్షి. 26 వృక్షము 27. రాత్రి. 28. వెలుతురు. 29. ఒక రాగము.

సారంగవీణ సం. వి. అ. స్త్రీ తంత్రీవాద్యవిశేషము. పండితా. 2. 448.

సారంగి సం. వి. అ. స్త్రీ. 1. ఆడులేడి. 2. తంత్రీ వాద్యవిశేషము.

సారంగుఁడు సం. వి. అ. పుం. పక్షులవేటకాఁడు, వ్యాధుఁడు.

సారంగుఁడు సం. వి. అ. పుం. 1 శివుఁడు. 2. మన్మథుఁడు.

సారండము సం. వి. అ. పుం. పాముగ్రుడ్డు, సర్పాండము.

సారంభము సం. విశే. అ. అ. అ. ప్రయత్నముతో గూడినది (ఆరంభముతో గూడినది).

సారకము సం. విశే. అ. అ. అ. 1. విరేచనకారి, మలమోచనకారి. 2. శోధనము చేయునది, శుద్ధి చేయునది

సారగంధము సం. వి. అ. పుం. చందనము.

సారగ్రీవుడు సం. వి. అ. పుం శివుఁడు.

సారఘము సం. వి. అ. న. మధువు, తేనె.

సారటు ఆం. వి. రథము, గుఱ్ఱపుబండి,

సారణ సం. వి. అ. స్త్రీ. 1 పాదరసమువంటి లోహములకు చేయు సంస్కారవిశేషము 2. షడ్జస్వరమునుబల్కు వీణయొక్క తీఁగె.

ద్వి తాళవట్టియయుఁగత్తరి చోళవణియు శీల సారణయుఁదలిర్ప.... బస. పురా. 70 పు. 29 పం.

సారణము సం. విశే. అ. అ. అ. 1. కదలునట్లుచేయునది. ప్రవహించునట్లు చేయునది.

సారణము సం. వి. అ. పుం. 1. అతిసారరోగము. 2. ఒక విధమైన జీడిమామిడి (వ్యా. వి.).

సారణము సం. వి. అ. న. ఒక విధమైన సుగంధ ద్రవ్యము.

సారణము వి. శ్యేనభేదము, డేగలలో నొక జాతి.

ద్వి సాళువంబుల మంచి జలకట్టియలను, బెద్దసారణముల బెట్టుగా విడిచి. హరిశ్చ. పూర్వ. 6. 27.

సారణి సం. వి. ఇ. ఈ. స్త్రీ. 1. కాలువ బోదె. 2. చిన్ననది, వాగు. 3. షడ్జస్వరము బలికెడు తంతి.

సీ. జవ్వాదిఁబదనిచ్చి సారణుల్ సారించి సరసత విరడలు చక్కనొత్తి. వాల్మీకి. 3. 133.

సారణికము సం. విశే. అ. ఈ. అ. పయనించునది, కదలునది.

సారణికుఁడు సం. అ. పుం. యాత్రికుఁడు, బాటసారి.

సారణుఁడు సం. వి. అ. పుం. 1. రావణుని వేగుల వాండ్రలో నొకఁడు (శుక, సారణులు). 2. రోహిణీ వసుదేవుల కుమారుడు.

సారతరువు సం. వి. ఉ. పుం. అరఁటిచెట్టు (వృ. వి).

సారథి సం. వి. ఇ. పుం. తేరు గడపువాఁడు, రథచోదకుఁడు.

తే. గీ. రథికునకుఁగల మతికి సారథియుఁ గర్త ధారుడును బోలె భార. శాం. 5. 588.

2. సహాయుఁడు. 3. సముద్రము.

సారథ్యము సం. వి. అ. న. 1. రథమునడుపుపని, రథచోదకత్వము. 2. నియంతృత్వము, నాయకత్వము.

సారద సం. వి. ఆ. స్త్రీ. 1. సరస్వతి. 2. దుర్గ.

సారద్రుమము సం. వి. అ. పుం. ఖదిరవృక్షము (వృ. వి).

సారభాండము సం. వి. అ. న. 1. సహజమైనయాన పాత్ర. 2. సరకులు, ఓడయందలి పణ్యద్రవ్యములు. 3 సాధనములు, ఉపకరణములు.

సారమితి సం. వి. ఇ. స్త్రీ. వేదము.

సారము సం. విశే. అ. ఆ. అ. 1. ముఖ్యము. 2. శ్రేష్ఠము. 3. యథార్థము, సత్యము. 4 దృఢము, వీర్యవంతము 5. ఋజువైనది, సిద్ధాంతము, నిశ్చితము. 6 సర్వోత్తమము

సారము సం. వి. అ. న. 1. జలము. 2. ఔచిత్యము, యోగ్యత. 3 అడవి. 4 ఉక్కు.

సారము సం. వి. అ. పుం. 1. ముఖ్యాంశము. 2. నిగ్గు, ఆయువు పట్టు

తే. వేదసారంబు సత్యంబు వినుఁడు సత్య సారమూర్తిదమము దమసారలాం మోక్షమీపరిపాటి భార. శాం. 6.54.

3. రసము, జీవము. 4. తత్వము, పరమార్థము. 5. రసము, చేవ.

సీ. తే...అచల స త్త్వశాలి బల సత్వసారు ధరఁగూల్చెఁ బాపము వెరఁగుపడఁగ. రాఘవపాం. 3-121.

6. సంక్షేపము, సంగ్రహము. 7. బలము, వీర్యము, శక్తి. 8. ఉత్సాహము, విక్రమము, శౌర్యము. 9. స్థైర్యము, ధైర్యము, దార్ఢ్యము. 10 సంపద, ఐశ్వర్యము 11. అమృతము. 12 వాయువు. 13. మీఁగడ. 14. రోగము. ఓము పదార్థము. 15. విలువ, అతిశయము, చదరపుపావు. 16. ఒక అర్థాలంకారము. 17. హృదయము.

సారమేయము సం. వి. అ. పుం. మగకుక్క

సారమేయి సం. వి. ఈ. స్త్రీ. ఆడకుక్క.

సారలోహము సం. వి. అ. న. ఉక్కు.

సారల్యము సం. వి. అ. న. 1. ఋజుత్వము 2. నిష్కపటత్వము. 3. తిన్నఁదనము, సూటితనము.

సారవంతము సం. విశే. ([illegible]) 1. దృఢమైనది. సరుకు గలది. 2. ఫలప్రదము, బలము గలది 3 రసము గలది.

సారవము సం. విశే. (అ. ఈ. అ.) సరయూ నది సంబంధమైనది. (శ. ర.).

సారస(శ)నము సం. వి. అ. న. 1, మూఁడు పేటలు గల ఆడుదాని మొలనూలు. 2. కవచము తొడిగిన వాని నడికట్టు.

సారసము వి. వినోదము,

తే అథవ నీ తనయుండు గయ్యంబు బోడుచు, తెంపు వదలక విభవంబు పెంపు మెఱసి, సారసానకు వచ్చిన చందమునను, చెలమిఁ బొందిరి పాండవేయులును హాయి భాం. భీష్మ. 1. 142.

సారసము సం. విశే. (అ. ఈ. అ.) 1. సరస్సునకు సంబంధించినది. 2. బెగ్గురు పక్షికి సంబంధించినది.

సం. వి. అ. న. 1. తామరపువ్వు. 2. స్త్రీ మొలనూలు.

సం. వి. అ. పుం. 1. బెగ్గురుపక్షి. 2. పక్షి.

సారసి(క) సం. వి. ఇ. ఈ. స్త్రీ. బెగ్గురు పెంటి.

సారసుఁడు సం. వి. అ. పుం. చంద్రుఁడు.

సారస్యము సం. వి. అ. న. సరసత్వము.

సారస్వతము సం. విణ. (అ. ఈ. అ.) 1. సరస్వతికి సంబంధించినది. 2. సరస్వతీ నదికి సంబంధించినది. 3. వాగ్ధాటి కలది, వాచాలము. 4. సారస్వత దేశమునకుఁ జెందినది.

సారస్వతము సం. వి. అ. పుం. 1. సరస్వతీ ప్రాంత మందలి దేశము. 2. సరస్వతీ పూజాంగము. 3. బిల్వదండము.

సారస్వతము సం. వి. అ. న. వాఙ్మయము, వాగ్ధాటి, వాక్కు. జడుని కైవను గల్గు సారస్వతమ్ము ద్వి. పరమ. 8. 179 వు

సారస్వతుఁడు సం. వి. అ. పుం. 1. ఒక తెగ బ్రాహ్మణుఁడు, 2. దధీచి వీర్యమును సరస్వతీ నది ధరించుటచే జన్మించిన పుత్రుఁడు.

నారదుని పూర్వజన్మపు బ్రాహ్మణనామము.

సారాంశము సం. వి. అ. పుం. 1. ముఖ్య విషయము. 2. పిండితార్థము.

సారాయము వి. మద్యము, మదిర.

సారాయి వి. (సం. సురా. క. సారాయి. త. చారాయి) మద్యము,

తే. కమ్మ సారాయికై సంచకర మొసంగుఁ, జిత్త జాయత్తయై కావు చిన్నెలాఁడి. శుక. 2. 484.

సారా(యి) సారాయము యొక్క రూపాంతరము.

సారాలము సం. వి. అ. పుం. నువ్వు, తిల (వ్య. వి.).

సారి¹ వి. 1. యుద్ధయాత్ర.

సీ. మునుమావులను మావులెనసిన కోయ సరదార్ల కెల్లను సారిఁ జెప్పి. శశాం 4. 66.

వ. కంసారి మునుపు సారి వెడలిన దారిని దుముదారిగా వేగంటిదునేదారి రాజసమ్మునగు మీసరమ్మున. ప్రబం. 1. 605.

సీ. సారిగా నీ వొక్కసారి గాటపువీథి దూరుఁచోఁ గొదలఁ గోదూరు రిపుఁడు. అహల్యా. సం. 1. 82.

2. వేఁట.

తే. సామి నా విన్నపము విని సారివెడలి, యొక్క మల చెంతగడె తడవున్న జాలుఁ, జెందు బెండాడి మెకముల డెందువఱచి. దేవరకు వేడ్కఁబుట్టింతు దేవువాన. శుక. 1. 158.

3. చక్రము (కుమ్మరి వానిది)

సీ. బలభేదికరి ...... చిట్టిన సారివోలె నొక్క గోరఁ దిరిగె కుమా. సం. 10. 431.

చం. కర మవిచారి తద్దయు వికారి మనంబది సారివోలెనే, దిరిగెడుఁ గాని నిల్వదెడ. కుమా. సం. 6. 804.

సారి² వి. తూరి, తడవ.

వ. ఒక్కొక్క మాఱు విధూత పక్షతియు, నొక్కొక్కసారి యూర్ధ్వాయన దుర్విభావంబును శృం. నై. 2. 85.

ద్వి. నీ శార్ద మునులును నీ నియోగంబు, సభయును నీవు నీ సారి నూడుఁడు. పండితా. మహిమ 252.

సీ. ఒడి మీఁద నిడుకొని యురముపైఁ జేర్చుట చేరికకది కడసారియేమొ. ఉ. రా. 6 802.

సారి సం. విణ (న. జీ. న.) 1. నడచునది. 2. సారము గలది.

సారి సం. వి. ఇ ఈ. స్త్రీ. 1. పాచిక. 2. పక్షి విశేషము.

సారించు సం. వ. క్రి. 1. చాఁచు.

సీ. కేలు సారించి జంకించి యల్లల్లన పట్టనఁగులు చలజాతి తెరుగు. చిత్రభార. 4. 86.

వ. అత్తళంబులు కత్తళంబుల వారిచేఁ బూరించియు సారించియుఁ బరికువులు పరకూరుల గొనసంగియు వెనంగియు ఉ. హరి. 6. 50.

వ. వింశతి కరంబులు సారించి హుంకరించి. ఉ. రా. 8. 78.

కం. వారిధి రంగస్థలమునఁ, జేరి తరంగంబులనెడు జెట్టులు పైపైఁ. బోరంగ నడుమ బలు విరి,సారించిన నరణి .... చెలఁగెన్. వాల్మీ. 2. 10.

2. త్రిప్పు, ఆడించు.

మ. గద సారించుచు వంత్యగాం విచలత్కాలా
కృతిన్ భీముఁడు. భార. ఉద్యో. 2. 188.

మ. కవిసెన్ గుంత ఘుటుంటి తోమఁగరా ఖడ్గాది
శస్త్రాస్త్ర తీవ్ర విహారంబు విరోధి దుర్వ్యవహా
సంరంభంబుగా నొక్కపె, ట్టపడిం దద్బల మెల్ల
వారదుఁడు వేడ్కం గుంచె సారింపఁగన్. భార.
విరా. 8. 101.

3. ఆకర్షించు, లాగు.

సీ. సారెసారెకు శిల సారించు మౌర్వులు, పటుతటి
ల్లతలఁబగిది గాఁగ. భా. రా. సుంద. 869.

4. సరిదీయు, చక్కఁజేయు.

సీ. ఆహ్వాదిఁ బదనిచ్చి సారణుల్ సారించి బిరదలు
చక్కనొత్తి. వాల్మీ. 8. 188.

వ. గుణంబు సారించి మార్గణంబు నిగిడించి.
మార్కం. 2. 8:5.

5. ప్రయోగించు.

ద్వి. ఆ రాక్షసునితోడన నిఖిలాయుధములు,
సారించి విడువకసరిపోరి పోరి. రం. రా. ఉ. కాం.
74 పు. 25 పం.

6. వెలకొల్పు. సవరించు.

కం. ఏ పనులకు దీపము దగు నే పములకుఁ దగ
దటన్న నింతియుటులనెన్, దీపము మననందు చీర
తెర సారింతున్. వైజ. 8. 80.

7. తెఱచు.

కం. ఈ కోటకు నొక దిక్కున తాళి సారించి
యానవాలుగఁ జారుల్, రాకలఁ బోకలఁ బ్రక్రముఁ
జేకొని రక్షకులతోడఁ జెప్పి చనఁదగున్. ఉ. హరి.
2. 98.

7, మెదుపు.

సీ. మృగమదపంకంబు మృదువుగా సారించి తిల
కంబు వెట్టుదుఁ జెలువు మిగుల. భార. విరా.
1. 107.

9. విసరు.

వ. కాఁచనగర్భ సంభవుఁడు నిస్పృహాగ్నిదంబునఁ
గు చెపారించి యుంతకాలంబునకు. వరాహ. 8. 88.

10. ప్రసరింపఁజేయు, చఱపు.

మ. ...కే, వల రౌద్రాక్షుఁబల్కఁగఁ జన్నె పితరుల్
దాచి తురే మీరు బిక్షలు మీకన్ గృపనివ్వటల్లు కర
కంటు జాడిక సారింపఁగన్. రంగా. 2. 96.

పారిక సం. వి. అ. స్త్రీ. పక్షివిశేషము.

పారిక వి. (సం. చర్చరిక. క. చారికై) వాట్య
విశేషము.

పారికలుగొను అ. క్రి. నర్తించు.

వ. ఉరికలెత్తిన కోరికలు పారికలుగొన నాసంగుచు.
భాగ. 8. 507.

పారిణి సం. వి. ఈ. స్త్రీ. కూవురాళి (ప్రవాళిక).

పారిపలము సం. వి. అ. పుం. జూదపుఁబలక.

పారు వి. వాట్యగతిభేదము. అం. భా. 1. 180.

సారుగా నేలపైఁ జమరువారు. కుమారసం.
12. 105.

పారు వి. ద్రవపదార్థము. (తమి. సాఱు. క. సారు=
చారు)

సీ. గజయూథముల .... దమజాలఁబ్రకుపార
తలహాతి వడిఁజంపి సారుగా నేలపైఁ జమరు
వారు .... కుమారసం. 12. 866.

పారువ వి. 1. సోపానపంక్తి. (?)

వ. అదియును బరంబు .... బహు ప్రకారంబు
లైన సారువులమంచేసి యొప్పుచు. భార. ఆది.
7. 166.

2. అడ్డకట్ట.

కం. ఆ రీతి నేనపోరగఁ హేరాళము రక్తనదము
లీఁదఁగఁ రామిన్, సారువగట్టెన్ వివిహత, వైరి
మహీభృత్కబంధవారము చేతన్. చంద్రా. 6.109.

సీ.... అధిప ! యిది మానికపుఁగొనయది లతాంత
రజము సారువ యిది కప్పురంపుటనఁటి, చప్పరం
బిల్లయది కాంతపదము. వసు. 2. 52.

సారువ = వేరవ-ఐరనగు వస్తువును పైకెక్కించుటకు పొడవుగా మట్టితోఁ బోసిన మేరవకు సారువ అని పేరు అని వ్యాఖ్య.

ఉయ్యగ్రాహి. టిం గైర్రవాలిన మేరువుం బుష్పాదుల సారువుల వెంట సహకారమిరేలా, ధాముల జారు హిమవారి కలిత సారుఘులు. వసు. 1. 22.

3 దిబ్బ.

ఉ. అమ్మ పరాకు పోఁక వనమల్లెదె చల్లని మల్లికాగ్రకుఁ, ఇమ్మెదె కప్పురంపవంటి సారువకివ్వ సాఁ సాఁవుఁ. గమ్మని పువ్వు దేనియల కాలువ పొన్నదె యద్దెక టివే, నిమ్మలచాయ గొజ్జఁగల నీటఁదొలఁగు దొవం దలోదరి' రాజవాహన. 3. 83.

వ... తండతండంబులగు వేదండంబుల తొండంబుల పై దెల్ల దగిలిన గండనేరని తురగంబుల పై మలంగి దంతంబుల కొలంది కిం దరువలి కత్తులం దుత్తములుగా మొత్తి విడిపించు రవుతులు దేరుల గముల చేరువల సారువలు గట్టు వారువంబుల ఉ. హరి. 4. 2:4.

సారవా వి. వర్షాకాలమందు నీరానరాను వంతెదు పల్లపుచుట. (శ. ర.)

సారూప్యము సం. వి. అ. న. 1. సమానరూపత్వము. 2. దేవతరూపము వంటి రూపము పొందుట. (చతుర్విధముక్తులలో నొకటి)

సారె వి. 1. తడవ పర్యాయము.

శా. ఏమి పార్థుఁడు నీవు దండిమగలై యీవచ్చు కౌరవ్య సంగ్రామ క్షోభము కాహురప్రమునఁ దీర్పం బెద్ద మిక్కిక్క మి.మ్మె మెల్లన్ వెఱఁగందిచూ చెదము గక సారెకుం బోయిరా, భీముండు తత్తిరిత్తమాటలకుఁగోపింపందు నూ పెంపలన్. భార. ఉద్యో. 3. 65.

2. (సం శారి.) జూదమున కుపయోగించు పని ముట్టు, పొగటాలకాయ, పాచిక, జూదమాడెడు నిడుపాళ్ళు.

వ. సైంగ్రక్రం గనుంగొని సారెలు దెమ్మని పనిచి. భార విరా. 6. 244.

వ. సభామండపంబునఁ బసిండి పలకయు సారెలుం బాచికలును నమర్చి. క. ద్యూతమునకు బలభద్రుని, ప్రీతి సమేతంబుగాఁగఁ బిలుచుటయుం. హరి. ఉ. 8. 228.

సీ. తేగిడి గొనరి వైనికవెట్టి పలకపై సారెలు వోయించి సరముచూచి. ఉ హరి, 3. 120.

3. వీణమెట్టు.

సీ, చెలిచేతి వీణయ చేనంది గవిసెన సడలించి సారెలు చక్కనొత్తి. చెన్నబ. 2. 2‍5.

ద్వి. రాగసంగతులకు రా సారెలొత్తి. హరిశ్చ. పూర్వ. 9. 50.

సీ. చెలియ తెచ్చిన వీణఁ గొంకేతనంది, కొని మెఱుఁగు గవియఁగ గవిసెన యొడల్చి, తీఁగెలు బిగించి సారెలు దిద్ది శ్రుతులు, గూర్చి యుత్తర తుంబిక కుచముఁజేర్చి. చిత్రభార. 3. 38.

4. చక్రము, కుమ్మరివాని చక్రము.

కం. ఒకసారె యేడు తేజులు వికలాంగుఁడు సూతుఁడనిల వీథి తెరువుగా. ద్వా. 5. 83.

సీ. విష్ణువు చక్రంబు వేడుకఁ ద్రిప్పెడు చాడ్పునఁ బలుమాఱు సారె ద్రిప్పు. హంస. 5 9.

తే. ధాత్రికుమ్మరి సారె విధమునఁ దిరిగె. భార. ఉద్యో. 4. 116.

శా. రాలెం జుక్కలు గుబ్బలున్ వగిలె సంద్రంబుల్ గలంగెన్ వడిన్, నేలం గుమ్మరి సారె పోల్కి దిరిగెన్ బ్రీలెన్ దెసల్ భీతుచే. యయా. 2. 66.

5. భక్ష్యవిశేషము.

ఉ. గారెలు బూరె లిడ్డెనలు గమ్మని దోసెలు జక్కిలంబులున్, జారులు గూరలున్ ఫలరసంబులుఁ దేనెలుఁ బావడంబులున్, సారెలు బాయసాన్నములు. సానందో. 1 ఆ.

6. గోరువంక.

క. సారెయరె పొదవు మని యొక, సారె యొకతె యతకేళి నమయంబున నిచ్చ్యాంతి సోకకెకుఁ జెప్పిన, సారెకవకపటంబున సాధ్వి మందెన్. శృం. నై. 3. 163

7. కూతునత్తవారింటి కనపునపుడు ఇచ్చెడి వారిచ్చు అరణము మొ॥ 8. పగడ సాల కాయ (శ. ర.)

సారె ² అవ్య. మాటికి.

సీ. గోరంబుగా సారెగుంటకన్నులు శ్రీకృ. శుక. 3.74.

(ఇది షష్ఠ్యంతమై యామ్రేడితార్థమున వాడఁబడును. సారెకన్, సారెసారెకున్, ద్వితీయాంతమయి కూడ నిట్లుప్రయోగింపబడినది)

కం. వలవని మాటలు సారెం, బలుకం బనియేమి. విప్ర. 2 81.

చం... జగా శివాచిపై, సకియలు గొల్వ నిందుమతి సారె మనోజ కరాత్రిఁగ్రాఁగఁగన్. ఇందు. 5. 70.
చం.. ఘటఘట ధ్వని సారె మలంగి చూచుచున్. ఆము. 3. 77.

ఉ.....నా, సాఁచచో విజృంభణలు సారె వినందగు నంచు నిట్లనున్. ఉ రా. 1.164.

సారెకు అవ్య. మాటికి. సారెసారెకు అని ద్విరుక్తముగను షష్ఠియుక్తముగను దఱచుగ వాడఁబడు.

క. ద్వారక వైకుంఠపురం బీ, రుక్మిణి లక్ష్మి మీర లిచ్చట నునికిన్, సారెకుఁ గొల్వఁగ వత్తును, గోరి కతోఁ గంసహర ముకుందము రారి! పారి. 1. 61.
వ. సారెకున్ దారకల నీరికలెత్తు పొఁగరన. మను. 3. 9.

(ఆమ్రేడిత మగుచో సారెసారెకు లేక సారెకు సారెకు.)

వ. ఇత్తెఱంగుఁ జెప్పడలంచిన సారెసారెకుం గిలకిల లాడుచున్. నీలా. 2. 81.

ఉ...నూతన మీనకేతన వినోదపరిశ్రమ ఖిన్నలై నయ,జ్ఞాత ముఖీ నృపోత్తముల సారెకు సారెకుఁ జేదఁదేర్చు. విక్ర. 7. 115.

సారె(సె)సత్తులు. వి. భక్ష్యవిశేషములు; జంతికలు

వ. చక్రకాంతంబులు మణుఁగులు సారెసత్తులు చలువ [illegible] కజ్జాయంబులు మొదలుగాఁగల భక్ష్య భోజ్య లేహ్య చోష్య పానీయాదులు. క్రీడాం. 1. 102.

సీ. వడలు మండెఁగలుంద్రములును పేణిలును సారెసత్తులు పొత్తై బూరియలును. బ. ప్రభులింగ 5. 82.

గీ. హంసడిభకులు రాజసూయంబు చేయ మనము గప్పంబుఁగొని పోక మంచిమాట, నేఁడు సారెసత్తుల మొసల్ వాఁడి చేసి, నోరి చొరవ భూతేశుండు వారిఁ జెఱిచె. ఉ. హరి. 4. 157.

ద్వి. వడలు మండెగ లడ్వములు పేణిలు, కడు మెత్తనగు పాలగారెలు సారె, సెత్తులు నవుగులు చిమ్మిటుండలను. ప్రభులింగ. 4. 150. పుట. 22 పం.

సారోష్ట్రికము నం. వి. అ. పుం. ఒక విధమైన విషము.

సార్గళము నం. విశే. అ. ఆ. అ. 1. అడ్డగింపబడినది 2. నిరోధింపఁబడినది.

సార్జంతు (ఆం. సార్జంట్) వి. సేనాధికారులలో నొకఁడు, భటులమీఁది యధికారి, (శర, జాతి బంట్రోతు. బ్రౌ.)

మ.సమరోజ్జృంభిత శౌర్యధుర్యులగు సార్జంతుల్ మయూరుల్ కుమందములున్ వీరులు నోలుదారులు సుబేదారుల్ మొదల్గల్గు సైన్యములు. రంగా. 1. 147.

సార్థకము నం. విశే. అ. ఆ. అ, 1. అర్థవంతము 2. ప్రయోజనవంతము. 3. ఫలవంతము, లాభకరము.

సార్థము నం. విశే. అ. ఆ. అ. 1. అర్థముగలది. 2. ప్రయోజనము గలది. సమానార్థకము 4, ఉపయోగకరంమైనది. 4. ధనవంతము, సంపన్నము.

సార్థము నం. వి. అ పుం. 1. ధనవంతుఁడు 2. వర్తక సమూహము. 3. మనుష్యసమూహము 4. ఒకే

జాతికి చెందిన జంతువులగుంపు 2. సమూహము, గుంపు 3. యాత్రికుఁడు.

సార్థవంతము సం. విణ. త్. తీ. త్. 1. అర్థముగలది. [illegible] గలది.

సార్థవాహుఁడు సం. వి. అ. పుం. 1. వణిక్సమూహ నాయకుఁడు. 2. వణిజుఁడు.

సార్థవాహుఁడు సం. విణ. 1. ముఖ్యుఁడు. 2. నాయకుఁడు "కురు మామంబ కృతార్థసార్థవాహం"

సార్థికుఁడు సం. వి. అ. పుం. వర్తకుఁడు, వణిజుఁడు.

సార్ద్రము సం. విణ. అ. ఆ. అ. తడిసినది, తేమగలది.

సార్ధము సం. విణ. అ. ఆ. అ. సగము పెరిగినది.

సార్ప(సార్ప్య)ము సం. వి. అ. పుం. ఆశ్లేషా నక్షత్రము.

సార్పిషము సం. విణ. అ. ఈ. అ. నేతితో వండఁబడినది. (రూ. సార్పిష్కము)

సార్లా విణ. అనుకూలము, సఫలము (శ. ర.).

సార్వకామికము సం. విణ. అ. ఈ. అ. సర్వకామములు తీర్చునది.

సార్వకాలికము సం. విణ. అ. ఈ. అ. శాశ్వతము, నిత్యము.

సార్వజనికము సం. విణ. అ. ఈ. అ. సర్వజనులకు సంబంధించినది.

సార్వజనీనము సం. విణ. అ. ఈ. అ. సార్వజనికము.

సార్వజ్ఞము సం. వి. అ. న. సర్వజ్ఞత్వము, అన్నియుఁ దెలిసియుండుట.

సార్వత్రికము సం. విణ. అ. ఈ. అ. సర్వప్రదేశములకును సంబంధించినది, అన్ని సందర్భములకుఁ దగినది.

సార్వధాతుకము సం. వి. అ. న. లట్. లోట్. లఙ్. లిఙ్. లయందు ధాతువులకుఁ జేర్పఁబడు ప్రత్యయములు.

సం. విణ. అ. ఈ. అ. వికరణ ప్రత్యయాదులు చేర్చిన పిమ్మట చేర్పడు క్రియాప్రాతిపదికకు సంబంధించినది.

సార్వభౌతికము సం. విణ. అ. ఈ. అ. 1. సర్వప్రాణులకు సంబంధించినది. 2. పంచభూతములకు జెందినది.

సార్వభౌమము సం. విణ. అ. ఈ. అ. సర్వభూమికిని సంబంధించినది.

సార్వభౌమము సం. వి. అ. పుం. ఉత్తరదిగ్గజము పేరు.

సార్వభౌముఁడు సం. వి. అ. పుం. 1. సర్వభూమండలాధిపతి, చక్రవర్తి, సమ్రాట్టు. (సర్వభూమి పృథివీభ్యామణ్ వా. 5.1.4.1 పాణి. సూ. సర్వభూమేర్నిమిత్తం సార్వభౌమ అనుశతికాదిత్వా దుభయపదవృద్ధిః).

చం. ధర్మజుం, డలఘుఁడు యౌవరాజ్యయుతుఁ డయ్యును చెంపున సార్వభౌముఁడై. భార. ఆది. 6. 92.

2. అహంయాతి యనువాని పుత్రుఁడు.

సర్వము సం విణ. అ. ఈ. అ. 1. సర్వమునకుఁ దగినది.

సార్వము సం. వి. అ. పుం. సార్వుఁడు; బౌద్ధ సన్యాసి.

సార్వవేదసుఁడు సం. వి. అ పుం. యాగమునఁ దన సర్వస్వమును దానము చేయువాఁడు.

సార్ష్టి సం. విణ. ఇ. ఈ. ఇ. 1. తుల్యబలము గలది. 2. తుల్యావస్థ యందున్నది. 3. సమానాధికారము గలది.

సార్ష్టిత సం. వి. ఆ. స్త్రీ. 1. తుల్యబలత్వము, సమానాధికారము. 2. ఈశ్వరసామ్యము, సాయుజ్యము.

సార్ష్ట్యము సం. వి. అ. న సాయుజ్యము.

సాల సం. వి. ఆ. స్త్రీ. 1. గోడ, వప్రము, ప్రాకారము. 2. గృహము.

సాల వి. (సం. శాలా. క. సాలె. త. చాలై) 1. ఇల్లు నాటకశాల, గుఱ్ఱపుశాల, వంటశాల. 2. చావడి- మొగసాల, కొలువుసాల; జన్నసాలవడి జన్నసాల నివాసంబుగొని. 2. 66.

సాలంకలు వి. బ. ధాన్యవిశేషము.

సీ. సాలంకలును రాజనములు సన్నశాలువసరి దాస్లు మోహనపురములు. హంస. 4. 128.

సాలంకారము సం. విశే. అ. ఆ. అ. అలంకారములతోఁ గూడినది.

సాలంకృతము సం. విశే. అ. ఆ. అ 1. చక్కఁగా నలంకరింపఁబడినది. 2. అలంకారములతోఁ గూడి నది.

సాలకటంకటేయుఁడు సం. వి. అ. పుం. శ్రీమద్రామాయణోత్తరకాండమున బ్రసిద్ధుఁడగు నొక రాక్షసుని వంశమున బుట్టిన వాఁడు; రాక్షసుఁడు.

మ. అలిన సాలకటంకటేయుఁడు సాల కటకటం బడి— ఆము. 2. 68.

సాలకరి సం. వి. న్. పుం. 1. [illegible] యుద్ధమున బందీగా గొనబడినవాఁడు.

సాలగ్రామము సం. వి అ. పుం. విష్ణుమూర్తి చిహ్నిత శిలా విశేషము విష్ణ్వాత్మకమైన గండకీ నదియందలి శిల "సాలగ్రామము మున్నుగాఁ గొనఁడు"...మనుచ. 1. 55.

సాలనము సం. వి. అ. పుం. 1. సాలవృక్షపు బంక.

సాలపర్ణి సం వి. ఈ. స్త్రీ. ముయ్యూరు పొన్న (వృ. వి.).

సాలపోతకుఁడు సం. వి, అ. పుం. ఒక సర్పరాజు.

సాలభంజిక సం. వి. ఆ. స్త్రీ. వస్త్రదంతకాష్ఠాదుల చేత చేయఁబడిన బొమ్మ; పుత్తళిక. "వేళాభంజనిరై యప్పుడు సాలభంజిక పలికెన్. సింహా. ప్ర. ఖా. ఆ. 2. 61.

సాలము సం. వి. అ. పుం. 1. మద్దిచెట్టు.

సీ. తే. దావపావక ఘనశిఖాదగ్ధశాల, సాల సంకాశ మగు పిశాచద్వయంబు. ఉ.హ. 2. 122.

2. మద్దిబంక. 3. చెట్టు! 4. గృహావరణము; ప్రాకారము. 5. గోడ. 6. ఒక విధమైన చేప.

సాలమిశ్రి వి. ఒక మందు దినుసు.

సాలాటము సం. వి. అ. న. గోడలో [illegible]బడిన చిలుకకొయ్య.

సాలావృకము సం. వి. అ. పుం. శాలావృకము. 1. కుక్క. 2. కోతి. 3. తోఁడేలు. 4 పిల్లి.

సాలియ వి. సాలె, నేఁత నేయువాఁడు.

ఉ. దాంతదశం గృశియించి యిచ్చలో వేసరి నిల్చె సంబకడ వేఁటాని సాలియవాని లోఁగిటన్. పంచతం. 1. 61,

గీ. సాలీఁడు గాఁబోలు సమరవేద డంబు తెలి నారచీరెలు దులిచి తెచ్చె. కువల. 2. 69

సాలీఁడు వి. (సాలె+ఈఁడు) సాలెవాఁడు.

గీ. మేషయుద్ధ మధ్యంబున మెఁడఁగి యొక్క, శివయు నాషాఢభూతిచే సిద్ధమునియుఁ, దొడరి సాలీనిచేత దూతికయును, నాత్మకృత దోషమున గాదె హానిఁబడిరి. పంచ. నా. 1. 164.

2. సాలెపురుగు.

సీ. చెవిగూట నెలకొన్న కవపిట్ట కవకవల్ మొరసి నాదబ్రహ్మ మినుమడింప, మైవిందు సాలిని మగ్గంపుఁ జకచకల్ బూదిపూఁతకు రెట్టిపుట్ట సేయ. చంద్రాంగ. 3. 89.

కం. బోయయు సాలీఁడును మా, కాయజహరుఁ గొలిచి ముక్తిఁగాంచిరి గాదె. శివతత్త్వ. 172. ప.

సాలీయానా హిం. విశే. (రూ. సాల్యానా) సంవత్సరపు. (శ. ర).

సాలు వి. రాంకవము.

సీ.... ముత్యాల మొలనూలు ముసురుచెందురుకావి జిలుగు సాలామీఁదఁ దెలుపుమీఱ. భాను. 4. 62.

2. సాలువ; శాలువ; ఉన్నితోఁ దయారైన వస్త్రోత్తరీయము. ఏమేలు సలిపెనో హుంబట్టుసన్న సాలు. నీలా. 1. 109.

3. సన్నని వస్త్రము.

చం. జిలుఁగగు నాభినామములు చెంపల గంధము లోరపాగలున్, వలిపపుసాలు వింతవలెవాటులు లాగులు రావిరేకులుం, గలిగిన గుజ్జురూపములు. సారంగ. 1. 116.

సీ. వలువ బంగరు సాలు వలెవాటుగాఁ జైచి కేయూరహారముల్ గీలుకొలిపి. కవిజన.. 6. 11.

వ. బూరుగొమ్మగఁ దుపాసి, జాళువాసాలు వాలువు జియ్య. ప్రబం. 1. 28.

ఉ...శుభరేఖ వ్రాసివే చెంద్రిక పెట్టె యందుపయిం జెంద్రిక వన్నియసాలు మట్టెసి. స్వంద్రితఁ దానె ముద్రయిడి చారులచేఁ బంచెన్ దయంబునన్. విజ. 3. 181.

సాలు హిం. వి. ఏడాది, సంవత్సరము.

సాలువ=సాలు (త. శాల్వై. క. శాలువె) వి. ఉన్నివస్త్రము, ఉత్తరీయము.

కం. నందనము వెడలి పయనపు, టందముగ జవాది పూఁతలందిఁ దొడవులఁ, గుందనపుటంచు వగ జిలుగుం దెలిసాలువలు జారుగొప్పులు నొప్పన్. (ఇది రంభోర్వశుల శృంగార వర్ణనము). వాల్మీకి. 3. 79.

సీ. నీలి సాలువ మీఁదఁ గీలుకొల్పినయట్టి నెలవంక కత్తుల తళుకు లెసఁగ. చిత్రభా. 3. 125.

2. సన్నవస్త్రము.

సీ. తనుకాంతి గనుపింపఁ దనరు వంగీజోడు వలి పెంపు సాలువ వల్లెవాటు. శుక. 2. 428.

3. తృణభేదము.

తే. గీ. తొప్పరంప్రటెంత సాలువ యుప్పుగడ్డి, వరిక ముల్లాచి మొదయము బైటి తుంగ, మొదలుగాఁ బూరిం వలింపఁ బొదలు వెదలు. ప్రబంధ 1. 201

సాలువు వి. సాలువ.

సాలుసరి హిం. విశే. ఏడాదికి సంబంధించినది.

సాలూరము సం. వి. అ. పుం. (రూ. శాలూరము) కప్ప; మండూకము.

సాలె(లియ) వై. వి. (సం. శాలికః ప్రా. సాలి ట. క. సాలిగ.) బట్టలునేసి జీవించు జాతి.

వ.... అవ్వీటి మేటి సాలెయగసాలె పటుసాలె, వావె వై జాతి సాఁకు జేతుల కామిరెలు కుముల మై...ఆము. 4. 85.

సాలెత వి. తంతువాయస్త్రీ, సాలెజాతి యాఁడుది.

ఉ. .... అ, శాలిక కూలికమ్ముకొన బట్టలు నేసెడి వానికిచ్చె వో,సాలెత గాదు రా కుసుమ సాయకు పట్టపుదంతి యింతియే. వీథినాటకము. 26 ప.

సాలెపట్టు వి. 1. సాలెపురుగు నేసిన నేఁత. 2. ఆశాబంధము. (శ. ర.)

సాలెపురుగు వి. బొడ్డునందలి నూలు విడిచి నేత నేసెడి యొక పురుగు, తంతువాయము.

సాలెవాఁడు వి. నేతనేయువాఁడు.

సాలేయము సం. వి. అ. న. (రూ. శాలేయము) వరిచేను.

సాలోక్యము సం. వి. అ. న. 1. తుల్యలోకమునం దుండుట. 2. ఇష్టదేవత యున్నలోకము నందుట. (చతుర్విధ ముక్తులలో నొకటి.

సాల్వడు అ. క్రి. (సాలు+పడు) (చూడు. చాల్పడు) చీలిబారులకట్టు.

మ...వారిద, ప్రతతుల్ సాల్వడ. భార. ఆది. 2.ఒఱగు.

ఉ. మహామారుత మప్డు వీచెను.... ధర, త్రీరుహాశాఖలున్ విఱిగి ప్రేళ్ళఁగ గుల్మలతాలి సాల్వడన్. భార. అర. 3 ఆ.

3. ధారగా ప్రవహించు.

చం. అని మొన విశ్వభూవిభుని హస్తకృపాణము చంద్రహాస మయ్యును మఱి చిత్రభాను వన ముజ్జ్వల మయ్యెడు చోట నప్సరో, వనితల చన్నులం బులకవర్గము నెక్కొనుచైరి కీరులో, చనముల నశ్రువారములు సాల్పడువందును నిందుమం బొరిన్ కావ్యా. 5. ఉల్లా. 68 ప.

సాల్వఱుచు (ప్రేర.) సాల్వడు.

చ. ప్రతిబలివార్ధి బాడబము భంగి దహించును రాముపోలికన్. శితశతధార సాల్వఱుచు. విక్ర. 6 ఆ. (శ. ర.)

సాల్వహుఁడు సం. వి. అ. పుం. సాల్వుఁడను రాజును జంపినవాఁడు, విష్ణువు.

సాల్వికము నం. వి. అ. పుం. ఒకవిధమైన పక్షి.

సాల్వుఁడు నం. వి. అ. పుం. 1. రాక్షసుఁడు. 2. సాల్వదేశపు రాజు 3. సాల్వదేశస్థుఁడు 4. శిశుపాలుని తమ్ముఁడు.

సాల్వేయుఁడు నం. వి. అ. పుం. నితంతుని కుమారుఁడు (శూరసేనాదులయన్న).

సాళఁగనాట వి. ఒక రాగవిశేషము. పండితా. 2-450.

సాళగము నం. వి. అ. న. శింశాండుం న్యాయమున నయిన రాగమేళనము.

ద్వి. లాలిత శుద్ధ సాళగములు బెరయఁ, గ్రాలుచు దేశిమార్గంబులు వెలయ. బస పురా. 71 పు. 5 పం.

కం. క్రమ మొందనాభటావళి, గమకముగా శుద్ధ సాళగములును సం, కీర్ణములోఁగి వుభాంపఁగ మం, ద్రము మధ్యము తార మత్యుదాదరతమిఁ బన్. సమీర. 6. 205.

సాళగించు నం. అ. క్రి. (–సాళగము) మిళితమగు, కలియు.

వ. కమ్మకసింద గంధంబుదోడం దార్కొను నేలకుల సౌరభంబులును, నేలకుల సౌరభంబులతో సాళగించు కాలాగురు కురంగనాభి కర్పూర గంధసార నీహారవాఃపూరంబుల వలిపులును. కాశీ. 7.185.

ఉ. ... ప్రా,వేశిక మంగళధ్రువలు వీనులకింపుగఁ బాడి రంగవల్, దేశివిధంబు మార్గమునఁ దేటయు నొక్కట సాళగింపగన్, శృం. నై. 7. 16.

ద్వి. చిఱునవ్వు వెన్నెల జిగిసెలయించు మోవి వెన్నెల సాళగించి. ద్వి. పరమ. 2. 58.

సాళగింపు √ సాళగించు. వి. కలగలుపుఁదనము. మేళనము,

సీ. శేరడంబులు సాళగింపులు. శిల్పిప్రాక్రీడనంబులు నడకించువగలు...దుర్గుణంబుల ప్రోపులు ద్రోహమతులు, వారకాంతలఁ దడవివ వచ్చుఁ గీడు. పాండురంగ. 3. 43.

సాళి వి. రాగములలో నొకటి. [illegible]

ద్వి. సాళి పెర్ని వెర్ని జాయను జాజు, ఉచిత మొయ్యారంబు నొగిఁబాడఁ జూపె. బ. [illegible] పురా. 71 పు. [illegible] పం.

సాళించు న. క్రి. బలియుచ్చు.

వ. దేవిచేరువ గమ్మని ముందట నిడి [illegible] గిన ఆమె మెచ్చుగాక యుట్టి మేకము సాళించెన, నమచుఁ జండి మంత్రి మొనఁ జెప్పి, పూజకు డోకందు భూమీశుతలఁ ద్రెంచ, జెడిదమైన వాఁడి యసిచె మెత్తె. ద్వా. 11. 50.

సాళియలు వి. బ. వస్త్రవిశేషములు, అంగవస్త్రముల మీఁద వేసికొను పైఁటలు.

ఉ. చందురుకావిపావడల జాజపిఱు పింఁజెందు ద్రోక్కఁగాఁ, గందుపిసాళి సాళియలుగట్టి...దాటులఁ జెన్నగు కీలుజడల్ నటింప నా,సుందరులంద ఱున్ వనము సొచ్చి చలన్మణి నూపురంబుగన్. వాల్మీకి. [illegible]. 112.

సాళువము సాళ్వము వి. శ్యేనవిశేషము, ఒకజాతి డేగ.

తే. విజయ విఖ్యాత గుండభూవిభునృసింహ, పార్వభౌముని బిరుదైన సాళువంబు. జై. భా 1. 45.

చం...మట్టి కాసెలన్, బిడియములంటఁబోఁపి పృథు భీషణ బాహుల సాళువంబులన్, దడవి కెరల్చుచున్ జనిరి నాథుని మోల నృపాల నందనుల్. మను. 4. 30.

తే. గీ. మృగయులంతటఁ దెచ్చిరి లగుడుగిడుగు, జాలె జలకట్టె కణుజువేసడము బైరి, కురుజు వారిణయను డేగ కోలము సాళు,వములఁ బిలుపును వేఁటకు వచ్చువాని. పి శకుం. 1. 110.

2. వేఁటకుక్క కీయబడిన పేరు.

సీ గీ పుణ్య తీర్థంబు చేమంతి పోతురాజు, సాళువము నాఁగఁ బేర్వడ్డ జాగిలములు. రాజేశ్వరమా. 5. 7-.

2. పందెపు కోడిపుంజున కీయఁబడిన పేరు.

ఎ. గీ. శూలము పిరంగి వెలివక్క సాళువంబు కాళరాత్ర్యంతకుఁడు పందెగాండ్రు మెచ్చులనెడు పేరుల పుంజులగొని ముగించి. హంస. 3. 215.

సాళ్వము సాళ్వుఁడు = సాళువము వి. 1. ఒక జాతి డేగ.

క. నా పిన్నమ్మ ముద్దు మేనత్తను, నా చక్కని తల్లి పిడివడయాడఁ గన, స్నిమకొనిపోయె సాళ్వము, రా చిలుకఁ గొంచు లోవృక్షమమువఁ దండ్రీ! రాజశే. 2. 81.

ద్వి. ముక్కున గిలగిల మెఱయుజాడించి. క్రొవ్విన మహాంగు కొమరు సాళ్వములు. అ. మ. క. 5 ఆ. 221 పు. 28. పం.

2. తృణవిశేషము.

ఎ. గీ. వాలిన పసు కెంపు కుందేటి పొదుజుగంకవరికి సాళ్వముసాటి కుదురు గరిమిడి. హంస. 5.46.

సావకము నం వి. అ. ఆ. అ. ప్రసవించునది, ఉత్పాదించునది, పుట్టించునది.

సావకము నం వి. అ. పుం. జంతు సంతానము, శాబకము.

సావకాశము నం. విశే. అ. ఆ. అ. విశ్రాంతి గలది, తీరికగలది, వీలుకలది.

సావజ్ఞము నం. విశే. అ. ఆ. అ. అసూయగలది, ద్వేషముగలది, తిరస్కారముగలది.

సావద్యము నం. వి. అ. న. యోగిసాధించు సిద్ధులలో నొకటి. ఐశ్వర్యము, (నిరవద్యము, సావద్యము, సూక్ష్మము, యోగసిద్ధులు).

సావధానము నం. విశే. అ. ఆ. అ. 1. చిత్తైకాగ్రత గలది, బుద్ధిగలది, అప్రమత్తమైనది.

కం. అనురక్తి సావధానం, బనుచుం దెరఁ బట్టికొని మహాసంకల్పం, బవఘుమతి నుచ్చరింపుచు, మొనసి వధూవరులఁ దార్పముదమిం బొందన్. రాఘవాభ్యుదయము. 3. 44.

3. పరిశ్రమించునది.

సావధి నం. విశే. ఇ. హద్దుగలది, పరిమితము, సంకుచితము.

సావనము నం. విశే. అ. ఈ. అ. సవనములకు సంబంధించినది.

సావనము నం. వి. అ. పుం. 1. సవనాంతము, సవనాంతమునఁ జేయుకర్మ. 2. ముప్పది సౌరదినములుగల నెల. 3. సూర్యోదయాది సూర్యాంతమైన దినము. 4. ఒక విధమైన సంవత్సరము.

సావనుఁడు నం. వి. అ. పుం. 1. యజమానుఁడు, యాగకర్త. 2. వరుణదేవుడు.

సావము నం. వి అ. పుం. బలి, హవిస్సు.

సావయవము నం. విశే. అ. ఆ. అ. 1. అవయవములు కలది. 2. భాగములతోఁ గూడినది.

సావరణము నం. విశే. అ. ఆ. అ. 1. కప్పబడినది, దాచఁబడినది. 2. ఆచ్ఛాదితము, పిహితము. 3. ఆవృతము, నిరుద్ధము.

సావరము నం. వి. అ. పుం. 1. దోషము, నేరము. 2. పాపము, క్రౌర్యము, హింస. 3. లొద్దుగ చెట్టు. (వ్య. వి.)

కం. నావుడు నతఁడొక కీరం, బై వెసఁజని నింగి నిలిచి యగచరపతితో రావణు సందేశముగడు, సావఁమునఁ జెప్పి మరలి చనఁ దోనకపుల్. భా. రా. యుద్ధ. 203.

సావర్ణము నం. విశే. అ. ఈ. అ. ఒకే వర్ణమునకు జెందినది, ఒకే కులమునకుఁ జెందినది.

సావర్ణలక్ష్యము నం. వి. అ న 1. ఒకే కులమునకు జెందుటను సూచించు చిహ్నము. 2. చర్మము.

సావర్ణి నం. వి. ఇ. పుం. అష్టమ మనువు పేరు. (సూర్యునివలన సవర్ణకుఁ బుట్టినవాఁడు)

సావర్ణుఁడు నం. వి. అ. పుం. అష్టమ మనువు పేరు.

సావర్ణ్యము నం. వి. అ. న. 1. వర్ణతౌల్యము. 2. సమానకులత్వము. 3. అష్టమ మనువు యొక్క మన్వంతర కాలము.

సావలి వి. దుబుడక్కవాఁడు.

సావలీఁడు వి. = సావలి

సావలేపము నం. విశే. అ. ఆ. అ. గర్వముగలది.

సావశేషము నం. విశే. అ. ఆ. అ. 1. మిగులుగలది, శేషము గలది. 2. అసంపూర్ణము, లోపము గలది.

సావష్టంభము సం. విణ. అ. ఆ. అ. 1. గర్వముగలది. ధీరమైనది, గర్వితమైనది. 2. స్థిరమైనది, దృఢమైనది. 3. శక్తివంతమైనది, ఉగ్రమైనది, తీవ్రమైనది.

సావహేళము సం. విణ. అ. ఆ. అ. తిరస్కారము గలది ద్వేషముగలది.

సావాసము వి. (స. సహవాసః త. చాకవించమ్) కలిసియుండుట, స్నేహము, పొత్తు.

సావాసి వి. సావిడల్లుఁడు, అంతఃపురపు కావలివాఁడు.

ద్వి. సేవాగతాంగనాళి జీతంబులును, సావాసు లడరించు చండిహుంకృతులు. రం. రా. యు. కాం. 280 పు. 6 పం.

కం. నావుడు సంతోషించిరి, సావాసులు వీరవచన చతురత సత్యా, దేవియు నెత్తపు మాటలు,గా విని తెలిసికొని మెచ్చఁ గఁసారాతిన్. ఉ.హరి. 3.142.

సావి 1. కాలము.

సీ. తటి తఱి పదను హదను సావియదను వాఁగా లాభిధానంబుగాఁ జెలంగు. ఆం. భా. 1. 86.

సీ. వానకాలమువచ్చె వర్షంబు లందందు, జడివట్టి కురిసె నాసావియందు. కాశీ. 7. 40.

చం. విలిఖితమో శిలాకృతియొ విస్మృతిరూపు వహించెనో యనన్, జలన విదూరుఁడయ్యెఁ దొలు సావి పయోధర ధారఁదోగునయ్యెల దళుకొత్తు క్రొత్తపులుపేపువ వేపులకల్ తనూలతన్, మొలవఁగనున్న నవ్వి యదుముఖ్యుఁడు తాపసముఖ్యు నిట్లనున్. పాండురంగ. 2. 52.

సీ. కాదంబినీ మార్గ కేదారమున నిండ మొలచిన వెన్నెల మొలకలనఁగ, వడిసావి యొలుకుక్వ బడి గంటబలు మబ్బు కొక్క గుంపులకిడ్డ కొలుకు లనఁగ. చంద్రాంగ. 5. 52.

2. భ్రాంతి భ్రమ.

కం. నీవిందు సుధన్వునియెడ, సావిం దునిమించి తెందు సాగెద వనుచున్. జై. భా. 5. 60.

వ. తన నీడ నీరిలోపలఁగని యది ప్రతిగజము సావి కదుకొని. కుమా. సం. 1. 65.

3. సారము.

సీ. మెఱసి సిల్కొడచూపు మెఱపులో యొఱపు చిత్తఱపులో తఱము నిద్దాపసిండి, పసిమిలో మిసిమి నిబ్బరపు సంపఁగి పూతావిలో సావి కందర్పు చేతి, విరసులో విరసు చిత్తరవు పుత్తడిప్రాఁత. (ఇది స్త్రీ వర్ణనము). ఘటికాచల. 2. 87.

సావి విణ. మనోజ్ఞము.

ఉ. తుమ్మెద కంటువూ మొగడతోఁడుల దూగుఁ లతాంగి ముక్కు నెత్తమ్మికి జాతిదాయవనితా జనతామణి మోముక్రంతు క్రొత్తమ్ముల తమ్ములిందు కళికాలిక వాలిక చూపుఁగోపుల, కొమ్మకు సావిమావి సెలగొమ్మకు సాటియొకోటు లెయ్యెడన్. రామా. 4. 66.

ద్వి. సావి గన్నెఁ పూపుచాయ నీర్కావి, దోవతి మీఁగాళ్ళతో నెఱయంగ. ద్వి. పరమ. 3. 225.

సావి=సవి (అవ్య.) అని. (అని భ్రాంతిపడి).

కం. తన నీడ నీరిలోపలఁ గని, యది ప్రతి గజము సావి కదుకొని కోపం, బునఁదాఁకి పోఁ కొచ్చెను. కుమా. సం. 1. 65.

ఉ. చాయన భోగిరాట్కటక సన్నిధి దీపితదీప మాలికా,ఛాయఁ బురఃప్రదేశమునఁ జాగిన నిర్ఝర వాహినీమహా, తోయము సావిచీర యొగఁద్రోచి చొరంగఁదలంచె నెంతలో, తోయని కొంకి కొంకి పతితుం డతఁ డాసవపాన విక్రియన్. శివరాత్రి. 4. 40.

సీ. ఇందుబింబంబుఁ జూచి చెందుప్పుగలుసావి, యఱులెత్తి నాకంగ నాసపడిన. కాశీ. 3. 12.

సావిక సం. వి. అ. స్త్రీ. 1. మంత్రసాని, 2. కాన్పు చేయు స్త్రీ.

సావిత్రము సం. విణ. (అ. ఈ. అ.) 1. సూర్యునకు సంబంధించినది. 2. సూర్యుని వలనఁ బుట్టినది. 3. గాయత్రీ సహితమైనది.

సావిత్రము సం. వి. అ. పుం. గర్భము, పిండము.

సావిత్రము సం. వి. అ. న. యజ్ఞోపవీతము.

సావిత్రి సం. వి. ఈ. స్త్రీ. 1 సూర్యకిరణము. 2. ఒక మంత్రము.

క. భూమ్యాది వత్యంతముగ వ్యాహృతుల తోడ సావిత్రి మున్నాటు చదువుటయును... ... విజ్ఞా. ఆచా. 62.

3. ఉపనయనకర్మ. 4. బ్రహ్మ యొక్క భార్య. 5. పార్వతి. 6. కశ్యపుని యొక్క భార్య. 7. సూర్యుని పుత్త్రి. 8. సత్యవంతుని భార్య. 9. సంధ్యాదేవతకు మధ్యాహ్న కాలపు పేరు.

సావిత్రీపతితుఁడు సం. వి అ. పుం. యథాకాలమున ఉపనయనము చేకొనని ద్విజుఁడు.

సావిత్రీవ్రతము సం. వి. అ. న. వైధవ్యము ప్రాప్తి చకుండుటకై స్త్రీలు జ్యేష్ఠమాస శుక్లపక్షాంతమున మూఁడు దినములు చేయు వ్రతము.

సావిత్రుఁడు సం వి అ. పుం. 1. సూర్యుఁడు. 2. బ్రాహ్మణుఁడు. 3. శివుఁడు. 4. కర్ణుఁడు. 5. ఒక వసువు.

సావిలి వి. బుడబుక్కలవాఁడు.

ఉ. ఆ వనజాప్తుఁ డద్రిపయి నంబుధి స్వప్రతిబింబముం దగన్, గేవలమైన యద్భుతము గీల్కొను చక్రియుగంబుగా మయూఖావళి సూత్రసంహతి యుగా భువిఁ గాంథుల మేలు తూరువన్. సావిలి దెల్పు ఢక్క యనుచాడ్పున నొప్పె విచిత్రభంగిదై ప్రబం. 1. 121.

సావిష్కారము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఆహంకారము గలది. 2. స్పష్టమైనది; సువ్యక్తమైనది.

సావు వి. (రూ. చావు)

సాశంకము సం. విశే. (అ. ఆ. అ.) 1. బెదరు గలది. 2. సందేహము గలది. 3. అనుమానించునది. 4. భయపడునది.

సాశంయదకము సం. వి. అ. పుం. ఒక విధమైన బల్లి.

సాశంసము సం. విశే. (అ. ఆ. అ.) కోరిక గలది; ఆశ గలది; ప్రతీక్షించునది

సాశూకము సం. వి. అ. పుం. కంటకము, దప్పటి.

సాశ్చర్యము సం. విశే. (అ. ఆ. అ.) ఆశ్చర్యము గలది, విస్మయము చెందినది.

సాశ్ర(స్ర)ము సం విశే. (అ.ఆ.అ.) 1. సాకోణములు గలది. 2. అశ్రువులు గలది.

సాశ్రుధి సం. వి. ఈ. స్త్రీ. అత్త, శ్వశ్రువు.

సాశ్రువు సం. విశే. (ఉ. ఉ. ఉ.) అశ్రుపూర్ణమైనది.

సాష్టాంగము సం. అవ్య. దండాకారముగా, ఎనిమిది యంగములు నేలకు దగులునట్లుగా.

మ. అనలుం డంజలిసేసె నంతకుఁడు సాష్టాంగంబు గావించె... పారిజా. 3. 7.

సాసుపులు వి. బ. ఆవాలు.

వాంస. 2. ఆ.

సాసూయము సం విశే. (అ. ఆ. అ) అసూయఁగలది, ఈర్ష్య గలది.

వ. సత్యభామ సాసూయంబుగా వాసుదేవున కిట్లనియె. ఉ. హ. 3. 114.

సాస్న సం. వి. ఆ. స్త్రీ. గంగడోలు.

సాహంకారము సం. విశే. అ. ఆ. అ. అహంకారము గలది. గర్వము గలది.

సాహచర్యము సం. వి అ. న. 1. సహవాసము, కలసి యుండుట. 1. అవినాభావ సంబంధము.

సాహనము సం. వి. అ. న. సహనము.

సాహసము సం. వి. అ. న. 1. బలాత్కారము ఔద్ధత్యము. 2. నేరము, చౌర్యాది దోషము. 3. క్రౌర్యము. 4, తెగింపు

శా. ఓరీ బ్రాహ్మణధూర్త నా యెదుర నో హో సాహసం బెట్టిదో, వైరిం గోరి నుతించుమాట లెటు గావచ్చెం గృతఘ్నా.... ఉ. హ. 4· 187.

5. తొందరపాటు; అవిమృశ్యకారిత, 6. దండన, శిక్ష. 7. కీర్తి (ధనం).

సాహసాంకుఁడు సం. వి. అ. పుం 1. విక్రమాదిత్యుఁడు. 2. ఒక కవి పేరు. 3. ఒక నిఘంటుకర్త పేరు.

సాహసి సం. విశే. (స్. ఈ. స్.) ఉగ్రమైనది, క్రూరమైనది. 2. నిర్భయమైనది, గర్వము గలది.

సాహసించు సం. అ. క్రి. తెగించు చొరవ.

మ. శస్త్రాస్త్రముఁ బోరాడ నెత్తురు మే శ్మలని సాహసించుతటి నెంతో ప్రాణపర్యంత నిర్భర దుస్సంకటమైన నవ్వుదురు. చంపూ. రా. 8. 12.

సాహసికము సం. విశే. (అ. ఈ. అ.) 1. బలప్రయోగము చేయునది, తీవ్రమైనది. ఉద్ధతమైనది, తొందర పడునది, వేగిర పడునది, ముందు వెనుకలు చూడనిది.

సాహసికుఁడు సం. వి. అ. పుం. 1. తొందరపాటు కలవాఁడు, ఉద్ధతుఁడు. 2. క్రూరుఁడు, అహంకారి, నిర్భీకుఁడు. 3. దోపిడికాఁడు. 4. వ్యభిచారి 5. బలి కుమారుఁడు.

సాహస్రము సం. విశే. (అ. ఈ. అ.) వేయింటికి సంబంధించినది. 2. వేయింటితోఁ గూడినది. 3. వేయింటిచే కొనఁబడినది. 4. వేయింటికిగాఁ జెల్లింపఁబడినది. 5. వేయి రెట్లయినది.

సాహస్రము సం. వి. అ. పుం. వేయి మంది గల సేనాదళము.

సాహస్రము సం, వి. అ. న. వేయింటి మొత్తము. సహస్ర వస్తు సమాహారము,

సాహస్రుఁడు సం. వి. అ. పుం. సహస్ర బలమున కధికారి.

సాహాయకము సం. వి. అ. న. 1. తోడ్పాటు, ఆదరణ, అండ. 2 సాహచర్యము, 3. మైత్రి. 4. సహచర వర్గము. 4. సహాయ సేనాదళము.

సాహాయ్యము సం. వి. అ. న. 1. తోడ్పాటు, అండ. 2. మైత్రి, స్నేహము.

సాహిణము వి (సం. సాధనమ్. ప్రా. సాహిణి) 1. సేన. చూడు. సాహిణి.

2. గుఱ్ఱపుసాల.

కం. సాహిణమునఁ బాళాయన, వాహాగారంబునకును వర్తిలు శేత్తె. ఆం. శే. 25.

మహోగ్రగ్గర, ఎకరాలన్ మందువా సాహిణములఁ గలభ్రరేభసందోహ వాహ ప్రకరంబుం గాంచు. మను. 1. 40.

ఉ....క్రొం, బావిలుకాని సాహిణపుఁ బ్రోవరి యామని వచ్చె నత్తరిన్. కృ. శకుం. 1. 70.

3. గజశాల.

సీ. రణోత్థయంకరై రావణ మదగంధ నాగంబు దన సాహిణమున నుండ. వరాహ. 3. 65.

4. గుఱ్ఱము.

ఎ. గీ. పవన పౌలస్త్య పశుపతు ల్జవనరూఢిఁ బరఁగు తమ సాహిణముల నిబ్బ్రము చూప. నిరం. 3. 36.

సాహిణి = సాహిణి వి. (సాహిణము+ఇ)
1. గుఱ్ఱాలసాలపై నధికారి.

గీ. పిలికించె తలాటంబు చేరకంబు, మణుల మొగముట్టువన్ని సాహిణి యొకండు, కర్త యెదుటికిఁ గొనివచ్చె గంధవాహ, బాంధవం బగునొక మహా సైంధవంబు.

2, గుఱ్ఱపురౌతు, సాది.

ఉ. అక్కలకంఠకంఠి తెలియం గనివప్పుడె ధిక్కరింపుచున్, జక్కెర ఖానపుందురికి సాహిణిరాయల జంట దారిమేల్, చొక్కపువాఁడి చెంగలువ సూరి కటారినిఁ బోటువ్రేటు పెం, పెక్కఁగ నొక్కటన్ వలిపుటిక్కువఁ బక్కవ లేచి యార్చినన్. ఉత్తర హరిశ్చం. 2. 68.

3. గుఱ్ఱపువాఁడు.

తే. ఉత్తమాశ్వంబు సాహిణి యొకఁడు నిలుప. సారంగ. 1. 81.

చం. ... మోముపట్టునీ, టలరిచి రాజు మ్రోలకు హాయం బొక సాహిణి దెచ్చె జెచ్చెరన్. పె శకుం. 1. 113.

సాహిణీ వి. = సాహిణి. రౌతు. గుఱ్ఱపు రౌతు.

చం. .... సాహిణీలు మావుల బఱవంగ. ఆము. 3. 22,

సాహిత్యము సం. వి. అ. న. 1. సాహచర్యము మైత్రి, [illegible]వము, సంఘటన. కావ్య వాఙ్మయము.

సీ. స[illegible] కథాలాప [illegible]త సాహిత్య చతురశుక ప్రో[illegible]చితంబు. ఉ. హ. 8. 68.

3. కవిత్వము. కావ్యశాస్త్రము. 4. సామగ్రి సంకలనము. 5. భోజనావసర వస్తువుల మొత్తము.

సాహిబా హిం. వి. సాహేబు. (ప్రభువు)

మ. వలుకుం జిల్కల బోల్కి రాచిలుక బాబా సాహిబా నెయ్యపుంగలవన్ సౌఖ్యము గాంచి. దశా. 1. 288.

సాహు వి. (క. సాహుకారు, త. సావుక్కారన్. హిం సాహుకారన్) వడ్డి వ్యాపారము చేయువాఁడు.

సీ. ఇడ్డవడ్డికి నోర్చి మృత్యురూపములైన, సాహులచే ఋణగ్రాహి యగుచు. పాండురంగ. 3. 16.

సాహుకారు హిం. వి. సాహూకారు, సాహు. (రూ. సాహుకారి. క. ర.)

సాహూకారు హిం. సాహుకారు.

సాహెబు=సాహేబు. వి. ప్రభువు, సామంతరాజు.

శా. ఢిల్లీ పాదుషహా నియోగమున రూఢిన్ రాజరాజౌ నిజామల్లీ పేరిటి మేటి సాహెబు. రంగా. 1. 138.

ఉ. మాయబ్బపదంబు లాన నిజమాడెద హైదరుజంగు సాహెబా. రంగా. 2. 80.

సాహేబు హిం. వి. సాహేబు, సాహెబు, సాయిబు, (హిం. సాహిబ్).

1. ప్రభువు.

తే. గీ. ఉభయకటముల శ్రీముద్ర లూర్ధ్వపుండ్ర, సంగతాంగార నవయవజారలోహి, శాశత శ్రీల హేజీబు లవుడు వచ్చి, రగడితస్థితి సాహేబునగరి కడకు. రాజవాహన. 5. 35.

2. మగఁడు, భర్త.

సీ. దంటెప్పు తవని కమ్మంబావ పేరెక్కువందలి కుందేటికందు వాకటి, చాయబక్కన వంటి సాహేబు పావని తుఁకమాని కనుగుదుంత యొకటి. ప్రబం. 1. 162.

సాహో హిం. అవ్య. పరివారజనము సేయు హెచ్చరిక.

కం. నిశ్శాణంబుల జరణవ్య. దాశ్వంగద భూష లడర ధరవల్లభసా, ధశ్వఁగణ భాగంబున శాశ్వర పతి దిగ్గి సురలు సాహో యనఁగన్. వరాహ. 6. 42.

కం. మోహాలం దతివైభవమున, సాహో యని కటిక వారు సందడి జడియంగా హేమరత్న ఖచిత మహా హర్మ్యము చొచ్చియందు నాసీనుండై. ప్రబోధచం. 1. 19.

ఎ. గీ. స్వామి! సాహో పరాకు హెచ్చరిక యనుచు వేత్రహస్తులు పలుమాఱు విన్నవింప. అని. 4.

కం. ... కర్ణపుట. రసాయన సౌవిదల్ల సాహో, నివదం బెసఁగంగ నెక్కి నృపుడు నిపుణుఁడై. శుక. 1. 62.

సాహ్యకృత్తు సం. వి. త్. పుం. సహచరుఁడు, మిత్రుఁడు.

సాహ్యము సం. వి. అ. న. 1. సంయోగము, సహభావము, సఖ్యము, సహాజము. 2. తోడ్పాటు, అండ.

సాహ్వయము సం. వి. అ. పుం. పొట్టేలు మున్నగు వానితో జూదమాడుట.

సి

సింగఁడు వి. (స సింహ) 1. ఎఱుకువాఁడు. 2. నృసింహుఁడు.

కం. నూ సింగఁ డల్లతరి గుండతటిఁ దలమోచి తెచ్చిన యని శుక. 1.

సింగఁడు విశ కోపించినవాఁడు.

ఉ. చెప్పిన నద్దురాత్మకుఁడు సింగఁడు బూరఁడునై. పంచ. వేంకటనాథుఁడు ఆ. 1.

సింగనాదము కంటినల్ల గ్రుడ్డు

సింగన్నదాఁటులు వి. బాలక్రీడా విశేషము.

సింగపుఁబీట వి. (సింగము+పీట) సింహాసనము. తమ్మిపూ సింగపుఁబీట. పాంచా. 1. ఆ.

సింగపుగొంగ వి. ఖడ్గమృగము, శరభము.

సింగపుదండ వి. మల్ల (శాస్త్రములోని) బంధ విశేషము.

సింగపురాసి వి. (సింహము+రాశి) సింహరాసి.

సింగము వి. 1. సింహము.

శా. సింగం బున్న గుహానికేతమునకున్. భార. విరా. 2. 330.

పదోత్తరఘటితమై శ్రేష్ఠవాచక మగును ఉదా. రాచసింగము

2. మల్లబంధ విశేషము.

సింగరవళి వి. సింహరావము

సింగళము వి. సింహళద్వీపము.

సింగాణి వి. (సం. శార్ఙ్గమ్) రూ. సింగిణి, సింగిణీ. 1. శృంగిణి. శృంగధనువు. 2. బాణము. 3. ఒక రకము కుక్క.

సీ. జిగురంటి నటుల వెన్దగిలి పోనీక యీ సింగాణిమనుఁబోతుఁ జెండివైచు. సా. 1.

సింగారపుఁదోఁట (సింగారము+తోట) వి. శృంగార వనము, ఉద్యానవనము.

సింగారము విశే. మంజులము, హృద్యము.

సింగారము వి. శృంగారము, అలంకారము, అందము.

సీ. కొమ్మ సింగారంపుఁ గొలఁకునం దేలక బలు విరాలపు వెట్ట దొలఁగు చెట్లు నీలా. 2. 36.

వ. అని పనిచి తాను యోధ వీరోచిత ప్రకారంబున సింగారంబు సత్వరంబుగాఁ జేసికొని. భార. విరా. 3. 144.

సింగారి వి. శృంగారి, శృంగారవతి.

సింగారించు స. క్రి. (శృంగారించు) శృంగారము చేయు, అలంకారము చేయు, కుస్తరించు, దిద్దు, పారాణించు, సవరించు, హావణించు.

సింగి వి. ఎఱుకలసాని, చెంచుది.

సింగిణి వి. (శార్ఙ్గమ్) రూ. సింగాణి, సింగిణీ, ధనువు, విల్లు.

సీ.... రాణ నొప్పారు పై తారణంబు సింగిణి, తళుకుల కోరుల తరకసంబు. మనుచ. 4. [illegible]

సింగితమునుకువల వి. చేపలఁబట్టుట కుపయోగించు నొక విధమైన వల.

సింగినాదము వి. 1. శృంగనాదము, కొమ్ము వాద్యము.

2. పొడలుగల దుప్పికొమ్ముతోఁ జేయఁబడి యోగులచే నుపయోగింపఁబడు సుషిరవాద్య విశేషము, పిల్లయోగుల వాద్యవిశేషము.

చం. అలిఁ గనువట్టు కిన్నెరయు లాహిరి మోదము సింగినాదముం, జెలువలరంగ, కళా. 2. 50.

3. చెప్పుకోఁదగినది కానిదానిని గూర్చి కీసివేఁతగా మాటాడునప్పు డీమాట వాడఁబడును. ఉదా, (వ్య) ఆ! ఏమున్నది? సింగినాదము.

సింగిలీకకము వి. రూ. సింగిలీకము. పెద్ద నల్లకోఁతి. శిరములు దెగిపడు సింగిలీకకములు. వళ. 3. భా.

సింగులు వి. బొందిలీలని, బాలాజీ అని పిలువఁబడు నట్టి యొకజాతి జనులు.

సింగోట వి. రెం డిఱ్ఱికొమ్ములు జతచేసి యేర్పరచిన ఆయుధవిశేషము.

సీ. జింకకొమ్ములు రెండు చేర్చి యల్లు లమర్చి డాకేలఁ బూని నొడ్డగనఁ బొడుచు సంగతి గల యది సిరగోట యనఁగను దివిదారికొమ్మునాఁ దేజరిల్లు. అం. భా. 2. 206.

సింఘ(ఘా)ణము సం. వి. అ. న. రూ. సింఘాణకము. 1. నాసామలము. 2. ఇనుపత్రుప్పు. 3. గాజుకిన్నె.

సింఘిణి సం. వి. ఈ. స్త్రీ. ముక్కు.

సింఘేపోత్రేబ్రాహ్మణులు వి. బ. కపూరియొ బ్రాహ్మణులు.

సించ(చి)త సం. వి. ఆ. స్త్రీ. పిప్పలి.

సించనము సం. వి. అ. న. సేచనము, చల్లుట, నీళ్ళు పోయుట.

సింజ (రూ. శింజ.) సం. వి. ఆ. స్త్రీ. అందెలు మున్నగు దాని రవళి.

సింజితము సం. వి. అ. న. ఆభరణముల మ్రోఁత.

సింజిని సం. వి. ఈ. స్త్రీ. వింటినారి.

సిందుకము సం. వి. అ. పుం 1. వావిలి. (వృ. వి.) 2. సిందువార వృక్షము.

సిందురము వి. (సం. సిందూరమ్) 1. చెందిరము, నాగసంభవము.

కం. పగడము మించిన విరియుకు జిగురాకును
దొండపండు సిందురమును పొంపగు తమ్మికెంపు
గుంపును నీలా. 2. 22.

3. వావిలి.

వృషభగతిరగడ :— చెలువ చెలువవుఁ దావి యూరువు సిందుసిందుర మింపుమీఱఁగ. వసు. 3. 149.

4. పెద్దరేకు. 5. అందుగుచెట్టు (వృ. వి.)

సిందువార(క)ము సం. వి. అ. పుం. వావిలి చెట్టు.

సీ. ....కర్ణికారముఁ బొడగన్న మాటాడుదు,
సిందువారము మీఁద జెప్పు దూర్పు. విక్ర. 1. 183.

సిందూరతిలక సం. వి. అ. స్త్రీ ఐదువ, పుణ్య స్త్రీ.

సిందూరతిలకము సం. వి. అ. పుం. ఏనుఁగు.

సిందూరపుష్పి సం. వి. ఈ. స్త్రీ. వక్కచెట్టు.

సిందూరము సం. వి. అ. పుం. 1. ఒక విధమైన వృక్షము, వావిలి. (వృ. వి.)

సిందూరము సం. వి. అ. న. చెందిరము, జేగురు రాయి రాగద్రవ్య విశేషము.

సిందూరరసము సం. వి. అ. పుం. పాదరసముతోఁ జేయఁబడిన యొక యౌషధము.

సిందూరి సం. వి. ఈ. స్త్రీ. 1. తెల్లతెగడ చెట్టు. 2. ఎఱ్ఱని వస్త్రము. 2. ఆరెచెట్టు.

సిందూరిక సం. వి. అ. స్త్రీ. సిందూరము, జేగురు రాయి.

సిందూరితము సం. విశే. ఎఱ్ఱగాఁ జేయఁబడినది. జేగురు రంగు గలది.

సింధుకన్య సం. వి. ఆ. స్త్రీ. లక్ష్మి.

సింధుకఫము సం. వి. అ. పుం. ఒక విధమైన చేప యొక్క యెముక.

సింధుకము సం. వి. అ. పుం. రూ. సిందుకము, వావిలి చెట్టు (వృ. వి.) ఏనుఁగు.

సింధుకము సం. విశే. సముద్రమునకు సంబంధించినది.

సింధుజ సం. వి. ఆ. స్త్రీ. లక్ష్మి.

సింధుజ(న్మ)ము సం. విశే. అ. (న్.) 1. జలమునఁ బుట్టినది; జలసంబంధి. 2. నది యందుఁ బుట్టినది. 4. సింధు దేశమునఁ బుట్టినది.

సింధుజ(న్మ)ము సం. వి. అ. న. రాతి ఉప్పు; లేక సైంధవ లవణము.

సింధుజుఁడు సం. వి. అ. పుం. (సింధునందనుఁడు; సింధుపుత్త్రుఁడు) చంద్రుఁడు.

సింధునాథుఁడు సం. వి. అ. పుం (సింధుపతి, సింధురాజు) సముద్రుఁడు. 2. సింధుదేశపు రాజు. జయద్రథుడు.

సింధుపిబుడు సం. వి. అ. పుం. అగస్త్యుఁడు.

సింధుపుష్పము సం. వి. అ. పుం. శంఖము.

సింధుమంథజము సం. వి. అ. న. సైంధవ లవణము.

సింధులవణము సం. వి. అ. న. సైంధవ లవణము.

సింధువారము సం. వి. అ. పుం. 1. జాత్యశ్వము. 2. సింధుదేశమునఁ బుట్టిన యుత్తమజాతి యశ్వము 3. వావిలిచెట్టు.

సింధురము సం. వి. అ. పుం. 1, ఏనుఁగు.

తే. గీ గంధసింధురశుండా ప్రకాండకరభ, కదళికా
కాండ కాంతవర్గములతోడి, పెందొడలు కాంత పెం
దొడ లెందు వరయ, మదనరేఖకు సరియైన మగువ
గలదె. విక్ర. 1. 119.

2. అష్ట సంఖ్య.

సింధురవదనుఁడు సం. వి. అ పుం. విఘ్నేశ్వరుఁడు.

సింధువు సం. వి. ఉ. పుం. 1. సముద్రము.

ఉ...ప్రమోదరససింధు తరంగల నోలలాడ. భోజ. 4. 40.

2. సింధునది. 3. సింధునది చుట్టుప్రక్కలఁ గల దేశము. 4. మాళవ దేశమందలి యొక నది పేరు. 5. ఏనుఁగు తుండము నుండి యొగఁజిమ్మఁబడిన జలము. 6. ఏనుఁగు కణతలనుండి స్రవించు మదము 7. ఏనుఁగు. 8. విష్ణువు నామము. 9. తెల్లని లవణము. 10. ఒక రాగ భేదము.

సింధువు సం. వి. ఉ. స్త్రీ 1. నది, మహానది. 2. సింధు నది.

సింధువృషుఁడు సం. వి. అ. పుం. విష్ణువు.

సింధుశయనుఁడు సం. వి. అ. పుం. విష్ణువు.

సింధుసంగమము సం. వి. అ. పుం. 1. నదులు సముద్రములోఁ గలియుట. 2. రెండు నదులు కలియు చోటు.

సింధూఫలము సం. వి. అ. న. సైంధవ లవణము.

సింధూరి సం. వి. ఈ. స్త్రీ. పీరపుష్పి, వృక్షవిశేషము.

సింబ సం. వి. అ. స్త్రీ. రూ. శింబ, సింబి. పెసర మున్నగువానిపై పొట్టు.

సింబ (బి) సం. వి. అ. ఈ. స్త్రీ. గింజ, బీజము. ద్విదళ బీజము. ఒక విధమైన మొక్క. (వృ. వి).

సింబి సం. వి. ఈ. స్త్రీ. సింబ.

సింహ సం. వి. అ. స్త్రీ. నరము, రక్తనాళము.

సింహకర్ణము సం. వి. అ. పుం. సింహపు బొమ్మలతో గూడిన మూలమున్న దావరము.

సింహకర్ణి సం. వి. ఈ. స్త్రీ బాణము నేయునపుడు ఏర్పడు కుడి చేతి విన్యాసము.

సింహకేస(శ)రము సం. వి. అ. పుం. 1. వకుళ వృక్షము. (వృ. వి.) 2. సింగపు జూలు. 3. భక్ష్య విశేషము.

సింహకేళి సం. వి. ఇ. పుం. పూర్వ జైన విశేషము.

సింహగర్జనము సం. వి. అ. న. 1. ఏనుఁగులు మున్నగు జంతువులు భయపడునట్లుగా వీరులు చేసెడి ధ్వని. 2. వీరావేశముతో బెట్టు బొబ్బ. 3. సింహారావము.

సింహగుఁడు సం. వి. అ. పుం. శివుఁడు.

సింహఘంటాన్యాయము సం. వి. అ. పుం. సింహము మెడను గంట నెవ్వరును కట్ట లేని రీతి.

సింహతలము సం. వి. అ. న. తెఱచిన యఱ చేతుల జంట.

సింహతలాటము సం. వి. అ. న. కవి పండితులకు సన్మానముగ నిచ్చు సింహపు బొమ్మలతోఁడ గూడిన మురుగు.

సింహతుండము సం. వి. అ. పుం. ఒక విధమైన చేఁప.

సింహదంష్ట్రుఁడు సం. వి. అ. పుం. శివుఁడు.

సింహదర్పుఁడు సం. విశే. సింహము వలె మద్ధతుఁడు.

సింహద్వారము సం. వి. అ. న. ప్రధాన ద్వారము; భవనము యొక్క ముఖ్య ద్వారము.

సింహధర సం. వి. అ. స్త్రీ. పార్వతి.

సింహనందనము సం. వి. అ. పుం. జన్య తాళ విశేషము.

సింహనర్ది సం. విశే. సింహము వలె గర్జించువాఁడు.

సింహనాదము (సింహధ్వని, రూ. సింహనాదకము.) 1. సింహము యొక్క గర్జనము 2. యుద్ధవీరుని కేక. 3. శివుని యొక్క నామములలో నొకటి. 4 నమ్మకముతో నొక్కిచెప్పుట. 5. సింహముచేయు నాదమువంటి నాదము.

సీ. సముద్భట సింహనాదనదనుఁడై యున్న నా
వాసుదేవుఁడు. ఉ. హరి. 3. 67.

సింహపర్ణ సం. వి. అ. స్త్రీ ఒకానొక యోషధి విశేషము.

సింహపీఠము సం. వి. అ. న. సింహాసనము.

సింహపీఠిక సం. వి. అ. స్త్రీ. సింహాసనము.

శా. ... సింహపీఠికఁ జలత్వం, బొందు మాతంగ్రి
మం,జీరం బించుక ఘల్లుమన్న. మనుచ. 4. 76.

సింహపుచ్ఛి సం. వి. ఈ. స్త్రీ. కోలపొన్న, నక్కతోక పొన్న,సింహపు తోకవంటి కొమ్మలుగల పొన్న. (వృ. వి.).

సింహబలుఁడు సం. వి. అ. పుం. కీచకుఁడు. (విరాట రాజు బావమఱఁది.)

సింహమలము సం. వి. అ. న. ఒక రకమైన యుత్తడి.

సింహము (√హింస్.) సం. వి. అ. పుం 1. మృగరాజు. 2. సింహరాశి. 3. (ఉత్తరపదమైనపుడు) శ్రేష్ఠము.

సింహముఖము సం. వి. అ. న. అసంయుత హస్త విశేషము

సింహముఖి సం. వి. ఈ. స్త్రీ. ఒకానొక యోషధి.

సింహయాన సం. వి. ఆ. స్త్రీ. పార్వతి.

సింహరథ సం. వి. ఆ. స్త్రీ. పార్వతి.

సింహరేఖ సం. వి. ఆ. స్త్రీ. ర, జ, గగములతోనగు నొక వృత్తము.

సింహలము సం. వి. అ. న. 1. తగరము. 2. ఇత్తడి. 3. బెరడు లేక పెంకు. 4. ఒక ద్వీపము.

సింహలీలము సం. వి. అ. పుం. 1. జన్యతాళ విశేషము 2. రతిక్రీడావిశేషము.

సింహలుడు సం. వి. అ. పుం. సింహళద్వీపవాసి.

సింహవాహనుఁడు సం. వి. అ. పుం. శివుడు.

సింహవాహిని సం. వి. ఈ. స్త్రీ. పార్వతి.

సింహవిక్రమము, సింహవిక్రాంతము సం. వి. అ. పుం. గుఱ్ఱము.

సింహవిక్రీడితము సం. వి. అ. న. 1. 108 కరణములలో నొకటి. 2. జన్యతాళ విశేషము.

సింహవిష్టరము సం. వి. అ. పుం. సింహాసనము.

సింహసంహననము సం. వి. అ. న. సింహమును జంపుట.

సింహసంహననుఁడు సం. విశే. 1. సర్వాంగసుందరుఁడు 2. సింహము యొక్క శరీరమువలె శ్రేష్ఠమైన శరీరము గలవాఁడు.

సింహాకర్షితము సం. వి. అ. న. కరణ విశేషము.

సింహాణము సం. వి. అ. న. రూ. సింఘాణము. 1. చీమిడి ఇనుప త్రుప్పు. 2. పాండురోగమును బోగొట్టు నినుపకిట్టెము.

సింహారావము సం. వి. అ. న. సింహగర్జనము.

సింహావలోకనన్యాయము సం. వి. అ. పుం. సింహము ముందుకుఁ గొంతదూరము సాగిపోయి ఒక్కసారి నిలఁబడి వెనుకకుఁ దిరిగి చూచుకొనుచుండునట్లు ఏదైన నొక కార్యము కావించి మరల దాని నంతను పరామర్శించుట.

సింహావలోకనము సం. వి. అ. న. 1. వెనుకచూపు, పునరాలోచనము. 2 సింహము యొక్క చూపు. 3. శబ్దాలంకారమైన యమకములో నొక భేదము. ఇందు వాక్యము మొదటిమాట తిరిగి తుదను గూడ వచ్చును

ఉదా :– క. మనవేటికి నూతనమా, తనమా, యొడఁ బ్రేమ తనకుఁదక్కితి ననుమా, నను మానక రయ దనరం, దనరఁతులు మాని నంసభవు రమ్మనవే. కావ్యాలం. 4.

సింహాసనము సం. వి. అ. న. 1. సింహముఖ మేర్పఱిచిన స్వర్ణమయమైన యున్నతపీఠము, రాచగద్దె.
సీ. సింహాసనస్థులై సిరులు నించినవారు భోగసంపద లచేఁ బొదలువారు .... సార. 5. 101.

సింహాసనము సం. వి. అ. పుం. రతిక్రీడా విశేషము.

సింహాసనాంశ (అం) అయిదు వర్గంబులు స్వవర్గంబు వచ్చెనేని సింహాసనాంశ యగును (వాచస్పత్యము)

సింహాస్యము సం. వి. అ. పుం. 1. ఒక విధమైన హస్తముద్ర. 2. ఒక విధమైన యోషధి విశేషము, అడ్డసరపు చెట్టు (సింహము నోరు వంటి పువ్వులుగలది) (వృ. వి.)

సింహి సం. వి. ఈ. స్త్రీ. 1. సింగపుఁ బెంటి. 2. రాహువు యొక్క తల్లి పేరు. 3. అడ్డసరము. (వృ. వి). 4 ములక. (వృ. వి.)

సింహిక సం. వి. అ. స్త్రీ. రాహువు యొక్క తల్లి పేరు, అడ్డసరము.

సింహుండము సం. వి. అ. పుం. బొమ్మజెముఁడు.

సిక వి. శిఖ.

సికగన్నుదాఁటుట వి. బాలక్రీడా విశేషము,

సికత సం. వి. ఆ. స్త్రీ. 1. ఇసుకనేల. 2 మొరపనేల. 3. ఒకానొక రోగము. 4. ఇసుక.

వ .... ఉత్పాదిత గగనకోటర విపాటనంబు లయ్యె నయ్యెడ. సార. 5. 89.

సికతాకూపన్యాయము సం. వి. అ. పుం. ఇసుకనేలఁ ద్రవ్విన నూతి యొడ్డెప్పటికప్పుడే విఱిగి పడిపోవుచుండును. బలిష్ఠములైన యుక్తులు లేకుండ చేయు వాదము మొదలైనవానిని గూర్చి చెప్పునపు డీన్యాయమును వాడుదురు.

సికతాతలము సం. వి. అ. పుం. ఇసుకతిన్నె.
సీ. సికతాతల నితంబ వికచబంధూకోష్ఠ, వరతరంగావళీ వళివిలాస .... విక్రమా. 7. 139.

సికతాప్రాయము సం. వి. అ. న. ఇసుకతీరము.

సికతామయము సం. విణ. ఇసుకతోఁ గూడినది.

సికతామయము సం. వి. న. పుం. 1. ఇసుక దిబ్బ. 2. ఇసుకతో నిండిన తీరముగల ద్వీపము.

సికతావంతము సం. విణ. త్. తీ. త్. సికతామయము.

సికతాసేతువు సం. వి. ఉ. పుం. ఇసుకగట్టు.

సికతిలము సం. విణ. (అ. ఆ. అ.) ఇసుక గలది. (నేల).

సీ.... కాంచన వేద్యలంకార చూర్ణాయిత, ప్రకటిత కర్పూరసికతిలంబు, నిరంకుశో. 1. 62.

సికఫలము సం. వి. అ. న. సీకాయ.

సికా వి. ముద్ర.

సికాయుంగరము వి. ముద్రగల యుంగరము, ముద్దుటుంగరము.

సికారు రూ. షికారు. హి. జ. వాహ్యాళి.

సిక్తము సం. విణ. (అ. ఆ. అ.) 1. తడిసినది, చిమ్మఁబడినది, నీరు పైని జిలుకరింపఁబడినది 2. తడుపఁబడినది, నానఁబెట్టఁబడినది. 3. గర్భాదానము చేయఁబడినది, తడిసినది.

మం. ... పంచాస్త్ర గురుండు భూరికరుణాసిక్తేక్షణాంభోజుఁడై. నార. 5. 88.

సిక్తి సం. వి. ఇ. స్త్రీ. 1. చల్లుట. 2. చిమ్ముట. 3. వెలిగ్రక్కుట.

సిక్థకము సం. వి. అ. న. మైనము.

సిక్థము సం. వి. అ. పుం. 1. ఉడికిన బియ్యము. ఉప్పుడు బియ్యము. 2 అన్నపుముద్ద.

సిక్థము సం. వి. అ. న. 1. మైనము. 2. నీలి మందు.

సిక్యము సం. వి. అ. న. చూ. శిక్యము. 1. ఏనుఁగు స్తనాగ్రమందలి మదము.

మ. కరపాద స్తనరోమ కూపకట సత్కర్ణాక్షి కోశాలిశీ, కరమేఘూతత సిక్యఘర్మ జలరంగద్దాన సంపూర్ణ సాగర శీధూన్మద సమ్మతాష్ట మదముల్ గ్రమ్మం దదష్టాంగలం, ధురమై సింధుర మొప్పుచుండె వలగీతుల్ వించు సోలంబునన్. కు. సం. 2. 90.

2. ఉట్టి. 3. చిక్కము.

సిత్మము సం. వి. అ. పుం. 1. స్ఫటికశిల. 2. అద్దము, గాజు.

సిగ వి. 1. శిఖ. 2. సీకాయ చెట్టు. 3. నెమ్మిజుట్టు.

సీ. పొగసుగాఁ విరిసరుల్ చుట్టి, గట్టిగనిడ్డ సిగపెంపు నాఁడెంపు సిరుల నీన నీలా. 2. 50.

సిగదంట వి. 1. శేఖరము. 2. భూషణ విశేషము.

సిగపట్లు వి. దెబ్బలాట.

చం. వలుకులు వాదురేపి సిగపట్లకు దగ్గఱ చేసి. కువల. చరి.

సిగబంతి వి. 1. శేఖరము. 2. భూషణ విశేషము.

గీ. అమ్మగాఁడ వేల యలగక యమ్ములకును, ఖడ్గమంటింపఁగా నేల ఖడ్గములకు, ఖల్ల మదియేల వాయిత ఖల్లములకు, వయ్య యీ బంతి సిగబంతి యయ్యెనేమొ. చంద్ర. 2.

సిగవువ్వులంజుట్టు స్వేచ్ఛగా నుండు, అభయం బను వది సిగపూవులు జుట్టి. (ధర్మజరాజసూయము)

సిగము వి. రూ. సివము. దేవతావేశము.

సిగర వి. రూ. సిగరి. 1. మెంతి మజ్జిగ. 2. మజ్జిగపులుసు.

సీ. ఒక కొన్ని సిగరులు వొక కొన్ని యంబళ్ళు. పాండు. 4. 184.

దధిశర్కరాదికృత లేహ్యము.

సిగరము వి. శిఖరము.

సిగరి వై. భస్మము.

సిగరెట్టు అన్యదే. వి. కాగితపు తొడుగుగల పొగ మట్ట.

సిగినాలు వి. నాణెమైన వక్కలు.

సిగు వి. సిగ్గు.

సిగ్గరి విణ. 1. సిగ్గు గలవాఁడు. 2. సిగ్గు గలది.

సిగ్గరికత్తియ (వ్యా. సిగ్గరికత్తె) వి. సిగ్గు గలది.

ఎట్టకేలకుం జిట్టకాలకుం జెవియొగ్గిన సిగ్గరికత్తియలకు. వసు. 423.

సిగ్గిలు అ. క్రి. సిగ్గుచెందు.

చం. .... సిగ్గఱి తుటి వట్లు పొలు టిది కర్జమె. భార. ద్రో. 4.

సిగ్గిడి (సిగ్గు+ఇడి) విశే. నిర్లజ్జము. 2. సిగ్గు చెడిన వాఁడు. 3. సిగ్గు చెడినది.

సిగ్గు వి. బిడియము, లజ్జ.

తే. కన్నెయవుగాని ప్రౌఢవుగావు నీవు, పువ్వుబోడి రో సిగ్గెల్లఁ బోవవిడిచి. బలుదొసంగులఁ బొరలఁగఁ గాదె నీకు. నింపుకేనియు మఱిలోన నెంచ వకట. నీలా. 2. 87.

వ. ...ఇంక సిగ్గుమాలి రణంబు సేసె సేనియు ద్రోణుండు చేయుంగాని యే నిట్టిదాని కొర్వ నదియు మంగాక. భార. విరా. 4. 195.

సిగ్గుపడు అ. క్రి. లజ్జ చెందు.

సిగ్గుపాటు వి. సిగ్గుపడుట.

సీ. వంచనమై దాగి వర్తించు టిది యేమి ప్రాభవం బని సిగ్గుపాటు చెందు. నైష. 3. 84.

సిగ్గువోవు (సిగ్గు+పోవు) అ. క్రి. సిగ్గుపడు.

ఎ. గీ. అమరచిత్తంబు గావఁగ నలవి గాక సిగ్గు వోయిరి యచ్చర చెలువ లెల్ల. లక్ష్మి. 2. 90.

సిచయము సం. వి. అ. పుం. 2. వస్త్రము; ఉడుపు. 2. చినిగిన ప్రాఁత యుడుపు.

సిడము వి. 1. రథాదులపై మంచబడు టెంకా.

వ. సిడంబులు ముడివడ వెదలించి. ఉ. హరి. 4. 213.

2. ధ్వజస్తంభము.

కం. హయములఁ బూన్పుము రథమున రయమున సిడమెత్తు మిపుడ.... భార. విరా. 4. 47.

సిడి వి. అంకుశము.

మఱిమఱి మదకరికి సిడ్కు చూపిన భంగిన్. కుమా. సం. 10. 144.

2. పీతపుమ్రాను. 3. సిడిమ్రాను.

సీ. అంభోధరము క్రింద నసియాడు నైరావతియుఁ బోలె సిడిమ్రానె తెలివ యొత్తు. పాండు. 3. 77.

4. గ్రామదేవత జాతరలో నొకని వీపున గాలము గ్రుచ్చి గాని ఒకనిని గంపలోఁ గూర్చుండఁబెట్టిగాని త్రిప్పునట్టి దూలము.

సిడిముడి వి. 1. చిడిముడి 2. రోషము. 3. కోపము.

సిడిమ్రాఁకు వి. గ్రామదేవతల జాతరకు నాటిన స్తంభము.

సిడులు (రూ. సిడ్కు) వి. అంకుశము, బరిగోల.

సిత సం. వి. ఆ. స్త్రీ. 1. చక్కెర. 2. వెన్నెల. 3. అందగత్తె. 4. సారాయము. 5. తెల్ల గరిక. 6. అరబ్బి మల్లె.

సితము సం. విశే. 1. తెల్లనిది. 2. కట్టఁబడినది, బంధింపఁబడినది. 3. చుట్టఁబడినది. 4. ఎఱుఁగఁ బడినది; తెలిసికొనఁబడినది. 5. పూర్తి చేయఁబడినది. ముగింపఁబడినది.

సితము సం వి. అ. పుం. 1. తెల్లని రంగు 2. శుక్ల పక్షము. 3. శుక్రగ్రహము. 4. బాణము. 5. పంచదార.

సితము సం. వి. అ న 1. వెండి. 2. చందనము. 3. ముల్లంగి.

సితపాటల సం. వి. ఆ. స్త్రీ తెల్లకలిగొట్టు చెట్టు.

సితచ్ఛత్ర సం. వి. ఆ. స్త్రీ. 1. పెద్ద సదాప, కుప్పి చెట్టు, 2. తెల్ల గొడుగు వంటి పువ్వులు గల చెట్టు.

సితచ్ఛత్రి సం. వి. ఆ. స్త్రీ. సదాప మొక్క.

సితపర్ణి సం. వి. ఈ. స్త్రీ. (చూ) సింహాస్యము.

సితమాషము సం. వి. అ. పుం అలచంద.

సితవాలుకము సం. వి. అ. పుం. గురుగు

సితవీర్య సం వి. ఆ. స్త్రీ. జీలుగుచెట్టు.

సితశింబికము సం వి. అ. పుం. గోధుమ.

సితశివము సం. వి. అ. న. రూ. శితశివము. 1. ఇందుప్పు. 2. సైంధవ లవణము.

సితశూకము సం. వి. అ. పుం. యవధాన్యము.

సితాంకము సం. వి. అ. పుం. వాలుగాగడమను చేప.

సితాంగము సం వి. అ. పుం. శ్వేతరోహిత వృక్షము. (వృ. వి.)

సితాంభోజము సం. వి. అ. న. తెల్లతామర.

సితాంశువు సం. వి. ఉ. పుం. 1. చంద్రుఁడు.

2. హారతి కర్పూరము.

సితాగురువు సం. వి. ఉ. న. క్రథనకము; గంధద్రవ్య విశేషము.

సితాగ్రము సం. వి. అ. పుం. ముల్లు.

సితాతపవారణము సం. వి. అ. న. రాజలాంఛనమైన వెల్ల గొడుగు

సితాపాంగము సం. వి. అ. పుం. నెమలి.

సితాభ(భ్ర)ము సం. వి. అ. పుం. కర్పూరము.

సితాది సం. వి. అ. పుం. పంచదార మడ్డి.

సితారు వి. వాద్య విశేషము.

సితార్జకము సం. వి. అ. పుం. 1. తెల్ల తులసి (వృ. వి.) 2. తెల్ల గగ్గెర (వృ. వి.).

సితాలిక సం. వి. అ. స్త్రీ. ఏనుగు జలగ.

సితావరము సం. వి. అ. పుం. శాక విశేషము.

సితాసితుఁడు సం. వి. అ. పుం. బలరాముఁడు.

సితి సం. విశే. 1. తెల్లనిది, 2. నల్లనిది.

సితి సం. వి. ఇ. స్త్రీ. 1. తెలుపు లేక నలుపు రంగు. 2. బంధనము.

సితికంఠము సం. వి. అ. పుం. నెమలి.

సితికంఠుఁడు సం. వి. అ. పుం. శివుఁడు.

సితుఁడు సం. వి. అ. పుం. 1. శుక్రుఁడు. 2. తెల్లనివాఁడు.

సితేతరగతి సం. వి. ఇ. పుం. అగ్ని.

సితేతరము సం. విశే. (అ. అ. అ.) నల్లనిది.

సితోదరుఁడు సం. వి. అ. పుం. కుబేరుఁడు.

సితోద్భవము సం. వి. అ. న. తెల్ల చందనము,

సితోపలము సం. వి. అ. పుం. స్ఫటికము.

సితోశీరము సం. వి. అ. పుం. వట్టి వేరు.

సిద్ద కిన్నెర వి. తంత్రీవాద్య విశేషము.

సిద్దాయము వి. 1. వెచ్చపు సొమ్ము నందు గూడఁబెట్టిన ధనము. 2. కప్పము. 3. వ్యయ విశేషము.

సిద్ది అధికబలము గల నీగ్రో జాతివాఁడు.

సిద్దియ వి. బుంగ వలె తోలుతోఁ గుట్టిన పాత్రము.

సిద్దీ వి. సిద్ది.

సిద్దె వి. సిద్దియ; తోలుతోఁగుట్టినపాత్రము.

సిద్ధకము సం. వి. అ. పుం. సాలవృక్షము. (వృ. వి.)

సిద్ధక్రియ సం. వి. అ. స్త్రీ. పరమహంస క్రియ.

సిద్ధజలము సం. వి. అ. న. పులిసిన బియ్యపు గంజి, బియ్యపు కడుగు.

సిద్ధధాతువు సం. వి. ఉ. పుం. పాదరసము

సిద్ధనది సం. వి. ఈ. స్త్రీ. ఆకాశగంగానది.

సిద్ధపఱచు స. క్రి. సంసిద్ధము చేయు.

సిద్ధపుష్పము సం. వి. అ. పుం. కరవీరము, గన్నేరు (వృ. వి.)

సిద్ధభైరవ తంత్రము 1. శివప్రోక్త తంత్ర విశేషము.

సిద్ధమగు అ. క్రి. 1. సన్నాహమగు. 2. సంపూర్ణమగు. ఉ. ... నా మనోరథం, బక్కడ సిద్ధమయ్యె ఫలమబ్బెను ... హంస. 1. 84.

సిద్ధము (√సిధ్) సం. విశే. 1. నెఱవేర్పఁబడినది, చేయఁబడినది, సాధింపఁబడినది, పూర్తి చేయఁబడినది. 2. పొందఁబడినది, ఆర్జింపఁబడినది. 3. జయించినది. విజయవంతమైనది. 4. స్థిరీకరింపఁబడినది. స్థాపింపఁబడినది, 5. ధ్రువపఱుపఁబడినది, నిరూపింపబడినది, దృష్టాంతీకరింపఁబడినది. 6. ప్రమాణీకరింపఁబడినది, హేతుబద్ధమైనది. 7. సత్యముగా నంగీకరింపఁబడినది. 8. నిశ్చయింపఁబడినది, తీర్మానింపఁబడినది. 9. చెల్లింపఁబడినది, తీర్పఁబడినది (ఋణము మొ.) 10. వండఁబడినది. 11. పక్వమైనది, పరిణతమైనది. 12. చక్కఁగాఁ గలిపి. వండి తయారు చేయఁబడినది (ఔషధము మొ.) 13. చేకూరియున్నది (ధనము మొ.) 14. వశపడియున్నది. (మంత్రము చేత) 15. లోఁబఱచు కొనబడినది. 16. నిష్ణాతమైనది, నిపుణమైనది. 17. శుద్ధము లేక పవిత్రము అయినది. (తపస్సు చేత) 18. విముక్తమైనది. 19. అతీంద్రియ శక్తుల గలది. 20. పవిత్రము, పుణ్యము. 21. దివ్యము అమరము, శాశ్వతము. 22. ప్రఖ్యాతము, సువిదితము. 23. ప్రకాశించునది, తేజరిల్లునది.

సిద్ధము సం. వి. అ. పుం. 1. అభియోగము. న్యాయ విచారణ. 2. ఒక విధమైన కండ చక్కెర. 3, నల్ల యుమ్మెత్త.

సిద్ధము సం. వి. అ. న. సముద్రలవణము.

సిద్ధయోగి సం. వి. న్. పుం. శివుఁడు.

సిద్ధరసము సం. వి. అ. పుం. 1. పాదరసము. 2. మణిశిల లోనగు ఔషధ విశేషము.

సిద్ధరసుఁడు సం. వి. అ. పుం. స్వర్ణయోగి, రసయోగి.

సిద్ధసాధనము సం. వి. అ. న. 1. అతీంద్రియ శక్తులను సంపాదించుట కొఱకు మాంత్రిక కర్మల నాచరించుట, 2. మాంత్రిక కర్మలందు గాని, రసాయనిక ప్రక్రియలందు గాని యుపయోగింపఁబడు ద్రవ్యములు.

సిద్ధసింధువు సం. వి. ఉ. స్త్రీ. దేవగంగ. (గంగానది)

సిద్ధసేనుఁడు సం. వి. అ. పుం. కుమారస్వామి

సిద్ధస్థాలి సం. వి. ఈ. స్త్రీ. మంత్రసిద్ధుని పాత్ర, కోరినప్పుడు కోరిన యాహార పదార్థములతో నిండియుండు పాత్ర

సిద్ధాంతకోటి సం. వి. ఇ. స్త్రీ. వాదమునఁ దార్కికమైన నిర్ణయముగాఁ బరిగణింపఁదగిన యంశము,

సిద్ధాంతకౌముది సం. వి. ఈ. స్త్రీ. పాణినీయ వ్యాకరణముపై భట్టోజీ దీక్షితులు రచించిన వ్యాకరణము.

సిద్ధాంతము సం. వి. అ. పుం. 1. వాద ప్రతివాదముల పిదప నిశ్చయపఱుపఁబడిన పక్షము. 2. నవనిధి జ్యోతిష గ్రంథములు. (శ. ర.) 3. పూర్వ వాద భేదము. 4. నిర్ణయము.

క. సంతతి యెడ తెగినంతన, సంతటి పుణ్యాగతు
లైన చెడతెగునని సిద్ధాంతము విను నా తమ్ముఁడ!
చింతి పను మొక్క తెలిపి చెప్పెద నీకున్. భోజరా.
6 49.

సిద్ధాంతి సం. వి. న్. పుం. 1. పూర్వ పక్షము ఖండించి సిద్ధాంతము స్థాపించువాఁడు. 2 శాస్త్ర గ్రంథములందు నిష్ణాతుఁడు. 3. మీమాంసా దర్శనము ననుసరించువాఁడు. 4. తత్త్వశాస్త్రము నెఱిఁగినవాఁడు.

సిద్ధాంతీకరించు సం. స. క్రి. సిద్ధాంతము చేయు.

సిద్ధాయము సం. వి. అ. పుం. కప్పము

సిద్ధార్థము సం. విశే. 1. తీఱిన కోరికలు గలది.

సిద్ధార్థము సం. వి. అ. పుం. తెల్లయావాలు

సిద్ధార్థి సం. వి. ఇ. పుం. ఒకానొక సంవత్సర నామము.

సిద్ధార్థుఁడు సం. వి. అ. పుం. తీరిన కోరికలు గలవాఁడు. 2. శివుఁడు. 3. బుద్ధుఁడు

సిద్ధాశ్రమము సం. వి. అ. పుం. 1. క్షేత్రవిశేషము. 2. ఋష్యాశ్రమము.

సిద్ధాసనము సం. వి. అ. న. యోగాభ్యాసమందలి యొక విధమైన యాసనము.

సిద్ధి సం. వి. ఇ. స్త్రీ 1. లాభము, ప్రాప్తి, సమగ్రత. సంపూర్తి. 2 జయము, వృద్ధి స్వస్తి. 3. ప్రతిష్ఠాపనము, స్థాపనము 4. నిరూపణము, నిదర్శనము, నిర్ణయము. 5. సామ్రాజ్యము, యాథార్థ్యము. 6. తీర్పు, నిశ్చయము, పరిష్కారము. 7. నిష్కర్ష, నిజము 8. చెల్లింపు, ఆనృణ్యము. 9. మందులు మొదలగు వానిని వండి తయారు చేయుట. 10. చిక్కు విడఁదీయుట, సమస్యలను బరిష్కరించుట 11. సంసిద్ధత 12. పరిశుద్ధత, పవిత్రత. 13. అతి మానుషశక్తి, (సిద్ధులు ఎనిమిది. అణిమ, మహిమ, లఘిమ. గరిమ, ప్రాప్తి, ప్రాకామ్యము, ఈశత్వము, వశిత్వము.) 14. మంత్రౌషధాదులవల్ల అతిమానుష శక్తులు సంపాదించుట. 15. అద్భుతమైన నైపుణ్యము లేక శక్తి. 16. సత్ఫలితము. 17. పరమానందము, మోక్షము. 18. అవబోధము, బుద్ధి. 19. విధానము, అంతర్ధానము 20. మంత్రపాదరక్ష. 21. ఒక విధమైన యోగము 22. ప్రయోజనము. ఉపయోగము. 23. పరిపూర్ణ జ్ఞానము. 24. దుర్గాదేవి పేరు. 25. శివుని పేరు. 26. ధరించినవాని నిచ్చవచ్చిన చోటికిఁ గొనిపోవు పావుకోళ్ళు.

సిద్ధించు సం. అ. క్రి. . తటస్థించు. 2. ఫలించు, ఈడేరు. 3. ఒడఁగూడు.

వ.... జన్మత్రయంబున దద్దర్శనంబు సిద్ధించు ననుట సిద్ధంబు. భోజరా. 6 312.

సిద్ధిదము సం. విశే. 1. విజయము నిచ్చునది. 2. అష్టవిధ సిద్ధుల నిచ్చునది.

సిద్ధిదుఁడు సం. వి. అ. పుం. శివుఁడు.

సిద్ధియాల వి. నేపాళదేశపు బ్రాహ్మణులలో నొక శాఖ.

సిద్ధుఁడు సం. వి. అ. పుం. 1. అణిమాదులైన యష్ట సిద్ధులు గలిగిన దివ్యపురుషుఁడు. 2. అతీంద్రియ దర్శనము గల ఋషి. 3. యోగి, ముని, ఋషి. 4. ఇంద్రజాలమునం దారితేరిన వాఁడు. 5. మంచి మేధ కలవాఁడు. 6. ముక్తుఁడు.

వ. యక్షపక్షి రక్షో గంధర్వ సిద్ధసాధ్య తపోధనాది వివిధామర విశేషంబులును· నార. 5. 117.

సీ. అట్లు కర్ణాకర్ణి నవ్వార్త విని భూమిఁ గల సిద్ధు లెల్ల నయ్యలఘువిద్యఁ బరికించు వేడుక నరుదెంచు చుండంగ .... భోజరా. 2. 140.

సిద్ధురాలు (సిద్ధ+ఆలు)=సిద్ధిపొందిన స్త్రీ.

తే. గీ. సిద్ధురాలు హేమావతీసితకరాస్య, వలపు రేఖాతిశయమై భవమును దెల్ప ...హంస. 1. 78

సిధ్మము సం. వి. అ. న. 1. మచ్చ, పొడ. 2. కుష్ఠవ్యాధి. 3. కుష్ఠపు పొడ.

సిధ్మల సం. వి. అ. స్త్రీ. 1. ఉప్పుచేప. 2. సిధ్మము గలది. 3. బొల్లి, పొడ.

సిధ్మలము సం. విశే. అ. అ. అ. 2. మచ్చలు గలది. 2. పొడలు గలది. 3. కుష్ఠువ్యాధి గలది.

సిధ్యము సం. వి. అ. న. పుష్యమీ నక్షత్రము.

సిధ్రక సం. వి. అ. స్త్రీ. వృక్షవిశేషము.

సిధ్రకారణము సం. వి. అ. న. దేవోద్యానము.

సిధ్రకి సం. వి. ఈ. స్త్రీ. లింగపొట్ల.

సిధ్రము సం. విశే. 1. పూర్ణము. శుభము. 2. సంరక్షణము.

సిధ్రము సం. వి. అ. పుం. వృక్షము.

సిధ్రుఁడు సం వి. అ పుం. పుణ్యపురుషుఁడు.

సినీవాలి సం. వి. ఈ. స్త్రీ. 1. చంద్రకళతోఁ గూడిన యమావాస్య, పార్వతి

సిపాయి హిం. వి. 1. కాలిబంటు. 2. భటుఁడు.

సిపారసు హిం. వి. 1. యోగ్యతా వచనము. 2. యోగ్యతాపత్రిక. (శ. ర.)

సిప్ర సం. వి అ. స్త్రీ. 1. స్త్రీ యొక్క కటిచక్రము. 2. మహిషి—గేదె. 3. ఉజ్జయినీ సమీపమునందలి యొక నది పేరు.

సిప్రము సం. వి. అ. పుం. చెమట, స్వేదజలము.

సిప్రుఁడు సం. వి. అ. పుం. చంద్రుఁడు.

సిబ్బంది హిం. వి. 1. సేవకులు. 2. సైన్యము.

సిబ్బి వి. 1. ఇత్తడి మున్నగువానితోఁ జేయఁబడిన అంచులులేని గుండ్రని పళ్ళెము. 2. మూఁకుడు 3. పళ్ళెక.

సిబ్బితి వి. సిగ్గు.

కం. ఇవ్వని దలిదంద్రులకుం, జెప్పఁగ వలె నంచుఁ గలఁప సిబ్బితి మిగులన్, ముప్పిరిగొనుచుం జైవయి, గవ్వ నొరుల చాటువారు గారే కన్నెల్. నీలా. 2. 80.

సిబ్బితికత్తె విశే. సిగ్గు గల యాఁడుది·

సిబ్బితికాఁడు విశే. సిగ్గు గల పురుషుఁడు.

సిబ్బిపళ్ళెక వి. వెడల్పు మూతిగల గంప.

సిబ్బిమనిమెకము వి. పసుఁగు.

సిబ్బియము (రూ. సిబ్బెము) వి. బొల్లి, పొడ.

సిబ్బుద్ది

వ. అని యనేక ప్రకారంబులఁ దమ్ము సిబ్బుద్ది నడలఁ బలుకుచున్న వారి నందఱం గటాక్షించి. కు. సం. 6, 18.

సిబ్బెత వి. సిగ్గు.

సిబ్బెము వి. (సిబ్బియము) 1. బొల్లి, పొడ. 2. శోఫ.

సిఖాండి సం. వి. ఈ. స్త్రీ. అగ్ని, మేడివృక్షము.

సిర సం. వి. అ. స్త్రీ. రూ. శిర. 1. నాడి. 2. బోలు నరము. 3. ఈనె.

సిరంగఁడు వి. శ్రీరంగఁడు.

సిరంగము వి. శ్రీరంగము.

సిరకా వి. 1. పులిమెట్టు. 2. పులియఁబెట్టిన కడుగు నీళ్ళు.

సిరము సం. వి. అ. పుం. పిప్పిలి కట్టె.

సిరము సం. విశే. చల్లనిది.

సీ. సిరమైన పచ్చకప్పురము గంధంబుతోడఁ గలిపి పాలిండ్లపై నలఁది యలఁది. విక్రమార్క. 4.162.

2. శిరస్సు·

వృషభగతిఁ గడ. గానిగా సిర మంటు నంపక కన్ను కన్నుఁ జేమేల యంతులు. వసు. 3. 148.

3. సీ. తెక్కలుగ్రేవం సిరవుమించుటకోడఁ దరపాల తకుకులు తడఁబడంగ. విక్రమా. 7 116.

సిరము వి. శిరస్సు.

సిరస్తాదారు హిం. వి. 1. ఒకానొక యుద్యోగి 2. లెక్కలు చూచువారికి పై యుద్యోగస్థుఁడు (శ. ర.)

సిరా సం. వి. ఆ. స్త్రీ. 1. రక్తనాళిక. ధమని —, గొట్టము వంటి పాత్ర. 3. ప్రవాహము. వఱు.

సిరా హిం. వి. కలముతోఁ గాగితము మున్నగువాని పై వ్రాయుట కుపయోగించు ద్రవపదార్థము.

సిరాజాలము సం. వి. అ. పుం. 1. కంటి యందలి ధమనులు ఉబ్బుట. 2. నాడుల సమూహము.

సిరాజి వి. ప్రవాహము. 2. ఒకానొక దేశము.

సిరాజి విశే. శ్రేష్ఠమైనది.

సిరాజీ వి. 1. సిరా. 2. సంపూర్ణమగు నాణెముకలది. 3. దేశవిశేషము.

సిరాణము వి. ఆయుధ విశేషము.

వ. సెలకట్టె పట్టెంబు సిరాణంబు చక్రంబు మొదలగు కైదువులు. ఉ. హరి. 4. 418.

సిరామోక్షము సం. వి. అ. పుం. ధమనులను ద్రుంచుట.

సిరావ్యధము సం. వి. అ. పుం. ధమనులను ద్రుంచుట.

సిరి వి. 1. లక్ష్మి. 2. సంపద. 3. శోభ.

ఆ. వె. అంత సీలఁగూడి ...... బలుగుదాశ్వేలువు తలఁకు లేని సిరులఁ దనరుచుండె. సీలా. 3. 112.

సీ. సొగసుగా విరివయల్ చుట్టి గట్టిగ విడ్డసిగ పెంపు వాఁడెంపు సిరుల సీవ. సీలా. 2. 50.

4. [illegible] యందు ముందుముందు వచ్చినవారికి చెప్పెడు గుర్తు.

సిరికమ్మి వి. అడ్డకమ్మి. 2. తోరణపుఁ గమ్మి.

సిరిగంధము వి. రూ. (శ్రీగంధము) 1. చందనము. 2. శ్రీ చందన వృక్షము.

వృషభగతి నగడ, అలసి యలసిరి గంధ మదరెడు వాసనాడ భుజంగి వగుడునె వసు. 3. 149.

సిరిగట్టు వి. శ్రీశైల పర్వతము.

సిరిచూలి వి. శ్రీపుత్రుఁడు, మన్మథుఁడు

సిరిమంతుఁడు విశే. శ్రీమంతుఁడు.

సిరివసుఁడు వి. విష్ణువు

సిరిసింగనాలవృత్తి బాలక్రీడా విశేషము (రూ. సిరి సింగణాలవృత్తి).

సీ. విసుతుఁ డెందేగిన వెనకెడ నన్న యున్నతి వాఁడు సిరిసింగనాల వృత్తి రా. వి. 2. 23.

సీ. చిట్లబొట్లకాయ సిరిసింగణావృత్తి. గుడుగుడు గుంచాలు కుందెనగుడి. శ్రీ కాళహస్తి. 3 83.

సిరోత్పాతము సం వి అ. పుం. 1. ధమనులకు సంబంధించిన వ్యాధి. 2. కంటికలఁక.

సిల వి. (రూ. సెల) నీరు పట్టు తావు.

సిలము సం వి అ. న. (రూ శిలము) ఉంఛవృత్తి.

సిలాజిత్తు వి. (రూ. సిలాజిత్తు) ఒకానొక మందు దినుసు

సిలుగు వి. 1. ఉపద్రవము

కం. క్రుమ్ములు బారులుఁ బోరిఁబోరి, తిప్పులఁ గఱువులను రాచసిలుగులఁ జెడియున్, జచ్చియుఁ బ్రజ కొంచెముగా, నెచ్చోట్లును బాడయగు మహీతల మెల్లన్. హరి. 9. 47.

2. హాని. 3. కష్టము

సిలువ వి క్రీస్తును బంధించి వధించిన కొయ్య.

సిల్హము సం వి. అ పుం. 1. చిల్లమద్ది. 2. అదుగు బంకతోఁ జేసిన సుగంధ ధూపద్రవ్యము.

సివంగి వి. 1. సివ్వంగి 2. సివంగివలె మండు కుక్క 3. కస్తూరి.

చం. పులియఁడు బూచిగాఁ దనుంబోతుంరా జను మంతిగాఁడు తెంగలు వసివంగి బైరవుఁడు ... ... మనుచ 4. 32.

సివము వి (రూ. సిగము) 1 ఆవేశము. 2. దైవము మేని మీఁదికి వచ్చుట.

సివమెత్తు అ. క్రి దైవావేశమగు.

సివరము సం. వి. అ. పుం. పసుఁగు.

సివా అవ్య. (రూ. సివాయి) తప్ప, కాక.

సివారు వి. (రూ. శివారు) పెద్ద గ్రామమునకుఁ జేరి యుండు చిన్న పల్లె.

సివిలు ఆం. విశే. ఆస్తి విషయమైనది. (శ. ర.)

సివ్వఁగి వి. సివంగి.

సిషాధయిష సం. వి. అ. స్త్రీ. 1. సాధించు కోరిక. 2. నిరూపించు కోరిక.

సిసల్ (లు) హిం. విశే. నిర్ధారణమైన (శ. ర.)

సిసువరకము వి. శుశ్రూష.

సిసువు వి. (రూ. శిశువు) బిడ్డ.

సిసువుఁడు వి. శిష్యుఁడు.

సిసృక్ష సం. వి. అ. స్త్రీ. సృష్టింపవలె నను కోరిక.

సిసృక్షువు సం. విశే. సృష్టింపవలె నన్న కోరిక గలవాఁడు.

సిసృప్స సం. వి. అ. స్త్రీ. పోవలెనన్న కోరిక.

సిసృప్సువు సం. విశే. పోవలెనన్న కోరిక గలవాఁడు.

సిస్తు వి. 1. కప్పము. 2. పన్ను. 3. రాజ సంవత్సర వేళ నిచ్చెడు కానుక. 4. అందము. 5. సొంపు.

సిహుండము సం. వి. అ. పుం. జెముడు. (వ్య. వి.)

సిహుల్లిక సం. వి. అ. స్త్రీ. కాళ్ళు చేతులు పగిలిన కుష్ఠువు.

సిహ్లకము సం. వి. అ. పుం. (సిల్హము. రూ.) ధూపము.

సిహ్లకి సం. వి. ఈ. స్త్రీ. (సిహ్లా) సాంబ్రాణి చెట్టు.

సిహ్లభూమిక సం. వి. ఆ. స్త్రీ. 1. సిల్హము. ధూపము.

సిహ్లము సం. వి. అ. న. 1. సిల్హము. 2. ధూపము.

సిళ్ళు వి. (సిడులు) 1. ముల్కోల. 2. అంకుశము. 3. ఇరికోల.

కం. చెలులు విడు మనిన పలుకెద, గొలువిం గొని చూడినట్లు గొని కాలఁగ బిట్టలుఁ గోవ వహ్నిఁ బాచెం, బులుచులి మదకరికి సిళ్ళు మాపిన్ట్లఁగిన్. కు. సం. 10. 144.

సీ

సీ (అవ్య.) జుగుప్సా సూచకమైన యవ్యయము.

సీ వి. శ్రీ, సంపద (శ. ర.)

"సీ రాము సేన వాలు మెకంబుల్" మను. 4 ఆ.

సీకరము సం. వి. అ. పుం. తుంపరులుగాఁ బడు వాన తుంపర (శీకరము).

సీకాయ వి. శీకాఫలము. నూనె మొదలగువాని జిడ్డును పోగొట్టు దినుసు

సీకారి వి. గాయకుఁడు.

సీత సం. వి. ఆ. స్త్రీ 1. శ్రీరాముని భార్య. 2. నాఁగటి చాలు. 3. దున్నఁబడిన భూమి. 4. గంగ (తూర్పు శాఖ). 5. మద్రపతి కేతనపు గుర్తు. 6 వ్యవసాయము. 7. ఇంద్రుని భార్య. 8. ఉమ. 9. లక్ష్మి. 10. మద్యము.

సీతభేది వి. ఆమవిరేచనము.

సీతాకోకచిలుక వి. చిత్రవర్ణమయమైన పెద్ద రెక్కలు గల యొక పురుగు.

సీతాద్రవ్యము సం. వి. అ. న. వ్యవసాయపుఁ బనిముట్లు.

సీతాధ్యక్షుఁడు సం. వి. అ. పుం. వ్యవసాయ పర్యవేక్షకుఁడు.

సీతా(తి)నకము సం. వి. అ. పుం. బటాణి గింజ.

సీతాపతి సం. వి. ఇ. పుం. శ్రీరాముఁడు.

సీతాఫలము సం. వి. అ. పుం. 1. ఫల విశేషము. 2. సీతాఫలపు చెట్టు.

సీతాభోగములు (బహు) సం. వి. అ. పుం. శాలి ధాన్యము.

సీతి వి. శైత్యము.

సీతు(వు) వి. 1. చలికాలము.

సీ. వానయు సీతును వర్జించి ముందు సేపని గాక మున్న సస్యముల పంట లొందవెడు తలి నెత్తువది శత్రువయి. భా. శాం. 2 ఆ.

2. చలి.

సీతు సకలాంగకంబులు ప్రీతున్నము లయ్యెడు. భా. శా. 8. ఆ.

సీతోపీరము సం. వి. అ. పుం. వట్టి వేరు.

సీత్కారము సం. వి. అ. న. ఊపిరిని నోటితో లోనికిఁ పీల్చునప్పుడు చేయు ధ్వని.

(సిట్టూర్పు చలిబాధ మున్నగువాని నిది సూచించును.)

సీత్కృతము సం. వి. అ. న. సీత్కారము.

ఉ. నాన దొలంగి చుంబన మొనర్చుచు కాదొకం దొక్క చంద్రలి, కాననమోముఁ జద్రుఁ జప కాంతర బింబితుని బునఃపునః పానక పానకర్మము నెపంబునఁ జేసి తదోష్ఠ పల్లవం, బానుచు నాచరించెను సముచిత సీత్కృత చూత్కృతంబులన్. శృం. నై. 6. 188.

సీత్కృతి సం. వి. ఇ. స్త్రీ. 1. సీత్కారము. 2. రతి ధ్వని విశేషము.

సీత్యము సం. విణ. (అ. ఆ. అ.) దున్నఁబడినది (నేల).

సీత్యము సం. వి. అ. న. బియ్యము; వరిధాన్యము.

సీదరపుఁబెద్ద వి. ఆదిశేషువు.

సీదరము వి. (రూ. సీద్రము.) 1. ఎద్దడి. 2. శీర తనము. 3. సర్పము.

సీ. అనయంబు పడకతప్పని గోత్రపతు లెప్పుడును సీదరము తేలి యనఘభోగులు. వసు. 1 ఆ. 98. (చివరి రెండర్థములకు)

సీ. తరిత్రాడు సీద్రంబు పొం లంటి గాలిచే జడియు చందమున నంచలు భ్రమింప. పాండు 3. ఆ.

సీద్యము సం. వి. అ. న. సోమరితనము.

సీధుగంధము సం. వి. అ. పుం. 1. వకుళ వృక్షము. 2. మద్యవాసన.

సీధుపము సం. విణ. (అ. ఆ. అ.) మద్యము త్రాగునది.

సీధుపానము సం. వి. అ. న. మద్యము త్రాగుట.

సీధుపుష్పము సం. వి. అ. పుం. కదంబ వృక్షము. వకుళ వృక్షము.

సీధుపుష్పి సం. వి. ఈ. స్త్రీ. ధాతకి, ఆరెపువ్వు

సీధురసము సం. వి. అ. పుం. 1. మామిడిచెట్టు. 2. మద్యరసము.

సీధువు వి. (రూ. శీధువు) 1. పక్వమైన చెఱకు రసము నుండి చేయఁబడిన కల్లు. 2. మద్యము. 3. ఏనుఁగు కన్నుల యందలి మదము.

తరల. పదను మీఱ రసాలపేశల పల్లవావళి ముక్కునం, జిదిమి కుత్తుకబంటి తద్రస సీధువుంగొని చొక్కి వక్కొరదమ కోయిల గుంపు సార. 2. 110.

సీధుసంజ్ఞము సం. వి. అ. పుం. వకుళ వృక్షము.

సీధ్రిము సం. వి. అ. న. గుదము (?)

సీనా వి. మెత్తని చక్కెర.

సీపము సం. వి. అ. పుం. పడవ రూపమున నుండు యజ్ఞపాత్రము.

సీపి హిం. వి. ముత్యపుఁ జిప్ప.

సీమ సం. వి. అ. పుం. ఎల్ల, సరిహద్దు. 2. ఎల్ల క్షేత్రాదుల యెల్లలను సూచించు గుట్ట. 3. గుర్తు. 4. తీరము. 5. క్షితిజము. 6. పుఱ్ఱె యందలి వాని వంటి కుట్టు. 7. ఔచిత్య మర్యాద 8. అత్యున్నతి. 9. ఫాలము. 10. మెడ వెనుక భాగము 11. అండకోశము. 12. కేశాభరణము.

సీమ సం. వి. న్. స్త్రీ. 1. ఎల్ల, సరిహద్దు, పొలిమేర, 2. అండకోశము, 3. పెడదల 4. వరిమడి.

సీమ సం. వి. ఆ. స్త్రీ. 1. ఎల్ల. 2. ప్రదేశము. 3. పరిమాణము. 4. వరి మడి. 5. వృషణము. 6. ఉనికి 7. చెఱువు మొదలగు వాని గట్టు.

సీ. అమృత పూరాశ్చర్య తమవిరజానదీ సీమావరుద్ధ సంసృతి కథంబు. కళా. 8. 204.

చం. అలన యొకర్తు వగ్గు కృకలాసముఁ దేరఁగ దెచ్చివంచవన్, నలువకుఁ బంచె నట్టు నెలనాగ పదద్వయ మధ్యమంబునన్, నిలిపిన గాలుప్రాక నది సీవియ సీమకు. శృం. నై. 6. 111.

సీమంతకము సం. వి. అ. పుం. పాపట దిద్దుట.

సీమంతకము సం. వి. అ. న. సిందూరము, కెంపు.

సీమంతకుఁడు సం. వి. అ. పుం. ఒకానొక నరకవాసి.

సీమంతమండనము సం. వి. అ. న. సిందూరము.

సీమంతము సం. వి. అ. పుం. 1. పాపట.

శా.…… పౌరాంగనా, సీమంతంబులఁ బువ్వరేణు వునుమన్ సిందూర రేఖాకృతిన్. విక్ర. 1. 84.

2. గర్భ సంస్కారము 4, 6 లేక 8 వ నెలలో జేయునట్టి కర్మ విశేషము.

గీ. పొలఁతికిని గర్భ మేర్పడఁ బుంసవనము, మానుగా నాలు నెలలసీమంతవిధియుఁ, జేయఁదగు విజ్ఞా. కాం. 1. 14.

3. సరిహద్దురేఖ 4 పొలిమేర.

సీమంతితము సం. విశే. (అ. ఆ. అ) 1. పాపటవలె విడఁదీయఁబడినది. 2. గీఁతచే విడఁదీయఁబడినది.

సీమంతిని సం. వి. ఈ. స్త్రీ. ఆఁడుది, ముత్తైదువు.

సీ. సుమతి సీమంతినీ కమనీయ శశికాంత పాంచాలికా శతభానుఁ డగుచు. విక్ర. 1. 163.

సీమంతోన్నయము సం. వి. అ. పుం. 1. సీమంతము. గర్భవతులకు 4 వ 6 వ లేక 8 వ నెలలలో పాపట తీయు నుత్సవము.

సీమఅగిసె వి. ఒక విధమైన అగిసె.

సీమక సం. వి. ఆ. స్త్రీ. 1. చీమ. 2. చీమల పుట్ట. 3. వాలుక క్రింద నుండు కురుపు.

సీమకము సం. వి. అ. పుం. 1. వృక్షవిశేషము. 2. చీమలపుట్ట. 3. చీమ లేక చిన్న కీటకము.

సీమకరక వి. శ్లేష్మమును హరించు ఓషధి విశేషము.

సీమటపాకాయ హి. వి. చిన్నరకము టపాకాయ.

సీమరేఁగు వి. పెద్ద రేఁగుపండు (యాపిల్)

సీమలింగము సం. వి. అ. న. సరిహద్దు గుర్తు

సీమవంగ వి. రామములగకాయ (టొమాటో).

సీమాంతము సం. వి. అ. పుం. సరిహద్దురేఖ.

సీమాంతపూజనము సం. వి. అ. న. 1. గ్రామపు సరిహద్దును బూజించు నుత్సవము. 2. గ్రామపుఁ బొలిమేరకు వచ్చినప్పుడు నూతన వరుని సత్కరించుట.

సీమాలి వి. సౌభాగ్యవతి.

సీమాధిపుఁడు సం. వి. అ. పుం. పొరుగురాజు.

సీమానిశ్చయము సం. వి. అ. పుం. సరిహద్దు విషయమై చేయఁబడిన న్యాయస్థానపుఁ దీర్పు.

సీమాలింగము సం. వి. అ. పుం. సరిహద్దురేఖ.

సీమావివాదధర్మము సం. వి. అ. పుం. సరిహద్దు వివాదములకు సంబంధించిన న్యాయము.

సీమావివాదము సం. వి. అ. పుం. సరిహద్దుల విషయమై యేర్పడు తగాదా.

సీమావృక్షము సం. వి. అ. పుం. సరిహద్దు గుర్తుగా నుండు చెట్టు.

సీమాసంధి సం. వి. ఇ. పుం. రెండెల్లలు కలియు చోటు

సీమాసేతువు సం. వి. ఉ. పుం. సరిహద్దుగా నుండు గట్టు లేక వంతెన.

సీమోల్లంఘనము సం. వి. అ. న. సరిహద్దు నతిక్రమించుట.

సీతరము సం. వి. అ. పుం. నాఁగలి.

సీరకుఁడు సం. వి. అ. పుం. సూర్యుఁడు.

సీరధ్వజుఁడు సం. వి. అ. పుం. జనకుఁడు.

సీరపాణి సం. వి. ఇ. పుం. బలరాముఁడు.

సీరము సం. వి. అ. పుం. 1. నాఁగలి. 2. జిల్లేడు మొక్క.

సీరయోగము సం. వి. అ. పుం. ఎడ్లను నాఁగలికిఁ గట్టుట.

సీరవాహకుఁడు సం. వి. అ. పుం. కర్షకుఁడు.

సీరాంగము సం. వి. అ. న. నాఁగటి కట్టు.

సీరాయుధుఁడు సం. వి. అ. పుం. శివుఁడు.

సీరాసనము సం. వి. అ. న. సీరము.

సీరి సం. వి. న్. పుం. బలరాముఁడు.

గీ. వరుస నయిదు బాణంబుల నటు సీరి. భా. హరి. 8. 78.

సీరుఁడు సం. వి. అ. పుం. సూర్యుఁడు.

సీర్ణము సం. వి. అ. న. చల్లబడినది.

సీల రూ. చీల. మేకు, మొ౦.

సీలంధము సం. వి. అ. పుం. ఒక విధమైన చేప.

సీలమండ వి. (రూ. చీలమండ) చరణ గ్రంథి.

సీలము సం. వి. అ. న. నాఁగలి.

సీలు ఇం. వి. 1. ముద్ర. 2. అచ్చుపోఁత. 3. తిరుగుట.

సీవకుఁడు సం. వి. అ. పుం. కుట్టువాఁడు.

సీవనము సం. వి. అ. న. 1. బట్ట మొదలగువవి కుట్టుట. 2. కుట్టు.

సీవని సం. వి. ఈ. స్త్రీ. 1. సూది. 2. గుజ్జము గుద స్థానము క్రింది భాగము.

సీవిరి వి. ఆలవట్టము. 2. వింజామర. 3. కల్లు.

సీసకము సం, వి. అ. న. 1. సీసము. 2. సత్తు 3. మల్లబంధ విశేషము.

వ. వాసుదేవుండు సీసకంబు పూఁచినదై వేయుఁడు. ఉ. హరి. 3. 64.

సీసజము సం. వి. అ. న. సిందూరము.

సీసము సం. వి. అ. న. 1. సీసకము. 2. సత్తు 3. ఛందో విశేషము. 4. వెట్టి. 5. రోషము.

సీసా వి. గాజు పాత్ర విశేషము.

సీహుండము సం. వి. అ. పుం. జెముడు చెట్టు

సు

సు ఉపసర్గము. 1. మంచి. 2. తగిన. 3. పూర్ణము. 4. సమృద్ధము. 5. ఆశ్రమము. 6. అందమైన.

సు = చు. అవ్య.

చు అను నవ్యయము కళల మీఁద గసడదవాదేశముచే సు అగును చూ; చు.

సుంకపుఁగానులు అడవుల నుండి కట్టెలు మొ. తెచ్చుకొనుటకై చెల్లించెడి రొక్కము,

చం. వలనగు పుట్టగోఁచి బిగివాళ్ళును సుంకపుఁగానులు న్విశా, సిలు కరసాన గొడ్డలియు జిక్కము నన్ సొరకాయ బుఱ్ఱలోఁ, జలిదియు నుంచి బంధుజన సంతతి దర్శనభీతి లోఁగుచున్. గెళవుఁ జూచుకొంచు నరిగెన్ కాననంబునకై రయంబునన్. శుక. 3. 248.

సుంకమడుగు సుంకమిమ్మని నిర్బంధించి యడుగు.

సీ. ... నవ పించమయ భూష లవధరించి నటించు వంకజాతుని చెల్వు సుంక మడిగి; ... మను. 3. 19

సుంకము (సం. శుల్కమ్. ప్రా. సుక్కో. సుంగో. క. సుంకె.) వి. వర్తకుల పైని విధించెడి పన్ను.

సీ. తే గీ. .. సుంక మన దాణ మనఁగను శుల్క మెసఁగు ... అం. భా. 2. 192.

సీ. ...ధాన్యములు సువర్ణాదాయములును దుర్గాదుల నుడియు బేహారుల సుంకములును. ఉత్తర హరివం. 1. 67.

2. వివాహము నందుఁ గన్యక కిచ్చు ధనము.

ఎ. గీ. ఉంకువన నోలియనఁగను సుంకమనఁగను బైఁడి యనఁగన్యకాశుల్క వాచకముగు. అం. భా. 2. 179.

(సంకవంగ అని ముద్రిత పాఠము)

3. ప్రతిబంధము.

చం. అతఁడు తదల్ప పాపఫల మందుట సుంకము తీఱిపోయి త, చ్ఛతదళపత్ర నేత్రునకుఁ జాఁగిలి మ్రొక్కె. ఆము. 6. 44.

సుంకము పట్టు, పన్ను రాఁబట్టు.

చం. సుంకము పట్టువభాంకు రాంకము. శృం. నై. 5. 102.

సుంకరి వి. శుల్కాధికారి, పన్ను రాఁబట్టువాఁడు. (సుంకము + అరి)

సీ. ... శుల్కాధికారి, చనును సుంకరి యనఁగను ... అం. భా. 2. 183.

కం. నమ్మకు సుంకరి జూదరి. సుమతి. శ. 62.

కం. నరకమ్మెడు బేహారులు, నరపతి సుంకరుల కెక్క నమ్మిక తోడన్, నరకమ్మిన సొమ్మునఁదా, రరువది యగు పాలు సుంకమీఁదగుఁ బ్రీతిన్. విజ్ఞా. ప్రాయ. కాం. 83.

సీ. కాలంబు పేరి సుంకరి యంబరంబునఁ దొడిచి నట్టి యరుణముద్ర యనఁగ. (సూర్యోదయ వర్ణనము). రాజవాహన. 4. 29.

కం. నీ నడకలు గంటఁగదే, కానవవే నగరఁ జెప్ప కొంచెద ని, న్నేనంచుఁ గుంటిసుంకరి, పూనిక జెదరించుఁ బోలఁతి బొమముడి వెట్టన్. కు. 8. 256.

గీ. మాట నిలకడ సుంకరి మోటకేల, చెవిటివానికి సత్కథాశ్రవణ మేల. రామ. 4. 68 ప్రా.

సుంకరీఁడు వి. (సుంకరి+ఈఁడు) శుల్కాధికారి, సుంకము తీయువాఁడు.

కం. అడిగిన పతితో నిట్లను, దడవాయెను సుంకరీఁడు తమ లెక్కలకై పడియున్నాఁడిదె కనుమని, పడఁతి యతనిఁ జూపఁ జూచి భయ ముప్పొంగన్. హంస. 4. 115.

సుంకీఁడు వి. శుల్కము పుచ్చుకొనువాఁడు, పన్ను రాఁబట్టువాఁడు.

ద్వి. లెంకరామంచయ్య లీల మీనగరి, సుంకీఁడు సుంకేశుబంకయ్యగారు. బస. పురా. 2 ఆ. 87 పు. 488 ప.

సుంకు వి 1. సస్యకుసుమరజము, పుప్పొళ్ళ, రజస్సు, దుమ్ము.

సీ.... సస్యకుసుమసఁజ్ఞ చను సుంక నంగను... ఆం. భా. 2. 187. ప్రా.

మ. బిరుదున్ గంటలు గట్టి సుంకు పెలయన్ బింకంబుతో నెంతగాఁ, గటకల్ జూపెను బోదుదన్ వికిసి ప్రుక్కన్ ప్రాలుచున్ గంకిగాఁ, బరుచొందం దెగువం తెగాఁ గమల గర్భంబుల్ దృణప్రాయమై, నఁసీజానన జ ఘికా ప్రతిభ కెంచన్ సాటిరా నేర్చునే. ఉత్తర హరిశ్చం. 5. 58. ప్రా.

ద్వి కరమూల యుగళి బంగరు సుంకు రాల విరిబంతి కెంగేల వికసింప మఱియు. ద్వి. పద్మ 2 57. ప్రా

మ. అనుచుం గాంచన కింకిణీరవముతో నాబద్ధమాల్యాసితో, మినుకుల్ దట్టపుఁ బట్టెనామములతో మేలుక్కువన్ బోసి తె, చ్చినదుడ్లున్ గుదికోలలుం దరుముచున్ జేకోల్దులన్ మోది యొ, క్కనిఁ బోనీయక సుంకు రాలిచిన రక్తస్రావగాత్రంబునన్. శ్రీరంగ. 3. 98 ప్రా.

2. ప్రతిబంధము.

సీ. మీసలఁ బుట్టిచి మొలుఁగులఁ బుట్టించి కుత్తుకఁ బుట్టించి సుంకరించి. కవిక. 3. 47. శ. ర పా.

3. పెండ్లియందుఁ బళ్ళెమునఁ బోసి వధూవరుల మీఁద చెరుగు వడ్లపొట్టు.

కం. కంకణరాజత్కరులకుఁ, బంకజ నేత్రులకుఁ బుణ్యభాగులకు మమా, శంకర భక్తుల కవ్వడు, సుంకులు చల్లిరి శశాంక సుందర వదనల్. బ్రహ్మోత్తర. 8. 170.

కం. పల్లవపాణులు గొందఱు, పళ్ళెరములఁ బూని ఁవలబంగరు గాజుల్, ఘల్లురన సుంకుఁ జెరిగిరి. యల్లోనేరేడటంచు న య్యింతికున్. ప్రబం. 1. 151.

వ. జెగ్గురు పెండ్లికొడుకునకు సుంకులు చల్ల ఘనవేదికా సమాజంబు. చంద్రికా. 4. 68.

కం. సుంకులు జెరిగిరి మునివర, పంకజలోచనలు సువ్విపాటనలోలే, యంకురము లెత్త సత వారింకను వివనలె నటంచు రేమునవ్వత్రిన్. పా. 5. 121.

వ. ఇరుగెలంకుల కుంకుమపు సుంకుల వెదజల్లు బింకెపు చంకల పొంకంబును. ప్రబం. . 7.

సుంకేసరి వి. వృక్షవిశేషము.

సీ గొగుపొగడములు గోరంటలును బెద్దవెలము సుంకేసరి వెల్లి చిక్కి. హంస. 4. 1 .

సుంకేసల సుంకాసరి, అని బ్రౌ.

సుంకేసలము వి. వృక్షవిశేషము.

సుంత వి. కొంచెము; ఇంచుక.

కం. ఏ నింతవాఁడ నేనయి, పూనుదునఁట యొద్దిగాకపోయెడు నని సుంతైన ఫల మంద రిఱదు మానవులక కాదు విను మమర్త్యులకైనన్. పాండురంగ 5. 238.

ద్వి. చూడు మేమందు నీచుఁడ సుంతలోన, నాడు దానిది యును ంటకపోదు. సారంగ. 1. 81 పు. 9. పం.

సీ. వరశంఖ పూగసంపద గళస్థము నీకు సతిలోఁకముకి సుంత సమలరాదె. చంద్రికా. 6. 133.

సుందరము సం. విణ. (అ. ఈ. అ.) 1. అందమయినది. 2. అందఁ బాత్రమయినది.

సుందరి సం. వి. ఈ. స్త్రీ. 1. అందగత్తె. 2. ఒకానొక చెట్టు.

సీ. చిటిగాఁడు సుందరి చికిల్లిదుమ్మయుఁ దెల్లదుమ్మల్లిందకళ్ళ తొట్టి. హంస. 4 9.

సుకంటక సం. వి. ఆ. స్త్రీ. ఔషధమునకుఁ బనికివచ్చు నొక మొక్క (వృ. వి.).

సుకందువు సం. వి. ఉ. పుం. గజ్జి, చీడ.

సుకందకము సం. వి. అ. పుం. ఉల్లి.

సుకందము సం. వి. అ. పుం. 1. ఉల్లి. 2. తృణవిశేషము. 3. చిలకడ దుంప.

సుకత సం. వి. ఆ. స్త్రీ. సాధువు కాని యావు, ఒట్టియ. (శ. ర.)

సుకదట్టము వి. చిలుకవచ్చ వన్నె గల బట్ట.

రగడ. గింటెంబులు బతి సిల్దసలీలను గిము కాఁకులు సుకదట్టమ్ములు ... కలిగిన పలు వన్నెల పట్టుఁబలు. కవి. 8. 185.

సుకము (సం. సుఖమ్) వి. హాయి.

సీ. తే. గీ. ... హాయి సుకము సుమాళమం చనఁగ సుఖము .... ఆం. భా. 1. 93.

ద్వి. వకవకలై యింతవ్రతము దక్కినను-సుకము దక్కఁబోయెఁ జూచిరే యనుచు. ద్వి. ప. మ. 4. 302 పు. వ్రా.

సుకర సం. వి. ఆ. స్త్రీ. సాధువైన యావు; తేలికగా మాలిమియైన యావు.

సుకరము సం. విణ. (అ. ఆ. ఈ. అ.) సులభమైనది, సులభముగాఁ జేయఁదగినది.

సుకరము సం. వి. అ. న. వితరణము; ఔదార్యము; ఈవి.

సుకర్మము సం. వి. న్. న. 1. మంచిపని. 2 ఒక గ్రహయోగము.

సుకర్ముఁడు సం. వి. న్. పుం. 1. ధర్మకర్మము చేయువాఁడు. 2 విశ్వకర్మ.

సుకలుఁడు సం. వి. అ. పుం. దాతయు, భోక్తయునైనవాఁడు, దానధర్మముల చేత ఖ్యాతి గడించినవాఁడు.

సుకవాసి విణ. కష్టపడక సుఖముగా నుండువాఁడు.

ద్వి. ధనరాశి యిచ్చోటఁ దఱలక యిత్తు, నొక విచారము మాకు నొదవె నీరాజు, సుకవాసి పని పంద చూపు గుజ్జంబు. హంస. ఉత్త. 1 96. వ్రా.

సుకసుకము వి. మిక్కిలి సుఖము. (సం. సుఖసుఖమ్)

ద్వి. లోలత వలచేతిలో నిమ్మపండు, లీల శోభింప లాలితమైన భవమున సుకసుకంబున నుండి ప్రుక్కక దావఁ గెకరిఁ చెరవు విధి గెలువ నీ వశమె. వవ వాథ. 1. 67 పు. 15 పం.

ద్వి. సుకసుకంబున నుండి సుత సోదరాది, సకల బాంధవులతోఁ జావఁగోరెదవు రం. రా. అర. కాం. 171 పు. 7 పం. వ్రా.

సుకాండము సం. వి. అ. పుం. కారవేల వృక్షము. (వృ. వి.).

సుకాండి సం. వి. న్. పుం. తుమ్మెద.

సుకాండిక సం. వి. ఆ. స్త్రీ. కాండీరలత

సుకాష్ఠము సం. వి. అ. న. వంటచెఱుకు

సుకారి వి. ఎద్దులమీఁద సరకెత్తికొని యూరూరు తిరిగి వర్తకము చేసెడి యొక జాతి.

సీ. ఆడుబిడ్డ సుకారియల్లుఁడు పింజారిమఱఁదలు గోడలు మారువాడి. శతకము. శర.

సుకించు (సం. సుఖించు) అ. క్రి. సుఖపడు. క్షేమముగా నుండు.

కం. వినుగులు మేమును నీదయ, నని కొప్పండ వడవిఁ గడపు చల్లఁగ దలకె, ద్దెస బ్రొద్దు వోవుచు చెలుఁగక, యొకపరిగీముల సుకించి యుంటిమి సామీ. రామేశ్వరమా. 5 69. వ్రా.

సుకిని వి. సుఖవతి.

సుకియ వి. అ. భక్ష్యవిశేషము, బూరెలు అని వ్రా.

ద. అప్పములు వెన్నప్పములు సుకియ లమృతకలశంబులు లాగులు చక్కెరబూరు లుక్కెరలు ప్రబం. 1. 1 2.

మ. ఇడి రమ్మోని కుపాయనంబులు మనోభీష్టంబుగా బూరియల్, వడలుం జక్కెర కజ్జికాయలును లాడ్వాలుక్కెరల్ పూర్ణపుం, గుడుముల్ గారెలు బెల్లమండిగలు నౌఁగుల్ కమ్మచాఁపట్లు నూఁటిడులున్ దోసెలు నప్పముల్ సుకియలున్ హేరాళమై కన్పడన్. రామా. 2. 115 ప్రా.

సీ. కుడుములు సుకియలుఁ గడియుంపు టట్లు వెన్నప్పాలు వడియంబు లప్పడాలు. కళా. . 81. ప్రా.

సుకియించు అ. క్రి. సుఖించు.

ఎ గీ. గుండియలు మ్రింగి దిగకున్న గ్రుడ్లు మిడిచి ధరణిఁ బొంలాడు పెనుముదిసయ్యములును, ముడుచు వంజుళ్ళు ముచ్చటమునుఁగ మెసఁగి, చొక్కి సుకియించు ఒలితంపురక్కనులను. మైరా. 3. 142. ప్రా.

సుకుందకము సం. వి. అ. పుం ఉల్లి.

సుకుమార సం. వి. ఆ. స్త్రీ. 1. దొంతరమల్లె. 2. అరటి.

సుకుమారము సం. విణ. అ. ఈ. అ.) 1. మృదువైనది. 2. అందమైనది. 3. లేఁతది.

సుకుమారము సం. వి. అ. పుం. 1. శాలిధాన్యము. 2. ఒకవిధమైన చెఱకు గెడ 3 శ్యామాక ధాన్యము. 4. ఉవాలు. 5. అడవి సంపఁగి.

సుకుమారము సం వి అ న. తమాలపత్రము

సుకుమారి సం వి. ఈ స్త్రీ వనమల్లిక (వృ. వి.).

సుకుమారుఁడు సం వి. అ. పుం. 1 లేఁతవయస్సువాఁడు. 2 యువకుఁడు 3. అందగాఁడు.

సుకృతము సం. విణ అ. ఆ అ. 1. చక్కగాఁ జేయబడినది. 2. పూర్తిగాఁ జేయఁబడినది. 3. యోగ్యముగా నిర్మింపఁబడినది. 4. సహాకరింపఁబడినది 5. పవిత్రమైనది, పుణ్యమైనది. 6. అదృష్టవంతమైనది.

సుకృతము సం. వి. అ. న. 1. ధర్మకర్మము, మంచిపని. 2. పుణ్యము. 3. అదృష్టము, శుభము. 4 ప్రతిఫలము, లాభము

సుకృతి సం. విణ న్. 1. మేలుచేయునది 2. శుభమైనది, పుణ్యమైనది. 3. తెలివిగలది, వివేకముగలది 4. ఉదారమైనది, దయగలది. 5. అదృష్టము గలది.

సుకృతి సం. వి. న్. పుం. 1. మంచిపనిచేయువాఁడు. 2. పుణ్యశాలి, అదృష్టవంతుఁడు, కృతార్థుఁడు.

సుకృత్తు సం. విణ. త్. తి. త్. 1. మేలుచేయునది. 2. లాభకరమైనది. 3. పవిత్రమైనది. 4. విజ్ఞమైనది, తెలివిగలది. 5. మంచియాగములు చేయునది.

సుకృత్తు సం. వి. త్. పుం. 1. నిపుణుఁడైన పనివాఁడు. 2. త్వష్ట.

సుకృత్యము సం. వి. అ. న. 1. మంచిపని. 2. సత్కర్మ.

సుక్కురుఁడు వి. (సం. శుక్రః) శుక్రాచార్యుఁడు.

ఆ వె. అనుచు దాని చందమంతయు నెఱిఁగించి, సుక్కురుండు పనుప నోఁకుజేఁడు, మరల దివి కఁగి మఱిమీఱికోటలు, గట్టనేసి మూఁకఁ గావు వెట్టె. అచ్చ. రా. యుద్ధ. 487, ప్రా.

సుక్కుళ్ళు (స్రుక్కుళ్ళు రూ.) వి. బ. ముడతలు.

సీ. మృదుతనూసుమవల్లి మిగులఁ గ్రాఁగఁ దొడంగె నీరైన మైపూఁత పేటులెత్తె, సొగసులేఁ జెక్కుల సుక్కుళ్ళు గనుపట్టె వదనారవిందంబు వాడుపాఱె. (సుక్కుళ్ళు ప్రౌ. పా) భోజసుతా. 2. 17.

సుక్రతువు సం వి ఉ. పుం 1. ఇంద్రుఁడు 2. మిత్రావరుణుఁడు 3. అగ్ని. 4. శివుఁడు. 5. సూర్యుఁడు. 6 సోమము.

సుఖ సం. వి ఆ స్త్రీ వరుణదేవుని రాజధాని.

సుఖంఘుణము సం. వి. అ. పుం. 1. ఖట్వాంగము. 2. కపాలము 3. అగ్రమునఁగల దండము.

సుఖంబు క్రి. విణ సుఖముగా.

ఆ ....రుజము వెలుఁగ కముం, భావమున సుఖంబు జీవితుంచె. భార. ఆది 4. 158.

సుఖంబుండు అ క్రి సుఖముతో నుండు.

ఆ. వె ఇట్టితలఁపు లుడిగి యింటికిఁ జని సుఖంబుండుమని పురోహితుండు పలుక, విని మనంబు

లోన వెలసిన వైరాగ్య, మగ్గలింపఁ బల్కి తతని తోడ జాహ్నవి. 4. 153. వ్రా.

సుఖచారము సం. వి. అ. పుం. ఉత్తమాశ్వము.

సుఖద సం. వి. ఆ. స్త్రీ. 1. దేవవేశ్య, అప్సర. 2. గంగానది. 3. జమ్మిచెట్టు (వృ. వి.).

సుఖదము సం. వి. అ. న. విష్ణుపదము.

సుఖబోధము సం. వి. అ. పుం. 1. సుఖజ్ఞానము. 2. సులభమైన జ్ఞానము.

సుఖభోగులు వి. బ. ధాన్యవిశేషము.

సీ. వచ్చునరుల్ రెడ్డిపాలవంకెలు సుఖభోగులు వచ్చ కర్పూరనరులు. హంస. 4. 128. వ్రా.

వ. సుఖభోగులు సన్నమూదులు గౌరవంకరాజనాలు కాటుకరేకులు.... ప్రబం. 1. 112. వ్రా.

సుఖము సం. విశే. అ. ఆ. అ. సంతోషకరమైనది. 2. తృప్తికరమైనది, ఇష్టమైనది. 3. మధురము అనుకూలము. 4. సులభము, సుకరము.

సుఖము సం. వి. అ. న. 1. ఆనందము. 2. తృప్తి. 3. దుఃఖరాహిత్యము. 4 సౌలభ్యము. 5 స్వాస్థ్యము భద్రత, ఆరోగ్యము, క్షేమము. ఐశ్వర్యము. 6. సౌకర్యము 7. స్వర్గము. 8. జలము. 9. ఇంద్రియములకు సుష్ఠుగా నుండునది.

సుఖము అవ్య. 1. ఆనందముగా. 2. స్వస్థముగా. 3. సుకరముగా. 4. శాంతముగా. 5. స్వేచ్ఛందముగా.

సుఖముండు మి. అ. క్రి. సుఖముతో నుండు.

తే. .. సురేశ్వరుఁడుదనదు, పురమునకు నేఁగి సుఖముండెఁ గురువరేణ్య! భార. శాం. 4. 153. వ్రా.

కం. ...అవిహా, దమ్మున సుఖముండిరి వినయమ్మొప్పఁగ శాలిహోత్రు వాశ్రమభూమిన్. భార. ఆది. 6. 227. వ్రా.

సుఖవర్చకము సం. వి. అ. పుం. 1. సజ్జీకారము. 2. క్షారము.

సుఖవాసము సం. వి అ. పుం. పుచ్చకాయ.

సుఖవాసి సం. వి. న్. పుం. 1. కారుబుడమ (వృ. వి.) సుఖముగా వసించువాఁడు.

సుఖశ్రవము సం. విశే. (అ. ఆ. అ.) 1. సులభముగా వినఁదగినది. 2. చెవికి ఇంపైనది.

సుఖసంకథావినోదంబులు వి రాజు కొలువు దీర్చి జరుపు ఇష్టగోష్ఠి.

(శ్రీ) మన్మహామండలేశ్వర కాకతియ్య గణపతిదేవ మహారాజులు ఓరుగల్లు నిజరాజధానిగా సుఖసంకథా వినోదంబులం బృథివి రాజ్యంబు సేయుచుఁడగా 1173 దుర్గిశాసనము. గు. జి.

సుఖసంగి సం. విశే (న్. న్. ఈ. నీ. న్) సుఖమునం దాసక్తి కలది.

సుఖస్పర్శము సం. విశే. అ. ఆ. అ. 1. ఆహ్లాదకరమైన స్పర్శ కలది. 2. సంతోషప్రదము. 3. రమణీయము.

సుఖాంతము సం. విశే. (అ. ఆ. అ.) 1. సంతోషమునఁ బర్యవసించునది. 2. అనుకూలము. 3. మైత్రీపూర్ణము.

సుఖాయతము సం. వి. అ. పుం. సుశిక్షితమైన అశ్వము

సుఖాయనము సం. వి. అ. పుం. సుఖాయతము.

సుఖావహము సం. విశే. (అ. ఆ. అ.) సుఖము గలిగించునది.

సుఖాశకము సం. వి. అ. పుం. దోసకాయ

సుఖాశము సం. వి. అ. పుం. 1. సుఖముగా భుజించుట. 2. ఆహ్లాదకరమైన ఆహారము.

సుఖాస్వాదము సం. విశే. (అ. ఆ. అ.) 1. మంచి రుచి గలది, ఆహ్లాదకరమైనది. 2. సుఖానుభవము.

సుఖి సం. వి. న్. పుం. 1. యతి. 2. సుఖము గలవాఁడు.

సుఖి(యిం)చు సం. అ. క్రి. సుఖపడు; సౌఖ్యమనుభవించు.

కం. ... ఆ, కుంజరసుతతో నక్కపి, కుంజరుఁ డొక కొన్ని యేండ్లు కూడి సుఖించెన్. ఉ. రా. 6. 89.

చం. ... ఈ ద్విజుం, డనయము లబ్ధజీవ్యుఁడు విరామయుఁడున్ దృఢయౌవనుండు నై, వనితయుఁ

దానుఁ గూడి శతవత్సరముల్ సుఖయించుచుండెడున్. మార్కం. 2. 135.

వ. ... వరు శిచరిత్రంబు విన్న రోషనిర్ముక్తులునై సుఖయింతుము. వరాహ. 5. 97.

సుఖైషి సం. విశే. ప్, స్. ఈ. ష్. 1. సుఖము నపేక్షించునది 2. సుఖమును ఆశించునది.

సుఖోదర్కము సం. విశే. (అ. ఆ. అ.) 1. సుఖమున పర్యవసించునది. 2. సుఖప్రదము. 3. సుఖోత్పాదకము

సుగంధ సం. వి. ఆ. స్త్రీ. తులసి (వృ. వి.).

సుగంధకము సం. వి. అ. పుం. 1. గంధకము 2. ఎఱ్ఱ తులసి (వృ. వి.). 3. నారింజ (వృ. వి.).

సుగంధము సం. వి. అ. పుం. 1. సువాసన. 2. గంధకము.

సుగంధము సం. వి. అ. న 1. చందనము. 2. నీలోత్పలము. 3. ఒక విధమైన సువాసన గల గడ్డి. 4. Small cumin seed.

సుగంధారుఁడు సం. వి. అ. పుం. శివుఁడు.

సుగంధి సం. విశే. సువాసన గలది. 2. పవిత్రమైనది. సుగుణములు గలది.

సుగంధి సం. వి. ఇ. పుం 1. మంచి వాసన. 2. పరబ్రహ్మము. 3. నూగుదోస (వృ. వి.). 4. ఒక విధమైన సువాసన గల మామిడి (వృ. వి.).

సుగంధి సం. వి. ఇ. న. 1. పిప్పలివేరు. 2. ఒకవిధమైన సువాసనగల గడ్డి. 3. ధనియాలు.

సుగంధిత్రిఫలా సం వి. ఆ. స్త్రీ 1. జాజికాయ, పోకచెక్క. 3. లవంగము.

సుగంధిమాల సం వి. ఆ. స్త్రీ. మావలి (వృ.వి.). శ.ర.

సుగంధిమూలము సం వి. అ. న. వట్టివేరు.

సుగంధిమూషికా సం. వి. ఆ. స్త్రీ. 1. చుంచు. Musk rat ?

సుగంధుఁడు సం. వి. అ. పుం. వర్తకుఁడు.

సుగతుఁడు సం. వి. అ. పుం. బుద్ధదేవుఁడు.

సుగమము సం. విశే. అ. ఆ. అ. 1. సుఖముగాఁ బొందఁదగినది. 2. సులువైనది 3. స్పష్టమైనది, సుగ్రహమైనది.

సుగమము సం. విశే. అ. ఆ. అ. (వ్యతి. దుర్గము) 1. చక్కగా నడచునది. 2. బాగసైనది, ఒయ్యారము గలది. 3. సుఖముగాఁ బొందఁదగినది. 4 సుబోధము, సుగ్రహము

సుగము సం. వి. అ. న. 1. మలము. 2. సుఖము.

సుగము వి. సుఖము, సుకము.

సీ.... సంతస మంచన సంతోస మంచన సఱు సంతోషంబు వెలయుసుగము.

తే. గీ. హాయి సుకము సుమాళమం చనఁగసుఖము అం. భా. 1. 38.

సుగవాసి = సుకవాసి. విశే. సుఖవాసి సుఖముగా నుండువాఁడు.

ఉ. వచ్చినఁ బెద్దరెడ్డి సుగవాసివి మేలిపుడైన నీవ కున్, వచ్చితె యంచు. శుక. 2. 443. ప్రా.

సుగహన సం. వి. ఆ. స్త్రీ. భూతపిశాచాదులు చొరకుండునట్లు యజ్ఞభూమిచుట్టు నిర్మింపఁబడిన ఆవరణ.

సుగాలము వి. ఆయుధ విశేషము.

తే. గీ. చిఱుతచెయ్యమ్ము గండక త్తిర తుపాకి గౌరకను సుగాలమును గ్రద్దగోళ్ళు బట్టె, చూరికాధా ధరించు న వీరుఁ డెవుడు హంస. 1. 205.

సుగిపట్టములు వి. బ. వస్త్రభేదము

వ .... శ్రీతోపులును శ్రీరామతోపులును జీబులును సుగిపట్టంబులును సన్నవలిపెంబులును. ద్వా. 3. 206. ప్రా.

సుగుడి విశే. సరసుఁడు, గుణవంతుఁడు, యోగ్యుఁడు,

తే. తలచి పట్టినశాలిమి వదల కిప్పు, డెన్ని చెప్పెదు తగవు వివేకతమున, మొనసి యూరకె రతిరంగమున కు రాని సుద్దు లివియేల చాలింపు సుగుడివౌదు. (సుగడి యని ముద్రితపాఠము) సారంగ. 2, 117 ప్రా.

కం. మునలి కపియించెనపు డ, య్యనికాక్షేత్రంబు రాజయక్ష్మ శోకం, బెనఁగ నశియింప నగు న ద్దెనఁబాలుఁడు సుగుడిగామి తెల్లమియౌ కదా! మను. 4. 31. ప్రా.

సుగుడితనము వి. యోగ్యత. మంచితనము.

గీ. అని విచారించు తనకు చింతైనశేక, సుగృహీతనామము మాకెల్ల యగుచుఁ దిరుగ నావిధము నెల్లఁ గడు దేవదేవి రోసి. విప్ర. 4. 15. ప్రా.

సుగృహీతనాముఁడు సం. వి. న్. పుం. 1. పవిత్రమైన నామము గలవాఁడు. 2. సార్థకనాముఁడు.

సుగృహీతము సం. విశే. అ. అ. అ. 1 గట్టిగాఁ బట్టుకొనఁబడినది. 2. ఉచితముగాఁ బ్రయోగింపఁబడినది. 3. తగినట్లుగా స్వీకరింపఁబడినది.

సుగ్గడి విశే. (ప్రా. సుగ్గమ్ = విదగ్ధితమ్ దేశీయ నామమాల) నీతి కావ్యుఁడు.

ఉ. ...సుగ్గడి వైతి నీ మొగము చూడగ నెట్టులు నేర్తు చెప్పుమా. దశకు. 4. 48. ప్రా.

సుగ్గడితము విశే (సం. సుఘట్టితమ్) సుఘట్టితము, తళుచయిన నేఁత గలది.

ఉ. కుమ్మలు హవ్యవాహములు గుత్తపు సుగ్గడితంపుఁ దోఁపు రెం,టమ్ములు. ఆం. కా. 2. 152. ప్రా.

చం. వడఁతి యొకర్తు చెందిరిక పావడఁగై తడియొత్తినదైన సు,గ్గడితపుజీలు నేత్ర మొక కామిని గట్టె నొసఁగ నంజకెం, పెడలిచి చిందు వెన్నెల వహించి పయోనిధి మండలంబు వె,ల్వడు మదు రాజు నానల కళానిధి యంబుగ్రహంబు వెల్వడన్. వసు. 5 81. ప్రా,

మ సిరిమై గోవజవాజి పూఁత కలిమిన్ కెంతన్ గుబాళింప గు,జ్జరి నిద్రాతగటీకురాళములలో సంపంగిపూఁబాన్పుతన్, సరిగంచున్ బనిపట్టు సుగ్గడితపున్ సయ్యాటపున్ గప్పులన్ దరుణుల్ గాంచిరి సౌఖ్య సంపద నికాంతశ్లేషలై యత్తటిన్. చంద్రాంగ. 4. 70.

సీ. బంగారు సరిగంచు రంగు సుగ్గడితంపుఁ దెలి దువ్వటము లెకలెకల నీన. ఘటికాచల. 2. 15.

సుగ్రాసము సం. వి. అ. పుం. సరసమైన యాహారము,

సుగ్రీవము సం. వి. అ. పుం. 1. మంచి మెడ గలది. 2. హంస. 3. ఒక విధమైన ఆయుధము, 4. శ్రీకృష్ణుని రథాశ్వములలో నొకటి.

సుగ్రీవుఁడు సం. వి. అ. పుం. 1, వీరుఁడు. 2. శివుఁడు 3. ఇంద్రుఁడు. 4. వాలి తమ్ముఁడు.

సుగ్లము సం. విశే. (అ. అ. అ.) మిక్కిలి యలసినది.

సుచకము సం. వి. అ. పుం. మొఱఁగెడి కుక్క.

సుచక్షువు(స్సు) సం. వి. స్. పుం. 1. మంచి కన్నులు గలవాఁడు. 2. వివేకము గలవాఁడు. 3. మేడిచెట్టు (వృ. వి.).

సుచరిత(త్ర) సం. వి. అ స్త్రీ. పతివ్రత.

సుచరిత(త్ర)ము సం. విశే. (అ. అ. అ.) మంచి నడవడి గలది.

సుచరిత(త్ర)ము సం. వి. అ. న. 1. సత్ప్రవర్తనము 2. సుకృతము; పుణ్యము.

సుచర్మము సం. వి. న్. పుం. భూర్జ వృక్షము (వృ. వి.).

సుచింత సం. వి. అ. స్త్రీ. గాఢమైన ధ్యానము.

సుచింతనము సం. వి. అ. న. సుచింత.

సుచిత్ర సం. వి. అ స్త్రీ ఒక విధమైన కాయ. (పొట్లకాయ?).

సుచిత్రకము సం వి. అ. పుం. 1. లకుముకిపిట్ట. 2. పొడలపాము.

సుచిరము సం. అవ్య. 1. చాలకాలము. 2. చాల సేపు.

సుచిరాయువు (స్సు) సం. వి. స్ పుం. శివ్యుఁడు; దేవత.

సుచూటి సం. వి. ఈ స్త్రీ. పట్టుకారు

సుచేలకము సం. వి. అ. పుం సన్నని వస్త్రము.

సుచ్ఛత్ర సం వి అ, స్త్రీ. సట్లెజ్ నది.

సుచ్ఛత్రుఁడు సం వి అ పుం. శివుఁడు.

సుజనత సం. వి. అ. స్త్రీ. 1. మంచితనము, సాధుత్వము, 2. సుజనుల సమూహము. 3 ధీరత్వము ఉదారత్వము.

సుజనుఁడు సం. వి. అ. పుం 1 సాధు పురుషుడు 2. దయ గలవాఁడు. ఉదారుఁడు. 3. ఇంద్రుని సారథి.

సుజన్మము సం. విశే. న్. 1. మంచి వంశమునఁ బుట్టుక గలది.

సుజలము సం. వి. అ. న. తామరపూవు

సుజాతము సం. విశే. (అ ఆ. అ.) 1. చక్కఁగాఁ బెరిగినది. 2. చక్కగా ఉత్పాదింపఁబడినది. 3. ఉన్నత వంశమునఁ బుట్టినది. 4. అందమైనది.

సుడాలము వి. అశ్వగతి భేదము.

తే. గీ. తనకుఁ బ్రతిదేవుఁ డెందు లేడనుచు నెమకు, పగిది తగునడ్డవేదెము ల్పరపి మఱియు, భంజళి మురళి ఝుళిపిఝుంపయు సుడాల, మనఁ గతు లెనఁగఁ జూపుచు హాళిమీఱ (సుధాలము· ముద్రిత పాఠము) ప్రబం. 1. 185. ప్రా.

చం. పతిగవిభుండు మింటిపయి భంజళికా మురళీ సుడాల వల్గితముల రా నెదుర్పడిన ఖేచరవర్గము లోనరించి యద్భుతముగ మ్రొక్క లేనగవుతోఁ గనుగొంచు .. పారి. 2. 102.

సుడి వి. 1. గాలిల చక్రభ్రమణము, బ. సుడులు, సుళ్ళు మొ.

చం. ...తాచకటతాకృతి సుళ్ళ మెలంగె గాడుపుల్. ఆము. 5. 123.

చం. కురిసిన క్రింది పుప్పొడులఁ గొంచు నగంబుల మీఁదికై పిశం, గరుచుల గొన్ని పెల్లగసె గాడ్పుల సుళ్. ఆము. 5. 124.

2. జలావర్తము.

వ. పూఁదేనియ కాలువ వాళ్ళ సుళ్ళంబడి వడివడిం దిరుగు కెంపు బొంగరంబులుం బోని మెట్టదామర మొగడులును. యయా. 4. 13.

స్రుక్కులు తరఁగలు పొక్కిలిసుడి. నీలా. 2. 17.

3. రోమావర్తము.

చం. అనువగు సుళ్ళ నొప్పు మలయానిలవాహము నెక్కి. మను. 6. 26.

4. వట్రువసుడి.

సీ. పట్టెవట్రువయును బరిపష్టి తలకట్టు గజిసున్న లియ్యయు సుడియు ముడియుఁ గలుగొన వ్రాయ పంబులు వ్రాయ వ్రాయఁ గొంకు కొసరుమలేతప్పుఁ గొనకయు దు లలితముక్తా ఫలాకార విలసనమున, మతిమంత్రివరుఁడు పాండురంగ. 1. 71.

5 కష్టము, బాధ.

కం. సుడి యెఱుఁగని హరి, సుడివడ సుడిగాలి తెఱంగు దక్కసుఁడు విసరెడి యా, సుడిగాలి ధూళి గన్నుల, సుడిసిన గోపకులు చెగడి సుడివడి రథిపా! భాగ. 10. 265.

6. రాజులకు కోటల నుండి వచ్చు ఆదాయభేదము.

సీ. ...ధాన్యములు సువర్ణాదాయములును దుర్గాదుల సుడియు జేవాకల సుంకములును ఉత్తరహరి శృం. 1 67.

7. అదృష్టము.

వ్యవ. వాని సుడి బాగున్నది. చూ. సుడిగొను.

సుడిఁబడు = సుడివడు అ. క్రి. బాధపడు, కలవరపడు.

ఉ. ....గ, ర్వాలసుఁడై సుడిం బడక. భాస్క. 11. 100. ప్రా.

సీ. వతనాభిసాభి సౌందర్య మెంచిన యంతఁ బలువివేకము సుడిఁబడఁ దొడంగె. శకుం. 4. 58.

సుడికయిదువ వి √సుడి చక్రము.

తే. గీ. వలమురి సుడికయిదువయుం బులుఁగు సిడము, పసిఁడిదువలువ కలిమి పడఁతుకయును, గలుగు మగఁడగు నిను మదిఁదలఁచినపుడె విడిచి చనుఁగదె బలుకోల లిడుమగములు. అ. రా. అరణ్య 114.

సుడికొల్పు స. క్రి. కష్టపెట్టు; బాధించు.

ద్వి. "సురుచిరావర్తంబు సుడికొల్పు నాభి, గురుచక్రములఁ దిరుగుడుపెట్టు పిఱుఁదు" ద్వి. పదమ. 1. 222 పు.

సుడిగట్టు √సుడి వి. చక్రవాళపర్వతము.

సీ తన యాన సుడిగట్టువెనుకఁ బర్వఁగఁ జాల తేజున మించె నేరాజు తాత. యయా. 1. 19.

సుడిగాడ్పు √సుడి. వి. సుడిగాలి (సుడివలె గుండ్రముగఁ దిరుగుగాలి)

ఉ. నేను మెఱుఁగుఁగా గొడుగునీడ వహించు వసుంధరాస్థలి, సీమనె యొక్క యాడెను విచిత్రగతిం దురగోత్తము లవా, భూవిభుఁడు తద్భ్రమములు నో యొడలెవ్వరి యక్కసించు వా, శ్చాయయవచక్ర చంక్రమణవాహములన్ సుడిగాడ్పు లిప్పుడున్. నైష. 1. 69.

సీ. సుడిగాడ్పు తేరిసల్పుటుఁ జుట్టలు వెట్టి గడిఁది మంటలు వెళ్ళఁ గ్రక్కె నగ్గి. ఉ.రా.6 286. వ్రా.

సుడిగాలి దే. వి. 1. సుడియు (చుట్టుచుట్టి వీచు) గాలి. వాత్య.

కం. కదువక్కులఁ గ్రేపుం బసు, గదువఁ దొడఁగె నొక్క సుడిగురు పాళ్ళరయం, బడువత్స వక్త్రి ఫేనము సుడిగాలిం దూలిపడియె పొదపై వనఘా! భార. శాం. 3. 5. 17.

తే. ఇల సుడిగి చుట్టుచుట్టి దుమ్మెత్తి యెగసి, పోయి తము ముందు సుడిగాలి .... ఆము. 4. 81.

2. ఒకానొకజాతి పందెపు కోడిపుంజు.

తే. (చిలుకు) ఒమ్మ సుడిగాలి చక్రంబు పంజర దరి, కూలముపిరఁగి వెలివక్క సాలువంబు కాశ రాత్ర్యంతకుఁడు పందెగాండ్రు మెచ్చంగ వెడు పేరుల పుంజుల గొని ముగించి. హంస. 8. 215.

సుడిగొను అ. క్రి. 1. కలతనొందు, బాధపడు.

శా. జాలిం బొందె బలాయముల్ సుడిగొనె న్వారంగముల్ సిచ్చె వే, గోలంబుల్ బెదరెన్ జమూరుగణ మాక్రోశించెఁ బంచాస్యముల్, తాలాంకావరజుండు మందరమహాధాత్రీధరం బెత్తినన్. హర. 6. 46.

కం. శూద్రుండు పిలిచె నేనియు. శూద్రుం దనుమతి యొసంగ శూద్రుఁడు చూడన్, శూద్రునియింట భుజించిన, శూద్రాదిక నీచజాతి సుడిగొండ్రు ద్విజుల్. శేష. 8. 18.

2. భ్రమించు, తిరుగు.

కం. బలువిడి మొఱయఁగ తతం, బులుఁ దలలుం బగిలివారి బొందులు సుడిగొం, చిలఁ గూలఁజూచి. భా. రా. యుద్ధ. 6. 12. వ్రా.

3. చుట్టుకొను, పెనఁగు.

సీ. సుడిగొని పెదలంగఁ గడఁగు క్రొత్తావి యల్లన మీఁది కెగయఁగ మొనలు విచ్చి. నిర్వ 6, 59 వ్రా.

కం. సుడిగాలి వచ్చి నిమ్మన్, సుడిగొని కొనిపోవ మింట సుడిసుడిగొనుచున్, బెగఁ దడరెడి నా ముద్దుం గొడుకా. భాగ. 10. స్కం. 68.

4. అదృష్టము ఫలించు.

చం. సుడిగొని రాముపాదములు సోఁకిన ధూళి వహించి రాయి యే, ర్పడ శోకకాంత యయ్యె నఁట వమ్మగనీతిని పాదరేణు వి, య్యెడ పడినోడ సోఁక విదియేమగునో యని సంశయాత్ముఁడై, కడిగె గుహుండు రామపద కంజయుగంబు భయమ్ము పెంపునన్. మొల్ల. రామా. అయో. 52.

సుడిగోరు వి. తంతి మీటుటకు బంగారు లోనగు వానితోఁ జేసి వ్రేలికి వేసికొనెడు గోరు.

ద్వి. శ్రుతిగూడఁ దంత్రులు సుడిగోళ్ళ మీటుచు. హరిశ్చ. 2.

సుడిపురువు √సుడి. వి. అరణ్యజంతువిశేషము.

తే. గీ. సుడిపురువు నుస్తెపదులును మిడుత మెదుకు, చెలుకుపాల్ పాలెరకుఁ గ్రోలి యరతిఁ గెంలి. ప్రబం. 1. 160.

సుళ్ళయ వి. తమలపాకుల బరువునందు సగము.

సుడియ విశే. తులువ శ. ర.

సుడియాఁడు అ. క్రి. పరిభ్రమించు

ద్వి. పుడమిలోపల సాలెపోలయుబండి. సుడియాడెనని చెప్పు చొక్కపుమాట, విధమాయె ముంచె నా విధమెల్ల దెలిసి. సారంగ. 2. 52 పుట 4. పం.

సుడియు అ. క్రి. తిరుగు, భ్రమించు.

కం. మాతతనయనారాచ. స్యూతములై నార బంబు లొఱలుచు సుడియన్, భూతలమునఁ బొరలుఁ దెరలు, వే తూలును జిట్టఁదిరుగు విచ్చుం జచ్చున్. భార. కర్ణ. 1. 88. వ్రా.

సీ. కరులదానంబులకు మధుకరము లెలఁగి, కుంజరమ్ములు నీరిలోఁ గ్రుంకియున్న. మీఁద సుడియుచునుండెఁ దుమ్మెదలు .... కుమా. సం. 1. 65.

ఆ. వె. గీము విడిచి సుడిని గిక్కురుమనకుండు, జీవు విడుచువేళ శివుని దలచు, మనసుగొల్పకయును

మాయచేఁ బొంగెడు, పాపవరులకేటి వరము వేమ. వేమ. 8. భా. 105.

2. ప్రసరించు, వ్యాపించు.

సీ. ఎడ మేని నెత్తావి సుడియంగఁ బయ్యెద సగము దూలించి పై మగుడఁ దిగిచి. భార. విరా. 2. 64.

సీ. అరుణాంఘ్రితలదీప్తి నవనీతలంబెల్ల ....తనులత సుడియునెత్తావి గైకొని సమీరుఁడు గంధవహుఁ డనురూఢిఁ దనర .... కుమార. సం. 6.690. ప్రా.

తే. అనుచుఁ గరములు మొగముల కడ్డమిడుచుఁ గోసినటువలె మనసున రోసి రోసి, క్రాసి యుమియుచు సుడియు దుర్గంధమునకు, నాసికలు మూసికొనుచు సన్యాసివరులు. వాల్మీకి. 2. 89.

సీ. క్రొవ్విరు లెసఁగి .... కమ్మవాతెఱవాసన గలసి కలయ నోడుముట్టుచు మూర్పులు సుడియుచుండు. కుమా. సం. 8. 9.

3. చుట్టుకొను, క్రమ్ము, వ్యాపించు.

సీ. మధుసమాకలిత మై ... తరుణిచే నొఁకినఁదావి నొంపిరివోవు తమ్మిసాఁ దగు సుగంధంబు సుడిసె. కుమా. సం. 3. 317.

వ. వెన్నెలలు అరవిరిచెందొవ మొగదలం బడి సుడియుచు. పారి. 2. 52.

కం. సుడి యెఱుగని హరి సుడివడ, సుడిగాలి తెఱంగు రక్కసుఁడు విసరెడి యా, సుడిగాలి ధూళిగమ్ముల సుడిసిన గోపకులు బెగడి సుడివడి రధిపా. భాగ. 10 స్కం. 265.

4. అడ్డువచ్చు, వచ్చు.

స్రగ్ధర. చొచ్చున్ గేహాంతరంబుల్ సుడిసిన మగలన్ జుట్టలన్ బిట్టుపట్టల్, వ్రచ్చున్ కాతాని ధారన్. ఉ. రా. 4. 82.

సీ. అంతంతఁ బసిబిడ్డలడ్డంబు సుడిసిన జంకించి మిన్నంటఁ జౌకళించి. భోజరా. 9. 25. ప్రా.

కం. తొడుకుఁ దివబోవు పసరము, బడిఁబోకుము తురగ గార్దభ ద్విరదాదుల్, వడచుపథంబున కడ్డము, సుడియకు దుర్జనులు మెలఁగుచో నిలువకుమీ. భోజరా. 6. 34.

గీ. దేవి యిటుగాక మఱియును లావు ముట్టి, బలియుబికరంబు జోగు గోపాళమనుచు, వీధికెవ్వారు సుడిసిన వెక్కిరించు, వయ్యనముగన్నకొయ్యగయ్యాళితల్లి. విప్ర. 3. 15.

5. డాయు, సమీపించు.

కం. నా వదనము కమలం బని, తావికి నొక మత్తషట్పదము సుడిసిన నే, నా వేగంబున దానిలు, బోవఁగఁ బోఁపఁగ ... దశకు. 4. 98.

సీ. ఉపహతి గావింప నొకకాక మేతెంచి, సుడియంగ బలుమాఱుఁ జోఁపి చోపి, కదుడయ్యుటయును. భా. రా. అయో. 164.

సీ.... సుడిసిన మొగమెత్తి చూడకుండు, పరాకు కుసుమబాణుని నైవఁగునిటుచేయు .... పాత్రముల్ నెత్తమాడు. ఆము. 1. 59.

(వి. రూ. ఇద్వ్యక్ర. సుడిసి, సుడిసెను. సుడిసెదను)

6. వీఁచు.

మ....నానాలతాం,తవనామోదముఁ బొందుచున్ సుడియు నిత్యంబుం గరం బిష్టమై. భార. ఆది. 8. 79.

సీ. కరువలి సుడియమిఁ గదలక చెన్నొందు నెఱవిరి తమ్ముల నుఱక తెగడి. భార. విరా. 2. 88. ప్రా.

సీ. దశదిశాంతరములఁ దఱచుగా విస్ఫులింగములు గ్రక్కుచు వడగాలి సుడియ. వరాహ. 2. 64.

7. సుడిగా వీఁచు.

ఆ. సుడియు గాలిఁ బువ్వుబోడి దన్నుఁ గప్పునో యనుచు బెగ్గలించు. విరా. 2. 304.

సీ. బడిబడిఁ గమ్మపుప్పొడి నిప్పుకలు చల్లి వెడవెడగా గాలి సుడిసె నేని. రాజశే. 3. 80.

ఆ. వె. కనినయప్పు డచటఁ గడునుగ్ర మగురక్త, వృష్టి గురిసె నుల్క లష్టదిశల బడియె, వఱకు లఱచె బిడుగు లుర్విని బడి, మ్రోసె గాడ్పుసుడిసె మాసె నినుఁడు. నిర్మ. 3. 56.

8. మెదలు, ఆడు.

సీ. సుధఁ జిందు మోవిపై సుడియు తేనియ లొల్కు శిరోదకన్యాయసార మెనయ. ఉత్తర. హరిశ్చం. 1. 34.

ఆ. వె. మాన్యతంబుగాని సుడియదు [illegible]

కోఁకఁగాల వాఁకు కొంకులేదు. భాగ. 9. స్కం. 848.

కం. అనిలుండ వయ్యు వయోధ్య వమనే యిల మెంగఁగ వంబుజముఖయుతు లా, జనులకడ సుడియ వేలా, వను నేచెద వింతచఁదమువం జవమానా! రామా. 6. 28.

9. చలించు, కదలు.

సీ. అలకలన్ దరుణుల నార్చుచు దారాడిచూపు వర్తకు లవ సుడిసె కోమలు .... కుమా. సం. 8. 179.

10. సంచరించు, మసలు.

ద్వి. చోరుల జారులఁ సుడియఁగనీక వాఁడల దండింతె వరలక పట్టి. రం. రా. అయో. కాం. 13 పు. 6 పం.

కం. ఆ కేసరి వర కేసరి, కాకున్న మదీయదేశ కావనగిరులన్, ధీరవారిపర్వీకర, నూకంనికరముల కెట్లు సుడియఁగ వచ్చున్. జై. భా. 7. 212.

తే. గీ. చూచి యా దివ్యపురుషుండ నూచు వేఁడి. చూపులకు జెంకెలకుఁ జెంత సుడియ వెఱచి. ఉ. రా. 4. 11.

11. లీనమగు, అడఁగు.

కం. చక్కెరయును అవటంబును గ్రక్కున మదకములయందుఁ గరగినరీతిన్, మిక్కిలి తనుఁగను ఘను మది, చొక్కుచు నానందజలధి సుడిసి వశించున్. సీతారా. 3. 58.

12. కలఁత నొందు.

కం. నీ కోడలు కొడుకున్నకై, శోకం బుడిగింపలేక సుడిసినయది యస్తోకబలంబునఁ దమ్ముఁడ, వే కదఁగనలయు కాలు విడిపించుటకున్. హరి. ఉ. 3. 46.

సుడివడు = సుడిఁబడు అ. క్రి. (సుడి + పడు) పరిభ్రమించు, (అవశతచే) గిఱగిఱఁ దిరుగు

కం. వడుచును లేచుచుఁ గాలుచు సుడివడుచును దెసలు గలయఁజూచుచు. భా. రా. అర. 2. 284.

కం. సుతునితల గరుడుఁడు కొని యరిగెడుఁ దెమ్మునిన కాతఁ డచటికిఁ జని త, ద్గురు దని లావాలతి సుడివడి, సురగాలిం బడిన చొప్ప చొరుగుము బోలెన్. జై. భా. 5. 83.

2. చుట్టుకొనుచు రాలు, పడు.

ఉత్సాహ. చుక్క త్రొక్కు డెక్కుడైన సుడివడంగఁ దొడఁగె. రామా. 6. 108.

3. ఆవర్తములు గలదియగు, సుడులుగలది యగు, సంక్షోభించు.

కం. సుడివడి యడలుచు బన్నము. లెడనూపక పొడమవంత వెలయఁగఁ గడలో, సుడుకుచు నుండెడి వారల, యెడ దారఁకుఁ గినియ బోలునే యెకి మీఁదా? అం. రా. యుద్ధ. 77.

సీ. తొగజేని పరివార మగుతార సంఘంబు శంఖరింఖన్మణిసరణిఁ జూప, జవనీతవారిదంతజలధర వ్రాతంబు తూలశైవలజాలలీలఁ దోప, సుడివడి తిరిగెడు సురవిమానశ్రేణు లెడనెడఁ బడువల వడువు దెలుప చంపూరా. 3. 20.

వ. వలిమించు గ్రుమ్మించు కొదులీఁది యీఁది పడిన దలి సుడివడుచు నొదలోమసోమరి గాలియల నోక పోకలకు మను. 3. 28.

4. చిక్కువడు.

తే. గీ. అనుచు లావణ్యనిధి కామిని సరోజ, నేత్ర తన కూర్మి గానరా నిలిచి నగ న, కానుకూల వాక్యముల అవారి గొలిపె న, సుంధరాధర్త చిత్తంబు సుడివడంగ. వరాహ. 6. 123.

సీ. ఒకచోఁ బువర్వను పూఁగె వృషముకొమ్మ సుడివడ్డ ముత్యాలజోగుపోలె. కాశీ. 1. 138.

5. కలఁతపడు, బాధనొందు.

చం. ...నీదు సైన్యముల్, సుడివడ భీష్ముఁడాఁకుటయుఁ జూచి మనంబున నాఁటదానితోఁ, బోడుతునె యంచు మార్కొనక పోయెఁ దొలంగి యతండు భూవరా! భార. భీష్మ. 2. 285.

కం. కురువంశము ద్రుంచుటకుం, బొరజాలక నామనంబు సుడివడియెడు. భార. ఉద్యో. 4. 36.

వ. కొడుకు చెడునదవడికి వదలుకడలిం బడి సుడివడియెడు తల్లిదండ్రుల. పాండురంగ. 3. 24.

శా. వైశంపాయనుఁ డెంతయున్ సుడివడెన్ వాడె

స్సుమ_తుం డతి, క్లేశం బొదిరి పైలకై మిమలు
దుఃఖ చెన్ మదిన్ దేవలుండు భీమ. 2. 69.

వ. అమ్మొన సిక్కువడియును సుడిపడియును గలంగియుఁ దొలంగియు. భార. ద్రోణ. 2. 18.

6. చెదరు.

కం. నిను గనినప్పుడెఁ గోలెను, దనమది సుడిపడఁగ
రామధరణీశుఁడుఁ జిన్ గను గొనఁ గోరెఁడు దద
యంజన దిర్యోధ పదిసెపైఁ బీచను మయ్యోధకున్.
భా. అర. 149.

కం. వేణీభుజకుచకుంభ, శ్రోణీభాగములఁ గొను
సుడిపడఁగ గదా, పాణిఁ గరుడించి వల్లవ, పాణికి
గర్భంబునందుఁ బ్రాపై నిలిచెన్. రామా. 3. 85.

సీ గళగళధ్వనులతోఁ గంఠశృంఖల లూడ్చి సుడి
పడఁ గుక్కల పడవిఁ గలిపి. మను. 4. 108.

7. సంక్షోభించు, తొట్రుపడు

వ.... బయలుపడి చేయునదిలేక యాకడకు మగిడి తలుము విచ్చుచుఁ ద ద్వార దాక్షిణయవత్పరాచీనక రాజ్ఞలై సుడివడు చెడం బోడము .... ఆము 4.85.

చం. అడరుచు హుంకరించుచు సహుంకృతిఁ జూపుచు
సస్త్రధారలన్, సుడిపడఁజేయుచున్ బెగడుచున్
బెగడించుచు నిల్వరించుచున్, గడఁగుచు గోసరిం
చుచు ముఖాముఖి నిల్చుచు బిట్ట దల్చుచున్, జడియక
పోరి రయ్యుభయ సైన్యములన్ గల యోధు లుద్ధ
తిన్. ఉ. రా. 4. 295.

8. దుర్బలమగు, నిస్సత్త్వమగు.

కం. కడిమిం దాకిన యుపడిఁ, బడు గడిచిన భంగి
హైనబమ్మటితోడన్, సుడిపడుచు నుండి కొండొక,
రడవునకున్ దెలిసి నిలిచి తాలిమికలిమిన్. భా. రా.
సుంద. 29.

సీ. అనికంబు వీఁడు వాఁ డనక యెక్కఁగ వేల్పు,
లేమఁగునకు వీపుగూనుబోయె, వరుసలు పెట్టి
దువాళింప సుడిపడి, వెలిమావు మోపదు వెనుక
కాలు. వరాహ. 10. 16. వ్రా.

9. తిరుగు, వెనుదిరుగు.

ద్వి. సుడిపడ కెగరక సొలయక జడు, వడక వెక్క
డక తప్పక జారుపోక. పండితా. దీక్షా. 61.

వ పెరవినరువిసరి యసురవరు కరాంగుళంబులు దెగనడిచె నడిచిన సుడిపడక మదమల దాటించిన. మను. 4. 115.

కం. నీచత్వమునకు దోయక, చూచిన తరులెల్ల
వేఁగి సుడిపడక కడున్, యాచన చేసి పదార్థము,
గోచరముగ సంగ్రహించుకొని వచ్చెదవన్. చంద్ర
రేఖా. విలా. 1. 56.

10. చెడు; నశించు.

సీ. చెరువు గట్టించిన శెట్టిధర్మం బెల్ల, సుడిపడ
కుండంగ నడుపుతల్లి. ద్వా. 4. 146. వ్రా.

కం. ఏ కర్మంబున విభుఁడగు, శ్రీకంఠుని యోగము
మయునిచే సుడిపడియెన్ వైకుంఠుఁ డేవిధంబునఁ,
గైకొని తత్కీర్తి చక్కఁగా నొనరించెన్. భాగ.
7 స్కం. 339.

సుడిపఱచు స. క్రి. √సుడిపడు. సుడిపడఁజేయు.

వ. తనవారి గ్రోలినవారి జఠరగోళంబులం గల సకల రోగంబు లిట్లు సుడిపఱతు ననుచందంబునం దంతరాంతరంబులు సొచ్చి సింహ శరభ శార్దూలాదిమృగంబుల సుడిపఱచుచు. వరాహ. 10. 62.

సుడివాలు వి. చక్రాయుధము.

సీ సుడివాలుచిందంబు వదరఁ బూనినవాని· క.
ర. అచ్చ. బాలకాం. 62.

సీ. తెల్లఁదేవిరాజ సుడివాలు కేలునఁ దవరిన
యొడయ. ప్రబం. 1. 216.

సుడివా(ల్దా) లు దా (ల్పు) లుపు వి విష్ణుమూర్తి.

కం. సుడివాలుదాల్పు నడుగునఁ, బొడమిన పెన్వెల్లి
దరిసి పొలుపొందఁ గ న,క్కడ గుహుఁడని యెడు
చెంచుల, యొడయనిఁ బొడగాంచి వాని యెడ్డో
వలనన్ అ రా. అయోధ్యా. 100 వ్రా.

మ ...నీ కిప్పుడా,సుడివాల్దాలుపుకన్న వేఱు కలరే
చుట్టంబు లేవంకలన్ నీలా. 1. 90. వ్రా.

సుడివాల్దొర వి విష్ణువు.

కం. వలమురి సుడివా,ల్దొర వంటి యొప్పుగం దే
వఁ బాణియ మీసుఖాన వలవుల తోఁడా ! యయా.
5. 1.

సుడివోవు అ. క్రి. (సుడి+పోవు) చెడు, నశించు, సుడివడు.

సీ. ప్రవిమల కుసుమ సంపద యెల్ల సుడివోయి, రూపు దక్కిన మహీరుహము భంగి. మార్క. 1. 163. ప్రా.

సుడిసుడిగొను స. క్రి. = మిక్కిలి సుడిగొను; మిక్కిలి తిరుగుడువడు.

కం. వీఁక చెడి ఘనగదాహతిఁ, దోఁకయుఁ గదలింపలేక దుస్సహపీడన్, మోఁకాటిలఁ బడియె నేలను, సోఁకోర్వక దిగ్గజాలు సుడిసుడి గొంచున్. భాగ. 8 స్కం. 361.

కం. సుడిగాలి వచ్చి నిన్నున్, సుడిగొన కొనిపోవ మింట సుడిసుడి గొనుచున్, జెడఁ గడచెడి నా ముద్దులఁగొడుకా! భాగ. 10 స్కం. 263.

సుడిసుడులుగట్టు మిక్కిలి సుడులుకట్టు; అవిచ్ఛిన్నముగా ప్రవహించు.

గీ. కమ్మ వెన్నవకుండఁ జీకాకువఱచె; సుడిసుడులుగట్టి యగ్గుండ్ల పోవవాన. రంగా. 3. 90.

సుడుము వి. 1. కంటకాది భారము; కంప తొడుగు. విత్తనములు చల్లిన పిదప చేను చదును చేయుటకై యీడ్చెడి కంప. 2. నూఱు గొఱ్ఱెల గుంపు. శ. ర.

సీ. ... తొడుగట్ట యీడిక సుడుము కంప, యవ దనర్చును గంటకాది భారము ... ఆం. భా. 2. 33.

సుత సం. వి. అ. స్త్రీ. కుమార్తె.

సుత దే. అవ్య. ప్రవృత్త్యర్థకము; మొదలుకొని (ఆది సుత; నాటి సుత మొ.) శ. ర.

సుతంగముఁడు సం. వి. అ. పుం. పుత్రుని గన్న తండ్రి.

సుతంత్రి సం. విశే. (అ. ఈ. అ.) 1. మంచి తీగెలు గలది; 2 శ్రుతి రమ్యమైనది

సుతనువు సం. విశే. 1. అందమైన శరీరము గలది. 2. సుకుమారమైనది. 3. సన్ననిది; కృశించినది.

సుతనువు సం. ఉ. ఈ. స్త్రీ. సుందరి, కోమలి.

సుతపము సం. విశే. స్. 1. తీవ్రమైన తపస్సు చేయువది. 2. మిక్కిలి వేడి గలది.

సుతపము వి. స్. న. తీవ్రమైన తపస్సు.

సుతపుఁడు సం. వి. స్. పుం. 1. తాపసుఁడు; యోగి, సూర్యుఁడు.

సుతమామ్ సం. అవ్య, 1. సర్వాతిశయముగా 2. సర్వోత్తమముగా.

సుతము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఉత్పన్నము; జనితము. 2 పిండఁబడినది. 3. పోయఁబడినది.

సుతము సం. వి. అ. న. సోమరసము.

సుతరామ్ సం. అవ్య. 1. మిక్కిలి మేలుగా. 2. గుణోత్తరముగా. 3. బొత్తిగా; పూర్తిగా. 4. ఫలితముగా, పర్యవసానముగా.

సుతర్దనము సం. వి.అ. పుం. కోకిలము.

సుతలము సం. వి. అ. న. 1. అగాధత్వము. 2. సప్త పాతాళములలో నొకటి. 3. మందిరము యొక్క ఆధారబంధము, మూలబంధము.

సుతవస్కర సం. వి. ఆ. స్త్రీ. ఏడుగురు బిడ్డల తల్లి.

సుతశ్రేణి సం. వి. ఈ. స్త్రీ. ఎలుక చెవి, మూషకపర్ణి (వృ. వి.).

సుతారము విశే. (హిం. సుతార్) సుకుమారము, శ్రేష్ఠము.

కం. అర లేక చుక్క తెలుఁగున, మెఱయు సుతారంబు మేలిమి నిట్టువలై. రత్నపరీక్ష. 49.

గీ. తళుకు లీను సుతారపు ముత్తెముల పెద్దచౌకట్లు చెక్కులఁ జౌకళింప. శ్రీరంగ. 10. 112.

సుతారి వి, సురంగము త్రవ్వెడి సాధనము.

శా. చెట్టిం జీమలు బట్టినట్లపుడు నిశ్రేణుల్ శిరస్త్రాణముల్, కట్టుంగోలలు పాఱచిప్పలు సురంగంపున్ సుతారుల్. రంగా. 3. 60.

సుతాళము వి. అతిశయము.

గీ, రాగమా యిది మది కనురాగ మనుచు ...... తాళమా యిది రతికి సుతాళమనుచు. కవిరా. 497 పొరట.

సుతి వి. (సం. శ్రుతిః) కంఠస్వరాదులకు సహాయమగు తంతి తోనగు వాని ధ్వని.

తే. గీ. తొలుత సుతికోయిల యొసంగ రోదగోర,
వంక శాకము లుగ్గడింపంగ నెమలి, సకియ నటి
యింప మరునాట్యశాలలో, పంతువగఁ బొల్చు
కేళి గృహాంతరమున. ప్రబం. 1. 708.

ఉ. వెన్నెల రాచబాచలువ విప్పుట రంగులఁ జేరి
జాలువా, కిన్నర లూని జాను తిలకింపఁగఁ బాటలు
వాడు బాసవా,ల్కన్నియమిన్న గాణలకు గాట
ముగా సుతు లిచ్చు వచ్చుటన్, గ్రొన్నన కమ్మ దేని
యలు గ్రోలుచుఁ దుమ్మెద బోటి కూటువల్.
అ. రా. బాల. 120.

సుతిగూడు = సుతి కూడునట్లు చేయు, శ్రుతి గలుపు.

కం. గానము సొలగుల పోనై, తేనెలవానై సరస్వ
తీకరవీణా, తానపుటక్కై యమృతవి, తానము
తానై తగును సుదతి సుతిగూడన్. రాజవాహన,
4. 108.

సుతిగూరుచు(ర్చు) = సుతి గూడునట్లు చేయు.

సీ. సారదసుతిఁ గూర్పనేరవు నీవు తెమ్మని వీణె
టుంగు టుంగునను మీటు. దశా. 4. 119.

సుతిమీటు = సుతి యేర్పడునట్లు తీగ మీటు.

వ. ప్రియుండు పసి డిదండియఁ బూని సుతి మీట విభుని చెంత వసియించి చిన్ని కిన్నెరం బూని పంచచర దేవతా విజయ ప్రపంచ సముంచితంబు లగు నూతన గీతంబులు పలికించి. చంద్రికా. 4. 107.

సుతి సం. వి. ఇ. స్త్రీ. సోమరసము పిండుట.

సుతి సం. వి. న్. పుం. సంతానము గలవాఁడు, తండ్రి.

సుతికాఁడు (√సుతి) వి, సుతి వేయువాఁడు.

సీ. ... సుతికాఁ డవంజను శ్రుతి విధాయి. ఆం. శా. 2. 287. ప్రా.

సుతిక్తము సం. వి, అ. పుం. పగడపు చెట్టు (వృ. ని.). (Coral Tree)

సుతిని సం. వి. ఈ. స్త్రీ. సంతానము గల స్త్రీ; తల్లి.

సుతీక్ష్ణదర్శనుఁడు సం. వి. అ. పుం. శివుఁడు.

సుతీక్ష్ణము సం. విశే. (అ. ఆ. అ.) 1, మిక్కిలి కారమైనది. 2. మిక్కిలి పదునైనది, 3. మిక్కిలి బాధ కలిగించునది.

సుతీక్ష్ణము సం. వి. అ. పుం. శిగ్రు వృక్షము (వృ. ని.).

సుతీర్థుఁడు సం. వి. అ. పుం. 1. మంచి గురువు. 2 శివుఁడు.

సుతుంగము సం. విశే. అ. ఆ. అ. మిక్కిలి ఎత్తయినది,

సుతుంగము సం. వి. అ. పుం. కొబ్బరి చెట్టు (వృ. ని.).

సుతుఁడు సం. వి. అ. పుం. 1. కొడుకు. 2. రాజు.

సుతేజము సం. విశే. న్. 1. మిక్కిలి పదునైనది. 2. మిక్కిలి ప్రకాశించునది. 3. మిక్కిలి శక్తి గలది

సుతేజుఁడు సం. వి. న్. పుం. సూర్యుని ఆరాధించువాఁడు.

సుత్తడువు వి గజశాల మొ. నిర్మించుటకు పాతెడు మేకు.

కం. నేలల సుత్తడవులతోఁ, గీలిత శృంఖలములైన
కీలకములతో, నాలానంబులతో గజ, శాలలు ప్రథ
వించె వతివిశాలలు పెక్కుల్. వరాహ. 4. 118.

సుత్తి = సుత్తె వి. 1. చిన్న సమ్మెట, కంచరి మున్నగువారి పనిముట్టు. మట్న కన్ను సుత్తి, అడ్డ కన్ను సుత్తి, బొద్దు సుత్తి, గుబ్బసుత్తి, మునిసుత్తి. ఆం. శా, 2. 298.

వీని భేదములు = పొడసుత్తి, పెద్ద సుత్తి, జాతి సుత్తి. నూరకవి తిట్టు కంసాలి సుత్తి పెట్టు. (చాటువు)

సుత్తె = సుత్తి వి. దాగలి మీఁద బంగారు లోనగు వాని మంచి సాఁగఁగొట్టెడు సాధనము, చిన్న సమ్మెట, అల్పసంఖి.

చం. కమలము కట్లనంచి యొరగల్లును గత్తెర
సుత్తె చీర్ణముల్, ధమనియు శ్రావణంబు మొల
శ్రాసను బట్టెడ నీరుకావుకా,ణము పలుకారు
మూస బలువాడె పరీశల మచ్చులాదిగా నమరఁగ
భద్రకారక సమాప్యాయుఁ డొండొక డుండు నప్పు
రిన్. హంస. 2. 181.

http://telugutthesis.com

సీ. సుత్తెవాటుల వాఁడు వెత్తని పొమ్ము సొంపలరించె నెవ్వాఁడు పాంబువకును. రాజవాహన. 1. 8. ద్రా.

తే. గీ. పాలఁతికుచయుగళంబుతోఁ బోరుటకును, గాదె చక్కని పొవడ్ల కలశతతులు, నొక్కలై చిక్కవడి రాలఁ దుక్కవట్టి సుత్తె పెట్లకు లోనయ్యెఁ జోద్యముగను. సీతా. 2. 128.

సుత్య సం. వి. అ. స్త్రీ. 1 సోమలతను కొట్టి పిడుచుట, సోమపానము 2. స్నానము.

సుత్రాముఁడు సం. వి. న్. పుం. ఇంద్రుఁడు.

సుత్వుఁడు సం. వి. న్. పుం. యజ్ఞము నందు సోమలతను కొట్టి పిడిచినవాఁడు. (శ. ర.)

సుద తు. వి. కొన, అగ్రము.

సీ. సొగటాలపైఁ గోర్కి సుదకు వచ్చిన యంత వింతమాటల గారవింపనేర్చు. నిరం. 2. 83.

సుద విశే. చివరిది. కడపటిది.

సీ. ఇటు చేసి తేజీల నెరయు మిన్నుల తేరి జోదు పుట్టినకొండఁ జూచినాఁడ, నిటునేల తేకే కెఱుకైన చెంగావి సుదసంజఁ దగుకొండఁ జూచినాఁడ. వరపథూ. 5. 22.

సీ. అధిపుమై ముద్రించ నసియు వేలోక రామ, సుదగోళ్ళఁ గుసుమముల్ చిదిమితెచ్చు. కవి 6. 65.

సుదకొమ్మ = కొమ్మకొన.

ద్వి. మనమున వెదిరించి మగకోకిలములు, ముక్కుల తెక్కలు మురువుగాఁ దీర్చి, చొక్కంపు లేమావి సుదకొమ్మ లెక్కి నవనాథ. 1. 12 పు. 2 పం.

సుదంతము సం. వి. అ. న. వేత్రము, వేపబెత్తము.

సుదంతి సం. వి. ఈ. స్త్రీ. వాయవ్య దిగ్గజము యొక్క భార్య.

సుదంతుఁడు సం. వి. అ. పుం. నటుఁడు.

సుదక్షిణ సం. వి. ఆ. స్త్రీ. దిలీప మహారాజు భార్య.

సుదక్షిణము సం. విశే. (అ. ఆ. అ.) 1. హృదయపూర్వకమైనది. 2. వదాన్యమైనది. 3. మంచి దక్షిణ గలది (యజ్ఞము).

సుదతి సం. వి. ఈ. స్త్రీ. మంచి దంతములు గల స్త్రీ.

సుదర్శన సం. వి. ఆ. స్త్రీ. 1. అందగత్తె, 2. స్త్రీ 3. ఆజ్ఞ. 4. ఒక ఓషధి (వ్యా. వి.)

సుదర్శనము సం. విశే. అ. ఆ. అ. 1. అందమైనది 2. సుఖముగాఁ జూడఁగలిగినది.

సుదర్శనము సం. వి. అ. పుం. విష్ణుచక్రము పేరు.

సుదర్శనము సం. వి. అ. న. 1. అమరావతి. 2. జంబూద్వీపము. 3. మేరు పర్వతము నందలి నేరేడు (వ్యా. వి.).

సుదర్శనుఁడు సం. వి. అ. పుం. 1. శివుఁడు. 2. మేరు పర్వతము. 3. రాబందు.

సుదానము సం. వి. అ. పుం. 1. మేఘము. 2. పర్వతము. 3. సముద్రము. 4. ఐరావతము.

సుదాయము సం. వి. అ. పుం. 1. శుభప్రదమైన కానుక. 2. పెండ్లి యందు అల్లునికి, ఆడుబిడ్డకు నిచ్చెడి అరణము.

సుదినము సం. వి. అ. న. 1. మంచిరోజు. 2. మబ్బు లేని దినము,

సుదీర్ఘము సం. విశే. అ. ఆ. అ. మిక్కిలి పొడవైనది.

సుదీర్ఘము సం. వి. ఆ. స్త్రీ. ఒక విధమైన దోసకాయ,

సుదుర్లభము సం. విశే. (అ. ఆ. అ.) అరుదైనది. కొత్తిగా లభింపనిది.

సుదూరము సం. విశే. అ. ఆ. అ. 1. మిక్కిలి దూరమందున్నది. 2. ఎక్కువ దూరము.

సుదృక్కు సం. విశే. అందమైన కన్నులు గలది. వివేకము గలది.

మ. గురు విద్వేషికి ... పికస్వరముం బంచమ శబ్దమిందుకు సుదృగ్జాలంబు రాఁజెల్లునే? వసు. 3. 124,

సుదృక్కు సం. వి. స్త్రీ. అందమైన కన్నులు గల స్త్రీ.

సుదృఢము సం. విశే. (అ. ఆ. అ.) మిక్కిలి గట్టిది మిక్కిలి బలమైనది.

సుద్ద శుద్ధమృత్తిక, తెల్లమట్టి.

సీ... శుద్ధమృత్తిక, యొప్పు సుద్దయం చన మీఱు, బంకమ న్ననఁగఁ గుంభకారమృత్తు. ఆం. భా. 2. 5. ప్రా.

సుద్దంతట్టుట వి. కమ్మరి క్రియలో నొకటి. (నెల్లూరు తిరుపతి దత్తమండలముల వాడుక)

సుద్దగించు అ. క్రి. కమసాలి. బంగారు లోనగు వానిని సుత్తెపిడితో మిట్టపల్లములు లేకుండఁ జేయు.

చం. కరఁగను లోతపోయఁగను గ్రాఁచగ దించను గమ్మిక్కదియఁగా, నొరయఁగ వన్నియల్ మిగుల నుండఁగఁ జూఁపఁగ బూదెగట్ట జే, కరయఁగఁ దీర్పఁ జెక్కఁబడి యచ్చుపవేయఁగ సుద్దగింపగా సారిదిని జిత్రచిత్రముగ సొమ్ములు సేయ నతండు నేరుచున్. హంస. 2. 182. ప్రా.

సుద్దము విశే. నిర్మలము. (సం. శుద్ధమ్) (త. సుత్తమ్)

సీ. నిడుదచేతులవాఁడు నిద్ద పుటద్దంపు నెఱిచెక్కు జోటివాఁడు, అ. రా. సుందర. 88.

సీ. మక్కు మాసినదినా మలినంబు విలసిల్లు, సుద్దమం చనఁగను శుద్ధ మొప్పు, ఆం. భా. 8. 25. ప్రా.

సుద్ది¹ వి. సల్లాపము, ముచ్చట.

ఉ.... మునిదారులతోఁదగ సుద్దులాడుచున్, నిద్దపు వేడ్క.... దశా. 6. 88.

సామెత (సం. శ్రుతిః).

సీ. ప్రజలఁ గాననివాని పాయసం బనుసుద్ది తునుమ వాదృష్టి యంధునకు నిచ్చి ... రాజవాహన. 1. 38.

గీ. అబాలగోపాల మైనసుద్ది పగవారి పగవారు చుట్ట లగుట. కాశీ. 5. 292.

3. నుడి, మాట, (స. మాత్తి).

ద్వి. సుధ లొలుక తియ్యని సుద్దులవాని, బుధులకు హితవాక్కఁ బూనెడువాని. రం. రా. అయోధ్యా కాం. 94. పు. 13. పం.

ఉ. ఇప్పటి నీతలంపు తెఱఁ గిట్టిదయా నిటమీఁద నెప్పు డే, చొప్పున నుండునో నిజము సుద్ది యెఱుంగము. శృం. నై. 2. 67.

కం. ...పె, న్నుదుట మద్దుల ముద్దుల సుద్దుల కాలు కుఁడు ద్రోచె జోడిఁ బడఁగన్. వి. పు. 7. 18.

4. వృత్తాంతము, వార్త.

సీ. నిషధదేశపు విప్ర నికరంబు పూజించి యలయక ప్రియుసుద్ది యడుగఁ దలచు. శృ. నై. 1. 74.

వ. ఇట్లు గావించి యక్కురువలివట్టి క్రమ్మఱ యక్కొమ్మ చేతికుఱుతు గొనివచ్చి ముద్దియ సుద్ద విడి చెఱంగించినం బొంగి రాముం డతని గౌఁగిటం జేర్చి గారవించి యుడుగ రిచ్చి యనిచిన. యయా. 8. 27.

5. ప్రసంగము.

తే. స్వామి యుత్తరపథిక పాశ్చాత్యు లెల్ల, వేదముల సుద్ది మొదలంట విడిచిరి. ప్రబోధచం. 2. 46.

6. జాడ.

తే. గీ. అందు వేశ్యాగృహం బన హైమపాత్రఁ, గన్న యగసాలిబత్తుఁ డాగిన్నె సుద్ది, నేకతంబునఁ దలవరి కెఱుకచేసి, చనియె ఘనమైన మెచ్చు గైకొని ముదమున. వైజ. 4. 76.

కం. ఆకన్న ప్రతిమసుద్దులు, మాకు మునుపు కలిమి జేసి మహనీయ తదీయాకృతి పొలుపంతయు, భవ దాకృతి గని యతండ యనుకొంటి మొగిన్. ప్రభా. 2. 104.

సుద్ది² (సం. శుద్ధిః. క సుద్ది. త. చుద్ది) విశే. ధౌతము. శుచియైనది.

సీ.... అగ్దేవి దర్శింప నమఁగుఁజెలులఁ గెడఁగూడి కన్నియ పడుచనై యొకవాఁడు నీరాడి కడుసుద్ది చీఁగట్టి. చమత్కా. 2. 12.

సీ సుద్దిగా మన్నాను సుదతి ముట్టకు మన్న గబ్బి గుబ్బల గ్రుమ్మి కౌఁగిలించు. రాధికా. 3. 127.

సీ. సుద్దిగమన్నాను వద్దుర మైత్రావాల, వలిన బంగారాన కంటుగలదె. అహల్యా. 3. 211. ప్రా.

సుద్దిగాఁడు పరిశుద్ధుఁడు.

అటువంటి సుద్దిగాఁడు కాడటందువు. శుక. 1.

సుద్దిచేయు స. క్రి. శుద్ధిపఱచు.

సుద్దులకత్తె వి. మాటకారి, మంచిమాటలు చెప్పునది.

ఉ. సుద్దులకత్తెయై యెచటఁజూచిన నేచి చరించు నేరికిన్, బుద్దులు చెప్పిరామ పలుకోఁకలు కోవఁ దొడంగు నంచు నో, వద్దను బాయకుండి తలవాఁకిలి దాఁటఁగనీక నాలి నే, ప్రొద్దును గాచు క్రొంబసిఁడి బొజ్జగురున్నను ప్రస్తుతించెదన్. (ఇచట ప్రకరణమునుబట్టి వాగ్దేవత యని యర్థము వచ్చును.) ఉత్తర హరిశ్చం. 1. 6.

సుద్దులకన్నె వి. సరస్వతి.

ఉ. సుద్దులకన్నెకన్నుఁగవ చొక్కపుఁజెక్కులు మోవి నొక్కమై, ముద్దిడువేళ మోవికిని మోవికొఱంతఁ దలంచి పేలువుం, బెద్దకుఁ బంచవక్త్రి గనిపెంచిన మేటికి పంచవక్త్రి వౌ, దద్దిర యంచు నవ్వు చతురాస్యుఁడు మాకుఁ జిరాయు వీవుతన్. రాజవాహన. 1. 8.

సుద్దులకుమారుఁడు (ళ్ళు) వి. (బ)? గొల్లసుద్దులు పాడువారు ?

వ. పరిహాసకులు సుద్దులకుమాళ్ళు కొమ్మూరి దాసళ్ళు తవిరుదాసళ్ళు .... హంస. 3. 29,

సుద్దులమారి వి. అడిబంద, వాచాలుఁడు, ప్రేలరి.

సీ. పలువిత్తు పలుగాకి ప్రాజ్యాకుఁడుచ్ఛిష్టమొందు సుద్దుమారి యుక్తిపికట్టె. హంస. 5. 113.

సుద్దులాడు అ. క్రి. (సుద్దులు+ఆడు) మాటలాడు

సీ. పోరోగిరవు జడదారిఁ గాంచిన వేల్పు పెద్దముద్దియతోడ సుద్దులాడి. సేతుఖం, 1. 6, పుట. శాశపత్ర.

సుధ సం. వి. అ. స్త్రీ. 1. అమృతము. 2. పాలు. 3. సున్నము. 4. జెముడు (వృ. వి.). 5. దాఁగ (వృ. వి.). 6. ఇటిక. 7. రసము. 8. తేనె. 9. మెఱపు తీఁగ.

సుధన్వుఁడు సం. వి. న్. పుం. 1. మంచి విలుకాఁడు 2, ఆదిశేషుఁడు. 3. విశ్వకర్మ.

సుధర్మ సం. వి. న్. పుం. వి. అ. స్త్రీ ఇంద్రుని సభ

సుధర్ముఁడు సం. వి న్. పుం. ధర్మములను చక్కగా నిర్వర్తించువాఁడు,

సుధాంగుఁడు సం. వి. అ. పుం. చంద్రుఁడు.

సుధాంశువు సం. వి. ఉ. పుం. చంద్రుఁడు. కర్పూరము.

సుధాకరుఁడు సం. వి. అ. పుం. చంద్రుఁడు.

సుధాజీవి సం. విశే. న్. పుం. సున్నపు పనివాఁడు; గోడ కట్టువాఁడు.

సుధానిధి సం. వి. ఇ. పుం. చంద్రుఁడు. కర్పూరము.

సుధాపాణి సం. వి. ఇ. పుం. ధన్వంతరి.

సుధాభిత్తి సం. వి. ఇ. స్త్రీ. 1. సున్నముచేసిన గోడ. 2. ఇటుకగోడ. 3. అపరాహ్ణమున బదవ ముహూర్తము.

సుధాభుక్కు సం. వి. క్. పుం. దివ్యుఁడు, దేవత.

సుధాభృతి సం. వి. ఇ. పుం. 1. చంద్రుఁడు. 2. కర్పూరము. 3. యజ్ఞమందలి బలి.

సుధాయిన దే. వి. ఒక స్వరస్థాయి.

ద్వి. నిగితిసుధాయిన నిగతంబు ... ఆదిగా సొగయు తాయములు. బస. పురా. 71 పు. 11 ప.

సుధారత్నము సం. వి. అ. న. ముత్యము.

సుధావర్షి సం. వి. న్. పుం. 1. బ్రహ్మ. 2. చంద్రుఁడు. 3. కర్పూరము.

సుధావాస సం. వి. అ. స్త్రీ. ఒక దినుసు దోస.

సుధాసూతి సం. వి. ఇ. పుం. 1. చంద్రుఁడు. 2. యజ్ఞము, 3. కమలము.

సుధాస్రవ సం. వి. అ. స్త్రీ. చిఱువాలుక, కొండనాలుక.

సుధాహరుఁడు సం. వి. అ. పుం గరుత్మంతుఁడు.

సుధితము సం. విశే అ. అ. అ. 1. దృఢము, పూర్ణము. 2. మంచిది దయగలది. 3 సుఖముగలది, సమృద్ధమైనది. 4. చక్కఁగా గుఱిపెట్టబడినది (బాణాది).

సుధితి సం. వి. ఇ పుం. గొడ్డలి.

సుధీ సం, విశే. ఈ. మిక్కిలి తెలివి గలది.

సుధీ సం. వి. ఈ. పుం. మేధావంతుడు, విద్యావంతుఁడు.

సుధీ సం. వి. ఈ, స్త్రీ. మేలయిన మేధాశక్తి.

సుధోద్భవుఁడు సం. వి. అ. పుం. ధన్వంతరి.

సుధ్యుపాస్య సం. వి. ఆ. స్త్రీ. 1. పార్వతి. 2. పార్వతి చెలికత్తె. 3. స్త్రీ. 4. ఒకరంగు వరార్థము.

సుధ్యుపాస్యము సం. వి. అ పుం. రాజప్రాసాదము. వి. అ. న. బలరాముని గద.

సుధ్యుపాస్యుఁడు సం. వి. అ. పుం. శ్రీకృష్ణుని పరిచారకుఁడు.

సుధూమ్రవర్ణ సం. వి. ఆ. స్త్రీ. అగ్నిదేవుని సప్తజిహ్వలలో నొకటి.

సునయన సం. వి. ఆ. స్త్రీ. 1. అందమైన కన్నులు గల యాడుది. 2. ఆడుది.

సునయనము సం. వి. అ. పుం. హరిణము, లేడి.

సునయము సం. వి. అ. పుం. 1. సత్ప్రవర్తన. 2. మంచి యాశయము, మంచి విధానము.

సునాభము సం. విశే. (అ. ఆ. అ.) 1. మంచి బొడ్డు గలది. 2. మంచి కేంద్రము గలది.

సునాభము సం వి. అ. పుం. 1. సత్వరము. 2. మైనాక పర్వతము. 3. తెల్లగినియ. (వృ. వి.) (శ. ర.)

సునామణీ హిం వి. చదివి వినిపించుట.

సునాయాసము విశే. మిక్కిలి సులభము

శా. ఆరామంబులు పెక్కు గల్గను సునాయాసంబుగా నేచి. విక్ర. 1. 97.

సునారము సం. వి. అ పుం 1. కుక్క పొదుగు. 2. పాముగ్రుడ్డు. 3. పిచ్చుక.

సునావము సం. వి. అ న. నౌకాయానమునకు యోగ్యమైన జలము.

సునాసీరుఁడు సం. వి అ పుం. ఇంద్రుఁడు.

సునిభృతము సం. విశే. (అ ఆ. అ.) ఏకాంతము, దృఢము, రహస్యము.

సునిశ్చలుడు సం, వి. అ పుం. శివుఁడు

సునిషణ్ణకము సం. వి. అ. న. నీరుచెంచలి. (వృ. వి)

సునీతము సం. విశే. (అ. ఆ. అ) 1. మంచి నడవడి గలది 2. నాగరకము, మర్యాదకలది.

సునీతము సం. వి. అ. న. 1. సత్ప్రవర్తన. 2. సన్మార్గము, మంచిపద్ధతి, వినయము.

సునీతి సం. వి. ఇ. స్త్రీ. 1. సత్ప్రవర్తన. 2. యోగ్యత. ఔచిత్యము. 3. సన్మార్గము, సదాచారము. 4. ధ్రువునితల్లి పేరు.

సునీథము సం. విశే. (అ. ఆ. అ. 1. మంచిది, యుక్తమైనది 2. ధార్మికము, సుశీలము.

సునీథుఁడు సం. వి అ పుం. 1. బ్రాహ్మణుఁడు. 2. శిశుపాలునిపేరు (?) 3. మంచినాయకుఁడు. (వైదికము).

సునీల సం వి ఆ. స్త్రీ నారపీచు, గోగునార.

సునీలము సం. విశే. అ. ఆ అ. నల్లనిది, నీలమైనది.

సునీలము సం వి అ. పుం. దానిమ్మచెట్టు. (వృ.వి.)

సునీలము సం వి అ. న నీలమణి

సున్న వి. (సం శూన్యమ్) (ప్రా. సున్న. సుణ్ణ.) అనుస్వారము, బిందువు. ఇది నిండుసున్న యఱసున్న యని ద్వివిధము

తే. గీ.... మానధైర్యము ల్సున్న లమరు, సుదతి కొంట్లకుఁ ద్రవద్రావి చూపెననఁగ. ఆము. 5. 154.

ఉ. కన్నులు దీర్ఘముల్ నగుమొగం బపురా తల కట్టు తమ్మిపూ,పున్నమచందమామలకుఁ బొక్కిలి చక్కఁదనంబు, చెప్పఁగా సున్నదె మేలుబంతులు పయోధరముల్ మఱి కౌనుసున్నయా, వెన్నిక కెక్కు ప్రాతఫలమివ్వరవర్ణినికి న్నిజంబుగన్. విజ. 2. 104.

2. అంకెలలో శూన్యస్థానము దెలుపు వర్తులరేఖ. సారంగ. 2. 5.

ఆ. అధ్యుఁడొక్క డున్న నందఱు పూజ్యులే లెక్క మీఁద సున్న లెక్కినట్లు, అతఁడు వోవునెడను నందఱు: బూజ్యులె. లెక్కచెంత సున్న లేఁగి నట్లు. ప్రా.

సున్న విశే. (సం. శూన్యమ్) లేనిది. శూన్యము.

ఉ. ... ఎవ్వనిం, జూచిన నప్రమానవుఁడు సున్న తదీయ సదస్యకోటిలోన్. విక్ర. 5. 123.

కం. వలపుపటవాపులా వహి, యలవత్యము సున్న

తలఁపు లభ్రధ్యాయల్.

చం. కపటము లేదు సంగములు బున నోట హాళిక్కి యెట్టిచోఁ, గృపణవిధంబునాస్తి నహి శిల్పిసవత్రన మిల్ల కల్ల యొ,ల్లపుడును సున్న శున్న తయహంకరణం బెటువంటిదో కదా, కుపితవిరోధి పాత్ర యగు గొబ్బూరి తిమ్మ నృపాలమౌళికిన్. రామా. 146.

సున్నగిల్లు అ. క్రి. గుంద్రసుగు.

సున్నగు (సున్న + అగు) అ. క్రి. సున్నయగు, శూన్యమగు, క్షీణించు, తగ్గు.

ఉ. అన్నము లేక యుండిన లయం బగు దేహము రక్తమాంసముల్, సున్నగునింద్రియస్ఫురణప్రసుక్కుమదాతిశయంబు దూరమౌ, వన్నుల మీఁద ప్రేమ చెడు సచ్యుత నీవయి నిల్పు మానసం, బెన్నటికైన జ్ఞానులకు హెచ్చు దరిద్రతపాటియే సిరుల్. కుచేల. 3. 58.

కం. అన్నువఁ గనమూయుట రోద, సన్నగిలుట. గౌఁగిలింత సడలుట నేర్పుల్, సున్నగుట వరూధినిరతి, కన్నెతిలవు రతియుఁబోలెఁ గడునిం పొసఁగెన్. మను. 3. 117.

సున్నచేట్టు అ. క్రి. శూన్యముచేయు, లేదను.

సీ. ఒకటి పంక్తిని వ్రాయుమూహ నేర్పినవాఁడె సున్న చుట్టక వ్రేలు చూపినావు .... భవ్యభర తుండ రాయన భాస్కరుండ. చాటుపద్య మణి మంజరి. 1½ వ భా. 80. పు.

సున్నపుఁగాయ వి. ✓ సున్నము. చూర్ణ కరండము.

సీ ... సున్నపుఁగాయనాఁజూర్ణకరండ మౌ .... అం. భా. 2. 167.

సున్నము వి. (సం. చూర్ణమ్. ప్రా. చున్నం. త. చున్నమ్. క. సణ్ణ. హిం. చూనా) ముత్తెము మొ. కాల్చిన తెల్లని యొక దినుసు పదార్థము.

కం. అ...భ్యున్నత సౌధము మీఁదను, సున్నము నిగడించినట్టి జోడరుగులపై. భీమ. 2. 128.

సీ మేలఁ బొక్కులు పొక్క మెదియించి సున్నంబు మెత్తఁజెల్లునె మీకు మెలఁతలార! నీలా. 3. 34.

శ్లో॥ ... తన ఘాంము పోయిన నేను బోవుదున్ మఱవక వేటఁబోవ జలమగ్నత కానది సున్నము. ఆము. 5. 61.

సున్నమెత్తు అ. క్రి. 1. శిక్షకై సున్నపుబొట్లు పెట్టు. 2. సున్నము చేయు.

వ. ... సున్న మెత్తుటయుం బొట్టుకారులం బట్టుటయు సౌధసౌవర్ణభూషణాది నిర్మాణంబు లయ్యెం ద. ఆము. 4. 128.

సున్నసేయు (సం. శూన్యమ్) శూన్యము చేయు.

చం. ఇలువడి సున్న సేసి హృదయేశుల సిగ్గులు పుచ్చి యత్త మామల నెరియించి. భాగ. 10 స్కం. పూర్వ. 9. 77.

సున్ని (సం. చూర్ణమ్) వి. చూర్ణము, బియ్యము మొ. పిండి.

ఉదా మినుప సున్ని. చెన్న. బ. 2. 78. చోడి సున్ని = చోడిపిండి అం. భా. 2 250 ప్రా

కం. కనుఁగొనిన మది కసహ్యత, దనిపెడి యీ పాతసున్ని తగ నాకైదా, చివరాననె చాలు సుమా, యని మిగిలిన దచట మనిచి యతఁడేఁగె వెసన్. చెన్నబ. 2. 46.

సున్నితము విశే. కచ్చితము.

సుపంథ (సుపథిన్) సం. వి. న్. పుం మంచి దారి.

సుపక్వము సం. విశే. (అ. ఆ అ.) 1. చక్కఁగా వండఁబడినది. 2. చక్కఁగా పండినది.

సుపక్వము సం. వి అ. పుం. ఒక రకము మామిడి పండు.

సుపత్ని సం. వి. ఈ. స్త్రీ. మంచి భర్త గల స్త్రీ.

సుపథము సం. వి. అ పుం. 1. మంచి మార్గము, మంచి త్రోవ. 2. మంచి విధానము. 3. సత్ప్రవర్తన.

సుపద్మ సం. వి. ఆ. స్త్రీ వస వేరు.

సుపర్ణ (ర్ణి) సం వి. ఆ ఈ. స్త్రీ 1. పద్మముల సమూహము. 2. తామర కొలను 3. గరుడుని తల్లి పేరు.

సుపర్ణము సం. విశే (అ. ఆ. అ) 1. మంచి రెక్కలు గలది. 2. మంచి ఆకులు గలది,

సుపర్ణుఁడు సం. వి. అ. పుం. 1. గరుత్మంతుఁడు. 2. సూర్యకిరణములలో నొకటి. 3. దేవయోని విశేషము. 4. అప్రాకృతిక పక్షి విశేషము. 5 కోడి పుంజు.

సుపర్యాప్తము సం. విశే. (అ. అ. అ.) 1. మిక్కిలి విశాలమైనది. 2. మిక్కిలి యోగ్యమైనది.

సుపర్వ(ము) సం. విశే. (న్. ఈ. న్.) 1. మంచి కణుపులు గలది. 2 పెక్కు అతుకులు కలది.

సుపర్వ(ము) సం. వి. అ. పుం. 1. వెదురు. 2. బాణము. 3. ఒక తిథి (పూర్ణిమ, అమావాస్య అష్టమి, చతుర్దశి) 4. పొగ.

సుపర్వుఁడు సం. వి. న్. పుం. దేవత, వేలుపు.

సుపా(ప్పా)ణి వి. (సాం.ని. స్థా. 91) 1. ముత్యము.

తే. గొప్ప పొలుపుమంజి సుప్పాణి కూర్పడంపు, డంబు పగడంబు జగడంబు నంబరంబు, లెసఁగిన గుబార్లు గలుగు నవ్యసుమతికు పాశెమీఁటించి గజ రాజు భయము మించి. కృష్ణ. 3. 76.

చం. వడిగల కెంపుటారవల వింతపసల్ గల తాళి వజ్రపుం, గడియములున్ సుపాణులు చొకాటపు చౌకళికట్టు వర్గము ల్గదుఁ బ్రియమొప్ప నిచ్చి శుక. 1. 155.

2. శుభ్రమైన నీరు గల ముత్యము.

సీ. సలు వొంద నుమకుందనపు గంద మెదఁబూసి యొగిఁ బాడి సుప్పాణి యొంట్లు దాల్చి. లక్ష్మి. వి. 5. 4.

వ. చూచువారి పెదవులకు, జవు లొదవించు నాడెంపు టాణిసుప్పాణి ముంగురులు గలుగు జరాతి పోంతకారులును. ప్రబం. 1. 78.

3. ముత్తెములం దుండెడి తళుకు ధాళధళ్యము.

ఉ. తోడి బలారికిన్ బలనిషూదనదత్తము లైన గొప్ప కట్టాణి సుపాణి యొంటు లలరారె. వసు. 5. 87.

తే. దాడిమీ బీజరాజి కెందళుకు మొల్ల, మొగ్గల పిసాళమును ముత్యముల సుపాణి, తమ్మి పువ్వింట గొలువున్న నెమ్మిపడయు, దంతురాలక సుస్నిగ్ధ దంత పంక్తి. పాండురంగ. 3. 192.

తే. ఈ వెం దిరయొడల్ పైఁడిలో వెలింది, ఈవె [illegible] బు లేనెలంత, యీ సుపాణి రద శ్రేణియె సుపాణి యీ బిటారు మృగిమద శ్రీ [illegible]. విజ. 1. 150.

సుపార్శ్వము సం. వి. అ. పుం. 1. ప్లక్షము. (వృ. వి.) 2. ఒక విధమైన మేడిచెట్టు. (వృ. వి.) 3. సంపాతి పుత్త్రుని పేరు.

సుపీతము సం. వి. అ. న. పచ్చ ముల్లంగి.

సుపీతము సం. వి. అ. పుం. ఐదవ ముహూర్తము.

సుపుంసి సం. వి. ఈ. స్త్రీ. మంచి భర్త గల స్త్రీ.

సుపుష్పము సం. వి. అ. పుం. 1. శిరీషము. (వృ. వి.) 2. పగడపు తీగ.

సుపుష్పము సం. వి. అ. న. 1. లవంగము. 2. స్త్రీ రజస్సు.

సుపుష్పి సం. వి. ఈ. స్త్రీ. అరటిచెట్టు.

సుపూరకము సం. వి. అ. పుం. ఒక పుష్ప వృక్షము (వృ. వి.)

సుపూరము సం. విశే. (అ. ఆ. అ.) 1. తేలికగా నింపదగినది. 2. చక్కఁగా నిండినది.

సుపూరము సం. వి. అ. పుం. ఒక విధమైన నిమ్మ. (వృ. వి.)

సుప్తము సం. విశే. (అ. ఆ. అ.) నిద్రించినది.

సుప్తి సం. వి. ఇ. స్త్రీ. 1. నిద్ర. 2. తిమ్మిరి. 3. నిద్ర యందలి పథము.

సుప్పనక చుప్పనాక. వి. శూర్పణఖ,

తే.గీ. చని వెరపుమీఱ నొకయాఁకుఁ జవికె నచట, నిలుపుకొని పండ్లు దుంపలు నెలమిఁ దినుచు, నున్న చో నబ్బురం బొప్ప నొక్కనాఁడు, సుప్పనక యను రక్కసి బోటి యొకతె. అ. రా. అరణ్య. 3.

సుప్పనాతి = చుప్పనాతి వి. శూర్పణఖ.

తే. గీ. అట్లు నాఁడ్రు ముక్కు రదఁగిన నడలుచు సుప్పనాతి మిగులప్రుక్కి లంక, కరిగి తోడఁబుట్టు వగు రావణుని గాంచి, తన తెఱంగు దెలియ వినుచుటయును. అ. రా. అరణ్య. 15.

సుప్పాణి విశే. నీరు గల, ధాళధళ్యము గల.

వ. పోఁగగండి గొప్ప సుప్పాణి ముత్తెంపుబాల తండంబులు. ఉ. రా. 1. 158.

వ. సుప్పాణి ముత్తియంపుఁ గ్రచ్చు టోవరులఁ గ్రచ్చుకొని, ఉ. రా. 6. 158.

సుప్రకాశము సం. విశే. (అ. ఆ. అ.) 1. స్పష్టమైనది, వ్యక్తమైనది. 2. బహిరంగమైనది, ప్రసిద్ధమైనది.

సుప్రతర్కము సం. వి. అ. పుం. ఉత్తమ నిర్ణయము, ప్రశస్తమైన తీర్పు.

సుప్రతిభ సం. వి. ఆ. స్త్రీ. 1. సారాయము.

సుప్రతిష్ఠ సం. వి. ఆ. స్త్రీ. 1. మంచి స్థితి, 2. కీర్తి, ప్రసిద్ధి. 3. స్థాపన, నిర్మాణము 5. ఐదవ ఛందము. 6. ప్రతిష్ఠించుట.

సుప్రతిష్ఠితము సం. విశే. అ. ఆ. అ. 1. చక్కఁగా నెలకొల్పఁబడినది. 2. ప్రతిష్ఠచేయఁబడినది. 3. ప్రసిద్ధికెక్కినది.

సుప్రతిష్ఠితము సం. వి. అ. పుం. ఉదుంబరవృక్షము. (వృ. వి.)

సుప్రతిష్ణాతము సం. విశే. 1. పరిశుద్ధము చేయఁబడినది. 2. పరిశోధింపఁబడినది. 3. నిర్ధారణచేయఁబడినది, ఆరితేరినది, సంపూర్ణజ్ఞానముగలది.

సుప్రతీకము సం. విశే. అ. ఆ. అ. 1. ఒక చక్కని రూపముగలది, అందమైనది. 2. మంచి శరీరము గలది.

సుప్రతీకము సం. వి. అ. పుం. ఈశాన్యదిక్కు నందలి యేనుఁగు.

సుప్రతీకుఁడు సం. వి. అ. పుం. 1. కామదేవుఁడు. 2. శివుఁడు.

సుప్రపాణము సం. వి. అ. న. మంచికొలను.

సుప్రభ సం. వి. ఆ. స్త్రీ. అగ్నిదేవుని సప్తజ్వాలలో నొకటి.

సుప్రభము సం. విశే. అ. ఆ. అ. మిక్కిలి కాంతి గలది, ఉజ్జ్వలమైనది.

సుప్రభాతము సం. వి. అ. న. 1. పవిత్రమైన ఉదయము లేక దినము. 2. తొలిప్రొద్దుపొడుపు, వేకువ, వేగుఁబోక.

సుప్రయోగము సం. వి. అ. పుం. 1. ఒక చక్కని నిర్వహణము. 2. సన్నిహిత సంబంధము. 3. నైపుణ్యము, కౌశలము.

సుప్రసన్నుఁడు సం. వి. అ. పుం. కుబేరుఁడు

సుప్రసాదుఁడు సం. వి. అ. పుం. శివుఁడు.

సుప్రియ సం. వి. ఆ. స్త్రీ. 1. మనోహారి, అందగత్తె. 2. ప్రియురాలు.

సుప్రియము సం. వి. అ. పుం. రెండు లఘువుల పాదముగల వృత్తవిశేషము.

సుఫల సం. వి. ఆ. స్త్రీ. 1. గుమ్మడి (వృ. వి.) అరఁటి. (వృ. వి.). 3. ద్రాక్ష. (వృ. వి.). 4. వెఱ్ఱిపుచ్చ. (వృ. వి.).

సుఫలము సం. వి. అ. ఆ. అ. 1. మంచిఫలము గలది.

సుఫలము సం. వి. అ. పుం. 1. దానిమ్మ. (వృ. వి). 2. రేఁగుచెట్టు. (వృ. వి.). 3. కర్ణికారము. (వృ. వి.). ఒకవిధమైన చిక్కుడు. (వృ. వి.).

సుబంధము సం. వి. అ. పుం. నువ్వులు.

సుబలుఁడు సం. వి. అ. పుం. 1. శివుఁడు. 2. శకుని తండ్రిపేరు.

సుబా వి. (హిం. సుబా) 1. రాజ్యభాగము. రాష్ట్రమం దొకభాగము.

సీ. ప్రబలి సాహెబు సుబా యెంత యేలిన బేగంబులకుఁ గుట్టుపోఁగులేను. వేణుగో. శ. 14.

శా. ఢిల్లీ పాదషహా నియోగమున రూఢిన్ రాజరాజా నిజా, మల్లీ పేరిటి మేటి సాహెబు సుబా యాత్మం గళింగంబు రా, జల్లీలన్ ఘనమడా ఫరాసువకు మూసా బూసి యన్వాని కత్యుల్లాసంబున నాధిపత్య మొసఁగన్ యోజించి రావింపుచున్. రంగా. 1. 138.

2. మండలాధిపతి.

కం. స్త్రీ బాల వృద్ధ జనములతో బహుకాలంబు నుండి నొంతవపుఁబసన్ శాబానిగాలు గొంటిమి మీ బోటి సుబాల వద్ద మే మలఁతులమే. రంగా. 1. 172.

మ. అధికారంబు వహించి వచ్చిన సుబావామీఁద ఖావంద తెవ్విధినైన న్సరుకారు శిస్తు ఫణితిన్

విత్తఁబు చిత్తంబు రాజ్యభరం. గొల్పక కొండు
సేవనక మీరాకోట ఫేటిప్రుఁడన్, పథము ల్దప్పిన
పల్కు వల్కుఁగునే సాత్యాత్య లోకేశ్వరా'
రంగా. 2. 74.

సుబాంధవుఁడు సం. వి. అ పుం. శిష్యుఁడు.

సుబాహువు(ఁడు) సం. వి. ఉ. పుం. 1. మంచి బాహువులు గలవాఁడు. మారీచుని సోదరుఁడు.

సుబేదారు వి. సేనాధికారులలో నొకఁడు.

మ. సమరోజ్జృంభిత శౌర్య ధుర్యులగు సార్జంటుల్
మయూరదల్ కుమేదములన్ వీరులు సోలు
దారులు సుబేదారుల్ మొదల్గల్గు సైన్యములు.
రంగా. 1. 147.

సుబోధము సం విణ (అ. ఆ. ఆ.) సులభముగా అర్థమగునది.

సుబోధము సం వి అ. పుం. 1. మంచి వార్త. 2. హితవు.

సుబ్బనచూలు వి √సుబ్బు (సుబ్బన్+అ+చూలు) ప్రకటితమగునట్లు చేసెడి కొల్ల, పెద్ద కొల్ల. (చూలు + చూలు=చుబ్బన చూలు. అని శ. ర.) జుబ్బనజూలు — జుబ్బనజూలు, —సుబ్బనసూలు అని బ్రౌ. జుబ్బనజూలు అని. చి ని. 'చుబ్బన చూలు' అని ముద్రితములు. ఈ పాఠములన్నియును వ్యుత్పత్తి శూన్యములగుట చేత పై విధముగా గ్రహింపఁబడినది.)

చం. ... రాము పెమ్మలుకుల పాలివార లయి
మోహము సు(చు)బ్బన చూలు గాఁగ ... .
భా. రా. యు. 1453.

గీ. జరయుఁ దెవులును పగయును భీరుయ నవఘ
సుఖము లెప్పుడుఁ జు(సు)బ్బన చూలు ... ...
మార్క. 4. 128.

(పుష్కలములు అని భావము)

సుబ్బనచూలులాడు స. క్రి. (√సుబ్బు) —సుబ్బన చూలులు+ఆడు) పెద్ద కొల్లగొను.

సీ. ఇప్పురాణం బెప్పు డింపార జిహ్వకు నమృతంబు
గాఁ గ్రోలునట్టివారు, దుఃఖనిర్ముక్తులై సార
సంసార సుఖములు సు(చు)బ్బన చూలలాడి హ.
ఉ. 8. 68.

ఉ. ... వేల్పు వెలఁగుబ్బెతలు గవగూడి పైబయిఁ
జుబ్బన సూ(చూ)లలాడుటకుఁ జొత్తురు. తన్మధు
రాధరామృతంబు .... రామా. 1. 45.

(పుష్కలముగా ననుభవించు అని భావము)

సుబ్బు అ. క్రి. బయటపడు. ప్రకాశమగు. (క. సుబ్బ = శుభ్ర)

సీ. నా ప్రాణసఖుల చందము నమ్మరాదు మా
సుబ్బుసుబ్బుల దూలఁ జూతురొకొ. కృ. శకుం.
3. 43.

శా ...ఁదికం గ్రొమ్మించు పుట్టించుచన్ గుబ్బల్
పొదవుఁజట్లు కన్నుల మునుంగుల్ సుబ్బలి బ్బోబ్బ
కమాన్, బిబ్బి గబ్బి మిటారు లెక్కు తుఁగీ
బృందంబు చిందెన్ వడల్. రాజవాహన. 2.
60.

2. వ్యాపించు, ప్రసరించు.

కం. ఆ చిత్రఫలక మెవ్వరు, చూచిన వెలి విసరి
యపుడు సుబ్బెడుసది నీ, వే చూచు చేనుచూచుట,
యోచించ లనయన! యింతయు నెఱుంగుదువే?
ప్రభా. 165.

3. లోక ప్రవాదము, జనశ్రుతి.

సీ. నా ప్రాణసఖుల చందము నమ్మరాదు మా
సుబ్బుసుబ్బుల దూలఁజూతు రొక్కొ. కృ. శకుం.
3. 43.

సుబ్రహ్మణ్యుఁడు సం. వి. అ. పుం. 1. కార్తికేయుఁడు, కుమారస్వామి. 2. యజ్ఞము నందు నియుక్తులగు పదునార్గురు యాజకులలో నొకఁడు.

సుభంగ సం. వి. ఆ. స్త్రీ. కొబ్బరిచెట్టు.

సుభగ సం. వి. ఆ. స్త్రీ. 1. భర్త యొక్క ప్రేమకు పాత్రురాలైన భార్య. 2. పూజనీయమైన మాతృదేవి. 3. అడవి మల్లె. 4. పసుపు. 5. ప్రియంగు లత. 6. తులసి.

సుభగంమన్యుఁడు సం వి. అ. పుం. 1. అదృష్టవంతుడను, అందగాడను అని తలఁచువాఁడు. 2. ఆత్మశ్లాఘాపరుఁడు, స్వాభిమాని.

సుభగము సం. విశే. (అ. ఆ. అ.) 1. అదృష్టము గలది. 2. అభివృద్ధి గలది. ప్రియమైనది, అందమైనది. 3. ఇష్టమైనది, ఇంపైనది, మధురమైనది. 4. ప్రసిద్ధమైనది, ఉదాత్తమైనది.

సుభగము సం. వి. అ. పుం. 1. అశోకము. (వృ. వి.) 2. చంపకము. 3. వెలిగారము. 4. ఎఱ్ఱ కలువ. (వృ. వి.)

సుభద్ర సం. వి. ఆ. స్త్రీ. అర్జునుని భార్య, అభిమన్యుని తల్లి

సుభద్రకము సం. వి. అ. పుం. 1. దేవతా విగ్రహములను ఊరేగించుటకైన రథము. బిల్వ వృక్షము (వృ. వి.)

సుభద్రము సం. విశే. (అ. ఆ. అ.) సురక్షితమైనది. సుఖమైనది, అదృష్టము గలది.

సుభాషితము సం. విశే. (అ. ఆ. అ.) చక్కఁగా బలుకబడినది.

సుభాషితము సం. వి. అ. న. 1. ధారాళమైన వచనము. 2. చమత్కారమైన వాక్యము. 3. సూక్తి. 4. హితవచనము 5. మంచి యభిప్రాయము.

సుభిక్ష సం. వి. ఆ. స్త్రీ ఆరెపువ్వు.

సుభిక్షము సం. వి. అ. న. 1. మంచి భిక్షము. 2. ఆహార సమృద్ధి. 3. పాడిపంటల కలిమి.

సుభీరకము సం. వి. అ. పుం. పలాశ వృక్షము. (వృ. వి.)

సుభూతికము సం. వి. అ. పుం. బిల్వ వృక్షము (వృ. వి.)

సుభ్రువు సం. వి. ఊ. స్త్రీ. మంచి కనుబొమలు గల స్త్రీ.

సుమంగలము సం. విశే. (అ. ఈ. అ.) 1. శుభప్రదమైనది 2 యజ్ఞ సమృద్ధి గలది.

సుమంగలి సం. వి. ఈ. స్త్రీ పుణ్య స్త్రీ; ముత్తైదువ.

సుమంతుఁడు సం. వి. ఉ. పుం. మంచి యాలోచన చెప్పువాఁడు.

సుమతి సం. వి. ఇ. పుం. మంచి బుద్ధి గలవాఁడు.

సుమతి సం. వి. ఇ. స్త్రీ 1. మంచి బుద్ధి దయ, మైత్రి. 2. దేవతా వర ప్రసాదము. 3. ఆశీస్సు, వర ప్రదానము. 4 ప్రార్థనా గీతము (మంత్రము) 5. కోరిక. 6. సగరుని భార్య పేరు.

సుమదనము సం. వి. అ. పుం రసాలము.

సుమధ్యమ) సం. వి. ఆ. స్త్రీ చక్కని నడుము గల స్త్రీ

సుమన సం. వి. ఆ. స్త్రీ. బొండు మల్లె.

సుమనము సం. వి. అ. పుం. 1. గోధుమ 2. ఉమ్మెత్త.

సుమనస్సు ము) సం. వి. స్. న. మంచి మనస్సు, తృప్తి, సంతోషము, దయ.

సుమనస్సు (ము) సం. వి. స్. పుం. 1 దేవత, దివ్యుఁడు. 2. విద్వాంసుఁడు. 3. వేదాధ్యాయి. 4. గోధుమ. 5. వేపచెట్టు. (వృ. వి.)

సుమనస్సు(ము) సం. వి. స్. స్త్రీ. 1. బొండు మల్లె. 2. మాలతీలత.

సుమనఃఫలము సం. వి. అ. పుం. ఉమ్మెత్తపండు.

సుమనఃఫలము సం. వి. అ. న. జాజికాయ.

సుమనోరజము సం. వి. స్. న. పుప్పొడి.

సుమము సం. వి. అ. న. పువ్వు.

సుమము సం. వి. అ. పుం. 1. కర్పూరము, 2. ఆకాశము

సుమారు హిం. వి. కొంచెమెచ్చు తగ్గు. (శ. ర.)

సుమాళము వి. సంతోషాతిశయము.

మ.... అంత నారదుఁడు గయ్యం బింతటం గల్గెఁబో, గనుఁగో నా కనుచున్ సుమాళమునఁ జంకల్ వేసి కొంచున్ వడిన్, వినువీథిం జనుదెంచి. వరాహ. 11. 92.

2. సంతోషాదుల వలనఁ గలిగిన పారవశ్యము.

వ. కంకు నాలోకించి నెత్తంబోక పలుక యాడుదమే యని యుబ్బుమై మాటగాఁ బలికిన నతండు నీవు సుమాళంబున నున్నవాఁడవు నేఁడు నీ తోడ వాడి జయింపరాదు. భార. విరా. 5. 244.

కం. సంతోష కలకలంబున వింత సుమాళమున వచ్చు విభుని కెదురుగా, నెంతయు వేడుకఁ జని త,

కాంత గనియొ వతని చేతఁ దవరెడు కాలున్. పర. 1. 1[illegible]4.

తే. లోం మధుమద మమరెఁ బుష్పాసవంబు, గ్రోలిన సుమాళ మవుదు తత్కోకిలకుఁ జూత పున్నాగ కురువ కాశోకతరులు, వన్నె నవ్వులు పువ్వులై నివ్వటిల్లె. రామా. 2. 100

3. మూర్ఛ.

సీ. సొరుగు సొలుపు సొమ్మ సొలిమిడి సోలును, మాళము బవిళి మైమఱపుభ్రమరి, యనఁగ మూర్ఛాహ్వయం బలరారుచుండును ... ... ఆం. శా. 3. 223. ప్రా.

4. మత్తత; గర్వము.

మ. .... అక్లిల కుద్రైన వాదిక్కున దుస్సమాన మిది సందేహాస్పదం బీడవం చు సుమాళంబునఁ బండితుల్ వెలవు నీచున్ రోఁత వాక్రువ్వగన్. పంచతం. 1. 13.

5. సుఖము.

సీ. తే. గీ. ... హాయి సుకము సుమాళ మం చనఁగ సుఖము ... ఆం. శా. 1. 38. ప్రా.

6. వినయము.

చం. కొమ్మ యొక్కర్తు వచ్చి సుమాళంబున మ్రొక్కి తాను కొసఁగెన్ జెంగల్వలా హేళికిన్. యయా. 5. 46.

సుమాళి విశ. (సుమాళము + ఇ) సుమాళము గల వాఁడు, గర్వముగలవాఁడు.

కం. జూదరివి సుమాళివి వెఱ,వాదివి తమకరివి గెలువవచ్చునకే దా, మోదర నిను మాకమటయు, వాదెనఁ గనుఁగొనక పిలువుమనె జాంబవతిన్.

“సుమాణి” యని పుస్తకమునందలి పాఠము. ఉ. హరి. °. 113.

సుమాళించు అ. క్రి. 1, సంతోషముచే పరవశమగు.

ద్వి. ఎత్తినవేడ్కతో నృపుఁడొక్కపలక, నెత్త మాడుదమన నృపుఁ జూచి యతఁడు, నీవు సుమాళించి నన్ను నీ వెఱుఁగ, వీవెంత నేనెంత నేనాడ ననిన, విరాటపర్వము. 4. 64. పృ,

తే. కాంత క[illegible] బను కాస మొగులు, వితత ముగ నాఁటి [illegible] విజయ వాతె. దమ్మఁగని సుమాళించు చవురి పు[illegible]య, నవమయూరము చెలరేఁగి నాట్యమాడె. క[illegible]. [illegible]. 83.

2. ఉత్సహించు, వేడుకపడు.

మ. పెసరుఁగాయకు మెత్తకమ్ములకునై వేటాడు మన్ గొత్తెంచన్, మనలంజూచుచు దోసచేల్ చెలకు చాల్ నుగ్గాడుచున్ సజ్జఁగో,య సుమాళింపుచు సేవరా పెగవి. రాజవాహన. 2. 85.

సుమిత్ర సం. వి. అ. స్త్రీ. లక్ష్మణశత్రుఘ్నుల తల్లి.

సుముఖము సం. విశ. అ. ఆ. ఈ. అ. 1. మంచి ముఖముగలది, అందమైనది. 2. ఆనందము గలిగించునది. 3. సిద్ధమైనది, అనుకూలమైనది, ఆతురత పడుచున్నది.

సుముఖము సం. వి. అ. న. వ్రేలిగోటిగీరు.

సుముఖ(ఖి) సం వి.అ.ఈ.స్త్రీ. 1. అందమైన ముఖము గల స్త్రీ. 2. అద్దము.

సుముఖుఁడు సం. వి. అ. పుం 1. విద్వాంసుఁడు. 2. గరుత్మంతుని పేరు. 3. గణపతి పేరు. 4. శివుని పేరు.

సుముఁడు సం. వి. అ. పుం. చంద్రుఁడు.

సుమూలకము సం. వి. అ. న. ముల్లంగి.

సుమేఖలము సం. వి. అ. పుం. ముంజగడ్డి.

సుమేధ(ధను)ఁడు సం. వి. స్. పుం. పండితుఁడు, ప్రాజ్ఞుఁడు.

సుమేరువు సం. వి. ఉ. పుం. 1. మేరుపర్వతము. 2. శివుఁడు

సుమ్నము సం. వి. అ. న. 1. బుక్క. 2. ఆనందము, సుఖము. 3. వరము, రక్షణ, ప్రసాదము. 4. యజ్ఞము.

సుయవసము సం. వి. అ. న. మంచిగడ్డి, పచ్చిక.

సుయామునుఁడు సం. వి. అ. పుం. విష్ణువు పేరు.

సుయుక్తుఁడు సం. వి. అ. పుం. శివుఁడు.

సుయోధనుఁడు సం. వి. అ. పుం. దుర్యోధనుఁడు.

సుర వి. గాలిప్పడి,

సుర సం. వి. అ. స్త్రీ. 1. కల్లు, సారాయము. 2. జలము. 3. పానపాత్రము. 4. పాము.

సురకసువలి వి. సుడిగాలి, సుళిగాలి

కం. ఖడఁగుచుఁ గంసుని పంపున, నగి తృణావర్తుఁ డవని కవచాఁడముగా సురకసువలియై విస విస, వరుదరుదన ముంచి విసరి హరిఁ గొనిపోయెన్. భాగ. 10 స్కం. 264.

వ. ప్రళయకాలంబున సురగసువలిచే దిద్దిరం దిరిగెడు కులనగంబులఁ గ్రేణిసేయ. భార. భీష్మ. 1. 287.

సురంగ(ము) సం. వి. ఆ. స్త్రీ. 1. సొరంగము. భూగర్భ మార్గము.

కం. సురఁగసేయ నొక్కెడ మాపెన్. దశకు. 6. 140.

2. కన్నము. రంధ్రము,

సురంగంబు (క. సురంగ) వి. ప్రకాశము.

వ. మఱియు ... పసిండి యాయగంబున నుఱియ సురంగంబుగాఁ దొంగరి పట్టియంగట్టి చెన్ను మిగులం గై సేసిన. కుమార సం. 9. 224,

సురంగము సం. వి. అ. పుం. 1. మంచి రంగు, 2. నారింజ (వృ. వి.) 3. సొరంగము. కన్నము.

సీ. ఎకుటి సురంగంబు లెఱిఁగి యాచాయఁగాఁ గల్పి చు ప్రతి సురంగములగములు. కువల. 3. 18.

సురంగము సం. వి. అ. న. రక్త చందనము, ఎఱ్ఱ గంధము. 2. సిందూరము, ఇంగిలీకము.

సురంగయుక్కు(జుండు) సం. వి. క. పుం. కన్నపు దొంగ.

సురంగిక సం. వి. ఆ. స్త్రీ. మూర్వా వృక్షము. (The MURVA Plant)

సురంజనము సం. వి. అ. పుం. పోకచెట్టు.

సురంటి వి. సురఁటి. వీవన.

ఉ. కప్పురపున్ రజంబునఁ దొగల్ జలిరియించి సురంటి గాడ్పుచే. కవిరాజ. 3. 108.

సురంటి వి. సురఁటి. విసనకఱ్ఱ.

మ. నిను పోరంగపురంపు సేబోలు సురంటి గాడ్పు లొమపు వెంటను గైకో గమకించెఁ బ్రాణసఖు డాడన్ దెల్లమయ్యెన్ జమీ. చంద్రాంగ 4. 167.

మ. ఒకనాఁ డింద్రుఁడు వైజయంత మణిసౌధో దగ్రభాగంబునన్, సకియల్ కొందఱు కుంచెగిండి సురఁటీ సామ్రాణి ... పూని కొల్వఁగ ... దశా. 4. 18.

సురఁగ(సం. సురంగా) వి. వృక్ష విశేషము, రక్త చందన వృక్షము ? (ఇది తరంగము, తరఁగ వంటిది)

ద్వి. పారి వశోకంబులు పోకపోదియలు, సురఁగలు పొన్నలుఁ జూతపోతములు. రం. రా. ఉ. కాం. 116. పు. 6. పం.

ద్వి. వఱపైన గురువింద పందిరుల్ దూఱి, సురఁగల పొరుగున సురుగుచు డాసి, చూతపోతమ్ముల సుదగొమ్మ లెక్కి. నవనాథ. 3 అ. 222 పు. 16 పం.

సురఁటి(టీ) వి. 1. వట్రువ విసనకఱ్ఱ.

ద్వి. మరువంపుఁ గొనలఁ నమర్చిన యట్టి, సురఁటి వట్రువ గాలి సుడియంగఁ ద్రిప్పు. హరిశ్చ. పూర్వ 782.

మ.... ఘర్మలవంబుల్ దొలఁగింపఁగా సురఁటులై రంజిల్లు నిచ్ఛాగతిన్. పారి. 1. 60.

సీ. వేయి గన్నులు గల వేల్పు తొయ్యలి చేతఁ [illegible] పట్టు చెంబట్టు సురఁటి యనఁగ. విక్ర. 6. 67.

2. మల్ల విద్యా విశేషము.

వ. మొగ్గ ద్రాలుటలును సురఁటి పల్లటి మొదలగు లాగు వరుసలును. మల్లు పురా 3 69.

3 పారావత విశేషము, పారావతము.

సీ. ... ... నేల, పల్లటి యంతర పల్లటి సురఁటి లకోరి బట్టి యొడ్డీకూకి బకదారి, దూరబారు లనంగ శారికాఖ్య ... ఆం. భా. 2. 63.

4. గళరవము.

వెలయుఁ జామర గళరుతములు సురఁటన. ఆం. పద. నానా. 72. ప్రా.

సురఁటితానము వి. (సురఁటి, వీవ జ్జాయే పుట్టుకగ గలది, గాలి.

ఇట్లే సురఁటి వీవుల పుట్టు. ఆం. సం. దేవ. 22 వ్రా.

సురకరువలి వి. సుడిగాలి.

వ. ... తమ తమ పరిధానంబులు పెట్టి జలక్రీడ లాడుచున్న వని సురకరువలి చేతం బ్రేరితంబు లయి కలిసిన ఆది. 3. 134.

సురకాని వి. కానిలో నాలుగవ భాగము

కం. హరి యుత్తర భాగంబునఁ బురుషుఁడు దాఁ బాపమైనఁ బుణ్యం బైనన్, సురకాని యెత్తు చేసిన బరిణతిమై మేరుకుధర భారముఁ జూపున్. పాండు. 4. ఆ.

సురకారువు నం. వి. ఉ. పుం. విశ్వకర్మ.

సురకార్ముకము నం. వి. అ. న. ఇంద్రధనుస్సు

సురకొలి వి. ఒకదినుసు ఫిరంగి.

సురక్తకము నం. వి. అ. పుం. 1. ఎఱ్ఱమద్ద 2 చూత వృక్ష విశేషము. (వృ. వి.)

సురక్రోవి వి. ఒకవిధమైన ఫిరంగి. ఆ. భా. 2. 218.

సురగజ్జెలు వి. బ. చిఱుమువ్వలు. ఒక విధమగు గజ్జెలు.

సీ. ధ్రువమండలము కులపర్వతంబులు బలసి తద్దయు రమ్య మగుసురగజ్జలవగిది గాఁగ .... కుమా. సం. 8. 22. వ్రా.

సురగవి నం. వి. ఈ. స్త్రీ. కామధేనువు, వేల్పుటావు

సురగాడ్పు వి. సుడిగాలి.

చం....మబ్బుస్రోవకుం బలుపుగఁ గ్రమ్మి దుమ్మొగసి పాటి వడిన్ సురగాడ్పు పెంపువున్. అ. రా. కిష్కింధా. 80.

చం....అత్తటి సురగాలి సుళ్ళుగతిఁ దార్కొని మింటి ధరాతలంబునన్. చంద్రాంగ. 2. 38. వ్రా.

సురగాలి వి. 1. సుడిగాలి.

సీ. సురగాలి తిరువుల సురుఁగదే యీ తన్వి యచలంబులై చన్ను లమరకున్న. హరిశ్చ. వం. 3. 35.

వేటకుక్కకియఁబడిన పేరు.

ఉ. బెబ్బులికూన దానవుఁడు భీముఁడు గామిడి గట్టిగట్టి వాఁగబ్బికరాళిశాళి మఁగాలి గయాళి నయాళి పట్టచెం, డుబ్బరిసింగిణీమిసిని. రాజ వాహన. 3. 54.

సురజఃఫలము నం. వి. అ. పుం. జీడిమామిడి చెట్టు. (వృ. వి.)

సురజ్యేష్ఠుఁడు నం. వి. అ. పుం. బ్రహ్మ, వేలుపుఁబెద్ద.

సురటి నం. వి. ఈ. స్త్రీ. రాగవిశేషము.

సురతము నం. విణ. అ. అ. అ. 1. చక్కగా క్రీడింపఁ బడినది. 2. ఖేలనశీలము గలది. 3. బాగుగా అనుభవింపఁబడినది. 4. దయగలది, మృదువు.

సురతము నం. వి. అ. న. 1. ఆనందము. 2 మిథున క్రియ.

సురతాణి విణ. మేలైనది.

రగడ. భాకచూపట్టు సుఁతాణి పింగాణీలు. కళలు దేరు పిరఁగి కత్తులు జారీలు. హంస. 5. 356.

సురతాణి వి. = సురథాణి, సురథాణ, వి. రాణి, స్వతంత్రురాలు.

గీ. రేయి సురతాణి బగ మావరింపఁదలచి, పొలుచు నిరులను బలురికెబుఁను బనిచి, కొఱల నెత్తిన సున్నంపుగుండ లనఁగ, జాలఁగనుపట్టెఁ దారకానముదయంబు. విప్ర. 3. 28.

గీ. మేటి రతులకు సురతాణిమించుబోణి, దాని కెనయైనదాన బగావఁ గాన. క్రీడా. 1. 50.

2. చక్రవర్తి, రాజు, సామంతరాజు.

కం. ఈ రీతిం గెందలిరుల కోరిసురతాణి గాఁకఁ గూర్చఁజకోరిమత్తమ, యూరీరవములకు సుభీ యుగ్మలి మరిలోన్. చంద్రాంగ. 4. 179.

సురతాణిలగ్గ వి. వలుమూలలను ది లగ్గపట్టుట.

సీ ... లగ్గనా సురతాణిఁలగ్గ యనఁగఁ, కాపాడ దార్వ్యాగ్ని భాండాదికాళిన, లగ్గదిం పనఁగఁ దెలంగు.... ఆం. భా. 2. 519. వ్రా

కం. మనుజేంద్రుఁ డంత సేనల, బనుపుచు సురతాణి లగ్గఁబట్టించిన న,ద్దనుజవతి విరధర్మం,బునఁ దెగు పకు గొంచి యెక్కర ముదిరిన కిముకన్. ఖువల 3.12.

సురతాణీసలాము వి. నమస్కారభేదము.

వ. సాకేతక్షేత్రమందలి సాలగ్రామస్వామి సురతాణీ సలాము, అయోధ్యయందలి రఘూద్వహునకు దోయిలి. ప్రబం. 1 350.

సురతాని వి వాద్యవిశేషము. (ఒక విధమగు వీణ)

సురతాలి సం. వి. ఈ. స్త్రీ. 1. చేటిక. 2. కార్యకర్త. 3. శేఖరము, శిరోమాలిక.

సురతి సం. వి. ఇ. స్త్రీ. 1. సుఖానుభవము. 2. సంతృప్తి.

సురతోషకము సం. వి. అ. పుం. కౌస్తుభరత్నము.

సురదన సం. వి. అ. స్త్రీ. మంచిదంతములు గల స్త్రీ.

సురదీర్ఘిక సం. వి. అ. స్త్రీ. ఆకాశగంగ.

సురదుందుభి సం. వి. ఈ. స్త్రీ. తులసి. (వృ. వి.)

సురద్విషుఁడు సం. వి. ష్. పుం. అసురుఁడు, వేల్పుదాయ.

సురధాణ = సురధాణి. హార. 1. 22. గ్రా.

సురధాణి = సురధాణ, తురకదొర. వి. (హి. సుల్తాన్) చక్రవర్తి.

సీ. గజపతి సురధాణి గడిదుర్గముల కెల్లనే రాజు వజ్రంపుబోరు తల్పు. ప్రబోధచం. 1. 16.

సురధాని = సురధాణి. వి.

కం. సురధాని యేల రక్కసి, సురధానీబిల నముచిమూదసముఖ్యుల్, దరిదాపెలుఁగక మేరువు, దరిదాపునఁ గూడి మిగుల దహతహపడుచున్. దశా. 4. 122.

సురనిమ్నగ సం. వి. అ. స్త్రీ. ఆకాశగంగ.

సురపతి సం. వి. ఇ. పుం. ఇంద్రుఁడు, వేల్పుఱేఁడు.

సురపొది వి. ఒకానొక చెట్టు. కాకాంగము. (వృ వి.)

సురపున్నాగము చూ. సురపొన్న.

సురపొన్న వి. (సం. సురపున్నాగః) సురపున్నాగము, సుమేరువృక్షము. (వృ. వి.)

గీ. వనము సురపొన్నఁ గనుఁగొన్న నవ్వదెవుడు పొగఁడ ఇక్కిటిమధువున ప్రోదిసేయ దిందుముఖ దోహదక్రీడ లీడ విడిచె నలరువిలుకాని ములుకుల కాత్మ మలిసి. విక్ర. 1. 133.

సీ. నారువ సురపొన్నవారిజమును బొన్న నెల్లి మూలుగ విల్లునెమిలి యడుగు. హంస. 4 11.

సీ. తోడి కన్నెలుఁ దానుఁ గూడి మాడి చరించు సురపొన్నసీడలఁ జూచి చూచి. రాజశే 2. 65.

వ. మదనచాప విముక్తంబులై మొదలం గ్రోలిన భవకరీ:భస్మాంగరాగంబు పరాగ వ్యాజంబున వెదలం గ్రాయుచున్న సురపొన్నలు. శృ. నై. 1 95.

చం కనఁ దిలకంబుఁ గేసరముఁ గల్గుమియన్ రహిఁ గాడఁ బ్రేంకనం, బునిమురమావి నవ్వ సురపొన్న ముఖాంబుజ మెత్తఁ జంపకం,బు నెటిగ పుంగిలం గొరవి మూర్కొన వావిలి దన్న వంజుకం,బు నుదువ గోఁగునై తరుణి పూచు సురద్రుమమన్నిపువ్వులన్. పారి. 4. 9.

సురభి సం. విశే. ఇ. ఈ. ఇ. 1. మంచి వాసన గలది 2. మనోజ్ఞమైనది.

సురభి సం. వి. ఇ. స్త్రీ. 1. కామధేనువు. 2. ఆవు. 3. అందుగు. (వృ. వి.) 4. మురయనెడు గంధద్రవ్యము. 5. తులసి. 6. మల్లె. 7. సువాసన గల చెట్టు. 8. మద్యము. 9. భూమి. 10. ఆవు. 11. సప్తమాతృకలలో నొకటి. 12. తూర్పుదిక్కు. 13. సీమసాంబ్రాణి చెట్టు. (వృ. వి.)

సురభి సం. వి. అ. న. 1. బంగారు. 2 వాసన గల కలువ. 3. గంధకము.

సురభి సం. వి. అ. పుం. 1. వసంతఋతువు. 2. చైత్రమాసము. 3. సంపెంగ. (వృ వి.) 4. జాజికాయ. 5. సుగంధము. 6. సాలవృక్షపు బంక. 7. జమ్మి. (వృ. వి.) 8. కదంబము. (వృ. వి.) 9. సువాసనగల ఒక దినుసు గడ్డి. 10. వకుళము (వృ. వి.).

సురభిసాయకుఁడు సం. వి మన్మథుఁడు

తే....ఆ కుమార. హంసమలకేళి కాననాభ్యంతరమున, సురభిసాయక సాయకజ్వరితుఁడగుచు. చంద్రాంగ. 4. 94.

సురభిక సం. వి. అ. స్త్రీ. ఒక దినుసు అరటి.

సురభితము సం. విశే. త్రి. 1. సువాసనగలది.

2. సుగంధిఫలము.

సురభిత్రిఫలి సం. వి. ఈ. స్త్రీ. 1. జాజికాయ. 2. లవంగము. 3. పోకచెక్క.

సురభిత్వక్కు సం. వి. చ్. స్త్రీ. పెద్ద యేలకి.

సురభిదారువు సం. వి. ఉ. పుం. సాలవృక్షము. (వృ. వి.)

సురభిళము సం. విశే. అ. ఆ. అ. మంచివాసన గలది.

సీ. నిశ్వాససురభిళానిలముల సంపద సరసవసంతర్తుసరణిఁ జేయ. కవి. 3. ఆ.

సురభీకరించు సం. స. క్రి. పరిమళవంతఁజేయు.

మ. క్రమపాకంబునఁ గెంపుతోడివబు పెక్కన్ మిక్కుటంబైన గంధము దిక్కుల్ సురభీకరింప రస మంతర్గామి యయ్యున్. హరి. పూ. 7. 77.

సురయాయి విశే. మిక్కిలి చల్లనిది.

సీ. పడగలు తడఁబడఁ దొడరుభోగుల గెల్చి సుర మాయి జల్లులఁ గాంచె భాను. 4. ఆ.

(దీనికి వ్యుత్పత్తియందు వికల్పముగా అంత్యవర్ణ లోపము.)

చం. చటులతఁ గాంధులం గెలువఁజాలిన శంబర దైత్యభేదికిన్, బటువగు తెక్కె జోడు సురమా జగ జల్లుల మేటిరాతు బం,ట్లచె కలకంఠముల్ మనకు కావళి వచ్చుని దాలు వావురాలచె వన వాటిలోన జలజానన యే గతిడాఁగ వచ్చితే. భాను. ఆ. 3.

సురమాలి విశే. గాలి నించినది. (చూ. కాలీసు). శ. ర.

సురర్షి సం. వి. ఇ. పుం. దేవ ఋషి.

సురలాసిక సం. వి. ఆ. స్త్రీ పిల్లనగ్రోవి.

సురలోకము సం. వి. అ. పుం. స్వర్గము, వేల్పు ప్రోలు.

సురవన్నెలు వి. బ. వస్త్ర విశేషము.

వ. ముయ్యంచులును వెంటపాళ్ళును నిండువన్నెలును సురవన్నెలును పుప్పొడి వన్నెలును. ద్వా. 3. 206.

సురవర్త్మము సం. వి. న్. న. ఆకాశము, వేల్పుఁ దెరువు.

సురవల్లభ సం. వి. ఆ. స్త్రీ. తెల్ల గఱిక.

సురవల్లి సం. వి. ఈ. స్త్రీ తులసి (వృ. వి.)

సురస సం. వి. ఆ. స్త్రీ. 1. సింధువారము (వృ. వి.) 2. దుర్గాదేవి. 3. తులసి (వృ. వి.) 4. నాగమాత.

సురసము సం. విశే. (అ. ఆ. అ.) 1. స్వాదువు. రసభరితము. 2 మధురము. 3. సుందరము.

సురసము సం. వి. అ. న. 1. తులసి. 2. గోపరసము (ఒక దినుసు బంక) 3. పరిమళము గల గడ్డి. 4. నల్ల గగ్గెర (వృ. వి.)

సురసుందరి సం. వి. ఈ స్త్రీ 1. దేవతా స్త్రీ. 2. దుర్గాదేవి.

సురసుర వి. ప్రుక్కుట యందలి యనుకరణము.

చం. ...గొజ్జెఁగ తూపుచేత వ,చ్చెవవుగఁ జొంచి కంటికి వినింపనివాఁ టవుడేసి యార్చెఁ జో, సురసుర ప్రిక్క మెత్తనగుచోటనె గుద్దలి వాఁడియాఁ గదా. సారంగ. 3. 33.

కం. వెరవుగ నాకటి వెల్లువ సురసుర ప్రెక్కెదరు మన శిశువులం జూడన్, దురితము దారిద్ర్యంబులఁ బోఁయక మనుచున్న వారె పుణ్యులు జగతిన్. (ఇచట తీవ్రముగా నని యర్థము). కుచేల. 1. 43.

2. కాలుటయం దనుకరణము.

మ. ప్రతి బాణ ప్రకరంబులన్ నిజముఖ ప్రాదుర్భవద్దుర్భరా, ద్భుతకీలా పటలాహుతిన్ సురసురం బోఁజెట్టుచుం జావకి, పతి బాణంబులు ముంచె నేని శలభప్రాయుండవు. రామా. 6. 163.

ద్వి. కుటుచమాటల జీబుకొని యన్నకపవు, చేతు చుఱుఁ గమరంగ సురసుర పుట్టి. హరిశ్చ. పూ. 2232.

సురస్థానము సం. వి. అ. న. దేవాలయము.

సురాకారము సం. వి. అ. పుం. సారాయపు బట్టి. కొబ్బరిచెట్టు.

సురాచార్యుఁడు సం. వి. అ. పుం బృహస్పతి, వేల్పు టొజ్జ.

శార్దూలదృష్టిఁ బైఁబడిన సురియకాండ్ర వంత మిదియె. ద్వా. 7. 47.

సురియాళు(వు) వి. మాలవాఁడు. ఆం. భా. 2. 289 వ్రా.

సీ. తే. గీ.... వచ్చు సేవించు సురియాళు వైష్ణవుండు.... ఆము. 9. 9.

"ఆళు" అన్నది అరవపదము అని శబ్దరత్నాకరము.

సురిపట్టము వి. సూరతుదేశ సంబంధమైన పట్టు సేలువు.

కం. అట్టియెడఁ బెండ్లిపనులన్, దిట్టలగు పురంధ్రు లచట నిలిపిరి వహ్నిన్, బెట్టిరి మణిపీఠిసురి, పట్టముపైఁ బఱచి రందుఁ బతియున్ సతియున్. మను. 6. 89.

సురుంగా సం. వి. ఆ. స్త్రీ. సురంగము, రంధ్రము.

సురుఁగంబడు అ. క్రి అదృశ్యము. (రూ. సురుఁగఁబడు.)

చం. చిదియవు కొండపైఁబడినఁ జీమ చిటుక్కనినం గరంబులుం, బదములు దోఁకయుం దలయు బల్విగు పూన్కివడం దొకింతయున్, గదలక నిల్చి యొయ్య సురుఁగంబడ పోవఁగ వేస్తురాగుమై, మదకముతోని కట్టెలఁ గున్నదియే పెరసత్త్వ కోటికిన్. హరి. ఉ. 6. 20.

సురుఁగు అ. క్రి. 1. అదృశ్యమగు, కనబడకపోవు.

ఉ.... వరాహము కడంకనదర్శితమయ్యె నయ్యెడన్.

ఉ.... పంది సురింగిపోయిన వృషాలతమూజుఁడు చిన్నవోయి (మొఱంగిపోయిన అని. శ. ర. పా.) విక్ర. 8. 77.

కం. వచ్చి తపోవిఘ్నమునకుఁ, జొచ్చినఁగాకున్న మగుడి సురిఁగిరి యంతన్, జిచ్చెగసె బ్రహ్మవాటిని, యచ్చెరుతెరువునకు వెరచి రసురులు సురులున్. శేష. 1. 90.

2. మరలు, పరాఙ్ముఖమగు.

చం. తిరుగని మందరాద్రికళదీయని పూర్ణశశాంకు డాఖలన్, సురఁగని పార్థుఁడీలు కనుపోఁకని మన్మథుఁ డొక్కలొంకునుం బొరయని ధర్మమూర్తి యుడివోవని కల్పమహీరుహం బవన్, వరగుణ ధాముఁడైన పెదవల్లభ భూవరుఁడొప్పు నెంత యున్. వంచ నా. 1. 30.

కం. పెరిగిన చీఁకటి తమి గని, సురిగి యరిగి వరుణువగరుఁ జొచ్చినదానిన్, మెరిగిన వెంబడిఁ దానును, వరిగిన క్రియ నినుఁడు గ్రుంకె నపరాంబుధిలోన్. వై జ. 2. 62.

3. తప్పించుకొను.

వ. అన్నాతి యల్లన సురిఁగి ధేనుకాశ్రమంబున కరిగి. భార. శాం. 6. 107.

చం. సురిఁగెడు వారి గొందులకుఁ జొచ్చుచు డాఁగెడు వారి మర్దశాతురమునశాఖు వారివని దూఁటము లేగిఁనవారిఁ గ్రంతలం, దిరిగెడు వారి మాటుకొని క్రమ్మరు వారిని బట్టి కీశులు,ద్ధరగతి మంటలోపలను ద్రోతురు విక్రమ దుర్నివారులై. భా. రా. యుద్ధ. 1154.

చం.....వి, వెరపున నింక మా ఋణము వేగమె తీర్చెదొకాక మిన్నకే. సురిఁగెదవో వివేక గుణ శూన్యతఁ బొంది యసత్యవాదివై. హరిశ్చం. 4. 28.

కం. తిరుగరు పలు కర్థులకును, మురుఁగరు ధనమిత్తు రితర సుదతీమణులన్, మరుగరు.... భాగ. 10. స్కం. పూర్వ. 1604.

తే. గీ. ఏను యాతుధానుఁడనైన నితరజనుఁడ, నైన నెఱిఁగి నివారింతురపుడు నన్ను, గాలికైన రక్కసులకుఁ గానఁబడక. సురిఁగి యీ పుర ద్వారము సొరఁగరాదు. భా. రా. సుంద. 69.

ద్వి. తిరుగునే ముట్టిన ధీరుండు గలన, సురుగునే ముట్టినసూరుఁ డెవ్వలన. పండి తా. పురాతన. 90.

4. తప్పించుకొనిపోవు.

ద్వి. తమ్ము మోచినచోటఁ దగవట్టి పెట్టి, మిన్నక సురిఁగిన మెత్తురే జనులు. హరిశ్చ. ఉత్త. 2. 488.

తే. గీ. కపటములు పన్ని యిపుడు వద్దన్ను మొఱఁగి. సురుఁగఁ జూచెద వేమఱుఁజుమ్ము నిన్నుఁ, గనికరము మానసంబునఁ గదియనీక, దాపిగాఁ జేసి యేలుదువాని యుడిపి. హరిశ్చ. 4. 151.

ద్వి. మఱఁగక వంటయిల్ సొచ్చిన శశముఁ గరుణనేయక కూరగా వండఁదగునె హరిశ్చం. పూర్వ. 1298.

6. విశ్రమించు, తొలఁగు.

సీ. నెమ్మి యేమయ్యెనో నే డాట గలవక యరుగు దెంచితి వని మఱిగె నొకతె. యయా. 5. 22.

గీ. అని గిలుక్కనఁ యయ్యమరనాథ, పుత్త్రిఁ దండటి నిండ్లకుఁ బోవఁ బనిచి, మఱఁగ దురదుర నా యింటి కరుగుదెంచి, యేమి చెప్పదుఁ బోద రింటి కేఁగుదెంచె. కువల. 5. 58.

6. దాఁగు.

చం. తరులు గిరుల్ నరుల్ సురలు దైత్యులు పతులు లోనుగాఁ జరా, చరతతి చూడఁ జూడ నవనవ్యత నెందడగెం దమంబు నిర్భర మయి యిమ్మెయిం బొదల భాస్కరి చంద్ర విలాస మెచ్చటన్, మఱిఁగె మహాజలం బఖిల కూన్యతఁ జేర్చుట యేమి చందమో! హరి. ఉ. 9. 95.

సీ. చందురు నిట్టిలో సమరంబునకు నేఁగువగిదిఁ గుప్పించి యుప్పర మెగయును, మఱిఁగిపోయెడ వన్నెఁ జొ ఁ జోటులే దిఁక, నీవె దిక్కనుక .గి నెదురువచ్చు భార. అర. 2. 63.

సీ. ఏ దెస వచ్చునో యిది యని పలుమాఱు, మఱుఁగుచుఁ గ్రిగంటఁ జూచువాని. భాగ. 10. స్కం. 878.

చం. .... అల ఘోషయాత్రలోఁ గురుపతి డించి క్రీడిక్రుపకుం దగు పాత్రము చేసి యెక్కడన్. మఱిఁగితి చెప్పుమా నిజము సూతతనూభవ వాకు వేర్పడన్. భార. కర్ణ. 2. 83.

ద్వి. వరుసఁ బ్రొక్కు నీఁబడి పడఁజాలలేక సిరిగిరి మంటఁగ మఱుఁగ వచ్చితివా. బస. పురా. 62 పే. 18 పం.

7. పాఱిపోవు.

వ. విఱిగి మఱుఁగు వారును క్రేఁగి తోఁగువారును గుంది కుందువారును వ్రాలి కూలువారును నెఱిచి పఱచువారును నై పలుదోసఁగుల నెసంగుచుండి రప్పుడు. అ. రా. యుద్ధ 384.

తే. మఱిఁగి భయమున గొందులు సొచ్చువారు, నెగిచి పరతేర నందుల కేఁగువారు. భా. రా. యుద్ధ. 1845.

చం. అరుదుగఁ దమ్మ భూవిభుని యన్నను దాడికి నోడి శాత్రవుల్, దిరుగని డొంకలుం బడని తెక్కలి టెంకులు పాదచారులై, యరుగని కానలుం జొరని యీఱమి కోనలు భీతచిత్తులై, మఱుగని త్రోవలు న్నిలువఁజూడని క్రేవలు లేవు భూస్థలిన్. వి పు. 1. 44.

తే ఒలిగట్టినయట్లకు మఱికి పెద్ద,జావలం దున్న వెన్నలు కావుకొనుచు, నుట్టులను బ్రచ్చికానల మఱలద్రోచి, మఱుఁగుఁ జెలికాండ్ర కెల్లను జూఱ విడిచి హరి. పూర్వ 5 205.

8 చొచ్చు, ప్రవేశించు.

కం. కరవాల భైరవునిచే నఱుగుదు రరులంక్కమం డలాకారములో, మఱిఁగి యన నధికపదముగు, నరయఁగ నాకార శబ్ద మధికం బగుటన్. కావ్యా. 6. ఉల్లా 109.

9. మృతి నొందు.

చం తుఁగము చన్న మార్గమును, దూకొను వృషము కొమ్మ మాలవాఁ, డంసిన చేను వాని మఱి యన్నము పెట్టినతావు, దానిఁ జెచ్చెర వరి యించి కాపురము సేసిన యిల్లును నాలుబిడ్డలున్, మఱిగినచోటు దాను సొద చొచ్చిన భూమియుఁ జూచెఁ దెల్లగన్. వాసిష్ఠ. 2. 255.

ఆ. వె. అప్పు పుచ్చుకొన్న యతఁ డిచ్చిన నరుండు, సొమ్ము దెగకమున్న మఱిఁగెనేని, వడ్డి చెల్లకున్న వర్తింతురే రీతి,నందు నిందుఁ దెలుపుమయ్య తాత. శివ. 3. 241.

10. తగ్గు, నశించు.

సీ. శ్రుతి పుటంబుల శక్తి మఱిఁగిపోవకమున్న, పలు లావనమునఁ బర్వకయమున్న. కాశీ. 3. 84.

11. భగ్నమగు, విఱుఁగు.

వ. భుజావష్టంభంబున విజృంభించిన మరలు మాతంతంగంబులును మఱుఁగు రథంబులును దిరుగు పదా

తులు నై తమసైన్యంబు దైన్యంబు వహించిన. వరాహ. 5. 26.

12. వాడు, మ్లానమగు,

సీ. అంగజ నీ లోచనారవిందములు సురిఁగి యున్నవి గాని సొంపులేదు. వీర. 2. 63.

కం. పరభూమి ప్రజయుఁ జేరుమ, తిరముగ ధర యేలురాజు దేశంబునకున్, సురుగుదు రెప్పటి ప్రజలును, నరపతి న్యాయంబు దప్పి నడచిన యేనిన్. రుక్మాం. 2. 26.

13. వెనుదీయు.

ద్వి. మరగి చొచ్చినయట్లు మత్తపోవనము సురుఁగక చొచ్చి కాసుగ నన్నుఁ గొనక. హరిశ్చ. పూర్వ. 1198.

14. బాధపడు.

సీ. సురగాలి తిరువుల సురుఁగదే యూతన్వి యచలంబులై చన్ను లమరకున్న. హంస. 3.

సురుగాడ్పు వి. సుడిగాలి.

ఎ. గీ. దొనఁగు లెనగించె సురగాడ్పు తుటుము ధాడి, కదలి తద్దయు గడగడ వడఁకుగాని, వేల్పు రాకన్నెఁ గాంచి రా వెలఁదు లపుడు. రసి. 4. 47.

సురుఁగుడు వి. ఒకానొక యెఱ్ఱచాయ చెక్క చెట్టు, సురుగుడు చెట్టు,

సీ. జువ్వి మామిడి జీడి సురుగుడు మొలుగు పాపట చంద్ర పనిక పాలరేల. వేం. పంచతం. 4. 471.

ద్వి. సురుగుఁబ్రమారేళ్ళ జాతపోతములను, గురువకంబులఁ గేఁదగుల వశోకముల. హరిశ్చ. పూర్వ. 725.

సురుఁడు వి. దివిటీ మాఱుగా కాల్చి పట్టుకొనెడు వెలుతురు కట్టెలకట్ట. ఆ. భా. (శ. ర.).

సురుమా-సుర్మా (ఉర్దూ. సుర్మా) కాటుక. చంద్ర. 2. 131.

సురుమాయి వి. కాటుక.

సీ. పడగల తోడఁబడఁదొడరు భోగుల గెల్చి సురుమాయి జల్లుల సొబఁగుఁ గాంచె, మద్దండగతి విల్లు మత్సలంబుల గెల్చి యతనుధ్వజశ్రీల వందుకొనియె, బాణసంపదఁ జూపు తూణీరముల గెల్చి యిసుదు కాహళుల విస్ఫూర్తిఁ జెందె, గండభోత్కటంబులై కదియ గుత్తుల గెల్చి ఘనవాద్య కుంభలాంఛనముఁ గాంచె, తిరిగి దళ మెత్తు పోకలో దెస హసించి, విజయ మంగళ శంఖాంక విస్ఫూర్తి గాంచె, వలల వేనలి నతిచూపు నతివజంఘ. కలికి చనుదోయి తొల వాగ కంధరమును. భాను. 4. 15,

చం. చటులతఁ బాంధులన్ గెలువఁజాలిన శంబర దైత్య భేరికిం బటువగు వెక్కసోదు సురుమాయి గజల్లుల మేటి రాజు బంట్లఁట కలకంఠముల్ మదకులావళి వచ్చనిడాలు పావురాలఁట వనవాటి లోన జలజానన యేగతి దాఁగ వచ్చితే. భాను. 3. 14.

సురుము వి. చూర్ణము, పొడి.

సురూపము సం. విణ. (అ. అ. అ.) 1. సుందరము. 2. విజ్ఞము, తెలివిగలది.

సురూపుఁడు సం. వి. అ. పుం. శివుడు.

సురూపుఁడు సం. వి. అ. పుం. చక్కనివాఁడు విద్వాంసుఁడు.

సురె దే. వి. (ప్రకృ. ఛురికా) రూ. సురియ, కత్తి.

ద్వి. వెలువడియై సురె వెలిక ప్రాణమున కొరగోపినట్లుల నొకదెసఁ జేర్చి. బస. పురా. 186 పు. 16 పం.

సీ. గాటంపుమూఁగారు ఘనకృపాణము గాఁగ తోక క్రొంచెలి గోళ్ళు సురెలు గాఁగ. రసి. 5. 176.

సీ. జాతి నీలపుఁ దాళి చాకచక్య ప్రభల్ కస్తూరి వెలిపూఁతఁ గుస్తరింపఁ, సొగను సూర్య ఫలంపు సురెవాలుమై తళుక్కు వాలంబట్టు దట్టపై నోలగింప. సారంగ. 1. 79.

కం. విరసమునఁ గొట్టుపతి నా, పరిగరితలలోన ప్రతుకు నైతునె నే, సురెంబోదు క్రాటఁ బోఁధున్. వేం. పంచతం. 4. 480.

తే. ... సాయకములు మరువ కేమ గల్గి గేదఁగి సురె యొక్కడయ్యె. ఆము. 4. 114.

సీ. కరవాడి చిఱురాకు సురెకత్తిచే నొత్తి సుగం ఘానము గొను ఘానపటేఁడ. షుదక్షి. 5. 50,

సురెయాకు వి రూ. సురియాకు.

సురేకారము వి. ఒక దినుసు ఉప్పు.

సురేఖము సం. విశే. (అ. అ. అ.) మంచి కంఠస్వరము గలది.

సురేభము సం. వి. అ. న. తగరము.

సురేష్టము సం. వి. అ. పుం. సాలవృక్షము (వృ. వి.).

సురోత్తరము సం. వి. అ. పుం. చందనము.

సురోదము సం. వి. అ. పుం. కల్లు సముద్రము.

సుఱసుఱ వి. స్రుక్కుటయందగు ననుకరణము.

చి....సుఱసుఱం దుదనుఱ్ఱుగ స్రుక్కెఁబోయనన్. ఆము. 5. 128.

సుఱ్ఱు వి. సుక్కుటయందగు ననుకరణము.

సీ. సుశ్నన్ని గలిగిన సుఱ్ఱున స్రుక్కక యమ
నయ్యుఁ బరులకు తలవుగాక, తనలోని బడబాగ్ని
దరికొన మండియు వడగాలి మీలనై సుడియనీక.
ద్వా. 2. 160.

చం. వెలుఁగుల తేని వేవెలుఁగు వేడిమి సుఱ్ఱున
స్రుక్కి నావగా, కలశనమున నీమ్మదుల కాయము
లన్. చంద్రాంగ. 2. 52.

సులక్షణము సం. విశే. (అ. అ. అ.) 1. శుభ లక్షణములు గలది 2. అదృష్టము గలది.

సులక్షణము సం. వి. అ. న. 1. పరిశీలనము, పరీక్ష, నిర్ణయము. 2. మంచిలక్షణము లేక చిహ్నము,

సులతాను హిం. వి. తురుష్క ప్రభువు.

చం. అవజితనైజవతేయములు వాహనము ల్బల
తాను చూడ్కికిన్, దవిలిచె నత్తరిన్ మదము
ధారిత రేచిత వల్గితప్లుత, ప్లవన పులాయితాది గతు
లన్. రంగా. 3. 1[illegible].

సులభకోపము సం. విశే (అ. అ. అ.). శీఘ్రముగాఁ గోపించునది, చిరాకు గలది.

సులభము సం. విశే. (అ. అ. అ.) 1. సుఖముగా లభించునది. 2. తేలికగాఁ జేయఁదగినది. 3. యోగ్యమైనది, సిద్ధమైనది. 4. సహజము. స్వాభావికము.

సులభము సం. వి. అ. పుం. సులువు, అల్పయత్నము.

కం సులభమునఁ దీర్చువనిరై, బలువగుయత్నంబు
సేయఁ బలిచూచిన యేములు ముంటఁ దివియ కడి
దము, జరిపించిన యట్టితెల చందము వచ్చునన్.
కవి. 2. 4[illegible].

సులువు వి.

గీ. అన్నియును జోచుచుండెన నఃతొ యింతొ,
యంతచను మానమునకు రా నింతెకాని, నేను
బట్టెద నన్నచో నౌనె ధనము, తులిచినప్పుడు
తెలియ నా సులువు తెల్ల.

విశే. చులకనైనది

సులోచన సం. వి. అ. స్త్రీ. 1. అందమైన. కన్నులు గల స్త్రీ. 2. ఇంద్రజిత్తు భార్య పేరు.

సులోచనము సం. విశే. (అ. అ. అ.) అందమైన కన్నులు గలది.

సులోచనము సం. వి. అ. పుం. లేడి

సులోహకము సం. వి. అ. న. ఇత్తడి.

సులోహిత సం. వి. అ. స్త్రీ. అగ్నిదేవుని సప్త జిహ్వలలో నొకటి.

సులోహితము సం. విశే. (అ. అ. అ.) మిక్కిలి ఎఱ్ఱనైనది.

సుల్తాను వి. ఒకానొక తురక పేరు.

కం. సిరిగుబ్బ చన్నుగొండల, దరులం గఱిమొగుల
వగిదిఁ దవిలి తిరుగు న,మ్మరు తంత్రి మనువు వన
ముల, నెఱయఁ నమీన్ భావ సింగిణీ సుల్తానా.
యయా. 3. 1.

సువక్త్రము సం. వి అ. న. 1. మంచి ముఖము లేక నోరు. 2. సుష్ఠూచ్చారణము

సువక్త్రుఁడు సం. వి. అ. పుం. శివుఁడు.

సువచనము సం. వి. అ. న. మంచిమాట. 2. వాగ్ధాటి.

సువచస్సు సం. వి. స్. న. చూ. సువచనము.

సువదన సం. వి. అ. స్త్రీ. అందమైన ముఖము గల స్త్రీ.

సువర్చకము సం. వి అ పుం సాజిము, లవణము.

సువర్చల సం. వి. అ స్త్రీ. నింగిమిరి (వృ. వి.)

సువర్చలము సం. వి అ. న. అవిసె (వృ వి.)

సువర్చసుఁడు సం. వి. అ. పుం. శివుఁడు.

సువర్చి సం. వి. స్. పుం. సువర్చకము.

సువర్చిక(ము) సం. వి. అ. పుం. ఆ. స్త్రీ. సువర్చకము.

సువర్ణ సం. వి. ఆ స్త్రీ. 1 అగ్ని యొక్క సప్తజిహ్వలలో నొకటి. 2. నల్ల కలబంద (వృ. వి.) 3. పసుపు. 4. ఏటి పుచ్చ. వెఱ్ఱి పుచ్చ. (వృ. వి.)

సువర్ణకము సం. వి. అ. న. 1. ఇత్తడి, కంచు 2. సీసము. 3. బంగారము.

సువర్ణకారుఁడు సం. వి. అ. పుం. కంసాలి.

సువర్ణపుష్పము సం. వి. అ. న. చెంగల్వ.

సువర్ణపుష్పితము సం. విశే. (అ ఆ. అ.) బంగారము సమృద్ధిగాఁ గలది.

సువర్ణపృష్ఠము సం విశే. (అ. ఆ. అ.) బంగారు పూఁత గలది. బంగారు నీరూరినది.

సువర్ణబిందువు సం. వి. ఉ. పుం. 1. విష్ణువు. 2. శివుని మూర్తి విశేషము.

సువర్ణము సం. విశే. (అ. ఆ. అ.) 1. మంచి రంగు గల. 2. మంచి కులమునకుఁ జెందిన. 3. మంచి కీర్తి గల.

సువర్ణము సం వి. అ. పుం. 1. మంచి రంగు. 2. మంచి కులము 3. ఒక యాగము. 4. ఉమ్మెత్తకాయ.

సువర్ణము సం. వి. అ. న. 1. బంగారము. 2. బంగారు నాణెము. 3. పదునారు మాషముల యెత్తు బంగారము. 4. ధనము, 5. మంచి గంధపు చెక్క (వృ. వి.) 6. సిందూరము (Red Chalk) 7. నాగకేసరము (వృ వి.) 8. మంచి వర్ణము గలది. 9. మాడ. 10. ఒక పువ్వు. 11. నల్ల అగరు.

సువర్ణయూథి సం. వి. ఈ. స్త్రీ. పచ్చమల్లె.

సువర్ణరేతుఁడు సం. వి. స్. పుం. శివుఁడు.

సువర్ణవత్ సం. విశే. (త్. ఈ. త్.) 1. బంగారముతోఁ జేయఁబడినది. 2. బంగారు రంగు గలది. 3. అందమైనది.

సువర్ణవర్ణ సం వి. ఆ. స్త్రీ పసుపు.

సువర్ణవర్ణుఁడు సం. వి. అ. పుం. విష్ణువు.

సువర్ణాక్షుఁడు సం వి. అ. పుం. శివుఁడు,

సువహేఁడు వి. శివుఁడు (?)

సీ. తుహినాచు తన కీర్తి తొవహేని సువహేని కవహేని
చకచకచ్ఛవి హసింప. రఘువం. 1. 52.

సువసంతకము సం. వి. అ పుం 1. మంచి వసంతర్తువు. 2. చైత్ర పూర్ణిమ. 3. వసంతోత్సవము. కామోత్సవము.

సువహ సం. వి. ఆ. స్త్రీ. 1. వీణ (Lute). 2. అందుగు (వృ. వి.) 3. కారేణి (వృ. వి.) 4. చెప్పుతట్టు (వృ. వి.) 5. నల్ల వావిలి (వృ. వి.) 6. సర్పాక్షి (వృ. వి.)

సువహము సం. విశే (అ. ఆ. అ.) 1. చక్కగా మోయునది. 2. సహనము గలది, ఓర్పునది. 3. తేలికగా మోయదగినది.

సువారము వి. వంట.

ఉ. అక్కన్నియ యిల్లు నిల్పు తెలి గన్నులు
మ్రొక్కులు గన్న ఫాలములెన్నులు చిందవం
దఱిను జేరి సువారపుటింటి ముగిటన్ బహు.
8. 4.

కం. వంటయొనరించుక చేయుం, దంటన్ విన్నారొ
లేదొ యచటి సువారం, బింటి కలకంఠు లొగ్గడె,
యంటనె కావించి రిశ్వరాయుతమునకున్.
పాంచాలీ. 4. 39.

చం. పొడి మిరియంబుగా వెదలిపోయెడు కొండల
నుగ్గు చేసి యెక్కుడు జలజంతులం బొలసుకూరలు
వండి వెసంద చిప్పలం, దుడుకఁగఁ బెట్టె ముత్తి
యపు టోగిరముల్ కడు గ్రుమ్మరించె వ, ద్యోత
రఘువీర సాయకము లెక్కడ వేర్పె సువారపుంబ
నుల్. రామా. 7. 107.

సువాల వి. ఆడువారు పెండ్లిండ్ల యందు సువ్వి యను పదముతో నాలాపము చేసి పాడెడు పాట.

శా. నీకే వచ్చు సువాలయున్ ధవళమింతీ యల్లో
నేరేళ్ళుగా, రికళ్యాణములంచు నింటికడ నే రిభిన్
విజృంభింతువే, వాకిలిచ్చుట వంచు నిద్దఱు సతుల్

వాక్యోపవాక్యంబులన్, గాత్రైముందల పట్లకుం బొదఁగిరా కళ్యాణ వేది స్థలిన్. పాంచాలీ. 4. 24

సువాశించు స. క్రి. త్రిప్పు.

తే. వింత గాఁగ నొకానొక విలసనంబుఁ, జూప నయ్యింతిఁగరుఁ దాను జూడవెఱచి, కడమ పూదండ లెల్ల నొక్కటఁగఁ బట్టి, కాలకపుడు సువాశించి పాఱవైచె. (దృష్టి దోషము తీయునపుడు తీఁస్సునకుఁ జుట్టు త్రిప్పుట యని తోఁచెడిది) కళా. 7. 68.

సువాసము సం. వి. అ. పుం. 1. మంచి నివాసము. 2. మంచి వాసన.

సువాసిని సం. వి. ఈ. స్త్రీ. 1. భర్త బ్రతికియున్న స్త్రీ. సుమంగళి. 2. కన్య.

సువాసుఁడు సం. వి. అ. పుం. శివుఁడు.

సువిత్తు సం. వి. ద్. పుం 1. పండితుఁడు. 2. తెలివి గలవాఁడు. 3. నేర్పరి.

సువిదల్ల సం. వి. అ. స్త్రీ. వివాహిత. పెండ్లి అయిన స్త్రీ.

సువిదల్లము సం. వి. అ. న. అంతఃపురము,

సువిదల్లుఁడు సం. వి. అ. పుం. (రూ. సౌవిదల్లుఁడు) అంతఃపురము కావలివాఁడు.

సువిదితము సం. విశే. (అ. ఆ. అ.) చక్కగా నెఱుఁగఁబడినది. స్పష్టముగాఁ దెలిసినది.

సువిదిత్రము సం. వి. అ. న. 1. కుటుంబము. సంసారము. 2 సంపద, ధనము.

సువిదుఁడు సం. వి. అ. పుం. 1. అంతఃపుర పరిచారకుఁడు. 2. రాజు.

సువిధానుఁడు సం. వి. అ. పుం. ప్రధానుఁడు.

ద్వి. ద్వారపాలుర సువిధానుల విండ్ల వారిఁ దలారులఁ వారికయేరి. బస. పురా 3. 512 పం.

సువిహితము సం. విశే. (అ. ఆ. అ.) 1. చక్కఁగా నుంచఁబడినది. 2. చక్కగా నలంకరింపఁబడినది 3. చక్కగా ననుష్ఠింపఁబడినది;

సువీ(బీ)జము సం. విశే. (అ. ఆ. అ) మంచి గింజలు గలది,

సువీ(బీ)జము సం. వి. అ పుం గసగసాల కాయ.

సువీ(బీ)జము సం. వి. అ. న. మంచి గింజ.

సువీబీజుఁడు సం వి అ. పుం. శివుఁడు.

సువీర్య సం వి. ఆ. స్త్రీ. అడవి ప్రత్తి (వృ వి.)

సువీర్యము సం. వి. అ. న 1. గొప్ప పరాక్రమము. శౌర్యము. 2. వీరుల సమూహము (సమృద్ధి) 3. రేగుపండు

సువృత్తము సం విశే. (అ. ఆ అ) 1. మంచి ప్రవర్తన గలది 2. మిగుల గుండ్రనైనది.

సువృత్తము సం వి. అ. న. 1. మంచి నడవడి. 2. మంచి పద్యము.

సువృత్తి సం. వి ఇ స్త్రీ సుగవాన.

సువేలము సం. విశే. (అ. ఆ అ.) 1. నిశ్చలము, ప్రశాంతము 2 వినీతము, అనుద్ధతము.

సువేలము సం వి అ పుం త్రికూట పర్వతము.

సువ్వాలు వి బ వ. పాటలో విశేషము.

కం. ఆ లలనామణి కాగ, య్యాళి యొకానొక్క వేళ నక్కఱతోను, వ్వాలు నోక్కళవములు ధవళాలున్ మొదలైన పాటలందగు నేర్పున్. శుక. 1. 484.

సువ్రత సం వి ఆ, స్త్రీ 1. పతివ్రత. మంచి యిల్లాలు. 2. సాధువైన ఆవు.

సువ్రతుఁడు సం. వి. అ పుం నియమవంతుఁడైన విద్యార్థి (A Religious Student)

సువ్వలాల వి చూ. సువ్వాల.

సువ్వాల వి. ఆడవారు పెండ్లిండ్లలో సువ్వి యను పదముతో ఆలాపము చేసి పాడెడు పాట.

కం ఆ లలనామణి కాగ, య్యాళి యొకానొక్క వేళ నక్కఱతో సువ్వాలలు సోబానలు ధవళాలున్ మొదలైన పాట లాదగ నేర్పున్. శుక. 1 ఆ (శ. ర.)

సువ్వి వి. దంచుట యందగు ధ్వన్యనుకరణము.

సుశకము సం. విశే. (అ. ఆ. అ) సులభముగాఁ జేయ వీలయినది, సుకరము,

సుశర్ముఁడు సం. వి. ఒకని పేరు. రూ. సుశర్మ.
కం. ఇలఁబడిన సహచరులఁగని, యలిగి సుశర్ముండు దాకె నర్జునున్. భా. భీష్మ. 3. 55.

సుశల్యము సం. వి. అ. పుం. ఖదిరవృక్షము. (వృ. వి.)

సుశవి సం. వి. ఈ. స్త్రీ. చూ. సుషవి.

సుశాకము సం. వి. అ. న. అల్లము.

సుశారదుఁడు సం. వి. అ. పుం. శివుఁడు.

సుశిక్షితుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. చక్కఁగా నేర్పఁబడినవాఁడు. 2. వినీతుఁడగువాఁడు.

సుశిఖ సం. వి. ఆ. స్త్రీ. 1. నెమలి నెత్తిమీఁది కుచ్చు. 2. కోడిపుంజు నెత్తిమీది కొండె.

సుశిఖము సం. వి. అ. పుం. అగ్ని.

సుశీతము సం. వి. అ. న. పచ్చని చందనము. (శ్రీ చందనము)

సుశీమము సం. విశే. (అ. ఆ. అ.) మిక్కిలి చల్లనైనది.

సుశీమము సం. వి. అ. పుం. చల్లఁదనము.

సుశీల సం. వి. ఆ. స్త్రీ. 1. మంచి శీలము గల స్త్రీ. 2. యముని భార్య. 3. కృష్ణుని అష్టమహిషులలో నొకతె.

సుశీలము సం. విశే. (అ. ఆ. అ.) మంచి గుణము గలది, మంచి నడవడిక గలది.

సుశ్రుతము సం. విశే. (అ. ఆ. అ.) 1. చక్కఁగా వినఁబడినది 2. వేద విజ్ఞానము గలది.

సుశ్రుతము సం. వి. అ. న. సుశ్రుతాచార్యునిచే రచింపఁబడిన ఆయుర్వేద శాస్త్ర గ్రంథము.

సుశ్లిష్టము సం. విశే. (అ. ఆ. అ.) 1. చక్కఁగాఁ గూర్పఁబడినది. 2. గుప్తముగా ధరింపఁబడినది.

సుషమ సం. వి. ఆ. స్త్రీ మిక్కిలి శోభ.

సుషవి సం. వి. ఈ. స్త్రీ. 1. ఒక దినుసు గుమ్మడి. 2. నల్ల జీలకఱ్ఱ 3. కాకర, (వృ. వి.) 4. జీలకఱ్ఱ.

సుషాఢుఁడు సం. వి. అ. పుం శివుఁడు.

సుషి సం. వి. ఇ. స్త్రీ. 1. రంధ్రము, బెజ్జము. 2. గొట్టము.

సుషి(షీ)మము సం. విశే. (అ. ఆ. అ.) 1 చల్లని. 2. ఆహ్లాదకరమైన.

సుషి(షీ)మము సం. వి. అ. పుం. 1. చలి 2. ఒక దినుసు పాము. 3. చంద్రకాంత శిల.

సుషిమము సం. వి. అ. న.. చల్లదనము.

సుషిర సం. విశే. బెజ్జము గలది.

సుషిర సం. వి. అ. న. 1. బెజ్జము. 2. పిల్లనగ్రోవి లోనగు వాద్యము.

సుషిర సం. వి. ఆ. స్త్రీ. గువ్వగుత్తిక (వృ. వి.)

సుషిర సం. వి. అ. పుం. కిక్కస (వృ. వి.) (శ. ర.)

సుషుప్తి సం. వి. ఇ. స్త్రీ 1. ఒళ్ళెఱుఁగని నిద్ర. 2 గాఢ నిద్ర.

సుషుమ్ణము సం. వి. అ. పుం. సూర్యకిరణములలో నొకటి.

సుషుమ్న సం. వి. ఆ. స్త్రీ. ఒక నాడి.

సుషేణము సం. వి. అ. పుం 1. ఒక చెట్టు, కరమర్దము. 2. పేము, వేత్రము.

సుషేణము సం. వి. అ. పుం. కలివి.

సుషేణిక సం. వి. ఆ. స్త్రీ. నల్ల తెగడ (వృ. వి.)

సుషేణుఁడు సం. వి. అ. పుం. 1. విష్ణువు. 2. ఒక వానర నాయకుఁడు.

సుష్ఠు అవ్య. 1. బాగుగా, చక్కఁగా 2. ఎక్కువగా. 3. నిజముగా, యుక్తముగా.

సుష్మము సం. వి. అ. న. త్రాడు, దారము.

సుసత్య సం. వి. ఆ. స్త్రీ. జనకుని భార్య.

సుసరఖేత్తు సులువుగా రోమములఁ దొలఁగఁ జేయు మందు.

సుసరము విశే. సూక్ష్మము. సన్నము.
మ. వసుధానాయక వేటకుం గవలు సత్త్వంబెక్క
మేనింతకున్, సుసరంబై లఘువౌ మృగంబుల
భయ క్షోభంబులన్ దద్గుణ, ప్రసరంబేర్పడఁ జేసి
మాటి మెఱయింపన్ జోటగున్ వేఁట దుర్వ్యసనం
బండ్రు ధరిత్రి నిట్టగతి సౌఖ్యం బొందునోఁ
గల్గునే? ద్వా. 3. 20.

సుసికత సం. వి. అ. స్త్రీ 1. మంచి యిసుక. 2. పంచదార.

సుస్తి హిం. వి. సోమరితనము.

సుస్థత సం. వి. అ. స్త్రీ. 1. క్షేమము, ఆరోగ్యము. 3. భద్రత.

సుస్థము సం. విశే. (అ. అ. అ.) 1. యుక్తమైనది. సరియైనది. 2. ఆరోగ్యవంతము, భద్రము. 3. ధనవంతము. 4. సుఖవంతము. అదృష్టవంతము.

సుస్థితి సం. వి. ఇ. స్త్రీ. సుస్థత.

సుస్థిరము సం. వి. అ. న. సుస్థిరత్వమని భావప్రధాన నిర్దేశము, నిలుకడ,

కం. రాజునకు విజయమూలము, రాజితమంత్రంబు సుస్థిరంబున దానిన్, రాజాన్వయ రక్షించితె. భార. సభా. 1. 27.

సుస్మిత సం. వి. అ. స్త్రీ మంచి చిఱునవ్వు గల స్త్రీ.

సుస్వపనుఁడు సం. వి. అ. పుం. శివుఁడు.

సుస్వరము సం. విశే. (అ. అ. అ.) 1. చెవికింపైనది 2. ఉచ్చధ్వని గలది.

సుహిత సం. వి. అ. స్త్రీ. అగ్నిదేవుని సప్త జిహ్వలలో నొకటి.

సుహితము సం. విశే. (అ. అ. అ.) 1. యోగ్యము. ఉచితము. 2. ఉదారము. ఉపకారము. 3. అనుకూలము, అనురక్తము. 4. తృప్తము, ప్రీతము.

సుహృత్తు సం. విశే. ద్. మంచి హృదయము గలది. దయ గలది. ప్రేమ గలది.

సుహృత్తు సం. వి. ద్. పుం. 1. మిత్రుఁడు. సఖుఁడు 2. సహాయుఁడు.

సుహృదయము సం. విశే. (అ. అ. అ.) 1. మంచి హృదయము గలది. 2. ప్రేమ గలది. 3. దయ గలది.

సుహృదయుఁడు సం. వి. అ. పుం. మిత్రుఁడు, సఖుఁడు.

సుహృదుఁడు సం. వి. అ. పుం. మిత్రుఁడు, సఖుఁడు.

సుళి వి. ఝుంకారము.

సుళిగవ = ఝుంకారము, ఝూంకారముమ.

కం. చెలులు తలకట్టు లాచా. పులునైత్రత్వాములు మిత్రములు గుడిగవయున్. సుళిగవయు నేత్ర యుగమును, జెలువగు చుట్టములు ద్వివిధ శృంగాత్వమ్ముల్. అప్పక. 3. 45.

సుళువు విశే. తేఁతయైనది.

సీ. వరెవాటు వైచిన సుళువు చెందిర కావి వలిపపముల్ పదపల్లవముల జేం. చంద్రికా. 1. 107.

సీ. సుళువు చాయల పేరి తెలినీరు బుగ్గల యొద్దపట్లైపుఁ గత్తి నొనరఁ బట్టి, పచ్చతాపితదట్టి పసమించు పచ్చురాచిలుక క్రొంబిడి వంకి వలవేఁంచి. చంద్రాంగ. 2. 68.

సుళ్ళఁబెట్టు స. క్రి. (సుళ్ళున్ + పెట్టు) 1. సుడిగుండము వేయు. 2. చిక్కులు పెట్టు.

సీ. వక్రగతులు మాఱ వర్తించు చందంబు బెట్టుగా వడిసుళ్ళఁబెట్టురట్టు ... గీ. మదిదలంచియె యెందును గోదవలేక, సకల సౌభాగ్యము గ్గొంచు జహ్ను కన్య, యంచితప్ప నృపాలు భార్యా వతంసమైన గంగాంబయై కీర్తివారె జగతి. (రెండర్థముల కిదే). ఇందు 1. 77.

సుళ్ళమారి విశే. 1. సుడులు గలవాఁడు 2. చుట్లఁబెట్టువాఁడు.

కం....లనిలుడు సుళ్ళమారి కమలారి నిశాచరుఁడ. శృం. 1. ఆ.

సుశ్లైములు

సీ. చతురతై కొప్పుల జడ సుశ్లైములు వెట్టి లీలమై పుష్పమాలికలు జేర్చి. వీర. 3. 149.

సుళ్వ వి. వీలు, అవకాశము (రూ. సుళువు. సులువు)

సీ. ఇనుఁడు గన్పడని సుళ్వెఱిఁగి ముందేవాలు కొంచకయిల నల్లుకొనిరనంగ. ప్రబం. 1. 64.

సూ

సూ = చూ. అవ్య. 'చూ' అను అవ్యయమే కళల మీఁద గసడద వాదేశముచే "సూ"గా మారును. (చూడు. అవ్య).

1. నిశ్చయార్థకము.

కం. శ్రీమంతుఁడె కులవంతుఁడు, శ్రీమంతుఁడె సుభగరూపజితకంతుఁడు సూ, శ్రీమంతుఁడె గుణవంతుఁడు, శ్రీమంతుఁడె సిద్ధసేముషీ మంతుండున్. విక్ర. 2. 175.

సూ (ఉత్తర పదముగా) సం. విణ. ఊ = జనకము, ఉత్పాదకము.

సూ సం. వి. ఊ. స్త్రీ. కన్నతల్లి, జనని.

సూకము సం. వి. అ. పుం. 1. బాణము, 2. గాలి, 3. కమలము.

సూకరము సం. వి. అ. పుం. (రూ. శూకరము) 1 పంది 2. ఒకవిధమగు లేడి.

సూకరి సం వి. ఈ. స్త్రీ. 1. ఆడు పంది. 2. ఒకవిధమగు నాచు.

సూకరుఁడు సం. వి. అ. పుం. కుమ్మరవాఁడు.

సూక్ష్మతండుల సం. వి. ఆ. స్త్రీ. 1. పిప్పలి. (వృ.వి.) 2. ఒక దినుసు గడ్డి.

సూక్ష్మ తండులము సం. వి. అ. పుం. గసగసాలు. (వృ. వి.)

సూక్ష్మదర్శి సం. విణ. (గ్. సీ. న్) 1. చురుకైన చూపు గల. 2. వివేకము గల, 3. కుశాగ్ర బుద్ధి గల.

సూక్ష్మదర్శిత సం. వి. ఆ. స్త్రీ. 1. చురుకైన చూపు గలిగియుండుట. 2. తీక్ష్ణదృష్టి. 3. తెలివి. 4. భవిష్యద్దర్శనము, ముందు చూపు.

సూక్ష్మదేహము సం. వి. అ. పుం. లింగ శరీరము.

సూక్ష్మపత్రము సం. వి. అ. పుం. 1. కొత్తిమిర, ధనియము (వృ. వి.). 2. అడవి జీలకఱ్ఱ, విష కంటకాలు. (వృ. వి.) 3. అడవి చెఱకుగడ (వృ. వి.) 4. తుమ్మ చెట్టు (వృ. వి.) 5. ఒక దినుసు ఆవాలు.

సూక్ష్మపర్ణి సం. వి. ఈ. స్త్రీ. ఒక దినుసు తులసి.

సూక్ష్మబీజము సం. వి. అ. పుం. గసగసాలు.

సూక్ష్మమక్షిక(ము) సం. వి. అ. న. ఆ. స్త్రీ. దోమ.

సూక్ష్మమానము సం. వి. అ. న. సున్నితమైన కొలత. సరియైన కొలత.

సూక్ష్మము సం. విణ. (అ. ఆ. అ.) 1. అగోచరము, స్థూలము కానిది. 2. అల్పము, చిన్నది. 3. సుకుమారము. పలుచనిది 4. సున్నితము. 5. తీక్ష్ణము. చురుకైనది, 6. నిపుణము, చతురము 7 సరియైన, కచ్చితమైన, ఒప్పయిన.

సూక్ష్మము సం. వి. అ. పుం. 1. అణువు. 2. ఇంగుది. (వృ వి.) సం. వి అ. న. 1. సర్వవ్యాపియైన చైతన్య తత్త్వము. 2. పరమాత్మ 3. అల్పత్వము. 4. ఒక యోగసిద్ధి (సావద్యము, నిరవద్యము, సూక్ష్మము) 5. నైపుణి. చాతుర్యము. 6. కపటము, మోసము. 7. సన్నని దారము. 8. ఒక అర్థాలంకారము. (అసంలక్షిత సూక్ష్మార్థ ప్రకాశః సూక్ష్మ ఉచ్యతే ప్ర. రుద్రీ.)

సూక్ష్మవాక్యము సం వి. అ న ఉత్తరసాక్షి చెప్పిన మాట.

సూక్ష్మశర్కర సం. వి. ఆ స్త్రీ సన్న యిసుక.

సూక్ష్మశాలి సం. వి. ఇ పుం. సన్న బియ్యము.

సూక్ష్మషట్చ్రకము సం. వి. అ. పుం చిన్న పేను. మలి పేను.

సూక్ష్మాత్మ సం. వి. న్. పుం. శివుఁడు.

సూక్ష్మీకరించు సం. స. క్రి. సూక్ష్మముగాఁ జేయు, సంగ్రహపఱచు.

వ. ... సర్వోపమా ద్రవ్య సముచ్చయం బగు సౌందర్యం బనేకత్రా వస్థానదిదృక్షచే విరించి సూక్ష్మీకరించి యథాప్రదేశ నివేశితంబుగా నొనర్చెనో యని. హర. 3. 23.

సూక్ష్ముఁడు సం. వి. అ. పుం. శివుఁడు.

సూక్ష్మైల సం. వి. ఆ. స్త్రీ. చిన్న ఏలకి.

సూచ సం. వి. ఆ. స్త్రీ. 1. వేధ, గ్రుచ్చుట. 2. అంగాభినయము. 3. గూఢచర్య. రహస్యాన్వేషణము. 4. అభినయ విశేషము.

సూచకము సం. వి. అ. పుం. 1. గ్రుచ్చునది, 2 సూది, 3. భూతము, పిశాచము. 4. కుక్క. 5. కాకి. 6. పిల్లి. 7. సన్న బియ్యము.

సూచకము సం. విణ. అ. (స్త్రీ. సూచికా) 1. చూపునది, నిర్దేశించునది. 2. వెల్లడి చేయునది. | ప్రకటించునది. 3. నిరూపించునది.

సూచకము సం. వి. అ. స్త్రీ సూచనము, సూచకమగు చిహ్నము.

క. ఒక పవిత్రము రిక్తా,యక సంయుతుఁ డగుచు
గురునియోగమనము సూ,చక యున్నతజేన్ శుభ
సూ,చకముఁ తోడుత గురుఁడు శక్రుకు కనియెన్..
దశా. 2. 96.

సూచకుఁడు సం. వి. అ. పుం. 1. కల్లలమారి. చాడీకోరు. 2. రహస్యము బయట పెట్టువాఁడు. 3. గూఢచారి. 4. కథకుఁడు. బోధకుఁడు, ఉపాధ్యాయుఁడు. 5. సూత్రధారుఁడు. 6. ఒకానొక బుద్ధుఁడు. 7. ఒక సిద్ధుఁడు. 8. కపటి, మాయావి,

సూచన(ము) సం. వి. అ. స్త్రీ. అ. న. 1 పొడుచుట. కుట్టుట, రంధ్రము చేయుట. 2. నిర్దేశించుట, ప్రకటించుట. 3. నేరము బయటపెట్టుట, నిరూపించుట 4. అభినయించుట, అభినయము. 5. వ్యక్తము చేయుట. 6. వార్త. 7. ప్రదర్శనము, వర్ణనము. 8. లక్షించుట. 9. రహస్యముగా పరిశీలించుట, 10. కపటము, ద్రోహము. 11. క్రౌర్యము, హింస.

సూచము సం. వి. అ. పుం. 1. కుశాగ్రము. 2. తెల్లు మొలక.

సూచి సం. విశే. న్. (స్త్రీ. సూచినీ) 1. గ్రుచ్చునది. కుట్టునది. 2. చూపునది, నిర్దేశించునది. 3. వెల్లడించునది. బయట పెట్టునది.

సూచి సం. వి. న్. పుం గూఢచారి, ఉత్తసాక్షి.

సూచి సం. వి. ఇ. ఈ స్త్రీ. 1. గ్రుచ్చుట, కుట్టుట, బెజ్జము వేయుట. 2. సూది, కుట్టని, 3 కుశాగ్రము. 4. అగ్రము, కొన. 5 మొగ్గ చివరి భాగము. 6. సేనా ముఖము, వ్యూహభేదము. 7. త్రికోణము. 8. శంకువు. 9. ఆంగికాభినయము. 10. నాట్య విన్యాస భేదము. 11. గ్రంథస్థ విషయముల పట్టిక. 12. పట్టిక, జాబితా. 13. సూది. కంటకురాలు. సూది వంటిది.

తే. లోకముల కెల్ల సూచి యల్లుంద్ర యూచి,
...అయ్యింతి తల్లి. కుక. 3. 18,

సూచించు సం. స. క్రి. 1. చూపించు, నిర్దేశించు, 2. ప్రకటించు. 3. వ్యక్తము చేయు. 4. బయలుపఱుచు, వెల్లడించు. 5. అభినయించు. ప్రదర్శించు. 6. అన్వేషించు, కనిపెట్టు, గమనించు.

సూచిక సం. వి. అ స్త్రీ. 1. సూది. 'దుర్వాచిక సూచికాంకుర పరంపర' నైషధ. 2. ఏనుఁగు తొండము తెలియఁజేయునది.

సూచికాధారము సం వి అ. పుం. ఏనుఁగు.

సూచికాముఖము సం. వి. అ. న. శంఖము, నత్తగుల్ల

సూచికుఁడు సం. వి. అ పుం. దర్జీవాఁడు.

సూచితము సం. విశే. (అ. ఆ. అ.) 1. కుట్టఁబడినది. 2. రంధ్రము వేయఁబడినది. 3. నిర్దేశింప బడినది. 4. ప్రకటింపఁబడినది. 5. వెల్లడింపఁబడినది. తెలుప బడినది 6. గ్రహింపఁబడినది. విదితమైనది.

సూచిని సం వి. ఈ. స్త్రీ. 1. సూది. 2. రాత్రి.

సూచిమంతుఁడు సం. వి. త్. పుం. గరుత్మంతుఁడు, సం విశే. (త్. త్. త్.) కొన గలది

సూచీకటాహన్యాయము సం వి అ. పుం సూది, గుండిగ అను రెండు వస్తువులను ఉత్పత్తి చేయవలసినప్పుడు ముందు సూదిని, తరువాత గుండిగను ఉత్పత్తి చేయవలెను. రెండు పనులు ఏకకాలమున కలిగినప్పుడు సుకరమైన దానిని ముందుగా చేయవలెను.

సూచీపత్రకము సం. వి. అ న. విషయముల పట్టిక.

సూచీపత్రకము సం. వి. అ. పుం ఒక ఓషధి.

సూచీపుష్పము సం. వి అ పుం. మొగలి, కేతకి.

సూచీ(చి)భేద్యము సం. విశే. (అ. ఆ అ) 1. సూదితో పొడువఁదగినది. 2 దట్టమైనది. చిక్కనిది, సూచిభేద్యైస్తమోభిః — మేఘ.

సూచీముఖము సం. విశే. (అ. ఆ. అ.) 1. సూది వంటి సన్నని ముక్కు గలది. 2. సూదివంటి మొన గలది.

సూచీముఖము సం. వి అ. పుం. 1. ఒక పక్షి. 2. తెల్లి దర్భ. 3. అభినయ హస్త విశేషము.

సూచీముఖము.సం. వి. అ న. వజ్రము.

సూచీరోమము సం. వి. న్. పుం. అడవి పంది.

సూచీవదనము సం. వి. అ. పుం. 1. దోమ. 2. ముంగిస.

సూచీశాలి సం. వి. ఇ. పుం. సన్న బియ్యము.

సూచ్యము సం. విశే. (అ. ఆ. అ.) 1. సూచింపఁదగినది. 2. ప్రదర్శనయోగ్యము కానిది. నీరసమైనది. సం. వి. అ. న. ప్రదర్శన యోగ్యము గాని ఇతివృత్త భాగము.

సూచ్యాస్యము సం. వి. అ. పుం. ఎలుక.

సూటి వి. 1. విధము,

తే. తత్తఱింపఁ దొణఁగి యిత్తఱి నిదియేమొ, సూటి గాదు తలఁపఁ బాటిగాదు, తగదు మాను మన్నఁ బగవార మగుదు మి,క్కటికి మనము పులిన కటికి మనము (పోడచేడియల్. కర్తృపదము) సారంగ. 2. 68.

చం వడి నపరాద్రిఁ జెందనని వానిగఁ బద్మిని నెత్తి మీఁదఁ జే,యిడి కరసంగతిన్ సమయ మేగఁ దలాళ గురించి రాగ మేర్పడఁగఁ బవంగఁ దేజ మెదఁ బాయఁడె యీయినుఁ డంచు బ్రోఁత పెల్లడరఁగ జాటు సూటి సరసాళితముల్ మొఱసెం గొలంకులన్. కువల 4. 7.

సీ. చివురాకుఁ జేసినఁ జేసెఁ గాకఁ బూఁడందుఁ దాబేటనే సూటిఁదారు కొలిపె ... అనుచు జనులెల్ల నచ్చెరువందఁ బాద,ములును మీఁగాళ్ళు జంఘలూరులవలగ్న,మును గుచంబులు మోముఁ గొప్పును మెఱయఁగ, నా మహాశ్వంబు నీరజాక్షి యయ్యె. చిత్ర భార. 5. 81.

మ. జననాథాగ్రణి యొక్కనాఁడు హిమవజ్జాతుండు కోలాహలా, ఖ్యనగాధీశుఁడు ప్రాలి శుక్తిమతినాగన్ వేగవేగవ్య మీ,టిన సూటిన్ బొటప్రేలి గోట నెగమీటెం గుంతికాహార్య. శానవగర్వాగ్రహుఁడై బలారి తనతో సఖ్యంబు పాటింపఁగన్. వసు. 1. 119.

సీ. త్రిమ్మరుమేర రసమ్ము కదలు మాడ్కి నీట మునిఁగి లేచు సూటి కాటి, కాణ మేగు విశాన. ప్రబం. 1. 181.

సీ. దేవపూజాపేటిఁ దిగిచి నం,బులసూటి కదుమించు తెలనాకుగములు నించి నంబి వాని విధము) ఇది మునిని మోహింపఁజేయుటకు ప్రయాణమగు మేనక వర్ణనము) చంద్రాంగ. 3. 12,

2. గుఱి, లక్ష్యము.

ఁగద. సూటిదప్పక యేము చొక్కంపు కోరుదుము. పి. శకుం. 2. 115.

చం. సమదగజంబుపై కుఱుకుసామజ వైరికి సూటి పెట్టు నా, గమకముఁ జూచి భూపతి ముఖంబున వ్యాధులమూఁక నిల్వలే, కమిత భయార్తి నోరసిలె సారంగ. 1. 100.

మత్తకోకిల. కోటి సూర్యులు కోటి చంద్రులు కోటి కోటి తటిల్లతల్, సూటిగాఁ బరిపాటిగా నొకచోట నిల్చిన రీతి న,మ్మేటి పెల్లు దగన్ త్రికూటము మీఁదఁ జూడుము దృశ్యమున్, దాఁటి మాయగు మాట మాటికిఁ దాల్మి నేవటు మీటుచున్. పీతారా. 1. 156.

తే. తెరవ నెరవంక బొమలును మెఱుఁగు వాఁడి, చూపులును జూచి తనచేతి సూటి రోసి, యత్రునన్యావ మొనరించినట్టి సుమశ,రాస నుండనఁ జెలి మీఁదియాన మండె. విజ. 2. 168.

3. ప్రతి.

ఉ. బంగరు బొంగరాల పరిపాటి చనుంగవ మీల సూటి తళుక్కుంగను. దోయి చంద్రు ప్రతి కోటి మొగం బెలదేఁటి ధాటికన్నం, గదు మేటి వేణి పులినంబుల సాటి పిఱుం దయారె చిత్రాంగద పాటికోటి గలదా యని మెచ్చుఁ గిరీటి సూటికిన్. విజ. 1. 160

సూటుకాఁడు విశే. 1. గుఱికాఁడు. 2. అందగాఁడు.

సూటిగొను అ. క్రి. లెక్కసేయు, లక్ష్యపెట్టు.

తే. ఛత్రవర్యంబు హైదరుజంగుఁ గలిసి, చూచితి రెమి మొక్కింతైన సూటిగొనక, రావు కులసంభవుండైన రంగ నృపతి, కార్యమితర ప్రపంచంబుగా నొనర్చె రంగా 2. 187.

సూటిపడు అ. క్రి. 1. సరికాకు.

మ.... ఆపంచనాయతి యాన్పచ్ఛిక సూత్రి సూటి పడ ... వసు. 2. ఆ. (శ. ర.).

2. జరుగు, సంభవించు.

తే. తగవుదప్పని ధర్మ మీతరుణ లందు, సూటిపడె మేలు మే లనిజోకఁ జెలులు, నరస సూరంగ విరుల వసంత మాడి, రాలతాంగులు వంతేయవా కరఘ్నుమ. కవి రాజ. 4. 98,

ద్వి. టక్కులు గోవలు డంబకంబులును. పొక్కులు
నేర్పులు మాటిమాటలను. పండితారా పురాతన.
122.

సూదరి (సూఁదరి) విశే. (సూడు+అరి) పగ గల
వాఁడు. ఈసు గలవాఁడు.

కం. వేఁడెదు వర్థులఁ గనుగొన, వాఁడికుఠారమునఁ
జెండవలదా యను నీ, సూఁదరి మాటల పరుషము,
పోఁడిమి చెడునట్టి యర్థములఁ గల్పములన్,
కావ్యా. 6. ఉల్లా. 128. ప.

సూడి వి. గుఱి.

ద్వి. వడి సూడిపట్టి యవ్వలను గువ్వలను గెడపుచు
వేఁట నీ క్రియఁ జల్పువేళ. అ. మ. క. 5. 250.
పు. 8 వ.

సూడించు అ. క్రి. పగగొను,

కం. చేడియ చూపులు దమలో సూడించె...విక్రమా.
8. అ. (శ. ర.).

సూడిగము వి. 1. చేతికడియము, ఆభరణ విశేషము.

కం. ఎనలేనిగొనబు వాఁడా, పెను మినుకుందెగలు
నాగడు వేఁడిమివాఁడా, చెనటి పొలదిండ్ల సూఁడా,
కమనీయంబుల రాచసూడిగంబుల తేఁడా. అ. రా.
సుందర. 1. 81.

సీ. గిబ్బ రాతత్తడి బెబ్బులితోలును గాలిమేవరి
సూడిగముల జోడు. రామ. క. 1.

సీ. తీఁగయు నాణి ముత్తెపుఁ బేర్లు పందిదం, డలు
సూడిగములు గౌడిపరములును. కళా. 7 66.

2. ఆడుదాని చేతి గాజులు.

గీ. లలన సాక్షాత్కరించిన లక్ష్మివోలెఁ గంకణంబు
లతో సూడిగముల రాయ, విశ్వనాథుని కళ్యాణ
వేదియందు, ముగ్గు వెట్టంగ మోహించు ముజ్జగంబు.
కాశీ 5. 146.

సూడిద వి. కానుక.

ద్వి. ప్రిదులక గొనిపోయి భీషణుం డవెడి, మొద
లితలారి సమ్ముఖమునఁ బెట్టి, తా నురిఁగె నా
చోరుఁడు. హరి. ఉత్త. 2880.

చం. అతుల మహానుభావ మని యవ్విరిఁ దానొక
పొద్దుచేసి యచ్యుతునకు నిచ్చకం బొదవ సూడిద
యిచ్చిన నిచ్చెఁగాక. పారి 1, 86

చం. అభినవ భోజరాజ బిరుదాంకుఁడు శ్రీరఘు
నాథశౌరికిన్ శుభమతి నేలినందులకు సూడిద
చేసితి నేర మిక్కిలిన్. సభల గణింప మన్నన
లొనర్పఁ బ్రబంధము నింతయుత్తమ, ప్రభునకు
వంకితం బొనరుపఁగలిగెం గదయంచు వేడుకన్.
విజ వి. పీ 53.

సూడిదపెట్టు స. క్రి. కానుకయిచ్చు.

సీ. తరుణియొక్కతె పూవుదండ సూడిద బెట్టి,
హేలాపరిరంభ మెచ్చరించె జై. భా. 8, 76.

సూడు స. క్రి. 1. కాల్చు, అంటించు.

కం. జట్టిక సూడిన వాఁడో. యెట్టిడు కొన్నాఁడో
యనుచు మల్లన మాడం, బట్టగుచు మగిడి చూడక,
పట్టణమున కేఁగె లజ్జ బండతనమునన్. ఉ. హరి.
1. 36.

అ. కోటకొక్క రాయిఁ గూల నొక్కఁగఁజేసి,
ముండ్లకంపె నొకనికడ్లు పెటిక, వేఁడి కొలువు లెత్తి
సూడుడు రొక్కని భల్లకతుల నొకని ద్రుళ్లడంచి.
సావందో. 2 అ.

2. కాటించు.

చం. అగు నగు వైని మాలిచితి పంచు విజృంభణ
వృత్తి నివ్విధన్, సొగయని మాటలం జెవులు
సూఁడకు నైఁచిన దానఁ గాను నా, మగనికి నిన్ను
వంటి కొలమాలిన మానిసు లీడె భర్తతోఁ, దెగి
యొడఁ ద్రెవ్వకం బ్రదికి తేమని యైదువనై సుఖం
చెదన్. వేం. పంచతం. 2. 260.

సూడు వి. 1. ఈర్ష్య.

కం. సూడొక్కటియును మఱి దాఁగిడొక్కటి
యును జగంబు కీర్తించుటకై, యీడొక్కటియును
గలదే, పోఁడిమిగా మీ కటంచు బోధించవలెన్.
ఉత్తర హరివం. 4. 209.

2. వైరము. పగ, కసి, కఱ, విరోధము

ద్వి. సోముఁడు కామారి సూడు సాధింపఁ, గాము
నమ్ములు విల్లుఁ గైకొన్న కరణి, మురిపెంబు
నిండారు ముఖమండలమున, సొరిది చెన్నగు వాఁడి
చూపులు బొమలు.

రం. రా. ఉ. కాం. 99 పుట. 21 పం

ఆ. అయ్యో పగకు రాముఁ డలయక రాజుల, నిరువ
దొక్క మాఱు వరసి చంపె, జగతి మీఁద రాజ

శబ్దంబు లేకుండ, సూడు దీర్పలేని సుతుండె. భాగ. 6. స్కం. 486.

చం. కనుఁగవఁదన్ను గెల్వఁగ మృగం బలసూడు న కిందురేఖ నే, నని .... ఆము. 5. 12.

కం.... నాదృష్టి పథమున ధృతితో, నిలిచిన నిష్ఠుర వి శిఖా, ర్భుల ముంచి మదీయ సఖుని సూడిటు దీర్తున్. భాగ. 10. స్కం, ఉత్త. 895.

గీ. పారధమర్మంగ కార్య మెవ్వరికిఁ దెలిసి, సూడు పుట్టింతు నని నిల్చుచో నిలువక, కలహభోజనమౌని వల్లడలఁ దిరుగ శివుని విలుద్రుంచె రఘువీర శేఖ రుండు. ఉ. రా. 1. 88.

కాలనేమి కొడుకు లేద్వురుఁదన చేత మడిసితొంటి సూడుఁ దీర్పఁగఁ బూని యిచ్చోట, బుట్టె రిపుడు. నీలా. 3. 69.

వ. మహిషాసురునిఁ జంపిన సూడు తన మనంబు నం బాయక యివ్విధంబున దుర్గయందు బద్ధమత్స రుండై యారాక్షసుండు, కళా. 9. 23.

సీ. పలుఱేఁడులకు సూడు బలియించి పాలియించి లలిఁగేరు వంట వలంతి సరికొ. నీలా. 1. 52.

3. విరోధి, వైరి, శత్రువు.

కం. చెనటి పాలదిండ్ల సూడా, కను వినుకుల రాచ సూడిగంబుల ఱేఁడా! అ. రా. సుందర. 181.

కం. తనసూడగు ధనదదిశాంగన నిముఁ జొడిగూడ బోకగని యామ్యదిశాంగన మెచ్చి...కుమా. సం. 4. 442.

ఉ. ...నె, త్తామర సూడు రాగరసధాముఁడు పోముఁడు దోఁచెఁ దూర్పునన్. వరాహ. 4. 13.

కం. రాకొమరుఁజూచి యచ్చి గు, రాకుంబోఁడియు వలంతిరొ యిట్లను నౌ, సోఁకుడుల సూడ వినుమా, నీకుం దన మొదలి తెఱఁగు నెఱిఁ నెఱిఁగింతున్. అ. రా. బాల. 145.

సూడుకాఁడు వి. పగవాఁడు, శత్రువు. అం. భా. శ. ర.

సూడుకొను అ. క్రి. పగఁగొను. విద్వేషించు.

ఎ. గీ. ఇరుగు పొరుగుల వారినిం టింటి వారి సూడు గొనఁదిట్ట మఱి కాని కూడు గుడువదు. భోజరా. 3. 37.

సూడుపట్టు అ. క్రి. పగగొను.

ఉ. తండ్రికి సూడు పట్టక వృథాస్థితి నుండితి నింట నిందఱితో, మంత్రదె మహాస్త్ర సాధనులు. భా. రా. యుద్ధ. 1283.

సూడుపట్టు స. క్రి. విరోధించు.

కం. వారు సూడుపట్టు కొఱకై, పోరిఁ బోరి తన మూఁచరించు పుష్పాస్త్రుఁడుగా, కరయఁగ త్రిభువన ముల నెవ్వరి యందుల నిట్టి రూపవంతుఁడు గలఁడే. పద్మ. పు. 2. 121.

సీ. భాను చంద్రుల సూడు పట్టి గెల్చె ననంగఁ గంధర పటలాంధకార మడరె, విక్ర. 4. 81.

తే. చూడవేటకు నిడువాలు పోగమీల సూడు పట్టంగఁ జాలెడు చూపుఁగొనలు. శృ. నై. 3. 50.

సూడుపట్టె వి, — క్రీడా విశేషము.

కం. కొందఱు గణపతు లత్తఱి, మంద రహాస వక్త్రప్రధానమహిత మహోత్సవ, శపందోహంబులు గొని కడు, నందముగా సూడుపట్టె లాడుదురు శివా. శివతత్త్వ. 334. వ.

సూడుబంటు వి. పగఁదీర్చుకొను శూరుఁడు.

సీ....రాజరాజు, నయిదోడు సూడుబంటయి మనను జఘాతి, నిను మున్న దెగటార్తు నని నరవరు, తే॥ భీముఁడాకె. రాఘ. 4. 242.

సూత(తి) సం. వి. ఆ. స్త్రీ. ప్రసవించిన స్త్రీ, పురిటాలు, బాలెంతరాలు.

సూతకము సం. వి. అ. న. 1. పుట్టుక, 2. పురుడు; జాతాశౌచము. 3. పాదరసము.

సూతకము వి. మృతాశౌచము, జాతాశౌచము.

కం. ద్విజులకుఁ బదిదినములు భూ, భుజులకుఁ బంద్రెండు దివసములు నిలెకూద్ర, వ్రజములకుఁ బతుమాసము లు జనాధిప సూతకంబులు సుమీ వరు సన్. వి. పు. 4. 253.

కం. సూతకము పొద్దుఁ గోయగ, నాతతముగఁ బొందుఁగాని యంతకు మును నం, జాతుఁడగు సుతునికతమున, సూతకమును లేదు ద్రవ్యశుద్ధియుఁ గల్గున్. విజ్ఞా. ఆచార కాం. 19.

సూతము సం. విశే. (అ. అ. అ.) 1. జనితము,

ఉత్పన్నము, కనఁబడినది. పుట్టినది. 2, ప్రేయఁబడినది. వెలువరి పఁబడినది.

సూతము సం. వి. అ. పుం. వ. పాదరసము.

సూతిరాజము సం. వి. అ. పుం. పాదరసము.

సూతి సం. వి. ఇ. స్త్రీ. 1. పుట్టుక, ప్రసవము, కాన్పు 2. బిడ్డ, సంతానము. 3. మూలము, జన్మస్థానము. 4. సోమరసము పిండుచోటు.

సూతి(కా)గృహము సం. వి. అ. వ పురిటిల్లు.

సూతికాషష్ఠి సం. వి. ఈ. స్త్రీ. ప్రసవించిన ఆఱవ నాఁడు పూజింపబడు ఒక దేవత.

సూతుఁడు సం. వి. అ. పుం. 1. రథచోదకుఁడు. సారథి. క్షత్త్రియునకు బ్రాహ్మణ స్త్రీ యందు జన్మించినవాఁడు. 3. వైశ్యునకు క్షత్త్రియ స్త్రీ యందు జన్మించినవాఁడు. 4. వంది; భట్టు; మాగధుఁడు 5. వడ్రంగి; రథకారుఁడు. 6. సూర్యుఁడు. 7. వ్యాసుని శిష్యులలో నొకఁడు.

సూత్థానుఁడు సం. విణ (అ. అ. అ.) నేర్పరి. (శ.ర.)

సూత్పరము సం. వి. అ. న. పారాయము బట్టిపట్టుట.

సూత్య సం. వి. ఆ. స్త్రీ. చూ. సుత్య.

సూత్రకంఠము సం. వి. అ. న. పావురము; కాటుక పిట్ట; మందపిచ్చుక.

సూత్రకంఠుఁడు సం. వి. అ. పుం. 1. బ్రాహ్మణుఁడు

సూత్రకర్మ సం. వి. న. న. వడ్రంగిపని, వడ్రంగము

సూత్రకృత్తు సం. వి. త్. పుం. సూత్రములు రచించువాఁడు.

సూత్రకోణ(క)ము సం. వి. అ. పుం. డమరుకము.

సూత్రగండిక సం. వి. ఈ. స్త్రీ. దారమునకు పురిపెట్టు సాధనము.

సూత్రచరణము సం. వి. అ. న. 1. దారమున గ్రుచ్చుట. 2. కూర్చుట, ఏర్పఱుచుట, క్రమబద్ధము చేయుట. 3. సూత్రములుగాఁ గూర్చుట.

సూత్రతర్కుటి సం. వి. ఈ. స్త్రీ. సంకుకోల, నూలు చుట్టెడు కొయ్య.

సూత్రధారుఁడు సం. వి. అ. పుం. 1. ప్రస్తావనను నిర్వహించు ప్రధాన నటుఁడు. (నాట్యస్య యదనుష్ఠానం తత్ సూత్రం స్యాత్సజీవకం, రంగదైవత పూజాకృత్. సూత్రధార ఇతీరితః") 2. వడ్రంగి. శిల్పి. 3. కొన్ని సూత్రములను రచించినవాఁడు. 4. ఇంద్రుఁడు.

సూత్రపట్టు అ. క్రి. (సూత్రము+పట్టు. ముడివేయు.

సీ. కొలిచి మింటికి నేలకును సూత్రపట్టంగ నేనేర్తు మఱియుచు నేననేర్తు–విప్ర 4. 28.

2. సూత్రము వేసి తిన్నగా నుండునట్లుచేయు.

సీ. తే॥ వరఁగు వీథులు పురిసూత్ర పట్టినట్లు. ఆము, 1. 52.

సూత్రపట్టు వి. నూలువేఁత.

(సూత్రము+పట్టు).

ఆ. గాడ్పు వేల్పు పట్టి గట్టెక్కి యుక్కునఁ జూచె సూటి నేటి కోటిమగని; భావినేతు వచ్చు వడలంక కడకును సూత్రపట్టు మాడ్కిఁ జూడ్కి వెలుఁగ. రామా. 3. 62.

సూత్రపడు ము. అ. క్రి. జతపడు.

కం. క్షేత్రంబు పురుష కారము, ధాత్రీశ్వర! బీజ మరయ దైవము రెండున్, సూత్రపడఁ గూడె నేనిన్. భార. అను. 1. 134.

సూత్రపఱుచు స. క్రి. సూత్రపడు ధా. ప్రే. (సూత్రము+పఱుచు) సూత్రించు, సూత్రముగాఁ జేయు.

సీ. ప్రామినుకులు సూత్రపఱిచి లోక హితంబుగా నిర్వహించె నెవ్వాని బుద్ధి. వరాహ. 1..6.

సూత్రపిటకము సం. వి. అ పుం. బౌద్ధమతమునకు సంబంధించిన త్రిపిటకములలో నొకటి.

సూత్రపుష్పము సం. వి. అ. పుం. ప్రత్తిచెట్టు

సూత్రపెట్టు అ. క్రి. ముడివేయు.

ద్వి. నేలకు నింగికి సూత్రపెట్టఁ జాలెడు నాబుద్ధి నమసె. హరిశ్చ. ఉత్త. 2714.

సూత్రభిత్తు(దుఁడు) సం. వి. ద్. పుం. దర్జీవాఁడు.

సూత్రభృత్తు సం. వి. త్. పుం. సూత్రధారుఁడు.

సూత్రము సం. వి. అ. న. 1. దారము, త్రాడు, 2, నూలిపోగు. 3. తీగె, తంత్రి, 4. యజ్ఞోప

వీతము 5. ఆట బొమ్మలకు గట్టఁబడు దారము. 6 అల్పాక్షరము, అసందిగ్ధము అయినవాక్యము 7. సూక్తి, సంక్షిప్త విధి వాక్యము. 8. సూత్రగ్రంథము. 9. నియమము, నిబంధన. 10. ఏర్పాటు.

సూత్రము వి పన్నుగడ.

వ. దైవగతిం జేసిన యొడ్డిన సూత్రంబునకు సుయోధనుం డోడంబడియె నేనియు నదియు సకలజన సమ్మతంబయిన విధంబగు. భార. ఉద్యో 1. 90.

సూత్ర యంత్రము సం. వి. అ. న. 1 మగ్గములోని కండె. 2. మగ్గము.

సూత్రల సం. వి ఆ స్త్రీ పంచెకోల, నూలుచుట్టెడు కొయ్య.

సూత్రవతీశుఁడు సం. వి. అ. పుం విష్వక్సేనుఁడు.

ఉ. ... త, త్సూత్రవతీశు వందనముతోఁ గని యాతఁడు పూజసేయఁగా. ఆము. 9. 95.

సూత్రవేష్టనము సం. వి. అ. న. మగ్గములోని కండె.

సూత్రాత్మ సం. వి. న్. పుం. సర్వాంతర్యామియైన ఆత్మ.

సూత్రాముఁడు సం. వి. న్. పుం. సుత్రాముఁడు

సూత్రాళి సం వి. ఈ స్త్రీ 1. రుద్రాక్షలు మొ॥ వానితోఁ గూర్చబడిన తావళము. 2. కంఠహారము

సూత్రి సం. విణ. న్. సీ. న్. 1 దారములు గలది. 2. నిబంధనలు గలది.

సూత్రి సం. వి. ఇ. పుం. కాకి.

సూత్రించు స. క్రి. 1. బంధించు, గ్రుచ్చు. 2. లక్షణము నిబంధించు; సూత్రవాక్యము రచించు. 3. ఆలోచనముచేయు, పథకము వేయు; క్రమబద్ధము చేయు. 4. సడలించు. 5. కూర్చు, జతపఱుచు.

శా. శ్లోకంబుల్ శతకోటిఁ గాండములుగా సూత్రించి రామాయణంబేకైకాక్షర మెల్ల పాపముల మాయింపంగ నిర్మించి ... ... భీమ. 1. 5.

సూత్రిక సం. వి. ఆ. స్త్రీ. ఒక విధమైన గిన్నె, మూఁకుడు.

సూత్రితము సం. విణ. (అ. ఆ. అ.). 1. కూర్పఁబడినది, గ్రుచ్చఁబడినది. 2. క్రమబద్ధము చేయఁబడినది. 3. సూత్రములుగా రచింపఁబడినది.

సూదంటు వి. అయస్కాంతము.

ద్వి. సూదంటు శిలయును సూదియుఁ జేర, సూది మోహంబునఁ జువ్వన నెగసి, అంటుకొన్న విధాన. ప్రభులిం. 3. 75. పు. 13. పం.

సూదకర్మ సం. వి. న్. న. వంటపని, పాచనము.

సూదనము సం. విణ. (అ. ఈ. అ.). 1, చంపునది. చెఱుపునది. 2, ప్రియమైనది.

సూదనము సం. వి. అ. న. 1. చంపుట. చెఱుపు, వధము. 2. అంగీకారము, వాగ్దానము. 3. చిమ్ముట, పారవేయుట, విసరివేయుట.

సూదము సం వి. అ. పుం 1. నాశనము, సంహారణము వధము. 2. వడపోఁత, పారఁబోయుట. 3. కావి. ఊట. 4. వండినపప్పు. 5. వంటకము. భోజనపదార్థము. 6. బఠానీ బ్రద్దలు. 7. బురద, రొంపి. 8. పాపము, దోషము. 9. రథచోదకత్వము. 10. లొద్దుగ చెట్టు.

సూదశాల సం. వి. ఆ. స్త్రీ. వంటసాల.

సూది వి. సూచి, గుడ్డలు కుట్టుసాధనము (సం. సూచీ).

ఉ, సూదులు ద్రిప్పుచంద మగుచు న్వెతవెట్టక యుండి నెచ్చెలు, ల్దూదులు వెట్టరే చెవులలోపల. పి. శకుం. 3. 194.

ద్వి. పాలుపొందఁ దా బారపోసినదైన సూది మోపెడు నంత చోటునా భూమి, లేదని కడపిన లెక్కింప హరిశ్చ. ఉత్త. 1746.

తే. గీ. కటికి చీఁకటి పుడమి యాకసము జతయొనర్చి కాటుక బరిణచందమునఁ జేసి, చెలఁగు నభిసారికల దీవనలను బెరిగి, సూదిమొన కెడమీక హెచ్చువను నెరపె. ప్రబం. 1. 64.

కం. కరవాడి సూది తుదమొన. నరదరవం బడిన ముత్తియంబును లోలెన్. కృ. నై. 8. 6.

సూదిగొంటు వి. ఒక దినుసు పోఁక, లతాపూగము.

సూదితము సం. విణ. (అ. ఆ. అ.). చంపఁబడినది.

సూదిమల్లె వి. ఒక దినుసు మల్లె (వ్యా. వి.).

సూదుఁడు సం. వి. అ. పుం. వంటవాఁడు.

సూన సం. వి. ఆ. స్త్రీ. 1. కబేళా 2. మాంస విక్రయ శాల. 3. వధ, నాశనము 4. కొండ నాలుక. 5. మండలము, మేఖల. 6. గవద బిళ్ళలు. 7. కాంతి కిరణము. 8. నది. 9. కుమార్తె. 10. ఏనుఁగు తొండము.

సూనగాఁడు మి. గ్రా. విశే. (సూన+కాఁడు) చంపువాఁడు. ఖట్టికుఁడు. కటికవాఁడు.

గీ. చాకిలోయవాఁడు జలగరిగొడగరి. కుక్క సూనగాఁడు కోడిపంది, బొద్దు క్రింది యుంగములు విప్రుపోఁకిన నచటు గడుగ వలయు నంద్రు బుధులు. విజ్ఞా. ఆచార. కాం. 53.

సూనము సం. విశే. (అ. ఆ. అ.) 1. పుట్టినది. ఉత్పన్నము. 2. వికసితము, పుష్పితము 3. రిక్తము, శూన్యము.

సూనము సం. వి. అ. న. 1. ఉత్పాదనము, ప్రసవము. 2. పూవు. 3. మొగ్గ.

సూనరి సం. వి. ఈ, స్త్రీ. సుభవతియైన స్త్రీ. 2. సౌభాగ్యవతి.

సూనరి మి. గ్రా. విశే. (సూన+అరి) చంపువాఁడు. (సూన=వధస్థానము) "పంచ సూనా "గృహస్థస్య తాభిస్స్వర్గం న విందతి"

చం. కెఱఁబెట్టి గిరివ్రజ మన్పురంబులోఁ బొలయక నిత్య మొకొక్కని సూనరిపోలె వధించి నేమమున్. భార. సభా. 1. 113.

సూనరి మి. గ్రా. విశే. పూలమ్మువాఁడు. "సూనరి యన్నంబు జూదరియన్నంబు" (శ. ర.)

సూని సం. వి. న్. పుం. 1. కసాయివాఁడు. కటికవాఁడు. 2. వేటకాఁడు.

సూనుఁడు సం. వి. ఉ. పుం. 1. పుత్త్రుఁడు. 2. బిడ్డ, సంతానము. 3. దౌహిత్రుఁడు. 4. తమ్ముఁడు. 5. సూర్యుఁడు 6. జిల్లేడు చెట్టు. (వృ వి.).

సూనువు సం. వి. ఉ. స్త్రీ. పుత్త్రిక, కూఁతురు.

సూనృత సం. వి. ఆ. స్త్రీ 1. సత్యవాక్కు. సత్య వాగ్దేవత. 2. శ్రవ్యమైన గేయము. మధుర గీతి. 3. ఉషస్సు. 4. అన్నము, ఆహారము.

సూనృతము సం. విశే. (అ. ఆ. అ.). 1. సత్యమైనది. 2. శుభ్రమైనది, సుభగమైనది. 3. ప్రియమైనది.

సూనృతము సం. వి. అ, న. 1. సత్యవచనము. 2. సాధుభాషణము. 3. శుభము, శోభనము.

సూపకారుఁడు సం. వి. అ. పుం. వంటవాఁడు.

సూపధూప(క)నము సం. వి అ. న. ఇంగువ.

సూపము సం. వి. అ. పుం. 1. సుఖ పేయమైన వంటకము. వండినపప్పు. వంటమనిషి. 4. వంటపాత్ర. 5. బాణము. 6. బఠాణీ బద్దలు.

సూపాంగము సం. వి. అ. న. ఇంగువ.

సూమము సం. వి. అ. పుం. 1. జలము, 2. క్షీరము. 3. ఆకాశము, స్వర్గము.

సూయాణము వి. శత్రుభయంకరమైన దండయాత్ర.

సీ. తగువాజ్ఞ సూయాణముగ నొనరించె మంచిగ నేలనాలుగు చెఱఁగులకును. భార. విరా. 5 ఆ. 320.

(సం. సూచీయానమ్, క. సూయాణ.) సూచీముఖ వ్యూహముతో వెడలు దండయాత్ర. అని కొందఱు (సం. సూచీవానమ్, క. సూయాణ) సూదితో కుట్టి చేయు బటాపని అని మఱికొందఱు.

సూరకరుఁజు వి. పక్షివిశేషము (రూ. సూరకురుంజు)

వ. పలుదపడలు పలుఁదపడలుగా సదామోదకములుగా మెసవుబ్రహ్మరాక్షసులును దరిసూరకురుంజుల సందడింజొరకు నంజులంబలెఁ దలపుఱ్ఱెంగుఁజుంజుట్టుఁ గొఱుకు జుంజురుపిశాచంబులును (ఇది యుద్ధవర్ణనము) చంద్రాంగ. 6. 93.

సూరణము సం. వి. అ. పుం. ఒక విధమైన గుజ్జుగల దుంప. కందగడ్డ.

సూరత సం. వి. ఆ. స్త్రీ. 1. పాడియావు. 2. సాధువైన ఆవు.

సూరతము సం. విశే. అ. ఆ. అ. 1. దయగలది. మృదువైనది. 2. శాంతమైనది.

సూరత్తు వి, ఒకానొకదేశము.

సీ. రత్నకంబళ్లు సూరత్తుకుత్తిని పట్టుదిండ్లు సేమంతి పూచెండ్లు గంధవొడులు ధూపములు పుష్పాదులు

తళుకులుగుల్కు నిలువుటద్దములును. సావందో. 1. అ.

సూరము సం వి. అ. పుం 1. జిల్లేడుచెట్టు (వృ వి.) 2. సోమము.

సూరసూతుఁడు సం వి. అ. పుం. అనూరుఁడు, సూర్య సారథి.

సూరి సం. వి. ఇ. పుం 1. సూర్యుఁడు. 2. పండితుఁడు, ఋషి. 3. పురోహితుఁడు. 4. పూజారి, అర్చకుఁడు. 5. జైనాచార్యుల బిరుదము. 6 శ్రీకృష్ణుఁడు.

సూరి సం. విణ. న్ జీ. న్. 1. తెలివిగలది, విద్వత్తు గలది.

సూరి సం. వి. ఇ. పుం. విద్వాంసుఁడు, పండితుఁడు.

సూరి సం. వి. ఈ. స్త్రీ. 1. సూర్యునిభార్య. 2. కుంతీదేవి. 3. నల్లావాలు.

సూరి వి. చిన్నకత్తి.

ద్వి. చికిలిచేసిన మరుచే సూరి యనఁగ, నొక వింత సొగసుతో నుమ తేజరిల్లె. మృత్యుంజయ. 1. 11.

ఉ. అక్కలకంతి తెలియం, గనినప్పుడె ధిక్కరింపుచున్, జక్కెరజాణవుందురికి సాహిణి చాయలజంట దారి మేల్, చొక్కపువాఁడి చెంగలువ సూరి కటారినిఁ బోటుప్రేటు పెం, పెక్కఁగ నొక్కటన్ వలపుటక్కువఁ జక్కన రేచి యార్చినన్. ఉత్తర. హరిశ్చం. 2. 63.

సూరుఁడు సం. వి. అ. పుం. 1. సూర్యుఁడు. 2. విద్వాంసుఁడు. 3. వీరుఁడు, శూరుఁడు. 4. రాజు.

సూరెగిలు అ. క్రి. (సూరెగిల్లు రూ.) ప్రక్కకొదుగు.

సీ. కమనీయబాహుచిత్రగతుల నేపారుచో సుర విమానంబులు సూరెగిలఁగ గదలి బాలేందుశేఖరుం డెదురునడవ నిగిడె గరుడుండు కైలాసనగముపైకి. భోజరా. 7. 34.

సూరెగిల్లు అ. క్రి. సూరెగిలు. రూ. ప్రక్కకొదుగు.

మ. అసురాధీశ తనూజు కోత్తలకుఁగా కత్యంత భీతిం గలంగి సురానీకము సూరెగిల్లివరణ క్రీడా దరం బారఁగా. నిర్వ. 6. 103.

సూరెపాను ఆలవట్టము (శ. ర.) వస్త్రముతో గుండ్రముగాఁ జేసిన విసనకఱ్ఱ.

సూరెపుటము వి (సం. సూర్యపట) మేలుతరపు మొకమాలు, సూర్యపటము.

సీ. సూరెపుటంపు బల్ జోగంటఁ గట్టిన పట్టదాళి ధయోధుదట్టి యనఁగ (ఇది పరిఖావర్ణనము) రాజవాహన. 1 6[illegible].

సీ. జంపు సూరెపుటంపుఁ గెంపునిద్దపుతేప గుత్తంపుబంగరు కొమ్ముకట్లు ప్రబం. 1. 53.

చం. విరితొగచందువా తెగల వేడుకయానడి యంగణంబులోఁ, బఱచిన రత్నకంబళిని బాగుగ సూరెపుటంపుగద్దియన్, వఱలు మెఱుంగు బంగరపువన్నె జగాబురుసాలివాసిపై, ధరణిజతో వసించెఁ బతి తళ్కుతలాడలఁ జేతులూనుచున్. ఉ. రా. 6. 118.

సూరెలు వి బ. వ. పార్శ్వములు, ఇరుగెలంకులు.

వ. అందు నడుమ నరనాథుం డొప్పియుండెఁ దమ్ములుఁ జేయంగల దొరలును సూరెల నిలిచిరి. భార. భీష్మ. 3. 10.

చం. సునిశిత శస్త్రపాణులొగి సూరెలఁ గొల్వఁగ, భా. రా. కిష్కిం. 125.

కం. సూరెలను వందిజను లిం,పారఁగ నుతియింప నొప్పునట్టి మహీశుల్. భార. స్త్రీ. 2. 19.

ఉ. ఆతని సూరెలం దమయుదంచితయానము లుల్లసిల్ల న,త్యాయతవైభవంబు లెలరార నలం, కృతులై దిగీశ్వరుల్; ప్రీతిఁ దనర్చి రెంతయును తెంపున. పారి. ఉ. 4. 103.

ఉ. కోరి చళుక్యనాథుకడకున్ జననింతికి రత్నకాంచనా,కారములైన భూషణ నికాయములం దడవంగనేల యా,సూరెలగ్రాలు వంగములు సోయగ మెంతకు లేదు చూడుఁ డా మారుని పూవుదూపులకు మాఱట రూప మనంగ నొప్పెడున్. కావ్యా. 2. ఉల్లా. 27.

ఉ. ... రాజు సూరెలన్ సారెకువైచు నయ్యుభయ చామరలో యనమించె నెంతయున్. దశ 2. 276.

సీ. హేమాద్రివిస్తారమెంత సప్తాశ్వుఁడు నిచ్చలు సూరెల వచ్చునట్టె....కుమారసం. 3. 248.

ఉ. సూరెల నున్న మంత్రులను జట్టములం గడుఁ గూర్చుమిత్రులన్. భార. ఆది. 2. 198.

చం. హెచ్చరిక యటంచుఁ గంచుకులు సారెకు సూరెల మగ్గడింప ... దశా. 1. 288.

చం. అన విని నవ్వి యొక్కఁడు మదస్త్రబలంబున కోర్వఁ డోపినన్, సునిశితబాణముల్ వఱపి సూరెల నందఱు నొక్కపెట్ట యేపునెఱపుఁ డన్న. భాం. భీష్మ. 2. 827.

కం. నమ్ముము వెఱవకు మేనను దమ్ములునుం గోట నీకుఁ దాత్పర్యముమై నిమ్మేటిమగలు సూరెల నెమ్మి నిలువ నింద్రుండైన నీ కెదురగునే. భార. ద్రోణ. 2. 295.

సూరెలుపాఱు దే. అ. క్రి. (సూరెలు + పాఱు) ప్రక్కకొదుగు.

సూర్క్షణము సం. వి అ. న. అగౌరవము, అవమానము.

సూర్క్ష్యము సం. వి. అ. పుం. ఒక దినుసు చిక్కుడు (వృ. వి.).

సూర్ణము సం విశే. అ. అ అ. బాధితము, క్షతము, హతము.

సూర్పము సం. వి. అ. పుం (రూ. శూర్పము) చేట.

సూర్మి సం. వి. ఇ ఈ. స్త్రీ. 1. లోహప్రతిమ. 2. ఇంటి స్తంభము. 3. కాంతి, ప్రకాశము. 4. జ్వాలామయము.

సూర్య సం. వి. ఆ. స్త్రీ. 1. సూర్యునిభార్య. 2. సూర్యునిపుత్రిక. 3. సూర్య వివాహసంబంధమైన మంత్రము. 4. క్రొత్తపెండ్లికూతురు. 5. ఒక ఓషధి. 6. వెల్లిపుచ్చ (వృ. వి.).

సూర్యకమలము సం. వి. అ. న. ప్రొద్దుతిరుగుడు పూవు.

సూర్యకాంతము సం. వి. అ. పుం. 1. సూర్యకాంత మణి, శిల. 2. స్ఫటికశిల.

సూర్యకాంతి సం. వి. ఇ. స్త్రీ. 1. సూర్యుని వెలుఁగు. 2. ఒక దినుసుపూవు. 3. నువ్వుపువ్వు.

సూర్యక్రాంతము సం. వి. అ. పుం. వృక్షవిశేషము.

సీ. కుప్పి సూర్యక్రాంత ముప్పుడునరవండు గాడిదె కడపరకన్నెకొమం. హంస. 4. 10.

సూర్యగ్రహణము సం. వి. అ న. రాహువు సూర్యబింబమును మ్రింగుట.

సూర్యగ్రహము సం. వి. అ. పుం. 1. సూర్యుఁడు. 2. సూర్యగ్రహణము. 3. రాహుకేతుగ్రహములు. 4. జలకుండిక అడుగుభాగము.

సూర్యజ సం వి. ఆ. స్త్రీ. యమునానది.

సూర్యజుఁడు సం. వి. అ. పుం. 1. సుగ్రీవుఁడు. 2. కర్ణుఁడు. 3. శని. 4. యముఁడు.

సూర్యతనయ సం. వి. ఆ. స్త్రీ. యమునానది, కాళింది.

సూర్యనక్షత్రము సం. వి. అ. న. తత్కాలమున సూర్యుడుండు నక్షత్రము.

సూర్యపటము సం. వి. అ. పుం. మేలుతరపు మొకమాలు.

ఎ. గీ. "చాయసూర్య పటంపు గుళ్ళాయపొసఁగ" చంద్రా. 2. ఆ.

సూర్యపర్వము సం. వి. న్. న. సూర్యసంబంధమైన పుణ్యదినము (గ్రహణసంక్రమణాదులు).

సూర్యపుత్రి సం. వి ఈ. స్త్రీ. 1. యమునానది. 2. మెఱుపు, విద్యుత్తు.

సూర్యభక్తము సం. వి. అ. పుం. బంధూకవృక్షము (వృ. వి).

సూర్యము సం. వి. అ. పుం. 1. అర్కవృక్షము (వృ. వి.). 2, ద్వాదశసంఖ్య 3. గోబి (కాబేజి).

సూర్యయంత్రము సం వి. అ. న. 1. ఉపాసనార్థమైన సూర్యమండలరేఖాచిత్రము. 2. సూర్యగమనాదికమును కనిపట్టుసాధనవిశేషము.

సూర్యవిలోకనము సం. వి. అ. న. నాల్గు నెలల వయస్సుగల శిశువుచేత సూర్యదర్శనము చేయించుట.

సూర్యసంక్రమణము సం. వి. అ. న. సూర్యుఁడు ఒక అయనము నుండి వేరొక అయనమున ప్రవేశించుట.

సూర్యసంక్రమము సం. వి. అ. పుం. చూ॥ సూర్యసంక్రమణము.

సూర్యసంక్రాంతి సం. వి. ఇ. స్త్రీ. చూ॥ సూర్యసంక్రమము.

సూర్యసంజ్ఞము సం. వి. అ. న. కుంకుమపువ్వు.

సూర్యసిద్ధాంతము సం. వి. అ. పుం. ఒక ప్రసిద్ధమైన జ్యోతిషగ్రంథము. ఇది సూర్యునిచే నావిష్కృతమైనదని కొందఱి విశ్వాసము.

సూర్యహృదయము సం. వి. అ. న. ఆదిత్యహృదయము అను మంత్రము.

సూర్యానువర్తిని సం. వి. ఈ. స్త్రీ. ప్రొద్దుతిరుగుడు (వృ. వి.).

సూర్యాపాయము సం. వి. అ. పుం. సూర్యాస్తమయము, ప్రొద్దుగ్రుంకుట.

సూర్యాలోకము సం. వి. అ. పుం. 1. సూర్యకాంతి, వెలుఁగు.

సూర్యావర్తము సం. వి. అ. పుం. ప్రొద్దుతిరుగుడు పూవు

సూర్యాహ్వము సం. వి అ పుం. పెద్దగోబి (కాబేజి వంటిది).

సూర్యాహ్వము సం వి. అ. న. రాగి.

సూర్యుఁడు సం. వి అ. పుం. 1. రవి. 2. శివుఁడు.

సూర్యోఢుఁడు సం. వి. అ. పుం. 1. సాయంవేళ వచ్చిన యతిథి 2. ప్రొద్దుగ్రుంకువేళ.

సూర్యోపస్థానము సం. వి అ, న. సూర్యోపాసనము.

సూల వై వి రోగ విశేషము, కడుపులో నొప్పి,

తే. దోలికొని వారి నిలిపితి సూల వొడిచి. దశకు. 6. 163.

సూలచేకటులు వి. బ. (రూ. సూలచేకట్లు) కంకణ విశేషము (శ. ర.).

సీ. సూలచేకటులు దాల్చి శుక. 1. 148,

సూషణ సం వి. అ స్త్రీ జనని, తల్లి.

సూష్యంతి సం వి. ఈ. స్త్రీ. గర్భిణి, ఆసన్న ప్రసవయైన స్త్రీ.

సూసకము వి. స్త్రీలు తలను ధరించెడు తిరుగుడు బిళ్ళ.

సీ. చెంగల్వ పూదండఁ జెక్కి పెందుఱుముపై, ఘనసారమున సూసకము ఘటించి. మను. 6. 5,

ద్వి. సిరులఁ జూపట్టు మానికములు గట్టి, వరసరత్నముల సూసకము లమర్చి. అ. మ. క. 5 ఆ. 233. పు. 3. పం.

ద్వి. నేసమత్యము లొల్కు సీమంతవీథి, గానిగాఁదెసి మాసకము మణుల్ దొరఁగ. రం. రా. ఉ. 65. పా. 5. పం

సూసరి వి. సున్నము పూయువాఁడు, వేపకుఁడు

సూసవి (?) అర్థ నిర్ణయము చేయుటకుఁ బ్రయోగాంతరము కనఁబడలేదు. (సూ+సవి. అని విడదీయవచ్చునేమో)

కం. కేడెము కత్తి తుపాకి కాడియు విండ్లమ్ము లీటెలం గొని తొలుతన్ జోటులు దాలిచి మేనులు జోటులు తమకన్న లేదు సూసవి కినుకన్. ప్రబం. 1. 782.

సూహోత సం, వి. విధుని యేవురు పుత్త్రులలో నొకఁడు.

సీ. సుతుల సుహోత్రుఁడు సూహోతగయుఁడు కపిలుం డవఁగోరి కనియె నేవుర. హరి. పూర్వ. 3. 86.

సూళ వి. రాగవిశేషము. (అనితోఁచెడిని)

సీ. కెలకుల గుజరాతి కెంపు జంత్రపు బొమ్మ లలఁతి వాయించు మద్దెలల రవళి, కెరలి కుందనపుఁ బంజరము వెల్వడి చిల్క లొయ్యన సూళాదులుగ్గడింప, నెడనెడ గొరవంక లివురుగై దువుజోదు బిరుదు వక్కాణించి పేరువార. (ఇది కేళీగృహవర్ణనము) చంద్రాంగ. 6. 131.

సూళగేరి వి. నాగవాసము (అని తోఁచుచున్నది).

సీ. చెలువోయునా యేమి జెజెనగరి సూళగేరి లోపలి మిటారిరియైన. చంపూరా. 4. 33,

సూళ(ళ్ళ)గే(కే)రి వి (క. సూళ (ళె)గే(కే;రి). వేశ్యవాటిక.

గీ. అనుచు దమలోన గుజగుజలాడు కొనుచు, వలు గడలఁ బాఱఁ జిడిముడి గలిగి మెలఁగు, సురసతుల పద్దు నను వేల్పు సూళగేరి, నంతటను హల్లకల్లోల మయ్యె. నవుడు. చంద్ర. 3. 37.

తే. గీ. వలపు తలకెక్కి కాని మందులకుఁ జిక్క జాతమెల్ల ను రోయు నీజన్మమేల, యొక్కనికి దక్కి చౌకైయున్న చెలిని, సూళగేరిని వెదకినఁ జూపఁగలవె?. ప్రబం. 1. 351.

సూళ్ళు వి. బ. బాలక్రీడా విశేషము.

సీ. గచ్చకాయలు, కిఱ్ఱుగామగ్రిప్పు, గుజ్జె పెక్కుడు, మంటి గూళ్ళు సూళ్ళు. హంస. 3.149

సృ

సృంక సం. వి. అ. స్త్రీ. ఆభరణముల ధ్వని, మార్గము

సృంజయులు సం. వి, అ. పుం. బ. ఒకజాతి ప్రజలు.

సృకండువు సం. వి. ఉ. పుం. గడ్డి, చీడ.

సృకము సం. వి. అ. పుం. 1. గాలి. 2. బాణము. 3. పిడుగు. 4. కలువ, కైరవము.

సృకాలము సం. వి. అ పుం. (చూ. సృగాలము) నక్క

సృక్కణి సం. వి. ఈ. స్త్రీ. పెదవి; పెదవి మూల.

సృక్కము సం. వి. అ. న. న్. న. నెలవి, పెదవి మూల.

సృక్కి(ణి) సం. వి. న్. న. ఈ. స్త్రీ. చూ. సృక్కము.

సృక్వణి (సృక్వణి) సం. వి. ఈ.స్త్రీ. చూ. సృక్కము.

సృక్వము సం. వి. ఈ, స్త్రీ. చూ. సృక్కము.

సృక్విణి సం. వి. ఈ. స్త్రీ. చూ. సృక్కము. పెదవి మూల.

సృగము సం. వి. అ. పుం. 1. బాణము. 2. భిండివాలము. 3. పాఁగు. (శ. ర.).

సృగాలము సం. వి. అ పుం. నక్క. (రూ. సృకాలము).

సృజన సం. వి ఆ. స్త్రీ. సృష్టి.

తే గీ. ఇంద్రుతో పాటిగాఁగఁ బక్షీంద్రుఁ దొల్లి, సృజనసేయఁ డెయా విశ్వసృజుఁడు గడఁగి. భోజరా. 4, 67.

సృజించు దే. స. క్రి. పుట్టించు; నిర్మించు.

తే. కమల గర్భు సృజించి సకల జగద్ధు, రాని యుక్తినిఁ గావించి. భార. శాం. 9. 387.

కం. కమలభవుండు దాఁదపము కల్మినకాదె సృజించె నెల్లలో, కములను. భార. శాం. 5. 478.

సృజికాక్షారము సం. వి. అ. పుం. మూలక్షారము; స్థిర క్షారము.

సృజి(యి)ంచు సం. స. క్రి. 1. నిర్మించు.

సీ. ఆతనికి నాతఁడిట్లను బ్రహ్మ జగములు సృజియించి భూత సంసృష్టిసేయ. భార. శాం. 3.442.

సీ. నిండారు చందురు నినుపాలు నమఁగాంతి చెలువగా మరుఁడు సృజించినట్లు. మార్క. 3. 64.

వ. .... ఇమ్మహ్యాది భూతంబు లేడును నానా విధ వీర్యంబులు వెలిగాఁ బ్రజల సృజియింపం జాలవు.... మార్క. 4. 8.

సృజ్యము సం. విశే. (అ. ఆ. అ.) సృజింపఁదగినది.

సృణి సం. వి. ఇ. స్త్రీ. ఈ. స్త్రీ అంకుశము.

కం. ... కుటిలాళుల దనుజగజ, స్ఫుటన కళా సృణికదేవ చూడా మణికిన్, నిరంకుశో. 1. 25.

సృణి సం. వి. ఇ. పుం. 1. శత్రువు. 2. చంద్రుఁడు.

సృణి(ణీ)క సం. వి. ఆ. స్త్రీ. లాలాజలము; ఉమ్మి.

సృతి సం. వి. ఇ. స్త్రీ. 1. నడక, గమనము, గతి, 2. మార్గము, బాట. 3. పీడనము, హింసనము.

సృత్వరము సం. విశే. (అ. ఆ. అ.) 1. కదలుచున్న, నడచుచున్న, 2. ప్రవహించుచున్న. 3. వ్యాపించుచున్న.

సృత్వరి సం. వి. ఈ. స్త్రీ. 1. నది; ప్రవాహము. 2. తల్లి.

సృదరము సం. వి. అ. పుం. సర్పము.

సృదాకువు సం. వి. ఉ. పుం. 1. వాయువు. 2. అగ్ని. 3. వేడి. 4. వజ్రాయుధము. 5. సూర్యబింబము. 6. తొండ.

సృదాకువు సం. వి. ఉ. స్త్రీ. నది; ప్రవాహము.

సృపాటము సం. వి. అ. పుం. 1. కొలమానము లేక పరిమాణము.

సృపాటి సం. వి. ఈ. స్త్రీ. చూ. సృపాటము.

సృపాటిక సం. వి. ఆ. స్త్రీ. పక్షిముక్కు.

సృప్రుఁడు సం. వి. అ. పుం. చంద్రుఁడు.

సృమరము సం. విణ. (అ. ఈ. అ.) 1. నడచుచున్నది. 2. కదలుచున్నది. 3. ప్రవహించుచున్నది.

సృమరము సం. వి. అ. పుం. 1. ఒక విధమైన లేడి. 2. పెద్ద చమరమృగము. (శ. ర.)

సృష్టము సం. విణ. (అ. ఆ. అ.) 1. సృజింపఁబడినది; నిర్మింపఁబడినది. 2. విడువఁబడినది. 3. త్యజింపఁబడినది. 4. నిశ్చయింపఁబడినది. 5. అధికమైనది.

సృష్టి సం. వి. ఇ. స్త్రీ. 1. సర్గము; ఉత్పత్తి. 2. ప్రపంచోత్పత్తి. 3. ప్రకృతి, ప్రపంచము. 4. సృజింపఁబడినది; భూతము. 5. స్వభావము. 6. త్రిగుణాత్మక స్థితి.

సృష్టించు సం. స. క్రి. సృజించు, సృష్టిచేయు.

సీ. మలయాచలంబునఁ గలశతనూజుండు ద్రావిడ శాస్త్రము నిఘంటువు ... లక్షణస్థితియు మొదల సృష్టింపఁదలపోసి ... కాశీ. 3. 141.

సృష్టికర్త సం. వి. ఋ. పుం. 1. ధాత, బ్రహ్మ. 2. సృజించువాఁడు. 3. నిర్మాత, ఉత్పాదకుఁడు.

సృష్టిచేయు మి. స. క్రి. సృజించు.

మ. ... గ్రక్కునఁ త్రైలోక్యము సృష్టిచేయుమని శ్రీకాంతుండు పంపన్. దశా. 1. 301.

సె

సెంకెన్ను దే. వి. 1. శిక్షావిధి. (శ. ర.) 2. వాక్యము.

సెక వి. తాపము, కాఁక, వేఁడిమి, సెగ.

ఉ. ... సెకలెల్లఁ దొలంగ మెలంగెఁ దమ్మి పూ, చెంతకరళ్ల తుంపరలచేఁ గయిదండ యొసంగు తెమ్మెరల్. అచ్చ. తె. భార. వి. 3. ఆ. 41 పు.

ఉ. ఆపతిగూడి యానఁటి పవ్వ మెఱుంగక యుండ నీమనం, గానివితప్పవట్టి జరగల్పితనంబునఁ దెంపఁ గొట్టుచుం, దా సెకపుట్టయప్పుడు తనర్చురతిన్. ముఖచుంబనంబునుం జేసెనొ కోయనంగ. పర. 2. 46.

చం. ... కరమరుదారెఁ దేంట్లు సెకగందిన ముత్తెపు సేసలో యనన్. ఆము. 4. 151.

మ. సెకలీన్మ్రోల్కి యొకండు వ్రేసి తలఁద్రుంచెన్ కేల్పులగ్గింపఁగాన్. భా. రా. యుద్ధ. 498.

సీ. అగరుధూపముచేత నయ్యోతనూవల్లి సెక పోఁకె నని యొదతెయ్యోవెట్టె. మను. 6. 8.

అకటా బెడిదపు వలపుల సెకలంబడి. నీలా. 1. 112.

సెకకంటి వి. ఫాలాక్షుఁడు.

చం. కళలకు సొమ్ము... సెకకంటికి మింటికిఁ దెమ్ము తెమ్ము తొయ్యలి సయిదోడు. హరిశ్చ. వం. 4. 16.

సెకలి(లిం)పు వి. సహించుట? హేమ.

ద్వి. అలవిష్ణుచిత్తకన్యకతోడఁ గూడఁ జిక్కని తొలుబల్కు సెకలింపు తేటి, చెక్కుటొంటెక్కు. ద్వి. వరమ. 5. 440 పు.

ద్వి. మించి మేఘంబుల మీఁదఁ దాఁకుచును తెలు దారు తొలుఁబల్కు సెకలింపు తెనగ. ద్వి. వరమ. 3. 286 పు.

సెకవెలుగు వి. సూర్యుఁడు.

కం.... అవరుం గ్రక్కున నెదమకన్ను సెకవెలుగు నతున్. య. 1. ఆ.

సెగ వి. అగ్ని.

తే. పురుషు మనసెంత దృఢమైనఁ బువ్వుఁబోఁడి వికృతిఁ గైకొన్న సెగపొంత వెన్నగాదె. కవిరాజ. 2 17.

"ఏమి చేసినా సెగకంటి సామిగూర్చి" నీలా. 1. 109.

2. వేడి, వేడిమి.

వెక్కసమగు వంరాతి సెగలఁగ్రాఁగుచు. నీలా. 2. 48.

వ. నిట్టూర్పుసెగలం బొగులు వాతెఱలతో. ఉ. రా. 4. 94.

వ. మిగుల సెగలెగయు రవికాంత శిలాతలంబులం దెకతెక నుడుకెత్తి. పారి. 2. 87.

కడుపుమండించు నాఁకటిచిచ్చు సెగదాఁకి గవంసై యున్న కన్నవలవారు. శృ. నై. 7. 58.

3. తాపము, గ్రీష్మము.

సీ. సెగకుల్కు మఱుఁగుఁ జొచ్చిన జవ్వనవిజులం నరజ మల్లెలతోడి జడలు మెఱయ. ఆము. 2. 58.

సెగకంటి వి. శివుఁడు.

సీ. ఒక్క కాత్యాయని పొందంగ సెగకంటి పౌరుషం బరజేసి ప్రబలు నేర్పు. చంద్రికా. 2. 58.

సెగచేఁడు వి. అగ్ని.

సెగచేని దావ గొట్టెఁగలబంతి. య 1 ఆ.

సెగ్గము వి నింద్యము; రోత.

మ. మగవా నీవు జగంబు చొప్పుమిగులన్ మానంబు వాటింతువా,లిగ సెగ్గంబగు మాట వాటిలెనె. నిర్వ. 5. 101.

కం. సెగ్గంబుల దెనఁబోవక, సిగ్గులు గైకొనక మానసీమ జనక పే,రగ్గలిక రెండు మనసులు దగ్గతి చూపుబడి మత్కటంబుగఁగలసెన్. హరి. ఉ. 7. 176.

ఉ. ఇంతకుమున్న యిచ్చెలువ లెవ్వరుఁజూడరు నిమ్ము నేడకా వింతగ వచ్చితే కతలు వేయును నేటికి నన్యనక్తమై, చింతయు భాషణంబులును చేఁతలు నీ త్రివిధంబు నీడుగా. కింత దలంకనేల కలనెవ్వఁడు దగ్గఱనేని సెగ్గమే (చెలు లుషాకన్యతో నన్నమాటలు) ఉ హరి. 5. 94.

సెగ్గించు స. క్రి. 1. రోయు.

ద్వి. తమ సేయుక్రమముఁ దత్క్రియముఁ గద ముట్టఁ దెలిపి భూపాలు సెగ్గించి. ద్వి. పరమ. 6. 488.

సీ. కడు నశక్తుఁడు ప్రోవఁగాఁజాలఁ డితఁడని సెగ్గింతు రర్థిఁ గృషీవలుండుబడుగు మునలెద్దు రోసినపగిది. భాగ. 8 స్కం 981.

శా ఏ మందఁగ నరేంద్రసింహముల నీ విల్లెల సెగ్గించె దిచ్చో మ్మగ్రాటవిలోన నాఁడటు పశుస్తోమంబులం గాచున, ట్లానే కేశవ లావుఁ జేవ యును ధైర్యంబుం గలం దంద్రుఁ. హరి. ఉ. 1. 118.

ఆ. దానవ సంఘంబు గాలవశతఁ బొందుచేటికి సెగ్గింపఁ బొమ్ము నీవు.

2. నిందించు, తెగడు, దూఱు.

ద్వి. అట్టి తండ్రికిఁ బుట్టి యభిమాన ముడిగి, ఎట్టకో నేర్పితి యీ కష్టదశకు, సెగ్గింపఁ బడిన యీజీవనం బేల నగ్నిలోఁ బడి చత్తు ననమానము నకు. రం. రా. ఉ. కాం. 181 పుట. 22 పం.

కం. తన హృదయమువం దెన్నఁడు, నను నించుక పొందనీఁడు నా యెదలోఁ దా, ననిశము నుండు నిదేమిటఁ, ఇమనని మది మన్న విభుని సతి సెగ్గించెన్. కుమా. సం. 8. 147.

గీ. అనుచు చెలిసాలవారికి నప్పగించి, యాదవ కుమారుఁ గూఁతును వసురవిభుఁడు, మనసు లోపల సెగ్గించి మరలిపోయె, నాత్మమందిరమునకుఁ గుంభాండుఁ గూడి. ఉ. హరి. 5. 274.

సెగ్గింపు వి. రోఁత

సెగ్గు వి. (సెగ్గము) వి. రోఁత.

సెజ్జ వి. శయ్య. పానుపు. (సం. శయ్యా)

తే. రాలియున్న పుష్పప్రకరము విదిర్చి, చెన్నుగా

మున్న నేసిన సెజ్జ యనఁగ వేగుటయుఁ జుక్కలన్నియు విరిసి విశద, భాతిఁ జెలువొందె జూడ నంబరతలంబు. భార. విరా. 2. 239.

ఆ. సెజ్జయందు మేను సేర్చి యర్జునకార్యచింతఁ బలుకకుండ. భార. ద్రోణ. 2. 340.

సీ. స్వాంసహాకు, గాసె సమకట్టు పుట్టంబు, గగనంబునకు నెల్లఁగలువసెజ్జ. భీమ. 3. 51.

గీ. దేవదేవుని విరిసెజ్జఁ దిరము సేసి. హర. 2. 37.

సీ. సెజ్జపైఁ బఱచిన చేమంతిఱేకులు కలయ నిండి వరదళము లయ్యె (ఇట యతి మైత్రిని బట్టి సెజ్జ యనియె రూపము గాని ''సజ్జ'' యని కాదు) విక్ర. 1. 137.

సీ. చెయిపట్టి నయమున సెజ్జ సేర్చె. మను. 6. 8.

సీ గీ. ఆరజేపువన్నెఁ బఱిసెజ్జ కరుగుఁ గూర్మి. ఆము. 4. 50.

సెజ్జ = సెజ్జవేయువాఁడు? (1086) దా. శా. 1112.

సెటిసాని వి. వైశ్యభార్య. (రూ. సెట్టిసాని)

చం. జడమతిభార్యయొక్క సెటిసాని విదర్భుని వీటనుండి పోఁ, వడరఁగఁ గర్మలబ్ధిఁ గడుపై కడుఁ బైకొనుదండి నొప్పులం బడు. వేం. పంచతం. 5. 39.

సెట్టి వి. వైశ్యుఁడు, వర్తకుడు, (సం. శ్రేష్ఠిః)

సీ. హరిదత్తుఁ డనుపేరఁ బఱగుకోమటియింటి వరవుడు శూద్రాన్వవాయమున బ, తేః నించి దానికి విటుఁడవై నీవు నిట్టి సంజ్ఞనా వైశ్యునకుఁ బరిచర్య సేసి తిరుగుదువు సెట్టియు మురారి చరణ కమలయుగళ నిశ్చలభక్తి సంయుతుఁడు గావ. వరాహ. 8. 97.

కం. ధనమిత్రుం డనుసెట్టికి నను వాగ్దత్తంబు చేసినం. దశకు. 5. 77.

ఉ. అందలిసెట్టు లందఱు దయామతి నన్ దిగి తెచ్చి యొండలో, నం దమ యొద్ద కెట్టుకొని. దశకు. 10. 59.

గీ. సింహవిక్రమపట్టణ శ్రేష్ఠు డయిన సెట్టి. హర. 1. 17.

2. కోమట్లు లోనగువారి పట్టపుఁబేరు.

సీ. కాంచిలోఁ జిరకీర్తిఁ గాంచి మించినయట్టి శ్రీగుప్తుఁ డనియెడు సెట్టి పట్టిఁ... విక్ర. 7. 105.

సెట్టిశ్రేష్ఠి = పెద్దకోమటి.

సెనగ = శనగ.

ఉ. చిఱుసెనగలు (వ్యవహా.)

సెనగలు వి. బహు. వ. ధాన్యవిశేషము.

(సం. చణకాః)

కం. అనుములు గోధూమంబులు సెనగలును బండు మేదిని.... భీమ. 4. 67.

సెపియించు స. క్రి. (రూ. సెపించు) శపించు.

కం. నృప నీవు మదీయం బగు, జపముఫలం బడిగి తేమ నమ్మితి నీఁగా, విపరీతఫణితు లాడిన సెపియింతుఁ జమీ యొఱుంగఁ జెప్పితి నీకున్. (శ. ర.) భా. శాం. 4. 167.

సెబాసు హిం. విశే. ఆశ్చర్యకరమైన, వి. ఆశ్చర్యము.

చం. సెబాసగు ఘోడ యటంచు మెచ్చుచున్. ఇందు. 5. 53.

సెబాసు అవ్య. ప్రశంసార్థకము.

చం. తెలుఁగునఁ జెప్పనేర్చిన సుధీజనులెల్ల సెబాసు ధూర్జటీ, బళి యని తక్కుగుల్కఁ, నగఁ బాటిలు తేట మెఱుంగు మాటలన్, మెఱుకువ గాంచు పెక్కు జిగిమించుప్రబంధతతుల్ ఘటి౦తు వౌఁ, బలు కుల ముద్దరాలిమిహి బంగరుటందెరవల్ సెలంగగన్. ఇందు. 1. 311.

చం. వక వక నవ్వి రావణి సెబాసుర యోరి జయంత దేవతా, నికరములో బలాఢ్యుడవు. ఉ. రా. 4. 318.

సెబాసురె అవ్య. (సెబాసు+రె) ఆశ్చర్యమును దెలుపు నవ్యయము.

చం. ... నన్నువంటి తొ,య్యలి విడనాడ నీ యెడ నయారె సెబాసురె యింటి వారి యం,దుల మహి

మంబు గాక నిను దూఱఁగఁ బల్కఁ బనేమి? కుశ. 4. 40.

సెబ్బర విశే. చెడ్డది. (రూ. సెబ్రు)

సెబ్బర వి. చెదురు.

సెబ్రు విశే. చెడ్డది.

మ. ... గుణమూ సెబ్రు, వివేకమూ నహి మనోగూఢ త్వమూ లేదు భావణమూ కల్ల. హంస. 5. 111.

సెబ్రుచెంచడము వి. చెడ్డదేగ, ప్రాణిహింస చేయువాఁడు.

తే. తలచు బ్రహ్మస్వ దేవస్వములకు వెగ్గు,కుప్పఁ జిచ్చిడి పేలాలు కొఱకఁ దివురు, గ్రహణ కాలంబు నందు ముగ్గఁడు జలముఁ, సెబ్రుచెంచడమా బ్రాహ్మణ బ్రువుండు. పాండు రంగ. 4. 165.

సెమ్మె వి. దీప స్తంభము.

సెర వి. (సం. శిరా.) రేఖ, కంటిలోని శిర

వ. ... వెడంద నిడువాలు సెట్టి సెరల కన్నులన్. ఆము. 6. 98.

వ. ఎట్టి సెరలతోడి కపిలకన్నుల వెడంగు చూపులను. హరి పూర్వ. 5. 14[illegible].

సీ. చెలువంబుగు సెట్టి సెరల విశాల నిర్మల నేత్రములు నవకమ్రకురాశి. హరి. ఉ. 8. 191.

ద్వి. చేవ విండ్లును సెట్టి సెరల కన్నులును. హరిశ్చం. పూర్వ. 562.

తే. లేచి కూర్చుండి కలయంగఁ జూచి యెట్టి, సెరల కాంతియు దంతరుచియును లెరయు. భార. అశ్వ. 4. 84.

కం. వరుఁ డలుక వొడమియును సుస్థిరుఁడై తన యెట్టిసెరల చెలువునఁ గెందామర లందెగడెకు కన్నుల, వరుణచ్ఛని నెఱయనిట్టు లనియె నరేంద్రా. భార. ఉద్యో. 2. 132.

కం... అవ్వన జాతు లెట్టిసెరలొప్ప నతని వీక్షించి యార్చి బరవస మలరన్. భార. ద్రోణ. 3. 17[illegible].

సీ. కట్టెఱ్ఱ సెరల దీర్ఘ విలోచనంబుల కడల నగ్ని స్ఫులింగంబు లురల. శృం. నై. 7. 46.

సెరగు దే. వి. అవద.

కం. ధరణీసుర వరులకుఁ గడు, సెరగై నెడ నెఱిఁగి యొడయు చేయుదురె మహాపురుషులని భార. ఆది. 8. 118.

సెఱవు దే. వి. (రూ. సెఱగు) ఆపద, హాని.

తే. గీ. భక్తిగిడ్డపడి పేనాని పనుపుసేసి తడవు లేదేని గలిగె రేవడవు మొఁడె. కుమార. సం. 10. 50.

సెల వి. 1. కొండ, రాయి (సం. శిలా)

సీ. కొండ మల్లయ్యచే నుండు నందురు గాని జింకను గావ మేనంక నైన...అలకంబయ్య కానైన దేమో కాని సింగ మొక్కటియైన సెలల లేదు. యయా. 1. 106.

వ. సెలయేటి చిలువ చిలువ నీరు పగలు గగనమణి ధగధగని కిరణముల మిగుల సెగయు. పారి 2. 82.

కం. సెలయేటులలోఁ జిల్లులు, చిలుకుట నాడు మురుమునల చివురుంటోయిల్. హర. 5. 66.

2. సెలయేఱు, కొండవాగు. నిర్ఝరము.

సీ. సెలవెప్పుకొని రొప్పుపులినైనఁ బిడించి పడ వైతుఁ గొల్చి నీ పాద మాన. మను. 4. 184.

వ. ఎఱకలు విఱుగ నఱికిన యెడల సెలలకు నిగిడిన తెంగల పొలుపు వంకలు నెరగొని పొరలు జరద జగర నికరంబులును. పారి. 2. 86.

సీ. చలి గాలి దిండి మేఁతల జాతిగొమ్మని యాటల కిరవైన యట్టి సెలలు. ప్రబం. 1. 155.

కం. తలవరుల్ నెలవరులుం, గొలవరులున్ వచ్చి యంత భూపాలునితో, మలలందున్ సెలలందున్, శిలలందును నెల్ల వారసిలి మే మందున్. సారంగ. 3. 289.

3. బాణపు ములికి. (శల్యమ్. సం.)

కం. ఆతతబలుఁడగు భీష్ముని, చేతిబలుపు ద్రోణు నంపసెల లనియుటయుం, జాతురు. భార. ఉద్యో. 4. 192.

సీ. అలిగిన గాండివి యమ్ములొత్తుకమ్మకి, ముందటి దెనము విలిందివలన వలపట దాపట సెలలు పెక్కవి పిన తెఱఁగునఁ గవిసిన విఱుగు విల్లు. దునియు ఖడ్గంబును. భార. ద్రోణ. 3. 48.

కం. గొడుగులను వింటికొమ్ముల, పిడముల నరదంబు సెల లవిసి కడున్. వడి నిగిడెడు దాడ్పున నవ్వడ ముడి దెసనమ్ము లడరె వసుధాధిపా. భార. ద్రోణ. 4. 222.

చం. .... అంపపెన్ సెలగతి మూగతిన్ చెమకఁ జిక్కక మానదు. ఆము. 2. 27.

కం. వలచుట్ట పీడుకొనుచుం, బలుగు దొరల్ విభుని లోగడి పోవ నసుర గర్జిలి యేసెఁదాను సాత్రముం సెలలవిసె ననంగఁ గప్పి చీఁకటు లెసఁగన్. రామా 8. 219.

తే. అచటి పందులఁ జెప్పంగ నలవి యగునె, చప్పరింపంగ సెలవుల జాలుపొంగ, సెలల బెడిదంపుఁ గోలల సెలగఁ బట్టి, మట్టుమీఱిన కాఱగ్గిఁ బట్టుమంచు. చంద్రాంగ. 2. 60.

4. (బాణముల) పొది.

5. పదునంది ముల్లు.

వ. లకోరికోలల చందంబున నందంబగు సెలల బృందంబు ఘలుఘలు మనంగఁ దొంగి బెదారున కొన్నింటి యవయవంబులు తూటుల బావలరీతిఁ జల్లి దల భాతి జోరున నెత్తురు గురియు బెడఁద గండ్ల లోఁడిమి బెడఁదాఁకి వెన్నున జెన్నారు ముండ్లు లొమ్మున నాఁటి పీఁపున వెడల నెగిరి పైఁబడి కొలతంబడిన లాగున గోరలు కొన్నింటి గవుల కిడ్పుక నరుగు నేదులు మెలంగు సెలవులును. చంద్రాంగ. 284.

6. పశురోగ విశేషము.

ద్వి. మొలవిడి సెలతెవుల్ ముగుబంతికవట, తలయేరు తొడకు వాతము కల్లవాపు, వలదొబ్బ తెవులును సాదిగా నెన్నఁగల పసరాల రోగములకు నెల్ల. నవనాథ. 1. 41. పు. 4 పం.

సెలకట్టియ వి. బాణము (రూ. సెలకట్టె)

చం. గఱులు మునుంగఁ దూలు సెలకట్టియ వాటులఁ గుంతశూలమున్. భా. రా. యుద్ధ. 977.

చం. కనుఁగొను నంతలోన సుమకార్ముకుఁ డాత్మవిరోధి కల్పునిన్. ఘనుని మదింగలంచఁ దటి గన్పడె నంచుఁ గుతూహలాత్ముఁడై, కనుగల వింట దమ్మి సెలకట్టియఁ జెక్కిడి చక్కగా నురమ్మున గురివేసిన సముత్కట మోహము నిల్పఁజాలమిన్. చెన్నబ. 2. 241.

ద్వి. సెలకట్టియలు గొప్పతేపదంబులును సిలకట్టియలు పెక్కు చిక్కుల వలలు అ. మ. క 5 అ. 221 పు. 28 పం.

సీ. ఎగిరి పైకొనిమీఁద నెవ్వఁడు దలమూపకుండంగ దినము బాణోత్కరముఁ గప్పుటెచెల సెలకట్టియలను ద్రేయుఁడు. హరి. ఉ. 1. 88.

ఉ. కట్టిన నీలిదిండ్లు సెలకట్టియ విండ్లును. మను. 4. 85.

వ. కట్టలుకం గట్టలు వడనేయు కట్టడి మగని యంప సెలకట్టియలు వసు. 2. 141.

వ. అంగళపు కొంగవాలు లన సిరివట్టి సెలకట్టియలవనలరాజు భిండివాలంబులన. భీమ 1. 117.

2. బాణమునలె వేగముగాఁ బాఱు శ్యేన విశేషము.

ద్వి. సెలకట్టియలు పెక్కు చిక్కుల వలలు. అ. మ. క. 5 అ. 221. పు. 29. పం.

సెలకట్టు అ. క్రి. మొనకట్టు.

కం. సెలకట్టుకటుల నిఖిలా, కలకట్టకడలకుఁ దక్కు జనములు తమ యంతెలు కొట్టఁబడుచుఁ బరువన్ సిలుకొట్టుమ నప్పారవుడు ఖేచర పీరుల్. లక్ష్మి. వి. 2. 89.

సెలకట్టె సెలకట్టె వాటునఁ జెలఁగి రెంటిని మూటఁ గూడ గుట్టంబుల గుదులు గ్రుచ్చు. కేయూర. 1. 29.

వ. కాడివంకిణి సలకయూచె సెలకట్టె సిళ్ళను ద్వాత్రింశదాయుధంబులు. ప్రబం. 1. 78.

మ. వలువందం గడు పిట్టతెట్టరొద నన్నన్ సద్దుగావింపుచున్, సెలకట్టెం గొని తేఁడుమైల మృగయుల్ చెట్లొక్కటం గొట్టఁగన్. చంద్రాంగ. 2. 107.

తే. గీ. అర్కనందను సెలకట్టెయంపకోల, పులుఁగురాయని కాక్కాల పుణ్యాళిక, కేతకీ పుష్పవాసనా

కృత్రిమూని. పర్వతేంద్రంబు తరిత్రాడు పావజేదు క్రీడా. 1. 221.

అ. వె. చేత డేగఁబట్టి సెలకట్టె గైకొని, ప్రొద్దు పోక పాలము వోయెనేని, దినము వలసినన్ని తేవచ్చు పురుగుల. చంద్ర. 2. 12.

గీ. గొత్తె త్రొవ్వియు సెలకట్టెఁ గొట్టినట్లు. భీమ 4. 48.

2. బాణమువలె వేగముగాఁ బాఱు శ్యేన విశేషము, డేగ.

కం. మొలదట్టి చెఱఁగుఁ జెక్కుచు, బలుదిట్ట కిరాఁతు డొకఁడు పటువగుముష్టిన్, సెలకట్టెఁ బట్టి వేఱొక సెలకట్టెన్ గొట్టవైచెఁ, జెమరుం గాకిన్. మను. 4. 57.

సెలకొట్టు అ. క్రి. కుమ్ము, పొడుచు (?)

ఉ. ... ఏకలంబు లా, హా మననచ్చునే యని మహారథటిన్ సెలకొట్టె రొప్పినన్. చంద్ర. 1. 8.

సెలకొయ్య వి. (వి. సెలమకొయ్య? వృక్ష విశేషము తిరుపతి మండలము వాడుక) వడ్రంగి యుపయోగించునది.

సెలగ(వ) వి. ఉపశాఖ, రెమ్మ.

సీ. రెమ్మ రెబ్బరి వటరివ్వ సెలగ చివ్వచివర మల్లె జబర చివర మురిగ. అం. భా. 2. 37.

సెలవ(గ)లు పలవలు = శాఖోపశాఖలు. ఉదా. ఆ చెట్టు సెలవలు పలవలుగా పెరిఁగినది.

2. ధాన్యములను కొల్చు మాన విశేషము. పాం. ని మాన. 52.

3. అమ్మువాఁడు కొనువానికి అదనముగా నిచ్చు సరుకు.

ఉదా. కొబ్బెర కాయలు మొ. వానికి సెలగ చేతులు వేయుదురు. ద్వి. వ. యో. వి. 66. 480.

4. దోసెడు గింజలు. శ. ర.

పందికోల యొక్క అగ్రము - (అని తోఁచినది) ?

తే అచటి పందులఁ జెప్పంగ నలవి యగునె, చప్పరించిన సెలవుల జారు సొంగ, సెలల కెడిదంపు గోఱల సెలగబట్టి, మట్టుమీఱిన కాఱగ్గిఁ బుట్టు మంచు. చంద్రాంగ. 2. 60.

సెలగట్టె వి. (సెల+కట్టె) సెలగొయ్య, గుదికఱ్ఱ. మెడలోఁ గట్టెడు కఱ్ఱ

తే కుడిచి కూర్చుండి మీ రేల కొఱఁత యైన, కుమ్ములాడెదరో యన్న దమ్ములార ! గొత్తె త్రొవ్వియు సెలగట్టెఁ గొట్టినట్లు, కటకటా మీ వివేకంబు గాడుపడఁగ. భీమ. 4. 58.

సెలగత్తి వి. (సెలకొ+కత్తి) కల్లుగీఁచువాని కత్తి.

సీ. ...అడిద,మున బల్లెముల నీఁటియల సెలగత్తుల గుదియలఁ దూపుల గొడ్డళులను జెండు చెండాడి. అ. రా యుద్ధ. 2. 89.

సెలగదోసిలి వి కొలతలో ధాన్యమునకు నూటి కొక సారిగాని యిరువదింటి కొకసారి కాని వ్యవహరింపఁ బడుమాట, ఇట్లన్నతరువాత మొత్తము లెక్క తెలియుటకై వేఱుగాఁ బోసిన దోసెడు గింజలు.

సీ. వెలయు రాసులఁ బొల్చు విమవీథి కళ్ళానఁ జెన్నందు సెలగదోసిళ్ళ వంగ. విప్ర. 3. 28.

సెలగనిపించు స. క్రి. (సెలగ+అనిపించు) సమృద్ధి సేయు.

గీ. అన్ని వస్తువులు సెలగనిపించుఁ త్రైలోక్య భద్రకరులు వీటి శూద్రవరులు. కళ. 1. 129.

సెలగు(వు) స. క్రి. ఖండించు.

స్రగ్ధర. చెండాడెన్ సెలగె సెలుఁగులన్ జించెఁ గాత్ర్యోతులన్ మైకండల్ గాఁజేసె నిల్లన్. యయా. 2. 82.

సెలగు అ. క్రి. ధ్వనించు, మాఱు సెలఁగు. అ. క్రి. మాఱుమ్రోయు.

ఉ. .... ఇంకఁ గథలిన్నియే నేటికిఁ జావుదక్కనే, దిక్కున నొందుతే దనుచు దిక్కుల మాఱుసెలంగ నేడ్చుచున్. భా. రా. అర. 174.

సెలకొమ్మ వి. (సెలగ+కొమ్మ) ఉపశాఖ.

ఆ. కొమ్మకు సామిమూవి సెలగొమ్మకు సాటియై కోటులయ్యెడన్. రామా. 4. 66.

సెలగోల వి. 1. పసుల మేపుగొల్లవాఁడు. ధరించుకోల (చేతికఱ్ఱ) (సెల+కోల)

కం. మొలనిలి కాసెయును బరముల నోఁచ్చులు ధరించి ముదము దలిర్పన్, సెలగోలయు ములు బంతియు, బలపముఁ గత్తియును బూని పటు సాహసియై. హరిశ్చం. 5. 111.

చం... కాఁచీయు సెలగోల కత్తి. దశకు. 5.72.

చం. నునుసెలగోల నేకొని మనోహర మౌ తన మేనురాజుచూపును బ్రజచూడ్కులం దిగువ. భార. విరా. 1. 279.

మ. కనిచేతన్ సెలగోల పట్టికొనుచున్ గానిమ్ము గానిమ్మురా తనయా. భాగ. 10 స్కం. 362.

"సన్నంపు సెలగోల చేంకనిటి" నీలా. 1.31.

2. త్రవ్వుట మున్నగు వానికై దొంగ లుపయోగించెడి సాధనము, ఆయుధ విశేషము

ఉ. కత్తెరం కావికప్పడము కాటుకయున్ సెలగోల చిఁరయున్, గుత్తపుటట్ట నంబువులు కుక్కల కట్టును పిండిబల్పమున్. చెన్నబ. 3. 294.

ద్వి. సెలగోల యొంటట్ట చెప్పులు వీక. బస. పురా. 128. పు. 1. పం.

3. బాణవిశేషము.

కం. సెలలగోలలచేఁ బులుగుల, బలుకోలల మృగకులములఁ బరిమార్చుగతిన్, సెలగోసెల గని పారిఁ గొని, రెలకోలలనే పదాతు లితరేతరులన్. లక్ష్మి. వి. 2. 76.

సెలగోసెలగ వి. యుద్ధమందు పదాతులనుకొను మాట.

కం. సెలగోలలచేఁ బులుగుల, బలుకోలల మృగకులములఁ బడిమార్చుగతిన్, సెలగోసెల గని పారి గొని, రెలగోలలనే పదాతు లితరేతరులన్. లక్ష్మివి. 2. 79

సెలపంది వి పదుపంది, ముండ్లపంది.

సెలపుండు వి. నారికురుపు. నాడీవ్రణము.

సెలబుగ్గ వి. చిన్న సెలయేఱు.

ద్వి. ఉన్నతోన్నతమైన యుదయ శైలమునఁ, జెన్నొందు నమృతంపు సెలబుగ్గ యనఁగ, ద్వి. 4, 308. పు.

సెలయు = చెలయు స. క్రి. 1. చిమ్ము శ. ర. 2. కొమ్ములు మొ॥ వానితో పొడుచు.

సీ. అలనోకఁ గనకాద్రి సెలయుచో విరిసిన హరి వరాహము దంష్ట్రివవతరించె, పాండు 1.

సీ. కలఁచి కలశవారిధి బయల్ సెలని కొమ్మున గొట్టవంటి వచ్చిన వాఁచుటుంటపుదమి. శ. ర. చంద్రాంగ. 1. 75.

సెలయు అ. క్రి. విజృంభించు.

సీ. కొన్ని జాగిలములు కోలాగ్రమున నిల్వ నొక కొన్ని తెమలకాలికని నొడియు, నొడియుచో గ్రోడంబు పెదమరఁదిరిగి వని జారి కొదిరిక వట్ల కవియుఁ, గవియుచో మఱి యేకలమంది సెలసిన పెట్టుచే నవి కిటి వెంటఁ బెట్టు. రాజవాహన. 3. 66.

ద్వి. ముక్కుల తెక్కలు మురువుగాఁ దీర్చి, చొక్కంపుతేమావి సుదకొమ్మ లెక్కి, సెలని తేఁగొన శత్తి సెలవులఁ ద్రుంచి కలగొనలు కలుగవా వన్నెంచి (ఇది కోకిలవిషయము) నవనాథ. 1 ఆ. 12 పు. 3 పం.

ద్వి. చేలఁ గట్టఁగ నమ్ము సెలని పట్టెదవు మేలమో యిది మందమేలమో యనుచు. అ. మ. క. 5 ఆ. 245 పు. 28 పం.

మహాస్రగ్ధర. గుబుమట్టం బైన తోకం గొని విసరు వెసం గూలఁగాసాలపంక్తుల్, పటుచుం దాటించి దాడల్పయికొను సెలయున్ బల్మితుం గల్లుపెట్టున్. వరాహ. 12. 32,

సెలయూట (సెల + ఊట) వి. కొండయూట. (శ. ర.)

సెలయేఱు వి. (సెల + ఏఱు) పర్వతమునుండి పాఱెడు నది, నిర్ఝరము.

చం. ఒక సెలయేటిచెంతఁ గననొప్పు రసాలసువర్ణ పాటలీ, వకుళకదంబనింబవనవాటి. పె. శకుం. 2. 195.

తే. కవులు గొందఱు నెత్తురుగాఱుఁ గూలి, తఱుచు జేవురుసెలయేళ్ళ నొఱపుగలిగె. భా. రా. యుద్ధ. 1259.

కం. కలువలు కెంకెంవవ్వెన్, దోరమఁ సెలయేటి యవతతుహినాంకురం,బులు గని యవుడేటావలి గలిగిఁ తఁటెఁటెఁ వానికిన్ నటియాఁడెన్. సారంగ. 2. 162.

ఉగడ శ్రీకరముగ నగ్గిరి మందాకిని సెలయేఱై యనిశముఁ బ్రవహించు. వరాహ. 19. 144.

చం. ఎలమి పూరి మేసి సెలయేఱులనీరులు ద్రాగి .... కుమారసం. 6. 107.

మ. సెలయేఱుల్ గడలొత్తఁ జేయుచు లతానీమంతినీవర్ణనం,బులు గల్పించుచు మత్తభృంగి రుతముల్ పొల్పొందఁగాఁ జేయుచున్, వలనై కానన మారుతంబు దనకున్ వాఁఛామరూపంబుగా. హరి. ఉ. 1. 57.

సీ. కుందకంబు మదంబు కలశైలకూటంబు సెలయేటియూటతోఁ జెలిమిసేయ. రాజవాహన. 2. 50.

ఆ. చెలువు రెట్టిగాఁగఁ జేలువు సెలయేఱు, లున్నతాచలమున నురలువట్లు. భార. భీష్మ. 3. 146.

తే. అనుచుఁ జోటులఁ దొరుఁగురక్తాంబుధార, లంగమెల్లను గప్పిన నప్పు డొప్పెఁ, గావి సెలయేఱు లెల్లడఁ గలయఁబర్వఁ, జెలువు కులపర్వతంబు చాడ్పున నతండు. భార. కర్ణ. 2. 191.

చం. సురపతిదాడి నంబునిధిఁ జొచ్చిన యద్రులు విచ్చ లప్పురిన్, దిరుగగ వాత్మఁ గోరి కరధిన్ బరిఖాకృతిఁ గావువెట్టి తా, రరుదుగ భద్రసాములములై సెలయేఱులు కావధారలై ...విక్ర. 188.

సీ. .... తే. నిద్ర మేల్కాంచి సెలయేట నీడఁ గాంచి ... విడుచు గజరాజ నీధాటి వింధ్యవాటి. ఆము. 1. 89.

సీ. సెలయేటి యిసుక లంకల వరాహంబులు మొత్తంబులై త్రవ్వికొనుచు నెత్త. మను. 2. 7.

వ. ప్రవహించు సెలయేటి నీటితుంపరల్ దొరసి. ఉ. రా. 3. 191.

సెలర్పు అ. క్రి. ఉత్సహించు.

చం. ఉరుటఁ దెమల్చి మ్రింగు...ఉప్పరం బెగయఁ జాతకపోతముల్ సెలర్పుచున్. కుమా. సం. 6. 99.

సెలువాలు అ. క్రి. (సెలలు+పాలు) సెలలు చేయు.

గీ. పటు పోటు ప్రేటు సేవియు లేక వర్ణములు సెలలువాటి మానవట్ట, భీకరంబులైన శోకవ్రణంబుల కౌషధంబు చింతయఁ ద్రుంబుధులు. ప్రబోధచం. 5. 8'.

సెలపడు (సెలవు+పడు) అ. క్రి. (కుఱుపు) రంధ్రము పడు; సెలవాఱు.

కం. హరునటాలం బొలఁబడి శిరమునకున్ వెడలె నీరు సితఖండము చం,దురయది సెలపడి వేఁడున్, దొలఁగెడు పులినీరు గాంగ తోయము పేరన్. చంద్రాంగ. 5. 76.

సెలవాలు ద్వి. అ. క్రి. (సెల+పాలు) సెలవేయు.

గీ. త్రిపుర సంహార మొనరించునపుడు హరుఁడు, బండికల్లుగ నీమేను గండిచేసె, నదియు సెలవాటి తెగటాఱవై తి చంద్ర, యకట రోహిణియెడ నవత్య్రమునఁ జేసి. మను. 3. 40.

సెలవి వి. (సం. సృక్కి.) పెదవిమూల.

మ. సెలవిం బాఱఁగ నవ్వుచుం బలికె నాక్షేపించి యీ వేర్పుమా,టలు మా ముందరసాగిరావు హరిశ్చ. 2. 190.

కం. చాలఁగ నిచ్చలు వెన్నయుఁ, బాలుం గుడక గొని తల్లి పట్టి సెలవిన్. వ్రేలిడి యుంతింతయ బాఁ గోలించును. హరి. పూర్వ. 1. 197.

ద్వి. సెలవిపైఁ జిలువవ్వు చిలికెడు మోము. హరిశ్చ. ఉత్త. 133.

కం. అని సెలవి బాఱనవ్వన, వనితం దిలకించి కోప వహ్నికణంబుల్, గముఁగొనల జారఁగా ని,ట్లని యెన్ మిహిరాధరాధరాత్మజ పెలుచన్. చెన్నబ. 1. 147.

సీ. తటినీ తటంబులు దఱిసి యోరగ నిల్చి సెలవి కొమ్ములఁ గ్రుచ్చి చిమ్ముకొనుచు. కా. రా. 2. 6.

ఆ. చేతఁ దొడికి క్రింది సెలవికేలను బట్టి యసను

కిల ముష్టివిశాఖ పొదువఁ, గుళికనిహతిఁ గూలు కొండకైవడి నిలఁ, గూలి కాళ్లు గుద్దుకొనుచుఁ జచ్చె. పద్మ. 9. 186.

ద్వి. ముక్కల తెక్కలు మురువుగాఁ దీర్చి, చొక్కంపులేమావి సుదకొమ్మలెక్కి, సెలవి లేఁగొన లెత్తి సెలవులఁ బ్రదంచి, కలగొనలు కలకుగా నవ్వ కించి (ఇది కోకిలవిషయము. నవనాథ 1 ఆ. 42 పు. 8 పం.

.... సెలవుల్ వెస నాకుచుఁ బోయె ... ఆము. 8. 22.

సీ. సెలవుల వనదశకములు మూఁగి నెఱవెట్ట. మను. 2. 7.

వ. మిమ్ము నాలుకలు గోయక సెలవులు బ్రీల్చక ప్రాణంబులు గొనక యెట్లు సైరింపవచ్చు. శృ. నై. 7. 88.

కం. వనిత సెలవివార నవ్వి వాని కనియె. స్వా. 2. 40.

ఉ. ... ధూర్తకోటితో, మచ్చరికించుచున్ సెలవి పాఱఁగ నవ్వుచుఁ గేకరించుచున్ విక్ర. 8. 8.

కం. అనవుడు విని సెలవులు వ్రా,ర నగుచుఁ దమ తపము పోతరంబుననైనం, గనుగొను మీ నా రాయణు,నని పలికి సభాజనంబు లాశ్చర్య పడన్. వరాహ. 1. 140.

సెలవిచ్చు అ. క్రి. (సెలవు+ఇచ్చు) అర్పించు.

సీ. అనిలబాణము శత్రుజనులకు సెలవిచ్చు, బోగులై భోగులై ప్రుక్కఁజేయ. కువల. 1. 91.

సెలవిచ్చు స. క్రి. ఆజ్ఞాపించు.

కం. ఈరీతి ధర్మతనయ మ,యూరధ్వజయజ్ఞ వాహ యుగళవిహారం, బా రా జెఱింగి తన పరి,వారము సెలవిచ్చె వారువంబులఁ బట్టన్. జై. భా. 8. 4.

సెలవిల్లు వి. (రూ. సెలసువిల్లు) సెలసుబద్దలతోఁ జేసినవిల్లు.

బ. వ. సెలసువిండులు. ఇదే శ. ర. ము.

కం. సెలవిండు లెక్కుపెట్టుచు, సెలవిండు నృపాల యనుచుఁ జేరి కిరాతుల్, వలకేల మ్రొక్కి చూడుము, వలకేల మెకాలఁ దోలవలె మే మునికిన్. సారంగ. 1. 39.

కం. ... క్రీడా, భల్లుక కురంగములు సెల,విల్లుం గై కాన్క బిల్లవిభుఁ డిడి మ్రొక్కెన్. రాజవాహన 2. 85.

గీ. ఒక్క యెలుకు తేఁడు వక్కకొమ్మును నిల్చి, గోరిజంబు జేన్నుఁ జూఱవప్పు, బిలిగబులల యంచు కోలలు సెలవిండ్లుఁ గానుకిచ్చి కరయుగంబు మొగిచి మను. 4. 14.

చం. వెదురుల ముత్తెముల్ సెలలవిండ్లు జవాది పునుంగుచట్టముల్, పెదపెదద తముల్ పునుగు పిల్లలు జల్లులు జుంటి తేనియల్, బదనిక చాలుఁ గాఱెనుముపాలు వనంటు లవంటుకప్రముల్ మొదలగు కానుకల్ నృపతి ముందట నుంచి కొవాకొనర్చుచున్. ఉ. రా. 7. 398.

సెలవు వి. 1. ఆజ్ఞ.

ద్వి. సెలవు పెట్టిన వంది సేనాధినిభుఁడు ద్వి. పరమ. 6. 463. పు.

మ. చెలులుం బట్టలు హేమరత్నములు హస్తిస్యందనాశ్వంబులున్, బలవద్యోధసముత్కరంబులును సంపన్నంబుగాఁ గల్గియున్, సెలవేమీ యిటు లంతకంత కహితశ్రేణీ సమాఘాత సం,కలనం దూలి వశింప నిట్టి యభిషంగం బోర్వఁగా వచ్చునే. హరి. ఉ. 2. 98.

చం. సెలవులు వెట్టఁ గ్రోల్పులికిఁ జేయిడి ముప్పిడి గుప్పు శౌర్యవం,తులఁ గని కర్ణముల్ బిగియ నొక్కి వరాహము నెక్కు వీర్యవం,తులఁ గని వేటవెంటఁ బడి దుత్తెడు మేరనపెట్టు వేగవం,తులఁ గని మెచ్చి లేవగవుతోడ నభీష్టములెల్ల నిచ్చుచున్. వరాహ. 4. 88.

సెలవులువెట్టు = ఆజ్ఞాపించు.

వ. పుణ్యదేశంబులు చూర సెలవులేమి కుటుంబసహితుండై కీకటదేశంబునకుం బోయి. కాశీ. 7. 249.

కం. పంకజముఖి విరహాలవయిఁ, గింక న్నిజసైన్య కోటికిని సెలవిడుమీ, నాంకుని కరతల మవ షలకం

కేళిన్ జగడుగాలిఁ గదలెడుఁ గంచె. మను. 3. 81.

2. అనుజ్ఞ.

గీ. సెలవు గల్పించుకొనిపోయె గెలిచివచ్చు, నచటి కంఠీరవములు. కళా. 1. 152.

ద్వి. సెలవిమ్ము రాఘవశ్రీజానకీశ, సెలవిమ్ము పోయెద సెలవిమ్ము నాకు. రం. రా. బాలకాం. 81 పు. 1 పం.

కం. ... నిలవేము దొలఁగి చనుటకు సెల వీవలె ననుచు దనుజశేఖరుఁ డలుకన్. ఉ. రా. 4. 73.

3. వీలు.

కం. నిన్నెదురెదురే సూడఁగ, నిన్నాళ్ళకు సెలవు గాఁగ నిట వచ్చితి వింక న్నీవు తిరిగి పోయెద, నన్న న్నేఁ బోవనిత్తునా ననుమదనా. సారంగ. 2. 90.

4. ఉపయోగము. (సెలగు. రూ.)

తే. నీవు మా మగఁటిమిఁ గని నిక్కువముగ, మెచ్చుతఱియును వచ్చెడు మీఁద నింక, నిప్పు డూరక వాగ్వాద మించుకయును, సెలవులేదు విచ్చేయుము సిద్ధవర్య! హరి. ఉ. 6. 118.

తే. ఒండువనులకు సెలవులేకునికిఁ జేసి, యభ్యసించితి శైశవమాదిగాఁగ, దండలాసక విధమును గుండలియును, ప్రేంఖణంబు తెఱంగును బేరణంబు. భార. విరా. 1. 140.

గీ. అన్ని భాగ్యంబు లున్న నా యజ్ఞముఖి శ్రీ మహాలక్ష్మి గలుగఁగ నేమి సెలవు, పుత్రవదనావలోకనోద్భూతమైన, యొక్క సౌఖ్యంబు ప్రాఁతియై యుండుఁగాన. శివరాత్రి. 2. 15.

కం. జనవర తపమునకుం జొచ్చినఁ గన్నులు మూసికొంచు సెలవింతియకాక నిదిధ్యాసకు బ్రహ్మం బెనయునె పరిభవపుకల్ల మెదలో మెఱమన్. ఆము. 3. 40.

సీ. గోపాల నవపుష్పగుచ్ఛంబు మూఁగిన పరిచారికాద్విరేఫములలోన.

తే. గలయఁ దొలుబామునోములు గలవు గాన సెలవులేక జన్మంబులు చెడియె నాకు. ఉ. హరి. 4. 187.

గీ. కన్నమోహంబు విడువదుగాన యేను, వగపుమై నెంతదూరిన వనజనాభ, సెలవు లే దింక గతజలసేతుబంధనంబు చేసిన వాదట నవ్వుఁబాటు. ఉ. హరి. 1. 187.

5. విడుదల (?)

కం. కడు సరసములకుఁ బ్రొద్దెక్కడిది దురంతోపగూహగతులకుఁ బ్రొద్దెక్కడిది యొక సెలవు నేసితె, కడజామున వచ్చి చాల్ పొంకారుకుబుద్ధిన్. వే పంచతం. 4. 235.

6. సత్యము.

తే. ధర్మవాదులు ధర్మతత్త్వప్రధాన, చిత్తులగువారిఁ బూని రక్షించుధర్మ,మందురది బొంకు గావించె నతులధర్మ, శీలుఁ డగు నన్ను ధర్మువు సెలవు లేద భార. కర్ణ. 3. 343.

7. చోటు, స్థలము.

కం. తిరిగితిమి గాలికైవం, బోరఁగూడని చోటు లెల్ల సూర్యమరీచుల్,పరఁగని సెలవులు (?) చూచేట, యరుదే యనిరుద్ధుఁ జూడ నలవడ దయ్యెన్. ఉ. హరి. 5. 313.

8. పోటు, దెబ్బ.

సెలవు స. క్రి. (సెలగు రూ.) ఖండించు.

సీ. చెవి దాల్చి విని చీమచిటుకన్న నొకపారి సెలవి వెంపరలాడు జిట్ట లెల్ల. మను. 4. 17.

సెలవు అ. క్రి. పైకిఁజిమ్ము.

సీ. ఈ నగాగ్రంబున నీవ గాఁడిన యంత శిలనైన మిన్నెలు సెలవకున్నె. ఉ. హరి. 2. 161.

సెలవుపెట్టు క్రి. విరామమునకు విజ్ఞప్తిచేయు ద్వి. పరమ. 6. 468. పు.

సెలవుసేయు స. క్రి. (సెలవు+చేయు) బోధించు, అర్పించు.

కం. భా నేర్పు పూజ్యవిద్యా, శ్రీనిధి నెవ్వనికి

సెలవునేయని దుష్టా,మానాభిమాని చదివిన, శ్యావం బనఁ బరగు వీఁడు జగతిస్థలిపై. సావఁదో. 4. ఆ.

సెలసికొను వ. క్రి. చిమ్ముకొను.

సీ. గాలి సోఁకినవైనఁ గనలి మై కొప్పరించి తటాన యట బయల్ సెలసికొనుచు.

(ఇది వరాహవిషయము) చంద్రాంగ. 2. 93.

సెలసు వి. ఒకానొక చెట్టు.

సీ. కలిగొట్టు మోదుగు కానుగు గలుగు వావిలి మేడి నేరేడు సెలసు బలుసు. వేం. పంచతం. 4. 471.

సెలసువిల్లు వి. సెలసు బద్దలతోఁ జేసిన విల్లు. (రూ. సెలవిల్లు)

తే. గీ. సెలసు విల్లును మొదలైన చేఁగవిండ్లు చులుకగాఁ దీసి శబరేంద్రసూనుఁ డేయు. కాళ. 3. 35.

సీ. సెలసువిల్లు వహించు కలసంబు గాదని వేణు కుండిక యొండు పాణిఁ బూనె. వాల్మీకి. 2. 116.

సీ చిలుకంప పొదికిఁ దార్చిన నెమ్మిపురి జల్లి చే వెక్కిడిన చేగసెలసు విల్లు. చంద్ర. 1. 3.

తే. చల్లడంబులు నొడదోళ్ళుఁ జలిదికూళ్ళు, చిక్కములు మడ్మ బిళ్ళల చెప్పుజోళ్ళు, సెలసు విండ్లును మొదలు గాఁగలవి దాల్చి, నల్లచాయల మేనుల భిల్లవరులు. వరాహ. 4. 72.

ద్వి. చెలరేగి విరహుల సెలసు (సు?) విల్వంచి. ద్వి. పరమ. 3. 246.

సెల్లా వి. అంచుకమ్ములు లేని తెల్లవస్త్రము.

కం. శిరసుతడి యొత్తి దువటపు వెలి సెల్లాఁ గట్టి వారినిలయము వెడలన్. లక్ష్మి వి. 5. 36.

ఉ. పూని సఖీమణుల్ కుసుమపూజిగి పావడ గీలుకొల్పి యుం,పైన మిటారి బల్పిఁబుడు నందు ఘటించిన జిల్గుచల్వ సెల్లా నెఱిమించెఁ జెంగలువలం గలపుపొడి కప్పుకొన్న జాం,బూనద సైకతంబు పయిఁ బున్నమవెన్నెల గాయుకైవడిన్. భాను. 4. ఆ.

సెల్లుఁడు వై. వి. (సం. శల్య) శల్యుఁడు.

ఆ. సెల్లుఁ డట్లు నేలఁ ద్రెళ్ళ చెచ్చెర లేచి. యొడలు తుడిచికొనుచు నొయ్యఁ జనియె. భార. ఆది. 7. 202.

కం. సెల్లుఁడు యమతనయునితో, నెల్లగుణంబులను జాల నెలయుదు వని తా, మల్లమున నిశ్చయించున్. భార. స్త్రీ. 2. 104.

సెల్లెము వి. (సం. శల్యమ్) రూ. సెల్లియము.
వ బల్లెంబుల సెల్లెంబుల నొగిలించియు. విక్ర. 4. 78.

సెల్వు వి. (రూ. సెలవు) ఆజ్ఞ.

మ. దురితంబుల్ దొలఁగెన్ శుభంబు గలిగెన్ దొల్లింటి చందాన నా,పురికిం బోయెద సెల్వొసంగు మిఁక నో భూరిప్రభావోదయా! ఉ. రా. 7. 258.

సెవ వి. సెగ.

సే

సేంద్రియము సం. విశ. (అ. ఆ. అ.). 1. ఇంద్రియములతోఁ గూడినది. 2. అంగవిశిష్టమైనది.

సేకపాత్రము సం. వి. అ. న. 1. నీరుచల్లుట కుపయోగించుపాత్ర. 2. బొక్కెన. 3. బకెట్టు.

సేకము సం వి అ. పుం. 1. చల్లుట. 2. చెట్లకు నీరు పోయుట 3. స్రవించుట. 4. రేతస్సు 5. రేతస్స్ఖలనము. 6. కాముక. 7. పూజోపహారము. 8. బిందువు. 9. శీకరస్నానము.

సేకరము వి సంగ్రహము. (శ. ర.)

సేకరించు స. క్రి 1 రాఁబట్టు.

తే గీ. సేకరించుక తక్కిన మూకనెల్ల, మాయలెడపఁ గలచు నొక్కబోయమిన్న, కొదమ సింగమ నాయక గూటి కురుజ, ముచ్చుదొరకోలు సన్నాసి చిచ్చుపిడుగ. ప్రబం 1. 794.

2. సంగ్రహించు.

సేకరించు అ. క్రి. తెప్పిఱిల్లు.

సేకరించుకొను అ. క్రి. అలసట దీర్చుకొను.

వ ఘోటకంబు వెగ్గలంబుగ మ్రొగ్గియు వగ్గలిక చెడక మోకరించుకొని కొన్ని యడుగులు సని సేకరించుకొని. మను. 4. 115.

సేకరించుకొను స. క్రి. కూడఁ బెట్టుకొను.

సేకిమము సం. వి. అ. న. ముల్లంగి.

సేక్త సం. వి. ఋ. పుం. 1. నీరు చిమ్మువాఁడు. 2. భర్త. 3. గర్భముఁగలిగించువాఁడు. 5. జలవాహకుఁడు.

సేక్త్రము సం. వి. అ. న. సేకపాత్రము, బొక్కెన.

సైగవము సం. వి. అ. పుం. 1. చిఱుత ప్రాయపు ఎండ్రకాయ, ఎండ్రి, తేఁతపీత.

సేగి దే. వి. కీడు, అపాయము, ఆపద, చేటు.

ఆ. కాని వెడలకున్న భానూదయంబున, వసధి పురము ముంచికొనిన గడన, సేయరాని యట్టి సేగియుఁ బ్రయ్యు శాపంబు వగయు నెల్ల భంగిఁ గలుగు. భార. మౌస. 1 170.

చం. రతిపతిచేతిచాలు ఘన నాగనివాసము పాపవైరి దుర్గతి శతదుఃఖ మోహజనికారణ ముజ్జ్వలబోధ శాంకా, పతినిబిడాశ్రితప్రదము శుభప్రతిబంధము దోషసంగసం, గత మగు సేగి జవ్వనము కన్న జగంబున వేఱె యున్నదే. భర్తృ. 2. 30.

కం. కానే మఱి గొల్లం డౌక, చేను చెడ న్మేపె నేవి చిక్కనడచి యా,చేఁన గలసేగి యంతయు. వానిన యొప్పించు టొప్పు వసుధేశునకున్. విజ్ఞా. ప్రా. కాం. 12.

సీ. .... తను సేగిఁ జెప్పలో దయమీఱ విని చీరచించిచ్చు వారి దీవించువారు ... ఆము. 6. 85.

తే. అల నృపాలకబాలకుఁ డల్లనల్ల, నడుగు వెట్టం గడగిన నడుగు నట్టి, రక్షదైత్యులు నాఁ డయ్యెదరేవు, నడుగు నట్టవ గలదె నేఁ డకట సేగి. రామా. 3. 144.

చం. ... అల్పబుద్ధుల వెడమాట గాఁకొనకు దోసము సేగియు వచ్చు నమ్మెయిన్. భార. ఉద్యో. 3. 331.

శా. ... నీ వింక నన్ బాధం బెట్టకు వాఁడినూది మొన మోపంజాలు నంతైన నే, నీభ్రాతల మీను వాఁలకు నా కేలింత సేగిం బడన్. భార. ఉద్యో. 2. 251.

చం. లలనలు బాహులన్ బదములన్ బిగిచేన్నులఁ గప్పుకొప్పులన్, బలుకులఁ బాటలన్ లతలఁ బల్లవ గుచ్ఛ మిళిందకీర కోకిలముల నెప్పటట్ల కలిగించ వనేందిర మించెఁ బూర్వభంగుల వపనీజ యుక్తి మనుకొమ్మలచే వని సేగిఁ జెందునే. ఉ. రా. 6. 64.

2. వష్టి.

కం. వెలగొని యమ్మిన బండము, విలిచినతని కిని వాఁడు వేగమె దానంగల లాభము కానీఁ దగుఁ, గల సేగియు నెఱిఁగి యరువఁగాఁదగుఁ బిదపన్. విజ్ఞా. ప్రా. కాం. 77.

చం. సచివులఁ జూచి యిప్పుడ వెసన్ మన మెద్దియక (మేగక) తక్కినంబకు ప్రచయము దప్పిపోవుఁ దుదిభంగము సేగియు వచ్చు. భార. విరా. 3. 140.

వ. అనిన విని యశోదాదేవి వేర్వేఱ వారి నను నయించి. కం. మీసేగు లెల్ల నిచ్చెద, వేసరకుఁడు మీకు లేక వేగునె మాకున్, జేసింజేయఁడు బాలకుఁ, డా సురవుం బనులు నిజము లనియెదరు బలే. హరి. పూర్వ. 5. 230.

3. అమంగళము.

గీ. ఎన్నఁడును సేగి లేనట్టి యమ్మహాశ్మశానమున యందుఁ గాఁపున్న జంతువులకు నేటి నాకంబు. కాశీ. 2. 45.

4. దుఃస్థితి.

సీ. యదువీరులు ప్రమత్తులని మున్ను మెచ్చిన చట్టాల నగ సేగి చూపె నమ్మ. ఉ. హరి. 5. 280.

సేగిపోవు అ. క్రి. చెడిపోవు,

కం. చపలాక్షి నీ నిమిత్తము, తప మెల్లను సేగిఁ బోయెఁ దథ్యంబుగ నీ, యుపమ సురేంద్రుఁడు

చేసిన, పటము పి వింక పవృగల రౌద్రైవన్. వి. పు. 3. 245.

సేచకము సం. విశే. (అ. స్త్రీ. సేచికా. అ.) చిమ్మువది.

సేచకము సం. వి. అ. పుం. మేఘము.

సేచనకము సం. వి. అ. న. శీకరస్నానము.

సేచనఘటము సం. వి. అ. పుం. చెట్లకు నీరు పోయుటకు ఉపయోగించు పాత్రము. సేకపాత్రము.

సేచనము సం. వి. అ. న. 1. తడుపుట 2. చల్లుట. 3. ఓడలోఁ జొచ్చిన నీటిని వెలికిఁ జాఁటఁ జల్లెడు బొక్కెన 4. స్రవించుట. 5. ఊరుట

సేచని సం. వి. ఈ. స్త్రీ. బొక్కెన.

సేటువు సం. వి. ఉ. పుం. 1. ఒక విధమైన దోసకాయ 2. పుచ్చెకాయ.

సేడుకత్తి వి. సాలెవాని సాధన విశేషము.

సేతిక సం. వి. అ. స్త్రీ. అయోధ్య.

సేతుకము సం. వి. అ. పుం. తీరము, కట్ట, కనుమ, వంతెన.

సేతుబంధనము సం. వి. అ. పుం. 1. కట్ట కట్టుట. 2. కోరమండల తీరము నుండి సింహళము వైపునకుఁ బోవు కొండల వరుస. (రాముఁడు వానర సేవలతో లంక కేగుటకై ఇది నిర్మింపఁబడెనని చెప్పుదురు) 3. వంతెన లేక నీటికట్ట.

సేతుభేది సం. విశే. (న్. నీ. న్.). ఆటంకములను భేదించువాఁడు.

సేతుభేది సం. వి. న్. పుం. దంతివృక్షము.

సేతువు సం. వి. ఉ. పుం. 1. వంతెన, కట్ట, మట్టిదిబ్బ, 2. కనుమ. 3. సరిహద్దు. 4. ఆటంకము 5. స్థిరమైనయాచారము. 6. ఓంకారము 7. తటాకము. 8. శృంఖల 9 వివరణము. 10. తీరము. 11. ఉలిమిడి చెట్టు.

సేద వి. శ్రమము, అలసట. (వై. స్వేదః)

కం ఆమునిసుత్రాముని వలె, రాముని సేవింపవలయు రాజల్లతికా, ధామమ్మునఁ బ్రేమమ్మున, నేమమ్మున నిలుము హారులు సేదలుదేరవ్. కృ. శకుం. 1.86.

తే. గీ. అలఁతి నీళ్ళని పావియ్యాఁక నిషధుఁ, గొలను నిలమంచెనేని కన్గొనఁగఁ జేసి, సేద దీఱిన తఱిఁ ద్రోవ జెప్పుమమ్మ. పుడమివేలుప వెయ్యాబ వొదల ననఁడు. అ. రా. యుద్ధ. 418.

సీ. వేదన విఁవాలు సేదలు పెడి సంధు లెడలంగఁ బల్లాకు లెడరెఁ బరుల ... కుమా. సం. 4. 445.

చం .... యు,య్యాలకచ సేదఁ దేర్పె వసు డిందపు గందపు గొండపయ్యెరల్. రాజవాహన. 3. 80.

వ. బడలిక నొందివడమెచి సేదగాఁచి దిట ముడి గిరుట మడఁగి లావులు సడలుచు గొంత గొంత యడలుచు. ప్రబం. 1. 783.

కం. ... గంధవహములు, శరీరముల సేదఁదేర్పఁ జమదెంచెఁ హిన్. పారి 2 153.

కం. ... కైకొ,మ్మా సముదంచన్మణితవ, నాసీనత సేదఁదేఱి యాతిథ్యంబున్. మను. 3. 48.

చం. అమరులు గ్రొవ్విరుల్ గురిసిరంతట రాముఁడు పాకశాసనప్రముఖులు పెక్కుచందములఁ బ్రస్తుతిసేయ విమానమెక్కి మంత్రిముఖులఁగూడి కుంభభవునిన్ గన నేగెఁ గవేరకన్యకా,కమల రజోధురంధరసుగంధసమీరము సేదఁదీర్పఁగన్. ఉ. రా. 7. 260.

తే. కాంచి యవ్విభు తమపరిక్లాంతి యెఱిఁగి, చేతికుండికాజలముల సేదఁదేర్చి. విక్ర. 5 141.

2. మ్లాని, వాడుట.

సీ. చెక్కుటద్దములపైఁ జిఱునవ్వు చిలికించి చిన్నవోయిన మోము సేదదిర్చి. విక్ర. 1. 58.

3. మూర్ఛ.

వ. తన కొడుకుల గెలుపు సెక నాసమూలుటం జేసి. ఆ. సొమ్మవోయి పడిన సుదతు లాక్రందన, రవముతోడ సత్వరముగ నెత్తి, యా నృపాలు సెజ్జయందిడి మెలపున, శీతవిధులు సేయ సేదదేఱి. వ. ఆసీనుండై యాతండు సూతసూనున కిట్లనియె. శార. ద్రోణ. 1. 95.

సేదగొను అ. క్రి. బడలు, శ్రమనొందు.

గీ. చివుగు విలుకానిచెయ్యిగా సేదగొన్నయన్ను మిన్నలఁ. అవ్య. తె. శా. అయో.

సేదదేఱు దే. అ. క్రి. శ్రమ నుండి తెప్పిఱు. శ్రమంబున నిర్యోడ సేదదేఱితిన్. దశకు. 2. 51.

సేదదేర్చు స. క్రి. (సేద + తేర్చు) శ్రమతీర్చు.

వ. ప్రవాహమూర్త్యాపరనళు లగు జయంత నలకూబరచిత్రసేనాదులం గనకకమలదళపుటానీయమానంబు లగు నభ్రగంగాపానీయంబుల సేదదేర్చి. పారి. [illegible]. 13.

సేదదేఱు అ. క్రి. శ్రమముపోలగు, ఆయాసము వదలు. తెప్పిఱిల్లు.

“సురతాంతసుఖమున సోలుఁదాంబూలంబు సేద యుంప నించుక సేదదేఱు. కాశీ. 2. 20.

మ. జలసేకంబుల సేదదేఱుచు నభశ్చారాళి కన్నన్ విశ్రం,ఖలవృత్తిన్ మథియించి రాదితిజులు... దశా. 2. 209.

చం. తనయుఁడు సేదదేఱిన ముదంబునఁ గౌఁగిటఁ జేర్చి యంబుజా,సనునకు మ్రొక్కఁబంచి వికసద్వదనుం డయి వాయుదేవుఁ డెం,దు నిఖలదేవకోటి పరితోష విధాయకమైన యాత్మవర్తన మొనరఁగఁజేసె నిర్వ. 7. 117.

ఉ. వచ్చె జనార్దనుం డనిన వార్తకుఁ బ్రాణము మేనికంతటన్. వచ్చిన సేదఁదేఱుఁ గురువంశపవిత్రచరిత్ర గొంతి భార. ఉద్యో. 3. 134.

చం. తనగురుఁ డమ్మహాశయుఁడ తప్పక యట్లు మముం భజించి మున్,జని చనుదెంచి నాఁ డపుడు సాకడకుం దనువట్లు నాదు ద,ర్శనమున సేదదేఱె నని. కళా. 5. 54.

సేదివాంసుఁడు సం విశ. (స్.దుషి.స్.) 1. పొందిన వాఁడు.

శ్లో. ఏవం తయో రధ్వని దైవయోగా దాసేదుషో స్సఖ్య మచింత్యహేతు. సం. రఘు. 5. 60.

2. కూర్చున్నవాఁడు. ఇక్లే. ఆసేదివాంసుఁడు. మొ.

సేద్యకాఁడు వి. సేద్యము చేయువాఁడు, కృషీవలుఁడు.

సేద్యము వి. 1. వ్యవసాయము

చం. ... మడిఁజేనఁ గల్వుల కొడంబడి మాసము లూడ్చు కూలివాం,డ్రకు నెడ సేద్యపుం బనుల డస్సి పడుండఁదలంచు పెద్ద యెం,డ్లకు గలిగించె దైర్ఘ్యవికలస్థితి వాసరవజ్ర్యు లూఱటన్. వే. పంచతం. 1. 666.

2. పైరుపెట్టుట.

సేన సం వి. ఆ. స్త్రీ 1. దండు 2. కుమారస్వామి భార్యపేరు. 3. మూఁడు ఏనుగులు మూఁడు రథములు తొమ్మిది గుఱ్ఱములు, పదునైదుగురు బంటులు గల చిన్నసైన్యము; నరసమూహము.

సేన దే. విశ. ఎక్కువ పెద్ద.

సీ. సేనప్రాతఱికొల్చు లేనిపాళికమౌళి బానెడు పాలీని పాడియావు. పాంచాలి. 5. 5

సేనము సం విశ (అ. ఆ. అ.) 1. ప్రభువు లేక నాయకుఁడు కలది సం. వి. అ. న. దేహము.

సేనము దే. వి. 1. చిన్న ఉలి (ఇది సానము అని కొన్నిచోట్ల వ్రాయఁబడియున్నది) శ. ర. 2. ఒక విధమగు గట్టిఱాయి.

“వల్ల సేనపు గుండులు” ఉ. హరి. 4. 56.

సేనముదలియారి వి. విష్వక్సేనుఁడు.

తే. శార్ఙ్గి రెండవమూర్తియై జగములేలు, ముని మనోహరి శ్రీసేనముదలియారి చేయు పను లెల్ల సఫలముల్ సేయుఁగాత. పాండురంగ. 1. 7.

సేనా దే. విశ. (రూ. సేన) బహువు.

కం. కానని వాఁ డద్దము చేఁ,బూనినగతి దీక్షలేక పురుషుఁడు పూజల్, సేనాగా నొనరించిన, యానీలగళుండు మెచ్చు నా యందైనన్. బ. ప్రభులింగ. 2. 55.

సేనాంగము సం. వి. అ న. (రథ, గజ, తురగ పదాతులు) సేనావిభాగము.

సేనాకల్పుఁడు సం. వి అ. పుం. శివుఁడు.

సేనాగోపుఁడు సం. వి. అ. పుం. సైన్యరక్షకుఁడు.

సేనాగ్రగుఁడు సం. వి. అ. పుం. దండనాథుఁడు.

సేనాగ్రము సం. వి. అ. న. సైన్యము ముందటి భాగము.

సేనాచరుఁడు సం. వి. అ. పుం. యోధుఁడు.

సేనాని సం. వి. ఇ. పుం. 1. సేనానాయకుఁడు. 2. కుమారస్వామి.

సేనానివేశము సం. వి. అ. పుం. సేనవిడిసి యుండు స్థలము.

సేనాపతి సం. వి. ఇ. పుం. 1. సేనానాయకుఁడు. 2. శివుఁడు. 3. కార్తికేయుఁడు. 4. పదివత్తి విభాగములనాయకుఁడు.

సేనాపత్యము సం. వి. అ. న. సేనాపతిత్వము.

సేనాపృష్ఠము సం. వి. అ. న. సేనవెనుకభాగము.

సేనాభంగము సం. వి. అ. న. 1. సైన్యము విడిపోవుట. 2 క్రమరహితముగా పారిపోవుట.

సేనాముఖము సం. వి. అ. న. సేనయొక్క అగ్రభాగము. 2. మూఁడు ఏనుఁగులు, మూఁడు రథములు, 9 గుఱ్ఱములు, 15 మంది భటులుగల సేనావిభాగము. 3. నగరద్వారమునకు ముందుండు గుట్ట.

సేనాయోగము సం. వి.అ.పుం. 1. సైన్యసన్నాహము.

సేనారక్షుఁడు సం. వి. అ. పుం. 1. సేనను రక్షించువాఁడు. 2. కావలియుండువాఁడు.

సేనావాసము సం. వి. అ. పుం. సేనవిడిసి యుండు చోటు

సేనావాహుఁడు సం. వి. అ. పుం. సేనానాయకుఁడు

సేపు వి. కాలము.

ఉ అంతటఁ గొంత సేపునకు నగ్గజరాజును వచ్చి రత్న[illegible]క్రాంత శరీరు నీశ్వరుని గన్గొని యెవ్వఁడొ నేడు నక్షత్రా, సెంతమనంబు గప్పి యొకసెక్కెపుఁబూజ లొనర్చె. కాశ. 2. 112.

ఉ. పెల్లుగఁ బెద్దసేపు రణభీషణలీలఁ జెమర్చి డస్సియున్. భా. రా. యుద్ధ. 1878.

ఉ....రత్నాంగి యొకింత సేపటికి హా సుకుమార నేఁడు చిత్రాంగికి నప్పగించుకొంటివా. సారంగ. 3. 83.

కం. ఇతఁడున్న యంత సేపును మతి నేమియు వెఱవవలదు, భార. ద్రోణ. 1. 229.

తే బలము లొక్కింత సేపు నిశ్చలతఁ బొలిచె. భార. ద్రోణ. 1. 136.

చం. .... నీవు నొవ్వఁ బల్కిన ఫల మందఁజేసెదఁ జలింపక యుండుక సేపు నిల్వుమీ. భార. ద్రోణ. [illegible].

కం. కొండొక సేపునకుఁ దెలిసి, చండగదాదండమున నసహ్యక్రోధోద్దండత బలు వ్రేయఁగ నాతం డాగద విఱుగంగఁజేసె దనగద వ్రేఁతన్. హరి. ఉ. 1. 128.

వ. పెనంగొని యెల్ల తరువులకు నొక్కింతసేపు చందనద్రుమ సామ్యంబు సంపాదించు సామర్థ్యంబులం దిరుగు. హరి. ఉత్త. 1. 90.

కం. కదియుం గాష్ఠముఁ గాష్ఠము, వదలో మఱి కొంత సేపునకుఁ బాయును. భార. శాంతి. 3. 10.

ఉ. వీనులఁ దియ్య మెక్క మునువిన్కిఁ బరస్పర రాగవృత్తిలో, మానినఁజూచు వేడుకల నువ్విళులూరెడు నెమ్మనంబు లచ్చో నొక యింత సేపు నెడ సొచ్చుట కోర్వక యుండ భార. విరా. 5. 393.

ఉ...గోకుల మిల్లులు తప్పకుండ లక్ష్మిపతి గ్రుమ్మరుం గడియ సేపున రేపున నిచ్చనిచ్చలున్. హరి. పూర్వ. 5. 200.

తే. అరయ దెసలేక నీధనం బడవిలోనఁ, జెల్ల చెదరయ్యె నీ వింతసేపు కుఱ్ఱ, యిట్టు లేమఱఁ గాదిదె యీక్షణంబ, వెదలి చనుదెంచి వసుఁ గ్రోవవే కుమార! హరి. పూర్వ. 7. 39.

కం. అవనికిఁ దగిన సరసా, లాపంబులు గొంత సేపు లాలిత మృదు గోష్ఠి పరిణతుఁడై. హరి. పూర్వ. 3, 243.

కం...పరమ ధర్మాత్మక నీ, వనయము ధర నిచ్చట నిలిచిన ద్రుదుకుదు మింకఁ గొంత సేపు నిలువవే. భార. స్వర్గా. 1. 22.

చం. ... చేష్టవష్టతం, బొరసె మహోమురాగ పరిపూర్తి నొకించుక సేపు. శృ. నై. 6. 7.

గీ. నలువవట్టి యొందరాక యొక్కింతసే పూరకుండి. కాశీ. 1. 101.

గీ. మస్తకము వాంచి యును రని మౌనముద్ర, నేం బొటవ్రేల వ్రాయుచు నిలిచి కొంత, సేపు వెడవెడచింతించి శిర సొకింత, యెత్తి నన్నుంపు కెలుఁగులో నిట్టు లనియె. మను. 3. 97.

ష. .... కొంతసేపుండి ... ఆము. 4. 3.

గీ. చివుగు విఱుకానిచెయ్యిఁగా సేదఁగొన్నయన్ను మిన్నగ. అచ్చ. తె. రా. అయో.

సేదదేరు దే. అ. క్రి. శ్రమ నుండి తెప్పిలు. శ్రమంబున నియ్యెడ సేదదేఱితిన్. దశకు. 2. 51.

సేదదేర్చు స. క్రి. (సేద + తేర్చు) శ్రమతీర్చు.

వ. ప్రవాహమూర్ఛాపరవశు లగు జయంత నల కూబరచిత్రసేనాదులం గనకకమలదళపుటానీయ మానంబు లగు వ్రశ గంగాపానీయంబుల సేదదేర్చి. పారి. 5. 13.

సేదదేఱు అ. క్రి. శ్రమముపోలగు, ఆయాసము వదలు. తెప్పిఱిల్లు.

"సురతాంతసుఖమున సోలుఁదాంబూలంబు సేద యింప నించుక సేదదేఱు. కాశీ. 2. 20.

మ. జలసేకంబుల సేదదేఱుచు వశక్స్వారాశి కవ్వన్ విశ్వం,ఖలవృత్తిన్ మథియించి రాదితిజులు...దశా. 2. 209.

చం. తనయుఁడు సేదదేఱిన ముదంబునఁ గౌఁగిటఁ జేర్చి యంబుజా,సమునకు మ్రొక్కఁబంచి వికసద్వదనుం డయి వాయుదేవుఁ డెం,దు నిఖలదేవకోటి పరితోష విధాయకమైన యాత్మవర్తన మొనరఁగఁజేసె నిర్వ. 7. 117.

ఉ. వచ్చె జనార్దనుం డనిన వార్తకుఁ బ్రాణము మేనికంతకున్, వచ్చిన సేదఁదేఱుఁ గురువంశ పవిత్రచరిత్ర గొంతి భార. ఉద్యో. 3. 184.

చం. తనగురుఁ డమ్మదాశయుఁడ తప్పక యట్లు మముం భజించి మున్,జని చనదెంచి నాఁ డవుడు సాకడకుం దనువట్లు నాదు ద,ర్శనమున సేదదేఱె నని. కళా. 5. 54.

సేదివాంసుఁడు సం. విశ. (న్.దుషీ.న్.) 1. పొందిన వాఁడు.

శ్లో. ఏవం తయో రధ్వని దైవయోగా దాసేదుషో స్సఖ్య మచింత్యహేతు. సం. రఘు. 5. 60.

2. కూర్చున్నవాఁడు. ఇక్లే. ఆసేదివాంసుఁడు. మొ.

సేద్యకాఁడు వి. సేద్యము చేయువాఁడు, కృషీవలుఁడు.

సేద్యము వి. 1. వ్యవసాయము

చం. ... మడిఁజేనఁ గల్పుల కొడంబడి మానము లూడ్చు కూలివాం,డ్రకు నెడ సేద్యపుం బనుల డిస్సి పడుండఁదలంచు పెద్ద యొ,డ్లకు గలిగించె దైర్యవికలస్థితి హాసరపుత్రు లూఱటన్. వే. పంచతం. 1. 666.

2. పైరుపెట్టుట.

సేన సం. వి. ఆ. స్త్రీ 1. దండు 2. కుమారస్వామి భార్యపేరు. 3. మూఁడు ఏనుగులు మూఁడు రథములు తొమ్మిది గుఱ్ఱములు, పదునైదుగురు బంటులు గల చిన్నసైన్యము; నరసమూహము.

సేన దే. విశ. ఎక్కువ పెద్ద.

సీ. సేనప్రాతలుకొల్చు లేనిపోలికమోళి బాసెడు పాలీని పాడియావు. పాంచాలి. 5. 5

సేనము సం. విశ (అ. ఆ అ.) 1. ప్రభువు లేక నాయకుఁడు కలది సం. వి. అ. న. దేహము.

సేనము దే. వి. 1. చిన్న ఉలి (ఇది సానము అని కొన్నిచోట్ల వ్రాయఁబడియున్నది) శ. ర. 2. ఒక విధమగు గట్టిఱాయి.

"వల్ల సేనపు గుండులు" ఉ. హరి 4. 26.

సేనముదలియారి వి. విష్వక్సేనుఁడు.

తే. శార్ఙ్గి రెండవమూర్తియై జగములేలు, ముని మనోహారి శ్రీసేనముదలియారి చేయు పనులెల్ల సఫలముల్ సేయుఁగాత. పాండురంగ. 1. 7.

సేనా దే. విశ. (రూ. సేన) బహువు.

కం. కానని వాఁ డద్దము చేఁ,బూనినగతి దీక్షలేక పురుషుఁడు పూజల్, సేనాగా నొనరించిన, యానీలగళుండు మెచ్చ నా యందైవన్. బ. ప్రభులింగ. 2. 55.

సేనాంగము సం. వి. అ. న. (రథ, గజ, తురగ పదాతులు) సేనావిభాగము.

సేనాకల్పుఁడు సం. వి అ. పుం. శివుఁడు.

సేనాగోపుఁడు సం. వి. అ. పుం. సైన్యరక్షకుఁడు.

సేనాగ్రగుఁడు సం. వి. అ. పుం. దండనాథుఁడు.

సేనాగ్రము సం. వి. అ. న. సైన్యము ముందటి భాగము.

సేనాచరుఁడు సం. వి. అ. పుం. యోధుఁడు.

సేనాని సం. వి. ఈ. పుం. 1. సేనానాయకుఁడు. 2. కుమారస్వామి.

సేనానివేశము సం. వి. అ. పుం. సేనవిడిసి యుండు స్థలము.

సేనాపతి సం. వి. ఇ. పుం. 1. సేనానాయకుఁడు. 2. శివుఁడు. 3. కార్తికేయుఁడు. 4. పదివత్తి విభాగములనాయకుఁడు.

సేనాపత్యము సం. వి. అ. న. సేనాపతిత్వము.

సేనాపృష్ఠము సం. వి. అ. న. సేనవెనుకభాగము.

సేనాభంగము సం. వి. అ. న. 1. సైన్యము విడిపోవుట. 2 క్రమరహితముగా పాఱిపోవుట.

సేనాముఖము సం. వి. అ. న. సేనయొక్క అగ్రభాగము. 2. మూఁడు ఏనుఁగులు, మూఁడు రథములు, 9 గుఱ్ఱములు, 15 మంది భటులుగల సేనావిభాగము. 3. నగరద్వారమునకు ముందుండు గుట్ట.

సేనాయోగము సం. వి. అ. పుం. 1. సైన్యసన్నాహము.

సేనారక్షుఁడు సం. వి. అ. పుం. 1. సేనను రక్షించువాఁడు. 2. కావలియుండువాఁడు.

సేనావాసము సం. వి. అ. పుం. సేనవిడిసి యుండు చోటు.

సేనావాహుఁడు సం. వి. అ. పుం. సేనానాయకుఁడు

సేపు వి. కాలము.

ఉ. అంతటఁ గొంత సేపునకు నగ్గజరాజును వచ్చి రత్నసంక్రాంత శరీరు నీశ్వరుని గన్గొని యెవ్వఁడో నేఁడు నర్చకా, నెంతమనంబు గప్పి యొకఁడెక్కుడుఁబూజ లొనర్చె. కాళ. 2. 112.

ఉ. వెల్లుగఁ బెద్దసేపు రణభీషణలీలఁ జెమర్చి డస్సియున్. భా. రా. యుద్ధ. 1878.

ఉ....రత్నాంగి యొకింత సేపటికి హా సుకుమార నేఁడు చిత్రాంగికి నప్పగించుకొంటికా. సారంగ. 3. 86.

కం. ఇతఁడున్న యంత సేపును మఱి నేమియు వెఱవవలదు, భార. ద్రోణ. 1. 229.

తే. బలము లొక్కింతసేపు నిశ్చలతఁ బొలిచె. భార. ద్రోణ. 1. 136.

చం. .... నీవు నొవ్వఁ బల్కిన ఫలమందఁజేసెదఁ జలింపక యించుక సేపు నిల్చుమీ. భార. ద్రోణ. 2. 56.

కం. కొండొక సేపునకుఁ దెలిసి, చండగదాదండమున నసహ్యక్రోధోద్ధండత బలు ద్రేయఁగ నాతం డాగద విఱుగఁగఁజేసె దనగద ద్రేఁతన్. హరి. ఉ. 1. 128.

వ. పెనంగొని యెల్ల తరువులకు నొక్కింతసేపు చందనద్రుమ సామ్యంబు సంపాదించు సానుస్థలంబులం దిరుగు. హరి. ఉత్త. 1. 90.

కా. కదియుం గాష్ఠముఁ గాష్ఠము, నదిలో మఱి కొంతసేపునకుఁ బాయును. భార. శాంతి. 3. 10.

ఉ. వీనులఁ దియ్య మెక్క మునువిన్కిఁ బరస్పరరాగవృత్తిలో, నూనినఁ జూచు వేడుకల నువ్విళులూరెడు నెమ్మనంబు లచ్చో నొక యింత సేపు నెడ సొమ్ముట కోర్వక యుండ భార. విరా. 5. 393.

ఉ...గోకుల మిల్లులు తప్పకుండ లక్ష్మవతి గ్రుమ్మరుం గడియ సేపున రేపున నిచ్చనిచ్చలున్. హరి. పూర్వ. 5. 200.

తే. అరయ దెసలేక నీధనం బడవిలోనఁ, జెల్ల చెదరయ్యె నీ వింతసేపు కుఱ్ఱ, యిట్టు లేమఱఁ బాడియె యీక్షణంబ, వెదకి చనుదెంచి ననుఁ బ్రోవవే కుమార! హరి. పూర్వ. 7. 39.

కం. ఆపనికిఁ దగిన నరసా, లాపంబులు గొంత సేపు లాలిత మృదు గోష్ఠి పరిణతుఁడై. హరి. పూర్వ. 3, 243.

కం...పరమ ధర్మాత్మక నీ, వనయము ధర నిచ్చుట నిలిచిన బ్రదుకుదు మింకఁ గొంత సేపు నిలువవే. భార. స్వర్గా. 1. 22.

చం. ... చేష్టవష్టతం, బొరసె మహోమురాగ పరిపూర్తి నొకించుక సేపు. శృ. నై. 6. 7.

గీ. నలువవట్టి యొండకాక యొక్కింతసే పూరకుండి. కాశీ. 1. 101.

గీ. మస్తకము వాంచి యుసు రని మౌనముద్ర, నేల బొటవ్రేల వ్రాయుచు నిలిచి కొంత, సేపు వెడవెడచింతించి శిర సొకింత, యెత్తి సన్నంపు గెలుఁగుతో నిట్టు లనియె. మను. 3. 97.

షు. .... కొంతసే పుండి ... ఆము. 4. 3,

ఉ. కొం డొకసేపు నిల్చి చమకోరిక రాకొమరుండు. విక్ర. 8. 76.

శా....నీ బాహాప్రతాపంబు నిస్సీమంబే నొక కొంత సేపచేట మజ్జృంభించె రాఁజేయుమా! హర. 7. 62.

ఉ. అంతటఁ గొంత సేపటికి వచ్చుటకిన్ వినవచ్చె ధారుణీకాంతు రథాంతఃస్ఫురిత కాంచన నిర్మిత ఘంటికాధ్వనుల్. ఉ. రా. 4. 59.

సేపోర్చు అ. క్రి. (సేపు+ఓర్చు) కాలము నిలుచు.

కం. హరిచేతి కగ్గమై చెచ్చెరఁ గూలక యసుర యింత సేపోర్చెఁ గదం, బరు దితనీలావు తెలిఁగని, యరిష్టుఁ గొనియాడి రంబరాంతర చారుల్. హరి. పూ. 8. 48.

సేఫము సం. వి. అ. పుం. మగగుఱి.

సేబాసు అవ్య. (రూ. సెబాసు).

ఆశ్చర్యార్థకము, ప్రశంసార్థకము, బళి, బళా,

మ. భళిరా కన్నులు మీలకీ సొగసు రూపా బాల సేబాసురా. కువలయా. 328.

మ. .... అయ్యంబుజాసన సేబాసు బళా జాణవు దన్నాయింత తెంపొంద కుం,డిన వాఁడే మగ వాఁడు. శుక. 4. 18.

మ. బళిరే మై సిరిబీరునిక్కడలు సేబా నయ్యారే పేరణీ, కలనంకార పరాశికాళినయ నై భర్మంబు మజ్ఞారె కో,పుల వైచిత్రి యహా విసిర్మలక రాంభోజాతవిన్యాస మం, చబిపేణుల్ విమతీంవ నల్పె నటనం బా కొమ్మ తత్సన్నిధిన్. చంద్రికా. 2. 97.

ఉ. ఈ నుడి పొన్న యెక్కి మరి కెక్కిన కమ్మని పువ్వు లెల్ల నేఁ, గోసెదఁ జూడుమీ యనుచుఁ గోమలి యా తరు వెక్కి యెక్కపూఁ, గోసి నుతించి మూర్కొనుచు గుత్సిత బుద్ధి నిశేశుఁ జూచి సే,బాసిటు తేనుజూడఁ తెలుభామినితో రమియింపఁ జాడితే విక్ర. 8. 66.

కం... సంగ్రామాంచలమున నిరెనను మెచ్చించితి దేవతలు నిన్ను సేబా సందున్. హర. 7. 64.

సేమంతి సం. వి. ఈ. స్త్రీ. చేమంతి చెట్టు. చేమంతి పూవు.

సీ. శిఖపిఛ దళ పరిష్కృతములై సేమంతి విరులఁ దగు శిరోవేష్టనములు. మను. 6. 44.

సేమంతిక సం. వి. ఆ. స్త్రీ. చేమంతి.

కం. సేమంతికాప్రసగంధిక, సీమంతవతీ కుచోష్ణ జితశీతభయ, శ్రీమంతంబై గొబ్బున, హేమంతము దోఁచె మదను డేచె విరహులన్. భాగ. దశ. పూ. 798.

సేమము వై. వి. (సం. క్షేమమ్) శుభము. కుశలము, క్షేమము.

కం. సేమపుఁదెరు వొక్కటి గల,దే మెచ్చితి దాని నడుగు మెయ్యది యని. భార. శాం. 1. 57.

కం. జననాథ సుఖమె నీకున్, జనకునకును రాజహంసునకు సేమంబే. రాజవాహన. 2. 88.

ఉ. అంబకు సేమమే మన జయంతుఁడు లెస్సయి యున్నవాఁడె? ... దశా 2. 126.

సీ. అన్న యెవ్వరివాఁడ వయ్యా? సేమమె నీకు? శృ. నై. 3. 46.

చం. కని ప్రణమిల్లి సేమ మడుగంబడి వైశ్యుఁడు తాను బోయి వ,చ్చిన కథయెల్లఁ దెల్లముగఁ జెప్పిన. విక్ర. 2. 287,

కం. చనుదెంచితి నబ్బల్లిదుఁ డనుపఁగ మీ సేమమెల్ల నారయుకొఱకున్. నీలా 1. 54.

గీ. భరతు సేమంబు గన వాయుభవునిఁ బంపి. ఉ. రా. 131.

కం. తామస రాజస గుణములు, నీమనమున బొందఁ దగునె నీ వాద్యుఁడవున్, మేము వికార గుణంబులు, సేమంబునఁ గన్నమమ్ము శిక్షింపఁదగున్. ఉ. హరి. 6. 258.

గీ. యుగ్రసేనుండు మొదలుగా నున్న సాత్వతు లకు నెల్లను సేమమే దురితదూర. ఉ. హరి. 4. 177.

వ. అర్థలాభంబును, బువర్దర్శనంబును సేమంబు వయ్యెఁడు. హర. 3. 58,

సేరము నం. వి. అ. పుం. సేరు.

సేరాలము నం. విశే. (అ. ఆ. అ). లేఁతపసుపు వన్నెకలది.

సేరాహము నం. వి. అ. పుం. తెల్లని గుఱ్ఱము.

సేరి వి. ఈనాముకాని పొలము (శ. ర.).

సేరు వి. ఎనుఁబది తులముల మాన విశేషము. ఎనుఁబది తులముల యెత్తు. 24 తులముల యెత్తు (కొన్ని చోట్ల).

సేరుమాను వి. లోహభేదము (తిరుపతి, బళ్లారి వాడుక)

సేరువు నం. విశే. ఉ. 1. కట్టునది. 2, బంధించునది.

సేర్ష్యము నం. విశే. (అ. ఆ. అ.). అసూయతోఁ గూడినది.

సేల వి. వస్త్రము.

సేలు వి. (రూ. సాలు) సన్న వస్త్రము.

సేలువ వి. రాంకవము, మృగరోమజము.

వ. మేలివలిపె సరిగంచు చలువ పైఠాణి సేలువ మేలుముసుం గిడి. ఉ. రా. 4. 178.

సేలువు సేలువ? = సాలువు, సాలు (సం. చేలమ్)

గీ. అనుచుఁ బచ్చల కడియముల్ హారతతులు, తాళి చౌకట్లు జాళువా తగటుపాగ, బంగరు మెఱుంగు సేలువు లుంగరములు, సరిపెవల్ చాల నొసఁగె వజ్జనవరుండు. ఇందు. 1. 35.

సీ. ఆకోకకుచ కట్ట నీకోక వగలన్న వలిప సేలువు వల్లెవాటువైచి. బహు. 5. 110,

సేళము వి. (సం. కారంభ) ఒకానొక చెట్టు.

సేవంతి వి. చేమంతి.

ద్వి. తావిపన్నీటను దడిసిన వచ్చు, సేవంతి పూసరుల్ చెచ్చెరఁ బూని. పల. 1. 181.

సీ. సేవంతి తెలిచాయ పావడఁ దడియొత్తి, తగటి చెఱంగు నెత్తమ్మి వింత,వగ ప్రాంతపని జిల్గు సొగసుకుచ్చెల లెచ్చుగులుకఁ గట్టి మెఱుంగు కొప్పు వెట్టి. సమీర. 2. 20.

ఉ. కస్తురి పూఁతసేయుదము కాంచన పుష్పచయంబు లివ్వి సేవంతులు నివ్వి [illegible] విరవాదులు పొన్నలు నివ్వి నివ్వి [illegible] చంపక మంజరు లివ్వి దెమ్ము [illegible] బులని వావిరిఁ గోయఁ [illegible] కలుఁన్. భోజరా. 6. 165.

సేవ నం. వి. ఆ. స్త్రీ. 1. పరిచర్య. 2. పూజ. 3. ఆసక్తి. 4. తత్పరత్వము, 5. ఉపయోగము. 6. పొగడ్త.

సేవకము నం. విశే. (అ. ఆ. అ. 1 పరిచర్య చేయునది. 2. పూజించునది. 3. అనుసరించునది 4 పరతంత్రమైనది.

సేవకము నం. వి. అ. పుం. సంచి.

సేవకుఁడు నం. వి. అ. పుం, 1. నౌకరు. 2. పూజించువాఁడు. 3. అర్జివాఁడు.

సేవతి నం. వి. ఈ. స్త్రీ. 1. సూది. 2. అతుకు. 3. కుట్టు.

సేవన నం. వి. ఆ. స్త్రీ. 1. సేవనము.

సేవనము నం. వి. అ. న. 1. కొలుచుట. 2. పరిచర్య చేయుట. 3. పూజించుట 4. అనుసరించుట. 5. నివసించుట. 6. బంధించుట. 7. కుట్టుట.

సేవలు వి బ. భక్ష్యవిశేషము,

వ. ఒబ్బట్లు సాంసత్తులు సేవలు గూళ్ళపిడలాది గాఁగల భక్ష్యంబులు. హం. స, 1. 105.

సేవాకాకువు నం. వి. ఉ. పుం. దాస్యము వందలి ఎలుగు మార్పు.

సేవాకారము నం. విశే. (అ. ఆ. అ.) దాస్య రూపమైనది.

సేవాధర్మము నం. వి. అ. పుం. 1. కొలువుడుకాని తనము. 2. సేవకుని విధి.

సేవావిలాసిని నం. వి. ఈ. స్త్రీ. దాసి.

సేవావృత్తి నం. వి ఇ. స్త్రీ. కొలువుచేసి జీవించుట, దాస్యన్యాయము.

సేవించు సం. స. క్రి. కొలుచు.

సేవి సం. వి అ. న. 1. రేగు. 2. సీమరేగు.

సేవి సం. విణ. న్. సీ. న్. 1, కొలుచువాఁడు. 2. అనుభవించువాఁడు. 3. నివసించువాఁడు, 4. ఆసక్తుఁడు.

సేవి సం. వి న. పుం. సేవకుఁడు.

సేవిక సం. వి ఆ. స్త్రీ 1. దాసి. 2. భక్ష్యవిశేషము, (గోధుమ నూకతో సన్నగా తాలికలు చేసి పాలతో వండి చేసెడు భక్ష్యవిశేషము).

సీ. గోధూమ సేవికా గుచ్ఛంబు లల్లార్చి ఖండ శర్కరలతోఁ గలపి గలపి. శృం. నై. ఆ 6. 120.

సేవిత సం. వి. ఆ. స్త్రీ 1. దాస్యము 2. పరిచర్య.

సేవిత సం. వి. ఋ. పుం. 1, సేవకుఁడు. 2 దాసుఁడు.

సేవితమన్మథుఁడు సం. విణ, అ. (పుం) కామాసక్తుఁడు.

సేవితము సం. విణ (అ. ఆ. అ.) 1. శుశ్రూష చేయఁబడినది. 1. పూజింపఁబడినది. 3. అనుసరించఁబడినది. 4. రక్షింపఁబడినది. 5. అనుభవింపఁబడినది.

సేవితము సం. వి. అ. న. రేగు, కొండరేగు.

సేవియ వి. (రూ. సేవె) భక్ష్యవిశేషము, జ తిగ.

సీ. తెగిన జందెము లేలతెచ్చెద వన గావు వినుఁడివి సన్న సేవియలుగాని. హై. భా. 8. 209.

సేవె వి (రూ. సేవియ) గోధుమ నూకతో సన్నగా తాలికలు చేసి పాలఁబోసి వండెడు భక్ష్యవిశేషము

సీ. ఖండశర్కర జున్ను కండచక్కెరలు దోసెలు వడలేసవె పాసెముల తోడ. భీమ. 1. 60.

సేవ్యము సం. విణ (అ. ఆ అ) 1. కొలువఁదగినది. 2. పరిచర్య చేయఁదగినది. 3. అనుభవింపఁదగినది. 4. చరువఁదగినది 5. రక్షింపఁదగినది 6. నిలువ చేయఁదగినది. సం. వి. అ పుం. 1. అశ్వత్థ వృక్షము. 2. పిచ్చుక. 3. మత్తు కలిగించు పానీయము. సం. వి. అ. న. 1. రక్త చందనము. 2. సముద్రలవణము. 3 నీరు. 4 ఒక రకమైన వేరు (వట్టివేరు) 5. దున్ని సిద్ధము చేసిన పొలము.

సేవ్యసేవకులు సం. వి. అ పుం. ద్వి. ప్రభువును, నౌకరును.

సేవ్యుఁడు సం. వి అ పుం. 1. ప్రభువు. 2. యజమానుఁడు.

సేస వి. పాపట.

సీ. చిన్నారి జాబిల్లి సేసఁగ్రొవ్వెద పువ్వు మెట్ట రాజబిడారు పుట్టినిల్లు. తే గీ. గాగ జగములు గడితంపుఁ గనికరంపు, పెంపు రాణింప నెపుడుఁ బాలింపు చుండు, సర్వమంగళ మాకు సఖర్వ సర్వ మంగళావాప్తి నొడఁగూర్చి మనుచుఁగాత రసిక. 1. 2.

తే. గీ. సేస కొప్పునఁ గపురంపుచిత్రకంబు, గళమునఁ గుచాద్రులను దక్కు గందవొడియు. శుక. 1-148.

2. కీలించునప్పుడు వేయు అక్షతలు.

"అనుచు నప్పుడుఁ జెలిముత్తియంపు సేసఁబ్రాలు చల్లిరి" నీలా. 5. 52.

వ. దేవేంద్రుని యానతి ముత్యాల సేసంబ్రాలు శిరంబునం దాల్చి. వార. 3. 63.

ఉ. ఆసమయంబునన్ మొరసె నభ్రపథంబున దేవదుందుభుల్, సేసలు చల్లిరచ్చరలు. మను. 6. 59.

3. అక్షతల బొట్టు.

సీ. పన్నీటితోఁ గవంబముఁ జేసి మృగనాభిఁ బూసి కుంకుమ సేస బొట్టుదీర్చి. మను. 6, 5.

సీ తలచుట్టుకొన్న చింపుల బైరవాసంబు చెమటచేఁ గరఁగెడు సేసబొట్టు శుక. 2. 442.

తలఁబ్రాలు, సేసఁబ్రాలు (సం. శేషా).

చం. కెరలు స్రవంతి పై యిసుక క్రింపగు వేళ నిముడు మేఘపుం, దెర సనఁ జల్లఁగా విరహదీప్త కరప్లుతమా సజీరకోత్కరగుడ మట్ల పద్మినులఁ గ్రమ్ముప కేసరమార్ద్వి పాల్పెఁ బైఁ, గరమరుదారెఁ దేంట్లు సెగగందిన ముత్తెపు సేసలో యనన్. ఆము. 4. 15.

చం. ... లతాలిలవల్ మృదులానిలానపర్జిత కుసుమాక్షతావళులు సేసలు వెట్టిన యట్లరైరి. భాం. అది. 4. 17.

కం. కైసేసి తాను సుతులు, సేసలు వెట్టుటకు కైబ్యాహిత్తంబున నుల్లాస మొప్ప నెఱర్యాసి, యానరసిజనయన గనియె నందము పొందన్. హరి. పూర్వ. 8. 152.

సీ. పరిబ్రాహ్మి మొదలైన సప్త మాతృకలు దగ్గూడ సేసలు చల్లె గోగులమ్మ భీమ. 4 129.

చం. రతి రతి రాజమూర్తులగు రామయు రాకొమరుండు నొండొరుల్, సితలలితాక్షతావళులు సేసలు వెట్టిరి. విక్ర. 7. 78.

౬. పుష్పాంజలి.

సీ. తావిగల్గిన బంధు జీవప్రసూనముల్ సేసగాం బైని వర్ణించినట్లు దశా. 4. 137.

సేసంబ్రాలు వి. బ. తలంబ్రాలు.

తే గీ. ఇంతిదోయిట సేసంబ్రా లెత్తుచోట. ఆము 6. 138.

ఉ.... అందుం గడుం బొల్చెను దీవన సేసంబ్రాలనా, రీతటనీలలామలహరిచ్యుత సాబ్జరజస్తుషారముల్. పర. 2. 88.

మ. సకిపైనా నృపమౌళి నింప నలకంజాతాక్షి గోత్రాధినా, యకుపై నింపంగ సేసంబ్రాల్దనరె సామ్యస్ఫూర్తి నవ్వేళం దత్సుకరాలంకృతి నాద వాదములు దోడ్తో మించ సాహిత్య హోమముం దజ్ఞాస్త్రీండు దార్చు వర్షునమణీ జాలాభిషేకంబునన్. చంద్రికా. 6. 70.

ఉ. శ్రీ మెఱయం బురోహిత విశిష్టమతంబున విక్రమార్కధాత్రీ మహీశేశ్వరుండు సముదీర్ణత నించిన సేసంబ్రాలు కాంతామణి కేశభారమునం దద్దయు నొప్పె. విక్ర. 4 140.

చం. ... తెలుదోయి నొండొరువయి సమ్మదంబులిగురొత్తంగ మాటికించల్లు సేసంబ్రాల్నెరసె నవ్వంగ బ్రాంతె గుహాళివిగన్నవ కోరకావళుల్. పారి. 52.

సేసకొప్పు వి. కొండెసిగ. (శ. ర., బ్రౌ.)

సీ. సేసకొప్పున జాజి చెంగల్వ మొగడలు జాగరారుణ కటాక్షముల నెనయ (వసురాజ వివాహ వర్ణనము) వసు. 4. 78.

సేసలు చల్లు నాటి కొప్పు పెండ్లికొప్పు అని బ్రౌను చెప్పినాడు కాని అయ్యది మీ ప్రయోగమునందు పొసంగదు. 'చెంపకొప్పు' అని వసు. వ్యాఖ్యాత. శుక ప్రయోగము గ్రాహ్యముగా కాన్పించదు కొప్పన సేసయును సేస పుష్పాంజలి" అని ఆం. భా. 2. 181. కొప్పున దోపెడు పువ్వులును అనంగా పుష్ప సముదాయమును గళమున చిత్రకమును కుచములందు గంధవొడియును వలపు గులుక అనియే చెప్పవలయునని తోంచుచున్నది) శుక. 1. 148.

తిరుపతి కొప్పులు బోడితలలు (బ్రౌ. తిరుపతి యాత్రంబోవు వారు అట జుట్టు నర్పించుట ప్రసిద్ధాచారము) సా. ఒక యింటిలో ముప్పది జుట్టు లిముడును గాని మూండు కొప్పు లిముడవు.

సీ. వలపులు గులుకు చెంగలువ క్రొవ్విరుల తేంకులు గావరా నేసకొప్పు ముడిచి ... తే. పసిండి సింగిణి ధరియించి రసిక జనస,మేతుండై దుర్జయఖ్యాతశేశ్వరుండు, వచ్చె నెదుటికి నారాజవదన గొలుచు నించు విలుకాండు సాక్షాత్కరించె నవంగ. వరాహ. 8 111.

ఎ గీ పౌర వారిజముఖులు పెంపార యమును సేసకొప్పులు కదలంగ సేసంజల్ల ....విశా. 7. 808

సీ. సేసకొప్పునం జుట్టుం శిఖిపింఛరంఛోళి మక్కళించిన జిల్గుమఱుంగు పాగ. కాశీ. 8. 118.

సీ. సేసకొప్పున జారు చెంగల్వ మొగడలు జాగరారుణ కటాక్షముల నెనయ. వసు. 4. 88.

తే కుసుమ బాణాసనుని సేసకొప్పులోనం బవిలి యొప్పారు సంపంగి దండవోలె కృ నై. 5. 92.

గీ. సేసకొప్పునం గపురంపు చిత్రకంబు, గళమునం గుచాద్రులను దళుక్కు గంధవొడియు, వలపుగులుకంగ. శుక. 1. 148.

సేసనప్రాలు వి తలంబ్రాలు.

చం. మురిపెముతో సువాసినులు ముత్తెపు సేసవ

ప్రాలు [illegible] ముల దేర హస్తయుగళిన్ పడి ముంచి. లక్ష్మీవి. 5. 63.

సేసప్రాలు వి. తలఁబ్రాలు.

ద్వి. దేవకామినులు భూదేవకామినులు, సేవించి దీవించి సేసప్రా లిడఁగ. ద్వి. పద్మ. 4. 844 పు.

సేసబొట్టు వి. పాపటబొట్టు.

చ. పెరిమిటి దండు దాడిఁ జని పెంపునఁ గ్రమ్మలు దాక వీడియంబును సిరిగంధముల్ విరులు ముట్టక యుండఁదగున్ బొలంతి తేజునఁ గడునొప్పు మట్టెసపు సొమ్ములతోఁ గురుమావు చీరతోఁ, దనకనికొప్పుతో మిగులఁ దార్కొను ముత్తెపు సేస బొట్టుతోన్. యయా. 4. 134.

2. అక్షతలతోఁ బెట్టిన తిలకము.

సీ. పన్నీటితోఁ గదంబము జేసి మృగనాభి పూసి కుంకుమ సేస బొట్టు దీర్చి మను; 6. 5.

సేసముత్తెము వి ఆశీర్వదించునపుడు చల్లు నక్షతలకు మారుగా వేయు ముత్యములు.

చం....మణిగోపుర సంస్థిత సౌధభామినీ. జనములు సేస ముత్తెములు చల్లగ నుల్లసితాంత రంగుడై. పారి. [illegible]

సేసయిడు సేసవెట్టు.

ద్వి. ఘనతమై మాయింటికడ కేగుదెంచి, యడరి చుట్టరిక మేపారంగ సేసయిడి నీవు గాని పోవుటం తియ కాక. ద్వి. పరమ 5. 424. పు.

సేసలు వి బ అక్షతలు, దీవనఁబ్రాలు

గీ. మందిరాభ్యంతరమున నానందలీలఁ, బాండుపుత్రులు దక్కటి బంధు జనులుఁ, దానుఁ జని విప్రులును వధూజనంబు, సేసలొలుక సింహాసనాసీనుఁడయ్యె. భార. విరా. 5. 282.

ద్వి. చెలఁగి పుణ్యస్త్రీలు సేసలు సల్లి, పలుతెఱంగు లమశోభనములు పాడ. నల 2. 668.

ఉ. వాసవు మీఁదఁ బోవు దశవక్త్రుఁడు గెల్పు వహింప విద్రుమోల్లాసి పలాశ సంగతిఁ జెలంగు లతాంగన లింపొసంగు భృంగి, సముదారగానముల గ్రేవలఁ దెమ్మెరరాల్పు క్రొవ్విరుల్, సేసలు వెట్టి రొక్కమొగి శ్రీకర పల్లవ రాగముల్ దగన్. ఉ. రా. 4. 148.

చం. సమదిక చంద్రికా ధవళ సౌధసమున్నత చంద్రశాలలం, బ్రమదము మీఱ నిల్చి పురభామలు సేసలు చల్లు క్రొత్త ముత్తెములు దనర్చె నమ్మ దవతీమనుజేంద్రుల మీఁద వేలుపుం, గొమిరెలు కల్ప భూజనవకోరకముల్ గురియించిరో యనన్.

సేసవెట్టు అ. క్రి. (సేస+పెట్టు) అక్షతలు మున్నగు వానిని చల్లుట.

తే అంబ మాంబికిఁ గల్యాణమైన నాఁడె, వాసి గలకీర్తి లక్ష్మికి సేసవెట్టె. పాండురంగ. 1. 41.

సేశ్వరసాంఖ్యము సం. వి. అ. న. ఈశ్వరుని అస్తిత్వము నంగీకరించు సాంఖ్యమతము.

సేశ్వరుఁడు సం వి. అ. పుం. ఆస్తికుఁడు.

సై

సై వై. ఉప. సహాశబ్దార్థకము. (సైదోడు. మొ.) మొదట రూపము సయి. శ. ర

సైందూరము సం. విశ. (అ. ఆ. అ.) సిందూర వర్ణము కలది.

సైంధవకము సం. విశ. (అ. ఈ. అ.) సైంధవులకు సంబంధించినది.

సైంధవకుఁడు సం. వి. అ. పుం. సింధుదేశమున వసించువాఁడు.

సైంధవఘనము సం. వి. అ. పుం. ఉప్పురాశి.

సైంధవము సం. విశ. (అ. ఈ. అ.) 1. సింధు దేశమున పుట్టినది. 2. సింధునదికి సంబంధించినది. 3. నదియందుఁ బుట్టినది. 4. సముద్రమునకు సంబంధించినది.

సైంధవము సం. వి. అ. పుం. 1. గుఱ్ఱము (సింధు దేశమునఁ బుట్టినది) 2. ఒక విధమైన రాతి ఉప్పు (ఈ యర్థమున నిది నపుంసక లింగమునఁ గూడనున్నది) 3. ఒకదేశము పేరు.

సైంధవశిల సం. వి. అ. స్త్రీ ఒక విధమైన రాతి ఉప్పు.

సైంధవుఁడు సం. వి. అ. పుం 1 ఒక ముని. 2. జయద్రథుఁడు (సింధుదేశపు రాజు) బహువ. సింధుదేశపు ప్రజలు.

సైంధి సం వి. ఈ. స్త్రీ. ఒక విధమైన మద్యము.

సైంహము సం. విశే. (అ. ఈ. అ.) సింహమునకు సంబంధించినది.

సైంహలకము సం. వి. అ పుం ఇత్తడి.

సైంహలము సం. విశే. అ. ఆ అ సింహళమునఁ బుట్టినది

సైంహలి సం వి. ఈ. స్త్రీ ఒకవిధమైనమిరియము.

సైంహికుడు, సింహకేయుఁడు సం. వి. అ. పుం. రాహుగ్రహము.

సైచు అ. క్రి. (రూ. సయించు) 1. ఇష్టమగు.

రగడ. పాలఁతి సైపవు మాకయి నీకయ పోలుఁ బోలులివడిన కల్లలు పారి. 4. 16

సీ. కస్తూరిచేఁ దిలకముఁ దీర్పవే నేఁడు జవ్వాది యతనికి సైఁచదేమొ. పార్వ. 2. 161.

కం. అనవుఁడు శలుఁ డిట్లని యెం, జమ నిను బుత్తేర వతఁడు సాలుదు వీవుం, గొని పోవ దురంగంబులఁ, జనుమీ దుర్భాషితములు సైఁపవు మాకున్ భార. అర. 4. 345.

2. రుచించు.

అద్ది త్రావఁగ సైఁప కట్టిట్టు గన్గొని ప్రతిబింబ మీక్షించి భ్రమసి యుఱుకు. మను. 3. 16.

3. సహించు, ఓర్చు.

మ. సురదంతావళ దానగంధలహరిన్ సొంపొందు సారావగాం, బురుహోళింద మిళిందబృందము మహామోదంబునన్ బైకొనెన్, బరనీలాచల భాసురాసు రబల స్తంబేర మోద్యత్కటాం, తర చంచన్మద మాహరింప రిపులన్నన్ సైఁప రెవ్వారలున్. ఉ. రా. 2. 37.

కం. ఉరులును బోనులు గూళ్లును, బరుసని చెయ్దములు గాలివడగలు బోరిఁగిం, కరులం బొడిపించెడియా, సంభ్రమములఁ దక్కనొందు సైఁప వతనికిన్ కేయూ. 6. 128

కం. చూచి మనోభవశిత నా, రాచములం దవిలి దుఃఖపు మోహమునే, సైఁచక గా ధర్మంబున, నీ చెలిగై కొంటి జనము తెలుఁగక యుండెన్. పె. శకుం. 6. 20

చం. వినఁడు ప్రమోదలీల బృథివీవరుఁ డంపిన రాజకాంక్షపుం, దినపరులన్ ... ముఖమాటఁ బల్కఁడే, చనవరులం దలంపఁడు హుషారుగ సారెకు వేఁటఁబోవఁడా, జనవరసూతి యందొకటి సైఁచునె చానల నెంచు వారికిన్. ఇందు. 2. 207.

చం. అనవరతానురాగముగ నంగజకేళి భజింపు మింక నొండని యొకసేవితెలి కుసుమాస్త్రుఁడు సైఁపఁడు నన్నుఁ బావకా! భాం. అ. 5. 201.

చం. శతమఖ బుద్ధిఁ జేసి కడు సైఁపక కాఁకిర నన్ను నల్కతోన్. భాల. ఆ. 4. 32.

ఉ. అంపజిలోనఁ బెద్ద మహిమాన్విత రుక్మిణిగాన గోవిందుఁడు దాసి కిచ్చెఁ దగవేయని లక్షణ యోర్చె సైఁచెఁ గాళింది శమించె భద్ర. పారి. 1. 57.

చం. .... పరోన్నతికి సైఁపవు .... దశా. 2. 31.

సైఁచు స. క్రి. (రూ. సయిచు) 1. ఓర్చుకొను. సహించు.

తే. నికటమున నుండి శ్రుతిపుట నిష్ఠురముగ, వదరి కాకులు బిట్టు పెద్దఱచినప్పు, డుదధి రాయంచ యూరక యుంట లెస్స, సైఁపరాకున్న నెందేని జనుట యొప్పు. భీ. 1. 14.

ఉ ఏమి నిమిత్తమో యెఱుఁగ మీపురి చేరువబిల్వవాటి కా,సీమఁ బ్రతిక్షపంబు వరసీరుహలోచన యోర్తు దానవస్తోమ కశాభిఘాతములఁ దోరపు వేదన సైఁపలేక. విక్ర. 2. 230.

మ ...ధ్యానానుసంధానముల్, వ్యవధానం బొకయింత సైఁచవొకో. హం. 7. 65.

తే. పగఱఁగని సైఁతురేనియు మృగకులంబుఁ గని

సహింపని రాజులు మొదలి వారిఁ, గ్రంథజాలగఁ బంపుడు నస్మి చి చెపు, నెనడు మాయా బలం బునఁ జనుడు చెప్పె. భా. ఆది. 5. 16

చం. ... నీ,యునికి కన్యకైన యెఱిఁగొవ్వ గణిం పఁగ నొగ్గెవాల్కని, యనంతనము సైఁచె మది యమ్మరో యెఱుఁగకైకి జూడుమా ఉ. రా 6. 265.

ఉ. కడఁగి మరింత హేతువను గర్భము నొంచితి దీనిఁదప్పుగా, దడవక సైఁకగా వలయుఁ దల్లి నినుం గొనియాడ లోకముల్ హరి. పూర్వ 1. 87.

చం....నీవు దం,డ్రియు గడు దుం డ్రి యుండు వని ప్రీతి యొనర్చు బూ వైరికిన్, జయ మొన రింతుగాక యని సైఁతువె దర్పము సూపకుందువే? భార. ద్రోణ. 4. 148.

చం. .... పరాభవ మొందియు మున్నవారి దు,ర్గుణములు సైఁచేఁటివు నొక కొంత యెఱుం గుడు వింత యేటికిన్ భార. ఉద్యో. 1. 325.

మ. కమలాప్తోన్న మదాంకుజాలములు దిగ్భాగం బునం గ్రమ్మనం. గముదాంతస్థిత లక్ష్మి యొండ వడసోకుల్ సైఁపఁగా లేక ప,త్రముల న్మాటుగఁ జేసి కప్పుకొనియెన్ హరి. 2. 65.

ఆ. పొలఁతి ముదముతోడఁ బూజించె వస్త్రయు,త్స వముఁ జూచి దాని సైఁప కపుడు. భా. ఆది. 7. 158.

కం. .... కరుణా, నిపుణుఁడవై నీ మఱఁదికి, నపరాధశతంబు సైఁపుమయ్య యుపేంద్రా. భార. సభా. 2. 57.

పీము లలర సైఁపకుండిన సింతెయ చాలుగాని. నీలా. 3. 188.

మ. జవకోల్పంగ నివాన వాసనవా రాజన్యస్త హాస్తాళి మ,గ్నవ సౌభాగ్యామృత పాఁవశ్యమునవో సైఁచెన్ శిలాయోజనం, బని సాధ్వుల్వొగడన్ ద్రియాంఘ్రి సనెకల్ వార్తించె భూజాని వసు. 6. 82.

సైఁదము వి. గోధుమ పిండి.

సీ. పాయసంబులు సవూపములు సైఁదపు బిండి వంటలు బప్పును వలయునట్టి, ఫలశాకములు వండఁ బంపుఁడు భాగ. 10 స్కం. పూర్వ 808.

సైఁపు వి. సహనము, ఓర్పు, శాల్మి. రూ. సయిపు.

ఉ బవను జిత్తగింపు ద్రుపదాత్మజ నా సభ నట్లు సేసినవి, దానికి సైఁప తెప్పయని దైవ్యముఁ బొందుటకోర్చి యమ్మెయిం, గానన భూమికిం జనుట కారుణికోత్తమ నీ వెఱుఁగవే. భార. ఉద్యో. 3. 75.

సైఁపు స. క్రి. క్షమించు.

కం. కృపగల్గి భీమనాయక, యపరాధము సైఁపు తండ్రివాదో కావో, కృపగల్గి సుతుఁడు చేసిన, యపరాధము తండ్రి సైఁపు టర్హంబె కదా. భీమ. 5. 208

సైఁపుడు వై. వి. ఓర్పు. (మొదటి రూపము సయి పుడు) శ. ర.

సైకతము (సం విశ. త్రి. ఈ. అ.) ఇసుకతోఁ జేయఁ బడినది. 2. ఇసుకతోఁ గూడినది.

సైకతము సం వి. అ. న. 1 ఇసుక తీరము 2.ఇసుక తీరములతోఁ గూడిన ద్వీపము. 3. తీరము. 4. సికతా సమూహము.

సైకతము సం వి. అ పుం (బహు) ఒకానొక కుటుం బమునకుఁ జెందిన ఋషులు.

సైకతికము సం. విశ. (అ. ఈ. అ.) 1. సైకతమునకు సంబంధించినది. 2. సందేహముతోఁ గూడినది. శుభమునకై మెడకుఁగాని మణికట్టునఁగాని కట్టు కొను దారము (మంగళ సూత్రము).

సైకతికుఁడు సం వి అ. పుం. సన్యాసి.

సైకతిని సం. వి. ఈ స్త్రీ. ఇసుకతో నిండినది

సైకదనము వి. (సైఁకము) సూక్ష్మత్వము.

ద్వి. నొసలి యొప్పిదము వీనుల చక్కఁదనము బసమించు నారు లోపలి సైకదనము. ద్వి పరమ. 5. 142.

సైకము సం విశ (అ. ఆ. అ.) (స+ఏకము) ఒక టితోఁ గూడినది.

సైకము విశే. స్వల్పము; సూక్ష్మము; చిన్నది. కొంత (రూ. సయికము)

సీ. శశికలాభరణంబు సరణి నౌదలమీఁద సైకమౌ గొజ్జఁగి ఱేకుఁజూచి. కృ. శకుం. 1. 202.

సీ. కళలు దేరెడు నెమ్మొగమున సైకముగాఁగ, మంచి కస్తూరి నామంబుదీర్చి. సారంగ. 3. 128.

వ. సైకపుం బైదలి మూఁక లగపడెనని చెలంగు ఘాతుకదైతేయులును. ఉ. హరి. 1. 59.

కం. సైకము నడుము విలాసర, సైకము నెమ్మొగము దీని మృదు మధురోక్తుల్, సైకముఁ దెగడున్నవలా, సైకములో నెల్ల మేలుబంతిది బళిరా! విజ. 2. 107.

సైకము వి. (రూ. సయికము) సూక్ష్మత్వము.

చం. జలరుహగంధి పీనుల పనల్ నవసంఖ్య వదేమి లెక్కనున్, తెలియ నఖాంకురాళి నెల చేడియ సైకముఁదాను చుక్కనున్, బొలఁతుక గబ్బిచన్నుఁగవ పువ్వుల చెండ్లను లేదు బంతనున్, గలికి ముఖారవిందముల కల్వలరాయనిఁ దోసిరాజనున్. విజ. 1. 87.

ద్వి సోగైన వాలంబు సొబగు నెన్నడిమి సైకంబు నడలోని సరసత పరువు. ద్వి. పరమ. 3. 228.

సైకా వి (అర్థము విచార్యము) వస్త్రవిశేషము.

సీ. గడితంపు మేలిపచ్చడము గప్పుట మాని దుప్పట్లు సైకాలుఁ గప్పఁ దొడఁగె. నిరం. 1. 16.

సైక్షవము సం. విశే. (అ. ఆ. ఆ.) పంచదారతోఁ గూడినది.

సైగ వి. (రూ. సయిగ) 1. జాడ, సన్న, (సం. సంజ్ఞ)

తే. తెన్నుఁగాఁ జూచి చెప్పుము లేమిచేత, జనని నాపతి శీఘ్రంబె సఫలుఁడై సురక్షితంబుగ వచ్చునో రాఁడో యనుచుఁ, దెలవ యడిగిన నా సైగఁ దెలిసి యతఁడు. హంస. 4. 54.

సీ. పనిలేని పనియైన, బరిచారకుని సైగసేయఁగాఁ జూచు భూనాయకుండు. ఇందు. 5. 116.

2. సంజ్ఞ, హస్తాదుల సంజ్ఞ.

[illegible] సైగ [illegible] చెదరి చూచి. [illegible]

తే. [illegible] బ్రాఁబోతు వనెతి, సైగగాఁ బుష్పములఁ [illegible] ల్లు చాఁచె, నేయుచును మించి రాచూలి చెతఁ జేరె, నపుడు దిగ్గన నాలేమ యతనిఁజూచి. వెంకటాచలమా. 4. 260.

కం. ఆసన్న సైఁగ లారసి, భూమిసుతి గిల్లు వెడలి పొమ్మని సైఁగ యిట సార్ధించుకము)

సైడ్డు ఆం. వి ప్రక్క, పుట (శ. ర.)

సైతము అవ్య. (రూ. సయితము) కూడ (సం. సహితమ్)

ఉ. ఈ చతురాత్మతోఁ గేయు టించుకచాలదె యేము సైతమున్, వాఁచిన వాఁయిట్లు గరువంబునఁ గన్గొనుచుంటి మహీఘన్. వి. పు. 8. 102.

సీ. మునిఁడి ప్రమాకున సైతమును బండ్లు గల్పించి చెఱకున కేల సృజింపఁడాయె వైజ. 3. 121.

తే. నోరెఱుంగని యట్టి జంతువులు సైత, మంబ జానవ యిచ్చు విహార మందుఁ, బలుక నేర్పిన తను వొకపతి నొసంగి, బంగరము వంటి మనసు గెంటంగ నేల. శుక. 1. 442.

తే కటకటా సృష్టి చీఁకట్లు గవిసె నింది, రాధవుఁడు సైతమును గానరాకపోయె. వరాహ. 3. 118.

చం. .....లేనియార్ష్యతోఁ, జెనమక నెంతగా యవిధి బెట్టెను మిమ్ముల మాకు సైతమున్, మనసులు రోసె మానులకు మచ్చరముల్ దగువయ్య యొచ్చటన్. ఉత్తర హరిశ్చం. 1. 24.

సీ. ఎండ అబ్బరు నీకు నేను సైతంబుగాఁ బర్వతాత్మజ పట్టుపడ్డయప్పు. కాశీ 6. 225.

పి. .... జాతు లేనంబు జేతుఁ బద్మినులు సైతము నున్నయెడ జాతులునికి యరుదె ... ఆము. 2. 19.

ఉ. ముసలమ్మకు సైతము కమ్మనూనె మైఁ,నంటి నలుంగుతో జలకమార్చి యొసంగిరి ధౌత వస్త్రముల్. హర. 2. 89,

చం. కలనరి ముక్తికల్మష వికార వినష్టులు ఘోర
నారకస్థులు నగు వీరు సైతమును సువ్రత నీవు
మదన్వయజుఁడవు గలిగితిగాన.

సైతవాహిని సం. వి. ఈ. స్త్రీ. బాహుదానది శ. ర. వరాహ. 2. 10..

సైతాను హి. వి. పిశాచముల అధిపతి (శ. ర.) శని.

సైత్యము సం. వి. అ. న. తెల్లదనము.

సైదు వి. మహమ్మదీయులలో నొకజాతి.

మ. ....సై కారవంబుల మొల్లా పఠియించుచున్.
మధుజలంబుల్ జల్లి వేగాడ్పు ఖానులచేఁ జైత్రపు
సైదు జీర్ణదళవహ్నుల్ గంటె త్రొక్కింపఁగన్.
చంద్రాంగ. 4. 208.

తే. పాదుషా వారి మీరు బరీదు సైదు, ధక్కను
మొగల్గరీబు పఠాణులాది, పౌఁజులఁ బలాయన
మొనర్పు పటిమగల్గు, తురక దొరలము మాకు
హిందువులు భరమె. రంగా. 2. 89.

సైదోడు వి. (వి. సై+తోడు) 1. సహోదరుఁడు. 2. తోఁబుట్టువు. (రూ. సయిదోడు)

సీ. కటకట సైదోడ క్రాల్గంటి కార్ముకంబులచేతఁ
బొలిసెనో యలుకఁజేసి అ రా అరణ్య. 8. 5.

తే. గీ. మంచి సురధేను వుదయించు మందపట్టు.
దివ్యరత్నముల్ పొడమిన దిక్కు శివుని,యు విద
సైదోడు భయ మందియున్న గొంది, యఖిల
సౌభాగ్యరాశి యీ యంబురాశి చిత్రభార. 5.6.

తే. గీ. చంద్రు సైదోడు పూఁబోడి జళుకు తళుకు,
వాలుగమ్మల జెళుకులవై పుసూపు, వాలుగన్నుల
తలపింపవలయు ననియొ, దేవమాయ పుమీన
మైథిలి పయోధి. దశా 1. 212.

తే. గీ. అల యశోదాశిశోరకం బానుభద్ర, కలికి
సైదోడు నాపాలఁ గలిగెనేఁడు, మమ్మరే యని
పులకించి మందయాన, తుందిలానంద కందళికంద
మయ్యె. రాజవాహన. 1. 82.

మ. అలరుంగైదువ జోదు కూర్మి సయిదోడై
మాధవ శ్రీతపః, ఫల మై యాడు మరుత్కు
మారుఁ బ్రియ మొప్పం దేనె నీరార్చి. వసు. 1.128

న చదలేటి నీటి నేఁవ సోదరియ స్నేహాబ్ధంబు
లుఁబోని పావనత్వ శుచిత్వ గాంభీర్య మాధుర్యం
బులు చరిత మనస్స్వభావవచనంబుల ధరియించి
సైదోడుఁ బోదివి (చతుర్థ వర్ణ వర్ణనము) భీమ,
1. 61

సైద్ధాంతికము సం. విశే. (అ. ఈ. అ.) సిద్ధాంతమునకు సంబంధించినది.

సైద్ధాంతికుఁడు సం. వి. అ. పుం. సత్యము నెఱుంగువాఁడు.

సైనాస్యము (సేనాపత్యము) సం. వి. అ న. సేనాపతిత్వము.

సైనికము సం. విశే. (అ. ఈ. అ.) సేనకు సంబంధించినది.

సైనికుఁడు సం. వి. అ. పుం. 1. యోధుఁడు. 2. నగరరక్షకుఁడు.

సైన్యక్షోభము సం. వి. అ. పుం. సేనయందలి తిరుగఁబాటు.

సైన్యదుర్గము సం. వి. అ. న. ఒక విధమైన దుర్గము

సైన్యము సం. విశే. సేనతోఁ గూడినది. (శ. ర.)

సైన్యము సం. వి. అ న సేన.

సైన్యము సం. వి అ. పుం. కృష్ణుని రథమునకుఁ గట్టు గుఱ్ఱములలో నొకటి.

సైన్యుఁడు సం. వి. అ. పుం. 1. యోధుఁడు. 2. పారావాఁడు. 3. కావలివాఁడు.

సైపు వి. (హిం. సైఫ్) ఖడ్గము, కత్తి.

సీ. తే. గీ. కెంజిగురు సైపు కేల నంకించుకొనుచు
మదన పాదుసహా దండు కదలె నపుడు. అని
3. 19.

సైబు హిం వి ఖడ్గము ?

వ. చాయలం గ్రక్కు నుక్కునని వెంపెక్కు నజీబు
సైబు పట్టా నట్టిట్టు ఝళిపించుచుఁ దెంపు సొంపు
దీపింప రయంబున మల్లుపురా. 2. 48.

సైమంతికము సం. వి. అ. న. సిందూరము.

సైరంధ్రి సం. వి. ఈ. స్త్రీ. 1. [illegible]వాటు. 2. అంతః పురస్త్రీఁ గాని [illegible]. 3. ద్రౌపది. 4. సంకరజాతి స్త్రీ.

సైరంధ్రి సం. వి. ఇ. పుం. 1. [illegible]సేవకుఁడు. 2. మిశ్రజాతి పురుషుఁడు.

సైరంధ్రుఁడు సం. వి. అ. పుం. 1. [illegible]సేవకుఁడు. 2. దస్యు[illegible] స్త్రీకి పుట్టిన సంకర జాతి పురుషుఁడు.

సైరణ వి. సహనము, శాంతము, ఓరిమి (రూ. సయిరణ)

ఉ. చేసితి మీ కనుజ్ఞత న్సహింపుము సైరణ సేకురేని మీ, చేసిన యాజ్ఞలో మెలఁగి చిత్తము రానిడితున్. కృ. శకు. [illegible].

ఉ. అరుచిరాంగి నేఁగవ యత్రియ వాక్యము లెన్ని యాడినన్ సైరణ సేయఁగాఁ దగదె చంచ మృగో దరరాక్ష సోగ్రగా, తా ముతోవ నయ్యలుకఁ దమ్ముఁడ యొక్కఁ డించి వత్తురే! భా. రా. అర. 2. 247.

ఉ. పోరుబుణంబు తీర్పు కురుభూపతికిన్ నరు బాహుబలంబుకుఁ సైరణగల్గి నిల్వమనినన్ విని యట్టుల కాక యుంచు భా. కర్ణ 2 288.

కం. కీరమ్మునకున్ గూయుడు శారమ్మునకున్ వికోక్తి సామ్యంకున్, గ్రూరమ్మగు మరుని శరాసారమ్మునకుఁ [illegible] సైరణలేమిన్. ముకుంద. 3. 137.

ఉ. దైవము సేయునేర్పున్ సైరణగాని తీరవని దశకు 4 [illegible].

చం. ... క్రోధి[illegible]గలుగుటంటి సైరణయు జిక్కునె యొంతటి వారలైన శ్రీ[illegible]తి నిమఁజోలు వేల్పులు ప్రపంచమునం గలరే రమేశ్వరా! వేంకటాచలమా. 5. 848.

చం. రణమున వారలన్ గెలువరా దనుపల్కుల టుండ నిమ్ము [illegible] నీవు పచ్చితి ప్రకోపశ మంబుగఁ బల్కి [illegible] సైరణగఁ జేయువారము పరాభవ మొందియు మున్ను ... భా. ఉద్యో. 1. 325.

తే. చెల్లియుండియు సైరణ సేయునతఁడుఁ, బేద పనియు మనర్థిఁ బ్రియోక్తులతోడఁ, దనకు గల్గ భంగి నిచ్చునతఁడుఁ ఉత్తమపురుషుల్ చెప్పి రార్యులు గుణవరేణ్య. భా. ఉద్యో. 2. 4[illegible].

కం. వాసవనందనుఁ డెంతయు, గాసిలియున్నాఁడు మనలఁ గని యించుక యుండఁగా సైరణ సేయఁడు భా. విరా 4. 2[illegible]0

సైరించు స. క్రి. సహించు, ఊరకుండు.

ఆ సూతపుత్ర యితఁడు నాతలఁ బెద్దమో, పెత్తి నమ్మియున్న యిట్టిచోటఁ, గ్రమము సేయ వాఁడు గాదని సైరించి యున్న బ్రదికి తింక నూరకుండు భా. ఉద్యో. 4. 251.

ఎ. గీ. జగతి భారంబు సైరింపఁజాలు టుడిగి, యంబునిధిఁ దేలియాడు శేషాహి యనఁగ...దశా. 1. 208

సీ. పలువు రొక్కని మీఁదఁ బఱపిన సైరించి నలిఁ పైఁబెట్టక నిలుచు వెర. భా. విరా. 3 134.

కం. మన యభిమత ఖేలనములు. మననున సైరింప కెన్నిమాయ లకటయే, దనుజు డొకో మాత్సర్యం. బొనరఁగఁ జలపట్టి పన్నుచున్నాఁడు గడున్. కళా. 8. 246.

2. క్షమించు.

వ. ఇవ్విధంబున బ్రల్లదంబు లాడెదరు గావ మిమ్ము నాలుకలు గోయక సెలవులు ప్రిల్చక ప్రాణంబులు గొనక యెట్లు సైరింపవచ్చు? కృ. సై. 7. 88. ఇట్టి పరాభవం బేను సైరింతునే? హర. 1. 4.

సైరించు వై. అ. క్రి. సహించు, ఓర్చు. సైరణచేయు.

సీ. ... తా నంపిన త్రిశంకు ధరణి ద్రొబ్బఁగను గాంచియును సైరింపఁ గౌశికుఁడఁగాను...దశా. 2. 41.

సీ. కాకోదరేంద్ర పూత్కార సంభవ తీవ్రకా కోలదహనంబు గదియవచ్చుఁ. గాక సైరింపవచ్చునే లోకదహన దర్పితం బైన యస్మత్ప్రతాపవహ్ని. విక్ర. 2. 112. విక్ర. 4. 35.

వ మనోరథ విఘాత ప్రభవంబైన కోపంబు సైరింపక. హర. 7. 184.

సీ. ప్రియుని సామేన నుండియును దత్తేజంబు

సైరింపఁజాలని శాంభవిఁ గని. ఉ. రా. 1. 34.

సైరికము సం. విణ. (అ ఈ. అ.) నాఁగలికి సంబంధించినది

సైరికము సం. వి. అ. పుం. దుక్కిటెద్దు

సైరికుఁడు సం. వి. అ. పుం. కర్షకుఁడు.

సైరిభము సం. వి. అ. పుం. దున్నపోతు. 1. స్వర్గము. 3. ఆకాశము.

సైరి(రే)య(క)ము సం వి. అ. పుం. ఒక మొక్క (వృ. వి.).

సైలగుఁడు సం. వి. అ. పుం. దొంగ.

సైనకము సం. విణ. (అ. ఈ. అ.) సీసముతోఁ జేయఁబడినది.

సైసిక వి. వాద్యభేదము.

తే. గీ. ఛత్రకత్రజో ధారణి ఝుంకెసరళి, పాట
సైసికయు ఝుంకెమీటు కంపి,శాహతంబులు
హుళియు బ్రత్యాహతమును, స్ఫురితములు వాద్య
ముల వయసరణి మీఱి. ప్రబం. 1. 100.

సౌ

సొంటి వి. పక్వముచేసి యెండఁ బెట్టిన అల్లము.

సొంటికొమ్ము వి. ఎండిన సొంటి నిడుపాటి గడ్డ.

సీ. దాసర్లమిత్తి సన్యాసుల తెంబొమ్మ జోగిజంగాలకు సొంటికొమ్ము.

తె. అనఁగ విఖ్యాతిఁ గాంచు నా యాఁడుఁ గూచి. శుక. 3, ఆశ్వా.

సొంటు వి. 1. తప్పు. దోషము. శ. ర.

తే గీ. వెంట వరుదెంచు తన మచ్చెకంటి తీరు
సొంట్లు సోదింపఁ గడకంటిఁ జూచుకొనుచు. శుక. 2. 15.

("సొంట్లు సోదింప" శ. ర. పాఠము, సొంట్లు శోధింప. ముద్రిత పాఠము,)పాండు. 3. 30. ప్రా. ప్ర.

2 తృణ విశేషము.

సొంటెకుందురు వి. తృణవిశేషము

ఎ. గీ. పలికె పెనుకెడ కుందేటి పొరుజుగరక, వరికి
సాళ్వము సొంటె కుందురు గఱిమిడి హంస. 5. 45.

సొంతము విణ. స్వకీయము.

"ఈ యిల్లు నాకు సొంతము" వ్య. వృత్తియందు వికల్పముగ అంత్యవర్ణలోపము. సొంతపని.

సొంపరి వి సొగసరి.

పంచ బామఁము ... మెలంగి ముజ్జగంబు జొక్క
మిఱు సొంపరి. అచ్చ తె. భారవి. 2. 35.

సొంపఱు (సొంపు+ఱు) అ క్రి సొంపు చెడు.

మ. ...దుష్టజనఁబు సద్గుణ విభూతిన్ సొంపఱన్
జేయుఁ జెల్లరె సాతంకము సర్వమున్ సురభిమల్లా.
మల్లభూ. వైరాగ్యశ 32.

సొంపారు అ. క్రి. 1. మనోహరమగు.

సీ. సొంపార రతులచే సుఖయింపనేర్చునే షండుండు
మఱి రంభ సరస నున్న. సీతారా, 3. 43.

2. ప్రకాశించు.

వ. కోమలకోరకంబులం గరంబు సొంపారు సంపెంగలును. శృం. నై. 1. 95.

సొంపిరి వి. ఆనందాతిశయము, ఉత్సాహము.

బంధురము కొదవడక యుఁకన్ గొబ్బున వచ్చు
బతే సకల. శ్రుతు లితనికి వతిసులభత వనుచున్
సొంపిరి పొంపిరివోవు మదిన్. పర. 5. 161.

సొంపిల్లు అ క్రి. (రూ.) సొంపిలు. సొంపగు.

సొంపు వి. 1. సమృద్ధి.

మ. శ్రుతులన్ వన్నియ కెక్కె శాస్త్రములచే సొం
పగ్గలించెన్. విక్ర. 1, 35.

చం. సురుచిర రత్నదీధితుల సొంపున రోహణపర్వ
తంబులై, పురమున దేవగేహములు పొల్పెనలా
రును వైభవోన్నతిన్ విక్ర 1. 67.

ఛం. వను విను రాక్షసేశ్వర రణంబున నీతని ద్రుంచి

వైచి నీ, మన మలరింతుఁ జొచ్చి పటుమార్గణ సంపద సొంపు సూపెదన్. భా. రా. అర. 227.

తే. చూచె నొక దివ్యరత్న నిస్తుల గృహంబు, నందు హేమవతీకన్య నలరుధన్య, వరల సొంపుల చెంకి జవాదివంకి, జాతిరతిలీల నా రాజదూతి హేల. హంస. 1. 81.

తే. ... అగ్రహారములను, గలిగి విలసిల్లు చోళ మండలము లాత్మ మెచ్చుచు నట కొంత యరిగి యరిగి. పర. 2. 93.

కం. భూసురుల రత్నకాంచన, వాసోఽలంకార ధేనువసుధాదాన. శ్రీసొంపున సంపన్నులఁ, జేసెఁ గరంధముఁడు ప్రీతచిత్తుం డగుచున్. మార్కం. 8. 207.

కం. ... దానవానీకంబుల్, పెంపఱి సన్నాహం బుల సొంపఱి భూసుతుని వెనుకఁ జొచ్చెన్ విచ్చెన్. భాగ. 10 స్కం. ఉత్త. 185.

ఉ. చుట్టములెల్ల నాత్మ సమశోభిత సంపద నొంద నొప్పెఁ దాఁ, జుట్టపుమేరువ న్వినుతి సొంపున వేమ నరేంద్రుఁ డున్నతిన్, హరి. పూర్వ. 1. 20.

2. అతిశయము.

వ. కర్కంధూఫలోన్మిశ్ర శాకపాకంబుల తాలింపుల కమ్మనికంపు పాంథఘ్రాణంబుల కింపుసొంపు సంపాదింప.

3. ప్రాశస్త్యము.

గీ. పరిపరివిధంపుఁ జన్నంపుఁ బరికంపు సొంపు సంపద నిఖల నిలింపసభయు. మను 2. 11.

4. విశేషము.

కం. అని సొంపు వినియు నాకుం, దనివి సనదు శల్య పార్థతనయుల సమరం,బున తెఱఁగు సెప్పుము. భార. ద్రోణ. 1. 179.

5. సుఖము.

కం. పూఁబోణులకును విటులకు, వేఁబోఁకలఁ దలరు సొంపు వీడ్కొలుపు టురిన్, వేఁ బోఁక తోఁటల, పూఁబాళల కమ్మతావిఁ బొదలిన గాడ్పుల్. భీమ. 1. 95.

కం. చుట్టంబులుఁ జెలులుం దన, చుట్టుఁ దిరిగి యుండ ముదము సొం పెసలారన్. శృ. నై. 2. 4.

కం. చెలువున వృషపర్వుం డను, బలియుని గారాపు బట్టి పసిబిడ్డ సుమీ, వలరాచపనులు వెలగాఁ గలిగిన సొంపులను నడపఁగాఁ దగు దీనిన్. యయా. 4. 147.

6. సౌందర్యము, మనోజ్ఞత.

చం. సుదతి ముఖేందుమండలము సొంపున రాగరసాంబురాశి యభ్యుదయము బొంది. శృ. నై. 3. 148.

ఉ. ... నిషధభూపతి దైవత కావ్యకల్పనా, మాత్రము దప్పు నీ కెలమి సొంపుమదిం దలకొల్పి. శృ. నై. 4. 84.

మ. .... సొంపు వాటించు నీ, బహుళాంధ్రోక్తిమ యప్రపంచమునఁ దత్ప్రాగల్భ్య మూహించెదన్. వసు. 1. 10.

చం. ...తడఁబాటును దత్తరముం జెలంబులో, నడరఁగ గోపవేగమున నగ్గలమైన మనోజబాధలం, బడి మదహస్తిహస్తగత పద్మినియుంబలె సొంపు పెంపఱన్. పారి. 1. 101.

తే. రంభయే యిది కాదో శేఁద్రాయపుఁ జెలు, వంబు నుజ్జ్వల రూపలావణ్యములను, నగు మొగము సొంపు నింత యెన్నడును గాన, దీనికి వింతమహిమ సంధిల్లుచెట్లు. కళా. 3. 23.

సీ. .... తెలిదమ్మి విరియింటి తెలిగంటి కెంపు వాతెఱ సొంపె పవడంపు తీఁగెగుంపు .... దశా. 1. 164.

7. శివి.

ఎ. గీ. వెల్లగౌరు నెక్కి సర్వామరులు గొల్వ నింపు సొంపు లమర నమరావతికి నేగె నమర విభుఁడు. దశా. 7. 448.

8. సంతోషము.

కం. ... అయ్యాలగళ్ళఁ దనియింతురు సొం పడర సిరిదాముఁ డను నొక కొడుకును మఱి నీల యనెడు కూతు రొకర్తున్. నీలా. 1. 58.

చం. ...తమ దండపుఁ గోలల నున్న మాలుగోచులు వెసలుచ్చివైచి కడు సొంపులుగాఁ బొగడించుకొంచు మీ, తలఁపఁగ నిప్పుడింత తెగదారుల మైతిమి భద్రనావుడున్. ప్రభా. 1. 102.

కం. చెప్పంగఁ దగిన మాటలు సెప్పి మరాళంబు వనుపఁ జిత్తంబున సొం, పుప్పతిల నిల్లు వెలువడి, యప్పగిదిన్ విష్ణుదాసుఁ డరిగెడు వేళన్. హంస. 1. 111.

9. కాంతి, ప్రకాశము.

వ. పొడవు కెంపుసొంపునింపు ... కెంపురవ చెక్కడంపు .... దశా. 1 14.

10 విధము, రీతి.

"కలికుటమ్ముల గుంపులఁ సొంపునఁ బెంపారు కలువల క్రొవ్విరులును. నీలా. 3. 10.

చం....వారి బల్లొడవుల రాలి ముత్యములు తోరములై తొరగెం బురంబునల్గడలఁ బ్రసూన కోరకని కాయము నింపిన సొంపుపెంపులన్. వసు. 1. 147.

సీ. పల్లవిత పాదపంబుల ఫలిత భూజములను బుష్పిత తరువుల ముద్దుగుమ్మ, పికవిలాసినికై వడి శుకవధూటి. పోల్కి మధుకరరమణి సొంపున జరించె. కవిరాజ. 2. 147.

11. దృష్టి విశేషము.

తే. గీ. సొగసు తెలివాలుమను సోగసొంపు కులుకు, బెళుకు చికిలి యొయారంపు దేలింపు ములుకుటోర, కలికి బెడ రెచ్చు చూపుల కలికిఁ జూచి. ప్రబం. 1. 103.

సొంపుగను అ. క్రి. (సొంపు + కను) సొంపగు. ఒప్పు.

గీ. కుందకళికాఖ్యఁ దగు ననంగుడు ధరించు, ప్రదర మెదరిందాపళి కదిరి చెదరి, ప్రథమవర్ణరహిత దరగతిని దిరిగి, పెంపఁటియుఁ దద్రి దైక్యపు సొంపుఁ గనియె ని. 113.

సొంపుడుగోల వి. (అర్థము విచార్యము) చేత ధరించు నొక రకమైన కఱ్ఱ:

ద్వి. సోగైన వలకేలి సొంపుడుగోల బాగైన ముంగేలిపై జాళిడిగ. [illegible], సరమ. [illegible] పు

సొంపెనయు అ. క్రి. (సొంపు + ఎనయు) సొంపగు.

సీ. బహుళపథోవాయువులు సుపర్ణ మెనిమిదికోట్లు సొంపెనయఁగూర్చి. జాహ్నవీ. [illegible].

సొంపెనయు స. క్రి. (సొంపు + ఎనయు) సొంపొందు.

సొంపొందు అ. క్రి. ఒప్పిదమగు, ఎసఁగు.

మ. కరిగండస్రుత దానవారి యమునాకల్లోలముల్ వాహాలాలాంబువుల్ సురకల్లోలినిగాఁ త్రివేణీకరణన్ సొంపొందె జ్ఞాతేయ సంగర భూభాగము. దశా. 3 438.

సొంపొనరించు అ. క్రి. సొంపొందు, సొంపగు.

ఉ. చొచ్చి చతుర్దిశాతటుల సొం పొనరించు ప్రసూన సందడిన్, మెచ్చుచు నొండొరుం గడచి...యుంద్రువనంబున సంచరించు నయ్యొచ్చర ముద్దుగుమ్మల క్రికాసం బుపుఁదోఁట మెలంగి రంగవల్. ఇందు. 2. 51.

సొక్కు వి (సుఖము) 1. ఇంచుకంత శరీరవిస్మృతి (రూ. చొక్కు).

తే. గీ. శ్రుతులు పెరయుట స్వరముల చొప్పువిడక, చాల శుద్ధతఁ గనుట దోషములఁబాసి, ఘనవిధముగాన షడ్జంబు గలసి మెలసి, యక్కవలవారి గానంబు సొక్కొనర్చె ఉ. రా. 8. 52.

సీ. కటిబ్రసూతిన నూత్నరత్న ధాతమును బోలెఁ జక్కఁగ నిక్కమై సొక్కు మానె ... తే. గీ. కాల కంఠుండు త్రిపురాసురుని మునుప, నెక్కువెట్టిన యపుడు భోగీశ్వరునకు. భీమ. 4. 130.

ద్వి ముడుపులు కతికిపె మొగిసొక్కఁ జల్లి, నడుగు దాచేకపోయి యాఁచల నడవ, నాయంత పొలుపరి నలితాయతాక్షి, బోయరాజులతోనఁ బొడగావ మందు. పల. 4. 26.

వ. ఈ యిందువదన యందము చందము తక్కులు సొక్కులు వన్నెలు చిన్నెలు చూపులు కోపులు చూచి. మృత్యుంజయ. 1. 19.

ద్వి. టక్కులు దేవలు డంబకంబులును సొక్కులు

నేర్పులు సూటిమాటలను పండితా. పురాతన 122.

సీ. సున్నంబులోపల సొక్కుమందులు పెట్టి కలిగిన వంకించి తలఁగువారు ప్రబం. 1. 770

2. పారవశ్యము.

ఎ గీ. మదిం సొక్కిన గోపికామానవతులు. దశా 9. 125

సొక్కు అ. క్రి (రూ. చొక్కు) పరవశమగు

ఎ గీ. ... రత్నకాంతులు వెలయంగ రాణివాస, సతులసేవల సొక్కు శ్రీపతిని గాంచి. దశా. 4 103

సొగటాలు వి బ. 1. బాలక్రీడా విశేషము.

సీ దాయాలు సొగటాలు దాట్రాయి చదరంగమును కోటురాళ్లను మూఁతపొడుపు హంస. 3. 146.

2. పగడసాలాట.

మ. జగదాశ్చర్యకరప్రభావ మగు నీ సర్వజ్ఞ విఖ్యాతి యేనుఁగు దిన్నట్టివెలఁగకాయ గతి నొందున్ లోనలోలై బయల్, సొగసై యుండెడిదో విశుద్ధతరమో చూడంగ నాతోడుతన్ సొగటాలాడెద వేనవేలుదుకు సమస్తోతవ్యజాటాంతికా. నిరం. 3. 8.

3. పాచికలు, ఆదమాడెడు సారెలు.

కం. నిరతముఁ జదరంగంబున గిరిజల సొగటాల నారికేళఫలములన్, సరిజేసి యొడ్డువిడువులు, చెలులఁ బందె మిడి గెలుపుఁ జేకొని యవలన్. ప్రబం. 1. 615.

కం. మిగులగు నేర్పరి నవఁదగి, తిగుటన్ సొగటాలనే నతిప్రౌఢుండన్. ద్వా. 10. 92.

సీ. కచ్చించి సొగటాలు గణికలతోఁ గుక్కుటాండముల్ పణముగా నాడువారు. వైజ. 3. 69.

సీ. సొగజాలపైఁ గోర్కి సుదకువచ్చినయంత వింత మీటల గారవింపనేర్పు. నిరం. 2. 33.

4. పాచికలు సారెలు గల సొగటాలపలక.

సీ. పట్టుపుట్టంబు సొగటాలపాళి నేత్రప్రాంత చిటి చాఁప మంచివిపంచి. బహు. 5. 179.

సొగటు వి. మ్లాని, వాడు.

సీ పగలింటి సెగలచే సొగటొందు పూఁదీఁగె వడువున నెమ్మేను వాడుదేజ. అని. 3. 131.

తే కృష్ణు ననుమతి రుక్మిణీకీరవాణి. వచ్చి భోజన మిడదలవంచి యగ్గలంబయినచింత వలని యొల్లమి నతండు, సొగటులను బోయి కసిగాటులుగ భుజించె. విజ. 3. 4.

సొగపు వి. చొక్కు, పారవశ్యము (దా. కృ. సొగయుట).

ద్వి. నిడుద తుమ్మెదకప్పు నెఱివేణిఁగట్టి, మిగిలిన జడ లేని మెయినిండ నూలు, సొగపున నిరుమూడు, చుట్టలుసుట్టి. ద్వి పరమ. 4. 369.

కం. అడియు నదియు నేటిది యో,మది నెఱుఁగని కనని సొగపుమఱువని వలపున్, బొదలఁగ గేవల దర్పోన్మదలై క్రీడింతు రా సమస్తాంగనలున్. హరి పూ. 8. 28.

చం. మగువ ముఖేందువం దమృతమధ్యమునన్ మునుఁగంగఁ జాఱి యో,మగువ కుచద్వయంబు నతుమ బడి రాయిడి దండసిల యో, మగువ గభీరనాభిబిలమార్గము దూరి పరిభ్రమించి యో, సొగపున రాజనందనుని చూపులు నిల్చె దదంతరంబులన్. శృ. నై. 3. 149.

చం. దిటమున రెడ్డిపాటువడి తెచ్చియిడంగను గూటిప్రొద్దు సంకటితటి వెన్నమజ్జిగలు కంకటిపైఁ బవలింటినిద్రలుం, బెటుకు.... శుక. 2. 334.

సొగయించు స క్రి. (సొగయు. ధా. ప్రే.) సుఖంపఁజేయు.

కం ప్రేపల్లెనుండి ప్రేతల, పైపాటున పిచ్చుగించు పని యేమిటి కిట్లిప్రోలి మించుఁబోఁడుల, చూపులు మేఁగందకుండ సొగయింపంగన్. అచ్చతె. భారవి. 1. 3 పు.

పి. బిగువుఁగౌఁగిటిలోన సొగయించి సొగయించి సవురుగా మైదీవ నివిరి నివిరి. కృ. శకుం. 1. 141.

సీ. పరిరంభణములచే భావంబు సొగయించి యథథా

మృతమున మోహంబు నిలిని, —, అర్ధచంద్రాసనము లాదియైన బంధభేదముల నోలి వలపించు బిసరుహాక్షి. రుక్మాం, 2. 121.

ఎ. గీ. ఎడద సొగయించు మాటల నెలమి మిగుల నిన్ను ననురక్తిఁ గొలుచు నన్నెలఁత యుండ, నీరజాకార సైరంధ్రిఁ గోరఁ దగునె. భార. విరా. 2. 64.

సొగయించు అ. క్రి. సుఖయించు.

చం. పడఁతుక యేను రావణుఁడ బాహుబలంబున నింద్రుపీటపై, వడచుచునుండి యున్నగమువన్ విడియించితి సేన నిప్పుడి,య్యెడ కలవోక వచ్చి సొగయించు విధంబునఁ బోవుచున్న నిన్, బొడగని కాముబల్మితకముల్ వను నిమ్మెయి వెట్టిఁజేసినన్. నిర్వ. 6. 62.

సొగయిక వి. 1. చొక్కు, పారవశ్యము, సొగపు.

సొగయు అ. క్రి. పరవశ మగు, చొక్కు.

కం. సాదుతొగలఁ సెగమిగులన్, మోదముగల వాని పేదుముల పోఁడిమిచే, నైదువగల కైదువు గలి,జోదువగల మిగుల నొగిలి సొగయుచునుండెన్. ఇందు. 4. 73.

సీ. ఒడలెల్లఁ జూపుగాఁ గడు వ్రబపడి చూచు, సొగయ నొయ్యారంపుఁ జూడ్కిఁ జూచు. కవిరాజ. 2. 13.

ద్వి. వ్రతయుక్తి రుద్రాక్షవలయా యనంగ, సొగసి శుభ్రాజటాజూటా యనంగ. పండితా. దీక్ష 14.
కం. గిరిజ లలితాంగకమ్ములు సొరిఁబొరిఁ గనుఁగొని సొగసి....మహేశ్వరుమనము వికలంబయ్యెన్. కుమా. సం. 5. 516.

సీ. బాణప్రయోగపారీణత యొలక, నారీకటాక్ష బాణముల సొగయు. విక్ర. 3. 14.

సీ. అతడు కళారహస్యంబుల యుక్కులు సొగసి యొండొరులంటు చోటులెల్ల. ఉ. రా. 5. 116.
2. సుఖంచు.

చం. గగనతరంగిణీ వికచకాంచనకంజవనీ గృహాంబులన్, సొగసి రమింపుచున్నయవి చూచితె చారుచకోరలోచనా! వాల్మీకి. 3. 92.

3. మూర్ఛిల్లు.

సీ. శుకశారికలు రాత్రి సొగసె విస్వరముల జంతువు వేఱొక్క జంతువుఁ గనె. భార. 11. స్కం. 87.
సీ. శోకాగ్ని తనికిన సొగయు సీతమ్మల మున పన్నవాక్యామృతోపయుక్తి. భార. శాం. 1. 87.

సీ.....దైవతకులేంద్రు. నద్దానవుండు మాయాబలంబున మోహితునిఁ జేయ సొగయుడు ముని సమాజ. తే. సంస్తుతముగ రథంతర సామశక్తిఁ జేసి. భార. శాంతి. 5. 423.

తే. ఇట్టు లొండొంటిఁ గదియంగ నెలమి నడచి. బలము లొక్కింత పేపు నిశ్చలతఁ బొలిచె, మవ్వ మెసఁగువనంబులు మావు లెంత,యైనఁ జెలువార సొగసియున్నట్ల పోలె. భార. ద్రోణ. 1. 186.
4. నొచ్చు.

కం. ఎఱుకలు విచ్చుదుఁ దుండము, తెఱచుచు వ్రేగదరి సొగసి, త్రెళ్ళి వివశుఁడై, యఱచిన నోడకుమని హరి, నెఱిఁపక్కఁగఁ ద్రోచియెత్తె నెగయంగఁ గృపన్.

"అత్తి" మూ. భార. ఉద్యో. 3. 301.

5. విహరించు.

సీ. చంద్రికామధు వాని చాకోరము ల్నిక్కి దేవతాసౌధ వీథికల సొగయు. భీమ. 2. 42.

6. చొచ్చు.

వ. కిసలయముకుళకుసుమఫలాటు భరితంబై బిసరుహబాంధవుని కిరణవివరంబుల సొగయనీయక మసమసనై యిరు లనలుకొనుచు. కాశీ. 1. 93.

సొగసు వి. అందము (దీనినిఁ జూచువారు సొగయుదురని వ్యుత్పత్తి).

ద్వి. సొగసులు నిగుడ నామురలెల్లఁ బొగడ. ద్వి. పరమ. 3. 170. పు.

ద్వి. సొగసులై సొలయక సొలయు భావములఁ

గలిగి యొప్పారు జగన్మోహనాంగి. ద్వి. పరమ. 2. 103. పు.

గీ. ప్రొద్దుపోఁకకుఁ గస్తూరిబొట్టుఁ బెట్టి, కీలుజడ యల్లి సురశావిపూలు చుట్టి, సొగసుఁ జేసి మొగా దిగఁ జూచి సిగ్గు, మురిపెమును బొందు ననుఁ జేరి ముద్దు పెట్టి. కువల. 4. 177.

సీ. పతిపత్ని వని మేనఁ బసపు పూసికొనంగ సొగసులా యని ముంతపొగ ఘటించు. శుక. 1. 115.

తే. అనుచుఁ దమలోనఁ గడు నొచ్చుకొనుచుఁ బసుల సోగసొగసును గల వృషమును వగరి కేఁగి, సారంగ. 2. 264.

"సొగసుల దీవులో" నీలా. 1. 40.

"క్రాడుగట్టక సొగసెల్లఁ దఱిమి. నీలా. 1. 103.

శా. ప్రాతర్వేళల నట్టివెట్ట సొగసై పాటిల్లె... ఆము. 2. 55.

2. ఒయ్యారము.

తే. చెలిపలుకుఁ గేరడించుచుఁ జికిలిగోళ్ళ, సొగసు సోకులఁ గళలు నించుచు. వసు. 5. 76.

3. ఆనందము,

కం. విడువక మీ గానము సొగసిడుటయు మఱి పాడుఁడనుట యొగ్గే ... ఆము. 5. 58.

4. సౌఖ్యము.

తే. పెట్టుపోతల సొగసాని సెట్టిసాని, యింటికడ నుండి యఱ్ఱాడు బంటువాఁడు. శుక. 2. 208.

5. దృష్టి విశేషము.

తే. గీ. సొగసు తెలివాలి మను సోగసొంపు తళుకు, బెళుకు చిరిలి యొయ్యారంపుబేరె ముదుటు, సోలఁపు విడియంపు దేలింపు చులుకు టోర, కలికి బెదరెప్పు చూపుల కలికిఁ జూచి. ప్రబం. 1. 108.

6. విధము, రీతి

వ. కాంతలు పొలయల్కల మాఱు మొగంబులు పెట్టిన సొగసున నిరువాగిరు వాగై జోడుపట్ల వీడిన జాడతోడనె నిజబలంబులఁ బద్మాక్షుండు చిఱునగవు మొగమునఁ దెంగలింప కాంత స్వాంతం ఖుతోదయ దైవాఱఁ గమ్ముంగొని. ప్రబం. 1. 788.

వ. దట్టంపు నిట్టూరుపు పొగలు నిగుడు సొగసున్. వసు. 2 140.

సొగసు విణ. ఇంపు పుట్టించు.

తే. గీ. చుంబనంబులఁ జొక్కించు సొగసువగలు. దశా. ... 8. 141.

సొగసుకత్తె విణ. అందగత్తె.

సొగసుకత్తె వి. విటకత్తె.

సొగసుకాఁడు వి. విటుఁడు, అందగాఁడు.

సీ. వేఱొక్కకడ కేగు వేళల నటు తొంగిచూచి పోఁదలఁచని సొగసుకాఁడు హంస. 5. 217.

మ. పలుముద్దుల్ పలురజ్జులన్ బదరునల్ప ప్రజలున్ గుబ్బచన్నులు గుల్కించు మెలంతలున్ సొగసుకాండ్రుం గూడ నౌ నాఁటి పాటల వాండ్రున్ గొలుగాక రాజులకు. మల్లభూ. వైరాగ్యశ. 56.

ఉ. గ్రక్కున నేగి యా సొగసుకానికి నా వెతలెల్ల దెల్పి యీ, చక్కికిఁ దోడితెచ్చి మది సంతస మందఁగఁ గూర్చువారు నా కిక్కడ నెవ్వరు? చెన్నబ. 4. 269.

సొగసులాఁడి వి. సౌందర్యము గలయాఁడుది.

సీ. కలువకంటి యొకర్తు చలువ పావడ వైచె సొగసులాఁడి యొకర్తు సురటి విసరె. ఉ. రా. 6. 131.

సొగియించు అ. క్రి. (స. సుఖయించు) సుఖము నొందు.

కం. తగుమాటలఁ జిత్తంబులు, సిగురొత్తఁగఁ గలసి మెలసి చెన్నగుగోష్ఠిన్, సొగియించు వెడ ముకుందుని, మగువకు శచి యిట్టు లనియె. మంజుల ఫణితిన్. హరి. ఉ. 4. 992.

సీ. బిగియారు కౌఁగిట సొగియించి సొగియింపఁ జిట్టంటుచేఁతలఁ జెనకి చెనకి. విప్ర. 3. 90.

ఉ. చందనచారు పత్రకము సంస్తుత కౌస్తుభ కర్ణికంబు న,స్యందిత లాంఛన భ్రమర సంగమనోజ్ఞము నైన యట్టి గో,విందు నురస్థలంబ యరవిందముగా సొగియించి యున్న యయ్యిందిర చూచుఁగాతఁ

గృప నింపఁగ చూపుల భక్తసంతతిన్ నృసింహపు. పీఠి 2.

సొగియించు స. క్రి. సొగియు ధా. ప్రే. సుఖింపఁజేయు, చొక్కించు.

చం. వెడనెడ నిద్రవోఁది కనువిచ్చిన పాంథుల మీఁద దాడివోఁ, దడఁబడ నొండొరుం బిలుచు దర్పకు పంపు బలంబులోని యల్కాడు కరణిం జెలంగె శుకకోకిల భృంగతతుల్ వనంబులం దెడనెడఁ బల్కఁ గూయ సొగియింపఁగ మ్రోయఁగఁ దద్విరావముల్. భార. ఉద్యో. 2. 111.

కం. చెవిని సొగియించు వీణారవమును గానంబు వేణురావము నిత్యోత్సవముగ విను రాజుల కడ. భార. స్త్రీ. 2. 15.

సొగియు అ. క్రి. సుఖించు, ఆనందపడు.

తే. సురుచిరోక్తులు నాచెవుల్ సొగియఁ బల్కు కాముకేళిఁ గైకొని నన్నుఁ గావు. భా. రా. సుంద. 185.

సీ. రాజ్యలక్ష్మి మందిర ప్రాంగణంబైన, వక్షః స్థలంబున ప్రాలి సొగియ.

గీ. నప్పళించుఁ దివురు నఖ్ఖాడు మదిలోన. కేయూర. 4 9.

కం. తగుమగనిఁ బడసి కౌఁగిట, సొగియఁ గనుట గాదె యతియ కోటికి నధికం, బగు భాగ్యఫలము నాకింపుగ నింకెన్నఁడొకో యిట్టి పోఁడిమి గలుగున్. హరి. ఉ. 7. 61.

మ. అలపన్నిద్దఱు సూరులందును సముద్యల్లీలఁగా వున్న వెగ్గలపుం దాపము బాపనా నిజమనఃకంజాత సంజాత పుష్కల మాధ్వీకఝరిన్మురారి సొగియుంగాఁ జొక్కి ధన్యాత్ములౌ, నిలపన్నిద్దఱు సూరులం దలఁతు ... ఆము. 1. 10.

సొచ్చెము వి. పెచ్చు, అధికము.

ఉ. .... ధనేశునిధుల్ తమ యప్పువడ్డికిన్, వచ్చిన సొచ్చె మెంతనుచు నవ్వెదు రప్పురిలోని కోమటుల్. శశాంక విజయ 2.

సొజ్జి వి. భక్ష్యవిశేషము.

ద్వి. చాఁపట్టులును బాయసము సొజ్జి బూరె, లోఁపిన వారల కోఁపంతకొలది.

ఆ. మ. క, 5. ఆ. 286 పు. 13. పం.

సొజ్జె వి. వేయించిన బియ్యముతోఁ జేసిన పిండి మొదలగునది.

ఉ. కమ్మని బాలిపు సొజ్జెపిండితో, నొప్పులుగా భుజించిరి బుధోత్తము లాఁకటి చిమ్ము పెచ్చువన్. భీమ. 2. 189.

సొజ్జెబూరియ దే. వి. భక్ష్యవిశేషము, బూరె.

సీ. వడలు మండెఁగ లుండ్రములును పేణిలును సారెసత్తులు సొజ్జెబూరియలును. బ. ప్రభులింగ. 5. 83.

సొజ్జెబూరె వి. భక్ష్యవిశేషము.

ద్వి. జోరువ నెయిగారు సొజ్జెబూరులును. ప్రభులింగ. 4. ఆ. 150. పు. 24 పం.

సీ. బొంగరంబులు సొజ్జెబూరె .... గులు నేవ లుక్కెర లరిసెలుఁ జక్కిలములు. కళా. 7. 81.

సొటసొటలు వి. బ. కార్శ్యము.

సీ. ... గీ. ఇట్టి రాతిరిపూటనే నేమిసేతు. సొటసొటలువోవు నాకట స్రుక్కి నొడలు, నింట నిల్లాలు బిడ్డలు నెదురుచూతు, రకట నే నిందునుండ నేమగుదురొక్కొ. సావ దో. 5. ఆ.

కం. కటపెట తొటతొట రాలెడు, పొటపొట చినుకుల ధరిత్రి పొడవట్టువడన్, సొటసొట నాఁకట సోలుచుఁ, దటతటపడు చాతకముల దైన్యము వాసెన్. వైజ. 2. 146.

2. కారుటయందగు ననుకరణము

కం. నిటలమ్ము లవిసి నెత్తురు సొటసొట వడియంగ సమరభూరోత్తములై క్రీడా. 1. 229.

3. నెత్తురు చిందుటయం దగు ననుకరణము

సీ. కుటిల నఖంబుల సొటసొట నెత్తురు చింద రక్కసి ఱొమ్ముఁ జీఁచు కినుక. సిం నారసిం శ. 14.

సొటసొటలువోవు అ. క్రి. (సొటసొట + పోవు) రూ. సొటసొటవోవు. కృశించు, చిక్కు.

సీ. ఈ నిండు వెన్నెల లాము చకోరముల్, గనుగంద కున్న వా కంబుకంఠి, యాతూఁడ్పు భుజియించు జాతి యంచలు సొట,సొటలు వోకున్న వా శోభనాంగి.

తే. తెలిసి రా మ్మ కలద సందియము చాల, నుళికి పడ కవి తెస్సలై యుండెనేని, వజ్రకాయములే యౌను వాని కెల్ల,నపుడు విరహులయవధికి నవధి లేదు. విజ. 3. 62.

(ఈ యర్థమున సొటసొటలాడు అనురూపము మిక్కిలి వాడుకలో నున్నది)

తే. ఎంత పాపాత్మురాలని యింక మీఁద, బ్రహ్మ నిజఫాల ఫలకాక్షరములు గట్టి, పెట్టువట్టులఁ గస్తూరి పట్టు వెట్టి, సొటసొటలువోవు విన్నపై సొంపు దఱిఁగి. సారంగ 2. 150

సొట్ట వి. వంకర.

సీ. లొట్టి పిట్టలకును సొట్టచాల దలంచు గొఱతఁ దెల్పుచు నుండు గూనుమేను. పార్వ. 4 108.

చం. రసములు భుక్తిలోధ్వని పిరంగి రవుల్గొనుచో నలంక్రియు,ల్పసిఁడివి గొన్న వేళ యని భావము గల్గిన (దుష్కవుల్కటా, విసువక సత్పు) బంధములు విప్పను డప్పనుకొందు రౌ మహా, లసగజగామి నీగతి విలాసము సొట్టని పేరు లాతరే. పార్వ. 1. 8.

2. చెంబు లోనగు వానికి దెబ్బ తగిలినప్పుడు పడు నొక్కు (వ్యవ.) ఆ చెంబునకు నాలుగు సొట్టలున్నవి.

3. రోగాదులవలన దేహమునందు కలుగునొక్కు (వ్యవ) ఉబ్బురోగమునందు నొక్కినచోట నెల్ల సొట్టలు పడును.

సొట్ట విశే. రోగాదులచేత నొక్కుపడినది, గుంట పడినది

చం. ... ఇప్పలుకు సిద్ధముగా దని యాడినన్ బ్రకంపనునకుఁ గేలుసొట్ట యని పల్కుదురే నద లోకు లిద్ధన్ సిక. 1. 81.

ద్వి. సొట్టైన రత్నంబు జుట్టును బసిఁడి, గట్టిన భావన ... పండితా. దీక్షా. 6. పు.

సొట్టనలు వి. పరిహాసములు, వంకరమాటలు.

ఉ. జక్కవ లంచు నొక్క చెలిచన్నుల నొక్కతె పట్ట నాచేటిఁ, గెక్కడఁ బడ్డదంచు నలయింతియు నచ్చెలి యారుఁద్రోయ మే,ల్మొక్క మటంచు నిర్వురికి సొట్టనలాడుచు నోర్తు వారి బ,ల్పిక్కలఁ జూచి హా మొసలిపిల్ల లటం చని పాఱు నచ్చుటన్. పార్వ. 1. 72.

సొడసొడ వి. క్రమ్ముటయం దగు ననుకరణము.

చం. అడిదపు వ్రేటునం బఱియలైన శరీరమునందు నెత్తురుల్, సొడసొడఁ గమ్మఁ నెమ్మనము సొమ్మలు పైకొన. హరి ఉ. 4. 28.

సొడసొడల్వోవు స. క్రి. మాఱుకొను, ఎదుర్కొను.

ద్వి. ... అటు ద్విజునిఁ బొమ్మని త్రోవ, సొడసొడల్ వోవుచే సోలుచు జాడి, బడిపూజకుండలు బగులదన్నుచును. పండితా. మహిమా. 2. 79.

సొడ్డు వి 1. కొఱత, న్యూనత. (శ. ర.)

చం. వడినరపాలు భోగపతి వావులు నాకుఁ బనేమి యంటి వం,గడమున కెల్ల సొడ్డనిడఁగా దటునే నని చిన్నవాఁడ వే,ప్పడితి వటన్నఁ బోవునె స్వభావము సారంగ. 2. 108.

2. ఆటలో నొక వానిమీఁద వేయుదెబ్బ

ఆ. వె. సోమయాజిఁ బట్టి సొడ్డువేసెను రంభ, యొండె సోమయాజి నొంగఁ బెట్టి. క్రతువు జేయు ఫలము గల్గెరా చేజేత విశ్వదాభిరామ వినుర వేమ. వేమ. 2. 59.

సొత్తు వి. సొమ్ము.

ఆ. వె. వేదశాస్త్రములను విన నేమి గుడిచిరి, యరిగి తిరిగి సొత్తు లందరెల్లు, బ్రహ్మమహిమ దెలిసి బ్రతుకుట నిజమయా, విశ్వదాభిరామ వినుర వేమ 3. 188.

సొద వి. చితి (సం. చితా)

ద్వి. సొదసేర్పఁ దగినంత చోటుకు మాడ. ద్వి. హరిశ్చ. 4. 114.

కం. అని నిశ్చయించి సొదపేర్చి నిజేశున్ సుతులఁ దండ్రిఁ జేర్చి హుతాశం, బొనగూర్చి తాను దఱియన్, వనితారూపంబు మాని నాఁడుఁ డగుచున్. వరాహ. 106.

ఆ. వె. దేవి జేఁడ మయుఁడు సావును ముదిమియు, గలుగ కుండునట్లుగా నొనర్చె, నట్లగుటఁ జేసి యకట నీతో సొద, సేరఁబోల దేమి సేయుదాన. ఆ. రా. యుద్ధ. 4. [illegible]0.

ద్వి. ఆ సుమిత్రాపుత్రుఁ డతని తల్లియును ఈ సొద విని శోక మెట్లణంచెదరు.

రం. రా అయోధ్యాకాం. 84. పుట. 5 పం.

కం. కృపిమున్నగ శిష్యులు సొద, యపసవ్యము గాఁగఁ దిరిగి యరిగిరి శోకా, ర్తపు టొడలులతో. భార. స్త్రీ. 2. 124.

కం. సొదపైనుండఁగ వారలు, పదుంద్రుడునుం జూచి దాని భక్షింపంగా. భార. ఆ. 3. 2.210.

కం. కడు నర్మిలిఁ గ్రేపుం జను, గుడుపఁ దొడఁగె నొక్కసురభి గురుపాల్పైరయుం, బడు పక్ష వక్త్రి ఫేనము, సుడిగాలిం దూలిపడియె సొదపై ననఘా భార. శాం. 2. 517.

వ. బగబగన మండు చిదుఁగు సొద మంటల కడ్డంబు పట్టి. మను. 4. 80.

కం. అని నిశ్చయించి సొద పేర్చి నిజేశున్ సుతులఁ దండ్రిఁ జేర్చి హుతాశం, బొనఁగూర్చి తాను దఱియన్, వనితారూపంబు మాని నాఁడుఁ డగుచున్. వరాహ. 9. 106.

సొదగొను అ. క్రి సొదచొచ్చు?

ద్వి. చోడని దేశంబు సొదగొనఁ జొచ్చె, చోడండు చెఱుపంగఁ జూచె నిప్పురము. పండితా. మహిమా. 256.

సొద్ధెము విశ. ఆశ్చర్యకరమైనది.

ఉ. సొద్దెపుఁదేఁటి తెక్కకొన సోఁకులచే రవళించు తమ్మిపూ, ముద్దెడ మామి సద్దడర మోదుగు సేజయు గల్వకీడిమున్ గద్దువలాడు పూబొమిడి కంబు దలిర్చె. ప్రబం. 1. 514.

సొన వి. సూఁగు.

తే. జాలునలరుల తేనియ గార యుచ్చి, గాడ్పు సంధించునయ కాని యూర్పు వెలచు, నెందు నయ్యాఁక విరితోఁట నింద ముఖుల, నగవు నును మంచు సొనవోలె నయము దఱుగ. పాండురంగ. 5. 295.

2. ఆకులు మొదలగు వాని నుండి వచ్చు ద్రవము.

సీ. సొనదేఱ బాటమరించి నెఱెవాసిన యట్టి యాకురాలుపు గండ్లయందుఁ దొఱఁగి. సొన దేఱు.

అ. క్రి సొనస్రవించు. మను. 6. 27,

సొనచిక్కుఁడు వి. ఉలవకాయ వంటి కాయలు గల ఒకచెట్టు.

సొనారి వి. కంసాలి.

సీ. సాదాపని మెఱుంగుజాడఁ గాంచు సొనారి కుందనంబున మణుల్ గూర్చఁగలఁడె. రామ. శ. 88.

సొన్నము వి. (సం. సువర్ణము) 1. మాడ, అరవరహా

కం. జాతెలఁ బట్టింపుము పది, వేలు నయము వేలు రెండువేలు నరయు సొ, న్నాలరి కుంతలునకు మన, యేలిక తన్మంత్రి యతని యింటికిఁ బనుపన్. జై. భా. 8. 54.

సీ. ... వన్నె మించినవాఁడు సొన్నంపుఁ బది యాఱు వన్నె మించిన వశపాటువాఁడు. దశా. 9. 171.

2. బంగారము.

ఉ. సొన్నపు సన్నచేలఁ గటి జుట్టి కిరీటము మౌళిఁ దాల్చిరే, మన్నిక [illegible] తోడఁ [illegible] పెను మానిక మక్కునఁ జేర్చిరి చెంత నిల్పిరెస్ [illegible] మెదం బొదవన్ [illegible], రాన్నిధి పూర్ణిమా విశదంబ్జ [illegible] చాయవత్తుఁడై. విజ. 2. 84.

(వృత్తియందు దీనికి మువర్ణమునకు దీర్ఘమును నగును. ఉదా : సొన్నాటంకము)

సొన్నా వై. వి. సొన్న (సం. స్వర్ణ) బంగారము.

వ. అత్తలోదరి తనమగని చేతికి నొక్క సొన్నా టంకం బిచ్చి యిప్పట్టణంబున నాహారం బడిగి, తెమ్మనుటయు విక్ర. 6. 100;

కం. అన్నరపతి తగులాగున, నన్నగరము చొచ్చి యొల్లయంగళ్లందున్, సొన్నాటంకం బిచ్చెద, నన్న మిడెదు వాప గలరె యని యడుగు తఱిన్. విక్ర. 6. 101.

సొన్నారి వి. (సం. సువర్ణకారుఁడు. హిం. సోనార్) సువర్ణ శబ్దవికృతి (సొన్నము + అరి), బంగారపుపని చేయువాఁడు. అగసాలెవాఁడు, స్వర్ణకారుఁడు.

గీ. వాని పిలుపువాఁడు వరరత్న భూషణ, వ్రజము బూను తెల్లివాఁడు రత్న, శుద్ధి యెఱిఁగి యొఱుఁగు సొన్నారి కపటంబు, గాన వానిఁ దాల్తు వాని యొద్ద. కేయూర. 2. 61.

కం. మున్నొక్క పట్టణంబున, సొన్నారి మిటారి నేర్పుకూరత్వము గై,కొన్నదియై నడచిన కథ చెన్నుగ విని పొమ్ము కడువిచిత్రము కొమ్మా హంస. 2. 177.

మ. .... కావించు సిద్ధాంకమున్ గన్పడన్, జత సొన్నారి బెడంగునన్ దనరె వర్షావేళ విన్నంగడిన్. చంద్రాంగ 1. 11.

సొన్నలాపురి వి. ఒకానొక గ్రామము

ఉ. ఆ విధ మానతీవలయు నన్నఁ గటంబులు మోడ్చి పల్కె నో ధీవరులార తత్క్రియము దెల్పెద నెప్పుడు సొన్నసాపురిం దా విహరించు ముద్దయ యనన్ భవపాదపయోజభక్తుఁ డా,పావనుఁ డితనిం గనియె భర్గజయాప్తి శుభాంగియందువన్. చెన్నబ. 3. 29.

సొబగారు స. క్రి. సొంపొందు, సొగసును వహించు.

కం. సొబగారు విశ్వభూవరు, ప్రబల జయశ్రీలఁ జూడఁ బఱతెంచు తఱిన్, గబరీకుచజఘనంబుల, నిబిడిత వసియాడెఁ బఱము నెలఁతల నడుముల్. కావ్యా. 1. 82.

సొబగు వి. (సం. సుభగః) చక్కఁదనము.

ఉ. వాసవిరూప చిహ్నముల వార్తలు మున్ విని యుండుదుం గదా, యాసొబగెల్ల నేఁడు గన నయ్యెను వీరల యందునైన న,న్యాస్యన మసంగతం బగు. విజ. 2. 189.

సీ. మఱచి తప్పియు నన్యమహిమ విమర్శింపఁ జూడ పీపన్యుని సొబగు వేడ్క. కళా. 4. 129.

వ. అరవిందమందిరకుం బుట్టినింటి సొబగుచూపి. మను. 3. 28.

సీ. రమణీయ సిందూరజము సొబగు. కాశీ. 7. 75.

ఉ. ... ఆ, హృద్యతరాంగిమూర్తి సొబగెల్ల నొకం తగఁ జూచు నాత్మలోన్. ప్రభా. 2. 109.

సీ. పగి తటాలున నెదురైవఁ దొరయు సిగ్గునఁ దల వాంచి కన్నొనలఁ జూచుఁ జూచి రాకొమరుని సొబగు భ్రమసి మాటిమాటికి వలపు నెమ్మదిని నిలుపు. విజయ నం వి 2. 8.

సీ. లలిత కస్తూరికాతిలక మధ్యంబున సొబగొందు ముత్యాలచుక్క నిలిపి. శృం. నై. [illegible]

సీ. మకరంద నిష్యంద మందార మాలిక కబరీభరంబున సొబగు మీఱ. విక్ర. 1. 8.

కం. గానము సొబగుఁ బోనై, తేనెలరానై, సరస్వతీకరవీణా, తానపు టెక్క యమృత వి,తానము తానై తగును సుదతిగూడిన్. రాజవాహన. 4. 108.

మ....జిగిసెమ్మేని సొబంగు వింతయయి భాసిల్లఁగ నెల్లప్పుడున్, దగుదుగ్ధాబ్ధితనూజ మాకొసఁగు గాతన్ నిత్యకల్యాణముల్. ప్రద్యుమ్న చరిత్రము. 1. 2.

సీ. వీని చెవ్వము వార్త విన్నశయంబున వ్రీహిగర్భంబులు విరియకున్నె

గీ. సోయగముచేత బటువైన సొబగుచేత, బోల్ప నొండొంటిఁ దమలోనఁ బోలుఁగాక, వీని కుపమాన ముండునే వేఱ యనుచు, విభుని జంఘలఁ బొగడి రవ్విబుధవరులు. కవి. 5. 154.

ఉ. కొమ్మ మెఱుంగుఁ జన్నుఁగవకోల్తల భిన్నములైన యాత్మకుంభమ్ములఁ జూచి యాచవి సొబంగు తొడల్ దొడఁగన్ వగర్చు హస్తమ్ములఁ జూచి తన్మృదుపదంబులు పుష్కరమూన వ్రాలు చా, గమ్ములఁ ద్రోవ బాల గజగామిని యన్ బిరుదంబు గైకొనెన్. కృ శకుం. 2. 16.

2. (సం. శోభ) ఒప్పిదము.

సీ. .. ఘన భర్తృహరి శతకత్రయంబునఁ బ్రతి శ్లోకంబునను వింతఁజూపు సొబగు...దశా. 1. 43

సీ. రత్నంపుఁ జిలుకలు రాయంచప్రతిమలు, పసిడి పువ్వులబ్రాత పనులసొబగు. కళా. 2. 15

కం సుబలతనయ గుణమహిమన్, ప్రబలిన తన కుచారధర్మపాలనశీలన్. సొబగొంది వన్నెఁదేఁగా, విబుధస్తుతుఁ డవ్విభుండు వెలసెన్ ధరణిన్. రాఘ.

(భారతార్థమున:- సౌభాగ్యము, సుమంగళియగుట, రామాయణార్థమున ఒప్పిదము రెండర్థములందును సరిగా - సొబగొంది = ఒప్పినదై అని వ్యాఖ్యానము)

3 సౌభాగ్యము.

వ. శాంతి - సొబగు. కాశీ. 3. 185.

4. విధము, శోభ.

వ. మానధనుల చరిత్రంబు సొబగున నకల్మష జీవనంబై భాగ. 10 స్కం. పూర్వ 765.

వ. బ్రహ్మలయందు భృగువు సొబగున సిద్ధులయందుఁ గపిలునిశీల భాగ. 12 స్కం. 48.

సొబగు విశే. సుందరము.

సీ. హరినీలములు చాయ నతిగోళమ్ములు సొబగుగాఁ, కన్నీటిసోన గురియ. హర. 3. 92.

సొబగుఁడు వై వి. 1. చక్కనివాఁడు, (ప్రకృ. సుభగః) అందగాఁడు.

సీ. స్వర్గార్థి...దీనిఁ దగిలించి తగులక తాన ధైర్య వంతుఁడై యున్న సొబగుఁ డెవ్వండో జగతి. కుమా. సం. 7. 846.

ద్వి. చందనసిద్ధికై సొబగుఁడు మఱియు, మానిని తోడ నవాఙ్మానసగోచరానంద మొంది యొయ్యన యనివార్య కేళులఁ జెలిఁ గఱఁగించి తా గఱఁగి. మృత్యుంజయ 3. 86.

తే. పద్మకోశాభినయహస్తపల్లవంబుఁ జూపె నొక మచ్చెకంటికి సొబగుఁ డొకఁడు. శృం. నై. 6. 135.

2 విటుఁడు, పల్లవుఁడు.

మ బలియుండా సొబగుఁడు భావభవదర్ప భ్రాంతుడై వచ్చి. భార. విరా. 2. 281.

సొబగుఁడు విశే. చక్కనివాఁడు, రూపరి, అందగాఁడు

కం. వామాక్షి నీకుఁ గుశలమె, నీ మన సెవ్వారి యందు నిత్యప్రేమ ,బై మెఱయునట్టి సొబగులు, నీ మగలేవురకు నిపుడు నెమ్మదియె మదిన్. భార. విరా. 6. 120.

సీ. వీఁడె గోవిందవివింశతి యాతండు సొబగుండు మెలఁతలు సుట్టునెపుడు. భార. స్త్రీ. 2. 60.

సొబగుమించు అ క్రి. శోభిల్లు.

సీ. వింజాతటీవని విగళత్కరండ ప్రసూన పఙ్క్తుల తోడ సొబగు మించి.

గీ విమల కైవల్యపదము శ్రీ విష్ణుపదము. ఇందు. 1. 45.

సొబగుమీఱు ఒప్పు

సీ మకరందనిష్యంద మందారమాలిక కబరీభరంబున సొబగుమీఱ. విక్ర. 1. 8.

సొబగులాడి వి. అందగత్తె, స్త్రీ

తే. గీ. పూన్పె మణిభూషణము లొక్క పువ్వుబోణి, చూపె ముకురంబు సతి యొక్క సొబగులాడి. చంపూరా. 3. 115.

సొబసు వి. బడబచూలు. అం. భా. (శ. ర.)

సొమరు దే. అ. క్రి. వికాసము తప్పు, వెలవెలఁబాఱు.

తే గీ. పుడికివైచిన మవ్వంపుఁ బొఱయపోలె, వాడి సొమరుచు మేఁదీగ వందికంది ... కుమా. సం. 6. 660.

సొమ్మ వి. మూర్ఛ.

కం... అత్తులువ మొనవాలుచే క్రక్కలియని యొక బొడిచి సొమ్మపాలుగఁ జేసెన్ అ. రా. యుద్ధ. 263.

చం. అడిదము వ్రేటునం బఱియలైన శరీరము నందు నెత్తురుల్, సొడసొడఁ గ్రమ్మ నెమ్మనము సొమ్మలు పైకొన మూర్ఛ లొక్కటై, నిడుగలు గాఁగఁ బ్రాణములు నిల్వక తల్లడిలంగ. హరి ఉ. 4. 28.

సొమ్మగొను అ. క్రి. మూర్ఛిల్లు.

కం. నొప్పిపడి వాఁడు దద్దయు, నుప్పర మద్రు వంగ నార్చి యొక వాలుండూ, వప్పాలము ద్రిమ్మరి పయిన్, గుప్పున వడరింప సొమ్మగొని యుండునెడన్. అ. రా. యుద్ధ. 191.

సొమ్మఁబోవు అ. క్రి. (సొమ్మ+పోవు) సొమ్మసిల్లు, మూర్ఛనొందు.

చం. వెదకితి మెల్లచోటఁ బృథివీసుతఁ గానమ యింక నేమిసేయుదు మని సొమ్మఁబోవు మఱి యొయ్యనఁ దేఱు విషాదమొందు. భా. రా. అర. 2, 601.

సొమ్మల వి. సొమ్మసిలుట.

కం. అనయము నెమ్మనమునఁ బాయని సొమ్మల పేరు మూర్ఛయనఁగాఁ బరగున్, దనరెడు నింద్రియ గుణనష్టన వైకల్యమున నెఱుఁగఁ దగుఁ దజ్జ్ఞులకున్. కావ్యా. 2. ఉల్లా. 82 ప.

సొమ్మలఁబోవు దే. అ. క్రి. మూర్ఛిల్లు.

పతిసొమ్మలఁ బోయె రథోపరిస్థలిన్. దశకు. 2. 66.

సొమ్మలుపోవు అ. క్రి. (సొమ్మలు+పోవు) రూ. సొమ్మవోవు. మూర్ఛిల్లు.

వ. కుఱియు వానజల్లు పెల్లుగ శిమ్మఱుగాని సొమ్మలు వోయి గోకులం బాకులం బయి. భాగ. 2. 186.

వ. విద్యుల్లతా విలోకంబున రిమ్మలు గొని సొమ్మలు వోవుచున్న లేఁగలు. భాగ. 10 స్కం. పూర్వ. 534

ఉ. ఉమ్మలికమ్మునన్ సొలసి యుస్సురి మెల్లన బ్రాలుఁబాన్పుపై... సొమ్మలు వోవుటన్ సఖులు చూచి భయంబడఁ గాసువడనే. కుమా. సం. 5. 632.

సీ. కనుఁ దెప్పపోటుఁ బడి రక్తమిమ్ముగా వడిసి సొమ్మలు వోయి ప్రాలుచోట...కుమా. సం. సం. 11. 702.

చం. హలధరుఁ డేసె హంసు బదియమ్ముల నైదిట నేసె హంసుఁ డాహలధరు నాతఁ డాశరము లైదిట నైదిట నాఁగి రేఁగి మొక్కలమున నాంసం బొకటిగాఁడఁగ వానిలలాట మేయుటున్, సొలసి యతండు తేరిపయి సొమ్మలువోయె నచేతన స్థితిన్. ఉ. హరి. 4. 242.

ఉ. ... గాఢతరక్షతిఁ దూలి నేలపై, జానులు మోపి మాగధుఁడు సత్త్వముఱంబడి సొమ్మవోయినన్. హరి. ఉ. 1. 178.

వ. తన కొడుకుల గెలుపున నాసమాలుటం జేసి అ॥ సొమ్మవోయి పడిన సుదతు లాక్రందన, రవముతోడ సత్వరముగ నెత్తి, యా నృపాలు సెజ్జయం దిడి మెలపున, శిశిరవిధులు సేయ సేదదేఱె. భార. ద్రోణ. 1. 95.

కం. బలుఁడు గదఁ బూన్చి ధ్రువునదు, తలవైచిన సొమ్మవోయి క్షణమాత్రన్, దెలిసి. హరి. ఉ. 10. 62.

వ. భీషణశక్తి వైచిన నొడిసిపట్టి మగుడఁ దద్వితుంబు లక్ష్యంబుగా వైచిన నప్పాటున నమ్మేటి మగండు సొమ్మవోయి తేరి పయిఁబడినంగని. హరి. ఉ. 6. 18.

తే. పొదవి నిడు వాలుగొమ్ముగాఁ బొడిచి యెత్తి, ధరణిపై వైచి వెసపట్టి ఖురపుటములఁ, జిమ్ముటయు దవ్వగాఁ దూలి సొమ్మవోయిం పడియె నాతఁడు చూపఱు భయము నొంద. హరి. పూర్వ. 6. 150.

చం. అలులకు నుల్కు ... నిండు వెన్నెలఁ గని

సొమ్మవోవు ధాత్రీధరనందన కామువేదనన్ కుమా. సం. 7. 683.

తే. గీ. అనుచుఁ గడలేని మక్కువ నలచి యలఁచి
సైఁపఁజాలక యా రాచచిలిచెలుంగు, నేలఁబడి
సొమ్మవోయి జేజేల ప్రోలి, కేఁగెనట రాముఁడును
ద్రోవ నేఁగి యేఁగి. అ. రా. అయోధ్యా. 99.

సొమ్మసిల్లు అ. క్రి రూ. సొమ్మసిలు, మూర్ఛిల్లు.

మ. అనిశం గాలినతూలము ల్పైవులలో నంటించి
వశ్లైన నూఁదిన పెందిమ్ముగ సొమ్మసిల్లి మఁగుడ
న్వేతేరి. సారంగ 2. 99.

సీ. మాకుఁ జూడఁగ సొమ్మసిలి పడ్డదిగాని, తెగ
టారఁ జచ్చుట తెలియరాదు, కావున నీపాతకం
బసివోవ జాహ్నవిఁ దెచ్చుటకుఁ బ్రయత్నంబు నీవు
చేయుము. వరాహ 10. 45.

తే. గీ. అనుచుఁ దన తొంటిరూపుఁ జూపిన వడంకి,
యన్నుతలమిన్న బెబ్బులిఁ గన్న లేడి, జోటియుం
బోలె నేలపై సొమ్మసిలినఁ. జూచి యవ్వైరజపు
రక్కసుండు వేగ. అ. రా. అరణ్య. 6. 1.

చం... దానవవీరుఁ డస్త్రధారలు దొరఁగంగ సొమ్మ
సిలి రౌద్రరసం బొదవంగఁ దేటి. భా. రా.
యుద్ధ. 1750.

చం. జడిసిన చిన్నగుంపు నొకసారియు బ్రింగమి
సొమ్మసిల్లి ప్రమాదపడనగుబ్బాని నొల్లని డబాయని
కిన్. శుక. 2. 458.

"డిల్లవడి మెల్లన సొమ్మసిల్లిన" నీలా. 3. 32.

వ. ఆరామ .... సొమ్మసిలం బోయి తేచి వసం
తునిం గనుంగొని. హర. 3. 93.

"అళుకుఁ జిడిముడిపడు సొమ్మసిలు దటమ్ము లేక
కన్నీరు నించు. నీలా. 2. 85.

తే. గీ. మోదమున నైదు తూపుల పాదుషాహు,
తమ్మిదోదుమ్మిఁగొంది డెందమ్ము గ్రుమ్మి, క్రమ్మ
కాని దొమ్మి సేసిన సొమ్మసిల్లి, యమ్మహామహుఁ
డిట్లను నెమ్మనమున. ఉ. రా. 7. 458.

ఉ. క్రౌంచ విభేదశాలి యగుస్కందుని చందముఁ
జెంది ముందెన. క్రుంచరిరాజు పేరురము గాడఁగ
ముద్గరమెత్తి వ్రేసి నొప్పించిన సొమ్మసిల్లి ధృతి
పెంపునఁ దెప్పిలి వాఁడు రాజనిస్నంచెర నేఁడు
దండకదర్పచతిరోషకషాయితాడుఁడై. ఉ. రా.
4. 67.

సొమ్ము వి 1. ద్రవ్యము, ధనము.

ఎ. గీ. కురుకుమారుల నలి భ్రమింగింపనకు మొదల,
సొమ్మునకు నాసపడఁ దగదమ్మ వారి, పాలు
వారలతోఁగూడి బ్రదుకు మనుము. భార. ఉద్యో.
1, 376.

సీ. అవనీశ త్రిదశేంద్రుచూపు బరికన్యాగండ
పాళిద్వయా, నవలావణ్యసంబుఁ గొల్లగొని
యంతం జెంత ఫాలపు రాజు విలోకించి చలించి
కైకొనిన యా సొమ్ముల్ల ఘర్మాంబుకైతవ
మొప్పన్ వెసడించి తుటెఁ గబరీతాపింఛకుంజాం
తమున్. మను. 5. 82.

వ. ... దక్కె సొమ్మని ... ఆము. 4. 35.

గీ. జెరసి చేఁదప్పిపడ్డ సొమ్మరసినట్లు. హర. 2.44.

"ఎఱమి వల్వలును సొమ్ములు నొసఁగు" నీలా.
1. 40.

సీ పరుల సొమ్ముల కాసపడెడు వారు. శృ. నై.
7. 52.

ఉ ... నీ, సొమ్మది యెంత యంతయును. పకరు.
5, 62.

తే. సొమ్ము గోరిన యంతన సుఖముగలుఁగ, దది యు
పార్జింపఁగా సిద్ధియగుట నిజమె, కలిగెనేసి యనేక
చింతల నొనర్చు. భార. శాం. 4. 47.

2 అధిన వస్తువు, హక్కు.

సీ. అత్యద్భుతములైన యిమ్ము సొమ్ములు కుటిల
మార్గమునఁ గైకొనఁగ వచ్చు. విక్ర. 4 113.

కం. రమ్మనుమా తమ్మునిఁ దన, సొమ్మును మా
లంక. ఉ. రా. 2. 24[illegible].

ఆ. వె. అతఁడు విత్తశుల్క యగు రాబసుకు వట్లు
దవదు, సొమ్ముఁ జేసికొని ధృశప్రకాశితాన్మ,
వంశుఁడై శోభిలెను మామక సదృశ ప్రమోద
మావహిల్ల. రాఘు. 2. 57.

సీ. తెంతే యిదియేమి యొకరి సొమ్మొ. పారి. 4. 58. (సొక్కు)

ఉ....కొమ్మ సీ, సొమ్మని వజ్రమిచ్చి మధుసూదనుఁ డాలకు పీ దలంచినన్. పారి. 5. 59.

తే. అస్త్ర విద్యంబుఁ జెటిచె నట్లగుట వీఁడు, పొద్దు మారొక్కని మానంబుఁ బ్రాణముఁ గొను, దనకు సొమ్ముగ దక్కించుకొనగ లేమి, యెల్లవారికి నెంతయుఁ జెల్లె మధిప. భార. ఉద్యో. 4. 234.

ఉ. ఏకడ సర్వభూత దయయే తమ సొమ్ముగ దీన మానస వ్యాకులతాపనోదన ధనాఢ్యులనన్ విల సిల్లి రేపున్ పాండురంగ. 4. 265.

కం. విని నతఁ డెన్నిధానముఁ, గనుఁగొన్న దరిద్రుఁ బోలి ఘనుఁ డాజయకే, తనుఁ దలతలో దరిమణి, తవ సొమ్మని తలఁచి యతులిత త్వరమతియై. శుక. 1. 330.

కం భండారముతో హయమద శుండాల ఘటాళి దనదు సొమ్మై. ఆము. 4. 287.

ఉ. ఎమ్మెలు సెప్పనేల జగ మెన్నఁగఁ బన్నగ రాజశాయికిన్, సొమ్ముగ వాక్యసంపదలు సూఱలు సేసిన వాని. భాగ. 6. 12.

3. ఆభరణము; తొడవు.

సీ మణుల సొమ్ములు మేన మట్టు పఱిచి మను. 6. 5.

ఉ వేల్పుమ్రాని పూవుఁ జేసిన సొమ్ముఁ బంకములఁ జేర్చి వధూమణి నాదరించుచున్. పారి 5. 42.

ద్వి నా సొమ్ములను నీవు నగచరాధీశ, నీసొమ్ము లని చూడు నీదు చిత్తమున. రం రా. ఉ కాం. 4. పు. 27. పం.

వ. ఆన మేఘగాంభీర్య నాలోకించి యిబ్బాలికలు మన వాలకపు సొమ్ము లందు సేవేసియు సహారించుటకు నర్హాడుచున్న వారు మీర శౌర్యము దృ నెచ్చరిక గనిపట్టుకొని యుండుఁ డనుటయు. ప్రభా. 1. 107.

కం మురయూనిర సంగతిఁ జూతలతిక లంకూర జాలదోహ్యానసహితై, యబయిన సడలించిన సొమ్ములకై వడిఁ బాండు పత్రములు వెసఁ జాఱెన్. పార. 3. 47.

ఆ. వెన్నదియొక్క గిత్త నాగులు సొమ్ములు, చేదు మెడను బునుక చెరుబూది, నుదుట సరలు గొన్నదురాక లెదఁ గల్గు, నయ్య యొరపు దెలుప నలవియగునె. చెన్నబ 4. 39.

ద్వి. సూర్యుండు ధరియించి సుమతి భజించి, సూర్యక్షవ్ర మన వనసొమ్ముగాఁ బడసె. పండితా. దీక్షా. 19, పుట.

చం సొంది విచిత్రచిత్రముగ సొమ్ములు సేయ నతఁడు నేరిచెన్ హంస. 2. 182,

ఉ కాంచకళావసౌళి దినకాంతి హసంతికలోన యామినీ-బాలకు సొమ్ముసేయుటకు భాస్కరుఁ డన్ కనకంబు గ్రాఁచి కల్గో వతివరాంతరము లోనిడఁ దోఁచిన ధూమ ఘన్ తమో, జాలము పర్వె చాంవలచాడ్పునఁ దారలు పొల్పె నెంతయున్. హంస. 1. 117.

ఉ. హెచ్చిన మైత్రిఁ బద్మినుల కెల్లి ఘనాత్మయ కాఁకుండు సొమ్ముచెచ్చ వడంగఁ జేయుటకునై... ఆము. 4. 14.

గీ. చిలువ సొమ్ములు వినాడి చెలువు మెఱయ, ఉలిపి నవరత్న భూషణంబులు ధరించి. జాహ్నవి. 0. 18.

4. గోధనము, ఆభరణము.

సీ. దొడ్డిపట్టుల గొప్పకొఁసానుల యొడళ్ళ సొమ్ములు, సొమ్ములు సొంపు నెఱప. (ఇది రెండర్థములకు నుదాహరణము). శ. ర. అచ్చు బాల. కాం.

5. అలంకారము.

తే. శ్రీ కదలిఁ బోడమిన సిగ్గు చొక్కంపు గెంపు. కొమ్మనాఁడు నెమలి కుంచె సొమ్ము వాఁడు. రాజ వాహన. 1. 71.

వ. వగ కొలుకు భాగధగ్యపు. జిగి గుల్కెడు నుబ్బి

గర్విపిస్త్రీపు గుబ్బల్ నిగనిగలు గులుకు కొప్పును నాగసం దలీసులు వారి సొమ్ము సేసికొనెన్. హంస 1. 8[illegible].

6. కానుక.

సీ. నెలవెఁ బో బ్రాక్షుపు మన్నించి చాకని మీఁగు, పరికింప కీసొమ్ము పట్టు వెట్టు కళా. 2. 71.

సొమ్ముఁజేయు అ. క్రి. లాభపడు?

కం. బంగరంబెపు వలపంతలఁ, జెలు పంతయు నేరి. సొమ్ముఁ జేసెనో కోయా, ఇక్కనఁ దగిలిన వానికి., దలపున లవలేశమైన దయ లేదే మో. కుమా. 3. 87

సొరంగము వి గుహాకరె తొలిచిన రంధ్రము.

సొరకాయ వి అనపకాయ.

సొరకాయలు కోయు అ. క్రి ప్రగల్భములాడు.

సొరగు అ. క్రి లీనమగు, ప్రవేశించు.

సీ. హంసలార ఋతువానరులార యమున కిన్నరు లార కావరే సొరగకుఁడ. ఉత్తర హరిశ్చం. 2. 125.

సీ. వెలయునీ వెన్నెల తెఱపున జాముల చూపు చీఁకటి చొచ్చి సొరగకున్న, గీ. ముడిఁగి పోరె మన్మథున కగ్గమై పోరె, చాలఁ గొంకు వోరె తూలిపోరె. నృసిం. హ పు 2. 75

కం. కసువున సొరగునగరమున, నొగరు శిలంబు మీఁద నిడి యూవంగన్, వెస నెగసిపోక నిలిచిన వసునఁ దృణగ్రాహియనఁగ వచ్చును చూనిన్. రత్నపరీక్ష 69.

సొరదోఁకి విశే. దురాచారుఁడు.

వర్ణ సంకరమును వాకుల తల్బి బ్బ సొరదోఁకి తన ముకు సొగియు దండు. భల్లాణ. 1 ఆ.

సొరవు విశే. కృశము, సన్నము సొరవగు=కృశించు చిక్కు.

మ నెఱవయ్యె న్నదనానలంబు వరుస న్నీరయ్యె నాలేపముల్, సొరవయ్యెన్ దనువల్లి బాణ సుత కున్ సోలింతలం దూలుఁ గన్. ఉ. హరి. 5. 100.

సొరబు విశే కృశము.

ద్వి. సకల లోకములు భస్మము సేయు విషము నొక్క మాత్రలో రుద్రుఁడుని వినయట్లు, సొన్నలా పురి గాలి సొరబు గాకుండ మన్నించి యల్లను మంటఁ గల్గార్చె. ప్రభులింగ 1 ఆ. 87 పు. 6 పం.

సొరము వి (స. స్వరము) 1. అచ్చు, అ మొదలగు వర్ణములు.

కం. పదియారు ఱేకులందును, బదియారు సొరంబులుండఁ బరమ జ్యోతిస్స్వరమై సురముని వశమున్, బొదలు విశుద్ధమునఁ బొంకముగఁ బరి మళముల్. పాండురంగ. 4 72.

2. కంఠధ్వని.

సొరిది వి 1. క్రమము.

కం సొరిది ననాచారంబుల, మెఱు వగుచుం బ్రథమ పాదమునఁ గలి మహిమం, బెరుగును వర్ణము గలిసిన కరణిన్ వర్ణాశ్రమములు కర్తరిగల యున్ జై. భా. 8. 216.

తరలము. పరమ పూరుషుఁ డొక్కఁ డాద్యుఁడు పాలనోద్భవ నాశముల్, సొరిదిఁ జేయ ముకుంద పద్మజ శూలి సంజ్ఞలఁ బ్రాకృత, స్ఫురిత సత్వర జస్తమంబులఁ బొందు. భాగ. ప్ర స్కం. 60.

ద్వి సొరిదిఁ జెంపెసఁగు రాజుల దేవు లెల్లఁ, బరు వడిఁ గనుఁగన్నఁ బనులు గావింప. హరిశ్చ. ఉత్త. 266.

కం. తరుచరనిశిచరవగురుకు, దురము పరోషహత శిరము దుష్కరము మరుత్తరణి ప్రమోదకర మున్ సురమునికి నదృష్టచరము సొరిదిం గలిగెన్. చంపూ. రా. 8. 98.

సీ అందంద నవనిధానాధిదేవతలును సొరిది బంగారు పీచోపు లడరఁగ. హర. 7 77.

కం. పురి వజ్రఖచితమణిగణ, సురుచిరదీధితుల వలన సొరిదిని దివియల్, సరకుగొన రెట్టిరాత్రులఁ గర మరు దప్పురము కోటకావలివారల్. విక్ర. 1. 63.

సీ. సోమేశ్వరుం బంద్రుఁడు సొరిదె మూఁడవ తీర్థ, మెందేనినఘము లిట్టింకు లింకు. భీమ. 3. 66.

ఁగడ. సొరిది మధువృష్టి వంజులకములఁ దిలకములఁ గురిసెఁ జెదరుచు దేంట్లకుఁ గములఁ జిలకములఁ. రాఘ. 2. 6.

. వరుస, పంక్తి.

మ. సొరిదిం జెప్పినతీఁగ మల్లియలు. ఆము. 1 66.

తే గీ సొరిదిఁ గనుపట్టె హేమకుంభములు సెలంగఁ, బొడవుకత మవ సూక్ష్మమై పొల్చుఁ జూడఁ, బట్టణము కోటకొమ్మలపంక్తి గగన, మండల శ్రీకి సంపఁగిదండవోలె. ఆము. 2. 5.

మ. ధర కెంధూళులు కృష్ణరాయల చమూధాటీ గతిన్ వింధ్యగ,హ్వరముల్ దూఱఁగఁ జొచ్చి తార చటఁ,గాఁపై యుండుటం జాల వ,చ్చెరువై యెట్టని వింతచీకటులు వచ్చెం జూడరే యందు వే,సొరిదిం జొత్తురు వీరరుద్రగజరాట్శుద్ధాంతముగ్ధాంగనల్ మను. 1. 88.

3. శీఘ్రము

తే. గీ. చోద్య మప్పుడు భవరోగవైద్యుఁ డైన, యంబుజోదరు డాసిన యంతమాత్ర, నపగతాసాధ్యగదుఁ డయ్యె యక్షభర్త, సొరిది రుద్రులు నిర్ముక్తశూలురైరి. పారి 5. 11.

4. యుక్తముగా,

తే. మరుని నాళీకసాయకోత్కరము కరము, ధరముఁ దర మిడి మెరముశే యరిదిసొరిది, మరిదినవి మెట్లు తెగఁగోయ మరునదీర్ఘు,రంబుల జనింపవో శరాకరములు గావొ వసు. 2. 115.

సొరిదోఁకి విశే. క్రూరుఁడు, దుర్మార్గుఁడు, దురాచారుఁడు (శ. ర.)

సీ. (చెలికత్తె చిత్రపటము చూపి) సుదతి నీమది లోని సొరదోఁకి మదనుండు తన కొండు చోటంకఁ దడవుఁగాక, కాంత నీపలుకులు గరజాణ చిలుకల వెదకి నాలుకముల్లు విఱుమగాక. ఉ. హరి. 5. 141.

సొరుగు అ. క్రి. మూర్ఛిల్లు.

తే. గీ. (వర్ష) పుట్టలను దిట్టలను జెట్ల బొట్ల గట్ల, వంకలను డొంకలను బీళ్లఁ బాళ్ళ బూళ్ళఁ, గుప్పలను దిప్పలను మళ్ళ గుళ్ళ నూళ్ళ, దిరిగి యాహా! మందక సొంగి యఱిగి. హంస. 1. 169.

వ అని పలికి యశరీరవాణి యరుగ వెఱఁగుపడి రాకొమరుఁడు పైఁబైఁ బెరుగుసొరుగువన్ ధరం బడి పొరలి మొఱ లిడుచుండె. సారంగ. 3. 174.

కం. మది సిగ్గు వెఱికి త్రవ్వేయఁగ, మదనుఁడు మధురసము నించి మఱిపాతగలం, గదలింప నూఁగు పోలిక, సుదతికి మధుసేవఁ దనువు సొరుగఁగఁ బొచ్చెన్. కవి. 4. 159.

సీ. పొగసె దిక్కులు మెకంబుల యంగములు పెల్లై సొరిగెఁ బిట్టలు చెడఁదిరిగె మరుఁడు. (గ్రీష్మవర్ణనము) చంద్రాంగ. 2. 84.

కం అతను శరహతుల సొరిగెను, సతి విరహాతపస్సమాధిజనితవ్రత యై. వరసభూ. 3. 61.

వ. మరుమరీచివీచికల దిరిగి తిరిగి సొరిగి హరిణాంకోపలఫలకకులకలితాలవాల జాలమ్ముల నిండిన పజ్జ నలరుగొజ్జఁగినీటల నీరుఁ గొంతసేపు ద్రావుచు. అచలా. 2. 71.

తే. గీ. దరికొని వహించునక్కాఁకఁ దాళలేక, తెంలి మృగములు మృగతృష్ణకరిగి సొరుగు, మండు వేసవిఁ బంచాగ్నిమధ్యమునను, గుంభకర్ణుఁడు గావించె ఘోరతపము. ఉ. రా. 2 161.

మ. అనినన్ జిత్తము జల్లనన్ సొరుగు నయ్యంభోజపత్రాక్షి లో,చనగోళంబులఁ జిమ్మలై చిలుపలై జాలై తరంగంబులై, చనుదోయిన్ గొనబౌ కురంగమదచర్చల్ జోఁపొ నొక్క యొ,డ్డున బాష్పాంబుఝరంబు లుప్పతిలెఁ బోటుంబాటుగా నెంతయున్. మను. 3. 186.

తే. గీ. ఏ సుఖము నింక నేలని యెంచి యెంచి, నేత్రముల శోకబాష్పముల్ నించి నించి, సొరిగి పలుమాఱుఁ శయ్యపై నొఱిగి యొఱిగి, యఱియ విభుఁ జూచి లక్ష్మణుం డార్తుఁ డగుచు. ఉ. రా. 6. 344.

సొరుగుపోవు అ. క్రి. మూర్ఛపోవు.

శా. నిన్నున్ మించిరి సైన్యముల్ సొరుగుపోనీ దీన నా కేమియున్, విన్నంబాటు ఘటింపనేరదు. పి. శకుం. 3 132.

సొరుపు వి. సొరుగు. ఎండిన (యాకు), అట్టి సొరుగు

సొఱ వి. తుంబి, ఆనుగు (వ్య. వి.)

సొఱపుంగాయ వి. (సొఱము + కాయ) తుంబి, అనుగపుఁగాయ.

వ. కఠు బిన ధరియించిన యా సొఱపుంగాయ లోని భస్మ మిచ్చిన. హం. 1. 29

సొఱ్ఱ = సొఱ

వ ... చిటికి కంపలఁ గాచిన వెట్టి సొఱ్ఱతీవలు.... పంచ.

సొలచు అ. క్రి. 1 తగ్గు

కం. తలయూగతి నెరవలియై, సొలవక నెత్తురులు గ్రక్కుచును దైన్యముతోఁ, బొలుపఱిన కాశియాహిని, తెలుచవ నొక్క త వెలితి పీనుగుఁ జేసెన్ వి పు. [illegible] 6.

2 విజృంభించు, చెలరేఁగు

కం. అమరారి శిఖిముఖహతి, సుమనోగణ దర్ప మణఁగె సొలవక .. కు. సం. 10. 905.

3 వైముఖ్యము నొందు.

సీ. సొలవకు మదిగొ వచ్చునటన్నఁ బోలివాఁ డిటు వచ్చి యొంత రాకెంత యనుచు కువల. 5. 39.

సొలపు విశే. పరవశత కలుగునది.

మ. సొలపుం జూపులు బెళ్కు బేడిసలటంచున్ ఒట్టన కించి ... దశా. 3 54.

వి. పారవశ్యము.

ద్వి. పొలుపులై సొలపులై పూవిల్తువా మెలుపులై వలపులై మించు పాదములు. ద్వి. సారమ 3 188. పా

గీ. వారచొక్కులు బెక్కులు వారి వగలు, వారి వన్నెలు చిన్నెలు వారి సొలు,...... వారి వలపులు సొలపులు వశమె పొగడ ఉ. రా. 6. 166.

గీ. సొలపు వలపును గొలుపు నిచ్చలపుఁ దెలుపు, వగవు మల్లెల కొక వింతనయము దెలుపఁ, గోడె శాంద్రకు విరులమ్ము కొందు రెపుడు, పువ్వుల మ్మెడి ప్రోడ లాప్రోలిలోన యయా. 1 12.

2. శ్రమ, బడలిక.

ద్వి. నిలిచెద మిచ్చోట నీసమీపమున, సొలపు దీఱఁగ మునిసుతులతోఁ గూడి ద్వి. హరిశ్చ. పూ 1806.

ద్వి. ఇవియన్ని యేటికి నీ కౌశికుండు, అవిరి విప్రుఁడు గాక తిరిగెడు వాఁడు, సొలపు దీఱఁగ వసిష్ఠుని యింటఁ గుడిచి, తొలఁగిపోవుచు నెన్ని దొసఁగులు సేసె. ద్వి. హరిశ్చ. ఉత్త 446.

3 మూర్ఛ

[illegible] గడ. మితిలేక పరగెంతి మెలపులను సొలపులను, నతివ కెంతయు మఱచి వలపులును సొలపులును. రాఘవ. 2. 6.

4 దీనభావము.

చం. చిత్రగృహంబున నుండి పోవుచున్, సొలపున నీవు నన్మరలి చూడఁ ద్రికుద్ధిగ నేలితంచు నే వలరతిఁ గాని భావజుని కగ్గము సేయు టెఱుంగ భామినీ వసు. 4. 64.

5. పంక్తి.

చం. తెలిమగఱాల కంబములఁ దీఱిన బంగరు కీలుబొమ్మగుం, పుత్తడి మెఱుంగుఁ గొప్పు సొలపుల్ మొలిపించెడు కప్పురాలలో, పలఁగల కల్వచప్పరపు వన్నెలఁ జెన్నగు నొక్క మేడలో. ఉ రా. 1. 317.

లయవిభాతి .. వెన్నెల, యలపులకుఁ బాంథపథ సొలపులకుఁ గ్రమ్మకొను తలఁపులకు మున్మరపు వలపులకుఁ జెల్వె, న్నెలలకును గొమ్మగను కలలకును జొత్తఁదగు మలలకును గోర్కులను వలలకును లోఁగున్ యయా 5. 104.

6. విధము.

వ. మరుని మెఱుఁగమ్ములు తమకు హస్తగతమ్ములై యున్నవని తెలుపు సొలపువఁ గనకపుండ

రి॥ శాండంబులంబోని బంగరు కోలలు శేలం బూని. ల. వి. 1. 74.

సీ. నగవు వెన్నెలజాలు మగజాలపిడివాలు సొగసు సొమ్ములడాలు సొలపువెలయ. చెన్న. 4. 264.
7. విలాసము.

సీ. చెమటచేఁ దిలకమ్ము చెదరెనోయని వింత సొల పుతో నద్దంబు చూచి చూచి కువల. 4. 98.

కం. కులుకు నెఱవంక కన్బొమ, సొలపులనీయింతి వాలుఁ జూపులఁ జూడన్, వలరాజు వంటి వాఁడును, విలునమ్ములు వైచి దాసవృత్తికిఁ జొరఁడే. శశాంక. 8. 46.

8. మృదుత్వము.

సీ. తళుకు కెంజిగురాకు సొలపూను నీయంఘ్రి సూచిపై మెట్టిన సొంపు చెడదె. చంద్రికా. 5. 107.

9. దృష్టి విశేషము.

గీ. సొగసు తెలివాలునను సోగసొంపు తళుకు, బెళుకు చికిలి యొయ్యారంపుఁ బేరెముదుటు, సొలపు యంపు దేలింపు చులుకుటోర, కలికి బెదరెచ్చు చూపుల కలికిఁ జూచి. ప్రబంధ. 1. 106.

అ. క్రి. వెనుదీయు, జంకు.

చ. వలపులరాయ! యిచ్చిగురు వాతెఱకొమ్మ నలంచుటెల్లన, వ్వాలసుల బోనపుం దొరకుఁ బుట్టిన గాదిలి కూతురంచునో, సొలపక యాడు దానిఁ దెగఁజూచిన రోయరె నిన్ను నయ్యయో, తెలియవు నీకుఁ దండ్రి పగదీఱునె దీనిఁ గలంచినంత టన్. యయా. 5. 78.

సొలయించు స. క్రి. సొలయఁజేయు.

ద్వి. విలసించు నలయించు విలుమించు బోమలు, బొలయించి సొలయించి పొలఁతులవ్వేళఁ, గొంచ పట్టుటకునై కొంచనియంచ, గొంచ బోనీకువే యలివేణి వేణి ఆ. మ. క. 2. 115 పా. 18 పం.

సీ. అలయించు నొకవేళఁ బొలయల్క చిక్కుల సొలయించు నొకవేళ సొగసువగల. శశాంక. 4. 66.

సొలయిక వి. వైముఖ్యము.

వ. అలయిక సొలయికల నొక వింతయొయ్యారంబు చూపుచూపుల పసకుంజాల వసివాళ్ళు వాడిన క్రీడావతంసితకర్ణ నీలోత్పల దళంబులు కళా. 6. 224.

సొలయు అ. క్రి. 1. పరవశమగు

గీ. సొలసి మూర్ఛిల్లి యొక్కింత దెలియువారు, దెలిసి కైదువు లంకించి నిలుచువారు. భా. రా. యుద్ధ. 1449.

గీ. అతివ యాగతి నుపరతి నలసి సొలసి, యప్పళించుక వ్రాలె నాయకుని యెదను. దశా. 7. 163.
2. వైరస్యము నందు; వైముఖ్యము నందు.

చం. కలఁగెడు బంధువర్గమును గారియఁబొందెడు తల్లిదండ్రులన్, సొలయు సఖాజనావళులఁ జూచి విపక్ష పక్షోపహాసం, కలనముఁ గ్రోధదేవతకు గ్రక్కునఁ జేయఁ దలంచి ..హరి. పూ. 9 133.

రగడ. సొలయక జయించు నతిసుప్తియు నసుప్తియును. దెలిసికను నాత్మసుఖతృప్తియును జ్ఞప్తియును సీతా రా. 8. 111.

కం. సొలయక తూనిగలం గో,ట్టులఁ బెట్టితి నీవు నీ చిఱుతకాలము ... భార. ఆది. 4. 270.

గీ. అతిథిఁ బూజించు వేడ్క నాకగ్గలంబు, వెలఁది నీవును ననుకూలవృత్తిఁ దాల్చి, సొలయ కప్పని నడపఁగావలయు ... ... భార. అను. 1. 66.

కం. జననీ యిట్లగుటను మ,జ్జనకు పలుకు మీఱఁ గాదు సమకొల్పుధృతిన్, మనమున నగవకు మిట్టిట్టని సొలయకు రాజువలన.... భా. రా. అయో. 66.

2. వెనుదీయు, జంకు

చం. పొలసుగవుల్ గడుంగదురఁ బొట్టఁబుఁ గగ్గి నటంచు నార్చుచున్, సొలయక వచ్చుతాటకఁ గనుంగొని రా జడదారి రాముతోన్. యయా. 2. 7.

గీ. ... నిదిగో వచ్చెదఁ బదఁపడి. యని సొలయు సీత త్రోవలోఁ జనుచునపుడు. దశా. 6. 18.

4. మిక్కిలి యలసటనొందు, బాధపడు.

మ. సొలయున్ జూచు నగున్ బయల్ పలుకరించున్ బల్కు నూకొట్టు బిట్టలుగున్ మ్రొక్కు...చంద్రా. 3. 4.

సీ. పవలెల్ల దీప్తికాంబువుచల్లు పోరాడ సొలసి మృణాళికోజ్జ్వలములైన, బాహువుల్ తమదు కూర్పరముల కెదురుగా మలఁచి మూఁపులఁ గరతలము లునిచి. ఆము. 2. 61

చం. సొలసి తటిల్లతాంగి బిగిసూపు వెలుంగలచేఁ గలధ్వనుల్, గలకలకంఠులన్ గదిమి ... వసు 3. 67.

గీ. అచ్చరలు దక్కఁ గలవార లలసి సొలసి, ప్రాణముక్తియ యుక్తిగా ననుమతించి ... నైష. 3. 26.

కం నీవేమిచేయు దింకను, నీ వలనన్ సొలయ నేను నిను వేడెద సద్భావమున నాదుకోరిక, గావింపుము సమ్మదమున గాంవమూరన్ భా. రా. బాల. 488

5 మూర్ఛపోవు

గీ. సొలసి మాటాట నుంకింపఁదలఁచి మోము, దేఁకొని చూచునపుడ కన్నీరు వొడమె. మనుచ 3. 9 .

కం. అనునంతట నయ్యంగన, యనయముఁ బ్రబల మగునట్టి యంగజ తాపంబున నుస్సురుస్స రనుచుం, గనుఱెప్పలు దేలవైచి కడు సొలయుట యున్. కళా 6. 249

గీ. ఆయదూర్వవాసు వైవంగ నది వెరవున, నొడిసి పట్టి యాబలియుఁ డత్యుగ్రశిల, మగుడ నతనిన వైచె నమ్మగధపతియు, సొలసి వేగ యాలోవన తెలిసి నిలిచి హరి. ఉ. 1 120.

6. విసుగుపడు.

చం. సొలయక యెల్లదేశములఁ జూచితి వందుఁ బ్రసిద్ధులైన రాజుల . భాగ. ఆది. 7. 3.

చం. పులుఁగులఁ జూడమే యొకద బోధము గల్గియు మోహ మెట్టిదో, సొలయక యాకటన్ నవయుచున్ జని మేఁపొగి తెచ్చి తెచ్చి....మార్క. 6. 30.

7. ఒప్పు

సీ. ఇనునితో జోడుగాఁ దవరెద ననుచునో యుగ్రరూపస్ఫూర్తి యొనరుచెల్ల, సోమనామము దాల్చి సొలసెద ననుచునో వేడి వెన్నెలలచే వేఁచుచెల్ల. కృష్ణ 4. 84.

8. వ్యాపించు.

సీ ఇవిపొత్తి సొలసిన మృగనాభి మృగినెత్తురులు గప్పళించిన నెలవులయ్యె. రా. వి. 3 57.

9. పరిమళించు, వలచు.

సీ. ఇంచువిల్తుఁడు ప్రయోగించు వాల్తూపులు సొలసి యొండొరుఁజూచు చూపులెల్ల. ఉ. రా 6. 166.

సొలుగు అ. క్రి. వళించు, తీఱు.

కం. ఋభులోక విభుని యంతటి, శుభలక్షణ లక్షితునకు సొలిగెనె నహుష, ప్రథవాపప్రథ యిప్పటి, కభిమానం బెడలుకంబె హైన్యము కలదే ? రంగా. 2. 240.

సొలుపు(ల్పు) వి. 1 గర్భిణీ స్త్రీ లక్షణ విశేషము.

కం. అలపున్ సొలపున్ వేసట, తలఁపున్ జన్మో నలవలుపు తమమధ్యమునన్, బలుపున్ మై తెలుపున్ జెలి, పొలుపున్ గాంచి గుసగుసలఁ బోవుచుఁ గాంతల్. ఉ హరిశ్చ. 2. 92.

2. విధము

చం పెదవుల కెంపులున్ మదుటఁ బేరిన కప్రము సొల్పుఁ జూపులున్, నిదురలు లేమిఁ గన్గొనల నిండిన జాజు లెలర్పుచుండఁగా ... యయా. 4. 149.

కం. వేల్పు చెలి మెట్టులత్తుక, చాల్పున్ జాల్ పువ్వు బంతి జారెడు సొల్పున్, సొల్పువిరులొత్తు సెజ్జలు, వాల్పడ వాల్పడఁతిఁ గూడు వలనున్ దెలిపెన్. అచ్చ. భారవి. 2 28. పా.

సొవ వి. సవ్వడి.

గీ. ఇరుగుపొరుగుల దంపతు లేపు రేఁగి, సంగమ
క్రీడలోలాడి సరసమాడు, సొవసొవలు విన్నమాత్ర
మస్పురుమటంచు, మన్మథుని శారి గొత్తెయై మగువ
దలఁతు. హంస. 5. 158.

సో

సోంకించు స. క్రి. సోఁకఁజేయు.

ద్వి. సోంకు పోంకములుగా శ్రుతిపుటంబులకు,
సోంకించి మాయున్న సుఖమెల్ల నడిగి. ద్వి. భార. విరా. 3. 52. పా.

సోంకు సోఁకు, వి. స్పర్శ, తాకుడు.

కం. పోంక నళినీ రజస్వల, సోంకున దోషంబు వాయ సూర్యుఁడు గళితా, శంకను సపరాం బుధిలో, గ్రుంకెనొకో యనఁగఁ బ్రొద్దు గ్రుంకుడు నంతన్. కు. సం. 8. 89.

ద్వి సోంకు పోంకములుగా శ్రుతిపుటంబులకు,
సోంకించి మాయున్న సుఖమెల్ల నడిగి. ద్వి· భార. విరా 3 52. పా.

సోఁకించు స. క్రి. సోఁకఁజేయు, తగిలించు; కొట్టు; తాఁకించు.

సీ. తరళాక్షి తనులతఁ దనసుందరాంగంబు సోఁకించి సంస్పర్శ సుఖముఁ బొందు. మార్క. 5. 126

మ. జలజాప్తోగ్ర మయూఖపుం జెకుముకిన్ సప్తాశ్వ కాంతోపల,మ్ముల సోఁకించి తదుద్గతాగ్నిలవముం బోధించి ... శుక. 3. 449.

వ. గదలు సోఁకించియు ... ఉ. హరి. 3 70

సోఁకు స. క్రి. 1. స్పృశించు, తాఁకు.

శా. బేటం బేటముగా నిభంబు కరిణిం బ్రేమం బుతోఁ జేరి ... వరాంగములు సోఁకుం బుష్కరా గ్రంబువం, దాటోపం బొవరించుఁ గూడఁ బ్రియఁ గామాసక్తి నాసక్తిమై. కు. సం. 1. 100.

సీ బరిమేని గరుడుని మురువడిమైనెక్కి పటపటమని పొరెవన్నె సోఁకి. వాల్మి. 1. 106.

మ పదియార్వన్నె పసిండి పట్ట మవనీపాలావతంసంబు నె, న్నుదుటం గట్టె లతాంగి యొత్తు కడవినుల్ సోఁక నేర్పొప్పఁగా. నైష. 8. 68.

సీ. విరహులమై సోఁకి వేడియౌ వెన్నెలఁ బచ్చి వెన్నెల నులివెచ్చఁ జేసి. పారి. 2. 48.

దం. నీ మెట్ట కెంటామరం బుట్టి చెవ్వారు మిన్నేటి నీరింతమై పోఁకఁ బున్నెంబు లెన్నేనియుం గల్గు... .. నీలా. 2. 41.

గీ. సుకృతహీనుల తనువులు సోఁకెనేని, కజ్జలము భావమున నొందుఁ దజ్జలంబు. విక్ర. 5. 70.

ఉ. ఎప్పుడు గౌఁగిలింతు వల యింతికుచాద్రులురంబు సోఁకనా, కప్పుడుగాదె సౌఖ్యపదమం దుట....శుక. 1. 30.

గీ. అకట యీతనియందు వమ్మయ్యె నాదు, శక్తి యుపలంబు సోఁకిన శస్త్రమట్లు. వా. రా. 2. 10.

ఉ. ఉత్కళమైన మంచి మనువొప్పెడు నాహయరత్న మెక్కినన్, గక్కసమేమి లేక రవగాలును జోడన యడ్డవేడెముల్, దుక్కు దువాళి జంగ నడలున్ గనిపించుచుఁ బోయిపోయిరా, జక్కడ వన్నె సోఁక నటు హా యనివం గదలెం జరిలునన్. సారంగ. 1. 82.

2. ఆవేశించు.

సీ. పరవధూటుల మైల పరిధానములు గట్టు చూలాండ్రఁ గొందఱు సోఁకుఁడనియు. వరాహ. 11. 131.

సీ. విరహామాలిన్య దుర్విధుఁ గాని సోఁకవు, కలి దోషమవె నీవు కాయజుండ. నైష. 2. 138.

ఆ అదియుఁగాక రాజ్యమన్మహో భూతంబు, సోఁకి నప్పు డెట్టి సుజనులకును, లేనిచీఁకుదనము లేని మూఁగతనంబు, లేని చెవుడు గొంతయైనఁ గలదు. కళా. 5. 290.

అ. క్రి. తగులు, సక్తమగు.

గీ. అనుపనీతద్విజుండును వాడుదియును, శూద్రుఁడును నీళులోకమాటు సోఁకఁ బెదవి, యంటునప్పుడె శుద్ధాత్ములగుట నిక్క, మనిరి ధర్మజ్ఞులైన

మహోక్షులెల్ల. విజ్ఞా. ఆచా. కాం. 54.

గీ. అడుగులొత్తెడు నప్పు డప్పుడ మిపడఁతి, గబ్బి గుబ్బలయంగరాగంబు సోఁకె, నవరు కెంజిగి చరణాంబుజములు, గానఁ బుప్పొడి యందురు మౌని వరులు దశా. 3. 151.

2. ప్రవేశించు, చొచ్చు

మ. అని యీరీతి హితంబు దెల్పు చెలివాక్యాం బింతయున్ సోఁకద, య్యో నిసాలోకనబద్ధకోశజల జాతేంద్వంశువుం బోలి య,వ్వనజాతాయత నేత్ర నెమ్మనమునన్... ఇందు 5 160

మ. ఒకమాఱెవ్వనిపేరు కర్ణములలో నొయ్యారమై సోఁకినన్, సకలాఘంబులుఁ బల్లటిల్లి తొలఁగున్... భాగ. స్కం. 9. 142.

కం. ఆఁకొన్న మృత్యువో వెలిఁ, బ్రాఁకిన లయ కాలరుద్రఫాలానలమో, యీఁకొనఁ దడవయ్యో డువది సోఁకినచో నెల్లఁ గాలుఁ దొరనిచ్చెదవే. ఉ. హరి. 3. 188.

3. ఘటిల్లు, రగులు.

గీ. కన్నెమరునకుఁ బూఁదూఁపు లెన్ని లేవు, కన్నె గేదంగివిరి కెనగావుగాక, సూవఱాణాళియాతికి దీనిగాలి, సోఁకినను గాదె తలయేటు సోఁకునెప్పుడు. వసు. 3. 145.

చం. సునియతి నిల్పు మానహాని సోఁకకయుండఁ గఁజేసి యుత్తటిన్. రాఘవ. 6. 21.

4. ప్రసరించు.

ఉ. శ్రీపతిమీఁది గీతముల ప్రేమవిపంచిక నంటఁ బాణిసం, తాపముసోఁకి మెట్లమయినంబు కరంగిన .... ఆము. 5 153.

5. ఆవేశించు.

ద్వి. సొలయక భూతంబు సోఁకినరీతి. ద్వి. హరిశ్చ. పూర్వ. 1. 495.

వి. 1. స్పర్శ, తాఁకుడు.

చం. గరుడుని ఱెక్కలం బొడముగాడ్పుల సోఁకునఁ దక్కువేలుపుం, దరువులుఁ బెల్లగిల్లి గగనంబునఁ గ్రోడన వెంటనంటిరాన్. పారి. 4. 65.

మ. .. నీబోటి యీ,శుకశ్రేణి పఠింతు నేఁడని మొనన్ సోఁకోర్చి వర్తించినన్. భాగ. 3. 655.

ఉ. ... సత్యభా, మా చతురుండు ద్విత్రిదివసంబుల లోఁ గణియింతునన్ దయం, జూచెఁ గదమ్మ యమ్మురుని సోఁకుల కుల్కకుమమ్మ నెచ్చెలీ రా. వి 4. 117

ఉ. సొద్దెపుఁదేఁటి ఱెక్కకొన సోఁకులచే రవళించు తమ్మిపూ, ముద్దెడమామి సద్దడరమోదుగునేజయుఁ గల్వకేడెమున్, గద్దువలాఁడు పూబొమిడికంబు దలిర్చి... ప్రబంధ. 1. 514.

సీ. పలుమాఱు సోమరిచలిగాలిసోఁకునఁ గదలెడు నీలాలకములు చూచి వరాహ. 6 52.

ఉ. జట్టులుచేరి లేఁతవిడి చెందొవ వ్రాఁత రుమాలు పున్ సిగం, జుట్టి యలందు కుంకుమపు సోఁకుల బంగరుతీఁగె రంగుని, ట్టట్టవ నీని జందెము భుజాగ్రమునం బడవైచి సీత్కృతుల్, దట్టముగాఁగ వింత వగలన్ మెయి మర్దనసేయు నత్తటిన్. కువల. 4. 107.

2. మేళవము, కలుపుట.

చం. సురభికురంగనాభి కలచొక్కపుఁ గుంకుమఁ గప్పి కుంకుమ, స్ఫురితమహోష్మఁ గప్పురపు సోఁకుల మానిపి కప్పురంపుఁ జ,ల్మిరి మెఱుఁగుం జవాది నెడలించి కదంబముఁ గూర్చి నెచ్చెలు, ల్దరుణికలంది రన్నియును దత్తనువాసనఁ బూవు గట్టుచున్. వసు. 5. 121.

3. కష్టము, ఇక్కట్టు.

కం. సోఁకోర్చువాఁడె మనుజుఁడు, తేఁకువ గల వాఁడె వంశతిలకుఁడు సుమతీ. సు. శ. ౭.

వ. మూర్ధాభిషిక్తుఁడు సోఁకోర్చి యిలకు నగు నలజళ్లు తీర్చినం గాక జన్మంబు సఫలం బగునె. ఆము. 4. 285.

4. రాకసుఁడు.

ఉ పాముగీము దోఁపఁ జాల్ చిమ్మి రెక్కొండ, వేల్పు సోఁకులొంద వెన్నుకడలి, చిలువతేలి చుట్టి చిన్నెతో నిత్తఱి, గట్టిమిన్న నొంయు గతిఁ దనర్చె. అచ్చ. బా. 2 29. పా.

సీ. మునుసోఁకుమూఁకల మోవనోపక...నీలా. 1. 70.

సోఁకుఁజుక్క వి (సోఁకు + చుక్క) మూలానక్షత్రము.

సోఁకుటింతులు వి బ. రాక్షస స్త్రీలు

గీ. సోఁకుటింతులు నలువంకఁ జుట్టియున్న, జనకతనయామణి వశోకవని భజించెఁ, గేసరితనూజ వాలాగ్ర కీలితాగ్ర, హుతవహా సంభవౌషధలతిక వోలె. చం. రా. 5 [illegible].

సోఁకుటొజ్జ వి. శుక్రాచార్యుఁడు.

ఉ. ఎల్లియ సోఁకుటొజ్జ యతఁ డేవఁ జేయును గూఁతు పెండ్లి.. యయా 4. 83

సోఁకుడు వి. 1 పిశాచము.

కం. నీవేమొ కొలమొనర్చితి, వీవగవది సోఁకు దగుచు నేచఁ దొడంగెన్. శుక. 1. 235

2 రాక్షసుఁడు.

సీ. ముద్దుగుమ్మకు శిలీముఖమయ్యెఁ దుమ్మెదయలి కుంతలకు సోఁకుడయ్యె గాడ్పు. రసిక. 4. 39.

సీ. జక్కులరాయిక్కఁ జొక్కి నెక్కటియుద్ది కడఁదిముక్కొటిక సోఁకుడుల దిగులు. అచ్చ రా. బాల. 8

3. ఆవేశము; గ్రహావేశము.

గీ గ్రాఁగియున్నది మిగుల నగంబు చూడఁ, గలవరించుచు నున్నది కలదొ యేమొ, సోఁకు దల్ల సన్న్యాసికే చూపవలయు, భామ నని పల్కె నా సత్యభామ నగుచు విజ. వి. 3. 65.

4 స్పర్శము, తాఁకుడు, దెబ్బ.

ఉ. దయ్యము వేలు పేరిడుచితంబగు సోఁకుడు సోఁకుసేఁతలో, నొయ్యనఁ దెల్పెఁ జాలు ప్రడి యుండు ప్రభంజన శక్తి యుండఁగన్. చంద్రా. 5. 10[illegible]

ఉ. మ్రొగ్గెడు పాదముల్ మనుల ముంచినఖేదము లెండ సోఁకుడున్, వెగ్గలమైన యూర్పులును విన్నని మోములుగానిపింపఁగన్. విప్ర. 2. 43.

సోఁకుడుతనము వి. రాక్షసత్వము.

సీ. గుదియఁ జేకొని తద్దఁ గుంటిపాటు జముండు. గుదిరె రక్కసుఁడు సోఁకుడుతనమున అచ్చ. రా. బాల. 68.

సోఁకుడుముడుఁగు వి. ఓషధి విశేషము (వృ. వి.)

సోఁకుదయ్యము వి. వాయువు, గాలి.

గీ. అపుడు రాముఁడు సోఁకుదయ్యంబువలనఁ, బొలసుమేపరితెఱఁగెల్లఁ దెలిసి కొంశ, నత్తమిలు మేటి దేవరయమ్ము దొడిగి, యేయుటయు నత్తి రూపరిపోయె మింట అచ్చ. రా. యు. 369.

సోఁకుదొర వి. రాక్షసరాజు (రావణుఁడు).

గీ. అడ్డుకొని సోఁకుదొరకుఁ బ్రహస్తు డనియె. అచ్చ. రా. యు. 39.

సోఁకులఱేఁడు వి. నైరృతిమూలఱేఁడు.

సోఁగు వి. సరము, హారము.

సీ. ఒకచోఁ బునర్వసు పూగె వృక్షపుఁ గొమ్మ సుడివడ్డ ముత్యాల సోఁగువోలె. కాశీ 1. 138.

గీ. కళుకు పొంబెళు చందురుకావిజిలుగు, పావడ మెఱుంగు చిన్నారిపైఁడి సోఁగు, గిలుకుటందెల బలురవల్ వలనమీఱఁ, దప్పటడుగుల నృపపుత్రి దనరె నంత. ఇందు. 2. 141.

సోఁపు వి. ఒకానొక సంబారపు దినుసు.

సోఁపుఁబిండి వి. చణకపిష్టము, సెనగపిండి.

సోగ విణ దీర్ఘమయినది, పొడవయినది,

సీ. వైమానికాంగనా సీమంతములఁ బొల్చు సోగ ముత్యపుఁజేరు చుక్కలనఁగ. దశా 1. 202.

చం. ... చందురు నునుసోఁగ వెన్నెలలతోఁ దులఁతూగెడు తద్గుణంబులన్ నైష. 1. 48.

చం. మలయసమీరణచ్యుత సమంచితపాండు పలాశలైన పాండుల నునుసోగతీఁగలు యదుప్రభునిన్ దలఁపించె ... పారి. 3. 50, రసిక. 3. 57.

వి. దైర్ఘ్యము, పొడవు.

సీ. కుచకుంభము లివేమి గొప్పవై నవికావు, కౌను సన్నఁదనంబు గాంచలేదు, నెమ్మేనసోగలు నిలిచి యున్నవిగావు, పలుఁదు లేమియుఁ జెక్కు విరుసు లేవు గంధ. 1. 134.

సీ. కేలిమై నొక్కట లీలఁ గ్రేళ్లుఱికెడు వాలుగు సోగల నేలుదెంచి. భార. విరా. 2. 83.

గీ. పుట్టె వర్జనకీనామపుత్రి మెఱుఁగుఁ, దీఁగె కైవడి రతిరాజు తియ్యవింటి, చేగపోలిక వెన్నెల సోఁగపగిది. వరాహ. 2. 110.

2. రేఖ.

ద్వి. సొబగొందు క్రొన్నెల సోగబాగునను, మలసి మండెడు పెనుమంటలలోన. ద్వి. హరిశ్చ. పూర్వ. 2876.

సోగచిలుక వి. ఒక జాతి చిలుక.

గీ. గనగనలు పికవిండ్లు సోగచిలుకలును, సింగములు పులిపిల్లలు జింక లేదుఁగములు మానిసి కోఁతులు...ప్రబంధ. 1. 135.

సోగలాగలు వి. కిరాతావయవ విశేషము.

సీ. మెడతెరువులు నల్లిపొడలు కాలికలు సోగలాగలు నిక్కు రాగికాళ్లు....ప్రబంధ. 1. 130.

సోగులు వి. బ. భక్ష్య విశేషము.

వ. ... అతిరసంబులు సుకియ లమృతకలశమ్ములు సోగులుఁ జక్కెర బుడగలు...ఆదిగాఁ గల భక్ష్యంబులు...హంస. 1. 105.

సోచ్ఛ్వాసము సం. విణ. (అ. అ. అ.). సంతోషముతోఁ గూడినది

సోడంబు వి. బ్రహ్మరంధ్రము, మాడపట్టు.

ది. సోడంబు ముక్కును మోడుగాఁ గోసి. బస. పు. 201. పా. 6 పం.

సోడు వి. బ్రహ్మరంధ్రము, మాడబట్టు. (చూ సోడుముట్టు).

సోడుముట్టు స. క్రి బ్రహ్మరంధ్రము స్పృశించు; తాఁకు.

కం. సిరగు తనువున దివ్యా, మోదము సాంద్రమయి సోడుముట్టెడు... భార. అను. 2. 452.

సీ. కనకహారశ్రీముఖలతో ....ముల్లోకముల సోడుముట్టెడి నవపుష్పదామంబు లదిపుష్పదంతపురము. కు. స. 7. 983

చం. దళమగు పచ్చకప్పురపుఁ దావులు పైపయి సోడుముట్ట ...విక్ర. 1. 133.

అ. క్రి. 1. అతిశయించు, తలమునుఁకలగు.

గీ. రమణితోడి సతతరతిరాజతంత్ర మోహమున రాజతంత్ర విముఖుఁడయ్యె. నవనిపతికి యోషిరనురాగవారాశి, సోడుముట్ట నోలలాడుచుండు. కేయూర. 1. 70.

2. వ్యాపించు.

సీ. తన కొప్పులోని కమ్మని పూవు తావుల సొబగు దిక్కులనెల్ల సోడుముట్ట. వి. పు. 5. 68.

గీ. అలరుగుత్తులు మకరంద మలక నెఱయ, విచ్చి సోడుముట్టఁగ వనవీథికలను, తరుణ భావంబు బొందించెఁ దరులలతల, నభినవంబైన నవవసంతాగమంబు. పి. శకుం. 2. 126.

వ. .... సతత వికసిత కుసుమ సౌరభంబు శతయోజనంబులు సోడుముట్ట సిద్ధాధ్యుషిత జలాశయంబులు గప్పట్ట ...వరాహ. 10. 132.

సోఢ సం. విణ. (బు, క్రీ. బు.) 1. ఓపువాఁడు 2. సహనము కలవాఁడు. 3. సమర్థుఁడు.

సోఢము సం. విణ. (అ. అ. అ.) సహింపఁబడినది, ఓర్వఁబడినది.

సోఢవ్యము సం. విణ. (అ. అ. అ.) సహింపఁదగినది.

సోణము వి. నాసామూలము.

శా. ... మున్, రాట్కంఠీరవమై యొనర్చె వడి

సోణాలంట ఘోణాచ్ఛిదన్. ఆము. 5. 50.

గీ. ధాతసతిముక్కు సోణంబు దాఁకఁగోసె. కాశీ. 7. 84.

సోత్కంఠము (సోత్కఠము) నం. విశే. (అ. ఆ. అ.) 1. అధికమైన కోరిక కలది. 2. ఆత్రముతోఁ గూడినది. 3. శోకయుక్తమైనది.

సోత్తరము నం. విశే. (అ. ఆ. అ.) పందెముతోఁ గూడినది.

సోత్ప్రాసము నం. వి. అ. పుం. అట్టహాసము. న. 1. ఎత్తిపొడుపుమాట. 2. పరిహాసపుమాట.

విశే. (అ. ఆ. అ.) 1. అధికమైనది. 2. అతిశయోక్తితోఁ గూడినది. 3. పరిహాసముతోఁ గూడినది.

సోత్సంగము నం. విశే. (అ. ఆ. అ.) 1. కలఁతనొందినది. 2. నిరుత్సాహము చెందినది.

సోత్సవము నం. విశే. (అ. ఆ. అ.) 1. ఉత్సవముతోఁ గూడినది. 2. సంతోషయుతమైనది.

సోత్సుకము నం. విశే. (అ. ఆ. అ.) 1. సోత్కంఠము. 2. ఆత్రముతోఁ గూడినది.

సోత్సేకము నం. విశే. (అ. ఆ. అ.) ఉద్ధతమైనది, గర్వముతోఁ గూడినది.

సోత్సేధము నం. విశే. (అ. ఆ. అ.) 1. ఉన్నతమైనది. 2. ఉద్యతమైనది.

సోద వి. 1. సంగతి.

చం. పతిహితభక్తిచే వెలయు పద్మదళప్రతిమాననేత్రకున్, వ్రతముల సోదలేటికి ధ్రువంబుగఁ బుణ్యము లబ్బు నెప్పుడున్. హంస 1. 148.

2. గచ్చు, గార (శ. ర.).

సోదన వి. (సం. శోధనమ్) శకునార్థము రామాయణాది గ్రంథములందు దారమువేసి శోధించుట.

సీ. పతి నన్నుఁ జనవునఁ బాలించునా యని ధైర్యంబు వదలి సోదనలుచూచి. రుక్మా. 3. 223.

సోదయము నం. విశే. (అ. ఆ. అ.) లాభాధిక్యము గలది. 2. అభ్యుదయముతోఁ గూడినది.

సోదరము నం. విశే (అ. ఆ. (ఈ). ఆ) ఏకయోని సంజనితము, తోఁడఁబుట్టినది.

సోదరి నం. వి. ఈ. స్త్రీ. తోఁడఁబుట్టినది, భగిని.

సోదరుఁడు నం. వి. అ. పుం. తోఁడఁబుట్టినవాఁడు.

సోదర్యుఁడు నం. వి. అ. పుం. సోదరుఁడు.

సోదించు స. క్రి. శోధన చేయు.

సోది వి. ఎఱుక.

ద్వి. వరదగోపికుల వర్ధనదేవ, బిరుదయాదవ రాజుఁ బేర్కొందమనుచు, నుడుకుచు సోదికి నున్న పాయసము, దొడికి జుఱ్ఱుచుఁ గంపతోడగు లెక్కచును. అ. మ. క. 2. 83 పా. 27 పం.

సోదిక(త్తియ)త్తె వి. సోదె చెప్పునది.

సీ. త్రిశిరఃపురంబునఁ దిరుగు చేడెకు సోదికత్తుగా నున్నది కలదొ లేదొ. పార్వ. 4. 100.

సోదె వి. రాఁగల మేలుకీడులను గూర్చి చేయు ప్రశ్నము. (స్మృతి విశేషము.)

ఉ. జోకఁగఁ జేరి వారలకు సోదె నిజంబుగఁ జెప్పకుఁడినన్, నాకడుపెట్లు నిండునని నవ్వుచుఁ బల్కుచు మూల్గి యిట్లనెన్. వేం. మా. 5-13.

చం. అనఘుఁడ నిన్ను సోదె గొనునంతటి దాననె యేను దప్పులే,దుమ దలపోయ నీవలన... ప్రభా. 5. 122.

(ఇట నడుగఁదగిన ప్రశ్నమని యర్థము.)

సోదెము వి. ఆశ్చర్యము, చోద్యము.

ఉ. సోదెముఁ జూచువారలకుఁ జూపుచు నుందుము నాఁడు నాఁటికిన్. ప్రబంధ. 1. 156.

గీ. సోదెమా సామి వేఁటాడి నూడరాదె. ఉ. రా. 7. 390.

సోదెలసాని వి. ఎఱుకఁ జెప్పునది. ఎఱుకత.

మ. .... ధరాకాంత దా,నిని బంగారపుఁ బీఁటపైనునిచి మన్నింపంగ వీక్షించి యి,ట్లనె నా సోదెలసాని నవ్వుచు మహాహ్లాదంబు దీపింపఁగన్. వేం. మా. 5. 16,

సోద్దెము, సోదెము వి. ఆశ్చర్యము. విశే. ఆశ్చర్యకరము.

సోద్యోగము సం. విశే. (అ. ఆ. అ.) 1. తీవ్రయత్నము చేయునది 2. పట్టుదల గలది. 3. తీవ్రమైనది. 4. బలమైనది.

సోద్వేగము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఆత్రముతోఁ గూడినది, 2. దుఃఖితమైనది.

సోధ్రకము సం వి. అ. పుం. బిల్లుచెట్టు, (వృ. వి)

సోన వి. 1. వర్షము; అల్పవర్షము.

కం. ... రాధా, సూనుండును సాయకముల సోనలు గురిసెన్. భార. ద్రో. 4. 190.

సీ. ఫణిలోక విజ్ఞాన పాటవాంతర్మీన వినుత సత్కృ వితానమునకు సోన. శుక. 1. 376.

కం. గుమగుమ యను నెత్తావులు, గొమరమరెన్ విరులసోన గురిసెన్ మొరసెన్, ధిమిధిమిదివ్యద్దుందుభు, లమరమనోహర్ష హేతువగు నవ్వేళన్. విప్ర. 1. 74.

కం. ... కన్గొనల బాష్పోదకములు, సోనలుగా గురియఁ గుంభజుఁడు దర్శించెన్. కాశీ. 1. 148.

చం. అనితల నిట్టు లగ్గలములాడిన యట్టులుగాదు సేఁత చొప్పనయము వ్రేఁగొకింత దడవాత్మఁ దిరంబుగ నైఁచి నిల్పుమా, సునిశిత మామకాస్త్రము సోన మునింగి పరేతభర్తతో, నొనరఁగ నేఁడ చేసెదవనుత్తమసఖ్య విశేషభద్రముల్. హరి. ఉ. 1. 114.

2. బిందువు. బొట్టు.

సీ. హరినీలములచాయ నతిగోళముల్మల సొబగుగాఁ గన్నీటిసోన గురియ. (జాత్యేకవచనము సోనలని యర్థము) హర. 3. 92.

ఉ. లోఁగక వారలవ్వనములో విహరించిరొ కళ్ళాకళ్ళకై, యేఁగుచుఁ గమ్మపూఁబొదరుఁ లీఁగుచుఁ దేనియసోనవానలం, దోఁగుచు ... కళా. 3. 15.

3. ప్రవాహము.

కం. గానము సొబగులసోనై, తేనెలవానై సరస్వతీకరవీణా,తానపుఁకెక్కై యమృత వి,తానము తానై ... రా. వి. 4. 108.

4. ధార.

ఆ. పౌరసతుల సరసభాషామృతంబుల, సోన లిడని చెవుల సోఁకనేని, గొల్లసతులతోడి కూరిమిఁ దలపోసి, యితఁడు చౌకసేయకేల మాను. వి. పు. 7. 374.

సోనంగి జోనంగి. వి. శునకజాతి విశేషము.

సోనవాన వి. ముసురువాన.

సీ. దుర్దమకర్దమస్తోమసంఛన్నభూముల సోనవానలు ముంచుకొనిన. పాండు. 4. 28.

సోనహము వి. వెల్లుల్లి.

సోన్మాదుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. భూతావేశమువలన నొడలెఱుఁగనివాఁడు. 2. పిచ్చివాఁడు.

సోపకరణము సం విశే. (అ. ఆ. అ) 1. కావలసిన సాధనము లన్నిటితోఁ గూడినది. 2. సుసన్నద్ధమైనది.

సోపకారము సం. విశే. (అ. ఆ. అ.). 1. సోపకరణము. 2. లాభకరము. 3. సహాయసంపన్నము.

సోపక్రమము సం. విశే (అ. ఆ అ) ఆరంభింపఁబడినది.

సోపచయము సం. విశే (అ. ఆ. అ) లాభకరము, అభివృద్ధిగలది.

సోపచారము సం. విశే (అ ఆ. అ) వినయముతోఁ గూడినది.

సోపద్రవము సం. విశే. (అ. ఆ. అ.) హానితోఁ గూడినది.

సోపధము సం విశే (అ. ఆ. అ.) 1. వంచనతోఁ గూడినది. 2. సవ్యాజవత్తమైనది. 3. ఉపధాక్షరముతోఁ గూడినది.

సోపధానము సం విశే (అ. ఆ. అ.) 1. సద్గుణసంశోభితము 2. మెత్తలతోఁ గూడినది. 3. సుసంపన్నమైనది.

సోపధి సం. విణ. (ఇ. ఇ. ఇ.) మోసము గలది.

సోపనము వి. (సం. సోపానమ్) మెట్టు, సోపానము.

ఆ. నేతకుండ మోచి యే తెరఁగున సోపనాలు ప్రాఁకు నైపుణంబు గలుగు....భార. శాం. 5. 7.

సోపన్యాసము సం. విణ. (అ. ఆ. అ.) సోపపత్తికము, ఆధారయుక్తము.

సోపప్లవుఁడు సం. విణ. (అ. ఆ. అ.) రాహువుచేతఁ బట్టుకొనఁబడిన చంద్రుఁడు, లేక సూర్యుఁడు. 2. ఆపన్మగ్నుఁడు. 3. శత్రువులచే మార్కొనఁబడినవాఁడు.

సోపరోధము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఆతంకముతోఁ గూడినది. 2. అడ్డగింపబడినది. 3. అభిమానింపఁబడినది.

సోపసర్గము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఉపద్రవముతోఁ గూడినది. 2. ఉపసర్గతోఁ గూడినది. 3. పిశాచముచే నావేశింపఁ బడినది. 4. ఉత్పాతసూచకము.

సోపస్నేహత సం. వి. ఆ. స్త్రీ. తేమ.

సోపాకుఁడు సం. వి. అ. పుం. నీచజాతివాఁడు.

సోపాదానము సం. విణ. (అ. ఆ. అ.) సర్వవస్తువులతో సమకూర్పఁబడినది.

సోపాధి=సోపాధికము సం. విణ. (ఇ. ఇ. ఇ.) 1. అన్యగుణము కలది. 2. హద్దు గలది. 3. కొన్ని నియమములచేఁ బరిమితమైనది. 4. ప్రత్యేకమైనది.

సోపానత్కము సం. విణ. (అ. ఆ. అ.) సోపానహము, చెప్పులతోఁ గూడినది.

సోపానము సం. వి. అ. న. మెట్టు; నిచ్చెన.

ద్వి. భూపాలశవములఁ బొందొంద దివికి, సోపానములు చేసి సొరిదిరై చనిరి. ౦౦ రా. బాల. 78 పా. 17 పం.

సోబ వి. (సం. శోభా.) 1. కాంతి.

ఉ. జేవురసోబ కన్గొవలఁ జిప్పిల నూర్పుల వెంట నుజ్జ్వల, త్పావకకీల లోలిఁ గనుపట్టఁగ... వేం. పంచ. 1. 648.

2. వ్యాధివిశేషము, వాఁపురోగము (సం. శోఫః).

సోబనము వి (సం. శోభనమ్) 1. మంగళము

కం. వివరింపనెడము లేదిఁక, నవివకు సోబనపు జలక మొనరింపంగా, జవరాంధ్రఁ బనుపు మనవుడు .... యయా. 4. 85.

2. ముగ్గు.

సీ. తమ్మిమానికపు సంతనపట్టియలచేతఁ జొక్కపు ముత్తెపు సోబనములు. ప్రబంధ. 1. 466.

సోబనలు వి. బ. మంగళగానములు.

వ. ... సోబనలుపాడు ముత్తైదువల చెలువున మ్రోయు తేఁటి నీటుకత్తియల తేటపాటలకుం జొక్కెనో యన.. కువల. 3. 161.

సోబాన వి. (సం. శోభనమ్) శోభనపుపాట; ఒకదినుసు పెండ్లిపాట.

సీ. ఉదుటుచొకాటంపు టొయ్యారిచేష్టలు సోభానపాటలు సొగసుగుల్కఁ, హంస. 5. 27.

సీ. తేఁటిపూఁబోఁడులపాట ముత్తైదువల్ పచరించు సోబనపాట గాఁగ. ఘటికా. 1. 66.

మత్తకోకిల. గానవైఖరినందుఁ గొందఱు కాంతలయ్యెడఁ జేరి సో,బానయంచొక పాటఁ బాడఁగ బాడినంతనె వింతయై, కానుపింపఁగఁ బూర్వశోభనగాథలెల్లను మీఱఁగా, మానినుల్ గనగూడిపాడిరి మత్తకోకిలరీతులన్. ప్రబంధ. 1. 490. ద్వి. పరమ 5. 430.

సోబ(బియ) వి. లీల, విలాసము.

కం. ఈబాళిమందు మసగొని, యాబిడ తన కండ్లు గట్టినట్లుండ నతం,డే బుద్ధిలేక యచ్చెలి, సోబెలకెదఁ జిక్కిజిక్కి చొక్కుచుఁ దిరుగున్. హంస. 4. 153.

సోమ వి 1. శ్రమ.

ద్వి. జననాథ నీతోడఁ జనుదెంచు నితఁడు, సోమకోర్వఁగ లేఁడు సుకుమారమూర్తి. నామాటుగాఁ జూచి నయమునఁ బ్రోచి. ద్వి. హరిశ్చ పూ. 1818.

2. పరాక్రమము.

ద్వి. ఉరు మదేభంబులు నుత్తమాశ్వములు, నరిది రథంబులు నలరు కాల్బలము, సోమమైనవనంబు చుట్టునుగాచి. రం. రా. యుద్ధ ?

3. సౌమ్ము.

ఆ. కౌమబలిసెఁ జన్నుఁగవ దోరమై తోఁచె, మోము వెలుకపాఱె సోమలోదవెఁ, గడుపు వళులు విరిసె నడుము భారంబయ్యె, గర్భ చిహ్న తెలమిఁ గానఁబడియె. పద్మ. 7. 44.

సోమ సం. వి ఆ స్త్రీ. సోమలత

సోమకర్కటి సం. వి. ఈ. స్త్రీ. (వృ. వి.) 1. కరవుచ్చ, 2. కరబూజా, 3. ఒకానొకదోస.

సోమకాంతము సం. వి. అ పుం. చంద్రకాంత శిల. విశే (అ. ఆ అ.). చంద్రునివలె నందమైనది.

సోమక్షయము సం. వి. అ. పుం అమావాస్య; చంద్రుని క్షీణభావము.

సోమగర్భుఁడు సం. వి అ. పుం. విష్ణువు.

సోమగ్రహము సం. వి. అ. పుం. సోమరసము నుంచెడి పాత్రము.

సోమజము సం. విశే. (అ. ఆ. అ.) చంద్రుని వలనఁ బుట్టినది వి. న. పాలు.

సోమజుఁడు సం. వి అ. పుం. బుధుఁడు.

సోమధార సం. వి. ఆ. స్త్రీ 1. ఆకాశగంగ 2. నది. 3. ఆకాశము 4. పాలవెల్లి.

సోమపతి సం. వి. ఇ పుం. ఇంద్రుఁడు.

సోమపానము సం. వి. అ. న యజ్ఞమందు సోమలత నుండి పిండి రసమును ద్రాగుట.

సోమపీతి సం. వి. న్. పుం. యజ్ఞముచేసి సోమపానము చేసినవాఁడు, సోమయాజి. ఇ. స్త్రీ. 1. సోమపానము. 2. సోమయాగము.

సోమపీథి = సోమయాజి.

సోమపుఁడు సం. వి. అ. పుం. 1. సోమయాజి. (బహువచవాంతమైనపుడు పితృదేవతలు).

సోమప్రవాకుఁడు సం. వి. అ. పుం. సోమయాగమునకై శ్రోత్రియులను నియమించువాఁడు.

సోమబంధువు సం వి. ఉ. పుం. 1. సూర్యుఁడు. 2. తెల్లకలువ.

సోమము సం వి అ. పుం. 1. సోమవల్లి, తీఁగ. 2. సోమరసము. 3. జలము. 4. కర్పూరము. 5. దినమువందుఁ బదునొకండవ భాగము 6. కాంతి కిరణము. 7. వాయువు. 8. వానరము. 9. సోమవారము. 10. ఉత్తర పదమైనపుడు శ్రేష్ఠ వాచకము.

సోమము వి. పరాక్రమము.

కం. ఆమిషమని దానింగొనఁ, గామది సమకట్టి యొక్క ఖగ మాఖగమున్, సోమమునఁ దాఁక దివి సంగ్రామంబా రెంటికయ్యె కడు రభసమునన్. భార. ఆది. 3 ఆ. (శ. ర.).

సోమయజ్ఞములు సం. వి. అ పుం బ. అగ్నిష్టోమము, అత్యగ్నిష్టోమము, అతిరాత్రము, ఆప్తోర్యామము, వాజపేయము అనునవి.

సోమయాజి సం వి. న్. పుం. యజ్ఞము చేసినవాఁడు

సోమయోని సం వి. ఇ. పుం సువాసనలతోఁ గూడిన పసుపు పచ్చని చందనము.

సోమరాజిక సం. వి. ఆ స్త్రీ. సోమరాజి.

సోమరాజము సం. వి. అ. పుం. కారుగచ్చ (వృ.వి.).

సోమరాజి సం. వి. ఈ స్త్రీ 1. కారుగచ్చ (వృ. వి.). 2 చంద్రవంక

సోమరి వి. (√ సోము) 1. పనిచేయక కాలము గడపువాఁడు.

కం. ఆమానవపతి చిత్తా, రామములో నుండ మఱఁగి రాజత భూభృత్సీమకయిపోఁ దలంపక, సోమకళాధరుఁడు మిగుల సోమరియయ్యెన్. రాజ. వి. 1 76.

2. అలసుఁడు, చుఱుకు లేనివాఁడు.

వ. .... గుండియలవిసి యవనిపై వ్రాలి శవనిచయంబుల కరణి నిశ్చేష్టితులై వడియేమఱించి చమ సోమరి దొరపోతులును .... రా. వి. 5. 82.

విశే. 1. మందము, అలసము.

ద్వి. వీచె సోమరి గాలి విరహులు చెదర. ద్వి. హరిశ్చ. పూ. 484.

సీ. పలుమాఱు సోఁమరి చలిగాలి సోఁకునఁ గదలెడు నీలాలకములు చూచి. వరాహ. 6. 62.

సోమరితనము వి. అలసత్వము,

గీ... సోమరితనానఁ బవళించెఁ జూడఁ డమ్మ, రంగఁ డని గొల్తు రాదిత్యరాజముఖులు. శ్రీరం. మా. 2. 48

సోమరిపోతు వి (√. సోమరి.) అలసుఁడు. సోమరి.

చం. పనివడి నారికేళఫల పాకమునం జవిరైన భట్ట హార్షుని కవితాను గుంఫములు సోమరిపోతులు గొందఱయ్యలౌ,నని కొనియాడ నేరరు .... నైష. 1. 17.

సోమరోగము సం. వి. అ. పుం. స్త్రీలకుఁ గలుగు నొక వ్యాధి.

సోమలత సం. వి. ఆ. స్త్రీ. 1. తిప్పతీఁగ, 2. పుల్లతీఁగ. 3. సోమవల్లరి. 4. గోదావరినది.

సోమలము సం. విణ. (అ. ఆ. అ.) 1. కోమలమైనది. 2. మెత్తనిది.

సోమవల్క(ల)ము సం. వి. అ. పుం. 1. వెలిచంద్ర. 2. ఱేకుచెట్టు (వృ. వి.).

సోమవల్లరి సం. వి. ఈ స్త్రీ. పొన్నగంటికూర (వృ వి.)

సోమవల్లి(క) సం. వి. ఈ. స్త్రీ. తిప్పతీఁగ.

సోమవారము సం. వి. అ పుం. వారములలో నొకటి, ఇందువారము.

సోమవీథి సం. వి. ఈ స్త్రీ. చంద్రమండలము.

సోమవృక్షము సం వి. అ. పుం. వెలిచంద్ర (వృ.వి.)

సోమశకల సం. వి. ఆ. స్త్రీ. ఒక విధమైన దోస.

సోమసంజ్ఞము సం. వి. అ. న. కర్పూరము.

సోమసంస్థ సం. వి. ఆ స్త్రీ. ఒక విధమైన సోమ యజ్ఞము.

సోమసదులు సం వి. అ. పుం. ఒక జాతి పితృదేవతలు.

సోమసింధువు సం. వి. ఉ. పుం. విష్ణువు.

సోమసిద్ధాంతము సం. వి. అ. పుం. కాపాలిక సిద్ధాంతము.

సోమసుత సం. వి ఆ. స్త్రీ నర్మదానది

సోమసుత్తు సం వి. త్. పుం సోమసుతుఁడు, సోమ రసమును వడియఁగట్టువాఁడు

సోమసూత్రము సం. వి. అ. న. 1. పానవట్టము నుండి నీళ్ళుపోవుట కేర్పఱుపఁబడిన సన్నని దారి. 2. సోమసూత్రమువంటి ముఖభాగము కలిగిన లోహ పాత్రము.

సోమ సూర్యవీథులు సం. వి. ఈ. స్త్రీ. బ. వేఱువడి విడివడిన వీథులు.

కం. విడువకపట్టిన మునుమున్, గడతేఱిచి బలము రెండుగా నొనరించెన్, వడి నారెంటికి నడుమన, వెడలెన్ మఱి సోమసూర్య వీథులుగాఁగన్. కాళ. 2. 42.

(ఇది తెలుఁగుననే జాతీయముగా వాడఁబడెను)

సోమాఖ్యము సం. వి. అ. న. ఎఱ్ఱతామర.

సోమాభిషవము సం. వి. అ. పుం. సోమరసమును పిండుట.

సోమాయనము సం. వి. అ న ఒక విధమైన తపస్సు. చాంద్రాయణము.

సోమాలకము సం. వి. అ. పుం గోమేధికము.

సోమాలము సం. విణ. (అ. ఆ. అ) సుకుమారము.

సోమాసి వి. (సం. సోమయాజీ) సోమయాగము చేసినవాఁడు.

సోమాస్త్రము సం. వి. అ. న. ఒకానొక యస్త్రము.

సోమి సం. విణ. (న్. నీ. న్.) సోమయాగము చేయువాఁడు.

సోమించు అ. క్రి. 1. పరాక్రమించు, విజృంభించు.

శా. శుంభద్విక్రమ కేళిలీల లెసఁగన్ సోమించి యేకాబ్దము,జృంభోత్సాహము లుల్లసిల్లఁగ జయశ్రీలోలతం బోర .... మార్క. 3. 320.

కం. తామసుఁ డితండు విష్ణు మ,హామహిమల కొలఁది యెఱుఁగఁ డద్దేవు దెసన్, వేమాఱు

పలుగ నుండియు, సోమించినయడిని బ్రదుకు సుఖం బగునే. నృసిం. 5. 13.

ద్వి. .. దద్దశాననుఁడు, సోమించి నిజమంత్రి సుతులైన స్తోముని కలిజహ్వా దుధిఁ లోఁచెనని .. బికిచి. ౧౦. రా సు. శా. 262 పా. 20 పం.

2. తృప్తినొందు.

గీ. ఇట్లు బంధించి కారాగృహంబు నందుఁ, గూఁతుతోఁగూడ యాదవకులజు నునిచి, రాజసులను పెక్కండ్రను రాకుమారు, మీఁదఁ గావలి యుంచి సోమించియుండె. వి. పు. 8. 168.

3. వ్యాపించు.

కం. నేమము నఖిలచిదచిత్, స్తోమంబున నాత్మ వగుచు సోమించుటచే, నేమయి పరులయి సర్వము,నై మెఱసెద వీవాకంద వంబుజనాభా. కవిగ. 6.

4. (సం. సమమ్) సరిపోలు.

కం. తామరరేకులఁ గన్నులు, సామజహస్తములఁ దొడలు శశిమండలమున్, మోమును మెఱపుసు నొడలును, సోమింపఁగ దివ్యరూప సుందరుఁ డయ్యెన్. ఉ. హరి. 2. 152.

స. క్రి. సగముగాఁ బంచుకొను.

కం. విను నీ వదతిసుతుఁడవు, వినతకొడుక నేను పిత్రుపిఁగెడు మనకున్, జనకుఁడు కశ్యపుఁ డొక్కఁడు, దనుజులసోమించి చంపుదము యిరుపురమున్. భార. ఉద్యో. 3. 205.

సోమింత వి. వృక్షవిశేషము (వృ వి.). (సోమిదము అని. శ. ర.)

('సోమికట్టి' అని విజయనగరము, వేలూరు. నెల్లూరు ప్రాంతముల వాడుక. వడ్రంగి కుపయోగించు చెట్టు.)

సోమింద వి. సోమవల్లరి, సోమెద.

గీ. .... శాస్త్రసన్న, విరిగి సోమిందగున్నంగి దిరిసెనంబు, మొదలుగాఁ గల్గు బహువిధ భూరుహములు, నిండియుండెడు కానలపిండులంచి. హంస. 4. 11.

సోమిద వి. తిప్పతీఁగ. (వృ. వి.).

సోమిదము వి. శణపర్ణి. (వృ వి.).

సోమిదమ్మ వి. సోమయాజి భార్య.

కం. పూచిన తంగెడుగతి వి,ద్యాచతురుం డతని సోమిదమ్మ పొరువునన్, వాచాలరత్న కంకణ, సూచిత విభవమున మెఱయఁ జూడంగలనే. రాజ. వి. 3. 22.

సీ. తానిచ్చె నెద్దాని ధర్మగేహినియైన సోమిదమ్మకు మనః ప్రేమమలర. కాశీ. 1. 99.

ఉ. యౌవనమందు యజ్వయు ధనాఢ్యుఁడునై కమనీయ కౌతుక, శ్రీవిధిఁ గూఁకటుల్ గొలిచి చేసిన కూరిమి సోమిదమ్మ ... మనుచ. 1. 53.

సోమిసాని వి. (సోమిద+సాని) సోమయాజి భార్య (శ. ర).

సోము వి. (సం. సుఖమ్.) సుఖము విశే. ఆసక్తము.

ఉ. చూపులు విష్ణుమూర్తులకు సోముగ జిహ్వలు విష్ణుమూర్తి నా,లాప సుఖంబుఁ జెందఁగఁ దలంపులు విష్ణుమహత్త్వ చింతకుం, బైపడుచుండ నిట్టులగు భాగవతోత్తమ కోటిచే జగ,ద్దీపితమైన యవ్విమల తీర్థము నందతఁ డుండె వేడుకన్. (శ. ర పా. సొమ్ముగ. కం. వి పా.) భోజరా 2. 6

అ. క్రి. 1. సుఖపడు. 2. ఆసక్తమగు.

చం. పటికపుఱోల ముప్పిదురుఁ బ్రాలొగిఁ బోయుచు గౌరుకొమ్మరోఁ, కటఁగొని దంచుచున్ శబరకామిని లెక్కలు రాగముల్ మదోత్కటముగఁ బాడెఁ బుట్టిన మృగంబులు సోమ .... కు. సం. 6. 704.

సోముఁడు సం. వి. అ. పుం. 1. చంద్రుఁడు. 2. శివుఁడు 3. వాయువు. 4. పితృదేవతలలో నొకఁడు. 5. బుధుఁడు 6. అష్టవసువులలో నొకఁడు. 7. కుబేరుఁడు 8. యముఁడు 9. సుగ్రీవుఁడు.

సోమెద వి. ఒక దినుసుకూరాకు, సోమవల్లరి. (వృ. వి.).

సోమేశ్వరుఁడు సం. వి. అ. పుం. ఒకానొక శాస్త్ర ప్రవర్తకుఁడు.

సోమోద్భవ సం. వి. ఆ. స్త్రీ. నర్మదానది.

సౌమ్యము సం. విశే. (అ. ఆ. అ.). 1. సోమాకారము గలది. 2. సోమమునకుఁ దగినది, 3. మృదువైనది. 4. మేలైనది. 5. సోమరసము నొసంగునది.

సోయగము వి. 1. సౌందర్యము, చక్కఁదనము.

గీ. చూడఁజూడంగ మరుఁడయ్యె సోయగమునఁ, దలఁపఁదలఁపంగ రాజయ్యెఁ గలితకళల, నిందు కేమి వచింతువే యిందువదన. విజ్ఞా. 2. 127.

వ. ... శిఖరంబుల సోయగంబులు గని యంగనం గొనుట .... మనుచ. 1. 72.

గీ అట్లు తేజవ్వనమ్ము సోయగము గల్గి నీలా. 1. 59.

సీ ఉడిముత్తెముల సోయగము మించిన ప్రాలు వరుసతో నిరుగేల ప్రాయనేర్చె. విక్ర. 1. 50.

2. విలాసము.

సీ. సోయగంబున వీణవాయింప మాయింపు జటిలుఁ డచ్చటికి నేమిటికివచ్చె. వసు. 3. 116.

3. విధము, రీతి.

వ. ... ఆయుధంబులఁ గార్ముకంబు సోయగంబున యజ్ఞంబుల జపయజ్ఞంబు చాడ్పున ... భాగ. 12. స్కం. 49.

వ... కౌశికారాధనీయ చిత్రభాను నిరోధకంబైన ధారాధర నికాయంబు సోయగంబున ... చం. రా. [illegible]. 83.

వ ... కుంజరంబుల పోల్కిని వృషభంబుల విధమున శంఖంబుల సోయగంబున ఘోసిల్లు మేఘంబు వర్షించు ... రెట్టమత 2. 42.

సోయిఁబరకడ్డి వి. కంసాలి పనిముట్టు. (నెల్లూరు రాయల సీమల వాడుక)

సోరంగి వి. మత్స్యవిశేషము.

సోర(ర్ణ)ణగండి వి. గవాక్షము, జాలకట్టి. (దీని వ్యస్తరూపము బహువచనాంతముగనే కన్పట్టుచున్నది.)

వ. .... సోరణగండి గొప్పుసుప్పాణి ముత్తెంపుజాల తండంబులు ... ఉ. రా. 1. 158.

సీ. నీడాడు నీలాలగోడలతో మౌక్తికంబుల సోరణగండ్లతోడ. వరాహ. 4. 111.

ద్వి. సోరణ గండ్లలోఁ జూడఁగవచ్చు, నారయ వేగరండని నాతి పిలువ. రం. రా. బాల. 64 పో. 8 పం.

ఉ. సోరణగండ్లనన్ నిలిచి చూచుచునుండుము మమ్ము భుజాయుగ, ప్రేరిత ముష్టి నిర్దళ దుదీర్ణ విరోధి శరీరముల్ ... హరి. ఉ. 3. 193.

ఆ వెలరు వాలుదీవియల వల్ల నల్లార్చు, సోర్ణగండ్ల ఝంఝడుఁ జొచ్చి సుడిసి, తిరిగి వేఁగుబోక తెమ్మెర తెలిదీఁగ, కొనలవంక లొత్తు నవలఁ బ్రోచు. భార. ఉద్యో. 2. 112.

సీ సోర్ణగండులఁ జొచ్చి సురతఖేదము నందుఁ జెలువలఁ జెలువుర సేదదేర్చి, ... మంద సంచారముగ సుకుమారమగుచు, మెఱసెఁ బ్రత్యూష సమయ సమీరణంబు. నృసిం. 3. 111.

చం. మినుకుఁ గడాని బంగరువు మేడల సోరణగండ్ల వెంట. ... నీలా. 1. [illegible]8.

సోరణము వి. గవాక్షము, కిటికీ.

సీ. పెద్ద తామర కెంపు బిగిపట్టియలచేత సొబగైన ముత్యాల సోరణముల. యయా. 1. 25.

సోరు వి. సోరుప్పు, పెట్లుప్పు.

సోర్ణభ్రువు సం. విశే. (ఊ. ఊ. ఉ). కనుబొమల నడుమ రోమవలయము కలది.

సోల వి. నికుంచకము, తవ్వలో సగము.

ఉ. యాదవులుప్పు మోవఁగ మురారికి సోలలు మోవశింకఁ బో, రాదు ... ఉ. హరి. 4. 160.

సీ. సోలనీటను నీడఁ జూచుచు బట్టె వర్ధనము నిండఁగ నఖతలను మెత్తి. శుక. 2. 486.

సోలగించు అ. క్రి. (√ సోలము) పరవశమగు.

ఉ. లాలిమనోహరాంగి ... లాలియటంచు సువర్ణ ఢోలికాంచోళన ఖేలనంబులను నున్నని నిద్దుర సోల

గీ. ప వా, బాలికఁ బాడుచుండుఁగురు పాటలగండులు జోలపాటలన్. విప్ర. 2. 28.

సోలము వి. మందము.

సీ. తరుణి సొంపు టూర్పుతావి యెంగిలి మ్రింగి తేంట్లు నీలె కలై తిరుగుఁగాక. కవిక. 3. 164.

వి. వివశత్వము, పారవశ్యము.

సీ. చూపుల నిగురొత్తు సోలంబుతోడన సోలంబు తనువున మేళవింప విక్ర. 1. 166.

గీ. ఒండొరుల చిత్తముల నాఁటి యొలయుచున్న చొక్కులెక్కుడు స్నేయుంగ సోల మడరి, యిరువురును సౌఖ్యరసములఁ గరువు గట్టి, పోసి చేసిన రూపుల పోల్కినైరి నిర్వ 8. 80.

ఉ. .... మృదు ప్రచార ముత్పన్నపు సోలముం దెలుప భామకు లోఁదమకం బొకింతయున్, సన్నముగాక విశ్వనరనాథునిపై దగులంబు చూపెడున్. కావ్యా. 2. 37.

2. మదము, మత్తు.

సీ. అలరుఁ దేనియఁ గ్రోలి యన్ను సోలంబుల మరియు తేఁటుల నును మ్రోఁతయింపు. భార. అను. 1. 181.

మ. కరశాలుస్తన ... సింధుర మొప్పుచుండె నలిగీతుల్ వించు సోలంబునన్. కు. సం. 1. 90.

మ. తెలివిం గైకొని యొర్తు సాంగముగ వర్తించున్ గళాసించు నుగ్మలి యొర్తొక్కతె వ్రాలు సోలములతోఁ గాదంబరీగోష్ఠిచేన్. కావ్యా. 3 120.

3 మాంద్యము, అలసత.

సీ. చూపుల నిగురొత్తు సోలంబు తోడన సోలంబు తనువున మేళవింప. విక్ర. 1. 166.

సోలము సం. వి. అ. పుం. చల్లఁదనము.

సోలవెత్తి వి నైచ్యము, తక్కువ.

ద్వి. ఏల యీ బహురూపు లేమేని నిమ్ము, సోల వెత్తిగ నేను జూచితినయ్య. బస. పు. 97. పా. 14 పం.

సోలి వి. వినోదము.

ద్వి. కేలుకేలున బిగ్గఁగీలించిపట్టి, సోలిక నిలుచుండి సోలియాడుచును అ. మ. క. 2. 68. పా. 18. పం.

సోలిగోఁచి వి. సన్న్యాసులు దండమునకుఁ గట్టు వచ్చనిగోఁచివంటిగుడ్డ.

ద్వి. సోలిగోఁచుల వొప్పు చూపు దండములు. ద్వి. పరమ. 4. 308. పా.

సోలించు స. క్రి. (√ సోలు) సోలఁజేయు.

వ. ... కురువిందమ్ముల యందమ్ములను మోదించుచు నరవిందబృందంబులను సోలించుచు మొల్లలకు నరుగుచు మల్లెలకుం దిరుగుచు విరవాదులం జిదుముచు. రా. వి. 3. 114.

సోలింత వి. వివశత్వము నొంది వ్రాలుట.

మ. సారపయ్యెం దనువల్లి బాణసుతకున్ సోలింతలం దూలుటన్. ఉ. హరి. 5. 100.

సోలు అ. క్రి. 1. వివశత్వము నొందు, పరవశమగు.

సీ. సొలెడు నెలదీఁగలీలఁ గ్రాలుచు వింతచెలువంబు దలకొనఁజేరి నిలిచి. భార. విరా. 2. 64.

సీ. అరవిరివిరవాది విరుదు పెండెములతో సోలుకోయిలమానటీలతోడ. విక్ర. 8. 5.

...నిచ్చలును సోలుకొనుచుఁ గ్రాలు జగముతేలు వేలుపా. నీలా. 1. 119.

ఉ. ... కడువృద్ధులాకటన్, సోలుచుఁ జింతతో నెదురుచూచుచుమందురు ... మనుచ. 2. 53.

2. వ్రాలు, ఒరగు

కం. అనిఁ దెగువీరులు దివికిం, జనుచుండనుఁ జించి కొనుచుఁ జనఁజన సంధ్యా, ఘనదీప్తిరుధిర మొలుకఁగ, నునువరియునుఁడ స్తశిఖరి నల్లన సోలెన్. కవిక. 2. 200.

కం. అర్చినగని రాకొమరుడు, పేర్చినరోసమున నైదు పెనుదూపు లరిం, గూర్చి తొలివేల్పు బోరయ, మేర్చి నిగుడ్చుటయు నాతఁడేపరి సోలెన్. అచ్చ రా. యు. 352.

3. ప్రసరించు, వ్యాపించు.

లయగ్రాహి .... అరాళచికురంబుల్, ఫాలమున వ్రాల నిడువాలుమగమీలగమిడీలువడఁ దోలెడు పిసాళికనుఁగ్రేవల్,సోల శరదంబుద మృణాళహిమ వాలుకల నేలెడు రుచిన్ వలిపచేలలు కుచాలం, దూలఁ జని ...వరాహ 3. 96.

కం. కని సతులకుఁ జూపెడు తటి, ఘనముగఁ దమ చెవుల వాలుఁగన్నులు సోలన్. మనుచ. 6. 78.

4. వ్రేలాడు.

సీ. వలఁకెడు కారాకు లలితాస్థిచయముగా సోలు కొమ్మలు పలుకేలుగాఁగ ... శంఖుమూర్తిఁ దాల్చి సహకార భూరుహచక్రవర్తి ... అతిశ యిల్లుచుండె. కు. సం. 4. 457.

5. నశించు, చెడు.

గీ. కళవసంబాడ జలకమండలువు వీడ,జడలు మహి జీరఁజే జపసరము జాఱ,దర్భముడి వ్రేల ధ్యాన తత్త్వంబు సోలఁ,గడఁగి నిలుచుండి యాగ్రహా గ్రహముఁ జెంది. కువల. 2. 35.

సోలుఁదనము వి. (సోలు+తనము) మూర్ఛ, పారవశ్యము.

సీ విశ్వంభరుని మనోవీథి నిల్పిన వృత్తిఁ దాల్చు టనన సోలుఁదనము మించె. విప్ర 1 2.

సోలుదారు అన్య వి. సోల్జరు, యుద్ధభటుఁడు

మ. సమరోజ్జృంభిత శౌర్యధుర్యులగు సార్జంటుల్ మయూరుల్ కుముందములున్ ... సోలుదారులు సుబేదారుల్ మొదల్గల్గు సైన్యములు ... రంగా. 1. 147.

సోలువట్టు అ క్రి. (సోలు+పట్టు) వివశత్వము నొంద వ్రాలు.

గీ. మధుమదోన్మత్తలై యల్కమఱచి సఖులు, సూరెలకుఁ దాఱఁ బతులపై సోలువట్టు, చేశియల మన్మథుఁడు వెట్టిచెఱకు వింట, నేసె సుమ్మెత్త విరులచే నేసరే.గి. కవిక. 4. 166.

సోల్లుంఠనము సం. వి. అ. న. ఎత్తిపొడుపు, దెప్పుడుమాట

సోళాదొప్పి వి ద్యూతవిశేషము (సోళాందొప్పి అని ర.).

శా. సోళాదొప్పియు నెత్తమున్ మొదలుగా జూదంబు నీవాడు నా,వేళం గాదని కాంధపాల్ శకుని దుర్వృత్తం జెలంగింపరే. జై. భా 3. 42.

సోవస్తియము సం. వి. అ. న. శుభము.

సోవాలము సం. విశ (అ ఆ అ.) 1. నల్లనిది. 2 పొగచూరినది.

సోహము వి రక్షణకీవలసిన సొమ్ము?

మ ... మా,వెనువెంటన్ జనుదెంచు నమ్మఁడు నిశావేళన్ బ్రయాణంబు రం,డన భక్తిన్ శరణార్థిఁ జేసి తమసోహం బెల్లఁ జెల్లించుచున్. కాళ. 4. 53.

సోష్ణీషము సం. వి అ. న. ముందువరండాగల యిల్లు.

సోష్మము సం. విశ (అ. ఆ అ. న్. న్. న్.) వేడిగలది

సోష్మము వి. ఒత్తక్షరము.

సౌ

సౌండి సం. వి. ఈ. స్త్రీ. మిరియము

సౌందర్యము సం. వి అ న. చక్కఁదనము.

గీ చిత్రసౌందర్యధుర్యలై చిగురుఁ బోఁడు, లప్పుడె దనర్తు రెక్కుడు నొప్పినముల ... విక్ర. 1. [illegible].

సౌందర్యవంతము సం. విశ. (త్. తీ. త్.) చక్కఁదనము కలది.

సౌందర్యోత్పాదనము సం. వి. అ. న. భేదత్రయములో నొకటి (స్నేహరాగాపనయము, సౌందర్యోత్పాదనము, సంతర్జనము)

సౌకరము సం. విశ. (అ. ఈ. అ.) సూకరమునకు సంబంధించినది.

సౌకరికుఁడు సం. వి. అ. పుం. 1. సూకరములను వేటాడువాఁడు.

2. పండుల వ్యాపారము చేయువాఁడు.

సౌకర్తవ్యము సం. విణ. (అ ఆ. అ.) సుకరము, మిక్కిలి సులభము

సౌకర్యము సం. వి. అ. న. 1. అనాయాసము. 2. సూకరీభావము 3. వసతి. 4. అనుకూల్యము. 5. నేర్పు. 6. ఆహారమునుగాని యౌషధమునుగాని యశ్రమముగా సిద్ధము చేయుట.

సౌకుమార్యము సం వి. అ. న. 1. మృదుత్వము. 2. కావ్యగుణములలో నొకటి. 3. యౌవనము.

సౌక్ష్మకము సం వి. అ. పుం. చిన్నకీటకము.

సౌక్ష్మ్యము సం. వి. అ. న. 1. సూక్ష్మత్వము. 2. నైశిత్యము 3. కావ్యగుణములలో నొకటి.

సౌఖయానికుఁడు సం వి. అ. పుం. సుఖకరమైన యానము కలుగవలెనని కోరువాఁడు.

సౌఖరాత్రికుఁడు సం వి. అ. పుం. రాత్రి సుఖముగాఁ గడచినదా? యని యడుగువాఁడు.

సౌఖ(ఖ్య)శాయని(శాయి)కుఁడు సం. వి. అ. పుం. 1. మహారాజులను నిద్రమేలుకొలుపువాఁడు. 2 సుఖనిద్ర కలిగినదాయని ప్రశ్నించువాఁడు.

వ. ... సౌఖశాయనిక సౌవస్తిక బుధనామ సచివ సుకవి గాయక వైణిక మార్దంగిక నికరంబు ... నైష. 2. 3.

సీ. సౌఖశాయనికులై సంవర్తభృగ్వాది మునులు హస్తాంభోజములు మొగుడ్పు. కాశీ.

సౌఖ(ప్ర)సుప్తికుఁడు సం. వి. అ. పుం. సౌఖశాయనికుఁడు.

సౌఖికుఁడు సం. విణ. (అ. ఈ. అ) 1. సుఖమునకు సంబంధించినవాఁడు. 2. ఆనందకరుఁడు 3. సుఖమును గోరువాఁడు.

సౌఖీయము సం. విణ. (అ. ఈ. అ.) సౌఖికము.

సౌఖ్యము సం. వి. అ. న. 1. సుఖము. 2. తృప్తి. 3. ఆనందము. 4. భోగానుభవము.

వ. ... ఇప్పటి దేవర పాదపద్మసేవ పరిపూర్ణ సౌఖ్యంబు నొసఁగుచున్నది... కళా. 3 201.

సౌగంధికము సం. విణ. (అ. ఈ. అ.) సువాసన గలది. వి. అ. పుం. 1. మలకోశమునందుండు పురుగు. 2. గంధకము.

అ. న. 1. ఎఱుపును దెలుపును గలిగి మిక్కిలి పరిమళముగల కమలము. 2. కామంచిగడ్డి. 3. పద్మరాగము.

సౌగంధికుఁడు సం. వి. అ. పుం. 1. సుగంధ ద్రవ్యముల వ్యాపారము చేయువాఁడు. 2. లైంగిక దౌర్బల్యము గలవాఁడు.

సౌగంధ్యము సం. వి. అ. న. 1. సువాసన. 2. మధురపరిమళము.

సౌగమ్యము సం. వి. అ న. 1. సౌలభ్యము. 2. సౌకర్యము.

సౌచి సం. వి. ఇ. పుం. కుట్టుపని చేయువాఁడు.

సౌచికము సం. వి అ. పుం. 1. అతుకు. 2. కూర్చిక.

సౌచికుఁడు సం. వి. అ. పుం. 1. కుట్టుపనిచేయువాఁడు. 2. కైవర్తకన్యయందు శౌండికునకుఁ బుట్టినవాఁడు.

సౌజన్యము సం. వి. అ. న. 1. సుజనత్వము, మంచితనము. 2. దయ 3. ప్రేమ 4 ఔదార్యము.

కం. అమ్మహీశాత్మని తనయుఁడు, సమ్మానదయానిధాన సౌజన్యరమా, సమ్మోదిత బాంధవుఁడై ... విక్ర. 1. 34.

సౌజ(స)ము సం. విణ. (స్. సీ. స్) బలమైనది, శక్తిమంతము.

సౌతి సం. వి. ఇ. పుం. 1. సూతుని కుమారుఁడు. 2. రౌమహర్షణి. 3. కర్ణుఁడు.

సౌత్యము సం. విణ. (అ. ఆ. అ) సోమపీడనమునకు సంబంధించినది. అ. న. సారథ్యము. 2. సవనీయమను యజ్ఞకర్మము.

సౌత్రము సం. విణ. (అ. ఈ. అ.) 1. సూత్రము కలది. 2. సూత్రమునకు సంబంధించినది. వి. అ పుం. వ్యాకరణ సూత్రములందు వచ్చు కృతకధాతువు.

సౌత్రాంతికులు సం. వి అ పుం బ. బౌద్ధమత శాఖలు నాలుగింటిలో నొకదానికిఁ జెందినవారు.

సౌత్రామణి సం. వి. ఈ. స్త్రీ 1 తూర్పు. 2. ఒకవిధమైన యజ్ఞము.

సౌత్రామణేష్టి సం. వి ఇ. స్త్రీ. హవిర్యజ్ఞ విశేషము.

సౌత్రికము సం. వి. అ. పుం. నేయఁబడిన వస్త్రాదికము.

సౌత్రికుఁడు సం. వి. అ. పుం. సాలెవాఁడు.

సౌత్రుఁడు సం. వి. అ. పుం. బ్రాహ్మణుఁడు.

సౌదర్యము సం. వి. అ. న. సోదరత్వము సం. విశే. (అ. ఆ. అ.). సోదరత్వముతోఁ గూడినది.

సౌదాగరు వి. 1. గుఱ్ఱముల బేరగాఁడు. 2. వర్తకుఁడు.

సౌదామని సం. వి. ఈ. స్త్రీ. 1. ఒకానొక యచ్చర. 2. మెఱుపు. 3. ఐరావతము భార్య.

సౌదామిని(మ్ని) = సౌదామని.

సౌదాయికము సం వి. అ. న. 1. వివాహ సమయమున వధువునకుఁ బితృభ్రాత్రాదులచే నొసంగఁబడు ద్రవ్యము. స్త్రీ ధనము,

సౌదాసము సం. వి. అ. న. 1. రాజగృహము. 2. మేడ.

సౌదాసుఁడు సం. వి అ. పుం. కల్మాషపాదుఁడను రాజు.

సౌధన్వనము సం. వి. అ. పుం. త్రైవర్ణికుల పిమ్మటను శూద్రులకు ముందును గణింపఁదగిన యొక వర్ణము

సౌధము సం. విశే. (అ. ఈ. అ) 1. అమృతమునకు సంబంధించినది. 2. సున్నముతోఁ జేయఁబడినది. వి. అ. న. రాజగృహము, వగరు. 2. వెల్ల వేయఁబడిన హార్మ్యము 3. వెండి. 4. ఒకవిధమైన రాయి.

సౌధర్మ్యము సం. వి. అ. న. 1. అర్జనము. 2. ధర్మవర్తనము.

సౌధవాసము సం. వి. అ. పుం. పెద్దప్రాసాదము.

సౌధోత్సంగము సం. వి. అ పుం. ప్రాసాదోపరిభాగము

సౌనందము సం వి. అ. పుం. బలరాముని రోకలి.

సౌనంది సం. వి. న్. పుం బలరాముఁడు.

సౌనధర్మ్యము సం వి. అ. న. ఘోరశత్రుభయము.

సౌనము సం. విశే. (అ. ఈ అ.). కసాయి గృహమునకు సంబంధించినది. వి. అ.న. కసాయివాఁడమ్ము మాంసము.

సౌనికుఁడు సం. వి అ. పుం. 1 పశుపక్ష్యాదులను జంపి యమ్ముకొనువాఁడు, కటికవాఁడు 2. వేటకాఁడు.

సౌనుఁడు సం. వి. అ. పుం కసాయివాఁడు.

సౌపము సం. విశే. (అ. ఈ. అ.). సంస్కృత విభక్తి ప్రత్యయములకు సంబంధించినది.

సౌపర్ణము సం. విశే (అ. ఈ. అ). గరుడునకు సంబంధించునది. వి. అ న. 1. సొంటి 2 గరుడపచ్చ.

సౌపర్ణేయుఁడు సం. వి. అ పుం. గరుడుడు.

సౌపాకము సం వి. అ. పుం. ఒకమిశ్రజాతి.

సౌపానము = సోపానము.

సౌపికము సం విశే. (అ ఆ అ.) పప్పు, పులుసు మున్నగు వానితోఁ గూడినది

సౌప్తికము సం. విశే. (అ. ఈ. అ.). 1 నిద్రకు సంబంధించినది. 2 నిద్రను గలిగించునది. వి.అ.న. 1. భారతములో నొకపర్వము. 2. నిద్రించు సమయమున శత్రువులపై బడి చంపుట.

సౌప్రతీకము సం. విశే. (అ. ఈ అ). సుప్రతీకమను నేనుఁగునకు సంబంధించినది.

సౌబలి=**సౌబలేయి** సం. వి. ఈ. స్త్రీ. గాంధారి, సుబలుని కూతురు.

సౌబలుఁడు సం. వి. అ. పుం. శకుని, సుబలుని కొడుకు.

సౌభగము సం. వి. అ. పుం. 1. క్షేమము. 2. సౌఖ్యము. 3. అదృష్టము. 4. భాగ్యము.

సౌభద్రుడు = సౌభద్రేయుఁడు సం. వి. అ. పుం. అభిమన్యుఁడు, సుభద్ర కొడుకు

సౌభపతి సం. వి. ఇ. పుం. సాల్వరాజు.

సౌభము సం. వి. అ. న. 1. హరిశ్చంద్రుని పట్టణము. 2. సాల్వనగరము.

సౌభరి సం. వి. ఇ. పుం. ఒక వేదర్షి.

సౌభాగినేయి సం. వి. ఈ. స్త్రీ. ప్రియతము రాలైన భార్య కూతురు

సౌభాగినేయుఁడు సం. వి. అ. పుం. ప్రియతము రాలైన భార్యకొడుకు.

సౌభాగ్యకృత్తు సం. వి. త్. పుం. స్నాన విశేషము.

సౌభాగ్యతంతువు సం. వి. ఉ. పుం. మంగళసూత్రము.

సౌభాగ్యతృతీయ సం. వి. ఆ. స్త్రీ. భాద్రపద శుక్ల పక్ష తృతీయ.

సౌభాగ్యము సం. వి. అ. న. 1. అదృష్టము. 2. ధన్యత్వము. 3. సౌందర్యము.

సీ. బహుదివ్యఫల పరిపాక సౌభాగ్యంబు సెలవు
నెమ్మోవిమానికముతోడ. వసు. 1. 2.

4. వైభవము.

సీ. సౌభాగ్యగరిమ సీసాధ్వికి నుపమింప లక్ష్యంబు
వేఱు శ్రీలక్ష్మి దక్క. విక్ర. 1. 47.

5. సుభగత్వము. 6. ప్రేమ. 7. అనుగ్రహము. 8. సిందూరము. 9. శుభాకాంక్ష. 10. వెలిగారము. 11. యోగవిశేషము.

సౌభాగ్యవతి సం. వి. ఈ. స్త్రీ. 1. పుణ్యస్త్రీ 2. భాగ్యశాలిని. 3. మంచిభార్య.

సౌభికుఁడు సం. వి. అ. పుం. ఇంద్రజాలము చేయువాఁడు, గారడీఁడు.

సౌభిక్షము సం. విశే. (అ. ఆ. అ.). సౌఖ్యమును ఆహార సమృద్ధిని గూర్చునది.

సౌభీకుఁడు సం. వి. అ. పుం. ద్రుపదుఁడు.

సౌభ్రాత్రము సం. వి. అ. న. సుభ్రాతృత్వము. మంచి తోఁడబుట్టఁదనము.

సౌమంగల్యము సం. వి. అ. న. 1, సంక్షేమము. 2. వైభవము. 3. సౌభాగ్యము.

సౌమకి సం. వి. ఇ. పుం. ద్రుపదుఁడు.

సౌమనస సం. వి. ఆ. స్త్రీ. జాజికాయ పై బరడు,

సౌమనసము సం. విశే. (అ. ఆ. ఈ. అ). 1. ఆహ్లాదకరమైనది. 2. పూవులకు సంబంధించినది. వి. అ. న. దయ, ఔదార్యము, 2. ఆనందము. 3. సంతృప్తి. 4. జాజికాయ.

సౌమనసా(స్యా)యని సం. వి. ఈ. స్త్రీ. 1. మాలతీలత. 2. మాలతీపుష్పము. 3. జాపత్రి.

సౌమనస్యము సం. విశే. (అ. ఆ. అ.) చిత్తానందము కలిగించునది. వి. అ. న. 1. మనస్తృప్తి. 2 పువ్వు. 3. దేవతాభావము. 4. శ్రాద్ధకాలమునఁ బిండప్రదానము పిదప బ్రాహ్మణున కిచ్చు పుష్పదానము. 5. అస్త్రవిశేషము.

గీ. అబల నఖములు క్రూరంబులని తలంచి, సౌమ
నస్యంబు గుణమున సంతరించె. విక్ర. 4. 17.

సౌమము సం. విశే. (అ. ఆ. అ.) సోమమునకు సంబంధించినది.

సౌమాయనుఁడు సం. వి. అ. పుం. బుద్ధుఁడు. (తండ్రి మున్నగు పూర్వులవలనఁ గలిగిన పేరు)

సౌమికము సం. విశే. (అ. ఆ. అ.) 1. సోమరసమునకు సంబంధించినది. 2. చంద్రునికి సంబంధించినది. 3 యాగవిశేషము.

సౌమితికము సం. వి. అ. న. ఒక విధమైన యున్ని వస్త్రము.

సౌమిత్రి సం. వి. ఇ. పుం. లక్ష్మణుఁడు.

సౌమిత్రుఁడు సం. వి. అ. పుం. లక్ష్మణుఁడు.

సౌమిల్లుఁడు సం. వి. అ. పుం. కాళిదాసునకుఁ బూర్వుఁడైన యొక సంస్కృతనాటక కవి.

సౌముఖ్యము సం. వి. అ. న. సుముఖత్వము, ప్రసన్నత.

సౌమేచకము సం. వి. అ. న. బంగారము.

సౌమేధికుఁడు సం. వి. అ. పుం. 1. ఋషి. 2. ద్రష్ట. 3. అతిలోకప్రతిభాశాలి.

సౌమేరవము సం. వి. అ. న. సుమేరు సంబంధి, బంగారము.

సౌమ్య సం. వి. ఆ. స్త్రీ. 1. ముయ్యాకు పొన్న (వృ. వి.) 2. ఒకానొక సంవత్సరము. 3. దుర్గ. 4. ముత్యము. 5. మృగశిరోనక్షత్రము.

సౌమ్యగంధి సం. వి. ఇ. ఈ. స్త్రీ. భారతదేశ మండలి తెల్లని రోజా పువ్వు.

సౌమ్యగోళము సం. వి. అ. న. ఉత్తరార్ధగోళము.

సౌమ్యగ్రహము సం. వి. అ. పుం. శుభగ్రహము. (బుధుఁడు, గురుఁడు, శుక్రుఁడు, చంద్రుఁడు.)

సౌమ్యత సం. వి. ఆ. స్త్రీ. 1. ఔదార్యము. 2. తిన్నన; రమ్యత.

ఉ. ప్రాజ్ఞులు మూర్తి సౌమ్యతయు బాహులదీర్ఘతయుం భటత్వత, త్త్వజ్ఞతయున్ గతిస్ఫుర దుదాత్తతయున్ గని సంశయంబుతోన్.....భార. విరా. 4. 74.

సౌమ్యధాతువు సం. వి. ఉ. పుం. శ్లేష్మము.

సౌమ్యనాముఁడు సం. విశ. (న. సీ. న.) హృద్యమైన పేరుగలవాఁడు.

సౌమ్యము సం. విశ. (అ. ఆ. అ. అ.) 1. చంద్రునికి సంబంధించినది. 2. సోమరసగుణములు కలది. 3. అందమైనది. 4. సమ్మతమైనది. 5. శాంతమైనది. 6. మృదువైనది. 7. ఋజువైనది. 8. శుభమైనది. 9. ప్రకాశవంతమైనది. 10. చల్లనిది.

వి. అ. పుం. 1. ఉదుంబర వృక్షము. 2. ఎఱుపు రంగు పొందక మునుపటి రక్తము. 3. జఠరరసము. 4. ప్రపంచ నవఖండములలో నొకటి. 5. శుభగ్రహము. 6. సోమకృచ్ఛ్రమను తపస్సు. 7. ఎడమచేయి. అ. న. 1. ఆర్జవము. 2. మృగశిరోనక్షత్రము. 3. ఎడమకన్ను. 4. హస్తమధ్యము. 5. ఉత్తానకరణబంధ విశేషము.

సౌమ్యవారము సం. వి. అ. పుం. బుధవారము.

సౌమ్యి సం. వి. ఈ. స్త్రీ 1. చంద్రకాంతి. 2. పితృదేవతాగణము.

సౌమ్యుఁడు సం. వి. అ. పుం. 1. బ్రాహ్మణుఁడు 2. సోమరసము త్రాగు బ్రాహ్మణుఁడు. 3. అనుచరుఁడు. 4. బుధుఁడు.

సౌరతము సం. విశ. (అ. ఈ. అ.) సురతమునకు సంబంధించినది. వి. అ. న. 1. రతి. 2. రేతస్సు.

సౌరత్యము సం. వి. అ. న. 1. భక్తి. 2. విశ్వాసము.

సౌరథుఁడు సం. వి. అ. పుం. యోధుఁడు.

సౌరభము సం. విశ. (అ. ఈ. అ.) సువాసనగలది. వి. అ. న. 1. ఆమోదము, సువాసన 2. కుంకుమ పువ్వు. 3. బోళము, గంధరసము 4. ఎద్దు. 5. తానవిశేషము. 6. మైత్రి.

సీ. ఘనసౌరభమునులోఁ గస్తూరియే మేలు...... బిల్హ. 1. 77.

సీ. ... పుష్పసౌరభములఁ బొలుపు మిగిలి...... విక్ర. 1, 33.

సౌరభేయము సం. విశ. (అ. ఈ. అ.) 1. సురభికి సంబంధించినది. 2. సువాసన గలది. వి. అ. పుం. ఎద్దు

సౌరభేయి సం. వి. ఈ. స్త్రీ. 1. సురభికూఁతురు, నందిని. 2. ఆవు.

ఆ. ఉద్ధరింపనైతి సద్ధర్మగతిఁ జూపు, శారదమగన్నయైన సౌరభేయి ధర్మ 1. 148.

సౌరభ్యము సం. వి. అ. న. 1. సుగంధము. 2. సౌందర్యము. 3. కీర్తి. 4. సౌశీల్యము.

సౌరభ్యుఁడు సం. వి. అ. పుం. కుబేరుఁడు.

సౌరమానము సం. వి. అ. న. సూర్యగతినిబట్టి యేర్పడిన కాలమానము.

సౌరమాసము సం. వి. అ. పుం. సూర్యుఁ డొక రాశియందు సంచరించు కాలము.

సౌరము సం. విశ. (అ. ఈ. అ.) 1. సూర్యసంబంధ

మైనది 2. సూర్యు నారాధించునది. 3. దివ్య మైనది. 4. మద్యమునకు (సురకు) సంబంధించినది. నం. వి. అ. న. సూర్యునకు సంబంధించిన కొన్ని ఋక్కుల సముదాయము. 2. కుడికన్ను. వి. అ. పుం. 1. సౌరమాసము. 2 సౌరదివసము. 3. ఒక విధమైన మొక్క. 4 ఒకానొక మతము. 5. ఉపపురాణములలో నొకటి. 6. ఒకానొక యంత్రము.

సౌరన నం వి. ఆ. స్త్రీ. కొండరేఁగు.

సౌరసము నం. వి అ పుం. 1. ఉప్పువైచి కాఁచిన ద్రవాహారము 2. ఒక విధమైన పేము

సౌరసేనము నం. వి అ. పుం. 1 ఒక దేశము, తద్దేశ ప్రజ.

సౌరసేని నం వి. ఈ. స్త్రీ. ఒకానొక దేశభాషా విశేషము.

సౌరసేయుఁడు నం. వి. అ. పుం. కుమారస్వామి.

సౌరసైంధవము నం. విశే. (అ. ఈ. అ.) గంగకు సంబంధించినది. వి అ పుం సూర్యుని గుఱ్ఱము.

సౌరస్యము నం. వి అ. న రుచి.

సౌరాజ్యము నం. వి. అ. న. సుపరిపాలనము.

సౌరావము నం. వి. అ. పుం ఉప్పువేసి కాఁచిన ద్రవాహారము.

సౌరాష్ట్రికము నం. వి. అ. పుం. ఒక విధమైన కంచు.

సౌరాష్ట్రము నం. వి. అ. న. 1. కంచు. 2. ఇత్తడి. పుం. 1. ఒకానొక రాగము. ఒక దేశము.

సీ. సౌరాష్ట్రపతికంటె సంపాతి యెంతవాఁ డటు చూడు వాని సప్తాంగములును భోజరా. 4. 34.

సౌరాష్ట్రి నం. వి. ఈ. స్త్రీ. 1. కరవీరక మను సస్యము. 2. సుగంధముగల భూమి.

సౌరాష్ట్రికము నం. విశే. (అ. ఆ. అ.) సౌరాష్ట్రదేశ సంబంధి. వి. అ. పుం. విషభేదము. న. 1. కంచు. 2. ఇత్తడి.

సౌరి నం. వి. ఇ పుం. 1. శని 2. యముఁడు. 3. విష్ణువు. 4. సుగ్రీవుఁడు. 5. వేఁగిసచెట్టు (వృ వి.). ఈ. స్త్రీ 1. సూర్యుని భార్య. 2. ఆవు.

సౌరికము నం. విశే. (అ. ఈ. అ.). 1. దివ్యమైనది. 2. మద్యమునకు సంబంధించినది. వి. అ. పుం. 1. స్వర్గము. 2. కల్లు

సౌరికుఁడు నం వి అ. పుం. 1. కల్లమ్ముకొని జీవించువాఁడు. 2. శని.

సౌరీయము నం. విశే. (అ. ఆ. అ). 1. సూర్యునకు సంబంధించినది. 2. సూర్యున కర్హమైనది.

సౌరు=సవురు విశే. మనోజ్ఞము. వి. 1. విధము. 2 చక్కఁదనము,

సీ. తనరాదు సిరిసౌరు తనివారఁగలవారు కమ గూర్కు మదిఁగోరి కన్నుమూయ హంస. 1.182.

సౌరుఁడు నం. వి. అ. పుం. 1. సూర్యారాధకుఁడు. 2. శని. 3. యముఁడు.

సౌరేయ(క)ము నం. వి. అ. పుం. ఒకవిధమైన మొక్క. (వృ. వి.).

సౌలక్షణ్యము నం. వి. అ. న. సులక్షణ భావము, మంచి లక్షణము కలిగియుండుట.

సౌలభ్యము నం. వి. అ. న. సులభత్వము, తేలికగా లభించునది యగుట.

సౌల్వికుఁడు నం. వి అ. పుం రాగివనిముట్లు చేయువాఁడు.

సౌవగ్రామికము నం. విశే. (అ. ఈ. అ.) సొంత గ్రామమునకు సంబంధించినది.

సౌవము నం. విశే. (అ. ఈ. అ.). 1. సొంతయాస్తికి సంబంధించినది. 2. స్వర్గమునకు సంబంధించినది. వి. అ. న. అఁదటికిని జెందుశాసనము.

సౌవరము నం. విశే. (అ. ఈ. అ.). స్వరమునకు సంబంధించినది.

సౌవర్చలము నం. విశే. (అ. ఈ. అ.). సువర్చల దేశము నుండి వచ్చినది. వి అ. న. సౌవర్చ లవణము, సర్జ వృక్షము నుండి తీయునట్టి యుప్పు.

సౌవర్ణకరణి సం. వి. ఈ. స్త్రీ 1. వృక్ష విశేషము 2. ఇతర లోహములను బంగారముగాఁ జేయు నోషధి విశేషము.

సౌవర్ణకుడ్యక సం. వి అ స్త్రీ. ఒకవిధమైన పట్టు దుస్తు.

సౌవర్ణభేదిని సం. వి ఈ. స్త్రీ. ప్రియంగు వృక్షము.

సౌవర్ణము సం. విశ. (అ. ఈ. అ.). 1. స్వర్ణ వికారమైనది 2. ఒక కర్షము తూగునది. వి. అ. పుం. 1. బంగారు కర్షము (నాణెము) 2 బంగారు టుంగరము. న. పుం. బంగారము.

సౌవర్ణికము సం. విశ (అ. ఆ. అ.). బంగారుతోఁ జేయఁబడినది

వి. అ. న. నాలుగు మినుపగింజల యెత్తు

సౌవర్ణికుఁడు సం. వి. అ. పుం. అగసాలి.

సౌవస్తికము సం. విశ. (అ. ఆ. అ.). ఆశీః పూర్వకమైనది వి అ. న స్వస్త్యయనము.

సౌవస్తికుడు సం. వి. అ. పుం కుల పురోహితుఁడు.

వ. .... సౌఖశాయనిక సౌవస్తిక బుధనామ సచివ సుకవిగాయక వైణిక వాంశిక మార్దంగిక నికరంబు ... నైష. 2 3.

సౌవాధ్యాయికము సం. విశ. (అ ఆ అ.). స్వాధ్యాయమునకు సంబంధించినది

సౌవాస్తవము సం విశ. (అ. ఈ. అ.). మంచిస్థితి కలది.

సౌవిదల్లకుఁడు సం. వి. అ. పుం. అంతఃపురము కావలివాఁడు.

సౌవిదల్లుడు సం వి. అ పుం. అంతఃపురము కావలివాఁడు.

సౌవిదుఁడు సం వి అ. పుం. సౌవిదల్లుఁడు, కంచుకి.

చం అతఁ డొకనాఁడు నాఁడు విహారవశంబున నాత్మసత్సభాగతుఁ డగువాని సద్వినయ గౌరవ పూజలఁ దన్పి సౌవిద, ప్రతతులఁ గూర్చి లోపలికిఁ బంచెను ... ప్రభు 4. 13.

సౌవీరకము సం వి. అ. పుం. రేఁగుచెట్టు న. పులియఁబెట్టిన కడుగు నీళ్ళు.

సౌవీరకుఁడు సం. వి. అ. పుం 1. సువీరదేశము వాఁడు.

2 జయద్రథుఁడు.

సౌవీరము సం. వి. అ న. 1. పులియఁ బెట్టిన కడుగు నీళ్ళు, 2. అంజనము. 3. రేఁగుపండు. 4. ఒకానొక ప్రదేశము - లేక - అందలి ప్రజ.

సౌవీరసారము సం. వి. అ. న. కపోతాంజనము.

సౌవీరి=సావీరి సం. వి. ఈ. స్త్రీ. మధ్య గ్రామగత మూర్ఛనలలో నొకటి.

సౌవీర్యము సం. వి. అ. న. గొప్ప పరాక్రమము, శౌర్యము.

సౌశబ్ద(బ్ద్య)ము సం. వి. అ. న. నామక్రియా రూపములను సరిగా నిర్మించుట, ఒకానొక శాబ్దిక గుణము

సౌశామ్యము సం. వి. అ. న. లెస్సగా ననునయించుట.

సౌశీల్యము సం వి. అ. న. సుశీలత్వము.

సౌశ్రవసము సం. వి. అ. న. ప్రతిష్ఠ, కీర్తి.

సౌశ్రియము సం. వి. అ. న. గొప్ప యదృష్టము, సౌఖ్యము.

సౌషిరము సం. వి. అ. పుం. ఒకవిధమైన దంతరోగము న. వేణువు మున్నగు సుషిరవాద్యముల సమూహము.

సౌషిర్యము సం వి. అ. న. బోలుఁదనము.

సౌష్ఠవము సం. వి. అ. న. 1. సుష్ఠుభాగము. 2. నాట్యాంగ విశేషము. 3. చక్కఁదనము. 4. నేర్పు. 5. ఆధిక్యము. 6. సౌలభ్యము. 7. పరిశుభ్రత.

వ. గోవుల గోష్ఠంబులు దినదినంబును సౌష్ఠవంబు గావించి యరయు పుణ్యాత్ముండు .... శివధ. 8. 39.

సౌస్నాతికుఁడు సం. వి అ. పుం. సుఖముగా స్నానమైనదా యని యడుగువాఁడు.

సౌస్వర్యము సం. వి. అ. న. సుస్వరత్వము శ్రావ్యధ్వని.

సౌహార్దము సం. వి. అ. న. 1. సుహృద్భావము. మైత్రి. 2 ప్రేమ.

మ. జనమాన్యున్ సభలోన మాన్యుఁడని సౌహార్దం
బునన్ గాంచ, స్థవిరప్రేమ నిన్ను బాండుతన
యుల్ తప్పంగఁ బూజించిరి. ... భార. సభా
౨ ౮౩.

సౌహార్దుఁడు సం. వి. అ. పుం. మిత్రుని కుమారుఁడు.

సౌహార్ద్యము సం. వి. అ. న. సౌహార్దము, అనురాగము.

సౌహిత్యము సం. వి. అ. న. 1. ఆప్యాయము. 2. పర్యాప్తి. 3. దయ. 4. స్నేహము 5. ప్రీణనము, తృప్తి.

గీ. .... నాస్థానమండపమున, జనిత సాహిత్య
సౌహిత్య సరస గోష్ఠిఁ, జిత్త మిగురొత్త జన్నయ
సిద్ధమంత్రి, కొలువు కూర్చుండి ... విక్ర. 1. 19.

సౌహృదము సం. వి అ. న స్నేహము, సౌహార్దము.

సీ ప్రథమ జామాత కిచ్చె భూపాలతిలకుఁ, డగ్ని
శోభంబులైన దివ్యాంబరములు, సౌహృదంబు
ఘటింప వైశ్వానరుండు, దనకు నెయ్యవి పుత్తెంచెఁ
దాను మొదల ... నైష. 6. ౪8.

సౌహృదయము=సౌహృదము.

సౌహృద్యము=సౌహృదము.

స్క

స్కంత్త (బు. త్రీ9. బు.) గంతెడివాఁడు.

స్కందకము సం. వి. అ. న. ఒక వృత్తము.

స్కందకుఁడు సం. వి. అ. పుం. 1. గంతెడివాఁడు. 2 సైనికుఁడు.

స్కందజిత్తు సం వి త్. పుం. విష్ణువు.

స్కందనము సం వి. అ. న 1. స్రవించుట. 2. నడచుట 3. కదలుట. 4. ఎండిపోవుట. 5. శీతలోపాయములచే రక్తస్రావము నాపుట. 6. విరేచనము.

స్కందపురాణము సం. వి. అ. న అష్టాదశ పురాణములలో నొకటి.

స్కందము సం. వి. అ. పుం. 1. దుముకుట 2. పాదరసము 3. శరీరము 4 నదీతీరము. 5 పిల్లలకు వచ్చు నొక రోగము 6. నాశము

స్కందషష్ఠి సం. వి. ఈ. స్త్రీ. 1. కార్తికేయుని గౌరవార్థమై చైత్రశుద్ధ షష్ఠినాఁడు జరుగు నొక పండుగ. 2. మార్గశీర్ష శుక్లషష్ఠి.

స్కందాంశకము సం. వి. అ. పుం. పాదరసము.

స్కందితము సం. విశే. (అ. ఆ. అ.) 1. వెడలింపఁబడినది. 2. స్రవింపఁజేయఁబడినది.

స్కందుఁడు సం. వి. అ. పుం. 1. కుమారస్వామి. 2. శివుఁడు. 3 రాజు. 4. తెలివికలవాఁడు, ధీమంతుఁడు.

స్కందోలము సం. వి. అ. పుం. చల్లఁదనము.

స్కంధ సం వి. ఆ, స్త్రీ. 1. కొమ్మ. 2. లత.

స్కంధఘనము సం. వి. అ. పుం. తెలిసికొనుట.

స్కంధచాపము సం. వి. అ. పుం. కావటిబద్ద.

స్కంధజము సం. వి. అ. పుం. మఱ్ఱిచెట్టు, స్కంధము నుండి పుట్టు చెట్టు.

స్కంధతరువు సం వి. ఉ. పుం కొబ్బరి చెట్టు.

స్కంధదేశము సం. వి. అ పుం. 1. ఏనుఁగుమూఁపు. 2. భుజము 3. చెట్టుబోదె, ప్రకాండము.

స్కంధపట్టిక సం. వి. ఆ. స్త్రీ తలుపున కమర్చెడు గంధపట్టె

స్కంధపరినిర్వాణము సం. వి అ. న ఐహిక జీవిత బంధములను రూపుమాపుట. (బౌద్ధ)

స్కంధపీఠము సం. వి. అ. న. ఱెక్క యెముక గూడు.

స్కంధఫలము సం. వి. అ. పుం. 1. కొబ్బర చెట్టు. 2. బిల్వవృక్షము. 3. అత్తిచెట్టు. 4. కొబ్బరకాయ.

స్కంధబంధన సం. వి. ఆ. స్త్రీ. ఒక విధమైన మొక్క

స్కంధమల్లకము సం. వి. అ పుం. నారాయణపక్షి.

స్కంధము సం. వి. అ. పుం. 1. అంసభాగము, భుజాగ్రము. 2. మూఁపు[illegible].

వ. వెడఁదయు [illegible] స్కంధభారంబునకు గాఢశక్తిఁ బ్రకాశమంబు [illegible] ... ... [illegible]

3. చెట్టుబోదె, వేళ్ళు మొదలు కొమ్మలవఱకుఁగల ప్రమాణము. 4. పోరు 5. సమూహము 6. బౌద్ధశాస్త్రోక్తములైన పంచస్కంధములు. 7. శరీరము. 8. ఛందోభేదము. 9. పెద్దకొమ్మ 10. గ్రంథభాగము. 11. సేనావిభాగము. 12 అయిదు జ్ఞానేంద్రియములు. 13. మార్గము 14. ఒడంబడిక 15. నారాయణ పక్షి. 16. రాజాభిషేక సమయమున నుపయోగింపఁబడు వస్తువులు.

స్కంధరుహము సం. వి. అ. పుం. [illegible]చెట్టు.

స్కంధవాహ(క)ము సం. వి. అ. పుం. 1. బండిలాగెడి యెద్దు 2. బరువును మోయు నెద్దు.

స్కంధశాఖ సం. వి. ఆ. స్త్రీ. మ్రాని మొదటికొమ్మ.

స్కంధశృంగము సం. వి. అ. పుం. దున్నపోతు.

స్కంధస్సు సం. వి. స్. న. 1. భుజము. 2. చెట్టు మొదలు.

స్కంధాగ్ని = స్కంధానలము సం. వి. ఇ. పుం. 1. నిప్పుపెట్టఁబడిన చెట్టు మొదలు. 2. పెద్దదూలములతో మండుచున్న యగ్ని.

స్కంధాటిక సం. వి. ఆ. స్త్రీ. 1. కావడి. 2. మూఁపు మీఁది బరువు.

స్కంధావారము సం. వి. అ. పుం. 1. దండు విడిసిన చోటు, బిడారము. 2. దండు.

వ. ... కౌరవేశ్వరు స్కంధావారంబు వారణపురంబున నెవ్వరెయ్యెడ వసియింతు రాచందంబున నందంబై యొప్పె ... భార. ఉద్యో. 4. 164.

3. రాజధాని.

స్కంధి సం. విశే. (న్. నీ. న్.) 1. భుజములు గలది. 2. కొమ్మలు కలది. వి. న్. పుం. చెట్టు.

స్కంధితము సం. వి. అ. పుం. స్కంధవాహము.

స్కంధుఁడు సం. వి. అ. పుం. 1. [illegible]దేశపు రాజు. 2. విద్వాంసుఁడు. 3. రాజు.

స్కంధోపనేయము సం. విశే. (అ. ఆ. అ.) భుజముచే మోయఁదగినది. వి. అ. పుం. ఫలము కాని ధాన్యముకాని పగతునికి సూచనగా నొసఁగఁబడు సంధివిశేషము

స్కంభనము సం. వి. అ. న. 1. [illegible]. 2. ఆధారము. 3. ప్రాపు.

స్కంభము సం. వి. అ. పుం. ప్రాపు, ఆధారము

స్కంభుఁడు సం. వి. అ. పుం. 1. పరమాత్మ, 2. వైదిక దేవతా విశేషము.

స్కన్నము సం. విశే. (అ. ఆ. అ.) 1. జాఱిపడినది. 2. ఎండినది. 3. ప్రకటింపఁజేయఁబడినది. 4. చల్లఁబడినది, వికీర్ణము.

స్కబ్ధము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఆపఁబడినది 2. బలపఱుపఁబడినది

స్కా

స్కాందపురాణము సం. వి. అ. న. అష్టాదశ పురాణములలో నొకటి.

స్కాందము సం. వి. అ. న. స్కాందపురాణము. విశే. (అ. ఈ. అ.) 1. స్కందునకు సంబంధించినది. 2. శివునకు సంబంధించినది.

స్తో

స్తోకటిక సం. వి. ఆ. స్త్రీ. ఒకవిధమైన పిచ్చుక.

స్ఖ

స్ఖదనము సం. వి. అ. న. 1. ముక్కలుగా ఖండించుట. 2. హానిచేయుట. 3. చంపుట. 4. స్థిరత్వము

స్ఖలనము సం. వి. అ. న. 1. జాఱుపాటు. 2. స్వధర్మచ్యుతి. 3. పొరపాటు. 4. అపజయము.

5. తడఁబాటుతోఁ బలుకుట 6. డీకొనుట. 7. రేతః స్ఖలనము.

స్ఖలి(యి)ంచు సం. అ. క్రి. జాఱు.

స్ఖలితము సం. విశే. (అ. ఆ. అ.) 1. జాఱినది. 2. సంభ్రమించినది. 3. యుద్ధమర్యాద తప్పినది. 4. పడినది. 5. కదలుచున్నది. 6. మద్యపానముచేఁ బరవశమైనది. 7. కలఁత నొందినది. 8. పొరపడినది. 9. అడఁపఁబడినది. 10. గాయపడినది. 11. అసంపూర్ణమైనది. వి. అ. న. 1. స్ఖలనము. 2. మోసము. 3. కష్టము.

స్ఖా

స్ఖాలిత్యము సం. వి. అ. న. ఏమఱుపాటు, 2. జాఱుపాటు 3 పొరపాటు. 4. మోసము.

స్త

స్తంబకము సం. వి. అ. పుం. గుత్తి, గుచ్ఛము.

స్తంబకరి సం. విశే. (ఇ. ఈ. ఇ.) 1. నీతము. భోగ్యము, 2. పనలుగా నేర్పడునది. వి. ఇ. పుం. ధాన్యము.

స్తంబకరిత సం. వి. ఆ. స్త్రీ. 1. పనలుగా నేర్పడుట. 2 పైరు విఱుగఁబడుట.

స్తంబఘనము సం. వి. అ. పుం 1. వరి మున్నగు పైరుల కోయుటకగు పిడిముట్టు, కొడవలి, 2. నవధాన్యమును పోయుట కుపయోగించు గంప. (ఇట్లే స్తంబఘాతము, స్తంబహాము, స్తంబహానము, స్తంబహానని, మొ).

స్తంబఘ్నము సం. వి. అ. పుం. 1. గుద్దలి 2. స్తంబఘనము.

స్తంబపురము సం. వి. అ. న. ఒకనగరము.

స్తంబము సం, వి అ. పుం. 1. చెట్టుమ్రాను. 2. ఆకు అధికముగాగల పొద. 3. తృణాదుల గంట 4, వరి మున్నగువాని సమూహము. 5. ఏనుఁగును గట్టు స్తంభము. 6. మ్రానుపాటు 7. పర్వతము.

స్తంబేరమము సం. వి అ. పుం. ఏనుఁగు.

స్తంభకము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఆఁపునది. 2. రక్తస్రావ మధికమైనది.

స్తంభకి సం. వి. న్. పుం. చర్మాచ్ఛాదితమైన సంగీత పరికరము.

స్తంభనము సం. వి. అ. న. 1. మ్రాన్పడఁజేయుట. 2. మంత్రశక్తిచే నగ్నిమొదలగువాని శక్తి నణఁగించుట. 3. నిరోధము. 4. అణఁచుట. 5. శాంతపఱుచుట. 6. స్థిరముచేయుట 7. బలపఱుచుట 8. రక్తస్రావము నాఁపుట 9. రక్తస్రావమునాపు మందు. వి. అ. పుం. మన్మథుని పంచబాణములలో నొకటి.

స్తంభబలి సం. వి. ఇ. పుం. 2. కంబవల్లి, 2 ఉపనయనమున నాల్గవదినమునఁ జేయు పలాశహోమము.

స్తంభము సం. వి. అ. పుం. 1. కంబము, గుంజె, 2. పడినమ్రాను. 3. ఒకానొక సాత్త్వికభావము. 4. స్థిరత. 5. తెలివిలేమి 6. అడ్డుపాటు. 7. నిర్బంధము. 8. ఆధారము. 9. మొద్దు. 10. సహజశక్తులను నిలుపుట.

స్తంభయిత సం. విశే (ఋ త్రీ ఋ) స్తంభింపఁజేయునది.

స్తంభి సం. వి ఇ. న్ పుం సముద్రము విశే. న్. నీ న్. 1 బలపఱుచునది, 2. ఆపునది. 3. స్తంభములతోఁ గూడినది. 4. గర్వించునది

స్తంభించు సం. అ క్రి మ్రాన్పడు. స క్రి మ్రాన్పడఁజేయు.

స్తంభిక సం. వి. ఆ. స్త్రీ. కుర్చీకాలు.

స్తంభితము సం. విశే (అ ఆ. అ.). 1. ఆఁపఁబడినది. 2. మ్రాన్పఱుపఁబడినది. 3. శాంతపఱుపఁబడినది. 4. ఊరురోగవిశేషము.

స్తంభిని సం, వి ఈ స్త్రీ. 1. భూమి 2. తంత్రవిశేషము.

స్తత్కము సం. వి. అ పుం. బిందువు, చుక్క.

స్తనంధయ సం వి ఆ స్త్రీ 1. పాలుత్రావెడి యాడుబిడ్డ.

స్తనంధయము సం. విణ. (అ. ఆ. అ.) చన్నుకుడుచునది.

స్తనంధయి సం. వి. ఈ. స్త్రీ. చన్నుగుడుచు చిన్నపాప.

స్తనంధయుఁడు సం. వి. అ. పుం. పాలుత్రాగు బిడ్డఁడు.

స్తనక్షీరము సం. వి. అ. పుం. ఒకవిధమైన మామిడి.

స్తనగ్రహము సం. వి. అ. పుం. చన్నుగుడుచుట.

స్తననము సం. వి. అ. న. 1. ధ్వనించుట. 2. గర్జించుట. 3. మూల్గుట. 4. దగ్గుట.

స్తనపము సం. విణ. (అ. ఆ. అ.) చనుగుడుచునది.

స్తనభరుఁడు సం. వి. అ. పుం. స్త్రీవలె స్తనములుకల పురుషుడు

స్తనభవము సం. వి. అ. పుం. రతిబంధ విశేషము.

స్తనమధ్యము సం. వి. అ. పుం. స్తనచూచుకము. అ. న. చనులనడిమి ప్రదేశము.

స్తనము సం. వి. అ. పుం. 1. కుచము. 2. కుచాగ్రము.

స్తనముఖము సం. వి. అ. న. చూచుకము.

స్తనయిత్నువు సం. వి. ఉ. పుం. 1. మేఘము. 2. ఉఱుము. 3, మెఱుపు, 4. రోగము. 5, చావు 6. ఒకవిధమైన గడ్డి.

స్తనరోహితము సం. వి. అ. పుం. న. కుచమునందలి యొక భాగము.

స్తనవృక్షము సం. వి. అ. పుం. నల్లమామిడి.

స్తనాంతరము సం. వి. అ. న. 1. హృదయము. 2. చనులనడిమి ప్రదేశము. 3. (వైధవ్యసూచకమైన) స్తనమందలి గుర్తు.

స్తనాంశుకము సం. వి. అ. న. పైఁట.

స్తనాభుజము సం. విణ. (అ. ఆ. అ.) పొడుగు కుడుపునది.

స్తనాభోగము సం. వి. అ. పుం. 1. స్తనవైశాల్యము. 2. స్తనమండలము.

స్తనాభోగుఁడు సం. వి. అ. పుం. స్త్రీవలె స్తనములు కల పురుషుఁడు

స్తనితకుమారుఁడు సం. వి. అ. పుం. జైనదేవతా వర్గములో నొక దైవము.

స్తనితఫలము సం. వి. అ. పుం. పుల్ల వెలఁగ. (వృ. వి.).

స్తనితము సం. వి. అ. న. 1. ఉఱుము. 2. రతిధ్వని విశేషము 3. చప్పట్లధ్వని. 4. వింటినారి శబ్దము. విణ. (అ. ఆ. అ.) 1. ధ్వనితము 2. గర్జించునది.

స్తన్యదము సం. విణ. (అ. ఆ. అ.) చనుబాలను వృద్ధి చేయునది

స్తన్యము సం. వి. అ. న. చనుబాలు.

స్తబకము సం. వి. అ. పుం. 1. పూలగుత్తి. 2. గ్రంథ భాగము.

స్తభము సం. వి. అ. పుం. 1. మేకపోతు. 2. గొఱ్ఱె పొట్టేలు.

స్తభి సం. వి. ఇ. పుం. 1. పారుష్యము. 2. స్థిరత్వము 3. కాఠిన్యము.

స్తబ్ధకర్ణము సం. విణ. (అ. ఆ. అ.) నిక్కపొడుచుకొనిన చెవులుగలది.

స్తబ్ధత సం. వి. ఆ. స్త్రీ. 1. దృఢత. 2. కాఠిన్యము. 3. మ్రానుపాటు.

స్తబ్ధపాదము సం. (అ. ఆ. అ.). కుంటికాలు కలది.

స్తబ్ధము సం. విణ. (అ. ఆ. అ.) 2. అణఁగినది. 3. చేష్టారహితము 4. నిక్క పొడుచుకొనినది. 5. ఆఁపఁబడినది 6. స్థిరమైనది. 7. కఠినమైనది. 8. మందమైనది

స్తబ్ధరోమము సం. వి. అ. పుం. బిరుసైన వెండ్రుకలు గల యడవిపంది.

> సీ. ఒకసారి సారమేయోద్ధతి నుద్ధర స్తబ్ధరోమంబుల సంహరించి. కాశ. 3. 47.

స్తబ్ధలోచనుఁడు సం. విణ. (అ. ఆ. అ.) తెప్పపాటులేని కన్నులు కలవాఁడు, దేవతాది.

స్తబ్ధి సం. వి. ఇ. స్త్రీ. 1. స్థిరత్వము. 2. కాఠిన్యము 3. చైతన్యరాహిత్యము. 4. మొండితనము.

స్తమితము నం. విశే. (అ. ఆ. అ.) 1. తడిసినది. 2. శాంతమైనది. 3. మూయఁబడినది. 4. మెత్తనిది. 5. తృప్తినొందినది.

స్తరణము నం. వి. అ. న. 1. పఱచుట. 2. గోడకు సున్నము వేయుట.

స్తరము నం. విశే. (అ. ఆ. అ.) 1. వ్యాపించునది. 2. కప్పునది. వి. అ. పుం. 1. పొగ. 2. పఱపు.

స్తరి నం. వి. ఈ. స్త్రీ. 1. పొగ. 2. ఆవిరి. 3. ఆవు పెయ్య. 4. గొడ్డుటావు.

స్తరి(రీ)మ నం. వి. న్. పుం. పఱుపు.

స్తవకము నం. వి. అ. పుం. 1. స్తోత్రము. 2. పూలగుత్తి 3. గ్రంథభాగము. 4. సముదాయము. విశే. (అ. ఆ. అ.) పొగడునట్టిది.

స్తవకితము నం. విశే. (అ. ఆ. అ.) గుత్తులతోఁ గూడినది.

స్తవనము నం. వి. అ. న. 1. పొగడ్త. 2. ఋక్కు.

స్తవము నం. వి. అ. పుం. 1. పొగడుట. 2. స్తుతి.

స్తవరకము నం. వి. అ. పుం. కంచె, ఆవరణము.

స్తవి నం. వి. ఇ. పుం. స్తోత్రపాఠకుఁడు.

స్తవేయుఁడు నం. వి. అ. పుం. ఇంద్రుఁడు

స్తా

స్తాఘము నం. విశే. (అ. ఆ. అ.) లోఁతులేనిది.

స్తావకుఁడు నం. వి. అ. పుం. పొగడువాఁడు.

స్తావము నం. వి. అ. పుం. స్తుతి

స్తావ్యము నం. విశే. (అ. ఆ. అ.) పొగడఁదగినది.

స్తి

స్తిభి నం. వి. ఇ. పుం. 1. ఆటంకము 2. సముద్రము. 3. గుచ్ఛము

స్తిభిని నం. వి. ఈ. స్త్రీ. గుత్తి

స్తిమితము నం. విశే. (అ. ఆ. అ.) 1. నిశ్చలము 2. తడిసినది. 3. ఆర్ద్రమైనది. 4. శాంతమైనది. 5. మూయఁబడినది, 6. మృదువైనది. 7. తృప్తి నొందినది. వి. అ. న. 1. తేమ. 2. స్థిరత్వము.

స్తీ

స్తీర్వి నం. వి. ఇ. పుం. 1. యజ్ఞములోని ఋత్విక్కు. 2. గడ్డి. 3. ఆకాశము. 4. నీరు. 5 నెత్తురు. 6. దేహము. 7. భయము. 8. ఇంద్రుఁడు

స్తు

స్తుక నం. వి. ఆ. స్త్రీ. 1. కేశపాశము. 2 ఎద్దు కొమ్ముల నడుమ నుండు రోమజాలము. 3. కటి ప్రదేశము. 4. తొడ.

స్తుకము నం. వి. అ. పుం. 1. కేశసమూహము. 2. జుట్టుముడి.

స్తుతము నం. విశే. (అ. ఆ. అ.) స్తుతింపఁబడినది. వి. అ. న. పొగడ్త.

స్తుతి నం. వి. ఇ. స్త్రీ. 1. స్తోత్రము. 2. పొగడ్త 3. స్తుతివేగము. 4. ముఖస్తుతి. 5. దుర్గ.

స్తుతించు నం. స. క్రి. 1. స్తోత్రముచేయు. 2 అభినందించు. 3. ప్రశంసించు, పొగడు.

స్తుతిపదము నం. వి. అ. న. స్తోత్రలక్ష్యము.

స్తుతివ్రతుఁడు నం. వి. అ. పుం. స్తోత్రపాఠకుఁడు

స్తుతుఁడు నం. వి. అ. పుం. శివుఁడు.

స్తుత్యా నం. వి. ఆ. స్త్రీ. 1. సువాసనగల యొక విధమైన చెట్టుబంక. 2. పటిక పలక.

స్తుత్యము నం. విశే. (అ. ఆ. అ.) స్తోత్రము చేయఁదగినది.

శా. లోకస్తుత్యవిభూతి నన్యపృతనాలుంటాక బాహాబల. (శ్రీ) [illegible] ....

స్తునకము నం. వి. అ. పుం. మేఁక.

స్తుభము నం. వి. అ. పుం. మేఁక.

స్తువము నం. వి. అ. పుం. స్తుతి.

స్తువి నం. వి. ఇ. పుం. 1. పూజించువాఁడు. 2. యజ్ఞము.

స్తూ

స్తూపపృష్ఠము సం. వి. అ. పుం. తాబేలు.

స్తూపమండలము సం. వి. అ. న. స్తూపపంక్తి.

స్తూపము సం. వి. అ. పుం. 1. దేవాలయ విమానము 2. మట్టిదిబ్బ. 3. బౌద్ధస్మృతిచిహ్నము. 4. చితి, పాద. 5. శక్తి, బలము.

స్తృ

స్తృతి సం. వి. ఇ. స్త్రీ. 1. పఱచుట. 2. కప్పుట.

స్తే

స్తేనము సం. వి. అ. న. దొంగతనము. పుం. ఒక విధమైన సుగంధము.

స్తేనుఁడు సం వి అ పుం దొంగ.

స్తేమము సం. వి అ పుం. తేమ.

స్తేయము సం. వి. అ. న. 1. దొంగతనము. 2. దొంగిలింపఁబడిన వస్తువు. 3. రహస్యము.

స్తేయి సం వి. న్. పుం. 1. దొంగ, 2. కమసాలి.

స్తై

స్తైన(న్య)ము సం. వి. అ. న. దొంగతనము.

స్తైన్యుఁడు సం. వి. అ పుం. దొంగ.

స్తైమిత్యము సం వి. అ. న. 1. స్తిమితత్వము. 2. స్థిరత్వము. 3. నైశ్చల్యము.

స్తో

స్తోకకము సం వి అ. పుం. 1. బిందువు. 2. చాతకపక్షి. 3. అగ్నికణము. 4 ఒకవిధమైన విషము.

స్తోకకాయుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. చిన్న శరీరము గలవాఁడు. 2. పొట్టివాఁడు

స్తోకము సం. విశే. (అ. ఆ. అ.) 1 చిన్నది. 2. అల్పమైనది. 3. నీచమైనది.

స్తోత, సం. వి. ఋ. పుం. పొగడువాఁడు.

స్తోతవ్యము సం. విశే. (అ. ఆ. అ.) పొగడఁదగినది.

స్తోత్రపాఠకుఁడు సం. వి. అ పుం. 1. స్తుతివచనములను పలుకువాఁడు. 2 వంది.

స్తోత్రము సం. వి. అ. న పొగడ్త

గీ బ్రహ్మయుం దనువాఁడు గంభీరుఁడధిక, తముఁడు కవిరాజవంగ స్తోత్రములు వదనె బ్రహ్మ. 1. 76.

స్తోత్రవాదము సం. వి. అ పుం. స్తుతివచనము

స్తోత్రియ సం. వి. ఆ స్త్రీ. ఒకవిధమైన పద్యము స్తోత్రీయము.

స్తోభము సం. వి. అ. పుం. 1. ఆఁపుట. 2 విరామము 3 అగౌరవము. 4. ద్వేషము. 5. స్తుతి 6. సామవేదభాగము. 7. శ్రోత్రగాఁ జేర్పఁబడినది. 8 ఋగక్షరములకంటె నధికమును అనర్థమును అయిన ధ్వని (ఋగక్షరేభ్యోఽధికః నచ త్రై స్వవర్ణః స స్తోభో నామ. శాబరభాష్యము. 9. 2. 39.) 9. జడత్వము.

స్తోమక్షారము సం. వి. అ. పుం. సబ్బు.

స్తోమము సం. వి. అ. పుం. 1. సమూహము 2. స్తోత్రము. 3. యజ్ఞము 4. ఆయుధవిశేషము 5. సోమాహుతి. 6. పెద్దమొత్తము. 7. తొంబదియాఱంగుళముల కొలత. వి. అ. న. 1. తల 2. సంపద 3. ధాన్యము. 4. ఇనుపదండము.

స్తోమ్యము సం. విశే. (అ. ఆ. అ.) స్తుత్యము పొగడఁదగినది.

స్తౌ

స్తౌపికము సం. వి. అ. న. బౌద్ధస్మృతి చిహ్నము.

స్తౌభికము సం. వి. అ. న. సామసంహితయందలి రెండవభాగము.

స్త్యా

స్త్యానము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఘనీభవించినది. 2. సాంద్రమైనది. 3. మృదువైనది. 4. ధ్వనించునది. వి. అ. న. 1. ఆలస్యము. 2. ప్రతిధ్వని 3. ఘనీభావము. 4. అమృతము. 5. దళసరి.

స్త్యాయనము సం. వి. అ. న. 1. సంఘాతము. 2. ఘనీభవించుట.

స్త్యై

స్త్యైనము సం. వి. అ. పుం. అమృతము.

స్త్యైనుఁడు సం. వి. అ. పుం. దొంగ.

స్త్రీ

స్త్రీ సం. వి. ఈ. స్త్రీ. 1. ఆఁడుది.

కం. సాగరమున బడి దుఃఖ, ప్రాగల్భ్యము వెలయ వెతలఁబడు దేహిగతిన్. స్త్రీగర్భజపాళ జలములఁ, దోఁగుచుఁ దేలుచును శిశువు దుఃఖమునొందున్. శివధ. 5. 20.

2. భార్య. 3. చెద. 4. ప్రియంగులత. 5. ఆఁడు జంతువు.

స్త్రీకరణము సం. వి. అ. న. రతి సంబంధము.

స్త్రీకార్యము సం. వి. అ. న. 1. ఆఁడువారి వ్యాపారము, 2. స్త్రీలకుఁగాని స్త్రీలుండునంతఃపురమునకుఁగాని కావలియుండుట.

స్త్రీకితవుఁడు సం. వి. అ. పుం. 1. స్త్రీలను మోసగించువాఁడు.

స్త్రీకుసుమము సం. వి. అ. న. 1. ఋతుస్రావము 2. స్త్రీకృతము. 3. రతిబంధము

స్త్రీకేసరము సం. వి. అ. పుం. అండకోశము.

స్త్రీకోశము సం. వి. అ. పుం. ఖడ్గము.

స్త్రీక్షీరము సం. వి. అ. న. తల్లిపాలు.

స్త్రీగవి సం. వి. ఈ స్త్రీ. పాలిచ్చునావు.

స్త్రీగృహము సం. వి. అ న. 1, స్త్రీల నివాసము. 2. అంతఃపురము.

స్త్రీగ్రాహి సం. వి. న్. పుం. స్త్రీలరక్షకత్వము నంగీకరించువాఁడు.

స్త్రీఘోషము సం. వి. అ. పుం. వేకువ, ప్రాతఃకాలము.

స్త్రీచిహ్నము సం. వి. అ. న. 1. ఆఁడుదనమును సూచించు గుర్తు. 2. యోని.

స్త్రీజనని సం వి. ఈ. స్త్రీ. ఆఁడుసంతానమునే కనునట్టి స్త్రీ.

స్త్రీజితుఁడు సం. వి. అ. పుం. ఆఁడుదానికి లోఁబడియుండుమగఁడు.

స్త్రీతమ = స్త్రీతర సం. వి. అ. స్త్రీ. సంపూర్ణ లక్షణములు గలయాడుది

స్త్రీదేహార్ధుడు సం. వి. అ. పుం. శివుడు.

స్త్రీధనము సం వి అ. న. స్త్రీకిఁ దల్లిదండ్రులు సోదరులు మున్నగువారి వలన లభించుసొత్తు. (1. అధ్యగ్ని 2. అధ్యావాహనికము 3 ప్రీతికర్మదత్తము 4 భ్రాతృ,మాతృ పితృప్రాప్తములు, అని స్త్రీధనము ఆఱు విధములు)

స్త్రీధర్మము సం వి. అ. పుం. 1. ఆఁడుది లేక భార్య నిర్వహింపవలసిన విధి 2. స్త్రీలకు సంబంధించిన ధర్మదత్తము. 3. ముట్టు. 4. సంభోగము

స్త్రీధర్మిణి సం. వి ఈ. స్త్రీ. 1. ముట్టుది. 2 స్త్రీమదము

స్త్రీధ్వజము సం వి అ పుం 1. ఆఁడుజంతువు 2 ఏనుఁగు.

స్త్రీనాథుడు సం. వి. అ. పుం. ఆఁడుదానిచేఁ బోషింపఁబడినవాఁడు.

స్త్రీనిబంధనము సం. వి. అ. న. 1, గృహిణీత్వము. 2. గృహధర్మము.

స్త్రీపణ్యోపజీవి సం. వి. న్. పుం. 1. ప్రాణ్యజీవుఁడు. 2. భార్యవలన జీవించువాఁడు.

స్త్రీపరుఁడు సం. వి అ. పుం. కాముకుఁడు.

స్త్రీపర్వము సం, వి. న్. న. మహాభారతమున నొక పర్వము

స్త్రీపుంసయోగము సం. వి. అ. పుం. 1. పదునెనిమిది వ్యవహార పదములలో నొకటి. 2. స్త్రీ పురుషుల కలయిక.

స్త్రీపుంసలక్షణ సం. వి ఆ. స్త్రీ. స్త్రీ పురుష స్వభావ చేష్టలు రెండును గలిగిన జంతువు, లేక వృక్షము.

స్త్రీపుంధర్మము సం. వి. అ. పుం. స్త్రీ పురుషుల ధర్మములను నియమించు శాస్త్రము.

స్త్రీపురము సం. వి. అ. న. ఆఁడువారుండు గృహభాగము.

స్త్రీపుష్పము సం. వి. అ. న. = స్త్రీకుసుమము.

స్త్రీపూర్వుఁడు సం. వి అ. పుం స్త్రీజితుఁడు

స్త్రీప్రత్యయము సం. వి. అ. పుం. స్త్రీలింగమును సూచించు ప్రత్యయము

స్త్రీప్రసంగము సం. వి. అ. పుం. స్త్రీలతోడి యధిక సంపర్కము

స్త్రీప్రసువు సం వి ఈ. స్త్రీ. స్త్రీజనని.

స్త్రీప్రియము సం. విణ. (అ ఆ. అ.) స్త్రీలకు ప్రియమైనది, వి అ. పుం. మామిడి చెట్టు

స్త్రీబంధము సం. వి. అ పుం. రతిక్రీడ.

స్త్రీబాధ్యుఁడు సం. వి. అ. పుం. ఆఁడుదానిచే బాధింపబడుటకు లోబడియుండువాఁడు.

స్త్రీభాషి సం. వి. న్. పుం. ఆఁడంగివాఁడు, స్త్రీవలె మాటాడువాఁడు, (ఆ ప్ర.ని.)

స్త్రీభూషణము సం. వి. అ. న. మొగలిపూవు.

స్త్రీముఖపము సం. వి. అ. పుం. అశోకవృక్షము.

స్త్రీరంజనము సం. వి. అ. న. తములపాకు.

స్త్రీరత్నము సం. వి. అ. న. 1. నారీతిలకము. 2. లక్ష్మి.

స్త్రీరాగము సం. వి. అ. పుం. దేశాక్షి, దేవగాంధారి మొదలగు రాగము. (పురుషరాగము కానిది.)

స్త్రీలింగము సం. వి. అ. న. 1. మూడు లింగములలో నొకటి. 2. స్త్రీత్వమును సూచించు గుర్తు (కుచాది) 3 ఆఁడుగుఱి.

స్త్రీవాసము సం. వి. అ. పుం. పుట్ట.

స్త్రీవిషయము సం. వి. అ. పుం. రతిక్రీడ.

స్త్రీవ్రణము సం. వి. అ పుం. ఆఁడుగుఱి.

స్త్రీసంస్థానము సం విణ. (అ. అ. అ.) ఆఁడుదాని యాకృతికలది. (స్త్రీసంస్థానం చాప్సరస్తీర్థమారాత్ .... శాకుంతలమ్ 5 అం.)

స్త్రీసంగ్రహణము సం. వి. అ. న. 1. అనుచితముగా స్త్రీని కౌఁగిలించుకొనుట. 2. వ్యభిచారము.

స్త్రీసంబంధము సం. వి. అ. పుం. వివాహము వలని చుట్టరికము.

స్త్రీసేవ సం. వి ఆ. స్త్రీ. ఆఁడుదాని యెడ రక్తిగాని భక్తిగాని కలిగియుండుట.

స్త్రీస్వభావుఁడు సం. వి. అ. పుం. నపుంసకుఁడు.

స్త్రీహరణము సం. వి. అ. న. బలవంతముగా స్త్రీని చెఱుచుట.

స్త్రీహారి సం వి. న్. పుం. స్త్రీలను చెఱుచువాఁడు లేక హరించువాఁడు.

స్త్రై

స్త్రైణము సం. విణ. (అ. ఆ. అ.) 1. స్త్రీనిబంధమైనది. 2. స్త్రీతత్పరమైనది. వి. అ. న. 1. స్త్రీత్వము. 2. స్త్రీభావము. 3. స్త్రీల సమూహము.

స్థ

స్థండిలము సం వి. అ. న 1. వ్రతదీక్షఁబూనినవారు పడుకొనుటకుగాను దర్భాదులచే సంస్కరింపఁబడిన

భూమి. 2. ఉన్నతోన్నతమునందమై [illegible] 3 పడుకొనుచోటు 4. హద్దు 5. శుద్ధిచేయఁబడిన నేల 6. ఉపవేదిక 7. [illegible] 8. ఇంటి ముందుండు స్థలము.

స్థండిలసితికము నం. వి. అ. న. [illegible] ఉరగ. 2. వేదిక.

స్థండిలుఁడు నం. వి. అ. పుం. వ్రతకారణమున భూమిపై పండుకొనువాఁడు, స్థండిలశాయి.

స్థండిలశాయి నం. వి. న్. పుం = స్థండిలుఁడు.

స్థండిలేశయుఁడు నం. వి. అ. పుం = స్థండిలుఁడు.

స్థపిరము నం. వి. అ. న. పోఁక. (వ్యా. వి.).

స్థగణ నం విశే. ఆ. స్త్రీ. భూమి

స్థగనము నం, వి అ న. 1. ఆచ్ఛాదనము, కప్పు, 2. మఱుఁగు.

స్థగము నం విశే. (అ ఆ అ.) 1 వంచనశీలమైనది 2. విడువఁబడినది. 3. అలక్ష్యభావముతోఁ గూడినది.

స్థగరము నం వి. అ. పుం పుత్రజీవకమను వృక్ష విశేషము.

స్థగి నం. వి. ఈ. స్త్రీ తములపాకుల పెట్టె.

స్థగిక నం వి. ఆ స్త్రీ. 1. వేశ్య. 2. ఒకవిధమైన కట్టు. 3. తములపాకులు, పోకలునుంచెడి పెట్టె

స్థగితము నం. విశే. (అ ఆ. అ) 1 ఆచ్ఛాదింపఁబడినది. 2. తాడనము చేయఁబడినది. 3. ఆపఁబడినది 4. మూయఁబడినది.

స్థగుఁడు నం వి. అ పుం. మోసగాఁడు.

స్థగువు నం. వి. ఉ. పుం. 1. ఉబుకుట. 2 గూను.

స్థపతి నం వి ఇ. పుం 1. శిల్పి. 2. బృహస్పతి సవనము చేసినవాఁడు 3 అంతఃపురమును గావలి కాయువాఁడు. 4 సారథి 5 వడ్రంగి. 6. కుబేరుఁడు. విశే (ఇ. ఈ. ఇ.) శ్రేష్ఠము, ముఖ్యము.

స్థపత్యుఁడు నం. వి. అ. పుం. అంతఃపురోద్యోగి

స్థష్ఠుకు నం. వి. ఆ. స్త్రీ. జాజి, (వ్యా. వి.).

స్థపుటగతము నం విశే. (అ. ఆ. అ.) దుర్గమస్థలములలో నుండునది.

స్థపుటము నం. విశే. (అ. ఆ అ) 1. మిట్టపల్లమైనది 2 మధ్యాసనము పార్శ్వోన్నతమునైనది. 3. క్లిష్ట పరిస్థితులలో నున్నది వి. అ పుం. పైకుబికి యుండుట.

స్థపుటితము నం. విశే. (అ. ఆ. అ.) స్థపుటమైనది; తాఁకఁబడినది.

స్థపువివృతము నం. విశే (అ ఆ. అ.) విషయముగాఁ జేయఁబడినది.

స్థపుటుఁడు నం. వి. అ పుం. కృత్రిముఁడు.

స్థము నం. విశే. (అ. ఆ అ.) (సమాసాంతమున వాడఁబడును.) 1. నిలుచునది. 2. స్థావరమైనది. వి. అ. పుం. చోటు, స్థలము.

స్థల నం వి ఆ. స్త్రీ. కృత్రిమమైన నేల.

స్థలకమలము నం. వి. అ. న. మెట్టతామర.

స్థలకమదము నం. వి. అ. పుం. కరవీరపు మొక్క.

స్థలదేవత నం వి. ఆ. స్త్రీ 1. స్థానికముగా నుండు దేవత. 2. గ్రామదేవత.

స్థలపద్మిని నం. వి. ఈ. స్త్రీ. 1. మెట్టతామర.

స్థలము నం. వి. అ. న, 1. చోటు. 2. మెట్టభూమి 3. జలశూన్యమై సహజముగాఁ జదరమైన నేల. 4. తీరము 5. దిబ్బ. 6. క్షేత్రము 7. చర్చనీయాంశము. 8. శిబిరము. 9. గ్రంథాదులందలి భాగము.

స్థలవర్త్మము నం. వి. న్. న. సముద్రతీర మార్గము

స్థలవిగ్రహము నం. వి. అ. పుం. సమభూమిపై జరుగు యుద్ధము.

స్థలశుద్ధి నం. వి ఇ. స్త్రీ భూమిని శుద్ధిచేయుట.

స్థలసీమ నం వి. న్. స్త్రీ పొలిమేర.

స్థలి నం. వి. ఈ. స్త్రీ. 1. సహజమైన స్థలము, 2. స్థలదేవత.

స్థలేశయము సం. విణ. (అ. ఆ. అ.) స్థలశాయి. వి. అ. పుం. స్థలజలములు రెండింటను జీవించు జంతువు.

స్థవి సం. వి. ఇ. పుం. 1. సాలెవాడు. 2. స్వర్గము. 3. పరవస్తువు. 4. అగ్ని.

స్థవిర. సం. వి. ఆ. స్త్రీ. ముసలిది.

స్థవిరుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. స్థిరుఁడు. 2. చిరంజీవి. 3. వృద్ధుఁడు వి.అ పుం. 1. జైవాతృకుఁడు 2 శతాసికుఁడు. 2. ముసలివాఁడు. 4. యాచకుఁడు.

స్థవిష్ఠము సం. విణ. (అ. ఆ. అ) 1. మిక్కిలి స్థూలము 2. గరిష్ఠము. 3. బలిష్ఠము

స్థవీయము సం. విణ. (స్, సీ, స్.) 1. స్థూలతరము.

స్థా

స్థాండిలుఁడు సం. వి. అ పుం. = స్థండిలుఁడు.

స్థాణవము సం. విణ. (అ ఈ. అ.) స్థాణువునకు సంబంధించినది.

స్థాణుకర్ణిక సం. వి. ఆ. స్త్రీ. విష్ణుక్రాంతము (న్మ) వి .

స్థాణుప్రకీర్ణ సం. వి ఆ. స్త్రీ. అశ్వసంచార మార్గ విశేషము.

స్థాణువు సం. విణ. (ఉ ఉ. ఉ) స్థిరమైనది, కదలనిది వి ఉ. పుం 1. జీవకమను వాసన ద్రవ్యము 2. ఈటె. 3. చెదలపుట్ట 4, శివుఁడు. 5. చిలుకకొయ్య. 6. శూలము 7. ధ్రువుఁడు. 8. ఆసన విశేషము

స్థాతృ సం విణ. (ఋ. త్రీ. ఋ.) 1. వర్తిష్ణువు, ఉండువాఁడు. వి. ఋ. పుం. 1. దారిచూపువాఁడు 2 చోదకుఁడు.

స్థాతవ్యము సం. విణ. (అ. ఆ. అ.) ఉండఁదగినది. వి. అ. న. ఆలస్యము.

స్థానకము సం వి. అ. న. 1. పాట్యభంగిమము. 2. స్థితి. 3. నాటకమునందలి సన్నివేశము. 4. నగరము. 5. నురుగు. 6. పదక్రమము. 7. తైత్తిరీయమునందలి యొక భాగము 8. నిలబడిన విగ్రహముతో నున్న దేవాలయము 9. వేదమున్నగు సమయమునందలి శరీర విన్యాసము 10. యుద్ధసమయమునందలి విలుకాని నిలుచుతీరు.

స్థానకుటికాసనము సం వి. అ. పుం. స్థాన గృహత్యాగము.

స్థానదీప్తము సం. విణ. (అ. ఆ. అ) సన్నివేశమును బట్టి అశుభమైనది.

స్థానపాలకుఁడు సం. వి. అ. పుం. 1. ఒకానొక యశ్వపాలకుఁడు. 2. కావలివాఁడు. 3. రక్షకభటుఁడు.

స్థానపిప్పలిక సం. వి. ఆ. స్త్రీ. దైనికాదాయవ్యయ పట్టిక.

స్థానభూమి సం. వి. ఇ. స్త్రీ. 1. వాసప్రస్థము. 2. హార్మ్యము.

స్థానభ్రష్టుఁడు సం. విణ. (అ. ఆ. అ.) ఉద్యోగమునుండి తొలఁగింపబడినవాఁడు.

స్థానము సం. వి. అ. న. 1. చోటు 2. ఇల్లు, 3 ఉనికి 4. సామ్యము. 5. ఉచితము. 6. జీవించియుండుట. 7, త్రివర్గమునందొకటి (అనఁగా కృషాణ్యాసిష్ట వర్గమునందు శత్రువుతో సమముగా నుండుట శ. ర.)
8. విలుకాని యుద్ధమప్పటి నిలుచు తీరు. (ఇది పంచవిధము. ఆలీఢము, ప్రత్యాలీఢము, సమపదము, విశాఖము మండలము శ. ర.)

స్థానమృగము సం. వి. అ. పుం. 1. తాఁబేలు, మొసలి మున్నగు వాని వర్గమునకుఁ జెందిన జంతువు.

స్థానయోగము సం. వి. అ. పుం. ఉచిత స్థలముల నియమించుట.

స్థానాధికారము సం. వి. అ. పుం. కోవెలపారుపత్తెము.

స్థానాధ్యక్షుఁడు సం. వి. అ. పుం. 1. స్థానికపాలకుఁడు. 2. కావలివాఁడు. 3. రక్షకభటోద్యోగి.

స్థానాపతి సం. వి. ఇ. పుం. 1. మధ్యవర్తి. 2. దూత.

స్థానాపత్యయోగము సం. వి. అ. పుం. తంత్రవిశేషము.

స్థానాసేధము సం. వి. అ. పుం. నిర్బంధము.

స్థాని సం. విణ. (న్. నీ. న్.) స్థానముకలది. 2. స్థిరమైనది. 3. ఆదేశముకలది వి. న్. పుం. 1. ఆదేశమునకుఁ బూర్వరూపము. 2. ఆదేశము.

స్థానికము సం. విణ (అ. ఈ. అ.) స్థానమునకు సంబంధించినది.

స్థానికుఁడు సం. వి. అ. పుం 1 స్థానాధ్యక్షుఁడు. 2. గుడిపారుపత్తెము చేయువాఁడు. 3. ఆప్రదేశమున నుండువాఁడు.

స్థానీయము సం. విణ (అ. ఆ. అ.) 1. స్థానికము. 2. స్థానమునకుఁదగినది. వి. అ. న. 1 నగరము 2. రాజధాని. 3. ఎనిమిది వందల గ్రామములను రక్షించుట కేర్పడినకోట.

స్థానేపతితుఁడు సం వి. అ. పుం. అన్యుని స్థానము నాక్రమించువాఁడు.

స్థాపకము సం. విణ. (అ. ఆ. అ.) 1. నిలబెట్టునది. 2. స్థిరపఱచునది.

స్థాపకుఁడు సం. విణ. (అ. ఆ. అ.), 1. స్థాపించువాఁడు 2. సూత్రధారుఁడు. 3. దేవాలయమును గాని విగ్రహమును గాని ప్రతిష్ఠించువాఁడు (ధనాదులను) నిక్షేపించువాఁడు.

స్థాపత్యుఁడు సం. వి. అ. పుం హెగ్గడికాఁడు, అంతఃపురము నందలి కావలివాఁడు.

స్థాపత్యము సం. వి. అ. న. స్థపతి యొక్క కర్మము.

స్థాపన సం. వి ఆ. స్త్రీ. 1. స్థిరపఱచుట. 2. సూత్రధారకర్మము 3 ప్రస్తావన. 4. నిలువయుంచుట.

స్థాపనము సం. వి. అ. న. 1. స్థాపించుట. 2. మోపుట. 3. సమాధి. 4 గర్భవతులకుఁ జేయు నొక సంస్కారము.

స్థాపనవృత్తుఁడు సం వి అ పుం. మరల బలము చేకూరుట కవకాశము లేనివాఁడు.

స్థాపని సం వి. ఈ స్త్రీ. 1. చిఱుబొద్దిచెట్టు. 2. అగురుసొంటి.

స్థాపనీయము సం. విణ. (అ. ఆ. అ.) 1. స్థిరము చేయఁదగినది. 2. బలవర్ధకౌషధములచేఁ జికిత్స చేయఁదగినది.

స్థాపయిత సం. వి. ఋ. పుం. స్థాపించువాఁడు.

స్థాపించు సం. స. క్రి. స్థాపనముచేయు, నిలుపు.

స్థాపితము సం. విణ. (అ. ఆ. అ.) 1. నిలుపఁబడినది. 2. నిశ్చయింపఁబడినది. 3. రూఢముచేయఁబడినది. 4. నియమింపఁబడినది. 5. నియోగింపఁబడినది. 6. పరిణీతము. 7. దృఢమైనది. 8. నిశ్చలమైనది

స్థాప్యము సం. విణ. (అ. ఆ. అ) 1. స్థాపింపఁదగినది. 2. నియోగింపఁదగినది. 3. నిర్బంధింపఁదగినది. 4. (దుఃఖాదులకు) పాల్పఱుపఁదగినది. వి అ. న. ధరావత్తు, కుదువ. పుం. దేవతా విగ్రహము.

స్థామము సం. వి. న్. న. 1. దేహదార్ఢ్యము, బలము. 2. గుఱ్ఱపు సకిలింపు. 3. స్థిరత్వము. 4. స్థానము.

స్థామనము సం. వి. న్. న. శరీరము. (వాచ.)

స్థాయ సం. వి ఆ. స్త్రీ. భూమి.

స్థాయము సం. వి. అ. పుం. పాత్రము.

స్థాయి సం. విణ. (న్. నీ. న్.) 1. కదలనిది, స్థిరమైనది. 2. నివసించునది 3. మారనిది వి. న్. పుం. స్థిరమైన భావము (రత్యాదిస్థాయిభావము) న్. న. స్థిరమైన స్థితి.

స్థాయికుఁడు సం. వి. అ. పుం. అధికారి.

స్థాయిభావము సం వి. అ. పుం. సజాతీయ విజాతీయ భావములచేతఁ దిరస్కరింపఁబడక రససిద్ధిపర్యంతము నిలిచియుండు భావము. (ఈ భావములు తొమ్మిది – రతి, హాసము, శోకము, క్రోధము, ఉత్సాహము, భయము, జుగుప్స, విస్మయము, శమము)

స్థాయుకము సం. విణ. (అ ఆ. అ) 1. స్థిరమైనది 2. ఒకచోట నుంచఁబడినది.

స్థాయుకుఁడు సం. వి. అ. పుం. గ్రామాధికారి.

స్థాలము సం. వి అ. న. 1. కంచము, భోజనపాత్రము. 2. కలిగొట్టుచెట్టు. (వృ. వి).

స్థాలి సం. వి. ఈ. స్త్రీ. 1. వంటపాత్రము, లోవి. (శ. ర.) 2. కలిగొట్టుచెట్టు. (వృ. వి.).

స్థాలిక సం. వి. ఆ. స్త్రీ స్థాలము.

స్థాలీపాకము సం వి. అ. పుం. 1. పాకయజ్ఞ విశేషము. 2. వివాహ కాలమున దంపతులచేఁ జేయఁబడునొక కర్మము.

స్థాలీపులాకము సం. వి. అ. పుం. వంటగిన్నె యందలి యన్నపు మెతుకు.

స్థాలీబిలము సం. వి అ. న. నీళ్లుకాచు బానయందలి లోపలి భాగము.

స్థాలీబిలీయ(ల్య)ము సం. విశే. (అ. ఆ. అ.) వండుటకు యోగ్యమైనది.

స్థావరము సం. విశే. (అ. ఆ. అ.) 1. స్థిరమైనది, కదలనిది. 2. జడమైనది. 3. సుస్థాపితమైనది. వి. అ పుం. 1. స్థిరమైనయాస్తి. 2. స్థూల శరీరము. న. 1 కులధనము. 2. వింటినారి 3. వింటి నారిని చెవిదాక లాగుట. 4. జడపదార్థము. 5. తోలునారి.

స్థావరాది సం. వి. ఇ. న ఒకవిధమైన విషము.

స్థావిరము సం. వి. అ. న. ముసలితనము.

స్థానకము సం. వి. అ. పుం. 1. చేతనిడినకుంకుమ. 2. కుంకుమ మొదలగువానిపూఁత. 3. నీటిబుగ్గ. 4. తిలకము. 5. వాసనద్రవ్యములచేత శరీరమును సువాసితము కావించుట 6. నీటిబుగ్గవంటి యశ్వాలంకారము.

స్థాసువు సం. వి ఉ. న. దేహబలము.

స్థాస్నువు సం. విశే (ఉ. ఉ. ఉ.) బహుకాలముండునది, స్థిరమైనది. వి. ఉ. పుం. చెట్టు.

స్థి

స్థిక(క్క)ము సం. వి. అ. పుం. పిఱుఁదు.

స్థితకరణము సం. వి. అ. న. రతిబంధ విశేషము.

స్థితధీ సం. వి. ఈ. పుం. స్థిరమనస్కుఁడు, ప్రశాంతచిత్తుఁడు.

స్థితపాఠ్యము సం. వి. ఆ. న. నిలబడి స్త్రీకావించు ప్రాకృత పద్య పఠనము.

స్థితప్రజ్ఞుఁడు సం. వి. అ పుం. 1. సర్వకామములను విడిచి ఆత్మసంతుష్టుఁడైనవాఁడు. 2. ఏవిధమైన భ్రాంతియు లేనివాఁడు.

స్థితము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఉన్నది. 2. నిలిచియున్నది. 3. నిశ్చయింపఁబడినది. 4. ప్రతిజ్ఞ చేయఁబడినది. 5. నిశ్చలమైనది. వి. అ. న. 1. రతివిశేషము. 2 నిశ్చలముగానుండుట. 3. నిలఁబడువిధము. 4. సన్మార్గమునందలి పట్టుదల.

స్థితి సం. వి. ఇ. స్త్రీ. 1. ఉనికి. 2. కూర్చుండుట. 3. మర్యాద. 4. బ్రతుకు. 5. సృష్టిస్థితిలయములలో రెండవది. 6. పొలిమేర. 7. నిలకడ. 8. పరిపాలన 9. పరిస్థితి. 10. స్వభావము 11. సత్ప్రవర్తనము. 12. ఔచిత్యము 13. ఉదాత్తత్వము. 14. పదవి. 15. సంక్షేమము 16 నియమము. 17. నిశ్చయము. 18. సీమ. 19 గ్రహణముండు కాలము.

స్థితిజ్ఞుఁడు సం. వి. అ. పుం. నీతినియమముల నెఱుఁగువాఁడు.

స్థితిపదము సం. వి. అ. న సన్మార్గము.

స్థితిపదుఁడు సం వి అ. పుం విష్ణువు.

స్థితిభిదుఁడు సం. వి. ద్. పుం. నీతినియమముల మల్లంఘించువాఁడు.

స్థితిమంతము సం విశే (త్. తీ. త్.) 1 స్థిరత్వము కలిగినది. 2. శాశ్వతమైనది. 3. మర్యాదకలది.

స్థితిస్థాపకము సం. విశే. (అ. ఆ. అ.) పూర్వస్థితిని గలిగించుశక్తిగలది. వి అ. న. మరలఁ బూర్వస్థితికి వచ్చు సామర్థ్యము.

స్థిర సం. వి. ఆ. స్త్రీ. 1. భూమి. 2. బూరుగుచెట్టు. 3 ముయ్యాకుపొన్న. 4. స్థిరచిత్తముగల స్త్రీ.

స్థిరకుసుమము సం. వి. అ. పుం. వకులవృక్షము.

స్థిరగంధ సం. వి. ఆ స్త్రీ. 1, మొగలిచెట్టు. 2. పాటలీపుష్పము.

స్థిరగంధము సం. వి. అ. పుం. చంపకము.

స్థిరగతి సం. వి. ఇ. పుం. శనిగ్రహము.

స్థిరచక్రుఁడు సం. వి. అ. పుం. పూర్వుఁడైన బుద్ధుఁడు.

స్థిరచ్ఛదము సం. వి. అ. పుం. 1. కొండరావిచెట్టు వంటి యొకచెట్టు.

స్థిరచ్ఛాయము సం. వి. అ. పుం. 1. వమేరువు. 2. బాటసారులకు నీడనిచ్చు చెట్టు. 3. చెట్టు.

స్థిరజీవిత సం. వి. ఆ స్త్రీ 1. బూరుగుచెట్టు.

స్థిరతరము సం. విశే. (అ. ఆ. అ.) 1. బహుకాల ముండునది. వి. అ. పుం. 1. పరబ్రహ్మము.

స్థిరదంష్ట్రము సం. వి. అ. పుం. 1. పాము. 2. ఆదివరాహము. 3. ధ్వని.

స్థిరపడు మి. అ. క్రి. 1. పాదుకొను, 2. నిలుఁవద్రొక్కుకొను.

స్థిరపత్త్రము. సం. వి. అ. పుం. 1. బుఱద నేలలందు మొలచు ఈతచెట్టు.

స్థిరపఱచు మి. స. క్రి. నిశ్చయముచేయు. (వ్యవ. ఈ సంబంధము స్థిరపఱచితిమి.)

స్థిరపుష్పము సం. వి. అ. పుం. 1. చంపక వృక్షము. 2. వకుళ వృక్షము

స్థిరమగు మి. అ. క్రి. 1 నిశ్చయమగు.

స్థిరము సం. విశే. (అ. ఆ. అ.) 1. నిలుకడయైనది 2. కదలనిది. 3. శాశ్వతమైనది. 4 శాంతమైనది 5. ప్రసన్నమైనది. 6 నిశ్చలవర్తనము కలది. 7. నిశ్చితమైనది. 8. కఠినమైనది. 9. బలమైనది. 10 కఠినహృదయముగలది. వి. అ. పుం. 1. కొండ. 2 చెట్టు. 3. పరుష సరళేతరమైనహల్లు. 4. ఎద్దు. 5. మోక్షము న. స్థిరత్వము; మొండితనము.

స్థిరయోని సం. వి అ. పుం. 1. నీడనిచ్చుచెట్టు

స్థిరయౌవనము సం. విశే. (అ. ఆ. అ.) 1. నిత్యతారుణ్యము కలది వి. అ. పుం 1 దేవయోని విశేషము.

స్థిరరంగ సం వి. అ. స్త్రీ. 1. నీలిమందు.

స్థిరవాక్కు సం. విశే. (చ్. చ్. చ్.) 1 విశ్వసింపదగిన పలుకులుగలది.

స్థిరవారము సం వి అ. పుం. 1. శనివారము.

స్థిరసంగరుఁడు సం. వి. అ. పుం. 1. వాగ్దానమును నిలుపువాఁడు, సత్యసంధుఁడు.

స్థిరాంఘ్రిపము సం. వి అ. పుం. 1. స్థిరపత్త్రము. (వృక్షవిశేషము)

స్థిరాయువు సం. వి. స్ పుం. 1. బూరుగుచెట్టు విశే. (స్. స్. స్.) 1. చిరకాలము జీవించువాఁడు.

స్థిరీకరణము సం వి. అ న. 1. దృఢపఱచుట.

స్థిరీకారము సం. వి. అ పుం. 1. స్థిరీకరణము

స్థిరుఁడు సం. వి. అ. పుం 1. శని 2. రాహువు 3 శాశ్వతుఁడు. 4. చపలత్వము లేనివాఁడు. 5. కార్తికేయుఁడు, 6. దైవము.

స్థు

స్థురి సం. వి. ఇ. పుం. మోసెడి గుబ్బము లేక ఎద్దు.

స్థూ

స్థూణ సం. వి. ఆ. స్త్రీ. 1. వెండి ఇనుము మొదలగు లోహములచేఁ జేయఁబడిన విగ్రహము. 2. (ఇంటి) కంబము. 3. దాగలి.

స్థూణకర్ణము సం వి అ. పుం. 1 ఒకవిధమైన వ్యూహ విశేషము. 2, రుద్రుని రూపములలో నొకటి.

స్థూమము సం. వి అ. పుం వెలుతురు.

స్థూముఁడు సం వి. అ పుం. చంద్రుఁడు.

స్థూరము సం వి అ. పుం. ఎద్దు.

స్థూరి సం. వి ఇ. పుం. బరువుగా మోసెడి గుబ్బము లేక ఎద్దు. స్థురి.

స్థూరిపృష్ఠము సం వి. అ. పుం సవారి చేయుట కుపయోగింపని గుఱ్ఱము.

స్థూరుఁడు సం వి అ పుం మనుష్యుఁడు.

స్థూల సం. వి అ. స్త్రీ పెద్ద యేలకి.

స్థూలకంటకము సం. వి అ. పుం. ములుగోలిమిడి, మొగబీలు. (వృ. వి)

స్థూలకంటకిక సం. వి. ఆ. స్త్రీ బూరుగు చెట్టు.

స్థూలకంఠ సం. వి. ఆ స్త్రీ. ఒక విధమైన వంగచెట్టు. (వృ. వి.).

స్థూలకందము నం. వి. అ. పుం. తినుటకు యోగ్యమైన దుంప, ఎఱ్ఱయులి.

స్థూలకము నం. విశే. (అ. ఆ. అ.). 1. పెద్దది 2. లావైనది. వి. పుం. తృణవిశేషము, ఱెల్లు.

స్థూలక్షేడము నం. వి. అ. పుం. ఉమ్మి. క్ష్వేడము.

స్థూలచాపము నం. వి. అ. పుం. ప్రత్తిని శుభ్రపఱుచుటకుపయోగించు వింటి వంటి సాధనము

స్థూలతాలము నం. వి. అ. పుం. స్థిరపత్రము. (వృ. వి.)

స్థూలనాలము నం. వి. అ. పుం. లావైన ఱెల్లు.

స్థూలనాసము నం. విశే. (అ. ఆ. అ.) పెద్ద ముక్కు గలది. వి. అ. పుం. పంది.

స్థూలనీలము నం. వి. అ. పుం. డేగ.

స్థూలపట్టము నం. వి. అ. పుం. ప్రత్తి.

స్థూలపట్టాకము నం. వి. అ. పుం. ముతుకు గుడ్డ. స్థూలపటము.

స్థూలపదము నం. వి. అ. పుం. ఏనుగు.

స్థూలపదుఁడు నం. వి. అ. పుం. ఏనుఁగు కాలు గలవాఁడు.

స్థూలపుష్పి నం. వి. ఈ. స్త్రీ విష్ణుక్రాంత. (వృ. వి.)

స్థూలప్రపంచము నం. వి. అ. పుం. వాస్తవ జగత్తు.

స్థూలఫలము నం. వి. అ. పుం. బూరుగుచెట్టు.

స్థూలమధ్య నం. వి. ఆ. స్త్రీ. యవధాన్యము.

స్థూలము నం. విశే. (అ. ఆ. అ.) 1. శక్తిమంతమైనది. 2. దట్టమైనది. 3. ముతుకైనది. 4. మూర్ఖమైనది. 5. మొండిది. 6. సూక్ష్మము కానిది. 7. లావైనది. 8. తెలివి లేనిది. 9. బలిసినది. వి. అ. న. 1. గుడారము 2. పర్వత శిఖరము. 3. పులిసిన పాలు లేక పెరుగు పుం. పనసచెట్టు.

స్థూలమూలము నం. వి. అ. న. ఒక విధమైన ముల్లంగి.

స్థూలలక్షుఁడు నం. వి. అ. పుం. 1. వదాన్యుఁడు. 2. బుద్ధిమంతుఁడు. 3. మేలుకీళ్ళను స్మరించువాఁడు. 4. అశ్రద్ధగా గురి చూచువాఁడు.

స్థూలవల్కలము నం. వి. అ. పుం. ఎఱ్ఱ లొద్దుగు చెట్టు.

స్థూలవిషయము నం. వి. అ. పుం. లౌకిక వస్తువు.

స్థూలశరీరము నం. వి. అ. న. వాస్తవ దేహము. నశ్వర శరీరము

స్థూలశాటకము నం. వి. అ. పుం. న. 1. దుప్పటి. 2. ముతుకు వస్త్రము.

స్థూలశీర్షిక నం. వి. ఆ. స్త్రీ. పెద్ద తల గల చిన్న చీమ.

స్థూలస్కంధము నం. వి. అ. పుం. లకుచ వృక్షము.

స్థూలహస్తము నం. వి. అ. పుం. 1. ఏనుగుతొండము. 2. మొద్దు చేయి.

స్థూలి నం. వి. న్. పుం. ఒంటె.

స్థూలించు నం. అ. క్రి. ఒడలు చేయు. బలియు

స్థూలోచ్చయము నం. వి. అ. పుం. 1. పర్వతము నుండి పడిన పెద్ద ఱాయి 2. మొటిమ, బొబ్బ 3. అసాకల్యము, లోపము. 4. ఎటు తీవ్రమును నిటు మందమును గాని యేనుఁగుల గమన విశేషము.

స్థే

స్థేపము నం. వి. అ. పుం. వెలిపిట్ట.

స్థేమము నం. వి. స్. పుం. స్థిరత్వము.

ఉ.. కుంభిని లంకారణ ప్రతిష్ఠాపన, స్థేమము వజ్ర తరక్ష్యగుణశీల యుతమైన మదీయ నాయక వ్యాఖ్యా మణి.....గం. 1.19. వి.స్. న. దార్ఢ్యము.

శా....వచ్చెం గుంతీసుత వాధ్యము తుమ స్థేమాభిరామంబుగన్. భార విరా. 4.95

స్థేయము నం. విశే. (అ. ఆ. అ.) 1. స్థిరముచేయఁదగినది. 2. నిశ్చయింపఁదగినది. (స్.సీ స్.) మిక్కిలి స్థిరమైనది. స్థిరతరము

స్థేయుఁడు నం. వి. అ. పుం. 1. కులబ్రాహ్మణుఁడు 2. గురువు 3. బ్రహ్మ. 4. తీర్పరి, మధ్యవర్తి.

స్థేష్ఠము నం. విశే. (అ. ఆ. అ.). స్థిరతమము.

స్థై

స్థైర్యజము సం. విశే. (అ. ఆ. అ.) స్థావరము.

స్థైర్యము సం. వి. అ. న. 1 స్థిరత్వము; మనోనిశ్చయము. 2. ఓర్పు. 3. కాఠిన్యము. 4 జితేంద్రియత్వము. పుం. జాపత్రి.

స్థౌ

స్థౌణేయము సం. వి. అ. పుం. 1. గండివనపుచెట్టు. 2. మాచిపత్రి. 3. గంధద్రవ్యవిశేషము.

స్థౌరము సం. వి అ న. 1. గుఱ్ఱముగాని గాడిదగాని వీపున మోయఁదగినబరువు. 2. బలము 3. స్థిరత్వము.

స్థౌరి సం. వి. న్. పుం. స్థూరి, బరువుమోసెడి గుఱ్ఱము లేక ఎద్దు (రూ) స్థోరి.

స్థౌలలక్ష్యము సం. వి. అ. న. ఔదార్యము, బహుప్రదత్వము.

స్థౌలి —స్థౌరి.

స్థౌల్యము సం. వి అ. న. 1 స్థూలభావము, లావు, 2. బుద్ధిమాంద్యము

స్న

స్నపనము సం. వి. అ. న. 1, నది మొదలగువానిలో మునిఁగిచేయు స్నానము. 2. కడుగుట.

స్నపితము సం. విశే. (అ. ఆ. అ.). 1. స్నానము చేసినది. 2. కడుగఁబడినది.

స్నయము సం వి. అ. పుం. 1. స్నానము. 2. ప్రోక్షణము.

స్నవము సం. వి. అ. పుం. 1, కాఱుట. 2. కురియుట. 3. స్రవణము.

స్నస సం వి ఆ. స్త్రీ. 1. సన్నపునరము, సిర. 2. కండరము.

స్నా

స్నాత సం. వి. ఆ. స్త్రీ. ఋతుస్నానముచేసినస్త్రీ.

స్నాతకవ్రతము సం. వి. అ. న. వివాహామునకు ముందు బ్రహ్మచారి విషయమున జరుపఁబడు వ్రతవిశేషము. (స్నాతకమని వ్యవహారము.)

సీ. స్వాధ్యాయ మఖిలంబు నభ్యసించియును గుర్వనుమతి స్నాతకవ్రతమొనర్చి. సూత, 2. అ 115 పా.

స్నాతకుఁడు సం వి. అ. పుం. 1. స్నానశీలవ్రతుఁడు (శ.ర) క. గురుపూజచేసి వీడ్కొని, యరిగి సమావర్తనార్హుఁడై స్నానంబున్. బొరినొనరిచి వేల్చినయ, వ్వురుషుడు నా స్నాతకాఖ్యపూని చరించున్. విజ్ఞా కాం. 1.60. 2. బ్రహ్మచర్యాశ్రమము ముగించినపిదప స్నానవ్రత మాచరించిన బ్రాహ్మణుఁడు. 3. ఏదేని మతప్రయోజనమునకై భిక్షుకవ్రత మాచరించు బ్రాహ్మణుఁడు. 4. గృహస్థాశ్రమము స్వీకరించిన ద్విజుఁడు. 5. వేదాధ్యయనానంతరము ఆశ్రమాంతరమునకుఁబోక వ్రతయుక్తుడై తీర్థస్నానశీలుడైన బ్రహ్మచారి.

మత్త. స్నాతకుండును ఋత్విజుండును సద్గురుండును నిష్టుఁడున్, భూతలేశుఁడు సంయుజుండును బూజనీయులు .... భార. సభా. 2. 4.

స్నాతము సం. విశే. (అ. ఆ. అ.). స్నానము చేసినది.

స్నాతుఁడు సం. వి. అ. పుం. 1. స్నానముచేసిన వాఁడు. 2, అధ్యయనము పూర్తికావించినవాఁడు.

స్నాత్రము సం. వి. అ. న. స్నానము.

స్నానతీర్థము సం. వి. అ. న. పవిత్రమైనస్నానఘట్టము.

స్నానతృణము సం. వి. అ. న. దర్భ.

స్నానము సం. వి. అ. న. 1. నీరుపోసికొనుట.

2. నీటిలో మునుఁగుట, 3. స్నానయోగ్యమైన జలము. 4. నలుగుపిండి. 5. విగ్రహములను స్నానము చేయించుట. 6. క్షాళనముచేయుట.

స్నానయాత్ర సం. వి. ఆ. స్త్రీ. జ్యేష్ఠపూర్ణిమ నాఁడు జరుగునుత్సవము.

స్నానవిధి సం. వి. ఇ. పుం. 1. స్నానక్రియ. 2. స్నానముచేయుటకు యోగ్యమైనవిధానము.

స్నానీయము సం. విణ. (అ ఆ అ.). స్నానము చేయుటకుఁదగినది; స్నానముచేయునపుడు ధరించునది. వి. అ. న. 1. నలుగుపిండి మొ॥.

2. స్నానయోగ్యమైనజలము.

స్నాపకుఁడు సం. వి. అ. పుం. స్నానముచేయించువాఁడు.

స్నాపనము సం. వి. అ. న. స్నానముచేయించుట.

స్నాపితము సం. విణ. (అ. ఆ. అ.). స్నానము చేయింపఁబడినది.

స్నాయుకము సం. వి. అ. పుం. స్నాయువు.

స్నాయుబంధము సం. వి. అ. పుం. వింటినారి.

స్నాయువు సం. వి. ఉ. పుం. 1. స్నస, సన్ననరము. 2. వింటినారి.

స్నాయుస్పందనము సం. వి. అ. న. నాడి.

స్నాయ్వర్మము సం. వి. న్. న. ఒకవిధమైన కంటిజబ్బు.

స్నావము సం. వి. అ పుం. 1. సన్నపునరము. కండరము.

స్నావిరము సం. విణ. (అ. ఆ. అ. కండరములతోఁ గూడినది.

స్ని

స్నిగ్ధ(ము) సం. వి. ఆ. స్త్రీ. మజ్జ. అ. న. 1 నూనె. 2 మైనము. 3. కాంతి. 4. చిక్కఁదనము. 5. పునుఁగు. పుం ఎఱ్ఱయాముదపుజెట్టు,

స్నిగ్ధతండులము సం. వి. అ. పుం. త్వరలోఁ బంటకు వచ్చు నొకవిధమైన వరిధాన్యము.

స్నిగ్ధపత్ర(ము) సం. వి. ఆ. స్త్రీ అ. పుం. రేఁగు చెట్టు (వ. వి)

స్నిగ్ధపల్లవము సం. వి. అ. పుం. నీరు నేరేడు.

స్నిగ్ధఫల సం. వి. ఆ. స్త్రీ. ఒకవిధమైన మొక్క (ముంగూసబేవ్) (వృ. వి)

స్నిగ్ధము సం. విణ. (అ. ఆ. అ.). 1. స్నేహము గలది. 2. చిక్కనగలది 3. నునుపుగలది. 4. చేమురుగలది. 5. అంటుకొను స్వభావము గలది. 6. ఉజ్జ్వలమైనది, 7. చేల్లనిది, తడితోఁగూడినది. 8. దయతోఁ గూడినది, 9. అందమైనది, 10. స్థిరమైనది.

స్నిగ్ధవృంత సం. వి. ఆ. స్త్రీ. కమ్మరాకుతీఁగె (వృ. వి.)

స్నిగ్ధవృక్షము సం. వి. అ. పుం. వల్లమామిడి.

స్నిగ్ధుఁడు సం. వి. అ పుం. స్నేహితుఁడు.

స్ను

స్నుక్కు సం. వి. హ్. స్త్రీ. స్నుహి, జెముడు. (వృ. వి.)

స్నుఘ్నిక సం. వి. ఆ. స్త్రీ. క్షారము.

స్నుతము సం. విణ. (అ. ఆ. అ.) స్రవించినది. కాఱినది.

స్నువు సం. వి. ఉ. పుం. న. కొండనెత్తము, సానువు. ఉ. స్త్రీ. సన్నపునరము.

స్నుష సం. వి. ఆ. స్త్రీ. 1. కోడలు. 2. పెండ్లి కూతురు.

స్నుహా సం. వి. ఆ. స్త్రీ. స్నుక్కు, జెముడు. (వృ. వి.).

స్నుహి సం. వి. ఈ. స్త్రీ. స్నుహా, జెముడు (వృ. వి.)

స్నే

స్నేహకేసరి నం. వి స. పుం. [illegible].

స్నేహనము నం. వి. అ. న. 1. తలయంటుట. 2. పరిమళ తైలాదులచే శరీరమును రుద్దుట. 3. తైలము.

స్నేహపాత్రము నం. వి. అ. న. 1. తైలపాత్రము 2. పెద్దసిద్దె, జాణలి, ప్రమిదమున్నగునది

స్నేహప్రియము నం. వి. అ. పుం. దీపము

స్నేహబీజము నం. వి. అ. పుం. 1. ప్రియాలవృక్షము 2. మోరటివృక్షము

స్నేహభువు నం. వి. ఊ. పుం. శ్లేష్మము.

స్నేహభూమి నం. వి. ఇ. స్త్రీ. 1. నూనెనొసంగునది. 2. స్నేహపాత్రము.

స్నేహము నం. వి. అ. పుం. 1. నేస్తము, ప్రేమ; దయ. 2. అనురక్తి. 3. నూనె. నేయి మున్నగు చమురు పదార్థము. 5. జిడ్డుపదార్థము. 6. వీర్యము వంటి శరీరజమైనద్రవము. 6. వైశేషికుల సిద్ధాంతమునుబట్టి యిరువది నాలుగు గుణములలో నొకటి.

స్నేహరంగము నం. వి. అ. పుం. నువ్వులు.

స్నేహరసనము నం. వి. అ. న. నోరు.

స్నేహరేశభువు నం. వి. ఊ. పుం. చంద్రుఁడు.

స్నేహలము నం. విశే. (అ. ఆ. అ.) 1. ఆసక్తిగలది. 2. లలితమైనది.

స్నేహవరము నం. వి. అ. న. క్రొవ్వు.

స్నేహవస్తి నం. వి. ఇ. స్త్రీ. నూనెను శరీరములోనికిఁ బంపుట.

స్నేహవిద్ధము నం. వి. అ. పుం. దేవదారువృక్షము.

స్నేహవ్యక్తి నం. వి. ఇ. స్త్రీ. ప్రేమవ్యక్తీకరణము

స్నేహోక్తము నం. విశే. (అ. ఆ. అ.) చేమురుతోఁ బూయఁబడినది.

స్నేహాశయము నం. వి. అ. పుం. దీపము.

స్నేహి నం. విశే. (న్. నీ. న్.) 1. ప్రేమగలది. 2. చమురుగలది. వి. న్. పుం. 1. స్నేహితుఁడు. 2. తలయంటువాఁడు.

స్నేహించు నం. అ. క్రి. 1. పొత్తుచేయు 2. మరగు.

స్నేహితము నం విశే. (అ. ఆ. అ.) 1. చెలిమిగలది; దయగలది. 2. చేమురుగలది.

స్నేహితుఁడు నం. వి. అ. పుం. నెయ్యుఁడు, చెలికాఁడు.

స్నేహితురాలు మి. విశే. సఖి.

స్నేహువు నం వి ఉ. పుం. 1. చంద్రుఁడు. 2. స్నేహితుఁడు. 3. ఒకవిధమైనరోగము.

స్నై

స్నైగ్ధ్యము నం వి. అ, న. 1. స్నిగ్ధభావము. 2. స్నేహము. 3. మృదుత్వము.

స్ప

స్పందనము నం. వి. అ. న. స్పందము, గర్భమున శిశువు కదలుట.

స్పందము నం. వి. అ. పుం. 1. ఇంచుక కదలుట. 2. అదరుట.

స్పందితము నం. విశే. (అ. ఆ. అ.) 1. అదిరినది. వెడలినది. వి. అ. న. 1. అదరుట 2. కంపము. 3. మనోవ్యాపారము.

స్పందోలిక నం. వి. ఆ. స్త్రీ. 1. ముందునకు వెనుకకు నూగుట. 2. ఊయలపై నూగుట, క్రీడావిశేషము.

స్పరిశము నం. వి. అ. పుం. స్పర్శము.

స్పర్ధ నం. వి. ఆ. స్త్రీ. 1. పంతము; పోటీ. 2. అసూయ, చూపోపనితనము. 3. సాదృశ్యము. 4. క్రమోన్నత్యము. 5. పరునిఁబరిభవించుట యందిచ్ఛ.

స్పర్ధాళువు. సం విణ (ఉ. ఉ. ఉ.) స్పర్థగలవాఁడు.

స్పర్ధించు. సం స. క్రి 1 చర్చచేయు. అ. క్రి పోటీపడు.

స్పర్ధి సం విణ (న్ నీ. న్.) 1. పోటీపడునది. 2. అసూయవహించునది 3. గర్వముతోఁగూడునది వి. న్ పుం. 1. ప్రత్యర్థి. 2. సమానుఁడు

స్పర్ధితము సం విణ. (అ. ఆ. అ). పోటీపడునది.

స్పర్ధ్యము సం విణ (అ ఆ. అ) 1 కోరఁదగినది. 2. గెలువగలది.

స్పర్శ సం వి అ స్త్రీ. అసతి

స్పర్శనకము సం. వి. అ. న. చర్మము. (సాంఖ్య సిద్ధాంతము)

స్పర్శనము సం వి. అ. న. 1. స్పర్శేంద్రియము. 2. తాఁకుడు. 3. దానము. 4. కానుక. వి. అ. పుం. 1. వాయువు. 2. తపింపజేయు రోగము.

కం. పరకాంతా ముఖదోషా, కరకాంతి స్పర్శనమునఁ గడు మొగుడుచు నా, ధరణీసుర నేత్రంబులు, సరసిజములన్నమాట సహజము గాదే. నిరం. 1. 68.

విణ. (అ. ఆ. అ.) స్పృశించునది.

స్పర్శమణి సం. వి. ఇ. పుం. 1. పరుసవేది, స్పర్శోపలము. 2. చింతామణి. 3. స్పర్శమణి ప్రభావము వి. ఇ. న. బంగారము.

స్పర్శము సం. వి. అ. పుం. 1. సంఘర్షము. 2. స్పర్శజ్ఞానము. 3 తాఁకుడు. 4. ప్రభావము. 5. త్యాగము, ఈవి. 6. తపింపఁజేయు వ్యాధి 7 ఆకాశము. 8 ఇంద్రియములచేత నభిలషింపబడు విషయము. 9. కానుక. 10. వాయువు. 11 సంగమము 12. వర్గాక్షరము. (క మొదలు మ వఱకు).

స్పర్శలజ్జ సం. వి. ఆ. స్త్రీ. స్పర్శ సంకోచ పర్ణిక, అత్తపత్తి చెట్టు (వృ. వి.)

స్పర్శవేది సం. వి న్ పుం. పరుసవేది.

స్పర్శసంచారి సం. విణ. (న్. నీ. న్.) సాంక్రామికము

స్పర్శస్నానము సం వి అ. న. గ్రహణ స్నానము.

స్పర్శస్పందము = స్పర్శస్యందము. సం. వి. అ పుం కప్ప

స్పర్శికము సం విణ (అ ఆ. అ) స్పర్శవేద్యమైనది. తాకుట వలన దెలియునది.

స్పర్శితము సం. విణ. (అ. ఆ అ) ఈయఁబడినది

స్పశము సం. వి. అ. పుం. యుద్ధము

స్పశించు స. క్రి. 1. అడ్డగించు, 2. నిర్వహించు. 3. చేర్చు. 4. తాఁకు. 5. చూచు. 6. పరిశీలించు.

స్పశుఁడు సం. వి. అ. పుం. 1. గూఢచారి. వేగు. 2. వన్యమృగములతోఁ బోరాడువాఁడు

స్పష్టము సం. విణ. (అ. ఆ. అ) 1. వెల్లడియైనది. 2. ప్రత్యక్షమైనది. 3. వాస్తవమైనది 4. స్ఫుటమైనది

స్పష్టీకరణము సం. వి. అ. న. తెలియఁజెప్పుట.

స్పష్టీకరించు సం. స. క్రి. తెలియఁజెప్పు.

స్పష్టీకృతి సం. వి. ఇ. స్త్రీ. 1. స్పష్టీకరణము 2. సరిచేయుట

స్పృ

స్పృక్క సం. వి. ఆ స్త్రీ. 1. పక్క చెట్టు 2 లఘువు (వృ. వి.) 3. వధువు 4. గంధద్రవ్య విశేషము

స్పృక్కు సం. విణ. (క్ క్. క్) 1 తాఁకునది. 2. చొచ్చుకొనిపోవునది. (ఇది సమాసాంతములందే కానఁబడును. మర్మస్పృక్కు. హృది స్పృక్కును.)

స్పృశము సం. వి, అ. పుం. తాఁకుడు.

స్పృశి సం. వి. ఈ. స్త్రీ. వాఁకుడుచెట్టు.

స్పృశించు సం. స. క్రి. 1. అంటు, తాఁకు. 2 నీటితోఁ గడుగు.

స్పృశుఁడు సం. వి. అ. పుం. స్పృశుఁడు, వేగులవాఁడు.

స్పృశ్యము సం. విణ. (అ. ఆ. అ.) స్పృశించదగినది.

స్పృష్టృ = స్ప్రష్టృ. సం. వి. ఋ. పుం. తపింపఁజేయు రోగము. విశే. (ఋ. ఈ. ఋ.) స్పృశించునది. తాఁకునది

స్పృష్టకము సం. వి. అ. న. యాదృచ్ఛికమైన యాలింగనము.

స్పృష్టకాండుఁడు సం. వి. అ. పుం. శస్త్రాజీవుఁడు.

స్పృష్టపూర్వము సం. విశే. (అ. ఆ. అ.) 1. పూర్వానుభూతమైనది 2. పూర్వము స్పృశింపఁబడినది.

స్పృష్టము సం. విశే. (అ. ఆ. అ.) 1. స్పృశింపఁబడినది 2. అపవిత్రము చేయఁబడినది. 3. స్థానకరణముల సంపూర్ణ స్పర్శచే నుత్పన్నమైన వర్గాక్షరము. వి. అ. న. తాఁకుడు. స్పర్శము.

స్పృష్టాస్పృష్టము = స్పృష్టాస్పృష్టి. సం. వి. అ. న. ఒండొరులను దాఁకుట.

స్పృష్టి సం. వి. ఇ. స్త్రీ. తాఁకుడు, సంపర్కము

స్పృహ సం. వి. ఆ. స్త్రీ. 1. ఇచ్ఛ; గాఢమైన కోరిక. 2. జ్ఞప్తి 3. అసూయ

స్పృహణము సం. వి. అ. న. కోరుట.

స్పృహణీయము సం. విశే. (అ. ఆ. అ.) కోరఁదగినది.

స్పృహయాళువు సం. విశే. (ఉ. ఉ. ఉ.) కోరువాఁడు.

స్పృహాళువు = స్పృహయాళువు.

స్పృహ్యము సం. విశే. (అ. ఆ. అ.) కోరఁదగినది. వి. అ. పుం. మాదీఫలము.

స్ఫ

స్ఫట సం. వి. ఆ. స్త్రీ. 1. పటిక. 2. పాముపడగ.

స్ఫటము సం. వి. అ. పుం. పాము పడగ.

స్ఫటి సం. వి. న్. పుం. పాము. ఈ. స్త్రీ. పటిక.

స్ఫటిక సం. వి. ఆ. స్త్రీ. 1. పటిక. 2. కర్పూరము.

స్ఫటికము సం. వి. అ. పుం. పటికపు రాయి.

స్ఫటికాచలము సం. వి. అ. పుం. 1. మేరు పర్వతము 2. కైలాసగిరి.

స్ఫటికాభ్రము సం. వి. అ. పుం. కర్పూరము.

స్ఫటికారి సం. వి. అ. పుం. ఒక రసాయన పదార్థము, (అల్యూమినా సల్ఫేట్)

స్ఫటికి సం. వి. ఈ. స్త్రీ. పటిక

స్ఫటితము సం. విశే. (అ. ఆ. అ.) చీల్పఁబడినది

స్ఫరకము సం. వి. అ. పుం. డాలు

స్ఫరణము సం. వి. అ. న. 1. అదరుట. 2. వణఁకు.

స్ఫా

స్ఫాటకము సం. వి. అ. పుం. జలబిందువు. న. పటికపు రాయి.

స్ఫాటికము సం. విశే. (అ. ఈ. అ.) 1. స్ఫటికసంబంధమైనది. 2. నిర్మలమైనది. వి. అ. న. 1. పటిక. –ఒక విధమైన చందనము.

స్ఫాటికి సం. వి. ఆ. స్త్రీ. పటిక.

స్ఫాటితము సం. విశే. (అ. ఆ. అ.) 1. బ్రద్దలు చేయఁబడినది. 2. విస్తరింపఁ జేయఁబడినది.

స్ఫాతము సం. విశే. (అ. ఆ. అ.) 1. పెరిగినది. 2. ఉబ్బినది.

స్ఫాతి సం. వి. ఇ. స్త్రీ. 1. వృద్ధి. 2. ఉబ్బుట.

స్ఫారణము సం. వి. అ. న. 1. వణఁకుట 2. అదరుట.

స్ఫారము సం. వి. అ. పుం. 1. వంకర 2. వృద్ధి. 3. చలనము. 4. కంపము. 5. ఇత్తడి మున్నగు వానితోఁ జేయఁబడిన బుడగల రూపముననున్న యాభరణము, 6. వీచి, తరఁగ. 7. టంకారము. 8. బంగారు లోనగువాని ఘుటిక. న. సమృద్ధి విశే. (అ. ఆ. అ.) 1. అధికమైనది, పెద్దది. విస్తృతమైనది.

స్ఫారితము సం. విశే. (అ. ఆ. అ.) తెఱువఁబడినది. 2. వెడల్పైనది.

స్ఫాలనము సం. వి. అ. న. 1. కదలిక. 2. వణఁకుట 3. చలింపఁజేయుట. 4. రాపిడి. 5 గుఱ్ఱము సొందఁగువానిని దట్టుట.

స్ఫి

స్ఫిక్కు సం. వి. చ్. స్త్రీ. పిఱుఁదుల యున్నతి.

స్ఫిచ(జ)ము సం. వి. అ. స్త్రీ. స్ఫిక్కు.

స్ఫితము = స్ఫిరము

స్ఫిరము సం. విశే. (అ. ఆ. అ.) 1 అధికమైనది 2 విస్తృతమైనది. 3. అసంఖ్యాకమైనది.

స్ఫీ

స్ఫీతము సం. విశే. (అ. ఆ. అ.) 1 విస్తారమైనది, వ్యాపించినది. 2 స్వచ్ఛమైనది.

స్ఫు

స్ఫుటిత సం. వి. ఆ. స్త్రీ 1. నఖక్షత భేదము.

స్ఫుటనము సం. వి. అ. న. 1 భేదించుట 2. వికసించుట 3. సంధులు సడలుట.

స్ఫుటము సం. విశే. (అ. ఆ. అ.) 1. స్పష్టమైనది 2. వికసించినది. 3. ప్రకటమైనది. 4 వ్యాపించినది. 5 తెల్లనిది. 6. నిర్మలము. 7 విదితము. 8 అసామాన్యము. వి. అ. పుం. ఆ స్త్రీ విప్పఁబడిన పాము పడగ

స్ఫుటి సం. వి. ఈ. స్త్రీ. ఇ. పుం. 1. పండి పగిలినదోసకాయ. 2. కాళ్ళ చర్మము పగులుట.

స్ఫుటిక సం. వి. ఆ. స్త్రీ. 1. పగిలిన ముక్క. 2. పలుచని తునుక.

స్ఫుటితము సం. విశే. (అ. ఆ. అ.) 1. వికసించినది. 2. భేదింపఁబడినది. 3. స్పష్టము చేయఁబడినది. 4. పరిహసింపఁబడినది. వి. అ. న. చుంబన క్రియా విశేషము.

స్ఫుటీకరణము సం. వి. అ. న. 1. స్పష్టపఱుచుట. 2. సరిదిద్దుట.

స్ఫురణ సం. వి. ఆ. స్త్రీ. 1 ప్రకాశము 2. అదరుట 3. ప్రత్యక్షమగుట. 4 జ్ఞప్తికి వచ్చుట

కం హరులు సుదర్శనములు, పరిపంథిమదాపహములు బహువిధలక్ష్మీ, స్ఫురణా పరిణాహంబులు, పురితేజులు శార్ఙ్గపాణిఁ బోలుంజాలన్. నార. 2. 6.

స్ఫురణము సం. వి. అ. న. 1. తోఁచుట. 2. అదరుట 3. ప్రకాశించుట. 4. ప్రత్యక్షమగుట

స్ఫురము సం. వి. అ. పుం. 1. అదరుట 2. ఉబ్బుట. 3 కంపించుట. 4. డాలు.

స్ఫురించు సం. అ. క్రి. 1 అదురు 2. తోఁచు. 3 అరుగుదెంచు. 4 ప్రకాశించు. 5. ప్రత్యక్షమగు

స్ఫురితము సం. విశే. (అ. ఆ. అ.) 1. ప్రకాశించునది. 2. అదిరినది. 3. తోఁచినది. 4. ఉబ్బినది. వి. అ. న. 1 కంపము. 2 అదరుట 3. మనఃక్షోభము 4 ప్రకాశము 5. చుంబనక్రియా విశేషము. 6. రతిబంధ విశేషము. 7. గమక విశేషము.

స్ఫులము సం. వి. అ. న. శిబిరము, డేరా.

స్ఫులనము సం. వి. అ. న. 1. అదరుట. 2. కంపించుట

స్ఫులింగము సం. వి. అ. పుం. అగ్నికణము. మిణుఁగుఱు

స్ఫులింగలక్ష్మి సం. వి. ఈ. స్త్రీ తంత్రవిశేషము.

స్ఫులింగిని సం. వి. ఈ. స్త్రీ. అగ్నిసప్తజిహ్వలలో నొకటి.

స్ఫూ

స్ఫూర్జ సం. వి. ఆ. స్త్రీ. ఉఱుము, మేఘధ్వని.

స్ఫూర్జకము సం. వి. అ. పుం. నల్లతుమ్మ తుమ్మికచెట్టు.

స్ఫూర్జథువు = స్ఫుర్జథువు సం. వి. ఉ. పుం. 1. ఉఱుము 1. వజ్రధ్వని, పిడుగుచప్పుడు.

స్ఫూర్జనము సం. వి. అ. న. గర్జించుట, ప్రేలుట.

స్ఫూర్జము సం. వి. అ. పుం. 1. ఉఱుము. 2. వజ్రము. 3. భయసంతోషములతోఁ గూడిన నాయికా నాయకుల ప్రేమ సమావేశము.

స్ఫూర్జితము సం. విణ. (అ. ఆ. అ.) 1. ప్రకాశించినది. 2. విడిపడినది. వి. అ. న. 1. పిడుగు, 2. ఘోరఘోషధ్వని

స్ఫూర్తి సం. వి. ఇ. స్త్రీ. 1. కవితావేశము. 2. అదరుట. 3. తోఁచుట. 4. ప్రకాశము. 5. తళుకు. వదలుట.

స్ఫూర్తిమంతుఁడు సం. వి. త్. పుం. 1. శివభక్తుఁడు 2. పాశుపతుడు. విణ (త్. తీ. త్) స్ఫూర్తిగలది.

స్ఫే

స్ఫేయము సం. విణ. (స్. సీ. స్.) మిక్కిలియధికమైనది

స్ఫేష్ఠము సం. విణ. (అ. ఆ. అ.) 1. మిక్కిలియధికమైనది 2. మిక్కిలి దృఢమైనది.

స్ఫో

స్ఫోట సం. వి. ఆ. స్త్రీ. విప్పఁబడిన పాముపడగ.

స్ఫోటకము సం. వి. అ. పుం. 1. బొబ్బరోగము. 2. మసూరి, అమ్మవారిజబ్బు. 3. వాఁపు, కురుపు; కంతి.

స్ఫోటకరము స్ఫోటబీజకము, సం. వి. అ. పుం. నల్ల జీడిచెట్టు.

స్ఫోటనము = సం. వి. అ. పుం. సన్నిహితముగానున్న హల్లులను వేఱువేఱుగాఁ బలుకుట. న. 1. చీల్చుట. 2 బ్రద్దలగుట. 3. ధాన్యమును తూర్పారఁబట్టుట, చెరుగుట.

స్ఫోటబీజకము = స్ఫోటకరము.

స్ఫోటము సం. వి. అ. పుం. 1. ఛేదిల్లుట. 2. నీటిబుగ్గ 2. వివృతమగుట 4. వాచుట 5. ఏదైన ధ్వనిని వినునప్పుడు మనసున స్ఫురించుభావము. బుధైః. వైయాకరణైః ప్రధానభూతస్ఫోటరూపవ్యంగ్య వ్యంజకస్య శబ్దస్యధ్వనిరితి వ్యవహారః కృతః, కావ్య ప్ర.) 6 మీమాంసకులు గ్రహించు నిత్యధ్వని.

స్ఫోటని సం. వి. ఈ. స్త్రీ. బరమా, రంధ్రముచేయు సాధనము.

స్ఫోటశోఫ సం. వి. ఆ. స్త్రీ. జీడి, నల్లజీడి.

స్ఫోటించు సం. స. క్రి. 1. ఛేదించు. 2. పొడుచు. 3. వెల్లడించు.

స్ఫోటిక సం. వి. ఆ. స్త్రీ. ఒకవిధమైన పక్షి.

స్ఫోరకము సం. విణ. (అ. ఆ. అ.) స్ఫురింపఁజేయునది, జ్ఞప్తికి తెచ్చునది.

స్ఫోరణము సం. వి. అ. న. స్ఫురణము.

స్ఫ్య

స్ఫ్యము సం. వి. అ. పుం. 1. యజ్ఞములలో నుపయోగింపఁబడు ఖడ్గాకారముగల సాధనము. 2. పడవనడుపు తెడ్డు.

స్మ

స్మయదానము సం. వి. అ. న. ఆడంబరముతోఁ గూడిన దానము.

స్మయనము సం. వి. అ. న. నవ్వు.

స్మయమానము సం. విణ. (అ. ఆ. అ.) ఆశ్చర్యము పొందునట్టిది

స్మయము సం. వి. అ. పుం. 1. గర్వము. 2. ఆశ్చర్యము.

స్మరకథ సం. వి. ఆ. స్త్రీ. కామినీకాముకుల ప్రలాపము.

స్మరకూపము సం. వి. అ. పుం. న. ఆఁడుగుఱి.

స్మరగురువు సం. వి. ఉ. పుం. విష్ణువు

స్మరచక్రము=స్మరచంద్రము. సం. వి. అ. పుం. ఉత్తానకరణబంధ విశేషము.

స్మరణపదవి సం. వి. ఈ. స్త్రీ. మృత్యువు.

స్మరణము సం. వి. అ. న. 1. తలంపు. 2. జ్ఞప్తి. తెలివి. 3. ఒక భక్త్యంగము. 4. సంప్రదాయము. 5. దేవతానామములను లోన జపించుట. 6 ఒకానొక యర్థాలంకారము.

స్మరణాపత్యతర్పకము సం. వి. అ పుం. తలంపు చేతనే తన సంతతికి తృప్తిని గలిగించునది, తాబేలు.

స్మరణి సం. వి. ఈ స్త్రీ. రుద్రాక్షమాల.

స్మరణీయము=స్మర్తవ్యము. సం. వి. (అ. ఆ. అ.) స్మరింపఁదగినది.

స్మరదీపిక సం. వి. ఆ. స్త్రీ. జారిణి.

స్మరధ్వజ సం వి. ఆ స్త్రీ. వెన్నెలరాత్రి.

స్మరధ్వజము సం. వి అ. పుం. 1. మగగుఱి. 2. ఒక మైన చేఁప. 3. వాద్యవిశేషము. న. ఆఁడుగుఱి.

స్మరప్రియ సం. వి. ఆ. స్త్రీ. రతీదేవి.

స్మరము సం. వి. అ. పుం. 1. స్మృతి 2. ప్రేమ. 3 వృశ్చికము.

స్మరలేఖిని సం. వి. ఈ. స్త్రీ. శారిక.

స్మరలేఖము సం వి. అ పుం. ప్రణయలేఖ.

స్మరవల్లభుఁడు సం. వి అ. పుం. 1. అనిరుద్ధుఁడు, 2 వసంతుఁడు

స్మరశాసనుఁడు సం వి అ. పుం. స్మరహరుఁడు పరమేశ్వరుఁడు.

స్మరశాస్త్రము సం. వి. అ. న. కామశాస్త్రము

స్మరసఖుఁడు సం. వి. అ. పుం. 1. చంద్రుఁడు. 2 వసంతుఁడు.

స్మరస్మర్యము సం. వి. అ. పుం. గాడిద.

స్మరాంకుశము సం వి. అ పుం. గోరు.

స్మరాంకుశుఁడు సం వి అ పుం. కాముకుఁడు.

స్మరాతివాసము సం వి అ. పుం. అశోకము.(వృ.వి.)

స్మరాసవము సం. వి అ పుం. లాలాజలము

స్మరించు సం. స. క్రి. తలఁచు, స్మరణముచేయు.

స్మరుఁడు సం. వి. అ. పుం. మన్మథుఁడు.

స్మరోపహారము సం. వి. అ. న. శృంగారసాధనము (సుగంధద్రవ్యాది.)

స్మర్త సం. వి. ఋ పుం. 1. గురువు. 2. స్మరించునట్టివాఁడు.

స్మర్తవ్యము=స్మరణీయము.

స్మర్యము=స్మర్తవ్యము.

స్మా

స్మాయము సం. వి. అ. పుం. మందహాసము. చిఱునవ్వు.

స్మారకము సం. విశే. (అ. ఆ. అ.) స్మరింపఁజేయునది, జ్ఞప్తికిఁదెచ్చునది. వి అ. న. స్మృతిచిహ్నము.

స్మారణము సం. వి. అ. న. 1. స్మరింపఁజేయుట. 2. గణించుట.

స్మారము సం. వి. అ. న. స్మృతి.

స్మారితుఁడు సం. విశే. (అ. ఆ అ.) సాక్షి.

స్మార్తకాలము సం. వి. అ. పుం జ్ఞాపకముంచుకొనుటకుఁ దగిన కాలము. (ఒక శతాబ్దము)

స్మార్తము సం. వి. అ. న. స్మృత్యుక్త కర్మము. విశే. (అ ఆ. అ.) 1. స్మృతి సంబంధమైనది. 2. స్మృతి గ్రంథములలోఁ జెప్పఁబడినది. 3 న్యాయబద్ధమైనది.

స్మార్తికము సం విశే. (అ. ఆ అ) సంప్రదాయసిద్ధమైనది.

స్మార్తుఁడు సం. వి. అ. పుం 1. స్మృతుల యందుఁ బండితుఁడైన బ్రాహ్మణుఁడు. 2. స్మృతి సంప్రదాయములను అనుసరించువాఁడు

స్మి

స్మితము సం. విణ. (అ. ఆ. అ.) 1. నవ్వినది. 2. వికసించినది. వి. అ. న. అధరమునందు మాత్రము ప్రకాశించెడు చిఱునవ్వు.

స్మితి సం. వి. ఇ. స్త్రీ. స్మితము.

స్మృ

స్మృతము సం. విణ. (అ. ఆ. అ.) 1. అభిప్రేతము. 2. స్మరింపఁబడినది 3. విధింపఁబడినది. వి. అ. న. స్మరణము, జ్ఞప్తి.

స్మృతి సం. వి. ఇ. స్త్రీ. 1. తలఁపు. 2 ధర్మశాస్త్రము 3. బుద్ధి. 4. అలంకార విశేషము, స్మరణము. 5. ఎఱుక 6. ఒక సంచారి భావము. 7. జ్ఞాపకము 8. అభిలాష.

స్మృతిజాతుఁడు సం. వి. అ. పుం. మన్మథుఁడు.

స్మృతిపాఠకుఁడు సం. వి. అ. పుం. ధర్మశాస్త్రమును చదువువాఁడు, న్యాయవాది.

స్మృతిమంతుఁడు సం. విణ. (త్. తీ. త్.) స్మృతి గలది. పుం. 1. విచక్షణుఁడు, న్యాయశాస్త్ర[illegible]ఁడు. 2. పూర్వజన్మ కథ నెఱుఁగువాఁడు.

స్మృతివినయము సం. వి. అ. పుం. స్వధర్మమును జ్ఞప్తికి దెచ్చుచుఁజేయు మందలింపు.

స్మృతివిభ్రమము సం. వి. అ. పుం. జ్ఞాపకశక్తియందలి కలత

స్మృతివిరుద్ధము సం. విణ. (అ. ఆ. అ.) న్యాయ వ్యతిరేకము.

స్మృతిశేషుఁడు సం. వి. అ. పుం. మృతి నందిన వాఁడు

స్మే

స్మేరము సం. విణ. (అ. ఆ. అ.) 1. వికసించినది 2. కొంచెముగా నవ్వినది. 3. గర్వించినది. వి. అ. పుం. చిఱునవ్వు.

స్మేరవిష్కిరము సం. వి. అ. పుం. నెమలి.

స్య

స్యందనము సం. వి. అ. న. 1. కాఱుట. 2. త్వరగా ప్రవహించు నీరు పుం. 1. తినిశ వృక్షము. (వ్య. వి.) 2 యుద్ధ రథము. 3. వాయువు. విణ. (అ. ఆ. ఈ. అ.) త్వరగాఁ బోవునది.

స్యందనారోహుఁడు సం. వి. అ. పుం. 1. రథమునెక్కి యుద్ధము చేయువాఁడు. 2. రథికుఁడు.

స్యందని సం. వి. ఈ. స్త్రీ. 1. లాలాజలము. 2. మూత్రద్వారము.

స్యందనిక సం. వి. అ. స్త్రీ. 1. లాలాజల బిందువు. 2. చిన్న యేఱు.

స్యందము సం. వి. అ. పుం. 1. కాఱుట. 2. నీటియూట. 3. రథము. 4 చెమట 5. నేత్రరోగము.

స్యంది సం. విణ. (న్. నీ. న్.) స్రవించునది.

స్యందిని సం. వి. ఈ. స్త్రీ. 1. లాలాజలము, చొంగ 2. కవదూడలను గనునట్టి యావు.

స్యందుఁడు సం. వి. అ. పుం. చంద్రుఁడు

స్యదము సం. వి. అ. పుం. 1. వేగము. 2 గమనవేగము. 3. కాఱుట.

స్యన్నము సం. విణ. (అ. ఆ. అ.) 1. కాఱినది (నీరు మొదలైనది) 2. బొట్లుబొట్లుగాఁ బడునది.

స్యమంతకము సం. వి. అ. పుం. దినమున కెనిమిది బారువుల బంగారము నిచ్చుచు నపాయములనుండి రక్షించు నొక మణి.

స్యమిక సం. వి. అ. స్త్రీ. నీలిమందు.

స్యమి(మీ)కము సం. వి. అ. పుం. 1. మేఘము 2. వల్మీకము. 3. కాలము. 4. ఒకానొకచెట్టు.

స్యా

స్యాద్వాదము సం. వి. అ. పుం. ఈశ్వరుని యునికిని సందేహించు వాదము.

స్యా(శ్యా)లకుఁడు సం. వి. అ. పుం. బావమఱఁది.

స్యా(శా)లిక సం. వి. ఆ. స్త్రీ. మఱఁదలు, భార్య సోదరి

స్యాలుఁడు సం. వి. అ. పుం. శ్యాలకుఁడు, భావమఱఁది

స్యూ

స్యూతము సం. విశే. (అ. ఆ. అ.) 1. కుట్టఁబడినది (వస్త్రము మొదలైనది) 2. కలుపఁబడినది. వి. అ. పుం. 1. పల్లిక. 2. సజ్జ, సంచి.

స్యూతి సం. వి. ఇ. స్త్రీ. 1. బట్టలు మున్నగువాని కుట్టు. 2. సంతతి. 3. కుటుంబము. 4. సంచి. 5. కుట్టుపని

స్యూన సం. వి. ఆ. స్త్రీ. 1. కాంతికిరణము. 2 మొలనూలు.

స్యూనము సం. వి. అ. పుం. 1. స్యూతము. 2. దాఁగర. 3 కాంతికిరణము.

స్యూనుఁడు=స్యోనుఁడు సం. వి. అ. పుం. సూర్యుఁడు.

స్యూమము సం. వి. అ. పుం. కాంతికిరణము. న. 1. నీరు. 2. సౌఖ్యము.

స్యో

స్యోతము సం. వి. అ. పుం. స్యూతము.

స్యోనము సం. విశే. (అ. ఆ. అ.) అందమైనది; శుభావహమైనది. వి. అ. పుం. 1. కిరణము 2. సంచి. న. 1. ఆనందము 2. సౌఖ్యము. 3. సుఖాసనము

స్యో శ్యోనాకము సం. వి. అ. పుం. 1. దుండుగచెట్టు. 2 పెద్దమ్రాను

స్ర

స్రంసనము సం. వి. అ. న. 1. జాఱుట; 2. పడఁజేయుట. 3. అకాల గర్భస్రావము 4. విరేచనకారియగు మందు.

స్రంసము సం. వి. అ. పుం. 1. పడుట 2. జాఱుట.

స్రంసి సం. విశే. (న్. నీ. న్.) 1 క్రిందఁబడునది. 2. వ్రేలాడునది 3. జాఱునది వి. పుం. న్. 1. పోఁకచెట్టు. 2. గోనుగుచెట్టు.

స్రక్కరి సం. వి. ఈ. స్త్రీ. పుష్పలావిక; మాలకరి.

"ఉ... దోర్దండము లెత్తి మ్రొక్కుదురు స్రక్కరిఁ గన్గొని పౌరపల్లవుల్". నిరం. 1. 52.

స్రగ్గు అ. క్రి. అడఁగు 2. తగ్గు.

స్రగ్ధర సం. వి. ఆ. స్త్రీ. ఒకానొక వృత్తము (మ, ర, భ, న, య, య, య గణములు. యతిస్థానము 8 15.

స్రగ్వి సం. విశే. (న్. ణీ. న్.) పూలదండను ధరించినది.

స్రగ్విణి సం. వి. ఈ. స్త్రీ. ఒకానొక వృత్తము (ర, ర, ర గణములు, యతిస్థానము 7.)

స్రజము సం. వి. జ్. స్త్రీ. 1. పూలదండ 2 భూషణవిశేషము. 3. వరుస.

స్రజ్వ సం. వి. న్. పుం. 1. మాలాకారుఁడు 2 వస్త్రము. 3 త్రాడు. ఆ. స్త్రీ. త్రాడు, దామము

స్రద్ధువు సం. వి. ఊ. స్త్రీ. అపానవాయువు.

స్రవ సం. వి. ఆ. స్త్రీ. చాఁగచెట్టు. పుం. 1. సెలయేఱు. 2. మూత్రము.

స్రవంతి సం. వి. ఈ. స్త్రీ. 1. నది. 2 చీలమండ. 3. రుదంతీవృక్షము. ఎలుకచెవిచెట్టు. 4. ప్లీహముందు స్థానము.

స్రవణము సం. వి. అ. న. 1. కాఱుట. 2. మూత్రము 3. అకాలగర్భస్రావము. 4. చెమట.

స్రవద్గర్భ సం. వి. ఆ. స్త్రీ. 1. ఈచుకపోయిన యావు 2. గర్భస్రావమైన స్త్రీ.

స్రవద్రంగము సం. వి. అ. పుం. అంగడివీధి.

స్రవస్మధ్యము సం. వి. అ. న. నడుమనుండి నీరు స్రవించుచున్నట్లు కనఁబడుమణి.

స్రవము సం. వి. అ. పుం. 1. కారుట. 2 కురియుట 3. బింకుపు. 4. ప్రవాహము. 5. సెలయేఱు.

స్రవించు సం. అ. క్రి. 1. కారు. 2. చేష్ట.

స్రష్ట సం వి. ఋ. పుం. 1. బ్రహ్మ. 2. నిర్మాత.

స్రస్తము సం. విశే. (అ. ఆ. అ.) 1. క్రిందఁబడినది. 2. జాఱినది. 3. వ్రేలాడునది. 4. వదులుచేయఁబడినది. 5. వేఱుచేయఁబడినది.

స్రస్తరము సం. వి. అ. పుం. పరుపు (సోఫా)

స్రస్తహస్తము సం. విశే. (అ. ఆ. అ.) (చేతి) పట్టు విడుచునది.

స్రస్తాంగము సం. విశే. (అ. ఆ. అ.) సడలిన యవయవములు గలది 2. మూర్ఛాక్రాంతమైనది.

స్రస్తి సం. వి. ఇ. స్త్రీ. 1. పడుట. 2 జాఱుట. 3. వదులగుట. సడలుట.

స్రా

స్రాముఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. ఎప్పుడును ప్రసంచముకుక్కలును గన్నులును గలవాఁడు 2 కుంటివాఁడు.

స్రామ్యము సం వి. అ. న. కుంటితనము

స్రావకము సం. విశే. (అ. ఆ. అ.) కార్చునది, వి. అ. న. నల్లమిరియము

స్రావణము వి. అగసాలివాని పనిముట్టు. చిన్న పట్టుకారు.

స్రావము సం. వి. అ. పుం. స్రవము, కారుట

స్రావి = సం వి. ఇ. 1. క్రమము. 2. మార్గము

స్రావితము సం. విశే (అ. ఆ. అ.) కారింపఁబడినది

స్రు

స్రుక్కఁజేయు స. క్రి. స్రుక్కునట్లు చేయు, స్రుక్కించు.

ఆ. "తునిమితోవ యవని తోవిస్మయ మమ్మ, స్రుక్కఁజేసి ..." భార. ద్రో. 3. ౨౩౧.

స్రుక్కఁబడు అ. క్రి. శోకించు, దుఃఖించు.

వ. .. అవమతి నొందిన స్రుక్కఁబడక ... భార విరా 1

స్రుక్కించు స. క్రి. స్రుక్కఁజేయు కం. ......

కం. చూచెదుగా కెట్లు నిన్ను స్రుక్కించెదవో. భార ద్రో. 4 9.

స్రుక్కు అ. క్రి. 1. వెనుదీయు.

కం ఎక్కువ వెలుద్రవ్యంబులు, స్రుక్కక ప్రముచ్చిలి నచోటఁ జూఱగొనినచో. విజ్ఞా. కాం. 2. 98

ఉ ...పాపవృత్తికిన్, స్రుక్కక వైరమెత్తి కడుఁ గ్రూరుఁడవై యిటు సీతఁజూడఁగా, దిక్కులు గేల్వఁగాదు నను ద్రెక్కొనఁ బోయితిఁగాని యిమ్మెయిన్. నిర్వ 5.

2 భయపడు.

ఉ. ... స్రుక్కము చావున కాత్మనేమియున్. భార. ఆర. 4

గీ. రక్కసుల ఱేఁడ నేనిటు స్రుక్కనేల, దరము లోపల మార్తురఁ దొడఁగి గెలుచు, జాడలెన్నైనఁ గల వెవ జంకుమాని, చెఱుపు దొరకని వ్రేలిమి చేయు మొకటి. అచ్చ. రా. యు. 3. (శర.)

3 ముడుగు

కం జక్కవ లలరఁ జకోరము, లుక్కఱఁ గమలములు విరియ నొగిఁ గైరవముల్, స్రుక్క సమస్తజనంబులు, ప్రముక్క దశలు వెలుఁగ భాస్కరుఁడు పొడతెంచెన్. భోజ రా. 1. (శ.ర.)

4 ముడుఁగు

కం చిక్కని చక్కని ముక్కని, స్రుక్కని తోలూపి వడని ఛలి సెగలచె, నొక్కఁబడని దండంబులు, తక్కక యుపవయన వేళఁ దాల్పఁగ వలయున్ విజ్ఞా. కా. 1 ౭౩

గీ, లయనదెపె వెంద్రుకలు స్రుక్కెఁ జక్కంబు, నివు వంగె బొమలు వ్రేలఁబడియె. భోజరా. 6. (శ ర).

5 తగ్గు

కం. స్రుక్కిన యంగుళములు దళ, మెక్కిన దేహమును గాంతి యెడలిన మోమున్....భోజరా. 1. (శ.ర.)

6. దుఃఖించు.

ఉ .. సత్యయింతకున్, స్రుక్కకయున్నె నీమహిమ సూచిన బోటులు విన్నవించివన్. పారి. 1. (శ.ర.)
7. చింతించు.

ఉ... భీమతనూభవ నెమ్మనంబునన్, స్రుక్కుచు నుండె నైషధుఁడునుం గడుఁ జింత వహించె....నైష. 4 (శ.ర. .

8, మూర్ఛిల్లు.

గీ. కంకటము దూఱి యంగంబు గాఁడిపోవఁ, గ్రూరనారాచమేసిన స్రుక్కెనతడు. భార. ద్రో. 3, (శ.ర.)

9. సంకోచించు

ఉ...తావిసిలమై, స్రుక్కుచు నీచభామినుల చొప్పునఁ బల్కెడు,... భాగ. విరా. 1. (శ. .)
10. వాడు, మ్లానమగు.

గీ. కఱకుటెండఁ దాఁకిన తొగకాముభంగిఁ బాఁపఁడే నిమే నెంతయు బలము దఱిగ, స్రుక్కె... హరి. పూ. 7. (శ.ర.)

11. చుట్టుకొను. ఆము. 5. (శ.ర.)

వి. 1. చిక్కు, ముడులు పడుట.

సీ. చూర్ణాలకంబుల స్రుక్కు చక్కగ దిద్ది... నైష 7. (శ.ర.).

వ....నొగలెక్కి పగ్గంబుల స్రుక్కు సక్కంజేయ భాం. విరా. 4.46

సీ. మున్నాలొడ్డి, వలచేయి యెక్కంగవలను దాల్చి, మున్మడుంగెగఁదాల్చి క్రమ్మఱ దిగఁదాల్చి స్రుక్కులు వుచ్చి ముచ్చట్లు చుట్టి, ముడిచి మంత్ర పూర్వగముగ వడుగొకటి స, వ్యాన్యసి యొకటి గృహస్థు రెండుదాల్ప, వలయు జన్నిదంబులు ... విజ్ఞా. కాం. 1.26.

1. దుఃఖము, శోకము.

శా. ... భోగంబులన్, మెచ్చున్ స్రుక్కును లేక యుండు... భార. శాం. 2.

సీ. సౌఖ్యంబు దుఃఖంబు సంప్రాప్తమైనచో నుబ్బు స్రుక్కులు లేక యుండెనేని.

3. అధైర్యము.

4. కార్శ్యము.

సీ. ఱెక్కతాఁకున స్రుక్కి నిక్కి ప్రక్కలునొక్కి నుఱుక కల్లేటినొక్కోరణంబు. మనుచ. 4. 69.

4. వళి, కడుపుమీఁది ముడుత.

సీ. స్రుక్కులు తరఁగలు పొక్కిలి సుడి... నీలా. 2. (శ.ర.).

స్రుక్కు సం. వి. చ్. స్త్రీ. యజ్ఞోపకరణము.

స్రుక్ప్రణాళిక సం. వి. ఆ. స్త్రీ. గరిఁటెచిప్ప.

స్రుగ్జిహ్వుఁడు సం. వి. అ. పుం. అగ్ని.

స్రుఘ్ని సం. వి. ఈ. నెట్రటను (Natron)

స్రుచము సం. వి. చ్. స్త్రీ. స్రుగ్భేదము.

స్రుతము సం. విశే. (అ. ఆ. అ.) 1. కాఱినది. 2. పోయినది.

స్రుతి సం. వి. ఇ. స్త్రీ. 1. కాఱుట. 2. ప్రవాహము. 3. గుగ్గిలము.

స్రువ సం. వి. ఆ స్త్రీ. 1. అందుగు చెట్టు. (వృ. వి.) 2. చాఁగ (వృ. వి.) 3. యజ్ఞపాత్ర విశేషము. 4. సెలయేఱు,

స్రువము సం. వి. అ. పుం. యజ్ఞపాత్రవిశేషము.

స్రు(వ)వాతర్ణము సం. విశే. (అ. ఆ. అ,) చెవిమీఁద గరిఁటె గుర్తుగలది.

స్రువావృక్షము సం. వి. అ. పుం. 1. ములువెలఁగ చెట్టు. 2. స్రుక్స్రువములకైన వృక్షము.

స్రువాహస్తుఁడు సం. వి. అ. పుం. శివుఁడు.

స్రువు సం. వి. ఉ. స్త్రీ. 1. గరిటెవంటి యజ్ఞోపకరణము. 2. ఊటకాలువ.

స్రో

స్రోతఘ్ని సం. వి. ఈ. స్త్రీ. సర్జక్షారము, లవణ విశేషము.

స్రోతము సం. వి. అ. న. 1. ప్రవాహము. 2. సెలయేఱు.

స్రోతస్యుఁడు సం. అ. పుం. 1. శివుఁడు. 2. దొంగ.

స్రోతస్వతి = స్రోతస్విని.

స్రోతస్విని సం. వి. ఈ. స్త్రీ. ఏఱు, నది.

స్రోతస్సు సం. వి. స్. న. 1. జలప్రవాహము; ఏఱు 2. తరంగము. 3. నీరు 4. నీరువచ్చెడి తూము. 5. ఇంద్రియము 6. ఏనుఁగు తొండము. 7 జలవేగము. 8. కుజాముఖము. 8 జంతువుల ఇంద్రియ రంధ్రము 10 వంశపరంపర.

స్రోతోంజనము సం. వి. అ. న. 1. నీలాంజనము. సౌవీరాంజనము.

స్రోతోద్భవము సం. వి. అ. న. సౌవీరము.

స్రోతోరంధ్రము సం. వి. అ. న. ఏనుఁగు తొండము. చివర నుండు రంధ్రము.

స్రోతోవహ(ము) సం. వి. అ. హ. స్త్రీ. నది.

స్వ

స్వ సం. వి. ఆ. స్త్రీ. సమాన వర్ణమునకుఁ జెందిన స్త్రీ

స్వంగము సం. వి. అ. స్త్రీ. కౌఁగిలి.

స్వంజనము సం. వి. అ. న. కౌఁగిలించుకొనుట.

స్వఁజుఁడు సం. వి. అ. పుం. 1. బ్రహ్మ 2. శివుఁడు.

స్వకంపనము సం వి. అ పుం. వాయువు.

స్వకపోలకల్పనము సం. వి. అ. న. స్వయముగాఁ గల్పించుట.

స్వకము సం విశే. (అ ఆ అ.) స్వకీయము, సొంతము. వి. అ. న. సొంతయాస్తి.

స్వకర్మము సం. వి. న్. న. స్వధర్మము.

స్వకర్మస్థుఁడు సం. విశే. (అ. ఆ. అ.) తన పని యందు నిమగ్నుఁడై యుండువాఁడు.

స్వకర్మి సం. విశే. (న్. నీ. న్.) స్వార్థపరుఁడు

స్వకామి సం విశే. (న్. నీ. న్.) స్వకర్మి, స్వార్థపరుఁడు

స్వకీయ సం. వి. ఆ. స్త్రీ. సొంతభార్య.

స్వకీయము సం. విశే. (అ. ఆ. అ.) 1. తనది. 2 తన కుటుంబమునకు సంబంధించినది.

స్వకుఁడు సం. వి. అ. పుం. మిత్రుఁడు, బంధువు.

స్వగతము సం. వి. అ. న. (అవ్యయమని 'ఆప్టే') 1. రహస్యము. 2. తనలోఁదాను మాటలాడుకొనుట. 3. నాటకాంగములలో నొకటి.

స్వగృహము సం. వి అ. పుం. ఒక విధమైన పక్షి. న. సొంతయిల్లు.

స్వచమసుఁడు సం. వి. అ. పుం చంద్రుఁడు.

స్వచరము సం. విశే. (అ. ఆ. అ.) తనంతదాను గదలునది.

స్వచ్ఛందజుఁడు సం వి. అ. పుం. 1. కొడుకు. 2. దుష్టుఁడు.

స్వచ్ఛందము సం విశే అ. ఆ. అ) 1. సొంతమైనది. 2. కల్మషములేనిది. 3. స్వతంత్రమైనది. 4. సహజమైనది వి. అ పుం 1. తనయిష్టము. 2. స్వాతంత్ర్యము.

స్వచ్ఛటి సం వి ఈ. స్త్రీ చిటికెలు వేయుట.

స్వచ్ఛమణి సం. వి అ పుం. స్ఫటికము.

స్వచ్ఛము సం. విశే (అ ఆ. అ.) 1 నిర్మలము. 2 తెల్లనిది. 3. అందమైనది. 4 ఆరోగ్యవంతము వి. అ పుం. 1. స్ఫటికము. 2. రేఁగుచెట్టు న. ముత్యము 2. స్వర్ణరజత మిశ్రితమైన లోహము.

స్వచ్ఛవాలుకము సం వి. అ. న. తెల్లసుద్ద.

స్వజ సం. వి ఆ. స్త్రీ. కూఁతురు.

స్వజనుఁడు సం వి అ పుం. 1. పాలివాఁడు. జ్ఞాతి. 2. బంధువు. 3. సగోత్రజుఁడు.

స్వజము సం. విశే. (అ. ఆ. అ.) 1. స్వాయంభువు. 2. స్వాభావికమైనది. వి. అ. న. రక్తము. పుం, 1. చెమట. 2. ఒకజాతి విషసర్పము. 3. కొడుకు. 4. నెత్తురు

స్వత సం. వి. ఆ. స్త్రీ 1 స్వత్వము, 2. స్వామ్యము.

స్వతంత్రత సం. వి. ఆ స్త్రీ. 1. స్వతంత్ర భావము. 2. మౌలికత.

స్వతంత్రము సం. విశే. (అ ఆ. అ.) 1 ఆత్మీయమైనది. 2. స్వేచ్ఛగలది. 3. యుక్తవయస్సు వచ్చినది

స్వతంత్రించు సం. అ. క్రి. 1. ఒకరి యనుమతి లేకుండఁ దానుగాఁ బ్రవర్తించు. 2. తానే ప్రధానముగాఁ బ్రవర్తించు.

స్వతంత్రుఁడు సం. వి. అ. పుం. గ్రుడ్డివాఁడు.

స్వతఃప్రమాణ సం. విశే. అ. న. ప్రత్యక్షనిరూపితమైనది. తనంతఁదాఁ బ్రమాణమైనది.

స్వతస్సిద్ధము సం. విశే. (అ. ఆ. అ.) సహజము.

స్వత్వబోధనము సం. వి. అ. న. స్వామ్యనిదర్శనము

స్వత్వము సం. వి. అ. న. 1. సొమ్ము. 2. స్వామ్యము. 3 స్వేచ్ఛాజీవితము.

స్వదనము సం. వి. అ. న. 1. రుచిచూచుట 2. తినుట.

స్వదితము సం. విశే. (అ. ఆ. అ.) 1. రుచిచూడఁబడినది. 2. తినఁబడినది.

స్వదేశము సం. వి. అ పుం. తనదేశము, మాతృభూమి.

స్వధ సం వి. ఆ. స్త్రీ. 1. అగ్నిదేవుని భార్య.

సీ. సంతుష్టమానస స్వాహా స్వధాకాంత లుభయ పార్శ్వంబుల నోలగింప. చిత్రభా. 4. 63 2. పితృదేవతల కొసఁగఁబడు బలి.

సీ వేదాధ్యయనములు విధివిహిత స్వధాస్వాహాదు లొగి నిలువంగఁబడియె. మార్క. 2. 171.

3. తనస్వభావము. 4. తనభాగము. 5. మాయ 6 శ్రాద్ధము

స్వధర్మము సం. వి. అ. పుం. 1. స్వభావము. 2. స్వకులవృత్తి 3. తనమతము,

స్వధాకారము సం. వి. అ. పుం "స్వధస్వధాయనెడు" ధ్వని.

స్వధానినయనము సం. వి. అ. న. పితృదేవతలకు కవ్యము నొసఁగునపుడు ఉపయోగింపబడు పవిత్ర గ్రంథము.

స్వధాప్రియము సం. వి. అ. పుం. నల్లనువ్వులు.

స్వధాప్రియుఁడు సం. వి. అ. పుం. అగ్ని.

స్వధాభుక్కు సం వి. జ. పుం. పితృదేవత.

స్వధాభుజుఁడు = స్వధాభుక్కు.

స్వధితి సం. వి. ఇ. స్త్రీ. 1. గండ్రగొడ్డలి. 2. ముద్గరమను నాయుధ విశేషము.

స్వధీతి సం. వి ఇ. పుం. 1. వేదములను బాగుగాఁ బఠించువాఁడు. 2. బ్రహ్మచారి.

స్వనచక్రము సం. వి. అ. పుం. రతిబంధ విశేషము.

స్వనము సం. వి. అ. పుం. స్వరము. ధ్వని, మ్రోఁత.

స్వని సం. వి. ఇ. పుం. 1. ధ్వని. 2. అగ్ని.

స్వనితము సం విశే. (అ. ఆ. అ.) ధ్వని చేయునది.

స్వనిష్ఠము సం. విశే. (అ. ఆ. అ.) తనమీఁదనే యాధారపడినది

స్వనితము సం విశే. (అ. ఆ. అ.) మ్రోయునది. ధ్వనిచేయునది, వి. అ. న. 1. ఉఱుము. 2. ధ్వని.

స్వపనము సం వి అ. న. 1 నిద్రించుట. 2. కలగాంచుట. 3. శరీరము మొద్దువాఱుట.

స్వప్నకుఁడు సం వి అ. పుం. నిద్రించువాఁడు.

స్వప్నక్కు సం. విశే. (జ. జ. జ.) 1. స్వప్నకుఁడు. 2. నిద్రాళువు.

స్వప్నదోషము సం. వి. అ. పుం. నిద్రయందు రేతఃస్ఖలనము

స్వప్నభాషణము సం. వి. అ. న. నిద్రయందలి పలవరింత.

స్వపము సం. వి. అ. పుం. 1. కల. 2. నిదుర. 3. చూపు 4. ఆలస్యము. 5. అజ్ఞత.

స్వప్నజువు సం. విశే. (ఉ. ఉ. ఉ.) నిద్రాశీలుఁడు.

స్వప్రకాశము సం. విశే. (అ. ఆ. అ.) తనంతట దాను ప్రకాశించునది.

స్వబీజము సం. వి. అ. పుం. ఆత్మ

స్వభానువు సం. వి. ఉ. పుం. ఒకానొక సంవత్సరము

స్వభావము సం. వి. అ. పుం. 1. నిజభావము. తత్త్వము. 2. అభ్యాసము. 3. స్వధర్మము.

స్వభావోక్తి సం. వి. ఇ. స్త్రీ. 1. సహజమైనమాట. 2. ఒకానొక యర్థాలంకారము.

స్వభువు సం. వి. ఊ. పుం. 1. విష్ణువు. 2. శివుడు. 3. బ్రహ్మ. ఊ. స్త్రీ. 1. స్వదేశము. 2. స్వగృహము.

స్వమసీషిక సం. వి. ఆ. స్త్రీ. ఉపేక్షాభావము.

స్వము సం. వి. అ. పుం. 1. సొమ్ము. 2. అహంకారము. 3. స్వభావము. 4. తాను. వి. పుం. ఆత్మ సం. విశే. (అ. ఆ. అ.) 1. తనది. 2. సహజమైనది. 3. తనజాతికిఁ జెందినది.

స్వమేకము సం. వి. అ. పుం. ఒక సంవత్సరము.

స్వయంకృతము సం. విశే. (అ. ఆ. అ.) 1. స్వయముగాఁ జేయబడినది 2. సహజమైనది.

స్వయంకృతుఁడు సం. వి. అ. పుం. దత్తపుత్రుఁడు.

స్వయంగ్రహము సం. వి. అ. పుం. స్వతంత్రముగా గ్రహించుట.

స్వయంగ్రాహము సం. విశే. (అ. ఆ. అ.) బలవంతముగా గ్రహించునది. వి. అ. పుం. 1. దానపంచకములో నొకటి. 2. తానే కౌఁగిలించుకొనుట.

స్వయంజాతము సం. విశే. (అ. ఆ. అ.) తనంతట దాఁబుట్టినది.

స్వయందత్తుఁడు సం. వి. అ. పుం. ద్వాదశవిధ పుత్త్రులలో నొకఁడు, స్వయముపాగతుడు

స్వయంపాకము సం. వి. అ. పుం. 1. ఒకపూట బత్తెము 2. హవ్యకవ్యములయందు బ్రాహ్మణుల కిచ్చు వంట సామగ్రి. 3. నియమాతిశయము గల బ్రాహ్మణులు స్వయముగాఁ జేసికొను వంట.

స్వయంపాఠము సం. వి. అ. పుం. మూలపాఠము.

స్వయంప్రకాశము సం. విశే. (అ. ఆ. అ.) తనంతఁ దావ్యక్తమగునది.

స్వయంభువు సం. వి. ఊ. పుం. 1. శివుడు 2. బ్రహ్మ. 3. విష్ణువు. 4. మన్మథుఁడు 5. కాలపురుషుఁడు. 6. [illegible]. 7. జైనతీర్థంకరుఁడు

స్వయంభువుఁడు సం. వి. అ. పుం. 1. మనువు 2. శివుఁడు. 3. బ్రహ్మ.

స్వయంభూతుఁడు సం. వి. అ. పుం. శివుఁడు

స్వయంవరము సం. వి. అ. స్త్రీ. స్వయముగా మగని వరించుకన్య.

స్వయంవరము సం. వి. అ. పుం. కన్య వరుని స్వయముగా వరించుట.

స్వయంశ్రేష్ఠుఁడు సం. వి. అ. పుం. శివుఁడు.

స్వయముపాగతుఁడు సం. వి. అ. పుం. తనంతట దా వచ్చి పెంచుకొనుమని యడుగు కుమారుఁడు.

స్వయుతి సం. వి. ఇ. స్త్రీ. లంబకర్ణములను గలుపు నట్టి రేఖ.

స్వయూథ్యుఁడు సం. వి. అ. పుం. బంధువు.

స్వయోని సం. విశే. (ఇ. ఇ. ఇ.) తల్లివంకచుట్టము వి. ఇ. పుం. స్త్రీ. జన్మస్థానము. స్త్రీ. సోదరి దగ్గఱి బంధుత్వముగల స్త్రీ.

స్వర సం. వి. ఆ. స్త్రీ. బ్రహ్మ భార్య.

స్వరకంపము సం. వి. అ. పుం. ఎలుగుఁ గంపించుట.

స్వరక్షయము సం. వి. అ. పుం. కంఠధ్వనిభంగము.

స్వరగ్రామము సం. వి. అ. పుం. మంద్రమునుండి హెచ్చు స్థాయివఱకు గల స్వరములు, సరళి.

స్వరచ్ఛిద్రము సం. వి. అ. న. వేణువునందలి రంధ్రము.

స్వరతిక్రమము సం. వి. అ. పుం. వైకుంఠము జేరుట

స్వరనాభి సం. వి. ఇ. పుం. ఒకవిధమైన వేణువు

స్వరనేత్రాంగవికారము సం. వి. అ. పుం. భక్త్యంగము, భక్తివిశేషము

స్వరపత్తనము సం. వి. అ. న. సామవేదము

స్వరపరివర్తనము సం. వి. అ. న. కంఠధ్వని యొక్కమార్పు.

స్వరబద్ధము సం. విశే. (అ. ఆ. అ) లయానుగుణముగాఁ గూర్పఁబడినది

స్వరబ్రహ్మము సం. వి. న్. పుం. శబ్దబ్రహ్మము.

స్వరభక్తి సం. వి. ఇ. స్త్రీ. సంయుక్తాక్షరముల నడుమఁ జేర్పఁబడెడి యచ్చు. (ఉదా చంద్రుడు చందురుఁడు)

స్వరభంగము = స్వరభేదము. సం. వి. అ. పుం. గొంతు బొంగురు పోవుట.

స్వరభంగి సం. వి. న్. పుం. ఒకవిధమైనపక్షి.

స్వరభేదము = స్వరభంగము.

స్వరమండలము సం. వి. అ. న. స్వరగ్రామ మూర్ఛనా తానాదుల సమూహము. (సప్తస్వరా స్త్రయో గ్రామా మూర్ఛనా శ్చైకవింశతిః, తానా స్త్వేకోన పంచాశ దిత్యేతత్ స్వరమండలమ్)

స్వరమండలిక సం. వి. ఆ. స్త్రీ ఒకవిధమైన వీణ.

స్వరము సం. వి. అ. పుం. 1. ముక్కుగాలి. 2. ఉదాత్తాంస్వరము. 3. ఆకారాదికమైనయచ్చు. 4. షడ్జాదికము. 5. సప్తసంఖ్య. 6. గుఱ్ఱుపెట్టుట. 7. కంఠమాధుర్యము.

స్వరయతి సం. వి. ఇ. స్త్రీ. ఒకానొకయతిభేదము (ఒక యచ్చునకు మిత్రమైన వేఱొక యచ్చుతో వేసెడు యతి. ఇది యేడు విధములని అప్పకవి చెప్పెను.)

స్వరయోగము సం. వి. అ. పుం. కంఠధ్వని.

స్వరలాసిక సం. వి. ఆ. స్త్రీ. వేణువు.

స్వరవిభక్తి సం. వి. ఇ. స్త్రీ. అచ్చును వేఱుచేయుట.

స్వరసంపత్తు సం. వి. ద్. స్త్రీ కంఠధ్వని మాధుర్యము

స్వరసము సం. వి. అ. పుం. 1. సహజమైనరుచి. 2. రచనయందలి స్వాదుత. 3. ఒగరైన రసము

స్వరాజ్యము = స్వరాష్ట్రము సం. వి. అ. న. 1. స్వతంత్రరాష్ట్రము. సొంత రాజ్యము

స్వరాట్టు(టు) సం. వి. జ్. పుం. 1. బ్రహ్మము. 2. సూర్యుని యేడు కిరణములలో నొకటి. 3. విష్ణువు 4. ఏఁబదిలక్షలనుండి కోటి కర్షముల వఱకు రాబడి వచ్చు రాజు.

స్వరాష్ట్రము = స్వరాజ్యము.

స్వరింగణము సం. వి. అ పుం బలముగల వాయువు.

స్వరితము సం. విశే. (అ ఆ అ) 1 మ్రోగునట్లు చేయఁబడినది. 2. స్వరముతోఁగూడినది 3. కలుపఁబడినది. వి. అ. పుం. ఉదాత్తానుదాత్తములకు నడిమిధ్వని (సమాహారః స్వరితః)

స్వరువు సం. వి. ఉ. పుం. 1. యజ్ఞము. 2. వజ్రాయుధము. 3. యూపస్తంభము చెక్కినపుడు దెగసిన బెరడు 4. యూపఖండము. 5. యూపస్తంభభాగము. 6. పిడుగు 7. ఖడ్గము. 8. బాణము అమ్ము. 9. ఒక విధమైన తేలు. (ఉ, ఉ, ఉ,) 1. మ్రోయునది. 2. తపింపఁజేయునది.

స్వరూపము సం. వి. ఆ. న. 1. ఆకారము, 2. స్వభావము 3. సొగసు. 4, స్థితి. 5. విధము. విశే, (అ, ఆ, అ,) 1. సదృశము. 2. సుందరము. 3. తెలివి గలది.

స్వర్గంగ సం. వి. ఆ. స్త్రీ. 1. ఆకాశగంగ. 2. పాలవెల్లి.

స్వర్గతి సం. వి. ఇ. స్త్రీ. 1. మరణము. 2. స్వర్గమున కేగుట.

స్వర్గతుఁడు సం. వి. అ. పుం. మరణించినవాఁడు.

స్వర్గపతి సం. వి. ఇ. పుం. ఇంద్రుఁడు.

స్వర్గపథము సం. వి. అ. పుం. పాలవెల్లి.

స్వర్గమనము సం. వి. అ. న. 1. స్వర్గమున కేగుట. 2. మరణము.

స్వర్గము సం. వి. అ. పుం. 1. దేవలోకము. 2. ముక్తి.

స్వర్గవధువు సం. వి. ఉ. స్త్రీ. అప్సరస. (ఇట్లే స్వర్గస్త్రీ మున్నగునది.)

స్వర్గస్థుఁడు సం. వి. అ. పుం. 1. స్వర్గమందున్నవాఁడు. 2. మరణించినవాఁడు.

స్వర్గారోహణము సం. వి. అ. న. 1. స్వర్గాభిగమనము. 2. శ్రీమహాభారతమున నొక పర్వము.

స్వర్గి సం. విశే. (న్. జి. న్.) స్వర్గమునకు సంబంధించినది. వి. న్. పుం. 1. స్వర్గమునందుండువాఁడు; మృతుఁడు. 2. వేల్పు.

స్వర్గిరి సం. వి. ఇ. పుం. స్వర్ణగిరి, సుమేరువు.

స్వర్గియ(ర్గ్య)ము సం. విశే. (అ. ఆ. అ.) 1. స్వర్గమునకు సంబంధించినది. 1. స్వర్గమును గూర్చునది, స్వర్గమునకుఁ బంపునది.

స్వర్జకము సం. వి. అ. పుం. సురేకారము, పెట్లుప్పు.

స్వర్జి సం. వి. న్. పుం. = స్వర్జకము.

స్వర్జిత్తు సం. వి. త్. పుం. ఒక విధమైన యజ్ఞము.

స్వర్ణకము సం. విశే. (అ. ఆ. అ.) సువర్ణ వికారమైనది, బంగరు రంగు గలది.

స్వర్ణకారుఁడు సం. వి. అ. పుం. అగసాలె, బంగరు పని చేయువాఁడు.

స్వర్ణకేతకి సం. వి. ఈ. స్త్రీ. బంగారుమొగలి.

స్వర్ణక్షీరి(ణి) సం. వి. ఈ. స్త్రీ. 1. బలురక్కెస చెట్టు. 2. కంగుష్ఠము.

స్వర్ణగర్భుఁడు సం. వి. అ. పుం. 1. పాలపిట్ట. 2. కోడిపుంజు.

స్వర్ణజము సం. వి. అ. న. తగరము.

స్వర్ణదీధితి సం. వి. ఇ. పుం. అగ్ని.

స్వర్ణద్వీపము సం. వి. అ. పుం. సుమత్రా ద్వీపము.

స్వర్ణనాభము సం. వి. అ. పుం. సాలగ్రామము.

స్వర్ణపక్షుఁడు సం. వి. అ. పుం. గరుడుఁడు.

స్వర్ణపద్మ సం. వి. ఆ. స్త్రీ. గంగానది.

స్వర్ణపాటకము సం. వి. అ. పుం. వెలిగారము

స్వర్ణపారేవతము సం. వి. అ. న. పెద్ద యీఁశ (వ్యా. వి.)

స్వర్ణపుష్పము సం. వి. అ. పుం. చంపక వృక్షము.

స్వర్ణపుష్పి సం. వి. ఈ. స్త్రీ. జీలుగు. (వ్యా. వి.)

స్వర్ణబందువు సం. వి. ఉ. పుం. విష్ణువు.

స్వర్ణభూమిక సం. వి. ఆ. స్త్రీ. 1. అల్లము. 2. దాల్చిని.

స్వర్ణభృంగారము సం. వి. అ. పుం. బంగారుపెట్టె.

స్వర్ణమాక్షికము సం. వి. అ. న. ఒక విధమైన ధాతుద్రవ్యము.

స్వర్ణము సం. వి. అ. న. 1. బంగారము. 2. బంగారు నాణెము 3. గైరిక ధాతువు 4. ఎఱ్ఱ టెంకాయ చెట్టు. 5. గుజ్జు నారికేడము.

స్వర్ణయూథిక సం. వి. ఆ. స్త్రీ. పచ్చని మల్లె.

స్వర్ణరేతుఁడు సం. వి. స్. పుం. 1. సూర్యుఁడు. 2. అగ్నిహోత్రుఁడు.

స్వర్ణవజ్రము సం. వి. అ. న. ఒక విధమైన యుక్కు.

స్వర్ణవల్లి సం. వి. ఈ. స్త్రీ. పెద్ద మానేరు. (వ్యా. వి.)

స్వర్ణవర్ణము సం. వి. అ. న. పసుపు ఇట్లే స్వర్ణవర్ణ (ఆ. స్త్రీ.)

స్వర్ణస్తేయము సం. వి. అ. న. బంగారమును దొంగిలించుట. (పంచ మహాపాతకములలో నొకటి.)

స్వర్దృక్కు సం. వి. శ్. పుం. 1. ఇంద్రుఁడు. 2. అగ్ని. 3. సోమము (వ్యా. వి.)

స్వర్ధుని సం. వి. ఈ. స్త్రీ. గంగానది

స్వర్భానవము సం. వి. అ. పుం. విలువైన రత్నవిశేషము.

స్వర్భానువు సం. వి. ఉ. పుం. రాహువు.

స్వర్మణి సం. వి. ఇ. పుం. సూర్యుఁడు.

స్వర్యము సం. విశ. (అ. ఆ. అ.) కంఠధ్వని కనుకూలమైనది.

స్వర్వాపి సం. వి. ఈ. స్త్రీ. గంగానది.

స్వల్పకంకము సం. వి. అ. పుం. నారాయణ పక్షి.

స్వల్పకేసరి సం. వి. న్. పుం. కోవిదార వృక్షము.

స్వల్పదురాలభ సం. వి. ఆ. స్త్రీ. పిన్నరేఁగడి. (వృ. వి.)

స్వల్పము సం. విశ. (అ. ఆ. అ.) 1. అప్రధానమైనది, 2. కొంచెము. 3, మిక్కిలి యల్పమైనది.

స్వల్పాంగులి సం. వి. ఇ. పుం. చిటికెన ప్రేలు,

స్వల్పిష్ఠము సం. విశ. (అ. ఆ. అ.) స్వల్పతమము

స్వల్పీయము సం. విశ. (స్. సీ. స్.) స్వల్పతరము,

స్వవశ సం. వి. ఆ. స్త్రీ. స్వతంత్రురాలు,

స్వవాసిని సం. వి. ఈ. స్త్రీ. = సువాసిని. 1, పేరంటాలు, 2, పుట్టింట నుండెడిది

స్వస సం. వి. ఋ. ఆ. స్త్రీ. తోఁడఁబుట్టినది, సోదరి.

స్వసేయుఁడు = సం. వి. అ. పుం. మేనల్లుడు, సోదరి యొక్క కొడుకు.

స్వస్తి సం. అవ్య. 1. క్షేమము. 2. శుభము, 3. ఆశీర్వాదము.

స్వస్తికము సం. వి. అ. పుం. 1. తూర్పువాకిలిగల రాజగృహము. 2. భుజబంధవిశేషము. 3. మంగళవస్తువు. 4. ముగ్ధస్త్రీ హస్తవిన్యాసవిశేషము. 5. పామువడగమీఁదివల్లని రేఖ. 6. నాలుగుత్రోవలు కలియుదారి. 7. అదృష్టము సూచించుగుర్తు 8. కంఠమునకిరువైపుల రెండుచేతుల నడ్డముగా నుంచుట. 9. ఒకవిధమైన భక్ష్యము 10 యోగాసనములలోనొకటి. 11. దేవతకై యేర్పఱుపఁబడిన పీఠము. 12. వెల్లుల్లి.

స్వస్తికర్మము సం. వి. న్. న. శుభము కలిగించు కార్యము.

స్వస్తికారుఁడు సం. వి. అ. పుం. స్తుతిపాఠకుఁడు.

స్వస్తికుఁడు సం. వి. అ. పుం. 1. స్వేచ్ఛావర్తనము కలవాఁడు. . . స్తుతిపాఠకుఁడు.

స్వస్తిదుఁడు సం. వి. అ. పుం. శివుఁడు.

స్వస్తిముఖము సం. వి. అ. పుం. లేఖ.

స్వస్తిముఖుఁడు సం. వి. అ. పుం. 1. దైనము. 2. బ్రాహ్మణుఁడు. స్తోత్రపాఠకుఁడు.

స్వస్తివాచకము సం. వి. అ. పుం. 1. ఆశీర్వచనము. 2 అభినందనము. 3. యజ్ఞయాగాదులకు ముంచు చేయఁబడు కార్యము. 4. శుభాభినందన పూర్వకమైన పుష్పపారితోషికము. (ఇట్లే స్వస్తివాచనకము, స్వస్తివాచనికము.)

స్వస్తివాచ్యము సం. వి. అ. న. అభినందనము.

స్వస్థత సం. వి. ఆ. స్త్రీ. 1. ప్రసాదము. 2. ఆరోగ్యముగా నుండుట.

స్వస్థమగు స. క్రి. తేఱుకొను. ఆరోగ్యమునొందు.

స్వస్థము సం. విశ. (అ. ఆ. అ.) నెమ్మదిగా నుండు నుండునది. 2 స్వర్గమందుండునది. (స్వస్థా భవంతు కురురాజ సుతా స్సభృత్యాః వేణీ.)

స్వస్రీయ సం. వి. ఆ. స్త్రీ. మేనకోడలు. సోదరి కొమార్తె.

స్వస్రీయుఁడు సం. వి. అ. పుం. మేనల్లుఁడు. సోదరి పుత్రుడు.

స్వస్రేయి సం. వి. ఈ. స్త్రీ.=స్వస్రీయ.

స్వస్రేయుఁడు=స్వస్రీయుఁడు.

స్వా

స్వాంకికుఁడు సం. వి. అ. పుం. మార్దంగికుఁడు.

స్వాంతము సం. వి. అ. న. 1. మనస్సు. 2. అనునయించుట. 3. గుహ. 4. రంధ్రము. 5. తనమరణము.

స్వాగతము సం. వి. అ. న. 1. కుశలప్రశ్నము. 2. సుఖముగా వచ్చితిరా యని యడుగుట. 3. ఒకానొక వృత్తము. విశ. (అ. ఆ. అ.) 1. న్యాయముగా నార్జింపఁబడినది 2. అభిమతమైనది

స్వాగమము సం. వి. అ. పుం. 1. స్వాగతము. 2. వందనము.

స్వాఘాతము సం. వి. అ పుం. బరివెంకచెట్టు.

స్వాచ్ఛ్యము సం. వి. అ. న. స్వచ్ఛత.

స్వాజన్యము సం. వి. అ. న. 1. స్వజనత్వము. 2. సంబంధము.

స్వాతంత్ర్యము సం. వి. అ. న. స్వతంత్రభావము.

స్వాతి సం. వి. ఈ. స్త్రీ. 1. సంజ్ఞాదేవి, సూర్యుని భార్య. 2. ఒకానొక నక్షత్రము. 3. ఖడ్గము.

స్వాదనము సం. వి. అ. న. 1 పానము 2. రుచి. 3. అనుభవము. 4. స్వాదువుగానొనరించుట, 4. కావ్యాదుల సౌందర్యము. పుం, 1. రుచి. 2. రుచిచూచుట.

స్వాదము సం. వి. అ. పుం. 1. రుచి. 2. రుచిచూచుట.

స్వాదవము సం. వి. అ. న. స్వాదుత్వము,

స్వాదితము సం. విశే. (అ. ఆ. అ.) 1. పానము చేయఁబడినది. 2. రుచిచూడఁబడినది 3. స్వాదువుగాఁ జేయఁబడినది.

స్వాదిమ సం. వి. న్. పుం. మాధుర్యము.

స్వాదిష్ఠము సం. విశే. (అ. ఆ. అ.) 1. స్వాదుతమము 2. మిక్కిలి గృధమైనది 3. పూజ్యమైనది.

స్వాదీయము సం విశే. (స్. సీ. స్.) స్వాదతరము

స్వాదుకంటకము సం. వి. అ. పుం. 1 పల్లేరు పుల్లివెలగ (వృ. వి.)

స్వాదుధన్వుఁడు సం. వి. న్. పుం. తియ్యని విలుకాఁడు, మన్మథుఁడు.

స్వాదుపుష్పము సం. వి. అ. పుం. ఆరుదొండ. (వృ. వి)

స్వాదుఫల సం. వి. ఆ. స్త్రీ. ద్రాక్ష. (వృ. వి.)

స్వాదుఫలము సం వి. అ. న. రేఁగుపండు

స్వాదురస సం. వి. ఆ. స్త్రీ. 1. కారుగొమిడి. (వృ. వి) 2. శతావరి. (వృ. వి.) 3 మద్యము 4. ద్రాక్ష.

స్వాదులుంగి సం వి. ఈ. స్త్రీ. 1. దబ్బకాయ 2. దబ్బచెట్టు

స్వాదువు సం. విశే. (ఉ. ఉ. ఉ.) 1. ఇంపైనది. 2. పరిశుద్ధమైనది. 3. తియ్యనిది. 4. దృఢమైనది. వి, ఉ, పుం, 1. మాధుర్యము, 2. బెల్లము. న, 1. మాధుర్యము. 2. రుచి. 3. అందము. స్త్రీ. ద్రాక్ష.

స్వాదుశుద్ధము సం. వి. అ. న. 1. రాతియుప్పు.

స్వాదూదము సం. వి. అ. పుం 1. మంచినీళ్ళ సముద్రము.

స్వాద్యము సం వి. అ. న 1. ఉప్పన. 2. రసము.

స్వాద్వి సం. వి. ఈ. స్త్రీ ద్రాక్ష.

స్వాధిష్ఠానము సం. వి. అ. న. షట్చక్రములలో నొకటి.

స్వాధీనత సం. వి. ఆ. స్త్రీ. తనవశమై యుండుట

స్వాధీనపతిక సం వి ఆ. స్త్రీ. నాయికా విశేషము. (స్వాధీనుఁడైన పతిగల నాయిక.)

స్వాధీనము సం. విశే. (అ. ఆ. అ.) స్వవశమైనది.

స్వాధ్యాయము సం, వి, అ, పుం, 1. వేదాధ్యయనము 2 వేదము 3 జపము.

స్వాధ్యాయి సం. వి. న్. పుం. 1 వేదాధ్యయనము చేయువాఁడు. 2. ఉపాధ్యాయుఁడు 3 పట్టణమందలి వర్తకుఁడు.

స్వానము సం. వి. అ. పుం. స్వనము, ధ్వని.

స్వాపకము సం. విశే. (అ. ఆ. అ.) నిద్రకలుగఁ జేయునది

స్వాపతేయము సం. వి. అ. న. ధనము.

స్వాపము సం. వి. అ. పుం. 1. శయనము. 2. స్వప్నము. 3. నిద్ర. 4. తిమ్మిరి. 5. అజ్ఞానము.

స్వాపవ్యసనము సం. వి. అ. న. నిద్రమబ్బు

స్వాప్నము సం. విశే. (అ. ఆ. అ.) నిద్రకు లేక స్వప్నమునకు సంబంధించినది.

స్వాభావికము సం. విశే. (అ. ఈ. అ.) స్వభావముచేతఁగలిగినది, సహజమైనది.

స్వాభావికులు సం. వి. అ. పుం. ఒక తెగ బౌద్ధులు.

స్వాభావ్యము సం. వి. అ. న. 1. సహజత్వము. 2 సహజస్థితి

స్వాభాసము సం. విశే. (అ. ఆ. అ.) మిక్కిలి ప్రకాశమానమైనది

స్వాభీలము సం విశే. (అ. ఆ. అ) 1. ప్రబలమైనది 2. భయంకరమైనది.

స్వామి సం వి. న్. పుం. 1. అధిపతి. 2. భర్త 3. రాజు. 4. నాయకుఁడు 5, ఈశ్వరుఁడు. 6 యజమాని. 7. తత్త్వము బోధించు గురువు. 8. సన్న్యాసి. 9. కుమారస్వామి. 10. బ్రాహ్మణుఁడు. 11. దేవతా విగ్రహము.

స్వామిజంఘి సం. వి. న్. పుం. 1. పరశురాముఁడు

స్వామిజనకుఁడు. సం. వి. అ. పుం. 1. మగని తండ్రి.

స్వామిని· సం. వి. ఈ. స్త్రీ. 1. రాజుభార్య. 2. రాణి 3. ఈశ్వరి.

స్వామిభట్టారకుఁడు, సం. వి. అ. పుం. 1. ప్రభువు.

స్వామ్నాయము సం. విశే. (అ. ఆ. అ.) సంప్రదాయసిద్ధముగా వచ్చినది.

స్వామ్యము సం. వి. అ. న. సొంతమగుట, హక్కు (అష్టస్వామ్యములు - దాన, విక్రయ, వినిమయ, జల, తరు, పాషాణ, నిధి, నిక్షేపములు,) 2. అధిపత్యము. 3. స్వాస్థ్యము.

స్వాయంభువము సం. విశే. (అ. ఈ. అ) 1. బ్రహ్మకు సంబంధించినది. 2. బ్రహ్మనుండి వచ్చినది.

స్వాయంభువుఁడు సం. వి. అ. పుం. 1. బ్రహ్మకుమారుఁడు. 2. ఒకానొక మనువు.

స్వాయత్తము సం. విశే. (అ. ఆ. అ.) 1. తనకధీనమైనది. 2. తనమీఁదనే యాధారపడి యుండునది.

స్వారసికము సం. విశే. (అ. ఈ. అ.) 1. సహజమాధుర్యము గలది. 2. స్వచ్ఛందమైనది.

స్వారస్యము సం. వి. అ. న. 1. సహజ సౌందర్యము కలిగియుండుట. 2. లాలిత్యము 3. సహజత్వము.

స్వారాజు సం. వి. అ. పుం. = స్వారాజ్యుఁడు. ఇంద్రుఁడు.

శా. స్వారాజ ప్రముఖామరప్రవరులన్ వర్జించి...
... నైష. 6. 79.

స్వారాట్టు సం. వి. ట్. పుం. ఇంద్రుఁడు.

స్వారి వి. వాహ్యాళి, విహారము,

గీ. శివుఁడు మంథానగిరితుంగ శృంగవీథిఁ, జెలువు
మీఱంగ స్వారి వేంచేయునపుడు. ఉ. రా. 1.
(శ. ర.)

స్వారోచిషుఁడు సం. వి. అ. పుం. 1. స్వరోచిపుత్రుఁడు. 2. రెండవ మనువు.

స్వార్థము సం. వి. అ. పుం. 1. ధాత్వాదులకు నిశ్చితమైన యర్థము. 2 తనప్రయోజనము.

స్వాలక్షణము సం. విశే. (అ. ఆ. అ.) 1. సులభముగా గ్రహింపదగినది.

స్వాలక్షణ్యము సం. వి. అ. న. 1. వింతలక్షణము. 2. సహజలక్షణములు.

స్వాల్పము సం. విశే. (అ. ఈ. అ.) చిన్నది, 1, కొంచెము, వి. అ. న 1. అల్పత్వము.

స్వావశ్యము సం. వి. అ. న. 1. ఆత్మనిశ్చయము.

స్వాస్థ్యము సం. వి. అ. న. 1. స్వస్థత. 2. ఆత్మవిశ్వాసము. 4. స్థిరత్వము. 5. సంపద. 6. తృప్తి. 7. ఆరోగ్యస్థితి.

స్వాహ సం. వి. అ. స్త్రీ. 1. అగ్నిదేవుని భార్య.

సీ. సంతుష్టమానస స్వాహా స్వధాకాంత ఉభయ
పార్శ్వంబుల నోలగింప. చిత్రభా. 4. 63.

2. సర్వదేవతా సామాన్యమైన యాహుతి.

సీ. వేదాధ్యయనములు విధివిహిత స్వధాస్వాహాదు
లొగి నిలుపంగఁబడియె. మార్క. 2. 171.

3. బుద్ధుని భార్య.

స్వాహా సం. అవ్య. విధిదృష్టములైన అగ్నికార్యాదుల

యందు దేవతాగుల కాహుతు లొసఁగునపుడు మంత్రాంతమున వాడఁబడు పదము.

గీ. ప్రాణముఖ వాయువులకు స్వాహాంతములుగ
జఠరశిఖియందుఁ దన్నామ సరణి మున్ను, వేల్చి
భుజియించి వార్చి పవిత్రుఁడగును, జదువఁదగు
శ్రుతి పరమంత్ర సక్తిమౌని. సూత. 2. 114.

స్వాహావల్లభుఁడు సం. వి. అ. పుం. అగ్నిదేవుఁడు (ఇట్లే స్వాహాపతి, స్వాహాప్రియుఁడు).

స్వి

స్విదితము సం. విణ. (అ. ఆ. అ). 1. చెమటపట్టినది. 2 కరఁగినది.

స్విన్నము సం. విణ. (అ. ఆ. అ.) స్వేదముతోఁ గూడినది. 2. ఉడికినది.

స్విష్టము సం. విణ. (అ. ఆ. అ.) అధికముగాఁ బ్రేమింపఁబడినది

స్వీ

స్వీకరించు సం. స. క్రి. 1. గ్రహించు, 2. అంగీకరించు 3. అపహరించు.

స్వీకర్త సం. విణ. (ఋ. త్రీ. ఋ.) స్వీకరించువాఁడు.

స్వీకారము సం. వి. అ. పుం. 1. అంగీకారము. 2 గ్రహణము. 3. పాణిగ్రహణము. (స్వీకరణము సం. వి అ. న స్వీకృతి ఇ. స్త్రీ.)

స్వీకృతము సం. విణ. (అ. ఆ. అ.) 1. అంగీకరింపఁబడినది 2. గ్రహింపఁబడినది.

స్వీయ సం. వి. ఆ. స్త్రీ. ఒకానొక నాయిక. (పతియందే యనురాగము కలది)

స్వీయము సం. విణ (అ. ఆ. అ.) తనది.

స్వు

స్వుఁడు సం. వి. అ. పుం. 1. బంధువు. 2 విష్ణువు

స్వే

స్వేచ్ఛ సం. వి. ఆ. స్త్రీ. 1. ఇష్టము. 2. స్వైరిత.

స్వేచ్ఛామృత్యువు సం. వి. ఉ. పుం 1. భీష్ముఁడు 2. తనయిచ్ఛ ననుసరించి పొందు మృత్యువు.

స్వేదచూషకము సం. వి. అ. పుం. చెమటను పోఁగొట్టు చల్లనిగాలి.

స్వేదచ్ఛిదము సం. విణ. (ద్. ద్. ద్) చల్ల పఱుచునది.

స్వేదజము సం. విణ. (అ అ అ.) చెమటనుండిపుట్టు క్రిమికీటకము.

సీ. మక్షికాక్రిమికీట మత్కుణమశకముల్ చీమలు
మిడుతలు స్వేదజములు. శివధ 5. 7

స్వేదజలము సం వి. అ. న. చెమటనీరు.

స్వేదనము సం. వి. అ. న. 1. చెమటపట్టునట్లు చేయుట. 2. చీము.

స్వేదని సం. వి ఈ. స్త్రీ. పెనము

స్వేదనిక సం. వి. అ. స్త్రీ 1. పెనము. 2 వంటిల్లు.

స్వేదమాత సం వి. ఋ. స్త్రీ. అన్నరసము.

స్వేదము సం వి అ. పుం 1. చెమట. 2 ఒకానొక సాత్త్విక భావము. 3. ఉష్ణము, ఆవిరి.

స్వేదితము సం. విణ. (అ ఆ అ) 1 ఆవిరితోఁ గాచఁబడినది. 2. మృదువుగాఁ జేయఁబడినది

స్వై

స్వైరము సం. విణ. (అ ఆ. అ) తనయిచ్ఛ వచ్చినట్లు సంచరించునది. 2. స్వేచ్ఛతోఁ గూడినది. 3. రహస్యమైనది. 4. ఋజువైనది. 5. మందమైనది.

వి. అ. న. స్వేచ్ఛ, స్వతంత్రత.

స్వైరవిహారి సం. విణ. (న్. ఈ. న్.) అడ్డులేకుండ సంచరించునది.

స్వైరాలాపము సం. వి. అ. పుం. రహస్య సంభాషణము.

స్వైరి సం. విణ. (న్. ఈ. న్.) ఇష్టానుసారముగా సంచరించునది.

స్వైరిణి సం. వి. ఈ. స్త్రీ. 1. ఇష్టానుసారముగా సంచరించుస్త్రీ. 2. కులట.

కం....స్వైరిణి నాఁ, దగు మగని విడిచి వేఱొక
మగనిఁ దగిలి లజ్జలేక మనియెడు నేనిన్. శజ్ఞా.
కాం. 1..10

స్వైరిత సం వి. ఆ. స్త్రీ 1. స్వేచ్ఛ. 2. విచ్చలవిడి వర్తకము

స్వైరుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. స్వైరి 2. సోమరి.

స్వోదరపూరకుఁడు సం. వి అ. పుం. కుక్షింభరి

స్వోరసము సం. వి అ. పుం. 1 గానుగపిండి. 2. పొల్లు.

స్వోవశీయము సం. వి. అ. న. 1. సౌఖ్యము. 2. సంపద.

హ

హ ఉబ. ఒకయక్షరము, ఊష్మములలోఁ గడపటి వర్ణము

హంకరించు అ. క్రి. అహంకరించు, గర్వించు, అభిమానము వహించు (శ.ర.)

హంకారము వి. (సం. అహంకారః) అభిమానము. అహంకారము.

సీ....తనువుమూలము దుఃఖములకు దేహము కర్మ
మునను బుట్టు, హంకారమునుగల్గు నమ్మెను నందువఁ
గర్మంబులెల్లను గల్గుచుండు, అధ్యా. కిష్కిం.
129. పా.

సీ. తలకొందునెఱతనంబులుపుట్ట పుట్టిల్లు హంకా
రములకెల్లనాటపట్టు. చంద్రా. 2,10.

హంగు వి. 1. ఒనరు, అనుకూల్యము

ఆ. వేసమునకునైన దాసరిగావచ్చు, హంగుదప్పు
వేళ జంగమగును. వేమన. 262 (బ్రౌ.)

2. కార్యసిద్ధికై వెనుకనుండి చేయుప్రయత్నము. వ్యవ :—వాఁడు వెనుకనుండి హంగుచేయుచున్నాడు.

హంజ సం. వి. ఆ స్త్రీ. దాసి. (ఆ.ని)

హంజి సం వి. ఇ పుం తుమ్ము.

హంజిక సం. వి ఆ. స్త్రీ 1. దాసి. 2. ఓషధి విశేషము

హంజే సం. అవ్య. చేటిని సంబోధించునపు డుపయోగించు పదము,

హండ(డా) సం. వి. ఆ. స్త్రీ. . వెడల్పునోరుగల పెద్దమృత్పాత్రము, 2. వెడల్పునోరుగల పెద్ద లోహపాత్రము. (ఆ. ని.) 3. నీచజాతి స్త్రీ.

హండి సం. వి ఈ. స్త్రీ. హండా, వెడల్పునోరు గల పెద్దమంటి పాత్రము (ఆ. ని.)

హండిక సం. వి. ఆ. స్త్రీ. హండి

హండే సం, అవ్య. నీచస్త్రీ సంబోధనమున నాడఁదగిన పదము.

హంత సం. విణ. (ఋ. త్రీ. ఋ.) చంపువాఁడు. 2. హింసించువాఁడు. 3. తొలఁగించువాఁడు. 4. ధ్వంసము చేయువాఁడు. వి. ఋ. పుం. 1. చంపువాఁడు. 2. దొంగ. అవ్య. సంస్కృతమున సంతోషాశ్చర్య విషాదాదులను దెలుపుటకై యుపయోగింపఁబడును.

హంత విణ. దుష్టురాలు.

కం. కాంతల నమ్ముదురే ధీమంతు లసీ సుతనుల
తలు మాయా మృగముల్, హంతలు జగ
జంతలు నిసు. మంతయు లోకాపవాద మరయరు
మదిలోన్. శుక. 1. 117.

వి. మాయ, మోసము. చూ. హంతలాఁడి.

హంతకారము సం. వి. అ. పుం. అతిథికి సమర్పించు నుపహారము.

హంతలాఁడి విణ. (హంతలు+ఆఁడి.) మాయలాఁడి, మోసకత్తె.

గీ. అక్కటా కానవైతి నీహంతలాఁడి, వగలు నమ్మితిఁగద పతివ్రతయటంచు. శుక. 3. 638.

హంతువు సం. వి. ఉ. పుం. 1. చంపుట. 2. చావు. 3. ఎద్దు.

హంభ సం. వి. ఆ. స్త్రీ. గోధ్వని, అవు అఱపు.

హంవీరతాయెతు మి, వి. 1. శూరతా చిహ్నమగు నలంకార విశేషము.

వ. ... పొగరు దఱిగి నాదుమఱుఁగునం బరగు పగఱలం గావుమని కరతలంబుల వ్రాలిన శాంత రసంబు రీతిమగ వాతి హంవీర తాయెతు సొంపు నింపఁ గళావిలాసంబున సంపూర్ణ చంద్రబింబంబు జయించు ... చంద్రా. 5. 124.

2. ఒక విధమగు భూషణము.

వ. ... చేకట్టులు హంవీరతాయెతులు తాళిలు కంఠమాలికలు కంటసరు లుత్తరిగెలు చౌకట్టు లొంటులు మురువులు తురాలు కిరీటంబు లనంబఁగు నాభరణంబులును ... ప్రబంధ 605.

రగడ. రంగుగల ముంగా మురాలు నాభరణములు, నంగదంబులు మంచి హంవీరతాయెతులు.
హంస 5. 256.

హంవీరనాట వి. రాగవిశేషము, (సంగీ.) ముప్పది రెండు నపుంసక రాగములలో నొకరాగము.

గీ. రీతిగౌళయు నీలాంబరియును ఘనము, దనరు హంవీరనాటయు వని నపుంసకములు ముప్పది రెండు రాగములు ... ప్రబంధ. 97.

హంవీరుఁడు సం. వి. అ. పుం. క్షత్రియుడు, విణ. (అ. ఆ. అ.) శూరుఁడు ... సమరహంవీరుఁడు... శాం. 5 ఆ. (శ. ర.)

హంస సం. వి. అ. పుం. 1. అంచె. 2. పరమాత్మ. 3. యోగివిశేషము. 4. శరీరవాయు విశేషము. 5. తెల్ల గుఱ్ఱము. 6. మంత్రవిశేషము. 7 మాత్సర్యము 8. (ఉత్తరపదమైనచో) శ్రేష్ఠము. రాజహంస మొ॥ (శ.ర.) [కొన్ని యర్థములలో **హంసము అనియు వాడఁబడును**]

హంసకము సం. వి. అ. పుం. 1. కాలియందె. 2. అంచె.

హంసకాలీతనయము సం వి. అ పుం. దున్నపోతు.

హంసకీ (నీ) లకము. సం వి అ పుం రతిబంధ విశేషము

హంసకూటము సం. వి. అ. పుం 1. హిమాలయ శిఖరములలో నొకటి 2. ఎద్దుమూపురము.

హంసగద్గద. సం. వి. ఆ. స్త్రీ మధురముగా మాటలాడు స్త్రీ.

హంసగుహ్యము సం. వి. అ. న. ఒకానొక బుక్కు.

హంసచ్ఛత్రము సం. వి. అ. న. సొంటి.

హంస తిలక(ము) సం. వి. అ. న. రాగిడిబిళ్ళ.

సీ. శృంగార రాజ్యలక్ష్మికి ముడిగలిపిన. గతి హంస తిలకంబుఁ గబరిఁ బూన్చి. కు. సం 8. 18.

హంసతూలము సం. వి అ పుం. న. అంచ ఈకలు.

హంసనాదిని సం. వి. ఈ స్త్రీ. కొన్ని ప్రత్యేక లక్షణములు గల స్త్రీ (గజేంద్రగమన, తన్వి, కోకిలాలాపసంయుత, తనుమధ్య, ఘనజఘన యగు స్త్రీ హంసనాదిని యనఁబడును.)

హంసపక్షము సం. వి. అ. పుం. అభినయ విశేషము.

హంసపదము సం. వి. అ. పుం. ఒకానొక తూనిక. (కర్షము)

హంసపాదము సం వి. అ. పుం. 1. సింధూరము. 2. పాదరసము 3, వ్రాఁతయందు తప్పు గల చోట నుంచెడి హంస పాదాకారమైన గుర్తు

హంసపాది వి ఒకానొక చిన్న చెట్టు.

సీ ముయ్యాకుపొన్నయు మొగబీఱ తుత్తెర బంక తుత్తెర హంసపాది ... హంస. 4. 10.

హంసయానము సం. వి. అ. న. 1. అంచలచే లాగఁబడు వాహనము. 2. అంచనడక వంటి నడక.

హంసరథుఁడు సం. వి. అ. పుం. బ్రహ్మ. (ఇట్లే హంసవాహనుఁడు).

హంసలిపి సం. వి. ఇ. స్త్రీ. జైనులు వ్రాసెడి యొక విధమైన వ్రాఁత.

హంసలోహకము సం. వి. అ. న. ఇత్తడి.

హంసవళ్ళు మి. వి. బ. వస్త్ర విశేషము.

గీ. హంసవళ్ళును బహ్మలు హారణవళ్ళు, మొదలుగా వల్వలు ధరించి ముదిత లపుడు. ప్రబంధ. 272.

హంసాంఘ్రి సం. వి. ఇ. పుం. సిందూరము.

హంసాంశువు సం. విణ. (ఉ. ఊ. ఉ.). తెల్లనిది.

హంసాభిఖ్యము సం. వి. అ. న. వెండి

హంసావళి మి. వి. వస్త్ర విశేషము.

ద్వి. తమవుఁ, బుత్తడిచీరఁ దడియొత్తి సతికిఁ, బోవర హంసావళి పుట్టంబు గట్టి. ద్వి. భార. విరా. 596. పా.

వ. .... శాఖా మండలంబులును హంసావళులును హరిణావళులును ... పుట్టంబులు గట్టుకొని ...... ద్వా. 3. 83.

హంసి(క) సం. వి. ఈ. ఆ. స్త్రీ. ఆఁడుహంస.

హంసిని సం. వి. ఈ. స్త్రీ. ఒక వృత్తము.

హంసిరము సం. వి. అ. పుం. ఒక విధమైన చిట్టెలుక.

హంసుఁడు సం. వి. అ. పుం. ఒక రాక్షసుఁడు.

చం. ఖరమురకంసహంస నరకాదిసురారుల ప్రాణవాయువుల్, పొరిగొని .... రాధికా. 2. 86.

హంసోదకము సం. వి. అ. న. 1. ఏలకికాయలు కలిపి చేయఁబడిన హృద్యమైన మద్య విశేషము. 2. ఎండకు వేడిచెంది వెన్నెలకుఁ జల్లబడు నుదకము.

వ. ... హంసోదకంబులను తీర్థ సుగంధోదకంబులను మజ్జనం బార్చి ... కు. సం. 9. 5.

3. హంసమూత్రము.

హక్క సం. వి. అ. స్త్రీ. గ్రుడ్లగూబ.

హక్కము సం. వి. అ. పుం. ఏనుఁగుల పిలుపు.

హక్కాహక్కము సం. వి. అ. పుం. సవాలు చేయుట

హజారము=అజారము వి. 1. ఆస్థాన మంటపము. కొలువుకూటము.

చం. కుముదము నిద్రవోఁ బొడుపుఁ గొండపయిన్ రవియొప్పెఁ జూడఁగా, సమధికశీల నింద్రుని హజారపు మేడకుఁ బైఁడికుండయై. కాశీ. 1. 125.

గీ. నయన పర్వదరుచి సాంద్రుఁడైన రామ, చంద్రుఁ డొగివచ్చె జనకు హజారమునకు. చం. రా 3. 122.

7. భూరమణుఁడు కొలువిచ్చి హ, జారమ్మున నుండువట్టి సమయమెఱిఁగి యొ, య్యారంబున నభినవశృంగారంబులు మెఱయఁ జని ప్రగల్భత మీఱన్. వై జ. 1-114.

2. మొగసాల, ముఖసాల.

ఉ... మ్రోసెనంత నిస్సాణము పాకశాసనుహజారమునం గదనాభిశంసియై. పారి. 4-38.

ఉ. అంతట ద్వారకాపురమునందు సభాపరిపాలుఁ డర్జునోదంతము యాదవుల్ దెలియునట్లు హజారమునందు భేరియ, త్యంతరుషాకషాయిత హృదంతరుఁడై చఱపించె... విజ, వి. 3. 157.

చం. చనిచని ముందటన్ వెలిహజారము వెల్వడి వచ్చుచున్న యా, సనకసనందనప్రముఖ సంయములం గని పెద్దగొల్వుదీర్చె నలుయంవచు వెంచి ... దశా. 1.283.

హజురు వి. ఆస్థానము, కొలువు.

క. వచ్చినమంత్రుల నృపతివి, యచ్చరనాయకు ననుజ్ఞ నవసరసచివుల్, చెచ్చెర హజురునకుఁ బిలువ వచ్చిన దిగ్గున నరుంగు వడిడిగ్గి తగన్. రా. వి. 5-37. (శ.ర.)

హజ్జ=అజ్జ వి. 1. పాదము, అడుగు.

ఉ. ఎంతటిసేగిగల్గెఁ బరమేశ్వరుఁడే దయచేసివచ్చె నా, చెంత కెటన్నవల్క గలచేన్నను మోదకరంబె యొందు న, త్యంతము కోమలంబులగు హజ్జలు నొవ్వవె నొచ్చెనంచుఁ దాఁ, జింతనహింమమన

యది చిత్తము చేడియలారా యెట్లకన్. పార్వ. 4. 174.

కం. ... పాదపద్మముల జీరిజాళ్వా, గజ్జెలు మెఱయఁగఁ బజ్జల, హజ్జలిడుం గుజ్జుతల్లి యానందింపన్. దశా. 5. 68.

2. అడుగుజాడ, పాద ముద్ర.

సీ. ఏనుంగుహజ్జలో నెల్ల సత్త్వంబుల హజ్జలు నడఁగిన యట్లు పోలె. భార. శాం. 2. 236.

3. కాలు

సీ. జంటవల్ హజ్జలదంటి బల్ మేకముల బలగంబు మితి యేఱుపఁబడదు. ఉ. రా. 7. 190.

బలుహజ్జమేకము = ఏనుఁగు.

సీ. బలుహజ్జమేకపు దాఁటులు సిల్కుదట్టంపు టామునీరునవనేల యసలు గొనఁగ. అచ్చ. రా. యు. 184.

హట్టము సం. వి. అ. పుం. 1 అంగడి వీథి 2. సంత.

హట్టవాహిని సం. వి. ఈ. స్త్రీ. అంగడి వీథి లోని మురుగు కాలువ

హట్టవిలాసిని సం. వి. ఈ. స్త్రీ. 1. కులట. 2 నఖ యనెడు సుగంధ ద్రవ్యము 3. పసుపు.

హట్టాధ్యక్షుఁడు సం. వి. అ. పుం. అంగడివీథిని పర్యవేక్షించు నధికారి.

హట్టి సం వి ఈ స్త్రీ. చిన్న యంగడివీథి

హఠపర్ణి (క) సం. వి ఈ స్త్రీ. 1. నాఁచు. 2. పాఁచి

హఠబుద్ధి సం. వి. ఇ స్త్రీ. తలవని తలంపుగా లాభము వచ్చునను విశ్వాసము.

హఠము సం వి అ పుం. 1. పట్టుదల.

ద్వి. దాతల నమ్మించి ధనములఁ గొనెడి, కఠిన చిత్తులు తెరుగాక లోకముల, హఠమేల నృపులతో యమిత రేణ్యులకు. ద్వి. హారిశ్చ. ఉ. 482. పం.

2. బలాత్కారము, 3. యోగ విశేషము. (శ.ర.) 4. దార్ఢ్యము. 5 పీడనము. 6. మొండితనము. 7. అత్యావశ్యకత. 8. శత్రువు వెనుక మరుగుట. 9. ఆకాశమూలి. (వృ. వి.) 10. ఆకస్మిక లాభము

హఠయోగము సం. వి. అ. పుం. ఒక విధమైన యోగాభ్యాసము (ఒంటికాలిపై నిలుచుట, చేతులు పైకెత్తుట, పొగ పీల్చుచుఁ దలక్రిందుగా వ్రేలాడుట. ఈ విధముగా నవయవములఁ గ్లేశపెట్టి చేయు యోగము. ఇది రాజయోగము కంటె విలక్షణమైనది)

హఠవాది సం. విశే. (న్. ని. న్.) మొండి పట్టు పట్టి సాధించునది.

హఠవాదికుఁడు సం. వి. అ. పుం. చార్వాకుని వంటి వాఁడు.

హఠవిద్య సం. వి. ఆ. స్త్రీ. హఠయోగశాస్త్రము

హఠాదేశి సం. విశే. (న్. ని న్.) బలాత్కారముగా వ్యతిరేక విధానము నవలంబించునది.

హఠాయాతము సం. విశే. (అ. ఆ. అ.) అపరిహార్యము, విడువరానిది.

హఠాలువు సం వి. ఉ. స్త్రీ. ఒక విధమైన చెట్టు

హఠిక సం. వి. ఆ. స్త్రీ. కోలాహలము, పెద్ద ధ్వని.

హఠికము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఆకస్మికము. 2. ఉగ్రము, తీవ్రము.

హడపము = అడపము వి. వక్కలాకు లుంచుకొను పెట్టె, తాంబూల కరండము

చం. హడపము పీఁట కిన్నెర హిమాంబువు నించిన గిండి ... ముదంబడగ ధరించి యూడిగపు టబ్బుర పువ్వులిగుర్చెతల్ దగన్. కువల. 4. 137.

ద్వి. కేశి నాసురరాజు కిన్నరరాజు, గాశాంజి హడపంబు గైకొని నడప. ద్వి. పద్మ. 6. 427. పొ.

హడపు = అడపు వి. ఉపదర్శనము, కనుపెట్టి చూచుట.

వ.... శాట, బోలపణ్ణణ్ణును ఎఱియబోల బాదణ్ణును తలరాసినావయ బెసిన బోలునల్లురుం బూణ్ణగా ఎరియబోల బాదని హడపున కేతబోలదుగ్గని. ద.శా. సం. 4. 1111 నం.

హడి సం. వి ఇ. పుం. దారుమయ శృంఖలము. కొండ కొయ్య.

హాడి(డ్డి)కుఁడు సం వి అ. పుం. నీచజాతి పురుషుఁడు (ఇట్లే హాడ్డి, హడ్డకుఁడు, హడ్డిపుఁడు)

హడ్డజము సం. వి అ న. మజ్జ, అస్థిసారము.

హడ్డము సం. వి. అ న ఎముక.

హడక్కము సం వి. అ. పుం. న చిన్న చేతి వాద్యము.

హాణిగలు వి. బ నమస్కార విశేషము

ఉగడ. నీలాచలమున నెలకొను పురుషోత్తమునకు హాణిగలు దండిగఁ జేర్చుచు హంస 4 219.

హాత సం వి. ఆ స్త్రీ. చెఱుపఁబడిన స్త్రీ.

హాతకుఁడు సం. విశే. (అ. ఆ. అ.) దుఃఖితుఁడు

హష్టుఁడు వి. అ. పుం నీచజాతి పురుషుఁడు; పిఱికివాఁడు.

హతచ్ఛాయ సం. వి. ఆ. స్త్రీ తొలఁగిన సౌందర్యము.

హతబుద్ధి సం. విశే. (ఇ. ఇ. ఇ) బుద్ధి లేనిది.

హతభాగ్యము సం. విశే. (అ. ఆ. అ.) అదృష్టహీనము.

హతము సం. వి. అ. న. 1. చంపుట. 2. కొట్టుట విశే. (అ. ఆ. అ.) 1. చంపఁబడినది. 2. బాధింపఁబడినది 3. నష్టమైనది. 4. కొల్లగొట్టఁబడినది. 5 నిరాశ పొందినది. 6. అడ్డగింపఁబడినది 7. దీనమైనది.

హతలక్షణుఁడు సం విశే (అ అ. అ.) 1. శుభలక్షణములు లేనివాఁడు. 2 దురదృష్టవంతుఁడు.

హతాశుఁడు సం. విశే. (అ. అ. అ.) 1 ఆశగోల్పోయినవాఁడు 2. విషణ్ణుఁడు. 3. శక్తిహీనుఁడు 4 దయారహితుఁడు, 5. వ్యర్థుఁడు. 6. నీచుఁడు.

హతాశ్రయుఁడు సం. విశే. (అ. ఆ. అ.). దిక్కులేనివాఁడు

హతా(త)హతము సం విశే. (అ. ఆ. అ.) మిక్కిలి కొట్టఁబడినది.

కం. అని కొనియాడిన సేనాని నిలింపుల నాదరించి నిఖిలజగత్పూర్ణ నిరంకుశ తేజంబున, దనుజుల వాలో హతాహతంబుగఁ దోలెన్. వరాహ. 6. 88

ద్వి. వడిఁ బ్రాణములవైచి వజ్రంబులాని, యసి డంబులను హతాహతముగాఁ బొడిచి. ద్వి. భాగ. విరా 1. 18 పా

కం. మతిగలిగి చదువు చిలుకలు, హతహతములు గాఁగఁ బోటులాడున్ బకువుల్, వితరణ మెన్నరి గుణమగుఁ, జతురుఁడు శూరుండు నతఁడు జనులం దెల్లన్ ద్వా 7 81.

హతాహతి సం. వి ఇ. స్త్రీ. హాళాహాళి, అతిత్వర.

లయగ్రాహి ... పెక్కుల్ వ్యూహాలు బయల్పడి హతాహతిఁ జనం బలసి రాహవములోనన్. కు సం. 12. 170

మ ... అమరుల్ భేదిల్లి భీతిన్ హతాహతి మార్వొట్టక పాఱ ... కు. సం. 12. 129

హతి సం. వి ఇ. స్త్రీ. 1. దెబ్బ. 2. నష్టము 3. అపజయము 4. లోపము 5. చంపుట.

హతుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. కొట్టఁబడినవాఁడు. 2 చంపఁబడినవాఁడు. 3. నిరాశచెందినవాఁడు. 4. అడ్డగింపఁబడినవాఁడు 5. పూర్తిగా ధ్వంసము చేయఁబడినవాఁడు, 6. దీనుఁడు

హతువు సం. వి ఉ. పుం. శీతకాలము

హత్తి వి. (సం. హస్తి.) 1. ఏనుఁగు.

గీ హత్తిమిత్తి చందంబున హత్తినడువఁ, గత్తి గుత్తుకమ విరానఁ గత్తిరించి, సత్తిమత్తిల్లి బలిపేసె సత్తినొక్కఁ, డవని పతియిచ్చుమేలు మేలనుచు మెచ్చ. చంద్రా. 2. 88.

కం. అత్తటిని జేరఁబోయి వి. యత్తటినికి సాటియైన దౌరాయనుచున్. బ్రోత్తుంగం తౌతటమున, హత్తివలె వసింపఁగని బ్రహస్తుఁడు పలికెన్. ఉ. రా. 3. 164.

2. కుంజరాది శబ్దములవలె కర్మధారయ సమాసమున నుత్తరపదమై శ్రేష్ఠవాచకమగును.

గీ క్రొత్త నెత్తమ్మి కంటెను మెత్తనైన, యుత్త లిరుటాకు టడుగంచు నీశ్వరాంఘ్రి, యొత్తి యొత్తి

కమంగవ నొత్తి యొత్తి, బత్తివత్తిల్ల నారాచహత్తి వలికె. బహుళ. 2, 30.

హత్తించు స. క్రి. (√ హత్తు) 1. అతుకఁజేయు, ఆతికించు.

కం. దండించితరులు వెసమే, పాండంబులు ద్రెంచి తెచ్చి హత్తించిన నాళ్రుండులఁ దదియాదిగ మే, పాండుం డయ్యె... భా. రా. బాల. 512.

సీ. రేయను వాలునఁబాయటైన రథాంగతతుల హత్తించు సంధాన కరణి పారి. 4. 49

2. కూర్చు, కలుపు.

సీ. గోడిగజాతిలోఁ గొదను పెంటుల నేర్చి మావుల హత్తించు మార్గంబు. శార. విరా. 1. 78.

వ. కుంఠెన కత్తైయైన శ్రద్ధయను తొత్తు కూఁతురుపనిష త్తరుణిని వివేకునితో హత్తింప నెత్తికొన్న యది. ప్రబోధ. 2. 78.

3. చేర్చు

క. ఎత్తిన గద లంకించియు, హత్తించియు బమరి దిరిగి యాడించియు బయిపై, నొత్తియు దట్టియుఁ బట్టియు, మత్తగజద్వయము బోలె మలసి రిరువురన్. ఉ. హరి. 3 62.

శా...సంచేంద్రియో, న్నాదంబుం బరిమార్చి బుద్ధి లతకున్ మూలాకు హత్తించి ని. ష్ఠేద బహ్మ పదావలంబనరతిం గ్రీడించు యోగీంద్రు మ, ర్యాదన్ ... భాగ. 8. 65.

4. ఉంచు, పెట్టు.

సీ.... కుంకుమ హత్తించి కొనగోరఁ దీర్చిన పురుహూతు నిల్లాలి బొట్టనంగ ఉ. హరి 3. 86.

వ... నానశ్శిలా చిత్రకంబు నొసలన్ హత్తించె... నైష. 6 44.

5 పూయు పట్టించు.

సీ. తనువల్లి హత్తించె ధవళభూతి. హర. 4. 11

6. తాఁకించు.

మ. జవకోత్సంగ నివాసవాసవనొరాజన్యాస్త్రహస్తాభిమ, ర్శన సౌఖ్యామృతపారవశ్యమునవో సైచెన్ శిలాయోజనం. బనిసాధ్వల్ వొగడం బ్రియాంఘ్రి సనెకల్ హత్తించె భూజాని... వసు. 6. 32.

7. కలిగించు.

వ ... శతపస్వి కీర్తితంబగు నమ్మత్తకాశినీ రత్నంబు శంభుచాపాధిరోపణ ప్రయత్నంబు చిత్తంబున హత్తింప .... చం. రా. 3. 99.

హత్తింపు వి. (√ హత్తు) కలయిక, కూటమి. సురతము.

సీ. అదిచాల కెదు రెక్కి యనురాగమున మ్రొక్కి వింత హత్తింపులఁ గొంత సేపు. శశాం. 4. 68.

హత్తు = అత్తు. అ. క్రి. 1. కలుగు.

కం. అత్తటి బిత్తరిఁగని భూభృత్తనయోత్తముఁడు తత్తరిలుచిత్తమునన్, మెత్తవడి క్రొత్త వలపులు, హత్తఁగ నత్తెఱవ కిట్టులనియెం బ్రేమన్ రసిక. 3-76

కం. ఉత్తరమునఁ బొడమును బ్రత్యుత్తర ముత్తరము లేక యుత్తమమగునే, హత్తిన సువృష్టి వలనన్, విత్తులకుం బొడమినట్టి విత్తులపోలెన్ నా పంచ. 1.117.

2. అంటు. సక్తమగు.

గీ. చెలితవోయిన మూఁకుటిచెలువు దాల్చి, హత్తె నొకచో విశాఖ వింధ్యాద్రియందు. కాశీ. 2 138.

సీ గుత్తంపుఁదయిక దా హత్తకుండఁగఁజేసి కలపంబు కులుకు గుబ్బలను బూయు. హ్యాస. 1. 216.

3. నాఁటుకొను, లగ్నమగు.

గీ. తోడఁబరువులు వాలుచుఁ దోఁటపనులు, సేయఁదూపు మదిన్ హత్తి పాయకునికి. కళా 4 105.

4. గ్రుచ్చుకొను, నాఁటుకొను.

కం. గుత్తంబు గుబ్బ లురమున, హత్తఁగఁ సరియాని యాని యారసికుండున్, బిత్తరియును బెనఁగిరి... శశాం. 3.108.

2. ఉండు, వర్తించు.

సీ...దండకాటవిమొదలు పంప తుదగాఁగల క్షేత్ర పటల మెల్ల, నజునకు హరికి నాశాయత్తమై హత్తు... పాండు. ౬.౨౨౫.

6 చేరు. సమీపించు.

వ. పరమ భాగవతు ననుగతికి హత్తు సత్త్వగుణ సంపద విధంబున వదాన్య మూర్ధన్యునకు ననుకూల యగు కీర్తి బాలిక పోలిక... చం. రా. ౩.౭౫.

గీ. చూచినప్పుడె విలుపాఱవైచి సరస, తామరస భీమలంగడా దండమెత్తి, దండహత్తి మనోజుండు దండవెట్ట, నమ్మహీదేవు నెమ్మదిరిమ్మవొడమ, శుక. 1.49౬.

7. కలియు, కూడు.

గీ. బెదరి చేంనిబలియుని బిగియఁబట్ట, కతనిమైవడి నేవచ్చి హత్తఁజేఁత, క్రమము... ఆము. 4.251.

౨. పొందుపడు, అనుకూలించు.

శా. ఏగంధర్వుఁడు తద్విలాసములు మున్వీక్షించి తానెంతయున్, రాగాంధుడయికోరి హత్తకకడున్ రారాపులం గంతుఁడు, ద్వేగంబందగఁ జేయనెవ్వ నువ్విళ్ళూరుచున్ వేఁగువాఁడు... మనుచ. ౩.౭౮.

8. సంభోగమునకై పైఁబడు, పైకొను.

గీ. మధురగంధోత్తమాపానమత్తులగుచుఁ, జిత్తమున వానయొఱుఁగక మొత్తమునను, హత్తుకొను బిత్తరులఁగూడి....దశా. 8.41.

స. క్రి. 1. తాకు, అంటు

ఉ...కంతుచేతినూ, అంచులకత్తిహత్తి జవరాలి కుచాద్రులముంచెఁ బత్రరే, ఖాంచితవైభవం బెడల నాతతబాష్పమహాపయోనిధిన్. పసు. 3.107.

౨. పొందు.

శా. తత్తా దృగ్విభవప్రభావనిధిఁగందాళప్పగారిన్.. గొల్చుచుఁ దదాశీర్వాదలబ్ధోన్నతిన్, హత్తెందాను విరూరిమంత్రిమణి వేదాద్రీశుఁ డుద్యద్రుచిన్. పాండు. 1.75.

ఉ...అన్నివిద్యల నహీనుఁడనేనని కావువారిచే, ప్రమొక్కులు గొంచు నాతఁడు సమున్నతగర్వము హత్తివర్తిలున్. శుక. 2. 437.

3. చేరు,అధిరోహించు.

ఉ.... గృహాంగణాగ్రమాలికల్ ,హత్తి వరేంద్ర వీథిఁ జతురంగబలంబులు గొల్వఁగా మరున్మత్తగజంబుపైఁజను కుమారశిరోమణిని జూచి రుబ్బువన్. మనుచ, ౨. 60.

4. ఉంచు. నిలుపుకొను.

ఉ. పుక్కిటియోవరిం జదువుపుత్తడి హత్తిన పెద్దనైన మీ,రొక్కొకవేళఁ బాలపము నొందమిఁ జెందినఁ జక్కఁబెట్టువారు .... పాండు. ౨. 21౬.

5. తగులుకొను.

సీ. ఏను నీతోడన యేతెంచుచో నొక యుట్టి డాపలి వంక నేఁగుటయును.గీ జూచి నిలిచితినేను నిల్చుటఁ గనుగొని, యెచ్చట నెల్లెది హత్తెనోయొఱుక పడద, వేగిరించక నీవ భావించుకొనుము, కల్లనిజములు క్రమముగాఁ గానవచ్చు. కళా. ౩. 18౪.

6. కౌఁగిలించుకొను. ఆలింగనముచేయు.

ఉ. కుప్పసముల్ వదల్చి రిఱిగుబ్బల నొత్తిలి. హత్తివేగుజా .మిప్పలలర్చు గాద్పులకధీశు...ఆము. 5 104.

హత్తుకొను. . అ. క్రి. (హత్తు+కొను, స్వార్థమున)
1. కలుగు, పుట్టు.

కం. నెత్తుటఁ జొత్తిల్లియుఁ బలు, మొత్తములై రాక్షసులు ఁగముని భృత్యులకున్, జిత్తమ్ముల నుత్తలమున్, దత్తరమును హత్తుకొన రణంబులు సేయన్. ఉ. రా. ౬.౬౩౬.

వ. రక్షఃకళత్రంబుల నేత్రంబుల కవేల తరవారు లొసఁగు తరవారులన్ దదీయ చండతర బాహు దండకదళీయుగళ వేదండతుండపాండిత్యంబు హత్తుకొన వర్తిల్లి...చం. రా. ౬. 85.

7. నెలకొను, ఉండు.

క. క్రొత్తై త్రిశృంగశిఖరము, నుత్తరశృంగంబు సకును నుత్తరపు దిశన్, హత్తుకొని కడలిదాఁకను.

నుత్తర కురుభూము లమరుచుండును మహిమన్. వరాహ. 10.160.

2 వాటుకొను, లగ్నమగు.

గీ బలిదెయొసంగిన పూజలు సలిపి వేడు,కొనినఁ దశాక్రాంతిమతిమాయ మనమునందు, హత్తుకొని యుద్రిక్తచే మానవద్యోనధిప .కాళికాదేవి నిజశిరః కంపనంబు. శుక. 4. 64.

న. క్రి. 1, కూడు,కలియు

గీ. హత్తుకొనవచ్చు నీవంటియందగాని, కట్టి ముద్దుల గుమ్మను గుట్టుతోడ,ననిన మనసిచ్చి మది లోన హదర్ష మెచ్చి, మంత్రసానికి విడెమిచ్చె మమతతోడ, హంస. 5. 42

5. చేరు, ఆశ్రయించు.

సీ. పాదహత్తుకొని సముస్మదవృత్తిఁ జను హత్తి కొమ్ములంటఁ జెకల్చి కొట్టె నొకఁడు. శుక. 1.174.

6. తగులుకొను, కూడుకొను.

సీ. వనిత యెవ్వతె హత్తుకొనునొ వీని నటంచు వెంటనే బుడుతల వేగఁబనుపు, కువల. 4. 160. రాధికా. 8. 102

హత్తుకొలుపు స. క్రి. (√ హత్తుకొను) హత్తుకొనఁ జేయు. పొందుపఱచు

సీ. తాటంక వలయ మధ్యమునఁ జెందొవ పువ్వు లవతంసములుగాను హత్తుకొలిపె. వైజ. 4. 30.

హత్తుగడ=**అత్తుగడ** వి. (√ హత్తు.) 1. పొందిక. చేరిక.

ఉ....కోవెల జియ్యల కియ్యొయ్యారికిన్, హత్తుగడంచుఁ గొంద ఱపు డందురు.....బహుళ. 5. 81

2. కలయిక,

ఉ....హత్తుగడ కూడునె చూడఁ బరాబవన్నెలం, గారములోన నైన వెలిగారము గూడక యున్న భాస్కరా. భాస్కర శ. 11.

హత్నువు సం. వి ఉ పుం. 1. ఆయుధము. 2. రోగము. 3. చంపువాడు

హత్య సం. వి. ఆ. స్త్రీ. 1. వధము, 2, చంపుట; 3. వధజనిత పాపము.

ద్వి ..రాముండు, విధిపౌత్రు రావణు వధియించి వట్టి, హత్యఁ బాపుకొనంగ హరిఁ బ్రతిష్ఠించి వండితా, మహిమ. 284. పా.

హథము సం. వి. అ. పుం. 1. దెబ్బ. 2. చంపుట. 2. చావు

హథుఁడు సం. వి. అ పుం దుఃఖితుఁడైనవాఁడు.

హదను=**అదను**. వి. దే. అనో. 1. యుక్తసమయము, తఱి

కం.. మాన్యసువ్యాజ్జన బంధుకోటికిన్, హదనున మేలుసేత చతురాననసంభవశాస్త్ర పద్ధతిం, దదుచితమైన శాంతిక విధానము.... నైష 8 14.

ఆ. హదను వచ్చుదాఁక నపరాధిపై రోష, మాఁగి చెలువువలయు హదను వేచి, లత్యగ్గిదాఁక లావున శరమాఁగి, కాఁడవిడుచు వంపకాఁడువోలె. ఆము. 4, 289.

సీ అపవర్గఫలసిద్ధి హదనైనఁ జేపట్టుకైనది బహుఫలోత్కరము లొడిచి. పాండు. 2. 17.

2. సమయము, వేళ

ఉ. .... మొగిలొందె నంబుధి. బ్యాహచలద్రథత్వము మొదల్ మెఱుఁగన్ ధ్వజమెక్క వౌటగా, నాహదనన్ జెలంగు జనమూంతము నూళ్లకు బోవరామియున్. ఆము 4. 83.

సీ. తటితతి వచను హదను సావియదుమ నాఁగా లాభిధానంబుగాఁ జెలంగు. ఆం. భా 1. 24.

హద్దు వి మేర; ఆజ్ఞ

ఆ. హద్దుముద్దు మీఱి యాఁడుది మగఁడంచుఁ, గూడిమాడి యాడఁజూడఁదలచి, బలిమి విందుబెట్టి పగగొన్న చందాన, బెడ్లిచేసి నేసె జేలనైతి. రాధికా. 8 47.

హననము సం. వి. అ. న. 1 చంపుట. 2. కొట్టుట. 3. బాధించుట. 4. గుణించుట వి. అ. పుం 1. మద్దెలవాయించు కట్టె. 2. ఒకరకమైన క్రిమి.

హననము సం. వి. అ. న. చంపుట.

హనీలము సం. వి. అ. పుం. కేతకి (వృ. వి.)

హనుక సం. వి. ఆ. స్త్రీ. దవుడ.

హనుగ్రహము సం. వి. అ. పుం. హనుస్తంభము, దవుడ కదలక పోవుట అను రోగము.

హనుభేదము సం. వి. అ. పుం. 1. దవుడలు తెఱచుకొని యుంచుట. 2. ఒక విధమైన గ్రహణము.

హనుమ వి. (సం. హనుమాన్.) హనుమంతుఁడు, ఆంజనేయుఁడు.

కం. ఆశంఖరవంబు మహోం, గ్రాశని నిర్ఘోష భీమమై దిక్కులు నా, కాశంబునిండె వంత గు, హాళయసుండైన హనుమ యనుకపి పెలుచన్. భార. అర. 2. 214.

సీ. ఏకాంతభక్తుఁడౌ కెఱఁగి యేలవెకదా హనుమచే ముంగరంబనుపు కెల్ల. ఉ. రా. 1. 158.

హనుమంతబీఱ వి. వృక్షవిశేషము, ఒకజాతి చెట్టు.

సీ. హనుమంతబీఱ మంకెన గిరికర్ణిక పెదమల్లె కొండ ముప్పిడియుఁ గోల. హంస. 4. 11.

హనుమంతుడు సం. వి. త్. పుం. ఆంజనేయుఁడు.
హనుమంతుని ముందఱఁ గుప్పిగంతులు = అధికుని ముందల్పుడు డంబములాడుట

చం. వదరులు పల్కినంతటనె వచ్చెనె ధైర్యము శౌర్యవృత్తి నీ, కొదవినఁ జిక్కనై నిలువు మోరి నిశాచర యున్నగంబునన్, మది మది నుండి నేఁడు నను మాఱ్కొని యొందుల కేఁగ వచ్చు నీ, మదమణఁగింతుఁ బోరి హనుమంతుని ముందఱఁ గుప్పిగంతులే. రుక్మాం. 5. 88.

హనుముఁడు = అనుముఁడు. వి. (సం. హనుమాన్) ఆంజనేయుఁడు.

కం. హనుమని వాలము పెరుగఁగ, ఘనతర కార్పాస పట్టికా శ్రేణులఁగ, న్కనిఁ జుట్టి ... భా. రా. సుం. 453.

హనుమానుఁడు సం. వి. త్. పుం. హనుమ.

హనువు సం. వి. ఉ. ఊ. పుం. స్త్రీ. చెక్కిలిక్రింది భాగము, దవుడ. వి. ఉ. స్త్రీ. 1. నఖమనెడు గంధద్రవ్యము. 2. చావు. జీవితమునకు హానిచేయునది, ఆయుధము. 4. వ్యాధి.

హనుస్తంభము = హనుగ్రహము

హనుస్వనము సం. వి. అ. పుం. దవుడలతోఁ జేయు ధ్వని.

హన్నము సం. వి. అ. న. విష్ఠింపబడినది,

హపు (ఖు)ష సం. వి. ఆ. స్త్రీ. ఓషధివిశేషము

హబాయి వి. అశ్వాలంకారవిశేషము.

సీ. వినువాఁకతరఁగలు వెల్లజల్లులు గాఁగ వాల్మించుకెంపు హబాయి గాఁగ. ప్రబంధ. 51.

హమా విశే. (హిం హమా.) సర్వము, సమస్తము.

గీ. సర్వరసవర్గములు టంకసాలప్రేయు, చావడి హమాదినుసుమేలు స కుఁగలిగి, నాల్గుదిక్కుల పేటల నగరజముల, కలరి నమ్ముచు ధనచిత్తుఁ డచట వెలయు. హంస. 2.231.

హము సం. వి. అ. న 1. పరమాత్మ. 2 ఆనందము 3 ఆయుధము. 4. మణియొక్కతళతళ. 5. వీణ

హయ సం. వి. ఆ. స్త్రీ ఆడుగుఱ్ఱము, గోడిగ.

హయంకషుఁడు సం. వి. అ. పుం 1. సారథి. 2. ఇంద్రసారథి, మాతలి.

హయకర్మ సం. వి. న్. న. గుఱ్ఱములను గుఱించిన జ్ఞానము.

హయక్షాతర (రిక) సం. వి. ఆ. స్త్రీ ఒకమొక్క.

హయకోవిదుఁడు సం. వి. అ. పుం. అశ్వశాస్త్ర అశ్వశిక్షలయందు నేర్పుకలవాఁడు.

హయగంధ సం. వి. ఆ. స్త్రీ. అశ్వగంధ (వృ. వి.)

హయగ్రీవ సం. వి. ఆ. స్త్రీ. దుర్గాదేవి,

హయగ్రీవుఁడు సం. వి. అ. పుం. 1. విష్ణువుయొక్క యవతారము.
2. ఒకానొక రాక్షసుఁడు.
వ. విరోచనబలి నముచి జంభమహాజంభ హయ

గ్రీవప్రముఖదైత్య దానవ గణంబులను. శివరహస్య. సంభవ. 3-17.

హయద్విషత్తు సం. వి. త్. పుం. మహిషము.

హయనము సం. వి అ. పుం సంవత్సరము. న. ఆచ్ఛాదితమైనబండి

హయపుచ్ఛి (క) సం. వి. ఈ అ. స్త్రీ. కారుమినుము (వృ. వి.).

హయప్రియ సం. వి. ఆ. స్త్రీ. ఖర్జూరవృక్షము

హయప్రియము సం. వి అ పుం. బార్లీ ధాన్యము.

హయమార (క) ము సం వి. అ. పుం. గన్నేరు

హయమారణము సం వి అ. పుం అత్తిచెట్టు.

హయము సం. వి. అ. పుం గుఱ్ఱము నాలుగు హ్రస్వవర్ణములతోఁ గూడిన పద్యపాదము. 3. సప్తసంఖ్య. 4. చమరమృగము 5 ధనూరాశి.

హయాంగము సం వి అ పుం ధనూరాశి.

హయారి సం. వి ఇ. పుం. గన్నేరు (వృ వి)

హయావళి సం వి ఇ. స్త్రీ. వస్త్రవిశేషము.

ద్వి. కోలనిమేఘము గజావళి హయావళియు... బస పు 3-0

హాయి సం వి ఈ. స్త్రీ = హాయ

హాయిసరే = హైసరే. అవ్య. ప్రశంసార్థకము.

సీ హాయిసరే నెఱిమించు వదలించు కనుమించు కమ్మదమ్ములమేలు గ్రుమ్మఁజాలు. కువల. 4,158.

హాయుఁడు సం. వి అ. పుం. 1 ఇంద్రుఁడు. 2. ఒక ప్రత్యేక జాతికిఁ జెందిన పురుషుఁడు.

హారకము సం. వి. అ. న. 1. ఒకవిధమైన దీర్ఘ ఖడ్గము. 2. భాజకము.

హరకాలా వి. (హిం హర్ కారా.) వార్తాహరుఁడు వేగువాఁడు.

కం. హరికాలాల్ గొనివచ్చిన, ఫరమానాచూచి హర్షసంవశుఁడగుచున్. రంగా. 2 144

హారకుఁడు సం. వి. అ పుం 1. చోరుఁడు. 2, ధూర్తుఁడు 3 శివుఁడు.

హరణము 1. హరించుట. 2 గ్రహించుట. 3. తొలగించుట. 4. దొంగిలించుట. 5. నాశనము చేయుట. 6. విభజించుట. 7. విద్యార్థికిచ్చు కానుక 8. గవ్వ. 9 ఉడుకు నీరు 10 ముంజేయి 11. అరణము.

హారబి (బ్బి) వి. 1 దేశ విశేషము 2. హారబీ దేశపు గుఱ్ఱము. 3 హారబీ దేశభాష

హరసమవాయి వి. 1 ఒకానొక స్వరస్థాయి

ద్వి. హాళువాయియును ధర హరసమవాయి... ఆదిగా సొగయు తాయములు...బస పు. 3.94'వ.

హరాల్ కోరు విశే. (హిం హలాల్ ఖోర్.) 1 సర్వభక్షకుఁడు 2. దుష్టుఁడు 3 నీచుఁడు

సీ. బాజి హరాల్కోరు ప్రాజ ప్రకరణాల ముచ్చుచీవాట్ల మారి ప్రాచీనపత్తు. హంస. 5. 113.

హరి విశే. 1 పచ్చనిది 2. గోధుమ వన్నెది. 3 పసుపు పచ్చనిది. వి 1 విష్ణువు 2. ఇంద్రుఁడు. 3 శివుఁడు. 4. బ్రహ్మ. 5. యముఁడు. 6. సూర్యుఁడు. 7 చంద్రుఁడు 8 నరుఁడు. 9. అగ్ని. 10. వాయువు. 11 సింహము 12. కిరణము 13. గుఱ్ఱము. 14 ఉచ్చైశ్శ్రవము 15. కోఁతి. 16 కోయిల. 17. కప్ప 18 చిలుక 19. పాము. 20. నెమలి 21. పసుపురంగు. 22. భర్తృహరి 23. ఇంద్రియము 24. సింహరాశి. 25. ఒకవర్షము (శ. ర.).

హరి (యి)ంచు సం. అ. క్రి. అడఁగు, నశించు.

క. ఏతపముల నేజపముల, నేతీర్థవిలోకనముల నేక్రతువుల నీ. జ్ఞాతివధంబొనరించిన, పాతకము హరించునని దపస్వి యతనితోన్. జై. భా. 1.50.

స. క్రి. 1. అపహరించు.

వ... హిరణ్యకశిపు హరించి బలి నణంచి ... మార్క. 1. 116.

2. అపహరించు.

సీ. అవనితలేశ్వరుం డప్పాను లూరక హరియించి దస్యుని యట్లఘోర. గీ. నరకమునఁబడు. మార్క. 2. 213.

హరికథ సం వి. అ. స్త్రీ. 1. విష్ణుకథ, 2. నృత్య గాన సహితముగా కథకుఁడు చెప్పు కథాప్రక్రియ.

హరికము సం. వి. అ పుం. 1. బంగారువన్నె గుఱ్ఱము.

హరికాంతము సం విశే (త్రి. అ. అ.) 1. ఇంద్రునకుఁ బ్రియమైనది. 2 సింహసుందరమైనది.

హరికుఁడు సం వి. అ పుం. 1. చోరుఁడు. 2. జూదగాఁడు

హరికేలీయము సం. వి. అ. పుం. 1. వంగదేశము.

హరికేశుఁడు సం. వి. అ పుం. 1. శివుఁడు.

హరిగ = అరిగ వి. 1. ఖేటము 2. డాలు.

సీ. భటవిగ్రహముల కుప్పల క్రేవ దలలపై హరిగలు మాటుగా నడఁగువారు జైభా. 6. 120.

కం. బిరుదుగల తురువ లిరవుగ, నెఱమట్టి మెఱుంగు దట్టువెగు చల్లడముల్, పరగంగ బొందె కోలల, హరిగలు తాటించి ప్రముకొన్యయారముమీఁదన్ ప్రబంధ 89.

2. ఎండ తగులకుండఁ బట్టెడు కేడెమువంటి సాధన విశేషము.

చం. హరిగలనీడ వేత్రధరు లయ్యెడ నామము లుగ్గడించి హె, చ్చరిక యొనర్ప ... కువల 4. 200.

సీ. ఘనకళంకిని జంద్రుఁ గనకుండఁ జాటుగా వరుణపకిడు వెండిహరిగయనఁగ. చంద్ర. 5, 114

హరిగంధము సం. వి. అ. పుం. 1. చందన విశేషము.

హరిగోలు = అరిగోలు వి. ఏఱు దాఁటదగిన సాధన విశేషము.

సీ. అఖండసరంగుల హరిగోలు గుంపునా వనజంబు లలఁతి గాడ్పునఁ జలింప శుక. 3. 323.

హరిచ(చె) వి. పక్షి విశేషము.

సీ. హరిచయీఁకలు నెమ్మిపురి జొంపములు తెల్ల నవరముల్ జల్లులు జాలెములు .... తాన్క చేసి ... శుక 1. 246.

రగడ. ఎసఁగ నన్నములోని విషముల నేర్పఱుచు నీ సింగిలికలు, ఆసమ శాస్త్ర ధురీణులకు బిరుదందు లల్లవె హరిచె యీఁకలు. శుక. 1. 232.

హరిచందనము సం వి అ. పుం. న 1. పసుపుపచ్చని రంగుగల గంధము 2. సురద్రుమములైదింటిలో నొకటి. 3 వెన్నెల. 4. పద్మకేసరము

హరిచాపము సం వి అ న. ఇంద్ర ధనుస్సు.

హరిణకము సం వి అ పుం లేడి, చిన్నలేడి.

హరిణక్రీడనము సం వి. అ న. బాలక్రీడా విశేషము.

వ. .. అందఱు హరిణక్రీడనంబను నాటకుఁ దొడంగి హరి. పూ. 7.

హరిణనర్తకుఁడు సం. వి. అ. పుం. కిన్నరుఁడు

హరిణము సం. విశే. (అ ఈ అ). 1. తెల్లనిది 2 కిరణములు గలది. 3 ఎఱుపుతోఁ గలిపిన తెలుపు వన్నెగలది. వి. అ. పుం. 1. లేడి 2. తెలుపు రంగు. 3. బాతు.

హరిణవళ్ళు మి. వి బ వస్త్ర విశేషము.

గీ. హంసవళ్ళును బద్మాలు హరిణవళ్ళు, మొదలుగా వల్వలు ధరించి ముదిత లపుఁడు ప్రబంధ. 272.

గీ. ... నిండువన్నెలు బొదలు బచ్చ,లును హరిణవళు హంసవ ళ్లురగ వళ్ళ .... మొదలుగాఁగ, దనరు పటములు వేనవే ల్గొనియె వెలకు. హంస. 5. 359.

హరిణి సం. వి. ఈ స్త్రీ 1. ఆఁడులేఁడి. 2. ఒకజాతి స్త్రీ (చిత్రిణి.) 3. పసుపు వన్నెమల్లె. 4. బంగారు ప్రతిమ. 2. ఒకవృత్త విశేషము. 6. ఆకుపచ్చని రంగు. 7. పసుపు. 8. చిఱువేరు వంటి వేరు. 9. దేవవేశ్యలలో నొకతె. (వా.)

హరిణీకుఁడు సం. వి. అ. పుం. బోయవాఁడు.

హరిణీదృక్కు సం. విశ. (క్. క్. క్.) లేడికన్నులు గలది. వి. క్. స్త్రీ. మృగాక్షి, స్త్రీ.

హరిణుఁడు సం. వి. అ. పుం. 1. సూర్యుఁడు 2. విష్ణువు 3. శివుఁడు.

హరిత సం. వి. ఆ. స్త్రీ. 1. దూర్వ, గరిక (స్త్రీ. వి.) 2. పసుపు 3. గోధుమవన్నెగల ద్రాక్ష

హరితకపిశము సం. విశ. (అ. ఆ. అ.) పసుపువన్నె కలిసిన గోధుమరంగుకలది.

హరితకము సం. వి. అ. న. పచ్చగడ్డి. కూరమునగ.

హరితపణ్యము సం. వి. అ. న. కూరగాయల వ్యాపారము.

హరితము సం. విశ. (అ. ఆ. అ.) 1. ఆకుపచ్చవన్నెకలది 2. నీలవర్ణము కలది. వి. అ. పుం. 1. ఆకుపచ్చని రంగు. 2. సింహము 3. ఒకవిధమైన గడ్డి 4. పచ్చగుఱ్ఱము. 5. పచ్చపిట్ట, గిజిగాఁడు. 6. పచ్చపెసర

హరితహరి సం. వి. ఇ. పుం. సూర్యుఁడు

హరితాళకము సం. వి. అ. న. పుం. హరిదళము. 2. నాటకాలంకరణము

హరితాళి సం. వి. ఈ. స్త్రీ. 1. గరిక 2. ఆకాశము నందలి రేఖ

హరితాళిక సం. వి. ఆ. స్త్రీ. 1. భాద్రపదశుక్ల తృతీయ 2. గరికమొక్క.

హరితురంగముఁడు సం. వి. అ. పుం. ఇంద్రుఁడు.

హరిత్తు సం. విశ. (త్. త్. త్.) 1. ఆకుపచ్చనిది. 2. పసుపుపచ్చనిది. వి. త్. పుం. 1. ఆకుపచ్చని రంగు 2. పసుపుపచ్చనిరంగు. 3. పచ్చని సూర్యుని గుఱ్ఱము) స్త్రీ. 1. దిక్కు 2. పసుపు

హరిత్పతి సం. వి. ఇ. పుం. దిక్పాలకుఁడు.

హరిత్వర్గము సం. వి. అ. న. ముల్లంగిగడ్డ.

హరిదశ్వము సం. వి. అ. పుం. జిల్లేడుచెట్టు

హరిదశ్వుఁడు సం. వి. అ. పుం. సూర్యుఁడు.

హరిదళము = హరితాళకము. వి. (సం. హరితాలమ్) పసుపుపచ్చని ధాతువిశేషము.

హరిదాసు(ఁడు) సం. వి. అ. పుం. విష్ణుభక్తుఁడు.

హరిదిక్కు సం. వి. క్. స్త్రీ. తూర్పు.

హరిదినము సం. వి. అ. న. ఏకాదశి. హరిని సేవించు దినము.

కం. హరిదినమునకేధర్మము, సరిగా దేతీర్థములును సరిగావు.. జాహ్నవి [illegible].

హరిదేవము సం. వి. అ. పుం. శ్రవణనక్షత్రము

హరిద్రము సం. వి. ఆ. స్త్రీ. పసుపు వేళ్ళపొడి.

హరిద్రంజని సం. వి. ఈ. స్త్రీ. పసుపు

హరిద్ర(క)ము సం. వి. అ. పుం. చందన వృక్షము

హరిద్రము సం. వి. అ. పుం. 1. పచ్చని రసము. 2. నాగకేసర పుష్ప చూర్ణము.

హరిద్రాంగము సం. వి. అ. పుం. ఒక విధమైన పావురము,

హరిద్రాభము సం. వి. అ. పుం. 1. పసుపురంగు 2. కచోరము

హరిద్రారాగ(క)ము సం. విశ. (అ. ఆ. అ.) 1. పసుపు రంగు గలది. 2. ప్రేమ విషయమున చంచలమైనది. "క్షణమాత్రానురాగశ్చ హారిద్రారాగ ఉచ్యతే"

హరిద్రువు సం. వి. ఉ. పుం. 1. చెట్టు ఒకవిధమైన మొక్క. 2. మ్రాని పసుపు

హరిద్వారము సం. వి. అ. న. ఒక ప్రసిద్ధ క్షేత్రము

హరినీలము సం. వి. అ. పుం. నీలమణి

హరినేత్రము సం. వి. అ. పుం. గుడ్లగూబ.

హరిన్మణి సం. వి. ఇ. పుం. 1. గరుడపచ్చ 2. మరకతము

హరిపదము సం. వి. అ. న. 1. వసంతారంభము. 2. ఆకాశము.

హరిపర్ణము సం. వి. అ. న. ముల్లంగి గడ్డ

హరిప్రస్థము సం. వి. అ. పుం. ఇంద్రప్రస్థపురము.

సీ ... సర్వ, సంభారముల నించి సకల దిక్కుల హరి. ప్రద్ధంబుచుట్టు నపారభూరి, బహువిధాగార ముల్ .... భార సభా. 1. 292.

హరిప్రియ సం. వి. అ. స్త్రీ. 1. లక్ష్మి. 2. భూమి. 3. తులసి. 4. ఏకాదశి. 5. ద్వాదశి. (ఆప్టే)

హరిప్రియము సం. వి. అ. పుం. 1. కదంబ వృక్షము 2. శంఖము. న. 1. వట్టివేళ్లు. 2. ఒకవిధమైన చందనము.

హరిప్రియుఁడు సం. వి. అ. పుం. 1. మూర్ఖుఁడు 2. పిచ్చివాఁడు

హరిబీఁక(కె) అశ్వశిరోలంకార విశేషము.

సీ తొలుత మాపోగుకట్టలు రాలినది గదా యిందు గల్గిన హరిబీఁకకెల్ల. ప్రబంధ. 193.

సీ. తేఁటిసుప్పాణి ముత్తెల మోము ముట్టును శ్రీకరంబుగ హరిబీఁకె వెలయ. ఇందు. 2-64, హంస. 5-253.

హరిబీజము సం. వి. అ. పుం. పసుపుపచ్చని హరిదళము.

హరిబువ్వము వి. బువ్వముబంతి.

హరిభుక్కు సం. వి. క్. పుం. గాలిని తినునది, పాము.

హరిమ సం. వి. అ. పుం. 1. హరితవర్ణము. 2. తెల్లపాఱుట. 3 కాలము. 4. పచ్చకామెరలు.

హరిమంథము సం. వి. అ. పుం. సెనగ

హరిమేధము సం. వి. అ. పుం. అశ్వమేధయాగము.

హరిమేధుఁడు సం. వి. అ. పుం హరిమేధసుఁడు. స్. పుం. విష్ణువు

హరియము సం. వి. అ. పుం. పసుపుపచ్చని గుఱ్ఱము.

హరిరోముడు సం. వి. స్. పుం. 1. దేహమున మృదువైనరోమములు కలవాఁడు. 2 యువకుఁడు. మృదువైనరోమములు కలవాఁడు. 2. యువకుఁడు.

హరిలోచనము సం. వి. అ పుం 1. ఎండ్రకాయ, 2. పీత 3. గుడ్లగూబ.

హరివంశము సం. వి. అ. పుం. 1. మహాభారతమునకనుగుణముగా వ్యాసునిచే రచింపఁబడిన గ్రంథము

హరివర్షము సం. వి. అ. పుం. 1. జంబూద్వీప నవవిభాగములలో నొకటి.

హరివాణము సం. వి అ. పుం. 1. తట్టి.

హరివాణము వి. (క. త అరివాణవు, హరివాణవు) 1. పళ్ళెరము.

వ...నీరాటకు వచ్చు మదవతీవతంసంబుల దర్శింప సరోలక్ష్మి గంధాక్షతలు సందించి కుదురు పఱిచిన పచ్చల హరివాణంబుల రూపంబున దీపించు...పద్మినీపత్రంబులంగముంగొని...వరాహ. 3. 99.

సీ. వలుదపోఁటుగండ్ల వచ్చిన జిగివెండి హరివాణమని చేత నరసియుంసి, రా. వి. 3-13.

సీ. హరివాణములమీఁదఁ గరకంకణముల దీప్తులపరాగ్ధముతోన తొరుగగ నిందు, పదనలు వడ్డింప .. వరాహ 4. 133.

2. పాత్రము.

కం. పతనాల్కల తేకేయవు. డతనికిఁ దొడకట్టి పసిఁడిహరివాణము తో. డుతఁదెచ్చి పాలయోరెం బళివలు మువ్వురకుఁ బెట్టుమని యిడి చనుఁడున్. అచ్చ. బాల. 74.

3. భోజనపాత్రము.

సీ. తెలిహరివాణంబు తలిగ కంచము తట్టి చాకిల వంగఁ గంసంబుదవరు. ఆం. భా. 2-244

ఆ. తళియ పళ్లెరంబు తెలె హరివాణంబు, తట్టి కంచ మనఁగఁ దనరుఁ బాత్ర. ఆ. సం. మాన. 30.

హరివాలుకము సం. వి. అ. న. 1 నూఁగుదోస. 2. కూఁతురుబుడమ (వృ. వి.)

హరివాసము సం. వి. అ. పుం ఒకానొకపట్టణము. వ...హరినాసంబను పురంబుపై విడిసిన ... భార. సభా. 1-235.

హరివాసరము సం. వి. అ. పుం. ఏకాదశి.

హరివాహనుఁడు సం. వి. అ. పుం. 1, గరుడుఁడు 2. ఇంద్రుఁడు. 3. సూర్యుఁడు.

హరిశయనము సం. వి. అ. న. చాతుర్మాస్య కాలము (ఆషాఢశుద్ధైకాదశి మొదలు కార్తిక శుద్ధైకాదశి వఱకు.)

హరిషము సం. వి. అ. పుం. హర్షము.

హరిహయుఁడు సం. వి. అ. పుం. 1. ఇంద్రుఁడు. 2. సూర్యుఁడు. 3. సూతుఁడు. 4. గణేశుఁడు

హరిహరాత్మకుఁడు సం. వి. అ. పుం. 1. గరుడుఁడు 2. నంది.

హరిహరి అవ్య. అయ్యో, అక్కటా, పాప పరిహార సూచకము.

చం. హరిహరి వారిమూఢమతి కాదియు నంతము గల్గనేర్చునే. రాధికా. 2-9.

హరిహరుఁడు సం. వి. అ. పుం. శివకేశవు లిరువురును గలిసిన దేవుఁడు

హరిహేతి సం. వి. ఇ. స్త్రీ. 1. ఇంద్రధనుస్సు. 2. చక్రాయుధము.

హరీతకి సం. వి. ఈ. స్త్రీ. కరక. (వృ. వి.)

హరుఁడు సం. వి. అ. పుం. శివుఁడు (అ. అ. అ.) హరించువాఁడు

హరువు(ర్వు) వి. చక్కదనము, సౌందర్యము

సీ. విబుధాధినాథుఁ డీ వేదాద్రినాథుఁడు శంధి
తనూజ యీతిరుమలాంబ,

గీ. యనఁగ ననుకూలదాంపత్య వినుత మహిమ,
హరువు దీపించె నౌర వేదాద్రి విభుఁడు, హరి
యశుఁడైన కలకాల హస్తితనయ, తిరుమలాంబయు
నిత్య వర్ధిష్ణులక్ష్మి. వాఁడు. 1.7.

సీ. పొన్నగున్నలనీడఁ గన్నెపువ్వాడితిన్నె మానిఁ
బూజించినహరువుఁ జూచి కొమ్మఁ గౌఁగిటఁ జేర్చ
గోరంటనంటిన మొవగుబ్బ కస్తూరి మురువుఁజూచి
విజ. వి. 1-139.

ఉ. అందువిరోధ మార్గముల నందు విశేషము లందు
హర్వులిం, పొందఁగ జూచి, ... సారంగ. 2- 63.

గీ. కర్ణపూరోత్పలసుగంధకేసర నవరి, ప్రాంత
ముసిల్చు భ్రమరశాబంబనంగ, వామకర్ణాగ్రమున
నిందువదన కపుడు, హర్వుమీఱంగ నీలంపుముగ్గు
దనరె. ఇందు 6-82.

3 విలాసము

కం విరితీవల యుయ్యాలల, హరువు వికిచి సుమ
చయాపహరణవిహారణా, చరణ చణప్రచరణా.
యరుణాంబుజచరణలప్పు డలరుం బోదలన్.
రా.వి. 3. 104

కం. అయకోపుద్ధృష్టియును నఖినయము సాటు దూ
రమ్ము మోడి నయము న్నతిరే, యును ప్రమా
ణము హరువున్, మెయిసిరి యవఘళము మురుపు
మెలకువయమరున్. ప్రబంధ 108.

3. విధము

కం. సరసాలము హరువున నీ, సురసాలము దనరె
నిచటఁ జూడుము శిసల, స్ఫురదురురుచి నిచయం
బులు. కురువిందాభరణదీప్తి కొమరువహింపన్.
భోజసుతా 1-41.

సీ....భరతు, కండ సుహోత్రుని హరువున ఘుకీల
రాముని క్రియ భగీంధునిరేవ. శుక 1-10

4. నాణెమైనపని, మేలిపని.

కం. వెరవరులీహరువులకీ, గురుకు వలని తలఁచి రాజు
కొలువైయున్నాఁ, డను దండని కాముంచలు, నలిగి
యొటింగించియుండె నతఁ డధిపతికిన్. రామా. 2-79.

సీ... కంగర్పువేణి, కీరుసులో బిగుసు చిత్తరువు
పుత్తడి ప్రాఁతహరువులో మురుపుసొంపలుగుపువ్వు.
తీఁగలోఁజేవ... ఘటికా. 2-1.

కం అత్తరువులఁ జిత్తరువులఁ, గ్రొత్తహరువులోలయు
కేళికూట గృహములో, నత్తమినత్తమిఁ బొత్తమిఁ,
జిత్తజుగురుఁడౌట మదని జిత్తజు డొదవెన్.
ముకుంద. 3-31.

4. తగినపని, యుక్తకార్యము.

చం. తలవరులార రంగవతిధామము సందునఁ బైఁడి
గిన్నెము, చ్చిలినదురాత్ముఁడీ దురితచిత్తులు
నంబులు పిరినందలన్, పిలుగులఁ బెట్టవే హరువు
జేయుఁడు పొందని నంప... విప్ర. 4.24.

కం. ఇతఁడెవ్వఁడైవనేమగు. ఊతినాయక ధనము మాకుఁ జెల్లించిన వాఁడ తగినమాన్యుఁడు దగ పగఁ, నతివేగమవిత్తమునకు హారువిఁకఁజెపుమా. హరిశ్చ. 4.228.

6. ఏర్పాటు.

కం. దొరవెట్టిన హారువెట్టిదా. యరుదాహావిడుదు లున్నహావణిక లులుపా, పదిధనము నింద్రభోగమె, దొంగెకుదమ కననివారు తుదిలేరొకరున్. విజ. వి. 3-179.

విశ. 1 మనోజ్ఞము, చక్కనిది.

ద్వి. అందఅ బంగరుహారుప్రు చిత్తరువు, లందంబు గాందీర్చి...

రం రా. బాల. 78 పా. 10 పం.

చం. గొరిసెలయందమున్గురుచకొమ్ముల చందము వెన్నమందమున్, గరువపుమేనిలో నుదుటు కాఁగెడు పెన్పొదుఁగింద్రనీలముల్, బెగసినముక్కు మీఁగడబలెన్ జెలువొగళ కంబళంబునన్. హారువుగఁ గామధేనువు సుధాంబుధిఁబుట్టె నభీష్టదాత్రియై దశా 2-231.

ద్వి హారువైన పైతిణీ వఱచట్ట దొడిగి. రఘునా. 7. పా. 9 పం

2 యోగ్యము. తగినది.

గీ. అతఁడు గొఅప్రాణమునసుండి హారువు దెరువు. లావటిలఁదెల్పఁజని వాయుదేవసుతుఁడు, ఉీర వారాకరోత్తరతీరభూమి, ముందు దివ్యౌషధంబుల కొండఁ దెచ్చె రామా. 8-17)

3 నాణెమైనది.

కం. హారువు గొనముత్రలతిట్లా...అచ్చ. రా. కిష్కి. (శ ర.)

హారుసము=అరుసము. వి. (సం. హర్షః, ప్రా. హరిసో.) హర్షము, సంతోషము.

చం. పరహితుడైనవానికి శుభంబు లభించిన నెల్లవారలున్, హారుసమె కంద్రు....ఉ. రా. 2. 64.

కం. హరి రమ్మని యె నటన్నన్, హారుసముతో వారు వలువు రతివినయమునన్. దశా. 10.18.

హారుసించు అ. క్రి. (√ హారుసము) ఇష్టపడు, సంతోషించు.

ద్వి హరివాక్యమునకు మాఱాడఁగ వెఱచి, హారుసించి గోవర్ధనాద్రికి జాత్ర. చాటించి యందఱు సదనంబులందుఁ. జాటించి వస్తుసంపద ప్రేమ మిగుల. ద్వి. భాగ. 2.30పా.

హరేణుకము సం. వి అ పుం. 1. కాయధాన్యము. 2. బటాని.

హరేణువు సం. వి. ఉ. పుం 1. బటాని. 2. కాయధాన్యము. 3. గ్రామమునకెల్ల మందులత. 4 లంక. స్త్రీ. 1. మర్యాదగల స్త్రీ 2. తామ్రవర్ణముగల లేడి.

హర్త సం విశ (ఋ క్రీ ఋ) 1. హరించువాఁడు. 2. గ్రహించువాఁడు వి. పుం. 1 దొంగ. 2, సూర్యుఁడు.

హర్మము సం వి. న్ న. 1. తెఱచుట 2. ఆవులించుట,

హర్మికము సం వి అ స్త్రీ. వేసవికాలమునకై స్తూపముపై కట్టబడిన గృహము

హర్మితము సం. విశ (అ. ఆ అ.) 1. తెఱవబడినది 2 త్రోవవేయఁబడినది. 3. గ్రహింపబడినది.

హర్ముటము సం వి. అ పుం. తాఁబేలు

హర్ముటుఁడు సం. వి అ పుం. సూర్యుఁడు.

హర్మ్యము సం వి అ. న 1 ప్రాసాదము. 2. పెద్ద భవనము 3. పొయ్యి. 4. పాపాత్ములు నివసించు నరకలోకము. 5. అగ్నికుంపము.

హర్మ్యవలభి సం. వి ఈ. స్త్రీ. హర్మ్యతలము

హర్యక్షము సం. వి. అ. పుం. సింహము.

హర్యక్షుఁడు సం. వి. అ. పుం. కుబేరుఁడు.

హర్యతము సం. వి. అ. పుం. 1. గుఱ్ఱము. 2. అశ్వమేధమునకర్హమైన గుఱ్ఱము. 3. యజ్ఞము.

హర్షకీలకము సం. వి. అ. పుం. ఒకవిధమైనరతి.

హర్షజము సం. వి. అ. న. రేతస్సు

హర్షణము సం. విణ. (అ. ఆ. అ.) 1. సంతోషింపఁజేయునది. 2. పులకలు గల్గించునది. వి. అ. పుం. మన్మథుని పంచబాణములలో నొకటి. 2. నేత్రరోగవిశేషము 3. గ్రహయోగము 4. అపరకర్మాదులు. న. 1. సంతోషము. 2. సౌఖ్యము 3. సంతోషింపఁజేయుట. 4. సేవకులకుత్సాహము గల్గించుట. 5. కామోద్రేకము

హర్షదోహలము సం. వి. అ. న. పుం. కామాభిలాష, వలపు.

హర్షమాణుఁడు సం. విణ. (అ. ఆ. అ.) సంతోషము నొందిన మనస్సుకలవాఁడు

హర్షము సం. వి. అ. పుం. 1. సంతోషము, ఆనందము. 2 పులకించుట 3 సంచారిభావములలో నొకటి 4. కామోద్రేకము. 5. గాఢాభిలాష.

హర్షయిత్నువు సం. విణ. (ఉ. ఉ. ఉ.) సంతోషింపఁజేయునది. వి. ఉ. న. బంగారము. పుం. కుమారుఁడు

హర్షసంపుటము సం. వి. అ. పుం. రతిక్రియావిశేషము.

హర్షి సం. విణ. (న్. ఈ. న్.) సంతోషము కలవాఁడు

హర్షించు సం. అ. క్రి. సంతోషించు

వ.. ఋత్విజోత్తములఁ గాంచి హర్షించి [illegible] [illegible] నిట్లనియె మార్క. 1-101.

హర్షితము సం. విణ. (అ. ఆ. అ.) సంతోషింపఁజేయఁబడినది. వి. అ. న. సంతోషము.

హర్షుల సం. వి. ఆ. స్త్రీ మీసముగల కన్య

హర్షులము సం. వి. అ. పుం. లేడి.

హర్షులుఁడు సం. వి. అ. పుం. 1. ప్రియుఁడు. 2. కాముకుఁడు. విణ. (ఉ. ఉ. ఉ.) 1. పరిహాసశీలుఁడు 2. కామోద్రేకముగలవాఁడు

హల సం. వి. ఆ. స్త్రీ 1. సఖి. 2. భూమి 3. నీరు 4. మద్యము.

హాలా సం. అవ్య. చెలికత్తెకు ప్రయోగించు సంబోధనపదము.

హాలకత్తు సం. వి. ద్. స్త్రీ నాగటికొయ్య, పడికోలు.

హాలగోళకము సం. వి. అ. పుం. కీటవిశేషము.

హాలది (క. హాలద్ది) పసుపు.

హాలధరుఁడు సం. వి. అ. పుం. 1. కర్షకుఁడు. 2. బలరాముఁడు.

హాలభూ(భృ)తి సం. వి. ఇ. స్త్రీ. 1. దున్నుట. 2. కృషివ్యాపారము

హాలము సం. వి. అ. పుం. న. 1. నాగలి. 2. ఆయుధము. 3. భూమినిగొలుచు మానము. న. 1. నాగలి. 2. అంగవైకల్యము. 3. ఆటంకము. 4. కలహము.

హాలముఖము సం. వి. అ. న. నాగటికఱ్ఱు.

హాలవాహ సం. వి. ఆ. స్త్రీ ఒకవిధమైన [illegible] కొలమానము

హాలసీరము సం. వి. అ. పుం. నాగటికఱ్ఱు

హాలహతి సం. వి. ఇ. స్త్రీ. నాగటితో దున్నుట.

హాలహల సం. అవ్య. ప్రశంసార్థకము.

హాలహలకము సం. వి. అ. పుం. ఉత్కంఠ

హాలహలము సం. వి. అ. పుం. హాలాహలమను విషము. విణ. (అ. ఆ. అ.) దున్నఁబడ్డ చాళ్లు ఏర్పడియున్నట్టిది.

హాలాయుధుఁడు సం. వి. అ. పుం. 1. బలరాముఁడు. 2. మడక దున్నువాఁడు.

హాలాహము సం. వి. అ. పుం. చిత్రవర్ణముగల యశ్వము.

హాలాహలము సం. వి. అ. పుం. 1. హాలాహలమను విషము. 2. బల్లి. 3. నలికిఁచు [illegible]. 4. బ్రహ్మ 5. సర్పము

హాలి సం. వి. ఇ. పుం. 1. పెద్దనాఁగలి. 2. నాగటి చాలు. 3. సేద్యము. న్. పుం. 1. బలరాముఁడు. 2. కర్షకుఁడు.

హాలికుఁడు సం. వి. అ. పుం. కర్షకుఁడు. అరకపట్టి యున్నవాఁడు.

హాలిని నం. వి. ఈ. స్త్రీ. 1. తఱిగొఱ్ఱ. (వ్యా. వి.) 2. నాగళ్ల సమూహము.

హాలిప్రియ నం. వి. ఆ. స్త్రీ. మద్యము, కల్లు.

హాలిప్రియము నం. వి. అ. పుం. కమిడిచెట్టు.

హాలీనము నం. వి. అ. పుం. టేకుచెట్టు.

హావీ ,లే ష నం. వి. ఆ. స్త్రీ. నాఁగటికొయ్య

హాలుహారము నం. వి. అ. పుం. ఒకవిధమైనగుఱ్ఱము.

హాల్య నం. వి. ఆ. స్త్రీ. నాగళ్ల సమూహము

హాల్యము నం. విశే. (అ. ఆ. అ.) 1. దున్నఁదగినది. 2 విశేష్యమైనచో వి. అ. న. 1. దున్నిన పొలము. [illegible]

హల్లకము నం. వి. అ. న. చెంగలువ.

హల్లకల్లోలము = అల్లకల్లోలము విశే. [illegible] నది విశ్వస్తము, సంక్షుభితము, కలఁత నొందినది.

[illegible] ములోనములు [illegible] మూర్తిచే [illegible], కల్లోలమై పడఁగాఁ [illegible] రా [illegible]. పా 1. వ

కం [illegible] నలబలముల యొలగో లేమేమి యెక్కడెక్కడ [illegible], తల తల [illegible] పొడుము. [illegible] దండెల్ల హల్లకల్లోలంబై రా. వి. [illegible]

వ... దెసచెడి [illegible] హల్లకల్లోలమై యతలకుతలమై యట్టిట్టై యవ్యూఢులాగి ప్రబంధ. 783

హల్లనము నం. వి. న్. న. 1. నిద్రలోపల దొర్లుట

హల్లా వి. (హిం. హల్లా) 1. లగ్గపట్టుట; 2. కోటకెగఁబ్రాఁకుట.

కం. [illegible] నిమ్మిపుడా, ఖిల్లా కిల్లాకునడఁచి కించకాశ్త్రిగన్, హల్లాకు నూలుకొలుపుచుఁ, జిల్లా కుంజెదరఁజేతు శీఘ్రమె వారిన్. రంగా. 2. 247.

హల్లాల్లము. నం. వి. అ. పుం. పర్వతాదులఁబెకలించునప్పుడగు ధ్వనికనుకరణము.

శా ఆవైకుంఠుహరాట్టజుల్ వసువ హల్లాల్ల ధ్వనిన్ మందర. గ్రావంబున్ సురదైత్యకోటి వెలుకంగా నొప్పరంధ్రంబు, వరాహ. 58.

హల్లాసేయు స. క్రి. (హల్లా+చేయు) 1. లగ్గపట్టు. 2. నాశనము చేయు.

కం హల్లాసేయుదు బొబ్బిలి, కిల్లాతజ్జయము నీకుఁ [illegible] గల్లోడఁజుమ్మీ యిది నా, యల్లా [illegible] యధిపవిలంపా. రంగా. 2. 54.

హల్లీశ(స)కము నం. వి. అ. న. స్త్రీలు పలువురు చేరి మండలాకారముగాఁ దిరుగుచుఁ చేయు నృత్యము.

హల్లీశ(ష)ము నం. వి. అ. న. 1. పదునెనిమిది ఉపరూపకములలో నొకటి. (ఇది ఏకాంకము. ఒక పురుషుఁడు ఏడు, ఎనమండ్రుగురు లేక పదుగురు స్త్రీలు కలసి చేయునృత్యగానములతోఁగూడినది 2. హల్లీసకము.

హల్లు నం. వి. ల్. పుం. కకారాద్యక్షరము వ్యంజనము. (ఒకప్రత్యాహారము.)

హల్లోహలము నం. వి. అ. పుం. 2. సంభ్రమము. 2. తొట్రుపాటు; 3. ఆదరము; 4. వేగము

కం... అలరుల దండన్ ,ఖిల్లి యొకతె హారికిచ్చెను, హల్లోహలకలిత యగుచు నంగన కంచే. భాగ. 10. పూ. 784

కం...హల్లోహలమద బంభరమల్లధ్వనులు. మనుచ. 2. 8 పాండు. 4.

హాళది = అళఁది నం. (హరిద్రా) 1. పసుపు; 2. పసుపురంగు.

కం. ఆగిరులలోన మేరువు,ప్రాగుత్తర దక్షిణాపరదిశలఁదెలుపున్, జేగురు హాళఁదియు నలుపును, నైగురుతుఁగ దెలుపు బ్రాహ్మణాదిక జాతుల్. వరాహ. 10. 108.

ఉ. పట్టుతలాడయున్ హాళఁది పచ్చ,మనుంబళ పింద్ర గోపవుం,బట్టు కురాడముం దొగరుఁ

బట్టియు .. యాన్నృపతిమంచముపై సతులం చించ్చెలిన్. పాంచాలి. 6 10.

హళహళి (క) సం వి. ఈ. స్త్రీ 1. సంభ్రమము, 2 వేగిరపాటు. 3. తొందర.

చం. హాహాళి నప్పులిచ్చినక్రియన్ విరిశేనియలాను శేటులున్, మలయుచు దారం బెట్టిన క్రమంబునం బంధ్రు గ్రసి చుచిక్కులున్, దలకొని సంతరించిన విధంబునం గెంజిగురుల్ గ్రహించుకో. యిలలను గల్గి యామని ంహించె మహీజనంజనాకృతిన్ ఉ. రా 9. 18

చం చిలుకలకొల్కి యొక్కరిత చేం పరాకుపరాక ఉంచరన్, జలరుహపాణి యొర్తు సరసన్ గయుద్దండ యొసంగముం గలన్, హాళహాళినొక్క గంధగజయాన బరాబరిచేయ...అహ. 1. 159

2. ధ్వని.

వ... గిలుకలచప్పర కోలాహలంబవు హాళహాళులు రాధికా. 4. 102.

క్రౌంచపదము అంచితగోష్ఠీసంచరణ ప్రత్యయ
సముచితహాళహాళికలతో రా,
యంచలుమ్రోయన్ గొంచిలు గూయన్
వ్యవహిత పరరవమైన కొలంకున్. కళా. 6 225.

హాళాహాళి వి. 1. కలకలధ్వని.

గీ. అని వచించుచు వారలవ్వనిం జరించు, చున్నచోం గీరశారీమయూరపికమ. శరోలంబజాలంబు ప్రాలి కడు హా, హాహాళి యొనర్చనులికి యిలా విభుండు. ఒసిక. 3 17..

చం.. వాద్యములు మ్రోయ హాళాహాళిసేయం బౌరులె, చ్చినరొద వేత్రు లెచ్చరికం జెప్ప ... చంద్రా. 6-130. ఉ.రా. 6 ం.

2 సంభ్రమము, తొందర.

చం ...ఆ. ప్రొలంతుల నందఱన్ నిదురంపుచ్చి హాళాహాళిగాంగ నొంచున, వ్యాలవుల రాజుం గూర్చనిట వచ్చి పెనంగితీ జేనిగూడి.... యయా. 5-143.

ఉ. చెప్పెడిదేమి నావలపు చేసిన చేంతలు కొల్వులోవని, వెన్నెప్పుడు గంటి వప్పుడపయి బడనీడిచె సిల్వం బడ్డహా, టప్పుడదె తయైనంగల దట్టు హాళాహాళి కింత సేవునీ, వాప్పెడిదాంకందాళుట కయోమది మెచ్చవుగా నృపాలకా. విజ వి. .9

3 సమ్మర్దము, సందడి.

చం. ఎదుర్కొగవచ్చిపాండవ్యధరణీశ్వరుడగ్గనుంగాంచి నేండు, సుదినము మీరు రాగలుగుశోభన మెన్నటకబ్బుం బ్రోలికిం, బదండని యుద్ధకందొలసి శక్రగజంబుల నెక్కివచ్చిరిం. పౌరవ హాళాహాళి గడకు నొత్తెడు పౌజుల దిక్కు సూచుచున్ విజ. వి. 1-156.

కం. (నావను) ... మన్నని నాథునికి రొ డొరులను వడిం జేయూంతగా హాళాహాళిమిఅన్. దశా. 1-183.

4. శౌర్యము.

ఉ. కావుము గావుమో గిరిశ కామిని యోగదేక మాతనీ. లావున నింత కాలము హాళాహాళి వ్రేయుదు వైరికోటి. రాజచ. 2-82.

5. ఆటోపము.

ఉ. విరహోర్తుల మీందనె చూపు శౌర్యమున్, బావజు యీహాళాహాళియు భగ్నని ముందఱం జూపవైతిగా. సాంగ. 2-175.

విశ. వ్యాప్తము, అతిశయించిన.

ద్వి. కరమున నాజాలకరముర్తిం గ్రుచ్చి, యుంమున నునుగుబ్బలొఅయంగ జేర్చి, యుగపడ జిగి హాళాహాళిగాంగ బిగిసి, తగడు గొన్నట్టి గత్నవురేవ నలరి. ఆ. మ క 4-20. పా. 8. పం.

హాళాహాళిసేయు స. క్రి. (హాళాహాళి + చేయు) భగ్నముచేయు, నడగొట్టు; కూల్చు.

ఉ. ఖండితలైన తామరసగంధుల నిర్భరమాన దుర్గముల్, చండపరాక్రమంబున హాళాహాళి సేయ దలంచి వారిపై, లిందుముమీద జల్లికను నేయుం ద్రిలోకళయంకరుం డన, గుండురతాంగ చిత్తమునకొత్తి శిలీముఖసంక్తిం గాంచుచున్. వరాహ. 4-153.

హళువాయి వి. (సంగీ) ఒకానొక స్వరస్థాయి.

ద్వి హాళువాయియును ధరిహారసముహాయి... ఆదిగా సొగయురాయములు ... బస. పు. 3.941. పం.

హావణి వి. అలంకారము.

కం. శ్రవణశ్రీలు వహించిన, ధవళాంబుజకళికల నగఁ దళుకు వహింపన్, నవలా మొక్కలె సేసె, హావణిగ హారుమంజి ముత్తియమ్ములఁ బోగడల్. చంద్రా. 6 24.

గీ. హావణి సత్ప్రసాదాయంబునందు భాగ్య చిహ్నములలోఁద నుదయించె శీలవృత్తి. కృ. శకుం. పీఠి. 28.

2. అశ్వశిక్షావిశేషము.

సీ. లవణిసంకోచంబులకుఁ దెచ్చి హావణితోఁ బ్ర సిద్ధిపడయించి, రాగెలందు. పి. శకుం. 1 112.

హావణించు స. క్రి. (√. హావణి) అలంకరించు.

ప. అవనీవధూమణిహావణించుకాంచియై యంభోధి యొండాక నలరుచుండు. శశాం. పీఠి. 66.

2. తాల్చు, ధరించు.

సీ. హావణింపగా నేర్పువఖిలావనీచక్ర సామ్రాజ్య పూజ్య విశాలలక్ష్మి. పాండు. 1 52.

సీ. పయ్యెదచెంగావిపావడ హావణించి ముఖపుండరీకమిం పొనఁగదించి శశాం. 4. 81.

3. చక్కఁబఱుచు.

చం... నిజవంశము మైలపడఁగఁజేసితిం, టిజగడమింటిలోనె హావణింపక నీవిటులొంటివచ్చుటన్. జై. భా. 6-21.

4. ఉంచు.

వ. కెమ్మోవులవచ్చిగఁటు మాటుటకు హావణించిన అవిక సంవి మణుచుముడుపులు సగముమునిపంటఁ గొంకనొక్కి చెక్కులును. ప్రబంధ. 78.

5 పొందు.

సీ. అదివహించునెలుంగు హావణింపలేదుగా కిన్నరీతతి కావుకొన్న నేమి. చం. రా. 5. 52.

6. నిక్కరించు.

మ. క్రొమ్మిమ్ముంచులన్, హావణింతున్ గమమిన్న తెరవై దమా యదోటినాదోఁటికిన్. దశా. 7 [illegible].

7 రచించు.

వ. విజయరాఘవపార్థివేంద్రుఁడు హావణించినరఘునాథనాయకాభ్యుదయనాటకంబునకుఁ గథాసంవిధానం బెట్లనవలెనన. రఘునా. 1. పూ. 6 పం.

8. ప్రకాశించు. చెలఁగు.

గీ. మఱియుఁ గొందఱు సుదతులు మద్దెలయును నారజము మొదలైనవాద్యములు పట్టి, శ్రుతులు ఘుమ్మనిహావణింప నతివ దేశి, వృత్తవైఖరిఁ జూపె మునీంద్రునెదుట. వాల్మీకి. 3. 125.

హావణింపు వి. (√హావణించు) అలంకారము,

ఉ...ఆకళా, కాలితయానురూపరుచి సంపదలా హావణింపు సొంపులన్ శశాం. 2. 69.

వణిక (√. హావణించు) అలంకారము, ఒప్పు

కం. దొరవెట్టిన హారువెట్టిదో యరు దాహా విడుదులున్న హావణికలు లుపా, పరిధనము నింద్రభోగమె, దొరకెను దమ కననివారు తుది తేరొకరున్. విక్ర. వి. 3- 79

గీ. ఎచ్చరిక యొచ్చరిక పేవ యేన పదిలము హావణికపోణిమి యన నొప్పు నవధాన,ము....ఆం.భా. 1_188.

2. జాగరూకత

కం అట హరివిక్రముఁడత్యు, ద్భట హయభటహస్తిఘటలు దగరా వగరా, దట హావణిక వెడలిన మహి పటహారమైచటుల లటక పటహాము మొఱసెన్. రా వి. 4-129.

3 విధము

గ. తత్పురీవారపారిప్లవేక్షణా కటాక్షవీక్షణ ప్రేక్షణీయులగుటకై జగతి నవతరించిన జయంత నలకూబరుల హావణికన్. చం. రా. 2-98.

వ.... పరస్పరవిజయేచ్ఛలఁ జిక్కుదీసినటుల దాయాదులపాళ్ళు పంచిన యవమను రాలుప్రాలిన హావ

జిక సంచవేశ జక్కవలు కవలెడఁబాసిన చంద
మున. ప్రబంధ. 780.

హవణిల్లు అ. క్రి. ప్రకాశించు

సీ. తనపెఱుంగువ దురంతప్రకాశస్ఫూర్తి హావ
ణిల్లి నినుఁడును వణఁగియుండ వెం. పంచ.
1-71. (శ.గ పా.)

హవణు వి. 1. ఒప్పిదము.

శా. ఇంతయే, లానామానసమీనకాంగీపయి కీలా
ద్రిక్రీకాకేళికా, శ్రీనైపుణ్యముఁ జూపగాఁ హావణుఁ
గాంచెన్ దద్గుణాలంబనై కుశ. 4-55.

2, విలాసము.

శ్రీ, ధనముల్ విడిచొక్కుహావణుఁ దెల్పికరిఁ
హాయిఁగోయిలుపల్కులాడించి. విజ. వి – 9

3 జాగరూకత.

సీ. దాసీజనులకై వదగఁ జెప్పి యూ జే. ..
పి చతేనైతి హావణుదప్పి. నిరం 2-123.

చం. ఇచ్చుటిచెంచుముగ్ధియల్, హావణుగఁ గల్ప
వృక్షను కై సురలోకపుఁబూపబో ద్లకాం..మున
సత్తరు.. శకాం. 1-15

విణ అలవి, శక్యము.

గీ విటహాలహారిఘటాసముద్వేలరాగ, జలనిధానంబు
దరయింపఁ గొలఁదికాదు, ధీతఁ జ్యాసముఁడుజ
మోహాతిభీష, దాంధకాంమ మిందుఁ లప హావణు
కాదు వరాహ. 4-8.

హవణుపడు అ. క్రి. పొందుపడు. చక్కఁబడు (చూ హావణుపఱుచు)

హవణుపఱుచు స. క్రి (v. హావణుపడు) పొందుపఱుచు చక్కఁబఱుచు

సీ సాత్త్వికోన్నతి భోజనఖ్తిఁ గ్రొవ్వాఁగి,
యష్టాంగకాసక్తి హావణుపఱిచి వాండు 2-..

హవనము సం. వి. అ న 1. హోమము. 2. స్రుక్కు. 3. స్రువము 4 ఆహ్వానము పుం. 1. అగ్ని 2, హోమకుండము.

హవనాయువు (స్సు) సం. వి. స్ పుం. అగ్ని.

హవని సం. వి. ఈ. స్త్రీ. 1 హోమకుండము. 2. సావిత్రి.

హవనీయము సం. విణ. (అ. ఆ అ.) 1. యజ్ఞమునకు సంబంధించినది. 2. హోమముచేయఁదగినది. వి. అ. న. 1 హోమార్హవస్తువు. 2. నేయి

హవము సం. వి. అ. పుం. 1. ఆజ్ఞ. 2. పిలుపు.

హవళించు అ. క్రి. ఒప్పు.

మ. కవితాధోరణి యక్షగానరచనల్ గంధర్వ
గాంధర్వవృష్టి, హంసీపన్ గనప్రసూనములకు
త్త్వాహోరసంపర్కమై. మిథలన్ మెచ్చఁగఁ జేసె
ఖేచరుల.. శ్రీరం. మా 4-184.

హవి వి (సం. హవిస్.) హవిస్సు, హోమద్రవ్యము.

శం. శివసి గాత్రవయమునన్, భవాని తనదేహమా
త్మపావనమనకున్, హవి సేయందె భక్తిని, భగవద
ర్ధాంగమైన నుండఁబడెనె మహాశా శివ సా
190.

ద్వి. దేవియత్యూర్ధ్వతిదేహంబువిడిచి, పావగునకు హవి
గావించిమీఁద, నర నవినాభావసంబంధలీల, హవు
వామభాగంబునుండుఁడఁ బడియె పండితా పాం
210 వా

ఉ. నాయసమున్ మిగటిమియు నానయు
నమ్ముగఁ జేసెఁ జూడగా, దీయపతిన్ మదీయ గృహం
మిచ్చిన పెల్లడఁదోపర దు కా తేయగ గీధమైన
హవి తెస్సగ జూతురె... హ. ఉ. 8-77.

హవిత్రి సం. వి. ఈ. స్త్రీ. 1 హోమకుండము 2. హవని.

హవిష్యము సం. వి అ. న 1. హవిస్సు. 2. నేయి.

హవిస్సు సం వి. స్ న అగ్నియందు వ్రేల్చుటకగు ద్రవ్యమైనయన్నము. నేయి మొ॥

సీ గ్రహ్మాలంత్రముయందు హవిరన్నములసేవ బు ఖి
ఖిం.న హాట్టక్రొవ్వు. ని ం. 1-9.

హవ్వుదు అవ్య. (సం. హవ్వు.) ప్రశంసార్థకము

ఎక్కడిసాని యితడు .. ఎందుగానన మ్మక్క

సెబాసు మేలు హవు దించు ఫణీశ్వరుఁజూచి యింపునన్ కువల 4-11.

మహో[గ్రసగ్రుల ...అచ్చోటు నరుల్, హవుడాప్పపాత్ర గాయా యుహాహా బళిబళియనుచుఁ గొల్లొచ్చి పన్, నవళిన్ నర్తించెఁ గాంతోన్నరవముచే ముఖారావ భావావృత్తిన్. వై. 1-127.

హవుసు=హౌసు వి. సొగసు.

గీ. చూపఱకు వేడ్కలొనరించు సొబగు వెలయు వెలయొసఁగు జాళువా బ్రాంతళిమి వెన్నఁ గన్నసేఫు దుప్పటి కలువార, వలదువల ఈవి వెల్గొనె హవుసుఁబూని. ఇందు. 5. 27

గీ. ఎన్నఁడో కదవగకాని కింపు మెఱయఁ, గంతు కేళిని వింతలుగానుపింతు, హవుసు చెల్లింతుఁ జెలులతో నతికరయింతు, వసువు నేనుఁదు పీయాన పంచయాన. అహ. 5. 57.

హవేలి వి. (హిం. హవేలీ.) 1. నగరు, 2. రాజగృహము విశే. 1. రాజునకుఁ జెందినది. (శ. ర.) వ్యాప;- హవేలీతోఁట, హవేలి గ్రామము.

హవ్య సం. వి. ఆ. స్త్రీ. 1. గోవు.

హవ్యకవ్యములు సం. వి. అ. న. 1. దేవతలకును పితృదేవతలకును నర్పించు హోమద్రవ్యములు.

హవ్యపాకము సం. వి. న్. పుం. 1. వెన్నపాలతో వండు హోమద్రవ్యము. 2. హవ్యమువండు పాత్రము. చరువు.

హవ్యము సం. విశే. (అ ఆ అ) 1. హోమము చేయ దగినది. వి. అ. న. 1. నేయి 2. యజ్ఞమునందు దేవతలకర్పించునది. 3. హోమద్రవ్యము.

హవ్యలేహి సం. వి. న్. పుం. 1. అగ్ని.

హవ్యవాట్టు సం. వి. హ్. పుం. 1. అగ్ని.

హవ్యవాహుఁడు=**హవ్యవాహనుఁడు** సం. వి. అ. పుం. 1. అగ్ని.

హసంతి(క) సం. వి. ఈ. ఆ. స్త్రీ. 1. కుంపటి.

ఉ. అంతట మంచుమించి దిశలన్నియు ముంచెమ శీతబాధచే, సంతత మిండ్లలోపల హసంతికలున్ దలలెత్తె మేను. లాగ్యంతము వీడుపాఱె ధనురాకృతి వంగఁ దొడంగె ... శివధ. 5. 100

హసత్తు సం. వి. త్. స్త్రీ. 1. కుంపటి.

హసనము సం. వి. అ. న. 1. నవ్వు.

హసని సం. వి. ఈ. స్త్రీ. 1. కుంపటి.

హసనీమణి సం. వి. అ. పుం. 1. అగ్ని.

హసము సం. వి. అ. పుం. 1. నవ్వు.

శా. ఏవంభూత మహాప్రభావనిధి లోకేశుం జిత శ్లేశు మం, దావిర్భావహసైకమాత్ర దళితోద్యద్దైత్యగర్వాంధకా. రావేశున్ వరకేసరిం గొలిచి ...పాండు. 4. 114.

2 పరిహాసము. 3. ఆనందము.

హసాదు=**అహాదు** అవ్య. (సం. ప్రసాదః, క. హసద.) (శ.ర.) గొప్పవారియాజ్ఞనంగీకరించుటను దెలుపుటకై విధేయులనుమాట.

చం. అని యనుపన్ హసాదని నృపాగ్రణియమ్మునిలోకచంద్రుపీ, డ్కొని...కువల. 4.94.

ఉ. బల్లున దెల్లవాటిన నృపాలుఁడు మంత్రులఁ బిల్వఁబంచి......కలఁజెప్పిన దెంతయు నాను పూర్వ్యగా, సల్లలితాంతరంగులయి సామిహసాదని వారలూఁకొనన్. సారంగ. 1. 30.

మ. అనివర్ణించు సుపర్ణగర్భునకు వేదాళింబ్రసాదించి గ్రగ, శ్కృనద్రైలోక్యము సృష్టిచేయుమని శ్రీకాంతుండు పంపన్ హసా, దని వాణీశ్వరుఁడాగ మోక్తముగ సూర్యచంద్రతారల్ దివంబున భూమీనగముల్ సృజించెను. యథాపూర్వంబుగా నంతటన్ దశా. 1. 304.

హసించు(యి) సం. అ. క్రి. 1. నవ్వు. హాసముచేయు 2 ఎగతాళిచేయు, పరిహసించు.

ద్వి. ఆపతళశిరేఖ హసియించు నొసలు. ద్వి. పరమ. 1. 16. పా.

మ. ఆ, శ్మశానముదీప్తులు క్రొమ్మెఱుంగులహసింపన్ దన్వ్యమానంబుతోన్. వరాహ. 2.64.

ఈ... ని. యింటను మించుమించు హసియించు నిభోన్మకనూర్మిలన్ నృపా. చం. రా. 3. 105.

హసితము సం. విణ. (అ. ఈ. అ.) 1. నవ్వునది 2. వికసించినది. వి. 1. నవ్వు 2. వేళాకోళము 3. మన్మథుని విల్లు.

హస్త సం. వి. ఆ. స్త్రీ. 1. ఇరువదియేడు నక్షత్రములలోఁ బదుమూఁడవది

హస్తకము సం. వి. అ. పుం. 1. చేయి. 2. హస్తవిన్యాసము 3. కాలమానము, మూ:.

హస్తగతము సం. విణ. (అ. ఆ. అ.) 1. చేజిక్కినది 2. పొందఁబడినది 3. వశమైనది

హస్తచాపల్యము సం. వి. అ. న. 1. హస్తకౌశలము

హస్తతలము సం. వి. అ. న. 1. అఱచేయి 2. ఏనుఁగు తొండము చివర

హస్తతాళము సం. వి. అ. పుం. 1. అఱచేతులు చఱచుట. 2. చప్పట.

హస్తతుల సం. వి. ఆ. స్త్రీ. 1. చేతూకము 2. చేత్రాసు

హస్తధారణము సం. వి. అ. న. 1. హస్తవారణము. 2. దెబ్బను చేతితో నాఁపుట.

హస్తపుచ్ఛము సం. వి. అ. న. 1. మణికట్టుక్రింది చేతికొన భాగము

హస్తపుపారువ వి. (హస్తము + పారువ) 1. మల్లబంధవిశేషము.

వ. దండనిల్కడ కదలుకలయు మెలకువ వింగశింపుదశాదిశలు పాడవుహస్తపుపారువ... మొదలగువితము లెఱింగి... ప్రబంధ. 78.

వ. అవ్వీరుండు దండనిల్కడ కదలు హస్తపుపారువ కఁ లాఘవంబు లాదియౌషోడశోపవీతంబుల రీతులు నేర్చి....హంస. 1. 206.

హస్తప్రదము సం. విణ. (అ. ఆ. అ.) సాయము చేయునది.

హస్తబింబము సం. వి. అ. న. తైలాదులతో శరీరమును సువాసిత మొనర్చుట.

హస్తభ్రష్టము సం. విణ. (అ. ఆ. అ.) 1. చేజాఱినది. 2. తప్పించుకొని పోయినది.

హస్తమణి సం. వి. ఇ. పుం. మణికట్టున ధరించు నాభరణము

హస్తము సం. వి. అ. న. 1. తోలుతిత్తులజంట 2. చేతినేర్పు పుం. 1. చేయి. 10 2. ఏనుఁగు తొండము. 3. మూర. అంగుళములు 4. చేవ్రాత 5. చేవ్రాలు. 6. సూచించుట. 7. సాయము 8. (కేశకలాది పరమైనపుడు) సమూహార్థకము. 9. ఒకనక్షత్రము, హస్త.

గీ. అర్యమునికారఁ బెక్కపత్యములుపుట్టు, హస్తమునఁగర్మసఫలత ఖాం. [illegible]-168.

10. హస్తాకారముగల దర్వి, చేతివలెనుండుత్రెడ్డు. చట్టము

ను హరివాణంబులు గిన్నియల్ పడిగముల్ హస్తావళుల్ పీఠముల్ ..వరాహ 4-112

హస్తలాఘవము సం. వి. అ. న. 1. చేతినేర్పు 2. కనుకట్టువిద్య, గారడీ.

హస్తలేఖము సం. వి. అ. పుం. 1. చిత్తరువు మున్నగువానిని దీర్చుటకు ముందుచేతితోఁ జేయు నభ్యాసము, 2. చేతిచిత్రలేఖనము

హస్తవంతుఁడు సం. విణ. (త్, తీ, త్.) నేర్పుగలవాఁడు

హస్తవాపము సం. వి. అ. పుం. చేతితో బాణములు ప్రయోగించుట. హస్తక్షేపము

హస్తసిద్ధి సం. వి. ఇ. స్త్రీ. 1. చేతిపని 2. కూలి

హస్తసూత్రము సం. వి. అ. న. 1. మణికట్టున ధరించు తోరము 2. కంకణము

హస్తస్వస్తికము సం. వి. అ. పుం. చేతులను స్వస్తికమువలె నొకదానిపై నొకటి యడ్డముగా వేయుట.

హస్తహార్యము సం. విణ. (అ. ఆ. అ.) ప్రత్యక్షమగునది 2. సువ్యక్తమగునది.

హస్తాక్షరము సం. వి. అ. న. చేవ్రాలు.

హస్తాగ్రము సం. వి. ఆ. న. వ్రేలు.

హస్తామలకము సం. వి. అ. న. 1. అఱచేతిలోని యుసిరికకాయ; వశమైనది, స్పష్టమైనది. 2. ఒక వేదాంత గ్రంథము.

హస్తామలకుఁడు సం. వి. అ. పుం. శంకరాచార్యుల వారి శిష్యులలో నొకఁడు.

హస్తార్పణము సం. వి. అ. న. నమస్కారము. (ఈయర్థము ఆంధ్రముననే కానవచ్చుచున్నది.) రగడ. చెన్నగు సింహక్షేత్రమహాసిం, హాస్వరూపునకు హాస్తార్పణమని...హంస 4-213.

హస్తావాపము సం. వి. అ. పుం. 1. జ్యాఘాతవారణము. (అల్లెత్రాటిదెబ్బ తగులకుండఁ గాపాడునది–అంగుళిత్రము.) 2. చేతిసంకెల.

హస్తాహస్తి సం. అవ్య. చేతులు చేతులు కలిపి చేయు యుద్ధము.

హస్తి సం. విణ. (న్. నీ. న్.) హస్తముగలవాఁడు. వి. న్. పుం. ఏనుఁగు.

వ. అప్పు డప్పటుగభస్తి హస్తియుంబోలెఁ బద్మినీప్రమోదావహకర ప్రచారుండై... పాండు. 4-16.

హస్తిక సం. వి. ఆ. స్త్రీ. తంత్రులుగల వాద్యవిశేషము.

హస్తికక్ష్యము సం. వి. అ. పుం. 1. సింహము; పెద్దపులి

హస్తికము సం. వి. అ. న. గజయూథము.

హస్తికర్ణము సం. వి. అ. పుం. ఆముదపుఁజెట్టు.

హస్తిగిరి సం. వి. ఇ. పుం. కాంచీనగరము.

హస్తిఘ్నుఁడు సం. వి. అ. పుం. 1. ఏనుగును జంపువాఁడు 2. మనుష్యుఁడు

హస్తిచారము సం. వి. అ. పుం. ఒకవిధమైన యాయుధము

హస్తిచారి సం. వి. న్. పుం. ఏనుఁగును నడుపువాఁడు.

హస్తిజాగరికుఁడు సం. వి. అ. పుం. గజమును పోషించువాఁడు.

హస్తిజిహ్వ సం. వి. ఆ. స్త్రీ. ఒకవిధమైన నాడి.

హస్తిదంత(క)ము సం. వి. అ. పుం. 1. ఏనుఁగు దంతము. 2. చిలుక కొయ్య 3. ముల్లంగిగడ్డ.

హస్తినఖము సం. వి. అ. న. గవనివాకిట వాటముగా నేర్పఱిచిన మట్టిదిబ్బ.

హస్తి(న)నాపురము వి. కురురాజధానియగు నొక పట్టణము, కరినగరము.

గీ. తనరు గంగాతరంగిణీతటమునందు... హస్తినాపురంబు....దశా. 1. 82.

హస్తినాస సం. వి. ఆ. స్త్రీ. ఏనుఁగుతొండము

హస్తిని సం. వి. ఈ. స్త్రీ. 1. ఆడేనుఁగు. 2. ఒకవిధమైన యోషధి. 3. ఒకజాతి స్త్రీ. (స్థూలాధర, స్థూలనితంబబింబ, స్థూలాంగుళి, స్థూలకుచ, సుశీల, కామోత్సుక, గాఢరతిప్రియ, నితాంతభోక్త్రి అయినట్టి స్త్రీ.)

హస్తిపకుఁడు సం. వి. అ. పుం. మావటివాఁడు. బరికాఁడు.

హస్తిపర్ణి(క) సం. వి. ఈ. స్త్రీ. 1. దోసతీఁగ. 2 రాచబీఱ.

హస్తిపుఁడు=హస్తిపకుఁడు. సం. వి. అ. పుం. మావటీఁడు

హస్తిబంధకి సం. వి. ఈ. స్త్రీ. వన్యగజములను వశపఱుచుకొన నుపయోగపడు నాఁడేనుఁగు.

హస్తిమయూరము సం. వి. అ. పుం. అజామోదము. (వృ. వి.).

హస్తిమల్లము సం. వి. అ. పుం. 1. ఐరావతము. 2. భస్మరాశి. 3. గాలిదుమారము. 4. మంచు.

హస్తిమల్లుఁడు సం. వి. అ. పుం. గణేశ్వరుఁడు.

హస్తివాహము సం. వి. అ. పుం. అంకుశము.

హస్తివాహుఁడు సం. వి. అ. పుం. మావటివాఁడు.

హస్తిశుండ సం. వి. ఆ. స్త్రీ 1. ఇంద్రవారుణి యను నొకవిధమైన యోషధి. 2. నల్లేరు.

హస్తిశుండి సం. వి. ఈ. స్త్రీ.=హస్తిశుండ.

హస్తిషడ్గవము సం. వి. అ. న. ఆఱేనుఁగుల సమూహము.

హస్తేకరణము సం. వి. అ. న. పెండ్లియాడుట.

హస్త్యము సం. విశే. (అ. ఆ. అ.) 1. చేతికి సంబంధించినది 2. చేతితోఁ జేసినది. 3. చేతితో నీయఁబడినది.

హస్త్యాజీవుఁడు సం. వి. అ. పుం. మావటీఁడు.

హస్త్యారోహుఁడు సం. వి. అ. పుం. 1. మావటివాఁడు. 2. గజవాహనుఁడు.

హస్రము సం. విశే. (అ. ఆ. అ). 1. స్మేరము. 2 తెలివితక్కువది. 3. అజ్ఞము.

హహాలము సం. వి. అ. న. ఉగ్రవిషము.

హా

హా అవ్య. 1. గుఱ్ఱము నున్నగువానిని ద్రోలుటకై చేయుధ్వని.

ఉ...పోయిపోయిరా, ఇక్కడ వన్నె సోఁకనటు హా యనిచన్ గదలెన్ జరిలునన్. సాంగ. 1-82.

2. కడచిన విషయమును జ్ఞప్తికి దెచ్చుకొనుటను సూచించును.

చ....హా! మఱచియంటి... ఆము. 6-31.

3. సంతాపము దెలుపును.

ఉ. హా యను ధర్మరాజతనయా యను నన్నెడఁబాయ నీకుఁ జ, న్నేయను....భాం. ద్రో. 2-342.

మ. అత డశ్లౌషధహీనుఁడై... చరణద్వంద్వంబు రాకుండినన్, మతిఁ జింతించుచుఁ దద్విధం బెఱిఁగి హా యన్నిట్లు దైవంబ తె, చ్చితె యీఘోరవనప్రదేశమునకున్ సిద్ధోపదేశంబునన్. మనుచ. 2-14.

ఉ....శ్లథాంగియై, సోలినఁ జూచి డెందములు సుఱ్ఱన హా యని పోటు లందఱున్. ఆము. 5-76.

4. ఆక్రోశార్థకము.

కం. అది గనిన మాల్యవంతుఁడు, గదగొని హాపోకు పోకు గరుడ యటంచున్, విదళించె గరుడు ఱెక్కలు.... దశా. 2-402.

4. రోషమును, ఆక్షేపమును దెలుపును.

ఉ....మోహినీమహిళ యద్భుతరోషకషాయితాక్షియై, హా యనువంతలో దశా 2-329.

ఉ. స్యందనమున్ దురంగములు తోలివిపో బలరాము చెల్లెలీ, యిందునిభాస్య యీమె నెటకెత్తుక పోయెదు రాకుమారమే, మందురు యాదవుల్ వినిన హా యిటువంటివె రాచవారితోఁ, బొందులు గానకుండఁ గొని పోఁదగవా మిమువంటివారికిన్. విజ. వి. 3-148.

6. సుఖాదులవలని పారవశ్యమును దెలుపును.

చం. సకలశుభమ్ము లిమ్మనుచు సన్నుతులీగతిఁ జేయ సాస్రవం, తికదయఁ దెల్ప బంచినగతిం జనుదెంచె నుదంచదూర్మికా, నికర విలోల ఖేలదలినీ కలగాన లసత్ప్రఫుల్లహల్లక సుఖదోలికా విహృతి లాలన జాలసమీర మయ్యెడన్.

కం. చనుదెంచిన హాయనియ, జ్జననాయకుఁ దలరుచున్ విశాందుఁగని యీ, యమకూలమారుతాగతి, గనుఁగొన నామోదసూచకంబైనదిగా. విజ. వి. 1-52.

7. ఆశ్చర్యార్థకము.

మ. అరుణావిష్కృతి భాస్కరోదయముఁ బద్మామోదమంభోరుహా. కరమున్ వేలుపు విల్ప్రవర్షణము నోంకారంబు మంత్రాతర, స్ఫురణంబున్ బ్రకటింపఁగా మొదల నుద్భూతంబులై వట్టులీ, శ్వరుఁ డేతెంచుటకున్ ద్విదాగమనము హా సంసూచకంబయ్యెడున్. పాండు. 4.57.

హాంగరము సం. వి. అ. పుం. పెద్దచేఁప.

హాంత్రము సం. వి. అ. పుం. చావు, మృతి.

హాకారము సం. వి. అ. పుం. హా యనుధ్వని.

హాకీము వి. (హిం. హాకిం.) 1. యజమానుఁడు.

శా.. నీరుకాకి నెపముల్ జోడించి పల్మాఱయో హాకీముల్ దమరిట్లు పల్కుటకు నర్హంబె విమర్శింపఁగన్. రంగా. 2. 318.

2. వైద్యుఁడు. (శ.ర.)

హాకృతము సం. విశే. (అ. ఆ. అ.) హాహాధ్వనులతో నిండినది.

హాజారము = హజారము. వి. ఆస్థానమండపము, కొలువు కూటము.

కం. యోజింపుమనుచుఁ జెప్పిన, హాజారంబునకు
వచ్చి యమ్మంత్రివరుం, డేకాడ ప్రియమొనర్చెద,
రాజునకని తలఁచు...రామా. 2. 77.

హాటకగర్భుఁడు సం. వి. అ. పుం. బ్రహ్మ.

హాటకగిరి సం. వి. ఇ. పుం. మేరుపర్వతము.

హాటకము సం. విణ. (అ. ఆ. అ.) సువర్ణమయము. వి. అ. న. 1. బంగారు. 2. ఉమ్మెత్త (వృ. వి.) 3. ఒకవిధమైన రసము పుం. ఒకదేశ విశేషము.

హాటకి సం. వి. ఆ. స్త్రీ. మట్టికుండ.

హాటకేశ్వరుఁడు సం. వి. అ. పుం. శివుఁడు.

హాతము సం. విణ. (అ. ఆ. అ.) విడిచిపెట్టబడినది.

హాతువు సం. వి. ఆ. ఉ. పుం స్త్రీ. 1. చావు. 2 బాట.. మార్గము.

హాత్రము సం. వి. అ. న. 1. కూలి. 2. బాధించుట. 3. చంపుట. 4. చాయ.

హాత్రువు సం వి. అ. పుం. ఒక రాక్షసుఁడు.

హాధిరా అవ్య. గుఱ్ఱములు మొదలైన జంతువుల నాఁపుటకు సారథులు ప్రయోగించుమాట.

సీ. జగదంతరప్రజా సమ్మర్ద పథముల హాధిరాయని
వేగ మాగకున్న. కకుత్థ్స 2-42.

హానము సం వి. అ. న. 1. విడుచుట. 2. నష్టము. 3. అపజయము. 4. తప్పించుకొనుట. 5. బలము. 6. కొఱఁత. 7. విరమణము

హాని సం. వి. ఇ. స్త్రీ. 1. విడుచుట. 2. తక్కువగుట. 3. నష్టము 4. కీడు, 5 లోపము. 6. గతి.

హాపనము సం వి. అ. న. 1. వెడలించుట. 2. బయటికిఁద్రోయుట.

హాపుత్రి(క) సం. వి. ఈ. ఆ. స్త్రీ. మందపిచ్చుక. కాటుకవంటి యొకపిట్ట. ఆ. స్త్రీ. ఆవులించుట.

హాఫిక సం. వి. ఆ. స్త్రీ. ఆవులింత.

హామిక=అమిక వి. (సం. అహమహమికా.) మదము. గర్వము.

ఉ. అమ్మనుజాళి సొమ్మసిలి యమ్మెయిఁ గ్రమ్మటఁ
జేరి హామికిన్ హుమ్మని హుంకరించి దగునోకె
వనాటుఁడ... సమీర. 1.170.

ఉ. ...అనేకసాయక, స్తోమవిశాలతూణగణశోభిత
బాహులు దంట్రిఁ గొల్చుచున్, హామిక వచ్చియుక్కు
కలవాఖ్యులు దానవ వంశ వర్ధనా. సీతా. వి
2-151.

ఉ హామికఁ జొచ్చి బాల్యమను నాటకొలంకుఁ
గలంచి యిచ్చగా, నామికగామియై నిలిచి యాదల
యెత్తి చెలంగు తద్వయ, స్సామజరాజకుంభ విలస
ద్గతి నొప్పెఁగుచద్వయంబునా, రిమణి కౌరయారు
దనరెం గళికాఁచిత దానధారయై. ఉ. హరిశ్చ
2-45

హాయనము సం. వి అ. పుం. న. 1. సంవత్సరము. 2. కిరణము. పుం. ధాన్యవిశేషము.

హాయి వి. 1 సుఖము.

వ. అప్పుఁడు వెన్నెలలకాఁక సోఁకునకుంగాక
యుండుమతి హాయనుచు హాయిలేక...ఇందు. 4-37.

గీ ఇంగితజ్ఞులహాయి మారంగశాయి, మంగయ
బలూఁతచేయి మారంగశాయి, యంగదభృతాను
యాయి మారఁగశాయి, భృంగసంకాశకాయి
మారంగశాయి. పాంచాలి. 1.28.

2. సంతోషము.

సీ. మదికి హాయి ఘటించె మదవతీ మణులాగ!
సురభిళాళుగ పరిస్ఫురణగరిమ. చంద్రా. 2-142.

సీ. తనవల్లఁబుట్టిన దనక మహామాయ నాదిని
జేపట్టి హాయిసెందె. పార్వ 4-102.

హాయిమను అ. క్రి. (హాయి + అను. వృత్తిని వర్ణాగమము) సుఖించు.

మ. చలద్వ్యాసంతికాసూనని, ర్ణ్మల మారందకణాళి
జాటి తనపై బ్రాలంగ రాయంచ తా, కృలు
ఝూడించినఁ గ్రమ్ము తెమ్మెరల రాకన్ హాయిమం
చున్నెడన్. కళల. 4-186.

హాయిరె అవ్య. సంతోషమును దెలుపును.

ఉ. హాయిరె బాలచూపులిఁక నక్కట చొక్కటపున్ మెఱుంగులై, నాయెద దుస్సహాతె రతినాథుని యాధునికాస్త్ర వైఖరిన్. అహ. 5-67.

హార నం. వి. ఆ. స్త్రీ. తొగరువన్నెగల ద్రాక్ష.

హారకము నం వి. అ. న. 1. ముత్యాలహారము. 5. గద్యరచనా విశేషము. 3. భాజకము. (గణిత.)

హారకుఁడు నం. వి. అ. పుం. 1. దొంగ. 2. మోస గాఁడు; జూదరి.

హారగుటి(లి)క నం. వి. ఆ. స్త్రీ. హారమునందలి యొక ముత్యము.

హారతి వి. నీరాజనము, ఆరతి.

"నక్షత్రపు హారతి" బ్ర. 3. ఆ. (శ.ర.)

హారఫల(క)ము నం. వి. అ, న. అయిదు పేటల ముత్యాలహారము,

హారము నం. విశ. (అ. ఆ. అ.) హరసంబంధియైనది, వి అ పుం. 1. గ్రహించుట. 2. తొలఁగించుట. 3, నూటయెనిమిది పేటల ముత్యాలహారము. 4. యుద్ధము. 5. భాజకము. (గణిత.) 6. దీర్ఘాక్షరము (ఛంద:).

హారయష్టి నం. వి. ఇ. స్త్రీ. ముత్యాలహారము.

హారహార నం. వి. ఆ. స్త్రీ. ఒక విధమైన ద్రాక్ష.

హారహూరము నం. వి. అ పుం మద్యము.

హారావలి నం. వి. ఇ. స్త్రీ. 1 ముత్యాల హారము. 2 పురుషోత్తమ దేవుఁడు రచించిన యసాధారణ పదముల నిఘంటువు

హారి నం విశ (న్. ణీ. న్.) 1. హరించునది, 2. గ్రహించునది. 3. పొందునది. 4. మనోహరమైనది. 5. అతిశయించినది. 6. హారముకలది. ఈ స్త్రీ. ముత్యము.

హారికంఠము నం. వి. అ. పుం. కోకిల.

హారికులు నం. వి. అ. పుం. (బ) ఒకజాతి జనులు.

హారిణము నం. వి. అ. న. లేడిమాంసము.

హారిణికుఁడు నం. వి. అ. పుం. వేఁటకాఁడు.

హారితము నం. వి. అ. పుం. 1. ఆకుపచ్చవన్నె. 2. ఒకవిధమైన పావురము. విశ. (అ. ఆ. అ.) 1. గ్రహించునట్లు చేయఁబడినది. 2. బహూకరింపఁబడినది. 3 ఆకర్షింపఁబడినది. 4. అతిశయింపఁబడినది

హారిద్రము నం. విశ. (అ. ఆ. అ.) పసుపు వర్ణము గలది వి అ. పుం. 1. పసుపు వర్ణము 2. కదంబ వృక్షము, 3. ఒకవిధమైన జ్వరము. 4. బంగారము

హారీతము నం. వి అ పుం. ఒకవిధమైన పావురము.

హారీతుఁడు నం. వి. అ పుం 1. దుష్టుఁడు. 2. మోసగాఁడు. 3. ఒకస్మృతికర్త.

హారుఁడు నం. వి. అ. పుం. మోయువాఁడు.

హారువు నం వి ఉ. పుం. జూదమునందలి పరిభాష ఉ. హారి. ఠ ఆ... (శ.ర,)

హార్దము నం. విశ. (అ. ఈ. అ.) హృదయమునకు సంబంధించినది. వి. అ. న. 1. ప్రేమ. 2 దయ, 3. ఉద్దేశము. 4. అర్థము.

హార్ది నం. విశ. (న్. ణీ. న్.) మిక్కిలికోరఁబడినది.

హార్దిక్యము నం. వి. అ. న. మైత్రి.

హార్దిక్యుఁడు నం. వి. అ. పుం. కృతవర్మ.

హార్య నం. విశ. (అ. ఆ అ.) 1. గ్రహింపఁదగినది. 2. మోయఁదగినది. 3. తొలగింపఁదగినది. 4. కదలింపఁదగినది. 5. ఆకర్షింపఁదగినది. 6 ఓడింపఁదగినది 7. సంపాదింపఁదగినది. 8. వశపఱుచుకొనఁబడినది. 9. నశింపఁజేయఁదగినది. 10. మనోజ్ఞమైనది. వి. అ. స్త్రీ. ఒక విధమైన శ్రీగంధము.

హార్యము నం. వి. అ. పుం. 1. పాము. 2. తాండ్ర. (వృ. వి.).

హాల నం. వి. అ. స్త్రీ. మద్యము. సారాయి.

హాలకము నం. వి. అ పుం. గోదుమవన్నె గుఱ్ఱము.

హాలభృత్తు నం. వి. త్. పుం బలరాముఁడు.

హాలము నం. వి. అ. పుం. 1. నాఁగలి. 2. పక్షి విశేషము.

హాల(లా)హలము నం. వి అ. పుం. న. 1. విష భేదము. 2. నలికండ్లపాము. పుం. బల్లి.

హాలహలి(ల) సం. వి. ఈ. స్త్రీ. మద్యము సారాయము.

హాలి సం. వి. ఈ. స్త్రీ. మఱదలు, భార్యచెల్లెలు.

హాలికము సం. విణ. (అ. ఆ. అ.). నాఁగలికి సంబంధించినది. వి. అ. పుం. దుక్కిటెద్దు.

హాలికుఁడు సం. వి. అ. పుం. 1. కర్షకుఁడు 2. నాఁగలితోఁ బోరాడువాడు.

హాలిని సం. వి. ఈ. స్త్రీ. పెద్దబల్లి.

హాలుఁడు సం. వి. అ. పుం. 1. బలరాముఁడు. 2. శాతవాహన వంశపు రాజులలో నొకఁడు.

హాలువు సం. వి. ఉ. పుం. దంతము. పల్లు.

హాళి వి. ఆసక్తి.

ఉ. హాళి మనంబునం బెరుగ నాలయి బిడ్డయిబంటుఁ బైదయై. పాండు 4. 162.

మ. సహకారాళి పదంబుఁ జూడఁగ వయస్యా హాళి వాటిల్లెడున్, సహకారాళి పదంబుఁ జూడఁగ వయస్యా హాళి యానేగదా! విజ. వి. 2. 53. దశా. 7. 137.

2. సంతోషము.

ఉ. నావిని శంకరున్ బలుకు నారదుఁడో మదనారి భూరికా, ర్యావహ బుద్ధిఁబోలె భువనాళిని హాళిఁ జరింతు ... పాండు 2. 217.

కం హాళిం గొని యాడందగు, హేళిఁ బ్రసన్నోదయున్ ద్రయీ మధుపాళీ, కేళీ సంకీలితకం, కేళి గుళుచ్ఛ స్వరూప ఘృణిరించోళిన్. రామా. 1. 18, శుక. 1. 178

3. ఉత్సాహము, పూనిక.

గీ దర్పకునితోడఁ గూడి చైత్ర ప్రభుండు, విరహిణీ పాంథసందోహ విజయమునకు, హాళి దైవార నపుడు వాహ్యాళి వెడలె. రసిక. 2. 7.

మ. ... ఘటియించెన్ జలకేళి హాళిమెయి రక్షస్స్వామి యక్షీణుఁడై. దశా 3. 174.

4. ప్రేమ, స్నేహము.

గీ. బ్రహ్మరుద్రాది దేవతా ప్రభులమీఁది, హాళి యును మాని నందకాద్యాయుధాళి, రాముఁ డయ్యెడ దశరథరాముఁ డయ్యె. ఉ. రా. 1. 39.

గీ. పూలపాన్పునఁ గొదలేని హాళి నతను, కేళినో లాడఁజేసిన లీలగ్రాల. రసిక. 5. 172.

5 పరిహాసము.

లయగ్రాహి ... క,ర్యాలకెన వెట్టుచును హాళిఁ జలవట్టుచు సు,మాశముల గిట్టుచును బాలికలు వేడ్కన్. శశా. 6. 231.

హావకుఁడు సం. వి. అ. పుం. 1. పిలుచువాఁడు. 2. వధువు నాహ్వానించువాఁడు.

హావము సం. వి. అ. పుం. 1. పిలుపు. 2. భ్రూనేత్రాది వికారములచేతఁ గొంచెము తెలియఁదగిన మనోవికారము.

శ్లో. గ్రీవారేచక సంయుక్తో భ్రూనేత్రాది వికాసకృత్, భావా దీషత్ ప్రకాశో యః స హావ ఇతి కథ్యతే (ఉజ్జ్వలమణి.)

హావళి(డి)=ఆవళి (డి). (బ. హావడులు, హావళులు హావళ్ళు) ఉపద్రవము

కం దేవా క్రమక్రమంబున, బావనులై సృష్టిఁ గలుగు ప్రజలీ కరణిం, గైవల్యంబున కేఁగెదు, హావళిచే మాకు నడవ నధికారంబుల్. వరాహ. 10. 17.

ఉ. ... అ,య్యామనిఁ బంటచేల డిక్కి హావళి సేయు మహామహీజముల్, భీమనిశాత దంష్ట్రికల బిట్టగలించుచు నేకలంబులు... చంద్ర. 2. 8.

శా. ... వర్షంపు నెవ్వెన్ రుజన్, హావళ్లన్ దిగు నవ్య భూప్రజల రాజాయాయి జాత్యాచితిన్ బ్రోవంగాఁ దగు ... ఆము. 4. 245.

హాసకుఁడు సం. వి. అ. పుం. హాస్యకారుఁడు. నవ్వు కలిగించువాఁడు.

హాసనము సం. విణ. (అ. ఈ. అ). నవ్వు పుట్టించునది.

హాసనికుఁడు సం. వి. అ. పుం. బాల్య మిత్రుఁడు.

హాసమార్గము సం. వి. అ. పుం. 1. ఎగతాళి. 2. పరిహాసము.

హాసము సం. వి. అ. పుం. 1. నవ్వు. 2. ఆనందము. 3. హాస్యరస స్థాయి భావము. 4. పరిహాసము. 5. వికసించుట. 6. గర్వము

హాసనుఁడు సం. వి. న్. పుం. చంద్రుఁడు.

హాసావళి సం. వి. ఇ. స్త్రీ. వస్త్ర విశేషము ప్రబంధ. 605.

హాసించు సం. అ. క్రి. నవ్వు. చంద్రా. 1 ఆ. (శ. ర.)

హాసిక సం. వి. ఆ. స్త్రీ. 1. నవ్వు 2. సంతోషము.

హాస్తికము సం. వి. అ. న. ఏనుఁగుల సమూహము.

హాస్తికుఁడు సం. వి. అ. పుం. మావటివాఁడు.

హాస్తినము సం. విశ. (అ. ఆ. అ.). ఏనుఁగు మునుగు వంతలోఁతు గలది. వి. అ. న. హాస్తినాపురము.

హాస్యము సం. విశ. (అ. ఆ. అ.). నవ్వఁదగినది. వి. అ. పుం. నవరసములలో నొకటి. న 1. నవ్వు 2. సంతోషము. 3. వేళాకోళము. 4. ఆక్షేపము.

హాహ(హా)లము సం. వి. అ. న. ఉగ్రవిషము.

హాహావము సం. వి. అ. పుం. నరక విశేషము.

హాహాసుఁడు సం. వి. స్. పుం. ఒక గంధర్వుఁడు.

హాహా సం. అవ్య. సంతాపార్థకము.

శా. హా హా పుట్టెడు లాతిచూపులకు నాహా పుట్టు
మీవారికిన్. భార. శల్య. 2. 248.

హాహాకారము సం. వి. అ. పుం 1. దుఃఖము 2. బిగ్గరగా శోకించుట. 3. రణధ్వని.

హాహుఁడు సం. వి. అ. పుం. ఒక గంధర్వుఁడు.

హాహూలు వి. బ. హా హూ అను మాటలు, ఆడంములు.

కం. ఒహో భూవర వలవని, హాహూ లిఖి యేల
విక్రమార్కుని సరిగా, సాహసమును గంభీరో
త్సాంబును లేక యెక్కుఁడరమే నీకున్ ద్వా. 2. 69.

హి

హింకారము సం. వి. అ. పుం. 1. పులి. 2. ఒక విధమైన చిన్నధ్వని.

హింగుడి సం. వి. ఈ. స్త్రీ. = ఇంగుడి.

హింగు నిర్యాసము సం. వి. అ. పుం. ఇంగువ రసము. 2 వేఁపచెట్టు.

హింగుపత్రము సం. వి. అ. పుం. గారచెట్టు.

హింగులిక సం. వి. ఆ స్త్రీ. ఒక జాతి ముండ్ల చెట్టు

హింగులువు సం వి. ఉ పుం. న. హింగుళము.

హింగుళము సం. వి. అ. పుం. న. రాగద్రవ్య విశేషము, ఇంగిలీకము

హింగుళి సం. వి. ఈ. స్త్రీ. 1. మునగచెట్టు 2. హింగుళము.

హింగువు సం వి. ఉ న. 1. ఇంగువ, 2. ఇంగువ చెట్టు. 3. వేఁపచెట్టు.

హింగూజ్జ్వల సం. వి ఆ. స్త్రీ. ఒకవిధమైనసుగంధద్రవ్యము

హింగూలము సం. వి. అ పుం. ఒకానొక దుంప.

హింజీరము సం. వి. అ పుం. ఏనుఁగు కాలికిఁగట్టు గొలుసు.

హిండనము సం. వి. అ. న. 1. వ్యాప్తి. 2. భ్రమణము. 3. సురతము. 4. వ్రాయుట.

హిండి సం. వి. ఈ. స్త్రీ. దుర్గాదేవి.

హిండికుఁడు సం. వి. అ. పుం 1. జ్యోతిషికుఁడు. 2 కాముకుఁడు.

హిండితము సం విశ. (అ ఆ అ) వ్యాపించినది.

హిండి(డీ)రము సం. వి అ పుం 1. ఒకజాతి చేఁప యెముక. 2. మునగచెట్టు 3. బలకరౌషధము న. దానిమ్మ (వృ. వి.).

హిండీరుఁడు సం వి. అ. పుం. మగవాఁడు.

హిండుకుఁడు సం వి. అ పుం. శివుఁడు

హింతాలము సం. వి. అ. పుం. గిరకతాడి. (వృ వి.)

హిందువు సం. వి, ఉ. పుం. భారత వర్షీయుఁడు. భారతీయుఁడు.

హిందోల సం. వి. ఆ. స్త్రీ ఎనిమిది పురుష రాగములలో నొకటి.

సీ. భైరవి మాళవ బంగాళ హిందోళ...ఎన్మిది
పురుష రాగంబులు. హంస. 5-123.

హిందోళకము సం. వి. అ. పుం. ఉయ్యెల, ఉయ్యెల తొట్టి.

హిందోళము సం. వి. అ. పుం. 1. ఎనిమిది పురుష రాగములలో నొకటి. 2. ఉయ్యెల.

హింస సం. వి. ఆ. స్త్రీ. 1. పీడ. 2. మోసము. 3. చంపుట. 4. దొంగతనము

హింసకము సం. విణ. (అ. ఆ. అ). 1. బాధించునది. 2. ఉపద్రవకరమైనది. 3. క్రూరమైనది. వి. అ. పుం 1. వన్యమృగము. 2. క్రూరజంతువు.

హింసకుఁడు సం. వి. అ. పుం. 1. హింసించువాఁడు. 2. శత్రువు. 3. అథర్వవేదమున నిష్ణాతుఁడైన బ్రాహ్మణుఁడు.

హింసన సం వి ఆ. స్త్రీ. 1, కొట్టుట. 2. చంపుట.

హింసనము సం. వి. అ. న.=హింసన

హింసనీయము సం విణ. (అ. ఆ. అ.) చంపఁ దగినది.

హింసాకర్మము సం. వి. న్. న. 1. బాధాకరమైన పని. 2. అభిచారక్రియ.

హింసారువు సం. వి. ఉ. పుం 1. పెద్దపులి. 2. క్రూరమృగము

హింసాలువు సం. విణ. (ఉ. ఊ. ఉ.) 1. బాధాకరమైనది. 2. చంపునది. వి. ఉ. పుం. అడవికుక్క.

హింసించు సం. స క్రి. 1. చంపు, వధించు.

కం. పాపాత్ములై నరకక్కసు, లేపున వచ్చెదరు వారి హింసింపుము ర, మ్మీ పుణ్యాశ్రమమునకును... భా.రా బా. 243.

2; బాధించు, 3. కొట్టు.

హింసితము సం. విణ. (అ ఆ అ.) బాధింపఁబడినది. వి. అ న. 1. హాని. 2. బాధ.

హింసీనము సం వి. అ. పుం 1. వన్యమృగము. 2 క్రూరమృగము.

హింసీరము సం వి. అ .పుం. 1. పులి. 2. పక్షి.

హింసీరుఁడు సం వి అ. పుం. మోసగాఁడు.

హింస్యము సం. విణ. (అ. ఆ. అ.) చంపఁదగినది.

హింస్ర సం. వి. ఆ. స్త్రీ. 1. నాడి. 2. జటామాంసి. (వృ వి.) 3. వల్లయుప్పి. (వృ.వి.) 4. గంజాయి. (వృ. వి.) 5. అడవి గోదుమ. 6. క్రొవ్వు.

హింస్రకము సం. వి. అ. పుం. క్రూరమృగము.

హింస్రము సం. విణ. (అ. ఆ అ.) 1. హానికరమైనది. 2 హింసించునది. 3. భయంకరమైనది, వి. అ. పుం. క్రూరమృగము. న. క్రూరత్వము.

హింస్రుఁడు సం. వి.అ. పుం. 1.శివుఁడు. 2. భీముఁడు 3. జీవహింసాప్రియుఁడు.

హిక్క సం. వి. ఆ. స్త్రీ. 1. ఎక్కిలి. 2. పైడికంటి యను పక్షి. 3. గ్రుడ్లగూబ. 4. అస్పష్టమైనధ్వని.

హిక్కిక సం వి. ఆ. స్త్రీ. ఎక్కిలి.

హిక్కితము సం. వి. అ. న. ఎక్కిలి

హిజారు (హిం.హిజార్) వి. 1. పురుషులు తొడుగు గొను లాఁగు· చల్లడము.

సీ. మెలి పెట్టి చుట్టిన తెలివరంగిముడాసుపైల పేటాడబ్బు పములజెలఁగు, బంగరు వ్రాతలపట్టుహిజారు గంబరు... శుక. 2-427.

2 వర్తకి ధరించు సగముతొడ వఱకు నుండెడు చట్టలాఁగు, అర్ధోరుకము. (కాలిఁ దొడిగికొను అని (శ. ర)

సీ. బటువు గద్దియలపైఁ బట్టుగద్దగరిణి జఘనదేశముల హిజారు లమరఁ కువల. 1.188.

చం తొలఁకెడు తత్తరంబు వగతోఁ దొడనిగ్గుహిజారుమీఁద మెట్రిలు వడినొంటి కట్టున ఘటించిన చీర... శుక. 3-16.

హిజరీ హిం. వి. మహమ్మదీయ శకము. (శ.ర.)

హిజ్జలము సం. వి. అ. పుం. ఎఱ్ఱగన్నేరు. (వృ.వి.)

హిత సం. వి ఆ. స్త్రీ. 1. ప్రవాహమున కడ్డముగా వేయు దారి. 2. నరముల సమూహము.

హితకము సం వి. అ. పుం. శాబకము.

హితకుఁడు సం. వి. అ. పుం. బాలకుఁడు.

హితపథ్యము సం. విశ. (అ. ఆ. అ.) 1. ఉపయోగించునది. 2. ప్రియమైనది.

హితప్రణి సం. వి. ఈ. పుం. గూఢచారుఁడు.

హితము సం. విశ. (అ. ఆ. అ.) 1. ఉంచఁబడినది 2. పంపఁబడినది. 3. గ్రహింపఁబడినది. 4. తగినది 5. ఉపయోగకరమైనది. 6. ప్రియమైనది. 7 శుభమైనది వి. అ. న. 1. లాభము. 2. మేలు. 3. సంక్షేమము.

హితవరి = ఇతవరి. విశ. (హితవు+అరి) మేలు చేయువాఁడు; మేలు చేయునది.

చం. హితవరి మాటలాడి తుది నెగ్గొనరింపనె కాచియున్న యీ, కితవపు వృద్ధ భల్లుకము కృత్రిమమైత్రి నిజంబుగాఁ దలంచితి ... విక్ర 3. 96.

కం. హితవరియై వెరవరియై, మతిమంతుఁ డనంగఁ దనరి మంత్రి విధాన, ప్రతిభాన్వితుఁడగు నిత్యోచితవితరణశాలి మంత్రిఁ జేయఁగ వలయున్. చిత్రభా. 5. 53.

కం. పతిరతిఁ దీఱదు తమి పర, పతి రతియేరితి దొరకు భావంబున సం, గతమగు నీవెత దీర్చెడి హితవరు లెవరని తలంచి రెంతయు వంతన్ హంస. 5. 280.

హితవు = ఇతవు. విశ. (సం. హితమ్) మేలు కలిగించునది.

వ్యావ. నామాటలు వానికి హితవుగాఁ దోఁచలేదు. వి. 1. సఖ్యము, చెలిమి.

ఆ. హితవు మఱచు రాజు లెందు నమ్మికకుఁ బాత్రములె సమదమతులు క్రౌర్యరతులు. భార. శాంతి 3. 247.

సీ. తనవిత్తహానికోర్చినఁ బూఁటపడవలె హితవున్నచోట నప్పీయఁదగదు. రామలిం. 49.

2. ఇష్టము, ప్రీతి.

వ్యావ. వానికి అన్నము మీఁద హితవులేదు.

3. మేలు కలిగించుమాట.

వ్యావ నేను హితవు చెప్పితిని. నీవు పెడచెవిని బెట్టితివి. నేనేమి చేయుదును.

హితవుపడు అ. క్రి. (హితవు+పడు) ఇష్టపడు, ఆసపడు.

కం. పతిరతిని దృప్తిఁబొందక, మతిఁ జపలత పుట్టి యన్యమానవు రతికిన్, హితవుపడి మోహాదరలన్, బతిమాలి కృశించుజార భాస్వతి యెప్పుడున్. హంస 2. 147.

హితాశంస సం. వి. ఆ. స్త్రీ. అభినందనము.

హితుఁడు సం. వి. అ. పుం. 1. మిత్రుడు. 2. ఆప్తుఁడు.

హిబుకము సం. వి. అ. న. పాతాళలోకము.

హిమ సం. వి. ఆ. స్త్రీ. 1. శీతాకాలము. 2. చిన్న యేలకికాయ 3. ఒక విధమైన గడ్డి. 4. రేణుక యను సుగంధ ద్రవ్యము.

హిమకము సం. వి. అ. పుం. వికంకవృక్షము, పుల్లివెలగ. (వృ వి.)

హిమకరము సం. వి. అ. పుం. కర్పూరము.

హిమకరుఁడు సం. వి. అ. పుం. చంద్రుఁడు

హిమకూటము సం. వి. అ. పుం. 1. శీతకాలము 2. హిమవత్పర్వతము.

హిమఖండము సం. వి. అ. న. వడగలు.

హిమగిరి సం. వి. ఇ. పుం. మంచుకొండ, హిమాలయపర్వతము.

హిమగువు సం. వి. ఉ. పుం. చంద్రుఁడు

హిమజ సం. వి ఆ. స్త్రీ. 1. పార్వతి. 2. శచీదేవి.

హిమజుఁడు సం. వి. అ. పుం. మైనాకగిరి

హిమఝుటి సం. వి. ఇ. పుం పొగమంచు.

హిమతైలము సం. వి. అ. న. ఒక విధమైన కర్పూరతైలము.

హిమదీధితి సం. వి. ఇ. పుం. చంద్రుఁడు. (ఇట్లే హిమద్యుతి, హిమధాముఁడు మొ॥)

హిమదుర్దినము సం. వి అ.న. మిక్కిలి చల్లని వాతావరణము.

హిమద్రుట్టు సం వి. హ్. పుం సూర్యుఁడు.

హిమద్రుమము సం వి. అ. పుం నింబ వృక్షము

హిమధాతువు సం వి. ఉ. పుం, హిమాలయ పర్వతము.

హిమపాతము సం. వి. అ. పుం 1. చలితోఁ గూడిన వాన 2. మంచుపాటు

హిమప్రస్థము సం. వి అ పుం హిమాలయ పర్వతము.

హిమము సం. విశే. (అ ఆ. అ.) చల్లనిది వి అ పుం. 1. శీతకాలము 2. హిమాలయము. 3. చందనవృక్షము. 4. కర్పూరము. న. 1 మంచు 2. చల్లదనము. 4. నవనీతము. 4. ముత్యము 5. రాత్రి. 6. చందనకాష్ఠము

హిమవంతము సం. విశే (త్. తీ. త్.) మంచుతోఁ గూడినది వి త్. పుం హిమాలయ పర్వతము.

హిమవత్పురము సం వి. అ. న. ఓషధిప్రస్థపురము, హిమవద్రాజధాని.

హిమవలము సం. వి. అ. న. ముత్యము.

హిమశర్కర సం. వి. ఆ. స్త్రీ. యవనాళముచేఁ జేయబడు నొక విధమైన చక్కెర.

హిమశ్రథుఁడు సం. వి. అ. పుం. చంద్రుఁడు

హిమసంహతి సం. వి. ఇ. స్త్రీ. మంచురాశి.

హిమసరస్సు సం. వి. స్. న. 1. మంచుకొలను. 2. చల్లని నీరు.

హిమస్రుతి సం వి ఇ. స్త్రీ. మంచు జడివాన.

హిమహాసకము సం. వి. అ. పుం. బురదనేల మొలచు ఖర్జూర వృక్షము.

హిమాంకము సం. వి. అ. పుం. కర్పూరము.

హిమాంబువు సం. వి. ఉ. న. 1. మంచు నీరు. 2. పన్నీరు.

హిమాంశువు సం వి ఉ పుం. 1. చంద్రుఁడు. 2. కర్పూరము

హిమాంశ్వభిఖ్యము సం. వి. అ. న. వెండి.

హిమాగమము సం. వి అ. పుం శీతాకాలము.

హిమానద్ధము సం. విశే. (అ. ఆ. అ.) చలిచే గడ్డకట్టినది

హిమాని సం వి ఈ. స్త్రీ. హిమ సమూహము.

హిమాపహుఁడు సం వి. అ పుం. అగ్ని

హిమాబ్జము సం వి. అ న. కలువ

హిమాభ్రము సం. వి. అ పుం కర్పూరము.

హిమారాతి సం. వి. ఇ.పుం. 1. అగ్ని. 2. సూర్యుఁడు.

హిమాలయము సం వి. అ. పుం. 1. హిమవత్పర్వతము 2. ధవళ ఖదిర వృక్షము

హిమావతి సం. వి. ఈ. స్త్రీ. రెడ్డి వారి నానఁబ్రాలు, (వ్యు. వి.) (శ. ర.)

హిమాహ్వ(య)ము సం వి. అ. న పద్మము పుం. కర్పూరము

హిమిక సం. వి. ఆ. స్త్రీ. మంచు, తుషారము (గడ్డి మున్నగువానిపైఁ బడిన మంచు.)

హిమితము సం. విశే. (అ. ఆ. అ.) మంచుగా మారినది.

హిముఁడు సం. వి. అ. పుం. చంద్రుఁడు.

హిమేలువు సం. విశే. (ఉ. ఉ. ఉ.) శీతపీడితము, చలిచే గడ్డ కట్టినది.

హిమోత్తర సం. వి ఆ. స్త్రీ. గోధుమ వన్నె గల ద్రాక్ష.

హిమోత్పన్న సం వి. అ. స్త్రీ. ఒక విధమైన చక్కెర.

హిమ్నుఁడు సం. వి. అ. పుం. బుధుఁడు.

హిమ్యము సం. విశే. (అ. ఆ. అ.) 1. మంచుతోఁ గూడినది 2. చల్లనిది.

హిరంగువు(డు) సం. వి. ఉ. పుం. రాహువు.

హిరణము సం. వి. అ. న. 1. బంగారము. 2. రేతస్సు 3. గవ్వ

హిరణ్మయము సం. విణ. (అ. ఈ. అ.) స్వర్ణ వికారమైనది. వి. అ. న. ప్రపంచమందలి నవఖండములలో నొకటి,

హిరణ్మయుఁడు సం. వి. అ. పుం బ్రహ్మ.

హిరణ్య సం. వి. ఆ. స్త్రీ. అగ్నిదేవుని సప్తజిహ్వలలో నొకటి.

హిరణ్యకక్షము సం. విణ. (అ. ఆ. అ.) బంగారు మొలనూలు ధరించినది.

హిరణ్యకము సం. వి. అ. పుం. సువర్ణ తృష్ణ.

హిరణ్యకవచుఁడు సం. విణ. (అ. ఆ. అ.) బంగారు మైఁగవుఁగు గలవాఁడు. వి. అ. పుం. శివుఁడు.

హిరణ్యకశిపుఁడు సం. వి. ఉ. పుం. ఒక రాక్షసుఁడు ప్రహ్లాదుని తండ్రి.

హిరణ్యకేశి సం. వి. ఈ. స్త్రీ. యజుర్వేద శాఖలలో నొకటి.

హిరణ్యకోశము సం. వి. అ. పుం వెండి బంగారములు

హిరణ్యగర్భుఁడు సం. వి. అ. పుం. 1. బ్రహ్మ. 2 విష్ణువు. 3. సూక్ష్మశరీరమందలి యాత్మ.

హిరణ్యద సం. వి. ఆ. స్త్రీ. భూమి.

హిరణ్యదుఁడు సం. వి. అ. పుం. సముద్రుఁడు.

హిరణ్యనాభము సం. వి. అ. పుం. తూర్పు, పడమర దక్షిణ దిక్కులందు చావడులు గల భవనము. 2 మైనాక పర్వతము.

హిరణ్యనాభుఁడు సం. వి. అ. పుం. 1. మైనాకుఁడు. 2 విష్ణువు.

హిరణ్యబాహువు సం. వి. ఉ. పుం. 1. శివుఁడు. 2. శోణనదము.

హిరణ్యబిందువు సం. వి. ఉ. పుం. అగ్ని.

హిరణ్యము సం. వి. అ. న. 1. బంగారము. 2 బంగారు పాత్రము. 3. వెండి. 4. విలువ గల లోహము 5. సంపద, ఆస్తి. 2. రేతస్సు 7. గవ్వ 8. దత్తూరము, ఉమ్మెత్త (వృ. వి.) 9 మాడ.

హిరణ్యయము సం. విణ. (అ. ఈ. అ.) = హిరణ్మయము.

హిరణ్యరేత(స)ము సం. వి. స్. పుం. 1. చిత్రకము (వృ. వి.) 2. జిల్లేడు (వృ. వి.)

హిరణ్యరేతసుఁడు (తుఁడు) సం. వి. స్. పుం. 1, అగ్ని. 2. సూర్యుఁడు 3. శివుఁడు

హిరణ్యవము సం. వి. అ. పుం. 1. దివ్యధనకోశము 2. బంగారు నగ.

హిరణ్యవర్ణ సం. వి. ఆ. స్త్రీ నది.

హిరణ్యవాహము సం. వి. అ. పుం శోణనదము

హిరణ్యవాహుఁడు సం. వి. అ. పుం. శివుఁడు.

హిరణ్యాక్షుఁడు సం. వి. అ. పుం ఒక రాక్షసుఁడు హిరణ్యకశిపుని సోదరుడు

హిరణ్యోని సం. వి. ఈ. స్త్రీ బంగారు గని.

హిరాకి (హిం. హిరాకీ) గుఱ్ఱము.

గీ. ... చౌపుటములు, రహిగ నటియించు చిలుక
హిరాకి నెక్కి, మదనుపాముసహా దండు గదలె
నప్పుడు అని. 3 16

హిలమోచి(క) సం. వి. ఇ. పుం. ఆ స్త్రీ. 1. చిలుక కూర. 2. పొన్నగంటి కూర.

హిలిహిలము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఉల్లాసము గలది. 2. వినోదించునది.

హిల్లము సం. వి. అ. పుం జలపక్షి విశేషము.

హిల్లోలము సం. వి. అ. పుం. 1. తరఁగ. 2. హిందోళము. 3. చిత్తచాపల్యము. 4. రతిబంధ విశేషము.

హిల్వలలు సం. వి. ఆ. స్త్రీ బ. = ఇల్వలలు.

హిహూకము సం. వి. అ. పుం. దేహమును ముడుచుకొన్న పిల్లి.

హిహీ అవ్య. ఇసీ, హిహిహి ల యొక్క రూపాంతరము. (శ. ర.)

హీ

హీ సం. అవ్య. ఆశ్చర్యవిషాద శ్రాంతులను దెలుపును.

హింతాలము సం. వి. అ. పుం. ఒకవిధమైన ఖర్జూరపుఁ జెట్టు.

హీన సం. వి. ఆ. స్త్రీ. ఆఁడుచుంచు.

హీనకము సం. విశ. (అ. ఆ. అ.) రహితము హీనము.

హీనకర్ముఁడు సం. వి. న్. పుం. సాంప్రదాయిక మత విధుల నుపేక్షించువాఁడు. స్త్రీ. హీనవిధి న. హీన కర్మము.

హీనజాతి సం. విశ. (ఇ. ఇ. ఇ.) 1. నీచజాతికి జెందినది 2. వెలివేయఁబడినది.

హీనపక్షము సం విశ. (అ. ఆ. అ.) అరక్షితము.

హీనము సం. విశ. (అ. ఆ. అ.) 1. విడువఁబడినది 2. రహితము. 3. శిథిలమైనది. 4. తక్కువదైనది. 5. నింద్యము. 6. దోషయుతము. 7. అల్పము.

కం. హీనప్రజ్ఞుఁ డకార్యము, వినైన సేసి తుది వగచు... భార. శాం 3.352.

8. నీచము. 9. చనువనుండి తప్పిపోయినది. వి. అ. పుం. వ్యవకలనము. న. లోపము.

హీనయానము సం. వి. అ. న. బౌద్ధమతశాఖ.

హీనవర్ణము సం. విశ. (అ. ఆ. అ.) తక్కువ కులము నకుఁ జెందినది.

హీనవాది సం. విశ (న్. నీ. న్.) హీనభూయిష్ఠమైన వాదము చేయువాఁడు. 2. నిరుత్తరుఁడు. 3. న్యాయస్థానమున నోడినవాఁడు

హీనసంధి సం. వి. ఇ. పుం. అల్పుడైనరాజుచేఁ జేయఁబడిన పొందు.

హీనాంగి సం. వి. ఈ. స్త్రీ. చిన్నచీమ.

హీనితము సం. విశ. (అ. ఆ. అ.) 1. తొలగింపఁబడినది. 2. వేఱుచేయఁబడినది. 3. తీసివేయఁబడినది.

హీనుఁడు సం. వి. అ. పుం. 1. దోషయుక్తుడైనసాక్షి. దోషసహితుఁడైన ప్రతివాది. అన్యవాది, క్రియాద్వేషి, అనుపస్థాయి, నిరుత్తరుడు. ఆహూత ప్రపలాయి, అని హీను లైదువిధములు.

హీర సం. వి. ఆ. స్త్రీ. 1. లక్ష్మి. 2. చీమ.

హీరకము సం. వి. అ. పుం. 1. వజ్రము. 2. వజ్రాయుధము. 3. ఒక వృత్తము.

హీరము సం. వి. అ. పుం. 1. పాము. 2. కంఠహారము 3. సింహము. న. 1. వజ్రము. 2. పిడుగు.

హీరహారిణి సం. వి. ఇ పుం. రెండుతలలపాము.

హీరాంగము సం. వి. అ. పుం. ఇంద్రాయుధము

హీరుఁడు సం. వి. అ. పుం. 1. శ్రీహర్షునితండ్రి. 1. శివుఁడు.

హీంస సం. వి. ఆ. స్త్రీ. 1 గాయము. 2. హాని.

హీలము సం. వి. అ. న. రేతస్సు.

హీలుకము సం. వి. అ. న. ఒకవిధమైన సారాయి.

హీహీ సం. అవ్య. సంతోషాదులను దెల్పునది.

హు

హుఁ సం. అవ్య. స్మరణసందేహాంగీకార క్రోధనిందా ద్వేష ప్రశ్నాదులను సూచించును

హుంకరించు సం. అ. క్రి. హుం అని ధ్వనిచేయు.

ఉ. అమ్మనుజాళి సొమ్మసిలి యమ్మెయిఁ గ్రమ్మఱ
జేరి హామికన్, హుమ్మని హుంకరించి తగునోరి
వనాటుఁడ.... సమీర. 1-180

హుంకారము సం. వి. అ. పుం. 1. హుమ్మని ధ్వనించుట. 1. అడవిపంది యొక్క ఘుర్ఘురము. 3. ధనుష్టంకారము.

హుంకరించు సం. అ. క్రి. హుంకారముచేయు.

శా. ... సంఖ్యాతీతంబగు సేనతో నడచె హుంకా
రింపుచున్ లగ్గకున్. రంగా. 3-78.

హుంకించు = హుంకరించు అ. క్రి. హుమ్మని ధ్వని చేయు.

సీ. కత్తులీఁగక దోఁచ గదలఁజేతులఁ బూని హుంకిం

పగా వీథి నుండువారు.... దైత్యభటులు. మల్లువు. 2-4.

హుంకృతము సం. వి. అ. న. 1. మంత్రోచ్చారణము 2. అడవిపంది యొక్క ఘుర్ఘురము. 3. మేఘగర్జనము.

హుంకృతి సం. వి. ఇ. స్త్రీ. హుంకారము.

హుండనము సం. వి. అ. న. మొద్దువాఱుట.

హుండము సం. వి. అ. పుం. 1. పులి. పొట్టేలు. 2. ఊరఁబంది.

హుండి సం. వి. ఇ. న. స్త్రీ. బియ్యపురాశి.

హుండిక సం. వి. ఆ. స్త్రీ. 1. మారకపుహుండి. 2. సైనికుల పోషణమునకై చేయఁబడు నేర్పాటు

హుంద్రిక్కు వి. డీ కొలుపుటయందగు ధ్వని కనుకరణము.

ద్వి. రిక్కలువెట్టి హుంద్రిక్కురటంచు, డీకొల్పి వికవికఁదెగడు వల్లియలు, చేకొని వారింపఁజేరు గోపికలు. అ.మ.క. 1-24. పా. 10. పం.

హుండీ హిం. వి. 1. సొమ్మిచ్చుట కాజ్ఞాపత్రిక. (శ.ర.) 2. మ్రొక్కుబళ్లకైన ధనాదులనువేయు పాత్ర విశేషము.

వ్యవ. ఈరూకను హుండీలోవేయుము.

హుండుఁడు సం. వి. అ. పుం. 1. రాక్షసుఁడు. 2. మూర్ఖుడు.

హుకుము వి. (హిం. హుకుమ్) ఉత్తరువు, ఆజ్ఞ.

గీ. మీరు సరకారు తా జమీన్దారుఁడరయ, నెదిరి సత్త్వంబు తన సత్త్వ మెఱిగికొనక, హుకుము చొప్పున నడవక వికటమతిని, దిరుగఁబడియుంట సరసంపుఁదెఱఁగె యనిరె రంగా. 2-258.

హుజురు=హుజూరు. వి. సన్నిధి, సమ్ముఖము.

సీ. పెంపుమీఱు వసంతపేష్వా హుజురున నుండి చెలామణి హవాలు దెలుప. గీ... మదనుపాదుసహా దండు గదలెనపుడు. ఆని. 3-19.

గీ. హుజురు కొలువులు గలిగె సొ పొలుకుతేటఁ, నీటికొలఁకులలోఁ బెండువిండు పగలఁ, దెప్పలై బొండు మల్లెల చొప్పరములు, నెరయఁజేసినవారికి దొరలచేత. కువల. 1-98.

హుజూరు=హుజురు. వి. (హిం. హుజూర్.) సమ్ముఖము, సన్నిధి.

కం. వచ్చినమంత్రుల నృపతిని, యచ్చర నాయకు ననుజ్ఞనవసర సచివుల్, చెచ్చెర హుజూరునకుఁబిల, వచ్చిన డిగ్గున నరుంగు వడి డిగ్గితగన్. రావి. 5-36.

హుటాహుటి వి. గమన వేగము.

కం. కుటిలాలక చూడుము వి,స్ఫుటమంజరిదా సె భృంగముల చాలు నిశా,విట బింబముఁ బట్టి హుటాహుటి వచ్చువిధుంతుదువకు నుపమానంబై. వరాహ. 3-87.

పంచచామరము. హుటాహుటిన్ హలాయుధుండ హోవహోగ్రుఁడై తనం, తటంచటానిప్పుడీ విధం బెఱింగి వచ్చెనో, ఘుటాఘుటీల నెల్లఁద్రోవగట్టి పట్టబంచెనో. యటో యిటో యెటో ఘటోద్భటార్భటుల్ ఘటిల్లెడున్. విజ. వి. 3-142.

లయగ్రాహి. పేఠాములు వాఱుచుఁమీరునిహుటాహుటిని, గేరడము లాడుచు మహారయముతో న, య్యారె యనమీఱి..... సారంగ. 1.121.

విశ. అతిత్వరితము.

కం. .... భువినంత దవ్వు నేమును, తవతవ లేకరుగు దుము హుటాహుటి నడలన్. మనుచ. 1. 76.

హుడము సం. వి. అ. పుం. 1. పొట్టేలు. 2. భూమిలోఁ బాతిన వాడిగల యినుపకొఱ్ఱు. 3. కోటబురుజు 4. దడ్డుకఱ్ఱ

హుడుక్క సం. వి. ఆ. స్త్రీ. వాద్యవిశేషము. బుడుబుడుక్క

ఉ. పల్లకి చక్కికాహళము వంశము ఢక్కహుడుక్క ఝర్ఝరుల్, ఝల్లరి యాదిగాఁ గలుగు శబ్దపరంపరకాళశబ్దమై, యుల్లసిలన్...... కాశీ. 1-56.

హుడుక్కము సం. వి. అ. పుం. ఉడుక, వాద్యవిశేషము. (శ.ర.)

హుడువు సం. వి. ఉ. పుం. మగగొఱ్ఱె.

హుతభుక్కు సం. వి. క్. పుం. అగ్నిహోత్రుఁడు. (ఇట్లే హుతాశనుఁడు మొ.)

హుతవహుఁడు సం. వి. అ పుం. అగ్నిహోత్రుఁడు.

హుమా = హుమాయి. వి. గుఱ్ఱము.

కం. జక్కులదొర చెలికానికిఁ, గొక్కుహుమా
జోదనయ్యకుం జొక్కపులేఁ, జుక్కలఱేనిని వేలుపు
జక్కరనౌదలను దాల్పు జగవేల్పునకున్. అచ్చరా.
జాల 21.

చం పులుఁగుహుమా వజీరునకుఁ బుట్టిన దిట్టవు...
నీలా 3-18.

హుమాయి(యీ) = హుమా. వి. గుఱ్ఱము.

గీ చిలువదిండి హుమాయిపై మెలఁగువాఁడు
శిలఁజెనుపాముపైఁ బవ్వళించువాఁడు, నీమనోరథ
మీడేర్చ నిక్కముగను... ఉ రా. 5-191.

సం ఉడిగపువారు... వెం,బడిఁ బలుమాఱు నెచ్చరిక
వల్కుచుఁ గుల్కుచు రాహుమాయిత, త్తడి దుమి
కించుచుం జనునతండు వయాళిహయాళిగొల్పఁగన్.
చంద్ర. -110.

2 వాహనము,

మ. ఎలమిన్ బంగరుజెక్క పక్కెర హుమాయీ
తేజి దాటించుచున్, నలుమోమయ్య హుటాహుటిం
గదలె... దశా. 2-62.

హుమారము వి. సవారి.

సీ జాబిల్లి చిన్నంపుజాబా హుమారంపు సరదారుని
యుదార తరజవఁబు అచలా. 1-20.

హురుట్టికము వి ఏనుగుల కుపయోగించు నొకవిధ
మైన గడియ, లేక కొక్కెము.

హు(ర్మ)రుమత్తు విశ. 1. పెద్దది.

గీ ఆశ్రమంబున మునివరులాడుకొనఁగ, సందెలని
జపములని బల్ సవనములని, నియమనిష్ఠలనందుపై
నేర్పుకొనియె, సరియె హురుమత్తువేళలఁ జిక్కఁ
బడునె. (హురుమత్తు వేళలన్ = పెద్దకాలమున,
వార్ధకమున.) పాండ్వ. 1-34.

2. అధికమైనది, గొప్పది.

సీ ఒక్కనిబ్బరముగా హురుమత్తు పరువెత్తు సల్లించు
కళ్లెముల్ ఘల్లనఁగ కృష్ణ. 1.53.

ఉ. అత్తఱిఁ దోడిచెల్వ లహాహా యిదిగో వలిగాడ్పు
మమ్మెఁదూ, ర్పెత్తె వసంతుడెంతయు రహించఁగ
నాకులపాటుఁ జూపె హు, ర్మత్తుగ దోఁచె మింట
నెదురన్ ద్విజరాజొకఁ డుద్ధతిన్ మధూ, దృత్తగ
వారి వెల్వడెఁ బత్తురగుండయి చూడు కోమలీ.
చంద్రా. 3-36.

వి. అతివేగము.

వ, ...తమకంబుల గమకింపుచు హురుమత్తునఁ
దూఱి యుంపఱుల పరంపరల వెంపరలాడిన హుసి
యని. ప్రబంధ. 708.

హురుము(మ)ంజి(జీ) = ఉరుముంజి. హుర్ముంజి, వి.
1. పారసీకదేశమందలి యొకమండలము, అచ్చటి
సముద్రము.

ఉ. ముక్కరవెట్టి గట్టిహురుముంజి చొగారపు
ముత్తియంబు చేర్చుక యమర్చి... పాంచాలీ.
2-7.

సీ. పచ్చనిహురుమంజి పనివాగె పక్కెరపారసి
పల్లంబుపట్టమయము. మనుచ 4-38.

సీ. హురుమంజి ముత్యాల యొంటుల చకచకల్
తళుకుఁ జెక్కులదండఁ దాండవింప. చం. రా.
2-62.

సీ, హురుముంజిముత్యాల యొరుగు పొగ మెఱుంగు
నొసలిబత్తరిబొట్టుముసుఁగువేయ. సారంగ. 1-78.
మ. చెలువంబై కళలన్ వెలుంగు హురుమంజీ దేశ
పున్ముత్తియం, బులతోఁ గూర్చిన చేరుచుక్క....
అని. 5-72.

2. ఆణిముత్తెము, శ్రేష్ఠమైన ముత్యము.

సీ. ఉదయాద్రిక మీఁద హురుమంజి చౌడాలు వెడ
వింటి పాదుశా వెల్లగొడుగు. మృ. వి. 2-83.

సీ మురువుగా హురుమంజి మురువుతో వీనులకట్టా
ణిగొప్పచౌకట్లుదాల్చి దశా. 7-250.

హుర్మ(ర్మ)ంజి = హురుమంజి.

సీ. తోఁతెంచె నొక్క మధూకపుష్పములను నాసహు
ర్మంజి ముత్యములవలన. పాండు 4. 234.

హుర్మంజీపూస (హుర్మంజీ + పూస.) మంచి ముత్యము.

మ. నెలజూసంతన నిగ్గులుప్పతిలు తిన్నెల్ మూలరా పెద్దటా, కులనిర్ద్దపు జగాహజారమునఁ దళ్కుం గుల్కు హుర్మంజీ పూ, సలసింగంబు మెఱుంగుఁ జెక్కడపుగల్ జాగా చౌగాగద్దియన్. చంద్రా. 2. 57.

హుర్ఛనము సం. వి. అ. న. మోసము వంచన. కుటిలత్వము.

హులము సం. వి. అ. పుం. ఒకవిధమైనపనిముట్టు.

హులహులి సం. వి. ఈ. స్త్రీ. ఆనందసమయములందు స్త్రీలచే నుచ్చరింపబడు ధ్వనివిశేషము.

హులిహులి సం. వి. ఈ. స్త్రీ 1. శోభనగానము. 2. గర్జించుట, కూఁతవెట్టుట.

హుఱువు సం. వి. ఉ. పుం. పొట్టేలు.

హుళి = హుళిక్కి. వి. నాస్త్యర్థకము.

మ. .. మా, ర్గణముఖ్యావనశీలమా శశకశృంగప్రాయ మాత్రాదిలో, వణమాదబ్బఱ సత్యమా హుళి గణించన్ వాని కద్రిస్తనీ. (హుళికి అని శ.ర.) హంస. 5. 111. ప్రబంధ. 110.

హుళికి = హుళిక్కి. వి. (శ.ర.)

హుళిక్కి వి. నాస్త్యర్థకము, అభావమును దెలుపును.

గీ. ఏమిసేయుదు నెక్కడి కేఁగువాఁడ, ధనము నిప్పచ్చంబు విద్యయు హుళిక్కి. కాశీ. 4. 111.

గీ. నిలుకడ హుళక్కి కావులు పొలనువల్చు, నిట్టి మాబోంట్లతోఁ జెల్మి యెట్లు పొసఁగు. వసు.2.132

హుష్వ వి. ఉమియుట మొదలగువానియందగు ధ్వని కనుకరణము.

సీ. అల విధూదయ హేతువగు తూర్పుఁ జూళాలు హుష్వన నుమియు చిట్టమ్ము లనఁగ, విప్ర. 8.28.

హు(శా,సా)షారు వి. (హిం. హుష్యార్.) 1. జాగరూకత, జాగ్రత్త.

చం. అటువలెవేఁగుచుండి మగఁడత్తయు మామయు నింటలేమి వెల్పటికి హుషారువం జని. హంస. 5. 160.

కం. ఉత్కోలాహల మరుదని, యాకర్ణింపుచు విభుండు హయము డిగి హుషారై కైజా చేసి మహో, న్నోక హతలమున నిలిచి కనుంగొనుచుండన్. చంద్రా. 2. 111.

2. సంతోషము

కం. ఈ వేడ్కఁజూడు ముందఱ, సావళమదె విడువఁగా హుసారువ నెగిమా, బావపావనోపఁ గౌఁజులు, లేవంగొట్టెదను మోయలేమన బోయల్. పార్వ 6 78.

చం. వివఁడు ప్రమోదలీల ... పంచనవరులం దలంపఁడు హుషారుగ సారెకు వేఁటఁ బోవఁడా, జనవరసూళి యందొకటి సైఁచునె చానల నెంచువారికిన్.

3. ఉత్సాహము.

ఉ. చక్కని వారకాంతలు హుషారుగ నాట్యము సల్పుచుంట నొం, పెక్కఁగ రాజవీథుల మహీతల నాథుఁడు రాజసంబునన్. ఉ. హరిశ్చ. 4. 21.

విశే. సంతోషకరము.

చం. చలువలు గట్టి చన్నుల హుషారుగ గంధములందికప్పురం, బలరెడి ముత్తెపుం బరణులంది ... కువల 1. 85.

సీ. చిగురాకు తెగసొరు వగరాజులు హుషారు వగ మీఱు రత్నాలవహి గుడార్లు. కృష్ణ 8. 75.

హుసి వి. యుద్ధాసక్తి యందగు ధ్వని కనుకరణము.

వ. తమకంబుల గమకింపుచు హురుమత్తున దూఱి యంపఱల పరంపరల వెంపరలాడిన హుసియని దొందడిని పుళిందులు కలకుమీఱి చులుకు చూపులు చూచి. ప్రబంధ. 7. 88,

హుసివోవు = ఉసివోవు. అ. క్రి. వ్యర్థమగు; తప్పిపోవు.

చం. కొలుచు సమగ్రభంగి నొవఁగూడ దివాణపు వారిచేతికాఁకలు హుసి వోవఁగాఁ గలవు కాల

మెఱుంగక .... శోభిసుసుగు చెక్కిళ్లు మజేసలి పిల్లలవంగ నచ్చుటన్. శుక. 2. 406.

హుహువు సం. వి. ఉ. పుం. ఒక గంధర్వుఁడు.

హూ

హూ^{1} అవ్య. వేత్రహస్తులు చేయు హెచ్చరిక.

శా. ఓహో భైరవ నీలరుద్ర నిలు సాహో వీరభద్రేశ తుం,భా! హూ హూకు నికుంభ యంచు పగి సమ్మర్దంబు వారించుచున్. వరాహ. 11. 9.

హూ^{2} వి. ఆవులించుట యందలి ధ్వని విశేషము.

సీ. ఒదిగిలి కనునిచ్చి హూయని బిట్టావులించి కొండొక చేటి వేచి నీల్గి. భార. ఆర. 7. 45.

హూడము సం. వి. అ. పుం. పొట్టేలు.

హూణము సం. వి. అ. పుం. 1. దేశవిశేషము 2 ఒక విధమైన బంగారు నాణెము,

హూణుఁడు సం. వి. అ. పుం. 1. విదేశీయుఁడు. 2. అనాగరకుఁడు. 3. పర్షియాదేశములోని యొక జాతి జనుఁడు, 4. ఆంగ్లేయుఁడు.

హూతము సం. విణ. (అ. ఆ. అ.) పిలువఁబడినది వి. అ. న. పిలుచుట

హూతి సం. వి. ఇ. స్త్రీ. పిలుపు, ఆహ్వానము.

హూరవము సం. వి. అ. పుం. నక్క.

హూహువు సం. వి. ఉ. పుం. 1. ఒకానొక దేవగాయకుఁడు. 2. గంధర్వుఁడు.

హూహూ వి. చలిబాధ యందగు ధ్వని కనుగుణము.

సీ. జనులు హూహూయను చలివేళఁ గుత్తుక బంటి తోయముల లోపల వసించి. భాగ. 4. 614.

హృ

హృచ్ఛయము సం. వి. అ. పుం. 1. ప్రేమ. 2. ఆత్మ. 3. అంతరాత్మ.

హృచ్ఛయుఁడు సం. వి. అ. పుం. మన్మథుఁడు.

హృణి సం. వి. ఇ. పుం. 1. కోపము. 2. మండుట.

హృణీ(ణి)యు సం. వి. ఆ. స్త్రీ 1. నింద. 2. జాలి. 3. సిగ్గు.

హృతము సం. విణ. (అ. ఆ. అ.) 1. గ్రహింపఁబడినది. 2. హరింపఁబడినది. 3. ఆకర్షింపఁబడినది. 4 ఆమోదింపఁబడినది. వి. అ. న. భాగము.

హృతస్తంభము సం. వి. అ. పుం. హృదయ పక్షవాతము.

హృతి సం. వి. ఇ. స్త్రీ. 1. హరణము. 2. నాశము.

హృత్తు సం. వి. త్. పుం 1. హృదయము. 2. రొమ్ము. 3. ఆత్మ 4. అంతస్సారము.

హృత్వ సం. వి. న్. పుం. 1. జాలరి. 2. శివుఁడు.

హృత్సారము సం. వి. అ. పుం. ధైర్యము.

హృదయంగమము సం. విణ. (అ. ఆ. అ.) 1. మనోహరము. 2. అందమైనది. 3. సమ్మతమైనది. 4. ప్రియమైనది 5. ఇష్టము. వి. అ. న. పుం ఉచితభాషణము.

హృదయగ్రహము సం. వి. అ. పుం. హృదయమాంద్యము.

హృదయజుఁడు సం. వి. అ. పుం. కొడుకు.

హృదయదీపకము సం. వి. అ. పుం. గోపదేవుడు రచించిన వైద్యశాస్త్ర నిఘంటువు.

హృదయపురుషము సం. వి. అ. పుం. గుండెకొట్టుకొనుట.

హృదయప్రమాథి సం. విణ. (న్. నీ. న్.) హృదయమును గలఁచునది.

హృదయప్రస్తరము సం. విణ. (అ. ఆ. అ.) క్రూరమైనది.

హృదయమిచ్చు మి. అ. క్రి. (హృదయము+ఇచ్చు) మనసిచ్చు; రహస్యమెఱిగించు.

కం. నీతి గణింపక జార, వ్రాతములకు హృదయమిచ్చి వర్తిలుటన్.... శుక. 3. 535.

హృదయము సం. వి. అ. న. 1. మనస్సు, ఎద 2. ఆత్మ. 3. రొమ్ము 4. ప్రేమ. 5. అంతర్యము 6. అంతస్సారము. 7. శాస్త్రము. (ఆశ్వహృద

యము ఇత్యాదులు) 8. తత్త్వజ్ఞానము. 9. వేదము 10. కోరిక. 11. అహంకారము.

హృదయమునసెక్కు మి అ. క్రి. (హృదయమునకున్ + ఎక్కు.) ఇష్టుఁడగు, ప్రియుఁడగు, ప్రియమగు.

ఉ. అంబుధియల్లుకుట్టు మనయచ్చరజాతికి బావవేల్పు పి, తాంబరుఁడెట్టులట్లు హృదయంబునకెక్కె నితండటంచు... కకు. 1. 172.

హృదయరజ్జువు. సం వి. ఉ పుం క్షేత్రగణితములో మధ్యరేఖ.

హృదయసంఘట్టము సం. వి. అ పుం. హృదయస్తంభము.

హృదయసమ్మితము సం. విశ. (అ. ఆ. అ.) రొమ్ము బంటి.

హృదయాత్మము సం. వి న్. పుం. నారాయణపక్షి.

హృదయాళువు సం. విశ. (ఉ. ఉ. ఉ.) మంచి మనస్సుగలది.

హృదయోదంకము సం. వి. అ. పుం హృదయోచ్ఛ్వాసము.

హృదయ్యము సం. విశ. (అ ఆ. అ.) హృదయమునకుఁ బ్రియమైనది.

హృదావర్తము సం. వి అ. పుం శ్రీవృక్షకము, గుఱ్ఱము రొమ్మునందుగల సుడి.

హృది సం. వి. న్. న. మనస్సు, ఎద.

మ. హృదిచైతన్యముఁబొందఁ దెప్పిటి నిషాదేశుండు సంరబ్ధతన్, గదచేతఁగొని... ఉ. హరి. 3. 81.

హృది(దీ)కుఁడు సం. వి. అ. పుం. యాదవరాజు

హృదిస్పృశము సం. విశ. (శ్. శ్. శ్.) 1. హృదయమును తాఁకునది. 2 ప్రియమైనది. 3. సుందరమైనది. 4. సమ్మతము. (ఉక్తే హృదిస్పృక్కు.)

హృద్య సం. వి. ఆ స్త్రీ. 1. ఆఁడుమేఁక. 2. రక్తపాషాణము. 3. బుద్ధియనెడి యోషధి.

హృద్యగంధ సం వి. ఆ స్త్రీ మల్లెతీఁగ.

హృద్యగంధము సం. వి అ. పుం బిల్వవృక్షము. న. 1. సన్నజీలకఱ్ఱ. 2. లవణ విశేషము.

హృద్యము సం విశ ఆ ఆ అ,) హృదయంగమము. వి అ న పుం తెల్లజీలకఱ్ఱ. పుం వశీకరణవేదమంత్రము.

హృద్వంటకము సం వి అ. పుం కడుపు.

హృల్లాసము సం. వి. అ. పుం. 1. ఎక్కిలి. 2. చింత.

హృల్లేఖ సం వి. ఆ. స్త్రీ. 1. చింత. 2. మాయాబీజము. (హ్రీమ్ అనునది) 3. ఇష్టార్థమందలి యుద్యోగము.

హృల్లేఖము సం. వి. అ. పుం. 1. జ్ఞానము. 2. వివేకము. 3. గుండెనొప్పి. 4. తర్కము. 5. ఊహ.

హృషి సం. వి. ఇ. పుం. స్త్రీ. 1. సంతోషము. 2. తృప్తి. 3. వైభవము. ఇ. పుం. అసత్యవాది.

హృషితము సం. విశ. (అ. ఆ. అ) 1. సంతోషించినది. 2. పులకించినది. 3. ఆశ్చర్యము నొందినది. 4. వంగినది. 5. నిరాశచెందినది 6 నిర్మలమైనది 7. ప్రోత్తది. 8. కవచితరము. 9. కుంఠితము.

హృషీకము సం వి. అ. పుం. న. ఇంద్రియము.

హృషీకేశుఁడు సం. వి. అ. పుం 1. విష్ణువు. 2. కృష్ణుఁడు.

హృషుఁడు సం. విశ. (ఉ ఉ ఉ.) 1. సంతోషించినవాఁడు. 2. అబద్ధము చెప్పువాఁడు. వి ఉ. పుం. 1. అగ్ని. 2. సూర్యుఁడు. 3. చంద్రుఁడు.

హృష్టము సం. విశ. (అ. ఆ. అ.) 1. సంతోషించినది. 2. పులకించినది. 3. మొక్కవోయినది. 4. కఠినము 5. ఆశ్చర్యము పొందినది.

హృష్టి సం. వి. ఇ. స్త్రీ. 1. సంతోషము. 2. సౌఖ్యము 3. గర్వము. 4. అజ్ఞానము.

హృష్టియోని సం. వి. ఇ. పుం. అర్ధనపుంసకుఁడు,

హె

హెగ్గడి వి. 1. అంతఃపురమందలి కావలివాఁడు.

సీ. తగువాహావముల వంతఃపురకాంతలనిడిదిద్దువైపించు హెగ్గడులును. కళా. 8. 29.

ద్వి. కడిఁది హెగ్గళ్ళు హెగ్గడికత్తియలును, బడి బడి వడిబరాబరి సేయుచుండ. అ.మ.క. 5. 241. పా. 24. పం., యయా. 4. 154.

2. అంతఃపురపు కావలికత్తె. (శ.ర.) 3. నపుంసకుఁడు.

ద్వి. ఎందుండి వచ్చితిరేమని యవఁడు, మంచుఁడో జడుఁడో సోమరియొ హెగ్గడియొ. ద్వి. పరమ. 4. 281. పా.

హెగ్గడికత్తె(త్తియ) వి. (హెగ్గిడి+కత్తె) అంతఃపురపుఁ గావలికత్తె.

గీ. ఒక్కనాఁ డంతిపురమున నుదుటవిగువు, గబ్బిగుబ్బెతగము లూడిగములు సలుప, రాజవర్త్మ పరాకజారమున దొరలు, కాచినారని హెగ్గడికత్తె దెలుప. కువల. 2. 3.

గీ కలిగివవియెల్ల నేర్పుతోఁ దలిరుబోండ్లు, కడఁగ మ్రోయింప హెగ్గడికత్తె లరిది, పైఁడికోలలు పూనివే పదఁడటంచుఁ, బల్లకీముందఱను బరాబరులు సేయ యయా. 5. 158.

హెగ్గడికాఁడు వి. (హెగ్గడి+కాఁడు.) అంత.పురరక్షకుఁడు. (శ.ర.)

హెగ్గడీఁడు వి. (హెగ్గడి+ఈఁడు) హెగ్గడికాఁడు.

గీ. అతఁడు తెచ్చిన రత్నభూషాంబరాదు, లందుకొన హెగ్గడీలతో నావతిమ్ము, సత్య. సాం. 4.

హెగ్గాళె వి. వాద్య విశేషము.

ది... తప్పెటఁ జిత్రగతులవాయింప. గాళెలుమించు హెగ్గాళెలు సన్న, గాళెలు రొఁతు లగ్గలముగా మొఱయ. అ.మ.క. 4. 198. పా. 28 పం.

హెచ్చరించు = ఎచ్చరించు. స. క్రి. (√హెచ్చు.) 1. ప్రోత్సహించు. పురికొలుపు.

చం.... విక్రయింపఁగా, గలరణశూరులైన యవిశారుల వీరుల హెచ్చరించి... ఉ.రా. 4. 272.

2. అవధానమును దెలుపు.

మ... నలుమోమయ్య హుటాహుటిన్ గదలెఁ జెంతంజేరి జేజేలరా, యలు సాహోయని హెచ్చరింప... దశా. 2. 67.

వ... ఇదిగో వ్రేసెదఁ దప్పించుకొమ్మని హెచ్చరించుచు... ఉ. రా. 3. 246.

హెచ్చరిక = ఎచ్చరిక. వి. (√. హెచ్చు) 1. అవధానము, జాగరూకత.

ఉ. ఇచ్చట మేము వేఱమఱియెవ్వరి తోడను మాటలాడఁగా, వచ్చెద మచ్యుతాత్మజ దివస్పతి పంపున గృష్ణుపాలికిన్, వచ్చి యతండు వీడ్కొలుప వారల యుద్ధఱ యాజ్ఞలున్ గడున్, హెచ్చరికన్ ధరించి యుపు డేఁగెడు లాగిది యొక్కచోటికిన్. ప్రభా. 2. 44.

గీ. నెరసి వేపాకు పురుటింట నెరయఁజెక్కి, హెచ్చరిక గల్గియుండరె యింతులార. ఇందు. 2. 5.

2. ప్రభువుల యవధానమునకై వేత్రధరు లుపయోగించు మాట.

గీ. పసిఁడిబెత్తుల వారిరుదెసలఁ గ్రమ్మి, జతవదేవ పరాకు హెచ్చరికయనుచుఁ, గరము వేడుకతో బరాబరు లొనర్ప. రసిక. 1. 80.

చం. హారిహాయవహ్నిసారి దమజాధిపువాయుకుబేరశంకరుల్, నరనతగొల్పు మ్రొక్కులిడి స్వామిపరా కవధారు దేవ హె, చ్చరిక యటంచుఁ గంచుకులు సారెకు సూరెల నుగ్గడింపఁగా... దశా. 1. 233.

హెచ్చరికించు = ఎచ్చరికించు. (చి. ని., శ. ర.)

హెచ్చించు స. క్రి. (√హెచ్చు) పెంచు, అతిశయింపఁజేయు.

సీ. సంజీవకునితోడి సఖ్యంబుపై వచ్చె హెచ్చించి యాపదఁదెచ్చుకొంటి, నొంటపాటున నాతఁ డొకనాడు నాతోడ నోడక నీసుద్దు లుగ్గడించి. వేం. పంచ. 1. 369.

హెచ్చిరిల్లు(లు)=ఎచ్చిరిల్లు. అ. క్రి. (√. హెచ్చు.)
1. విజృంభించు.

చం. తన తనువెల్ల దాచికొని దక్షిణమారుత చోర కుండు పే,ర్పువఁ జనుదెంచి కావిఁగొనియో వన దేవత హెచ్చిరిల్లి కో, యన వెనుబోటుఁగూఁత విడువట్టిగతిన్ వినవయ్యె వింటివే, యనుపమగాత్రి కోకిలకులాకులకేళికుహూకుహూధ్వనుల్. కువల. 8. 124.

2. వర్ధిల్లు, అధికమగు.
కం. ఆమగువమోముతోడను, నేమిటనో హెచ్చిరిల్లి హిమకరుఁ డోకనాఁ, డేమో పోలువఁటయికం, దామర కాఁబోలుదువన దైవమునగదే. రాజ. చ. 2. 179

కం ఆట కొంతకాల మరిగిన, నటవాఁడు సుమంతునకు మహైశ్వర్యంబు, త్కటమై గడియకుడుకుని, రటువలె హెచ్చిరిలి రాఁగ నతిమత్సరుడై. సారంగ 3. 128.

హెచ్చిల్లు(లు) = ఎచ్చిల్లు. అ. క్రి. (√హెచ్చు.) అతిశయించు, పెంపొందు.

చం. అలరుచుఁ గేకయాధిపతి యంపిన గార్గ్యునికిన్ వినీతి హె, చ్చిల నెదురేఁగి... ఉ. రా. 8. 153.

కం. నిలిచి దగదీర్చుకొని హె, చ్చిలుకోపముతోడ నింతజేసిన దీనింద, లవ్రచ్చుక మ్రింగెదను... శుక. ౩. 113

హెచ్చు=ఎచ్చు. అ. క్రి. 1. అతిశయించు, మించు.

సీ. అరవిందముల కచ్చులడఁగించుటకి హెచ్చునాయతంబగు కన్నుదోయితోడ. ఆము 1 12.

గీ. అంతమాగధ వైతాళికాతిమంజు, లారవంబుల మేల్కని హరివరంపుఁ, బెంపునఁ దదాస్యకళ హెచ్చి సొంపుమీఱు, ననుచు ముమ జూచెనా నెల యపుడు క్రుంకె రా.వి. 1. 78.

కం. వారు శివద్రోహులుగద, యీరసమునశైవమతము హెచ్చఁగ రాదం. చేరీతినైనఁ జెఱుతురు... శుక. 3. 72.

2 ఉద్రేకించు.

ఉ. ఏనయి యొన్నడైనఁ దమి హెచ్చినచోఁ దనుజేరి యొంతప్రా, ద్దైనఁ బదంబులొత్త క్షణ మప్పటికేమి ఘటించుఁ గోరికల్. దశా. 3. 25.

చం... తమి హెచ్చువొచ్చె మె, య్యెడలను తేనిబల్ హాయలు నిమ్ముగ గోరుచుఁజాలఁ బ్రోడలై యడరెడు గొల్లకన్నె లహహా తొలుబాముల నేమి నోచిరో. నీలా. 1. 108.

3. విజృంభించు.

ఉ. కాఁక నెదిర్చి సంగరముఖంబున హెచ్చిన రాజ వంశమున్; గూఁకటివేళ్లతోఁ బెఱికి గోత్రవధంబున జేసినట్టియా, ప్రేకపుఁగిడుగాక ప్రజవేచ దలంచిన గోరుచుట్టుపై, రోఁకటిపోటుచందముగ రోసి జనుల్ నను జూచి తిట్టరే జై. భా. 1. 64.

విణ. అధికము.

గీ. ఇచ్చు మెచ్చు, దెచ్చు హెచ్చుగ ద్రావిడ దేశ మధిప దశా. 1. 113

వి. గొప్పతనము, ఆధిక్యము.

చం. మొనలకు హెచ్చుగా మనము మున్నగడంగినఁ గాక శత్రులం, గనుగొని యిట్టు లొఁడొను మొగంబులు మూచుచున్నఁ బోవునే భార విరా. 4. 111.

కం. కావున వారల నటనా, ప్రావీణ్యము హెచ్చుగుందుఁ బ్రకటించుటకై, దేవరఁ దోడ్కొని రమ్మని దేవేంద్రుఁడు పనిచె... విక్ర. 2. 78.

సీ. అధరంబు బింబంబు నగలించులే హెచ్చు శుక రాజ తుండవిస్ఫురణఁ బొదల. దశా. 2. 269.

హెచ్చుకంటిదొర వి. (హెచ్చు+కన్ను+దొర) శివుఁడు, ముక్కంటి.
విశాలచాపది హెచ్చుకంటిదొర నేదివప్రోడ
పొచ్చెము లెంచకపూలువిలుకాఁడ. ప్రబంధ. 246.

హెచ్చుకుండాడు అ. క్రి. (హెచ్చు+కుందు+ఆడు) ఎక్కువతక్కువలాడు వివాదపడు;

సీ. నిష్ప్రతీపంబైన నిష్ప్రతాపంబుతో హెచ్చుకుం డాడె కీజ డవేఁడి. నైష. 8. 91.

స. క్రి. తృణీకరించు, ఇంచుమించులాడు.

వ. కొందఱిచ్ఛావతులు ప్రియుఁడు తమకునేమి యిచ్చిన మెచ్చక హెచ్చుకుందాడుదురు. కాశీ. 2. 73.

హెచ్చుకుందు విశే. (హెచ్చు+కుందు) ఎక్కువ తక్కువ.

గీ. ఏల వదరెదు నీకును హెచ్చుకుందు, మాటలకు నెంత యున్నాళ్లు మాకు లేని, వటువు నడురేయి యొందుండి వచ్చెఁ జెపుమ. విప్ర. 5. 57.

హెజ్జిజ్జి వి. ముప్పది రెండు నపుంసక రాగములలో నొకటి. (సంగీ)

గీ. .... హెజ్జిజ్జి నీలాంబరియు ననంగఁ, బొసఁగు ముప్పదిరెండు నపుంసకములు. హంస. 5. 12.

గీ. ... నాట, జౌళిదేశాక్షి తోడి వరాళి శ్రీవ,రాళి హెజ్జిజ్జి కేదారగౌళపాడి. ప్రబంధ. 96.

హే

హే అవ్య. పశ్వాదులను ద్రోలుట యందగు ధ్వని కనుకరణము.

శా. ....వల్లెత్రా, డెంతేఁ గైకొని హే యటంచు గదియన్ హేలావినోదంబువన్. దశా. 9. 16.

హేక్కా సం. వి. ఆ. స్త్రీ. ఎక్కిలి.

హేజీబు వి. మంత్రి.

గీ. జిష్ణుతో మాటలాడ హేజీబు నమతు, రార తిప్ప నృపాల ఖావాసి నిహాతు, లైనయల హిందు ఖాన సేనాధిపతులు, సిండిసురపట్టనము చెంతదండు విడిసి. కువల. 1. 33.

గీ. ఉభయకటముల శ్రీముద్రలూర్ధ్వపుండ్ర, సంగతాంగార నవయవకారలోహి, కాకతశ్రీల హేజీబులపుడు వచ్చి, రగణితస్థితి సాహేబు వగరి కడకు. రా.వి 5. 35

సీ. రాయబారము వచ్చెనా యిత్తటి నయోధ్యకింద్రు హేజీబులం దెవ్వఁడైన. చం. రా. 4. 83.

హేజుబారి వి. (హిం.) రాయబారి.

గీ. ఇట్లు గనుఁగొన్న మన్నినిహేజుబారి, కప్పరాసుల యొకిమీఁదు చెప్పరాని, మెప్పురాఁ గప్పరపు వీడ్య మప్పు డొసఁగి, కుశల సంప్రశ్న మొనరించి కుతుక మొదవ. రంగా. 3 115.

హేతము సం. వి. అ. పుం. 1. ఆటంకము. 2. హాని, గాయము, 3. కలఁత.

హేడజము సం. వి. అ. పుం. 1. కోపము. 2. అసంతృప్తి.

హేడము సం. వి. అ. పుం. అపమానము.

హేడాబు(వు)కుఁడు సం. వి. అ. పుం. అశ్వవ్యాపారి

హేడుఁడు సం. వి. అ. పుం. అంతఃపురపుఁ గావలివాఁడు. విణ. మూర్ఖుఁడు.

హేతి సం. వి. ఇ. స్త్రీ. 1. ఆయుధము. బాణము. 2. దెబ్బ, గాయము. 3. సూర్యకిరణము. 4. వెలుతురు. 5. మంట, 6. పనిముట్టు. 7. లేఁతమొలక.

హేతుకము సం. వి. అ. పుం. 1. కారణము. 2. సాధనము, పనిముట్టు.

హేతుదుఁడు సం. వి అ. పుం. తార్కికుఁడు.

హేతుదుష్టము సం విశే. (అ. ఆ. అ.) అయుక్తము, న్యాయవిరుద్ధము.

హేతుదృష్టి సం వి. ఇ స్త్రీ. భగవంతుని యస్తిత్వవిషయమును సందేహించు స్వభావము.

హేతుమంతము సం. విశే. (త్. తీ. త్.) కారణము కలది. వి త్. న. కార్యము.

హేతుమన్నిగదము సం. వి. అ. పుం. హేతువును సూచించు వేదవచనము.

హేతువాదము సం. వి. అ. పుం. 1. వివాదము. 2. కపటము. 3. భగవంతుని యస్తిత్వమును సందేహించుచుఁ గావించు వాదము.

హేతువాది సం. వి. న్. పుం. 1. తర్కించువాఁడు. 2. దేవుని యునికిని సందేహించువాఁడు.

హేతువు సం. వి. ఉ. పుం. 1. కారణము. 2. ఉద్దే

కము. 3 సమూలము. 4 సాధనము 5 తర్కము 6. హేతువాదము. 7. ఒక యలంకారము 8. ప్రేరణక్రియకుఁ గర్త. 9. మూల కారణము (బౌద్ధ. . 10. బాహ్యప్రపంచము. ఇంద్రియములు (పాశుపతులమతము) 11. విధము 12. వెల, మూల్యము.

హేతుశాస్త్రము సం. వి. అ. న. 1 తర్కయుక్తముగా రచింపఁబడిన గ్రంథము. 2. శ్రుతిస్మృతుల ప్రమాణమును నిరసించు గ్రంథము.

హేతుహేతుమద్భావము సం. వి. అ. పుం. కార్య కారణములకుఁ గల సంబంధము.

హేత్వవధారణము సం. వి. అ. న. (నాటక) తర్కించుట, హేతువాదము,

హేత్వాభాసము సం. వి. అ. పుం. మిథ్యాహేతువు. (1. సవ్యభిచారము, అనైకాంతికము. 2. విరుద్ధము 3. అసిద్ధము. 4. సత్ప్రతిపక్షము. 5. బాధితము. అని యిది అయిదు విధములు.)

హేమ సం. వి. ఆ. స్త్రీ. 1, భూమి. 2. అందకత్తె.

హేమంతనాథము సం. వి. అ. పుం. వెలఁగచెట్టు.

హేమంతము సం. వి. అ. పుం న. మార్గశీర్ష పుష్యమాసములతోఁ గూడిన ఋతువు.

హేమంతి సం. వి. ఈ. స్త్రీ. శీతకాలము.

హేమకందలము సం. వి. అ. పుం. పగడము.

హేమకము సం. వి. అ. న. బంగారము.

హేమకింజల్కము సం. వి. అ. న. నాగకేసర పుష్పము.

హేమకూటము సం. వి. అ. పుం. ఒక పర్వతము.

హేమకేతకి సం. వి. ఈ. స్త్రీ. స్వర్ణకేతకి, పచ్చపూమొగిలి.

హేమకేలి సం. వి. ఇ. పుం. అగ్ని.

హేమకేశుఁడు సం. వి. అ. పుం. శివుఁడు

హేమగంధిని సం. వి. ఈ. స్త్రీ. రేణుకయను సువాసనా ద్రవ్యము.

హేమగౌరవము సం వి. అ పుం అశోకవృక్షము.

హేమఘ్నము సం. వి అ. న. సీసము. (లోహము)

హేమఘ్ని సం. వి. ఈ. స్త్రీ. పసుపు.

హేమచంద్రుఁడు సం. వి. అ. పుం. 1. ఇక్ష్వాకుని మనుమఁడు. 2 ఒకజైన నిఘంటుకర్త.

హేమజ్వాలుఁడు సం. వి. అ. పుం. అగ్ని.

హేమతరువు సం. వి ఉ. పుం. ఉమ్మెత్తచెట్టు.

హేమతారము సం వి. అ న మైలుతుత్తము.

హేమదుగ్ధ(క)ము సం. వి అ. పుం మేడిచెట్టు

హేమధాన్యకము సం. వి. అ. పుం. ఒకటిన్నర మాషముల తూనిక.

హేమపక్షము సం. విశే. (అ. ఆ. అ.) బంగారు ఱెక్కలు కలది. వి. అ. పుం బంగారుటొడ్డాణము.

హేమపుష్ప(క)ము సం. వి. అ. పుం 1. అశోక వృక్షము. 2. లోధ్రవృక్షము. 3. చంపకవృక్షము. న 1. అశోకపుష్పము. 2. మందార పుష్పము.

హేమపుష్పిక సం. వి. ఆ. స్త్రీ. 1. చేమంతిపువ్వు. 2 పచ్చ అడవిమొల్ల.

హేమపృష్ఠము సం. విశే. (అ. ఆ. అ.) బంగారు పూఁత పూసినది.

హేమమాక్షికము సం. వి. అ. న. అగ్నిశిల.

హేమమాల సం. వి. ఆ. స్త్రీ. యమునిభార్య.

హేమమాలి సం. వి. న్. పుం. సూర్యుఁడు.

హేమము సం, వి. అ. న. 1. బంగారము. 2. ఉమ్మెత్త (వృ. వి.). పుం. నల్లనిరంగగల గుఱ్ఱము. న్. న. 1. బంగారము. 2. జలము. 3. మంచు. 4. ఉమ్మెత్త. 5. కేసరపుష్పము. 6. శీతకాలము.

హేమయూథిక సం. వి. ఆ. స్త్రీ. హేమపుష్పిక, చేమంతి

హేమరాగిణి సం. వి ఆ. స్త్రీ. పసుపు.

హేమరేణువు సం. వి. ఉ. పుం. త్రసరేణువు.

హేమలము సం. వి. అ. పుం. 1. ఒరిపిడిరాయి. 2. కొండ.

హేమలుఁడు సం. వి. అ. పుం. అగసాలెవాఁడు.

హేమవ(బ లము సం. వి. అ. న. ముత్యము.

హేమశంఖుఁడు సం. వి. అ. పుం. విష్ణువు.

హేమసారము సం. వి. అ. న. మైలుతుత్తము.

హేమసూత్ర(క)ము సం. వి. అ. న. ఒకవిధమైన కంఠహారము.

హేమాంగము సం. విశే. (అ. అ. అ.) సువర్ణ వికారమైనది. వి. అ. పుం. 1. సుమేరు పర్వతము. 2 సింహము. 3. చంపకవృక్షము.

హేమాంగుఁడు సం. వి. అ. పుం. 1. గరుడుఁడు. 2. బ్రాహ్మణుఁడు, విష్ణువు.

హేమాద్రి సం. వి. అ. పుం. 1. సుమేరుపర్వతము. 2. చతుర్వర్గచింతామణికర్త.

హేమాహేమీ ము లు విశే.బ. అధికులు, గొప్పవారు, పూజ్యులు.

శా. మాహాత్మ్యంబులు తేజముల్ విభవసంపత్తుల్
విమర్శింపఁగా, నోహో భేదములేదు నిందుసభలో
నొక్కింత మాత్రంబు హే, మాహేమీలు ఘటా
ఘటీలతిరథుల్ మాంధాత లీసాములే, లాహిసాధిక
ఖావముల్ తడవరాదంచున్ వితాకుండనై.
వరాహ. 11. 9.

కం. మదమొదవు కోడెవిటులకు. హృదయపుటాం
తరములోన హేమాహేమీల్, పదివేలమన్మథులుపు,
ట్టుదు రాసీమాటికుచ పటుత్వముగన్నన్. హంస.
1. 212.

సీ. బహుత వన్యులఁ దెల్పుపట్ల హేమాహేములను
పల్కు పూజ్యార్థ మగుచునుండు. ఆం భా. 3. 16

హేమాహ్వము సం. వి. అ. పుం. 1. వవవంచక వృక్షము 2. ఉమ్మెత్త. (వృ. వి.)

హేమించు సం. అ. క్రి. బంగారమగు (శ.ర.) స. క్రి. బంగారముచేయు.

మ. ఇలఁద్రవ్యున్ నిధివాంఛ ధాతువితతుల్
హేమింప నూఁదున్ మహీ, శులఁగొల్చున్ ......
మల్ల. వైరాగ్య. 3.

హేమ్నుఁడు సం. వి. అ. పుం. బుధుఁడు.

హేమ్యము సం. విశే. (అ. అ. అ.) సువర్ణవికారమైనది.

హేయము సం. విశే. (అ. అ. అ.) విడువఁదగినది

హేరంబము సం. వి. అ. పుం. మహిషము.

హేరంబహట్టము సం. వి. అ. పుం. ఒకదేశము.

హేరంబుఁడు సం. వి. అ. పుం. 1. గణేశుఁడు, 2. ప్రగల్భవచనుఁడైన నాయకుఁడు.

హేర(రి)కుఁడు సం. వి. అ. పుం.. గూఢచారి.

హేరము సం. వి. అ. న. 1. కిరీటము. 2. పసుపు. 3. దయ్యపుమాయ.

హేర(రా)వళి వి. పొడవన్నెకోక. (శ.ర.)

హేరాళి వి. హింసించుట, ఉపద్రవపెట్టుట.

ఉ. రాముఁ డనఁగఁ జెప్పుము ధరాసురుఁడో జమ
దగ్నిపుత్రుఁడై, సోమకిరీటికిన్ శరణు చొచ్చి
గుహుండును దానుగూడి పో, రాములతోడనుం
బరశురాముఁడనన్ విలువిద్యనేర్చి హే, రాముల
దండ్రి నాఁటిరిపులందున మాడినయట్టి రాముఁడో.
భల్లా. 2 (శ.ర.)

హేరాళము=ఏరాళము. విశే. (క. హేరాళ, త. ఏరాళమ్. తు. ఏరాళ.) 1. అధికము. మిక్కుటము.

కం. పీలని వలలొడ్డిరి హే, రాళముగా లోకపాల
రమణులు మృగయా, లీలఁ గనుఁగొనఁగఁ జేసిన,
జాలక జాలములుగల దిశాభిత్తులనన్. వరాహ.
4. 74.

2. నిరాతంకము, అడ్డులేనిది.

కం. సారమతి దక్షవాటిక, తూరుపు గవనింబ్ర
సిద్ధితో వసియించున్, హేరాళక్రీడాసం, చారిణి
నూకాంబ భక్తజన రక్షణకై. భీమ. 1. 100.

(ఈ ప్రయోగమునుబట్టి శ.ర. దీనిని తత్సమముగా గ్రహించెను. కాని సంస్కృత నిఘంటువులలో నీ పదము కానరాదు, శ్రీనాథుఁ డచ్చటచ్చట దేశ్య పదములను సిద్ధసమాసములలోఁ జొప్పించుట కలదు. కన్నడ తమిళములందును హేరాళ, ఏరాళ పదములు కలవు. కావున నిదిదేశ్యముగా

గ్రహింపఁబడినది. చూ. కైవారము.)

హేరికుఁడు సం. వి. అ. పుం. వేగులవాఁడు.

హేరుకుఁడు సం. వి. అ. పుం. శివకింకరుఁడు. 2. గణేశుఁడు. 3. బుద్ధుఁడు (చక్రసంబరుఁడు). అ. న. శివలింగము

హేల సం. వి. ఆ. స్త్రీ. 1. అవమానము 2. ద్వేషము. 3. శృంగార విలాసము. 4. ఆనందము 4. సంభోగేచ్ఛ. 6. సౌలభ్యము. 7. వెన్నెల. 8. విరామము (సంగీ).

హేలంబి సం. వి. ఆ. స్త్రీ. ఒకమూలిక.

హేలనము సం. వి. అ. న. 1 అనుమానించుట 2. విలాసముగా వినోదించుట.

హేలావంతము సం. విశే. (త్. తీ. త్. 1. అంతుకొ భావముతోఁ గూడినది. 2. చులకనగాఁ జూచునది.

హేలావృకుఁడు సం. వి. అ. పుం. అశ్వవర్తకుఁడు.

హేలి సం. వి. ఇ. పుం. సూర్యుఁడు. స్త్రీ. 1. శృంగార క్రీడ 2. ఆలింగనము. 3. పెండ్లి యూరేగింపు.

హే(హై)లిహిలము సం. విశే. (అ. ఆ. అ.) విలాసశీలమైనది

హేవాకము సం. వి. అ. పుం. అత్యంతాసక్తి (ఈ పదమును ఓష్ఠ్యా దార్వాచీన సంస్కృత కవులు ప్రయోగించిరి. ఇది పారసీక పదమో ఆంధ్రపదమో యై యుండునని, ఆప్త.ని. ప్రౌఢిమ అని శ. ర.)

కం. స్థావర రాజతనూభవ, యావేళన డాయవచ్చె నభవుని సేవాహేవాక ప్రౌఢిని ... హం. 3 67.

కం. రేవాతరంగశీకర, సేవాహేవాకపాక శిశిర మరుత్ప్రస్తావపరికంప్యమానజ, టావళి యగు చతఁడు వింధ్య మల్లనఁ జేరెన్. కాశీ 1. 88.

హేవాకి సం. విశే. (న్. నీ. న్.) అత్యాసక్తి గలవాఁడు.

హేవానకము సం. విశే. (అ. ఆ. అ.) 1. అధికమైనది 2. నిశితము.

హేషము సం. వి. ఆ. స్త్రీ. అ. న. గుఱ్ఱపు సకిలింపు.

హేషి సం. వి. న్. పుం. గుఱ్ఱము,

హేషించు సం. అ. క్రి. (గుఱ్ఱము) సకిలించు.

గీ. జన్మవేళన యాతఁ డుచ్చైశ్శ్రవంబు, భంగి హేషించెఁ బృథివి గంపంబు నొంద. భార. ద్రోణ. 5. 341.

హేషితము సం. వి. అ. న. గుఱ్ఱపు సకిలింపు.

హేహే అవ్య. బిగ్గఱగాఁ బిలుచునపుడు సంబోధనకై వాడు పదము.

హై

హై అవ్య. సంబోధనార్థకము.

హైడింబి సం. వి. ఇ. పుం. ఘటోత్కచుఁడు.

హైడింబుఁడు సం. వి. అ. పుం. ఘటోత్కచుఁడు.

హైతుకము సం. విశే. (అ. ఈ. అ.) హేతుసంబంధమైనది హేతువాదపూర్వకమైనది.

హైతుకుఁడు సం. వి. అ. పుం. 1 తార్కికముగా వాదించువాఁడు, 2. మీమాంసా సిద్ధాంతముల నవలంబించువాఁడు 3 విరుద్ధ మతావలంబకుఁడు.

హైమ సం. వి. అ. స్త్రీ. చేమంతి. (మల్లె)

హైమంతికము సం. విశే. (అ. ఆ. అ,) 1 చల్లనిది 2. హేమంతమునఁ బెరుగునది వి. న. పుం. ఒకవిధమైన వరి ధాన్యము (హేమంత ఋతువునఁ బండెడిది.)

హైమనము సం. విశే. (అ. ఆ. అ.) 1. చల్లనిది. 2 శీతకాలమునకు సంబంధించినది 3. శీతకాలమునఁ బెరుగునది. 4, స్వర్ణమయము. వి. అ. పుం. 1. మార్గశీర్షమాసము. 2. హేమంతర్తువు 3 శీతకాలమునఁ బెరుగు వరిధాన్యము (పుష్టికము)

హైమము సం. విశే. (అ. ఆ. అ.) 1 చల్లనిది. 2 మంచు చేతఁ గలిగింపఁబడినది. 3. బంగారువన్నె గలది. వి. అ. న. మంచు, తుషారము.

హైమముద్ర (ద్రిక) సం. వి. ఆ. స్త్రీ. బంగారు నాణెము.

హైమలము సం. వి. అ. న. పుం. హేమంతము.

హైమవతము సం. విశే. (అ. ఆ. అ.) 1. మంచుతో గూడినది. 2. హిమవత్పర్వతము నుండి ప్రవహించు నది. 3. హిమాలయము నందుండునది. వి. అ. పుం ఒక విధమైన విషము. న. భారత వర్షము. (ఇండియా)

హైమావతి సం. వి. ఈ. స్త్రీ. 1. పార్వతి. 2. గంగా నది. 3. ఒక యోషధి 4 గోధుమవన్నె ద్రాక్ష. 5. అవిసెచెట్టు. 8. త్రిఫలములలో నొకటి.

హైమి సం. వి. ఈ. స్త్రీ. చేమంతిపువ్వు. (మల్లె)

హైముఁడు సం. వి. అ. పుం. శివుఁడు.

హైయంగవము సం. వి. అ. న. 1. తొలినాఁడు చిలికి యెత్తిన యావు వెన్న. 2. అట్టి వెన్న కాఁచిన నెయ్యి. (ఇట్లే హైయంగవీనము.)

హైరణ్యకుఁడు సం వి అ పుం. అగసాలెవాఁడు.

హైరాను హిం విశే 1 ఎటు తోఁచని. 2. తొందర పడిన (శ. ర.)

హైరికుఁడు సం. వి. అ. పుం. చోరుఁడు.

హైసరే = **హాయిసరే.** అవ్య ప్రశంసార్థకము. సెబాసు.

సీ. హైసరే యతని పే రనిన మాత్రముననే కురు దేశ మేల్రాజుగుండెలదరె. కృష్ణ. 2. 45.

సీ. మందహాసంబుల యందంబు హైసరే సరిలేదు మెడకంట సరికినెందు. **వాల్మీ.** 2. 50.

హైహయుఁడు సం. వి. అ. పుం. యదువు ముని మనుమఁడు, కార్తవీర్యార్జునుఁడు. (బహు) హైహయ దేశము; ఆదేశమున నివసించు ప్రజలు.

హైహేయుఁడు సం. వి. అ. పుం. కార్తవీర్యార్జునుఁడు.

హా

హా విశే వృత్తి యందు హాన్ను శబ్దమునకు మీఁద వర్ణము లోపింపఁగా మిగిలిన రూపము. దీనికిఁ బరుష సరళములు పరంబు లగునపుడు నుగాగమం బగు. హాంగాశె, హాంబట్టు శ. ర.

హాంత వి పరిశ్రమము: నేర్పు.

సీ. ఇంపుసొంపుల క్రుమ్మరింపు మాటలు వీణ పలుకుల కక్షరాభ్యాస మొసఁగు, మందంపు నడపులు మాయూరగతులకుఁ బలుమాఱు తిన్నని ఫణితి. జూపు, సరసంపునాసిక సంపెంగ మొగ్గల కెక్కువ తక్కువల్ చక్కదిద్దుఁ, జొక్కంపు గుబ్బలు జక్కవ కవలకు దిట్టతనం బుపదేశమిచ్చు.

గీ. హాంతఁజాడుట వనవిహారోత్సవంబు, సలుపుట యుఁ బుష్ప వితతివాసనలు గొనుట, నెఱి సరసిఁ **గ్రీడలాడుట నెపములుగను, వలిన** సౌందర్య మింక నేమని వచింతు. అని. 2. 31.

హాంతకాఁడు వి (హాంత + కాఁడు) జెట్టిమల్లుఁడు

మ. ఉరుసంధ్యా తపశోణమృత్కలితమై యొప్పారు బ్రహ్మాండమన్, గరిడిన్ గాలవు హాంతకాఁడు చరమాగస్కంధముం జేర్చుని, బ్బరపున్ సంగడ మోయనన్ శశి డిగెన్. ప్రాగ్భూమి భృత్తైకతవే, తర బాహాగ్రపు సంగడంబనఁగ మార్తాండుండు దోఁచెన్ దివిన్. మనుచ. 3. 59.

హాంతకారి వి (√హాంత) జెట్టి, మల్లుఁడు.

గీ. జెట్టితండంబుతోడఁ జేపట్టి హాంత, కారిపెఱిచిన యట్టు లగ్గలిక విఱుతు. భార. విరా. 1. 81.

గీ. కవులు బుధులును గాయకుల్ గవనికాంద్రు హాంతకారులు దగువందు లుండునండ. మల్లుపు. 1 13.

సీ. గరిడిలో నెఱహాంతకారులై సాముల మీఱిన రాజకుమారమణులు. హంస. 2. 9.

విశే. 1. దృఢచిత్తురాలు, మనస్విని.

గీ. వారిలో వారిలోలకల్హారకమల, వనరటద్భృంగ గంగఁ జేకొనిరి సురలు, మారుని మిటారి చికటారి గౌరి యనెడు, హాంతకారి వరించె నయ్యంతకారి. చం. రా. 3. 4.

ఉ. అక్కట యెందుఁబోయెనొ యయారవు నంచుల ముద్దుగుమ్మయే, చక్కని డాఁగెనో కలికి జక్కవ లెక్కువ గుబ్బలాఁడియే, దిక్కున మన్నదో సొలుపు దేఱెడి చూపులహాంతకారియే, యిక్కువ నిల్చెనో యెఱవు నీనెడు చిల్కలకొల్కి దైవమా. కువల. 4. 96.

2. నేర్పరి.

సీ. అష్టభాషల యందు సాంధ్యంబు లేకుండు హొంతకారి కవీంద్రులొక్కవంక. కవలి. 1. 14.

హొంబట్టు వి. (హొన్ను+పట్టు) 1. బంగారు వన్నె గల పట్టు.

సీ. .... హొంబట్టు జిలుఁగు గెంటెంబుతోడ. మనుచ. 6. 102.

సీ. పటువులై హొంబట్టుబటువు లోయన నొప్పు రమ చమ్మదోయిఁ బాదములు నేర్చి. కళా. 2. 157.

సీ. పైఁగప్పుకొన్న హొంబట్టు దుప్పటి ... నీలా. 1 60.

2. పచ్చని పట్టుబట్ట.

మ. అనఘుల్ గన్గొనరోఁచు రాఘవుని యాథార్థ్యతత్త్వంబు భావించులీ, ల నధోవల్కల దర్శనాపహాసిమీలన్నేత్రుఁడై మున్నుగ, ట్టినహొంబట్టు సడల్పనేమి కొదవౌటైన్ గోటికందర్పమో, హాను నెమ్మోనికటంచు వాక్పతిసుతుం డార్తిన్ మంల్చెన్ మతిన్. చం. రా. 4. 60

సీ. బొమ్మంచు ముయ్యంచు పొప్పళిహొంబట్టు నుదయరాగము....

గీ. మొదలుగా వల్వలు ధరించి ముదితలపుడు. ప్రబంధ. 272.

వ. సన్నవలిపంబులును వెలిపట్టులును హొంబట్టులును... ద్వా. 3. 206.

హొనకా వి. దేశవిశేషము.

రగడ. సకలాతులుం దెలుపు చలికప్పడంబులును, హొంబొట్టు లోడీలు హొనకాదుకూలాలు. హంస. 5. 266.

హొనరు=ఒనరు. వి. పొందిక, ఒప్పు.

సీ. పెంపమీఱువసంత ఫేషువా హుజూరువనుండి చెలామణి హొనరుదెలుప....గీ. మదనుపాదుసహా దండు గదలెనపుడు. అని. 3. 19.

హొన్గుబ్బలి వి. (హొన్ను+గుబ్బలి.) మేరుపర్వతము, బంగరుకొండ.

సీ. వెలిబూదిపూఁత ప్రాఁబలుకుటందియలు హొన్గుబ్బలి సింగాణిగిబ్బ మావు. అచ్చ. రా. యు. 598.

హొన్నంచు వి. (హొన్ను+అంచు) బంగారు వలిపి గలయంచు.

ఉ....హొన్నంచు రథంబు బాఁగుబలియంచు వక్కిబులు ప్రోయనెక్కవన్. మనుచ. 5. 42.

సీ. ఒఱగంటమెఱుఁగెక్కు నొరయంగఁగల తెక్కు హొన్నంచుపక్కెర యుదుటుచూప. దశా. 266.

వ. మళువు తాప్తాకురాడంబులు పరంగిపీటలు చదరంగంబులు పగడసాలలు హొన్నంచు సురటులు. ప్రబంధ. 605.

హొన్నగరు వి. హొ. అనా. (హొన్ను+నగరు) బంగారు నగరు; రాజగృహము.

చం. పగడపుఁజాయజాజు నినుపంగనుపట్టు విదేహరాజుహొన్నగరునకుం బరిష్కృఁణ నాటిక లేటికి మాటిమాటికిన్. చం. రా. 3. 113.

హొన్ను=పొన్ను. వి. (దీనికి వృత్తియందు వికల్పముగఁ దొలియచ్చుమీది వర్ణములకు లోపమును బరుషసరళములుపరమైనచో నుగాగమంబునుగల్గును (ఉదా. హొంబట్టు, హొంగట్టు) 1. సువర్ణము, బంగారము.

వ...పదాఱువన్నెహొన్ను పనులన్ జూడన్ జూడ... ఉ. రా. 3. 62

2 బంగారునాణెము, వరహా.

ద్వి ఒడిలోనఁ బట్టిన హొన్నులమూట, పొడవు నూతిని బడిపోయిన యట్లు, ద్వి. తి సా. 1. 84. పా. 8 పం,

గీ ఉంగరంబులు కెంపులముంగరయును, మొదలుగల సొమ్ములనువాల్చి మురిపెమర, దిరుగుచును విట కోటులధృతి గలంచి, హొన్నలు గడితు మరునాన చిన్నదాన. చంద్ర. వి. 2. 19.

విశ. మనోహరము, అందమైనది.

వ ...పచ్చికపట్టుల హొన్నగు విన్నావ కేవ వేలు

రాచెలులవిడిదలును.... అచ్చ. భా. 3. 38.

హొన్నుగట్టు వి. (హొన్ను+గట్టు) బంగరుకొండ. మేరుపర్వతము.

సీ. పట్టపేనుంగు లాట్టాశ్వములు హొన్నుగట్టుల మెచ్చని ఘనరథములు. ఉ. రా. 5. 87.

హొన్సరిగె వి. (హొన్ను+సరిగె.) బంగరుజరీ

మ...రాసుతుఁడు దోడ్తో సైన్యముల్ గొల్వఁగా సౌరిదిన్ పన్నరుమాలు హొన్సరిగె కుచ్చుల్ చెన్నునన్ జౌకళింప, చ[illegible]ంబుగ వాద్యవాదములు దిక్చక్రంబునన్ నిండఁగన్. ఇందు. 2. 55.

హొమ్ము విణ (ఒమ్మునకు మొదటి రూపము.) పెద్ద. స్థూలము. వి. స్థౌల్యము.

హొయలు వి. 1. విలాసము.

గీ. హొరగల కోరమీసల హొయలు వాని, నొఱపు నెఱపెడు వెడలుపుటురమువానిఁ, గాంచి పులకిత గాత్రియై కలువకంటి. కృ. శకుం. 2. 45.

ఉ, కావున వేశ్యచందమును గైకొనుమీవు హొయల్ చెలంగఁగా. వేం. మా. 1. 128.

సీ. జాలుపయ్యెంట భుజంబు మీఁదికిఁ ద్రోసి చెఱఁగు డాపలివంకఁ జెక్కు హొయలు. దశా. 2. 160,

2. సొగసు.

ఉ...మేలికడానిడాల్ హొయలుమీఱెడు...నీలా. 1. 1.

3. వేడుక. వినోదము.

ఉ.... నే.నెప్పుడు గాంతుఁ బెండ్లిహొయ లెప్పుడు పొందొనరింతునంచు మేల్ చొప్పడ భూవరుం డెదురు చూచుచునుండఁగ సత్వరంబునన్. కృష్ణ. 4. 32.

హొయల్(లు)బండి వి (హొయలు+బండి) ధనికులు విలాసమునకై యెక్కిపోవు శకటము. క్రీడాశకటము

వ. జనులకనువందువులగు హొయల్ బండులును. ప్రబంధ. 605.

హొరంగు వి. 1. సొగసు.

వ...అంతరాంతర దంతురిత నిరంతర కర్ణికార ప్రముఖ వివిధ ప్రసవనిర్గళదనర్గళ విచిత్రతరపరాగ రాజితంబగు ధరణీతలంబు రంగవల్లికాలంకృతం బగు మెఱుంగుహొరంగుమీఱ ... ఇందు. 2. 44.

సీ. బావులరీవి కప్రపుధూమములతావి జగిలెలరంగు రచ్చలహొరంగు. రసిక. 1. 36.

2. కాంతి.

సీ...వెలుగురాజా హొరంగులు వెలుంగ. నీలా. 2 48.

చం. మెడ నిగుడించి సోయగపుమేని హొరంగు రంగలింపఁగా. రసిక. 5. 3. (విలాసము. అని. శర)

హొరపు వి. హోదా, అధికారము.

సీ. ఊళ్లాయములమీఁద హొజపుత్తరువు గన్న రాయకై జీతంబు రాయువారు. రా. వి. 5. 18. (హొఁపుత్తరువు=అధికారపత్రము.)

హొస విణ. మనోజ్ఞము, చక్కనిది.

సీ హొసతమ్మి నూల్వంటి యసదుశేఁగౌనుపై నోరగాఁగఁ బరుండి యొరగఁగొంకి. ప్రబంధ. 750.

హో

హో అవ్య. 1. ప్రశంసార్థకము.

చం. అలఘు నిశాతవస్త్రమున వంగములన్నియు నిర్వికారుడై, యొలువఁదొడంగి నట్టియెడ హోయని కిన్నరయక్ష సిద్ధసాధ్యులు దివినుండి యార్చుచును దూర్యరవంబు సెలంగ నద్భుతం బెలయఁగఁ బుష్పవృష్టిఁ గురియించిరి కర్ణుపయిం యంబునన్. భార, అర. 7. 378.

2, పిలుచుటయందగు ధ్వనికనుకరణము.

చ పులియకె దవనానలము పొంగున మ్రోఁగుచు నున్కియట్టెయి,మ్ముల నొకపాడి గోవపుడు ముందటికిం జనుదెంచునట్టె హో, నిలుమనినం బయింబడక నిల్చి కసుంగొనునట్టె కావురే, కలఁగక యాడుమాట లయకాలునినైన శమింపజేయదే? భోజరా. 4. 132.

హోడ సం, వి ఋ పుం. చోరుఁడు.

హోడము సం. వి అ. పుం. ఓడ, నావ.

హోఢము సం. వి. అ. న. దొంగిలింపఁబడిన వస్తువు(లు).

హోత సం. విణ. (ఋ. త్రి. ఋ.) యజ్ఞముచేయువాఁడు, అగ్నియందు హవిరాదులను వేల్చువాడు

వి. ఋ. పుం. 1. ఋత్విజుఁడు. (యజ్ఞసమయమున ఋక్కులను బఠించువాఁడు.) 2. అగ్ని. 3. యజ్ఞము చేయువాఁడు.

హోతృ(త్ర)కుఁడు సం. వి. అ. పుం. హోతృసహాయుఁడు.

హోతృషదనము సం. వి. అ. న. హోత యాసనము.

హోత్ర సం. వి. ఆ. స్త్రీ. 1. యజ్ఞము॥ 2. స్తుతి. 3. వేదవచనము. 4. హోతృక వ్యాపారము వి. అ. న. 1. హోమము చేయఁదగిన నేయి మున్నగునది. 2. హవిస్సు. 3. యజ్ఞము.

హోత్రి సం. వి. ఇ. పుం. హోత. (శ. ర.)

హోత్రీయము సం. విశ. (అ. ఆ. అ.) హోమమునకు సంబంధించినది వి. అ. న. యజ్ఞశాల.

హోత్రీయుఁడు సం. వి. అ. పుం. దేవతలకై హోమము చేయు ఋత్విజుఁడు

హోత్వ సం. వి. న్. పుం. యజ్ఞము చేయువాఁడు.

హోమకుఁడు సం. వి. అ. పుం. హోత.

హోమతురంగము సం. వి. అ. పుం. యజ్ఞాశ్వము

హోమధానము సం. వి. అ. న. యజ్ఞగృహము.

హోమధాన్యము సం. వి. అ. న. నువ్వులు, శాల్లి.

హోమధేనువు సం. వి. ఉ. స్త్రీ హవిస్సునకై పాలిచ్చు గోవు.

హోమము సం. వి. అ. పుం. 1. దేవయజ్ఞము (పంచయజ్ఞములలో నొకటి.) 2. హవిస్సు. 3. యజ్ఞము 4. వైశ్వదేవము. (శ. ర.)

హోమి సం. వి. ఇ. పుం. 1. వెన్న. 2. జలము. 3. అగ్ని 4. చిత్రక వృక్షము న్. పుం. హోమము చేయువాఁడు.

హోమీయము = హోమ్యము సం. విశ. (అ. ఆ. అ.) హోమము చేయఁదగినది.

హోమ్యము సం. వి. అ. న. 1. నేయి. 2. హోమద్రవ్యము.

హోర వి. ప్రసిద్ధి.

గీ. హోరంగల శూరమీసాల హొయలువాని, నొఱపు నెఱపెడు వెడలుపుటురమువానిఁ ... గాంచి పులకితగాత్రయై కలువకంటి. కృ. శకుం. . 45.

(వ్యవ.) అతని పని యిప్పుడు మంచి హోరగా నున్నది.

హోర సం. వి. ఆ. స్త్రీ. 1. అహోరాత్రము. 2. రాశ్యంశము. 3. లగ్నభేదము. 4. శాస్త్ర విశేషము. 5. గంట. 6. జాతకము.

హోరాట వి. ఆటోపము.

మ. ఒకనాఁడాతమముం దటన్ బలుమఱున్ హోరాటమై నేలయెత్తి, కొనంగా బవరంబులన్ గెలువఁగా దెల్లంబుగాఁ జూచి .... భార. ఉద్యో. 1. 279.

శా. రుద్రాదిత్య మరుద్వసు ప్రభృతు లార్పుల్ నింగి ముట్టంగ వీ, రోద్రేకంబున డాపలన్ వలపలన్ హోరాటమై ముంచి సర్వద్రోహిం బరిమార్తమంచు వికటభ్రామ్యద్భుజామండలీ, రౌద్రాకారతఁ దాఁకఁ దాఁకెరిపు ధైర్యస్రావణున్ రావణున్. నిర్వ. 6. 137.

హోరాహోరి క్రి. విశ. అవిరామముగా, ఎడతెగక.

శా. రావైరాగ్యముఁ బూని నీవు కడునిర్దాక్షిణ్య చిత్తంబునన్, రావై తేఁజవిగాని యిందులకు హోరాహోరిగాఁ బోరి యే, లావాలయము సేయఁగా... మనుచ. 3. 84.

కం. వారిరువురు దమలోపల, వైరముగొని రాజ్యకాంక్ష విజిగీషువులై, హోరాహోరిగఁ బోరిరి. ఆము. 3. 15.

హోరు = ఒరు వి. గాలి వీచుట, వాన కురియుట మున్నగు వాని యందలి ధ్వని కనుకరణము.

సీ. హోరంత ప్రొద్దును హోరని విసరుచుఁ గెరలు కరువలి వకీలుగాఁగ. వరాహ. 10. 29.

ఉ. దారునవచ్చి వీచె సముదారసుశీర సమీర పోతముల్, హోరన సన్నుతించెనవు దుర్విజనాళి తదీయ శౌర్యముల్. చమ. 3. 8.

గీ ...కడవ వంచినట్లు హోరని ధారౌఘమైక్యమంది మిన్నుమన్నును నొకటిగా వృష్టి బలసె. ఆము. 4. 91.

గీ పూని హోరున జడిదంపువాన గురియు. కళా. 4. 85.

ఉ. ...హోయమని యేడ్చుచుఁ బెద్ద యెలుంగుతోడ మా, తల్లిని డించిపోయెదను దాపస కామినులార కూర్మి సంధిల్లఁగఁ బ్రోవరే యనుచు దీనత లక్ష్మణుఁ డేఁగె నయ్యెడన్ ఉ. రా. 6. 295.

ఉ. ... రోదన్ మహాగిరులు హోరనఁ బ్రస్తుతి వ్రాలి. ఆము. 2 47.

వ. ...అంచ బెగ్గురు మలివులంగలియు నొడ్డారయు నీరుహోరు లాతనికి మేలివాయిదంబులనగు సంతసంబలవడ. ఆచ్చ భా. 2. 31 పా.

హోల సం. వి. ఆ. స్త్రీ. హోళీ పండుగ.

హోలకము సం. వి. అ. పుం. 1. సెనగపిండి. 2 గడ్డి నిప్పులలో సగము పక్వమగునట్లు కాల్చిన వేరుసెనగ మొదలగు కాయధాన్యము.

హోలాక సం. వి. ఆ. స్త్రీ. 1. హోళీపండుగ.(ఫాల్గున శుద్ధ పూర్ణిమకు ముందొనర్పఁబడువసంతోత్సవము) 2 ఫాల్గున శుద్ధపూర్ణిమ

హోలాకము సం. వి. అ. పుం. ఒక విధమైన యావిరి స్నానము; ఊఁదరపెట్టుట న. ప్రాచ్య భారత వాసులు చేయు నొకానొక మతకర్మము, వసంతోత్సవము.

హోలాకాధికరణన్యాయము సం. వి. అ. పుం. స్మృతులందును గల్పసూత్రములందును జెప్పఁబడిన దాని కాధారముగా శ్రుతివచనము లేనప్పుడు అట్టి సాధారణ శ్రుతివచన మేదో యుండెనని యూహింపవచ్చునని చెప్పు న్యాయము జైమినియు,శబరస్వామి యు నీ న్యాయమును గూర్చి చర్చించిరి. (సామాన్యశ్రుతి కల్పనాయా మస్తి ప్రమాణం న విశేషశ్రుతి కల్పనాయామ్.)

హోలి సం. వి. ఈ. స్త్రీ. హోలాక, కాముని పండుగ.

హోలిక సం. వి, ఆ. స్త్రీ హోలి.

హోళి వి. కాముని పండుగ యందు కడపటివాఁడు తగులఁబెట్టుటకై ప్రోగు చేసెడు గడ్డికంప, అన్యదేశ్యము అని, శ, ర,

హోళిగ వి. (కన్న) భక్ష్య విశేషము. శ. ర.

హౌ

హౌ అవ్య. సంబోధనార్థకము.

హౌతభుజము సం వి అ. న. కృత్తికా నక్షత్రము,

హౌతృకము సం. విశే. (అ ఆ అ.) హోతకు సంబంధించినది,

హౌత్రము సం. వి. అ న. హోతృ వ్యాపారము,

హౌదా హిం. వి. (హిం. హౌదమ్.) ఏనుఁగు మీఁది యంబారి.

సీ. సౌవర్ణ కలశముల్ సవరించిన విలాతి సకలాతు హౌదాల సామజములు, రంగా, 1, 156,

హౌమ్యము సం. వి. అ. న. వెన్న, హోమి.

హౌసు వి 1. సొగసు

ఉ దేవ వరాకు హౌసు కళదేఱెడు నీదగురూప వైభవం,బు ... హంస 2. 44.

వ. యాగపాత్రలు దెచ్చి హౌసుగా పడిలుడికి చిప్పలుగఁ జేసి కేరువారు. సిం. శార, 20,

2, ఇంపు.

సీ, ఈ మావఁగానేల యీ సూనగంధంబు హౌసావ... ఇందు. 4. 59.

3. కోర్కి.

సీ. బటువుగుబ్బల నొత్తిపక్కకు హత్తినావహౌసు చెల్లించిన యందగత్తె. శశాం. 4. 59.

4. ఔద్ధత్యము, పొగరు.

సీ, వేలుపు వెలయాంధ్ర వీథిలోఁ గనువారి హౌసు మించె నటంచు నాజ్ఞ చేసి. పార్వ. 2. 93.

5. ఒయ్యారము, (శ. ర)

హౌసుకత్తె వి. (హౌసు+కత్తె)అందగత్తె, సౌందర్యవతి,

గీ. అచ్చరలలోన నొక్కతె హౌసుకత్తె, నీవు పట్టపుదేవిగా నేలికొనుము. మల్లుపు 2 43.

హౌసుకాఁడు వి, హౌసు+కాఁడు , హావుసుకాఁడు, సొగసుకాఁడు, ఒయ్యారికాఁడు (శ ర.).

హ్న

హ్నవనము సం. వి. అ. న. హ్నవము, దాఁచుట,

హ్నవము సం. వి. అ. పుం. దాఁచుట,

హ్ను

హ్నుతి సం. వి. ఈ. స్త్రీ 1. దాఁచుట. 2. తిరస్కరించుట. 3. దొంగిలించుట.

హ్య

హ్యస్ అవ్య. (తెలుగున దీనికి వ్యస్తప్రయోగము మృగ్యము,) కడచినదినము, నిన్న.

హ్యస్తనము సం. విశే. (అ. నీ. అ.) నిన్నటిది.

హ్యస్త్యము సం. విశే. అ. ఆ. అ.) పూర్వదినమునకు సంబంధించినది, హ్యస్తనము,

హ్యోభవము సం. విశే. అ. ఆ. అ.) నిన్నజరిగినది,

హ్ర

హ్రణీయ సం. వి. ఆ. స్త్రీ. 1. నింద. 2. సిగ్గు.

హ్రదగ్రహము సం. వి అ. పుం. మొసలి.

హ్రదము సం. వి. అ. పుం. 1 లోఁతైనకాసారము. 2. ఏటినడుమ లోఁతుగఁ జోటు. 3 లోతుఁగల నిడుపాటి నీటిపల్లము, 4. లోతైన రంధ్రము, 5. కాంతి కిరణము.

హ్రదిని సం. వి. ఈ. స్త్రీ. 1. నది. 2. మెఱుపు.

హ్రసకము సం. విశే. (అ. ఆ. అ.) తగ్గించునది.

హ్రసము సం. వి. అ. పుం. 1 ధ్వని. 2. తగ్గుట. 3. అల్పసంఖ్య 4. అభావము.

హ్రసితము సం. విశే. (అ. ఆ. అ.) 1. వాయింపఁబడినది. 2. పొట్టిచేయఁబడినది; తగ్గింపఁబడినది.

హ్రసిష్ఠము సం. విశే. (అ. ఆ. అ.) మిక్కిలి హ్రస్వము, హ్రస్వతమము.

హ్రసీయము సం. విశే. (స్. సీ. స్. హ్రస్వతరము.

హ్రస్వగర్భము సం. వి. అ. పుం. కుశ, దర్భ,

హ్రస్వగవేధుక సం. వి. ఆ. స్త్రీ. బీఱ.

హ్రస్వపత్రిక సం. వి. ఆ. స్త్రీ కండ్లరాని. (వృ.వి.)

హ్రస్వవర్ణము సం. వి. అ. పుం. లఘుపింపరి (వృ.వి)

హ్రస్వఫలము సం. వి. అ. పుం. ఖర్జూరవృక్షము

హ్రస్వము సం. విశే. (అ. ఆ. అ.) 1. చిన్నది. 2. పొట్టిది. 3. తక్కువ వయస్సు కలది. 4. అప్రధానము. వి. అ. పుం. 1. కుబ్జుఁడు, 2. పొట్టియచ్చు. న. ఒక రసాయన ద్రవ్యము.

హ్రస్వమూలము సం. వి. అ. పుం. ఎఱ్ఱని పొట్టిబెత్తము.

హ్రస్వాంగము సం. వి. అ. పుం. జీవకమను గంధ ద్రవ్యము (శ. ర.).

హ్రాదము సం. వి. అ. పుం. ధ్వని.

హ్రాది సం. విశే. (న్. నీ. న్.) ధ్వనిచేయునది గర్జించునది.

హ్రాదిని సం. వి. ఈ. స్త్రీ 1. నది 2. సల్లకీవృక్షము. 3 మెఱుపు. 4 ఇంద్రుని వజ్రాయుధము.

హ్రాదుని సం. వి. ఈ. స్త్రీ ఇ. పుం. వడగల్లు.

హ్రాసనము సం. వి. అ. న. 1. గజసప్తమదావస్థలలోఁ జివరిది. 2. తగ్గుదల.

హ్రామ్ అవ్య. మంత్ర బీజాక్షరము. (ఇట్లే హ్రీమ్, హ్రూమ్.)

హ్రీణీయ సం. వి. ఆ. స్త్రీ. = హ్రాణీయ. 1. నింద; రోత. 2. సిగ్గు. 3. జాలి.

హ్రీ సం. వి. ఈ. స్త్రీ 1. సిగ్గు, 2. వినయము.

హ్రీక సం. వి. ఆ. స్త్రీ. 1. సిగ్గు. 2. పిఱికితనము.

హ్రీకము సం. వి. అ. పుం. ముంగిస.

హ్రీకుఁడు సం. వి. అ. పుం తండ్రి.

హ్రీకువు సం. విశే. (ఉ. ఉ. ఉ.) 1. సిగ్గుగలది. 2. వినయముగలది. వి. ఉ. పుం. 1. పిల్లి 2. లక్క. 3. తగరము

హ్రీజితుఁడు సం. విశే. (అ. ఆ. అ.) లజ్జాక్రాంతుఁడు (ఇట్లే హ్రీమూఢుఁడు మొ.)

హ్రీణము సం. విశే. (అ. ఆ. అ.) సిగ్గు పొందినది, (ఇట్లే హ్రీతము)

హ్రీతముఖము సం. విశే. (అ. ఆ. అ.) 1. సిగ్గు గలది. 2. వినయవంతము.

హ్రీతము సం. వి. ఈ. స్త్రీ 1. సిగ్గు, 2. వినయము.

హ్రీవిషేధుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. వినయము లేనివాఁడు. 2. సిగ్గు లేనివాఁడు

హ్రీబలుఁడు సం. విశే. (అ. ఆ. అ.) అత్యంత వినయవంతుఁడు.

హ్రీవేర(ల)ము సం. వి. అ. న. కురువేరు. (వృ.వి.) (హ్రీబేరము అని. శ. ర.)

హ్రేపణము సం. వి. అ. న. 1. సిగ్గుపఱుచుట. 2 అతిశయించుట. 3. కలఁత.

హ్రేపితము సం. విశే. (అ. ఆ. అ.) 1. సిగ్గుపఱుపఁబడినది 2. అతిశయితము

హ్రేష సం. వి. ఆ. స్త్రీ. సకిలింపు.

హ్రేషి సం. విశే. (న్. నీ. న్.) సకిలించునది.

హ్రేషితము సం. వి. అ. న. హ్రేష. సకలింపు.

హ్రేషుకము సం. వి. అ. పుం. ఒక విధమైన పాఱ.

హ్లా

హ్లాత్తి సం. వి. ఇ. స్త్రీ. రంతోషము,

హ్లాన్ని సం. వి. ఇ. స్త్రీ. = హ్లాత్తి, సంతోషము,

హ్లాద(క)ము సం. వి. అ. పుం. సంతోషము, ఆనందము.

హ్లాదనము సం. వి. అ. న. 1. సంతోషించుట. 2 సంతోషింపఁ జేయుట 3. సేద దేర్చుట

హ్లాది సం. విశే. (న్. నీ. న్.) సంతోషింపఁజేయువాఁడు. 2, ధ్వనిచేయునది.

హ్లాదితము సం. విశే. అ. ఆ. అ.) 1. సంతోషించినది 2 సేదదేఱినది.

హ్లీకుఁడు సం. విశే. (అ. ఆ. అ.) లజ్జాహతుఁడు.

హ్లీకువు సం. విశే. (ఉ. ఉ. ఉ.) లజ్జాహతుఁడు.

హ్లేష సం. వి. ఆ. స్త్రీ. హ్రేష. సకిలింపు.

హ్వా

హ్వల సం. వి. ఆ. స్త్రీ. 1. అపజయము. 2. దారితప్పుట.

హ్వా సం. వి. ఆ. స్త్రీ. 1 పేరు. 2. జిహ్వా 3. తరు. 4 నది.

హ్వాతవ్యము సం. విశే. (అ. ఆ. అ.) పిలువదగినది.

హ్వానము సం. వి. అ. న. 1. పిలుచుట. 2. కేక. 3. ధ్వని.

హ్వాయకము సం. విశే. (అ. ఆ. అ.) ఆహ్వానించునది. 2. పిలుచునది,

హ్వార్యము సం. వి. అ. పుం. 1. పాము. 2. గుఱ్ఱము.

హ్వాలము సం. వి. అ. పుం. 1. అపజయము, 2. ముగింపు.